# పవిత్ర బైబిలు

## కొత్త లోక అనువాదం

నా పేరు

---

# పవిత్ర బైబిలు

## కొత్త లోక అనువాదం

ఇది పవిత్ర లేఖనాల కొత్త లోక అనువాదం
2013 రివైజ్డ్ ఇంగ్లీష్ ఎడిషన్
నుండి అనువదించబడింది.

“సర్వోన్నత ప్రభువైన యెహోవా [יהוה, *YHWH*] ఇలా అంటున్నాడు:
‘ . . . ఇదిగో! నేను కొత్త ఆకాశాన్ని, కొత్త భూమిని సృష్టిస్తున్నాను;
పాత సంగతులు గుర్తుకురావు,
అవి హృదయంలో కూడా ఉండవు.’ ”

—యెషయా 65:13, 17; 2 పేతురు 3:13 కూడా చూడండి.

© 2019
WATCH TOWER BIBLE
AND TRACT SOCIETY
OF PENNSYLVANIA

200 Watchtower Drive
Patterson, NY 12563-9204
U.S.A.

*పవిత్ర బైబిలు కొత్త లోక అనువాదం*

ప్రచురణకర్తలు

WATCHTOWER BIBLE AND
TRACT SOCIETY OF NEW
YORK, INC.

Wallkill, New York, U.S.A.

*కొత్త లోక అనువాదం* పూర్తి బైబిలు లేదా అందులోని కొంత భాగం 170 కన్నా ఎక్కువ భాషల్లో అందుబాటులో ఉంది. ఏయే భాషల్లో ఉందో తెలుసుకోవడానికి www.jw.org చూడండి.

ఇప్పటివరకు ఉత్పత్తి చేసిన *కొత్త లోక అనువాదం* బైబిలు ఎడిషన్‌ల కాపీల సంఖ్య:

**22,70,00,066**

2019లో ముద్రించబడింది

ఈ ప్రచురణ అమ్మకానికి కాదు. ఇది ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యెహోవాసాక్షుల బైబిలు విద్యాపనిలో భాగంగా ప్రచురించబడుతోంది.

*New World Translation of the Holy Scriptures*

Telugu (*nwt*-TU)

Made in Japan

4-7-1 Nakashinden,
Ebina City, Kanagawa-Pref,
243-0496
Japan

చిత్ర సౌజన్యం:

**1856వ పేజీ:**
పైన: Shrine of the Book,
Photo © The Israel Museum,
Jerusalem

కింద: Courtesy of Ben-Zvi
Institute; photographer:
Ardon Bar-Hama

**1858వ పేజీ:**
© The Trustees of the
Chester Beatty Library,
Dublin

**1860వ పేజీ:**
Shrine of the Book,
Photo © The Israel Museum,
Jerusalem

**1862వ పేజీ:**
© The British Library Board
(G.12161)

**1866వ పేజీ:**
ఎడమవైపు: From the book
*A Pre-Massoretic Biblical Papyrus,* by Stanley A. Cook,
M. A. (1903)

**1867వ పేజీ:**
From *The Codex Alexandrinus in Reduced Photographic Facsimile,* 1909,
by permission of
the British Library

nwt-TU
190129

# దేవుని వాక్యంలో ఏముందో తెలుసుకోండి

మన కోసం దేవుడు ఇచ్చిన సందేశం బైబిల్లో ఉంది. మనం చక్కగా జీవించాలంటే, దేవుణ్ణి సంతోషపెట్టాలంటే ఏంచేయాలో అది చెప్తుంది. అంతేకాదు, కింది ప్రశ్నలకు జవాబులు కూడా అందులో ఉన్నాయి:

1. దేవుడు ఎవరు?
2. దేవుని గురించి నేర్చుకోవడం ఎలా?
3. బైబిల్ని ఎవరు రాశారు?
4. బైబిలు విజ్ఞానశాస్త్ర ప్రకారం ఖచ్చితంగా ఉందా?
5. బైబిలు సందేశం ఏమిటి?
6. మెస్సీయ గురించి బైబిలు ముందే ఏం చెప్పింది?
7. మన కాలం గురించి బైబిలు ముందే ఏం చెప్పింది?
8. మనుషుల కష్టాలకు కారణం దేవుడా?
9. మనుషులు ఎందుకు బాధలు పడుతున్నారు?
10. భవిష్యత్తు గురించి బైబిలు ఏమని మాటిస్తుంది?
11. ఒక వ్యక్తి చనిపోయినప్పుడు ఏం జరుగుతుంది?
12. చనిపోయినవాళ్ల విషయంలో ఎలాంటి ఆశ ఉంది?
13. పని గురించి బైబిలు ఏమంటోంది?
14. మీకున్న వాటిని ఎలా ఉపయోగించాలి?
15. సంతోషంగా ఉండాలంటే ఏంచేయాలి?
16. ఆందోళనను తట్టుకోవడం ఎలా?
17. బైబిలు మీ కుటుంబానికి ఎలా సహాయం చేస్తుంది?
18. దేవునికి మీరెలా దగ్గర కావచ్చు?
19. బైబిల్లోని ఏ పుస్తకాల్లో ఏముంది?
20. ఎక్కువ ప్రయోజనం పొందాలంటే బైబిల్ని ఎలా చదవాలి?

## బైబిలు వచనాల్ని ఎలా చూడాలి?

బైబిల్లో 66 చిన్న పుస్తకాలు ఉన్నాయి. అది రెండు భాగాలుగా ఉంటుంది: హీబ్రూ-అరామిక్ లేఖనాలు ("పాత నిబంధన"), గ్రీకు లేఖనాలు ("కొత్త నిబంధన"). ప్రతీ బైబిలు పుస్తకంలో అధ్యాయాలు, వచనాలు ఉంటాయి. ఒక లేఖనాన్ని పేర్కొన్నప్పుడు, పుస్తకం పేరు తర్వాత వచ్చే మొదటి సంఖ్య అధ్యాయాన్ని సూచిస్తుంది, తర్వాత వచ్చే సంఖ్య(లు) ఆ అధ్యాయంలోని వచనాన్ని(ల్ని) సూచిస్తుంది. ఉదాహరణకు, ఆదికాండం 1:1 అంటే, ఆదికాండం పుస్తకంలోని 1వ అధ్యాయం, 1వ వచనం అని అర్థం.

1వ ప్రశ్న

# దేవుడు ఎవరు?

---

“యెహోవా అనే పేరున్న నువ్వు మాత్రమే భూమంతటి పైన మహోన్నతుడివని ప్రజలు తెలుసుకోవాలి.”

కీర్తన 83:18 [861వ పేజీ]

---

“యెహోవాయే దేవుడని తెలుసుకోండి. ఆయనే మనల్ని చేశాడు, మనం ఆయన వాళ్లం.”

కీర్తన 100:3 [874వ పేజీ]

---

“నేను యెహోవాను. ఇదే నా పేరు; నా మహిమను నేను ఎవ్వరికీ ఇవ్వను, నాకు రావాల్సిన స్తుతిని చెక్కిన విగ్రహాలకు చెందనివ్వను.”

యెషయా 42:8 [1055వ పేజీ]

---

“యెహోవా పేరు ఉపయోగించి ప్రార్థించే ప్రతీ ఒక్కరు రక్షించబడతారు.”

రోమీయులు 10:13 [1613వ పేజీ]

---

“నిజమే, ప్రతీ ఇంటిని ఎవరో ఒకరు కడతారు; అయితే అన్నిటినీ కట్టింది దేవుడే.”

హెబ్రీయులు 3:4 [1706వ పేజీ]

“మీ కళ్లు పైకెత్తి ఆకాశాన్ని చూడండి. వీటిని ఎవరు సృష్టించారు?
వాటిలో ఒక్కోదాన్ని లెక్కపెడుతూ వాటి సైన్యాన్ని బయటికి
తీసుకొస్తున్న దేవుడే కదా; ఆయన వాటన్నిటినీ పేరు పెట్టి
పిలుస్తాడు. ఆయనకు అపారమైన శక్తి, సంభ్రమాశ్చర్యాలు పుట్టించే
బలం ఉన్నాయి కాబట్టి వాటిలో ఒక్కటి కూడా తప్పిపోదు.”

యెషయా 40:26 [1051వ పేజీ]



2వ ప్రశ్న

# దేవుని గురించి నేర్చుకోవడం ఎలా?

“నువ్వు ధర్మశాస్త్రంలోని విషయాల గురించి మాట్లాడడం మానేయకూడదు, దానిలో రాయబడి ఉన్నవాటన్నిటినీ జాగ్రత్తగా పాటించేలా పగలూ రాత్రీ దాన్ని ధ్యానించాలి; అప్పుడే నువ్వు విజయం సాధిస్తావు, తెలివిగా నడుచుకుంటావు.”

యెహోషువ 1:8 [337వ పేజీ]

“వాళ్లు ఆ గ్రంథాన్ని, అంటే సత్యదేవుని ధర్మశాస్త్రాన్ని బిగ్గరగా చదువుతూ, దాన్ని స్పష్టంగా వివరిస్తూ, ఆ మాటల అర్థాన్ని చెప్పారు. అలా వాళ్లు, చదువుతున్న దాన్ని అర్థం చేసుకోవడానికి ప్రజలకు సహాయం చేశారు.”

నెహెమ్యా 8:8 [701వ పేజీ]

‘దుష్టుల సలహా ప్రకారం నడుచుకోకుండా ఉండే వ్యక్తి సంతోషంగా ఉంటాడు. అతను యెహోవా ధర్మశాస్త్రాన్ని బట్టి ఆనందిస్తూ, పగలూ రాత్రీ దాన్ని ధ్యానిస్తాడు. అతను చేసే ప్రతీది సఫలమౌతుంది.’

కీర్తన 1:1-3 [787వ పేజీ]

“అప్పుడు ఫిలిప్పు రథం పక్కనే పరుగెత్తుతూ, ఆ వ్యక్తి యెషయా ప్రవక్త గ్రంథాన్ని బిగ్గరగా చదువుతుండడం విని, ‘నువ్వు చదువుతున్నది నీకు అర్థమౌతోందా?’ అని అడిగాడు. అందుకు అతను, ‘ఎవరో ఒకరు విడమర్చి చెప్పకపోతే నాకెలా అర్థమౌతుంది?’ అన్నాడు.”

అపొస్తలుల కార్యాలు 8:30, 31 [1564వ పేజీ]

“ఆయన అదృశ్య లక్షణాలు, అంటే ఆయన శాశ్వత శక్తి, దైవత్వం లోకం సృష్టించబడినప్పటి నుండి స్పష్టంగా కనిపిస్తున్నాయి; ఆయన చేసినవాటిని గమనించడం ద్వారా ఆ లక్షణాల్ని తెలుసుకోవచ్చు, కాబట్టి వాళ్లకు సాకులు చెప్పే అవకాశం లేదు.”

రోమీయులు 1:20 [1601వ పేజీ]

“వీటి గురించి ధ్యానించు; వీటిలో నిమగ్నమవ్వు, అప్పుడు నీ ప్రగతి అందరికీ స్పష్టంగా కనిపిస్తుంది.”

1 తిమోతి 4:15 [1692వ పేజీ]

‘ప్రేమ చూపించేలా, మంచిపనులు చేసేలా పురికొల్పుకోవడానికి మనం ఒకరి గురించి ఒకరం ఆలోచిద్దాం. కూటాలు మానేయకుండా ఉందాం.’

హెబ్రీయులు 10:24, 25 [1713వ పేజీ]

“మీలో ఎవరికైనా తెలివి తక్కువగా ఉంటే అతను దేవుణ్ణి అడుగుతూ ఉండాలి, అది అతనికి ఇవ్వబడుతుంది. ఎందుకంటే ఆయన కోప్పడకుండా అందరికీ ఉదారంగా ఇస్తాడు.”

యాకోబు 1:5 [1720వ పేజీ]

3వ ప్రశ్న

# బైబిల్ని ఎవరు రాశారు?

---

“మోషే యెహోవా చెప్పిన మాటలన్నీ రాసిపెట్టాడు.”

నిర్గమకాండం 24:4 [150వ పేజీ]

---

“దానియేలు తన పడక మీద పడుకొనివుండగా ఒక కలను, దర్శనాల్ని చూశాడు. అతను ఆ కల గురించి, వాటిలో చూసినవాటి గురించి పూర్తిగా రాశాడు.”

దానియేలు 7:1 [1287వ పేజీ]

---

“మీరు మా దగ్గర దేవుని వాక్యాన్ని విన్నప్పుడు, దాన్ని మనుషుల వాక్యంలా కాకుండా దేవుని వాక్యంలా స్వీకరించారు. అది నిజంగా దేవుని వాక్యమే.”

1 థెస్సలొనీకయులు 2:13 [1683వ పేజీ]

---

‘లేఖనాలన్నిటినీ దేవుడు ప్రేరేపించాడు. అవి బోధించడానికి ప్రయోజనకరంగా ఉంటాయి.’

2 తిమోతి 3:16 [1698వ పేజీ]

---

“ప్రవచనం ఎప్పుడూ మనిషి ఇష్టాన్ని బట్టి కలగలేదు కానీ మనుషులు పవిత్రశక్తితో ప్రేరేపించబడి, దేవుని నుండి వచ్చిన విషయాలు మాట్లాడారు.”

2 పేతురు 1:21 [1733వ పేజీ]

4వ ప్రశ్న

# బైబిలు విజ్ఞానశాస్త్రం ప్రకారం ఖచ్చితంగా ఉందా?

“ఆయన ఉత్తరం వైపున్న ఆకాశాన్ని శూన్యం మీద పరుస్తున్నాడు, భూమిని ఏ ఆధారం లేకుండా వేలాడదీస్తున్నాడు.”

యోబు 26:7 [755వ పేజీ]

“నదులన్నీ సముద్రంలోకి ప్రవహిస్తున్నాయి, కానీ సముద్రం నిండట్లేదు. అవి ఎక్కడ మొదలయ్యాయో అక్కడికే తిరిగెళ్లి, మళ్లీ ప్రవహించడం మొదలుపెడతాయి.”

ప్రసంగి 1:7 [970వ పేజీ]

“దేవుడు భూగోళానికి పైన నివసిస్తున్నాడు.”

యెషయా 40:22 [1051వ పేజీ]



5వ ప్రశ్న

# బైబిలు సందేశం ఏమిటి?

---

“నేను నీకూ స్త్రీకీ, నీ సంతానానికీ ఆమె సంతానానికీ మధ్య శత్రుత్వం పెడతాను. ఆయన నీ తలను చితగ్గొడతాడు, నువ్వు ఆయన మడిమె మీద కొడతావు.”

ఆదికాండం 3:15 [47వ పేజీ]

---

“నువ్వు నా మాట విన్నావు కాబట్టి నీ సంతానం ద్వారా భూమ్మీదున్న అన్నిదేశాల ప్రజలు దీవెన సంపాదించుకుంటారు.”

ఆదికాండం 22:18 [69వ పేజీ]

---

“నీ రాజ్యం రావాలి. నీ ఇష్టం పరలోకంలోలాగే భూమ్మీద కూడా నెరవేరాలి.”

మత్తయి 6:10 [1391వ పేజీ]

---

“శాంతిని అనుగ్రహించే దేవుడు త్వరలోనే సాతానును మీ కాళ్ల కింద చితకతొక్కిస్తాడు.”

రోమీయులు 16:20 [1620వ పేజీ]

---

“అన్నీ తనకు లోబర్చబడిన తర్వాత, కుమారుడు కూడా తనకు అన్నిటినీ లోబర్చిన దేవునికి తానే లోబడతాడు. దేవుడే అందరికీ అన్నీ అవ్వాలని ఆయన అలా చేస్తాడు.”

1 కొరింథీయులు 15:28 [1639వ పేజీ]

---

“అబ్రాహాముకు, అతని సంతానానికి వాగ్దానాలు చేయబడ్డాయి . . .
ఆ సంతానం క్రీస్తు. అంతేకాదు మీరు క్రీస్తుకు చెందినవాళ్లయితే, మీరు
నిజంగా అబ్రాహాము సంతానం.”

గలతీయులు 3:16, 29 [1659, 1660 పేజీలు]

---

“ఈ లోక రాజ్యం మన దేవునిది, ఆయన క్రీస్తుది అయింది. దేవుడు
యుగయుగాలు రాజుగా పరిపాలిస్తాడు.”

ప్రకటన 11:15 [1757వ పేజీ]

---

“దాంతో ఆ మహాసర్పం కిందికి పడేయబడింది. అది మొదటి సర్పం.
దానికి అపవాది, సాతాను అనే పేర్లు ఉన్నాయి. అతను లోకమంతటినీ
మోసం చేస్తున్నాడు. అతను భూమ్మీద పడేయబడ్డాడు, అతని
దూతలు కూడా అతనితోపాటు పడేయబడ్డారు.”

ప్రకటన 12:9 [1758వ పేజీ]

---

“ఆయన ఆ మహాసర్పాన్ని పట్టుకొని 1,000 సంవత్సరాల పాటు
బంధించాడు. అదే మొదటి సర్పం, అపవాది, సాతాను.”

ప్రకటన 20:2 [1766వ పేజీ]

6వ ప్రశ్న

# మెస్సీయ గురించి బైబిలు ముందే ఏం చెప్పింది?

| ప్రవచనం | నెరవేర్పు |
|---|---|
| ‘బేత్లెహేము ఎఫ్రాతా, నా కోసం ఇశ్రాయేలును పరిపాలించే వ్యక్తి నీలో నుండి వస్తాడు.’ మీకా 5:2 [1342వ పేజీ] | ‘హేరోదు రాజుగా పరిపాలిస్తున్న రోజుల్లో, యూదయలోని బేత్లెహేములో యేసు పుట్టిన తర్వాత, ఇదిగో! తూర్పు నుండి జ్యోతిష్యులు యెరూషలేముకు వచ్చారు.’ మత్తయి 2:1 [1386వ పేజీ] |
| “వాళ్లు నా వస్త్రాలు పంచుకుంటున్నారు, నా లోపలి వస్త్రం కోసం చీట్లు వేసుకుంటున్నారు.” కీర్తన 22:18 [803వ పేజీ] | ‘సైనికులు యేసును మేకులతో కొయ్యకు దిగగొట్టిన తర్వాత, ఆయన పైవస్త్రాలు తీసుకుని ఒక్కో సైనికుడికి ఒక్కో భాగం వచ్చేలా వాటిని నాలుగు భాగాలు చేశారు. ఆయన లోపలి వస్త్రం కుట్టులేకుండా పైనుండి కిందివరకు నేయబడింది. కాబట్టి వాళ్లు, “మనం దీన్ని చింపకుండా, చీట్లు వేసి ఎవరికి వస్తుందో చూద్దాం” అని చెప్పుకున్నారు.’ యోహాను 19:23, 24 [1545వ పేజీ] |

| ప్రవచనం | నెరవేర్పు |
| --- | --- |
| “ఆయన అతని ఎముకలన్నిటినీ కాపాడుతున్నాడు; వాటిలో ఒక్కటి కూడా విరగలేదు.” కీర్తన 34:20 [814వ పేజీ] | “వాళ్లు యేసు దగ్గరికి వచ్చేసరికి ఆయన అప్పటికే చనిపోయి ఉండడంతో వాళ్లు ఆయన కాళ్లు విరగగొట్టలేదు.” యోహాను 19:33 [1545వ పేజీ] |
| “ఆయన మన దోషాల వల్ల పొడవబడ్డాడు.” యెషయా 53:5 [1074వ పేజీ] | “ఒక సైనికుడు ఈటెతో ఆయన పక్కటెముకల్లో పొడిచాడు. వెంటనే రక్తం, నీళ్లు బయటికి వచ్చాయి.” యోహాను 19:34 [1545వ పేజీ] |
| “వాళ్లు నా జీతం నాకు ఇచ్చారు, అది 30 వెండి రూకలు.” జెకర్యా 11:12, 13 [1373వ పేజీ] | “తర్వాత పన్నెండుమందిలో ఒకడైన ఇస్కరియోతు యూదా ముఖ్య యాజకుల దగ్గరికి వెళ్లి, ‘ఆయన్ని మీకు అప్పగిస్తే మీరు నాకు ఏమి ఇస్తారు?’ అని అడిగాడు. అందుకు వాళ్లు అతనికి 30 వెండి నాణేలు ఇస్తామన్నారు.” మత్తయి 26:14, 15; 27:5 [1423, 1426 పేజీలు] |

7వ ప్రశ్న

# మన కాలం గురించి బైబిలు ముందే ఏం చెప్పింది?

"ఒక దేశం మీద మరో దేశం, ఒక రాజ్యం మీద మరో రాజ్యం దాడిచేస్తాయి . . . ఇవన్నీ పురిటినొప్పుల లాంటి వేదనలకు ఆరంభం."

మత్తయి 24:7, 8 [1420వ పేజీ]

"చాలామంది అబద్ధ ప్రవక్తలు పుట్టుకొచ్చి, ఎంతోమందిని తప్పుదారి పట్టిస్తారు; చెడుతనం పెరిగిపోవడం వల్ల ఎక్కువమంది ప్రేమ చల్లారిపోతుంది."

మత్తయి 24:11, 12 [1420వ పేజీ]

"మీరు యుద్ధాల గురించి, యుద్ధ వార్తల గురించి విన్నప్పుడు కంగారుపడకండి; ఇవన్నీ జరగాలి, కానీ అంతం అప్పుడే రాదు."

మార్కు 13:7 [1452వ పేజీ]

"తీవ్రమైన భూకంపాలు వస్తాయి. ఒక ప్రాంతం తర్వాత ఇంకో ప్రాంతంలో ఆహారకొరతలు, పెద్దపెద్ద అంటువ్యాధులు వస్తాయి. భయంకరమైన దృశ్యాలు, ఆకాశంలో గొప్ప సూచనలు కనిపిస్తాయి."

లూకా 21:11 [1503వ పేజీ]

“చివరి రోజుల్లో ప్రమాదకరమైన, కష్టమైన కాలాలు వస్తాయి. ఎందుకంటే ఇలాంటి మనుషులు ఉంటారు: తమను తాము ప్రేమించుకునేవాళ్లు, డబ్బును ప్రేమించేవాళ్లు, గొప్పలు చెప్పుకునేవాళ్లు, గర్విష్ఠులు, దూషించేవాళ్లు, తల్లిదండ్రులకు లోబడనివాళ్లు, కృతజ్ఞత లేనివాళ్లు, విశ్వసనీయంగా ఉండనివాళ్లు, మమకారం లేనివాళ్లు, మొండివాళ్లు, లేనిపోనివి కల్పించి చెప్పేవాళ్లు, ఆత్మనిగ్రహం లేనివాళ్లు, క్రూరులు, మంచిని ప్రేమించనివాళ్లు, నమ్మకద్రోహులు, మూర్ఖులు, గర్వంతో ఉబ్బిపోయేవాళ్లు, దేవుణ్ణి కాకుండా సుఖాల్ని ప్రేమించేవాళ్లు, పైకి దైవభక్తి ఉన్నట్టు కనిపించినా, దానికి తగ్గట్టు జీవించనివాళ్లు.”

2 తిమోతి 3:1-5 [1697వ పేజీ]



8వ ప్రశ్న

# మనుషుల కష్టాలకు కారణం దేవుడా?

“సత్యదేవుడు చెడుగా ప్రవర్తించడం, సర్వశక్తిమంతుడు తప్పుచేయడం అసాధ్యం!”

యోబు 34:10 [765వ పేజీ]

“కష్టం వచ్చినప్పుడు ఎవ్వరూ, ‘దేవుడు నన్ను పరీక్షిస్తున్నాడు’ అని అనకూడదు. ఎందుకంటే, చెడ్డవాటితో ఎవ్వరూ దేవుణ్ణి పరీక్షించలేరు, దేవుడు కూడా అలా ఎవ్వర్నీ పరీక్షించడు.”

యాకోబు 1:13 [1720వ పేజీ]

“ఆయనకు మీ మీద శ్రద్ధ ఉంది కాబట్టి మీ ఆందోళనంతా ఆయన మీద వేయండి.”

1 పేతురు 5:7 [1731వ పేజీ]

“కొందరు అనుకుంటున్నట్టు యెహోవా తన వాగ్దానాన్ని నెరవేర్చే విషయంలో ఆలస్యం చేయట్లేదు కానీ మీ విషయంలో ఓర్పు చూపిస్తున్నాడు. ఎందుకంటే ఎవ్వరూ నాశనమవ్వడం ఆయనకు ఇష్టంలేదు. ఆయన, అందరికీ పశ్చాత్తాపపడే అవకాశం దొరకాలని కోరుకుంటున్నాడు.”

2 పేతురు 3:9 [1735వ పేజీ]

9వ ప్రశ్న

# మనుషులు ఎందుకు బాధలు పడుతున్నారు?

---

“వేగం గలవాళ్లు అన్నిసార్లూ పందెంలో గెలవరు, బలవంతులు అన్నిసార్లూ యుద్ధంలో గెలవరు, తెలివిగలవాళ్లకు అన్నిసార్లూ ఆహారం దొరకదు, మేధావులకు అన్నివేళలా సంపదలు ఉండవు, జ్ఞానం గలవాళ్లు అన్నిసార్లూ విజయం సాధించరు; ఎందుకంటే అనుకోని సమయాల్లో, అనుకోని సంఘటనలు వాళ్లందరికీ ఎదురౌతాయి.”

ప్రసంగి 9:11 [978వ పేజీ]

---

“ఒక మనిషి ద్వారా పాపం, పాపం ద్వారా మరణం లోకంలోకి ప్రవేశించాయి. అదేవిధంగా, అందరూ పాపం చేశారు కాబట్టి మరణం అందరికీ వ్యాపించింది.”

రోమీయులు 5:12 [1606వ పేజీ]

---

“అపవాది పనుల్ని నాశనం చేయడానికే దేవుని కుమారుడు వెల్లడి చేయబడ్డాడు.”

1 యోహాను 3:8 [1738వ పేజీ]

---

“లోకమంతా దుష్టుని గుప్పిట్లో ఉంది.”

1 యోహాను 5:19 [1741వ పేజీ]

10వ ప్రశ్న

# భవిష్యత్తు గురించి బైబిలు ఏమని మాటిస్తుంది?

---

“నీతిమంతులు భూమిని స్వాధీనం చేసుకుంటారు, వాళ్లు దానిలో శాశ్వతంగా జీవిస్తారు.”

కీర్తన 37:29 [817వ పేజీ]

---

“భూమి ఎప్పటికీ నిలిచివుంటుంది.”

ప్రసంగి 1:4 [970వ పేజీ]

---

“ఇక ఎప్పుడూ ఉండకుండా మరణాన్ని ఆయన మింగేస్తాడు, సర్వోన్నత ప్రభువైన యెహోవా, ప్రజలందరి ముఖాల మీది కన్నీళ్లను తుడిచేస్తాడు.”

యెషయా 25:8 [1028వ పేజీ]

---

“అప్పుడు గుడ్డివాళ్ల కళ్లు తెరవబడతాయి, చెవిటివాళ్ల చెవులు విప్పబడతాయి. కుంటివాళ్లు జింకలా గంతులేస్తారు, మూగవాళ్ల నాలుక సంతోషంతో కేకలు వేస్తుంది. ఎడారిలో నీళ్లు ఉబుకుతాయి, ఎడారి మైదానంలో కాలువలు పారతాయి.”

యెషయా 35:5, 6 [1043వ పేజీ]

---

“వాళ్ల కళ్లలో నుండి కారే ప్రతీ కన్నీటి బొట్టును ఆయన తుడిచేస్తాడు. మరణం ఇక ఉండదు, దుఃఖం గానీ ఏడుపు గానీ నొప్పి గానీ ఇక ఉండవు. అంతకుముందున్న విషయాలు గతించిపోయాయి.”

ప్రకటన 21:4 [1767వ పేజీ]



“వాళ్లు ఇళ్లు కట్టుకొని వాటిలో నివసిస్తారు, ద్రాక్షతోటలు నాటుకొని వాటి పండ్లు తింటారు. వాళ్లు కట్టుకున్న ఇళ్లలో వేరేవాళ్లు నివసించరు, వాళ్లు నాటుకున్న వాటిని వేరేవాళ్లు తినరు. ఎందుకంటే నా ప్రజల ఆయుష్షు వృక్ష ఆయుష్షు అంత ఉంటుంది, నేను ఎంచుకున్న ప్రజలు తమ చేతుల కష్టాన్ని పూర్తిగా అనుభవిస్తారు.”

యెషయా 65:21, 22 [1092వ పేజీ]

11వ ప్రశ్న

# ఒక వ్యక్తి చనిపోయినప్పుడు ఏం జరుగుతుంది?

---

“వాళ్ల ఊపిరి వెళ్లిపోతుంది, వాళ్లు తిరిగి మట్టికి చేరుకుంటారు; ఆ రోజే వాళ్ల ఆలోచనలు కూడా నశించిపోతాయి.”

కీర్తన 146:4 [918వ పేజీ]

---

“బ్రతికున్నవాళ్లకు తాము చనిపోతామని తెలుసు, కానీ చనిపోయినవాళ్లకు ఏమీ తెలీదు . . . నువ్వు చేయగలిగిన ఏ పనైనా నీ పూర్తి శక్తితో చేయి, ఎందుకంటే నువ్వు వెళ్లే సమాధిలో పని గానీ, ఉపాయం గానీ, జ్ఞానం గానీ, తెలివి గానీ ఉండదు.”

ప్రసంగి 9:5, 10 [978వ పేజీ]

---

“యేసు ఇంకా ఇలా అన్నాడు: ‘మన స్నేహితుడు లాజరు నిద్రపోతున్నాడు, అతన్ని లేపడానికి వెళ్తున్నాను.’ నిజానికి యేసు లాజరు చనిపోయాడని చెప్తున్నాడు. కానీ వాళ్లేమో అతను నిద్రపోయి విశ్రాంతి తీసుకోవడం గురించి యేసు మాట్లాడుతున్నాడని అనుకున్నారు. అప్పుడు యేసు వాళ్లతో స్పష్టంగా ఇలా చెప్పాడు: ‘లాజరు చనిపోయాడు.’ ”

యోహాను 11:11, 13, 14 [1531వ పేజీ]

12వ ప్రశ్న

# చనిపోయినవాళ్ల విషయంలో ఎలాంటి ఆశ ఉంది?

---

“దీనికి ఆశ్చర్యపోకండి. ఒక సమయం రాబోతుంది, అప్పుడు సమాధుల్లో ఉన్న వాళ్లందరూ ఆయన స్వరం విని బయటికి వస్తారు.”

యోహాను 5:28, 29 [1521వ పేజీ]

---

“నీతిమంతుల్ని, అనీతిమంతుల్ని దేవుడు తిరిగి బ్రతికిస్తాడు.”

అపొస్తలుల కార్యాలు 24:15 [1591వ పేజీ]

---

“గొప్పవాళ్లే గానీ, సామాన్యులే గానీ చనిపోయిన వాళ్లందరూ ఆ సింహాసనం ముందు నిలబడి ఉండడం నేను చూశాను. అప్పుడు గ్రంథపు చుట్టలు విప్పబడ్డాయి. అయితే ఇంకో గ్రంథపు చుట్ట విప్పబడింది, అది జీవగ్రంథం. చనిపోయినవాళ్లు గ్రంథపు చుట్టల్లో రాసివున్న వాటి ప్రకారం తమతమ పనుల్ని బట్టి తీర్పు పొందారు. సముద్రం దానిలో ఉన్న మృతుల్ని అప్పగించింది. మరణం, సమాధి వాటిలో ఉన్న మృతుల్ని అప్పగించాయి. వాళ్లలో ప్రతీ ఒక్కరు తమతమ పనుల్ని బట్టి తీర్పు పొందారు.”

ప్రకటన 20:12, 13 [1766, 1767 పేజీలు]

13వ ప్రశ్న

# పని గురించి బైబిలు ఏమంటోంది?

“తన పనిలో నైపుణ్యం ఉన్న వ్యక్తిని చూశావా? అతను సామాన్యుల ముందు కాదు రాజుల ముందు నిలబడతాడు.”

సామెతలు 22:29 [955వ పేజీ]

“దొంగతనం చేసేవాళ్లు ఇకనుండి దొంగతనం చేయకూడదు; బదులుగా కష్టపడి పనిచేయాలి, అవసరంలో ఉన్నవాళ్లకు ఎంతోకొంత ఇవ్వగలిగేలా తమ సొంత చేతులతో నిజాయితీగల పని చేయాలి.”

ఎఫెసీయులు 4:28 [1668వ పేజీ]



“ప్రతీ వ్యక్తి తింటూ తాగుతూ తన కష్టమంతటిని బట్టి సుఖపడాలి. ఇది దేవుడు ఇచ్చిన బహుమతి.”

ప్రసంగి 3:13 [972వ పేజీ]

14వ ప్రశ్న

# మీకున్న వాటిని ఎలా ఉపయోగించాలి?

“సుఖాల్ని ప్రేమించేవాళ్లు పేదవాళ్లౌతారు; ద్రాక్షారసాన్ని, నూనెను ప్రేమించేవాళ్లు ధనవంతులు అవ్వరు.”

సామెతలు 21:17 [953వ పేజీ]

“అప్పు చేసినవాడు అప్పిచ్చినవాడికి దాసుడు.”

సామెతలు 22:7 [954వ పేజీ]

“మీలో ఒక వ్యక్తి భవనం కట్టాలనుకుంటే, దాన్ని పూర్తిచేయడానికి కావాల్సినంత డబ్బు తన దగ్గర ఉందో లేదో చూడడానికి ముందుగా కూర్చొని లెక్కలు వేసుకోడా? అలా లెక్కలు వేసుకోకపోతే, అతను పునాది వేసినా దాన్ని పూర్తి చేయలేకపోవచ్చు. అప్పుడు చూసేవాళ్లందరూ అతన్ని ఎగతాళి చేస్తూ, ‘ఇతను కట్టడం మొదలుపెట్టాడు కానీ పూర్తి చేయలేకపోయాడు’ అంటారు.”

లూకా 14:28-30 [1493వ పేజీ]

“ప్రజలు కడుపునిండా తిన్నాక యేసు తన శిష్యులతో, ‘మిగిలిన ముక్కలు పోగుచేయండి, ఏదీ వృథా కానివ్వకండి’ అన్నాడు.”

యోహాను 6:12 [1522వ పేజీ]

15వ ప్రశ్న

# సంతోషంగా ఉండాలంటే ఏంచేయాలి?

---

“ద్వేషం ఉన్న చోట కొవ్విన ఎద్దు మాంసం తినడం కన్నా ప్రేమ ఉన్న చోట కూరగాయల భోజనం తినడం మంచిది.”

సామెతలు 15:17 [943వ పేజీ]

---

“యెహోవా అనే నేనే నీ దేవుణ్ణి. నీకు ప్రయోజనం కలిగేలా నేనే నీకు బోధిస్తున్నాను, నువ్వు నడవాల్సిన దారిలో నేనే నిన్ను నడిపిస్తున్నాను.”

యెషయా 48:17 [1067వ పేజీ]

---

“దేవుని నిర్దేశం తమకు అవసరమని గుర్తించేవాళ్లు సంతోషంగా ఉంటారు, ఎందుకంటే పరలోక రాజ్యం వాళ్లది.”

మత్తయి 5:3 [1389వ పేజీ]

---

“నిన్ను నువ్వు ప్రేమించుకున్నట్టు నీ పొరుగువాడిని ప్రేమించాలి.”

మత్తయి 22:39 [1417వ పేజీ]

---

“ఇతరులు మీతో ఎలా వ్యవహరించాలని మీరు కోరుకుంటారో మీరూ వాళ్లతో అలాగే వ్యవహరించండి.”

లూకా 6:31 [1474వ పేజీ]

---

“దేవుని వాక్యాన్ని విని, పాటించేవాళ్లు . . . సంతోషంగా ఉంటారు!”

లూకా 11:28 [1486వ పేజీ]

“ఒక వ్యక్తికి చాలా ఆస్తిపాస్తులు ఉన్నా, అవి అతనికి జీవాన్ని ఇవ్వవు.”

లూకా 12:15 [1488వ పేజీ]

“కాబట్టి మనకు ఆహారం, బట్టలు ఉంటే చాలు, వాటితో తృప్తిపడదాం.”

1 తిమోతి 6:8 [1694వ పేజీ]



“తీసుకోవడంలో కన్నా ఇవ్వడంలోనే ఎక్కువ సంతోషం ఉంది.”

అపొస్తలుల కార్యాలు 20:35 [1585వ పేజీ]

16వ ప్రశ్న

# ఆందోళనను తట్టుకోవడం ఎలా?

---

“నీ భారం యెహోవా మీద వేయి, ఆయనే నిన్ను ఆదుకుంటాడు. నీతిమంతుల్ని ఆయన ఎన్నడూ పడిపోనివ్వడు.”

కీర్తన 55:22 [833వ పేజీ]

---

“శ్రద్ధ గలవాళ్ల ప్రణాళికలు ఖచ్చితంగా విజయానికి నడిపిస్తాయి, తొందరపాటుగా పనిచేసే వాళ్లంతా ఖచ్చితంగా పేదవాళ్లౌతారు.”

సామెతలు 21:5 [952వ పేజీ]

---

“భయపడకు, నేను నీకు తోడుగా ఉన్నాను. ఆందోళనపడకు, ఎందుకంటే నేను నీ దేవుణ్ణి. నేను నిన్ను బలపరుస్తాను, అవును, నీకు సహాయం చేస్తాను, నీతి అనే నా కుడిచేతితో నిన్ను గట్టిగా పట్టుకొని ఉంటాను.”

యెషయా 41:10 [1052వ పేజీ]

---

“మీలో ఎవరైనా ఆందోళన పడడం వల్ల మీ ఆయుష్షును కాస్తయినా పెంచుకోగలరా?”

మత్తయి 6:27 [1392వ పేజీ]

---

“అందుకే రేపటి గురించి ఎప్పుడూ ఆందోళన పడకండి, రేపుండే ఆందోళనలు రేపు ఉంటాయి, ఏ రోజు సమస్యలు ఆ రోజుకు చాలు.”

మత్తయి 6:34 [1392వ పేజీ]

‘ఏవి ఎక్కువ ప్రాముఖ్యమైనవో పరిశీలించి తెలుసుకోండి.’

ఫిలిప్పీయులు 1:10 [1671వ పేజీ]

“ఏ విషయం గురించీ ఆందోళన పడకండి. కానీ ప్రతీ విషయంలో ప్రార్థనల ద్వారా, అభ్యర్థనల ద్వారా మీ విన్నపాలు దేవునికి తెలియజేయండి, అలాగే కృతజ్ఞతలు చెప్పండి; అప్పుడు, మానవ అవగాహనకు మించిన దేవుని శాంతి క్రీస్తుయేసు ద్వారా మీ హృదయాలకు, మీ మనసులకు కాపలా ఉంటుంది.”

ఫిలిప్పీయులు 4:6, 7 [1675వ పేజీ]



17వ ప్రశ్న

# బైబిలు మీ కుటుంబానికి ఎలా సహాయం చేస్తుంది?

## భర్తలు/తండ్రులు

“అలాగే భర్తలు కూడా తమ సొంత శరీరాన్ని ప్రేమించుకున్నట్టు తమ భార్యల్ని ప్రేమించాలి. తన భార్యను ప్రేమించే వ్యక్తి తనను తాను ప్రేమించుకుంటున్నాడు. ఏ మనిషీ తన శరీరాన్ని ద్వేషించుకోడు కానీ దాన్ని పోషించి, సంరక్షించుకుంటాడు . . . మీలో ప్రతీ ఒక్కరు తనను తాను ప్రేమించుకున్నట్టు తన భార్యను ప్రేమించాలి.”

ఎఫెసీయులు 5:28, 29, 33 [1669వ పేజీ]

“తండ్రులారా, మీ పిల్లలకు కోపం తెప్పించకండి; బదులుగా యెహోవా నిర్దేశాల ప్రకారం క్రమశిక్షణను, ఉపదేశాన్ని ఇస్తూ వాళ్లను పెంచండి.”

ఎఫెసీయులు 6:4 [1670వ పేజీ]

## భార్యలు

‘భార్యకు తన భర్త మీద ప్రగాఢ గౌరవం ఉండాలి.’

ఎఫెసీయులు 5:33 [1669వ పేజీ]

“భార్యలారా, మీ భర్తలకు లోబడివుండండి. ప్రభువు శిష్యులు అలా చేయడం సరైనది.”

కొలొస్సయులు 3:18 [1680వ పేజీ]

## పిల్లలు

“పిల్లలారా, ప్రభువు ఇష్టానికి అనుగుణంగా మీ అమ్మానాన్నల మాట వినండి, ఇది దేవుని దృష్టికి సరైనది. వాగ్దానంతో పాటు ఇవ్వబడిన మొదటి ఆజ్ఞ ఇదే: ‘నువ్వు మీ అమ్మానాన్నల్ని గౌరవించు. అప్పుడు నీ జీవితం బాగుంటుంది, నువ్వు భూమ్మీద ఎక్కువకాలం జీవిస్తావు.’”

ఎఫెసీయులు 6:1-3 [1669, 1670 పేజీలు]

“పిల్లలారా, ప్రతీ విషయంలో మీ అమ్మానాన్నల మాట వినండి. ఇది ప్రభువుకు ఇష్టం.”

కొలొస్సయులు 3:20 [1680వ పేజీ]

18వ ప్రశ్న

# దేవునికి మీరెలా దగ్గర కావచ్చు?

---

“ప్రార్థనలు వినే దేవా, అన్నిరకాల ప్రజలు నీ దగ్గరికి వస్తారు.”

కీర్తన 65:2 [839వ పేజీ]

---

“నీ నిండు హృదయంతో యెహోవా మీద నమ్మకం ఉంచు, నీ సొంత అవగాహన మీద ఆధారపడకు. నీ మార్గాలన్నిట్లో ఆయన్ని పరిగణనలోకి తీసుకో, అప్పుడు ఆయన నీ జీవితాన్ని సఫలం చేస్తాడు.”

సామెతలు 3:5, 6 [926వ పేజీ]

---

“ఒకేఒక్క సత్యదేవుడివైన నిన్నూ, నువ్వు పంపించిన యేసుక్రీస్తునూ తెలుసుకోవడమే శాశ్వత జీవితం.”

యోహాను 17:3 [1541వ పేజీ]

---

“నిజానికి, [దేవుడు] మనలో ఏ ఒక్కరికీ దూరంగా లేడు.”

అపొస్తలుల కార్యాలు 17:27 [1580వ పేజీ]

---

“మీ ప్రేమ సరైన జ్ఞానం, మంచి వివేచనలతో పాటు అంతకంతకూ పెరగాలని నేను ప్రార్థిస్తూ ఉన్నాను.”

ఫిలిప్పీయులు 1:9 [1671వ పేజీ]

"మీలో ఎవరికైనా తెలివి తక్కువగా ఉంటే అతను దేవుణ్ణి అడుగుతూ ఉండాలి, అది అతనికి ఇవ్వబడుతుంది. ఎందుకంటే ఆయన కోప్పడకుండా అందరికీ ఉదారంగా ఇస్తాడు."

యాకోబు 1:5 [1720వ పేజీ]

---

"దేవునికి దగ్గరవ్వండి, అప్పుడు ఆయన మీకు దగ్గరౌతాడు. పాపులారా, మీ చేతులు శుభ్రం చేసుకోండి; చంచల స్వభావం గలవాళ్లారా, మీ హృదయాల్ని శుద్ధి చేసుకోండి."

యాకోబు 4:8 [1723వ పేజీ]

---

"దేవుణ్ణి ప్రేమించడమంటే ఆయన ఆజ్ఞల్ని పాటించడమే; ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు."

1 యోహాను 5:3 [1740వ పేజీ]

19వ ప్రశ్న

# బైబిల్లోని ఏ పుస్తకాల్లో ఏముంది?

## హీబ్రూ లేఖనాలు (“పాత నిబంధన”)

### మొదటి ఐదు కాండాలు (5 పుస్తకాలు):

**ఆదికాండం, నిర్గమకాండం, లేవీయకాండం, సంఖ్యాకాండం, ద్వితీయోపదేశకాండం**
సృష్టి నుండి ప్రాచీన ఇశ్రాయేలు జనం మొదలయ్యే వరకు

### చారిత్రక పుస్తకాలు (12 పుస్తకాలు):

**యెహోషువ, న్యాయాధిపతులు, రూతు**
ఇశ్రాయేలీయులు వాగ్దాన దేశంలోకి వెళ్లడం, ఆ తర్వాత జరిగిన సంఘటనలు

**1వ, 2వ సమూయేలు; 1వ, 2వ రాజులు; 1వ, 2వ దినవృత్తాంతాలు**
యెరూషలేము నాశనమయ్యే వరకు ఇశ్రాయేలు జనం చరిత్ర

**ఎజ్రా, నెహెమ్యా, ఎస్తేరు**
బబులోను చెర నుండి తిరిగొచ్చిన తర్వాత యూదుల చరిత్ర

### కావ్య పుస్తకాలు (5 పుస్తకాలు):

**యోబు, కీర్తనలు, సామెతలు, ప్రసంగి, పరమగీతం**
జ్ఞాన వాక్కులు, గీతాల కూర్పు

### ప్రవచన పుస్తకాలు (17 పుస్తకాలు):

**యెషయా, యిర్మీయా, విలాపవాక్యాలు, యెహెజ్కేలు, దానియేలు, హోషేయ, యోవేలు, ఆమోసు, ఓబద్యా, యోనా, మీకా, నహూము, హబక్కూకు, జెఫన్యా, హగ్గయి, జెకర్యా, మలాకీ**
దేవుని ప్రజల గురించిన ప్రవచనాలు, లేదా ముందే చెప్పిన విషయాలు

## క్రైస్తవ గ్రీకు లేఖనాలు (“కొత్త నిబంధన”)

### నాలుగు సువార్తలు (4 పుస్తకాలు):

**మత్తయి, మార్కు, లూకా, యోహాను**
యేసు జీవితం, పరిచర్య గురించిన చరిత్ర

### అపొస్తలుల కార్యాలు (1 పుస్తకం):

క్రైస్తవ సంఘం మొదలవడం, మిషనరీ పని గురించిన చరిత్ర

### ఉత్తరాలు (21 పుస్తకాలు):

**రోమీయులు, 1వ, 2వ కొరింథీయులు, గలతీయులు, ఎఫెసీయులు, ఫిలిప్పీయులు, కొలొస్సయులు, 1వ, 2వ థెస్సలొనీకయులు**
ఆయా క్రైస్తవ సంఘాలకు రాసిన ఉత్తరాలు

**1వ, 2వ తిమోతి, తీతు, ఫిలేమోను**
ఆయా క్రైస్తవులకు రాసిన ఉత్తరాలు

**హెబ్రీయులు, యాకోబు, 1వ, 2వ పేతురు, 1వ, 2వ, 3వ యోహాను, యూదా**
క్రైస్తవులకు మామూలు ఉత్తరాలు

### ప్రకటన (1 పుస్తకం):

అపొస్తలుడైన యోహానుకు వచ్చిన ప్రవచనాత్మక దర్శనాల పరంపర

20వ ప్రశ్న

# ఎక్కువ ప్రయోజనం పొందాలంటే బైబిల్ని ఎలా చదవాలి?

## బైబిలు చదువుతున్నప్పుడు ఈ ప్రశ్నల గురించి ఆలోచించండి:

ఇది యెహోవా దేవుని గురించి నాకు ఏమి చెప్తుంది?

లేఖనాల్లోని ఈ భాగం బైబిలు సందేశంతో ఎలా ముడిపడి ఉంది?

దీన్ని నా జీవితంలో ఎలా పాటించవచ్చు?

ఈ లేఖనాల్ని ఇతరులకు సహాయం చేయడానికి ఎలా ఉపయోగించవచ్చు?

“నీ వాక్యం నా పాదానికి దీపం,
నా త్రోవకు వెలుగు.”
కీర్తన 119:105

[900వ పేజీ]



# ముందుమాట

పవిత్ర బైబిలు ద్వారా దేవుడు మనందరితో మాట్లాడుతున్నాడు. దాని రచయిత గురించి తెలుసుకోవాలంటే మనం దాన్ని చదవాలి. (యోహాను 17:3; 2 తిమోతి 3:16) దానిలోని పేజీల ద్వారా యెహోవా దేవుడు మనుషుల విషయంలో, వాళ్లు నివసిస్తున్న భూమి విషయంలో తన ఉద్దేశం ఏమిటో తెలియజేస్తున్నాడు.—ఆదికాండం 3:15; ప్రకటన 21:3, 4.

ప్రజల జీవితాల మీద బైబిలు చూపించినంత ప్రభావం వేరే ఏ పుస్తకం చూపించలేదు. యెహోవాకున్న ప్రేమ, కరుణ, కనికరం అనే లక్షణాలు చూపించేలా బైబిలు మనల్ని కదిలిస్తుంది. అది, అత్యంత ఘోరమైన కష్టాల్ని కూడా సహించేలా సహాయం చేస్తూ ప్రజల్లో ఆశను నింపుతుంది. ఈ లోకంలోని ఏయే విషయాలు దేవుని పరిపూర్ణ ఇష్టానికి అనుగుణంగా లేవో అది తెలియజేస్తూ ఉంది.—కీర్తన 119:105; హెబ్రీయులు 4:12; 1 యోహాను 2:15-17.

బైబిలు మొదట హీబ్రూ, అరామిక్, గ్రీకు భాషల్లో రాయబడి, ఆ తర్వాత వేరే భాషల్లోకి అనువదించబడింది. ఇప్పుడు పూర్తి బైబిలు లేదా అందులోని కొంతభాగం 3,000 కన్నా ఎక్కువ భాషల్లో ఉంది. ఇప్పటివరకు ఉన్న పుస్తకాల్లో అన్నిటికన్నా ఎక్కువ భాషల్లోకి అనువదించబడి, ఎక్కువమందికి అందుబాటులో ఉన్న పుస్తకం అదే. మనం అంతకన్నా తక్కువ ఆశించలేం. ఎందుకంటే బైబిలు ప్రవచనం ఇలా చెప్తుంది: "అన్నిదేశాల ప్రజలకు సాక్ష్యంగా ఉండేలా, ఈ రాజ్య సువార్త [బైబిల్లో ఉన్న ముఖ్య సందేశం] భూమంతటా ప్రకటించబడుతుంది. ఆ తర్వాత అంతం వస్తుంది."—మత్తయి 24:14.

బైబిలు సందేశం ఎంత ప్రాముఖ్యమైందో గుర్తించడం వల్ల మేము మూలపాఠానికి నమ్మకంగా ఉండడంతో పాటు స్పష్టంగా, చదవడానికి తేలిగ్గా ఉన్న అనువాదం తయారు చేయాలనే లక్ష్యంతో పనిచేశాం. అనువదించేటప్పుడు పాటించిన కొన్ని సూత్రాల గురించి, ఈ అనువాదం ప్రత్యేకతను తెలిపే కొన్ని విషయాల గురించి అనుబంధంలోని "బైబిలు అనువాద సూత్రాలు," "ఈ అనువాదంలోని ప్రత్యేకతలు," "బైబిలు మన వరకు ఎలా వచ్చింది?" అనే ఆర్టికల్స్‌లో ఉంది.

యెహోవా దేవుణ్ణి ప్రేమించి, ఆయన్ని ఆరాధించేవాళ్లు దేవుని వాక్య అనువాదం ఖచ్చితంగా, అర్థమయ్యేలా ఉండాలని కోరుకుంటారు. (1 తిమోతి 2:4) అందుకే, కొత్త లోక అనువాదం బైబిల్ని వీలైనన్ని ఎక్కువ భాషల్లోకి అనువదించాలనే మా ఉద్దేశానికి అనుగుణంగా దీన్ని తెలుగు భాషలో కూడా తయారుచేశాం. ప్రియ పాఠకులారా, మీరు దేవుణ్ణి "వెతికి . . . కనుక్కోవాలని" కృషి చేస్తుండగా, పవిత్ర లేఖనాల ఈ అనువాదం మీకు చక్కగా ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాం, ప్రార్థిస్తున్నాం.—అపొస్తలుల కార్యాలు 17:27.

కొత్త లోక బైబిలు అనువాద కమిటీ

# పుస్తకాల పేర్లు, వరుసక్రమం

## హీబ్రూ, అరామిక్ లేఖనాలు


| పుస్తకం | చిన్నపేరు | పేజీ |
|---|---|---|
| ఆదికాండం | ఆది | 41 |
| నిర్గమకాండం | నిర్గ | 114 |
| లేవీయకాండం | లేవీ | 176 |
| సంఖ్యాకాండం | సం | 220 |
| ద్వితీయోపదేశకాండం | ద్వితీ | 281 |
| యెహోషువ | యెహో | 335 |
| న్యాయాధిపతులు | న్యా | 370 |
| రూతు | రూతు | 405 |
| 1 సమూయేలు | 1స | 410 |
| 2 సమూయేలు | 2స | 457 |
| 1 రాజులు | 1రా | 497 |
| 2 రాజులు | 2రా | 542 |
| 1 దినవృత్తాంతాలు | 1ది | 586 |
| 2 దినవృత్తాంతాలు | 2ది | 628 |
| ఎజ్రా | ఎజ్రా | 678 |
| నెహెమ్యా | నెహె | 691 |
| ఎస్తేరు | ఎస్తే | 712 |
| యోబు | యోబు | 723 |
| కీర్తనలు | కీర్త | 777 |
| సామెతలు | సామె | 921 |
| ప్రసంగి | ప్రస | 968 |
| పరమగీతం | పర | 981 |
| యెషయా | యెష | 990 |
| యిర్మీయా | యిర్మీ | 1095 |
| విలాపవాక్యాలు | విలా | 1189 |
| యెహెజ్కేలు | యెహె | 1200 |
| దానియేలు | దాని | 1274 |
| హోషేయ | హోషే | 1297 |
| యోవేలు | యోవే | 1313 |
| ఆమోసు | ఆమో | 1319 |
| ఓబద్యా | ఓబ | 1332 |
| యోనా | యోనా | 1334 |
| మీకా | మీకా | 1337 |
| నహూము | నహూ | 1346 |
| హబక్కూకు | హబ | 1350 |
| జెఫన్యా | జెఫ | 1355 |
| హగ్గయి | హగ్గ | 1360 |
| జెకర్యా | జెక | 1362 |
| మలాకీ | మలా | 1377 |


## క్రైస్తవ గ్రీకు లేఖనాలు


| పుస్తకం | చిన్నపేరు | పేజీ |
|---|---|---|
| మత్తయి | మత్త | 1382 |
| మార్కు | మార్కు | 1430 |
| లూకా | లూకా | 1459 |
| యోహాను | యోహా | 1511 |
| అపొస్తలుల కార్యాలు | అపొ | 1548 |
| రోమీయులు | రోమా | 1599 |
| 1 కొరింథీయులు | 1కొ | 1621 |
| 2 కొరింథీయులు | 2కొ | 1641 |
| గలతీయులు | గల | 1656 |
| ఎఫెసీయులు | ఎఫె | 1663 |
| ఫిలిప్పీయులు | ఫిలి | 1671 |
| కొలొస్సయులు | కొలొ | 1676 |
| 1 థెస్సలొనీకయులు | 1థె | 1681 |
| 2 థెస్సలొనీకయులు | 2థె | 1686 |
| 1 తిమోతి | 1తి | 1688 |
| 2 తిమోతి | 2తి | 1695 |
| తీతు | తీతు | 1699 |
| ఫిలేమోను | ఫిలే | 1702 |
| హెబ్రీయులు | హెబ్రీ | 1703 |
| యాకోబు | యాకో | 1719 |
| 1 పేతురు | 1పే | 1725 |
| 2 పేతురు | 2పే | 1731 |
| 1 యోహాను | 1యో | 1735 |
| 2 యోహాను | 2యో | 1741 |
| 3 యోహాను | 3యో | 1742 |
| యూదా | యూదా | 1743 |
| ప్రకటన | ప్రక | 1745 |



బైబిలు పుస్తకాల పట్టిక ........ 1770
బైబిలు పదాల అకారాది పట్టిక ........ 1772
బైబిలు పదాల పదకోశం ........ 1822
అనుబంధం A ........ 1847
అనుబంధం B ........ 1893

# ఆదికాండం

విషయసూచిక

1 ఆకాశాన్ని, భూమిని సృష్టించడం (1, 2)
ఆరు రోజుల్లో భూమిని సిద్ధం చేయడం (3-31)
1వ రోజు: వెలుగు; పగలు, రాత్రి (3-5)
2వ రోజు: విశాలం (6-8)
3వ రోజు: ఆరిన నేల, మొక్కలు (9-13)
4వ రోజు: ఆకాశ జ్యోతులు (14-19)
5వ రోజు: చేపలు, పక్షులు (20-23)
6వ రోజు: భూజంతువులు, మనుషులు (24-31)

2 ఏడో రోజున దేవుడు విశ్రాంతి తీసుకోవడం (1-3)
యెహోవా దేవుడు భూమ్యాకాశాల సృష్టికర్త (4)
ఏదెను తోటలో పురుషుడు, స్త్రీ (5-25)
మట్టితో మనిషిని చేయడం (7)
తెలివినిచ్చే చెట్టును నిషేధించడం (15-17)
స్త్రీని సృష్టించడం (18-25)

3 పాపం పుట్టుక (1-13)
మొదటి అబద్ధం (4, 5)
తిరుగుబాటుదారుల మీద యెహోవా తీర్పు (14-24)
స్త్రీ సంతానం గురించి ప్రవచించడం (15)
ఏదెను తోట నుండి వెళ్లగొట్టడం (23, 24)

4 కయీను, హేబెలు (1-16)
కయీను వంశస్థులు (17-24)
షేతు, అతని కుమారుడు ఎనోషు (25, 26)

5 ఆదాము నుండి నోవహు వరకు (1-32)
ఆదాముకు కుమారులు, కూతుళ్లు పుట్టారు (4)
హనోకు దేవునితో నడిచాడు (21-24)

6 దేవుని కుమారులు భూమ్మీది స్త్రీలను పెళ్లి చేసుకోవడం (1-3)
నెఫీలీయులు పుట్టారు (4)
మనుషుల చెడుతనం చూసి యెహోవా నొచ్చుకున్నాడు (5-8)
ఓడను తయారుచేయమని నోవహుకు ఆజ్ఞాపించడం (9-16)
జలప్రళయం రాబోతుందని దేవుడు ప్రకటించడం (17-22)

7 ఓడలోకి వెళ్లడం (1-10)
భూవ్యాప్త జలప్రళయం (11-24)

8 జలప్రళయపు నీళ్లు తగ్గడం (1-14)
పావురాన్ని బయటికి పంపడం (8-12)
ఓడలో నుండి బయటికి రావడం (15-19)
భూమి విషయంలో దేవుని వాగ్దానం (20-22)

9 మానవాళికి నిర్దేశాలు (1-7)
రక్తం గురించిన నియమం (4-6)
ఇంద్రధనుస్సు ఒప్పందం (8-17)
నోవహు వంశస్థుల గురించిన ప్రవచనాలు (18-29)

10 జనాల జాబితా (1-32)
యాపెతు వంశస్థులు (2-5)
హాము వంశస్థులు (6-20)
నిమ్రోదు యెహోవాను వ్యతిరేకించడం (8-12)
షేము వంశస్థులు (21-31)

11 బాబెలు గోపురం (1-4)
యెహోవా భాషను తారుమారు చేయడం (5-9)
షేము నుండి అబ్రాము వరకు (10-32)
తెరహు కుటుంబం (27)
అబ్రాము ఊరును విడిచివెళ్లడం (31)

12 అబ్రాము హారాను నుండి కనానుకు బయల్దేరడం (1-9)
అబ్రాముకు దేవుని వాగ్దానం (7)
ఐగుప్తులో అబ్రాము, శారయి (10-20)

13 అబ్రాము కనానుకు తిరిగెళ్లడం (1-4)
అబ్రాము, లోతు వేరైపోయారు (5-13)
దేవుడు తన వాగ్దానాన్ని అబ్రాముకు మళ్లీ చెప్పడం (14-18)

14 అబ్రాము లోతును కాపాడడం (1-16)
మెల్కీసెదెకు అబ్రామును దీవించడం (17-24)

15 అబ్రాముతో దేవుని ఒప్పందం (1-21)
400 ఏళ్ల బానిసత్వం గురించిన ప్రవచనం (13)
దేవుడు తన వాగ్దానాన్ని అబ్రాముకు మళ్లీ చెప్పడం (18-21)

16 హాగరు, ఇష్మాయేలు (1-16)

17 అబ్రాహాము అనేక జనాలకు తండ్రి అవుతాడు (1-8)
అబ్రాము పేరు అబ్రాహాముగా మారడం (5)
సున్నతి ఒప్పందం (9-14)
శారయి పేరు శారాగా మారడం (15-17)
ఇస్సాకు పుడతాడని వాగ్దానం (18-27)

18 ముగ్గురు దేవదూతలు అబ్రాహామును సందర్శించడం (1-8)
శారాకు కుమారుడు పుడతాడని వాగ్దానం; ఆమె నవ్వడం (9-15)
సొదొమ గురించి అబ్రాహాము వేడుకోవడం (16-33)

19 దేవదూతలు లోతును సందర్శించడం (1-11)
లోతును, అతని కుటుంబాన్ని త్వరపెట్టడం (12-22)
సొదొమ, గొమొర్రాల నాశనం (23-29)
లోతు భార్య ఉప్పు స్తంభం అవ్వడం (26)
లోతు, అతని కూతుళ్లు (30-38)
మోయాబీయుల, అమ్మోనీయుల ఆరంభం (37, 38)

20 అబీమెలెకు నుండి శారా కాపాడబడడం (1-18)

21 ఇస్సాకు పుట్టడం (1-7)
ఇష్మాయేలు ఇస్సాకును ఎగతాళి చేయడం (8, 9)
హాగరును, ఇష్మాయేలును పంపించేయడం (10-21)
అబీమెలెకుతో అబ్రాహాము ఒప్పందం (22-34)

22 ఇస్సాకును బలి ఇవ్వమని అబ్రాహామును అడగడం (1-19)
అబ్రాహాము సంతానం వల్ల దీవెన (15-18)
రిబ్కా కుటుంబం (20-24)

23 శారా మరణం, సమాధుల స్థలం (1-20)

24 ఇస్సాకుకు భార్యను వెతకడం (1-58)
రిబ్కా ఇస్సాకును కలవడానికి వెళ్లడం (59-67)

25 అబ్రాహాము మళ్లీ పెళ్లి చేసుకోవడం (1-6)
అబ్రాహాము మరణం (7-11)
ఇష్మాయేలు కుమారులు (12-18)
యాకోబు, ఏశావు పుట్టడం (19-26)
ఏశావు జ్యేష్ఠత్వపు హక్కును అమ్మేయడం (27-34)

26 గెరారులో ఇస్సాకు, రిబ్కా (1-11)
దేవుని వాగ్దానం ఇస్సాకుతో ఖరారు (3-5)
బావుల గురించి గొడవ (12-25)
అబీమెలెకుతో ఇస్సాకు ఒప్పందం (26-33)
హిత్తీయులైన ఏశావు ఇద్దరు భార్యలు (34, 35)

27 ఇస్సాకు దీవెనను యాకోబు పొందడం (1-29)
దీవెన కోసం ఏశావు ప్రయత్నిస్తాడు కానీ పశ్చాత్తాపపడడు (30-40)
యాకోబు మీద ఏశావు శత్రుభావం (41-46)

28 ఇస్సాకు యాకోబును పద్దనరాముకు పంపడం (1-9)
బేతేలు దగ్గర యాకోబు కల (10-22)
దేవుని వాగ్దానం యాకోబుతో ఖరారు (13-15)

29 యాకోబు రాహేలును కలవడం (1-14)
యాకోబు రాహేలు ప్రేమలో పడడం (15-20)
యాకోబు లేయాను, రాహేలును పెళ్లిచేసుకోవడం (21-29)
యాకోబుకు లేయా ద్వారా పుట్టిన నలుగురు కుమారులు: రూబేను, షిమ్యోను, లేవి, యూదా (30-35)

30 బిల్హాకు దాను, నఫ్తాలి పుట్టారు (1-8)
జిల్పాకు గాదు, ఆషేరు పుట్టారు (9-13)

లేయాకు ఇశ్శాఖారు, జెబూలూను పుట్టారు (14-21)

రాహేలుకు యోసేపు పుట్టాడు (22-24)

యాకోబు మందలు వర్ధిల్లడం (25-43)

31 యాకోబు రహస్యంగా కనానుకు బయల్దేరడం (1-18)

లాబాను యాకోబును కలవడం (19-35)

యాకోబు లాబానుతో ఒప్పందం చేసుకోవడం (36-55)

32 యాకోబుకు దేవదూతలు ఎదురవ్వడం (1, 2)

యాకోబు ఏశావును కలవడానికి సిద్ధపడడం (3-23)

యాకోబు దేవదూతతో కుస్తీ పడడం (24-32)

యాకోబు పేరు ఇశ్రాయేలుగా మారడం (28)

33 యాకోబు ఏశావును కలవడం (1-16)

యాకోబు షెకెముకు ప్రయాణించడం (17-20)

34 దీనా చెరచబడడం (1-12)

యాకోబు కుమారులు మోసపూరితంగా ప్రవర్తించడం (13-31)

35 యాకోబు అన్యదేవతల విగ్రహాల్ని తీసిపారేయించడం (1-4)

యాకోబు బేతేలుకు తిరిగిరావడం (5-15)

బెన్యామీను పుట్టడం; రాహేలు చనిపోవడం (16-20)

ఇశ్రాయేలు 12 మంది కుమారులు (21-26)

ఇస్సాకు మరణం (27-29)

36 ఏశావు వంశస్థులు (1-30)

ఎదోము రాజులు, షేక్‌లు (31-43)

37 యోసేపు కలలు (1-11)

యోసేపు, అసూయపరులైన అతని సహోదరులు (12-24)

యోసేపును బానిసగా అమ్మేయడం (25-36)

38 యూదా, తామారు (1-30)

39 పోతీఫరు ఇంట్లో యోసేపు (1-6)

యోసేపు పోతీఫరు భార్యకు అడ్డుచెప్పడం (7-20)

చెరసాలలో యోసేపు (21-23)

40 ఖైదీల కలలకు యోసేపు అర్థం చెప్పడం (1-19)

"కలల అర్థం చెప్పగలిగేది దేవుడే" (8)

ఫరో పుట్టినరోజు విందు (20-23)

41 ఫరో కలలకు యోసేపు అర్థం చెప్పడం (1-36)

ఫరో యోసేపును హెచ్చించడం (37-46ఎ)

యోసేపు ఆహార నిర్వహణ (46బి-57)

42 యోసేపు సహోదరులు ఐగుప్తుకు వెళ్లడం (1-4)

యోసేపు తన సహోదరుల్ని కలవడం, పరీక్షించడం (5-25)

యోసేపు సహోదరులు యాకోబు దగ్గరికి తిరిగిరావడం (26-38)

43 యోసేపు సహోదరులు రెండోసారి ఐగుప్తుకు వెళ్లడం; బెన్యామీనుతో (1-14)

యోసేపు మళ్లీ తన సహోదరుల్ని కలవడం (15-23)

యోసేపు తన సహోదరులతో విందు ఆరగించడం (24-34)

44 బెన్యామీను సంచిలో యోసేపు వెండి గిన్నె (1-17)

యూదా బెన్యామీను గురించి వేడుకోవడం (18-34)

45 యోసేపు తానెవరో చెప్పడం (1-15)

యోసేపు సహోదరులు యాకోబు కోసం తిరిగెళ్లడం (16-28)

46 యాకోబు, అతని ఇంటివాళ్లు ఐగుప్తుకు తరలి వెళ్లడం (1-7)

ఐగుప్తుకు తరలివెళ్లిన వాళ్ల పేర్లు (8-27)

గోషెనులో యోసేపు యాకోబును కలవడం (28-34)

47 యాకోబు ఫరోను కలవడం (1-12)

యోసేపు తెలివైన నిర్వహణ (13-26)

ఇశ్రాయేలు గోషెనులో స్థిరపడడం (27-31)

48 యోసేపు ఇద్దరు కుమారుల్ని యాకోబు దీవించడం (1-12)

ఎఫ్రాయిము మనష్షే కన్నా గొప్ప దీవెన పొందడం (13-22)

49 మరణశయ్యపై యాకోబు ప్రవచనం (1-28)

షిలోహు యూదా వంశంలో వస్తాడు (10)

తనను పాతిపెట్టడం గురించి యాకోబు నిర్దేశాలివ్వడం (29-32)
యాకోబు మరణం (33)
50 యోసేపు యాకోబును కనానులో పాతిపెట్టడం (1-14)
క్షమించానని యోసేపు భరోసా ఇవ్వడం (15-21)
యోసేపు చివరి రోజులు, మరణం (22-26)
తన ఎముకల గురించి యోసేపు ఇచ్చిన ఆజ్ఞ (25)

**1** మొదట్లో దేవుడు ఆకాశాన్ని,* భూమిని
సృష్టించాడు.[a]
**2** భూమి ఖాళీగా, పనికిరాకుండా ఉండేది;
చీకటి అగాధ జలాల్ని*[b] కమ్ముకొని ఉండేది;
దేవుని చురుకైన శక్తి#[c] నీళ్ల మీద[d] అటూఇటూ
కదులుతూ ఉండేది.
**3** దేవుడు, "వెలుగు కలగాలి" అన్నాడు.
అప్పుడు వెలుగు కలిగింది.[e] **4** ఆ తర్వాత,
దేవుడు వెలుగును చూసినప్పుడు అది బాగుంది.
దేవుడు వెలుగును చీకటి నుండి వేరు
చేయడం మొదలుపెట్టాడు. **5** దేవుడు వెలు
గును పగలు అని, చీకటిని రాత్రి[f] అని పిలి
చాడు. సాయంకాలమైంది, ఉదయమైంది; ఇది
మొదటి రోజు.
**6** తర్వాత దేవుడు, "జలాల మధ్య విశాలం[g]
ఏర్పడాలి; ఆ జలాలు, ఈ జలాలు వేరవ్వాలి"
అన్నాడు.[h] **7** ఆ తర్వాత దేవుడు విశాలాన్ని
చేసి, దానికి కింద ఉన్న జలాల్ని దానికి పైనున్న
జలాల నుండి వేరు చేయడం మొదలుపెట్టాడు.[i]
అది అలాగే జరిగింది. **8** దేవుడు ఆ విశా
లాన్ని ఆకాశం అని పిలిచాడు. సాయంకాల
మైంది, ఉదయమైంది; ఇది రెండో రోజు.
**9** తర్వాత దేవుడు, "ఆకాశం కింద ఉన్న
జలాలు ఒకచోటికి చేరాలి, ఆరిన నేల కని
పించాలి" అన్నాడు.[j] అది అలాగే జరిగింది.
**10** దేవుడు ఆరిన నేలను భూమి అని,[k] ఒకచో
టికి చేరిన జలాల్ని సముద్రాలు అని పిలిచాడు.[l]
దేవుడు దాన్ని చూసినప్పుడు అది బాగుంది.[m]

**1వ అధ్యా.**
a కీర్త 102:25; యెష 42:5; యెష 45:18; రోమా 1:20; హెబ్రీ 1:10; ప్రక 4:11; ప్రక 10:6
b సామె 8:27, 28
c కీర్త 33:6; యెష 40:26
d కీర్త 104:5, 6
e యెష 45:7; 2కొ 4:6
f ఆది 8:22
g ఆది 1:20
h 2పే 3:5
i ఆది 7:11; సామె 8:27, 28
j యోబు 38:8, 11; కీర్త 104:6-9; కీర్త 136:6
k కీర్త 95:5
l సామె 8:29
m ద్వితీ 32:4

**2వ వరుస**
a కీర్త 104:14
b కీర్త 104:19
c ద్వితీ 4:19
d ఆది 8:22
e కీర్త 136:7, 8
f కీర్త 8:3; యిర్మీ 31:35
g కీర్త 74:16
h ఆది 2:19

**11** తర్వాత దేవుడు, "భూమి వాటివాటి జాతుల
ప్రకారం గడ్డిని, మొక్కల్ని, చెట్లను మొలిపిం
చాలి. మొక్కలు విత్తనాల్ని, చెట్లు విత్తనాలున్న
పండ్లను ఇస్తాయి" అన్నాడు. అది అలాగే జరి
గింది. **12** అప్పుడు భూమి వాటివాటి జాతుల
ప్రకారం గడ్డిని, మొక్కల్ని,[a] చెట్లను మొలిపిం
చడం మొదలుపెట్టింది. మొక్కలు విత్తనాల్ని, చెట్లు
విత్తనాలున్న పండ్లను ఇచ్చాయి. దేవుడు దాన్ని
చూసినప్పుడు అది బాగుంది. **13** సాయంకా
లమైంది, ఉదయమైంది; ఇది మూడో రోజు.
**14** తర్వాత దేవుడు ఇలా అన్నాడు: "పగ
టిని, రాత్రిని వేరు చేయడానికి[b] ఆకాశ విశా
లంలో జ్యోతులు[c] కలగాలి; అవి కాలాల్ని,
రోజుల్ని, సంవత్సరాల్ని గుర్తించడానికి ఉపయో
గపడతాయి.[d] **15** భూమ్మీద ప్రకాశించడానికి
అవి ఆకాశ విశాలంలో జ్యోతులుగా ఉంటాయి."
అది అలాగే జరిగింది. **16** దేవుడు రెండు
గొప్ప జ్యోతుల్ని చేశాడు. వాటిలో పెద్ద జ్యోతి
నేమో పగటిని ఏలడానికి,[e] చిన్న జ్యోతినేమో
రాత్రిని ఏలడానికి చేశాడు, అలాగే నక్షత్రాల్ని
కూడా చేశాడు.[f] **17** అవి భూమ్మీద ప్రకాశించ
డానికి దేవుడు వాటిని ఆకాశ విశాలంలో పెట్టాడు;
**18** అంతేకాదు పగటినీ రాత్రినీ ఏలడానికి,
వెలుగునూ చీకటినీ వేరు చేయడానికి[g] దేవుడు
వాటిని అలా పెట్టాడు. దేవుడు దాన్ని చూసి
నప్పుడు అది బాగుంది. **19** సాయంకాల
మైంది, ఉదయమైంది; ఇది నాలుగో రోజు.
**20** తర్వాత దేవుడు, "జలాలు జలచరా
లతో* నిండిపోవాలి; ఎగిరే ప్రాణులు భూమికి
పైన ఆకాశ విశాలంలో ఎగరాలి" అన్నాడు.[h]
**21** దేవుడు గొప్ప సముద్ర జీవుల్ని, నీళ్లలో

**1:1** *అంటే, నక్షత్రాలు, గ్రహాలు, నక్షత్రవీధులు మొదలైనవి ఉన్న విశ్వం. **1:2** *లేదా "పొంగిపొర్లుతున్న జలాల్ని." #లేదా "దేవుని పవిత్రశక్తి." పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి.

**1:20** *పదకోశంలో "ప్రాణం" చూడండి.

కదిలే ప్రాణుల్ని, అలాగే నీళ్లలో గుంపులుగుం
పులుగా తిరిగే ప్రాణుల్ని వాటివాటి జాతుల
ప్రకారం సృష్టించాడు; అలాగే రెక్కలతో ఎగిరే
ప్రతీ ప్రాణిని దానిదాని జాతి ప్రకారం
సృష్టించాడు. దేవుడు దాన్ని చూసినప్పుడు అది
బాగుంది. **22** ఇక అప్పుడు దేవుడు వాటిని
ఇలా దీవించాడు: "మీరు పిల్లల్ని కని, ఎక్కు
వయ్యి, సముద్ర జలాల్ని నింపండి;[a]
భూమ్మీద ఎగిరే ప్రాణుల సంఖ్య పెరగాలి."
**23** సాయంకాలమైంది, ఉదయమైంది; ఇది
ఐదో రోజు.

**24** తర్వాత దేవుడు, "భూమి వాటివాటి
జాతుల ప్రకారం జీవుల్ని పుట్టించాలి; సాధు
జంతువుల్ని, పాకే జంతువుల్ని,* అడవి జంతు
వుల్ని వాటివాటి జాతుల ప్రకారం పుట్టించాలి"
అన్నాడు.[b] అది అలాగే జరిగింది. **25** దేవుడు
వాటివాటి జాతుల ప్రకారం అడవి జంతువుల్ని,
వాటివాటి జాతుల ప్రకారం సాధు జంతువుల్ని,
వాటివాటి జాతుల ప్రకారం పాకే జంతువులన్ని
టినీ చేశాడు. దేవుడు దాన్ని చూసినప్పుడు అది
బాగుంది.

**26** తర్వాత దేవుడు ఇలా అన్నాడు: "మన[c]
స్వరూపంలో,[d] మనలా[e] మనిషిని తయారు
చేద్దాం. వాళ్లు సముద్రంలోని చేపల్ని, ఆకాశంలో
ఎగిరే ప్రాణుల్ని, సాధు జంతువుల్ని, భూమినంత
టినీ, అలాగే భూమ్మీద కదిలే ప్రతీ పాకే జంతు
వును ఏలాలి."[f] **27** దేవుడు మనిషిని తన
స్వరూపంలో సృష్టించాడు, దేవుని స్వరూపంలో
అతన్ని సృష్టించాడు; పురుషునిగా, స్త్రీగా వాళ్లను
సృష్టించాడు.[g] **28** అంతేకాదు దేవుడు వాళ్లను
దీవిస్తూ ఇలా అన్నాడు: "మీరు పిల్లల్ని కని,
ఎక్కువమంది అయ్యి, భూమిని నింపండి,[h] దాన్ని
లోబర్చుకోండి;[i] సముద్రంలోని చేపల్ని, ఆకా
శంలో ఎగిరే ప్రాణుల్ని, భూమ్మీద కదిలే ప్రతీ
జీవిని ఏలండి."[j]

**29** తర్వాత దేవుడు ఇలా అన్నాడు: "భూమం
తటా ఉన్న విత్తనాలుగల ప్రతీ మొక్కను, విత్త
నాలుగల పండ్లున్న ప్రతీ చెట్టును నేను మీకు
ఇచ్చాను. అవి మీకు ఆహారంగా ఉంటాయి.[a]
**30** భూమ్మీదున్న ప్రతీ అడవి జంతువుకు, ఆకా
శంలో ఎగిరే ప్రతీ ప్రాణికి, భూమ్మీద జీవంతో
కదిలే ప్రతీదానికి పచ్చని మొక్కలన్నిటినీ నేను
ఆహారంగా ఇచ్చాను."[b] అది అలాగే జరిగింది.
**31** ఆ తర్వాత దేవుడు తాను చేసిన
ప్రతీదాన్ని చూసినప్పుడు, ఇదిగో! అది చాలా
బాగుంది.[c] సాయంకాలమైంది, ఉదయమైంది;
ఇది ఆరో రోజు.

**2** అలా ఆకాశాన్ని, భూమిని, వాటిలోని
సమస్తాన్ని* చేయడం పూర్తయింది.[d]
**2** ఏడో రోజుకల్లా, దేవుడు అప్పటివరకు తాను
చేస్తూ వచ్చిన పనిని పూర్తిచేశాడు; తాను అప్ప
టివరకు చేస్తూ వచ్చిన పని నుండి ఆయన
ఏడో రోజున విశ్రాంతి తీసుకోవడం మొదలు
పెట్టాడు.[e] **3** దేవుడు ఏడో రోజును దీవించి,
దాన్ని పవిత్రమైనదిగా ప్రకటించాడు; ఎందు
కంటే, అప్పటివరకు తన ఉద్దేశం ప్రకారం చేసిన
సృష్టి పనులన్నిటి నుండి దేవుడు ఆ రోజున
విశ్రాంతి తీసుకుంటూ ఉన్నాడు.

**4** భూమ్యాకాశాలు సృష్టించబడినప్పుడు,
యెహోవా* దేవుడు భూమిని, ఆకాశాన్ని సృష్టిం
చిన[f] రోజున# వాటి చరిత్ర ఇది.

**5** అప్పటికి భూమ్మీద ఏ పొదలూ లేవు,
మొక్కలు మొలవడం ఇంకా మొదలవ్వ
లేదు. ఎందుకంటే యెహోవా దేవుడు అప్పటి
కింకా భూమ్మీద వర్షాన్ని కురిపించలేదు, నేలను
సాగుచేయడానికి ఏ మనిషీ లేడు. **6** అయితే
భూమ్మీది నుండి ఆవిరి పైకి లేచి, నేల అంత
టినీ తడిపేది.

**7** యెహోవా దేవుడు నేల మట్టితో మనిషిని
చేసి,[g] అతని ముక్కు రంధ్రాల్లో జీవ వాయు
వును* ఊదాడు;[h] అప్పుడు మనిషి జీవించే
వ్యక్తి# అయ్యాడు.[i] **8** అంతేకాదు, యెహోవా

**1వ అధ్యా.**
a నెహె 9:6; కీర్త 104:25
b ఆది 2:19
c సామె 8:30; యోహా 1:3; కొలొ 1:16
d 1కొ 11:7
e ఆది 5:1; యాకో 3:9
f ఆది 9:2
g కీర్త 139:14; మత్త 19:4; మార్కు 10:6; 1కొ 11:7, 9
h ఆది 9:1
i ఆది 2:15
j కీర్త 8:4, 6

**2వ వరుస**
a ఆది 9:3; కీర్త 104:14; అపొ 14:17
b కీర్త 147:9; మత్త 6:26
c ద్వితీ 32:4; కీర్త 104:24; 1తి 4:4

**2వ అధ్యా.**
d నెహె 9:6; కీర్త 146:6
e నిర్గ 31:17; హెబ్రీ 4:4
f యెష 45:18
g ఆది 3:19; కీర్త 103:14; ప్రస 3:20
h ఆది 7:22; యెష 42:5; అపొ 17:25
i 1కొ 15:45, 47

**1:24** *లేదా "కదిలే జంతువుల్ని." వీటిలో సరీసృపాలు, పైన పేర్కొన్న జంతువులకు భిన్నమైన జంతువులు ఉన్నాయని తెలుస్తోంది.

**2:1** *అక్ష., "వాటి సైన్యమంతటినీ." **2:4** *ఇక్కడ, దేవుని సొంత పేరైన יהוה (*YHWH*) మొట్టమొదటిసారి కనిపిస్తుంది. ఈ పేరు ఆయన్ని వేరే దేవుళ్లందరి నుండి ప్రత్యేకపరుస్తుంది. అనుబంధం A4 చూడండి. #ఇది ఆరు సృష్టి రోజుల కాలమంతటినీ సూచిస్తోంది. **2:7** *లేదా "ఊపిరిని; శ్వాసను." #లేదా "జీవించే ప్రాణి." హీబ్రూలో నెఫెష్. దీనికి అక్షరార్థంగా, "ఊపిరి తీసుకునే ప్రాణి" అని అర్థం. పదకోశంలో "ప్రాణం" చూడండి.

దేవుడు తూర్పున ఏదెనులో ఒక తోట[a] వేసి,
తాను తయారుచేసిన మనిషిని[b] అక్కడ
ఉంచాడు. **9** అలా, చూడడానికి చక్కగా, తిన
డానికి మంచిగా ఉండే ప్రతీ చెట్టును యెహోవా
దేవుడు మొలిపించాడు; అంతేకాదు ఆ తోట
మధ్యలో జీవవృక్షాన్ని,[c] అలాగే మంచిచెడుల
తెలివినిచ్చే* చెట్టును[d] మొలిపించాడు.

**10** ఆ తోటను తడపడానికి ఏదెనులో నుండి
ఒక నది ప్రవహించేది. అది అక్కడి నుండి నాలుగు
నదులుగా చీలిపోయింది. **11** మొదటి నది
పేరు పీషోను; అది హవీలా దేశమంతటి చుట్టూ
ప్రవహించేది, అక్కడ బంగారం ఉంది. **12** ఆ
దేశపు బంగారం మంచిది. అక్కడ బోళం, సులి
మాని రాళ్లు కూడా ఉన్నాయి. **13** రెండో నది
పేరు గీహోను; అది కూషు దేశమంతటి చుట్టూ
ప్రవహించేది. **14** మూడో నది పేరు హిద్దె
కెలు;*[e] అది అష్షూరుకు[f] తూర్పు వైపున ప్రవ
హించేది; నాలుగో నది యూఫ్రటీసు.[g]

**15** యెహోవా దేవుడు మనిషిని తీసుకుని
ఏదెను తోటను సేద్యం చేయడానికి, దాన్ని
చూసుకోవడానికి అతన్ని అందులో పెట్టాడు.[h]
**16** అంతేకాదు యెహోవా దేవుడు మనిషికి ఈ
ఆజ్ఞ ఇచ్చాడు: "ఈ తోటలోని ప్రతీ చెట్టు
పండ్లను నువ్వు తృప్తిగా తినొచ్చు.[i] **17** కానీ,
మంచిచెడుల తెలివినిచ్చే* చెట్టు పండ్లను
మాత్రం నువ్వు తినకూడదు; ఎందుకంటే దాని
పండ్లను తిన్న రోజున నువ్వు ఖచ్చితంగా చని
పోతావు."[j]

**18** తర్వాత యెహోవా దేవుడు ఇలా
అన్నాడు: "మనిషి ఇలా ఒంటరిగా ఉండడం
మంచిదికాదు. నేను అతనికి సాటియైన సహా
యకారిని చేస్తాను."[k] **19** అంతకుముందు,
యెహోవా దేవుడు నేల నుండి ప్రతీ అడవి
జంతువును, ఆకాశంలో ఎగిరే ప్రతీ ప్రాణిని చేసి,
వాటిలో ప్రతీదాన్ని మనిషి ఏమని పిలుస్తాడో
చూడడానికి వాటిని అతని దగ్గరికి తేవడం
మొదలుపెట్టాడు; ప్రతీ ప్రాణిని మనిషి ఏమని
పిలిచాడో, అదే దాని పేరు అయింది.[l]
**20** అలా మనిషి సాధు జంతువులన్నిటికీ, ఆకా
శంలో ఎగిరే ప్రాణులకు, ప్రతీ అడవి జంతువుకు
పేరు పెట్టాడు. అయితే మనిషికి మాత్రం సాటి
యైన సహాయకారి ఎవరూ లేరు. **21** కాబట్టి
యెహోవా దేవుడు మనిషికి గాఢనిద్ర కలి
గించి, అతను నిద్రపోతున్నప్పుడు, అతని
పక్కటెముకల్లో ఒక ఎముకను తీసి, ఆ చోటును
మాంసంతో పూడ్చేశాడు. **22** యెహోవా
దేవుడు ఆ పురుషుని నుండి తీసిన పక్కటెము
కను స్త్రీగా చేసి, ఆమెను అతని దగ్గరికి తీసు
కొచ్చాడు.[a]

**23** అప్పుడు పురుషుడు ఇలా అన్నాడు:

"ఇది నిజంగా నా
ఎముకల్లో ఎముక,
నా మాంసంలో మాంసం.
ఇది నరుని నుండి
తీయబడింది కాబట్టి,
నారి అని పిలవబడుతుంది."[b]

**24** అందుకే, పురుషుడు తన అమ్మానాన్నల్ని
విడిచిపెట్టి, తన భార్యను అంటిపెట్టుకొని
ఉంటాడు,* వాళ్లు ఒక్క శరీరం అవుతారు.[c]
**25** ఆ పురుషుడు, అతని భార్య ఇద్దరూ నగ్నం
గానే ఉన్నారు;[d] అయినా వాళ్లకు సిగ్గు అనిపిం
చలేదు.

**3** యెహోవా దేవుడు చేసిన అడవి జంతు
వులన్నిట్లో సర్పం[e] అత్యంత యుక్తిగ
లది.* కాబట్టి అది స్త్రీని, "ఈ తోటలో
ఉన్న అన్ని చెట్ల పండ్లనూ మీరు తినకూడ
దని దేవుడు నిజంగా చెప్పాడా?"[f] అని అడిగింది.
**2** దానికి స్త్రీ ఆ సర్పంతో ఇలా అంది:
"మేము ఈ తోటలోని చెట్ల పండ్లను తినొచ్చు.[g]
**3** కానీ ఈ తోట మధ్యలో ఉన్న చెట్టు[h] పండ్ల
గురించి దేవుడు, 'మీరు దాని పండ్లను తినకూ
డదు, అసలు దాన్ని ముట్టకూడదు; లేకపోతే
మీరు చనిపోతారు' అని చెప్పాడు." **4** అందుకు
సర్పం ఆ స్త్రీతో ఇలా అంది: "మీరు చావనే
చావరు.[i] **5** మీరు దాని పండ్లను తిన్న రోజునే
మీ కళ్లు తెరుచుకుంటాయని, మీకు మంచి
చెడులు తెలిసి మీరు దేవునిలా అవుతారని[j] దేవు
నికి తెలుసు."

2:9, 17 *లేదా "జ్ఞానాన్నిచ్చే." 2:14 *లేదా "టైగ్రిస్."

2:24 *లేదా "భార్యతోనే ఉండిపోతాడు." 3:1 *లేదా "తెలివిగలది; జిత్తులమారి."

**2వ అధ్యా.**
a ఆది 2:15, ఆది 3:23
b ఆది 1:26
c ఆది 3:22, 24, ప్రక 2:7
d ఆది 2:17
e దాని 10:4
f ఆది 10:8, 11
g ఆది 15:18, ద్వితీ 11:24
h ఆది 1:28, ఆది 2:8, కీర్త 115:16
i ఆది 2:8, 9, ఆది 3:2
j ఆది 3:19, కీర్త 146:4, ప్రస 9:5, 10, యోహా 18:4, రోమా 5:12, 1కొ 15:22
k 1కొ 11:8, 9, 1తి 2:13
l ఆది 1:26

**2వ వరుస**
a మార్కు 10:9, 1తి 2:13
b 1కొ 11:8
c మలా 2:16, మత్త 19:5, మార్కు 10:7, 8, రోమా 7:2, 1కొ 6:16, ఎఫె 5:31, హెబ్రీ 13:4
d ఆది 3:7

**3వ అధ్యా.**
e 2కొ 11:3, ప్రక 12:9, ప్రక 20:2
f ఆది 2:17
g ఆది 2:16
h ఆది 2:8, 9
i యోహా 8:44, 1యో 3:8
j ఆది 3:22

6 స్త్రీ ఆ చెట్టు పండ్లను చూసినప్పుడు అవి
ఆహారానికి మంచిగా, కంటికి ఇంపుగా
ఉన్నాయి; అవును, ఆ చెట్టు చూడడానికి చాలా
ఆకర్షణీయంగా ఉంది. కాబట్టి, ఆమె దాని
పండును తీసుకొని తినడం మొదలుపెట్టింది.[a]
ఆ తర్వాత ఆమె, తన భర్త తనతో ఉన్నప్పుడు అత
నికి కూడా ఇచ్చింది, అతను కూడా దాన్ని తినడం
మొదలుపెట్టాడు.[b] 7 అప్పుడు వాళ్లిద్దరి కళ్లు
తెరుచుకున్నాయి, తాము నగ్నంగా ఉన్నామని
వాళ్లకు అర్థమైంది. కాబట్టి వాళ్లు అంజూర చెట్టు
ఆకుల్ని కుట్టుకొని తమ నడుము చుట్టూ కట్టు
కున్నారు.[c]

8 తర్వాత, చల్లగాలి వీచే సమయంలో*
దేవుడు ఆ తోటలో నడుస్తున్నప్పుడు పురు
షుడు, అతని భార్య యెహోవా దేవుని
స్వరం విని, యెహోవా దేవునికి# కనిపించ
కుండా ఉండాలని తోట చెట్ల మధ్య దాక్కున్నారు.
9 యెహోవా దేవుడు అతన్ని పదేపదే పిలుస్తూ,
“నువ్వు ఎక్కడ ఉన్నావు?” అని అంటూ
ఉన్నాడు. 10 చివరికి అతను, “నేను తోటలో
నీ స్వరం విన్నాను, కానీ నేను నగ్నంగా
ఉన్నాను కాబట్టి భయపడి దాక్కున్నాను”
అన్నాడు. 11 అప్పుడు దేవుడు, “నువ్వు
నగ్నంగా ఉన్నావని[d] నీకు ఎవరు చెప్పారు?
నువ్వు తినకూడదని నేను నీకు ఆజ్ఞాపించిన
చెట్టు పండ్లను[e] నువ్వు తిన్నావా?” అని అడిగాడు.
12 అందుకు పురుషుడు ఇలా అన్నాడు: “నాతో
పాటు ఉండడానికి నువ్వు ఇచ్చిన స్త్రీయే ఆ
చెట్టు పండును నాకు ఇచ్చింది, కాబట్టి నేను
తిన్నాను.” 13 అప్పుడు యెహోవా దేవుడు
స్త్రీని, “నువ్వు చేసిన పనేంటి?” అని అడిగాడు.
దానికి స్త్రీ, “సర్పం నన్ను మోసం చేసింది,
అందుకే నేను తిన్నాను”[f] అని చెప్పింది.

14 తర్వాత యెహోవా దేవుడు సర్పంతో[g]
ఇలా అన్నాడు: “నువ్వు ఈ పని చేశావు కాబట్టి,
సాధు జంతువులన్నిట్లో, అడవి జంతువులన్నిట్లో
నువ్వు శపించబడినదానివి. నువ్వు నీ పొట్టతో
పాకుతావు, బ్రతికినన్ని రోజులు మట్టి తింటావు.
15 అంతేకాదు నేను నీకూ[h] స్త్రీకీ,[i] నీ సంతా
నానికీ*[a] ఆమె సంతానానికీ*[b] మధ్య శత్రుత్వం[c]
పెడతాను. ఆయన నీ తలను చితగ్గొడతాడు,[d]
నువ్వు ఆయన మడిమె మీద కొడతావు.”[e]

16 దేవుడు స్త్రీతో ఇలా అన్నాడు: “నీ గర్భ
వేదనను నేను విపరీతంగా పెంచుతాను; నువ్వు
వేదనతోనే పిల్లల్ని కంటావు, నువ్వు నీ భర్త
కోసం తపిస్తావు, అతను నీ మీద అధికారం చెలా
యిస్తాడు.”

17 దేవుడు ఆదాముతో* ఇలా అన్నాడు:
“నువ్వు ఆ చెట్టు పండ్లను తినకూడదని నేను
నీకు ఆజ్ఞాపించినా,[f] నువ్వు నీ భార్య మాట
విని తిన్నావు కాబట్టి నీ వల్ల నేల శపించ
బడింది.[g] నువ్వు బ్రతికినన్ని రోజులు ఎంతో కష్ట
పడి దాని పంట తింటావు.[h] 18 నేల నీకు ముళ్ల
తుప్పల్ని, గచ్చపొదల్ని మొలిపిస్తుంది; నువ్వు
పొలంలో పండిన పంటను తినాలి. 19 నువ్వు
ఏ నేల నుండైతే తీయబడ్డావో[i] ఆ నేలకు తిరిగి
చేరేవరకు నీ ముఖపు చెమట కార్చి ఆహారం
తింటావు. నువ్వు మట్టే కాబట్టి తిరిగి మట్టికి
చేరుతావు.”[j]

20 ఆ తర్వాత ఆదాము తన భార్యకు హవ్వ*
అని పేరు పెట్టాడు. ఎందుకంటే, జీవించే ప్రతీ
ఒక్కరికి ఆమె తల్లి అవుతుంది.[k] 21 ఆదాము,
అతని భార్య వేసుకోవడానికి యెహోవా దేవుడు
వాళ్ల కోసం జంతు చర్మాలతో పొడవాటి
వస్త్రాలు చేశాడు.[l] 22 తర్వాత యెహోవా
ఇలా అన్నాడు: “మంచిచెడులు తెలుసుకునే విష
యంలో మనిషి మనలా* అయ్యాడు.[m] ఇప్పుడు
అతను తన చెయ్యి చాపి జీవవృక్షం[n] పండును
కూడా తీసుకొని, తిని, నిరంతరం జీవించకుండా
ఉండేలా ఏదోకటి చేయాలి.” 23 దాంతో
యెహోవా దేవుడు, మనిషి ఏ నేల నుండైతే
తీయబడ్డాడో[o] ఆ నేలను సేద్యం చేయడానికి
అతన్ని ఏదెను తోట[p] నుండి వెళ్లగొట్టాడు.
24 ఆయన ఆ మనిషిని బయటికి గెంటేసి,
ఏదెను తోటకు తూర్పున కెరూబుల్ని[q] నిల
బెట్టాడు; అలాగే జీవవృక్షం దగ్గరికి వెళ్లే దారికి
కాపలాగా, మండుతూ గుండ్రంగా తిరిగే ఖడ్గాన్ని
పెట్టాడు.

**3వ అధ్యా.**
a 2కొ 11:3, 1తి 2:14, యాకో 1:14, 15
b రోమా 5:12
c ఆది 3:21
d ఆది 2:25
e ఆది 2:17
f 2కొ 11:3, 1తి 2:14
g ఆది 3:1
h ప్రక 12:9
i ప్రక 12:1

**2వ వరుస**
a యోహా 8:44, 1యో 3:10
b ఆది 22:18, ఆది 49:10, గల 3:16, 29
c ప్రక 12:7, 17
d ప్రక 20:2, 10
e మత్త 27:50, అపొ 3:15
f ఆది 2:17
g ఆది 5:29
h రోమా 8:20
i ఆది 2:7
j కీర్త 104:29, ప్రస 3:20, ప్రస 12:7
k అపొ 17:26
l ఆది 3:7
m ఆది 3:5
n ఆది 2:9
o ఆది 3:19
p ఆది 2:8
q కీర్త 80:1, యెష 37:16, యెహె 10:4

3:8 *అంటే, సాయంత్రం కావస్తుండగా. #అక్ష., “దేవుని ముఖానికి.”

3:15 *అక్ష., “విత్తనానికీ.” 3:17 *“మట్టిమనిషి; మానవజాతి” అని అర్థం. 3:20 *“జీవిస్తున్న వ్యక్తి” అని అర్థం. 3:22 *అక్ష., “మనలో ఒకడిలా.”

4 ఆదాము తన భార్య హవ్వతో కలిసినప్పుడు
ఆమె గర్భవతి అయ్యింది.[a] ఆమె కయీ
నును[b] కన్నప్పుడు, “నేను యెహోవా సహా
యంతో ఒక మగబిడ్డను కన్నాను” అంది.
2 తర్వాత ఆమె కయీను తమ్ముడు హేబె
లును[c] కన్నది.

హేబెలు గొర్రెల కాపరి అయ్యాడు, కయీను
రైతు అయ్యాడు. 3 కొంతకాలానికి కయీను,
పొలంలోని కొంత పంటను యెహోవాకు అర్ప
ణగా తీసుకొచ్చాడు. 4 అయితే హేబెలు తన
మందలో మొదటపుట్టిన వాటిలో[d] కొన్నిటిని,
వాటి కొవ్వుతో సహా తీసుకొచ్చాడు. యెహోవా
హేబెలును, అతని అర్పణను ఆమోదిం
చాడు;[e] 5 కానీ కయీనును, అతని అర్పణను
ఏమాత్రం ఆమోదించలేదు. దాంతో కయీను
కోపంతో రగిలిపోయి, ముఖం చిన్నబుచ్చు
కున్నాడు. 6 అప్పుడు యెహోవా కయీనుతో
ఇలా అన్నాడు: “నువ్వు ఎందుకు ఇంత కోపంగా
ఉన్నావు? ఎందుకు ముఖం చిన్నబుచ్చుకు
న్నావు? 7 నువ్వు నీ ప్రవర్తన మార్చుకుని
మంచి చేయడం మొదలుపెడితే, నేను నిన్ను
ఆమోదించనా? కానీ నువ్వు నీ ప్రవర్తన
మార్చుకుని మంచి చేయకపోతే, పాపం నీ
వాకిట్లో పొంచి ఉంటుంది, అది నీ మీద అధి
కారం చెలాయించాలని తపిస్తుంది; నువ్వు దాన్ని
జయించాలి.”

8 తర్వాత కయీను తన తమ్ముడు హేబె
లుతో, “మనం పొలంలోకి వెళ్దాం, రా”
అన్నాడు. వాళ్లు పొలంలో ఉన్నప్పుడు, కయీను
తన తమ్ముడు హేబెలు మీద దాడిచేసి అతన్ని
చంపేశాడు.[f] 9 ఆ తర్వాత యెహోవా కయీ
నును, “నీ తమ్ముడు హేబెలు ఎక్కడ?” అని అడి
గాడు. అందుకు కయీను, “నాకు తెలీదు, నేనే
మైనా నా తమ్ముడికి కాపలావాణ్ణా?” అన్నాడు.
10 అప్పుడు దేవుడు ఇలా అన్నాడు: “నువ్వు
చేసిన పనేంటి? ఇదిగో! నీ తమ్ముడి రక్తం నేల
నుండి నాకు మొరపెడుతోంది.[g] 11 కాబట్టి
ఇప్పుడు నువ్వు శపించబడ్డావు, నువ్వు చిందిం
చిన నీ తమ్ముడి రక్తాన్ని తాగడానికి నోరు తెరి
చిన ఈ నేల నుండి నువ్వు బహిష్కరించబడ్డావు.[h]
12 నువ్వు నేలను సాగుచేసినప్పుడు, అది నీకు
దాని పంటను* ఇవ్వదు. నువ్వు దేశదిమ్మరిగా
ఉంటూ, భూమ్మీద ఒకచోటి నుండి ఇంకోచోటికి
తిరుగుతూ ఉంటావు.” 13 అప్పుడు కయీను
యెహోవాతో ఇలా అన్నాడు: “నా దోషశిక్ష నేను
భరించలేనంత పెద్దది. 14 ఈ రోజు నువ్వు
నన్ను ఈ నేల నుండి వెళ్లగొడుతున్నావు, ఇక
నేను నీ కళ్లముందు ఉండను; నేను దేశదిమ్మ
రిగా ఉంటూ, భూమ్మీద ఒకచోటి నుండి ఇంకోచో
టికి తిరుగుతూ ఉంటాను, నేను ఎవరి కంటైనా
పడితే వాళ్లు ఖచ్చితంగా నన్ను చంపేస్తారు.”
15 అప్పుడు యెహోవా అతనితో ఇలా అన్నాడు:
“కాబట్టి, ఎవరైనా కయీనును చంపితే, వాళ్లు
ఏడు రెట్లు శిక్ష అనుభవిస్తారు.”

అందుకే, కయీను ఎవరి కంటైనా పడినప్పుడు
వాళ్లు అతన్ని చంపకుండా ఉండేలా యెహోవా
కయీనుకు ఒక గుర్తును ఏర్పాటుచేశాడు.
16 తర్వాత కయీను యెహోవా ముందు నుండి
వెళ్లిపోయి, ఏదెనుకు[a] తూర్పున ఉన్న నోదు*
దేశంలో నివసించడం మొదలుపెట్టాడు.

17 ఆ తర్వాత కయీను తన భార్యతో[b] కలి
సినప్పుడు ఆమె గర్భవతి అయ్యి హనోకును
కన్నది. తర్వాత కయీను ఒక నగరాన్ని నిర్మించి
దానికి తన కుమారుడైన హనోకు పేరే పెట్టాడు.
18 ఆ తర్వాత హనోకుకు ఈరాదు పుట్టాడు.
ఈరాదుకు మహూయాయేలు పుట్టాడు, మహూ
యాయేలుకు మతూషాయేలు పుట్టాడు, మతూ
షాయేలుకు లెమెకు పుట్టాడు.

19 లెమెకు ఇద్దరు స్త్రీలను పెళ్లిచేసుకు
న్నాడు. మొదటి భార్య పేరు ఆదా, రెండో భార్య
పేరు సిల్లా. 20 ఆదా యాబాలును కన్నది.
డేరాల్లో నివసిస్తూ, పశువుల్ని పెంచేవాళ్లకు
అతను మూలపురుషుడు. 21 అతని సహోద
రుడి పేరు యూబాలు; వీణ* వాయించే, పిల్లన
గ్రోవి# ఊదే వాళ్లందరికీ ఇతను మూలపురు
షుడు. 22 సిల్లా తూబల్-కయీనును కన్నది.
అతను అన్నిరకాల రాగి, ఇనుప పనిముట్లు
తయారు చేసేవాడు. తూబల్-కయీను సహోదరి

4వ అధ్యా.
a ఆది 1:28
b 1యో 3:10-12; యూదా 11
c మత్త 23:35
d నిర్గ 13:12
e హెబ్రీ 11:4
f మత్త 23:35; 1యో 3:10-12; యూదా 11
g హెబ్రీ 12:24
h ఆది 9:5

2వ వరుస
a ఆది 2:8
b ఆది 5:4

---

4:12 *అక్ష., “సారాన్ని; శక్తిని.” 4:16 *“దేశదిమ్మరిగా ఉండే స్థితి” అని అర్థం. 4:21 *ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు. #అంటే, ఫ్లూటు.

పేరు నయమా. **23** తర్వాత లెమెకు తన
భార్యలైన ఆదా, సిల్లాల కోసం ఈ పద్యాన్ని
కూర్చాడు:

“లెమెకు భార్యలారా, నా మాట వినండి;
నేను చెప్పేది ఆలకించండి:
నన్ను గాయపర్చినందుకు ఒక
మనిషిని చంపాను,
అవును, నన్ను కొట్టినందుకు ఒక
యువకుణ్ణి చంపాను.
**24** కయీనును చంపేవాళ్లకు పడే శిక్ష
7 రెట్లు[a] అయితే,
లెమెకును చంపేవాళ్లకు పడే శిక్ష
77 రెట్లు.”

**25** ఆదాము మళ్లీ తన భార్యతో కలిసిన
ప్పుడు, ఆమె ఒక కుమారుణ్ణి కన్నది. ఆమె
అతనికి షేతు*[b] అని పేరు పెట్టింది. ఆమె,
“కయీను హేబెలును చంపాడు[c] కాబట్టి హేబెలు
స్థానంలో దేవుడు నాకు ఇంకో కుమారుణ్ణి#
నియమించాడు” అంటూ అతనికి ఆ పేరు పెట్టింది.
**26** షేతుకు కూడా ఒక కుమారుడు పుట్టాడు.
షేతు అతనికి ఎనోషు[d] అని పేరు పెట్టాడు. ఆ
సమయంలో, ప్రజలు యెహోవా పేరును వాడడం
మొదలుపెట్టారు.

**5** ఇది ఆదాము చరిత్రను తెలిపే వృత్తాంతం.
దేవుడు ఆదామును సృష్టించిన రోజున,
తన పోలికలో అతన్ని సృష్టించాడు.[e]
**2** ఆయన వాళ్లను పురుషునిగా, స్త్రీగా సృష్టిం
చాడు.[f] వాళ్లు సృష్టించబడిన[g] రోజున దేవుడు
వాళ్లను దీవించి, వాళ్లకు మనుషులు* అని పేరు
పెట్టాడు.

**3** ఆదాము 130 ఏళ్లు బ్రతికి తన పోలి
కలో, తనలా ఉన్న కుమారుణ్ణి కని అతనికి
షేతు[h] అని పేరు పెట్టాడు. **4** షేతును కన్న
తర్వాత ఆదాము 800 ఏళ్లు బ్రతికి కుమారులను,
కూతుళ్లను కన్నాడు. **5** ఆదాము మొత్తం 930
ఏళ్లు బ్రతికి చనిపోయాడు.[i]

**6** షేతు 105 ఏళ్లు బ్రతికి ఎనోషును[j]
కన్నాడు. **7** ఎనోషును కన్న తర్వాత షేతు
807 ఏళ్లు బ్రతికి కుమారులను, కూతుళ్లను
కన్నాడు. **8** షేతు మొత్తం 912 ఏళ్లు బ్రతికి
చనిపోయాడు.

**9** ఎనోషు 90 ఏళ్లు బ్రతికి కేయినానును
కన్నాడు. **10** కేయినానును కన్న తర్వాత
ఎనోషు 815 ఏళ్లు బ్రతికి కుమారులను,
కూతుళ్లను కన్నాడు. **11** ఎనోషు మొత్తం 905
ఏళ్లు బ్రతికి చనిపోయాడు.

**12** కేయినాను 70 ఏళ్లు బ్రతికి మహల
లేలును[a] కన్నాడు. **13** మహలలేలును కన్న
తర్వాత కేయినాను 840 ఏళ్లు బ్రతికి కుమా
రులను, కూతుళ్లను కన్నాడు. **14** కేయినాను
మొత్తం 910 ఏళ్లు బ్రతికి చనిపోయాడు.

**15** మహలలేలు 65 ఏళ్లు బ్రతికి యెరె
దును[b] కన్నాడు. **16** యెరెదును కన్న తర్వాత
మహలలేలు 830 ఏళ్లు బ్రతికి కుమారులను,
కూతుళ్లను కన్నాడు. **17** మహలలేలు మొత్తం
895 ఏళ్లు బ్రతికి చనిపోయాడు.

**18** యెరెదు 162 ఏళ్లు బ్రతికి హనో
కును[c] కన్నాడు. **19** హనోకును కన్న తర్వాత
యెరెదు 800 ఏళ్లు బ్రతికి కుమారులను,
కూతుళ్లను కన్నాడు. **20** యెరెదు మొత్తం
962 ఏళ్లు బ్రతికి చనిపోయాడు.

**21** హనోకు 65 ఏళ్లు బ్రతికి మెతూషెలను[d]
కన్నాడు. **22** మెతూషెలను కన్న తర్వాత
హనోకు 300 ఏళ్లు సత్యదేవునితో* నడుస్తూ
ఉన్నాడు. అతను కుమారులను, కూతుళ్లను
కన్నాడు. **23** హనోకు మొత్తం 365 ఏళ్లు బ్రతి
కాడు. **24** హనోకు సత్యదేవునితో నడుస్తూ
ఉన్నాడు.[e] ఆ తర్వాత అతను ఇక లేదు, ఎందు
కంటే దేవుడు అతన్ని తీసుకెళ్లిపోయాడు.[f]

**25** మెతూషెల 187 ఏళ్లు బ్రతికి లెమెకును[g]
కన్నాడు. **26** లెమెకును కన్న తర్వాత మెతూ
షెల 782 ఏళ్లు బ్రతికి కుమారులను, కూతుళ్లను
కన్నాడు. **27** మెతూషెల మొత్తం 969 ఏళ్లు
బ్రతికి చనిపోయాడు.

**28** లెమెకు 182 ఏళ్లు బ్రతికి ఒక కుమారుణ్ణి
కన్నాడు. **29** లెమెకు అతనికి నోవహు*[h] అని

---

**4:25** * “నియమించబడిన; ఇవ్వబడిన” అని అర్థం. # లేదా “సంతానాన్ని.” అక్ష., “విత్తనాన్ని.” **5:2** * లేదా “ఆదాము; మానవజాతి.”

**5:22** * పదకోశం చూడండి. **5:29** * బహుశా “విశ్రాంతి; ఊరట” అని అర్థం.

---

**4వ అధ్యా.**
a ఆది 4:15
b ఆది 5:3; 1ది 1:1
c ఆది 4:8; మత్త 23:35; హెబ్రీ 11:4
d ఆది 5:6; లూకా 3:23, 38

**5వ అధ్యా.**
e ఆది 1:26; యాకో 3:9
f ఆది 1:27; మార్కు 10:6
g ఆది 2:23; యెష 45:12; మత్త 19:4
h ఆది 4:25
i ఆది 2:17; ఆది 3:19; రోమా 6:23; 1కొ 15:22
j ఆది 4:26; లూకా 3:23, 38

**2వ వరుస**
a లూకా 3:23, 37
b లూకా 3:23, 37
c యూదా 14
d లూకా 3:23, 37
e ఆది 6:9; ద్వితీ 8:6; ద్వితీ 13:4; 3యో 4; యూదా 14, 15
f యోహా 3:13; హెబ్రీ 11:5
g లూకా 3:23, 36
h ఆది 7:1; యెహె 14:14; మత్త 24:37; హెబ్రీ 11:7; 1పే 3:20; 2పే 2:5

పేరు పెట్టాడు; “యెహోవా శపించిన ఈ నేల[a]
వల్ల మనం పడుతున్న ప్రయాస నుండి, వేద
నతో కూడిన మన చేతుల కష్టం నుండి ఇతను
మనకు ఊరటను* ఇస్తాడు” అని అంటూ అత
నికి ఆ పేరు పెట్టాడు. **30** నోవహును కన్న
తర్వాత లెమెకు 595 ఏళ్లు బ్రతికి కుమారులను,
కూతుళ్లను కన్నాడు. **31** లెమెకు మొత్తం 777
ఏళ్లు బ్రతికి చనిపోయాడు.

**32** నోవహుకు 500 ఏళ్లు వచ్చిన తర్వాత
షేమును,[b] హామును,[c] యాపెతును[d] కన్నాడు.

**6** భూమ్మీద మనుషుల సంఖ్య పెరగడం
మొదలై వాళ్లకు కూతుళ్లు పుట్టినప్పుడు,
**2** సత్యదేవుని కుమారులు*[e] మనుషుల
కూతుళ్లు అందంగా ఉన్నారని గమనించి,
వాళ్లలో తమకు నచ్చిన వాళ్లందర్నీ భార్యలుగా
చేసుకున్నారు. **3** అప్పుడు యెహోవా ఇలా
అన్నాడు: “నేను* మనుషుల్ని ఎల్లకాలం సహిం
చను,[f] ఎందుకంటే వాళ్లు కేవలం శరీరులు.#
కాబట్టి వాళ్లు ఇంక 120 ఏళ్లే బ్రతుకుతారు.”[g]

**4** ఆ రోజుల్లో, అలాగే ఆ తర్వాతి
రోజుల్లో భూమ్మీద నెఫీలీయులు* ఉండేవాళ్లు.
ఆ కాలంలో సత్యదేవుని కుమారులు మను
షుల కూతుళ్లతో లైంగిక సంబంధాలు పెట్టు
కుంటూ ఉన్నారు; అప్పుడు ఆ స్త్రీలకు
కుమారులు పుట్టారు. పూర్వం పేరుగాంచిన
బలశాలులు వాళ్లే.

**5** కాబట్టి, భూమ్మీద మనుషుల దుష్టత్వం
చాలా ఎక్కువగా ఉందని, వాళ్ల హృదయంలోని
ఆలోచనలన్నీ ఎప్పుడూ చెడువైపే మొగ్గుచూపు
తాయని[h] యెహోవా గమనించాడు. **6** తాను
భూమ్మీద మనుషుల్ని చేసినందుకు యెహోవా
విచారపడ్డాడు,* హృదయంలో నొచ్చుకున్నాడు.[i]
**7** కాబట్టి యెహోవా ఇలా అన్నాడు: “నేను
సృష్టించిన మనుషుల్ని భూమ్మీద నుండి తుడి
చిపెట్టబోతున్నాను. మనుషుల్నే కాదు సాధు
జంతువుల్ని, పాకే జంతువుల్ని, ఆకాశంలో ఎగిరే
ప్రాణుల్ని కూడా తుడిచిపెట్టబోతున్నాను. ఎందు
కంటే నేను వాళ్లను చేసినందుకు విచారపడు
తున్నాను.” **8** అయితే నోవహు యెహోవా
అనుగ్రహం పొందాడు.

**9** ఇది నోవహు చరిత్ర.

నోవహు నీతిమంతుడు.[a] అతను తన సమ
కాలీనుల్లో* మచ్చలేని# మనిషిగా ఉన్నాడు.
నోవహు సత్యదేవునితో నడిచాడు.[b] **10** కొంత
కాలానికి నోవహుకు ముగ్గురు కుమారులు
పుట్టారు; వాళ్ల పేర్లు షేము, హాము, యాపెతు.[c]
**11** అయితే సత్యదేవుని దృష్టిలో భూమి పాడై
పోయింది, అది దౌర్జన్యంతో నిండిపోయింది.
**12** అవును, దేవుడు భూమిని చూసినప్పుడు
అది పాడైపోయి ఉంది;[d] భూమ్మీద ఉన్న ప్రజ
లందరూ చాలా చెడిపోయారు.[e]

**13** ఆ తర్వాత దేవుడు నోవహుతో ఇలా
అన్నాడు: “నేను మనుషులందర్నీ తుడిచిపెట్టా
లని నిర్ణయించుకున్నాను. ఎందుకంటే వాళ్ల
వల్ల భూమి దౌర్జన్యంతో నిండిపోయింది.
కాబట్టి వాళ్లను, వాళ్లతోపాటు భూమిని నాశనం
చేస్తాను.[f] **14** నీ కోసం చితిసారకపు కలపతో
ఒక ఓడ* తయారుచేసుకో.[g] ఆ ఓడలో గదులు
చేసి, దాని లోపలా బయటా తారు#[h] పూయి.
**15** ఆ ఓడను నువ్వు ఇలా తయారు చేయాలి:
అది 300 మూరల* పొడవు, 50 మూరల
వెడల్పు, 30 మూరల ఎత్తు ఉండాలి. **16** ఓడ
లోకి వెలుగు వచ్చేలా, దాని పైకప్పు నుండి ఒక
మూర కిందికి ఒక కిటికీ* చేయాలి. ఓడకు ఒక
వైపు ప్రవేశ ద్వారాన్ని పెట్టాలి;[i] ఓడకు మూడు
అంతస్తులు ఉండాలి.

**17** “నేనైతే ఆకాశం కింద, ఊపిరి తీసు
కుంటున్న* ప్రాణులన్నిటినీ నాశనం చేయడా

**5వ అధ్యా.**
a ఆది 3:17
b ఆది 10:21; ఆది 11:10; లూకా 3:23, 36
c ఆది 6:10; ఆది 10:6
d ఆది 10:2

**6వ అధ్యా.**
e యోబు 1:6; యోబు 38:7; 2పే 2:4; యూదా 6
f ఆది 7:4; 1పే 3:20
g 2పే 3:9
h ఆది 8:21; యిర్మీ 17:9; మత్త 15:19
i కీర్త 78:40, 41

**2వ వరుస**
a ఆది 7:1; యెహె 14:14; హెబ్రీ 11:7
b 2పే 2:5
c ఆది 5:32
d ప్రక 11:18
e మత్త 24:37-39; 2పే 2:5
f ఆది 7:4
g హెబ్రీ 11:7
h ఆది 14:10; నిర్గ 2:3
i ఆది 7:16

5:29 *లేదా “ఉపశమనాన్ని.” 6:2 *లేదా “దేవదూతలు.” 6:3 *లేదా “నా చురుకైన శక్తి.” పదకోశంలో “రూ-ఆఖ్; న్యూమా” చూడండి. #లేదా “వాళ్లు శరీర ప్రకారం ప్రవర్తిస్తారు” అయ్యుంటుంది. 6:4 *బహుశా “పడేసేవాళ్లు” అనే అర్థం ఉండవచ్చు. అంటే, ఇతరుల్ని కిందపడేలా చేసేవాళ్లు అని అర్థం. పదకోశం చూడండి. 6:6 *లేదా “దుఃఖపడ్డాడు.”

6:9 *అక్ష., “తరాల్లో.” #లేదా “నిందలేని.” 6:14 *అక్ష., “పెద్దపెట్టె.” #లేదా “కీలు, మక్కు.” 6:15 *అప్పట్లో ఒక మూర 44.5 సెంటీమీటర్లతో (17.5 అంగుళాలతో) సమానం. అనుబంధం B14 చూడండి. 6:16 *హీబ్రూలో సోహర్. సోహర్ అనేది వెలుగు వచ్చే ఒక రంధ్రాన్నో, కిటికీనో కాదుగానీ ఒక మూర వాలుగా ఉండే పైకప్పును సూచిస్తుందని కొందరు అంటారు. 6:17 *లేదా “జీవశక్తి గల.” పదకోశంలో “రూ-ఆఖ్; న్యూమా” చూడండి.

నికి భూమ్మీదికి జలప్రళయాన్ని[a] రప్పించబోతు
న్నాను. భూమ్మీదున్న ప్రతీది నాశనమౌ
తుంది.[b] **18** నేను నీతో నా ఒప్పందాన్ని*
చేస్తున్నాను. నువ్వు, నీతోపాటు నీ కుమారులు,
నీ భార్య, నీ కోడళ్లు ఓడలోకి వెళ్లాలి.[c]
**19** అంతేకాదు, నీతోపాటు సజీవంగా ఉండేలా
ప్రతీ జాతి జంతువుల్లో[d] రెండిటిని, అంటే
ఆడదాన్ని, మగదాన్ని ఓడలోకి తీసుకురా
వాలి;[e] **20** అవి సజీవంగా ఉండేలా వాటి
వాటి జాతి ప్రకారం ఎగిరే ప్రాణులు, వాటివాటి
జాతి ప్రకారం సాధు జంతువులు, వాటివాటి
జాతి ప్రకారం పాకే జంతువులు నీ దగ్గరికి
వచ్చి ఓడలోకి వెళ్తాయి.[f] **21** నువ్వైతే అన్ని
రకాల ఆహారాన్ని[g] సమకూర్చి ఓడలోకి తీసు
కెళ్లాలి; అది నీకు, జంతువులకు ఆహారంగా
ఉంటుంది.”

**22** దేవుడు ఆజ్ఞాపించినదంతా నోవహు
చేశాడు. అతను దేవుడు చెప్పినట్టే చేశాడు.[h]

**7** తర్వాత యెహోవా నోవహుతో ఇలా
చెప్పాడు: “నువ్వూ, నీ ఇంటివాళ్లం
దరూ ఓడలోకి వెళ్లండి. ఎందుకంటే ఈ
తరంవాళ్లలో నువ్వు మాత్రమే నాకు నీతిమం
తునిగా కనిపించావు.[i] **2** అన్నిరకాల పవిత్ర
జంతువుల్లో ఏడేడు* చొప్పున మగవాటిని, ఆడ
వాటిని నీతోపాటు ఓడలోకి తీసుకెళ్లాలి;[j] అన్ని
రకాల అపవిత్ర జంతువుల్లో రెండిటిని మాత్రమే
అంటే ఒక మగదాన్ని, ఒక ఆడదాన్ని తీసు
కెళ్లాలి; **3** అలాగే, ఆకాశంలో ఎగిరే ప్రాణుల
సంతతి భూమంతటా సజీవంగా ఉండేలా
వాటిని కూడా ఏడేడు* చొప్పున మగవాటిని,
ఆడవాటిని ఓడలోకి తీసుకెళ్లాలి.[k] **4** ఎందు
కంటే, కేవలం ఏడురోజుల్లో నేను భూమ్మీద
40 పగళ్లు, 40 రాత్రులు వర్షం కురిపిస్తాను.[l]
నేను చేసిన ప్రతీ ప్రాణిని నేలమీద నుండి తుడి
చేస్తాను.”[m] **5** యెహోవా తనకు ఆజ్ఞాపించిన
ప్రతీది నోవహు చేశాడు.

**6** భూమ్మీదికి జలప్రళయం వచ్చినప్పుడు
నోవహు వయసు 600 ఏళ్లు.[n] **7** జల
ప్రళయం రాకముందే నోవహు తన కుమారు
లతో, భార్యతో, కోడళ్లతో కలిసి ఓడలోకి వెళ్లాడు.[a]
**8** అన్నిరకాల పవిత్ర జంతువుల్లో నుండి, అన్ని
రకాల అపవిత్ర జంతువుల్లో నుండి, ఎగిరే
ప్రాణుల్లో నుండి, నేలమీద కదిలే ప్రతీదానిలో
నుండి[b] **9** రెండేసి చొప్పున మగవి, ఆడవి
ఓడలో ఉన్న నోవహు దగ్గరికి వెళ్లాయి. అంతా
దేవుడు నోవహుకు ఆజ్ఞాపించినట్టే జరిగింది.
**10** ఏడురోజుల తర్వాత భూమ్మీదికి జల
ప్రళయం వచ్చింది.

**11** నోవహు జీవితంలోని 600వ సంవ
త్సరం, రెండో నెల, 17వ రోజున, సరిగ్గా అదే
రోజున పెద్దపెద్ద అగాధ జలాల ఊటలన్నీ పెల్లు
బికాయి, ఆకాశ తూములు* తెరవబడ్డాయి.[c]
**12** అప్పుడు భూమ్మీద 40 పగళ్లు, 40 రాత్రులు
కుండపోతగా వర్షం కురిసింది. **13** సరిగ్గా అదే
రోజున నోవహు తన కుమారులు షేము, హాము,
యాపెతులతో,[d] తన భార్యతో, తన ముగ్గురు
కోడళ్లతో కలిసి ఓడలోకి వెళ్లాడు.[e] **14** దాని
దాని జాతి ప్రకారం ప్రతీ అడవి జంతువును,
దానిదాని జాతి ప్రకారం ప్రతీ సాధు జంతు
వును, దానిదాని జాతి ప్రకారం భూమ్మీద పాకే
ప్రతీ జంతువును, దానిదాని జాతి ప్రకారం ఎగిరే
ప్రతీ ప్రాణిని, అంటే ప్రతీ పక్షిని, రెక్కలున్న
ప్రతీ జీవిని తీసుకొని వాళ్లు ఓడలోకి వెళ్లారు.
**15** ఊపిరి తీసుకునే* ప్రతీ రకమైన ప్రాణులు
రెండేసి చొప్పున ఓడలో ఉన్న నోవహు దగ్గరికి
వెళ్తూ ఉన్నాయి. **16** దేవుడు నోవహుకు ఆజ్ఞా
పించినట్టే ప్రతీ రకమైన ప్రాణుల్లో మగవి, ఆడవి
లోపలికి వెళ్లాయి. ఆ తర్వాత యెహోవా ఓడ
తలుపును మూసేశాడు.

**17** భూమ్మీద 40 రోజుల పాటు వర్షం
కురుస్తూనే ఉంది, దానివల్ల నీటిమట్టం అంత
కంతకూ పెరిగి ఆ ఓడను పైకెత్తింది, ఓడ చాలా
ఎత్తులో నీళ్ల మీద తేలుతూ ఉంది. **18** నీటి
ఉధృతి పెరిగి భూమ్మీద నీళ్లు చాలాచాలా
ఎక్కువౌతూ ఉన్నాయి, కానీ ఓడ నీళ్ల మీద
తేలుతూ ఉంది. **19** నీటి ప్రవాహం భూమ్మీద
ఎంత ఎక్కువైందంటే, ఆకాశమంతటి కింద
ఉన్న ఎత్తైన పర్వతాలన్నీ మునిగిపోయాయి.[f]

**6:18** *లేదా “నిబంధనను.” **7:2, 3** *లేదా “ఏడు జతల” అయ్యుంటుంది.

**7:11** *లేదా “ప్రవాహ ద్వారాలు.” **7:15** *లేదా “జీవశక్తి గల.” పదకోశంలో “రూ-ఆహ్; న్యూమా” చూడండి.

**6వ అధ్యా.**
a ఆది 1:7; ఆది 7:6, 11
b ఆది 7:21; కీర్త 104:29; మత్త 24:39; 2పే 2:5
c ఆది 7:13
d ఆది 8:17
e ఆది 7:2
f ఆది 7:14, 15
g ఆది 1:29, 30
h నిర్గ 40:16; హెబ్రీ 11:7

**7వ అధ్యా.**
i ఆది 6:9; హెబ్రీ 10:38; హెబ్రీ 11:7; 1పే 3:12; 2పే 2:5, 9
j ఆది 8:20
k ఆది 7:23; ఆది 8:19
l ఆది 2:5; ఆది 7:11, 12
m ఆది 6:7, 17
n ఆది 8:13

**2వ వరుస**
a లూకా 17:27; హెబ్రీ 11:7
b ఆది 6:19, 20
c ఆది 1:7; ఆది 8:2
d ఆది 9:18; 1ది 1:4
e ఆది 6:18; 1పే 3:20; 2పే 2:5
f 2పే 3:5, 6

20 నీటిమట్టం పర్వత శిఖరాల నుండి 15
మూరలు* ఎత్తుకు చేరింది.

21 దాంతో ఎగిరే ప్రాణులు, సాధు జంతు
వులు, అడవి జంతువులు, గుంపులుగుంపులుగా
తిరిగే చిన్నచిన్న ప్రాణులు, మనుషులందరూ,
అంటే భూమ్మీద కదిలే ప్రాణులన్నీ నాశన
మయ్యాయి.[a] 22 ఆరిన నేల మీద, జీవశక్తి
ఉండి ఊపిరి తీసుకునే* ప్రతీది చనిపో
యింది.[b] 23 అలా మనుషులు, జంతువులు,
పాకే జీవులు, ఆకాశంలో ఎగిరే ప్రాణులతో
సహా భూమ్మీదున్న ప్రాణులన్నిటినీ ఆయన
తుడిచేశాడు. అవన్నీ భూమ్మీద లేకుండా
తుడిచిపెట్టుకుపోయాయి;[c] కేవలం నోవహు
కుటుంబం, వాళ్లతో పాటు ఓడలో ఉన్న ప్రాణులు
మాత్రమే తప్పించుకున్నాయి.[d] 24 భూమ్మీద
నీటి ఉధృతి 150 రోజుల పాటు అలాగే కొన
సాగింది.[e]

**8** ఆ తర్వాత దేవుడు నోవహును, అత
నితో పాటు ఓడలో ఉన్న అడవి జంతు
వులన్నిటినీ, సాధు జంతువులన్నిటినీ గుర్తుచేసు
కున్నాడు.[f] అప్పుడు దేవుడు భూమంతటా గాలి
వీచేలా చేశాడు, దాంతో నీళ్లు తగ్గిపోసాగాయి.
2 అగాధ జలాల ఊటలు, ఆకాశ తూములు*
మూయబడ్డాయి; ఆకాశం నుండి వర్షం కుర
వడం ఆగిపోయింది.[g] 3 అప్పుడు భూమ్మీ
దున్న నీళ్లు మెల్లమెల్లగా తగ్గిపోసాగాయి. 150
రోజుల తర్వాత నీటిమట్టం తగ్గింది. 4 ఏడో
నెల, 17వ రోజున ఓడ అరారాతు పర్వతాల మీద
ఆగింది. 5 పదో నెల వరకు నీళ్లు నెమ్మదిగా
తగ్గిపోతూ ఉన్నాయి. పదో నెల, మొదటి రోజున
పర్వత శిఖరాలు కనిపించాయి.[h]

6 కాబట్టి 40 రోజులు గడిచాక నోవహు ఓడ
కిటికీ[i] తెరిచి, 7 ఒక కాకిని బయటికి పంపిం
చాడు; భూమ్మీద నీళ్లు ఎండిపోయే వరకు అది
బయట ఎగురుతూ, తిరిగొస్తూ ఉంది.

8 తర్వాత నోవహు, నేలమీద నీళ్లు తగ్గిపో
యాయో లేదో తెలుసుకోవడానికి ఒక పావు
రాన్ని బయటికి పంపించాడు. 9 భూమంతటా
ఇంకా నీళ్లు ఉండడంతో,[a] వాలడానికి* ఎక్కడా
చోటు లేక ఆ పావురం ఓడలో ఉన్న నోవహు
దగ్గరికి తిరిగొచ్చింది. అప్పుడు నోవహు తన
చెయ్యి బయటికి చాపి దాన్ని ఓడలోకి తీసుకు
న్నాడు. 10 అతను ఇంకో ఏడురోజులు ఆగి,
మళ్లీ ఆ పావురాన్ని ఓడ బయటికి వదిలాడు.
11 సాయంత్రం కావస్తున్నప్పుడు ఆ పావురం
అతని దగ్గరికి వచ్చింది, దాని నోట్లో అప్పుడే
తెంపిన ఒక ఒలీవ ఆకు ఉంది! దాంతో, భూమ్మీద
నీళ్లు తగ్గిపోయాయని[b] నోవహుకు అర్థమైంది.
12 అతను మరో ఏడురోజులు ఆగి, మళ్లీ ఆ
పావురాన్ని బయటికి వదిలాడు. ఈసారి అది
అతని దగ్గరికి తిరిగిరాలేదు.

13 చివరికి 601వ సంవత్సరం,[c] మొదటి
నెల, మొదటి రోజున భూమ్మీది నీళ్లు ఇంకిపో
యాయి; నోవహు ఓడ పైకప్పు తీసి చూసి
నప్పుడు నేల ఆరిపోతూ ఉందని గమనించాడు.
14 రెండో నెల, 27వ రోజున భూమి పూర్తిగా ఆరి
పోయింది.

15 అప్పుడు దేవుడు నోవహుతో ఇలా
అన్నాడు: 16 "నువ్వు, నీ భార్య, నీ కుమా
రులు, నీ కోడళ్లు ఓడలో నుండి బయటికి రండి.[d]
17 అలాగే అన్నిరకాల ప్రాణులు భూమ్మీద
విస్తరించి, పిల్లల్ని కని, వాటి సంఖ్య పెరి
గేలా[e] ఎగిరే ప్రాణుల్ని, జంతువుల్ని, భూమ్మీద
పాకే జంతువులన్నిటినీ మీతోపాటు బయటికి
తీసుకురండి."[f]

18 కాబట్టి నోవహు తన కుమారులతో,[g]
భార్యతో, కోడళ్లతో కలిసి ఓడ బయటికి
వచ్చాడు. 19 ప్రతీ ప్రాణి, పాకే ప్రతీ జంతువు,
ఎగిరే ప్రతీ ప్రాణి, భూమ్మీద కదిలే ప్రతీది దాని
దాని జాతి ప్రకారం ఓడ బయటికి వచ్చాయి.[h]
20 తర్వాత నోవహు యెహోవాకు ఒక బలి
పీఠం కట్టి,[i] పవిత్రమైన జంతువులన్నిట్లో నుండి,
పవిత్రమైన ఎగిరే ప్రాణులన్నిట్లో నుండి[j] కొన్ని
తీసుకొని వాటిని ఆ బలిపీఠం మీద దహనబలు
లుగా అర్పించాడు.[k] 21 అప్పుడు యెహోవా
ఆ ఇంపైన* సువాసనను ఆఘ్రాణించడం మొదలు

---

**7:20** *అప్పట్లో ఒక మూర 44.5 సెంటీమీటర్లతో (17.5 అంగుళాలతో) సమానం. అనుబంధం B14 చూడండి. **7:22** *లేదా "ముక్కు రంధ్రాల్లో జీవశక్తికి సంబంధించిన ఊపిరిగల." **8:2** *లేదా "ప్రవాహ ద్వారాలు."

**8:9** *లేదా "దాని కాలు మోపడానికి." **8:21** *లేదా "శాంతపర్చే."

---

**7వ అధ్యా.**
a ఆది 6:7, 17; లూకా 17:27
b ఆది 2:7; ఆది 7:15; ప్రస 3:19; యెష 42:5
c ఆది 6:7; 2పే 3:5, 6
d మత్త 24:37-39; 1పే 3:20; 2పే 2:5, 9
e ఆది 8:3

**8వ అధ్యా.**
f ఆది 6:19, 20; హెబ్రీ 11:7
g ఆది 7:11, 12
h ఆది 7:20
i ఆది 6:16

**2వ వరుస**
a ఆది 7:19
b ఆది 7:20; ఆది 8:3
c ఆది 7:6, 11
d ఆది 7:7; 1పే 3:20; 2పే 2:5
e ఆది 1:22
f ఆది 6:19, 20; ఆది 7:14, 15
g ఆది 6:10
h ఆది 7:13, 14
i ఆది 12:7
j ఆది 7:2; లేవీ 20:25
k ద్వితీ 27:6

పెట్టాడు. కాబట్టి యెహోవా తన హృదయంలో
ఇలా అనుకున్నాడు: "ఇంకెప్పుడూ నేను మను
షుల్ని బట్టి నేలను శపించను.[a] మనిషి హృదయం
చిన్నప్పటి నుండి చెడువైపే మొగ్గుచూపుతుంది;[b]
అంతేకాదు ఇప్పుడు చేసినట్టుగా ఇంకెప్పుడూ
నేను ప్రతీ ప్రాణిని చంపను.[c] **22** ఇప్పటినుండి
భూమ్మీద విత్తడం-కోయడం, చలి-వేడి, ఎండా
కాలం-చలికాలం, పగలు-రాత్రి అనేవి ఎప్పటికీ
ఉంటాయి."[d]

**9** దేవుడు నోవహును, అతని కుమారుల్ని
దీవిస్తూ ఇలా అన్నాడు: "మీరు పిల్లల్ని
కని, ఎక్కువమంది అయ్యి, భూమిని నింపండి.[e]
**2** భూమ్మీదున్న ప్రతీ ప్రాణి, ఆకాశంలో ఎగిరే
ప్రతీ ప్రాణి, నేలమీద కదిలే ప్రతీ ప్రాణి,
సముద్రంలోని చేపలన్నీ మీకు భయపడతాయి,
మీరంటే హడలిపోతాయి. ఇప్పుడు అవన్నీ మీ
చేతికి అప్పగించబడ్డాయి.*[f] **3** ప్రాణంతో కదిలే
ప్రతీ జంతువు మీకు ఆహారంగా ఉంటుంది.[g]
పచ్చని కూరమొక్కల్ని ఇచ్చినట్టు వాటన్నిటినీ
మీకు ఇస్తున్నాను.[h] **4** అయితే, మాంసాన్ని
దాని రక్తంతో తినకూడదు,[i] ఎందుకంటే రక్తమే
దాని ప్రాణం.*[j] **5** అంతేకాదు మీ ప్రాణమైన
రక్తం విషయంలో నేను మిమ్మల్ని లెక్క అడుగు
తాను. ప్రతీ ప్రాణిని నేను లెక్క అడుగుతాను; ప్రతీ
మనిషిని తన సహోదరుని ప్రాణం విషయంలో
నేను లెక్క అడుగుతాను.[k] **6** ఎవరైనా మనిషి
రక్తాన్ని చిందిస్తే, వాళ్ల రక్తం కూడా మనిషి
చేతనే చిందించబడుతుంది;[l] ఎందుకంటే, దేవుడు
మనిషిని తన పోలికలో తయారుచేశాడు.[m]
**7** మీరైతే పిల్లల్ని కని, ఎక్కువమంది అయ్యి,
భూమ్మీద విస్తరించండి."[n]

**8** తర్వాత దేవుడు నోవహుతో, అతని కుమా
రులతో ఇలా అన్నాడు: **9** "నేను ఇప్పుడు
మీతో, మీ తర్వాత వచ్చే మీ సంతానంతో నా
ఒప్పందం చేస్తున్నాను.[o] **10** మీతో ఉన్న ప్రతీ
ప్రాణితో, అంటే మీతో ఉన్న పక్షులతో, జంతువు
లతో, భూమ్మీది ప్రాణులన్నిటితో, ఓడలో నుండి
బయటికి వచ్చిన వాటన్నిటితో[p] నా ఒప్పందం
చేస్తున్నాను. **11** అవును, నేను మీతో నా
ఒప్పందం చేస్తున్నాను: ఇంకెప్పుడూ నేను జల
ప్రళయంతో ప్రాణులన్నిటినీ నాశనం చేయను,
ఇంకెప్పుడూ జలప్రళయంతో భూమిని నాశనం
చేయను."[a]

**12** దేవుడు ఇంకా ఇలా అన్నాడు: "మీతో,
అలాగే మీతోపాటు ఉన్న ప్రతీ ప్రాణితో నేను
చేస్తున్న ఒప్పందానికి గుర్తు* ఇదే. ఈ ఒప్పందం
తరతరాలు నిలిచి ఉంటుంది. **13** నేను
మేఘంలో నా ఇంద్రధనుస్సును పెడుతున్నాను.
అది నాకు, భూమికి మధ్య ఒప్పందానికి గుర్తుగా
ఉంటుంది. **14** నేను భూమ్మీదికి మేఘాన్ని
తెచ్చినప్పుడల్లా ఖచ్చితంగా ఆ ఇంద్రధనుస్సు
మేఘంలో కనిపిస్తుంది. **15** అప్పుడు నేను
మీతో, ప్రతీ జాతికి చెందిన ప్రతీ ప్రాణితో చేసిన
ఒప్పందాన్ని ఖచ్చితంగా గుర్తుచేసుకుంటాను;
ఇంకెప్పుడూ నీళ్లు ప్రళయంగా మారి ప్రాణులన్ని
టినీ నాశనం చేయవు.[b] **16** మేఘంలో ఇంద్ర
ధనుస్సు వస్తుంది, నేను ఖచ్చితంగా దాన్ని చూసి
నాకూ, భూమ్మీదున్న ప్రతీ జాతికి చెందిన ప్రతీ
ప్రాణికీ మధ్య ఉన్న శాశ్వత ఒప్పందాన్ని గుర్తుచే
సుకుంటాను."

**17** దేవుడు మళ్లీ నోవహుతో, "నేను భూమ్మీ
దున్న ప్రాణులన్నిటితో చేస్తున్న ఒప్పందానికి
గుర్తు ఇదే" అన్నాడు.[c]

**18** ఓడలో నుండి బయటికి వచ్చిన
నోవహు కుమారులు ఎవరంటే: షేము, హాము,
యాపెతు.[d] హాము ఆ తర్వాత కనానుకు తండ్రి
అయ్యాడు.[e] **19** వీళ్లు ముగ్గురు నోవహు
కుమారులు; భూమ్మీద ఉన్న జనాభా అంతా వీళ్ల
నుండే వచ్చి, ప్రపంచమంతటా విస్తరించింది.[f]

**20** నోవహు వ్యవసాయం మొదలుపెట్టి,
ద్రాక్షతోటను నాటాడు. **21** ఒకరోజు నోవహు
ద్రాక్షారసం ఎక్కువగా తాగి, ఆ మత్తులో
బట్టల్లేకుండా తన డేరాలో పడుకున్నాడు.
**22** కనాను తండ్రి హాము తన తండ్రైన నోవహు
బట్టల్లేకుండా ఉండడం చూసి, బయట ఉన్న తన
ఇద్దరు సహోదరులకు చెప్పాడు. **23** అప్పుడు
షేము, యాపెతు ఒక వస్త్రాన్ని తీసుకొని తమ

**9:2** *లేదా "అధికారం కింద ఉంచబడ్డాయి." **9:4** *పదకోశం చూడండి.

**9:12** *లేదా "సూచన."

**8వ అధ్యా.**
a ఆది 3:17; ఆది 5:29
b ఆది 6:5; ప్రస 7:20; మత్త 15:19
c ఆది 6:7, 17; ఆది 9:11; యెష 54:9
d ఆది 1:14; కీర్త 74:17; ప్రస 1:4

**9వ అధ్యా.**
e ఆది 1:28
f ఆది 1:26; యాకో 3:7
g 1తి 4:3
h ఆది 1:29
i లేవీ 3:17; లేవీ 7:26; లేవీ 17:10, 13; ద్వితీ 12:16, 23; అపొ 15:20, 29; అపొ 21:25
j లేవీ 17:11, 14
k ఆది 4:8, 10; నిర్గ 21:12
l నిర్గ 20:13; సం 35:30; మత్త 26:52
m ఆది 1:27
n ఆది 1:28; ఆది 10:32
o ఆది 9:15; యెష 54:9
p ఆది 8:17

**2వ వరుస**
a ఆది 8:21
b ఆది 8:21
c ఆది 9:12, 13
d ఆది 5:32; ఆది 7:7; ఆది 10:1
e ఆది 10:6
f ఆది 10:32

ఇద్దరి భుజాల మీద పెట్టుకొని వెనక్కి నడుచు
కుంటూ వెళ్లి, తమ తండ్రి వైపు చూడకుండా దాన్ని
అతని మీద కప్పారు. తమ తండ్రి బట్టల్లేకుండా
ఉండడాన్ని వాళ్లు చూడలేదు.

**24** నోవహు ద్రాక్షారసం మత్తులో నుండి తేరు
కొని, తన చిన్న కుమారుడు తనకు చేసిన
దాని గురించి తెలుసుకున్నప్పుడు, **25** ఇలా
అన్నాడు:

"కనాను శాపగ్రస్తుడిగా ఉండాలి.[a]
అతను తన సహోదరులకు దాసుడు*
అవ్వాలి."[b]

**26** నోవహు ఇంకా ఇలా అన్నాడు:

"షేము దేవుడైన యెహోవా
స్తుతించబడాలి,
కనాను అతనికి దాసుడు అవ్వాలి.[c]
**27** దేవుడు యాపెతుకు చాలా స్థలం ఇవ్వాలి,
అతను షేము డేరాల్లో నివసించాలి.
కనాను అతనికి కూడా దాసుడు
అవ్వాలి."

**28** జలప్రళయం తర్వాత నోవహు 350 ఏళ్లు
బ్రతికాడు.[d] **29** అలా నోవహు మొత్తం 950
ఏళ్లు బ్రతికి చనిపోయాడు.

**10** నోవహు కుమారులైన షేము,[e] హాము,
యాపెతుల చరిత్ర ఇది.

జలప్రళయం తర్వాత వాళ్లకు కుమారులు
పుట్టారు. **2** యాపెతు కుమారులు: గోమెరు,[f]
మాగోగు,[g] మాదయి, యావాను, తుబాలు,[h]
మెషెకు,[i] తీరసు.

**3** గోమెరు కుమారులు: అష్కనజు,[j]
రీఫతు, తోగర్మా.[k]

**4** యావాను కుమారులు: ఎలీషా,[l] తర్షీషు,
కిత్తీము,[m] దాదోనీము.

**5** వీళ్లు ద్వీపాల్లో* నివసించేవాళ్లకు మూలపురు
షులు. ప్రజలు తమతమ భాషల ప్రకారం, కుటుం
బాల ప్రకారం, దేశాల ప్రకారం వాటిలో స్థిర
పడ్డారు.

**6** హాము కుమారులు: కూషు, మిస్రాయిము,
పూతు,[n] కనాను.[o]

**9:25** *అక్ష., "దాసాను దాసుడు." **10:5** *లేదా "తీరప్రాంతాల్లో."

**9వ అధ్యా.**
a ద్వితీ 7:1
b యెహో 17:13
c న్యా 1:28
d ఆది 7:6

**10వ అధ్యా.**
e లూకా 3:23, 36
f యెహె 38:6
g యెహె 38:2
h యెష 66:19 యెహె 27:13
i కీర్త 120:5 యెహె 32:26
j యిర్మీ 51:27
k యెహె 27:14 యెహె 38:6
l యెహె 27:7
m యెష 23:1
n యిర్మీ 46:9 నహూ 3:9
o సం 34:2 1ది 1:8-10

**2వ వరుస**
a యెహె 27:22
b ఆది 11:9
c దాని 1:2
d మీకా 5:6
e యోనా 3:3 మత్త 12:41
f యిర్మీ 46:9
g యెహె 29:14
h యిర్మీ 47:4
i ద్వితీ 2:23
j యెహో 13:6
k ఆది 25:10 ఆది 27:46
l ఆది 15:16
m యెహె 27:11
n యెహో 15:20, 47
o ఆది 13:10 ఆది 19:24 యూదా 7
p ద్వితీ 29:23

**7** కూషు కుమారులు: సెబా, హవీలా,
సబ్తా, రాయమా,[a] సబ్తకా.

రాయమా కుమారులు: షేబ, దెదాను.

**8** కూషు నిమ్రోదును కన్నాడు. భూమ్మీద
మొట్టమొదటి పరాక్రమశాలి ఇతనే.
**9** ఇతను యెహోవాకు వ్యతిరేకంగా గొప్ప
వేటగాడు అయ్యాడు. అందుకే "యెహోవాకు
వ్యతిరేకంగా గొప్ప వేటగాడైన నిమ్రోదులా"
అనే సామెత పుట్టింది. **10** అతని రాజ్యం
లోని మొదటి నగరాలు ఏవంటే: బాబెలు,*[b]
ఎరెకు, అక్కదు, కల్నే; ఇవి షీనారు దేశంలో[c]
ఉన్నాయి. **11** అతను ఆ దేశం నుండి
అష్షూరుకు[d] వెళ్లి అక్కడ ఈ నగరాల్ని
నిర్మించాడు: నీనెవె,[e] రహోబోతీరు, కాలహు,
**12** రెసెను. ఈ రెసెను నీనెవెకు, కాలహుకు
మధ్య ఉంది. ఇవన్నీ కలిసి ఒక గొప్ప నగరంగా
తయారయ్యాయి.*

**13** మిస్రాయిము కుమారులు:
లూదు,[f] అనాము, లెహాబు, నప్తుహు,
**14** పత్రుసు,[g] కస్లూహు (ఇతని నుండే ఫిలిష్తీ
యులు[h] వచ్చారు), కఫ్తోరు.[i]

**15** కనాను కుమారులు: మొదటి కుమారు
డైన సీదోను,[j] హేతు;[k] **16** అలాగే యెబూ
సీయులు, అమోరీయులు,[l] గిర్గాషీయులు,
**17** హివ్వీయులు, అర్కీయులు, సినీయులు,
**18** అర్వదీయులు,[m] సెమారీయులు, హమా
తీయులు. ఆ తర్వాత కనానీయుల కుటుం
బాలు చెదిరిపోయాయి. **19** కాబట్టి కనానీ
యుల సరిహద్దు సీదోను నుండి గాజా[n]
దగ్గరున్న గెరారు వరకు, లాషా దగ్గరున్న
సొదొమ, గొమొర్రా,[o] అద్మా, సెబోయీము[p]
వరకు ఉంది. **20** వీళ్లు తమతమ కుటుం
బాల ప్రకారం, భాషల ప్రకారం, దేశాల
ప్రకారం, జాతుల ప్రకారం హాము వంశస్థులు.
**21** షేముకు కూడా కుమారులు పుట్టారు.
ఈ షేము ఏబెరు వంశస్థులందరికీ పూర్వీకుడు,
యాపెతుకు తమ్ముడు.* **22** షేము కుమా

**10:10** *అంటే, బబులోను. **10:12** *అక్ష., "ఇదే ఆ గొప్ప నగరం." బహుశా, ఇది నీనెవెను, మిగతా మూడు నగరాల్ని కలిపి సూచిస్తుంది. **10:21** *లేదా "అన్న" అయ్యుంటుంది.

రులు: ఏలాము,[a] అస్సూరు,[b] అర్పక్షదు,[c] లూదు, అరాము.[d]

**23** అరాము కుమారులు: ఊజు, హూలు, గెతెరు, మాష.

**24** అర్పక్షదు షేలహును[e] కన్నాడు, షేలహు ఏబెరును కన్నాడు.

**25** ఏబెరుకు ఇద్దరు కుమారులు పుట్టారు. ఒకతని పేరు పెలెగు.*[f] అతని జీవితకాలంలోనే ప్రపంచ జనాభా చెదిరిపోయింది# కాబట్టి అతనికి ఆ పేరు పెట్టారు. అతని సహోదరుని పేరు యొక్తాను.[g]

**26** యొక్తాను కుమారులు: అల్మోదాదు, షెలపు, హసర్మావెతు, యెరహు,[h] **27** హదోరము, ఊజాలు, దిక్లాను, **28** ఓబాలు, అబీమాయేలు, షేబ, **29** ఓఫీరు,[i] హవీలా, యోబాబు; వీళ్లంతా యొక్తాను కుమారులు.

**30** వీళ్ల నివాస స్థలం, మేషా నుండి తూర్పున ఉన్న కొండ ప్రాంతమైన సపారా వరకు ఉండేది.

**31** వీళ్లు తమతమ కుటుంబాల ప్రకారం, భాషల ప్రకారం, దేశాల ప్రకారం, జాతుల ప్రకారం షేము వంశస్థులు.[j]

**32** ఇవి వాళ్లవాళ్ల వంశాల ప్రకారం, జాతుల ప్రకారం నోవహు కుమారుల కుటుంబాలు. జలప్రళయం తర్వాత వాళ్ల నుండే ఆయా జాతుల ప్రజలు ప్రపంచమంతటా విస్తరించారు.[k]

**11** అప్పటికింకా భూమంతటా ఒకే భాష, ఒకే పదజాలం ఉంది. **2** ప్రజలు తూర్పు వైపుగా ప్రయాణిస్తూ షీనారు దేశంలో[l] ఒక లోయ మైదానాన్ని కనుగొని, అక్కడే నివసించడం మొదలుపెట్టారు. **3** తర్వాత వాళ్లు, "రండి! మనం ఇటుకలు తయారు చేసి వాటిని మంటల్లో కాలుద్దాం" అని ఒకరితో ఒకరు అనుకున్నారు. వాళ్లు రాళ్లకు బదులు ఇటుకల్ని, అడుసుకు* బదులు తారును# ఉపయోగించారు. **4** అప్పుడు వాళ్లు ఇలా అనుకున్నారు: "రండి! మనకోసం ఒక నగరాన్ని, ఆకాశాన్నంటే ఒక గోపురాన్ని కట్టుకుందాం; పేరుప్రఖ్యాతులు సంపాదించుకుందాం. దానివల్ల మనం భూమంతటా చెదిరిపోకుండా ఉంటాం."[a]

**5** మనుషులు కట్టిన ఆ నగరాన్ని, గోపురాన్ని చూడడానికి యెహోవా దిగివచ్చాడు.* **6** అప్పుడు యెహోవా ఇలా అన్నాడు: "ఇదిగో! ఈ ప్రజలు ఐక్యంగా ఉన్నారు, వాళ్ల భాష కూడా ఒక్కటే.[b] ఇప్పుడేమో వాళ్లు ఈ పని చేయడం మొదలుపెట్టారు. వాళ్లు చేయాలనుకున్నది ఏదైనాసరే, దాన్ని చేయగలుగుతారు. **7** మనం[c] ఇప్పుడు కిందికి వెళ్లి, వాళ్లకు ఒకరి భాష ఒకరికి అర్థంకాకుండా ఉండేలా వాళ్ల భాషను తారుమారు చేద్దాం." **8** కాబట్టి యెహోవా వాళ్లను అక్కడి నుండి భూమంతటికీ చెదరగొట్టాడు,[d] దాంతో వాళ్లు మెల్లమెల్లగా ఆ నగరాన్ని కట్టే పనిని ఆపేశారు. **9** అందుకే దానికి బాబెలు*[e] అనే పేరు వచ్చింది. ఎందుకంటే అక్కడ యెహోవా భూమంతటా ఉన్న భాషను తారుమారు చేశాడు, అలాగే యెహోవా వాళ్లను అక్కడి నుండి భూమంతటికీ చెదరగొట్టాడు.

**10** ఇది షేము[f] చరిత్ర.

జలప్రళయం వచ్చిన రెండేళ్ల తర్వాత షేముకు అర్పక్షదు[g] పుట్టాడు. అప్పుడు షేము వయసు 100 ఏళ్లు. **11** అర్పక్షదు పుట్టిన తర్వాత షేము 500 ఏళ్లు బ్రతికాడు, ఆ కాలంలో అతనికి కుమారులు, కూతుళ్లు పుట్టారు.[h]

**12** అర్పక్షదు 35 ఏళ్లు బ్రతికి, షేలహును[i] కన్నాడు. **13** షేలహును కన్న తర్వాత అర్పక్షదు 403 ఏళ్లు బ్రతికాడు, ఆ కాలంలో అతను కుమారులను, కూతుళ్లను కన్నాడు.

**14** షేలహు 30 ఏళ్లు బ్రతికి, ఏబెరును[j] కన్నాడు. **15** ఏబెరును కన్న తర్వాత షేలహు 403 ఏళ్లు బ్రతికాడు, ఆ కాలంలో అతను కుమారులను, కూతుళ్లను కన్నాడు.

**16** ఏబెరు 34 ఏళ్లు బ్రతికి, పెలెగును[k] కన్నాడు. **17** పెలెగును కన్న తర్వాత ఏబెరు 430 ఏళ్లు బ్రతికాడు, ఆ కాలంలో అతను కుమారులను, కూతుళ్లను కన్నాడు.

**18** పెలెగు 30 ఏళ్లు బ్రతికి, రయూను[l] కన్నాడు. **19** రయూను కన్న తర్వాత పెలెగు

**10వ అధ్యా.**
a ఎజ్రా 4:9; అపొ 2:8, 9
b యెహె 27:23
c ఆది 11:10
d 1ది 1:17
e ఆది 11:12; లూకా 3:23, 35
f ఆది 11:16
g 1ది 1:19
h 1ది 1:20-23
i 1రా 9:28; 1రా 10:11
j ఆది 10:5
k ఆది 9:7; ఆది 9:19; అపొ 17:26

**11వ అధ్యా.**
l ఆది 10:9, 10; దాని 1:2

**2వ వరుస**
a ఆది 9:1
b ఆది 11:1
c ఆది 1:26
d ద్వితీ 32:8
e యిర్మీ 50:1
f ఆది 6:10; లూకా 3:23, 36
g ఆది 10:22; 1ది 1:17
h ఆది 10:21
i ఆది 10:24; 1ది 1:18; లూకా 3:23, 35
j ఆది 10:21; 1ది 1:18
k ఆది 10:25; 1ది 1:19
l లూకా 3:23, 35

**10:25** *"విభజన" అని అర్థం. #అక్ష., "భూమి విభజించబడింది." **11:3** *లేదా "బంకమన్నుకు; బురదకు." #లేదా "కీలును; మక్కును."

**11:5** *లేదా "అవధానాన్ని ఇచ్చాడు." **11:9** *అంటే, బబులోను. "తారుమారు" అని అర్థం.

209 ఏళ్లు బ్రతికాడు, ఆ కాలంలో అతను కుమా
రులను, కూతుళ్లను కన్నాడు.
20 రయూ 32 ఏళ్లు బ్రతికి, సెరూగును
కన్నాడు. 21 సెరూగును కన్న తర్వాత రయూ
207 ఏళ్లు బ్రతికాడు, ఆ కాలంలో అతను కుమా
రులను, కూతుళ్లను కన్నాడు.
22 సెరూగు 30 ఏళ్లు బ్రతికి, నాహోరును
కన్నాడు. 23 నాహోరును కన్న తర్వాత
సెరూగు 200 ఏళ్లు బ్రతికాడు, ఆ కాలంలో
అతను కుమారులను, కూతుళ్లను కన్నాడు.
24 నాహోరు 29 ఏళ్లు బ్రతికి, తెరహును[a]
కన్నాడు. 25 తెరహును కన్న తర్వాత
నాహోరు 119 ఏళ్లు బ్రతికాడు, ఆ కాలంలో
అతను కుమారులను, కూతుళ్లను కన్నాడు.
26 తెరహు 70 ఏళ్లు బ్రతికి, ఆ తర్వాత అబ్రా
మును,[b] నాహోరును, హారానును కన్నాడు.
27 ఇది తెరహు చరిత్ర.
తెరహు అబ్రామును, నాహోరును, హారా
నును కన్నాడు; హారాను లోతును[c] కన్నాడు.
28 తన తండ్రి తెరహు ఇంకా బ్రతికి ఉండ
గానే, హారాను తాను పుట్టిన కల్దీయుల
దేశంలోని[d] ఊరు[e] నగరంలో చనిపోయాడు.
29 అబ్రాము, నాహోరు పెళ్లిళ్లు చేసుకున్నారు.
అబ్రాము భార్య పేరు శారయి;[f] నాహోరు భార్య
పేరు మిల్కా,[g] ఈమె హారాను కూతురు. హారాను
మిల్కాకు, ఇస్కాకు తండ్రి. 30 శారయి
గొడ్రాలు;[h] ఆమెకు పిల్లలు లేరు.
31 తెరహు తన కుమారుడు అబ్రామును,
హారాను కుమారుడూ తన మనవడూ అయిన
లోతును, అబ్రాము భార్యయైన తన కోడలు
శారయిని తీసుకొని కల్దీయుల దేశంలోని ఊరు
నగరం నుండి బయల్దేరాడు. వాళ్లు అతనితో
కలిసి కనాను దేశం[i] వైపు ప్రయాణం మొదలు
పెట్టారు. కొంతకాలానికి వాళ్లు హారానుకు
చేరుకొని,[j] అక్కడే నివసించడం మొదలుపెట్టారు.
32 తెరహు మొత్తం 205 ఏళ్లు బ్రతికి, హారా
నులో చనిపోయాడు.

**12** యెహోవా అబ్రాముతో ఇలా అన్నాడు:
“నీ దేశాన్ని, నీ బంధువుల్ని, నీ తండ్రి
ఇంటివాళ్లను విడిచిపెట్టి నేను నీకు చూపించ
బోయే దేశానికి వెళ్లు.[k] 2 నేను నిన్ను గొప్ప
జనంగా చేస్తాను, నిన్ను దీవిస్తాను, నీ పేరును
గొప్ప చేస్తాను, నువ్వు దీవెనగా ఉంటావు.[a]
3 నిన్ను దీవించేవాళ్లను దీవిస్తాను, నిన్ను
శపించేవాణ్ణి శపిస్తాను,[b] భూమ్మీద ఉన్న
కుటుంబాలన్నీ నీ ద్వారా ఖచ్చితంగా దీవించ
బడతాయి.”*[c]
4 కాబట్టి అబ్రాము యెహోవా చెప్పినట్టే
వెళ్లాడు, అతనితో పాటు లోతు కూడా వెళ్లాడు.
హారానును విడిచి వెళ్లినప్పుడు అబ్రాముకు
75 ఏళ్లు.[d] 5 అబ్రాము తన భార్య శార
యిని, తన సహోదరుడి కుమారుడు లోతును,
హారానులో తాము సమకూర్చుకున్న వస్తువు
లన్నిటినీ,[e] తాము సంపాదించుకున్న సేవ
కుల్ని తీసుకొని కనాను దేశానికి[f] బయల్దే
రాడు. వాళ్లు కనాను దేశానికి చేరుకున్నప్పుడు,
6 అబ్రాము మోరే మహా వృక్షాల[g] దగ్గర
ఉన్న షెకెము[h] వరకు ప్రయాణించాడు. అప్ప
టికి ఆ దేశంలో కనానీయులు నివసిస్తున్నారు.
7 తర్వాత యెహోవా అబ్రాముకు కనిపించి,
“నేను ఈ దేశాన్ని నీ సంతానానికి*[i] ఇవ్వ
బోతున్నాను” అన్నాడు.[j] కాబట్టి అబ్రాము
తనకు కనిపించిన యెహోవాకు అక్కడ ఒక
బలిపీఠం కట్టాడు. 8 ఆ తర్వాత అతను బేతే
లుకు[k] తూర్పున ఉన్న కొండ ప్రాంతానికి వెళ్లి
అక్కడ తన డేరా వేసుకున్నాడు; ఆ డేరాకు పడ
మటి దిక్కున బేతేలు, తూర్పు దిక్కున హాయి[l]
ఉన్నాయి. అక్కడ అతను యెహోవాకు ఒక బలి
పీఠం కట్టి,[m] యెహోవా పేరును స్తుతించాడు.
9 తర్వాత అబ్రాము అక్కడి నుండి తన డేరాల్ని
తీసేసి, ఒక చోటి నుండి ఇంకో చోటికి తన
నివాసాన్ని మార్చుకుంటూ నెగెబు[n] వైపు ప్రయా
ణించాడు.
10 అప్పుడు కనాను దేశంలో కరువు వచ్చింది.
ఆ కరువు చాలా తీవ్రంగా ఉండడంతో,[o]
అబ్రాము కొంతకాలం* ఉండివద్దామని ఐగుప్తు#
వైపు ప్రయాణించాడు.[p] 11 అతను ఐగుప్తు
లోకి అడుగుపెట్టబోతుండగా, తన భార్య శార

12:3 *లేదా “దీవెన సంపాదించుకుంటాయి.” దాని కోసం కష్టపడాల్సి ఉంటుందని ఇది సూచిస్తుండవచ్చు. 12:7 *అక్ష., “విత్తనానికి.” 12:10 *లేదా “పరదేశిగా.” #లేదా “ఈజిప్టు.”

**11వ అధ్యా.**
a లూకా 3:23, 34
b ఆది 15:1, 6; ఆది 17:5; యాకో 2:23
c 2పే 2:7
d అపో 7:4
e నెహె 9:7
f ఆది 17:15; 1పే 3:6
g ఆది 24:15
h రోమా 4:19; హెబ్రీ 11:11
i ఆది 10:19
j ఆది 12:4; ఆది 27:42, 43; అపో 7:2, 4

**12వ అధ్యా.**
k యెహో 24:3; అపో 7:3, 4

**2వ వరుస**
a ఆది 13:14, 16; ఆది 15:1, 5; ఆది 17:5; ఆది 22:17, 18; ద్వితీ 26:5
b ఆది 27:29, 30
c అపో 3:25; గల 3:8
d హెబ్రీ 11:8
e ఆది 13:5, 6
f ఆది 26:3
g ద్వితీ 11:29, 30
h అపో 7:15, 16
i ఆది 3:15; ఆది 21:12; ఆది 28:13, 14; రోమా 9:7; గల 3:16
j ఆది 13:14, 15; ఆది 15:1, 7; ద్వితీ 34:4
k ఆది 28:16-19
l యెహో 7:2
m ఆది 8:20; ఆది 35:2, 3
n ఆది 24:62
o ఆది 26:1, 2
p కీర్త 105:13

యితో ఇలా అన్నాడు: “దయచేసి నా మాట విను!
నువ్వు ఎంత అందంగా ఉంటావో నాకు తెలుసు.[a]
**12** ఐగుప్తీయులు నాతోపాటు నిన్ను చూసి
నప్పుడు ఖచ్చితంగా, ‘ఈమె ఇతని భార్యే’ అని
అంటారు. తర్వాత నన్ను చంపేసి, నిన్ను మాత్రం
బ్రతకనిస్తారు. **13** కాబట్టి నీ వల్ల నాకు ఏ
హానీ కలగకుండా ఉండేలా, దయచేసి నువ్వు నా
చెల్లెలివని చెప్పు. అలాచేస్తే నువ్వు నా ప్రాణాన్ని
కాపాడినదానివి అవుతావు.”[b]

**14** అబ్రాము ఐగుప్తులోకి అడుగుపెట్టిన
వెంటనే, ఐగుప్తీయులు శారయి చాలా అంద
గత్తె అని గమనించారు. **15** ఫరో ఉన్నతా
ధికారులు కూడా ఆమెను చూసి, ఫరో
ముందు ఆమెను పొగడడం మొదలుపెట్టారు.
దాంతో ఆమెను ఫరో భవనానికి తీసుకొచ్చారు.
**16** ఆమె తనకు బాగా నచ్చడం వల్ల ఫరో
అబ్రాముతో మంచిగా వ్యవహరించాడు; అత
నికి గొర్రెల్ని, పశువుల్ని, మగ గాడిదల్ని, ఆడ
గాడిదల్ని, దాసుల్ని, దాసురాళ్లను, ఒంటెల్ని
ఇచ్చాడు.[c] **17** తర్వాత అబ్రాము భార్య శార
యిని[d] బట్టి యెహోవా ఫరోను, అతని ఇంటి
వాళ్లను తీవ్రమైన జబ్బులతో బాధించాడు.
**18** కాబట్టి ఫరో అబ్రామును పిలిచి ఇలా
అన్నాడు: “నువ్వు ఎందుకు ఇలా చేశావు? ఈమె
నీ భార్య అని నువ్వు నాకు ఎందుకు చెప్ప
లేదు? **19** ‘ఈమె నా చెల్లెలు’[e] అని ఎందుకు
చెప్పావు? దానివల్ల నేను ఈమెను నా భార్యగా
చేసుకోబోయాను. ఇదిగో నీ భార్య. ఈమెను
తీసుకొని వెళ్లిపో!” **20** కాబట్టి ఫరో అబ్రాము
గురించి తన మనుషులకు ఆదేశాలిచ్చాడు. వాళ్లు
అతని భార్యను, అతనికున్న వాటన్నిటిని అత
నితో పాటు పంపించేశారు.[f]

**13** అప్పుడు అబ్రాము తన భార్యను, తన
కున్న వాటన్నిటినీ, లోతును తీసుకొని
ఐగుప్తు నుండి బయల్దేరి నెగెబుకు[g] వచ్చాడు.
**2** అబ్రాముకు పశువులు, వెండిబంగారాలు
చాలా ఎక్కువగా ఉండేవి.[h] **3** అతను నెగెబు
నుండి బేతేలుకు వచ్చేవరకు ఒకచోటి నుండి
ఇంకోచోటికి తన నివాసాన్ని మార్చుకుంటూ
ఉన్నాడు. అలా వెళ్తూవెళ్తూ అంతకుముందు తాను
బేతేలుకు, హాయికి మధ్య[i] డేరా వేసుకున్న
చోటికి వచ్చాడు, **4** అంతకుముందు అతను
బలిపీఠం కట్టింది కూడా అక్కడే. అబ్రాము అక్కడ
యెహోవా పేరును స్తుతించాడు.

**5** అబ్రాముతో ప్రయాణం చేస్తున్న లోతుకు
కూడా గొర్రెలు, పశువులు, డేరాలు ఉన్నాయి.
**6** కాబట్టి అవన్నీ ఒకేచోట ఉండడానికి ఆ
స్థలం సరిపోలేదు; వాళ్లిద్దరి దగ్గర ఎంత ఆస్తి
ఉందంటే ఇక వాళ్లిద్దరూ కలిసి ఒకేచోట
ఉండడం కుదరలేదు. **7** దానివల్ల, అబ్రాము
పశువుల కాపరులకు, లోతు పశువుల కాపరు
లకు మధ్య గొడవ వచ్చింది. (అప్పటికి ఆ
దేశంలో కనానీయులు, పెరిజ్జీయులు నివసిస్తు
న్నారు.)[a] **8** కాబట్టి అబ్రాము లోతుతో[b] ఇలా
అన్నాడు: “దయచేసి నా మాట విను. నీకూ
నాకూ మధ్య, నీ పశువుల కాపరులకూ నా పశు
వుల కాపరులకూ మధ్య గొడవలు ఉండకూడదు.
ఎందుకంటే మనం బంధువులం. **9** ఇదిగో, ఈ
దేశమంతా నీ ముందు ఉంది. కాబట్టి దయచేసి
నా దగ్గర నుండి వెళ్లిపోయి వేరుగా ఉండు. నువ్వు
ఎడమవైపు వెళ్తే, నేను కుడివైపు వెళ్తాను; నువ్వు
కుడివైపు వెళ్తే, నేను ఎడమవైపు వెళ్తాను.”
**10** అప్పుడు లోతు తల ఎత్తి యొర్దాను నదీ
పరీవాహక ప్రాంతాన్ని[c] చూశాడు. సోయరు[d]
వరకు ఆ ప్రాంతమంతా (యెహోవా సొదొమ,
గొమొర్రా నగరాల్ని నాశనం చేయకముందు)
చక్కగా నీళ్లు పారుతూ యెహోవా తోటలా,[e]
ఐగుప్తు దేశంలా ఉందని అతను గమనించాడు.
**11** దాంతో లోతు యొర్దాను నదీ పరీవాహక
ప్రాంతమంతటినీ ఎంచుకొని, తూర్పు వైపుకు
తన నివాసాన్ని మార్చుకున్నాడు. అలా వాళ్లిద్దరూ
వేరైపోయారు. **12** అబ్రాము కనాను దేశంలో
నివసించాడు, కానీ లోతు మాత్రం యొర్దాను నదీ
పరీవాహక ప్రాంతంలోని నగరాల మధ్య నివసిం
చాడు.[f] చివరికి లోతు సొదొమకు దగ్గర్లో తన
డేరా వేసుకున్నాడు. **13** సొదొమలోని మను
షులు చాలా చెడ్డవాళ్లు, యెహోవా దృష్టిలో ఘోర
మైన పాపులు.[g]

**14** లోతు అబ్రాము నుండి వేరైపోయిన
తర్వాత యెహోవా అబ్రాముతో ఇలా అన్నాడు:
“దయచేసి నీ తల ఎత్తి, నువ్వు ఉన్న చోట
నుండి ఉత్తరం వైపు, దక్షిణం వైపు, తూర్పు

**12వ అధ్యా.**
a ఆది 26:7
b ఆది 20:11, 12
c ఆది 20:14; ఆది 24:34, 35
d ఆది 11:29; ఆది 17:15; ఆది 23:2, 19
e ఆది 20:11, 12
f కీర్త 105:14

**13వ అధ్యా.**
g ఆది 12:9; ఆది 20:1
h ఆది 24:34, 35
i ఆది 12:8, 9; యెహో 7:2

**2వ వరుస**
a ఆది 10:19
b ఆది 11:27
c ఆది 19:28
d ఆది 19:20-22
e ఆది 2:8, 9
f ఆది 19:28, 29
g ఆది 18:20; ఆది 19:5; 2పే 2:6-8; యూదా 7

వైపు, పడమటి వైపు చూడు. **15** ఎందుకంటే, నీకు కనిపించే ఈ దేశాన్నంతటినీ నీకు, నీ సంతానానికి* శాశ్వతమైన ఆస్తిగా ఇస్తాను.[a] **16** నేను నీ సంతానం* ఇసుక రేణువులంత మంది అయ్యేలా చేస్తాను; ఎవరైనా ఇసుక రేణువుల్ని లెక్కపెట్టగలిగితే, నీ సంతానాన్ని# కూడా లెక్కపెట్టవచ్చు.[b] **17** లేచి, ఈ దేశమంతా* తిరిగి చూడు. ఎందుకంటే నేను దీన్ని నీకు ఇవ్వబోతున్నాను." **18** కాబట్టి అబ్రాము డేరాల్లో నివసిస్తూ ఒక్కో చోటికి వెళ్లాడు. ఆ తర్వాత అతను హెబ్రోనులో[c] ఉన్న మమ్రే[d] మహా వృక్షాల దగ్గరికి వచ్చి అక్కడ నివసించాడు. అక్కడ అతను యెహోవాకు ఒక బలిపీఠం కట్టాడు.[e]

**14** ఆ రోజుల్లో అమ్రాపేలు షీనారుకు[f] రాజుగా, అర్యోకు ఎల్లాసరుకు రాజుగా, కదొర్లాయోమెరు[g] ఏలాముకు[h] రాజుగా, తిదాలు గోయీముకు రాజుగా ఉన్నారు. **2** వీళ్లు సొదొమ[i] రాజు బెరాతో, గొమొర్రా[j] రాజు బిర్షాతో, అద్మా రాజు షినాబుతో, సెబోయీము[k] రాజు షెమేబెరుతో, బెల (అంటే, సోయరు) రాజుతో యుద్ధం చేశారు. **3** వీళ్లంతా సిద్దీము లోయలో[l] అంటే ఉప్పు సముద్రం*[m] దగ్గర తమ సైన్యాలతో కలుసుకున్నారు.

**4** వీళ్లు* 12 ఏళ్లపాటు కదొర్లాయోమెరు రాజుకు లోబడి ఉన్నారు, కానీ 13వ సంవత్సరంలో తిరుగుబాటు చేశారు. **5** కాబట్టి 14వ సంవత్సరంలో కదొర్లాయోమెరు రాజు, అతనితో ఉన్న రాజులు వచ్చి అష్తారోత్-కర్నాయిములో రెఫాయీయులను, హాములో జూజీయులను, షావే-కిర్యతాయిములో ఏమీయులను[n] ఓడించారు. **6** అలాగే, హోరీయులతో[o] వాళ్ల కొండైన శేయీరు[p] నుండి ఎడారి* దగ్గరున్న ఏల్పారాను వరకు యుద్ధం చేసి వాళ్లను ఓడించారు. **7** తర్వాత వాళ్లు వెనక్కి తిరిగి ఏన్మిష్పతుకు అంటే కాదేషుకు[a] వచ్చి, అమాలేకీయుల[b] ప్రాంతమంతటినీ, అలాగే హససోన్-తామారులో[c] నివసిస్తున్న అమోరీయులను[d] జయించారు.

**8** ఆ సమయంలో సొదొమ రాజు, గొమొర్రా రాజు, అద్మా రాజు, సెబోయీము రాజు, బెల (అంటే, సోయరు) రాజు బయల్దేరి సిద్దీము లోయలో యుద్ధ పంక్తులు తీరి, వాళ్లతో **9** అంటే ఏలాము రాజు కదొర్లాయోమెరుతో, గోయీము రాజు తిదాలుతో, షీనారు రాజు అమ్రాపేలుతో, ఎల్లాసరు రాజు అర్యోకుతో యుద్ధం చేశారు.[e] అలా ఆ ఐదుగురు రాజులు, ఈ నలుగురు రాజులతో యుద్ధం చేశారు. **10** సిద్దీము లోయ అంతా తారు గుంటలతో నిండిపోయి ఉంది. సొదొమ, గొమొర్రా రాజులు పారిపోవడానికి ప్రయత్నించి వాటిలో పడిపోయారు, మిగిలినవాళ్లు కొండ ప్రాంతానికి పారిపోయారు. **11** గెలిచినవాళ్లు సొదొమ, గొమొర్రా ప్రజల వస్తువులన్నిటినీ, వాళ్ల ఆహారమంతటినీ తీసుకొని తమ దారిన వెళ్లిపోయారు.[f] **12** వాళ్లు వెళ్తూవెళ్తూ సొదొమలో నివసిస్తున్న అబ్రాము సహోదరుని కుమారుడైన లోతును,[g] అతని వస్తువుల్ని కూడా తీసుకొని వెళ్లారు.

**13** ఆ తర్వాత, వాళ్ల నుండి తప్పించుకున్న ఒకతను హెబ్రీయుడైన అబ్రాము దగ్గరికి వచ్చి జరిగింది చెప్పాడు. ఆ సమయంలో అబ్రాము అమోరీయుడైన మమ్రేకు చెందిన మహా వృక్షాల దగ్గర నివసిస్తున్నాడు.*[h] ఈ మమ్రేకు ఎష్కోలు, ఆనేరు[i] అనే ఇద్దరు సహోదరులు ఉన్నారు. వీళ్లు అబ్రాముతో సంధి చేసుకున్నవాళ్లు. **14** తన బంధువును*[j] బందీగా తీసుకెళ్లారని అబ్రాము విన్నప్పుడు, యుద్ధం చేయడంలో శిక్షణ పొందిన తన మనుషుల్ని అంటే, తన ఇంట్లో పుట్టి పెరిగిన 318 మంది సేవకుల్ని వెంటబెట్టుకొని ఆ రాజుల్ని పట్టుకోవడానికి దాను[k] వరకు వెళ్లాడు. **15** రాత్రిపూట అతను తన బలగాల్ని గుంపులుగా విడగొట్టాడు; అతను, అతని సేవకులు ఆ రాజుల మీద దాడిచేసి వాళ్లను ఓడించారు.

**13:15** *అక్ష., "విత్తనానికి." **13:16** *అక్ష., "విత్తనం." #అక్ష., "విత్తనాన్ని." **13:17** *అక్ష., "దేశం పొడవు, వెడల్పు." **14:3** *అంటే, మృత సముద్రం. **14:4** *ఇక్కడ "వీళ్లు" అనే మాట 2వ వచనంలో ప్రస్తావించిన ఐదుగురు రాజుల్ని సూచిస్తుండవచ్చు. **14:6** *పదకోశం చూడండి.

**14:13** *లేదా "డేరాల్లో నివసిస్తున్నాడు." **14:14** *అక్ష., "సహోదరుణ్ణి."

**13వ అధ్యా.**
a ఆది 12:7, ఆది 15:18, ఆది 24:7, నిర్గ 33:1
b ఆది 12:2, ఆది 15:1, 5, నిర్గ 1:7, హెబ్రీ 11:12
c ఆది 23:2
d ఆది 18:1, ఆది 23:19, ఆది 25:9, 10, ఆది 35:27
e ఆది 12:7

**14వ అధ్యా.**
f ఆది 10:9, 10
g ఆది 14:17
h ఆది 10:22
i ఆది 10:19, ఆది 13:12
j ఆది 13:10, 12
k ద్వితీ 29:23
l ఆది 14:10
m సం 34:2, 12
n ద్వితీ 2:10, 11
o ద్వితీ 2:12
p ఆది 36:8

**2వ వరుస**
a సం 20:1
b ఆది 36:12, 1స 15:2
c 2ది 20:2
d ఆది 10:15, 16
e ఆది 14:1, 2
f ఆది 14:16
g ఆది 19:1
h ఆది 13:18
i ఆది 14:24
j ఆది 11:27
k న్యా 18:29

తర్వాత అతను దమస్కుకు ఉత్తరాన ఉన్న హోబా
వరకు వాళ్లను తరిమాడు. 16 అతను తన
బంధువైన లోతును, అతని వస్తువుల్ని, అలాగే
మిగతా వస్తువులన్నిటినీ, స్త్రీలను, ఇతర ప్రజల్ని
వెనక్కి తీసుకొచ్చాడు.

17 అబ్రాము కదొర్లాయోమెరును, అతనితో
పాటు ఉన్న రాజుల్ని ఓడించి తిరిగొచ్చినప్పుడు,
సొదొమ రాజు అబ్రామును కలవడానికి షావే
లోయకు అంటే ‘రాజు లోయకు’[a] వచ్చాడు.
18 అప్పుడు షాలేము రాజైన[b] మెల్కీసెదెకు[c]
రొట్టెను, ద్రాక్షారసాన్ని తీసుకొచ్చాడు, అతను
సర్వోన్నత దేవుని యాజకుడు.[d]

19 అతను అబ్రామును దీవిస్తూ ఇలా
అన్నాడు:

“ఆకాశాన్ని, భూమిని సృష్టించిన
సర్వోన్నత దేవుడు
అబ్రామును దీవించాలి;
20 నీ శత్రువుల్ని నీ చేతికి అప్పగించిన
సర్వోన్నత దేవునికి స్తుతి కలగాలి!”

అప్పుడు అబ్రాము తన దగ్గరున్న ప్రతీదానిలో
పదోవంతును అతనికి ఇచ్చాడు.[e]

21 ఆ తర్వాత సొదొమ రాజు అబ్రాముతో,
“ప్రజల్ని నాకు ఇచ్చేసి, వస్తువుల్ని నువ్వు
తీసుకో” అన్నాడు. 22 కానీ అబ్రాము
సొదొమ రాజుతో ఇలా అన్నాడు: “ఆకా
శాన్ని, భూమిని సృష్టించిన సర్వోన్నత దేవు
డైన యెహోవా ముందు చెయ్యి ఎత్తి ప్రమాణం
చేస్తున్నాను. 23 దారం పోగు దగ్గర నుండి
చెప్పుల తాడు వరకు నీకు చెందిందేదీ నేను తీసు
కోను. ‘నేనే అబ్రామును ధనవంతుణ్ణి చేశాను’
అని నువ్వు చెప్పకుండా ఉండేలా నీదేదీ నేను తీసు
కోను. 24 ఇప్పటికే ఈ యువకులు తిన్నది
తప్ప నేను ఇంకేమీ తీసుకోను. అయితే నాతో
వచ్చిన ఆనేరు, ఎష్కోలు, మమ్రేలను[f] మాత్రం
వాళ్ల భాగం వాళ్లను తీసుకోనివ్వు.”

**15** ఆ తర్వాత ఒక దర్శనంలో
యెహోవా* అబ్రాముతో ఇలా
అన్నాడు: “అబ్రామూ, భయపడకు.[g] నేను నీకు
డాలును.[h] నీ ప్రతిఫలం చాలా గొప్పగా
ఉంటుంది.”[a] 2 దానికి అబ్రాము ఇలా
అన్నాడు: “సర్వోన్నత ప్రభువైన యెహోవా,
నువ్వు నాకు ఏమి ఇస్తావు? నాకు ఇప్ప
టికీ పిల్లలు లేరు, దమస్కువాడైన ఎలీయె
జెరు[b] నా ఇంటికి వారసుడు కాబోతున్నాడు.”
3 అబ్రాము ఇంకా ఇలా అన్నాడు: “నువ్వు
నాకు సంతానం*[c] ఇవ్వలేదు. ఇదిగో! నా ఇంట్లోని
సేవకుడు# నాకు వారసుడు కాబోతున్నాడు.”
4 కానీ యెహోవా అతనితో ఇలా అన్నాడు:
“ఇతను నీకు వారసుడు అవ్వడు. నీ సొంత
కుమారుడే నీకు వారసుడు అవుతాడు.”[d]

5 తర్వాత దేవుడు అబ్రామును బయటికి
తీసుకొచ్చి, “దయచేసి, ఆకాశం వైపు చూసి
నీకు చేతనైతే ఆ నక్షత్రాల్ని లెక్కపెట్టు” అన్నాడు.
ఆ తర్వాత దేవుడు, “నీ సంతానం* కూడా
వాటిలాగే అవుతుంది” అన్నాడు.[e] 6 అబ్రాము
యెహోవా మీద విశ్వాసం ఉంచాడు,[f] దాని
వల్ల దేవుడు అతన్ని నీతిమంతునిగా ఎంచాడు.*[g]
7 దేవుడు ఇంకా ఇలా అన్నాడు: “నేను
యెహోవాను, ఈ దేశాన్ని నీకు ఆస్తిగా
ఇవ్వడానికి నిన్ను కల్దీయుల ప్రాంతమైన
ఊరు నుండి ఇక్కడికి తీసుకొచ్చింది నేనే.”[h]
8 అందుకు అబ్రాము, “సర్వోన్నత ప్రభువైన
యెహోవా, నేను ఈ దేశాన్ని ఆస్తిగా పొందుతా
నని నేనెలా నమ్మాలి?” అని అడిగాడు.
9 అప్పుడు దేవుడు అతనికి ఇలా చెప్పాడు:
“నాకోసం ఒక మూడేళ్ల ఆవుదూడను, మూడేళ్ల
మేకను, మూడేళ్ల పొట్టేలును, ఒక గువ్వను,
ఒక పావురం పిల్లను తీసుకో.” 10 కాబట్టి
అబ్రాము అవన్నీ తీసుకొని, వాటిని రెండుగా
కోసి ఆ ముక్కల్ని ఎదురెదురుగా పెట్టాడు,
కానీ పక్షుల్ని మాత్రం అతను కోయలేదు.
11 అప్పుడు, వేటాడే పక్షులు వాటి దగ్గరికి
రావడం మొదలుపెట్టాయి, కానీ అబ్రాము
ఆ పక్షుల్ని వెళ్లగొడుతూ ఉన్నాడు.

12 సూర్యాస్తమయం కాబోతుండగా, అబ్రా
ముకు గాఢనిద్ర పట్టింది. భయంకరమైన చిమ్మ
చీకటి అతన్ని అలుముకుంది. 13 తర్వాత
దేవుడు అబ్రాముతో ఇలా అన్నాడు: “నువ్వు

15:1 *అక్ష., “యెహోవా వాక్యం.”

15:3, 5 *అక్ష., “విత్తనం.” 15:3 #అక్ష., “కుమారుడు.” 15:6 *లేదా “లెక్కించాడు.”

**14వ అధ్యా.**
a 2స 18:18
b హెబ్రీ 7:1, 2
c కీర్త 110:4; హెబ్రీ 6:20
d కీర్త 83:18; హెబ్రీ 5:5, 10
e హెబ్రీ 7:4
f ఆది 14:13

**15వ అధ్యా.**
g కీర్త 27:1; యెష 41:10; రోమా 8:31; హెబ్రీ 13:6
h ద్వితీ 33:29; సామె 30:5

**2వ వరుస**
a ఆది 17:5, 6
b ఆది 24:2, 3
c ఆది 12:7; అపొ 7:5
d ఆది 17:15, 16; ఆది 21:12
e ఆది 22:17; ద్వితీ 1:10; రోమా 4:18; హెబ్రీ 11:12
f హెబ్రీ 11:8
g రోమా 4:13, 22; గల 3:6; యాకో 2:23
h ఆది 11:31; నెహె 9:7

ఈ విషయాన్ని ఖచ్చితంగా తెలుసుకోవాలి, నీ
సంతానం* తమది కాని దేశంలో పరదేశు
లుగా జీవిస్తారు, అక్కడి ప్రజలు వీళ్లను బానిస
లుగా చేసుకొని, 400 సంవత్సరాల పాటు వీళ్లను
బాధిస్తారు.[a] **14** కానీ వీళ్లు ఎవరి కిందైతే
బానిసలుగా ఉంటారో ఆ జనానికి నేను తీర్పు
తీరుస్తాను,[b] తర్వాత వీళ్లు చాలా వస్తువులతో
బయటికి వస్తారు.[c] **15** నువ్వైతే, నెమ్మదితో
నీ పూర్వీకుల దగ్గరికి వెళ్తావు; మంచి వృద్ధా
ప్యంలో పాతిపెట్టబడతావు.[d] **16** అయితే నీ
వంశస్థులు నాలుగో తరంలో ఇక్కడికి తిరిగొ
స్తారు,[e] ఎందుకంటే అమోరీయుల పాపం ఇంకా
సంపూర్ణం కాలేదు.”[f]

**17** సూర్యుడు అస్తమించి, చాలా చీకటైన
ప్పుడు పొగ లేస్తున్న ఒక కొలిమి కనిపించింది,
అబ్రాము కోసి ఉంచిన భాగాల మధ్య నుండి
ఒక దివిటీ* వెళ్లింది. **18** ఆ రోజు యెహోవా
అబ్రాముతో ఒక ఒప్పందం చేశాడు.[g] ఆయన
ఇలా అన్నాడు: “ఐగుప్తు నది నుండి యూఫ్రటీసు
మహానది[h] వరకు ఈ దేశాన్ని నీ సంతానానికి*
ఇస్తాను.[i] **19** అంటే కేనీయుల[j] ప్రాంతాన్ని,
కనిజ్జీయుల ప్రాంతాన్ని, కద్మోనీయుల ప్రాంతాన్ని,
**20** హిత్తీయుల ప్రాంతాన్ని,[k] పెరిజ్జీయుల
ప్రాంతాన్ని,[l] రెఫాయీయుల ప్రాంతాన్ని,[m]
**21** అమోరీయుల ప్రాంతాన్ని, కనానీయుల
ప్రాంతాన్ని, గిర్గాషీయుల ప్రాంతాన్ని, యెబూసీ
యుల ప్రాంతాన్ని[n] నీ వంశస్థులకు ఇస్తాను.”

**16** అబ్రాము భార్య శారయికి పిల్లలు
లేరు.[o] అయితే ఆమెకు హాగరు[p] అనే
సేవకురాలు ఉంది, ఈ హాగరు ఐగుప్తీయురాలు.
**2** కాబట్టి శారయి అబ్రాముతో ఇలా అంది:
“దయచేసి నా మాట విను! యెహోవా నాకు
పిల్లలు పుట్టకుండా చేశాడు. దయచేసి నా సేవ
కురాలిని తీసుకో.* బహుశా ఆమె ద్వారా నాకు
పిల్లలు కలుగుతారు.”[q] అప్పుడు అబ్రాము
శారయి మాట విన్నాడు. **3** అబ్రాము కనాను
దేశంలో పదేళ్లు ఉన్న తర్వాత, అతని భార్య
శారయి ఐగుప్తీయురాలైన తన సేవకురాలు హాగ
రును తన భర్త అబ్రాముకు భార్యగా ఇచ్చింది.
**4** అతను హాగరుతో కలిసినప్పుడు ఆమె గర్భ
వతి అయ్యింది. ఆమె తాను గర్భవతిని అయ్యా
నని గ్రహించినప్పుడు తన యజమానురాలిని
హీనంగా చూడడం మొదలుపెట్టింది.

**5** అప్పుడు శారయి అబ్రాముతో ఇలా అంది:
“నీ వల్లే నాకు ఈ హాని జరిగింది. నా సేవకురా
లిని నీ కౌగిటికి అప్పగించింది నేనే, కానీ తాను
గర్భవతి అయ్యిందని తెలుసుకున్నప్పుడు ఆమె
నన్ను హీనంగా చూడడం మొదలుపెట్టింది. నీకు,
నాకు మధ్య యెహోవాయే తీర్పు తీర్చాలి.”
**6** కాబట్టి అబ్రాము శారయితో ఇలా అన్నాడు:
“ఇదిగో! నీ సేవకురాలు నీ చేతి కిందే ఉంది.
ఆమె విషయంలో నీకు ఏది మంచిదనిపిస్తే అది
చేయి.” అప్పుడు శారయి హాగరును అవమానిం
చింది, దాంతో ఆమె శారయి దగ్గర నుండి పారి
పోయింది.

**7** తర్వాత యెహోవా దూత, ఎడారిలో
షూరుకు[a] వెళ్లే దారిలో ఉన్న ఒక నీటి
ఊట దగ్గర ఆమెను కనుగొన్నాడు. **8** ఆ
దూత, “శారయి సేవకురాలివైన హాగరూ, నువ్వు
ఎక్కడి నుండి వచ్చావు? ఎక్కడికి వెళ్తున్నావు?”
అని ఆమెను అడిగాడు. అందుకు ఆమె, “నేను
నా యజమానురాలైన శారయి నుండి పారి
పోతున్నాను” అంది. **9** అప్పుడు యెహోవా
దూత ఆమెతో, “నీ యజమానురాలి దగ్గరికి తిరి
గెళ్లి, ఆమె చేతి కింద అణిగిమణిగి ఉండు”
అన్నాడు. **10** యెహోవా దూత ఇంకా ఇలా
అన్నాడు: “నేను నీ సంతానాన్ని* చాలా ఎక్కువ
మంది అయ్యేలా చేస్తాను, వాళ్లు లెక్కపెట్టలేనంత
మంది అవుతారు.”[b] **11** తర్వాత యెహోవా
దూత ఇలా అన్నాడు: “నువ్వు ఇప్పుడు గర్భవ
తివి, నువ్వు ఒక కుమారుణ్ణి కంటావు, అతనికి
నువ్వు ఇష్మాయేలు* అని పేరు పెట్టాలి, ఎందు
కంటే యెహోవా నీ గోడు విన్నాడు. **12** ఆ పిల్ల
వాడు అడవి గాడిద* లాంటివాడు అవుతాడు.
అతని చెయ్యి ప్రతీ ఒక్కరికి విరోధంగా ఉంటుంది,

**15వ అధ్యా.**
a ఆది 21:9; నిర్గ 1:13, 14; నిర్గ 3:7; అపొ 7:6, 7
b నిర్గ 7:4; సం 33:4
c నిర్గ 3:22; కీర్త 105:37
d ఆది 25:8
e యెహో 14:1; అపొ 7:7
f 1రా 21:26; 2రా 21:11
g ఆది 17:19; ఆది 22:17
h 1రా 4:21
i నిర్గ 3:8
j 1స 15:6
k యెహో 1:4
l నిర్గ 3:17
m యెహో 17:15
n ద్వితీ 7:1

**16వ అధ్యా.**
o ఆది 15:2, 3
p గల 4:25
q ఆది 30:1, 3

**2వ వరుస**
a ఆది 25:17, 18; నిర్గ 15:22
b ఆది 17:20; ఆది 25:13-16; 1ది 1:29-31

**15:13** *అక్ష., “విత్తనం.” **15:17** *లేదా “కాగడా.” **15:18** *అక్ష., “విత్తనానికి.” **16:2** *అక్ష., “నా సేవకురాలితో లైంగిక సంబంధం పెట్టుకో.”

**16:10** *అక్ష., “విత్తనాన్ని.” **16:11** *“దేవుడు వింటాడు” అని అర్థం. **16:12** *ఇది బహుశా స్వతంత్ర వైఖరిని సూచిస్తుంది.

ప్రతీ ఒక్కరి చెయ్యి అతనికి విరోధంగా ఉంటుంది,
అతను తన సహోదరులందరి ఎదుట* నివ
సిస్తాడు.”

**13** అప్పుడు ఆమె తనతో మాట్లాడుతున్న
యెహోవా పేరును స్తుతిస్తూ, “నువ్వు చూసే
దేవుడివి”[a] అంది. అంతేకాదు, “నేను ఇక్కడ
నిజంగా నన్ను చూసే వ్యక్తిని చూశాను” అని
అంది. **14** అందుకే ఆ బావికి బెయేర్-లహా
యిరోయి* అనే పేరొచ్చింది. (అది కాదేషుకు,
బెరెదుకు మధ్య ఉంది.) **15** హాగరు అబ్రా
ముకు ఒక కుమారుణ్ణి కన్నది, అబ్రాము తన
కుమారునికి ఇష్మాయేలు అని పేరు పెట్టాడు.[b]
**16** హాగరు తనకు ఇష్మాయేలును కన్నప్పుడు
అబ్రాము వయసు 86 ఏళ్లు.

**17** అబ్రాముకు 99 ఏళ్లు ఉన్నప్పుడు,
యెహోవా అతనికి కనిపించి ఇలా
అన్నాడు: “నేను సర్వశక్తిగల దేవుణ్ణి. నువ్వు నా
మార్గాల్లో నడుస్తూ నిందలేని* వ్యక్తిగా ఉండు.
**2** నేను నీతో చేసిన నా ఒప్పందాన్ని స్థిరప
రుస్తాను,[c] నీ వంశస్థుల్ని చాలాచాలా ఎక్కువ
మంది అయ్యేలా చేస్తాను.”[d]

**3** అందుకు అబ్రాము సాష్టాంగపడ్డాడు,
దేవుడు ఇంకా అతనితో మాట్లాడుతూ ఇలా
అన్నాడు: **4** “ఇదిగో! నేను నీతో ఒప్పందం
చేశాను,[e] నువ్వు ఖచ్చితంగా అనేక జనా
లకు తండ్రివౌతావు.[f] **5** ఇప్పటినుండి నీ
పేరు అబ్రాము* కాదు, అబ్రాహాము.# ఎందు
కంటే, నేను నిన్ను అనేక జనాలకు తండ్రిని
చేస్తాను. **6** నేను నీ వంశస్థుల్ని చాలాచాలా
ఎక్కువమంది అయ్యేలా చేస్తాను, నీ నుండి అనేక
జనాలు వస్తారు; రాజులు నీ నుండి వస్తారు.[g]

**7** “నేను నీతో, అలాగే నీ తర్వాత తరత
రాలపాటు నీ సంతానంతో* చేసిన ఒప్పందా
నికి కట్టుబడి ఉంటాను;[h] నీకు, నీ తర్వాత నీ
సంతానానికి# నేను దేవుడిగా ఉండేందుకు ఇదొక
శాశ్వత ఒప్పందం. **8** నువ్వు ఏ దేశంలోనైతే
పరదేశిగా జీవించావో[a] ఆ కనాను దేశమంత
టినీ నీకు, నీ తర్వాత నీ సంతానానికి# శాశ్వత
మైన ఆస్తిగా ఇస్తాను, నేను వాళ్లకు దేవుడిగా
ఉంటాను.”[b]

**9** దేవుడు అబ్రాహాముతో ఇంకా ఇలా
అన్నాడు: “నువ్వు, నీ తర్వాత తరతరాలపాటు
నీ సంతానం* నా ఒప్పందానికి కట్టుబడి ఉండాలి.
**10** నేను మీతో చేసే నా ఒప్పందం ఇదే; నువ్వు,
నీ తర్వాత నీ సంతానం* దీనికి కట్టుబడి ఉండాలి:
మీలో ఉన్న మగవాళ్లందరూ సున్నతి చేయించు
కోవాలి.[c] **11** మీరు మీ ముందోలును* కోసి
సున్నతి చేసుకోవాలి; ఇది నాకూ మీకూ మధ్య
ఉన్న ఒప్పందానికి గుర్తుగా ఉంటుంది.[d]
**12** మీలో ఎనిమిది రోజుల వయసు ఉన్న మగ
వాళ్లందరికీ సున్నతి చేయించాలి.[e] మీ ఇంట్లో
పుట్టినవాళ్లలో, నీ సంతానం* కాని వాళ్లలో, డబ్బు
ఇచ్చి పరదేశి దగ్గర కొన్నవాళ్లలో మగవాళ్లంద
రికీ సున్నతి చేయించాలి. తరతరాలు మీరు దీన్ని
పాటించాలి. **13** మీ ఇంట్లో పుట్టిన ప్రతీ పురు
షునికి, మీ డబ్బుతో కొన్న ప్రతీ పురుషునికి
సున్నతి చేయించాలి.[f] మీ శరీరంలో కనిపించే నా
ఒప్పందం శాశ్వతమైన ఒప్పందంగా ఉంటుంది.
**14** మగవాళ్లలో ఎవరైనా సున్నతి చేయించుకో
కపోతే, అతను తన ప్రజల్లో నుండి కొట్టివే
యబడాలి.* ఎందుకంటే అతను నా ఒప్పందాన్ని
మీరాడు.”

**15** తర్వాత దేవుడు అబ్రాహాముతో ఇలా
అన్నాడు: “నీ భార్య శారయి*[g] విషయానికొస్తే,
నువ్వు ఆమెను శారయి అని పిలవకూడదు.
ఎందుకంటే ఇప్పటినుండి ఆమె పేరు శారా.#
**16** నేను ఆమెను దీవిస్తాను, ఆమె ద్వారా నీకు
ఒక కుమారుణ్ణి కూడా ఇస్తాను;[h] అవును, నేను
ఆమెను దీవిస్తాను, ఆమె నుండి జనాలు వస్తారు;
రాజులు ఆమె నుండి వస్తారు.” **17** అందుకు
అబ్రాహాము సాష్టాంగపడి, నవ్వుకుంటూ తన
హృదయంలో ఇలా అనుకున్నాడు:[i] “100 ఏళ్ల

**16వ అధ్యా.**
a సామె 15:3
b ఆది 21:9; గల 4:22, 24

**17వ అధ్యా.**
c ఆది 15:18; కీర్త 105:8-11
d ఆది 22:17; ద్వితీ 1:10; హెబ్రీ 11:11, 12
e కీర్త 105:9-11
f ఆది 13:16; రోమా 4:17
g ఆది 35:10, 11
h లూకా 1:72, 73

**2వ వరుస**
a నిర్గ 6:4; హెబ్రీ 11:8, 9
b ద్వితీ 14:2
c ఆది 21:4; రోమా 2:29
d అపో 7:8; రోమా 4:11
e లూకా 2:21
f నిర్గ 12:44
g ఆది 11:29
h ఆది 18:10
i ఆది 18:12

**16:12** *లేదా “తన సహోదరులందరితో విరోధం కలిగివుండి” అయ్యుంటుంది. **16:14** *“నన్ను చూసే సజీవుడైనవాడి బావి” అని అర్థం. **17:1** *లేదా “దోషంలేని.” **17:5** *“తండ్రి ఉన్నతుడు (ఘనపర్చబడ్డాడు)” అని అర్థం. #“ఒక జనానికి (సమూహానికి) తండ్రి; అనేకులకు తండ్రి” అని అర్థం. **17:7** *అక్ష., “విత్తనంతో.” **17:7, 8** #అక్ష., “విత్తనానికి.”

**17:9, 10, 12** *అక్ష., “విత్తనం.” **17:11** *అంటే, పురుషాంగం ముందు భాగంలో ఉండే చర్మం. **17:14** *లేదా “చంపబడాలి.” **17:15** *బహుశా “కయ్యాలమారి” అనే అర్థం ఉండవచ్చు. #“రాకుమారి” అని అర్థం.

ముసలివాడికి పిల్లలు పుడతారా? 90 ఏళ్ల శారా
పిల్లల్ని కంటుందా?"[a]
18 కాబట్టి అబ్రాహాము సత్యదేవునితో ఇలా
అన్నాడు: "ఇష్మాయేలు మీద నీ దీవెన
ఉండాలి!"[b] 19 అందుకు దేవుడు ఇలా
అన్నాడు: "నీ భార్య శారా ఖచ్చితంగా నీకు ఒక
కుమారుణ్ణి కంటుంది. అతనికి నువ్వు ఇస్సాకు*[c]
అని పేరు పెట్టాలి. నేను అతనితో నా ఒప్పందాన్ని
స్థిరపరుస్తాను, అది అతనికి, అతని తర్వాత అతని
సంతానానికి# శాశ్వత ఒప్పందంగా ఉంటుంది.[d]
20 ఇష్మాయేలు విషయానికొస్తే, అతని గురించి
నువ్వు చేసిన విన్నపాన్ని నేను విన్నాను. ఇదిగో!
నేను అతన్ని దీవిస్తాను; అతనికి పిల్లలు పుట్టేలా,
అతని వంశస్థులు చాలాచాలా ఎక్కువమంది
అయ్యేలా చేస్తాను. అతని నుండి 12 మంది ప్రధా
నులు వస్తారు, నేను అతన్ని ఒక గొప్ప జనంగా
చేస్తాను.[e] 21 అయితే, నేను నా ఒప్పందాన్ని
ఇస్సాకుతో స్థిరపరుస్తాను.[f] వచ్చే సంవత్సరం
ఈ సమయానికి శారా అతన్ని కంటుంది."[g]
22 అబ్రాహాముతో మాట్లాడడం పూర్తయిన
తర్వాత దేవుడు అక్కడి నుండి పైకి వెళ్లిపోయాడు.
23 అప్పుడు అబ్రాహాము తన కుమారుడు
ఇష్మాయేలును, తన ఇంట్లో పుట్టిన మగ
వాళ్లందర్నీ, తాను డబ్బుతో కొన్న మగవాళ్లం
దర్నీ, తన ఇంట్లో ఉన్న మగవాళ్లందర్నీ తీసు
కొని దేవుడు తనకు చెప్పినట్టు అదే రోజున
వాళ్లకు సున్నతి చేయించాడు.[h] 24 అబ్రా
హాము సున్నతి చేయించుకున్నప్పుడు[i] అతని
వయసు 99 ఏళ్లు. 25 అబ్రాహాము కుమారు
డైన ఇష్మాయేలుకు సున్నతి చేయబడినప్పుడు
అతని వయసు 13 ఏళ్లు.[j] 26 అదే రోజున
అబ్రాహాముకు, అతని కుమారుడు ఇష్మా
యేలుకు సున్నతి చేయబడింది. 27 అతనితో
పాటే అతని ఇంట్లో ఉన్న మగవాళ్లందరికీ, అంటే
అతని ఇంట్లో పుట్టిన మగవాళ్లందరికీ, డబ్బు ఇచ్చి
పరదేశి దగ్గర కొన్న మగవాళ్లందరికీ సున్నతి
చేయబడింది.

**18** ఆ తర్వాత, అబ్రాహాము మిట్ట
మధ్యాహ్న సమయంలో మమ్రే మహా
వృక్షాల[k] దగ్గర తన డేరా ప్రవేశ ద్వారం దగ్గర
కూర్చొని ఉన్నప్పుడు యెహోవా[a] అతనికి కని
పించాడు. 2 అతను తల ఎత్తి చూసినప్పుడు
కొంత దూరంలో ముగ్గురు మనుషులు కనిపిం
చారు.[b] అతను వాళ్లను చూడగానే, వాళ్లను
కలవడానికి తన డేరా ప్రవేశ ద్వారం దగ్గర నుండి
పరుగెత్తుకుంటూ వెళ్లి, వాళ్లకు వంగి నమస్కారం
చేశాడు. 3 తర్వాత అతను ఇలా అన్నాడు:
"యెహోవా, నీ అనుగ్రహం నా మీద ఉంటే,
దయచేసి నీ సేవకుణ్ణి దాటి వెళ్లకు. 4 కొన్ని
నీళ్లు తెప్పిస్తాను, వాటితో మీ కాళ్లు కడుక్కొని,[c]
దయచేసి ఈ చెట్టు కింద విశ్రాంతి తీసుకోండి.
5 మీరు మీ సేవకుని దగ్గరికి వచ్చారు కాబట్టి,
నేను వెళ్లి కొంత ఆహారం తీసుకొస్తాను. మీరు
సేదదీరి,* ఆ తర్వాత మీ దారిన వెళ్లొచ్చు."
అప్పుడు వాళ్లు, "సరే, అలాగే కానివ్వు" అన్నారు.
6 కాబట్టి అబ్రాహాము పరుగుపరుగున
డేరాలో ఉన్న శారా దగ్గరికి వెళ్లి, "వెంటనే
మూడు కొలతల* మెత్తని పిండి తీసుకొని, దాన్ని
పిసికి, రొట్టెలు చేయి" అన్నాడు. 7 తర్వాత
అబ్రాహాము పశువుల మంద దగ్గరికి పరుగెత్తి,
మంచి లేత దూడను తీసుకొచ్చి తన పనివా
డికి ఇచ్చాడు. అతను త్వరత్వరగా దాన్ని కోసి,
వండాడు. 8 ఆ తర్వాత అబ్రాహాము వెన్నను,
పాలను, తాను వండించిన లేత దూడను తీసు
కొచ్చి వాళ్ల ముందు పెట్టాడు. వాళ్లు తింటూ
ఉండగా అతను వాళ్ల దగ్గరే చెట్టు కింద నిలబడి
ఉన్నాడు.[d]
9 వాళ్లు అబ్రాహామును, "నీ భార్య శారా[e]
ఎక్కడుంది?" అని అడిగారు. అందుకతను,
"ఇక్కడే డేరాలో ఉంది" అన్నాడు. 10 అప్పుడు
వాళ్లలో ఒకరు, "నేను వచ్చే సంవత్సరం ఈ
సమయానికి ఖచ్చితంగా నీ దగ్గరికి తిరిగొస్తాను.
ఇదిగో! అప్పటికి నీ భార్య శారాకు ఒక కుమా
రుడు పుడతాడు"[f] అన్నారు. శారా ఆ సమ
యంలో అతని వెనకున్న డేరా ద్వారం దగ్గర ఉండి
వింటూ ఉంది. 11 అప్పటికి అబ్రాహాము,
శారాలు చాలా ముసలివాళ్లు.[g] శారాకు పిల్లల్ని

**17వ అధ్యా.**
a రోమా 4:19; హెబ్రీ 11:11
b ఆది 16:11
c మత్త 1:2
d ఆది 26:24
e ఆది 16:10; ఆది 21:13, 18; ఆది 25:13-16; 1ది 1:29-31
f ఆది 26:3; హెబ్రీ 11:8, 9
g ఆది 18:10, 14; ఆది 21:1
h ఆది 17:13
i అపో 7:8; రోమా 4:11
j ఆది 16:16

**18వ అధ్యా.**
k ఆది 13:18; ఆది 14:13

**2వ వరుస**
a ఆది 16:7; న్యా 13:21
b ఆది 19:1
c ఆది 19:2; ఆది 24:32
d హెబ్రీ 13:2
e ఆది 17:15
f ఆది 17:21; ఆది 21:2; రోమా 9:9
g ఆది 17:17

17:19 *"నవ్వు" అని అర్థం. #అక్ష., "విత్తనానికి."

18:5 *అక్ష., "మీ హృదయాన్ని బలపర్చుకొని."
18:6 *అక్ష., "సీయ కొలతల." అప్పట్లో ఒక సీయ 7.33 లీటర్లతో (దాదాపు 10 కిలోలతో) సమానం. అనుబంధం B14 చూడండి.

కనే వయసు దాటిపోయింది.*[a] **12** కాబట్టి
శారా, “నేను ముసలిదాన్ని అయిపోయాను, నా
ప్రభువు కూడా ముసలివాడైపోయాడు. ఇప్పుడు
నిజంగా నాకు ఈ సంతోషం కలుగుతుందా?” అని
అనుకుంటూ తనలో తాను నవ్వుకుంది.[b]
**13** తర్వాత యెహోవా అబ్రాహాముతో ఇలా
అన్నాడు: “శారా ఎందుకు నవ్వింది? ‘నేను ముస
లిదాన్ని కదా, నిజంగా నాకు పిల్లలు పుడతారా’
అని ఎందుకు అంది? **14** యెహోవాకు సాధ్యం
కానిది అంటూ ఏదైనా ఉందా?[c] వచ్చే
సంవత్సరం ఈ సమయానికి నేను తిరిగొస్తాను,
అప్పటికి శారాకు ఒక కుమారుడు పుడతాడు.”
**15** కానీ శారా భయపడి, “లేదు! నేను నవ్వ
లేదు” అంది. అప్పుడు ఆయన, “లేదు! నువ్వు
నవ్వావు” అన్నాడు.

**16** తర్వాత ఆ మనుషులు వెళ్లిపోవడా
నికి లేచారు, వాళ్లను సాగనంపడానికి అబ్రా
హాము వాళ్లతోపాటే నడుస్తున్నాడు. అప్పుడు
ఆ మనుషులు సొదొమ వైపు చూశారు.[d]
**17** యెహోవా ఇలా అన్నాడు: “నేను చేయబో
యేదాన్ని అబ్రాహాముకు తెలీకుండా దాస్తానా?[e]
**18** ఖచ్చితంగా అబ్రాహాము బలమైన గొప్ప
జనం అవుతాడు. భూమ్మీదున్న అన్నిదేశాల
ప్రజలు అతని ద్వారా దీవించబడతారు.*[f]
**19** ఎందుకంటే సరైనది, న్యాయమైనది చేస్తూ
యెహోవా మార్గంలో నడుస్తూ ఉండమని అబ్రా
హాము తన కుమారులకు, తన ఇంటివాళ్లకు
ఆజ్ఞాపించేలా నేను అతన్ని ఎంచుకున్నాను.*[g]
అప్పుడు యెహోవానైన నేను అబ్రాహాము విష
యంలో చేసిన వాగ్దానాన్ని నెరవేరుస్తాను.”

**20** తర్వాత యెహోవా ఇలా అన్నాడు:
“సొదొమ, గొమొర్రాల పాపం చాలా భారంగా
ఉంది.[h] ఆ నగరాల గురించిన మొర నాకు
చాలా బిగ్గరగా వినిపిస్తోంది.[i] **21** నేను కిందికి
వెళ్లి, నాకు వినబడిన మొర నిజమో కాదో,
వాళ్ల పనులు నిజంగా అంత చెడ్డగా ఉన్నాయో
లేదో చూస్తాను. నాకు అది తెలుసుకోవాల
నుంది.”[j]

**22** తర్వాత ఆ మనుషులు అక్కడి నుండి
సొదొమ వైపు వెళ్లారు, కానీ యెహోవా[a] అబ్రా
హాముతోనే ఉండిపోయాడు. **23** అప్పుడు
అబ్రాహాము ఆయన దగ్గరికి వచ్చి ఇలా అన్నాడు:
“నువ్వు నిజంగా దుష్టులతో పాటు నీతిమంతుల్ని
తుడిచిపెడతావా?[b] **24** ఒకవేళ ఆ నగరంలో
50 మంది నీతిమంతులు ఉన్నారనుకో. అప్పుడు
కూడా నువ్వు వాళ్లను తుడిచిపెట్టేస్తావా? ఆ
50 మంది కోసం ఆ నగరాన్ని క్షమించవా?
**25** నువ్వు ఎన్నడూ దుష్టునితో పాటు నీతి
మంతున్ని చంపేయవు! అలాచేస్తే నీతిమంతునికి,
దుష్టునికి దొరికే ప్రతిఫలం ఒక్కటే అవుతుంది.[c]
నువ్వు ఎన్నడూ అలా చేయవు.[d] భూమంత
టికీ న్యాయం తీర్చే దేవుడు సరైనది చేయడా?”[e]
**26** అప్పుడు యెహోవా ఇలా అన్నాడు:
“సొదొమ నగరంలో నాకు 50 మంది నీతిమం
తులు కనిపిస్తే, వాళ్లకోసం నేను ఆ నగరాన్నంతా
క్షమిస్తాను.” **27** కానీ అబ్రాహాము మళ్లీ ఇలా
అన్నాడు: “ధూళిని, బూడిదను అయిన నేను
యెహోవాతో మాట్లాడడానికి తెగిస్తున్నాను,
దయచేసి నన్ను మాట్లాడనివ్వు. **28** ఒకవేళ
50 మంది నీతిమంతుల్లో ఒక ఐదుగురు తగ్గార
నుకో. అలా ఐదుగురు తగ్గినందుకు మొత్తం నగ
రాన్ని నాశనం చేస్తావా?” దానికి దేవుడు, “నాకు
అక్కడ 45 మంది కనిపించినా నేను దాన్ని నాశనం
చేయను”[f] అన్నాడు.

**29** కానీ అబ్రాహాము మళ్లీ దేవునితో, “ఒక
వేళ 40 మందే కనిపించారనుకో” అన్నాడు.
దానికి దేవుడు, “ఆ 40 మంది కోసం నేను దాన్ని
నాశనం చేయను” అన్నాడు. **30** అబ్రాహాము
మళ్లీ మాట్లాడుతూ ఇలా అన్నాడు: “యెహోవా,
దయచేసి కోపంతో మండిపడకుండా,[g] నన్ను
మాట్లాడనివ్వు. అక్కడ 30 మందే కనిపించా
రనుకో.” దానికి దేవుడు, “నాకు 30 మంది
కనిపిస్తే, నేను దాన్ని నాశనం చేయను”
అన్నాడు. **31** కానీ అబ్రాహాము మళ్లీ ఇలా
అన్నాడు: “నేను యెహోవాతో మాట్లాడడానికి
తెగిస్తున్నాను, దయచేసి నన్ను మాట్లాడనివ్వు.
అక్కడ 20 మందే కనిపించారనుకో.” దానికి
దేవుడు, “ఆ 20 మంది కోసం నేను దాన్ని
నాశనం చేయను” అన్నాడు. **32** చివరిగా

**18వ అధ్యా.**
a రోమా 4:19
b హెబ్రీ 11:11; 1పే 3:6
c యెష 40:29; మత్త 19:26; లూకా 1:36, 37
d ఆది 13:12
e కీర్త 25:14; ఆమో 3:7
f ఆది 12:1-3; గల 3:14
g ద్వితీ 4:9
h ఆది 13:13; యూదా 7
i 2పే 2:7, 8
j ఆది 11:5; నిర్గ 3:7, 8; కీర్త 14:2

**2వ వరుస**
a ఆది 31:11; ఆది 32:30
b సం 16:22
c కీర్త 37:10, 11; సామె 29:16; మలా 3:18; మత్త 13:49
d ద్వితీ 32:4
e యోబు 34:12; యెష 33:22
f సం 14:18; కీర్త 86:15
g నిర్గ 34:6

**18:11** *అంటే, ఆమెకు రుతుస్రావం ఆగిపోయింది. **18:18** *లేదా “దీవెన సంపాదించుకుంటారు.” దాని కోసం కష్టపడాల్సి ఉంటుందని ఇది సూచిస్తుండవచ్చు. **18:19** *అక్ష., “తెలుసుకున్నాను.”

అబ్రాహాము ఇలా అన్నాడు: “యెహోవా, దయ
చేసి కోపంతో మండిపడకు, ఇంకొక్కసారి నన్ను
మాట్లాడనివ్వు. అక్కడ పది మందే కనిపించార
నుకో.” దానికి దేవుడు, “ఆ పది మంది కోసం నేను
దాన్ని నాశనం చేయను” అన్నాడు. **33** అబ్రా
హాముతో మాట్లాడడం అయిపోయినప్పుడు
యెహోవా అక్కడి నుండి వెళ్లిపోయాడు,[a] అబ్రా
హాము తిరిగి తన డేరా దగ్గరికి వెళ్లిపోయాడు.

**19** సాయంకాలానికల్లా ఆ ఇద్దరు దేవ
దూతలు సొదొమకు చేరుకున్నారు,
అప్పుడు లోతు సొదొమ నగర ద్వారం దగ్గర
కూర్చొని ఉన్నాడు. లోతు వాళ్లను చూసి
నప్పుడు లేచి, వాళ్లను కలవడానికి వెళ్లి, సాష్టాంగ
నమస్కారం చేశాడు.[b] **2** అతను వాళ్లతో ఇలా
అన్నాడు: “నా ప్రభువులారా, దయచేసి మీ సేవ
కుని ఇంటికి వచ్చి ఈ రాత్రి అక్కడే బస
చేయండి, మీ పాదాల్ని కడగనివ్వండి. ఆ తర్వాత
తెల్లవారుజామునే లేచి మీ ప్రయాణం కొనసా
గించవచ్చు.” దానికి వాళ్లు, “లేదు, మేము ఈ
రాత్రి వీధిలోనే ఉంటాం” అన్నారు. **3** కానీ
లోతు చాలా పట్టుబట్టడంతో వాళ్లు అతని ఇంటికి
వెళ్లారు. అతను వాళ్లకు విందు ఏర్పాటు చేసి,
పులవని రొట్టెలు కాల్చాడు, వాళ్లు తిన్నారు.

**4** వాళ్లు పడుకోకముందు, సొదొమ నగరం
లోని పురుషులంతా అంటే పిల్లవాడి నుండి
ముసలివాడి వరకు అందరూ మూకుమ్మడిగా
వచ్చి ఆ ఇంటిని చుట్టుముట్టారు. **5** వాళ్లు
లోతును పిలుస్తూ, “ఈ రాత్రి నీ ఇంటికి వచ్చిన
మనుషులు ఏరి? వాళ్లను బయటికి తీసుకురా,
మేము వాళ్లతో లైంగిక సంబంధం పెట్టుకోవాలి”
అన్నారు.[c]

**6** అప్పుడు లోతు బయటికి వచ్చి ఇంటి
తలుపు వేసేశాడు. **7** అతను వాళ్లతో ఇలా
అన్నాడు: “నా సహోదరులారా, దయచేసి
చెడుగా ప్రవర్తించకండి. **8** దయచేసి నా మాట
వినండి, నాకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు, వాళ్లు
కన్యలు. వాళ్లను బయటికి తీసుకొస్తాను, వాళ్లతో
మీకు ఇష్టమొచ్చినట్టు చేయండి. కానీ ఈ మను
షులు నా నీడన చేరారు కాబట్టి వాళ్లను
ఏమీ చేయకండి.”[d] **9** దానికి వాళ్లు అతనితో,
“నువ్వు పక్కకు తప్పుకో!” అని, “ఈ ఏకాకి
పరదేశిగా నివసించడానికి ఇక్కడికి వచ్చాడు.
అయినా మనకే తీర్పు తీర్చడానికి తెగిస్తున్నాడు!
మేము నీకిప్పుడు వాళ్లకు చేయాలనుకున్న దాని
కన్నా ఎక్కువ చెడు చేస్తాం” అన్నారు. వాళ్లు
గుంపుగా లోతు మీదికి ఎగబడి, అతన్ని నెట్టు
కుంటూ తలుపు బద్దలుగొట్టడానికి ప్రయత్నిం
చారు. **10** అప్పుడు లోతు ఇంట్లో ఉన్న మను
షులు తమ చేతులు చాపి లోతును లోపలికి
లాగి తలుపు వేసేశారు. **11** అయితే వాళ్లు
గుమ్మం దగ్గరున్న పురుషులకు, అంటే చిన్నవాళ్ల
నుండి పెద్దవాళ్ల వరకు అందరికీ గుడ్డితనం కల
గజేశారు. దాంతో బయట ఉన్నవాళ్లు తలుపు
ఎక్కడ ఉందో కనుక్కోవడానికి ప్రయత్నించీ ప్రయ
త్నించీ అలసిపోయారు.

**12** ఆ తర్వాత, లోతు ఇంట్లో ఉన్న ఇద్దరు
మనుషులు అతనితో ఇలా అన్నారు: “ఇక్కడ
నీవాళ్లు ఇంకెవరైనా ఉన్నారా? అల్లుళ్లు, కుమా
రులు, కూతుళ్లు, నీవాళ్లు ఇంకెవరైనా ఈ నగ
రంలో ఉంటే వాళ్లందర్నీ ఈ చోటు నుండి బయ
టికి తీసుకెళ్లు! **13** ఎందుకంటే మేము ఈ
నగరాన్ని నాశనం చేయబోతున్నాం. యెహోవా
ముందు వీళ్ల గురించిన మొర చాలా బిగ్గరగా
వినిపిస్తోంది,[a] అందుకే ఈ నగరాన్ని నాశనం
చేయడానికి యెహోవా మమ్మల్ని పంపించాడు.”
**14** కాబట్టి లోతు బయటికి వెళ్లి, తనకు కాబోయే
అల్లుళ్లతో మాట్లాడడం మొదలుపెట్టాడు. అతను
వాళ్లతో, “లెండి! ఈ చోటు నుండి బయటికి వచ్చే
యండి. ఎందుకంటే యెహోవా ఈ నగరాన్ని
నాశనం చేస్తాడు!” అని అంటూ ఉన్నాడు. కానీ
అతను చెప్పేది అతని అల్లుళ్లకు నవ్వులాటలా
అనిపించింది.[b]

**15** తెల్లవారుతున్నప్పుడు ఆ దేవదూతలు
లోతును తొందరపెడుతూ, “లే! ఈ నగర
పాపంలో మీరు కూడా కొట్టుకొనిపోకుండా
ఉండేలా నీ భార్యను, ఇద్దరు కూతుళ్లను తీసుకొని
వెళ్లు!” అన్నారు.[c] **16** లోతు ఆలస్యం చేస్తుండ
డంతో, అతని మీద యెహోవాకు ఉన్న కని
కరం వల్ల,[d] ఆ దేవదూతలు అతని చేతిని, అతని
భార్య చేతిని, అతని ఇద్దరు కూతుళ్ల చేతుల్ని పట్టు
కొని వాళ్లను బయటికి తీసుకొచ్చి, నగరం బయట
నిలబెట్టారు.[e] **17** వాళ్లను నగర పొలిమేర్లకు
తీసుకొచ్చిన వెంటనే, ఆ ఇద్దరు దూతల్లో ఒక

**18వ అధ్యా.**
*a* ఆది 18:2, 22

**19వ అధ్యా.**
*b* ఆది 18:2, 22
*c* యూదా 7
*d* న్యా 19:23, 24

**2వ వరుస**
*a* ఆది 13:13
ఆది 18:20
*b* లూకా 17:28
*c* లూకా 17:29-31
*d* నిర్గ 33:19
*e* 2పే 2:7-9

దూత, “నీ ప్రాణాలు కాపాడుకోవడానికి పారిపో!
వెనక్కి తిరిగి చూడకు,[a] ఈ ప్రాంతంలో[b]
ఇంకెక్కడా ఆగకు! నువ్వు తుడిచిపెట్టబడ
కుండా ఉండేలా కొండ ప్రాంతానికి పారిపో!”
అన్నాడు.

**18** అప్పుడు లోతు వాళ్లతో ఇలా అన్నాడు:
“యెహోవా, దయచేసి నన్ను అక్కడికి పంపిం
చకు! **19** నీ సేవకుడు నీ అనుగ్రహం
పొందాడు, నన్ను ప్రాణాలతో ఉంచడం[c] ద్వారా
నువ్వు నా మీద గొప్ప దయ* చూపిస్తున్నావు.
కానీ నేను ఆ కొండ ప్రాంతానికి పారిపోలేను,
ఎందుకంటే నేను పారిపోయేలోగా ఆ విపత్తు
నా మీదికి కూడా వచ్చి చనిపోతానేమో అని
భయంగా ఉంది.[d] **20** ఈ పట్టణం దగ్గరగా
ఉంది, నేను అక్కడికి పారిపోగలను; అది చిన్న
పట్టణమే. దయచేసి, నేను అక్కడికి పారిపో
వచ్చా? అది చిన్న పట్టణమే. అక్కడికి వెళ్తే
నేను తప్పించుకోగలను.”* **21** అప్పుడు ఆ
దూత అతనితో ఇలా అన్నాడు: “సరే, నేను
నీ విన్నపాన్ని అంగీకరిస్తాను,[e] నువ్వు చెప్తున్న
ఆ పట్టణాన్ని నాశనం చేయను.[f] **22** త్వరగా
అక్కడికి పారిపో! ఎందుకంటే నువ్వు అక్కడికి
చేరుకునే వరకు నేను ఏమీ చేయలేను!”[g]
అందుకే ఆ పట్టణానికి సోయరు*[h] అనే పేరు
వచ్చింది.

**23** లోతు సోయరుకు చేరుకునేసరికల్లా
సూర్యుడు ఉదయించాడు. **24** తర్వాత
యెహోవా సొదొమ, గొమొర్రాల మీద అగ్నిగంధ
కాల్ని కురిపించాడు. అవి యెహోవా దగ్గర నుండి,
ఆకాశం నుండి కురిశాయి.[i] **25** ఆయన ఆ
నగరాల్ని, ఆ ప్రాంతమంతటినీ, ఆ నగరాల్లో
ఉన్న ప్రజలందర్నీ, మొక్కల్నీ నాశనం చేశాడు.[j]
**26** అయితే లోతు వెనకాలే వస్తున్న అతని
భార్య మాత్రం వెనక్కి చూడడం మొదలుపెట్టింది,
దాంతో ఆమె ఉప్పు స్తంభం అయ్యింది.[k]

**27** అబ్రాహాము తెల్లవారుజామునే లేచి,
అంతకుముందు తాను యెహోవా ఎదుట నిల
బడిన చోటికి వెళ్లాడు.[l] **28** అతను కింది వైపు

19:19 *లేదా “విశ్వసనీయ ప్రేమ.” 19:20 *లేదా “నా ప్రాణాలు దక్కుతాయి.” 19:22 *“చిన్న” అని అర్థం.

**19వ అధ్యా.**
a లూకా 9:62
b ఆది 13:10
c కీర్త 143:11
d కీర్త 6:4
e కీర్త 34:15
f ఆది 19:30; కీర్త 68:20
g 2పే 3:9
h ఆది 14:2
i ద్వితీ 29:23; లూకా 17:29; 2పే 2:6
j ఆది 13:10
k లూకా 17:32; హెబ్రీ 10:38
l ఆది 18:2, 22

**2వ వరుస**
a యూదా 7
b 2పే 2:7, 8
c ఆది 19:17
d ఆది 19:20, 22

సొదొమను, గొమొర్రాను, ఆ ప్రాంతమంత
టినీ చూసినప్పుడు, ఇదిగో! కొలిమిలో* నుండి
లేచినట్టు ఆ ప్రాంతం నుండి దట్టమైన పొగ పైకి
లేస్తోంది![a] **29** అలా దేవుడు ఆ ప్రాంతంలోని
నగరాల్ని నాశనం చేసినప్పుడు అబ్రాహామును
మనసులో ఉంచుకున్నాడు. ఎలాగంటే, దేవుడు
తాను నాశనం చేసిన నగరాల నుండి, అంటే లోతు
ఏ నగరాల్లోనైతే నివసిస్తున్నాడో వాటి నుండి
అతన్ని బయటికి పంపించాడు.[b]

**30** ఆ తర్వాత లోతు తన ఇద్దరు కూతుళ్లతో
కలిసి సోయరు నుండి కొండ ప్రాంతానికి[c] వెళ్లి
పోయి అక్కడ నివసించడం మొదలుపెట్టాడు,
ఎందుకంటే సోయరులో[d] జీవించడానికి అతను
భయపడ్డాడు. అలా అతను తన ఇద్దరు
కూతుళ్లతో కలిసి ఒక గుహలో నివసించడం
మొదలుపెట్టాడు. **31** అప్పుడు పెద్ద కూతురు
తన చెల్లితో ఇలా అంది: “మన తండ్రి ముసలి
వాడు. మనం అందరిలా పెళ్లి చేసుకోవడానికి
ఈ ప్రాంతంలో ఒక్క పురుషుడు కూడా లేడు.
**32** కాబట్టి, మన తండ్రికి ద్రాక్షారసం తాగించి,
ఆ తర్వాత అతనితో పడుకొని మన తండ్రి ద్వారా
వంశాన్ని నిలబెడదాం.”

**33** కాబట్టి ఆ రాత్రి వాళ్లు తమ తండ్రికి
ద్రాక్షారసం ఇస్తూనే ఉన్నారు; తర్వాత పెద్ద
కూతురు లోపలికి వెళ్లి తన తండ్రితో పడు
కుంది. కానీ ఆమె ఎప్పుడు పడుకుందో,
ఎప్పుడు లేచి వెళ్లిపోయిందో అతనికి తెలియ
లేదు. **34** ఆ తర్వాతి రోజు పెద్దామె తన చెల్లితో
ఇలా అంది: “నిన్న రాత్రి నేను మన తండ్రితో పడు
కున్నాను. ఈ రాత్రి కూడా అతనికి ద్రాక్షారసం
ఇద్దాం. ఆ తర్వాత నువ్వు వెళ్లి అతనితో పడుకో.
అలా మన తండ్రి ద్వారా వంశాన్ని నిలబెడదాం.”
**35** కాబట్టి ఆ రాత్రి కూడా వాళ్లు తమ తండ్రికి
అదేపనిగా ద్రాక్షారసం ఇస్తూ ఉన్నారు; ఆ తర్వాత
చిన్న కూతురు వెళ్లి అతనితో పడుకుంది. కానీ
ఆమె ఎప్పుడు పడుకుందో, ఎప్పుడు లేచి వెళ్లి
పోయిందో అతనికి తెలియలేదు. **36** అలా
లోతు ఇద్దరు కూతుళ్లూ తమ తండ్రి ద్వారా గర్భ
వతులయ్యారు. **37** పెద్దామె ఒక కుమారుణ్ణి

19:28 *లేదా “బట్టీ.” ఇటుకలు, మట్టి పాత్రలు కాల్చ డానికి ఉపయోగించే ఒక రకమైన పొయ్యి.

కని, అతనికి మోయాబు[a] అని పేరు పెట్టింది.
అతను నేటి మోయాబీయులకు[b] తండ్రి.
38 చిన్నామె కూడా ఒక కుమారుణ్ణి కని, అత
నికి బెన్నమ్మి అని పేరు పెట్టింది. అతను నేటి
అమ్మోనీయులకు[c] తండ్రి.

20 అబ్రాహాము అక్కడి నుండి[d] నెగెబుకు
వెళ్లి కాదేషుకు,[e] షూరుకు[f] మధ్య
డేరాలు వేసుకొని అక్కడ నివసించడం మొదలు
పెట్టాడు. అతను గెరారులో[g] నివసిస్తున్నప్పుడు,*
2 అబ్రాహాము మళ్లీ తన భార్య శారా గురించి,
"ఈమె నా చెల్లి" అని చెప్పాడు.[h] కాబట్టి గెరారు
రాజైన అబీమెలెకు మనుషుల్ని పంపించి శారాను
తన ఇంటికి తెప్పించుకున్నాడు.[i] 3 తర్వాత
దేవుడు ఒక కలలో అబీమెలెకు దగ్గరికి వచ్చి
అతనితో ఇలా అన్నాడు: "నువ్వు ఇంటికి తెచ్చు
కున్న స్త్రీకి పెళ్లయింది, ఆమె ఇంకొకరి భార్య,[j]
కాబట్టి ఆమె కారణంగా నువ్వు చనిపోతావు."[k]
4 అయితే అప్పటికింకా అబీమెలెకు ఆమె దగ్గ
రికి వెళ్లలేదు.* కాబట్టి అతను ఇలా అన్నాడు:
"యెహోవా, నిర్దోషులైన# జనాన్ని నువ్వు
చంపేస్తావా? 5 'ఈమె నా చెల్లి' అని అతను,
'ఇతను నా అన్న' అని ఆమె చెప్పలేదా? ఆమెను
తీసుకొచ్చినప్పుడు నా మనసులో ఎలాంటి
చెడు ఆలోచనా లేదు, నేను తప్పు చేస్తున్నా
ననే విషయం కూడా నాకు తెలీదు." 6 తర్వాత
సత్యదేవుడు కలలో అతనితో ఇలా అన్నాడు:
"నువ్వు అలా చేసినప్పుడు నీ మనసులో ఎలాంటి
చెడు ఆలోచనా లేదని నాకు తెలుసు, కాబట్టే
నాకు వ్యతిరేకంగా పాపం చేయకుండా నిన్ను
ఆపాను. అందుకే నిన్ను ఆమెను ముట్టనివ్వలేదు
కూడా. 7 ఇప్పుడు అతని భార్యను అతనికి
ఇచ్చేయి; అతను ఒక ప్రవక్త,[l] అతను నీ
కోసం వేడుకుంటాడు,[m] అప్పుడు నువ్వు ప్రాణా
లతో ఉంటావు. కానీ నువ్వు ఆమెను తిరిగి
ఇచ్చేయకపోతే నువ్వు, నీ వాళ్లంతా ఖచ్చితంగా
చనిపోతారని తెలుసుకో."

8 అబీమెలెకు తెల్లవారుజామునే లేచి, తన
సేవకులందర్నీ పిలిచి ఈ విషయాలన్నీ వాళ్లకు
చెప్పాడు. దాంతో వాళ్లు చాలా భయపడ్డారు.
9 తర్వాత అబీమెలెకు అబ్రాహామును పిలిపించి
అతనితో ఇలా అన్నాడు: "నువ్వు మాకు
చేసింది ఏంటి? నువ్వు నాకూ నా రాజ్యానికీ
ఇంత పెద్ద పాపాన్ని అంటగట్టడానికి నేను నీ
విషయంలో ఏం పాపం చేశాను? నువ్వు నాకు
చేసింది సరైనది కాదు." 10 తర్వాత అబీమె
లెకు అబ్రాహామును, "నువ్వు ఏ ఉద్దేశంతో ఇలా
చేశావు?" అని అడిగాడు.[a] 11 దానికి అబ్రా
హాము ఇలా చెప్పాడు: "ఎందుకంటే, 'ఖచ్చితంగా
ఈ ప్రాంతంలోని ప్రజలకు దైవభయం లేదు;
నా భార్య కోసం వీళ్లు నన్ను చంపేస్తారు' అని
నాకు అనిపించింది.[b] 12 అంతేకాదు, నిజం
గానే ఈమె నాకు చెల్లి అవుతుంది. మా ఇద్ద
రికీ తండ్రి ఒక్కడే కానీ తల్లులు వేరు; ఈమెను
నేను పెళ్లి చేసుకున్నాను.[c] 13 కాబట్టి, దేవుడు
నన్ను నా తండ్రి ఇంటి నుండి ప్రయాణమై వెళ్లమ
న్నప్పుడు[d] నేను ఆమెతో ఇలా అన్నాను:
'మనం వెళ్లే ప్రతీచోట, నా గురించి "ఇతను నా
అన్న" అని చెప్పు.[e] అలా నువ్వు నా పట్ల విశ్వస
నీయ ప్రేమ చూపించిన దానివౌతావు.' "

14 తర్వాత అబీమెలెకు గొర్రెల్ని, పశు
వుల్ని, సేవకుల్ని, సేవకురాళ్లను అబ్రాహాముకు
ఇచ్చాడు; అతని భార్య శారాను కూడా అతనికి
తిరిగి ఇచ్చేశాడు. 15 అంతేకాదు అబీమెలెకు
ఇలా అన్నాడు: "ఇదిగో, నా దేశమంతా నీ ముందు
ఉంది. నీకు ఎక్కడ ఉండాలనిపిస్తే అక్కడ ఉండు."
16 అతను శారాతో ఇలా అన్నాడు: "ఇదిగో, నీ
అన్నకు[f] 1,000 వెండి రూకలు ఇస్తున్నాను. నీతో
ఉన్నవాళ్లందరి కళ్లముందు, అలాగే ప్రతీ ఒక్కరి
కళ్లముందు నువ్వు నిర్దోషివి అనడానికి ఇది
గుర్తుగా ఉంది. నీ మీద ఇక ఏ నిందా ఉండదు."
17 తర్వాత అబ్రాహాము సత్యదేవుణ్ణి వేడుకో
వడం మొదలుపెట్టాడు. దాంతో దేవుడు అబీ
మెలెకును, అతని భార్యను, అతని దాసు
రాళ్లను బాగుచేశాడు. అప్పుడు వాళ్లకు పిల్లలు
పుట్టడం మొదలైంది; 18 ఎందుకంటే, అప్పటి
దాకా అబ్రాహాము భార్య శారా కారణంగా[g]
యెహోవా అబీమెలెకు ఇంట్లో ఉన్న స్త్రీలందరికీ
పిల్లలు పుట్టకుండా చేశాడు.*

**19వ అధ్యా.**
a ద్వితీ 2:9
b 1ది 18:2
c ద్వితీ 2:19; న్యా 11:4; నెహె 13:1; జెఫ 2:9

**20వ అధ్యా.**
d ఆది 13:18
e సం 13:26
f ఆది 25:17, 18
g ఆది 10:19; ఆది 26:6
h ఆది 12:11-13; ఆది 20:11, 12
i ఆది 12:15
j ద్వితీ 22:22
k ఆది 12:17; కీర్త 105:14
l కీర్త 105:14, 15
m యోబు 42:8

**2వ వరుస**
a ఆది 12:18, 19; ఆది 26:9, 10
b ఆది 12:11, 12; ఆది 26:7
c ఆది 11:29
d ఆది 12:1
e ఆది 12:13
f ఆది 20:2, 12
g ఆది 12:17

20:1 *లేదా "పరదేశిగా నివసిస్తున్నప్పుడు." 20:4 *అంటే, ఆమెతో లైంగిక సంబంధం పెట్టుకోలేదు. #లేదా "నీతిమంతులైన."

20:18 *లేదా "అబీమెలెకు ఇంట్లో ఉన్న స్త్రీలందరి గర్భాల్ని పూర్తిగా మూసేశాడు."

**21** యెహోవా తాను చెప్పినట్టే శారాను
గుర్తుచేసుకున్నాడు. ఆమె విషయంలో
యెహోవా తన వాగ్దానాన్ని నెరవేర్చాడు.[a]
**2** కాబట్టి ఆమె గర్భవతి అయ్యి,[b] అబ్రాహాము
ముసలితనంలో అతనికి ఒక కుమారుణ్ణి కన్నది.
దేవుడు చెప్పిన సమయంలోనే అది జరిగింది.[c]
**3** అబ్రాహాము అప్పుడే పుట్టిన తన కుమారునికి,
అంటే శారా తనకు కనిన కుమారునికి ఇస్సాకు
అని పేరు పెట్టాడు.[d] **4** దేవుడు తనకు ఆజ్ఞా
పించినట్టే, అబ్రాహాము తన కుమారుడు ఇస్సా
కుకు ఎనిమిదో రోజున సున్నతి చేయించాడు.[e]
**5** తన కుమారుడు ఇస్సాకు పుట్టినప్పుడు అబ్రా
హాము వయసు 100 ఏళ్లు. **6** తర్వాత శారా
ఇలా అంది: “దేవుడు నన్ను సంతోషంతో నవ్వేలా
చేశాడు; ఇది విన్నవాళ్లంతా నాతో కలిసి నవ్వు
తారు.”* **7** ఆమె ఇంకా ఇలా అంది: “‘శారా
తప్పకుండా పిల్లలకు పాలిస్తుంది’ అని అబ్రాహా
ముతో ఎవరు అనివుండగలిగేవాళ్లు? అయినా,
నేను అతని ముసలితనంలో అతని కోసం ఒక
కుమారుణ్ణి కన్నాను.”

**8** తర్వాత ఆ పిల్లవాడు పెరిగి, పాలు విడి
చాడు. ఆ పిల్లవాడు పాలు విడిచిన రోజున
అబ్రాహాము పెద్ద విందు ఏర్పాటు చేశాడు.
**9** అయితే, ఐగుప్తీయురాలైన హాగరు అబ్రాహా
ముకు కన్న కుమారుడు,[f] ఇస్సాకును ఎగతాళి
చేస్తుండడం[g] శారా చాలాసార్లు గమనించింది.
**10** కాబట్టి శారా అబ్రాహాముతో ఇలా అంది:
“ఈ దాసురాలిని, ఈమె కుమారుణ్ణి వెళ్ల
గొట్టు. ఎందుకంటే ఈ దాసురాలి కుమారుడు
నా కుమారుడైన ఇస్సాకుతోపాటు వారసుడిగా
ఉండబోడు.”[h] **11** కానీ అబ్రాహాముకు, తన
కుమారుని గురించి శారా చెప్పింది అస్సలు నచ్చ
లేదు.[i] **12** అప్పుడు దేవుడు అబ్రాహాముతో
ఇలా అన్నాడు: “ఆ అబ్బాయి గురించి, నీ దాసు
రాలి గురించి శారా నీకు చెప్తున్న మాటను
బట్టి నొచ్చుకోకు. ఆమె మాట విను. ఎందు
కంటే ఇస్సాకు ద్వారా వచ్చేదే నీ సంతానం* అన
బడుతుంది.[j] **13** ఆ దాసురాలి కుమారుని[k]
విషయానికొస్తే, అతను కూడా నీ సంతానమే*
కాబట్టి అతని వంశస్థుల్ని కూడా ఒక జనం
అయ్యేలా చేస్తాను.”[a]

**14** కాబట్టి అబ్రాహాము తెల్లవారుజామునే
లేచి రొట్టెను, నీళ్లున్న తోలుసంచిని తీసుకొని
హాగరుకు ఇచ్చాడు. వాటిని ఆమె భుజం మీద
పెట్టి ఆ అబ్బాయితో పాటు ఆమెను పంపించే
శాడు.[b] కాబట్టి ఆమె అక్కడి నుండి వెళ్లి
పోయి, బెయేర్షెబా[c] ఎడారిలో తిరుగుతూ
ఉంది. **15** చివరికి, ఆ తోలుసంచిలోని నీళ్లు
అయిపోయాయి. అప్పుడామె ఆ అబ్బాయిని
అక్కడున్న పొదల్లో ఒకదాని కిందికి నెట్టింది.
**16** ఆ తర్వాత ఆమె, “వీడు చనిపోతుంటే నేను
చూడలేను” అనుకొని, బాణం వెళ్లేంత దూరం వెళ్లి
ఒక్కతే కూర్చొని గట్టిగట్టిగా ఏడ్వడం మొదలు
పెట్టింది.

**17** అప్పుడు దేవుడు ఆ అబ్బాయి ఏడ్పును
విన్నాడు.[d] పరలోకం నుండి ఒక దేవదూత హాగ
రును పిలిచి ఇలా అన్నాడు:[e] “హాగరూ, ఎందుకు
ఏడుస్తున్నావు? భయపడకు. ఆ అబ్బాయి
ఏడ్పును దేవుడు విన్నాడు. **18** లే, ఆ అబ్బా
యిని పైకి లేపి, గట్టిగా పట్టుకో. ఎందుకంటే
నేను అతన్ని ఒక గొప్ప జనంగా చేస్తాను.”[f]
**19** తర్వాత దేవుడు ఆమె కళ్లను తెరిచి
నప్పుడు, ఆమె అక్కడ ఒక నీళ్ల బావిని చూసింది.
అప్పుడు ఆమె అక్కడికి వెళ్లి తన తోలుసంచిలో
నీళ్లు నింపి, ఆ అబ్బాయికి తాగించింది. **20** ఆ
అబ్బాయి[g] పెరిగి పెద్దవాడౌతుండగా దేవుడు
అతనికి తోడుగా ఉన్నాడు. అతను ఎడారిలో
నివసిస్తూ విలుకాడు అయ్యాడు. **21** అతను
పారాను ఎడారిలో[h] నివాసం ఏర్పర్చుకున్నాడు.
వాళ్ల అమ్మ ఒక ఐగుప్తీయురాలితో అతనికి
పెళ్లి చేసింది.

**22** ఆ సమయంలో అబీమెలెకు తన సైన్యా
ధిపతి ఫీకోలుతో కలిసి అబ్రాహాముతో ఇలా
అన్నాడు: “నువ్వు చేసే ప్రతీ పనిలో దేవుడు
నీకు తోడుగా ఉన్నాడు.[i] **23** కాబట్టి నువ్వు
నాతో, నా సంతానంతో, నా వంశస్థులతో మోస
పూరితంగా వ్యవహరించననీ; నేను నీతో వ్యవ
హరించినట్టే[j] నువ్వు కూడా నాతో, నువ్వు

**21:6** *లేదా “నన్ను చూసి నవ్వుతారు” అయ్యుంటుంది. **21:12** *అక్ష., “విత్తనం.”

**21:13** *అక్ష., “విత్తనమే.”

**21వ అధ్యా.**
a ఆది 18:10
b హెబ్రీ 11:11
c ఆది 17:21; ఆది 18:10, 14; రోమా 9:9
d ఆది 17:19; యెహో 24:3; రోమా 9:7
e ఆది 17:12; లేవీ 12:3; అపో 7:8
f ఆది 16:4, 15
g ఆది 15:13; గల 4:22, 29
h ఆది 15:2, 4; గల 4:30
i ఆది 17:18
j ఆది 17:19; రోమా 9:7; హెబ్రీ 11:18
k గల 4:22

**2వ వరుస**
a ఆది 16:9, 10; ఆది 17:20; ఆది 25:12, 16
b ఆది 25:5, 6
c ఆది 22:19
d ఆది 16:11
e ఆది 16:7, 8
f 1ది 1:29-31
g ఆది 16:16
h సం 10:12
i ఆది 20:17, 18; ఆది 26:26, 28
j ఆది 20:14, 15

నివసిస్తున్న ప్రాంతంలోని ప్రజలతో విశ్వసనీయ
ప్రేమతో వ్యవహరిస్తాననీ దేవుని ముందు నాకు
ప్రమాణం చేయి.” **24** దానికి అబ్రాహాము,
“నేను ప్రమాణం చేస్తున్నాను” అన్నాడు.

**25** అయితే, అబీమెలెకు సేవకులు దౌర్జ
న్యంగా ఆక్రమించుకున్న నీళ్ల బావి[a] గురించి
అబ్రాహాము అబీమెలెకుకు ఫిర్యాదు చేశాడు.
**26** అందుకు అబీమెలెకు ఇలా అన్నాడు: “ఈ
పని ఎవరు చేశారో నాకు తెలీదు; నువ్వు కూడా
దాని గురించి నాకు చెప్పలేదు, ఈ రోజు వరకు
దాని గురించి ఎవ్వరూ నాతో ఒక్కమాట
కూడా అనలేదు.” **27** అప్పుడు అబ్రాహాము
గొర్రెల్ని, పశువుల్ని తీసుకొని అబీమెలెకుకు
ఇచ్చాడు. అలా వాళ్లిద్దరు ఒక ఒప్పందం చేసు
కున్నారు. **28** అబ్రాహాము, మందలో నుండి
ఏడు ఆడ గొర్రెపిల్లల్ని పక్కకు తీసి ఉంచాడు.
**29** అప్పుడు అబీమెలెకు, “ఈ ఏడు ఆడ గొర్రె
పిల్లల్ని ఎందుకు పక్కకు తీసి ఉంచావు?” అని
అబ్రాహామును అడిగాడు. **30** దానికి అబ్రా
హాము, “ఈ బావిని నేనే తవ్వాను అనడా
నికి సాక్ష్యంగా నువ్వు ఈ ఏడు ఆడ గొర్రె
పిల్లల్ని నా దగ్గర నుండి తీసుకోవాలి” అన్నాడు.
**31** అక్కడ వాళ్లిద్దరు ప్రమాణం చేసుకున్నారు
కాబట్టి అతను ఆ చోటును బెయేర్షెబా* అని
పిలిచాడు.[b] **32** అలా వాళ్లు బెయేర్షెబా దగ్గర
ఒప్పందం చేసుకున్న[c] తర్వాత అబీమెలెకు తన
సైన్యాధిపతి ఫీకోలుతో కలిసి ఫిలిష్తీయుల[d]
దేశానికి వెళ్లిపోయాడు. **33** తర్వాత అబ్రా
హాము బెయేర్షెబాలో ఒక పిచుల చెట్టును నాటి,
నిత్య దేవుడైన[e] యెహోవా పేరును స్తుతించాడు.[f]
**34** అబ్రాహాము ఫిలిష్తీయుల దేశంలో చాలా
కాలం* ఉన్నాడు.#[g]

**22** అది జరిగిన తర్వాత సత్యదేవుడు
అబ్రాహామును పరీక్షించాడు.[h] దేవుడు
అతన్ని, “అబ్రాహామూ!” అని పిలిచాడు,
దానికి అతను, “చెప్పు ప్రభువా!” అన్నాడు.
**2** దేవుడు అతనితో ఇలా అన్నాడు: “దయచేసి,
నీ కుమారుణ్ణి, అంటే నువ్వు ఎంతగానో ప్రేమించే[i]
నీ ఒక్కగానొక్క కుమారుడు ఇస్సాకును[a] తీసు
కొని, మోరీయా[b] దేశానికి వెళ్లు. అక్కడ నేను
నీకు చూపించబోయే కొండ మీద అతన్ని దహనబ
లిగా అర్పించు.”

**3** కాబట్టి అబ్రాహాము తెల్లవారుజామునే
లేచి, గాడిదకు జీను* కట్టి తనతోపాటు ఇద్దరు
సేవకుల్ని, తన కుమారుడు ఇస్సాకును తీసు
కొని, దహనబలి కోసం కట్టెలు కొట్టి, లేచి,
సత్యదేవుడు తనకు చెప్పిన చోటికి ప్రయాణ
మయ్యాడు. **4** మూడో రోజున అబ్రాహాము
తల ఎత్తి దూరంలో ఉన్న ఆ చోటును
చూశాడు. **5** అప్పుడు అబ్రాహాము తన సేవ
కులతో ఇలా అన్నాడు: “మీరు గాడిదతోపాటు
ఇక్కడే ఉండండి. నేనూ, అబ్బాయి అక్కడికి వెళ్లి,
ఆరాధించి, మీ దగ్గరికి తిరిగొస్తాం.”

**6** అబ్రాహాము దహనబలి కోసం తెచ్చిన
కట్టెల్ని తీసి తన కుమారుడు ఇస్సాకు
భుజాల మీద పెట్టాడు. తర్వాత అబ్రాహాము
నిప్పుల్ని, కత్తిని* తీసుకున్నాడు. అలా వాళ్లిద్దరూ
కలిసి నడుచుకుంటూ ముందుకు సాగారు.
**7** అప్పుడు ఇస్సాకు తన తండ్రి అబ్రాహామును,
“నాన్నా!” అని పిలిచాడు. దానికి అతను, “చెప్పు
బాబు!” అన్నాడు. అప్పుడు ఇస్సాకు, “ఇక్కడ
నిప్పులు, కట్టెలు ఉన్నాయి కానీ దహనబలి
కోసం గొర్రె ఏది?” అని అడిగాడు. **8** దానికి
అబ్రాహాము, “దహనబలికి కావాల్సిన గొర్రెను[c]
దేవుడే ఇస్తాడు బాబు” అన్నాడు. అలా వాళ్లిద్దరూ
కలిసి నడుచుకుంటూ ముందుకు సాగారు.

**9** చివరికి, వాళ్లు సత్యదేవుడు తనకు చెప్పిన
చోటికి చేరుకున్నారు. అక్కడ అబ్రాహాము
ఒక బలిపీఠం కట్టి, దానిమీద కట్టెలు పేర్చాడు.
తర్వాత అబ్రాహాము తన కుమారుడు ఇస్సాకు
చేతుల్ని, కాళ్లను కట్టేసి బలిపీఠంపై తాను
పేర్చిన కట్టెల మీద అతన్ని పడుకోబెట్టాడు.[d]
**10** తర్వాత అబ్రాహాము తన చెయ్యి చాపి తన
కుమారుణ్ణి చంపడానికి కత్తి* తీసుకున్నాడు.[e]
**11** కానీ పరలోకం నుండి యెహోవా దూత,
“అబ్రాహామూ, అబ్రాహామూ!” అని పిలిచాడు.

**21వ అధ్యా.**
a ఆది 26:15, 20
b ఆది 26:32, 33
c ఆది 26:26, 28
d ఆది 10:13, 14; ఆది 26:1
e కీర్త 90:2; యెష 40:28; 1తి 1:17
f ఆది 12:8, 9; ఆది 26:25
g హెబ్రీ 11:8, 9

**22వ అధ్యా.**
h హెబ్రీ 11:17
i యోహా 3:16

**2వ వరుస**
a ఆది 17:19; యెహో 24:3; రోమా 9:7
b 2ది 3:1
c యోహా 1:29; 1పే 1:18, 19
d యోహా 10:17, 18
e హెబ్రీ 11:17

**21:31** *“ప్రమాణపు బావి; ఏడిటి బావి” అని అర్థం. **21:34** *అక్ష., “చాలా రోజులు.” #లేదా “పరదేశిగా నివసించాడు.”

**22:3** *ఇది జంతువు మీద కూర్చోవడానికి దాని వీపుమీద వేసేది. **22:6** *లేదా “వధించే కత్తిని.” **22:10** *లేదా “వధించే కత్తి.”

దానికి అతను, "చెప్పు, ప్రభువా!" అన్నాడు.
**12** అప్పుడు దూత ఇలా అన్నాడు: "ఆ అబ్బా
యిని చంపకు, అతనికి ఏ హానీ చేయకు. నువ్వు
దైవభయం ఉన్న వ్యక్తివని నాకు ఇప్పుడు తెలి
సింది. ఎందుకంటే, నువ్వు నీ ఒక్కగానొక్క
కుమారుణ్ణి నాకు ఇవ్వడానికి వెనకాడలేదు."[a]
**13** అప్పుడు అబ్రాహాము తల ఎత్తి చూశాడు.
కొంతదూరంలో, పొదలో కొమ్ములు చిక్కుకున్న
ఒక పొట్టేలు అతనికి కనిపించింది. కాబట్టి అబ్రా
హాము వెళ్లి, ఆ పొట్టేలును తెచ్చి తన కుమా
రునికి బదులు దాన్ని దహనబలిగా అర్పించాడు.
**14** అబ్రాహాము ఆ చోటికి యెహోవా-యీరే*
అని పేరు పెట్టాడు. అందుకే, "యెహోవా పర్వతం
మీద అది ఇవ్వబడుతుంది"[b] అని ప్రజలు నేటికీ
అంటుంటారు.

**15** యెహోవా దూత రెండోసారి పరలోకం
నుండి మాట్లాడుతూ అబ్రాహాముతో **16** ఇలా
అన్నాడు: "యెహోవా ఇలా ప్రకటిస్తున్నాడు,
'నీ ఒక్కగానొక్క కుమారుణ్ణి నాకు ఇవ్వడానికి
నువ్వు వెనకాడలేదు.[c] నువ్వు ఇలా చేశావు
కాబట్టి నామీద ఒట్టు వేసుకొని చెప్తున్నాను,[d]
**17** నేను నిన్ను ఖచ్చితంగా దీవిస్తాను, నీ సంతా
నాన్ని* ఖచ్చితంగా ఆకాశ నక్షత్రాలంతమంది,
సముద్రతీరాన ఉండే ఇసుక రేణువులంతమంది
అయ్యేలా చేస్తాను.[e] నీ సంతానం# శత్రువుల నగ
రాల్ని స్వాధీనపర్చుకుంటుంది.[f] **18** నువ్వు
నా మాట విన్నావు కాబట్టి నీ సంతానం# ద్వారా[g]
భూమ్మీదున్న అన్నిదేశాల ప్రజలు దీవెన సంపా
దించుకుంటారు.' "*[h]

**19** తర్వాత అబ్రాహాము తన సేవకుల దగ్గరికి
తిరిగొచ్చాడు. అప్పుడు వాళ్లంతా కలిసి బెయేర్షె
బాకు[i] తిరిగెళ్లిపోయారు; అబ్రాహాము బెయేర్షెబా
లోనే నివసిస్తూ ఉన్నాడు.

**20** ఆ తర్వాత అబ్రాహాముకు ఈ కబురు
అందింది: "మిల్కా కూడా నీ సహోదరుడైన
నాహోరుకు[j] కుమారుల్ని కన్నది. వాళ్లు ఎవ
రంటే: **21** పెద్ద కుమారుడు ఊజు, అతని
తమ్ముడు బూజు, అరాము తండ్రి కెమూ
యేలు, **22** కెసెదు, హజో, పిల్దాషు, యిద్లాపు,
బెతూయేలు."[a] **23** బెతూయేలుకు రిబ్కా[b]
పుట్టింది. అబ్రాహాము సహోదరుడైన నాహో
రుకు మిల్కా ఈ ఎనిమిది మందిని కన్నది.
**24** నాహోరు ఉపపత్ని రయూమా కూడా
కుమారుల్ని కన్నది. వాళ్లు ఎవరంటే: తెబహు,
గహము, తహషు, మయకా.

**23** శారా 127 ఏళ్లు బ్రతికి చనిపో
యింది.[c] **2** ఆమె కనాను దేశం
లోని[d] కిర్యతర్బాలో[e] అంటే హెబ్రోనులో[f]
చనిపోయింది. ఆమె చనిపోయినందుకు
అబ్రాహాము చాలా దుఃఖించాడు, ఏడ్చాడు.
**3** తర్వాత అబ్రాహాము తన భార్య మృత
దేహం దగ్గర నుండి లేచి, హేతు[g] కుమారులతో
ఇలా అన్నాడు: **4** "నేను పరదేశిగా వచ్చి
మీ మధ్య స్థిరపడ్డాను.[h] నా భార్య మృతదే
హాన్ని ఇక్కడి నుండి తీసి పాతిపెట్టడానికి
మీ ప్రాంతంలో నాకు కొంత స్థలాన్ని ఇవ్వండి."
**5** అప్పుడు హేతు కుమారులు అబ్రాహాముతో
ఇలా అన్నారు: **6** "ప్రభూ, మా మాట విను.
నువ్వు మా మధ్య దేవుడు ఎంచుకున్న ప్రధాను
డివి.*[i] మా సమాధుల స్థలాల్లో శ్రేష్ఠమైన
దానిలో నువ్వు నీ భార్య మృతదేహాన్ని పాతిపెట్టు
కోవచ్చు. మాలో ఎవరి సమాధుల స్థలంలోనైనా
నువ్వు నీ భార్యను పాతిపెట్టుకోవచ్చు, మేము
ఎవ్వరం అడ్డుచెప్పం."

**7** దానికి అబ్రాహాము లేచి ఆ దేశ ప్రజ
లైన హేతు[j] కుమారులకు వంగి నమస్కారం
చేసి, **8** వాళ్లతో ఇలా అన్నాడు: "నా భార్య
మృతదేహాన్ని ఇక్కడి నుండి తీసి పాతిపెట్టడానికి
మీరు ఒప్పుకుంటే, నా మాట విని సోహరు కుమా
రుడు ఎఫ్రోనును వేడుకొని, **9** అతని పొలం
చివర ఉన్న మక్పేలా గుహను నాకు అమ్మమ
నండి; ఆ భూమి ఎంత వెండి పలికితే అంతకు మీ
సమక్షంలో దాన్ని నాకు అమ్మమనండి.[k] అప్పుడు
నాకు కూడా ఒక సమాధుల స్థలం ఉంటుంది."[l]

**10** ఆ సమయంలో ఎఫ్రోను హేతు కుమారుల
మధ్య కూర్చొని ఉన్నాడు. కాబట్టి, హిత్తీయుడైన

---

**22:14** *"యెహోవా ఇస్తాడు; యెహోవా చూసుకుంటాడు" అని అర్థం. **22:17** *అక్ష., "విత్తనాన్ని." **22:17, 18** #అక్ష., "విత్తనం." **22:18** *దానికోసం కష్టపడాల్సి ఉంటుందని ఇది సూచిస్తుండవచ్చు.

**23:6** *లేదా "నువ్వు మా మధ్య గొప్ప ప్రధానుడివి" అయ్యుంటుంది.

---

**22వ అధ్యా.**
a హెబ్రీ 11:17-19; యాకో 2:21
b ఆది 22:2; 2ది 3:1
c యోహా 3:16; రోమా 8:32; హెబ్రీ 11:17
d హెబ్రీ 6:13, 14
e ఆది 13:14, 16; ఆది 15:1, 5; అపొ 3:25
f కీర్త 2:8; దాని 2:44
g ఆది 3:15; రోమా 9:7; గల 3:16
h గల 3:8
i ఆది 21:31
j ఆది 11:26, 29

**2వ వరుస**
a ఆది 25:20
b ఆది 24:15; రోమా 9:10

**23వ అధ్యా.**
c ఆది 17:17
d ఆది 12:5
e యెహో 14:15
f ఆది 35:27; సం 13:22
g ఆది 10:15
h ఆది 17:1, 8; హెబ్రీ 11:9, 13
i ఆది 21:22
j 1ది 1:13
k ఆది 23:15
l ఆది 25:9, 10; ఆది 49:29-33; ఆది 50:13, 14

ఎఫ్రోను హేతు కుమారుల ముందు, ఆ నగర
ద్వారం[a] దగ్గరున్న వాళ్లందరి ముందు ఇలా
అన్నాడు: 11 “లేదు ప్రభూ! నా మాట
విను. నీకు ఆ పొలాన్ని, అందులోని గుహను
ఇచ్చేస్తాను. నా ప్రజల సమక్షంలో దాన్ని
నీకు ఇచ్చేస్తాను. నీ భార్యను పాతిపెట్టుకో.”
12 అప్పుడు అబ్రాహాము ఆ దేశ ప్రజల ముందు
వంగి నమస్కారం చేసి, 13 వాళ్లు వింటుండగా
ఎఫ్రోనుతో ఇలా అన్నాడు: “లేదు, దయచేసి నా
మాట విను. నీ పొలం ఎంత వెండి పలికితే
అంత నేను నీకు ఇస్తాను. ఆ వెండిని నా దగ్గర
తీసుకో, అప్పుడే నా భార్యను అక్కడ పాతిపెట్టు
కుంటాను.”

14 దానికి ఎఫ్రోను అబ్రాహాముతో ఇలా
అన్నాడు: 15 “నా ప్రభూ! నా మాట విను. ఈ
భూమి విలువ 400 షెకెల్‌ల* వెండి. కానీ
మన మధ్య డబ్బుదేముంది? నీ భార్యను పాతి
పెట్టుకో.” 16 అబ్రాహాము ఎఫ్రోను మాట
విని, హేతు కుమారుల ముందు ఎఫ్రోను చెప్పి
నంత వెండిని, అంటే అప్పటి వర్తకుల ప్రమాణాల
ప్రకారం 400 షెకెల్‌ల* వెండిని తూచి అతనికి
ఇచ్చాడు.[b] 17 అలా మమ్రే దగ్గర మక్పేలాలో
ఉన్న ఎఫ్రోను పొలాన్ని, అంటే ఆ పొలాన్ని,
అందులోని గుహను, ఆ పొలం సరిహద్దుల లోప
లున్న చెట్లన్నిటినీ అబ్రాహాము ఆస్తిగా ఖరారు
చేశారు. 18 హేతు కుమారుల సమక్షంలో, ఆ
నగర ద్వారం దగ్గరున్న వాళ్లందరి ముందు అబ్రా
హాము దాన్ని కొన్నట్టు ఖరారు అయ్యింది.
19 ఆ తర్వాత అబ్రాహాము తన భార్య శారాను
కనాను దేశంలో మమ్రే దగ్గర అంటే హెబ్రోను
దగ్గర మక్పేలాలో ఉన్న పొలంలోని గుహలో పాతి
పెట్టాడు. 20 అలా హేతు కుమారుల సమ
క్షంలో ఆ పొలం, అందులోని గుహ అబ్రాహాముకు
చెందిన సమాధుల స్థలం అయ్యింది.[c]

**24** అబ్రాహాము ఏళ్లు నిండిన ముసలివాడ
య్యాడు. యెహోవా ప్రతీ విషయంలో
అబ్రాహామును దీవించాడు.[d] 2 అబ్రాహాము
తన ఆస్తి అంతటినీ చూసుకుంటున్న తన పెద్ద

23:15, 16 *అప్పట్లో ఒక షెకెల్ 11.4 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి.

**23వ అధ్యా.**
a రూతు 4:1
b అపొ 7:15, 16
c ఆది 25:9, 10; ఆది 49:29-33; ఆది 50:13, 14

**24వ అధ్యా.**
d ఆది 13:2

**2వ వరుస**
a ఆది 15:2, 3
b ఆది 28:1; ద్వితీ 7:1, 3; 2కొ 6:14
c ఆది 22:20-23
d ఆది 11:27, 28; ఆది 15:7
e హెబ్రీ 11:15
f ఆది 12:1; హెబ్రీ 11:8
g హెబ్రీ 11:18
h ఆది 13:14, 15; ఆది 26:3, 4; ద్వితీ 34:4; అపొ 7:4, 5
i మీకా 7:20; లూకా 1:72, 73; హెబ్రీ 6:13, 14
j హెబ్రీ 1:7, 14
k ఆది 12:5
l ఆది 24:2, 3

సేవకునితో[a] ఇలా అన్నాడు: “దయచేసి, నీ
చెయ్యి నా తొడ కింద పెట్టి, 3 భూమ్యాకాశా
లకు దేవుడైన యెహోవా ముందు ఒట్టేయి. నేను
ఎవరి మధ్యైతే నివసిస్తున్నానో ఆ కనానీయుల్లో
నుండి నువ్వు నా కుమారుని కోసం భార్యను
తీసుకురాకూడదు.[b] 4 బదులుగా నువ్వు నా
దేశానికి, నా బంధువుల[c] దగ్గరికి వెళ్లి నా కుమా
రుడు ఇస్సాకు కోసం భార్యను తీసుకురావాలి.”
5 అయితే, ఆ సేవకుడు అతనితో ఇలా
అన్నాడు: “ఒకవేళ ఈ దేశానికి రావడం ఆ
అమ్మాయికి ఇష్టం లేకపోతే ఏమి చేయాలి? నీ
కుమారుణ్ణి నీ దేశానికి[d] తిరిగి తీసుకెళ్లాలా?”
6 అందుకు అబ్రాహాము తన సేవకునితో ఇలా
అన్నాడు: “నా కుమారుణ్ణి అక్కడికి తీసుకెళ్ల
కుండా చూసుకో.[e] 7 నా తండ్రి ఇంటి నుండి,
నా బంధువుల దేశం నుండి నన్ను తీసుకొచ్చి,[f]
నాతో మాట్లాడి, ‘నీ సంతానానికి*[g] ఈ దేశాన్ని
ఇవ్వబోతున్నాను’[h] అని నాతో ప్రమాణం చేసిన[i]
పరలోక దేవుడైన యెహోవా నీకు ముందుగా
తన దూతను పంపిస్తాడు.[j] నువ్వు ఖచ్చి
తంగా నా కుమారునికి అక్కడి నుండి[k] భార్యను
తీసుకొస్తావు. 8 ఒకవేళ ఆ అమ్మాయికి నీతో
రావడం ఇష్టంలేకపోతే, ఈ ఒట్టు నుండి నీకు
విడుదల లభిస్తుంది. కానీ నువ్వు నా కుమా
రుణ్ణి అక్కడికి తీసుకెళ్లకూడదు.” 9 దాంతో
ఆ సేవకుడు తన యజమాని అబ్రాహాము తొడ
కింద చెయ్యి పెట్టి దాని గురించి ఒట్టేశాడు.[l]

10 ఆ సేవకుడు తన యజమాని ఒంటెల్లో
నుండి పది ఒంటెల్ని, తన యజమాని దగ్గ
రున్న అన్నిరకాల మంచి వస్తువుల్ని తీసుకొని
ప్రయాణమయ్యాడు. అలా అతను నాహోరు నగ
రానికి అంటే మెసొపొతమియకు చేరుకున్నాడు.
11 అతను నగరం బయట ఉన్న బావి
దగ్గర ఒంటెల్ని కూర్చోబెట్టాడు. అది దాదాపు
సాయంకాల సమయం; ఆ సమయానికి ఊళ్లోని
స్త్రీలు నీళ్లు చేదుకోవడానికి వస్తారు.
12 అప్పుడు అతను ఇలా అన్నాడు: “యెహోవా,
నా యజమాని అబ్రాహాము దేవా, దయ
చేసి, ఈ రోజు నా పనిని సఫలం చేయి. నా యజ

24:7 *అక్ష., “విత్తనానికి.”

మాని అబ్రాహాము పట్ల నీ విశ్వసనీయ ప్రేమ
చూపించు. **13** నేను ఇక్కడ ఒక బావి దగ్గర
నిలబడి ఉన్నాను. ఈ నగరంలోని యువతులు
నీళ్లు చేదుకోవడానికి వస్తున్నారు. **14** నేను
ఒక యువతితో, 'దయచేసి నీ కుండ దించి తాగ
డానికి నాకు నీళ్లు ఇవ్వు' అన్నప్పుడు, ఆమె
'తాగు, నీ ఒంటెలకు కూడా నీళ్లు పెడతాను'
అనాలి. ఆ యువతే నీ సేవకుడైన ఇస్సాకు
కోసం నువ్వు నిర్ణయించిన యువతి అయ్యుండాలి;
అలా, నువ్వు నా యజమాని పట్ల విశ్వసనీయ
ప్రేమ చూపించావని నాకు తెలుస్తుంది."

**15** అతను అలా అనడం పూర్తికాకముందే,
రిబ్కా నీళ్ల కుండ భుజం మీద పెట్టుకొని అక్కడికి
వచ్చింది. ఆమె బెతూయేలు కూతురు.[a] ఈ బెతూ
యేలు అబ్రాహాము సహోదరుడైన నాహోరు[b]
భార్య మిల్కా[c] కుమారుడు. **16** రిబ్కా చాలా
అందగత్తె, కన్య; ఏ పురుషుడూ ఆమెతో
ఎప్పుడూ లైంగిక సంబంధం పెట్టుకోలేదు. ఆమె
బావిలోకి దిగి తన కుండ నింపుకొని పైకి వచ్చింది.
**17** వెంటనే ఆ సేవకుడు ఆమెను కలవ
డానికి పరుగెత్తుకుంటూ వెళ్లి ఆమెతో, "దయ
చేసి, నేను తాగడానికి నీ కుండలో నుండి నాకు
కొన్ని నీళ్లు ఇవ్వు" అన్నాడు. **18** దానికి ఆమె,
"అయ్యా, తాగు" అంటూ వెంటనే తన కుండను
భుజాల మీద నుండి చేతుల మీదికి దించి,
అతనికి తాగడానికి నీళ్లు ఇచ్చింది. **19** అత
నికి తాగడానికి నీళ్లు ఇచ్చాక, "నేను నీ ఒంటెల
కోసం కూడా కావాల్సినన్ని నీళ్లు చేదుకొస్తాను"
అంది. **20** కాబట్టి ఆమె వెంటనే తన కుండ
లోని నీళ్లు తొట్టిలో పోసి, బావి దగ్గరికి చాలాసార్లు
పరుగెత్తుకుంటూ వెళ్లి అతని ఒంటెలన్నిటి కోసం
నీళ్లు చేదుకొస్తూ ఉంది. **21** ఆ సమయమం
తట్లో, ఆ సేవకుడు ఆశ్చర్యంలో మునిగిపోయి
మౌనంగా ఆమెనే చూస్తూ, యెహోవా తన ప్రయా
ణాన్ని సఫలం చేశాడా లేదా అని ఆలోచిస్తూ
ఉన్నాడు.

**22** ఒంటెలు నీళ్లు తాగడం అయిపోయాక, ఆ
సేవకుడు ఆమెకు ఇవ్వడానికి అర షెకెల్* బరు
వున్న ఒక బంగారు ముక్కు పోగును, పది
షెకెల్ల* బరువున్న రెండు బంగారు కడియాల్ని
బయటికి తీశాడు. **23** తర్వాత అతను ఇలా
అన్నాడు: "దయచేసి, నువ్వు ఎవరి కూతురివో
చెప్పు. ఈ రాత్రి మేము ఉండడానికి మీ తండ్రి
ఇంట్లో చోటు ఉందా?" **24** దానికి ఆమె ఇలా
అంది: "నేను నాహోరు భార్య మిల్కా[a] కుమా
రుడైన బెతూయేలు కూతుర్ని."[b] **25** ఆమె
ఇంకా ఇలా అంది: "మీరు ఈ రాత్రి ఉండడానికి
స్థలం, మీ ఒంటెల కోసం గడ్డి, కావాల్సినంత మేత
మా దగ్గర ఉన్నాయి." **26** అప్పుడు ఆ సేవ
కుడు వంగి, యెహోవా ముందు సాష్టాంగ
నమస్కారం చేసి, **27** ఇలా అన్నాడు: "నా
యజమాని అబ్రాహాముకు దేవుడైన యెహోవా
స్తుతించబడాలి. ఎందుకంటే ఆయన నా యజ
మాని పట్ల తన విశ్వసనీయ ప్రేమను, తన నమ్మ
కత్వాన్ని చూపించడం మానలేదు. యెహోవా
నా యజమాని సహోదరుల ఇంటికి నన్ను నడి
పించాడు."

**28** అప్పుడు ఆ యువతి ఈ విషయాల
గురించి వాళ్ల అమ్మ ఇంటివాళ్లకు చెప్పడానికి
పరుగెత్తుకుంటూ వెళ్లింది. **29** రిబ్కాకు ఒక
సహోదరుడు ఉన్నాడు, అతని పేరు లాబాను.[c]
అతను ఊరి బయట బావి దగ్గరున్న ఆ
సేవకుని దగ్గరికి పరుగెత్తుకుంటూ వెళ్లాడు.
**30** లాబాను తన సహోదరి రిబ్కా ముక్కు
పోగునూ ఆమె చేతులకున్న కడియాల్నీ చూసి,
అలాగే తన సహోదరి "అతను నాతో ఇలా
మాట్లాడాడు" అని చెప్పడం విని అతన్ని కలవ
డానికి వెళ్లాడు. ఆ వ్యక్తి ఇంకా బావి దగ్గరే
ఒంటెల పక్కన నిలబడి ఉన్నాడు. **31** వెంటనే
లాబాను ఇలా అన్నాడు: "యెహోవా చేత దీవెన
పొందినవాడా, రా! నువ్వు ఇంకా ఇక్కడే ఎందుకు
నిలబడి ఉన్నావు? నేను నీ కోసం ఇంటిని, ఒంటెల
కోసం స్థలాన్ని సిద్ధం చేశాను." **32** దాంతో ఆ
వ్యక్తి వాళ్లింటికి వచ్చాడు. అతను* ఒంటెలకున్న
జీనులు విప్పి, వాటికి గడ్డిని, మేతను పెట్టి,
ఇంటికి వచ్చిన ఆ వ్యక్తి, అతనితోపాటు ఉన్న
వాళ్లు కాళ్లు కడుక్కోవడానికి నీళ్లు ఇచ్చాడు.
**33** అయితే, భోజనం తెచ్చి అతని ముందు
పెట్టినప్పుడు అతను, "నేను చెప్పాల్సింది చెప్పేవ

**24వ అధ్యా.**
*a* ఆది 22:23
*b* ఆది 11:26
*c* ఆది 11:29

**2వ వరుస**
*a* ఆది 11:29
*b* ఆది 22:23
*c* ఆది 25:20
ఆది 29:10

**24:22** *అప్పట్లో ఒక షెకెల్ 11.4 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి.

**24:32** *ఇది బహుశా లాబానును సూచిస్తుంది.

రకు భోజనం చేయను” అన్నాడు. దానికి
లాబాను, “సరే, చెప్పు!” అన్నాడు.

**34** అప్పుడు అతను ఇలా అన్నాడు: “నేను
అబ్రాహాము సేవకుణ్ణి.[a] **35** యెహోవా నా
యజమానిని ఎంతగానో ఆశీర్వదించాడు;
గొర్రెల్ని, పశువుల్ని, వెండిబంగారాల్ని, సేవ
కుల్ని, సేవకురాళ్లను, ఒంటెల్ని, గాడిదల్ని ఇచ్చి
నా యజమానిని చాలా ధనవంతుణ్ణి చేశాడు.[b]
**36** అంతేకాదు, నా యజమాని భార్య శారా తన
ముసలితనంలో నా యజమానికి ఒక కుమారుణ్ణి
కన్నది.[c] నా యజమాని తనకున్న ప్రతీది అతనికి
ఇస్తాడు.[d] **37** అందుకే నా యజమాని నాతో
ఒట్టు వేయించుకుంటూ ఇలా అన్నాడు: ‘నేను
ఎవరి మధ్యైతే నివసిస్తున్నానో ఆ కనానీయుల్లో
నుండి నా కుమారుని కోసం భార్యను తీసుకు
రాకూడదు.[e] **38** బదులుగా నా తండ్రి ఇంటికి,
నా కుటుంబం[f] దగ్గరికి వెళ్లి నా కుమారుని కోసం
భార్యను తీసుకురావాలి.’[g] **39** కానీ నేను నా
యజమానిని, ‘ఒకవేళ ఆ అమ్మాయికి నాతో
రావడం ఇష్టం లేకపోతే ఏమి చేయాలి?’
అని అడిగాను.[h] **40** అప్పుడు అతను నాతో
ఇలా అన్నాడు: ‘నేను ఎవరి ముందైతే విధే
యతతో నడుచుకున్నానో[i] ఆ యెహోవా నీతో
తన దూతను పంపిస్తాడు,[j] ఖచ్చితంగా నీ ప్రయా
ణాన్ని సఫలం చేస్తాడు; నువ్వు నా కుటుంబం
నుండి, నా తండ్రి ఇంటి నుండి[k] నా కుమా
రునికి భార్యను తీసుకురావాలి. **41** నువ్వు నా
కుటుంబం దగ్గరికి వెళ్లినప్పుడు, వాళ్లు ఆమెను
నీకు ఇవ్వకపోతే, నువ్వు నాకు వేసిన ఒట్టు నుండి
విడుదల పొందుతావు. అలా నీ ఒట్టు[l] నుండి నీకు
విడుదల లభిస్తుంది.’

**42** “నేను ఈ రోజు బావి దగ్గరికి వచ్చి
నప్పుడు ఇలా అన్నాను: ‘యెహోవా, నా యజ
మాని అబ్రాహాము దేవా, నువ్వు నా ప్రయాణాన్ని
సఫలం చేస్తే ఇలా జరగాలి: **43** నేను ఇక్కడ
ఒక బావి దగ్గర నిలబడి ఉన్నాను. నీళ్లు చేదు
కోవడానికి ఒక యువతి[m] వచ్చినప్పుడు, “దయ
చేసి, నేను తాగడానికి నీ కుండలో నుండి కొన్ని
నీళ్లు ఇవ్వు” అని అంటాను. **44** అప్పుడు ఆమె
నాతో, “ఇదిగో తాగు, నీ ఒంటెల కోసం కూడా
నీళ్లు చేదుకొస్తాను” అనాలి. నా యజమాని
కుమారునికి భార్య అవ్వడానికి యెహోవా
ఎంచుకున్న స్త్రీ ఆ యువతే అయ్యుండాలి.’[a]

**45** “నేను నా హృదయంలో అలా అనుకో
వడం పూర్తికాకముందే, రిబ్కా తన భుజం మీద
కుండతో వచ్చి, బావిలోకి దిగి నీళ్లు చేదుకోవడం
మొదలుపెట్టింది. అప్పుడు నేను ఆమెను, ‘దయ
చేసి, తాగడానికి నాకు నీళ్లు ఇవ్వు’ అని అడి
గాను.[b] **46** ఆమె వెంటనే భుజం మీద నుండి
తన కుండను దించి, ‘తాగు,[c] నీ ఒంటెలకు
కూడా నీళ్లు పెడతాను’ అంది. దాంతో నేను నీళ్లు
తాగాను, ఆమె నా ఒంటెలకు కూడా నీళ్లు పెట్టింది.
**47** తర్వాత నేను ఆమెను, ‘నువ్వు ఎవరి కూతు
రివి?’ అని అడిగాను. దానికి ఆమె, ‘మిల్కా
నాహోరుకు కన్న బెతూయేలు కూతుర్ని’ అని
చెప్పింది. అప్పుడు నేను ఆమెకు ముక్కు పోగు
పెట్టాను, చేతులకు కడియాలు తొడిగాను.[d]
**48** తర్వాత నేను వంగి యెహోవా ముందు
సాష్టాంగ నమస్కారం చేశాను, నా యజమాని
దేవుడైన యెహోవాను స్తుతించాను.[e] ఎందుకంటే,
నా యజమాని సహోదరుడి కూతుర్ని* అతని
కుమారుని కోసం తీసుకెళ్లడానికి దేవుడు నన్ను
సరైన మార్గంలో నడిపించాడు. **49** నా యజ
మాని పట్ల విశ్వసనీయ ప్రేమను, నమ్మకత్వాన్ని
చూపించడం మీకు ఇష్టమైతే నాకు చెప్పండి; ఇష్టం
లేకపోతే, అది కూడా చెప్పండి, అప్పుడు నేను
ఏమి చేయాలో* ఆలోచించుకుంటాను.”[f]

**50** అప్పుడు లాబాను, బెతూయేలు ఇలా
అన్నారు: “ఇది యెహోవా నుండి వచ్చింది కాబట్టి
మేము నీతో అవునని గానీ, కాదని గానీ చెప్ప
లేము. **51** ఇదిగో, రిబ్కా నీ ముందు ఉంది.
ఈమెను తీసుకొని వెళ్లు. యెహోవా చెప్పినట్టే
ఈమె నీ యజమాని కుమారునికి భార్య
అవుతుంది.” **52** అబ్రాహాము సేవకుడు వాళ్ల
మాటలు విన్నప్పుడు, వెంటనే నేలమీద పడి
యెహోవాకు సాష్టాంగ నమస్కారం చేశాడు.
**53** తర్వాత అతను వెండి వస్తువుల్ని, బంగారు
వస్తువుల్ని, వస్త్రాల్ని బయటికి తీసి రిబ్కాకు
ఇచ్చాడు; అలాగే ఆమె సహోదరునికి, వాళ్ల
అమ్మకు విలువైన వస్తువుల్ని ఇచ్చాడు. **54** ఆ

**24వ అధ్యా.**
a ఆది 15:2, 3
b ఆది 12:15, 16; ఆది 13:2; ఆది 24:1
c ఆది 21:1, 2; రోమా 4:19; హెబ్రీ 11:11
d ఆది 25:5
e ఆది 24:2, 3; ఆది 28:1
f ఆది 22:20-23
g ఆది 24:4
h ఆది 24:5
i ఆది 48:15
j హెబ్రీ 1:7, 14
k ఆది 11:25
l ఆది 24:9
m ఆది 24:16

**2వ వరుస**
a ఆది 24:14
b ఆది 24:15, 17
c ఆది 24:18
d ఆది 24:22, 23
e ఆది 24:27
f ఆది 24:8

**24:48** *లేదా “మనవరాల్ని.” **24:49** *అక్ష., “కుడివైపు వెళ్లాలో, ఎడమవైపు వెళ్లాలో.”

తర్వాత అతను, అతని మనుషులు తిని, తాగి
ఆ రాత్రి అక్కడే బస చేశారు.
తర్వాతి రోజు ఉదయం అతను లేచినప్పుడు,
“నన్ను నా యజమాని దగ్గరికి పంపించేయండి”
అని వాళ్లతో అన్నాడు. **55** అందుకు ఆమె
సహోదరుడు, వాళ్ల అమ్మ, “మా అమ్మాయిని
పది రోజులైనా మాతో ఉండనివ్వు. ఆ తర్వాత
ఆమె వెళ్లవచ్చు” అన్నారు. **56** కానీ అతను,
“యెహోవా నా ప్రయాణాన్ని సఫలం చేశాడు,
నన్ను ఆపకండి. నేను నా యజమాని దగ్గరికి
తిరిగెళ్లేలా నన్ను పంపించేయండి” అని వాళ్లతో
అన్నాడు. **57** దానికి వాళ్లు, “అమ్మాయిని
పిలిచి, ఆమె ఏమంటుందో అడిగి చూద్దాం”
అన్నారు. **58** వాళ్లు రిబ్కాను పిలిచి, “నువ్వు
ఇతనితో వెళ్తావా?” అని అడిగారు. అందుకామె,
“నాకిష్టమే, నేను వెళ్తాను” అంది.

**59** అలా వాళ్లు తమ సహోదరి రిబ్కాను,[a]
ఆమె దాదిని,*[b] అబ్రాహాము సేవకుణ్ణి,
అతని మనుషుల్ని పంపించేశారు. **60** వాళ్లు
రిబ్కాను దీవించి ఇలా అన్నారు: “మా సహో
దరీ, నువ్వు లక్షలమందికి తల్లివి కావాలి.
నీ సంతానం* తమను ద్వేషించేవాళ్ల నగ
రాల్ని స్వాధీనం చేసుకోవాలి.”[c] **61** అప్పుడు
రిబ్కా, ఆమె సేవకురాళ్లు లేచి ఒంటెల మీద
ఎక్కి కూర్చొని, అబ్రాహాము సేవకుని వెంట
వెళ్లారు. అలా ఆ సేవకుడు రిబ్కాను తీసుకొని
వెళ్లిపోయాడు.

**62** ఇస్సాకు నెగెబులో[d] నివసిస్తున్నాడు. ఒక
రోజు, అతను బెయేర్‌-లహాయిరోయికి[e] వెళ్లే
దారి నుండి పక్కకు తిరిగి, **63** ధ్యానించ
డానికి[f] పొలంలోకి వెళ్లాడు. అప్పటికే సాయం
కాలమై చీకటి కావస్తోంది, అతను తల ఎత్తి
చూసినప్పుడు, అదిగో, ఒంటెలు వస్తున్నాయి!
**64** రిబ్కా తల ఎత్తి చూసినప్పుడు ఇస్సాకు
కనిపించాడు. వెంటనే ఆమె ఒంటె మీద నుండి
కిందికి దిగింది. **65** తర్వాత ఆమె అబ్రాహాము
సేవకుణ్ణి, “పొలంలో నుండి మనల్ని కలవడానికి
వస్తున్నది ఎవరు?” అని అడిగింది. అందుకు ఆ
సేవకుడు, “అతను నా యజమాని” అన్నాడు.
కాబట్టి ఆమె తలమీద ముసుగు వేసుకుంది.
**66** తర్వాత, ఆ సేవకుడు తాను చేసిందంతా
ఇస్సాకుకు చెప్పాడు. **67** ఆ తర్వాత ఇస్సాకు
ఆమెను తన తల్లి శారా డేరాలోకి[a] తీసుకొచ్చాడు.
అలా అతను రిబ్కాను తన భార్యగా చేసు
కున్నాడు; అతను ఆమెను చాలా ప్రేమించాడు,[b]
తన తల్లి లేని బాధ[c] నుండి ఊరట పొందాడు.

**25** అబ్రాహాము మళ్లీ పెళ్లి చేసుకున్నాడు,
ఆ స్త్రీ పేరు కెతూరా. **2** ఆమె అత
నికి కన్న పిల్లలు ఎవరంటే: జిమ్రాను, యొక్షాను,
మెదాను, మిద్యాను,[d] ఇష్బాకు, షూవహు.[e]

**3** యొక్షానుకు షేబ, దెదాను పుట్టారు.
దెదాను కుమారులు ఎవరంటే: అష్షూరీ,
లెతూషీ, లెయుమీ.

**4** మిద్యాను కుమారులు ఎవరంటే:
ఏయిఫా, ఏఫెరు, హనోకు, అబీదా, ఎల్దాయా.
వీళ్లంతా కెతూరా మనవళ్లు.

**5** తర్వాత అబ్రాహాము తనకు ఉన్నదంతా
ఇస్సాకుకు ఇచ్చాడు.[f] **6** అయితే తన ఉప
పత్నుల ద్వారా పుట్టిన కుమారులకు అబ్రాహాము
బహుమతులు ఇచ్చాడు. ఆ తర్వాత అబ్రాహాము
తాను ఇంకా బ్రతికి ఉండగానే, వాళ్లను ఇస్సాకుకు
దూరంగా తూర్పు వైపుగా తూర్పు దేశానికి పంపిం
చేశాడు.[g] **7** అబ్రాహాము మొత్తం 175 ఏళ్లు
బ్రతికాడు. **8** అబ్రాహాము చాలా ఏళ్లు బ్రతికి,
మంచి వృద్ధాప్యంలో సంతృప్తితో తుదిశ్వాస విడి
చాడు; తన ప్రజల దగ్గరికి చేర్చబడ్డాడు.*
**9** అతని కుమారులు ఇస్సాకు, ఇష్మాయేలు
అతన్ని మమ్రే ఎదురుగావున్న మక్పేలా గుహలో
పాతిపెట్టారు. అది హిత్తీయుడైన సోహరు కుమా
రుడు ఎఫ్రోను పొలంలో ఉంది.[h] **10** అబ్రా
హాము ఆ పొలాన్ని హేతు కుమారుల దగ్గర
కొన్నాడు. అబ్రాహాము అక్కడే తన భార్య
శారా దగ్గర పాతిపెట్టబడ్డాడు.[i] **11** అబ్రా
హాము చనిపోయిన తర్వాత కూడా దేవుడు అతని
కుమారుడు ఇస్సాకును దీవిస్తూనే ఉన్నాడు.[j]
ఇస్సాకు బెయేర్‌-లహాయిరోయి[k] దగ్గర నివసిం
చేవాడు.

---

**24:59** *అంటే, చిన్నప్పుడు దాదిగా ఉండి, ఇప్పుడు ఆమె సేవకురాలిగా ఉన్న స్త్రీ. **24:60** *అక్ష., “విత్తనం.”

**25:8** *మరణాన్ని కావ్యరూపంలో ఇలా వర్ణించారు.

---

**24వ అధ్యా.**
a ఆది 28:5
b ఆది 35:8
c ఆది 22:15, 17
d ఆది 12:9, ఆది 20:1, సం 13:22, న్యా 1:9
e ఆది 16:14, ఆది 25:11
f కీర్త 77:12, కీర్త 143:5

**2వ వరుస**
a హెబ్రీ 11:9
b ఆది 26:8
c ఆది 23:2, 19

**25వ అధ్యా.**
d ఆది 37:28, నిర్గ 2:15, సం 31:2, న్యా 6:2
e 1ది 1:32, 33
f ఆది 24:36
g ఆది 21:14
h ఆది 23:8, 9, ఆది 49:29, 30
i ఆది 23:2, 19
j ఆది 17:19, ఆది 26:12-14
k ఆది 16:14

**12** శారా సేవకురాలు, ఐగుప్తీయురాలు
అయిన హాగరు[a] అబ్రాహాముకు కన్న ఇష్మా
యేలు[b] చరిత్ర ఇది:

**13** ఇవి వాళ్లవాళ్ల వంశాల ప్రకారం ఇష్మా
యేలు కుమారుల పేర్లు: ఇష్మాయేలు పెద్ద కుమా
రుడు నెబాయోతు,[c] ఆ తర్వాత కేదారు,[d] అద్బ
యేలు, మిబ్శాము,[e] **14** మిష్మా, దూమా,
మశ్శా, **15** హదదు, తేమా, యెతూరు,
నాపీషు, కెదెమా. **16** ఇవి వాళ్లవాళ్ల గ్రామాల
ప్రకారం, శిబిరాల* ప్రకారం ఇష్మాయేలు కుమా
రుల పేర్లు. ఈ 12 మంది వాళ్లవాళ్ల వంశాల ప్రధా
నులు.[f] **17** ఇష్మాయేలు మొత్తం 137 ఏళ్లు
బ్రతికి, తుదిశ్వాస విడిచాడు; తన ప్రజల దగ్గరికి
చేర్చబడ్డాడు.* **18** వాళ్లు ఐగుప్తుకు సమీపాన
షూరు[g] దగ్గర ఉన్న హవీలా[h] నుండి అష్షూరు
వరకున్న ప్రాంతంలో నివాసం ఏర్పర్చుకున్నారు.
అతను తన సహోదరులందరి ఎదుట* స్థిర
పడ్డాడు.[i]

**19** ఇది అబ్రాహాము కుమారుడు ఇస్సాకు[j]
చరిత్ర.

అబ్రాహాము ఇస్సాకును కన్నాడు.
**20** ఇస్సాకు రిబ్కాను పెళ్లి చేసుకున్నప్పుడు
అతని వయసు 40 ఏళ్లు. ఈ రిబ్కా పద్దన
రాముకు చెందిన అరామీయుడైన బెతూయేలు
కూతురు,[k] అరామీయుడైన లాబాను సహోదరి.
**21** తన భార్య గొడ్రాలిగా ఉంది కాబట్టి
ఇస్సాకు ఆమె గురించి యెహోవాను వేడుకుంటూ
ఉన్నాడు; యెహోవా అతని ప్రార్థనకు జవాబి
చ్చాడు; అతని భార్య రిబ్కా గర్భవతి అయ్యింది.
**22** ఆమె గర్భంలో ఉన్న కుమారులు ఒక
రితో ఒకరు పోట్లాడుకోవడం మొదలుపెట్టారు.[l]
దాంతో ఆమె, "పరిస్థితి ఇలా ఉంటే, ఇక నేను
ఎందుకు బ్రతకాలి?" అంది. అందుకే ఆమె దాని
గురించి యెహోవాను అడిగింది. **23** అప్పుడు
యెహోవా ఆమెతో ఇలా అన్నాడు: "నీ గర్భంలో[m]
రెండు జనాలు ఉన్నాయి. నీలో నుండి రెండు
వేర్వేరు జనాలు పుడతాయి;[n] ఒక జనం ఇంకో
జనం కన్నా బలమైనదిగా ఉంటుంది;[a] పెద్దవాడు
చిన్నవాడికి సేవకుడు అవుతాడు."[b]

**24** ఆమె ప్రసవించే సమయం వచ్చినప్పుడు
ఇదిగో, ఆమె గర్భంలో కవలలు ఉన్నారు!
**25** మొదటివాడు బయటికి వచ్చాడు. వాడు
మొత్తం ఎర్రగా, వెంట్రుకలతో నేసిన వస్త్రంలా
ఉన్నాడు.[c] కాబట్టి అతనికి ఏశావు*[d] అని
పేరు పెట్టారు. **26** ఆ తర్వాత అతని తమ్ముడు
బయటికి వచ్చాడు, అతను ఏశావు మడి
మెను పట్టుకొని ఉన్నాడు.[e] కాబట్టి అతనికి
యాకోబు* అని పేరు పెట్టారు.[f] రిబ్కా వాళ్లను
కన్నప్పుడు ఇస్సాకుకు 60 ఏళ్లు.

**27** ఆ అబ్బాయిలు ఎదిగినప్పుడు, ఏశావు
నైపుణ్యంగల వేటగాడు అయ్యాడు,[g] అతను వేటా
డుతూ ఎక్కువగా బయటే ఉండేవాడు; అయితే
యాకోబు డేరాల్లో నివసించేవాడు,[h] ఇతను
ఏ నిందా లేని వ్యక్తి. **28** ఇస్సాకు ఏశావును
ప్రేమించాడు, ఎందుకంటే అతను తెచ్చే వేట
మాంసం అంటే ఇస్సాకుకు ఇష్టం. కానీ రిబ్కా
మాత్రం యాకోబును ప్రేమించింది.[i] **29** ఒక
సారి, ఏశావు బాగా అలసిపోయి ఇంటికి
వచ్చేసరికి యాకోబు ఒక కూర వండుతున్నాడు.
**30** ఏశావు యాకోబుతో, "నేను బాగా అలసి
పోయాను,* దయచేసి త్వరగా నీ దగ్గరున్న ఆ
ఎర్రని కూరలో కొంచెం నాకు పెట్టు!"
అన్నాడు. అందుకే అతనికి ఎదోము# అని పేరొ
చ్చింది.[j] **31** అప్పుడు యాకోబు, "ముందు నీ
జ్యేష్ఠత్వపు హక్కును[k] నాకు అమ్ము" అన్నాడు.
**32** అందుకు ఏశావు, "ఇక్కడ నేను ఆకలితో
చచ్చిపోతున్నాను! జ్యేష్ఠత్వపు హక్కు వల్ల నాకేం
ఉపయోగం?" అన్నాడు. **33** దానికి యాకోబు,
"ముందు నాకు ఒట్టేయి!" అన్నాడు. కాబట్టి
ఏశావు ఒట్టేసి తన జ్యేష్ఠత్వపు హక్కును యాకో
బుకు అమ్మేశాడు.[l] **34** అప్పుడు యాకోబు
ఏశావుకు రొట్టెను, చిక్కుడుకాయల కూరను
ఇచ్చాడు. ఏశావు తిని, తాగి, లేచి వెళ్లిపోయాడు.
అలా ఏశావు తన జ్యేష్ఠత్వపు హక్కును తృణీక
రించాడు.

---

**25:16** *లేదా "ప్రాకారాలుగల శిబిరాల." **25:17** *మరణాన్ని కావ్యరూపంలో ఇలా వర్ణించారు. **25:18** *లేదా "తన సహోదరులందరితో విరోధం కలిగివుండి" అయ్యుంటుంది.

**25:25** *"వెంట్రుకలతో నిండిన" అని అర్థం. **25:26** *"మడిమెను పట్టుకునేవాడు; ఇంకొకరి స్థానాన్ని లాక్కునేవాడు" అని అర్థం. **25:30** *లేదా "ఆకలితో చచ్చిపోతున్నాను." #"ఎర్రని" అని అర్థం.

---

**25వ అధ్యా.**
a గల 4:24
b ఆది 16:10, 11
c ఆది 36:2, 3; యెష 60:7
d కీర్త 120:5; యిర్మీ 49:28; యెహె 27:21
e 1ది 1:29-31
f ఆది 17:20
g ఆది 16:7, 8
h 1స 15:7
i ఆది 16:11, 12
j ఆది 22:2; మత్త 1:1, 2
k ఆది 22:23
l రోమా 9:10
m కీర్త 139:15
n ఆది 36:31; సం 20:14

**2వ వరుస**
a ఆది 27:29, 30; ద్వితీ 2:4
b 2స 8:14; మలా 1:2, 3; రోమా 9:10-13
c ఆది 27:11
d ఆది 27:32; ఆది 36:9; మలా 1:3
e హోషే 12:3
f ఆది 27:36
g ఆది 27:3, 5
h హెబ్రీ 11:9
i ఆది 27:6, 7, 46
j ఆది 36:1
k ద్వితీ 21:16, 17
l హెబ్రీ 12:16

**26** అబ్రాహాము రోజుల్లో వచ్చిన కరువు[a]
కాకుండా ఇంకో కరువు ఆ
దేశంలో వచ్చింది. దాంతో ఇస్సాకు గెరారులో
ఉన్న ఫిలిష్తీయుల రాజు అబీమెలెకు దగ్గరికి
వెళ్లాడు. **2** అప్పుడు యెహోవా ఇస్సాకుకు
కనిపించి ఇలా అన్నాడు: "నువ్వు ఐగుప్తు దేశా
నికి వెళ్లకు. నేను నీకు చూపించే దేశంలో నివ
సించు. **3** ఈ దేశంలో పరదేశిగా ఉండు,[b]
నేను ఎప్పటిలాగే నీకు తోడుగా ఉండి, నిన్ను
ఆశీర్వదిస్తాను; ఎందుకంటే ఈ ప్రాంతాలన్నిటినీ
నీకు, నీ సంతానానికి* ఇస్తాను;[c] నేను నీ తండ్రి
అబ్రాహాముకు ఒట్టేసి చేసిన ఈ ప్రమాణాన్ని నెర
వేరుస్తాను:[d] **4** 'నేను నీ సంతానాన్ని# ఆకాశ
నక్షత్రాలంతమంది అయ్యేలా చేస్తాను;[e] నేను
ఈ ప్రాంతాలన్నిటినీ నీ సంతానానికి* ఇస్తాను;[f]
నీ సంతానం△ ద్వారా భూమ్మీద ఉన్న అన్ని
దేశాల ప్రజలు దీవెన సంపాదించుకుంటారు.'⊠[g]
**5** ఎందుకంటే అబ్రాహాము నా మాట విన్నాడు;
నేను కోరినవాటిని చేస్తూ, నా ఆజ్ఞల్ని, నా శాస
నాల్ని, నా నియమాల్ని పాటిస్తూ వచ్చాడు."[h]
**6** కాబట్టి ఇస్సాకు గెరారులోనే నివసిస్తూ
ఉన్నాడు.[i]

**7** ఆ ప్రాంతంలోని ప్రజలు తన భార్య గురించి
అదేపనిగా అడుగుతున్నప్పుడు అతను, "ఈమె
నా చెల్లెలు" అని చెప్పేవాడు.[j] ఆమె తన భార్య
అని చెప్పడానికి ఇస్సాకు భయపడ్డాడు. అతను,
"రిబ్కా కోసం ఈ ప్రాంతంలోని ప్రజలు నన్ను
చంపేస్తారేమో" అని అనుకున్నాడు. ఎందుకంటే
రిబ్కా చాలా అందంగా ఉండేది.[k] **8** కొన్ని
రోజుల తర్వాత, ఫిలిష్తీయుల రాజు అబీమెలెకు
కిటికీ గుండా బయటికి చూసినప్పుడు ఇస్సాకు
తన భార్య రిబ్కాతో సరసాలాడడం* గమనిం
చాడు.[l] **9** వెంటనే అబీమెలెకు ఇస్సాకును పిలి
పించి, "నిజానికి ఆమె నీ భార్య! కానీ నువ్వు
'ఆమె నా చెల్లెలు' అని ఎందుకు చెప్పావు?" అని
అడిగాడు. అందుకు ఇస్సాకు, "ఆమె వల్ల
నేను చనిపోవాల్సి వస్తుందేమో అన్న భయంతో
అలా చెప్పాను"[a] అన్నాడు. **10** కానీ అబీమె
లెకు ఇలా అన్నాడు: "నువ్వు ఎందుకు ఇలా
చేశావు?[b] నా ప్రజల్లో ఎవరైనా ఇట్టే నీ భార్యతో
పడుకొని ఉండేవాళ్లు; నువ్వు మాకు పాపాన్ని
అంటగట్టి ఉండేవాడివి!"[c] **11** ఆ తర్వాత అబీ
మెలెకు ప్రజలందరికీ ఇలా ఆజ్ఞాపించాడు: "ఎవ
రైనా ఇతని జోలికి, ఇతని భార్య జోలికి వెళ్తే
వాళ్లకు ఖచ్చితంగా మరణశిక్ష పడుతుంది!"

**12** ఇస్సాకు ఆ ప్రాంతంలో వ్యవసాయం
మొదలుపెట్టాడు. ఆ ఏడాది అతను విత్తిన
దానికి 100 రెట్లు రాబడి వచ్చింది, ఎందుకంటే
యెహోవా అతన్ని దీవిస్తూ ఉన్నాడు.[d]
**13** అతను సంపన్నుడు అయ్యాడు, అంతకం
తకూ వర్ధిల్లుతూ చాలా ధనవంతుడయ్యాడు.
**14** అతను గొర్రెల మందల్ని, పశువుల
మందల్ని, చాలామంది సేవకుల్ని సంపాదించు
కున్నాడు.[e] దాంతో ఫిలిష్తీయులు అతన్ని చూసి
ఈర్ష్యపడడం మొదలుపెట్టారు.

**15** కాబట్టి ఆ ఫిలిష్తీయులు, ఇస్సాకు తండ్రి
అబ్రాహాము బ్రతికున్న రోజుల్లో అతని సేవ
కులు తవ్విన బావులన్నిటినీ[f] మట్టితో పూడ్చే
శారు. **16** అప్పుడు అబీమెలెకు ఇస్సాకుతో
ఇలా అన్నాడు: "నువ్వు మా ప్రాంతం నుండి
వెళ్లిపో. ఎందుకంటే నువ్వు మాకన్నా చాలా బల
వంతుడివి అయ్యావు." **17** కాబట్టి ఇస్సాకు
అక్కడి నుండి వెళ్లిపోయి, గెరారు[g] లోయలో*
డేరాలు వేసుకొని అక్కడ నివసించడం మొదలు
పెట్టాడు. **18** ఇస్సాకు తండ్రి అబ్రాహాము
బ్రతికున్న రోజుల్లో అక్కడ తవ్వించిన బావుల్ని
ఇస్సాకు మళ్లీ తవ్వించాడు; ఎందుకంటే అబ్రా
హాము చనిపోయిన తర్వాత ఫిలిష్తీయులు ఆ
బావుల్ని పూడ్చేశారు.[h] ఇస్సాకు ఆ బావులకు
తన తండ్రి పెట్టిన పేర్లే పెట్టాడు.[i]

**19** ఇస్సాకు సేవకులు ఆ లోయలో* తవ్వు
తున్నప్పుడు, వాళ్లకు ఒక మంచినీళ్ల ఊట
కనిపించింది. **20** అప్పుడు గెరారులోని కాప
రులు, "ఈ నీళ్లు మావి!" అని అంటూ ఇస్సాకు
కాపరులతో గొడవకు దిగారు. వాళ్లు తనతో గొడ
వపడ్డారు కాబట్టి ఇస్సాకు ఆ ఊటకు ఏశెకు*

---

**26:3, 4** *అక్ష., "విత్తనానికి." **26:4** #అక్ష., "విత్త
నాన్ని." △అక్ష., "విత్తనం." ⊠దానికోసం కష్టప
డాల్సి ఉంటుందని ఇది సూచిస్తుండవచ్చు. **26:8**
*లేదా "రిబ్కాను కౌగిలించుకోవడం."

**26:17, 19** *లేదా "వాగు దగ్గర." **26:20**
*"గొడవ" అని అర్థం.

**26వ అధ్యా.**
a ఆది 12:10
b ఆది 20:1
హెబ్రీ 11:8, 9
c ఆది 12:7
ఆది 15:18
d ఆది 22:16-18
కీర్త 105:9-11
హెబ్రీ 6:13, 14
e ఆది 15:1, 5
హెబ్రీ 11:12
f ద్వితీ 34:4
g ఆది 12:1-3
అపొ 3:25
గల 3:8
h ఆది 17:10, 23
ఆది 22:3, 12
హెబ్రీ 11:8
యాకో 2:21
i ఆది 26:17
j ఆది 12:11-13
k ఆది 24:16
l ఆది 24:67

**2వ వరుస**
a ఆది 20:11
b ఆది 12:18
c ఆది 20:9
d ఆది 24:34, 35
e ఆది 12:16
f ఆది 21:27, 30
g ఆది 10:19
ఆది 20:1
h ఆది 21:25
i ఆది 21:31

అని పేరు పెట్టాడు. **21** ఇస్సాకు మనుషులు ఇంకో బావి తవ్వడం మొదలుపెట్టినప్పుడు దాని గురించి కూడా వాళ్లు గొడవకు దిగారు. అందుకే ఇస్సాకు దానికి శిత్నా* అని పేరు పెట్టాడు. **22** తర్వాత ఇస్సాకు అక్కడి నుండి వెళ్లిపోయి ఇంకో బావి తవ్వాడు. అయితే ఈసారి వాళ్లు దాని గురించి గొడవపడలేదు. కాబట్టి ఇస్సాకు దానికి రహెబోతు* అని పేరు పెట్టి ఇలా అన్నాడు: "ఇప్పుడు యెహోవా మనకు చాలా స్థలం ఇచ్చాడు, మనల్ని ఈ ప్రాంతంలో ఎక్కువమంది అయ్యేలా చేశాడు."[a]

**23** తర్వాత ఇస్సాకు అక్కడి నుండి బెయేర్షెబాకు[b] వెళ్లాడు. **24** ఆ రాత్రి యెహోవా అతనికి కనిపించి ఇలా అన్నాడు: "నేను నీ తండ్రి అబ్రాహాముకు దేవుణ్ణి.[c] భయపడకు,[d] నేను నీకు తోడుగా ఉన్నాను; నా సేవకుడైన అబ్రాహామును బట్టి నిన్ను దీవిస్తాను, నీ సంతానాన్ని* ఎక్కువమంది అయ్యేలా చేస్తాను."[e] **25** కాబట్టి అతను అక్కడ ఒక బలిపీఠం కట్టి, యెహోవా పేరును స్తుతించాడు.[f] అక్కడ అతను తన డేరా వేసుకున్నాడు,[g] అతని సేవకులు అక్కడే ఒక బావి తవ్వారు.

**26** తర్వాత గెరారు నుండి అబీమెలెకు తన వ్యక్తిగత సలహాదారుడైన అహుజతుతో, తన సైన్యాధిపతి ఫీకోలుతో[h] కలిసి ఇస్సాకు దగ్గరికి వచ్చాడు. **27** అప్పుడు ఇస్సాకు వాళ్లతో ఇలా అన్నాడు: "మీరు నన్ను ద్వేషించి, మీ ప్రాంతం నుండి వెళ్లగొట్టారు. ఇప్పుడెందుకు నా దగ్గరికి వచ్చారు?" **28** దానికి వాళ్లు ఇలా అన్నారు: "యెహోవా నీకు తోడుగా ఉన్నాడని[i] మాకు స్పష్టంగా అర్థమైంది. అందుకే మేము ఇలా అనుకున్నాం: 'మనం ఒక ప్రమాణం చేసుకొని, ఒప్పందం కుదుర్చుకుందాం.[j] **29** అదేంటంటే, మేము నీకు ఏ హానీ చేయకుండా నిన్ను సమాధానంగా పంపించి, నీకు మంచే చేశాం కాబట్టి, నువ్వు కూడా మాకు ఏ హానీ చేయకూడదు. ఇప్పుడు నువ్వు యెహోవా చేత దీవించబడినవాడివి.' " **30** తర్వాత అతను వాళ్లకు విందు ఏర్పాటు చేశాడు, వాళ్లు తిని తాగారు. **31** వాళ్లు తెల్లవారుజామునే లేచి, ఒకరితో ఒకరు ఒట్టేసి ప్రమాణం చేసుకున్నారు.[a] ఆ తర్వాత ఇస్సాకు వాళ్లను పంపించేశాడు, వాళ్లు అతని దగ్గర నుండి సమాధానంగా వెళ్లిపోయారు.

**32** ఆ రోజు ఇస్సాకు సేవకులు వచ్చి, తాము తవ్విన బావిలో[b] నీళ్లు పడ్డాయని అతనికి చెప్పారు. **33** కాబట్టి అతను దానికి షేబ అని పేరు పెట్టాడు. అందుకే నేటికీ ఆ నగరం పేరు బెయేర్షెబా.[c]

**34** ఏశావుకు 40 ఏళ్లు వచ్చినప్పుడు, అతను హిత్తీయుడైన బెయేరీ కూతురు యహూదీతును, హిత్తీయుడైన ఏలోను కూతురు బాశెమతును పెళ్లి చేసుకున్నాడు.[d] **35** వాళ్లు ఇస్సాకుకు, రిబ్కాకు ఎంతో మనోవేదన కలిగించారు.[e]

**27** ఇస్సాకు ముసలివాడై అతని కంటి చూపు బాగా మందగించినప్పుడు, తన పెద్ద కుమారుడు ఏశావును తన దగ్గరికి పిలిచి,[f] "నా కుమారుడా!" అన్నాడు. దానికి ఏశావు, "చెప్పు నాన్నా!" అన్నాడు. **2** అప్పుడు ఇస్సాకు ఇలా అన్నాడు: "నేను ముసలివాణ్ణి అయిపోయాను, ఇంకా ఎన్ని రోజులు బ్రతుకుతానో నాకు తెలీదు. **3** కాబట్టి ఇప్పుడు నువ్వు దయచేసి నీ ఆయుధాల్ని అంటే నీ అంబుల పొదిని, విల్లును తీసుకొని అడవికి వెళ్లి నాకోసం ఒక జంతువును వేటాడి తీసుకురా.[g] **4** దానితో నాకిష్టమైన రుచిగల వంటకం తయారుచేసి నా దగ్గరికి తీసుకురా. నేను దాన్ని తిని, చనిపోకముందే నిన్ను దీవిస్తాను."

**5** ఇస్సాకు తన కుమారుడు ఏశావుతో మాట్లాడుతున్నప్పుడు రిబ్కా వింటూ ఉంది. తర్వాత ఏశావు ఒక జంతువును వేటాడి తేవడానికి అడవికి వెళ్లాడు.[h] **6** అప్పుడు రిబ్కా తన కుమారుడు యాకోబుతో ఇలా అంది:[i] "ఇప్పుడే మీ నాన్న మీ అన్న ఏశావుతో ఇలా అంటుంటే విన్నాను: **7** 'నాకోసం ఏదోక జంతువును వేటాడి తీసుకొచ్చి, రుచికరమైన వంటకాన్ని తయారుచేయి. నేను దాన్ని తిని, చనిపోకముందే యెహోవా ఎదుట నిన్ను దీవిస్తాను.'[j] **8** నా కుమారుడా, ఇప్పుడు నేను చెప్పేది జాగ్రత్తగా విని, నేను చెప్పినట్టు చేయి.[k]

**26వ అధ్యా.**
a ఆది 17:5, 6; ఆది 28:1, 3
b ఆది 21:31
c ఆది 17:1; ఆది 28:13
d ఆది 15:1
e ఆది 17:19; కీర్త 105:9-11
f ఆది 12:8, 9
g హెబ్రీ 11:9
h ఆది 21:32
i ఆది 21:22
j ఆది 21:27

**2వ వరుస**
a ఆది 21:22-24
b ఆది 26:18
c న్యా 20:1
d ఆది 36:2, 3
e ఆది 27:46; ఆది 28:8

**27వ అధ్యా.**
f ఆది 25:28
g ఆది 25:27
h ఆది 27:30
i ఆది 25:28
j ఆది 27:30, 31
k ఆది 27:13, 43

**26:21** *"నిందారోపణ" అని అర్థం. **26:22** *"విశాలమైన స్థలాలు" అని అర్థం. **26:24** *అక్ష., "విత్తనాన్ని."

**9** దయచేసి, వెళ్లి మందలో నుండి రెండు శ్రేష్ఠమైన మేకపిల్లల్ని తీసుకురా. నేను వాటితో మీ నాన్నకు నచ్చే విధంగా రుచికరమైన వంటకం చేస్తాను. **10** నువ్వు దాన్ని మీ నాన్న దగ్గరికి తీసుకెళ్లు. అప్పుడు మీ నాన్న దాన్ని తిని, తాను చనిపోకముందే నిన్ను దీవిస్తాడు."

**11** యాకోబు తన తల్లి రిబ్కాతో ఇలా అన్నాడు: "నా అన్న ఏశావు ఒంటినిండా వెంట్రుకలే,[a] నేనేమో నున్నగా ఉంటాను. **12** ఒకవేళ నాన్న నన్ను తడిమి చూస్తే[b] ఎలా? అప్పుడు నేను అతన్ని ఎగతాళి చేస్తున్నట్టుగా ఉంటుంది; దానివల్ల నేను దీవెనను కాదు, శాపాన్ని కొని తెచ్చుకుంటాను." **13** దానికి ఆమె యాకోబుతో ఇలా అంది: "నా కుమారుడా, ఆ శాపం నా మీదికి రానివ్వు. నువ్వైతే నేను చెప్పినట్టు చేయి, వెళ్లి వాటిని తీసుకురా."[c] **14** కాబట్టి అతను వెళ్లి వాటిని తీసుకొచ్చి వాళ్లమ్మకు ఇచ్చాడు. ఆమె వాళ్ల నాన్నకు నచ్చేలా రుచికరమైన వంటకం చేసింది. **15** ఆ తర్వాత రిబ్కా తన ఇంట్లో నుండి తన పెద్ద కుమారుడు ఏశావు వస్త్రాల్లో శ్రేష్ఠమైనవి తీసుకొచ్చి, తన చిన్న కుమారుడు యాకోబుకు తొడిగింది.[d] **16** అంతేకాదు ఆ మేకపిల్లల చర్మాల్ని తెచ్చి యాకోబు చేతుల మీద, మెడ మీద కప్పింది.[e] **17** తర్వాత ఆమె తాను చేసిన రుచికరమైన వంటకాన్ని, రొట్టెను తన కుమారుడు యాకోబుకు ఇచ్చింది.[f]

**18** అప్పుడు యాకోబు లోపలున్న వాళ్ల నాన్న దగ్గరికి వెళ్లి, "నాన్నా!" అన్నాడు. దానికి అతను, "చెప్పు బాబు, నువ్వు ఎవరు?" అన్నాడు. **19** యాకోబు అతనితో ఇలా అన్నాడు: "నేను నీ పెద్ద కుమారుడు ఏశావును.[g] నువ్వు నాకు చెప్పినట్టే చేశాను. దయచేసి లేచి కూర్చో, నేను వేటాడి తెచ్చిన మాంసాన్ని తిని, నన్ను దీవించు."[h] **20** అప్పుడు ఇస్సాకు తన కుమారుణ్ణి, "నా కుమారుడా, అది నీకు ఇంత త్వరగా ఎలా దొరికింది?" అని అడిగాడు. దానికి అతను, "నీ దేవుడైన యెహోవా దాన్ని నా దగ్గరికి తీసుకొచ్చాడు" అన్నాడు. **21** అప్పుడు ఇస్సాకు యాకోబుతో, "నా కుమారుడా, దయచేసి నా దగ్గరికి రా, నిన్ను తడిమి నువ్వు నిజంగా నా కుమారుడు ఏశావువో కాదో తెలుసుకుంటాను" అన్నాడు.[a] **22** దాంతో అతను వాళ్ల నాన్న ఇస్సాకు దగ్గరికి వచ్చాడు. అప్పుడు ఇస్సాకు అతన్ని తడిమి చూసి, "గొంతు యాకోబు గొంతు, కానీ చేతులేమో ఏశావు చేతులు"[b] అన్నాడు. **23** అతని చేతులు వాళ్ల అన్న ఏశావు చేతుల్లా వెంట్రుకలతో నిండివుండడంతో ఇస్సాకు అతన్ని గుర్తుపట్టలేదు. కాబట్టి అతన్ని దీవించాడు.[c]

**24** ఇస్సాకు అతన్ని, "నువ్వు నిజంగా నా కుమారుడు ఏశావువేనా?" అని అడిగాడు. అందుకు అతను, "అవును, నేను ఏశావునే" అన్నాడు. **25** అప్పుడు ఇస్సాకు ఇలా అన్నాడు: "నా కుమారుడా, నువ్వు అడవిలో వేటాడి తెచ్చిన మాంసంలో కొంచెం నాకు పెట్టు; తర్వాత నేను నిన్ను దీవిస్తాను." దాంతో అతను దాన్ని తెచ్చి ఇస్సాకుకు పెట్టాడు, ఇస్సాకు తిన్నాడు. ఆ తర్వాత అతను ద్రాక్షారసాన్ని కూడా తెచ్చాడు, ఇస్సాకు తాగాడు. **26** అప్పుడు వాళ్ల నాన్న ఇస్సాకు అతనితో, "నా కుమారుడా, దయచేసి దగ్గరికి వచ్చి నాకు ముద్దు పెట్టు" అన్నాడు.[d] **27** దాంతో అతను ఇస్సాకు దగ్గరికి వచ్చి అతనికి ముద్దు పెట్టాడు. అప్పుడు ఇస్సాకు అతను వేసుకున్న వస్త్రాల సువాసన చూసి,[e] అతన్ని దీవిస్తూ ఇలా అన్నాడు:

"ఇదిగో, నా కుమారుని సువాసన యెహోవా దీవించిన పొలం సువాసనలా ఉంది. **28** సత్యదేవుడు నీకు ఆకాశపు మంచును,[f] సారవంతమైన నేలల్ని,[g] విస్తారమైన ధాన్యాన్ని, కొత్త ద్రాక్షారసాన్ని[h] ఇవ్వాలి. **29** జనాలు నీకు సేవ చేయాలి, దేశాలు నీకు వంగి నమస్కారం చేయాలి. నువ్వు నీ సహోదరులకు యజమానిగా ఉండు, నీ తల్లి కుమారులు నీకు వంగి నమస్కారం చేయాలి.[i] నిన్ను శపించే ప్రతీ ఒక్కరు శపించబడాలి, నిన్ను దీవించే ప్రతీ ఒక్కరు దీవించబడాలి."[j]

**30** ఇస్సాకు యాకోబును దీవించడం పూర్తయ్యి, అతను వాళ్ల నాన్న దగ్గర నుండి అలా వెళ్లాడో లేదో, అతని అన్న ఏశావు వేట నుండి తిరిగొచ్చాడు.[k] **31** ఏశావు కూడా రుచికరమైన వంటకం తయారు చేసి వాళ్ల నాన్న దగ్గరికి తీసుకొచ్చి, ఇలా అన్నాడు: "నాన్నా, లేచి నేను తెచ్చిన మాంసం కొంచెం తిని, నన్ను

**27వ అధ్యా.**
a ఆది 25:25; ఆది 27:23
b ఆది 27:21
c ఆది 27:8, 43
d ఆది 25:23, 26
e ఆది 25:25; ఆది 27:11
f ఆది 27:9
g ఆది 25:31-33; రోమా 9:10-12
h ఆది 27:4

**2వ వరుస**
a ఆది 27:11, 12
b ఆది 27:16
c హెబ్రీ 11:20
d ఆది 48:10
e ఆది 25:27; ఆది 27:15
f ద్వితీ 11:11
g సం 13:26, 27
h ఆది 27:37; ద్వితీ 7:13
i ఆది 25:23
j ఆది 12:1, 3; ఆది 28:1, 3; ఆది 31:42; యెహె 25:12, 13
k ఆది 27:3

దీవించు.” 32 దాంతో వాళ్ల నాన్న ఇస్సాకు
అతన్ని, “ఎవరు నువ్వు?” అని అడిగాడు. దానికి
అతను, “నేను ఏశావును, నీ పెద్ద కుమారుణ్ణి”
అన్నాడు.[a] 33 అప్పుడు ఇస్సాకు భయంక
రంగా వణికిపోతూ, “మరి, ఇంతకుముందు
జంతువును వేటాడి నా దగ్గరికి తెచ్చింది ఎవరు?
నువ్వు రాకముందే నేను దాన్ని తిన్నాను, అతన్ని
దీవించాను. అతను ఖచ్చితంగా దీవించబడిన
వాడిగా ఉంటాడు!” అన్నాడు.

34 వాళ్ల నాన్న మాటలు విన్నప్పుడు
ఏశావు విపరీతమైన బాధతో బోరున
ఏడుస్తూ, “నాన్నా, నన్ను కూడా దీవించు!”
అన్నాడు.[b] 35 కానీ ఇస్సాకు, “నీ తమ్ముడు
నా దగ్గరికి వచ్చి నన్ను మోసం చేసి
నీకు రావాల్సిన దీవెనను తీసుకెళ్లిపోయాడు”
అన్నాడు. 36 దానికి ఏశావు, “అందుకే కదా,
వాడికి యాకోబు* అని పేరు పెట్టింది! ఈ రెండు
సార్లు వాడు నా స్థానాన్ని లాక్కున్నాడు.[c]
ముందేమో నా జ్యేష్ఠత్వపు హక్కును చేజిక్కించు
కున్నాడు,[d] ఇప్పుడేమో నాకు రావాల్సిన దీవె
నను తీసుకెళ్లిపోయాడు!”[e] అన్నాడు. తర్వాత
ఏశావు ఇంకా ఇలా అన్నాడు: “నువ్వు నాకోసం
ఒక్క దీవెనను కూడా ఉంచలేదా?” 37 కానీ
ఇస్సాకు ఏశావుతో ఇలా అన్నాడు: “ఇదిగో, నేను
అతన్ని నీ మీద యజమానిగా నియమించాను;[f]
అతని సహోదరులందర్నీ అతనికి సేవకులుగా
ఇచ్చాను; అతనికి ధాన్యాన్ని, కొత్త ద్రాక్షారసాన్ని
ఇచ్చాను.[g] నా కుమారుడా, నీకు ఇవ్వడానికి
ఇంక నా దగ్గర ఏమి మిగిలింది?”

38 ఏశావు వాళ్ల నాన్నతో, “నాన్నా, నీ
దగ్గర కేవలం ఆ ఒక్క దీవెనే ఉందా? నన్ను
కూడా దీవించు నాన్నా!” అన్నాడు. ఆ మాట
అని ఏశావు బోరున ఏడుస్తూ కన్నీరుమున్నీరు
అయ్యాడు.[h] 39 అప్పుడు వాళ్ల నాన్న ఇస్సాకు
అతనితో ఇలా అన్నాడు:

“ఇదిగో, నీ నివాసం సారవంతమైన నేల
లకు, ఆకాశపు మంచుకు దూరంగా ఉంటుంది.[i]
40 నువ్వు నీ కత్తి వల్లే బ్రతుకుతావు.[j] నువ్వు
నీ తమ్ముడికి సేవ చేస్తావు.[k] కానీ నువ్వు విసిగి
పోయినప్పుడు, నీ మెడ మీది నుండి అతని కాడిని
విరగ్గొడతావు.”[a]

41 అయితే, వాళ్ల నాన్న ఇస్సాకు యాకోబుకు
ఇచ్చిన దీవెనను బట్టి ఏశావు యాకోబు మీద
పగ పెంచుకున్నాడు.[b] ఏశావు తన హృదయంలో
ఇలా అనుకుంటూ ఉన్నాడు: “మా నాన్న గురించి
ఏడ్వాల్సిన రోజులు దగ్గర పడుతున్నాయి.[c] ఆ
తర్వాత, నేను నా తమ్ముడు యాకోబును
చంపేస్తా.” 42 ఏశావు మాటల గురించి
రిబ్కాకు తెలిసినప్పుడు, ఆమె వెంటనే తన చిన్న
కుమారుడు యాకోబును పిలిపించి, అతనితో
ఇలా అంది: “ఇదిగో! నీ అన్న ఏశావు
నిన్ను చంపి నీ మీద పగతీర్చుకోవాలని అను
కుంటున్నాడు.* 43 నా కుమారుడా, ఇప్పుడు
నేను చెప్పినట్టు చేయి. లేచి, హారానులో ఉన్న
నా సహోదరుడు లాబాను దగ్గరికి పారిపో.[d]
44 నీ అన్న కోపం చల్లారేవరకు కొంతకాలం
అక్కడే ఉండు. 45 నీ అన్నకు నీమీద ఉన్న
కోపం తగ్గి, నువ్వు అతనికి చేసింది అతను మర్చి
పోయిన తర్వాత, నేను నిన్ను అక్కడి నుండి పిలి
పిస్తాను. ఒకేరోజు నేను మీ ఇద్దర్నీ ఎందుకు
పోగొట్టుకోవాలి?”

46 ఆ తర్వాత రిబ్కా ఇస్సాకుతో ఇలా అంటూ
ఉంది: “హేతు కూతుళ్ల వల్ల నా ప్రాణం విసిగి
పోయింది.[e] యాకోబు కూడా హేతు కూతుళ్లలో
ఒకర్ని, అంటే ఈ దేశంలో ఉంటున్న వీళ్లలాంటి
ఒకర్ని పెళ్లి చేసుకుంటే, ఇక నేను బ్రతికి ఏం
లాభం?”[f]

**28** కాబట్టి ఇస్సాకు యాకోబును పిలిచి,
అతన్ని దీవించి, ఇలా ఆజ్ఞాపించాడు:
“నువ్వు కనానీయుల కూతుళ్లలో ఎవర్నీ పెళ్లి
చేసుకోకూడదు.[g] 2 నువ్వు పద్దనరాములో
ఉన్న మీ తాత* బెతూయేలు ఇంటికి వెళ్లి,
అక్కడ మీ మేనమామ లాబాను కూతుళ్లలో[h]
ఒకర్ని పెళ్లి చేసుకో. 3 సర్వశక్తిమంతుడైన
దేవుడు నిన్ను దీవిస్తాడు; నువ్వు పిల్లల్ని కని,
ఎక్కువమంది అయ్యేలా చేస్తాడు; నువ్వు ఖచ్చి
తంగా ఎన్నో గోత్రాలున్న పెద్ద సమూహం అవు

**27వ అధ్యా.**
a ఆది 25:25, 31; హెబ్రీ 12:16
b హెబ్రీ 12:16, 17
c ఆది 25:26; ఆది 32:28; హోషే 12:3
d ఆది 25:32-34
e ఆది 27:28
f ఆది 25:23; ఆది 27:29; రోమా 9:10, 12
g ద్వితీ 33:28
h హెబ్రీ 12:16, 17
i యెహో 24:4; హెబ్రీ 11:20
j ఆది 32:6; సం 20:18
k ఆది 25:23; 2స 8:14; మలా 1:2, 3

**2వ వరుస**
a 2రా 8:20; 2ది 28:17
b ఆమో 1:11
c ఆది 35:28, 29
d ఆది 28:5
e ఆది 26:34, 35; ఆది 28:8
f ఆది 24:2, 3

**28వ అధ్యా.**
g ఆది 24:34, 37; నిర్గ 34:15, 16; 1రా 11:1-3; 2కొ 6:14
h ఆది 29:16

27:36 *“మడిమెను పట్టుకునేవాడు; ఇంకొకరి స్థానాన్ని లాక్కునేవాడు” అని అర్థం.

27:42 *లేదా “నిన్ను చంపాలని ఆలోచిస్తూ తనను తాను సముదాయించుకుంటున్నాడు.” 28:2 *అక్ష., “అమ్మవాళ్ల నాన్న.”

తావు.[a] **4** ఆయన అబ్రాహాముకు వాగ్దానం చేసిన దీవెనల్ని[b] నీకు, నీతోపాటు నీ సంతానానికి* ఇస్తాడు. దానివల్ల, నువ్వు ఎక్కడైతే పరదేశిగా జీవిస్తూ ఉన్నావో, దేవుడు అబ్రాహాముకు ఏ దేశాన్నైతే ఇస్తానని వాగ్దానం చేశాడో[c] ఆ దేశాన్ని సొంతం చేసుకుంటావు.”

**5** ఇస్సాకు యాకోబును పంపించేశాడు. అతను పద్దనరాములో ఉన్న అరామీయుడైన బెతూయేలు కుమారుడు లాబాను[d] దగ్గరికి ప్రయాణమయ్యాడు. ఈ లాబాను ఏశావు, యాకోబుల తల్లియైన రిబ్కాకు సహోదరుడు.[e]

**6** ఇస్సాకు యాకోబును దీవించి, పద్దనరాముకు చెందిన ఒకామెను పెళ్లి చేసుకోమని చెప్పి అతన్ని అక్కడికి పంపించాడనీ; అతన్ని దీవిస్తున్నప్పుడు, “కనానీయుల కూతుళ్లలో ఎవర్నీ పెళ్లి చేసుకోకూడదు”[f] అని ఆజ్ఞాపించాడనీ ఏశావు గమనించాడు. **7** యాకోబు తన అమ్మానాన్నల మాట విని పద్దనరాముకు బయల్దేరాడని[g] కూడా ఏశావు గమనించాడు. **8** కనానీయుల కూతుళ్లంటే తన తండ్రి ఇస్సాకుకు ఇష్టంలేదని[h] ఏశావుకు అప్పుడు అర్థమైంది. **9** కాబట్టి ఏశావు తనకు అప్పటికే భార్యలు ఉన్నా, ఇష్మాయేలు దగ్గరికి వెళ్లి, మాహలతును పెళ్లి చేసుకున్నాడు; ఈమె అబ్రాహాము కుమారుడైన ఇష్మాయేలుకు కూతురు, నెబాయోతుకు సహోదరి.[i]

**10** యాకోబు బెయేర్షెబా నుండి బయల్దేరి హారాను వైపుగా వెళ్తూ ఉన్నాడు.[j] **11** అలా వెళ్తూవెళ్తూ అతను ఒక చోటికి చేరుకున్నాడు. అప్పటికే సూర్యాస్తమయం కావడంతో ఆ రాత్రి అక్కడే గడపడానికి సిద్ధమయ్యాడు. కాబట్టి అతను అక్కడున్న ఒక రాయి తీసుకొని, దాని మీద తల వాల్చి పడుకున్నాడు.[k] **12** అప్పుడు అతనికి ఒక కల వచ్చింది. ఇదిగో! భూమ్మీద ఒక నిచ్చెన* వేసి ఉంది, దాని పైకొన పరలోకం వరకు ఉంది; దేవదూతలు దానిమీద పైకి ఎక్కుతూ, కిందికి దిగుతూ ఉన్నారు.[l] **13** అప్పుడు ఇదిగో! యెహోవా దానికి పైన కూర్చొని ఉన్నాడు, ఆయన ఇలా అన్నాడు:

“నేను యెహోవాను, నీ పూర్వీకుడైన అబ్రాహాముకు దేవుణ్ణి, ఇస్సాకుకు దేవుణ్ణి.[a] నువ్వు ఇప్పుడు పడుకున్న ఈ దేశాన్ని నేను నీకు, నీ సంతానానికి* ఇవ్వబోతున్నాను.[b] **14** నీ సంతానం* ఖచ్చితంగా భూమ్మీది ధూళి కణాలంత మంది అవుతారు.[c] నువ్వు ఈ దేశంలో పడమటి వైపు, తూర్పు వైపు, ఉత్తరం వైపు, దక్షిణం వైపు విస్తరిస్తావు. నీ ద్వారా, నీ సంతానం* ద్వారా భూమ్మీద ఉన్న కుటుంబాలన్నీ ఖచ్చితంగా దీవించబడతాయి.#[d] **15** నేను నీకు తోడుగా ఉన్నాను, నువ్వు వెళ్లే ప్రతీచోట నిన్ను సంరక్షిస్తాను, నిన్ను మళ్లీ ఈ దేశానికి రప్పిస్తాను.[e] నేను నీకు చేసిన వాగ్దానం నెరవేర్చే వరకు నిన్ను విడిచిపెట్టను.”[f]

**16** అప్పుడు యాకోబు నిద్ర లేచి, “నిజంగా, ఈ స్థలంలో యెహోవా ఉన్నాడు. కానీ నాకు ఆ విషయం తెలియలేదు” అన్నాడు. **17** అతను భయపడిపోయి, ఇంకా ఇలా అన్నాడు: “ఇది సంభ్రమాశ్చర్యాలు పుట్టించే చోటు! ఇది దేవుని ఇల్లే అయ్యుండాలి,[g] ఇది పరలోక ద్వారం.”[h] **18** కాబట్టి యాకోబు తెల్లవారుజామునే లేచి, తాను తల వాల్చి పడుకున్న రాయిని తీసుకొని, దాన్ని స్మారక చిహ్నంగా పాతి, దానిమీద తైలం పోశాడు.[i] **19** అతను ఆ స్థలానికి బేతేలు* అని పేరు పెట్టాడు, అంతకుముందు ఆ నగరం పేరు లూజు.[j]

**20** తర్వాత యాకోబు ఇలా ప్రమాణం చేశాడు: “దేవుడు ఇలాగే నాకు తోడుగా ఉండి, నా ప్రయాణంలో నన్ను కాపాడి, నేను తినడానికి రొట్టెను, వేసుకోవడానికి బట్టల్ని ఇచ్చి, **21** నేను క్షేమంగా నా తండ్రి ఇంటికి తిరిగొస్తే, ఖచ్చితంగా యెహోవాయే నా దేవుడని నాకు రుజువౌతుంది. **22** అలాగే, నేను ఇక్కడ స్మారక చిహ్నంగా పాతిన ఈ రాయి దేవుని ఇల్లు అవుతుంది.[k] నువ్వు నాకు ఇచ్చే ప్రతీదానిలో నేను నీకు ఖచ్చితంగా పదోవంతును ఇస్తాను.”

---

**28:4, 13** *అక్ష., “విత్తనానికి.” **28:12** *లేదా “మెట్ల వరుస.”

**28:14** *అక్ష., “విత్తనం.” #లేదా “దీవెన సంపాదించుకుంటాయి.” దానికోసం కష్టపడాల్సి ఉంటుందని ఇది సూచిస్తుండవచ్చు. **28:19** *“దేవుని ఇల్లు” అని అర్థం.

---

**28వ అధ్యా.**
a ఆది 17:5; ఆది 46:15, 19; 1ది 2:1, 2
b ఆది 12:2, 3
c ఆది 12:7; ఆది 15:13; ఆది 17:1, 8; హెబ్రీ 11:9
d ఆది 25:20
e ఆది 24:29
f ఆది 28:1; 2కొ 6:14
g ఆది 27:43
h ఆది 27:46
i ఆది 36:2, 3
j ఆది 11:31; ఆది 27:43
k ఆది 28:18, 19
l యోహా 1:51; హెబ్రీ 1:7, 14

**2వ వరుస**
a ఆది 26:24, 25
b ఆది 12:7; ఆది 28:4; కీర్త 105:9-11
c ఆది 13:14, 16; 1రా 4:20
d ఆది 18:18; ఆది 22:15, 18
e ఆది 35:6
f ఆది 31:3; సం 23:19; యెహో 23:14; హెబ్రీ 6:18
g కీర్త 47:2
h ఆది 35:1
i ఆది 31:13
j ఆది 35:6; యెహో 16:1, 2
k ఆది 35:1

**29** ఆ తర్వాత యాకోబు తన ప్రయా
ణాన్ని కొనసాగించి తూర్పు ప్రజల
దేశానికి వెళ్లాడు. **2** అక్కడ అతను పచ్చిక
మైదానంలో ఒక బావిని చూశాడు. ఆ బావి పక్కనే
మూడు గొర్రెల మందలు పడుకొని ఉన్నాయి.
ఎందుకంటే కాపరులు సాధారణంగా ఆ గొర్రెలకు
అక్కడే నీళ్లు పెడతారు. ఆ బావి ఒక పెద్ద రాయితో
మూసేసి ఉంది. **3** గొర్రెల మందలన్నీ ఒక దగ్గ
రికి చేరాక, వాళ్లు ఆ బావి మీదున్న రాయిని
పక్కకు దొర్లించి ఆ మందలకు నీళ్లు పెట్టి, ఆ
తర్వాత మళ్లీ ఆ రాయితో బావిని మూసేస్తారు.

**4** యాకోబు వాళ్లను, "నా సహోదరులారా,
మీరు ఎక్కడివాళ్లు?" అని అడిగాడు. దానికి వాళ్లు,
"మేము హారాను[a] వాళ్లం" అని జవాబిచ్చారు.
**5** అప్పుడు యాకోబు వాళ్లను, "మీకు నాహోరు[b]
మనవడు లాబాను[c] తెలుసా?" అని అడిగాడు.
దానికి వాళ్లు, "తెలుసు" అన్నారు. **6** తర్వాత
యాకోబు వాళ్లను, "అతను బాగున్నాడా?" అని
అడిగాడు. అందుకు వాళ్లు, "అతను బాగున్నాడు.
ఇదిగో, అతని కూతురు రాహేలు[d] గొర్రెలతో
వస్తోంది!" అన్నారు. **7** అతను వాళ్లతో, "ఇది
ఇంకా మధ్యాహ్నమే, మందల్ని ఒకచోటికి చేర్చే
సమయం కాదు. కాబట్టి గొర్రెలకు నీళ్లు పెట్టి,
వెళ్లి వాటిని మేపండి" అన్నాడు. **8** దానికి
వాళ్లు, "మందలన్నీ ఒకచోటికి చేరి, బావి మీది
రాయి దొర్లించబడే వరకు వాటికి నీళ్లు పెట్టడా
నికి మాకు అనుమతి లేదు. ఆ తర్వాతే మేము
వాటికి నీళ్లు పెడతాం" అన్నారు.

**9** అతను ఇంకా వాళ్లతో మాట్లాడుతుండగానే,
రాహేలు తన తండ్రి గొర్రెలతో అక్కడికి వచ్చింది;
ఆమె గొర్రెల్ని కాసేది. **10** యాకోబు తన మేన
మామ లాబాను కూతురు రాహేలును, అతని
గొర్రెల్ని చూసినప్పుడు, వెంటనే బావి దగ్గరికి వెళ్లి
దాని మీదున్న రాయిని పక్కకు దొర్లించి, తన మేన
మామ గొర్రెలకు నీళ్లు పెట్టాడు. **11** తర్వాత
యాకోబు రాహేలును ముద్దుపెట్టుకొని, గట్టిగా
ఏడ్చాడు. **12** తాను ఆమె తండ్రి బంధువు
నని,* రిబ్కా కుమారుణ్ణని యాకోబు రాహేలుకు
చెప్పడం మొదలుపెట్టాడు. ఆమె పరుగెత్తుకుంటూ
వెళ్లి ఆ విషయాన్ని తన తండ్రికి చెప్పింది.

**13** లాబాను[a] తన మేనల్లుడు యాకోబు
గురించి విన్న వెంటనే, అతన్ని కలవడానికి
పరుగెత్తుకుంటూ వెళ్లాడు. లాబాను అతన్ని
కౌగిలించుకొని, ముద్దుపెట్టుకొని తన ఇంటికి
తీసుకొచ్చాడు. అప్పుడు అతను లాబానుకు
ఈ విషయాలన్నీ చెప్పడం మొదలుపెట్టాడు.
**14** లాబాను అతనితో, "నిజంగా నువ్వు నా రక్త
సంబంధివి"* అన్నాడు. కాబట్టి అతను లాబాను
దగ్గర ఒక నెలంతా ఉన్నాడు.

**15** ఆ తర్వాత లాబాను యాకోబుతో,
"నువ్వు నా బంధువు*[b] అయినంత మాత్రాన,
జీతం తీసుకోకుండా నా దగ్గర పని చేయాలా?
చెప్పు, నీకు జీతంగా ఏమివ్వమంటావు?"[c]
అన్నాడు. **16** లాబానుకు ఇద్దరు కూతుళ్లు.
పెద్దామె లేయా, చిన్నామె రాహేలు.[d]
**17** అయితే లేయా కళ్లు ఆకర్షణీయంగా ఉండేవి
కావు, కానీ రాహేలు మాత్రం చాలా ఆకర్ష
ణీయంగా, అందంగా ఉండేది. **18** యాకోబు
రాహేలును ప్రేమించాడు, కాబట్టి ఇలా అన్నాడు:
"నీ చిన్న కూతురు రాహేలు కోసం నేను నీ దగ్గర
ఏడేళ్లు పనిచేస్తాను."[e] **19** దానికి లాబాను,
"నా కూతుర్ని ఇంకెవరికో ఇచ్చే బదులు నీకు
ఇవ్వడమే మంచిది, నా దగ్గరే ఉండు" అన్నాడు.
**20** దాంతో యాకోబు రాహేలు కోసం లాబాను
దగ్గర ఏడేళ్లు పనిచేశాడు.[f] కానీ, ఆమె మీద ఉన్న
ప్రేమ వల్ల ఆ ఏడేళ్లు అతనికి కేవలం కొన్ని రోజుల్లా
అనిపించాయి.

**21** తర్వాత యాకోబు లాబానుతో, "నేను నీ
దగ్గర పనిచేయాల్సిన రోజులు అయిపోయాయి,
కాబట్టి నా భార్యను నాకు ఇచ్చేయి. నేను
ఆమెతో కలవాలి"* అన్నాడు. **22** దాంతో
లాబాను ఆ ప్రాంతంలో ఉన్న వాళ్లందర్నీ పిలిచి
విందు ఏర్పాటు చేశాడు. **23** కానీ సాయంకా
లమైనప్పుడు లాబాను తన కూతురు లేయాను
యాకోబు దగ్గరికి తీసుకొచ్చాడు, యాకోబు
లేయాతో కలవాలని* అతను అలా చేశాడు.
**24** అంతేకాదు లాబాను తన సేవకురాలు

**29వ అధ్యా.**
a ఆది 27:42, 43; అపొ 7:2
b ఆది 24:24; ఆది 31:53
c ఆది 24:29
d ఆది 46:19; రూతు 4:11

**2వ వరుస**
a ఆది 24:29
b ఆది 28:5
c ఆది 30:27, 28; ఆది 31:7
d రూతు 4:11
e ఆది 31:41
f ఆది 30:26; హోషే 12:12

**29:12** *అక్ష., "సహోదరుణ్ణని."

**29:14** *అక్ష., "నా ఎముకవి, నా మాంసానివి." **29:15** *అక్ష., "సహోదరుడివి." **29:21** *లేదా "లైంగిక సంబంధం పెట్టుకోవాలి." **29:23** *లేదా "లైంగిక సంబంధం పెట్టుకోవాలని."

జిల్పాను లేయాకు సేవకురాలిగా ఇచ్చాడు.[a] **25** తెల్లవారినప్పుడు, యాకోబు లేచి చూసేసరికి అతని పక్కన ఉన్నది లేయా! అప్పుడు అతను లాబానుతో, "నువ్వు చేసిందేంటి? నేను నీకు సేవ చేసింది రాహేలు కోసం కాదా? నన్ను ఎందుకు మోసం చేశావు?"[b] అన్నాడు. **26** అందుకు లాబాను ఇలా అన్నాడు: "పెద్ద కూతురు కన్నా ముందు చిన్న కూతురికి పెళ్లి చేయడం ఇక్కడి ఆచారం కాదు. **27** ఈ వారమంతా ఆమెతో సంతోషించు, ఆ తర్వాత చిన్నామెను కూడా నీకు ఇస్తాను. కాకపోతే నువ్వు నాకు ఇంకో ఏడు సంవత్సరాలు సేవ చేయాలి."[c] **28** లాబాను చెప్పినట్టే యాకోబు ఆమెతో ఆ వారమంతా సంతోషించాడు. ఆ తర్వాత లాబాను తన కూతురు రాహేలును యాకోబుకు ఇచ్చి పెళ్లి చేశాడు. **29** అంతేకాదు, లాబాను తన సేవకురాలు బిల్హాను[d] తన కూతురు రాహేలుకు సేవకురాలిగా ఇచ్చాడు.[e]

**30** యాకోబు రాహేలుతో కూడా కలిశాడు.* అతను లేయా కన్నా రాహేలును ఎక్కువగా ప్రేమించాడు. అతను ఇంకో ఏడు సంవత్సరాలు లాబానుకు సేవచేశాడు.[f] **31** యాకోబు లేయాను ప్రేమించట్లేదని* యెహోవా చూసి ఆమె గర్భవతి అయ్యేలా చేశాడు;#[g] కానీ రాహేలు గొడ్రాలిగా ఉంది.[h] **32** కాబట్టి లేయా గర్భవతి అయ్యి ఒక కుమారుణ్ణి కని, అతనికి రూబేను*[i] అని పేరు పెట్టింది. "ఎందుకంటే యెహోవా నా బాధను చూశాడు,[j] ఇప్పుడు నా భర్త నన్ను ప్రేమించడం మొదలుపెడతాడు" అని ఆమె అనుకుంది. **33** ఆమె మళ్లీ గర్భవతి అయ్యి, కుమారుణ్ణి కని, "నా భర్త నన్ను ప్రేమించట్లేదని నేను పెట్టిన మొర యెహోవా విన్నాడు, అందుకే ఈ కుమారుణ్ణి కూడా అనుగ్రహించాడు" అనుకుంటూ అతనికి షిమ్యోను*[k] అని పేరు పెట్టింది. **34** ఆమె మళ్లీ గర్భవతి అయ్యి, ఒక కుమారుణ్ణి కని, "ఇప్పుడు నా భర్త నన్ను అంటిపెట్టుకొని ఉంటాడు, ఎందుకంటే నేను అతనికి ముగ్గురు కుమారుల్ని కన్నాను" అనుకుంటూ, ఆ పిల్లవాడికి లేవి*[a] అని పేరు పెట్టింది. **35** ఆమె మళ్లీ ఇంకోసారి గర్భవతి అయ్యి, ఒక కుమారుణ్ణి కని, "ఈసారి నేను యెహోవాను స్తుతిస్తాను" అనుకుంటూ, అతనికి యూదా*[b] అని పేరు పెట్టింది. ఆ తర్వాత కొంత కాలం ఆమెకు పిల్లలు పుట్టలేదు.

**30** తాను యాకోబుకు పిల్లల్ని కనట్లేదని రాహేలు చూసినప్పుడు, ఆమె తన అక్క మీద అసూయపడి యాకోబుతో ఇలా అనడం మొదలుపెట్టింది: "నువ్వు నాకు పిల్లల్ని ఇవ్వు, లేకపోతే నేను చచ్చిపోతాను." **2** అప్పుడు యాకోబు రాహేలు మీద కోపంతో మండిపడి, "నేనేమైనా దేవుని స్థానంలో ఉన్నానా? దేవుడే నీకు పిల్లలు పుట్టకుండా* చేశాడు" అన్నాడు. **3** దానికి ఆమె ఇలా అంది: "ఇదిగో, నా దాసురాలు బిల్హా.[c] ఆమె నాకోసం* పిల్లల్ని కనేలా ఆమెతో లైంగిక సంబంధం పెట్టుకో. అప్పుడు ఆమె ద్వారా నాకు కూడా పిల్లలు ఉంటారు." **4** అలా రాహేలు తన సేవకురాలు బిల్హాను యాకోబుకు భార్యగా ఇచ్చింది, అతను ఆమెతో కలిశాడు.[d] **5** బిల్హా గర్భవతి అయ్యి, ఒక కుమారుణ్ణి కన్నది. **6** అప్పుడు రాహేలు, "దేవుడు నాకు న్యాయమూర్తిగా వ్యవహరించాడు, నా మొర విన్నాడు. అందుకే ఒక కుమారుణ్ణి ఇచ్చాడు" అనుకుంటూ ఆ పిల్లవాడికి దాను*[e] అని పేరు పెట్టింది. **7** రాహేలు సేవకురాలు బిల్హా మళ్లీ గర్భవతి అయ్యి, యాకోబుకు రెండో కుమారుణ్ణి కన్నది. **8** అప్పుడు రాహేలు, "నేను మా అక్కతో గట్టిగా కుస్తీపడి గెలిచాను!" అంటూ ఆ పిల్లవాడికి నఫ్తాలి*[f] అని పేరు పెట్టింది.

**9** లేయా తనకు పిల్లలు పుట్టడం లేదని గమనించినప్పుడు, తన సేవకురాలు జిల్పాను యాకోబుకు భార్యగా ఇచ్చింది.[g] **10** లేయా సేవకురాలు జిల్పా యాకోబుకు ఒక కుమారుణ్ణి

**29వ అధ్యా.**
a ఆది 16:1, 2; ఆది 30:9; ఆది 46:18
b ఆది 31:7, 42
c ఆది 31:41
d ఆది 35:22
e ఆది 30:1, 3
f హోషే 12:12
g ఆది 46:15; రూతు 4:11
h ఆది 30:22
i ఆది 35:22; ఆది 37:22; ఆది 49:3, 4; నిర్గ 6:14; 1ది 5:1
j ఆది 30:20; 1స 1:5, 6; లూకా 1:24, 25
k ఆది 34:25; ఆది 49:5; 1ది 4:24

**2వ వరుస**
a ఆది 34:25; ఆది 49:5; నిర్గ 6:16; సం 3:12; 1ది 6:1
b ఆది 35:23; ఆది 37:26; ఆది 44:18; ఆది 49:8; 1ది 2:3; ప్రక 5:5

**30వ అధ్యా.**
c ఆది 29:29
d ఆది 35:22
e ఆది 35:25; ఆది 46:23; ఆది 49:16
f ఆది 35:25; ఆది 46:24; ఆది 49:21; ద్వితీ 33:23
g ఆది 35:26

29:30 *లేదా "లైంగిక సంబంధం పెట్టుకున్నాడు." 29:31 *అక్ష., "ద్వేషిస్తున్నాడని." #అక్ష., "ఆమె గర్భాన్ని తెరిచాడు." 29:32 *"ఇదిగో, ఒక కుమారుడు!" అని అర్థం. 29:33 *"వినడం" అని అర్థం.

29:34 *"అంటిపెట్టుకొని ఉండడం; అంటిపెట్టుకున్న" అని అర్థం. 29:35 *"స్తుతించబడిన; స్తుతిని పొందే" అని అర్థం. 30:2 *లేదా "గర్భఫలం లేకుండా." 30:3 *అక్ష., "నా మోకాళ్ల మీద." 30:6 *"న్యాయమూర్తి" అని అర్థం. 30:8 *"నా కుస్తీపట్లు" అని అర్థం.

కన్నది. **11** అప్పుడు లేయా, "ఎంతటి
భాగ్యం!" అని అంటూ ఆ పిల్లవాడికి గాదు*[a]
అని పేరు పెట్టింది. **12** ఆ తర్వాత లేయా సేవ
కురాలు జిల్పా యాకోబుకు రెండో కుమారుణ్ణి
కన్నది. **13** అప్పుడు లేయా, "ఎంత సంతోషం!
స్త్రీలు తప్పకుండా నన్ను సంతోషవంతురాలని
పిలుస్తారు"[b] అంటూ, ఆ పిల్లవాడికి ఆషేరు*[c]
అని పేరు పెట్టింది.

**14** గోధుమ పంట కోతకోసే రోజుల్లో,
రూబేను[d] పొలంలో నడుస్తున్నప్పుడు పుత్రదాత
చెట్టు పండ్లు చూశాడు. అతను వాటిని తెచ్చి
తన తల్లి లేయాకు ఇచ్చాడు. అప్పుడు రాహేలు
లేయాను, "దయచేసి, నీ కుమారుడు తెచ్చిన
పుత్రదాత చెట్టు పండ్లు కొన్ని నాకు ఇవ్వు"
అని అడిగింది. **15** దానికి ఆమె, "నువ్వు నా
భర్తను తీసేసుకున్నావు,[e] అది చాలదా? ఇప్పుడు
నా కుమారుడు తెచ్చిన పుత్రదాత చెట్టు పండ్లు
కూడా కావాలా?" అంది. అప్పుడు రాహేలు,
"సరే మంచిది. నీ కుమారుడు తెచ్చిన పుత్రదాత
చెట్టు పండ్లు నాకు ఇస్తే, ఈ రాత్రి యాకోబు నీతో
గడుపుతాడు" అంది.

**16** సాయంకాలం యాకోబు పచ్చిక మైదానం
నుండి వస్తున్నప్పుడు, లేయా అతనికి ఎదురెళ్లి,
"నువ్వు ఈ రాత్రి నాతో గడపాలి, ఎందుకంటే
నేను నా కుమారుడు తెచ్చిన పుత్రదాత చెట్టు
పండ్లతో నిన్ను కొన్నాను" అంది. కాబట్టి అతను
ఆ రాత్రి ఆమెతో గడిపాడు. **17** దేవుడు లేయా
మొర విన్నాడు. దాంతో ఆమె గర్భవతి
అయ్యి, యాకోబుకు ఐదో కుమారుణ్ణి కన్నది.
**18** తర్వాత లేయా, "నేను నా సేవకురాల్ని నా
భర్తకు ఇచ్చినందుకు దేవుడు నా జీతం* నాకు
ఇచ్చాడు" అంటూ ఆ పిల్లవాడికి ఇశ్శాఖారు#[f]
అని పేరు పెట్టింది. **19** లేయా మళ్లీ గర్భవతి
అయ్యి యాకోబుకు ఆరో కుమారుణ్ణి కన్నది.[g]
**20** అప్పుడు లేయా, "దేవుడు నాకు మంచి
బహుమతి ఇచ్చాడు, ఇప్పుడు నా భర్త నన్ను
సహిస్తాడు.[h] ఎందుకంటే నేను అతనికి ఆరుగురు
కుమారుల్ని కన్నాను"[a] అంటూ ఆ పిల్లవా
డికి జెబూలూను*[b] అని పేరు పెట్టింది.
**21** తర్వాత లేయా ఒక కూతుర్ని కని, ఆమెకు
దీనా[c] అని పేరు పెట్టింది.

**22** చివరికి దేవుడు రాహేలును గుర్తుచేసు
కున్నాడు. దేవుడు ఆమె మొర విని, ఆమెకు
పిల్లలు పుట్టేలా చేశాడు.*[d] **23** దాంతో
ఆమె గర్భవతి అయ్యి ఒక కుమారుణ్ణి కన్నది.
అప్పుడు ఆమె ఇలా అనుకుంది: "దేవుడు నా మీద
ఉన్న నిందను తీసేశాడు!"[e] **24** కాబట్టి ఆమె,
"యెహోవా నాకు ఇంకో కుమారుణ్ణి ఇచ్చాడు"
అంటూ ఆ పిల్లవాడికి యోసేపు*[f] అని పేరు
పెట్టింది.

**25** రాహేలు యోసేపును కన్న తర్వాత,
యాకోబు ఆలస్యం చేయకుండా లాబానుతో
ఇలా అన్నాడు: "నన్ను ఇక్కడి నుండి పంపిం
చేయి. నేను నా ఊరికి, నా దేశానికి వెళ్లిపో
తాను.[g] **26** నా భార్యల్ని, నా పిల్లల్ని నాకు
ఇచ్చి పంపించు. నేను నీ దగ్గర పనిచే
సింది వాళ్ల కోసమే. నేను నీకు ఎలా సేవచేశానో
నీకు బాగా తెలుసు."[h] **27** అప్పుడు లాబాను
అతనితో, "నీ దయ నా మీద ఉంటే, దయచేసి
నా దగ్గరే ఉండు. నీ వల్లే యెహోవా నన్ను దీవి
స్తున్నాడని నేను శకునాలు* చూసి తెలుసు
కున్నాను" అని అన్నాడు. **28** లాబాను ఇంకా
ఇలా అన్నాడు: "నీకు జీతంగా ఏమి కావాలో
చెప్పు, నేను ఇస్తాను."[i] **29** దానికి యాకోబు
ఇలా అన్నాడు: "నేను నీకు ఎలా సేవచేశానో,
నా వల్ల నీ మంద ఎలా వర్ధిల్లిందో[j] నీకు తెలుసు;
**30** నేను రాకముందు నీ మంద చాలా చిన్నది,
కానీ ఇప్పుడు అది చాలా రెట్లు పెరిగింది. నేను
వచ్చిన దగ్గర నుండి యెహోవా నిన్ను దీవించాడు.
ఇప్పుడు నేను నా కుటుంబం కోసం ఏదోకటి
చేయాలనుకుంటున్నాను."[k]

**31** దానికి లాబాను, "నేను నీకు ఏమి
ఇవ్వాలి?" అని అడిగాడు. అప్పుడు యాకోబు

**30వ అధ్యా.**
a ఆది 49:19; సం 32:33
b లూకా 1:46, 48
c ఆది 35:26; ఆది 46:17; ఆది 49:20; ద్వితీ 33:24
d ఆది 29:32
e ఆది 29:30
f ఆది 35:23; ఆది 46:13; ఆది 49:14; ద్వితీ 33:18
g రూతు 4:11
h ఆది 29:32

**2వ వరుస**
a ఆది 35:23; ఆది 46:15; కీర్త 127:3
b ఆది 46:14; ఆది 49:13; ద్వితీ 33:18
c ఆది 34:1
d ఆది 29:31
e లూకా 1:24, 25
f ఆది 35:24; ఆది 45:4; ద్వితీ 33:13; అపో 7:9
g ఆది 28:15; ఆది 31:13
h ఆది 31:41; హోషే 12:12
i ఆది 31:7
j ఆది 31:38
k ఆది 32:9, 10

30:11 *"భాగ్యం" అని అర్థం. 30:13 *"సంతోషంగా ఉండడం; సంతోషం" అని అర్థం. 30:18 *లేదా "కూలివాడి జీతం." #"ఇతనే జీతం" అని అర్థం.

30:20 *"సహించడం" అని అర్థం. 30:22 *అక్ష., "ఆమె గర్భాన్ని తెరిచాడు." 30:24 *ఇది యోసిఫియా అనే పదానికి సంక్షిప్త రూపం. దీనికి "'యా' కలుపును (పెంచును) గాక!" అని అర్థం. "యా" అనేది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం. 30:27 *లేదా "రుజువులు."

ఇలా అన్నాడు: “నువ్వు నాకు ఏమీ ఇవ్వాల్సిన
అవసరం లేదు! నాకోసం ఈ ఒక్క పని
చేయి చాలు, నేను ఎప్పటిలాగే నీ మందల్ని
కాస్తూ సంరక్షిస్తాను.[a] **32** నేను ఈ రోజు నీ
మంద అంతటి మధ్య నడుస్తాను. నువ్వు పొడలు,
మచ్చలు ఉన్న ప్రతీ గొర్రెను; ముదురు గోధుమ*
రంగులోవున్న ప్రతీ మగ గొర్రెపిల్లను; పొడలు,
మచ్చలు ఉన్న ప్రతీ మేకను వేరు చేసి పెట్టు.
ఇప్పటినుండి అవి నాకు జీతం అవుతాయి.[b]
**33** నువ్వు నా జీతాన్ని చూడడం కోసం వచ్చే
రోజున నా నీతి* నా తరఫున మాట్లాడుతుంది;
మేకల్లో పొడలు, మచ్చలు లేనిది ఏదైనా, గొర్రె
పిల్లల్లో ముదురు గోధుమ రంగులో లేని మగది
ఏదైనా నా దగ్గర ఉంటే, దాన్ని నేను దొంగిలించి
నట్టే లెక్క.”

**34** దానికి లాబాను, “మంచిది! నువ్వు చెప్పి
నట్టే కానివ్వు” అన్నాడు.[c] **35** ఆ రోజు అతను
చారలు, మచ్చలు ఉన్న మేకపోతుల్ని; పొడలు,
మచ్చలు ఉన్న మేకలన్నిటిని, అంటే ఏ కాస్త
యినా తెలుపున్న ప్రతీదాన్ని; అలాగే ముదురు
గోధుమ రంగులో ఉన్న మగ గొర్రెపిల్లల్ని
వేరుచేసి తన కుమారులకు అప్పగించాడు.
**36** తర్వాత అతను యాకోబు నుండి మూడు
రోజుల ప్రయాణమంత దూరం వెళ్లిపోయాడు.
యాకోబు మిగిలివున్న లాబాను మందల్ని కాస్తూ
ఉన్నాడు.

**37** ఆ తర్వాత యాకోబు గుగ్గిలం, బాదం,
సాల చెట్ల పచ్చి కర్రల్ని తీసుకొని, అక్కడక్కడ
వాటి బెరడు ఒలిచి, వాటిలోని తెల్లని భాగం బయ
టికి కనిపించేలా చేశాడు. **38** తాను ఒలిచిన
ఆ కర్రల్ని మందలు నీళ్లు తాగడానికి వచ్చే చోట
అంటే కాలువల్లో, నీటి తొట్లలో వాటికి కనిపిం
చేలా వాటి ఎదుట పెట్టాడు. మంద నీళ్లు తాగ
డానికి వచ్చినప్పుడు ఆ కర్రల ఎదుట జతకట్టా
లనే ఉద్దేశంతో అతను అలా చేశాడు.

**39** అలా మందలు ఆ కర్రల ఎదుట జతక
ట్టేవి. దానివల్ల వాటికి చారలు, పొడలు, మచ్చలు
ఉన్న పిల్లలు పుట్టేవి. **40** అప్పుడు యాకోబు
మందల్లోని మగ గొర్రెపిల్లల్ని వేరు చేసి, మిగ
తావాటిని లాబాను మందల్లోని చారలు ఉన్నవా
టికి, ముదురు గోధుమ రంగులో ఉన్న వాటన్ని
టికి ఎదురుగా పెట్టేవాడు. ఆ తర్వాత తన
మందలు లాబాను మందలతో కలిసిపోకుండా
వేరు చేసి పెట్టేవాడు. **41** బలమైన జంతు
వులు జతకట్టే ప్రతీసారి, అవి ఆ కర్రల పక్కనే
జతకట్టేలా యాకోబు ఆ కర్రల్ని కాలువల్లో
వాటి కళ్లముందు పెట్టేవాడు. **42** కానీ బల
హీనమైనవి జతకట్టేటప్పుడు, అతను ఆ కర్రల్ని
అక్కడ పెట్టేవాడు కాదు. దానివల్ల ప్రతీసారి
బలహీనమైనవి లాబానుకు, బలమైనవి యాకో
బుకు వచ్చేవి.[a]

**43** అలా యాకోబు చాలా ధనవంతు
డయ్యాడు; అతను పెద్దపెద్ద మందల్ని, సేవకుల్ని,
సేవకురాళ్లను, ఒంటెల్ని, గాడిదల్ని సంపాదించు
కున్నాడు.[b]

**31** లాబాను కుమారులు, “యాకోబు
మన తండ్రికి చెందిన ప్రతీది తీసేసు
కున్నాడు, మన తండ్రికి చెందిన వాటితోనే ఈ
ఆస్తంతా కూడబెట్టుకున్నాడు”[c] అని అనుకుం
టున్నారని కొంతకాలానికి యాకోబు విన్నాడు.
**2** యాకోబు లాబాను ముఖం చూసినప్పుడు,
తన విషయంలో లాబాను వైఖరి ఒకప్పటిలా
లేదని గమనించాడు.[d] **3** చివరికి, యెహోవా
యాకోబుతో ఇలా అన్నాడు: “నువ్వు నీ పూర్వీ
కుల దేశానికి, నీ బంధువుల దగ్గరికి తిరిగెళ్లు.[e]
ఎప్పటిలానే నేను నీకు తోడుగా ఉంటాను.”
**4** అప్పుడు యాకోబు, పచ్చిక మైదానంలో ఉన్న
తన మంద దగ్గరికి రమ్మని రాహేలుకు, లేయాకు
కబురు పంపాడు. **5** యాకోబు వాళ్లతో ఇలా
అన్నాడు:

“నా విషయంలో మీ నాన్న వైఖరి మారిపో
యిందని[f] నేను గమనించాను, కానీ నా తండ్రి
ఆరాధించిన దేవుడు ఎప్పుడూ నాకు తోడుగా
ఉన్నాడు.[g] **6** నేను నా శక్తినంతా ఉపయో
గించి మీ నాన్నకు సేవ చేశానని మీకు బాగా
తెలుసు.[h] **7** మీ నాన్న నన్ను మోసం చేయ
డానికి ప్రయత్నించాడు, పదిసార్లు నా జీతం
మార్చాడు; కానీ దేవుడు అతన్ని నాకు హాని చేయ
నివ్వలేదు. **8** అతను, ‘మచ్చలు ఉన్నవి నీ
జీతం’ అని చెప్పినప్పుడు మందంతటికీ మచ్చలు
ఉన్న పిల్లలే పుట్టాయి; ‘చారలు ఉన్నవి నీ జీతం’
అని చెప్పినప్పుడు మందంతటికీ చారలు ఉన్న

**30వ అధ్యా.**
a హోషే 12:12
b ఆది 31:7
c ఆది 31:8

**2వ వరుస**
a ఆది 31:9
b ఆది 32:5, ఆది 36:6, 7

**31వ అధ్యా.**
c ఆది 30:33
d ఆది 30:27
e ఆది 28:15, ఆది 32:9, ఆది 35:27
f ఆది 30:27
g ఆది 48:15
h ఆది 30:29, 30

**30:32** *అంటే, బ్రౌన్. **30:33** *లేదా “నిజాయితీ.”

పిల్లలే పుట్టాయి.[a] **9** అలా దేవుడు మీ
నాన్న పశువుల్ని అతని దగ్గర నుండి తీసేసి
నాకు ఇస్తూ ఉన్నాడు. **10** ఒకసారి మంద
లోని జంతువులు జతకట్టే సమయంలో నాకు
ఒక కల వచ్చింది. ఆ కలలో చారలు, మచ్చలు,
పొడలు ఉన్న మేకపోతులు మందతో జతకట్టడం
చూశాను.[b] **11** ఆ కలలో సత్యదేవుని దూత
నన్ను, 'యాకోబూ!' అని పిలిచాడు. దానికి
నేను, 'చెప్పు ప్రభువా' అన్నాను. **12** అప్పుడు
ఆ దూత ఇలా అన్నాడు: 'దయచేసి నీ తల
ఎత్తి చూడు, మందతో జతకడుతున్న మేకపోతు
లన్నిటికీ చారలు, మచ్చలు, పొడలు ఉన్నాయి.
లాబాను నీకు చేస్తున్నదంతా నేను చూశాను.[c]
**13** బేతేలు[d] దగ్గర నీకు కనిపించిన సత్యదే
వుణ్ణి నేనే; అక్కడ నువ్వు ఒక రాయిని స్మారక
చిహ్నంగా నిలబెట్టి దానిమీద తైలం పోశావు,*
అక్కడే నాతో ప్రమాణం చేశావు.[e] ఇప్పుడు నువ్వు
లేచి, ఈ దేశం నుండి బయల్దేరి నీ స్వదేశానికి
తిరిగెళ్లు.' "[f]

**14** అప్పుడు రాహేలు, లేయా యాకోబుతో
ఇలా అన్నారు: "మా నాన్న ఇంట్లో మాకు వార
సత్వంగా రావాల్సిన వాటా ఇంకేమైనా మిగిలి
ఉందా? **15** అతను మమ్మల్ని అమ్మేసి,
వచ్చిన డబ్బంతా తనే వాడుకుంటూ మమ్మల్ని
పరదేశులుగా చూడట్లేదా?[g] **16** దేవుడు మా
నాన్న నుండి తీసేసుకున్న సంపదలన్నీ మనవి,
మన పిల్లలవి.[h] కాబట్టి, దేవుడు నీకు చెప్పిన
ప్రతీది చేయి."[i]

**17** అప్పుడు యాకోబు లేచి తన పిల్లల్ని,
భార్యల్ని ఒంటెల మీదికి ఎక్కించి,[j] **18** తన
మందంతటినీ తోలుకుంటూ, పద్దనరాములో
తాను సంపాదించుకున్న వస్తువులన్నిటినీ,[k] పశు
వుల్ని తీసుకొని కనాను దేశంలో ఉన్న తన తండ్రి
ఇస్సాకు దగ్గరికి బయల్దేరాడు.[l]

**19** లాబాను తన గొర్రెల బొచ్చు కత్తిరించ
డానికి వెళ్లినప్పుడు, రాహేలు తన తండ్రికి
చెందిన[m] గృహదేవతల విగ్రహాల్ని[n] దొంగి
లించింది. **20** అంతేకాదు, యాకోబు తెలి
విగా ప్రవర్తించి అరామీయుడైన లాబానుకు
చెప్పకుండా పారిపోయాడు. **21** అతను పారి

31:13 *అక్ష., "అభిషేకించావు."

**31వ అధ్యా.**
a ఆది 30:32
b ఆది 30:39
c ఆది 29:25; ఆది 31:39
d ఆది 12:8, 9; ఆది 35:15
e ఆది 28:18, 22
f ఆది 35:14; ఆది 37:1
g ఆది 31:41; హోషే 12:12
h ఆది 31:1
i ఆది 31:3
j ఆది 33:13
k ఆది 30:42, 43
l ఆది 35:27
m ఆది 31:14
n ఆది 35:2; యెహో 24:2

**2వ వరుస**
a ఆది 15:18
b సం 32:1
c ఆది 25:20; హోషే 12:12
d ఆది 20:3
e కీర్త 105:15
f ఆది 31:24
g ఆది 31:19; ఆది 35:2

పోయి, తనకున్న వాటన్నిటితో నది*[a] దాటాడు.
ఆ తర్వాత అతను గిలాదు కొండ ప్రాంతం[b]
వైపుగా ప్రయాణించాడు. **22** మూడో రోజున,
యాకోబు పారిపోయాడన్న విషయం ఎవరో
లాబానుకు చెప్పారు. **23** కాబట్టి అతను
తన బంధువుల్ని వెంటబెట్టుకొని యాకోబును
వెతుక్కుంటూ ఏడురోజులు ప్రయాణం చేశాడు.
చివరికి, గిలాదు కొండ ప్రాంతం దగ్గర యాకోబు
వాళ్లకు కనిపించాడు. **24** దేవుడు ఆ రాత్రి
అరామీయుడైన లాబానుకు[c] కలలో కనిపించి[d]
ఇలా అన్నాడు: "మంచేగానీ, చెడేగానీ నువ్వు
యాకోబుతో ఏమి మాట్లాడినా జాగ్రత్తగా
ఉండు."[e]

**25** యాకోబు ఆ కొండ మీద డేరా వేసు
కున్నాడు. లాబాను కూడా తన బంధువులతో
కలిసి గిలాదు కొండ ప్రాంతంలో డేరాలు వేసు
కున్నాడు. అప్పుడు లాబాను యాకోబు దగ్గరికి
వెళ్లి, **26** అతనితో ఇలా అన్నాడు: "నువ్వు
చేసిందేంటి? నన్ను ఎందుకు మోసం చేశావు?
నా కూతుళ్లను కత్తితో చెరపట్టుకుపోయి
నట్టు ఎందుకు తీసుకుపోయావు? **27** నన్ను
మోసం చేసి, నాకు ఒక్కమాట కూడా చెప్ప
కుండా, రహస్యంగా ఎందుకు పారిపోయావు?
నువ్వు నాకు చెప్పివుంటే, నేను సంబరాలు జరిపి,
కంజీరను,* వీణను# వాయిస్తూ పాటలతో నిన్ను
సాగనంపేవాణ్ణి. **28** కానీ నువ్వు నా మన
వళ్లను-మనవరాళ్లను,* కూతుళ్లను ముద్దుపెట్టు
కునే అవకాశం కూడా నాకు ఇవ్వలేదు. నువ్వు
తెలివితక్కువ పని చేశావు. **29** నేను తలచు
కుంటే నీకు హాని చేయగలను, కానీ నీ తండ్రి
ఆరాధించిన దేవుడు నిన్న రాత్రి కలలో నాతో
మాట్లాడి, 'మంచేగానీ, చెడేగానీ నువ్వు యాకో
బుతో ఏమి మాట్లాడినా జాగ్రత్తగా ఉండు' అని
చెప్పాడు.[f] **30** నువ్వు నీ తండ్రి ఇంటికి తిరిగి
వెళ్లిపోవాలని ఎప్పటినుండో కోరుకుంటున్నావు
కాబట్టి నా దగ్గర నుండి వచ్చేశావు సరే, కానీ
నా గృహదేవతల్ని ఎందుకు దొంగిలించావు?"[g]
**31** అందుకు యాకోబు లాబానుతో ఇలా
అన్నాడు: "నువ్వు నీ కూతుళ్లను బలవంతంగా నా

31:21 *అంటే, యూఫ్రటీసు. 31:27 *అంటే, గిలకల తప్పెట. #ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు. 31:28 *అక్ష., "కుమారుల్ని."

దగ్గర నుండి లాగేసుకుంటావని భయపడి నేను
అలా వచ్చేశాను. **32** నీ గృహదేవతలు ఎవరి
దగ్గరైనా దొరికితే, వాళ్లు బ్రతకరు. మన బంధు
వుల ముందు నా వస్తువులన్నీ గాలించి, నీవి
ఏమైనా దొరికితే తీసేసుకో." అయితే రాహేలు
వాటిని దొంగిలించిన విషయం యాకోబుకు
తెలీదు. **33** కాబట్టి లాబాను యాకోబు డేరా
లోకి, లేయా డేరాలోకి, ఇద్దరు దాసురాళ్ల[a] డేరా
లోకి వెళ్లి వెదికాడు, కానీ అవి దొరకలేదు.
తర్వాత అతను లేయా డేరాలో నుండి బయటికి
వచ్చి రాహేలు డేరాలోకి వెళ్లాడు. **34** అయితే
ఈలోగా రాహేలు ఆ గృహదేవతల విగ్రహాల్ని
తీసుకొని ఒంటె జీనుకు ఉండే పెట్టెలో పెట్టి,
దాని మీద కూర్చుంది. అప్పుడు లాబాను రాహేలు
డేరా అంతా వెదికాడు కానీ అవి దొరకలేదు.
**35** తర్వాత ఆమె వాళ్ల నాన్నతో, "నా ప్రభువా,
నేను నీ ముందు లేచి నిలబడలేక పోతున్నందుకు
కోపం తెచ్చుకోకు. ఎందుకంటే నేను ఇప్పుడు
కడగా* ఉన్నాను"[b] అంది. కాబట్టి అతను
జాగ్రత్తగా వెదికాడు, కానీ ఆ గృహదేవతల విగ్ర
హాలు[c] అతనికి దొరకలేదు.

**36** అప్పుడు యాకోబుకు కోపమొచ్చి లాబా
నును విమర్శిస్తూ ఇలా అన్నాడు: "నేను ఏం
తప్పు చేశాను? నేను ఏ పాపం చేశానని నువ్వు
ఇంత ఆవేశంగా నన్ను వెతుక్కుంటూ వచ్చావు?
**37** నువ్వు నా సామానంతా వెదికావు కదా, నీ
వస్తువులు ఏమైనా దొరికాయా? వాటిని తీసు
కొచ్చి నా బంధువుల ముందు, నీ బంధువుల
ముందు పెట్టు. వాళ్లే నీకూ నాకూ మధ్య
న్యాయం చెప్తారు. **38** నేను నీ దగ్గరున్న ఈ
20 ఏళ్లలో నీ గొర్రెలకు, మేకలకు ఎన్నడూ గర్భ
పాతం కలగలేదు;[d] నీ మందలోని పొట్టేళ్లను నేను
ఎన్నడూ తినలేదు. **39** అడవి మృగాలు చీల్చే
సిన ఏ జంతువునూ[e] నేను నీ దగ్గరికి తీసుకు
రాలేదు. ఆ నష్టాన్ని నేనే భరించాను. ఒక జంతు
వును పగలు గానీ, రాత్రి గానీ ఎవరైనా దొంగిలిస్తే,
నష్ట పరిహారం చెల్లించమని నువ్వు నన్ను అడిగే
వాడివి. **40** పగటిపూట ఎండకు, రాత్రిపూట
చలికి కృశించిపోయాను, నిద్ర ఉండేది కాదు.[f]
**41** అలా నీ ఇంట్లో 20 ఏళ్లు సేవచేశాను. 14 ఏళ్లు
నీ ఇద్దరు కూతుళ్ల కోసం, 6 ఏళ్లు నీ మంద
కోసం సేవచేశాను. నువ్వు నా జీతాన్ని పదిసార్లు
మార్చావు.[a] **42** ఒకవేళ నా తండ్రి దేవుడు,[b]
అంటే అబ్రాహాము సేవించిన దేవుడు, ఇస్సాకు
భయపడే దేవుడు[c] నా వైపు లేకపోయుంటే,
ఇప్పుడు నువ్వు నన్ను వట్టి చేతులతో పంపించి
ఉండేవాడివి. నేను పడిన బాధను, నా చేతుల
కష్టాన్ని దేవుడు చూశాడు, అందుకే నిన్న రాత్రి
నిన్ను గద్దించాడు."[d]

**43** అప్పుడు లాబాను యాకోబుతో ఇలా
అన్నాడు: "వీళ్లు నా కూతుళ్లు, ఈ పిల్లలు నా
పిల్లలు, ఈ మంద నా మంద; నువ్వు చూస్తున్న
ప్రతీది నాది, నా కూతుళ్లది. అలాంటిది ఈ రోజు
వీళ్లకు గానీ, వీళ్ల పిల్లలకు గానీ నేనెలా హాని
చేయగలను? **44** రా, ఇప్పుడు మనిద్దరం ఒక
ఒప్పందం చేసుకుందాం. అది మన మధ్య
సాక్ష్యంగా ఉంటుంది." **45** కాబట్టి యాకోబు
ఒక రాయి తీసుకొని, దాన్ని స్మారక చిహ్నంగా
నిలబెట్టాడు.[e] **46** తర్వాత యాకోబు, "రాళ్లు
తీసుకురండి!" అని తన బంధువులకు చెప్పాడు.
వాళ్లు రాళ్లు తెచ్చి కుప్పగా వేశారు. తర్వాత వాళ్లు
ఆ రాళ్లకుప్ప దగ్గర భోజనం చేశారు.
**47** లాబాను ఆ చోటుకు యగర్‌శాహదూతా*
అని పేరు పెట్టాడు, కానీ యాకోబు దానికి
గలేదు# అని పేరు పెట్టాడు.

**48** తర్వాత లాబాను, "ఈ రోజు మని
ద్దరి మధ్య జరిగిన ఒప్పందానికి ఈ రాళ్ల
కుప్పే సాక్ష్యంగా ఉంటుంది" అన్నాడు. అందుకే
యాకోబు దానికి గలేదు[f] అని పేరు పెట్టాడు.
**49** అంతేకాదు, దాన్ని కావలిబురుజు అని పిలి
చాడు. ఎందుకంటే లాబాను ఇలా అన్నాడు:
"మనం ఒకరికి ఒకరం దూరంగా ఉన్నప్పుడు
యెహోవాయే మనిద్దరి మధ్య కాపలాగా
ఉంటాడు. **50** నువ్వు నా కూతుళ్లను బాధ
పెట్టినా, ఇంకా వేరే స్త్రీలను భార్యలుగా చేసు
కున్నా, ఇది గుర్తుంచుకో: ఏ మనిషీ చూడక
పోయినా, మనిద్దరి మధ్య సాక్షిగా ఉన్న దేవుడు
చూస్తాడు." **51** లాబాను యాకోబుతో ఇంకా

**31వ అధ్యా.**
a ఆది 46:18, 25
b లేవీ 15:19
c ఆది 31:19
d ఆది 30:27
e 1స 17:34
f ఆది 47:9

**2వ వరుస**
a ఆది 31:7
b ఆది 28:13; ఆది 31:29
c ఆది 31:53
d ఆది 31:24
e ఆది 28:18
f ఆది 31:22, 23

**31:35** *లేదా "రుతుస్రావ సమయంలో."

**31:47** *"సాక్ష్యపు కుప్ప" అనే అర్థమున్న అరామిక్ పదం. #"సాక్ష్యపు కుప్ప" అనే అర్థమున్న హీబ్రూ పదం.

ఇలా అన్నాడు: “ఇదిగో ఈ రాళ్లకుప్పనూ,
మనిద్దరి మధ్య సాక్ష్యంగా ఉండడానికి నేను
నిలబెట్టిన స్మారక చిహ్నాన్నీ చూడు. **52** నీకు
హాని తలపెట్టడానికి నేనూ, నాకు హాని తల
పెట్టడానికి నువ్వూ వీటిని దాటిరాము అనడానికి
ఈ రాళ్లకుప్ప, ఈ స్మారక చిహ్నం
సాక్ష్యంగా ఉంటాయి.[a] **53** అబ్రాహాము
దేవుడు,[b] నాహోరు దేవుడు, వాళ్ల తండ్రి దేవుడు
నీకూ నాకూ మధ్య న్యాయం తీర్చాలి.” అప్పుడు
యాకోబు తన తండ్రి ఇస్సాకు భయపడే
దేవుని[c] ముందు ఒట్టేశాడు.

**54** ఆ తర్వాత యాకోబు ఆ కొండ మీద ఒక
బలి అర్పించి, రొట్టె తినడానికి తన బంధువుల్ని
ఆహ్వానించాడు. వాళ్లు తిని, ఆ రాత్రి ఆ కొండ
మీదే బస చేశారు. **55** అయితే, లాబాను తెల్ల
వారుజామునే లేచి, తన మనవళ్లను-మనవ
రాళ్లను,* తన కూతుళ్లను ముద్దు పెట్టుకొని[d]
వాళ్లను దీవించాడు.[e] తర్వాత లాబాను అక్కడి
నుండి బయల్దేరి తన ఇంటికి తిరిగెళ్లిపోయాడు.[f]

**32** యాకోబు తన ప్రయాణం కొనసాగిం
చాడు, దారిలో అతనికి దేవదూతలు
ఎదురయ్యారు. **2** అతను వాళ్లను చూసిన
వెంటనే, “ఇది దేవుని శిబిరం!” అంటూ ఆ
చోటుకు మహనయీము* అని పేరు పెట్టాడు.

**3** యాకోబు ఆ తర్వాత శేయీరు దేశంలో,[g]
అంటే ఎదోము[h] ప్రాంతంలో ఉంటున్న తన
అన్న ఏశావు దగ్గరికి సందేశకుల్ని పంపాడు.
**4** అతను వాళ్లకు ఇలా ఆజ్ఞాపించాడు: “నా
ప్రభువైన ఏశావుతో మీరు ఏమనాలంటే, ‘నీ
సేవకుడైన యాకోబు ఇలా చెప్తున్నాడు: “నేను
ఇప్పటివరకు లాబాను దగ్గర చాలాకాలం నివసిం
చాను.*[i] **5** నేను ఎద్దుల్ని, గాడిదల్ని, గొర్రెల్ని,
సేవకుల్ని, సేవకురాళ్లను సంపాదించుకున్నాను.[j]
నీ దృష్టిలో అనుగ్రహం పొందేలా, నేను వస్తున్నా
నని నా ప్రభువుకు చెప్పడానికి ఈ సందేశాన్ని
పంపిస్తున్నాను.” ’ ”

**6** కొన్ని రోజులకు ఆ సందేశకులు తిరిగొచ్చి
యాకోబుకు ఇలా చెప్పారు: “మేము మీ అన్న
ఏశావును కలిశాం. ఇదిగో, అతను నిన్ను కలవ
డానికి వస్తున్నాడు, అతనితో పాటు 400 మంది
మనుషులు ఉన్నారు.”[a] **7** అది విన్నప్పుడు
యాకోబు చాలా భయపడ్డాడు, ఆందోళన
చెందాడు.[b] కాబట్టి అతను తనతో ఉన్న
వాళ్లను, మందల్ని, పశువుల్ని, ఒంటెల్ని రెండు
గుంపులుగా విడగొట్టాడు. **8** యాకోబు ఇలా
అన్నాడు: “ఒకవేళ ఏశావు మొదటి గుంపు మీద
దాడిచేస్తే, రెండో గుంపు తప్పించుకోవచ్చు.”

**9** ఆ తర్వాత యాకోబు ఇలా అన్నాడు:
“నా పూర్వీకుడైన అబ్రాహాముకు దేవా, నా
తండ్రైన ఇస్సాకుకు దేవా, యెహోవా, ‘నీ దేశా
నికి, నీ బంధువుల దగ్గరికి తిరిగెళ్లు, నేను నీకు
మేలు చేస్తాను’[c] అని నాతో చెప్తున్న దేవా,
**10** నువ్వు నీ సేవకుని మీద చూపిస్తున్న విశ్వస
నీయ ప్రేమను, నమ్మకత్వాన్ని పొందడానికి నేను
అర్హుణ్ణి కాదు.[d] నేను ఈ యొర్దాను నది దాటి
నప్పుడు, నా దగ్గర చేతికర్ర మాత్రమే ఉంది,
కానీ ఇప్పుడు రెండు గుంపులు చేయగలి
గేంత పెద్ద కుటుంబం నాకుంది.[e] **11** నా అన్న
ఏశావు చేతిలో నుండి నన్ను కాపాడమని నీకు
ప్రార్థిస్తున్నాను.[f] అతను వచ్చి నా మీద, ఈ తల్లుల
మీద, వాళ్ల పిల్లల మీద దాడి చేస్తాడేమో
నని[g] భయంగా ఉంది. **12** నువ్వు నాతో ఇలా
అన్నావు: ‘నేను నీకు ఖచ్చితంగా మేలు చేస్తాను,
నీ సంతానాన్ని* సముద్రపు ఇసుక రేణువుల్లా
లెక్కపెట్టలేనంత మంది అయ్యేలా చేస్తాను.’ ”[h]

**13** అతను ఆ రాత్రి అక్కడే బస చేశాడు.
తర్వాత అతను తన దగ్గరున్న వాటిలో కొన్నిటిని
తన అన్న ఏశావుకు బహుమతిగా ఇవ్వడానికి
పక్కకు తీసిపెట్టాడు.[i] **14** అవేమిటంటే: 200
మేకలు, 20 మేకపోతులు, 200 గొర్రెలు, 20
పొట్టేళ్లు, **15** అలాగే 30 ఆడ ఒంటెలు, వాటి
పిల్లలు, 40 ఆవులు, 10 ఎద్దులు, 20 ఆడ గాడి
దలు, పూర్తిగా ఎదిగిన 10 మగ గాడిదలు.[j]

**16** అతను వాటిని తన సేవకులకు అప్ప
గించి, ఒక మంద తర్వాత ఇంకో మంద పంపిస్తూ
తన సేవకులతో ఇలా అన్నాడు: “మీరు నాకన్నా
ముందు వాగు దాటండి. మందకీ మందకీ
మధ్య కాస్త దూరం ఉండేలా చూసుకోండి.”

**31వ అధ్యా.**
a ఆది 31:44, 45
b ఆది 17:1, 7
c ఆది 31:42
d ఆది 31:28
e ఆది 24:59, 60
f ఆది 27:43; ఆది 28:2

**32వ అధ్యా.**
g ఆది 27:39; ఆది 36:8; ద్వితీ 2:5; యెహో 24:4
h ఆది 25:30
i ఆది 31:41
j ఆది 30:43; ఆది 33:11

**2వ వరుస**
a ఆది 33:1, 2
b ఆది 27:41; ఆది 32:11
c ఆది 31:3, 13
d ఆది 28:15; కీర్త 100:5
e ఆది 28:10; ఆది 30:43; ఆది 32:7
f కీర్త 34:4
g ఆది 27:41
h ఆది 28:14; ఆది 46:2, 3; నిర్గ 1:7; నిర్గ 32:13; అపొ 7:17
i ఆది 33:10
j ఆది 30:43

31:55 *అక్ష., “కుమారుల్ని.” 32:2 *“రెండు శిబిరాలు” అని అర్థం. 32:4 *లేదా “పరదేశిగా నివసించాను.”

32:12 *అక్ష., “విత్తనాన్ని.”

17 అతను మొదటి సేవకునితో ఇలా అన్నాడు:
“ఒకవేళ మా అన్న ఏశావు నిన్ను కలిసి,
‘నువ్వు ఎవరి మనిషివి, ఎక్కడికి వెళ్తున్నావు, నీ
ముందు వెళ్తున్న ఈ మంద ఎవరిది?’ అని
అడిగితే, 18 నువ్వు ఇలా చెప్పాలి: ‘నేను నీ
సేవకుడైన యాకోబు మనిషిని. ఇవి నా ప్రభు
వైన ఏశావుకు అతను పంపించిన బహుమతి.[a]
అతను కూడా మా వెనక వస్తున్నాడు.’ ”
19 అతను రెండో సేవకునికి, మూడో సేవకు
నికి, అలాగే ఆ మందల వెనక నడుస్తున్న వాళ్లం
దరికీ ఇలా చెప్పాడు: “ఏశావును కలిసినప్పుడు
మీరు కూడా ఇలాగే చెప్పాలి. 20 అంతేకాదు,
‘నీ సేవకుడైన యాకోబు మా వెనక వస్తున్నాడు’
అని చెప్పాలి.” ఎందుకంటే ‘నా కన్నా ముందు
ఒక బహుమతి పంపించి నేను అతన్ని శాంతింప
జేస్తే,[b] తర్వాత నేను అతన్ని కలిసినప్పుడు,
నన్ను దయతో చేర్చుకుంటాడు’ అని యాకోబు
అనుకున్నాడు. 21 కాబట్టి, బహుమతి తీసు
కెళ్లినవాళ్లు అతని కన్నా ముందు వాగు దాటారు,
అతను మాత్రం ఆ రాత్రి శిబిరంలోనే ఉండి
పోయాడు.

22 రాత్రిపూట అతను లేచి తన ఇద్దరు
భార్యల్ని,[c] తన ఇద్దరు సేవకురాళ్లను,[d] చిన్న
పిల్లలైన తన 11 మంది కుమారుల్ని తీసు
కొని యబ్బోకు[e] రేవు* దాటాడు. 23 అతను
వాళ్లను తీసుకొని ఆ వాగు దాటించాడు, ఆ
తర్వాత తనకున్న ప్రతీ వస్తువును తీసుకొచ్చాడు.
24 చివరికి యాకోబు ఒక్కడే మిగిలి
పోయాడు. అప్పుడు ఒక వ్యక్తి* వచ్చి తెల్లారే
వరకు యాకోబుతో కుస్తీ పడుతూ ఉన్నాడు.[f]
25 అతను యాకోబు మీద గెలవలేదని గమ
నించినప్పుడు, అతను యాకోబు తుంటి గూటిని
ముట్టుకున్నాడు; యాకోబు అతనితో కుస్తీ పడు
తున్నప్పుడు యాకోబు తుంటి గూడు పక్కకు
జరిగింది.[g] 26 తర్వాత అతను యాకోబుతో,
“తెల్లవారుతోంది, నన్ను వెళ్లనివ్వు” అన్నాడు.
అందుకు యాకోబు, “నువ్వు నన్ను దీవించే వరకు
నిన్ను వెళ్లనివ్వను” అన్నాడు.[h] 27 అప్పుడు

32:22 *అంటే, నదిని నడుస్తూ దాటగలిగేలా లోతు తక్కువ ఉన్న ప్రదేశం. 32:24 *మానవ శరీరం ధరించిన దేవదూతను సూచిస్తోంది.

**32వ అధ్యా.**
a ఆది 33:8
b ఆది 43:11; 1స 25:18
c ఆది 29:30; రూతు 4:11
d ఆది 30:3, 9
e ద్వితీ 3:16; యెహో 12:2; న్యా 11:13
f హోషే 12:3
g ఆది 32:31, 32
h హోషే 12:4

**2వ వరుస**
a ఆది 35:10
b హోషే 12:3
c న్యా 13:17, 18
d ఆది 16:7, 13; న్యా 6:22; యోహా 1:18
e 1రా 12:25
f ఆది 32:25

**33వ అధ్యా.**
g ఆది 32:6
h ఆది 32:22
i ఆది 30:7, 12
j ఆది 30:19
k ఆది 30:22-24

అతను యాకోబును, “నీ పేరేంటి?” అని అడి
గాడు. అందుకు అతను “యాకోబు” అని
చెప్పాడు. 28 అప్పుడు అతను యాకోబుతో,
“ఇకమీదట నీ పేరు యాకోబు కాదు, ఇశ్రా
యేలు.*[a] ఎందుకంటే నువ్వు దేవునితో,
మనుషులతో పోరాడావు,[b] చివరికి గెలి
చావు” అన్నాడు. 29 అప్పుడు యాకోబు
అతన్ని, “దయచేసి, నీ పేరేంటో చెప్పు” అని
అడిగాడు. కానీ అతను, “నువ్వు నా పేరు
ఎందుకు తెలుసుకోవాలని అనుకుంటున్నావు?”[c]
అన్నాడు. ఆ తర్వాత అక్కడ యాకోబును దీవిం
చాడు. 30 కాబట్టి యాకోబు, “నేను ముఖా
ముఖిగా దేవుణ్ణి చూశాను, అయినా నేను
ప్రాణాలతో బయటపడ్డాను”[d] అంటూ ఆ
చోటుకు పెనీయేలు*[e] అని పేరు పెట్టాడు.
31 యాకోబు పెనూయేలు* దాటిన వెంటనే
సూర్యోదయం అయ్యింది. అయితే, తుంటికి తగి
లిన దెబ్బవల్ల అతను కుంటుకుంటూ నడి
చాడు.[f] 32 అందుకే, నేటివరకు ఇశ్రాయేలీ
యులు తుంటి గూటి మీద ఉన్న తొడ నరాన్ని
తినరు. ఎందుకంటే ఆ వ్యక్తి యాకోబు తుంటి
గూటి మీద ఉన్న తొడ నరాన్ని ముట్టుకున్నాడు.

**33** యాకోబు తల ఎత్తి చూసినప్పుడు
ఏశావు రావడం గమనించాడు. అతని
తోపాటు 400 మంది మనుషులు ఉన్నారు.[g]
కాబట్టి యాకోబు తమ పిల్లల్ని దగ్గర ఉంచు
కోమని లేయాకు, రాహేలుకు, ఇద్దరు సేవకు
రాళ్లకు చెప్పాడు.[h] 2 అతను సేవకురాళ్లను,
వాళ్ల పిల్లల్ని ముందు ఉంచాడు;[i] వాళ్ల వెనక
లేయాను, ఆమె పిల్లల్ని ఉంచాడు;[j] చివర్లో రాహే
లును,[k] యోసేపును ఉంచాడు. 3 తర్వాత
అతను వాళ్లందరి కన్నా ముందు నడుస్తూ, తన
అన్నను సమీపిస్తుండగా ఏడుసార్లు నేలకు వంగి
నమస్కారం చేశాడు.

4 అయితే ఏశావు అతన్ని కలవడానికి పరు
గెత్తుకుంటూ వచ్చి, అతన్ని కౌగిలించుకొని
ముద్దు పెట్టుకున్నాడు. వాళ్లిద్దరు చాలా ఏడ్చారు.

32:28 *“దేవునితో పోరాడేవాడు (పట్టువదలని వాడు)” లేదా “దేవుడు పోరాడతాడు” అని అర్థం. 32:30 *“దేవుని ముఖం” అని అర్థం. 32:31 *లేదా “పెనీయేలు.”

5 ఏశావు తల ఎత్తి ఆ స్త్రీలను, పిల్లల్ని
చూసి, “నీతో ఉన్న వీళ్లంతా ఎవరు?” అని
అడిగాడు. అందుకు యాకోబు, “నీ సేవకునికి
దేవుడు అనుగ్రహించిన పిల్లలు”[a] అని చెప్పాడు.
6 అప్పుడు ఆ సేవకురాళ్లు తమ పిల్లలతో
పాటు ముందుకొచ్చి, వంగి నమస్కారం చేశారు.
7 తర్వాత లేయా, ఆమె పిల్లలు ముందుకొచ్చి,
వంగి నమస్కారం చేశారు. వాళ్ల తర్వాత రాహేలు,
యోసేపు ముందుకొచ్చి, వంగి నమస్కారం
చేశారు.[b]

8 ఏశావు, “నాకు ఎదురొచ్చిన ఈ మను
షుల్ని, మందల్ని ఎందుకు పంపించావు?”[c] అని
అడిగాడు. దానికి యాకోబు, “నా ప్రభువు దయ
పొందడానికి”[d] అని చెప్పాడు. 9 అప్పుడు
ఏశావు, “తమ్ముడూ, నాకు చాలా ఆస్తి ఉంది.[e]
నీవి నీ దగ్గరే ఉంచుకో” అన్నాడు. 10 కానీ
యాకోబు ఇలా అన్నాడు: “దయచేసి అలా
అనకు. నేను నీ దయ పొందితే, నేను ఇచ్చే
ఈ బహుమతి నువ్వు తీసుకోవాలి. ఎందుకంటే
నీ ముఖం చూడాలని నేను ఇది తీసుకొచ్చాను.
ఇప్పుడు నేను నీ ముఖం చూశాను, నీ ముఖం
చూస్తే నాకు దేవుని ముఖం చూసినట్టు అని
పిస్తోంది. ఎందుకంటే నువ్వు నన్ను సంతో
షంగా చేర్చుకున్నావు.[f] 11 దయచేసి, నిన్ను
దీవించడానికి నేను తెచ్చిన ఈ బహుమతిని
తీసుకో.[g] ఎందుకంటే దేవుడు నాపై అనుగ్రహం
చూపించాడు, నాకు కావాల్సినవన్నీ నా దగ్గర
ఉన్నాయి.”[h] అతను పదేపదే బ్రతిమాలడంతో
ఏశావు దాన్ని తీసుకున్నాడు.

12 తర్వాత ఏశావు, “పద, మనం ఇక్కడి
నుండి వెళ్దాం. నేను నీకు ముందుగా
వెళ్తాను” అన్నాడు. 13 దానికి యాకోబు
ఇలా అన్నాడు: “నా ప్రభువా, నా పిల్లలు
చాలా చిన్నవాళ్లనీ బలహీనులనీ[i] నా దగ్గర
పాలిచ్చే గొర్రెలు, పశువులు కూడా ఉన్నాయనీ
నీకు తెలుసు. వాటిని ఒక్కరోజు వేగంగా నడిపిం
చినా, మందంతా చచ్చిపోతుంది. 14 కాబట్టి
నా ప్రభువా, దయచేసి నువ్వు నాకు ముందుగా
వెళ్లు. నేను నా మందకు, పిల్లలకు ఏమీ కాకుండా
నెమ్మదిగా నడిపించుకుంటూ శేయీరులో[j] ఉన్న
నా ప్రభువు దగ్గరికి వస్తాను.” 15 తర్వాత
ఏశావు, “దయచేసి, నా మనుషుల్లో కొందర్ని
నీ దగ్గర వదిలి వెళ్లనివ్వు” అన్నాడు. దానికి
యాకోబు, “అలా ఎందుకు? నా ప్రభువు దయ
నా మీద ఉంటే చాలు” అన్నాడు. 16 కాబట్టి
ఆ రోజు ఏశావు బయల్దేరి తిరిగి శేయీరుకు వెళ్లి
పోయాడు.

17 యాకోబు సుక్కోతుకు[a] వెళ్లి, అక్కడ తన
కోసం ఒక ఇల్లు కట్టుకున్నాడు, తన మంద
కోసం పశువుల సాలలు కట్టించాడు. అందుకే ఆ
చోటుకు సుక్కోతు* అని పేరు పెట్టాడు.

18 యాకోబు పద్దనరాము[b] నుండి ప్రయాణ
మైన తర్వాత, కనాను దేశంలోని[c] షెకెము[d] నగ
రానికి సురక్షితంగా చేరుకొని, దానికి దగ్గర్లో
డేరాలు వేసుకున్నాడు. 19 తర్వాత అతను
తాను డేరా వేసుకున్న చోట కొంత భూమిని
హమోరు కుమారుల దగ్గర 100 వెండి రూక
లకు కొన్నాడు.[e] హమోరు కుమారుల్లో షెకెము
ఒకడు. 20 అక్కడ యాకోబు ఒక బలిపీఠం
కట్టి, దానికి ‘దేవుడు, ఇశ్రాయేలు దేవుడు’ అని
పేరు పెట్టాడు.[f]

**34** యాకోబు, లేయాల కూతురు దీనా[g] ఆ
దేశంలోని అమ్మాయిలతో[h] సమయం
గడపడానికి* వెళ్తూ ఉండేది. 2 ఆ దేశ ప్రధా
నుల్లో హివ్వీయుడైన[i] హమోరు ఒకడు. అతని
కుమారుడు షెకెము దీనాను చూసినప్పుడు
ఆమెను తీసుకెళ్లి, ఆమెతో పడుకొని, ఆమెను
చెరిచాడు. 3 అతను యాకోబు కూతురు దీనా
మీద మనసు పారేసుకున్నాడు. అతను ఆ
యువతిని ప్రేమించి, ఆమెను ఒప్పించేలా*
మాట్లాడాడు. 4 చివరికి షెకెము, “ఈ యువ
తితో నాకు పెళ్లి చేయి” అని వాళ్ల నాన్న హమో
రును[j] అడిగాడు.

5 షెకెము తన కూతురు దీనాను చెరిపాడనే
సంగతి యాకోబుకు తెలిసింది. ఆ సమయంలో
అతని కుమారులు అతని మందను కాస్తూ పచ్చిక
మైదానంలో ఉన్నారు. కాబట్టి వాళ్లు ఇంటికి
వచ్చే వరకు యాకోబు ఆ సంగతి గురించి ఎవ్వ
రికీ చెప్పలేదు. 6 తర్వాత షెకెమువాళ్ల నాన్న

33:17 *“పర్ణశాలలు; ఆశ్రయాలు” అని అర్థం.
34:1 *లేదా “అమ్మాయిల్ని చూడడానికి.” 34:3
*లేదా “ఆమె మనసు గెలుచుకునేలా.”

33వ అధ్యా.
a ఆది 32:22; కీర్త 127:3
b ఆది 33:2
c ఆది 32:16
d ఆది 32:4, 5
e ఆది 36:6, 7
f ఆది 32:11, 20
g ఆది 32:13-15
h ఆది 30:43
i ఆది 31:17
j ఆది 32:3

2వ వరుస
a యెహో 13:24, 27; 1రా 7:46
b ఆది 25:20; ఆది 28:6
c ఆది 10:19; ఆది 12:6
d యెహో 24:1
e యెహో 24:32; అపొ 7:15, 16
f ఆది 35:1, 7

34వ అధ్యా.
g ఆది 30:19, 21; ఆది 46:15
h ఆది 26:34, 35; ఆది 27:46
i ద్వితీ 7:1; 1ది 1:13-15
j ఆది 33:18, 19

హమోరు యాకోబుతో మాట్లాడడానికి వెళ్లాడు.
7 అయితే యాకోబు కుమారులు ఆ సంగతి
గురించి విని, వెంటనే పచ్చిక మైదానం నుండి తిరి
గొచ్చారు. అతను చేయకూడని పని చేసి[a] అంటే
యాకోబు కూతురితో పడుకొని ఇశ్రాయేలును
అవమానించాడు కాబట్టి వాళ్లు బాగా నొచ్చు
కున్నారు, వాళ్లకు చాలా కోపం వచ్చింది.[b]

8 హమోరు వాళ్లతో ఇలా అన్నాడు: “మా
అబ్బాయి షెకెము మీ కూతుర్ని ఎంతగానో కోరు
కుంటున్నాడు. దయచేసి, ఆమెను అతనికిచ్చి
పెళ్లి చేయండి. 9 మాతో పెళ్లి సంబంధాలు
కలుపుకోండి. మీ కూతుళ్లను మాకు ఇవ్వండి,
మా కూతుళ్లను మీరు తీసుకోండి.[c] 10 ఇదిగో,
మా దేశమంతా మీ ముందు ఉంది. మాతోపాటు
నివసించండి, ఇక్కడే వ్యాపారం చేయండి, స్థిర
పడండి.” 11 తర్వాత షెకెము దీనావాళ్ల
నాన్నతో, సహోదరులతో ఇలా అన్నాడు: “నా
మీద అనుగ్రహం చూపించండి, మీరు నన్ను ఏమి
అడిగినా ఇస్తాను. 12 కట్న* కానుకలు[d]
ఎంతైనా అడగండి, ఇవ్వడానికి నేను సిద్ధమే.
మీ అమ్మాయిని నాకు ఇచ్చి పెళ్లి చేయండి చాలు.”

13 షెకెము తమ సహోదరి దీనాను చెరి
చాడు కాబట్టి యాకోబు కుమారులు షెకెముకు,
వాళ్ల నాన్న హమోరుకు మోసపూరితంగా జవా
బిచ్చారు. 14 యాకోబు కుమారులు వాళ్లతో
ఇలా అన్నారు: “అది కుదరకపోవచ్చు, సున్నతి
చేయించుకోని వ్యక్తికి[e] మా సహోదరిని ఇచ్చి
పెళ్లి చేయలేం, ఎందుకంటే అది మాకు అవ
మానం. 15 అయితే ఈ ఒక్క షరతు
మీద మేము ఒప్పుకోగలం: మీరు కూడా
మాలా అవ్వాలి, మీ పురుషులందరూ సున్నతి
చేయించుకోవాలి.[f] 16 అప్పుడు మేము మా
కూతుళ్లను మీకు ఇస్తాం, మీ కూతుళ్లను మేము
చేసుకుంటాం. మేము మీతోపాటు నివసించి, ఒకే
జనం అవుతాం. 17 కానీ మేము చెప్పినట్టు
మీరు సున్నతి చేయించుకోకపోతే, మా సహోద
రిని తీసుకొని వెళ్లిపోతాం.”

18 వాళ్ల మాటలు హమోరుకు,[g] అతని
కుమారుడు షెకెముకు[h] నచ్చాయి. 19 ఆ
యువకుడు వాళ్లు చెప్పినట్టు చేయడానికి వెంటనే
చర్యలు తీసుకున్నాడు.[a] ఎందుకంటే అతను
యాకోబు కూతుర్ని చాలా ఇష్టపడ్డాడు; అంతే
కాదు అతను వాళ్ల నాన్న ఇంటివాళ్లందరిలో
అత్యంత గౌరవనీయుడు.

20 కాబట్టి హమోరు, అతని కుమారుడు
షెకెము వాళ్ల నగర ద్వారం దగ్గరికి వెళ్లి, నగరం
లోని పురుషులతో[b] ఇలా అన్నారు: 21 “ఈ
ప్రజలు మనతో శాంతిగా ఉండాలనుకుంటు
న్నారు. వాళ్లను మన దేశంలో ఉండనిద్దాం,
ఇక్కడ వ్యాపారం చేసుకోనిద్దాం, ఎందుకంటే
మన దేశం వాళ్లకు కూడా సరిపోయేంత
పెద్దది. వాళ్ల కూతుళ్లను మనం పెళ్లి చేసుకో
వచ్చు, మన కూతుళ్లను వాళ్లకు ఇవ్వవచ్చు.[c]
22 వాళ్లు మన మధ్య నివసించి ఒకే జనం అవ్వ
డానికి ఈ ఒక్క షరతు పెట్టారు: వాళ్లలాగే మనలో
ప్రతీ పురుషుడు సున్నతి చేయించుకోవాలి.[d]
23 తర్వాత వాళ్ల ఆస్తిపాస్తులు, పశువులు అన్నీ
మనవే కదా? కాబట్టి వాళ్లు మనతో పాటు
నివసించేలా వాళ్ల షరతుకు ఒప్పుకుందాం.”
24 అతని నగర ద్వారం గుండా వెళ్లేవాళ్లంతా
హమోరు మాట, అతని కుమారుడు షెకెము
మాట విన్నారు. ఆ నగర ద్వారం గుండా బయ
టికి వెళ్తున్న పురుషులందరూ సున్నతి చేయిం
చుకున్నారు.

25 అయితే మూడో రోజున, ఆ పురుషులు
ఇంకా నొప్పితో బాధపడుతున్నప్పుడు, యాకోబు
ఇద్దరు కుమారులు అంటే దీనా సహోదరులైన[e]
షిమ్యోను, లేవి తమ కత్తులు తీసుకొని ఎవరికీ
అనుమానం రాకుండా నగరంలోకి ప్రవేశించి,
ప్రతీ పురుషుణ్ణి చంపేశారు.[f] 26 వాళ్లు హమో
రును, అతని కుమారుడు షెకెమును కత్తితో
చంపి, తమ సహోదరి దీనాను షెకెము ఇంటి
నుండి తీసుకెళ్లిపోయారు. 27 యాకోబు
మిగతా కుమారులు చచ్చిపడివున్న వాళ్ల దగ్గ
రికి వచ్చి నగరాన్నంతా దోచుకున్నారు, ఎందు
కంటే వాళ్లు తమ సహోదరిని అపవిత్ర
పర్చారు.[g] 28 యాకోబు కుమారులు వాళ్ల
మందల్ని, పశువుల్ని, గాడిదల్ని, అలాగే నగ
రంలో, పొలంలో ఉన్నదంతా తీసుకెళ్లిపోయారు.
29 అంతేకాదు వాళ్ల ఆస్తిపాస్తులన్నీ తీసుకుపో
యారు; వాళ్ల చిన్నపిల్లలందర్నీ, వాళ్ల భార్యల్ని

34:12 *లేదా “కన్యాశుల్కం.”

**34వ అధ్యా.**
a హెబ్రీ 13:4
b 2స 13:22
c ఆది 24:2, 3
d ఆది 24:53; హోషే 3:2
e ఆది 17:9, 12
f ఆది 17:10
g ఆది 33:18, 19
h ఆది 34:2

**2వ వరుస**
a ఆది 34:15
b జెక 8:16
c ఆది 34:8, 9
d ఆది 17:11
e ఆది 46:15
f ఆది 49:5-7
g ఆది 34:2

చెరపట్టుకుపోయారు; వాళ్ల ఇళ్లలో ఉన్నదంతా
దోచుకున్నారు.
30 అప్పుడు షిమ్యోనుతో, లేవితో[a] యాకోబు
ఇలా అన్నాడు: “ఈ దేశవాసులైన కనానీయులు,
పెరిజ్జీయులు నన్ను అసహ్యించుకునేలా చేసి,
మీరు నా మీదికి పెద్ద కష్టం తెచ్చిపెట్టారు. నా
దగ్గర కొద్దిమందే ఉన్నారు. ఖచ్చితంగా వాళ్లం
దరూ ఒక్కటై నా మీద దాడి చేస్తారు; అప్పుడు
నేను నాశనమౌతాను, నా కుటుంబం నాశనమౌ
తుంది.” 31 దానికి వాళ్లు, “ఎవరైనా వేశ్యతో
వ్యవహరించినట్టు మా చెల్లితో వ్యవహరించ
వచ్చా?” అన్నారు.

**35** తర్వాత దేవుడు యాకోబుతో ఇలా
అన్నాడు: “లేచి, బేతేలుకు[b] వెళ్లి
అక్కడ నివసించు. నువ్వు నీ అన్న ఏశావు నుండి
పారిపోతున్నప్పుడు[c] నీకు కనిపించిన సత్యదేవు
నికి అక్కడ ఒక బలిపీఠం కట్టు.”
2 అప్పుడు యాకోబు తన ఇంటివాళ్లకు, తన
దగ్గరున్న వాళ్లందరికీ ఇలా చెప్పాడు: “మీ మధ్య
ఉన్న అన్యదేవతల విగ్రహాల్ని తీసిపారేయండి.[d]
మిమ్మల్ని మీరు శుద్ధి చేసుకోండి, మీ బట్టలు
మార్చుకోండి. 3 మనం లేచి, బేతేలుకు వెళ్దాం.
నేను కష్టాల్లో ఉన్నప్పుడు నా ప్రార్థనకు జవా
బిచ్చి, నేను వెళ్లిన ప్రతీచోట* నాకు తోడుగా
ఉన్న సత్యదేవునికి[e] అక్కడ నేను ఒక బలిపీఠం
కడతాను.” 4 కాబట్టి వాళ్లు తమ దగ్గరున్న
అన్యదేవతల విగ్రహాలన్నిటినీ, తమ చెవులకు
ఉన్న పోగుల్ని యాకోబుకు ఇచ్చారు. అతను
వాటిని షెకెముకు దగ్గర్లో ఉన్న పెద్ద చెట్టు కింద
పాతిపెట్టాడు.*
5 వాళ్లు ప్రయాణమై వెళ్తున్నప్పుడు, చుట్టు
పక్కల నగరాల వాళ్లకు దేవుడు భయం పుట్టిం
చాడు. అందువల్ల వాళ్లు యాకోబు కుమారుల్ని
వెంటాడలేదు. 6 చివరికి యాకోబు, అతనితో
పాటు ఉన్నవాళ్లంతా కనాను దేశంలోని లూజుకు[f]
అంటే బేతేలుకు చేరుకున్నారు. 7 అతను
అక్కడ ఒక బలిపీఠం కట్టి, ఆ చోటుకు ఏల్‌-
బేతేలు* అని పేరు పెట్టాడు. ఎందుకంటే అతను
తన అన్న దగ్గర నుండి పారిపోతున్నప్పుడు
అక్కడ సత్యదేవుడు తనను తాను అతనికి
బయల్పర్చుకున్నాడు.[a] 8 తర్వాత రిబ్కా దాది
దెబోరా[b] చనిపోయింది. ఆమెను బేతేలుకు దిగు
వన సింధూర చెట్టు కింద పాతిపెట్టారు. కాబట్టి
అతను దానికి అల్లోను-బాకూత్* అని పేరు
పెట్టాడు.
9 యాకోబు పద్దనరాము నుండి వస్తున్న
ప్పుడు దేవుడు అతనికి ఇంకొకసారి కనిపించి,
అతన్ని దీవించాడు. 10 దేవుడు అతనితో
ఇలా అన్నాడు: “నీ పేరు యాకోబు.[c] ఇకమీదట
నీ పేరు యాకోబు కాదు, ఇశ్రాయేలు.” దాంతో
దేవుడు అతన్ని ఇశ్రాయేలు అని పిలవడం
మొదలుపెట్టాడు.[d] 11 దేవుడు అతనితో ఇంకా
ఇలా అన్నాడు: “నేను సర్వశక్తిగల దేవుణ్ణి.[e]
నువ్వు పిల్లల్ని కని, ఎక్కువమంది అవ్వు.
జనాలు, ఎన్నో గోత్రాలున్న పెద్ద సమూహం నీ
నుండి వస్తాయి.[f] రాజులు నీలో* నుండి వస్తారు.[g]
12 నేను అబ్రాహాముకు, ఇస్సాకుకు ఇచ్చిన
దేశాన్ని నీకు, నీ తర్వాత నీ సంతానానికి*
ఇస్తాను.”[h] 13 తర్వాత దేవుడు అతనితో
మాట్లాడిన చోటు నుండి పైకి వెళ్లిపోయాడు.
14 కాబట్టి దేవుడు తనతో మాట్లాడిన
చోట యాకోబు ఒక రాయిని స్మారక
చిహ్నంగా నిలబెట్టి, దానిమీద పానీయార్పణను,
తైలాన్ని పోశాడు.[i] 15 దేవుడు తనతో మాట్లా
డిన ఆ చోటును యాకోబు మళ్లీ బేతేలు అని
పిలిచాడు.[j]
16 తర్వాత వాళ్లు బేతేలు నుండి బయల్దే
రారు. వాళ్లు ఎఫ్రాత్‌కు కాస్త దూరంలో
ఉండగానే రాహేలుకు పురిటినొప్పులు మొద
లయ్యాయి, ప్రసవం ఆమెకు చాలా కష్ట
మైంది. 17 బిడ్డను కనడానికి ఆమె కష్టపడు
తుండగా, మంత్రసాని ఆమెతో, “భయపడకు,
ఈ కుమారుణ్ణి కూడా నువ్వు కంటావు”[k] అంది.
18 అయితే రాహేలు ప్రాణం పోతుండగా చివరి
క్షణాల్లో తన పిల్లవాడికి బెనోని* అని పేరు
పెట్టింది, కానీ అతని తండ్రి బెన్యామీను#[l] అని

**35:3** *లేదా “మార్గంలో.” **35:4** *లేదా “దాచి పెట్టాడు.” **35:7** *“బేతేలు దేవుడు” అని అర్థం.

**35:8** *“ఏడ్పు సింధూర చెట్టు” అని అర్థం. **35:11** *అక్ష., “నీ గర్భవాసం.” **35:12** *అక్ష., “విత్తనానికి.” **35:18** *“నా దుఃఖ పుత్రుడు” అని అర్థం. #“కుడిచేతి పుత్రుడు” అని అర్థం.

**34వ అధ్యా.**
a ఆది 49:5

**35వ అధ్యా.**
b ఆది 28:19; ఆది 31:13
c ఆది 27:42-44
d ఆది 31:19; ద్వితీ 5:7; యెహో 23:7; 1కొ 10:14
e ఆది 28:13, 15; ఆది 31:42
f ఆది 28:19

**2వ వరుస**
a ఆది 28:20-22
b ఆది 24:59
c ఆది 25:26; ఆది 27:36
d ఆది 32:28
e ఆది 17:1; నిర్గ 6:3; ప్రక 15:3
f ఆది 48:3, 4
g ఆది 17:5, 6; యోహా 12:13
h ఆది 15:18; ద్వితీ 34:4
i ఆది 28:18
j ఆది 28:19
k ఆది 30:22-24
l ఆది 46:21; ఆది 49:27; ద్వితీ 33:12

పేరు పెట్టాడు. **19** చివరికి రాహేలు చనిపో
యింది. ఆమెను ఎఫ్రాత్‌కు వెళ్లే దారిలో,
అంటే బేత్లెహేముకు[a] వెళ్లే దారిలో పాతిపెట్టారు.
**20** యాకోబు ఒక రాయి తీసుకొని ఆమె సమాధి
మీద స్మారక చిహ్నంగా నిలబెట్టాడు; నేటికీ
అది రాహేలు సమాధికి గుర్తుగా ఉంది.

**21** తర్వాత ఇశ్రాయేలు అక్కడి నుండి ప్రయా
ణమై వెళ్లి, ఏదెరు బురుజు అవతల కొంతదూ
రంలో డేరా వేసుకున్నాడు. **22** ఇశ్రాయేలు
ఆ ప్రాంతంలో నివసిస్తున్నప్పుడు ఒకరోజు,
రూబేను వెళ్లి వాళ్ల నాన్న ఉపపత్ని
బిల్హాతో పడుకున్నాడు. ఆ విషయం ఇశ్రాయే
లుకు తెలిసింది.[b]

యాకోబుకు మొత్తం 12 మంది కుమారులు.
**23** లేయా ద్వారా పుట్టిన కుమారులు ఎవ
రంటే: యాకోబు పెద్ద కుమారుడు రూబేను,[c]
తర్వాత షిమ్యోను, లేవి, యూదా, ఇశ్శాఖారు,
జెబూలూను. **24** రాహేలు ద్వారా పుట్టిన
కుమారులు ఎవరంటే: యోసేపు, బెన్యా
మీను. **25** రాహేలు సేవకురాలైన బిల్హా ద్వారా
పుట్టిన కుమారులు ఎవరంటే: దాను, నఫ్తాలి.
**26** లేయా సేవకురాలైన జిల్పా ద్వారా
పుట్టిన కుమారులు ఎవరంటే: గాదు, ఆషేరు.
వీళ్లంతా యాకోబుకు పద్దనరాములో పుట్టిన
కుమారులు.

**27** యాకోబు చివరికి మమ్రేలో వాళ్ల నాన్న
ఉన్న చోటికి వచ్చాడు.[d] అది కిర్యతర్బాలో అంటే
హెబ్రోనులో ఉంది. అబ్రాహాము, ఇస్సాకులు పర
దేశులుగా నివసించింది అక్కడే.[e] **28** ఇస్సాకు
మొత్తం 180 ఏళ్లు బ్రతికాడు.[f] **29** అలా
ఇస్సాకు చాలా ఏళ్లు బ్రతికి, మంచి వృద్ధాప్యంలో
సంతృప్తితో తుదిశ్వాస విడిచాడు; తన ప్రజల
దగ్గరికి చేర్చబడ్డాడు.* అతని కుమారులు
ఏశావు, యాకోబు అతన్ని పాతిపెట్టారు.[g]

**36** ఇది ఏశావు చరిత్ర. ఇతనికి ఎదోము[h]
అనే పేరు కూడా ఉంది.

**2** ఏశావు ఆదా,[i] అహోలీబామా అనే కనాను
స్త్రీలను పెళ్లి చేసుకున్నాడు. ఆదా హిత్తీయు
డైన ఏలోను కూతురు;[j] అహోలీబామా[k] హివ్వీ
యుడైన సిబ్యోను మనవరాలు, అనా కూతురు.
**3** ఇష్మాయేలు కూతురు బాశెమతును[a] కూడా
ఏశావు పెళ్లి చేసుకున్నాడు. ఆమె నెబాయోతు
సహోదరి.[b]

**4** ఆదా ఏశావుకు ఎలీఫజును కన్నది;
బాశెమతు రగూయేలును కన్నది.

**5** అహోలీబామా యూషును, యాలా
మును, కోరహును[c] కన్నది.

వీళ్లు కనాను దేశంలో ఏశావుకు పుట్టిన
కుమారులు. **6** తర్వాత ఏశావు తన భార్యల్ని,
కుమారుల్ని, కూతుళ్లను, తన ఇంటివాళ్లం
దర్నీ, తన మందను, తనకున్న ఇతర జంతు
వులన్నిటినీ, కనాను దేశంలో తాను సంపా
దించిన ఆస్తంతటినీ[d] తీసుకొని తన తమ్ముడు
యాకోబు నివసిస్తున్న చోటుకు కొంతదూరంలో
ఉన్న మరో ప్రాంతానికి వెళ్లాడు.[e] **7** వాళ్లకు
ఎన్ని ఆస్తిపాస్తులు ఉన్నాయంటే, వాళ్లిద్దరూ ఒకే
చోట ఉండడం కుదరలేదు; వాళ్ల మందల కార
ణంగా, వాళ్లు నివసిస్తున్న* ఆ ప్రాంతం వాళ్లిద్దరూ
జీవనం సాగించడానికి సరిపోలేదు. **8** కాబట్టి
ఏశావు శేయీరు కొండ ప్రాంతంలో[f] నివాసం
ఏర్పర్చుకున్నాడు. ఈ ఏశావే ఎదోము.[g]

**9** శేయీరు[h] కొండ ప్రాంతంలో నివసించే
ఎదోమీయుల మూలపురుషుడైన ఏశావు
చరిత్ర ఇది.

**10** ఇవి ఏశావు కుమారుల పేర్లు: ఏశావు
భార్య ఆదా కుమారుడు ఎలీఫజు; ఏశావు భార్య
బాశెమతు కుమారుడు రగూయేలు.[i]

**11** ఎలీఫజు కుమారులు: తేమాను,[j]
ఓమారు, సెపో, గాతాము, కనజు.[k]
**12** ఏశావు కుమారుడైన ఎలీఫజు ఉపపత్ని
పేరు తిమ్నా. ఆమె ఎలీఫజుకు అమాలేకును[l]
కన్నది. వీళ్లు ఏశావు భార్య ఆదా మనవళ్లు.*
**13** రగూయేలు కుమారులు: నహతు,
జెరహు, షమ్మా, మిజ్జ. వీళ్లు ఏశావు భార్య
బాశెమతు[m] మనవళ్లు.*

**14** సిబ్యోను మనవరాలూ, అనా కూతురూ
అయిన అహోలీబామా కుమారులు: యూషు,

**35వ అధ్యా.**
a ఆది 48:7; మీకా 5:2; మత్త 2:6
b ఆది 49:3, 4; 1ది 5:1
c ఆది 49:3
d ఆది 31:17, 18
e ఆది 15:13; హెబ్రీ 11:9
f ఆది 25:20, 26
g ఆది 49:30, 31

**36వ అధ్యా.**
h ఆది 25:30; యెహె 25:12, 13; రోమా 9:13
i ఆది 36:10
j ఆది 26:34
k ఆది 36:18

**2వ వరుస**
a ఆది 36:17
b ఆది 25:13; ఆది 28:9
c 1ది 1:35
d ఆది 33:9
e ఆది 27:39; ఆది 32:3
f ఆది 14:6; ద్వితీ 2:5
g ఆది 25:30
h ద్వితీ 2:12
i 1ది 1:35
j ఆది 36:34
k ఆది 36:40, 42; 1ది 1:36
l నిర్గ 17:8; సం 13:29; సం 24:20; ద్వితీ 25:19; 1స 15:8; 1స 30:1
m ఆది 26:34

**35:29** *మరణాన్ని కావ్యరూపంలో ఇలా వర్ణించారు.

**36:7** *లేదా “పరదేశులుగా నివసిస్తున్న.” **36:12, 13** *అక్ష., “కుమారులు.”

యాలాము, కోరహు. ఏశావు భార్య అహోలీ
బామా వీళ్లను కన్నది.
15 ఏశావు కుమారుల్లో షేక్‌లు*[a] వీళ్లు.
ఏశావు పెద్ద కుమారుడైన ఎలీఫజు కుమారులు:
షేక్ తేమాను, షేక్ ఓమారు, షేక్ సెపో, షేక్
కనజు,[b] 16 షేక్ కోరహు, షేక్ గాతాము,
షేక్ అమాలేకు. వీళ్లు ఎదోము దేశంలో ఎలీఫజు
వంశంలోని షేక్‌లు.[c] వీళ్లు ఆదా మనవళ్లు.*
17 ఏశావు కుమారుడైన రగూయేలు కుమా
రులు: షేక్ నహతు, షేక్ జెరహు, షేక్ షమ్మా,
షేక్ మిజ్జ. వీళ్లు ఎదోము దేశంలో[d] రగూయేలు
వంశంలోని షేక్‌లు. వీళ్లు ఏశావు భార్య బాశెమతు
మనవళ్లు.*
18 చివరిగా, ఏశావు భార్య అహోలీబామా
కుమారులు: షేక్ యూషు, షేక్ యాలాము, షేక్
కోరహు. వీళ్లు అనా కూతురూ, ఏశావు భార్యా
అయిన అహోలీబామాకు పుట్టిన షేక్‌లు.
19 వీళ్లంతా ఏశావు కుమారులు, వాళ్ల నుండి
వచ్చిన షేక్‌లు. ఈ ఏశావే ఎదోము.[e]
20 హోరీయుడైన శేయీరు కుమారులు, ఆ
దేశ నివాసులు[f] వీళ్లు: లోతాను, శోబాలు,
సిబ్యోను, అనా,[g] 21 దిషోను, ఏసెరు,
దీషాను.[h] వీళ్లు ఎదోము దేశంలో హోరీయుల
షేక్‌లు, శేయీరు కుమారులు.
22 లోతాను కుమారులు: హోరీ,
హేమీము. లోతాను సహోదరి పేరు తిమ్నా.[i]
23 శోబాలు కుమారులు: అల్వాను, మాన
హతు, ఏబాలు, షెపో, ఓనాము.
24 సిబ్యోను[j] కుమారులు: అయ్యా, అనా.
ఈ అనా తన తండ్రి సిబ్యోనుకు చెందిన గాడి
దల్ని కాస్తున్నప్పుడు, అతనికి ఎడారిలో వేడి
నీళ్ల ఊటలు కనిపించాయి.
25 అనా పిల్లలు: కుమారుడు దిషోను,
కూతురు అహోలీబామా.
26 దిషోను కుమారులు: హెమ్దాను,
ఎష్బాను, ఇత్రాను, కెరాను.[k]
27 ఏసెరు కుమారులు: బిల్హాను, జవాను,
అకాను.

36:15 *షేక్ అంటే గోత్రపు పెద్ద. 36:16, 17 *అక్ష., "కుమారులు."

36వ అధ్యా.
a నిర్గ 15:15
b 1ది 1:53, 54
c 1ది 1:36
d సం 20:23 1రా 9:26
e ఆది 25:30 ఆది 32:3
f ఆది 14:6 ద్వితీ 2:12, 22
g 1ది 1:40
h 1ది 1:38
i 1ది 1:39
j ఆది 36:2
k 1ది 1:41

2వ వరుస
a 1ది 1:42
b 1ది 1:38
c సం 20:14
d ద్వితీ 17:14, 15 1స 10:19 1ది 1:43-50
e ఆది 25:1, 2 నిర్గ 2:15 సం 31:2
f 1ది 1:51-54
g ఆది 25:30 ఆది 36:8

28 దీషాను కుమారులు: ఊజు, అరాను.[a]
29 వీళ్లు హోరీయుల షేక్‌లు: షేక్ లోతాను,
షేక్ శోబాలు, షేక్ సిబ్యోను, షేక్ అనా,
30 షేక్ దిషోను, షేక్ ఏసెరు, షేక్ దీషాను.[b] వీళ్లు
శేయీరు దేశంలో హోరీయుల షేక్‌లు.
31 ఇశ్రాయేలీయుల్ని* ఏ రాజూ పరి
పాలించక ముందు ఎదోము దేశంలో పరిపా
లించిన రాజులు[c] వీళ్లు.[d] 32 బెయోరు కుమా
రుడు బెల ఎదోములో పరిపాలించాడు.
అతని నగరం పేరు దిన్హాబా. 33 బెల చని
పోయాక, అతని స్థానంలో బొస్రాకు చెందిన
జెరహు కుమారుడు యోబాబు రాజయ్యాడు.
34 యోబాబు చనిపోయాక, అతని స్థానంలో
తేమానీయుల దేశానికి చెందిన హుషాము
రాజయ్యాడు. 35 హుషాము చనిపోయాక,
అతని స్థానంలో బెదెదు కుమారుడైన హదదు
రాజయ్యాడు. మోయాబు ప్రాంతంలో మిద్యానీ
యుల్ని[e] ఓడించింది అతనే. హదదు నగరం పేరు
అవీతు. 36 హదదు చనిపోయాక, అతని
స్థానంలో మశ్రేకాకు చెందిన శమ్లా రాజయ్యాడు.
37 శమ్లా చనిపోయాక, నది తీరాన ఉన్న
రహెబోతుకు చెందిన షావూలు అతని స్థానంలో
రాజయ్యాడు. 38 షావూలు చనిపోయాక,
అతని స్థానంలో అక్బోరు కుమారుడైన బయల్-
హానాను రాజయ్యాడు. 39 అక్బోరు కుమా
రుడు బయల్-హానాను చనిపోయాక, అతని
స్థానంలో హదరు రాజయ్యాడు. అతని నగరం
పేరు పాయు, అతని భార్య పేరు మహేతబేలు.
ఆమె మత్రేదు కూతురు. మత్రేదు మేజాహాబు
కూతురు.
40 ఇవి వాళ్లవాళ్ల కుటుంబాలవారీగా,
ప్రాంతాలవారీగా ఏశావు నుండి వచ్చిన షేక్‌ల
పేర్లు: షేక్ తిమ్నా, షేక్ అల్వా, షేక్ యతేతు,[f]
41 షేక్ అహోలీబామా, షేక్ ఏలా, షేక్ పీనోను,
42 షేక్ కనజు, షేక్ తేమాను, షేక్ మిబ్సారు,
43 షేక్ మగ్దీయేలు, షేక్ ఈరాము. వీళ్లు తమ
దేశంలో తమతమ ప్రాంతాల వారీగా ఎదోము
లోని షేక్‌లు. ఎదోమీయుల మూలపురుషుడు
ఏశావు.[g]

36:31 *అక్ష., "ఇశ్రాయేలు కుమారుల్ని."

**37** యాకోబు తన తండ్రి పరదేశిగా
జీవించిన[a] కనాను దేశంలోనే నివసిం
చసాగాడు.
**2** ఇది యాకోబు చరిత్ర.
యోసేపుకు[b] 17 ఏళ్లున్నప్పుడు, అతను తన
తండ్రి భార్యలైన బిల్హా, జిల్పాల కుమారులతో[c]
కలిసి మందను కాసేవాడు.[d] ఒకసారి, అతను
వచ్చి వాళ్లు చేస్తున్న చెడ్డపనుల గురించి తన
తండ్రికి చెప్పాడు. **3** ఇశ్రాయేలు తన మిగతా
కుమారులందరి[e] కన్నా యోసేపును ఎక్కువగా
ప్రేమించాడు, ఎందుకంటే యోసేపు అతని ముసలి
తనంలో పుట్టిన కుమారుడు. యోసేపు కోసం
ఇశ్రాయేలు ఒక ప్రత్యేకమైన అంగీ* కూడా
తయారు చేయించాడు. **4** వాళ్ల నాన్న వాళ్లం
దరి కన్నా యోసేపునే ఎక్కువగా ప్రేమిం
చడం చూసి అతని సహోదరులు అతన్ని
ద్వేషించడం మొదలుపెట్టారు. దాంతో వాళ్లు
యోసేపుతో సరిగ్గా మాట్లాడలేకపోయేవాళ్లు.
**5** తర్వాత యోసేపుకు ఒక కల వచ్చింది,
అతను దాని గురించి తన సహోదరులకు
చెప్పాడు.[f] దాంతో వాళ్లు అతన్ని ఇంకా ఎక్కు
వగా ద్వేషించారు. **6** అతను వాళ్లతో ఇలా
అన్నాడు: “నాకు ఒక కల వచ్చింది,
అదేంటో చెప్తాను దయచేసి వినండి. **7** మన
మంతా పొలం మధ్యలో ఉండి పనల్ని* కడు
తుండగా, నా పన లేచి నిటారుగా నిలబడింది.
అప్పుడు మీ పనలన్నీ నా పన చుట్టూ చేరి,
దానికి వంగి నమస్కారం చేశాయి.”[g] **8** అతని
సహోదరులు అతనితో, “అంటే నువ్వు నిజంగా
మా మీద రాజువై, మాపై అధికారం చెలాయిం
చబోతున్నావా?”[h] అన్నారు. అతని కలల్ని బట్టి,
మాటల్ని బట్టి వాళ్లు అతన్ని ఇంకా ఎక్కువగా
ద్వేషించారు.
**9** తర్వాత అతనికి ఇంకో కల వచ్చింది.
అతను దాని గురించి తన సహోదరులకు చెప్తూ
ఇలా అన్నాడు: “నాకు ఇంకో కల వచ్చింది.
ఈసారి సూర్యుడు, చంద్రుడు, 11 నక్షత్రాలు నాకు
వంగి నమస్కారం చేస్తున్నాయి.”[i] **10** అతను
ఆ కలను వాళ్ల నాన్నకు, సహోదరులకు చెప్పి
నప్పుడు, వాళ్ల నాన్న అతన్ని గద్దించి, “నీ కలకు
అర్థమేంటి? నేను, మీ అమ్మ, నీ సహోదరులు
నిజంగా నీ దగ్గరికి వచ్చి నీకు వంగి నమస్కారం
చేస్తామా?” అన్నాడు. **11** అతని సహోద
రులు అతని మీద అసూయపడ్డారు.[a] వాళ్ల నాన్న
మాత్రం ఆ మాటను మనసులో ఉంచుకున్నాడు.
**12** ఒకసారి యోసేపు సహోదరులు షెకె
ముకు[b] దగ్గర్లో వాళ్ల నాన్న మందను మేప
డానికి వెళ్లారు. **13** తర్వాత ఇశ్రాయేలు
యోసేపుతో, “నీ సహోదరులు షెకెముకు దగ్గర్లో
మందల్ని కాస్తున్నారు కదా? నిన్ను కూడా వాళ్ల
దగ్గరికి పంపిస్తాను, రా” అన్నాడు. దానికి అతను,
“నేను వెళ్లడానికి సిద్ధమే!” అన్నాడు.
**14** కాబట్టి ఇశ్రాయేలు యోసేపుతో, “దయచేసి
వెళ్లి, నీ సహోదరులు క్షేమంగా ఉన్నారో లేదో,
మంద ఎలా ఉందో చూసి వచ్చి నాకు చెప్పు”
అన్నాడు. ఆ తర్వాత ఇశ్రాయేలు హెబ్రోను[c]
లోయ నుండి యోసేపును పంపించాడు. అతను
షెకెము వైపుగా వెళ్లాడు. **15** కాసేపటికి
అతను పొలంలో అటూఇటూ తిరగడం ఒకతను
చూసి, “నువ్వు దేనికోసం వెతుకుతున్నావు?”
అని అడిగాడు. **16** దానికి యోసేపు, “నేను
నా సహోదరుల కోసం వెతుకుతున్నాను. దయ
చేసి, వాళ్లు మందల్ని ఎక్కడ కాస్తున్నారో
చెప్పు” అన్నాడు. **17** అప్పుడు అతను, “వాళ్లు
ఇక్కడి నుండి వెళ్లిపోయారు. ‘మనం దోతానుకు
వెళ్దాం’ అని వాళ్లు చెప్పుకుంటుంటే నేను విన్నాను”
అన్నాడు. కాబట్టి యోసేపు తన సహోదరుల
కోసం ఆ దారిన వెళ్లాడు, చివరికి వాళ్లు దోతా
నులో అతనికి కనిపించారు.
**18** అతను కొంతదూరంలో ఉన్నప్పుడు వాళ్లు
అతన్ని చూసి, అతను వాళ్ల దగ్గరికి వచ్చేలోపే,
అతన్ని చంపడానికి కుట్ర పన్నడం మొదలు
పెట్టారు. **19** వాళ్లు ఒకరితో ఒకరు ఇలా అను
కున్నారు: “అదిగో! ఆ కలలు కనేవాడు
వస్తున్నాడు.[d] **20** రండి, ఇప్పుడు మనం వాణ్ణి
చంపి, ఒక నీటి గుంటలో పారేద్దాం; తర్వాత, ఒక
క్రూరమృగం వచ్చి వాణ్ణి మింగేసిందని చెప్దాం.
అప్పుడు వాడి కలల సంగతి ఏమౌతుందో
చూద్దాం.” **21** రూబేను[e] ఆ మాట విన్న
ప్పుడు వాళ్ల నుండి అతన్ని తప్పించడానికి

**37:3** *లేదా “ఒక అందమైన పొడవాటి వస్త్రం.”
**37:7** *లేదా “ధాన్యపు వెన్నుల కట్టల్ని.”

**37వ అధ్యా.**
a ఆది 23:3, 4; ఆది 28:1, 4; హెబ్రీ 11:8, 9
b ఆది 30:25; ఆది 46:19
c ఆది 35:25; ఆది 35:26
d ఆది 47:3
e 1ది 2:1, 2
f ఆది 37:19
g ఆది 42:6, 9
h ఆది 45:8; ఆది 49:26
i ఆది 44:14; ఆది 45:9

**2వ వరుస**
a అపొ 7:9
b ఆది 33:18
c ఆది 23:19; ఆది 35:27
d ఆది 37:5
e ఆది 49:3

ప్రయత్నించాడు. అందుకే రూబేను, “మనం ఇతని ప్రాణాలు తీయొద్దు”[a] అన్నాడు. **22** రూబేను వాళ్లతో ఇంకా ఇలా అన్నాడు: “రక్తం చిందించకండి.[b] ఎడారిలో ఉన్న ఈ నీటి గుంటలో అతన్ని పారేయండి, అంతేగానీ అతనికి హాని చేయకండి.”[c] యోసేపును వాళ్ల నుండి తప్పించి తన తండ్రి దగ్గరికి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో రూబేను అలా అన్నాడు.

**23** యోసేపు తన సహోదరుల దగ్గరికి వచ్చిన వెంటనే, వాళ్లు అతను వేసుకున్న ప్రత్యేకమైన అంగీని[d] ఊడదీశారు. **24** తర్వాత వాళ్లు అతన్ని ఎత్తి ఒక నీటి గుంటలో పారేశారు. ఆ సమయంలో ఆ గుంట ఖాళీగా ఉంది, అందులో నీళ్లు లేవు.

**25** తర్వాత వాళ్లు భోజనం చేయడానికి కూర్చున్నారు. వాళ్లు తల ఎత్తి చూసినప్పుడు, గిలాదు నుండి ఐగుప్తుకు వెళ్తున్న ఇష్మాయేలీయులైన[e] వర్తకుల గుంపు ఒకటి కనిపించింది. వాళ్ల ఒంటెలు సువాసనగల జిగురును, సాంబ్రాణిని, గుగ్గిలం బెరడును[f] మోసుకెళ్తున్నాయి. **26** అప్పుడు యూదా తన సహోదరులతో ఇలా అన్నాడు: “మన సహోదరుణ్ణి చంపి, ఆ విషయాన్ని*[g] కప్పిపుచ్చడం వల్ల మనకేమి లాభం? **27** రండి, అతన్ని ఇష్మాయేలీయులకు అమ్మేద్దాం.[h] మనం అతనికి హాని చేయొద్దు. ఎంతైనా, అతను మన సహోదరుడు, మన రక్తం.”* దాంతో వాళ్లు తమ సహోదరుడైన యూదా మాట విన్నారు. **28** మిద్యానీయులైన[i] వర్తకులు అటుగా వచ్చినప్పుడు, వాళ్లు యోసేపును ఆ నీటి గుంటలో నుండి పైకి తీసి, 20 వెండి రూకలకు అతన్ని ఆ ఇష్మాయేలీయులకు అమ్మేశారు.[j] ఆ వర్తకులు యోసేపును ఐగుప్తుకు తీసుకెళ్లిపోయారు.

**29** తర్వాత రూబేను ఆ నీటి గుంట దగ్గరికి వచ్చి చూసేసరికి అందులో యోసేపు లేడు. దాంతో అతను తన బట్టలు చింపుకున్నాడు. **30** అతను తన సహోదరుల దగ్గరికి వచ్చి, “ఆ పిల్లవాడు అక్కడ లేడు! ఇప్పుడు నేను ఏమి చేయాలి?” అన్నాడు.

**31** కాబట్టి వాళ్లు ఒక మేకపోతును వధించి, యోసేపు అంగీని ఆ రక్తంలో ముంచారు. **32** తర్వాత వాళ్లు ఆ ప్రత్యేకమైన అంగీని వాళ్ల నాన్న దగ్గరికి పంపించి, ఇలా చెప్పమన్నారు: “మాకు ఇది దొరికింది. దయచేసి, ఇది నీ కుమారుని అంగీనో కాదో చూడు.”[a] **33** అప్పుడు యాకోబు దాన్ని పరిశీలనగా చూసి, “ఇది నా కుమారుని అంగీనే! ఒక క్రూరమృగం నా కుమారుని మీద పడి, అతన్ని చీల్చేసి ముక్కలుముక్కలు చేసివుంటుంది!” అన్నాడు. **34** వెంటనే యాకోబు తన బట్టలు చింపుకొని, నడుముకు గోనెపట్ట కట్టుకొని, తన కుమారుని గురించి చాలా రోజులు ఏడ్చాడు. **35** అతని కుమారులందరు, కూతుళ్లందరు అతన్ని ఓదార్చడానికి ప్రయత్నిస్తూ ఉన్నారు. కానీ అతను ఓదార్పు పొందడానికి ఇష్టపడకుండా, “నేను ఇలాగే నా కుమారుని గురించి ఏడుస్తూ ఏడుస్తూ సమాధిలోకి*[b] వెళ్లిపోతాను!” అనేవాడు. యోసేపు తండ్రి అతని గురించి ఏడుస్తూనే ఉన్నాడు.

**36** తర్వాత మిద్యానీయులు యోసేపును ఐగుప్తులో పోతీఫరు అనే వ్యక్తికి అమ్మేశారు. అతను ఫరో ఆస్థాన అధికారి,[c] రాజ సంరక్షకుల అధిపతి.[d]

**38** ఆ రోజుల్లో, యూదా తన సహోదరుల నుండి దూరంగా వెళ్లి అదుల్లామీయుడైన హీరా నివసించే చోటుకు దగ్గర్లో డేరా వేసుకున్నాడు. **2** యూదా అక్కడ షూయ అనే ఒక కనానీయుడి[e] కూతుర్ని చూశాడు. అతను ఆమెను పెళ్లి చేసుకొని, ఆమెతో కలిశాడు. **3** ఆమె గర్భవతి అయ్యి ఒక కుమారుణ్ణి కన్నది. యూదా అతనికి ఏరు[f] అని పేరు పెట్టాడు. **4** ఆమె మళ్లీ గర్భవతి అయ్యి కుమారుణ్ణి కని, అతనికి ఓనాను అని పేరు పెట్టింది. **5** తర్వాత ఆమె మళ్లీ ఒక కుమారుణ్ణి కని, అతనికి షేలహు అని పేరు పెట్టింది. ఆమె అతన్ని కన్నప్పుడు అతను* అక్జీబులో#[g] ఉన్నాడు.

---

**37:26** *అక్ష., “అతని రక్తాన్ని.” **37:27** *అక్ష., “మాంసం.”

**37:35** *లేదా “షియోల్‌లోకి,” అంటే మానవజాతి సాధారణ సమాధిలోకి. పదకోశం చూడండి. **38:5** *అంటే, యూదా. #లేదా “కజీబులో.”

---

**37వ అధ్యా.**
a ఆది 9:5; నిర్గ 20:13
b ఆది 4:8, 10; ఆది 42:22
c ఆది 42:21
d ఆది 37:3
e ఆది 25:12
f ఆది 43:11
g ఆది 4:8, 10
h అపొ 7:9
i ఆది 25:1, 2
j ఆది 40:15; ఆది 45:4; కీర్త 105:17

**2వ వరుస**
a ఆది 37:3
b ఆది 42:38; ఆది 44:29; కీర్త 89:48; ప్రస 9:10; హోషే 13:14; అపొ 2:27; ప్రక 20:13
c ఆది 39:1
d ఆది 40:2, 3

**38వ అధ్యా.**
e ఆది 24:2, 3; ఆది 28:1
f సం 26:19
g యెహో 19:29, 31

**6** కొంతకాలానికి యూదా తన పెద్ద కుమారు
డైన ఏరుకు తామారు[a] అనే స్త్రీతో పెళ్లి చేశాడు.
**7** కానీ యూదా పెద్ద కుమారుడైన ఏరు ప్రవ
ర్తన యెహోవా దృష్టికి చెడుగా ఉండడంతో
యెహోవా అతన్ని చంపేశాడు. **8** కాబట్టి
యూదా ఓనానుతో ఇలా అన్నాడు: “మీ అన్న
భార్యను పెళ్లి చేసుకొని, మరిదిగా నీ బాధ్య
తను నిర్వర్తించు, మీ అన్న వంశాన్ని నిలబెట్టు.”[b]
**9** కానీ ఆ సంతానం తనదిగా ఎంచబడదని ఓనా
నుకు తెలుసు.[c] అందుకే అతను తన అన్న
భార్యతో కలిసినప్పుడు, తన అన్నకు సంతానాన్ని
ఇవ్వకూడదనే ఉద్దేశంతో తన వీర్యాన్ని నేల
మీద పడిపోనిచ్చాడు.[d] **10** అతను చేసిన పని
యెహోవా దృష్టిలో చెడ్డది కాబట్టి ఆయన
అతన్ని చంపేశాడు.[e] **11** యూదా తన కోడలు
తామారుతో, “నా కుమారుడైన షేలహు పెద్దవా
డయ్యే వరకు నువ్వు మీ నాన్న ఇంట్లో విధ
వరాలిగా ఉండు” అన్నాడు. ఎందుకంటే ‘ఇతను
కూడా తన సహోదరుల్లా చనిపోతాడేమో’[f] అని
యూదా అనుకున్నాడు. దాంతో తామారు వెళ్లి
పోయి వాళ్ల నాన్న ఇంట్లో ఉంది.

**12** కొంతకాలానికి యూదా భార్య అంటే
షూయ కూతురు[g] చనిపోయింది. ఆమె కోసం
దుఃఖించే రోజులు అయిపోయాక యూదా
అదుల్లామీయుడైన హీరాతో[h] కలిసి తిమ్నాలో[i]
తన గొర్రెల బొచ్చు కత్తిరించేవాళ్ల దగ్గరికి వెళ్లాడు.
**13** “ఇదిగో, మీ మామ తన గొర్రెల బొచ్చు కత్తి
రించడానికి తిమ్నాకు వెళ్తున్నాడు” అని ఎవరో
తామారుకు చెప్పారు. **14** అప్పుడు ఆమె తన
విధవరాలి వస్త్రాలు తీసేసి, తలకు ముసుగు
వేసుకొని, శాలువ కప్పుకొని తిమ్నాకు వెళ్లే
దారిలో ఉన్న ఏనాయిము ద్వారం దగ్గర
కూర్చుంది. ఎందుకంటే షేలహు పెద్దవాడైనా
తన మామ తనను అతనికిచ్చి పెళ్లి చేయలేదని
ఆమె గమనించింది.[j]

**15** యూదా ఆమెను చూసిన వెంటనే ఆమె
వేశ్య అనుకున్నాడు, ఎందుకంటే ఆమె ముసుగు
వేసుకొని ఉంది. **16** అతను దారిపక్కన ఉన్న
ఆమె దగ్గరికి వెళ్లి, ఆమె తన కోడలని తెలియక,[k]
“దయచేసి, ఈ రాత్రి నన్ను నీతో గడపనివ్వు”
అన్నాడు. అయితే ఆమె, “అందుకు నువ్వు నాకు
ఏమి ఇస్తావు?” అని అడిగింది. **17** అప్పుడు
అతను ఆమెతో, “నేను నా మందలో నుండి ఒక
మేకపిల్లను నీ దగ్గరికి పంపిస్తాను” అన్నాడు.
కానీ ఆమె, “నువ్వు ఆ మేకపిల్లను పంపించేంత
వరకు హామీగా ఏదైనా ఇస్తావా?” అని అడి
గింది. **18** దానికి అతను, “హామీగా నేను నీకు
ఏమి ఇవ్వాలి?” అని అడిగాడు. అందుకు ఆమె,
“నీ ముద్ర-ఉంగరాన్ని,[a] దాని దారాన్ని, నీ చేతిలో
ఉన్న కర్రను నాకు ఇవ్వు” అంది. అప్పుడు
అతను వాటిని ఆమెకు ఇచ్చి, ఆ రాత్రి ఆమెతో
గడిపాడు. అతని వల్ల ఆమె గర్భవతి అయ్యింది.
**19** తర్వాత ఆమె లేచి, అక్కడి నుండి వెళ్లిపో
యింది. ఆమె తన శాలువను తీసేసి, మళ్లీ విధవ
రాలి వస్త్రాలు వేసుకుంది.

**20** తర్వాత, యూదా ఆ స్త్రీకి హామీగా ఇచ్చి
నవాటిని విడిపించి తీసుకురావడం కోసం తన
సహవాసియైన అదుల్లామీయుడికి[b] మేకపిల్లను
ఇచ్చి పంపించాడు. కానీ అతనికి ఆమె ఎక్కడా
కనిపించలేదు. **21** దాంతో అతను ఆమె ఊరి
వాళ్లను, “ఏనాయిము ద్వారం దగ్గర దారి
పక్కన ఉండే ఆ వేశ్య* ఎక్కడ?” అని అడి
గాడు. కానీ వాళ్లు, “అసలు ఎన్నడూ ఈ ఊర్లో
వేశ్యలు# అనేవాళ్లే లేరు” అన్నారు. **22** చివ
రికి అతను యూదా దగ్గరికి తిరిగొచ్చి, “ఆమె
నాకు ఎక్కడా కనిపించలేదు, దానికితోడు ఆ
ఊరివాళ్లు, ‘అసలు ఎన్నడూ ఈ ఊర్లో వేశ్యలు#
అనేవాళ్లే లేరు’ అన్నారు” అని చెప్పాడు.
**23** అప్పుడు యూదా ఇలా అన్నాడు: “ఆమె
కోసం ఇంకా వెతికితే మన పరువు పోతుంది,
వాటిని ఆమెనే తీసుకోనీ. ఏదేమైనా, నేను ఈ
మేకపిల్లను పంపించాను, కానీ ఆమె నీకు కనిపిం
చలేదు.”

**24** అయితే, దాదాపు మూడు నెలల తర్వాత,
ఎవరో యూదా దగ్గరికి వచ్చి, “నీ కోడలు
తామారు వేశ్యగా ప్రవర్తించింది, దానివల్ల ఆమె
గర్భవతి కూడా అయ్యింది” అని చెప్పారు.
దానికి అతను, “ఆమెను బయటికి తీసుకొచ్చి,
కాల్చేయండి”[c] అన్నాడు. **25** ఆమెను బయ
టికి తీసుకొస్తున్నప్పుడు ఆమె తన మామకు

**38:21** *లేదా “ఆలయ వేశ్య.” **38:21, 22** #లేదా “ఆలయ వేశ్యలు.”

**38వ అధ్యా.**
a మత్త 1:3
b ద్వితీ 25:5, 6; మత్త 22:24
c రూతు 4:6
d ద్వితీ 25:7, 9
e 1ది 2:3
f సం 26:19
g ఆది 38:2
h ఆది 38:1
i యెహో 15:10, 12; న్యా 14:1
j ద్వితీ 25:5
k ఆది 38:11

**2వ వరుస**
a ఆది 41:42; 1రా 21:8
b ఆది 38:1
c లేవీ 21:9

ఈ కబురు పంపింది: “ఈ వస్తువులు ఎవరివో,
ఆ వ్యక్తి వల్ల నేను గర్భవతిని అయ్యాను.” ఆమె
ఈ విషయం కూడా చెప్పమంది: “దయచేసి ఈ
ఉంగరం, దారం, కర్ర ఎవరివో పరిశీలించండి.”[a]
**26** అప్పుడు యూదా వాటిని పరిశీలించి, “తప్పు
చేసింది ఆమె కాదు, నేను. ఎందుకంటే నేను
ఆమెను నా కుమారుడు షేలహుకు ఇచ్చి
పెళ్లి చేయలేదు”[b] అన్నాడు. ఆ తర్వాత
యూదా ఎన్నడూ ఆమెతో లైంగిక సంబంధం
పెట్టుకోలేదు.

**27** కాన్పు సమయం వచ్చినప్పుడు ఆమె
గర్భంలో కవలలు ఉన్నారు. **28** ఆమె ప్రస
విస్తున్నప్పుడు ఒక పిల్లవాడి చెయ్యి బయ
టికి వచ్చింది. మంత్రసాని వెంటనే వాడి చేతికి
ఎర్రని దారం కట్టి, “ఇతను ముందుగా బయ
టికి వచ్చాడు” అంది. **29** కానీ ఆ పిల్లవాడు
చెయ్యి వెనక్కి తీసుకోగానే, అతని తమ్ముడు బయ
టికి వచ్చాడు. అప్పుడు ఆ మంత్రసాని ఆశ్చర్య
పోయి, “నువ్వే భలే సందు చేసుకొని వచ్చావే!”
అంది. కాబట్టి ఆ పిల్లవాడికి పెరెసు*[c] అని పేరు
పెట్టారు. **30** ఆ తర్వాత, చేతికి ఎర్రని దారం
ఉన్న అతని అన్న బయటికి వచ్చాడు. అతనికి
జెరహు[d] అని పేరు పెట్టారు.

# 39

ఇష్మాయేలీయులు[e] యోసేపును ఐగు
ప్తుకు తీసుకెళ్లాక,[f] పోతీఫరు[g] అనే
ఐగుప్తీయుడు యోసేపును వాళ్ల దగ్గర కొన్నాడు.
ఇతను ఫరో ఆస్థాన అధికారి, రాజ సంరక్ష
కుల అధిపతి. **2** అయితే యెహోవా యోసే
పుకు తోడుగా ఉన్నాడు.[h] దానివల్ల, యోసేపు
తాను చేసిన ప్రతీ పనిలో సఫలుడయ్యాడు.
దాంతో అతను ఐగుప్తీయుడైన తన యజ
మాని ఇంటిమీద అధికారిగా నియమించబడ్డాడు.
**3** యెహోవా యోసేపుకు తోడుగా ఉన్నాడని,
అతను చేసే ప్రతీ పనిని యెహోవా సఫలం
చేస్తున్నాడని అతని యజమాని గమనించాడు.

**4** యోసేపు తన యజమాని దృష్టిలో అను
గ్రహం పొందుతూ ఉన్నాడు. అలా యోసేపు అత
నికి ముఖ్య సేవకుడు అయ్యాడు. అతను యోసే
పును తన ఇంటిమీద, తన ఆస్తంతటి మీద
అధికారిగా నియమించాడు. **5** అప్పటినుండి
యెహోవా యోసేపును బట్టి ఆ ఐగుప్తీయుని
ఇంటిని దీవిస్తూ ఉన్నాడు. దానివల్ల అతని ఇంట్లో,
పొలంలో ఉన్నవాటన్నిటి మీదికి యెహోవా దీవె
నలు వచ్చాయి.[a] **6** అతను మెల్లమెల్లగా తన
కున్న ప్రతీదాన్ని యోసేపుకు అప్పగించాడు,
కేవలం తన ఆహారం గురించి మాత్రమే అతను
పట్టించుకునేవాడు. అంతేకాదు, యోసేపు ఎదిగి
మంచి శరీర దారుఢ్యం ఉన్నవాడిగా, అందగాడిగా
తయారయ్యాడు.

**7** కొంతకాలం తర్వాత, యోసేపు యజమాని
భార్య అతని మీద కన్నేసి, “నాతో పడుకో” అని
అడగడం మొదలుపెట్టింది. **8** కానీ అతను
ఒప్పుకోకుండా తన యజమాని భార్యతో ఇలా
అనేవాడు: “నా మీద నమ్మకంతో నా యజమాని
తనకున్న ప్రతీది నా చేతికి అప్పగించాడు, ఈ
ఇంట్లో దేని గురించీ అతను నన్ను లెక్క అడగడు.
**9** ఈ ఇంట్లో నాకన్నా పైస్థానంలో ఎవ్వరూ
లేరు. అతను నాకు అన్నీ అప్పగించాడు, ఒక్క
నిన్ను తప్ప. ఎందుకంటే నువ్వు అతని భార్యవు.
కాబట్టి నేను ఇంత చెడ్డపని చేసి దేవునికి వ్యతిరే
కంగా ఎలా పాపం చేయగలను?”[b]

**10** అలా ఆమె రోజూ యోసేపుతో మాట్లా
డేది, అతను మాత్రం ఆమెతో పడుకోవ
డానికి గానీ, ఆమెతో ఉండడానికి గానీ
ఎన్నడూ ఒప్పుకోలేదు. **11** ఒకరోజు అతను
తన పని చేసుకోవడానికి ఇంట్లోకి వెళ్లినప్పుడు,
ఇంట్లో పనివాళ్లు ఎవ్వరూ లేరు. **12** అప్పు
డామె అతని వస్త్రం పట్టుకొని లాగి, “నాతో
పడుకో!” అంది. కానీ అతను తన వస్త్రాన్ని
ఆమె చేతిలోనే వదిలేసి బయటికి పారి
పోయాడు. **13** అతను తన వస్త్రాన్ని ఆమె
చేతిలోనే వదిలేసి బయటికి పారిపోవడం గమ
నించగానే, **14** ఆమె గట్టిగా అరుస్తూ ఇంట్లోని
మనుషుల్ని పిలిచి ఇలా అంది: “ఇదిగో! మా
ఆయన మనల్ని నవ్వులపాలు చేయడానికి ఈ
హెబ్రీయుణ్ణి మన దగ్గరికి తీసుకొచ్చాడు. వాడు
నాతో పడుకోవడానికి నా దగ్గరికి వచ్చాడు.
కానీ నేను బిగ్గరగా అరవడం మొదలుపెట్టాను.
**15** నేను గట్టిగట్టిగా అరవడం మొదలుపెట్టే
సరికి, తన వస్త్రాన్ని నా పక్కనే వదిలేసి బయ

38:29 *“చీలిక” అని అర్థం. బహుశా మూలాధారా
నికి సంబంధించిన చీలికను సూచిస్తుంది.

**38వ అధ్యా.**
a ఆది 38:16, 18
b ఆది 38:11; ద్వితీ 25:5
c ఆది 46:12; రూతు 4:12; 1ది 2:4; లూకా 3:23, 33
d మత్త 1:3

**39వ అధ్యా.**
e ఆది 17:20; ఆది 37:25
f కీర్త 105:17; అపొ 7:9
g ఆది 37:36
h రోమా 8:31; హెబ్రీ 13:6

**2వ వరుస**
a ఆది 30:27
b ఆది 2:24; ఆది 20:3, 6; కీర్త 51: పైవిలాసం, 4; మార్కు 10:7, 8; హెబ్రీ 13:4

టికి పారిపోయాడు.” **16** ఆ తర్వాత అతని
యజమాని ఇంటికి వచ్చేవరకు ఆమె ఆ
వస్త్రాన్ని తన పక్కనే పెట్టుకుంది.

**17** ఆమె తన భర్తకు కూడా అదే విషయం
చెప్తూ ఇలా అంది: “నువ్వు మన దగ్గరికి తీసు
కొచ్చిన ఆ హెబ్రీ సేవకుడు నన్ను నవ్వులపాలు
చేయడానికి నా దగ్గరికి వచ్చాడు. **18** నేను
గట్టిగట్టిగా అరవడం మొదలుపెట్టేసరికి, తన
వస్త్రాన్ని నా పక్కనే వదిలేసి బయటికి పారి
పోయాడు.” **19** “నీ సేవకుడు ఇలా ఇలా
చేశాడు” అంటూ తన భార్య తనతో చెప్పిన
మాటలు వినగానే అతనికి విపరీతమైన కోపం
వచ్చింది. **20** కాబట్టి యోసేపు యజమాని
అతన్ని రాజు ఖైదీలు ఉండే చెరసాలలో వేయిం
చాడు. అలా అతను ఆ చెరసాలలోనే ఉన్నాడు.[a]

**21** కానీ ఎప్పటిలాగే యెహోవా యోసేపుకు
తోడుగా ఉండి, అతని పట్ల విశ్వసనీయ
ప్రేమను చూపిస్తూ, ఆ చెరసాల ముఖ్య అధికారి
దృష్టిలో యోసేపు అనుగ్రహం పొందేలా చేస్తూ
ఉన్నాడు.[b] **22** కాబట్టి చెరసాల ముఖ్య అధి
కారి చెరసాలలో ఉన్న ఖైదీలందరి మీద యోసే
పును నాయకునిగా పెట్టాడు. అక్కడ జరిగే పను
లన్నీ అతనే వాళ్లచేత చేయించేవాడు.[c] **23** ఆ
చెరసాల ముఖ్య అధికారి యోసేపుకు అప్పగిం
చిన వాటిలో దేని గురించీ లెక్క అడిగే
వాడు కాదు. ఎందుకంటే, యెహోవా యోసే
పుకు తోడుగా ఉన్నాడు, అతను ఏ పని చేసినా
యెహోవా దాన్ని సఫలం చేశాడు.[d]

**40** ఈ విషయాలు జరిగాక, ఐగుప్తు
రాజు దగ్గర పనిచేసే ప్రధాన పాన
దాయకుడు,*[e] ప్రధాన వంటవాడు# తమ
ప్రభువైన ఐగుప్తు రాజుకు వ్యతిరేకంగా పాపం
చేశారు. **2** కాబట్టి ఫరోకు తన ఇద్దరు
ఉద్యోగుల మీద అంటే ప్రధాన పానదాయకుడి
మీద, ప్రధాన వంటవాడి మీద చాలా కోప
మొచ్చింది.[f] **3** దాంతో ఫరో వాళ్లను రాజ సంర
క్షకుల అధిపతి[g] కింద ఉన్న చెరసాలలో వేయిం
చాడు. యోసేపు ఖైదీగా ఉన్నది కూడా అక్కడే.[h]
**4** వాళ్లతో ఉంటూ వాళ్లను చూసుకునే పనిని
రాజ సంరక్షకుల అధిపతి యోసేపుకు అప్పగిం
చాడు.[a] వాళ్లు కొంతకాలం* పాటు చెరసాలలోనే
ఉన్నారు.

**5** చెరసాలలో ఉన్నప్పుడు ఒకరోజు రాత్రి
ఐగుప్తు రాజు పానదాయకుడికి, వంటవాడికి
ఒక్కో కల వచ్చింది. ఆ రెండు కలలకు వేర్వేరు
అర్థాలు ఉన్నాయి. **6** ఉదయం, యోసేపు
లోపలికి వచ్చి వాళ్లను చూసినప్పుడు వాళ్లిద్దరి
ముఖాలు దిగాలుగా కనిపించాయి. **7** కాబట్టి
యోసేపు వాళ్లను, “ఈ రోజు మీ ముఖాలు
ఎందుకు దిగాలుగా ఉన్నాయి?” అని అడి
గాడు. **8** దానికి వాళ్లు, “మా ఇద్దరికీ ఒక్కో
కల వచ్చింది, కానీ వాటి అర్థం చెప్పేవాళ్లెవరూ
మా దగ్గర లేరు” అన్నారు. అందుకు యోసేపు,
“కలల అర్థం చెప్పగలిగేది దేవుడే కదా?[b]
దయచేసి ఆ కలలు ఏంటో నాకు చెప్పండి”
అన్నాడు.

**9** కాబట్టి ప్రధాన పానదాయకుడు యోసే
పుకు తన కల గురించి చెప్తూ ఇలా అన్నాడు: “నా
కలలో నా ఎదుట ఒక ద్రాక్షచెట్టు ఉంది. **10** ఆ
ద్రాక్షచెట్టుకు మూడు తీగలు ఉన్నాయి. వాటికి
మొగ్గలు వచ్చి పూలు పూశాయి; వాటి గెలలు
పండాయి. **11** అప్పుడు ఫరో గిన్నె నా చేతిలో
ఉంది. నేను ఆ ద్రాక్షలు తీసుకొని ఫరో
గిన్నెలో పిండి, దాన్ని ఫరో చేతికి అందించాను.”
**12** అప్పుడు యోసేపు అతనికి ఇలా చెప్పాడు:
“దాని అర్థం ఇదే: ఆ మూడు తీగలు మూడు
రోజులు. **13** ఇప్పటినుండి మూడు రోజుల్లో
ఫరో నిన్ను విడుదల చేసి,* మళ్లీ నీ ఉద్యోగం నీకు
ఇస్తాడు.[c] నువ్వు ఇంతకుముందు అతని పానదా
యకుడిగా ఉన్నప్పుడు చేసినట్టే, ఫరో గిన్నెను
అతని చేతికి అందిస్తావు.[d] **14** అయితే, నీ
పరిస్థితి మెరుగైనప్పుడు నన్ను గుర్తుచేసుకో.
దయచేసి నా మీద విశ్వసనీయ ప్రేమ చూపించి,
ఫరోకు నా గురించి చెప్పి, నేను ఇక్కడి నుండి
బయటికి వచ్చేలా చేయి. **15** నిజానికి నన్ను
హెబ్రీయుల దేశం నుండి అపహరించి తీసు
కొచ్చారు.[e] నన్ను చెరసాలలో* వేసేంత తప్పేమీ
నేను ఇక్కడ చేయలేదు.”[f]

**39వ అధ్యా.**
a కీర్త 105:17, 18
b ఆది 40:2, 3; కీర్త 105:19; అపొ 7:9
c ఆది 39:6
d ఆది 49:22, 25; అపొ 7:9, 10

**40వ అధ్యా.**
e ఆది 40:11
f ఆది 40:20-22
g ఆది 37:36
h ఆది 39:20; కీర్త 105:17, 18

**2వ వరుస**
a ఆది 39:22
b ఆది 41:15, 16; దాని 2:28, 45
c ఆది 41:12, 13
d ఆది 40:20, 21
e ఆది 37:28
f ఆది 39:7, 8

**40:1** *లేదా “పానీయాలు అందించేవాడు.” #ఇతను రొట్టెలు, పిండివంటలు చేసేవాడు.

**40:4** *అక్ష., “కొన్ని రోజుల.” **40:13** *అక్ష., “నీ తలను పైకెత్తి.” **40:15** *అక్ష., “బావిలో; గుంటలో.”

16 ఆ పానదాయకుడి కలకు యోసేపు
చెప్పిన అర్థం బాగుందని గమనించి, ప్రధాన
వంటవాడు యోసేపుతో ఇలా అన్నాడు: “నాకు
కూడా ఒక కల వచ్చింది. ఆ కలలో,
తెల్లని రొట్టెలున్న మూడు గంపలు నా తలమీద
ఉన్నాయి. 17 అన్నిటికన్నా పైనున్న గంపలో
ఫరో కోసం చేసిన అన్నిరకాల పిండి వంటలు
ఉన్నాయి, పక్షులు వచ్చి వాటిని తింటున్నాయి.”
18 అప్పుడు యోసేపు ఇలా అన్నాడు: “దాని
అర్థం ఇదే: ఆ మూడు గంపలు మూడు రోజులు.
19 ఇప్పటినుండి మూడు రోజుల్లో ఫరో నీ తల
నరికించి, నిన్ను కొయ్యకు వేలాడదీయిస్తాడు,
పక్షులు వచ్చి నీ మాంసాన్ని తింటాయి.”[a]

20 మూడో రోజు ఫరో పుట్టినరోజు.[b] ఆ
రోజు అతను తన సేవకులందరికీ విందు ఏర్పా
టుచేశాడు. అప్పుడు తన సేవకుల సమక్షంలో
ఫరో ఆ ప్రధాన పానదాయకుణ్ణి, ప్రధాన వంట
వాణ్ణి చెరసాల నుండి బయటికి రప్పించాడు.*
21 తర్వాత ప్రధాన పానదాయకుడికి అతని
ఉద్యోగాన్ని తిరిగిచ్చాడు. కాబట్టి అతను ఎప్పటి
లాగే ఫరో చేతికి గిన్నెను అందించాడు.
22 కానీ, యోసేపు వివరించినట్టే,[c] ప్రధాన
వంటవాణ్ణి కొయ్యకు వేలాడదీయించాడు.
23 అయితే ప్రధాన పానదాయకుడు యోసేపు
సంగతి మర్చిపోయాడు.[d]

**41** రెండు సంవత్సరాలు గడిచాక, ఫరోకు
ఒక కల వచ్చింది.[e] ఆ కలలో
అతను నైలు నది ఒడ్డున నిలబడి ఉన్నాడు.
2 అప్పుడు చూడచక్కగా ఉన్న ఏడు బలిసిన
ఆవులు నైలు నదిలో నుండి పైకి వచ్చి, ఒడ్డున
గడ్డి మేస్తూ ఉన్నాయి.[f] 3 వాటి తర్వాత, వికా
రంగా, బక్కచిక్కిపోయి ఉన్న మరో ఏడు ఆవులు
నైలు నదిలో నుండి పైకి వచ్చి, ఒడ్డున ఉన్న బలి
సిన ఆవుల పక్కన నిలబడ్డాయి. 4 తర్వాత
వికారంగా, బక్కచిక్కిపోయి ఉన్న ఆవులు చూడ
చక్కగా ఉన్న ఏడు బలిసిన ఆవుల్ని తినడం
మొదలుపెట్టాయి. అప్పుడు ఫరోకు మెలకువ
వచ్చింది.

5 తర్వాత ఫరో మళ్లీ నిద్రపోయాడు, ఈసారి
అతనికి ఇంకో కల వచ్చింది. ఆ కలలో, ఒకే
దంటుకు పుష్టిగా ఉన్న ఏడు శ్రేష్ఠమైన వెన్నులు
వచ్చాయి.[a] 6 వాటి తర్వాత, తూర్పు గాలికి
వాడిపోయిన ఏడు పీల వెన్నులు వచ్చాయి.
7 ఆ పీల వెన్నులు పుష్టిగా ఉన్న ఏడు శ్రేష్ఠ
మైన వెన్నుల్ని మింగేయడం మొదలుపెట్టాయి.
అప్పుడు ఫరో నిద్రలేచి, అది కల అని
గ్రహించాడు.

8 ఉదయమైనప్పుడు, అతను చాలా కలవర
పడ్డాడు. కాబట్టి ఐగుప్తులోని ఇంద్రజాలం చేసే
పూజారులందర్నీ, ఆ దేశంలోని జ్ఞానులందర్నీ
పిలిపించి, తన కలల్ని వాళ్లకు చెప్పాడు.
కానీ ఎవ్వరూ వాటి అర్థాన్ని అతనికి చెప్పలేక
పోయారు.

9 అప్పుడు ప్రధాన పానదాయకుడు ఫరోతో
ఇలా అన్నాడు: “ఈ రోజు నేను నా పాపాల్ని
ఒప్పుకుంటున్నాను. 10 ఫరోకు తన సేవకు
లైన నా మీద, ప్రధాన వంటవాడి మీద విప
రీతమైన కోపం వచ్చి మమ్మల్ని రాజ సంరక్షకుల
అధిపతి కింద ఉన్న చెరసాలలో వేయించాడు.[b]
11 ఆ తర్వాత, ఒకే రాత్రి మా ఇద్దరికీ ఒక్కో కల
వచ్చింది. ఆ కలలకు వేర్వేరు అర్థాలు ఉన్నాయి.[c]
12 అప్పుడు రాజ సంరక్షకుల అధిపతికి సేవకు
డైన ఒక హెబ్రీ యువకుడు మాతోపాటు
ఉన్నాడు.[d] మా కలల్ని మేము అతనికి చెప్పి
నప్పుడు,[e] అతను ఒక్కో కలకు ఉన్న అర్థాన్ని
వివరించాడు. 13 సరిగ్గా అతను మాకు విప
రించినట్టే జరిగింది. నా ఉద్యోగం నాకు తిరి
గొచ్చింది, ప్రధాన వంటవాడినేమో వేలాడ
దీశారు.”[f]

14 దాంతో ఫరో యోసేపును పిలిపిం
చాడు.[g] వాళ్లు అతన్ని త్వరగా చెరసాలలో*[h]
నుండి తీసుకొచ్చారు. అతను క్షౌరం చేయించు
కొని, బట్టలు మార్చుకొని ఫరో దగ్గరికి వచ్చాడు.
15 అప్పుడు ఫరో యోసేపుతో ఇలా అన్నాడు:
“నాకు ఒక కల వచ్చింది, కానీ దాని అర్థం
చెప్పేవాళ్లు ఎవ్వరూ లేరు. నువ్వు కలల్ని
విని, వాటి అర్థం చెప్పగలవని నేను విన్నాను.”[i]
16 అందుకు యోసేపు ఫరోతో ఇలా అన్నాడు:
“నాదేం లేదు! దేవుడే ఫరో క్షేమం గురించి
చెప్తాడు.”[j]

**40వ అధ్యా.**
a ఆది 40:20, 22
b మార్కు 6:21
c ఆది 40:8
d ఆది 40:14

**41వ అధ్యా.**
e దాని 2:1
f ఆది 41:18-21

**2వ వరుస**
a ఆది 41:22-24
b ఆది 40:2, 3
c ఆది 40:5
d ఆది 39:1
e ఆది 40:8
f ఆది 40:21, 22
g కీర్త 105:20
h ఆది 40:15
i దాని 5:12; అపొ 7:9, 10
j ఆది 40:8; దాని 2:23, 28

40:20 *అక్ష., “తల పైకెత్తాడు.”

41:14 *అక్ష., “బావిలో; గుంటలో.”

17 అప్పుడు ఫరో యోసేపుకు ఇలా చెప్పాడు:
“నా కలలో, నేను నైలు నది ఒడ్డున నిలబడి
ఉన్నాను. 18 అప్పుడు చూడచక్కగా ఉన్న
ఏడు బలిసిన ఆవులు నైలు నదిలో నుండి పైకి
వచ్చి, నైలు నది ఒడ్డున గడ్డిని మేయడం మొద
లుపెట్టాయి.[a] 19 వాటి తర్వాత బలహీనంగా,
వికారంగా, బక్కచిక్కిపోయి ఉన్న మరో ఏడు
ఆవులు నైలు నదిలో నుండి పైకి వచ్చాయి. ఐగుప్తు
దేశమంతట్లో అంత వికారమైన ఆవుల్ని నేను
ఎన్నడూ చూడలేదు. 20 బక్కచిక్కి వికారంగా
ఉన్న ఆవులు బలిసివున్న మొదటి ఏడు ఆవుల్ని
తినడం మొదలుపెట్టాయి. 21 కానీ, వాటిని
తినేసిన తర్వాత కూడా అవి ఏమీ తిననట్టే
కనిపించాయి; అవి మొదట్లో ఎంత వికారంగా
బక్కచిక్కి ఉన్నాయో ఇప్పుడూ అంతే వికారంగా
బక్కచిక్కి ఉన్నాయి. అంతలో నాకు మెలకువ
వచ్చింది.

22 “ఆ తర్వాత నా కలలో, ఒకే దంటుకు
పుష్టిగా ఉన్న ఏడు శ్రేష్ఠమైన వెన్నులు రావడం
చూశాను.[b] 23 వాటి తర్వాత ముడుచుకు
పోయి, తూర్పు గాలికి వాడిపోయిన ఏడు
పీల వెన్నులు వచ్చాయి. 24 తర్వాత ఆ పీల
వెన్నులు పుష్టిగా ఉన్న ఏడు శ్రేష్ఠమైన వెన్నుల్ని
మింగేయడం మొదలుపెట్టాయి. కాబట్టి నేను
ఇంద్రజాలం చేసే పూజారులకు[c] దాని గురించి
చెప్పాను. కానీ ఎవ్వరూ దాని అర్థాన్ని నాకు చెప్ప
లేకపోయారు.”[d]

25 అప్పుడు యోసేపు ఫరోతో ఇలా అన్నాడు:
“ఫరోకు వచ్చిన రెండు కలల అర్థం ఒక్కటే.
సత్యదేవుడు తాను చేయబోయేదాని గురించి
ఫరోకు చెప్పాడు.[e] 26 ఏడు మంచి ఆవులు
ఏడు సంవత్సరాలు. అలాగే, ఏడు మంచి వెన్నులు
కూడా ఏడు సంవత్సరాలు. ఈ రెండు కలల
అర్థం ఒక్కటే. 27 వాటి తర్వాత వచ్చిన బక్క
చిక్కిన ఏడు చెడ్డ ఆవులు ఏడు సంవత్సరాలు.
అలాగే తూర్పు గాలికి వాడిపోయిన గింజలులేని
ఏడు వెన్నులు కరువు ఉండే ఏడు సంవత్సరాలు.
28 కాబట్టి నేను ఫరోకు చెప్పినట్టుగానే, సత్య
దేవుడు తాను చేయబోయేదాన్ని ఫరోకు
చూపించాడు.

29 “ఐగుప్తు దేశమంతటా చాలా సమృద్ధిగా
పంటలు పండే ఏడు సంవత్సరాలు రాబోతు
న్నాయి. 30 కానీ వాటి తర్వాత ఖచ్చితంగా,
కరువు ఉండే ఏడు సంవత్సరాలు వస్తాయి.
అప్పుడు ప్రజలు ఐగుప్తు దేశంలోని సమృద్ధి
అంతటినీ మర్చిపోతారు, ఆ కరువు దేశాన్ని
పూర్తిగా పాడుచేస్తుంది.[a] 31 తర్వాత వచ్చే ఈ
కరువు ఎంత తీవ్రంగా ఉంటుందంటే, ముందటి
సంవత్సరాల్లో ఉన్న సమృద్ధిని ఎవ్వరూ గుర్తుచే
సుకోరు. 32 సత్యదేవుడు త్వరలో దాన్ని జరి
గించాలని దృఢంగా నిర్ణయించుకున్నాడు కాబట్టే
సత్యదేవుడు ఫరోకు ఆ కల రెండుసార్లు వచ్చేలా
చేశాడు.

33 “కాబట్టి ఫరో ఇప్పుడు బుద్ధి, తెలివి
ఉన్న ఒక వ్యక్తిని ఎంచుకొని, అతన్ని
ఐగుప్తు దేశం మీద అధికారిగా నియమించాలి.
34 ఫరో ఈ దేశంలో పర్యవేక్షకుల్ని నియమిం
చాలి, సమృద్ధిగా పంటలు పండే ఆ ఏడు సంవత్స
రాల్లో[b] ఐగుప్తు పంట నుండి ఐదో వంతును
సేకరించాలి. 35 వాళ్లు రాబోయే ఆ మంచి
సంవత్సరాల్లో ఆహారాన్నంతా సేకరించి, నగ
రాల్లో నిల్వచేసి భద్రపర్చాలి.[c] ఆ ధాన్యం ఫరోకు
చెందుతుంది. 36 ఐగుప్తులో రాబోయే ఏడు
సంవత్సరాల కరువు కాలంలో ఆ ఆహారాన్ని
దేశంలో పంచి పెట్టాలి. అప్పుడు ఆ కరువు వల్ల
దేశం నాశనం కాకుండా ఉంటుంది.”[d]

37 ఆ మాట ఫరోకు, అతని సేవకులంద
రికీ నచ్చింది. 38 కాబట్టి ఫరో తన సేవకు
లతో ఇలా అన్నాడు: “దేవుని శక్తి* పనిచేసే
ఇతని లాంటివాళ్లు ఇంకెవరైనా దొరుకుతారా?”
39 తర్వాత ఫరో యోసేపుతో ఇలా అన్నాడు:
“దేవుడు వీటన్నిటినీ నీకు బయల్పర్చాడు కాబట్టి
నీ అంత బుద్ధి, తెలివి ఉన్నవాళ్లు ఎవ్వరూ లేరు.
40 నిన్ను నా ఇంటిమీద అధికారిగా నియ
మిస్తున్నాను. నా ప్రజలంతా అన్ని విషయాల్లో
నీకు లోబడతారు.[e] కేవలం రాజుగా ఉండే* విష
యంలో మాత్రమే నేను నీ పైస్థానంలో ఉంటాను.”
41 ఫరో యోసేపుతో ఇంకా ఇలా అన్నాడు:
“చూడు, నిన్ను ఐగుప్తు దేశమంతటి మీద అధి
కారిగా నియమిస్తున్నాను.”[f] 42 ఆ తర్వాత
ఫరో తన ముద్ర-ఉంగరాన్ని తన చేతి నుండి తీసి

**41వ అధ్యా.**
a ఆది 41:2-4
b ఆది 41:5-7
c ఆది 41:8; దాని 2:2
d దాని 2:27; దాని 4:7
e దాని 2:28; ఆమో 3:7

**2వ వరుస**
a అపొ 7:11
b ఆది 41:26, 47
c ఆది 41:48, 49; అపొ 7:12
d ఆది 45:9, 11; ఆది 47:13, 19
e ఆది 39:6; కీర్త 105:21; అపొ 7:9, 10
f దాని 5:7

---

41:38 *పదకోశంలో “రూ-ఆహ్; న్యూమా” చూడండి. 41:40 *లేదా “సింహాసనం.”

యోసేపు చేతికి పెట్టాడు, అతనికి సన్నని నార
బట్టలు తొడిగించాడు, మెడకు బంగారు హారం
వేశాడు. **43** అంతేకాదు, ఘనతకు సూచనగా
ఉన్న తన రెండో రథం మీద అతన్ని ఊరేగిం
చాడు. జనం అతని ముందు వెళ్తూ, "*అవ్రెఖ్!*
*అవ్రెఖ్!*"* అని కేకలువేశారు. అలా ఫరో అతన్ని
ఐగుప్తు దేశమంతటి మీద అధికారిగా నియ
మించాడు.

**44** ఫరో యోసేపుతో ఇంకా ఇలా అన్నాడు:
"నేను ఫరోను, కానీ నీ ఆమోదం లేకుండా ఐగుప్తు
దేశమంతటా ఎవ్వరూ ఏ పనీ చేయకూడదు."*[a]
**45** తర్వాత ఫరో యోసేపుకు జఫెనత్‌-పనేహు
అని పేరు పెట్టి, ఓను* పూజారైన పోతీఫెర
కూతురు ఆసెనతును[b] ఇచ్చి పెళ్లి చేశాడు.
తర్వాత యోసేపు ఐగుప్తు దేశాన్ని పర్యవేక్షిం
చడం# మొదలుపెట్టాడు.[c] **46** ఐగుప్తు రాజైన
ఫరో ముందు నిలబడినప్పుడు* యోసేపు
వయసు 30 ఏళ్లు.[d]

తర్వాత యోసేపు ఫరో ముందు నుండి వెళ్లి
పోయి, ఐగుప్తు దేశమంతటా ప్రయాణించాడు.
**47** సమృద్ధిగల ఏడు సంవత్సరాల్లో ఆ దేశంలో
పంటలు పుష్కలంగా పండాయి. **48** అతను ఆ
ఏడు సంవత్సరాలు ఐగుప్తు దేశంలో పండిన
ఆహారాన్నంతా సేకరిస్తూ, దాన్ని నగరాల్లో నిల్వ
చేయించేవాడు; ఏ నగరం చుట్టుపక్కల పొలాల్లో
పండిన పంటను ఆ నగరంలోనే నిల్వ చేయించే
వాడు. **49** యోసేపు ఎంత పెద్ద మొత్తంలో
ధాన్యాన్ని సేకరిస్తూ ఉన్నాడంటే, అది సముద్రపు
ఇసుకంత అయ్యింది. చివరికి దాన్ని కొలవడం
వీలుకాక కొలవడం మానేశారు.

**50** కరువు మొదలవ్వకముందు, ఓను*
పూజారైన పోతీఫెర కూతురు ఆసెనతు ద్వారా
యోసేపుకు ఇద్దరు కుమారులు పుట్టారు.[e]
**51** యోసేపు తన పెద్ద కుమారునికి మనష్షే*[f]
అని పేరు పెట్టాడు. ఎందుకంటే "దేవుడు నా కష్టా
న్నంతా, నా తండ్రి ఇంటినంతా మర్చిపోయేలా
చేశాడు" అని యోసేపు అన్నాడు. **52** అలాగే
అతను, "నేను బాధలుపడిన దేశంలో[a] దేవుడు
నాకు పిల్లల్ని దయచేశాడు"* అంటూ తన రెండో
కుమారునికి ఎఫ్రాయిము#[b] అని పేరు పెట్టాడు.

**53** తర్వాత ఐగుప్తులో సమృద్ధిగల ఏడు
సంవత్సరాలు ముగిసి,[c] **54** ఏడు సంవత్స
రాల కరువు మొదలైంది. అదంతా యోసేపు
చెప్పినట్టే జరిగింది.[d] అన్నిదేశాల్లో కరువు
మొదలైంది, కానీ ఐగుప్తు దేశంలో మాత్రం
అన్నిచోట్లా ఆహారం ఉంది.[e] **55** మెల్లమెల్లగా,
ఐగుప్తు దేశమంతటా కరువు వ్యాపించింది. దాంతో
ప్రజలు ఫరో దగ్గరికి వెళ్లి ఆహారం కోసం మొర
పెట్టుకున్నారు.[f] అప్పుడు ఫరో ఐగుప్తీయులంద
రితో, "మీరు యోసేపు దగ్గరికి వెళ్లి అతను మీకు
ఏం చెప్తే అది చేయండి"[g] అన్నాడు. **56** ఆ
కరువు భూమంతటా వ్యాపించింది.[h] ఐగుప్తు
దేశంలో కరువు భారం ఎక్కువగా ఉండడంతో,
యోసేపు వాళ్ల మధ్య ఉన్న గోదాములన్నిటినీ
తెరిపించి, ఆ ధాన్యాన్ని ఐగుప్తీయులకు అమ్మడం
మొదలుపెట్టాడు.[i] **57** అంతేకాదు, భూమం
తటా కరువు విపరీతంగా ఉన్నందువల్ల అన్ని
దేశాల ప్రజలు యోసేపు దగ్గర ధాన్యాన్ని కొను
క్కోవడానికి ఐగుప్తుకు వచ్చారు.[j]

# 42
ఐగుప్తులో ధాన్యం ఉందని[k] విన్నప్పుడు
యాకోబు తన కుమారులతో ఇలా
అన్నాడు: "మీరెందుకు ఊరికే ఒకరి ముఖాలు
ఒకరు చూసుకుంటూ ఉన్నారు?" **2** అతను
ఇంకా ఇలా అన్నాడు: "ఐగుప్తులో ధాన్యం ఉందని
విన్నాను. మనం ఆకలితో చనిపోకుండా బ్రతి
కుండేలా, మీరు అక్కడికి వెళ్లి మనకోసం కొంత
ధాన్యం కొనుక్కురండి."[l] **3** కాబట్టి యోసేపు
సహోదరుల్లో పదిమంది[m] ధాన్యం కొనుక్కు
రావడానికి ఐగుప్తుకు ప్రయాణమయ్యారు.
**4** కానీ యాకోబు యోసేపు సొంత తమ్ముడైన
బెన్యామీనును అతని అన్నలతో పంపించలేదు.[n]
ఎందుకంటే యాకోబు, "బహుశా ఇతనికి ఏదైనా

**41:43** *ఇది గౌరవాన్ని, ఘనతను ఇవ్వాలని సూచించే పదం అని తెలుస్తోంది. **41:44** *అక్ష., "తన చేతినైనా, కాలునైనా ఎత్తకూడదు." **41:45, 50** *అంటే, హీలియోపొలిస్. **41:45** #లేదా "దేశమంతటా ప్రయాణించడం." **41:46** *లేదా "ఫరోకు సేవ చేయడం మొదలుపెట్టినప్పుడు." **41:51** *"మర్చిపోయేలా చేసేవాడు" అని అర్థం.

**41:52** *లేదా "దేవుడు నేను ఫలించేలా చేశాడు." #"రెండింతలు ఫలించడం" అని అర్థం.

**41వ అధ్యా.**
a ఆది 44:18, ఆది 45:8, అపొ 7:9, 10
b ఆది 46:20
c కీర్త 105:21
d సం 4:3, 2స 5:4, లూకా 3:23
e ఆది 48:5
f ఆది 50:23, సం 1:34, 35

**2వ వరుస**
a కీర్త 105:17, 18, అపొ 7:9, 10
b ఆది 48:17, సం 1:32, 33, ద్వితీ 33:17, యెహో 14:4
c ఆది 41:26
d ఆది 41:30, అపొ 7:11
e ఆది 45:9, 11, ఆది 47:17
f ఆది 47:13
g కీర్త 105:21
h ఆది 43:1
i ఆది 41:48, 49, ఆది 47:16
j ఆది 47:4

**42వ అధ్యా.**
k ఆది 41:48, 49
l అపొ 7:12
m 1ది 2:1, 2
n ఆది 35:18, 19, ఆది 42:38, ఆది 44:20

ప్రమాదం జరిగి చనిపోతాడేమో”[a] అని అను
కున్నాడు.
5 ఇశ్రాయేలు కుమారులు, ధాన్యాన్ని కొన
డానికి వెళ్తున్న ఇతరులతో కలిసి ఐగుప్తుకు
వచ్చారు. ఎందుకంటే కనాను దేశానికి కూడా
కరువు వ్యాపించింది.[b] 6 అప్పుడు ఐగుప్తు
దేశం మీద అధికారిగా ఉన్నది,[c] భూమం
తటా ఉన్న ప్రజలకు ధాన్యాన్ని అమ్ముతున్నది
యోసేపే.[d] కాబట్టి యోసేపు సహోదరులు వచ్చి,
అతని ముందు నేలకు వంగి నమస్కారం చేశారు.[e]
7 యోసేపు తన సహోదరుల్ని చూడగానే గుర్తు
పట్టాడు, కానీ తానెవరన్నది వాళ్లకు తెలియనివ్వ
లేదు.[f] అతను వాళ్లతో కఠినంగా మాట్లాడుతూ,
“మీరు ఎక్కడి నుండి వచ్చారు?” అని అడిగాడు.
అందుకు వాళ్లు, “మేము ఆహారం కొనుక్కోవ
డానికి కనాను దేశం నుండి వచ్చాం”[g] అని
చెప్పారు.

8 అలా, యోసేపు తన సహోదరుల్ని గుర్తు
పట్టాడు కానీ వాళ్లు అతన్ని గుర్తుపట్టలేదు.
9 యోసేపుకు వెంటనే తాను ఒకప్పుడు వాళ్ల
గురించి కన్న కల గుర్తుకొచ్చింది.[h] అతను
వాళ్లతో, “మీరు గూఢచారులు! ఈ దేశం లోటు
పాట్లను తెలుసుకోవడానికి వచ్చారు!” అన్నాడు.
10 అందుకు వాళ్లు ఇలా అన్నారు: “లేదు ప్రభూ,
నీ సేవకులమైన మేము ఆహారం కొనుక్కోవ
డానికి వచ్చాం. 11 మేమంతా ఒకే తండ్రికి
పుట్టినవాళ్లం. మేము నీతిగా నడుచుకునేవాళ్లం.
నీ సేవకులమైన మేము గూఢచారులం కాదు.”
12 కానీ అతను వాళ్లతో, “లేదు! మీరు ఈ దేశం
లోటుపాట్లను తెలుసుకోవడానికే వచ్చారు!”
అన్నాడు. 13 అందుకు వాళ్లు, “మేము 12
మంది సహోదరులం.[i] ఒకే తండ్రికి పుట్టినవాళ్లం.[j]
మా తండ్రి కనాను దేశంలో ఉన్నాడు. అందరి
కన్నా చిన్నవాడు మా తండ్రి దగ్గర ఉన్నాడు,[k]
ఇంకొకతను ఇక లేడు”[l] అన్నారు.

14 అయితే యోసేపు వాళ్లతో ఇలా అన్నాడు:
“‘మీరు గూఢచారులు!’ అని నేను చెప్పిన మాట
నిజమే. 15 మీరు చెప్తున్నది నిజమో కాదో
దీంతో తేలిపోతుంది: ఫరో జీవం తోడు, మీ చిన్న
తమ్ముడు ఇక్కడికి వచ్చేంత వరకు మీరు ఇక్కడి
నుండి వెళ్లరు.[m] 16 మీ తమ్ముణ్ణి తీసుకురావ
డానికి మీలో ఒకర్ని పంపించండి. అప్పటివరకు
మిగతావాళ్లు ఇక్కడ బందీలుగా ఉంటారు. ఆ
విధంగా, మీరు నిజం చెప్తున్నారో లేదో తేలిపో
తుంది. ఒకవేళ మీరు చెప్పింది నిజం కాకపోతే,
ఫరో జీవం తోడు మీరు గూఢచారులే.” 17 ఆ
మాట అని అతను వాళ్లందర్నీ మూడు రోజుల
పాటు బంధించి ఉంచాడు.

18 మూడో రోజు యోసేపు వాళ్లతో ఇలా
అన్నాడు: “నేను దేవునికి భయపడే మనిషిని.
కాబట్టి నేను చెప్పింది చేసి మీ ప్రాణాలు కాపాడు
కోండి. 19 మీరు నీతిగా నడుచుకునే మనుషు
లైతే, మీలో ఒకర్ని ఇక్కడే బందీగా ఉండనివ్వండి.
మిగతావాళ్లు, కరువు నుండి మీ కుటుంబాల్ని
కాపాడుకోవడానికి ధాన్యం తీసుకెళ్లవచ్చు.[a]
20 అక్కడికి వెళ్లి, మీ చిన్న తమ్ముణ్ణి నా దగ్గ
రికి తీసుకురండి. అప్పుడు మీ మాటలు నమ్మ
దగినవని రుజువౌతుంది, మీరు మీ ప్రాణాల్ని
దక్కించుకుంటారు.” వాళ్లు యోసేపు చెప్పినట్టే
చేశారు.

21 వాళ్లు ఒకరితో ఒకరు ఇలా అనుకు
న్నారు: “నిజంగా, మన సహోదరునికి మనం
అలా చేశాం కాబట్టే మనకు ఈ శిక్ష పడు
తోంది.[b] కనికరం చూపించమని అతను మనల్ని
బ్రతిమాలినప్పుడు మనం అతని బాధను చూసి
కూడా పట్టించుకోలేదు. అందుకే మనకు ఈ
కష్టం వచ్చింది.” 22 అప్పుడు రూబేను
వాళ్లతో ఇలా అన్నాడు: “‘ఆ పిల్లవాడి విష
యంలో పాపం చేయకండి’ అని నేను మీకు
చెప్పలేదా? అయినా మీరు నా మాట విన
లేదు.[c] ఇప్పుడు అతని రక్తం విషయంలో మనం
జవాబు చెప్పాల్సి వస్తోంది.”[d] 23 కానీ వాళ్లు
మాట్లాడుకున్నదంతా యోసేపుకు అర్థమైందని
వాళ్లకు తెలీదు. ఎందుకంటే యోసేపు అప్పటి
దాకా ఒక అనువాదకుడి ద్వారా వాళ్లతో మాట్లా
డాడు. 24 అప్పుడు యోసేపు పక్కకు వెళ్లి,
ఏడ్వడం మొదలుపెట్టాడు.[e] తర్వాత యోసేపు
వెనక్కి వచ్చి వాళ్లతో మళ్లీ మాట్లాడి షిమ్యో
నును[f] పట్టుకొని వాళ్ల కళ్ల ముందే అతన్ని
బంధించాడు.[g] 25 యోసేపు ఆ తర్వాత వాళ్ల
సంచుల్లో ధాన్యం నింపమని, ఎవరి డబ్బులు
వాళ్ల గోనెసంచిలో పెట్టమని, వాళ్ల ప్రయాణానికి

**42వ అధ్యా.**
a ఆది 43:14
b ఆది 41:57; అపొ 7:11
c ఆది 41:44; ఆది 45:8; కీర్త 105:21; అపొ 7:9, 10
d ఆది 47:14
e ఆది 37:7, 9
f ఆది 42:23
g ఆది 37:1; అపొ 7:11, 12
h ఆది 37:7-9
i 1ది 2:1, 2
j నిర్గ 1:1-4
k ఆది 35:18, 19; ఆది 42:38; ఆది 43:7
l ఆది 37:27, 35; ఆది 44:20
m ఆది 42:34; ఆది 43:29

**2వ వరుస**
a ఆది 45:21, 23
b ఆది 37:18, 28; ఆది 50:17; అపొ 7:9
c ఆది 37:21
d ఆది 9:5
e ఆది 43:30
f ఆది 42:19
g ఆది 43:23

కావాల్సినవి ఇవ్వమని తన సేవకులకు ఆజ్ఞా
పించాడు. వాళ్లు అతను చెప్పినట్టే చేశారు.

**26** అప్పుడు యోసేపు సహోదరులు
ధాన్యాన్ని తమ గాడిదల మీదికి ఎక్కించుకొని,
అక్కడి నుండి వెళ్లిపోయారు. **27** మధ్యలో
వాళ్లు విడిది కోసం ఒకచోట ఆగారు. వాళ్లలో
ఒకతను తన గాడిదకు మేత వేద్దామని తన
గోనెసంచిని విప్పినప్పుడు, ఇదిగో అందులో
అతని డబ్బు కనిపించింది. **28** దాంతో అతను,
“నా డబ్బు తిరిగిచ్చేశారు, ఇదిగో అది నా
సంచిలోనే ఉంది!” అని తన సహోదరులతో
అన్నాడు. అప్పుడు వాళ్ల గుండెలు జారిపో
యాయి. వాళ్లు వణికిపోతూ, “ఇదేంటి, దేవుడు
మనకు ఇలా చేశాడు?” అని ఒకరితో ఒకరు
అనుకున్నారు.

**29** వాళ్లు కనాను దేశంలో ఉన్న తమ తండ్రి
యాకోబు దగ్గరికి వచ్చినప్పుడు, తమకు జరిగి
నవన్నీ అతనికి చెప్పారు. వాళ్లు ఇలా అన్నారు:
**30** “ఆ దేశానికి ప్రభువుగా ఉన్న వ్యక్తి మాతో
కఠినంగా మాట్లాడాడు,[a] మేము ఆ దేశం గుట్టు
తెలుసుకోవడానికి వచ్చామని మమ్మల్ని నిందిం
చాడు. **31** కానీ మేము అతనితో ఇలా అన్నాం:
‘మేము నీతిగా నడుచుకునేవాళ్లం, గూఢచారులం
కాదు.[b] **32** మేము 12 మంది సహోదరులం,[c]
ఒకే తండ్రికి పుట్టినవాళ్లం. ఒకడు ఇక లేడు.[d]
అందరికన్నా చిన్నవాడు కనాను దేశంలో మా
నాన్న దగ్గర ఉన్నాడు.’[e] **33** కానీ, ఆ దేశా
నికి ప్రభువుగా ఉన్న వ్యక్తి మాతో ఇలా అన్నాడు:
‘ఇలా చేస్తే మీరు నీతిగా నడుచుకునే మను
షులని నాకు తెలుస్తుంది: మీలో ఒకర్ని
నా దగ్గర వదిలేసి,[f] మీ కుటుంబాల్ని కరువు
నుండి కాపాడుకోవడానికి ఆహారం తీసుకొని
వెళ్లండి.[g] **34** తర్వాత, మీ చిన్న తమ్ముణ్ణి నా
దగ్గరికి తీసుకురండి. దానివల్ల మీరు గూఢ
చారులు కాదని, నీతిగా నడుచుకునే మను
షులని నాకు తెలుస్తుంది. అప్పుడు మీ సహో
దరుణ్ణి మీకు తిరిగి అప్పగిస్తాను, మీరు ఈ
దేశంలో ధాన్యం కొనుక్కోవచ్చు.’ ”

**35** వాళ్లు గోనెసంచుల్ని విప్పుతుండగా,
ఇదిగో ఎవరి డబ్బుసంచి వాళ్ల గోనెసంచిలోనే
ఉంది. ఆ డబ్బుసంచుల్ని చూసి వాళ్లు, వాళ్ల
నాన్న భయపడిపోయారు. **36** వాళ్ల నాన్న
యాకోబు వాళ్లతో ఇలా అన్నాడు: “మీరు నాకు
కుమారులు లేకుండా చేశారు![a] యోసేపు ఇక
లేడు,[b] షిమ్యోను కూడా ఇక లేడు,[c] ఇప్పుడు
మీరు బెన్యామీనును కూడా తీసుకెళ్లబోతు
న్నారు! ఈ కష్టాలన్నీ నా మీదికే వచ్చిపడ్డాయి!”
**37** కానీ రూబేను తన తండ్రితో ఇలా అన్నాడు:
“నేను ఇతన్ని తిరిగి నీ దగ్గరికి తీసుకురాక
పోతే, నువ్వు నా ఇద్దరు కుమారుల్ని చంపే
యవచ్చు.[d] ఇతన్ని నా చేతుల్లో పెట్టు.
నేను ఇతన్ని తిరిగి నీకు అప్పగిస్తాను.”[e]
**38** కానీ యాకోబు ఇలా అన్నాడు: “నా కుమా
రుడు నీతో రాడు. ఎందుకంటే ఇతని
అన్న చనిపోయాడు, ఇతనొక్కడే మిగిలాడు.[f]
మీ ప్రయాణంలో ఇతనికి ఏదైనా ప్రమాదం
జరిగి చనిపోతే, మీరు ఖచ్చితంగా తల నెర
సిన నన్ను దుఃఖంతో సమాధిలోకి*[g] వెళ్లేలా
చేస్తారు.”[h]

**43** కనాను దేశంలో కరువు విపరీతంగా
ఉంది.[i] **2** ఐగుప్తు నుండి వాళ్లు
తెచ్చిన ధాన్యం[j] అయిపోయిన తర్వాత వాళ్ల
నాన్న, “మీరు మళ్లీ వెళ్లి, మన కోసం కొంత
ఆహారం కొనుక్కురండి” అని వాళ్లతో అన్నాడు.
**3** అప్పుడు యూదా ఇలా అన్నాడు: “ఆ
వ్యక్తి, ‘మీ తమ్ముణ్ణి మీతోపాటు తీసుకొ
స్తేనే గానీ మీరు మళ్లీ నా ముఖం చూడొద్దు’
అని మమ్మల్ని గట్టిగా హెచ్చరించాడు.[k]
**4** నువ్వు మా తమ్ముణ్ణి మాతో పంపిస్తే, మేము
వెళ్లి ఆహారం కొనుక్కొస్తాం. **5** కానీ నువ్వు
అతన్ని మాతో పంపించకపోతే, మేము వెళ్లం.
ఎందుకంటే, ‘మీ తమ్ముణ్ణి మీతోపాటు తీసు
కొస్తేనే గానీ మీరు మళ్లీ నా ముఖం చూడొద్దు’
అని ఆ వ్యక్తి మాతో అన్నాడు.”[l] **6** అప్పుడు
ఇశ్రాయేలు,[m] “మీకు ఇంకో తమ్ముడు ఉన్నా
డని అతనికి చెప్పి, మీరెందుకు నామీదికి ఈ
కష్టం తీసుకొచ్చారు?” అని వాళ్లను అడిగాడు.
**7** అందుకు వాళ్లు ఇలా అన్నారు: “అతను ‘మీ
నాన్న ఇంకా బ్రతికున్నాడా? మీకు ఇంకో తమ్ముడు
ఉన్నాడా?’ అని మన గురించి, మన బంధువుల

---

**42:38** *లేదా “షియోల్‌లోకి,” అంటే మానవజాతి సాధారణ సమాధిలోకి. పదకోశం చూడండి.

---

**42వ అధ్యా.**
a ఆది 42:7, 9
b ఆది 42:11
c ఆది 42:13
d ఆది 37:28, 35
e ఆది 35:18, 19; ఆది 42:4
f ఆది 42:19
g ఆది 42:2

**2వ వరుస**
a ఆది 43:14
b ఆది 37:28, 35
c ఆది 42:24
d ఆది 37:22; ఆది 46:9
e ఆది 43:8, 9; ఆది 44:32
f ఆది 37:31-34; ఆది 44:20
g కీర్త 89:48; ప్రస 9:10; హోషే 13:14; అపొ 2:27; ప్రక 20:13
h ఆది 37:34, 35; ఆది 44:29

**43వ అధ్యా.**
i ఆది 41:30; అపొ 7:11
j ఆది 42:1, 2
k ఆది 42:15
l ఆది 42:15
m ఆది 32:28

గురించి గుచ్చిగుచ్చి అడిగాడు. దాంతో మేము
ఉన్నదున్నట్టుగా చెప్పేశాం.[a] కానీ అతను, ‘మీ
తమ్ముణ్ణి ఇక్కడికి తీసుకురండి’ అని అంటాడని
మాకేం తెలుసు?”[b]

**8** తర్వాత యూదా తన తండ్రి ఇశ్రాయే
లును ఇలా వేడుకున్నాడు: “ఈ పిల్లవాణ్ణి నాతో
పంపించు.[c] నువ్వు, మేము, మా పిల్లలు[d] చని
పోకుండా బ్రతికుండేలా[e] మమ్మల్ని అక్కడికి వెళ్ల
నివ్వు. **9** అతనికి ఏమీ కాకుండా చూసు
కునే పూచీ నాది.[f] నువ్వు నన్ను బాధ్యునిగా
ఎంచవచ్చు. నేను అతన్ని వెనక్కి తీసుకొచ్చి
నీకు అప్పగించకపోతే, ఆ పాపం జీవితాంతం నా
మీద ఉంటుంది. **10** ఇలా ఆలస్యం చేయకపో
యుంటే, ఇప్పటికి మేము రెండుసార్లు అక్కడికి
వెళ్లి, తిరిగొచ్చేవాళ్లం.”

**11** అందుకు వాళ్ల నాన్న ఇశ్రాయేలు
వాళ్లతో ఇలా అన్నాడు: “అలాగైతే, మీరు ఈ
దేశంలో దొరికే శ్రేష్ఠమైన పదార్థాల్ని అంటే
కొంచెం సాంబ్రాణిని,[g] కొంచెం తేనెను, సువా
సనగల జిగురును, గుగ్గిలం బెరడును,[h] పిస్తా
కాయల్ని, బాదం కాయల్ని మీ గోనెసంచుల్లో
వేసుకొని అతనికి బహుమానంగా[i] తీసుకెళ్లండి.
**12** ఈసారి రెండింతల డబ్బు తీసుకెళ్లండి; మీ
సంచుల్లో తిరిగి పెట్టిన డబ్బును కూడా తీసు
కెళ్లండి.[j] బహుశా వాళ్లు పొరపాటున ఆ డబ్బును
పెట్టివుంటారు. **13** మీ తమ్ముణ్ణి తీసుకొని,
అతని దగ్గరికి వెళ్లండి. **14** మీ ఇంకో సహోద
రుణ్ణి, అలాగే బెన్యామీనును అతను మీకు తిరిగి
అప్పగించేలా సర్వశక్తిగల దేవుడు అతనికి మీ
మీద జాలి పుట్టించాలి. ఇక నా విషయమంటారా,
నేను కుమారుల్ని పోగొట్టుకొని బాధపడాల్సి వస్తే
బాధపడతాను!”[k]

**15** కాబట్టి వాళ్లు ఆ బహుమానాన్ని,
రెండింతల డబ్బును, బెన్యామీనును తీసు
కొని బయల్దేరారు. వాళ్లు ఐగుప్తుకు వెళ్లి, మళ్లీ
యోసేపు ముందు నిలబడ్డారు.[l] **16** బెన్యా
మీను వాళ్లతోపాటు ఉండడం చూసిన వెంటనే
యోసేపు తన ఇంటిమీద అధికారిగా ఉన్న
వ్యక్తితో, “వీళ్లను ఇంటికి తీసుకెళ్లి, జంతువుల్ని
వధించి, భోజనం తయారుచేయి. మధ్యాహ్నం
వీళ్లు నాతో కలిసి భోజనం చేస్తారు” అన్నాడు.

**17** అతను వెంటనే వెళ్లి యోసేపు చెప్పినట్టు
చేశాడు,[a] వాళ్లను యోసేపు ఇంటికి తీసుకెళ్లాడు.
**18** వాళ్లను యోసేపు ఇంటికి తీసుకెళ్తున్న
ప్పుడు వాళ్లు భయపడిపోయి, ఇలా అనుకోవడం
మొదలుపెట్టారు: “పోయినసారి మన సంచుల్లో
తిరిగి పెట్టిన డబ్బు గురించే మనల్ని ఇక్కడికి
తీసుకొస్తున్నారు. ఇప్పుడు వాళ్లు మనమీద దాడి
చేసి, మనల్ని బానిసలుగా చేసుకుంటారు, మన
గాడిదల్ని లాక్కుంటారు!”[b]

**19** వాళ్లు యోసేపు ఇంటిమీద అధికారిగా
ఉన్న వ్యక్తి దగ్గరికి వెళ్లి, ఇంటి గుమ్మం
దగ్గర అతనితో మాట్లాడారు. **20** వాళ్లు ఇలా
అన్నారు: “ప్రభూ! చిన్న మనవి. మేము ఇంత
కుముందు ఆహారం కొనుక్కోవడానికి వచ్చాం.[c]
**21** కానీ మేము తిరిగెళ్లేటప్పుడు దారిలో ఒక
చోట విడిది కోసం ఆగి, మా సంచులు విప్పి
నప్పుడు, మా డబ్బంతా మా సంచుల్లోనే ఉంది.[d]
మేము దాన్ని తిరిగి ఇచ్చేయాలనుకుంటున్నాం.
**22** ఇప్పుడు మేము ఆహారం కొనడానికి ఎక్కువ
డబ్బు తీసుకొచ్చాం. అప్పుడు మా సంచుల్లో డబ్బు
ఎవరు పెట్టారో మాకు తెలీదు.”[e] **23** దానికి
అతను, “పర్వాలేదు, భయపడకండి. మీ దేవుడు,
మీ తండ్రి ఆరాధించిన దేవుడు మీ సంచుల్లో ఆ
డబ్బు పెట్టాడు. మీ డబ్బు నాకు ముట్టింది”
అన్నాడు. తర్వాత అతను షిమ్యోనును వాళ్ల దగ్గ
రికి తీసుకొచ్చాడు.[f]

**24** ఆ తర్వాత అతను వాళ్లను యోసేపు
ఇంట్లోకి తీసుకొచ్చి, కాళ్లు కడుక్కోవడానికి నీళ్లు
ఇచ్చాడు, వాళ్ల గాడిదలకు మేత వేశాడు.
**25** యోసేపు మధ్యాహ్నం అక్కడికి వచ్చి తమతో
కలిసి భోజనం చేస్తాడని వాళ్లు విన్నారు,[g] కాబట్టి
అతని కోసం బహుమానాన్ని[h] సిద్ధం చేశారు.
**26** యోసేపు ఇంటికి వచ్చినప్పుడు వాళ్లు తమ
బహుమానాన్ని అతని దగ్గరికి తీసుకెళ్లి, అతని
ముందు నేలకు వంగి సాష్టాంగ నమస్కారం
చేశారు.[i] **27** తర్వాత అతను వాళ్ల బాగోగులు
తెలుసుకొని, “మీరు చెప్పిన వృద్ధుడైన మీ నాన్న
ఎలా ఉన్నాడు? అతను ఇంకా బ్రతికేవున్నాడా?”[j]
అని అడిగాడు. **28** అందుకు వాళ్లు, “మీ సేవ
కుడైన మా నాన్న బాగున్నాడు, అతను ఇంకా
బ్రతికేవున్నాడు” అని చెప్పి, వంగి సాష్టాంగ
నమస్కారం చేశారు.[k]

**43వ అధ్యా.**
a ఆది 42:13
b ఆది 42:16
c ఆది 37:26; ఆది 42:38
d అపొ 7:14
e ఆది 42:1, 2
f ఆది 44:32
g యిర్మీ 8:22; యెహె 27:17
h ఆది 37:25
i ఆది 32:20
j ఆది 42:25, 35
k ఆది 42:36
l ఆది 37:7, 9

**2వ వరుస**
a ఆది 41:39, 40
b ఆది 42:25, 35
c ఆది 42:3
d ఆది 42:27
e ఆది 43:12
f ఆది 42:23, 24
g ఆది 43:16
h ఆది 43:11
i ఆది 37:7, 9; ఆది 42:6
j ఆది 43:7
k ఆది 37:7, 9

29 యోసేపు తల ఎత్తి తన తమ్ముణ్ణి
అంటే తన తల్లికి పుట్టిన బెన్యామీనును[a] చూసి
నప్పుడు, “మీరు చెప్పిన మీ చిన్న తమ్ముడు
ఇతడేనా?”[b] అని అడిగి, “నా కుమారుడా,
దేవుడు నీమీద అనుగ్రహం చూపించాలి”
అన్నాడు. 30 యోసేపు తన తమ్ముణ్ణి చూసి
నప్పుడు భావోద్వేగాన్ని అణుచుకోలేక త్వరత్వ
రగా బయటికి వెళ్లి, ఏడ్వడానికి ఒక చోటు
కోసం వెదికాడు. అతను ఒంటరిగా ఒక గదిలోకి
వెళ్లి చాలా ఏడ్చాడు.[c] 31 తర్వాత అతను తన
భావోద్వేగాల్ని అణుచుకొని, ముఖం కడుక్కొని
బయటికి వచ్చి, “భోజనం వడ్డించండి” అన్నాడు.
32 అప్పుడు సేవకులు యోసేపుకు, వాళ్లకు,
అతనితో ఉన్న ఐగుప్తీయులకు వేర్వేరుగా వడ్డిం
చారు. ఎందుకంటే ఐగుప్తీయులు హెబ్రీయులతో
కలిసి భోజనం చేయరు, అది వాళ్ల దృష్టిలో
అసహ్యకరమైన విషయం.[d]

33 ఆ సహోదరుల్ని* యోసేపు ముందు వరు
సగా కూర్చోబెట్టారు; జ్యేష్ఠత్వపు హక్కున్న
పెద్దవాడితో[e] మొదలుపెట్టి చిన్నవాడి వరకు
అందర్నీ వయసుల వారీగా కూర్చోబెట్టారు.
అప్పుడు వాళ్లు ఆశ్చర్యంతో ఒకరి ముఖం ఒకరు
చూసుకుంటూ ఉన్నారు. 34 అతను తన బల్ల
మీద ఉన్న ఆహారాన్ని భాగాలుగా చేసి వాళ్ల
బల్ల మీదికి పంపిస్తూ ఉన్నాడు. కానీ బెన్యామీను
వంతు వచ్చినప్పుడు మిగతావాళ్లందరి కన్నా
ఐదు రెట్లు ఎక్కువ పంపించాడు.[f] అలా వాళ్లు
యోసేపుతో కలిసి తృప్తిగా తిన్నారు, తాగారు.

**44** తర్వాత యోసేపు తన ఇంటిమీద అధి
కారిగా ఉన్న వ్యక్తికి ఇలా ఆజ్ఞాపిం
చాడు: “వాళ్లు మోసుకెళ్లగలిగేంత ఆహారాన్ని
వాళ్ల సంచుల్లో నింపు, ఎవరి డబ్బు వాళ్ల సంచిలో
పెట్టు.[g] 2 అయితే, అందరికన్నా చిన్నవాడి
సంచిలో అతని ధాన్యం డబ్బును, అలాగే నా వెండి
గిన్నెను పెట్టు.” దాంతో అతను యోసేపు చెప్పినట్టే
చేశాడు.

3 ఉదయం వెలుతురు వచ్చిన తర్వాత
వాళ్లను తమ గాడిదలతోపాటు పంపించేశారు.
4 వాళ్లు నగరం దాటి ఎక్కువ దూరం వెళ్ల
కముందే, యోసేపు తన ఇంటిమీద అధికారిగా
ఉన్న వ్యక్తితో ఇలా అన్నాడు: “లే! త్వరగా వెళ్లి
వాళ్లను పట్టుకో! వాళ్లు దొరికాక, వాళ్లతో ఇలా
అను: ‘మేము మీకు మంచి చేస్తే మీరు ఎందుకు
మాకు చెడు చేశారు? 5 నా యజమాని తాగ
డానికి, సరిగ్గా శకునం చూడడానికి ఉపయోగిం
చేది ఈ గిన్నెనే కదా? మీరు చాలా చెడ్డపని
చేశారు.’ ”

6 అప్పుడు ఆ అధికారి వెళ్లి వాళ్లను కలిసి,
ఆ మాటలు చెప్పాడు. 7 కానీ వాళ్లు అతనితో
ఇలా అన్నారు: “మా ప్రభువు ఎందుకు అంత
మాట అంటున్నాడు? నీ సేవకులమైన మేము
అలాంటి పని ఎప్పుడూ చేయం. 8 మా
సంచుల్లో దొరికిన డబ్బునే మేము కనాను
దేశం నుండి తిరిగి తీసుకొచ్చాం.[a] అలాంటిది, మీ
యజమాని ఇంట్లో నుండి వెండిని గానీ బంగా
రాన్ని గానీ ఎలా దొంగిలిస్తాం? 9 నీ సేవకు
లమైన మాలో ఎవరి దగ్గరైనా ఆ గిన్నె దొరికితే
అతను చనిపోవాలి, అంతేకాదు మిగిలినవాళ్లం
కూడా మా యజమానికి దాసులమౌతాం.”
10 అప్పుడు అతను ఇలా అన్నాడు: “మీరు
చెప్పినట్టే కానివ్వండి. అది ఎవరి దగ్గర దొరికితే
అతను నాకు దాసుడౌతాడు, మిగతావాళ్లు నిర్దో
షులు.” 11 వెంటనే వాళ్లంతా తమ సంచుల్ని
కిందికి దింపి, వాటిని విప్పారు. 12 అతను
పెద్దవాడి సంచి నుండి మొదలుపెట్టి చిన్నవాడి
సంచి వరకు ఒక్కొక్కటి జాగ్రత్తగా వెతికాడు.
చివరికి ఆ గిన్నె బెన్యామీను సంచిలో దొరికింది.[b]

13 అప్పుడు వాళ్లు తమ బట్టలు
చింపుకొని, ప్రతీ ఒక్కరు మళ్లీ తమ సంచిని
తమ గాడిద మీదికి ఎక్కించుకొని నగరానికి
తిరిగి వచ్చారు. 14 యూదా,[c] అతని సహో
దరులు యోసేపు ఇంటికి వెళ్లేసరికి,
యోసేపు ఇంకా అక్కడే ఉన్నాడు. అప్పుడు
వాళ్లు అతని ముందు నేలమీద సాష్టాంగపడ్డారు.[d]
15 యోసేపు వాళ్లతో, “మీరు చేసిన పనేంటి?
నాలాంటి వ్యక్తి శకునం చూసి జరిగినదంతా
తెలుసుకోగలడని[e] మీకు తెలీదా?” అన్నాడు.
16 అప్పుడు యూదా ఇలా అన్నాడు: “మేము
మా యజమానికి ఏమి చెప్పగలం? ఏమి మాట్లా
డగలం? మేము నిర్దోషులమని ఎలా రుజువు
చేసుకోగలం? సత్యదేవుడే నీ దాసుల తప్పును[f]
కనిపెట్టాడు. ఇప్పుడు మేము, అలాగే ఎవరి

**43వ అధ్యా.**
a ఆది 35:24
b ఆది 42:13
c ఆది 42:23, 24
d ఆది 46:33, 34; నిర్గ 8:26
e ఆది 49:3; ద్వితీ 21:17
f ఆది 45:22

**44వ అధ్యా.**
g ఆది 42:25

**2వ వరుస**
a ఆది 43:12
b ఆది 44:2
c ఆది 43:8; ఆది 44:32
d ఆది 37:7, 9
e ఆది 44:5
f ఆది 37:18, 28; ఆది 42:21, 22

43:33 *అక్ష., “వాళ్లను.”

చేతిలో ఆ గిన్నె దొరికిందో అతను, మా యజమా
నికి దాసులం.” **17** అయితే యోసేపు ఇలా
అన్నాడు: “నేను ఎన్నడూ అలా చేయను! ఎవరి
చేతిలో ఆ గిన్నె దొరికిందో అతను మాత్రమే
నాకు దాసుడౌతాడు.[a] మిగిలినవాళ్లు మనశ్శాం
తితో మీ నాన్న దగ్గరికి వెళ్లండి.”

**18** అప్పుడు యూదా యోసేపు దగ్గరికి వచ్చి
ఇలా అన్నాడు: “నా యజమానీ, దయచేసి నీ
దాసుడు నీతో చెప్పే మాటను వినమని వేడుకుం
టున్నాను, నీ దాసుని మీద కోపం తెచ్చుకోకు.
నువ్వు ఫరో అంతటివాడివి.[b] **19** నా యజ
మాని తన దాసుల్ని, ‘మీకు నాన్న గానీ తమ్ముడు
గానీ ఉన్నాడా?’ అని అడిగాడు. **20** అప్పుడు
మేము మా యజమానికి ఇలా చెప్పాం: ‘మాకు
వృద్ధుడైన నాన్న, అతని వృద్ధాప్యంలో పుట్టిన
ఒక పిల్లవాడు, అంటే మా అందరికన్నా చిన్న
వాడైన తమ్ముడు ఉన్నాడు.[c] అయితే అతని
అన్న చనిపోయాడు.[d] కాబట్టి వాళ్లమ్మకు పుట్టిన
వాళ్లలో మిగిలింది అతనొక్కడే.[e] అతనంటే వాళ్ల
నాన్నకు చాలా ఇష్టం.’ **21** అప్పుడు నువ్వు
నీ దాసులతో, ‘అతన్ని నా దగ్గరికి తీసుకురండి,
నేను అతన్ని చూడాలి’ అన్నావు.[f] **22** కానీ
మేము మా యజమానితో, ‘ఆ పిల్లవాడు వాళ్ల
నాన్నను విడిచి రాలేడు. ఒకవేళ అలా విడిచి
వస్తే, వాళ్ల నాన్న ఖచ్చితంగా చనిపోతాడు’[g] అని
చెప్పాం. **23** అప్పుడు నువ్వు నీ దాసులకు, ‘మీ
చిన్న తమ్ముడు మీతో వస్తేనే గానీ మీరు మళ్లీ నా
ముఖం చూడకూడదు’ అని చెప్పావు.[h]

**24** “కాబట్టి మేము నీ దాసుడైన మా నాన్న
దగ్గరికి వెళ్లి, మా యజమాని అన్న మాటల
గురించి అతనికి చెప్పాం. **25** తర్వాత మా
నాన్న, ‘మీరు మళ్లీ అక్కడికి వెళ్లి మనకోసం కొంత
ఆహారం కొనుక్కురండి’ అన్నాడు.[i] **26** కానీ
మేము ఇలా అన్నాం: ‘మేము వెళ్లలేం. మా చిన్న
తమ్ముడు మాతోపాటు వస్తేనే మేము వెళ్తాం.
ఎందుకంటే మాతోపాటు మా చిన్న తమ్ముడు
ఉంటేనే గానీ అతని ముఖం చూడలేం.’[j]
**27** అప్పుడు నీ దాసుడైన మా నాన్న మాతో
ఇలా అన్నాడు: ‘నా భార్య నాకు ఇద్దరు కుమా
రుల్ని కన్నదని[k] మీకు బాగా తెలుసు.
**28** కానీ వాళ్లలో ఒకడు నన్ను విడిచి వెళ్లాడు,
అప్పుడు నేను “ఖచ్చితంగా ఒక క్రూరమృగం
అతన్ని ముక్కలుముక్కలు చేసివుంటుంది!” అను
కున్నాను.[a] ఇప్పటివరకు నేను అతన్ని చూడ
లేదు. **29** ఇతన్ని కూడా మీరు నా కళ్లముందు
నుండి తీసుకెళ్లారనుకోండి, తర్వాత ఇతనికి
ఏదైనా ప్రమాదం జరిగి చనిపోతే, మీరు ఖచ్చి
తంగా తల నెరసిన నన్ను దుఃఖంతో సమాధి
లోకి*[b] వెళ్లేలా చేస్తారు.’[c]

**30** “నీ దాసుడైన మా నాన్న ప్రాణం ఇతని
ప్రాణంతో ముడిపడి ఉంది. కాబట్టి ఇప్పుడు
మేము ఈ పిల్లవాడు లేకుండా మా నాన్న దగ్గ
రికి వెళ్తే, **31** పిల్లవాడు లేకపోవడం చూసిన
వెంటనే అతను చనిపోతాడు. అప్పుడు నీ దాసు
లమైన మేము, తల నెరసిన నీ దాసుడైన మా
నాన్నను దుఃఖంతో సమాధిలోకి* వెళ్లేలా చేసిన
వాళ్లమౌతాం. **32** నీ దాసుడినైన నేను, ఆ పిల్ల
వాడికి ఏమీ కాకుండా చూసే పూచీ నాదని చెప్పి
మా నాన్నతో, ‘నేను అతన్ని వెనక్కి తీసుకొచ్చి
నీకు అప్పగించకపోతే, ఆ పాపం జీవితాంతం
నా మీద ఉంటుంది’ అన్నాను.[d] **33** కాబట్టి
ఇప్పుడు ఆ పిల్లవాడు తన సహోదరులతో తిరి
గెళ్లేలా, దయచేసి, ఆ పిల్లవాడి స్థానంలో నీ దాసు
డినైన నన్ను నా యజమానికి దాసునిగా ఉండ
నివ్వు. **34** ఆ పిల్లవాడు లేకుండా నేను మా
నాన్న దగ్గరికి ఎలా వెళ్లగలను? మా నాన్నకు
ఏమైనా జరిగితే, అది చూసి నేను తట్టుకోలేను!”

**45** అప్పుడు యోసేపు తన సేవకులందరి
ముందు తన భావోద్వేగాల్ని అణుచు
కోలేక,[e] “అందరూ నా దగ్గర నుండి వెళ్లిపోండి!”
అని అరిచాడు. తాను యోసేపునని అతను చెప్తు
న్నప్పుడు అక్కడ అతని సహోదరులు తప్ప ఇంకె
వరూ లేరు.[f]

**2** అప్పుడు యోసేపు ఎంత గట్టిగా ఏడ్చా
డంటే అది ఐగుప్తీయులకు, ఫరో ఇంటివాళ్లకు
వినిపించింది. **3** చివరికి యోసేపు తన సహో
దరుల్ని, “నేను యోసేపును. మా నాన్న ఇంకా
బ్రతికున్నాడా?” అని అడిగాడు. కానీ అతని
సహోదరులు ఏమీ జవాబు చెప్పలేకపోయారు.
ఎందుకంటే వాళ్లు ఆశ్చర్యంలో మునిగిపోయారు.

**44వ అధ్యా.**
*a* ఆది 44:9
*b* ఆది 41:44; ఆది 45:8
*c* ఆది 42:13; ఆది 43:7
*d* ఆది 37:31-34
*e* ఆది 35:18, 19
*f* ఆది 42:15; ఆది 43:29
*g* ఆది 42:38
*h* ఆది 42:20
*i* ఆది 43:2
*j* ఆది 43:5
*k* ఆది 29:18; ఆది 30:22-24; ఆది 35:18, 19; ఆది 46:19

**2వ వరుస**
*a* ఆది 37:33
*b* కీర్త 16:10; ప్రస 9:10; హోషే 13:14; అపొ 2:27; ప్రక 20:13
*c* ఆది 37:34, 35; ఆది 42:38; కీర్త 88:3
*d* ఆది 43:9

**45వ అధ్యా.**
*e* ఆది 43:30
*f* అపొ 7:13

**44:29, 31** *లేదా “షియోల్‌లోకి,” అంటే మానవ జాతి సాధారణ సమాధిలోకి. పదకోశం చూడండి.

4 కాబట్టి యోసేపు తన సహోదరులతో,
“దయచేసి, నా దగ్గరికి రండి” అన్నాడు. దాంతో
వాళ్లు అతని దగ్గరికి వెళ్లారు.

అప్పుడు అతను ఇలా అన్నాడు: “నేను మీ
సహోదరుణ్ణి, మీరు ఐగుప్తీయులకు అమ్మేసిన
యోసేపును.[a] 5 కానీ ఇప్పుడు మీరు ఆందో
ళన పడకండి. మీరు నన్ను ఇక్కడివాళ్లకు అమ్మే
సినందుకు ఒకరినొకరు నిందించుకోకండి; మన
ప్రాణాల్ని కాపాడడానికి దేవుడే మీకన్నా ముందు
నన్ను ఇక్కడికి పంపించాడు.[b] 6 రెండేళ్ల
నుండి దేశంలో కరువు ఉంది,[c] ఇంకా ఐదేళ్ల
పాటు దున్నడం గానీ కోయడం గానీ జరగవు.
7 భూమ్మీద* మీ వంశం# నిలిచి ఉండడానికి,[d]
శక్తివంతమైన రీతిలో మిమ్మల్ని విడిపించి మీ
ప్రాణాల్ని కాపాడడానికి దేవుడు మీకన్నా ముందు
నన్ను పంపించాడు. 8 కాబట్టి మీరు కాదు,
సత్యదేవుడే నన్ను ఇక్కడికి పంపించాడు. నన్ను
ఫరోకు ముఖ్య సలహాదారునిగా,* అతని ఇంటి
వాళ్లందరికీ ప్రభువుగా, ఐగుప్తు దేశమంతటి మీద
పరిపాలకునిగా నియమించడానికి దేవుడే అలా
చేశాడు.[e]

9 “మీరు త్వరగా మా నాన్న దగ్గరికి వెళ్లి ఇలా
చెప్పాలి, ‘నీ కుమారుడు యోసేపు ఇలా అన్నాడు:
“దేవుడు నన్ను ఐగుప్తు దేశమంతటి మీద
ప్రభువుగా నియమించాడు.[f] ఆలస్యం చేయకుండా
నా దగ్గరికి వచ్చేయి.[g] 10 నువ్వు గోషెను
ప్రాంతంలో నివసించాలి.[h] అప్పుడు నువ్వు, నీ
కుమారులు, నీ మనవళ్లు, నీ మందలు, నీ
పశువులు, నీకున్నవన్నీ నాకు దగ్గర్లో ఉండొచ్చు.
11 నేను నిన్ను పోషిస్తాను. ఒకవేళ నువ్వు ఇక్క
డికి రాకపోతే నువ్వు, నీ ఇంటివాళ్లు పేద
వాళ్లౌతారు, నీకున్నదంతా కోల్పోతావు. ఎందు
కంటే కరువు ఇంకా ఐదేళ్లపాటు ఉంటుంది.”’[i]
12 ఇప్పుడు మీరూ, నా తమ్ముడు బెన్యామీనూ
నన్ను కళ్లారా చూస్తున్నారు కదా, మీతో మాట్లాడు
తున్నది నిజంగా నేనే.[j] 13 కాబట్టి మీరు
ఐగుప్తులో నా వైభవం గురించి, మీరు చూసిన
ప్రతీదాని గురించి మా నాన్నకు చెప్పాలి. ఇప్పుడు
త్వరగా వెళ్లి మా నాన్నను ఇక్కడికి తీసుకురండి.”

45వ అధ్యా.
a ఆది 37:28; అపొ 7:9
b ఆది 47:23, 25; ఆది 50:20; కీర్త 105:17
c ఆది 41:30; ఆది 47:18
d ఆది 46:26
e కీర్త 105:21; అపొ 7:9, 10
f ఆది 45:26
g అపొ 7:14
h ఆది 46:33, 34; ఆది 47:1; నిర్గ 8:22; నిర్గ 9:26
i ఆది 47:12
j ఆది 42:23

2వ వరుస
a ఆది 46:29
b ఆది 47:6
c ఆది 41:39, 40
d ఆది 45:27; ఆది 46:5
e ఆది 47:9
f ఆది 46:6
g ఆది 43:34
h ఆది 42:21, 22

14 తర్వాత యోసేపు తన తమ్ముడు బెన్యా
మీనును కౌగిలించుకొని* ఏడ్చాడు, బెన్యా
మీను కూడా యోసేపు మెడ చుట్టూ చేతులేసి
ఏడ్చాడు.[a] 15 తర్వాత యోసేపు తన సహో
దరులందర్నీ ముద్దుపెట్టుకొని, వాళ్లను కౌగిలిం
చుకొని ఏడ్చాడు. అప్పుడు అతని సహోదరులు
అతనితో మాట్లాడారు.

16 “యోసేపు సహోదరులు వచ్చారు!” అన్న
వార్త ఫరో ఇంటికి చేరింది. అది విని ఫరో,
అతని సేవకులు సంతోషించారు. 17 కాబట్టి
ఫరో యోసేపుతో ఇలా అన్నాడు: “నీ సహో
దరులకు ఈ మాట చెప్పు: ‘మీ జంతువుల
మీద ధాన్యం సంచుల్ని పెట్టుకొని కనాను దేశా
నికి వెళ్లండి. 18 మీ నాన్నను, మీ ఇంటివాళ్లను
తీసుకొని నా దగ్గరికి రండి. ఐగుప్తు దేశంలో ఉన్న
మంచివాటిని మీకు ఇస్తాను. ఈ దేశంలోని శ్రేష్ఠ
మైన పంటను* మీరు తింటారు.’[b] 19 అంతే
కాదు నువ్వు ఈ మాట కూడా వాళ్లకు చెప్పా
లని నీకు ఆజ్ఞాపిస్తున్నాను:[c] ‘మీ పిల్లల కోసం,
మీ భార్యల కోసం ఐగుప్తు దేశం నుండి బండ్లను
తీసుకెళ్లి,[d] ఒకదానిలో మీ నాన్నను కూర్చో
బెట్టుకొని ఇక్కడికి తీసుకురండి.[e] 20 మీ ఆస్తి
పాస్తుల[f] గురించి ఆలోచించకండి. ఎందుకంటే
ఐగుప్తు దేశంలోని శ్రేష్ఠమైనవన్నీ మీవే.’ ”

21 ఇశ్రాయేలు కుమారులు అలాగే చేశారు.
ఫరో ఆజ్ఞాపించినట్టే యోసేపు వాళ్లకు బండ్లను,
ప్రయాణానికి కావాల్సిన వాటిని ఇచ్చాడు.
22 వాళ్లలో ప్రతీ ఒక్కరికి ఒక జత బట్టల్ని
ఇచ్చాడు, కానీ బెన్యామీనుకు మాత్రం 300
వెండి రూకలు, ఐదు జతల బట్టలు ఇచ్చాడు.[g]
23 వాళ్ల నాన్నకేమో ఐగుప్తు దేశంలో దొరికే
మంచివాటిని మోస్తున్న పది గాడిదల్ని, అతని
ప్రయాణానికి కావాల్సిన ధాన్యాన్ని, రొట్టెల్ని,
ఆహారాన్ని మోస్తున్న పది ఆడ గాడిదల్ని పంపిం
చాడు. 24 అలా యోసేపు తన సహోదరుల్ని
సాగనంపాడు. వాళ్లు వెళ్తున్నప్పుడు యోసేపు,
“దారిలో ఒకరితో ఒకరు గొడవ పడకండి”[h] అని
వాళ్లకు చెప్పాడు.

25 అప్పుడు వాళ్లు ఐగుప్తు నుండి బయల్దేరి

---

45:7 *లేదా “దేశంలో.” #అక్ష., “శేషం.” 45:8 *అక్ష., “ఫరోకు తండ్రిగా.”

45:14 *అక్ష., “మెడ మీద పడి.” 45:18 *అక్ష., “కొవ్వినదాన్ని.”

కనాను దేశంలో ఉన్న వాళ్ల నాన్న యాకోబు
దగ్గరికి వచ్చి, **26** "యోసేపు ఇంకా బ్రతికే
ఉన్నాడు, అతను ఇప్పుడు ఐగుప్తు దేశమంతటికీ
పరిపాలకుడు!"[a] అని చెప్పారు. కానీ యాకోబు
వాళ్లు చెప్పేది నమ్మలేదు కాబట్టి వాళ్ల
మాటల్ని పట్టించుకోలేదు.[b] **27** అయితే వాళ్లు
యోసేపు తమతో మాట్లాడిన విషయాలన్ని
టినీ తమ తండ్రి యాకోబుకు చెప్తూ వెళ్లినప్పుడు,
అలాగే అతన్ని తీసుకురావడానికి యోసేపు
పంపించిన బండ్లను చూసినప్పుడు యాకోబు
మనసు* కుదుటపడింది. **28** అప్పుడు ఇశ్రా
యేలు ఇలా అన్నాడు: "ఇక చాలు! యోసేపు
బ్రతికే ఉన్నాడు! నేను చనిపోకముందే వెళ్లి నా
కుమారుణ్ణి చూడాలి!"[c]

**46** ఇశ్రాయేలు తనకున్న వాటన్నిటినీ*
తీసుకొని బయల్దేరాడు. అతను బెయే
ర్షెబాకు[d] చేరుకున్నప్పుడు, తన తండ్రి ఇస్సాకు
ఆరాధించిన దేవునికి[e] బలులు అర్పించాడు.
**2** రాత్రిపూట దేవుడు ఒక దర్శనంలో ఇశ్రాయే
లుతో మాట్లాడుతూ, "యాకోబూ, యాకోబూ!"
అని పిలిచాడు. దానికి అతను, "చెప్పు
ప్రభువా!" అన్నాడు. **3** అప్పుడు దేవుడు ఇలా
అన్నాడు: "నేను సత్యదేవుణ్ణి, నీ తండ్రికి
దేవుణ్ణి.[f] ఐగుప్తుకు వెళ్లడానికి భయపడకు,
ఎందుకంటే అక్కడ నువ్వు ఒక గొప్ప జనం
అయ్యేలా నేను చేస్తాను.[g] **4** నేను కూడా నీతో
పాటు ఐగుప్తుకు వస్తాను, నేనే నిన్ను మళ్లీ ఐగుప్తు
నుండి తీసుకొస్తాను.[h] నువ్వు చనిపోయినప్పుడు
యోసేపు తన చేతితో నీ కళ్లు మూస్తాడు."[i]
**5** తర్వాత యాకోబు బెయేర్షెబా నుండి బయల్దే
రాడు. అతని కుమారులు అతన్ని,* తమ
పిల్లల్ని, తమ భార్యల్ని ఫరో పంపించిన బండ్ల
లోకి ఎక్కించి ఐగుప్తుకు ప్రయాణమయ్యారు.
**6** కనాను దేశంలో తాము సంపాదించుకున్న
పశువుల మందల్ని, వస్తువుల్ని కూడా తమతో
పాటు తీసుకెళ్లారు. అలా యాకోబు, అతని
తోపాటు అతని పిల్లలందరూ ఐగుప్తుకు చేరు
కున్నారు. **7** యాకోబు తనతోపాటు తన
కుటుంబమంతటినీ అంటే కుమారుల్ని, మన
వళ్లను, కూతుళ్లను, మనవరాళ్లను ఐగుప్తుకు
తీసుకొచ్చాడు.
**8** ఐగుప్తుకు వచ్చిన ఇశ్రాయేలు కుమారుల
పేర్లు, అంటే యాకోబు కుమారుల పేర్లు ఇవి:
యాకోబు పెద్ద కుమారుడు రూబేను.[a]
**9** రూబేను కుమారులు: హనోకు, పల్లు,
హెస్రోను, కర్మీ.[b]
**10** షిమ్యోను[c] కుమారులు: యెమూ
యేలు, యామీను, ఓహదు, యాకీను,
సోహరు, షావూలు.[d] ఈ షావూలు ఒక కనానీ
యురాలి కుమారుడు.
**11** లేవి[e] కుమారులు: గెర్షోను, కహాతు,
మెరారి.
**12** యూదా[f] కుమారులు: ఏరు, ఓనాను,
షేలహు,[g] పెరెసు,[h] జెరహు.[i] అయితే ఏరు,
ఓనాను ఇద్దరూ కనాను దేశంలో చని
పోయారు.[j]
పెరెసు కుమారులు: ఎస్రోను, హామూలు.[k]
**13** ఇశ్శాఖారు కుమారులు: తోలా, పువ్వా,
యోబు, షిమ్రోను.[l]
**14** జెబూలూను[m] కుమారులు: సెరెదు,
ఏలోను, యహలేలు.[n]
**15** వీళ్లు లేయా నుండి వచ్చినవాళ్లు.* ఆమె
పద్దనరాములో యాకోబుకు వీళ్లను, అతని
కూతురు దీనాను కన్నది. యాకోబు వంశస్థులైన
వీళ్లంతా 33 మంది.
**16** గాదు[o] కుమారులు: సిప్యోను, హగ్గీ,
షూనీ, ఎస్బోను, ఏరీ, ఆరోదు, అరేలీ.[p]
**17** ఆషేరు[q] కుమారులు: ఇమ్నా, ఇష్వా,
ఇష్వీ, బెరీయా. వాళ్ల సహోదరి శెరహు.
బెరీయా కుమారులు: హెబెరు,
మల్కీయేలు.[r]
**18** వీళ్లంతా లాబాను తన కూతురు లేయాకు
సేవకురాలిగా ఇచ్చిన జిల్పా కుమారులు. వీళ్లను
ఆమె యాకోబుకు కన్నది, వీళ్లు మొత్తం 16 మంది.
**19** యాకోబు భార్య రాహేలుకు పుట్టిన
కుమారులు: యోసేపు,[s] బెన్యామీను.[t]
**20** ఐగుప్తులో యోసేపుకు పుట్టిన కుమా
రులు: మనష్షే,[u] ఎఫ్రాయిము.[v] వీళ్లను ఓను*

45:27 *పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి. 46:1 *లేదా "తన వాళ్లందర్నీ." 46:5 *అక్ష., "ఇశ్రాయేలును."

46:15 *అక్ష., "కుమారులు." 46:20 *అంటే, హీలియోపొలిస్.

**45వ అధ్యా.**
a కీర్త 105:21
b ఆది 42:38; ఆది 44:27, 28
c ఆది 46:30

**46వ అధ్యా.**
d ఆది 21:31
e ఆది 31:42; నిర్గ 3:6
f ఆది 28:13
g ఆది 12:1, 2; నిర్గ 1:7; ద్వితీ 26:5
h ఆది 15:16; ఆది 28:15; ఆది 47:29, 30; ఆది 50:13
i ఆది 50:1

**2వ వరుస**
a 1దిన 5:1
b సం 26:5, 6
c ఆది 29:33
d సం 26:12, 13
e ఆది 29:34
f ఆది 29:35; ప్రక 5:5
g ఆది 38:2-5
h లూకా 3:23, 33
i ఆది 38:30
j ఆది 38:7, 9, 10
k సం 26:21
l సం 26:23, 24
m ఆది 30:20
n సం 26:26
o ఆది 30:11
p సం 26:15-17
q ఆది 30:13
r సం 26:44, 45
s ఆది 30:24
t ఆది 35:18
u ఆది 41:51
v ఆది 41:52

పూజారైన పోతీఫెర కూతురు ఆసెనతు[a]
యోసేపుకు కన్నది.
21 బెన్యామీను కుమారులు:[b] బెల, బేకెరు,
అష్బేలు, గెరా,[c] నయమాను, ఏహీ, రోషు,
ముప్పీము, హుప్పీము,[d] ఆర్దు.[e]
22 వీళ్లంతా రాహేలు ద్వారా యాకోబుకు
పుట్టిన కుమారులు, మొత్తం 14 మంది.
23 దాను[f] కుమారుడు* హుషీము.[g]
24 నఫ్తాలి[h] కుమారులు: యహసేలు,
గూనీ, యేసెరు, షిల్లేము.[i]
25 వీళ్లంతా లాబాను తన కూతురు రాహే
లుకు సేవకురాలిగా ఇచ్చిన బిల్హా కుమారులు.
వీళ్లను ఆమె యాకోబుకు కన్నది, వీళ్లు మొత్తం
ఏడుగురు.
26 యాకోబు కోడళ్లు కాకుండా అతనితో
పాటు ఐగుప్తుకు వెళ్లిన అతని వంశస్థులందరు
66 మంది.[j] 27 యోసేపుకు ఐగుప్తులో పుట్టిన
కుమారులు ఇద్దరు. అలా ఐగుప్తుకు వచ్చిన
యాకోబు ఇంటివాళ్లందరు మొత్తం 70 మంది.[k]
28 తాను గోషెనుకు వచ్చే దారిలో ఉన్నానని
యోసేపుకు చెప్పడానికి యాకోబు యూదాను[l]
ముందుగా పంపించాడు. వాళ్లు గోషెను ప్రాంతా
నికి[m] వచ్చినప్పుడు, 29 యోసేపు తన
రథాన్ని సిద్ధం చేయించుకొని తన తండ్రి ఇశ్రా
యేలును కలవడానికి గోషెనుకు వెళ్లాడు. తన
తండ్రి కనబడగానే యోసేపు అతన్ని కౌగిలిం
చుకొని* చాలాసేపు ఏడ్చాడు. 30 తర్వాత
ఇశ్రాయేలు యోసేపుతో ఇలా అన్నాడు: "నేను
నీ ముఖం చూశాను, నువ్వు ఇంకా బ్రతికే
ఉన్నావు. కాబట్టి ఇక నేను చనిపోయినా
ఫర్వాలేదు."
31 తర్వాత యోసేపు తన సహోదరులతో,
తన తండ్రి ఇంటివాళ్లతో ఇలా అన్నాడు: "నేను
ఫరో దగ్గరికి వెళ్లి ఇలా చెప్తాను,[n] 'కనాను దేశం
నుండి నా సహోదరులు, నా తండ్రి ఇంటివాళ్లు
ఇక్కడికి వచ్చారు.[o] 32 వాళ్లు గొర్రెల్ని, పశు
వుల్ని కాస్తారు.[p] వాళ్లు తమ మందల్ని, పశు
వుల్ని, తమకున్న వాటన్నిటినీ తీసుకొని ఇక్క
డికి వచ్చారు.'[q] 33 ఫరో మిమ్మల్ని పిలిచి,
'మీరేం పని చేస్తుంటారు?' అని అడిగినప్పుడు
34 మీరు, 'నీ సేవకులమైన మేము చిన్నప్పటి
నుండి ఇప్పటివరకు పశువుల కాపరులం. మేమే
కాదు మా పూర్వీకులు కూడా ఇదే పని చేసే
వాళ్లు'[a] అని చెప్పాలి. అప్పుడు మీరు గోషెను
ప్రాంతంలో నివసించవచ్చు.[b] ఎందుకంటే గొర్రెల
కాపరులంటే ఐగుప్తీయులకు అసహ్యం."[c]

**47** యోసేపు ఫరో దగ్గరికి వెళ్లి, "మా
నాన్న, నా సహోదరులు తమ
మందల్ని, పశువుల్ని, తమకున్న వాటన్నిటినీ
తీసుకొని కనాను దేశం నుండి ఇక్కడికి వచ్చారు.
ఇప్పుడు వాళ్లు గోషెను ప్రాంతంలో ఉన్నారు"[d]
అని చెప్పాడు.[e] 2 యోసేపు తనతోపాటు తన
సహోదరుల్లో ఐదుగుర్ని తీసుకెళ్లి ఫరో ముందు
నిలబెట్టాడు.[f]
3 ఫరో వాళ్లను, "మీరు ఏమి పని చేస్తుం
టారు?" అని అడిగాడు. అందుకు వాళ్లు, "నీ సేవ
కులమైన మేము గొర్రెల కాపరులం. మేమే కాదు,
మా పూర్వీకులు కూడా ఇదే పని చేసేవాళ్లు"
అని చెప్పారు.[g] 4 తర్వాత వాళ్లు ఫరోతో ఇలా
అన్నారు: "మేము ఇక్కడ పరదేశులుగా ఉండ
డానికి వచ్చాం.[h] ఎందుకంటే కనాను దేశంలో
కరువు విపరీతంగా ఉండడంవల్ల[i] నీ సేవకుల
మైన మా మందలకు అక్కడ పచ్చిక లేదు.
దయచేసి నీ సేవకులమైన మమ్మల్ని గోషెను
ప్రాంతంలో ఉండనివ్వు."[j] 5 అప్పుడు ఫరో
యోసేపుతో ఇలా అన్నాడు: "మీ నాన్న, నీ సహో
దరులు నీ దగ్గరికి వచ్చారు. 6 ఐగుప్తు దేశం నీ
ముందుంది. మీ నాన్నను, నీ సహోదరుల్ని ఐగుప్తు
దేశంలోని అత్యంత శ్రేష్ఠమైన ప్రాంతంలో ఉండ
నివ్వు.[k] వాళ్లను గోషెను ప్రాంతంలో ఉండనివ్వు.
నీకు తెలిసి, వాళ్లలో ఎవరైనా సమర్థులు ఉంటే,
వాళ్లను నా పశువులకు ముఖ్య కాపరులుగా
నియమించు."
7 ఆ తర్వాత యోసేపు తన తండ్రి యాకో
బును ఫరో ముందుకు తీసుకొచ్చాడు. అప్పుడు
యాకోబు ఫరోను దీవించాడు. 8 ఫరో యాకో
బును, "నీ వయసెంత?" అని అడిగాడు.
9 దానికి యాకోబు ఫరోతో ఇలా అన్నాడు:
"నా వయసు 130 ఏళ్లు. నా పూర్వీకులతో
పోలిస్తే నా జీవితకాలం చాలా చిన్నది.[l] నా

**46వ అధ్యా.**
a ఆది 41:50
b 1ది 7:6
c 1ది 8:1, 3
d 1ది 7:12
e సం 26:38-40
f ఆది 30:6
g సం 26:42
h ఆది 30:8
i సం 26:48, 49
j ఆది 35:10, 11
k నిర్గ 1:5; ద్వితీ 10:22; అపో 7:14
l ఆది 43:8; ఆది 44:18
m ఆది 45:10; ఆది 47:1
n ఆది 41:39, 40
o ఆది 45:19; అపో 7:13
p ఆది 31:17, 18; ఆది 31:38; ఆది 47:3
q ఆది 46:6

**2వ వరుస**
a ఆది 30:35, 36
b ఆది 45:17, 18; ఆది 47:27
c ఆది 43:32

**47వ అధ్యా.**
d ఆది 46:31
e ఆది 45:10; నిర్గ 8:22
f అపో 7:13
g ఆది 12:16; ఆది 26:12, 14; ఆది 31:17, 18; ఆది 46:33, 34
h ఆది 15:13; ద్వితీ 26:5; కీర్త 105:23; అపో 7:6
i అపో 7:11
j ఆది 45:10
k ఆది 45:17, 18
l ఆది 25:7; ఆది 35:28

46:23 *అక్ష., "కుమారులు." 46:29 *అక్ష., "అతని మెడ మీద పడి."

జీవితమంతా ఎన్నో కష్టాల మధ్య సాగింది.[a]
నేను ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి
సంచరిస్తూ పరదేశిగా బ్రతికాను. నా పూర్వీ
కులు కూడా పరదేశులుగానే బ్రతికారు.”
**10** తర్వాత యాకోబు ఫరోను దీవించి, అతని
ముందు నుండి వెళ్లిపోయాడు.

**11** ఫరో ఆజ్ఞాపించినట్టే యోసేపు ఐగుప్తు
దేశంలోని అత్యంత శ్రేష్ఠమైన ప్రాంతంలో అంటే
రామెసేసులో[b] కొంత భాగాన్ని తన తండ్రికి, తన
సహోదరులకు ఆస్తిగా ఇచ్చి, వాళ్లు అక్కడ నివ
సించేలా చేశాడు. **12** యోసేపు తన తండ్రికి,
తన సహోదరులకు, తన తండ్రి ఇంటివాళ్లంద
రికీ వాళ్లవాళ్ల కుటుంబ అవసరాల ప్రకారం ఆహా
రాన్ని సరఫరా చేస్తూ ఉన్నాడు.

**13** కరువు విపరీతంగా ఉన్నందువల్ల దేశ
మంతట్లో ఎక్కడా ఆహారం లేకుండా
పోయింది. కరువు వల్ల ఐగుప్తు దేశ పరిస్థితి,
కనాను దేశ పరిస్థితి దుర్భరంగా తయారైంది.[c]
**14** యోసేపు ఐగుప్తు దేశంలో, కనాను దేశంలో
ఉన్న డబ్బునంతా అంటే ప్రజలు ధాన్యం కొన
డానికి ఇస్తున్న డబ్బునంతా[d] సేకరించి, దాన్ని
ఫరో ఇంటికి తీసుకొస్తూ ఉన్నాడు. **15** కొంత
కాలానికి ఐగుప్తు దేశంలో, కనాను దేశంలో ఉన్న
డబ్బంతా ఖర్చయిపోయింది. అప్పుడు ఐగుప్తీయు
లందరూ యోసేపు దగ్గరికి రావడం మొదలుపెట్టి,
“మా డబ్బంతా అయిపోయింది! మాకు ఆహారం
ఇవ్వు, లేదంటే మేమంతా నీ కళ్లముందే ఆకలితో
చనిపోతాం” అన్నారు. **16** అప్పుడు యోసేపు
ఇలా అన్నాడు: “మీ డబ్బు అయిపోతే, మీ పశు
వుల్ని ఇవ్వండి. మీ పశువులకు మారుగా నేను
మీకు ఆహారం ఇస్తాను.” **17** కాబట్టి వాళ్లు
యోసేపు దగ్గరికి తమ పశువుల్ని తీసుకురావడం
మొదలుపెట్టారు. వాళ్ల గుర్రాల్ని, పశువుల్ని,
మందల్ని, గాడిదల్ని తీసుకొని అతను వాళ్లకు
ఆహారం ఇస్తూ ఉన్నాడు. అలా ఆ సంవత్సరం
అతను వాళ్ల పశువులన్నిటికీ మారుగా ఆహారం
ఇచ్చి, వాళ్లను పోషిస్తూ ఉన్నాడు.

**18** ఆ సంవత్సరం గడిచాక, తర్వాతి సంవ
త్సరం ప్రజలు అతని దగ్గరికి వచ్చి ఇలా
అనడం మొదలుపెట్టారు: “ప్రభూ, నీ దగ్గర దాచే
దేముంది? ఇప్పటికే మేము మా డబ్బును, పశు
వుల మందల్ని మా ప్రభువుకు ఇచ్చేశాం.
ఇప్పుడు మా ప్రభువుకు ఇవ్వడానికి మా శరీ
రాలు, మా భూములు తప్ప మా దగ్గర ఏమీ
మిగల్లేదు. **19** మేమూ, మా భూములూ నీ
కళ్లముందు ఎందుకు నశించిపోవాలి? మమ్మల్ని,
మా భూముల్ని కొని మాకు ఆహారం ఇవ్వు.
మేము ఫరోకు దాసులమౌతాం, మా భూములు
ఫరో సొంతమౌతాయి. మేము చనిపోకుండా
బ్రతికి ఉండేలా, మా పొలాలు బీడుబారిపో
కుండా ఉండేలా మాకు విత్తనాల్ని ఇవ్వు.”
**20** అప్పుడు యోసేపు ఐగుప్తీయుల భూము
లన్నిటినీ ఫరో కోసం కొన్నాడు. ఎందుకంటే
కరువు చాలా విపరీతంగా ఉన్నందువల్ల ప్రతీ
ఐగుప్తీయుడు తన పొలాన్ని అమ్మేశాడు. అలా
భూములన్నీ ఫరో సొంతమయ్యాయి.

**21** తర్వాత యోసేపు ఐగుప్తు దేశంలో ఈ
చివర నుండి ఆ చివర వరకు ఉన్న ప్రజ
లందర్నీ నగరాల్లోకి రప్పించాడు.[a] **22** పూజా
రుల భూముల్ని మాత్రం అతను కొనలేదు,[b]
ఎందుకంటే పూజారులకు ఫరో దగ్గర నుండే
సరుకులు వెళ్తూ ఉండేవి, ఫరో ఇచ్చిన సరుకుల
తోనే వాళ్ల జీవనం సాగేది. అందుకే వాళ్లు తమ
భూముల్ని అమ్మలేదు. **23** తర్వాత యోసేపు
ప్రజలకు ఇలా చెప్పాడు: “ఇదిగో, ఈ రోజు నేను
మిమ్మల్ని, మీ భూముల్ని ఫరో కోసం కొన్నాను.
ఇప్పుడు మీకు విత్తనాలు ఇస్తున్నాను, వాటిని
మీరు పొలాల్లో విత్తాలి. **24** పంట చేతికి వచ్చి
నప్పుడు ఐదో వంతును ఫరోకు ఇవ్వండి.[c] మిగతా
నాలుగు వంతులు మీవే. అవి మళ్లీ పంట పండిం
చడానికి విత్తనాలుగా, అలాగే మీకు, మీ ఇంట్లో
వాళ్లకు, మీ పిల్లలకు ఆహారంగా ఉంటాయి.”
**25** అందుకు వాళ్లు ఇలా అన్నారు: “నువ్వు మా
ప్రాణాల్ని కాపాడావు.[d] ప్రభూ, మా మీద నీ దయ
చూపించు, మేము ఫరోకు దాసులమౌతాం.”[e]
**26** అప్పుడు, ఐదో వంతు ఫరోకు చెందుతుందని
యోసేపు ఒక చట్టం జారీచేశాడు. అది నేటికీ
ఐగుప్తు దేశమంతటా అమల్లో ఉంది. పూజారుల
భూములు మాత్రమే ఫరో సొంతం అవ్వలేదు.[f]

**27** ఇశ్రాయేలు ఇంటివాళ్లు ఐగుప్తు దేశంలోని
గోషెను ప్రాంతంలోనే నివసించసాగారు.[g] వాళ్లు
అక్కడే స్థిరపడి, పిల్లల్ని కని, గొప్ప జనం

**47వ అధ్యా.**
a యోబు 14:1, 2
b ఆది 45:10; నిర్గ 1:8, 11; నిర్గ 12:37; సం 33:3
c ఆది 41:30, 31
d ఆది 41:56; ఆది 44:25

**2వ వరుస**
a ఆది 41:48, 49
b ఆది 41:45
c ఆది 41:34
d ఆది 45:5; అపొ 7:11
e ఆది 47:19
f ఆది 47:22
g ఆది 47:4

అయ్యారు.[a] **28** యాకోబు ఐగుప్తు దేశానికి
వచ్చాక ఇంకా 17 ఏళ్లు బ్రతికాడు. అలా యాకోబు
మొత్తం 147 ఏళ్లు బ్రతికాడు.[b]

**29** ఇశ్రాయేలు చనిపోయే సమయం దగ్గర
పడుతుండడంతో,[c] అతను తన కుమారుడైన
యోసేపును పిలిచి ఇలా అన్నాడు: “ఇప్పుడు నీ
దయ నా మీద ఉంటే, దయచేసి నీ చెయ్యి
నా తొడ కింద పెట్టి, నా పట్ల విశ్వసనీయ
ప్రేమను, నమ్మకత్వాన్ని చూపించు. దయచేసి
నన్ను ఐగుప్తులో పాతిపెట్టొద్దు.[d] **30** నేను చని
పోయినప్పుడు,* నువ్వు నన్ను ఐగుప్తు నుండి
తీసుకెళ్లి నా పూర్వీకుల సమాధిలో పాతి
పెట్టాలి.”[e] అందుకు యోసేపు, “నువ్వు చెప్పినట్టే
చేస్తాను” అన్నాడు. **31** అప్పుడు ఇశ్రాయేలు,
“నాకు ఒట్టేయి” అన్నాడు, యోసేపు ఒట్టేశాడు.[f]
అప్పుడు ఇశ్రాయేలు మంచం తలవైపున వంగి
ప్రార్థన చేశాడు.[g]

**48** ఇవి జరిగాక, “మీ నాన్న పరిస్థితి
ఏం బాలేదు” అనే వార్త యోసేపుకు
అందింది. దాంతో అతను తన ఇద్దరు కుమారుల్ని
అంటే మనష్షేను, ఎఫ్రాయిమును[h] తీసుకొని
అక్కడికి వెళ్లాడు. **2** అప్పుడు ఎవరో యాకో
బుకు, “నీ కుమారుడు యోసేపు నిన్ను చూడ
డానికి వచ్చాడు” అని చెప్పారు. దాంతో ఇశ్రా
యేలు తన బలాన్నంతా కూడగట్టుకొని
లేచి మంచం మీద కూర్చున్నాడు. **3** తర్వాత
యాకోబు యోసేపుతో ఇలా అన్నాడు:

“సర్వశక్తిగల దేవుడు కనాను దేశంలోని
లూజు దగ్గర నాకు కనిపించి, నన్ను దీవించాడు.[i]
**4** ఆయన నాతో, ‘నువ్వు పిల్లల్ని కని, ఎక్కువ
మంది అయ్యేలా చేస్తాను; నిన్ను ఎన్నో గోత్రా
లున్న పెద్ద సమూహం అయ్యేలా చేస్తాను.[j] నీ
తర్వాత నీ సంతానానికి* ఈ దేశాన్ని శాశ్వ
తమైన ఆస్తిగా ఇస్తాను’ అన్నాడు.[k] **5** నేను
ఐగుప్తుకు రాకముందు, ఐగుప్తు దేశంలో నీకు
పుట్టిన నీ ఇద్దరు కుమారులు నాకు చెందుతారు.[l]
రూబేను, షిమ్యోనుల్లా ఎఫ్రాయిము, మనష్షేలు
కూడా నా కుమారులు అవుతారు.[m] **6** కానీ
వాళ్ల తర్వాత నీకు పుట్టే పిల్లలు నీ పిల్లలే అవ
తారు. వాళ్లు తమ సహోదరులకు వారసత్వంగా
వచ్చే భూమిలో కొంత భాగాన్ని పొందుతారు.[a]
**7** అయితే నేను పద్దనరాము* నుండి వస్తూ
కనాను దేశంలో ఎఫ్రాత్‌కు[b] కొంతదూరంలో
ఉన్నప్పుడు మీ అమ్మ రాహేలు నా కళ్లముందే చని
పోయింది.[c] కాబట్టి నేను ఆమెను అక్కడే
ఎఫ్రాత్‌కు వెళ్లే దారిలో, అంటే బేత్లెహేముకు[d] వెళ్లే
దారిలో పాతిపెట్టాను.”

**8** తర్వాత ఇశ్రాయేలు యోసేపు కుమా
రుల్ని చూసి, “వీళ్లు ఎవరు?” అని అడిగాడు.
**9** అందుకు యోసేపు, “వీళ్లు ఈ దేశంలో
దేవుడు నాకు అనుగ్రహించిన కుమారులు”[e]
అని చెప్పాడు. అప్పుడు ఇశ్రాయేలు, “దయచేసి
వాళ్లను నా దగ్గరికి తీసుకురా, నేను వాళ్లను దీవిం
చాలి” అన్నాడు.[f] **10** వృద్ధాప్యం కారణంగా
ఇశ్రాయేలుకు కంటిచూపు తగ్గిపోవడంతో
అతను చూడలేకపోయాడు. కాబట్టి యోసేపు
వాళ్లను ఇశ్రాయేలుకు దగ్గరగా తీసుకొచ్చాడు.
అప్పుడు అతను వాళ్లను ముద్దుపెట్టుకొని కౌగి
లించుకున్నాడు. **11** ఇశ్రాయేలు యోసేపుతో
ఇలా అన్నాడు: “నేను మళ్లీ నీ ముఖం చూస్తా
నని అనుకోలేదు,[g] కానీ దేవుడు నీ సంతా
నాన్ని* కూడా చూసే అవకాశం నాకు ఇచ్చాడు.”
**12** యోసేపు వాళ్లను ఇశ్రాయేలు మోకాళ్ల దగ్గర
నుండి పక్కకు తీసి, నేలకు వంగి సాష్టాంగ
నమస్కారం చేశాడు.

**13** తర్వాత యోసేపు తన కుడిచేతితో
ఎఫ్రాయిమును,[h] ఎడమచేతితో మనష్షేను[i] తీసు
కొచ్చి ఇశ్రాయేలు ఎడమపక్కన ఎఫ్రాయి
మును, కుడిపక్కన మనష్షేను నిలబెట్టాడు.
**14** అయితే ఇశ్రాయేలు మాత్రం ఎఫ్రాయిము
చిన్నవాడే అయినా తన కుడిచేతిని చాపి అతని
తలమీద పెట్టాడు, తన ఎడమచేతిని మనష్షే
తలమీద పెట్టాడు. మనష్షే పెద్దవాడని[j] తెలి
సినా, ఇశ్రాయేలు కావాలనే అలా పెట్టాడు.
**15** తర్వాత అతను యోసేపును దీవిస్తూ ఇలా
అన్నాడు:[k]

“నా తండ్రులైన అబ్రాహాము, ఇస్సాకులు
ఆరాధించిన సత్యదేవుడు,[l]

**47వ అధ్యా.**
a నిర్గ 1:7; ద్వితీ 10:22; కీర్త 105:24; అపొ 7:17
b ఆది 47:9
c ఆది 49:33
d ఆది 46:4; ఆది 50:13; అపొ 7:15, 16
e ఆది 25:9, 10; ఆది 49:29, 30
f ఆది 50:5
g హెబ్రీ 11:21

**48వ అధ్యా.**
h ఆది 41:50; యెహో 14:4
i ఆది 28:13, 19; హోషే 12:4
j ఆది 35:10, 11
k ఆది 28:13, 14
l యెహో 14:4; 1ది 5:1
m ఆది 35:23

**2వ వరుస**
a యెహో 13:29; యెహో 16:5
b మీకా 5:2
c ఆది 35:19
d 1స 17:12; మత్త 2:6
e ఆది 41:50
f హెబ్రీ 11:21
g ఆది 37:34, 35; ఆది 42:36; ఆది 46:30
h ఆది 41:52
i ఆది 41:51
j ఆది 41:51; ఆది 46:20
k 1ది 5:2
l ఆది 17:1; ఆది 24:40

**47:30** *అక్ష., “నా తండ్రులతో నిద్రించినప్పుడు.”
**48:4** *అక్ష., “విత్తనానికి.”
**48:7** *అక్ష., “పద్దన్.” **48:11** *అక్ష., “విత్తనాన్ని.”

ఈ రోజు వరకు నా జీవిత కాలమంతట్లో
నన్ను కాచికాపాడిన సత్యదేవుడు,[a]
16 కష్టాలన్నిటి నుండి నన్ను గట్టెక్కిస్తూ
వచ్చిన దేవదూత[b] ఈ అబ్బాయిల్ని
దీవించాలి.[c]
వీళ్లు నా పేరుతో, నా తండ్రులైన
అబ్రాహాము, ఇస్సాకుల పేర్లతో
పిలవబడాలి.
వీళ్లు భూమ్మీద పెద్ద జనం అవ్వాలి.”[d]
17 తన తండ్రి ఇశ్రాయేలు తన కుడిచే
తిని ఎఫ్రాయిము మీద పెట్టడం చూసి
నప్పుడు, అది యోసేపుకు నచ్చలేదు. దాంతో
అతను తన తండ్రి చేతిని ఎఫ్రాయిము తల
మీద నుండి తీసి మనష్షే తలమీద పెట్టడానికి
ప్రయత్నించాడు. 18 అతను తన తండ్రితో
“అలాకాదు నాన్న, ఇదిగో ఇతను పెద్దవాడు.[e]
నీ కుడిచేతిని ఇతని తలమీద పెట్టు” అన్నాడు.
19 కానీ అతని తండ్రి దానికి ఒప్పుకోకుండా
ఇలా అన్నాడు: “నాకు తెలుసు బాబూ, నాకు
తెలుసు. ఇతను కూడా ఒక జనం అవుతాడు,
ఇతను కూడా గొప్పవాడు అవుతాడు. కానీ,
ఇతని తమ్ముడు ఇతని కంటే గొప్పవాడు అవు
తాడు,[f] అతని సంతానం* పెద్ద జనసమూహాలతో
సమానమౌతుంది.”[g] 20 కాబట్టి ఇశ్రాయేలు
ఆ రోజు వాళ్లను ఇంకా దీవిస్తూ[h] ఇలా అన్నాడు:
“ఇశ్రాయేలు ప్రజలు దీవిస్తున్నప్పుడు
ఇలా మీ పేర్లు ప్రస్తావిస్తూ దీవించాలి:
‘దేవుడు నిన్ను ఎఫ్రాయిములా,
మనష్షేలా చేయాలి.’ ”
అలా ఇశ్రాయేలు ఎఫ్రాయిమును మనష్షే కన్నా
పైస్థానంలో ఉంచాడు.
21 తర్వాత ఇశ్రాయేలు యోసేపుతో ఇలా
అన్నాడు: “ఇదిగో, నేను చనిపోతున్నాను.[i]
కానీ దేవుడు ఖచ్చితంగా ఇకమీదట కూడా నీకు
తోడుగా ఉంటాడు, నిన్ను తిరిగి నీ పూర్వీ
కుల దేశానికి తీసుకెళ్తాడు.[j] 22 నేనైతే నీకు
నీ సహోదరుల కన్నా ఒక వంతు భూమి ఎక్కువ
ఇస్తాను. నేను ఆ భూమిని నా కత్తితో, నా
విల్లుతో అమోరీయుల్ని జయించి వాళ్ల దగ్గర
నుండి తీసుకున్నాను.”

48:19 *అక్ష., “విత్తనం.”

**49** తర్వాత యాకోబు తన కుమారుల్ని
పిలిచి ఇలా అన్నాడు: “అందరూ నా
దగ్గరికి రండి. చివరి రోజుల్లో మీకు ఏమి జరుగు
తుందో చెప్తాను. 2 యాకోబు కుమారులారా,
మీరంతా ఒక చోటికి వచ్చి మీ తండ్రి ఇశ్రాయేలు
చెప్పే మాటలు వినండి.
3 “రూబేనూ,[a] నువ్వు నా పెద్ద కుమారు
డివి.[b] నువ్వు నా బలానివి, నా శక్తికి* ప్రథమఫ
లానివి, అందరికన్నా ఎక్కువ గౌరవాన్ని, బలాన్ని
పొందినవాడివి. 4 కానీ నువ్వు ఉధృతమైన
ప్రవాహంలా అదుపులేకుండా ప్రవర్తించావు,
కాబట్టి నువ్వు వర్ధిల్లవు. నువ్వు నీ తండ్రి పరుపు
మీదికి ఎక్కావు.[c] ఆ సమయంలో నువ్వు నా
పరుపును అపవిత్రం చేశావు. అతను నిజంగా
దాని మీదికి ఎక్కాడు!
5 “షిమ్యోను, లేవి అన్నదమ్ములు.[d] వాళ్ల
ఖడ్గాలు హింసాయుధాలు.[e] 6 నా ప్రాణమా,*
వాళ్లతో సహవాసం చేయకు. నా వైభవమా,#
వాళ్ల గుంపులో చేరకు. ఎందుకంటే కోపంతో
వాళ్లు మనుషుల్ని చంపారు,[f] సరదాకోసం ఎద్దుల
గుదికాలి నరం తెగగొట్టారు. 7 వాళ్ల కోపం
శపించబడాలి, అది క్రూరమైనది. వాళ్ల ఆగ్రహం
శపించబడాలి, అది కఠినమైనది.[g] యాకోబు
దేశంలో వాళ్లను చెదరగొడతాను, ఇశ్రాయేలు
దేశంలో వాళ్లను చెల్లాచెదురు చేస్తాను.[h]
8 “యూదా,[i] నీ సహోదరులు నిన్ను ఘనప
రుస్తారు.[j] నీ చెయ్యి నీ శత్రువుల మెడ మీద
ఉంటుంది.[k] నీ తండ్రి కుమారులు నీకు
వంగి నమస్కారం చేస్తారు.[l] 9 యూదా ఒక
సింహం పిల్ల.[m] నా కుమారుడా, నువ్వు వేటా
డిన జంతువును తప్పకుండా పట్టుకొని
వస్తావు. అతను పొంచివున్న సింహంలా నేల
మీద చాచుకొని పడుకున్నాడు. సింహంలాంటి
అతన్ని లేపడానికి ఎవరు సాహసించగలరు?
10 షిలోహు* వచ్చేవరకు[n] యూదా దగ్గర
నుండి రాజదండం తొలగిపోదు,[o] అతని కాళ్ల
మధ్య నుండి అధికార దండం తొలగిపోదు. జనాల

49:3 *లేదా “పిల్లల్ని కనే శక్తికి.” 49:6 *పదకోశం చూడండి. #లేదా “స్వభావమా” అయ్యుంటుంది.
49:10 *“అది ఎవరిదో ఆయన; అది ఎవరికి చెందుతుందో ఆయన” అని అర్థం.

**48వ అధ్యా.**
a ఆది 28:13; కీర్త 23:1
b ఆది 28:15; ఆది 31:11; కీర్త 34:7
c ఆది 32:26
d నిర్గ 1:7; సం 26:34, 37
e ఆది 41:51
f సం 2:18-21
g సం 1:32, 33
h హెబ్రీ 11:21
i ఆది 50:24
j ఆది 15:14; ఆది 26:3; ద్వితీ 31:8

**2వ వరుస**

**49వ అధ్యా.**
a ద్వితీ 33:6
b ఆది 29:32; నిర్గ 6:14; 1ది 5:1
c ఆది 35:22
d ఆది 29:33, 34; ఆది 35:23
e ఆది 34:25
f ఆది 34:7
g ఆది 34:25
h యెహో 19:1; యెహో 21:41
i ఆది 29:35; ద్వితీ 33:7
j ఆది 43:8, 9; ఆది 46:28; 1ది 5:2
k న్యా 1:2
l సం 10:14; 2స 5:3
m ప్రక 5:5
n యెష 9:6; యెహె 21:27; లూకా 1:32; హెబ్రీ 7:14
o సం 24:17; 2స 2:4; 2స 7:16, 17

విధేయత అతనికే చెందుతుంది.[a] **11** అతను తన గాడిదను ద్రాక్షచెట్టుకు, తన గాడిద పిల్లను శ్రేష్ఠమైన ద్రాక్షచెట్టుకు కట్టి ద్రాక్షారసంలో తన బట్టల్ని, ద్రాక్షల రక్తంలో తన వస్త్రాన్ని ఉతుక్కుంటాడు. **12** ద్రాక్షారసం వల్ల అతని కళ్లు చాలా ఎర్రగా ఉన్నాయి, పాల వల్ల అతని పళ్లు తెల్లగా ఉన్నాయి.

**13** “జెబూలూను[b] సముద్రతీరాన ఓడలు లంగరు వేసివున్న చోట నివసిస్తాడు.[c] అతని సరిహద్దు సీదోను వరకు ఉంటుంది.[d]

**14** “ఇశ్శాఖారు[e] రెండు జీనుసంచుల మధ్య పడుకొని ఉన్న బలమైన గాడిదలాంటివాడు. **15** అతను విశ్రాంతి చోటు చక్కగా ఉందని, నేల రమ్యంగా ఉందని చూస్తాడు. అతను బరువు మోయడానికి తన భుజం వంచి, వెట్టిచాకిరి చేసే దాసుడౌతాడు.

**16** “దాను[f] ఇశ్రాయేలు గోత్రాల్లో ఒక గోత్రంగా ఉండి తన ప్రజలకు తీర్పుతీరుస్తాడు.[g] **17** దాను దారిపక్కన ఉండే పాములా, అలాగే గుర్రం మడిమెల్ని కాటువేసి దాని రౌతును వెనక్కి పడిపోయేట్టు చేసే కొమ్ములుగల పాములా ఉంటాడు.[h] **18** యెహోవా, నువ్విచ్చే రక్షణ కోసం నేను ఎదురుచూస్తాను.

**19** “గాదు[i] విషయానికొస్తే, దోపిడీ ముఠా అతని మీద దాడి చేస్తుంది, కానీ అతను వాళ్లమీద ఎదురుదాడి చేసి వాళ్లను తరిమికొడతాడు.[j]

**20** “ఆషేరు[k] దగ్గర ఆహారం సమృద్ధిగా ఉంటుంది. అతను రాజుకు తగిన ఆహారాన్ని అందజేస్తాడు.[l]

**21** “నఫ్తాలి[m] వేగంగా పరుగెత్తే లేడి. అతను వినసొంపుగా ఉండే మాటలు మాట్లాడుతున్నాడు.[n]

**22** “యోసేపు[o] ఫలవంతమైన చెట్టు రెమ్మ. అతను నీళ్ల ఊట పక్కన ఉండే ఫలవంతమైన చెట్టు రెమ్మ, ఆ చెట్టు కొమ్మలు గోడ మీదుగా వ్యాపిస్తాయి. **23** అయితే విలుకాండ్రు అతన్ని వేధిస్తూ వచ్చారు, అతని మీద బాణాలు వేశారు, అతని మీద ద్వేషం పెంచుకుంటూ వచ్చారు.[p] **24** కానీ అతని విల్లు స్థిరంగా ఉంది,[a] అతని చేతులు బలంగా, చురుగ్గా ఉన్నాయి.[b] యాకోబు శక్తిమంతుని వల్ల, ఇశ్రాయేలుకు కాపరిగా, ఆధారశిలగా* ఉన్న వ్యక్తి వల్ల ఇది జరిగింది. **25** అతను* తన తండ్రి ఆరాధించిన దేవుడు ఇచ్చిన బహుమానం. దేవుడు అతనికి సహాయం చేస్తాడు. అతను సర్వశక్తిమంతుడితో ఉన్నాడు. ఆయన ఆకాశ దీవెనలతో, అగాధ జలాల దీవెనలతో,[c] స్తనములు-గర్భముల దీవెనలతో అతన్ని దీవిస్తాడు. **26** అతని తండ్రి దీవెనలు శాశ్వతకాలం ఉండే పర్వతాల దీవెనల కన్నా, ఎల్లకాలం నిలిచే కొండల మధ్య దొరికే శ్రేష్ఠమైన వాటికన్నా గొప్పగా ఉంటాయి.[d] ఆ దీవెనలు యోసేపు తల మీద అలాగే నిలిచివుంటాయి, తన సహోదరుల నుండి వేరుచేయబడిన అతని నడినెత్తి మీద అలాగే నిలిచివుంటాయి.[e]

**27** “బెన్యామీను[f] తోడేలులా చీల్చివేస్తూనే ఉంటాడు.[g] ఉదయం అతను వేటాడిన జంతువును తింటాడు, సాయంకాలం దోపుడుసొమ్మును పంచుకుంటాడు.”[h]

**28** వీళ్ల నుండే ఇశ్రాయేలు 12 గోత్రాలు వచ్చాయి; వాళ్ల నాన్న వాళ్లను దీవిస్తున్నప్పుడు అన్న మాటలు అవి. అతను వాళ్లలో ప్రతీ ఒక్కరికి తగిన దీవెనను ఇచ్చాడు.[i]

**29** తర్వాత అతను వాళ్లకు ఈ ఆజ్ఞలు ఇచ్చాడు: “నేను నా ప్రజల దగ్గరికి చేర్చబడుతున్నాను.*[j] నన్ను హిత్తీయుడైన ఎఫ్రోను పొలంలో ఉన్న గుహలో[k] నా తండ్రుల దగ్గర పాతిపెట్టండి. **30** ఆ గుహ కనాను దేశంలో మమ్రే ఎదురుగా ఉన్న మక్పేలా పొలంలో ఉంది. అబ్రాహాము ఆ పొలాన్ని సమాధుల స్థలం కోసం హిత్తీయుడైన ఎఫ్రోను దగ్గర కొన్నాడు. **31** అబ్రాహామును, అతని భార్య శారాను అక్కడే పాతిపెట్టారు.[l] ఇస్సాకును, అతని భార్య రిబ్కాను కూడా అక్కడే పాతిపెట్టారు.[m] నేను కూడా లేయాను అక్కడే పాతిపెట్టాను. **32** అబ్రాహాము ఆ పొలాన్ని, అందులోని గుహను హేతు కుమారుల దగ్గర కొన్నాడు.”[n]

---

**49:24** *అక్ష., “రాయిగా.” **49:25** *అంటే, యోసేపు. **49:29** *మరణాన్ని కావ్యరూపంలో ఇలా వర్ణించారు.

**49వ అధ్యా.**
a కీర్త 2:8 యెష 11:10 మత్త 2:6
b ద్వితీ 33:18, 19
c మత్త 4:13
d యెహో 19:10
e ద్వితీ 33:18 1ది 7:5
f ద్వితీ 33:22
g న్యా 13:2, 24 న్యా 15:20
h న్యా 14:19 న్యా 15:15
i ద్వితీ 33:20
j యెహో 13:8
k ద్వితీ 33:24
l 1రా 4:7, 16
m ద్వితీ 33:23
n మత్త 4:13, 15
o ద్వితీ 33:13-17
p ఆది 37:5, 8 ఆది 40:15

**2వ వరుస**
a ఆది 50:20
b యెహో 1:1, 6 న్యా 11:32
c ద్వితీ 33:13
d యెహో 17:14
e ద్వితీ 33:16
f ద్వితీ 33:12
g న్యా 20:15, 16 1స 9:16
h ఎస్తే 2:5 ఎస్తే 8:7
i హెబ్రీ 11:21
j ఆది 35:29 ఆది 49:33
k ఆది 23:17, 18
l ఆది 23:2, 19 ఆది 25:9, 10
m ఆది 35:29
n ఆది 23:17, 18

**33** అలా యాకోబు తన కుమారులకు నిర్దేశాలు ఇవ్వడం పూర్తయ్యాక, మంచం మీద పడుకొని తుదిశ్వాస విడిచాడు, తన ప్రజల దగ్గరికి చేర్చబడ్డాడు.*[a]

**50** తర్వాత యోసేపు తన తండ్రి మీద పడి,[b] ఏడ్చి, అతన్ని ముద్దుపెట్టుకున్నాడు. **2** తర్వాత అతను, సుగంధ తైలాలతో తన తండ్రి మృతదేహాన్ని సిద్ధం చేయమని*[c] వైద్యులకు ఆజ్ఞాపించాడు. కాబట్టి వాళ్లు అతను చెప్పినట్టే ఇశ్రాయేలు మృతదేహాన్ని సిద్ధం చేశారు. **3** అలా సిద్ధం చేయాలంటే మొత్తం 40 రోజుల సమయం కావాలి, కాబట్టి వాళ్లు ఇశ్రాయేలు విషయంలో కూడా 40 రోజులు తీసుకున్నారు. ఐగుప్తీయులు 70 రోజులపాటు అతని గురించి ఏడుస్తూనే ఉన్నారు.

**4** ఇశ్రాయేలు గురించి దుఃఖపడే రోజులు ముగిశాక, యోసేపు ఫరో కింద పనిచేసే అధికారులతో* ఇలా అన్నాడు: “మీ దయ నా మీద ఉంటే, ఫరోకు ఈ వార్త అందజేయండి: **5** ‘నా తండ్రి నాతో ఒట్టు వేయించుకుంటూ,[d] “ఇదిగో, నేను చనిపోతున్నాను.[e] కనాను దేశంలో నేను తొలిపించుకున్న సమాధిలో[f] నువ్వు నన్ను పాతిపెట్టాలి”[g] అన్నాడు. కాబట్టి దయచేసి, వెళ్లి నా తండ్రిని పాతిపెట్టుకోనివ్వు. ఆ తర్వాత నేను తిరిగొస్తాను.’ ” **6** అందుకు ఫరో, “వెళ్లి, నీ తండ్రి నీతో ఒట్టు వేయించుకున్న ప్రకారమే అతన్ని పాతిపెట్టు”[h] అన్నాడు.

**7** అప్పుడు యోసేపు తన తండ్రిని పాతిపెట్టడానికి బయల్దేరాడు. అతనితో పాటు ఫరో సేవకులందరూ అంటే ఫరో దర్బారులో ఉండే పెద్దలు,[i] ఐగుప్తు దేశంలోని పెద్దలందరూ బయల్దేరారు. **8** అంతేకాదు యోసేపు ఇంటివాళ్లందరు, అతని సహోదరులు, అతని తండ్రి ఇంటివాళ్లు[j] కూడా బయల్దేరారు. వాళ్లు తమ చిన్నపిల్లల్ని, మందల్ని, పశువుల్ని మాత్రం గోషెనులోనే ఉంచి వెళ్లారు. **9** రథాలు,[k] గుర్రపురౌతులు కూడా అతనితో పాటు వెళ్లడంతో, ఒక పెద్ద సమూహం తయారైంది. **10** తర్వాత వాళ్లు యొర్దాను ప్రాంతంలో ఉన్న ఆటదు కళ్లం* దగ్గరికి వచ్చారు. అక్కడ వాళ్లు చాలా బిగ్గరగా, తీవ్రంగా ఏడ్చారు. యోసేపు తన తండ్రి గురించి ఏడురోజుల పాటు దుఃఖిస్తూనే ఉన్నాడు. **11** ఆ దేశ ప్రజలు అంటే కనానీయులు ఆటదు కళ్లం దగ్గర వాళ్లు ఏడ్వడం చూసి, “ఇది ఐగుప్తీయులకు గొప్ప విలాపం!” అన్నారు. అందుకే యొర్దాను ప్రాంతంలోని ఆ చోటుకు ఆబేల్-మిస్రాయిము* అని పేరు పెట్టారు.

**12** అలా యాకోబు కుమారులు, సరిగ్గా అతను చెప్పినట్టే చేశారు.[a] **13** వాళ్లు అతన్ని కనాను దేశానికి తీసుకెళ్లి, మమ్రే ఎదురుగా ఉన్న మక్పేలా పొలంలోని గుహలో పాతిపెట్టారు. అబ్రాహాము ఆ పొలాన్ని సమాధుల స్థలం కోసం హిత్తీయుడైన ఎఫ్రోను దగ్గర ఆస్తిగా కొన్నాడు.[b] **14** యోసేపు తన తండ్రిని పాతిపెట్టిన తర్వాత తన సహోదరులతో, అలాగే తన తండ్రిని సమాధి చేయడానికి తనతోపాటు వచ్చిన వాళ్లందరితో కలిసి ఐగుప్తుకు తిరిగొచ్చాడు.

**15** యోసేపు సహోదరులు తమ తండ్రి చనిపోవడం చూసి, “యోసేపు మనమీద పగ పెట్టుకున్నాడేమో, మనం అతనికి చేసిన కీడంతటికీ ఇప్పుడు ప్రతీకీడు చేస్తాడేమో” అనుకున్నారు.[c] **16** కాబట్టి వాళ్లు యోసేపుకు ఇలా కబురు పంపారు: “నీ తండ్రి చనిపోకముందు మాకు ఇలా ఆజ్ఞాపించాడు: **17** ‘మీరు యోసేపుతో ఇలా చెప్పాలి: “దయచేసి, నీ సహోదరులు చేసిన తప్పును మన్నించమని, నీకు అలాంటి హాని తలపెట్టి వాళ్లు చేసిన పాపాన్ని క్షమించమని నిన్ను బ్రతిమాలుతున్నాను.” ’ కాబట్టి ఇప్పుడు దయచేసి, నీ తండ్రి ఆరాధించిన దేవుని సేవకులమైన మా తప్పును క్షమించు.” వాళ్ల మాటలు విన్నప్పుడు యోసేపు ఏడ్చాడు. **18** తర్వాత అతని సహోదరులే స్వయంగా వచ్చి అతనికి సాష్టాంగ నమస్కారం చేసి, “ఇదిగో, మేము నీ దాసులం!” అన్నారు.[d] **19** అప్పుడు యోసేపు వాళ్లతో ఇలా అన్నాడు: “భయపడకండి. నేనేమైనా దేవుని స్థానంలో ఉన్నానా? **20** మీరు నాకు హాని చేయాలనుకున్నా[e] దేవుడు ఆ

**49వ అధ్యా.**
a అపొ 7:15

**50వ అధ్యా.**
b ఆది 46:4
c ఆది 50:26
d ఆది 47:29-31
e ఆది 48:21
f ఆది 23:17, 18; ఆది 49:29, 30
g ఆది 46:4; ఆది 47:29
h ఆది 47:31
i కీర్త 105:21, 22
j ఆది 46:27
k ఆది 41:43; ఆది 46:29

**2వ పరుస**
a ఆది 47:29
b ఆది 23:17, 18; ఆది 25:9, 10; ఆది 35:27; ఆది 49:29, 30
c ఆది 37:18, 28; ఆది 42:21; కీర్త 105:17
d ఆది 37:7, 9
e ఆది 37:18

**49:33** *మరణాన్ని కావ్యరూపంలో ఇలా వర్ణించారు. **50:2** *మృతదేహం కుళ్లిపోకుండా ఉండడానికి అలా చేసేవాళ్లు. **50:4** *లేదా “ఫరో ఇంటివాళ్లతో.”

**50:10** *పదకోశం చూడండి. **50:11** *“ఐగుప్తీయుల విలాపం” అని అర్థం.

పరిస్థితిని మలుపు తిప్పి, నేడు మీరు చూస్తున్నట్టు
మంచి జరిగేలా, అనేకమంది ప్రాణాలు కాపాడ
బడేలా చేశాడు.[a] **21** కాబట్టి భయపడకండి.
నేను మిమ్మల్ని, మీ చిన్నపిల్లల్ని పోషిస్తూనే
ఉంటాను."[b] అలా అతను వాళ్లను ఓదార్చి,
వాళ్లకు ధైర్యం చెప్పాడు.

**22** యోసేపు, అతని తండ్రి ఇంటివాళ్లు ఐగు
ప్తులోనే నివసిస్తూ ఉన్నారు. యోసేపు మొత్తం
110 ఏళ్లు బ్రతికాడు. **23** యోసేపు ఎఫ్రా
యిము కుమారుల మూడో తరం[c] వరకు
చూశాడు. అలాగే మనష్షే కుమారుడైన మాకీరు[d]
కుమారుల్ని కూడా చూశాడు. యోసేపు వాళ్లను
తన సొంత కుమారుల్లా చూసుకున్నాడు.*

50:23 *అక్ష., "వాళ్లు యోసేపు మోకాళ్ల మీదే పుట్టారు."

**50వ అధ్యా.**
a ఆది 45:5 కీర్త 105:17
b ఆది 47:12
c 1ది 7:20
d యెహో 17:1 1ది 7:14

**2వ వరుస**
a నిర్గ 4:31
b ఆది 12:7 ఆది 17:8 ఆది 26:3 ఆది 28:13
c నిర్గ 13:19 యెహో 24:32 హెబ్రీ 11:22
d ఆది 50:2

**24** చాలాకాలం తర్వాత యోసేపు తన సహోద
రులతో ఇలా అన్నాడు: "నేను చనిపోతున్నాను,
కానీ దేవుడు తప్పకుండా మిమ్మల్ని గుర్తుచేసు
కుంటాడు.[a] మిమ్మల్ని తప్పకుండా ఈ దేశం
నుండి బయటికి తీసుకొచ్చి తాను అబ్రాహాము,
ఇస్సాకు, యాకోబులకు ప్రమాణం చేసిన దేశం
లోకి తీసుకెళ్తాడు."[b] **25** కాబట్టి యోసేపు
ఇశ్రాయేలు కుమారులతో ఇలా ఒట్టు వేయించు
కున్నాడు: "దేవుడు తప్పకుండా మిమ్మల్ని గుర్తు
చేసుకుంటాడు. అప్పుడు మీరు నా ఎముకల్ని
ఇక్కడి నుండి తీసుకెళ్లాలి."[c] **26** యోసేపు
110 ఏళ్ల వయసులో చనిపోయాడు. వాళ్లు
అతని మృతదేహాన్ని సుగంధ తైలాలతో సిద్ధం
చేయించి,[d] ఐగుప్తు దేశంలో ఒక శవపేటికలో
పెట్టారు.

# నిర్గమకాండం

## విషయసూచిక


1 ఐగుప్తులో ఇశ్రాయేలీయుల సంఖ్య పెరుగుతుంది (1-7)
ఫరో ఇశ్రాయేలీయుల్ని అణచివేస్తాడు (8-14)
దైవభయం గల మంత్రసానులు ప్రాణాలు కాపాడతారు (15-22)

2 మోషే పుట్టడం (1-4)
ఫరో కూతురు మోషేను దత్తత తీసుకుంటుంది (5-10)
మోషే మిద్యానుకు పారిపోయి సిప్పోరాను పెళ్లి చేసుకుంటాడు (11-22)
ఇశ్రాయేలీయుల మూల్గుల్ని దేవుడు వింటాడు (23-25)

3 మోషే, మండుతున్న ముళ్లపొద (1-12)
యెహోవా తన పేరును వివరిస్తాడు (13-15)
యెహోవా మోషేకు నిర్దేశాలిస్తాడు (16-22)

4 మోషే చేయాల్సిన మూడు అద్భుతాలు (1-9)
మోషే తనకు సామర్థ్యం లేదని అనుకుంటాడు (10-17)
మోషే ఐగుప్తుకు తిరిగెళ్తాడు (18-26)
మోషే, అహరోను తిరిగి కలుసుకుంటాడు (27-31)

5 ఫరో ముందు మోషే, అహరోను (1-5)
అణచివేత ఎక్కువౌతుంది (6-18)
ఇశ్రాయేలీయులు మోషే, అహరోనుల్ని నిందిస్తారు (19-23)

6 విడుదల గురించిన వాగ్దానాన్ని మళ్లీ చెప్పడం (1-13)
యెహోవా పేరు పూర్తిగా తెలియకపోవడం (2, 3)
మోషే, అహరోనుల వంశావళి (14-27)
మోషే మళ్లీ ఫరో ముందుకు వెళ్లాలి (28-30)

7 యెహోవా మోషేను బలపరుస్తాడు (1-7)
అహరోను కర్ర పెద్ద పాము అవుతుంది (8-13)
1వ తెగులు: నీళ్లు రక్తంగా మారడం (14-25)

8 2వ తెగులు: కప్పలు (1-15)
3వ తెగులు: దోమలు (16-19)
4వ తెగులు: జోరీగలు (20-32)
గోషెనుకు ఏమీ కాలేదు (22, 23)

9 5వ తెగులు: పశువులు చనిపోవడం (1-7)
6వ తెగులు: మనుషులు, పశువుల మీద చీముపొక్కులు (8-12)
7వ తెగులు: వడగండ్ల వాన (13-35)
దేవుని బలాన్ని ఫరో చూడాల్సి ఉంది (16)
యెహోవా పేరు ప్రకటించబడాల్సి ఉంది (16)

10 8వ తెగులు: మిడతలు (1-20)
9వ తెగులు: చీకటి (21-29)

11 పదో తెగులు ప్రకటించబడడం (1-10)
ఇశ్రాయేలీయులు బహుమతులు అడిగి తీసుకోవాలి (2)

12 పస్కా ఆచరణను స్థాపించడం (1-28)
గుమ్మపు కమ్ముల మీద రక్తాన్ని చిమ్మాలి (7)
10వ తెగులు: మొదటి సంతానం చంపబడింది (29-32)
విడుదలై బయటికి రావడం మొదలౌతుంది (33-42)
430 సంవత్సరాల ముగింపు (40, 41)
పస్కా భోజనం గురించి నిర్దేశాలు (43-51)

13 మొదట పుట్టిన ప్రతీ మగ సంతానం యెహోవాకు చెందుతుంది (1, 2)
పులవని రొట్టెల పండుగ (3-10)
మొదట పుట్టిన ప్రతీ మగ సంతానం యెహోవాకు అంకితం (11-16)
ఇశ్రాయేలీయులు ఎర్రసముద్రం వైపుగా నడిపించబడ్డారు (17-20)
మేఘస్తంభం, అగ్నిస్తంభం (21, 22)

14 ఇశ్రాయేలీయులు సముద్రం దగ్గరికి చేరుకుంటారు (1-4)
ఫరో ఇశ్రాయేలీయుల్ని వెంటాడతాడు (5-14)
ఇశ్రాయేలీయులు ఎర్రసముద్రాన్ని దాటుతారు (15-25)
ఐగుప్తీయులు సముద్రంలో మునిగిపోతారు (26-28)
ఇశ్రాయేలీయులు యెహోవా మీద విశ్వాసం ఉంచుతారు (29-31)

15 మోషే, ఇశ్రాయేలీయులు జయగీతం పాడతారు (1-19)
మిర్యాము కూడా పాడుతుంది (20, 21)
చేదు నీళ్లను తియ్యగా మార్చడం (22-27)

16 ప్రజలు ఆహారం గురించి సణుగుతారు (1-3)
యెహోవా ఆ సణుగుల్ని వింటాడు (4-12)
పూరేడు పిట్టలు, మన్నా ఇవ్వబడడం (13-21)
విశ్రాంతి రోజున మన్నా ఇవ్వబడలేదు (22-30)
జ్ఞాపకార్థంగా కొంచెం మన్నాను పక్కకుపెట్టడం (31-36)

17 హోరేబు దగ్గర నీళ్లు లేవని ఫిర్యాదు (1-4)
బండలో నుండి నీళ్లు (5-7)
అమాలేకీయులు యుద్ధం చేస్తారు, ఓడిపోతారు (8-16)

18 యిత్రో, సిప్పోరా వస్తారు (1-12)
న్యాయమూర్తుల్ని నియమించమని యిత్రో సలహా ఇస్తాడు (13-27)

19 సీనాయి పర్వతం దగ్గర (1-25)
ఇశ్రాయేలీయులు భవిష్యత్తులో యాజకులతో రూపొందిన రాజ్యమౌతారు (5, 6)
దేవుని ముందుకు రావడానికి ప్రజలు పవిత్రపర్చబడ్డారు (14, 15)

20 పది ఆజ్ఞలు (1-17)
అద్భుత దృశ్యాన్ని చూసి ఇశ్రాయేలీయులు భయపడిపోతారు (18-21)
ఆరాధన గురించి నిర్దేశాలు (22-26)

21 ఇశ్రాయేలీయుల కోసం న్యాయనిర్ణయాలు (1-36)
హెబ్రీ దాసుల గురించి (2-11)
తోటివాడి మీద దౌర్జన్యం చేయడం గురించి (12-27)
జంతువుల గురించి (28-36)

22 ఇశ్రాయేలీయుల కోసం న్యాయనిర్ణయాలు (1-31)

దొంగతనం గురించి (1-4)
పంట నష్టం గురించి (5, 6)
నష్టపరిహారం, యాజమాన్యం గురించి (7-15)
ప్రలోభపెట్టడం గురించి (16, 17)
ఆరాధన, సామాజిక న్యాయం గురించి (18-31)
23 ఇశ్రాయేలీయుల కోసం న్యాయనిర్ణయాలు (1-19)
నిజాయితీగా, న్యాయంగా నడుచుకోవడం గురించి (1-9)
విశ్రాంతి రోజులు, పండుగల గురించి (10-19)
దేవదూత ఇశ్రాయేలీయుల్ని నడిపిస్తాడు (20-26)
దేశాన్ని సొంతం చేసుకోవడం, సరిహద్దులు (27-33)
24 ఒప్పందానికి కట్టుబడి ఉండడానికి ప్రజలు ఒప్పుకుంటారు (1-11)
సీనాయి పర్వతం మీద మోషే (12-18)
25 గుడారం కోసం కానుకలు (1-9)
మందసం (10-22)
బల్ల (23-30)
దీపస్తంభం (31-40)
26 ఆలయ గుడారం (1-37)
గుడారపు తెరలు (1-14)
చట్రాలు, దిమ్మలు (15-30)
తెరలు (31-37)
27 బలిపీఠం (1-8)
ప్రాంగణం (9-19)
దీపస్తంభం కోసం నూనె (20, 21)
28 యాజక వస్త్రాలు (1-5)
ఏఫోదు (6-14)
వక్షపతకం (15-30)
ఊరీము, తుమ్మీము (30)
చేతుల్లేని నిలువుటంగీ (31-35)
బంగారు రేకు ఉన్న తలపాగా (36-39)
ఇతర యాజక వస్త్రాలు (40-43)
29 యాజకుల్ని ప్రతిష్ఠించడం (1-37)
ప్రతీరోజు అర్పించే అర్పణ (38-46)
30 ధూపవేదిక (1-10)
జనాభా లెక్క, ప్రాయశ్చిత్తం కోసం ఇచ్చే డబ్బు (11-16)
కడుక్కోవడం కోసం రాగి గంగాళం (17-21)
అభిషేక తైల ప్రత్యేక మిశ్రమం (22-33)
పవిత్ర ధూపద్రవ్యాన్ని తయారుచేసే పద్ధతి (34-38)
31 చేతిపని చేసేవాళ్లు దేవుని పవిత్రశక్తితో నింపబడడం (1-11)
విశ్రాంతి రోజు దేవునికీ ఇశ్రాయేలీయులకూ మధ్య సూచన (12-17)
రెండు రాతి పలకలు (18)
32 బంగారు దూడను పూజించడం (1-35)
మోషేకు వింతైన పాట వినిపిస్తుంది (17, 18)
ఆజ్ఞలున్న పలకల్ని మోషే పగలగొడతాడు (19)
లేవీయులు యెహోవాకు విశ్వసనీయంగా ఉంటారు (26-29)
33 దేవుని గద్దింపు సందేశం (1-6)
పాలెం బయట ప్రత్యక్ష గుడారం (7-11)
యెహోవా మహిమను చూస్తానని మోషే అడగడం (12-23)
34 కొత్త రాతి పలకలు తయారుచేయడం (1-4)
మోషే యెహోవా మహిమను చూస్తాడు (5-9)
ఒప్పందం వివరాలు మళ్లీ చెప్పడం (10-28)
మోషే ముఖం కాంతులు విరజిమ్మింది (29-35)
35 విశ్రాంతి రోజు గురించి నిర్దేశాలు (1-3)
గుడారం కోసం కానుకలు (4-29)
బెసలేలు, అహోలీయాబు పవిత్రశక్తితో నింపబడ్డారు (30-35)
36 కావల్సినదాని కన్నా ఎక్కువ కానుకలు వచ్చాయి (1-7)
గుడార నిర్మాణం (8-38)

37 మందసాన్ని తయారుచేయడం (1-9)
బల్ల (10-16)
దీపస్తంభం (17-24)
ధూపవేదిక (25-29)
38 బలిపీఠం (1-7)
రాగి గంగాళం (8)
ప్రాంగణం (9-20)
గుడార సామగ్రి జాబితా (21-31)
39 యాజక వస్త్రాలు తయారుచేయడం (1)
ఏఫోదు (2-7)
వక్షపతకం (8-21)
చేతుల్లేని నిలువుటంగీ (22-26)
ఇతర యాజక వస్త్రాలు (27-29)
బంగారు రేకు (30, 31)
మోషే గుడారాన్ని తనిఖీ చేస్తాడు (32-43)
40 గుడారాన్ని నిలబెట్టడం (1-33)
గుడారం యెహోవా మహిమతో నిండిపోతుంది (34-38)

**1** యాకోబు ఐగుప్తుకు* వచ్చినప్పుడు,
అతని కుమారులు కూడా తమ కుటుం
బాల్ని తీసుకొని అతనితోపాటు వచ్చారు. ఇశ్రా
యేలు కుమారుల పేర్లు ఇవి:[a] **2** రూబేను,
షిమ్యోను, లేవి, యూదా;[b] **3** ఇశ్శాఖారు,
జెబూలూను, బెన్యామీను; **4** దాను, నఫ్తాలి;
గాదు, ఆషేరు.[c] **5** యాకోబుకు పుట్టిన
వాళ్లు మొత్తం 70 మంది, అయితే యోసేపు అప్ప
టికే ఐగుప్తులో ఉన్నాడు.[d] **6** కొంతకాలానికి
యోసేపు, అతని సహోదరులందరూ, అలాగే ఆ
తరం వాళ్లందరూ చనిపోయారు.[e] **7** ఇశ్రాయే
లీయులు* పిల్లల్ని కని చాలామంది అయ్యారు.
వాళ్ల సంఖ్య అసాధారణ రీతిలో పెరుగుతూ
పోయింది, వాళ్లు చాలా బలంగా తయారౌతూ
వచ్చారు. దాంతో ఆ ప్రాంతమంతా వాళ్లతో నిండి
పోయింది.[f]

**8** కొంతకాలానికి, యోసేపు గురించి తెలి
యని ఒక కొత్త రాజు ఐగుప్తును పరిపాలించడం
మొదలుపెట్టాడు. **9** అతను తన ప్రజలతో
ఇలా అన్నాడు: "ఇదిగో! ఇశ్రాయేలు ప్రజలు
మనకన్నా ఎక్కువమంది అయ్యారు, మనకన్నా
బలంగా తయారయ్యారు.[g] **10** మనం వాళ్ల
విషయంలో తెలివిగా* ప్రవర్తించాలి. లేకపోతే
వాళ్ల సంఖ్య ఇలాగే పెరుగుతూ పోతుంది. ఒక
వేళ యుద్ధం వస్తే, వాళ్లు మన శత్రువులతో చెయ్యి
కలిపి మనతో పోరాడి, ఈ దేశాన్ని విడిచిపెట్టి
వెళ్లిపోతారు."

**11** కాబట్టి వాళ్లు ఇశ్రాయేలీయులతో వెట్టిచా
కిరి చేయించడానికి, వాళ్లను అణచివేసి వాళ్లతో
కష్టమైన పనులు చేయించడానికి[a] వాళ్లమీద
ప్రధానుల్ని నియమించారు; ఇశ్రాయేలీయుల్ని
ఉపయోగించుకొని ఫరో కోసం ధాన్యాన్ని, ఇతర
వస్తువుల్ని నిల్వచేయడానికి పీతోము, రామె
సేసు[b] అనే నగరాల్ని కట్టించారు. **12** కానీ
అలా అణచివేసే కొద్దీ, ఇశ్రాయేలీయుల సంఖ్య
పెరుగుతూ పోయింది, వాళ్లు ఇంకా ఎక్కువగా
విస్తరిస్తూ వచ్చారు. దాంతో ఐగుప్తీయులు ఇశ్రా
యేలీయులంటే భయపడిపోయారు, వాళ్లను
అసహ్యించుకున్నారు.[c] **13** కాబట్టి ఐగుప్తీ
యులు ఇశ్రాయేలీయుల్ని బానిసలుగా చేసుకొని
వాళ్లతో వెట్టిచాకిరి చేయించారు.[d] **14** వాళ్లతో
వెట్టిచాకిరి చేయిస్తూ వాళ్ల జీవితాల్ని దుర్భరం
చేశారు; వాళ్లతో బంకమట్టి పని, ఇటుకల పని,
అన్నిరకాల పొలం పనులు చేయించారు.
వాళ్లతో కఠినంగా వ్యవహరిస్తూ, బానిసలతో
చేయించే అన్నిరకాల కష్టమైన పనుల్ని వాళ్లతో
చేయించారు.[e]

**15** తర్వాత ఐగుప్తు రాజు షిఫ్రా, పూయా
అనే హెబ్రీ మంత్రసానులతో* మాట్లాడుతూ

1:1 *లేదా "ఈజిప్టుకు." 1:7 *అక్ష., "ఇశ్రాయేలు కుమారులు." 1:10 *లేదా "యుక్తిగా."

1:15 *అంటే, పురుడుపోసే స్త్రీలు.

**1వ అధ్యా.**
a ఆది 46:8
b 1ది 2:3, 4
c ఆది 46:17
d ఆది 46:26 ద్వితీ 10:22 అపొ 7:14
e ఆది 50:26
f ఆది 46:3 ద్వితీ 26:5 అపొ 7:17-19
g కీర్త 105:24, 25

**2వ వరుస**
a ఆది 15:13 నిర్గ 3:7 సం 20:15 ద్వితీ 26:6
b ఆది 47:11
c నిర్గ 1:7 కీర్త 105:24, 25
d నిర్గ 2:23 అపొ 7:6
e లేవీ 26:13

**16** ఇలా అన్నాడు: "మీరు హెబ్రీ స్త్రీలకు
పురుడు పోసే సమయంలో,[a] వాళ్లు కాన్పుపీట
మీద ఉన్నప్పుడు మీరు ఇలా చేయాలి: పుట్టింది
మగపిల్లవాడైతే అతన్ని చంపేయాలి, ఆడ
పిల్ల అయితే బ్రతకనివ్వాలి." **17** అయితే,
ఆ మంత్రసానులు సత్యదేవునికి భయపడే
వాళ్లు కాబట్టి ఐగుప్తు రాజు తమకు చెప్పి
నట్టు చేయకుండా మగపిల్లల్ని బ్రతకనిచ్చారు.[b]
**18** తర్వాత ఐగుప్తు రాజు ఆ మంత్రసానుల్ని
పిలిపించి, "మీరు మగపిల్లల్ని ఎందుకు బ్రతక
నిచ్చారు?" అని అడిగాడు. **19** అప్పుడు
వాళ్లు ఫరోతో ఇలా అన్నారు: "హెబ్రీ స్త్రీలు
ఐగుప్తు స్త్రీల లాంటివాళ్లు కాదు; వాళ్లు చాలా
చురుగ్గా ఉంటారు, మంత్రసాని వెళ్లేలోగా బిడ్డను
కనేస్తారు."

**20** అందుకే దేవుడు ఆ మంత్రసానుల్ని
దీవించాడు. ఇశ్రాయేలీయుల సంఖ్య పెరుగుతూ
పోయింది, వాళ్లు చాలా బలంగా తయారౌతూ
ఉన్నారు. **21** ఆ మంత్రసానులు దేవునికి
భయపడ్డారు కాబట్టి ఆ తర్వాత దేవుడు వాళ్లకు
కుటుంబాల్ని ఇచ్చి దీవించాడు. **22** చివరికి
ఫరో తన ప్రజలందరికీ ఇలా ఆజ్ఞాపించాడు:
"హెబ్రీయులకు పుట్టే ప్రతీ మగపిల్లవాణ్ణి మీరు
నైలు నదిలో పారేయాలి, ఆడపిల్లల్ని మాత్రం
బ్రతకనివ్వాలి."[c]

**2** దాదాపు ఆ సమయంలోనే, లేవి వంశస్థు
డైన ఒకతను లేవి గోత్రానికి చెందిన ఒకా
మెను పెళ్లి చేసుకున్నాడు.[d] **2** ఆమె గర్భవతి
అయ్యి ఒక కుమారుణ్ణి కన్నది. ఆ బిడ్డ చాలా
అందంగా ఉండడం చూసి, ఆమె అతన్ని మూడు
నెలలపాటు దాచివుంచింది.[e] **3** తర్వాత ఇక
ఆ బిడ్డను దాచివుంచడం వీలుకాక,[f] ఒక జమ్ము
పెట్టె* తీసుకొని దానికి తారు, కీలు పూసి
బిడ్డను అందులో పెట్టింది; తర్వాత ఆ పెట్టెను
నైలు నది ఒడ్డున ఉన్న జమ్ముగడ్డి మధ్యలో
ఉంచింది. **4** ఆ పిల్లవాడి అక్క,[g] అతనికి ఏం
జరుగుతుందో చూద్దామని కాస్త దూరంలో
నిలబడింది.

**5** కాసేపటికి ఫరో కూతురు నైలు నదిలో
స్నానం చేయడానికి వచ్చింది, ఆమె చెలికత్తెలు
నైలు నది ఒడ్డున నడుస్తున్నారు. అప్పుడు ఆమెకు
జమ్ముగడ్డి మధ్యలో ఒక పెట్టె కనిపించింది.
వెంటనే ఆమె తన దాసురాలిని పంపి ఆ పెట్టెను
తెప్పించింది.[a] **6** ఆమె ఆ పెట్టెను తెరిచి ఆ
బిడ్డను చూసింది, వాడు ఏడుస్తున్నాడు. అప్పుడు
ఆమెకు ఆ బిడ్డ మీద కనికరం కలిగింది. ఆమె,
"ఇతను హెబ్రీయుల పిల్లల్లో ఒకడు" అంది.
**7** తర్వాత, ఆ పిల్లవాడి అక్క ఫరో కూతు
రును ఇలా అడిగింది: "నీ కోసం ఆ పిల్లవాడికి
పాలిచ్చి పెంచడానికి నేను వెళ్లి ఒక హెబ్రీ స్త్రీని
తీసుకురానా?" **8** అప్పుడు ఫరో కూతురు,
"వెళ్లు!" అంది. వెంటనే ఆ అమ్మాయి వెళ్లి,
ఆ పిల్లవాడి తల్లిని[b] తీసుకొచ్చింది. **9** ఫరో
కూతురు ఆ స్త్రీతో, "ఈ బిడ్డను నీతోపాటు
తీసుకెళ్లి నా కోసం వాడికి పాలిచ్చి పెంచు, నేను
నీకు జీతం ఇస్తాను" అంది. కాబట్టి ఆ స్త్రీ
ఆ బిడ్డను తీసుకెళ్లి, పాలిచ్చి పెంచింది. **10** ఆ
పిల్లవాడు కాస్త పెద్దయ్యాక, ఆ స్త్రీ అతన్ని
ఫరో కూతురు దగ్గరికి తీసుకొచ్చింది, అతను
ఆమె కుమారుడు అయ్యాడు.[c] ఆమె అతనికి
మోషే* అని పేరు పెట్టింది. "ఎందుకంటే ఇతన్ని
నేను నీళ్లలో నుండి బయటికి తీశాను"[d] అని
ఆమె అంది.

**11** మోషే పెద్దవాడైన తర్వాత* ఒక
రోజు అతను తన సహోదరులైన హెబ్రీ
యులు మోస్తున్న భారాల్ని చూడడానికి బయ
టికి వెళ్లాడు.[e] అప్పుడొక ఐగుప్తీయుడు ఒక
హెబ్రీయుణ్ణి కొడుతుండడం అతను చూశాడు.
**12** కాబట్టి అతను అటూఇటూ చూసి, ఎవరూ
లేకపోవడంతో ఆ ఐగుప్తీయుణ్ణి చంపి ఇసుకలో
కప్పిపెట్టేశాడు.[f]

**13** అయితే తర్వాతి రోజు అతను మళ్లీ బయ
టికి వెళ్లాడు. ఆ సమయంలో ఇద్దరు హెబ్రీ
యులు పోట్లాడుకుంటున్నారు. అప్పుడతను
తప్పు చేసిన వ్యక్తిని, "నీ సహోదరుణ్ణి ఎందుకు
కొడుతున్నావు?" అని అడిగాడు.[g] **14** దానికి
ఆ వ్యక్తి, "నిన్ను మా మీద అధికారిగా, న్యాయ
మూర్తిగా ఎవరు నియమించారు? ఆ ఐగుప్తీ

**1వ అధ్యా.**
a యోహా 16:4
b ఆది 9:5, 6
c అపొ 7:18, 19

**2వ అధ్యా.**
d నిర్గ 6:20; సం 26:59
e అపొ 7:20; హెబ్రీ 11:23
f అపొ 7:18, 19
g నిర్గ 15:20; 1ది 6:3; మీకా 6:4

**2వ వరుస**
a అపొ 7:21
b నిర్గ 6:20
c హెబ్రీ 11:24, 25
d అపొ 7:21
e నిర్గ 1:11; నిర్గ 3:7; అపొ 7:23
f అపొ 7:24
g అపొ 7:26

**2:3** *లేదా "పపైరస్ గంప."

**2:10** *"తీయబడిన" అని అర్థం. అంటే, నీళ్లలో నుండి రక్షించబడినవాడని భావం. **2:11** *లేదా "మోషే బలంగా తయారౌతున్నప్పుడు."

యుణ్ణి చంపినట్టే నన్ను కూడా చంపుదామని
అనుకుంటున్నావా?” అన్నాడు.[a] దాంతో మోషేకు
భయమేసి, “సందేహం లేదు, ఈ విషయం అంద
రికీ తెలిసిపోయింది!” అనుకున్నాడు.

**15** తర్వాత ఫరోకు ఆ విషయం గురించి తెలి
సింది, దాంతో అతను మోషేను చంపడానికి
ప్రయత్నించాడు. అయితే మోషే ఫరో దగ్గర
నుండి పారిపోయి, మిద్యాను దేశంలో[b] నివసిం
చడానికి వెళ్లాడు; అక్కడికి వెళ్లాక, ఒక బావి
పక్కన కూర్చున్నాడు. **16** మిద్యానులో ఉన్న
ఒక పూజారికి[c] ఏడుగురు కూతుళ్లు ఉన్నారు.
వాళ్లు నీళ్లు చేది, తొట్లను నింపి, తమ తండ్రి
మందకు నీళ్లు పెట్టడానికి అక్కడికి వచ్చారు.
**17** అయితే ఎప్పటిలాగే గొర్రెల కాపరులు
వచ్చి వాళ్లను అక్కడి నుండి వెళ్లగొట్టారు. దాంతో
మోషే లేచి, ఆ స్త్రీలకు సహాయం చేసి,* వాళ్ల
మందకు నీళ్లు పెట్టాడు. **18** వాళ్లు ఇంట్లో ఉన్న
తమ తండ్రి రగూయేలు*[d] దగ్గరికి వచ్చినప్పుడు,
అతను ఆశ్చర్యంతో “ఈ రోజు ఇంత త్వరగా
ఎలా వచ్చారు?” అని అడిగాడు. **19** దానికి
వాళ్లు, “ఒక ఐగుప్తీయుడు[e] గొర్రెల కాపరుల
నుండి మమ్మల్ని కాపాడాడు. అంతేకాదు,
అతను మా కోసం నీళ్లు చేది, మందకు నీళ్లు
పెట్టాడు” అని చెప్పారు. **20** అప్పుడతను తన
కూతుళ్లతో ఇలా అన్నాడు: “ఇంతకీ అతను
ఎక్కడున్నాడు? ఎందుకు అతన్ని అక్కడే వది
లేసి వచ్చారు? అతన్ని పిలవండి, అతను కూడా
మనతో కలిసి భోంచేస్తాడు.” **21** తర్వాత
మోషే అతని దగ్గర ఉండడానికి ఒప్పుకున్నాడు,
అతను తన కూతురు సిప్పోరాను[f] మోషేకు
ఇచ్చి పెళ్లిచేశాడు. **22** తర్వాత ఆమె ఒక
కుమారుణ్ణి కన్నది. అప్పుడు మోషే, “నేను వేరే
దేశంలో పరదేశిని అయ్యాను”[g] అంటూ ఆ పిల్ల
వాడికి గెర్షోము*[h] అని పేరు పెట్టాడు.

**23** చాలాకాలం* తర్వాత, ఆ ఐగుప్తు
రాజు చనిపోయాడు.[i] అయితే ఇశ్రాయేలీ
యులు ఇంకా బానిసలుగానే ఉన్నారు. వాళ్లు
మూల్గుతూ, ఆర్తనాదాలు పెడుతూ ఉన్నారు.
బానిసత్వం కారణంగా సహాయం కోసం వాళ్లు
పెడుతున్న మొర సత్యదేవుని దగ్గరికి చేరుతూ
ఉంది.[a] **24** దేవుడు వాళ్ల మూల్గుల్ని విని,[b]
తాను అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు
లతో చేసిన ఒప్పందాన్ని* గుర్తుచేసుకున్నాడు.[c]
**25** దేవుడు ఇశ్రాయేలీయుల్ని చూశాడు; వాళ్ల
మీద దృష్టి పెట్టాడు.

**3** మోషే మిద్యాను పూజారైన తన మామ
యిత్రో[d] మందను కాస్తూ గొర్రెల కాపరి
అయ్యాడు. అతను ఎడారికి* పడమటి వైపుగా
మందను నడిపిస్తూ, చివరికి సత్యదేవుని పర్వత
మైన హోరేబు[e] దగ్గరికి వచ్చాడు. **2** అప్పుడు
యెహోవా దూత ఒక ముళ్లపొద మధ్య అగ్నిజ్వా
లలో అతనికి కనిపించాడు.[f] మోషే అలాగే
చూస్తూ ఉన్నాడు, ఆ ముళ్లపొద మండుతోంది
కానీ కాలిపోవట్లేదు. **3** కాబట్టి మోషే, “నేను
వెళ్లి ఈ అసాధారణ దృశ్యాన్ని జాగ్రత్తగా పరిశీ
లించి, ముళ్లపొద ఎందుకు కాలిపోవట్లేదో
తెలుసుకుంటాను” అనుకున్నాడు. **4** మోషే
దాన్ని చూడడానికి వెళ్లడం యెహోవా గమనించి
నప్పుడు, దేవుడు ఆ ముళ్లపొదలో నుండి
“మోషే! మోషే!” అని పిలిచాడు. దానికి
మోషే, “చెప్పు ప్రభువా” అన్నాడు. **5** తర్వాత
ఆయన ఇలా అన్నాడు: “ఇంకొక్క అడుగు కూడా
ముందుకు వేయకు. నీ కాళ్లకున్న చెప్పులు
తీసేయి. ఎందుకంటే నువ్వు నిలబడిన స్థలం
పవిత్రమైనది.”

**6** ఆయన ఇంకా ఇలా అన్నాడు: “నేను
నీ తండ్రికి దేవుణ్ణి, అబ్రాహాముకు దేవుణ్ణి,[g]
ఇస్సాకుకు దేవుణ్ణి,[h] యాకోబుకు దేవుణ్ణి.”[i]
అప్పుడు మోషే సత్యదేవుని వైపు చూడడా
నికి భయపడి తన ముఖాన్ని కప్పేసుకు
న్నాడు. **7** యెహోవా ఇంకా ఇలా అన్నాడు:
“ఐగుప్తులో ఉన్న నా ప్రజల కష్టాన్ని నేను నిజంగా
చూశాను, వాళ్లతో బలవంతంగా పని చేయిస్తున్న
వాళ్ల కారణంగా నా ప్రజలు పెడుతున్న మొరను
నేను విన్నాను; వాళ్లు పడుతున్న వేదన నాకు
బాగా తెలుసు.[j] **8** నేను దిగివెళ్లి ఐగుప్తీయుల
చేతుల్లో నుండి వాళ్లను కాపాడి,[k] విశాలమైన

2:17 *లేదా “ఆ స్త్రీల పక్షాన నిలబడి.” 2:18 *అంటే, యిత్రో. 2:22 *“అక్కడ నివసించే ఒక పరదేశి” అని అర్థం. 2:23 *అక్ష., “చాలా రోజులు.”

2:24 *లేదా “నిబంధనను.” 3:1 *పదకోశం చూడండి.

**2వ అధ్యా.**
a అపొ 7:27, 28
b ఆది 25:1, 2; నిర్గ 3:1; నిర్గ 4:19
c నిర్గ 18:12
d నిర్గ 4:18; నిర్గ 18:1; సం 10:29
e అపొ 7:22
f నిర్గ 18:2-4; సం 12:1
g అపొ 7:29
h 1ది 23:15
i నిర్గ 7:7; అపొ 7:30

**2వ వరుస**
a నిర్గ 3:7; 1రా 8:51
b అపొ 7:34
c ఆది 15:13, 14; నిర్గ 6:5; సం 20:15, 16

**3వ అధ్యా.**
d నిర్గ 2:16; నిర్గ 18:1
e నిర్గ 24:12, 13; 1రా 19:8, 9
f అపొ 7:30-34
g ఆది 17:1, 7
h ఆది 26:24
i ఆది 28:13; ఆది 32:9; మత్త 22:32; అపొ 7:32
j నిర్గ 1:11; యెష 63:9; అపొ 7:34
k నిర్గ 12:51

మంచి దేశంలోకి వాళ్లను తీసుకొస్తాను. అది
పాలుతేనెలు ప్రవహించే దేశం;[a] కనానీయులు,
హిత్తీయులు, అమోరీయులు, పెరిజ్జీయులు,
హివ్వీయులు, యెబూసీయులు[b] నివసిస్తున్న
ప్రాంతం. **9** ఇదిగో! ఇశ్రాయేలు ప్రజల మొర
నా దగ్గరికి చేరింది. ఐగుప్తీయులు వాళ్లను
ఎంత కఠినంగా అణచివేస్తున్నారో కూడా నేను
చూశాను.[c] **10** కాబట్టి రా, నేను నిన్ను ఫరో
దగ్గరికి పంపిస్తాను. నువ్వు నా ప్రజలైన ఇశ్రా
యేలీయుల్ని ఐగుప్తు నుండి బయటికి తీసు
కొస్తావు.”[d]

**11** అయితే మోషే సత్యదేవునితో ఇలా
అన్నాడు: “ఫరో దగ్గరికి వెళ్లి ఇశ్రాయేలీయుల్ని
ఐగుప్తు నుండి బయటికి తీసుకురావడానికి
నేను ఎంతటివాణ్ణి?” **12** దానికి ఆయన ఇలా
అన్నాడు: “నేను తప్పకుండా నీకు తోడుగా
ఉంటాను.[e] నిన్ను పంపించింది నేనే అనడానికి
గుర్తు ఇదే: నువ్వు ఆ ప్రజల్ని ఐగుప్తు నుండి
బయటికి తీసుకొచ్చాక, మీరంతా ఈ పర్వతం
మీద సత్యదేవుణ్ణి ఆరాధిస్తారు.”*[f]

**13** అయితే మోషే సత్యదేవుణ్ణి ఇలా అడి
గాడు: “ఒకవేళ నేను ఇశ్రాయేలీయుల దగ్గ
రికి వెళ్లి, ‘మీ పూర్వీకుల దేవుడు నన్ను
మీ దగ్గరికి పంపించాడు’ అని చెప్పినప్పుడు
వాళ్లు, ‘ఆయన పేరేంటి?’[g] అని నన్ను అడి
గితే నేను వాళ్లకు ఏం చెప్పాలి?” **14** అందుకు
దేవుడు మోషేతో ఇలా అన్నాడు: “నేను ఎలా
అవ్వాలని అనుకుంటే* అలా అవుతాను.”#[h]
దేవుడు ఇంకా ఇలా అన్నాడు: “నువ్వు ఇశ్రా
యేలీయులతో ఇలా చెప్పాలి: ‘ “నేను అవుతాను”
అనే వ్యక్తి నన్ను మీ దగ్గరికి పంపించాడు.’ ”[i]
**15** తర్వాత దేవుడు ఇంకొకసారి మోషేతో ఇలా
అన్నాడు:

“నువ్వు ఇశ్రాయేలీయులతో, ‘మీ పూర్వీ
కుల దేవుడు, అంటే అబ్రాహాముకు దేవుడు,[j]
ఇస్సాకుకు దేవుడు,[k] యాకోబుకు దేవుడు[l]
అయిన యెహోవా నన్ను మీ దగ్గరికి పంపిం
చాడు’ అని చెప్పాలి. ఎప్పటికీ నా పేరు ఇదే. తర
తరాలు ప్రజలు నన్ను ఇలాగే గుర్తుచేసుకోవాలి.
**16** ఇప్పుడు నువ్వు వెళ్లి, ఇశ్రాయేలు పెద్దల్ని
సమావేశపర్చి వాళ్లతో ఇలా అను: ‘మీ పూర్వీ
కుల దేవుడు, అంటే అబ్రాహాము, ఇస్సాకు,
యాకోబుల దేవుడు అయిన యెహోవా నాకు
కనిపించి ఇలా అన్నాడు: “నేను మీ పరిస్థితిని
నిజంగా చూశాను,[a] ఐగుప్తులో మీకు జరుగు
తున్నదంతా గమనించాను. **17** అందుకే నేను
చెప్తున్నాను, ఐగుప్తీయుల చేతుల్లో మీరు పడు
తున్న కష్టాల నుండి మిమ్మల్ని విడిపించి[b]
కనానీయులు, హిత్తీయులు, అమోరీయులు,[c]
పెరిజ్జీయులు, హివ్వీయులు, యెబూసీయులు
నివసిస్తున్న పాలుతేనెలు ప్రవహించే దేశానికి
తీసుకెళ్తాను.” ’[d]

**18** “వాళ్లు తప్పకుండా నీ మాట వింటారు.[e]
నువ్వూ, ఇశ్రాయేలు పెద్దలూ ఐగుప్తు రాజు దగ్గ
రికి వెళ్తారు. అప్పుడు మీరు అతనితో ఇలా
చెప్పాలి: ‘హెబ్రీయుల దేవుడైన యెహోవా
మాతో మాట్లాడాడు. కాబట్టి, మేము మూడు
రోజుల ప్రయాణమంత దూరం వెళ్లి ఎడారిలో
మా దేవుడైన యెహోవాకు బలులు అర్పించ
డానికి దయచేసి మాకు అనుమతి ఇవ్వు.’[f]
**19** అయితే శక్తివంతమైన* చెయ్యి బలవంతం
చేస్తే తప్ప ఐగుప్తు రాజు మీకు అనుమతి
ఇవ్వడని నాకు బాగా తెలుసు.[g] **20** కాబట్టి
నేను నా చెయ్యి చాపి, ఐగుప్తులో నేను
చేయబోయే అసాధారణమైన పనులన్నిటితో
ఆ దేశాన్ని కొట్టాల్సి ఉంటుంది. ఆ తర్వాత
అతను మిమ్మల్ని పంపించేస్తాడు.[h] **21** అంతే
కాదు, ఐగుప్తీయుల దృష్టిలో ఈ ప్రజలు
అనుగ్రహం పొందేలా చేస్తాను. మీరు వెళ్లిపో
యేటప్పుడు, ఏమాత్రం వట్టి చేతులతో వెళ్లరు.[i]
**22** ప్రతీ స్త్రీ తన పొరుగింట్లో ఉన్న స్త్రీని,
తన ఇంట్లో ఉంటున్న స్త్రీని వెండి-బంగారు వస్తు
వులు, అలాగే బట్టలు అడిగి తీసుకోవాలి. వాటిని
మీ కుమారులకు, కూతుళ్లకు తొడగాలి. మీరు
ఐగుప్తీయుల్ని కొల్లగొడతారు.”[j]

**4** అయితే మోషే ఇలా అన్నాడు: “ఒక
వేళ వాళ్లు నన్ను నమ్మకపోతే, నా
మాట వినకపోతే, నేనేం చేయాలి?[k] ఎందుకంటే
వాళ్లు ‘యెహోవా నీకు కనిపించలేదు’ అంటారు.”

---

**3:12** *లేదా “సేవిస్తారు.” **3:14** *లేదా “ఎంచుకుంటే.” #అనుబంధం A4 చూడండి.

**3:19** *లేదా “బలమైన.”

---

**3వ అధ్యా.**
a సం 13:26, 27; ద్వితీ 27:3
b ఆది 10:15-17; నిర్గ 33:1, 2; ద్వితీ 7:1; యెహో 3:10; నెహె 9:7, 8
c నిర్గ 1:11
d అపొ 7:34
e ద్వితీ 31:23; యెష 41:10; రోమా 8:31; ఫిలి 4:13
f నిర్గ 19:2; ద్వితీ 4:11, 12
g కీర్త 135:13; హోషే 12:5; యోహా 17:26; రోమా 10:13
h యోబు 23:13; యెష 14:27; యోహా 12:28
i నిర్గ 6:3, 7; రోమా 9:17
j ఆది 17:1, 7
k ఆది 26:24
l ఆది 28:13; మత్త 22:32

**2వ వరుస**
a ఆది 50:24; నిర్గ 13:19
b ఆది 15:13, 14; లేవీ 26:13
c ఆది 15:16
d సం 13:27; ద్వితీ 8:7-9
e నిర్గ 4:31
f నిర్గ 5:3; నిర్గ 10:25, 26
g నిర్గ 5:2; నిర్గ 14:8; రోమా 9:17
h నిర్గ 7:3; నిర్గ 12:33; ద్వితీ 6:22
i నిర్గ 11:2; నిర్గ 12:35, 36
j ఆది 15:13, 14; నిర్గ 12:36

**4వ అధ్యా.**
k నిర్గ 2:13, 14

2 అందుకు యెహోవా, “నీ చేతిలో ఉన్నదేంటి?”
అని అడిగాడు. దానికి మోషే, “కర్ర” అన్నాడు.
3 అప్పుడు దేవుడు, “దాన్ని నేలమీద పడేయి”
అన్నాడు. మోషే దాన్ని నేలమీద పడేశాడు,
అప్పుడది పాము అయింది;[a] అతను దాని దగ్గర
నుండి పారిపోయాడు. 4 తర్వాత యెహోవా
మోషేతో, “నీ చెయ్యి చాపి దాని తోక పట్టుకో”
అన్నాడు. అతను తన చెయ్యి చాపి దాన్ని పట్టు
కున్నాడు, అది అతని చేతిలో కర్ర అయింది.
5 అప్పుడు దేవుడు ఇలా అన్నాడు: “నువ్వు ఇలా
చేస్తే, వాళ్ల పూర్వీకుల దేవుడు, అంటే అబ్రాహా
ముకు దేవుడు, ఇస్సాకుకు దేవుడు, యాకోబుకు
దేవుడు[b] అయిన యెహోవా నీకు కనిపించాడని
వాళ్లు నమ్ముతారు.”[c]

6 యెహోవా ఇంకోసారి అతనితో, “దయ
చేసి, నీ చెయ్యి నీ వస్త్రం పైమడతలో పెట్టు”
అన్నాడు. అతను తన చేతిని తన వస్త్రం
మడతలో పెట్టాడు. తర్వాత అతను తన
చేతిని బయటికి తీసి చూసినప్పుడు, ఇదిగో!
అది కుష్ఠుతో నిండిపోయి మంచు అంత తెల్లగా
ఉంది.[d] 7 అప్పుడు దేవుడు, “నీ చెయ్యి మళ్లీ
నీ వస్త్రం పైమడతలో పెట్టు” అన్నాడు. అతను
తన చేతిని మళ్లీ తన వస్త్రంలో పెట్టాడు. అతను
తన చేతిని బయటికి తీసి చూసేసరికి, అది మళ్లీ
మిగతా శరీరంలా మారిపోయింది! 8 తర్వాత
దేవుడు ఇలా అన్నాడు: “ఒకవేళ వాళ్లు నిన్ను
నమ్మకుండా, మొదటి అద్భుతం* చూసిన తర్వాత
కూడా నీ మాట వినకుండా ఉంటే, రెండో
అద్భుతం చూశాక వాళ్లు తప్పకుండా నీ మాట
వింటారు.[e] 9 ఒకవేళ వాళ్లు ఈ రెండు అద్భు
తాలు చూశాక కూడా ఇంకా నిన్ను నమ్మకుండా,
నీ మాట వినకుండా ఉంటే, నువ్వు నైలు నదిలో
నుండి కొన్ని నీళ్లు తీసుకొని పొడినేల మీద
పోయాలి; అప్పుడు నైలు నది నుండి నువ్వు తీసిన
నీళ్లు పొడినేల మీద రక్తంగా మారతాయి.”[f]

10 అప్పుడు మోషే యెహోవాతో ఇలా
అన్నాడు: “యెహోవా, నన్ను మన్నించు, ఇంతకు
ముందు గానీ నువ్వు నీ సేవకుడితో మాట్లా
డినప్పటి నుండి గానీ నేను అనర్గళంగా మాట్లాడే
వ్యక్తిని కాదు. ఎందుకంటే నా నోరు మందం, నా
నాలుక మందం.”[a] 11 అప్పుడు యెహోవా
అతనితో ఇలా అన్నాడు: “మనిషికి నోరు ఇచ్చింది
ఎవరు? వాళ్లను మూగవాళ్లుగా గానీ చెవిటి
వాళ్లుగా గానీ చక్కగా చూడగలిగేవాళ్లుగా గానీ
గుడ్డివాళ్లుగా గానీ చేసేది ఎవరు? యెహోవా
నైన నేను కాదా? 12 కాబట్టి ఇప్పుడు నువ్వు
వెళ్లు, నువ్వు మాట్లాడుతున్నప్పుడు నేను నీకు*
తోడుగా ఉంటాను, నువ్వు ఏం మాట్లాడాలో
నేను నీకు నేర్పిస్తాను.”[b] 13 కానీ మోషే,
“యెహోవా, నన్ను మన్నించు, దయచేసి నన్ను
కాకుండా ఇంకెవరినైనా ఎంచుకొని పంపించు”
అన్నాడు. 14 అప్పుడు యెహోవాకు మోషే
మీద చాలా కోపమొచ్చి ఇలా అన్నాడు: “లేవీయు
డైన నీ అన్న అహరోను[c] ఉన్నాడు కదా?
అతను చాలా బాగా మాట్లాడగలడని నాకు
తెలుసు. ఇప్పుడతను నిన్ను కలవడానికి ఇక్కడికి
వస్తున్నాడు. అతను నిన్ను చూసినప్పుడు హృద
యంలో చాలా సంతోషిస్తాడు.[d] 15 నువ్వు
అతనితో మాట్లాడి, నా మాటలు అతనికి
చెప్పాలి.[e] నువ్వు మాట్లాడుతున్నప్పుడు నేను
నీకు, అతనికి తోడుగా ఉంటాను,[f] మీరు ఏం
చేయాలో నేను మీకు నేర్పిస్తాను. 16 నీ తర
ఫున అతను ప్రజలతో మాట్లాడతాడు, అతను
నీకు నోరుగా ఉంటాడు, నువ్వు అతనికి దేవు
డిగా* ఉంటావు.[g] 17 నువ్వు నీ చేతిలో
ఈ కర్రను తీసుకెళ్లి దానితో అద్భుతాలు
చేస్తావు.”[h]

18 కాబట్టి మోషే తన మామ యిత్రో[i] దగ్గ
రికి వెళ్లి ఇలా అన్నాడు: “నేను ఐగుప్తులో
ఉన్న నా సహోదరుల దగ్గరికి తిరిగెళ్లి, వాళ్లు
ఎలా ఉన్నారో చూడాలని అనుకుంటున్నాను.
దయచేసి నన్ను వెళ్లనివ్వు.” అప్పుడు యిత్రో
మోషేతో, “క్షేమంగా వెళ్లు” అన్నాడు.
19 తర్వాత మిద్యానులో యెహోవా మోషేతో
ఇలా అన్నాడు: “నువ్వు ఐగుప్తుకు తిరిగెళ్లు,
ఎందుకంటే నిన్ను చంపాలని చూసిన వాళ్లంతా
చనిపోయారు.”[j]

20 అప్పుడు మోషే తన భార్యను, తన కుమా
రుల్ని గాడిద మీదికి ఎక్కించి ఐగుప్తు దేశానికి

**4వ అధ్యా.**
a నిర్గ 7:9
b లూకా 20:37
c నిర్గ 3:16; నిర్గ 4:31
d సం 12:10
e అపొ 7:36
f నిర్గ 4:30

**2వ వరుస**
a నిర్గ 6:12; సం 12:3; యిర్మీ 1:6; అపొ 7:22
b యెష 50:4; మార్కు 13:11
c సం 26:59
d నిర్గ 4:27
e నిర్గ 4:28
f యిర్మీ 1:9
g నిర్గ 7:1, 2
h నిర్గ 8:5; నిర్గ 17:5, 6; సం 20:11
i నిర్గ 2:18, 21; నిర్గ 18:1; సం 10:29
j నిర్గ 2:15

4:8 *లేదా “సూచన.”

4:12 *అక్ష., “నీ నోటికి.” 4:16 *లేదా “దేవుని ప్రతినిధిగా.”

ప్రయాణమయ్యాడు; అంతేకాదు, చేతిలో సత్య
దేవుని కర్రను కూడా తీసుకెళ్లాడు. **21** తర్వాత
యెహోవా మోషేతో ఇలా అన్నాడు: “నువ్వు
ఐగుప్తుకు తిరిగెళ్లాక, ఏ అద్భుతాలు చేయడా
నికి నేను నీకు శక్తిని ఇచ్చానో అవన్నీ
నువ్వు తప్పకుండా ఫరో ముందు చేయాలి.[a]
అయితే నేను అతని హృదయాన్ని కఠినం
అవ్వనిస్తాను,[b] అతను ప్రజల్ని అక్కడి
నుండి పంపించడు.[c] **22** నువ్వు ఫరోతో ఇలా
చెప్పాలి: ‘యెహోవా చెప్పేదేమిటంటే, “ఇశ్రా
యేలు నా కుమారుడు, నా మొదటి సంతానం.[d]
**23** నేను నీకు చెప్తున్నాను, నా కుమారుడు
నన్ను సేవించేలా అతన్ని పంపించేయి. కానీ
నువ్వు అతన్ని పంపించడానికి ఒప్పుకోకపోతే,
నేను నీ కుమారుణ్ణి, అంటే నీ మొదటి సంతానాన్ని
చంపుతాను.” ’ ”[e]

**24** వాళ్లు బస చేసే చోట దారిలో
యెహోవా[f] అతన్ని కలుసుకొని, అతన్ని* చంప
డానికి ప్రయత్నిస్తూ ఉన్నాడు.[g] **25** చివరికి
సిప్పోరా[h] ఒక పదునైన రాయి తీసుకొని తన
కుమారునికి సున్నతి చేసి, అతని ముందోలు
ఆయన పాదాల్ని తాకేలా చేసి, “నువ్వు నాకు
రక్తసంబంధివైన పెళ్లికుమారుడివి కాబట్టి ఇలా
చేశాను” అంది. **26** దాంతో ఆయన అతన్ని
వదిలేశాడు. అప్పుడామె, ఆ సున్నతి కారణంగా,
“రక్తసంబంధియైన పెళ్లికుమారుడు” అని అంది.
**27** తర్వాత యెహోవా అహరోనుతో, “నువ్వు
మోషేను కలవడానికి ఎడారిలోకి వెళ్లు”[i] అని
చెప్పాడు. కాబట్టి అతను వెళ్లి సత్యదేవుని
పర్వతం[j] దగ్గర అతన్ని కలుసుకొని, అత
నికి ముద్దుపెట్టి పలకరించాడు. **28** అప్పుడు
మోషే తనను పంపిన యెహోవా చెప్పిన మాట
లన్నీ అహరోనుకు తెలియజేశాడు.[k] అలాగే
ఆయన చేయమని ఆజ్ఞాపించిన అద్భుతాలన్నిటి[l]
గురించి కూడా అతనికి చెప్పాడు. **29** తర్వాత
మోషే, అహరోను వెళ్లి ఇశ్రాయేలీయుల పెద్దలం
దర్నీ సమావేశపర్చారు.[m] **30** యెహోవా
మోషేతో మాట్లాడిన మాటలన్నీ అహరోను
వాళ్లకు చెప్పాడు, మోషే ఆ అద్భుతాలన్నీ ప్రజల
ముందు చేసి చూపించాడు.[a] **31** అప్పుడు
ప్రజలు నమ్మారు.[b] యెహోవా ఇశ్రాయేలీ
యుల్ని గుర్తుచేసుకున్నాడని,[c] వాళ్ల కష్టాన్ని
చూశాడని[d] విన్నప్పుడు వాళ్లు వంగి సాష్టాంగ
నమస్కారం చేశారు.

**5** తర్వాత మోషే, అహరోను వెళ్లి ఫరోతో
ఇలా అన్నారు: “ఇశ్రాయేలు దేవుడైన
యెహోవా ఇలా అంటున్నాడు: ‘నా ప్రజలు
ఎడారిలో నాకు పండుగ ఆచరించేలా వాళ్లను
పంపించేయి.’ ” **2** కానీ ఫరో ఇలా అన్నాడు:
“నేను అతని మాట విని ఇశ్రాయేలీయుల్ని
పంపించడానికి యెహోవా ఎవరు?[e] యెహోవా
ఎవరో నాకు అస్సలు తెలీదు, అంతేకాదు ఇశ్రా
యేలీయుల్ని నేను పంపించను.”[f] **3** అయితే
వాళ్లు ఇలా అన్నారు: “హెబ్రీయుల దేవుడు
మాతో మాట్లాడాడు. మేము మూడు రోజుల
ప్రయాణమంత దూరం వెళ్లి ఎడారిలో మా దేవు
డైన యెహోవాకు బలులు అర్పించడానికి దయ
చేసి మాకు అనుమతి ఇవ్వు;[g] లేకపోతే
ఆయన మమ్మల్ని వ్యాధితో, ఖడ్గంతో శిక్షిస్తాడు.”
**4** అప్పుడు ఐగుప్తు రాజు వాళ్లతో ఇలా అన్నాడు:
“మోషే, అహరోనూ, మీరెందుకు ప్రజల్ని పని
చేయనివ్వడం లేదు? మీరంతా వెళ్లి మీ
పనులు చేసుకోండి!”[h] **5** ఫరో ఇంకా ఇలా
అన్నాడు: “ఈ దేశంలో మీ ప్రజలు ఎంతమంది
ఉన్నారో చూడండి, మీరు వాళ్లందర్నీ పనిచేయ
కుండా ఆపిన వాళ్లౌతారు.”

**6** పనులు చేయించేవాళ్లకు, ఇశ్రాయేలీ
యుల్లోని పర్యవేక్షకులకు ఫరో అదే రోజున
ఇలా ఆజ్ఞాపించాడు: **7** “మీరు ఇక మీదట
ఇటుకలు చేయడానికి వాళ్లకు గడ్డి ఇవ్వకూ
డదు.[i] వాళ్లకు కావాల్సిన గడ్డి వాళ్లే వెళ్లి తెచ్చుకో
వాలి. **8** అయితే వాళ్లు ఇంతకుముందు ఎన్ని
ఇటుకలు చేసేవాళ్లో ఇప్పుడు కూడా అన్నే
ఇటుకలు తయారుచేయాలి. లెక్క తగ్గించొద్దు,
వాళ్లు సోమరులు; అందుకే, ‘మేము వెళ్లాలను
కుంటున్నాం, మా దేవునికి బలులు అర్పించాలను
కుంటున్నాం!’ అని అరుస్తున్నారు. **9** వాళ్లతో
ఇంకా కష్టమైన పనులు చేయించండి, వాళ్లను
ఖాళీగా ఉంచకండి; అప్పుడే వాళ్లు అబద్ధాల మీద
మనసు పెట్టకుండా ఉంటారు.”

4:24 *బహుశా, మోషే కుమారుణ్ణి సూచిస్తుండవచ్చు.

**4వ అధ్యా.**
a నిర్గ 7:9
b నిర్గ 7:3; నిర్గ 8:15; నిర్గ 9:12; నిర్గ 11:10; రోమా 9:17, 18
c నిర్గ 7:22
d ద్వితీ 7:6; ద్వితీ 14:2; హోషే 11:1; రోమా 9:4
e నిర్గ 12:29
f సం 22:22; 1ది 21:16
g ఆది 17:14
h నిర్గ 2:16, 21
i నిర్గ 4:14
j నిర్గ 3:1; నిర్గ 20:18; నిర్గ 24:16
k నిర్గ 4:15
l నిర్గ 4:8
m నిర్గ 3:16; నిర్గ 24:1

**2వ వరుస**
a నిర్గ 4:3, 6, 9
b నిర్గ 3:18
c ఆది 50:25
d నిర్గ 1:14; నిర్గ 3:7; ద్వితీ 26:6

**5వ అధ్యా.**
e నిర్గ 7:5; నిర్గ 9:15, 16; 2రా 18:28, 35
f నిర్గ 3:19
g నిర్గ 3:18
h నిర్గ 1:11
i నిర్గ 1:14

**10** కాబట్టి పనులు చేయించేవాళ్లు,[a] ఇశ్రా
యేలీయుల్లోని పర్యవేక్షకులు వెళ్లి ప్రజలతో ఇలా
చెప్పారు: "ఫరో ఇలా అన్నాడు: 'ఇప్పటినుండి
నేను మీకు గడ్డి ఇవ్వను. **11** గడ్డి ఎక్కడ
దొరికితే అక్కడికి వెళ్లి మీకు కావాల్సిన గడ్డి
మీరే తెచ్చుకోండి, చేయాల్సిన ఇటుకల లెక్క
మాత్రం తగ్గించబడదు.'" **12** అప్పుడు ప్రజలు
గడ్డికి బదులు కొయ్యకాలు* తెచ్చుకోవడానికి
ఐగుప్తు దేశ నలుమూలలకు చెదిరిపోయారు.
**13** పనులు చేయించేవాళ్లు, "గడ్డిని ఇచ్చిన
ప్పుడు మీరు ప్రతీరోజు ఎన్ని ఇటుకలు తయారు
చేశారో ఇప్పుడు కూడా అన్నే ఇటుకలు తయారు
చేయాలి" అని అంటూ వాళ్లను ఒత్తిడిచేశారు.
**14** అంతేకాదు ఫరో కింద ఉండే ఆ అధికారులు*
తాము నియమించిన ఇశ్రాయేలీయుల్లోని పర్య
వేక్షకుల్ని కొట్టారు.[b] వాళ్లను, "ఇంతకుముందు
చేసినన్ని ఇటుకలు ఎందుకు చేయలేదు? నిన్న
అలాగే జరిగింది, ఈరోజూ అలాగే జరిగింది" అని
అడిగారు.

**15** కాబట్టి ఇశ్రాయేలీయుల్లోని పర్యవేక్ష
కులు వెళ్లి ఫరోకు ఇలా ఫిర్యాదు చేశారు:
"నీ సేవకులమైన మాతో ఎందుకిలా ప్రవర్తి
స్తున్నావు? **16** నీ సేవకులమైన మాకు వాళ్లు
గడ్డి ఇవ్వట్లేదు, అయినా 'ఇటుకలు చేయండి!'
అంటున్నారు. నీ సేవకులమైన మమ్మల్ని
కొడుతున్నారు, నిజానికి తప్పు నీ ప్రజ
లదే." **17** కానీ ఫరో ఇలా అన్నాడు: "మీరు
సోమరులు, బద్ధకస్తులు![c] అందుకే మీరు,
'మేము వెళ్లాలనుకుంటున్నాం, యెహోవాకు
బలులు అర్పించాలనుకుంటున్నాం' అంటు
న్నారు.[d] **18** కాబట్టి ఇప్పుడు వెళ్లి పని చేసు
కోండి! మీకు గడ్డి ఇవ్వము, అయినా అన్నే ఇటు
కలు చేయాలి."

**19** "ఏదేమైనా ఇటుకల లెక్క తగ్గకూ
డదు" అనే ఆదేశాన్ని విన్నప్పుడు, తాము పెద్ద
సమస్యలో చిక్కుకున్నామని ఇశ్రాయేలీయుల్లోని
పర్యవేక్షకులకు అర్థమైంది. **20** తర్వాత వాళ్లు,
తాము ఫరో దగ్గర నుండి వచ్చినప్పుడు తమను
కలవడానికి దారిలో నిలబడి ఉన్న మోషే,
అహరోనుల్ని కలిశారు. **21** వెంటనే వాళ్లు
ఇలా అన్నారు: "మీరు చేసిందంతా యెహోవా
చూడాలి, ఆయన మీకు తీర్పు తీర్చాలి. ఎందు
కంటే మీరు ఫరో, అతని సేవకులు మమ్మల్ని
నీచంగా చూసేలా చేశారు, మమ్మల్ని చంపడానికి
వాళ్ల చేతిలో ఖడ్గం పెట్టారు."[a] **22** అప్పుడు
మోషే యెహోవా వైపు తిరిగి ఇలా అన్నాడు:
"యెహోవా, ఈ ప్రజల్ని ఎందుకు కష్టపెట్టావు?
నన్నెందుకు పంపించావు? **23** నేను నీ పేరున
మాట్లాడడానికి[b] ఫరో ముందుకు వెళ్లినప్పటి
నుండి అతను ఈ ప్రజలతో ఇంకా దారుణంగా
ప్రవర్తించాడు,[c] నువ్వు నీ ప్రజల్ని ఏమాత్రం విడి
పించలేదు."[d]

**6** కాబట్టి యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: "నేను ఫరోకు ఏం చేస్తానో
ఇప్పుడు నువ్వు చూస్తావు.[e] నా ప్రజల్ని
పంపించేలా శక్తివంతమైన* చెయ్యి అతన్ని బల
వంతం చేస్తుంది, వాళ్లను తన దేశంలో నుండి వెళ్ల
గొట్టేలా శక్తివంతమైన చెయ్యి అతన్ని బలవంతం
చేస్తుంది."[f]

**2** తర్వాత దేవుడు మోషేతో ఇలా
అన్నాడు: "నేను యెహోవాను. **3** నేను సర్వ
శక్తిగల దేవుడిగా అబ్రాహాము, ఇస్సాకు, యాకో
బులకు ప్రత్యక్షమయ్యేవాణ్ణి.[g] కానీ యెహోవా
అనే నా పేరు[h] విషయానికొస్తే, నన్ను నేను
వాళ్లకు బయల్పర్చుకోలేదు.[i] **4** అంతేకాదు,
వాళ్లు ఏ దేశంలోనైతే పరదేశులుగా జీవిం
చారో ఆ కనాను దేశాన్ని వాళ్లకు ఇస్తానని
అంటూ వాళ్లతో నా ఒప్పందాన్ని స్థిరపర్చాను.[j]
**5** ఐగుప్తీయులు బానిసలుగా చేసుకుంటున్న
ఇశ్రాయేలీయుల మూల్గుల్ని నేను స్వయంగా
విన్నాను, నా ఒప్పందం నాకు గుర్తుంది.[k]

**6** "కాబట్టి ఇశ్రాయేలీయులతో ఇలా చెప్పు:
'నేను యెహోవాను, ఐగుప్తీయులు మీ మీద
పెట్టిన భారాల నుండి నేను మిమ్మల్ని బయటికి
తీసుకొస్తాను, వాళ్ల బానిసత్వం నుండి మిమ్మల్ని
విడిపిస్తాను;[l] ఐగుప్తు మీద నా తీర్పులు అమలు
చేసి, చాచిన* బాహువుతో మిమ్మల్ని కాపాడ
తాను.[m] **7** నేను మిమ్మల్ని నా ప్రజలుగా

**5వ అధ్యా.**
a నిర్గ 1:11
b నిర్గ 2:11
c నిర్గ 5:7, 8
d నిర్గ 5:3

**2వ వరుస**
a నిర్గ 6:9
b నిర్గ 5:1
c నిర్గ 5:6, 9
d నిర్గ 3:8

**6వ అధ్యా.**
e నిర్గ 14:13
f నిర్గ 9:3; నిర్గ 11:1; నిర్గ 12:29, 31
g ఆది 17:1; ఆది 35:10, 11
h కీర్త 83:18; లూకా 11:2; యోహా 12:28; అపొ 15:14; ప్రక 15:3
i ఆది 12:8; ఆది 28:16; యిర్మీ 32:20
j ఆది 15:18; ఆది 28:4
k ఆది 17:1, 7; నిర్గ 2:24
l ద్వితీ 4:20
m ద్వితీ 26:8; 1ది 17:21; అపొ 13:17

**5:12** *పంట కోసిన తర్వాత నేలమీద మిగిలే కాడల దుబ్బు. **5:14** *లేదా "పనులు చేయించేవాళ్లు."

**6:1** *లేదా "బలమైన." **6:6** *లేదా "శక్తివంతమైన."

స్వీకరిస్తాను, నేను మీకు దేవుడిగా ఉంటాను.[a]
ఐగుప్తు భారాల నుండి మిమ్మల్ని బయటికి తీసు
కొస్తున్న మీ దేవుడైన యెహోవాను నేనే అని
మీరు ఖచ్చితంగా తెలుసుకుంటారు. **8** అబ్రా
హాముకు, ఇస్సాకు, యాకోబులకు ఇస్తానని నేను
ఒట్టేసి* ప్రమాణం చేసిన దేశంలోకి మిమ్మల్ని
తీసుకొస్తాను; దాన్ని మీకు ఆస్తిగా ఇస్తాను.[b]
నేను యెహోవాను.' "[c]

**9** తర్వాత మోషే ఆ సందేశాన్ని ఇశ్రాయేలీ
యులకు చెప్పాడు. కానీ నిరుత్సాహం వల్ల, కఠి
నమైన బానిసత్వం వల్ల వాళ్లు మోషే చెప్పింది
వినలేదు.[d]

**10** తర్వాత యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: **11** "మీరు వెళ్లి ఐగుప్తు రాజైన
ఫరోతో, ఇశ్రాయేలీయుల్ని తన దేశంలో నుండి
పంపించేయాలని చెప్పండి." **12** అయితే మోషే
యెహోవాతో ఇలా అన్నాడు: "ఇశ్రాయేలీయులే
నా మాట వినలేదు;[e] అలాంటిది, సరిగ్గా మాట్లా
డలేని* నాలాంటివాడి మాటలు ఫరో ఎప్పటికైనా
ఎలా వింటాడు?"[f] **13** అయితే యెహోవా,
ఇశ్రాయేలీయుల్ని ఐగుప్తు దేశం నుండి బయటికి
తీసుకురావడానికి ఇశ్రాయేలీయులకు, ఐగుప్తు
రాజైన ఫరోకు ఏ ఆజ్ఞలు ఇవ్వాలో మోషే,
అహరోనులకు మళ్లీ చెప్పాడు.

**14** ఇశ్రాయేలీయుల కుటుంబాల పెద్దలు
వీళ్లు: ఇశ్రాయేలు పెద్ద కుమారుడైన రూబేను[g]
కుమారులు: హనోకు, పల్లు, హెస్రోను, కర్మీ.[h]
ఇవి రూబేను కుటుంబాలు.

**15** షిమ్యోను కుమారులు: యెమూయేలు,
యామీను, ఓహదు, యాకీను, సోహరు,
షావూలు. ఈ షావూలు ఒక కనానీయురాలి
కుమారుడు.[i] ఇవి షిమ్యోను కుటుంబాలు.

**16** వాళ్లవాళ్ల వంశాల ప్రకారం లేవి[j] కుమా
రులు: గెర్షోను, కహాతు, మెరారి.[k] లేవి మొత్తం
137 ఏళ్లు బ్రతికాడు.

**17** వాళ్లవాళ్ల కుటుంబాల ప్రకారం గెర్షోను
కుమారులు: లిబ్నీ, షిమీ.[l]

**18** కహాతు కుమారులు: అమ్రాము,
ఇస్హారు, హెబ్రోను, ఉజ్జీయేలు.[a] కహాతు
మొత్తం 133 ఏళ్లు బ్రతికాడు.

**19** మెరారి కుమారులు: మహలి, మూషి.
ఇవి వాళ్లవాళ్ల వంశాల ప్రకారం లేవీయుల
కుటుంబాలు.[b]

**20** అమ్రాము తన తండ్రి సహోదరి యోకె
బెదును పెళ్లి చేసుకున్నాడు.[c] ఆమె అతనికి అహ
రోనును, మోషేను కన్నది.[d] అమ్రాము మొత్తం
137 ఏళ్లు బ్రతికాడు.

**21** ఇస్హారు కుమారులు: కోరహు,[e]
నెపెగు, జిఖ్రీ.

**22** ఉజ్జీయేలు కుమారులు: మిషాయేలు,
ఎలీషాపాను,[f] సిత్రీ.

**23** అహరోను అమ్మీనాదాబు కూతురూ,
నయస్సోను[g] సహోదరీ అయిన ఎలీషెబను
పెళ్లి చేసుకున్నాడు. ఆమె అతనికి నాదా
బును, అబీహును, ఎలియాజరును, ఈతామా
రును[h] కన్నది.

**24** కోరహు కుమారులు: అస్సీరు,
ఎల్కానా, అబీయాసాపు.[i] ఇవి కోరహీయుల[j]
కుటుంబాలు.

**25** అహరోను కుమారుడైన ఎలియాజరు[k]
పూతీయేలు కూతుళ్లలో ఒకర్ని పెళ్లి చేసు
కున్నాడు. ఆమె అతనికి ఫీనెహాసును[l] కన్నది.

వాళ్లవాళ్ల కుటుంబాల ప్రకారం లేవీయుల
పూర్వీకుల కుటుంబాల పెద్దలు వీళ్లు.[m]

**26** ఇది అహరోను, మోషేల వంశావళి. "వాళ్ల
వాళ్ల సేనల ప్రకారం ఇశ్రాయేలు ప్రజల్ని
ఐగుప్తు దేశం నుండి బయటికి తీసుకురండి"
అని యెహోవా చెప్పింది వీళ్లకే.[n] **27** ఇశ్రాయే
లీయుల్ని ఐగుప్తు నుండి బయటికి తీసుకురావ
డానికి ఐగుప్తు రాజైన ఫరోతో మాట్లాడింది ఈ
మోషే, అహరోనులే.[o]

**28** యెహోవా ఐగుప్తు దేశంలో మోషేతో
మాట్లాడిన రోజున, **29** యెహోవా మోషేతో
ఇలా అన్నాడు: "నేను యెహోవాను. నేను నీతో
మాట్లాడుతున్న ప్రతీ మాటను నువ్వు ఐగుప్తు
రాజైన ఫరోతో చెప్పు." **30** అప్పుడు మోషే
యెహోవాతో ఇలా అన్నాడు: "సరిగ్గా మాట్లాడ
లేని* నాలాంటివాడి మాటలు ఫరో ఎప్పటికైనా
ఎలా వింటాడు?"

**6:8** *అక్ష., "నా చెయ్యి ఎత్తి." **6:12, 30** *అక్ష., "సున్నతిలేని పెదవులు గల."

**6వ అధ్యా.**

a నిర్గ 29:45 ద్వితీ 7:6 2స 7:24 కీర్త 33:12
b ఆది 15:18 ఆది 26:3 ఆది 35:12 నిర్గ 32:13
c నిర్గ 20:2 యెష 42:8
d నిర్గ 5:21
e నిర్గ 5:21 నిర్గ 6:9
f నిర్గ 4:10 అపొ 7:22
g ఆది 49:3
h ఆది 46:9
i 1ది 4:24
j ఆది 29:34
k ఆది 46:11 సం 26:57
l సం 3:18

**2వ వరుస**

a సం 3:19
b సం 3:20
c నిర్గ 2:1 సం 26:59
d 1ది 23:13
e సం 16:1, 32 సం 26:10
f లేవీ 10:4 సం 3:30
g రూతు 4:19-21 మత్త 1:4
h సం 3:2
i సం 26:10, 11
j సం 26:58 1ది 9:19
k సం 3:32
l సం 25:7 సం 31:6 యెహో 22:31 న్యా 20:28
m నిర్గ 6:19
n నిర్గ 7:2, 4 నిర్గ 12:41 అపొ 7:35
o కీర్త 77:20

7 తర్వాత యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: "ఇదిగో, నేను నిన్ను ఫరోకు
దేవుడిలా* చేశాను, నీ అన్న అహరోను నీకు
ప్రవక్తగా ఉంటాడు.[a] 2 నేను నీకు ఆజ్ఞాపించ
బోయే ప్రతీ మాటను నువ్వు నీ అన్న అహ
రోనుకు చెప్పాలి, అతను ఫరోతో మాట్లాడతాడు.
ఫరో ఇశ్రాయేలీయుల్ని తన దేశం నుండి పంపిం
చేస్తాడు. 3 అయితే నేను ఫరో హృదయాన్ని
కఠినం అవ్వనిస్తాను;[b] ఐగుప్తు దేశంలో ఇంకా
ఎక్కువ సూచనల్ని, అద్భుతాల్ని చేస్తాను.[c]
4 కానీ ఫరో నీ మాట వినడు. నేను ఐగుప్తు మీద
నా చెయ్యి పెట్టి, గొప్ప తీర్పులు అమలు చేసి
నా సమూహాల్ని,* అంటే నా ప్రజలైన ఇశ్రా
యేలీయుల్ని ఐగుప్తు దేశం నుండి బయ
టికి తీసుకొస్తాను.[d] 5 నేను ఐగుప్తుకు వ్యతిరే
కంగా నా చెయ్యి చాపి, దానిలో నుండి
ఇశ్రాయేలీయుల్ని బయటికి తీసుకొచ్చినప్పుడు
నేనే యెహోవానని ఐగుప్తీయులు ఖచ్చితంగా
తెలుసుకుంటారు."[e] 6 మోషే, అహరోనులు
యెహోవా తమకు ఆజ్ఞాపించినట్టు చేశారు, వాళ్లు
సరిగ్గా అలాగే చేశారు. 7 వాళ్లు ఫరోతో
మాట్లాడినప్పుడు మోషేకు 80 ఏళ్లు, అహరో
నుకు 83 ఏళ్లు.

8 తర్వాత యెహోవా మోషేకు, అహరోనుకు
ఇలా చెప్పాడు: 9 "ఒకవేళ ఫరో మీతో, 'ఒక
అద్భుతం చేయండి' అని అంటే, నువ్వు అహరో
నుతో, 'నీ కర్ర తీసుకొని ఫరో ముందు కింద
పడేయి' అని చెప్పు. అప్పుడది పెద్ద పాము
అవుతుంది." 10 కాబట్టి మోషే, అహరోనులు
ఫరో దగ్గరికి వెళ్లి సరిగ్గా యెహోవా ఆజ్ఞాపించి
నట్టే చేశారు. అహరోను తన కర్రను ఫరో ముందు,
అతని సేవకుల ముందు కింద పడేశాడు. అప్పు
డది పెద్ద పాము అయింది. 11 అయితే ఫరో
జ్ఞానుల్ని, మంత్రగాళ్లను పిలిపించాడు; ఇంద్ర
జాలం చేసే ఐగుప్తు పూజారులు[f] కూడా తమ
ఇంద్రజాలంతో అలాగే చేశారు.[g] 12 ప్రతీ
ఒక్కరు తమ కర్రను కింద పడేశారు, అవి పెద్ద
పాములు అయ్యాయి. అయితే అహరోను
కర్ర వాళ్ల కర్రల్ని మింగేసింది. 13 అయినా
యెహోవా ముందే చెప్పినట్టు, ఫరో హృదయం
కఠినం అయింది,[a] అతను వాళ్ల మాట వినలేదు.

14 తర్వాత యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: "ఫరో హృదయం మొద్దుబారింది.[b]
అతను ప్రజల్ని పంపించడానికి ఒప్పుకోలేదు.
15 ఉదయం నువ్వు ఫరో దగ్గరికి వెళ్లు. ఇదిగో!
అతను నైలు నది దగ్గరికి వస్తున్నాడు! అతన్ని
కలుసుకోవడానికి నువ్వు నైలు నది ఒడ్డున నిల
బడి ఉండాలి; పాములా మారిన నీ కర్రను
నీతోపాటు చేతిలో తీసుకెళ్లు. 16 నువ్వు
అతనితో ఇలా అనాలి: 'హెబ్రీయుల దేవుడైన
యెహోవా నన్ను నీ దగ్గరికి పంపించాడు.[c] "నా
ప్రజలు ఎడారిలో నన్ను సేవించేలా వాళ్లను
పంపించేయి" అని ఆయన అంటున్నాడు. అయితే
నువ్వు ఇప్పటివరకూ ఆయన చెప్పింది చేయ
లేదు. 17 యెహోవా ఇలా అంటున్నాడు:
"నేనే యెహోవాను అని దీనివల్ల నీకు
తెలుస్తుంది.[d] ఇదిగో, నేను నా చేతిలో ఉన్న
కర్రతో నైలు నది నీళ్లను కొడుతున్నాను, అవి
రక్తంగా మారతాయి. 18 అప్పుడు నైలు నది
లోని చేపలు చచ్చిపోతాయి, నైలు నది కంపు
కొడుతుంది, ఐగుప్తీయులు దానిలోని నీళ్లను
అస్సలు తాగలేరు." ' "

19 తర్వాత యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: "నువ్వు అహరోనుతో, 'నీ కర్ర తీసు
కొని ఐగుప్తులోని నీళ్ల మీద, దాని నదుల మీద,
కాలువల* మీద, నీటి గుంటల మీద, చెరు
వులన్నిటి మీద చాపు; అప్పుడవి రక్తంగా మార
తాయి' అని చెప్పు. ఐగుప్తు దేశంలో ఎక్కడ
చూసినా రక్తమే ఉంటుంది; చివరికి చెక్క పాత్రల్లో,
రాతి పాత్రల్లో కూడా." 20 వెంటనే మోషే,
అహరోనులు సరిగ్గా యెహోవా ఆజ్ఞాపించి
నట్టే చేశారు. అహరోను తన కర్ర ఎత్తి ఫరో కళ్ల
ముందు, అతని సేవకుల కళ్లముందు నైలు నది
నీళ్లను కొట్టాడు. అప్పుడు ఆ నదిలో ఉన్న
నీళ్లన్నీ రక్తంగా మారిపోయాయి.[e] 21 నది
లోని చేపలు చచ్చిపోయాయి,[f] దాంతో నది కంపు
కొట్టసాగింది. దానివల్ల ఐగుప్తీయులు నైలు నది
నీళ్లను తాగలేకపోయారు.[g] ఐగుప్తు దేశమంతటా
ఎక్కడ చూసినా రక్తమే.

**7వ అధ్యా.**
a నిర్గ 4:14-16; నిర్గ 4:30
b నిర్గ 4:21; నిర్గ 7:13, 22; నిర్గ 8:15, 19; నిర్గ 9:12, 35; నిర్గ 10:20, 27; నిర్గ 11:10; నిర్గ 14:8; రోమా 9:17, 18
c నిర్గ 3:19, 20; కీర్త 105:26, 27; అపొ 7:36
d నిర్గ 12:12, 51
e నిర్గ 7:17; నిర్గ 8:9, 10; నిర్గ 8:22; నిర్గ 9:29; నిర్గ 14:4
f ఆది 41:8; 2తి 3:8
g నిర్గ 7:20, 22; నిర్గ 8:7, 18; నిర్గ 9:11

**2వ వరుస**
a నిర్గ 7:3
b నిర్గ 10:1
c నిర్గ 3:18
d నిర్గ 7:5; నిర్గ 8:9, 10; నిర్గ 8:22; నిర్గ 9:29; నిర్గ 14:4
e కీర్త 78:44
f కీర్త 105:29
g నిర్గ 7:18, 24

7:1 *అక్ష., "దేవుడిగా." 7:4 *అక్ష., "సైన్యాల్ని."

7:19 *అంటే, నైలు కాలువలు.

**22** అయితే, ఇంద్రజాలం చేసే ఐగుప్తు పూజారులు కూడా తమ రహస్య కళలు ఉపయోగించి అలాగే చేశారు.[a] దాంతో యెహోవా ముందే చెప్పినట్టు, ఫరో హృదయం ఎప్పటిలాగే కఠినంగా ఉండిపోయింది, అతను వాళ్ల మాట వినలేదు.[b] **23** తర్వాత ఫరో తన ఇంటికి తిరిగెళ్లిపోయాడు, ఆ విషయం గురించి ఏమాత్రం ఆలోచించలేదు. **24** ఐగుప్తీయులందరూ తాగేనీళ్ల కోసం నైలు నది చుట్టుపక్కలంతా తవ్వుతూ ఉన్నారు. ఎందుకంటే వాళ్లు నైలు నది నీళ్లను తాగలేకపోయారు. **25** యెహోవా నైలు నదిని కొట్టాక, పూర్తిగా ఏడురోజులు గడిచిపోయాయి.

**8** తర్వాత యెహోవా మోషేతో ఇలా అన్నాడు: "నువ్వు ఫరో దగ్గరికి వెళ్లి అతనితో ఇలా చెప్పు: 'యెహోవా ఏమంటున్నాడంటే, "నా ప్రజలు నన్ను సేవించేలా వాళ్లను పంపించేయి.[c] **2** ఒకవేళ నువ్వు వాళ్లను పంపించడానికి ఇలాగే ఒప్పుకోకుండా ఉంటే, నేను నీ ప్రాంతమంతటినీ కప్పలతో బాధిస్తాను.[d] **3** అప్పుడు నైలు నది కప్పలతో నిండిపోతుంది. అవి పైకి వచ్చి నీ ఇంట్లోకి, నీ పడకగదిలోకి, నీ మంచం మీదికి, నీ సేవకుల ఇళ్లలోకి, నీ ప్రజల మీదికి వస్తాయి; నీ పొయ్యిల్లోకి, నీ పిండి పిసికే పాత్రల్లోకి* వెళ్తాయి.[e] **4** అవి నీ మీదికి, నీ ప్రజల మీదికి, నీ సేవకులందరి మీదికి వస్తాయి."'"

**5** తర్వాత యెహోవా మోషేతో ఇలా అన్నాడు: "నువ్వు అహరోనుతో ఇలా చెప్పు: 'నీ కర్రను పట్టుకొని నదుల మీద, నైలు నది కాలువల మీద, నీటి గుంటల మీద నీ చెయ్యి చాపి ఐగుప్తు దేశం మీదికి కప్పలు వచ్చేలా చేయి.'" **6** కాబట్టి అహరోను ఐగుప్తు నదుల మీద తన చెయ్యి చాపాడు, దాంతో కప్పలు వచ్చి ఐగుప్తు దేశాన్ని కప్పేయడం మొదలుపెట్టాయి. **7** అయితే, ఇంద్రజాలం చేసే పూజారులు కూడా తమ రహస్య కళలు ఉపయోగించి అలాగే చేశారు, వాళ్లు కూడా ఐగుప్తు దేశం మీదికి కప్పలు రప్పించారు.[f] **8** తర్వాత ఫరో మోషే, అహరోనుల్ని పిలిపించి ఇలా అన్నాడు: "నా దగ్గర నుండి, నా ప్రజల దగ్గర నుండి కప్పల్ని తీసేయమని యెహోవాను వేడుకోండి.[a] ఎందుకంటే యెహోవాకు బలులు అర్పించేలా నేను మీ ప్రజల్ని పంపించేయాలని అనుకుంటున్నాను." **9** అప్పుడు మోషే ఫరోతో ఇలా అన్నాడు: "నీ దగ్గర నుండి, నీ సేవకుల దగ్గర నుండి, నీ ప్రజల దగ్గర నుండి, నీ ఇళ్లలో నుండి కప్పల్ని తీసేయమని నేను ఎప్పుడు వేడుకోవాలో నువ్వే చెప్పు, ఆ గౌరవం నీకే ఇస్తున్నాను. ఆ తర్వాత కప్పలు నైలు నదిలో మాత్రమే మిగిలి ఉంటాయి." **10** దానికి ఫరో, "రేపు" అన్నాడు. అందుకు మోషే ఇలా అన్నాడు: "నీ మాట ప్రకారమే జరుగుతుంది. అప్పుడు మా దేవుడైన యెహోవా లాంటివాళ్లు ఎవరూ లేరని నువ్వు తెలుసుకుంటావు.[b] **11** నీ దగ్గర నుండి, నీ ఇళ్లలో నుండి, నీ సేవకుల దగ్గర నుండి, నీ ప్రజల దగ్గర నుండి కప్పలు వెళ్లిపోతాయి. నైలు నదిలో మాత్రమే అవి మిగిలి ఉంటాయి."[c]

**12** కాబట్టి మోషే, అహరోనులు ఫరో దగ్గర నుండి బయటికి వెళ్లిపోయారు. ఫరో మీదికి రప్పించిన కప్పల్ని తీసేయమని మోషే యెహోవాను వేడుకున్నాడు.[d] **13** అప్పుడు యెహోవా మోషే అడిగినట్టే చేశాడు. దాంతో ఇళ్లలో, వాకిళ్లలో,* పొలాల్లో ఉన్న కప్పలు చచ్చిపోసాగాయి. **14** వాళ్లు వాటిని కుప్పలుకుప్పలుగా పోగేశారు. దాంతో దేశం కంపు కొట్టడం మొదలైంది. **15** పరిస్థితి మెరుగైందని ఫరో గమనించినప్పుడు, యెహోవా ముందే చెప్పినట్టు అతను తన హృదయాన్ని కఠినం చేసుకున్నాడు,[e] వాళ్ల మాట వినలేదు.

**16** అప్పుడు యెహోవా మోషేతో ఇలా అన్నాడు: "నువ్వు అహరోనుతో, 'నీ కర్ర చాపి భూమ్మీదున్న ధూళిని కొట్టు, అది ఐగుప్తు దేశమంతటా దోమలుగా* మారుతుంది' అని చెప్పు." **17** అప్పుడు వాళ్లు అలాగే చేశారు. అహరోను తన చెయ్యి చాపి తన కర్రతో భూమ్మీదున్న ధూళిని కొట్టాడు, దాంతో మనుషుల మీదికి, జంతువుల మీదికి దోమలు వచ్చాయి. ఐగుప్తు దేశమంతటా భూమ్మీదున్న ధూళంతా దోమ

8:3 *లేదా "తొట్లలోకి."

8:13 *లేదా "ప్రాంగణాల్లో." 8:16 *ఇవి ఐగుప్తులో సాధారణంగా కనిపించే దోమలాంటి చిన్న కీటకాలు.

**7వ అధ్యా.**
a నిర్గ 7:11, 12; నిర్గ 8:7, 18; నిర్గ 9:11; 2తి 3:8
b నిర్గ 3:19

**8వ అధ్యా.**
c నిర్గ 3:12
d కీర్త 78:45
e కీర్త 105:30
f నిర్గ 7:11, 12; నిర్గ 7:20, 22; నిర్గ 8:17, 18; నిర్గ 9:11; 2తి 3:8

**2వ వరుస**
a నిర్గ 10:16-19
b నిర్గ 9:14; నిర్గ 15:11; కీర్త 83:18; కీర్త 86:8; యెష 46:9; యిర్మీ 10:6, 7; రోమా 9:17
c నిర్గ 8:3
d నిర్గ 8:30, 31; నిర్గ 9:33
e నిర్గ 4:21; నిర్గ 7:3

లుగా మారిపోయింది.[a] 18 ఇంద్రజాలం చేసే
పూజారులు కూడా తమ రహస్య కళలు ఉప
యోగించి దోమల్ని పుట్టించడానికి ప్రయత్నిం
చారు,[b] కానీ అది వాళ్ల వల్ల కాలేదు. దోమలు
మనుషుల మీదికి, జంతువుల మీదికి వచ్చాయి.
19 కాబట్టి ఇంద్రజాలం చేసే పూజారులు ఫరోతో
"ఇది దేవుని వ్రేలు!"[c] అన్నారు. కానీ యెహోవా
ముందే చెప్పినట్టు, ఫరో హృదయం ఎప్పటిలాగే
కఠినంగా ఉండిపోయింది, అతను వాళ్ల మాట
వినలేదు.

20 తర్వాత యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: "నువ్వు తెల్లవారుజామునే లేచి, వెళ్లి
ఫరో ముందు నిలబడు. ఇదిగో! అతను నైలు
నది దగ్గరికి వస్తున్నాడు! నువ్వు అతనితో ఇలా
చెప్పాలి: 'యెహోవా ఇలా అన్నాడు: "నన్ను సేవిం
చేలా నా ప్రజల్ని పంపించేయి. 21 నువ్వు నా
ప్రజల్ని పంపించకపోతే నేను నీ మీదికి, నీ
సేవకుల మీదికి, నీ ప్రజల మీదికి, నీ ఇళ్లలోకి
జోరీగల్ని* పంపిస్తాను. ఐగుప్తులోని ఇళ్లు జోరీ
గలతో నిండిపోతాయి, అవి వాళ్లు# నిలబడిన
నేలను కూడా కప్పేస్తాయి. 22 ఆ రోజున నేను
నా ప్రజలు నివసిస్తున్న గోషెను ప్రాంతాన్ని
వేరుగా ఉంచుతాను. అక్కడ జోరీగలు ఉండవు.[d]
దీనివల్ల, యెహోవానైన నేను ఇక్కడ ఈ దేశంలో
ఉన్నానని నీకు తెలుస్తుంది.[e] 23 నా ప్రజ
లకు, నీ ప్రజలకు మధ్య తేడా చూపిస్తాను. ఈ
అద్భుతం రేపు జరుగుతుంది."'"

24 యెహోవా అలాగే చేశాడు. అప్పుడు జోరీ
గలు గుంపులుగుంపులుగా వచ్చి ఫరో ఇంటి
మీద, అతని సేవకుల ఇళ్లమీద, ఐగుప్తు
దేశమంతటి మీద దాడి చేయడం మొదలు
పెట్టాయి.[f] వాటివల్ల దేశం పాడైపోయింది.[g]
25 ఫరో చివరికి మోషే, అహరోనుల్ని పిలి
పించి, "వెళ్లండి, ఈ దేశంలోనే మీ దేవుడికి
బలులు అర్పించుకోండి" అన్నాడు. 26 కానీ
మోషే ఇలా అన్నాడు: "మేము అలా చేయలేం.
ఎందుకంటే, మా దేవుడైన యెహోవాకు మేము
బలి అర్పించబోయేవి ఐగుప్తీయులకు అసహ్యమై
నవి.[h] ఐగుప్తీయులు అసహ్యించుకునే బలిని
వాళ్ల కళ్లముందే అర్పిస్తే, వాళ్లు మమ్మల్ని
రాళ్లతో కొట్టి చంపరా? 27 కాబట్టి మా దేవుడు
మాతో చెప్పినట్టే, మేము మూడు రోజుల ప్రయా
ణమంత దూరం వెళ్లి ఎడారిలో మా దేవుడైన
యెహోవాకు బలులు అర్పిస్తాం."[a]

28 అప్పుడు ఫరో ఇలా అన్నాడు: "మీరు
ఎడారిలో మీ దేవుడైన యెహోవాకు బలులు
అర్పించేలా నేను మిమ్మల్ని పంపించేస్తాను. కాక
పోతే ఒక్కమాట, మీరు మరీ దూరం వెళ్ల
కూడదు. నా తరఫున మీ దేవుణ్ణి వేడుకోండి."[b]
29 తర్వాత మోషే ఇలా అన్నాడు: "ఇప్పుడు
నేను నీ దగ్గర నుండి వెళ్లిపోతున్నాను. నేను
యెహోవాను వేడుకుంటాను. రేపు ఫరో దగ్గర
నుండి, అతని సేవకుల దగ్గర నుండి, అతని
ప్రజల దగ్గర నుండి జోరీగలు వెళ్లిపోతాయి.
కాకపోతే, యెహోవాకు బలులు అర్పించడా
నికి ప్రజల్ని పంపించనని అంటూ ఫరో మాతో
ఆటలు ఆడడం మానేయాలి."[c] 30 తర్వాత
మోషే ఫరో దగ్గర నుండి వెళ్లిపోయి యెహోవాను
వేడుకున్నాడు.[d] 31 కాబట్టి యెహోవా మోషే
మాట ప్రకారమే చేశాడు. దాంతో ఫరో దగ్గర
నుండి, అతని సేవకుల దగ్గర నుండి, అతని
ప్రజల దగ్గర నుండి జోరీగలు వెళ్లిపోయాయి.
ఒక్కటి కూడా మిగల్లేదు. 32 అయితే ఫరో
మళ్లీ తన హృదయాన్ని కఠినం చేసుకొని ఆ
ప్రజల్ని పంపించలేదు.

**9** కాబట్టి యెహోవా మోషేతో ఇలా అన్నాడు:
"నువ్వు ఫరో దగ్గరికి వెళ్లి అతనితో ఇలా
చెప్పు: 'హెబ్రీయుల దేవుడైన యెహోవా ఏమం
టున్నాడంటే, "నా ప్రజలు నన్ను సేవించేలా
వాళ్లను పంపించేయి.[e] 2 కానీ నువ్వు వాళ్లను
పంపించకుండా ఇలా నీ దగ్గరే ఉంచుకుంటే,
3 ఇదిగో! యెహోవా చెయ్యి[f] పొలంలో ఉన్న నీ
పశువులన్నిటి మీదికి వస్తుంది. గుర్రాలు, గాడి
దలు, ఒంటెలు, పశువులు, మందలు అన్నిటికీ
భయంకరమైన వ్యాధి వస్తుంది.[g] 4 యెహోవా
తప్పకుండా ఇశ్రాయేలు పశువులకు, ఐగుప్తు
పశువులకు మధ్య తేడా చూపిస్తాడు. ఇశ్రా
యేలీయులకు చెందినదేదీ చనిపోదు."'"[h]
5 అంతేకాదు యెహోవా దానికి ఒక సమ
యాన్ని నియమించి, "రేపు యెహోవా ఈ
దేశంలో దాన్ని చేస్తాడు" అని అన్నాడు.

**8వ అధ్యా.**
a కీర్త 105:31
b నిర్గ 7:11, 12; నిర్గ 7:20, 22; నిర్గ 8:7; నిర్గ 9:11
c నిర్గ 31:18; లూకా 11:20
d నిర్గ 9:4, 26; నిర్గ 10:23; నిర్గ 12:13
e 1స 17:46; 1రా 20:28; 2రా 19:17, 19
f నిర్గ 8:3
g కీర్త 78:45; కీర్త 105:31
h ఆది 46:33, 34; నిర్గ 10:25, 26

**2వ వరుస**
a నిర్గ 3:18
b నిర్గ 8:8; నిర్గ 9:28
c నిర్గ 8:15
d నిర్గ 9:33

**9వ అధ్యా.**
e నిర్గ 5:1; నిర్గ 8:1
f నిర్గ 7:4
g నిర్గ 9:15
h నిర్గ 8:22; నిర్గ 10:23; నిర్గ 11:7; నిర్గ 12:13

**8:21** *ఇవి ఒకరకమైన కుట్టే ఈగలు. #అంటే, ఐగుప్తీయులు.

**6** యెహోవా తర్వాతి రోజే దాన్ని చేశాడు,
దాంతో ఐగుప్తులోని అన్నిరకాల పశువులు చని
పోసాగాయి.[a] అయితే ఇశ్రాయేలీయుల పశు
వుల్లో ఒక్కటి కూడా చనిపోలేదు. **7** ఫరో దాని
గురించి వాకబు చేసినప్పుడు, ఇదిగో! ఇశ్రాయే
లీయుల పశువుల్లో ఒక్కటి కూడా చనిపోలేదు.
అయినా, ఫరో హృదయం ఎప్పటిలాగే మొద్దు
బారిపోయి ఉంది, అతను ఆ ప్రజల్ని పంపిం
చలేదు.[b]

**8** తర్వాత యెహోవా మోషే, అహరోనులతో
ఇలా అన్నాడు: "మీరు రెండు చేతుల నిండా కొలి
మిలోని బూడిదను తీసుకోండి. మోషే దాన్ని ఫరో
ముందు గాల్లోకి చల్లాలి. **9** అది ఐగుప్తు దేశ
మంతటా సన్నని ధూళి అవుతుంది; అది ఐగుప్తు
దేశమంతటా మనుషుల మీద, జంతువుల మీద
చీముపొక్కులు అవుతుంది."

**10** కాబట్టి వాళ్లు కొలిమిలోని బూడిద తీసు
కొని ఫరో ముందు నిలబడ్డారు. మోషే దాన్ని
గాల్లోకి చల్లాడు. అప్పుడది మనుషుల మీద,
జంతువుల మీద చీముపొక్కులు అయింది.
**11** ఆ పొక్కులు ఇంద్రజాలం చేసే పూజా
రుల ఒంటిమీద, ఐగుప్తీయులందరి ఒంటిమీద
వచ్చాయి కాబట్టి, వాటి కారణంగా వాళ్లు మోషే
ముందు నిలబడలేకపోయారు.[c] **12** అయితే
యెహోవా మోషేకు ముందే చెప్పినట్టు, యెహోవా
ఫరో హృదయాన్ని కఠినం అవ్వనిచ్చాడు, ఫరో
వాళ్ల మాట వినలేదు.[d]

**13** అప్పుడు యెహోవా మోషేతో ఇలా
చెప్పాడు: "నువ్వు తెల్లవారుజామునే లేచి, ఫరో
ముందు నిలబడి అతనితో ఇలా అను: 'హెబ్రీ
యుల దేవుడైన యెహోవా ఇలా చెప్పాడు: "నా
ప్రజలు నన్ను సేవించేలా వాళ్లను పంపించేయి.
**14** ఇప్పుడు నేను తెగుళ్లన్నిటినీ నీ హృదయం
మీదికి, నీ సేవకుల మీదికి, నీ ప్రజల మీదికి
గురిపెడుతున్నాను. అప్పుడు నువ్వు భూమం
తట్లో నాలాంటి వాళ్లు ఎవ్వరూ లేరని తెలుసు
కుంటావు.[e] **15** ఇప్పటికల్లా నేను నా చెయ్యి
చాపి నీ మీదికి, నీ ప్రజల మీదికి భయంకర
మైన తెగులు రప్పించి భూమ్మీద లేకుండా నిన్ను
తుడిచిపెట్టి ఉండేవాణ్ణి. **16** అయితే నీకు నా
బలాన్ని చూపించాలి, భూమంతటా నా పేరు
ప్రకటించబడాలి అనే ఒక్క కారణంతోనే నిన్ను
ఇంకా ప్రాణాలతో ఉండనిచ్చాను.[a] **17** నువ్వు
నా ప్రజల్ని పంపించకుండా వాళ్ల విష
యంలో ఇప్పటికీ అహంకారం చూపిస్తున్నావా?
**18** ఇదిగో, రేపు దాదాపు ఈ సమయా
నికి నేను పెద్దపెద్ద వడగండ్ల వాన కురిపిస్తాను,
ఐగుప్తు దేశం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు
ఎప్పుడూ అలాంటిది రాలేదు. **19** కాబట్టి,
పొలాల్లో ఉన్న నీ పశువుల్ని, అక్కడ నీకు
ఉన్న వాటన్నిటినీ సురక్షితమైన చోటికి తెమ్మని
కబురు పంపు. వడగండ్ల వాన వచ్చినప్పుడు,
పొలంలో చిక్కుకుపోయి ఇంటికి తీసుకురాబడని
ప్రతీ మనిషి చనిపోతాడు, ప్రతీ జంతువు చచ్చి
పోతుంది." ' "

**20** ఫరో సేవకుల్లో యెహోవా మాటకు భయ
పడిన ప్రతీ ఒక్కరు వెంటనే తమ సేవకుల్ని, తమ
పశువుల్ని ఇళ్లకు తెచ్చుకున్నారు. **21** ఎవరైతే
యెహోవా మాటను పట్టించుకోలేదో వాళ్లు
తమ సేవకుల్ని, పశువుల్ని పొలంలోనే వది
లేశారు.

**22** అప్పుడు యెహోవా మోషేతో, "ఐగుప్తు
దేశమంతటి మీదికి, అంటే దానిలోని మనుషుల
మీదికి, జంతువుల మీదికి, పొలంలో ఉన్న
మొక్కలన్నిటి మీదికి[b] వడగండ్ల వాన వచ్చేలా[c]
నీ చెయ్యి ఆకాశం వైపు చాపు" అన్నాడు.
**23** దాంతో మోషే తన కర్రను ఆకాశం వైపు
చాపాడు. అప్పుడు యెహోవా ఉరుముల్ని, వడ
గండ్ల వానను రప్పించాడు; భూమ్మీద అగ్ని* కురి
సింది. యెహోవా ఐగుప్తు దేశం మీద వడ
గండ్ల వాన కురిపిస్తూ ఉన్నాడు. **24** వడగండ్ల
వాన కురిసింది, దానితో పాటు మధ్యమధ్యలో
మెరుపులు కనిపించాయి. అది ఎంత పెద్ద వడ
గండ్ల వాన అంటే, ఐగుప్తు ఒక జనంగా ఏర్పడి
నప్పటి నుండి ఎన్నడూ అలాంటిది కురవలేదు.[d]
**25** ఐగుప్తు దేశమంతటా పొలంలో ఉన్న మను
షుల్ని, జంతువుల్ని, ప్రతీదాన్ని ఆ వడగండ్ల వాన
నాశనం చేసింది. అది పొలంలో ఉన్న మొక్కలన్ని
టినీ పాడుచేసింది, చెట్లన్నిటినీ కూల్చేసింది.[e]
**26** ఇశ్రాయేలీయులు ఉన్న గోషెను ప్రాంతంలో
మాత్రమే వడగండ్ల వాన కురవలేదు.[f]

---

**9:23** *ఇది బహుశా శక్తివంతమైన మెరుపుల్ని వర్ణిస్తుండవచ్చు.

**9వ అధ్యా.**

a కీర్త 78:48

b నిర్గ 4:21

c నిర్గ 7:11, 12; నిర్గ 7:20, 22; నిర్గ 8:7, 18; 2తి 3:8

d నిర్గ 4:21; నిర్గ 8:31, 32; నిర్గ 14:17

e నిర్గ 8:9, 10; 2స 7:22; కీర్త 83:18

**2వ వరుస**

a నిర్గ 14:17; యెహో 2:9, 10; 1ది 16:24; సామె 16:4; యెష 63:12; రోమా 9:17

b నిర్గ 10:4, 5

c కీర్త 78:47; కీర్త 105:32

d నిర్గ 9:18

e కీర్త 105:33

f నిర్గ 8:22; నిర్గ 9:3, 4; నిర్గ 10:23; నిర్గ 11:7; నిర్గ 12:13

27 కాబట్టి ఫరో మోషే, అహరోనుల్ని పిలి
పించి వాళ్లతో ఇలా అన్నాడు: “ఈసారి నేను
పాపం చేశాను. యెహోవా చేసింది సరైనదే. నేను,
నా ప్రజలు చేసిందే తప్పు. 28 ఉరుములు,
వడగండ్ల వాన ఆగిపోవాలని యెహోవాను వేడు
కోండి. అప్పుడు నేను సంతోషంగా మిమ్మల్ని
పంపించేస్తాను, ఇక ఎంతమాత్రం మిమ్మల్ని
ఆపను.” 29 కాబట్టి మోషే అతనితో ఇలా
అన్నాడు: “నేను ఈ నగరంలో నుండి బయటికి
వెళ్లగానే యెహోవా ముందు నా చేతులు చాపి
వేడుకుంటాను. అప్పుడు ఉరుములు, వడగండ్ల
వాన ఆగిపోతాయి. దానివల్ల, భూమి యెహోవా
దని నువ్వు తెలుసుకుంటావు.[a] 30 అయితే
అప్పటికీ నువ్వు, నీ సేవకులు యెహోవా దేవునికి
భయపడరని నాకు తెలుసు.”

31 జనుప, బార్లీ పంటలు కూడా వడగండ్ల
వాన వల్ల పాడైపోయాయి. ఎందుకంటే, అప్పటికి
బార్లీ మొక్కలు గింజ పట్టాయి, జనుప మొక్కలు
మొగ్గ తొడిగాయి. 32 అయితే గోధుమ పంట,
పొడుగు గోధుమల* పంట పాడవ్వలేదు. ఎందు
కంటే, అవి ఆ తర్వాత కోతకు వస్తాయి.
33 మోషే ఫరో దగ్గర నుండి బయల్దేరి నగరం
బయటికి వెళ్లి, యెహోవా ముందు తన చేతులు
చాపి వేడుకున్నాడు. అప్పుడు ఉరుములు, వడ
గండ్ల వాన ఆగిపోయాయి; భూమ్మీద వర్షం కుర
వడం ఆగిపోయింది.[b] 34 వర్షం, వడగండ్లు,
ఉరుములు ఆగిపోయాయని చూసినప్పుడు
ఫరో, అతని సేవకులు మళ్లీ పాపం చేశారు,
వాళ్లు తమ హృదయాల్ని కఠినం చేసుకున్నారు.[c]
35 యెహోవా మోషే ద్వారా ముందే చెప్పినట్టు,
ఫరో హృదయం ఎప్పటిలాగే కఠినంగా ఉండిపో
యింది, అతను ఇశ్రాయేలీయుల్ని పంపిం
చలేదు.[d]

**10** తర్వాత యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: “నువ్వు ఫరో దగ్గరికి వెళ్లు,
ఎందుకంటే నేను అతని హృదయాన్ని, అతని
సేవకుల హృదయాల్ని మొద్దుబారిపోనిచ్చాను.[e]
నేను ఈ అద్భుతాల్ని అతని కళ్లముందే చేయా
లనీ,[a] 2 అలాగే నేను ఐగుప్తు దేశాన్ని ఎంత
కఠినంగా శిక్షించానో, ఆ ప్రజల మధ్య ఎలాంటి
అద్భుతాలు చేశానో నువ్వు నీ కుమారులకు,
నీ మనవళ్లకు ప్రకటించాలనీ[b] అలా చేశాను;
నేను యెహోవానని మీరు ఖచ్చితంగా తెలుసు
కుంటారు.”

3 కాబట్టి మోషే, అహరోనులు ఫరో దగ్గ
రికి వెళ్లి అతనితో ఇలా అన్నారు: “హెబ్రీయుల
దేవుడైన యెహోవా చెప్పేదేమిటంటే, ‘ఎంత
కాలం నువ్వు నాకు లొంగకుండా ఉంటావు?[c] నా
ప్రజలు నన్ను సేవించేలా వాళ్లను పంపించేయి.
4 నువ్వు నా ప్రజల్ని పంపించకుండా ఇలాగే
నిరాకరిస్తూ ఉంటే, ఇదిగో! రేపు నీ సరిహద్దుల
లోపలికి నేను మిడతల్ని తీసుకొస్తాను. 5 అవి
నేల కనిపించనంతగా భూమిని కప్పేస్తాయి.
వడగండ్ల వాన తర్వాత మీకు మిగిలిందంతా
అవి తినేస్తాయి, పొలంలో పెరిగే చెట్లన్నిటినీ
అవి తినేస్తాయి.[d] 6 నీ ఇళ్లు, నీ సేవకులందరి
ఇళ్లు, ఐగుప్తులోని వాళ్లందరి ఇళ్లు వాటితో నిండి
పోతాయి. ఎంతగా అంటే నీ తాతలు, తండ్రులు
తాము ఈ దేశంలో ఉన్నప్పటి నుండి ఇప్పటి
వరకు అలాంటిది చూడలేదు.’ ”[e] తర్వాత మోషే
ఫరో దగ్గర నుండి వెళ్లిపోయాడు.

7 ఆ తర్వాత ఫరో సేవకులు అతనితో, “ఈ
మనిషి ఎంతకాలం మనకు ఉరిగా* ఉంటాడు?
ఆ ప్రజలు తమ దేవుడైన యెహోవాను సేవిం
చేలా వాళ్లను పంపించేయి. ఐగుప్తు నాశనమైపో
యిందనే విషయం నీకింకా అర్థంకావట్లేదా?”
అన్నారు. 8 కాబట్టి మోషే, అహరోనుల్ని
మళ్లీ ఫరో దగ్గరికి తీసుకొచ్చారు, అప్పుడు ఫరో
వాళ్లతో ఇలా అన్నాడు: “వెళ్లి, మీ దేవుడైన
యెహోవాను సేవించండి. అయితే ఎవరెవరు
వెళ్తారో చెప్పండి.” 9 అప్పుడు మోషే ఇలా
అన్నాడు: “మేము మా యౌవనుల్ని, వృద్ధుల్ని,
మా కుమారుల్ని, కూతుళ్లను, మా గొర్రెల్ని,
పశువుల్ని తీసుకొని వెళ్తాం.[f] ఎందుకంటే
మేము యెహోవాకు పండుగ ఆచరిస్తాం.”[g]
10 అప్పుడు ఫరో వాళ్లతో ఇలా అన్నాడు: “నేను
నిజంగా మిమ్మల్ని, మీ పిల్లల్ని పంపిస్తానని
అనుకుంటున్నారా? అదే జరిగితే, యెహోవా

**9వ అధ్యా.**
a నిర్గ 7:5, 17; నిర్గ 8:9, 10; నిర్గ 8:22; నిర్గ 14:4; ద్వితీ 10:14; కీర్త 24:1
b నిర్గ 10:17-19
c నిర్గ 4:21; నిర్గ 8:13, 15
d నిర్గ 7:4

**10వ అధ్యా.**
e నిర్గ 4:21; నిర్గ 9:34

**2వ వరుస**
a నిర్గ 9:15, 16; కీర్త 78:12; రోమా 9:17
b నిర్గ 13:3, 8; ద్వితీ 4:9; ద్వితీ 6:20-22; కీర్త 44:1
c నిర్గ 9:17
d నిర్గ 9:31, 32
e నిర్గ 9:24
f నిర్గ 10:25, 26
g నిర్గ 3:18; నిర్గ 5:1

9:32 *ఇవి ప్రాచీన ఐగుప్తులో పండే తక్కువ రకం గోధుమలు.

10:7 *లేదా “మనల్ని బెదిరిస్తూ.”

నిజంగా మీకు తోడు ఉన్నట్టే![a] మీ మనసులో
ఏదో దురుద్దేశం ఉందని స్పష్టంగా తెలుస్తోంది.
**11** మీ అందర్నీ నేను పంపించను! యెహోవాను
సేవించడానికి మీలోని పురుషులు మాత్రమే
వెళ్లొచ్చు. మీరు అడిగింది కూడా అదే కదా.”
దాంతో మోషే, అహరోనుల్ని ఫరో ముందు నుండి
వెళ్లగొట్టేశారు.

**12** తర్వాత యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: “మిడతలు వచ్చేలా ఐగుప్తు దేశం
మీద నీ చెయ్యి చాపు. అప్పుడవి ఐగుప్తు
దేశం మీదికి వచ్చి దేశంలోని మొక్కలన్నిటినీ,
వడగండ్ల వాన తర్వాత మిగిలిన దాన్నంతటినీ
తినేస్తాయి.” **13** వెంటనే మోషే తన కర్రను
ఐగుప్తు దేశం మీద చాపాడు. అప్పుడు
యెహోవా ఆ రోజంతా, అలాగే ఆ రాత్రంతా
దేశం మీద తూర్పు గాలి వీచేలా చేశాడు. తెల్ల
వారినప్పుడు, తూర్పు గాలితో పాటు మిడతలు
వచ్చాయి. **14** ఐగుప్తు దేశమంతటి మీదికి
మిడతలు వచ్చి ఆ దేశంలోని అన్ని ప్రాంతాల్లో
ఉండిపోయాయి.[b] పరిస్థితి చాలా దారుణంగా
తయారైంది;[c] అన్ని మిడతలు అంతకుముందు
ఎప్పుడూ లేవు, ఇకముందు కూడా ఉండవు.
**15** అవి దేశంలోని నేల అంతటినీ కప్పేశాయి,
వాటివల్ల దేశం నల్లగా మారింది; అవి దేశం
లోని మొక్కలన్నిటినీ, అలాగే వడగండ్ల వాన
తర్వాత మిగిలిన చెట్ల పండ్లన్నిటినీ మింగే
శాయి; ఐగుప్తు దేశమంతటా చెట్ల మీద గానీ,
పొలంలోని మొక్కల మీద గానీ పచ్చనిది ఏదీ
మిగల్లేదు.

**16** ఫరో వెంటనే మోషే, అహరోనుల్ని పిలి
పించి ఇలా అన్నాడు: “నేను మీ దేవుడైన
యెహోవాకు, మీకు వ్యతిరేకంగా పాపం చేశాను.
**17** దయచేసి ఈ ఒక్కసారి నా పాపాన్ని
మన్నించి, ఈ భయంకరమైన తెగులును నా మీద
నుండి తీసేయమని మీ దేవుడైన యెహోవాను
వేడుకోండి.” **18** కాబట్టి అతను* ఫరో దగ్గర
నుండి వెళ్లిపోయి, యెహోవాను వేడుకున్నాడు.[d]
**19** అప్పుడు యెహోవా గాలిని మలుపు తిప్పి,
దాన్ని బలమైన పడమటి గాలిగా మార్చాడు; ఆ
గాలికి మిడతలు కొట్టుకుపోయి ఎర్రసముద్రంలో

**10:18** *మోషే అని తెలుస్తోంది.

**10వ అధ్యా.**
a నిర్గ 12:31, 32
b కీర్త 78:46
c నిర్గ 10:5
కీర్త 105:34,
35
d నిర్గ 8:30, 31

**2వ వరుస**
a నిర్గ 7:3
నిర్గ 11:10
రోమా 9:17,
18
b కీర్త 105:28
c నిర్గ 8:21, 22
నిర్గ 9:3, 6
నిర్గ 9:26
నిర్గ 11:7
నిర్గ 12:13
d నిర్గ 8:28
నిర్గ 9:28
e నిర్గ 3:18
నిర్గ 5:3
f నిర్గ 4:21
నిర్గ 14:4

పడ్డాయి. ఐగుప్తు దేశమంతట్లో ఒక్క మిడత
కూడా మిగల్లేదు. **20** అయితే యెహోవా ఫరో
హృదయాన్ని కఠినం అవ్వనిచ్చాడు,[a] కాబట్టి
అతను ఇశ్రాయేలీయుల్ని పంపించలేదు.

**21** తర్వాత యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: “ఐగుప్తు దేశాన్ని కటిక చీకటి కమ్ముకు
నేలా నీ చేతిని ఆకాశం వైపు చాపు.” **22** మోషే
వెంటనే తన చేతిని ఆకాశం వైపు చాపాడు,
దాంతో మూడు రోజుల పాటు ఐగుప్తు దేశమంతా
కటిక చీకటి కమ్ముకుంది.[b] **23** దానివల్ల
వాళ్లు ఒకరినొకరు చూడలేకపోయారు, మూడు
రోజులపాటు ఎక్కడున్నవాళ్లు అక్కడే ఉండిపో
యారు. అయితే ఇశ్రాయేలీయులు నివసించిన
ప్రాంతాలన్నిట్లో వెలుగు ఉంది.[c] **24** తర్వాత
ఫరో మోషేను పిలిపించి ఇలా అన్నాడు: “వెళ్లి
యెహోవాను సేవించండి.[d] మీ గొర్రెలు, పశు
వులు మాత్రమే ఇక్కడుంటాయి. మీ పిల్లల్ని
కూడా మీతోపాటు తీసుకెళ్లొచ్చు.” **25** కానీ
మోషే ఇలా అన్నాడు: “అర్పణల్ని, దహనబ
లుల్ని అర్పించడానికి కావాల్సిన జంతువుల్ని
కూడా నువ్వే మాకిస్తావు,* వాటిని మేము మా
దేవుడైన యెహోవాకు అర్పిస్తాం.[e] **26** మా
పశువుల్ని కూడా మాతోపాటు తీసుకెళ్తాం. ఒక్క
జంతువును* కూడా ఇక్కడ ఉండనివ్వం. ఎందు
కంటే వాటిలో కొన్నిటిని మేము మా దేవు
డైన యెహోవాను ఆరాధించడానికి ఉపయో
గిస్తాం. పైగా మేము అక్కడికి వెళ్లే వరకు
యెహోవా ఆరాధనలో వేటిని అర్పిస్తామో
మాకు తెలీదు.” **27** అయితే యెహోవా ఫరో
హృదయాన్ని కఠినం అవ్వనిచ్చాడు, కాబట్టి
అతను వాళ్లను పంపించడానికి ఒప్పుకోలేదు.[f]
**28** తర్వాత ఫరో మోషేతో ఇలా అన్నాడు: “నా
కళ్లముందు నుండి వెళ్లిపో! మళ్లీ నా ముఖం
చూడకుండా జాగ్రత్తపడు. ఏ రోజైతే నువ్వు నా
ముఖం చూస్తావో, ఆ రోజు నువ్వు చస్తావు.”
**29** దానికి మోషే, “సరే, నువ్వు చెప్పినట్టే
నేను మళ్లీ నీ ముఖం చూడడానికి ప్రయత్నిం
చను” అన్నాడు.

**10:25** *లేదా “తీసుకెళ్లనిస్తావు.” **10:26** *అక్ష., “ఒక్క డెక్కను.”

**11** తర్వాత యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: “నేను ఫరో మీదికి, ఐగుప్తు
మీదికి ఇంకొక తెగులు రప్పించబోతున్నాను. ఆ
తర్వాత అతను మిమ్మల్ని ఇక్కడి నుండి పంపిం
చేస్తాడు, నిజానికి అతను మిమ్మల్ని ఇక్కడినుండి
వెళ్లగొడతాడు.[a] **2** కాబట్టి స్త్రీలు, పురుషులు
అందరూ తమ ఇరుగుపొరుగువాళ్లను వెండి-
బంగారు వస్తువులు అడిగి తీసుకోవాలని ప్రజ
లతో చెప్పు.”[b] **3** యెహోవా ఐగుప్తీయుల
దృష్టిలో ఆ ప్రజలు అనుగ్రహం పొందేలా చేశాడు.
అంతేకాదు, ఐగుప్తు దేశంలో ఉన్న ఫరో సేవకుల
దృష్టిలో, ప్రజల దృష్టిలో మోషే చాలా గొప్పవాడు
అయ్యాడు.

**4** తర్వాత మోషే ఫరోతో ఇలా అన్నాడు:
“యెహోవా ఏం చెప్తాడంటే, ‘దాదాపు అర్ధ
రాత్రి సమయంలో నేను ఐగుప్తు మధ్యలోకి
వెళ్తున్నాను.[c] **5** ఐగుప్తు దేశంలోని ప్రతీ
మొదటి సంతానం చనిపోతుంది.[d] తన సింహాస
నంలో కూర్చున్న ఫరో మొదటి సంతానం
దగ్గర నుండి తిరుగలి విసిరే దాసురాలి మొదటి
సంతానం వరకు ప్రతీ మొదటి సంతానం చనిపో
తుంది; పశువుల్లో కూడా ప్రతీ మొదటి సంతానం
చనిపోతుంది.[e] **6** ఐగుప్తు దేశమంతటా గొప్ప
ఏడ్పు వినిపిస్తుంది. అంత గొప్ప ఏడ్పు ఇప్ప
టివరకూ లేదు, ఇకమీదట కూడా ఉండదు.[f]
**7** అయితే ఇశ్రాయేలీయుల్లోని మనుషుల్ని
చూసి గానీ వాళ్ల పశువుల్ని చూసి గానీ కనీసం
కుక్క కూడా మొరగదు. అప్పుడు, యెహోవా
ఐగుప్తీయులకు, ఇశ్రాయేలీయులకు మధ్య తేడా
చూపించగలడని మీకు తెలుస్తుంది.’[g] **8** నీ
సేవకులందరూ ఖచ్చితంగా నా దగ్గరికి వచ్చి
నాకు సాష్టాంగ నమస్కారం చేసి, ‘నువ్వూ, నీ
ప్రజలందరూ వెళ్లిపోండి’ అని అంటారు. అప్పుడు
నేను వెళ్లిపోతాను.” ఆ మాట అని అతను చాలా
కోపంగా ఫరో దగ్గర నుండి వెళ్లిపోయాడు.

**9** తర్వాత యెహోవా మోషేతో ఇలా అన్నాడు:
“ఐగుప్తు దేశంలో నేను ఇంకా ఎక్కువ అద్భు
తాలు చేసేలా[h] ఫరో మీ మాట వినడు.”[i]
**10** మోషే, అహరోనులు ఫరో ముందు ఈ అద్భు
తాలన్నీ చేశారు. అయితే యెహోవా ఫరో హృద
యాన్ని కఠినం అవ్వనిచ్చాడు, కాబట్టి అతను
ఇశ్రాయేలీయుల్ని తన దేశం నుండి పంపిం
చలేదు.[a]

**12** తర్వాత యెహోవా ఐగుప్తు దేశంలో
మోషే, అహరోనులతో ఇలా అన్నాడు:
**2** “ఈ నెల మీకు మొదటి నెలగా ఉంటుంది.
దీన్ని మీరు సంవత్సరంలో మొదటి నెలగా
ఎంచాలి.[b] **3** మీరు ఇశ్రాయేలీయులందరితో
ఇలా అనండి: ‘ఈ నెల పదో రోజున మీలో
ప్రతీ ఒక్కరు, కుటుంబానికి* ఒక గొర్రె[c] చొప్పున,
ఇంటికి ఒక గొర్రెను తీసుకోవాలి. **4** అయితే
ఒక ఇంట్లో ఆ గొర్రెను తినలేనంత తక్కువమంది
ఉంటే, వాళ్లూ వాళ్లకు దగ్గర్లో ఉన్న పొరుగువాళ్లూ
కలిసి తమ ఇంట్లో దాన్ని పంచుకోవాలి. మొత్తం
ఎంతమంది ఉన్నారు, ఒక్కొక్కరు ఎంత తినగలరు
అనే దాన్నిబట్టి వాళ్లు లెక్కగట్టాలి. **5** మీరు ఏ
లోపంలేని[d] ఏడాది వయసున్న మగ గొర్రెపిల్లను
తీసుకోవాలి. గొర్రెపిల్లకు బదులు మీరు మేక
పిల్లను కూడా తీసుకోవచ్చు. **6** ఈ నెల 14వ
రోజు వరకు[e] దాన్ని మీ దగ్గరే ఉంచుకొని, ఆ
రోజు సంధ్య వెలుగు సమయంలో*[f] ఇశ్రాయేలీ
యులందరూ దాన్ని వధించాలి. **7** వాళ్లు దాని
రక్తంలో కొంచెం తీసుకొని, తాము ఏ ఇంట్లో ఆ
గొర్రెను తింటారో ఆ ఇంటి గుమ్మపు రెండు నిలువు
కమ్ముల మీద, పైకమ్మి మీద ఆ రక్తాన్ని చిమ్మాలి.[g]

**8** “‘ఆ రాత్రి వాళ్లు దాని మాంసం తినాలి.[h]
దాన్ని నిప్పుల మీద కాల్చి, పులవని రొట్టెలతో,[i]
చేదుగా ఉండే పచ్చి ఆకుకూరలతో తినాలి.[j]
**9** దానిలో కొంచెం కూడా పచ్చిగా గానీ నీళ్లలో
ఉడకబెట్టి గానీ తినకూడదు. బదులుగా దాన్ని
తల, కాళ్లు,* లోపలి భాగాలతో పాటు నిప్పుల
మీద కాల్చి తినాలి. **10** దానిలో కొంచెం
కూడా పొద్దున వరకు ఉంచుకోకూడదు. పొద్దున
వరకు ఏమైనా మిగిలితే దాన్ని మీరు అగ్నిలో
కాల్చేయాలి.[k] **11** మీరు మీ నడుము* కట్టు
కొని, కాళ్లకు చెప్పులు తొడుక్కొని, మీ చేతికర్ర

**11వ అధ్యా.**
a నిర్గ 12:31, 32
b నిర్గ 3:21, 22; నిర్గ 12:35, 36
c నిర్గ 12:29
d నిర్గ 4:22, 23; హెబ్రీ 11:28
e నిర్గ 12:12
f నిర్గ 12:30
g నిర్గ 8:22; నిర్గ 9:3, 4; నిర్గ 10:23; నిర్గ 12:13
h నిర్గ 7:3
i నిర్గ 3:19; నిర్గ 7:4; రోమా 9:17, 18

**2వ వరుస**
a నిర్గ 4:21; నిర్గ 9:15, 16; నిర్గ 10:20

**12వ అధ్యా.**
b నిర్గ 23:15; సం 28:16; ద్వితీ 16:1
c యోహా 1:29; 1కొ 5:7; ప్రక 5:6
d లేవీ 22:18-20; ద్వితీ 17:1; 1పే 1:19
e సం 28:16
f నిర్గ 12:18; లేవీ 23:5; ద్వితీ 16:6
g 1కొ 5:7; హెబ్రీ 11:28
h ద్వితీ 16:6, 7
i నిర్గ 13:3; నిర్గ 34:25; ద్వితీ 16:3; 1కొ 5:8
j సం 9:11
k లేవీ 7:15; లేవీ 22:29, 30; ద్వితీ 16:4

---
**12:3** *అక్ష., “తండ్రుల ఇంటికి.” **12:6** *అక్ష., “రెండు సాయంత్రాల మధ్య.” సూర్యుడు అస్తమించిన తర్వాత చీకటి పడడానికి ముందు ఉండే సమయాన్ని సూచిస్తుందని స్పష్టమౌతోంది. **12:9** *ఇది మోకాలు కింది భాగాన్ని సూచిస్తోంది. **12:11** *లేదా “దట్టీ.”

పట్టుకొని హడావిడిగా దాన్ని తినాలి. అది
యెహోవాకు పస్కా పండుగ. **12** ఎందుకంటే,
ఆ రాత్రి నేను ఐగుప్తు దేశం గుండా సంచ
రిస్తూ, మనుషుల మొదటి సంతానం నుండి
జంతువుల మొదటి సంతానం వరకు ఐగుప్తు దేశం
లోని ప్రతీ మొదటి సంతానాన్ని చంపుతాను.[a]
అంతేకాదు, ఐగుప్తు దేవుళ్లందరి మీద నా
తీర్పులు అమలు చేస్తాను.[b] నేను యెహోవాను.
**13** అయితే ఆ రక్తం మీరున్న ఇళ్లకు గుర్తుగా
ఉంటుంది. నేను ఆ రక్తాన్ని చూసి మీ ఇళ్లను
దాటి వెళ్తాను. నేను ఐగుప్తు దేశాన్ని శిక్షించి
నప్పుడు, ఆ తెగులు మిమ్మల్ని నాశనం చేయ
డానికి మీ మీదికి రాదు.[c]

**14** “ ‘ఆ రోజు మీకు జ్ఞాపకార్థంగా ఉంటుంది,
మీరు తరతరాలపాటు యెహోవాకు పండుగగా
దీన్ని జరుపుకోవాలి. ఇది శాశ్వత శాసనం.
**15** మీరు ఏడురోజులు పులవని రొట్టెలు
తినాలి.[d] అవును, మొదటి రోజున మీరు
మీ ఇళ్లలో నుండి పులిసిన పిండిని తీసే
యాలి. ఎందుకంటే, మొదటి రోజు నుండి ఏడో
రోజు వరకు ఎవరైనా పులిసినదాన్ని తింటే, ఆ
వ్యక్తి ఇశ్రాయేలులో నుండి కొట్టివేయబడాలి.*
**16** మొదటి రోజున మీరు పవిత్ర సమావేశం
ఏర్పాటుచేయాలి, ఏడో రోజున ఇంకో పవిత్ర
సమావేశం ఏర్పాటుచేయాలి. ఆ రోజుల్లో ఏ
పనీ చేయకూడదు.[e] ప్రతీ ఒక్కరు తాము తిన
డానికి కావల్సింది మాత్రం సిద్ధం చేసుకోవచ్చు.

**17** “ ‘మీరు పులవని రొట్టెల పండుగను
ఆచరించాలి.[f] ఎందుకంటే, ఆ రోజే నేను
మీ సమూహాల్ని* ఐగుప్తు దేశం నుండి బయ
టికి తీసుకొస్తాను. మీరు తరతరాలపాటు ఆ
రోజును ఆచరించాలి. ఇది శాశ్వత శాసనం.
**18** మొదటి నెల 14వ రోజు సాయంత్రం నుండి
21వ రోజు సాయంత్రం వరకు మీరు పులవని
రొట్టెలు తినాలి.[g] **19** ఏడురోజుల పాటు మీ
ఇళ్లలో పులిసిన పిండి ఏమాత్రం కనిపించ
కూడదు. ఎందుకంటే, ఎవరైనా పులిసినదాన్ని
తింటే, అతను విదేశీయుడైనా స్వదేశీయు
డైనా,[h] అతను ఇశ్రాయేలులో నుండి కొట్టివే
యబడాలి.*[a] **20** మీరు పులిసింది ఏదీ తిన
కూడదు. మీ ఇళ్లన్నిట్లో మీరు పులవని రొట్టెలు
తినాలి.’ ”

**21** మోషే వెంటనే ఇశ్రాయేలు పెద్దలందర్నీ
పిలిపించి[b] వాళ్లతో ఇలా అన్నాడు: “మీలో ప్రతీ
ఒక్కరు వెళ్లి మీ మీ కుటుంబాల కోసం మందలో
నుండి జంతువును* ఎంచుకొని, పస్కా బలిని
వధించండి. **22** తర్వాత మీరు దాని రక్తాన్ని
ఒక గిన్నెలో తీసుకొని, ఆ రక్తంలో హిస్సోపు
రెమ్మల కట్టను ముంచి, గుమ్మపు పైకమ్మి మీద,
రెండు నిలువు కమ్ముల మీద చిమ్మాలి. ఉదయం
వరకు మీలో ఎవ్వరూ మీ ఇంటి గడప దాటి
వెళ్లకూడదు. **23** తర్వాత యెహోవా ఐగుప్తీ
యుల్ని తెగులుతో శిక్షించడానికి ఆ దేశం గుండా
సంచరిస్తూ గుమ్మపు పైకమ్మి మీద, రెండు నిలువు
కమ్ముల మీద రక్తాన్ని చూసినప్పుడు, యెహోవా
తప్పకుండా ఆ గుమ్మాన్ని దాటి వెళ్లిపోతాడు,
నాశనం చేసే* తెగులును ఆయన మీ ఇళ్లలోకి
ప్రవేశించనివ్వడు.[c]

**24** “మీరు దీన్ని మీ కోసం, మీ కుమారుల
కోసం ఒక నియమంగా ఎప్పటికీ ఆచరించాలి.[d]
**25** యెహోవా ముందే చెప్పినట్టుగా, ఆయన
మీకిచ్చే దేశంలోకి మీరు వచ్చినప్పుడు మీరు ఈ
ఆచరణను జరుపుకోవాలి.[e] **26** మీ కుమా
రులు, ‘మీరు ఈ ఆచరణ ఎందుకు జరుపు
కుంటున్నారు?’ అని మిమ్మల్ని అడిగినప్పుడు[f]
**27** మీరు ఇలా చెప్పాలి: ‘ఇది యెహోవాకు
పస్కా బలి. ఆయన ఐగుప్తీయుల్ని తెగు
లుతో శిక్షించినప్పుడు, ఐగుప్తులో ఉన్న ఇశ్రాయే
లీయుల ఇళ్లను దాటివెళ్లిపోయాడు, మన ఇళ్లలో
ఉన్నవాళ్లను వదిలేశాడు.’ ”

అప్పుడు ప్రజలు వంగి, సాష్టాంగ నమస్కారం
చేశారు. **28** కాబట్టి ఇశ్రాయేలీయులు వెళ్లి
యెహోవా మోషే, అహరోనులకు ఆజ్ఞాపించినట్టే
చేశారు.[g] వాళ్లు సరిగ్గా అలాగే చేశారు.

**29** తర్వాత అర్ధరాత్రి సమయంలో,
యెహోవా ఐగుప్తు దేశంలోని ప్రతీ మొదటి సంతా
నాన్ని చంపేశాడు.[h] తన సింహాసనంలో కూర్చొని

---

**12:15, 19** *లేదా “చంపబడాలి.” **12:17** *అక్ష., “సైన్యాల్ని.”

**12:21** *అంటే, గొర్రెపిల్లను గానీ మేకపిల్లను గానీ. **12:23** *లేదా “చంపేసే.”

---

**12వ అధ్యా.**

a నిర్గ 11:4, 5; నిర్గ 12:29
b సం 33:4
c నిర్గ 8:22; నిర్గ 9:4, 26; నిర్గ 10:23; నిర్గ 11:7
d నిర్గ 23:15; లేవీ 23:6
e లేవీ 23:8
f లేవీ 23:6; లూకా 22:1; 1కొ 5:8
g లేవీ 23:5, 6
h సం 9:14

**2వ వరుస**

a ద్వితీ 16:3; 1కొ 5:7
b నిర్గ 3:16; సం 11:16
c హెబ్రీ 11:28
d ద్వితీ 16:3
e యెహో 5:10
f నిర్గ 13:3, 8; ద్వితీ 6:6, 7
g హెబ్రీ 11:28
h సం 33:4; కీర్త 78:51; కీర్త 105:36

ఉన్న ఫరో మొదటి సంతానం నుండి చెర
సాలలో ఉన్న ఖైదీ మొదటి సంతానం వరకు
అందర్నీ చంపేశాడు. జంతువుల్లో కూడా ప్రతీ
మొదటి సంతానాన్ని చంపేశాడు.[a] **30** ఆ
రాత్రి ఫరో తన సేవకులందరితో పాటు,
మిగతా ఐగుప్తీయులందరితో పాటు నిద్రలేచాడు.
ఐగుప్తీయుల మధ్య గొప్ప ఏడ్పు వినిపించింది.
ఎందుకంటే, ప్రతీ ఇంట్లో ఎవరో ఒకరు చనిపో
యారు.[b] **31** ఫరో రాత్రికిరాత్రే మోషే, అహ
రోనుల్ని పిలిపించి[c] ఇలా అన్నాడు: "లెండి,
మీరూ మిగతా ఇశ్రాయేలీయులూ నా ప్రజల
మధ్య నుండి వెళ్లిపోండి. మీరు అడిగినట్టే
వెళ్లి యెహోవాను సేవించండి.[d] **32** మీరు అడి
గినట్టే మీ మందల్ని, పశువుల్ని కూడా తీసు
కెళ్లండి.[e] కానీ మీరు నన్ను దీవించాలి."

**33** అప్పుడు ఐగుప్తీయులు ఆ ప్రజలతో,
"మీరు వెళ్లిపోండి, లేకపోతే మేమంతా చనిపో
యేలా ఉన్నాం!"[f] అని అంటూ ఆ దేశం నుండి
త్వరగా[g] వెళ్లిపొమ్మని వాళ్లను బలవంతం
చేయడం మొదలుపెట్టారు. **34** కాబట్టి ప్రజలు
తమ పిండి ముద్ద ఇంకా పులవకముందే,
పిండి పిసికే పాత్రలతో* పాటు దాన్ని తమ
వస్త్రంలో చుట్టుకొని భుజాలమీద పెట్టుకున్నారు.
**35** మోషే ముందే తమకు చెప్పినట్టు ఇశ్రా
యేలీయులు ఐగుప్తీయుల దగ్గర వెండి-బంగారు
వస్తువుల్ని, బట్టల్ని అడిగి తీసుకున్నారు.[h]
**36** యెహోవా ఐగుప్తీయుల దృష్టిలో ఆ ప్రజలు
అనుగ్రహం పొందేలా చేశాడు, కాబట్టి ఐగుప్తీ
యులు ఆ ప్రజలు అడిగినవి వాళ్లకు ఇచ్చారు.
అలా వాళ్లు ఐగుప్తీయుల్ని కొల్లగొట్టారు.[i]

**37** తర్వాత ఇశ్రాయేలీయులు రామెసేసు[j]
నుండి బయల్దేరి సుక్కోతుకు[k] ప్రయాణమ
య్యారు; పిల్లలు కాకుండా పురుషులే* దాదాపు
6,00,000 మంది ఉన్నారు.[l] **38** చాలామంది
విదేశీయులు*[m] కూడా వాళ్లతోపాటు వెళ్లారు;
పశువులు, మందలు కూడా పెద్ద సంఖ్యలో వాళ్ల
తోపాటు వెళ్లాయి. **39** వాళ్లు ఐగుప్తు నుండి
తమతోపాటు తెచ్చుకున్న పులవని పిండి
ముద్దతో గుండ్రని రొట్టెలు చేసి కాల్చడం మొదలు
పెట్టారు. అది పులవలేదు, ఎందుకంటే వాళ్లను
ఉన్నపళంగా ఐగుప్తు నుండి వెళ్లగొట్టారు. దాని
వల్ల, వాళ్లు తమ కోసం ఏ ఆహారం సిద్ధం
చేసుకోలేదు.[a]

**40** ఐగుప్తు నుండి బయటికి వచ్చే సమయా
నికి ఇశ్రాయేలీయులు పరాయి దేశంలో[b] 430
సంవత్సరాలు ఉన్నారు.[c] **41** ఆ 430 సంవత్స
రాలు గడిచాక, సరిగ్గా అదే రోజున, యెహోవా
సమూహాలన్నీ* ఐగుప్తు దేశం నుండి బయటికి
వచ్చాయి. **42** అది యెహోవా మహిమ కోసం
పండుగ చేసుకునే రాత్రి. ఎందుకంటే, ఆ
రాత్రి ఆయన వాళ్లను ఐగుప్తు దేశం నుండి
బయటికి తీసుకొచ్చాడు. ఇశ్రాయేలీయులం
దరూ తరతరాలపాటు యెహోవా మహిమ కోసం
ఆ రాత్రిని ఆచరించాలి.[d]

**43** తర్వాత యెహోవా మోషే, అహరోను
లతో ఇలా అన్నాడు: "పస్కా పండుగ గురిం
చిన శాసనం ఇదే: పరదేశులు ఎవరూ
పస్కా భోజనం తినకూడదు.[e] **44** అయితే
ఎవరికైనా డబ్బుతో కొన్న దాసుడు ఉంటే,
ఆ దాసుడికి సున్నతి చేయాలి.[f] తర్వాతే
అతను దాన్ని తినొచ్చు. **45** వలస వచ్చిన
వాళ్లు గానీ జీతానికి పనిచేసేవాళ్లు గానీ దాన్ని
తినకూడదు. **46** ఒక ఇంటి లోపలే దాన్ని
తినాలి. దాని మాంసంలో కొంచెం కూడా మీరు
ఆ ఇంటినుండి బయటికి తీసుకెళ్లకూడదు.
అంతేకాదు, దాని ఎముకల్లో ఒక్కటి కూడా
మీరు విరగ్గొట్టకూడదు.[g] **47** ఇశ్రాయేలీయు
లందరూ ఈ పండుగ జరుపుకోవాలి. **48** ఒక
వేళ మీతోపాటు నివసించే పరదేశుల్లో ఎవరైనా
యెహోవాకు పస్కా పండుగ ఆచరించాలని అను
కుంటే, అతనికి చెందిన ప్రతీ పురుషుడు సున్నతి
చేయించుకోవాలి. తర్వాత అతను పండుగ ఆచ
రించవచ్చు, అప్పుడు అతను స్వదేశీయుల్లో ఒక
డిలా అవుతాడు. అయితే సున్నతి చేయించుకోని
వాళ్లెవ్వరూ దాన్ని తినకూడదు.[h] **49** స్వదేశీ
యుడికీ, మీ మధ్య నివసించే పరదేశికీ ఒకే
నియమం వర్తిస్తుంది."[i]

**12:34** *లేదా "తొట్లతో." **12:37** *అక్ష., "కాల్బలమే." సైనిక సేవకు తగిన పురుషుల్ని సూచిస్తుందని స్పష్టమౌతోంది. **12:38** *అంటే, ఐగుప్తీయులు, అలాగే ఇశ్రాయేలీయులుకాని ఇతరులు.

**12:41** *అక్ష., "సైన్యాలన్నీ."

**12వ అధ్యా.**
a ఆది 15:14, నిర్గ 11:4, 5, సం 3:13, కీర్త 135:8
b నిర్గ 11:6
c నిర్గ 10:28, 29
d నిర్గ 3:19, 20, నిర్గ 6:1, నిర్గ 10:8-11, కీర్త 105:38
e నిర్గ 10:26
f నిర్గ 10:7
g నిర్గ 12:11
h ఆది 15:14, నిర్గ 3:21, నిర్గ 11:2, కీర్త 105:37
i నిర్గ 3:22
j ఆది 47:11, నిర్గ 1:11
k సం 33:5
l ఆది 12:1, 2, ఆది 15:1, 5, ఆది 46:2, 3, నిర్గ 1:7, సం 2:32
m సం 11:4

**2వ వరుస**
a నిర్గ 12:31
b ఆది 46:2, 3, ఆది 47:27, అపొ 13:17
c గల 3:17
d ద్వితీ 16:1
e లేవీ 22:10
f ఆది 17:12, 23
g సం 9:12, కీర్త 34:19, 20, యోహా 19:33, 36
h సం 9:14
i లేవీ 24:22, సం 15:16

**50** కాబట్టి ఇశ్రాయేలీయులందరూ
యెహోవా మోషే, అహరోనులకు ఆజ్ఞాపించినట్టే
చేశారు. వాళ్లు సరిగ్గా అలాగే చేశారు. **51** అదే
రోజున యెహోవా ఇశ్రాయేలీయుల్ని వాళ్ల సమూ
హాలతో* పాటు ఐగుప్తు దేశం నుండి బయటికి
తీసుకొచ్చాడు.

**13** యెహోవా మోషేతో ఇంకా ఇలా
అన్నాడు: **2** “ఇశ్రాయేలీయుల్లో
మొదట పుట్టిన ప్రతీ మగ సంతానాన్ని నా కోసం
ప్రత్యేకపర్చు.* మనుషుల్లో అయినా, జంతు
వుల్లో అయినా మొదట పుట్టే ప్రతీ మగ సంతానం
నాకు చెందుతుంది.”[a]

**3** తర్వాత మోషే ప్రజలతో ఇలా అన్నాడు:
“దాస్య గృహమైన ఐగుప్తు నుండి మీరు బయ
టికి వచ్చిన ఈ రోజును గుర్తుంచుకోండి.[b] ఎందు
కంటే యెహోవా తన బలమైన చేతితో మిమ్మల్ని
అక్కడి నుండి బయటికి తీసుకొచ్చాడు.[c] కాబట్టి
మీరు పులిసింది ఏదీ తినకూడదు. **4** అబీబు*
నెలలోని ఈ రోజున మీరు బయటికి వెళ్తున్నారు.[d]
**5** యెహోవా నీకు ఇస్తానని నీ పూర్వీకులకు
ప్రమాణం చేసిన[e] పాలుతేనెలు ప్రవహించే దేశా
నికి,[f] అంటే కనానీయులు, హిత్తీయులు, అమోరీ
యులు, హివ్వీయులు, యెబూసీయులు నివ
సించే దేశానికి నిన్ను తీసుకొచ్చినప్పుడు,[g] ఈ
నెలలో నువ్వు దీన్ని ఆచరించాలి. **6** ఏడు
రోజుల పాటు నువ్వు పులవని రొట్టెలు తినాలి,[h]
ఏడో రోజున యెహోవాకు పండుగ ఉంటుంది.
**7** ఆ ఏడురోజులూ నువ్వు పులవని రొట్టెలు
తినాలి;[i] పులిసింది ఏదీ నీ దగ్గర కనిపించ
కూడదు.[j] నీ ప్రాంతమంతట్లో* నీ దగ్గర పులి
సిన పిండి ఏమాత్రం కనిపించకూడదు. **8** ఆ
రోజు నువ్వు నీ కుమారునితో, ‘ఐగుప్తు నుండి
యెహోవా నన్ను ఎలా బయటికి తీసుకొచ్చాడో
గుర్తుచేసుకోవడానికి నేను ఇది చేస్తున్నాను’ అని
చెప్పాలి.[k] **9** యెహోవా బలమైన చేతితో
నిన్ను ఐగుప్తు నుండి బయటికి తీసుకొచ్చాడు
కాబట్టి యెహోవా నియమం నీ నోట ఉండేలా ఇది
నీ చేతి మీద సూచనగా, నీ నుదుటి మీద* జ్ఞాప
కార్థంగా* పనిచేస్తుంది.[a] **10** ప్రతీ సంవత్సరం
దాని నియమిత సమయంలో నువ్వు ఈ శాస
నాన్ని పాటించాలి.[b]

**11** “నీకు ఇస్తానని యెహోవా నీకూ, నీ
పూర్వీకులకూ ప్రమాణం చేసిన[c] కనానీ
యుల దేశానికి నిన్ను తీసుకొచ్చినప్పుడు,
**12** మొదట పుట్టిన ప్రతీ మగబిడ్డను, అలాగే
నువ్వు సంపాదించే పశువుల్లో మొదట పుట్టే
ప్రతీ మగపిల్లను యెహోవాకు అంకితం చేయాలి.
మగ సంతానం యెహోవాకు చెందుతుంది.[d]
**13** మొదట పుట్టే ప్రతీ గాడిద పిల్లను నువ్వు ఒక
గొర్రెతో విడిపించాలి, ఒకవేళ దాన్ని విడిపించక
పోతే దాని మెడను విరగ్గొట్టాలి. అలాగే నీ కుమా
రుల్లో మొదట పుట్టిన ప్రతీ ఒకర్ని నువ్వు విడి
పించాలి.[e]

**14** “తర్వాత ఒకవేళ నీ కుమారుడు, ‘దీని
అర్థం ఏంటి?’ అని నిన్ను అడిగితే, నువ్వు
అతనితో ఇలా చెప్పాలి: ‘యెహోవా తన బలమైన
చేతితో దాస్య గృహమైన ఐగుప్తు నుండి మనల్ని
బయటికి తీసుకొచ్చాడు.[f] **15** మనల్ని పంపిం
చడానికి ఫరో మొండిగా నిరాకరించినప్పుడు,[g]
మనుషుల మొదటి సంతానం దగ్గర నుండి జంతు
వుల మొదటి సంతానం వరకు ఐగుప్తు దేశం
లోని ప్రతీ మొదటి సంతానాన్ని యెహోవా చంపే
శాడు.[h] అందుకే మొదట పుట్టిన ప్రతీ మగ
సంతానాన్ని యెహోవాకు అర్పిస్తున్నాను, నా
కుమారుల్లో మొదట పుట్టిన ప్రతీ ఒక్కడిని విడి
పిస్తున్నాను.’ **16** ఇది నీ చేతి మీద సూచనగా,
నీ నుదుటి మీద* బాసికంగా పనిచేయాలి,[i] ఎందు
కంటే యెహోవా తన బలమైన చేతితో ఐగుప్తు
నుండి మనల్ని విడిపించాడు.”

**17** ఫరో ఆ ప్రజల్ని పంపించినప్పుడు దేవుడు
వాళ్లను ఫిలిష్తీయుల దేశానికి వెళ్లే దారి గుండా
తీసుకెళ్లలేదు. నిజానికి అదే దగ్గరి దారి. ఎందు
కంటే దేవుడు ఇలా అన్నాడు: “యుద్ధం వచ్చి
నప్పుడు ఈ ప్రజలు తమ మనసు మార్చు
కొని ఐగుప్తుకు తిరిగెళ్లిపోతారు.” **18** కాబట్టి
దేవుడు వాళ్లను చుట్టూ తిప్పి ఎర్రసముద్రం
పక్కన ఉన్న ఎడారి మార్గం గుండా తీసుకెళ్లాడు.[j]
అయితే ఇశ్రాయేలీయులు యుద్ధ పంక్తులు తీరి

---

**12:51** *అక్ష., “సైన్యాలతో.” **13:2** *లేదా “పవిత్రపర్చు.” **13:4** *అనుబంధం B15 చూడండి. **13:7** *అక్ష., “సరిహద్దులన్నిట్లో.” **13:9, 16** *అక్ష., “నీ కళ్ల మధ్య.”

**13:9** *లేదా “జ్ఞాపికగా.”

---

**13వ అధ్యా.**

a సం 3:13; సం 18:15; ద్వితీ 15:19; లూకా 2:22, 23
b నిర్గ 12:42; ద్వితీ 16:3
c ద్వితీ 4:34; నెహె 9:10
d ద్వితీ 16:1
e ఆది 15:18; నిర్గ 6:5, 8
f నిర్గ 3:17; ద్వితీ 8:7-9
g నిర్గ 3:8; నిర్గ 34:11
h నిర్గ 12:15; నిర్గ 34:18
i నిర్గ 23:15
j ద్వితీ 16:3
k నిర్గ 12:26, 27

**2వ వరుస**

a నిర్గ 12:14; ద్వితీ 11:18
b నిర్గ 12:24, 25
c ఆది 15:18
d నిర్గ 22:29; నిర్గ 34:19, 20; లేవీ 27:26; సం 3:13; లూకా 2:22, 23
e సం 18:15
f ద్వితీ 7:7, 8
g నిర్గ 5:2
h నిర్గ 12:29; కీర్త 78:51
i ద్వితీ 11:18
j నిర్గ 14:2, 3; సం 33:5

ఐగుప్తు దేశం నుండి బయటికి వచ్చారు.
**19** మోషే యోసేపు ఎముకల్ని కూడా తనతో
పాటు తీసుకెళ్లాడు. ఎందుకంటే యోసేపు,
“దేవుడు తప్పకుండా మిమ్మల్ని గుర్తుచేసుకుం
టాడు, అప్పుడు మీరు మీతోపాటు నా ఎముకల్ని
ఇక్కడి నుండి తీసుకెళ్లాలి” అని అంటూ
ఇశ్రాయేలు కుమారులతో ప్రమాణం చేయించు
కున్నాడు.[a] **20** వాళ్లు సుక్కోతు నుండి
బయల్దేరి ఎడారి అంచున ఉన్న ఏతాములో తమ
డేరాలు వేసుకున్నారు.

**21** యెహోవా దారిలో వాళ్లను నడిపించ
డానికి పగలేమో మేఘస్తంభంలో,[b] రాత్రేమో
వాళ్లకు వెలుగివ్వడానికి అగ్నిస్తంభంలో వాళ్ల
ముందు వెళ్తూ ఉన్నాడు. అలా వాళ్లు పగలూ
రాత్రీ ప్రయాణించగలిగారు.[c] **22** పగలు
మేఘస్తంభం గానీ, రాత్రి అగ్నిస్తంభం గానీ ఆ
ప్రజల ముందు నుండి తొలగిపోయేది కాదు.[d]

**14** తర్వాత యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: **2** “ఇశ్రాయేలీయులు
వెనక్కి తిరిగి పీహహీరోతు ముందు, అంటే మిగ్దో
లుకూ సముద్రానికీ మధ్య, బయల్సెఫోను ఎదు
రుగా డేరాలు వేసుకోవాలని వాళ్లకు చెప్పు.[e]
మీరు సముద్రం* దగ్గర బయల్సెఫోను ఎదు
రుగా డేరాలు వేసుకోవాలి. **3** అప్పుడు ఫరో
ఇశ్రాయేలీయుల గురించి, ‘వాళ్లు దేశంలో దారి
తప్పిపోయి తిరుగుతున్నారు. ఎడారిలో చిక్కుకు
పోయారు’ అని అనుకుంటాడు. **4** నేను ఫరో
హృదయాన్ని కఠినం అవ్వనిస్తాను.[f] అతను
వాళ్లను వెంటాడతాడు. అప్పుడు నేను ఫరోను,
అతని సైన్యమంతటినీ ఓడించి నన్ను నేను
మహిమపర్చుకుంటాను;[g] నేను యెహోవానని
ఐగుప్తీయులు ఖచ్చితంగా తెలుసుకుంటారు.”[h]
కాబట్టి ఇశ్రాయేలీయులు అలాగే చేశారు.

**5** తర్వాత, ఆ ప్రజలు పారిపోయారని ఐగుప్తు
రాజుకు వార్త అందింది. వెంటనే ఆ ప్రజల విష
యంలో ఫరో మనసు, అతని సేవకుల మనసు
మారిపోయింది.[i] కాబట్టి వాళ్లు, “మనమెందుకు
ఇలా చేశాం? మనకు బానిసలుగా సేవచేయ
కుండా ఇశ్రాయేలీయుల్ని ఎందుకు వదిలేశాం?”
అని అనుకున్నారు. **6** దాంతో అతను తన
యుద్ధ రథాల్ని సిద్ధం చేయించి, యోధుల్ని కూడా
తనతోపాటు తీసుకెళ్లాడు.[a] **7** అతను శ్రేష్ఠ
మైన 600 రథాల్ని, ఐగుప్తులోని మిగతా రథా
లన్నిటినీ తీసుకెళ్లాడు. వాటిలో ప్రతీదాని మీద
యోధుల్ని తీసుకెళ్లాడు. **8** అలా యెహోవా
ఐగుప్తు రాజైన ఫరో హృదయాన్ని కఠినం
అవ్వనిచ్చాడు, దాంతో అతను ఇశ్రాయేలీయుల్ని
వెంటాడాడు. మరోవైపున ఇశ్రాయేలీయులు
ధైర్యంగా ముందుకు సాగిపోతూ ఉన్నారు.[b]
**9** ఐగుప్తీయులు వాళ్లను వెంటాడారు.[c] ఇశ్రాయే
లీయులు సముద్రం పక్కన, బయల్సెఫోను
ఎదుట పీహహీరోతు దగ్గర తమ డేరాలు వేసు
కుంటుండగా ఫరో రథాలు, అతని అశ్వదళం,
అతని సైన్యం వాళ్లకు దగ్గరగా రాసాగాయి.

**10** ఫరో కాస్త దగ్గరగా వచ్చినప్పుడు, ఇశ్రా
యేలీయులు తమ తలలెత్తి ఐగుప్తీయులు తమను
వెంటాడుతున్నారని గమనించారు. దాంతో
ఇశ్రాయేలీయులు భయపడిపోయి యెహోవాకు
మొరపెట్టడం మొదలుపెట్టారు.[d] **11** వాళ్లు
మోషేతో ఇలా అన్నారు: “ఐగుప్తులో సమాధులు
లేవని ఈ ఎడారిలో చనిపోవడానికి మమ్మల్ని
ఇక్కడికి తీసుకొచ్చావా?[e] నువ్వు మాకు ఎందు
కిలా చేశావు? మమ్మల్ని ఎందుకు ఐగుప్తు నుండి
బయటికి తీసుకొచ్చావు? **12** ‘మమ్మల్ని ఇలా
వదిలేయి. మేము ఐగుప్తీయులకు సేవచేసు
కుంటాం’ అని ఐగుప్తులో మేము నీతో చెప్ప
లేదా? మేము ఈ ఎడారిలో చనిపోవడం
కన్నా ఐగుప్తీయులకు సేవచేయడమే మంచిది.”[f]
**13** తర్వాత మోషే ప్రజలతో ఇలా అన్నాడు:
“భయపడకండి.[g] స్థిరంగా నిలబడి, ఈ రోజు
యెహోవా మిమ్మల్ని ఎలా రక్షిస్తాడో చూడండి.[h]
ఎందుకంటే ఈ రోజు మీరు చూస్తున్న ఈ
ఐగుప్తీయుల్ని మీరు మళ్లీ ఇంకెప్పుడూ చూడరు.[i]
**14** యెహోవాయే మీ తరఫున పోరాడతాడు,[j]
మీరు మౌనంగా నిలబడి చూస్తారు.”

**15** తర్వాత యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: “నువ్వెందుకు నాకు మొరపె
డుతూ ఉన్నావు? నువ్వు ఇశ్రాయేలీయు
లతో తమ డేరాలు తీసేసి ముందుకు సాగి
పోవాలని చెప్పు. **16** నువ్వైతే నీ కర్ర

**13వ అధ్యా.**
- a ఆది 50:24, 25; యెహో 24:32; హెబ్రీ 11:22
- b నిర్గ 14:19
- c సం 9:15; కీర్త 78:14
- d కీర్త 105:39; 1కొ 10:1

**14వ అధ్యా.**
- e నిర్గ 13:17, 18
- f నిర్గ 7:13; రోమా 9:17, 18
- g నిర్గ 9:15, 16; నిర్గ 15:11; నిర్గ 18:10, 11; యెహో 2:9, 10
- h నిర్గ 7:5; నిర్గ 8:22
- i నిర్గ 12:33

**2వ వరుస**
- a నిర్గ 14:23
- b సం 33:3
- c నిర్గ 15:9
- d యెహో 24:6, 7; నెహె 9:9
- e నిర్గ 16:3; నిర్గ 17:3; సం 14:2-4; కీర్త 106:7
- f నిర్గ 5:21; నిర్గ 6:6, 9
- g సం 14:9; ద్వితీ 20:3; 2ది 20:15, 17; కీర్త 27:1; కీర్త 46:1; యెష 41:10
- h 2ది 20:17
- i నిర్గ 14:30; నిర్గ 15:5; కీర్త 136:15
- j ద్వితీ 1:30; ద్వితీ 20:4; 2ది 20:29

14:2 * ఇది ఎర్రసముద్రం అని స్పష్టమౌతోంది.

పైకెత్తి, సముద్రం మీద నీ చెయ్యి చాపి
దాన్ని రెండు పాయలుగా చేయి. అప్పుడు ఇశ్రా
యేలీయులు సముద్రం మధ్య ఆరిన నేలమీద
నడిచివెళ్తారు. **17** నేనైతే ఐగుప్తీయుల హృద
యాల్ని కఠినం అవ్వనిస్తున్నాను, కాబట్టి వాళ్లు
ఇశ్రాయేలీయుల్ని వెంటాడుతూ సముద్రంలోకి
వస్తారు; అప్పుడు నేను ఫరోను, అతని సైన్యమంత
టినీ, అతని యుద్ధ రథాల్ని, అతని అశ్వదళాన్ని
ఓడించి నన్ను నేను మహిమపర్చుకుంటాను.[a]
**18** నేను ఫరోను, అతని యుద్ధ రథాల్ని, అతని
అశ్వదళాన్ని ఓడించి నన్ను నేను మహిమపర్చు
కున్నప్పుడు, నేను యెహోవానని ఐగుప్తీయులు
ఖచ్చితంగా తెలుసుకుంటారు.”[b]

**19** అప్పుడు ఇశ్రాయేలీయుల ముందు
వెళ్తున్న సత్యదేవుని దూత[c] వాళ్ల వెనక్కి వెళ్లాడు,
వాళ్ల ముందున్న మేఘస్తంభం కూడా వెనక్కి వెళ్లి
వాళ్ల వెనక నిలిచింది.[d] **20** అది ఆ ఐగుప్తీయు
లకు, ఇశ్రాయేలీయులకు మధ్య నిలిచింది. అది
ఒకవైపేమో చీకటిని కలిగిస్తోంది, ఇంకోవైపేమో
రాత్రిపూట వెలుగును ఇస్తోంది. దానివల్ల ఐగుప్తీ
యులు రాత్రంతా ఇశ్రాయేలీయుల దగ్గరికి
రాలేదు.

**21** తర్వాత మోషే తన చేతిని సముద్రం మీద
చాపాడు;[e] అప్పుడు యెహోవా ఆ రాత్రంతా బల
మైన తూర్పు గాలితో ఆ సముద్రంలోని నీళ్లను
వెనక్కి పంపించి, సముద్రం అడుగుభాగాన్ని
ఆరిన నేలగా మార్చాడు.[f] నీళ్లు రెండు పాయ
లుగా విడిపోయాయి.[g] **22** కాబట్టి ఇశ్రాయేలీ
యులు సముద్రం గుండా ఆరిన నేలమీద
నడిచివెళ్లారు;[h] వాళ్ల కుడిచేతి వైపు, ఎడమ
చేతి వైపు నీళ్లు గోడల్లా నిలిచాయి.[i] **23** ఐగుప్తీ
యులు వాళ్లను వెంటాడారు. ఫరో గుర్రాలు,
అతని యుద్ధ రథాలు, అతని అశ్వదళం వాళ్ల
వెంటే సముద్రం మధ్యలోకి వెళ్లడం మొదలు
పెట్టాయి.[j] **24** వేకువ జామున* యెహోవా
అగ్ని-మేఘ స్తంభంలో[k] నుండి ఐగుప్తీయుల
వైపు చూసి, వాళ్లను అయోమయంలో పడేశాడు.
**25** ఆయన వాళ్ల రథాలకున్న చక్రాలు ఊడిపో
యేలా చేస్తూ ఉన్నాడు, దాంతో వాళ్లకు రథాల్ని
తోలడం కష్టమైపోయింది. అప్పుడు ఆ ఐగుప్తీ
యులు, “మనం ఇశ్రాయేలీయుల దగ్గర నుండి
పారిపోదాం పదండి, యెహోవా వాళ్ల తరఫున
ఐగుప్తీయులమైన మనతో యుద్ధం చేస్తున్నాడు”
అని చెప్పుకున్నారు.[a]

**26** తర్వాత యెహోవా మోషేతో, “ఆ ఐగుప్తీ
యుల మీదికి, వాళ్ల యుద్ధ రథాల మీదికి, వాళ్ల
అశ్వదళం మీదికి నీళ్లు తిరిగి వచ్చేలా నీ చేతిని
సముద్రం మీద చాపు” అన్నాడు. **27** వెంటనే
మోషే సముద్రం మీద చెయ్యి చాపాడు. తెల్ల
వారుతుండగా సముద్రం మళ్లీ మామూలు
స్థితికి వచ్చింది. ఐగుప్తీయులు దాని దగ్గర నుండి
పారిపోతున్నప్పుడు, యెహోవా వాళ్లను కుది
పేసి సముద్రం మధ్యలో పడేశాడు.[b] **28** తిరి
గొస్తున్న నీళ్లు యుద్ధ రథాల్ని, అశ్వదళాన్ని, ఇశ్రా
యేలీయుల వెంట సముద్రంలోకి వెళ్లిన ఫరో
సైన్యమంతటినీ ముంచేశాయి.[c] వాళ్లలో ఒక్కరు
కూడా బ్రతికి బయటపడలేదు.[d]

**29** అయితే ఇశ్రాయేలీయులు సముద్రం
మధ్య ఆరిన నేల మీద నడిచివెళ్లారు;[e] వాళ్ల
కుడిచేతి వైపు, ఎడమచేతి వైపు నీళ్లు గోడల్లా
నిలిచాయి.[f] **30** అలా యెహోవా ఆ రోజు
ఐగుప్తీయుల చేతిలో నుండి ఇశ్రాయేలీయుల్ని
రక్షించాడు.[g] ఆ ఐగుప్తీయులు చనిపోయి
సముద్రం ఒడ్డున పడివుండడం ఇశ్రాయేలీయులు
చూశారు. **31** యెహోవా ఐగుప్తీయులకు
వ్యతిరేకంగా ప్రయోగించిన గొప్ప శక్తిని* కూడా
ఇశ్రాయేలీయులు చూశారు. దాంతో వాళ్లు
యెహోవాకు భయపడడం, యెహోవా మీద,
ఆయన సేవకుడైన మోషే మీద విశ్వాసముంచడం
మొదలుపెట్టారు.[h]

**15** ఆ సమయంలో మోషే, ఇశ్రాయేలీ
యులు యెహోవాకు ఈ పాట
పాడారు:[i]

“నేను యెహోవాకు పాట పాడతాను,
ఎందుకంటే ఆయన ఘనవిజయం
సాధించాడు.[j]
గుర్రాన్ని, దాని రౌతును ఆయన
సముద్రంలో పడద్రోశాడు.[k]

**14వ అధ్యా.**
a నిర్గ 9:15, 16
b రోమా 9:17, 18
c నిర్గ 32:34
సం 20:16
యూదా 9
d నిర్గ 13:21
e అపొ 7:36
f కీర్త 66:6
కీర్త 106:9
కీర్త 114:3
g నెహె 9:10, 11
కీర్త 78:13
యెష 63:12
h 1కొ 10:1
హెబ్రీ 11:29
i నిర్గ 15:8
j నిర్గ 14:17
k నిర్గ 13:21

**2వ వరుస**
a నిర్గ 14:4
b నిర్గ 15:1, 4
c నిర్గ 15:5, 10
ద్వితీ 11:3, 4
యెహో 24:6, 7
నెహె 9:10, 11
కీర్త 78:53
హెబ్రీ 11:29
d నిర్గ 14:13
కీర్త 106:11
కీర్త 136:15
e కీర్త 77:19
f నిర్గ 15:8
g ద్వితీ 4:20
కీర్త 106:8-11
h నిర్గ 4:31
నిర్గ 19:9
కీర్త 106:12

**15వ అధ్యా.**
i న్యా 5:1
2స 22:1
ప్రక 15:3
j నిర్గ 9:16
నిర్గ 18:10, 11
కీర్త 106:11, 12
k నిర్గ 15:21
కీర్త 136:15

**14:24** *అంటే, దాదాపు రాత్రి 2 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు.

**14:31** *అక్ష., “చేతిని.”

2 నా శక్తి, నా బలం యెహోవాయే;* ఎందు
కంటే నన్ను రక్షించేది ఆయనే.[a]
ఆయనే నా దేవుడు, నేను ఆయన్ని
స్తుతిస్తాను;[b] ఆయనే నా తండ్రికి
దేవుడు,[c] నేను ఆయన్ని ఘనప
రుస్తాను.[d]
3 యెహోవా బలమైన యోధుడు.[e] ఆయన
పేరు యెహోవా.[f]
4 ఫరో రథాల్ని, అతని సైన్యాన్ని ఆయన
సముద్రంలో పడద్రోశాడు.[g]
అతని యోధుల్లో శ్రేష్ఠులు ఎర్ర
సముద్రంలో మునిగిపోయారు.[h]
5 ఉప్పొంగే జలాలు వాళ్లను ముంచేశాయి;
వాళ్లు రాయిలా సముద్రం లోతుల్లోకి
మునిగిపోయారు.[i]
6 యెహోవా, నీ కుడిచేతికి ఉన్న శక్తి
గొప్పది;[j]
యెహోవా, నీ కుడిచెయ్యి శత్రువును
చితగ్గొడుతుంది.
7 నువ్వు నీ గొప్ప వైభవంతో, నీకు వ్యతిరే
కంగా లేచేవాళ్లను పడద్రోస్తావు;[k]
నువ్వు నీ కోపాగ్నిని పంపిస్తావు, అది
వాళ్లను కొయ్యకాలును* కాల్చినట్టు
కాల్చేస్తుంది.
8 నీ శ్వాసవల్ల నీళ్లు ఉవ్వెత్తున ఒక్కచోటికి
వచ్చాయి;
అవి గోడల్లా నిలిచి ప్రవాహాల్ని ఆపాయి;
సముద్ర గర్భంలో, ఉప్పొంగే జలాలు గడ్డ
కట్టాయి.
9 శత్రువు ఇలా అన్నాడు: ‘నేను వాళ్లను
వెంటాడతాను! వాళ్లను పట్టుకుంటాను!
నాకు తృప్తి కలిగేంతవరకు దోపుడు
సొమ్ము పంచుకుంటాను!
నా కత్తి దూస్తాను! నా చెయ్యి వాళ్లను
లోబర్చుకుంటుంది!’[l]
10 నువ్వు నీ శ్వాస ఊదావు, సముద్రం
వాళ్లను కప్పేసింది;[m]
వాళ్లు అగాధ జలాల్లో సీసంలా మునిగి
పోయారు.
11 యెహోవా, దేవుళ్లలో నీలాంటివాడు
ఎవడు?[a]
సాటిలేని పవిత్రతను చూపే నీలాంటివాడు
ఎవడు?[b]
స్తుతిగీతాలు పాడుతూ నీకు భయపడాలి,
నువ్వు అద్భుతాలు చేస్తావు.[c]
12 నువ్వు నీ కుడిచేతిని చాపావు, భూమి
వాళ్లను మింగేసింది.[d]
13 నీ విశ్వసనీయ ప్రేమతో, నువ్వు విడిపిం
చిన ప్రజల్ని నడిపించావు.[e]
నీ బలంతో వాళ్లను నీ పవిత్ర నివాస స్థలా
నికి తీసుకెళ్తావు.
14 జనాలు వినాలి;[f] వాళ్లు వణికిపోతారు;
ఫిలిష్తియ నివాసులు భయాందోళనలకు
గురౌతారు.
15 అప్పుడు ఎదోము షేక్‌లు* భయపడి
పోతారు,
మోయాబు శక్తివంతమైన పరిపాలకులు#
వణికిపోతారు.[g]
కనాను నివాసులందరి గుండెలు జారి
పోతాయి.[h]
16 తీవ్రమైన భయం వాళ్లను
కమ్ముకుంటుంది.[i]
నీ బాహువు గొప్పతనం వల్ల వాళ్లు
రాయిలా చలనం లేకుండా ఉండి
పోతారు;
యెహోవా, నీ ప్రజలు దాటిపోయేవరకు,
నువ్వు సృష్టించిన ప్రజలు[j] దాటిపోయే
వరకు వాళ్లు అలాగే ఉండిపోతారు.[k]
17 నువ్వు నీ ప్రజల్ని తీసుకొచ్చి నీ సొత్తైన
పర్వతం మీద నాటుతావు.[l]
యెహోవా, అది నువ్వు నివసించడానికి
నువ్వు తయారుచేసుకొని స్థాపించిన
స్థలం.
యెహోవా, అది నీ చేతులు స్థాపించిన
పవిత్రమైన స్థలం.

**15:2** *అక్ష., “యా.” ఇది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం. **15:7** *పంట కోసిన తర్వాత నేల మీద మిగిలే కాడల దుబ్బు.

**15:15** *షేక్ అంటే గోత్రపు పెద్ద. #లేదా “నియంతలు.”

**15వ అధ్యా.**
*a* యెష 12:2
*b* 2స 22:47; యెష 25:1
*c* నిర్గ 3:15
*d* కీర్త 83:18; కీర్త 148:13
*e* కీర్త 24:8
*f* నిర్గ 6:3; యెష 42:8
*g* నిర్గ 14:27
*h* నిర్గ 14:6, 7
*i* నెహె 9:10, 11
*j* కీర్త 60:5; కీర్త 89:13
*k* యెష 37:23
*l* నిర్గ 14:5, 9
*m* నిర్గ 14:21, 28

**2వ వరుస**
*a* ద్వితీ 3:24; 2స 7:22
*b* యెష 6:3
*c* నిర్గ 11:9
*d* కీర్త 78:53; హెబ్రీ 11:29
*e* కీర్త 106:10
*f* సం 14:13, 14
*g* సం 22:1, 3
*h* యెహో 2:9-11; యెహో 5:1
*i* ద్వితీ 11:25
*j* 2స 7:23; యెష 43:1
*k* సం 20:14, 17; సం 21:21, 22
*l* కీర్త 80:8

18 యెహోవా యుగయుగాలు రాజుగా పరి
పాలిస్తాడు.[a]
19 ఫరో గుర్రాలు, యుద్ధ రథాలు, అశ్వదళం
సముద్రంలోకి వెళ్లినప్పుడు,[b]
యెహోవా సముద్ర జలాల్ని వాళ్ల మీదికి
తిరిగి రప్పించాడు,[c]
ఇశ్రాయేలు ప్రజలు మాత్రం
సముద్రం మధ్య ఆరిన నేల మీద
నడిచారు.”[d]

20 అప్పుడు అహరోను సహోదరి, ప్రవక్త్రి
అయిన మిర్యాము ఒక కంజీరను* పట్టు
కుంది. స్త్రీలందరూ కంజీరలు తీసుకొని, నాట్యం
చేస్తూ ఆమెను అనుసరించారు. 21 పురు
షులు పాడిన పాటకు స్పందిస్తూ మిర్యాము ఇలా
పాడింది:

“యెహోవాకు పాట పాడండి, ఎందుకంటే
ఆయన ఘనవిజయం సాధించాడు.[e]
గుర్రాన్ని, దాని రౌతును ఆయన
సముద్రంలో పడద్రోశాడు.”[f]

22 తర్వాత మోషే ఇశ్రాయేలీయుల్ని ఎర్ర
సముద్రం దగ్గర నుండి ముందుకు నడిపించాడు.
వాళ్లు షూరు ఎడారిలోకి ప్రవేశించి దానిలో
మూడు రోజులు ప్రయాణించారు. కానీ వాళ్లకు
ఎక్కడా నీళ్లు దొరకలేదు. 23 వాళ్లు మారా*
దగ్గరికి వచ్చారు.[g] కానీ అక్కడున్న నీళ్లను
తాగలేకపోయారు, ఎందుకంటే అవి చేదుగా
ఉన్నాయి. అందుకే అతను ఆ చోటికి మారా
అని పేరు పెట్టాడు. 24 అప్పుడు ప్రజలు,
“మేము ఏం తాగాలి?” అంటూ మోషే మీద సణ
గడం మొదలుపెట్టారు.[h] 25 దాంతో అతను
యెహోవాకు మొరపెట్టాడు,[i] యెహోవా అత
నికి ఒక చిన్న చెట్టును చూపించాడు. అతను
ఆ చెట్టును నీళ్లలో వేసినప్పుడు అవి తియ్యగా
మారిపోయాయి.

అక్కడ ఆయన వాళ్ల కోసం ఒక నియమాన్ని,
చట్టాన్ని స్థాపించాడు; అక్కడ ఆయన వాళ్లను పరీ
క్షించాడు.[j] 26 ఆయన ఇలా చెప్పాడు: “మీరు
మీ దేవుడైన యెహోవా స్వరాన్ని శ్రద్ధగా
విని, ఆయన దృష్టికి ఏది మంచిదో అది చేస్తూ,
ఆయన ఆజ్ఞల మీద మనసుపెట్టి ఆయన నియ
మాలన్నీ పాటిస్తే,[a] ఐగుప్తీయుల మీదికి రప్పిం
చిన జబ్బుల్లో దేన్నీ నేను మీ మీదికి రప్పించను.[b]
ఎందుకంటే, యెహోవానైన నేను మిమ్మల్ని
బాగుచేస్తున్నాను.”[c]

27 తర్వాత వాళ్లు 12 నీటి ఊటలు, 70
ఖర్జూర చెట్లు ఉన్న ఏలీము దగ్గరికి వచ్చి, అక్కడే
నీళ్ల పక్కన తమ డేరాలు వేసుకున్నారు.

**16** ఏలీము నుండి బయల్దేరిన తర్వాత
ఇశ్రాయేలీయులంతా చివరికి సీను
ఎడారికి చేరుకున్నారు.[d] అది ఏలీముకు, సీనా
యికి మధ్య ఉంది. వాళ్లు ఐగుప్తు దేశం నుండి
బయల్దేరిన దాదాపు ఒక నెలకు, అంటే రెండో
నెల 15వ రోజున అక్కడికి చేరుకున్నారు.

2 తర్వాత ఇశ్రాయేలీయులందరూ ఎడారిలో
మోషే మీద, అహరోను మీద సణగడం మొదలు
పెట్టారు.[e] 3 ఇశ్రాయేలీయులు వాళ్లతో ఇలా
అంటూ ఉన్నారు: “మేము ఐగుప్తు దేశంలో
మాంసం పాత్రల దగ్గర కూర్చొని కడుపు నిండా
ఆహారం తింటున్నప్పుడే యెహోవా చేతిలో చని
పోయి ఉంటే బావుండేది.[f] ఇప్పుడేమో మీరు
ఈ ప్రజలందర్నీ ఆకలితో చంపడానికి మమ్మల్ని
ఈ ఎడారిలోకి తీసుకొచ్చారు.”[g]

4 తర్వాత యెహోవా మోషేతో ఇలా అన్నాడు:
“ఇదిగో నేను మీకోసం ఆకాశం నుండి
ఆహారం కురిపిస్తున్నాను,[h] ప్రతీ ఒక్కరు బయ
టికి వెళ్లి ప్రతీరోజు తనకు ఎంత కావాలో అంత
పోగుచేసుకోవాలి.[i] అలా నేను వాళ్లను పరీ
క్షించి, వాళ్లు నా నియమాన్ని పాటిస్తారో లేదో
తెలుసుకుంటాను.[j] 5 అయితే ఆరో రోజున[k]
వాళ్లు మిగతా రోజుల్లో ఏరుకున్న దానికి రెండిం
తలు ఏరుకొని,[l] దాన్ని ముందుగానే సిద్ధం చేసు
కోవాలి.”

6 కాబట్టి మోషే, అహరోనులు ఇశ్రాయేలీ
యులందరితో ఇలా అన్నారు: “మిమ్మల్ని
ఐగుప్తు దేశం నుండి బయటికి తీసు
కొచ్చింది యెహోవాయే అని సాయంత్రం మీకు
ఖచ్చితంగా తెలుస్తుంది.[m] 7 ఉదయం మీరు
యెహోవా మహిమను చూస్తారు, ఎందుకంటే
మీరు యెహోవా మీద సణుగుతున్న సణుగుల్ని

**15వ అధ్యా.**
a కీర్త 10:16
b నిర్గ 14:23
c నిర్గ 14:28
d నిర్గ 14:22
e నిర్గ 9:16; నిర్గ 18:11
f నిర్గ 14:27, 28; కీర్త 106:11, 12
g సం 33:8
h నిర్గ 16:2, 3; నిర్గ 17:3; 1కొ 10:6, 10
i నిర్గ 17:4
j నిర్గ 16:4; ద్వితీ 8:2

**2వ వరుస**
a ద్వితీ 28:1
b ద్వితీ 7:12, 15
c నిర్గ 23:25; కీర్త 103:3

**16వ అధ్యా.**
d సం 33:10, 11
e నిర్గ 15:24; 1కొ 10:6, 10
f సం 11:4; సం 14:2, 3
g నిర్గ 17:3; సం 16:13
h కీర్త 78:24, 25; కీర్త 105:40; యోహా 6:31, 32; యోహా 6:58; 1కొ 10:1, 3
i మత్త 6:11
j ద్వితీ 8:2
k నిర్గ 35:2
l నిర్గ 16:22
m నిర్గ 6:7; సం 16:28, 29

15:20 *అంటే, గిలకల తప్పెట. 15:23 *“చేదు” అని అర్థం.

ఆయన విన్నాడు. మీరు మా మీద సణగడానికి మేము ఎంతటివాళ్లం?” **8** మోషే ఇంకా ఇలా అన్నాడు: “మీరు తినడానికి యెహోవా సాయంత్రం మీకు మాంసాన్ని, ఉదయం కావాల్సినంత ఆహారాన్ని ఇచ్చినప్పుడు, మీరు తన మీద సణుగుతున్న సణుగుల్ని యెహోవా విన్నాడని మీకు తెలుస్తుంది. మీరు మా మీద సణగడానికి మేము ఎంతటివాళ్లం? మీరు సణుగుతున్నది మా మీద కాదు యెహోవా మీదే.”[a]

**9** తర్వాత మోషే అహరోనుతో ఇలా అన్నాడు: “నువ్వు ఇశ్రాయేలీయులందరితో, ‘యెహోవా ముందుకు రండి, ఎందుకంటే ఆయన మీ సణుగుల్ని విన్నాడు’[b] అని చెప్పు.” **10** అహరోను ఇశ్రాయేలీయులందరితో మాట్లాడడం అయిపోగానే వాళ్లు ఎడారి వైపు తిరిగి చూశారు. అప్పుడు ఇదిగో! యెహోవా మహిమ మేఘస్తంభంలో కనిపించింది.[c]

**11** యెహోవా మోషేతో ఇంకా ఇలా అన్నాడు: **12** “నేను ఇశ్రాయేలీయుల సణుగుల్ని విన్నాను.[d] నువ్వు వాళ్లతో ఇలా చెప్పు: ‘సంధ్య వెలుగు సమయంలో* మీరు మాంసం తింటారు, ఉదయం మీరు కడుపునిండా ఆహారం తింటారు.[e] అప్పుడు మీరు, మీ దేవుడైన యెహోవాను నేనే అని ఖచ్చితంగా తెలుసుకుంటారు.’ ”[f]

**13** కాబట్టి ఆ సాయంత్రం పూరేడు పిట్టలు వచ్చి పాలెం అంతటినీ కప్పేశాయి,[g] ఉదయం పాలెం చుట్టూ మంచు పొర ఉంది. **14** మంచు పొర ఆవిరైపోయినప్పుడు, ఎడారిలో నేలమీద సన్నని నూగులాంటి పదార్థం కనిపించింది.[h] అది నేలమీద గడ్డకట్టిన పొడి మంచు అంత సన్నగా ఉంది. **15** ఇశ్రాయేలీయులు దాన్ని చూసినప్పుడు, అదేంటో తెలియక ఒకరితో ఒకరు “ఇది ఏంటి?” అనుకోవడం మొదలుపెట్టారు. అప్పుడు మోషే వాళ్లతో ఇలా అన్నాడు: “ఇది మీరు తినడానికి యెహోవా ఇచ్చిన ఆహారం.[i] **16** యెహోవా ఏమని ఆజ్ఞాపించాడంటే, ‘మీలో ప్రతీ ఒక్కరు ఎంత తినగలరనేదాన్ని బట్టి దాన్ని పోగుచేసుకోవాలి. ప్రతీ ఒక్కరు తన డేరాలో ఎంతమంది ఉన్నారనేదాని ప్రకారం, ఒక్కొక్కరికి ఒక ఓమెరు కొలత*[a] చొప్పున తీసుకోవాలి.’ ” **17** ఇశ్రాయేలీయులు అలాగే చేయడం మొదలుపెట్టారు; కొందరు ఎక్కువ పోగుచేసుకున్నారు, కొందరు తక్కువ పోగుచేసుకున్నారు. **18** వాళ్లు ఓమెరుతో కొలిచినప్పుడు, ఎక్కువ పోగుచేసుకున్న వ్యక్తికి ఎక్కువ మిగల్లేదు, తక్కువ పోగుచేసుకున్న వ్యక్తికి తక్కువ కాలేదు.[b] వాళ్లలో ప్రతీ ఒక్కరు తాము ఎంత తినగలరో అంత పోగుచేసుకున్నారు.

**19** తర్వాత మోషే వాళ్లతో ఇలా అన్నాడు: “మరుసటి రోజు ఉదయం వరకు ఎవ్వరూ దానిలో కొంచెం కూడా మిగుల్చుకోకూడదు.”[c] **20** కానీ వాళ్లు మోషే మాట వినలేదు. కొందరు దానిలో కొంచెం మరుసటి ఉదయం వరకు మిగిల్చినప్పుడు అది పురుగులు పట్టి కంపు కొట్టింది. అప్పుడు మోషేకు వాళ్లమీద చాలా కోపం వచ్చింది. **21** వాళ్లు ప్రతీరోజు ఉదయం దాన్ని ఏరుకునేవాళ్లు. ప్రతీ ఒక్కరు తాము ఎంత తినగలరో అంత పోగుచేసుకునేవాళ్లు. ఎండ ఎక్కువైనప్పుడు అది కరిగిపోయేది.

**22** ఆరో రోజున వాళ్లు రెండింతల ఆహారాన్ని,[d] అంటే ఒక్కొక్కరికి రెండు ఓమెరు కొలతలు వచ్చేలా పోగుచేసుకున్నారు. కాబట్టి ప్రజల ప్రధానులంతా వచ్చి, ఆ విషయం గురించి మోషేకు చెప్పారు. **23** అప్పుడు మోషే వాళ్లతో ఇలా అన్నాడు: “యెహోవానే అలా చెప్పాడు. రేపటి రోజు పూర్తి విశ్రాంతి రోజుగా* ఉంటుంది, అది యెహోవాకు పవిత్రమైన విశ్రాంతి రోజు.[e] మీరు కాల్చుకోవాల్సింది కాల్చుకోండి, ఉడకబెట్టుకోవాల్సింది ఉడకబెట్టుకోండి;[f] మిగిలిందంతా మరుసటి రోజు ఉదయం వరకు ఉంచుకోండి.” **24** కాబట్టి మోషే ఆజ్ఞాపించినట్టే వాళ్లు దాన్ని ఉదయంవరకు ఉంచుకున్నారు, కానీ అది కంపుకొట్టలేదు, దానికి పురుగులు పట్టలేదు. **25** తర్వాత మోషే ఇలా అన్నాడు: “ఈ రోజు దాన్ని తినండి, ఎందుకంటే ఈ రోజు యెహోవాకు

**16వ అధ్యా.**

a సం 21:7; 1స 8:7
b నిర్గ 16:2; సం 11:1
c నిర్గ 13:21; సం 16:19; మత్త 17:5
d సం 14:27
e కీర్త 105:40
f నిర్గ 4:5; నిర్గ 6:7
g సం 11:31, 34; కీర్త 78:27-29
h సం 11:7; ద్వితీ 8:3; నెహె 9:15
i సం 21:5; ద్వితీ 8:14, 16; యెహో 5:11, 12; యోహా 6:31, 32; యోహా 6:58; 1కొ 10:1, 3

**2వ వరుస**

a నిర్గ 16:36
b 2కొ 8:15
c మత్త 6:11, 34
d నిర్గ 16:5
e నిర్గ 20:8; నిర్గ 31:15; నిర్గ 35:2; లేవీ 23:3
f సం 11:7, 8

**16:12** *అక్ష., “రెండు సాయంత్రాల మధ్య.” సూర్యుడు అస్తమించిన తర్వాత చీకటి పడడానికి ముందు ఉండే సమయాన్ని సూచిస్తుందని స్పష్టమౌతోంది.

**16:16** *దాదాపు 2.2 లీటర్లు. అనుబంధం B14 చూడండి. **16:23** *లేదా “సబ్బాతు ఆచరణగా.”

విశ్రాంతి రోజు. ఇవాళ అది నేలమీద మీకు కనిపిం
చదు. 26 ఆరు రోజులు మీరు దాన్ని ఏరుకుం
టారు; కానీ ఏడో రోజున, అంటే విశ్రాంతి రోజున[a]
అది ఏమాత్రం దొరకదు.” 27 అయినాసరే
ఏడో రోజున కొంతమంది దాన్ని ఏరుకోవడానికి
వెళ్లారు, కానీ వాళ్లకు ఏమీ దొరకలేదు.

28 కాబట్టి యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: “మీరు ఎంతకాలం నా ఆజ్ఞల్ని,
నియమాల్ని పాటించకుండా ఉంటారు?[b]
29 యెహోవా మీకు విశ్రాంతి రోజును ఇచ్చా
డనే విషయాన్ని గుర్తుంచుకోండి.[c] అందుకే
ఆయన ఆరో రోజున రెండు రోజులకు సరి
పోయే ఆహారం మీకు ఇస్తున్నాడు. ప్రతీ ఒక్కరు
తాము ఉన్న చోటే ఉండాలి; ఏడో రోజున ఎవ్వరూ
తమ ప్రాంతం దాటి వెళ్లకూడదు.” 30 కాబట్టి
ప్రజలు ఏడో రోజును విశ్రాంతి రోజుగా ఆచ
రించారు.*[d]

31 ఇశ్రాయేలు ప్రజలు ఆ ఆహారానికి
“మన్నా”* అని పేరు పెట్టారు. అది ధని
యాల్లా తెల్లగా ఉండేది. దాని రుచి తేనె కలిపిన
పిండివంటకంలా ఉండేది.[e] 32 తర్వాత మోషే
ఇలా అన్నాడు: “యెహోవా ఏమని ఆజ్ఞాపిం
చాడంటే, ‘మీరు దాన్ని ఒక ఓమెరు కొలత
అంత తీసుకొని, అది తరతరాలపాటు ఉండేలా
దాన్ని పక్కకుపెట్టండి.[f] అలా, ఐగుప్తు దేశం నుండి
మిమ్మల్ని బయటికి తీసుకొస్తున్నప్పుడు, ఎడా
రిలో మీరు తినడానికి నేను ఇచ్చిన ఆహారాన్ని
వాళ్లు చూస్తారు.’” 33 కాబట్టి మోషే అహరో
నుతో ఇలా చెప్పాడు: “నువ్వు ఒక పాత్ర తీసు
కొని, దానిలో ఒక ఓమెరు కొలత అంత మన్నాను
పెట్టి, అది తరతరాలపాటు ఉండేలా దాన్ని
యెహోవా ముందు ఉంచు.”[g] 34 యెహోవా
మోషేకు ఆజ్ఞాపించినట్టే అహరోను చేశాడు. అది
భద్రంగా ఉండేలా దాన్ని సాక్ష్యపు మందసం*[h]
ముందు ఉంచాడు. 35 ఇశ్రాయేలీయులు
జనావాస ప్రాంతానికి వచ్చేవరకు,[i] కనాను
దేశం పొలిమేర్లకు వచ్చేవరకు[j] 40 సంవత్స
రాల పాటు మన్నా తిన్నారు.[a] 36 ఓమెరు
అంటే ఈఫా కొలతలో* పదోవంతు.

**17** ఇశ్రాయేలీయులందరూ సీను ఎడారి
నుండి బయల్దేరి[b] యెహోవా ఆదేశం
ప్రకారం ఒకచోటి నుండి ఇంకోచోటికి మారుతూ[c]
చివరికి రెఫీదీములో తమ దేరాలు వేసు
కున్నారు.[d] అయితే ప్రజలు తాగడానికి అక్కడ
నీళ్లు లేవు.

2 కాబట్టి ప్రజలు, “తాగడానికి మాకు నీళ్లు
ఇవ్వు” అంటూ మోషేతో గొడవపడడం మొద
లుపెట్టారు.[e] అయితే మోషే వాళ్లతో, “మీరెం
దుకు నాతో గొడవపడుతున్నారు? ఎందుకు
యెహోవాను పరీక్షిస్తూ ఉన్నారు?”[f] అన్నాడు.
3 అయితే అక్కడ ప్రజలకు చాలా దాహం
వేసింది, దాంతో వాళ్లు మోషే మీద సణుగుతూ,[g]
“మమ్మల్ని, మా కుమారుల్ని, మా పశువుల్ని
దాహంతో చంపడానికి మమ్మల్ని ఐగుప్తు నుండి
ఎందుకు బయటికి తీసుకొచ్చావు?” అని అంటూ
ఉన్నారు. 4 చివరికి మోషే యెహోవాకు
ఇలా మొరపెట్టాడు: “ఈ ప్రజలతో నేనేం
చేయాలి? ఇంకాసేపైతే వాళ్లు నన్ను రాళ్లతో
కొట్టి చంపేస్తారు!”

5 అప్పుడు యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: “నువ్వు నైలు నదిని కొట్టిన నీ కర్రను[h]
తీసుకొని, ఇశ్రాయేలు పెద్దల్లో కొంతమందిని
వెంటబెట్టుకొని ప్రజలకు ముందుగా వెళ్లు. నువ్వు
ఆ కర్రను చేతిలో పట్టుకొని నడుస్తూ ఉండు.
6 ఇదిగో! నేను అక్కడ హోరేబులో బండ మీద
నీ ముందు నిలబడి ఉంటాను. నువ్వు ఆ బండను
కొట్టాలి, అప్పుడు దానిలో నుండి నీళ్లు వస్తాయి,
ప్రజలు వాటిని తాగుతారు.”[i] మోషే ఇశ్రాయేలు
పెద్దల ముందు అలాగే చేశాడు. 7 ఇశ్రాయేలీ
యులు గొడవపడినందువల్ల, వాళ్లు “యెహోవా
అసలు మన మధ్య ఉన్నాడా, లేడా?” అని
అంటూ యెహోవాను పరీక్షించినందువల్ల[j] అతను
ఆ చోటికి మస్సా*[k] అనీ మెరీబా#[l] అనీ పేరు
పెట్టాడు.

**16వ అధ్యా.**
a నిర్గ 20:9, 10; నిర్గ 31:13; ద్వితీ 5:15
b సం 14:11; కీర్త 78:10; కీర్త 106:13
c నిర్గ 31:13
d లేవీ 23:3; ద్వితీ 5:13, 14
e నిర్గ 16:15; సం 11:7
f కీర్త 105:5, 40
g హెబ్రీ 9:4
h నిర్గ 27:21
i యెహో 5:11, 12
j సం 33:48; ద్వితీ 34:1

**2వ వరుస**
a ద్వితీ 8:2; నెహె 9:21; కీర్త 78:24

**17వ అధ్యా.**
b సం 33:12
c సం 33:2
d సం 33:14
e నిర్గ 5:19, 21; సం 14:2, 3; సం 20:3
f సం 14:22; కీర్త 78:18, 22; కీర్త 106:14
g నిర్గ 16:2, 3
h నిర్గ 7:20
i సం 20:8; ద్వితీ 8:14, 15; నెహె 9:15; కీర్త 78:15; కీర్త 105:41; 1కొ 10:1, 4
j ద్వితీ 6:16; కీర్త 95:8, 9; హెబ్రీ 3:8, 9
k ద్వితీ 9:22
l కీర్త 81:7

**16:30** *లేదా “విశ్రాంతి తీసుకున్నారు.” **16:31** *బహుశా “ఇది ఏంటి?” అనే అర్థమున్న హీబ్రూ పదం నుండి వచ్చింది. **16:34** *ఇది ముఖ్యమైన దస్తావేజుల్ని భద్రపర్చే ఒక పెట్టె.

**16:36** *అప్పట్లో ఒక ఈఫా 22 లీటర్లతో (13 కిలోలతో) సమానం. అనుబంధం B14 చూడండి. **17:7** *“పరీక్షించడం; పరీక్ష” అని అర్థం. #“గొడవ పడడం” అని అర్థం.

8 తర్వాత అమాలేకీయులు[a] వచ్చి రెఫీదీ
ములో ఇశ్రాయేలీయులతో యుద్ధం చేశారు.[b]
9 అప్పుడు మోషే యెహోషువతో[c] ఇలా
అన్నాడు: “మన తరఫున కొంతమంది పురు
షుల్ని ఎంచుకొని వెళ్లి అమాలేకీయులతో యుద్ధం
చేయి. రేపు నేను సత్యదేవుని కర్రను నా
చేతిలో పట్టుకొని కొండ పైన నిలబడతాను.”
10 అప్పుడు యెహోషువ సరిగ్గా మోషే చెప్పి
నట్టే చేసి,[d] అమాలేకీయులతో యుద్ధం చేశాడు.
మోషే, అహరోను, హూరు[e] ఆ కొండ మీదికి ఎక్కి
వెళ్లారు.

11 మోషే తన చేతుల్ని ఎత్తి ఉంచినంతసేపు
ఇశ్రాయేలీయులు గెలవసాగారు, కానీ అతను
చేతులు దించగానే అమాలేకీయులు గెలవసా
గారు. 12 మోషే చేతులు బరువెక్కినప్పుడు
వాళ్లు ఒక రాయిని తీసుకొచ్చారు, అతను దాని
మీద కూర్చున్నాడు. అప్పుడు అహరోను, హూరు
అతనికి చెరో వైపున ఉండి అతని చేతుల్ని
ఎత్తి పట్టుకున్నారు. దానివల్ల సూర్యాస్త
మయం వరకు అతని చేతులు కదలకుండ అలాగే
ఉన్నాయి. 13 అలా యెహోషువ అమాలేకీ
యుల్ని, వాళ్లతో ఉన్నవాళ్లను కత్తితో ఓడించాడు.[f]

14 అప్పుడు యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: “నువ్వు ఈ మాటను జ్ఞాపకా
ర్థంగా* గ్రంథంలో రాసి, యెహోషువకు కూడా
ఇలా చెప్పు: ‘నేను ఆకాశం కింద నుండి అమా
లేకీయుల్ని పూర్తిగా తుడిచిపెట్టేస్తాను, వాళ్లను
ఇక ఎప్పటికీ ఎవరూ గుర్తుచేసుకోరు.’ ”[g]
15 తర్వాత మోషే ఒక బలిపీఠం కట్టి దానికి
యెహోవా-నిస్సీ* అని పేరు పెట్టి, 16 “అమా
లేకు చెయ్యి యెహోవా* సింహాసనానికి విరో
ధంగా ఉంది[h] కాబట్టి, యెహోవాకు తరతరాల
పాటు అమాలేకుతో యుద్ధం ఉంటుంది”[i]
అన్నాడు.

**18** దేవుడు మోషే కోసం, తన ప్రజ
లైన ఇశ్రాయేలీయుల కోసం చేసిం
దంతా, అంటే యెహోవా ఐగుప్తు నుండి ఇశ్రాయే
లీయుల్ని ఎలా బయటికి తీసుకొచ్చాడో మిద్యాను
పూజారి, మోషే మామ అయిన యిత్రో[j]
విన్నాడు.[a] 2 మోషే తన భార్య సిప్పోరాను
వెనక్కి పంపించినప్పుడు అతని మామ యిత్రో
ఆమె బాగోగులు చూసుకున్నాడు. 3 ఆమె
ఇద్దరు కుమారుల్ని[b] కూడా అతనే చూసు
కున్నాడు. మోషే, “నేను వేరే దేశంలో పరదేశిని
అయ్యాను” అంటూ ఒక కుమారుడికి గెర్షోము*
అని పేరు పెట్టాడు.[c] 4 అలాగే, “నన్ను ఫరో
కత్తి నుండి కాపాడిన దేవుడే,[d] నా తండ్రి ఆరా
ధించిన దేవుడే నా సహాయకుడు” అంటూ ఇంకో
కుమారుడికి ఎలీయెజెరు* అని పేరు పెట్టాడు.

5 మోషే మామ యిత్రో మోషే కుమారుల్ని,
అతని భార్యను తీసుకొని, ఎడారిలో సత్యదే
వుని పర్వతం[e] దగ్గర డేరా వేసుకున్న మోషే
దగ్గరికి వచ్చాడు. 6 అతను, “నేను నీ మామ
యిత్రోను.[f] నేను నీ భార్యను, ఆమె ఇద్దరు కుమా
రుల్ని తీసుకొని నీ దగ్గరికి వస్తున్నాను” అని
మోషేకు కబురు పంపాడు. 7 వెంటనే మోషే
వెళ్లి తన మామను కలుసుకొని, అతనికి వంగి
నమస్కారం చేసి, అతన్ని ముద్దుపెట్టుకున్నాడు.
వాళ్లిద్దరూ ఒకరి బాగోగులు ఒకరు తెలుసుకొని,
ఆ తర్వాత డేరాలోకి వెళ్లారు.

8 యెహోవా ఇశ్రాయేలీయుల తరఫున
ఫరోకూ ఐగుప్తుకూ ఏమి చేశాడో,[g] దారిలో
వాళ్లకు ఏమేం కష్టాలు ఎదురయ్యాయో,[h]
యెహోవా వాళ్లను ఎలా విడిపించాడో మోషే
తన మామకు చెప్పాడు. 9 ఇశ్రాయేలీయుల్ని
ఐగుప్తు* నుండి విడిపించడం ద్వారా యెహోవా
వాళ్లకు చేసిన మంచి అంతటిని బట్టి యిత్రో
చాలా సంతోషించాడు. 10 తర్వాత యిత్రో
ఇలా అన్నాడు: “ఐగుప్తు నుండి, ఫరో నుండి
మిమ్మల్ని కాపాడి, ఐగుప్తు గుప్పిట్లో నుండి ఈ
ప్రజల్ని విడిపించిన యెహోవా స్తుతించబడాలి.
11 తన ప్రజలతో అహంకారంగా ప్రవర్తించిన
వాళ్లకు ఆయన చేసినదాన్ని బట్టి, మిగతా దేవుళ్లం
దరి కన్నా యెహోవానే గొప్పవాడని[i] ఇప్పుడు
నాకు అర్థమైంది.” 12 తర్వాత మోషే మామ
యిత్రో, దేవుని కోసం దహనబలిని, వేరే
బలుల్ని తీసుకొచ్చాడు; అహరోనూ, ఇశ్రాయేలు

**17వ అధ్యా.**
a ఆది 36:12
b ద్వితీ 25:17; 1స 15:2
c సం 11:28
d యెహో 11:15
e నిర్గ 24:13, 14
f యెహో 11:12
g సం 24:20; ద్వితీ 25:19; 1ది 4:42, 43
h ప్రక 19:1
i 1స 15:20; ఎస్తే 9:24

**18వ అధ్యా.**
j నిర్గ 2:16, 21; నిర్గ 3:1

**2వ వరుస**
a యెహో 2:9, 10; యెహో 9:3, 9
b అపొ 7:29
c నిర్గ 2:22
d నిర్గ 2:15
e నిర్గ 19:2; 1రా 19:8, 9
f నిర్గ 4:18; సం 10:29
g నిర్గ 7:3; నిర్గ 14:27, 28; ద్వితీ 4:34
h నిర్గ 15:22; నిర్గ 16:3
i నిర్గ 15:11; కీర్త 95:3; కీర్త 97:9

**17:14** *లేదా “జ్ఞాపికగా.” **17:15** *“యెహోవాయే నా ధ్వజస్తంభం” అని అర్థం. **17:16** *అక్ష., “యా.” ఇది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం.

**18:3** *“అక్కడ నివసించే ఒక పరదేశి” అని అర్థం. **18:4** *“నా దేవుడే సహాయకుడు” అని అర్థం. **18:9** *అక్ష., “ఐగుప్తు చేతి.”

పెద్దలందరూ సత్యదేవుని సన్నిధిలో మోషే
మామతో కలిసి భోజనం చేయడానికి వచ్చారు.
**13** తర్వాతి రోజు మోషే ఎప్పటిలాగే ప్రజ
లకు న్యాయం తీర్చడానికి కూర్చున్నాడు. ప్రజలు
ఉదయం నుండి సాయంత్రం వరకు మోషే దగ్గ
రికి వస్తూ, అతని ముందు నిలబడుతూ
ఉన్నారు. **14** మోషే ఆ ప్రజల కోసం చేస్తున్న
దంతా అతని మామ చూసి, "ఈ ప్రజల కోసం
నువ్వు చేస్తున్నదేంటి? న్యాయం తీర్చడానికి నువ్వు
ఒక్కడివే ఇక్కడ కూర్చోవడం, ఉదయం నుండి
సాయంత్రం వరకు ప్రజలంతా నీ ముందు నిలబడి
ఉండడం ఎందుకు?" అన్నాడు. **15** అప్పుడు
మోషే తన మామతో ఇలా అన్నాడు: "ఎందు
కంటే, ప్రజలు దేవుని నిర్దేశమేంటో అడిగి తెలుసు
కోవడానికి నా దగ్గరికి వస్తూ ఉంటారు.
**16** ఏదైనా వివాదం తలెత్తితే, వాళ్లు దాన్ని నా
దగ్గరికి తీసుకొస్తారు. అప్పుడు నేను వాళ్లిద్దరి
మధ్య న్యాయం తీర్చాలి. అంతేకాదు నేను సత్య
దేవుని నిర్ణయాల్ని, ఆయన నియమాల్ని వాళ్లకు
చెప్తాను."[a]

**17** అప్పుడు మోషే మామ అతనితో ఇలా
అన్నాడు: "ఇది సరైన పద్ధతి కాదు. **18** ఇలా
చేస్తే నువ్వు తప్పకుండా అలసిపోతావు. నువ్వే
కాదు నీతోపాటు ఉన్న ఈ ప్రజలు కూడా అలసి
పోతారు. ఎందుకంటే ఇది చాలా పెద్ద పని,
నువ్వు ఒక్కడివే ఈ భారమంతా మోయ
లేవు. **19** కాబట్టి నా మాట విను. నేను నీకొక
సలహా ఇస్తాను, దేవుడు నీకు తోడుగా ఉంటాడు.[b]
నువ్వు సత్యదేవుని ముందు ప్రజలకు ప్రతిని
ధిగా ఉంటూ,[c] వివాదాల్ని సత్యదేవుని దగ్గరికి
తీసుకురావాలి.[d] **20** నువ్వు దేవుని ఆజ్ఞల్ని,
నియమాల్ని వాళ్లకు నేర్పించాలి;[e] వాళ్లు ఏ
మార్గంలో నడవాలో, ఏమేం పనులు చేయాలో
వాళ్లకు తెలియజేయాలి. **21** అయితే నువ్వు
ప్రజల్లో నుండి సమర్థులైన పురుషుల్ని ఎంచుకో
వాలి.[f] వాళ్లు దేవునికి భయపడేవాళ్లు, నమ్మదగి
నవాళ్లు, అక్రమ లాభాన్ని అసహ్యించుకునేవాళ్లు
అయ్యుండాలి.[g] నువ్వు వాళ్లను వెయ్యిమంది
మీద, వందమంది మీద, యాభైమంది మీద,
పదిమంది మీద ప్రధానులుగా నియమించాలి.[h]
**22** వివాదాలు తలెత్తినప్పుడు* వాళ్లు ప్రజలకు
న్యాయం తీర్చాలి. కష్టమైన ప్రతీ వివాదాన్ని వాళ్లు
నీ దగ్గరికి తీసుకొస్తారు.[a] అయితే చిన్నచిన్న వివా
దాల విషయంలో వాళ్లే నిర్ణయం చెప్తారు. అలా
వాళ్లతో నీ భారం పంచుకొని నీ పని తేలిక
చేసుకో.[b] **23** నువ్వు ఇలా చేస్తే, దేవుడు దీన్ని
ఆమోదిస్తే, నువ్వు ఈ భారం మోయగలుగుతావు.
అంతేకాదు, ప్రతీ ఒక్కరు సంతృప్తితో ఇంటికి
వెళ్తారు."

**24** మోషే వెంటనే తన మామ మాట
విన్నాడు, అతను చెప్పిందంతా చేశాడు.
**25** మోషే ఇశ్రాయేలీయులందరిలో నుండి
సమర్థులైన పురుషుల్ని ఎంచుకొని వాళ్లను ప్రజల
మీద పెద్దలుగా నియమించాడు; అతను వాళ్లను
వెయ్యిమంది మీద, వందమంది మీద, యాభై
మంది మీద, పదిమంది మీద ప్రధానులుగా
నియమించాడు. **26** కాబట్టి వివాదాలు తలెత్తి
నప్పుడు వాళ్లు ప్రజలకు న్యాయం తీర్చారు.
ఏదైనా వివాదం కష్టంగా ఉంటే, వాళ్లు దాన్ని
మోషే దగ్గరికి తీసుకొచ్చేవాళ్లు.[c] కానీ చిన్న
చిన్న వివాదాల విషయంలో వాళ్లే న్యాయం తీర్చే
వాళ్లు. **27** తర్వాత మోషే తన మామను సాగ
నంపాడు,[d] అతను తన దేశానికి వెళ్లిపోయాడు.

**19** ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశం నుండి
బయటికి వచ్చాక, మూడో నెలలో
అదే రోజున సీనాయి ఎడారికి చేరుకున్నారు.
**2** వాళ్లు రెఫీదీము[e] నుండి బయల్దేరి సీనాయి
ఎడారికి వచ్చి, ఆ ఎడారిలో తమ డేరాలు వేసు
కున్నారు. ఇశ్రాయేలీయులు అక్కడ పర్వతం
ఎదుట తమ డేరాలు వేసుకున్నారు.[f]

**3** తర్వాత మోషే సత్యదేవుని ముందు కని
పించడానికి పర్వతం పైకి వెళ్లాడు. అప్పుడు
యెహోవా ఆ పర్వతం నుండి అతనితో ఇలా
మాట్లాడాడు:[g] "నువ్వు యాకోబు ఇంటివా
ళ్లతో, అంటే ఇశ్రాయేలీయులతో ఇలా అనాలి:
**4** 'మిమ్మల్ని గద్ద రెక్కల మీద మోసుకుంటూ[h]
నా దగ్గరికి తెచ్చుకోవడానికి నేను ఐగుప్తీయు
లకు ఏమి చేశానో మీరే స్వయంగా చూశారు.[i]
**5** మీరు ప్రతీ విషయంలో నా మాటకు లోబ
డుతూ నా ఒప్పందానికి కట్టుబడి ఉంటే, ఖచ్చి
తంగా అన్నిదేశాల ప్రజల్లో మీరు నాకు ప్రత్యేక
మైన సొత్తు* అవుతారు.[j] ఎందుకంటే, భూమంతా

**18వ అధ్యా.**
a ద్వితీ 4:5, ద్వితీ 5:1
b యెహో 1:5, 17
c నిర్గ 20:19
d సం 27:1-5
e ద్వితీ 7:11
f సం 11:16, 17; ద్వితీ 1:13; అపొ 6:3
g నిర్గ 23:8; 1తి 3:2, 3; తీతు 1:7; 1పే 5:2
h ద్వితీ 1:15; అపొ 14:23

**2వ వరుస**
a లేవీ 24:10, 11; సం 15:32, 33; ద్వితీ 1:17
b సం 11:17
c అపొ 15:2
d సం 10:29

**19వ అధ్యా.**
e నిర్గ 17:1
f నిర్గ 3:1, 12
g అపొ 7:38
h ద్వితీ 32:11, 12; యెష 63:9
i ద్వితీ 4:34
j 1రా 8:53; కీర్త 135:4

18:22 *అక్ష., "ప్రతీ సమయంలో."

19:5 *లేదా "విలువైన సంపద."

నాదే కదా.[a] 6 మీరు నాకు యాజకులతో
రూపొందిన రాజ్యంగా, పవిత్ర జనంగా తయారౌ
తారు.'[b] నువ్వు ఇశ్రాయేలీయులతో చెప్పాల్సిన
మాటలు ఇవే."

7 కాబట్టి మోషే వెళ్లి ప్రజల పెద్దల్ని పిలిపించి,
యెహోవా తనకు ఆజ్ఞాపించిన ఆ మాటలన్నిటినీ
వాళ్లకు చెప్పాడు.[c] 8 అప్పుడు ప్రజలందరూ
ముక్తకంఠంతో, "యెహోవా చెప్పినవన్నీ చేయడం
మాకు ఇష్టమే" అన్నారు.[d] వెంటనే మోషే ఆ
ప్రజలు అన్న మాటల్ని యెహోవాకు చెప్పడా
నికి వెళ్లాడు. 9 అప్పుడు యెహోవా మోషేతో
ఇలా అన్నాడు: "ఇదిగో! నేను నీతో మాట్లాడే
టప్పుడు ప్రజలు వినేలా, వాళ్లు నీ మీద కూడా
విశ్వాసం ఉంచేలా నేను కారుమబ్బులో నీ దగ్గ
రికి వస్తున్నాను." తర్వాత మోషే, ప్రజలు అన్న
మాటల్ని యెహోవాకు చెప్పాడు.

10 తర్వాత యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: "నువ్వు ప్రజల దగ్గరికి వెళ్లి ఇవాళ,
రేపు వాళ్లను పవిత్రపర్చు; అలాగే వాళ్లు తమ
వస్త్రాలు ఉతుక్కోవాలి. 11 మూడో రోజు
కోసం వాళ్లు సిద్ధంగా ఉండాలి, ఎందుకంటే
మూడో రోజున యెహోవా ప్రజలందరి కళ్ల
ముందు సీనాయి పర్వతం మీదికి దిగివస్తాడు.
12 ప్రజలు ఆ పర్వతం దగ్గరికి రాకుండా దాని
చుట్టూ సరిహద్దులు ఏర్పాటుచేసి, వాళ్లకు ఇలా
చెప్పు: 'మీరు పర్వతం మీదికి వెళ్లకుండా, దాని
అంచును తాకకుండా జాగ్రత్తపడండి. ఎవరైనా
ఆ పర్వతాన్ని తాకితే అతన్ని ఖచ్చితంగా
చంపేయాలి. 13 ఏ చెయ్యీ అతన్ని తాకకూ
డదు. అతన్ని రాళ్లతో కొట్టి చంపాలి, లేదా
బాణాలు వేసి చంపాలి. అది జంతువైనా, మని
షైనా చావాల్సిందే.'[e] అయితే బూర* శబ్దం వినబ
డినప్పుడు[f] వాళ్లు ఆ పర్వతం దగ్గరికి రావచ్చు."

14 అప్పుడు మోషే ఆ పర్వతం మీది నుండి
కిందికి దిగి ప్రజల దగ్గరికి వెళ్లి వాళ్లను
పవిత్రపర్చడం మొదలుపెట్టాడు, వాళ్లు తమ
వస్త్రాలు ఉతుక్కున్నారు.[g] 15 అతను ప్రజ
లతో, "మూడో రోజు కోసం సిద్ధపడండి. స్త్రీని
ముట్టకండి"* అన్నాడు.

16 మూడో రోజు ఉదయం ఉరుములు,
మెరుపులు వచ్చాయి; ఆ పర్వతం మీద
దట్టమైన మేఘం కనిపించింది,[a] చాలా బిగ్గరగా
బూర* శబ్దం వినిపించింది; దాంతో పాలెంలో
ఉన్న ప్రజలంతా భయంతో వణికిపోసాగారు.[b]
17 అప్పుడు ప్రజలు సత్యదేవుణ్ణి కలిసేలా మోషే
వాళ్లను పాలెం బయటికి తీసుకొచ్చాడు; వాళ్లు
వచ్చి పర్వతం అడుగుభాగం దగ్గర నిలబడ్డారు.
18 యెహోవా అగ్నిలో సీనాయి పర్వతం మీదికి
దిగిరావడం వల్ల ఆ పర్వతమంతా పొగతో నిండి
పోయింది;[c] కొలిమిలో* నుండి పొగ పైకి లేచి
నట్టు ఆ పొగ పైకి లేస్తోంది, పర్వతమంతా
భయంకరంగా కంపిస్తూ ఉంది.[d] 19 బూర*
శబ్దం అంతకంతకూ బిగ్గరగా వినిపిస్తున్నప్పుడు
మోషే మాట్లాడాడు, అప్పుడు సత్యదేవుని స్వరం
అతనికి జవాబిచ్చింది.

20 యెహోవా సీనాయి పర్వత శిఖరం మీదికి
దిగివచ్చాడు. తర్వాత యెహోవా మోషేను ఆ
పర్వత శిఖరం మీదికి రమ్మని పిలిచాడు,
మోషే దాని పైకి ఎక్కివెళ్లాడు.[e] 21 అప్పుడు
యెహోవా మోషేతో ఇలా అన్నాడు: "నువ్వు
కిందికి వెళ్లి, యెహోవాను చూడడానికి సరి
హద్దులు దాటి వచ్చే ప్రయత్నం చేయొద్దని
ప్రజల్ని హెచ్చరించు. లేకపోతే వాళ్లలో చాలా
మంది చనిపోతారు. 22 అలాగే యెహోవా
దగ్గరికి వస్తూ ఉండే యాజకులకు తమను తాము
పవిత్రపర్చుకోమని చెప్పు, లేకపోతే యెహోవా
వాళ్లను చంపేస్తాడు."[f] 23 అప్పుడు మోషే
యెహోవాతో ఇలా అన్నాడు: "ప్రజలు సీనాయి
పర్వతం దగ్గరికి రాలేరు. ఎందుకంటే, 'పర్వతం
చుట్టూ సరిహద్దులు ఏర్పాటుచేసి, దాన్ని పవిత్ర
పర్చు' అని నువ్వు మమ్మల్ని ముందే హెచ్చ
రించావు."[g] 24 అయితే యెహోవా అతనితో
ఇలా అన్నాడు: "నువ్వు కిందికి వెళ్లి అహరోనును
వెంటబెట్టుకొని ఇక్కడికి ఎక్కిరా. అయితే సరి
హద్దులు దాటి యెహోవా దగ్గరికి వచ్చే
ప్రయత్నం చేయొద్దని యాజకులకు, ప్రజలకు
చెప్పు. లేకపోతే ఆయన వాళ్లను చంపేస్తాడు."[h]

**19:13** *అక్ష., "పొట్టేలు కొమ్ము." **19:15** *లేదా "లైంగిక సంబంధాలకు దూరంగా ఉండండి."

**19:16, 19** *అక్ష., "కొమ్ము." **19:18** *లేదా "బట్టీలో." ఇటుకలు, మట్టి పాత్రలు కాల్చడానికి ఉపయోగించే ఒక రకమైన పొయ్యి.

**19వ అధ్యా.**
a ద్వితీ 10:14
b లేవీ 11:44; ద్వితీ 7:6; 1పే 2:9; ప్రక 5:9, 10
c నిర్గ 24:3
d నిర్గ 24:7; యెహో 24:24
e హెబ్రీ 12:20
f నిర్గ 20:18
g నిర్గ 19:10

**2వ వరుస**
a ద్వితీ 4:11; 1రా 8:12; కీర్త 97:2
b హెబ్రీ 12:18-21
c నిర్గ 24:17; ద్వితీ 4:11, 12; 2ది 7:1-3
d కీర్త 68:8
e నిర్గ 24:12
f లేవీ 10:1, 2; 1ది 13:10
g నిర్గ 19:12
h సం 16:19, 35

**25** కాబట్టి మోషే కిందికి వెళ్లి ప్రజలకు ఆ
మాటలు చెప్పాడు.

**20** అప్పుడు దేవుడు ఈ మాటలన్నీ
చెప్పాడు:

**2** “దాస్య గృహమైన ఐగుప్తు దేశం నుండి
నిన్ను బయటికి తీసుకొచ్చిన నీ దేవుడైన
యెహోవాను నేనే. **3** నేను కాకుండా* నీకు
వేరే ఏ దేవుళ్లూ ఉండకూడదు.[a]

**4** “పైన ఆకాశంలో, కింద భూమ్మీద లేదా
భూమికింద నీళ్లలో ఉండే దేని పోలికలో
నైనా నువ్వు విగ్రహాన్ని గానీ, రూపాన్ని* గానీ
చేసుకోకూడదు.[b] **5** వాటికి వంగి నమస్కారం
చేయకూడదు, వాటిని పూజించేలా ప్రలోభా
నికి గురికాకూడదు.[c] ఎందుకంటే నీ దేవు
డైన యెహోవా అనే నేను సంపూర్ణ భక్తి కోరు
కునే దేవుణ్ణి.[d] నన్ను ద్వేషించేవాళ్ల విషయంలో,
మూడునాలుగు తరాల వరకు తండ్రుల దోషశి
క్షను కుమారుల మీదికి రప్పిస్తాను. **6** అయితే
నన్ను ప్రేమించి, నా ఆజ్ఞలు పాటించేవాళ్ల విష
యంలో, వెయ్యి తరాల వరకు వాళ్లమీద విశ్వస
నీయ ప్రేమ చూపిస్తాను.[e]

**7** “నీ దేవుడైన యెహోవా పేరును వ్యర్థంగా
ఉపయోగించకూడదు,[f] ఎందుకంటే తన పేరును
వ్యర్థంగా ఉపయోగించే వ్యక్తిని యెహోవా
తప్పకుండా శిక్షిస్తాడు.[g]

**8** “విశ్రాంతి రోజును ఆచరించడం, దాన్ని
పవిత్రంగా ఎంచడం మర్చిపోకు.[h] **9** నువ్వు
ఆరు రోజులు కష్టపడి నీ పనులన్నీ చేసుకోవాలి;
**10** అయితే ఏడో రోజు నీ దేవుడైన యెహోవాకు
విశ్రాంతి రోజు. ఆ రోజు నువ్వు గానీ, నీ
కుమారుడు గానీ, నీ కూతురు గానీ, నీ దాసుడు
గానీ, నీ దాసురాలు గానీ, నీ పశువు గానీ,
నీ నగరాల్లో నివసించే పరదేశి గానీ ఏ పనీ
చేయకూడదు.[i] **11** ఎందుకంటే ఆరు రోజుల్లో
యెహోవా ఆకాశాన్ని, భూమిని, సముద్రాన్ని,
వాటిలో ఉన్న వాటన్నిటినీ చేసి, ఏడో రోజున
విశ్రాంతి తీసుకోవడం మొదలుపెట్టాడు.[j] అందుకే
యెహోవా విశ్రాంతి రోజును దీవించి దాన్ని
పవిత్రపర్చాడు.

**12** “నీ దేవుడైన యెహోవా నీకు ఇస్తున్న
దేశంలో నువ్వు ఎక్కువకాలం జీవించేలా మీ
అమ్మానాన్నల్ని గౌరవించు.[a]
**13** “నువ్వు హత్య చేయకూడదు.[b]
**14** “వ్యభిచారం చేయకూడదు.[c]
**15** “దొంగతనం చేయకూడదు.[d]
**16** “నీ సాటిమనిషి మీద అబద్ధ సాక్ష్యం చెప్ప
కూడదు.[e]
**17** “నీ సాటిమనిషి ఇంటిని ఆశించకూడదు.
అతని భార్యను గానీ,[f] అతని దాసుణ్ణి గానీ, అతని
దాసురాల్ని గానీ, అతని ఎద్దును గానీ, అతని
గాడిదను గానీ, అతనికి చెందిన దేన్నీ నువ్వు
ఆశించకూడదు.”[g]

**18** అప్పుడు ప్రజలు ఉరుముల శబ్దాన్ని,
బూర* శబ్దాన్ని వింటూ ఉన్నారు; మెరుపుల్ని,
పర్వతం మీద నుండి పొగ లేవడాన్ని చూస్తూ
ఉన్నారు; వాటిని చూసినప్పుడు, విన్నప్పుడు
వాళ్లు భయపడిపోయి కాస్త దూరంగా నిలబ
డ్డారు.[h] **19** కాబట్టి వాళ్లు మోషేతో ఇలా
అన్నారు: “నువ్వే మాతో మాట్లాడు, మేము
వింటాం. కానీ దేవుణ్ణి మాతో మాట్లాడనివ్వకు,
ఒకవేళ ఆయన మాతో మాట్లాడితే మేము
చనిపోతామని మాకు భయంగా ఉంది.”[i]
**20** అప్పుడు మోషే ఆ ప్రజలతో ఇలా
అన్నాడు: “భయపడకండి, మిమ్మల్ని పరీక్షిం
చడానికే సత్యదేవుడు వచ్చాడు.[j] మీరు ఇలాగే
తనకు భయపడుతూ ఉండాలని, దానివల్ల పాపం
చేయకుండా ఉండాలని ఆయన అలా చేశాడు.”[k]
**21** కాబట్టి ప్రజలు కాస్త దూరంగా నిలబడి
ఉన్నారు, అయితే మోషే కారుమబ్బు దగ్గరికి,
అంటే సత్యదేవుడు ఉన్న చోటికి వెళ్లాడు.[l]

**22** అప్పుడు యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: “నువ్వు ఇశ్రాయేలీయులతో ఏమని
చెప్పాలంటే, ‘నేను పరలోకం నుండి మీతో మాట్లా
డానని మీరే స్వయంగా చూశారు.[m] **23** మీరు
వెండి-బంగారాలతో దేవుళ్లను చేసుకోకూడదు,[n]
ఎందుకంటే నేను తప్ప వేరే ఏ దేవుడూ
మీకు ఉండకూడదు. **24** నా కోసం మట్టితో
ఒక బలిపీఠం కట్టి దానిమీద నీ దహనబలుల్ని,

---

**20:3** *లేదా “నాకు విరోధంగా.” **20:4** *లేదా “ప్రతిరూపాన్ని.”

**20:18** *అక్ష., “కొమ్ము.”

---

**20వ అధ్యా.**
a ద్వితీ 5:7-10
b ద్వితీ 4:15, 16; అపొ 17:29
c 1కొ 10:20; 1యో 5:21
d మత్త 4:10; లూకా 10:27
e ప్రస 12:13
f లేవీ 19:12
g లేవీ 24:15, 16; ద్వితీ 5:11
h ద్వితీ 5:12-14
i నిర్గ 34:21
j ఆది 2:2

**2వ వరుస**
a నిర్గ 21:15; సామె 1:8; మత్త 15:4; ఎఫె 6:2, 3
b ఆది 9:6; యాకో 2:11; 1యో 3:15; ప్రక 21:8
c ఆది 39:7-9; మత్త 5:27, 28; రోమా 13:9; 1కొ 6:18; హెబ్రీ 13:4
d మార్కు 10:19; 1కొ 6:9, 10; ఎఫె 4:28
e లేవీ 19:16; ద్వితీ 19:16-19
f మత్త 5:28
g రోమా 7:7
h హెబ్రీ 12:18, 19
i అపొ 7:38; గల 3:19
j ద్వితీ 8:2
k యెహో 24:14; యోబు 28:28; సామె 1:7
l ద్వితీ 5:5; కీర్త 97:2
m ద్వితీ 4:36; నెహె 9:13
n అపొ 17:29

నీ సమాధాన బలుల్ని, నీ మందల్ని, నీ పశువుల్ని
అర్పించాలి. నా పేరును గుర్తుచేసుకోవడానికి
నేను ఎంచుకునే ప్రతీచోట[a] నేను నీ దగ్గరికి
వచ్చి నిన్ను దీవిస్తాను. **25** ఒకవేళ నువ్వు నా
కోసం రాళ్లతో బలిపీఠం కడుతుంటే, చెక్కిన
రాళ్లతో దాన్ని కట్టకూడదు.[b] ఎందుకంటే ఉలి
తగిలితే అది అపవిత్రం అవుతుంది. **26** బలి
పీఠం మీద నీ దిగంబరత్వం* కనిపించకుండా
ఉండేలా, మెట్ల మీదుగా నా బలిపీఠం మీదికి
ఎక్కకూడదు.'

**21** "నువ్వు వాళ్లకు అందజేయాల్సిన
న్యాయనిర్ణయాలు ఇవే:[c]

**2** "నువ్వు ఒక హెబ్రీయుణ్ణి దాసుడిగా
కొంటే,[d] అతను ఆరు సంవత్సరాలు నీకు దాసు
డిగా సేవ చేస్తాడు. అయితే ఏడో సంవత్సరం
అతను ఏమీ చెల్లించకుండానే స్వతంత్రుడౌతాడు.[e]
**3** అతను ఒంటరిగా వచ్చివుంటే ఒంటరిగానే
వెళ్లిపోతాడు. కానీ అతనికి భార్య ఉంటే, ఆమె
కూడా అతనితోపాటు వెళ్లిపోవాలి. **4** ఒకవేళ
అతని యజమానే అతనికి భార్యను ఇచ్చివుంటే,
ఆమె అతనికి కుమారుల్ని గానీ కూతుళ్లను గానీ
కనివుంటే, ఆ భార్య, ఆమె పిల్లలు ఆమె
యజమానికి చెందుతారు, అతను ఒంటరిగా
వెళ్లిపోతాడు.[f] **5** కానీ ఆ దాసుడు, 'నేను నా
యజమానిని, నా భార్యను, నా కుమారుల్ని
ప్రేమిస్తున్నాను; నాకు స్వతంత్రుణ్ణి అవ్వాలని
లేదు' అని అంటూ వెళ్లడానికి ఏమాత్రం ఒప్పుకో
కపోతే,[g] **6** అతని యజమాని అతన్ని సత్యదే
వుని దగ్గరికి తీసుకురావాలి. తర్వాత యజమాని
అతన్ని తలుపు దగ్గరికి గానీ గుమ్మం దగ్గరికి
గానీ తీసుకొచ్చి కదురుతో అతని చెవిని గుచ్చు
తాడు; అప్పుడు అతను జీవితాంతం ఆ యజమా
నికి దాసుడౌతాడు.

**7** "ఒకవేళ ఒక వ్యక్తి తన కూతుర్ని దాసు
రాలిగా అమ్మేస్తే, ఒక దాసుడు స్వతంత్రు
డయ్యే విధంగా ఆమె స్వతంత్రురాలు అవ్వదు.
**8** ఆమె యజమానికి ఆమె నచ్చక, అతను
ఆమెను ఉపపత్నిగా చేసుకోకపోతే, వేరే వ్యక్తి
ఆమెను కొనుక్కోవడానికి* అతను అనుమతిం
చవచ్చు. అయితే ఆమెను పరదేశులకు అమ్మే
హక్కు అతనికి లేదు, ఎందుకంటే అతను
ఆమెకు నమ్మకద్రోహం చేశాడు. **9** ఒకవేళ
అతను తన కుమారుని కోసం ఆమెను ఎంచు
కుంటే, కూతురికి ఉండే హక్కుల్నే ఆమెకూ
కల్పించాలి. **10** ఒకవేళ అతను ఇంకొక స్త్రీని
పెళ్లిచేసుకుంటే, ఆహారం విషయంలో, వస్త్రాల
విషయంలో, వివాహ ధర్మం[a] విషయంలో
మొదటి భార్యకు ఏమీ తక్కువ చేయకూడదు.
**11** అతను ఆమెకు ఈ మూడు అవసరాలు తీర్చ
కపోతే, ఆమె ఏమీ చెల్లించకుండానే స్వతంత్రు
రాలు అవుతుంది.

**12** "ఒక వ్యక్తి ఎవరినైనా కొట్టినప్పుడు
అతను చనిపోతే, ఆ వ్యక్తికి మరణశిక్ష విధిం
చాలి.[b] **13** కానీ అతను అనుకోకుండా అలా
చేస్తే, సత్యదేవుడు అలా జరగనిస్తే, ఆ వ్యక్తి పారి
పోవడానికి నేను మీ కోసం ఒక స్థలాన్ని ఏర్పాటు
చేస్తాను.[c] **14** ఒక వ్యక్తి తోటివాడి మీద చాలా
కోపంతో కావాలని అతన్ని చంపితే[d] ఆ వ్యక్తిని
చంపేయాలి. ఆ వ్యక్తి తనను తాను కాపాడుకోవ
డానికి నా బలిపీఠం దగ్గరికి వచ్చినా, అతన్ని
అక్కడి నుండి తీసుకెళ్లి చంపాలి.[e] **15** అమ్మ
నైనా, నాన్ననైనా కొట్టే వ్యక్తికి మరణశిక్ష
విధించాలి.[f]

**16** "ఒక వ్యక్తి ఎవరినైనా అపహరించి[g]
అతన్ని అమ్మేస్తే, లేదా అపహరించిన వ్యక్తి దగ్గర
అతను దొరికితే,[h] అపహరించిన వ్యక్తికి మరణ
శిక్ష విధించాలి.[i]

**17** "అమ్మనైనా, నాన్ననైనా శపించే వ్యక్తికి
మరణశిక్ష విధించాలి.[j]

**18** "మనుషులు గొడవపడుతుండగా, ఒక
వ్యక్తి తన తోటివాణ్ణి రాయితో లేదా పిడికి
లితో* కొట్టాడనుకోండి, దానివల్ల అతను చని
పోలేదు కానీ మంచం పట్టాడనుకోండి. అప్పుడు
ఇలా చేయాలి: **19** అతను లేచి, తన చేతికర్ర
సాయంతో బయట తిరగగలిగితే, కొట్టిన వ్యక్తికి
శిక్ష వేయకూడదు. అయితే, గాయపడిన వ్యక్తి
పూర్తిగా బాగయ్యేవరకు ఎంతకాలం పనిచేయ
లేకపోయాడో దానికి సరిపడా నష్టపరిహారాన్ని
మాత్రం అతను చెల్లించాలి.

**20:26** *అక్ష., "మర్మాంగాలు." **21:8** *అక్ష., "విడిపించడానికి."

**21:18** *లేదా "ఒక పనిముట్టుతో" అయ్యుంటుంది.

**20వ అధ్యా.**
a ద్వితీ 12:5, 6; 2ది 6:6
b ద్వితీ 27:5; యెహో 8:30, 31

**21వ అధ్యా.**
c నిర్గ 24:3; ద్వితీ 4:14
d లేవీ 25:39, 40
e ద్వితీ 15:12
f ద్వితీ 15:12
g ద్వితీ 15:16, 17

**2వ వరుస**
a 1కొ 7:3
b ఆది 9:6; సం 35:30; మత్త 5:21
c సం 35:11; సం 35:22-25; ద్వితీ 4:42; ద్వితీ 19:3-5; యెహో 20:7-9
d సం 15:30
e ద్వితీ 19:11, 12; 1రా 1:50; 1రా 2:29; 1యో 3:15
f నిర్గ 20:12
g ఆది 40:15
h ఆది 37:28
i ద్వితీ 24:7
j లేవీ 20:9; సామె 20:20; సామె 30:11, 17; మత్త 15:4

20 “ఒక వ్యక్తి తన దాసుణ్ణి గానీ దాసు
రాలిని గానీ కర్రతో కొట్టినప్పుడు, ఆ దాసుడు
లేదా దాసురాలు అతని చేతిలో చనిపోతే, అత
నికి తప్పకుండా శిక్ష విధించాలి.[a] 21 కానీ ఆ
దాసుడు ఒకట్రెండు రోజులు బ్రతికితే, యజమా
నికి శిక్ష వేయకూడదు, ఎందుకంటే ఆ దాసుడు
తన యజమాని సొత్తు.

22 “మనుషులు పోట్లాడుకుంటున్నప్పుడు
ఒక గర్భిణీ స్త్రీకి దెబ్బ తగిలి, నెలలు నిండ
కుండానే ఆమె బిడ్డను కన్నది*[b] కానీ ప్రాణా
పాయం# ఏమీ జరగలేదనుకోండి; అప్పుడు
ఆమె భర్త మోపే నష్టపరిహారాన్ని గాయం
చేసిన వ్యక్తి చెల్లించాలి. న్యాయమూర్తుల[c] ద్వారా
అతను దాన్ని చెల్లించాలి. 23 కానీ ప్రాణా
పాయం జరిగితే, ప్రాణానికి ప్రాణం చెల్లించాలి.[d]
24 కంటికి కన్ను, పంటికి పన్ను, చేతికి చెయ్యి,
కాలికి కాలు,[e] 25 వాతకు వాత, గాయానికి
గాయం, దెబ్బకు దెబ్బ చెల్లించాలి.

26 “ఒక వ్యక్తి తన దాసుని కంటిమీద
గానీ, దాసురాలి కంటిమీద గానీ కొట్టి దాన్ని
పోగొడితే, అందుకు నష్టపరిహారంగా అతను ఆ
దాసుణ్ణి లేదా దాసురాలిని స్వతంత్రుల్ని
చేయాలి.[f] 27 అతను తన దాసుడి పంటిని
గానీ, దాసురాలి పంటిని గానీ ఊడగొడితే,
అందుకు నష్టపరిహారంగా అతను ఆ దాసుణ్ణి
లేదా దాసురాలిని స్వతంత్రుల్ని చేయాలి.

28 “ఒక ఎద్దు పురుషుణ్ణి గానీ స్త్రీని గానీ
పొడవడం వల్ల అతను లేదా ఆమె చనిపోతే, ఆ
ఎద్దును రాళ్లతో కొట్టి చంపాలి,[g] దాని మాంసం
తినకూడదు; అయితే ఆ ఎద్దు యజమానికి శిక్ష
పడదు. 29 ఒకవేళ ఆ ఎద్దుకు పొడిచే అల
వాటు ఉండి, ఆ విషయం గురించి దాని యజమా
నిని హెచ్చరించినా అతను దాన్ని అదుపులో ఉంచ
కపోవడంవల్ల అది ఒక పురుషుణ్ణి గానీ స్త్రీని
గానీ చంపితే, ఆ ఎద్దును రాళ్లతో కొట్టి చంపాలి;
దాని యజమానికి కూడా మరణశిక్ష విధించాలి.
30 అతని మీద ఏదైనా నష్టపరిహారం* మోప
బడితే, అతను తన మీద మోపబడినదంతా తన
ప్రాణ విమోచన వెలగా చెల్లించాలి. 31 అది
ఒక వ్యక్తి కుమారుణ్ణి గానీ కూతుర్ని గానీ
పొడిస్తే, అప్పుడు కూడా ఆ ఎద్దు యజమా
నికి ఈ న్యాయనిర్ణయం ప్రకారమే చేయాలి.
32 ఒకవేళ ఆ ఎద్దు ఒక దాసుడినో,
దాసురాలినో పొడిస్తే, అతను వాళ్ల యజమా
నికి 30 షెకెల్‌లు* చెల్లించాలి, ఆ ఎద్దును రాళ్లతో
కొట్టి చంపాలి.

33 “ఒకవేళ ఒక వ్యక్తి, ఒక గుంట మీదున్న
కప్పు తీసి లేదా గుంట తవ్వి దాన్ని మళ్లీ కప్పకపో
వడం వల్ల ఒక ఎద్దు గానీ గాడిద గానీ అందులో
పడిపోతే, 34 ఆ గుంట యజమాని నష్టపరి
హారం చెల్లించాలి.[a] అతను ఆ జంతువు యజ
మానికి దాన్ని చెల్లించాలి, చనిపోయిన
జంతువు అతనిది అవుతుంది. 35 ఒక వ్యక్తి
ఎద్దు ఇంకో వ్యక్తి ఎద్దును గాయపర్చడం వల్ల
అది చనిపోతే, వాళ్లు బ్రతికున్న ఎద్దును అమ్మి,
వచ్చిన డబ్బును ఇద్దరూ పంచుకోవాలి; చని
పోయిన జంతువును కూడా ఇద్దరూ పంచుకో
వాలి. 36 కానీ ఆ ఎద్దుకు పొడిచే అలవాటు
ఉందని తెలిసి కూడా దాని యజమాని దాన్ని
అదుపులో ఉంచకపోతే, అతను ఎద్దుకు ఎద్దు
నిచ్చి నష్టపరిహారం చెల్లించాలి; చనిపోయిన ఎద్దు
అతనిది అవుతుంది.

## 22

“ఒక వ్యక్తి, ఎద్దును గానీ గొర్రెను
గానీ దొంగిలించి దాన్ని వధిస్తే లేదా
అమ్మేస్తే, అతను ఆ ఎద్దుకు బదులుగా ఐదు
ఎద్దుల్ని, ఆ గొర్రెకు బదులుగా నాలుగు గొర్రెల్ని
నష్టపరిహారంగా చెల్లించాలి.[b]

2 (“ఒక దొంగ,[c] ఇంటికి కన్నం వేస్తుండగా
దొరికిపోయి, ప్రజలు కొట్టడంవల్ల అతను చని
పోతే, అతని విషయంలో రక్తాపరాధం ఉండదు.
3 కానీ సూర్యోదయం తర్వాత అలా జరిగితే,
అతని విషయంలో రక్తాపరాధం ఉంటుంది.)

“అతను నష్టపరిహారం చెల్లించాలి. ఇవ్వ
డానికి అతని దగ్గర ఏమీ లేకపోతే, అతను
దొంగిలించిన వాటికి నష్టపరిహారం చెల్లించడం

---

21:22 *అక్ష., “ఆమె పిల్లలు బయటికి వచ్చారు.” #లేదా “తీవ్రమైన హాని.” 21:30 *లేదా “విమోచన క్రయధనం.”

21:32 *అప్పట్లో ఒక షెకెల్ 11.4 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి.

---

**21వ అధ్యా.**
a ఆది 9:5, 6; లేవీ 24:17
b కీర్త 139:16; యిర్మీ 1:5
c నిర్గ 18:25, 26; ద్వితీ 16:18; ద్వితీ 17:8
d ఆది 9:6; లేవీ 24:17; సం 35:31; ప్రక 21:8
e లేవీ 24:20; మత్త 5:38
f ఎఫె 6:9; కొలొ 4:1
g ఆది 9:5; సం 35:33

**2వ వరుస**
a నిర్గ 22:6; నిర్గ 22:14; ద్వితీ 22:8

**22వ అధ్యా.**
b 2స 12:6; లూకా 19:8
c నిర్గ 20:15

కోసం అతన్ని అమ్మేయాలి. **4** అతను దొంగి
లించిన జంతువు, అది ఎద్దు గానీ, గాడిద గానీ,
గొర్రె గానీ అది అతని దగ్గర సజీవంగా దొరికితే,
అతను రెండింతలు నష్టపరిహారం చెల్లించాలి.

**5** “ఒక వ్యక్తి తన జంతువుల్ని మేపడానికి
పొలానికి గానీ, ద్రాక్షతోటకు గానీ తీసుకెళ్లి
వేరేవాళ్ల పొలంలో వాటిని మేయనిస్తే, అతను
తన పొలంలోని లేదా ద్రాక్షతోటలోని శ్రేష్ఠమైన
వాటితో నష్టపరిహారం చెల్లించాలి.

**6** “ఒకవేళ నిప్పు చెలరేగి, ముళ్లపొదలకు
అంటుకొని పనల్ని* గానీ, కోయని ధాన్యాన్ని
గానీ, పొలాన్ని గానీ కాల్చేస్తే, ఆ నిప్పును అంటిం
చిన వ్యక్తే కాలిపోయినవాటికి నష్టపరిహారం
చెల్లించాలి.

**7** “ఒక వ్యక్తి తన డబ్బును గానీ వస్తువుల్ని
గానీ తన పొరుగువాడి దగ్గర ఉంచినప్పుడు,
అతని ఇంట్లో నుండి అవి దొంగిలించబడి, దొంగ
దొరికితే, ఆ దొంగ రెండింతలు నష్టపరిహారం
చెల్లించాలి.[a] **8** ఒకవేళ ఆ దొంగ దొరకకపోతే,
ఆ ఇంటి యజమాని తన పొరుగువాడి వస్తు
వుల్ని తీసుకున్నాడో లేదో నిర్ధారించడానికి
అతన్ని సత్యదేవుని ముందుకు తీసుకురావాలి.[b]
**9** అన్యాయంగా సొంతం చేసుకునే వాటికి సంబం
ధించిన అన్ని వివాదాల విషయంలో, అది ఎద్దు
గురించైనా, గాడిద గురించైనా, గొర్రె గురించైనా,
వస్త్రం గురించైనా, పోయిన ఇంక దేని గురించైనా
అతను, ‘ఇది నాది!’ అని అంటే, దాని విష
యంలో ఆ ఇద్దరూ తమ వివాదాన్ని సత్యదేవుని
ముందుకు తీసుకురావాలి.[c] దేవుడు ఎవరినైతే
దోషిగా ప్రకటిస్తాడో ఆ వ్యక్తి తన పొరుగువాడికి
రెండింతలు నష్టపరిహారం చెల్లించాలి.[d]

**10** “ఒక వ్యక్తి తన గాడిదనైనా, ఎద్దు
నైనా, గొర్రెనైనా, వేరే ఏ పశువునైనా పొరుగు
వాడికి ఇచ్చి అతని దగ్గర ఉంచమన్నప్పుడు
అది చనిపోయినా, దెబ్బ తగిలి కుంటిదైనా,
ఎవరూ చూడనప్పుడు వేరేవాళ్లు దాన్ని తోలు
కెళ్లినా **11** వాళ్లిద్దరి మధ్య యెహోవా ముందు
ఒక ప్రమాణం జరగాలి. ఆ వ్యక్తి తన పొరు
గువాడి వస్తువుల మీద చెయ్యి వేయలేదని
ఒట్టేయాలి; వాటి యజమాని దాన్ని అంగీక
రించాలి. రెండో వ్యక్తి నష్టపరిహారం చెల్లిం
చాల్సిన అవసరంలేదు.[a] **12** కానీ ఆ జంతువు
అతని దగ్గర నుండి దొంగిలించబడితే, అతను
దాని యజమానికి నష్టపరిహారం చెల్లించాలి.
**13** ఒకవేళ క్రూరమృగం దాన్ని చీల్చేసి ఉంటే,
అందుకు రుజువుగా అతను దాన్ని తీసుకురా
వాలి. క్రూరమృగం చీల్చిన దానికి అతను నష్ట
పరిహారం చెల్లించాల్సిన అవసరం లేదు.

**14** “కానీ ఒక వ్యక్తి తన పొరుగువాడి
దగ్గర చేబదులుగా ఒక జంతువును అడిగి
తీసుకున్నాక, దాని యజమాని దాని దగ్గర
లేనప్పుడు అది కుంటిదైతే లేదా చనిపోతే,
దాన్ని తీసుకున్న వ్యక్తి నష్టపరిహారం చెల్లించాలి.
**15** దాని యజమాని దాని దగ్గర ఉంటే, అతను
నష్టపరిహారం చెల్లించాల్సిన అవసరం లేదు. ఒక
వేళ దాన్ని అద్దెకు తీసుకొని ఉంటే, అద్దె కోసం
ఇచ్చే డబ్బే నష్టపరిహారం అవుతుంది.

**16** “ఒకవేళ ఒక పురుషుడు నిశ్చితార్థం
కాని ఒక కన్యను ప్రలోభపెట్టి ఆమెతో పడు
కుంటే, ఆమె అతని భార్య అయ్యేలా అతను
ఆమె కోసం కన్యాశుల్కం చెల్లించాలి.[b] **17** ఒక
వేళ ఆమె తండ్రి ఆమెను అతనికి ఇవ్వడానికి
ఏమాత్రం ఒప్పుకోకపోతే, అతను కన్యాశుల్కం
లెక్క ప్రకారం డబ్బు చెల్లించాలి.

**18** “మంత్రగత్తెను బ్రతకనివ్వకూడదు.[c]

**19** “జంతువుతో పడుకునే వ్యక్తిని ఖచ్చితంగా
చంపేయాలి.[d]

**20** “యెహోవాకు తప్ప వేరే దేవుళ్లకు బలులు
అర్పించేవాళ్లను నాశనం చేయాలి.[e]

**21** “పరదేశితో చెడుగా వ్యవహరించ
కూడదు, అతన్ని అణచివేయకూడదు. ఎందు
కంటే ఐగుప్తు దేశంలో మీరు పరదేశులుగా నివ
సించారు.[f]

**22** “విధవరాల్ని గానీ తండ్రిలేని పిల్లల్ని*
గానీ బాధించకూడదు.[g] **23** నువ్వు వాళ్లను
ఎప్పుడైనా బాధించడం వల్ల వాళ్లు నాకు మొర
పెడితే, నేను తప్పకుండా వాళ్ల మొర వింటాను;[h]
**24** అప్పుడు నా కోపం రగులుకుంటుంది,

**22వ అధ్యా.**
a నిర్గ 22:4
b ద్వితీ 16:18; ద్వితీ 19:17
c ద్వితీ 16:18; ద్వితీ 25:1
d నిర్గ 22:4

**2వ వరుస**
a లేవీ 6:2-5
b ద్వితీ 22:28, 29
c లేవీ 20:6; ద్వితీ 18:10-12; గల 5:20; ప్రక 22:15
d లేవీ 18:23; ద్వితీ 27:21
e 1కొ 10:20
f లేవీ 19:33, 34; ద్వితీ 10:19
g యాకో 1:27
h యాకో 5:4

22:6 *లేదా “ధాన్యపు వెన్నుల కట్టల్ని.”

22:22 *లేదా “అనాథల్ని.”

నేను కత్తితో మిమ్మల్ని చంపుతాను; అప్పుడు మీ భార్యలు విధవరాళ్లు అవుతారు, మీ పిల్లలు తండ్రిలేనివాళ్లు అవుతారు.

25 “నీతోపాటు నివసిస్తున్న నా ప్రజల్లోని పేదవాళ్లలో ఎవరికైనా నువ్వు అప్పు ఇస్తే, నువ్వు అతనికి వడ్డీ వ్యాపారిలా* ఉండకూడదు. అతని దగ్గర వడ్డీ వసూలు చేయకూడదు.[a]

26 “ఒకవేళ నువ్వు నీ పొరుగువాడి వస్త్రాన్ని తాకట్టుగా* తీసుకుంటే, సూర్యుడు అస్తమించేలోపు దాన్ని అతనికి తిరిగిచ్చేయాలి.
27 ఎందుకంటే, తన శరీరాన్ని కప్పుకోవడానికి అతని దగ్గర ఉన్న వస్త్రం అదొక్కటే; అది లేక పోతే అతను దేన్ని కప్పుకొని పడుకుంటాడు? అతను నాకు మొరపెట్టినప్పుడు నేను ఖచ్చితంగా వింటాను, ఎందుకంటే నేను కనికరం* గలవాణ్ణి.[b]

28 “నువ్వు దేవుణ్ణి గానీ నీ ప్రజల ప్రధానుణ్ణి* గానీ శపించకూడదు.#[c]

29 “నువ్వు నీ పంట సమృద్ధిలో నుండి, నీ తొట్ల* నుండి పొంగిపొర్లే దానిలో నుండి అర్పణలు తేవడానికి సంకోచించకూడదు.[d] నీ
కుమారుల్లో మొదటివాణ్ణి నాకివ్వాలి.[e] 30 నీ
ఎద్దు విషయంలో, నీ గొర్రె విషయంలో నువ్వు చేయాల్సింది ఏమిటంటే, అది పుట్టాక ఏడు రోజుల పాటు దాని తల్లితో ఉండాలి; ఎనిమిదో రోజున నువ్వు దాన్ని నాకివ్వాలి.

31 “మీరు నాకు పవిత్రమైన ప్రజలుగా ఉండాలి,[f] పొలంలో క్రూరమృగం చేత చీల్చబడిన దేని మాంసాన్నీ మీరు తినకూడదు.[g] దాన్ని కుక్కలకు పారేయాలి.

23 “నిజంకాని వార్తను నువ్వు ప్రచారం చేయకూడదు.[h] ద్రోహబుద్ధితో అన్యాయపు సాక్ష్యం చెప్పడం ద్వారా దుష్టుడికి సహ
కరించకు.[i] 2 చెడు చేయడానికి సమూహంతో
పాటు వెళ్లకూడదు. సమూహాన్ని సంతోషపెట్టాలనే ఉద్దేశంతో అబద్ధ సాక్ష్యం చెప్పి న్యాయాన్ని పక్కదారి పట్టించకూడదు. 3 పేద
వాడికి సంబంధించిన వివాదంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలి.[a]

4 “నీ శత్రువుకు చెందిన ఎద్దు గానీ గాడిద గానీ దారితప్పి తిరగడం నువ్వు చూస్తే, నువ్వు తప్పకుండా దాన్ని తీసుకెళ్లి అతనికి ఇవ్వాలి.[b]
5 నిన్ను ద్వేషించే వ్యక్తికి చెందిన గాడిద దాని బరువు కింద కూలబడి ఉండడం నువ్వు చూస్తే, దాన్ని పట్టించుకోకుండా వెళ్లిపోకూడదు. ఆ బరువును తీసేయడానికి నువ్వు తప్పకుండా అతనికి సహాయం చేయాలి.[c]

6 “నీ మధ్య ఉన్న పేదవాడి వివాదం విషయంలో తీర్పు జరుగుతున్నప్పుడు నువ్వు న్యాయాన్ని పక్కదారి పట్టించకూడదు.[d]

7 “అబద్ధ ఆరోపణ జోలికి వెళ్లొద్దు; నిర్దోషిని, నీతిమంతుణ్ణి చంపొద్దు. ఎందుకంటే దుష్టుణ్ణి నేను నీతిమంతునిగా ప్రకటించను.*[e]

8 “లంచం తీసుకోకూడదు, ఎందుకంటే అది స్పష్టంగా చూడగలిగేవాళ్లకు గుడ్డితనం కలిగిస్తుంది, నిజాయితీపరుల తీర్పుల్ని మార్చేస్తుంది.[f]

9 “పరదేశిని అణచివేయకూడదు. పరదేశిగా ఉంటే ఎలా అనిపిస్తుందో* మీకు తెలుసు. ఎందుకంటే, ఐగుప్తు దేశంలో మీరు పరదేశులుగా నివసించారు.

10 “ఆరు సంవత్సరాల పాటు నువ్వు నీ భూమిలో విత్తనాలు విత్తి, దాని పంట కూర్చుకోవాలి.[g] 11 కానీ ఏడో సంవత్సరం దాన్ని
సాగుచేయకుండా బీడుగా వదిలేయాలి. అప్పుడు దానిలో ఏమైనా పండితే, నీ మధ్య ఉన్న పేదవాళ్లు దాన్ని తింటారు, వాళ్లు తినగా మిగిలింది అడవి జంతువులు తింటాయి. నీ ద్రాక్షతోట విషయంలో, నీ ఒలీవ తోట విషయంలో కూడా నువ్వు ఇలాగే చేయాలి.

12 “ఆరు రోజులు నువ్వు పని చేయాలి; కానీ ఏడో రోజున నువ్వు విశ్రాంతి తీసుకోవాలి. దానివల్ల నీ ఎద్దు, నీ గాడిద కూడా విశ్రాంతి

22:25 *లేదా “అక్రమ వడ్డీ వసూలుచేసే వాడిలా.” 22:26 *లేదా “జామీనుగా.” 22:27 *లేదా “దయ.” 22:28 *లేదా “పరిపాలకుణ్ణి.” #లేదా “దూషించకూడదు.” 22:29 *అంటే, నూనె గానుగలు, ద్రాక్షతొట్లు.

23:7 *లేదా “దుష్టుణ్ణి నిర్దోషిగా విడుదల చేయను.” 23:9 *లేదా “పరదేశి జీవితం (ప్రాణం) ఎలా ఉంటుందో.”

22వ అధ్యా.
a లేవీ 25:35, 36; ద్వితీ 23:19; లూకా 6:34, 35
b ద్వితీ 10:18
c లేవీ 24:11, 14; ప్రస 10:20; అపొ 23:5
d 2కొ 9:7
e నిర్గ 13:2
f లేవీ 19:2; సం 15:40; 1పే 1:15
g లేవీ 22:3, 8

23వ అధ్యా.
h లేవీ 19:16
i ద్వితీ 19:18, 19; సామె 19:5

2వ వరుస
a లేవీ 19:15
b సామె 25:21; 1థె 5:15
c లూకా 6:27; రోమా 12:21
d ద్వితీ 16:19; 2ది 19:7
e సామె 17:15; రోమా 1:18; రోమా 2:6
f ప్రస 7:7
g లేవీ 25:3, 4

తీసుకుంటాయి; నీ దాసురాలి కుమారుడు, పర
దేశి సేదదీరుతారు.[a]
13 “నేను మీతో చెప్పిందంతా చేసేలా మీరు
జాగ్రత్తపడాలి.[b] వేరే దేవుళ్ల పేర్లను మీరు
పలకకూడదు; అవి మీ నోట వినిపించకూడదు.[c]
14 “సంవత్సరానికి మూడుసార్లు మీరు
నాకు పండుగ ఆచరించాలి.[d] 15 మీరు పుల
వని రొట్టెల పండుగ ఆచరించాలి.[e] నేను మీకు
ముందే ఆజ్ఞాపించినట్టు, అబీబు* నెలలో నియ
మిత సమయంలో ఏడురోజుల పాటు మీరు పుల
వని రొట్టెలు తింటారు.[f] ఎందుకంటే మీరు ఐగుప్తు
నుండి బయటికి వచ్చింది ఆ సమయంలోనే.
మీలో ఎవ్వరూ నా ముందు వట్టి చేతులతో
కనబడకూడదు.[g] 16 అంతేకాదు, మీరు కోత
పండుగ* కూడా ఆచరించాలి, మీరు పొలంలోని
మొదటి పంట కోసే సమయంలో దాన్ని ఆచరిం
చాలి;[h] అలాగే సమకూర్చే పండుగ# కూడా ఆచ
రించాలి; సంవత్సరం చివర్లో, అంటే పొలంలో
మీరు చేసిన కష్టానికి ఫలాలు కూర్చుకుంటు
న్నప్పుడు దాన్ని ఆచరించాలి.[i] 17 సంవత్స
రంలో మూడుసార్లు మీలోని పురుషులంతా
నిజమైన ప్రభువు అయిన యెహోవా ముందు కని
పించాలి.[j]
18 “నాకు అర్పించే బలుల రక్తంలో పులి
సిందేదీ కలపకూడదు. నా పండుగల్లో అర్పించే
కొవ్వును తెల్లారేవరకు ఉండనియ్యకూడదు.
19 “నీ భూమిలో మొదట పండిన ఫలాల్లో
శ్రేష్ఠమైనవాటిని నీ దేవుడైన యెహోవా మందిరా
నికి తీసుకురావాలి.[k]
“మేకపిల్లను దాని తల్లి పాలలో ఉడకబెట్ట
కూడదు.[l]
20 “దారిలో మిమ్మల్ని కాపాడడానికి, నేను
సిద్ధం చేసిన చోటుకు మిమ్మల్ని తీసుకురావ
డానికి నేను మీకు ముందుగా ఒక దేవ
దూతను పంపిస్తున్నాను.[m] 21 అతను చెప్పేది
శ్రద్ధగా వింటూ, అతని మాటకు లోబడండి.
అతని మీద తిరుగుబాటు చేయకండి, అతను మీ
తప్పుల్ని మన్నించడు;[a] ఎందుకంటే అతను నా
పేరున వస్తున్నాడు. 22 అయితే మీరు అతని
మాటకు జాగ్రత్తగా లోబడుతూ, నేను చెప్పిం
దంతా చేస్తే, మీ శత్రువులకు నేను విరోధిగా
ఉంటాను, మిమ్మల్ని వ్యతిరేకించేవాళ్లను వ్యతి
రేకిస్తాను. 23 ఎలాగంటే, నా దూత మీకు
ముందుగా వెళ్లి అమోరీయులు, హిత్తీయులు,
పెరిజ్జీయులు, కనానీయులు, హివ్వీయులు,
యెబూసీయులు ఉన్న చోటికి మిమ్మల్ని తీసు
కొస్తాడు; నేను వాళ్లను సమూలంగా నాశనం
చేస్తాను.[b] 24 మీరు వాళ్ల దేవుళ్లకు వంగి
నమస్కారం చేయకూడదు, వాటిని పూజిం
చడానికి అస్సలు ఒప్పుకోకూడదు, వాళ్ల పద్ధ
తుల్ని అనుకరించకూడదు.[c] బదులుగా మీరు
వాటిని కూల్చేయాలి, వాళ్ల పూజా స్తంభాల్ని
నలగ్గొట్టాలి.[d] 25 మీరు మీ దేవుడైన
యెహోవాను సేవించాలి,[e] అప్పుడు ఆయన మీ
ఆహారాన్ని, నీళ్లను దీవిస్తాడు.[f] నేను మీ
మధ్య నుండి అనారోగ్యాన్ని తీసేస్తాను.[g] 26 నీ
దేశంలో స్త్రీలకు గర్భస్రావం కలగదు, వాళ్లు
గొడ్రాళ్లుగా ఉండరు;[h] అంతేకాదు, నేను నీకు
దీర్ఘాయుష్షును* ఇస్తాను.
27 “మీరు అక్కడికి వెళ్లకముందే ఆ ప్రజలు
నేనంటే భయపడేలా చేస్తాను,[i] మీకు ఎదురయ్యే
ప్రజలందర్నీ నేను అయోమయంలో పడేస్తాను;
మీ శత్రువులందరూ మీ ముందు ఓడిపోయి పారి
పోయేలా* చేస్తాను.[j] 28 మీరు అక్కడికి వెళ్లక
ముందే వాళ్ల గుండెలు జారిపోయేలా చేస్తాను;*[k]
దానివల్ల హివ్వీయులు, కనానీయులు, హిత్తీ
యులు మీ ముందు నుండి పారిపోతారు.[l]
29 నేను ఒకే సంవత్సరంలో వాళ్లను మీ ముందు
నుండి వెళ్లగొట్టను; అలాచేస్తే దేశం నిర్జనమైపో
తుంది, దానివల్ల మీకు హానిచేసే అడవి జంతు
వుల సంఖ్య పెరిగిపోతుంది.[m] 30 కాబట్టి, మీ
సంఖ్య పెరిగి మీరు దేశాన్ని సొంతం చేసుకునే
వరకు నేను మెల్లమెల్లగా వాళ్లను మీ ముందు
నుండి వెళ్లగొడతాను.[n]

**23వ అధ్యా.**
a ద్వితీ 5:14
b ద్వితీ 4:9
c ద్వితీ 12:3; యెహో 23:6, 7
d ద్వితీ 16:16
e లేవీ 23:6; లూకా 22:7
f నిర్గ 12:18
g ద్వితీ 16:17
h సం 28:26; ద్వితీ 16:9, 10; అపొ 2:1
i ద్వితీ 16:13; నెహె 8:14; యోహా 7:2
j ద్వితీ 12:5, 6
k 1కొ 15:20
l ద్వితీ 14:21; సామె 12:10
m నిర్గ 14:19; సం 20:16

**2వ వరుస**
a సం 14:35; యెహో 24:19
b యెహో 5:13, 14; యెహో 24:8
c ద్వితీ 12:30; 2ది 33:2
d సం 33:52
e ద్వితీ 10:12; యెహో 22:5; మత్త 4:10
f ద్వితీ 7:13
g ద్వితీ 7:15
h ద్వితీ 7:14; ద్వితీ 28:4
i ద్వితీ 2:25; యెహో 2:9
j ద్వితీ 7:23, 24
k ద్వితీ 7:20; యెహో 2:11
l యెహో 24:11
m ద్వితీ 7:22
n ద్వితీ 9:4

23:15 *అనుబంధం B15 చూడండి. 23:16 *వారాల పండుగ లేదా పెంతెకొస్తు పండుగ అని కూడా అనేవాళ్లు. #పర్ణశాలల (గుడారాల) పండుగ అని కూడా అనేవాళ్లు.

23:26 *లేదా “పూర్తి ఆయుష్షును.” 23:27 *లేదా “మీకు వెన్ను చూపేలా.” 23:28 *లేదా “వాళ్లకు భయాందోళన కలిగిస్తాను” అయ్యుంటుంది.

31 “నేను ఎర్రసముద్రం దగ్గర నుండి ఫిలిష్తీ
యుల సముద్రం* వరకు, ఎడారి దగ్గర నుండి
నది# వరకు మీకు సరిహద్దు నియమిస్తాను;[a]
ఆ దేశంలో నివసించేవాళ్లను నేను మీ చేతికి
అప్పగిస్తాను, మీరు వాళ్లను మీ ముందు నుండి
వెళ్లగొడతారు.[b] 32 మీరు వాళ్లతో గానీ, వాళ్ల
దేవుళ్లతో గానీ ఒప్పందం చేసుకోకూడదు.[c]
33 నాకు విరోధంగా వాళ్లు మీతో పాపం చేయిం
చకుండా ఉండేలా, వాళ్లు మీ దేశంలో ఉండ
కూడదు. మీరు వాళ్ల దేవుళ్లను సేవిస్తే, అది తప్ప
కుండా మీకు ఉరిగా తయారౌతుంది.”[d]

24 తర్వాత ఆయన మోషేతో ఇలా
అన్నాడు: “నువ్వు, అహరోను,
నాదాబు, అబీహు,[e] అలాగే ఇశ్రాయేలు పెద్దల్లో
70 మంది యెహోవా దగ్గరికి ఎక్కివెళ్లి, కాస్త
దూరం నుండి వంగి నమస్కారం చేయండి.
2 మోషే ఒక్కడే యెహోవా దగ్గరికి వెళ్లాలి;
మిగతావాళ్లు దగ్గరికి వెళ్లకూడదు. అలాగే
ప్రజలు అతనితో పాటు పైకి వెళ్లకూడదు.”[f]

3 అప్పుడు మోషే ప్రజల దగ్గరికి వచ్చి
యెహోవా చెప్పిన మాటలన్నీ, న్యాయనిర్ణయా
లన్నీ వాళ్లకు చెప్పాడు.[g] దానికి ప్రజలంతా ముక్త
కంఠంతో, “యెహోవా చెప్పిన మాటలన్నీ పాటిం
చడం మాకు ఇష్టమే” అన్నారు.[h] 4 కాబట్టి
మోషే యెహోవా చెప్పిన మాటలన్నీ రాసి
పెట్టాడు.[i] తర్వాత అతను ఉదయాన్నే లేచి ఆ
పర్వతం అడుగుభాగం దగ్గర ఒక బలిపీ
ఠాన్ని కట్టి, ఇశ్రాయేలు 12 గోత్రాలకు సూచ
నగా 12 స్తంభాల్ని నిలబెట్టాడు. 5 తర్వాత
అతను ఇశ్రాయేలీయుల్లో నుండి కొందరు యువ
కుల్ని ఎంచుకున్నాడు; వాళ్లు యెహోవాకు
దహనబలుల్ని అర్పించారు, అలాగే సమాధాన
బలులుగా[j] ఎద్దుల్ని అర్పించారు. 6 అప్పుడు
మోషే సగం రక్తాన్ని గిన్నెల్లోకి తీసుకొని,
ఇంకో సగం రక్తాన్ని బలిపీఠం మీద చిలకరిం
చాడు. 7 తర్వాత అతను ఒప్పంద పుస్త
కాన్ని తీసుకొని దానిలో ఉన్న విషయాల్ని ప్రజ
లకు బిగ్గరగా చదివి వినిపించాడు.[k] అప్పుడు
వాళ్లు, “యెహోవా చెప్పిందంతా చేయడం మాకు
ఇష్టమే, మేము లోబడి ఉంటాం” అన్నారు.[a]
8 కాబట్టి మోషే ఆ రక్తాన్ని తీసుకొని ప్రజల
మీద చిలకరించి,[b] “ఈ రక్తం, ఈ మాటలన్ని
టికీ అనుగుణంగా యెహోవా మీతో చేసిన ఒప్పం
దాన్ని అమల్లోకి తెస్తుంది” అన్నాడు.[c]

9 మోషే, అహరోను, నాదాబు, అబీహు,
అలాగే ఇశ్రాయేలు పెద్దల్లో 70 మంది పర్వతం
మీదికి ఎక్కివెళ్లి, 10 ఇశ్రాయేలు దేవుణ్ణి
చూశారు.[d] ఆయన కాళ్లకింద నీలం రాయితో
చేసిన గచ్చు లాంటిది ఉంది; అది ఆకాశమంత
స్వచ్ఛంగా ఉంది.[e] 11 ఆయన ఇశ్రాయేలీ
యుల్లోని ఆ ప్రముఖ పురుషులకు[f] ఏ హానీ చేయ
లేదు. వాళ్లు తింటూ, తాగుతూ ఉన్నప్పుడు సత్య
దేవుని దర్శనం చూశారు.

12 అప్పుడు యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: “నువ్వు పర్వతంమీదికి ఎక్కి నా దగ్గరికి
వచ్చి, అక్కడే ఉండు. వాళ్లకు బోధించడం కోసం
నేను రాసే నియమాలు, ఆజ్ఞలు ఉన్న రాతి పల
కల్ని నీకు ఇస్తాను.”[g] 13 కాబట్టి మోషే తన
సేవకుడైన యెహోషువను[h] తీసుకొని బయల్దే
రాడు, మోషే సత్యదేవుడు ఉన్న పర్వతం మీదికి
ఎక్కివెళ్లాడు.[i] 14 కానీ ఆ పెద్దలతో అతను
ఇలా చెప్పాడు: “మేము మీ దగ్గరికి వచ్చేవరకు
మా కోసం ఇక్కడే వేచివుండండి.[j] అహరోను,
హూరు[k] మీతోపాటే ఉన్నారు. కాబట్టి ఎవరి
కైనా వివాదం ఉంటే వాళ్లు ఆ ఇద్దరి దగ్గరికి
వెళ్లాలి.”[l] 15 తర్వాత మేఘం ఆ పర్వతాన్ని
కమ్ముతుండగా[m] మోషే ఆ పర్వతం మీదికి
ఎక్కాడు.

16 యెహోవా మహిమ[n] సీనాయి పర్వతం[o]
మీద అలాగే నిలిచివుంది, మేఘం ఆరురోజుల
పాటు ఆ పర్వతాన్ని కమ్మేసింది. ఆయన
ఏడో రోజున మేఘంలో నుండి మోషేను పిలి
చాడు. 17 దాన్ని చూస్తున్న ఇశ్రాయేలీ
యులకు యెహోవా మహిమ పర్వత శిఖరం మీద
దహిస్తున్న అగ్నిలా కనిపించింది. 18 తర్వాత
మోషే ఆ మేఘంలోకి ప్రవేశించి పర్వతం పైకి
ఎక్కివెళ్లాడు. మోషే 40 పగళ్లు, 40 రాత్రులు
ఆ పర్వతం మీద ఉన్నాడు.[p]

---

23:31 *అంటే, మధ్యధరా సముద్రం. #అంటే, యూఫ్రటీసు.

**23వ అధ్యా.**

a ఆది 15:18; యెహో 1:4; 1రా 4:21
b న్యా 1:4; న్యా 11:21
c నిర్గ 34:12; సం 25:1, 2; 2కొ 6:14
d యెహో 23:12, 13; న్యా 1:28

**24వ అధ్యా.**

e లేవీ 10:1
f నిర్గ 20:21; సం 12:8
g నిర్గ 21:1; ద్వితీ 4:1
h ద్వితీ 5:27; యెహో 24:22
i నిర్గ 34:27; ద్వితీ 31:9
j లేవీ 3:1; లేవీ 7:11
k ద్వితీ 31:11; అపొ 13:15

**2వ వరుస**

a నిర్గ 19:8
b హెబ్రీ 12:24
c హెబ్రీ 9:18-20
d యోహా 1:18
e యెహె 1:26; ప్రక 4:3
f నిర్గ 24:1
g ద్వితీ 5:22
h సం 11:28
i నిర్గ 24:2
j నిర్గ 32:1
k నిర్గ 17:10
l నిర్గ 18:25, 26
m నిర్గ 19:9
n నిర్గ 16:10; లేవీ 9:23; సం 16:42
o నిర్గ 19:11
p నిర్గ 34:28; ద్వితీ 9:9

**25** తర్వాత యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: **2** “నా కోసం కానుకలు
తీసుకురమ్మని ఇశ్రాయేలు ప్రజలకు చెప్పు;
కానుక ఇచ్చేలా ఎవరి హృదయం వాళ్లను ప్రేరే
పిస్తుందో వాళ్ల దగ్గర మీరు నా కోసం కాను
కలు తీసుకోవాలి.[a] **3** మీరు వాళ్ల దగ్గర
వేటిని కానుకలుగా తీసుకోవాలంటే: బంగారం,[b]
వెండి,[c] రాగి,[d] **4** నీలంరంగు దారం, ఊదా
రంగు ఉన్ని,* ముదురు ఎరుపు దారం,# సన్నని
నార, మేక వెంట్రుకలు, **5** ఎర్రరంగు అద్దిన
పొట్టేలు తోళ్లు, సముద్రవత్సల* తోళ్లు, తుమ్మ
చెక్క,[e] **6** దీపాల కోసం నూనె,[f] అభిషేక
తైలంలో[g] అలాగే పరిమళ ధూపద్రవ్యంలో కల
పడానికి సాంబ్రాణి,[h] **7** ఏఫోదులో,[i] వక్షప
తకంలో[j] పెట్టడానికి సులిమాని రాళ్లు, ఇతర
రంగురాళ్లు. **8** వాళ్లు నా కోసం ఒక పవిత్ర
మైన స్థలాన్ని నిర్మించాలి, అక్కడ నేను వాళ్లమధ్య
నివసిస్తాను.*[k] **9** దాన్ని, అంటే గుడారాన్నీ,
దాని వస్తువులన్నిటినీ నేను నీకు చూపిస్తున్న
నమూనా ప్రకారం ఉన్నదున్నట్టు చేయాలి.[l]

**10** “వాళ్లు తుమ్మ చెక్కతో ఒక మందసం
తయారుచేయాలి; దాని పొడవు రెండున్నర
మూరలు,* వెడల్పు ఒకటిన్నర మూరలు, ఎత్తు
ఒకటిన్నర మూరలు ఉండాలి.[m] **11** తర్వాత
నువ్వు దానికి స్వచ్ఛమైన బంగారు రేకు
తొడగాలి.[n] దాని లోపల, బయట దాన్ని
తొడగాలి; దాని చుట్టూ బంగారంతో అంచును
తయారుచేయాలి.[o] **12** ఆ మందసం కోసం
నువ్వు నాలుగు బంగారు ఉంగరాలు పోతపోసి,
దాని నాలుగు కాళ్లకు పైన వాటిని అంటించాలి;
ఒకవైపు రెండు ఉంగరాలు, ఇంకోవైపు రెండు
ఉంగరాలు ఉండేలా అంటించాలి. **13** అలాగే
నువ్వు తుమ్మ చెక్కతో కర్రలు తయారుచేసి,
వాటికి బంగారు రేకు తొడగాలి.[p] **14** మంద
సాన్ని మోసుకెళ్లడం కోసం ఆ కర్రల్ని మందసం
రెండు వైపుల ఉన్న ఉంగరాల్లో పెట్టాలి. **15** ఆ
కర్రలు మందసం ఉంగరాల్లో అలాగే ఉండి
పోతాయి; వాటిని బయటికి తీయకూడదు.[a]
**16** నువ్వు ఆ మందసంలో నేను నీకిచ్చే రాతి
పలకల్ని* పెట్టాలి.[b]

**17** “ఆ మందసానికి నువ్వు స్వచ్ఛమైన
బంగారంతో ఒక మూత తయారుచేయాలి; దాని
పొడవు రెండున్నర మూరలు, వెడల్పు ఒకటి
న్నర మూరలు ఉండాలి.[c] **18** అలాగే, నువ్వు
రెండు బంగారు కెరూబుల్ని తయారుచేయాలి;
వాటిని ఆ మూత రెండు కొనల మీద సుత్తితో
మలచాలి.*[d] **19** ఆ కెరూబుల్ని మూత రెండు
కొనల మీద తయారుచేయాలి; ఈ కొన మీద ఒక
కెరూబు, ఆ కొన మీద ఒక కెరూబు ఉండాలి.
**20** ఆ కెరూబుల రెండు రెక్కలు పైకి విప్పి
ఉండాలి, అవి వాటి రెక్కలతో ఆ మూతను
కప్పాలి,[e] ఆ కెరూబులు ఎదురెదురుగా ఉండాలి.
వాటి ముఖాలు మూత వైపు తిరిగి ఉండాలి.
**21** నువ్వు ఆ మూతను[f] మందసం మీద పెట్టాలి;
ఆ మందసంలో నేను నీకిచ్చే రాతి పలకల్ని*
ఉంచాలి. **22** అక్కడ నేను నీకు కనిపించి,
ఆ మూత మీద నుండి నీతో మాట్లాడతాను.[g]
సాక్ష్యపు మందసం మీదున్న కెరూబుల మధ్య
నుండి నేను నీతో మాట్లాడతాను, నువ్వు ఇశ్రా
యేలీయులకు ఇవ్వాల్సిన ఆజ్ఞలన్నిటినీ నీకు
తెలియజేస్తాను.

**23** “అలాగే నువ్వు తుమ్మ చెక్కతో ఒక బల్ల[h]
తయారుచేయాలి. దాని పొడవు రెండు మూరలు,
వెడల్పు ఒక మూర, ఎత్తు ఒకటిన్నర మూరలు
ఉండాలి.[i] **24** నువ్వు దానికి స్వచ్ఛమైన
బంగారు రేకు తొడిగి, బల్ల చుట్టూ బంగారంతో
అంచును తయారుచేయాలి. **25** అలాగే దాని
చుట్టూ బెత్తెడు* వెడల్పు ఉండే పట్టీ చేయాలి,
ఆ పట్టీ చుట్టూ బంగారంతో అంచును చేయాలి.
**26** నువ్వు దాని కోసం నాలుగు బంగారు ఉంగ
రాలు చేసి, బల్లకు నాలుగు కాళ్లు అంటించిన
చోట వాటిని తగిలించాలి. **27** బల్లను మోసు
కెళ్లే కర్రల్ని పట్టివుంచడానికి ఆ ఉంగరాలు పట్టీకి

**25వ అధ్యా.**
a 1ది 28:9; 2కొ 9:7
b నిర్గ 38:24
c నిర్గ 38:25
d నిర్గ 38:29
e నిర్గ 36:20
f నిర్గ 27:20
g నిర్గ 30:23-25
h నిర్గ 30:34, 35
i నిర్గ 28:6
j నిర్గ 28:15
k 1రా 6:13; హెబ్రీ 9:11
l 1ది 28:12; అపొ 7:44; హెబ్రీ 8:5; హెబ్రీ 9:9
m నిర్గ 37:1-5
n హెబ్రీ 9:4
o నిర్గ 30:1, 3
p నిర్గ 30:1, 5

**2వ వరుస**
a 1రా 8:8
b నిర్గ 31:18; నిర్గ 40:20; 1రా 8:9; హెబ్రీ 9:4
c నిర్గ 37:6-9
d 1స 4:4; హెబ్రీ 9:5
e 1రా 8:7; 1ది 28:18
f నిర్గ 40:20; హెబ్రీ 9:4, 5
g నిర్గ 30:6; లేవీ 16:2; సం 7:89; న్యా 20:27; కీర్త 80:1
h నిర్గ 40:22; లేవీ 24:6; సం 3:30, 31; హెబ్రీ 9:2
i నిర్గ 37:10-15

**25:4** *లేదా “ఎరుపు-ఊదారంగు కలగలిసిన రంగు అద్దిన ఉన్ని.” #ఈ దారానికి వేసే రంగు, కాక్కస్ అనే సూక్ష్మజీవి నుండి వస్తుంది. **25:5** *అంటే, సీల్ అనే సముద్ర జీవి. **25:8** *లేదా “గుడారంలో నివసిస్తాను.” **25:10** *అప్పట్లో ఒక మూర 44.5 సెంటీమీటర్లతో (17.5 అంగుళాలతో) సమానం. అనుబంధం B14 చూడండి.

**25:16, 21** *లేదా “సాక్ష్యంగా ఉండే రాతి పలకల్ని.” **25:18** *లేదా “నకిషీ పనిగా చేయాలి.” **25:25** *దాదాపు 7.4 సెంటీమీటర్లు (2.9 అంగుళాలు). అనుబంధం B14 చూడండి.

దగ్గరగా ఉండాలి. **28** నువ్వు తుమ్మ చెక్కతో
కర్రలు తయారుచేసి వాటికి బంగారు రేకు
తొడగాలి, ఆ కర్రలతో బల్లను మోసుకెళ్లాలి.

**29** “అలాగే నువ్వు దాని పళ్లేలను, గిన్నెల్ని,
కూజాల్ని, పానీయార్పణ పాత్రల్ని స్వచ్ఛమైన
బంగారంతో తయారుచేయాలి.[a] **30** నువ్వు ఆ
బల్ల మీద సముఖపు రొట్టెలు* ఉంచాలి, అవి
నా ముందు ఎప్పుడూ ఉండాలి.[b]

**31** “అలాగే నువ్వు స్వచ్ఛమైన బంగారంతో
ఒక దీపస్తంభం[c] చేయాలి. దాన్ని నువ్వు సుత్తితో
మలచాలి. దాని అడుగుభాగాన్ని, కాండాన్ని,
కొమ్మల్ని, కలశాల్ని, మొగ్గల్ని, పువ్వుల్ని ఒకే
బంగారు ముక్కతో తయారుచేయాలి, దేన్నీ
విడిగా చేయకూడదు.[d] **32** ఆ దీపస్తంభం
పక్కల నుండి ఆరు కొమ్మలు బయటికి వస్తాయి;
మూడు కొమ్మలు ఒకవైపు నుండి, మూడు
కొమ్మలు ఇంకోవైపు నుండి వస్తాయి. **33** ఒక
జట్టు కొమ్మల మీద బాదం పువ్వు ఆకారంలో
మూడు కలశాలు ఉంటాయి; ఆ కలశాల మధ్య
ఒక మొగ్గ, ఒక పువ్వు ఉండేలా తయారుచే
యాలి. అలాగే రెండో జట్టు కొమ్మల మీద
కూడా బాదం పువ్వు ఆకారంలో మూడు
కలశాలు ఉంటాయి; ఆ కలశాల మధ్య
ఒక మొగ్గ, ఒక పువ్వు ఉండేలా తయారుచే
యాలి. దీపస్తంభం కాండం నుండి ఆరు
కొమ్మలు ఈ విధంగా బయటికి రావాలి.
**34** దీపస్తంభం కాండం మీద బాదం పువ్వు ఆకా
రంలో నాలుగు కలశాలు ఉంటాయి; ఆ కల
శాల మధ్య ఒక మొగ్గ, ఒక పువ్వు ఉండేలా
తయారుచేయాలి. **35** కాండం నుండి మొద
లయ్యే మొదటి రెండు కొమ్మల కింద ఒక మొగ్గ,
తర్వాతి రెండు కొమ్మల కింద ఒక మొగ్గ, ఆ
తర్వాతి రెండు కొమ్మల కింద ఒక మొగ్గ ఉంటుంది.
కాండం నుండి మొదలయ్యే ఆరు కొమ్మలకు అలా
ఉండాలి. **36** మొగ్గలు, కొమ్మలు, అలాగే
దీపస్తంభమంతా స్వచ్ఛమైన, సాగగొట్టిన ఒకే
బంగారు ముక్కతో చేయాలి.[e] **37** నువ్వు
దానికోసం ఏడు దీపాల్ని చేయాలి, వాటిని
వెలిగించినప్పుడు అవి ఆ దీపస్తంభం ముందుభా
గంలో వెలుగును ఇస్తాయి.[a] **38** దాని
పట్టుకార్లను, నిప్పు పాత్రల్ని స్వచ్ఛమైన బంగా
రంతో చేయాలి.[b] **39** దీపస్తంభాన్ని, ఈ వస్తు
వులన్నిటినీ ఒక తలాంతు* స్వచ్ఛమైన బంగా
రంతో తయారుచేయాలి. **40** పర్వతం మీద
నీకు చూపించిన నమూనా ప్రకారమే వాటిని
తయారుచేసేలా చూసుకో.[c]

**26** “పేనిన సన్నని నారతో, నీలం
రంగు దారంతో, ఊదారంగు ఉన్నితో,
ముదురు ఎరుపు దారంతో తయారైన పది తెరలు
ఉపయోగించి నువ్వు గుడారాన్ని[d] తయారు
చేయాలి. వాటిమీద కెరూబుల[e] రూపాల్ని
బుట్టాపనిగా* చేయాలి.[f] **2** ఒక్కో తెర 28
మూరల* పొడవు, 4 మూరల వెడల్పు ఉండాలి.
తెరలన్నీ ఒకే కొలతలో ఉండాలి.[g] **3** ఐదు
తెరల్ని ఒకదానికొకటి జతచేసి తెరల వరుస
తయారుచేయాలి, మిగతా ఐదు తెరల్ని కూడా
అలాగే జతచేసి ఇంకో తెరల వరుస తయారు
చేయాలి. **4** ఒక తెరల వరుస చివర్లో నీలం
రంగు దారంతో ఉంగరాలు చేయాలి, ఇంకో తెరల
వరుస చివర్లో కూడా దాన్ని జతచేసే వైపు అలాగే
చేయాలి. **5** ఒక తెరల వరుసకు 50 ఉంగ
రాలు, ఇంకో తెరల వరుస చివర్లో 50 ఉంగ
రాలు చేయాలి; వాటిని జతచేసే చోట అవి
ఒకదానికొకటి ఎదురెదురుగా ఉండేలా చేయాలి.
**6** అలాగే నువ్వు 50 బంగారు కొక్కేలు చేసి,
ఆ తెరల వరుసల్ని ఆ కొక్కేలతో జతచేయాలి.
అప్పుడు గుడారమంతా ఒక్కటిగా ఉంటుంది.[h]

**7** “అలాగే గుడారం మీద కప్పడానికి నువ్వు
మేక వెంట్రుకలతో తెరలు చేయాలి.[i] మొత్తం 11
తెరలు చేయాలి.[j] **8** ఒక్కో తెర 30 మూరల
పొడవు, 4 మూరల వెడల్పు ఉండాలి. 11 తెరలూ
ఒకే కొలతలో ఉండాలి. **9** నువ్వు ఐదు
తెరల్ని ఒకటిగా జతచేయాలి, అలాగే మిగతా
ఆరు తెరల్ని ఒకటిగా జతచేయాలి. ఆరో తెరను
గుడారం ముందుభాగంలో మడవాలి. **10** ఒక

**25వ అధ్యా.**
a నిర్గ 37:16; సం 4:7; 1రా 7:48, 50
b లేవీ 24:5, 6; 1స 21:6; 1ది 9:32; 2ది 13:11; మత్త 12:4
c నిర్గ 40:24; 1రా 7:48, 49; హెబ్రీ 9:2
d నిర్గ 37:17-24
e సం 8:4

**2వ వరుస**
a నిర్గ 30:8; లేవీ 24:2, 3; సం 8:2; 2ది 13:11
b సం 4:9
c నిర్గ 39:42; సం 8:4; అపొ 7:44; హెబ్రీ 8:5

**26వ అధ్యా.**
d హెబ్రీ 8:5; హెబ్రీ 9:9, 11
e ఆది 3:24; కీర్త 99:1
f నిర్గ 36:8-13
g సం 4:25
h నిర్గ 39:33, 34
i నిర్గ 35:26
j నిర్గ 36:14-18

**25:30** *లేదా “సన్నిధి రొట్టెలు.”

**25:39** *అప్పట్లో ఒక తలాంతు 34.2 కిలోలతో సమానం. అనుబంధం B14 చూడండి. **26:1** *అంటే, ఎంబ్రాయిడరీ. **26:2** *అప్పట్లో ఒక మూర 44.5 సెంటీమీటర్లతో (17.5 అంగుళాలతో) సమానం. అనుబంధం B14 చూడండి.

తెరల వరుస చివర్లో ఉన్న తెర అంచున 50 ఉంగ
రాలు, ఇంకో తెరల వరుస చివర్లో ఉన్న తెర
అంచున, అంటే వాటిని జతచేసే చోట 50 ఉంగ
రాలు చేయాలి. **11** అలాగే నువ్వు 50 రాగి
కొక్కేలు చేసి, వాటిని ఆ ఉంగరాల్లో పెట్టి తెరల్ని
ఒకటి చేయాలి. అప్పుడు అదంతా కలిపి గుడారా
నికి ఒక్కటే కప్పు అవుతుంది. **12** తెరల్లో మిగి
లిన భాగం గుడారం మీదుగా వేలాడుతుంది.
దానిలో సగం, గుడారం వెనక భాగం మీదుగా
వేలాడుతుంది. **13** ఆ తెరల పొడవులో మిగి
లిన భాగం గుడారం ఈ వైపు ఒక మూర, ఆ వైపు
ఒక మూర వేలాడుతూ దాన్ని కప్పుతుంది.

**14** “అలాగే, ఎర్రరంగు అద్దిన పొట్టేలు
తోళ్లతో నువ్వు గుడారం కోసం ఒక కప్పు చేయాలి.
దానిమీద కప్పడానికి సముద్రవత్సల* తోళ్లతో
ఇంకొక కప్పు చేయాలి.[a]

**15** “అంతేకాదు, గుడారం కోసం నువ్వు
తుమ్మ చెక్కతో నిటారుగా ఉండే చట్రాలు*[b]
చేయాలి.[c] **16** ప్రతీ చట్రం పొడవు పది
మూరలు, వెడల్పు ఒకటిన్నర మూరలు ఉండాలి.
**17** ప్రతీ చట్రానికి రెండు కుసులు ఉండాలి,
అవి ఒకదానికొకటి సమాంతరంగా ఉండాలి.
గుడారం చట్రాలన్నిటినీ నువ్వు ఇలాగే చేయాలి.
**18** గుడారం దక్షిణం వైపు కోసం నువ్వు 20
చట్రాలు చేయాలి.

**19** “ఆ 20 చట్రాల కింద ఉంచడానికి నువ్వు
40 వెండి దిమ్మలు తయారుచేయాలి.[d] ఒక
చట్రానికి ఉండే రెండు కుసుల కోసం రెండు
దిమ్మలు, దాని తర్వాత వచ్చే ప్రతీ చట్రానికి ఉండే
రెండు కుసుల కోసం రెండు దిమ్మలు చేయాలి.[e]
**20** గుడారం ఇంకో వైపు కోసం, అంటే దాని
ఉత్తరం వైపు కోసం 20 చట్రాలు చేయాలి.
**21** అలాగే ఆ చట్రాల కోసం 40 వెండి దిమ్మలు
కూడా చేయాలి. ఒక చట్రంకోసం రెండు దిమ్మలు,
దాని తర్వాత వచ్చే ప్రతీ చట్రం కోసం రెండు
దిమ్మలు చేయాలి. **22** గుడారం వెనక భాగం
కోసం, అంటే పడమటి వైపు కోసం ఆరు చట్రాలు
చేయాలి.[f] **23** అలాగే, గుడారం వెనక భాగం
రెండు మూలల్లో నిలబెట్టడానికి నువ్వు రెండు
చట్రాలు చేయాలి. **24** ఈ చట్రాలకు ఉండే
రెండు చెక్కలు కింది నుండి పైవరకు, అంటే
పైన మొదటి ఉంగరంతో జతచేయబడే వరకు
ఉండాలి. రెండో మూలన ఉండే చట్రాన్ని
కూడా ఇలాగే చేయాలి. ఈ రెండు చట్రాలు
గుడారం రెండు మూలలకు ఆధారంగా ఉంటాయి.
**25** నువ్వు ఎనిమిది చట్రాలు, వాటికోసం 16
వెండి దిమ్మలు చేయాలి. ఒక చట్రం కోసం రెండు
దిమ్మలు, దాని తర్వాత వచ్చే ప్రతీ చట్రం కోసం
రెండు దిమ్మలు చేయాలి.

**26** “అలాగే నువ్వు తుమ్మ చెక్కతో అడ్డ
కర్రలు చేయాలి. గుడారం ఒకవైపున ఉన్న
చట్రాల కోసం ఐదు అడ్డకర్రలు,[a] **27** గుడారం
ఇంకోవైపున ఉన్న చట్రాల కోసం ఐదు అడ్డ
కర్రలు, అలాగే గుడారం పడమటి వైపున ఉన్న
చట్రాల కోసం, అంటే గుడారం వెనక భాగం కోసం
ఐదు అడ్డకర్రలు చేయాలి. **28** చట్రాల మధ్య
భాగం మీదుగా వెళ్లే అడ్డకర్ర మాత్రం ఒక చివరి
నుండి ఇంకో చివరి వరకు ఉండాలి.

**29** “నువ్వు ఆ చట్రాలకు బంగారు రేకు
తొడగాలి.[b] అడ్డకర్రలు పెట్టడానికి బంగారంతో
వాటికి ఉంగరాలు చేయాలి. అడ్డకర్రలకు కూడా
బంగారు రేకు తొడగాలి. **30** పర్వతం మీద
నీకు చూపించిన నమూనా ప్రకారం నువ్వు గుడా
రాన్ని నిలబెట్టాలి.[c]

**31** “అలాగే నువ్వు నీలంరంగు దారంతో,
ఊదారంగు ఉన్నితో, ముదురు ఎరుపు దారంతో,
పేనిన సన్నని నారతో ఒక తెరను[d] చేయాలి.
దానిమీద కెరూబుల్ని బుట్టాపనిగా చేయాలి.
**32** తుమ్మ చెక్కతో తయారుచేసి బంగారు రేకు
తొడిగిన నాలుగు స్తంభాల మీద ఆ తెరను వేలా
డదీయాలి. వాటి కొక్కేల్ని బంగారంతో చేయాలి.
ఆ స్తంభాల్ని నాలుగు వెండి దిమ్మల మీద నిల
బెట్టాలి. **33** నువ్వు ఆ తెరను కొక్కేల కింద
వేలాడదీసి, సాక్ష్యపు మందసాన్ని[e] తెర లోపలికి
తీసుకురావాలి. ఆ తెర పవిత్ర స్థలాన్ని,[f] అతి
పవిత్ర స్థలాన్ని వేరుచేస్తుంది.[g] **34** అలాగే,
అతి పవిత్రస్థలంలో ఉన్న సాక్ష్యపు మందసం మీద
నువ్వు మూత పెట్టాలి.

**35** “అంతేకాదు, నువ్వు ఆ తెర బయట
బల్లను ఉంచాలి, దాని ఎదురుగా గుడారం దక్షిణం

**26వ అధ్యా.**
a నిర్గ 36:19
b సం 4:29, 31
c నిర్గ 36:20-23
d సం 3:36
e నిర్గ 36:24-26
f నిర్గ 36:27-30

**2వ వరుస**
a నిర్గ 36:31-33
b నిర్గ 12:35, 36; నిర్గ 36:34
c నిర్గ 19:3; నిర్గ 25:9; అపొ 7:44; హెబ్రీ 8:5
d నిర్గ 36:35, 36; లూకా 23:45; హెబ్రీ 6:19; హెబ్రీ 9:3; హెబ్రీ 10:19, 20
e 1రా 8:6
f నిర్గ 40:22, 26
g నిర్గ 40:21; లేవీ 16:2; 1రా 8:6; హెబ్రీ 9:2-4; హెబ్రీ 9:12, 24

**26:14** *అంటే, సీల్ అనే సముద్ర జీవి. **26:15** *లేదా “ఫ్రేములు.”

వైపున దీపస్తంభాన్ని[a] పెట్టాలి; బల్లను ఉత్తరం
వైపున ఉంచాలి. **36** నువ్వు గుడారపు ప్రవేశ
ద్వారం కోసం నీలంరంగు దారం, ఊదారంగు
ఉన్ని, ముదురు ఎరుపు దారం, పేనిన సన్నని
నార ఉపయోగించి ఒక తెరను అల్లాలి.[b]
**37** అలాగే నువ్వు తెర కోసం తుమ్మ చెక్కతో
ఐదు స్తంభాలు చేసి వాటికి బంగారు రేకు తొడ
గాలి. వాటి కొక్కేల్ని బంగారంతో చేయాలి. ఆ
స్తంభాల కోసం ఐదు రాగి దిమ్మల్ని పోత
పోయాలి.

**27** “నువ్వు తుమ్మ చెక్కతో ఒక బలి
పీఠం చేయాలి;[c] దాని పొడవు ఐదు
మూరలు,* వెడల్పు ఐదు మూరలు ఉండాలి.
ఆ బలిపీఠం చతురస్ర ఆకారంలో ఉండాలి, దాని
ఎత్తు మూడు మూరలు ఉండాలి.[d] **2** నువ్వు
బలిపీఠం నాలుగు మూలల్లో కొమ్ములు[e] తయా
రుచేయాలి; ఆ కొమ్ములు బలిపీఠంలో భాగమై
ఉండాలి. నువ్వు బలిపీఠానికి రాగి రేకు
తొడగాలి.[f] **3** దాని బూడిదను* తీసేయ
డానికి బాల్చీల్ని, పారల్ని, గిన్నెల్ని, ముళ్ల గరి
టల్ని, నిప్పు పాత్రల్ని తయారుచేయాలి; దాని
పాత్రలన్నిటినీ రాగితో చేయాలి.[g] **4** అలాగే
బలిపీఠం కోసం ఒక రాగి జల్లెడ తయారుచే
యాలి; దాని నాలుగు మూలల్లో నాలుగు రాగి
ఉంగరాలు చేయాలి. **5** నువ్వు ఆ జల్లెడను
బలిపీఠం అంచు కింద పెట్టాలి, అది బలిపీఠం
లోపల మధ్యభాగం వరకు ఉంటుంది. **6** బలి
పీఠం కోసం తుమ్మ చెక్కతో కర్రలు చేసి, వాటికి
రాగి రేకు తొడగాలి. **7** బలిపీఠాన్ని మోస్తు
న్నప్పుడు ఆ కర్రలు దానికి రెండువైపుల ఉండేలా
వాటిని ఉంగరాల్లో పెట్టాలి.[h] **8** నువ్వు ఆ బలి
పీఠాన్ని పలకలతో ఖాళీ పెట్టెలా తయారుచే
యాలి. పర్వతం మీద నేను నీకు చూపించినట్టే
దాన్ని చేయాలి.[i]

**9** “అలాగే నువ్వు గుడారానికి ప్రాంగణం
ఏర్పాటుచేయాలి.[j] ప్రాంగణం దక్షిణం వైపు,
పేనిన సన్నని నారతో తయారుచేసిన వేలాడే
తెరలు ఉంటాయి. అవి 100 మూరల పొడవు
ఉంటాయి.[a] **10** దానికి 20 స్తంభాలు, 20 రాగి
దిమ్మలు ఉంటాయి. ఆ స్తంభాల కొక్కేల్ని,
వాటిని కలిపే ఉంగరాల్ని వెండితో చేయాలి.
**11** ప్రాంగణం ఉత్తరం వైపు కూడా 100 మూరల
పొడవున వేలాడే తెరలు ఉంటాయి. దానికి 20
స్తంభాలు, 20 రాగి దిమ్మలు ఉంటాయి. ఆ
స్తంభాల కొక్కేల్ని, వాటిని కలిపే ఉంగరాల్ని
వెండితో చేయాలి. **12** పడమటి వైపున, అంటే
ప్రాంగణం వెడల్పున 50 మూరల వరకు వేలాడే
తెరలు ఉంటాయి. వాటికి పది స్తంభాలు, పది
దిమ్మలు ఉంటాయి. **13** తూర్పు వైపున, అంటే
సూర్యుడు ఉదయించే వైపున ప్రాంగణం వెడల్పు
50 మూరలు ఉండాలి. **14** ద్వారానికి కుడి
పక్కన 15 మూరల పొడవున వేలాడే తెరలు
ఉంటాయి. వాటికి మూడు స్తంభాలు, మూడు
దిమ్మలు[b] ఉంటాయి. **15** ద్వారానికి ఎడమ
పక్కన కూడా 15 మూరల పొడవున వేలాడే
తెరలు ఉంటాయి. వాటికి మూడు స్తంభాలు,
మూడు దిమ్మలు ఉంటాయి.

**16** “ప్రాంగణ ప్రవేశ ద్వారానికి 20 మూరల
తెర ఉండాలి. ఆ తెరను నీలంరంగు దారం,
ఊదారంగు ఉన్ని, ముదురు ఎరుపు దారం,
పేనిన సన్నని నారతో అల్లాలి.[c] దానికి
నాలుగు స్తంభాలు, నాలుగు దిమ్మలు[d] ఉండాలి.
**17** ప్రాంగణం చుట్టూ ఉండే స్తంభాలన్నిటికీ వెండి
కట్లను, వెండి కొక్కేల్ని చేయాలి. కానీ వాటి
దిమ్మల్ని రాగితో చేయాలి.[e] **18** ప్రాంగణం
పొడవు 100 మూరలు,[f] వెడల్పు 50 మూరలు,
ఎత్తు 5 మూరలు ఉండాలి. దాన్ని పేనిన సన్నని
నారతో చేయాలి. దాని దిమ్మల్ని రాగితో చేయాలి.
**19** గుడారపు సేవలో ఉపయోగించే పాత్రలన్ని
టినీ, వస్తువులన్నిటినీ, దాని మేకుల్ని, అలాగే
ప్రాంగణం మేకులన్నిటినీ రాగితో చేయాలి.[g]

**20** “దీపాలు ఎప్పుడూ మండుతూ వెలు
గిచ్చేలా వాటి కోసం స్వచ్ఛమైన, దంచితీసిన
ఒలీవ నూనె తెమ్మని నువ్వు ఇశ్రాయేలీ
యుల్ని ఆజ్ఞాపించాలి.[h] **21** ప్రత్యక్ష గుడా
రంలో, సాక్ష్యపు మందసం[i] దగ్గరున్న తెర
బయట, యెహోవా ముందు సాయంత్రం నుండి
ఉదయం వరకు దీపాలు మండుతూ ఉండేలా[j]

---

**27:1** *అప్పట్లో ఒక మూర 44.5 సెంటీమీటర్లతో (17.5 అంగుళాలతో) సమానం. అనుబంధం B14 చూడండి. **27:3** *లేదా “కొవ్వు బూడిదను,” అంటే, బలి ఇచ్చే జంతువుల కొవ్వులో నానిన బూడిద.

**26వ అధ్యా.**
a లేవీ 24:2, 3; 1రా 7:48, 49
b నిర్గ 36:37, 38

**27వ అధ్యా.**
c నిర్గ 40:29; 2ది 4:1; హెబ్రీ 13:10
d నిర్గ 38:1-7
e లేవీ 4:25
f 1రా 8:64
g 1రా 7:45
h సం 4:14, 15
i నిర్గ 25:40; 1ది 28:12; అపొ 7:44; హెబ్రీ 8:5
j నిర్గ 40:8; 1రా 6:36

**2వ వరుస**
a నిర్గ 38:9-15
b నిర్గ 39:33, 40
c నిర్గ 35:25
d నిర్గ 38:18, 19
e నిర్గ 38:17
f నిర్గ 27:9
g నిర్గ 38:20; సం 3:36, 37
h నిర్గ 39:33, 37; లేవీ 24:1-3
i నిర్గ 26:33; నిర్గ 40:3; హెబ్రీ 9:2, 3
j నిర్గ 30:8

అహరోను, అతని కుమారులు ఏర్పాటుచేయాలి. ఇది ఇశ్రాయేలీయులు తరతరాలు పాటించాల్సిన శాశ్వత శాసనం.[a]

**28** “నాకు యాజకులుగా సేవచేసేలా నువ్వు ఇశ్రాయేలీయుల్లో నుండి నీ అన్న అహరోనును,[b] అతని కుమారులైన[c] నాదాబు, అబీహు,[d] ఎలియాజరు, ఈతామారులను[e] నీ దగ్గరికి పిలిపించాలి.[f] **2** నువ్వు నీ అన్న అహరోను కోసం పవిత్ర వస్త్రాలు తయారుచేయాలి; అవి అతనికి ఘనతను, అలంకారాన్ని తీసుకొస్తాయి.[g] **3** ఎవరికైతే పనిలో నైపుణ్యం ఉందో, ఎవరిలోనైతే నేను తెలివిని నింపానో[h] వాళ్లందరితో నువ్వు మాట్లాడాలి; అహరోను నాకు యాజకుడిగా సేవచేసేలా, అతన్ని పవిత్రపర్చడం కోసం వాళ్లు అతని వస్త్రాల్ని తయారుచేస్తారు.

**4** “వాళ్లు తయారు చేయాల్సినవి ఏమిటంటే: ఒక వక్షపతకం,[i] ఒక ఏఫోదు,[j] చేతుల్లేని నిలువుటంగీ,[k] బుట్టాపనిగా* తయారుచేసిన చొక్కా, ఒక తలపాగా,[l] ఒక దట్టీ;[m] నీ అన్న అహరోను నాకు యాజకుడిగా సేవచేసేలా వాళ్లు అతని కోసం, అతని కుమారుల కోసం ఈ పవిత్ర వస్త్రాల్ని తయారుచేయాలి. **5** నైపుణ్యం ఉన్న పనివాళ్లు బంగారం, నీలంరంగు దారం, ఊదారంగు ఉన్ని, ముదురు ఎరుపు దారం, సన్నని నార ఉపయోగించి వాటిని తయారుచేస్తారు.

**6** “వాళ్లు ఏఫోదును బంగారం, నీలంరంగు దారం, ఊదారంగు ఉన్ని, ముదురు ఎరుపు దారం, పేనిన సన్నని నార ఉపయోగించి బుట్టాపనిగా తయారుచేయాలి.[n] **7** దానికి రెండు భుజం ముక్కలు చేసి వాటిని దాని రెండు అంచులకు జతచేయాలి. **8** ఏఫోదును దాని స్థానంలో కదలకుండా పట్టివుంచడం కోసం, దానికి జత చేసి కుట్టే దట్టీని*[o] కూడా బంగారం, నీలంరంగు దారం, ఊదారంగు ఉన్ని, ముదురు ఎరుపు దారం, పేనిన సన్నని నార ఉపయోగించే అల్లాలి.

**9** “అలాగే నువ్వు రెండు సులిమాని రాళ్లు[p] తీసుకొని, వాటిమీద ఇశ్రాయేలు కుమారుల పేర్లను[a] చెక్కాలి. **10** ఆరు పేర్లను ఒక రాయి మీద, మిగిలిన ఆరు పేర్లను ఇంకో రాయి మీద చెక్కాలి; వాళ్లు పుట్టిన క్రమంలో ఆ పేర్లను చెక్కాలి. **11** రాళ్లను చెక్కే పనివాడు, ముద్రమీద చెక్కినట్టుగా ఇశ్రాయేలు కుమారుల పేర్లను ఆ రెండు రాళ్ల మీద చెక్కాలి.[b] తర్వాత వాటిని బంగారు జవల్లో పొదగాలి. **12** ఆ రెండు రాళ్లు ఇశ్రాయేలు కుమారులకు జ్ఞాపకార్థ రాళ్లుగా ఉండేలా వాటిని ఏఫోదు పైనున్న రెండు భుజం ముక్కల మీద పెట్టాలి.[c] అహరోను యెహోవా ముందు తన రెండు భుజం ముక్కల మీద వాళ్ల పేర్లను జ్ఞాపకార్థంగా మోయాలి. **13** నువ్వు బంగారు జవలు తయారుచేయాలి, **14** అలాగే స్వచ్ఛమైన బంగారంతో, తాడును పేనినట్టు రెండు గొలుసుల్ని పేనాలి;[d] తాడులా పేనిన ఆ గొలుసుల్ని జవలకు అంటించాలి.[e]

**15** “న్యాయనిర్ణయ వక్షపతకాన్ని[f] బుట్టాపనివాడితో తయారు చేయించాలి. ఏఫోదును చేసినట్టే బంగారం, నీలంరంగు దారం, ఊదారంగు ఉన్ని, ముదురు ఎరుపు దారం, పేనిన సన్నని నారతో దాన్ని తయారుచేయాలి.[g] **16** దాన్ని అడ్డంగా మడతపెట్టినప్పుడు, అది జేనడు* పొడవు, జేనడు వెడల్పు ఉన్న చతురస్రంలా ఉండాలి. **17** నువ్వు దానిలో నాలుగు వరుసల్లో రాళ్లను పొదగాలి. మొదటి వరుసలో మాణిక్యం, పుష్యరాగం, మరకతం ఉండాలి; **18** రెండో వరుసలో లేత నీలం రాయి, నీలం రాయి, సూర్యకాంతపు రాయి ఉండాలి; **19** మూడో వరుసలో లెషెము రాయి,* మలచబడిన రాయి,# ఊదారంగు రాయి ఉండాలి; **20** నాలుగో వరుసలో లేతపచ్చ రాయి, సులిమాని రాయి, పచ్చ రాయి ఉండాలి. వాటిని బంగారు జవల్లో పొదగాలి. **21** ఇశ్రాయేలు 12 మంది కుమారుల్లో ఒక్కొక్కరి పేరుకు ఒక్కో రాయి. ప్రతీ రాయి పైన ముద్రమీద చెక్కినట్టు ఒక పేరును చెక్కాలి, ఒక్కో పేరు 12 గోత్రాల్లో ఒకదాన్ని సూచిస్తుంది.

**22** “నువ్వు వక్షపతకం పైన స్వచ్ఛమైన బంగారంతో చేసిన తాళ్లలాంటి గొలుసుల్ని

---

**28:4** *అంటే, ఎంబ్రాయిడరీ. **28:8** *లేదా “అల్లిన దట్టీని.”

**28:16** *దాదాపు 22.2 సెంటీమీటర్లు (8.75 అంగుళాలు). అనుబంధం B14 చూడండి. **28:19** *ఇది గుర్తుతెలియని ఒక మణి. #లేదా “అగేటు.”

---

**27వ అధ్యా.**
a సం 18:23

**28వ అధ్యా.**
b హెబ్రీ 5:4
c నిర్గ 6:23
d లేవీ 10:1; సం 26:61
e నిర్గ 38:21; లేవీ 10:16; 1ది 24:2
f లేవీ 8:2; హెబ్రీ 5:1
g నిర్గ 29:5; లేవీ 8:7
h నిర్గ 31:6; నిర్గ 36:1
i నిర్గ 39:8, 15; లేవీ 8:8
j నిర్గ 39:2
k నిర్గ 39:22
l నిర్గ 39:27, 28; నిర్గ 39:30, 31; లేవీ 8:9
m నిర్గ 39:27, 29; లేవీ 8:7
n నిర్గ 39:2-5
o నిర్గ 29:5
p నిర్గ 35:5, 9; నిర్గ 35:27

**2వ వరుస**
a నిర్గ 1:1-4
b నిర్గ 39:6, 14
c నిర్గ 39:7
d నిర్గ 39:15
e నిర్గ 39:18
f నిర్గ 28:30; లేవీ 8:8; సం 27:21
g నిర్గ 39:8-14

పేనాలి.[a] **23** అలాగే వక్షపతకం కోసం రెండు బంగారు ఉంగరాలు చేసి, వక్షపతకం రెండు చివర్లలో వాటిని ఉంచాలి. **24** నువ్వు ఆ రెండు బంగారు తాళ్లను వక్షపతకం చివర్లలో ఉన్న రెండు ఉంగరాల గుండా దూర్చాలి. **25** ఆ రెండు తాళ్ల రెండు చివర్లను ఏఫోదు ముందు భాగంలో భుజం ముక్కల మీదున్న రెండు జవల గుండా దూర్చాలి. **26** అలాగే రెండు బంగారు ఉంగరాలు చేసి వాటిని వక్షపతకం లోపలి అంచు రెండు చివర్లలో తగిలించాలి, అవి ఏఫోదుకు ఎదురుగా ఉండాలి.[b] **27** నువ్వు ఏఫోదు ముందుభాగంలో ఇంకో రెండు బంగారు ఉంగరాలు చేయాలి. వాటిని రెండు భుజం ముక్కల కింద, దట్టీ ఏఫోదును అంటుకునే చోటుకు దగ్గర్లో, దట్టీకి కాస్త పైన పెట్టాలి.[c] **28** వక్షపతకం కదలకుండా దాని స్థానంలో ఉండేలా, ఒక నీలంరంగు తాడుతో వక్షపతకం ఉంగరాల్ని ఏఫోదు ఉంగరాలకు కట్టాలి. అప్పుడు వక్షపతకం ఏఫోదు మీద, దట్టీ పైన కదలకుండా ఉంటుంది.

**29** “అహరోను పవిత్ర స్థలంలోకి వచ్చేటప్పుడు, ఎల్లప్పుడూ యెహోవా ముందు జ్ఞాపకార్థంగా ఉండేలా తన ఛాతి* పైనున్న న్యాయనిర్ణయ వక్షపతకం మీద ఇశ్రాయేలు కుమారుల పేర్లను మోయాలి. **30** అలాగే నువ్వు ఊరీము, తుమ్మీము*[d] అనేవాటిని న్యాయనిర్ణయ వక్షపతకంలో పెట్టాలి; అహరోను యెహోవా ముందుకు వచ్చేటప్పుడు అవి అతని ఛాతి మీద ఉండాలి; ఇశ్రాయేలీయులకు న్యాయం తీర్చే ఈ సాధనాలను అహరోను ఎల్లప్పుడూ యెహోవా ముందు తన ఛాతి పైన మోయాలి.

**31** “ఏఫోదు లోపల వేసుకునే చేతుల్లేని నిలువుటంగీని పూర్తిగా నీలంరంగు దారంతో చేయాలి.[e] **32** తలను దూర్చడం కోసం దాని పైభాగం మధ్యలో ఒక రంధ్రం చేయాలి. ఆ రంధ్రం కవచానికి ఉండే రంధ్రంలా ఉండాలి. దాని చుట్టూ మగ్గం పనివాడు అంచును తయారుచేయాలి; అప్పుడది చిరిగిపోకుండా ఉంటుంది. **33** నిలువుటంగీ అంచు చుట్టూ నీలంరంగు దారంతో, ఊదారంగు ఉన్నితో, ముదురు ఎరుపు దారంతో దానిమ్మ పండ్లను తయారుచేయాలి; అలాగే వాటి మధ్యలో బంగారంతో గంటలు చేయాలి. **34** ఒక బంగారు గంట, ఒక దానిమ్మ పండు; ఒక బంగారు గంట, ఒక దానిమ్మ పండు అలా నిలువుటంగీ అంచు చుట్టూ చేయాలి. **35** అహరోను సేవ చేసే సమయంలో, అతను పవిత్రమైన స్థలంలో యెహోవా ముందుకు వెళ్తున్నప్పుడు, బయటికి వస్తున్నప్పుడు దాని శబ్దం వినిపించి అతను చనిపోకుండా ఉండేలా[a] అతను దాన్ని వేసుకోవాలి.

**36** “నువ్వు స్వచ్ఛమైన బంగారంతో మెరిసే రేకు తయారుచేసి, ముద్రమీద చెక్కినట్టు దానిపైన ఈ మాటలు చెక్కాలి: ‘పవిత్రత యెహోవాకు చెందుతుంది.’[b] **37** నువ్వు ఒక నీలంరంగు దారంతో దాన్ని తలపాగాకు కట్టాలి;[c] అది తలపాగా ముందుభాగంలో ఎప్పటికీ అలా ఉండాలి. **38** అది అహరోను నుదుటి మీద ఉంటుంది. పవిత్రమైన వాటి విషయంలో, అంటే ఇశ్రాయేలీయులు పవిత్రమైన కానుకలుగా అర్పించడానికి పక్కకు తీసిన వాటి విషయంలో ఎవరైనా తప్పు చేస్తే అహరోను ఆ బాధ్యతను భరిస్తాడు.[d] వాళ్లు యెహోవా ముందు ఆమోదం పొందేలా, అది ఎప్పటికీ అతని నుదుటి మీద ఉండాలి.

**39** “నువ్వు సన్నని నారతో బుట్టాపనిగా ఒక చొక్కాను, అలాగే సన్నని నారతో ఒక తలపాగాను చేయాలి; అంతేకాదు ఒక దట్టీని అల్లాలి.[e]

**40** “అలాగే నువ్వు అహరోను కుమారుల కోసం చొక్కాలను, దట్టీలను, తలపాగాలను చేయాలి.[f] అవి వాళ్లకు ఘనతను, అలంకారాన్ని తీసుకొస్తాయి.[g] **41** నువ్వు నీ అన్న అహరోనుకు, అతని కుమారులకు వాటిని తొడిగి, వాళ్లను అభిషేకించి,[h] ప్రతిష్ఠించి,*[i] పవిత్రపర్చాలి. అప్పుడు వాళ్లు నాకు యాజకులుగా సేవచేస్తారు. **42** అలాగే వాళ్ల మర్మాంగాల్ని కప్పడానికి వాళ్లకోసం నారతో లాగుల్ని* తయారుచేయాలి.[j] అవి తుంటి దగ్గర నుండి తొడల వరకు ఉండాలి. **43** ప్రత్యక్ష గుడా

**28:29** *అక్ష., “గుండె.” **28:30** *పదకోశం చూడండి.

**28:41** *లేదా “వాళ్ల చేతుల్ని అధికారంతో నింపి.” **28:42** *లేదా “లోదుస్తుల్ని.”

**28వ అధ్యా.**
a నిర్గ 39:15-18
b నిర్గ 39:19-21
c నిర్గ 28:8; లేవీ 8:7
d లేవీ 8:8; సం 27:21; ద్వితీ 33:8; 1స 28:6; ఎజ్రా 2:62, 63
e నిర్గ 39:22-26; లేవీ 8:7

**2వ వరుస**
a లేవీ 16:2; సం 18:7
b నిర్గ 39:30, 31; లేవీ 8:9; 1ది 16:29; 1పే 1:16
c నిర్గ 29:6
d లేవీ 22:9; సం 18:1
e నిర్గ 39:27-29
f లేవీ 8:13
g నిర్గ 28:2
h నిర్గ 29:4, 7; నిర్గ 30:30; అపో 10:38; 2కొ 1:21
i నిర్గ 29:8, 9; లేవీ 8:33; సం 3:2, 3
j లేవీ 6:10

రంలోకి వస్తున్నప్పుడు లేదా పవిత్ర స్థలంలో
సేవ చేయడానికి బలిపీఠం దగ్గరికి వెళ్తున్న
ప్పుడు అపరాధులై చనిపోకుండా ఉండేలా అహ
రోను, అతని కుమారులు వాటిని వేసుకోవాలి.
ఇది అతను, అతని తర్వాత అతని సంతానం*
ఎప్పటికీ పాటించాల్సిన శాసనం.

**29** "వాళ్లు నాకు యాజకులుగా సేవ
చేసేలా వాళ్లను పవిత్రపర్చడానికి
నువ్వు ఇలా చేయాలి: ఒక కోడెదూడను, ఏ దోషం
లేని రెండు పొట్టేళ్లను[a] తీసుకోవాలి. **2** అలాగే
పులవని రొట్టెను, పులవని పిండితో చేసి నూనె
కలిపిన భక్ష్యాల్ని,* పులవని పిండితో చేసి నూనె
పూసిన అప్పడాల్ని తీసుకోవాలి. వాటిని నువ్వు
మెత్తని గోధుమ పిండితో చేయాలి. **3** నువ్వు
వాటిని గంపలో పెట్టి, గంపతోపాటు ఆ కోడెదూ
డను, రెండు పొట్టేళ్లను నా ముందుకు తీసుకు
రావాలి.[b]

**4** "నువ్వు అహరోనును, అతని కుమా
రుల్ని ప్రత్యక్ష గుడారపు ప్రవేశ ద్వారం[c] దగ్గరికి
తీసుకొచ్చి వాళ్లకు నీళ్లతో స్నానం చేయించాలి.[d]
**5** తర్వాత నువ్వు ఆ వస్త్రాల్ని[e] తీసుకొని
అందులోని చొక్కాను, ఏఫోదు లోపల వేసుకునే
చేతుల్లేని నిలువుటంగీని, ఏఫోదును, వక్షపత
కాన్ని అహరోనుకు తొడిగి, ఆ ఏఫోదు కదల
కుండా ఉండేలా దాని దట్టీని* అతని నడుము
చుట్టూ కట్టాలి.[f] **6** అలాగే అతని తలమీద
తలపాగా పెట్టి, సమర్పణకు గుర్తుగా ఉన్న
పవిత్రమైన బంగారు రేకును* దానిమీద కట్టాలి.[g]
**7** అలాగే, అభిషేక తైలాన్ని[h] తీసుకొని అతని
తలమీద పోసి అతన్ని అభిషేకించాలి.[i]

**8** "తర్వాత అతని కుమారుల్ని ముందుకు
తీసుకొచ్చి, వాళ్లకు చొక్కాలు తొడిగి,[j] **9** అహ
రోనుకు, అతని కుమారులకు నడుము చుట్టూ
దట్టీలు కట్టాలి; అలాగే వాళ్లకు తలపాగాలు
పెట్టాలి. అప్పుడు యాజకత్వం వాళ్లదౌతుంది,
ఇది ఎప్పటికీ ఉండే శాసనం.[k] అహరోను, అతని
కుమారులు యాజకులుగా సేవ చేసేలా నువ్వు
వాళ్లను ఈ విధంగా ప్రతిష్ఠించాలి.*[l]

**10** "తర్వాత నువ్వు ఆ కోడెదూడను ప్రత్యక్ష
గుడారం ముందుకు తీసుకురావాలి, అప్పుడు
అహరోను, అతని కుమారులు దాని తలమీద
చేతులు ఉంచుతారు.[a] **11** నువ్వు ఆ కోడెదూ
డను ప్రత్యక్ష గుడారపు ప్రవేశ ద్వారం దగ్గర
యెహోవా ముందు వధించు.[b] **12** ఆ కోడె
దూడ రక్తంలో కొంచెం నీ వేలితో తీసుకొని
దాన్ని బలిపీఠం కొమ్ముల[c] మీద పూసి, మిగతా
రక్తమంతా బలిపీఠం అడుగుభాగం దగ్గర పోయి.[d]
**13** తర్వాత పేగుల మీదున్న కొవ్వంతటిని,[e]
కాలేయం మీదున్న కొవ్వును, రెండు మూత్రపిం
డాల్ని, వాటి మీదున్న కొవ్వును తీసుకొని బలి
పీఠం నుండి పొగ పైకిలేచేలా దాన్ని కాల్చాలి.[f]
**14** అయితే ఆ కోడెదూడ మాంసాన్ని, దాని
చర్మాన్ని, దాని పేడను పాలెం బయట కాల్చే
యాలి. ఇది పాపపరిహారార్థ బలి.

**15** "తర్వాత నువ్వు ఆ రెండు పొట్టేళ్లలో
ఒకదాన్ని తీసుకో. అప్పుడు అహరోను, అతని
కుమారులు దాని తలమీద చేతులు
ఉంచాలి.[g] **16** నువ్వు ఆ పొట్టేలును వధించి,
దాని రక్తాన్ని తీసుకొని, బలిపీఠం నాలుగు
వైపులా దాన్ని చిలకరించాలి.[h] **17** ఆ పొట్టే
లును ముక్కలుగా కోసి, దాని పేగుల్నీ కాళ్లనూ*
కడిగి,[i] ఆ ముక్కల్ని దాని తలతోపాటు చేర్చి
పెట్టు. **18** నువ్వు ఆ పొట్టేలు మొత్తాన్ని
తీసుకొని, బలిపీఠం నుండి పొగ పైకిలేచేలా
దాన్ని కాల్చాలి. అది యెహోవాకు దహనబలి,
ఇంపైన* సువాసన.[j] ఇది యెహోవాకు అగ్నితో
అర్పించే అర్పణ.

**19** "తర్వాత నువ్వు రెండో పొట్టేలును తీసు
కోవాలి. అప్పుడు అహరోను, అతని కుమారులు
దాని తలమీద చేతులు ఉంచాలి.[k] **20** నువ్వు
ఆ పొట్టేలును వధించి, దాని రక్తంలో కొంచెం
తీసుకొని అహరోను కుడిచెవి తమ్మెమీద, అతని
కుమారుల కుడిచెవుల తమ్మెలమీద, వాళ్ల కుడి
చేతి బొటనవేళ్ల మీద, వాళ్ల కుడికాళ్ల బొట
నవేళ్ల మీద దాన్ని పూయాలి; అలాగే, బలి
పీఠం నాలుగు వైపులా ఆ రక్తాన్ని చిలకరించాలి.
**21** తర్వాత బలిపీఠం మీదున్న రక్తంలో కొంచెం,

**29వ అధ్యా.**
a ద్వితీ 17:1
b లేవీ 8:26
c నిర్గ 26:36; లేవీ 8:2, 3
d లేవీ 8:6; హెబ్రీ 10:22
e నిర్గ 28:4; లేవీ 8:7; లేవీ 16:4
f నిర్గ 28:8
g నిర్గ 28:36; నిర్గ 39:30; లేవీ 8:9
h నిర్గ 30:23-25
i లేవీ 8:12; కీర్త 133:2; యెష 61:1; అపొ 10:38
j నిర్గ 28:40
k నిర్గ 28:1-3; నిర్గ 28:40, 43; నిర్గ 40:15
l నిర్గ 28:41

**2వ వరుస**
a లేవీ 8:14-17
b లేవీ 4:3
c నిర్గ 27:2
d లేవీ 4:7
e లేవీ 3:17
f లేవీ 4:8-10
g లేవీ 1:4; లేవీ 8:18-21
h హెబ్రీ 9:22
i లేవీ 1:13
j ఆది 8:21
k లేవీ 8:22-24

**28:43** *అక్ష., "విత్తనం." **29:2** *వడ ఆకారంలో ఉన్న రొట్టెలు. **29:5** *లేదా "అల్లిన దట్టీని." **29:6** *లేదా "పవిత్రమైన కిరీటాన్ని." **29:9** *లేదా "వాళ్ల చేతుల్ని అధికారంతో నింపాలి."

**29:17** *ఇది మోకాలు కింది భాగాన్ని సూచిస్తోంది. **29:18** *లేదా "శాంతపర్చే."

అభిషేక తైలంలో[a] కొంచెం తీసుకొని అహరోను, అతని వస్త్రాలు, అతని కుమారులు, వాళ్ల వస్త్రాలు పవిత్రంగా ఉండేలా వాటిని అతని మీద, అతని వస్త్రాల మీద, అతని కుమారుల మీద, వాళ్ల వస్త్రాల మీద చిమ్మాలి.[b]

**22** “తర్వాత నువ్వు ఆ పొట్టేలు కొవ్వును, దాని కొవ్విన తోకను, పేగుల మీదున్న కొవ్వును, కాలేయం మీదున్న కొవ్వును, రెండు మూత్రపిండాల్ని, వాటిమీద ఉన్న కొవ్వును,[c] దాని కుడి కాలును తీసుకో; ఎందుకంటే అది ప్రతిష్ఠాపన పొట్టేలు.[d] **23** అలాగే, యెహోవా ముందున్న పులవని రొట్టెల గంపలో నుండి ఒక గుండ్రటి రొట్టెను, నూనెతో వండిన ఒక భక్ష్యాన్ని,* ఒక అప్పడాన్ని తీసుకో. **24** నువ్వు వాటన్నిటినీ అహరోను చేతుల్లో, అతని కుమారుల చేతుల్లో ఉంచి, వాటిని అల్లాడించే అర్పణగా యెహోవా ఎదుట ముందుకు, వెనుకకు కదిలించాలి. **25** తర్వాత నువ్వు వాటిని వాళ్ల చేతుల్లో నుండి తీసుకొని యెహోవా ముందు బలిపీఠం మీద, దహనబలి పైన వాటిని కాల్చాలి; అది ఆయనకు ఇంపైన* సువాసన. ఇది యెహోవాకు అగ్నితో అర్పించే అర్పణ.

**26** “తర్వాత అహరోను కోసం అర్పించిన ప్రతిష్ఠాపన పొట్టేలు ఛాతి భాగాన్ని తీసుకొని[e] దాన్ని అల్లాడించే అర్పణగా యెహోవా ఎదుట ముందుకు, వెనుకకు కదిలించాలి; ఆ భాగం నీది అవుతుంది. **27** అహరోను కోసం, అతని కుమారుల కోసం అర్పించిన అల్లాడించే అర్పణలోని ఛాతి భాగాన్నీ, ప్రతిష్ఠాపన పొట్టేలు నుండి తీసుకొని అల్లాడించిన పవిత్ర భాగంలోని కాలునూ నువ్వు పవిత్రపర్చాలి.[f] **28** అది అహరోనుకు, అతని కుమారులకు చెందాలి; ఈ శాసనాన్ని ఇశ్రాయేలీయులు ఎప్పటికీ పాటించాలి. ఎందుకంటే అది పవిత్రమైన భాగం; అది ఇశ్రాయేలీయులు ఇవ్వాల్సిన పవిత్ర భాగం అవుతుంది.[g] అది వాళ్లు తమ సమాధాన బలుల్లో నుండి యెహోవాకు ఇచ్చే పవిత్రమైన భాగం.[h]

**29** “అహరోనుకు చెందిన పవిత్ర వస్త్రాల్ని[i] అతని తర్వాత అతని కుమారులు ఉపయోగిస్తారు;[a] వాళ్లు యాజకులుగా అభిషేకించబడి, ప్రతిష్ఠించబడినప్పుడు వాటిని ఉపయోగిస్తారు. **30** అతని తర్వాత అతని కుమారుల్లో ఎవరైతే యాజకుడు అయ్యి, పవిత్ర స్థలంలో సేవ చేయడానికి ప్రత్యక్ష గుడారంలోకి వస్తాడో అతను ఏడురోజుల పాటు వాటిని వేసుకుంటాడు.[b]

**31** “నువ్వు ప్రతిష్ఠాపన పొట్టేలును తీసుకొని, దాని మాంసాన్ని పవిత్రమైన చోట ఉడకబెట్టాలి.[c] **32** అహరోను, అతని కుమారులు ఆ పొట్టేలు మాంసాన్ని, ప్రత్యక్ష గుడారపు ప్రవేశ ద్వారం దగ్గరున్న గంపలోని రొట్టెను తింటారు.[d] **33** వాళ్లను యాజకులుగా ప్రతిష్ఠించి* పవిత్రపర్చడానికి వేటితోనైతే ప్రాయశ్చిత్తం చేశారో వాటిని వాళ్లు తినాలి. అయితే వేరేవాళ్లు# ఎవ్వరూ వాటిని తినకూడదు, ఎందుకంటే అవి పవిత్రమైనవి.[e] **34** ప్రతిష్ఠాపన బలి మాంసంలో, రొట్టెలో కొంచెమైనా ఉదయం వరకు మిగిలితే, ఆ మిగిలినదాన్ని నువ్వు అగ్నితో కాల్చేయాలి.[f] దాన్ని తినకూడదు, ఎందుకంటే అది పవిత్రమైనది.

**35** “నువ్వు అహరోనుకు, అతని కుమారులకు ఇలా చేయాలి. నేను నీకు ఆజ్ఞాపించిన వాటన్నిటి ప్రకారం చేయాలి. వాళ్లను యాజకులుగా ప్రతిష్ఠించడానికి* నువ్వు ఏడురోజులు తీసుకోవాలి.[g] **36** నువ్వు ప్రాయశ్చిత్తం కోసం పాపపరిహారార్థ బలిగా ఒక కోడెదూడను ప్రతీరోజు అర్పించాలి. అలాగే బలిపీఠం కోసం ప్రాయశ్చిత్తం చేసి పాపం నుండి దాన్ని శుద్ధీకరించాలి, అలాగే దాన్ని పవిత్రపర్చడానికి దాన్ని అభిషేకించాలి.[h] **37** బలిపీఠం కోసం ప్రాయశ్చిత్తం చేయడానికి నువ్వు ఏడురోజులు తీసుకోవాలి, అది అతి పవిత్రమైన బలిపీఠం అయ్యేలా దాన్ని పవిత్రపర్చాలి.[i] ఆ బలిపీఠాన్ని ముట్టుకునే ఏ వ్యక్తయినా పవిత్రంగా ఉండాలి.

**38** “నువ్వు బలిపీఠం మీద వీటిని అర్పించాలి: ఏడాది వయసున్న రెండు పొట్టేళ్లను ప్రతీ

**29వ అధ్యా.**
a నిర్గ 30:23-25
b లేవీ 8:30
c లేవీ 3:9, 10
d లేవీ 8:22; లేవీ 8:25-28
e లేవీ 8:29; కీర్త 99:6
f నిర్గ 29:22
g లేవీ 7:34; లేవీ 10:14
h లేవీ 7:11, 14
i నిర్గ 28:4

**2వ వరుస**
a సం 20:26
b లేవీ 8:35
c లేవీ 8:31
d 1కొ 9:13
e లేవీ 22:10; సం 3:10
f లేవీ 8:32
g లేవీ 8:4, 33
h నిర్గ 30:26, 28; లేవీ 8:11; సం 7:1
i నిర్గ 40:10

**29:23** *వడ ఆకారంలో ఉన్న రొట్టె. **29:25** *లేదా “శాంతపర్చే.”

**29:33** *లేదా “వాళ్ల చేతుల్ని అధికారంతో నింపి.” #లేదా “అపరిచితులు,” అంటే, అహరోను వంశస్థులు కానివాళ్లు. **29:35** *లేదా “వాళ్ల చేతుల్ని అధికారంతో నింపడానికి.”

రోజు అర్పించాలి, అలా ఎప్పటికీ చేయాలి.[a]
39 ఉదయం ఒక పొట్టేలును, సంధ్య వెలుగు
సమయంలో* ఒక పొట్టేలును అర్పించాలి.[b]
40 ఈఫా కొలతలో* పదోవంతు మెత్తని పిండిని
హిన్‌లో# నాలుగో వంతు దంచితీసిన నూనెతో
కలపాలి. దాన్నీ, అలాగే పానీయార్పణగా ఒక
హిన్‌లో నాలుగో వంతు ద్రాక్షారసాన్నీ తీసు
కొని మొదటి పొట్టేలుతో పాటు అర్పించాలి.
41 నువ్వు రెండో పొట్టేలును సంధ్య వెలుగు సమ
యంలో* అర్పించాలి. దాన్ని కూడా ఉదయం
అర్పించినట్టే ధాన్యార్పణ, పానీయార్పణలతో
పాటు అర్పించాలి. ఇది నువ్వు యెహోవాకు
అగ్నితో అర్పించే అర్పణ, ఇంపైన# సువాసన.
42 ఇది యెహోవా ముందు ప్రత్యక్ష గుడారపు
ప్రవేశ ద్వారం దగ్గర మీరు తరతరాలపాటు
క్రమంగా అర్పించాల్సిన దహనబలి. అక్కడ నేను
మీకు కనిపించి మీతో మాట్లాడతాను.[c]

43 "నేను అక్కడ ఇశ్రాయేలీయులకు కని
పిస్తాను, నా మహిమ వల్ల ఆ చోటు పవిత్ర
మౌతుంది.[d] 44 నేను ప్రత్యక్ష గుడారాన్ని,
బలిపీఠాన్ని పవిత్రపరుస్తాను; అలాగే నాకు యాజ
కులుగా సేవచేసేలా అహరోనును, అతని కుమా
రుల్ని పవిత్రపరుస్తాను.[e] 45 నేను ఇశ్రా
యేలు ప్రజల మధ్య నివసిస్తాను, నేను వాళ్ల
దేవుడిగా ఉంటాను.[f] 46 వాళ్లమధ్య నివసిం
చడానికి వాళ్లను ఐగుప్తు దేశం నుండి బయటికి
తీసుకొచ్చిన వాళ్ల దేవుడైన యెహోవాను నేనే
అని వాళ్లు తప్పకుండా తెలుసుకుంటారు.[g] నేను
వాళ్ల దేవుడైన యెహోవాను.

**30** "ధూపం వేయడానికి నువ్వు ఒక
వేదిక తయారుచేయాలి;[h] దాన్ని
తుమ్మ చెక్కతో తయారుచేయాలి.[i] 2 అది
చతురస్ర ఆకారంలో ఉండాలి; దాని పొడవు
ఒక మూర,* వెడల్పు ఒక మూర, ఎత్తు రెండు
మూరలు ఉండాలి. దాని కొమ్ములు దానిలో
భాగమై ఉండాలి, వాటిని విడిగా చేయకూడదు.[a]
3 నువ్వు ఆ వేదిక అంతటికీ, అంటే దాని పైభాగా
నికి, దాని నాలుగు పక్కలకు, దాని కొమ్ము
లకు స్వచ్ఛమైన బంగారు రేకు తొడగాలి; అలాగే
దాని చుట్టూ బంగారంతో అంచును చేయాలి.
4 ఆ అంచు కింద అటువైపు రెండు, ఇటు
వైపు రెండు బంగారు ఉంగరాలు చేయాలి; ఈ
ఉంగరాలు వేదికను మోయడానికి ఉపయోగించే
కర్రల్ని పట్టి ఉంచుతాయి. 5 ఆ కర్రల్ని తుమ్మ
చెక్కతో చేసి, వాటికి బంగారు రేకు తొడగాలి.
6 నువ్వు దాన్ని సాక్ష్యపు మందసం దగ్గరున్న తెర
ముందు,[b] నేను ఎక్కడైతే మిమ్మల్ని కలుసుకుం
టానో ఆ సాక్ష్యపు మందసం మీదున్న మూతకు
ఎదురుగా పెట్టాలి.[c]

7 "అహరోను[d] ప్రతీ ఉదయం దీపాల్ని[e]
చక్కబెట్టేటప్పుడు, ఆ వేదిక మీద నుండి పొగ
పైకిలేచేలా దానిమీద పరిమళ ధూపద్రవ్యం[f]
కాలుస్తాడు.[g] 8 అలాగే, అహరోను సంధ్య
వెలుగు సమయంలో* దీపాల్ని వెలిగించేటప్పుడు
కూడా ఆ ధూపం వేస్తాడు. ఇది మీరు తరత
రాలపాటు యెహోవా ముందు క్రమంగా అర్పిం
చాల్సిన ధూపార్పణ. 9 నువ్వు దానిమీద వేరే
ధూపాన్ని[h] గానీ, దహనబలిని గానీ, ధాన్యార్ప
ణను గానీ అర్పించకూడదు; అలాగే దానిమీద
పానీయార్పణను పోయకూడదు. 10 అహ
రోను సంవత్సరానికి ఒకసారి దాని కొమ్ముల
మీద ప్రాయశ్చిత్తం చేయాలి.[i] ప్రాయశ్చిత్తం
కోసం అర్పించే పాపపరిహారార్థ బలి రక్తంలో
కొంచెం తీసుకొని[j] అతను సంవత్సరానికి ఒక
సారి దానికి ప్రాయశ్చిత్తం చేస్తాడు. మీ తరతరాల
పాటు ఇలా జరగాలి. ఇది యెహోవాకు అతి
పవిత్రం."

11 తర్వాత యెహోవా మోషేతో ఇలా
చెప్పాడు: 12 "నువ్వు ఇశ్రాయేలీయుల
జనాభా లెక్క సేకరించే ప్రతీసారి,[k] వాళ్లలో ప్రతీ
ఒక్కరు తన ప్రాణ విమోచన కోసం ఆ
సమయంలో యెహోవాకు మూల్యం చెల్లించాలి.

**29వ అధ్యా.**
a 2ది 2:4; హెబ్రీ 7:27; హెబ్రీ 10:11
b సం 28:4-6
c నిర్గ 25:22; లేవీ 1:1; సం 17:4
d నిర్గ 40:34; సం 12:5; 1రా 8:11
e లేవీ 22:9
f నిర్గ 25:8; లేవీ 26:12; జెక 2:11; 2కొ 6:16
g నిర్గ 20:2

**30వ అధ్యా.**
h నిర్గ 40:5
i నిర్గ 37:25-28

**2వ వరుస**
a నిర్గ 27:1, 2; లేవీ 4:7
b నిర్గ 26:33; హెబ్రీ 9:3
c నిర్గ 25:22
d 1ది 23:13
e నిర్గ 27:20
f నిర్గ 30:34, 35
g సం 16:39, 40; 1స 2:27, 28; లూకా 1:9
h లేవీ 10:1; 2ది 26:18; యెహె 8:11, 12
i లేవీ 23:27; హెబ్రీ 9:7
j లేవీ 16:5, 6; లేవీ 16:18, 19
k నిర్గ 38:25; సం 1:2; 2స 24:10, 15

**29:39, 41; 30:8** *అక్ష., "రెండు సాయంత్రాల మధ్య." సూర్యుడు అస్తమించిన తర్వాత చీకటి పడడానికి ముందు ఉండే సమయాన్ని సూచిస్తుందని స్పష్టమౌతోంది. **29:40** *అప్పట్లో ఒక ఈఫా 22 లీటర్లతో (13 కిలోలతో) సమానం. అనుబంధం B14 చూడండి. #అప్పట్లో ఒక హిన్ 3.67 లీటర్లతో సమానం. అనుబంధం B14 చూడండి. **29:41** #లేదా "శాంతపర్చే."

**30:2** *దాదాపు 44.5 సెంటీమీటర్లు (17.5 అంగుళాలు). అనుబంధం B14 చూడండి.

వాళ్ల పేర్లు నమోదైనప్పుడు వాళ్ల మీదికి తెగులు
రాకుండా ఉండాలంటే వాళ్లు అలా చేయాలి.
**13** పేర్లు నమోదైన వాళ్లందరూ, పవిత్ర స్థల
షెకెల్[*] కొలమానం ప్రకారం[a] అర షెకెల్[#]
ఇవ్వాలి. ఒక షెకెల్ ఇరవై గీరాలతో[△]
సమానం. అర షెకెల్ అనేది యెహోవాకు ఇచ్చే
కానుక.[b] **14** 20 ఏళ్లు, అంతకన్నా ఎక్కువ
వయసు ఉండి తమ పేరు నమోదైన ప్రతీ
ఒక్కరు యెహోవాకు ఆ కానుక ఇవ్వాలి.[c]
**15** తమ ప్రాణాలకు ప్రాయశ్చిత్తం చేయడానికి
యెహోవాకు కానుక ఇస్తున్నప్పుడు, ధనికులు
అర షెకెల్[#] కన్నా ఎక్కువ ఇవ్వకూడదు, పేద
వాళ్లు అర షెకెల్ కన్నా తక్కువ ఇవ్వ
కూడదు. **16** ఇశ్రాయేలీయులు ప్రాయశ్చిత్తం
కోసం ఇచ్చే ఆ వెండి సొమ్మును నువ్వు తీసు
కొని, ప్రత్యక్ష గుడారపు సేవకు మద్దతుగా దాన్ని
ఇవ్వాలి. తమ ప్రాణాల కోసం ప్రాయశ్చిత్తం
చేయాలని గుర్తుచేయడానికి అది యెహోవా
ముందు ఇశ్రాయేలీయుల కోసం ఒక జ్ఞాపికగా
పనిచేస్తుంది.”

**17** యెహోవా మోషేకు ఇంకా ఇలా చెప్పాడు:
**18** “నువ్వు ఒక రాగి గంగాళాన్ని, దాని
కోసం ఒక పీఠాన్ని తయారుచేయాలి;[d] దాన్ని
ప్రత్యక్ష గుడారానికి, బలిపీఠానికి మధ్య
ఉంచి అందులో నీళ్లు పోయాలి.[e] **19** అహ
రోను, అతని కుమారులు అక్కడ తమ కాళ్లూ
చేతులు కడుక్కుంటారు.[f] **20** ప్రత్యక్ష గుడారం
లోకి వెళ్లేటప్పుడు లేదా సేవ చేయడానికి,
యెహోవాకు అగ్నితో అర్పణలు అర్పించడానికి
బలిపీఠం దగ్గరికి వస్తున్నప్పుడు వాళ్లు చనిపో
కుండా ఉండేలా ఆ నీళ్లతో కడుక్కోవాలి.
**21** వాళ్లు చనిపోకుండా ఉండేలా తమ కాళ్లూచే
తులు కడుక్కోవాలి. ఈ శాసనాన్ని వాళ్లు అంటే
అతను, అతని సంతానం తరతరాలపాటు ఎప్ప
టికీ పాటించాలి.”[g]

**22** యెహోవా మోషేతో ఇంకా ఇలా
అన్నాడు: **23** “తర్వాత అతిశ్రేష్ఠమైన ఈ పరి
మళ ద్రవ్యాల్ని తీసుకో: 500 షెకెల్‌ల[*] గడ్డ
కట్టిన బోళం, దానిలో సగం అంటే 250
షెకెల్‌ల[#] సుగంధభరిత దాల్చిన చెక్క, 250
షెకెల్‌ల సుగంధభరిత వస, **24** అలాగే 500
షెకెల్‌ల లవంగిపట్ట. పవిత్ర స్థల షెకెల్[*] కొల
మానం ప్రకారం[a] వాటిని తూచాలి. అలాగే ఒక
హిన్[#] ఒలీవ నూనె తీసుకోవాలి. **25** తర్వాత
వాటితో పవిత్రమైన అభిషేక తైలాన్ని తయారుచే
యాలి; లేపనాలు తయారుచేసే వ్యక్తిలా వాటిని
నేర్పుగా కలుపుతూ ఆ తైలాన్ని తయారుచే
యాలి.[b] అది పవిత్రమైన అభిషేక తైలంగా
ఉండాలి.

**26** “నువ్వు దానితో ప్రత్యక్ష గుడారాన్ని,
సాక్ష్యపు మందసాన్ని అభిషేకించాలి;[c]
**27** అలాగే బల్లను, దాని పాత్రలన్నిటినీ, దీప
స్తంభాన్ని, దాని పాత్రల్ని, ధూపవేదికను,
**28** దహనబలులు అర్పించే బలిపీఠాన్ని, దాని
పాత్రలన్నిటినీ, గంగాళాన్ని, దాని పీఠాన్ని
కూడా అభిషేకించాలి. **29** అవి అతి పవిత్రం
అయ్యేలా నువ్వు వాటిని పవిత్రపర్చాలి.[d]
వాటిని తాకే వాళ్లెవరైనా పవిత్రంగా ఉండాలి.[e]
**30** నువ్వు అహరోనును, అతని కుమారుల్ని[f]
అభిషేకించి,[g] నాకు యాజకులుగా సేవచేసేలా
వాళ్లను పవిత్రపర్చాలి.[h]

**31** “నువ్వు ఇశ్రాయేలీయులతో ఇలా
చెప్పాలి: ‘ఇది మీ తరతరాలపాటు ఎప్పటికీ
నాకు పవిత్రమైన అభిషేక తైలంగా ఉండాలి.[i]
**32** దాన్ని మనిషి శరీరానికి రాయకూడదు,
దాని పాళ్లలో అలాంటి మిశ్రమం ఏదీ
తయారు చేయకూడదు. అది పవిత్రమైనది.
అది ఎప్పటికీ మీకు పవిత్రమైనదిగా ఉండాలి.
**33** దానిలాంటి లేపనాన్ని తయారుచేసే ఏ వ్యక్తి
నైనా, దానిలో కొంచెం తీసుకొని వేరేవాళ్ల[*] మీద
పోసే ఏ వ్యక్తినైనా తన ప్రజల్లో ఉండకుండా
కొట్టేయాలి.’ ”[#][j]

**30వ అధ్యా.**
*a* లేవీ 27:25
*b* 2ది 24:9; మత్త 17:24
*c* నిర్గ 38:26; సం 1:3; సం 26:1, 2
*d* నిర్గ 38:8; లేవీ 8:11; 1రా 7:38
*e* నిర్గ 40:7
*f* నిర్గ 40:30, 31; హెబ్రీ 10:22
*g* 2ది 4:6

**2వ వరుస**
*a* సం 3:47
*b* నిర్గ 37:29
*c* నిర్గ 40:9; సం 7:1
*d* లేవీ 8:10
*e* నిర్గ 29:37
*f* సం 3:2, 3
*g* లేవీ 8:12
*h* నిర్గ 40:15
*i* నిర్గ 37:29; 1రా 1:39; కీర్త 89:20
*j* నిర్గ 30:37, 38

**30:13, 24** *లేదా “పవిత్ర షెకెల్.” **30:13, 15** #అప్పట్లో ఒక షెకెల్ 11.4 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి. **30:13** △అప్పట్లో ఒక గీరా 0.57 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి.

**30:23** *లేదా “దాదాపు 6 కిలోల.” #లేదా “దాదాపు 3 కిలోల.” **30:24** #అప్పట్లో ఒక హిన్ 3.67 లీటర్లతో సమానం. అనుబంధం B14 చూడండి. **30:33** *లేదా “అపరిచితుల,” అంటే, అహరోను వంశస్థులు కానివాళ్ల. #లేదా “చంపేయాలి.”

**34** తర్వాత యెహోవా మోషేకు ఇలా
చెప్పాడు: “నువ్వు జటామాంసి, గోపి చందనం,
గంధపు చెక్క, స్వచ్ఛమైన సాంబ్రాణి అనే
పరిమళ ద్రవ్యాల్ని సమపాళ్లలో తీసుకొని,[a]
**35** వాటితో ధూపద్రవ్యం తయారుచేయి.[b] లేప
నాలు తయారుచేసే వ్యక్తిలా వాటిని నేర్పుగా
కలుపుతూ సువాసనగల ఆ మిశ్రమాన్ని తయా
రుచేయాలి. దానిలో ఉప్పు కూడా కలపాలి.[c]
అది స్వచ్ఛమైన, పవిత్రమైన ధూపద్రవ్యంగా
ఉండాలి. **36** నువ్వు దానిలో కొంచెం తీసు
కొని, దాన్ని దంచి, మెత్తని పొడిగా చేయాలి.
ఆ పొడిలో కొంచెం తీసుకొని ప్రత్యక్ష గుడా
రంలోని సాక్ష్యపు మందసం ముందు, అంటే
నేను నిన్ను కలుసుకునే చోట ఉంచాలి. అది
మీకు అతి పవిత్రమైనదిగా ఉండాలి. **37** ఈ
పాళ్లలో మీరు తయారుచేసే ధూపద్రవ్యాన్ని మీ
సొంత ఉపయోగం కోసం చేసుకోకూడదు.[d]
దాన్ని మీరు యెహోవాకు పవిత్రమైనదిగా
ఎంచాలి. **38** దాని సువాసనను ఆస్వాదించ
డానికి అలాంటిది చేసే ఏ వ్యక్తినైనా తన ప్రజల్లో
ఉండకుండా కొట్టేయాలి.”*

**31** యెహోవా మోషేతో ఇంకా ఇలా
అన్నాడు: **2** “ఇదిగో, యూదా గోత్రా
నికి చెందిన హూరు మనవడూ, ఊరి కుమారుడూ
అయిన బెసలేలును[e] నేను ఎంచుకున్నాను.*[f]
**3** నేను అతన్ని నా పవిత్రశక్తితో నింపి, అతనికి
తెలివిని, అవగాహనను, జ్ఞానాన్ని, అన్ని
రకాల చేతిపనులు చేసే నైపుణ్యాన్ని ఇస్తాను.
**4** దానివల్ల అతను కళాత్మక రూపాల్ని చేయ
గలుగుతాడు; బంగారం పని, వెండి పని,
రాగి పని చేయగలుగుతాడు; **5** అలాగే విలు
వైన రాళ్లను చెక్కి పొదగడం,[g] అన్నిరకాల
చెక్క వస్తువులు తయారుచేయడం అతనికి
వస్తుంది.[h] **6** అంతేకాదు, అతనికి సహాయం
చేయడానికి దాను గోత్రానికి చెందిన అహీసా
మాకు కుమారుడైన అహోలీయాబును[i] నేను
నియమించాను. అలాగే, పనిలో నైపుణ్యం
ఉన్న వాళ్లందరి హృదయాల్ని నేను తెలి
వితో నింపుతున్నాను. దానివల్ల వాళ్లు నేను నీకు
ఆజ్ఞాపించిన ప్రతీది చేయగలుగుతారు.[a] అంటే,
**7** ప్రత్యక్ష గుడారాన్ని,[b] సాక్ష్యపు మందసాన్ని,[c]
దాని మూతను,[d] గుడారంలోని ఉపకరణాలన్ని
టినీ, **8** బల్లను,[e] దాని పాత్రల్ని, స్వచ్ఛమైన
బంగారు దీపస్తంభాన్ని, దాని పాత్రలన్నిటినీ,[f]
ధూపవేదికను,[g] **9** దహనబలులు అర్పించే
బలిపీఠాన్ని,[h] దాని పాత్రలన్నిటినీ, గంగాళాన్ని,
దాని పీఠాన్ని,[i] **10** నేర్పుతో అల్లిన వస్త్రాల్ని,
యాజకుడైన అహరోను కోసం పవిత్ర వస్త్రాల్ని,
యాజకులుగా సేవచేసేలా అతని కుమారుల
కోసం వస్త్రాల్ని,[j] **11** అభిషేక తైలాన్ని, పవి
త్రమైన స్థలం కోసం పరిమళ ధూపద్రవ్యాన్ని,[k]
అలా నేను నీకు ఆజ్ఞాపించిన ప్రతీదాన్ని వాళ్లు
తయారుచేస్తారు.”

**12** యెహోవా మోషేకు ఇంకా ఇలా
చెప్పాడు: **13** “నువ్వు ఇశ్రాయేలీయులతో
మాట్లాడి వాళ్లకు ఇలా చెప్పు: ‘ముఖ్యంగా మీరు
నా విశ్రాంతి రోజుల్ని ఆచరించాలి.[l] యెహోవా
అనే నేనే మిమ్మల్ని పవిత్రపరుస్తున్నానని మీరు
తెలుసుకునేలా మీ తరతరాలపాటు అది నాకు,
మీకు మధ్య సూచనగా ఉంటుంది. **14** మీరు
విశ్రాంతి రోజును తప్పకుండా ఆచరించాలి, ఎందు
కంటే అది మీకు పవిత్రమైనది.[m] దాన్ని అప
విత్రపర్చే ఏ వ్యక్తినైనా చంపేయాలి. ఆ రోజున
ఎవరైనా ఏదైనా పని చేస్తే, తన ప్రజల్లో
ఉండకుండా అతన్ని కొట్టేయాలి.*[n] **15** ఆరు
రోజులు మీరు పని చేసుకోవచ్చు, కానీ ఏడో
రోజు పూర్తి విశ్రాంతి రోజు.[o] అది యెహోవాకు
పవిత్రమైనది. విశ్రాంతి రోజున పని చేసే ఏ
వ్యక్తినైనా చంపేయాలి. **16** ఇశ్రాయేలీయులు
తప్పకుండా విశ్రాంతి రోజును ఆచరించాలి; వాళ్లు
తరతరాలపాటు ఎప్పటికీ దాన్ని ఆచరించాలి.
ఇది శాశ్వతమైన ఒప్పందం. **17** అది నాకు,
ఇశ్రాయేలు ప్రజలకు మధ్య ఎప్పటికీ నిలిచి
ఉండే సూచన.[p] ఎందుకంటే యెహోవా ఆరు
రోజుల్లో ఆకాశాన్ని, భూమిని సృష్టించి ఏడో
రోజున విశ్రాంతి తీసుకొని సేదదీరాడు.’ ”[q]

**18** దేవుడు సీనాయి పర్వతం మీద మోషేతో
మాట్లాడడం అయిపోగానే, సాక్ష్యంగా ఉండే
రెండు పలకల్ని అతనికి ఇచ్చాడు;[r] అవి దేవుని
వేలితో రాయబడిన రాతి పలకలు.[s]

---

**30:38; 31:14** *లేదా “చంపేయాలి.” **31:2** *అక్ష., “పేరు పెట్టి పిలిచాను.”

**30వ అధ్యా.**
a నిర్గ 25:3, 6
b నిర్గ 37:29; కీర్త 141:2; ప్రక 5:8
c లేవీ 2:13
d నిర్గ 30:31, 32

**31వ అధ్యా.**
e నిర్గ 35:30-34
f నిర్గ 37:1
g నిర్గ 28:9-11
h 2ది 2:13, 14
i నిర్గ 38:23

**2వ వరుస**
a నిర్గ 36:1
b నిర్గ 36:8
c నిర్గ 37:1
d నిర్గ 37:6
e నిర్గ 37:10
f నిర్గ 37:17, 24
g నిర్గ 37:25
h నిర్గ 38:1; నిర్గ 40:6
i నిర్గ 30:18; నిర్గ 38:8
j నిర్గ 39:1, 27; లేవీ 8:7
k నిర్గ 30:25, 35; నిర్గ 37:29
l లేవీ 19:30; కొలొ 2:16, 17
m ద్వితీ 5:12
n నిర్గ 35:2; సం 15:32, 35
o నిర్గ 16:23; నిర్గ 20:10
p నిర్గ 31:13
q ఆది 2:2
r నిర్గ 24:12; నిర్గ 32:15; ద్వితీ 4:13; ద్వితీ 9:15
s మత్త 12:28; లూకా 11:20; 2కొ 3:3

**32** ఈలోగా, మోషే పర్వతం మీద నుండి
కిందికి రావడానికి చాలా సమయం
తీసుకుంటున్నాడని ప్రజలు గమనించారు.[a]
కాబట్టి వాళ్లు అహరోను చుట్టూ చేరి ఇలా
అన్నారు: “నువ్వు లేచి, మాకు ముందుగా వెళ్ల
డానికి మా కోసం ఒక దేవుణ్ణి తయారుచేయి.[b]
ఎందుకంటే, ఐగుప్తు దేశం నుండి మమ్మల్ని బయ
టికి నడిపించిన ఈ మోషేకు ఏమైందో మాకు
తెలీదు.” **2** అప్పుడు అహరోను వాళ్లతో ఇలా
అన్నాడు: “మీ భార్యల చెవులకు, మీ కుమా
రుల చెవులకు, కూతుళ్ల చెవులకు ఉన్న బంగారు
పోగుల్ని[c] తీసి వాటిని నా దగ్గరికి తీసుకు
రండి.” **3** దాంతో ప్రజలందరూ తమ చెవు
లకు ఉన్న బంగారు పోగుల్ని తీసేసి వాటిని అహ
రోను దగ్గరికి తీసుకురావడం మొదలుపెట్టారు.
**4** అతను వాటిని తీసుకొని, ఆ బంగారాన్ని పోత
పోసి, ఉలితో చెక్కి ఒక దూడ విగ్రహాన్ని తయారు
చేశాడు.[d] అప్పుడు వాళ్లు, “ఇశ్రాయేలూ, ఐగుప్తు
దేశం నుండి నిన్ను బయటికి నడిపించిన నీ
దేవుడు ఇదే” అని అనడం మొదలుపెట్టారు.[e]

**5** అహరోను అది చూసినప్పుడు, దాని
ముందు ఒక బలిపీఠం కట్టాడు. తర్వాత అహ
రోను, “రేపు యెహోవాకు పండుగ ఉంటుంది”
అని ప్రకటన చేశాడు. **6** కాబట్టి వాళ్లు తర్వాతి
రోజు ఉదయాన్నే లేచి దహనబలులు, సమా
ధాన బలులు అర్పించడం మొదలుపెట్టారు.
తర్వాత ఆ ప్రజలు తిని తాగడానికి కూర్చు
న్నారు. ఆ తర్వాత వాళ్లు లేచి జల్సాగా సమయం
గడపడం మొదలుపెట్టారు.[f]

**7** అప్పుడు యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: “నువ్వు కిందికి వెళ్లు, ఎందుకంటే
ఐగుప్తు దేశం నుండి నువ్వు బయటికి నడిపించిన
నీ ప్రజలు చెడిపోయారు.[g] **8** నేను వాళ్లకు
ఆజ్ఞాపించిన మార్గం నుండి వాళ్లు ఇట్టే పక్కకు
మళ్లారు.[h] వాళ్లు తమకోసం ఒక దూడ విగ్ర
హాన్ని* చేసుకున్నారు; దానికి వంగి నమస్క
రిస్తూ, బలులు అర్పిస్తూ, ‘ఇశ్రాయేలూ, ఐగుప్తు
దేశం నుండి నిన్ను బయటికి నడిపించిన నీ
దేవుడు ఇదే’ అని అంటూ ఉన్నారు.”
**9** యెహోవా మోషేతో ఇంకా ఇలా అన్నాడు:
“వాళ్లు తలబిరుసు ప్రజలని[a] నేను గమనిం
చాను. **10** నాకు వాళ్లమీద చాలా కోపంగా
ఉంది, కాబట్టి వాళ్లను సమూలంగా నాశనం చేయ
నివ్వు, వాళ్లకు బదులుగా నిన్ను గొప్ప జనంగా
చేయనివ్వు.”[b]

**11** తర్వాత మోషే తన దేవుడైన యెహోవాను
ఇలా వేడుకున్నాడు:[c] “యెహోవా, గొప్ప శక్తితో,
బలమైన చేతితో ఐగుప్తు దేశం నుండి బయ
టికి తీసుకొచ్చిన నీ ప్రజల మీద నువ్వు
అంత కోపం చూపించడం దేనికి?[d] **12** ఐగుప్తీ
యులు, ‘ఆయన దురాలోచనలతోనే వాళ్లను
బయటికి నడిపించాడు. వాళ్లను పర్వతాల్లో
చంపాలని, భూమ్మీద లేకుండా వాళ్లను సమూ
లంగా నాశనం చేయాలని ఆయన అనుకున్నాడు’
అని ఎందుకు చెప్పుకోవాలి?[e] కాబట్టి నీ కోపా
గ్నిని తీసేసుకొని, నీ ప్రజల మీదికి ఈ విపత్తు
తీసుకురావాలనే నీ నిర్ణయం గురించి ఇంకొక
సారి ఆలోచించు.* **13** నువ్వు నీ మీద ఒట్టే
సుకొని, ‘నేను నీ సంతానాన్ని* ఆకాశ నక్షత్రా
లంతమంది అయ్యేలా చేస్తాను;[f] నీ సంతానానికి#
ఇవ్వాలని నిర్ణయించిన ఈ దేశమంతటినీ నేను
వాళ్లకు ఇస్తాను. అది వాళ్లకు శాశ్వతమైన ఆస్తి
అవుతుంది’ అని నీ సేవకులైన అబ్రాహాముకు,
ఇస్సాకుకు, ఇశ్రాయేలుకు చెప్పావు. వాళ్లను
జ్ఞాపకం చేసుకో.”[g]

**14** కాబట్టి యెహోవా తన ప్రజల మీదికి తీసు
కొస్తానని చెప్పిన విపత్తు గురించి ఇంకొకసారి
ఆలోచించసాగాడు.*[h]

**15** తర్వాత మోషే వెనక్కి తిరిగి, సాక్ష్యంగా
ఉండే రెండు రాతి పలకల్ని[i] తన చేతుల్లో తీసు
కొని ఆ పర్వతం మీద నుండి కిందికి దిగాడు.[j]
ఆ రాతి పలకలు రెండు వైపులా చెక్కబడ్డాయి;
వాటి ముందువైపూ, వెనకవైపూ మాటలు
రాయబడివున్నాయి. **16** ఆ రాతి పలకల్ని
దేవుడే తయారుచేశాడు, వాటి మీదున్న రాతల్ని
దేవుడే ఆ పలకల మీద చెక్కాడు.[k] **17** ప్రజల
అరుపులు, ఆ శబ్దం యెహోషువకు వినిపిం

**32వ అధ్యా.**
a నిర్గ 24:18; ద్వితీ 9:9
b అపొ 7:40
c నిర్గ 12:35, 36
d ద్వితీ 9:16; యెష 46:6; అపొ 7:41
e నిర్గ 20:4; నెహె 9:18; కీర్త 106:19, 20
f 1కొ 10:7
g ద్వితీ 4:15-18
h నిర్గ 18:20; నిర్గ 20:3

**2వ వరుస**
a నిర్గ 34:9; ద్వితీ 9:6; అపొ 7:51
b సం 14:12; ద్వితీ 9:14
c కీర్త 106:23
d ద్వితీ 9:18, 19
e ద్వితీ 9:28
f ఆది 22:15-17; ఆది 35:10, 11; హెబ్రీ 6:13, 14
g ఆది 13:14, 15; ఆది 26:3, 4
h కీర్త 106:45
i నిర్గ 40:20; ద్వితీ 5:22
j ద్వితీ 9:15
k నిర్గ 31:18; ద్వితీ 9:10

32:8 *లేదా “పోత విగ్రహాన్ని.”

32:12 *లేదా “మనసు మార్చుకో.” 32:13 *అక్ష., “విత్తనాన్ని.” #అక్ష., “విత్తనానికి.” 32:14 *లేదా “మనసు మార్చుకున్నాడు.”

చినప్పుడు అతను మోషేతో, “పాలెంలో యుద్ధ
ధ్వని వినిపిస్తోంది” అన్నాడు. **18** అయితే
మోషే ఇలా అన్నాడు:

“అది విజయోత్సాహంతో* పాడే పాటల
శబ్దం కాదు,
ఓటమి వల్ల విలపిస్తున్న శబ్దం
కూడా కాదు;
నాకు వినిపిస్తున్న శబ్దం వేరే రకమైన
పాటల శబ్దం.”

**19** మోషే పాలెం దగ్గరికి వచ్చి ఆ దూడను,[a]
వాళ్ల నాట్యాల్ని చూడగానే అతనికి విపరీతమైన
కోపమొచ్చింది; దాంతో అతను తన చేతుల్లో ఉన్న
రాతి పలకల్ని విసిరేసి, పర్వతం అడుగుభాగాన
వాటిని పగలగొట్టాడు.[b] **20** అతను వాళ్లు
చేసుకున్న దూడ విగ్రహాన్ని తీసుకొని, దాన్ని
అగ్నిలో కాల్చేసి, దాన్ని పిండిపిండి చేశాడు;[c]
తర్వాత దాన్ని నీళ్ల మీద చల్లి, ఇశ్రాయేలీయు
లతో ఆ నీళ్లు తాగించాడు.[d] **21** తర్వాత మోషే
అహరోనును, “నువ్వు ఈ ప్రజల మీదికి గొప్ప
పాపం తీసుకొచ్చేలా వాళ్లు నీకు ఏం చేశారు?”
అని అడిగాడు. **22** అప్పుడు అహరోను ఇలా
అన్నాడు: “నా ప్రభువా, కోపగించుకోకు. ఈ
ప్రజలు ఎప్పుడూ చెడు చేయడం వైపే మొగ్గు
చూపుతారని నీకు బాగా తెలుసు.[e] **23** వాళ్లు
నాతో, ‘మాకు ముందుగా వెళ్లడానికి మా కోసం
ఒక దేవుణ్ణి తయారుచేయి. ఎందుకంటే, ఐగుప్తు
దేశం నుండి మమ్మల్ని బయటికి నడిపించిన
ఈ మోషేకు ఏమైందో మాకు తెలీదు’ అన్నారు.[f]
**24** దాంతో నేను, ‘ఎవరి దగ్గరైతే బంగారం ఉందో
వాళ్లు దాన్ని తీసేసి నాకు ఇవ్వాలి’ అన్నాను.
దాన్ని నేను మంటలో వేసినప్పుడు ఈ దూడ
బయటికి వచ్చింది.”

**25** ఆ ప్రజలు అదుపులేకుండా ప్రవర్తించడం
మోషే గమనించాడు; వాళ్లు అలా అదుపులే
కుండా ప్రవర్తించేలా అహరోను వాళ్లను వదిలే
శాడు. దానివల్ల, వాళ్లు తమ శత్రువుల ముందు
అవమానం కొనితెచ్చుకున్నారు. **26** తర్వాత
మోషే పాలెం ద్వారం దగ్గర నిలబడి, “మీలో
యెహోవా పక్షాన ఉన్నవాళ్లు నా దగ్గరికి రండి!”[g]
అన్నాడు. దాంతో లేవీయులంతా అతని చుట్టూ
చేరారు. **27** అప్పుడు అతను వాళ్లతో ఇలా
అన్నాడు: “‘మీలో ప్రతీ ఒక్కరు తమ కత్తిని
ధరించి, ఒక ద్వారం నుండి ఇంకో ద్వారానికి
వెళ్తూ పాలెమంతటా తిరిగి తన సహోదరుణ్ణి,
తన పొరుగువాణ్ణి, తన సన్నిహిత స్నేహితుణ్ణి
చంపాలి’[a] అని ఇశ్రాయేలు దేవుడైన యెహోవా
చెప్పాడు.” **28** ఆ లేవీయులు మోషే చెప్పి
నట్టు చేశారు. కాబట్టి ఆ రోజు దాదాపు 3,000
మంది పురుషులు చంపబడ్డారు. **29** తర్వాత
మోషే ఇలా చెప్పాడు: “ఈ రోజు యెహోవా
కోసం మిమ్మల్ని మీరు ప్రత్యేకపర్చుకోండి, ఎందు
కంటే మీలో ప్రతీ ఒక్కరు తన సొంత కుమా
రుడికి, తన సొంత సహోదరుడికి వ్యతిరే
కంగా పోరాడారు;[b] ఈ రోజు ఆయన మిమ్మల్ని
దీవిస్తాడు.”[c]

**30** ఆ తర్వాతి రోజే మోషే ప్రజలతో,
“మీరు చాలా పెద్ద పాపం చేశారు, ఇప్పుడు
నేను యెహోవా దగ్గరికి ఎక్కివెళ్లి మీ పాపా
నికి ప్రాయశ్చిత్తం చేయగలనేమో చూస్తాను”
అన్నాడు.[d] **31** కాబట్టి మోషే తిరిగి యెహోవా
దగ్గరికి వెళ్లి ఇలా అన్నాడు: “ఈ ప్రజలు
నిజంగా చాలా పెద్ద పాపం చేశారు! వాళ్లు బంగా
రంతో ఒక దేవుణ్ణి తయారు చేసుకున్నారు.[e]
**32** అయితే ఇప్పుడు నీకిష్టమైతే వాళ్ల పాపాన్ని
మన్నించు;[f] లేకపోతే, నువ్వు రాసిన నీ పుస్త
కంలో నుండి దయచేసి నా పేరు తుడి
చేయి.”[g] **33** కానీ యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: “ఎవరైతే నాకు వ్యతిరేకంగా పాపం
చేశారో అతని పేరునే నా పుస్తకంలో నుండి
తుడిచేస్తాను. **34** ఇప్పుడు నువ్వు వెళ్లి, నేను
నీతో చెప్పిన చోటికి వాళ్లను నడిపించు. ఇదిగో!
నీకు ముందుగా నా దూత వెళ్తాడు.[h] నేను
లెక్క అడిగే రోజున, వాళ్లు చేసిన పాపానికి
వాళ్లకు శిక్ష విధిస్తాను.” **35** తర్వాత, ప్రజలు
చేసుకున్న దూడను బట్టి, అంటే అహరోను చేసిన
దూడను బట్టి, యెహోవా వాళ్ల మీదికి తెగులు
రప్పించడం మొదలుపెట్టాడు.

**33** యెహోవా మోషేతో ఇంకా ఇలా
అన్నాడు: “నువ్వు ఐగుప్తు దేశం నుండి
బయటికి నడిపించిన ఈ ప్రజల్ని తీసుకొని
ఇక్కడి నుండి బయల్దేరు. ‘నీ సంతానానికి* దీన్ని

**32వ అధ్యా.**
a నెహె 9:18; కీర్త 106:19, 20; అపో 7:41
b ద్వితీ 9:16, 17
c ద్వితీ 7:25
d ద్వితీ 9:21
e నిర్గ 15:24; నిర్గ 16:2; నిర్గ 17:2; ద్వితీ 9:7; ద్వితీ 31:27
f నిర్గ 32:1; అపో 7:40
g యెహో 24:15; 2రా 10:15

**2వ వరుస**
a సం 25:5
b సం 25:11; ద్వితీ 13:6-9
c ద్వితీ 33:8, 9
d సం 16:47; సం 21:7; ద్వితీ 9:18
e నిర్గ 20:23
f సం 14:19
g ఫిలి 4:3; ప్రక 3:5
h నిర్గ 23:20; నిర్గ 33:2

32:18 *లేదా “పరాక్రమ కార్యం గురించి.”

33:1 *అక్ష., “విత్తనానికి.”

ఇస్తాను’ అని ఏ దేశం గురించైతే నేను
అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులకు ప్రమాణం
చేశానో అక్కడికి ప్రయాణించు.[a] **2** నేను నా
దూతను నీకు ముందుగా పంపించి[b] కనానీ
యుల్ని, అమోరీయుల్ని, హిత్తీయుల్ని, పెరిజ్జీ
యుల్ని, హివ్వీయుల్ని, యెబూసీయుల్ని తరి
మేస్తాను.[c] **3** మీరు లేచి పాలుతేనెలు
ప్రవహించే దేశానికి వెళ్లండి.[d] మీరు తలబి
రుసు ప్రజలు[e] కాబట్టి దారిలో మిమ్మల్ని సమూ
లంగా నాశనం చేయకుండా ఉండేలా నేను మీతో
పాటు రాను.”[f]

**4** ప్రజలు ఆ కఠినమైన మాటను విన్నప్పుడు
దుఃఖపడడం మొదలుపెట్టారు; వాళ్లలో ఒక్కరు
కూడా తమ ఆభరణాలు వేసుకోలేదు.
**5** యెహోవా మోషేతో ఇలా అన్నాడు: “నువ్వు
ఇశ్రాయేలీయులతో ఇలా చెప్పు: ‘మీరు తలబి
రుసు ప్రజలు.[g] నేను ఒక్క క్షణంలో మీ మధ్య
నుండి వెళ్లి, మిమ్మల్ని సమూలంగా నాశనం
చేయగలను.[h] కాబట్టి నేను మీ విషయంలో
ఏంచేయాలో ఆలోచించే వరకు మీ ఆభరణాలు
వేసుకోకండి.’” **6** అలా, హోరేబు పర్వతం
దగ్గర నుండి ఇశ్రాయేలీయులు ఆభరణాలు వేసు
కోవడం మానేశారు.*

**7** అప్పుడు మోషే తన డేరాను తీసుకొని దాన్ని
పాలెం బయట, అంటే పాలేనికి కాస్త దూరంలో
వేసుకున్నాడు. అతను దాన్ని ప్రత్యక్ష గుడారం
అని పిలిచాడు. యెహోవా నిర్ణయం ఏమిటో
తెలుసుకోవాలని అనుకునేవాళ్లు[i] పాలెం బయట
ఉన్న ఆ ప్రత్యక్ష గుడారం దగ్గరికి వెళ్లే
వాళ్లు. **8** మోషే ఆ గుడారం దగ్గరికి వెళ్లగానే
ప్రజలందరూ లేచి తమతమ డేరాల బయట
నిలబడి, అతను గుడారం లోపలికి వెళ్లేవరకు
అతన్నే చూస్తూ ఉండేవాళ్లు. **9** మోషే గుడారం
లోపలికి వెళ్లగానే మేఘస్తంభం[j] దిగివచ్చి,
దేవుడు మోషేతో మాట్లాడుతుండగా అది ఆ
గుడారపు ప్రవేశ ద్వారం దగ్గరే నిలిచివుండేది.[k]
**10** మేఘస్తంభం ఆ గుడారపు ప్రవేశ ద్వారం
దగ్గర నిలిచివుండడం చూసినప్పుడు ప్రజలం
దరూ లేచి, ప్రతీ ఒక్కరు తమతమ డేరా
ప్రవేశ ద్వారం దగ్గర వంగి నమస్కారం చేసే

33:6 *అక్ష., “తీసేశారు.”

**33వ అధ్యా.**

a ఆది 12:7; ఆది 26:3
b నిర్గ 32:34
c ద్వితీ 7:1, 22; యెహో 24:11
d ద్వితీ 8:7-9
e నిర్గ 32:9; ద్వితీ 9:6; అపో 7:51
f నిర్గ 32:10; సం 16:21
g నిర్గ 34:9; ద్వితీ 9:6; అపో 7:51
h సం 16:45
i నిర్గ 18:25, 26; సం 27:1-5
j నిర్గ 13:21; కీర్త 99:7
k సం 11:16, 17; సం 12:5

**2వ వరుస**

a నిర్గ 33:22, 23; సం 12:8; ద్వితీ 34:10; యోహా 1:18; యోహా 6:46; అపో 7:38
b నిర్గ 17:9; నిర్గ 24:13
c సం 11:28; ద్వితీ 1:38; యెహో 1:1
d కీర్త 25:4; కీర్త 27:11; కీర్త 86:11; కీర్త 119:33; యెష 30:21
e ద్వితీ 9:26
f నిర్గ 13:21; నిర్గ 40:34; యెహో 1:5, 17; యెష 63:9
g యెహో 21:44; యెహో 23:1
h సం 14:13, 14
i ద్వితీ 4:34; 2స 7:23; కీర్త 147:20
j నిర్గ 3:13; నిర్గ 6:3; నిర్గ 34:6

వాళ్లు. **11** ఒక మనిషి ఇంకో మనిషితో
మాట్లాడినట్టుగా యెహోవా మోషేతో ముఖాము
ఖిగా మాట్లాడాడు.[a] అతను పాలేనికి తిరిగొచ్చి
నప్పుడు నూను కుమారుడూ, మోషే పరిచా
రకుడూ సేవకుడూ[b] అయిన యెహోషువ[c]
మాత్రం ఆ గుడారం దగ్గరే ఉండేవాడు.

**12** అప్పుడు మోషే యెహోవాతో ఇలా
అన్నాడు: “ఇదిగో నువ్వు, ‘ఈ ప్రజల్ని నడి
పించు’ అని నాతో అంటున్నావు, కానీ నాతోపాటు
ఎవర్ని పంపిస్తావో నువ్వు నాకు తెలియజేయ
లేదు. పైగా, ‘నేను నిన్ను ఎంచుకున్నాను,* నువ్వు
నా దృష్టిలో అనుగ్రహం పొందావు’ అని
చెప్పావు. **13** నేను నీ దృష్టిలో అనుగ్రహం
పొందివుంటే, దయచేసి నీ మార్గాలు నాకు
తెలియజేయి.[d] అప్పుడు నేను నిన్ను తెలుసు
కొని, ఇలాగే నీ దృష్టిలో అనుగ్రహం పొందుతూ
ఉంటాను. ఈ జనం నీ ప్రజలే అన్న విషయం
గురించి కూడా ఆలోచించు.”[e] **14** కాబట్టి
ఆయన, “స్వయంగా నేనే నీతో వస్తాను,[f] నీకు
విశ్రాంతినిస్తాను”[g] అన్నాడు. **15** అప్పుడు
మోషే ఆయనతో ఇలా అన్నాడు: “నువ్వే
స్వయంగా మాతో రాకపోతే గనుక, మమ్మల్ని
ఇక్కడి నుండి ముందుకు నడిపించకు.
**16** నేను, అలాగే నీ ప్రజలు నీ దృష్టిలో అను
గ్రహం పొందామనే విషయం ఎలా తెలుస్తుంది?
నువ్వు మాతోపాటు వస్తేనే కదా?[h] అప్పుడే
భూమ్మీదున్న ప్రజలందరిలో నేను, నీ ప్రజలు
ప్రత్యేకమైన వాళ్లుగా ఉంటాం.”[i]

**17** యెహోవా మోషేతో ఇలా అన్నాడు:
“నువ్వు మనవి చేసినట్టే నీ కోసం ఈ పని
కూడా చేస్తాను. ఎందుకంటే నువ్వు నా దృష్టిలో
అనుగ్రహం పొందావు; అంతేకాదు, నువ్వు నాకు
బాగా తెలుసు.”* **18** అప్పుడతను, “దయ
చేసి నీ మహిమను నాకు చూపించు” అన్నాడు.
**19** కానీ ఆయన ఇలా అన్నాడు: “నేను నా మంచి
తనం అంతా నీ ముఖం ముందు నుండి వెళ్లేలా
చేస్తాను, యెహోవా అనే నా పేరును నీ ముందు
ప్రకటిస్తాను;[j] నేను ఎవరిమీద అనుగ్రహం
చూపించాలనుకుంటానో వాళ్లమీద అనుగ్రహం
చూపిస్తాను, ఎవరిమీద కరుణ చూపించాలను

33:12, 17 *అక్ష., “నువ్వు నాకు పేరుతో తెలుసు.”

కుంటానో వాళ్లమీద కరుణ చూపిస్తాను.”[a]
**20** అయితే ఆయన, “నువ్వు నా ముఖాన్ని చూడ
లేవు, ఎందుకంటే ఏ మనిషీ నన్ను చూసి బ్రతక
లేడు” అన్నాడు.

**21** యెహోవా ఇంకా ఇలా అన్నాడు: “ఇదిగో
ఇక్కడ నాకు దగ్గరగా ఒక స్థలం ఉంది. నువ్వు
ఆ బండమీద నిలబడు. **22** నా మహిమ దాటి
వెళ్తున్నప్పుడు నేను నిన్ను ఆ బండ సందులో
ఉంచుతాను, నేను దాటివెళ్లే వరకు నా చేతితో
నిన్ను కప్పుతాను. **23** తర్వాత నా చేతిని
తీసేస్తాను, అప్పుడు నువ్వు నా వెనక భాగాన్ని
చూస్తావు. కానీ నా ముఖం నీకు కనిపించదు.”[b]

**34** తర్వాత యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: “నీ కోసం మొదటి పలకల
లాంటి రెండు రాతి పలకల్ని చెక్కు.[c] నువ్వు
పగలగొట్టిన ఆ మొదటి రాతి పలకల[d]
మీదున్న మాటల్ని నేను వాటిమీద రాస్తాను.[e]
**2** ఉదయం కోసం సిద్ధంగా ఉండు, ఎందు
కంటే ఉదయం నువ్వు సీనాయి పర్వతం మీదికి
ఎక్కి అక్కడ దాని శిఖరం పైన నా ముందు
నిలబడతావు.[f] **3** అయితే నీతోపాటు ఎవరూ
పైకి ఎక్కకూడదు. నువ్వు తప్ప ఇంకెవ్వరూ ఆ
పర్వతం మీద ఎక్కడా కనిపించకూడదు. కనీసం
మందలు, పశువులు కూడా ఆ పర్వతం ముందు
మేయకూడదు.”[g]

**4** కాబట్టి మోషే మొదటి రాతి పలకల
లాంటి రెండు రాతి పలకల్ని చెక్కి, పొద్దున్నే
లేచి యెహోవా అతనికి ఆజ్ఞాపించినట్టే సీనాయి
పర్వతం మీదికి ఎక్కాడు; అతను ఆ రెండు
రాతి పలకల్ని తన చేతిలో పట్టుకొని వెళ్లాడు.
**5** అప్పుడు యెహోవా మేఘంలో దిగివచ్చి,[h]
అతనితోపాటు అక్కడ నిలబడి, యెహోవా
అనే తన పేరును ప్రకటించాడు.[i] **6** యెహోవా
అతని ముందు నుండి దాటివెళ్తూ ఇలా ప్రకటిం
చాడు: “యెహోవా, యెహోవా, ఆయన కరుణ,[j]
కనికరం*[k] గల దేవుడు; ఓర్పును,#[l] అపార
మైన విశ్వసనీయ ప్రేమను△[m] చూపించే దేవుడు;
ఎంతో సత్యవంతుడు;*[a] **7** ఆయన వేలమంది
పట్ల విశ్వసనీయ ప్రేమ చూపిస్తాడు; తప్పుల్ని,
అపరాధాల్ని, పాపాల్ని మన్నిస్తాడు;[b] అయితే
దోషిని శిక్షించకుండా అస్సలు విడిచిపెట్టడు;[c]
మూడునాలుగు తరాల వరకు తండ్రుల దోషశి
క్షను కుమారుల మీదికి, మనవళ్ల మీదికి
రప్పిస్తాడు.”

**8** మోషే వెంటనే వంగి నేలమీద పడి
సాష్టాంగ నమస్కారం చేశాడు. **9** తర్వాత
అతను ఇలా అన్నాడు: “యెహోవా, ఇప్పుడు నీ
దృష్టిలో నేను అనుగ్రహం పొందివుంటే,
యెహోవా, దయచేసి నువ్వు కూడా మా మధ్య
వుండి మాతోపాటు రా;[d] మేము తలబిరుసు
ప్రజలమే,[e] అయితే మా తప్పుల్ని, పాపాల్ని
క్షమించి మమ్మల్ని నీ సొత్తుగా చేసుకో.”
**10** దానికి ఆయనిలా అన్నాడు: “ఇదిగో, నేను
ఒక ఒప్పందం చేస్తున్నాను: భూమంతట
గానీ, దేశాలన్నిటి మధ్య గానీ ఎప్పుడూ జర
గని అద్భుతమైన పనుల్ని నేను నీ ప్రజలం
దరి ముందు చేస్తాను;[f] నువ్వు ఎవరి మధ్యైతే
నివసిస్తున్నావో ఆ ప్రజలందరూ యెహోవా చేసే
పనిని చూస్తారు; నేను నీ కోసం చేసే పని సంభ్ర
మాశ్చర్యాలు పుట్టిస్తుంది.

**11** “ఈ రోజు నేను నీకు ఆజ్ఞాపిస్తున్న దాని
మీద మనసుపెట్టు. ఇదిగో నేను మీ
ముందు నుండి అమోరీయుల్ని, కనానీ
యుల్ని, హిత్తీయుల్ని, పెరిజ్జీయుల్ని, హివ్వీ
యుల్ని, యెబూసీయుల్ని వెళ్లగొడుతున్నాను.[g]
**12** మీరు ఏ దేశానికి వెళ్తున్నారో ఆ దేశ ప్రజ
లతో ఒప్పందం చేసుకోకుండా జాగ్రత్తప
డండి, లేదంటే అది మీకు ఉచ్చుగా తయా
రయ్యే అవకాశముంది. **13** అయితే మీరు
వాళ్ల బలిపీఠాల్ని కూలగొట్టాలి, వాళ్ల పూజా
స్తంభాల్ని పగలగొట్టాలి, వాళ్లు నిలబెట్టిన పూజా
కర్రల్ని* విరగ్గొట్టాలి. **14** నువ్వు వేరే దేవు
డికి వంగి నమస్కారం చేయకూడదు,[h] ఎందు
కంటే యెహోవా అంటేనే* సంపూర్ణ భక్తిని

**33వ అధ్యా.**
*a* రోమా 9:15
*b* యోహా 1:18

**34వ అధ్యా.**
*c* ద్వితీ 10:1
*d* నిర్గ 32:19; ద్వితీ 9:17
*e* ద్వితీ 9:10
*f* నిర్గ 19:20; నిర్గ 24:12
*g* నిర్గ 19:12, 13
*h* అపో 7:38
*i* నిర్గ 6:3; నిర్గ 33:19
*j* లూకా 6:36
*k* నిర్గ 22:27; 2ది 30:9; నెహె 9:17; కీర్త 86:15; యోవే 2:13
*l* సం 14:18; 2పే 3:9
*m* యిర్మీ 31:3; విలా 3:22; మీకా 7:18

**2వ వరుస**
*a* కీర్త 31:5; రోమా 2:2
*b* కీర్త 103:12; యెష 55:7; ఎఫె 4:32; 1యో 1:9
*c* ద్వితీ 32:35; 2పే 2:4; యూదా 14, 15
*d* నిర్గ 33:14
*e* నిర్గ 33:3
*f* 2స 7:23
*g* ద్వితీ 7:1
*h* 1కొ 10:14

**34:6** *లేదా “దయ.” #లేదా “కోప్పడే విషయంలో నిదానించే.” △లేదా “ప్రేమపూర్వక దయను.”

**34:6** *లేదా “నమ్మకమైనవాడు; ఎల్లప్పుడూ మాట నిలబెట్టుకుంటాడు.” **34:13** *పదకోశం చూడండి. **34:14** *అక్ష., “యెహోవా ఆయన పేరు.”

కోరుకునే* వ్యక్తి. అవును, ఆయన సంపూర్ణ భక్తిని కోరుకునే దేవుడు.[a] **15** ఆ దేశ నివాసులతో ఒప్పందం చేసుకోకుండా జాగ్రత్త పడు. ఎందుకంటే వాళ్లు తమ దేవుళ్లను పూజించడం ద్వారా వ్యభిచారం చేసి, వాటికి బలులు అర్పించినప్పుడు,[b] ఎవరో ఒకరు నిన్ను కూడా పిలుస్తారు, అప్పుడు నువ్వు ఆ బలి అర్పించినదాన్ని తింటావు.[c] **16** తర్వాత నువ్వు వాళ్ల కూతుళ్లను నీ కుమారులకిచ్చి పెళ్లిచేస్తావు.[d] వాళ్ల కూతుళ్లు తమ దేవుళ్లను పూజించడం ద్వారా వాటితో వ్యభిచరించి, నీ కుమారుల్ని కూడా ఆ దేవుళ్లను పూజించేలా, అలా వాటితో వ్యభిచరించేలా చేస్తారు.[e]

**17** "నువ్వు పోతపోసిన దేవుళ్లను తయారు చేయకూడదు.[f]

**18** "మీరు పులవని రొట్టెల పండుగ ఆచరించాలి.[g] నేను మీకు ముందే ఆజ్ఞాపించినట్టు మీరు పులవని రొట్టెలు తింటారు. అబీబు* నెలలో నియమిత సమయంలో ఏడురోజుల పాటు మీరు అలా చేయండి.[h] ఎందుకంటే, ఐగుప్తు నుండి మీరు బయటికి వచ్చింది అబీబు నెలలోనే.

**19** "మొదట పుట్టిన ప్రతీ మగ సంతానం నాదే;[i] నీ పశువులన్నిట్లో ప్రతీ మగ సంతానం నాదే, అది ఎద్దే గానీ, గొర్రే గానీ. **20** మొదట పుట్టే గాడిద పిల్లను గొర్రెతో విడిపించాలి. ఒక వేళ దాన్ని విడిపించకపోతే దాని మెడను విరగ్గొట్టాలి. నీ కుమారుల్లో కూడా మొదట పుట్టిన ప్రతీ ఒక్కర్ని విడిపించాలి.[j] ఎవ్వరూ నా ముందు వట్టి చేతులతో కనిపించకూడదు.

**21** "ఆరు రోజులు మీరు పని చేయాలి, అయితే ఏడో రోజున మీరు విశ్రాంతి తీసుకుంటారు.* అది దున్నే కాలమైనా సరే, కోత కాలమైనా సరే మీరు విశ్రాంతి తీసుకుంటారు.

**22** "గోధుమల కోతలోని మొదటి ధాన్యం గింజలతో మీరు వారాల పండుగను ఆచరిస్తారు; అలాగే సంవత్సరం చివర్లో, సమకూర్చే పండుగను* కూడా ఆచరిస్తారు.[k]

34:14 *లేదా "ప్రత్యర్థుల్ని సహించని." 34:18 *అనుబంధం B15 చూడండి. 34:21 *లేదా "విశ్రాంతి రోజును ఆచరిస్తారు." 34:22 *పర్ణశాలల (గుడారాల) పండుగ అని కూడా అనేవాళ్లు.

**34వ అధ్యా.**
a యెహో 24:19
b 1కొ 10:20
c సం 25:2; 2కొ 6:14
d ఎజ్రా 9:2
e 1రా 11:2; నెహె 13:26
f నిర్గ 32:8
g లేవీ 23:6
h నిర్గ 23:15
i నిర్గ 13:2; లూకా 2:23
j నిర్గ 13:15; సం 18:15, 16
k నిర్గ 23:16; లేవీ 23:34

**2వ వరుస**
a ద్వితీ 16:16
b నిర్గ 34:11
c నిర్గ 23:18
d నిర్గ 12:10; సం 9:12
e సం 18:8, 12; ద్వితీ 26:2; సామె 3:9
f నిర్గ 23:19; ద్వితీ 14:21
g నిర్గ 24:4; ద్వితీ 31:9, 11
h నిర్గ 24:8; ద్వితీ 4:13
i ద్వితీ 9:18
j నిర్గ 31:18; ద్వితీ 10:2
k నిర్గ 32:15
l 2కొ 3:7

**23** "సంవత్సరంలో మూడుసార్లు మీలోని పురుషులంతా నిజమైన ప్రభువూ, ఇశ్రాయేలు దేవుడూ అయిన యెహోవా ముందు కనిపించాలి.[a] **24** ఎందుకంటే నేను మీ ముందు నుండి జనాల్ని వెళ్లగొట్టి[b] మీ ప్రాంతాన్ని విస్తరింపజేస్తాను; సంవత్సరంలో మూడుసార్లు యెహోవా ముఖం చూడడానికి మీరు వెళ్తున్నప్పుడు ఎవ్వరూ మీ భూమిని ఆశించరు.

**25** "నాకు అర్పించే బలుల రక్తంలో పులిసిందేదీ కలపకూడదు.[c] పస్కా పండుగప్పుడు అర్పించే బలిని తెల్లారేవరకు ఉండనియ్యకూడదు.[d]

**26** "నీ భూమిలో మొదట పండిన ఫలాల్లో శ్రేష్ఠమైనవాటిని నీ దేవుడైన యెహోవా మందిరానికి తీసుకురావాలి.[e]

"మేకపిల్లను దాని తల్లి పాలలో ఉడకబెట్టకూడదు."[f]

**27** యెహోవా మోషేతో ఇంకా ఇలా అన్నాడు: "ఈ మాటల్ని నువ్వు రాసిపెట్టాలి,[g] ఎందుకంటే ఈ మాటల ప్రకారమే నేను నీతో, అలాగే ఇశ్రాయేలీయులతో ఒప్పందం చేస్తున్నాను."[h] **28** అతను అక్కడ యెహోవాతో 40 పగళ్లు, 40 రాత్రులు ఉన్నాడు. అతను ఆహారం తినలేదు, నీళ్లు తాగలేదు.[i] ఆయన* ఆ రాతి పలకల మీద ఆ ఒప్పంద మాటల్ని, అంటే ఆ పది ఆజ్ఞల్ని# రాశాడు.[j]

**29** తర్వాత మోషే సీనాయి పర్వతం నుండి కిందికి దిగివచ్చాడు, సాక్ష్యంగా ఉండే ఆ రెండు రాతి పలకలు అతని చేతిలో ఉన్నాయి.[k] మోషే పర్వతం నుండి కిందికి దిగివచ్చినప్పుడు, అతను అప్పటివరకూ దేవునితో మాట్లాడుతూ ఉండడం వల్ల అతని ముఖచర్మం కాంతులు విరజిమ్మింది; కానీ మోషేకు ఆ విషయం తెలియలేదు. **30** అహరోను, ఇశ్రాయేలీయులు మోషేను చూసినప్పుడు, అతని ముఖచర్మం కాంతులు విరజిమ్మడం గమనించి అతని దగ్గరికి వెళ్లడానికి భయపడ్డారు.[l]

**31** అయితే మోషే వాళ్లను తన దగ్గరికి రమ్మని పిలిచాడు. దాంతో అహరోను, అలాగే ఆ ప్రజల

34:28 *యెహోవాను సూచిస్తుందని స్పష్టమౌతోంది. #అక్ష., "ఆ పది మాటల్ని."

ప్రధానులందరూ మోషే దగ్గరికి వచ్చారు; అతను
వాళ్లతో మాట్లాడాడు. **32** తర్వాత ఇశ్రాయేలీ
యులందరూ అతని దగ్గరికి వచ్చారు, అప్పుడ
తను సీనాయి పర్వతం మీద యెహోవా తనకు
ఇచ్చిన ఆజ్ఞలన్నిటినీ వాళ్లకు అందజేశాడు.[a]
**33** వాళ్లతో మాట్లాడడం అయిపోగానే మోషే
తన ముఖం మీద ముసుగు వేసుకునేవాడు.[b]
**34** అయితే మోషే యెహోవాతో మాట్లాడడానికి
ఆయన ముందుకు వెళ్లేటప్పుడు ఆ ముసుగు
తీసేసేవాడు; అక్కడి నుండి బయటికి వచ్చేవరకు
ముసుగు వేసుకునేవాడు కాదు.[c] అతను బయ
టికి వచ్చాక, తాను అందుకున్న ఆజ్ఞల్ని ఇశ్రా
యేలీయులకు తెలియజేసేవాడు.[d] **35** మోషే
ముఖచర్మం కాంతులు విరజిమ్మడం ఇశ్రాయేలీ
యులు చూసేవాళ్లు; మోషే తిరిగి దేవునితో*
మాట్లాడడానికి లోపలికి వెళ్లేవరకు తన ముఖం
మీద ముసుగు వేసుకునేవాడు.[e]

**35** తర్వాత మోషే ఇశ్రాయేలీయులందర్నీ
సమావేశపర్చి ఇలా అన్నాడు: "మనం
పాటించడం కోసం యెహోవా ఇచ్చిన ఆజ్ఞలు
ఇవే: **2** ఆరు రోజులు మీరు పనిచేసుకో
వచ్చు, అయితే ఏడో రోజు మీకు పవిత్రమైన
దిగా ఉంటుంది; అది యెహోవాకు పూర్తి విశ్రాంతి
రోజుగా ఉంటుంది.[f] ఆ రోజు పనిచేసే ఏ
వ్యక్తికైనా మరణశిక్ష పడుతుంది.[g] **3** విశ్రాంతి
రోజున మీ నివాసాల్లో ఎక్కడా నిప్పు రాజేయ
కూడదు."

**4** తర్వాత మోషే ఇశ్రాయేలీయులందరితో
ఇలా అన్నాడు: "యెహోవా ఏమని ఆజ్ఞాపిం
చాడంటే, **5** 'మీలో నుండి యెహోవా కోసం
కానుకలు పోగుచేయండి.[h] కానుక ఇవ్వాలని
హృదయపూర్వకంగా కోరుకునే ప్రతీ ఒక్కరు[i]
యెహోవా కోసం వీటిని తేవాలి: బంగారం,
వెండి, రాగి, **6** నీలంరంగు దారం, ఊదారంగు
ఉన్ని, ముదురు ఎరుపు దారం, సన్నని
నార, మేక వెంట్రుకలు,[j] **7** ఎర్రరంగు అద్దిన
పొట్టేలు తోళ్లు, సముద్రవత్సల* తోళ్లు, తుమ్మ
చెక్క, **8** దీపాల కోసం నూనె, అభిషేక
తైలంలో అలాగే పరిమళ ధూపద్రవ్యంలో కల
పడానికి సాంబ్రాణి,[a] **9** ఏఫోదులో, వక్షపత
కంలో[b] పెట్టడానికి సులిమాని రాళ్లు, ఇతర
రంగురాళ్లు.[c]

**10** "'మీలో నైపుణ్యం ఉన్నవాళ్లంతా[d] వచ్చి
యెహోవా ఆజ్ఞాపించినవన్నీ చేయాలి.
**11** అవేమిటంటే: గుడారం, దాని భాగాలన్నీ,
దాని పైకప్పు, దాని కొక్కేలు, దాని చట్రాలు,*
దాని అడ్డకర్రలు, దాని స్తంభాలు, దాని దిమ్మలు;
**12** మందసం,[e] దాని కర్రలు,[f] దాని మూత,[g]
మందసం ఎదురుగా వేలాడే తెర;[h] **13** బల్ల,[i]
దాని కర్రలు, దాని పాత్రలన్నీ, సముఖపు
రొట్టెలు;*[j] **14** వెలుగు కోసం దీపస్తంభం,[k]
దాని పాత్రలు, దాని దీపాలు, వాటి కోసం నూనె;[l]
**15** ధూపవేదిక,[m] దాని కర్రలు; అభిషేక తైలం,
పరిమళ ధూపద్రవ్యం;[n] గుడారపు ప్రవేశ ద్వారం
కోసం తెర; **16** దహనబలులు అర్పించే బలి
పీఠం,[o] దాని రాగి జల్లెడ, దాని కర్రలు, దాని
పాత్రలన్నీ; గంగాళం, దాని పీఠం;[p] **17** ప్రాంగ
ణంలో వేలాడే తెరలు,[q] దాని స్తంభాలు, దాని
దిమ్మలు; ప్రాంగణ ప్రవేశ ద్వారం కోసం తెర;
**18** గుడారం మేకులు, ప్రాంగణం మేకులు, వాటి
తాళ్లు;[r] **19** పవిత్రమైన స్థలంలో సేవచేయ
డానికి నేర్పుగా అల్లిన వస్త్రాలు,[s] యాజకు
డైన అహరోను కోసం పవిత్ర వస్త్రాలు,[t] యాజ
కులుగా సేవచేసేలా అతని కుమారుల కోసం
వస్త్రాలు.'"

**20** తర్వాత ఇశ్రాయేలీయులందరూ మోషే
ముందు నుండి వెళ్లిపోయారు. **21** అప్పుడు
ఎవరి హృదయం వాళ్లను ప్రేరేపించిందో,[u] ఎవ
రికైతే కానుక ఇవ్వాలని అనిపించిందో వాళ్లం
దరూ ప్రత్యక్ష గుడారం కోసం, దాని సేవలన్నిటి
కోసం, పవిత్ర వస్త్రాల కోసం యెహోవాకు
కానుక తీసుకొచ్చారు. **22** కానుక ఇవ్వాలని
హృదయపూర్వకంగా కోరుకున్న పురుషులు,
స్త్రీలు అలంకార పిన్నుల్ని, చెవిపోగుల్ని, ఉంగ
రాల్ని, నగల్ని, అన్నిరకాల బంగారు వస్తువుల్ని
తీసుకొస్తూ ఉన్నారు. వాళ్లందరూ తమ

---

**34:35** *అక్ష., "ఆయనతో." **35:7** *అంటే, సీల్ అనే సముద్ర జీవి.

**35:11** *లేదా "ఫ్రేములు." **35:13** *లేదా "సన్నిధి రొట్టెలు."

**34వ అధ్యా.**
a నిర్గ 24:3; ద్వితీ 1:3
b 2కొ 3:13
c 2కొ 3:16
d ద్వితీ 27:10
e 2కొ 3:7, 13

**35వ అధ్యా.**
f నిర్గ 20:9, 10; లేవీ 23:3
g సం 15:32, 35
h నిర్గ 25:2-7; నిర్గ 35:29
i 2కొ 8:12; 2కొ 9:7
j నిర్గ 26:7; నిర్గ 36:8

**2వ వరుస**
a నిర్గ 25:3, 6
b నిర్గ 28:15
c నిర్గ 28:9; నిర్గ 39:14
d నిర్గ 31:6; నిర్గ 36:1
e నిర్గ 25:10
f నిర్గ 25:13
g నిర్గ 25:17
h నిర్గ 26:31
i నిర్గ 25:23
j నిర్గ 25:30; లేవీ 24:5, 6
k నిర్గ 25:31
l నిర్గ 27:20
m నిర్గ 30:1; నిర్గ 37:25; నిర్గ 40:5
n నిర్గ 30:34, 35
o నిర్గ 27:1
p నిర్గ 30:18; నిర్గ 38:8
q నిర్గ 27:9
r నిర్గ 27:19
s నిర్గ 31:6, 10; నిర్గ 39:33, 41
t నిర్గ 39:1
u నిర్గ 25:2; నిర్గ 36:2; 2కొ 8:12; 2కొ 9:7

బంగారు వస్తువుల్ని యెహోవాకు అర్పణలుగా* అర్పించారు.[a] **23** నీలంరంగు దారం, ఊదా రంగు ఉన్ని, ముదురు ఎరుపు దారం, సన్నని నార, మేక వెంట్రుకలు, ఎర్రరంగు అద్దిన పొట్టేలు తోళ్లు, సముద్రవత్సల తోళ్లు ఉన్న వాళ్లంతా వాటిని తీసుకొచ్చారు. **24** వెండిని, రాగిని ఇవ్వాలనుకున్న వాళ్లంతా వాటిని యెహోవాకు కానుకగా తీసుకొచ్చారు; అలాగే పనిలో దేనికైనా ఉపయోగపడే తుమ్మ చెక్క ఉన్న వాళ్లంతా దాన్ని తీసుకొచ్చారు.

**25** పనిలో నైపుణ్యం ఉన్న స్త్రీలందరూ[b] తమ చేతులతో వడికి, వాళ్లు వడికిన నీలం రంగు దారాన్ని, ఊదారంగు ఉన్నిని, ముదురు ఎరుపు దారాన్ని, సన్నని నారను తీసుకొచ్చారు. **26** నైపుణ్యం ఉండి, హృదయం ప్రేరేపించిన స్త్రీలందరూ మేక వెంట్రుకల్ని వడికారు.

**27** ప్రధానులు ఏఫోదులో, వక్షపతకంలో[c] పెట్టడానికి సులిమాని రాళ్లను, ఇతర రంగు రాళ్లను తీసుకొచ్చారు; **28** వాళ్లు సాంబ్రాణిని; దీపాలు వెలిగించడం కోసం, అభిషేక తైలం[d] కోసం, పరిమళ ధూపద్రవ్యం[e] కోసం నూనెను తీసుకొచ్చారు. **29** స్త్రీపురుషుల్లో ఎవరి హృదయాలు వాళ్లను ప్రేరేపించాయో వాళ్లందరూ మోషే ద్వారా యెహోవా ఆజ్ఞాపించిన పని కోసం ఏదో ఒకటి తీసుకొచ్చారు; ఇశ్రాయేలీయులు యెహోవాకు స్వేచ్ఛార్పణగా వాటిని తీసుకొచ్చారు.[f]

**30** తర్వాత మోషే ఇశ్రాయేలీయులతో ఇలా అన్నాడు: "ఇదిగో, యూదా గోత్రానికి చెందిన హూరు మనవడూ, ఊరి కుమారుడూ అయిన బెసలేలును యెహోవా ఎంచుకున్నాడు.[g] **31** ఆయన అతన్ని తన పవిత్రశక్తితో నింపి, అతనికి తెలివిని, అవగాహనను, జ్ఞానాన్ని, అన్నిరకాల చేతిపనులు చేసే నైపుణ్యాన్ని ఇచ్చాడు. **32** దానివల్ల అతను కళాత్మక రూపాల్ని చేయగలుగుతాడు; బంగారం పని, వెండి పని, రాగి పని చేయగలుగుతాడు; **33** అలాగే విలువైన రాళ్లను చెక్కి పొదగడం, అన్నిరకాల చెక్క వస్తువులు తయారుచేయడం అతనికి వస్తుంది.

**34** దేవుడు అతని హృదయంలో, దాను గోత్రానికి చెందిన అహీసామాకు కుమారుడైన అహోలీయాబు[a] హృదయంలో ఇతరులకు నేర్పించే కళను పెట్టాడు. **35** అన్నిరకాల చేతిపనుల్ని; బుట్టాపనిని;* నీలంరంగు దారంతో, ఊదారంగు ఉన్నితో, ముదురు ఎరుపు దారంతో, సన్నని నారతో అల్లే పనిని; మగ్గం పనిని చేసే నేర్పును ఆయన వాళ్ల హృదయాల్లో పెట్టాడు.[b] ఈ పురుషులు అన్నిరకాల పనుల్ని, అన్నిరకాల కళాత్మక రూపాల్ని చేస్తారు.

**36** "బెసలేలు అహోలీయాబుతో, అలాగే యెహోవా ఆజ్ఞాపించినట్టే పవిత్ర సేవకు సంబంధించిన పనంతా ఎలా చేయాలో తెలిసేలా యెహోవా ఎవరికైతే తెలివిని, అవగాహనను ఇచ్చాడో ఆ నైపుణ్యంగల ప్రతీ ఒక్కరితో కలిసి పనిచేస్తాడు."[c]

**2** మోషే బెసలేలును, అహోలీయాబును, అలాగే యెహోవా ఎవరి హృదయంలోనైతే తెలివిని నింపాడో,[d] స్వచ్ఛందంగా ఆ పని చేసేలా ఎవరి హృదయమైతే వాళ్లను కదిలించిందో ఆ నైపుణ్యంగల ప్రతీ ఒక్కర్ని పిలిపించాడు.[e] **3** వాళ్లు పవిత్రసేవకు సంబంధించిన పని కోసం ఇశ్రాయేలీయులు తీసుకొచ్చిన కానుకలన్నిటినీ[f] మోషే దగ్గర నుండి తీసుకున్నారు. అయితే ప్రజలు ప్రతీ ఉదయం స్వేచ్ఛార్పణలు తెస్తూనే ఉన్నారు.

**4** వాళ్లు పవిత్రమైన పని మొదలుపెట్టిన తర్వాత నైపుణ్యం ఉన్న పనివాళ్లందరూ ఒకరి తర్వాత ఒకరు వస్తూ, **5** మోషేతో ఇలా అంటూ ఉన్నారు: "యెహోవా ఆజ్ఞాపించిన పని చేయడానికి అవసరమైన దానికన్నా ప్రజలు చాలా ఎక్కువ తీసుకొస్తున్నారు." **6** కాబట్టి మోషే పాలెం అంతటా ఇలా చాటింపు చేయమని ఆజ్ఞాపించాడు: "పురుషులారా, స్త్రీలారా, పవిత్రమైన కానుకగా మీరు ఇక ఏ వస్తువుల్నీ తీసుకురావద్దు." దాంతో ప్రజలు ఇంకేమీ తీసుకురాలేదు. **7** అప్పటికే పనంతటికీ సరిపడా వస్తువులు వచ్చాయి, నిజానికి అంతకన్నా ఎక్కువే వచ్చాయి.

**35వ అధ్యా.**
a నిర్గ 38:24
b నిర్గ 28:3; నిర్గ 31:6; నిర్గ 36:8
c నిర్గ 28:15, 28; నిర్గ 39:15, 21
d నిర్గ 30:23-25
e నిర్గ 30:34, 35
f నిర్గ 36:5; 2కొ 9:7
g నిర్గ 31:2-6

**2వ వరుస**
a నిర్గ 36:1
b నిర్గ 31:3

**36వ అధ్యా.**
c నిర్గ 25:9; నిర్గ 31:6
d నిర్గ 28:3; నిర్గ 35:10
e నిర్గ 35:21, 26
f నిర్గ 35:5-9; సామె 3:9; 2కొ 9:7

35:22 *లేదా "అల్లాడించే అర్పణలుగా."

35:35 *అంటే, ఎంబ్రాయిడరీ.

**8** కాబట్టి నైపుణ్యంగల పనివాళ్లందరూ[a]
పేనిన సన్నని నారతో, నీలంరంగు దారంతో,
ఊదారంగు ఉన్నితో, ముదురు ఎరుపు దారంతో
తయారైన పది తెరలు ఉపయోగించి గుడా
రాన్ని తయారుచేశారు;[b] అతను* వాటిమీద
కెరూబుల రూపాల్ని బుట్టాపనిగా# చేశాడు.[c]
**9** ఒక్కో తెర 28 మూరల* పొడవు, 4
మూరల వెడల్పు ఉంది. తెరలన్నీ ఒకే కొల
తలో ఉన్నాయి. **10** తర్వాత అతను ఐదు
తెరల్ని ఒకదానికొకటి జతచేశాడు, అలాగే
మిగతా ఐదు తెరల్ని కూడా ఒకదానికొకటి జతచే
శాడు. **11** తర్వాత అతను ఒక తెరల వరుస
చివర్లో, దాన్ని జతచేసే వైపు నీలంరంగు దారంతో
ఉంగరాలు చేశాడు. అలాగే రెండో తెరల వరుస
చివర్లో కూడా దాన్ని జతచేసే వైపు అదే చోట
ఉంగరాలు చేశాడు. **12** అతను ఒక తెరల
వరుసకు 50 ఉంగరాలు; ఇంకో తెరల వరుస
చివర్లో, దాన్ని జతచేసే చోట 50 ఉంగరాలు
చేశాడు. ఆ ఉంగరాలు ఒకదానికొకటి ఎదురెదు
రుగా ఉండేలా వాటిని చేశాడు. **13** చివరిగా
అతను 50 బంగారు కొక్కేలు చేసి, గుడారమంతా
ఒక్కటి అయ్యేలా ఆ తెరల వరుసల్ని కొక్కేలతో
జతచేశాడు.

**14** తర్వాత అతను గుడారం మీద కప్పడా
నికి మేక వెంట్రుకలతో తెరలు చేశాడు. అతను
మొత్తం 11 తెరలు చేశాడు.[d] **15** ఒక్కో తెర 30
మూరల పొడవు, 4 మూరల వెడల్పు ఉంది. 11
తెరలూ ఒకే కొలతలో ఉన్నాయి. **16** అతను
ఐదు తెరల్ని ఒకటిగా జతచేశాడు, అలాగే
మిగతా ఆరు తెరల్ని కూడా ఒకటిగా జతచే
శాడు. **17** తర్వాత అతను ఒక తెరల వరుస
చివర్లో ఉన్న తెర అంచున, అంటే దాన్ని జతచేసే
చోట, 50 ఉంగరాలు చేశాడు; అలాగే దానికి జత
చేయాల్సిన ఇంకో తెరల వరుస చివర్లో కూడా
50 ఉంగరాలు చేశాడు. **18** తర్వాత అతను
50 రాగి కొక్కేలు చేసి, ఆ రెండు తెరల వరుసల్ని
జతచేశాడు. అప్పుడు అదంతా కలిపి గుడారానికి
ఒక్కటే కప్పు అయింది.

**19** అలాగే అతను, ఎర్రరంగు అద్దిన పొట్టేలు
తోళ్లతో గుడారం కోసం ఒక కప్పును చేశాడు,
దానిమీద కప్పడానికి సముద్రవత్సల* తోళ్లతో
ఇంకో కప్పును చేశాడు.[a]

**20** తర్వాత అతను గుడారం కోసం తుమ్మ
చెక్కతో[b] నిటారుగా ఉండే చట్రాలు* చేశాడు.[c]
**21** ప్రతీ చట్రం పొడవు పది మూరలు, వెడల్పు
ఒకటిన్నర మూరలు. **22** ప్రతీ చట్రానికి
రెండు కుసులు ఉన్నాయి, అవి ఒకదానికొకటి
సమాంతరంగా ఉన్నాయి. గుడారం చట్రాలన్ని
టినీ అతను అలాగే చేశాడు. **23** గుడారం
దక్షిణం వైపు కోసం అతను 20 చట్రాలు చేశాడు.
**24** తర్వాత అతను ఆ 20 చట్రాల కింద ఉంచ
డానికి 40 వెండి దిమ్మలు చేశాడు; ఒక చట్రానికి
ఉండే రెండు కుసుల కోసం రెండు దిమ్మలు, దాని
తర్వాత వచ్చే ప్రతీ చట్రానికి ఉండే రెండు కుసుల
కోసం రెండు దిమ్మలు చేశాడు.[d] **25** గుడారం
ఇంకో వైపు కోసం, అంటే దాని ఉత్తరం వైపు కోసం
20 చట్రాలు చేశాడు. **26** అలాగే ఆ చట్రాల
కోసం 40 వెండి దిమ్మలు కూడా చేశాడు. ఒక
చట్రం కోసం రెండు దిమ్మలు, మిగతా చట్రాల్లో
ప్రతీదాని కోసం రెండు దిమ్మలు చేశాడు.

**27** గుడారం వెనక భాగం కోసం, అంటే పడ
మటి వైపు కోసం అతను ఆరు చట్రాలు
చేశాడు.[e] **28** అలాగే, గుడారం వెనక భాగం
రెండు మూలల్లో నిలబెట్టడానికి అతను రెండు
చట్రాలు చేశాడు. **29** ఈ చట్రాలకు ఉండే
రెండు చెక్కలు కింది నుండి పైవరకు, అంటే
పైన మొదటి ఉంగరంతో జతచేయబడే వరకు
ఉన్నాయి. మూలల్లో ఉండే రెండు చట్రాల్ని కూడా
అతను ఇలాగే చేశాడు. **30** అలా అతను
ఎనిమిది చట్రాల్ని, అలాగే ఒక్కో చట్రం కింద
రెండు దిమ్మల చొప్పున 16 వెండి దిమ్మల్ని
చేశాడు.

**31** అలాగే అతను తుమ్మ చెక్కతో అడ్డకర్రలు
చేశాడు. గుడారం ఒకవైపున ఉన్న చట్రాల కోసం

**36వ అధ్యా.**
a నిర్గ 31:6
b నిర్గ 25:9; నిర్గ 39:32; హెబ్రీ 9:9
c నిర్గ 26:1-6
d నిర్గ 26:7-11

**2వ వరుస**
a నిర్గ 26:14
b నిర్గ 25:10, 23; నిర్గ 27:1; నిర్గ 30:5; నిర్గ 36:36
c నిర్గ 26:15-18
d నిర్గ 26:19-21
e నిర్గ 26:22-25

**36:8** *బెసలేలును సూచిస్తుందని స్పష్టమౌతోంది. #అంటే, ఎంబ్రాయిడరీ. **36:9** *అప్పట్లో ఒక మూర 44.5 సెంటీమీటర్లతో (17.5 అంగుళాలతో) సమానం. అనుబంధం B14 చూడండి.

**36:19** *అంటే, సీల్ అనే సముద్ర జీవి. **36:20** *లేదా “ఫ్రేములు.”

ఐదు అడ్డకర్రలు,[a] **32** గుడారం ఇంకోవైపున ఉన్న చట్రాల కోసం ఐదు అడ్డకర్రలు, అలాగే గుడారం పడమటి వైపున ఉన్న చట్రాల కోసం, అంటే గుడారం వెనక భాగం కోసం ఐదు అడ్డకర్రలు చేశాడు. **33** అతను చట్రాల మధ్య భాగం మీదుగా వెళ్లే అడ్డకర్రను ఒక చివరి నుండి ఇంకో చివరి వరకు ఉండేలా చేశాడు. **34** అతను ఆ చట్రాలకు బంగారు రేకు తొడిగాడు. అడ్డకర్రలు పెట్టడానికి వాటికి బంగారంతో ఉంగరాలు చేశాడు. ఆ అడ్డకర్రలకు కూడా బంగారు రేకు తొడిగాడు.[b]

**35** తర్వాత అతను నీలంరంగు దారంతో, ఊదారంగు ఉన్నితో, ముదురు ఎరుపు దారంతో, పేనిన సన్నని నారతో ఒక తెరను[c] చేశాడు. దానిమీద కెరూబుల్ని[d] బుట్టాపనిగా చేశాడు.[e] **36** తర్వాత అతను ఆ తెరను వేలాడదీయడం కోసం తుమ్మ చెక్కతో నాలుగు స్తంభాల్ని చేసి, వాటికి బంగారు రేకు తొడిగాడు; వాటి కోసం బంగారు కొక్కేల్ని చేశాడు; అలాగే ఆ స్తంభాల కోసం నాలుగు వెండి దిమ్మల్ని పోతపోశాడు. **37** ఆ తర్వాత గుడారపు ప్రవేశ ద్వారం కోసం నీలంరంగు దారం, ఊదారంగు ఉన్ని, ముదురు ఎరుపు దారం, పేనిన సన్నని నార ఉపయోగించి ఒక తెరను అల్లాడు.[f] **38** ఆ తెరను వేలాడదీయడం కోసం ఐదు స్తంభాల్ని, వాటి కొక్కేల్ని చేశాడు. వాటి పైభాగాలకు, అలాగే వాటిని కలిపే ఉంగరాలకు అతను బంగారు రేకు తొడిగాడు. అయితే వాటి ఐదు దిమ్మల్ని మాత్రం రాగితో చేశాడు.

**37** తర్వాత బెసలేలు[g] తుమ్మ చెక్కతో ఒక మందసం[h] చేశాడు. అది రెండున్నర మూరల* పొడవు, ఒకటిన్నర మూరల వెడల్పు, ఒకటిన్నర మూరల ఎత్తు ఉంది.[i] **2** అతను దాని లోపల, బయట స్వచ్ఛమైన బంగారు రేకు తొడిగి, దాని చుట్టూ బంగారంతో అంచును చేశాడు.[j] **3** తర్వాత అతను మందసం కోసం నాలుగు బంగారు ఉంగరాలు పోతపోసి, దాని నాలుగు కాళ్లకు పైన అంటించాడు; ఒకవైపు రెండు ఉంగరాలు, ఇంకోవైపు రెండు ఉంగరాలు అంటించాడు. **4** అతను తుమ్మ చెక్కతో కర్రలు చేసి, వాటికి బంగారు రేకు తొడిగాడు.[a] **5** మందసాన్ని మోసుకెళ్లడం కోసం ఆ కర్రల్ని మందసం రెండు వైపుల ఉన్న ఉంగరాల్లో పెట్టాడు.[b]

**6** ఆ మందసానికి అతను స్వచ్ఛమైన బంగారంతో ఒక మూతను చేశాడు;[c] దాని పొడవు రెండున్నర మూరలు, వెడల్పు ఒకటిన్నర మూరలు.[d] **7** తర్వాత అతను ఆ మూత[e] రెండు కొనల మీద రెండు బంగారు కెరూబుల్ని[f] సుత్తితో మలిచాడు.* **8** ఈ కొన మీద ఒక కెరూబును, ఆ కొన మీద ఒక కెరూబును చేశాడు. అతను ఆ కెరూబుల్ని మూత రెండు కొనల మీద చేశాడు. **9** ఆ కెరూబుల రెండు రెక్కలు పైకి విప్పి ఉన్నాయి, అవి వాటి రెక్కలతో ఆ మూతను కప్పాయి.[g] ఆ కెరూబులు ఒకదానికొకటి ఎదురెదురుగా ఉన్నాయి, వాటి ముఖాలు మూత వైపు తిరిగి ఉన్నాయి.[h]

**10** తర్వాత అతను తుమ్మ చెక్కతో ఒక బల్లను[i] చేశాడు. దాని పొడవు రెండు మూరలు, వెడల్పు ఒక మూర, ఎత్తు ఒకటిన్నర మూరలు.[j] **11** అతను దానికి స్వచ్ఛమైన బంగారు రేకు తొడిగి, బల్ల చుట్టూ బంగారంతో అంచును చేశాడు. **12** అలాగే దాని చుట్టూ బెత్తెడు* వెడల్పు ఉండే పట్టీ చేసి, ఆ పట్టీ చుట్టూ బంగారంతో అంచును చేశాడు. **13** అంతేకాదు, అతను దానికోసం నాలుగు బంగారు ఉంగరాలు పోతపోసి, బల్లకు నాలుగు కాళ్లు అంటించిన చోట వాటిని తగిలించాడు. **14** బల్లను మోసుకెళ్లే కర్రల్ని పట్టివుంచడం కోసం ఆ ఉంగరాల్ని పట్టీకి దగ్గరగా తగిలించాడు. **15** తర్వాత అతను బల్లను మోసుకెళ్లే కర్రల్ని తుమ్మ చెక్కతో తయారుచేసి, వాటికి బంగారు రేకు తొడిగాడు. **16** అలాగే అతను బల్లమీద ఉండే పాత్రల్ని, అంటే పళ్లేలను, గిన్నెల్ని, కూజాల్ని, వాటితో పాటు పానీయార్పణ పాత్రల్ని స్వచ్ఛమైన బంగారంతో చేశాడు.[k]

37:1 *అప్పట్లో ఒక మూర 44.5 సెంటీమీటర్లతో (17.5 అంగుళాలతో) సమానం. అనుబంధం B14 చూడండి.

37:7 *లేదా "నకిషీ పనిగా చేశాడు." 37:12 *దాదాపు 7.4 సెంటీమీటర్లు (2.9 అంగుళాలు). అనుబంధం B14 చూడండి.

**36వ అధ్యా.**
a నిర్గ 26:26-28
b నిర్గ 26:29
c నిర్గ 40:21 హెబ్రీ 10:19, 20
d ఆది 3:24
e నిర్గ 26:31, 32
f నిర్గ 26:36, 37

**37వ అధ్యా.**
g నిర్గ 31:2-5 నిర్గ 38:22
h నిర్గ 40:3 సం 10:33
i నిర్గ 25:10-15
j హెబ్రీ 9:4

**2వ వరుస**
a 2ది 5:9
b యెహో 3:8
c లేవీ 16:2, 14 1ది 28:11
d నిర్గ 25:17-20
e నిర్గ 40:20
f ఆది 3:24
g హెబ్రీ 9:5
h 1స 4:4 కీర్త 80:1
i నిర్గ 40:4
j నిర్గ 25:23-28
k నిర్గ 25:29

**17** తర్వాత అతను స్వచ్ఛమైన బంగారంతో
ఒక దీపస్తంభాన్ని[a] చేశాడు. అతను దాన్ని సుత్తితో
మలిచాడు. దాని అడుగుభాగాన్ని, కాండాన్ని,
కలశాల్ని, మొగ్గల్ని, పువ్వుల్ని ఒకే బంగారు
ముక్కతో చేశాడు.[b] **18** ఆ దీపస్తంభం కాండం
నుండి ఆరు కొమ్మలు బయటికి వచ్చాయి;
మూడు కొమ్మలు ఒకవైపు నుండి, మూడు
కొమ్మలు ఇంకోవైపు నుండి వచ్చాయి.
**19** ఒక జట్టు కొమ్మల మీద బాదం పువ్వు
ఆకారంలో మూడు కలశాలు ఉన్నాయి; ఆ కల
శాల మధ్య ఒక మొగ్గ, ఒక పువ్వు ఉన్నాయి.
అలాగే రెండో జట్టు కొమ్మల మీద కూడా బాదం
పువ్వు ఆకారంలో మూడు కలశాలు ఉన్నాయి;
ఆ కలశాల మధ్య కూడా ఒక మొగ్గ, ఒక
పువ్వు ఉన్నాయి. దీపస్తంభం కాండం నుండి బయ
టికి వచ్చిన ఆరు కొమ్మలు అలాగే ఉన్నాయి.
**20** దీపస్తంభం కాండం మీద బాదం పువ్వు ఆకా
రంలో నాలుగు కలశాలు ఉన్నాయి; ఆ కల
శాల మధ్య ఒక మొగ్గ, ఒక పువ్వు ఉన్నాయి.
**21** కాండం నుండి మొదలయ్యే మొదటి రెండు
కొమ్మల కింద ఒక మొగ్గ, తర్వాతి రెండు కొమ్మల
కింద ఒక మొగ్గ, ఆ తర్వాతి రెండు కొమ్మల కింద
ఒక మొగ్గ ఉన్నాయి. దీపస్తంభం కాండం నుండి
మొదలయ్యే ఆరు కొమ్మలకు అలాగే ఉన్నాయి.
**22** మొగ్గలు, కొమ్మలు, అలాగే దీపస్తంభమంతా
స్వచ్ఛమైన, సాగగొట్టిన ఒకే బంగారు ముక్కతో
చేయబడ్డాయి. **23** తర్వాత అతను దాని ఏడు
దీపాల్ని,[c] దాని పట్టుకార్లను, నిప్పు పాత్రల్ని
స్వచ్ఛమైన బంగారంతో చేశాడు. **24** అతను
దాన్ని, దాని పాత్రలన్నిటినీ ఒక తలాంతు*
స్వచ్ఛమైన బంగారంతో చేశాడు.

**25** తర్వాత అతను తుమ్మ చెక్కతో ధూపవేది
కను[d] చేశాడు. అది చతురస్ర ఆకారంలో ఉంది;
దాని పొడవు ఒక మూర, వెడల్పు ఒక మూర,
ఎత్తు రెండు మూరలు. దాని కొమ్ములు దానిలో
భాగమై ఉన్నాయి.[e] **26** అతను ఆ వేదిక అంత
టికీ, అంటే దాని పైభాగానికి, దాని నాలుగు
పక్కలకు, దాని కొమ్ములకు స్వచ్ఛమైన బంగారు
రేకు తొడిగాడు. అలాగే దాని చుట్టూ బంగారు
అంచును చేశాడు. **27** వేదికను మోయడానికి
ఉపయోగించే కర్రల్ని పట్టి ఉంచడానికి ఆ అంచు
కింద అటువైపు రెండు, ఇటువైపు రెండు
బంగారు ఉంగరాలు చేశాడు. **28** తర్వాత
అతను తుమ్మ చెక్కతో కర్రల్ని చేసి, వాటికి
బంగారు రేకు తొడిగాడు. **29** అలాగే అతను,
లేపనాలు తయారుచేసే వ్యక్తిలా నేర్పుగా కలు
పుతూ పవిత్రమైన అభిషేక తైలాన్ని,[a] స్వచ్ఛమైన
పరిమళ ధూపద్రవ్యాన్ని[b] తయారుచేశాడు.

**38** దహనబలులు అర్పించే బలిపీఠాన్ని
అతను తుమ్మ చెక్కతో చేశాడు. అది
చతురస్ర ఆకారంలో ఉంది; దాని పొడవు ఐదు
మూరలు,* వెడల్పు ఐదు మూరలు, ఎత్తు మూడు
మూరలు.[c] **2** అతను దాని నాలుగు మూలల్లో
కొమ్ములు తయారుచేశాడు; ఆ కొమ్ముల్ని
బలిపీఠంలో భాగంగా తయారుచేశాడు. తర్వాత
ఆ బలిపీఠానికి రాగి రేకు తొడిగాడు.[d] **3** ఆ
తర్వాత అతను బలిపీఠం పాత్రలన్నిటినీ అంటే
బాల్చీల్ని, పారల్ని, గిన్నెల్ని, ముళ్ల గరిటల్ని,
నిప్పు పాత్రల్ని చేశాడు. అతను వాటన్నిటినీ
రాగితో చేశాడు. **4** అలాగే బలిపీఠం కోసం
ఒక రాగి జల్లెడను చేశాడు; అది బలిపీఠం
అంచు కింద, మధ్యభాగం వరకు ఉండేలా చేశాడు.
**5** బలిపీఠాన్ని మోసే కర్రల్ని పట్టివుంచడానికి
అతను నాలుగు ఉంగరాల్ని పోతపోసి, వాటిని
బలిపీఠం నాలుగు మూలల్లో రాగి జల్లెడకు దగ్గ
రగా అంటించాడు. **6** తర్వాత అతను తుమ్మ
చెక్కతో కర్రలు చేసి, వాటికి రాగి రేకు తొడి
గాడు. **7** బలిపీఠాన్ని మోయడంకోసం అతను
ఆ కర్రల్ని దాని పక్కలకు ఉన్న ఉంగరాల్లో
పెట్టాడు. అతను ఆ బలిపీఠాన్ని పలకలతో ఖాళీ
పెట్టెలా తయారుచేశాడు.

**8** తర్వాత అతను రాగి గంగాళాన్ని,[e] దాని
రాగి పీఠాన్ని చేశాడు; వాటిని తయారుచేయ
డానికి, ప్రత్యక్ష గుడారపు ప్రవేశ ద్వారం దగ్గర
సేవచేసే స్త్రీల అద్దాలను* ఉపయోగించాడు.

**9** తర్వాత అతను ప్రాంగణాన్ని తయారుచే
శాడు.[f] అతను ప్రాంగణం దక్షిణం వైపు కోసం,

**37వ అధ్యా.**
a నిర్గ 40:24; లేవీ 24:4; 2ది 13:11
b నిర్గ 25:31-39
c సం 8:2
d నిర్గ 30:7; నిర్గ 40:5; కీర్త 141:2; ప్రక 8:3
e నిర్గ 30:1-5

**2వ వరుస**
a నిర్గ 30:25, 33; నిర్గ 40:9
b నిర్గ 30:34, 35; కీర్త 141:2

**38వ అధ్యా.**
c నిర్గ 27:1-8; నిర్గ 40:10
d 2ది 1:5
e నిర్గ 30:18; లేవీ 8:11; 1రా 7:23
f నిర్గ 40:8

**37:24** *అప్పట్లో ఒక తలాంతు 34.2 కిలోలతో సమానం. అనుబంధం B14 చూడండి.

**38:1** *అప్పట్లో ఒక మూర 44.5 సెంటీమీటర్లతో (17.5 అంగుళాలతో) సమానం. అనుబంధం B14 చూడండి. **38:8** *అంటే, బాగా మెరుగుపెట్టిన లోహపు అద్దాలు.

పేనిన సన్నని నారతో 100 మూరల పొడవున
వేలాడే తెరల్ని చేశాడు.[a] **10** వాటి కోసం 20
స్తంభాల్ని, 20 రాగి దిమ్మల్ని చేశాడు; అయితే
ఆ స్తంభాల కొక్కేల్ని, వాటిని కలిపే ఉంగరాల్ని
వెండితో చేశాడు. **11** ఉత్తరం వైపున కూడా
100 మూరల పొడవున వేలాడే తెరలు ఉన్నాయి.
వాటి 20 స్తంభాల్ని, 20 దిమ్మల్ని రాగితో
చేశాడు; ఆ స్తంభాల కొక్కేల్ని, వాటిని కలిపే
ఉంగరాల్ని వెండితో చేశాడు. **12** అయితే పడ
మటి వైపున, వేలాడే తెరలు 50 మూరల పొడ
వున ఉన్నాయి. వాటికి పది స్తంభాలు, పది
దిమ్మలు ఉన్నాయి; స్తంభాల కొక్కేలు, వాటిని
కలిపే ఉంగరాలు వెండివి. **13** తూర్పు వైపున,
అంటే సూర్యుడు ఉదయించే వైపున ప్రాంగణం
వెడల్పు 50 మూరలు. **14** ప్రవేశ ద్వారానికి
ఒకవైపు 15 మూరల పొడవున వేలాడే తెరలు,
మూడు స్తంభాలు, మూడు దిమ్మలు ఉన్నాయి.
**15** ప్రవేశ ద్వారానికి ఇంకోవైపు 15 మూరల
పొడవున వేలాడే తెరలు, మూడు స్తంభాలు,
మూడు దిమ్మలు ఉన్నాయి. **16** ప్రాంగణం
చుట్టూ ఉన్న వేలాడే తెరలన్నీ పేనిన సన్నని
నారతో చేయబడ్డాయి. **17** ప్రాంగణం స్తంభాల
దిమ్మలు రాగివి; స్తంభాల కొక్కేలు, వాటిని కలిపే
ఉంగరాలు వెండివి; స్తంభాల పైభాగాలు వెండి
రేకుతో తొడగబడ్డాయి. ప్రాంగణం స్తంభాలన్నిటి
కట్లు వెండివి.[b]

**18** ప్రాంగణ ప్రవేశ ద్వారానికి ఉండే తెరను
నీలంరంగు దారం, ఊదారంగు ఉన్ని, ముదురు
ఎరుపు దారం, పేనిన సన్నని నారతో అల్లారు.
దాని పొడవు 20 మూరలు, ఎత్తు 5 మూరలు.
ప్రాంగణంలో వేలాడే తెరల ఎత్తు ఎంతో దాని
ఎత్తూ అంతే.[c] **19** వాటి నాలుగు స్తంభాల్ని,
నాలుగు దిమ్మల్ని రాగితో చేశారు. వాటి కొక్కేల్ని,
వాటిని కలిపే ఉంగరాల్ని వెండితో చేశారు; ఆ
స్తంభాల పైభాగాలకు వెండి రేకు తొడిగారు.
**20** గుడారం మేకులన్నీ, అలాగే ప్రాంగణం
చుట్టూ ఉన్న మేకులన్నీ రాగివి.[d]

**21** గుడారాన్ని, అంటే సాక్ష్యపు గుడా
రాన్ని[e] కట్టడానికి ఉపయోగించిన వాటి జాబితా
తయారుచేయమని మోషే ఆజ్ఞాపించాడు. యాజ
కుడైన అహరోను కుమారుడు ఈతామారు
పర్యవేక్షణలో[a] లేవీయులు[b] ఆ జాబితాను తయా
రుచేశారు. **22** యూదా గోత్రానికి చెందిన
హూరు మనవడూ, ఊరి కుమారుడూ అయిన
బెసలేలు[c] యెహోవా మోషేకు ఆజ్ఞాపించినదంతా
చేశాడు. **23** దాను గోత్రానికి చెందిన అహీసా
మాకు కుమారుడైన అహోలీయాబు[d] అతనితో
కలిసి పనిచేశాడు. ఈ అహోలీయాబు చేతిప
నులు చేయడం; బుట్టాపని* చేయడం; నీలం
రంగు దారంతో, ఊదారంగు ఉన్నితో, ముదురు
ఎరుపు దారంతో, సన్నని నారతో అల్లడం
తెలిసినవాడు.

**24** పవిత్ర స్థలం పని అంతటి కోసం ఉప
యోగించిన మొత్తం బంగారం, అల్లాడించే అర్ప
ణగా తెచ్చిన బంగారంతో సమానం.[e] పవిత్ర స్థల
షెకెల్* కొలమానం ప్రకారం దాని బరువు 29
తలాంతుల# 730 షెకెల్‌లు.△ **25** ఇశ్రాయేలీ
యుల్లో తమ పేర్లు నమోదైన పురుషులు తెచ్చిన
వెండి బరువు పవిత్ర స్థల షెకెల్* కొలమానం
ప్రకారం 100 తలాంతుల 1,775 షెకెల్‌లు.
**26** 20 ఏళ్లు, అంతకన్నా ఎక్కువ వయసు ఉండి,
తన పేరు నమోదైన ప్రతీ పురుషుడు పవిత్ర స్థల
షెకెల్* కొలమానం ప్రకారం అర షెకెల్ తీసు
కొచ్చాడు.[f] వాళ్ల సంఖ్య 6,03,550.[g]

**27** పవిత్ర స్థలం కోసం, తెరల కోసం దిమ్మలు
పోతపోయడానికి ఉపయోగించిన వెండి మొత్తం
100 తలాంతులు; ఒక్కో దిమ్మకు ఒక తలాంతు
చొప్పున, 100 దిమ్మలకు 100 తలాం
తులు పట్టింది.[h] **28** మిగతా 1,775 షెకెల్‌ల
వెండితో అతను స్తంభాల కోసం కొక్కేల్ని చేశాడు,
అలాగే స్తంభాల పైభాగాలకు వెండి రేకు తొడిగి
వాటిని జతచేశాడు.

**29** అర్పణగా* తెచ్చిన రాగి బరువు 70
తలాంతుల 2,400 షెకెల్‌లు. **30** దానితో
అతను ప్రత్యక్ష గుడారపు ప్రవేశ ద్వారం కోసం
దిమ్మల్ని, రాగి బలిపీఠాన్ని, దాని రాగి జల్లె

**38వ అధ్యా.**
a నిర్గ 27:9-15
b నిర్గ 27:17
c నిర్గ 27:16
d నిర్గ 27:19
e నిర్గ 25:16; నిర్గ 31:18; సం 17:7

**2వ వరుస**
a నిర్గ 6:23; సం 4:28; 1ది 6:3
b సం 3:6; సం 4:46, 47
c నిర్గ 31:2-5; నిర్గ 35:30; నిర్గ 36:1; నిర్గ 37:1; 2ది 1:5
d నిర్గ 31:6; నిర్గ 35:34; నిర్గ 36:2
e నిర్గ 35:22
f నిర్గ 30:15
g నిర్గ 12:37; సం 1:45, 46
h నిర్గ 26:19-21; నిర్గ 26:25, 32

**38:23** *అంటే, ఎంబ్రాయిడరీ. **38:24-26** *లేదా "పవిత్ర షెకెల్." **38:24** #అప్పట్లో ఒక తలాంతు 34.2 కిలోలతో సమానం. అనుబంధం B14 చూడండి. △అప్పట్లో ఒక షెకెల్ 11.4 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి. **38:29** *లేదా "అల్లాడించే అర్పణగా."

డను, బలిపీఠం పాత్రలన్నిటినీ, **31** ప్రాంగణం
చుట్టూ ఉండే దిమ్మల్ని, ప్రాంగణ ప్రవేశ
ద్వారం కోసం దిమ్మల్ని, గుడారం మేకులన్ని
టినీ, ప్రాంగణం చుట్టూ ఉండే మేకులన్నిటినీ[a]
చేశాడు.

**39** వాళ్లు పవిత్ర స్థలంలో సేవచేసే వాళ్ల
కోసం నీలంరంగు దారాన్ని, ఊదా
రంగు ఉన్నిని, ముదురు ఎరుపు దారాన్ని[b]
నేర్పుగా అల్లి వస్త్రాలు తయారుచేశారు.
యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్టే వాళ్లు అహ
రోను కోసం పవిత్ర వస్త్రాల్ని తయారుచేశారు.[c]

**2** అతను బంగారం, నీలంరంగు దారం, ఊదా
రంగు ఉన్ని, ముదురు ఎరుపు దారం, పేనిన
సన్నని నార ఉపయోగించి ఏఫోదును చేశాడు.[d]
**3** వాళ్లు బంగారు పలకల్ని పల్చని రేకులుగా
సాగగొట్టారు. అతను వాటిని తీగలుగా కత్తిరిం
చాడు. ఆ తీగల్ని, నీలంరంగు దారాన్ని, ఊదా
రంగు ఉన్నిని, ముదురు ఎరుపు దారాన్ని, పేనిన
సన్నని నారను ఉపయోగించి ఏఫోదును బుట్టాప
నిగా* చేశారు. **4** వాళ్లు దానికి అతికించి ఉండే
భుజం ముక్కల్ని తయారుచేశారు, అవి ఏఫోదు
రెండు అంచులకు జతచేయబడ్డాయి. **5** ఏఫో
దును దాని స్థానంలో కదలకుండా పట్టివుంచడం
కోసం, దానికి జతచేసిన దట్టీని *[e] కూడా
బంగారం, నీలంరంగు దారం, ఊదారంగు ఉన్ని,
ముదురు ఎరుపు దారం, పేనిన సన్నని నార ఉప
యోగించి అల్లారు. యెహోవా మోషేకు ఆజ్ఞాపిం
చినట్టే వాళ్లు చేశారు.

**6** తర్వాత వాళ్లు సులిమాని రాళ్లను బంగారు
జవల్లో పొదిగి, వాటిమీద ఇశ్రాయేలు కుమా
రుల పేర్లను ముద్రమీద చెక్కినట్టు చెక్కారు.[f]
**7** అవి ఇశ్రాయేలు కుమారులకు జ్ఞాపకార్థ
రాళ్లుగా ఉండేలా, అతను వాటిని ఏఫోదు
పైనున్న రెండు భుజం ముక్కల మీద పెట్టాడు.[g]
యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్టే అతను
చేశాడు. **8** తర్వాత అతను ఏఫోదును చేసి
నట్టే వక్షపతకాన్ని[h] కూడా బంగారం, నీలంరంగు
దారం, ఊదారంగు ఉన్ని, ముదురు ఎరుపు
దారం, పేనిన సన్నని నార ఉపయోగించి బుట్టా
పనిగా చేశాడు.[a] **9** దాన్ని అడ్డంగా మడతపెట్టి
నప్పుడు అది చతురస్ర ఆకారంలో ఉంది. అలా
మడతపెట్టినప్పుడు అది జేనడు* పొడవు, జేనడు
వెడల్పు ఉండేలా వాళ్లు దాన్ని తయారుచేశారు.
**10** వాళ్లు దానిలో నాలుగు వరుసల్లో రంగు
రాళ్లను పొదిగారు. మొదటి వరుసలో మాణిక్యం,
పుష్యరాగం, మరకతం ఉన్నాయి. **11** రెండో
వరుసలో లేత నీలం రాయి, నీలం రాయి, సూర్య
కాంతపు రాయి ఉన్నాయి. **12** మూడో వరు
సలో లెషెము రాయి,* మలచబడిన రాయి,#
ఊదారంగు రాయి ఉన్నాయి. **13** నాలుగో
వరుసలో లేతపచ్చ రాయి, సులిమాని రాయి,
పచ్చ రాయి ఉన్నాయి. వాటిని బంగారు జవల్లో
పొదిగారు. **14** ఇశ్రాయేలు 12 మంది కుమా
రుల్లో ఒక్కొక్కరి పేరుకు ఒక్కో రాయి; ప్రతీ
రాయి పైన ముద్రమీద చెక్కినట్టు ఒక పేరును
చెక్కారు, ఒక్కో పేరు 12 గోత్రాల్లో ఒకదాన్ని
సూచిస్తుంది.

**15** తర్వాత వాళ్లు వక్షపతకం పైన స్వచ్ఛ
మైన బంగారంతో చేసిన తాళ్లలాంటి గొలుసుల్ని
పేనారు.[b] **16** అలాగే వాళ్లు రెండు బంగారు
జవల్ని, రెండు బంగారు ఉంగరాల్ని చేసి, ఆ రెండు
ఉంగరాల్ని వక్షపతకం రెండు మూలల్లో అంటిం
చారు. **17** తర్వాత వాళ్లు ఆ రెండు బంగారు
తాళ్లను వక్షపతకం మూలల్లో ఉన్న రెండు ఉంగ
రాల గుండా దూర్చారు. **18** ఆ రెండు తాళ్ల
రెండు చివర్లను రెండు జవల గుండా దూర్చి,
వాటిని ఏఫోదు ముందుభాగంలో భుజం ముక్క
లకు అంటించారు. **19** తర్వాత వాళ్లు రెండు
బంగారు ఉంగరాలు చేసి, వాటిని వక్షపతకం
లోపలి అంచు రెండు చివర్లలో ఏఫోదుకు ఎదు
రుగా తగిలించారు.[c] **20** తర్వాత వాళ్లు ఇంకో
రెండు బంగారు ఉంగరాలు చేసి, ఏఫోదు ముందు
భాగంలో రెండు భుజం ముక్కల కింద, దాన్ని జత
చేసిన చోటుకు దగ్గర్లో, ఏఫోదు దట్టీకి పైన వాటిని
తగిలించారు. **21** చివరిగా వాళ్లు, ఒక నీలం
రంగు తాడుతో వక్షపతకం ఉంగరాలను ఏఫోదు
ఉంగరాలకు కట్టారు. వక్షపతకం ఏఫోదు మీద,

**39:3** *అంటే, ఎంబ్రాయిడరీ. **39:5** *లేదా “అల్లిన దట్టీని.”

**39:9** *దాదాపు 22.2 సెంటీమీటర్లు (8.75 అంగుళాలు). అనుబంధం B14 చూడండి. **39:12** *ఇది గుర్తుతెలియని ఒక మణి. #లేదా “అగేటు.”

**38వ అధ్యా.**
*a* నిర్గ 27:19

**39వ అధ్యా.**
*b* నిర్గ 35:23
*c* నిర్గ 28:4, 5; నిర్గ 29:5; నిర్గ 35:10, 19
*d* నిర్గ 28:6-8; లేవీ 8:7
*e* నిర్గ 29:5
*f* నిర్గ 28:9, 10
*g* నిర్గ 28:12
*h* లేవీ 8:8

**2వ వరుస**
*a* నిర్గ 28:15-21
*b* నిర్గ 28:22-25
*c* నిర్గ 28:26-28

దట్టీ పైన దాని స్థానంలో కదలకుండా ఉండాలని
అలా చేశారు. యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్టే
వాళ్లు చేశారు.

22 తర్వాత అతను మగ్గం పనివాడు నీలం
రంగు దారంతో నేసిన వస్త్రాన్ని తీసుకొని,
ఏఫోదు లోపల వేసుకునే చేతుల్లేని నిలువు
టంగీని చేశాడు.[a] 23 తలను దూర్చడం కోసం
దాని మధ్యలో కవచానికి ఉన్నట్టు ఒక రంధ్రం
ఉంది. అది చిరిగిపోకుండా ఉండేలా ఆ రంధ్రం
చుట్టూ ఒక అంచు ఉంది. 24 తర్వాత వాళ్లు
చేతుల్లేని నిలువుటంగీ అంచున నీలంరంగు
దారంతో, ఊదారంగు ఉన్నితో, ముదురు ఎరుపు
దారంతో దానిమ్మ పండ్లను అల్లారు. 25 అలాగే
వాళ్లు స్వచ్ఛమైన బంగారంతో గంటలు చేసి,
వాటిని చేతుల్లేని నిలువుటంగీ అంచు చుట్టూ
ఆ దానిమ్మ పండ్ల మధ్యలో పెట్టారు. 26 సేవ
చేయడానికి ఉపయోగించే ఆ చేతుల్లేని నిలువు
టంగీ అంచు చుట్టూ ఒక గంట, ఒక దానిమ్మ
పండు; ఒక గంట, ఒక దానిమ్మ పండు వచ్చేలా
చేశారు. యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్టే వాళ్లు
చేశారు.

27 తర్వాత వాళ్లు మగ్గం పనివాడు సన్నని
నారతో నేసిన వస్త్రంతో అహరోను కోసం,
అతని కుమారుల కోసం చొక్కాల్ని చేశారు;[b]
28 సన్నని నారతో తలపాగాను,[c] అలం
కార తలపాగాను;[d] పేనిన సన్నని నారతో
నార లాగుల్ని* చేశారు;[e] 29 అలాగే పేనిన
సన్నని నారతో, నీలంరంగు దారంతో, ఊదా
రంగు ఉన్నితో, ముదురు ఎరుపు దారంతో దట్టీని
అల్లారు. యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్టే
వాళ్లు చేశారు.

30 చివరిగా వాళ్లు స్వచ్ఛమైన బంగారంతో
మెరిసే రేకును, అంటే సమర్పణకు గుర్తుగా
ఉన్న పవిత్రమైన రేకును* చేసి, ముద్రమీద చెక్కి
నట్టు దానిపైన "పవిత్రత యెహోవాకు చెందు
తుంది" అనే మాటల్ని చెక్కారు.[f] 31 దాన్ని
తలపాగా మీద పెట్టడం కోసం నీలంరంగు
దారంతో చేసిన ఒక తాడును దానికి కట్టారు.
యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్టే వాళ్లు చేశారు.

32 అలా గుడారానికి, అంటే ప్రత్యక్ష గుడా
రానికి సంబంధించిన పనంతా పూర్తయింది.
యెహోవా మోషేకు ఆజ్ఞాపించిన ప్రతీది ఇశ్రా
యేలీయులు చేశారు.[a] వాళ్లు సరిగ్గా అలాగే
చేశారు.

33 తర్వాత వాళ్లు ఆ గుడారాన్ని,[b] దాని
ఉపకరణాలన్నిటినీ మోషే దగ్గరికి తీసుకొ
చ్చారు. అవేమిటంటే: దాని కొక్కేలు,[c] చట్రాలు,*[d]
అడ్డకర్రలు,[e] స్తంభాలు, దిమ్మలు;[f] 34 ఎర్ర
రంగు అద్దిన పొట్టేలు తోళ్లతో చేసిన
కప్పు,[g] సముద్రవత్సల* తోళ్లతో చేసిన కప్పు,
మందసం ఎదురుగా ఉన్న తెర;[h] 35 సాక్ష్యపు
మందసం, దాని కర్రలు,[i] దాని మూత;[j]
36 బల్ల, దాని పాత్రలన్నీ,[k] సముఖపు రొట్టెలు;*
37 స్వచ్ఛమైన బంగారంతో చేసిన దీపస్తంభం,
దాని దీపాలు,[l] దీపాల వరుస, దాని పాత్ర
లన్నీ,[m] దీపాల్ని వెలిగించడానికి నూనె;[n]
38 బంగారు వేదిక,*[o] అభిషేక తైలం,[p] పరిమళ
ధూపద్రవ్యం,[q] గుడారపు ప్రవేశ ద్వారం కోసం
తెర;[r] 39 రాగి బలిపీఠం,[s] దాని రాగి జల్లెడ,
దాని కర్రలు,[t] దాని పాత్రలన్నీ,[u] గంగాళం, దాని
పీఠం;[v] 40 ప్రాంగణం కోసం వేలాడే తెరలు,
దాని స్తంభాలు, వాటి దిమ్మలు,[w] ప్రాంగణ ప్రవేశ
ద్వారం కోసం తెర,[x] దాని తాళ్లు, దాని మేకులు,[y]
అలాగే గుడార సేవ కోసం, అంటే ప్రత్యక్ష గుడార
సేవ కోసం కావాల్సిన పాత్రలన్నీ; 41 పవిత్ర
మైన స్థలంలో సేవ చేయడానికి నేర్పుగా అల్లిన
వస్త్రాలు, యాజకుడైన అహరోను కోసం పవిత్ర
వస్త్రాలు, యాజకులుగా సేవచేసేలా అతని
కుమారుల కోసం వస్త్రాలు.

42 యెహోవా మోషేకు ఆజ్ఞాపించిన వాట
న్నిటి ప్రకారమే ఇశ్రాయేలీయులు ఆ పనంతా
చేశారు.[z] 43 మోషే వాళ్లు చేసిన పనంతటినీ
తనిఖీ చేసినప్పుడు, వాళ్లు ఆ పనంతా యెహోవా
ఆజ్ఞాపించినట్టే చేశారని గమనించాడు; దాంతో
మోషే వాళ్లను దీవించాడు.

**40** తర్వాత యెహోవా మోషేకు ఇలా
చెప్పాడు: 2 "మొదటి నెల మొదటి
రోజున నువ్వు గుడారాన్ని, అంటే ప్రత్యక్ష గుడా

39:28 *లేదా "లోదుస్తుల్ని." 39:30 *లేదా "పవిత్రమైన కిరీటాన్ని."

39:33 *లేదా "ఫ్రేములు." 39:34 *అంటే, సీల్ అనే సముద్ర జీవి. 39:36 *లేదా "సన్నిధి రొట్టెలు." 39:38 *అంటే, ధూపవేదిక.

**39వ అధ్యా.**
a నిర్గ 28:31-35
b నిర్గ 28:39, 40
c నిర్గ 28:4
d నిర్గ 29:8, 9
e నిర్గ 28:42
f నిర్గ 28:36, 37; లేవీ 8:9

**2వ వరుస**
a హెబ్రీ 8:5
b నిర్గ 36:8; నిర్గ 36:14
c నిర్గ 36:18
d నిర్గ 36:20
e నిర్గ 36:31
f నిర్గ 36:24
g నిర్గ 36:19
h నిర్గ 36:35
i నిర్గ 37:1, 4
j నిర్గ 37:6
k నిర్గ 37:10, 16
l నిర్గ 37:17, 23
m నిర్గ 25:38
n నిర్గ 35:27, 28
o నిర్గ 37:25
p నిర్గ 37:29
q నిర్గ 30:34, 35
r నిర్గ 36:37
s నిర్గ 38:1, 4
t నిర్గ 38:6
u నిర్గ 38:30
v నిర్గ 30:18; నిర్గ 38:8
w నిర్గ 38:9-11
x నిర్గ 38:18
y నిర్గ 38:20
z నిర్గ 36:1

రాన్ని నిలబెట్టాలి.[a] 3 నువ్వు సాక్ష్యపు మంద
సాన్ని దాని లోపల పెట్టి, అది కనిపించ
కుండా తెరను వేలాడదీయి. 4 నువ్వు బల్లను
కూడా లోపలికి తీసుకొచ్చి, దానికి సంబంధిం
చిన వస్తువుల్ని దానిమీద సర్దాలి; అలాగే
దీపస్తంభాన్ని లోపలికి తీసుకొచ్చి, దాని
దీపాల్ని వెలిగించాలి. 5 తర్వాత నువ్వు
బంగారు ధూపవేదికను సాక్ష్యపు మందసం ఎదు
రుగా పెట్టి, గుడారపు ప్రవేశ ద్వారం తెరను
వేలాడదీయి.

6 “దహనబలులు అర్పించే బలిపీఠాన్ని
నువ్వు గుడారపు ప్రవేశ ద్వారం ముందు, అంటే
ప్రత్యక్ష గుడారపు ప్రవేశ ద్వారం ముందు
పెట్టాలి. 7 గంగాళాన్ని ప్రత్యక్ష గుడారానికి,
బలిపీఠానికి మధ్య ఉంచి దానిలో నీళ్లు పోయాలి.
8 తర్వాత దాని చుట్టూ ప్రాంగణాన్ని[b] నిల
బెట్టి, ప్రాంగణ ప్రవేశ ద్వారం తెరను[c] వేలాడ
దీయి. 9 ఆ తర్వాత నువ్వు అభిషేక తైలం[d]
తీసుకొని గుడారాన్ని, దానిలో ఉన్న వాటన్ని
టినీ అభిషేకించి, దాన్నీ దాని పాత్రలన్ని
టినీ పవిత్రపర్చాలి. అప్పుడది పవిత్రమౌతుంది.
10 దహనబలులు అర్పించే బలిపీఠాన్ని, దాని
పాత్రలన్నిటినీ నువ్వు అభిషేకించి ఆ బలిపీ
ఠాన్ని పవిత్రపర్చాలి. అప్పుడది అతి పవిత్రమైన
బలిపీఠం అవుతుంది.[e] 11 అలాగే గంగా
ళాన్ని, దాని పీఠాన్ని అభిషేకించి దాన్ని పవిత్ర
పర్చు.

12 “తర్వాత అహరోనును, అతని కుమా
రుల్ని ప్రత్యక్ష గుడారపు ప్రవేశ ద్వారం
దగ్గరికి తీసుకొచ్చి వాళ్లకు నీళ్లతో స్నానం
చేయించు. 13 నువ్వు అహరోనుకు పవిత్ర
వస్త్రాలు తొడిగి,[f] అతన్ని అభిషేకించి,[g]
పవిత్రపర్చాలి. అప్పుడతను నాకు యాజకుడిగా
సేవచేస్తాడు. 14 తర్వాత అతని కుమా
రుల్ని దగ్గరికి తీసుకొచ్చి, వాళ్లకు చొక్కాలు
తొడుగు.[h] 15 వాళ్లు నాకు యాజకులుగా
సేవచేసేలా, నువ్వు వాళ్ల నాన్నను అభిషేకించి
నట్టే వాళ్లను కూడా అభిషేకించాలి.[i] ఈ అభి
షేకం వల్ల వాళ్లు తరతరాలపాటు యాజకులుగా
సేవచేస్తారు, యాజకత్వం ఎప్పటికీ వాళ్లదౌ
తుంది.”[j]

16 యెహోవా తనకు ఆజ్ఞాపించిన వాటన్నిటి
ప్రకారం మోషే చేశాడు.[a] అతను సరిగ్గా అలాగే
చేశాడు.

17 రెండో సంవత్సరం మొదటి నెల
మొదటి రోజున గుడారాన్ని నిలబెట్టారు.[b]
18 మోషే ఆ గుడారాన్ని నిలబెట్టినప్పుడు
అతను దాని దిమ్మల్ని[c] కిందపెట్టి, వాటిలో
చట్రాల్ని* నిలబెట్టాడు; తర్వాత దాని అడ్డ
కర్రల్ని[d] వాటిలో పెట్టి, దాని స్తంభాల్ని నిల
బెట్టాడు. 19 తర్వాత అతను గుడారం[e] పైన
దాని కప్పుల్ని పరిచాడు.[f] యెహోవా తనకు ఆజ్ఞా
పించినట్టే మోషే చేశాడు.

20 తర్వాత అతను సాక్ష్యపు పలకల్ని మంద
సంలో[g] ఉంచి, దానికి కర్రలు[h] పెట్టి, దానిపైన
మూత[i] పెట్టాడు. 21 అతను ఆ మందసాన్ని
గుడారం లోపలికి తీసుకొచ్చి, ఆ సాక్ష్యపు
మందసం కనిపించకుండా ఉండేలా తెరను[j]
వేలాడదీశాడు.[k] యెహోవా తనకు ఆజ్ఞాపించి
నట్టే మోషే చేశాడు.

22 తర్వాత అతను బల్లను[l] ప్రత్యక్ష గుడారం
లోకి తీసుకొచ్చి, దాన్ని గుడారం ఉత్తరం
వైపున, తెర బయట పెట్టాడు. 23 తర్వాత
యెహోవా ముందు దానిమీద రొట్టెల వరుసను[m]
పెట్టాడు. యెహోవా తనకు ఆజ్ఞాపించినట్టే మోషే
చేశాడు.

24 అతను దీపస్తంభాన్ని[n] కూడా ప్రత్యక్ష
గుడారంలోకి తీసుకొచ్చి, దాన్ని గుడారం దక్షిణం
వైపున బల్ల ఎదురుగా పెట్టాడు. 25 తర్వాత
అతను యెహోవా ముందు దీపాల్ని[o] వెలిగిం
చాడు. యెహోవా తనకు ఆజ్ఞాపించినట్టే మోషే
చేశాడు.

26 తర్వాత అతను బంగారు వేదికను*[p]
ప్రత్యక్ష గుడారంలోకి తీసుకొచ్చి, దాన్ని తెర
ఎదురుగా పెట్టాడు. 27 దానిమీద పరిమళ
ధూపద్రవ్యాన్ని[q] కాల్చి, పొగ పైకిలేచేలా
చేస్తారు.[r] యెహోవా తనకు ఆజ్ఞాపించినట్టే
మోషే చేశాడు.

28 తర్వాత అతను గుడారపు ప్రవేశ ద్వారం
తెరను వేలాడదీశాడు.[s]

29 అతను దహనబలిని,[t] ధాన్యార్పణను

40:18 *లేదా “ఫ్రేముల్ని.” 40:26 *అంటే, ధూపవేదిక.

**40వ అధ్యా.**
a సం 7:1
b నిర్గ 27:9
c నిర్గ 27:16 నిర్గ 38:18
d నిర్గ 30:23-25
e నిర్గ 29:36, 37 లేవీ 8:11
f నిర్గ 29:5
g కీర్త 133:2
h లేవీ 8:13
i లేవీ 8:30
j హెబ్రీ 7:11

**2వ వరుస**
a నిర్గ 39:43 ద్వితీ 4:2
b సం 7:1 సం 9:15
c నిర్గ 36:24
d నిర్గ 36:31
e నిర్గ 26:7
f నిర్గ 26:14
g నిర్గ 25:22 నిర్గ 37:1
h నిర్గ 37:4 1రా 8:8
i నిర్గ 37:6 1ది 28:11
j నిర్గ 36:35 హెబ్రీ 10:19, 20
k హెబ్రీ 9:3
l నిర్గ 37:10 హెబ్రీ 9:2
m మత్త 12:4
n నిర్గ 37:17
o నిర్గ 37:23
p నిర్గ 37:25
q నిర్గ 30:34, 35
r నిర్గ 30:7
s నిర్గ 26:36 నిర్గ 36:37
t నిర్గ 29:38

అర్పించేలా దహనబలులు అర్పించే బలిపీ
ఠాన్ని[a] గుడారపు ప్రవేశ ద్వారం దగ్గర, అంటే
ప్రత్యక్ష గుడారపు ప్రవేశ ద్వారం దగ్గర
పెట్టాడు. యెహోవా తనకు ఆజ్ఞాపించినట్టే
మోషే చేశాడు.

30 తర్వాత అతను ప్రత్యక్ష గుడారానికి, బలి
పీఠానికి మధ్య గంగాళాన్ని పెట్టి, యాజ
కులు కాళ్లూచేతులు కడుక్కోవడానికి అందులో
నీళ్లు పోశాడు. 31 మోషే, అహరోను, అతని
కుమారులు అక్కడ తమ కాళ్లూచేతులు కడుక్కు
నేవాళ్లు. 32 యెహోవా మోషేకు ఆజ్ఞాపించి
నట్టే, వాళ్లు ప్రత్యక్ష గుడారం లోపలికి వెళ్లి
నప్పుడల్లా లేదా బలిపీఠం దగ్గరికి వెళ్లినప్పుడల్లా
కాళ్లూచేతులు కడుక్కునేవాళ్లు.[b]

33 చివరిగా అతను గుడారం చుట్టూ ప్రాంగ
ణాన్ని,[c] బలిపీఠాన్ని నిలబెట్టి, ప్రాంగణ ప్రవేశ
ద్వారం తెరను[d] వేలాడదీశాడు.

**40వ అధ్యా.**
a నిర్గ 38:1
b నిర్గ 30:18, 19
c నిర్గ 27:9
నిర్గ 38:9
d నిర్గ 38:18

**2వ వరుస**
a సం 9:15
ప్రక 15:8
b 2ది 5:14
c సం 10:11
నెహె 9:19
d సం 9:17, 22
e నిర్గ 13:21
సం 9:16
కీర్త 78:14

అలా మోషే ఆ పనిని పూర్తిచేశాడు.
34 అప్పుడు ఆ మేఘం ప్రత్యక్ష గుడారాన్ని
కప్పడం మొదలుపెట్టింది, గుడారం యెహోవా
మహిమతో నిండిపోయింది.[a] 35 ఆ మేఘం
ప్రత్యక్ష గుడారం పైన నిలిచివుండడం వల్ల,
గుడారం యెహోవా మహిమతో నిండిపోవడం
వల్ల మోషే దాని లోపలికి వెళ్లలేకపోయాడు.[b]

36 ఇశ్రాయేలీయులు తమ ప్రయాణమంత
టిలో, ఆ మేఘం ఎప్పుడైతే గుడారం మీది నుండి
పైకి లేస్తుందో అప్పుడు వాళ్లు తమ డేరాలు తీసేసి
ప్రయాణం మొదలుపెట్టేవాళ్లు.[c] 37 కానీ ఆ
మేఘం పైకి లేవకపోతే, అది లేచే రోజు వరకు
వాళ్లు డేరాలు తీసేసేవాళ్లు కాదు.[d] 38 ఇశ్రా
యేలీయుల ప్రయాణమంతటిలో వాళ్లందరి కళ్ల
ముందు, పగటిపూట యెహోవా మేఘం గుడారం
పైన ఉండేది, అలాగే రాత్రిపూట అగ్ని దాని పైన
నిలిచివుండేది.[e]

# లేవీయకాండం

## విషయసూచిక


1 దహనబలి (1-17)

2 ధాన్యార్పణ (1-16)

3 సమాధానబలి (1-17)
కొవ్వును, రక్తాన్ని తినకూడదు (17)

4 పాపపరిహారార్థ బలి (1-35)

5 ఆయా పాపాలు, అర్పించాల్సిన బలులు (1-6)
ఇతరుల పాపాల గురించి చెప్పడం (1)
పేదవాళ్ల కోసం ప్రత్యేక ఏర్పాటు (7-13)
అనుకోకుండా చేసిన పాపాలకు అపరాధ పరిహారార్థ బలి (14-19)

6 అపరాధ పరిహారార్థ బలి గురించి మరిన్ని వివరాలు (1-7)
అర్పణల గురించి నిర్దేశాలు (8-30)
దహనబలి (8-13)
ధాన్యార్పణ (14-23)
పాపపరిహారార్థ బలి (24-30)

7 అర్పణల గురించి నిర్దేశాలు (1-21)
అపరాధ పరిహారార్థ బలి (1-10)
సమాధానబలి (11-21)
కొవ్వును, రక్తాన్ని తినకూడదు (22-27)
యాజకుల భాగం (28-36)
అర్పణల గురించి ముగింపు మాట (37, 38)

8 అహరోనును, అతని కుమారుల్ని యాజకులుగా ప్రతిష్ఠించడం (1-36)

9 అహరోను ప్రతిష్ఠాపన అర్పణల్ని అర్పించడం (1-24)

10 యెహోవా సన్నిధి నుండి అగ్ని వచ్చి నాదాబును, అబీహును చంపడం (1-7)
తాగడం, తినడం గురించి యాజకులకు నియమాలు (8-20)

11 పవిత్రమైన, అపవిత్రమైన జంతువులు (1-47)

12 ప్రసవం తర్వాత శుద్ధీకరణ (1-8)

13 కుష్ఠువ్యాధి గురించిన నియమాలు (1-46)
బట్టల్లో వచ్చే కుష్ఠు (47-59)

14 కుష్ఠువ్యాధి నుండి శుద్ధీకరణ (1-32)
కుష్ఠు సోకిన ఇళ్లను శుద్ధీకరించడం (33-57)

15 అపవిత్రమైన స్రావాలు (1-33)

16 ప్రాయశ్చిత్త రోజు (1-34)

17 గుడారం; బలులు అర్పించే చోటు (1-9)
రక్తం తినకూడదు (10-14)
చచ్చిన జంతువుల గురించిన నియమాలు (15, 16)

18 ధర్మశాస్త్రం నిషేధించిన లైంగిక సంబంధాలు (1-30)
కనానీయుల్ని అనుకరించకూడదు (3)
రక్తసంబంధీకుల మధ్య లైంగిక సంబంధాలు (6-18)
రుతుస్రావ సమయంలో (19)
స్వలింగ సంపర్కం (22)
జంతువుతో సంపర్కం (23)
'పవిత్రులుగా ఉండండి, లేదంటే దేశం మిమ్మల్ని కక్కేస్తుంది' (24-30)

19 పవిత్రత గురించిన వేర్వేరు నియమాలు (1-37)
సరైన విధంగా పంట కోయడం (9, 10)
చెవిటివాళ్ల మీద, గుడ్డివాళ్ల మీద శ్రద్ధ (14)
లేనిపోనివి కల్పించి చెప్పడం (16)
పగపెట్టుకోకూడదు (18)
ఇంద్రజాలం, చనిపోయినవాళ్లను సంప్రదించడం నిషేధం (26, 31)
పచ్చబొట్లు పొడిపించుకోకూడదు (28)
వృద్ధుల్ని గౌరవించాలి (32)
పరదేశులతో వ్యవహరించాల్సిన తీరు (33, 34)

20 మోలెకును పూజించడం; చనిపోయినవాళ్లను సంప్రదించడం (1-6)
పవిత్రులుగా ఉండండి, తల్లిదండ్రుల్ని గౌరవించండి (7-9)
లైంగిక పాపాలు చేసేవాళ్లకు మరణశిక్ష (10-21)
దేశంలో ఉండాలంటే పవిత్రంగా ఉండాలి (22-26)
చనిపోయినవాళ్లను సంప్రదించేవాళ్లను చంపేయాలి (27)

21 యాజకులు పవిత్రులుగా ఉండాలి, మలిన పర్చుకోకూడదు (1-9)
ప్రధానయాజకుడు తనను తాను మలినపర్చుకోకూడదు (10-15)
యాజకులకు శారీరక లోపాలు ఉండకూడదు (16-24)

22 యాజకుల పవిత్రత, పవిత్రమైన వాటిని తినడం (1-16)
ఏ లోపం లేనివే అంగీకరించబడతాయి (17-33)

23 పవిత్రమైన రోజులు, పండుగలు (1-44)
విశ్రాంతి రోజు (3)
పస్కా పండుగ (4, 5)
పులవని రొట్టెల పండుగ (6-8)
ప్రథమఫలాల్ని అర్పించడం (9-14)
వారాల పండుగ (15-21)
సరైన విధంగా పంట కోయడం (22)
బాకా శబ్దపు పండుగ (23-25)
ప్రాయశ్చిత్త రోజు (26-32)
పర్ణశాలల పండుగ (33-43)

24 గుడారంలోని దీపాలకు నూనె (1-4)
సన్నిధి రొట్టెలు (5-9)
దేవుని పేరును దూషించినవాణ్ణి రాళ్లతో కొట్టి చంపడం (10-23)

25 విశ్రాంతి సంవత్సరం (1-7)
సునాద సంవత్సరం (8-22)
ఆస్తిని తిరిగి పొందడం (23-34)
పేదవాళ్లతో వ్యవహరించాల్సిన తీరు (35-38)
దాసత్వం గురించిన నియమాలు (39-55)

26 విగ్రహపూజకు దూరంగా ఉండండి (1, 2)
లోబడితే దీవెనలు (3-13)
లోబడకపోతే శిక్ష (14-46)

27 మొక్కుబడి చేసుకున్నవాటిని
విడిపించడం (1-27)
మనుషులు (1-8)
జంతువులు (9-13)
ఇళ్లు (14, 15)
పొలాలు (16-25)
మొదటి సంతానం (26, 27)
యెహోవాకు బేషరతుగా
సమర్పించినవి (28, 29)
పదోవంతుల్ని విడిపించడం (30-34)

**1** తర్వాత యెహోవా మోషేను పిలిచి
ప్రత్యక్ష గుడారంలో[a] నుండి మాట్లాడుతూ
అతనితో ఇలా అన్నాడు: **2** “నువ్వు ఇశ్రా
యేలీయులతో* మాట్లాడి వాళ్లకు ఇలా చెప్పు:
‘మీలో ఎవరైనా సాధు జంతువుల్లో నుండి
యెహోవాకు అర్పణ తీసుకొస్తుంటే, దాన్ని పశు
వుల్లో నుండి గానీ, మందలో నుండి గానీ తీసు
కురావాలి.[b]

**3** “ ‘ఒకవేళ అతను పశువుల్లో ఒకదాన్ని
దహనబలిగా అర్పించాలనుకుంటే, ఏ లోపంలేని
మగదాన్ని అర్పించాలి.[c] అతను ప్రత్యక్ష గుడారపు
ప్రవేశ ద్వారం దగ్గర యెహోవా ముందు దాన్ని
ఇష్టపూర్వకంగా అర్పించాలి.[d] **4** అతను ఆ
దహనబలి పశువు తల మీద చెయ్యి పెట్టాలి,
అతని కోసం ప్రాయశ్చిత్తం చేయడానికి అది అతని
తరఫున స్వీకరించబడుతుంది.

**5** “ ‘తర్వాత ఆ కోడెదూడను యెహోవా
ముందు వధించాలి. యాజకులైన[e] అహరోను
కుమారులు దాని రక్తాన్ని తీసుకొని, ప్రత్యక్ష
గుడారపు ప్రవేశ ద్వారం దగ్గరున్న బలిపీఠానికి
అన్నివైపులా దాన్ని చిలకరించాలి.[f] **6** దహన
బలి పశువు చర్మాన్ని ఊడదీసి, దాన్ని ముక్కలు
ముక్కలు చేయాలి.[g] **7** యాజకులైన అహ
రోను కుమారులు బలిపీఠం మీద మంట
పెట్టి,[h] దానిమీద కట్టెలు పేర్చాలి. **8** యాజకు
లైన అహరోను కుమారులు ఆ బలి పశువు
ముక్కల్ని, దాని తలను, దాని మూత్రపిండాల
మీది కొవ్వును బలిపీఠం మంట మీదున్న కట్టెలపై
పేరుస్తారు.[i] **9** దాని పేగుల్ని, కాళ్లను* నీళ్లతో
కడుగుతారు. యాజకుడు వాటన్నిటినీ తీసు
కొని బలిపీఠం మీద పొగ పైకిలేచేలా కాల్చాలి.
అది అగ్నితో అర్పించే దహనబలి, యెహోవాకు
ఇంపైన# సువాసన.[a]

**10** “ ‘ఒకవేళ అతను మందలో నుండి ఒక
దాన్ని అర్పించాలనుకుంటే,[b] గొర్రెల్లో నుండి లేదా
మేకల్లో నుండి ఏ లోపంలేని మగదాన్ని
తీసుకురావాలి.[c] **11** దాన్ని బలిపీఠానికి ఉత్త
రాన యెహోవా ముందు వధించాలి. యాజకులైన
అహరోను కుమారులు దాని రక్తాన్ని బలిపీఠా
నికి అన్నివైపులా చిలకరించాలి.[d] **12** అతను
దాన్ని ముక్కలుముక్కలు చేస్తాడు. యాజకుడు
వాటిని, దాని తలను, దాని మూత్రపిండాల మీది
కొవ్వును తీసుకొని బలిపీఠం మంట మీదున్న
కట్టెలపై వాటిని పేరుస్తాడు. **13** అతను దాని
పేగుల్ని, కాళ్లను* నీళ్లతో కడుగుతాడు; యాజ
కుడు వాటన్నిటినీ తీసుకొని బలిపీఠం మీద
పొగ పైకిలేచేలా కాలుస్తాడు. అది అగ్నితో
అర్పించే దహనబలి, యెహోవాకు ఇంపైన#
సువాసన.

**14** “ ‘ఒకవేళ అతను పక్షుల్ని యెహోవాకు
దహనబలిగా అర్పించాలనుకుంటే, అతను
గువ్వల్ని గానీ పావురం పిల్లల్ని గానీ తీసు
కొస్తాడు.[e] **15** యాజకుడు దాన్ని బలిపీఠం
దగ్గరికి తీసుకొచ్చి, దాని తలను తుంచి, బలి
పీఠం మీద పొగ పైకిలేచేలా దాన్ని కాలుస్తాడు.
దాని రక్తాన్ని మాత్రం బలిపీఠానికి ఒకవైపున ఒలి
కించాలి. **16** అతను దాని అన్నాశయాన్ని,*
ఈకల్ని తీసేసి వాటిని బలిపీఠం పక్కన తూర్పు

**1వ అధ్యా.**
a నిర్గ 40:34
b లేవీ 22:18-20
c ద్వితీ 15:19, 21; మలా 1:14
d 2కొ 9:7
e హెబ్రీ 10:11
f హెబ్రీ 9:13, 14
g లేవీ 7:8
h లేవీ 6:12
i 1రా 18:23

**2వ వరుస**
a ఆది 8:20, 21; సం 15:2, 3
b ఆది 4:4
c లేవీ 12:6; లేవీ 22:18-20
d నిర్గ 29:16-18; లేవీ 8:18-21; లేవీ 9:12-14
e లేవీ 5:7; లేవీ 12:8; లూకా 2:24

**1:2** *అక్ష., “ఇశ్రాయేలు కుమారులతో.” **1:9, 13** *ఇది మోకాలు కింది భాగాన్ని సూచిస్తోంది.

**1:9, 13** #లేదా “శాంతపర్చే.” **1:16** *ఇది పావురంలాంటి పక్షుల గొంతులో ఉండే ఆహారపు సంచి. ఆహారం కడుపులోకి వెళ్లేముందు ఈ సంచిలో చిన్న చిన్న ముక్కలౌతుంది.

వైపున బూడిదను* వేసే చోట పారేయాలి.[a]
17 అతను ఆ పక్షిని రెండు భాగాలుగా విడదీ
యకుండా రెండు రెక్కల మధ్య దాన్ని చీలుస్తాడు.
తర్వాత యాజకుడు బలిపీఠం మంట మీదున్న
కట్టెలపై పొగ పైకిలేచేలా దాన్ని కాలుస్తాడు.
అది అగ్నితో అర్పించే దహనబలి, యెహోవాకు
ఇంపైన* సువాసన.

**2** “ ‘ఎవరైనా యెహోవాకు ధాన్యార్పణ[b]
అర్పించాలనుకుంటే అతను మెత్తని పిండిని
తీసుకురావాలి. అతను దానిమీద నూనె
పోసి, దానిపైన సాంబ్రాణి పెట్టాలి.[c] 2 తర్వాత
అతను దాన్ని యాజకులైన అహరోను కుమా
రుల దగ్గరికి తీసుకొస్తాడు. అప్పుడు యాజకుడు
పిడికెడు పిండిని, నూనెను, ఆ సాంబ్రాణి అంత
టినీ తీసుకొని బలిపీఠం మీద పొగ పైకిలేచేలా
కాలుస్తూ జ్ఞాపకార్థ# భాగంగా[d] దాన్ని అర్పిం
చాలి. ఇది అగ్నితో అర్పించే అర్పణ, యెహోవాకు
ఇంపైన* సువాసన. 3 ధాన్యార్పణలో మిగి
లిందంతా అహరోనుకు, అతని కుమారులకు
చెందుతుంది.[e] అది అగ్నితో యెహోవాకు అర్పించే
వాటిలోనిది, అతి పవిత్రమైనది.[f]

4 “ ‘ఒకవేళ నువ్వు పొయ్యిలో కాల్చిన
వాటిని ధాన్యార్పణగా అర్పించాలనుకుంటే, అవి
మెత్తని పిండితో చేసినవై ఉండాలి. అవి పులవని
పిండితో చేసి నూనె కలిపిన భక్ష్యాలు* గానీ నూనె
పూసిన అప్పడాలు గానీ అయ్యుండాలి.[g]

5 “ ‘ఒకవేళ నువ్వు పెనం మీద కాల్చిన
వాటిని ధాన్యార్పణగా అర్పించాలనుకుంటే,[h] అవి
పులవని మెత్తని పిండిలో నూనె కలిపి చేసినవై
ఉండాలి. 6 వాటిని ముక్కలుముక్కలుగా విర
వాలి, నువ్వు వాటిమీద నూనె పోయాలి.[i] ఇది
ధాన్యార్పణ.

7 “ ‘ఒకవేళ నువ్వు మూకుడులో కాల్చిన
వాటిని ధాన్యార్పణగా అర్పించాలనుకుంటే, అవి
నూనె కలిపి మెత్తని పిండితో చేసినవై ఉండాలి.
8 వాటితో తయారుచేసిన ధాన్యార్పణను నువ్వు
యెహోవా దగ్గరికి తీసుకురావాలి; దాన్ని నువ్వు
యాజకునికి ఇవ్వాలి. అతను దాన్ని బలిపీఠం
దగ్గరికి తీసుకెళ్తాడు. 9 యాజకుడు ధాన్యా
ర్పణలో నుండి కొంత జ్ఞాపకార్థ# భాగంగా
తీసుకొని,[a] బలిపీఠం మీద పొగ పైకిలే
చేలా దాన్ని కాలుస్తాడు. అది అగ్నితో అర్పించే
అర్పణ, యెహోవాకు ఇంపైన* సువాసన.[b]
10 ధాన్యార్పణలో మిగిలిందంతా అహరోనుకు,
అతని కుమారులకు చెందుతుంది. అది అగ్నితో
యెహోవాకు అర్పించే వాటిలోనిది, అతి పవిత్ర
మైనది.[c]

11 “ ‘పులిసిన దేన్నీ యెహోవాకు ధాన్యార్ప
ణగా అర్పించకూడదు.[d] యెహోవాకు అగ్నితో
అర్పించే అర్పణగా పులిసిన పిండిని గానీ తేనెను
గానీ పొగ పైకిలేచేలా కాల్చకూడదు.

12 “ ‘నువ్వు వాటిని యెహోవాకు ప్రథ
మఫలాలుగా అర్పించవచ్చు,[e] కానీ ఆయనకు
ఇంపైన* సువాసనగా వాటిని బలిపీఠం మీద
అర్పించకూడదు.

13 “ ‘నువ్వు అర్పించే ప్రతీ ధాన్యార్పణలో
ఉప్పు కలపాలి; దేవుని ఒప్పందాన్ని* గుర్తుచేసే
ఉప్పును నువ్వు నీ ధాన్యార్పణలన్నిట్లో ఖచ్చి
తంగా కలపాలి. నువ్వు అర్పించే ప్రతీ ధాన్యార్ప
ణతో పాటు ఉప్పు అర్పించాలి.[f]

14 “ ‘నువ్వు మొదట పండిన పంటలో
నుండి యెహోవాకు ధాన్యార్పణను అర్పించాల
నుకుంటే, కొత్త ధాన్యాన్ని* మంట మీద
వేయించి, పైపైన దంచి తీసుకురావాలి. అది
మొదట పండిన నీ పంటలో నుండి నువ్వు
అర్పించే ధాన్యార్పణ.[g] 15 నువ్వు దానిమీద
నూనె పోసి, దానిపైన సాంబ్రాణి పెట్టాలి. ఇది
ధాన్యార్పణ. 16 పైపైన దంచిన ఆ ధాన్యంలో
కొంత భాగాన్ని, నూనెను, సాంబ్రాణి అంతటినీ
తీసుకొని యాజకుడు పొగ పైకిలేచేలా జ్ఞాప
కార్థ# భాగంగా దాన్ని కాలుస్తాడు.[h] ఇది
యెహోవాకు అగ్నితో అర్పించే అర్పణ.

**3** “ ‘ఒకవేళ అతను సమాధానబలి అర్పిం
చాలనుకొని,[i] తన పశువుల్లో ఒకదాన్ని
బలిగా ఇవ్వాలనుకుంటే ఏ లోపంలేని మగదాన్ని
గానీ, ఆడదాన్ని గానీ యెహోవా ముందుకు

1వ అధ్యా.
a నిర్గ 27:3; లేవీ 4:11, 12; లేవీ 6:10

2వ అధ్యా.
b లేవీ 9:17; సం 15:2-4
c నిర్గ 29:1-3; లేవీ 6:14, 15; సం 7:13
d సం 5:25, 26
e లేవీ 7:9, 10
f లేవీ 10:12; సం 18:9
g లేవీ 8:26, 28; సం 6:13, 19
h లేవీ 6:20, 21
i సం 28:9

2వ వరుస
a లేవీ 2:2; లేవీ 5:11, 12
b నిర్గ 29:38-41; సం 28:4-6
c సం 18:9
d లేవీ 6:14, 17
e నిర్గ 23:19; సం 15:20; 2ది 31:5; సామె 3:9
f యెహె 43:23, 24
g నిర్గ 23:16; నిర్గ 34:22; సం 28:26
h లేవీ 5:11, 12; లేవీ 6:14, 15

3వ అధ్యా.
i లేవీ 22:21; సం 6:13, 14

1:16 *లేదా “కొవ్వు బూడిదను,” అంటే, బలి ఇచ్చే జంతువుల కొవ్వులో నానిన బూడిదను. 1:17; 2:2, 9, 12 *లేదా “శాంతపర్చే.” 2:2, 9, 16 #లేదా “ప్రాతినిధ్య.” 2:4 *వడ ఆకారంలో ఉన్న రొట్టెలు.

2:13 *లేదా “నిబంధనను.” 2:14 *లేదా “పచ్చని వెన్నుల్లోని గింజల్ని.”

తీసుకురావాలి. **2** అతను దాని తల మీద
చెయ్యి ఉంచాలి. అది ప్రత్యక్ష గుడారపు ప్రవేశ
ద్వారం దగ్గర వధించబడుతుంది; యాజకులైన
అహరోను కుమారులు దాని రక్తాన్ని బలిపీ
ఠానికి అన్నివైపులా చిలకరిస్తారు. **3** అతను
ఆ సమాధానబలిలో కొంతభాగాన్ని యెహోవాకు
అగ్నితో అర్పించే అర్పణగా అర్పిస్తాడు.[a]
అందులో ఏమేమి ఉంటాయంటే: పేగుల దగ్గ
రున్న కొవ్వు,[b] అలాగే పేగుల మీద పేరుకున్న
కొవ్వంతా, **4** రెండు మూత్రపిండాలు, వాటి
మీద తుంట్ల దగ్గరున్న కొవ్వు. అతను మూత్ర
పిండాలతోపాటు కాలేయం మీదున్న కొవ్వును
కూడా వేరుచేస్తాడు.[c] **5** అహరోను కుమా
రులు దాన్ని బలిపీఠం మంట మీద పేర్చిన కట్టె
లపై ఉంచిన దహనబలి మీద పెట్టి, పొగ పైకిలే
చేలా కాలుస్తారు;[d] అది అగ్నితో అర్పించే అర్పణ,
యెహోవాకు ఇంపైన# సువాసన.[e]

**6** “ ‘ఒకవేళ అతను మందలో నుండి యెహో
వాకు సమాధానబలిని అర్పించాలనుకుంటే,
ఏ లోపంలేని మగదాన్ని గానీ ఆడదాన్ని
గానీ అర్పించాలి.[f] **7** అతను మగ గొర్రెపిల్లను
అర్పించాలనుకుంటే, దాన్ని యెహోవా ముందుకు
తీసుకురావాలి. **8** అతను దాని తల మీద
చెయ్యి పెడతాడు. అది ప్రత్యక్ష గుడారపు
ప్రవేశ ద్వారం ముందు వధించబడుతుంది. అహ
రోను కుమారులు దాని రక్తాన్ని బలిపీఠానికి
అన్నివైపులా చిలకరిస్తారు. **9** సమాధానబలి
జంతువు కొవ్వును యెహోవాకు అగ్నితో అర్పించే
అర్పణగా అతను తీసుకొస్తాడు.[g] అతను వెన్నె
ముక దగ్గరున్న కొవ్విన తోకను, పేగుల దగ్గ
రున్న కొవ్వును, అలాగే పేగుల మీద
పేరుకున్న కొవ్వంతటినీ, **10** రెండు మూత్ర
పిండాల్ని, వాటిమీద తుంట్ల దగ్గరున్న కొవ్వును
వేరుచేస్తాడు. అతను మూత్రపిండాలతోపాటు
కాలేయం మీదున్న కొవ్వును కూడా వేరు
చేస్తాడు.[h] **11** యాజకుడు దాన్ని తీసుకొని,
ఆహారంగా* బలిపీఠం మీద పొగ పైకిలేచేలా
కాలుస్తాడు. అది యెహోవాకు అగ్నితో అర్పించే
అర్పణ.[i]

**3:5, 16** #లేదా “శాంతపర్చే.” **3:11, 16** *అక్ష., “రొట్టెగా,” అంటే, సమాధాన బలిలో దేవునికి చెందే భాగంగా.

**12** “ ‘ఒకవేళ అతను మేకను అర్పించాలను
కుంటే, అతను దాన్ని యెహోవా ముందుకు
తీసుకొస్తాడు. **13** అతను దాని తల మీద
చెయ్యి పెడతాడు. అది ప్రత్యక్ష గుడారపు
ప్రవేశ ద్వారం ముందు వధించబడుతుంది. అహ
రోను కుమారులు దాని రక్తాన్ని బలిపీఠానికి
అన్నివైపులా చిలకరించాలి. **14** యెహోవాకు
అగ్నితో అర్పించే అర్పణగా అతను తీసు
కొచ్చే భాగం ఏమిటంటే: పేగుల దగ్గరున్న
కొవ్వు, అలాగే పేగుల మీద పేరుకున్న
కొవ్వంతా,[a] **15** రెండు మూత్రపిండాలు, వాటి
మీద తుంట్ల దగ్గరున్న కొవ్వు. అతను మూత్ర
పిండాలతోపాటు కాలేయం మీదున్న కొవ్వును
కూడా వేరుచేస్తాడు. **16** యాజకుడు దాన్ని
తీసుకొని ఆహారంగా* బలిపీఠం మీద పొగ పైకిలే
చేలా కాలుస్తాడు. అది అగ్నితో అర్పించే అర్పణ,
ఇంపైన# సువాసన. కొవ్వంతా యెహోవాకే
చెందుతుంది.[b]

**17** “ ‘మీ నివాసాలన్నిట్లో మీరు తరతరాలు
పాటించాల్సిన శాశ్వత శాసనం ఇది: మీరు అసలు
దేని కొవ్వునూ, దేని రక్తాన్నీ తినకూడదు.’ ”[c]

**4** యెహోవా మోషేతో ఇంకా ఇలా
అన్నాడు: **2** “ఇశ్రాయేలీయులకు ఇలా
చెప్పు: ‘చేయకూడదని యెహోవా ఆజ్ఞాపించిన
పనుల్ని చేయడం ద్వారా ఎవరైనా అనుకోకుండా
పాపం చేస్తే[d] ఇలా చేయాలి:

**3** “ ‘ఒకవేళ అభిషేకించబడిన యాజకుడు[e]
పాపం చేసి[f] ప్రజల మీదికి దోషం తీసుకొస్తే,
అతను తన పాపానికి ప్రాయశ్చిత్తం చేసుకోవ
డానికి ఏ లోపంలేని ఒక కోడెదూడను పాపపరి
హారార్థ బలిగా యెహోవా దగ్గరికి తీసుకురా
వాలి.[g] **4** అతను ఆ కోడెదూడను ప్రత్యక్ష
గుడారపు ప్రవేశ ద్వారం దగ్గర యెహోవా
ముందుకు తీసుకొచ్చి,[h] దాని తలమీద చెయ్యి
పెట్టి, యెహోవా ముందు దాన్ని వధించాలి.[i]
**5** తర్వాత, అభిషేకించబడిన ఆ యాజకుడు[j]
దాని రక్తంలో కొంచెం తీసుకొని ప్రత్యక్ష గుడారం
లోపలికి వెళ్తాడు; **6** ఆ యాజకుడు తన
వేలిని ఆ రక్తంలో ముంచి,[k] కొంచెం రక్తాన్ని పవిత్ర
స్థలంలోని తెర ఎదుట యెహోవా ముందు ఏడు
సార్లు చిమ్ముతాడు.[l] **7** యాజకుడు ప్రత్యక్ష

**3వ అధ్యా.**
a లేవీ 7:29-31
b నిర్గ 29:13; లేవీ 7:23-25; 1రా 8:64
c లేవీ 7:1-4
d లేవీ 6:12
e లేవీ 4:29, 31
f సం 6:13, 14
g నిర్గ 29:22; లేవీ 9:18-20; 2ది 7:7
h లేవీ 4:8, 9; లేవీ 9:10
i లేవీ 4:31

**2వ వరుస**
a లేవీ 4:24, 26
b లేవీ 7:23; 1స 2:15-17
c ఆది 9:4; లేవీ 17:10, 13; ద్వితీ 12:23; అపొ 15:20, 29

**4వ అధ్యా.**
d లేవీ 5:17; సం 15:27, 28
e లేవీ 8:12; లేవీ 21:10
f సం 12:1, 11
g హెబ్రీ 5:1-3; హెబ్రీ 7:27
h లేవీ 6:25
i నిర్గ 29:10, 11
j నిర్గ 30:30
k లేవీ 8:15, 16
l లేవీ 16:14, 19

గుడారంలో యెహోవా ముందున్న పరిమళ ధూప
వేదిక కొమ్ముల మీద కూడా కొంత రక్తాన్ని
చిమ్ముతాడు;[a] తర్వాత అతను కోడెదూడ రక్తంలో
మిగిలిన దాన్నంతటినీ ప్రత్యక్ష గుడారపు ప్రవేశ
ద్వారం దగ్గరున్న దహనబలులు అర్పించే బలి
పీఠం అడుగుభాగాన పోస్తాడు.[b]

8 “‘ఆ తర్వాత అతను పాపపరిహారార్థ బలి
కోసం తెచ్చిన కోడెదూడ కొవ్వంతటినీ వేరు
చేస్తాడు. పేగుల దగ్గరున్న కొవ్వును, పేగుల
మీద పేరుకున్న కొవ్వును, 9 రెండు మూత్ర
పిండాల్ని, వాటిమీద తుంట్ల దగ్గరున్న కొవ్వును
వేరుచేస్తాడు. మూత్రపిండాలతోపాటు కాలేయం
మీదున్న కొవ్వును కూడా అతను వేరుచేస్తాడు.[c]
10 సమాధానబలిగా అర్పించే కోడెదూడ నుండి
వేటిని వేరుచేస్తారో, దీన్నుండి కూడా వాటినే వేరు
చేయాలి.[d] యాజకుడు దాన్ని దహనబలులు
అర్పించే బలిపీఠం మీద పొగ పైకిలేచేలా
కాలుస్తాడు.

11 “‘కానీ ఆ కోడెదూడ చర్మాన్ని, దాని
మాంసాన్నంతటినీ, దాని తలను, కాళ్లను,*
పేగుల్ని, దాని పేడను,[e] 12 అంటే ఆ కోడెదూ
డలో మిగిలిన దాన్నంతటినీ పాలెం బయట
బూడిదను* పారేసే శుభ్రమైన చోటికి తీసుకె
ళ్లాలి; అతను దాన్ని కట్టెల మీద మంటల్లో
కాల్చేస్తాడు.[f] బూడిదను పారేసే చోట దాన్ని
కాల్చాలి.

13 “‘ఒకవేళ ఇశ్రాయేలీయుల సమాజ
మంతా అనుకోకుండా పాపం చేసి అపరా
ధులు అయ్యారనుకోండి.[g] కానీ, చేయకూడదని
యెహోవా తమకు ఆజ్ఞాపించిన పనిని చేశామని
వాళ్లు గ్రహించలేదు.[h] 14 అయితే, ఆ తర్వాత
తాము చేసింది పాపమని వాళ్లకు తెలిసింది.
అప్పుడు, వాళ్లు పాపపరిహారార్థ బలిగా ఒక
కోడెదూడను ప్రత్యక్ష గుడారం ముందుకు తీసుకు
రావాలి. 15 ఇశ్రాయేలీయుల సమాజంలోని
పెద్దలు యెహోవా ముందు ఆ కోడెదూడ తల
మీద చేతులు పెడతారు. తర్వాత అది యెహోవా
ముందు వధించబడుతుంది.

16 “‘అభిషేకించబడిన యాజకుడు ఆ కోడె
దూడ రక్తంలో కొంత ప్రత్యక్ష గుడారంలోకి
తీసుకొస్తాడు. 17 ఆ యాజకుడు తన వేలిని
ఆ రక్తంలో ముంచి కొంచెం రక్తాన్ని తెర
ఎదుట యెహోవా ముందు ఏడుసార్లు చిమ్ము
తాడు.[a] 18 తర్వాత అతను ప్రత్యక్ష గుడా
రంలో యెహోవా ముందున్న వేదిక[b] కొమ్ముల
మీద కొంత రక్తాన్ని చిమ్ముతాడు; ఆ తర్వాత మిగి
లిన రక్తాన్నంతా ప్రత్యక్ష గుడారపు ప్రవేశ
ద్వారం దగ్గరున్న దహనబలులు అర్పించే బలి
పీఠం[c] అడుగుభాగాన పోస్తాడు. 19 అతను
దాని కొవ్వంతటినీ వేరుచేసి, బలిపీఠం మీద పొగ
పైకిలేచేలా దాన్ని కాలుస్తాడు.[d] 20 పాపపరి
హారార్థ బలిగా తెచ్చిన మొదటి కోడెదూడ విష
యంలో ఏమేమి చేశాడో, ఈ కోడెదూడ విష
యంలో కూడా అలాగే చేయాలి. అతను దీని
విషయంలో కూడా అలానే చేస్తాడు. యాజ
కుడు వాళ్లకోసం ప్రాయశ్చిత్తం చేస్తాడు,[e] వాళ్లు
క్షమాపణ పొందుతారు. 21 ఈ కోడెదూడను
కూడా పాలెం బయటికి తీసుకెళ్లాలి. అతను
మొదటి కోడెదూడను కాల్చినట్టే దీన్ని కూడా
కాల్చేస్తాడు.[f] ఇది సమాజమంతటి కోసం
అర్పించే పాపపరిహారార్థ బలి.[g]

22 “‘ప్రజల ప్రధానుల్లో[h] ఒకరు, చేయకూ
డదని తన దేవుడైన యెహోవా ఆజ్ఞాపించిన
పనుల్లో ఒకటి చేయడం ద్వారా అనుకోకుండా
పాపం చేసి అపరాధి అయితే, 23 లేదా
దేవుని ఆజ్ఞకు విరోధంగా పాపం చేశానని అతను
గ్రహిస్తే, ఏ లోపంలేని ఒక మగ మేకపిల్లను
అర్పణగా తీసుకురావాలి. 24 అతను ఆ మేక
పిల్ల తల మీద చెయ్యి పెట్టి, యెహోవా ముందు
దహనబలి జంతువును వధించే చోట దాన్ని వధి
స్తాడు.[i] ఇది పాపపరిహారార్థ బలి. 25 యాజ
కుడు ఆ పాపపరిహారార్థ బలి రక్తంలో కొంత
తన వేలితో తీసుకొని దహనబలులు అర్పించే
బలిపీఠం కొమ్ముల మీద చిమ్ముతాడు,[j] మిగి
లిన రక్తాన్ని బలిపీఠం అడుగుభాగాన పోస్తాడు.[k]
26 అతను సమాధానబలి కొవ్వును కాల్చినట్టే,
దీని కొవ్వును కూడా బలిపీఠం మీద పొగ పైకి
లేచేలా కాలుస్తాడు;[l] యాజకుడు ఆ వ్యక్తి కోసం
అతని పాపానికి ప్రాయశ్చిత్తం చేస్తాడు, అప్పుడు
అతను క్షమాపణ పొందుతాడు.

---

4:11 *ఇది మోకాలు కింది భాగాన్ని సూచిస్తోంది.
4:12 *లేదా “కొవ్వు బూడిదను,” అంటే, బలి ఇచ్చే జంతువుల కొవ్వులో నానిన బూడిదను.

**4వ అధ్యా.**
a నిర్గ 30:10
b లేవీ 5:9
c లేవీ 9:8, 10
d లేవీ 3:3, 4
e నిర్గ 29:14
f లేవీ 8:14, 17 హెబ్రీ 13:11
g యెహో 7:11
h సం 15:22-24

**2వ వరుస**
a నిర్గ 26:31 నిర్గ 40:21 హెబ్రీ 10:19, 20
b నిర్గ 30:1, 6
c నిర్గ 27:1 నిర్గ 40:6
d లేవీ 3:16
e నిర్గ 32:30 లేవీ 16:17 సం 15:25 ఎఫె 1:7 హెబ్రీ 2:17
f లేవీ 4:11, 12
g లేవీ 16:15 1యో 2:1, 2
h నిర్గ 18:21
i లేవీ 1:10, 11 లేవీ 6:25 లేవీ 7:2
j లేవీ 9:8, 9 లేవీ 16:18 హెబ్రీ 9:22
k లేవీ 8:15
l లేవీ 3:3-5

**27** “‘దేశ ప్రజల్లో ఎవరైనా, చేయకూడదని యెహోవా ఆజ్ఞాపించిన పనుల్లో ఒకటి చేయడం ద్వారా అనుకోకుండా పాపం చేసి అపరాధి అయితే,[a] **28** లేదా తాను పాపం చేశానని అతను గ్రహిస్తే, తన పాపానికి ప్రాయశ్చిత్తంగా ఏ లోపంలేని ఒక ఆడ మేకపిల్లను అర్పణగా తీసుకురావాలి. **29** అతను పాపపరిహారార్థ బలి జంతువు తల మీద చెయ్యి పెట్టి, దహన బలి జంతువును వధించే చోటే[b] పాపపరిహారార్థ బలి జంతువును కూడా వధిస్తాడు. **30** యాజకుడు దాని రక్తంలో కొంత తన వేలితో తీసుకొని దహనబలులు అర్పించే బలిపీఠం కొమ్ముల మీద చిమ్ముతాడు, మిగిలిన రక్తాన్నంతా బలిపీఠం అడుగుభాగాన పోస్తాడు.[c] **31** సమాధానబలి జంతువు కొవ్వును వేరు చేసినట్టే,[d] దీని కొవ్వంతటినీ[e] అతను వేరు చేస్తాడు. యాజకుడు దాన్ని బలిపీఠం మీద పొగ పైకిలేచేలా కాలుస్తాడు, అది యెహోవాకు ఇంపైన* సువాసన. యాజకుడు అతని కోసం ప్రాయశ్చిత్తం చేస్తాడు, అతను క్షమాపణ పొందుతాడు.

**32** “‘ఒకవేళ అతను పాపపరిహారార్థ బలిగా ఒక గొర్రెపిల్లను అర్పించాలనుకుంటే, ఏ లోపం లేని ఒక ఆడ గొర్రెపిల్లను తీసుకురావాలి. **33** అతను పాపపరిహారార్థ బలి జంతువు తల మీద చెయ్యి పెట్టి, దహనబలి జంతువును వధించే చోటే[f] దాన్ని కూడా పాపపరిహారార్థ బలిగా వధిస్తాడు. **34** యాజకుడు పాపపరిహారార్థ బలి రక్తంలో కొంత తన వేలితో తీసుకొని దహనబలులు అర్పించే బలిపీఠం కొమ్ముల మీద చిమ్ముతాడు,[g] మిగిలిన రక్తాన్నంతా బలిపీఠం అడుగుభాగాన పోస్తాడు. **35** సమాధానబలిగా అర్పించిన మగ గొర్రెపిల్ల కొవ్వును వేరుచేసినట్టే, దీని కొవ్వంతటినీ అతను వేరు చేస్తాడు. యాజకుడు దాన్ని బలిపీఠంపై యెహోవాకు అగ్నితో అర్పించే అర్పణల మీద పెట్టి, పొగ పైకిలేచేలా కాలుస్తాడు;[h] యాజకుడు ఆ వ్యక్తి కోసం అతని పాపానికి ప్రాయశ్చిత్తం చేస్తాడు, అప్పుడు అతను క్షమాపణ పొందుతాడు.[i]

**5** “‘జరిగిన ఒక తప్పు గురించి సాక్ష్యం చెప్పమనే పిలుపు* వచ్చినప్పుడు, ఆ తప్పు విషయంలో సాక్షిగా ఉన్న, లేదా దాన్ని చూసిన, లేదా దాని గురించి తెలిసిన ఒక వ్యక్తి దాని గురించి చెప్పకుండా పాపం చేస్తే,[a] అతను తన తప్పుకు లెక్క అప్పజెప్పాల్సి ఉంటుంది.

**2** “‘లేదా ఒక వ్యక్తి అపవిత్రమైన దేన్నైనా అంటే అపవిత్రమైన అడవి జంతువు కళేబరాన్ని గానీ, అపవిత్రమైన సాధు జంతువు కళేబరాన్ని గానీ, గుంపులుగుంపులుగా తిరిగే అపవిత్రమైన చిన్నచిన్న ప్రాణుల్లో ఒకదాని కళేబరాన్ని గానీ ముట్టుకుంటే[b] అతను అపవిత్రుడౌతాడు, అతను ఆ విషయాన్ని గ్రహించకపోయినా అపరాధి అవుతాడు. **3** లేదా ఒక వ్యక్తి తనను అపవిత్రుణ్ణి చేసే దేన్నైనా తెలియక ముట్టుకొనివుంటే,[c] తర్వాత ఆ విషయం అతనికి తెలిస్తే, అతను అపరాధి అవుతాడు.

**4** “‘లేదా ఒక వ్యక్తి మంచే గానీ, చెడే గానీ, దేన్నైనా చేస్తానని తనకు తెలియకుండానే అనాలోచితంగా ఒట్టు వేసి, తాను అనాలోచితంగా ఒట్టు వేశానని ఆ తర్వాత గ్రహిస్తే, అతను అపరాధి అవుతాడు.*[d]

**5** “‘ఒకవేళ అతను వీటిలో దేని విషయంలోనైనా అపరాధి అయితే, అతను ఏ రకంగా పాపం చేశాడో ఒప్పుకోవాలి.[e] **6** అంతేకాదు, తాను చేసిన పాపాన్ని బట్టి అతను యెహోవా దగ్గరికి అపరాధ పరిహారార్థ బలిని తీసుకురావాలి.[f] అతను తన మందలోని ఆడదాన్ని, అంటే ఆడ గొర్రెపిల్లను గానీ, ఆడ మేకపిల్లను గానీ పాపపరిహారార్థ బలిగా తీసుకురావాలి. అప్పుడు యాజకుడు అతని కోసం అతని పాపానికి ప్రాయశ్చిత్తం చేస్తాడు.

**7** “‘ఒకవేళ గొర్రెను అర్పించేంత స్తోమత అతనికి లేకపోతే, అతను తన పాపాన్ని బట్టి అపరాధ పరిహారార్థ బలిగా రెండు గువ్వల్ని

**4వ అధ్యా.**
*a* సం 15:27-29
*b* లేవీ 1:10, 11; లేవీ 6:25
*c* లేవీ 4:25; లేవీ 8:15; లేవీ 9:8, 9; హెబ్రీ 9:22
*d* లేవీ 3:3, 4
*e* లేవీ 3:16
*f* లేవీ 1:10, 11
*g* లేవీ 4:25; లేవీ 16:18
*h* నిర్గ 29:13, 14; లేవీ 3:3, 4; లేవీ 6:12; లేవీ 9:8, 10
*i* సం 15:28; 1యో 1:7; 1యో 2:1, 2

**2వ వరుస**

**5వ అధ్యా.**
*a* సామె 29:24
*b* లేవీ 11:21-24; లేవీ 17:15; ద్వితీ 14:8
*c* లేవీ 12:2; లేవీ 13:3; లేవీ 15:3; సం 19:11
*d* మత్త 5:33
*e* సం 5:7; కీర్త 32:5; సామె 28:13; 1యో 1:9
*f* లేవీ 7:1; లేవీ 14:2, 12; లేవీ 19:20, 21; సం 6:12

**4:31** *లేదా “శాంతపర్చే.”

**5:1** *అక్ష., “శాపంతో (ఒట్టుతో) కూడిన స్వరం.” ఇది బహుశా, తప్పు చేసిన వ్యక్తిని గానీ సాక్ష్యం చెప్పనందుకు సాక్షిని గానీ శపిస్తూ, జరిగిన తప్పు గురించి చేసే ఒక ప్రకటన అయ్యుండవచ్చు. **5:4** *అతను తన ఒట్టును నెరవేర్చలేదని ఇది సూచిస్తుండవచ్చు.

గానీ రెండు పావురం పిల్లల్ని గానీ యెహోవా
దగ్గరికి తీసుకురావాలి.[a] ఒకటి పాపపరిహా
రార్థ బలి కోసం, ఇంకొకటి దహనబలి కోసం.[b]
**8** అతను వాటిని యాజకుని దగ్గరికి తీసుకు
రావాలి. యాజకుడు మొదట ఒకదాన్ని పాప
పరిహారార్థ బలిగా అర్పిస్తాడు. అతను దాని
తల విడిపోకుండా గొంతు దగ్గర తుంచుతాడు.
**9** అతను ఆ పాపపరిహారార్థ బలి రక్తంలో
కొంత తీసుకొని బలిపీఠానికి ఒకవైపున చిమ్ము
తాడు, మిగిలిన రక్తాన్ని బలిపీఠం అడుగుభా
గాన ఒలికిస్తాడు.[c] ఇది పాపపరిహారార్థ బలి.
**10** అతను ఇంకో దాన్ని తీసుకొని ఎప్పుడూ
అర్పించే పద్ధతిలోనే దహనబలి అర్పిస్తాడు;[d]
అతను చేసిన పాపానికి యాజకుడు అతని కోసం
ప్రాయశ్చిత్తం చేస్తాడు, అప్పుడు అతను క్షమాపణ
పొందుతాడు.[e]

**11** “‘ఒకవేళ అతనికి రెండు గువ్వల్ని గానీ,
రెండు పావురం పిల్లల్ని గానీ అర్పించేంత
స్తోమత లేకపోతే, అతను తన పాపాన్ని బట్టి
ఈఫాలో పదోవంతు*[f] మెత్తని పిండిని పాపపరి
హారార్థ బలిగా తీసుకురావాలి. అతను దానిలో
నూనె కలపకూడదు, దాని మీద సాంబ్రాణి పెట్ట
కూడదు. ఎందుకంటే అది పాపపరిహారార్థ బలి.
**12** అతను దాన్ని యాజకుని దగ్గరికి తీసు
కొస్తాడు. ఆ యాజకుడు జ్ఞాపకార్థ* భాగంగా
దానిలో నుండి పిడికెడు పిండిని తీసుకొని, బలి
పీఠంపై యెహోవాకు అగ్నితో అర్పించే అర్ప
ణల మీద వేసి పొగ పైకిలేచేలా కాలుస్తాడు.
ఇది పాపపరిహారార్థ బలి. **13** అతను
వాటిలో ఏ పాపం చేసినా, అతను చేసిన పాపాన్ని
బట్టి యాజకుడు అతని కోసం ప్రాయశ్చిత్తం
చేస్తాడు, అప్పుడతను క్షమాపణ పొందుతాడు.[g]
ధాన్యార్పణలోలాగే, ఈ బలిలో కూడా మిగిలిన
భాగం యాజకునికి చెందుతుంది.’”[h]

**14** యెహోవా మోషేతో ఇంకా ఇలా
అన్నాడు: **15** “యెహోవాకు చెందిన పవిత్ర
మైన వాటి విషయంలో ఎవరైనా అనుకోకుండా
పాపం చేసి నమ్మకద్రోహానికి పాల్పడితే,[i] అతను
తన మందలో నుండి ఏ లోపంలేని పొట్టేలును
అపరాధ పరిహారార్థ బలిగా యెహోవా దగ్గరికి
తీసుకురావాలి;[a] దాని విలువ పవిత్ర స్థల
షెకెల్* కొలమానం ప్రకారం వెండి షెకెల్‌లలో#
నిర్ణయించబడుతుంది.[b] **16** పవిత్ర స్థలానికి
వ్యతిరేకంగా తాను చేసిన పాపానికి అతను
పరిహారం చెల్లిస్తాడు, అంతేకాదు దాని విలు
వలో ఐదోవంతును దానికి కలుపుతాడు.[c] అతను
దాన్ని యాజకునికి ఇస్తాడు. అప్పుడు యాజ
కుడు, అపరాధ పరిహారార్థ బలి కోసం తెచ్చిన
పొట్టేలుతో అతని కోసం ప్రాయశ్చిత్తం చేస్తాడు,[d]
అతను క్షమాపణ పొందుతాడు.[e]

**17** “ఒకవేళ ఎవరైనా, చేయకూడదని
యెహోవా ఆజ్ఞాపించిన వాటిలో ఒకదాన్ని చేసి
పాపం చేస్తే, ఆ విషయం అతనికి తెలియక
పోయినా, అతను అపరాధి అవుతాడు, అతను
తన తప్పుకు జవాబు చెప్పాల్సి ఉంటుంది.[f]
**18** నిర్ణయించబడిన విలువ ప్రకారం, అతను
తన మందలో నుండి ఏ లోపంలేని ఒక
పొట్టేలును అపరాధ పరిహారార్థ బలిగా యాజ
కుని దగ్గరికి తీసుకురావాలి.[g] అతను అను
కోకుండా, తెలియక చేసిన తప్పుకు యాజకుడు
అతని కోసం ప్రాయశ్చిత్తం చేస్తాడు, అతను క్షమా
పణ పొందుతాడు. **19** ఇది అపరాధ పరి
హారార్థ బలి. ఎందుకంటే, ఖచ్చితంగా అతను
యెహోవాకు వ్యతిరేకంగా పాపం చేసి అపరాధి
అయ్యాడు.”

**6** యెహోవా మోషేతో ఇంకా ఇలా అన్నాడు:
**2** “ఎవరైనా తన పొరుగువాడు తనకు
అప్పగించిన లేదా తన దగ్గర ఉంచిన దాని విష
యంలో మోసం చేసి[h] గానీ, తన పొరుగువాణ్ణి
దోచుకొని గానీ, దగా చేసి గానీ పాపానికి ఒడి
గట్టి యెహోవా పట్ల నమ్మకద్రోహానికి పాల్పడితే,[i]
**3** లేదా వేరేవాళ్ల వస్తువు తనకు దొరికినప్పుడు
అబద్ధమాడి గానీ, తాను చేసిన అలాంటి ఏ
పాపం గురించైనా బూటకపు ప్రమాణం చేసి గానీ
పాపానికి ఒడిగట్టి[j] దేవుని పట్ల నమ్మకద్రోహానికి
పాల్పడితే, అతను ఇలా చేయాలి: **4** అతను

---

5:11 * అప్పట్లో ఈఫాలో పదోవంతు 2.2 లీటర్లతో (1.3 కిలోలతో) సమానం. అనుబంధం B14 చూడండి.
5:12 * లేదా “ప్రాతినిధ్య.”

5:15 * లేదా “పవిత్ర షెకెల్.” # అప్పట్లో ఒక షెకెల్ 11.4 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి.

---

**5వ అధ్యా.**
a లూకా 2:24
b లేవీ 12:7, 8
లేవీ 14:21, 22
లేవీ 15:13-15
c లేవీ 1:4, 5
లేవీ 7:2
హెబ్రీ 9:22
d లేవీ 1:15-17
e లేవీ 6:7
f నిర్గ 16:36
g లేవీ 4:26
h లేవీ 2:10
లేవీ 6:14-16
లేవీ 7:1, 6
1కొ 9:13
i లేవీ 10:17, 18

**2వ వరుస**
a లేవీ 6:6
b నిర్గ 30:13
లేవీ 27:25
c లేవీ 6:4, 5
లేవీ 22:14
సం 5:6, 7
d నిర్గ 32:30
e లేవీ 6:7
లేవీ 19:22
f లేవీ 5:2
g లేవీ 6:6

**6వ అధ్యా.**
h నిర్గ 22:7
లేవీ 19:11
i సం 5:6
j నిర్గ 22:10, 11
లేవీ 19:12
ఎఫె 4:25
కొలొ 3:9

పాపం చేసి అపరాధి అయితే, తాను దొంగిలిం
చిన దాన్ని, బలవంతంగా లాక్కున్న దాన్ని,
దగా చేసి తీసుకున్న దాన్ని, తనకు అప్పగించ
బడిన దాన్ని లేదా తనకు దొరికిన దాన్ని అతను
తిరిగిచ్చేయాలి. **5** లేదా అతను దేని గురిం
చైతే బూటకపు ప్రమాణం చేశాడో దాన్ని తిరి
గిచ్చేయాలి, దానికి పూర్తి పరిహారం చెల్లిం
చాలి.[a] అంతేకాదు దాని విలువలో ఐదోవంతును
కూడా దానికి కలపాలి. తన అపరాధం రుజువైన
రోజున అతను దాని యజమానికి దాన్ని ఇచ్చే
యాలి. **6** అతను అపరాధ పరిహారార్థ బలి
కోసం నిర్ణయించబడిన విలువ ప్రకారం మందలో
నుండి ఏ లోపంలేని పొట్టేలును అపరాధ పరిహా
రార్థ బలిగా యెహోవా దగ్గరికి తీసుకురావాలి.[b]
**7** యాజకుడు యెహోవా ముందు అతని కోసం
ప్రాయశ్చిత్తం చేస్తాడు. అప్పుడు అతను ఏమి చేసి
అపరాధి అయ్యాడో, దాని విషయంలో క్షమాపణ
పొందుతాడు."[c]

**8** యెహోవా మోషేతో ఇంకా ఇలా అన్నాడు:
**9** "అహరోనుకు, అతని కుమారులకు ఇలా
ఆజ్ఞాపించు: 'దహనబలి గురించిన నియమం
ఏంటంటే,[d] దహనబలి జంతువు తెల్లారేవరకు
రాత్రంతా బలిపీఠంపై ఉన్న అగ్ని మీద అలాగే
ఉండాలి, బలిపీఠం మీద అగ్ని మండుతూనే
ఉండాలి. **10** యాజకుడు తన ప్రత్యేకమైన
నారవస్త్రాన్ని వేసుకొని,[e] తన మర్మాంగాల్ని
కప్పుకోవడానికి నార లాగుల్ని* తొడుక్కుం
టాడు.[f] తర్వాత అతను బలిపీఠం మీద అగ్ని
దహించేసిన దహనబలి జంతువు బూడిదను#
తీసి,[g] బలిపీఠం పక్కన పోస్తాడు. **11** తర్వాత
అతను తన వస్త్రాల్ని తీసేసి,[h] వేరే వస్త్రాలు
వేసుకొని ఆ బూడిదను పాలెం బయట ఒక
శుభ్రమైన చోటికి తీసుకెళ్తాడు.[i] **12** బలిపీఠం
మీద అగ్ని మండుతూనే ఉండాలి. అది ఆరిపో
కూడదు. యాజకుడు ప్రతీ ఉదయం దానిమీద
కట్టెల్ని కాల్చి[j] వాటిమీద దహనబలి ముక్కల్ని
పేర్చాలి; అతను దానిమీద సమాధాన బలుల
కొవ్వును కాల్చి, పొగ పైకిలేచేలా చేస్తాడు.[k]
**13** బలిపీఠం మీద అగ్ని మండుతూనే ఉండాలి.
అది ఆరిపోకూడదు.

**14** "'ధాన్యార్పణ గురించిన నియమం
ఏంటంటే,[a] అహరోను కుమారులైన మీరు బలి
పీఠం ఎదుట యెహోవా ముందుకు దాన్ని తీసు
కురావాలి. **15** వాళ్లలో ఒకరు ధాన్యార్పణలో
నుండి పిడికెడు మెత్తని పిండిని, కొంచెం నూనెను,
ధాన్యార్పణ మీదున్న సాంబ్రాణి అంతటినీ తీసు
కొని యెహోవాకు జ్ఞాపకార్థ* భాగంగా దాన్ని
బలిపీఠం మీద పొగ పైకిలేచేలా కాల్చాలి; అది
ఆయనకు ఇంపైన# సువాసన. **16** అందులో
మిగిలిన దాన్ని అహరోను, అతని కుమారులు
తింటారు.[b] వాళ్లు దానితో పులవని రొట్టెలు చేసు
కొని, ప్రత్యక్ష గుడారపు ప్రాంగణంలో ఒక పవిత్ర
మైన చోట తింటారు.[c] **17** వాటిని తయారు
చేసేటప్పుడు పులిసిందేదీ కలపకూడదు.[d] నాకు
అగ్నితో అర్పించే అర్పణల్లో నుండి వాళ్ల భాగంగా
నేను దాన్ని వాళ్లకు ఇచ్చాను.[e] పాపపరిహా
రార్థ బలిలా, అపరాధ పరిహారార్థ బలిలా అది
అతి పవిత్రమైనది.[f] **18** అహరోను వంశం
లోని ప్రతీ పురుషుడు దాన్ని తింటాడు.[g] అది మీ
తరతరాలపాటు, యెహోవాకు అగ్నితో అర్పించే
అర్పణల్లో నుండి వాళ్లకు ఇవ్వబడే శాశ్వతమైన
భాగం.[h] వాటికి* తగిలే ప్రతీది పవిత్రం
అవుతుంది.'"

**19** యెహోవా మోషేతో మళ్లీ ఇలా అన్నాడు:
**20** "అహరోను అభిషేకించబడే రోజున అతను,
అతని కుమారులు యెహోవాకు ఎప్పుడూ దీన్ని
అర్పించాలి: ఈఫాలో పదోవంతు* మెత్తని
పిండిని ధాన్యార్పణగా అర్పించాలి;[i] దానిలో
సగం ఉదయం, సగం సాయంత్రం అర్పించాలి.
**21** దానిలో నూనె కలిపి, పెనం మీద కాల్చాలి.[j]
బాగా నూనె కలిపి, ముక్కలుముక్కలు చేసి
ధాన్యార్పణగా దాన్ని అర్పించాలి, అది యెహో
వాకు ఇంపైన# సువాసన. **22** అతని
వంశస్థుల్లో అతని తర్వాత ప్రధానయాజకునిగా
అభిషేకించబడే వ్యక్తి[k] దాన్ని అర్పిస్తాడు.

**6:10** *లేదా "లోదుస్తుల్ని." #లేదా "కొవ్వు బూడిదను," అంటే, బలి ఇచ్చే జంతువుల కొవ్వులో నానిన బూడిదను.

**6:15** *లేదా "ప్రాతినిధ్య." **6:15, 21** #లేదా "శాంతపర్చే." **6:18** *లేదా "ఆ అర్పణలకు." **6:20** *అప్పట్లో ఈఫాలో పదోవంతు 2.2 లీటర్లతో (1.3 కిలోలతో) సమానం. అనుబంధం B14 చూడండి.

**6వ అధ్యా.**
a లేవీ 5:15, 16; సం 5:6, 7
b లేవీ 5:15; లేవీ 7:1; యెష 53:10
c లేవీ 5:18
d నిర్గ 29:38-42; సం 28:3; హెబ్రీ 10:11
e నిర్గ 28:39; లేవీ 16:32; యెహె 44:17
f నిర్గ 28:42; నిర్గ 39:27, 28
g నిర్గ 27:3; లేవీ 1:16
h లేవీ 16:23; యెహె 44:19
i లేవీ 4:3, 12
j లేవీ 1:7; నెహె 13:30, 31
k లేవీ 3:5, 16

**2వ వరుస**
a లేవీ 2:1; సం 15:3, 4
b లేవీ 2:3; లేవీ 5:13; 1కొ 9:13
c లేవీ 10:12
d లేవీ 2:11
e సం 18:9
f లేవీ 2:3, 10
g సం 18:10
h లేవీ 24:8, 9
i నిర్గ 29:1, 2; నిర్గ 29:40, 41; లేవీ 2:1; లేవీ 9:17; సం 28:4, 5
j లేవీ 2:5; లేవీ 7:9; 1దిన 23:29
k ద్వితీ 10:6

ఇది శాశ్వత శాసనం: యెహోవాకు అర్ప
ణగా, పొగ పైకిలేచేలా దాన్ని పూర్తిగా కాల్చాలి.
**23** యాజకుని తరఫున అర్పించే ప్రతీ ధాన్యా
ర్పణను పూర్తిగా కాల్చాలి, దాన్ని తినకూడదు.”
**24** యెహోవా మోషేతో మళ్లీ ఇలా అన్నాడు:
**25** “అహరోనుకు, అతని కుమారులకు ఇలా
చెప్పు: ‘పాపపరిహారార్థ బలి గురించిన నియమం
ఏంటంటే,[a] దహనబలి జంతువును వధించే
చోటే[b] పాపపరిహారార్థ బలి జంతువును కూడా
యెహోవా ముందు వధించాలి. అది అతి పవిత్ర
మైనది. **26** పాపానికి ప్రాయశ్చిత్తంగా దాన్ని
అర్పించే యాజకుడే దాన్ని తింటాడు.[c] ప్రత్యక్ష
గుడారపు ప్రాంగణంలో ఒక పవిత్రమైన చోట
దాన్ని తినాలి.[d]

**27** “‘దాని మాంసానికి తగిలే ప్రతీది
పవిత్రం అవుతుంది. దాని రక్తంలో కొంచెం ఎవరి
వస్త్రం మీదైనా పడితే, రక్తం పడిన ఆ వస్త్రాన్ని
ఒక పవిత్రమైన చోట ఉతకాలి. **28** ఆ
మాంసాన్ని ఉడకబెట్టిన మట్టి కుండను పగల
గొట్టాలి. కానీ దాన్ని ఒకవేళ రాగి గిన్నెలో ఉడ
కబెట్టి ఉంటే, ఆ గిన్నెను బాగా తోమి నీళ్లతో
కడగాలి.

**29** “‘యాజకుడైన ప్రతీ పురుషుడు
దాన్ని తింటాడు.[e] అది అతి పవిత్రమైనది.
**30** అయితే, పవిత్ర స్థలంలో ప్రాయశ్చిత్తం
చేయడానికి పాపపరిహారార్థ బలి రక్తంలో
కొంత ప్రత్యక్ష గుడారంలోకి తీసుకొచ్చి ఉంటే,
ఆ అర్పణను తినకూడదు.[f] దాన్ని అగ్నితో
కాల్చేయాలి.

**7** “‘అపరాధ పరిహారార్థ బలి గురించిన
నియమం ఇదే:[g] ఆ బలి అతి పవిత్రమైనది.
**2** వాళ్లు దహనబలి జంతువుల్ని వధించే చోటే
అపరాధ పరిహారార్థ బలి జంతువును కూడా
వధిస్తారు. దాని రక్తాన్ని[h] బలిపీఠానికి అన్ని
వైపులా చిలకరించాలి.[i] **3** అతను ఏమేమి
అర్పిస్తాడంటే: దాని కొవ్వంతా,[j] దాని కొవ్విన
తోక, పేగుల దగ్గరున్న కొవ్వు, **4** రెండు
మూత్రపిండాలు, వాటిమీద తుంట్ల దగ్గరున్న
కొవ్వు. అంతేకాదు మూత్రపిండాలతోపాటు
కాలేయం మీదున్న కొవ్వును కూడా అతను వేరు
చేస్తాడు.[k] **5** యాజకుడు వాటిని యెహోవాకు
అగ్నితో అర్పించే అర్పణగా బలిపీఠం మీద పొగ
పైకిలేచేలా కాలుస్తాడు.[a] ఇది అపరాధ పరిహా
రార్థ బలి. **6** యాజకుడైన ప్రతీ పురుషుడు
దాన్ని తింటాడు,[b] దాన్ని ఒక పవిత్రమైన చోట
తినాలి. అది అతి పవిత్రమైనది.[c] **7** పాప
పరిహారార్థ బలి గురించిన నియమం అపరాధ
పరిహారార్థ బలికి కూడా వర్తిస్తుంది; దానితో
ప్రాయశ్చిత్తం చేసే యాజకునికి అది చెందు
తుంది.[d]

**8** “‘యాజకుడు ఎవరి కోసమైనా దహన
బలి అర్పిస్తున్నప్పుడు, దహనబలి అర్పించడానికి
తన దగ్గరికి తీసుకొచ్చిన ఆ జంతువు చర్మం[e] ఆ
యాజకునికే చెందుతుంది.

**9** “‘పొయ్యిలో గానీ మూకుడులో గానీ పెనం
మీద గానీ కాల్చిన ప్రతీ ధాన్యార్పణ,[f] దాన్ని
అర్పించే యాజకునికి చెందుతుంది. అది అత
నిది అవుతుంది.[g] **10** కానీ నూనె కలిపిన
ధాన్యార్పణ,[h] పొడిగా ఉన్న ధాన్యార్పణ[i] అహ
రోను కుమారులందరికీ చెందుతుంది; వాళ్లం
దరూ దాన్ని సమానంగా పంచుకోవాలి.

**11** “‘ఒక వ్యక్తి యెహోవాకు అర్పించే సమా
ధానబలి గురించిన నియమం ఇదే:[j] **12** ఒక
వేళ అతను తన కృతజ్ఞతను తెలపడానికి
దాన్ని అర్పిస్తుంటే,[k] అతను తన కృతజ్ఞతార్ప
ణతో పాటు పులవని పిండితో చేసి నూనె కలి
పిన భక్ష్యాల్ని,* పులవని పిండితో చేసి
నూనె పూసిన అప్పడాల్ని, బాగా నూనె పట్టిం
చిన మెత్తని పిండితో చేసిన భక్ష్యాల్ని* తీసు
కొస్తాడు. **13** అతను తన అర్పణను పులిసిన
పిండితో చేసిన భక్ష్యాలతో* పాటు, కృతజ్ఞతార్ప
ణగా ఇస్తున్న సమాధాన బలులతో పాటు
అర్పిస్తాడు. **14** అతను తన అర్పణలోని ప్రతీ
దాని నుండి ఒకటి తీసి యెహోవాకు పవిత్ర
మైన భాగంగా అర్పించాలి; అది సమాధాన బలుల
రక్తాన్ని చిలకరించే యాజకునికి చెందుతుంది.[l]
**15** కృతజ్ఞతార్పణగా ఇచ్చిన సమాధానబలి
మాంసాన్ని ఆ బలి అర్పించిన రోజే అతను
తినాలి. తెల్లారేవరకు దానిలో ఏమీ మిగుల్చుకో
కూడదు.[m]

**6వ అధ్యా.**
*a* లేవీ 4:3
*b* లేవీ 1:3, 11
*c* లేవీ 10:17; సం 18:9
*d* నిర్గ 27:9; లేవీ 6:14, 16; యెహె 42:13
*e* లేవీ 21:21, 22
*f* లేవీ 4:5; లేవీ 10:18; హెబ్రీ 13:11

**7వ అధ్యా.**
*g* లేవీ 5:6; లేవీ 6:6; లేవీ 14:2, 12; లేవీ 19:20, 21; సం 6:12
*h* హెబ్రీ 9:22
*i* లేవీ 3:1, 2; లేవీ 5:9
*j* నిర్గ 29:13, 14; లేవీ 3:9, 17; లేవీ 4:8, 9; లేవీ 8:18, 20
*k* లేవీ 3:3, 4

**2వ వరుస**
*a* లేవీ 3:14-16
*b* లేవీ 5:13; సం 18:9
*c* లేవీ 2:3
*d* లేవీ 6:25, 26; లేవీ 14:13
*e* నిర్గ 29:14; లేవీ 1:6
*f* లేవీ 6:20, 21; 1ది 23:29
*g* లేవీ 2:3-7; సం 18:9; 1కొ 9:13
*h* లేవీ 14:21
*i* లేవీ 5:11; సం 5:15
*j* లేవీ 3:1; లేవీ 7:20; లేవీ 22:21; 1కొ 10:16
*k* లేవీ 22:29; 2ది 29:31
*l* లేవీ 6:25, 26; లేవీ 10:14; సం 18:8
*m* లేవీ 22:29, 30

**7:12, 13** *వడ ఆకారంలో ఉన్న రొట్టెలు.

**16** “‘ఒకవేళ అతను అర్పించే బలి మొక్కు
బడి[a] గానీ స్వేచ్ఛార్పణ[b] గానీ అయితే, ఆ బలి
అర్పించిన రోజు దాన్ని తినాలి, ఏమైనా మిగి
లితే తర్వాతి రోజు కూడా తినవచ్చు.
**17** కానీ ఆ బలి మాంసంలో ఏమైనా మూడో
రోజు వరకు మిగిలితే దాన్ని అగ్నితో కాల్చే
యాలి.[c] **18** సమాధానబలి మాంసంలో మిగి
లినదాన్ని ఎవరైనా మూడో రోజున తింటే, దాన్ని
అర్పించిన వ్యక్తి దేవుని ఆమోదం పొందడు. ఆ
బలి వల్ల అతనికి ఏ ప్రయోజనమూ
ఉండదు; అది అసహ్యకరమైనది, అలా మిగిలిన
దాన్ని తినే వ్యక్తి తాను చేసిన తప్పుకు
శిక్ష పొందుతాడు.[d] **19** ఏదైనా అపవిత్రమైన
దాన్ని తాకిన మాంసాన్ని తినకూడదు. దాన్ని
అగ్నితో కాల్చేయాలి. పవిత్రంగా ఉన్న ప్రతీ
ఒక్కరు పవిత్రమైన మాంసాన్ని తినవచ్చు.

**20** “‘కానీ యెహోవాకు చెందిన సమాధాన
బలి మాంసాన్ని అపవిత్రంగా ఉన్న వ్యక్తి తింటే
అతను తన ప్రజల్లో నుండి కొట్టివేయబడాలి.*[e]
**21** అపవిత్రమైన దేన్నైనా, అంటే అపవిత్రమైన
వ్యక్తిని[f] గానీ, అపవిత్రమైన జంతువును[g] గానీ,
అపవిత్రమైన అసహ్యకరమైన ఇంకేదైనా[h] గానీ
ముట్టుకున్న వ్యక్తి యెహోవాకు చెందిన సమా
ధానబలి మాంసాన్ని తింటే, అతను తన ప్రజల్లో
నుండి కొట్టివేయబడాలి.’ ”*

**22** యెహోవా మోషేతో ఇంకా ఇలా అన్నాడు:
**23** “నువ్వు ఇశ్రాయేలీయులతో ఇలా చెప్పు:
‘మీరు ఎద్దు కొవ్వును గానీ, గొర్రె కొవ్వును గానీ,
మేక కొవ్వును గానీ ఏమాత్రం తినకూ
డదు.[i] **24** చచ్చిన జంతువు కొవ్వును, ఇంకో
జంతువు చేత చీల్చబడిన జంతువు కొవ్వును
మీరు వేరే పనులకు ఉపయోగించవచ్చు కానీ
ఎన్నడూ దాన్ని తినకూడదు.[j] **25** ఎందు
కంటే, యెహోవాకు అగ్నితో అర్పించే అర్పణగా
తాను తీసుకొచ్చిన జంతువు కొవ్వును తినే ప్రతీ
వ్యక్తి తన ప్రజల్లో నుండి కొట్టివేయబడాలి.*

**26** “‘మీ నివాసాలన్నిట్లో మీరు దేని రక్తాన్నీ
తినకూడదు.[k] అది పక్షుల రక్తమైనా, జంతువుల
రక్తమైనా మీరు దాన్ని తినకూడదు. **27** ఎవ
రైనా దేని రక్తాన్నైనా తింటే, అతను తన ప్రజల్లో
నుండి కొట్టివేయబడాలి.’ ”*[a]

**28** యెహోవా మోషేతో ఇంకా ఇలా
అన్నాడు: **29** “నువ్వు ఇశ్రాయేలీయులతో
ఇలా చెప్పు: ‘యెహోవాకు సమాధానబలి తీసు
కొచ్చే వ్యక్తి తన సమాధానబలిలో ఒక
భాగాన్ని యెహోవాకు అర్పణగా తీసుకురావాలి.
**30** అతను స్వయంగా తన చేతులతో ఆ జంతువు
కొవ్వును, దాని ఛాతి భాగాన్ని యెహోవాకు
అగ్నితో అర్పించే అర్పణగా తీసుకొస్తాడు. అతను
దాన్ని అల్లాడించే అర్పణగా యెహోవా ఎదుట
ముందుకు, వెనుకకు కదిలిస్తాడు.[b] **31** యాజ
కుడు ఆ కొవ్వును బలిపీఠం మీద పొగ పైకి
లేచేలా కాలుస్తాడు;[c] అయితే దాని ఛాతి
భాగం మాత్రం అహరోనుకు, అతని కుమారులకు
చెందుతుంది.

**32** “‘మీరు మీ సమాధానబలి జంతువుల
కుడి కాలును పవిత్రమైన భాగంగా యాజకు
నికి ఇస్తారు. **33** అహరోను కుమారుల్లో ఎవ
రైతే సమాధాన బలుల రక్తాన్ని, వాటి కొవ్వును
అర్పిస్తారో, అతను ఆ కుడి కాలును తన భాగంగా
తీసుకుంటాడు.[d] **34** ఎందుకంటే, ఇశ్రాయేలీ
యులు తమ సమాధాన బలుల్లో అల్లాడించే
అర్పణగా ఇచ్చే ఛాతి భాగాన్ని, పవిత్రమైన
భాగంగా ఇచ్చే కాలును నేను తీసుకొని యాజకు
డైన అహరోనుకు, అతని కుమారులకు ఇస్తాను.
ఇది ఇశ్రాయేలీయులు ఎప్పటికీ పాటించాల్సిన
శాసనం.[e]

**35** “‘యెహోవాకు యాజకులుగా సేవచేయ
డానికి తీసుకురాబడిన రోజున, యెహోవాకు
అగ్నితో అర్పించే అర్పణల్లో నుండి యాజకు
లైన అహరోను కోసం, అతని కుమారుల కోసం[f]
పక్కకు పెట్టాల్సిన భాగం అది. **36** వాళ్లు అభి
షేకించబడిన రోజున, ఇశ్రాయేలీయులు తీసు
కొచ్చే బలుల్లో నుండి ఆ భాగాన్ని వాళ్లకు
ఇవ్వాలని యెహోవా ఆజ్ఞాపించాడు. ఇది ఇశ్రా
యేలీయులు తరతరాలు పాటించాల్సిన శాశ్వత
శాసనం.’ ”

**37** దహనబలి,[g] ధాన్యార్పణ,[h] పాపపరి
హారార్థ బలి,[i] అపరాధ పరిహారార్థ బలి,[j]
ప్రతిష్ఠాపన బలి,[k] సమాధానబలి[l] గురించిన
నియమాలు ఇవి. **38** సీనాయి పర్వతం మీద

7:20, 21, 25, 27 *లేదా “చంపబడాలి.”

**7వ అధ్యా.**
a లేవీ 22:21
b లేవీ 22:23; ద్వితీ 12:5, 6
c లేవీ 19:5, 6
d లేవీ 19:7, 8
e సం 19:20
f లేవీ 12:2, 4
g లేవీ 11:21-24; ద్వితీ 14:7
h లేవీ 11:10; ద్వితీ 14:10
i లేవీ 3:16, 17; లేవీ 4:8-10; 1స 2:16, 17
j నిర్గ 22:31; లేవీ 17:15
k ఆది 9:4; లేవీ 3:17; లేవీ 17:10; ద్వితీ 12:16; 1స 14:33; అపొ 15:20, 29

**2వ వరుస**
a లేవీ 17:14
b నిర్గ 29:24; లేవీ 8:25-27; లేవీ 9:21
c లేవీ 3:3-5
d ద్వితీ 18:3
e లేవీ 10:14
f నిర్గ 28:1
g లేవీ 6:9
h లేవీ 2:1
i లేవీ 6:25
j లేవీ 5:6
k నిర్గ 29:1; లేవీ 6:20
l లేవీ 3:1

యెహోవా ఆ నియమాల్ని మోషేకు ఇచ్చాడు.
యెహోవాకు అర్పణల్ని అర్పించమని సీనాయి
ఎడారిలో* ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించిన
రోజున వాటిని ఇచ్చాడు.

**8** యెహోవా మోషేతో ఇంకా ఇలా అన్నాడు:
**2** "అహరోనును, అతనితోపాటు అతని
కుమారుల్ని, వాళ్ల వస్త్రాల్ని,[a] అభిషేక తైలాన్ని,[b]
పాపపరిహారార్థ బలి ఎద్దును, రెండు పొట్టేళ్లను,
పులవని రొట్టెల గంపను[c] తీసుకొని, **3** ఇశ్రా
యేలీయులందర్నీ ప్రత్యక్ష గుడారపు ప్రవేశ
ద్వారం దగ్గర సమావేశపర్చు."

**4** యెహోవా తనకు ఆజ్ఞాపించినట్టే మోషే
చేశాడు, ఇశ్రాయేలీయులందరు ప్రత్యక్ష గుడా
రపు ప్రవేశ ద్వారం దగ్గర సమావేశమయ్యారు.
**5** అప్పుడు మోషే వాళ్లందరితో, "యెహోవా
మనల్ని ఇలా చేయమని ఆజ్ఞాపించాడు" అని
అన్నాడు. **6** తర్వాత మోషే అహరోనును,
అతని కుమారుల్ని దగ్గరికి తీసుకొచ్చి నీళ్లతో
స్నానం చేయించాడు.[d] **7** తర్వాత మోషే అహ
రోనుకు చొక్కా[e] తొడిగి, దట్టీ[f] కట్టి, దానిమీద
చేతుల్లేని నిలువుటంగీని,[g] ఏఫోదును[h] తొడిగి,
ఆ ఏఫోదు కదలకుండా ఉండేలా దాని దట్టీని*
కట్టాడు.[i] **8** ఆ తర్వాత అతనికి వక్షపత
కాన్ని[j] కట్టి, దానిలో ఊరీము, తుమ్మీములను
పెట్టాడు.[k] **9** తర్వాత అతని తలమీద తల
పాగా పెట్టి,[l] సమర్పణకు గుర్తుగా ఉన్న పవిత్ర
మైన మెరిసే బంగారు రేకును*[m] దానిమీద
కట్టాడు. యెహోవా తనకు ఆజ్ఞాపించినట్టే మోషే
చేశాడు.

**10** తర్వాత మోషే అభిషేక తైలాన్ని తీసుకొని
గుడారాన్ని, దానిలో ఉన్న వాటన్నిటినీ అభిషే
కించి[n] పవిత్రపర్చాడు. **11** ఆ తర్వాత అతను
ఆ అభిషేక తైలంలో కొంచెం తీసుకొని బలి
పీఠం మీద ఏడుసార్లు చిమ్మి, ఆ బలిపీఠాన్ని,
దాని పాత్రలన్నిటినీ, గంగాళాన్ని, దాని పీఠాన్ని
అభిషేకించి వాటిని పవిత్రపర్చాడు. **12** చివ
రిగా, అతను కొంత అభిషేక తైలాన్ని అహ
రోను తలమీద పోసి, అతన్ని అభిషేకించి పవిత్ర
పర్చాడు.[o]

**13** ఆ తర్వాత మోషే అహరోను కుమా
రుల్ని దగ్గరికి తీసుకొచ్చి వాళ్లకు చొక్కాలు
తొడిగి, దట్టీలు కట్టి, తలపాగాలు పెట్టాడు.*[a]
యెహోవా తనకు ఆజ్ఞాపించినట్టే మోషే చేశాడు.

**14** తర్వాత అతను పాపపరిహారార్థ
బలి ఎద్దును తీసుకొచ్చాడు. అప్పుడు అహ
రోను, అతని కుమారులు ఆ పాపపరిహా
రార్థ బలి ఎద్దు తలమీద చేతులు పెట్టారు.[b]
**15** మోషే దాన్ని వధించి, దాని రక్తాన్ని తన
వేలితో తీసుకొని[c] బలిపీఠానికి అన్నివైపులా
ఉన్న కొమ్ములకు పూసి, ఆ బలిపీఠాన్ని పాపం
నుండి శుద్ధి చేశాడు. మిగిలిన రక్తాన్ని అతను బలి
పీఠం అడుగుభాగాన పోశాడు. బలిపీఠం మీద
ప్రాయశ్చిత్తం చేసేలా దాన్ని పవిత్రపర్చడానికి
అలా చేశాడు. **16** ఆ తర్వాత అతను దాని
పేగుల మీదున్న కొవ్వంతటినీ, కాలేయం
మీదున్న కొవ్వును, రెండు మూత్రపిండాల్ని, వాటి
కొవ్వును తీసుకున్నాడు. తర్వాత మోషే బలి
పీఠం మీద పొగ పైకిలేచేలా వాటిని కాల్చాడు.[d]
**17** తర్వాత అతను ఆ ఎద్దులో మిగిలిన
భాగాన్ని, దాని చర్మాన్ని, దాని మాంసాన్ని, దాని
పేడను పాలెం బయట అగ్నితో కాల్చేయ
మని చెప్పాడు.[e] యెహోవా తనకు ఆజ్ఞాపించినట్టే
మోషే చేశాడు.

**18** తర్వాత అతను దహనబలి పొట్టే
లును దగ్గరికి తీసుకొచ్చాడు. అప్పుడు అహ
రోను, అతని కుమారులు ఆ పొట్టేలు తలమీద
చేతులు పెట్టారు.[f] **19** మోషే దాన్ని వధించి,
దాని రక్తాన్ని బలిపీఠానికి అన్నివైపులా చిలకరిం
చాడు. **20** అతను ఆ పొట్టేలును ముక్కలుగా
కోశాడు. మోషే దాని తలను, దాని ముక్కల్ని,
మూత్రపిండాల చుట్టూ ఉన్న కొవ్వును తీసు
కొని బలిపీఠం మీద పొగ పైకిలేచేలా కాల్చాడు.
**21** అతను దాని పేగుల్ని, కాళ్లను* నీళ్లతో కడి
గాడు. మోషే మొత్తం పొట్టేలును బలిపీఠం మీద
పొగ పైకిలేచేలా కాల్చాడు. అది దహనబలి,
ఇంపైన# సువాసన. అది యెహోవాకు అగ్నితో
అర్పించే అర్పణ. యెహోవా తనకు ఆజ్ఞాపించి
నట్టే మోషే చేశాడు.

**8వ అధ్యా.**
a నిర్గ 28:4; నిర్గ 39:33, 41
b నిర్గ 30:23-25
c నిర్గ 29:1, 2
d నిర్గ 29:4
e నిర్గ 28:39
f నిర్గ 39:27, 29
g నిర్గ 39:22
h నిర్గ 28:6; నిర్గ 39:2
i నిర్గ 28:8; నిర్గ 29:5; నిర్గ 39:20
j నిర్గ 28:15; నిర్గ 39:9
k నిర్గ 28:30
l నిర్గ 29:6; నిర్గ 39:27, 28
m నిర్గ 28:36; నిర్గ 39:30
n నిర్గ 30:26-28
o నిర్గ 29:4, 7; నిర్గ 30:30; నిర్గ 40:13; లేవీ 21:10; కీర్త 133:2

**2వ వరుస**
a నిర్గ 28:40; నిర్గ 29:8, 9
b నిర్గ 29:10-14; లేవీ 4:3, 4; లేవీ 16:6
c హెబ్రీ 9:21, 22
d లేవీ 4:8, 9
e లేవీ 4:11, 12; లేవీ 16:27
f నిర్గ 29:15-18; లేవీ 1:4

**7:38** *పదకోశం చూడండి. **8:7** *లేదా "అల్లిన దట్టీని." **8:9** *లేదా "పవిత్రమైన కిరీటాన్ని."

**8:13** *లేదా "చుట్టాడు." **8:21** *ఇది మోకాలు కింది భాగాన్ని సూచిస్తోంది. #లేదా "శాంతపర్చే."

22 ఆ తర్వాత అతను రెండో పొట్టేలును, అంటే ప్రతిష్ఠాపన పొట్టేలును[a] తీసుకొచ్చాడు. అహరోను, అతని కుమారులు ఆ పొట్టేలు తల మీద చేతులు పెట్టారు.[b] 23 మోషే దాన్ని వధించి, దాని రక్తంలో కొంచెం తీసుకొని, అహరోను కుడిచెవి తమ్మెకు, అతని కుడిచేతి బొటన వేలుకు, కుడికాలి బొటనవేలుకు పూశాడు. 24 తర్వాత మోషే అహరోను కుమారుల్ని ముందుకు తీసుకొచ్చి, కొంచెం రక్తాన్ని వాళ్ల కుడి చెవి తమ్మెలకు, కుడిచేతి బొటనవేళ్లకు, కుడి కాలి బొటనవేళ్లకు పూశాడు; కానీ మిగిలిన రక్తాన్ని బలిపీఠానికి అన్నివైపులా చిలకరించాడు.[c]

25 తర్వాత అతను దాని కొవ్వును, కొవ్విన తోకను, పేగుల మీదున్న కొవ్వంతటినీ, కాలేయం మీదున్న కొవ్వును, రెండు మూత్రపిండాల్ని, వాటి కొవ్వును, కుడికాలును తీసుకున్నాడు.[d] 26 ఆ తర్వాత అతను యెహోవా ముందున్న పులవని రొట్టెల గంపలో నుండి ఒక భక్ష్యాన్ని,*[e] నూనె పట్టించిన పిండితో చేసిన ఒక భక్ష్యాన్ని,*[f] ఒక అప్పడాన్ని తీసుకున్నాడు. తర్వాత అతను వాటిని ఆ కొవ్వు మీద, ఆ కుడికాలి మీద పెట్టాడు. 27 ఆ తర్వాత అతను వాటన్నిటినీ అహరోను చేతుల్లో, అతని కుమారుల చేతుల్లో పెట్టి, యెహోవా ముందు అల్లాడించే అర్పణగా వాటిని ముందుకు, వెనుకకు కదిలించాడు. 28 తర్వాత మోషే వాళ్ల చేతుల్లో నుండి వాటిని తీసుకొని, బలిపీఠంపై ఉన్న దహనబలి మీద పెట్టి పొగ పైకిలేచేలా కాల్చాడు. అది ప్రతిష్ఠాపన బలి, ఇంపైన* సువాసన. అది యెహోవాకు అగ్నితో అర్పించే అర్పణ.

29 ఆ తర్వాత మోషే దాని ఛాతి భాగాన్ని తీసుకొని యెహోవా ముందు అల్లాడించే అర్పణగా దాన్ని ముందుకు, వెనుకకు కదిలించాడు.[g] ప్రతిష్ఠాపన పొట్టేలులోని ఆ భాగం మోషేది అయ్యింది. యెహోవా తనకు ఆజ్ఞాపించినట్టే మోషే చేశాడు.[h]

30 మోషే అభిషేక తైలంలో[i] కొంచెం, బలిపీఠం మీదున్న రక్తంలో కొంచెం తీసుకొని అహరోను మీద, అతని వస్త్రాల మీద, అతనితో ఉన్న అతని కుమారుల మీద, వాళ్ల వస్త్రాల మీద చిమ్మాడు. అలా అతను అహరోనును, అతని వస్త్రాల్ని, అతని కుమారుల్ని,[a] వాళ్ల వస్త్రాల్ని పవిత్రపర్చాడు.[b]

31 తర్వాత మోషే అహరోనుకు, అతని కుమారులకు ఇలా చెప్పాడు: “దాని మాంసాన్ని ప్రత్యక్ష గుడారపు ప్రవేశ ద్వారం దగ్గర ఉడకబెట్టండి.[c] అక్కడ మీరు ఆ మాంసాన్ని ప్రతిష్ఠాపన గంపలోని రొట్టెలతోపాటు తింటారు. ఎందుకంటే ‘అహరోను, అతని కుమారులు దాన్ని తింటారు’ అని దేవుడు నాకు ఆజ్ఞాపించాడు.[d] 32 మిగిలిన మాంసాన్ని, రొట్టెల్ని మీరు అగ్నితో కాల్చేస్తారు.[e] 33 మీరు ఏడు రోజుల వరకు, అంటే మిమ్మల్ని ప్రతిష్ఠించే రోజులు ముగిసే వరకు ప్రత్యక్ష గుడారపు ప్రవేశ ద్వారం దగ్గర నుండి బయటికి వెళ్లకూడదు. ఎందుకంటే మిమ్మల్ని యాజకులుగా ప్రతిష్ఠించడానికి* ఏడురోజులు పడుతుంది.[f] 34 మీ కోసం ప్రాయశ్చిత్తం చేయడానికి మనం ఈ రోజు చేసినట్టే మిగిలిన రోజుల్లో కూడా చేయాలని యెహోవా ఆజ్ఞాపించాడు.[g] 35 మీరు చనిపోకుండా ఉండేలా ఏడురోజుల పాటు రాత్రింబగళ్లు ప్రత్యక్ష గుడారపు ప్రవేశ ద్వారం దగ్గరే ఉండి,[h] యెహోవా మీకు అప్పగించిన బాధ్యతల్ని నిర్వర్తించాలి;[i] ఎందుకంటే అలా చేయాలని దేవుడు నాకు ఆజ్ఞాపించాడు.”

36 యెహోవా మోషే ద్వారా ఆజ్ఞాపించిన వాటన్నిటినీ అహరోను, అతని కుమారులు చేశారు.

9 ఎనిమిదో రోజున[j] మోషే అహరోనును, అతని కుమారుల్ని, ఇశ్రాయేలు పెద్దల్ని పిలిపించాడు. 2 అతను అహరోనుతో ఇలా అన్నాడు: “నీకోసం పాపపరిహారార్థ బలిగా ఏ లోపంలేని దూడను,[k] దహనబలిగా ఏ లోపంలేని ఒక పొట్టేలును తీసుకొని యెహోవా ముందుకు రా. 3 అయితే నువ్వు ఇశ్రాయేలీయులతో ఇలా చెప్పు: ‘పాపపరిహారార్థ బలి కోసం ఏ లోపంలేని మేకపోతును; దహనబలి కోసం ఏ లోపంలేని ఏడాది దూడను, ఏడాది పొట్టేలును;

**8వ అధ్యా.**
a లేవీ 8:33
b నిర్గ 29:19, 20
c నిర్గ 24:6
d నిర్గ 29:22-25
e లేవీ 2:4
f నిర్గ 29:1, 2
g లేవీ 7:29, 30
h నిర్గ 29:26, 27 లేవీ 7:34, 35
i నిర్గ 30:30

**2వ వరుస**
a సం 3:2, 3
b నిర్గ 29:21
c లేవీ 6:28
d నిర్గ 29:31, 32 1కొ 9:13
e నిర్గ 29:34
f నిర్గ 29:30, 35 సం 3:2, 3
g నిర్గ 29:36 లేవీ 17:11
h నిర్గ 29:37
i సం 1:53

**9వ అధ్యా.**
j లేవీ 8:35
k లేవీ 4:3

8:26 *వడ ఆకారంలో ఉన్న రొట్టె. 8:28 *లేదా “శాంతపర్చే.”

8:33 *లేదా “మీ చేతుల్ని అధికారంతో నింపడానికి.”

4 సమాధాన బలులు[a] కోసం ఒక ఎద్దును,
ఒక పొట్టేలును; నూనె కలిపిన ధాన్యార్పణను[b]
తీసుకురండి, వాటిని యెహోవా ముందు అర్పిం
చాలి. ఎందుకంటే ఈ రోజు యెహోవా మీకు కని
పిస్తాడు.’ ”[c]

5 కాబట్టి వాళ్లు మోషే తమకు ఆజ్ఞాపించినవా
టిని ప్రత్యక్ష గుడారం ముందుకు తీసుకొచ్చారు.
తర్వాత ఇశ్రాయేలీయులందరూ ముందుకొచ్చి
యెహోవా ఎదుట నిలబడ్డారు. 6 అప్పుడు
మోషే ఇలా అన్నాడు: “యెహోవా మహిమ మీకు
కనిపించేలా[d] మీరు ఇలా చేయాలని యెహోవా
ఆజ్ఞాపించాడు.” 7 తర్వాత మోషే అహరో
నుతో ఇలా అన్నాడు: “యెహోవా ఆజ్ఞాపించి
నట్టే, బలిపీఠం దగ్గరికి వెళ్లి నీ పాపపరిహారార్థ
బలిని,[e] నీ దహనబలిని అర్పించి నీ కోసం, నీ
ఇంటివాళ్ల కోసం ప్రాయశ్చిత్తం చేయి;[f] ఆ
తర్వాత ప్రజల అర్పణను అర్పించి[g] వాళ్లకోసం
ప్రాయశ్చిత్తం చేయి.”[h]

8 అహరోను వెంటనే బలిపీఠం దగ్గరికి
వెళ్లి, తన పాపాల కోసం పాపపరిహారార్థ
బలిగా అర్పించాల్సిన దూడను వధించాడు.[i]
9 అప్పుడు అహరోను కుమారులు ఆ రక్తాన్ని[j]
అతని దగ్గరికి తీసుకొచ్చారు. అతను తన వేలిని
ఆ రక్తంలో ముంచి బలిపీఠం కొమ్ములకు
పూశాడు, మిగిలిన రక్తాన్ని బలిపీఠం అడుగుభా
గాన పోశాడు.[k] 10 అతను పాపపరిహారార్థ
బలి జంతువు కొవ్వును, దాని మూత్రపిండాల్ని,
కాలేయం మీదున్న కొవ్వును తీసుకొని బలిపీఠం
మీద పొగ పైకిలేచేలా కాల్చాడు. యెహోవా
మోషేకు ఆజ్ఞాపించినట్టే అతను చేశాడు.[l]
11 అతను దాని మాంసాన్ని, చర్మాన్ని పాలెం
బయట అగ్నితో కాల్చేశాడు.[m]

12 తర్వాత అతను దహనబలి జంతువును
వధించాడు. అహరోను కుమారులు దాని రక్తాన్ని
అతని చేతికి ఇచ్చారు. అతను ఆ రక్తాన్ని బలిపీఠా
నికి అన్నివైపులా చిలకరించాడు.[n] 13 వాళ్లు
దహనబలి జంతువు ముక్కల్ని, దాని తలను
అతని చేతికి ఇచ్చారు, అతను వాటిని బలిపీఠం
మీద పొగ పైకిలేచేలా కాల్చాడు. 14 తర్వాత
అతను దాని పేగుల్ని, కాళ్లను* కడిగి వాటిని
బలిపీఠంపై ఉన్న దహనబలి మీద పెట్టి పొగ
పైకిలేచేలా కాల్చాడు.

15 తర్వాత అతను ప్రజల అర్పణను అర్పిం
చాడు; అతను ప్రజల పాపాల కోసం పాపపరి
హారార్థ బలిగా అర్పించాల్సిన మేకను వధించి,
మొదటి అర్పణలాగే దీనితో పాపపరిహారార్థ బలి
అర్పించాడు. 16 ఆ తర్వాత అతను దహన
బలి జంతువును తీసుకొచ్చి ఎప్పుడూ అర్పించే
పద్ధతిలోనే అర్పించాడు.[a]

17 తర్వాత అతను ధాన్యార్పణను అర్పిం
చాడు.[b] అతను దానిలో కొంచెం పిడికిలి
నిండా తీసుకొని బలిపీఠం మీద పొగ పైకిలేచేలా
కాల్చాడు. ఇది ఉదయం అర్పించిన దహనబలికి
అదనంగా అర్పించిన అర్పణ.[c]

18 తర్వాత అతను ప్రజల కోసం సమాధాన
బలిగా అర్పించాల్సిన ఎద్దును, పొట్టేలును
వధించాడు. అప్పుడు అహరోను కుమారులు
దాని రక్తాన్ని అతని చేతికి ఇచ్చారు, అతను
దాన్ని బలిపీఠానికి అన్నివైపులా చిలకరించాడు.[d]
19 అయితే ఆ ఎద్దు కొవ్వును,[e] పొట్టేలు కొవ్విన
తోకను, పేగుల దగ్గరున్న కొవ్వును, మూత్రపిం
డాల్ని, కాలేయం మీదున్న కొవ్వును[f] తీసుకొని
20 వాళ్లు ఆ జంతువుల ఛాతి భాగాలపై పెట్టారు.
తర్వాత అతను ఆ కొవ్వును బలిపీఠం మీద
పొగ పైకిలేచేలా కాల్చాడు.[g] 21 అహరోను ఆ
ఛాతి భాగాల్ని, కుడి కాలును తీసుకొని యెహోవా
ముందు అల్లాడించే అర్పణగా ముందుకు, వెను
కకు కదిలించాడు. మోషే ఆజ్ఞాపించినట్టే అతను
చేశాడు.[h]

22 తర్వాత అహరోను పాపపరిహారార్థ
బలిని, దహనబలిని, సమాధాన బలుల్ని అర్పిం
చడం ముగించి, ప్రజల వైపు తన చేతులు ఎత్తి
వాళ్లను దీవించి[i] కిందికి దిగాడు. 23 చివరిగా
మోషే, అహరోనులు ప్రత్యక్ష గుడారం లోపలికి
వెళ్లారు, ఆ తర్వాత బయటికి వచ్చి ప్రజల్ని
దీవించారు.[j]

అప్పుడు యెహోవా మహిమ ప్రజలంద
రికీ కనిపించింది.[k] 24 యెహోవా దగ్గర నుండి
అగ్ని బయల్దేరి[l] బలిపీఠం మీదున్న దహన
బలిని, కొవ్వును దహించడం మొదలుపెట్టింది.

9:14 *ఇది మోకాలు కింది భాగాన్ని సూచిస్తోంది.

**9వ అధ్యా.**
a లేవీ 3:1
b లేవీ 2:4; లేవీ 6:14
c నిర్గ 29:43
d నిర్గ 16:10; నిర్గ 24:16; నిర్గ 40:34
e లేవీ 4:3
f హెబ్రీ 7:27
g హెబ్రీ 5:1-3
h లేవీ 16:33
i లేవీ 4:3, 4
j హెబ్రీ 9:22
k లేవీ 4:7; లేవీ 8:14, 15
l లేవీ 4:8-10
m లేవీ 4:11, 12; హెబ్రీ 13:11
n లేవీ 1:5

**2వ వరుస**
a లేవీ 1:3; లేవీ 6:9
b లేవీ 2:1, 11, 13
c నిర్గ 29:39
d లేవీ 3:1, 2
e లేవీ 3:3, 4
f లేవీ 3:9, 10
g లేవీ 7:29-31
h నిర్గ 29:27, 28
i సం 6:23-27; ద్వితీ 10:8; ద్వితీ 21:5; 1ది 23:13
j 2స 6:18; 2ది 6:3
k లేవీ 9:6
l న్యా 6:21; 1ది 21:26

ప్రజలందరూ దాన్ని చూసినప్పుడు సంతోషంతో కేకలు వేయడం మొదలుపెట్టి, నేల మీద పడి సాష్టాంగ నమస్కారం చేశారు.[a]

**10** అహరోను కుమారులైన నాదాబు, అబీహులు[b] తమ ధూపపాత్రలు* తీసుకొని, అందులో నిప్పులు వేసి, వాటి మీద ధూపద్రవ్యం[c] పెట్టి, యెహోవా ఆజ్ఞాపించని వేరే అగ్నితో ఆయన ముందు ధూపం వేయడం మొదలుపెట్టారు.[d] **2** వెంటనే యెహోవా సన్నిధి నుండి అగ్ని బయల్దేరి వాళ్లను దహించేసింది.[e] దాంతో వాళ్లు యెహోవా ఎదుట చనిపోయారు.[f] **3** అప్పుడు మోషే అహరోనుతో ఇలా అన్నాడు: “యెహోవా ఏమంటున్నాడంటే, ‘నాకు దగ్గరగా ఉన్నవాళ్లు నన్ను పవిత్రపరుస్తారు,[g] అప్పుడు ప్రజలందరూ నన్ను మహిమపరుస్తారు.’ ” అహరోను మౌనంగా ఉండిపోయాడు.

**4** కాబట్టి మోషే మిషాయేలును, ఎలీషాపానును పిలిపించాడు. వీళ్లు అహరోను చిన్నాన్న అయిన ఉజ్జీయేలు[h] కుమారులు. మోషే వాళ్లతో ఇలా అన్నాడు: “మీరు ఇక్కడికి వచ్చి, మీ సహోదరుల్ని పవిత్ర స్థలం ముందు నుండి పాలెం బయటికి మోసుకెళ్లండి.” **5** అప్పుడు వాళ్లు ముందుకు వచ్చి మోషే చెప్పినట్టు ఆ శవాల్ని చొక్కాలతోపాటే పాలెం బయటికి మోసుకెళ్లారు.

**6** తర్వాత మోషే అహరోనుతో, అతని మిగతా కుమారులైన ఎలియాజరు, ఈతామారులతో ఇలా అన్నాడు: “మీరు చనిపోకుండా ఉండేలా, దేవుడు ఈ సమాజమంతటి మీద కోప్పడకుండా ఉండేలా మీరు మీ జుట్టు విరబోసుకోకండి, మీ వస్త్రాలు చింపుకోకండి.[i] యెహోవా అగ్నితో చంపేసినవాళ్ల గురించి మీ సహోదరులైన ఇశ్రాయేలీయులందరూ ఏడుస్తారు. **7** మీరు ప్రత్యక్ష గుడారపు ప్రవేశ ద్వారం దగ్గర నుండి బయటికి వెళ్లకూడదు, వెళ్తే మీరు చనిపోతారు. ఎందుకంటే యెహోవా అభిషేక తైలం మీ మీద ఉంది.”[j] కాబట్టి వాళ్లు మోషే చెప్పినట్టు చేశారు.

**8** తర్వాత యెహోవా అహరోనుతో ఇలా అన్నాడు: **9** “మీరు ప్రత్యక్ష గుడారం లోపలికి వచ్చేటప్పుడు చనిపోకుండా ఉండేలా నువ్వు, నీతో ఉన్న నీ కుమారులు ద్రాక్షారసాన్ని గానీ, వేరే మత్తుపానీయాల్ని గానీ తాగకూడదు.[a] ఇది తరతరాలపాటు మీరు పాటించాల్సిన శాశ్వత శాసనం. **10** ఈ శాసనం పవిత్రమైన దాన్ని, అపవిత్రమైన దాన్ని; శుద్ధమైన దాన్ని, అశుద్ధమైన దాన్ని వేరుచేయడానికీ,[b] **11** యెహోవా మోషే ద్వారా ఇశ్రాయేలీయులకు ఇచ్చిన శాసనాలన్నిటిని వాళ్లకు బోధించడానికీ ఉపయోగపడుతుంది.”[c]

**12** తర్వాత మోషే అహరోనుతో, అతని మిగిలిన కుమారులైన ఎలియాజరు, ఈతామారులతో ఇలా అన్నాడు: “యెహోవాకు అగ్నితో అర్పించిన ధాన్యార్పణలో మిగిలిన దాన్ని తీసుకొని పులుపు కలపకుండా రొట్టెలు చేసుకొని బలిపీఠం దగ్గర తినండి.[d] అది అతి పవిత్రమైనది.[e] **13** మీరు దాన్ని ఒక పవిత్రమైన చోట తినాలి.[f] ఎందుకంటే యెహోవాకు అగ్నితో అర్పించే అర్పణల్లో నుండి ఈ భాగం నీకు, నీ కుమారులకు ఇవ్వబడింది. దేవుడు నాకు ఆజ్ఞాపించింది అదే. **14** అంతేకాదు నువ్వు, నీతోపాటు నీ కుమారులు, నీ కూతుళ్లు అల్లాడించే అర్పణలోని ఛాతి భాగాన్ని, పవిత్ర భాగంలోని కాలును[g] ఒక పవిత్రమైన చోట తింటారు.[h] ఎందుకంటే ఇశ్రాయేలీయులు అర్పించే సమాధాన బలుల్లో నుండి అవి నీకు, నీ కుమారులకు ఇవ్వబడ్డాయి. **15** యెహోవా ముందు అల్లాడించే అర్పణను ముందుకు, వెనుకకు కదిలించడం కోసం వాళ్లు పవిత్రమైన భాగంలోని కాలును, అల్లాడించే అర్పణలోని ఛాతి భాగాన్ని అగ్నితో అర్పించే కొవ్వు అర్పణలతోపాటు తీసుకొస్తారు. అవి ఎప్పటికీ నీకు, నీతో ఉన్న నీ కుమారులకు చెందుతాయి.[i] యెహోవా అలా ఆజ్ఞాపించాడు.”

**16** పాపపరిహారార్థ బలిగా అర్పించిన మేక[j] కోసం మోషే జాగ్రత్తగా వెదికినప్పుడు, అది కాల్చేయబడి ఉండడం అతను చూశాడు. దాంతో అతనికి అహరోను మిగతా కుమారులైన ఎలియాజరు, ఈతామారుల మీద చాలా కోపమొచ్చి ఇలా అన్నాడు: **17** “మీరు పాపపరిహారార్థ

**10:1** * లేదా “నిప్పు పాత్రలు.”

**9వ అధ్యా.**
a 1రా 18:38, 39; 2ది 7:1, 3

**10వ అధ్యా.**
b నిర్గ 6:23; 1ది 24:2
c నిర్గ 30:34, 35; లేవీ 16:12
d నిర్గ 30:9; లేవీ 10:9; లేవీ 16:1, 2
e సం 16:35
f సం 26:61
g నిర్గ 19:22
h నిర్గ 6:18
i లేవీ 21:10
j నిర్గ 28:41; లేవీ 8:12; లేవీ 21:11, 12

**2వ వరుస**
a యెహె 44:21
b యెహె 44:23
c ద్వితీ 33:10; 2ది 17:8, 9; నెహె 8:7, 8; మలా 2:7
d లేవీ 6:14, 16
e లేవీ 21:22
f లేవీ 6:26; సం 18:10
g నిర్గ 29:26-28; లేవీ 7:31, 34; లేవీ 9:21
h లేవీ 22:13; సం 18:11
i 1కొ 9:13
j లేవీ 9:3, 15

బలిని పవిత్రమైన చోట ఎందుకు తిన
లేదు?[a] అది అతి పవిత్రమైనది. ఇశ్రాయేలీ
యులు చేసిన తప్పును భరించడానికి, వాళ్లకోసం
యెహోవా ముందు ప్రాయశ్చిత్తం చేయడానికి
ఆయన దాన్ని మీకు ఇచ్చాడు. **18** ఇదిగో!
దాని రక్తం పవిత్ర స్థలం లోపలికి తీసుకురా
బడలేదు.[b] దేవుడు నాకు ఆజ్ఞాపించినట్టు
మీరు దాని మాంసాన్ని ఒక పవిత్రమైన
చోట తిని ఉండాల్సింది." **19** అప్పుడు అహ
రోను మోషేతో ఇలా అన్నాడు: "ఇదిగో! ఈ
రోజు వాళ్లు యెహోవా ముందు పాపపరిహా
రార్థ బలిని, దహనబలిని అర్పించారు.[c] అయితే,
నాకు ఎలాంటి కష్టాలు వచ్చాయో నీకు తెలుసు.
నేను ఈ రోజు పాపపరిహారార్థ బలిని తిన్నంత
మాత్రాన యెహోవా సంతోషించి ఉండేవాడా?"
**20** మోషే అది విని ఒప్పుకున్నాడు.

**11** తర్వాత యెహోవా మోషే, అహరోను
లతో ఇలా అన్నాడు: **2** "ఇశ్రాయే
లీయులకు ఇలా చెప్పండి: 'నేల మీద తిరిగే
ప్రాణుల్లో వీటిని మీరు తినొచ్చు:[d] **3** పూర్తిగా
చీలిన డెక్క* ఉండి, నెమరు వేసే ప్రతీ జంతువును
మీరు తినొచ్చు.

**4** " 'పూర్తిగా చీలిన డెక్క ఉన్న జంతువుల్లో
లేదా నెమరు వేసే జంతువుల్లో వీటిని మీరు తిన
కూడదు: ఒంటె నెమరు వేస్తుంది కానీ దానికి
చీలిన డెక్క ఉండదు. అది మీకు అపవిత్రమై
నది.[e] **5** పొట్టి కుందేలు*[f] నెమరు వేస్తుంది
కానీ దానికి చీలిన డెక్క ఉండదు. అది
మీకు అపవిత్రమైనది. **6** చెవుల పిల్లి నెమరు
వేస్తుంది కానీ దానికి చీలిన డెక్క ఉండదు. అది
మీకు అపవిత్రమైనది. **7** పందిని[g] కూడా
మీరు తినకూడదు. దానికి చీలిన డెక్క ఉంటుంది
కానీ అది నెమరు వేయదు. అది మీకు అప
విత్రమైనది. **8** వాటిలో దేని మాంసాన్నీ మీరు
తినకూడదు, వాటి కళేబరాల్ని ముట్టకూడదు.
అవి మీకు అపవిత్రమైనవి.[h]

**9** " 'నీళ్లలో ఉండే వాటన్నిట్లో వీటిని మీరు
తినొచ్చు: సముద్రంలో గానీ నదుల్లో గానీ రెక్క
లు-పొలుసులు ఉన్న దేన్నైనా మీరు తినొచ్చు.[i]
**10** అయితే సముద్రంలో, నదుల్లో గుంపు
లుగుంపులుగా తిరిగే వాటిలో, అలాగే నీళ్లలో
తిరిగే ఇతర ప్రాణులన్నిట్లో రెక్కలు-పొలుసులు
లేనివి మీకు అసహ్యకరమైనవి. **11** అవును
వాటిని మీరు అసహ్యించుకోవాలి, వాటిలో దేని
మాంసాన్నీ మీరు తినకూడదు,[a] వాటి కళేబ
రాల్ని మీరు అసహ్యించుకోవాలి. **12** నీళ్లలో
తిరిగే వాటిలో రెక్కలు-పొలుసులు లేని ప్రతీది
మీకు అసహ్యకరమైనది.

**13** " 'ఎగిరే ప్రాణుల్లో వీటిని మీరు అసహ్యిం
చుకోవాలి, వీటిని మీరు తినకూడదు, ఎందు
కంటే ఇవి అసహ్యకరమైనవి: గద్ద,[b] బోరువ, నల్ల
రాబందు,[c] **14** ఎర్ర గద్ద, ప్రతీ రకమైన నల్ల
గద్ద, **15** ప్రతీ రకమైన కాకి, **16** నిప్పు
కోడి, గుడ్లగూబ, సముద్రపక్షి,* ప్రతీ రకమైన
డేగ, **17** చిన్న గుడ్లగూబ, చెరువుకాకి,
పొడుగు చెవుల గుడ్లగూబ, **18** హంస, గూడ
బాతు,* రాబందు, **19** సంకుబుడి కొంగ, ప్రతీ
రకమైన కొంగ, కూకుడు గువ్వ, గబ్బిలం.
**20** రెక్కలు ఉండి నాలుగు కాళ్లతో గుంపులుగుం
పులుగా తిరిగే ప్రతీ ప్రాణి* మీకు అసహ్యకర
మైనది.

**21** " 'రెక్కలు ఉండి నాలుగు కాళ్లతో గుంపు
లుగుంపులుగా తిరిగే ప్రాణుల్లో, గెంతడం కోసం
పాదాలకు పైన కీళ్లున్న వాటిని మాత్రం మీరు
తినొచ్చు. **22** వాటిలో ఇవి మీరు తినొచ్చు:
వలస వెళ్లేరకరకాల మిడతలు, మామూలు మిడ
తలు,[d] కీచురాళ్లు, గొల్లభామలు. **23** అయితే
రెక్కలూ, నాలుగు కాళ్లూ ఉండి గుంపులుగుంపు
లుగా తిరిగే మిగతా ప్రాణులన్నీ మీకు అసహ్య
కరమైనవి. **24** వీటివల్ల మీరు అపవిత్రులౌ
తారు. వాటి కళేబరాల్ని ముట్టుకునే ప్రతీ వ్యక్తి
సాయంత్రం వరకు అపవిత్రుడిగా ఉంటాడు.[e]
**25** వాటిలో దేని కళేబరాలనైనా మోసుకెళ్లే
వ్యక్తి తన వస్త్రాల్ని ఉతుక్కోవాలి;[f] అతను
సాయంత్రం వరకు అపవిత్రుడిగా ఉంటాడు.

**26** " 'పూర్తిగా చీలిన డెక్క లేని, నెమరు
వేయని ప్రతీ జంతువు మీకు అపవిత్రమైనదే.

**11:3** *లేదా "గిట్ట." **11:5** *అంటే, రాక్ బ్యాడ్జర్.

**11:16** *అంటే, సీ-గల్. **11:18** *అంటే, పెలికన్.
**11:20** *లేదా "పురుగు."

**10వ అధ్యా.**
a లేవీ 6:25, 26; యెహె 44:29
b లేవీ 6:29, 30
c లేవీ 9:8, 12

**11వ అధ్యా.**
d ద్వితీ 14:4-6; యెహె 4:14
e ద్వితీ 14:7, 8
f సామె 30:26
g యెష 65:4; యెష 66:3, 17
h అపొ 10:14
i ద్వితీ 14:9, 10

**2వ వరుస**
a ద్వితీ 14:3
b యోబు 39:27, 30
c ద్వితీ 14:12-19
d మత్త 3:4; మార్కు 1:6
e లేవీ 14:46, 47; లేవీ 15:8; లేవీ 17:15; లేవీ 22:4-6
f లేవీ 14:2, 8; లేవీ 15:2, 5; సం 19:10

వాటిని ముట్టుకునే ప్రతీ వ్యక్తి అపవిత్రుడౌ
తాడు.[a] 27 నాలుగు కాళ్లతో నడిచే ప్రాణుల్లో
ఏవైతే పంజాలతో నడుస్తాయో అవన్నీ మీకు అప
విత్రమైనవి. వాటి కళేబరాల్ని ముట్టుకునే ప్రతీ
వ్యక్తి సాయంత్రం వరకు అపవిత్రుడిగా ఉంటాడు.
28 వాటి కళేబరాల్ని మోసుకెళ్లే వ్యక్తి తన
వస్త్రాల్ని ఉతుక్కోవాలి.[b] అతను సాయంత్రం
వరకు అపవిత్రుడిగా ఉంటాడు.[c] అవి మీకు అప
విత్రమైనవి.

29 “‘నేలమీద పాకే ప్రాణుల్లో ఇవి మీకు అప
విత్రమైనవి: చిన్న పందికొక్కు, గెంతే ఎలుక,[d]
ప్రతీ రకమైన బల్లి, 30 గెకో బల్లి, ఉడుము,
నీటి ఉడుము,* సరటము, ఊసరవెల్లి.
31 ఇవి మీకు అపవిత్రమైనవి.[e] వాటి కళేబ
రాల్ని ముట్టుకునే ప్రతీ వ్యక్తి సాయంత్రం వరకు
అపవిత్రుడిగా ఉంటాడు.[f]

32 “‘అవి చచ్చి ఏ వస్తువు మీదైనా
పడితే, అది చెక్కపాత్ర గానీ, వస్త్రం గానీ,
తోలు గానీ, గోనెపట్ట గానీ అది అపవిత్రమౌ
తుంది. రోజూ వాడుకునే వస్తువుల్లో దేనిమీ
దైనా అవి పడితే ఆ వస్తువును నీళ్లలో
ముంచాలి. అది సాయంత్రం వరకు అపవిత్రంగా
ఉంటుంది, తర్వాత పవిత్రమౌతుంది. 33 అవి
మట్టిపాత్రలో పడితే, ఆ పాత్రను పగలగొట్టాలి,
దానిలో ఉన్నదేదైనా అపవిత్రమౌతుంది.[g]
34 అలాంటి పాత్రలోని నీళ్లు ఏదైనా ఆహారం
మీద పడితే ఆ ఆహారం అపవిత్రమౌతుంది,
అలాంటి పాత్రలో ఉన్న పానీయం ఏదైనా అది
అపవిత్రమైనదే. 35 వాటి కళేబరాలు దేని
మీద పడినా అది అపవిత్రమౌతుంది. అది
పొయ్యి అయినా, కుంపటి అయినా దాన్ని ముక్క
లుముక్కలుగా పగలగొట్టాలి. అవి అపవిత్రమై
నవి, అవి మీకు అపవిత్రమైనవిగానే ఉంటాయి.
36 ఊటలు,* నీళ్లు నిల్వ చేసే గుంటలు మాత్రం
అవి పడినా పవిత్రంగానే ఉంటాయి. అయితే
ఆ కళేబరాల్ని ముట్టుకునే వ్యక్తి అపవిత్రుడౌ
తాడు. 37 ఒకవేళ నాటాల్సిన విత్తనాల మీద
వాటి కళేబరాలు పడితే, ఆ విత్తనాలు అపవిత్రం
అవ్వవు. 38 కానీ నానబెట్టిన విత్తనాల మీద
వాటి కళేబరంలో కొంచెం పడినా, అవి అపవిత్ర
మౌతాయి.

39 “‘తినదగిన జంతువు ఏదైనా చని
పోతే, దాని కళేబరాన్ని ముట్టుకునే ప్రతీ వ్యక్తి
సాయంత్రం వరకు అపవిత్రుడిగా ఉంటాడు.[a]
40 దాని కళేబరంలో కొంచెమైనా తినే వ్యక్తి
తన వస్త్రాల్ని ఉతుక్కోవాలి, అతను సాయంత్రం
వరకు అపవిత్రుడిగా ఉంటాడు.[b] దాని కళేబ
రాన్ని మోసుకెళ్లే వ్యక్తి తన వస్త్రాల్ని
ఉతుక్కోవాలి, అతను సాయంత్రం వరకు అప
విత్రుడిగా ఉంటాడు. 41 నేలమీద పాకే ప్రతీ
ప్రాణి మీకు అసహ్యకరమైనది.[c] దాన్ని మీరు
తినకూడదు. 42 పొట్టతో పాకే ఏ ప్రాణినీ,
నాలుగు కాళ్లతో కదిలే ఏ ప్రాణినీ, చాలా
కాళ్లతో నేలమీద తిరిగే ఏ ప్రాణినీ మీరు తినకూ
డదు. ఎందుకంటే అవి అసహ్యకరమైనవి.[d]
43 పాకే ఏ ప్రాణి వల్లా మీరు అసహ్యకరంగా
తయారవ్వకండి, మిమ్మల్ని మీరు మలినపర్చు
కోకండి, అపవిత్రులు కాకండి.[e] 44 ఎందు
కంటే నేను మీ దేవుడైన యెహోవాను,[f]
మిమ్మల్ని మీరు శుద్ధి చేసుకొని పవిత్రులు
అవ్వండి,[g] ఎందుకంటే నేను పవిత్రుణ్ణి.[h] నేల
మీద పాకే ఏ ప్రాణి వల్లా మిమ్మల్ని మీరు
అపవిత్రపర్చుకోకండి. 45 ఎందుకంటే మీకు
దేవునిగా ఉండడానికి ఐగుప్తు* దేశం నుండి
మిమ్మల్ని బయటికి నడిపిస్తున్న యెహోవాను
నేనే.[i] మీరు పవిత్రులుగా ఉండాలి,[j] ఎందుకంటే
నేను పవిత్రుణ్ణి.[k]

46 “‘జంతువుల గురించిన, ఎగిరే ప్రాణుల
గురించిన, నీళ్లలో తిరిగే ప్రతీ ప్రాణి గురించిన,
నేలమీద పాకే ప్రతీ ప్రాణి గురించిన నియమం
ఇదే. 47 ఈ నియమం పవిత్రమైన దాన్ని,
అపవిత్రమైన దాన్ని; తినదగిన ప్రాణుల్ని, తిన
కూడని ప్రాణుల్ని వేరుచేయడానికి ఉపయోగప
డుతుంది.’ ”[l]

**12** యెహోవా మోషేతో ఇంకా ఇలా
అన్నాడు: 2 “నువ్వు ఇశ్రాయేలీ
యులకు ఇలా చెప్పు: ‘ఒక స్త్రీ గర్భవతి అయ్యి
మగబిడ్డను కంటే, రుతుస్రావం జరుగుతున్న
రోజుల్లోలాగే ఏడురోజుల పాటు ఆమె అప

**11వ అధ్యా.**
a ద్వితీ 14:7, 8
b లేవీ 17:15, 16
c లేవీ 5:2
d యెష 66:17
e ద్వితీ 14:19
f లేవీ 11:24; లేవీ 22:4, 5
g లేవీ 15:12

**2వ వరుస**
a లేవీ 11:23, 24; సం 19:11, 16
b లేవీ 17:15; లేవీ 22:3, 8; ద్వితీ 14:21; యెహె 4:14; యెహె 44:31
c లేవీ 11:21
d ద్వితీ 14:3
e లేవీ 20:25
f నిర్గ 20:2
g నిర్గ 19:6; లేవీ 19:2; ద్వితీ 14:2; 1థె 4:7
h 1పే 1:15, 16; ప్రక 4:8
i నిర్గ 6:7; నిర్గ 29:46; హోషే 11:1
j నిర్గ 22:31; సం 15:40; ద్వితీ 7:6
k లేవీ 20:7, 26; యెహో 24:19; 1స 2:2
l లేవీ 20:25; యెహె 44:23

**11:30** *లేదా “నలికండ్లపాము లాంటిది.” **11:36** *లేదా “బావులు.”
**11:45** *లేదా “ఈజిప్తు.”

విత్రురాలిగా ఉంటుంది.[a] 3 ఎనిమిదో రోజున
ఆ పిల్లవాడికి సున్నతి చేయాలి.[b] 4 రక్తస్రావం
కారణంగా ఏర్పడిన అపవిత్రతను శుద్ధి చేసు
కోవడానికి ఆమెకు ఇంకా 33 రోజులు పడు
తుంది. తన శుద్ధీకరణ రోజులు పూర్తయ్యే వరకు
ఆమె పవిత్రమైన ఏ వస్తువునూ ముట్టకూడదు,
పవిత్ర స్థలంలోకి రాకూడదు.

5 “‘ఒకవేళ ఆమె ఆడపిల్లను కంటే, రుతు
స్రావం సమయంలోలాగే 14 రోజులపాటు
ఆమె అపవిత్రురాలిగా ఉంటుంది. రక్తస్రావం కార
ణంగా ఏర్పడిన అపవిత్రతను శుద్ధి చేసుకోవ
డానికి ఆమెకు ఇంకా 66 రోజులు పడుతుంది.
6 కుమారుడు లేదా కూతురు పుట్టిన తర్వాత
శుద్ధీకరణ రోజులు పూర్తయినప్పుడు, ఆమె
దహనబలి కోసం ఏడాది మగ గొర్రెపిల్లను,[c]
పాపపరిహారార్థ బలి కోసం ఒక పావురం పిల్లను
లేదా ఒక గువ్వను ప్రత్యక్ష గుడారపు ప్రవేశ
ద్వారం దగ్గరికి తీసుకొచ్చి యాజకునికి ఇవ్వాలి.
7 అతను యెహోవా ముందు దాన్ని అర్పించి,
ఆమె కోసం ప్రాయశ్చిత్తం చేస్తాడు. అప్పుడు ఆమె
తన రక్తస్రావం వల్ల కలిగిన అపవిత్రత నుండి
శుద్ధురాలు అవుతుంది. ఒక స్త్రీ కుమారుణ్ణి
గానీ కూతుర్ని గానీ కన్నప్పుడు పాటించాల్సిన
నియమం ఇది. 8 ఒకవేళ గొర్రెను అర్పించేంత
స్తోమత ఆమెకు లేకపోతే, ఆమె రెండు
గువ్వల్ని గానీ రెండు పావురం పిల్లల్ని గానీ
తీసుకురావాలి.[d] ఒకటి దహనబలి కోసం, ఇంకొ
కటి పాపపరిహారార్థ బలి కోసం. అప్పుడు యాజ
కుడు ఆమె కోసం ప్రాయశ్చిత్తం చేస్తాడు, ఆమె
శుద్ధురాలు అవుతుంది.’ ”

**13** యెహోవా మోషే, అహరోనులతో
ఇంకా ఇలా అన్నాడు: 2 “ఒకవేళ
ఎవరి చర్మం మీదైనా వాపు గానీ, పక్కు గానీ,
నిగనిగలాడే మచ్చ గానీ వచ్చి, అది అతని
చర్మం మీద కుష్ఠువ్యాధిగా*[e] మారే అవకాశం
ఉంటే, అతన్ని యాజకుడైన అహరోను దగ్గరికి

13:2 *“కుష్ఠు” అని అనువదించిన హీబ్రూ పదానికి విస్తృత అర్థం ఉంది. ఇందులో ఒకరి నుండి ఒకరికి సోకే రకరకాల చర్మవ్యాధులు ఉన్నాయి. అంతేకాదు బట్టలకు లేదా ఇళ్లకు వచ్చే కొన్ని అంటువ్యాధులు కూడా ఇందులో ఉండవచ్చు.

12వ అధ్యా.
a లేవీ 15:19
b ఆది 17:12; ఆది 21:4; లూకా 1:59; లూకా 2:21, 22; యోహా 7:22
c లేవీ 1:10
d లేవీ 1:14; లేవీ 5:7; లేవీ 14:21, 22; లూకా 2:24

13వ అధ్యా.
e సం 12:10, 12; 2ది 26:19; మత్త 8:3

2వ వరుస
a ద్వితీ 24:8; యెహె 44:23; మలా 2:7; లూకా 17:14
b లేవీ 13:50; లేవీ 14:38; సం 12:15
c మత్త 8:4; మార్కు 1:44; లూకా 5:14; లూకా 17:14
d లేవీ 13:15, 25, 30, 42; సం 12:10, 12
e లేవీ 13:3
f లేవీ 13:24, 25
g లేవీ 13:4

లేదా యాజకులైన అహరోను కుమారుల్లో ఒకరి
దగ్గరికి తీసుకురావాలి.[a] 3 అప్పుడు యాజ
కుడు అతని చర్మం మీద వచ్చిన పొడను పరిశీ
లిస్తాడు. ఒకవేళ దాని మీది వెంట్రుకలు తెల్లబారి,
అది చర్మం కన్నా లోతుగా ఉంటే, అది కుష్ఠువ్యాధి.
యాజకుడు దాన్ని పరిశీలించి అతను అపవి
త్రుడని ప్రకటిస్తాడు. 4 ఒకవేళ నిగనిగలాడే
ఆ మచ్చ తెల్లగా ఉండి, అది చర్మం కన్నా లోతుగా
లేకపోతే, ఆ పొడ మీది వెంట్రుకలు తెల్లబారకపో
యుంటే, యాజకుడు ఆ పొడ వచ్చిన వ్యక్తిని ఏడు
రోజుల పాటు ప్రజలకు దూరంగా ఉంచుతాడు.[b]
5 తర్వాత యాజకుడు ఏడో రోజున అతన్ని పరి
శీలిస్తాడు. ఒకవేళ ఆ పొడ చర్మం మీద వ్యాపిం
చకుండా అలాగే ఉంటే, యాజకుడు అతన్ని
ఇంకో ఏడురోజుల పాటు ప్రజలకు దూరంగా
ఉంచుతాడు.

6 “యాజకుడు మళ్లీ ఏడో రోజున అతన్ని
పరిశీలించాలి. ఆ పొడ చర్మం మీద వ్యాపించ
కుండా కాస్త మానిపోయుంటే అతను పవిత్రుడని
యాజకుడు ప్రకటిస్తాడు;[c] అది పక్కు మాత్రమే.
అప్పుడు ఆ వ్యక్తి తన వస్త్రాలు ఉతుక్కొని
పవిత్రుడౌతాడు. 7 కానీ తాను శుద్ధుణ్ణని ప్రక
టించబడడం కోసం అతను యాజకుని దగ్గరికి
వెళ్లిన తర్వాత అతని పక్కు* వ్యాపిస్తే, అతను
మళ్లీ# యాజకుని దగ్గరికి రావాలి. 8 యాజ
కుడు దాన్ని పరిశీలిస్తాడు. చర్మం మీద ఆ పక్కు
వ్యాపించి ఉంటే, యాజకుడు అతన్ని అపవిత్రు
డని ప్రకటిస్తాడు. అది కుష్ఠువ్యాధి.[d]

9 “ఒకవేళ ఎవరికైనా కుష్ఠువ్యాధి సోకితే,
అతన్ని యాజకుని దగ్గరికి తీసుకురావాలి.
10 యాజకుడు అతన్ని పరిశీలిస్తాడు.[e] ఒకవేళ
చర్మం మీద తెల్లని వాపు ఉండి, అక్కడి వెంట్రు
కలు తెల్లబారి, ఆ వాపు మీద పచ్చి పుండు
కనిపిస్తే,[f] 11 అది అతని చర్మం మీద వచ్చిన
దీర్ఘకాల కుష్ఠువ్యాధి. యాజకుడు అతన్ని అప
విత్రుడని ప్రకటిస్తాడు. యాజకుడు అతన్ని ప్రజ
లకు దూరంగా ఉంచి పరిశీలించాల్సిన అవ
సరం లేదు,[g] ఎందుకంటే అతను అపవిత్రుడు.
12 అయితే కుష్ఠువ్యాధి చర్మం అంతటా సోకి,

13:7 *లేదా “పొడ.” #లేదా “రెండోసారి.”

యాజకుడు చూడగలిగే మేరకు ఆ కుష్ఠు
అతని తల నుండి పాదాల వరకు వ్యాపించివుంటే,
**13** యాజకుడు అతన్ని పరిశీలించినప్పుడు, ఆ
కుష్ఠు అతని చర్మం అంతటా వ్యాపించి ఉండడం
గమనిస్తే, యాజకుడు ఆ వ్యాధి సోకిన వ్యక్తిని
పవిత్రుడని ప్రకటిస్తాడు.* చర్మం మొత్తం తెల్ల
బారింది కాబట్టి అతను పవిత్రుడు. **14** కానీ,
ఎప్పుడైనా దానిమీద పచ్చి పుండు కనిపిస్తే,
అతను అపవిత్రుడౌతాడు. **15** యాజకుడు ఆ
పచ్చి పుండును గమనించినప్పుడు అతన్ని అప
విత్రుడని ప్రకటిస్తాడు.[a] ఆ పచ్చి పుండు అపవిత్ర
మైనది. అది కుష్ఠువ్యాధి.[b] **16** కానీ ఆ పచ్చి
పుండు మళ్లీ తెల్లబారితే, అతను యాజకుని దగ్గ
రికి వస్తాడు. **17** యాజకుడు అతన్ని పరిశీ
లిస్తాడు.[c] ఆ పొడ తెల్లబారి ఉంటే, ఆ వ్యక్తి
పవిత్రుడని యాజకుడు ప్రకటిస్తాడు. అతను
పవిత్రుడు.

**18** “ఒకవేళ ఎవరి చర్మం మీదైనా పుండు
పచ్చి మానిపోయాక, **19** ఆ చోట ఒక తెల్లని
వాపు గానీ, ఎరుపు-తెలుపు కలిసిన నిగనిగ
లాడే మచ్చ గానీ వస్తే, అతను యాజకుని దగ్గ
రికి వెళ్లాలి. **20** యాజకుడు దాన్ని పరిశీ
లిస్తాడు.[d] అది చర్మం కన్నా లోతుగా ఉండి,
అక్కడి వెంట్రుకలు తెల్లబారి ఉంటే, యాజ
కుడు అతన్ని అపవిత్రుడని ప్రకటిస్తాడు. అది
పుండులో నుండి బయటపడిన కుష్ఠువ్యాధి.
**21** కానీ యాజకుడు పరిశీలించినప్పుడు దాని
మీద తెల్ల వెంట్రుకలు లేకుండా, అది చర్మం
కన్నా లోతుగా లేకుండా కాస్త మానినట్టు కని
పిస్తే, యాజకుడు అతన్ని ఏడురోజుల పాటు ప్రజ
లకు దూరంగా ఉంచుతాడు.[e] **22** కానీ అది
చర్మం మీద వ్యాపించినట్టు స్పష్టంగా కనిపిస్తే,
యాజకుడు అతన్ని అపవిత్రుడని ప్రకటిస్తాడు.
అది కుష్ఠువ్యాధి. **23** కానీ నిగనిగలాడే ఆ
మచ్చ వ్యాపించకుండా ఒక్కచోటే ఉంటే, అది
కేవలం పుండు వల్ల ఏర్పడిన దద్దురు; యాజకుడు
అతన్ని పవిత్రుడని ప్రకటిస్తాడు.[f]

**24** “లేదా ఎవరికైనా కాలినందువల్ల వాత
ఏర్పడి, ఆ వాత దగ్గర ఉన్న పచ్చి మాంసం
ఎరుపు-తెలుపు కలిసిన నిగనిగలాడే మచ్చగా

13:13 *లేదా “అది అంటువ్యాధి కాదని ప్రకటిస్తాడు.”

**13వ అధ్యా.**
a ద్వితీ 24:8
b లేవీ 13:8
c లూకా 5:14
లూకా 17:14
d యెహె 44:23
e లేవీ 13:4, 50
లేవీ 14:38
సం 12:15
f మత్త 8:4
మార్కు 1:44
లూకా 5:14
లూకా 17:14

**2వ వరుస**
a లేవీ 13:4, 50
లేవీ 14:38
సం 12:15
b ద్వితీ 24:8
మలా 2:7
c లేవీ 13:4, 50
లేవీ 14:38
సం 12:15

లేదా తెల్ల మచ్చగా మారితే, **25** యాజకుడు
దాన్ని పరిశీలిస్తాడు. నిగనిగలాడే ఆ మచ్చ ఉన్న
చోట వెంట్రుకలు తెల్లబారితే, అది చర్మం కన్నా
లోతుగా ఉంటే, అది వాతలో బయటపడిన
కుష్ఠు. యాజకుడు అతన్ని అపవిత్రుడని ప్రక
టిస్తాడు. అది కుష్ఠువ్యాధి. **26** కానీ యాజ
కుడు దాన్ని పరిశీలించినప్పుడు, నిగనిగలాడే ఆ
మచ్చ మీదున్న వెంట్రుకలు తెల్లబారకుండా, అది
చర్మం కన్నా లోతుగా లేకుండా కాస్త మానినట్టు
కనిపిస్తే, యాజకుడు అతన్ని ఏడురోజుల పాటు
ప్రజలకు దూరంగా ఉంచుతాడు.[a] **27** యాజ
కుడు అతన్ని ఏడో రోజున పరిశీలిస్తాడు. అది
చర్మం మీద వ్యాపించినట్టు స్పష్టంగా కనిపిస్తే,
యాజకుడు అతన్ని అపవిత్రుడని ప్రకటిస్తాడు.
అది కుష్ఠువ్యాధి. **28** కానీ నిగనిగలాడే ఆ
మచ్చ చర్మం మీద వ్యాపించకుండా ఒక్కచోటే
ఉండి, కాస్త మానివుంటే అది కేవలం వాత మీద
వచ్చిన వాపు. యాజకుడు అతన్ని పవిత్రుడని
ప్రకటిస్తాడు, ఎందుకంటే అది వాత వల్ల ఏర్పడిన
దద్దురు మాత్రమే.

**29** “ఒక పురుషునికి గానీ స్త్రీకి గానీ తల
మీద లేదా గడ్డం మీద పొడ వస్తే, **30** యాజ
కుడు ఆ పొడను పరిశీలిస్తాడు.[b] అది చర్మం
కన్నా లోతుగా ఉండి, అక్కడి వెంట్రుకలు పసుపు
రంగులో సన్నగా ఉంటే, యాజకుడు అలాంటి
వ్యక్తిని అపవిత్రుడని ప్రకటిస్తాడు; అది మాడు*
మీద లేదా గడ్డం మీద వచ్చిన పొడ. అది తల
మీద లేదా గడ్డం మీద వచ్చే కుష్ఠు. **31** కానీ ఆ
పొడ చర్మం కన్నా లోతుగా లేకపోవడం, అక్కడ
నల్లని వెంట్రుకలు లేకపోవడం యాజకుడు
గమనిస్తే, ఆ పొడ సోకిన వ్యక్తిని యాజకుడు
ఏడురోజుల పాటు ప్రజలకు దూరంగా ఉంచాలి.[c]
**32** యాజకుడు ఏడో రోజున ఆ పొడను పరిశీ
లిస్తాడు. ఆ పొడ వ్యాపించకుండా, అక్కడి వెంట్రు
కలు పసుపు రంగుకు మారకుండా, అది చర్మం
కన్నా లోతుగా లేకుండా ఉంటే, **33** అతను
క్షౌరం చేయించుకోవాలి, కానీ ఆ పొడ ఉన్న
చోట మాత్రం క్షౌరం చేయించుకోకూడదు. తర్వాత
యాజకుడు అతన్ని ఏడురోజుల పాటు ప్రజలకు
దూరంగా ఉంచుతాడు.

13:30 *లేదా “తలమీది చర్మం.”

**34** "యాజకుడు ఏడో రోజున ఆ పొడను
మళ్లీ పరిశీలిస్తాడు. మాడు మీద, గడ్డం మీద
ఉన్న పొడ చర్మంపై వ్యాపించకుండా, అది చర్మం
కన్నా లోతుగా లేకుండా ఉంటే, యాజకుడు
అతన్ని పవిత్రుడని ప్రకటించాలి. అతను తన
వస్త్రాల్ని ఉతుక్కొని పవిత్రుడవ్వాలి. **35** కానీ
అతను శుద్ధుడని ప్రకటించబడిన తర్వాత ఆ
పొడ చర్మం మీద వ్యాపించినట్టు స్పష్టంగా కని
పిస్తే, **36** యాజకుడు అతన్ని పరిశీలిస్తాడు.
ఆ పొడ చర్మం మీద వ్యాపించి ఉంటే, యాజ
కుడు పసుపు రంగు వెంట్రుకల కోసం చూడాల్సిన
అవసరం లేదు; అతను అపవిత్రుడు. **37** కానీ
యాజకుడు పరిశీలించినప్పుడు ఆ పొడ వ్యాపిం
చకపోవడం, అక్కడ నల్లని వెంట్రుకలు పెర
గడం గమనిస్తే, ఆ పొడ తగ్గిపోయినట్టు. అతను
పవిత్రుడు, యాజకుడు అతన్ని పవిత్రుడని ప్రక
టిస్తాడు.[a]

**38** "ఒక పురుషునికి గానీ స్త్రీకి గానీ చర్మం
మీద నిగనిగలాడే మచ్చలు వచ్చి, ఆ మచ్చలు
తెల్లగా ఉంటే, **39** యాజకుడు వాటిని పరిశీ
లిస్తాడు.[b] చర్మం మీద వచ్చిన నిగనిగలాడే ఆ
మచ్చలు వాడిపోయి తెల్లగా ఉంటే, అవి చర్మం
మీద వచ్చిన మామూలు మచ్చలు. అతను
పవిత్రుడు.

**40** "ఒక వ్యక్తి తలవెంట్రుకలు రాలిపోయి
బట్టతల వస్తే, అతను పవిత్రుడే. **41** ఒకవేళ
అతని తల ముందటి భాగంలో వెంట్రుకలు రాలి
పోయి అక్కడ బట్టతల వస్తే, అతను పవిత్రుడే.
**42** కానీ మాడు మీద గానీ నుదుటి దగ్గర గానీ
బట్టతల ఏర్పడిన చోట ఎరుపు-తెలుపు కలిసిన
పుండు వస్తే, అది మాడు మీద లేదా నుదుటి మీద
బయటపడిన కుష్ఠు. **43** యాజకుడు అతన్ని
పరిశీలిస్తాడు. బట్టతల మీద లేదా బోడి నొసటి
మీద ఉన్న ఆ పొడ దగ్గర వచ్చిన వాపు ఎరుపు-
తెలుపు కలిసిన పుండులా ఉంటే, అది అతని
చర్మం మీద కుష్ఠులా కనిపిస్తే, **44** అతను
కుష్ఠురోగి. అతను అపవిత్రుడు, అతని తలమీద
వచ్చిన వ్యాధిని బట్టి యాజకుడు అతన్ని అప
విత్రుడని ప్రకటించాలి. **45** ఆ వ్యాధి సోకిన
కుష్ఠురోగి తన వస్త్రాల్ని చింపుకోవాలి, తన తల
వెంట్రుకల్ని దువ్వుకోకుండా వదిలేయాలి, తన
మీసానికి చెయ్యి అడ్డం పెట్టుకొని, 'అపవిత్రుణ్ణి!
అపవిత్రుణ్ణి!' అని అరవాలి. **46** అతనికి ఆ
వ్యాధి ఉన్నంతకాలం అతను అపవిత్రుడిగానే
ఉంటాడు. అతను అపవిత్రుడు కాబట్టి అంద
రికీ దూరంగా జీవించాలి. అతని నివాసం పాలెం
బయట ఉంటుంది.[a]

**47** "కుష్ఠువ్యాధి ఒక ఉన్నివస్త్రం మీద గానీ,
నారవస్త్రం మీద గానీ కనిపిస్తే, **48** అంటే ఆ
నారవస్త్రంలోని లేదా ఉన్నివస్త్రంలోని నిలువు
పోగుల మీద గానీ, అడ్డ పోగుల మీద గానీ కని
పిస్తే; లేదా తోలు మీద గానీ, తోలుతో చేసిన
వస్తువు మీద గానీ కనిపిస్తే, **49** ఆ వ్యాధివల్ల
ఏర్పడిన ఆకుపచ్చ మరక లేదా ఎర్రటి మరక
వస్త్రం మీద గానీ, తోలు మీద గానీ, నిలువు
పోగుల మీద గానీ, అడ్డ పోగుల మీద గానీ,
తోలుతో చేసిన వస్తువు మీద గానీ కనిపిస్తే, దానికి
కుష్ఠు సోకినట్టు. దాన్ని యాజకునికి చూపించాలి.
**50** యాజకుడు ఆ వ్యాధిని పరిశీలించి, దాన్ని
ఏడురోజుల పాటు ప్రజలకు దూరంగా ఉంచాలి.[b]
**51** యాజకుడు ఏడో రోజున ఆ వ్యాధిని పరి
శీలించినప్పుడు, అది వస్త్రం మీద గానీ, నిలువు
పోగుల మీద గానీ, అడ్డ పోగుల మీద గానీ,
తోలు (ఆ తోలు దేనికి ఉపయోగించేదైనా) మీద
గానీ వ్యాపించిందని గమనిస్తే, అది తీవ్రమైన
కుష్ఠు, అది అపవిత్రమైనది.[c] **52** అతను ఆ
వ్యాధి సోకిన వస్త్రాన్ని గానీ, ఉన్ని వస్త్రంలోని
లేదా నారవస్త్రంలోని నిలువు పోగుల్ని గానీ,
అడ్డ పోగుల్ని గానీ, తోలుతో చేసిన వస్తువును
గానీ కాల్చేయాలి; ఎందుకంటే అది హానికరమైన
కుష్ఠు. దాన్ని అగ్నిలో కాల్చేయాలి.

**53** "కానీ యాజకుడు దాన్ని పరిశీలిం
చినప్పుడు, అది ఆ వస్త్రం మీద గానీ, నిలువు
పోగుల మీద గానీ, అడ్డ పోగుల మీద గానీ,
తోలుతో చేసిన వస్తువు మీద గానీ వ్యాపించి ఉండ
కపోతే, **54** యాజకుడు దాన్ని ఉతకమని
వాళ్లకు ఆజ్ఞాపిస్తాడు, దాన్ని ఇంకో ఏడురోజుల
పాటు దూరంగా ఉంచుతాడు. **55** దాన్ని బాగా
ఉతికిన తర్వాత యాజకుడు దాన్ని పరిశీలి
స్తాడు. మరకలో ఏ మార్పూ రాకపోతే, వ్యాధి
వ్యాపించకపోయినా సరే, అది అపవిత్రమైనదే.
మీరు దాన్ని అగ్నిలో కాల్చేయాలి. ఎందుకంటే

**13వ అధ్యా.**
a మత్త 8:4; మార్కు 1:44; లూకా 5:14; లూకా 17:14
b లేవీ 13:2

**2వ వరుస**
a సం 5:2; సం 12:14; 2రా 7:3; 2ది 26:20, 21
b లేవీ 13:4; లేవీ 14:38; సం 12:15
c లేవీ 14:44, 45

ఆ వ్యాధి దాన్ని లోపలి నుండో, బయటి నుండో
తినేస్తూ వచ్చింది.
**56** “కానీ బాగా ఉతికిన తర్వాత యాజ
కుడు దాన్ని పరిశీలించినప్పుడు, ఆ భాగంలోని
మరక కాస్త తగ్గివుంటే, ఆ భాగాన్ని ఆ వస్త్రం
నుండి గానీ, తోలు నుండి గానీ, నిలువు పోగుల
నుండి గానీ, అడ్డ పోగుల నుండి గానీ చింపేస్తాడు.
**57** అయితే అది ఇంకా ఆ వస్త్రంలో గానీ,
నిలువు పోగుల్లో గానీ, అడ్డ పోగుల్లో గానీ,
తోలుతో చేసిన వస్తువులో గానీ మరోచోట కని
పిస్తే, అది వ్యాపిస్తోందన్నమాట; అలా వ్యాధి
సోకిన దేన్నైనా మీరు అగ్నిలో కాల్చేయాలి.[a]
**58** అయితే ఉతికిన తర్వాత ఆ వస్త్రం మీద
గానీ, నిలువు పోగుల మీద గానీ, అడ్డ పోగుల
మీద గానీ, తోలుతో చేసిన వస్తువు మీద గానీ
ఉన్న మరక మాయమైపోతే, మీరు దాన్ని రెండో
సారి ఉతకాలి, అప్పుడు అది పవిత్రమౌతుంది.
**59** “ఉన్నితో లేదా నారతో చేసిన వస్త్రం మీద
గానీ, నిలువు పోగుల మీద గానీ, అడ్డ పోగుల
మీద గానీ, తోలుతో చేసిన వస్తువు మీద గానీ
కుష్ఠువ్యాధి కనిపిస్తే, అది పవిత్రమైనదో అపవిత్ర
మైనదో నిర్ధారించడానికి మీరు పాటించాల్సిన
నియమాలు ఇవి.”

**14** యెహోవా మోషేతో ఇంకా ఇలా
అన్నాడు: **2** “ఒక కుష్ఠురోగి శుద్ధు
డని నిర్ధారించబడే రోజున అంటే అతన్ని యాజ
కుని దగ్గరికి తీసుకురావాల్సిన రోజున అతను
పాటించాల్సిన నియమం ఇది:[b] **3** యాజ
కుడు పాలెం బయటికి వెళ్లి, ఆ కుష్ఠురోగిని
పరిశీలిస్తాడు. ఒకవేళ అతని కుష్ఠు తగ్గిపోతే,
**4** అతని శుద్ధీకరణ కోసం, బ్రతికున్న రెండు
పవిత్రమైన పక్షుల్ని, దేవదారు కర్రను, ఎర్రని
వస్త్రాన్ని, హిస్సోపును తీసుకురమ్మని యాజ
కుడు అతనికి ఆజ్ఞాపిస్తాడు.[c] **5** ఆ రెండు
పక్షుల్లో ఒకదాన్ని స్వచ్ఛమైన నీళ్లున్న మట్టి
కుండలో చంపమని యాజకుడు ఆజ్ఞాపిస్తాడు.
**6** అయితే యాజకుడు సజీవంగా ఉన్న ఇంకో
పక్షిని, దేవదారు కర్రను, ఎర్రని వస్త్రాన్ని,
హిస్సోపును తీసుకొని అన్నిటిని ఒక్కసారే, స్వచ్ఛ
మైన నీళ్లున్న మట్టికుండలో చంపిన పక్షి రక్తంలో
ముంచుతాడు. **7** తర్వాత యాజకుడు దాన్ని
కుష్ఠువ్యాధి నుండి శుద్ధీకరణ చేసుకుంటున్న
వ్యక్తి మీద ఏడుసార్లు చిమ్మి, అతన్ని పవిత్రుడని
ప్రకటిస్తాడు; సజీవంగా ఉన్న పక్షిని మైదానంలో
వదిలేస్తాడు.[a]
**8** “శుద్ధీకరణ చేసుకుంటున్న వ్యక్తి తన
వస్త్రాల్ని ఉతుక్కొని, వెంట్రుకలన్నిటినీ క్షౌరం
చేసుకొని, నీళ్లతో స్నానం చేయాలి. అప్పుడు
అతను పవిత్రుడౌతాడు. తర్వాత అతను పాలెం
లోపలికి రావచ్చు, కానీ ఏడురోజుల పాటు
అతను తన డేరా బయటే నివసించాలి. **9** ఏడో
రోజున అతను తన తల మీద, గడ్డం మీద,
కనుబొమ్మల మీద ఉన్న వెంట్రుకలన్నిటినీ క్షౌరం
చేసుకోవాలి. అతను తన వెంట్రుకలన్నిటినీ క్షౌరం
చేసుకున్న తర్వాత తన వస్త్రాల్ని ఉతుక్కొని,
నీళ్లతో స్నానం చేస్తాడు. అప్పుడు అతను పవిత్రు
డౌతాడు.
**10** “ఎనిమిదో రోజున అతను ఏ లోపం
లేని రెండు మగ గొర్రెపిల్లల్ని, ఏ లోపంలేని
ఏడాది ఆడ గొర్రెపిల్లను,[b] ధాన్యార్పణగా ఈఫాలో
మూడు పదోవంతుల* మెత్తని పిండిని నూనె
కలిపి[c] తీసుకురావాలి, అలాగే ఒక లాగ్ కొలత#
నూనెను కూడా తీసుకురావాలి;[d] **11** అతన్ని
పవిత్రుడని ప్రకటించే యాజకుడు, శుద్ధీక
రణ చేసుకుంటున్న ఆ వ్యక్తిని, అతను తెచ్చిన
అర్పణల్ని ప్రత్యక్ష గుడారపు ప్రవేశ ద్వారం
దగ్గర యెహోవా ముందుకు తీసుకొస్తాడు.
**12** యాజకుడు వాటిలో ఒక మగ గొర్రెపిల్లను
తీసుకొని, లాగ్ కొలత నూనెతో పాటు దాన్ని
అపరాధ పరిహారార్థ బలిగా అర్పిస్తాడు;[e] అంతే
కాదు వాటిని యెహోవా ముందు అల్లాడించే
అర్పణగా ముందుకు, వెనుకకు కదిలిస్తాడు.[f]
**13** తర్వాత అతను ఆ మగ గొర్రెపిల్లను ఒక
పవిత్రమైన చోట, అంటే సాధారణంగా పాప
పరిహారార్థ బలి జంతువును, దహనబలి జంతు
వును వధించే చోట వధిస్తాడు.[g] ఎందుకంటే పాప
పరిహారార్థ బలిలాగే అపరాధ పరిహారార్థ బలి
కూడా యాజకునికి చెందుతుంది.[h] అది అతి
పవిత్రమైనది.[i]

**13వ అధ్యా.**
a లేవీ 13:52

**14వ అధ్యా.**
b లేవీ 13:2; మత్త 8:4; మార్కు 1:44; లూకా 5:14; లూకా 17:14
c లేవీ 14:49-53; సం 19:6, 9; కీర్త 51:7

**2వ వరుస**
a లేవీ 16:22
b లేవీ 4:32
c లేవీ 2:1
d మార్కు 1:44
e లేవీ 6:6
f లేవీ 14:21, 24
g లేవీ 1:10, 11; లేవీ 4:3, 4
h లేవీ 2:3; లేవీ 7:7; 1కొ 9:13; 1కొ 10:18
i లేవీ 6:25

**14:10** *అప్పట్లో ఈఫాలో మూడు పదోవంతులు 6.6 లీటర్లతో (3.9 కిలోలతో) సమానం. అనుబంధం B14 చూడండి. #అప్పట్లో ఒక లాగ్ 0.31 లీటర్లతో సమానం. అనుబంధం B14 చూడండి.

**14** "తర్వాత యాజకుడు అపరాధ పరిహా
రార్థ బలి రక్తంలో కొంత తీసుకొని, శుద్ధీకరణ
చేసుకుంటున్న వ్యక్తి కుడిచెవి తమ్మెకు, కుడిచేతి
బొటనవేలికి, కుడికాలి బొటనవేలికి పూస్తాడు.
**15** తర్వాత యాజకుడు లాగ్ కొలత నూనె[a]
నుండి కొంత తీసుకొని తన ఎడమ అరచేతిలో
పోసుకుంటాడు. **16** ఆ తర్వాత యాజకుడు
తన ఎడమ అరచేతిలో ఉన్న నూనెలో కుడిచేతి
వేలిని ముంచి కొంత నూనెను యెహోవా ముందు
ఏడుసార్లు చిమ్ముతాడు. **17** తర్వాత యాజ
కుడు తన అరచేతిలో మిగిలిన నూనెలో కొంత
తీసుకొని, శుద్ధీకరణ చేసుకుంటున్న వ్యక్తి కుడి
చెవి తమ్మె మీద, కుడిచేతి బొటనవేలి మీద,
కుడికాలి బొటనవేలి మీద ఉన్న అపరాధ
పరిహారార్థ బలి రక్తం పైన పూస్తాడు. **18** ఆ
తర్వాత యాజకుడు తన అరచేతిలో మిగిలిన
నూనెను శుద్ధీకరణ చేసుకుంటున్న వ్యక్తి తల
మీద పోస్తాడు, యాజకుడు యెహోవా ముందు
అతని కోసం ప్రాయశ్చిత్తం చేస్తాడు.[b]

**19** "యాజకుడు పాపపరిహారార్థ బలిని[c]
అర్పించి, తన అశుద్ధత నుండి పవిత్రపర్చుకుం
టున్న వ్యక్తి కోసం ప్రాయశ్చిత్తం చేస్తాడు, తర్వాత
దహనబలి జంతువును వధిస్తాడు. **20** యాజ
కుడు దహనబలిని, ధాన్యార్పణను[d] బలిపీఠం
మీద అర్పిస్తాడు, యాజకుడు అతని కోసం
ప్రాయశ్చిత్తం చేస్తాడు,[e] అతను పవిత్రుడౌతాడు.[f]

**21** "ఒకవేళ అతను పేదవాడై ఉండి, అత
నికి అంత స్తోమత లేకపోతే, తన కోసం ప్రాయ
శ్చిత్తం చేసుకోవడానికి అపరాధ పరిహారార్థ
బలిని అర్పించేలా ఒక మగ గొర్రెపిల్లను తీసుకు
రావాలి, దాన్ని అల్లాడించే అర్పణగా అర్పిస్తారు;
అలాగే ధాన్యార్పణగా ఈఫాలో పదోవంతు*
మెత్తని పిండిని నూనె కలిపి తీసుకురావాలి,
అంతేకాదు లాగ్ కొలత నూనెను, **22** తన
స్తోమతకు తగ్గట్టు రెండు గువ్వల్ని లేదా రెండు
పావురం పిల్లల్ని తీసుకురావాలి. వాటిలో ఒకటి
పాపపరిహారార్థ బలి కోసం, ఇంకొకటి దహ
నబలి కోసం.[g] **23** ఎనిమిదో రోజున,[h] తాను
శుద్ధుణ్ణని ప్రకటించబడడం కోసం అతను వాటిని
ప్రత్యక్ష గుడారపు ప్రవేశ ద్వారం దగ్గర యెహోవా
ఎదుట యాజకుని దగ్గరికి తీసుకొస్తాడు.[a]

**24** "యాజకుడు అపరాధ పరిహారార్థ బలి
మగ గొర్రెపిల్లను,[b] లాగ్ కొలత నూనెను తీసు
కుంటాడు. తర్వాత యాజకుడు వాటిని యెహోవా
ముందు అల్లాడించే అర్పణగా ముందుకు, వెను
కకు కదిలిస్తాడు.[c] **25** ఆ తర్వాత అతను అప
రాధ పరిహారార్థ బలి మగ గొర్రెపిల్లను వధిస్తాడు.
యాజకుడు ఆ అపరాధ పరిహారార్థ బలి రక్తంలో
కొంత తీసుకొని, శుద్ధీకరణ చేసుకుంటున్న
వ్యక్తి కుడిచెవి తమ్మెకు, కుడిచేతి బొటనవేలికి,
కుడికాలి బొటనవేలికి పూస్తాడు.[d] **26** యాజ
కుడు కొంత నూనెను తన ఎడమ అరచేతిలో
పోసుకుంటాడు.[e] **27** ఆ తర్వాత యాజకుడు
తన ఎడమ అరచేతిలో ఉన్న నూనెలో తన కుడి
చేతి వేలిని ముంచి కొంత నూనెను యెహోవా
ముందు ఏడుసార్లు చిమ్ముతాడు. **28** తర్వాత
యాజకుడు తన అరచేతిలో ఉన్న నూనెలో
కొంత తీసుకొని శుద్ధీకరణ చేసుకుంటున్న వ్యక్తి
కుడిచెవి తమ్మె మీద, కుడిచేతి బొటనవేలి
మీద, కుడికాలి బొటనవేలి మీద పూస్తాడు. అప
రాధ పరిహారార్థ బలి రక్తాన్ని పూసిన చోట్లలోనే
ఆ నూనెను కూడా పూస్తాడు. **29** ఆ తర్వాత
యాజకుడు తన అరచేతిలో మిగిలిన నూనెను
శుద్ధీకరణ చేసుకుంటున్న వ్యక్తి తలమీద పోసి,
యెహోవా ముందు అతని కోసం ప్రాయశ్చిత్తం
చేస్తాడు.

**30** "యాజకుడు ఆ గువ్వల్లో లేదా పావురం
పిల్లల్లో ఒకదాన్ని అంటే తన స్తోమతకు తగ్గట్టు[f]
**31** అతను తేగలిగిన వాటిలో ఒకదాన్ని పాప
పరిహారార్థ బలిగా, ఇంకొకదాన్ని దహనబ
లిగా అర్పిస్తాడు;[g] వాటిని ధాన్యార్పణతో పాటు
అర్పిస్తాడు. అలా యాజకుడు, తనను తాను
పవిత్రపర్చుకుంటున్న వ్యక్తి కోసం యెహోవా
ముందు ప్రాయశ్చిత్తం చేస్తాడు.[h]

**32** "కుష్ఠువ్యాధి వచ్చిన వ్యక్తికి తన శుద్ధీక
రణ కోసం అవసరమైనవాటిని తీసుకొచ్చే
స్తోమత లేకపోతే, అతను పాటించాల్సిన
నియమం ఇది."

**33** తర్వాత యెహోవా మోషే, అహరోను
లతో ఇలా అన్నాడు: **34** "నేను మీకు ఆస్తిగా

---

**14:21** *అప్పట్లో ఈఫాలో పదోవంతు 2.2 లీటర్లతో (1.3 కిలోలతో) సమానం. అనుబంధం B14 చూడండి.

**14వ అధ్యా.**
a లేవీ 14:10
b లేవీ 6:7; 1యో 1:7; 1యో 2:1, 2
c లేవీ 5:6
d లేవీ 2:1; లేవీ 14:10; సం 15:4
e మత్త 8:4
f లేవీ 14:9; మార్కు 1:44; లూకా 5:14; లూకా 17:14
g లేవీ 1:14; లేవీ 5:7; లేవీ 12:8
h లేవీ 15:13, 14

**2వ వరుస**
a లేవీ 14:10, 11
b లేవీ 6:6
c లేవీ 14:12
d లేవీ 14:14
e లేవీ 14:15-18
f లేవీ 12:8; లేవీ 14:22
g లేవీ 5:7
h లేవీ 14:20

ఇస్తున్న కనాను దేశంలోకి[a] మీరు వచ్చినప్పుడు,[b]
మీ దేశంలో ఏ ఇంటినైనా నేను కుష్ఠువ్యాధితో
మలినపరిస్తే,[c] 35 ఆ ఇంటి యజమాని యాజ
కుడి దగ్గరికి వెళ్లి, ‘నా ఇంట్లో ఒక రకమైన
పొడ కనిపించింది’ అని చెప్పాలి. 36 యాజ
కుడు ఆ ఇంట్లో ఉన్న ప్రతీ వస్తువు అపవిత్ర
మైనదని ప్రకటించకుండా ఉండేలా, అతను ఆ
ఇంట్లోని పొడను పరిశీలించడానికి రాకముందే,
ఆ ఇంట్లో ఉన్న వస్తువులన్నిటినీ తీసేయమని
ఆజ్ఞాపిస్తాడు; ఆ తర్వాత యాజకుడు ఆ ఇంటిని
తనిఖీ చేయడానికి వస్తాడు. 37 యాజకుడు
పొడ వచ్చిన ప్రాంతాన్ని పరిశీలిస్తాడు. ఒక
వేళ ఆ ఇంటి గోడల మీద ఆకుపచ్చ లేదా
ఎర్ర మచ్చలు కనిపిస్తే, ఆ మచ్చలు గోడ ఉప
రితలం కన్నా లోతుగా ఉంటే, 38 యాజకుడు
ఆ ఇంట్లో నుండి వాకిట్లోకి వచ్చి, ఆ ఇంటిని
ఏడురోజుల పాటు మూసేస్తాడు.[d]

39 “తర్వాత యాజకుడు ఏడో రోజున వచ్చి
ఆ ఇంటిని తనిఖీ చేస్తాడు. ఒకవేళ ఆ పొడ
ఇంటి గోడల మీద వ్యాపిస్తే, 40 పొడ సోకిన
రాళ్లను గోడలో నుండి తీసేసి, నగరం బయట
ఒక అపవిత్రమైన చోట పారేయమని యాజ
కుడు ఆజ్ఞాపిస్తాడు. 41 ఆ తర్వాత అతను
ఇంటి లోపలంతా గీకించి, ఆ పెచ్చుల్ని నగరం
బయట ఒక అపవిత్రమైన చోట పారవే
యిస్తాడు. 42 తర్వాత వాళ్లు తాము తీసేసిన
రాళ్ల స్థానంలో వేరే రాళ్లను పెడతారు, అతను వేరే
బంకమట్టితో ఆ ఇంటికి గిలాబు* చేయించాలి.

43 “కానీ వాళ్లు రాళ్లను తీసేసి, గోడల్ని
గీకించి, మళ్లీ గిలాబు చేయించిన తర్వాత, ఆ
పొడ మళ్లీ ఆ ఇంట్లో కనిపిస్తే, 44 యాజకుడు
లోపలికి వెళ్లి దాన్ని తనిఖీ చేస్తాడు. ఒకవేళ ఆ
పొడ ఇంట్లో వ్యాపించి ఉంటే, అది ఆ ఇంట్లో
వచ్చిన హానికరమైన కుష్ఠు.[e] ఆ ఇల్లు అపవిత్ర
మైనది. 45 అతను ఆ ఇంటిని కూలగొట్టించి,
దాని రాళ్లను, మొద్దుల్ని, బంకమట్టి పెల్లలన్ని
టినీ నగరం బయట ఒక అపవిత్రమైన చోట
పారవేయిస్తాడు.[f] 46 కానీ ఆ ఇంటిని మూసే
యించిన రోజుల్లో[g] ఎవరైనా దాని లోపలికి
వెళ్తే అతను సాయంత్రం వరకు అపవిత్రుడిగా
ఉంటాడు;[a] 47 ఎవరైనా ఆ ఇంట్లో పడు
కుంటే లేదా భోజనం చేస్తే వాళ్లు తమ వస్త్రాల్ని
ఉతుక్కోవాలి.

48 “ఒకవేళ యాజకుడు వచ్చి చూసి
నప్పుడు, మళ్లీ గిలాబు చేయించిన తర్వాత ఆ
ఇంట్లో పొడ వ్యాపించలేదని గమనిస్తే, ఆ
ఇల్లు పవిత్రమైనదని యాజకుడు ప్రకటిస్తాడు.
ఎందుకంటే ఆ పొడ తగ్గిపోయింది. 49 అపవి
త్రత* నుండి ఆ ఇంటిని శుద్ధి చేయడం కోసం
అతను రెండు పక్షుల్ని, దేవదారు కర్రను,
ఎర్రని వస్త్రాన్ని, హిస్సోపును తీసుకొస్తాడు.[b]
50 అతను వాటిలో ఒక పక్షిని స్వచ్ఛమైన
నీళ్లున్న మట్టికుండలో చంపాలి. 51 తర్వాత
అతను దేవదారు కర్రను, హిస్సోపును, ఎర్రని
వస్త్రాన్ని, బ్రతికున్న పక్షిని తీసుకొని స్వచ్ఛ
మైన నీళ్లున్న మట్టికుండలో చంపిన పక్షి రక్తంలో
ముంచుతాడు. తర్వాత అతను ఆ రక్తాన్ని ఆ ఇంటి
వైపు ఏడుసార్లు చిమ్మాలి.[c] 52 అలా అతను
ఆ పక్షి రక్తంతో, స్వచ్ఛమైన నీళ్లతో, బ్రతికున్న
పక్షితో, దేవదారు కర్రతో, హిస్సోపుతో, ఎర్రని
వస్త్రంతో ఆ ఇంటిని అపవిత్రత* నుండి శుద్ధి
చేస్తాడు. 53 తర్వాత అతను సజీవంగా ఉన్న
పక్షిని నగరం బయట మైదానంలో వదిలేసి ఆ
ఇంటి కోసం ప్రాయశ్చిత్తం చేస్తాడు, అప్పుడది
పవిత్రమౌతుంది.

54 “ఈ నియమం, ఏదైనా కుష్ఠువ్యాధి వస్తే
అంటే మాడు మీద గానీ, గడ్డం మీద గానీ పొడ
వస్తే,[d] 55 లేదా వస్త్రం మీద గానీ, ఇంట్లో గానీ
కుష్ఠు కనిపిస్తే,[e] 56 లేదా వాపులు, పక్కులు,
నిగనిగలాడే మచ్చలు[f] వస్తే, 57 ఒక వ్యక్తి
లేదా వస్తువు ఎప్పుడు అపవిత్రమౌతుందో,
ఎప్పుడు పవిత్రమౌతుందో నిర్ణయించడానికి ఉప
యోగపడుతుంది.[g] ఇది కుష్ఠువ్యాధి గురించిన
నియమం.”[h]

**15** యెహోవా మోషే, అహరోనులతో
ఇంకా ఇలా అన్నాడు: 2 “మీరు
ఇశ్రాయేలీయులకు ఇలా చెప్పండి: ‘ఒక పురుష
నికి శరీరంలో* స్రావం ఉంటే, అది అతన్ని అప
విత్రుణ్ణి చేస్తుంది.[i] 3 దానివల్ల అతను అప

**14వ అధ్యా.**
a ఆది 17:8
b సం 35:10
c ద్వితీ 7:12, 15
d లేవీ 13:4, 50; సం 12:15
e లేవీ 13:51
f లేవీ 14:41
g లేవీ 14:38

**2వ వరుస**
a లేవీ 11:23-25; లేవీ 15:8; లేవీ 17:15; లేవీ 22:4-6
b లేవీ 14:3, 4; సం 19:6, 7
c లేవీ 14:6, 7
d లేవీ 13:30
e లేవీ 13:47; లేవీ 14:34
f లేవీ 13:2
g లేవీ 10:10; యెహె 44:23
h ద్వితీ 24:8

**15వ అధ్యా.**
i లేవీ 22:4; సం 5:2

14:42 *అంటే, ప్లాస్టరింగ్.

14:49, 52 *అక్ష., “పాపం.” 15:2 *లేదా “జన
నాంగం నుండి.”

విత్రుడౌతాడు. ఆ స్రావం అతని శరీరం నుండి
అలాగే కారుతూ ఉన్నా, కారకపోయినా అతను
అపవిత్రుడే.

4 “ ‘స్రావం ఉన్న అతను పడుకున్న ఏ
మంచమైనా అపవిత్రమౌతుంది, అతను కూర్చు
న్నది ఏదైనా అపవిత్రమౌతుంది. 5 అతని
మంచాన్ని ముట్టుకున్న వ్యక్తి తన వస్త్రాలు
ఉతుక్కొని, నీళ్లతో స్నానం చేయాలి; ఆ వ్యక్తి
సాయంత్రం వరకు అపవిత్రుడిగా ఉంటాడు.[a]
6 స్రావం ఉన్న అతను కూర్చున్న దానిమీద ఎవ
రైనా కూర్చుంటే ఆ వ్యక్తి తన వస్త్రాలు ఉతుక్కొని,
నీళ్లతో స్నానం చేయాలి; ఆ వ్యక్తి సాయంత్రం
వరకు అపవిత్రుడిగా ఉంటాడు. 7 స్రావం
ఉన్న అతన్ని ముట్టుకునే ఏ వ్యక్తయినా తన
వస్త్రాలు ఉతుక్కొని, నీళ్లతో స్నానం చేయాలి; ఆ
వ్యక్తి సాయంత్రం వరకు అపవిత్రుడిగా ఉంటాడు.
8 స్రావం ఉన్న అతను, పవిత్రంగా ఉన్న వ్యక్తి
మీద ఉమ్మివేస్తే ఆ వ్యక్తి తన వస్త్రాలు ఉతుక్కొని,
నీళ్లతో స్నానం చేయాలి; ఆ వ్యక్తి సాయంత్రం
వరకు అపవిత్రుడిగా ఉంటాడు. 9 స్రావం
ఉన్న అతను కూర్చున్న ఏ జీను* అయినా అప
విత్రమౌతుంది. 10 అతను కూర్చున్న దేన్నైనా
ముట్టుకునే వ్యక్తి సాయంత్రం వరకు అపవి
త్రుడిగా ఉంటాడు. ఆ వస్తువుల్ని ముట్టుకున్న
ఏ వ్యక్తయినా తన వస్త్రాలు ఉతుక్కొని,
నీళ్లతో స్నానం చేయాలి; ఆ వ్యక్తి సాయంత్రం
వరకు అపవిత్రుడిగా ఉంటాడు. 11 స్రావం
ఉన్న అతను[b] నీళ్లతో చేతులు కడుక్కోకుండా
ఎవరినైనా ముట్టుకుంటే, ఆ వ్యక్తి తన వస్త్రాలు
ఉతుక్కొని, నీళ్లతో స్నానం చేయాలి; ఆ వ్యక్తి
సాయంత్రం వరకు అపవిత్రుడిగా ఉంటాడు.
12 స్రావం ఉన్న అతను ముట్టుకున్న ఏ మట్టి
పాత్రనైనా పగలగొట్టాలి, అతను ముట్టుకున్న ఏ
చెక్క పాత్రనైనా నీళ్లతో కడగాలి.[c]

13 “ ‘స్రావం ఆగిపోయి, అతను దాన్నుండి
పవిత్రుడైతే, తన శుద్ధీకరణ కోసం అతను ఏడు
రోజులు లెక్కించాలి. తర్వాత అతను తన
వస్త్రాలు ఉతుక్కొని, పారే నీళ్లతో స్నానం
చేయాలి; అప్పుడు అతను పవిత్రుడౌతాడు.[d]
14 ఎనిమిదో రోజున అతను రెండు గువ్వల్ని
గానీ రెండు పావురం పిల్లల్ని గానీ తీసుకొని[a]
ప్రత్యక్ష గుడారపు ప్రవేశ ద్వారం దగ్గర యెహోవా
ముందుకు వచ్చి, వాటిని యాజకునికి ఇవ్వాలి.
15 అప్పుడు యాజకుడు వాటిలో ఒకదాన్ని
పాపపరిహారార్థ బలిగా, ఇంకొక దాన్ని దహ
నబలిగా అర్పిస్తాడు. అతని స్రావం విషయంలో
యాజకుడు యెహోవా ముందు అతని కోసం
ప్రాయశ్చిత్తం చేస్తాడు.

16 “ ‘ఒకవేళ ఒక వ్యక్తికి వీర్యస్ఖలనం
అయితే, అతను నీళ్లతో బాగా స్నానం చేయాలి;
అతను సాయంత్రం వరకు అపవిత్రుడిగా
ఉంటాడు.[b] 17 వీర్యం పడిన ఏ వస్త్రాన్నైనా,
తోలు వస్తువునైనా అతను నీళ్లతో ఉతకాలి; అది
సాయంత్రం వరకు అపవిత్రంగా ఉంటుంది.

18 “ ‘పురుషుడు స్త్రీతో కలిసినప్పుడు వీర్య
స్ఖలనం అయితే, వాళ్లు నీళ్లతో స్నానం చేయాలి;
సాయంత్రం వరకు వాళ్లు అపవిత్రులుగా
ఉంటారు.[c]

19 “ ‘ఒక స్త్రీకి రక్తస్రావమైతే, ఆ రుతు
స్రావం వల్ల ఆమె ఏడురోజుల పాటు అపవి
త్రురాలిగా ఉంటుంది.[d] ఆమెను ముట్టుకునే
వాళ్లెవరైనా సాయంత్రం వరకు అపవిత్రులుగా
ఉంటారు.[e] 20 రుతుస్రావ అశుద్ధత సమ
యంలో ఆమె పడుకున్నది ఏదైనా అపవిత్రమౌ
తుంది, ఆమె కూర్చున్నది ఏదైనా అపవిత్రమౌ
తుంది.[f] 21 ఆమె మంచాన్ని ముట్టుకునే ఏ
వ్యక్తయినా తన వస్త్రాల్ని ఉతుక్కొని, నీళ్లతో
స్నానం చేయాలి; అతను సాయంత్రం వరకు
అపవిత్రుడిగా ఉంటాడు. 22 ఆమె కూర్చున్న
ఏ వస్తువునైనా ముట్టుకునే వ్యక్తి తన
వస్త్రాల్ని ఉతుక్కొని, నీళ్లతో స్నానం చేయాలి;
అతను సాయంత్రం వరకు అపవిత్రుడిగా
ఉంటాడు. 23 ఆమె మంచం మీద గానీ వేరే
వస్తువు మీద గానీ కూర్చుంటే, దాన్ని ముట్టు
కునే వ్యక్తి సాయంత్రం వరకు అపవిత్రుడిగా
ఉంటాడు.[g] 24 ఒకవేళ ఒక వ్యక్తి ఆమెతో
పడుకుంటే, ఆమె రుతుస్రావ అశుద్ధత అతనికి
అంటుకుంటే,[h] అతను ఏడురోజుల పాటు అప
విత్రుడిగా ఉంటాడు, అతను పడుకునే ఏ మంచ
మైనా అపవిత్రమౌతుంది.

15:9 *ఇది జంతువు మీద కూర్చోవడానికి దాని వీపు మీద వేసేది.

**15వ అధ్యా.**
a లేవీ 11:24, 25; లేవీ 14:46, 47; లేవీ 17:15; లేవీ 22:6
b లేవీ 15:2
c లేవీ 11:32, 33
d లేవీ 14:8

**2వ వరుస**
a లేవీ 1:14
b లేవీ 22:4; ద్వితీ 23:10, 11
c నిర్గ 19:15; 1స 21:5
d లేవీ 12:2, 5
e లేవీ 20:18
f లేవీ 15:4-6
g లేవీ 15:10
h లేవీ 18:19; లేవీ 20:18

25 “ ‘ఒక స్త్రీకి రుతుస్రావ సమయమప్పుడు
కాకుండా[a] వేరే సమయంలో ఎక్కువ రోజుల
పాటు రక్తస్రావం అవుతూ ఉంటే,[b] లేదా
రుతుక్రమం రోజుల కన్నా ఎక్కువ రోజుల
పాటు రక్తస్రావం అవుతూ ఉంటే, అలా
రక్తస్రావం అయినన్ని రోజులు ఆమె రుతుస్రావ
అశుద్ధత సమయమప్పటిలాగే అపవిత్రురాలిగా
ఉంటుంది. 26 అలా రక్తస్రావం జరుగుతున్న
రోజుల్లో ఆమె పడుకున్న మంచం ఏదైనా
రుతుస్రావ అశుద్ధత సమయమప్పటి మంచం
లాగే అపవిత్రమౌతుంది;[c] ఆమె కూర్చున్నది
ఏదైనా, రుతుస్రావ అశుద్ధత సమయమప్పటి
లాగే అపవిత్రమౌతుంది. 27 వాటిని ముట్టు
కునే ఏ వ్యక్తయినా అపవిత్రుడౌతాడు. అతను
తన వస్త్రాల్ని ఉతుక్కొని, నీళ్లతో స్నానం
చేయాలి; అతను సాయంత్రం వరకు అపవిత్రు
డిగా ఉంటాడు.[d]

28 “ ‘అయితే ఆ రక్తస్రావం ఆగిపోయిన
ప్పుడు, ఆమె అప్పటినుండి ఏడురోజులు లెక్కి
స్తుంది; ఆ తర్వాత ఆమె పవిత్రురాలౌతుంది.[e]
29 ఎనిమిదో రోజున, ఆమె రెండు గువ్వల్ని
గానీ రెండు పావురం పిల్లల్ని గానీ తీసు
కొని,[f] ప్రత్యక్ష గుడారపు ప్రవేశ ద్వారం దగ్గర
యాజకునికి ఇవ్వాలి.[g] 30 అప్పుడు యాజ
కుడు వాటిలో ఒకదాన్ని పాపపరిహారార్థ బలిగా,
ఇంకొకదాన్ని దహనబలిగా అర్పిస్తాడు. ఆమె
రక్తస్రావ అపవిత్రత విషయంలో యాజకుడు
యెహోవా ముందు ఆమె కోసం ప్రాయశ్చిత్తం
చేస్తాడు.[h]

31 “ ‘ఈ విధంగా మీరు ఇశ్రాయేలీయుల్ని
వాళ్ల అపవిత్రత నుండి దూరంగా ఉంచాలి. దాని
వల్ల వాళ్లు తమ మధ్య ఉన్న నా గుడారాన్ని
తమ అపవిత్రతతో మలినపర్చి[i] చనిపోకుండా
ఉంటారు.

32 “ ‘స్రావం ఉన్నవాళ్ల గురించిన నియమాలు
ఇవి. స్రావం ఉన్న పురుషుడు; వీర్యస్ఖలనం వల్ల
అపవిత్రుడైన పురుషుడు;[j] 33 రుతుస్రావ
సమయంలో అశుద్ధంగా ఉన్న స్త్రీ;[k] తన శరీరం
నుండి స్రావం అవుతున్న పురుషుడు లేదా స్త్రీ;[l]
అపవిత్రురాలిగా ఉన్న స్త్రీతో పడుకున్న పురు
షుడు ఈ నియమాల్ని పాటించాలి.’ ”

**2వ వరుస**

**16** యెహోవా దగ్గరికి వెళ్లడంవల్ల అహ
రోను ఇద్దరు కుమారులు చనిపోయిన
తర్వాత యెహోవా మోషేతో మాట్లాడాడు.[a]
2 యెహోవా మోషేకు ఇలా చెప్పాడు: “నీ సహో
దరుడైన అహరోను చనిపోకుండా ఉండేలా,[b]
తెర[c] లోపల ఉన్న పవిత్ర స్థలంలోకి[d] అంటే
మందసం* మూత ముందుకు ఎప్పుడుబడితే
అప్పుడు రాకూడదని అతనికి చెప్పు. ఎందుకంటే
నేను ఆ మందసం మూత మీద[e] మేఘంలో[f] కని
పిస్తాను.

3 “అహరోను పవిత్ర స్థలంలోకి వస్తున్న
ప్పుడు పాపపరిహారార్థ బలి కోసం ఒక కోడె
దూడను,[g] దహనబలి కోసం ఒక పొట్టే
లును[h] తీసుకురావాలి. 4 అతను పవిత్రమైన
నార చొక్కా[i] వేసుకోవాలి; తన మర్మాంగాల్ని
కప్పుకోవడానికి నార లాగుల్ని*[j] తొడుక్కో
వాలి; నార దట్టీ[k] కట్టుకోవాలి, నారతో చేసిన
తలపాగాను[l] చుట్టుకోవాలి. అవి పవిత్రమైన
వస్త్రాలు.[m] అతను నీళ్లతో స్నానం చేసి[n] వాటిని
వేసుకుంటాడు.

5 “అతను ఇశ్రాయేలీయుల సమాజం[o] దగ్గర
నుండి పాపపరిహారార్థ బలి కోసం, ఏడాది
వయసున్న రెండు మగ మేకల్ని, దహనబలి కోసం
ఒక పొట్టేలును తీసుకోవాలి.

6 “తర్వాత అహరోను తనకోసం తెచ్చిన
పాపపరిహారార్థ బలి కోడెదూడను తీసుకొని
తనకోసం, తన ఇంటివాళ్ల కోసం ప్రాయశ్చిత్తం
చేసుకుంటాడు.[p]

7 “తర్వాత అతను ఆ రెండు మేకల్ని తీసు
కొని ప్రత్యక్ష గుడారపు ప్రవేశ ద్వారం దగ్గర
యెహోవా ముందు నిలబెడతాడు. 8 అహ
రోను ఆ రెండు మేకల గురించి చీట్లు* వేస్తాడు.
ఒకటి యెహోవా పేరున, ఇంకొకటి అజాజేలు#
పేరున. 9 యెహోవా పేరున వేసిన చీటి ఏ
మేక మీద పడిందో[q] ఆ మేకను తీసుకొచ్చి
అహరోను పాపపరిహారార్థ బలిగా అర్పిస్తాడు.
10 కానీ అజాజేలు పేరున వేసిన చీటి ఏ
మేక మీద పడిందో ఆ మేకను సజీవంగా తీసు
కొచ్చి, దానిమీద ప్రాయశ్చిత్తం చేయడా

**15వ అధ్యా.**
a లేవీ 15:19
b మత్త 9:20; లూకా 8:43
c లేవీ 15:21
d లేవీ 15:22
e లేవీ 15:13
f లేవీ 1:14
g లేవీ 15:14, 15
h లేవీ 12:7
i లేవీ 19:30; సం 5:3; సం 19:20
j లేవీ 15:16
k లేవీ 15:19
l లేవీ 15:2, 25

**16వ అధ్యా.**
a లేవీ 10:1, 2
b సం 4:19, 20
c నిర్గ 40:21; హెబ్రీ 6:19; హెబ్రీ 9:3, 7
d లేవీ 23:27
e నిర్గ 25:22
f నిర్గ 40:34
g లేవీ 4:3
h లేవీ 1:3
i నిర్గ 28:39
j నిర్గ 28:42
k నిర్గ 39:27, 29
l నిర్గ 28:4
m నిర్గ 28:2
n నిర్గ 30:20; హెబ్రీ 10:22
o హెబ్రీ 7:27
p హెబ్రీ 5:1-3
q సామె 16:33

16:2 *లేదా “పెద్దపెట్టె.” 16:4 *లేదా “లోదుస్తుల్ని.” 16:8 *పదకోశం చూడండి. #బహుశా “మాయమయ్యే మేక” అనే అర్థం ఉండవచ్చు.

నికి దాన్ని యెహోవా ముందు నిలబెట్టాలి. తర్వాత, దాన్ని అజాజేలు కోసం ఎడారిలోకి పంపించాలి.[a]

**11** "అహరోను తనకోసం తెచ్చిన పాపపరిహారార్థ బలి కోడెదూడను తీసుకొని తనకోసం, తన ఇంటివాళ్ల కోసం ప్రాయశ్చిత్తం చేసుకుంటాడు; తర్వాత తనకోసం తెచ్చిన ఆ పాపపరిహారార్థ బలి కోడెదూడను వధిస్తాడు.

**12** "ఆ తర్వాత అతను యెహోవా ముందున్న బలిపీఠం మీద నుండి ధూపపాత్ర*[b] నిండా నిప్పుల్ని,[c] రెండు పిడికిళ్ల నిండా పరిమళ ధూపద్రవ్య పొడిని[d] తెర లోపలికి తీసుకురావాలి.[e] **13** అంతేకాదు అతను యెహోవా ముందు[f] ఆ నిప్పుల మీద ధూపద్రవ్య పొడిని వేస్తాడు, ఆ ధూపపు పొగ వల్ల ఏర్పడిన మేఘం సాక్ష్యపు మందసం మూతను కప్పుతుంది. అలా, అతను చనిపోకుండా ఉంటాడు.

**14** "అతను ఆ కోడెదూడ రక్తంలో[g] కొంత తీసుకొని, ఆ మూత ముందు తూర్పు వైపున తన వేలితో దాన్ని చిమ్ముతాడు. అతను తన వేలితో కొంత రక్తాన్ని ఆ మూత ముందు ఏడుసార్లు చిమ్ముతాడు.[h]

**15** "తర్వాత అతను, ప్రజల కోసం తెచ్చిన పాపపరిహారార్థ బలి మేకను వధించి,[i] దాని రక్తాన్ని తెర లోపలికి[j] తీసుకొచ్చి, ఆ కోడెదూడ రక్తం[k] విషయంలో చేసినట్టే చేస్తాడు; అతను దాన్ని ఆ మూత వైపుగా, మూత ముందు చిమ్ముతాడు.

**16** "ఇశ్రాయేలీయుల అపవిత్రమైన పనుల విషయంలో, వాళ్ల అపరాధాల విషయంలో, పాపాల విషయంలో అతను పవిత్ర స్థలానికి ప్రాయశ్చిత్తం చేయాలి. అలాగే, అపవిత్రమైన పనులు చేస్తున్న ఆ ప్రజల మధ్య ఉన్న ప్రత్యక్ష గుడారానికి అతను ప్రాయశ్చిత్తం చేయాలి.

**17** "అతను పవిత్ర స్థలంలో ప్రాయశ్చిత్తం చేయడానికి వెళ్లినప్పటి నుండి బయటికి వచ్చే వరకు ప్రత్యక్ష గుడారంలో ఎవ్వరూ ఉండకూడదు. అతను తన కోసం, తన ఇంటి వాళ్ల కోసం, ఇశ్రాయేలు సమాజమంతటి కోసం[l] ప్రాయశ్చిత్తం చేస్తాడు.

**18** "ఆ తర్వాత అతను బయట యెహోవా ముందున్న బలిపీఠం దగ్గరికి వచ్చి దానికి ప్రాయశ్చిత్తం చేస్తాడు. అతను ఆ కోడెదూడ రక్తంలో కొంత, మేక రక్తంలో కొంత తీసుకొని బలిపీఠానికి అన్నివైపులా ఉన్న కొమ్ములకు పూస్తాడు. **19** అంతేకాదు అతను తన వేలితో కొంత రక్తం తీసుకొని బలిపీఠం మీద ఏడుసార్లు చిమ్మి, దాన్ని శుద్ధిచేసి, ఇశ్రాయేలీయులు చేసిన అపవిత్రమైన పనుల నుండి దాన్ని పవిత్రపరుస్తాడు.

**20** "పవిత్ర స్థలానికి, ప్రత్యక్ష గుడారానికి, బలిపీఠానికి ప్రాయశ్చిత్తం[a] చేసిన తర్వాత అతను బ్రతికున్న మేకను కూడా దగ్గరికి తీసుకొస్తాడు. **21** అహరోను తన రెండు చేతుల్ని బ్రతికున్న ఆ మేక తలమీద పెట్టి ఇశ్రాయేలీయుల తప్పులన్నిటినీ, వాళ్ల అపరాధాలన్నిటినీ, పాపాలన్నిటినీ ఒప్పుకొని, వాటిని దాని తలమీద పెట్టి,[b] దాన్ని ఎడారిలోకి పంపిస్తాడు. ఆ పని కోసం నియమించబడిన* వ్యక్తితో దాన్ని ఎడారిలోకి పంపిస్తాడు. **22** ఆ మేక వాళ్ల తప్పులన్నిటినీ ఎడారి ప్రదేశానికి[c] మోసుకెళ్తుంది,[d] అతను ఆ మేకను ఎడారిలోకి పంపించేస్తాడు.

**23** "అహరోను ఆ తర్వాత ప్రత్యక్ష గుడారంలోకి ప్రవేశించి, తాను పవిత్ర స్థలంలోకి వెళ్లేటప్పుడు వేసుకున్న నారవస్త్రాల్ని తీసేసి, వాటిని అక్కడే కింద పెడతాడు. **24** అతను ఒక పవిత్రమైన చోట నీళ్లతో స్నానం చేసి,[e] తన వస్త్రాల్ని వేసుకోవాలి; ఆ తర్వాత అతను బయటికి వచ్చి తన కోసం తెచ్చిన దహనబలిని, ప్రజల కోసం తెచ్చిన దహనబలిని[f] అర్పించి తనకోసం, ప్రజల కోసం ప్రాయశ్చిత్తం చేస్తాడు.[g] **25** అతను పాపపరిహారార్థ బలి కొవ్వును బలిపీఠం మీద పొగ పైకిలేచేలా కాలుస్తాడు.

**26** "అజాజేలు మేకను పంపించేసిన వ్యక్తి తన వస్త్రాల్ని ఉతుక్కొని, నీళ్లతో స్నానం చేయాలి. తర్వాత అతను పాలెంలోకి రావచ్చు.

**27** "ప్రాయశ్చిత్తం చేయడానికి ఏ జంతువుల రక్తాన్నైతే పవిత్ర స్థలంలోకి తీసుకొచ్చారో ఆ జంతువుల్ని అంటే పాపపరిహారార్థ

**16:12** *లేదా "నిప్పు పాత్ర."

**16:21** *లేదా "సిద్ధంగా ఉన్న."

**16వ అధ్యా.**

a లేవీ 14:7, 53; లేవీ 16:21, 22; యెష 53:4; రోమా 15:3
b హెబ్రీ 9:4
c లేవీ 6:13; సం 16:46
d నిర్గ 30:34-36; ప్రక 5:8; ప్రక 8:3-5
e లేవీ 16:2; హెబ్రీ 6:19; హెబ్రీ 10:19, 20
f నిర్గ 25:22; 2రా 19:15
g హెబ్రీ 9:22
h రోమా 3:25; హెబ్రీ 9:12; హెబ్రీ 9:24, 25; హెబ్రీ 10:4, 12
i హెబ్రీ 2:17; హెబ్రీ 5:1-3; హెబ్రీ 9:26; 1యో 2:1, 2
j హెబ్రీ 6:19; హెబ్రీ 9:3, 7; హెబ్రీ 10:19, 20
k లేవీ 17:11
l మార్కు 10:45; హెబ్రీ 2:9; హెబ్రీ 7:27; హెబ్రీ 9:7, 12; ప్రక 1:5

**2వ వరుస**

a హెబ్రీ 9:23
b యెష 53:5, 6; 2కొ 5:21
c కీర్త 103:12; హెబ్రీ 13:12
d యెష 53:12; ఎఫె 1:7; హెబ్రీ 9:28; 1పే 2:24; 1యో 3:5
e నిర్గ 30:20
f లేవీ 16:5
g ఎఫె 1:7

బలి కోడెదూడను, పాపపరిహారార్థ బలి మేకను
పాలెం బయటికి తీసుకెళ్లి, వాటి చర్మాల్ని,
మాంసాన్ని, పేడను అగ్నితో కాల్చేయాలి.[a]
**28** వాటిని కాల్చేసే వ్యక్తి తన వస్త్రాల్ని
ఉతుక్కొని, నీళ్లతో స్నానం చేయాలి. తర్వాత
అతను పాలెంలోకి రావచ్చు.

**29** "ఇది మీకు శాశ్వత శాసనం: ఏడో
నెల, పదో రోజున మీరు మీ పాపాల
విషయంలో దుఃఖాన్ని వ్యక్తం చేయాలి,* ఆ
రోజు మీరు ఏ పనీ చేయకూడదు.[b] మీరూ,
మీ మధ్య ఉండే పరదేశులూ దీన్ని పాటించాలి.
**30** మిమ్మల్ని పవిత్రులని ప్రకటించడానికి ఆ
రోజున మీకోసం ప్రాయశ్చిత్తం[c] చేయబడు
తుంది. మీరు యెహోవా ఎదుట మీ పాపా
లన్నిటి నుండి పవిత్రులౌతారు.[d] **31** అది
మీకు పూర్తి విశ్రాంతి రోజుగా* ఉంటుంది. ఆ
రోజున మీరు మీ పాపాల విషయంలో దుఃఖాన్ని
వ్యక్తం చేయాలి.[e] ఇది శాశ్వత శాసనం.

**32** "తన తండ్రి స్థానంలో యాజకునిగా సేవ
చేయడానికి అభిషేకించబడి, ప్రతిష్ఠించబడిన*
యాజకుడు[f] ప్రాయశ్చిత్తం చేస్తాడు; అతను
పవిత్రమైన నారవస్త్రాల్ని[g] వేసుకుంటాడు.
**33** అతను అతి పవిత్రమైన స్థలానికి, ప్రత్యక్ష
గుడారానికి, బలిపీఠానికి ప్రాయశ్చిత్తం చేస్తాడు;
అలాగే అతను యాజకుల కోసం, ఇశ్రాయే
లీయులందరి కోసం ప్రాయశ్చిత్తం చేస్తాడు.[h]
**34** ఇశ్రాయేలీయుల పాపాలన్నిటిని బట్టి
సంవత్సరానికి ఒకసారి వాళ్ల కోసం ప్రాయ
శ్చిత్తం చేయడానికి[i] ఇది మీకు శాశ్వతమైన
శాసనం."[j]

యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్టే అతను
చేశాడు.

**17** యెహోవా మోషేతో ఇంకా ఇలా
అన్నాడు: **2** "నువ్వు అహరోనుతో,
అతని కుమారులతో, ఇశ్రాయేలీయులందరితో
ఇలా చెప్పు: 'యెహోవా ఇలా ఆజ్ఞాపించాడు:

**3** " ' "ఇశ్రాయేలు ఇంటివాళ్లలో ఎవరైనా ఒక
ఎద్దును గానీ గొర్రెను గానీ మేకను గానీ పాలెం
లోపల లేదా పాలెం బయట వధిస్తే, **4** అంటే
యెహోవా గుడారం ముందు యెహోవాకు అర్ప
ణగా ఇవ్వడానికి దాన్ని ప్రత్యక్ష గుడారపు
ప్రవేశ ద్వారం దగ్గరికి తేకుండా వధిస్తే, అతను
రక్తాపరాధి అవుతాడు. అతను రక్తం చిందిం
చాడు కాబట్టి అతను తన ప్రజల్లో నుండి కొట్టి
వేయబడాలి.* **5** ఇశ్రాయేలీయులు ప్రస్తుతం
మైదానంలో అర్పిస్తున్న బలుల్ని ఇకనుండి
యెహోవా దగ్గరికి అంటే ప్రత్యక్ష గుడారపు
ప్రవేశ ద్వారం దగ్గరున్న యాజకుని దగ్గరికి
తీసుకురావాలి. వాళ్లు ఆ బలుల్ని యెహోవాకు
సమాధాన బలులుగా అర్పించాలి.[a] **6** యాజ
కుడు వాటి రక్తాన్ని ప్రత్యక్ష గుడారపు ప్రవేశ
ద్వారం దగ్గరున్న యెహోవా బలిపీఠం మీద
చిలకరిస్తాడు, వాటి కొవ్వును బలిపీఠం మీద
పొగ పైకిలేచేలా కాలుస్తాడు, అది యెహోవాకు
ఇంపైన* సువాసన.[b] **7** కాబట్టి వాళ్లు ఇక
మీదట మేకల్లాంటి చెడ్డదూతలకు*[c] బలులు
అర్పించకూడదు, ఆ చెడ్డదూతల్ని పూజించడం
ద్వారా వాళ్లు వ్యభిచారం చేస్తున్నారు. ఇది
మీరు తరతరాలు పాటించాల్సిన శాశ్వత
శాసనం." '

**8** "నువ్వు వాళ్లకు ఇలా చెప్పాలి, 'ఇశ్రాయేలు
ఇంటివాళ్లలో లేదా మీ మధ్య నివసించే పర
దేశుల్లో ఎవరైనా దహనబలిని గానీ వేరే
బలిని గానీ అర్పిస్తుంటే, **9** ఆ వ్యక్తి దాన్ని
యెహోవాకు అర్పించడానికి ప్రత్యక్ష గుడా
రపు ప్రవేశ ద్వారం దగ్గరికి తీసుకురాక
పోతే, అతను తన ప్రజల్లో నుండి కొట్టివేయ
బడాలి.*[d]

**10** " 'ఇశ్రాయేలు ఇంటివాళ్లలో లేదా మీ
మధ్య నివసించే పరదేశుల్లో ఎవరైనా దేని
రక్తాన్నైనా తింటే,[e] అలా రక్తం తినే వ్యక్తిని
నేను తిరస్కరిస్తాను, అతన్ని తన ప్రజల్లో
నుండి కొట్టివేస్తాను.* **11** ఎందుకంటే, ఒక

**16:29** *లేదా "మిమ్మల్ని మీరు బాధించుకోవాలి." సాధారణంగా ఇది ఉపవాసం ఉండడంతో పాటు, కొన్నిటిని త్యాగం చేయడాన్ని సూచిస్తుందని అర్థమౌతోంది. **16:31** *లేదా "సబ్బాతుగా." **16:32** *లేదా "చేతులు అధికారంతో నింపబడిన."

**17:4, 9** *లేదా "చంపబడాలి." **17:6** *లేదా "శాంతపర్చే." **17:7** *అక్ష., "మేకలకు." పదకోశంలో "చెడ్డదూతలు" చూడండి. **17:10** *లేదా "చంపేస్తాను."

**16వ అధ్యా.**
a హెబ్రీ 13:11, 12
b లేవీ 23:27, 28; సం 29:7
c యోహా 3:16; రోమా 8:32; తీతు 2:13, 14; 1యో 1:7; 1యో 3:16
d యిర్మీ 33:8; హెబ్రీ 9:13, 14; హెబ్రీ 10:2
e లేవీ 23:32
f లేవీ 8:33
g నిర్గ 28:39; నిర్గ 29:29; నిర్గ 39:27, 28; లేవీ 16:4
h లేవీ 16:24; 1యో 2:1, 2
i నిర్గ 30:10; హెబ్రీ 9:7
j లేవీ 23:31; సం 29:7

**2వ వరుస**

**17వ అధ్యా.**
a లేవీ 3:1, 2
b లేవీ 3:3-5; లేవీ 7:29-31
c ద్వితీ 32:17; యెహో 24:14
d లేవీ 1:3; ద్వితీ 12:5, 6; ద్వితీ 12:13, 14
e ఆది 9:4; లేవీ 3:17; లేవీ 7:26; లేవీ 19:26; 1స 14:33; అపొ 15:20, 29

జీవి ప్రాణం దాని రక్తంలో ఉంటుంది;[a] మీరు
బలిపీఠం మీద ప్రాయశ్చిత్తం చేసుకోవడానికి
దాన్ని మీకు ఇచ్చాను.[b] ఎందుకంటే రక్తం దానిలో
ఉన్న ప్రాణం ద్వారా ప్రాయశ్చిత్తం చేస్తుంది.[c]
**12** అందుకే నేను ఇశ్రాయేలీయులకు, "మీలో
ఎవ్వరూ రక్తం తినకూడదు, మీ మధ్య ఉండే
పరదేశుల్లో కూడా ఎవ్వరూ రక్తం తినకూడదు"[d]
అని చెప్పాను.

**13** "'ఇశ్రాయేలీయుల్లో లేదా మీ మధ్య నివ
సించే పరదేశుల్లో ఎవరైనా వేటాడి, తిన
దగిన జంతువును గానీ పక్షిని గానీ పట్టుకుంటే,
అతను దాని రక్తాన్ని పారబోసి,[e] మట్టితో కప్పే
యాలి. **14** ప్రతీ జీవికి దాని రక్తమే ప్రాణం,
ఎందుకంటే రక్తంలోనే ప్రాణం ఉంటుంది. అందుకే
నేను ఇశ్రాయేలీయులతో, "మీరు దేని రక్తాన్నీ
తినకూడదు, ఎందుకంటే ప్రతీ జీవికి దాని రక్తమే
ప్రాణం. ఎవరైనా రక్తాన్ని తింటే అతను కొట్టివే
యబడాలి"* అని చెప్పాను.[f] **15** ఇశ్రాయేలీ
యుల్లో లేదా పరదేశుల్లో ఎవరైనా చచ్చిన జంతు
వును గానీ క్రూరమృగం చీల్చేసిన జంతువును
గానీ తింటే,[g] అతను తన వస్త్రాల్ని ఉతుక్కొని,
నీళ్లతో స్నానం చేయాలి; అతను సాయంత్రం
వరకు అపవిత్రుడిగా ఉంటాడు,[h] తర్వాత పవిత్రు
డౌతాడు. **16** ఒకవేళ అతను తన వస్త్రాల్ని
ఉతుక్కోకుండా, స్నానం చేయకుండా ఉంటే
అతను తన తప్పుకు జవాబు చెప్పాల్సి
ఉంటుంది.'"[i]

**18** యెహోవా మోషేతో ఇంకా ఇలా
అన్నాడు: **2** "నువ్వు ఇశ్రాయేలీ
యులతో ఇలా చెప్పు: 'నేను మీ దేవుడైన
యెహోవాను.[j] **3** మీరు ఇంతకుముందు నివ
సించిన ఐగుప్తు దేశంలోని ప్రజల్లా గానీ, నేను
మిమ్మల్ని తీసుకెళ్లబోతున్న కనాను దేశంలోని
ప్రజల్లా గానీ మీరు ప్రవర్తించకూడదు.[k] మీరు
వాళ్లఆచారాల్ని పాటించకూడదు. **4** మీరు నా
న్యాయనిర్ణయాల్ని, నా శాసనాల్ని పాటించాలి,
వాటి ప్రకారం జీవించాలి.[l] నేను మీ దేవుడైన
యెహోవాను. **5** మీరు నా శాసనాల్ని, నా
న్యాయనిర్ణయాల్ని పాటించాలి; అలా పాటించే
వాళ్లు వాటివల్ల జీవిస్తారు.[m] నేను యెహోవాను.

17:14 *లేదా "చంపబడాలి."

**17వ అధ్యా.**
a లేవీ 17:14; ద్వితీ 12:23
b లేవీ 8:15; లేవీ 16:18
c మత్త 26:28; రోమా 3:25; రోమా 5:9; ఎఫె 1:7; హెబ్రీ 9:22; హెబ్రీ 13:12; 1పే 1:2; 1యో 1:7; ప్రక 1:5
d ద్వితీ 12:23
e ద్వితీ 12:16
f లేవీ 17:10, 11
g నిర్గ 22:31; ద్వితీ 14:21
h లేవీ 11:40
i సం 19:20

**18వ అధ్యా.**
j ఆది 17:7; నిర్గ 6:7
k నిర్గ 23:24; లేవీ 20:23
l లేవీ 20:22; ద్వితీ 4:1
m లూకా 10:27, 28; రోమా 10:5; గల 3:12

**2వ వరుస**
a లేవీ 20:17
b ఆది 35:22; ఆది 49:4; లేవీ 20:11; ద్వితీ 27:20; 2స 16:21; 1కొ 5:1
c లేవీ 20:17; ద్వితీ 27:22; 2స 13:10-12
d లేవీ 20:19
e లేవీ 20:20
f లేవీ 20:12
g లేవీ 20:21; ద్వితీ 25:5; మార్కు 6:17, 18

**6** "'మీలో ఎవ్వరూ తన రక్తసంబంధులతో
లైంగిక సంబంధం పెట్టుకోవడానికి* వాళ్ల దగ్గరికి
వెళ్లకూడదు.[a] నేను యెహోవాను. **7** నువ్వు
నీ తండ్రితో లైంగిక సంబంధం పెట్టుకోకూడదు;
నీ తల్లితో లైంగిక సంబంధం పెట్టుకోకూడదు.
ఆమె నీ తల్లి, ఆమెతో నువ్వు లైంగిక సంబంధం
పెట్టుకోకూడదు.

**8** "'నీ తండ్రి భార్యతో లైంగిక సంబంధం
పెట్టుకోకూడదు.[b] అలాచేస్తే నీ తండ్రిని అవమా
నించినట్టే.*

**9** "'నీ సహోదరితో లైంగిక సంబంధం పెట్టుకో
కూడదు. ఆమె నీ తండ్రి కూతురైనా, నీ తల్లి కూతు
రైనా, ఆమె నీ ఇంట్లో పుట్టిందైనా, కాకపోయినా
ఆమెతో లైంగిక సంబంధం పెట్టుకోకూడదు.[c]

**10** "'నీ కుమారుని కూతురితో గానీ, నీ
కూతురి కూతురుతో గానీ లైంగిక సంబంధం పెట్టు
కోకూడదు. అలాచేస్తే, నిన్ను నువ్వు అవమానిం
చుకున్నట్టే.*

**11** "'నీ తండ్రి భార్య కూతురితో లైంగిక
సంబంధం పెట్టుకోకూడదు, ఎందుకంటే ఆమె నీ
తండ్రి సంతానం, నీ సహోదరి.

**12** "'నీ తండ్రి సహోదరితో లైంగిక సంబంధం
పెట్టుకోకూడదు. ఆమె నీ తండ్రికి రక్తసంబంధి.[d]

**13** "'నీ తల్లి సహోదరితో లైంగిక సంబంధం
పెట్టుకోకూడదు, ఎందుకంటే ఆమె నీ తల్లికి రక్త
సంబంధి.

**14** "'నువ్వు నీ తండ్రి సహోదరుడి భార్యతో
లైంగిక సంబంధం పెట్టుకొని నీ తండ్రి సహోదరుణ్ణి
అవమానించకూడదు.* ఆమె నీ పిన్ని.#[e]

**15** "'నీ కోడలితో లైంగిక సంబంధం పెట్టుకో
కూడదు.[f] ఆమె నీ కుమారుని భార్య, నువ్వు
ఆమెతో లైంగిక సంబంధం పెట్టుకోకూడదు.

**16** "'నీ సహోదరుడి భార్యతో లైంగిక
సంబంధం పెట్టుకోకూడదు.[g] అలాచేస్తే, నువ్వు నీ
సహోదరుణ్ణి అవమానించినట్టే.*

18:6 *అక్ష., "మానాన్ని వెల్లడిచేయడానికి." ఇక్కడ, అలాగే దీని తర్వాత వచ్చే చోట్లలో ఇదే అర్థం. 18:8 *అక్ష., "అది నీ తండ్రి మానమే." 18:10 *అక్ష., "వాళ్లు నీ మానమే." 18:14 *అక్ష., "మానాన్ని వెల్లడిచేయకూడదు." #లేదా "పెద్దమ్మ." 18:16 *అక్ష., "అది నీ సహోదరుడి మానమే."

17 “ ‘నువ్వు ఒక స్త్రీతో, అలాగే ఆమె కూతు
రితో లైంగిక సంబంధం పెట్టుకోకూడదు.[a] నువ్వు
ఆమె కుమారుని కూతురితో గానీ, ఆమె కూతురి
కూతురుతో గానీ లైంగిక సంబంధం పెట్టుకో
కూడదు. వాళ్లు ఆమె రక్తసంబంధులు; అది నీచ
మైన పని.*

18 “ ‘నువ్వు నీ భార్య బ్రతికి ఉండగానే, ఆమె
సహోదరితో లైంగిక సంబంధం పెట్టుకోవడానికి
ఆమెను పెళ్లి చేసుకోకూడదు.

19 “ ‘ఒక స్త్రీ రుతుస్రావ అశుద్ధత సమ
యంలో ఉన్నప్పుడు, ఆమెతో లైంగిక సంబంధం
పెట్టుకోవడానికి నువ్వు ఆమె దగ్గరికి వెళ్ల
కూడదు.[b]

20 “ ‘నీ సాటిమనిషి* భార్యతో లైంగిక
సంబంధం పెట్టుకోకూడదు, అలాచేస్తే నువ్వు అప
విత్రుడివి అవుతావు.[c]

21 “ ‘నీ సంతానంలో ఎవ్వర్నీ మోలె
కుకు అర్పించకూడదు.*[d] అలా చేసి నువ్వు
నీ దేవుని పేరును మలినపర్చకూడదు.[e] నేను
యెహోవాను.

22 “ ‘స్త్రీతో పడుకున్నట్టు పురుషునితో పడు
కోకూడదు.[f] అది అసహ్యకరమైన పని.

23 “ ‘ఒక పురుషుడు జంతువుతో సంపర్కం
చేయకూడదు, అలాచేస్తే అతను అపవిత్రుడౌ
తాడు; లేదా ఒక స్త్రీ ఒక జంతువుతో సంపర్కం
చేయడానికి దాని దగ్గరికి వెళ్లకూడదు.[g] అది
సహజ విరుద్ధమైనది.

24 “ ‘వీటిలో దేనివల్లా మిమ్మల్ని మీరు అప
విత్రపర్చుకోకండి. ఎందుకంటే నేను ఏ జనాల
నైతే మీ ముందు నుండి వెళ్లగొడుతున్నానో వాళ్లు
ఈ పనులన్నీ చేసి తమను తాము అపవిత్రపర్చు
కున్నారు.[h] 25 దానివల్ల ఆ దేశం అపవిత్రమై
పోయింది, ఆ దేశ ప్రజలు చేసిన తప్పుకు నేను
వాళ్లను శిక్షిస్తాను, ఆ దేశం దాని నివాసుల్ని
బయటికి కక్కేస్తుంది. 26 మీరైతే నా శాస
నాల్ని, నా న్యాయనిర్ణయాల్ని పాటించాలి;[i] మీరు
గానీ, మీ మధ్య నివసిస్తున్న పరదేశి గానీ ఆ
అసహ్యకరమైన పనుల్లో దేన్నీ చేయకూడదు.
27 ఎందుకంటే, మీకన్నా ముందు ఆ దేశంలో
జీవించిన ప్రజలు ఈ అసహ్యకరమైన పను
లన్నీ చేశారు,[a] వాటివల్ల ఇప్పుడు ఆ దేశం
అపవిత్రంగా ఉంది. 28 మీరు అలాంటి పను
లతో ఆ దేశాన్ని అపవిత్రం చేయకుండా ఉంటే
ఆ దేశం మీకన్నా ముందున్న ప్రజల్ని కక్కేయబో
తున్నట్టు మిమ్మల్ని కక్కేయాల్సిన పరిస్థితి రాదు.
29 ఒకవేళ ఎవరైనా ఆ అసహ్యకరమైన
పనుల్లో దేన్నైనా చేస్తే, అలా చేసే వాళ్లంతా తమ
ప్రజల్లో నుండి కొట్టివేయబడాలి.* 30 మీరు
నా ఆజ్ఞల ప్రకారం నడుచుకోవాలి, మీకన్నా
ముందున్న ప్రజలు పాటించిన అసహ్యకరమైన
ఆచారాల్లో దేన్నీ మీరు పాటించకూడదు. అప్పుడు
మీరు వాటివల్ల అపవిత్రులు కాకుండా ఉంటారు.
నేను మీ దేవుడైన యెహోవాను.’ ”

**19** యెహోవా మోషేతో ఇంకా ఇలా
అన్నాడు: 2 “ఇశ్రాయేలీయుల
సమాజమంతటితో ఇలా చెప్పు: ‘మీరు పవిత్రు
లుగా ఉండాలి, ఎందుకంటే మీ దేవుడైన యెహో
వానైన నేను పవిత్రుణ్ణి.[b]

3 “ ‘మీలో ప్రతీ ఒక్కరు మీ అమ్మానాన్నల్ని
గౌరవించాలి;*[c] మీరు నా విశ్రాంతి రోజుల్ని
పాటించాలి.[d] నేను మీ దేవుడైన యెహోవాను.
4 వ్యర్థమైన దేవుళ్ల వైపు తిరగకండి,[e] మీ కోసం
పోత* విగ్రహాలు చేసుకోకండి.[f] నేను మీ దేవుడైన
యెహోవాను.

5 “ ‘ఒకవేళ మీరు యెహోవాకు సమాధా
నబలి అర్పిస్తుంటే,[g] ఆయన ఆమోదం పొందే
విధంగా దాన్ని అర్పించాలి.[h] 6 మీరు ఆ బలిని
అర్పించిన రోజున, ఆ తర్వాతి రోజున దాన్ని
తినాలి. కానీ మూడో రోజు వరకు దానిలో
ఏమైనా మిగిలితే, దాన్ని అగ్నితో కాల్చేయాలి.[i]
7 ఒకవేళ దానిలో ఏదైనా మూడో రోజున తింటే,
అది అసహ్యకరమైనది, దాన్ని అర్పించిన వ్యక్తి
దేవుని ఆమోదం పొందడు. 8 దాన్ని తినే వ్యక్తి
తాను చేసిన తప్పుకు శిక్ష పొందుతాడు, ఎందు

---

18:17 *లేదా “అవమానకరమైన ప్రవర్తన; కామాతురత.” 18:20 *లేదా “పొరుగువాడి; తోటివాడి.” 18:21 *లేదా “సమర్పించకూడదు; బలి ఇవ్వకూడదు.”

18:29 *లేదా “చంపబడాలి.” 19:3 *అక్ష., “భయపడాలి.” 19:4 *లేదా “లోహపు.”

---

**18వ అధ్యా.**
a లేవీ 20:14 ద్వితీ 27:23
b లేవీ 20:18
c లేవీ 20:10 ద్వితీ 22:22 మత్త 5:27, 28 1కొ 6:9, 10 హెబ్రీ 13:4
d లేవీ 20:2 ద్వితీ 18:10 1రా 11:7 2రా 23:10
e లేవీ 20:3
f ఆది 19:5 లేవీ 20:13 న్యా 19:22 రోమా 1:26, 27 1కొ 6:9, 10 యూదా 7
g నిర్గ 22:19
h లేవీ 20:23 ద్వితీ 18:12
i ద్వితీ 4:1, 40

**2వ వరుస**
a ద్వితీ 20:17, 18 2రా 16:2, 3 2రా 21:1, 2

**19వ అధ్యా.**
b లేవీ 11:44 యెష 6:3 1పే 1:15, 16 ప్రక 4:8
c ఎఫె 6:2 హెబ్రీ 12:9
d నిర్గ 20:8, 11 లూకా 6:5
e కీర్త 96:5 హబ 2:18 1కొ 10:14
f నిర్గ 20:4, 23 ద్వితీ 27:15
g లేవీ 3:1
h లేవీ 7:11, 12
i లేవీ 7:17, 18

కంటే అతను యెహోవాకు చెందిన పవిత్రమైన
దాన్ని అపవిత్రపర్చాడు, అతను తన ప్రజల్లో
నుండి కొట్టివేయబడాలి.*
9 “ ‘మీరు మీ పంటను కోస్తున్నప్పుడు, మీ
పొలాల్ని గట్టుదాకా కోయకూడదు, అంతేకాదు
మీరు మీ పంటలో పరిగెను* ఏరుకోకూడదు.[a]
10 మీ ద్రాక్షతోటలో మిగిలినవాటిని సమ
కూర్చుకోకూడదు, లేదా మీ ద్రాక్షతోటలో కింద
పడిన ద్రాక్షల్ని ఏరుకోకూడదు. పేదవాళ్ల* కోసం,
పరదేశుల కోసం వాటిని వదిలేయాలి. నేను మీ
దేవుడైన యెహోవాను.
11 “ ‘మీరు దొంగతనం చేయకూడదు,[b]
మోసం చేయకూడదు,[c] ఒకరితో ఒకరు మోస
పూరితంగా వ్యవహరించకూడదు. 12 మీరు
నాపేరున అబద్ధ ప్రమాణం చేయకూడదు;[d] అలా
చేసి, మీ దేవుని పేరును అపవిత్రపర్చకూడదు.
నేను యెహోవాను. 13 మీరు సాటిమనిషిని
దగా చేయకూడదు; దోచుకోకూడదు. కూలివా
నికి ఇవ్వాల్సిన జీతాన్ని రాత్రంతా, అంటే మరు
సటి రోజు ఉదయం వరకు మీ దగ్గర ఉంచుకో
కూడదు.[e]
14 “ ‘చెవిటివాణ్ణి శపించకూడదు, గుడ్డివాని
దారికి అడ్డంగా ఏదీ పెట్టకూడదు,[f] నువ్వు నీ
దేవునికి భయపడుతూ ఉండాలి.[g] నేను
యెహోవాను.
15 “ ‘మీరు అన్యాయపు తీర్పు తీర్చకూడదు.
పేదవాళ్ల విషయంలో పక్షపాతం చూపించ
కూడదు లేదా ధనవంతుల మీద అభిమానం
చూపించకూడదు.[h] సాటిమనిషికి న్యాయంగా
తీర్పు తీర్చాలి.
16 “ ‘నీ ప్రజల మధ్య లేనిపోనివి కల్పించి
చెప్తూ ఇంటింటికీ తిరగకూడదు.[i] సాటిమనిషి
ప్రాణాన్ని తీయడానికి ప్రయత్నించకూడదు.*[j]
నేను యెహోవాను.
17 “ ‘నీ హృదయంలో నీ సహోదరుణ్ణి
ద్వేషించకూడదు.[k] సాటిమనిషి పాపం చేస్తే
నువ్వు తప్పకుండా అతన్ని గద్దించాలి,[a] లేదంటే
ఆ పాపంలో నీకూ పాలు ఉంటుంది.
18 “ ‘ప్రతీకారం తీర్చుకోకూడదు,[b] నీ ప్రజల
మీద పగపెట్టుకోకూడదు; నిన్ను నువ్వు ప్రేమిం
చుకున్నట్టు సాటిమనిషిని ప్రేమించాలి.[c] నేను
యెహోవాను.
19 “ ‘నేను ఇచ్చే ఈ శాసనాల్ని కూడా
మీరు పాటించాలి: రెండు రకాల సాధు జంతు
వుల్ని సంకరం చేయకూడదు; నీ పొలంలో రెండు
రకాల విత్తనాల్ని విత్తకూడదు;[d] రెండు రకాల
దారాలతో నేసిన వస్త్రాన్ని నువ్వు వేసుకో
కూడదు.[e]
20 “ ‘వేరే వ్యక్తి కోసం నిర్ణయించబడి,
ఇంకా వెల ఇచ్చి విడిపించబడని లేదా విడు
దల పొందని సేవకురాలితో ఒక పురుషుడు
లైంగిక సంబంధం పెట్టుకుంటే, శిక్ష విధిం
చాలి. అయితే వాళ్లను చంపకూడదు, ఎందు
కంటే ఆమె ఇంకా విడుదల పొందలేదు.
21 ఆ పురుషుడు అపరాధ పరిహారార్థ బలిగా
ఒక పొట్టేలును తీసుకొని ప్రత్యక్ష గుడా
రపు ప్రవేశ ద్వారం దగ్గర యెహోవా ముందుకు
రావాలి. 22 యాజకుడు అతను తెచ్చిన అప
రాధ పరిహారార్థ బలి పొట్టేలును తీసుకొని అతని
పాపాన్ని బట్టి యెహోవా ముందు అతని కోసం
ప్రాయశ్చిత్తం చేస్తాడు, అప్పుడు అతను పాపక్ష
మాపణ పొందుతాడు.
23 “ ‘నేను మీకు ఇచ్చే దేశంలోకి మీరు వచ్చి
నప్పుడు, మీరు ఆహారం కోసం ఏదైనా చెట్టును
నాటితే, దాని ఫలాల్ని మీరు అశుద్ధమైనవిగా,
నిషిద్ధమైనవిగా పరిగణించాలి. మూడు సంవత్స
రాల వరకు అవి నిషిద్ధమైనవిగా ఉంటాయి.
మీరు వాటిని తినకూడదు. 24 కానీ నాలుగో
సంవత్సరంలో దాని ఫలాలన్నీ పవిత్రమైన
విగా ఉంటాయి, వాటిని మీరు సంతోషంగా
యెహోవాకు అర్పిస్తారు. 25 ఆ తర్వాత ఐదో
సంవత్సరంలో మీరు దాని ఫలాల్ని తినొచ్చు, అవి
మీ పంటలో భాగమౌతాయి. నేను మీ దేవుడైన
యెహోవాను.
26 “ ‘రక్తం కలిసిన దేన్నీ మీరు తినకూడదు.[f]
“ ‘మీరు శకునాలు చూడకూడదు, ఇంద్రజాలం
చేయకూడదు.[g]

19:8 *లేదా “చంపబడాలి.” 19:9 *లేదా “మిగిలినవాటిని.” 19:10 *లేదా “కష్టాల్లో ఉన్నవాళ్ల.” 19:16 *లేదా “సాటిమనిషి ప్రాణం అపాయంలో ఉన్నప్పుడు చూస్తూ నిలబడకూడదు” అయ్యుంటుంది.

**19వ అధ్యా.**
a ద్వితీ 24:19
b ఎఫె 4:28
c లేవీ 6:2 ఎఫె 4:25
d నిర్గ 20:7 మత్త 5:33, 37 యాకో 5:12
e ద్వితీ 24:15 యిర్మీ 22:13 యాకో 5:4
f ద్వితీ 27:18
g నెహె 5:15 సామె 1:7 సామె 8:13 1పే 2:17
h ద్వితీ 1:16, 17 ద్వితీ 16:19 2ది 19:6 రోమా 2:11 యాకో 2:9
i కీర్త 15:1, 3
j 1రా 21:13
k సామె 10:18 1యో 2:9 1యో 3:15

**2వ వరుస**
a కీర్త 141:5 సామె 9:8 మత్త 18:15
b సామె 20:22 రోమా 12:19
c మత్త 5:43, 44 మత్త 22:39 రోమా 13:9 గల 5:14 యాకో 2:8
d ద్వితీ 22:9
e ద్వితీ 22:11
f లేవీ 3:17 లేవీ 17:13 ద్వితీ 12:23 అపొ 15:20, 29
g ద్వితీ 18:10-12 గల 5:19, 20 ప్రక 21:8

**27** “‘మీ తలకు ఇరుపక్కల ఉన్న వెంట్రుకల్ని
గీసుకోకూడదు, మీ గడ్డం పక్కలను వికారంగా
కత్తిరించుకోకూడదు.

**28** “‘చనిపోయిన వ్యక్తి* కోసం మీ శరీరాన్ని
కోసుకోకూడదు; మీ శరీరం మీద పచ్చబొట్లు
పొడిపించుకోకూడదు. నేను యెహోవాను.

**29** “‘నీ కూతుర్ని వేశ్యను చేసి ఆమెను అవ
మానపర్చకూడదు. లేదంటే దేశం వ్యభిచారంతో,
దిగజారిన నైతిక విలువలతో నిండిపోతుంది.[a]

**30** “‘మీరు నా విశ్రాంతి రోజుల్ని పాటించాలి,
నా పవిత్రమైన స్థలం విషయంలో భయభక్తులు
చూపించాలి. నేను యెహోవాను.

**31** “‘చనిపోయినవాళ్లతో మాట్లాడేవాళ్ల దగ్గ
రికి వెళ్లకండి,[b] భవిష్యత్తు చెప్పేవాళ్లను సంప్రదిం
చకండి.[c] అలాచేస్తే, వాటివల్ల మీరు అపవిత్రులౌ
తారు. నేను మీ దేవుడైన యెహోవాను.

**32** “‘నెరసిన వెంట్రుకలున్న వ్యక్తి ముందు
లేచి నిలబడాలి,[d] వృద్ధుల్ని గౌరవించాలి,[e]
నీ దేవునికి భయపడి నడుచుకోవాలి.[f] నేను
యెహోవాను.

**33** “‘మీ దేశంలో నివసించే పరదేశిని బాధ
పెట్టకూడదు. **34** మీతోపాటు మీ మధ్య నివ
సించే పరదేశిని మీలో ఒకడిగా పరిగణించాలి;
నిన్ను నువ్వు ప్రేమించుకున్నట్టు అతన్ని ప్రేమిం
చాలి, ఎందుకంటే ఐగుప్తు దేశంలో మీరు పరదేశు
లుగా జీవించారు.[g] నేను మీ దేవుడైన
యెహోవాను.

**35** “‘మీరు పొడవును గానీ బరువును
గానీ పరిమాణాన్ని గానీ కొలిచేటప్పుడు
తప్పుడు కొలమానాలు ఉపయోగించకూడదు.[h]
**36** మీరు ఖచ్చితమైన త్రాసును, ఖచ్చితమైన
తూకంరాళ్లను, ఖచ్చితమైన ఘనపదార్థాల కొల
తను,* ఖచ్చితమైన ద్రవ కొలతను# ఉపయో
గించాలి.[i] నేను మీ దేవుడైన యెహోవాను,
మిమ్మల్ని ఐగుప్తు దేశం నుండి బయటికి తీసు
కొచ్చింది నేనే. **37** కాబట్టి మీరు నా శాస
నాలన్నిటినీ, నా న్యాయనిర్ణయాలన్నిటినీ పాటిం
చాలి, వాటిని అనుసరిస్తూ జీవించాలి.[a] నేను
యెహోవాను.’ ”

**20** యెహోవా మోషేతో ఇంకా ఇలా
అన్నాడు: **2** “నువ్వు ఇశ్రాయేలీ
యులతో ఇలా చెప్పాలి: ‘ఇశ్రాయేలీయుల్లో
గానీ ఇశ్రాయేలీయుల మధ్య నివసించే పర
దేశుల్లో గానీ ఎవరైనా తన సంతానాన్ని మోలె
కుకు సమర్పిస్తే అతన్ని ఖచ్చితంగా చంపేయాలి.[b]
దేశ ప్రజలు అతన్ని రాళ్లతో కొట్టి చంపాలి.
**3** నేను అతన్ని తిరస్కరిస్తాను, అతన్ని తన
ప్రజల్లో నుండి కొట్టివేస్తాను.* ఎందుకంటే అతను
తన సంతానాన్ని మోలెకుకు సమర్పించి నా
పవిత్ర స్థలాన్ని మలినపర్చాడు,[c] నా పవిత్ర
మైన పేరును అపవిత్రపర్చాడు. **4** అతను తన
సంతానాన్ని మోలెకుకు సమర్పిస్తున్నప్పుడు దేశ
ప్రజలు దాన్ని చూసీచూడనట్టు వదిలేసి అతన్ని
చంపకుండా ఉంటే,[d] **5** నేనే అతన్ని, అతని
కుటుంబాన్ని తిరస్కరిస్తాను. అతన్ని, అతనితో
పాటు మోలెకును పూజించడం ద్వారా వ్యభిచారం
చేసిన వాళ్లందర్నీ తమ ప్రజల్లో నుండి కొట్టి
వేస్తాను.*

**6** “‘ఒక వ్యక్తి చనిపోయినవాళ్లతో మాట్లాడే
వాళ్ల[e] దగ్గరికి, భవిష్యత్తు చెప్పేవాళ్ల[f] దగ్గరికి
వెళ్లి నాకు నమ్మకద్రోహం చేస్తే,# నేను ఖచ్చి
తంగా అతన్ని తిరస్కరిస్తాను; అతన్ని తన ప్రజల్లో
నుండి కొట్టివేస్తాను.*[g]

**7** “‘మిమ్మల్ని మీరు శుద్ధి చేసుకొని పవిత్రు
లవ్వాలి,[h] ఎందుకంటే నేను మీ దేవుడైన
యెహోవాను. **8** మీరు నా శాసనాల్ని పాటిం
చాలి, వాటి ప్రకారం జీవించాలి.[i] నేను మిమ్మల్ని
పవిత్రపరుస్తున్న యెహోవాను.[j]

**9** “‘ఎవరైనా తన తండ్రిని గానీ తల్లిని గానీ
శపిస్తే, అతన్ని ఖచ్చితంగా చంపేయాలి.[k] అతను
తన తండ్రిని లేదా తల్లిని శపించాడు కాబట్టి అతని
చావుకు* అతనే బాధ్యుడు.

**10** “‘ఇంకొకరి భార్యతో వ్యభిచారం చేసే
వ్యక్తిని, అంటే సాటిమనిషి భార్యతో వ్యభిచారం

**19వ అధ్యా.**
a హెబ్రీ 13:4, 1పే 4:3
b 1ది 10:13, యెష 8:19
c అపొ 16:16
d సామె 16:31, సామె 20:29
e యోబు 32:6, సామె 23:22, 1తి 5:1
f యోబు 28:28, సామె 1:7, సామె 8:13
g నిర్గ 22:21
h ద్వితీ 25:13, 15, సామె 20:10
i సామె 11:1

**2వ వరుస**
a ద్వితీ 4:6

**20వ అధ్యా.**
b ద్వితీ 18:10
c యెహె 5:11
d ద్వితీ 13:6-9
e ద్వితీ 18:10-12, గల 5:19, 20, ప్రక 21:8
f లేవీ 20:27, అపొ 16:16
g 1ది 10:13
h లేవీ 11:44, 1పే 1:15, 16
i ప్రస 12:13
j నిర్గ 31:13, లేవీ 21:8, 1థె 5:23, 2థె 2:13
k నిర్గ 21:17, ద్వితీ 27:16, సామె 20:20, మత్త 15:4

**19:28** *లేదా “ప్రాణి.” పదకోశం చూడండి. **19:36** *అక్ష., “ఖచ్చితమైన ఈఫా.” అనుబంధం B14 చూడండి. #అక్ష., “ఖచ్చితమైన హిన్.” అనుబంధం B14 చూడండి.

**20:3, 5, 6** *లేదా “చంపేస్తాను.” **20:6** #లేదా “ఆధ్యాత్మిక వ్యభిచారం చేస్తే.” **20:9** *అక్ష., “రక్తానికి.”

చేసే వ్యక్తిని ఖచ్చితంగా చంపేయాలి; వ్యభిచారం
చేసిన ఆ పురుషుణ్ణి, స్త్రీని ఇద్దర్నీ చంపేయాలి.[a]
11 తన తండ్రి భార్యతో పడుకునే వ్యక్తి తన
తండ్రిని అవమానిస్తున్నాడు.*[b] అలా పడుకున్న
ఇద్దర్నీ ఖచ్చితంగా చంపేయాలి. వాళ్ల చావుకు#
వాళ్లే బాధ్యులు. 12 ఒక వ్యక్తి తన కోడలితో
పడుకుంటే, ఆ ఇద్దర్నీ ఖచ్చితంగా చంపేయాలి.
వాళ్లు సహజ విరుద్ధమైన పని చేశారు. వాళ్ల
చావుకు# వాళ్లే బాధ్యులు.[c]

13 "'ఒక పురుషుడు, స్త్రీతో పడుకున్నట్టు
పురుషునితో పడుకుంటే, వాళ్లిద్దరూ అసహ్యకర
మైన పని చేశారు[d] కాబట్టి వాళ్లను ఖచ్చితంగా
చంపేయాలి. వాళ్ల చావుకు# వాళ్లే బాధ్యులు.

14 "'ఒక పురుషుడు ఒక స్త్రీని పెళ్లిచేసు
కొని, ఆమె తల్లితో కూడా లైంగిక సంబంధం
పెట్టుకుంటే, అది నీచమైన పని.*[e] అతన్ని,
ఆ ఇద్దర్నీ మంటల్లో కాల్చేయాలి.[f] దానివల్ల,
నీచమైన ప్రవర్తన మీ మధ్య కొనసాగకుండా
ఉంటుంది.

15 "'ఒక పురుషుడు జంతువుతో సంపర్కం
చేస్తే, అతన్ని ఖచ్చితంగా చంపేయాలి, ఆ జంతు
వును కూడా చంపేయాలి.[g] 16 ఒక స్త్రీ ఒక
జంతువుతో సంపర్కం చేయడానికి దాని దగ్గ
రికి వెళ్తే[h] ఆమెను, ఆ జంతువును చంపేయాలి.
వాళ్లను ఖచ్చితంగా చంపేయాలి. వాళ్ల చావుకు#
వాళ్లే బాధ్యులు.

17 "'ఒక పురుషుడు తన సహోదరితో అంటే
తన తండ్రి కూతురితో గానీ, తల్లి కూతురితో
గానీ లైంగిక సంబంధం పెట్టుకుంటే; అతను ఆమె
మానాన్ని, ఆమె అతని మానాన్ని చూస్తే అది అవ
మానకరమైన విషయం.[i] వాళ్లిద్దర్నీ వాళ్ల ప్రజల
కళ్లముందే చంపేయాలి.# అతను తన సహోద
రిని అవమానించాడు.* అతను తన తప్పుకు లెక్క
అప్పజెప్పాల్సి ఉంటుంది.

18 "'ఒక పురుషుడు రుతుస్రావం జరుగు
తున్న స్త్రీతో పడుకొని, ఆమెతో లైంగిక సంబంధం
పెట్టుకుంటే, అతను, ఆమె ఇద్దరూ ఆమె రక్తస్రావ
స్థానాన్ని బహిర్గతం చేశారు కాబట్టి, వాళ్లిద్దర్నీ
తమ ప్రజల్లో నుండి కొట్టివేయాలి.*

19 "'నీ తల్లి సహోదరితో గానీ తండ్రి
సహోదరితో గానీ లైంగిక సంబంధం పెట్టుకోకూ
డదు. అలాచేస్తే, రక్తసంబంధిని అవమానించి
నట్టే.[a] వాళ్లు తమ తప్పుకు లెక్క అప్పజెప్పాల్సి
ఉంటుంది. 20 తన చిన్నాన్న# భార్యతో పడు
కునే వ్యక్తి తన చిన్నాన్నను అవమాని
స్తున్నాడు.*[b] వాళ్లిద్దరూ తమ పాపానికి జవాబు
చెప్పాలి. వాళ్లిద్దర్నీ చంపేయాలి, వాళ్లకు పిల్లలు
ఉండకూడదు. 21 ఒక వ్యక్తి తన సహోదరుడి
భార్యను పెళ్లి చేసుకుంటే,# అది చాలా అస
హ్యకరమైన విషయం.[c] అతను తన సహోద
రుణ్ణి అవమానిస్తున్నాడు.* వాళ్లకు పిల్లలు ఉండ
కూడదు.

22 "'మీరు నా శాసనాలన్నిటినీ, నా న్యాయ
నిర్ణయాలన్నిటినీ పాటించాలి,[d] వాటి ప్రకారం
జీవించాలి.[e] అలాచేస్తే, నేను మిమ్మల్ని ఏ దేశా
నికైతే తీసుకొస్తున్నానో ఆ దేశం మిమ్మల్ని కక్కి
వేయకుండా ఉంటుంది.[f] 23 నేను మీ ముందు
నుండి వెళ్లగొడుతున్న జనాల ఆచారాల ప్రకారం
మీరు నడుచుకోకూడదు;[g] ఎందుకంటే వాళ్లు
ఆ పనులన్నీ చేశారు, వాళ్లంటే నాకు చాలా
అసహ్యం.[h] 24 అందుకే నేను మీతో, "మీరు
వాళ్ల దేశాన్ని ఆస్తిగా పొందుతారు; పాలుతే
నెలు ప్రవహించే ఆ దేశాన్ని నేను మీకు
ఆస్తిగా ఇస్తాను.[i] నేను మీ దేవుడైన యెహోవాను,
మిమ్మల్ని ఆ జనాల నుండి వేరుచేసింది నేనే"[j]
అని చెప్పాను. 25 మీరు పవిత్రమైన జంతు
వును, అపవిత్రమైన జంతువును; పవిత్రమైన
పక్షిని, అపవిత్రమైన పక్షిని వేరుచేయాలి.[k] మీరు
అపవిత్రంగా ఎంచాలని నేను వేరుచేసిన ఒక
జంతువు వల్ల గానీ, పక్షి వల్ల గానీ, నేలమీద
పాకే దేని వల్ల గానీ మిమ్మల్ని మీరు అసహ్య
కరంగా తయారు చేసుకోకూడదు.[l] 26 మీరు
నాకు పవిత్రమైన ప్రజలుగా ఉండాలి, ఎందుకంటే
యెహోవానైన నేను పవిత్రుణ్ణి;[m] మిమ్మల్ని నా
సొత్తుగా చేసుకోవడానికి నేను మిమ్మల్ని ఇతర
జనాల నుండి వేరుచేస్తున్నాను.[n]

**20వ అధ్యా.**
a ద్వితీ 5:18, ద్వితీ 22:22, రోమా 7:3, 1కొ 6:9, 10
b లేవీ 18:8, ద్వితీ 27:20
c లేవీ 18:15, 29
d ఆది 19:5, లేవీ 18:22, న్యా 19:22, రోమా 1:26, 27, 1కొ 6:9, 10, యూదా 7
e లేవీ 18:17, ద్వితీ 27:23
f లేవీ 21:9
g నిర్గ 22:19, ద్వితీ 27:21
h లేవీ 18:23
i లేవీ 18:9, ద్వితీ 27:22

**2వ వరుస**
a లేవీ 18:12, 13
b లేవీ 18:14
c లేవీ 18:16, ద్వితీ 25:5
d ద్వితీ 5:1
e ప్రస 12:13
f లేవీ 18:26, 28
g లేవీ 18:3, 24, ద్వితీ 12:30
h ద్వితీ 9:5
i నిర్గ 3:17, నిర్గ 6:8, ద్వితీ 8:7-9, యెహె 20:6
j నిర్గ 19:5, నిర్గ 33:16, 1రా 8:53, 1పే 2:9
k లేవీ 11:46, 47, ద్వితీ 14:4-20
l లేవీ 11:43
m లేవీ 19:2, కీర్త 99:5, 1పే 1:15, 16, ప్రక 4:8
n ద్వితీ 7:6

**20:11, 17, 20, 21** *అక్ష., "మానాన్ని వెల్లడిచేశాడు." **20:11-13, 16** #అక్ష., "రక్తానికి." **20:14** *లేదా "అవమానకరమైన ప్రవర్తన; కామాతురత." **20:17** #లేదా "కొట్టివేయాలి."

**20:18** *లేదా "చంపేయాలి." **20:20** #లేదా "పెదనాన్న; మామ." **20:21** #అంటే, సహోదరుడు ఇంకా బ్రతికుండగానే.

27 “ ‘చనిపోయినవాళ్లను సంప్రదించే లేదా
భవిష్యత్తు చెప్పే* ఏ పురుషుడినైనా, స్త్రీనైనా
ఖచ్చితంగా చంపేయాలి.[a] ప్రజలు వాళ్లను
రాళ్లతో కొట్టి చంపాలి. వాళ్ల చావుకు# వాళ్లే
బాధ్యులు.’ ”

21 యెహోవా మోషేతో ఇంకా ఇలా
అన్నాడు: “నువ్వు యాజకులైన అహ
రోను కుమారులతో ఇలా చెప్పు: ‘తన ప్రజల్లో ఎవ
రైనా చనిపోతే యాజకుడు ఆ వ్యక్తి కోసం తనను
తాను మలినపర్చుకోకూడదు.[b] 2 కానీ చని
పోయిన వ్యక్తి తన సమీప రక్తసంబంధి అయితే,
ఆ వ్యక్తి కోసం, అంటే తల్లి కోసం, తండ్రి కోసం,
కుమారుడి కోసం, కూతురు కోసం, సహోద
రుడి కోసం తనను తాను మలినపర్చుకోవచ్చు.
3 అంతేకాదు, తన దగ్గర ఉంటున్న పెళ్లికాని*
సహోదరి కోసం అతను తనను తాను మలి
నపర్చుకోవచ్చు. 4 అయితే తన ప్రజల్లో ఒక
రికి భార్యగా ఉన్న స్త్రీ కోసం అతను తనను
తాను మలినపర్చుకోకూడదు, అపవిత్రపర్చుకో
కూడదు. 5 వాళ్లు తమ తలను బోడి చేసు
కోకూడదు,[c] తమ గడ్డం పక్కల్ని కత్తిరించుకో
కూడదు, తమ శరీరాన్ని కోసుకోకూడదు.[d]
6 వాళ్లు తమ దేవుని కోసం పవిత్రంగా
ఉండాలి,[e] వాళ్లు తమ దేవుని పేరును అపవిత్ర
పర్చకూడదు;[f] ఎందుకంటే వాళ్లు యెహోవాకు
అగ్నితో అర్పించే అర్పణల్ని, అంటే తమ దేవుని
రొట్టెను* అర్పిస్తున్నారు కాబట్టి వాళ్లు పవిత్రు
లుగా ఉండాలి.[g] 7 యాజకుడు వేశ్యను[h]
గానీ, కన్యాత్వం కోల్పోయిన స్త్రీని గానీ, విడాకు
లైన స్త్రీని గానీ పెళ్లి చేసుకోకూడదు.[i] ఎందు
కంటే అతను తన దేవుని దృష్టిలో పవిత్రుడు.
8 అతను నీ దేవుని రొట్టెను అర్పించే వ్యక్తి
కాబట్టి నువ్వు అతన్ని శుద్ధీకరించాలి.[j] అతను
నీ దృష్టిలో పవిత్రుడిగా ఉండాలి, ఎందుకంటే
మిమ్మల్ని పవిత్రపరుస్తున్న యెహోవానైన నేను
పవిత్రుణ్ణి.[k]

9 “ ‘ఒక యాజకుడి కూతురు వేశ్య అయ్యి
తనను తాను అపవిత్రపర్చుకుంటే ఆమె తన
తండ్రిని అపవిత్రపర్చినట్టే. ఆమెను మంటల్లో
కాల్చేయాలి.[a]

10 “ ‘యాజకులైన తన సహోదరుల మధ్య
ఎవరైతే ప్రధానయాజకుడిగా నియమించబడ
తాడో అంటే ఎవరి తలమీదైతే అభిషేక
తైలం పోయబడుతుందో,[b] ఎవరైతే ప్రత్యేకమైన
యాజక వస్త్రాలు వేసుకోవడానికి ప్రతిష్ఠించ
బడతారో*[c] అతను తన జుట్టును విరబోసు
కోకూడదు, తన వస్త్రాల్ని చింపుకోకూడదు.[d]
11 అతను చనిపోయిన ఏ వ్యక్తి* దగ్గరికీ వెళ్ల
కూడదు;[e] ఆఖరికి తన తండ్రి కోసం లేదా
తల్లి కోసం కూడా తనను తాను మలినపర్చుకో
కూడదు. 12 అతను పవిత్రమైన స్థలం నుండి
బయటికి వెళ్లకూడదు, తన దేవుని పవిత్రమైన
స్థలాన్ని అపవిత్రపర్చకూడదు.[f] ఎందుకంటే
సమర్పణకు సూచనగా ఉన్న తన దేవుని అభిషేక
తైలం[g] అతని మీద ఉంది. నేను యెహోవాను.

13 “ ‘అతను కన్యగా ఉన్న స్త్రీని పెళ్లి
చేసుకోవాలి.[h] 14 అతను విధవరాలిని గానీ,
విడాకులైన స్త్రీని గానీ, కన్యాత్వం కోల్పో
యిన స్త్రీని గానీ, వేశ్యను గానీ పెళ్లి చేసు
కోకూడదు; కానీ తన ప్రజల్లో నుండి ఒక
కన్యను పెళ్లి చేసుకోవాలి. 15 అతను తన
ప్రజల మధ్య తన సంతానాన్ని అపవిత్రపర్చు
కోకూడదు;[i] ఎందుకంటే నేను అతన్ని పవిత్రప
రుస్తున్న యెహోవాను.’ ”

16 యెహోవా మోషేతో ఇంకా ఇలా అన్నాడు:
17 “అహరోనుతో ఇలా చెప్పు: ‘తరతరాలపాటు
నీ సంతానంలో లోపం ఉన్న ఏ వ్యక్తీ తన దేవుని
రొట్టెను అర్పించడానికి రాకూడదు. 18 లోప
మున్న ఇలాంటివాళ్లు రొట్టెను అర్పించడానికి
రాకూడదు: గుడ్డివాడు, కుంటివాడు, ముక్కిడి
వాడు,* చాలా పొడవాటి కాలు లేదా చెయ్యి
ఉన్నవాడు, 19 కాలు లేదా చెయ్యి విరిగిన
వాడు, 20 గూనివాడు, మరగుజ్జువాడు,*
కంటి సమస్య ఉన్నవాడు, గజ్జి ఉన్నవాడు,

20:27 *లేదా “భవిష్యత్తు చెప్పే చెడ్డదూత పట్టిన.” #అక్ష., “రక్తానికి.” 21:3 *లేదా “కన్యయైన.” 21:6 *లేదా “ఆహారాన్ని.” ఇది బలుల్ని సూచిస్తోంది.

21:10 *లేదా “ఎవరి చేతులైతే అధికారంతో నింపబడతాయో.” 21:11 *లేదా “ప్రాణి.” పదకోశం చూడండి. 21:18 *లేదా “ముఖరూపం చెడినవాడు.” 21:20 *లేదా “బాగా బక్కచిక్కినవాడు” అయ్యుంటుంది.

**20వ అధ్యా.**
a నిర్గ 22:18; లేవీ 19:31; లేవీ 20:6; ద్వితీ 18:10-12; ప్రక 21:8

**21వ అధ్యా.**
b సం 19:14
c ద్వితీ 14:1
d లేవీ 19:27, 28
e నిర్గ 29:44
f లేవీ 18:21; లేవీ 19:12; లేవీ 22:32
g యెష 52:11; 1పే 1:15, 16
h లేవీ 19:29
i ద్వితీ 24:1; యెహె 44:22
j నిర్గ 28:41
k నిర్గ 28:36; లేవీ 11:45; లేవీ 20:7, 8

**2వ వరుస**
a లేవీ 20:14
b లేవీ 8:12
c నిర్గ 28:2; నిర్గ 29:29; లేవీ 16:32
d ఆది 37:34; లేవీ 10:6
e సం 6:7; సం 19:11, 14
f లేవీ 10:7
g లేవీ 8:12
h యెహె 44:22
i ఎజ్రా 9:2

తామర ఉన్నవాడు, వృషణాలు నలిగినవాడు.[a]
**21** యాజకుడైన అహరోను సంతానంలో లోప
మున్న ఏ పురుషుడూ యెహోవాకు అగ్నితో
అర్పించే అర్పణలు అర్పించడానికి రాకూడదు.
అతనికి లోపం ఉంది కాబట్టి అతను తన
దేవుని రొట్టెను అర్పించడానికి రాకూడదు.
**22** అతను తన దేవుని రొట్టెను అంటే అతి పవిత్ర
మైన వాటిని,[b] పవిత్రమైన వాటిని[c] తినొచ్చు.
**23** కానీ అతను తెర[d] దగ్గరికి, బలిపీఠం[e] దగ్గ
రికి రాకూడదు; ఎందుకంటే అతనికి లోపం
ఉంది; అతను నా పవిత్రమైన స్థలాన్ని[f] అపవిత్ర
పర్చకూడదు, ఎందుకంటే నేను వాళ్లను పవిత్రప
రుస్తున్న[g] యెహోవాను.' "

**24** కాబట్టి మోషే అహరోనుతో, అతని కుమా
రులతో, ఇశ్రాయేలీయులందరితో ఈ మాటలు
చెప్పాడు.

**22** యెహోవా మోషేతో ఇంకా ఇలా
అన్నాడు: **2** "ఇశ్రాయేలీయులు
తెచ్చే పవిత్రమైన అర్పణలతో వ్యవహరిస్తు
న్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని,* వాళ్లు నాకు
ప్రతిష్ఠించే# వాటి విషయంలో నా పవిత్రమైన
పేరును అపవిత్రపర్చకూడదని[h] నువ్వు అహరో
నుకు, అతని కుమారులకు చెప్పు.[i] నేను
యెహోవాను. **3** వాళ్లకు ఇలా చెప్పు: 'తర
తరాలపాటు మీ సంతానంలో అపవిత్రంగా ఉన్న
ఏ వ్యక్తయినా ఇశ్రాయేలీయులు యెహోవాకు
ప్రతిష్ఠించే పవిత్రమైన అర్పణల దగ్గరికి వస్తే,
అతను నా కళ్లముందు నుండి కొట్టివేయబ
డతాడు.*[j] నేను యెహోవాను. **4** అహరోను
సంతానంలో ఎవరికైనా కుష్ఠు[k] గానీ, స్రావం[l]
గానీ ఉంటే అతను పవిత్రుడయ్యే వరకు
పవిత్రమైన అర్పణల్లో దేన్నీ తినకూడదు.[m]
అంతేకాదు చనిపోయిన వ్యక్తిని* ముట్టుకో
వడం వల్ల అపవిత్రుడైన వ్యక్తిని ముట్టుకున్న
వాడు[n] గానీ, వీర్యస్ఖలనం వల్ల అపవిత్రు
డైన వ్యక్తి[o] గానీ, **5** అపవిత్రమైన పాకే ప్రాణిని
ముట్టుకున్నవాడు[p] గానీ, దేనివల్లనైనా అపవిత్రు
డైన వ్యక్తిని ముట్టుకున్నవాడు[q] గానీ పవిత్ర
మైన అర్పణల్లో దేన్నీ తినకూడదు. **6** వాటిలో
దేన్నైనా ముట్టుకునే వ్యక్తి సాయంత్రం వరకు
అపవిత్రుడిగా ఉంటాడు, పవిత్రమైన అర్ప
ణల్లో దేన్నీ అతను తినకూడదు. అతను నీళ్లతో
స్నానం చేయాలి.[a] **7** సూర్యుడు అస్తమించి
నప్పుడు అతను పవిత్రుడౌతాడు. తర్వాత అతను
పవిత్రమైన అర్పణలు తినొచ్చు, ఎందుకంటే అది
అతని ఆహారం.[b] **8** అంతేకాదు అతను చచ్చిన
జంతువును గానీ క్రూరమృగాలు చీల్చేసిన జంతు
వును గానీ తిని అపవిత్రుడు కాకూడదు.[c] నేను
యెహోవాను.

**9** " 'వాళ్లు నా ఆజ్ఞను పాటించాలి, ఎందుకంటే
వాళ్లు దాన్ని అతిక్రమించి, పవిత్రమైన అర్పణల్ని
అపవిత్రపరిస్తే పాపులౌతారు, దానివల్ల వాళ్లు
చనిపోవాల్సి వస్తుంది. నేను వాళ్లను పవిత్రప
రుస్తున్న యెహోవాను.

**10** " 'వేరేవాళ్లు* ఎవరూ పవిత్రమైన దేన్నీ
తినకూడదు.[d] యాజకుని ఇంటికి అతిథిగా
వచ్చిన ఏ పరదేశి గానీ కూలివాడు గానీ పవిత్ర
మైన దేన్నీ తినకూడదు. **11** కానీ యాజకుడు
తన సొంత డబ్బుతో కొనుక్కున్న వ్యక్తి దాన్ని
తినొచ్చు. అంతేకాదు, యాజకుని ఇంట్లో పుట్టిన
దాసులు కూడా అతను తినే ఆహారాన్ని తినొచ్చు.[e]
**12** ఒకవేళ యాజకుని కూతురు యాజకుడు
కాని* వ్యక్తిని పెళ్లి చేసుకుంటే, ప్రజలు కానుకగా
తెచ్చిన పవిత్రమైన అర్పణల్ని ఆమె తినకూడదు.
**13** కానీ యాజకుని కూతురు విధవరాలై లేదా
ఆమెకు విడాకులై, ఆమెకు పిల్లలు లేకపోతే,
ఆమె తన యౌవనంలో ఉన్నప్పుడు నివసించిన
తన తండ్రి ఇంటికి తిరిగొస్తే, ఆమె తన తండ్రి తినే
ఆహారాన్ని తినొచ్చు;[f] కానీ వేరేవాళ్లు* ఎవరూ
దాన్ని తినకూడదు.

**14** " 'ఒకవేళ ఎవరైనా పొరపాటున పవిత్ర
మైన దాన్ని తింటే, అతను దాని విలు
వలో ఐదోవంతును దానికి కలిపి ఆ పవిత్రమైన
అర్పణను యాజకునికి ఇవ్వాలి.[g] **15** ఇశ్రా
యేలీయులు యెహోవాకు కానుకగా తెచ్చే
పవిత్రమైన వాటిని యాజకులు అపవిత్రపర్చ

**21వ అధ్యా.**
a ద్వితీ 23:1
b లేవీ 2:10; లేవీ 6:14, 16; లేవీ 24:8, 9; సం 18:9
c లేవీ 22:10; సం 18:19
d నిర్గ 30:6
e నిర్గ 38:1
f నిర్గ 25:8
g నిర్గ 28:41

**22వ అధ్యా.**
h లేవీ 21:6
i నిర్గ 28:38; సం 18:32
j లేవీ 7:20
k లేవీ 13:2
l లేవీ 15:2
m లేవీ 14:2; లేవీ 15:13
n లేవీ 21:1; సం 19:11, 22
o లేవీ 15:16
p లేవీ 11:24, 43
q లేవీ 15:7, 19

**2వ వరుస**
a సం 19:6, 7
b సం 18:11
c నిర్గ 22:31; లేవీ 17:15; ద్వితీ 14:21
d నిర్గ 29:33
e సం 18:11
f లేవీ 10:14; సం 18:19
g లేవీ 5:15, 16

**22:2** *అక్ష., "తమను తాము వేరుగా ఉంచుకోవాలని." #లేదా "పవిత్రపర్చే." **22:3** *లేదా "చంపబడతాడు." **22:4** *లేదా "ప్రాణిని."

**22:10, 13** *లేదా "అపరిచితులు," అంటే, అహరోను వంశస్థులు కానివాళ్లు. **22:12** *లేదా "అపరిచితుడైన."

కూడదు.[a] **16** యాజకులు ప్రజల్ని ఆ పవిత్రమైన వాటిని తిననిస్తే, ఆ ప్రజలు దోషులై తమ మీదికి శిక్ష తెచ్చుకుంటారు; నేను వాళ్లను పవిత్రపరుస్తున్న యెహోవాను.’ ”

**17** యెహోవా మోషేతో ఇంకా ఇలా అన్నాడు: **18** “నువ్వు అహరోనుతో, అతని కుమారులతో, ఇశ్రాయేలీయులందరితో ఇలా చెప్పు: ‘ఒక ఇశ్రాయేలీయుడు గానీ ఇశ్రాయేలులో నివసిస్తున్న పరదేశి గానీ తన మొక్కుబడులు తీర్చుకోవడానికి లేదా స్వేచ్ఛార్పణ[b] అర్పించడానికి యెహోవాకు దహనబలిని[c] తీసుకురావాలనుకుంటే, **19** అతను దేవుని ఆమోదం పొందడానికి తన పశువుల్లో నుండి గానీ, గొర్రెల్లో నుండి గానీ, మేకల్లో నుండి గానీ ఏ లోపంలేని ఒక మగదాన్ని తీసుకురావాలి.[d] **20** లోపం ఉన్న దేన్నీ మీరు తీసుకురాకూడదు,[e] ఎందుకంటే దానివల్ల మీరు దేవుని ఆమోదాన్ని పొందలేరు.

**21** “ ‘ఒక వ్యక్తి తన మొక్కుబడి తీర్చుకోవడానికి లేదా స్వేచ్ఛార్పణ అర్పించడానికి యెహోవాకు సమాధానబలిని[f] తీసుకురావాలనుకుంటే, అతను దేవుని ఆమోదం పొందడానికి తన పశువుల్లో నుండి గానీ మందలో నుండి గానీ ఏ లోపంలేని జంతువును తీసుకురావాలి. దానిలో అసలు ఏ లోపమూ ఉండకూడదు. **22** బలి ఇచ్చే ఏ జంతువూ గుడ్డిది గానీ, ఎముకలు విరిగినది గానీ అయ్యుండకూడదు; దానికి గాటు గానీ, గడ్డ గానీ, గజ్జి గానీ, తామర గానీ ఉండకూడదు; మీరు వాటిలో దేన్నీ యెహోవా దగ్గరికి తీసుకురాకూడదు, అలాంటివాటిని యెహోవా కోసం బలిపీఠం మీద అర్పించకూడదు. **23** ఒక కాలు చాలా పొడవుగా లేదా చాలా పొట్టిగా ఉన్న ఎద్దును గానీ, గొర్రెను గానీ మీరు స్వేచ్ఛార్పణగా అర్పించవచ్చు. కానీ అలాంటి దాన్ని మొక్కుబడి అర్పణగా అర్పించకూడదు, దాన్ని దేవుడు ఆమోదించడు. **24** వృషణాలు పాడైన, చితికిపోయిన, పీకేసిన, కోసేసిన జంతువును మీరు యెహోవా దగ్గరికి తీసుకురాకూడదు, మీ దేశంలో అలాంటి జంతువుల్ని బలిగా అర్పించకూడదు. **25** మీ మధ్య ఉండే పరదేశి వాటిలో దేన్నైనా తీసుకొస్తే వాటిని మీరు దేవునికి ఆహారంగా అర్పించకూడదు, ఎందుకంటే అవి చెడిపోయినవి, లోపమున్నవి. దేవుడు వాటిని అంగీకరించడు, ఆమోదించడు.’ ”

**26** యెహోవా మోషేతో ఇంకా ఇలా అన్నాడు: **27** “ఒక దూడ గానీ, గొర్రెపిల్ల గానీ, మేక పిల్ల గానీ పుట్టినప్పుడు ఏడురోజుల పాటు అది దాని తల్లితో ఉంటుంది.[a] అయితే ఎనిమిదో రోజు నుండి దాన్ని యెహోవాకు అగ్నితో అర్పించే అర్పణగా అర్పించవచ్చు, ఆయన దాన్ని అంగీకరిస్తాడు, ఆమోదిస్తాడు. **28** ఆవును,* దాని పిల్లను; గొర్రెను, దాని పిల్లను ఒకే రోజున వధించకూడదు.[b]

**29** “మీరు యెహోవాకు కృతజ్ఞతార్పణను అర్పిస్తుంటే,[c] దేవుని ఆమోదం పొందే విధంగా దాన్ని అర్పించాలి. **30** మీరు దాన్ని అదే రోజున తినాలి. మరుసటి రోజు ఉదయం వరకు దానిలో ఏమీ మిగల్చకూడదు.[d] నేను యెహోవాను.

**31** “మీరు నా ఆజ్ఞల్ని పాటించాలి, వాటి ప్రకారం జీవించాలి.[e] నేను యెహోవాను. **32** మీరు నా పవిత్రమైన పేరును అపవిత్రపర్చకూడదు,[f] నేను ఇశ్రాయేలీయుల మధ్య పవిత్రపర్చబడాలి.[g] నేను మిమ్మల్ని పవిత్రపరుస్తున్న యెహోవాను.[h] **33** మీకు దేవునిగా ఉండడానికి ఐగుప్తు దేశం నుండి మిమ్మల్ని బయటికి తీసుకొస్తున్నది నేనే.[i] నేను యెహోవాను.”

**23** యెహోవా మోషేతో ఇంకా ఇలా అన్నాడు: **2** “నువ్వు ఇశ్రాయేలీయులతో ఇలా చెప్పు: ‘ఆయా కాలాల్లో మీరు చాటించాల్సిన యెహోవా పండుగలు[j] పవిత్రమైన సమావేశాలు. ఆయా కాలాల్లో మీరు ఆచరించాల్సిన నా పండుగలు ఇవి:

**3** “ ‘మీరు ఆరు రోజులు పనిచేయవచ్చు, కానీ ఏడో రోజు పూర్తి విశ్రాంతి రోజుగా ఉంటుంది,[k] అది పవిత్రమైన సమావేశ రోజు. ఆ రోజు మీరు ఎలాంటి పనీ చేయకూడదు. మీరు ఎక్కడ నివసించినా, దాన్ని యెహోవాకు విశ్రాంతి రోజుగా ఆచరించాలి.[l]

**4** “ ‘ఆయా కాలాల్లో యెహోవాకు ఆచరించాల్సిన పండుగలు, అంటే వాటివాటి నియమిత సమయాల్లో మీరు చాటించాల్సిన పవిత్రమైన

22:28 *అక్ష., “ఎద్దును.”

**22వ అధ్యా.**
a సం 18:32
b లేవీ 7:16; సం 15:3; ద్వితీ 12:5, 6
c సం 15:14, 16
d లేవీ 1:3; లేవీ 22:22
e ద్వితీ 15:19, 21; ద్వితీ 17:1; మలా 1:8; హెబ్రీ 9:14; 1పే 1:19
f లేవీ 3:1

**2వ వరుస**
a నిర్గ 22:30
b నిర్గ 23:19; ద్వితీ 22:6
c లేవీ 7:12
d లేవీ 7:15
e లేవీ 19:37; సం 15:40; ద్వితీ 4:40
f లేవీ 18:21; లేవీ 19:12
g లేవీ 10:3
h నిర్గ 19:5; లేవీ 20:8; లేవీ 21:8
i నిర్గ 6:7; లేవీ 11:45

**23వ అధ్యా.**
j నిర్గ 23:14; లేవీ 23:37; సం 10:10
k నిర్గ 16:30; నిర్గ 20:10; అపొ 15:21
l నెహె 13:22

సమావేశాలు ఇవి: **5** మొదటి నెల, 14వ రోజున,[a] సంధ్య వెలుగు సమయంలో* మీరు యెహోవాకు పస్కా పండుగ ఆచరించాలి.[b]

**6** “‘ఆ నెల 15వ రోజున మీరు యెహోవాకు పులవని రొట్టెల పండుగ ఆచరించాలి.[c] మీరు ఏడురోజుల పాటు పులవని రొట్టెలు తినాలి.[d] **7** మొదటి రోజు మీరు పవిత్రమైన సమావేశం జరుపుకుంటారు.[e] ఆ రోజు మీరు ఎలాంటి కష్టమైన పనీ చేయకూడదు. **8** ఏడురోజులు మీరు యెహోవాకు అగ్నితో అర్పించే అర్పణను తీసుకురావాలి. ఏడో రోజు పవిత్రమైన సమావేశం ఉంటుంది. ఆ రోజు మీరు ఎలాంటి కష్టమైన పనీ చేయకూడదు.’”

**9** యెహోవా మోషేతో ఇంకా ఇలా అన్నాడు: **10** “నువ్వు ఇశ్రాయేలీయులతో ఇలా చెప్పు: ‘నేను మీకు ఇస్తున్న దేశానికి మీరు వచ్చి అక్కడ కోత కోసిన తర్వాత, మీరు కోసిన మొదటి పంట లోని* ఒక పనను#[f] యాజకుని దగ్గరికి తీసుకురావాలి.[g] **11** అతను ఆ పనను యెహోవా ఎదుట ముందుకు, వెనుకకు కదిలిస్తాడు. అప్పుడు మీరు దేవుని ఆమోదం పొందుతారు. యాజకుడు విశ్రాంతి రోజు తర్వాతి రోజున దాన్ని అలా కదిలించాలి. **12** అతను మీ కోసం పనను కదిలించిన రోజు మీరు ఏ లోపంలేని ఏడాది పొట్టేలును యెహోవాకు దహనబలిగా అర్పించాలి. **13** దానితోపాటు ధాన్యార్పణగా ఈఫాలో రెండు పదోవంతుల* మెత్తని పిండిని నూనె కలిపి తీసుకురావాలి, అది యెహోవాకు అగ్నితో అర్పించే అర్పణ, ఇంపైన# సువాసన. అలాగే హిన్‌లో△ నాలుగో వంతు ద్రాక్షారసాన్ని పానీయార్పణగా తీసుకురావాలి. **14** ఆ రోజు వరకు, అంటే మీ దేవుని అర్పణను తీసుకొచ్చే రోజు వరకు మీరు కొత్త ధాన్యాన్ని గానీ, వేయించిన ధాన్యాన్ని గానీ తినకూడదు, లేదా కొత్త ధాన్యంతో రొట్టెలు చేసుకొని తినకూడదు. మీరు ఎక్కడ నివసించినా, తరతరాలు పాటించాల్సిన శాశ్వత శాసనం ఇది.

**15** “‘విశ్రాంతి రోజు తర్వాతి రోజు నుండి, అంటే అల్లాడించే అర్పణ కోసం మీరు పనను తీసుకొచ్చిన రోజు నుండి ఏడు విశ్రాంతి రోజుల్ని లెక్కించాలి.[a] ఏడు పూర్తి వారాల్ని లెక్కించాలి. **16** ఏడో విశ్రాంతి రోజు తర్వాతి రోజు వరకు మొత్తం 50 రోజుల్ని[b] మీరు లెక్కించాలి, తర్వాత మీరు యెహోవాకు కొత్త ధాన్యార్పణను తీసుకురావాలి.[c] **17** మీరు మీ నివాస స్థలాల నుండి రెండు రొట్టెల్ని అల్లాడించే అర్పణగా తీసుకురావాలి. ఈఫాలో రెండు పదోవంతుల* మెత్తని పిండితో ఆ రొట్టెల్ని చేయాలి. మీరు వాటిని పులుపు కలిపి తయారుచేయాలి,[d] అది మొదట పండిన పంట నుండి యెహోవాకు ఇచ్చే అర్పణగా ఉంటుంది.[e] **18** ఆ రొట్టెలతో పాటు ఏ లోపంలేని ఏడు ఏడాది మగ గొర్రెపిల్లల్ని, ఒక కోడెదూడను, రెండు పొట్టేళ్లను మీరు తీసుకురావాలి.[f] ధాన్యార్పణ, పానీయార్పణలతో పాటు అవి యెహోవాకు దహనబలిగా ఉంటాయి, అది యెహోవాకు అగ్నితో అర్పించే అర్పణ, ఇంపైన# సువాసన. **19** మీరు పాపపరిహారార్థ బలిగా ఒక మేకపిల్లను,[g] సమాధాన బలిగా[h] రెండు ఏడాది మగ గొర్రెపిల్లల్ని అర్పించాలి. **20** మొదట పండిన పంటతో తయారుచేసిన రొట్టెలతో పాటు యాజకుడు ఆ రెండు మగ గొర్రెపిల్లల్ని యెహోవాకు అల్లాడించే అర్పణగా ముందుకు, వెనుకకు కదిలిస్తాడు. అవి యెహోవాకు అతి పవిత్రమైనవిగా ఉంటాయి, అవి యాజకునికి చెందుతాయి.[i] **21** ఆ రోజున ఒక పవిత్రమైన సమావేశం జరుగుతుందని మీరు చాటింపు వేస్తారు.[j] ఆ రోజు మీరు ఏ కష్టమైన పనీ చేయకూడదు. మీరు ఎక్కడ నివసించినా, తరతరాలు పాటించాల్సిన శాశ్వత శాసనం ఇది.

**22** “‘మీరు మీ పంటను కోస్తున్నప్పుడు, మీ పొలాల్ని గట్టుదాకా కోయకూడదు, అంతేకాదు మీరు మీ పంటలో పరిగెను ఏరుకోకూడదు.[k]

**23వ అధ్యా.**
a సం 9:2, 3; సం 28:16
b నిర్గ 12:3, 6; ద్వితీ 16:1; 1కొ 5:7
c సం 28:17; 1కొ 5:8
d నిర్గ 12:15; నిర్గ 13:6; నిర్గ 34:18
e నిర్గ 12:16
f 1కొ 15:20, 23
g సం 18:8, 12; సామె 3:9; యెహె 44:30

**2వ వరుస**
a నిర్గ 34:22; ద్వితీ 16:9, 10
b అపో 2:1
c సం 28:26-31; ద్వితీ 16:16
d లేవీ 7:11, 13
e నిర్గ 23:16; నిర్గ 34:22
f సం 28:26, 27
g లేవీ 4:23
h లేవీ 3:1
i లేవీ 7:34; లేవీ 10:14; సం 18:9; ద్వితీ 18:4; 1కొ 9:13
j సం 10:10
k లేవీ 19:9; ద్వితీ 24:19; రూతు 2:2, 3

**23:5** *అక్ష., “రెండు సాయంత్రాల మధ్య.” సూర్యుడు అస్తమించిన తర్వాత చీకటి పడడానికి ముందు ఉండే సమయాన్ని సూచిస్తుందని స్పష్టమౌతోంది. **23:10** *లేదా “ప్రథమఫలాల్లోని.” #లేదా “ధాన్యపు వెన్నుల కట్టను.” **23:13, 17** *అప్పట్లో ఈఫాలో రెండు పదోవంతులు 4.4 లీటర్లతో (2.6 కిలోలతో) సమానం. అనుబంధం B14 చూడండి. **23:13, 18** #లేదా “శాంతపర్చే.” **23:13** △అప్పట్లో ఒక హిన్ 3.67 లీటర్లతో సమానం. అనుబంధం B14 చూడండి.

పేదవాళ్ల* కోసం, పరదేశుల[a] కోసం వాటిని
వదిలేయాలి.[b] నేను మీ దేవుడైన యెహోవాను.’”
**23** యెహోవా మోషేతో ఇంకా ఇలా అన్నాడు:
**24** “నువ్వు ఇశ్రాయేలీయులతో ఇలా చెప్పు:
‘ఏడో నెల, మొదటి రోజున మీరు పూర్తిగా
విశ్రాంతి తీసుకోవాలి; అది పవిత్రమైన సమా
వేశ రోజని మీరు గుర్తుచేసుకోవడానికి ఆ
రోజున బాకా శబ్దంతో చాటింపు వేయబడు
తుంది.[c] **25** మీరు ఆ రోజు కష్టమైన ఏ పనీ
చేయకూడదు; ఆ రోజు మీరు యెహోవాకు
అగ్నితో అర్పించే అర్పణను తీసుకొస్తారు.’ ”
**26** యెహోవా మోషేతో ఇంకా ఇలా అన్నాడు:
**27** “ఏడో నెల, పదో రోజు ప్రాయశ్చిత్త
రోజుగా ఉంటుంది.[d] ఆ రోజు మీరు పవిత్ర
మైన సమావేశం జరుపుకోవాలి, మీ పాపాల
విషయంలో దుఃఖాన్ని వ్యక్తం చేయాలి,*[e] అలాగే
యెహోవాకు అగ్నితో అర్పించే అర్పణను తీసు
కురావాలి. **28** ఆ రోజు మీరు ఎలాంటి
పనీ చేయకూడదు, ఎందుకంటే అది ప్రాయశ్చిత్త
రోజు, ఆ రోజున మీ దేవుడైన యెహోవా
ముందు మీకోసం ప్రాయశ్చిత్తం చేయబడుతుంది.[f]
**29** ఆ రోజు ఎవరైనా తన పాపాల విషయంలో
దుఃఖాన్ని వ్యక్తం చేయకపోతే,* అతను తన
ప్రజల్లో నుండి కొట్టివేయబడతాడు.#[g] **30** ఆ
రోజు ఏ పనైనా చేసే ప్రతీ వ్యక్తిని తన ప్రజల్లో ఉండ
కుండా నాశనం చేస్తాను. **31** ఆ రోజు మీరు
ఏ పనీ చేయకూడదు. మీరు ఎక్కడ నివసించినా,
తరతరాలు పాటించాల్సిన శాశ్వత శాసనం ఇది.
**32** అది మీకు పూర్తి విశ్రాంతి రోజుగా ఉంటుంది.
ఆ నెల తొమ్మిదో రోజు సాయంత్రం మీరు మీ
పాపాల విషయంలో దుఃఖాన్ని వ్యక్తం చేస్తారు.[h] ఆ
రోజు సాయంత్రం నుండి మరుసటి రోజు
సాయంత్రం వరకు మీరు విశ్రాంతి రోజును ఆచ
రించాలి.”
**33** యెహోవా మోషేతో ఇంకా ఇలా అన్నాడు:
**34** “నువ్వు ఇశ్రాయేలీయులతో ఇలా చెప్పు:
‘ఏడో నెల, 15వ రోజు నుండి ఏడురోజుల పాటు
మీరు యెహోవాకు పర్ణశాలల* పండుగను ఆచ
రించాలి.[a] **35** మొదటి రోజున మీరు పవిత్ర
మైన సమావేశం జరుపుకోవాలి; ఆ రోజు మీరు
కష్టమైన ఏ పనీ చేయకూడదు. **36** ఏడురో
జులు మీరు యెహోవాకు అగ్నితో అర్పించే
అర్పణను తీసుకురావాలి. ఎనిమిదో రోజు
మీరు పవిత్రమైన సమావేశం జరుపుకోవాలి,[b]
యెహోవాకు అగ్నితో అర్పించే అర్పణను తీసుకు
రావాలి. అది ప్రత్యేక సమావేశ రోజు. ఆ రోజు
మీరు కష్టమైన ఏ పనీ చేయకూడదు.
**37** “‘ఇవి ఆయా కాలాల్లో పవిత్రమైన
సమావేశాలుగా[c] మీరు చాటించాల్సిన యెహోవా
పండుగలు.[d] ఆ పండుగల్లో మీరు యెహోవాకు
అగ్నితో అర్పించే అర్పణగా వీటిని తీసుకురా
వాలి: ఏ రోజుకు కావాల్సిన విధంగా ఆ
రోజుకు దహనబలి,[e] దానితోపాటు ఇచ్చే
ధాన్యార్పణ,[f] పానీయార్పణ.[g] **38** యెహోవా
విశ్రాంతి రోజుల్లో[h] మీరు అర్పించే అర్పణలకు,
అలాగే మీ కానుకలకు,[i] మొక్కుబడి అర్పణ
లకు,[j] మీ స్వేచ్ఛార్పణలకు[k] అదనంగా వాటిని
యెహోవాకు అర్పించాలి. **39** అయితే ఏడో
నెల, 15వ రోజున పంటను సమకూర్చుకు
న్నప్పుడు మీరు ఏడురోజులు యెహోవాకు
పండుగ జరుపుకోవాలి.[l] మొదటి రోజున, ఎని
మిదో రోజున పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలి.[m]
**40** మొదటి రోజున మీరు శ్రేష్ఠమైన ఫలాల్ని,
ఖర్జూర మట్టల్ని,[n] ఆకులున్న కొమ్మల్ని, లోయ
లోని* నిరవంజి చెట్ల కొమ్మల్ని తీసుకురావాలి.
మీరు ఏడురోజుల పాటు[o] మీ దేవుడైన యెహోవా
ముందు సంతోషిస్తారు.[p] **41** ప్రతీ సంవత్సరం
ఏడురోజుల పాటు మీరు దాన్ని యెహోవాకు
పండుగగా జరుపుకుంటారు.[q] మీరు దాన్ని ఏడో
నెలలో జరుపుకోవాలి, ఇది మీరు తరతరాలు
పాటించాల్సిన శాశ్వత శాసనం. **42** మీరు
ఏడురోజుల పాటు పర్ణశాలల్లో నివసించాలి.[r]
ఇశ్రాయేలీయులందరూ పర్ణశాలల్లో నివసిం
చాలి. **43** దానివల్ల, ఐగుప్తు దేశం నుండి నేను
ఇశ్రాయేలీయుల్ని బయటికి తీసుకొస్తున్నప్పుడు

**23:22** *లేదా “కష్టాల్లో ఉన్నవాళ్ల.” **23:27** *లేదా “మిమ్మల్ని మీరు బాధించుకోవాలి.” సాధారణంగా ఇది ఉపవాసం ఉండడంతో పాటు, కొన్నిటిని త్యాగం చేయడాన్ని సూచిస్తుందని అర్థమౌతోంది. **23:29** *లేదా “ఉపవాసం ఉండకపోతే” అయ్యుంటుంది. #లేదా “చంపబడతాడు.”

**23:34** *లేదా “తాత్కాలిక ఆశ్రయాల.” **23:40** *లేదా “వాగు దగ్గరి.”

**23వ అధ్యా.**
- a లేవీ 19:33
- b యెష 58:7
- c సం 10:10
- d నిర్గ 30:10
- e సం 29:7
- f లేవీ 16:34; హెబ్రీ 9:12, 24-26; హెబ్రీ 10:10; 1యో 2:1, 2
- g సం 9:13; సం 15:30
- h లేవీ 16:29-31; సం 29:7

**2వ వరుస**
- a నిర్గ 23:16; సం 29:12; ద్వితీ 16:13; ఎజ్రా 3:4; నెహె 8:14-18; యోహా 7:2
- b నెహె 8:18
- c సం 28:26; సం 29:7
- d నిర్గ 23:14; ద్వితీ 16:16
- e లేవీ 1:3
- f లేవీ 2:1, 11
- g సం 15:5; సం 28:6, 7
- h నిర్గ 16:23; నిర్గ 31:13
- i నిర్గ 28:38; సం 18:29
- j ద్వితీ 12:11
- k సం 29:39; ద్వితీ 12:6; 1దిన 29:9; 2ది 35:8; ఎజ్రా 2:68
- l ద్వితీ 16:13
- m సం 29:12
- n నెహె 8:15; ప్రక 7:9
- o ద్వితీ 16:15
- p నెహె 8:10
- q సం 29:12
- r ద్వితీ 31:10, 11

వాళ్లను పర్ణశాలల్లో నివసింపజేశానని[a] మీ భావి తరాలవాళ్లు తెలుసుకోగలుగుతారు.[b] నేను మీ దేవుడైన యెహోవాను.’ ”

**44** కాబట్టి మోషే, ఆయా కాలాల్లో యెహోవా కోసం జరుపుకోవాల్సిన పండుగల గురించి ఇశ్రాయేలీయులకు చెప్పాడు.

**24** యెహోవా మోషేతో ఇంకా ఇలా అన్నాడు: **2** “దీపాలు ఎప్పుడూ వెలుగుతూ ఉండేలా వాటికోసం స్వచ్ఛమైన, దంచి తీసిన ఒలీవ నూనెను నీ దగ్గరికి తీసుకురమ్మని ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించు.[c] **3** ప్రత్యక్ష గుడారంలో సాక్ష్యపు మందసం తెర బయట, ఆ దీపాలు సాయంత్రం నుండి ఉదయం వరకు యెహోవా ముందు ఎప్పుడూ మండుతూ ఉండేలా అహరోను చూసుకోవాలి. ఇది మీరు తరతరాలపాటు పాటించాల్సిన శాశ్వత శాసనం. **4** అతను, స్వచ్ఛమైన బంగారంతో చేసిన దీపస్తంభం[d] మీద యెహోవా ముందు ఎప్పుడూ దీపాల్ని చక్కబెట్టాలి.

**5** “నువ్వు మెత్తని పిండి తీసుకొని, దానితో 12 భక్ష్యాలు* చేయాలి. ఒక్కో భక్ష్యాన్ని ఈఫాలో రెండు పదోవంతుల# పిండితో చేయాలి. **6** స్వచ్ఛమైన బంగారంతో చేసిన బల్ల మీద యెహోవా ముందు[e] వాటిని రెండు వరుసల్లో పెట్టాలి, ఒక్కో వరుసలో ఆరు ఉండాలి.[f] **7** నువ్వు ప్రతీ వరుస మీద స్వచ్ఛమైన సాంబ్రాణిని పెట్టాలి; అది రొట్టె కోసం జ్ఞాపకార్థ* భాగంగా పనిచేస్తుంది,[g] అది యెహోవాకు అగ్నితో అర్పించే అర్పణ. **8** అతను క్రమం తప్పకుండా ప్రతీ విశ్రాంతి రోజున వాటిని యెహోవా ముందు ఏర్పాటు చేయాలి.[h] ఇది ఇశ్రాయేలీయులకు, నాకు మధ్య ఉన్న శాశ్వత ఒప్పందం. **9** అవి అహరోనుకు, అతని కుమారులకు చెందుతాయి,[i] వాళ్లు వాటిని ఒక పవిత్రమైన చోట తింటారు;[j] ఎందుకంటే అవి యాజకునికి అతి పవిత్రమైనవి, అవి యెహోవాకు అగ్నితో అర్పించే అర్పణల్లో నుండి తీసుకున్నవి. ఇది శాశ్వత శాసనం.”

**10** ఇశ్రాయేలీయుల మధ్య, ఒక ఐగుప్తీయునికీ[a] ఇశ్రాయేలు స్త్రీకీ పుట్టినవాడు ఒకడు ఉన్నాడు. అతనూ, పాలెంలో ఉన్న ఇంకో ఇశ్రాయేలీయుడూ పోట్లాడుకున్నారు. **11** అప్పుడు ఆ ఇశ్రాయేలు స్త్రీ కుమారుడు ఆ పేరును* దూషిస్తూ, దాన్ని శపించడం మొదలుపెట్టాడు.[b] దాంతో వాళ్లు అతన్ని మోషే దగ్గరికి తీసుకొచ్చారు.[c] అతని తల్లి పేరు షెలోమీతు, ఆమె దాను గోత్రానికి చెందిన దిబ్రీ కూతురు. **12** యెహోవా నిర్ణయం ఏమిటో తమకు స్పష్టమయ్యే వరకు వాళ్లు అతన్ని కాపలాలో ఉంచారు.[d]

**13** అప్పుడు యెహోవా మోషేతో ఇలా చెప్పాడు: **14** “అలా శపించినవాణ్ణి పాలెం బయటికి తీసుకురండి. అతను శపించడాన్ని విన్న వాళ్లంతా అతని తలమీద చేతులు ఉంచాలి. ఆ తర్వాత ఇశ్రాయేలు సమాజమంతా అతన్ని రాళ్లతో కొట్టి చంపాలి.[e] **15** నువ్వు ఇశ్రాయేలీయులతో ఇలా చెప్పాలి: ‘ఎవరైనా తన దేవుణ్ణి శపిస్తే, అతను తన పాపానికి శిక్ష పొందుతాడు. **16** కాబట్టి యెహోవా పేరును దూషించినవాణ్ణి ఖచ్చితంగా చంపేయాలి.[f] ఇశ్రాయేలు సమాజమంతా అతన్ని రాళ్లతో కొట్టి చంపాలి. ఇశ్రాయేలీయుడైనా, పరదేశైనా ఆ పేరును దూషిస్తే, అతన్ని చంపేయాలి.

**17** “ ‘ఒక వ్యక్తి ఇంకో వ్యక్తి ప్రాణం తీస్తే,* అతన్ని ఖచ్చితంగా చంపేయాలి.[g] **18** ఎవరైనా ఒక సాధుజంతువును కొట్టి చంపితే,* అతను నష్టపరిహారంగా ప్రాణానికి ప్రాణం చెల్లించాలి. **19** ఎవరైనా సాటిమనిషిని గాయపరిస్తే, అతను చేసినట్టే అతనికీ చేయాలి.[h] **20** ఎముకకు ఎముక, కంటికి కన్ను, పంటికి పన్ను, అలా అతను ఎలాంటి గాయం చేస్తే అలాంటి గాయమే అతనికి చేయాలి.[i] **21** ఒక జంతువును కొట్టి చంపే వ్యక్తి దానికి నష్టపరిహారం చెల్లించాలి;[j] కానీ మనిషిని కొట్టి చంపే వ్యక్తిని చంపేయాలి.[k]

**23వ అధ్యా.**
- a నిర్గ 12:37, 38; సం 24:5
- b ద్వితీ 31:13; కీర్త 78:6

**24వ అధ్యా.**
- c నిర్గ 27:20, 21; సం 8:2
- d నిర్గ 25:31; నిర్గ 39:33, 37; హెబ్రీ 9:2
- e నిర్గ 25:23, 24; 1రా 7:48
- f నిర్గ 40:22, 23; 1స 21:4; మార్కు 2:25, 26
- g లేవీ 2:2; లేవీ 6:15
- h సం 4:7; 1ది 9:32; 2ది 2:4
- i లేవీ 22:10; 1స 21:4, 6; మత్త 12:3, 4; లూకా 6:3, 4
- j లేవీ 6:14, 16

**2వ వరుస**
- a నిర్గ 12:38; సం 11:4
- b నిర్గ 20:7; నిర్గ 22:28; లేవీ 19:12
- c నిర్గ 18:22
- d నిర్గ 18:15, 16; సం 15:32, 34
- e సం 15:32, 35; ద్వితీ 17:7
- f ద్వితీ 5:11
- g ఆది 9:6; నిర్గ 21:12; సం 35:31; ద్వితీ 19:11-13
- h నిర్గ 21:23, 24
- i ద్వితీ 19:21; మత్త 5:38
- j నిర్గ 22:1
- k ఆది 9:6; నిర్గ 21:12

---

**24:5** *వడ ఆకారంలో ఉన్న రొట్టెలు. #అప్పట్లో ఈఫాలో రెండు పదోవంతులు 4.4 లీటర్లతో (2.6 కిలోలతో) సమానం. అనుబంధం B14 చూడండి. **24:7** *లేదా “ప్రాతినిధ్య.”

**24:11** *15, 16 వచనాలు సూచిస్తున్నట్టు, ఇది యెహోవా పేరు. **24:17, 18** *లేదా “చచ్చిపోయేలా కొడితే.”

**22** “ ‘పరదేశికైనా, ఇశ్రాయేలీయునికైనా ఒకే
న్యాయనిర్ణయం వర్తిస్తుంది,[a] ఎందుకంటే నేను
మీ దేవుడైన యెహోవాను.’ ”

**23** తర్వాత మోషే ఇశ్రాయేలీయులతో
మాట్లాడాడు. వాళ్లు దేవుని పేరును శపించిన
వాణ్ణి పాలెం బయటికి తీసుకొచ్చి, రాళ్లతో కొట్టి
చంపారు.[b] అలా, ఇశ్రాయేలీయులు యెహోవా
మోషేకు ఆజ్ఞాపించినట్టే చేశారు.

**25** సీనాయి పర్వతం మీద యెహోవా
మోషేతో ఇంకా ఇలా అన్నాడు:
**2** “నువ్వు ఇశ్రాయేలీయులతో ఇలా చెప్పు:
‘నేను మీకు ఇస్తున్న దేశానికి మీరు వచ్చి
నప్పుడు,[c] విశ్రాంతి గురించి యెహోవా ఇచ్చిన
నియమాన్ని పాటించాలి, దేశంలో మీరు పంట
పండించకూడదు.[d] **3** ఆరు సంవత్సరాలు
మీరు మీ పొలంలో విత్తనాలు విత్తాలి, మీ
ద్రాక్షతోటలోని తీగల్ని కత్తిరించాలి. అలా
మీరు మీ పంటను సమకూర్చుకుంటారు.[e]
**4** కానీ ఏడో సంవత్సరం, విశ్రాంతి గురించి
యెహోవా ఇచ్చిన నియమాన్ని పాటిస్తూ మీరు
మీ భూమికి పూర్తి విశ్రాంతిని ఇవ్వాలి. మీరు
మీ పొలంలో విత్తనాలు విత్తకూడదు, మీ ద్రాక్ష
తోటలోని తీగల్ని కత్తిరించకూడదు. **5** కోత
కోసిన తర్వాత మిగిలిన ధాన్యం వల్ల దానంత
టదే పండిన పంటను మీరు కోయకూడదు, కత్తిరిం
చకుండా వదిలేసిన మీ ద్రాక్షతోట నుండి
ద్రాక్షల్ని సమకూర్చుకోకూడదు. ఒక సంవత్సరం
పాటు భూమికి పూర్తి విశ్రాంతిని ఇవ్వాలి.
**6** అయితే, ఆ విశ్రాంతి కాలంలో దేశంలో
దానంతటదే పండిన ఆహారాన్ని మీరు తినవచ్చు;
నువ్వు, నీ దాసులు, దాసురాళ్లు, నీ కూలివాళ్లు,
నీతో ఉంటున్న పరదేశులు దాన్ని తినవచ్చు.
**7** అలాగే నీ దేశంలోని సాధు జంతువులు, అడవి
జంతువులు కూడా దాన్ని తినవచ్చు. భూమిలో
పండిన ప్రతీది మీరు తినవచ్చు.

**8** “ ‘మీరు ఏడు విశ్రాంతి సంవత్సరాల్ని లెక్కిం
చాలి, అంటే ఏడుసార్లు ఏడు సంవత్సరాల్ని
లెక్కించాలి; అలా ఏడు విశ్రాంతి సంవత్స
రాల్ని లెక్కిస్తే మొత్తం 49 సంవత్సరాలు అవు
తుంది. **9** తర్వాత ఏడో నెల, పదో రోజున
మీరు గట్టిగా బూర* శబ్దం చేయాలి; ప్రాయశ్చిత్త
రోజున,[a] మీరు మీ దేశమంతటా వినిపిం
చేలా బూర శబ్దం చేయించాలి. **10** మీరు 50వ
సంవత్సరాన్ని పవిత్రపర్చాలి, దేశంలోని నివాసు
లందరికీ విడుదలను ప్రకటించాలి.[b] అది మీకు
సునాద సంవత్సరంగా* ఉంటుంది. మీలో ప్రతీ
ఒక్కరు మీ స్వాస్థ్యాన్ని తిరిగి పొందుతారు, మీలో
ప్రతీ ఒక్కరు మీ కుటుంబం దగ్గరికి తిరిగెళ్లాలి.[c]
**11** అలా 50వ సంవత్సరం మీకు సునాద
సంవత్సరం అవుతుంది. ఆ సంవత్సరం మీరు
విత్తనాలు విత్తరు, కోత కోసిన తర్వాత మిగి
లిన ధాన్యం వల్ల దానంతటదే పండిన పంటను
కోయరు, కత్తిరించకుండా వదిలేసిన మీ ద్రాక్షతోట
నుండి ద్రాక్షల్ని సమకూర్చుకోరు.[d] **12** ఎందు
కంటే అది సునాద సంవత్సరం. అది మీకు
పవిత్రమైనదిగా ఉండాలి. భూమిలో దానంతటదే
పండిన పంటను మాత్రం మీరు తినవచ్చు.[e]

**13** “ ‘సునాద సంవత్సరంలో మీలో ప్రతీ
ఒక్కరు మీ స్వాస్థ్యం దగ్గరికి తిరిగెళ్లాలి.[f]
**14** నువ్వు నీ సాటిమనిషికి ఏమైనా అమ్మాల
నుకుంటే లేదా అతని దగ్గర ఏమైనా కొనాల
నుకుంటే, మీరు ఒకరినొకరు దోచుకోకూడదు.[g]
**15** నువ్వు నీ సాటిమనిషి దగ్గర భూమిని
కొనేటప్పుడు సునాద సంవత్సరం తర్వాత గడి
చిన సంవత్సరాల్ని లెక్కలోకి తీసుకోవాలి.
అతను, పంట వేయడానికి మిగిలి ఉన్న
సంవత్సరాల్ని లెక్కలోకి తీసుకొని దాన్ని నీకు
అమ్మాలి.[h] **16** ఒకవేళ చాలా సంవత్సరాలు
మిగిలివుంటే, అతను దాని వెలను పెంచ
వచ్చు, కానీ కొన్ని సంవత్సరాలే మిగిలివుంటే
అతను దాని వెలను తగ్గించాలి. ఎందుకంటే
అతను ఆ భూమిలో పండే పంటల్ని నీకు
అమ్ముతున్నాడు. **17** మీలో ఎవ్వరూ సాటిమ
నిషిని దోచుకోకూడదు,[i] నువ్వు నీ దేవు
నికి భయపడుతూ ఉండాలి,[j] ఎందుకంటే నేను
మీ దేవుడైన యెహోవాను.[k] **18** నా శాస
నాల్ని, నా న్యాయనిర్ణయాల్ని పాటించడం
ద్వారా మీరు దేశంలో సురక్షితంగా నివసిస్తారు.[l]
**19** భూమి దాని ఫలాల్ని ఇస్తుంది,[m] మీరు

25:9 *అక్ష., “కొమ్ము.” 25:10 *పదకోశం చూడండి.

**24వ అధ్యా.**
a నిర్గ 12:49; లేవీ 17:10; లేవీ 19:34; సం 9:14; సం 15:16
b సం 15:33, 36; ద్వితీ 17:7

**25వ అధ్యా.**
c ఆది 15:16
d లేవీ 26:34; 2ది 36:20, 21
e నిర్గ 23:10, 11

**2వ వరుస**
a లేవీ 16:30; లేవీ 23:27, 28
b యెష 61:1, 2; లూకా 4:18, 19; రోమా 8:20, 21
c లేవీ 27:24; సం 36:4; ద్వితీ 15:1
d లేవీ 25:5
e నిర్గ 23:11; లేవీ 25:6
f లేవీ 25:29, 30; లేవీ 27:24
g 1స 12:3; సామె 14:31
h లేవీ 27:18
i లేవీ 19:13; సామె 22:22
j లేవీ 25:43; సామె 1:7; సామె 8:13
k యెష 33:22
l ద్వితీ 12:10; కీర్త 4:8; సామె 1:33
m కీర్త 67:6

కడుపునిండా తింటారు, దేశంలో సురక్షితంగా
నివసిస్తారు.[a]
**20** “‘“మేము విత్తనాలు విత్తకుండా, మా
పంటను సమకూర్చుకోకుండా ఉంటే ఏడో
సంవత్సరంలో ఏమి తింటాం?” అని మీరు అంటా
రేమో.[b] **21** నేను ఆరో సంవత్సరంలో మీ
మీదికి నా దీవెనను పంపిస్తాను, అప్పుడు భూమి
మూడు సంవత్సరాలకు సరిపోయే పంటను
ఇస్తుంది.[c] **22** మీరు ఎనిమిదో సంవత్సరంలో
విత్తనాలు విత్తుతారు, తొమ్మిదో సంవత్సరం
వరకు పాత పంటనే తింటారు. కొత్త పంట చేతికి
వచ్చే వరకు మీరు పాత పంటనే తింటారు.
**23** “‘మీరు భూమిని శాశ్వతంగా అమ్మకూ
డదు,[d] ఎందుకంటే భూమి నాది.[e] మీరు నా
దృష్టిలో పరదేశులు, వలసదారులు.[f] **24** మీరు
స్వాస్థ్యంగా పొందే దేశమంతట్లో, భూమిని తిరిగి
కొనే హక్కును మీరు కల్పించాలి.
**25** “‘నీ సహోదరుడు పేదవాడై, తన
స్వాస్థ్యంలో కొంత అమ్ముకోవాల్సి వస్తే, అతని
దగ్గరి బంధువుల్లో దాన్ని తిరిగి కొనగల హక్కు
ఉన్న వ్యక్తి వచ్చి తన సహోదరుడు అమ్మిన
దాన్ని తిరిగి కొనాలి.[g] **26** అయితే ఎవరికైనా
దాన్ని తిరిగి కొనగల దగ్గరి బంధువులు లేకపోతే,
అతనే దాన్ని తిరిగి కొనేంత స్తోమత సంపాదిం
చుకుంటే, **27** అతను దాన్ని అమ్మిన తర్వాత
గడిచిన సంవత్సరాల వెలను లెక్క కట్టి, మిగిలిన
డబ్బును దాన్ని కొన్న వ్యక్తికి ఇవ్వాలి. తర్వాత
అతను తన స్వాస్థ్యం దగ్గరికి తిరిగెళ్లవచ్చు.[h]
**28** “‘అయితే కొన్న వ్యక్తి నుండి దాన్ని విడి
పించే స్తోమత అతనికి లేకపోతే, సునాద
సంవత్సరం వరకు అది దాన్ని కొన్న వ్యక్తి దగ్గరే
ఉంటుంది;[i] సునాద సంవత్సరంలో అది అతనికి
తిరిగొస్తుంది, అతను తన స్వాస్థ్యం దగ్గరికి తిరి
గెళ్తాడు.[j]
**29** “‘ఒక వ్యక్తి ప్రాకారం ఉన్న నగరంలో
ఒక ఇల్లు అమ్మితే, అతను దాన్ని అమ్మిన దగ్గర
నుండి ఒక సంవత్సరం వరకు దాన్ని తిరిగి
కొనే హక్కు అతనికి ఉంటుంది; దాన్ని తిరిగి కొనే
హక్కు[k] అతనికి ఒక సంవత్సరమంతా ఉంటుంది.
**30** ఒకవేళ ఒక సంవత్సరం పూర్తయ్యేలోగా
దాన్ని తిరిగి కొనకపోతే, ప్రాకారం ఉన్న నగరం
లోని ఆ ఇల్లు శాశ్వత స్వాస్థ్యంగా తరతరాల
పాటు దాన్ని కొన్న వ్యక్తికే చెందుతుంది.
సునాద సంవత్సరంలో దాన్ని పాత యజమానికి
తిరిగి ఇచ్చేయకూడదు. **31** అయితే ప్రాకారం
లేని ఊళ్లలో ఉన్న ఇళ్లను గ్రామంలోని పొలంలా
పరిగణించాలి. దాన్ని తిరిగి కొనే హక్కు ఎప్పుడూ
అలాగే ఉండాలి, సునాద సంవత్సరంలో దాన్ని
పాత యజమానికి తిరిగి ఇచ్చేయాలి.
**32** “‘అయితే లేవీయుల నగరాల్లోని[a] లేవీ
యుల ఇళ్ల విషయానికొస్తే, లేవీయులకు వాటిని
తిరిగి కొనే హక్కు శాశ్వతంగా ఉంటుంది.
**33** ఒకవేళ లేవీయులు తమ స్వాస్థ్యాన్ని తిరిగి
కొనకపోతే, నగరంలో అమ్మేసిన ఇల్లు కూడా
సునాద సంవత్సరంలో తిరిగి ఇచ్చేయబడు
తుంది.[b] ఎందుకంటే ఇశ్రాయేలీయుల మధ్య లేవీ
యుల నగరాల్లో ఉన్న లేవీయుల ఇళ్లు లేవీయుల
స్వాస్థ్యం.[c] **34** అంతేకాదు, వాళ్ల నగరాల
చుట్టూ ఉన్న పచ్చికబయళ్లను[d] అమ్మకూడదు,
ఎందుకంటే అవి వాళ్ల శాశ్వతమైన ఆస్తి.
**35** “‘నీకు దగ్గర్లో ఉంటున్న నీ తోటి
ఇశ్రాయేలీయుడు పేదవాడై, అతనికి ఇల్లు గడ
వకపోతుంటే, నువ్వు పరదేశిని, వలసవచ్చిన
వ్యక్తిని చూసుకున్నట్టే[e] అతన్నీ చూసుకోవాలి.[f]
అప్పుడు అతను కూడా నీతోపాటు బ్రతికుం
టాడు. **36** అతని దగ్గర నువ్వు వడ్డీ తీసు
కోకూడదు, అతని నుండి లాభం సంపాదించు
కోకూడదు.*[g] నువ్వు నీ దేవునికి భయపడుతూ
ఉండాలి,[h] అలా నీ సహోదరుడు కూడా నీతోపాటు
బ్రతికుంటాడు. **37** అతనికి వడ్డీకి అప్పు
ఇవ్వకూడదు[i] లేదా నువ్వు ఇచ్చే ఆహారంతో
లాభం సంపాదించుకోకూడదు. **38** నేను మీ
దేవుడైన యెహోవాను. మీకు దేవునిగా ఉండ
డానికి[j] మిమ్మల్ని ఐగుప్తు దేశం నుండి బయ
టికి తీసుకొచ్చి[k] కనాను దేశంలోకి నడి
పిస్తున్నది నేనే.
**39** “‘నీకు దగ్గర్లో ఉంటున్న నీ
తోటి ఇశ్రాయేలీయుడు పేదవాడై, తనను
తాను నీకు అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తే,[l]
అతనితో నువ్వు వెట్టిచాకిరి చేయించకూడదు.[m]
**40** నువ్వు కూలివాణ్ణి, వలసవచ్చిన వ్యక్తిని

**25వ అధ్యా.**
a లేవీ 26:3-5
b లేవీ 25:4, 5 మత్త 6:25
c ఆది 26:12 ద్వితీ 28:8 మలా 3:10
d 1రా 21:3
e కీర్త 24:1
f 1ది 29:15
g రూతు 2:20 రూతు 4:4-6
h లేవీ 25:50
i లేవీ 27:24
j లేవీ 25:10, 13
k లేవీ 25:25-27

**2వ వరుస**
a సం 35:2, 8
b లేవీ 25:28
c సం 18:20 సం 35:2, 4 ద్వితీ 18:1
d సం 35:7 యెహో 14:4
e నిర్గ 23:9 లేవీ 19:34 ద్వితీ 10:18
f ద్వితీ 15:7 కీర్త 41:1 సామె 3:27 సామె 19:17 మార్కు 14:7 అపొ 11:29 1తి 6:18 1యో 3:17
g నిర్గ 22:25 ద్వితీ 23:19 కీర్త 15:5 సామె 28:8
h సామె 8:13
i ద్వితీ 23:20 లూకా 6:34, 35
j నిర్గ 6:7
k నిర్గ 20:2 1రా 8:51
l నిర్గ 21:2 ద్వితీ 15:12
m 1రా 9:22

25:36 *లేదా “అక్రమ వడ్డీ తీసుకోకూడదు.”

చూసినట్టు అతన్ని చూడాలి.[a] సునాద
సంవత్సరం వరకు అతను నీ దగ్గర సేవ
చేయాలి. **41** తర్వాత అతను నిన్ను విడిచి
పెట్టి, తన పిల్లల్ని* తీసుకొని తన బంధువుల దగ్గ
రికి వెళ్లిపోతాడు. అతను తన పూర్వీకుల స్వాస్థ్యం
దగ్గరికి తిరిగెళ్లాలి.[b] **42** ఎందుకంటే వాళ్లు నా
దాసులు, నేను వాళ్లను ఐగుప్తు నుండి బయ
టికి తీసుకొచ్చాను.[c] ఒక దాసుడు అమ్మబడి
నట్టు వాళ్లు తమను తాము అమ్ముకోకూడదు.
**43** నువ్వు అతనితో క్రూరంగా వ్యవహరించ
కూడదు,[d] నువ్వు నీ దేవునికి భయపడుతూ
ఉండాలి.[e] **44** నువ్వు నీ చుట్టుపక్కల దేశాల
నుండి దాసులను, దాసురాళ్లను తెచ్చుకోవచ్చు,
వాళ్ల దగ్గర నుండి నువ్వు దాసుణ్ణి గానీ దాసురా
లిని గానీ కొనుక్కోవచ్చు. **45** వేరే దేశం
నుండి వచ్చి మీ మధ్య స్థిరపడిన వాళ్లను,[f]
వాళ్లకు నీ దేశంలో పుట్టినవాళ్లను నువ్వు దాసు
లుగా కొనుక్కోవచ్చు, వాళ్లు నీ సొత్తు అవుతారు.
**46** నీ తర్వాత నీ కుమారులకు శాశ్వతమైన
సొత్తు అయ్యేలా వాళ్లను స్వాస్థ్యంగా ఇవ్వవచ్చు.
వాళ్లను నువ్వు పనివాళ్లుగా ఉపయోగించుకో
వచ్చు, కానీ నీ సహోదరులైన ఇశ్రాయేలీయు
లతో మాత్రం నువ్వు క్రూరంగా వ్యవహరించ
కూడదు.[g]

**47** “‘ఒకవేళ నీ మధ్య నివసిస్తున్న పరదేశి
గానీ వలసదారుడు గానీ ధనవంతుడై, నీ సహో
దరుడేమో పేదవాడై, తనను తాను ఆ పరదే
శికి గానీ వలసదారుడికి గానీ పరదేశి కుటుంబ
సభ్యుల్లో ఒకరికి గానీ అమ్ముకోవాల్సి వస్తే,
**48** అతను తనను తాను అమ్ముకున్న తర్వాత,
తిరిగి కొనే హక్కు అతనికి అలాగే ఉంటుంది.
అతని సహోదరుల్లో ఒకరు అతన్ని తిరిగి
కొనవచ్చు.[h] **49** లేదా అతని పెదనాన్న* గానీ
పెదనాన్న కుమారుడు గానీ రక్తసంబంధియైన
అతని కుటుంబ సభ్యుడు గానీ అతన్ని తిరిగి
కొనవచ్చు.

“‘లేదా ఒకవేళ అతనే డబ్బు సంపాదించి ధన
వంతుడైతే, అతను తనను తాను తిరిగి కొనుక్కో
వచ్చు.[i] **50** అతను తనను కొన్న వ్యక్తి దగ్గర,
తాను అమ్మబడిన సంవత్సరం నుండి సునాద
సంవత్సరం[a] వరకు సమయాన్ని లెక్కించాలి. ఆ
సంవత్సరాల లెక్కను బట్టి అతని తిరిగి కొనే
వెల ఉంటుంది.[b] ఆ సంవత్సరాల్లో అతని పని
రోజుల వెల, కూలివాడికి ఇచ్చే జీతం ప్రకారం
లెక్కించాలి.[c] **51** ఒకవేళ సునాద సంవత్సరా
నికి ఇంకా చాలా సంవత్సరాలు మిగిలివుంటే,
అతను ఆ సంవత్సరాల లెక్కను బట్టి తిరిగి కొనే
మూల్యాన్ని చెల్లించాలి. **52** ఒకవేళ సునాద
సంవత్సరానికి కొన్ని సంవత్సరాలే మిగిలివుంటే,
అతను ఆ సంవత్సరాల సంఖ్యను బట్టి తిరిగి
కొనే మూల్యాన్ని లెక్క కట్టి, దాన్ని చెల్లించాలి.
**53** ఆ యజమాని ఏటేటా పనిచేసే కూలివాణ్ణి
చూసినట్టు అతన్ని చూడాలి; ఆ యజమాని
అతనితో క్రూరంగా వ్యవహరించకుండా నువ్వు
చూసుకోవాలి.[d] **54** అయితే, ఈ షరతుల
ప్రకారం అతను తనను తాను తిరిగి కొనుక్కోలే
కపోతే అతను, అతని పిల్లలు* సునాద సంవత్స
రంలో విడుదల పొందుతారు.[e]

**55** “‘ఎందుకంటే, ఇశ్రాయేలీయులు నా
దాసులు. వాళ్లు, ఐగుప్తు దేశం నుండి నేను బయ
టికి తీసుకొచ్చిన నా దాసులు.[f] నేను మీ దేవుడైన
యెహోవాను.

**26** “‘మీరు వ్యర్థమైన దేవుళ్లను చేసు
కోకూడదు,[g] చెక్కిన విగ్రహాన్ని గానీ
పూజా స్తంభాన్ని గానీ నిలబెట్టుకోకూడదు,[h] వంగి
నమస్కరించడం కోసం[i] మీ దేశంలో ఒక చెక్కిన
రాయిని పెట్టుకోకూడదు;[j] ఎందుకంటే నేను మీ
దేవుడైన యెహోవాను. **2** మీరు నా విశ్రాంతి
రోజుల్ని ఆచరించాలి, నా పవిత్రమైన స్థలం పట్ల
భయభక్తులు చూపించాలి. నేను యెహోవాను.

**3** “‘మీరు నా శాసనాల ప్రకారం నడుచు
కుంటూ, నా ఆజ్ఞల్ని పాటిస్తూ, వాటి ప్రకారం
జీవిస్తూ ఉంటే,[k] **4** నేను మీకు సకాలంలో
వర్షాలు కురిపిస్తాను,[l] భూమి దాని పంట
నిస్తుంది,[m] పొలంలోని చెట్లు వాటి ఫలాల్ని
ఇస్తాయి. **5** మీ పంట నూర్చే కాలం ద్రాక్షల
కోత వరకు కొనసాగుతుంది; మీ ద్రాక్షల కోత,
విత్తే కాలం వరకు కొనసాగుతుంది; మీరు కడుపు
నిండా ఆహారం తింటారు, మీ దేశంలో సుర
క్షితంగా నివసిస్తారు. **6** నేను దేశంలో శాంతిని

**25వ అధ్యా.**
a లేవీ 25:53
b నిర్గ 21:3; లేవీ 25:10
c నిర్గ 1:13, 14; నిర్గ 19:5; లేవీ 25:55
d నిర్గ 3:7; ఎఫె 6:9; కొలొ 4:1
e లేవీ 25:17; ప్రస 12:13
f నిర్గ 12:38; యెహో 9:21
g లేవీ 25:39, 43
h లేవీ 25:25
i లేవీ 25:26, 27

**2వ వరుస**
a లేవీ 25:10
b లేవీ 25:15, 16
c ద్వితీ 15:18
d లేవీ 25:40, 43; కొలొ 4:1
e నిర్గ 21:3
f నిర్గ 20:2; లేవీ 25:42

**26వ అధ్యా.**
g నిర్గ 20:4; లేవీ 19:4; అపొ 17:29; 1కొ 8:4
h ద్వితీ 5:8
i దాని 3:18; 1కొ 10:14
j సం 33:52
k ద్వితీ 11:13-15
l ద్వితీ 28:12; యెష 30:23; యెహె 34:26; యోవే 2:23
m కీర్త 85:12

25:41 *అక్ష., “కుమారుల్ని.” 25:49 *లేదా “చిన్నాన్న; మామ.”

25:54 *అక్ష., “కుమారులు.”

దయచేస్తాను,[a] మీరు హాయిగా నిద్రపోతారు,
మిమ్మల్ని ఎవ్వరూ భయపెట్టరు;[b] దేశంలో
క్రూరమైన అడవి జంతువులు లేకుండా చేస్తాను;
కత్తులు పట్టుకొని ఎవ్వరూ మీ దేశం మీదికి
యుద్ధానికి రారు. 7 మీరు ఖచ్చితంగా మీ
శత్రువుల్ని తరుముతారు, వాళ్లు ఖడ్గం చేత మీ
ముందు కూలతారు. 8 మీలో ఐదుగురు 100
మందిని తరుముతారు, 100 మంది 10,000
మందిని తరుముతారు; మీ శత్రువులు ఖడ్గం చేత
మీ ముందు కూలతారు.[c]

9 “ ‘నేను మీ మీద నా అనుగ్రహం
చూపిస్తాను,* మీరు పిల్లల్ని కని ఎక్కువమంది
అయ్యేలా చేస్తాను, నేను మీతో చేసిన ఒప్పందా
నికి కట్టుబడి ఉంటాను. 10 మీరు ముందటి
సంవత్సరంలోని పాత పంటను ఇంకా తింటుండ
గానే కొత్త పంట చేతికి వస్తుంది, దానికోసం
మీరు పాత పంటను ఖాళీ చేయాల్సి ఉంటుంది.
11 నేను నా గుడారాన్ని మీ మధ్య ఉంచుతాను,[d]
నేను మిమ్మల్ని తిరస్కరించను. 12 నేను మీ
మధ్య నడుస్తూ మీకు దేవునిగా ఉంటాను,[e] మీరు
నాకు ప్రజలుగా ఉంటారు.[f] 13 నేను మీ దేవు
డైన యెహోవాను. మీరు ఐగుప్తీయులకు బానిస
లుగా ఉండకుండా ఆ దేశం నుండి మిమ్మల్ని బయ
టికి రప్పించింది నేనే; మీ మీదున్న కాడిని నేను
విరగ్గొట్టాను, మీరు తలలు ఎత్తుకొని* నడిచేలా
చేశాను.

14 “ ‘కానీ మీరు నా మాట వినకపోతే లేదా
ఈ ఆజ్ఞలన్నీ పాటించకపోతే, 15 నా శాస
నాల్ని తిరస్కరిస్తే,[g] నా న్యాయనిర్ణయాల్ని
అసహ్యించుకొని నా ఆజ్ఞలన్నీ పాటించకుండా
ఉంటే, నా ఒప్పందాన్ని మీరితే,[h] 16 నేను
మీకు ఇలా చేస్తాను: నేను మిమ్మల్ని దుఃఖంతో,
క్షయతో, ఒళ్లు కాలిపోయే జ్వరంతో శిక్షిస్తాను;
మీ కళ్లు మసకబారిపోయేలా, మీ బలం పూర్తిగా
క్షీణించిపోయేలా చేస్తాను. మీరు విత్తనాలు విత్తు
తారు కానీ ఆ పంట తినరు, మీ శత్రువులు
దాన్ని తింటారు.[i] 17 నేను మిమ్మల్ని తిరస్క
రిస్తాను, మీరు శత్రువుల చేతుల్లో ఓడిపోతారు;[j]
మిమ్మల్ని ద్వేషించేవాళ్లు మిమ్మల్ని అణగదొక్కు
తారు,[k] ఎవరూ తరమకుండానే మీరు పారి
పోతారు.

18 “ ‘అప్పటికీ మీరు నా మాట వినకపోతే,
మీ పాపాల్ని బట్టి నేను మిమ్మల్ని ఏడంతలు శిక్షిం
చాల్సి ఉంటుంది. 19 మీ మొండి గర్వాన్ని
అణచివేస్తాను; మీ ఆకాశాన్ని ఇనుములా,[a] మీ
భూమిని రాగిలా చేస్తాను. 20 మీరు వృథాగా
ప్రయాసపడతారు, మీ భూమి దాని పంటను
ఇవ్వదు,[b] మీ పొలంలోని చెట్లు ఫలాల్ని ఇవ్వవు.

21 “ ‘అయినా మీరు నాకు వ్యతిరేకంగా
నడుచుకుంటూ, నా మాట వినకపోతే, మీ
పాపాల్ని బట్టి మిమ్మల్ని ఏడంతలు శిక్షిస్తాను.
22 నేను మీ మధ్యకు అడవి జంతువుల్ని
పంపిస్తాను,[c] అవి మీ పిల్లల్ని చంపేస్తాయి,[d]
మీ సాధు జంతువుల్ని తినేస్తాయి, మీ సంఖ్యను
తగ్గిస్తాయి, మీ దారులు నిర్మానుష్యం అయి
పోతాయి.[e]

23 “ ‘ఇంత జరిగినా మీరు నా దిద్దుబాటును
స్వీకరించకుండా,[f] నాకు వ్యతిరేకంగా నడుస్తూ
ఉంటే, 24 అప్పుడు నేను కూడా మీకు వ్యతి
రేకంగా నడుస్తాను, మీ పాపాల్ని బట్టి నేనే
మిమ్మల్ని ఏడంతలు శిక్షిస్తాను. 25 మీరు నా
ఒప్పందాన్ని మీరినందుకు మీ మీద పగతీర్చు
కోవడానికి ఖడ్గాన్ని రప్పిస్తాను. ఒకవేళ మీరు
మీ నగరాల్లోకి పారిపోతే, మీ మధ్యకు వ్యాధిని
పంపిస్తాను;[g] మిమ్మల్ని శత్రువుల చేతికి అప్ప
గిస్తాను.[h] 26 నేను మీ ఆహార నిల్వల్ని*
నాశనం చేసినప్పుడు,[i] మీ రొట్టె కాల్చడానికి పది
మంది స్త్రీలకు ఒక్క పొయ్యి సరిపోతుంది, మీ
రొట్టెను తూచి ఇస్తారు;[j] మీరు తింటారు కానీ మీ
కడుపు నిండదు.[k]

27 “ ‘అప్పటికీ మీరు నా మాట వినకుండా,
నాకు వ్యతిరేకంగా నడుస్తూ ఉంటే, 28 నేను
ఇంకా ఎక్కువగా మిమ్మల్ని వ్యతిరేకిస్తాను,[l]
మీ పాపాల్ని బట్టి నేనే మిమ్మల్ని ఏడం
తలు శిక్షించాల్సి ఉంటుంది. 29 దానివల్ల
మీరు మీ కుమారుల మాంసాన్ని, మీ కూతుళ్ల
మాంసాన్ని తినాల్సి వస్తుంది.[m] 30 నేను మీ
పవిత్రమైన ఉన్నత స్థలాల్ని నాశనం చేస్తాను, మీ
ధూపస్తంభాల్ని పగలగొడతాను, మీ కళేబరాల్ని

**26వ అధ్యా.**
a కీర్త 29:11; హగ్గ 2:9
b మీకా 4:4
c యెహో 23:10; న్యా 7:15, 16; న్యా 15:15, 16; 1ది 11:20
d నిర్గ 25:8; యెహె 37:26; ప్రక 21:3
e ద్వితీ 23:14
f నిర్గ 6:7; 2కొ 6:16
g 2రా 17:15
h నిర్గ 24:7; ద్వితీ 31:16; హెబ్రీ 8:9
i న్యా 6:3
j ద్వితీ 28:15, 25; న్యా 2:14; 1స 4:10
k కీర్త 106:41; విలా 1:5

**2వ వరుస**
a ద్వితీ 11:17; 1రా 17:1
b యిర్మీ 12:13; హగ్గ 1:6, 10
c యిర్మీ 15:3
d యెహె 5:17
e న్యా 5:6; యెష 33:8; జెక 7:14
f యెష 1:16; యిర్మీ 2:30; యిర్మీ 5:3
g యిర్మీ 24:10; ఆమో 4:10
h న్యా 2:14; 1స 4:10
i యెహె 5:16
j యెహె 4:16
k యెష 9:20; మీకా 6:14; హగ్గ 1:6
l యిర్మీ 21:5
m 2రా 6:29; యిర్మీ 19:9; విలా 4:10; యెహె 5:10

26:9 *అక్ష., “నేను మీవైపు తిరుగుతాను.” 26:13 *అక్ష., “మీరు నిటారుగా.”

26:26 *అక్ష., “కర్రల్ని.” ఇవి రొట్టెల్ని నిల్వచేయడానికి ఉపయోగించే కర్రల్ని సూచిస్తుండవచ్చు.

మీ అసహ్యమైన విగ్రహాల* కళేబరాల మీద
పోగుచేస్తాను,[a] నేను మిమ్మల్ని అసహ్యించుకొని
పక్కకు తిరుగుతాను. **31** నేను మీ నగరాల్ని
ఖడ్గానికి అప్పగిస్తాను,[b] మీ పవిత్రమైన స్థలాల్ని
నిర్మానుష్యం చేస్తాను, మీ బలుల ఇంపైన*
సువాసనను నేను పీల్చుకోను. **32** నేనే మీ
దేశాన్ని నిర్మానుష్యం చేస్తాను,[c] అందులో నివ
సించే మీ శత్రువులు దాన్ని చూసి నివ్వెరపో
తారు.[d] **33** నేను మిమ్మల్ని దేశాల మధ్యకు
చెదరగొడతాను. నేను ఒరలో నుండి కత్తి
తీస్తాను, అది మిమ్మల్ని వెంటాడుతుంది;[e] మీ
దేశం నిర్జనమైపోతుంది,[f] మీ నగరాలు సర్వనాశ
నమౌతాయి.

**34** “‘మీరు మీ శత్రువుల దేశంలో ఉన్న
సమయంలో, మీ దేశం నిర్జనంగా ఉన్న రోజుల్లో,
అప్పటివరకు మీరు ఆచరించని విశ్రాంతి సంవ
త్సరాల్ని అది ఆచరిస్తుంది. ఆ సమయంలో దేశా
నికి విశ్రాంతి దొరుకుతుంది.* ఎందుకంటే అప్ప
టివరకు ఆచరించని విశ్రాంతి సంవత్సరాల్ని అది
ఆచరించాలి.[g] **35** అది నిర్జనంగా ఉన్నన్ని
రోజులు దానికి విశ్రాంతి దొరుకుతుంది. ఎందు
కంటే మీరు అందులో ఉన్నప్పుడు మీ విశ్రాంతి
సంవత్సరాల్లో దానికి విశ్రాంతి దొరకలేదు.

**36** “‘వాటి నుండి బ్రతికి బయటపడేవాళ్ల
విషయానికొస్తే, తమ శత్రువుల దేశంలో వాళ్ల
హృదయాల్ని నేను నిరాశతో నింపుతాను; గాలికి
కొట్టుకుపోయే ఆకు శబ్దానికి వాళ్లు పారిపో
తారు, వాళ్లు ఖడ్గాన్ని చూసి పారిపోతున్నట్టు
పారిపోతారు, ఎవరూ తరమకుండానే వాళ్లు
కూలతారు.[h] **37** వాళ్లను ఎవరూ తరమక
పోయినా, ఖడ్గాన్ని చూసి పారిపోతున్నట్టు వాళ్లు
ఒకరిమీద ఒకరు పడిపోతారు. మీరు మీ శత్రు
వుల్ని ఎదిరించలేకపోతారు.[i] **38** మీరు వేరే
దేశాల మధ్య నాశనమౌతారు,[j] శత్రువుల దేశం
మిమ్మల్ని మింగేస్తుంది. **39** మీలో మిగిలిన
వాళ్లు, మీ తప్పుల్ని బట్టి మీ శత్రువుల దేశాల్లో
క్షీణించిపోతారు. అవును, వాళ్లు తమ తండ్రుల
తప్పుల్ని బట్టి క్షీణించిపోతారు.[a] **40** అప్పుడు
వాళ్లు తమ సొంత తప్పుల్ని, తమ తండ్రుల
తప్పుల్ని, నమ్మకద్రోహ ప్రవర్తనను ఒప్పుకుం
టారు;[b] అంతేకాదు నాకు వ్యతిరేకంగా నడుస్తూ
నమ్మకద్రోహుల్లా ప్రవర్తించామని వాళ్లు అంగీక
రిస్తారు. **41** వాళ్ల ప్రవర్తనను బట్టే నేను
కూడా వాళ్లను వ్యతిరేకించి,[c] వాళ్లను శత్రువుల
దేశానికి తీసుకొచ్చాను.[d]

“‘బహుశా అప్పటికైనా వాళ్లు తమ హృద
యాల్లో ఉన్న మొండితనాన్ని వదిలేసి తమను
తాము తగ్గించుకొని,*[e] తమ తప్పుకు పరిహారం
చెల్లిస్తారేమో. **42** నేను యాకోబుతో చేసిన
నా ఒప్పందాన్ని,[f] ఇస్సాకుతో చేసిన నా
ఒప్పందాన్ని[g] గుర్తుచేసుకుంటాను; నేను అబ్రా
హాముతో చేసిన నా ఒప్పందాన్ని గుర్తుచేసుకుం
టాను;[h] నేను ఆ దేశాన్ని గుర్తుచేసుకుంటాను.
**43** వాళ్లు ఆ దేశాన్ని విడిచిపెట్టినప్పుడు, అది
అప్పటివరకు ఆచరించని విశ్రాంతి సంవత్సరాల్ని
ఆచరిస్తుంది,[i] వాళ్లు లేకుండా అది నిర్జనంగా
ఉండిపోతుంది, వాళ్లు తమ తప్పుకు పరిహారం
చెల్లిస్తారు. ఎందుకంటే వాళ్లు నా న్యాయనిర్ణ
యాల్ని తిరస్కరించారు, నా శాసనాల్ని అసహ్యిం
చుకున్నారు.[j] **44** అయినాసరే, వాళ్లు తమ
శత్రువుల దేశంలో ఉండగా నేను వాళ్లను ఎన్నడూ
పూర్తిగా తిరస్కరించను,[k] సమూలంగా తుడిచి
పెట్టేంతగా వాళ్లను అసహ్యించుకోను. అలా చేసి
నేను వాళ్లతో చేసిన ఒప్పందాన్ని మీరలేను,[l]
ఎందుకంటే నేను వాళ్ల దేవుడైన యెహోవాను.
**45** వాళ్లకోసం, నేను వాళ్ల పూర్వీకులతో చేసిన
ఒప్పందాన్ని గుర్తుచేసుకుంటాను.[m] వాళ్లకు దేవు
నిగా ఉండడం కోసం, దేశాలు చూస్తుండగా నేనే
వాళ్లను ఐగుప్తు దేశం నుండి బయటికి తీసు
కొచ్చాను.[n] నేను యెహోవాను.’ ”

**46** ఇవి సీనాయి పర్వతం మీద యెహోవా
మోషేద్వారా ఇశ్రాయేలీయులకు ఇచ్చిన ఆజ్ఞలు,
న్యాయనిర్ణయాలు, నియమాలు.[o]

**27** యెహోవా మోషేతో ఇంకా ఇలా
అన్నాడు: **2** “నువ్వు ఇశ్రాయేలీ
యులతో ఇలా చెప్పు: ‘ఎవరైనా ఒక వ్యక్తి

**26వ అధ్యా.**
a 1రా 13:2; 2రా 23:8, 20
b 2రా 25:9, 10; 2ది 36:17
c యిర్మీ 9:11
d యిర్మీ 18:16; విలా 2:15
e యిర్మీ 9:16; యెహె 12:14
f జెక 7:14
g 2ది 36:20, 21
h యెష 30:17
i యెహో 7:12; న్యా 2:14; యిర్మీ 37:10
j ద్వితీ 28:48; యిర్మీ 42:17

**2వ వరుస**
a నిర్గ 20:5; సం 14:18
b 1రా 8:33; నెహె 9:2; యెహె 6:9; దాని 9:5
c లేవీ 26:24
d 1రా 8:47; 2ది 36:20
e ద్వితీ 30:6; యిర్మీ 4:4; అపొ 7:51
f ఆది 28:13
g ఆది 26:3
h ఆది 12:7; ద్వితీ 4:31; కీర్త 106:45
i లేవీ 26:34; 2ది 36:20, 21
j 2రా 17:15
k ద్వితీ 4:31; 2రా 13:23; నెహె 9:31
l ద్వితీ 4:13; యిర్మీ 14:21
m నిర్గ 24:3, 8; ద్వితీ 9:9
n యెహె 20:9
o లేవీ 27:34; ద్వితీ 6:1

**26:30** *ఇక్కడ ఉపయోగించిన హీబ్రూ పదం పేడకు సంబంధించినది. తిరస్కార భావాన్ని వ్యక్తం చేసేందుకు దాన్ని వాడతారు. **26:31** *లేదా “శాంతపర్చే.” **26:34** *లేదా “దేశం సబ్బాతును ఆచరిస్తుంది.”

**26:41** *లేదా “సున్నతిలేని హృదయాల్ని తగ్గించుకొని.”

ఒక మనిషికి నిర్ణయించబడిన విలువను
యెహోవాకు ఇస్తానని ప్రత్యేకమైన మొక్కుబడి
చేసుకున్నాడనుకోండి.[a] **3** అలాంటప్పుడు 20
నుండి 60 ఏళ్లలోపు పురుషునికి నిర్ణయించబ
డిన విలువ, పవిత్ర స్థల షెకెల్* కొలమానం
ప్రకారం 50 షెకెల్‌ల# వెండి. **4** స్త్రీకైతే,
అలా నిర్ణయించబడిన విలువ 30 షెకెల్‌లు.
**5** అలాగే 5 నుండి 20 ఏళ్లలోపు అబ్బాయికైతే
నిర్ణయించబడిన విలువ 20 షెకెల్‌లు, అమ్మాయి
కైతే 10 షెకెల్‌లు. **6** అదే ఒక నెల నుండి
ఐదేళ్ల లోపు పిల్లవాడికైతే నిర్ణయించబడిన
విలువ ఐదు షెకెల్‌ల వెండి, పాపకైతే మూడు
షెకెల్‌ల వెండి.

**7** “‘60 ఏళ్లు, అంతకన్నా ఎక్కువ వయ
సున్న పురుషునికైతే, నిర్ణయించబడిన విలువ
15 షెకెల్‌లు, స్త్రీకైతే 10 షెకెల్‌లు. **8** ఒకవేళ
అతను నిర్ణయించబడిన విలువను కట్టలేనంత
పేదవాడైతే,[b] అతను ఆ పురుషుణ్ణి లేదా స్త్రీని
యాజకుని ముందు నిలబెట్టాలి, అప్పుడు
యాజకుడు అతని లేదా ఆమె విలువను నిర్ణ
యిస్తాడు. మొక్కుబడి చేసుకుంటున్న వ్యక్తి
స్తోమతను బట్టి[c] యాజకుడు ఆ విలువను నిర్ణ
యిస్తాడు.

**9** “‘ఒకవేళ అతను, యెహోవాకు అర్పించ
డానికి తగిన జంతువును ఇస్తానని మొక్కుబడి
చేసుకొని ఉంటే, యెహోవాకు ఇచ్చేది ఏదైనా
పవిత్రం అవుతుంది. **10** దాని స్థానంలో ఇంకో
దాన్ని ఇచ్చే అవకాశం అతనికి ఉండదు; అలాగే
చెడ్డదానికి బదులుగా మంచిదాన్ని, మంచిదానికి
బదులుగా చెడ్డదాన్ని మార్చే అవకాశం కూడా
ఉండదు. ఒకవేళ అతను ఒక జంతువు స్థానంలో
ఇంకో జంతువును మారిస్తే, అసలు జంతువుతో
పాటు మార్చిన జంతువు కూడా పవిత్రం అవు
తుంది. **11** ఒకవేళ అది యెహోవాకు అర్పిం
చకూడని అపవిత్రమైన జంతువైతే,[d] అతను ఆ
జంతువును యాజకుడి ముందు నిలబెడతాడు.
**12** ఆ జంతువు మంచిదా, చెడ్డదా అన్నదాన్ని
బట్టి యాజకుడు దాని విలువను నిర్ణయిస్తాడు.
అతను నిర్ణయించిన విలువే ఖాయమౌతుంది.
**13** ఒకవేళ అతను ఎప్పుడైనా దాన్ని తిరిగి కొనా
లనుకుంటే, అతను నిర్ణయించబడిన విలువకు
ఐదోవంతును కలిపి ఇవ్వాలి.[a]

**14** “‘ఎవరైనా తన ఇంటిని యెహోవాకు
పవిత్రమైనదిగా ప్రతిష్ఠించాలనుకుంటే, అది
మంచిదైనా, చెడ్డదైనా, యాజకుడు దాని విలు
వను నిర్ణయిస్తాడు. యాజకుడు నిర్ణయిం
చిన విలువ ప్రకారం దాని వెల ఉంటుంది.[b]
**15** తన ఇంటిని ప్రతిష్ఠించిన వ్యక్తి దాన్ని తిరిగి
కొనాలనుకుంటే, అతను నిర్ణయించబడిన విలు
వకు ఐదోవంతు కలిపి ఇవ్వాలి. అప్పుడది అతని
దౌతుంది.

**16** “‘ఎవరైనా తన పొలంలో కొంత
భాగాన్ని యెహోవాకు ప్రతిష్ఠిస్తే, దానిలో విత్త
డానికి అవసరమైన విత్తనాల్ని బట్టి దాని విలు
వను నిర్ణయించాలి: ఒక హోమర్* బార్లీ విత్త
నాలకు 50 షెకెల్‌ల వెండి. **17** ఒకవేళ
అతను తన పొలాన్ని సునాద సంవత్సరం[c] నుండి
ప్రతిష్ఠిస్తే, నిర్ణయించబడిన విలువే ఖాయమౌ
తుంది. **18** ఒకవేళ అతను తన పొలాన్ని
సునాద సంవత్సరం తర్వాత ప్రతిష్ఠిస్తే, యాజ
కుడు మరుసటి సునాద సంవత్సరం వరకు మిగిలి
ఉన్న సంవత్సరాల్ని పరిగణనలోకి తీసుకొని
వాటి ప్రకారం తక్కువ వెలను నిర్ణయించాలి.[d]
**19** ఒకవేళ దాన్ని ప్రతిష్ఠించిన వ్యక్తి ఎప్పుడైనా
దాన్ని తిరిగి కొనాలనుకుంటే, నిర్ణయించబడిన
విలువకు ఐదోవంతు కలిపి ఇవ్వాలి, అప్పుడది
అతనిదౌతుంది. **20** ఒకవేళ అతను దాన్ని
తిరిగి కొనకపోతే, అది వేరేవాళ్లకు అమ్మబడి
ఉంటే, దాన్ని తిరిగి కొనే అవకాశం ఇక ఉండదు.
**21** ఆ పొలం సునాద సంవత్సరంలో విడుదలై
నప్పుడు, అది యెహోవాకు పవిత్రమైనది అవు
తుంది, ఎందుకంటే అది ఆయనకు సమర్పించి
నది. అది యాజకుల ఆస్తి అవుతుంది.[e]

**22** “‘ఎవరైనా తాను కొన్న పొలాన్ని అంటే
తన వారసత్వపు ఆస్తికాని దాన్ని[f] యెహోవాకు
ప్రతిష్ఠిస్తే, **23** యాజకుడు అతని కోసం
సునాద సంవత్సరం వరకు మిగిలివున్న

**27:3** *లేదా “పవిత్ర షెకెల్.” #అప్పట్లో ఒక షెకెల్ 11.4 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి.

**27:16** *అప్పట్లో ఒక హోమర్ 220 లీటర్లతో (దాదాపు 130 కిలోలతో) సమానం. అనుబంధం B14 చూడండి.

**27వ అధ్యా.**
a ద్వితీ 23:21; న్యా 11:30, 31; 1స 1:11
b లేవీ 5:7, 11; లేవీ 12:8; లేవీ 14:21
c లూకా 21:2-4; 2కొ 8:12
d లేవీ 20:25; ద్వితీ 14:7, 8

**2వ వరుస**
a లేవీ 27:19
b లేవీ 27:11, 12
c లేవీ 25:10
d లేవీ 25:15, 16
e సం 18:8, 14
f లేవీ 25:25

సంవత్సరాల ఆధారంగా లెక్క కడతాడు, ఆ
రోజున అతను నిర్ణయించబడిన విలువను
చెల్లిస్తాడు.[a] అది యెహోవాకు పవిత్రమైనది.
**24** సునాద సంవత్సరంలో ఆ పొలం, అతను
దాన్ని ఎవరి దగ్గరైతే కొన్నాడో, అది ఎవరిదో ఆ
వ్యక్తికి తిరిగెళ్లిపోతుంది.[b]

**25** “‘ప్రతీ విలువను పవిత్ర స్థల షెకెల్ కొల
మానం ప్రకారం నిర్ణయించాలి. ఆ షెకెల్ విలువ
20 గీరాలు.*

**26** “‘అయితే, ఎవ్వరూ జంతువుల్లో మొదటి
సంతానాన్ని ప్రతిష్ఠించకూడదు, ఎందుకంటే
మొదటి సంతానం యెహోవాదే.[c] అది ఎద్దే
గానీ గొర్రె గానీ, అది అప్పటికే యెహోవాకు
చెందినది.[d] **27** ఒకవేళ అది అపవిత్రమైన
జంతువుల్లో ఒకటైతే, దానికి నిర్ణయించబడిన
వెల ఇచ్చి అతను దాన్ని విడిపించాలనుకుంటే,
అతను దాని విలువకు ఐదోవంతును కలిపి
ఇవ్వాలి.[e] కానీ అతను దాన్ని తిరిగి కొనకపోతే,
నిర్ణయించబడిన విలువ ప్రకారం అది అమ్మబ
డుతుంది.

**28** “‘ఒక వ్యక్తి తనకున్న వాటిలో నుండి
యెహోవాకు బేషరతుగా సమర్పించిన* దాన్ని,
అది మనిషైనా, జంతువైనా, పొలమైనా,
దాన్ని అమ్మే అవకాశం గానీ, తిరిగి కొనే అవ
కాశం గానీ ఉండదు. సమర్పించిన ప్రతీది
యెహోవాకు అతి పవిత్రమైనది.[a] **29** అంతే
కాదు శిక్ష విధించబడి, నాశనం కోసం వేరుగా
ఉంచబడిన వ్యక్తిని విడిపించే అవకాశం ఉండదు.[b]
అతన్ని ఖచ్చితంగా చంపేయాలి.[c]

**30** “‘భూమిలో పండిన ప్రతీదానిలో పదో
వంతు*[d] అంటే పొలంలోదే గానీ, చెట్ల
ఫలాల్లోదే గానీ, అది యెహోవాకు చెందుతుంది.
అది యెహోవాకు పవిత్రమైనది. **31** ఒక వ్యక్తి
ఎప్పుడైనా తన పదోవంతును తిరిగి కొనాల
నుకుంటే, అతను దాని విలువకు ఐదో
వంతు కలిపి ఇవ్వాలి. **32** అయితే పశు
వుల్లో గానీ మందలో గానీ ప్రతీ పదోవంతు,
అంటే కాపరి కర్ర కింద నుండి వెళ్లేవాటిలో ప్రతీ
పదో జంతువు* యెహోవాకు పవిత్రమైనది అవు
తుంది. **33** అది మంచిదా కాదా అని అతను
చూడకూడదు, దాన్ని మార్చకూడదు. ఒకవేళ
అతను ఎప్పుడైనా దాన్ని మారిస్తే అసలు జంతు
వుతో పాటు మార్చిన జంతువు కూడా పవిత్ర
మైనది అవుతుంది.[e] దాన్ని తిరిగి కొనే అవకాశం
ఉండదు.’”

**34** ఇవి యెహోవా ఇశ్రాయేలీయుల కోసం
సీనాయి పర్వతం మీద మోషేకు ఇచ్చిన ఆజ్ఞలు.[f]

27:25 *అప్పట్లో ఒక గీరా 0.57 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి. 27:28 *లేదా “నాశనం చేయాల్సిన.”

27:30 *లేదా “దశమభాగం.” 27:32 *లేదా “తల.”

**27వ అధ్యా.**
a లేవీ 27:11, 12; లేవీ 27:18
b లేవీ 25:10, 28
c నిర్గ 13:2; సం 18:17
d నిర్గ 22:30; ద్వితీ 15:19
e లేవీ 27:11-13

**2వ వరుస**
a సం 18:8, 14
b సం 21:2
c యెహో 6:17; 1స 15:3, 18
d ఆది 14:20; ఆది 28:22; సం 18:21, 26; ద్వితీ 14:22; 2ది 31:5; నెహె 13:12; మలా 3:10; లూకా 11:42; హెబ్రీ 7:5
e లేవీ 27:9, 10
f నిర్గ 3:1; సం 1:1

# సంఖ్యాకాండం

## విషయసూచిక


1 సైన్యం కోసం పురుషుల్ని నమోదు చేయడం (1-46)
సైనిక సేవ నుండి లేవీయులకు మినహాయింపు (47-51)
క్రమపద్ధతిలో డేరాలు వేసుకోవడం (52-54)

2 మూడు-గోత్రాల విభాగాల ఏర్పాటు (1-34)
యూదా విభాగం తూర్పు వైపు (3-9)
రూబేను విభాగం దక్షిణం వైపు (10-16)
లేవీయుల డేరాలు మధ్యలో (17)
ఎఫ్రాయిము విభాగం పడమటి వైపు (18-24)
దాను విభాగం ఉత్తరం వైపు (25-31)
పేర్లు నమోదైన పురుషుల మొత్తం సంఖ్య (32-34)

3 అహరోను కుమారులు (1-4)
పరిచారం చేయడానికి లేవీయుల్ని ఎంచుకోవడం (5-39)
మొదటి సంతానాన్ని విడిపించడం (40-51)

4 కహాతీయుల సేవ (1-20)
గెర్షోనీయుల సేవ (21-28)
మెరారీయుల సేవ (29-33)
జనాభా లెక్క సారాంశం (34-49)

5 అపవిత్రుల్ని దూరంగా ఉంచడం (1-4)
తప్పు ఒప్పుకోవడం, పరిహారం చెల్లించడం (5-10)
వ్యభిచారం చేసినట్టు అనుమానం వస్తే నీళ్లతో పరీక్ష (11-31)

6 నాజీరు మొక్కుబడి (1-21)
యాజకులు దీవించడం (22-27)

7 గుడార ప్రతిష్ఠాపన అర్పణలు (1-89)

8 అహరోను ఏడు దీపాల్ని వెలిగిస్తాడు (1-4)
లేవీయులు శుద్ధీకరించబడి, సేవ మొదలుపెట్టడం (5-22)
లేవీయుల సేవకు వయోపరిమితి (23-26)

9 తర్వాతి నెలలో పస్కా చేసుకునే ఏర్పాటు (1-14)
గుడారం పైన మేఘం, అగ్ని (15-23)

10 వెండి బాకాలు (1-10)
సీనాయి నుండి బయల్దేరడం (11-13)
బయల్దేరాల్సిన క్రమం (14-28)
ఇశ్రాయేలీయులకు దారి చూపించమని హోబాబును అడగడం (29-34)
డేరాలు తీసి బయల్దేరేటప్పుడు మోషే ప్రార్థన (35, 36)

11 సణగడం వల్ల దేవుని నుండి అగ్ని వచ్చింది (1-3)
ప్రజలు మాంసం కోసం ఏడ్వడం (4-9)
మోషే తన సామర్థ్యం సరిపోదని అనుకున్నాడు (10-15)
యెహోవా 70 మంది పెద్దలకు పవిత్రశక్తిని ఇవ్వడం (16-25)
ఎల్దాదు, మేదాదు; మోషే విషయంలో యెహోషువకు రోషం వచ్చింది (26-30)
పూరేడు పిట్టల్ని రప్పించడం; కక్కుర్తి చూపించినందుకు ప్రజల మీదికి శిక్ష (31-35)

12 మిర్యాము, అహరోను మోషేను వ్యతిరేకిస్తారు (1-3)
మోషే అందరికన్నా సాత్వికుడు (3)
యెహోవా మోషేను సమర్థిస్తాడు (4-8)
మిర్యాము కుష్ఠువ్యాధితో శిక్షించబడడం (9-16)

13 కనానుకు 12 మంది వేగులవాళ్లను పంపడం (1-24)
పదిమంది వేగులవాళ్ల చెడ్డ నివేదిక (25-33)

14 ప్రజలు ఐగుప్తుకు తిరిగెళ్లాలని అనుకుంటారు (1-10)
యెహోషువ, కాలేబుల మంచి నివేదిక (6-9)
యెహోవాకు కోపం వస్తుంది; మోషే వేడుకుంటాడు (11-19)
శిక్ష: 40 ఏళ్లు ఎడారిలో (20-38)
అమాలేకీయుల చేతుల్లో ఇశ్రాయేలీయులు ఓడిపోవడం (39-45)

15 అర్పణల గురించి నియమాలు (1-21)
స్వదేశికి, పరదేశికి ఒకే నియమం (15, 16)
పొరపాటున చేసిన పాపాలకు అర్పణలు (22-29)
ఉద్దేశపూర్వకంగా చేసే పాపాలకు శిక్ష (30, 31)
విశ్రాంతి రోజును ఆచరించని వ్యక్తి చంపబడ్డాడు (32-36)
వస్త్రాల అంచులకు కుచ్చులు ఉండాలి (37-41)

16 కోరహు, దాతాను, అబీరాముల తిరుగుబాటు (1-19)
తిరుగుబాటుదారుల మీదికి తీర్పు (20-50)

17 చిగురించిన అహరోను కర్ర సూచనగా ఉంటుంది (1-13)

18 యాజకుల, లేవీయుల విధులు (1-7)

యాజకులకు ఇవ్వాల్సినవి (8-19)

ఉప్పు ఒప్పందం (19)

లేవీయులు పదోవంతు తీసుకుంటారు, పదోవంతు ఇస్తారు (20-32)

19 ఎర్రని ఆవు, శుద్ధీకరించే నీళ్లు (1-22)

20 కాదేషులో మిర్యాము చనిపోవడం (1)

మోషే బండను కొట్టి పాపం చేస్తాడు (2-13)

ఇశ్రాయేలీయులు వెళ్లడానికి ఎదోము రాజు ఒప్పుకోడు (14-21)

అహరోను మరణం (22-29)

21 అరాదు రాజును ఓడించడం (1-3)

రాగి సర్పం (4-9)

ఇశ్రాయేలీయులు మోయాబు చుట్టూ తిరిగెళ్లారు (10-20)

అమోరీయుల రాజైన సీహోనును ఓడించడం (21-30)

అమోరీయుల రాజైన ఓగును ఓడించడం (31-35)

22 బాలాకు బిలామును పిలిపిస్తాడు (1-21)

బిలాము గాడిద మాట్లాడడం (22-41)

23 బిలాము కావ్యరూపంలో అన్న మొదటి మాట (1-12)

బిలాము కావ్యరూపంలో అన్న రెండో మాట (13-30)

24 బిలాము కావ్యరూపంలో అన్న మూడో మాట (1-11)

బిలాము కావ్యరూపంలో అన్న నాలుగో మాట (12-25)

25 ఇశ్రాయేలీయులు మోయాబు స్త్రీలతో పాపం చేస్తారు (1-5)

ఫీనెహాసు చర్య తీసుకుంటాడు (6-18)

26 ఇశ్రాయేలు గోత్రాల రెండో జనాభా లెక్క (1-65)

27 సెలోపెహాదు కూతుళ్లు (1-11)

మోషే తర్వాతి నాయకుడిగా యెహోషువ నియమించబడడం (12-23)

28 ఆయా అర్పణలు అర్పించాల్సిన పద్ధతి (1-31)

ప్రతీరోజు అర్పణలు (1-8)

విశ్రాంతి రోజు అర్పణలు (9, 10)

నెలవారీ అర్పణలు (11-15)

పస్కా కోసం (16-25)

వారాల పండుగ కోసం (26-31)

29 ఆయా అర్పణలు అర్పించాల్సిన పద్ధతి (1-40)

బాకా ఊదే రోజు (1-6)

ప్రాయశ్చిత్త రోజు (7-11)

పర్ణశాలల పండుగప్పుడు (12-38)

30 పురుషుల మొక్కుబళ్లు (1, 2)

స్త్రీల, కూతుళ్ల మొక్కుబళ్లు (3-16)

31 మిద్యాను మీద ప్రతీకారం (1-12)

బిలాము చంపబడ్డాడు (8)

దోపుడుసొమ్ము గురించి నిర్దేశాలు (13-54)

32 యొర్దానుకు తూర్పు వైపు స్థిరపడడం (1-42)

33 ఇశ్రాయేలీయుల ఎడారి ప్రయాణంలోని దశలు (1-49)

కనానును జయించడం గురించి నిర్దేశాలు (50-56)

34 కనాను సరిహద్దులు (1-15)

దేశాన్ని పంచి ఇవ్వడానికి పురుషుల్ని నియమించడం (16-29)

35 లేవీయుల నగరాలు (1-8)

ఆశ్రయపురాలు (9-34)

36 స్వాస్థ్యం పొందే కూతుళ్ల వివాహం గురించిన నియమం (1-13)

**1** ఇశ్రాయేలు ప్రజలు ఐగుప్తు* దేశం నుండి బయటికి వచ్చిన రెండో సంవత్సరం, రెండో నెల మొదటి రోజున[a] సీనాయి ఎడారిలోని# ప్రత్యక్ష గుడారంలో యెహోవా మోషేతో మాట్లాడాడు.[b] ఆయనిలా చెప్పాడు: **2** “ఇశ్రాయేలీయుల* సమాజమంతటిలో వాళ్లవాళ్ల వంశాల్ని బట్టి, వాళ్లవాళ్ల పూర్వీకుల కుటుంబాల్ని బట్టి, పురుషులందరి పేర్ల లెక్కను బట్టి నువ్వు జనాభా లెక్క సేకరించు.[c] **3** నువ్వు, అహరోను కలిసి 20 ఏళ్లు, అంతకన్నా ఎక్కువ వయసు ఉండి[d] ఇశ్రాయేలు సైన్యంలో సేవ చేయగలిగే వాళ్లందరి పేర్లను వాళ్లవాళ్ల గుంపుల* ప్రకారం నమోదు చేయాలి.

**4** “మీతోపాటు ఒక్కో గోత్రం నుండి ఒక వ్యక్తిని తీసుకోండి; ప్రతీ వ్యక్తి తన పూర్వీకుల కుటుంబానికి పెద్ద అయ్యుండాలి.[e] **5** మీకు సహాయం చేసేవాళ్ల పేర్లు ఏవంటే: రూబేను గోత్రంలో షెదేయూరు కుమారుడైన ఏలీసూరు; **6** షిమ్యోను గోత్రంలో సూరీషద్దాయి కుమారుడైన షెలుమీయేలు;[f] **7** యూదా గోత్రంలో అమ్మీనాదాబు కుమారుడైన నయస్సోను;[g] **8** ఇశ్శాఖారు గోత్రంలో సూయారు కుమారుడైన నెతనేలు;[h] **9** జెబూలూను గోత్రంలో హేలోను కుమారుడైన ఏలీయాబు;[i] **10** యోసేపు కుమారుల్లో: ఎఫ్రాయిము[j] గోత్రం నుండి అమీహూదు కుమారుడైన ఎలీషామా; మనష్షే గోత్రం నుండి పెదాసూరు కుమారుడైన గమలీయేలు; **11** బెన్యామీను గోత్రంలో గిద్యోనీ కుమారుడైన అబీదాను;[k] **12** దాను గోత్రంలో అమీషద్దాయి కుమారుడైన అహీయెజెరు;[l] **13** ఆషేరు గోత్రంలో ఒక్రాను కుమారుడైన పగీయేలు;[m] **14** గాదు గోత్రంలో దెయూవేలు కుమారుడైన ఎలీయాసాపు;[n] **15** నఫ్తాలి గోత్రంలో ఏనాను కుమారుడైన అహీర.[o] **16** సమాజంలో నుండి పిలవబడింది వీళ్లే. వీళ్లు తమ తండ్రుల గోత్రాల్లో ప్రధానులు,[p] ఇశ్రాయేలులో వేలమందికి పెద్దలు.”[q]

**17** కాబట్టి మోషే అహరోనులు, దేవుడు పేరు చెప్పి ఎంచుకున్న వీళ్లను తీసుకున్నారు. **18** వాళ్లు రెండో నెల మొదటి రోజున సమాజమంతటినీ సమావేశపర్చారు. 20 ఏళ్లు, అంతకన్నా ఎక్కువ వయసు ఉన్న పురుషులందర్నీ, వాళ్లవాళ్ల పేర్లను బట్టి, వంశాల్ని బట్టి, పూర్వీకుల కుటుంబాల్ని బట్టి నమోదు చేయడం కోసం అలా సమావేశపర్చారు. **19** యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్టే వాళ్లు చేశారు. అలా అతను సీనాయి ఎడారిలో వాళ్ల పేర్లను నమోదు చేశాడు.[a]

**20** ఇశ్రాయేలు మొదటి కుమారుడైన రూబేను వంశస్థుల్ని[b] వాళ్లవాళ్ల పేర్లను బట్టి, వంశాల్ని బట్టి, పూర్వీకుల కుటుంబాల్ని బట్టి నమోదు చేశారు. 20 ఏళ్లు, అంతకన్నా ఎక్కువ వయసు ఉండి సైన్యంలో సేవ చేయగలిగే పురుషులందర్నీ ఒక్కొక్కరిగా లెక్కపెట్టారు; **21** రూబేను గోత్రంలో పేరు నమోదైనవాళ్ల సంఖ్య 46,500.

**22** షిమ్యోను వంశస్థుల్ని[c] వాళ్లవాళ్ల పేర్లను బట్టి, వంశాల్ని బట్టి, పూర్వీకుల కుటుంబాల్ని బట్టి నమోదు చేశారు. 20 ఏళ్లు, అంతకన్నా ఎక్కువ వయసు ఉండి సైన్యంలో సేవ చేయగలిగే పురుషులందర్నీ ఒక్కొక్కరిగా లెక్కపెట్టారు; **23** షిమ్యోను గోత్రంలో పేరు నమోదైనవాళ్ల సంఖ్య 59,300.

**24** గాదు వంశస్థుల్ని[d] వాళ్లవాళ్ల పేర్లను బట్టి, వంశాల్ని బట్టి, పూర్వీకుల కుటుంబాల్ని బట్టి నమోదు చేశారు. 20 ఏళ్లు, అంతకన్నా ఎక్కువ వయసు ఉండి సైన్యంలో సేవ చేయగలిగే పురుషులందర్నీ లెక్కపెట్టారు; **25** గాదు గోత్రంలో పేరు నమోదైనవాళ్ల సంఖ్య 45,650.

**26** యూదా వంశస్థుల్ని[e] వాళ్లవాళ్ల పేర్లను బట్టి, వంశాల్ని బట్టి, పూర్వీకుల కుటుంబాల్ని బట్టి నమోదు చేశారు. 20 ఏళ్లు, అంతకన్నా ఎక్కువ వయసు ఉండి సైన్యంలో సేవ చేయగలిగే పురుషులందర్నీ లెక్కపెట్టారు; **27** యూదా గోత్రంలో పేరు నమోదైనవాళ్ల సంఖ్య 74,600.

**28** ఇశ్శాఖారు వంశస్థుల్ని[f] వాళ్లవాళ్ల పేర్లను బట్టి, వంశాల్ని బట్టి, పూర్వీకుల కుటుంబాల్ని బట్టి నమోదు చేశారు. 20 ఏళ్లు, అంతకన్నా ఎక్కువ వయసు ఉండి సైన్యంలో సేవ చేయగలిగే పురుషులందర్నీ లెక్కపెట్టారు;

---

**1:1** *లేదా “ఈజిప్టు.” #పదకోశం చూడండి. **1:2** *అక్ష., “ఇశ్రాయేలు కుమారుల.” **1:3** *అక్ష., “సైన్యాల.”

---

**1వ అధ్యా.**

a నిర్గ 40:17
b నిర్గ 19:1; అపో 7:38
c నిర్గ 30:12
d నిర్గ 30:14
e నిర్గ 18:25; యెహో 22:13, 14; 1ది 27:1
f సం 7:11, 36
g రూతు 4:20; లూకా 3:23, 32
h సం 10:15
i సం 7:11, 24
j ఆది 48:20
k సం 2:22
l సం 7:11, 66
m సం 7:11, 72
n సం 2:14; సం 7:11, 42; సం 10:20
o సం 2:29; సం 10:27
p నిర్గ 18:21; సం 7:2
q ద్వితీ 1:15

**2వ వరుస**

a సం 26:1, 2
b ఆది 29:32; సం 2:10, 11
c ఆది 29:33; ఆది 46:10; సం 2:12, 13
d ఆది 30:10, 11; ఆది 46:16; సం 2:14, 15
e ఆది 29:35; ఆది 46:12; సం 2:3, 4; 1ది 5:2; మత్త 1:2; హెబ్రీ 7:14
f ఆది 30:17, 18; ఆది 46:13; సం 2:5, 6

**29** ఇశ్శాఖారు గోత్రంలో పేరు నమోదైనవాళ్ల
సంఖ్య 54,400.

**30** జెబూలూను వంశస్థుల్ని[a] వాళ్లవాళ్ల
పేర్లను బట్టి, వంశాల్ని బట్టి, పూర్వీకుల కుటుం
బాల్ని బట్టి నమోదు చేశారు. 20 ఏళ్లు,
అంతకన్నా ఎక్కువ వయసు ఉండి సైన్యంలో
సేవ చేయగలిగే పురుషులందర్నీ లెక్కపెట్టారు;
**31** జెబూలూను గోత్రంలో పేరు నమోదైనవాళ్ల
సంఖ్య 57,400.

**32** ఎఫ్రాయిము ద్వారా వచ్చిన యోసేపు
వంశస్థుల్ని[b] వాళ్లవాళ్ల పేర్లను బట్టి, వంశాల్ని
బట్టి, పూర్వీకుల కుటుంబాల్ని బట్టి నమోదు
చేశారు. 20 ఏళ్లు, అంతకన్నా ఎక్కువ వయసు
ఉండి సైన్యంలో సేవ చేయగలిగే పురుషులం
దర్నీ లెక్కపెట్టారు; **33** ఎఫ్రాయిము గోత్రంలో
పేరు నమోదైనవాళ్ల సంఖ్య 40,500.

**34** మనష్షే వంశస్థుల్ని[c] వాళ్లవాళ్ల పేర్లను
బట్టి, వంశాల్ని బట్టి, పూర్వీకుల కుటుంబాల్ని
బట్టి నమోదు చేశారు. 20 ఏళ్లు, అంత
కన్నా ఎక్కువ వయసు ఉండి సైన్యంలో సేవ
చేయగలిగే పురుషులందర్నీ లెక్కపెట్టారు;
**35** మనష్షే గోత్రంలో పేరు నమోదైనవాళ్ల
సంఖ్య 32,200.

**36** బెన్యామీను వంశస్థుల్ని[d] వాళ్లవాళ్ల పేర్లను
బట్టి, వంశాల్ని బట్టి, పూర్వీకుల కుటుంబాల్ని
బట్టి నమోదు చేశారు. 20 ఏళ్లు, అంతకన్నా
ఎక్కువ వయసు ఉండి సైన్యంలో సేవ చేయగ
లిగే పురుషులందర్నీ లెక్కపెట్టారు; **37** బెన్యా
మీను గోత్రంలో పేరు నమోదైనవాళ్ల సంఖ్య
35,400.

**38** దాను వంశస్థుల్ని[e] వాళ్లవాళ్ల పేర్లను బట్టి,
వంశాల్ని బట్టి, పూర్వీకుల కుటుంబాల్ని బట్టి
నమోదు చేశారు. 20 ఏళ్లు, అంతకన్నా ఎక్కువ
వయసు ఉండి సైన్యంలో సేవ చేయగలిగే పురు
షులందర్నీ లెక్కపెట్టారు; **39** దాను గోత్రంలో
పేరు నమోదైనవాళ్ల సంఖ్య 62,700.

**40** ఆషేరు వంశస్థుల్ని[f] వాళ్లవాళ్ల పేర్లను
బట్టి, వంశాల్ని బట్టి, పూర్వీకుల కుటుంబాల్ని
బట్టి నమోదు చేశారు. 20 ఏళ్లు, అంతకన్నా
ఎక్కువ వయసు ఉండి సైన్యంలో సేవ చేయగ
లిగే పురుషులందర్నీ లెక్కపెట్టారు; **41** ఆషేరు
గోత్రంలో పేరు నమోదైనవాళ్ల సంఖ్య 41,500.

**42** నఫ్తాలి వంశస్థుల్ని[a] వాళ్లవాళ్ల పేర్లను
బట్టి, వంశాల్ని బట్టి, పూర్వీకుల కుటుం
బాల్ని బట్టి నమోదు చేశారు. 20 ఏళ్లు,
అంతకన్నా ఎక్కువ వయసు ఉండి సైన్యంలో
సేవ చేయగలిగే పురుషులందర్నీ లెక్కపెట్టారు;
**43** నఫ్తాలి గోత్రంలో పేరు నమోదైనవాళ్ల సంఖ్య
53,400.

**44** మోషే అహరోనుతో, అలాగే తమతమ
పూర్వీకుల కుటుంబానికి ప్రాతినిధ్యం వహి
స్తున్న 12 మంది ప్రధానులతో కలిసి వీళ్ల
పేర్లను నమోదు చేశాడు. **45** అలా 20 ఏళ్లు,
అంతకన్నా ఎక్కువ వయసు ఉండి ఇశ్రా
యేలు సైన్యంలో సేవ చేయగలిగే ఇశ్రాయేలీయు
లందరి పేర్లు వాళ్లవాళ్ల పూర్వీకుల కుటుం
బాన్ని బట్టి నమోదు చేయబడ్డాయి; **46** అలా
నమోదు చేయబడిన వాళ్ల మొత్తం సంఖ్య
6,03,550.[b]

**47** అయితే లేవీయుల్ని[c] మాత్రం తమ
తండ్రుల గోత్రం ప్రకారం వాళ్లతో పాటు నమోదు
చేయలేదు.[d] **48** అప్పుడు యెహోవా మోషేకు
ఇలా చెప్పాడు: **49** “లేవి గోత్రాన్ని మాత్రం
నువ్వు నమోదు చేయకూడదు, వాళ్ల సంఖ్యను
మిగతా ఇశ్రాయేలీయుల సంఖ్యతో కలప
కూడదు.[e] **50** నువ్వు లేవీయుల్ని సాక్ష్యపు
గుడారం మీద, దాని పాత్రలన్నిటి మీద, దానికి
చెందిన ప్రతీదాని మీద నియమించాలి.[f] వాళ్లు
గుడారాన్ని, దాని పాత్రలన్నిటినీ మోస్తారు,[g]
దాని దగ్గర సేవ చేస్తారు;[h] వాళ్లు తమ డేరాల్ని
గుడారం చుట్టూ వేసుకోవాలి.[i] **51** గుడా
రాన్ని ఒక చోటి నుండి ఇంకో చోటికి తీసుకెళ్లా
లంటే, లేవీయులే దాన్ని ఊడదీయాలి;[j] గుడా
రాన్ని మళ్లీ ఇంకో చోట నిలబెట్టాలంటే, అది
కూడా లేవీయులే చేయాలి; వేరేవాళ్లు* ఎవరైనా
దాని దగ్గరికి వస్తే, వాళ్లను చంపేయాలి.[k]

**52** “ప్రతీ ఇశ్రాయేలీయుడు తనకు నియమిం
చబడిన చోట తన డేరా వేసుకోవాలి, ప్రతీ
ఒక్కరు తమతమ గుంపుల్ని* బట్టి, తమ మూడు-
గోత్రాల విభాగం# ప్రకారం తమ డేరా వేసు

**1వ అధ్యా.**

a ఆది 30:20; సం 2:7, 8
b ఆది 41:51, 52; ఆది 46:20; ఆది 48:17-19; సం 2:18, 19
c సం 2:20, 21
d ఆది 43:29; ఆది 46:21; సం 2:22, 23
e ఆది 30:4-6; ఆది 46:23; సం 2:25, 26; సం 10:25
f ఆది 35:26; సం 2:27, 28

**2వ పరుస**

a ఆది 30:7, 8; ఆది 46:24; సం 2:29, 30; సం 26:48
b ఆది 13:16; ఆది 22:17; ఆది 46:3; నిర్గ 38:26; సం 2:32
c ఆది 29:34; ఆది 46:11; సం 3:12
d సం 2:33; సం 26:63, 64
e సం 26:62, 63
f నిర్గ 38:21; సం 3:6, 8
g సం 4:15; సం 4:24-26; సం 4:31-33
h సం 3:30, 31; సం 4:12
i సం 2:17; సం 3:23, 29; సం 3:35, 38
j సం 10:17, 21
k సం 3:10; సం 18:22

**1:51** *లేదా “అపరిచితులు,” అంటే లేవీయులు కాని వాళ్లు. **1:52** *అక్ష., “సైన్యాల్ని.” #లేదా “ధ్వజం.”

కోవాలి. **53** లేవీయులు సాక్ష్యపు గుడారం
చుట్టూ తమ డేరాలు వేసుకోవాలి; ఇశ్రాయేలీ
యుల సమాజం మీద నా కోపం రగులుకోకుండా
ఉండేలా వాళ్లు అలా చేయాలి.[a] సాక్ష్యపు గుడా
రాన్ని చూసుకునే* బాధ్యత లేవీయులదే."[b]

**54** యెహోవా మోషేకు ఆజ్ఞాపించినవన్నీ
ఇశ్రాయేలు ప్రజలు చేశారు. వాళ్లు సరిగ్గా అలాగే
చేశారు.

**2** తర్వాత యెహోవా మోషే, అహరోనులతో
ఇలా అన్నాడు: **2** "ఇశ్రాయేలీయులు,
తమ మూడు-గోత్రాల విభాగం ఎక్కడ నియమిం
చబడిందో అక్కడ తమ డేరాలు వేసుకోవాలి, ప్రతీ
ఒక్కరు తమ పూర్వీకుల కుటుంబ ధ్వజం* దగ్గర
డేరా వేసుకోవాలి. వాళ్లు ప్రత్యక్ష గుడారానికి
ఎదురుగా,# దాని చుట్టూ డేరాలు వేసుకోవాలి.

**3** "తూర్పు వైపున, అంటే సూర్యుడు ఉద
యించే వైపున యూదా మూడు-గోత్రాల విభాగం
తమ గుంపుల్ని* బట్టి డేరాలు వేసుకోవాలి; అమ్మీ
నాదాబు కుమారుడైన నయస్సోను[c] యూదా
వంశస్థులకు ప్రధానుడిగా ఉంటాడు. **4** అతని
సైన్యంలో నమోదైనవాళ్ల సంఖ్య 74,600.[d]
**5** అతని పక్కన ఇశ్శాఖారు గోత్రంవాళ్లు డేరాలు
వేసుకోవాలి; సూయారు కుమారుడైన నెతనేలు[e]
ఇశ్శాఖారు వంశస్థులకు ప్రధానుడిగా ఉంటాడు.
**6** అతని సైన్యంలో నమోదైనవాళ్ల సంఖ్య
54,400.[f] **7** వాళ్ల పక్కన జెబూలూను గోత్రం
వాళ్లు డేరాలు వేసుకోవాలి; హేలోను కుమారు
డైన ఏలీయాబు[g] జెబూలూను వంశస్థులకు
ప్రధానుడిగా ఉంటాడు. **8** అతని సైన్యంలో
నమోదైనవాళ్ల సంఖ్య 57,400.[h]

**9** "యూదా మూడు-గోత్రాల విభాగంలోని
సైన్యాల్లో నమోదైనవాళ్ల మొత్తం సంఖ్య 1,86,
400. వీళ్లు అందరికన్నా ముందు బయల్దేరాలి.[i]

**10** "దక్షిణం వైపున రూబేను[j] మూడు-
గోత్రాల విభాగం తమ గుంపుల్ని* బట్టి డేరాలు
వేసుకోవాలి. షెదేయూరు కుమారుడైన ఏలీ
సూరు[k] రూబేను వంశస్థులకు ప్రధానుడిగా
ఉంటాడు. **11** అతని సైన్యంలో నమోదైనవాళ్ల
సంఖ్య 46,500.[a] **12** అతని పక్కన షిమ్యోను
గోత్రంవాళ్లు డేరాలు వేసుకోవాలి; సూరీషద్దాయి
కుమారుడైన షెలుమీయేలు[b] షిమ్యోను వంశ
స్థులకు ప్రధానుడిగా ఉంటాడు. **13** అతని
సైన్యంలో నమోదైనవాళ్ల సంఖ్య 59,300.[c]
**14** వాళ్ల పక్కన గాదు గోత్రంవాళ్లు డేరాలు
వేసుకోవాలి; రగూయేలు కుమారుడైన ఎలీ
యాసాపు[d] గాదు వంశస్థులకు ప్రధానుడిగా
ఉంటాడు. **15** అతని సైన్యంలో నమోదైనవాళ్ల
సంఖ్య 45,650.[e]

**16** "రూబేను మూడు-గోత్రాల విభాగంలోని
సైన్యాల్లో నమోదైనవాళ్ల మొత్తం సంఖ్య 1,51,
450. వీళ్లు యూదా మూడు-గోత్రాల విభాగం
తర్వాత బయల్దేరాలి.[f]

**17** "ప్రత్యక్ష గుడారాన్ని ఒక చోటి నుండి
ఇంకో చోటికి తీసుకెళ్తున్నప్పుడు,[g] లేవీయులు
మిగతా గుంపులకు మధ్యలో ఉండాలి.

"వాళ్లు ఏ క్రమంలో డేరాలు వేసుకుంటారో
అదే క్రమంలో ప్రయాణించాలి,[h] ప్రతీ ఒక్కరు
తమ మూడు-గోత్రాల విభాగం ప్రకారం తమతమ
స్థానాల్లో ఉండాలి.

**18** "పడమటి వైపున ఎఫ్రాయిము మూడు-
గోత్రాల విభాగం తమ గుంపుల్ని* బట్టి డేరాలు
వేసుకోవాలి; అమీహూదు కుమారుడైన ఎలీ
షామా[i] ఎఫ్రాయిము వంశస్థులకు ప్రధానుడిగా
ఉంటాడు. **19** అతని సైన్యంలో నమోదైనవాళ్ల
సంఖ్య 40,500.[j] **20** అతని పక్కన మనష్షే[k]
గోత్రంవాళ్లు డేరాలు వేసుకోవాలి; పెదాసూరు
కుమారుడైన గమలీయేలు[l] మనష్షే వంశస్థులకు
ప్రధానుడిగా ఉంటాడు. **21** అతని సైన్యంలో
నమోదైనవాళ్ల సంఖ్య 32,200.[m] **22** వాళ్ల
పక్కన బెన్యామీను గోత్రంవాళ్లు డేరాలు వేసుకో
వాలి; గిద్యోనీ కుమారుడైన అబీదాను[n] బెన్యా
మీను వంశస్థులకు ప్రధానుడిగా ఉంటాడు.
**23** అతని సైన్యంలో నమోదైనవాళ్ల సంఖ్య
35,400.[o]

**24** "ఎఫ్రాయిము మూడు-గోత్రాల విభాగం
లోని సైన్యాల్లో నమోదైనవాళ్ల మొత్తం సంఖ్య
1,08,100. వీళ్లు రూబేను మూడు-గోత్రాల
విభాగం తర్వాత బయల్దేరాలి.[p]

**1వ అధ్యా.**
a సం 8:19; సం 18:5
b సం 8:24; సం 18:2, 3; 1ది 23:32

**2వ అధ్యా.**
c సం 7:12; సం 10:14; రూతు 4:20; మత్త 1:4
d సం 1:27
e సం 7:11, 18; సం 10:15
f సం 1:29
g సం 7:11, 24; సం 10:16
h సం 1:31
i సం 10:14
j సం 1:20
k సం 7:11, 30; సం 10:18

**2వ వరుస**
a సం 1:21
b సం 7:11, 36; సం 10:19
c సం 1:23
d సం 7:11, 42; సం 10:20
e సం 1:25
f సం 10:18
g సం 1:51
h 1కొ 14:33, 40
i సం 7:11, 48
j సం 1:33
k ఆది 48:20
l సం 7:11, 54
m సం 1:35
n సం 7:11, 60
o సం 1:37
p సం 10:22

**1:53** *లేదా "కాపలాకాసే; దాని దగ్గర తమ సేవ చేసే." **2:2** *లేదా "చిహ్నం." #లేదా "అభిముఖంగా." **2:3, 10, 18** *అక్ష., "సైన్యాల్ని."

**25** “ఉత్తరం వైపున దాను మూడు-గోత్రాల
విభాగం తమ గుంపుల్ని* బట్టి డేరాలు వేసు
కోవాలి; అమీషదాయి కుమారుడైన అహీయె
జెరు[a] దాను వంశస్థులకు ప్రధానుడిగా ఉంటాడు.
**26** అతని సైన్యంలో నమోదైనవాళ్ల సంఖ్య
62,700. **27** అతని పక్కన ఆషేరు గోత్రం
వాళ్లు డేరాలు వేసుకోవాలి; ఒక్రాను కుమారుడైన
పగీయేలు[b] ఆషేరు వంశస్థులకు ప్రధానుడిగా
ఉంటాడు. **28** అతని సైన్యంలో నమోదైన
వాళ్ల సంఖ్య 41,500. **29** వాళ్ల పక్కన నఫ్తాలి
గోత్రంవాళ్లు డేరాలు వేసుకోవాలి; ఏనాను
కుమారుడైన అహీర[c] నఫ్తాలి వంశస్థులకు ప్రధా
నుడిగా ఉంటాడు. **30** అతని సైన్యంలో నమో
దైనవాళ్ల సంఖ్య 53,400.

**31** “దాను మూడు-గోత్రాల విభాగంలో నమో
దైనవాళ్ల మొత్తం సంఖ్య 1,57,600. తమ
మూడు-గోత్రాల విభాగం ప్రకారం వీళ్లు అందరి
కన్నా చివర బయల్దేరాలి.”[d]

**32** వీళ్లు తమతమ పూర్వీకుల కుటుంబాల
ప్రకారం నమోదైన ఇశ్రాయేలీయులు; మూడు-
గోత్రాల విభాగాలన్నిట్లో నుండి సైన్యం కోసం
నమోదైనవాళ్ల మొత్తం సంఖ్య 6,03,550.[e]
**33** అయితే యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్టే,
లేవీయుల్ని మాత్రం మిగతా ఇశ్రాయేలీయులతో
పాటు నమోదు చేయలేదు.[f] **34** యెహోవా
మోషేకు ఆజ్ఞాపించిన ప్రతీది ఇశ్రాయేలీయులు
చేశారు. ఇలా వాళ్లు తమతమ మూడు-గోత్రాల
విభాగాల్ని బట్టి, వంశాల్ని బట్టి, పూర్వీకుల
కుటుంబాల్ని బట్టి డేరాలు వేసుకునేవాళ్లు;[g] అదే
క్రమంలో బయల్దేరేవాళ్లు.[h]

**3** సీనాయి పర్వతం[i] మీద యెహోవా
మోషేతో మాట్లాడిన సమయానికి మోషే,
అహరోనుల వంశస్థులు* వీళ్లే. **2** ఇవి అహ
రోను కుమారుల పేర్లు: మొదటి కుమారుడు
నాదాబు, తర్వాత అబీహు,[j] ఎలియాజరు,[k]
ఈతామారు.[l] **3** ఇవి, యాజకులుగా సేవ
చేయడానికి ప్రతిష్ఠించబడిన* అభిషిక్త యాజకు
లైన అహరోను కుమారుల పేర్లు.[m] **4** అయితే
నాదాబు, అబీహులు సీనాయి ఎడారిలో
యెహోవా ముందు ఆయన ఆజ్ఞాపించని వేరే
అగ్నితో ధూపం వేసి యెహోవా ముందే చని
పోయారు.[a] వాళ్లకు కుమారులెవరూ లేరు. ఎలి
యాజరు,[b] ఈతామారులు[c] మాత్రం తమ తండ్రి
అహరోనుతో పాటు యాజకులుగా సేవ చేస్తూనే
ఉన్నారు.

**5** తర్వాత యెహోవా మోషేకు ఇలా చెప్పాడు:
**6** “లేవి గోత్రం[d] వాళ్లను ముందుకు తీసుకొచ్చి,
యాజకుడైన అహరోను ఎదుట నిలబెట్టు; వాళ్లు
అతనికి పరిచారం చేస్తారు.[e] **7** వాళ్లు గుడారా
నికి సంబంధించిన తమ సేవ చేస్తూ ప్రత్యక్ష
గుడారం ముందు అతని విషయంలో, సమాజమం
తటి విషయంలో తమ బాధ్యతల్ని నిర్వర్తించాలి.
**8** వాళ్లు ప్రత్యక్ష గుడారానికి సంబంధించిన ఉప
కరణాలన్నిటినీ చూసుకోవాలి,[f] అలాగే గుడా
రానికి సంబంధించిన సేవలు చేస్తూ ఇశ్రా
యేలీయుల విషయంలో తమకున్న బాధ్యతల్ని
నిర్వర్తించాలి.[g] **9** నువ్వు లేవీయుల్ని అహరో
నుకు, అతని కుమారులకు ఇవ్వాలి. వాళ్లు
ఇశ్రాయేలీయుల్లో నుండి అతనికి ఇవ్వబడిన
వాళ్లు.[h] **10** నువ్వు అహరోనును, అతని కుమా
రుల్ని నియమించాలి; వాళ్లు యాజకులుగా
తమ విధుల్ని నిర్వర్తించాలి;[i] వేరేవాళ్లు* ఎవరైనా
పవిత్ర స్థలం దగ్గరికి వస్తే వాళ్లు చంపబడాలి.”[j]

**11** యెహోవా మోషేకు ఇంకా ఇలా చెప్పాడు:
**12** “నా విషయానికొస్తే, ఇదిగో! ఇశ్రాయేలీ
యుల మొదటి సంతానమంతటికి బదులుగా
నేను ఇశ్రాయేలీయుల్లో నుండి లేవీయుల్ని తీసు
కుంటున్నాను,[k] లేవీయులు నావాళ్లు అవుతారు.
**13** ఎందుకంటే, ప్రతీ మొదటి సంతానం నాదే.[l]
నేను ఐగుప్తు దేశంలోని ప్రతీ మొదటి సంతా
నాన్ని చంపిన రోజున,[m] మనుషుల నుండి జంతు
వుల వరకు ఇశ్రాయేలులోని ప్రతీ మొదటి సంతా
నాన్ని నాకోసం ప్రతిష్ఠించుకున్నాను.[n] అది నాది
అవ్వాలి. నేను యెహోవాను.”

**14** సీనాయి ఎడారిలో[o] యెహోవా మోషేకు
ఇంకా ఇలా చెప్పాడు: **15** “వాళ్లవాళ్ల పూర్వీ
కుల కుటుంబాల్ని బట్టి, వంశాల్ని బట్టి లేవీ

**2వ అధ్యా.**
a సం 7:11, 66
b సం 7:11, 72
c సం 7:11, 78
d సం 10:25
e ఆది 15:5; నిర్గ 38:26; సం 14:29; సం 26:51, 64
f సం 3:15; సం 26:62, 63
g సం 2:2
h సం 10:28

**3వ అధ్యా.**
i నిర్గ 19:2
j లేవీ 10:1; 1ది 24:2
k నిర్గ 6:25; ద్వితీ 10:6
l నిర్గ 6:23; నిర్గ 38:21; 1ది 6:3
m నిర్గ 28:1; లేవీ 8:2, 3

**2వ వరుస**
a లేవీ 10:1, 2
b సం 3:32; సం 20:26
c సం 4:28; సం 7:8
d సం 8:6; సం 18:2
e సం 1:50; సం 8:11
f సం 4:12
g సం 1:51
h సం 8:15, 16; సం 18:6
i నిర్గ 40:15; సం 18:7
j సం 16:39, 40; 1స 6:19; 2ది 26:16, 18
k సం 3:41, 45
l నిర్గ 13:2; నిర్గ 34:19; సం 18:15; లూకా 2:23
m నిర్గ 13:15
n లేవీ 27:26
o నిర్గ 19:1

**2:25** *అక్ష., “సైన్యాల్ని.” **3:1** *అక్ష., “తరాలు.”
**3:3** *లేదా “చేతులు అధికారంతో నింపబడిన.”
**3:10** *లేదా “అపరిచితులు,” అంటే, అహరోను వంశస్థులు కానివాళ్లు.

యుల్ని నమోదు చేయి. ఒక నెల, అంతకన్నా
ఎక్కువ వయసున్న మగవాళ్లందర్నీ నువ్వు
నమోదు చేయాలి.” **16** కాబట్టి మోషే
యెహోవా ఆదేశం ప్రకారం వాళ్లను నమోదు
చేశాడు. దేవుడు తనకు ఆజ్ఞాపించినట్టే అతను
చేశాడు. **17** ఇవి లేవి కుమారుల పేర్లు:
గెర్షోను, కహాతు, మెరారి.[a]

**18** ఇవి వాళ్లవాళ్ల వంశాల ప్రకారం గెర్షోను
కుమారుల పేర్లు: లిబ్నీ, షిమీ.

**19** ఇవి వాళ్లవాళ్ల వంశాల ప్రకారం కహాతు
కుమారుల పేర్లు: అమ్రాము, ఇస్హారు, హెబ్రోను,
ఉజ్జీయేలు.

**20** ఇవి వాళ్లవాళ్ల వంశాల ప్రకారం మెరారి
కుమారుల పేర్లు: మహలి,[b] మూషి.

వాళ్లవాళ్ల పూర్వీకుల కుటుంబాల ప్రకారం లేవీ
యుల వంశాలు ఇవి.

**21** లిబ్నీయుల వంశం, షిమీయుల వంశం
గెర్షోను నుండి వచ్చాయి.[c] వాళ్లు గెర్షోనీయుల
వంశస్థులు. **22** వాళ్లలో ఒక నెల, అంతకన్నా
ఎక్కువ వయసు ఉండి తమ పేరు నమోదైన మగ
వాళ్లందరి సంఖ్య 7,500.[d] **23** గెర్షోనీయుల
వంశస్థుల డేరాలు గుడారానికి వెనక,[e] పడ
మటి వైపున ఉండేవి. **24** లాయేలు కుమా
రుడైన ఎలీయాసాపు, గెర్షోనీయుల పూర్వీకుల
కుటుంబానికి ప్రధానుడు. **25** ప్రత్యక్ష గుడా
రంలో వీటిని చూసుకోవడం గెర్షోను వంశస్థుల
బాధ్యత:[f] గుడారం,[g] దాని వేర్వేరు పైకప్పులు,[h]
ప్రత్యక్ష గుడారపు ప్రవేశ ద్వారం తెర,[i]
**26** ప్రాంగణంలో వేలాడే తెరలు,[j] గుడారం
చుట్టూ బలిపీఠం చుట్టూ ఉండే ప్రాంగణ ప్రవేశ
ద్వారం తెర,[k] దాని తాళ్లు, వీటికి సంబంధించిన
సేవలన్నీ.

**27** అమ్రామీయుల వంశం, ఇస్హారీయుల
వంశం, హెబ్రోనీయుల వంశం, ఉజ్జీయేలీయుల
వంశం కహాతు నుండి వచ్చాయి. వాళ్లు కహా
తీయుల వంశస్థులు.[l] **28** వాళ్లలో ఒక నెల,
అంతకన్నా ఎక్కువ వయసున్న మగవాళ్లం
దరి సంఖ్య 8,600; పవిత్ర స్థలాన్ని
చూసుకునే బాధ్యత వాళ్లమీద ఉండేది.[m]
**29** కహాతీయుల వంశస్థుల డేరాలు గుడారా
నికి దక్షిణం వైపున ఉండేవి.[n] **30** ఉజ్జీ
యేలు[a] కుమారుడైన ఎలీషాపాను, కహాతీయుల
వంశస్థుల పూర్వీకుల కుటుంబానికి ప్రధానుడు.
**31** మందసాన్ని,*[b] బల్లను,[c] దీపస్తంభాన్ని,[d]
ధూపవేదికను, బలిపీఠాన్ని,[e] పవిత్ర స్థల సేవలో
ఉపయోగించే పాత్రల్ని,[f] తెరను,[g] వీటికి సంబం
ధించిన సేవ అంతటినీ చూసుకునే బాధ్యత వాళ్ల
మీద ఉండేది.[h]

**32** యాజకుడైన అహరోను కుమారుడు ఎలి
యాజరు,[i] లేవీయుల ముఖ్య ప్రధానుడు; పవిత్ర
స్థలానికి సంబంధించిన బాధ్యతలు నిర్వర్తించే
వాళ్లను ఇతను పర్యవేక్షించేవాడు.

**33** మహలీయుల వంశం, మూషీయుల వంశం
మెరారి నుండి వచ్చాయి. వాళ్లు మెరారి వంశ
స్థులు.[j] **34** వాళ్లలో ఒక నెల, అంతకన్నా
ఎక్కువ వయసు ఉండి తమ పేరు నమోదైన
మగవాళ్లందరి సంఖ్య 6,200.[k] **35** అబీహా
యిలు కుమారుడైన సూరీయేలు, మెరారి వంశ
స్థుల పూర్వీకుల కుటుంబానికి ప్రధానుడు. వాళ్ల
డేరాలు గుడారానికి ఉత్తరం వైపున ఉండేవి.[l]
**36** వీటిని పర్యవేక్షించడం మెరారి వంశస్థుల
బాధ్యత: గుడారపు చట్రాలు,*[m] దాని అడ్డ
కర్రలు,[n] దాని స్తంభాలు,[o] దాని దిమ్మలు, దాని
పాత్రలన్నీ,[p] వాటికి సంబంధించిన సేవలన్నీ,[q]
**37** అలాగే ప్రాంగణం చుట్టూ ఉన్న స్తంభాలు,
వాటి దిమ్మలు,[r] వాటి మేకులు, వాటి తాళ్లు.

**38** మోషే, అహరోను, అతని కుమారుల
డేరాలు గుడారం ముందు తూర్పు వైపున ఉండేవి,
అంటే సూర్యుడు ఉదయించే వైపున ప్రత్యక్ష గుడా
రానికి ఎదురుగా ఉండేవి. ఇశ్రాయేలీయుల తర
ఫున విధిగా పవిత్రమైన స్థలాన్ని చూసుకునే
బాధ్యత వాళ్లమీద ఉండేది. వేరేవాళ్లు* ఎవరైనా
దాని దగ్గరికి వస్తే వాళ్లు చంపబడతారు.[s]

**39** లేవీయుల్లో ఒక నెల, అంతకన్నా ఎక్కువ
వయసు ఉండి, యెహోవా ఆదేశం ప్రకారం వాళ్ల
వాళ్ల వంశాల్ని బట్టి మోషే, అహరోనులు నమోదు
చేసిన మగవాళ్లందరి సంఖ్య 22,000.

**40** తర్వాత యెహోవా మోషేకు ఇలా
చెప్పాడు: “ఇశ్రాయేలీయుల్లో ఒక నెల,

**3వ అధ్యా.**
a సం 26:57; 1ది 23:6
b 1ది 6:29
c 1ది 6:20
d సం 4:38-40
e సం 1:53
f సం 4:24-26
g నిర్గ 26:7
h నిర్గ 26:14
i నిర్గ 26:36
j నిర్గ 27:9
k నిర్గ 27:16
l సం 3:19
m సం 4:34-36
n సం 1:53

**2వ వరుస**
a నిర్గ 6:22; 1ది 6:18
b నిర్గ 25:10
c నిర్గ 25:23
d నిర్గ 25:31
e నిర్గ 27:1, 2; నిర్గ 30:1-3
f నిర్గ 38:3
g నిర్గ 26:31
h సం 4:15
i సం 4:16; సం 20:28
j సం 3:20; సం 26:58
k సం 4:42-44
l సం 1:53
m నిర్గ 36:20
n నిర్గ 36:31
o నిర్గ 26:32, 37; నిర్గ 36:37, 38
p నిర్గ 27:19
q సం 4:31, 32
r నిర్గ 27:10, 11
s సం 3:10

3:31 *లేదా “పెద్దపెట్టెను.” 3:36 *లేదా “ఫ్రేములు.” 3:38 *లేదా “అపరిచితులు,” అంటే లేవీయులుకాని వాళ్లు.

అంతకన్నా ఎక్కువ వయసు ఉండి మొదట పుట్టిన మగవాళ్లందర్నీ నమోదు చేసి,[a] లెక్కపెట్టి, వాళ్ల పేర్ల జాబితా తయారుచేయి. **41** ఇశ్రాయేలీయుల్లో మొదట పుట్టిన వాళ్లందరికి బదులుగా నాకోసం లేవీయుల్ని తీసుకోవాలి,[b] అలాగే ఇశ్రాయేలీయుల పశువుల్లో మొదట పుట్టిన వాటన్నిటికి బదులుగా లేవీయుల పశువుల్ని తీసుకోవాలి.[c] నేను యెహోవాను.” **42** అప్పుడు మోషే యెహోవా తనకు ఆజ్ఞాపించినట్టే, ఇశ్రాయేలీయుల్లో మొదట పుట్టిన వాళ్లందర్నీ నమోదు చేశాడు. **43** ఒక నెల, అంతకన్నా ఎక్కువ వయసు ఉండి తమ పేర్లు నమోదైన మొదట పుట్టిన మగవాళ్లందరి సంఖ్య 22,273.

**44** యెహోవా మోషేకు ఇంకా ఇలా చెప్పాడు: **45** “ఇశ్రాయేలీయుల్లో మొదట పుట్టిన వాళ్లందరికి బదులుగా లేవీయుల్ని తీసుకో, అలాగే వాళ్ల పశువులకు బదులుగా లేవీయుల పశువుల్ని తీసుకో. లేవీయులు నావాళ్లు అవ్వాలి. నేను యెహోవాను. **46** అయితే ఇశ్రాయేలీయుల మొదటి సంతానంలో లేవీయుల కన్నా ఎక్కువున్న 273 మందిని[d] విడిపించడానికి విమోచనా మూల్యంగా[e] **47** పవిత్ర స్థల షెకెల్* కొలమానం ప్రకారం ఒక్కో వ్యక్తికి ఐదు షెకెల్‌ల# చొప్పున తీసుకోవాలి.[f] ఒక షెకెల్ విలువ 20 గీరాలు.△[g] **48** లేవీయుల కన్నా ఎక్కువున్న వాళ్లను విడిపించడానికి విమోచనా మూల్యంగా నువ్వు ఆ డబ్బును అహరోనుకు, అతని కుమారులకు ఇవ్వాలి.” **49** కాబట్టి మోషే లేవీయుల కన్నా ఎక్కువున్న వాళ్లను విడిపించడానికి విమోచనా మూల్యంగా ఆ డబ్బు తీసుకున్నాడు. **50** అతను పవిత్ర స్థల షెకెల్ కొలమానం ప్రకారం ఇశ్రాయేలీయుల మొదటి సంతానం దగ్గర ఆ డబ్బును, అంటే 1,365 షెకెల్‌లను తీసుకున్నాడు. **51** యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్టే, యెహోవా నోటి మాట ప్రకారం మోషే ఆ విమోచనా మూల్యాన్ని అహరోనుకు, అతని కుమారులకు ఇచ్చాడు.

**4** తర్వాత యెహోవా మోషేకు, అహరోనుకు ఇలా చెప్పాడు: **2** “వాళ్లవాళ్ల వంశాల్ని బట్టి, పూర్వీకుల కుటుంబాల్ని బట్టి మీరు లేవి వంశస్థులైన కహాతీయుల[a] జనాభా లెక్క సేకరించాలి; **3** ప్రత్యక్ష గుడారంలో పని చేయడానికి నియమించబడిన గుంపులో ఉండి, 30[b] నుండి 50 ఏళ్ల[c] మధ్య వయసు ఉన్నవాళ్లందరి లెక్క సేకరించాలి.[d]

**4** “ప్రత్యక్ష గుడారంలో కహాతీయులు చేయాల్సిన సేవ ఇదే.[e] ఇది అతి పవిత్రమైనది: **5** ఇశ్రాయేలీయుల సమాజం ఒక చోటి నుండి ఇంకో చోటికి మారుతున్నప్పుడు అహరోను, అతని కుమారులు లోపలికి వచ్చి మందసం దగ్గరున్న తెరను[f] తీసేసి, దానితో సాక్ష్యపు మందసాన్ని[g] కప్పాలి. **6** వాళ్లు దానిమీద సముద్రవత్సల* తోళ్లతో చేసిన బట్టను కప్పాలి, దానిపైన నీలిరంగు బట్టను కప్పి మందసాన్ని మోసే కర్రల్ని[h] వాటి స్థానంలో పెట్టాలి.

**7** “వాళ్లు సముఖపు రొట్టెల* బల్ల[i] పైన నీలంరంగు బట్టను పరిచి, దానికి సంబంధించిన పళ్లేలను, గిన్నెల్ని, కూజాల్ని, పానీయార్పణ పాత్రల్ని[j] దానిమీద పెట్టాలి; క్రమంగా అర్పించే రొట్టెలు[k] దాని పైన అలాగే ఉండాలి. **8** వాటిమీద వాళ్లు ముదురు ఎరుపు బట్టను కప్పాలి; దానిమీద సముద్రవత్సల తోళ్లతో చేసిన బట్టను కప్పి, బల్లను మోసే కర్రల్ని[l] వాటి స్థానంలో పెట్టాలి. **9** తర్వాత వాళ్లు ఒక నీలంరంగు బట్టను తీసుకొని వెలుగు కోసం ఏర్పాటు చేసిన దీపస్తంభాన్ని,[m] దాని దీపాల్ని,[n] వాటి పట్టుకార్లను, నిప్పు పాత్రల్ని,[o] దీపస్తంభాన్ని వెలిగించి ఉంచడానికి ఉపయోగించే దాని నూనె పాత్రలన్నిటినీ కప్పాలి. **10** వాళ్లు దాన్ని, దాని పాత్రలన్నిటినీ సముద్రవత్సల తోళ్లతో చేసిన బట్టలో చుట్టి మోతకర్ర మీద పెట్టాలి. **11** అలాగే వాళ్లు, బంగారంతో చేసిన వేదిక*[p] మీద నీలంరంగు బట్టను కప్పాలి; తర్వాత సముద్రవత్సల తోళ్లతో చేసిన బట్టను దానిపైన కప్పి, వేదికను మోసే కర్రల్ని[q] వాటి స్థానంలో పెట్టాలి. **12** ఆ తర్వాత వాళ్లు, పవిత్ర స్థలంలో ఎప్పుడూ

3:47 *లేదా “పవిత్ర షెకెల్.” #అప్పట్లో ఒక షెకెల్ 11.4 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి. △అప్పట్లో ఒక గీరా 0.57 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి.

4:6 *అంటే, సీల్ అనే సముద్ర జీవి. 4:7 *లేదా “సన్నిధి రొట్టెల.” 4:11 *అంటే, ధూపవేదిక.

3వ అధ్యా.
a సం 3:15
b సం 3:12
c నిర్గ 13:2; సం 18:15
d సం 3:39, 43
e సం 18:15
f సం 18:15, 16
g లేవీ 27:25

2వ వరుస

4వ అధ్యా.
a సం 3:19, 27
b 1ది 23:3; లూకా 3:23
c సం 8:25, 26
d సం 4:30; 1ది 6:48
e సం 3:30, 31; సం 4:15
f నిర్గ 26:31; నిర్గ 40:3; లేవీ 16:2
g నిర్గ 25:10
h నిర్గ 25:13
i నిర్గ 25:23, 24
j నిర్గ 25:29
k లేవీ 24:5, 6
l నిర్గ 25:28
m నిర్గ 25:31
n నిర్గ 25:37
o నిర్గ 25:38
p నిర్గ 30:1; నిర్గ 37:25, 26
q నిర్గ 30:5

సేవ చేయడానికి ఉపయోగించే పరిచార పాత్ర
లన్నిటినీ[a] తీసుకొని ఒక నీలంరంగు బట్టలో
పెట్టాలి; తర్వాత సముద్రవత్సల తోళ్లతో చేసిన
బట్టను వాటిపైన కప్పి మోతకర్ర మీద వాటిని
పెట్టాలి.

13 “వాళ్లు బలిపీఠం మీదున్న బూడిదను*
తీసేసి,[b] ఊదారంగు ఉన్నితో చేసిన బట్టను దాని
మీద పరవాలి. 14 బలిపీఠం దగ్గర సేవ చేస్తు
న్నప్పుడు ఉపయోగించే దాని పాత్రలన్నిటినీ,
అంటే దాని నిప్పు పాత్రల్ని, ముళ్ల గరిటల్ని,
పారల్ని, గిన్నెల్ని, బలిపీఠానికి సంబంధించిన
పాత్రలన్నిటినీ[c] దానిమీద పెట్టాలి; తర్వాత
సముద్రవత్సల తోళ్లతో చేసిన బట్టను దానిపైన
కప్పి, బలిపీఠాన్ని మోసే కర్రల్ని[d] వాటి స్థానంలో
పెట్టాలి.

15 “ఇశ్రాయేలీయుల సమాజం ఒక చోటి
నుండి ఇంకో చోటికి మారుతున్నప్పుడు అహ
రోను, అతని కుమారులు పవిత్ర స్థలాన్ని, పవిత్ర
స్థలానికి సంబంధించిన ఉపకరణాలన్నిటినీ కప్పే
పని పూర్తిచేయాలి.[e] తర్వాత కహాతీయులు వచ్చి
వాటిని మోస్తారు.[f] అయితే వాళ్లు పవిత్ర స్థలాన్ని
ముట్టుకోకూడదు, ఒకవేళ ముట్టుకుంటే చనిపో
తారు.[g] ప్రత్యక్ష గుడారానికి సంబంధించిన ఈ
పనుల్ని కహాతీయులు చూసుకోవాలి, అది వాళ్ల
బాధ్యత.*

16 “దీపాల్ని వెలిగించడానికి వాడే నూనెను,[h]
పరిమళ ధూపద్రవ్యాన్ని,[i] క్రమంగా అర్పించే
ధాన్యార్పణను, అభిషేక తైలాన్ని[j] పర్యవేక్షించే
బాధ్యత యాజకుడైన అహరోను కుమారుడు
ఎలియాజరుది.[k] గుడారమంతటినీ, దానిలో
ఉన్న వాటన్నిటినీ, పవిత్ర స్థలాన్ని, దాని పాత్ర
లన్నిటినీ పర్యవేక్షించే బాధ్యత అతనిదే.”

17 యెహోవా మోషేకు, అహరోనుకు ఇంకా
ఇలా చెప్పాడు: 18 “లేవీయుల మధ్య నుండి
కహాతీయుల వంశాల్ని[l] నాశనం కానివ్వకండి.
19 వాళ్లు అతి పవిత్రమైన[m] వస్తువుల దగ్గరికి
రావడం వల్ల చనిపోకుండా ఉండేలా మీరు ఇలా
చేయండి. అహరోను, అతని కుమారులు లోప
లికి వెళ్లి వాళ్లలో ఒక్కొక్కర్ని వాళ్లవాళ్ల పని మీద
నియమించి, వాళ్లు ఏమేం మోయాలో చెప్తారు.
20 వాళ్లు ఒక్క క్షణమైనా పవిత్రమైన వస్తువుల్ని
చూడడానికి లోపలికి రాకూడదు, ఒకవేళ వస్తే
చనిపోతారు.”[a]

21 తర్వాత యెహోవా మోషేకు ఇలా
చెప్పాడు: 22 “వాళ్లవాళ్ల పూర్వీకుల కుటుం
బాల్ని బట్టి, వంశాల్ని బట్టి నువ్వు గెర్షోనీయుల[b]
జనాభా లెక్క సేకరించాలి. 23 ప్రత్యక్ష గుడా
రంలో పని చేయడానికి నియమించబడిన
గుంపులో ఉండి, 30 నుండి 50 ఏళ్ల మధ్య
వయసు ఉన్నవాళ్లందర్నీ నువ్వు నమోదు
చేయాలి. 24 గెర్షోనీయుల వంశస్థులు వీటిని
చూసుకోవడానికి, మోయడానికి నియమించ
బడ్డారు:[c] 25 వాళ్లు ఏమేం మోస్తారంటే గుడా
రపు తెరల్ని,[d] ప్రత్యక్ష గుడారాన్ని, దాని
కప్పును, దానిపైన ఉండే సముద్రవత్సల తోళ్ల
పైకప్పును,[e] ప్రత్యక్ష గుడారపు ప్రవేశ ద్వారం
దగ్గర ఉండే తెరను,[f] 26 ప్రాంగణంలో వేలాడే
తెరల్ని,[g] గుడారం చుట్టూ బలిపీఠం చుట్టూ ఉండే
ప్రాంగణ ప్రవేశ ద్వారం తెరను,[h] వాటి తాళ్లను,
వాటి పాత్రలన్నిటినీ, దాని సేవ కోసం ఉప
యోగించే ప్రతీదాన్ని. ఇది వాళ్ల నియామకం.
27 గెర్షోనీయుల[i] సేవలన్నిటినీ, వాళ్ల బరువు
లన్నిటినీ అహరోను, అతని కుమారులు పర్య
వేక్షించాలి; నువ్వు ఈ బరువులన్నిటినీ వాళ్ల
బాధ్యతగా నియమించాలి. 28 ప్రత్యక్ష గుడా
రంలో గెర్షోనీయుల వంశస్థులు చేయాల్సిన సేవ
ఇది;[j] యాజకుడైన అహరోను కుమారుడు ఈతా
మారు నిర్దేశం కింద వాళ్లు తమ బాధ్యతలు నిర్వ
హిస్తారు.[k]

29 “మెరారీయుల[l] విషయానికొస్తే, వాళ్ల
వంశాన్ని బట్టి, పూర్వీకుల కుటుంబాన్ని బట్టి
నువ్వు వాళ్లను నమోదు చేయాలి. 30 ప్రత్యక్ష
గుడారంలో పని చేయడానికి నియమించబడిన
గుంపులో ఉండి, 30 నుండి 50 ఏళ్లమధ్య వయసు
ఉన్నవాళ్లందర్నీ నువ్వు నమోదు చేయాలి.
31 ప్రత్యక్ష గుడారం దగ్గర తమ సేవకు సంబం
ధించి వీటిని మోయాల్సిన బాధ్యత వాళ్ల
మీద ఉంటుంది:[m] గుడారపు చట్రాలు,*[n] దాని

---

**4:13** *లేదా “కొవ్వు బూడిదను,” అంటే, బలి ఇచ్చే జంతువుల కొవ్వులో నానిన బూడిదను. **4:15** *అక్ష., “బరువు.”

**4:31** *లేదా “ఫ్రేములు.”

---

**4వ అధ్యా.**
a సం 3:30, 31
b లేవీ 6:12
c నిర్గ 27:3
d నిర్గ 27:6
e సం 4:5
f సం 7:6-9; 1ది 15:2
g 2స 6:6, 7
h నిర్గ 27:20
i నిర్గ 30:34, 35
j నిర్గ 30:23-25
k సం 3:32
l సం 3:27
m సం 4:4

**2వ వరుస**
a నిర్గ 19:21; 1స 6:19
b సం 3:21
c సం 3:25, 26
d నిర్గ 26:1
e నిర్గ 26:7, 14
f నిర్గ 26:36
g నిర్గ 27:9
h నిర్గ 27:16
i సం 3:21, 23
j సం 3:25, 26
k నిర్గ 6:23; సం 4:33; సం 7:8
l నిర్గ 6:19; సం 3:33
m సం 3:36, 37
n నిర్గ 26:15

అడ్డకర్రలు,[a] దాని స్తంభాలు,[b] దాని దిమ్మలు;[c]
32 చుట్టూ ఉండే ప్రాంగణపు స్తంభాలు,[d] వాటి
దిమ్మలు,[e] వాటి మేకులు,[f] వాటి తాళ్లు,
వాటికి సంబంధించిన ఉపకరణాలన్నీ, అలాగే
వాటికి సంబంధించిన సేవంతా. ఏ ఉపకరణాల్ని
మోయాల్సిన బాధ్యత ఎవరిదో నువ్వు పేరుపే
రున నియమించాలి. 33 యాజకుడైన అహ
రోను కుమారుడు ఈతామారు నిర్దేశం కింద[g]
మెరారీయుల వంశస్థులు[h] ప్రత్యక్ష గుడారం
దగ్గర సేవ చేయాల్సిన విధానం ఇది.”

34 అప్పుడు మోషే, అహరోను, ఇశ్రాయేలు
సమాజ ప్రధానులు[i] కహాతీయుల్ని[j] వాళ్ల
వాళ్ల వంశాల్ని బట్టి, పూర్వీకుల కుటుంబాన్ని
బట్టి నమోదు చేశారు; 35 ప్రత్యక్ష గుడారంలో
పని చేయడానికి నియమించబడిన గుంపులో
ఉండి, 30 నుండి 50 ఏళ్ల మధ్య వయసు ఉన్న
వాళ్లందర్నీ నమోదు చేశారు.[k] 36 తమతమ
వంశాల్ని బట్టి నమోదైన వాళ్ల మొత్తం సంఖ్య
2,750.[l] 37 కహాతీయుల వంశస్థుల్లో పేరు
నమోదైన వాళ్లు, అంటే ప్రత్యక్ష గుడారం
దగ్గర సేవచేస్తూ వచ్చిన వాళ్లందరు వీళ్లే. మోషే
ద్వారా యెహోవా ఇచ్చిన ఆదేశం మేరకు మోషే,
అహరోనులు వీళ్లను నమోదు చేశారు.[m]

38 గెర్షోనీయుల్ని[n] వాళ్లవాళ్ల వంశాల్ని బట్టి,
పూర్వీకుల కుటుంబాన్ని బట్టి నమోదు చేశారు.
39 ప్రత్యక్ష గుడారం దగ్గర పని చేయడానికి
నియమించబడిన గుంపులో ఉండి, 30 నుండి
50 ఏళ్ల మధ్య వయసు ఉన్నవాళ్లందర్నీ
నమోదు చేశారు. 40 తమతమ వంశాల్ని
బట్టి, పూర్వీకుల కుటుంబాన్ని బట్టి నమో
దైన వాళ్ల మొత్తం సంఖ్య 2,630.[o] 41 గెర్షోనీ
యుల వంశస్థుల్లో పేరు నమోదైన వాళ్లు,
అంటే ప్రత్యక్ష గుడారం దగ్గర సేవచేస్తూ వచ్చిన
వాళ్లందరు వీళ్లే. యెహోవా ఇచ్చిన ఆదేశం
మేరకు మోషే, అహరోనులు వీళ్లను నమోదు
చేశారు.[p]

42 మెరారీయుల్ని వాళ్లవాళ్ల వంశాల్ని బట్టి,
పూర్వీకుల కుటుంబాన్ని బట్టి నమోదు చేశారు.
43 ప్రత్యక్ష గుడారం దగ్గర పని చేయడానికి
నియమించబడిన గుంపులో ఉండి, 30 నుండి
50 ఏళ్ల మధ్య వయసు ఉన్నవాళ్లందర్నీ నమోదు
చేశారు.[a] 44 తమతమ వంశాల్ని బట్టి,
పూర్వీకుల కుటుంబాన్ని బట్టి నమోదైన వాళ్ల
మొత్తం సంఖ్య 3,200.[b] 45 మెరారీయుల
వంశస్థుల్లో పేరు నమోదైన వాళ్లు వీళ్లే. మోషే
ద్వారా యెహోవా ఇచ్చిన ఆదేశం మేరకు మోషే,
అహరోనులు వీళ్లను నమోదు చేశారు.[c]

46 మోషే, అహరోను, ఇశ్రాయేలు ప్రధా
నులు ఈ లేవీయులందర్నీ వాళ్లవాళ్ల వంశాల్ని
బట్టి, పూర్వీకుల కుటుంబాల్ని బట్టి నమోదు
చేశారు. 47 వాళ్లు 30 నుండి 50 ఏళ్ల
మధ్య వయసు ఉన్నవాళ్లు; వాళ్లంతా ప్రత్యక్ష
గుడారానికి సంబంధించిన సేవ చేయడానికి,
బరువులు మోయడానికి నియమించబడ్డారు.[d]
48 నమోదైన వాళ్ల మొత్తం సంఖ్య 8,580.[e]
49 మోషే ద్వారా యెహోవా ఇచ్చిన ఆదేశం
మేరకు వాళ్లలో ఒక్కొక్కరు తమకు నియమించిన
సేవ ప్రకారం, బరువు ప్రకారం నమోదు చేయ
బడ్డారు; యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్టే వాళ్లు
నమోదు చేయబడ్డారు.

5 యెహోవా మోషేకు ఇంకా ఇలా చెప్పాడు:
2 “కుష్ఠువ్యాధి ఉన్న ప్రతీ వ్యక్తిని,[f] స్రావం
ఉన్న ప్రతీ వ్యక్తిని,[g] చనిపోయిన వ్యక్తిని* ముట్టు
కోవడం వల్ల అపవిత్రుడైన ప్రతీ వ్యక్తిని[h]
పాలెంలో నుండి బయటికి పంపించేయమని
నువ్వు ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించు. 3 అది
పురుషుడైనా, స్త్రీ అయినా వాళ్లను బయ
టికి పంపించేయాలి. నేను ఎవరి మధ్యైతే నివ
సిస్తున్నానో*[i] ఆ ప్రజల పాలెం అంతటినీ వాళ్లు
మలినపర్చకుండా ఉండేలా[j] వాళ్లను పాలెంలో
నుండి బయటికి పంపించేయాలి.” 4 కాబట్టి
ఇశ్రాయేలీయులు అలాగే చేశారు, వాళ్లను
పాలెంలో నుండి బయటికి పంపించేశారు.
యెహోవా మోషేకు చెప్పినట్టే ఇశ్రాయేలీయులు
చేశారు.

5 యెహోవా మోషేతో ఇంకా ఇలా అన్నాడు:
6 “నువ్వు ఇశ్రాయేలీయులతో ఇలా చెప్పు: ‘ఒక
పురుషుడు గానీ స్త్రీ గానీ ఏదైనా పాపం చేసి
యెహోవా పట్ల నమ్మకద్రోహంగా ప్రవర్తిస్తే, వాళ్లు

5:2 *లేదా “ప్రాణిని.” పదకోశం చూడండి. 5:3 *లేదా “గుడారంలోనైతే నివసిస్తున్నానో.”

**4వ అధ్యా.**
a నిర్గ 26:26
b నిర్గ 26:37; నిర్గ 36:38
c నిర్గ 26:19; నిర్గ 38:27
d నిర్గ 27:10
e నిర్గ 27:11
f నిర్గ 27:19
g సం 4:28
h సం 3:33
i సం 1:16
j సం 3:19, 27
k సం 4:47; సం 8:25, 26
l సం 3:27, 28
m సం 3:15
n సం 3:21
o సం 3:21, 22
p సం 4:22, 23

**2వ వరుస**
a సం 8:25, 26
b సం 3:33, 34
c సం 4:29
d సం 4:15; సం 4:24-26; సం 4:31-33
e సం 3:39

**5వ అధ్యా.**
f లేవీ 13:45, 46
g లేవీ 15:2
h లేవీ 22:4; సం 19:11
i నిర్గ 25:8; లేవీ 26:11
j సం 19:22

దోషులు అవుతారు.[a] **7** వాళ్లు తాము చేసిన
పాపాన్ని ఒప్పుకుని,[b] తమ దోషానికి తగిన
పూర్తి నష్టపరిహారం చెల్లించాలి; అలాగే దానికి
ఐదోవంతు కలిపి ఇవ్వాలి.[c] వాళ్లు ఎవరి విష
యంలో తప్పు చేశారో వాళ్లకు దాన్ని ఇవ్వాలి.
**8** అయితే ఆ నష్టపరిహారాన్ని తీసుకోవడానికి
బాధితులకు దగ్గరి బంధువులు ఎవరూ లేకపోతే,
దాన్ని యెహోవాకు తిరిగిచ్చేయాలి; అది యాజ
కునిది అవుతుంది. వాళ్ల పాపానికి ప్రాయశ్చిత్తం
చేయడానికి అర్పించే పొట్టేలుతో పాటు అది
యాజకునిది అవుతుంది.[d]

**9** “‘ఇశ్రాయేలీయులు యాజకుని దగ్గరికి
తీసుకొచ్చే ప్రతీ పవిత్రమైన కానుక[e] అతనికే
చెందాలి.[f] **10** వాళ్లలో ఒక్కొక్కరు కానుకగా
ఇచ్చే పవిత్రమైన వస్తువులు అతనికి చెందినవి
గానే ఉంటాయి. వాళ్లు యాజకునికి ఇచ్చేదేదైనా
అది ఆ యాజకునికే చెందుతుంది.’ ”

**11** యెహోవా మోషేతో ఇంకా ఇలా
అన్నాడు: **12** “నువ్వు ఇశ్రాయేలీయులతో
ఇలా చెప్పు: ‘ఒక వ్యక్తి భార్య తప్పుదారి
పట్టి అతనికి నమ్మకద్రోహం చేసిందనుకోండి,
**13** అంటే వేరే పురుషుడు ఆమెతో లైంగిక
సంబంధాలు పెట్టుకున్నాడు[g] అనుకోండి; కానీ ఆ
విషయం ఆమె భర్తకు తెలీదు, అది బయటప
డలేదు; అలా ఆమె తనను తాను అపవిత్రపర్చు
కున్నా ఆమెకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పేవాళ్లు
ఎవ్వరూ లేరు, ఆమె పట్టుబడలేదు; అలాం
టప్పుడు ఇలా చేయాలి: **14** ఆమె తనను తాను
అపవిత్రపర్చుకున్నప్పుడు ఆమె భర్త రోషం
తెచ్చుకొని, ఆమె నమ్మకత్వాన్ని అనుమానిస్తే;
లేదా ఆమె తనను తాను అపవిత్రపర్చుకోక
పోయినా ఆమె భర్త రోషం తెచ్చుకొని, ఆమె
నమ్మకత్వాన్ని అనుమానిస్తే, **15** ఆ వ్యక్తి తన
భార్యను యాజకుని దగ్గరికి తీసుకురావాలి,
అలాగే ఆమె కోసం అర్పణగా ఈఫాలో పదో
వంతు* బార్లీ పిండిని తీసుకురావాలి. అతను
దానిమీద నూనె పోయకూడదు, సాంబ్రాణి
పెట్టకూడదు. ఎందుకంటే అది రోషంతో కూడిన
ధాన్యార్పణ, దోషాన్ని గుర్తుచేసే ధాన్యార్పణ.

**16** “‘యాజకుడు ఆమెను ముందుకు తీసు
కొచ్చి యెహోవా ఎదుట నిలబెడతాడు.[a]
**17** యాజకుడు ఒక మట్టిపాత్రలో పవిత్రమైన
నీళ్లు తీసుకొని, గుడారపు నేల నుండి కొంత
మట్టి తీసి ఆ నీళ్లలో వేస్తాడు. **18** యాజకుడు
ఆ స్త్రీని యెహోవా ముందు నిలబెట్టి, ఆమె తల
వెంట్రుకల్ని విప్పి, దోషాన్ని గుర్తుచేసే ధాన్యార్ప
ణను అంటే రోషంతో కూడిన ధాన్యార్పణను[b]
ఆమె అరచేతుల్లో పెడతాడు; శాపాన్ని తీసుకొచ్చే
చేదు నీళ్లను యాజకుడు తన చేతిలో ఉంచు
కుంటాడు.[c]

**19** “‘తర్వాత యాజకుడు ఇలా అంటూ
ఆమెతో ప్రమాణం చేయిస్తాడు: “నువ్వు నీ
భర్త అధికారం కింద ఉన్నప్పుడు వేరే ఏ
పురుషుడూ నీతో లైంగిక సంబంధాలు పెట్టు
కోకపోయుంటే,[d] నువ్వు తప్పుదారి పట్టి నిన్ను
నువ్వు అపవిత్రం చేసుకోకపోయుంటే, శాపాన్ని
తీసుకొచ్చే ఈ చేదు నీళ్లు నీకు ఏ హానీ
చేయవు. **20** కానీ నువ్వు నీ భర్త అధికారం
కింద ఉన్నప్పుడు నిన్ను నువ్వు అపవిత్రపర్చు
కుని తప్పుదారి పట్టి ఉంటే, నీ భర్తతో కాకుండా
వేరే పురుషునితో లైంగిక సంబంధాలు పెట్టు
కొని[e] ఉంటే—” **21** తర్వాత యాజకుడు ఆ
స్త్రీతో, శాపంతో కూడిన ఒక ఒట్టు వేయించి
ప్రమాణం చేయిస్తాడు; యాజకుడు ఆ స్త్రీతో
ఇలా అంటాడు: “యెహోవా నీ తొడ* పడిపో
యేలా,# నీ పొత్తికడుపు ఉబ్బిపోయేలా చేస్తాడు;
ఆ విధంగా నీ ప్రజలు శపించేటప్పుడు, ఒట్టు
వేసేటప్పుడు నీ పేరు ఉపయోగించేలా యెహోవా
చేస్తాడు. **22** శాపాన్ని తీసుకొచ్చే ఈ నీళ్లు నీ
పేగుల్లోకి వెళ్లి నీ పొత్తికడుపు ఉబ్బిపోయేలా, నీ
తొడ* పడిపోయేలా# చేస్తాయి.” దానికి ఆ స్త్రీ,
“ఆమేన్! ఆమేన్!”△ అనాలి.

**23** “‘తర్వాత యాజకుడు ఆ శాపాల్ని
గ్రంథంలో రాసి, వాటిని చేదు నీళ్లతో తుడి
చేయాలి. **24** తర్వాత అతను శాపాన్ని
తీసుకొచ్చే ఆ నీళ్లను ఆ స్త్రీతో తాగిస్తాడు,

---

**5:15** *అప్పట్లో ఈఫాలో పదోవంతు 2.2 లీటర్లతో (1.3 కిలోలతో) సమానం. అనుబంధం B14 చూడండి.

**5:21, 22** *పునరుత్పత్తి అవయవాల్ని సూచిస్తుందని స్పష్టమౌతోంది. **5:21, 22** #లేదా “వ్యర్థమైపోయేలా.” ఇది, పిల్లల్ని కనే సామర్థ్యం కోల్పోవడాన్ని సూచిస్తుండవచ్చు. **5:22** △లేదా “అలాగే జరగాలి! అలాగే జరగాలి!”

---

**5వ అధ్యా.**
a లేవీ 5:1, 17
b లేవీ 5:5; యెహో 7:19; యాకో 5:16
c లేవీ 6:4, 5
d లేవీ 5:16; లేవీ 6:6, 7; లేవీ 7:7
e లేవీ 6:14, 17; లేవీ 7:1, 6; లేవీ 10:12, 13
f నిర్గ 29:27, 28; సం 18:8; ద్వితీ 18:3; యెహె 44:29; 1కొ 9:13
g లేవీ 18:20; ద్వితీ 5:18

**2వ వరుస**
a యిర్మీ 17:10; హెబ్రీ 13:4
b సం 5:15, 25
c సం 5:22, 24
d రోమా 7:2
e లేవీ 18:20; 1కొ 6:9, 10

అప్పుడు శాపాన్ని తీసుకొచ్చే ఆ నీళ్లు ఆమె లోపలికి వెళ్లి చేదును పుట్టిస్తాయి. **25** యాజకుడు రోషంతో కూడిన ధాన్యార్పణను[a] ఆమె చేతిలో నుండి తీసుకొని యెహోవా ఎదుట దాన్ని ముందుకు, వెనుకకు కదిలిస్తాడు; తర్వాత అతను దాన్ని బలిపీఠం దగ్గరికి తీసుకొస్తాడు. **26** యాజకుడు ఆ ధాన్యార్పణలో నుండి పిడికెడు పిండిని జ్ఞాపకార్థ* భాగంగా తీసుకొని, బలిపీఠం మీద పొగ పైకిలేచేలా కాలుస్తాడు;[b] తర్వాత అతను ఆ నీళ్లను ఆమెతో తాగిస్తాడు. **27** అతను ఆమెతో ఆ నీళ్లు తాగించినప్పుడు, ఒకవేళ ఆమె తనను తాను అపవిత్రపర్చుకుని తన భర్తకు నమ్మకద్రోహం చేసి ఉంటే, శాపాన్ని తీసుకొచ్చే నీళ్లు ఆమె లోపలికి వెళ్లి చేదు అవుతాయి; దానివల్ల ఆమె పొత్తికడుపు ఉబ్బిపోతుంది, ఆమె తొడ* పడిపోతుంది;# ప్రజలు శపించేటప్పుడు ఆమె పేరును ఉపయోగిస్తారు. **28** కానీ ఆ స్త్రీ తనను తాను అపవిత్రపర్చుకోకుండా పవిత్రంగా ఉండివుంటే, ఆ శిక్ష ఆమె మీదికి రాదు; ఆమె గర్భం దాల్చి, పిల్లల్ని కనగలుగుతుంది.

**29** "'ఇది రోషాన్ని గురించిన నియమం;[c] అంటే, ఒక స్త్రీ తన భర్త అధికారం కింద ఉండగా తప్పుదారి పట్టి తనను తాను అపవిత్రపర్చుకున్నప్పుడు, **30** లేదా ఒక పురుషుడు రోషంతో తన భార్య నమ్మకత్వాన్ని అనుమానించినప్పుడు పాటించాల్సిన నియమం. ఆమె భర్త ఆమెను యెహోవా ముందు నిలబెట్టాలి, అప్పుడు యాజకుడు ఈ నియమంలో ఉన్నదంతా ఆమెకు చేయాలి. **31** భర్త మీద ఏ దోషం ఉండదు, భార్య మాత్రం తన దోషానికి తాను శిక్ష అనుభవిస్తుంది.'"

**6** యెహోవా మోషేతో ఇంకా ఇలా అన్నాడు: **2** "నువ్వు ఇశ్రాయేలీయులకు ఇలా చెప్పు: 'ఒక పురుషుడు గానీ, స్త్రీ గానీ యెహోవాకు నాజీరుగా*[d] జీవిస్తానని ప్రత్యేక మొక్కుబడి చేసుకుంటే, **3** అతను ద్రాక్షారసానికి, మత్తుపానీయాలకు దూరంగా ఉండాలి. ద్రాక్షారసం నుండి గానీ, ఏ రకమైన మత్తుపానీయం నుండి గానీ తయారుచేసిన పుల్లటి పానీయాన్ని అతను తాగకూడదు.[a] ద్రాక్షలతో తయారుచేసిన ఏ పానీయాన్నీ అతను తాగకూడదు; తాజా ద్రాక్షల్ని గానీ, ఎండు ద్రాక్షల్ని గానీ అతను తినకూడదు. **4** అతను నాజీరుగా ఉన్నన్ని రోజులు, ద్రాక్షతీగ నుండి చేసిందేదీ తినకూడదు; అంటే పచ్చి ద్రాక్షల నుండి ద్రాక్షల పైతోలు వరకు దేనితోనైనా చేసిందేదీ అతను తినకూడదు.

**5** "'అతను మొక్కుబడి చేసుకొని నాజీరుగా ఉన్నన్ని రోజులు మంగలికత్తి అతని తల మీద పడకూడదు.[b] యెహోవాకు ప్రత్యేకంగా ఉండాల్సిన రోజులు పూర్తయ్యే వరకు అతను తన తలవెంట్రుకల్ని పెరగనివ్వాలి, అలా అతను పవిత్రుడిగా ఉండాలి. **6** యెహోవాకు ప్రత్యేకించబడిన వాడిగా ఉన్నన్ని రోజులు అతను చనిపోయిన ఏ వ్యక్తి* దగ్గరికీ# వెళ్లకూడదు. **7** చనిపోయింది అతని తండ్రే గానీ, తల్లే గానీ, సహోదరుడే గానీ, సహోదరే గానీ అతను తనను తాను అపవిత్రపర్చుకోకూడదు.[c] ఎందుకంటే, అతను తన దేవునికి నాజీరుగా ఉన్నాడని చూపించే గుర్తు అతని తలమీద ఉంది.

**8** "'అతను నాజీరుగా ఉన్నన్ని రోజులు యెహోవాకు పవిత్రుడిగా ఉంటాడు. **9** అయితే అకస్మాత్తుగా ఎవరైనా అతని పక్కన చనిపోతే,[d] అలా అతను తన దేవునికి ప్రత్యేకించబడిన వాడిగా ఉన్నాడనడానికి గుర్తుగా ఉన్న తలవెంట్రుకల్ని అపవిత్రపర్చుకుంటే, అతను శుద్ధీకరించబడే రోజున గుండు గీయించుకోవాలి.[e] ఏడో రోజున అతను గుండు గీయించుకోవాలి. **10** ఎనిమిదో రోజున అతను రెండు గువ్వల్ని గానీ, రెండు పావురం పిల్లల్ని గానీ తీసుకొని ప్రత్యక్ష గుడారపు ప్రవేశ ద్వారం దగ్గరున్న యాజకుని దగ్గరికి రావాలి. **11** యాజకుడు వాటిలో ఒకదాన్ని పాపపరిహారార్థ బలి కోసం, ఇంకోదాన్ని దహనబలి కోసం సిద్ధం

**5వ అధ్యా.**
a సం 5:15
b లేవీ 2:9
c సం 5:14, 15

**6వ అధ్యా.**
d న్యా 13:5

**2వ వరుస**
a లేవీ 10:9; ఆమో 2:11, 12; లూకా 1:15
b న్యా 13:5; న్యా 16:17; 1స 1:11
c లేవీ 21:1, 11
d సం 19:14
e సం 6:13, 18

**5:26** *లేదా "ప్రాతినిధ్య." **5:27** *పునరుత్పత్తి అవయవాల్ని సూచిస్తుందని స్పష్టమౌతోంది. #లేదా "వ్యర్థమైపోతుంది." ఇది, పిల్లల్ని కనే సామర్థ్యం కోల్పోవడాన్ని సూచిస్తుండవచ్చు. **6:2** *హీబ్రూలో నాజీరు అనే మాటకు "వేరుచేయబడిన వ్యక్తి; సమర్పించబడిన వ్యక్తి; ప్రత్యేకించబడిన వ్యక్తి" అని అర్థం.

**6:6** *లేదా "ప్రాణి." పదకోశం చూడండి. #లేదా "దరిదాపులకు కూడా."

చేసి, చనిపోయిన వ్యక్తిని* తాకడం వల్ల
అతను చేసిన పాపానికి ప్రాయశ్చిత్తం చేస్తాడు.[a]
తర్వాత అతను, ఆ రోజు తన తలను పవిత్ర
పర్చుకోవాలి. **12** అతను యెహోవాకు నాజీ
రుగా ఉండాల్సిన రోజుల్ని మళ్లీ కొత్తగా మొదలు
పెట్టాలి, అలాగే అపరాధ పరిహారార్థ బలి
కోసం ఏడాది పొట్టేలును తీసుకురావాలి.
అయితే అతను అంతకుముందు నాజీరుగా ఉన్న
రోజులు అపవిత్రమయ్యాయి కాబట్టి అవి లెక్క
లోకి రావు.

**13** “‘నాజీరుగా ఉండే వ్యక్తి గురించిన
నియమం ఇదే: అతను నాజీరుగా ఉండాల్సిన
రోజులు పూర్తయినప్పుడు,[b] అతన్ని ప్రత్యక్ష
గుడారపు ప్రవేశ ద్వారం దగ్గరికి తీసుకురావాలి.
**14** అతను అక్కడ తన అర్పణను యెహోవాకు
సమర్పించాలి: దహనబలిగా అర్పించడానికి ఏ
లోపంలేని ఏడాది పొట్టేలును;[c] పాపపరిహారార్థ
బలిగా అర్పించడానికి ఏ లోపంలేని ఏడాది
ఆడ గొర్రెపిల్లను;[d] సమాధానబలిగా అర్పించ
డానికి ఏ లోపంలేని పొట్టేలును;[e] **15** ఒక
గంప నిండా పులవని మెత్తని పిండిలో నూనె
కలిపి చేసిన భక్ష్యాల్ని,* పులవని పిండితో
చేసి నూనె పూసిన అప్పడాల్ని; వాటి ధాన్యార్ప
ణను;[f] వాటి పానీయార్పణల్ని[g] తీసుకురావాలి.
**16** యాజకుడు వాటిని యెహోవా ముందుకు
తీసుకొచ్చి, అతని పాపపరిహారార్థ బలిని, దహన
బలిని అర్పిస్తాడు. **17** యాజకుడు సమాధా
నబలిగా పొట్టేలును, అలాగే గంపలో ఉన్న
పులవని భక్ష్యాల్ని యెహోవాకు అర్పిస్తాడు;
అలాగే దాని ధాన్యార్పణను,[h] దాని పానీయార్ప
ణను కూడా అర్పిస్తాడు.

**18** “‘నాజీరుగా ఉన్న వ్యక్తి, కత్తెర వేయని
తన తలవెంట్రుకల్ని[i] ప్రత్యక్ష గుడారపు ప్రవేశ
ద్వారం దగ్గర కత్తిరించుకొని గుండు గీయించుకో
వాలి, తర్వాత అతను నాజీరుగా ఉన్న రోజుల్లో
పెరిగిన ఆ వెంట్రుకల్ని తీసుకొని సమాధానబలి
కింద ఉన్న అగ్నిలో వేస్తాడు. **19** తర్వాత
యాజకుడు ఒక ఉడికిన[j] పొట్టేలు జబ్బను,
గంపలో నుండి ఒక పులవని భక్ష్యాన్ని,* ఒక
పులవని అప్పడాన్ని తీసుకొని అతని అరచేతుల్లో
పెట్టాలి; అతను నాజీరుగా ఉన్నాడనడానికి
గుర్తుగా ఉన్న తన తలను గుండు గీయించుకున్న
తర్వాతే యాజకుడు అలా పెట్టాలి. **20** యాజ
కుడు వాటిని అల్లాడించే అర్పణగా యెహోవా
ఎదుట ముందుకు, వెనుకకు కదిలించాలి.[a] అల్లా
డించే అర్పణలోని ఛాతి భాగంతో పాటు, పవిత్ర
భాగమైన కాలుతో పాటు అది యాజకునికి
పవిత్రమైనదిగా ఉంటుంది.[b] తర్వాత, అప్పటి
వరకు నాజీరుగా ఉన్న ఆ వ్యక్తి ద్రాక్షారసం
తాగొచ్చు.

**21** “‘మొక్కుబడి చేసుకునే నాజీరు[c] గురిం
చిన నియమం ఇదే: ఒకవేళ అతను తనకు
నియమించబడిన అర్పణలకు అదనంగా, తాను
అర్పించగలిగే ఇంకొన్ని అర్పణలు యెహోవాకు
ఇస్తానని మొక్కుబడి చేసుకుంటే, తాను నాజీ
రుగా ఉండడానికి సంబంధించిన నియమం
పట్ల గౌరవంతో అతను ఆ మొక్కుబడిని చెల్లిం
చాలి.’ ”

**22** తర్వాత యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: **23** “నువ్వు అహరోనుకు, అతని
కుమారులకు ఇలా చెప్పు: ‘మీరు ఇశ్రాయేలీ
యుల్ని ఈ విధంగా దీవించాలి.[d] వాళ్లతో
ఇలా అనండి:

**24** “యెహోవా మిమ్మల్ని దీవించాలి,[e]
మిమ్మల్ని కాపాడాలి.
**25** యెహోవా తన ముఖకాంతిని
మీ మీద ప్రకాశింపజేయాలి,[f]
ఆయన మీ మీద అనుగ్రహం
చూపించాలి.
**26** యెహోవా మీ వైపు దయతో
చూడాలి, ఆయన మీకు శాంతిని
అనుగ్రహించాలి.” ’[g]

**27** నేను ఇశ్రాయేలీయుల్ని దీవించేలా,[h] యాజ
కులు వాళ్లను దీవించేటప్పుడు నా పేరు ఉపయో
గించాలి.”[i]

**7** మోషే గుడారాన్ని నిలబెట్టడం పూర్త
యిన రోజున[j] అతను దాన్ని, దాని వస్తు
వులన్నిటినీ, బలిపీఠాన్ని, దాని పాత్రలన్నిటినీ

**6వ అధ్యా.**
a లేవీ 5:8, 10
b సం 30:2; ప్రస 5:4
c లేవీ 1:10
d లేవీ 4:32
e లేవీ 3:1
f లేవీ 2:1; లేవీ 6:14
g సం 15:8, 10
h లేవీ 2:9
i సం 6:5
j లేవీ 8:31

**2వ వరుస**
a నిర్గ 29:23, 24
b లేవీ 7:34
c న్యా 13:5
d లేవీ 9:22; ద్వితీ 10:8
e రూతు 2:4; కీర్త 134:3
f కీర్త 31:16; కీర్త 67:1
g కీర్త 29:11; లూకా 2:14
h కీర్త 5:12; కీర్త 67:7
i ద్వితీ 28:10; యెష 43:7, 10

**7వ అధ్యా.**
j నిర్గ 40:17

**6:11** *లేదా “ప్రాణిని.” పదకోశం చూడండి. **6:15** *వడ ఆకారంలో ఉన్న రొట్టెలు.
**6:19** *వడ ఆకారంలో ఉన్న రొట్టె.

అభిషేకించి[a] పవిత్రపర్చాడు.[b] అతను వాటిని
అభిషేకించి పవిత్రపర్చిన తర్వాత[c] **2** ఇశ్రా
యేలు ప్రధానులు,[d] అంటే వాళ్ల పూర్వీకుల
కుటుంబాల పెద్దలు అర్పణను తీసుకొచ్చారు.
పేర్లు నమోదు చేసే పనిని చూసుకున్నది ఈ
గోత్ర ప్రధానులే. **3** వీళ్లు ఇద్దరిద్దరు ప్రధాను
లకు ఒక బండి చొప్పున ఆరు బండ్లను,* ఒక్కో
ప్రధానుడికి ఒక ఎద్దు చొప్పున 12 ఎద్దుల్ని
అర్పణగా యెహోవా ముందుకు తీసుకొచ్చారు.
వాళ్లు వాటిని గుడారం ముందుకు తీసుకొచ్చారు.
**4** యెహోవా మోషేకు ఇలా చెప్పాడు:
**5** "వాళ్లు తెచ్చిన వాటిని తీసుకో. ఎందుకంటే
అవి ప్రత్యక్ష గుడారపు సేవలో ఉపయోగపడ
తాయి. తమతమ విధులు నిర్వర్తించడానికి అవస
రమయ్యే దాన్ని బట్టి నువ్వు వాటిని లేవీయులకు
ఇవ్వాలి."

**6** కాబట్టి మోషే ఆ బండ్లను, ఎద్దుల్ని తీసు
కొని లేవీయులకు ఇచ్చాడు. **7** తమ విధులు
నిర్వర్తించడానికి[e] గెర్షోనీయులకు అవసర
మయ్యే దాన్ని బట్టి అతను వాళ్లకు రెండు బండ్లను,
నాలుగు ఎద్దుల్ని ఇచ్చాడు. **8** తర్వాత, తమ
విధులు నిర్వర్తించడానికి మెరారీయులకు అవస
రమయ్యే దాన్ని బట్టి అతను వాళ్లకు నాలుగు
బండ్లను, ఎనిమిది ఎద్దుల్ని ఇచ్చాడు; వాళ్లు
యాజకుడైన అహరోను కుమారుడు ఈతా
మారు నిర్దేశం కింద పనిచేసేవాళ్లు.[f] **9** అయితే
కహాతీయులకు అతను ఏమీ ఇవ్వలేదు, ఎందు
కంటే వాళ్ల విధులు పవిత్ర స్థలంలో ఉప
యోగించే వస్తువుల్ని మోయడానికి సంబంధించి
నవి;[g] వాళ్లు పవిత్ర వస్తువుల్ని తమ భుజాల
మీదే మోసేవాళ్లు.[h]

**10** బలిపీఠాన్ని అభిషేకించిన రోజున,
దాని ప్రతిష్ఠాపన*[i] సమయంలో ఆ ప్రధా
నులు తమ అర్పణను తీసుకొచ్చారు. ఆ ప్రధా
నులు తమ అర్పణను బలిపీఠం ముందుకు
తీసుకొచ్చినప్పుడు **11** యెహోవా మోషేతో
ఇలా అన్నాడు: "ఒక్కో రోజు ఒక్కో ప్రధానుడి
చొప్పున వాళ్లు బలిపీఠం ప్రతిష్ఠాపన కోసం తమ
అర్పణను తీసుకురావాలి."

**12** మొదటి రోజున, యూదా గోత్రానికి
చెందిన అమ్మీనాదాబు కుమారుడు నయస్సోను[a]
తన అర్పణను తీసుకొచ్చాడు. **13** అతను
వీటిని అర్పణగా తీసుకొచ్చాడు: పవిత్ర స్థల
షెకెల్* కొలమానం ప్రకారం[b] 130 షెకెల్ల#
బరువున్న ఒక వెండి గిన్నె, 70 షెకెల్ల బరు
వున్న ఒక వెండి పాత్ర, ధాన్యార్పణ కోసం
వాటి నిండా నూనె కలిపిన మెత్తని పిండి;[c]
**14** అలాగే 10 షెకెల్ల బరువున్న ఒక చిన్న
బంగారు గిన్నె, దాని నిండా ధూపద్రవ్యం;
**15** దహనబలి[d] కోసం ఒక కోడెదూడ, ఒక
పొట్టేలు, ఒక ఏడాది మగ గొర్రెపిల్ల; **16** పాప
పరిహారార్థ బలి కోసం ఒక మేకపిల్ల;[e]
**17** సమాధానబలి[f] కోసం రెండు ఎద్దులు, ఐదు
పొట్టేళ్లు, ఐదు మేకపోతులు, ఏడాది వయసున్న
ఐదు మగ గొర్రెపిల్లలు. ఇది అమ్మీనాదాబు[g]
కుమారుడైన నయస్సోను తీసుకొచ్చిన అర్పణ.

**18** రెండో రోజున, ఇశ్శాఖారు గోత్రానికి
ప్రధానుడూ, సూయారు కుమారుడూ అయిన
నెతనేలు[h] అర్పణను తీసుకొచ్చాడు. **19** అతను
తన అర్పణగా వీటిని తీసుకొచ్చాడు: పవిత్ర స్థల
షెకెల్ కొలమానం ప్రకారం[i] 130 షెకెల్ల బరు
వున్న ఒక వెండి గిన్నె, 70 షెకెల్ల బరువున్న
ఒక వెండి పాత్ర, ధాన్యార్పణ కోసం వాటి నిండా
నూనె కలిపిన మెత్తని పిండి;[j] **20** అలాగే 10
షెకెల్ల బరువున్న ఒక చిన్న బంగారు గిన్నె, దాని
నిండా ధూపద్రవ్యం; **21** దహనబలి[k] కోసం
ఒక కోడెదూడ, ఒక పొట్టేలు, ఒక ఏడాది మగ
గొర్రెపిల్ల; **22** పాపపరిహారార్థ బలి కోసం ఒక
మేకపిల్ల;[l] **23** సమాధానబలి[m] కోసం రెండు
ఎద్దులు, ఐదు పొట్టేళ్లు, ఐదు మేకపోతులు,
ఏడాది వయసున్న ఐదు మగ గొర్రెపిల్లలు.
ఇది సూయారు కుమారుడైన నెతనేలు తీసు
కొచ్చిన అర్పణ.

**24** మూడో రోజున, జెబూలూనీయుల ప్రధా
నుడూ, హేలోను కుమారుడూ అయిన ఏలీ
యాబు[n] **25** తన అర్పణగా వీటిని తీసు
కొచ్చాడు: పవిత్ర స్థల షెకెల్ కొలమానం
ప్రకారం[o] 130 షెకెల్ల బరువున్న ఒక వెండి

**7వ అధ్యా.**
*a* నిర్గ 30:26
*b* లేవీ 8:10
*c* నిర్గ 40:10
*d* నిర్గ 18:21 సం 1:4, 16
*e* సం 3:25, 26 సం 4:24-26
*f* సం 3:36, 37 సం 4:31-33
*g* సం 3:30, 31 సం 4:15
*h* 2స 6:13 1ది 15:15
*i* 1రా 8:63 2ది 7:5

**2వ వరుస**
*a* సం 1:4, 7 సం 2:3 రూతు 4:20 మత్త 1:4
*b* లేవీ 27:25
*c* లేవీ 2:1
*d* లేవీ 1:3
*e* లేవీ 4:22, 23
*f* లేవీ 3:1
*g* నిర్గ 6:23 లూకా 3:23, 33
*h* సం 1:4, 8 సం 2:5 సం 10:15
*i* లేవీ 27:25
*j* లేవీ 2:1
*k* లేవీ 1:3
*l* లేవీ 4:22, 23
*m* లేవీ 3:1
*n* సం 2:7 సం 10:16
*o* లేవీ 27:25

**7:3** *లేదా "పైకప్పు ఉన్న బండ్లను." **7:10** *లేదా "సమర్పణ."

**7:13** *లేదా "పవిత్ర షెకెల్." #అప్పట్లో ఒక షెకెల్ 11.4 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి.

గిన్నె, 70 షెకెల్‌ల బరువున్న ఒక వెండి పాత్ర,
ధాన్యార్పణ కోసం వాటి నిండా నూనె కలిపిన
మెత్తని పిండి;[a] **26** అలాగే 10 షెకెల్‌ల బరు
వున్న ఒక చిన్న బంగారు గిన్నె, దాని నిండా
ధూపద్రవ్యం; **27** దహనబలి[b] కోసం ఒక కోడె
దూడ, ఒక పొట్టేలు, ఒక ఏడాది మగ గొర్రెపిల్ల;
**28** పాపపరిహారార్థ బలి కోసం ఒక మేకపిల్ల;[c]
**29** సమాధానబలి[d] కోసం రెండు ఎద్దులు, ఐదు
పొట్టేళ్లు, ఐదు మేకపోతులు, ఏడాది వయసున్న
ఐదు మగ గొర్రెపిల్లలు. ఇది హేలోను కుమారు
డైన ఏలీయాబు[e] తీసుకొచ్చిన అర్పణ.

**30** నాలుగో రోజున, రూబేనీయుల ప్రధా
నుడూ, షెదేయూరు కుమారుడూ అయిన ఏలీ
సూరు[f] **31** తన అర్పణగా వీటిని తీసు
కొచ్చాడు: పవిత్ర స్థల షెకెల్ కొలమానం
ప్రకారం[g] 130 షెకెల్‌ల బరువున్న ఒక వెండి
గిన్నె, 70 షెకెల్‌ల బరువున్న ఒక వెండి పాత్ర,
ధాన్యార్పణ కోసం వాటి నిండా నూనె కలిపిన
మెత్తని పిండి;[h] **32** అలాగే 10 షెకెల్‌ల బరు
వున్న ఒక చిన్న బంగారు గిన్నె, దాని
నిండా ధూపద్రవ్యం; **33** దహనబలి[i] కోసం
ఒక కోడెదూడ, ఒక పొట్టేలు, ఒక ఏడాది మగ
గొర్రెపిల్ల; **34** పాపపరిహారార్థ బలి కోసం ఒక
మేకపిల్ల;[j] **35** సమాధానబలి[k] కోసం రెండు
ఎద్దులు, ఐదు పొట్టేళ్లు, ఐదు మేకపోతులు,
ఏడాది వయసున్న ఐదు మగ గొర్రెపిల్లలు.
ఇది షెదేయూరు కుమారుడైన ఏలీసూరు[l] తీసు
కొచ్చిన అర్పణ.

**36** ఐదో రోజున, షిమ్యోనీయుల ప్రధా
నుడూ, సూరీషద్దాయి కుమారుడూ అయిన షెలు
మీయేలు[m] **37** తన అర్పణగా వీటిని తీసు
కొచ్చాడు: పవిత్ర స్థల షెకెల్ కొలమానం
ప్రకారం[n] 130 షెకెల్‌ల బరువున్న ఒక వెండి
గిన్నె, 70 షెకెల్‌ల బరువున్న ఒక వెండి పాత్ర,
ధాన్యార్పణ కోసం వాటి నిండా నూనె కలిపిన
మెత్తని పిండి;[o] **38** అలాగే 10 షెకెల్‌ల బరు
వున్న ఒక చిన్న బంగారు గిన్నె, దాని నిండా
ధూపద్రవ్యం; **39** దహనబలి[p] కోసం ఒక కోడె
దూడ, ఒక పొట్టేలు, ఒక ఏడాది మగ గొర్రె
పిల్ల; **40** పాపపరిహారార్థ బలి కోసం ఒక మేక
పిల్ల;[q] **41** సమాధానబలి[r] కోసం రెండు
ఎద్దులు, ఐదు పొట్టేళ్లు, ఐదు మేకపోతులు,
ఏడాది వయసున్న ఐదు మగ గొర్రెపిల్లలు.
ఇది సూరీషద్దాయి కుమారుడైన షెలుమీయేలు[a]
తీసుకొచ్చిన అర్పణ.

**42** ఆరో రోజున, గాదీయుల ప్రధా
నుడూ, దెయూవేలు కుమారుడూ అయిన ఎలీ
యాసాపు[b] **43** తన అర్పణగా వీటిని తీసు
కొచ్చాడు: పవిత్ర స్థల షెకెల్ కొలమానం
ప్రకారం[c] 130 షెకెల్‌ల బరువున్న ఒక వెండి
గిన్నె, 70 షెకెల్‌ల బరువున్న ఒక వెండి పాత్ర,
ధాన్యార్పణ కోసం వాటి నిండా నూనె కలిపిన
మెత్తని పిండి;[d] **44** అలాగే 10 షెకెల్‌ల బరు
వున్న ఒక చిన్న బంగారు గిన్నె, దాని నిండా
ధూపద్రవ్యం; **45** దహనబలి[e] కోసం ఒక
కోడెదూడ, ఒక పొట్టేలు, ఒక ఏడాది మగ గొర్రె
పిల్ల; **46** పాపపరిహారార్థ బలి కోసం ఒక మేక
పిల్ల;[f] **47** సమాధానబలి[g] కోసం రెండు
ఎద్దులు, ఐదు పొట్టేళ్లు, ఐదు మేకపోతులు,
ఏడాది వయసున్న ఐదు మగ గొర్రెపిల్లలు. ఇది
దెయూవేలు కుమారుడైన ఎలీయాసాపు[h] తీసు
కొచ్చిన అర్పణ.

**48** ఏడో రోజున, ఎఫ్రాయిమీయుల ప్రధా
నుడూ, అమీహూదు కుమారుడూ అయిన ఎలీ
షామా[i] **49** తన అర్పణగా వీటిని తీసుకొ
చ్చాడు: పవిత్ర స్థల షెకెల్ కొలమానం
ప్రకారం[j] 130 షెకెల్‌ల బరువున్న ఒక వెండి
గిన్నె, 70 షెకెల్‌ల బరువున్న ఒక వెండి పాత్ర,
ధాన్యార్పణ కోసం వాటి నిండా నూనె కలిపిన
మెత్తని పిండి;[k] **50** అలాగే 10 షెకెల్‌ల బరు
వున్న ఒక చిన్న బంగారు గిన్నె, దాని నిండా
ధూపద్రవ్యం; **51** దహనబలి[l] కోసం ఒక కోడె
దూడ, ఒక పొట్టేలు, ఒక ఏడాది మగ గొర్రెపిల్ల;
**52** పాపపరిహారార్థ బలి కోసం ఒక మేకపిల్ల;[m]
**53** సమాధానబలి[n] కోసం రెండు ఎద్దులు, ఐదు
పొట్టేళ్లు, ఐదు మేకపోతులు, ఏడాది వయసున్న
ఐదు మగ గొర్రెపిల్లలు. ఇది అమీహూదు కుమా
రుడైన ఎలీషామా[o] తీసుకొచ్చిన అర్పణ.

**54** ఎనిమిదో రోజున, మనష్షీయుల ప్రధా
నుడూ, పెదాసూరు కుమారుడూ అయిన గమ
లీయేలు[p] **55** తన అర్పణగా వీటిని తీసుకొ
చ్చాడు: పవిత్ర స్థల షెకెల్ కొలమానం ప్రకారం[q]
130 షెకెల్‌ల బరువున్న ఒక వెండి గిన్నె, 70

**7వ అధ్యా.**
a లేవీ 2:1
b లేవీ 1:3
c లేవీ 4:22, 23
d లేవీ 3:1
e సం 1:4, 9
f సం 2:10 సం 10:18
g లేవీ 27:25
h లేవీ 2:1
i లేవీ 1:3
j లేవీ 4:22, 23
k లేవీ 3:1
l సం 1:4, 5
m సం 2:12
n లేవీ 27:25
o లేవీ 2:1
p లేవీ 1:3
q లేవీ 4:22, 23
r లేవీ 3:1

**2వ వరుస**
a సం 1:4, 6
b సం 2:14 సం 10:20
c లేవీ 27:25
d లేవీ 2:1
e లేవీ 1:3
f లేవీ 4:22, 23
g లేవీ 3:1
h సం 1:4, 14
i సం 2:18 సం 10:22
j లేవీ 27:25
k లేవీ 2:1
l లేవీ 1:3
m లేవీ 4:22, 23
n లేవీ 3:1
o సం 1:4, 10
p సం 2:20 సం 10:23
q లేవీ 27:25

షెకెల్‌ల బరువున్న ఒక వెండి పాత్ర, ధాన్యా
ర్పణ కోసం వాటి నిండా నూనె కలిపిన మెత్తని
పిండి;[a] 56 అలాగే 10 షెకెల్‌ల బరువున్న
ఒక చిన్న బంగారు గిన్నె, దాని నిండా ధూప
ద్రవ్యం; 57 దహనబలి[b] కోసం ఒక కోడె
దూడ, ఒక పొట్టేలు, ఒక ఏడాది మగ గొర్రెపిల్ల;
58 పాపపరిహారార్థ బలి కోసం ఒక మేకపిల్ల;[c]
59 సమాధానబలి[d] కోసం రెండు ఎద్దులు, ఐదు
పొట్టేళ్లు, ఐదు మేకపోతులు, ఏడాది వయసున్న
ఐదు మగ గొర్రెపిల్లలు. ఇది పెదాసూరు కుమా
రుడైన గమలీయేలు[e] తీసుకొచ్చిన అర్పణ.

60 తొమ్మిదో రోజున, బెన్యామీనీయుల ప్రధా
నుడూ,[f] గిద్యోనీ కుమారుడూ అయిన అబీ
దాను[g] 61 తన అర్పణగా వీటిని తీసుకొ
చ్చాడు: పవిత్ర స్థల షెకెల్ కొలమానం
ప్రకారం[h] 130 షెకెల్‌ల బరువున్న ఒక వెండి
గిన్నె, 70 షెకెల్‌ల బరువున్న ఒక వెండి పాత్ర,
ధాన్యార్పణ కోసం వాటి నిండా నూనె కలిపిన
మెత్తని పిండి;[i] 62 అలాగే 10 షెకెల్‌ల బరు
వున్న ఒక చిన్న బంగారు గిన్నె, దాని నిండా
ధూపద్రవ్యం; 63 దహనబలి[j] కోసం ఒక కోడె
దూడ, ఒక పొట్టేలు, ఒక ఏడాది మగ గొర్రెపిల్ల;
64 పాపపరిహారార్థ బలి కోసం ఒక మేకపిల్ల;[k]
65 సమాధానబలి[l] కోసం రెండు ఎద్దులు, ఐదు
పొట్టేళ్లు, ఐదు మేకపోతులు, ఏడాది వయసున్న
ఐదు మగ గొర్రెపిల్లలు. ఇది గిద్యోనీ కుమారుడైన
అబీదాను[m] తీసుకొచ్చిన అర్పణ.

66 పదో రోజున, దానీయుల ప్రధానుడూ,
అమీషదాయి కుమారుడూ అయిన అహీయె
జెరు[n] 67 తన అర్పణగా వీటిని తీసుకొ
చ్చాడు: పవిత్ర స్థల షెకెల్ కొలమానం
ప్రకారం[o] 130 షెకెల్‌ల బరువున్న ఒక వెండి
గిన్నె, 70 షెకెల్‌ల బరువున్న ఒక వెండి పాత్ర,
ధాన్యార్పణ కోసం వాటి నిండా నూనె కలిపిన
మెత్తని పిండి;[p] 68 అలాగే 10 షెకెల్‌ల బరు
వున్న ఒక చిన్న బంగారు గిన్నె, దాని నిండా
ధూపద్రవ్యం; 69 దహనబలి[q] కోసం ఒక
కోడెదూడ, ఒక పొట్టేలు, ఒక ఏడాది మగ
గొర్రెపిల్ల; 70 పాపపరిహారార్థ బలి కోసం ఒక
మేకపిల్ల;[r] 71 సమాధానబలి[s] కోసం రెండు
ఎద్దులు, ఐదు పొట్టేళ్లు, ఐదు మేకపోతులు,
ఏడాది వయసున్న ఐదు మగ గొర్రెపిల్లలు. ఇది
అమీషదాయి కుమారుడైన అహీయెజెరు[a] తీసు
కొచ్చిన అర్పణ.

72 అలాగే 11వ రోజున, ఆషేరీయుల
ప్రధానుడూ, ఒక్రాను కుమారుడూ అయిన పగీ
యేలు[b] 73 తన అర్పణగా వీటిని తీసుకొ
చ్చాడు: పవిత్ర స్థల షెకెల్ కొలమానం
ప్రకారం[c] 130 షెకెల్‌ల బరువున్న ఒక వెండి
గిన్నె, 70 షెకెల్‌ల బరువున్న ఒక వెండి పాత్ర,
ధాన్యార్పణ కోసం వాటి నిండా నూనె కలిపిన
మెత్తని పిండి;[d] 74 అలాగే 10 షెకెల్‌ల బరు
వున్న ఒక చిన్న బంగారు గిన్నె, దాని నిండా
ధూపద్రవ్యం; 75 దహనబలి[e] కోసం ఒక కోడె
దూడ, ఒక పొట్టేలు, ఒక ఏడాది మగ గొర్రెపిల్ల;
76 పాపపరిహారార్థ బలి కోసం ఒక మేకపిల్ల;[f]
77 సమాధానబలి[g] కోసం రెండు ఎద్దులు, ఐదు
పొట్టేళ్లు, ఐదు మేకపోతులు, ఏడాది వయసున్న
ఐదు మగ గొర్రెపిల్లలు. ఇది ఒక్రాను కుమారు
డైన పగీయేలు[h] తీసుకొచ్చిన అర్పణ.

78 చివరిగా 12వ రోజున, నఫ్తాలీయుల
ప్రధానుడూ, ఏనాను కుమారుడూ అయిన
అహీర[i] 79 తన అర్పణగా వీటిని తీసుకొ
చ్చాడు: పవిత్ర స్థల షెకెల్ కొలమానం ప్రకారం[j]
130 షెకెల్‌ల బరువున్న ఒక వెండి గిన్నె, 70
షెకెల్‌ల బరువున్న ఒక వెండి పాత్ర, ధాన్యార్పణ
కోసం వాటి నిండా నూనె కలిపిన మెత్తని పిండి;[k]
80 అలాగే 10 షెకెల్‌ల బరువున్న ఒక చిన్న
బంగారు గిన్నె, దాని నిండా ధూపద్రవ్యం;
81 దహనబలి[l] కోసం ఒక కోడెదూడ, ఒక
పొట్టేలు, ఒక ఏడాది మగ గొర్రెపిల్ల; 82 పాప
పరిహారార్థ బలి కోసం ఒక మేకపిల్ల;[m]
83 సమాధానబలి[n] కోసం రెండు ఎద్దులు, ఐదు
పొట్టేళ్లు, ఐదు మేకపోతులు, ఏడాది వయసున్న
ఐదు మగ గొర్రెపిల్లలు. ఇది ఏనాను కుమారు
డైన అహీర[o] తీసుకొచ్చిన అర్పణ.

84 బలిపీఠాన్ని అభిషేకించిన రోజున, దాని
ప్రతిష్ఠాపన అర్పణగా[p] ఇశ్రాయేలు ప్రధానులు
వీటిని తీసుకొచ్చారు: 12 వెండి గిన్నెలు, 12
వెండి పాత్రలు, 12 చిన్న బంగారు గిన్నెలు;[q]
85 పవిత్ర స్థల షెకెల్ కొలమానం ప్రకారం[r]
ఒక్కో వెండి గిన్నె బరువు 130 షెకెల్‌లు, ఒక్కో
వెండి పాత్ర బరువు 70 షెకెల్‌లు, అలా ఆ మొత్తం

**7వ అధ్యా.**
a లేవీ 2:1
b లేవీ 1:3
c లేవీ 4:22, 23
d లేవీ 3:1
e సం 1:4, 10
f సం 1:16
g సం 2:22 సం 10:24
h లేవీ 27:25
i లేవీ 2:1
j లేవీ 1:3
k లేవీ 4:22, 23
l లేవీ 3:1
m సం 1:4, 11
n సం 2:25 సం 10:25
o లేవీ 27:25
p లేవీ 2:1
q లేవీ 1:3
r లేవీ 4:22, 23
s లేవీ 3:1

**2వ వరుస**
a సం 1:4, 12
b సం 2:27 సం 10:26
c లేవీ 27:25
d లేవీ 2:1
e లేవీ 1:3
f లేవీ 4:22, 23
g లేవీ 3:1
h సం 1:4, 13
i సం 2:29 సం 10:27
j లేవీ 27:25
k లేవీ 2:1
l లేవీ 1:3
m లేవీ 4:22, 23
n లేవీ 3:1
o సం 1:4, 15
p సం 7:10 ఎజ్రా 2:68
q సం 7:13-17
r లేవీ 27:25

వెండి బరువు 2,400 షెకెల్‌లు; **86** అలాగే
ధూపద్రవ్యంతో నిండిన 12 బంగారు గిన్నెల్లో
ఒక్కో దాని బరువు పవిత్ర స్థల షెకెల్ కొల
మానంప్రకారం10 షెకెల్‌లు, ఆ మొత్తం బంగారం
బరువు 120 షెకెల్‌లు. **87** దహనబలి కోసం
మొత్తం 12 ఎద్దులు, 12 పొట్టేళ్లు, ఏడాది వయ
సున్న 12 మగ గొర్రెపిల్లలు; వాటి ధాన్యార్ప
ణలు; పాపపరిహారార్థ బలి కోసం 12 మేక
పిల్లలు; **88** సమాధానబలి కోసం మొత్తం 24
ఎద్దులు, 60 పొట్టేళ్లు, 60 మేకపోతులు, ఏడాది
వయసున్న 60 మగ గొర్రెపిల్లలు. బలిపీఠాన్ని
అభిషేకించిన తర్వాత,[a] దాని ప్రతిష్ఠాపన కోసం
తెచ్చిన అర్పణ ఇది.[b]

**89** దేవునితో* మాట్లాడడం కోసం మోషే
ప్రత్యక్ష గుడారంలోకి వెళ్లినప్పుడల్లా,[c] సాక్ష్యపు
మందసం మూత[d] పైనుండి, అంటే రెండు కెరూ
బుల[e] మధ్య నుండి ఒక స్వరం తనతో మాట్లా
డడం అతను వినేవాడు; అప్పుడు దేవుడు అత
నితో మాట్లాడేవాడు.

**8** యెహోవా మోషేతో ఇలా అన్నాడు:
**2** "నువ్వు అహరోనుతో ఇలా చెప్పు:
'నువ్వు దీపాల్ని వెలిగించినప్పుడు, ఆ ఏడు
దీపాలు దీపస్తంభం ముందరి భాగంలో వెలుగు
ఇవ్వాలి.'"[f] **3** కాబట్టి అహరోను ఇలా
చేశాడు: యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్టే,
దీపాలు దీపస్తంభం[g] ముందరి భాగంలో వెలు
గునిచ్చేలా వాటిని వెలిగించాడు. **4** దీపస్తం
భాన్ని ఇలా తయారుచేశారు: ఒకే బంగారు
ముక్కను సుత్తితో మలిచి* దాన్ని తయారుచే
శారు; దాని కాండం నుండి పువ్వుల వరకు అంతా
ఒకే బంగారు ముక్కను సుత్తితో మలిచి తయారు
చేశారు.[h] యెహోవా మోషేకు దర్శనంలో చూపిం
చిన ప్రకారం[i] ఆ దీపస్తంభాన్ని తయారుచేశారు.

**5** యెహోవా మళ్లీ మోషేతో మాట్లా
డుతూ ఇలా అన్నాడు: **6** "నువ్వు ఇశ్రా
యేలీయుల్లో నుండి లేవీయుల్ని తీసుకొని
వాళ్లను శుద్ధీకరించు.[j] **7** నువ్వు వాళ్లను
ఎలా శుద్ధీకరించాలంటే, పాపాన్ని కడిగేసే
నీళ్లను వాళ్లమీద చిలకరించాలి, వాళ్లు తమ
ఒంటిమీద ఉన్న వెంట్రుకలన్నీ మంగలికత్తితో
నున్నగా క్షౌరం చేసుకోవాలి, తమ వస్త్రాలు
ఉతుక్కోవాలి, తమను తాము శుద్ధీకరించుకో
వాలి.[a] **8** తర్వాత వాళ్లు ఒక కోడెదూడను,[b]
దాని ధాన్యార్పణగా[c] నూనె కలిపిన మెత్తని
పిండిని తీసుకోవాలి; నువ్వు పాపపరిహారార్థ
బలి కోసం ఇంకో కోడెదూడను తీసుకోవాలి.[d]
**9** తర్వాత నువ్వు లేవీయుల్ని ప్రత్యక్ష గుడారం
ముందుకు తీసుకొచ్చి, ఇశ్రాయేలీయుల సమాజ
మంతటినీ సమావేశపర్చాలి.[e] **10** నువ్వు
లేవీయుల్ని యెహోవా ముందుకు తీసుకొచ్చి
నప్పుడు, ఇశ్రాయేలీయులు లేవీయుల మీద తమ
చేతులు ఉంచాలి.[f] **11** అప్పుడు అహరోను
ఇశ్రాయేలీయుల్లో నుండి లేవీయుల్ని యెహోవా
ముందు అల్లాడించే అర్పణగా అర్పించాలి,[g]
తర్వాత వాళ్లు యెహోవాకు సేవ చేస్తారు.[h]

**12** "తర్వాత లేవీయులు ఆ కోడెదూడల
తలల మీద తమ చేతులు ఉంచాలి.[i]
తర్వాత, లేవీయుల కోసం ప్రాయశ్చిత్తం చేయ
డానికి[j] వాటిలో ఒకదాన్ని పాపపరిహారార్థ
బలిగా, ఇంకోదాన్ని దహనబలిగా యెహోవాకు
అర్పించాలి. **13** నువ్వు లేవీయుల్ని అహ
రోను ముందు, అతని కుమారుల ముందు నిల
బెట్టి, యెహోవాకు అల్లాడించే అర్పణగా
వాళ్లను అర్పించాలి.* **14** నువ్వు ఇశ్రాయేలీ
యుల్లో నుండి లేవీయుల్ని వేరుచేయాలి, లేవీ
యులు నావాళ్లు అవుతారు.[k] **15** ఆ తర్వాత
లేవీయులు ప్రత్యక్ష గుడారం దగ్గర సేవ చేయ
డానికి లోపలికి వస్తారు. ఈ విధంగా నువ్వు
వాళ్లను శుద్ధీకరించాలి, అల్లాడించే అర్పణగా
అర్పించాలి.* **16** ఎందుకంటే, వాళ్లు ఇశ్రాయే
లీయుల్లో నుండి నాకు ఇవ్వబడినవాళ్లు. ఇశ్రాయే
లీయుల మొదటి సంతానమంతటికీ బదులుగా[l]
వాళ్లను నా కోసం తీసుకుంటాను. **17** ఎందు
కంటే, మనుషుల దగ్గర నుండి జంతువుల వరకు
ఇశ్రాయేలీయుల మొదటి సంతానమంతా నాదే.[m]
ఐగుప్తు దేశంలోని మొదటి సంతానమంతటినీ
నేను చంపిన రోజున[n] వాళ్లను నాకోసం ప్రతిష్ఠిం
చుకున్నాను. **18** ఇశ్రాయేలీయుల మొదటి

---

7:89 *అక్ష., "ఆయనతో." 8:4 *లేదా "నకిషీ పనిగా."

8:13, 15 *అక్ష., "అల్లాడించాలి," అంటే ముందుకు, వెనుకకు కదిలేలా చేయాలి.

---

**7వ అధ్యా.**
a సం 7:1
b సం 7:10
c నిర్గ 33:9; సం 11:17; సం 12:8
d నిర్గ 25:22; నిర్గ 37:6
e నిర్గ 25:18; 1స 4:4; కీర్త 80:1

**8వ అధ్యా.**
f నిర్గ 25:37; నిర్గ 40:24, 25; లేవీ 24:2
g హెబ్రీ 9:2
h నిర్గ 37:17
i నిర్గ 25:9, 40; 1ది 28:12, 19
j నిర్గ 29:4; యెష 52:11

**2వ వరుస**
a నిర్గ 30:18, 19; లేవీ 16:28; సం 19:7
b లేవీ 1:3
c లేవీ 2:1
d లేవీ 4:3
e లేవీ 8:2, 3
f సం 3:9, 41
g లేవీ 7:30; సం 8:21
h సం 1:50; సం 3:6; 2ది 31:2
i నిర్గ 29:10
j లేవీ 1:4
k సం 3:45; సం 16:9
l సం 3:12
m నిర్గ 13:2, 12; లేవీ 27:26
n నిర్గ 12:29; నిర్గ 13:15

సంతానమంతటికీ బదులుగా నేను లేవీయుల్ని
తీసుకుంటాను. **19** ఇశ్రాయేలీయులు పవిత్ర
స్థలం దగ్గరికి వచ్చినందువల్ల వాళ్లమధ్య ఏ
తెగులూ రాకుండా ఉండేలా,[a] ఇశ్రాయేలీయుల
తరఫున ప్రత్యక్ష గుడారం దగ్గర సేవచేయడా
నికి, వాళ్ల కోసం ప్రాయశ్చిత్తం చేయడానికి నేను
ఇశ్రాయేలీయుల్లో నుండి లేవీయుల్ని అహరో
నుకు, అతని కుమారులకు ఇస్తాను."[b]

**20** మోషే, అహరోను, ఇశ్రాయేలీయుల
సమాజమంతా లేవీయుల విషయంలో అలా
చేశారు. లేవీయుల విషయంలో యెహోవా
మోషేకు ఆజ్ఞాపించిన దానంతటి ప్రకారం
ఇశ్రాయేలీయులు లేవీయులకు చేశారు.
**21** కాబట్టి లేవీయులు తమను తాము శుద్ధీ
కరించుకొని, తమ వస్త్రాలు ఉతుక్కున్నారు;[c]
తర్వాత అహరోను అల్లాడించే అర్పణగా వాళ్లను
యెహోవా ముందు అర్పించాడు.*[d] ఆ తర్వాత
అహరోను వాళ్లను శుద్ధీకరించడానికి వాళ్ల కోసం
ప్రాయశ్చిత్తం చేశాడు.[e] **22** తర్వాత లేవీ
యులు అహరోను ముందు, అతని కుమారుల
ముందు ప్రత్యక్ష గుడారం దగ్గర తమ సేవ చేయ
డానికి లోపలికి వెళ్లారు. లేవీయుల విషయంలో
యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్టే వాళ్లు లేవీ
యులకు చేశారు.

**23** తర్వాత యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: **24** "ఇది లేవీయులకు వర్తిస్తుంది:
25 ఏళ్లు, అంతకన్నా ఎక్కువ వయసున్న పురు
షులు, ప్రత్యక్ష గుడారం దగ్గర సేవ చేసే గుంపులో
చేరుతారు. **25** కానీ 50 ఏళ్లు దాటాక,
వాళ్లు ఆ సేవ నుండి విరమణ పొందుతారు,
ఇక ఆ సేవలో కొనసాగరు. **26** వాళ్లు ప్రత్యక్ష
గుడారం దగ్గర బాధ్యతల్ని చూసుకుంటున్న
తమ సహోదరులకు పరిచారం చేయవచ్చు కానీ
వాళ్లు అక్కడ సేవ చేయకూడదు. లేవీయుల విష
యంలో, వాళ్ల బాధ్యతల విషయంలో నువ్వు ఇలా
చేయాలి."[f]

**9** ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశం నుండి
బయటికి వచ్చాక, రెండో సంవత్సరం
మొదటి నెలలో వాళ్లు సీనాయి ఎడారిలో
ఉన్నప్పుడు యెహోవా మోషేతో ఇలా అన్నాడు:[a]
**2** "ఇశ్రాయేలీయులు నియమిత సమయంలో[b]
పస్కా బలిని[c] సిద్ధం చేయాలి. **3** ఈ నెల 14వ
రోజున సంధ్య వెలుగు సమయంలో,* దాని నియ
మిత సమయంలో మీరు దాన్ని సిద్ధం చేయాలి.
దానికి సంబంధించిన నియమాలన్నిటి ప్రకారం,
నిర్ణీత పద్ధతులన్నిటి ప్రకారం మీరు దాన్ని సిద్ధం
చేయాలి."[d]

**4** కాబట్టి మోషే, పస్కా బలిని సిద్ధం చేయ
మని ఇశ్రాయేలీయులకు చెప్పాడు. **5** వాళ్లు
సీనాయి ఎడారిలో మొదటి నెల 14వ రోజున,
సంధ్య వెలుగు సమయంలో* పస్కా బలిని సిద్ధం
చేశారు. యెహోవా మోషేకు ఆజ్ఞాపించిన దానం
తటి ప్రకారం ఇశ్రాయేలీయులు చేశారు.

**6** అయితే, శవాన్ని ముట్టుకోవడం వల్ల అప
విత్రులైనవాళ్లు[e] కొందరు ఉన్నారు; అలా అప
విత్రులైనందువల్ల వాళ్లు ఆ రోజున పస్కా
బలి సిద్ధం చేయలేకపోయారు. కాబట్టి వాళ్లు
ఆ రోజు మోషే, అహరోనుల దగ్గరికి వచ్చి[f]
**7** మోషేతో ఇలా అన్నారు: "శవాన్ని ముట్టుకో
వడం వల్ల మేము అపవిత్రులమయ్యాం. అంత
మాత్రాన, ఇశ్రాయేలీయుల మధ్య నియమిత
సమయంలో యెహోవాకు పస్కా బలి అర్పిం
చకుండా మమ్మల్ని ఆపాలా?"[g] **8** అప్పుడు
మోషే వాళ్లతో, "ఇక్కడే ఉండండి, మీ గురించి
యెహోవా ఏమని ఆజ్ఞాపిస్తాడో నేను తెలుసుకుం
టాను" అని చెప్పాడు.[h]

**9** అప్పుడు యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: **10** "నువ్వు ఇశ్రాయేలీయులతో
ఇలా చెప్పు: 'మీలో గానీ మీ భవిష్యత్తు తరాల్లో
గానీ ఎవరైనా శవాన్ని ముట్టుకోవడం వల్ల అప
విత్రులైతే,[i] లేదా దూర ప్రయాణంలో ఉంటే,
అప్పుడు కూడా వాళ్లు యెహోవాకు పస్కా బలి
సిద్ధం చేయాలి. **11** వాళ్లు రెండో నెల[j]
14వ రోజున, సంధ్య వెలుగు సమయంలో*
దాన్ని సిద్ధం చేయాలి. వాళ్లు పులవని రొట్టె
లతో, చేదుగా ఉండే పచ్చి ఆకుకూరలతో దాన్ని

8:21 *అక్ష., "అల్లాడించాడు," అంటే ముందుకు, వెనుకకు కదిలేలా చేశాడు.

9:3, 5, 11 *అక్ష., "రెండు సాయంత్రాల మధ్య." సూర్యుడు అస్తమించిన తర్వాత చీకటి పడడానికి ముందు ఉండే సమయాన్ని సూచిస్తుందని స్పష్టమౌతోంది.

**8వ అధ్యా.**
a సం 1:53; సం 18:5; 1స 6:19
b సం 3:9; సం 18:6; 1ది 23:32; యెహె 44:11
c సం 8:7
d సం 8:11
e సం 8:12
f సం 1:53; సం 3:32; సం 18:4

**2వ వరుస**

**9వ అధ్యా.**
a నిర్గ 40:2; సం 1:1
b నిర్గ 12:3, 6; లేవీ 23:5; ద్వితీ 16:1; 1కొ 5:7
c నిర్గ 12:27
d నిర్గ 12:8
e సం 5:2; సం 19:14, 16
f నిర్గ 18:15; సం 15:33; సం 27:1, 2
g లేవీ 7:21; ద్వితీ 16:2
h నిర్గ 25:22; లేవీ 16:2; కీర్త 99:6
i సం 5:2
j 2ది 30:2, 15

తినాలి.[a] **12** దానిలో కొంచెం కూడా ఉదయం
వరకు మిగలనివ్వకూడదు,[b] దాని ఎముకల్లో
ఒక్కటి కూడా విరగ్గొట్టకూడదు.[c] పస్కాకు సంబం
ధించిన ప్రతీ నియమాన్ని పాటిస్తూ దాన్ని సిద్ధం
చేయాలి. **13** అయితే పవిత్రుడిగా ఉన్న వ్యక్తి
గానీ ప్రయాణంలో లేని వ్యక్తి గానీ పస్కా
బలి సిద్ధం చేయడాన్ని నిర్లక్ష్యం చేస్తే, అతన్ని
తన ప్రజల్లో నుండి కొట్టివేయాలి.*[d] ఎందుకంటే
అతను నియమిత సమయంలో యెహోవాకు
బలి అర్పించలేదు. తాను చేసిన పాపానికి అతను
శిక్ష అనుభవిస్తాడు.

**14** “‘ఒకవేళ మీ మధ్య పరదేశి నివసిస్తుంటే,
అతను కూడా యెహోవాకు పస్కా బలి సిద్ధం
చేయాలి.[e] పస్కాకు సంబంధించిన నియమం
ప్రకారం, దాని నిర్ణీత పద్ధతి ప్రకారం దాన్ని
సిద్ధం చేయాలి.[f] మీకూ, మీ మధ్య నివసించే
పరదేశికీ ఒకే నియమం ఉండాలి.’ ”[g]

**15** గుడారాన్ని నిలబెట్టిన రోజున[h] మేఘం
ఆ గుడారాన్ని, అంటే సాక్ష్యపు గుడారాన్ని కప్పే
సింది; అయితే సాయంత్రం పూట అగ్ని లాంటిది
గుడారం మీద నిలిచింది, ఉదయం వరకు అది
అలాగే ఉంది.[i] **16** రోజూ ఇలాగే జరిగేది:
పగటిపూట మేఘం, రాత్రిపూట అగ్ని లాంటిది
దాన్ని కప్పేసేది.[j] **17** గుడారం మీద నుండి
మేఘం పైకి లేచినప్పుడల్లా, ఇశ్రాయేలీయులు
వెంటనే బయల్దేరేవాళ్లు;[k] ఆ మేఘం ఎక్కడ నిలిస్తే
అక్కడ ఇశ్రాయేలీయులు తమ డేరాలు వేసు
కునేవాళ్లు.[l] **18** యెహోవా ఆదేశం ప్రకారం
ఇశ్రాయేలీయులు బయల్దేరేవాళ్లు, యెహోవా
ఆదేశం ప్రకారమే వాళ్లు డేరాలు వేసుకునే
వాళ్లు.[m] మేఘం గుడారం మీద నిలిచినంత
కాలం వాళ్లు అక్కడే డేరాల్లో నివసించేవాళ్లు.
**19** మేఘం గుడారం పైన చాలా రోజులు అలాగే
ఉండిపోతే, ఇశ్రాయేలీయులు యెహోవాకు
లోబడి అక్కడి నుండి బయల్దేరేవాళ్లు కాదు.[n]
**20** ఒక్కోసారి మేఘం కొన్ని రోజులే గుడారం
పైన నిలిచేది. యెహోవా ఆదేశం ప్రకారం ఇశ్రా
యేలీయులు డేరాలు వేసుకునేవాళ్లు, యెహోవా
ఆదేశం ప్రకారమే వాళ్లు బయల్దేరేవాళ్లు.
**21** కొన్నిసార్లు మేఘం సాయంత్రం నుండి
ఉదయం వరకే గుడారం పైన నిలిచేది; ఉదయం
అది పైకి లేచినప్పుడు వాళ్లు బయల్దేరేవాళ్లు.
ఉదయమే గానీ, సాయంత్రమే గానీ మేఘం
ఎప్పుడు పైకి లేస్తే అప్పుడు వాళ్లు బయల్దేరేవాళ్లు.[a]
**22** అది రెండు రోజులైనా, ఒక నెలైనా, అంత
కన్నా ఎక్కువైనా, మేఘం గుడారం పైన ఉన్నం
తకాలం ఇశ్రాయేలీయులు అక్కడే డేరాల్లో ఉండే
వాళ్లు, అక్కడి నుండి బయల్దేరేవాళ్లు కాదు. కానీ
అది పైకి లేచినప్పుడు వాళ్లు బయల్దేరేవాళ్లు.
**23** యెహోవా ఆదేశం ప్రకారం వాళ్లు డేరాలు
వేసుకునేవాళ్లు, యెహోవా ఆదేశం ప్రకారమే
వాళ్లు బయల్దేరేవాళ్లు. మోషే ద్వారా యెహోవా
ఇచ్చిన ఆదేశం మేరకు, యెహోవా చెప్పిందంతా
వాళ్లు చేసేవాళ్లు.

**10** తర్వాత యెహోవా మోషేకు ఇలా
చెప్పాడు: **2** “నీ కోసం రెండు
బాకాలు తయారుచేసుకో; వెండిని సుత్తితో
మలుస్తూ* వాటిని తయారుచేయి; ఇశ్రాయేలు
సమాజాన్ని పిలవడానికి, డేరాలు ఎప్పుడు తీసే
యాలో సూచించడానికి వాటిని ఉపయోగించు.
**3** రెండిటినీ ఊదినప్పుడు, ఇశ్రాయేలు సమాజ
మంతా ప్రత్యక్ష గుడారపు ప్రవేశ ద్వారం ఎదుట
నీ ముందు సమావేశమవ్వాలి.[b] **4** ఒకవేళ
ఒక్కదాన్నే ఊదితే, ఇశ్రాయేలులో వేలమందికి
పెద్దలుగా ఉన్న ప్రధానులు మాత్రమే నీ దగ్గరికి
రావాలి.[c]

**5** “పెరుగుతూ-తగ్గుతూ ఉండే శబ్దంతో
బాకాల్ని ఊదినప్పుడు, తూర్పు వైపున ఉన్న
గుంపులు[d] బయల్దేరాలి. **6** పెరుగుతూ-
తగ్గుతూ ఉండే శబ్దంతో బాకాల్ని రెండోసారి
ఊదినప్పుడు, దక్షిణం వైపున ఉన్న గుంపులు[e]
బయల్దేరాలి. ఒక్కో విభాగం బయల్దేరే ప్రతీసారి
వాళ్లు ఇలా బాకాల్ని ఊదాలి.

**7** “ఇశ్రాయేలు సమాజాన్ని సమావేశపరు
స్తున్నప్పుడు మీరు బాకాలు ఊదాలి[f] కానీ
పెరుగుతూ-తగ్గుతూ ఉండే శబ్దంతో కాదు.
**8** యాజకులైన అహరోను కుమారులు ఆ
బాకాల్ని ఊదాలి;[g] వాటిని ఊదడం అనేది తరత
రాలు మీకు శాశ్వత శాసనం.

9:13 *లేదా “చంపేయాలి.”

10:2 *లేదా “నకిషీ పనిగా.”

**9వ అధ్యా.**
a నిర్గ 12:8
b నిర్గ 12:10
c నిర్గ 12:46
కీర్త 34:20
యోహా 19:36
d నిర్గ 12:15
e నిర్గ 12:19, 48
f నిర్గ 12:8
g లేవీ 24:22
ద్వితీ 31:12
h నిర్గ 40:2, 17
i నిర్గ 40:34, 38
j నిర్గ 13:22
నెహె 9:19
k సం 10:11, 34
l నిర్గ 40:36, 37
m నిర్గ 17:1
సం 10:11-13
n నిర్గ 40:37

**2వ వరుస**
a నిర్గ 40:36
కీర్త 78:14

**10వ అధ్యా.**
b సం 1:18
ద్వితీ 29:10, 11
c సం 7:2
ద్వితీ 1:15
ద్వితీ 5:23
d సం 2:3
e సం 2:10
f సం 10:3
g సం 31:6
1ది 15:24
1ది 16:6
2ది 29:26
నెహె 12:35, 41

9 “ఒకవేళ మిమ్మల్ని వేధిస్తున్న మీ శత్రువుల
మీద మీరు యుద్ధం చేయడానికి వెళ్లాల్సి వస్తే, ఆ
బాకాలతో యుద్ధ ధ్వని చేయాలి;[a] అప్పుడు మీ
దేవుడైన యెహోవా మిమ్మల్ని గుర్తుచేసుకొని, మీ
శత్రువుల నుండి మిమ్మల్ని కాపాడతాడు.

10 “అంతేకాదు మీరు సంతోషించే సంద
ర్భాల్లో,[b] అంటే మీ పండుగల్లో,[c] అలాగే ప్రతీ
నెల ఆరంభంలో మీ దహనబలుల ముందు, మీ
సమాధాన బలుల ముందు బాకాలు ఊదాలి;
అప్పుడు మీ దేవుడు మిమ్మల్ని జ్ఞాపకం చేసు
కుంటాడు. నేను మీ దేవుడైన యెహోవాను.”[d]

11 రెండో సంవత్సరం, రెండో నెల, 20వ
రోజున[e] మేఘం సాక్ష్యపు గుడారం మీద నుండి
పైకి లేచింది.[f] 12 కాబట్టి ఇశ్రాయేలీయులు
తాము ఏ క్రమంలో బయల్దేరాలని నిర్ణయిం
చబడిందో ఆ క్రమంలో సీనాయి ఎడారి నుండి
బయల్దేరడం మొదలుపెట్టారు;[g] చివరికి మేఘం
పారాను ఎడారిలో[h] ఆగింది. 13 యెహోవా
మోషే ద్వారా ఇచ్చిన ఆదేశం మేరకు వాళ్లు
బయల్దేరడం ఇదే మొదటిసారి.[i]

14 మొదట యూదా వంశస్థుల మూడు-
గోత్రాల విభాగం తమతమ గుంపుల*
వారీగా బయల్దేరింది; అమ్మీనాదాబు కుమారు
డైన నయస్సోను[j] ఆ గుంపుకు నాయకుడిగా
ఉన్నాడు. 15 ఇశ్శాఖారు వంశస్థుల గోత్రా
నికి సూయారు కుమారుడైన నెతనేలు[k] నాయ
కుడిగా ఉన్నాడు. 16 జెబూలూను వంశస్థుల
గోత్రానికి హేలోను కుమారుడైన ఏలీయాబు[l]
నాయకుడిగా ఉన్నాడు.

17 గుడారాన్ని ఊడదీసినప్పుడు,[m] గుడా
రాన్ని మోషే గెర్షోనీయులు,[n] మెరారీయులు[o]
బయల్దేరారు.

18 తర్వాత రూబేను మూడు-గోత్రాల
విభాగం తమతమ గుంపుల* వారీగా
బయల్దేరింది; షెదేయూరు కుమారుడైన ఏలీ
సూరు[p] ఆ గుంపుకు నాయకుడిగా ఉన్నాడు.
19 షిమ్యోను వంశస్థుల గోత్రానికి సూరీ
షద్దాయి కుమారుడైన షెలుమీయేలు[q] నాయకు
డిగా ఉన్నాడు. 20 గాదు వంశస్థుల గోత్రానికి
దెయూవేలు కుమారుడైన ఎలీయాసాపు[a] నాయ
కుడిగా ఉన్నాడు.

21 తర్వాత పవిత్రమైన స్థలానికి సంబంధిం
చిన వస్తువుల్ని మోసే కహాతీయులు[b] బయల్దే
రారు. వాళ్లు చేరుకునేసరికి గుడారాన్ని నిల
బెట్టాలి.

22 ఆ తర్వాత ఎఫ్రాయిమీయుల మూడు-
గోత్రాల విభాగం తమతమ గుంపుల* వారీగా
బయల్దేరింది; అమీహూదు కుమారుడైన ఎలీ
షామా[c] ఆ గుంపుకు నాయకుడిగా ఉన్నాడు.
23 మనష్షే వంశస్థుల గోత్రానికి పెదాసూరు
కుమారుడైన గమలీయేలు[d] నాయకుడిగా
ఉన్నాడు. 24 బెన్యామీనీయుల గోత్రానికి
గిద్యోనీ కుమారుడైన అబీదాను[e] నాయకుడిగా
ఉన్నాడు.

25 చివరిగా, దాను వంశస్థుల మూడు-
గోత్రాల విభాగం తమతమ గుంపుల* వారీగా
బయల్దేరింది; వాళ్లు మిగతా గుంపులన్నిటికీ రక్ష
ణగా వాటి వెనక వెళ్లారు; అమీషదాయి
కుమారుడైన అహీయెజెరు[f] ఆ గుంపుకు నాయ
కుడిగా ఉన్నాడు. 26 ఆషేరు వంశస్థుల గోత్రా
నికి ఒక్రాను కుమారుడైన పగీయేలు[g] నాయకు
డిగా ఉన్నాడు. 27 నఫ్తాలీయుల గోత్రానికి
ఏనాను కుమారుడైన అహీర[h] నాయకు
డిగా ఉన్నాడు. 28 ఇశ్రాయేలీయులు, వాళ్ల
గుంపులు* బయల్దేరుతున్నప్పుడు వాళ్లు ఈ
క్రమాన్ని పాటించేవాళ్లు.[i]

29 తర్వాత మోషే మిద్యానీయుడైన తన
మామ రగూయేలు*[j] కుమారుడు హోబాబుతో
ఇలా అన్నాడు: “‘నేను దాన్ని మీకు ఇస్తాను’[k]
అని యెహోవా చెప్పిన దేశానికి మేము ప్రయా
ణమౌతున్నాం, కాబట్టి నువ్వు మాతోపాటు రా,[l]
మేము నిన్ను బాగా చూసుకుంటాం. ఎందు
కంటే యెహోవా ఇశ్రాయేలు కోసం మంచి
వాటిని వాగ్దానం చేశాడు.”[m] 30 కానీ అతను
మోషేతో, “నేను రాను. నేను నా దేశానికి,
నా బంధువుల దగ్గరికి వెళ్తాను” అన్నాడు.
31 దానికి మోషే ఇలా అన్నాడు: “దయచేసి
మమ్మల్ని విడిచివెళ్లకు; ఎందుకంటే ఈ ఎడారిలో

10:14, 18, 22, 25 *అక్ష., “సైన్యాల.”

10:28 *అక్ష., “సైన్యాలు.” 10:29 *అంటే, యిత్రో.

10వ అధ్యా.
a 2ది 13:12
b 1ది 15:28; 2ది 5:12; 2ది 7:6; ఎజ్రా 3:10
c లేవీ 23:24
d నిర్గ 6:7
e సం 1:1
f సం 9:17; కీర్త 78:14
g నిర్గ 40:36; సం 2:9, 16, 17, 24, 31
h సం 12:16; సం 13:26; ద్వితీ 1:1, 2
i సం 2:34; సం 9:23
j సం 2:3
k సం 2:5
l సం 2:7
m సం 1:51
n సం 3:25, 26
o సం 3:36, 37
p సం 2:10
q సం 2:12

2వ వరుస
a సం 2:14
b సం 3:30, 31; సం 4:15; సం 7:9
c సం 2:18, 24
d సం 2:20
e సం 2:22
f సం 2:25, 31
g సం 2:27
h సం 2:29
i సం 2:34
j నిర్గ 2:16, 18; నిర్గ 3:1; నిర్గ 18:1, 5
k ఆది 12:7; ఆది 13:14, 15; ఆది 15:18
l న్యా 1:16; న్యా 4:11; 1స 15:6
m నిర్గ 3:8; నిర్గ 6:7

మేము ఎక్కడ డేరాలు వేసుకొని బస చేయాలో
నీకు బాగా తెలుసు, నువ్వు మాకు మార్గదర్శ
కుడిగా* ఉండొచ్చు. **32** నువ్వు గనుక మాతో
పాటు వస్తే,[a] యెహోవా మా పట్ల చూపించే మంచి
తనమంతా మేము కూడా తప్పకుండా నీ పట్ల
చూపిస్తాం.”

**33** కాబట్టి వాళ్లు యెహోవా పర్వతం[b] దగ్గర
నుండి మూడు రోజుల ప్రయాణమంత దూరం
నడక మొదలుపెట్టారు; వాళ్లకోసం విశ్రాంతి స్థలం
వెతకడానికి యెహోవా ఒప్పంద* మందసం[c] ఆ
మూడు రోజుల ప్రయాణంలో వాళ్ల ముందు
వెళ్లింది.[d] **34** వాళ్లు డేరాలు తీసి బయల్దేరి
నప్పుడు పగటిపూట యెహోవా మేఘం[e] వాళ్ల
పైన ఉంది.

**35** మందసాన్ని పైకెత్తి తీసుకెళ్లే ప్రతీసారి
మోషే ఇలా అనేవాడు: “యెహోవా, లే;[f] నీ
శత్రువుల్ని చెదరగొట్టు, నిన్ను ద్వేషించే
వాళ్లను నీ ముందు నుండి పారిపోయేలా చేయి.”
**36** మందసాన్ని కిందికి దించినప్పుడల్లా అతను
ఇలా అనేవాడు: “యెహోవా, వేవేల ఇశ్రాయేలీ
యుల[g] దగ్గరికి తిరిగిరా.”

**11** తర్వాత ప్రజలు యెహోవా ముందు
విపరీతంగా సణగడం మొదలు
పెట్టారు. అది విన్నప్పుడు యెహోవా కోపం
మండిపోయింది, దాంతో యెహోవా దగ్గర
నుండి అగ్ని రగులుకొని పాలెం పొలిమే
రల్లో ఉన్న కొందర్ని దహించడం మొదలుపెట్టింది.
**2** అప్పుడు ప్రజలు మోషేను వేడుకున్నారు,
అతను యెహోవాను అభ్యర్థించాడు,[h] దాంతో ఆ
అగ్ని చల్లారిపోయింది. **3** అందుకే ఆ చోటుకు
తబేరా* అనే పేరొచ్చింది; ఎందుకంటే అక్కడ
యెహోవా దగ్గర నుండి అగ్ని వచ్చి వాళ్ల మీద
రగులుకుంది.[i]

**4** తర్వాత, వాళ్ల మధ్య ఉన్న వేరే జనాలు*[j]
స్వార్థపూరిత కోరికను వెలిబుచ్చారు,[k] దాంతో
ఇశ్రాయేలీయులు కూడా మళ్లీ ఏడ్వడం మొద
లుపెట్టి ఇలా అన్నారు: “మాకు ఎవరు మాంసం
పెడతారు?[a] **5** ఐగుప్తులో మేము ఉచితంగా
తిన్న చేపలు మాకు చాలా గుర్తొస్తున్నాయి! ఆ
దోసకాయలు, పుచ్చకాయలు, ఉల్లి ఆకులు, ఉల్లి
పాయలు, వెల్లుల్లి మాకు బాగా గుర్తొస్తున్నాయి![b]
**6** ఇప్పుడేమో మేము నీరసించిపోతున్నాం. మా
కళ్లకు ఈ మన్నా తప్ప ఇంకేమీ కనిపించట్లేదు.”[c]

**7** ఈ మన్నా[d] ధనియాల్లా ఉండేది,[e] చూడ
డానికి సువాసనగల జిగురులా ఉండేది.
**8** ప్రజలు అన్నివైపులకు వెళ్లి దాన్ని ఏరుకు
నేవాళ్లు, తర్వాత దాన్ని తిరుగలిలో విసిరేవాళ్లు
లేదా రోట్లో వేసి దంచేవాళ్లు; ఆ తర్వాత దాన్ని
వంటపాత్రల్లో ఉడకబెట్టేవాళ్లు లేదా దానితో
గుండ్రటి రొట్టెలు చేసుకునేవాళ్లు;[f] దాని రుచి
నూనె కలిపిన తియ్యని పిండివంటకంలా ఉండేది.
**9** రాత్రిపూట పాలెంలో మంచు కురిసినప్పుడు,
దానిమీద మన్నా కూడా కురిసేది.[g]

**10** ఒక కుటుంబం తర్వాత ఇంకో కుటుంబం
ఏడ్వడం, ప్రతీ ఒక్కరు తమ డేరా గుమ్మం దగ్గ
రుండి ఏడ్వడం మోషే విన్నాడు. అప్పుడు
యెహోవాకు విపరీతమైన కోపమొచ్చింది,[h]
మోషేకు కూడా వాళ్లు చేసింది అస్సలు నచ్చ
లేదు. **11** తర్వాత మోషే యెహోవాతో ఇలా
అన్నాడు: “నువ్వెందుకు నీ సేవకుడినైన నన్ను
బాధపెట్టావు? నీ దృష్టిలో నేనెందుకు అనుగ్రహం
పొందలేదు? ఈ ప్రజలందరి భారాన్ని నువ్వు
నా మీద ఎందుకు పెట్టావు?[i] **12** ‘సేవకుడు
చంటిబిడ్డను ఎత్తుకున్నట్టు వాళ్లను నీ చంకనెత్తు
కొని’ నువ్వు వాళ్ల పూర్వీకులకు ఇస్తానని
ప్రమాణం చేసిన దేశానికి[j] వాళ్లను తీసుకెళ్ల
మని నువ్వు నాతో చెప్పడానికి నేనేమైనా వాళ్లం
దర్నీ నా కడుపులో మోశానా? వాళ్లను కన్నానా?
**13** ఈ ప్రజలందరికీ పెట్టడానికి నేను మాంసం
ఎక్కడి నుండి తీసుకురావాలి? వాళ్లేమో, ‘మాకు
మాంసం పెట్టు!’ అని నా ముందు ఒకటే
ఏడుస్తున్నారు. **14** ఈ ప్రజలందర్నీ నేనొక్క
డినే మోయలేకపోతున్నాను; ఇది నా తలకు
మించిన భారంగా ఉంది.[k] **15** ఒకవేళ నువ్వు
ఈ భారాన్ని నామీద ఇలాగే ఉంచాలనుకుంటే,
దయచేసి ఇప్పుడే నన్ను చంపేయి.[l] నీ దృష్టిలో
నేను అనుగ్రహం పొందివుంటే, ఇక ఎంతమాత్రం
నన్ను విపత్తు చూడనివ్వకు.”

**10వ అధ్యా.**
a న్యా 1:16; న్యా 4:11
b నిర్గ 3:1; నిర్గ 19:3; నిర్గ 24:16; ద్వితీ 5:2
c నిర్గ 25:10, 17
d ద్వితీ 1:32, 33; యెహో 3:3, 4
e నిర్గ 13:21; నెహె 9:12; కీర్త 78:14
f కీర్త 132:8
g ద్వితీ 1:10

**11వ అధ్యా.**
h నిర్గ 32:11; ద్వితీ 9:19; కీర్త 106:23; యాకో 5:16
i ద్వితీ 9:22
j నిర్గ 12:37, 38; లేవీ 24:10
k 1కొ 10:6, 10

**2వ వరుస**
a కీర్త 78:18, 22; కీర్త 106:14
b నిర్గ 16:3
c నిర్గ 16:35; సం 21:5
d నిర్గ 16:14; నెహె 9:20; యోహా 6:31
e నిర్గ 16:31
f నిర్గ 16:16, 23
g కీర్త 78:24
h సం 11:1
i నిర్గ 17:4; ద్వితీ 1:12
j ఆది 13:14, 15; ఆది 26:3
k నిర్గ 18:17, 18; ద్వితీ 1:9
l 1రా 19:2, 4; యోబు 6:8, 9

**10:31** *లేదా “కళ్లుగా.” **10:33** *లేదా “నిబంధన.” **11:3** *“కాలుతున్న” అని అర్థం. అంటే కార్చిచ్చు; జ్వాల. **11:4** *ఇశ్రాయేలీయులుకాని వాళ్లు అని తెలుస్తోంది.

**16** యెహోవా మోషేకు ఇలా చెప్పాడు:
“ఇశ్రాయేలు పెద్దల్లో నుండి నా కోసం 70 మందిని
సమావేశపర్చు; వాళ్లు ప్రజల పెద్దలని, అధి
కారులని[a] నీకు తెలిసినవాళ్లు అయ్యుండాలి.
నువ్వు వాళ్లను ప్రత్యక్ష గుడారం దగ్గరికి తీసు
కెళ్లి, అక్కడ నీతోపాటు నిలబెట్టు. **17** నేను
దిగివచ్చి[b] అక్కడ నీతో మాట్లాడతాను,[c] అంతే
కాదు నీ మీద ఉన్న పవిత్రశక్తిలో[d] కొంచెం
తీసి వాళ్లమీద ఉంచుతాను; వాళ్లు ప్రజల
భారాన్ని మోయడంలో నీకు సహాయం చేస్తారు,
అప్పుడు నువ్వొక్కడివే ఆ భారం మోయాల్సిన అవ
సరం ఉండదు.[e] **18** నువ్వు ప్రజలకు ఇలా
చెప్పాలి: ‘రేపటి కోసం మిమ్మల్ని మీరు పవిత్ర
పర్చుకోండి,[f] ఎందుకంటే రేపు మీరు ఖచ్చితంగా
మాంసం తింటారు. “మాకు ఎవరు మాంసం పెడ
తారు? ఐగుప్తులోనే మాకు బాగుండేది”[g] అని
మీరు యెహోవాకు వినబడేలా ఏడ్చారు కదా.[h]
యెహోవా తప్పకుండా మీకు మాంసం ఇస్తాడు,
మీరు తింటారు.[i] **19** మీరు మాంసం తినేది
ఒక్క రోజో, 2 రోజులో, 5 రోజులో, 10 రోజులో,
20 రోజులో కాదు; **20** ఒక నెలంతా మీరు
మాంసం తింటారు; అది మీ ముక్కురంధ్రాల్లో
నుండి బయటికి వచ్చేవరకు, మీకు దాని మీద
అసహ్యం పుట్టేవరకు తింటారు.[j] ఎందుకంటే మీ
మధ్య ఉన్న యెహోవాను మీరు తిరస్కరించారు,
“అసలు మేమెందుకు ఐగుప్తు నుండి బయటికి
వచ్చాం?”[k] అని అంటూ ఆయన ముందు ఏడుస్తూ
ఉన్నారు.’ ”

**21** అప్పుడు మోషే ఇలా అన్నాడు: “నేను
ఏ ప్రజల మధ్య ఉన్నానో వాళ్లు 6,00,
000 మంది పురుషులు;*[l] అయినా, ‘నేను
వాళ్లకు మాంసం ఇస్తాను, వాళ్లు పూర్తిగా నెల
రోజుల పాటు కడుపునిండా మాంసం తింటారు’
అని నువ్వే స్వయంగా చెప్పావు! **22** ఉన్న
మందలన్నిటినీ, పశువులన్నిటినీ వధించినా అవి
వాళ్లకు సరిపోతాయా? సముద్రంలోని చేపలన్ని
టినీ పట్టినా అవి వాళ్లకు సరిపోతాయా?”

**23** అప్పుడు యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: “యెహోవా చెయ్యి అంత చిన్నదా?[m]
నేను చెప్పింది జరుగుతుందో లేదో ఇప్పుడు నువ్వు
చూస్తావు.”

**24** కాబట్టి మోషే బయటికి వెళ్లి యెహోవా
మాటల్ని ప్రజలకు చెప్పాడు. అలాగే ప్రజల
పెద్దల్లో నుండి 70 మందిని సమావేశపర్చి వాళ్లను
గుడారం చుట్టూ నిలబెట్టాడు.[a] **25** తర్వాత
యెహోవా మేఘంలో దిగివచ్చి[b] అతనితో మాట్లా
డాడు,[c] అంతేకాదు అతని పైన ఉన్న పవిత్ర
శక్తిలో కొంచెం తీసి[d] ఆ 70 మంది పెద్దల్లో
ఒక్కొక్కరి మీద దాన్ని ఉంచాడు. పవిత్రశక్తి వాళ్ల
మీదికి రాగానే వాళ్లు ప్రవచించడం* మొదలు
పెట్టారు;[e] కానీ ఆ తర్వాత వాళ్లు మళ్లీ అలా
చేయలేదు.

**26** అయితే వాళ్లలో ఇద్దరు మాత్రం ఇంకా
పాలెంలోనే ఉన్నారు. వాళ్ల పేర్లు ఎల్దాదు,
మేదాదు. పవిత్రశక్తి వాళ్లమీదికి కూడా
రావడం మొదలుపెట్టింది. ఎందుకంటే, రాయ
బడిన పేర్లలో వాళ్ల పేర్లు కూడా ఉన్నాయి,
కానీ వాళ్లు గుడారం దగ్గరికి వెళ్లలేదు. పవిత్ర
శక్తి వాళ్లమీదికి వచ్చినప్పుడు వాళ్లు పాలెంలో
ప్రవచించడం* మొదలుపెట్టారు. **27** అప్పు
డొక యువకుడు మోషే దగ్గరికి పరుగెత్తుకుంటూ
వచ్చి, “ఎల్దాదు, మేదాదు పాలెంలో ప్రవ
చిస్తున్నారు!”* అని చెప్పాడు. **28** అప్పుడు
నూను కుమారుడూ, యౌవనంలో ఉన్నప్పటి
నుండి మోషేకు పరిచారకుడూ అయిన యెహో
షువ,[f] “మోషే, నా ప్రభువా, వాళ్లను ఆపు!”
అన్నాడు.[g] **29** అయితే మోషే ఇలా అన్నాడు:
“నా గురించి నీకు రోషం వచ్చిందా? వద్దు,
యెహోవా ప్రజలందరూ ప్రవక్తలు అవ్వాలని,
యెహోవా వాళ్ల మీద తన పవిత్రశక్తి ఉంచా
లని నా కోరిక!” **30** తర్వాత మోషే ఆ ఇశ్రా
యేలు పెద్దలతో పాటు పాలెంలోకి తిరిగెళ్లాడు.

**31** అప్పుడు యెహోవా దగ్గర నుండి గాలి
బయల్దేరి, సముద్రం నుండి పూరేడు పిట్టలు
వచ్చి పాలెం చుట్టూ పడిపోయేలా చేసింది.[h] అవి
పాలేనికి అన్నివైపులా ఒకరోజు ప్రయాణమంత
దూరం పాటు, దాదాపు రెండు మూరల* ఎత్తు

**11:21** *అక్ష., “కాల్బలం.” ఇది సైనిక సేవకు తగిన పురుషుల్ని సూచిస్తుందని తెలుస్తోంది.

**11:25, 26** *లేదా “ప్రవక్తల్లా ప్రవర్తించడం.” **11:27** *లేదా “ప్రవక్తల్లా ప్రవర్తిస్తున్నారు.” **11:31** *అప్పట్లో ఒక మూర 44.5 సెంటీమీటర్లతో (17.5 అంగుళాలతో) సమానం. అనుబంధం B14 చూడండి.

**11వ అధ్యా.**
a ద్వితీ 16:18
b నిర్గ 19:11; నిర్గ 25:22; నిర్గ 34:5; సం 12:5
c సం 11:25; సం 12:8
d 1స 10:6; 2రా 2:15; నెహె 9:20; అపో 2:17
e నిర్గ 18:21, 22
f నిర్గ 19:10
g సం 11:4, 5
h నిర్గ 16:7
i నిర్గ 16:8
j కీర్త 78:29
k సం 21:5
l నిర్గ 12:37; నిర్గ 38:26; సం 1:45, 46
m ఆది 18:14; యెష 59:1; మార్కు 10:27; లూకా 1:37

**2వ వరుస**
a సం 11:16
b నిర్గ 33:9; సం 12:5; ద్వితీ 31:15
c కీర్త 99:7
d సం 11:17; 2రా 2:9, 15
e 1స 10:6; 1స 19:20
f నిర్గ 17:9; నిర్గ 24:13; నిర్గ 33:11; సం 27:18-20; ద్వితీ 31:3
g మార్కు 9:38
h నిర్గ 16:13; కీర్త 78:26, 27

వరకు నేలమీద పడ్డాయి. **32** కాబట్టి ప్రజలు
ఆ రోజంతా, రాత్రంతా, అలాగే మరుసటి
రోజంతా అక్కడే ఉండి వాటిని ఏరుకున్నారు.
ఎవరూ పది హోమర్‌ల* కన్నా తక్కువ ఏరుకో
లేదు. వాళ్లు తమ కోసం వాటిని పాలెం
అంతటా పరుస్తూ ఉన్నారు.# **33** అయితే ఆ
మాంసం ఇంకా వాళ్ల పంటి కింద ఉండగానే,
వాళ్లు దాన్ని నమలక ముందే, యెహోవా కోపం
వాళ్ల మీద రగులుకుంది; దాంతో యెహోవా పెద్ద
ఎత్తున వాళ్లను వధించడం మొదలుపెట్టాడు.[a]

**34** కాబట్టి వాళ్లు ఆ చోటుకు కిబ్రోతు-
హత్తావా*[b] అని పేరు పెట్టారు; ఎందుకంటే
మాంసం కోసం కక్కుర్తిపడిన వాళ్లను[c] ప్రజలు
అక్కడ పాతిపెట్టారు. **35** తర్వాత, ప్రజలు
కిబ్రోతు-హత్తావా నుండి హజేరోతుకు బయల్దేరి,
హజేరోతులో దిగారు.[d]

**12** మోషే కూషీయురాలిని పెళ్లి చేసు
కున్నాడని[e] మిర్యాము, అహరోను
అతనికి వ్యతిరేకంగా మాట్లాడడం మొదలు
పెట్టారు. **2** వాళ్లు ఇలా అంటూ ఉన్నారు:
“యెహోవా మోషే ద్వారా మాత్రమే మాట్లా
డాడా? మా ద్వారా కూడా మాట్లాడాడు కదా?”[f]
యెహోవా ఆ మాటల్ని వింటూ ఉన్నాడు.[g]
**3** మోషే, భూమ్మీద ఉన్న వాళ్లందరిలోకెల్లా
అత్యంత సాత్వికుడు.*[h]

**4** యెహోవా ఉన్నట్టుండి మోషే, అహరోను,
మిర్యాములతో, “మీరు ముగ్గురూ ప్రత్యక్ష
గుడారం దగ్గరికి రండి” అన్నాడు. దాంతో
ఆ ముగ్గురూ అక్కడికి వచ్చారు. **5** అప్పుడు
యెహోవా మేఘస్తంభంలో దిగివచ్చి[i] గుడారపు
ప్రవేశ ద్వారం దగ్గర నిలబడి అహరోనును,
మిర్యామును పిలిచాడు. వాళ్లిద్దరూ ముందుకు
వెళ్లారు. **6** ఆయన వాళ్లతో ఇలా అన్నాడు:
“దయచేసి నా మాటలు వినండి. మీ మధ్య
యెహోవా ప్రవక్త ఎవరైనా ఉంటే, నేను ఎవ
రన్నది అతనికి ఒక దర్శనంలో[a] తెలియజే
స్తాను, కలలో[b] నేను అతనితో మాట్లాడతాను.
**7** కానీ నా సేవకుడైన మోషే విషయం అలా కాదు!
నా ఇల్లంతటి మీద అతనికి అధికారం ఇచ్చాను.*[c]
**8** ముఖాముఖిగా నేను అతనితో మాట్లాడ
తాను;[d] పొడుపుకథలతో కాకుండా స్పష్టంగా
అతనితో మాట్లాడతాను; యెహోవా ప్రత్యక్షతను
అతను చూస్తాడు. అలాంటిది, నా సేవకుడైన
మోషేకు వ్యతిరేకంగా మాట్లాడడానికి మీరెందుకు
భయపడలేదు?”

**9** కాబట్టి యెహోవా కోపం వాళ్లమీద
రగులుకుంది, ఆయన వాళ్ల దగ్గర నుండి
వెళ్లిపోయాడు. **10** మేఘం గుడారం పైనుండి
దూరంగా వెళ్లిపోయింది; అప్పుడు ఇదిగో! మిర్యా
ముకు కుష్ఠువ్యాధి వచ్చింది, అది మంచు
అంత తెల్లగా ఉంది.[e] అహరోను మిర్యాము
వైపు తిరిగినప్పుడు, ఆమె కుష్ఠువ్యాధితో శిక్షిం
చబడిందని గమనించాడు.[f] **11** వెంటనే అహ
రోను మోషేతో ఇలా అన్నాడు: “నా ప్రభువా,
నిన్ను వేడుకుంటున్నాను! ఈ పాపాన్ని బట్టి
మా మీదికి శిక్ష రానివ్వకు! మేము చాలా తెలి
వితక్కువ పని చేశాం. **12** దయచేసి ఆమెను,
చనిపోయి సగం కుళ్లిన శరీరంతో పుట్టిన బిడ్డలా
ఇలాగే ఉండిపోనివ్వకు!” **13** అప్పుడు మోషే,
“దేవా, దయచేసి ఆమెను బాగుచేయి! దయచేసి
ఆమెను బాగుచేయి!” అని యెహోవాను వేడుకో
వడం మొదలుపెట్టాడు.[g]

**14** అప్పుడు యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: “ఒకవేళ ఆమె తండ్రి ఆమె ముఖం
మీద ఉమ్మేస్తే, ఆమె ఏడురోజుల పాటు ఆ అవ
మానాన్ని మోస్తుంది కదా? ఏడురోజుల పాటు
ఆమెను పాలెం బయట ఉంచాలి,[h] తర్వాత
ఆమెను పాలెం లోపలికి తీసుకురావచ్చు.”
**15** కాబట్టి మిర్యామును ఏడురోజుల పాటు
పాలెం బయట ఉంచారు,[i] ఆమెను మళ్లీ పాలెం
లోకి తీసుకొచ్చే వరకు ఇశ్రాయేలీయులు అక్కడి
నుండి బయల్దేరలేదు. **16** తర్వాత ప్రజలు
హజేరోతు[j] నుండి పారాను ఎడారికి[k] వెళ్లి అక్కడ
డేరాలు వేసుకోవడం మొదలుపెట్టారు.

**11వ అధ్యా.**
*a* కీర్త 78:30, 31; 1కొ 10:10
*b* సం 33:16; ద్వితీ 9:22
*c* 1కొ 10:6
*d* సం 33:17

**12వ అధ్యా.**
*e* నిర్గ 2:16, 21
*f* నిర్గ 4:14-16; నిర్గ 4:30; నిర్గ 15:20; నిర్గ 28:30; మీకా 6:4
*g* సం 11:1
*h* మత్త 11:29
*i* నిర్గ 34:5; సం 11:25

**2వ వరుస**
*a* ఆది 15:1; ఆది 46:2; నిర్గ 24:9-11
*b* ఆది 31:10, 11
*c* హెబ్రీ 3:2, 5
*d* నిర్గ 33:11; ద్వితీ 34:10
*e* ద్వితీ 24:9
*f* 2ది 26:19
*g* నిర్గ 32:11; యాకో 5:16
*h* లేవీ 13:45, 46; సం 5:2
*i* ద్వితీ 24:9
*j* సం 11:35; సం 33:18
*k* సం 10:12

**11:32** *అప్పట్లో ఒక హోమర్ 220 లీటర్లతో (దాదాపు 130 కిలోలతో) సమానం. అనుబంధం B14 చూడండి. #బహుశా ఎండబెట్టడానికి కావచ్చు. **11:34** *“కక్కుర్తిపరుల సమాధి స్థలాలు” అని అర్థం. **12:3** *లేదా “వేరే ఏ వ్యక్తి కన్నా చాలా వినయస్థుడు (సౌమ్యుడు).”

**12:7** *అక్ష., “నా ఇల్లంతటిలో అతను నమ్మకమైనవా డిగా నిరూపించుకుంటున్నాడు.”

**13** తర్వాత యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: **2** “నేను ఇశ్రాయేలీ
యులకు ఇస్తున్న కనాను దేశాన్ని వేగుచూడ
డానికి మనుషుల్ని పంపించు. వాళ్ల పూర్వీకుల
గోత్రాల్లో ఒక్కో గోత్రం నుండి ఒక్కో వ్యక్తిని పంపిం
చాలి, వాళ్లలో ప్రతీ ఒక్కరు తన గోత్రంలో ప్రధా
నుడై[a] ఉండాలి.”[b]

**3** కాబట్టి మోషే యెహోవా ఆదేశం మేరకు
పారాను ఎడారి[c] నుండి వాళ్లను పంపించాడు.
వాళ్లందరూ ఇశ్రాయేలీయుల పెద్దలే. **4** వాళ్లు
ఎవరంటే: రూబేను గోత్రం నుండి జక్కూరు
కుమారుడైన షమ్మూయ; **5** షిమ్యోను
గోత్రం నుండి హోరీ కుమారుడైన షాపాతు;
**6** యూదా గోత్రం నుండి యెఫున్నె కుమారు
డైన కాలేబు;[d] **7** ఇశ్శాఖారు గోత్రం నుండి
యోసేపు కుమారుడైన ఇగాలు; **8** ఎఫ్రా
యిము గోత్రం నుండి నూను కుమారుడైన
హోషేయ;[e] **9** బెన్యామీను గోత్రం నుండి రాఫు
కుమారుడైన పల్తీ; **10** జెబూలూను గోత్రం
నుండి సోరీ కుమారుడైన గదీయేలు;
**11** యోసేపు[f] కుమారుడైన మనష్షే[g] గోత్రం
నుండి సూసీ కుమారుడైన గదీ; **12** దాను
గోత్రం నుండి గెమలి కుమారుడైన అమ్మీయేలు;
**13** ఆషేరు గోత్రం నుండి మిఖాయేలు కుమారు
డైన సెతూరు; **14** నఫ్తాలి గోత్రం నుండి వాపెసీ
కుమారుడైన నహబీ; **15** గాదు గోత్రం నుండి
మాకీ కుమారుడైన గెయువేలు. **16** ఇవి
కనాను దేశాన్ని వేగుచూడడానికి మోషే పంపిం
చిన వాళ్ల పేర్లు. అయితే నూను కుమారుడైన
హోషేయకు మోషే యెహోషువ*[h] అని పేరు
పెట్టాడు.

**17** కనాను దేశాన్ని వేగుచూడడానికి వాళ్లను
పంపిస్తున్నప్పుడు మోషే వాళ్లకు ఇలా చెప్పాడు:
“మీరు నెగెబుకు చేరుకొని, అక్కడి నుండి
కొండ ప్రాంతానికి వెళ్లండి.[i] **18** మీరు దాన్ని
చూసి, అది ఎలాంటి దేశమో,[j] అక్కడ నివ
సించే ప్రజలు బలవంతులో బలహీనులో, వాళ్లు
ఎక్కువమంది ఉన్నారో తక్కువమంది ఉన్నారో,
**19** అది మంచి దేశమో కాదో, వాళ్లు నివ
సిస్తున్న నగరాలకు ప్రాకారాలు ఉన్నాయో లేవో
తెలుసుకోవాలి. **20** అది సంపన్న దేశమో
పేద దేశమో,[a] దానిలో చెట్లు ఉన్నాయో లేవో
చూడండి. మీరు ధైర్యంగా ఉండాలి,[b] అలాగే ఆ
దేశంలోని పండ్లలో కొన్ని తీసుకురావాలి.” అది
ద్రాక్షల ప్రథమఫలాల కాలం.[c]

**21** కాబట్టి వాళ్లు వెళ్లి సీను ఎడారి[d] నుండి
లెబో-హమాతు*[e] దగ్గరున్న రెహోబు[f] వరకు
ఆ దేశాన్ని వేగుచూశారు. **22** వాళ్లు నెగెబు
లోకి వెళ్లి అనాకీయులైన[g] అహీమాను, షేషయి,
తల్మయి[h] నివసిస్తున్న హెబ్రోను[i] నగరానికి
వచ్చారు. ఈ హెబ్రోను నగరం, ఐగుప్తుకు
చెందిన సోయను కన్నా ఏడేళ్లు ముందే నిర్మించ
బడింది. **23** వాళ్లు ఎష్కోలు లోయకు*
వచ్చినప్పుడు, ద్రాక్ష గుత్తి ఉన్న ఒక తీగను
కోశారు; దాన్ని ఇద్దరు వ్యక్తులు మోతకర్ర మీద
మోయాల్సివచ్చింది. అలాగే వాళ్లు కొన్ని దానిమ్మ
పండ్లను, అంజూర పండ్లను కూడా కోశారు.
**24** ఇశ్రాయేలీయులు అక్కడ ద్రాక్ష గుత్తిని
కోశారు కాబట్టి వాళ్లు ఆ స్థలానికి ఎష్కోలు*
లోయ#[j] అని పేరు పెట్టారు.

**25** వాళ్లు ఆ దేశాన్ని వేగుచూసి 40
రోజుల[k] తర్వాత తిరిగొచ్చారు. **26** వాళ్లు
కాదేషు[l] దగ్గరికి, అంటే పారాను ఎడారిలో
మోషే, అహరోను, ఇశ్రాయేలీయుల సమాజ
మంతా ఉన్న చోటికి తిరిగొచ్చారు. వాళ్లు ఆ
సమాజమంతటి కోసం నివేదికను తీసు
కొచ్చారు, ఆ దేశంలోని పండ్లను వాళ్లకు చూపిం
చారు. **27** వాళ్లు మోషేకు ఇలా చెప్పారు:
“నువ్వు మమ్మల్ని పంపించిన దేశంలోకి మేము
వెళ్లాం, అది నిజంగానే పాలుతేనెలు ప్రవహించే
దేశం;[m] ఇవి దాని పండ్లు. **28** అయితే, ఆ
దేశంలో నివసించే ప్రజలు చాలా బలవం
తులు; వాళ్ల నగరాలు చాలా పెద్దవి, వాటికి
ప్రాకారాలు ఉన్నాయి. అంతేకాదు అక్కడ మేము
అనాకీయుల్ని చూశాం.[n] **29** నెగెబు దేశంలో
అమాలేకీయులు[o] నివసిస్తున్నారు; కొండ
ప్రాంతంలో హిత్తీయులు, యెబూసీయులు,[p]
అమోరీయులు[q] నివసిస్తున్నారు; సముద్రం

**13వ అధ్యా.**
a నిర్గ 18:25; ద్వితీ 1:15
b ద్వితీ 1:22, 23
c సం 12:16; ద్వితీ 1:19
d సం 13:30; సం 14:30, 38; సం 34:18, 19; 1ది 4:15
e సం 13:16; సం 14:30; సం 34:17
f ఆది 48:5
g ఆది 48:17, 19
h నిర్గ 17:9
i ద్వితీ 1:7
j నిర్గ 3:8; ద్వితీ 8:7

**2వ వరుస**
a నెహె 9:25; యెహె 20:6
b ద్వితీ 31:6; యెహో 1:6, 9
c సం 13:23
d సం 34:2, 3; యెహో 15:1
e సం 34:8
f 2స 10:6, 8
g ద్వితీ 9:1, 2; యెహో 11:21
h న్యా 1:10
i ఆది 13:18; యెహో 15:13; యెహో 21:11, 12
j ద్వితీ 1:24
k సం 14:33, 34
l ద్వితీ 1:19
m నిర్గ 3:8; లేవీ 20:24
n ద్వితీ 1:27, 28
o ఆది 36:12; 1స 15:3
p న్యా 1:21; 2స 5:6, 7
q ఆది 10:15, 16

**13:16** *“యెహోవాయే రక్షణ” అని అర్థం.

**13:21** *లేదా “హమాతు ప్రవేశ ద్వారం.” **13:23** *లేదా “వాగుకు.” **13:24** *“ద్రాక్ష గుత్తి” అని అర్థం. #లేదా “వాగు.”

దగ్గర,[a] అలాగే యొర్దాను తీరం వెంబడి కనానీ
యులు[b] నివసిస్తున్నారు.”
30 అప్పుడు కాలేబు మోషే ముందు నిల
బడిన ప్రజల్ని శాంతపర్చడానికి ప్రయత్నిస్తూ,
“మనం వెంటనే అక్కడికి వెళ్దాం, మనం దాన్ని
తప్పక స్వాధీనం చేసుకుంటాం; ఎందుకంటే మనం
దాన్ని ఖచ్చితంగా జయించగలం” అన్నాడు.[c]
31 అయితే అతనితో పాటు అక్కడికి వెళ్లొచ్చిన
వాళ్లు, “మనం ఆ ప్రజలతో యుద్ధం చేయలేం,
వాళ్లు మనకన్నా బలవంతులు” అన్నారు.[d]
32 తాము వేగుచూసి వచ్చిన దేశం గురించి
వాళ్లు ఇశ్రాయేలీయులకు చెడ్డ నివేదిక ఇస్తూ
ఇలా అంటూ ఉన్నారు: “మేము వేగుచూడడానికి
ఏ దేశానికైతే వెళ్లామో ఆ దేశం దాని నివాసుల్ని
మింగేసే దేశం; అందులో మేము చూసిన ప్రజ
లంతా భారీకాయులు.[e] 33 అక్కడ మేము
అనాకు వంశస్థులైన[f] భారీకాయుల్ని* చూశాం,
వాళ్లు నెఫీలీయుల నుండి వచ్చారు; వాళ్లతో
పోల్చుకున్నప్పుడు మేము మా కంటికీ వాళ్ల
కంటికీ మిడతల్లా# కనిపించాం.”

14 అప్పుడు సమాజమంతా బిగ్గరగా
కేకలు వేశారు, ఆ రాత్రంతా వాళ్లు
ఏడుస్తూనే ఉన్నారు.[g] 2 ఇశ్రాయేలీయులం
దరూ మోషే, అహరోనుల మీద సణగడం
మొదలుపెట్టారు;[h] సమాజమంతా వాళ్లకు వ్యతి
రేకంగా మాట్లాడుతూ ఇలా అన్నారు: “మేము
ఐగుప్తు దేశంలోనే చనిపోయుంటే బావుండేది,
లేదా ఈ ఎడారిలో చనిపోయినా బావుండేది!
3 మేము కత్తి చేత చంపబడేలా యెహోవా
మమ్మల్ని ఈ దేశానికి ఎందుకు తీసుకొస్తు
న్నాడు?[i] మా భార్యలు, పిల్లలు దోపుడుసొమ్ము
అవుతారు.[j] అంతకన్నా మేము ఐగుప్తుకు తిరి
గెళ్లడం నయం కాదా?”[k] 4 చివరికి వాళ్లు,
“మనం ఒక నాయకుణ్ణి నియమించుకొని
ఐగుప్తుకు తిరిగెళ్లిపోదాం” అని కూడా చెప్పు
కున్నారు.[l]
5 దాంతో మోషే, అహరోనులు ఇశ్రాయేలీ
యుల సమాజమంతా చూస్తుండగా నేలమీద
సాష్టాంగపడ్డారు. 6 మిగతావాళ్లతో పాటు
కనాను దేశాన్ని వేగుచూసి వచ్చిన నూను
కుమారుడు యెహోషువ,[a] యెఫున్నె కుమారుడు
కాలేబు తమ వస్త్రాల్ని చింపుకొని, 7 ఇశ్రా
యేలీయుల సమాజమంతటితో ఇలా అన్నారు:
“మేము ఏ దేశాన్నైతే వేగుచూసి వచ్చామో
అది చాలాచాలా మంచి దేశం.[b] 8 యెహోవా
ఆమోదం మనమీద ఉంటే, ఆయన తప్పకుండా
మనల్ని ఆ దేశంలోకి తీసుకెళ్లి, దాన్ని మనకు
ఇస్తాడు; అది పాలుతేనెలు ప్రవహించే దేశం.[c]
9 అయితే మీరు యెహోవా మీద తిరుగు
బాటు చేయకూడదు, ఆ దేశ ప్రజలకు భయ
పడకూడదు;[d] ఎందుకంటే మనం వాళ్లను ఇట్టే
ఓడిస్తాం. వాళ్లను రక్షించడానికి ఎవరూ లేరు,
మనకు మాత్రం యెహోవా తోడుగా ఉన్నాడు.[e]
మీరు వాళ్లకు భయపడకండి.”
10 అయినాసరే, సమాజమంతా వాళ్లను
రాళ్లతో కొట్టి చంపాలని అనుకున్నారు.[f] అయితే
యెహోవా మహిమ ప్రత్యక్ష గుడారం మీద ఇశ్రా
యేలీయులందరికీ కనిపించింది.[g]
11 అప్పుడు యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: “ఇంకా ఎంతకాలం ఈ ప్రజలు నామీద
గౌరవం లేనట్టు ప్రవర్తిస్తారు?[h] నేను వాళ్ల మధ్య
ఇన్ని అద్భుతాలు చేసినా ఇంకా ఎంతకాలం
నామీద విశ్వాసం చూపించకుండా ఉంటారు?[i]
12 వాళ్లను తెగులుతో శిక్షించి తరిమేయ
నివ్వు; నిన్ను వాళ్లకన్నా గొప్ప జనంగా, బలమైన
జనంగా చేయనివ్వు.”[j]
13 అయితే మోషే యెహోవాతో ఇలా
అన్నాడు: “అలాచేస్తే, నువ్వు నీ శక్తితో ఎవరి
మధ్య నుండైతే ఈ ప్రజల్ని బయటికి తీసు
కొచ్చావో ఆ ఐగుప్తీయులు దాని గురించి విని,[k]
14 ఈ దేశ నివాసులకు దాని గురించి
చెప్తారు. యెహోవా అనే నువ్వు ఈ ప్రజల
మధ్య ఉన్నావని, ఈ ప్రజలకు ముఖాముఖిగా
ప్రత్యక్షమయ్యావని[l] ఈ దేశ నివాసులు కూడా
విన్నారు.[m] నువ్వు యెహోవావని, నీ మేఘం
ఈ ప్రజలపై నిలిచి ఉందని, పగలు మేఘస్తం
భంలో రాత్రి అగ్నిస్తంభంలో నువ్వు ఈ ప్రజ
లకు ముందుగా వెళ్తున్నావని ఈ దేశ నివా
సులు విన్నారు.[n] 15 ఈ ప్రజలందర్నీ నువ్వు

13:33 *అక్ష., “నెఫీలీయుల్ని.” #లేదా “గొల్లభామల్లా.”

**13వ అధ్యా.**
a ఆది 10:19
b నిర్గ 23:23; ద్వితీ 7:1; ద్వితీ 20:17
c యెహో 14:7, 8
d సం 32:9
e ఆమో 2:9
f ద్వితీ 1:28; ద్వితీ 9:1, 2

**14వ అధ్యా.**
g ద్వితీ 1:32, 33
h ద్వితీ 1:27; కీర్త 106:25
i కీర్త 78:40
j సం 14:31; ద్వితీ 1:39
k సం 11:5
l నెహె 9:17

**2వ వరుస**
a సం 13:8, 16
b ద్వితీ 1:25; ద్వితీ 8:7, 8
c నిర్గ 3:8
d ద్వితీ 7:17, 18; ద్వితీ 20:3
e నిర్గ 33:16; ద్వితీ 20:1
f నిర్గ 17:4
g నిర్గ 16:10
h నిర్గ 16:28
i ద్వితీ 9:23; హెబ్రీ 3:19
j నిర్గ 32:10
k నిర్గ 32:12; యెహె 20:9
l ద్వితీ 4:12; ద్వితీ 5:4
m నిర్గ 15:13, 14; యెహో 2:10; యెహో 5:1
n నిర్గ 13:21

ఒకేసారి* చంపేస్తే, నీ కీర్తి గురించి విన్న దేశాల
వాళ్లందరూ ఇలా చెప్పుకుంటారు: **16** ‘ఈ
ప్రజలకు ఇస్తానని తాను ప్రమాణం చేసిన దేశా
నికి యెహోవా వాళ్లను తీసుకెళ్లలేకపోయాడు,
అందుకే వాళ్లను ఎడారిలో వధించేశాడు.’[a]
**17** యెహోవా, నువ్వు వాగ్దానం చేసినట్టే దయ
చేసి ఇప్పుడు నీ శక్తిని గొప్పదిగా ఉండనివ్వు.
నువ్వు వాగ్దానం చేసినప్పుడు ఇలా అన్నావు:
**18** ‘యెహోవా ఓర్పును,* అపారమైన విశ్వస
నీయ ప్రేమను# చూపిస్తాడు;[b] తప్పుల్ని, అపరా
ధాల్ని మన్నిస్తాడు; అయితే దోషిని శిక్షించకుండా
అస్సలు విడిచిపెట్టడు; మూడునాలుగు తరాల
వరకు తండ్రుల దోషశిక్షను కుమారుల మీదికి,
మనవళ్ల మీదికి రప్పిస్తాడు.’[c] **19** దయచేసి
నీ గొప్ప విశ్వసనీయ ప్రేమను బట్టి ఈ ప్రజల
దోషాన్ని క్షమించు, ఐగుప్తు నుండి బయల్దేరి
నప్పటి నుండి ఇప్పటివరకు మన్నించినట్టే
ఇప్పుడు కూడా మన్నించు.”[d]

**20** అప్పుడు యెహోవా ఇలా అన్నాడు:
“నీ మాట ప్రకారం వాళ్లను క్షమిస్తున్నాను.[e]
**21** అయితే, నా జీవం తోడు, భూమంతా
యెహోవా మహిమతో నింపబడుతుంది.[f]
**22** అయినాసరే, నా మహిమనూ ఐగుప్తులో,
అలాగే ఎడారిలో నేను చేసిన అద్భుతాల్నీ[g] చూసి
కూడా ఈ పదిసార్లు నన్ను పరీక్షిస్తూ[h] నా మాట
విననివాళ్లలో[i] ఒక్కరు కూడా **23** నేను వాళ్ల
పూర్వీకులకు ప్రమాణం చేసిన దేశాన్ని ఎప్పు
టికీ చూడరు. నా మీద గౌరవం లేనట్టు ప్రవర్తిం
చినవాళ్లలో ఒక్కరు కూడా దాన్ని చూడరు.[j]
**24** అయితే నా సేవకుడైన కాలేబు[k] వైఖరి
మిగతావాళ్లందరి కన్నా వేరుగా ఉంది కాబట్టి,
అతను నిండు హృదయంతో నన్ను అనుసరిస్తూ
వచ్చాడు కాబట్టి అతను ఏ దేశానికైతే వెళ్లొ
చ్చాడో ఆ దేశంలోకి నేనతన్ని తప్పకుండా
తీసుకెళ్తాను, అతని వంశస్థులు దాన్ని స్వాధీనం
చేసుకుంటారు.[l] **25** అమాలేకీయులు, కనానీ
యులు లోయలో నివసిస్తున్నారు కాబట్టి రేపు
మీరు వెనక్కి తిరిగి ఎర్రసముద్ర మార్గం గుండా
ఎడారికి బయల్దేరాలి.”[a]

**26** తర్వాత యెహోవా మోషే, అహరోనులతో
ఇలా అన్నాడు: **27** “ఇంకా ఎంతకాలం ఈ
చెడ్డ సమాజం నామీద ఇలా సణుగుతూ
ఉంటుంది?[b] ఇశ్రాయేలీయులు నామీద సణుగు
తున్న సణుగుల్ని[c] నేను విన్నాను. **28** వాళ్లతో
ఇలా అనండి: ‘యెహోవా ఏం చెప్తున్నాడంటే,
“నా జీవం తోడు, మీరు ఏదైతే అనడం నేను
విన్నానో, సరిగ్గా అదే మీకు చేస్తాను![d] **29** ఈ
ఎడారిలో మీ శవాలు రాలిపోతాయి;[e] అవును,
మీలో 20 ఏళ్లు, అంతకన్నా ఎక్కువ వయసు
ఉండి పేర్లు నమోదైన వాళ్లంతా, నామీద సణి
గిన వాళ్లంతా చనిపోతారు.[f] **30** మిమ్మల్ని
అక్కడ నివసింపజేయడానికి నేను మీకు ఇస్తా
నని ప్రమాణం చేసిన* దేశంలోకి[g] మీలో
ఏ ఒక్కరూ ప్రవేశించరు; యెఫున్నె కుమారు
డైన కాలేబు, నూను కుమారుడైన యెహోషువ
మాత్రమే దానిలోకి ప్రవేశిస్తారు.[h]

**31** “ ‘ “వీళ్లు దోపుడుసొమ్ము అవుతారని
మీరు ఎవరి గురించైతే చెప్పారో వాళ్లను, అంటే
మీ పిల్లల్ని ఆ దేశంలోకి తీసుకెళ్తాను,[i] మీరు
తిరస్కరించిన దేశాన్ని వాళ్లు చూస్తారు.[j]
**32** మీ శవాలు మాత్రం ఈ ఎడారిలోనే రాలి
పోతాయి. **33** మీ కుమారులు ఈ ఎడారిలో
40 సంవత్సరాల పాటు[k] పశువుల కాపరులుగా
ఉంటారు, మీ నమ్మకద్రోహ* ప్రవర్తనకు వాళ్లు
శిక్ష అనుభవిస్తారు;# మీలోని చివరి వ్యక్తి శవం
ఎడారిలో రాలిపోయేవరకు ఇలా జరుగుతుంది.[l]
**34** మీరు ఆ దేశాన్ని వేగుచూసిన రోజుల లెక్క
ప్రకారం, ఒక్కో రోజుకి ఒక్కో సంవత్సరం చొప్పున
40 రోజులకు[m] 40 సంవత్సరాలు మీ దోష
శిక్ష అనుభవిస్తారు;[n] నన్ను వ్యతిరేకిస్తే ఏమౌ
తుందో* మీరు తెలుసుకుంటారు.

**35** “ ‘ “యెహోవానైన నేనే చెప్పాను. నాకు
వ్యతిరేకంగా ఒక్కటైన ఈ చెడ్డ సమాజమం
తటికీ నేను ఇలా చేస్తాను: ఈ ఎడారి

**14వ అధ్యా.**
a ద్వితీ 9:28
b కీర్త 103:8; మీకా 7:18
c నిర్గ 34:6, 7
d నిర్గ 34:9; కీర్త 78:38
e యాకో 5:16
f కీర్త 72:19; హబ 2:14
g నెహె 9:17
h నిర్గ 17:2; హెబ్రీ 3:16
i కీర్త 81:11
j సం 26:63, 64; సం 32:11; ద్వితీ 1:35; కీర్త 95:11; హెబ్రీ 3:18; హెబ్రీ 4:3
k సం 13:30
l యెహో 14:9, 14

**2వ వరుస**
a ద్వితీ 1:40
b నిర్గ 16:28
c 1కొ 10:6, 10
d సం 26:64; సం 32:11
e 1కొ 10:5; హెబ్రీ 3:17
f సం 1:45, 46
g నిర్గ 6:8
h సం 32:11, 12; ద్వితీ 1:34-38
i ద్వితీ 1:39
j కీర్త 106:24
k సం 32:13; యెహో 14:10
l ద్వితీ 1:3; ద్వితీ 2:14
m సం 13:25
n కీర్త 95:10; అపొ 7:36

14:15 *అక్ష., “ఒకే మనిషిని చంపినట్టు.” 14:18 *లేదా “కోప్పడే విషయంలో నిదానిస్తాడు.” #లేదా “ప్రేమపూర్వక దయను.”

14:30 *అక్ష., “చెయ్యి ఎత్తిన.” 14:33 *లేదా “వ్యభిచార.” #లేదా “లెక్క అప్పజెప్పాల్సి ఉంటుంది.” 14:34 *లేదా “నన్ను శత్రువుగా చేసుకోవడమంటే ఏంటో.”

లోనే వాళ్ల జీవితాలు ముగిసిపోతాయి, ఇక్కడే
వాళ్లు చనిపోతారు.[a] **36** ఆ దేశాన్ని వేగు
చూడమని మోషే ఎవరినైతే పంపించాడో, ఎవ
రైతే ఆ దేశం గురించి చెడ్డ నివేదికను
తీసుకొచ్చి[b] సమాజమంతా అతని మీద సణి
గేలా చేశారో వాళ్లు, **37** అవును, ఆ దేశం
గురించి చెడ్డ నివేదికను తీసుకొచ్చిన వాళ్లు
శిక్షించబడి యెహోవా ముందు చనిపోతారు.[c]
**38** అయితే కనాను దేశాన్ని వేగుచూసి వచ్చిన
వాళ్లలో నూను కుమారుడైన యెహోషువ,
యెఫున్నె కుమారుడైన కాలేబు మాత్రం ఖచ్చి
తంగా బ్రతికే ఉంటారు.” ’ ”[d]

**39** మోషే ఇశ్రాయేలీయులందరికీ ఈ
మాటలు చెప్పినప్పుడు ప్రజలు బోరున
ఏడ్వడం మొదలుపెట్టారు. **40** అంతేకాదు,
వాళ్లు పొద్దున్నే లేచి పర్వతం పైకి వెళ్లడానికి
ప్రయత్నించారు; “మేము పాపం చేశాం. కానీ
ఇప్పుడు మేము యెహోవా చెప్పిన స్థలానికి వెళ్ల
డానికి సిద్ధంగా ఉన్నాం” అని వాళ్లు అన్నారు.[e]
**41** అయితే మోషే ఇలా అన్నాడు: “మీరెం
దుకు యెహోవా ఆదేశాన్ని మీరుతున్నారు?
మీరు విజయం సాధించలేరు. **42** మీరు దాని
పైకి వెళ్లకండి, ఎందుకంటే యెహోవా మీతో
లేడు; మీరు మీ శత్రువుల చేతిలో ఓడిపోతారు.[f]
**43** మీతో తలపడడానికి అక్కడ అమాలేకీ
యులు, కనానీయులు ఉన్నారు, మీరు కత్తి చేత
చంపబడతారు. మీరు యెహోవాను అనుసరిం
చడం మానేశారు కాబట్టి యెహోవా మీతో
ఉండడు.”[g]

**44** అయినాసరే, వాళ్లు అహంకారంతో ఆ
పర్వత శిఖరం వైపుగా వెళ్లారు.[h] అయితే
యెహోవా ఒప్పంద మందసం గానీ, మోషే గానీ
పాలెం మధ్య నుండి కదల్లేదు.[i] **45** అప్పుడు
ఆ పర్వతం మీద నివసిస్తున్న అమాలేకీయులు,
కనానీయులు దిగివచ్చి వాళ్లను ఓడించి, హోర్మా
వరకు వాళ్లను చెదరగొట్టారు.[j]

**15** యెహోవా మోషేతో ఇంకా ఇలా
అన్నాడు: **2** “నువ్వు ఇశ్రాయేలీ
యులకు ఇలా చెప్పు: ‘మీరు నివసించడానికి నేను
మీకు ఇస్తున్న దేశంలోకి[k] మీరు వచ్చినప్పుడు,
**3** యెహోవాకు ఇంపైన* సువాసన వచ్చేలా[l]
పశువుల్లో నుండి గానీ మందలో నుండి గానీ
యెహోవా కోసం అగ్నితో అర్పించే అర్పణను
ఇవ్వాలనుకుంటే, అది దహనబలి[a] అయినా,
ప్రత్యేక మొక్కుబడిని చెల్లించడానికి ఇచ్చే అర్పణ
అయినా, స్వేచ్ఛార్పణ[b] అయినా, ఆయా కాలాల్లో
మీరు చేసుకునే పండుగలప్పుడు[c] అర్పించే
అర్పణ అయినా, **4** దాన్ని ఇచ్చే వ్యక్తి దాని
తోపాటు యెహోవాకు ధాన్యార్పణగా ఈఫాలో
పదోవంతు* మెత్తని పిండిని[d] హిన్‌లో# నాలుగో
వంతు నూనె కలిపి తీసుకురావాలి. **5** అలాగే
దహనబలితో పాటు లేదా బలి అర్పించే ప్రతీ
మగ గొర్రెపిల్లతో పాటు హిన్‌లో నాలుగో వంతు
ద్రాక్షారసాన్ని పానీయార్పణగా అర్పించాలి.[e]
**6** ఒకవేళ అర్పించేది పొట్టేలునైతే, ధాన్యార్ప
ణగా ఈఫాలో రెండు పదోవంతుల మెత్తని పిండిని
హిన్‌లో మూడో వంతు నూనె కలిపి తీసుకు
రావాలి. **7** అలాగే పానీయార్పణగా హిన్‌లో
మూడో వంతు ద్రాక్షారసాన్ని తీసుకురావాలి, అది
యెహోవాకు ఇంపైన* సువాసన.

**8** “ ‘ఒకవేళ యెహోవాకు దహనబలిగా లేదా
ప్రత్యేక మొక్కుబడి చెల్లించడానికి ఇచ్చే అర్ప
ణగా[f] లేదా సమాధాన బలులుగా[g] కోడెదూ
డను అర్పించాల్సి వస్తే,[h] **9** ఆ కోడెదూడతో
పాటు ధాన్యార్పణగా[i] ఈఫాలో మూడు పదోవం
తుల మెత్తని పిండిని హిన్‌లో సగం నూనె కలిపి
తీసుకురావాలి. **10** అలాగే పానీయార్పణగా
హిన్‌లో సగం ద్రాక్షారసాన్ని[j] అగ్నితో అర్పించే
అర్పణగా తీసుకురావాలి, అది యెహోవాకు
ఇంపైన* సువాసన. **11** ప్రతీ కోడెదూడ విష
యంలో, ప్రతీ పొట్టేలు విషయంలో, ప్రతీ మగ
గొర్రెపిల్ల విషయంలో, ప్రతీ మేక విషయంలో
ఇలాగే చేయాలి. **12** మీరు ఎన్ని అర్పించినా,
వాటి సంఖ్యను బట్టి ఒక్కో దాని విషయంలో
మీరు ఇలాగే చేయాలి. **13** ప్రతీ ఇశ్రాయేలీ
యుడు అగ్నితో అర్పించే అర్పణను తీసుకొస్తు
న్నప్పుడు ఇలాగే చేయాలి, అది యెహోవాకు
ఇంపైన* సువాసన.

**14వ అధ్యా.**
a హెబ్రీ 3:17
b సం 13:32
c 1కొ 10:6, 10; యూదా 5
d సం 26:65; సం 32:11, 12; ద్వితీ 1:35, 36; యెహో 14:6
e ద్వితీ 1:41
f లేవీ 26:14, 17; ద్వితీ 1:42
g 2ది 15:2
h ద్వితీ 1:43
i సం 10:33
j సం 21:1, 3; ద్వితీ 1:44

**15వ అధ్యా.**
k ఆది 15:18
l లేవీ 1:9

**2వ వరుస**
a లేవీ 1:2, 3
b లేవీ 7:16; లేవీ 22:18, 19; లేవీ 22:21
c లేవీ 23:4; సం 28:16; సం 29:1; ద్వితీ 16:13, 16
d నిర్గ 29:40; లేవీ 2:1, 11
e సం 28:6, 7; సం 28:11, 14
f లేవీ 7:16
g లేవీ 3:1, 3; లేవీ 7:11
h లేవీ 1:3
i లేవీ 6:14; సం 28:11, 12; సం 29:6
j సం 28:11, 14

**15:3, 7, 10, 13** *లేదా “శాంతపర్చే.”

**15:4** *అప్పట్లో ఈఫాలో పదోవంతు 2.2 లీటర్లతో (1.3 కిలోలతో) సమానం. అనుబంధం B14 చూడండి. #అప్పట్లో ఒక హిన్ 3.67 లీటర్లతో సమానం. అనుబంధం B14 చూడండి.

**14** “‘మీతోపాటు నివసిస్తున్న పరదేశి గానీ
ఎన్నో తరాలుగా మీ మధ్య నివసిస్తూ వచ్చిన వ్యక్తి
గానీ యెహోవాకు ఇంపైన* సువాసన వచ్చేలా
అగ్నితో అర్పించే అర్పణను ఇవ్వాల్సి వస్తే, అతను
కూడా మీరు చేసినట్టే చేయాలి.[a] **15** ఇశ్రా
యేలు సమాజానికి చెందిన మీకూ, మీ మధ్య
నివసిస్తున్న పరదేశికీ ఒకే శాసనం వర్తిస్తుంది.
ఇది మీరు తరతరాలు పాటించాల్సిన శాశ్వత
శాసనం. యెహోవా ముందు మీరూ, పరదేశులూ
ఒకేలా ఉండాలి.[b] **16** మీకూ, మీ మధ్య నివ
సిస్తున్న పరదేశికీ ఒకే నియమం,* ఒకే న్యాయ
నిర్ణయం ఉండాలి.’”

**17** యెహోవా మోషేతో ఇంకా ఇలా అన్నాడు:
**18** “నువ్వు ఇశ్రాయేలీయులతో ఇలా చెప్పు:
‘నేను మిమ్మల్ని తీసుకొస్తున్న దేశంలోకి మీరు
వచ్చాక, **19** మీరు ఆ దేశపు ఆహారం ఏదైనా
తిన్నప్పుడు[c] యెహోవాకు కానుక అర్పిం
చాలి. **20** మీ మొదటి పంటలోని* దంచిన
ధాన్యంతో భక్ష్యాలు# చేసి కానుకగా అర్పిం
చాలి.[d] కళ్లం△ నుండి తెచ్చిన వాటిని అర్పిం
చినట్టే దాన్ని కానుకగా అర్పించాలి. **21** మీరు
తరతరాలపాటు మీ మొదటి పంటలోని* దంచిన
ధాన్యంతో చేసిన కొన్నిటిని యెహోవాకు కాను
కగా ఇవ్వాలి.

**22** “‘ఒకవేళ మీరు ఏదైనా పొరపాటు
చేసి, యెహోవా మోషేకు చెప్పిన ఈ ఆజ్ఞ
లన్నిటినీ పాటించడంలో తప్పిపోతే, **23** అంటే
యెహోవా ఆజ్ఞాపించిన రోజు నుండి తరతరాల
పాటు ఎప్పుడైనా మీరు, మోషే ద్వారా యెహోవా
మీకు ఆజ్ఞాపించిన వాటన్నిటినీ పాటించడంలో
తప్పిపోతే, **24** సమాజం తెలియక, పొరపా
టున అలాచేస్తే, సమాజమంతా కలిసి దహనబ
లిగా ఒక కోడెదూడను అర్పించాలి, అది
యెహోవాకు ఇంపైన* సువాసన; వాళ్లు దాని
తోపాటు ఎప్పుడూ అర్పించే పద్ధతిలోనే దాని
ధాన్యార్పణను, దాని పానీయార్పణను కూడా
అర్పించాలి;[e] అలాగే పాపపరిహారార్థ బలిగా
ఒక మేకపిల్లను అర్పించాలి.[a] **25** ఇశ్రాయేలీ
యుల సమాజమంతటి కోసం యాజకుడు
ప్రాయశ్చిత్తం చేస్తాడు, వాళ్లు క్షమాపణ పొందు
తారు.[b] ఎందుకంటే వాళ్లు పొరపాటున తప్పు
చేశారు, తాము చేసిన తప్పును బట్టి తమ అర్ప
ణగా యెహోవాకు అగ్నితో అర్పించే అర్పణను,
అలాగే యెహోవా ముందుకు తమ పాపపరిహా
రార్థ బలిని తీసుకొచ్చారు. **26** ప్రజలందరూ
పొరపాటున ఆ తప్పు చేశారు కాబట్టి ఇశ్రాయేలీ
యులందరు, అలాగే వాళ్ల మధ్య నివసిస్తున్న పర
దేశులు క్షమాపణ పొందుతారు.

**27** “‘ఒకవేళ ఒక వ్యక్తి పొరపాటున పాపం
చేస్తే, అతను పాపపరిహారార్థ బలిగా ఏడాది ఆడ
మేకపిల్లను తీసుకురావాలి.[c] **28** యెహోవా
ముందు అనుకోకుండా పాపం చేయడం ద్వారా
తప్పు చేసిన ఆ వ్యక్తి కోసం యాజకుడు
ప్రాయశ్చిత్తం చేస్తాడు, అప్పుడతను క్షమాపణ
పొందుతాడు.[d] **29** పొరపాటున తప్పు
చేయడం విషయంలో మీకూ, మీ మధ్య నివ
సిస్తున్న పరదేశులకూ ఒకే నియమం ఉండాలి.[e]

**30** “‘అయితే ఉద్దేశపూర్వకంగా పాపం చేసే
వ్యక్తి,[f] అతను ఇశ్రాయేలీయుడైనా పరదేశైనా,
అతను యెహోవాను దూషిస్తున్నట్టే; అతను తన
ప్రజల్లో నుండి కొట్టివేయబడాలి.* **31** ఆ వ్యక్తి
యెహోవా మాటను నీచంగా ఎంచి, ఆయన
ఆజ్ఞను మీరాడు కాబట్టి అతను ఖచ్చితంగా కొట్టి
వేయబడాలి.[g] అతని దోషమే అతని మీదికి శిక్ష
తీసుకొచ్చింది.’”[h]

**32** ఇశ్రాయేలీయులు ఎడారిలో ఉన్నప్పుడు
ఒక వ్యక్తి విశ్రాంతి రోజున* కట్టెలు ఏరుకో
వడం చూశారు.[i] **33** అతను కట్టెలు ఏరుకుం
టుండగా చూసినవాళ్లు అతన్ని మోషే ముందుకు,
అహరోను ముందుకు, అలాగే సమాజమంతటి
ముందుకు తీసుకొచ్చారు. **34** అతన్ని
ఏంచేయాలో ప్రత్యేకంగా చెప్పబడలేదు కాబట్టి
వాళ్లు అతన్ని కాపలాలో ఉంచారు.[j]

**35** అప్పుడు యెహోవా మోషేకు ఇలా
చెప్పాడు: “అతన్ని ఖచ్చితంగా చంపేయాలి,[k]

**15:14, 24** *లేదా “శాంతపర్చే.” **15:16** *అక్ష., “ధర్మశాస్త్రం.” **15:20, 21** *లేదా “ప్రథమఫలాల్లోని.” **15:20** #వడ ఆకారంలో ఉన్న రొట్టెలు. △పదకోశం చూడండి.

**15:30** *లేదా “చంపబడాలి.” **15:32** *లేదా “సబ్బాతు రోజున.”

**15వ అధ్యా.**
a నిర్గ 12:49, లేవీ 24:22, సం 9:14
b లేవీ 19:34
c యెహో 5:11, 12
d నిర్గ 23:19, లేవీ 2:14, సం 18:8, 12, ద్వితీ 26:1, 2, సామె 3:9
e సం 15:8-10

**2వ వరుస**
a సం 28:15
b లేవీ 4:20, హెబ్రీ 2:17, 1యో 2:1, 2
c లేవీ 4:27, 28
d లేవీ 4:32, 35
e నిర్గ 12:49, లేవీ 24:22, సం 9:14, సం 15:15
f నిర్గ 21:14, ద్వితీ 17:12, హెబ్రీ 10:26, 27
g హెబ్రీ 10:28
h యెహె 18:20
i నిర్గ 20:9, 10, నిర్గ 35:2, ద్వితీ 5:13, 14
j లేవీ 24:11, 12
k నిర్గ 31:14

సమాజమంతా కలిసి పాలెం బయట అతన్ని
రాళ్లతో కొట్టి చంపాలి.”[a] **36** కాబట్టి సమా
జమంతా యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్టే
అతన్ని పాలెం బయటికి తీసుకొచ్చి రాళ్లతో
కొట్టారు, దాంతో అతను చనిపోయాడు.

**37** యెహోవా మోషేతో ఇంకా ఇలా అన్నాడు:
**38** “ఇశ్రాయేలీయులు తరతరాలపాటు తమ
వస్త్రాల అంచులకు కుచ్చులు చేసుకోవాలని,
ఆ కుచ్చులకు పైన నీలంరంగు దారం ఉండా
లని నువ్వు వాళ్లకు చెప్పు.[b] **39** ‘కుచ్చులున్న
ఆ అంచును చూసి మీరు యెహోవా ఆజ్ఞలన్ని
టినీ గుర్తుచేసుకుని, వాటిని పాటించేలా[c] అది మీ
వస్త్రాలకు ఉండాలి. మీరు నాకు నమ్మకద్రోహం
చేసేలా* మిమ్మల్ని నడిపిస్తున్న మీ హృద
యాల్ని, మీ కళ్లను మీరు అనుసరించకూడదు.[d]
**40** ఈ నియమం, నా ఆజ్ఞలన్నిటినీ గుర్తుచే
సుకోవడానికి మీకు సహాయం చేస్తుంది; దాని
వల్ల మీరు నా ఆజ్ఞలన్నీ పాటిస్తూ, మీ దేవుడి
నైన నాకు పవిత్రంగా ఉంటారు.[e] **41** నేను
మీ దేవుడైన యెహోవాను; మీకు దేవుడిగా ఉండ
డానికి ఐగుప్తు దేశం నుండి మిమ్మల్ని బయ
టికి తీసుకొచ్చింది నేనే.[f] నేను మీ దేవుడైన
యెహోవాను.’ ”[g]

**16** తర్వాత ఇస్హారు కుమారుడూ,[h]
కహాతు[i] మనవడూ, లేవి[j] మునిమ
నవడూ అయిన కోరహు;[k] రూబేను[l] గోత్రా
నికి చెందిన ఏలీయాబు కుమారులైన దాతాను,
అబీరాములు,[m] అలాగే పేలెతు కుమారు
డైన ఓను ఒక్కటై **2** సమాజంలో ప్రధానులు,
ఎంపిక చేయబడినవాళ్లు, ప్రముఖులు అయిన
250 మంది ఇశ్రాయేలు పురుషులతో కలిసి
మోషే మీద తిరగబడ్డారు. **3** వాళ్లు మోషే,
అహరోనులకు వ్యతిరేకంగా ఒక్కటై[n] వాళ్లతో
ఇలా అన్నారు: “మా మీద అధికారం చెలాయిం
చింది చాలు! సమాజమంతా, అందులో ఉన్న
వాళ్లంతా పవిత్రులే;[o] యెహోవా వాళ్ల మధ్య
ఉన్నాడు.[p] అలాంటప్పుడు యెహోవా సమాజం
మీద మిమ్మల్ని మీరు ఎందుకు హెచ్చించుకుం
టున్నారు?”

**4** ఆ మాటలు విన్నప్పుడు మోషే నేలమీద
సాష్టాంగపడ్డాడు. **5** తర్వాత అతను కోర
హుతో, అతని మద్దతుదారులతో ఇలా అన్నాడు:
“తనకు చెందినవాళ్లు ఎవరో,[a] ఎవరు పవిత్రులో,
ఎవరు తనను సమీపించాలో[b] ఉదయం
యెహోవా తెలియజేస్తాడు; ఆయన ఎవర్ని
ఎంచుకుంటాడో[c] వాళ్లే ఆయన్ని సమీపిస్తారు.
**6** కోరహూ! నువ్వూ, నీ మద్దతుదారులూ[d]
ఇలా చేయండి: మీరు ధూపపాత్రలు* తీసుకొని,[e]
**7** రేపు యెహోవా ముందు వాటిలో నిప్పు వేసి,
దానిమీద ధూపద్రవ్యం వేయండి; యెహోవా
ఎవర్ని ఎంచుకుంటాడో[f] అతనే పవిత్రుడు. లేవీ
యులైన మీరు[g] హద్దు దాటారు!”

**8** తర్వాత మోషే కోరహుతో ఇలా
అన్నాడు: “లేవీయులారా, దయచేసి నా మాట
వినండి. **9** ఇశ్రాయేలు దేవుడు ఇశ్రాయేలీ
యుల సమాజం నుండి మిమ్మల్ని వేరుచేసి,[h]
మీరు యెహోవా గుడారం దగ్గర సేవ చేసేలా
తనను సమీపించడానికీ, సమాజానికి పరిచారం
చేసేలా దాని ముందు నిలబడడానికీ[i] మిమ్మల్ని
అనుమతించడం మీకు అంత చిన్న విషయంలా
అనిపిస్తుందా? **10** ఆయన లేవీయులైన మీ
సహోదరులందరితో పాటు మిమ్మల్ని తన దగ్గ
రికి చేర్చుకోవడం మీకు చిన్న విషయంలా
అనిపిస్తుందా? ఇప్పుడు మీరు యాజకత్వాన్ని
కూడా చేజిక్కించుకోవడానికి ప్రయత్నిస్తు
న్నారా?[j] **11** ఇలా చేయడంవల్ల నువ్వూ, నీతో
చేరిన నీ మద్దతుదారులూ యెహోవాకు వ్యతిరే
కంగా ఉన్నారు. ఇక అహరోను సంగతంటారా,
మీరు అతని మీద సణగడానికి అతను ఎంత
టివాడు?”[k]

**12** తర్వాత మోషే ఏలీయాబు కుమారులైన
దాతాను, అబీరాములను[l] పిలవడానికి మను
షుల్ని పంపించాడు, కానీ వాళ్లు ఇలా
అన్నారు: “మేము రాము! **13** ఈ ఎడా
రిలో మమ్మల్ని చంపాలని నువ్వు పాలుతేనెలు
ప్రవహించే దేశం నుండి మమ్మల్ని బయ
టికి తీసుకురావడం ఏమైనా చిన్న విష
యమా?[m] అదీగాక, ఇప్పుడు నువ్వొక్కడివే

15:39 *లేదా “ఆధ్యాత్మిక వ్యభిచారం చేసేలా.”

16:6 *లేదా “నిప్పు పాత్రలు.”

**15వ అధ్యా.**
a లేవీ 24:14
b ద్వితీ 22:12; మత్త 23:5
c ద్వితీ 11:18
d నిర్గ 34:15
e లేవీ 11:44; రోమా 12:1; 1పే 1:15
f ఆది 17:8; లేవీ 25:38
g నిర్గ 3:15; నిర్గ 6:2, 3

**16వ అధ్యా.**
h నిర్గ 6:21
i నిర్గ 6:18
j నిర్గ 6:16
k యూదా 11
l ఆది 46:8
m సం 26:7-9
n సం 12:1, 2; సం 14:2; కీర్త 106:16
o నిర్గ 19:6
p నిర్గ 29:45

**2వ వరుస**
a 2తి 2:19
b నిర్గ 28:43; లేవీ 21:6
c నిర్గ 28:1; సం 17:5; కీర్త 105:26
d సం 16:2
e లేవీ 10:1
f సం 3:10
g సం 16:1
h సం 3:9, 41
i సం 1:53; సం 3:6; సం 4:4; ద్వితీ 10:8
j ఫిలి 2:3
k నిర్గ 16:8; కీర్త 106:16
l సం 16:1
m నిర్గ 16:3; సం 14:28, 29

మా మీద రాజ్యమేలాలని* అనుకుంటున్నావా?
**14** ఇప్పటివరకూ నువ్వు మమ్మల్ని పాలుతే
నెలు ప్రవహించే ఏ దేశానికీ[a] తీసుకెళ్లలేదు,
పొలాన్ని గానీ ద్రాక్షతోటను గానీ స్వాస్థ్యంగా
ఇవ్వలేదు. వాళ్లు* కళ్లు మూసుకొని గుడ్డివాళ్లలా
నీ వెనకాల తిరగాలని అనుకుంటున్నావా?#
మేము రాము!"

**15** దాంతో మోషేకు విపరీతమైన కోపమొచ్చి
యెహోవాతో ఇలా అన్నాడు: "వాళ్ల ధాన్యార్ప
ణను అస్సలు చూడకు. నేను వాళ్ల దగ్గర నుండి
ఒక్క గాడిదను కూడా తీసుకోలేదు, వాళ్లలో
ఒక్కరికి కూడా హానిచేయలేదు."[b]

**16** తర్వాత మోషే కోరహుతో ఇలా అన్నాడు:
"నువ్వూ, నీ మద్దతుదారులందరూ కలిసి రేపు
యెహోవా ముందు కనిపించండి; అహరోను
కూడా అక్కడికి వస్తాడు. **17** ప్రతీ వ్యక్తి తన
ధూపపాత్ర తీసుకొని, దానిమీద ధూపద్రవ్యం
వేసి ఆ ధూపపాత్రను యెహోవా ముందుకు
తీసుకురావాలి; మొత్తం 250 ధూపపాత్రల్ని
తీసుకురావాలి. నువ్వు, అహరోను కూడా మీ
ధూపపాత్రల్ని తీసుకురావాలి." **18** కాబట్టి
వాళ్లలో ప్రతీ ఒక్కరు తమ ధూపపాత్ర తీసు
కొని, దానిలో నిప్పు పెట్టి, దానిమీద
ధూపద్రవ్యం వేసి మోషే, అహరోనులతో పాటు
ప్రత్యక్ష గుడారపు ప్రవేశ ద్వారం దగ్గర నిల
బడ్డారు. **19** వాళ్లకు వ్యతిరేకంగా కోరహు
తన మద్దతుదారుల్ని[c] ప్రత్యక్ష గుడారపు ప్రవేశ
ద్వారం దగ్గర సమావేశపర్చినప్పుడు, యెహోవా
మహిమ సమాజమంతటికీ కనిపించింది.[d]

**20** అప్పుడు యెహోవా మోషే, అహరోను
లకు ఇలా చెప్పాడు: **21** "మీరు ఈ గుంపుకు
దూరంగా నిలబడండి, నేను ఒక్క క్షణంలో
వాళ్లను నాశనం చేస్తాను."[e] **22** దాంతో వాళ్లు
నేలమీద సాష్టాంగపడి ఇలా అన్నారు: "దేవా,
అందరికీ ప్రాణం* ఇచ్చే దేవా,[f] ఒక్క మనిషి
చేసిన పాపానికి సమాజమంతటి మీద కోప్ప
డతావా?"[g]

**16:13** *లేదా "అధికారం చెలాయించాలని."
**16:14** *ఇది తిరుగుబాటులో చేరినవాళ్లను సూచించవచ్చు. #అక్ష., "ఆ మనుషుల కళ్లు పీకేస్తావా?"
**16:22** *పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి.

**16వ అధ్యా.**
a నిర్గ 3:8; లేవీ 20:24
b 1స 12:1, 3; అపో 20:33; 2కొ 7:2
c సం 16:2
d సం 12:5; సం 14:10
e సం 3:10, 38; సం 16:45
f యోబు 12:10; ప్రస 3:19; ప్రస 12:7
g ఆది 18:23

**2వ వరుస**
a సం 16:1, 2
b సం 11:16
c ద్వితీ 18:21, 22
d సం 26:10; ద్వితీ 11:6; కీర్త 106:17
e నిర్గ 6:24; సం 26:11; 1ది 6:31, 37
f యూదా 11

**23** అప్పుడు యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: **24** "నువ్వు సమాజంతో ఇలా
చెప్పు: 'మీరు కోరహు, దాతాను, అబీరాముల
డేరాల నుండి దూరంగా వెళ్లండి.' "[a]

**25** తర్వాత మోషే లేచి దాతాను, అబీరా
ముల దగ్గరికి వెళ్లాడు; అతనితో పాటు ఇశ్రా
యేలు పెద్దలు[b] కూడా వెళ్లారు. **26** అతను
సమాజంతో ఇలా అన్నాడు: "దయచేసి ఈ
దుష్టుల డేరాలకు దూరంగా వెళ్లండి, వాళ్లకు
చెందిన దేన్నీ ముట్టుకోకండి; లేదంటే వాళ్ల
పాపాల్లో మీరు కూడా కొట్టుకుపోతారు."
**27** వెంటనే వాళ్లు కోరహు, దాతాను, అబీరా
ముల డేరాల దగ్గర నుండి దూరంగా వెళ్లారు;
అప్పుడు దాతాను, అబీరాము బయటికి వచ్చి
తమ భార్యలతో పాటు, కుమారులతో పాటు,
తమ చిన్నపిల్లలతో పాటు తమ డేరాల ప్రవేశ
ద్వారం దగ్గర నిలబడ్డారు.

**28** అప్పుడు మోషే ఇలా అన్నాడు: "ఇవన్నీ
చేయడానికి యెహోవాయే నన్ను పంపించాడని,
నా అంతట నేనే చేయట్లేదని దీన్ని బట్టి మీకు
తెలుస్తుంది: **29** మనుషులందరూ చనిపోయే
విధంగానే వీళ్లూ చనిపోతే, మనుషులందరికీ
వచ్చే శిక్షే వీళ్లకూ వస్తే గనుక యెహోవా నన్ను
పంపనట్టే.[c] **30** అయితే యెహోవా వాళ్లను
ఏదైనా అసాధారణ రీతిలో శిక్షిస్తే, భూమి
నోరు తెరిచి వాళ్లను, వాళ్లకు సంబంధించిన ప్రతీ
దాన్ని మింగేస్తే, వాళ్లు ప్రాణాలతోనే సమాధి
లోకి* దిగిపోతే, వాళ్లు యెహోవా మీద గౌరవం
లేనట్టు ప్రవర్తించారని అప్పుడు మీకు ఖచ్చితంగా
తెలుస్తుంది."

**31** మోషే అలా మాట్లాడడం పూర్తవ్వ
గానే, వాళ్ల కింద ఉన్న నేల చీలిపోయింది.[d]
**32** భూమి నోరు తెరిచి వాళ్లను, వాళ్ల ఇంటి
వాళ్లను, కోరహుకు సంబంధించిన ప్రతీ ఒక్కర్ని,[e]
వాళ్ల వస్తువులన్నిటినీ మింగేసింది. **33** కాబట్టి
వాళ్లూ, వాళ్లకు సంబంధించిన వాళ్లందరూ ప్రాణా
లతోనే సమాధిలోకి* దిగిపోయారు, తర్వాత
భూమి వాళ్లను కప్పేసింది; అలా వాళ్లు
సమాజం మధ్యలో లేకుండా నశించిపోయారు.[f]

**16:30, 33** *లేదా "షియోల్‌లోకి," అంటే మానవ జాతి సాధారణ సమాధిలోకి. పదకోశం చూడండి.

**34** వాళ్ల అరుపులు విని వాళ్ల చుట్టూ
ఉన్న ఇశ్రాయేలీయులందరూ, “భూమి మనల్ని
కూడా మింగేస్తుందేమో!” అంటూ పారిపోయారు.
**35** తర్వాత యెహోవా దగ్గర నుండి అగ్ని
బయల్దేరి,[a] ధూపం వేస్తున్న ఆ 250 మందిని
దహించేసింది.[b]

**36** అప్పుడు యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: **37** “ఆ మంటలో నుండి ధూప
పాత్రల్ని తీసుకోమని[c] నువ్వు యాజకుడైన
అహరోను కుమారుడు ఎలియాజరుకు చెప్పు,
ఎందుకంటే అవి పవిత్రమైనవి. అంతేకాదు, ఆ
మంటను* కాస్త దూరంగా పారేయమని నువ్వు
అతనికి చెప్పు. **38** పాపం చేసి ప్రాణాల
మీదికి తెచ్చుకున్న ఆ మనుషుల ధూపపాత్ర
లతో పల్చని రేకులు చేసి బలిపీఠానికి[d] తొడ
గాలి; ఎందుకంటే వాళ్లు యెహోవా ముందుకు
వాటిని తీసుకొచ్చారు, దానివల్ల అవి పవిత్రం
అయ్యాయి. అవి ఇశ్రాయేలీయులకు సూచనగా
పనిచేయాలి.”[e] **39** కాబట్టి యాజకుడైన ఎలి
యాజరు, కాల్చివేయబడినవాళ్లు తెచ్చిన రాగి
ధూపపాత్రల్ని తీసుకొని, బలిపీఠానికి తొడగ
డానికి వాటిని రేకులుగా సాగగొట్టాడు.
**40** మోషే ద్వారా యెహోవా తనకు చెప్పినట్టే
అతను చేశాడు. వేరేవాళ్లు* ఎవ్వరూ, అంటే
అహరోను వంశానికి చెందని వాళ్లెవ్వరూ
యెహోవా ముందు ధూపం వేయకూడదనీ[f]
ఎవ్వరూ కోరహులా, అతని మద్దతుదారుల్లా
అవ్వకూడదనీ[g] అది ఇశ్రాయేలీయులకు గుర్తు
చేసింది.

**41** సరిగ్గా ఆ తర్వాతి రోజే ఇశ్రాయేలీ
యుల సమాజమంతా మోషే, అహరోనుల
మీద సణగడం మొదలుపెట్టి,[h] “మీరిద్దరూ
యెహోవా ప్రజల్ని చంపేశారు” అని అన్నారు.
**42** సమాజం మోషే, అహరోనులకు వ్యతిరే
కంగా సమావేశమైనప్పుడు వాళ్లు ప్రత్యక్ష
గుడారం వైపుకు తిరిగారు; అప్పుడు ఇదిగో!
మేఘం దాన్ని కప్పేసింది, యెహోవా మహిమ కని
పించడం మొదలైంది.[i]

**43** మోషే, అహరోనులు ప్రత్యక్ష గుడారం
ముందుకు వెళ్లారు,[a] **44** అప్పుడు యెహోవా
మోషేతో ఇలా అన్నాడు: **45** “మీరిద్దరు ఈ
సమాజం మధ్య నుండి దూరంగా వెళ్లండి, నేను
ఒక్క క్షణంలో వాళ్లను తుడిచిపెట్టేస్తాను.”[b] ఆ
మాట విన్నప్పుడు వాళ్లు నేలమీద సాష్టాంగ
పడ్డారు.[c] **46** మోషే అహరోనుకు ఇలా
చెప్పాడు: “నువ్వు ధూపపాత్ర తీసుకొని, బలి
పీఠం మీద నుండి కొన్ని నిప్పులు అందులో వేసి,[d]
దానిమీద ధూపద్రవ్యం పెట్టి త్వరగా సమాజం
దగ్గరికి వెళ్లి వాళ్లకోసం ప్రాయశ్చిత్తం చేయి;[e]
ఎందుకంటే యెహోవా ఉగ్రత బయల్దేరింది.
తెగులు మొదలైంది!” **47** మోషే చెప్పినట్టు
అహరోను వెంటనే దాన్ని తీసుకొని సమాజం
మధ్యకు పరుగెత్తాడు; అయితే ఇదిగో! అప్పటికే
ప్రజల మధ్య తెగులు మొదలైంది. కాబట్టి
అతను ఆ ధూపపాత్రలో ధూపద్రవ్యం వేసి, ప్రజల
కోసం ప్రాయశ్చిత్తం చేయడం మొదలుపెట్టాడు.
**48** అతను చనిపోయినవాళ్లకు, బ్రతికున్న
వాళ్లకు మధ్య నిలబడుతూ ఉన్నాడు, చివరికి ఆ
తెగులు ఆగిపోయింది. **49** కోరహు వల్ల చని
పోయినవాళ్లు కాకుండా ఇంకా 14,700 మంది
తెగులు వల్ల చనిపోయారు. **50** చివరికి అహ
రోను ప్రత్యక్ష గుడారపు ప్రవేశ ద్వారం దగ్గ
రున్న మోషే దగ్గరికి వచ్చేసరికి ఆ తెగులు ఆగి
పోయింది.

**17** తర్వాత యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: **2** “నువ్వు ఇశ్రాయేలీ
యులతో మాట్లాడి, ఒక్కో పూర్వీకుల కుటుంబా
నికి ఒక కర్ర చొప్పున తీసుకో, ప్రతీ పూర్వీకుల
కుటుంబ ప్రధానుడి[f] నుండి ఒక కర్ర తీసుకో,
అలా మొత్తం 12 కర్రలు తీసుకో. ఎవరి కర్ర
మీద వాళ్ల పేరు రాయి. **3** లేవి గోత్రం కర్ర
మీద నువ్వు అహరోను పేరు రాయాలి, ఎందు
కంటే ఒక్కో పూర్వీకుల కుటుంబ పెద్ద కోసం
ఒక్క కర్రే ఉంది. **4** ఆ కర్రల్ని నువ్వు ప్రత్యక్ష
గుడారంలో సాక్ష్యపు మందసం ముందు,[g] నేను
ఎప్పుడూ నీకు ప్రత్యక్షమయ్యే చోట[h] పెట్టు.
**5** నేను ఎవరినైతే ఎంచుకుంటానో ఆ వ్యక్తి[i]
కర్ర చిగురిస్తుంది; అలా నేను, ఇశ్రాయేలీయులు
నా మీద, మీ మీద సణుగుతున్న సణుగుల్ని ఆపు
చేస్తాను.”[j]

**16వ అధ్యా.**
a లేవీ 10:1, 2; సం 11:1
b సం 16:17; సం 26:10; కీర్త 106:18
c సం 16:6, 7
d నిర్గ 38:1
e సం 16:5; సం 17:10
f సం 3:10; సం 18:7; 2ది 26:16-18
g కీర్త 106:17; యూదా 11
h సం 14:2
i నిర్గ 16:7; సం 14:10; సం 16:19

**2వ వరుస**
a సం 20:2, 6
b నిర్గ 23:20, 21; 1కొ 10:6, 10
c సం 16:21, 22
d లేవీ 6:12
e నిర్గ 34:9; సం 8:19

**17వ అధ్యా.**
f సం 1:4, 16
g నిర్గ 34:29
h నిర్గ 25:22; నిర్గ 30:36; లేవీ 16:2
i సం 16:5
j సం 11:1; సం 14:2; సం 14:27; సం 16:11; సం 16:13, 41; 1కొ 10:6, 10

16:37 *ఇది నిప్పు పాత్రల్లో లేదా వాటికి దగ్గర్లో ఉన్న నిప్పులు, బొగ్గులు, బూడిద అని స్పష్టమౌతోంది.
16:40 *లేదా “అపరిచితులు.”

**6** కాబట్టి మోషే ఇశ్రాయేలీయులతో మాట్లా
డాడు, అప్పుడు వాళ్ల ప్రధానులందరూ అతనికి
కర్రలు ఇచ్చారు. ఒక్కో పూర్వీకుల కుటుంబ ప్రధా
నుడు ఒక్కో కర్ర చొప్పున మొత్తం 12 కర్రలు
ఇచ్చారు; వాటిలో అహరోను కర్ర కూడా ఉంది.
**7** అప్పుడు మోషే ఆ కర్రల్ని తీసుకొని సాక్ష్యపు
గుడారంలో యెహోవా ముందు పెట్టాడు.

**8** తర్వాతి రోజు మోషే సాక్ష్యపు గుడారం
లోకి వెళ్లినప్పుడు, ఇదిగో! లేవి గోత్రానికి చెందిన
అహరోను కర్ర చిగురించింది; దానికి మొగ్గలు,
పూలు వచ్చాయి, బాదం పండ్లు కాశాయి.
**9** తర్వాత మోషే, యెహోవా ముందున్న ఆ
కర్రలన్నిటినీ ఇశ్రాయేలు ప్రజలందరి ముందుకు
తీసుకొచ్చాడు. వాళ్లు వాటిని చూశారు, ప్రతీ వ్యక్తి
తన కర్రను తీసుకున్నాడు.

**10** అప్పుడు యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: “అహరోను కర్రను[a] తిరిగి సాక్ష్యపు
మందసం ముందు పెట్టు, అది తిరుగుబాటుదారు
లకు[b] సూచనగా[c] ఎప్పటికీ అక్కడ ఉంటుంది.
అలా వాళ్లు నా మీద సణుగుతున్న సణుగులు
ఆగిపోతాయి, వాళ్లు చావకుండా ఉంటారు.”
**11** మోషే వెంటనే యెహోవా తనకు ఆజ్ఞా
పించినట్టు చేశాడు. అతను సరిగ్గా అలాగే
చేశాడు.

**12** తర్వాత ఇశ్రాయేలీయులు మోషేతో ఇలా
అన్నారు: “ఇప్పుడు మేము చనిపోతాం,
మేము ఖచ్చితంగా నశించిపోతాం, మేమంతా
నాశనం కాబోతున్నాం! **13** ఎవరైనా యెహోవా
గుడారం దరిదాపుల్లోకి వచ్చినా చనిపోతారు![d]
చివరికి మేము ఇలా చనిపోవాలా?”[e]

**18** తర్వాత యెహోవా అహరోనుతో
ఇలా అన్నాడు: “పవిత్రమైన స్థలా
నికి సంబంధించి ఏ తప్పు జరిగినా నువ్వు, నీ
కుమారులు, నీ వంశస్థులు లెక్క అప్పజెప్పాల్సి
ఉంటుంది;[f] మీ యాజకత్వానికి సంబంధించి ఏ
తప్పు జరిగినా నువ్వు, నీ కుమారులు లెక్క అప్ప
జెప్పాల్సి ఉంటుంది.[g] **2** లేవి గోత్రానికి, అంటే
నీ పూర్వీకుల గోత్రానికి చెందిన నీ సహోదరుల్ని
దగ్గరికి తీసుకురా; వాళ్లు నీతో చేరి సాక్ష్యపు
గుడారం ముందు నీకు, నీ కుమారులకు పరిచారం
చేస్తారు.[h] **3** వాళ్లు నీ విషయంలో, అలాగే
గుడారమంతటి విషయంలో తమకున్న బాధ్య
తల్ని నిర్వర్తించాలి.[a] అయితే వాళ్లు గానీ మీరు
గానీ చనిపోకుండా ఉండేలా, వాళ్లు పవిత్ర స్థలా
నికి చెందిన పాత్రల దగ్గరికి, బలిపీఠం దగ్గ
రికి అస్సలు రాకూడదు.[b] **4** వాళ్లు నీతో
చేరి గుడార సేవంతటికీ సంబంధించి ప్రత్యక్ష
గుడారం దగ్గర తమకున్న బాధ్యతలు నెరవే
రుస్తారు; కానీ వేరేవాళ్లు* ఎవరూ మీ దగ్గ
రికి రాకూడదు.[c] **5** ఇశ్రాయేలు ప్రజల మీదికి
ఇంకోసారి నా ఉగ్రత రాకుండా[d] ఉండేలా మీరు
పవిత్ర స్థలం విషయంలో, అలాగే బలిపీఠం విష
యంలో మీకున్న బాధ్యతల్ని నెరవేర్చాలి.[e]
**6** స్వయంగా నేనే ఇశ్రాయేలీయుల్లో నుండి మీ
సహోదరులైన లేవీయుల్ని తీసుకొని మీకు
బహుమతిగా ఇచ్చాను.[f] ప్రత్యక్ష గుడార
సేవను చూసుకోవడానికి వాళ్లు యెహోవాకు
ఇవ్వబడ్డారు. **7** బలిపీఠానికి సంబంధించి, తెర
లోపల ఉన్నవాటికి సంబంధించి మీకున్న
యాజక విధుల్ని చూసుకోవాల్సిన బాధ్యత[g]
నీది, నీ కుమారులదే; ఈ సేవ మీరే చేయాలి.[h]
యాజక సేవను నేను మీకు ఒక బహుమతిగా
ఇచ్చాను; వేరేవాళ్లు* ఎవరైనా దగ్గరికి వస్తే వాళ్లు
చంపబడాలి.”[i]

**8** యెహోవా అహరోనుతో ఇంకా ఇలా
అన్నాడు: “నాకు వచ్చే కానుకల మీద నేనే
నిన్ను అధికారిగా నియమించాను.[j] ఇశ్రాయేలీ
యులు కానుకగా తెచ్చే పవిత్రమైన వాటన్నిట్లో
నుండి ఒక భాగాన్ని నేను నీకు, నీ కుమారులకు
ఇస్తున్నాను; అది ఎప్పటికీ మీకే చెందుతుంది.[k]
**9** అగ్నితో అర్పించే అతి పవిత్రమైన అర్పణల్లో
నుండి, అంటే వాళ్లు నా దగ్గరికి తీసుకొచ్చే
తమ ధాన్యార్పణల్లో నుండి, తమ పాపపరిహా
రార్థ బలుల్లో నుండి,[l] తమ అపరాధ పరిహారార్థ
బలుల్లో నుండి, అలా వాళ్లు అర్పించే ప్రతీ అర్పణ
నుండి ఆ భాగం మీకు చెందుతుంది. అది నీకు,
నీ కుమారులకు అతి పవిత్రమైనది. **10** మీరు
దాన్ని ఒక అతి పవిత్రమైన చోట తినాలి.[m] మగ
వాళ్లందరూ దాన్ని తినొచ్చు. అది నీకు పవిత్రమైన
దిగా ఉంటుంది.[n] **11** ఇశ్రాయేలీయులు తీసు

**18:4, 7** *లేదా “అపరిచితులు,” అంటే, అహరోను వంశస్థులు కానివాళ్లు.

**17వ అధ్యా.**
a హెబ్రీ 9:4
b ద్వితీ 9:7; ద్వితీ 31:27
c సం 16:38
d సం 1:51; సం 18:4, 7
e సం 16:49

**18వ అధ్యా.**
f లేవీ 21:10-12
g నిర్గ 28:38; లేవీ 22:9; సం 18:23
h సం 8:22; సం 16:9

**2వ వరుస**
a సం 3:25, 26; సం 3:30, 31; సం 3:36, 37
b సం 4:15, 20
c సం 1:51
d సం 16:46
e లేవీ 24:2, 3; సం 3:32
f సం 3:9, 12
g హెబ్రీ 9:3, 7
h 1స 2:28; హెబ్రీ 5:4
i సం 3:10; సం 16:39, 40
j సం 18:11, 26
k సం 5:9
l లేవీ 5:11, 12; లేవీ 6:25, 26
m నిర్గ 29:32; లేవీ 6:14, 16; లేవీ 10:12, 13
n లేవీ 6:18; లేవీ 7:1, 6; లేవీ 14:13

కొచ్చే అల్లాడించే అర్పణలతో[a] పాటు వాళ్లు ఇచ్చే
కానుకలు[b] కూడా మీకే చెందుతాయి. నేను
వాటిని నీకు, నీ కుమారులకు, నీ కూతుళ్లకు
ఇచ్చాను; అవి ఎప్పటికీ మీకే చెందుతాయి.[c] నీ
ఇంట్లోని వాళ్లలో పవిత్రంగా ఉన్న ప్రతీ ఒక్కరు
దాన్ని తినొచ్చు.[d]
12 “వాళ్లు యెహోవా దగ్గరికి తీసుకొచ్చే
నూనెలో, కొత్త ద్రాక్షారసంలో, ధాన్యంలో
శ్రేష్ఠమైనదంతా, వాళ్ల ప్రథమఫలాలన్నీ నేను
నీకు ఇస్తున్నాను.[e] 13 వాళ్లు తమ భూమిలో
పండిన ప్రతీ పంటలో నుండి యెహోవా దగ్గరికి
తీసుకొచ్చే ప్రథమఫలాలు నీకే చెందుతాయి. నీ
ఇంట్లోని వాళ్లలో పవిత్రంగా ఉన్న ప్రతీ ఒక్కరు
దాన్ని తినొచ్చు.
14 “ఇశ్రాయేలులో ప్రతిష్ఠించబడిన ప్రతీది*
నీకే చెందాలి.[f]
15 “మనిషే గానీ, జంతువే గానీ వాళ్లు
యెహోవా దగ్గరికి తీసుకొచ్చే ప్రతీ మొదటి
సంతానం[g] నీకే చెందాలి. అయితే మనుషుల
మొదటి సంతానాన్ని నువ్వు తప్పకుండా విడిపిం
చాలి;[h] అలాగే అపవిత్ర జంతువుల మొదటి
సంతానాన్ని నువ్వు విడిపించాలి.[i] 16 నువ్వు
ఆ మొదటి సంతానాన్ని ఒక నెల, అంత
కన్నా ఎక్కువ వయసున్నప్పుడు విమోచనా
మూల్యంతో విడిపించాలి; నిర్ణయించబడిన విలు
వతో, అంటే పవిత్ర స్థల షెకెల్* కొలమానం
ప్రకారం ఐదు షెకెల్‌ల# వెండితో[j] దాన్ని విడి
పించాలి. ఒక షెకెల్ 20 గీరాలతో△ సమానం.
17 మొదట పుట్టిన ఎద్దును, మొదట పుట్టిన
మగ గొర్రెపిల్లను, మొదట పుట్టిన మేకను
మాత్రం నువ్వు విడిపించకూడదు.[k] అవి పవిత్ర
మైనవి. వాటి రక్తాన్ని నువ్వు బలిపీఠం మీద
చిలకరించాలి,[l] వాటి కొవ్వును అగ్నితో అర్పించే
అర్పణగా పొగ పైకిలేచేలా కాల్చాలి, అది
యెహోవాకు ఇంపైన* సువాసన. 18 వాటి
మాంసం నీకు చెందాలి. అల్లాడించే అర్పణలోని
ఛాతి భాగంలాగే, దాని కుడి కాలులాగే
అది నీకు చెందాలి.[a] 19 ఇశ్రాయేలీయులు
యెహోవాకు ఇచ్చే పవిత్రమైన కానుకలన్నిటినీ[b]
నేను నీకు, నీతోపాటు నీ కుమారులకు, నీ
కూతుళ్లకు ఇచ్చాను; అవి ఎప్పటికీ మీకే చెందు
తాయి.[c] ఇది యెహోవా నీతో, నీ సంతానంతో
చేసే శాశ్వతమైన ఉప్పు ఒప్పందం.”*
20 యెహోవా అహరోనుతో ఇంకా ఇలా
అన్నాడు: “వాళ్ల దేశంలో మీకు స్వాస్థ్యం ఉండదు,
వాళ్ల మధ్య ఏ భూభాగం మీది అవ్వదు.[d] ఇశ్రా
యేలీయుల మధ్య నేనే మీ భాగం, నేనే మీ
స్వాస్థ్యం.[e]
21 “ఇదిగో, లేవీయులు చేస్తున్న సేవకు,
అంటే ప్రత్యక్ష గుడారంలో వాళ్లు చేస్తున్న సేవకు
ప్రతిఫలంగా నేను ఇశ్రాయేలులో ప్రతీ పదోవం
తును[f] వాళ్లకు స్వాస్థ్యంగా ఇచ్చాను. 22 ఇక
నుండి ఇశ్రాయేలు ప్రజలు ప్రత్యక్ష గుడారం దగ్గ
రికి రాకూడదు; ఒకవేళ వస్తే, వాళ్లు పాపం చేసి
నవాళ్లు అవుతారు, చనిపోతారు. 23 ప్రత్యక్ష
గుడార సేవను లేవీయులే చేయాలి, పవిత్ర
స్థలం విషయంలో ప్రజలు చేసే తప్పులకు లేవీ
యులే లెక్క అప్పజెప్పాలి.[g] ఇశ్రాయేలీయుల
మధ్య లేవీయులు ఎలాంటి స్వాస్థ్యాన్నీ సొంతం
చేసుకోకూడదనేది వాళ్లు తరతరాలు పాటిం
చాల్సిన శాశ్వత శాసనం.[h] 24 ఎందుకంటే,
ఇశ్రాయేలు ప్రజలు యెహోవాకు కానుకగా తెచ్చే
పదోవంతును నేను లేవీయులకు స్వాస్థ్యంగా
ఇచ్చాను. అందుకే నేను వాళ్లతో, ‘ఇశ్రాయేలీ
యుల మధ్య వాళ్లు ఎలాంటి స్వాస్థ్యాన్నీ సొంతం
చేసుకోకూడదు’[i] అని చెప్పాను.”
25 తర్వాత యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: 26 “నువ్వు లేవీయులకు ఇలా
చెప్పాలి: ‘నేను ఇశ్రాయేలీయుల నుండి
స్వాస్థ్యంగా మీకిచ్చిన పదోవంతును మీరు వాళ్ల
నుండి పొందుతారు,[j] అయితే ఆ పదోవంతులో
పదోవంతును మీరు యెహోవాకు కానుకగా

---

**18:14** *అంటే, వెనక్కి తీసుకునే అవకాశం గానీ విడిపించే అవకాశం గానీ లేకుండా దేవునికి సమర్పించడం ద్వారా దేవునికి పవిత్రం చేయబడిన ప్రతీది. **18:16** *లేదా “పవిత్ర షెకెల్.” #అప్పట్లో ఒక షెకెల్ 11.4 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి. △అప్పట్లో ఒక గీరా 0.57 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి.

**18:17** *లేదా “శాంతపర్చే.” **18:19** *అంటే, శాశ్వతమైన, మార్పులేని ఒప్పందం.

---

**18వ అధ్యా.**
a నిర్గ 29:27 లేవీ 7:34
b సం 15:20 యెహె 44:30
c లేవీ 10:14 ద్వితీ 18:3
d లేవీ 22:4-6
e లేవీ 2:14 ద్వితీ 18:4
f లేవీ 27:21, 28
g నిర్గ 13:2 లేవీ 27:26 సం 3:13
h నిర్గ 13:13
i నిర్గ 34:20 లేవీ 27:27
j లేవీ 27:6
k నిర్గ 22:30 ద్వితీ 15:19
l లేవీ 17:11

**2వ వరుస**
a నిర్గ 29:26 లేవీ 7:31, 34
b నిర్గ 23:19 సం 15:18, 19 సం 31:28, 29
c 2ది 31:4
d సం 26:62, 63 ద్వితీ 10:9 ద్వితీ 14:27 యెహో 14:3
e ద్వితీ 18:1, 2 యెహో 18:7 యెహె 44:28
f లేవీ 27:30 నెహె 10:37 నెహె 12:44 హెబ్రీ 7:5
g సం 3:6, 7 సం 18:1
h యెహో 13:33
i ద్వితీ 10:9
j సం 18:21 ద్వితీ 12:19

ఇవ్వాలి.[a] 27 మీరు కానుకగా ఇచ్చేది, మీ సొంత కళ్లం నుండి తెచ్చిన ధాన్యంలా,[b] మీ సొంత ద్రాక్షతొట్టి నుండి తెచ్చిన విస్తారమైన ద్రాక్షారసంలా, మీ సొంత నూనె గానుగ నుండి తెచ్చిన విస్తారమైన నూనెలా ఎంచబడుతుంది. 28 ఈ విధంగా మీరు కూడా ఇశ్రాయేలీయుల నుండి పొందిన పదోవంతులన్నిటి నుండి యెహోవాకు కానుక ఇస్తారు; ఇశ్రాయేలీయులు ఇచ్చిన దానిలో నుండి యెహోవా కోసం కానుకగా మీరు దాన్ని యాజకుడైన అహరోనుకు ఇవ్వాలి. 29 పవిత్రమైన కానుకలుగా మీకు ఇవ్వబడే వాటన్నిట్లో[c] అత్యంత శ్రేష్ఠమైన వాటి నుండి మీరు యెహోవాకు ప్రతీ విధమైన కానుక ఇవ్వాలి.’

30 “నువ్వు వాళ్లకు ఇలా చెప్పాలి: ‘మీరు వాటిలో శ్రేష్ఠమైన వాటిని కానుకగా ఇచ్చినప్పుడు, అవి లేవీయులు తమ సొంత కళ్లం నుండి తెచ్చిన ధాన్యంలా, తమ సొంత ద్రాక్షతొట్టి నుండి తెచ్చిన ద్రాక్షారసంలా, తమ సొంత నూనె గానుగ నుండి తెచ్చిన నూనెలా ఎంచబడతాయి. 31 మీరు, మీ ఇంటివాళ్లు వాటిని ఎక్కడైనా తినొచ్చు, ఎందుకంటే మీరు ప్రత్యక్ష గుడారం దగ్గర చేసే సేవకు అది మీ జీతం.[d] 32 మీరు వాటిలో శ్రేష్ఠమైనవి ఇచ్చినంత కాలం ఈ విషయంలో మీరు పాపులవ్వరు; ఇశ్రాయేలీయుల పవిత్రమైన వాటిని మీరు అపవిత్రపర్చకూడదు, అలా అపవిత్రపరిస్తే మీరు చనిపోతారు.’ ”[e]

**19** యెహోవా మళ్లీ మోషే, అహరోనులతో మాట్లాడుతూ ఇలా అన్నాడు: 2 “ఇది యెహోవా ఆజ్ఞాపించిన ధర్మశాస్త్రంలోని ఒక శాసనం: ‘ఏ లోపంలేని,[f] ఇప్పటి వరకు ఏ కాడినీ మోయని ఒక ఎర్రని ఆవును నీ కోసం తీసుకురమ్మని ఇశ్రాయేలీయులకు చెప్పు. 3 మీరు దాన్ని యాజకుడైన ఎలియాజరుకు ఇవ్వాలి, అతను దాన్ని పాలెం బయటికి తోలుకెళ్లాలి; తర్వాత అది అతని ముందు వధించబడుతుంది. 4 యాజకుడైన ఎలియాజరు దాని రక్తంలో కొంచెం తన వేలితో తీసుకొని నేరుగా ప్రత్యక్ష గుడారం ముందుభాగం వైపు ఏడుసార్లు చిమ్ముతాడు.[g] 5 తర్వాత అతని కళ్లముందే ఆవు కాల్చబడుతుంది. దాని చర్మం, మాంసం, రక్తం, పేడ కూడా కాల్చబడతాయి.[a] 6 యాజకుడు దేవదారు చెక్కను, హిస్సోపును,[b] ముదురు ఎరుపు దారాన్ని తీసుకొని ఆ ఆవు ఎక్కడైతే కాల్చబడుతోందో ఆ అగ్నిలో వేస్తాడు. 7 తర్వాత యాజకుడు తన వస్త్రాల్ని ఉతుక్కొని నీళ్లతో స్నానం చేస్తాడు, ఆ తర్వాత అతను పాలెంలోకి రావచ్చు; అయితే సాయంకాలం వరకు అతను అపవిత్రుడిగా ఉంటాడు.

8 “ ‘ఆ ఆవును కాల్చిన వ్యక్తి కూడా తన వస్త్రాల్ని ఉతుక్కొని నీళ్లతో స్నానం చేస్తాడు, అయితే సాయంకాలం వరకు అతను అపవిత్రుడిగా ఉంటాడు.

9 “ ‘పవిత్రంగా ఉన్న ఒక వ్యక్తి ఆ ఆవు బూడిదను[c] పోగుచేసి, పాలెం బయట ఒక పవిత్రమైన చోట వేయాలి; శుద్ధీకరణ కోసం ఉపయోగించే నీళ్లను[d] తయారుచేయడానికి ఇశ్రాయేలీయుల సమాజం ఆ బూడిదను భద్రపర్చాలి. అది పాపపరిహారార్థ బలి. 10 ఆ ఆవు బూడిదను పోగుచేసే వ్యక్తి తన వస్త్రాల్ని ఉతుక్కొని, సాయంకాలం వరకు అపవిత్రుడిగా ఉంటాడు.

“ ‘ఇది ఇశ్రాయేలీయులకు, వాళ్లమధ్య నివసించే పరదేశులకు శాశ్వత శాసనం.[e] 11 చనిపోయిన వ్యక్తిని* ముట్టుకునే ఏ వ్యక్తయినా ఏడురోజుల పాటు అపవిత్రుడిగా ఉంటాడు.[f] 12 అలాంటి వ్యక్తి మూడో రోజున ఆ నీళ్లతో తనను తాను శుద్ధీకరించుకోవాలి, ఏడో రోజున అతను పవిత్రుడౌతాడు. ఒకవేళ మూడో రోజున అతను తనను తాను శుద్ధీకరించుకోకపోతే, ఏడో రోజున అతను పవిత్రుడు అవ్వడు. 13 చనిపోయిన వ్యక్తిని* ముట్టుకొని తనను తాను శుద్ధీకరించుకోని ప్రతీ వ్యక్తి యెహోవా గుడారాన్ని అపవిత్రపర్చినట్టే,[g] ఆ వ్యక్తి ఇశ్రాయేలీయుల్లో నుండి కొట్టివేయబడాలి.#[h] శుద్ధీకరించే నీళ్లు[i] అతని మీద చిలకరించబడలేదు కాబట్టి అతను అపవిత్రుడిగానే ఉంటాడు. అతని అపవిత్రత అతని మీద అలాగే నిలిచివుంటుంది.

**18వ అధ్యా.**
a నెహె 10:38
b సం 15:20
c సం 18:8, 12
d 1కొ 9:13
e లేవీ 22:2, 15

**19వ అధ్యా.**
f లేవీ 22:20, మలా 1:14
g హెబ్రీ 9:13, 14

**2వ వరుస**
a లేవీ 4:11, 12
b కీర్త 51:7
c హెబ్రీ 9:13, 14
d సం 19:13, 21
e నిర్గ 12:49, లేవీ 24:22, సం 15:15
f లేవీ 21:1, 11, సం 5:2, సం 6:9, సం 9:6, సం 31:19
g లేవీ 15:31
h లేవీ 22:3, హెబ్రీ 10:28
i సం 19:9

**19:11, 13** *లేదా “ప్రాణిని.” పదకోశం చూడండి.
**19:13** #లేదా “చంపబడాలి.”

**14** “ ‘ఒక వ్యక్తి డేరాలో చనిపోయినప్పుడు,
పాటించాల్సిన నియమం ఇది: ఆ డేరాలోకి వెళ్లే
ప్రతీ ఒక్కరు, అప్పటికే ఆ డేరాలో ఉన్న
ప్రతీ ఒక్కరు ఏడురోజుల పాటు అపవిత్రులుగా
ఉంటారు. **15** మూత లేని* ప్రతీ పాత్ర అప
విత్రం అవుతుంది.[a] **16** ఆరుబయట, కత్తి చేత
చంపబడిన వ్యక్తిని గానీ, శవాన్ని గానీ, చని
పోయిన వ్యక్తి ఎముకను గానీ, సమాధిని గానీ
ఎవరైనా ముట్టుకుంటే అతను ఏడురోజుల పాటు
అపవిత్రుడిగా ఉంటాడు.[b] **17** అపవిత్రుడైన
ఆ వ్యక్తి కోసం వాళ్లు పాపపరిహారార్థ బలి
బూడిదలో కొంచెం ఒక పాత్రలో తీసుకొని, దాని
మీద స్వచ్ఛమైన నీళ్లు పోయాలి. **18** ఆ
తర్వాత పవిత్రుడిగా ఉన్న ఒక వ్యక్తి[c] హిస్సో
పును[d] తీసుకొని, ఆ నీళ్లలో ముంచి వాటిని ఆ
డేరా మీద, దాని పాత్రలన్నిటి మీద, ఆ డేరాలో
ఉన్న మనుషుల మీద, అలాగే చనిపోయిన
వ్యక్తి ఎముకను గానీ, కత్తి చేత చంపబడిన
వ్యక్తిని గానీ, శవాన్ని గానీ, సమాధిని గానీ
తాకిన వ్యక్తి మీద చిమ్ముతాడు. **19** పవిత్రు
డిగా ఉన్న వ్యక్తి మూడో రోజున, అలాగే ఏడో
రోజున ఆ నీళ్లను అపవిత్రుడైన వ్యక్తి మీద
చిమ్ముతాడు; అలా ఏడో రోజున అతను ఆ
వ్యక్తిని పాపం నుండి శుద్ధీకరిస్తాడు.[e] తర్వాత ఆ
వ్యక్తి తన వస్త్రాల్ని ఉతుక్కొని, నీళ్లతో స్నానం
చేయాలి; ఆ రోజు సాయంకాలం అతను పవిత్రు
డౌతాడు.

**20** “ ‘అయితే అపవిత్రుడిగా ఉండి తనను
తాను శుద్ధీకరించుకోని వ్యక్తి, సమాజం
నుండి కొట్టివేయబడాలి;*[f] ఎందుకంటే అతను
యెహోవా పవిత్రమైన స్థలాన్ని అపవిత్రం
చేశాడు. శుద్ధీకరించే నీళ్లు అతని మీద చిలకరిం
చబడలేదు, కాబట్టి అతను అపవిత్రుడు.

**21** “ ‘ఇది వాళ్లకు శాశ్వత శాసనంగా పని
చేస్తుంది: శుద్ధీకరించే నీళ్లను చిమ్మే[g] వ్యక్తి
తన వస్త్రాల్ని ఉతుక్కోవాలి; అంతేకాదు, శుద్ధీక
రించే ఆ నీళ్లను ముట్టుకునే వ్యక్తి సాయంకాలం
వరకు అపవిత్రుడిగా ఉంటాడు. **22** అప
విత్రుడైన వ్యక్తి దేన్ని ముట్టుకుంటే అది అప
విత్రమౌతుంది; దాన్ని ముట్టుకునే వ్యక్తి కూడా
సాయంత్రం వరకు అపవిత్రుడిగా ఉంటాడు.’ ”[a]

**20** మొదటి నెలలో ఇశ్రాయేలీయుల
సమాజమంతా సీను ఎడారికి చేరు
కొని, కాదేషు[b] దగ్గర నివసించడం మొదలు
పెట్టింది. అక్కడే మిర్యాము[c] చనిపోయి, పాతి
పెట్టబడింది.

**2** సమాజం కోసం అక్కడ నీళ్లు లేకపోవ
డంతో[d] వాళ్లు మోషే, అహరోనులకు వ్యతిరే
కంగా పోగయ్యారు. **3** ప్రజలు మోషేతో గొడ
వపడుతూ[e] ఇలా అన్నారు: “మా సహోదరులు
యెహోవా ముందు చనిపోయినప్పుడే మేమూ
చనిపోయి ఉంటే బావుండేది! **4** మేమూ, మా
పశువులూ చనిపోయేలా యెహోవా సమాజాన్ని
మీరు ఈ ఎడారిలోకి ఎందుకు తీసుకొచ్చారు?[f]
**5** ఈ చెడ్డ ప్రదేశానికి తీసుకురావడానికి మీరు
మమ్మల్ని ఎందుకు ఐగుప్తు నుండి బయ
టికి తీసుకొచ్చారు?[g] ఇక్కడ మేము విత్తనాలు
చల్లలేం, అంజూర చెట్లను గానీ ద్రాక్షచెట్లను గానీ
దానిమ్మ చెట్లను గానీ నాటలేం; పైగా తాగ
డానికి నీళ్లు కూడా లేవు.”[h] **6** దాంతో మోషే,
అహరోనులు సమాజం ముందు నుండి వెళ్లి
పోయి ప్రత్యక్ష గుడారపు ప్రవేశ ద్వారం
దగ్గరికి వచ్చి నేలమీద సాష్టాంగపడ్డారు;
అప్పుడు యెహోవా మహిమ వాళ్లకు కనిపిం
చడం మొదలైంది.[i]

**7** యెహోవా మోషేకు ఇలా చెప్పాడు:
**8** “నువ్వు ఆ కర్రను తీసుకో; నువ్వు, నీ అన్న
అహరోను కలిసి సమాజాన్ని సమావేశపర్చి
వాళ్ల కళ్లముందు ఆ బండతో మాట్లాడండి;
అప్పుడు దానిలో నుండి నీళ్లు వస్తాయి. సమాజం
లోని వాళ్లు, వాళ్ల పశువులు తాగేలా నువ్వు ఆ
బండలో నుండి నీళ్లు రప్పిస్తావు.”[j]

**9** కాబట్టి యెహోవా తనకు ఆజ్ఞాపించినట్టే
మోషే ఆయన ముందు నుండి ఆ కర్రను తీసు
కున్నాడు.[k] **10** తర్వాత మోషే, అహరోనులు
సమాజాన్ని ఆ బండ ముందు సమావేశపర్చారు;
అప్పుడు అతను వాళ్లతో ఇలా అన్నాడు: “తిరు
గుబాటుదారులారా, వినండి! ఈ బండలో
నుండి మేము మీ కోసం నీళ్లు రప్పించాలా?”[l]
**11** వెంటనే మోషే తన చెయ్యి ఎత్తి, తన

**19వ అధ్యా.**
a లేవీ 11:31, 32
b సం 19:11; సం 31:19
c సం 19:9
d కీర్త 51:7
e లేవీ 14:9; సం 19:12; సం 31:19
f సం 19:13
g సం 19:18; హెబ్రీ 9:9, 10; హెబ్రీ 9:13, 14

**2వ వరుస**
a లేవీ 15:4, 5

**20వ అధ్యా.**
b సం 13:26; సం 20:22; సం 33:36; ద్వితీ 2:14
c నిర్గ 15:20; సం 26:59; మీకా 6:4
d నిర్గ 17:1
e నిర్గ 17:2
f సం 16:13, 14; సం 21:5
g ద్వితీ 8:14, 15
h ద్వితీ 8:7, 8
i నిర్గ 16:10; సం 14:10
j నిర్గ 17:5, 6; కీర్త 114:8; యెష 48:21
k సం 17:10
l కీర్త 106:32, 33

**19:15** *లేదా “తాడుతో మూతను బిగించని.”
**19:20** *లేదా “చంపబడాలి.”

కర్రతో ఆ బండను రెండుసార్లు కొట్టాడు; అప్పుడు
దానిలో నుండి సమృద్ధిగా నీళ్లు రావడం మొద
లైంది; ఆ నీళ్లను సమాజంలోని వాళ్లు తాగారు,
వాళ్ల పశువులు కూడా తాగాయి.[a]

12 తర్వాత యెహోవా మోషే, అహరోను
లతో ఇలా అన్నాడు: “మీరు నా మీద
విశ్వాసం చూపించలేదు, ఇశ్రాయేలీయుల
కళ్లముందు నన్ను పవిత్రపర్చలేదు; కాబట్టి ఈ
సమాజానికి నేను ఇవ్వబోతున్న దేశానికి మీరు
వాళ్లను తీసుకెళ్లరు.”[b] 13 ఇవి మెరీబా*
నీళ్లు; ఇశ్రాయేలీయులు యెహోవాతో గొడవప
డింది ఇక్కడే. అప్పుడాయన తన ప్రజల ముందు
తనను తాను మహిమపర్చుకున్నాడు.

14 తర్వాత మోషే కాదేషు నుండి ఎదోము
రాజు దగ్గరికి సందేశకుల్ని పంపి[c] ఇలా చెప్పిం
చాడు: “నీ సహోదరుడైన ఇశ్రాయేలు[d] ఏమం
టున్నాడంటే, ‘మేము ఎన్ని కష్టాలు పడ్డామో నీకు
బాగా తెలుసు. 15 మా పూర్వీకులు ఐగుప్తుకు
వెళ్లారు, మేము చాలా సంవత్సరాలు ఐగుప్తులో
జీవించాం;[e] అయితే ఐగుప్తీయులు మమ్మల్ని,
మా పూర్వీకుల్ని చాలా బాధలు పెట్టారు.[f]
16 చివరికి మేము యెహోవాకు మొరపెట్టు
కున్నాం;[g] ఆయన మా మొర విని, తన దూతను
పంపించి,[h] ఐగుప్తు నుండి మమ్మల్ని బయ
టికి తీసుకొచ్చాడు. ఇప్పుడు మేము నీ ప్రాంతా
నికి సరిహద్దున ఉన్న కాదేషు నగరంలో దిగాం.
17 దయచేసి మమ్మల్ని నీ దేశం గుండా వెళ్ల
నివ్వు. మేము ఎవ్వరి పొలంలోకి, ద్రాక్షతో
టలోకి వెళ్లం; ఏ బావిలోని నీళ్లూ తాగం. మేము
మీ ప్రాంతాన్ని దాటిపోయే వరకు కుడివైపుకు
గానీ ఎడమవైపుకు గానీ తిరగకుండా తిన్నగా
రాజమార్గంలో నడుచుకుంటూ వెళ్లిపోతాం.’ ”[i]

18 అయితే ఎదోము రాజు, “మీరు మా
ప్రాంతం గుండా వెళ్లడానికి వీల్లేదు. ఒకవేళ మీరు
దాని గుండా వెళ్తే నేను కత్తితో మీ మీదికి వస్తాను”
అన్నాడు. 19 దానికి ఇశ్రాయేలీయులు అత
నితో, “మేము ప్రధాన మార్గం గుండా వెళ్లి
పోతాం; ఒకవేళ మేము, మా పశువులు
నీ నీళ్లు తాగితే అందుకు మేము డబ్బు చెల్లిస్తాం.[j]
మమ్మల్ని అలా నడుచుకుంటూ వెళ్లనిస్తే చాలు”
అన్నారు.[a] 20 అయినాసరే అతను, “మీరు
వెళ్లడానికి వీల్లేదు” అన్నాడు.[b] తర్వాత ఎదోము
రాజు చాలామంది ప్రజల్ని, బలమైన సైన్యాన్ని
వెంటబెట్టుకొని ఇశ్రాయేలు మీదికి వచ్చాడు.
21 అలా ఎదోము రాజు, తన ప్రాంతం గుండా
వెళ్లడానికి ఇశ్రాయేలీయులకు అనుమతి ఇవ్వ
లేదు; దాంతో ఇశ్రాయేలీయులు వేరే దారిలో వెళ్లి
పోయారు.[c]

22 ఇశ్రాయేలీయుల సమాజమంతా కాదేషు
నుండి బయల్దేరి హోరు కొండ[d] దగ్గరికి చేరు
కుంది. 23 ఈ హోరు కొండ ఎదోము దేశ సరి
హద్దు దగ్గర ఉంది. అక్కడ యెహోవా మోషే, అహ
రోనులతో ఇలా అన్నాడు: 24 “అహరోను
తన ప్రజల దగ్గరికి చేర్చబడతాడు.*[e] నేను ఇశ్రా
యేలీయులకు ఇచ్చే దేశంలోకి అతను ప్రవేశిం
చడు; ఎందుకంటే, మెరీబా నీళ్ల విషయంలో
నేనిచ్చిన ఆదేశాన్ని మీరిద్దరు పాటించలేదు.[f]
25 నువ్వు అహరోనును, అతని కుమారుడు
ఎలియాజరును హోరు కొండ పైకి తీసుకురా.
26 నువ్వు అక్కడ అహరోను వస్త్రాల్ని[g] తీసేసి,
అతని కుమారుడైన ఎలియాజరుకు[h] వాటిని
తొడుగు; అహరోను అక్కడ చనిపోతాడు.”

27 యెహోవా ఆజ్ఞాపించినట్టే మోషే చేశాడు,
ఇశ్రాయేలీయులందరి కళ్లముందు వాళ్లు హోరు
కొండ ఎక్కారు. 28 మోషే అక్కడ అహరోను
వస్త్రాల్ని తీసేసి, అతని కుమారుడైన ఎలియాజ
రుకు తొడిగాడు. తర్వాత అహరోను అక్కడే
ఆ కొండ శిఖరం పైన చనిపోయాడు.[i] మోషే,
ఎలియాజరు కొండ దిగి వచ్చారు. 29 అహ
రోను చనిపోయాడని సమాజమంతా గ్రహించి
నప్పుడు, ఇశ్రాయేలు ఇంటివాళ్లందరూ 30
రోజుల పాటు అతని గురించి ఏడ్చారు.[j]

21 ఇశ్రాయేలీయులు అతారీము
మార్గంలో వచ్చారని నెగెబులో
ఉంటున్న కనానీయుల రాజు అరాదు[k] విన్న
ప్పుడు, అతను వాళ్లమీద దాడిచేసి వాళ్లలో
కొందర్ని ఖైదీలుగా తీసుకెళ్లిపోయాడు.
2 కాబట్టి ఇశ్రాయేలీయులు యెహోవాకు ఇలా
మొక్కుబడి చేసుకున్నారు: “నువ్వు ఈ ప్రజల్ని

**20వ అధ్యా.**
a 1కొ 10:1, 4
b సం 27:12-14; ద్వితీ 1:37; ద్వితీ 3:26; ద్వితీ 32:51, 52; ద్వితీ 34:4; యెహో 1:2
c న్యా 11:17
d ఆది 36:8; ద్వితీ 2:4; ద్వితీ 23:7
e ఆది 15:13; నిర్గ 12:40
f నిర్గ 1:11, 14
g నిర్గ 2:23; నిర్గ 3:7
h నిర్గ 14:19; నిర్గ 23:20; నిర్గ 33:2
i సం 21:21, 22; ద్వితీ 2:26, 27
j ద్వితీ 2:5, 6

**2వ వరుస**
a ద్వితీ 2:26, 28
b న్యా 11:17
c ద్వితీ 2:8; న్యా 11:18
d సం 21:4; సం 33:37
e సం 33:38; ద్వితీ 32:50
f సం 20:12; ద్వితీ 32:51, 52
g నిర్గ 28:2; నిర్గ 29:29
h నిర్గ 6:23; సం 4:16
i సం 33:39; ద్వితీ 10:6; ద్వితీ 32:50
j ద్వితీ 34:8

**21వ అధ్యా.**
k సం 33:40; యెహో 12:7, 14

20:13 * “గొడవపడడం” అని అర్థం.

20:24 * మరణాన్ని కావ్యరూపంలో ఇలా వర్ణించారు.

మా చేతికి అప్పగిస్తే, మేము తప్పకుండా
వాళ్ల నగరాల్ని పూర్తిగా నాశనం చేస్తాం.”
**3** యెహోవా ఇశ్రాయేలీయుల మొర విని ఆ
కనానీయుల్ని వాళ్ల చేతికి అప్పగించాడు; ఇశ్రా
యేలీయులు వాళ్లను, వాళ్ల నగరాల్ని పూర్తిగా
నాశనం చేశారు. కాబట్టి వాళ్లు ఆ చోటికి
హోర్మా*[a] అని పేరు పెట్టారు.

**4** వాళ్లు హోరు కొండ[b] నుండి బయల్దేరి,
ఎదోము దేశం చుట్టు తిరిగి వెళ్లామని[c] ఎర్ర
సముద్ర మార్గంలో తమ ప్రయాణం కొనసా
గించారు; వాళ్లు అలా వెళ్తున్నప్పుడు, ప్రయాణం
వల్ల ప్రజలు బాగా అలసిపోయారు. **5** దాంతో
వాళ్లు దేవునికి, మోషేకు వ్యతిరేకంగా మాట్లా
డుతూ[d] ఇలా అన్నారు: “మమ్మల్ని ఐగుప్తు
నుండి ఎందుకు బయటికి తీసుకొచ్చారు? ఈ
ఎడారిలో చనిపోవడానికేనా? ఇక్కడ ఆహారం
లేదు, నీళ్లు లేవు,[e] నీచమైన ఈ ఆహారం
అంటేనే మాకు వెగటు* పుట్టింది.”[f] **6** కాబట్టి
యెహోవా ఆ ప్రజల మధ్యకు విష* సర్పాల్ని
పంపించాడు, అవి ప్రజల్ని కాటేస్తూ ఉండడంతో
చాలామంది ఇశ్రాయేలీయులు చనిపోయారు.[g]

**7** కాబట్టి ప్రజలు మోషే దగ్గరికి వచ్చి, “మేము
యెహోవాకు, నీకు వ్యతిరేకంగా మాట్లాడి పాపం
చేశాం.[h] ఈ సర్పాల్ని మా మధ్య నుండి తీసే
యమని మా తరఫున యెహోవాను వేడుకో”
అన్నారు. అప్పుడు మోషే ఆ ప్రజల తరఫున
వేడుకున్నాడు.[i] **8** యెహోవా మోషేతో ఇలా
చెప్పాడు: “నువ్వు ఒక విష* సర్పం ప్రతిరూపాన్ని
తయారుచేసి దాన్ని ఒక స్తంభం మీద ఉంచు.
ఎవరినైనా పాము కాటేసినప్పుడు వాళ్లు చనిపో
కుండా ఉండాలంటే దాన్ని చూడాలి.” **9** మోషే
వెంటనే రాగితో ఒక సర్పాన్ని చేసి[j] దాన్ని
స్తంభం మీద పెట్టాడు;[k] ఎప్పుడైనా ఒక వ్యక్తిని
పాము కాటేసినప్పుడు అతను ఆ రాగి సర్పాన్ని
చూస్తే చనిపోకుండా ఉండేవాడు.[l]

**10** తర్వాత ఇశ్రాయేలీయులు అక్కడి నుండి
బయల్దేరి ఓబోతులో డేరాలు వేసుకున్నారు.[m]

**11** ఆ తర్వాత వాళ్లు ఓబోతు నుండి బయల్దేరి
ఈయ్యె-అబారీములో,[a] అంటే తూర్పు వైపున
ఉన్న ఎడారిలో మోయాబుకు ఎదురుగా డేరాలు
వేసుకున్నారు. **12** తర్వాత వాళ్లు అక్కడి
నుండి బయల్దేరి జెరెదు లోయలో*[b] డేరాలు
వేసుకున్నారు. **13** అక్కడి నుండి బయల్దేరి
అర్నోను ప్రాంతంలో డేరాలు వేసుకున్నారు.[c] ఈ
అర్నోను అమోరీయుల సరిహద్దు నుండి మొద
లయ్యే ఎడారిలో ఉంది; మోయాబుకు, అమోరీ
యులకు మధ్య అది మోయాబు సరిహద్దుగా
ఉంది. **14** అందుకే యెహోవా యుద్ధాలు అనే
పుస్తకంలో వీటి గురించి ఉంది: “సూఫాలోని
వాహేబు, అర్నోను లోయలు,* **15** మోయాబు
సరిహద్దు మీదుగా ఆరు ప్రాంతం వరకు ఉన్న ఆ
లోయల* ద్వారం.”

**16** అలా వెళ్తూవెళ్తూ వాళ్లు బెయేరుకు*
వచ్చారు. “ప్రజల్ని సమావేశపర్చు, నేను వాళ్లకు
నీళ్లు ఇస్తాను” అని యెహోవా మోషేతో చెప్పింది
ఈ బావి గురించే.

**17** ఆ సమయంలో ఇశ్రాయేలీయులు ఈ
పాట పాడారు:

“బావీ, పైకి ఉబుకు!—పాటతో దానికి
జవాబు చెప్పండి!
**18** ఇది రాకుమారులు తవ్విన బావి,
ప్రజల ప్రముఖులు
తవ్విన బావి,
అధికార దండంతో, తమ చేతికర్రలతో
వాళ్లు తవ్విన బావి.”

తర్వాత వాళ్లు ఎడారి నుండి ప్రయాణం
కొనసాగించి మత్తానుకు చేరుకున్నారు, **19** ఆ
తర్వాత మత్తాను నుండి నహలీయేలుకు, నహ
లీయేలు నుండి బామోతుకు[d] చేరుకున్నారు.
**20** బామోతు లోయ నుండి బయల్దేరి మోయాబు
ప్రాంతంలో*[e] ఉన్న లోయ దగ్గరికి వెళ్లారు. అది
పిస్గా పైన[f] ఉంది, పిస్గా పైనుండి చూస్తే యెషీ
మోను# కనిపిస్తుంది.[g]

**21:3** *“నాశనం కోసం ప్రతిష్ఠించడం” అని అర్థం. **21:5** *లేదా “అసహ్యం.” **21:6, 8** *లేదా “మంట పుట్టించే.”

**21:12** *లేదా “వాగు దగ్గర.” **21:14** *లేదా “వాగులు.” **21:15** *లేదా “వాగుల.” **21:16** *“బావి; గొయ్యి” అని అర్థం. **21:20** *అక్ష., “మైదానంలో.” #లేదా “ఎడారి; ఎండిన ప్రదేశం” అయ్యుంటుంది.

**21వ అధ్యా.**
a సం 14:45
b సం 33:41
c సం 20:21; ద్వితీ 2:8; న్యా 11:18
d నిర్గ 14:11; నిర్గ 15:24; సం 16:13
e సం 20:5
f నిర్గ 16:15; సం 11:6; కీర్త 78:24, 25
g 1కొ 10:6, 9
h కీర్త 78:34
i నిర్గ 32:11
j 2రా 18:1, 4
k యోహా 3:14, 15
l యోహా 6:40
m సం 33:43

**2వ వరుస**
a సం 33:44
b ద్వితీ 2:13
c సం 22:36; న్యా 11:18
d యెహో 13:15, 17
e సం 33:49
f ద్వితీ 3:27; ద్వితీ 34:1
g సం 23:28

**21** అప్పుడు ఇశ్రాయేలీయులు అమోరీ
యుల రాజైన సీహోను దగ్గరికి సందేశకుల్ని
పంపించి ఇలా చెప్పమన్నారు:[a] **22** "దయ
చేసి మమ్మల్ని నీ దేశం గుండా వెళ్లనివ్వు. మేము
ఎవ్వరి పొలంలోకి, ద్రాక్షతోటలోకి వెళ్లం; ఏ
బావిలోని నీళ్లూ తాగం. మేము మీ ప్రాంతాన్ని
దాటిపోయే వరకు తిన్నగా రాజమార్గంలో నడు
చుకుంటూ వెళ్లిపోతాం."[b] **23** అయితే ఇశ్రా
యేలీయులు తన ప్రాంతం గుండా వెళ్ల
డానికి సీహోను అనుమతించలేదు. బదులుగా
అతను తన ప్రజలందర్నీ పోగుచేసుకొని ఎడా
రిలో ఇశ్రాయేలీయుల మీదికి వెళ్లాడు; అతను
యాహజుకు వచ్చి ఇశ్రాయేలీయులతో పోరా
డడంమొదలుపెట్టాడు.[c] **24** అయితే ఇశ్రాయే
లీయులు అతన్ని కత్తితో ఓడించి,[d] అర్నోను[e]
నుండి యబ్బోకు[f] వరకు అతని దేశాన్ని స్వాధీనం
చేసుకున్నారు;[g] ఈ యబ్బోకు అమ్మోనీయుల
దేశానికి దగ్గర్లో ఉంది. కానీ వాళ్లు యాజెరును[h]
దాటి వెళ్లలేదు, ఎందుకంటే అది అమ్మోనీయుల
ప్రాంతానికి సరిహద్దు.[i]

**25** కాబట్టి ఇశ్రాయేలీయులు ఈ నగరాలన్ని
టినీ ఆక్రమించుకొని హెష్బోనులో, దాని చుట్టు
పక్కల పట్టణాలన్నిటితో పాటు అమోరీయుల
నగరాలన్నిట్లో నివసించడం మొదలుపెట్టారు.[j]
**26** ఎందుకంటే, ఈ హెష్బోను నగరం అమో
రీయుల రాజైన సీహోనుది; అతను మోయాబు
రాజుతో యుద్ధం చేసి అర్నోను వరకు అతని దేశ
మంతటినీ ఆక్రమించుకున్నాడు. **27** ప్రజలు
ఎగతాళి చేస్తూ చెప్పుకునే ఈ సామెత అందుకే
పుట్టింది:

"హెష్బోనుకు రండి.
సీహోను నగరాన్ని కట్టాలి,
దాన్ని స్థిరపర్చాలి.
**28** ఎందుకంటే హెష్బోను నుండి అగ్ని
బయల్దేరింది, సీహోను పట్టణం నుండి
జ్వాల బయల్దేరింది.
అది మోయాబులోని ఆరును, అర్నోను
ఎత్తైన స్థలాల ప్రభువుల్ని దహించేసింది.
**29** మోయాబూ, నీకు శ్రమ! కెమోషు[k]
ప్రజలారా, మీరు నాశనమౌతారు!
అతను తన కుమారుల్ని దేశదిమ్మరు
లుగా, తన కూతుళ్లను అమోరీయుల
రాజైన సీహోనుకు ఖైదీలుగా
చేస్తాడు.
**30** మనం వాళ్లమీద దాడి చేద్దాం;
దీబోను[a] వరకు హెష్బోను నాశనం
చేయబడుతుంది;
నోఫహు వరకు మనం దాన్ని నిర్జన
ప్రదేశంగా చేద్దాం;
మేదెబా[b] వరకు అగ్ని
వ్యాపిస్తుంది."

**31** అలా ఇశ్రాయేలీయులు అమోరీ
యుల దేశంలో నివసించడం మొదలుపెట్టారు.
**32** తర్వాత మోషే యాజెరును[c] వేగుచూడ
డానికి కొంతమందిని పంపించాడు. వాళ్లు దాని
చుట్టుపక్కల పట్టణాల్ని జయించి, అక్కడున్న
అమోరీయుల్ని తరిమేశారు. **33** తర్వాత
వాళ్లు పక్కకు తిరిగి బాషాను మార్గం గుండా
వెళ్లారు. దాంతో బాషాను రాజైన ఓగు[d] తన
ప్రజలందర్నీ తీసుకొని వాళ్లతో యుద్ధం చేయ
డానికి ఎద్రెయికి వచ్చాడు.[e] **34** అప్పుడు
యెహోవా మోషేతో ఇలా అన్నాడు: "అతన్ని
చూసి భయపడకు.[f] ఎందుకంటే అతన్ని, అతని
ప్రజలందర్నీ, అతని దేశాన్ని నేను నీ చేతికి
అప్పగిస్తాను.[g] మీరు హెష్బోనులో నివసిం
చిన అమోరీయుల రాజైన సీహోనుకు చేసినట్టే
ఇతనికి కూడా చేస్తారు."[h] **35** కాబట్టి వాళ్లు
అతని ప్రజల్లో ఒక్కరు కూడా మిగలకుండా
ఉండేవరకు అతన్ని, అతని కుమారుల్ని, అతని
ప్రజలందర్నీ చంపుతూ వెళ్లారు;[i] చివరికి అతని
దేశాన్ని స్వాధీనం చేసుకున్నారు.[j]

**22** తర్వాత ఇశ్రాయేలీయులు అక్కడి
నుండి బయల్దేరి యొర్దాను ఇవతల,
యెరికో ఎదురుగా, మోయాబు ఎడారి మైదా
నాల్లో డేరాలు వేసుకున్నారు.[k] **2** సిప్పోరు
కుమారుడైన బాలాకు[l] ఇశ్రాయేలీయులు అమో
రీయులకు చేసిందంతా చూశాడు; **3** దాంతో
ఇశ్రాయేలీయులంటే మోయాబీయులకు చాలా
భయం పట్టుకుంది, ఎందుకంటే వాళ్లు చాలా
మంది ఉన్నారు; నిజానికి వాళ్లు ఇశ్రాయేలీ
యుల్ని చూసి ఎంతో ఆందోళనపడ్డారు.[m]

**21వ అధ్యా.**
a ద్వితీ 2:26-28
b సం 20:14, 17
c ద్వితీ 2:30-35 న్యా 11:19, 20
d కీర్త 135:10, 11
e సం 21:13 ద్వితీ 3:16
f న్యా 11:21, 22
g సం 32:33 నెహె 9:22
h సం 32:1 1ది 6:77, 81
i యెహో 12:1, 2
j ఆది 10:15, 16 ఆది 15:16 ద్వితీ 7:1
k న్యా 11:23, 24 1రా 11:7 2రా 23:13

**2వ వరుస**
a యెహో 13:15, 17
b యెహో 13:8, 9
c సం 32:1
d ద్వితీ 3:11 ద్వితీ 4:47 యెహో 13:8, 12
e ద్వితీ 3:1 ద్వితీ 3:8, 10
f ద్వితీ 20:3
g నిర్గ 23:27 ద్వితీ 7:24
h ద్వితీ 3:2 కీర్త 135:10, 11
i ద్వితీ 3:3
j యెహో 12:4-6

**22వ అధ్యా.**
k సం 33:48
l యెహో 24:9 న్యా 11:25
m నిర్గ 15:15 ద్వితీ 2:25

**4** కాబట్టి మోయాబీయులు మిద్యాను పెద్దలతో[a]
ఇలా అన్నారు: “ఎద్దు పొలంలోని గడ్డిని మింగే
సినట్టు ఈ సమాజం మన చుట్టూ ఉన్నవన్నీ
మింగేస్తుంది.”

ఆ సమయంలో సిప్పోరు కుమారుడైన
బాలాకు మోయాబుకు రాజుగా ఉన్నాడు.
**5** అతను పెతోరులో ఉన్న బెయోరు కుమారు
డైన బిలాము[b] దగ్గరికి సందేశకుల్ని పంపిం
చాడు. ఈ పెతోరు అతని స్వదేశంలోని నది*
ఒడ్డున ఉంది. అతను బిలామును పిలిపిస్తూ
ఇలా కబురు పంపాడు: “ఇదిగో! ఐగుప్తు
నుండి ఒక జనం బయటికి వచ్చింది. ఇదిగో!
వాళ్లు భూమంతటినీ# కప్పేశారు.[c] ఇప్పుడేమో
వాళ్లు నా కళ్లముందే నివసిస్తున్నారు. **6** దయ
చేసి ఇప్పుడు నువ్వు వచ్చి నా కోసం ఆ ప్రజల్ని
శపించు,[d] ఎందుకంటే వాళ్లు నాకన్నా బలవం
తులు. నువ్వు వాళ్లను శపించాక బహుశా నేను
వాళ్లను ఓడించి దేశంలో నుండి తరిమేయగలు
గుతానేమో. నువ్వు ఎవర్ని దీవిస్తే వాళ్లు దీవించ
బడినవాళ్లుగా, ఎవర్ని శపిస్తే వాళ్లు శపించబడిన
వాళ్లుగా ఉంటారని నాకు బాగా తెలుసు.”

**7** కాబట్టి మోయాబు పెద్దలు, మిద్యాను
పెద్దలు సోదె కోసం డబ్బు చేత
పట్టుకొని బిలాము[e] దగ్గరికి వెళ్లి, బాలాకు సందే
శాన్ని అతనికి తెలియజేశారు. **8** అప్పుడు
బిలాము వాళ్లతో ఇలా అన్నాడు: “ఈ రాత్రి ఇక్కడే
ఉండండి, యెహోవా నాకు ఏం చెప్తాడో వచ్చి మీకు
చెప్తాను.” కాబట్టి మోయాబు అధికారులు బిలా
ముతో ఉండిపోయారు.

**9** అప్పుడు దేవుడు బిలాము దగ్గరికొచ్చి,
“నీతోపాటు ఉన్న ఈ మనుషులు ఎవరు?”
అని అడిగాడు.[f] **10** అందుకు బిలాము సత్య
దేవునితో ఇలా అన్నాడు: “సిప్పోరు కుమారుడూ,
మోయాబు రాజూ అయిన బాలాకు నా దగ్గరికి
ఈ సందేశం పంపాడు: **11** ‘ఇదిగో! ఐగుప్తు
నుండి బయటికి వస్తున్న ఈ ప్రజలు భూమంత
టినీ# కప్పేస్తున్నారు. ఇప్పుడు నువ్వు వచ్చి నా
కోసం వాళ్లను శపించు.[g] అప్పుడు బహుశా నేను
వాళ్లను ఓడించి దేశంలో నుండి తరిమేయగలుగు
తానేమో.’ ” **12** అయితే దేవుడు బిలాముతో
ఇలా అన్నాడు: “నువ్వు వాళ్లతో వెళ్లకూడదు.
నువ్వు ఆ ప్రజల్ని శపించకూడదు, ఎందుకంటే
వాళ్లు దీవించబడిన ప్రజలు.”[a]

**13** బిలాము పొద్దున లేచి బాలాకు అధికారు
లతో ఇలా అన్నాడు: “మీరు మీ దేశానికి వెళ్లి
పోండి, ఎందుకంటే మీతో వెళ్లొద్దని యెహోవా
నాకు చెప్పాడు.” **14** కాబట్టి మోయాబు అధి
కారులు అక్కడి నుండి బయల్దేరి బాలాకు దగ్గ
రికి తిరిగొచ్చి, “బిలాము మాతో రానన్నాడు” అని
చెప్పారు.

**15** అయితే బాలాకు, ముందు వెళ్లిన వాళ్ల
కన్నా ఎక్కువమందిని, ఇంకా ప్రముఖుల్ని పంపిం
చాడు. **16** వాళ్లు బిలాము దగ్గరికి వచ్చి ఇలా
చెప్పారు: “సిప్పోరు కుమారుడైన బాలాకు ఇలా
అన్నాడు: ‘దయచేసి నా దగ్గరికి రాకుండా దేన్నీ
నిన్ను అడ్డుకోనివ్వకు. **17** ఎందుకంటే, నేను
నిన్ను గొప్పగా సన్మానిస్తాను, నువ్వు నన్ను
ఏం చేయమంటే అది చేస్తాను. కాబట్టి దయ
చేసి ఇక్కడికి రా, వచ్చి నా కోసం ఈ ప్రజల్ని
శపించు.’ ” **18** అయితే బాలాకు సేవకులతో
బిలాము ఇలా అన్నాడు: “బాలాకు తన ఇంటి
నిండా పట్టే వెండిబంగారాలు ఇచ్చినా, నా దేవు
డైన యెహోవా ఆదేశాన్ని మీరి నేను ఏ పనీ
చేయలేను; అది చిన్నదే గానీ పెద్దదే గానీ.[b]
**19** అయితే ఈ రాత్రి కూడా దయచేసి ఇక్కడే
ఉండండి, యెహోవా నాకు ఏం చెప్తాడో నేను తెలు
సుకుంటాను.”[c]

**20** దేవుడు రాత్రిపూట బిలాము దగ్గరికి వచ్చి
ఇలా అన్నాడు: “ఈ మనుషులు నిన్ను తీసుకెళ్ల
డానికి వచ్చివుంటే, నువ్వు వాళ్లతో వెళ్లు. అయితే
నేను చెప్పమన్న మాటలే నువ్వు చెప్పాలి.”[d]
**21** కాబట్టి బిలాము పొద్దున లేచి తన
గాడిదకు జీను* కట్టి, మోయాబు అధికారులతో
పాటు వెళ్లాడు.[e]

**22** అయితే అతను వెళ్తున్నందుకు దేవుని
కోపం అతని మీద రగులుకుంది, అతన్ని ఆప
డానికి యెహోవా దూత వచ్చి దారిలో నిల
బడ్డాడు. బిలాము తన గాడిద మీద వెళ్తున్నాడు,

**22వ అధ్యా.**
a సం 31:7, 8; యెహో 13:15, 21
b ద్వితీ 23:3, 4; యెహో 13:22; 2పే 2:15
c ఆది 13:14, 16
d సం 23:7; యెహో 24:9; నెహె 13:1, 2
e 2పే 2:15; యూదా 11
f సం 22:20
g సం 22:5, 6; సం 23:7, 11; సం 24:10

**2వ వరుస**
a ఆది 12:1-3; ఆది 22:15, 17; ద్వితీ 33:29
b సం 24:13
c సం 22:8
d సం 22:35; సం 23:11, 12
e 2పే 2:15; యూదా 11

**22:5** *యూఫ్రటీసు అని స్పష్టమౌతోంది. **22:5, 11** #లేదా “దేశమంతటినీ.”

**22:21** *ఇది జంతువు మీద కూర్చోవడానికి దాని వీపు మీద వేసేది.

అతని సేవకులు ఇద్దరు అతనితో పాటు ఉన్నారు.
**23** యెహోవా దూత తన చేతిలో ఖడ్గం పట్టు
కొని దారిలో నిలబడి ఉండడం ఆ గాడిద చూసిన
ప్పుడు, అది దారి నుండి పక్కకు మళ్లి పొలంలోకి
వెళ్లడానికి ప్రయత్నించింది. దాన్ని తిరిగి దారి
లోకి మళ్లించడానికి బిలాము దాన్ని కొట్టడం
మొదలుపెట్టాడు. **24** అప్పుడు యెహోవా
దూత రెండు ద్రాక్షతోటల మధ్య ఉన్న ఇరుకైన
దారిలో నిలబడ్డాడు, ఆ దారికి రెండు వైపులా
రాతి గోడలు ఉన్నాయి. **25** ఆ గాడిద,
యెహోవా దూతను చూసినప్పుడు అది తనను
తాను గోడకు అదుముకోవడం మొదలుపెట్టింది,
దానివల్ల బిలాము పాదం ఇరుక్కుపోయింది.
అప్పుడు బిలాము మళ్లీ దాన్ని కొట్టడం మొదలు
పెట్టాడు.

**26** తర్వాత యెహోవా దూత ఇంకొంచెం
ముందుకు వెళ్లి, కుడివైపుకు గానీ ఎడమవైపుకు
గానీ తిరిగే అవకాశం లేని ఇరుకైన చోట నిల
బడ్డాడు. **27** ఆ గాడిద, యెహోవా దూతను
చూసినప్పుడు అది బిలాము కింద కూలబ
డింది. దాంతో బిలాముకు పిచ్చికోపం వచ్చి తన
కర్రతో దాన్ని కొడుతూ ఉన్నాడు. **28** చివరికి
యెహోవా ఆ గాడిదను మాట్లాడేలా చేశాడు,[a]
అప్పుడది అతనితో ఇలా అంది: "నేను ఏం చేశా
నని ఈ మూడుసార్లు నువ్వు నన్ను కొట్టావు?"[b]
**29** అప్పుడు బిలాము గాడిదతో ఇలా అన్నాడు:
"ఎందుకంటే, నువ్వు నన్ను వెర్రివాణ్ణి చేశావు. నా
చేతిలో కత్తి ఉండుంటే, నేను నిన్ను చంపేవాణ్ణి!"
**30** దానికి ఆ గాడిద బిలామును, "నేను నీ
గాడిదను కాదా? ఈ రోజు వరకు నీ జీవిత
మంతా నువ్వు తిరిగింది నా మీద కాదా? ఇంత
కుముందు ఎప్పుడైనా నేను నీతో ఇలా ప్రవర్తిం
చానా?" అని అడిగింది. అందుకతను "లేదు!"
అన్నాడు. **31** అప్పుడు యెహోవా బిలాము
కళ్లను తెరిచాడు,[c] దాంతో అతను యెహోవా
దూత తన చేతిలో ఖడ్గం పట్టుకొని దారిలో నిల
బడి ఉండడం చూశాడు. వెంటనే అతను వంగి
సాష్టాంగ నమస్కారం చేశాడు.

**32** అప్పుడు యెహోవా దూత అతనితో ఇలా
అన్నాడు: "ఈ మూడుసార్లు నువ్వెందుకు నీ గాడి
దను కొట్టావు? ఇదిగో! నేనే స్వయంగా నిన్ను
ఆపడానికి వచ్చాను. ఎందుకంటే, నువ్వు వెళ్తున్న
దారి నా ఇష్టానికి వ్యతిరేకంగా ఉంది.[a] **33** ఈ
మూడుసార్లు, నీ గాడిద నన్ను చూసి పక్కకు
తప్పుకోవడానికి ప్రయత్నించింది.[b] అదే గనుక
పక్కకు తప్పుకోకపోయుంటే, ఈపాటికి నేను
నిన్ను చంపేసి నీ గాడిదను మాత్రం బ్రతక
నిచ్చేవాణ్ణి!" **34** అప్పుడు బిలాము యెహోవా
దూతతో ఇలా అన్నాడు: "నేను పాపం చేశాను,
నన్ను కలవడానికి స్వయంగా నువ్వే దారిలో నిల
బడి ఉన్నావని నాకు తెలియలేదు. నేను ఇలా
వెళ్లడం నీ దృష్టికి చెడ్డదైతే, నేను వెనక్కి వెళ్లి
పోతాను." **35** అయితే యెహోవా దూత అత
నితో ఇలా అన్నాడు: "నువ్వు ఆ మనుషులతో
వెళ్లు, అయితే నేను చెప్పమన్న మాటలే నువ్వు
చెప్పాలి." కాబట్టి బిలాము బాలాకు అధికారు
లతో పాటు ప్రయాణం కొనసాగించాడు.

**36** బిలాము వచ్చాడని విన్నప్పుడు బాలాకు
వెంటనే అతన్ని కలవడం కోసం మోయాబు నగ
రానికి వెళ్లాడు. అది ఆ ప్రాంతం సరిహద్దు దగ్గర
అర్నోను ఒడ్డున ఉంది. **37** బాలాకు బిలా
ముతో ఇలా అన్నాడు: "ఇంతకుముందు కూడా
నీ కోసం మనుషుల్ని పంపించాను కదా, అప్పుడెం
దుకు రాలేదు? నేను నిన్ను గొప్పగా సన్మానించలే
నని అనుకున్నావా?"[c] **38** అప్పుడు బిలాము
బాలాకుతో ఇలా అన్నాడు: "ఇప్పుడు వచ్చాను
కదా. కానీ నా అంతట నేను ఏమీ మాట్లాడలేను.
దేవుడు నా నోట ఏ మాటలు ఉంచితే అవే నేను
మాట్లాడగలను."[d]

**39** కాబట్టి బిలాము, బాలాకుతో
వెళ్లాడు; వాళ్లు కిర్యత్-హుచ్చోతుకు వచ్చారు.
**40** బాలాకు కొన్ని పశువుల్ని, గొర్రెల్ని బలి
అర్పించి కొంత భాగాన్ని బిలాముకు, అతనితో
ఉన్న అధికారులకు పంపించాడు. **41** ఉదయం
బాలాకు బిలామును తీసుకొని బామోత్బయ
లుకు వచ్చాడు; అక్కడి నుండి చూసినప్పుడు
బిలాముకు ఇశ్రాయేలు ప్రజలందరూ కని
పించారు.[e]

**23** తర్వాత బిలాము బాలాకుతో, "ఈ
స్థలంలో ఏడు బలిపీఠాలు కట్టి,[f] నా
కోసం ఏడు ఎద్దుల్ని, ఏడు పొట్టేళ్లను సిద్ధం చేయి"
అన్నాడు. **2** బాలాకు వెంటనే బిలాము చెప్పి
నట్టు చేశాడు. తర్వాత బాలాకు, బిలాము ఒక్కో

**22వ అధ్యా.**
a 2పే 2:15, 16
b సం 22:32
c 2రా 6:17

**2వ వరుస**
a సం 22:12
2పే 2:15, 16
b సం 22:23
సం 22:25
సం 22:27
c సం 22:16, 17
సం 24:10, 11
d సం 23:26
సం 24:13
e సం 23:13, 14

**23వ అధ్యా.**
f సం 22:41

బలిపీఠం మీద ఒక ఎద్దును, ఒక పొట్టేలును
అర్పించారు.[a] 3 అప్పుడు బిలాము బాలా
కుతో ఇలా అన్నాడు: “నువ్వు ఇక్కడే నీ దహ
నబలి దగ్గర ఉండు. నేను వెళ్లి, యెహోవా నాకు
ప్రత్యక్షమౌతాడేమో చూస్తాను. ఆయన నాకు
ఏమి వెల్లడిచేస్తే, అది నీకు చెప్తాను.” తర్వాత
అతను ఒక కొండ మీదికి వెళ్లాడు.

4 అప్పుడు దేవుడు బిలాముకు ప్రత్యక్ష
మయ్యాడు,[b] బిలాము ఆయనతో ఇలా అన్నాడు:
“నేను వరుసగా ఏడు బలిపీఠాల్ని ఏర్పాటుచేసి,
ఒక్కో దాని మీద ఒక ఎద్దును, ఒక పొట్టేలును
అర్పించాను.” 5 యెహోవా తన మాటను
బిలాము నోట ఉంచి,[c] “నువ్వు బాలాకు దగ్గరికి
తిరిగెళ్లి ఇలా చెప్పాలి” అన్నాడు. 6 కాబట్టి
బిలాము తిరిగెళ్లి బాలాకు, అలాగే మోయాబు
అధికారులందరూ అతని దహనబలి పక్కన నిల
బడి ఉండడం చూశాడు. 7 తర్వాత అతను
కావ్యరూపంలో ఇలా అన్నాడు:[d]

“మోయాబు రాజైన బాలాకు అరాము[e]
నుండి నన్ను తీసుకొచ్చాడు,
తూర్పున ఉన్న కొండల దగ్గర నుండి
నన్ను రప్పించాడు.
‘వచ్చి నాకోసం యాకోబును
శపించు.
అవును, వచ్చి ఇశ్రాయేలును దూషించు’
అన్నాడు.[f]
8 దేవుడు శపించనివాళ్లను నేనెలా శపించ
గలను?
యెహోవా దూషించనివాళ్లను నేనెలా
దూషించగలను?[g]
9 బండల పైనుండి నేను వాళ్లను
చూస్తున్నాను,
కొండల మీద నుండి నేను వాళ్లను
చూస్తున్నాను.
వాళ్లు ఒంటరి జనంగా ఉన్నారు;[h]
వాళ్లు తమను తాము ఒక జనంగా
ఎంచుకోరు.[i]
10 యాకోబు ధూళి కణాల్ని ఎవరు లెక్క
పెట్టగలరు?[j]
ఇశ్రాయేలు నాలుగో భాగాన్నైనా ఎవరు
లెక్కించగలరు?

**23వ అధ్యా.**
a సం 23:13, 14; సం 23:28-30
b సం 22:20
c సం 22:35
d సం 23:18; సం 24:3
e ఆది 10:22; సం 22:5; ద్వితీ 23:3, 4
f సం 22:6
g సం 22:12
h 1రా 8:53
i నిర్గ 33:16
j ఆది 13:14, 16; ఆది 22:17; నిర్గ 1:7

**2వ వరుస**
a సం 24:10; యెహో 24:10; నెహె 13:1, 2
b సం 22:38; సం 24:13
c సం 22:11
d ద్వితీ 34:1
e సం 22:41; సం 23:1; సం 23:28, 29
f సం 22:35; సం 23:5
g సం 23:7; సం 24:3
h కీర్త 89:35; తీతు 1:2
i 1స 15:29
j యెహ 14:24; యెష 46:10; మీకా 7:20

నీతిమంతులకు వచ్చే మరణం నాకు
రావాలి,
నా చివరిదశ వాళ్ల చివరిదశలా ఉండాలి.”

11 అప్పుడు బాలాకు బిలాముతో ఇలా
అన్నాడు: “నువ్వు నాకు చేసిందేంటి? నా శత్రు
వుల్ని శపించమని నిన్ను తీసుకొస్తే, నువ్వేమో
వాళ్లను దీవించావు.”[a] 12 దానికి బిలాము,
“యెహోవా నా నోట ఏం ఉంచితే అదే నేను
చెప్పాలి కదా” అన్నాడు.[b]

13 బాలాకు అతనితో ఇలా అన్నాడు:
“దయచేసి నాతో రా, వాళ్లు నీకు కనిపించే
ఇంకో చోటికి నిన్ను తీసుకెళ్తాను; అక్కడి నుండి
చూస్తే వాళ్లందరూ కనిపించరు, వాళ్లలో కొంత
మందే కనిపిస్తారు. నా కోసం అక్కడి నుండి
నువ్వు వాళ్లను శపించు.”[c] 14 కాబట్టి అతను
బిలామును సోఫీము మైదానంలో పిస్గా మీదికి
తీసుకెళ్లి,[d] అక్కడ ఏడు బలిపీఠాలు కట్టించి,
ఒక్కో దాని మీద ఒక ఎద్దును, ఒక పొట్టేలును
అర్పించాడు.[e] 15 అప్పుడు బిలాము బాలా
కుతో ఇలా అన్నాడు: “నేను అక్కడికెళ్లి దేవునితో
మాట్లాడి తిరిగొచ్చే వరకు నువ్వు ఇక్కడే నీ దహ
నబలి దగ్గర ఉండు.” 16 తర్వాత యెహోవా
బిలాముకు ప్రత్యక్షమై, తన మాటను అతని నోట
ఉంచి,[f] “నువ్వు బాలాకు దగ్గరికి తిరిగెళ్లి ఇలా
చెప్పాలి” అన్నాడు. 17 కాబట్టి బిలాము తిరి
గెళ్లి బాలాకు తన దహనబలి దగ్గర వేచివుం
డడం, మోయాబు అధికారులందరూ అతనితో
పాటే ఉండడం చూశాడు. బాలాకు, “యెహోవా
ఏం చెప్పాడు?” అని అతన్ని అడిగాడు.
18 అప్పుడు బిలాము కావ్యరూపంలో ఇలా
అన్నాడు:[g]

“బాలాకూ, లేచి విను.
సిప్పోరు కుమారుడా, నా మాట విను.
19 దేవుడు మనుషుల్లా అబద్ధాలు చెప్పడు,[h]
మనసు మార్చుకోవడానికి* ఆయన
మనిషి కాడు.[i]
ఆయన ఏమైనా చెప్తే, దాన్ని చేయకుండా
ఉంటాడా?
ఏదైనా మాటిస్తే, దాన్ని నెరవేర్చకుండా
ఉంటాడా?[j]

23:19 *లేదా “విచారపడడానికి.”

**20** ఇదిగో! దీవించడానికే నేను వచ్చాను;
ఆయన దీవించేశాడు,[a] నేను దాన్ని
మార్చలేను.[b]
**21** యాకోబుకు వ్యతిరేకమైన ఏ ఇంద్రజాల
శక్తినీ ఆయన సహించడు,
ఇశ్రాయేలు మీదికి ఆయన ఏ కష్టాన్నీ
రానివ్వడు.
అతని దేవుడైన యెహోవా వాళ్లకు
తోడుగా ఉన్నాడు,[c]
వాళ్ల మధ్య ఆయన రాజుగా స్తుతించబడు
తున్నాడు.
**22** దేవుడే వాళ్లను ఐగుప్తు నుండి బయటికి
తీసుకొస్తున్నాడు.[d]
ఆయన వాళ్లకు అడవి ఎద్దు కొమ్ముల
లాంటివాడు.[e]
**23** యాకోబుకు వ్యతిరేకమైన శకునాలు
ఏవీ లేవు,[f]
ఇశ్రాయేలుకు వ్యతిరేకమైన సోదె అంటూ
ఏదీ లేదు.[g]
ఈ సమయంలో యాకోబు గురించి,
ఇశ్రాయేలు గురించి ఇలా చెప్పొచ్చు:
‘దేవుడు చేసిన గొప్ప కార్యాన్ని
చూడండి!’
**24** ఇదిగో ఈ ప్రజలు సింహంలా లేస్తారు,
సింహంలా వాళ్లు పైకి లేస్తారు.[h]
వేటాడిన జంతువును తినేవరకు,
చంపబడినవాటి రక్తం తాగేవరకు అది
పడుకోదు.”

**25** అప్పుడు బాలాకు బిలాముతో ఇలా
అన్నాడు: “నువ్వు అతన్ని శపించలేకపోతే సరే,
అలాంటప్పుడు నువ్వు అతన్ని దీవించకూడదు
కూడా.” **26** దానికి బిలాము ఇలా జవా
బిచ్చాడు: “‘యెహోవా చెప్పిందంతా నేను
చేస్తాను’ అని నేను నీతో అనలేదా?”[i]

**27** అప్పుడు బాలాకు బిలాముతో ఇలా
అన్నాడు: “దయచేసి నాతో రా, నేను నిన్ను
ఇంకో చోటికి తీసుకెళ్తాను. అక్కడి నుండి
నువ్వు నా కోసం వాళ్లను శపించడం బహుశా
సత్యదేవుని దృష్టికి సరైనదిగా ఉంటుందేమో.”[j]
**28** కాబట్టి బాలాకు బిలామును పెయోరు మీదికి
తీసుకెళ్లాడు, అక్కడి నుండి చూస్తే యెషీ
మోను*[a] కనిపిస్తుంది. **29** తర్వాత బిలాము
బాలాకుతో, “ఈ స్థలంలో ఏడు బలిపీఠాలు కట్టి,
నా కోసం ఏడు ఎద్దుల్ని, ఏడు పొట్టేళ్లను సిద్ధం
చేయి” అన్నాడు.[b] **30** బాలాకు బిలాము చెప్పి
నట్టే చేశాడు; అతను ఒక్కో బలిపీఠం మీద ఒక
ఎద్దును, ఒక పొట్టేలును అర్పించాడు.

**24** ఇశ్రాయేలును దీవించడం యెహో
వాకు నచ్చిందని* బిలాము గ్రహించి
నప్పుడు అతను మళ్లీ శకునాలు చూడడానికి
వెళ్లలేదు,[c] బదులుగా అతను ఎడారి వైపు తన
ముఖం తిప్పుకున్నాడు. **2** బిలాము తల ఎత్తి,
ఇశ్రాయేలీయులు తమతమ గోత్రాల ప్రకారం
డేరాలు వేసుకొని నివసించడం[d] చూసినప్పుడు,
దేవుని పవిత్రశక్తి అతని మీదికి వచ్చింది.[e]
**3** అప్పుడతను కావ్యరూపంలో ఇలా అన్నాడు:[f]
“బెయోరు కుమారుడైన బిలాము ఇలా
అంటున్నాడు,
తన కళ్లు తెరవబడిన వ్యక్తి ఇలా
అంటున్నాడు,
**4** దేవుని మాటలు వింటున్న వ్యక్తి,
సర్వశక్తిమంతుడి దర్శనం చూసిన వ్యక్తి,
కళ్లు తెరవబడి సాష్టాంగపడిన వ్యక్తి
ఇలా అంటున్నాడు:[g]
**5** యాకోబూ, నీ డేరాలు ఎంత అందంగా
ఉన్నాయి!
ఇశ్రాయేలూ, నీ నివాసాలు ఎంత చక్కగా
ఉన్నాయి![h]
**6** లోయల్లా* అవి చాలాదూరం
విస్తరించాయి,[i]
నది పక్కన తోటల్లా,
యెహోవా నాటిన అగరు మొక్కల్లా,
నీళ్ల పక్కన ఉన్న దేవదారు చెట్లలా అవి
చాలాదూరం విస్తరించాయి.
**7** అతని రెండు పాత్రల్లో నుండి నీళ్ల చుక్కలు
పడుతూ ఉంటాయి,

23:28 *లేదా “ఎడారి; ఎండిన ప్రదేశం” అయ్యుం
టుంది. 24:1 *అక్ష., “దృష్టికి మంచిదిగా ఉందని.”
24:6 *లేదా “వాగుల్లా.”

**23వ అధ్యా.**
a ఆది 12:1, 2; ఆది 22:15, 17; సం 22:12
b సం 22:18
c నిర్గ 13:21; నిర్గ 23:20; నిర్గ 29:45; యెష 8:10
d నిర్గ 20:2
e సం 24:8
f ఆది 12:1, 3
g సం 22:7
h సం 24:9
i సం 22:38; సం 23:12
j సం 23:13

**2వ వరుస**
a సం 21:20
b సం 22:41; సం 23:1, 14

**24వ అధ్యా.**
c సం 23:3, 15; సం 23:23
d సం 2:2; సం 23:9
e 1స 19:20
f సం 23:7, 18
g సం 24:16
h సం 1:52; సం 2:2
i సం 22:11

అతని విత్తనం* విస్తారమైన జలాల పక్కన
విత్తబడుతుంది.[a]
అతని రాజు[b] కూడా అగగు కన్నా
గొప్పవాడిగా ఉంటాడు,[c]
అతని రాజ్యం హెచ్చించబడుతుంది.[d]
8 దేవుడే వాళ్లను ఐగుప్తు నుండి బయటికి
తీసుకొస్తున్నాడు;
ఆయన వాళ్లకు అడవి ఎద్దు కొమ్ముల
లాంటివాడు.
దేశాల్ని, తన శత్రువుల్ని అతను
దహించేస్తాడు,[e]
వాళ్ల ఎముకల్ని కొరుకుతాడు,
తన బాణాలతో వాళ్లను
చెదరగొడతాడు.
9 అతను పొంచివున్నాడు, సింహంలా
పడుకొని ఉన్నాడు,
అతను సింహం లాంటివాడు,
అతన్ని లేపే సాహసం ఎవరు
చేయగలరు?
నిన్ను దీవించేవాళ్లు దీవించబడతారు,
నిన్ను శపించేవాళ్లు శపించబడతారు."[f]

10 అప్పుడు బాలాకుకు బిలాము మీద పిచ్చి
కోపం వచ్చింది. బాలాకు కోపంతో తన చేతులు
చరుచుకొని బిలాముతో ఇలా అన్నాడు: "నా
శత్రువుల్ని శపించమని నేను నిన్ను పిలిపిం
చాను,[g] నువ్వేమో ఈ మూడుసార్లు వాళ్లను
దీవించావు. 11 నువ్వు వెంటనే ఇంటికి
వెళ్లిపో. నేను నిన్ను గొప్పగా సన్మానించాలని
అనుకున్నాను,[h] కానీ ఇదిగో! యెహోవా అది
నీకు దక్కకుండా చేశాడు."

12 బిలాము బాలాకుతో ఇలా అన్నాడు:
"నువ్వు పంపిన సందేశకులతో నేను ఇలా చెప్ప
లేదా? 13 'బాలాకు తన ఇంటిని వెండిబం
గారాలతో నింపి ఇచ్చినా, యెహోవా ఆదే
శాన్ని మీరి నా అంతట నేను ఏమీ చేయలేను;
అది మంచే గానీ, చెడే గానీ. యెహోవా నాకు
ఏం చెప్తే నేను అదే చెప్తాను.'[i] 14 ఇప్పుడు
నేను నా ప్రజల దగ్గరికి వెళ్లిపోతున్నాను. అయితే
రానున్న రోజుల్లో* ఈ ప్రజలు నీ ప్రజలకు
ఏం చేస్తారో నీకు చెప్తాను." 15 అప్పుడతను
కావ్యరూపంలో ఇలా అన్నాడు:[a]

"బెయోరు కుమారుడైన బిలాము
ఇలా అంటున్నాడు,
తన కళ్లు తెరవబడిన వ్యక్తి
ఇలా అంటున్నాడు,[b]
16 దేవుని మాటలు వింటున్న వ్యక్తి,
సర్వోన్నతుడి గురించిన జ్ఞానం
ఉన్న వ్యక్తి,
తన కళ్లు తెరవబడి సాష్టాంగపడుతు
న్నప్పుడు
సర్వశక్తిమంతుడి దర్శనం చూసిన వ్యక్తి
ఇలా అంటున్నాడు:
17 నేను అతన్ని చూస్తాను, కానీ
ఇప్పుడు కాదు;
నేను అతన్ని చూస్తాను, కానీ
వెంటనే కాదు.
యాకోబులో నుండి ఒక నక్షత్రం[c]
బయల్దేరుతుంది,
ఇశ్రాయేలులో నుండి రాజదండం[d]
పైకి లేస్తుంది.[e]
అతను మోయాబు నుదురును* పగలగొ
డతాడు,[f]
అల్లరిమూక పుత్రుల్ని చితగ్గొడతాడు.
18 ఇశ్రాయేలు తన పరాక్రమాన్ని
చూపిస్తున్నప్పుడు
ఎదోము స్వాధీనం
చేసుకోబడుతుంది,[g]
అవును, శేయీరు[h] తన శత్రువుల స్వాధీ
నమౌతుంది.[i]
19 యాకోబు నుండి వచ్చిన ఒక వ్యక్తి
జయిస్తూ వెళ్తాడు,[j]
ఆ నగర నాశనాన్ని తప్పించుకునే ప్రతీ
ఒక్కర్ని అతను చంపేస్తాడు."

20 అమాలేకును చూసినప్పుడు అతను కావ్య
రూపంలో ఇంకా ఇలా అన్నాడు:
"అమాలేకు మొదటి జనం,[k]
అయితే చివరికి అతను
నాశనమౌతాడు."[l]

**24వ అధ్యా.**
a ద్వితీ 8:7
b ఆది 49:10; కీర్త 2:6; యోహా 1:49
c సం 24:20
d 1ది 14:2; దాని 2:44; ప్రక 11:15
e నిర్గ 23:27; ద్వితీ 9:5
f ఆది 12:1-3; ఆది 27:29
g సం 22:10, 11; సం 23:11; నెహె 13:1, 2
h సం 22:16, 17
i సం 22:18, 38

**2వ వరుస**
a సం 23:7
b సం 24:3, 4
c ప్రక 22:16
d కీర్త 110:2; హెబ్రీ 1:8
e 2స 7:16, 17; యెష 9:7
f 2స 8:2; 1ది 18:2; కీర్త 108:9
g ఆది 27:37; 2స 8:14; ఆమో 9:11, 12
h ఆది 36:8; యెహో 24:4
i 1ది 4:42, 43; యెహె 25:14
j ఆది 49:10; కీర్త 2:9; కీర్త 72:11; ప్రక 6:2; ప్రక 19:15
k నిర్గ 17:8, 14
l ద్వితీ 25:19; 1స 15:3; 1ది 4:43

24:7 *లేదా "సంతానం." 24:14 *లేదా "రోజుల చివర్లో."

24:17 *లేదా "కణతల్ని."

21 కేనీయుల్ని[a] చూసినప్పుడు అతను కావ్య
రూపంలో ఇంకా ఇలా అన్నాడు:

"నీ నివాస స్థలం సురక్షితంగా ఉంది,
అది కొండ పైనున్న
గూడులా ఉంది.
22 అయితే కేయీను* కాల్చివేయబడతాడు.
అష్షూరు నిన్ను ఖైదీగా తీసుకెళ్లడానికి
ఇంకెంతకాలం?"

23 అతను కావ్యరూపంలో ఇంకా ఇలా
అన్నాడు:

"అయ్యో! దేవుడు అలా చేసినప్పుడు
ఎవరు తప్పించుకుంటారు?
24 కిత్తీము[b] తీరం నుండి
ఓడలు వస్తాయి,
అవి అష్షూరును[c] బాధిస్తాయి,
ఏబెరును బాధిస్తాయి.
అయితే అతను కూడా పూర్తిగా నాశన
మౌతాడు."

25 తర్వాత బిలాము[d] లేచి తన చోటికి తిరి
గెళ్లిపోయాడు. బాలాకు కూడా తన దారిన వెళ్లి
పోయాడు.

**25** ఇశ్రాయేలీయులు షిత్తీములో[e] నివ
సిస్తున్నప్పుడు ప్రజలు మోయాబు
స్త్రీలతో లైంగిక పాపం చేయడం మొదలు
పెట్టారు.[f] 2 ఆ స్త్రీలు తమ దేవుళ్లకు బలులు
అర్పిస్తున్నప్పుడు వాళ్లను ఆహ్వానించారు;[g]
దాంతో ప్రజలు వాటిని తిని, వాళ్ల దేవుళ్లకు వంగి
నమస్కరించడం మొదలుపెట్టారు.[h] 3 అలా
ఇశ్రాయేలీయులు వాళ్లతో చేరి పెయోరులోని
బయలును పూజించారు,[i] అప్పుడు యెహోవాకు
ఇశ్రాయేలీయుల మీద చాలా కోపం వచ్చింది.
4 కాబట్టి యెహోవా మోషేతో ఇలా అన్నాడు:
"ఈ ప్రజల నాయకులందర్నీ* తీసుకొని పట్టప
గలే యెహోవా ముందు వేలాడదీయి, అప్పుడు
మండుతున్న యెహోవా కోపం ఇశ్రాయేలీయుల
మీది నుండి పక్కకు మళ్లుతుంది." 5 దాంతో
మోషే ఇశ్రాయేలు న్యాయమూర్తులతో[j] ఇలా
అన్నాడు: "మీలో ప్రతీ ఒక్కరు పెయోరులోని
బయలు పూజలో పాల్గొన్న మీ మనుషుల్ని
చంపేయాలి."[a]

6 సరిగ్గా అప్పుడే, ప్రజలు ప్రత్యక్ష గుడారపు
ప్రవేశ ద్వారం దగ్గర ఏడుస్తుండగా, ఒక ఇశ్రా
యేలీయుడు మోషే కళ్లముందు, ఇశ్రాయేలీయు
లందరి కళ్లముందు ఒక మిద్యాను స్త్రీని[b] తన
సహోదరుల దగ్గరికి తీసుకొచ్చాడు. 7 ఎలి
యాజరు కుమారుడూ, యాజకుడైన అహ
రోను మనవడూ అయిన ఫీనెహాసు[c] అది చూసి
నప్పుడు, వెంటనే సమాజం మధ్య నుండి లేచి
తన చేతిలో ఈటె* తీసుకున్నాడు. 8 తర్వాత
అతను ఆ ఇశ్రాయేలీయుడి వెంట ఆ డేరాలోకి
వెళ్లి ఆ స్త్రీ కడుపులో గుండా వాళ్లిద్దర్నీ పొడి
చాడు. దాంతో ఇశ్రాయేలీయుల మీదికి వచ్చిన
తెగులు ఆగిపోయింది.[d] 9 ఆ తెగులు వల్ల
మొత్తం 24,000 మంది చనిపోయారు.[e]

10 అప్పుడు యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: 11 "ఎలియాజరు కుమారుడూ,
యాజకుడైన అహరోను మనవడూ అయిన
ఫీనెహాసు[f] ఇశ్రాయేలీయుల మధ్య నా విష
యంలో ఎలాంటి నమ్మకద్రోహ ప్రవర్తననూ
సహించలేదు; అలా అతను ఇశ్రాయేలీయుల
మీది నుండి నా ఉగ్రతను పక్కకు మళ్లిం
చాడు.[g] కాబట్టి, నేను సంపూర్ణ భక్తిని కోరు
కునే దేవుణ్ణి అయినప్పటికీ వాళ్లను పూర్తిగా
తుడిచిపెట్టలేదు.[h] 12 అందుకే నువ్వు అత
నితో ఇలా చెప్పాలి: 'నేను అతనితో నా శాంతి
ఒప్పందం చేస్తున్నాను. 13 ఈ ఒప్పందం
ప్రకారం, యాజకత్వం ఎప్పటికీ అతనికి, అతని
తర్వాత అతని సంతానానికి చెందుతుంది.[i] ఎందు
కంటే, అతను తన దేవుని విషయంలో ఎలాంటి
నమ్మకద్రోహ ప్రవర్తననూ సహించలేదు;[j] అలాగే
ఇశ్రాయేలు ప్రజల కోసం అతను ప్రాయశ్చిత్తం
చేశాడు.'"

14 ఆ మిద్యాను స్త్రీతో పాటు చంప
బడిన ఇశ్రాయేలీయుడి పేరు జిమ్రీ, అతను
సాలూ కుమారుడు; అతను షిమ్యోనీయుల
పూర్వీకుల కుటుంబాల్లో ఒకదానికి ప్రధా
నుడు. 15 చంపబడిన ఆ మిద్యాను స్త్రీ పేరు
కొజ్బీ, ఆమె సూరు[k] కూతురు; ఇతను మిద్యా

**24వ అధ్యా.**
a ఆది 15:18, 19; న్యా 1:16
b ఆది 10:2, 4; యెష 27:6
c నహూ 3:18
d సం 31:7, 8

**25వ అధ్యా.**
e యెహో 2:1; మీకా 6:5
f సం 31:16; 1కొ 10:8; ప్రక 2:14
g నిర్గ 34:15; 1కొ 10:20
h నిర్గ 20:5
i ద్వితీ 4:3; యెహో 22:17; కీర్త 106:28, 29; హోషే 9:10
j నిర్గ 18:21

**2వ వరుస**
a నిర్గ 32:25, 27; ద్వితీ 13:6-9
b సం 25:14, 15
c నిర్గ 6:25; యెహో 22:30
d కీర్త 106:30
e సం 25:4; ద్వితీ 4:3; 1కొ 10:8
f సం 25:7
g కీర్త 106:30, 31
h నిర్గ 20:5; నిర్గ 34:14; ద్వితీ 4:24
i 1ది 6:4; ఎజ్రా 7:1, 5; ఎజ్రా 8:1, 2
j 1రా 19:10
k సం 31:7, 8; యెహో 13:21

24:22 *లేదా "కేనీయులు." 25:4 *అక్ష., "పెద్ద
లందర్నీ."

25:7 *లేదా "బల్లెం."

నీయుల[a] పూర్వీకుల కుటుంబాల్లో ఒకదానికి
నాయకుడు.

16 తర్వాత యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: 17 "మీరు మిద్యానీయుల మీద
దాడిచేసి వాళ్లను చంపేయండి.[b] 18 ఎందు
కంటే, పెయోరు విషయంలో[c] వాళ్లు మీతో
కుయుక్తితో వ్యవహరించి, మీరు పాపం
చేసేలా ప్రలోభపెట్టి మీ మీదికి విపత్తు రప్పిం
చారు; పెయోరు విషయంలో మీ మీదికి తెగులు
వచ్చిన రోజు[d] చంపబడిన మిద్యాను ప్రధానుడి
కూతురు కొజ్బీ[e] ద్వారా కూడా పాపం చేసేలా
వాళ్లు మిమ్మల్ని ప్రలోభపెట్టారు."

**26** తెగులు తర్వాత[f] యెహోవా మోషేతో,
అలాగే యాజకుడైన అహరోను
కుమారుడు ఎలియాజరుతో ఇలా అన్నాడు:
2 "నువ్వు ఇశ్రాయేలీయుల సమాజమంత
టిలో వాళ్లవాళ్ల పూర్వీకుల కుటుంబాల్ని బట్టి
20 ఏళ్లు, అంతకన్నా ఎక్కువ వయసున్న వాళ్ల
జనాభా లెక్క సేకరించు; ఇశ్రాయేలు సైన్యంలో
సేవ చేయగలిగే వాళ్లందర్నీ లెక్కపెట్టు."[g]
3 కాబట్టి మోషే, యాజకుడైన ఎలియాజరు
యెరికో[h] దగ్గర యొర్దాను తీరాన ఉన్న
మోయాబు ఎడారి మైదానాల్లో[i] ప్రజలతో ఇలా
అన్నారు: 4 "యెహోవా మోషేకు ఆజ్ఞాపిం
చినట్టే మీరు 20 ఏళ్లు, అంతకన్నా ఎక్కువ
వయసున్న వాళ్లందరి జనాభా లెక్క సేక
రించండి."[j]

ఐగుప్తు దేశం నుండి బయటికి వచ్చిన
ఇశ్రాయేలు కుమారులు ఎవరంటే: 5 ఇశ్రా
యేలు మొదటి కుమారుడు రూబేను.[k] రూబేను
వంశస్థులు[l] వీళ్లు: హనోకు నుండి వచ్చిన హనో
కీయులు; పల్లు నుండి వచ్చిన పల్లువీయులు;
6 హెస్రోను నుండి వచ్చిన హెస్రోనీయులు;
కర్మీ నుండి వచ్చిన కర్మీయులు. 7 వీళ్లు
రూబేను వంశస్థులు, వీళ్లలో పేరు నమోదైనవాళ్ల
సంఖ్య 43,730.[m]

8 పల్లు కుమారుడు ఏలీయాబు. 9 ఏలీ
యాబు కుమారులు వీళ్లు: నెమూయేలు,
దాతాను, అబీరాము. ఈ దాతాను, అబీరాములు
సమాజంలో ఎంచుకోబడినవాళ్లు; కోరహు
గుంపు యెహోవా మీద తిరగబడినప్పుడు[n]
వాళ్లతో కలిసి మోషే, అహరోనులకు ఎదురు
తిరిగింది వీళ్లే.

10 అప్పుడు భూమి నోరు తెరిచి వాళ్లను
మింగేసింది. అయితే కోరహు మాత్రం, అగ్ని
దిగివచ్చి 250 మందిని దహించేసినప్పుడు
తన మద్దతుదారులతో పాటు చనిపోయాడు.[a]
వాళ్లు ఒకహెచ్చరికగా ఉన్నారు.[b] 11 అయితే
కోరహు కుమారులు చనిపోలేదు.[c]

12 వాళ్లవాళ్ల కుటుంబాల ప్రకారం షిమ్యోను
వంశస్థులు[d] వీళ్లు: నెమూయేలు నుండి వచ్చిన
నెమూయేలీయులు; యామీను నుండి వచ్చిన
యామీనీయులు; యాకీను నుండి వచ్చిన యాకీ
నీయులు; 13 జెరహు నుండి వచ్చిన జెర
హీయులు; షావూలు నుండి వచ్చిన షావూ
లీయులు. 14 వీళ్లంతా షిమ్యోను వంశస్థులు,
వీళ్ల సంఖ్య 22,200.[e]

15 వాళ్లవాళ్ల కుటుంబాల ప్రకారం గాదు
వంశస్థులు[f] వీళ్లు: సెపోను నుండి వచ్చిన సెపోనీ
యులు; హగ్గీ నుండి వచ్చిన హగ్గీయులు; షూనీ
నుండి వచ్చిన షూనీయులు; 16 ఓజని నుండి
వచ్చిన ఓజనీయులు; ఏరీ నుండి వచ్చిన ఏరీ
యులు; 17 ఆరోదు నుండి వచ్చిన ఆరోదీ
యులు; అరేలీ నుండి వచ్చిన అరేలీయులు.
18 ఇవి గాదు వంశస్థుల కుటుంబాలు, వీళ్లలో
పేరు నమోదైనవాళ్ల సంఖ్య 40,500.[g]

19 యూదా కుమారులు[h] ఏరు, ఓనాను.[i]
అయితే ఏరు, ఓనానులు కనాను దేశంలోనే
చనిపోయారు.[j] 20 వాళ్లవాళ్ల కుటుంబాల
ప్రకారం యూదా వంశస్థులు వీళ్లు: షేలహు[k]
నుండి వచ్చిన షేలహీయులు; పెరెసు[l] నుండి
వచ్చిన పెరెసీయులు; జెరహు[m] నుండి వచ్చిన
జెరహీయులు. 21 పెరెసు కుమారులు వీళ్లు:
ఎస్రోను[n] నుండి వచ్చిన ఎస్రోనీయులు;
హామూలు నుండి వచ్చిన హామూలీయులు.
22 వీళ్లు యూదా కుటుంబాల వాళ్లు, వీళ్లలో
పేరు నమోదైనవాళ్ల సంఖ్య 76,500.[o]

23 వాళ్లవాళ్ల కుటుంబాల ప్రకారం ఇశ్శాఖారు
వంశస్థులు[p] వీళ్లు: తోలా[q] నుండి వచ్చిన తోలా
హీయులు; పువ్వా నుండి వచ్చిన పువ్వీయులు;
24 యాషూబు నుండి వచ్చిన యాషూబీ
యులు; షిమ్రోను నుండి వచ్చిన షిమ్రోనీయులు.

**25వ అధ్యా.**
a 1ది 1:32, 33
b సం 31:1, 2
c సం 25:3; సం 31:16
d సం 25:9
e సం 25:8, 15

**26వ అధ్యా.**
f సం 25:7, 8
g నిర్గ 30:12; నిర్గ 38:26; సం 1:2
h యెహో 6:1
i సం 22:1; సం 33:48
j సం 1:3
k ఆది 29:32
l నిర్గ 6:14
m సం 1:21
n సం 16:5, 19; ద్వితీ 11:6

**2వ వరుస**
a సం 16:32, 35
b సం 16:38; 1కొ 10:10, 11
c నిర్గ 6:24
d ఆది 35:23; నిర్గ 6:15; 1ది 4:24
e సం 1:23
f ఆది 35:26; ఆది 46:16
g సం 1:25
h ఆది 29:35
i ఆది 38:2-4
j ఆది 38:7-10
k ఆది 38:2, 5; ఆది 38:26; 1ది 4:21
l ఆది 38:29; రూతు 4:18; మత్త 1:3
m ఆది 38:30; 1ది 2:4
n రూతు 4:19
o సం 1:27
p ఆది 30:18; ఆది 46:13; 1ది 7:1
q 1ది 7:2

25 వీళ్లు ఇశ్శాఖారు కుటుంబాల వాళ్లు, వీళ్లలో
పేరు నమోదైనవాళ్ల సంఖ్య 64,300.[a]

26 వాళ్లవాళ్ల కుటుంబాల ప్రకారం జెబూ
లూను వంశస్థులు[b] వీళ్లు: సెరెదు నుండి వచ్చిన
సెరెదీయులు; ఏలోను నుండి వచ్చిన ఏలోనీ
యులు; యహలేలు నుండి వచ్చిన యహలే
లీయులు. 27 వీళ్లు జెబూలూను కుటుంబాల
వాళ్లు, వీళ్లలో పేరు నమోదైనవాళ్ల సంఖ్య
60,500.[c]

28 వాళ్లవాళ్ల కుటుంబాల ప్రకారం యోసేపు
కుమారులు[d] వీళ్లు: మనష్షే, ఎఫ్రాయిము.[e]
29 మనష్షే[f] వంశస్థులు వీళ్లు: మాకీరు[g] నుండి
వచ్చిన మాకీరీయులు; మాకీరు గిలాదును
కన్నాడు;[h] గిలాదు నుండి గిలాదీయులు వచ్చారు.
30 గిలాదు వంశస్థులు వీళ్లు: ఈజరు నుండి
వచ్చిన ఈజరీయులు; హెలెకు నుండి వచ్చిన
హెలెకీయులు; 31 అశ్రీయేలు నుండి వచ్చిన
అశ్రీయేలీయులు; షెకెము నుండి వచ్చిన
షెకెమీయులు; 32 షెమీదా నుండి వచ్చిన
షెమీదాయీయులు; హెపెరు నుండి వచ్చిన హెపె
రీయులు. 33 హెపెరు కుమారుడైన సెలో
పెహాదుకు కూతుళ్లు తప్ప కుమారులు లేరు.[i]
అతని కూతుళ్ల పేర్లు ఏమిటంటే: మహలా,
నోయా, హొగ్లా, మిల్కా, తిర్సా. 34 వీళ్లు
మనష్షే కుటుంబాల వాళ్లు, వీళ్లలో పేరు నమోదైన
వాళ్ల సంఖ్య 52,700.[j]

35 వాళ్లవాళ్ల కుటుంబాల ప్రకారం ఎఫ్రా
యిము[k] వంశస్థులు వీళ్లు: షూతలహు[l] నుండి
వచ్చిన షూతలహీయులు; బేకెరు నుండి వచ్చిన
బేకెరీయులు; తహను నుండి వచ్చిన తహ
నీయులు. 36 షూతలహు వంశస్థులు వీళ్లు:
ఏరాను నుండి వచ్చిన ఏరానీయులు.
37 వీళ్లు ఎఫ్రాయిము కుమారుల కుటుం
బాల వాళ్లు, వీళ్లలో పేరు నమోదైనవాళ్ల
సంఖ్య 32,500.[m] వాళ్లవాళ్ల కుటుంబాల ప్రకారం
యోసేపు వంశస్థులు వీళ్లు.

38 వాళ్లవాళ్ల కుటుంబాల ప్రకారం బెన్యా
మీను వంశస్థులు[n] వీళ్లు: బెల[o] నుండి వచ్చిన
బెలీయులు; అష్బేలు నుండి వచ్చిన అష్బేలీ
యులు; అహీరాము నుండి వచ్చిన అహీరా
మీయులు; 39 షూఫాము నుండి వచ్చిన
షూఫామీయులు; హుప్పం నుండి వచ్చిన
హుప్పమీయులు. 40 బెల కుమారులైన
ఆర్దు, నయమాను[a] వంశస్థులు వీళ్లు: ఆర్దు నుండి
వచ్చిన ఆర్దీయులు; నయమాను నుండి వచ్చిన
నయమానీయులు. 41 వాళ్లవాళ్ల కుటుంబాల
ప్రకారం బెన్యామీను వంశస్థులు వీళ్లు, వీళ్లలో
పేరు నమోదైనవాళ్ల సంఖ్య 45,600.[b]

42 వాళ్లవాళ్ల కుటుంబాల ప్రకారం దాను
వంశస్థులు[c] వీళ్లు: షూహాము నుండి వచ్చిన
షూహామీయులు. వాళ్లవాళ్ల కుటుంబాల ప్రకారం
దాను కుటుంబాల వాళ్లు వీళ్లు. 43 షూహాము
కుటుంబాలన్నిట్లో పేరు నమోదైనవాళ్ల సంఖ్య
64,400.[d]

44 వాళ్లవాళ్ల కుటుంబాల ప్రకారం ఆషేరు
వంశస్థులు[e] వీళ్లు: ఇమ్నా నుండి వచ్చిన
ఇమ్నీయులు; ఇష్వీ నుండి వచ్చిన ఇష్వీ
యులు; బెరీయా నుండి వచ్చిన బెరీయులు.
45 బెరీయా వంశంవాళ్లు వీళ్లు: హెబెరు నుండి
వచ్చిన హెబెరీయులు; మల్కీయేలు నుండి వచ్చిన
మల్కీయేలీయులు. 46 ఆషేరు కూతురి పేరు
శెరహు. 47 వీళ్లు ఆషేరు వంశస్థుల కుటుం
బాల వాళ్లు, వీళ్లలో పేరు నమోదైనవాళ్ల సంఖ్య
53,400.[f]

48 వాళ్లవాళ్ల కుటుంబాల ప్రకారం నఫ్తాలి
వంశస్థులు[g] వీళ్లు: యహసేలు నుండి వచ్చిన
యహసేలీయులు; గూనీ నుండి వచ్చిన గూనీ
యులు; 49 యేసెరు నుండి వచ్చిన యేసెరీ
యులు; షిల్లేము నుండి వచ్చిన షిల్లేమీయులు.
50 వాళ్లవాళ్ల కుటుంబాల ప్రకారం నఫ్తాలి
కుటుంబాల వాళ్లు వీళ్లు. వీళ్లలో పేరు నమోదైన
వాళ్ల సంఖ్య 45,400.[h]

51 ఇశ్రాయేలీయుల్లో పేరు నమోదైనవాళ్ల
మొత్తం సంఖ్య 6,01,730.[i]

52 తర్వాత యెహోవా మోషేకు ఇలా
చెప్పాడు: 53 "ఈ పేర్ల జాబితా ప్రకారం*
వీళ్లకు నువ్వు దేశాన్ని స్వాస్థ్యంగా పంచి ఇవ్వాలి.[j]
54 పెద్ద గుంపులకు ఎక్కువ స్వాస్థ్యం ఇవ్వాలి,
చిన్న గుంపులకు తక్కువ స్వాస్థ్యం ఇవ్వాలి. ఒక్కో

**26వ అధ్యా.**
a సం 1:29
b ఆది 30:20
c సం 1:31
d ఆది 30:24; ఆది 46:20
e ఆది 41:52
f ఆది 41:51
g ఆది 50:23; ద్వితీ 3:15; 1ది 7:14
h యెహో 17:1
i సం 27:7; 1ది 7:15
j సం 1:35
k ఆది 41:52
l 1ది 7:20
m సం 1:33; యెహో 17:17
n ఆది 35:24; ఆది 46:21; 1ది 8:1
o 1ది 7:6

**2వ వరుస**
a 1ది 8:3, 4
b సం 1:37
c ఆది 30:6
d సం 1:39
e ఆది 30:13; ఆది 46:17; 1ది 7:30
f సం 1:41
g ఆది 30:8; 1ది 7:13
h సం 1:43
i నిర్గ 38:26; సం 1:46, 49; సం 14:29
j యెహో 11:23; యెహో 14:1

26:53 *లేదా "జాబితాలో ఉన్న పేర్ల సంఖ్యకు తగి
నట్టు."

గుంపుకు వచ్చే స్వాస్థ్యం, దానిలో పేరు నమోదైన
వాళ్ల సంఖ్యకు తగినట్టు ఉండాలి. **55** అయితే
భూమిని చీట్లు* వేసి పంచాలి.[a] వాళ్లవాళ్ల పూర్వీ
కుల గోత్రాల పేర్ల ప్రకారం వాళ్లకు స్వాస్థ్యాన్ని
ఇవ్వాలి. **56** ఒక్కో స్వాస్థ్యాన్ని చీట్లు వేసి
నిర్ణయించాలి; ఒక గుంపు ఎంత పెద్దది లేదా
ఎంత చిన్నది అనేదాన్ని బట్టి భూమిని పంచి
ఇవ్వాలి.”

**57** వాళ్లవాళ్ల కుటుంబాల ప్రకారం లేవీ
యుల్లో పేరు నమోదైనవాళ్లు వీళ్లు: గెర్షోను నుండి
వచ్చిన గెర్షోనీయులు; కహాతు[b] నుండి వచ్చిన
కహాతీయులు; మెరారి నుండి వచ్చిన మెరా
రీయులు. **58** వీళ్లు లేవీయుల కుటుంబాల
వాళ్లు: లిబ్నీయులు,[c] హెబ్రోనీయులు,[d] మహలీ
యులు,[e] మూషీయులు,[f] కోరహీయులు.[g]

కహాతు అమ్రామును కన్నాడు.[h]
**59** అమ్రాము భార్య పేరు యోకెబెదు,[i] ఆమె
లేవి కూతురు; లేవి భార్య ఐగుప్తులో ఆమెను
కన్నది. యోకెబెదు అమ్రాముకు అహరోనును,
మోషేను, వాళ్ల సహోదరి మిర్యామును కన్నది.[j]
**60** అహరోనుకు నాదాబు, అబీహు, ఎలి
యాజరు, ఈతామారు పుట్టారు.[k] **61** అయితే
నాదాబు, అబీహులు యెహోవా ఆజ్ఞాపించని వేరే
అగ్నితో ధూపం వేయడం వల్ల ఆయన ముందు
చనిపోయారు.[l]

**62** వాళ్లలో ఒక నెల, అంతకన్నా ఎక్కువ
వయసు ఉండి పేరు నమోదైన మగవాళ్లం
దరి సంఖ్య 23,000.[m] వీళ్లకు ఇశ్రాయేలీయుల
మధ్య ఎలాంటి స్వాస్థ్యం ఇవ్వబడదు[n] కాబట్టి
వీళ్లను ఇశ్రాయేలీయులతో పాటు నమోదు
చేయలేదు.[o]

**63** యెరికో దగ్గర యొర్దాను తీరాన ఉన్న
మోయాబు ఎడారి మైదానాల్లో మోషే, యాజ
కుడైన ఎలియాజరు ఇశ్రాయేలీయుల్ని నమోదు
చేసినప్పుడు తమ పేరు నమోదైనవాళ్లు వీళ్లే.
**64** అయితే సీనాయి ఎడారిలో మోషే, యాజ
కుడైన అహరోను సేకరించిన జనాభా లెక్కలో
పేరు నమోదైన ఇశ్రాయేలీయుల్లో ఒక్కరు కూడా
వీళ్లలో లేరు.[p] **65** ఎందుకంటే, “వీళ్లు ఖచ్చి
తంగా ఎడారిలో చనిపోతారు” అని యెహోవా
వాళ్ల గురించి చెప్పాడు.[a] కాబట్టి యెఫున్నె
కుమారుడైన కాలేబు, నూను కుమారుడైన
యెహోషువ తప్ప వాళ్లలో ఒక్కరు కూడా
మిగల్లేదు.[b]

**27** తర్వాత యోసేపు కుమారుడైన మనష్షే
కుటుంబాల్లో నుండి సెలోపెహాదు
కూతుళ్లు[c] మహలా, నోయా, హొగ్లా, మిల్కా,
తిర్సా వచ్చారు. ఈ సెలోపెహాదు హెపెరు కుమా
రుడు, హెపెరు గిలాదు కుమారుడు, గిలాదు
మాకీరు కుమారుడు, మాకీరు మనష్షే కుమా
రుడు. **2** సెలోపెహాదు కూతుళ్లు ప్రత్యక్ష గుడా
రపు ప్రవేశ ద్వారం దగ్గర మోషే ముందు,
యాజకుడైన ఎలియాజరు ముందు, ప్రధా
నుల[d] ముందు, సమాజమంతటి ముందు నిల
బడి ఇలా అన్నారు: **3** “మా నాన్న ఎడా
రిలో చనిపోయాడు. యెహోవాకు వ్యతిరేకంగా
ఒక్కటైన కోరహు మద్దతుదారుల[e] గుంపులో
అతను లేడు. అతను తన సొంత పాపం వల్లే చని
పోయాడు; అయితే అతనికి కుమారులు లేరు.
**4** అతనికి కుమారులు లేనంత మాత్రాన మా
నాన్న పేరు అతని కుటుంబంలో నుండి చెరిగి
పోవాలా? మా నాన్న సహోదరుల మధ్య మాకు
స్వాస్థ్యం ఇవ్వండి.” **5** మోషే ఆ వివాదాన్ని
యెహోవా ముందు పెట్టాడు.[f]

**6** అప్పుడు యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: **7** “సెలోపెహాదు కూతుళ్లు అడి
గింది సరైనదే. నువ్వు ఖచ్చితంగా వాళ్ల నాన్న
సహోదరుల మధ్య వాళ్లకు స్వాస్థ్యాన్ని వార
సత్వంగా ఇచ్చి, వాళ్ల నాన్న స్వాస్థ్యాన్ని వాళ్ల
పేరు మీదికి మార్చాలి.[g] **8** నువ్వు ఇశ్రాయేలీ
యులకు ఇలా చెప్పు: ‘ఒక వ్యక్తి కుమారులు
లేకుండా చనిపోతే, అతని స్వాస్థ్యాన్ని అతని
కూతుళ్లకు వెళ్లేలా చేయాలి. **9** ఒకవేళ అత
నికి కూతుళ్లు కూడా లేకపోతే, అతని స్వాస్థ్యాన్ని
అతని సహోదరులకు ఇవ్వాలి. **10** ఒకవేళ
అతనికి సహోదరులు కూడా లేకపోతే, అతని
స్వాస్థ్యాన్ని వాళ్ల నాన్న సహోదరులకు ఇవ్వాలి.
**11** ఒకవేళ వాళ్ల నాన్నకు కూడా సహోదరులు
లేకపోతే, అతని స్వాస్థ్యాన్ని అతని రక్తసంబంధీ
కుల్లో అందరికన్నా దగ్గరి బంధువుకు ఇవ్వాలి,
అది అతని సొంతమౌతుంది. యెహోవా మోషేకు

26:55 *పదకోశం చూడండి.

**26వ అధ్యా.**
a సం 34:13; యెహో 14:2; యెహో 17:4; యెహో 18:6; సామె 16:33
b సం 3:19
c నిర్గ 6:17; సం 3:18
d సం 3:27
e నిర్గ 6:19; సం 3:33
f సం 3:20; 1ది 23:23
g నిర్గ 6:24
h నిర్గ 6:18; సం 3:19
i నిర్గ 2:1; నిర్గ 6:20
j నిర్గ 15:20; మీకా 6:4
k నిర్గ 6:23; నిర్గ 24:9
l లేవీ 10:1, 2; సం 3:2, 4; 1ది 24:2
m సం 3:39
n సం 18:24; ద్వితీ 10:9; ద్వితీ 14:27; యెహో 14:3
o సం 1:49
p సం 1:2; ద్వితీ 2:14; 1కొ 10:5

**2వ వరుస**
a హెబ్రీ 3:17
b సం 14:29, 30; యెహో 14:14; యెహో 19:49

**27వ అధ్యా.**
c సం 26:33
d నిర్గ 18:25, 26
e సం 14:35; సం 16:1, 2; సం 16:19, 35
f నిర్గ 18:15, 16; నిర్గ 33:11; లేవీ 24:11, 12
g సం 36:2; యెహో 17:3, 4

ఆజ్ఞాపించినట్టే, ఈ న్యాయనిర్ణయం ఇశ్రాయేలీ
యులకు ఒక శాసనంలా పని చేస్తుంది.' "
12 తర్వాత యెహోవా మోషేకు ఇలా
చెప్పాడు: "నువ్వు అబారీములోని ఈ కొండ పైకి
వెళ్లి,[a] నేను ఇశ్రాయేలీయులకు ఇచ్చే దేశాన్ని
చూడు.[b] 13 నువ్వు దాన్ని చూశాక, నీ అన్న
అహరోనులాగే నువ్వు కూడా నీ ప్రజల దగ్గరికి
చేర్చబడతావు.*[c] 14 ఎందుకంటే, సీను ఎడా
రిలో ఇశ్రాయేలు సమాజం నాతో గొడవ పడు
తున్నప్పుడు, ఆ నీళ్ల ద్వారా వాళ్ల ముందు నన్ను
పవిత్రపర్చమనే నా ఆదేశాన్ని మీరు పాటించ
లేదు.[d] (ఇవి సీను ఎడారిలో[e] కాదేషు[f] దగ్గరున్న
మెరీబా నీళ్లు.)"[g]
15 అప్పుడు మోషే యెహోవాతో ఇలా
అన్నాడు: 16 "యెహోవా, అందరికీ ప్రాణం*
ఇచ్చే దేవా, దయచేసి ఈ సమాజం మీద ఒక
మనిషిని నియమించు; 17 అతను అన్ని విష
యాల్లో వాళ్లను నడిపిస్తాడు, వాళ్లు అన్ని
విషయాల్లో అతన్ని అనుసరిస్తారు; దానివల్ల
యెహోవా ప్రజలు కాపరిలేని గొర్రెల్లా అవ్వ
కుండా ఉంటారు." 18 కాబట్టి యెహోవా
మోషేకు ఇలా చెప్పాడు: "నువ్వు నూను
కుమారుడూ, సమర్థుడూ అయిన యెహోషు
వను తీసుకొని, అతని మీద నీ చెయ్యి ఉంచు.[h]
19 తర్వాత నువ్వు యాజకుడైన ఎలియాజరు
ముందు, సమాజమంతటి ముందు అతన్ని నిల
బెట్టి, వాళ్ల కళ్లముందు అతన్ని నాయకుడిగా
నియమించాలి.[i] 20 ఇశ్రాయేలీయుల సమా
జమంతా అతని మాట వినేలా,[j] నీ అధికారంలో*
కొంచెం అతనికి ఇవ్వు.[k] 21 అతను యాజకు
డైన ఎలియాజరు ముందు నిలబడతాడు, ఎలి
యాజరు యెహోవా నిర్ణయం ఏమిటో తెలుసు
కోవడానికి ఊరీము ద్వారా అతని తరఫున
దేవుని దగ్గర విచారణ చేస్తాడు.[l] సమాజమంతా,
అంటే యెహోషువ, అలాగే ఇశ్రాయేలీయులం
దరూ అతని ఆదేశాన్ని పాటిస్తారు."
22 కాబట్టి మోషే యెహోవా తనకు ఆజ్ఞా
పించినట్టే చేశాడు. అతను యెహోషువను తీసు
కొని యాజకుడైన ఎలియాజరు ముందు, సమా
జమంతటి ముందు నిలబెట్టి, 23 అతని మీద
చేతులు ఉంచి, అతన్ని నాయకుడిగా నియమిం
చాడు.[a] మోషే సరిగ్గా యెహోవా తనకు చెప్పి
నట్టే చేశాడు.[b]

28 తర్వాత యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: 2 "నువ్వు ఇశ్రాయేలీ
యులకు ఇలా ఆజ్ఞాపించు: 'మీరు నా అర్పణను,
అంటే నా ఆహారాన్ని తీసుకొచ్చేలా జాగ్రత్తపడాలి.
వాటివాటి నియమిత సమయాల్లో అగ్నితో
అర్పించే అర్పణల్ని నాకు అర్పించాలి,[c] అది నాకు
ఇంపైన# సువాసన.'
3 "నువ్వు వాళ్లకు ఇలా చెప్పు: 'మీరు అగ్నితో
అర్పించే అర్పణగా వీటిని యెహోవా దగ్గరికి తీసు
కురావాలి: ప్రతీరోజు దహనబలిగా అర్పిం
చడం కోసం ఏ లోపంలేని రెండు ఏడాది
మగ గొర్రెపిల్లలు.[d] 4 పొద్దున ఒక మగ గొర్రె
పిల్లను, సంధ్య వెలుగు సమయంలో* ఇంకో
మగ గొర్రెపిల్లను అర్పించాలి.[e] 5 వాటితో
పాటు ధాన్యార్పణగా ఈఫాలో పదోవంతు*
మెత్తని పిండిని హిన్‌లో# నాలుగో వంతు దంచితీ
సిన నూనె కలిపి తీసుకురావాలి.[f] 6 సీనాయి
పర్వతం దగ్గర ఆజ్ఞాపించినట్టు, ఈ దహనబలిని
మీరు ఎప్పుడూ అర్పించాలి.[g] ఇది యెహోవాకు
అగ్నితో అర్పించే అర్పణ, ఇంపైన# సువాసన.
7 దానితోపాటు ఒక్కో మగ గొర్రెపిల్ల కోసం
పానీయార్పణగా హిన్‌లో నాలుగో వంతు మత్తు
పానీయాన్ని తీసుకురావాలి.[h] యెహోవాకు పానీ
యార్పణగా దాన్ని పవిత్ర స్థలంలో పోయాలి.
8 ఇంకో మగ గొర్రెపిల్లను సంధ్య వెలుగు సమ
యంలో* అర్పించాలి. పొద్దున అర్పించిన లాంటి
ధాన్యార్పణ, పానీయార్పణలతో పాటు దాన్ని
అర్పించాలి. యెహోవాకు అగ్నితో అర్పించే అర్ప

**27వ అధ్యా.**
a సం 33:47, ద్వితీ 32:48, 49
b ఆది 13:14, 15, ద్వితీ 3:27, ద్వితీ 34:1
c సం 20:24, 28, సం 31:2, సం 33:38, ద్వితీ 10:6, ద్వితీ 34:7
d సం 20:10, 12, ద్వితీ 1:37
e యెహో 15:1
f ద్వితీ 1:2
g కీర్త 106:32, 33
h ద్వితీ 34:9, అపొ 6:5, 6
i ద్వితీ 31:7
j యెహో 1:17
k ద్వితీ 1:38, ద్వితీ 31:3, ద్వితీ 34:10
l నిర్గ 28:30, 1స 23:9, 1స 28:6, నెహె 7:65

**2వ వరుస**
a సం 27:18
b ద్వితీ 3:28, ద్వితీ 31:14, 23

**28వ అధ్యా.**
c 2ది 8:13, నెహె 10:32, 33
d నిర్గ 29:38, లేవీ 6:9, యెహె 46:15
e నిర్గ 29:39
f నిర్గ 29:40, సం 15:4
g నిర్గ 29:38, 42, 2ది 2:4, ఎజ్రా 3:3
h నిర్గ 29:39, 40

27:13 *మరణాన్ని కావ్యరూపంలో ఇలా వర్ణిం చారు. 27:16 *పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి. 27:20 *లేదా "ఘనతలో."

28:2, 6 #లేదా "శాంతపర్చే." 28:4, 8 *అక్ష., "రెండు సాయంత్రాల మధ్య." సూర్యుడు అస్తమించిన తర్వాత చీకటి పడడానికి ముందు ఉండే సమయాన్ని సూచిస్తుందని స్పష్టమౌతోంది. 28:5 *అప్పట్లో ఈఫాలో పదోవంతు 2.2 లీటర్లతో (1.3 కిలోలతో) సమానం. అనుబంధం B14 చూడండి. #అప్పట్లో ఒక హిన్ 3.67 లీటర్లతో సమానం. అనుబంధం B14 చూడండి.

ణగా దాన్ని అర్పించాలి, అది ఆయనకు ఇంపైన*
సువాసన.[a]
**9** “ ‘అయితే విశ్రాంతి రోజున[b] మాత్రం, ఏ
లోపంలేని రెండు ఏడాది మగ గొర్రెపిల్లల్ని అర్పిం
చాలి. వాటితోపాటు, ధాన్యార్పణగా ఈఫాలో
రెండు పదోవంతుల మెత్తని పిండిని నూనె
కలిపి తీసుకురావాలి; అలాగే పానీయార్పణను
కూడా తీసుకురావాలి. **10** ఎప్పుడూ అర్పించే
దహనబలి, దాని పానీయార్పణతో పాటు
విశ్రాంతి రోజున ఈ దహనబలిని కూడా
అర్పించాలి.[c]

**11** “ ‘ప్రతీనెల ఆరంభంలో వీటిని యెహో
వాకు దహనబలిగా అర్పించాలి: రెండు కోడెదూ
డలు, ఒక పొట్టేలు, ఏ లోపంలేని ఏడు ఏడాది
మగ గొర్రెపిల్లలు.[d] **12** అంతేకాదు, ధాన్యార్ప
ణగా[e] ఒక్కో కోడెదూడకు ఈఫాలో మూడు
పదోవంతుల మెత్తని పిండిని నూనె కలిపి తీసు
కురావాలి; పొట్టేలుకైతే[f] ఈఫాలో రెండు పదో
వంతుల మెత్తని పిండిని నూనె కలిపి తీసుకు
రావాలి; **13** అలాగే ఒక్కో మగ గొర్రెపిల్లకు
ఈఫాలో పదోవంతు మెత్తని పిండిని నూనె
కలిపి తీసుకురావాలి. వీటిని దహనబలిగా
అర్పించాలి. ఇది యెహోవాకు అగ్నితో అర్పించే
అర్పణ, ఇంపైన* సువాసన.[g] **14** అలాగే,
పానీయార్పణగా కోడెదూడకైతే హిన్‌లో సగం
ద్రాక్షారసాన్ని,[h] పొట్టేలుకైతే హిన్‌లో మూడో
వంతు ద్రాక్షారసాన్ని,[i] అదే మగ గొర్రెపిల్లకైతే
హిన్‌లో నాలుగో వంతు ద్రాక్షారసాన్ని[j] తీసు
కురావాలి. ఏడాది పొడవునా ప్రతీనెల మీరు
ఈ దహనబలిని అర్పించాలి. **15** అంతేకాదు,
ఎప్పుడూ అర్పించే దహనబలి, దాని పానీయార్ప
ణతో పాటు పాపపరిహారార్థ బలిగా ఒక మేక
పిల్లను యెహోవాకు అర్పించాలి.

**16** “ ‘మొదటి నెల 14వ రోజున యెహోవాకు
పస్కా పండుగ ఉంటుంది.[k] **17** అలాగే ఆ నెల
15వ రోజున ఒక పండుగ ఉంటుంది. మీరు
ఏడురోజుల పాటు పులవని రొట్టెలు తింటారు.[l]
**18** మొదటి రోజు ఒక పవిత్ర సమావేశం
ఉంటుంది. ఆ రోజు మీరు కష్టమైన ఏ పనీ చేయ
కూడదు. **19** యెహోవాకు అగ్నితో అర్పించే
దహనబలిగా మీరు రెండు కోడెదూడల్ని, ఒక
పొట్టేలును, ఏడు ఏడాది మగ గొర్రెపిల్లల్ని తీసు
కురావాలి. వాటిలో ఏ లోపం ఉండకూడదు.[a]
**20** వాటి ధాన్యార్పణలతో పాటు వాటిని అర్పిం
చాలి; కోడెదూడకైతే ఈఫాలో మూడు పదో
వంతుల మెత్తని పిండిని, పొట్టేలుకైతే రెండు
పదోవంతుల మెత్తని పిండిని నూనె కలిపి తీసు
కురావాలి.[b] **21** ఏడు మగ గొర్రెపిల్లల్లో ఒక్కో
దానికి ఒక్కో పదోవంతు చొప్పున అర్పించాలి.
**22** అలాగే మీ కోసం ప్రాయశ్చిత్తం చేయ
డానికి పాపపరిహారార్థ బలిగా ఒక మేకను
అర్పించాలి. **23** ప్రతీ ఉదయం అర్పించే దహ
నబలితో పాటు వీటిని దహనబలిగా అర్పిం
చాలి. **24** మీరు ఏడురోజుల పాటు ప్రతీ
రోజు ఇలాగే వాటిని ఆహారంగా అర్పించాలి;
ఇది యెహోవాకు అగ్నితో అర్పించే అర్పణ,
ఇంపైన* సువాసన. ఎప్పుడూ అర్పించే దహన
బలి, దాని పానీయార్పణతో పాటు దీన్ని అర్పిం
చాలి. **25** ఏడో రోజున మీరు పవిత్ర సమా
వేశం జరుపుకోవాలి.[c] ఆ రోజు మీరు కష్టమైన ఏ
పనీ చేయకూడదు.[d]

**26** “ ‘మీరు మొదటి పంట[e] నుండి
యెహోవాకు కొత్త ధాన్యాన్ని అర్పించే రోజున,[f] మీ
వారాల పండుగప్పుడు[g] ఒక పవిత్ర సమా
వేశం జరుపుకోవాలి. ఆ రోజు మీరు కష్ట
మైన ఏ పనీ చేయకూడదు.[h] **27** యెహోవాకు
ఇంపైన* సువాసన వచ్చేలా దహనబలి అర్పించ
డానికి మీరు వీటిని తీసుకురావాలి: రెండు కోడె
దూడలు, ఒక పొట్టేలు, ఏడు ఏడాది మగ గొర్రె
పిల్లలు.[i] **28** అంతేకాదు, వాటి ధాన్యార్పణగా
నూనె కలిపిన మెత్తని పిండిని తీసుకురావాలి.
ఒక్కో కోడెదూడకు ఈఫాలో మూడు పదోవం
తుల మెత్తని పిండిని, పొట్టేలుకైతే ఈఫాలో
రెండు పదోవంతుల మెత్తని పిండిని, **29** ఏడు
మగ గొర్రెపిల్లల్లో ఒక్కోదానికి ఒక్కో పదో
వంతు పిండిని తీసుకురావాలి. **30** అలాగే మీ
కోసం ప్రాయశ్చిత్తం చేయడానికి ఒక మేకపిల్లను
తీసుకురావాలి.[j] **31** ఎప్పుడూ అర్పించే దహ
నబలి, దాని ధాన్యార్పణతో పాటు వీటిని అర్పిం
చాలి. ఆ జంతువుల్లో ఏ లోపం ఉండకూడదు,[k]
వాటితో పాటు వాటి పానీయార్పణల్ని కూడా
అర్పించాలి.

---

**28:8, 13, 24, 27** *లేదా “శాంతపర్చే.”

**28వ అధ్యా.**
*a* నిర్గ 29:41
*b* నిర్గ 16:29; నిర్గ 20:10; యెహె 20:12
*c* సం 28:3, 7
*d* సం 10:10; 1ది 23:31; 2ది 2:4; నెహె 10:32, 33
*e* లేవీ 2:11
*f* లేవీ 1:10
*g* లేవీ 1:10, 13
*h* సం 15:8, 10
*i* సం 15:6, 7
*j* సం 15:5
*k* నిర్గ 12:14; లేవీ 23:5; ద్వితీ 16:1; యెహె 45:21; 1కొ 5:7
*l* నిర్గ 12:15; లేవీ 23:6; 1కొ 5:8

**2వ వరుస**
*a* లేవీ 22:20, 22; ద్వితీ 15:21
*b* లేవీ 2:1
*c* నిర్గ 13:6
*d* నిర్గ 12:16; లేవీ 23:8; ద్వితీ 16:8
*e* నిర్గ 23:16
*f* లేవీ 23:15, 16
*g* నిర్గ 34:22; ద్వితీ 16:10; అపొ 2:1
*h* లేవీ 23:16, 21
*i* లేవీ 23:16, 18
*j* లేవీ 23:16, 19
*k* లేవీ 1:3

**29** “‘ఏడో నెల మొదటి రోజున మీరు పవిత్ర సమావేశం జరుపుకోవాలి. ఆ రోజు మీరు కష్టమైన ఏ పనీ చేయకూడదు.[a] అంతేకాదు ఆ రోజు మీరు బాకా శబ్దం చేయాలి.[b] **2** యెహోవాకు ఇంపైన* సువాసన వచ్చేలా దహనబలి అర్పించడానికి వీటిని మీరు తీసుకురావాలి: ఒక కోడెదూడ, ఒక పొట్టేలు, ఏడు ఏడాది మగ గొర్రెపిల్లలు. వాటిలో ఏ లోపం ఉండకూడదు. **3** వాటి ధాన్యార్పణగా నూనె కలిపిన మెత్తని పిండిని తీసుకురావాలి. కోడెదూడకైతే ఈఫాలో మూడు పదోవంతుల పిండిని, పొట్టేలుకైతే ఈఫాలో రెండు పదోవంతుల పిండిని, **4** ఏడు మగ గొర్రెపిల్లల్లో ఒక్కోదానికి ఒక్కో పదోవంతు పిండిని తీసుకురావాలి. **5** అలాగే మీ కోసం ప్రాయశ్చిత్తం చేయడానికి పాపపరిహారార్థ బలిగా ఒక మగ మేకపిల్లను తీసుకురావాలి. **6** ప్రతీనెల అర్పించే దహనబలి, దాని ధాన్యార్పణ,[c] పానీయార్పణలతో పాటు; ప్రతీరోజు అర్పించే దహనబలి, దాని ధాన్యార్పణ,[d] పానీయార్పణలతో[e] పాటు వీటిని అర్పించాలి. ఎప్పుడూ అర్పించే పద్ధతిలోనే వాటిని అర్పించాలి. ఇది యెహోవాకు అగ్నితో అర్పించే అర్పణ, ఇంపైన* సువాసన.

**7** “‘ఏడో నెల, పదో రోజున మీరు పవిత్ర సమావేశం జరుపుకోవాలి,[f] మీ పాపాల విషయంలో దుఃఖాన్ని వ్యక్తం చేయాలి,* ఆ రోజున మీరు ఏ పనీ చేయకూడదు.[g] **8** యెహోవాకు ఇంపైన* సువాసన వచ్చేలా దహనబలి అర్పించడానికి వీటిని మీరు తీసుకురావాలి: ఒక కోడెదూడ, ఒక పొట్టేలు, ఏడు ఏడాది మగ గొర్రెపిల్లలు. వాటిలో ఏ లోపం ఉండకూడదు.[h] **9** వాటి ధాన్యార్పణగా నూనె కలిపిన మెత్తని పిండిని తీసుకురావాలి. కోడెదూడకైతే ఈఫాలో మూడు పదోవంతుల పిండిని, పొట్టేలుకైతే రెండు పదోవంతుల పిండిని, **10** ఏడు మగ గొర్రెపిల్లల్లో ఒక్కో దానికి ఒక్కో పదోవంతు పిండిని తీసుకురావాలి. **11** అలాగే పాపపరిహారార్థ బలిగా ఒక మేకపిల్లను తీసుకురావాలి. ప్రాయశ్చిత్త రోజున అర్పించే పాపపరిహారార్థ బలితో[a] పాటు; ఎప్పుడూ అర్పించే దహనబలి, దాని ధాన్యార్పణ, పానీయార్పణలతో పాటు దీన్ని కూడా అర్పించాలి.

**12** “‘ఏడో నెల, 15వ రోజున మీరు పవిత్ర సమావేశం జరుపుకోవాలి. ఆ రోజు మీరు కష్టమైన ఏ పనీ చేయకూడదు. ఏడురోజుల పాటు మీరు యెహోవాకు పండుగ జరుపుకోవాలి.[b] **13** యెహోవాకు ఇంపైన* సువాసన వచ్చేలా అగ్నితో అర్పించే అర్పణగా దహనబలి[c] అర్పించడానికి వీటిని మీరు తీసుకురావాలి: 13 కోడెదూడలు, 2 పొట్టేళ్లు, 14 ఏడాది మగ గొర్రెపిల్లలు. వాటిలో ఏ లోపం ఉండకూడదు.[d] **14** వాటి ధాన్యార్పణగా నూనె కలిపిన మెత్తని పిండిని తీసుకురావాలి. 13 కోడెదూడల్లో ఒక్కోదానికి ఈఫాలో మూడు పదోవంతుల పిండిని, 2 పొట్టేళ్లలో ఒక్కోదానికి రెండు పదోవంతుల పిండిని, **15** అలాగే 14 మగ గొర్రెపిల్లల్లో ఒక్కోదానికి ఒక్కో పదోవంతు పిండిని తీసుకురావాలి. **16** అలాగే పాపపరిహారార్థ బలి కోసం ఒక మేకపిల్లను తీసుకురావాలి. ఎప్పుడూ అర్పించే దహనబలి, దాని ధాన్యార్పణ, పానీయార్పణలతో పాటు వీటిని అర్పించాలి.[e]

**17** “‘రెండో రోజు 12 కోడెదూడలు, 2 పొట్టేళ్లు, 14 ఏడాది మగ గొర్రెపిల్లలు తీసుకురావాలి. వాటిలో ఏ లోపం ఉండకూడదు.[f] **18** అలాగే కోడెదూడలకు, పొట్టేళ్లకు, మగ గొర్రెపిల్లలకు వాటివాటి సంఖ్య ప్రకారం ఎప్పుడూ అర్పించే పద్ధతిలోనే వాటి ధాన్యార్పణను, పానీయార్పణలను అర్పించాలి. **19** అంతేకాదు పాపపరిహారార్థ బలి కోసం ఒక మేకపిల్లను తీసుకురావాలి. ఎప్పుడూ అర్పించే దహనబలి, దాని ధాన్యార్పణ, పానీయార్పణలతో పాటు వీటిని అర్పించాలి.[g]

**20** “‘మూడో రోజు 11 కోడెదూడలు, 2 పొట్టేళ్లు, 14 ఏడాది మగ గొర్రెపిల్లలు తీసుకురావాలి. వాటిలో ఏ లోపం ఉండకూడదు.[h] **21** అలాగే కోడెదూడలకు, పొట్టేళ్లకు, మగ గొర్రెపిల్లలకు వాటివాటి సంఖ్య ప్రకారం ఎప్పుడూ అర్పించే పద్ధతిలోనే వాటి ధాన్యార్పణను, పానీ

---

**29:2, 6, 8, 13** *లేదా “శాంతపర్చే.” **29:7** *లేదా “మిమ్మల్ని మీరు బాధించుకోవాలి.” సాధారణంగా ఇది ఉపవాసం ఉండడంతో పాటు, కొన్నిటిని త్యాగం చేయడాన్ని సూచిస్తుందని అర్థమౌతోంది.

**29వ అధ్యా.**
a లేవీ 23:24, 25
b సం 10:2; కీర్త 81:3
c సం 28:11-13
d సం 28:3, 5
e సం 28:6, 7
f లేవీ 16:29
g లేవీ 23:27-31
h లేవీ 1:3; లేవీ 22:22; ద్వితీ 15:21; ద్వితీ 17:1

**2వ వరుస**
a లేవీ 16:3
b నిర్గ 23:16; లేవీ 23:34-36; ద్వితీ 16:13-15; నెహె 8:14-18
c ఎజ్రా 3:4
d లేవీ 22:22; ద్వితీ 17:1
e సం 28:3-8
f లేవీ 22:22; ద్వితీ 17:1
g సం 28:3-8
h లేవీ 22:22; ద్వితీ 17:1

యార్పణలను అర్పించాలి. **22** అంతేకాదు
పాపపరిహారార్థ బలి కోసం ఒక మేకను తీసు
కురావాలి. ఎప్పుడూ అర్పించే దహనబలి, దాని
ధాన్యార్పణ, పానీయార్పణలతో పాటు వీటిని
అర్పించాలి.[a]

**23** “ ‘నాలుగో రోజు 10 కోడెదూడలు, 2
పొట్టేళ్లు, 14 ఏడాది మగ గొర్రెపిల్లలు తీసు
కురావాలి. వాటిలో ఏ లోపం ఉండకూడదు.[b]
**24** అలాగే కోడెదూడలకు, పొట్టేళ్లకు, మగ గొర్రె
పిల్లలకు వాటివాటి సంఖ్య ప్రకారం ఎప్పుడూ
అర్పించే పద్ధతిలోనే వాటి ధాన్యార్పణను, పానీ
యార్పణలను అర్పించాలి. **25** అంతేకాదు
పాపపరిహారార్థ బలి కోసం ఒక మేకపిల్లను
తీసుకురావాలి. ఎప్పుడూ అర్పించే దహన
బలి, దాని ధాన్యార్పణ, పానీయార్పణలతో పాటు
వీటిని అర్పించాలి.[c]

**26** “ ‘ఐదో రోజు 9 కోడెదూడలు, 2 పొట్టేళ్లు,
14 ఏడాది మగ గొర్రెపిల్లలు తీసుకురావాలి.
వాటిలో ఏ లోపం ఉండకూడదు.[d] **27** అలాగే
కోడెదూడలకు, పొట్టేళ్లకు, మగ గొర్రెపిల్లలకు
వాటివాటి సంఖ్య ప్రకారం ఎప్పుడూ అర్పించే
పద్ధతిలోనే వాటి ధాన్యార్పణను, పానీయార్పణ
లను అర్పించాలి. **28** అంతేకాదు పాపపరిహా
రార్థ బలి కోసం ఒక మేకను తీసుకురావాలి.
ఎప్పుడూ అర్పించే దహనబలి, దాని ధాన్యా
ర్పణ, పానీయార్పణలతో పాటు వీటిని
అర్పించాలి.[e]

**29** “ ‘ఆరో రోజు 8 కోడెదూడలు, 2 పొట్టేళ్లు,
14 ఏడాది మగ గొర్రెపిల్లలు తీసుకురావాలి.
వాటిలో ఏ లోపం ఉండకూడదు.[f] **30** అలాగే
కోడెదూడలకు, పొట్టేళ్లకు, మగ గొర్రెపిల్లలకు
వాటివాటి సంఖ్య ప్రకారం ఎప్పుడూ అర్పించే
పద్ధతిలోనే వాటి ధాన్యార్పణను, పానీయార్పణ
లను అర్పించాలి. **31** అంతేకాదు పాపపరి
హారార్థ బలి కోసం ఒక మేకను తీసుకు
రావాలి. ఎప్పుడూ అర్పించే దహనబలి, దాని
ధాన్యార్పణ, పానీయార్పణలతో పాటు వీటిని
అర్పించాలి.[g]

**32** “ ‘ఏడో రోజు 7 కోడెదూడలు, 2 పొట్టేళ్లు,
14 ఏడాది మగ గొర్రెపిల్లలు తీసుకురావాలి.
వాటిలో ఏ లోపం ఉండకూడదు.[h] **33** అలాగే
కోడెదూడలకు, పొట్టేళ్లకు, మగ గొర్రెపిల్లలకు
వాటివాటి సంఖ్య ప్రకారం ఎప్పుడూ అర్పించే
పద్ధతిలోనే వాటి ధాన్యార్పణను, పానీయార్పణ
లను అర్పించాలి. **34** అంతేకాదు పాపపరి
హారార్థ బలి కోసం ఒక మేకను తీసుకు
రావాలి. ఎప్పుడూ అర్పించే దహనబలి, దాని
ధాన్యార్పణ, పానీయార్పణలతో పాటు వీటిని
అర్పించాలి.[a]

**35** “ ‘ఎనిమిదో రోజున మీరు ప్రత్యేక సమా
వేశం జరుపుకోవాలి. ఆ రోజు మీరు కష్టమైన
ఏ పనీ చేయకూడదు.[b] **36** యెహోవాకు
ఇంపైన* సువాసన వచ్చేలా అగ్నితో అర్పించే
అర్పణగా దహనబలి అర్పించడానికి వీటిని మీరు
తీసుకురావాలి: ఒక కోడెదూడ, ఒక పొట్టేలు,
ఏడు ఏడాది మగ గొర్రెపిల్లలు. వాటిలో ఏ
లోపం ఉండకూడదు.[c] **37** అలాగే కోడెదూ
డకు, పొట్టేలుకు, మగ గొర్రెపిల్లలకు వాటివాటి
సంఖ్య ప్రకారం ఎప్పుడూ అర్పించే పద్ధతిలోనే
వాటి ధాన్యార్పణను, పానీయార్పణలను అర్పిం
చాలి. **38** అంతేకాదు పాపపరిహారార్థ బలి
కోసం ఒక మేకను తీసుకురావాలి. ఎప్పుడూ
అర్పించే దహనబలి, దాని ధాన్యార్పణ, పానీ
యార్పణలతో పాటు వీటిని అర్పించాలి.[d]

**39** “ ‘మీరు దహనబలులుగా,[e] ధాన్యార్ప
ణలుగా,[f] పానీయార్పణలుగా,[g] సమాధాన
బలులుగా[h] అర్పించే మొక్కుబడి అర్పణలు,[i]
స్వేచ్ఛార్పణలు[j] కాకుండా ఆయా పండుగ
లప్పుడు[k] వీటిని యెహోవాకు అర్పించాలి.’ ”
**40** యెహోవా తనకు ఆజ్ఞాపించిన ప్రతీది మోషే
ఇశ్రాయేలీయులకు చెప్పాడు.

**30** తర్వాత మోషే ఇశ్రాయేలు గోత్రాల
పెద్దలతో[l] ఇలా అన్నాడు: “యెహోవా
ఇలా ఆజ్ఞాపించాడు: **2** ఒక పురుషుడు
యెహోవాకు ఏదైనా మొక్కుబడి చేసుకుంటే[m]
లేదా ఫలానా వాటికి దూరంగా ఉంటానని ఒట్టేసి
ప్రమాణం చేస్తే,[n] అతను మాట తప్పకూడదు.[o]
తాను చేస్తానని మాటిచ్చిన ప్రతీది అతను
చేయాలి.[p]

**3** “ఒకవేళ తన తండ్రి ఇంట్లో ఉంటున్న
ఒక యువతి యెహోవాకు ఏదైనా మొక్కుబడి

**29వ అధ్యా.**
a సం 28:3-8
b లేవీ 22:22 ద్వితీ 17:1
c సం 28:3-8
d ద్వితీ 15:21 ద్వితీ 17:1
e సం 28:3-8
f లేవీ 22:22 ద్వితీ 17:1
g సం 28:3-8
h లేవీ 22:22 ద్వితీ 17:1

**2వ వరుస**
a సం 28:3-8
b లేవీ 23:36, 39
c లేవీ 22:22 ద్వితీ 17:1
d సం 28:3-8
e లేవీ 1:3
f లేవీ 2:1
g సం 15:5
h లేవీ 3:1
i ద్వితీ 12:5, 6
j లేవీ 7:16 లేవీ 22:21
k లేవీ 23:2 ద్వితీ 16:16

**30వ అధ్యా.**
l నిర్గ 18:25
m ఆది 28:20-22 న్యా 11:30, 31
n కీర్త 132:1-5
o ద్వితీ 23:21 కీర్త 116:14 కీర్త 119:106 ప్రస 5:4 మత్త 5:33
p కీర్త 50:14 కీర్త 66:13

29:36 *లేదా “శాంతపర్చే.”

చేసుకుంటే లేదా ఫలానా వాటికి దూరంగా ఉంటా
నని ఒట్టు పెట్టుకుంటే, **4** ఆమె తండ్రి ఆమె
చేసుకున్న మొక్కుబడి గురించి లేదా ఫలానా
వాటికి దూరంగా ఉంటానని తాను పెట్టుకున్న
ఒట్టు గురించి విన్నప్పుడు ఆమెకు అడ్డు చెప్పక
పోతే, ఆమె చేసుకున్న మొక్కుబడులన్నీ ఆమె
తీర్చాలి, ఫలానా వాటికి దూరంగా ఉంటానని
తాను పెట్టుకున్న ఒట్టుకు కట్టుబడి ఉండాలి.
**5** ఒకవేళ ఆమె తండ్రి ఆమె చేసుకున్న మొక్కు
బడి గురించి లేదా ఫలానా వాటికి దూరంగా
ఉంటానని తాను పెట్టుకున్న ఒట్టు గురించి
విన్నప్పుడు అతను వాటికి అడ్డు చెప్తే, అవి రద్దు
అవుతాయి. ఆమె తండ్రి వాటిని రద్దుచేశాడు
కాబట్టి యెహోవా ఆమెను క్షమిస్తాడు.[a]

**6** "అయితే ఆమె తాను చేసుకున్న మొక్కు
బడి కింద లేదా అనాలోచితంగా చేసిన ప్రమాణం
కింద ఉన్నప్పుడు ఆమెకు పెళ్లయితే, **7** ఆమె
భర్త వాటి గురించి విన్న రోజున వాటికి అడ్డు
చెప్పకపోతే, ఆమె తాను చేసుకున్న మొక్కుబడికి,
ఫలానా వాటికి దూరంగా ఉంటానని తాను పెట్టు
కున్న ఒట్టుకు కట్టుబడి ఉండాలి. **8** అయితే
ఆమె భర్త ఆమె చేసుకున్న మొక్కుబడి గురించి
లేదా ఆమె అనాలోచితంగా చేసిన ప్రమాణం
గురించి విన్న రోజున అతను వాటిని రద్దు చేయా
లనుకుంటే చేయవచ్చు.[b] యెహోవా ఆమెను
క్షమిస్తాడు.

**9** "అయితే ఒక విధవరాలు గానీ విడాకులైన
స్త్రీ గానీ ఏదైనా మొక్కుబడి చేసుకుంటే, ఆమె
తాను చేసుకున్న ప్రతీ మొక్కుబడికి కట్టుబడి
ఉండాలి.

**10** "అయితే ఒక స్త్రీ తన భర్త ఇంట్లో
ఉన్నప్పుడు, ఏదైనా మొక్కుబడి చేసుకుంటే
లేదా ఫలానా వాటికి దూరంగా ఉంటానని
ఒట్టు పెట్టుకుంటే, **11** ఆమె భర్త వాటి గురించి
విన్నప్పుడు ఏమీ అడ్డు చెప్పకపోతే లేదా కాదన
కపోతే ఆమె తాను చేసుకున్న మొక్కుబడులన్నీ
తీర్చాలి, ఫలానా వాటికి దూరంగా ఉంటానని
తాను పెట్టుకున్న ఒట్టుకు కట్టుబడి ఉండాలి.
**12** అయితే ఆమె భర్త వాటిని విన్న రోజున, ఆమె
చేసుకున్న మొక్కుబడులన్నిటినీ, ఫలానా వాటికి
దూరంగా ఉంటానని ఆమె చేసిన ప్రమాణాలన్ని
టినీ రద్దుచేస్తే, అవి రద్దు అవుతాయి.[a] ఆమె భర్త
వాటిని రద్దుచేశాడు కాబట్టి యెహోవా ఆమెను
క్షమిస్తాడు. **13** ఆమె చేసుకున్న ఏ మొక్కుబ
డినైనా, ఫలానా వాటికి దూరంగా ఉంటానని
ఆమె చేసిన ఏ ప్రమాణాన్నైనా ఆమె భర్తే స్థిర
పర్చాలి, ఆమె భర్తే రద్దుచేయాలి. **14** రోజులు
గడుస్తుండగా, ఆమె భర్త ఆమె చేసుకున్న మొక్కు
బడికి లేదా ఫలానా వాటికి దూరంగా ఉంటా
నని ఆమె చేసిన ప్రమాణానికి ఏ అడ్డూ చెప్పక
పోతుంటే అతను వాటిని స్థిరపరుస్తున్నట్టే. వాటి
గురించి విన్న రోజున అతను వాటికి అడ్డు చెప్ప
లేదు కాబట్టి అతను వాటిని స్థిరపరుస్తున్నట్టే.
**15** అయితే అతను ఆ తర్వాత, అంటే వాటి
గురించి విన్న కొన్ని రోజుల తర్వాత వాటిని రద్దు
చేస్తే, ఆమె అపరాధానికి అతను శిక్ష అనుభ
విస్తాడు.[b]

**16** "భర్తకు, భార్యకు సంబంధించి; తండ్రికి,
అతని ఇంట్లో ఉంటున్న యౌవనస్థురాలైన కూతు
రికి సంబంధించి యెహోవా మోషేకు ఆజ్ఞాపించిన
నియమాలు ఇవి."

**31** తర్వాత యెహోవా మోషేకు ఇలా
చెప్పాడు: **2** "మిద్యానీయులు ఇశ్రా
యేలీయులకు చేసినదాన్ని[c] బట్టి వాళ్లకు ప్రతీ
కారం చేయి.[d] తర్వాత నువ్వు నీ ప్రజల దగ్గరికి
చేర్చబడతావు."*[e]

**3** కాబట్టి మోషే ప్రజలతో ఇలా అన్నాడు:
"మిద్యానీయులతో యుద్ధం చేయడానికి,
యెహోవా తరఫున వాళ్లకు ప్రతీకారం చేయ
డానికి మీలో నుండి మనుషుల్ని సిద్ధం చేయండి.
**4** మీరు ఇశ్రాయేలు గోత్రాలన్నిట్లో ఒక్కో గోత్రం
నుండి 1,000 మందిని సైన్యంలోకి పంపించాలి."
**5** కాబట్టి లక్షల్లో ఉన్న ఇశ్రాయేలీయుల్లో[f]
ఒక్కో గోత్రం నుండి 1,000 మంది చొప్పున నియ
మించబడ్డారు; మొత్తం 12,000 మందిని యుద్ధా
నికి సిద్ధం చేశారు.

**6** తర్వాత మోషే ఒక్కో గోత్రం నుండి
1,000 మందిని సైన్యంలోకి పంపించాడు; అలాగే
యాజకుడైన ఎలియాజరు కుమారుడు ఫీనెహా
సును[g] వాళ్లతోపాటు పంపించాడు. అతని

**30వ అధ్యా.**
a నిర్గ 20:12
b రోమా 7:2; 1కొ 11:3; ఎఫె 5:22

**2వ వరుస**
a 1కొ 11:3; 1పే 3:1
b ద్వితీ 23:21

**31వ అధ్యా.**
c సం 22:7; సం 25:1-3; సం 25:17, 18; 1కొ 10:8; ప్రక 2:14
d కీర్త 94:1; యెష 1:24; నహూ 1:2
e సం 27:12, 13; ద్వితీ 32:48-50
f సం 26:51
g సం 25:7, 8

**31:2** *మరణాన్ని కావ్యరూపంలో ఇలా వర్ణించారు.

చేతిలో పవిత్రమైన పాత్రలు, అలాగే యుద్ధ
ధ్వని చేసే బాకాలు[a] ఉన్నాయి. 7 యెహోవా
మోషేకు ఆజ్ఞాపించినట్టే వాళ్లు మిద్యానీయు
లతో యుద్ధం చేసి, వాళ్లలో ప్రతీ పురుషుణ్ణి చంపే
శారు. 8 వాళ్లు చంపినవాళ్లలో మిద్యాను ఐదు
గురు రాజులు, అంటే ఎవీ, రేకెము, సూరు,
హూరు, రేబ కూడా ఉన్నారు. బెయోరు కుమా
రుడైన బిలామును[b] కూడా వాళ్లు కత్తితో
చంపారు. 9 అయితే మిద్యానులోని స్త్రీలను,
పిల్లల్ని ఇశ్రాయేలీయులు బందీలుగా తీసు
కెళ్లారు. అలాగే వాళ్ల సాధు జంతువులన్నిటినీ,
వాళ్ల పశువులన్నిటినీ, వాళ్ల సంపదలన్నిటినీ
దోచుకున్నారు. 10 వాళ్లు స్థిరపడిన నగరా
లన్నిటినీ, వాళ్ల శిబిరాలన్నిటినీ* తగల
బెట్టారు. 11 మనుషులు, జంతువులతో సహా
వాళ్లకు ఉన్నదంతా కొల్లగొట్టారు. 12 తర్వాత
వాళ్లు ఆ బందీలను, దోపుడుసొమ్మును తీసు
కొని యొర్దాను ఇవతల, యెరికో ఎదురుగా,
మోయాబు ఎడారి మైదానాల్లో డేరాలు వేసుకొని
నివసిస్తున్న[c] మోషే దగ్గరికి, యాజకుడైన ఎలి
యాజరు దగ్గరికి, ఇశ్రాయేలీయుల సమాజం
దగ్గరికి వచ్చారు.

13 అప్పుడు మోషే, యాజకుడైన ఎలియా
జరు, ఇశ్రాయేలీయుల ప్రధానులందరూ వాళ్లను
కలుసుకోవడానికి పాలెం బయటికి వెళ్లారు.
14 దండయాత్ర చేసి తిరిగొస్తున్న సైనిక బల
గాల్లోని నియమిత పురుషుల్ని చూసినప్పుడు,
అంటే సహస్రాధిపతుల్ని,* శతాధిపతుల్ని#
చూసినప్పుడు మోషేకు చాలా కోపం వచ్చింది.
15 అతను వాళ్లతో ఇలా అన్నాడు: “స్త్రీలం
దర్నీ చంపకుండా వదిలేశారా? 16 ఇదిగో!
బిలాము మాట విని, పెయోరు విషయంలో[d]
యెహోవాకు నమ్మకద్రోహం చేసేలా ఇశ్రాయేలీ
యుల్ని ప్రలోభపెట్టింది వాళ్లే కదా?[e] అందుకే
కదా, యెహోవా ప్రజల మీదికి తెగులు వచ్చింది?[f]
17 కాబట్టి ఇప్పుడు మీరు ప్రతీ మగ పిల్లవాడిని,
అలాగే పురుషుడితో లైంగిక సంబంధాలు పెట్టు
కున్న ప్రతీ స్త్రీని చంపేయాలి. 18 అయితే
పురుషుడితో ఎన్నడూ లైంగిక సంబంధం పెట్టు
కోని యువతులందర్నీ[a] మీరు బ్రతకనివ్వవచ్చు.
19 మీరు ఏడురోజుల పాటు పాలెం బయట
డేరాలు వేసుకొని ఉండాలి. మీలో ఎవరైతే ఒక
వ్యక్తిని చంపారో వాళ్లందరూ; మీలో, అలాగే
మీరు బందీలుగా తీసుకొచ్చిన వాళ్లలో ఎవరైతే
యుద్ధంలో చనిపోయిన వ్యక్తిని ముట్టుకున్నారో[b]
వాళ్లందరూ మూడో రోజున, అలాగే ఏడో
రోజున తమను తాము శుద్ధీకరించుకోవాలి.[c]
20 అంతేకాదు, ప్రతీ వస్త్రాన్ని, తోలుతో చేసిన
ప్రతీదాన్ని, మేక వెంట్రుకలతో చేసిన ప్రతీదాన్ని,
చెక్కతో తయారైన ప్రతీ వస్తువును పాపం నుండి
శుద్ధీకరించాలి.”

21 తర్వాత యాజకుడైన ఎలియాజరు
యుద్ధానికి వెళ్లొచ్చిన సైనికులతో ఇలా అన్నాడు:
“యెహోవా మోషేకు ఆజ్ఞాపించిన ధర్మశాస్త్రం
లోని నియమం ఏమిటంటే, 22 ‘బంగారాన్ని,
వెండిని, రాగిని, ఇనుమును, తగరాన్ని, సీసాన్ని,
23 అగ్నితో శుద్ధి చేయగలిగే ప్రతీదాన్ని మీరు
మంటల్లో వేసి తీయాలి, అప్పుడది పవిత్రమౌ
తుంది. అయినాసరే, శుద్ధీకరించే నీళ్లతో[d] కూడా
వాటిని శుద్ధీకరించాలి. అయితే అగ్నితో శుద్ధి
చేయలేని ప్రతీదాన్ని మీరు నీళ్లతో కడగాలి.
24 ఏడో రోజున మీరు మీ వస్త్రాలు ఉతుక్కొని
పవిత్రులు అవ్వాలి, ఆ తర్వాత మీరు పాలెంలోకి
రావచ్చు.’ ”[e]

25 తర్వాత యెహోవా మోషేకు ఇలా
చెప్పాడు: 26 “బందీలుగా తీసుకొచ్చిన మను
షులు, జంతువులతో సహా దోపుడు సొమ్మం
తటి జాబితా తయారుచేయి; యాజకుడైన ఎలి
యాజరుతో, ఇశ్రాయేలు సమాజపు పూర్వీకుల
కుటుంబాల పెద్దలతో కలిసి దాన్ని తయారు
చేయి. 27 ఆ దోపుడుసొమ్మును రెండు
భాగాలు చేయి. యుద్ధం చేసి వచ్చిన సైనికు
లకు ఒక భాగం, మిగతా ప్రజలందరికీ ఒక
భాగం.[f] 28 యుద్ధానికి వెళ్లొచ్చిన సైనికుల
దగ్గర యెహోవా కోసం నువ్వు పన్ను సేకరించు.
ప్రజల్లో, పశువుల్లో, గాడిదల్లో, మందల్లో ప్రతీ
500 ప్రాణులకు* ఒక ప్రాణి చొప్పున తీసుకో.

31:10 *లేదా “ప్రాకారాలుగల శిబిరాలన్నిటినీ.”
31:14 *అంటే, 1,000 మంది మీద అధిపతులు.
#అంటే, 100 మంది మీద అధిపతులు.

31:28 *పదకోశం చూడండి.

31వ అధ్యా.
a సం 10:2, 9
b సం 22:12; 2పే 2:15; ప్రక 2:14
c సం 22:1
d సం 25:17, 18; ద్వితీ 4:3; యెహో 22:17
e సం 25:1, 2; ప్రక 2:14
f సం 25:9; 1కొ 10:8

2వ వరుస
a సం 31:35
b సం 5:2; సం 19:11, 16
c సం 19:20
d సం 19:9
e సం 19:19, 20
f యెహో 22:7, 8; 1స 30:24

29 వాళ్లకు చెందిన సగభాగంలో నుండి నువ్వు
దాన్ని తీసుకొని యెహోవాకు కానుకగా యాజకు
డైన ఎలియాజరుకు ఇవ్వాలి.[a] 30 ఇశ్రాయే
లీయులకు చెందిన సగభాగంలో నుండి కూడా
నువ్వు పన్ను సేకరించాలి. ప్రజల్లో, పశువుల్లో,
గాడిదల్లో, మందల్లో, అన్నిరకాల సాధు జంతు
వుల్లో ప్రతీ 50 ప్రాణులకు ఒక ప్రాణి చొప్పున
తీసుకొని, వాటిని యెహోవా గుడారానికి సంబం
ధించిన బాధ్యతలు నిర్వర్తించే[b] లేవీయులకు
ఇవ్వు.”[c]

31 కాబట్టి మోషే, యాజకుడైన ఎలియా
జరు యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్టే చేశారు.
32 దండయాత్ర చేసిన సైనికులు తీసుకొచ్చిన
మిగిలిన దోపుడుసొమ్ము మొత్తం 6,75,
000 గొర్రెలు-మేకలు, 33 72,000 పశు
వులు, 34 61,000 గాడిదలు. 35 పురు
షుడితో ఎన్నడూ లైంగిక సంబంధం పెట్టుకోని
స్త్రీలు[d] 32,000 మంది. 36 యుద్ధానికి
వెళ్లొచ్చినవాళ్ల సగభాగంలో మొత్తం 3,37,500
గొర్రెలు-మేకలు ఉన్నాయి. 37 వాటిలో 675
యెహోవాకు పన్నుగా ఇచ్చారు. 38 అలాగే
పశువుల్లో వాళ్లకు వచ్చినవి 36,000. వాటిలో
72 యెహోవాకు పన్నుగా ఇచ్చారు. 39 గాడి
దల్లో వాళ్లకు వచ్చినవి 30,500. వాటిలో 61
యెహోవాకు పన్నుగా ఇచ్చారు. 40 అలాగే
మనుషుల్లో వాళ్లకు వచ్చినవాళ్లు 16,000 మంది.
వాళ్లలో 32 మందిని యెహోవాకు పన్నుగా
ఇచ్చారు. 41 యెహోవా తనకు ఆజ్ఞాపించి
నట్టే మోషే, పన్నుగా సేకరించిన వాటిని తీసు
కొని యెహోవాకు కానుకగా యాజకుడైన ఎలి
యాజరుకు ఇచ్చాడు.[e]

42 యుద్ధం చేసి వచ్చిన వాళ్ల సగభాగం
కాకుండా మోషే ఇశ్రాయేలీయులకు ఇచ్చిన సగ
భాగంలో 43 3,37,500 గొర్రెలు-మేకలు,
44 36,000 పశువులు, 45 30,500 గాడి
దలు ఉన్నాయి; 46 అలాగే 16,000 మంది
ప్రజలు ఉన్నారు. 47 తర్వాత మోషే ఇశ్రా
యేలీయులకు చెందిన సగభాగంలోని ప్రజల్లో,
జంతువుల్లో ప్రతీ 50 ప్రాణులకు ఒక ప్రాణి
చొప్పున తీసుకొని, వాటిని యెహోవా గుడారా
నికి సంబంధించిన బాధ్యతలు నిర్వర్తించే[f]
లేవీయులకు ఇచ్చాడు.[a] యెహోవా తనకు ఆజ్ఞా
పించినట్టే మోషే చేశాడు.

48 తర్వాత, ఇశ్రాయేలీయుల సైన్యంలోని[b]
నియమిత పురుషులు, అంటే సహస్రాధిపతులు,
శతాధిపతులు మోషే దగ్గరికి వచ్చి 49 ఇలా
అన్నారు: “నీ సేవకులమైన మేము మా కింద
ఉన్న సైనికుల లెక్క సేకరించాం. యుద్ధానికి
వెళ్లిన వాళ్లలో ఒక్కరు కూడా తక్కువ కాలేదు.[c]
50 కాబట్టి మాకు దొరికిన బంగారు వస్తువులు,
పట్టీలు, కడియాలు, ముద్ర-ఉంగరాలు, చెవి
పోగులు, ఇతర నగలు యెహోవాకు కాను
కగా ఇచ్చి మమ్మల్నందర్నీ యెహోవా ముందు
ప్రాయశ్చిత్తం చేసుకోనివ్వు.”

51 కాబట్టి మోషే, యాజకుడైన ఎలియాజరు
వాళ్లిచ్చిన బంగారాన్ని, అంటే ఆ నగలన్నిటినీ
తీసుకున్నారు. 52 సహస్రాధిపతులు, శతాధి
పతులు మొత్తం 16,750 షెకెల్‌ల* బంగారాన్ని
యెహోవాకు కానుకగా ఇచ్చారు. 53 సైన్యం
లోని ప్రతీ వ్యక్తి తన కోసం దోపుడుసొమ్ము
తీసుకున్నాడు. 54 మోషే, యాజకుడైన ఎలి
యాజరు సహస్రాధిపతులు, శతాధిపతులు
ఇచ్చిన బంగారాన్ని తీసుకొని, యెహోవా
ముందు ఇశ్రాయేలీయులకు జ్ఞాపకార్థంగా*
ఉండడం కోసం ప్రత్యక్ష గుడారంలోకి దాన్ని తీసు
కొచ్చారు.

**32** రూబేను వంశస్థులకు,[d] గాదు వంశస్థు
లకు[e] చాలా పశుసంపద ఉండడంతో
వాళ్లు యాజెరును,[f] గిలాదును చూసి ఆ ప్రాంతం
పశువులకు బాగుంటుందని అనుకున్నారు.
2 కాబట్టి గాదు వంశస్థులు, రూబేను వంశస్థులు
మోషే దగ్గరికి, యాజకుడైన ఎలియాజరు దగ్గ
రికి, సమాజ ప్రధానుల దగ్గరికి వచ్చి ఇలా
అన్నారు: 3 “అతారోతు, దీబోను, యాజెరు,
నిమ్రా, హెష్బోను,[g] ఏలాలే, షెబాము, నెబో,[h]
బెయోను[i] ప్రాంతాలు ఉన్న ప్రదేశం, 4 అంటే
ఇశ్రాయేలు సమాజం ముందు యెహోవా ఓడిం
చిన ప్రదేశం[j] పశువులకు చాలా బాగుం
టుంది; నీ సేవకులమైన మాకు చాలా పశువులు

31:52 *అప్పట్లో ఒక షెకెల్ 11.4 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి. 31:54 *లేదా “జ్ఞాపికగా.”

**31వ అధ్యా.**
a సం 18:20, 29
b సం 3:6, 7; సం 18:2, 3; 1ది 23:32
c ద్వితీ 12:19
d సం 31:18
e సం 18:8, 19
f సం 3:6, 7; సం 18:2, 3; 1ది 23:32

**2వ వరుస**
a ద్వితీ 12:19
b సం 31:4
c నిర్గ 23:27; లేవీ 26:7, 8

**32వ అధ్యా.**
d సం 26:7
e సం 26:18
f సం 21:32
g సం 21:26
h సం 33:47
i సం 32:37, 38
j సం 21:23, 24; ద్వితీ 2:24

ఉన్నాయి.”[a] 5 వాళ్లు ఇంకా ఇలా అన్నారు:
“నీ దయ మా మీద ఉంటే, నీ సేవకులమైన
మాకు ఈ ప్రదేశాన్ని స్వాస్థ్యంగా ఇవ్వు. మమ్మల్ని
యొర్దాను నది దాటనివ్వకు.”
6 అప్పుడు మోషే గాదు వంశస్థులతో,
రూబేను వంశస్థులతో ఇలా అన్నాడు: “మీ సహో
దరులేమో యుద్ధానికి వెళ్తుంటే, మీరు మాత్రం
ఇక్కడే నివసిస్తూ ఉంటారా? 7 ఇశ్రాయేలు
ప్రజలు ఈ నదిని దాటి, యెహోవా తమకు ఖచ్చి
తంగా ఇవ్వబోతున్న దేశంలోకి వెళ్లకుండా మీరెం
దుకు వాళ్లను అధైర్యపరుస్తున్నారు? 8 ఆ
దేశాన్ని చూసిరమ్మని కాదేషు-బర్నేయ నుండి
నేను మీ తండ్రుల్ని పంపించినప్పుడు వాళ్లు కూడా
ఇలాగే చేశారు.[b] 9 వాళ్లు ఎష్కోలు లోయ*[c]
వరకు వెళ్లి ఆ దేశాన్ని చూసినప్పుడు,
యెహోవా ఇశ్రాయేలు ప్రజలకు ఇవ్వబోతున్న
దేశంలోకి వెళ్లకుండా వాళ్లను అధైర్యపర్చారు.[d]
10 ఆ రోజు యెహోవా కోపం రగులు
కుంది, దాంతో ఆయన ఇలా ప్రమాణం చేశాడు:[e]
11 ‘ఐగుప్తు నుండి బయటికి వచ్చినవాళ్లలో 20
ఏళ్లు, అంతకన్నా ఎక్కువ వయసున్న వాళ్లు నేను
అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులకు ప్రమాణం
చేసిన దేశాన్ని[f] చూడరు.[g] ఎందుకంటే వాళ్లు
నిండు హృదయంతో నన్ను అనుసరించలేదు.
12 వాళ్లలో కనిజ్జీయుడైన యెఫున్నె కుమా
రుడు కాలేబు,[h] నూను కుమారుడు యెహో
షువ[i] మాత్రమే ఆ దేశాన్ని చూస్తారు. ఎందుకంటే,
వాళ్లు నిండు హృదయంతో యెహోవాను అనుస
రించారు.’[j] 13 కాబట్టి ఇశ్రాయేలీయుల మీద
యెహోవా కోపం రగులుకుంది, దాంతో ఆయన
40 సంవత్సరాల పాటు వాళ్లు ఎడారిలో తిరిగేలా
చేశాడు;[k] అంటే యెహోవా దృష్టిలో చెడు చేస్తూ
వచ్చిన ఆ తరమంతా లేకుండా పోయే వరకు
వాళ్లు అలా తిరిగేలా చేశాడు.[l] 14 ఇప్పుడేమో
పాపులైన మీరు మీ తండ్రుల్లాగే ప్రవర్తిస్తూ ఇశ్రా
యేలీయుల మీద మండుతున్న యెహోవా
కోపాన్ని ఇంకా ఎక్కువ చేస్తున్నారు. 15 మీరు
ఆయన్ని అనుసరించడం మానేస్తే, ఆయన ఖచ్చి
తంగా వాళ్లను మళ్లీ ఎడారిలో వదిలేస్తాడు; అలా
మీరు ఈ ప్రజలందరి మీదికి విపత్తు తీసు
కొస్తారు.”
16 తర్వాత వాళ్లు అతని దగ్గరికి వెళ్లి
ఇలా అన్నారు: “మా పశువుల కోసం రాతి
దొడ్లను, మా పిల్లల కోసం నగరాల్ని కట్టుకోనివ్వు.
17 మేము ఎప్పటిలాగే యుద్ధానికి సిద్ధంగా
ఉంటూ,[a] ఇశ్రాయేలీయుల్ని వాళ్ల చోటికి తీసుకెళ్లే
వరకు వాళ్ల ముందు వెళ్తాం. ఈలోగా మా పిల్లలు
ప్రాకారాలున్న నగరాల్లో నివసిస్తూ ఈ ప్రదేశం
లోని వాళ్ల నుండి సురక్షితంగా ఉంటారు.
18 ఇశ్రాయేలీయుల్లో ప్రతీ వ్యక్తి తన భూమిని
స్వాస్థ్యంగా పొందేవరకు మేము మా ఇళ్లకు తిరి
గెళ్లం.[b] 19 యొర్దానుకు అవతలి వైపు వాళ్ల
తోపాటు మాకు స్వాస్థ్యం లభించదు. ఎందు
కంటే, యొర్దానుకు తూర్పు వైపున మేము మా
స్వాస్థ్యాన్ని పొందాం.”[c]
20 అప్పుడు మోషే వాళ్లతో ఇలా అన్నాడు:
“మీరు ఇలా చేస్తే సరే: యుద్ధం కోసం
యెహోవా ముందు ఆయుధాలు చేపట్టండి;[d]
21 యెహోవా తన శత్రువుల్ని తన ముందు
నుండి వెళ్లగొడుతుండగా[e] మీలో ప్రతీ ఒక్కరు
ఆయుధాలు చేపట్టి, ఆయన ముందు యొర్దాను
నది దాటి, 22 యెహోవా ఎదుట ఆ దేశాన్ని
స్వాధీనం చేసుకునే వరకు[f] యుద్ధం చేయాలి.
తర్వాత మీరు తిరిగిరావచ్చు.[g] అలా మీరు
యెహోవా ముందు, ఇశ్రాయేలీయుల ముందు
నిర్దోషులుగా ఉంటారు. అప్పుడు యెహోవా
ఎదుట ఈ ప్రదేశం మీ సొత్తు అవుతుంది.[h]
23 కానీ మీరు అలా చేయకపోతే, మీరు
యెహోవాకు వ్యతిరేకంగా పాపం చేసినవాళ్లౌ
తారు. మీ పాపానికి మీరు శిక్ష అనుభవిస్తారు.
24 కాబట్టి మీరు మీ పిల్లల కోసం నగరాల్ని, మీ
మందల కోసం దొడ్లను కట్టుకోవచ్చు,[i] అయితే
మీరు మీ మాటకు కట్టుబడి ఉండాలి.”
25 గాదు వంశస్థులు, రూబేను వంశస్థులు
మోషేతో ఇలా అన్నారు: “నీ సేవకులమైన
మేము మా ప్రభువు ఆజ్ఞాపిస్తున్నట్టే చేస్తాం.
26 మా పిల్లలు, మా భార్యలు గిలాదు నగరాల్లో
ఉంటారు; మా పశువులు, మా సాధు జంతువు
లన్నీ అక్కడే ఉంటాయి.[j] 27 అయితే నీ
సేవకులమైన మేము, అంటే యెహోవా ముందు

**32వ అధ్యా.**
a ద్వితీ 2:35
b సం 13:31; యెహో 14:7, 8
c సం 13:23
d ద్వితీ 1:26-28
e కీర్త 95:11; యెహె 20:15; హెబ్రీ 3:18
f ఆది 13:14, 15; ఆది 26:3; ఆది 28:13
g సం 14:29, 30; ద్వితీ 2:14
h సం 13:30
i యెహో 19:49
j ద్వితీ 1:34-38; యెహో 14:8
k సం 14:33; ద్వితీ 29:5; యెహో 5:6; కీర్త 95:10; అపొ 13:18
l సం 26:63, 64; ద్వితీ 2:14; 1కొ 10:5; హెబ్రీ 3:17

**2వ వరుస**
a ద్వితీ 3:18; యెహో 4:12
b యెహో 22:1, 4
c సం 32:33; యెహో 12:1; యెహో 13:8
d యెహో 4:13
e కీర్త 78:55
f యెహో 11:23; యెహో 18:1; కీర్త 44:2
g యెహో 22:4, 9
h ద్వితీ 3:19, 20; యెహో 1:14, 15; యెహో 13:8
i సం 32:16; సం 32:34-38
j యెహో 1:12-14

32:9 *లేదా “వాగు.”

యుద్ధం చేయడానికి ఆయుధాలు చేపట్టిన ప్రతీ
ఒక్కరం మా ప్రభువు చెప్తున్నట్టే యొర్దాను నది
దాటుతాం.”[a]

28 కాబట్టి మోషే వాళ్ల గురించి యాజకు
డైన ఎలియాజరుకు, నూను కుమారుడు
యెహోషువకు, అలాగే ఇశ్రాయేలు గోత్రాల
పూర్వీకుల కుటుంబాల పెద్దలకు ఆజ్ఞ ఇచ్చాడు.
29 మోషే వాళ్లతో ఇలా అన్నాడు: “గాదు
వంశస్థుల్లో, రూబేను వంశస్థుల్లో యెహోవా
ముందు యుద్ధం చేయడానికి ఆయుధాలు
చేపట్టిన ప్రతీ ఒక్కరు మీతోపాటు యొర్దాను నది
దాటితే, అలాగే ఆ దేశం మీ స్వాధీనమైతే, గిలాదు
ప్రదేశాన్ని మీరు వాళ్లకు సొత్తుగా ఇవ్వాలి.[b]
30 ఒకవేళ వాళ్లు ఆయుధాలు చేపట్టి మీతో
పాటు యొర్దాను నది దాటకపోతే, అప్పుడు
వాళ్లు కూడా మీతోపాటు కనాను దేశంలో స్థిరప
డతారు.”

31 అప్పుడు గాదు వంశస్థులు, రూబేను
వంశస్థులు ఇలా అన్నారు: “నీ సేవకుల
మైన మాతో యెహోవా చెప్పినట్టే మేము చేస్తాం.
32 మేము ఆయుధాలు చేపట్టి యెహోవా ఎదుట
యొర్దాను నది దాటి కనాను దేశంలోకి వెళ్తాం,[c]
అయితే మేము పొందబోయే స్వాస్థ్యం మాత్రం
యొర్దాను నదికి ఇవతలి వైపే ఉంటుంది.”
33 కాబట్టి మోషే వాళ్లకు, అంటే గాదు వంశస్థు
లకు, రూబేను వంశస్థులకు,[d] యోసేపు కుమారు
డైన మనష్షే అర్ధగోత్రం వాళ్లకు[e] అమోరీ
యుల రాజైన సీహోను రాజ్యాన్ని,[f] బాషాను
రాజైన ఓగు రాజ్యాన్ని,[g] వాటిలోని నగ
రాల్ని, వాటి చుట్టుపక్కల ప్రాంతాల్లోని నగరాల్ని
ఇచ్చాడు.

34 గాదు వంశస్థులు వీటిని కట్టారు:*
దీబోను,[h] అతారోతు,[i] అరోయేరు,[j] 35 అత్రో
తు-షోపాను, యాజెరు,[k] యొగ్బెహ,[l]
36 బేత్నిమ్రా,[m] బేత్-హారాను.[n] ఇవన్నీ ప్రాకారా
లున్న నగరాలు. అలాగే వాళ్లు తమ మందల కోసం
రాతి దొడ్లను కూడా కట్టారు. 37 రూబేను
వంశస్థులు వీటిని కట్టారు: హెష్బోను,[o] ఏలాలే,[p]
కిర్యతాయిము,[q] 38 నెబో, బయల్మెయోను[r]
(వీటి పేర్లు మారాయి), అలాగే సిబ్మా; తర్వాత
వాళ్లు తాము తిరిగి కట్టిన నగరాలకు కొత్త పేర్లు
పెట్టారు.

39 మనష్షే కుమారుడైన మాకీరు వంశ
స్థులు గిలాదు మీదికి వెళ్లి, దాన్ని ఆక్రమించుకొని,
అందులో ఉన్న అమోరీయుల్ని వెళ్లగొట్టారు.
40 కాబట్టి మోషే, మనష్షే కుమారుడైన మాకీరు
వంశస్థులకు గిలాదును ఇచ్చాడు, దాంతో
వాళ్లు అక్కడ నివసించడం మొదలుపెట్టారు.[a]
41 మనష్షే వంశస్థుడైన యాయీరు వాళ్ల మీదికి
వెళ్లి, గిలాదు ప్రాంతంలో ఉన్న గ్రామాల్ని
ఆక్రమించుకొని, వాటికి హవోత్-యాయీరు*
అని పేరు పెట్టాడు.[b] 42 నోబహు కెనాతు
మీదికి వెళ్లి దాన్ని, దాని చుట్టుపక్కల పట్ట
ణాల్ని ఆక్రమించుకొని, దానికి నోబహు అని తన
పేరే పెట్టాడు.

33 మోషే, అహరోనుల నిర్దేశం కింద ఇశ్రా
యేలు ప్రజలు వాళ్లవాళ్ల గుంపుల*
ప్రకారం[c] ఐగుప్తు దేశం నుండి బయటికి వచ్చి
నప్పుడు, వాళ్లు దశలవారీగా తమ ప్రయాణం
కొనసాగించారు. 2 ఇశ్రాయేలీయులు తమ
ప్రయాణంలోని ఆయా దశల్లో ఎక్కడెక్కడి నుండి
బయల్దేరారనే వివరాల్ని యెహోవా ఆదేశం
ప్రకారం మోషే నమోదు చేస్తూ వచ్చాడు. ఆ
వివరాలు ఇవి: 3 మొదటి నెల 15వ రోజున
వాళ్లు రామెసేసు[d] నుండి బయల్దేరారు. సరిగ్గా
పస్కా పండుగ[e] తర్వాతి రోజే ఐగుప్తీయులం
దరి కళ్లముందు ఇశ్రాయేలీయులు ధైర్యంగా
బయటికి వచ్చారు. 4 ఆ సమయంలో ఐగుప్తీ
యులు యెహోవా చేత చంపబడిన తమ మొదటి
సంతానం అంతటినీ పాతిపెట్టుకుంటూ ఉన్నారు.
ఎందుకంటే యెహోవా వాళ్ల దేవుళ్ల మీద తీర్పులు
అమలుచేశాడు.[f]

5 ఇశ్రాయేలీయులు రామెసేసు నుండి
బయల్దేరి సుక్కోతులో దిగారు.[g] 6 తర్వాత
సుక్కోతు నుండి బయల్దేరి ఎడారి అంచున
ఉన్న ఏతాములో దిగారు.[h] 7 ఏతాము నుండి
వెనక్కి తిరిగి బయల్సెఫోను ఎదురుగా ఉన్న
పీహహీరోతు[i] వైపుగా ప్రయాణించి మిగ్దోలులో

32వ అధ్యా.
a యెహో 4:12
b యెహో 13:15, 24
c యెహో 4:13
d ద్వితీ 3:12
e యెహో 22:7
f సం 21:23, 24
g ద్వితీ 3:4
h సం 33:45
i సం 32:3, 4
j ద్వితీ 2:36 యెహో 12:1, 2
k సం 21:32
l న్యా 8:11
m సం 32:3, 4
n యెహో 13:27, 28
o సం 21:26
p సం 32:3, 4
q యెహో 13:15, 19
r యెహో 13:15, 17

2వ వరుస
a యెహో 13:31 యెహో 17:1
b యెహో 13:29, 30

33వ అధ్యా.
c నిర్గ 13:18
d ఆది 47:11 నిర్గ 12:37
e ద్వితీ 16:1
f నిర్గ 12:12 నిర్గ 18:11
g నిర్గ 12:37
h నిర్గ 13:20
i నిర్గ 14:9

32:34 *లేదా “తిరిగి కట్టారు.”

32:41 *“డేరాలున్న యాయీరు గ్రామాలు” అని అర్థం. 33:1 *అక్ష., “సైన్యాల.”

దిగారు.[a] **8** పీహహీరోతు నుండి బయల్దేరి సముద్రం మధ్యలో నడుస్తూ ఎడారికి[b] చేరుకున్నారు; తర్వాత ఏతాము ఎడారిలో[c] మూడు రోజుల ప్రయాణమంత దూరం నడుచుకుంటూ వెళ్లి మారాలో[d] దిగారు.

**9** వాళ్లు మారా నుండి బయల్దేరి ఏలీముకు చేరుకున్నారు. ఏలీములో 12 నీటి ఊటలు, 70 ఖర్జూర చెట్లు ఉండడంతో అక్కడ దిగారు.[e] **10** తర్వాత ఏలీము నుండి బయల్దేరి ఎర్ర సముద్రం దగ్గర దిగారు. **11** ఎర్రసముద్రం నుండి బయల్దేరి సీను ఎడారిలో దిగారు.[f] **12** సీను ఎడారి నుండి బయల్దేరి దోపకాలో దిగారు. **13** దోపకా నుండి బయల్దేరి ఆలూషులో దిగారు. **14** ఆలూషు నుండి బయల్దేరి రెఫీదీములో దిగారు,[g] కానీ ప్రజలు తాగడానికి అక్కడ నీళ్లు లేవు. **15** తర్వాత వాళ్లు రెఫీదీము నుండి బయల్దేరి సీనాయి ఎడారిలో[h] దిగారు.

**16** ఆ తర్వాత సీనాయి ఎడారి నుండి బయల్దేరి వాళ్లు కిబ్రోతు-హత్తావాలో[i] దిగారు. **17** కిబ్రోతు-హత్తావా నుండి బయల్దేరి హజేరోతులో దిగారు.[j] **18** హజేరోతు నుండి బయల్దేరి రిత్మాలో దిగారు. **19** రిత్మా నుండి బయల్దేరి రిమ్మోను-పారెసులో దిగారు. **20** రిమ్మోను-పారెసు నుండి బయల్దేరి లిబ్నాలో దిగారు. **21** లిబ్నా నుండి బయల్దేరి రీసాలో దిగారు. **22** రీసా నుండి బయల్దేరి కెహేలాతాలో దిగారు. **23** కెహేలాతా నుండి బయల్దేరి షాపెరు కొండ దగ్గర దిగారు.

**24** ఆ తర్వాత షాపెరు కొండ దగ్గర నుండి బయల్దేరి హరాదాలో దిగారు. **25** హరాదా నుండి బయల్దేరి మకెలోతులో దిగారు. **26** మకెలోతు నుండి బయల్దేరి[k] తాహతులో దిగారు. **27** తాహతు నుండి బయల్దేరి తారహులో దిగారు. **28** తారహు నుండి బయల్దేరి మిత్కాలో దిగారు. **29** మిత్కా నుండి బయల్దేరి హష్మోనాలో దిగారు. **30** హష్మోనా నుండి బయల్దేరి మొసేరోతులో దిగారు. **31** మొసేరోతు నుండి బయల్దేరి బెనేయాకానులో దిగారు.[l] **32** బెనేయాకాను నుండి బయల్దేరి హోర్‌హగ్గిద్గాదులో దిగారు. **33** హోర్‌హగ్గిద్గాదు నుండి బయల్దేరి యొత్బాతాలో దిగారు.[a] **34** యొత్బాతా నుండి బయల్దేరి ఎబ్రోనాలో దిగారు. **35** ఎబ్రోనా నుండి బయల్దేరి ఎసోన్గెబెరులో[b] దిగారు. **36** ఎసోన్గెబెరు నుండి బయల్దేరి సీను ఎడారిలో,[c] అంటే కాదేషులో దిగారు.

**37** ఆ తర్వాత వాళ్లు కాదేషు నుండి బయల్దేరి ఎదోము సరిహద్దున ఉన్న హోరు కొండ దగ్గర దిగారు.[d] **38** అక్కడ, యెహోవా ఆదేశం మేరకు అహరోను హోరు కొండ మీదికి వెళ్లి అక్కడే చనిపోయాడు. ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశాన్ని విడిచివచ్చిన 40వ సంవత్సరం, ఐదో నెల, మొదటి రోజున ఇది జరిగింది.[e] **39** హోరు కొండ మీద చనిపోయినప్పుడు అహరోను వయసు 123 ఏళ్లు.

**40** ఆ సమయంలో, కనానీయుడైన అరాదు రాజు[f] ఇశ్రాయేలీయులు వస్తున్నారనే సంగతి విన్నాడు. అతను కనానులోని నెగెబులో నివసించేవాడు.

**41** కొంతకాలానికి వాళ్లు హోరు కొండ దగ్గర నుండి బయల్దేరి[g] సల్మానాలో దిగారు. **42** సల్మానా నుండి బయల్దేరి పూనొనులో దిగారు. **43** పూనొను నుండి బయల్దేరి ఓబోతులో దిగారు.[h] **44** ఓబోతు నుండి బయల్దేరి మోయాబు సరిహద్దున ఉన్న ఈయ్యె-అబారీములో దిగారు.[i] **45** ఈయ్యెం* నుండి బయల్దేరి దీబోనుగాదులో[j] దిగారు. **46** దీబోనుగాదు నుండి బయల్దేరి అల్మోను-దిబ్లాతాయిములో దిగారు. **47** అల్మోను-దిబ్లాతాయిము నుండి బయల్దేరి నెబో[k] ఎదురుగా ఉన్న అబారీము కొండల్లో[l] దిగారు. **48** చివరిగా వాళ్లు అబారీము కొండల దగ్గర నుండి బయల్దేరి యొర్దాను ఇవతల, యెరికో ఎదురుగా, మోయాబు ఎడారి మైదానాల్లో దిగారు.[m] **49** యొర్దాను పక్కన, మోయాబు ఎడారి మైదానాల్లో బేత్యేషిమోతు నుండి ఆబేల్-షిత్తీము[n] వరకు ఉన్న ప్రాంతంలో వాళ్లు కొంతకాలం ఉన్నారు.

**50** వాళ్లు యొర్దాను ఇవతల, యెరికో ఎదురుగా, మోయాబు ఎడారి మైదానాల్లో

**33:45** *ఇది ఈయ్యె-అబారీముకు సంక్షిప్త రూపం అయ్యుంటుంది.

**33వ అధ్యా.**
a నిర్గ 14:2
b నిర్గ 15:22
c నిర్గ 13:20
d నిర్గ 15:23
e నిర్గ 15:27
f నిర్గ 16:1
g నిర్గ 17:1, 8
h నిర్గ 18:5; నిర్గ 19:1, 2; సం 1:1
i సం 11:34
j సం 11:35; సం 12:16
k సం 9:17
l ద్వితీ 10:6

**2వ వరుస**
a ద్వితీ 10:7
b ద్వితీ 2:8; 1రా 9:26
c సం 20:1; సం 27:14; ద్వితీ 32:51; యెహో 15:1
d సం 20:22
e ద్వితీ 10:6
f సం 21:1
g సం 21:4
h సం 21:10
i ఆది 19:36, 37; సం 21:11, 13
j సం 32:34
k ద్వితీ 34:1
l సం 27:12; ద్వితీ 32:48, 49
m సం 22:1
n సం 25:1; యెహో 2:1

ఉన్నప్పుడు యెహోవా మోషేతో ఇలా అన్నాడు:
**51** “నువ్వు ఇశ్రాయేలీయులతో ఇలా చెప్పు:
‘మీరు యొర్దాను నది దాటి కనాను దేశం
లోకి వెళ్లబోతున్నారు.[a] **52** మీరు ఆ దేశ నివా
సులందర్నీ మీ ముందు నుండి వెళ్లగొట్టాలి; వాళ్ల
రాతి విగ్రహాలన్నిటినీ,[b] పోత* విగ్రహాలన్నిటినీ[c]
ధ్వంసం చేయాలి; వాళ్ల పవిత్రమైన ఉన్నత స్థలా
లన్నిటినీ కూల్చేయాలి.[d] **53** మీరు ఆ దేశాన్ని
స్వాధీనం చేసుకొని అందులో నివసిస్తారు, ఎందు
కంటే నేను ఖచ్చితంగా ఆ దేశాన్ని మీకు సొత్తుగా
ఇస్తాను.[e] **54** మీ కుటుంబాలకు సొత్తుగా
ఇచ్చిన దేశాన్ని మీరు చీట్లు[f] వేసి పంచుకోవాలి.
పెద్ద గుంపులకు ఎక్కువ స్వాస్థ్యం ఇవ్వాలి, చిన్న
గుంపులకు తక్కువ స్వాస్థ్యం ఇవ్వాలి.[g] ఒక వ్యక్తి
చీటి ఎక్కడ పడుతుందో అతని స్వాస్థ్యం అక్కడ
ఉంటుంది. మీ పూర్వీకుల గోత్రాల ప్రకారం
మీరు మీ ఆస్తిని స్వాస్థ్యంగా పొందుతారు.[h]

**55** “ ‘అయితే మీరు ఆ దేశ నివాసుల్ని మీ
ముందు నుండి వెళ్లగొట్టకపోతే,[i] అలా మీరు
ఉండనిచ్చిన వాళ్లు మీ కంట్లో నలుసులా, మీ
పక్కలో బల్లెంలా తయారౌతారు, మీరు నివసిం
చబోతున్న దేశంలో వాళ్లు మిమ్మల్ని వేధిస్తారు.[j]
**56** అంతేకాదు, నేను వాళ్ల మీదికి తేవాలను
కున్న శిక్షను మీ మీదికి తెస్తాను.’ ”[k]

**34** యెహోవా మోషేతో ఇంకా ఇలా
అన్నాడు: **2** “నువ్వు ఇశ్రాయేలీ
యులకు ఈ నిర్దేశాలు ఇవ్వు: ‘మీరు కనాను
దేశంలోకి వెళ్లినప్పుడు,[l] మీరు స్వాస్థ్యంగా పొందే
దేశం, అంటే దాని సరిహద్దుల ప్రకారం మీరు
సొంతం చేసుకునే కనాను దేశం ఇదే.[m]

**3** “ ‘దక్షిణం వైపు మీ సరిహద్దు ఎదోము
పక్కగా సీను ఎడారి దగ్గర నుండి మొదలౌ
తుంది; తూర్పు వైపున మీ దక్షిణ సరిహద్దు ఉప్పు
సముద్రం* కొన నుండి మొదలౌతుంది.[n] **4** ఆ
సరిహద్దు దిశ మారి అక్రబ్బీము పర్వత మార్గం[o]
దక్షిణం మీదుగా సీను ఎడారిలోకి వెళ్లి, కాదేషు-
బర్నేయకు[p] దక్షిణాన ముగుస్తుంది. అక్కడి నుండి
అది హసరద్దారు[q] మీదుగా అస్మోను వరకు
వెళ్తుంది. **5** అస్మోను దగ్గర ఆ సరిహద్దు దిశ
మారి ఐగుప్తు వాగు* వైపుగా వెళ్లి మహా
సముద్రం# దగ్గర ఆగుతుంది.[a]

**6** “ ‘పడమటి వైపు మీ సరిహద్దు మహా
సముద్రం,# దాని తీరం. అది మీ పడమటి సరి
హద్దుగా ఉంటుంది.[b]

**7** “ ‘ఇది మీ ఉత్తర సరిహద్దు: మహా సముద్రం
దగ్గర నుండి హోరు కొండ వరకు మీరు సరిహద్దు
ఏర్పర్చుకోవాలి. **8** హోరు కొండ దగ్గర నుండి
లెబో-హమాతు*[c] వరకు సరిహద్దు ఏర్పర్చుకో
వాలి, ఆ సరిహద్దు సెదాదు దగ్గర ఆగుతుంది.[d]
**9** ఆ సరిహద్దు జిఫ్రోను వరకు వెళ్లి హసరేనాను
దగ్గర ముగుస్తుంది.[e] ఇది మీ ఉత్తర సరిహద్దుగా
ఉంటుంది.

**10** “ ‘తర్వాత హసరేనాను నుండి షెపాము
వరకు మీ తూర్పు సరిహద్దును ఏర్పర్చుకోవాలి.
**11** ఆ సరిహద్దు షెపాము దగ్గర నుండి అయీ
నుకు తూర్పున ఉన్న రిబ్లా వరకు సాగి,
అక్కడి నుండి కిందికి వెళ్లి, కిన్నెరెతు సముద్రం*[f]
తూర్పున ఉన్న కొండల మీదుగా ముందుకు
సాగుతుంది. **12** ఆ సరిహద్దు యొర్దాను
వరకు వెళ్లి ఉప్పు సముద్రం దగ్గర ఆగుతుంది.[g]
మీ దేశం, దాని సరిహద్దులు ఇవి.’ ”

**13** కాబట్టి మోషే ఇశ్రాయేలీయులకు ఈ
నిర్దేశాలు ఇచ్చాడు: “యెహోవా తొమ్మిదిన్నర
గోత్రాలకు ఇవ్వమని ఆజ్ఞాపించినట్టు, మీరు
చీట్లు[h] వేసి సొత్తుగా పంచుకోవాల్సిన దేశం ఇదే.
**14** ఎందుకంటే, వాళ్లవాళ్ల పూర్వీకుల కుటుంబం
ప్రకారం రూబేనీయులు, వాళ్లవాళ్ల పూర్వీకుల
కుటుంబం ప్రకారం గాదీయులు, అలాగే మనష్షే
అర్ధగోత్రం వాళ్లు ఇప్పటికే తమ స్వాస్థ్యాన్ని తీసు
కున్నారు.[i] **15** ఆ రెండున్నర గోత్రాల వాళ్లు
యెరికో దగ్గర యొర్దానుకు తూర్పు వైపున ఉన్న
ప్రాంతంలో, సూర్యుడు ఉదయించే వైపున ఇప్ప
టికే తమ స్వాస్థ్యాన్ని తీసుకున్నారు.”[j]

**16** యెహోవా మోషేతో ఇంకా ఇలా అన్నాడు:
**17** “మీరు సొత్తుగా పొందబోయే దేశాన్ని మీకు

---

33:52 *లేదా “లోహపు.” 34:3 *అంటే, మృత సముద్రం.

34:5 *పదకోశం చూడండి. 34:5, 6 #అంటే, మధ్యధరా సముద్రం. 34:8 *లేదా “హమాతు ప్రవేశ ద్వారం.” 34:11 *అంటే, గెన్నేసరెతు సరస్సు, లేదా గలిలయ సముద్రం.

---

**33వ అధ్యా.**
a యెహో 3:17
b లేవీ 26:1
c లేవీ 19:4; ద్వితీ 27:15
d నిర్గ 23:24; నిర్గ 34:13, 17; ద్వితీ 12:3
e ద్వితీ 32:8
f సామె 16:33
g సం 26:53, 54
h యెహో 15:1; యెహో 16:1; యెహో 18:11
i న్యా 1:21; కీర్త 106:34
j నిర్గ 23:31-33; ద్వితీ 7:3, 4; యెహో 23:12, 13; న్యా 2:2, 3
k లేవీ 18:28; యెహో 23:15

**34వ అధ్యా.**
l ఆది 15:18
m ఆది 10:19; యెహో 1:4
n యెహో 15:1, 2
o న్యా 1:36
p సం 13:26
q యెహో 15:1, 3

**2వ వరుస**
a యెహో 15:1, 4
b యెహో 1:4; యెహో 15:12
c 2రా 14:25
d యెహె 47:15
e యెహె 47:17
f ద్వితీ 3:16, 17; యెహో 11:1, 2; యోహా 6:1
g యెహో 15:1, 2
h యెహో 14:2; యెహో 18:6; సామె 16:33
i ద్వితీ 3:12, 13; యెహో 13:8
j సం 32:5, 32

పంచి ఇచ్చే వాళ్ల పేర్లు ఇవి: యాజకుడైన ఎలి
యాజరు, నూను కుమారుడు యెహోషువ.[a]
18 అలాగే ఆ దేశాన్ని మీకు స్వాస్థ్యంగా పంచి
ఇవ్వడానికి మీరు ఒక్కో గోత్రం నుండి ఒక్కో ప్రధా
నుడిని తీసుకోవాలి.[b] 19 వాళ్ల పేర్లు ఇవి:
యూదా గోత్రం[c] నుండి యెఫున్నె కుమారుడు
కాలేబు;[d] 20 షిమ్యోను వంశస్థుల గోత్రం[e]
నుండి అమీహూదు కుమారుడు షెమూయేలు;
21 బెన్యామీను గోత్రం[f] నుండి కిస్లోను కుమా
రుడు ఎలీదాదు; 22 దాను వంశస్థుల గోత్రం[g]
నుండి ప్రధానుడూ, యొగ్లి కుమారుడూ
అయిన బుక్కీ; 23 యోసేపు కుమారుడైన[h]
మనష్షే వంశస్థుల గోత్రం[i] నుండి ప్రధానుడూ,
ఏఫోదు కుమారుడూ అయిన హన్నీయేలు;
24 యోసేపు కుమారుడైన ఎఫ్రాయిము వంశ
స్థుల గోత్రం[j] నుండి ప్రధానుడూ, షిప్తాను కుమా
రుడూ అయిన కెమూయేలు; 25 జెబూ
లూను వంశస్థుల గోత్రం[k] నుండి ప్రధానుడూ,
పర్నాకు కుమారుడూ అయిన ఎలీషాపాను;
26 ఇశ్శాఖారు వంశస్థుల గోత్రం[l] నుండి ప్రధా
నుడూ, అజాను కుమారుడూ అయిన పల్తీయేలు;
27 ఆషేరు వంశస్థుల గోత్రం[m] నుండి ప్రధా
నుడూ, షెలోమి కుమారుడూ అయిన అహీ
హూదు; 28 నఫ్తాలి వంశస్థుల గోత్రం[n] నుండి
ప్రధానుడూ, అమీహూదు కుమారుడూ అయిన
పెదహేలు." 29 కనాను దేశంలో ఇశ్రాయేలీ
యులకు భూమిని పంచి ఇవ్వమని యెహోవా
ఆజ్ఞాపించింది వీళ్లకే.[o]

**35** యొర్దాను ఇవతల, యెరికో ఎదు
రుగా, మోయాబు ఎడారి మైదా
నాల్లో[p] యెహోవా మోషేతో ఇంకా ఇలా అన్నాడు:
2 "ఇశ్రాయేలీయులు తాము స్వాస్థ్యంగా పొందే
భూమిలో నుండి లేవీయులు నివసించడానికి
కొన్ని నగరాల్ని,[q] వాటి చుట్టూ ఉన్న పచ్చిక
బయళ్లను ఇవ్వాలని వాళ్లను ఆదేశించు.[r]
3 లేవీయులు ఆ నగరాల్లో నివసిస్తారు; వాటి
పచ్చికబయళ్లలో వాళ్ల పశువులు, వాటికి సంబం
ధించిన వస్తువులు, మిగతా జంతువులన్నీ
ఉంటాయి. 4 మీరు లేవీయులకు ఇచ్చే నగ
రాల పచ్చికబయళ్లు నగర ప్రాకారం దగ్గర నుండి
అన్నివైపులా 1,000 మూరల* వరకు ఉంటాయి.
5 మీరు నగరం బయట తూర్పు వైపు 2,000
మూరలు, దక్షిణం వైపు 2,000 మూరలు, పడ
మటి వైపు 2,000 మూరలు, ఉత్తరం వైపు
2,000 మూరలు కొలవాలి; మధ్యలో నగరం
ఉండాలి. ఇవి వాళ్ల నగరాలకు పచ్చికబయళ్లుగా
ఉంటాయి.

6 "మీరు లేవీయులకు ఇచ్చే నగరాల్లో 6 నగ
రాలు ఆశ్రయపురాలుగా ఉంటాయి,[a] నరహత్య
చేసిన వాళ్లు పారిపోవడానికి వాటిని ఇవ్వాలి;[b]
ఇవి కాకుండా లేవీయులకు ఇంకా 42 నగ
రాలు ఇవ్వాలి. 7 మీరు లేవీయులకు మొత్తం
48 నగరాల్ని, వాటి పచ్చికబయళ్లను ఇవ్వాలి.[c]
8 మీరు ఇశ్రాయేలీయుల సొత్తులో నుండి ఆ
నగరాల్ని వాళ్లకు ఇవ్వాలి. పెద్ద గుంపుల్లో
నుండి ఎక్కువ నగరాల్ని, చిన్న గుంపుల్లో నుండి
తక్కువ నగరాల్ని తీసుకోవాలి.[d] ఒక్కో గుంపు
అది పొందిన స్వాస్థ్యానికి తగ్గట్టు కొన్ని నగరాల్ని
లేవీయులకు ఇవ్వాలి."

9 యెహోవా మోషేతో ఇంకా ఇలా అన్నాడు:
10 "నువ్వు ఇశ్రాయేలీయులకు ఇలా చెప్పు:
'మీరు యొర్దాను నది దాటి కనాను దేశా
నికి వెళ్లబోతున్నారు.[e] 11 ఆశ్రయపురాలుగా
పనిచేయడానికి మీకు అనుకూలంగా ఉన్న నగ
రాల్ని మీరు ఎంచుకోవాలి; అనుకోకుండా నర
హత్య చేసిన వ్యక్తి వాటిలోకి పారిపోవాలి.[f]
12 ప్రతీకారం తీర్చుకునే వ్యక్తి* నుండి కాపా
డడానికి అవి మీకు ఆశ్రయంగా పని
చేస్తాయి;[g] దానివల్ల, నరహత్య చేసిన వ్యక్తి
విచారణ కోసం సమాజం ముందు నిలబడే వరకు
చనిపోకుండా ఉంటాడు.[h] 13 మీరు ఇచ్చే
ఆరు ఆశ్రయపురాలు అందుకోసం పనికొస్తాయి.
14 మీరు యొర్దాను నదికి ఇటువైపు మూడు
నగరాల్ని,[i] కనాను దేశంలో మూడు నగరాల్ని[j]
ఆశ్రయపురాలుగా ఇవ్వాలి. 15 ఈ ఆరు
నగరాలు ఇశ్రాయేలీయులకు, పరదేశులకు,[k]
వాళ్ల మధ్య స్థిరపడినవాళ్లకు ఆశ్రయపురాలుగా

**34వ అధ్యా.**
a యెహో 19:51
b సం 1:4, 16
c యెహో 15:1
d సం 14:30
e యెహో 19:1
f యెహో 18:11
g యెహో 19:40
h ఆది 48:5 యెహో 16:1
i యెహో 17:1
j యెహో 16:5
k యెహో 19:10
l యెహో 19:17
m యెహో 19:24
n యెహో 19:32
o ద్వితీ 32:8 యెహో 19:51 అపొ 17:26

**35వ అధ్యా.**
p సం 36:13
q ఆది 49:7 ద్వితీ 18:1
r లేవీ 25:32-34 యెహో 21:3 2ది 11:14

**2వ వరుస**
a యెహో 20:2, 3, 7, 8
b ద్వితీ 4:42
c యెహో 21:3
d సం 33:54
e నిర్గ 23:23
f నిర్గ 21:12, 13 ద్వితీ 4:42 ద్వితీ 19:4, 5
g సం 35:19 ద్వితీ 19:6
h ద్వితీ 19:11, 12 యెహో 20:5, 9
i ద్వితీ 4:41-43
j ద్వితీ 19:8, 9 యెహో 20:7
k నిర్గ 12:49 లేవీ 19:34 సం 15:16

**35:4** *అప్పట్లో ఒక మూర 44.5 సెంటీమీటర్లతో (17.5 అంగుళాలతో) సమానం. అనుబంధం B14 చూడండి. **35:12** *అక్ష., "రక్తం విషయంలో ప్రతీ కారం తీర్చుకునే వ్యక్తి."

పనిచేస్తాయి; వాళ్లలో ఎవరైనా అనుకోకుండా
నరహత్య చేస్తే ఆ నగరాల్లోకి పారిపోవచ్చు.[a]

**16** “‘కానీ అతను ఇనుప వస్తువుతో
కొట్టడం వల్ల ఆ వ్యక్తి చనిపోతే, అతను హంత
కుడౌతాడు. ఆ హంతకుడికి తప్పకుండా మరణ
శిక్ష విధించాలి.[b] **17** ఒకవేళ అతను చంపగ
లిగే రాయితో కొట్టడం వల్ల ఆ వ్యక్తి చనిపోతే,
అతను హంతకుడౌతాడు. ఆ హంతకుడికి తప్ప
కుండా మరణశిక్ష విధించాలి. **18** అతను ఒక
వేళ చంపగలిగే చెక్క వస్తువుతో కొట్టడం వల్ల
ఆ వ్యక్తి చనిపోతే, అతను హంతకుడౌతాడు. ఆ
హంతకుడికి తప్పకుండా మరణశిక్ష విధించాలి.

**19** “‘ప్రతీకారం తీర్చుకునే వ్యక్తే ఆ హంత
కుణ్ణి చంపాలి. హంతకుడు ఎదురుపడినప్పుడు
ఆ వ్యక్తే అతన్ని చంపుతాడు. **20** ఒకవేళ ఎవ
రైనా ద్వేషంతో తొయ్యడం వల్ల లేదా కపట
ఉద్దేశంతో* దేన్నైనా విసరడం వల్ల ఒక వ్యక్తి
చనిపోతే,[c] **21** లేదా అతను లోపల ద్వేషం
పెట్టుకొని చేతితో కొట్టడం వల్ల ఆ వ్యక్తి చని
పోతే, కొట్టిన వ్యక్తికి తప్పకుండా మరణశిక్ష
విధించాలి. అతను హంతకుడు. అతను ఎదురు
పడినప్పుడు, ప్రతీకారం తీర్చుకునే వ్యక్తి అతన్ని
చంపుతాడు.

**22** “‘ఒకవేళ ఎవరైనా ద్వేషంతో కాకుండా
అనుకోకుండా తొయ్యడం వల్ల లేదా కపట ఉద్దే
శంతో* కాకుండా అనుకోకుండా ఏదైనా విస
రడం వల్ల[d] **23** లేదా చూసుకోకుండా రాయిని
పడేయడం వల్ల ఒక వ్యక్తి చనిపోతే, అలాగే
వాళ్లిద్దరి మధ్య ఎలాంటి శత్రుత్వం లేకపోతే,
ఆ వ్యక్తికి హానిచేయాలని అతను ప్రయత్నించక
పోతే, **24** అలాంటప్పుడు సమాజం ఆ కొట్టిన
వ్యక్తికి, ప్రతీకారం తీర్చుకునే వ్యక్తికి మధ్య
ఈ న్యాయనిర్ణయాలకు అనుగుణంగా తీర్పు
తీర్చాలి.[e] **25** సమాజం, నరహత్య చేసిన ఆ
వ్యక్తిని ప్రతీకారం తీర్చుకునే వ్యక్తి చేతిలో నుండి
కాపాడి అతను ఇంతకుముందు ఏ ఆశ్రయపు
రానికైతే పారిపోయాడో అక్కడికి తిరిగి పంపిం
చేయాలి. పవిత్ర తైలంతో అభిషేకించబడిన
ప్రధానయాజకుడు[f] చనిపోయేంత వరకు అతను
ఆ నగరంలోనే ఉండాలి.

**26** “‘కానీ నరహత్య చేసిన వ్యక్తి తాను పారి
పోయిన ఆశ్రయపురం సరిహద్దు దాటి బయటికి
వస్తే, **27** అతను ప్రతీకారం తీర్చుకునే వ్యక్తికి
ఆశ్రయపురం సరిహద్దు బయట కనబడితే, ఆ
వ్యక్తి ఇతన్ని చంపేస్తే, ఆ వ్యక్తి పైన రక్తాపరాధం
ఉండదు. **28** ఎందుకంటే, ప్రధానయాజకుడు
చనిపోయేంత వరకు అతను ఆ నగరంలోనే
ఉండాలి. అయితే ప్రధానయాజకుడు చని
పోయిన తర్వాత అతను తిరిగి తన స్వస్థలా
నికి వెళ్లొచ్చు.[a] **29** మీ నివాసాలన్నిట్లో మీరు
తీర్పు తీరుస్తున్నప్పుడు తరతరాలపాటు ఈ
నియమాల్ని పాటించాలి.

**30** “‘ఒక వ్యక్తిని ఎవరైనా చంపితే, సాక్షుల
నోటి మాట[b] ఆధారంగా అతన్ని హంతకుడిగా
తీర్పుతీర్చి, మరణశిక్ష విధించాలి;[c] అయితే ఒకే
ఒక్క వ్యక్తి సాక్ష్యం ఆధారంగా ఎవరికీ మరణ
శిక్ష విధించకూడదు. **31** అయితే మరణశిక్ష
పొందాల్సిన హంతకుడి ప్రాణాన్ని విడిపించ
డానికి ఎలాంటి విమోచనా మూల్యం తీసుకో
కూడదు, అతన్ని ఖచ్చితంగా చంపేయాలి.[d]
**32** అలాగే ఆశ్రయపురానికి పారిపోయిన ఒక
వ్యక్తి ప్రధానయాజకుడు చనిపోకముందే తిరిగి
తన స్వస్థలంలో నివసించేలా చేయడానికి విమో
చనా మూల్యం తీసుకోకూడదు.

**33** “‘మీరు నివసించే దేశాన్ని మీరు కలు
షితం చేయకూడదు, రక్తం దేశాన్ని కలుషితం
చేస్తుంది;[e] దేశంలో ఎవరైనా రక్తాన్ని చిందిస్తే,
అలా రక్తం చిందించిన వ్యక్తి రక్తం ద్వారా తప్ప
ఆ రక్తానికి ప్రాయశ్చిత్తం ఉండదు.[f] **34** మీరు
నివసించే దేశాన్ని మీరు అపవిత్రం చేయకూ
డదు, అందులో నేను నివసిస్తాను; యెహోవా
అనే నేను ఇశ్రాయేలు ప్రజల మధ్య నివ
సిస్తున్నాను.’ ”[g]

**36** యోసేపు కుమారుల కుటుంబాల్లో
నుండి గిలాదు వంశస్థుల కుటుంబ
పెద్దలు మోషే దగ్గరికి, ప్రధానుల దగ్గరికి,
అంటే ఇశ్రాయేలు కుటుంబ పెద్దల దగ్గరికి
వచ్చి మాట్లాడారు. ఈ గిలాదు మాకీరు
కుమారుడు,[h] మాకీరు మనష్షే కుమారుడు,
మనష్షే యోసేపు కుమారుడు. **2** వాళ్లు ఇలా
అన్నారు: “ఆ దేశాన్ని చీట్లు వేసి ఇశ్రాయేలీ

---

35:20, 22 * అక్ష., “పొంచి ఉండి; కాపు కాసి.”

**35వ అధ్యా.**
a యెహో 20:2, 3
b ఆది 9:5; నిర్గ 21:12; లేవీ 24:17; ద్వితీ 19:11, 12
c నిర్గ 21:14; ద్వితీ 19:11, 12
d నిర్గ 21:12, 13; ద్వితీ 19:4, 5; యెహో 20:2, 3
e సం 35:12; యెహో 20:4, 5
f నిర్గ 29:4, 7

**2వ వరుస**
a యెహో 20:6
b ద్వితీ 17:6; ద్వితీ 19:15; హెబ్రీ 10:28
c ఆది 9:6; నిర్గ 20:13
d ఆది 9:5; నిర్గ 21:14; ద్వితీ 19:13
e ఆది 4:8, 10; కీర్త 106:38; లూకా 11:50
f ఆది 9:6
g నిర్గ 25:8; లేవీ 26:12

**36వ అధ్యా.**
h సం 26:29

యులకు స్వాస్థ్యంగా పంచి ఇవ్వమని యెహోవా
మా ప్రభువుకు ఆజ్ఞాపించాడు;[a] అలాగే మా
సహోదరుడైన సెలోపెహాదు స్వాస్థ్యాన్ని అతని
కూతుళ్లకు ఇవ్వమని కూడా యెహోవా మా
ప్రభువుకు ఆజ్ఞాపించాడు.[b] **3** ఒకవేళ వాళ్లు
ఇశ్రాయేలులోని వేరే గోత్రానికి చెందిన పురు
షుల్ని పెళ్లిచేసుకుంటే, వాళ్ల స్వాస్థ్యం మా తండ్రుల
స్వాస్థ్యం నుండి వేరైపోయి వాళ్లు కొత్తగా ఏ గోత్రా
నికి చెందుతారో ఆ గోత్రంలో కలుస్తుంది; అలా,
చీట్ల ద్వారా మాకు వచ్చిన స్వాస్థ్యం నుండి అది
వేరైపోతుంది. **4** కాబట్టి ఇశ్రాయేలు ప్రజలకు
సునాద సంవత్సరం*[c] వచ్చినప్పుడు, ఆ స్త్రీల
స్వాస్థ్యం కూడా వాళ్లు కొత్తగా ఏ గోత్రానికి
చెందుతారో ఆ గోత్రంలో కలుస్తుంది; అలా వాళ్ల
స్వాస్థ్యం, మా పూర్వీకుల గోత్రానికి చెందిన
స్వాస్థ్యం నుండి వేరైపోతుంది.”

**5** అప్పుడు యెహోవా ఆదేశం మేరకు
మోషే ఇశ్రాయేలీయులకు ఇలా ఆజ్ఞాపించాడు:
“యోసేపు వంశస్థుల గోత్రంవాళ్లు చెప్తున్నది సరై
నదే. **6** సెలోపెహాదు కూతుళ్ల విషయంలో
యెహోవా ఇలా ఆజ్ఞాపించాడు: ‘వాళ్లు తమకు
నచ్చినవాళ్లను పెళ్లిచేసుకోవచ్చు. అయితే తమ
తండ్రి గోత్రంలోని కుటుంబాలకు చెందిన
వ్యక్తుల్నే వాళ్లు పెళ్లిచేసుకోవాలి. **7** ఇశ్రాయే
లులోని ఏ స్వాస్థ్యమూ ఒక గోత్రం నుండి
ఇంకో గోత్రానికి మారకూడదు, ఇశ్రాయేలీ
యులు తమ పూర్వీకుల గోత్రపు స్వాస్థ్యాన్ని తమ
దగ్గరే ఉంచుకోవాలి. **8** ఇశ్రాయేలు గోత్రాల్లో
స్వాస్థ్యం పొందిన ప్రతీ కూతురు, తన తండ్రి
గోత్రానికి చెందినవాళ్లలో ఒకర్ని పెళ్లిచేసుకో
వాలి.[a] దానివల్ల ఇశ్రాయేలీయులు తమ పూర్వీ
కుల స్వాస్థ్యాన్ని తమ దగ్గరే ఉంచుకోగలుగు
తారు. **9** ఇశ్రాయేలులోని ఏ స్వాస్థ్యమూ ఒక
గోత్రం నుండి ఇంకో గోత్రానికి మారకూడదు,
ఇశ్రాయేలు గోత్రాల వాళ్లు తమ స్వాస్థ్యాన్ని తమ
దగ్గరే ఉంచుకోవాలి.’ ”

**10** సెలోపెహాదు కూతుళ్లు సరిగ్గా యెహోవా
మోషేకు ఆజ్ఞాపించినట్టే చేశారు.[b] **11** సెలోపె
హాదు కూతుళ్లయిన మహలా, తిర్సా, హొగ్లా,
మిల్కా, నోయా[c] అందరూ తమ తండ్రి సహోద
రుల కుమారుల్నే పెళ్లిచేసుకున్నారు. **12** వాళ్లు
యోసేపు కుమారుడైన మనష్షే కుటుంబాలకు
చెందినవాళ్లను పెళ్లిచేసుకున్నారు. అలా వాళ్ల
స్వాస్థ్యం వాళ్ల తండ్రి కుటుంబ గోత్రంలోనే ఉండి
పోయింది.

**13** యొర్దాను ఇవతల, యెరికో ఎదు
రుగా, మోయాబు ఎడారి మైదానాల్లో యెహోవా
ఇశ్రాయేలీయులకు ఇచ్చిన ఆజ్ఞలు, న్యాయనిర్ణ
యాలు ఇవే.[d]

**36వ అధ్యా.**
a సం 26:55; సం 33:54
b సం 27:1-7
c లేవీ 25:10

**2వ వరుస**
a 1ది 23:22
b సం 36:6
c సం 27:1
d సం 26:3; సం 33:50; సం 35:1

36:4 *పదకోశం చూడండి.

# ద్వితీయోపదేశకాండం

విషయసూచిక

1 హోరేబు పర్వతం నుండి బయల్దేరడం (1-8)
ప్రధానుల్ని, న్యాయమూర్తుల్ని నియమించడం (9-18)
కాదేషు-బర్నేయ దగ్గర అవిధేయత (19-46)
వాగ్దాన దేశంలోకి వెళ్లడానికి ఇశ్రాయేలీయులు నిరాకరించడం (26-33)
కనాను మీదికి వెళ్లి ఓడిపోవడం (41-46)

2 ఎడారిలో 38 ఏళ్లు సంచరించడం (1-23)
హెష్బోను రాజైన సీహోనుపై విజయం (24-37)

3 బాషాను రాజైన ఓగుపై విజయం (1-7)
యొర్దానుకు తూర్పున ఉన్న ప్రాంతాన్ని పంచి ఇవ్వడం (8-20)
భయపడొద్దని యెహోషువకు చెప్పడం (21, 22)
మోషే వాగ్దాన దేశంలోకి వెళ్లడు (23-29)

4 లోబడి ఉండమని పిలుపు (1-14)
దేవుడు చేసినవాటిని మర్చిపోవద్దు (9)
యెహోవా సంపూర్ణ భక్తిని కోరుకునే దేవుడు (15-31)
యెహోవా తప్ప వేరే దేవుడు లేడు (32-40)
యొర్దానుకు తూర్పున ఆశ్రయ పురాలు (41-43)
ధర్మశాస్త్రానికి పరిచయ మాటలు (44-49)

5 హోరేబు దగ్గర యెహోవా చేసిన ఒప్పందం (1-5)
పది ఆజ్ఞల్ని మళ్లీ చెప్పడం (6-22)
సీనాయి పర్వతం దగ్గర ప్రజలు భయపడడం (23-33)

6 నిండు హృదయంతో యెహోవాను ప్రేమించాలి (1-9)
“ఓ ఇశ్రాయేలూ, విను” (4)
తల్లిదండ్రులు పిల్లలకు ఉపదేశించాలి (6, 7)
యెహోవాను మర్చిపోవద్దు (10-15)
యెహోవాను పరీక్షించకూడదు (16-19)
తర్వాతి తరానికి చెప్పాలి (20-25)

7 నాశనం చేయాల్సిన ఏడు జనాలు (1-6)
ఇశ్రాయేలును ఎంచుకోవడానికి కారణం (7-11)
లోబడివుంటే భవిష్యత్తులో వర్ధిల్లుతారు (12-26)

8 యెహోవా దీవెనల్ని మళ్లీ గుర్తుచేయడం (1-9)
“రొట్టె వల్ల మాత్రమే జీవించడు” (3)
యెహోవాను మర్చిపోవద్దు (10-20)

9 ఇశ్రాయేలుకు వాగ్దాన దేశాన్ని ఇవ్వడానికి కారణం (1-6)
ఇశ్రాయేలీయులు యెహోవాకు నాలుగుసార్లు కోపం తెప్పించారు (7-29)
బంగారు దూడ (7-14)
మోషే ఇశ్రాయేలీయుల తరఫున వేడుకోవడం (15-21, 25-29)
ఇంకో మూడుసార్లు కోపం తెప్పించారు (22)

10 మళ్లీ రెండు రాతి పలకల్ని చెక్కడం (1-11)
యెహోవా కోరేవి (12-22)
యెహోవాకు భయపడడం, ఆయన్ని ప్రేమించడం (12)

11 మీరు యెహోవా గొప్పతనాన్ని చూశారు (1-7)
వాగ్దాన దేశం (8-12)
లోబడితే వచ్చే దీవెనలు (13-17)
దేవుని మాటల్ని హృదయాల మీద ముద్రించుకోవాలి (18-25)
‘దీవెన, శాపం’ (26-32)

12 దేవుడు ఎంచుకునే చోట ఆరాధించాలి (1-14)
మాంసం తినొచ్చు కానీ రక్తం తినకూడదు (15-28)
వేరే దేవుళ్లను పూజించి ఉరిలో చిక్కుకోకండి (29-32)

13 మతభ్రష్టుల్ని ఏమి చేయాలి (1-18)

14 దుఃఖిస్తున్నప్పుడు చేయకూడనివి (1, 2)
పవిత్రమైన, అపవిత్రమైన ఆహారం (3-21)
పదోవంతు యెహోవాకు ఇవ్వాలి (22-29)

15 ప్రతీ ఏడో సంవత్సరం అప్పు రద్దౌతుంది (1-6)
పేదవాళ్లకు చేయూతనివ్వడం (7-11)
ప్రతీ ఏడో సంవత్సరం దాసులకు విడుదల (12-18)
దాసుని చెవిని కదురుతో గుచ్చడం (16, 17)
జంతువుల మొదటి సంతానాన్ని ప్రతిష్ఠించాలి (19-23)

16 పస్కా పండుగ; పులవని రొట్టెల పండుగ (1-8)
వారాల పండుగ (9-12)
పర్ణశాలల పండుగ (13-17)
న్యాయమూర్తుల్ని నియమించడం (18-20)
ఆరాధనలో ఉపయోగించకూడనివి (21, 22)

17 లోపంలేని వాటిని బలి అర్పించాలి (1)
మతభ్రష్టత్వాన్ని ఎలా నిర్మూలించాలి (2-7)
కష్టమైన వివాదాలు (8-13)
భవిష్యత్తు రాజు కోసం నిర్దేశాలు (14-20)

రాజు ధర్మశాస్త్ర ప్రతిని నకలు రాసుకోవాలి (18)

18 యాజకుల, లేవీయుల భాగం (1-8)

మంత్రతంత్రాలకు సంబంధించినవి నిషిద్ధం (9-14)

మోషేలాంటి ఒక ప్రవక్త (15-19)

అబద్ధ ప్రవక్తల్ని ఎలా గుర్తుపట్టాలి (20-22)

19 రక్తాపరాధం, ఆశ్రయపురాలు (1-13)

సరిహద్దు రాళ్లను జరపకూడదు (14)

న్యాయస్థానంలో సాక్షులు (15-21)

ఇద్దరుముగ్గురు సాక్షులు ఉండాలి (15)

20 యుద్ధ నియమాలు (1-20)

సైనిక సేవ నుండి మినహాయింపు (5-9)

21 హంతకుడు ఎవరో తెలియని ఘటనలు (1-9)

చెరపట్టిన స్త్రీలను పెళ్లి చేసుకోవడం (10-14)

పెద్ద కుమారుడికి ఉండే హక్కు (15-17)

మొండివాడైన కుమారుడు (18-21)

కొయ్యకు వేలాడదీయబడిన వ్యక్తి శాపగ్రస్తుడు (22, 23)

22 పొరుగువాళ్ల జంతువుల పట్ల గౌరవం (1-4)

స్త్రీ పురుషుడి వస్త్రాలు, పురుషుడు స్త్రీ వస్త్రాలు వేసుకోకూడదు (5)

జంతువుల పట్ల దయ (6, 7)

పైకప్పుకు పిట్టగోడ (8)

వేర్వేరు వాటిని కలపకూడదు (9-11)

బట్టలకు కుచ్చు ముడులు (12)

లైంగిక పాపాలకు సంబంధించిన నియమాలు (13-30)

23 దేవుని సమాజంలోకి రాకూడని వ్యక్తులు (1-8)

పాలెం శుభ్రత (9-14)

పారిపోయి వచ్చిన దాసులు (15, 16)

వేశ్యావృత్తి నిషిద్ధం (17, 18)

వడ్డీ, మొక్కుబళ్లు (19-23)

బాటసార్లు తినడానికి అనుమతి ఉన్నవి (24, 25)

24 పెళ్లి, విడాకులు (1-5)

జీవం పట్ల గౌరవం (6-9)

పేదవాళ్ల మీద శ్రద్ధ చూపించడం (10-18)

పరిగె ఏరుకునే విషయంలో నియమాలు (19-22)

25 ఎన్ని దెబ్బలు కొట్టవచ్చు (1-3)

నూర్చే ఎద్దు మూతికి చిక్కం వేయకూడదు (4)

మరిది ధర్మం (5-10)

పోట్లాడుతున్నప్పుడు పట్టుకోకూడనివి (11, 12)

న్యాయమైన తూకంరాళ్లు, కొలతలు (13-16)

అమాలేకీయుల్ని నాశనం చేయాలి (17-19)

26 ప్రథమఫలాల్ని అర్పించడం (1-11)

ఇంకో రకమైన పదోవంతు (12-15)

ఇశ్రాయేలీయులు యెహోవాకు ప్రత్యేకమైన సొత్తు (16-19)

27 ధర్మశాస్త్రాన్ని రాళ్లమీద రాయాలి (1-10)

ఏబాలు, గెరిజీము పర్వతాల దగ్గర (11-14)

శాపాల్ని మళ్లీ చెప్పడం (15-26)

28 లోబడితే దీవెనలు (1-14)

లోబడకపోతే శాపాలు (15-68)

29 మోయాబు దగ్గర ఇశ్రాయేలుతో ఒప్పందం (1-13)

అవిధేయత గురించి హెచ్చరిక (14-29)

దాచబడిన విషయాలు, వెల్లడి చేయబడిన విషయాలు (29)

30 యెహోవా దగ్గరికి తిరిగిరావడం (1-10)

యెహోవా ఆజ్ఞలు పాటించలేనంత కష్టమైనవి కావు (11-14)

జీవాన్ని లేదా మరణాన్ని ఎంచుకోవడం (15-20)

31 మోషే చనిపోయే ముందు (1-8)

ప్రజలందరికీ ధర్మశాస్త్రాన్ని చదివి వినిపించడం (9-13)

యెహోషువ నియమించబడ్డాడు (14, 15)

ఇశ్రాయేలు తిరుగుబాటు గురించి ముందే చెప్పడం (16-30)
ఇశ్రాయేలీయులకు నేర్పించాల్సిన పాట (19, 22, 30)

32 మోషే పాట (1-47)
యెహోవా ఆశ్రయదుర్గం (4)
ఇశ్రాయేలీయులు తమ ఆశ్రయదుర్గాన్ని మర్చిపోయారు (18)
“పగతీర్చుకోవడం . . . నా పని” (35)
“దేశాల్లారా, ఆయన ప్రజలతో సంతోషించండి” (43)
మోషే నెబో కొండ మీద చనిపోతాడు (48-52)

33 మోషే ఇశ్రాయేలు గోత్రాల్ని దీవించడం (1-29)
యెహోవా “శాశ్వత బాహువులు” (27)

34 యెహోవా మోషేకు వాగ్దాన దేశం చూపించాడు (1-4)
మోషే మరణం (5-12)

---

**1** యొర్దాను దగ్గర ఉన్న ఎడారిలో* మోషే
ఇశ్రాయేలు ప్రజలందరితో ఈ మాటలు
చెప్పాడు. ఆ ఎడారి సూఫుకు ఎదురుగా ఉన్న
ఎడారి మైదానాల్లో, పారాను, తోపెలు, లాబాను,
హజేరోతు, దీజాహాబు ప్రాంతాల మధ్య ఉంది.
**2** శేయీరు కొండ మార్గంలో ప్రయాణిస్తే హోరేబు
నుండి కాదేషు-బర్నేయకు వెళ్లడానికి 11 రోజులు
పడుతుంది. **3** ఇశ్రాయేలీయులు* ఐగుప్తు#
నుండి బయటికి వచ్చాక, 40వ సంవత్సరం[a]
11వ నెల మొదటి రోజున మోషే ఈ మాటలు
చెప్పాడు, యెహోవా ఇశ్రాయేలీయుల కోసం
ఇచ్చిన నిర్దేశాలన్నిటినీ అతను వాళ్లకు తెలియ
జేశాడు. **4** హెష్బోనులో నివసిస్తున్న అమోరీ
యుల రాజైన సీహోనును,[b] అష్తారోతులో నివ
సిస్తున్న బాషాను రాజైన ఓగును ఎద్రెయిలో
ఓడించిన తర్వాత అతను ఈ మాటలు చెప్పాడు.
**5** మోయాబు దేశంలోని యొర్దాను ప్రాంతంలో
మోషే ఈ ధర్మశాస్త్రాన్ని వివరించడం మొదలు
పెట్టాడు:[c]

**6** “హోరేబు దగ్గర మన దేవుడైన యెహోవా
మనకు ఇలా చెప్పాడు: ‘ఈ పర్వత ప్రాంతంలో
మీరు ఇప్పటికే చాలాకాలం నివసించారు.
**7** ఇప్పుడు మీరు తిరిగి అమోరీయుల[d] కొండ
ప్రాంతానికి, దాని చుట్టుపక్కల ప్రాంతాలైన అరా
బాకు, పర్వత ప్రాంతానికి, షెఫేలాకు, నెగెబుకు,
సముద్ర తీర ప్రాంతానికి వెళ్లండి. కనానీయుల
దేశానికి వెళ్లండి. లెబానోను*[a] వరకు, యూఫ్ర
టీసు మహానది వరకు[b] వెళ్లండి. **8** ఇదిగో,
ఆ దేశాన్ని మీ ముందు ఉంచాను. మీరు వెళ్లి,
మీ పూర్వీకులైన అబ్రాహాముకు, ఇస్సాకుకు,[c]
యాకోబుకు,[d] వాళ్ల తర్వాత వాళ్ల సంతానానికి*
ఇస్తానని యెహోవా వాళ్లకు ప్రమాణం చేసిన
దేశాన్ని స్వాధీనపర్చుకోండి.’[e]

**9** “ఆ సమయంలో నేను మీతో ఇలా అన్నాను:
‘నేను ఒక్కణ్ణే మీ భారాన్ని మోయలేను.[f]
**10** మీ దేవుడైన యెహోవా మీ సంఖ్య పెరిగేలా
చేశాడు, నేడు మీరు ఆకాశ నక్షత్రాలంత మంది
అయ్యారు.[g] **11** మీ పూర్వీకుల దేవుడైన
యెహోవా మీ సంఖ్య ఇంకా వెయ్యి రెట్లు పెరి
గేలా చేయాలి,[h] ఆయన మీకు ప్రమాణం చేసినట్టే
మిమ్మల్ని దీవించాలి.[i] **12** నేను ఒక్కణ్ణే మీ
భారాన్ని, మీ బరువును, మీ గొడవల్ని ఎలా భరిం
చగలను?[j] **13** మీ గోత్రాల్లో నుండి తెలివి,
బుద్ధి, అనుభవం ఉన్న పురుషుల్ని ఎంచుకోండి,
నేను వాళ్లను మీ మీద పెద్దలుగా నియమిస్తాను.’[k]
**14** అప్పుడు మీరు నాతో, ‘నువ్వు చెప్పినట్టు
చేస్తే బాగుంటుంది’ అన్నారు. **15** కాబట్టి నేను
తెలివి, అనుభవం ఉన్న మీ గోత్రపు పెద్దల్ని
తీసుకొని, వెయ్యిమంది మీద, వందమంది మీద,
యాభైమంది మీద, పదిమంది మీద ప్రధాను
లుగా నియమించాను; అలాగే మీ గోత్రాల్లో అధి
కారులుగా నియమించాను.

**1:1** *పదకోశం చూడండి. **1:3** *అక్ష., “ఇశ్రాయేలు కుమారులు.” #లేదా “ఈజిప్టు.”

**1:7** *లెబానోను పర్వతశ్రేణి అని స్పష్టమౌతోంది.
**1:8** *అక్ష., “విత్తనానికి.”

**1వ అధ్యా.**
a సం 32:13; సం 33:38
b సం 21:23, 24
c ద్వితీ 17:18; నెహె 8:7
d ఆది 15:16

**2వ వరుస**
a యెహో 13:1, 5
b ఆది 15:18
c ఆది 26:3
d ఆది 28:13
e ఆది 12:7; ఆది 13:14, 15; ఆది 17:1, 7
f నిర్గ 18:17, 18
g ఆది 15:1, 5; నిర్గ 32:13; సం 26:51; ద్వితీ 10:22
h 1రా 3:8
i ఆది 12:1-3; ఆది 22:15, 17; ఆది 26:3, 4
j నిర్గ 18:17, 18; సం 11:11; సం 20:3
k నిర్గ 18:21

16 “ఆ సమయంలో నేను మీ న్యాయమూర్తు
లకు ఈ ఆదేశాలు ఇచ్చాను: ‘మీ సహోద
రుల మధ్య తలెత్తిన ఒక వివాదం మీ ముందుకు
వచ్చినప్పుడు, ఆ వివాదం ఇద్దరు ఇశ్రాయేలీ
యుల మధ్య వచ్చిందే కానివ్వండి, లేదా
ఒక ఇశ్రాయేలీయుడికి, ఒక పరదేశికి మధ్య
వచ్చిందే కానివ్వండి,[a] మీరు న్యాయంగా తీర్పు
తీర్చాలి.[b] 17 తీర్పు తీరుస్తున్నప్పుడు మీరు
పక్షపాతం చూపించకూడదు.[c] గొప్పవాళ్ల వివా
దాన్ని విన్నట్టే సామాన్యుల వివాదాన్ని కూడా
వినాలి.[d] మీరు మనుషులకు భయపడకూ
డదు,[e] ఎందుకంటే తీర్పు దేవునిది;[f] ఒకవేళ
ఏదైనా వివాదాన్ని పరిష్కరించడం మీకు మరీ
కష్టమైతే, దాన్ని నా దగ్గరికి తీసుకురావాలి.
అప్పుడు నేను దాన్ని వింటాను.’[g] 18 ఆ సమ
యంలో, మీరు చేయాల్సిన వాటన్నిటి గురించి
నేను మీకు నిర్దేశాలు ఇచ్చాను.

19 “తర్వాత మనం మన దేవుడైన యెహోవా
ఆజ్ఞాపించినట్టే హోరేబు నుండి బయల్దేరి, అమో
రీయుల కొండ ప్రాంతానికి[h] వెళ్తున్నప్పుడు మీరు
చూసిన భయంకరమైన మహా ఎడారి[i] గుండా
నడుచుకుంటూ, చివరికి కాదేషు-బర్నేయకు[j]
చేరుకున్నాం. 20 అప్పుడు నేను మీతో ఇలా
అన్నాను: ‘యెహోవా మనకు ఇవ్వబోతున్న
అమోరీయుల కొండ ప్రాంతానికి మీరు వచ్చారు.
21 ఇదిగో, మీ దేవుడైన యెహోవా ఈ దేశాన్ని
మీకు ఇచ్చేశాడు. మీరు వెళ్లి మీ పూర్వీకుల
దేవుడైన యెహోవా మీకు చెప్పినట్టే దాన్ని స్వాధీ
నపర్చుకోండి.[k] భయపడకండి, బెదిరిపోకండి.’

22 “అయితే మీరంతా నా దగ్గరికి వచ్చి
ఇలా అన్నారు: ‘మనకు ముందుగా కొంతమంది
మనుషుల్ని పంపుదాం. వాళ్లు వెళ్లి ఆ దేశాన్ని
పరిశీలించి, మనం ఏ దారిలో వెళ్లాలో, మనకు
ఎలాంటి నగరాలు ఎదురౌతాయో చెప్తారు.’[l]
23 ఆ సలహా నాకు నచ్చి, మీ మధ్య ఒక్కో
గోత్రం నుండి ఒక్కో వ్యక్తి చొప్పున 12 మందిని
ఎంచుకున్నాను.[m] 24 వాళ్లు బయల్దేరి కొండ
ప్రాంతానికి వెళ్లి,[n] ఎష్కోలు లోయకు* చేరుకొని,
ఆ దేశాన్ని వేగు చూశారు. 25 వాళ్లు ఆ దేశం
లోని కొన్ని పండ్లు మన దగ్గరికి మోసుకొచ్చారు,
అలాగే ‘మన దేవుడైన యెహోవా మనకు ఇవ్వ
బోతున్న దేశం మంచిది’ అనే కబురు తెచ్చారు.[a]
26 కానీ మీరు అక్కడికి వెళ్లడానికి నిరాకరిం
చారు, మీ దేవుడైన యెహోవా ఆదేశానికి ఎదురు
తిరిగారు.[b] 27 మీరు మీ డేరాల్లో ఉండి ఇలా
సణుక్కున్నారు: ‘యెహోవా మమ్మల్ని ద్వేషిం
చాడు కాబట్టే అమోరీయుల చేతికి అప్పగించి
సమూలంగా నాశనం చేయడానికి మమ్మల్ని
ఐగుప్తు దేశం నుండి బయటికి తీసుకొచ్చాడు.
28 మనం వెళ్లే చోటు ఎలాంటిది? “ఆ ప్రజలు
మనకన్నా పొడుగ్గా, బలంగా ఉన్నారు, వాళ్ల నగ
రాలు గొప్పవి, వాళ్ల ప్రాకారాలు ఆకాశాన్ని
అంటుతున్నాయి.[c] అంతేకాదు మేము అక్కడ
అనాకీయుల్ని చూశాం”[d] అని అంటూ మన
సహోదరులు మన గుండెలు నీరుగారిపోయేలా
చేశారు.’[e]

29 “కాబట్టి నేను మీతో ఇలా అన్నాను:
‘మీరు వాళ్లకు భయపడకండి, బెదిరిపోకండి.[f]
30 మీ దేవుడైన యెహోవా మీకు ముందుగా వెళ్లి,
మీ తరఫున పోరాడతాడు;[g] ఆయన ఐగుప్తులో
మీ కళ్లముందు చేసినట్టే చేస్తాడు.[h] 31 ఈ
చోటికి వచ్చేవరకు, మీరు వెళ్లిన ప్రతీచోట మీ
దేవుడైన యెహోవా మిమ్మల్ని ఎలా మోశాడో
మీరు ఎడారిలో చూశారు. ఒక వ్యక్తి తన కుమా
రుణ్ణి ఎత్తుకొని మోసినట్టు ఆయన మిమ్మల్ని
మోశాడు.’ 32 ఇంత చేసినా, మీరు మీ దేవు
డైన యెహోవా మీద విశ్వాసం ఉంచలేదు.[i]
33 మీరు డేరాలు వేసుకొని నివసించేలా
మీకోసం చోటు వెదకడానికి దారిలో ఆయన
మీకు ముందుగా వెళ్తూ ఉన్నాడు. మీరు నడ
వాల్సిన దారిని మీకు చూపించడానికి ఆయన
రాత్రిపూట అగ్నిలో, పగటిపూట మేఘంలో
ప్రత్యక్షమయ్యాడు.[j]

34 “ఆ సమయమంతట్లో మీరు అన్న
మాటల్ని యెహోవా విని, కోపంతో ఇలా
ప్రమాణం చేశాడు:[k] 35 ‘ఈ దుష్ట తరం
లోని వాళ్లలో ఒక్కరు కూడా నేను మీ పూర్వీకు
లకు ఇస్తానని ప్రమాణం చేసిన మంచి దేశాన్ని
చూడరు.[l] 36 కేవలం యెఫున్నె కుమారు
డైన కాలేబు మాత్రమే దాన్ని చూస్తాడు,

1:24 *లేదా “వాగుకు.”

**1వ అధ్యా.**
a లేవీ 19:34, లేవీ 24:22
b నిర్గ 23:8, యోహా 7:24
c లేవీ 19:15, రోమా 2:11
d నిర్గ 23:3
e సామె 29:25
f 2ది 19:6
g నిర్గ 18:25, 26
h సం 13:29
i సం 10:12, ద్వితీ 8:14, 15, యిర్మీ 2:6
j సం 13:26
k నిర్గ 23:27, ద్వితీ 1:8
l సం 13:1, 2
m సం 13:3
n సం 13:17

**2వ వరుస**
a సం 13:23-27
b సం 14:1-4
c సం 13:28, 33
d సం 13:22, యెహో 11:21
e సం 32:9, యెహో 14:7, 8
f సం 14:9
g నిర్గ 14:14, యెహో 10:42
h సం 14:22
i కీర్త 78:22, కీర్త 106:24, హెబ్రీ 3:16, 19, యూదా 5
j నిర్గ 13:21, నిర్గ 40:36, సం 10:33, 34, కీర్త 78:14
k సం 14:28, 35, సం 32:10-12, ద్వితీ 2:14, కీర్త 95:11, హెబ్రీ 3:11
l సం 14:29, 35, 1కొ 10:1, 5, హెబ్రీ 3:17

అతను తప్పకుండా దాన్ని చూస్తాడు, అతను నడిచిన దేశాన్ని నేను అతనికి, అతని కుమారులకు ఇస్తాను. ఎందుకంటే అతను నిండు హృదయంతో* యెహోవాను అనుసరించాడు.[a] **37** (మీ వల్ల యెహోవా నా మీద కూడా కోపగించుకున్నాడు. ఆయన నాతో ఇలా అన్నాడు: “నువ్వు కూడా ఆ దేశంలోకి ప్రవేశించవు.[b] **38** నీ సేవకుడూ, నూను కుమారుడూ అయిన యెహోషువ[c] ఆ దేశంలోకి ప్రవేశిస్తాడు. అతన్ని బలపర్చు,*[d] ఎందుకంటే ఆ దేశాన్ని స్వాధీనపర్చుకునేలా ఇశ్రాయేలీయుల్ని నడిపించబోయేది అతనే.”) **39** అంతేకాదు, దోపుడుసొమ్ము అవుతారని మీరు చెప్పిన మీ పిల్లలు,[e] నేడు మంచిచెడ్డలు తెలియని మీ కుమారులు ఆ దేశంలో అడుగుపెడతారు, నేను దాన్ని వాళ్లకు సొత్తుగా ఇస్తాను.[f] **40** కానీ మీరైతే, వెనక్కి తిరిగి ఎర్రసముద్ర మార్గంలో ఎడారిలోకి వెళ్లిపోండి.’[g]

**41** “అప్పుడు మీరు నాతో, ‘మేము యెహోవాకు వ్యతిరేకంగా పాపం చేశాం. మేము ఇప్పుడు అక్కడికి వెళ్లి యెహోవా మాకు ఆజ్ఞాపించినట్టే పోరాడతాం!’ అన్నారు. అలా మీలో ప్రతీ ఒక్కరు యుద్ధ ఆయుధాలు ధరించారు, కొండ మీదికి వెళ్లి వాళ్లను జయించడం చిన్న విషయం అనుకున్నారు.[h] **42** కానీ యెహోవా నాతో ఇలా అన్నాడు: ‘“మీరు ఆ కొండమీదికి వెళ్లి పోరాడకూడదు, ఎందుకంటే నేను మీకు తోడుగా ఉండను.[i] ఒకవేళ వెళ్తే, మీరు మీ శత్రువుల చేతుల్లో ఓడిపోతారు” అని వాళ్లకు చెప్పు.’ **43** కాబట్టి నేను వచ్చి ఆ మాటను మీకు చెప్పాను, కానీ మీరు వినలేదు. మీరు యెహోవా ఆదేశాన్ని మీరి, అహంకారంతో ఆ కొండమీదికి వెళ్లడానికి ప్రయత్నించారు. **44** అప్పుడు, ఆ కొండ మీద నివసిస్తున్న అమోరీయులు మిమ్మల్ని ఎదుర్కోవడానికి వచ్చి, కందిరీగలు తరిమినట్టు మిమ్మల్ని తరిమి, శేయీరులో హోర్మా వరకు చెదరగొట్టారు. **45** కాబట్టి మీరు తిరిగొచ్చి యెహోవా ముందు ఏడ్వడం మొదలుపెట్టారు, కానీ యెహోవా మీ మొర వినలేదు, మిమ్మల్ని పట్టించుకోలేదు. **46** అందుకే మీరు అంతకాలం పాటు కాదేషులో నివసించారు.

**2** “తర్వాత యెహోవా నాకు చెప్పినట్టే మనం వెనక్కి తిరిగి, ఎర్రసముద్ర మార్గంలో ఎడారికి ప్రయాణించాం.[a] మనం చాలా రోజుల పాటు శేయీరు కొండ చుట్టూ తిరిగాం. **2** చివరికి యెహోవా నాతో ఇలా అన్నాడు: **3** ‘మీరు ఇన్ని రోజుల పాటు ఈ కొండ చుట్టూ తిరిగింది చాలు. ఇప్పుడు ఉత్తరం వైపు తిరగండి. **4** నువ్వు ప్రజలకు ఇలా ఆజ్ఞాపించు: “మీరు శేయీరులో నివసిస్తున్న[b] మీ సహోదరులైన ఏశావు వంశస్థుల[c] సరిహద్దు మీదుగా వెళ్తారు. వాళ్లు మిమ్మల్ని చూసి భయపడతారు.[d] కానీ మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. **5** మీరు వాళ్లతో శత్రుత్వం పెట్టుకోకండి.* నేను వాళ్ల దేశంలోని ఏ కాస్త భూమినీ, కనీసం ఒక్క పాదం పట్టేంత భూమిని కూడా మీకు ఇవ్వను. ఎందుకంటే నేను శేయీరు కొండను ఏశావుకు సొత్తుగా ఇచ్చాను.[e] **6** మీరు అక్కడ తినే ఆహారానికి, తాగే నీళ్లకు వాళ్లకు డబ్బులు చెల్లించాలి.[f] **7** ఎందుకంటే మీరు చేసిన ప్రతీ పనిలో మీ దేవుడైన యెహోవా మిమ్మల్ని దీవిస్తూ వచ్చాడు. ఈ మహా ఎడారిలో మీరు సాగించిన నడక గురించి కూడా ఆయనకు పూర్తిగా తెలుసు. ఈ 40 సంవత్సరాలు యెహోవా మీకు తోడుగా ఉన్నాడు, మీకు ఏమీ తక్కువ కాలేదు.”’[g] **8** కాబట్టి మనం శేయీరులో నివసిస్తున్న మన సహోదరులైన ఏశావు వంశస్థుల సరిహద్దు మీదుగా వెళ్లాం.[h] అరాబా మార్గానికి, ఏలతుకు, ఎసోన్గెబెరుకు[i] వెళ్లకుండా చూసుకున్నాం.

“తర్వాత మనం పక్కకు తిరిగి మోయాబు ఎడారి మార్గం గుండా ప్రయాణించాం.[j] **9** అప్పుడు యెహోవా నాతో ఇలా అన్నాడు: ‘మోయాబీయులతో శత్రుత్వం పెట్టుకోకండి, వాళ్లతో యుద్ధం చేయకండి; వాళ్ల దేశంలోని ఏ కాస్త భూమినీ నేను మీకు సొత్తుగా ఇవ్వను. ఎందుకంటే నేను ఆరు ప్రాంతాన్ని లోతు వంశస్థులకు[k] సొత్తుగా ఇచ్చాను. **10** (ఇంతకు

**1వ అధ్యా.**
a సం 14:24; యెహో 14:9
b సం 20:12; సం 27:13, 14; ద్వితీ 3:26; కీర్త 106:32
c నిర్గ 33:11; సం 11:28
d సం 27:18; ద్వితీ 31:7; యెహో 1:6, 9
e సం 14:3
f సం 14:30, 31
g సం 14:25
h సం 14:39-45
i లేవీ 26:14, 17

**2వ వరుస**

**2వ అధ్యా.**
a సం 14:25
b ఆది 27:39, 40; ఆది 36:8, 9
c సం 20:14; ద్వితీ 23:7
d నిర్గ 15:15; నిర్గ 23:27
e ద్వితీ 32:8; యెహో 24:4; అపొ 17:26
f సం 20:18, 19
g ద్వితీ 29:5; నెహె 9:21; కీర్త 23:1; కీర్త 34:9, 10
h సం 20:20, 21
i 2ది 8:17
j సం 21:13; న్యా 11:17, 18; 2ది 20:10
k ఆది 19:36, 37

**1:36** *అక్ష., “పూర్తిగా; సంపూర్ణంగా.” **1:38** *లేదా “దేవుడు అతన్ని బలపర్చాడు” అయ్యుంటుంది.

**2:5** *లేదా “వాళ్లను రెచ్చగొట్టకండి.”

ముందు అక్కడ ఏమీయులు[a] నివసించేవాళ్లు.
వాళ్లు అనాకీయుల్లాగే పొడుగ్గా, బలంగా ఉండే
వాళ్లు; వాళ్ల సంఖ్య చాలాపెద్దది. **11** రెఫాయీ
యులు[b] కూడా అనాకీయుల్లాగే[c] ఉండేవాళ్లు,
మోయాబీయులు వాళ్లను ఏమీయులని పిలిచే
వాళ్లు. **12** అంతకుముందు శేయీరులో హోరీ
యులు[d] ఉండేవాళ్లు. కానీ ఏశావు వంశస్థులు
వాళ్లను ఓడించి, సమూలంగా నాశనం చేసి
వాళ్ల ప్రాంతంలో స్థిరపడ్డారు.[e] యెహోవా ఖచ్చి
తంగా తమకు సొత్తుగా ఇవ్వబోతున్న దేశం విష
యంలో ఇశ్రాయేలీయులు కూడా అలాగే
చేస్తారు.) **13** ఇప్పుడు మీరు బయల్దేరి జెరెదు
లోయ* దాటండి.’ కాబట్టి మనం జెరెదు
లోయ*[f] దాటాం. **14** కాదేషు-బర్నేయ నుండి
నడుచుకుంటూ జెరెదు లోయ* దాటే వరకు
మనకు 38 సంవత్సరాలు పట్టింది. యెహోవా
వాళ్లతో ప్రమాణం చేసినట్టే ఆ సైనికుల తరమంతా
సమాజంలో లేకుండా నశించిపోయేవరకు మనం
ప్రయాణిస్తూ ఉన్నాం.[g] **15** వాళ్లు నశించి
పోయే వరకు, వాళ్లను సమాజంలో లేకుండా
చేయడానికి యెహోవా చెయ్యి వాళ్లకు వ్యతిరే
కంగా ఉంది.[h]

**16** “ఆ సైనికులందరూ చనిపోయిన వెంటనే,[i]
**17** యెహోవా మళ్లీ నాతో మాట్లాడి ఇలా
అన్నాడు: **18** ‘ఈ రోజు మీరు మోయాబు
ప్రాంతమైన ఆరును దాటివెళ్లాలి. **19** మీరు
అమ్మోనీయుల ప్రాంతం దగ్గరికి వచ్చినప్పుడు
వాళ్లను వేధించకండి, రెచ్చగొట్టకండి; నేను
అమ్మోనీయుల దేశంలోని ఏ కాస్త భూమినీ
మీకు సొత్తుగా ఇవ్వను. ఎందుకంటే నేను
దాన్ని లోతు వంశస్థులకు సొత్తుగా ఇచ్చాను.[j]
**20** ఇది కూడా ఒకప్పుడు రెఫాయీయుల
ప్రాంతంగా[k] పరిగణించబడేది. (అప్పట్లో అక్కడ
రెఫాయీయులు నివసించేవాళ్లు, అమ్మోనీ
యులు వాళ్లను జంజుమ్మీయులని పిలిచేవాళ్లు.
**21** అనాకీయుల్లాగే వాళ్లు పొడుగ్గా, బలంగా
ఉండేవాళ్లు;[l] వాళ్ల సంఖ్య చాలా పెద్దది. కానీ
యెహోవా వాళ్లను అమ్మోనీయుల ఎదుట సమూ
లంగా నాశనం చేశాడు. ఈ అమ్మోనీయులు
వాళ్లను తరిమేసి వాళ్ల ప్రాంతంలో స్థిరపడ్డారు.

**22** ప్రస్తుతం శేయీరులో ఉంటున్న ఏశావు
వంశస్థుల[a] విషయంలో కూడా ఆయన అలాగే
చేశాడు. వాళ్ల ఎదుట హోరీయుల్ని సమూలంగా
నాశనం చేశాడు.[b] అలా ఏశావు వంశస్థులు
హోరీయుల ప్రాంతాన్ని స్వాధీనం చేసుకొని, నేటి
వరకు అక్కడే నివసిస్తున్నారు. **23** ఆవీయుల
విషయానికొస్తే, వాళ్లు గాజా[c] పరిసర ప్రాంతం
లోని గ్రామాల్లో నివసించేవాళ్లు. ఆ తర్వాత
కఫ్తోరు* నుండి వచ్చిన కఫ్తోరీయులు[d] వాళ్లను
సమూలంగా నాశనం చేసి వాళ్ల ప్రాంతంలో స్థిర
పడ్డారు.)

**24** “ ‘ఇప్పుడు మీరు లేచి, అర్నోను లోయ*[e]
దాటండి. ఇదిగో, అమోరీయుడూ హెష్బోను
రాజూ అయిన సీహోనును[f] నేను మీ చేతికి
అప్పగించేశాను. కాబట్టి అతని దేశాన్ని స్వాధీనం
చేసుకోవడం మొదలుపెట్టండి, అతనితో యుద్ధం
చేయండి. **25** నేడు నేను ఆకాశం కింద మీ
గురించిన వార్త వినే ప్రజలందరూ మీరంటే భయ
పడేలా, బెదిరిపోయేలా చేయడం మొదలుపెడ
తాను. వాళ్లు మీ గురించి విని కలవరపడతారు,
వణికిపోతారు.’[g]

**26** “అప్పుడు నేను కెదేమోతు[h] ఎడారి
నుండి హెష్బోను రాజైన సీహోను దగ్గరికి
సందేశకుల్ని పంపి, ఈ శాంతికరమైన మాటలు
చెప్పమన్నాను:[i] **27** ‘దయచేసి నన్ను నీ దేశం
గుండా వెళ్లనివ్వు. నేను కుడివైపుకు గానీ ఎడమ
వైపుకు గానీ తిరగకుండా తిన్నగా రాజమార్గంలో
వెళ్లిపోతాను.[j] **28** నువ్వు నాకు అమ్మే ఆహా
రాన్ని మాత్రమే నేను తింటాను, నువ్వు నాకు
అమ్మే నీళ్లను మాత్రమే తాగుతాను. నన్ను నీ
దేశం గుండా నడుచుకుంటూ వెళ్లనిస్తే చాలు.
**29** శేయీరులో నివసిస్తున్న ఏశావు వంశస్థులు,
ఆరులో నివసిస్తున్న మోయాబీయులు కూడా
నన్ను అలాగే వెళ్లనిచ్చారు. నేను యొర్దాను దాటి
మా దేవుడైన యెహోవా మాకు ఇవ్వబోతున్న
దేశంలోకి అడుగుపెట్టేవరకు నీ దేశం గుండా
వెళ్లనిస్తే చాలు.’ **30** కానీ హెష్బోను రాజైన
సీహోను మనల్ని తన ప్రాంతం గుండా వెళ్ల
నివ్వలేదు. ఎందుకంటే మీ దేవుడైన యెహోవా

**2వ అధ్యా.**
*a* ఆది 14:5
*b* ద్వితీ 3:11; 1ది 20:6
*c* సం 13:22, 33
*d* ఆది 14:6; ఆది 36:20
*e* ఆది 27:39, 40
*f* సం 21:12
*g* సం 14:33; సం 32:11; ద్వితీ 1:35; కీర్త 95:11; హెబ్రీ 3:18; యూదా 5
*h* 1కొ 10:1, 5
*i* సం 26:63, 64
*j* ఆది 19:36, 38; ద్వితీ 2:9; న్యా 11:15; 2ది 20:10; అపొ 17:26
*k* ఆది 15:18-20; ద్వితీ 3:11
*l* సం 13:33; ద్వితీ 9:1, 2

**2వ వరుస**
*a* ఆది 36:8
*b* ఆది 14:6; ద్వితీ 2:12
*c* ఆది 10:19
*d* ఆది 10:13, 14
*e* సం 21:13
*f* సం 21:23
*g* నిర్గ 15:14; నిర్గ 23:27; ద్వితీ 11:25; యెహో 2:9, 10
*h* యెహో 13:15, 18; యెహో 21:8, 37
*i* ద్వితీ 20:10
*j* సం 21:21, 22

**2:13, 14** *లేదా “వాగు.”

**2:23** *అంటే, క్రేతు. **2:24** *లేదా “అర్నోను వాగు.”

అతని మనసును* కఠినం అవ్వనిచ్చాడు,[a] అతని
హృదయాన్ని రాయిలా మారనిచ్చాడు. ఇలా
అతన్ని మీ చేతులకు అప్పగించడానికే దేవుడు
అలా చేశాడు.[b]

31 “తర్వాత యెహోవా నాకు ఇలా
చెప్పాడు: ‘ఇదిగో, ఇప్పటికే సీహోనును, అతని
దేశాన్ని నీకు ఇవ్వడం మొదలుపెట్టేశాను. అతని
దేశాన్ని స్వాధీనం చేసుకోవడం ఆరంభించు.’[c]
32 సీహోను తన ప్రజలందరితో కలిసి
యాహజు దగ్గర మనతో యుద్ధం చేయడానికి
వచ్చినప్పుడు,[d] 33 మన దేవుడైన యెహోవా
అతన్ని మన చేతికి అప్పగించడంతో మనం
అతన్ని, అతని కుమారుల్ని, అతని ప్రజలం
దర్నీ ఓడించాం. 34 ఆ సమయంలో మనం
అతని నగరాలన్నిటినీ చెరపట్టి పురుషులు,
స్త్రీలు, పిల్లలతో సహా వాటన్నిటినీ పూర్తిగా
నాశనం చేశాం. ఒక్కర్ని కూడా బ్రతకనివ్వలేదు.[e]
35 కేవలం పశువుల్ని, అలాగే చెరపట్టిన నగ
రాల్లోని దోపుడుసొమ్మును మాత్రమే మనం
దోచుకున్నాం. 36 అర్నోను లోయ* అంచున
ఉన్న అరోయేరు మొదలుకొని[f] (లోయలో ఉన్న
నగరం కూడా కలుపుకొని) గిలాదు వరకు మనం
స్వాధీనం చేసుకోలేకపోయిన పట్టణమంటూ
ఏదీ లేదు. మన దేవుడైన యెహోవా వాటన్ని
టినీ మన చేతికి అప్పగించాడు.[g] 37 అయితే
అమ్మోనీయుల దేశం జోలికి,[h] అంటే యబ్బోకు[i]
వాగు* ఒడ్డున ఉన్న ప్రాంతమంతటి జోలికి,
కొండ ప్రాంతంలోని నగరాల జోలికి, లేదా మన
దేవుడైన యెహోవా నిషేధించిన ఏ ప్రాంతం జోలికీ
మీరు వెళ్లలేదు.

3 “తర్వాత మనం పక్కకు తిరిగి, బాషాను
మార్గం గుండా వెళ్లాం. అప్పుడు బాషాను
రాజైన ఓగు తన ప్రజలందర్నీ తీసుకొని
మనతో యుద్ధం చేయడానికి ఎద్రెయికి వచ్చాడు.[j]
2 అప్పుడు యెహోవా నాతో ఇలా అన్నాడు:
‘అతన్ని చూసి భయపడకు. ఎందుకంటే అతన్ని,
అతని ప్రజలందర్నీ, అతని దేశాన్ని నేను నీ
చేతికి అప్పగిస్తాను. నువ్వు హెష్బోనులో నివ
సించిన అమోరీయుల రాజైన సీహోనుకు చేసి
నట్టే ఇతనికి కూడా చేస్తావు.’ 3 అలా మన
దేవుడైన యెహోవా బాషాను రాజైన ఓగును,
అతని ప్రజలందర్నీ మన చేతికి అప్పగిం
చాడు. మనం వాళ్లలో ఒక్కరు కూడా మిగల
కుండా ఉండేవరకు అందర్నీ చంపుకుంటూ
వచ్చాం. 4 తర్వాత మనం అతని నగరాలన్ని
టినీ చెరపట్టాం. మనం వాళ్ల దగ్గర నుండి తీసు
కోని పట్టణమంటూ ఏదీ లేదు. బాషానులో
ఓగు రాజ్యమైన అర్గోబు ప్రదేశమంతటినీ, అంటే
మొత్తం 60 నగరాల్ని మనం స్వాధీనం చేసు
కున్నాం.[a] 5 ఆ నగరాలన్నిటికీ ఎత్తైన ప్రాకా
రాలు, ద్వారాలు, అడ్డగడియలు ఉన్నాయి. అంతే
కాదు, ఎన్నో చిన్న పట్టణాల్ని కూడా మనం
స్వాధీనం చేసుకున్నాం. 6 మనం హెష్బోను
రాజైన సీహోను విషయంలో చేసినట్టే, వాళ్లను
పూర్తిగా నాశనం చేశాం.[b] వాళ్ల నగరాలన్నిటినీ,
వాటిలో ఉన్న పురుషుల్ని, స్త్రీలను, పిల్లల్ని
సమూలంగా నాశనం చేశాం.[c] 7 అలాగే వాళ్ల
పశువులన్నిటినీ, వాళ్ల నగరాల్లోని దోపుడు
సొమ్మును తీసుకున్నాం.

8 “ఆ సమయంలో మనం యొర్దాను ప్రదే
శంలో ఉన్న ఇద్దరు అమోరీయుల రాజుల
దేశాన్ని[d] అంటే అర్నోను లోయ* నుండి
హెర్మోను పర్వతం వరకున్న ప్రాంతాల్ని చెర
పట్టాం[e] 9 (ఈ హెర్మోను పర్వతాన్ని సీదోనీ
యులు షిర్యోను అనీ, అమోరీయులు శెనీరు
అనీ పిలిచేవాళ్లు); 10 పీఠభూమిలోని నగ
రాలన్నిటినీ, గిలాదు ప్రాంతమంతటినీ, అలాగే
బాషానులో ఓగు రాజ్యానికి చెందిన సల్కా,
ఎద్రెయి[f] నగరాల వరకున్న బాషాను ప్రాంతమం
తటినీ మనం చెరపట్టాం. 11 రెఫాయీయుల్లో
బాషానుకు చెందిన ఓగు రాజే చివరివాడు.
అతని పాడెను* ఇనుముతో# తయారుచేశారు.
అది ఇప్పటికీ అమ్మోనీయుల ప్రాంతమైన
రబ్బాలో ఉంది. ప్రామాణిక మూర△ ప్రకారం
ఆ పాడె పొడవు తొమ్మిది మూరలు, వెడల్పు

2వ అధ్యా.
a రోమా 9:18
b సం 21:25
c సం 32:33; కీర్త 135:10-12
d సం 21:23, 24; న్యా 11:20
e ద్వితీ 20:16, 17
f ద్వితీ 3:12; ద్వితీ 4:47, 48; యెహో 13:8, 9
g కీర్త 44:3
h ద్వితీ 3:16; న్యా 11:15
i సం 21:23, 24

3వ అధ్యా.
j సం 21:33-35

2వ వరుస
a సం 32:33; ద్వితీ 29:7, 8; యెహో 13:29, 30
b లేవీ 27:29
c లేవీ 18:25
d సం 32:33
e యెహో 12:1, 2
f సం 21:33

2:30 *పదకోశంలో “రూ-అహ్; న్యూమా” చూడండి.
2:36; 3:8 *లేదా “అర్నోను వాగు.” 2:37 *అక్ష., “లోయ.”

3:11 *లేదా “శవపేటికను.” #లేదా “నల్లని అగ్గిరాయితో” అయ్యుంటుంది. △అప్పట్లో ఒక మూర 44.5 సెంటీమీటర్లతో (17.5 అంగుళాలతో) సమానం. అనుబంధం B14 చూడండి.

నాలుగు మూరలు. 12 ఆ సమయంలో మనం
ఈ ప్రాంతాన్ని, అంటే అర్నోను లోయ* దగ్గరున్న
అరోయేరు[a] మొదలుకొని గిలాదు కొండ ప్రాంతం
లోని సగభాగం వరకున్న ప్రాంతాన్ని స్వాధీనం
చేసుకున్నాం. నేను అక్కడి నగరాల్ని రూబేనీ
యులకు, గాదీయులకు ఇచ్చాను.[b] 13 గిలా
దులో మిగిలిన భాగాన్ని, ఓగు రాజ్యంలోని
బాషాను అంతటినీ నేను మనష్షే అర్ధగోత్రం
వాళ్లకు ఇచ్చాను.[c] బాషానుకు చెందిన అర్గోబు
ప్రదేశమంతా రెఫాయీయుల ప్రదేశమని పిల
వబడేది.

14 "మనష్షే వంశస్థుడైన యాయీరు[d] గెషూ
రీయుల, మాయకాతీయుల[e] సరిహద్దు వరకున్న
అర్గోబు ప్రదేశమంతటినీ[f] తీసుకొని, బాషాను
లోని ఆ గ్రామాలకు హవోత్-యాయీరు* అని
తన పేరే పెట్టుకున్నాడు.[g] ఇప్పటికీ వాటికి
అదే పేరు. 15 గిలాదు ప్రాంతాన్ని నేను మాకీ
రుకు ఇచ్చాను.[h] 16 అలాగే రూబేనీయు
లకు, గాదీయులకు[i] గిలాదు నుండి అర్నోను
లోయ* వరకు (ఆ లోయ మధ్యభాగం దాని
సరిహద్దు), అమ్మోనీయుల సరిహద్దు అయిన
యబ్బోకు లోయ వరకు, 17 అలాగే అరాబా,
యొర్దాను నది, దాని ఒడ్డు వరకు, కిన్నెరెతు నుండి
అరాబా సముద్రం వరకు అంటే ఉప్పు సముద్రం*
వరకు ఇచ్చాను. ఈ సముద్రం, తూర్పు వైపున
పిస్గా కొండచరియల దిగువన ఉంది.[j]

18 "తర్వాత నేను మీకు ఈ ఆజ్ఞ ఇచ్చాను:
'మీరు ఈ దేశాన్ని స్వాధీనపర్చుకోవడానికి మీ
దేవుడైన యెహోవా దీన్ని మీకు ఇచ్చాడు. మీలో
శూరులైన వాళ్లంతా ఆయుధాలు ధరించి, మీ
సహోదరులైన ఇశ్రాయేలీయుల ముందు నది
దాటాలి. 19 కేవలం మీ భార్యలు, పిల్లలు, మీ
పశువులు (మీకు చాలా పశువులు ఉన్నాయని
నాకు బాగా తెలుసు) మాత్రమే నేను మీకు
ఇచ్చిన నగరాల్లో ఉండవచ్చు. 20 యెహోవా
మీకు ఇచ్చినట్టే మీ సహోదరులకు కూడా విశ్రాం
తిని ఇచ్చేవరకు, యొర్దాను అవతల మీ దేవు
డైన యెహోవా వాళ్లకు ఇవ్వబోయే దేశాన్ని
వాళ్లు స్వాధీనం చేసుకునే వరకు మీ కుటుం
బాలు, మీ పశువులు ఇక్కడే ఉండవచ్చు. ఆ
తర్వాత మీలో ప్రతీ ఒక్కరు నేను మీకు సొత్తుగా
ఇచ్చిన ప్రాంతానికి తిరిగొస్తారు.'[a]

21 "ఆ సమయంలో నేను యెహోషువకు[b]
ఈ ఆజ్ఞ ఇచ్చాను: 'మీ దేవుడైన యెహోవా
ఈ ఇద్దరు రాజులకు చేసినదాన్ని నువ్వు కళ్లారా
చూశావు. నది దాటి నువ్వు వెళ్లే రాజ్యాలన్నిటి
విషయంలో కూడా యెహోవా అదే చేస్తాడు.[c]
22 మీరు వాళ్లను చూసి భయపడకూడదు,
ఎందుకంటే మీ దేవుడైన యెహోవాయే మీ తర
ఫున వాళ్లతో పోరాడతాడు.'[d]

23 "ఆ సమయంలో నేను యెహోవాను
ఇలా వేడుకున్నాను: 24 'సర్వోన్నత ప్రభువైన
యెహోవా, నువ్వు నీ గొప్పతనాన్ని, నీ శక్తివం
తమైన బాహువును నీ సేవకునికి చూపించడం[e]
మొదలుపెట్టావు. నువ్వు చేసినలాంటి శక్తివంత
మైన కార్యాల్ని పరలోకంలో గానీ, భూమ్మీద గానీ
ఉన్న ఏ దేవుడు చేయగలడు?[f] 25 దయచేసి
నన్ను ఈ నది దాటనివ్వు, యొర్దాను నది అవ
తల ఉన్న మంచి దేశాన్ని, ఈ అందమైన
పర్వత ప్రాంతాన్ని, లెబానోనును చూడనివ్వు.'[g]
26 కానీ మీ కారణంగా యెహోవా అప్పటికీ
నా మీద కోపంగానే ఉన్నాడు,[h] అందుకే ఆయన
నా మొర వినలేదు. బదులుగా యెహోవా నాతో
ఇలా అన్నాడు: 'ఇక చాలు! ఈ విషయం గురించి
ఇంకెప్పుడూ నాతో మాట్లాడకు! 27 నువ్వు
పిస్గా కొండ మీదికి వెళ్లి[i] పడమటి వైపు,
ఉత్తరం వైపు, దక్షిణం వైపు, తూర్పు వైపు తల
ఎత్తి నీ కళ్లారా ఆ దేశాన్ని చూడు. ఎందు
కంటే నువ్వు ఈ యొర్దాను నది దాటవు.[j]
28 నువ్వు యెహోషువను నాయకుడిగా నియ
మించి,[k] అతన్ని ప్రోత్సహించి, బలపర్చు. ఎందు
కంటే, ఈ ప్రజల ముందు నది దాటేది, నువ్వు
చూడబోయే దేశాన్ని స్వాధీనం చేసుకునేలా
ఈ ప్రజల్ని నడిపించేది అతనే.' 29 ఇదంతా
మనం బేత్పెయోరు ఎదురుగా ఉన్న లోయలో
నివసిస్తున్నప్పుడు జరిగింది.[l]

4 "ఇశ్రాయేలీయులారా, మీరు పాటించేలా
నేను మీకు బోధిస్తున్న ఈ నియమాల్ని,
న్యాయనిర్ణయాల్ని వినండి. వీటిని పాటిస్తే మీరు
ప్రాణాలతో ఉండి,[m] మీ పూర్వీకుల దేవుడైన

3:12, 16 *లేదా "అర్నోను వాగు." 3:14 *"డేరాలున్న యాయీరు గ్రామాలు" అని అర్థం. 3:17 *అంటే, మృత సముద్రం.

**3వ అధ్యా.**
a సం 32:34
b సం 32:33
c సం 32:39; యెహో 13:29-31; 1ది 5:23
d 1ది 2:22
e యెహో 13:13
f ద్వితీ 3:4
g సం 32:40, 41
h సం 32:39; యెహో 17:1
i సం 32:33; యెహో 22:9
j సం 34:11, 12

**2వ వరుస**
a యెహో 1:14, 15; యెహో 22:4, 8
b సం 11:28
c యెహో 10:25
d నిర్గ 14:14; ద్వితీ 1:30; ద్వితీ 20:4; యెహో 10:42
e నిర్గ 15:16; ద్వితీ 11:2
f నిర్గ 15:11; 2స 7:22; 1రా 8:23; కీర్త 86:8; యిర్మీ 10:6, 7
g ద్వితీ 1:7; ద్వితీ 11:11, 12
h సం 20:12; సం 27:13, 14; ద్వితీ 4:21; కీర్త 106:32
i సం 27:12
j ద్వితీ 34:1, 4
k సం 27:18-20; ద్వితీ 31:7
l ద్వితీ 34:5, 6

**4వ అధ్యా.**
m లేవీ 18:5

యెహోవా మీకు ఇవ్వబోతున్న దేశంలోకి ప్రవేశించి, దాన్ని స్వాధీనం చేసుకోగలుగుతారు. **2** నేను మీకు ఆజ్ఞాపిస్తున్న యెహోవా ఆజ్ఞల్ని మీరు పాటించాలి, మీరు వాటికి ఏమీ కలపకూడదు, వాటిలో నుండి ఏదీ తీసేయకూడదు.[a]

**3** “పెయోరులోని బయలు విషయంలో యెహోవా ఏమి చేశాడో మీరు కళ్లారా చూశారు; పెయోరులోని బయలును అనుసరించిన ప్రతీ ఒక్కర్ని మీ దేవుడైన యెహోవా మీ మధ్య లేకుండా సమూలంగా నాశనం చేశాడు.[b] **4** కానీ మీ దేవుడైన యెహోవాను అంటిపెట్టుకొని ఉన్న మీరంతా ఈ రోజు సజీవంగా ఉన్నారు. **5** ఇదిగో, నా దేవుడైన యెహోవా నాకు ఆజ్ఞాపించినట్టే ఈ నియమాల్ని, న్యాయనిర్ణయాల్ని నేను మీకు నేర్పించాను.[c] మీరు స్వాధీనం చేసుకోబోయే దేశంలో మీరు వాటిని పాటించాలని నేను వాటిని మీకు నేర్పించాను. **6** మీరు వాటిని జాగ్రత్తగా పాటించాలి.[d] అలా పాటిస్తే ఈ నియమాలన్నిటి గురించి వినే జనాలు మీ తెలివిని,[e] మీ అవగాహనను[f] చూసి, ‘ఈ గొప్ప జనం నిస్సందేహంగా తెలివి, అవగాహన ఉన్న జనం’ అని అంటారు.[g] **7** మనం మొరపెట్టినప్పుడల్లా మన దేవుడైన యెహోవా మనకు దగ్గరగా ఉన్నట్టు ఏ గొప్ప జనానికి వాళ్ల దేవుళ్లు దగ్గరగా ఉన్నారు?[h] **8** నేను ఈ రోజు మీ ముందు పెడుతున్న ఈ ధర్మశాస్త్రం అంతట్లో ఉన్నలాంటి నీతియుక్తమైన నియమాలు, న్యాయనిర్ణయాలు ఏ గొప్ప జనానికి ఉన్నాయి?[i]

**9** “మీరు కళ్లారా చూసినవాటిని మర్చిపోకుండా ఉండేలా, జీవితాంతం అవి మీ హృదయాల్లో ఉండేలా మీరు జాగ్రత్తగా ఉండండి, మీ* గురించి మీరు శ్రద్ధ తీసుకోండి. అంతేకాదు మీరు వాటిని మీ కుమారులకు, మీ మనవళ్లకు తెలియజేయాలి.[j] **10** హోరేబు దగ్గర మీరు మీ దేవుడైన యెహోవా ముందు నిలబడిన రోజున యెహోవా నాతో ఇలా అన్నాడు: ‘ప్రజలు నా మాటలు వినేలా నువ్వు వాళ్లను నా ముందు సమావేశపర్చు. నా మాటలు వినడం వల్ల వాళ్లు భూమ్మీద బ్రతికి ఉన్నంతకాలం నాకు భయపడడం నేర్చుకుంటారు,[a] అలాగే వాళ్లు తమ కుమారులకు కూడా నేర్పిస్తారు.’[b]

**11** “అప్పుడు మీరు ఆ పర్వతం దగ్గరికి వచ్చి దాని అడుగుభాగం దగ్గర నిలబడ్డారు. ఆ సమయంలో ఆ పర్వతం మండుతూ ఉంది, దాని జ్వాలలు ఆకాశాన్ని అంటాయి; కారుమబ్బు, చిమ్మచీకటి కమ్ముకున్నాయి.[c] **12** అప్పుడు యెహోవా ఆ అగ్నిలో నుండి మీతో మాట్లాడడం మొదలుపెట్టాడు.[d] మీరు మాటల శబ్దాన్ని మాత్రమే విన్నారు, ఏ రూపాన్నీ చూడలేదు.[e] కేవలం స్వరమే వినిపించింది. **13** ఆయన మీకు తన ఒప్పందాన్ని* అంటే ఆ పది ఆజ్ఞల్ని#[f] తెలియజేశాడు,[g] వాటిని పాటించమని ఆయన మీకు ఆజ్ఞాపించాడు. ఆ తర్వాత ఆయన వాటిని రెండు రాతి పలకల మీద రాశాడు.[h] **14** మీరు స్వాధీనం చేసుకోబోయే దేశంలో మీరు పాటించాల్సిన నియమాల్ని, న్యాయనిర్ణయాల్ని మీకు బోధించమని ఆ సమయంలో యెహోవా నాకు ఆజ్ఞాపించాడు.

**15** “కాబట్టి, మీ* గురించి మీరు శ్రద్ధ తీసుకోండి. హోరేబు దగ్గర యెహోవా అగ్నిలో నుండి మీతో మాట్లాడిన రోజున మీరు ఏ రూపాన్నీ చూడలేదు. **16** అందుకే మీరు భ్రష్టులు కాకుండా ఉండేలా ఏ ఆకారంలో ఉన్న విగ్రహాన్నీ చేసుకోకూడదు. అది పురుషుని రూపమే గానీ స్త్రీ రూపమే గానీ,[i] **17** భూమ్మీదున్న ఏ జంతువు రూపాన్ని గానీ, ఆకాశంలో ఎగిరే ఏ పక్షి రూపాన్ని గానీ,[j] **18** నేలమీద పాకే దేని రూపాన్ని గానీ, భూమి కింద నీళ్లలో ఉండే ఏ చేప రూపాన్ని గానీ[k] మీరు చేసుకోకూడదు. **19** మీరు ఆకాశం వైపు తల ఎత్తి ఆకాశ సైన్యాన్నంతటినీ అంటే సూర్యుణ్ణి, చంద్రుణ్ణి, నక్షత్రాల్ని చూసినప్పుడు ప్రలోభానికి గురికాకండి, వాటికి మొక్కకండి, వాటిని పూజించకండి.[l] మీ దేవుడైన యెహోవా వాటిని ఆకాశమంతటి కింద ఉన్న జనాలన్నిటికీ ఇచ్చాడు. **20** కానీ మిమ్మల్ని, యెహోవా దేవుడు ఇనుప కొలిమిలో

---

**4:9, 15** *లేదా “మీ ప్రాణాల.”

**4:13** *లేదా “నిబంధనను.” #అక్ష., “ఆ పది మాటల్ని.”

---

**4వ అధ్యా.**

a సామె 30:5, 6; ప్రక 22:18, 19
b సం 25:5, 9; కీర్త 106:28; హోషే 9:10; 1కొ 10:7, 8
c లేవీ 26:46; సం 30:16; సం 36:13
d 1రా 2:3
e కీర్త 111:10
f కీర్త 119:98, 100
g 1రా 4:34; 1రా 10:4-7; దాని 1:19, 20
h ద్వితీ 5:26; 2స 7:23
i కీర్త 147:19, 20
j ఆది 18:19; ద్వితీ 6:6, 7

**2వ వరుస**

a ద్వితీ 5:29
b ఎఫె 6:4
c నిర్గ 19:18; హెబ్రీ 12:18, 19
d ద్వితీ 9:10
e యోహా 1:18; యోహా 4:24
f నిర్గ 20:1; ద్వితీ 10:4
g నిర్గ 19:5; ద్వితీ 5:2; ద్వితీ 9:9; హెబ్రీ 9:19, 20
h నిర్గ 24:12; నిర్గ 31:18; నిర్గ 32:19; నిర్గ 34:1
i నిర్గ 20:4; ద్వితీ 27:15; యెష 40:18; అపొ 17:29; 1కొ 10:14
j రోమా 1:22, 23
k 1స 5:4
l ద్వితీ 17:2, 3; 2రా 17:16; యెహె 8:16

నుండి, అంటే ఐగుప్తులో నుండి బయటికి తీసు
కొచ్చాడు. మీరు తన సొత్తైన* ప్రజలు[a] అవ్వాలని
ఆయన మిమ్మల్ని తీసుకొచ్చాడు. ఈ రోజు మీరు
ఆయన స్వాస్థ్యంగా ఉన్నారు.

**21** “మీ కారణంగా యెహోవా నా మీద కోప
గించుకున్నాడు.[b] నేను యొర్దాను నది దాటి
వెళ్లకూడదని, మీ దేవుడైన యెహోవా మీకు
స్వాస్థ్యంగా ఇవ్వబోయే మంచి దేశంలోకి నేను
వెళ్లకూడదని ఆయన ప్రమాణం చేసి చెప్పాడు.[c]
**22** నేను ఈ దేశంలోనే చనిపోతాను; నేను
యొర్దాను నది దాటను,[d] కానీ మీరు దాన్ని
దాటుతారు, ఆ మంచి దేశాన్ని స్వాధీనం చేసు
కుంటారు. **23** మీ దేవుడైన యెహోవా మీతో
చేసిన ఒప్పందాన్ని మర్చిపోకుండా జాగ్రత్తప
డండి,[e] మీ దేవుడైన యెహోవా మీ విషయంలో
నిషేధించిన దేని రూపంలోనూ మీరు విగ్రహం
చేసుకోకూడదు.[f] **24** ఎందుకంటే, మీ దేవు
డైన యెహోవా దహించే అగ్ని,[g] ఆయన సంపూర్ణ
భక్తిని కోరుకునే దేవుడు.[h]

**25** “మీకు కుమారులు, మనవళ్లు పుట్టి, ఆ
దేశంలో చాలాకాలం జీవించిన తర్వాత మీరు
చెడిపోయి ఏ రకమైన విగ్రహాన్నైనా చేసి,[i] మీ
దేవుడైన యెహోవాకు కోపం తెప్పించేలా ఆయన
దృష్టిలో చెడ్డపనిని చేస్తే,[j] **26** మీరు యొర్దాను
నది దాటి స్వాధీనం చేసుకోబోయే దేశంలో
మీరు ఖచ్చితంగా, త్వరగా నాశనమౌతారు. నేడు
నేను భూమ్యాకాశాల్ని సాక్షులుగా తీసుకొని ఈ
మాట చెప్తున్నాను. మీరు అక్కడ ఎక్కువ
కాలం జీవించరు, మీరు సమూలంగా నాశన
మౌతారు.[k] **27** యెహోవా మిమ్మల్ని జనాల
మధ్య చెదరగొడతాడు;[l] అంతేకాదు, యెహోవా
మిమ్మల్ని వెళ్లగొట్టిన ఆ జనాల మధ్య
మీలో కొందరు మాత్రమే మిగిలివుంటారు.
**28** అక్కడ మీరు, మనుషులు చేసిన చెక్క
దేవుళ్లను, రాతి దేవుళ్లను పూజించాల్సి వస్తుంది.[m]
అవి చూడలేవు, వినలేవు, తినలేవు, వాసన
చూడలేవు.

**29** “మీరు అక్కడి నుండి మీ దేవుడైన
యెహోవాను మీ నిండు హృదయంతో, నిండు

4:20 *లేదా “స్వాస్థ్యమైన.”

**4వ అధ్యా.**
a నిర్గ 19:5
b కీర్త 106:32
c సం 20:12
d ద్వితీ 3:27
e నిర్గ 24:3
f నిర్గ 20:4
g నిర్గ 24:17, ద్వితీ 9:3, హెబ్రీ 12:29
h నిర్గ 20:5, నిర్గ 34:14, సం 25:11, లూకా 10:27
i న్యా 18:30, 2రా 21:1, 7
j 2రా 17:16, 17
k లేవీ 18:24, 28
l నెహె 1:8
m యిర్మీ 16:13, యోహా 20:39

**2వ వరుస**
a ద్వితీ 30:1-3, 1రా 8:48, 49, యిర్మీ 29:13, యోవే 2:12
b 2ది 15:4, 15
c 2ది 33:13, నెహె 1:9
d నిర్గ 34:6, ద్వితీ 30:3, 2ది 30:9, నెహె 9:31, యెష 54:7, యెష 55:7
e కీర్త 78:43-51
f నిర్గ 6:7
g నిర్గ 15:11, ద్వితీ 32:39, 1స 2:2, యెష 45:18, మార్కు 12:32
h నిర్గ 19:18

ప్రాణంతో* వెదికితే[a] మీరు ఖచ్చితంగా ఆయన్ని
కనుగొంటారు.[b] **30** తర్వాతి కాలాల్లో ఇవన్నీ
మీకు జరిగి, మీరు ఎంతో బాధలో ఉన్నప్పుడు
మీరు మీ దేవుడైన యెహోవా దగ్గరికి తిరిగొ
స్తారు, ఆయన స్వరం వింటారు.[c] **31** ఎందు
కంటే మీ దేవుడైన యెహోవా కరుణగల దేవుడు.[d]
ఆయన మిమ్మల్ని విడిచిపెట్టడు, మిమ్మల్ని
నాశనం చేయడు, మీ పూర్వీకులకు తాను
ప్రమాణం చేసిన ఒప్పందాన్ని మర్చిపోడు.

**32** “ఇప్పుడు మీరు, దేవుడు భూమ్మీద మని
షిని సృష్టించిన రోజు నుండి మీ కాలానికి
ముందున్న రోజుల గురించి అడగండి; ఆకాశపు
ఈ కొన నుండి ఆ కొన వరకు వెదకండి. ఇంత
గొప్ప కార్యం ఎప్పుడైనా జరిగిందా? ఇలాంటి
దాని గురించి ఎవరైనా ఎన్నడైనా విన్నారా?
**33** దేవుని స్వరం అగ్నిలో నుండి మాట్లాడుతు
న్నప్పుడు మీలా దాన్ని విని, ప్రాణాలతో ఉన్న
ప్రజలు ఎవరైనా ఉన్నారా? **34** లేదా మీ దేవు
డైన యెహోవా ఐగుప్తులో మీ కళ్లముందు
మీకోసం చేసినట్టు దేవుడు ఎప్పుడైనా తీర్పు
లతో,* సూచనలతో, అద్భుతాలతో, యుద్ధంతో,
బలమైన చేతితో, చాచిన బాహువుతో, భీక
రమైన కార్యాలతో[e] వేరే జనం నుండి తన కోసం
ఒక జనాన్ని తీసుకోవడానికి ప్రయత్నించాడా?
**35** యెహోవాయే సత్యదేవుడని మీరు తెలు
సుకునేలా ఇవన్నీ మీకు చూపించబడ్డాయి;[f]
ఆయన తప్ప వేరే దేవుడు లేడు.[g]
**36** మిమ్మల్ని సరిదిద్దడానికి ఆయన ఆకాశం
నుండి తన స్వరాన్ని మీకు వినిపించాడు, అలాగే
భూమ్మీద ఆయన తన గొప్ప అగ్నిని చూపిం
చాడు; మీరు ఆ అగ్నిలో నుండి ఆయన మాటల్ని
విన్నారు.[h]

**37** “ఆయన మీ పూర్వీకుల్ని ప్రేమించి, వాళ్ల
తర్వాత వాళ్ల సంతానాన్ని* ఎంచుకున్నాడు కాబట్టి
తన సమక్షంలో, తన గొప్ప శక్తితో మిమ్మల్ని
ఐగుప్తు నుండి బయటికి తీసుకొచ్చాడు.
**38** ఆయన మీకన్నా గొప్ప జనాల్ని, బలమైన
జనాల్ని మీ ముందు నుండి వెళ్లగొట్టాడు. నేడు
చేస్తున్నట్టు, వాళ్ల దేశంలోకి మిమ్మల్ని రప్పించి

4:29 *పదకోశం చూడండి. 4:34 *లేదా “పరీక్ష
లతో.” 4:37 *అక్ష., “విత్తనాన్ని.”

దాన్ని మీకు స్వాస్థ్యంగా ఇవ్వడానికి ఆయన
అలా వెళ్లగొట్టాడు.[a] **39** కాబట్టి పైన ఆకా
శంలో, కింద భూమ్మీద యెహోవాయే సత్యదేవు
డని[b] నేడు మీరు తెలుసుకోండి, ఈ విషయాన్ని
మనసులో ఉంచుకోండి. ఆయన తప్ప వేరే
దేవుడు లేడు.[c] **40** నేడు నేను మీకు ఆజ్ఞా
పిస్తున్న ఆయన నియమాల్ని, ఆజ్ఞల్ని మీరు
పాటించాలి. అలాచేస్తే మీరు, మీ తర్వాత
మీ కుమారులు క్షేమంగా ఉంటారు. అంతేకాదు,
మీ దేవుడైన యెహోవా మీకు ఇస్తున్న దేశంలో
మీరు చాలాకాలం ఉంటారు.”[d]

**41** ఆ సమయంలో మోషే యొర్దానుకు
తూర్పు వైపున మూడు నగరాల్ని వేరుచేశాడు.[e]
**42** ఒక వ్యక్తి తోటివాడి మీద ఏ ద్వేషం లేక
పోయినా అనుకోకుండా అతన్ని చంపితే, అతను
వీటిలో ఒక నగరానికి పారిపోయి తన ప్రాణాలు
కాపాడుకోవాలి.[f] **43** ఆ నగరాలు ఏవంటే:
రూబేనీయుల కోసం పీఠభూమిలోని ఎడారిలో
ఉన్న బేసెరు;[g] గాదీయుల కోసం గిలాదులో
ఉన్న రామోతు;[h] మనష్షే వంశస్థుల కోసం
బాషానులో ఉన్న గోలాను.[i]

**44** ఇశ్రాయేలు ప్రజల ముందు మోషే
ఉంచిన ధర్మశాస్త్రం[j] ఇదే. **45** ఇశ్రాయేలీ
యులు ఐగుప్తు నుండి వచ్చిన తర్వాత వాళ్లకు
మోషే ఇచ్చిన జ్ఞాపికలు, నియమాలు, న్యాయ
నిర్ణయాలు ఇవే. **46** యొర్దాను దగ్గర, బేత్పె
యోరుకు ఎదురుగా ఉన్న లోయలో[k] మోషే
వీటిని ఇచ్చాడు. ఆ లోయ హెష్బోనులో నివసిం
చిన అమోరీయుల రాజైన సీహోనుకు చెందిన
దేశంలో ఉంది. మోషే, ఇశ్రాయేలీయులు ఐగుప్తు
నుండి బయటికి వచ్చిన తర్వాత ఆ రాజును
ఓడించారు. **47** యొర్దానుకు తూర్పున ఉన్న
ప్రాంతంలో నివసిస్తున్న ఇద్దరు అమోరీయుల
రాజుల దేశాల్ని అంటే సీహోను రాజు దేశాన్ని,
బాషానుకు చెందిన ఓగు రాజు దేశాన్ని వాళ్లు
స్వాధీనం చేసుకున్నారు.[l] **48** అంటే అర్నోను
లోయ* అంచున ఉన్న అరోయేరు[m] నుండి
హెర్మోను[n] అనే పేరున్న సీయోను పర్వతం
వరకు, **49** అలాగే యొర్దానుకు తూర్పున
అరాబా ప్రాంతమంతటినీ, పిస్గా కొండచరియల
దిగువన ఉన్న అరాబా సముద్రం*[a] వరకు
స్వాధీనం చేసుకున్నారు.

**5** తర్వాత మోషే ఇశ్రాయేలీయులందర్నీ
సమావేశపర్చి వాళ్లతో ఇలా అన్నాడు:
“ఇశ్రాయేలు ప్రజలారా, ఈ రోజు నేను మీకు ప్రక
టిస్తున్న నియమాల్ని, న్యాయనిర్ణయాల్ని వినండి.
మీరు వాటిని నేర్చుకొని, జాగ్రత్తగా పాటించాలి.
**2** మన దేవుడైన యెహోవా హోరేబు దగ్గర
మనతో ఒక ఒప్పందం చేశాడు.[b] **3** యెహోవా
మన పూర్వీకులతో కాదుగానీ, నేడు ఇక్కడ
ప్రాణాలతో ఉన్న మనందరితో ఆ ఒప్పందం
చేశాడు. **4** యెహోవా ఆ పర్వతం దగ్గర
అగ్నిలో నుండి మీతో ముఖాముఖిగా మాట్లా
డాడు.[c] **5** మీరు ఆ అగ్నిని చూసి భయపడి,
ఆ పర్వతం మీదికి ఎక్కలేదు, కాబట్టి ఆ సమ
యంలో నేను యెహోవా మాటల్ని మీకు తెలియ
జేయడానికి యెహోవాకు, మీకు మధ్య నిల
బడ్డాను.[d] ఆయన ఇలా అన్నాడు:

**6** “‘దాస్య గృహమైన ఐగుప్తు దేశం నుండి
నిన్ను బయటికి తీసుకొచ్చిన నీ దేవుడైన
యెహోవాను నేనే. **7** నేను కాకుండా* నీకు
ఎన్నడూ వేరే ఏ దేవుళ్లూ ఉండకూడదు.[e]

**8** “‘పైన ఆకాశంలో, కింద భూమ్మీద
లేదా భూమికింద నీళ్లలో ఉండే దేని పోలిక
లోనైనా నువ్వు విగ్రహాన్ని గానీ, రూపాన్ని*
గానీ చేసుకోకూడదు.[f] **9** నువ్వు వాటికి వంగి
నమస్కారం చేయకూడదు, వాటిని పూజించ
కూడదు.[g] ఎందుకంటే నీ దేవుడైన యెహోవా
అనే నేను సంపూర్ణ భక్తి కోరుకునే దేవుణ్ణి.[h]
నన్ను ద్వేషించేవాళ్ల విషయంలో, మూడునా
లుగు తరాల వరకు తండ్రుల దోషశిక్షను కుమా
రుల మీదికి రప్పిస్తాను.[i] **10** అయితే నన్ను
ప్రేమించి, నా ఆజ్ఞలు పాటించేవాళ్ల విషయంలో,
వెయ్యి తరాల వరకు వాళ్లమీద విశ్వసనీయ
ప్రేమ* చూపిస్తాను.

**11** “‘నీ దేవుడైన యెహోవా పేరును వ్యర్థంగా
ఉపయోగించకూడదు,[j] ఎందుకంటే తన పేరును

**4వ అధ్యా.**
a ద్వితీ 7:1 ద్వితీ 9:1
b 2ది 20:6
c యెష 44:6
d ఆది 48:3, 4
e సం 35:14
f సం 35:11, 25 ద్వితీ 19:4, 5
g యెహో 21:8, 36
h యెహో 21:8, 38
i యెహో 20:8, 9 యెహో 21:27
j ద్వితీ 17:18 గల 3:24
k ద్వితీ 3:29
l ద్వితీ 3:4
m ద్వితీ 2:36
n ద్వితీ 3:8, 9

**2వ వరుస**
a ద్వితీ 3:16, 17

**5వ అధ్యా.**
b హెబ్రీ 9:19, 20
c నిర్గ 19:9, 18 అపో 7:38
d గల 3:19
e నిర్గ 20:3-6 2రా 17:35
f ద్వితీ 4:15, 16 ద్వితీ 27:15 అపో 17:29
g నిర్గ 23:24 1కొ 10:14
h నిర్గ 34:14 ద్వితీ 4:24 యెష 42:8 మత్త 4:10
i నిర్గ 34:6, 7
j నిర్గ 22:28 లేవీ 19:12

**4:48** *లేదా “అర్నోను వాగు.”

**4:49** *అంటే, ఉప్పు సముద్రం, లేదా మృత సముద్రం. **5:7** *లేదా “నాకు విరోధంగా.” **5:8** *లేదా “ప్రతిరూపాన్ని.” **5:10** *లేదా “ప్రేమపూర్వక దయ.”

వ్యర్థంగా ఉపయోగించే వ్యక్తిని యెహోవా తప్ప
కుండా శిక్షిస్తాడు.[a]
**12** “ ‘నీ దేవుడైన యెహోవా నీకు ఆజ్ఞాపిం
చినట్టే, నువ్వు విశ్రాంతి రోజును* ఆచరించాలి,
దాన్ని పవిత్రంగా ఎంచాలి.[b] **13** నువ్వు ఆరు
రోజుల పాటు కష్టపడి నీ పనులన్నీ చేసుకోవాలి,
**14** అయితే ఏడో రోజు నీ దేవుడైన యెహోవాకు
విశ్రాంతి రోజు.[c] ఆ రోజు నువ్వు గానీ, నీ కుమా
రుడు గానీ, నీ కూతురు గానీ, నీ దాసుడు
గానీ, నీ దాసురాలు గానీ, నీ ఎద్దు గానీ, నీ
గాడిద గానీ, నీ పశువుల్లో ఏదైనా గానీ, నీ నగ
రాల్లో నివసించే పరదేశి గానీ ఏ పనీ చేయ
కూడదు.[d] అలా నీ దాసుడు, నీ దాసురాలు
కూడా నీలాగే విశ్రాంతి తీసుకోగలుగుతారు.[e]
**15** నువ్వు ఐగుప్తు దేశంలో బానిసగా ఉండేవా
డివనీ, నీ దేవుడైన యెహోవా బలమైన చేతితో,
చాచిన బాహువుతో నిన్ను అక్కడి నుండి బయ
టికి తీసుకొచ్చాడనీ గుర్తుంచుకో. అందుకే నీ దేవు
డైన యెహోవా విశ్రాంతి రోజును ఆచరించమని
నీకు ఆజ్ఞాపించాడు.
**16** “ ‘నీ దేవుడైన యెహోవా నీకు ఆజ్ఞాపిం
చినట్టే, నువ్వు మీ అమ్మానాన్నల్ని గౌరవించు.[f]
అప్పుడు నువ్వు, నీ దేవుడైన యెహోవా నీకు
ఇస్తున్న దేశంలో ఎక్కువకాలం జీవిస్తావు, వర్ధి
ల్లుతావు.*[g]
**17** “ ‘నువ్వు హత్య చేయకూడదు.[h]
**18** “ ‘వ్యభిచారం చేయకూడదు.[i]
**19** “ ‘దొంగతనం చేయకూడదు.[j]
**20** “ ‘నీ సాటిమనిషి మీద అబద్ధ సాక్ష్యం
చెప్పకూడదు.[k]
**21** “ ‘నీ సాటిమనిషి భార్యను ఆశించ
కూడదు.[l] స్వార్థంతో అతని ఇంటిని గానీ, అతని
పొలాన్ని గానీ, అతని దాసుణ్ణి గానీ, అతని దాసు
రాల్ని గానీ, అతని ఎద్దును గానీ, అతని గాడి
దను గానీ, అతనికి చెందిన దేన్నీ నువ్వు ఆశించ
కూడదు.’[m]
**22** “పర్వతం మీద అగ్నిలో నుండి, మేఘంలో
నుండి, చిమ్మచీకటిలో నుండి యెహోవా బిగ్గ
రగా మీ సమాజమంతటితో మాట్లాడుతూ ఈ
ఆజ్ఞలు* ఇచ్చాడు, ఇవి కాక ఆయన ఇంకేమీ
చెప్పలేదు; ఆ తర్వాత ఆయన వాటిని రెండు రాతి
పలకల మీద రాసి, వాటిని నాకు ఇచ్చాడు.[a]
**23** “పర్వతం అగ్నితో మండుతున్నప్పుడు,
చీకట్లో నుండి ఆయన స్వరం వినిపించిన వెంటనే[b]
మీ గోత్ర ప్రధానులందరూ, పెద్దలూ నా దగ్గ
రికి వచ్చారు. **24** అప్పుడు మీరు నాతో ఇలా
అన్నారు: ‘ఇదిగో, మన దేవుడైన యెహోవా తన
మహిమను, గొప్పతనాన్ని మాకు చూపించాడు;
మేము అగ్నిలో నుండి ఆయన స్వరాన్ని విన్నాం.[c]
దేవుడు మనిషితో మాట్లాడినా, మనిషి బ్రతికే
ఉండగలడని మేము ఈ రోజు తెలుసుకున్నాం.[d]
**25** కానీ ఈ గొప్ప అగ్ని మమ్మల్ని దహిం
చేస్తుందేమో అని మాకు భయంగా ఉంది, మేము
ఎందుకు చనిపోవాలి? మన దేవుడైన యెహోవా
స్వరాన్ని మేము ఇలాగే వింటూ ఉంటే ఖచ్చితంగా
చనిపోతాం. **26** ఎందుకంటే ఈ రోజు మేము
విన్నట్టుగా జీవంగల దేవుని స్వరం అగ్నిలో నుండి
మాట్లాడడం విని, ప్రాణాలతో ఉన్నవాళ్లు మను
షుల్లో ఎవరైనా ఉన్నారా? **27** మన దేవుడైన
యెహోవా చెప్పేది వినడానికి నువ్వే ఆయన దగ్గ
రికి వెళ్లాలి. మన దేవుడైన యెహోవా నీకు
ఏం చెప్తాడో వాటన్నిటినీ నువ్వే మాకు చెప్పాలి,
మేము వాటిని విని పాటిస్తాం.’[e]
**28** “అప్పుడు మీరు నాతో అన్న మాటల్ని
యెహోవా విన్నాడు. యెహోవా నాతో ఇలా
అన్నాడు: ‘ఈ ప్రజలు నీతో అన్న మాటల్ని నేను
విన్నాను. వాళ్లు చెప్పిందంతా సరిగ్గానే ఉంది.[f]
**29** ఎల్లప్పుడూ నాకు భయపడడానికి,[g] నా
ఆజ్ఞలన్నిటినీ పాటించడానికి[h] మొగ్గుచూపే
హృదయం వాళ్లకు ఉంటే బాగుంటుంది. అప్పుడు
వాళ్లు, వాళ్ల కుమారులు నిరంతరం వర్ధిల్లు
తారు.[i] **30** నువ్వు వెళ్లి, “మీ డేరాల్లోకి తిరి
గెళ్లండి” అని వాళ్లకు చెప్పు. **31** కానీ నువ్వు
నాతో పాటు ఇక్కడే ఉండాలి. నా ఆజ్ఞలన్ని
టినీ, నియమాల్ని, న్యాయనిర్ణయాల్ని నేను నీకు
చెప్తాను. వాటిని నువ్వు వాళ్లకు బోధించాలి;
వాళ్లు స్వాధీనపర్చుకోవడానికి నేను వాళ్లకు
ఇస్తున్న దేశంలో వాళ్లు వాటిని పాటించాలి.’
**32** మీ దేవుడైన యెహోవా మీకు ఆజ్ఞాపించిన

**5వ అధ్యా.**
a నిర్గ 20:7; లేవీ 24:16
b నిర్గ 16:23; నిర్గ 20:8-10; నిర్గ 31:13
c నిర్గ 16:29
d నెహె 13:15
e ఎఫె 6:9
f నిర్గ 21:15; ద్వితీ 27:16; మార్కు 7:10
g ఎఫె 6:2, 3
h ఆది 9:6; సం 35:20, 21; మత్త 5:21; రోమా 13:9
i 1కొ 6:18; హెబ్రీ 13:4
j లేవీ 19:11; సామె 30:8, 9; 1కొ 6:10; ఎఫె 4:28
k నిర్గ 23:1; లేవీ 19:16; ద్వితీ 19:16-19; సామె 6:16, 19; సామె 19:5
l మత్త 5:28
m లూకా 12:15; రోమా 7:7

**2వ వరుస**
a నిర్గ 31:18; ద్వితీ 4:12, 13
b నిర్గ 20:18; హెబ్రీ 12:18, 19
c నిర్గ 24:17
d ద్వితీ 4:33, 36
e హెబ్రీ 12:18, 19
f ద్వితీ 18:16, 17
g ద్వితీ 10:12; యోబు 28:28; మత్త 10:28; 1పే 2:17
h ప్రస 12:13; యెష 48:18; 1యో 5:3
i కీర్త 19:8, 11; యాకో 1:25

**5:12** *లేదా “సబ్బాతును.” **5:16** *లేదా “నీ జీవితం బాగుంటుంది.”

**5:22** *అక్ష., “మాటలు.”

వాటన్నిటినీ మీరు ఇప్పుడు జాగ్రత్తగా పాటిం
చాలి. మీరు కుడివైపుకు గానీ ఎడమవైపుకు గానీ
తిరగకూడదు.[a] 33 మీరు స్వాధీనం చేసుకో
బోయే దేశంలో జీవిస్తూ, వర్ధిల్లుతూ, మీ
ఆయుష్షును పెంచుకుంటూ ఉండేలా, మీ దేవు
డైన యెహోవా మీకు ఆజ్ఞాపించిన మార్గాల
న్నిట్లో మీరు నడవాలి.[b]

6 "మీకు నేర్పించడానికి మీ దేవుడైన
యెహోవా ఇచ్చిన ఆజ్ఞలు, నియమాలు,
న్యాయనిర్ణయాలు ఇవే. మీరు నది దాటి
స్వాధీనం చేసుకోబోయే దేశంలో అడుగుపెట్టి
నప్పుడు వీటిని పాటించాలి. 2 నువ్వు నీ జీవి
తకాలమంతా నీ దేవుడైన యెహోవాకు భయప
డుతూ, నేను నీకు, అంటే నీకూ నీ కుమారుడికీ
నీ మనవడికీ ఆజ్ఞాపిస్తున్న ఆయన శాసనా
లన్నిటినీ, ఆయన ఆజ్ఞలన్నిటినీ పాటించాలి.[c]
అప్పుడు నువ్వు ఎక్కువకాలం జీవిస్తావు. 3 ఓ
ఇశ్రాయేలూ, నీ పూర్వీకుల దేవుడైన యెహోవా
నీకు ప్రమాణం చేసినట్టే నువ్వు పాలుతేనెలు
ప్రవహించే దేశంలో వర్ధిల్లేలా, మీ సంఖ్య
ఎక్కువయ్యేలా నువ్వు వీటిని విని, జాగ్రత్తగా
పాటించాలి.

4 "ఓ ఇశ్రాయేలూ, విను: మన దేవుడైన
యెహోవా ఒకేఒక్క యెహోవా.[d] 5 నువ్వు నీ
దేవుడైన యెహోవాను నీ నిండు హృదయంతో,
నీ నిండు ప్రాణంతో,* నీ పూర్తి బలంతో# ప్రేమిం
చాలి.[e] 6 నేడు నేను నీకు ఆజ్ఞాపిస్తున్న ఈ
మాటలు నీ హృదయంలో ఉండాలి. 7 నువ్వు
వాటిని నీ కుమారుల హృదయాల్లో నాటాలి;*[f]
నువ్వు నీ ఇంట్లో కూర్చున్నప్పుడు, దారిలో నడు
స్తున్నప్పుడు, పడుకునేటప్పుడు, లేచేటప్పుడు
వాటి గురించి మాట్లాడాలి.[g] 8 జ్ఞాపికగా
వాటిని నీ చేతికి కట్టుకోవాలి; అవి నీ నుదుటి
మీద* బాసికంలా ఉండాలి.[h] 9 వాటిని నీ
ఇంటి గుమ్మాల మీద, నీ నగర ద్వారాల మీద
రాయాలి.

10 "నీ దేవుడైన యెహోవా నీకు ఇస్తానని
నీ పూర్వీకులైన అబ్రాహాము, ఇస్సాకు, యాకో
బులతో ప్రమాణం చేసిన దేశంలోకి నిన్ను తీసు
కొచ్చినప్పుడు, అంటే నువ్వు నిర్మించని శ్రేష్ఠమైన
గొప్ప నగరాలూ, 11 నువ్వు కష్టపడి సంపా
దించని అన్నిరకాల మంచి వస్తువులతో నిండి
వున్న ఇళ్లూ, నువ్వు తవ్వని బావులూ, నువ్వు
నాటని ద్రాక్షతోటలూ ఒలీవ చెట్లూ ఉన్న దేశం
లోకి నిన్ను తీసుకొచ్చినప్పుడు, నువ్వు తిని,
తృప్తి పొందిన తర్వాత 12 దాస్య గృహమైన
ఐగుప్తు దేశంలో నుండి నిన్ను బయటికి తీసు
కొచ్చిన యెహోవాను మర్చిపోకుండా జాగ్రత్త
పడు.[a] 13 నువ్వు నీ దేవుడైన యెహోవాకు
భయపడాలి,[b] ఆయన్నే సేవించాలి,[c] ఆయన
పేరు మీదే ప్రమాణం చేయాలి.[d] 14 నువ్వు
వేరే దేవుళ్లను, అంటే నీ చుట్టూ ఉన్న జనాలు
పూజించే ఏ దేవుళ్లనూ అనుసరించకూడదు.[e]
15 ఎందుకంటే నీ మధ్య ఉన్న నీ దేవుడైన
యెహోవా సంపూర్ణ భక్తిని కోరుకునే దేవుడు.[f]
ఒకవేళ నువ్వు వేరే దేవుళ్లను అనుసరిస్తే, నీ
దేవుడైన యెహోవా కోపం నీమీద రగులుకుం
టుంది,[g] ఆయన నిన్ను భూమ్మీద లేకుండా తుడి
చిపెట్టేస్తాడు.[h]

16 "మీరు మస్సా దగ్గర పరీక్షించినట్టు[i]
మీ దేవుడైన యెహోవాను పరీక్షించకూడదు.[j]
17 మీరు పాటించాలని మీ దేవుడైన యెహోవా
మీకు ఇచ్చిన ఆజ్ఞల్ని, జ్ఞాపికల్ని, నియ
మాల్ని మీరు శ్రద్ధగా పాటించాలి. 18 నువ్వు
యెహోవా దృష్టిలో సరైనదాన్ని, మంచిదాన్ని
చేయాలి. అప్పుడు నువ్వు వర్ధిల్లుతావు, అలాగే
యెహోవా నీ పూర్వీకులకు ప్రమాణం చేసిన
మంచి దేశంలోకి అడుగుపెట్టి, దాన్ని స్వాధీనం
చేసుకుంటావు.[k] 19 యెహోవా ప్రమాణం
చేసినట్టే నువ్వు నీ శత్రువులందర్నీ నీ ముందు
నుండి వెళ్లగొడతావు.[l]

20 "భవిష్యత్తులో నీ కుమారుడు నిన్ను,
'మన దేవుడైన యెహోవా మీకు ఈ జ్ఞాపి
కల్ని, నియమాల్ని, న్యాయనిర్ణయాల్ని ఎందుకు
ఇచ్చాడు?' అని అడిగినప్పుడు, 21 నువ్వు నీ
కుమారుడికి ఇలా చెప్పాలి: 'ఐగుప్తులో మేము
ఫరోకు బానిసలుగా ఉండేవాళ్లం, కానీ యెహోవా
మమ్మల్ని తన బలమైన చేతితో ఐగుప్తు
నుండి బయటికి తీసుకొచ్చాడు. 22 అప్పుడు

6:5 *పదకోశం చూడండి. #లేదా "శక్తితో; వనరులతో." 6:7 *లేదా "వాటిని మళ్లీమళ్లీ చెప్పాలి; వాళ్ల హృదయాలపై ముద్రవేయాలి." 6:8 *అక్ష., "నీ కళ్ల మధ్య."

5వ అధ్యా.
a ద్వితీ 12:32; యెహో 1:7, 8
b ద్వితీ 4:40; ద్వితీ 10:12; రోమా 10:5

6వ అధ్యా.
c ద్వితీ 4:9
d ద్వితీ 5:7; యెష 42:8; జెక 14:9; మార్కు 12:29, 32; 1కొ 8:6
e ద్వితీ 10:12; ద్వితీ 11:13; ద్వితీ 30:6; మత్త 22:37; మార్కు 12:30, 33; లూకా 10:27
f ఆది 18:19; ద్వితీ 4:9; సామె 22:6; ఎఫె 6:4
g ద్వితీ 11:19
h ద్వితీ 11:18

2వ వరుస
a న్యా 3:7
b ద్వితీ 10:12
c లూకా 4:8
d యిర్మీ 12:16
e నిర్గ 34:14
f ద్వితీ 4:24
g నిర్గ 32:9, 10; సం 25:3; న్యా 2:14
h 2రా 17:18
i నిర్గ 17:2, 7; కీర్త 95:8, 9; హెబ్రీ 3:8, 9
j మత్త 4:7; లూకా 4:12; 1కొ 10:9
k ఆది 15:18
l నిర్గ 23:30

యెహోవా మా కళ్లముందు ఐగుప్తు మీదికి,[a]
ఫరో మీదికి, అతని ఇంటివాళ్లందరి మీదికి
నాశనకరమైన గొప్ప సూచనల్ని, అద్భుతాల్ని
పంపిస్తూ వచ్చాడు.[b] **23** ఆయన మన పూర్వీ
కులకు ప్రమాణం చేసిన దేశాన్ని మనకు ఇచ్చేలా
మనల్ని ఇక్కడికి తీసుకురావడానికి ఆయన
మనల్ని అక్కడి నుండి బయటికి తెచ్చాడు.[c]
**24** తర్వాత, మనకు ఎప్పుడూ మంచి జరిగేలా,
నేడు ఉన్నట్టు మనం సజీవంగా ఉండేలా ఈ
నియమాలన్నిటినీ పాటించమని, మన దేవుడైన
యెహోవాకు భయపడమని[d] యెహోవా మనకు
ఆజ్ఞాపించాడు. **25** మన దేవుడైన యెహోవా
మనకు ఆజ్ఞాపించినట్టే మనం ఆయనకు లోబ
డుతూ* ఈ ఆజ్ఞలన్నిటినీ జాగ్రత్తగా పాటిస్తే
మనం నీతిమంతులుగా ఎంచబడతాం.’[e]

**7** “నువ్వు అడుగుపెట్టి స్వాధీనం చేసుకో
బోయే దేశంలోకి నీ దేవుడైన యెహోవా
నిన్ను తీసుకొచ్చినప్పుడు, ఆయన ఎక్కువ
జనాభాగల జనాల్ని, అంటే హిత్తీయుల్ని,
గిర్గాషీయుల్ని, అమోరీయుల్ని, కనానీయుల్ని,
పెరిజ్జీయుల్ని, హివ్వీయుల్ని, యెబూసీయుల్ని
మొత్తం ఏడు జనాల్ని నీ ముందు నుండి వెళ్ల
గొడతాడు.[f] అవి నీకన్నా పెద్దవి, బలమైనవి.[g]
**2** నీ దేవుడైన యెహోవా వాళ్లను నీకు అప్ప
గిస్తాడు, నువ్వు వాళ్లను ఓడిస్తావు.[h] నువ్వు
తప్పకుండా వాళ్లను సమూలనాశనం చేయాలి.[i]
నువ్వు వాళ్లతో ఎలాంటి ఒప్పందం చేసుకో
కూడదు, వాళ్ల మీద ఏమాత్రం జాలి చూపించ
కూడదు.[j] **3** నువ్వు వాళ్లతో పెళ్లి సంబం
ధాలు కలుపుకోకూడదు. నీ కూతుళ్లను వాళ్ల
కుమారులకు ఇవ్వకూడదు, నీ కుమారుల
కోసం వాళ్ల కూతుళ్లను తీసుకోకూడదు.[k]
**4** ఎందుకంటే నన్ను అనుసరించడం మానేసి
వేరే దేవుళ్లను పూజించేలా వాళ్లు నీ కుమారుల్ని
తిప్పేస్తారు;[l] అప్పుడు యెహోవా కోపం మీ మీద
రగులుకుంటుంది, ఆయన నిన్ను చాలా త్వరగా
నాశనం చేస్తాడు.[m]

**5** “అయితే, మీరు వాళ్ల విషయంలో ఇలా
చేయాలి: వాళ్ల బలిపీఠాల్ని కూలగొట్టాలి, వాళ్ల
పూజా స్తంభాల్ని ధ్వంసం చేయాలి,[a] వాళ్ల పూజా
కర్రల్ని*[b] విరగ్గొట్టాలి, వాళ్ల చెక్కిన విగ్రహాల్ని
కాల్చేయాలి.[c] **6** ఎందుకంటే మీరు మీ దేవు
డైన యెహోవాకు పవిత్రమైన ప్రజలు; భూమ్మీ
దున్న జనాలన్నిట్లో మీ దేవుడైన యెహోవా
మిమ్మల్ని తన ప్రజలుగా, తన ప్రత్యేకమైన
సొత్తుగా* ఎంచుకున్నాడు.[d]

**7** “యెహోవా మీ మీద అనురాగం చూపిం
చింది, మిమ్మల్ని ఎంచుకుంది మీరు జనాలన్నిట్లో
ఎక్కువ జనాభాగల జనమని కాదు.[e] ఎందు
కంటే మీరు జనాలన్నిట్లో అత్యంత చిన్న జనం.[f]
**8** బదులుగా, యెహోవాకు మీ మీద ఉన్న ప్రేమ
వల్ల, మీ పూర్వీకులకు తాను వేసిన ఒట్టును
నిలబెట్టుకున్నందు వల్ల[g] యెహోవా మిమ్మల్ని
బలమైన చేతితో బయటికి తీసుకొచ్చాడు.
దాస్య గృహం నుండి, ఐగుప్తు రాజైన ఫరో చేతి
నుండి మిమ్మల్ని విడిపించాలని ఆయన అలా
చేశాడు.[h] **9** నీ దేవుడైన యెహోవా సత్యదే
వుడని, నమ్మకమైన దేవుడని, తనను ప్రేమిస్తూ
తన ఆజ్ఞల్ని పాటించేవాళ్ల విషయంలో వెయ్యి
తరాల వరకు తన ఒప్పందానికి కట్టుబడి ఉంటా
డని, విశ్వసనీయ ప్రేమ చూపిస్తాడని నీకు బాగా
తెలుసు.[i] **10** కానీ ఆయన తనను ద్వేషించే
వాళ్లను నాశనం చేసి వాళ్లకు నేరుగా ప్రతిఫల
మిస్తాడు.[j] ఆయన తనను ద్వేషించేవాళ్లను
శిక్షించే విషయంలో ఆలస్యం చేయడు; ఆయన
వాళ్లకు నేరుగా ప్రతిఫలమిస్తాడు. **11** కాబట్టి,
ఈ రోజు నేను నీకు ఇస్తున్న ఆజ్ఞల్ని, నియమాల్ని,
న్యాయనిర్ణయాల్ని పాటిస్తూ వాటి ప్రకారం
జీవించేలా జాగ్రత్తపడు.

**12** “మీరు ఈ న్యాయనిర్ణయాల్ని వింటూ,
వాటిని పాటిస్తూ వాటి ప్రకారం జీవిస్తూ ఉంటే,
మీ దేవుడైన యెహోవా మీ పూర్వీకులకు
ప్రమాణం చేసిన ఒప్పందానికి కట్టుబడి
ఉంటాడు, మీ మీద విశ్వసనీయ ప్రేమ చూపి
స్తాడు. **13** ఆయన నిన్ను ప్రేమిస్తాడు, దీవి
స్తాడు, నువ్వు ఎక్కువమంది అయ్యేలా చేస్తాడు.
అవును, ఆయన నీకు ఇస్తానని నీ పూర్వీకు
లకు ప్రమాణం చేసిన దేశంలో[k] నీకు

**6వ అధ్యా.**
a నిర్గ 7:3
b ద్వితీ 4:34
c నిర్గ 13:5
d కీర్త 111:10; సామె 14:27; గల 3:12
e ప్రస 12:13; రోమా 10:5

**7వ అధ్యా.**
f నిర్గ 33:2; యెహో 3:10
g ద్వితీ 20:1
h సం 33:52
i లేవీ 27:29; యెహో 6:17; యెహో 10:28
j నిర్గ 23:32; నిర్గ 34:15; ద్వితీ 20:16, 17
k యెహో 23:12, 13; 1రా 11:1, 2; ఎజ్రా 9:2
l నిర్గ 34:16; 1రా 11:4
m ద్వితీ 6:14, 15

**2వ వరుస**
a నిర్గ 23:24; నిర్గ 34:13
b ద్వితీ 16:21, 22
c ద్వితీ 7:25; ద్వితీ 12:2, 3
d నిర్గ 19:5, 6; ద్వితీ 14:2; ఆమో 3:2
e ద్వితీ 10:15
f ద్వితీ 10:22
g ఆది 22:16, 17
h నిర్గ 6:6; నిర్గ 13:3, 14
i నిర్గ 34:6, 7
j సామె 2:22; 2పే 3:7
k ఆది 13:14, 15

6:25 *అక్ష., “ఆయన ముందు.”

7:5 *పదకోశం చూడండి. 7:6 *లేదా “విలువైన సంపదగా.”

అనేకమంది పిల్లల్ని,*[a] పంటను, ధాన్యాన్ని, కొత్త ద్రాక్షారసాన్ని, నూనెను, నీ పశువులకు-మందలకు పిల్లల్ని ఇచ్చి దీవిస్తాడు. **14** నువ్వు జనాలన్నిట్లో ఎక్కువగా దీవించబడిన జనం అవుతావు;[b] నీ మధ్య సంతానం లేని పురుషులు గానీ, స్త్రీలు గానీ ఉండరు; నీ పశువుల్లో కూడా సంతానం లేనివంటూ ఉండవు.[c] **15** యెహోవా నీ మధ్య నుండి జబ్బులన్నిటినీ తీసేస్తాడు; ఐగుప్తులో నీకు తెలిసిన భయంకరమైన రోగాల్లో దేన్నీ ఆయన నీమీదికి తీసుకురాడు.[d] బదులుగా ఆయన వాటిని నిన్ను ద్వేషించే వాళ్లందరి మీదికి తీసుకొస్తాడు. **16** నీ దేవుడైన యెహోవా నీకు అప్పగించే జనాలన్నిటినీ నువ్వు నాశనం చేయాలి.[e] నువ్వు* వాళ్ల మీద జాలి పడకూడదు,[f] వాళ్ల దేవుళ్లను పూజించకూడదు; ఎందుకంటే అది నీకు ఉరిగా ఉంటుంది.[g]

**17** "ఒకవేళ నీ హృదయంలో, 'ఈ జనాలు మాకన్నా పెద్దవి. నేను వీళ్లను ఎలా వెళ్లగొట్టగలను?' అనే ప్రశ్న వస్తే, **18** నువ్వు వాళ్లను చూసి భయపడకూడదు.[h] నీ దేవుడైన యెహోవా ఫరోకు, ఐగుప్తు దేశమంతటికీ చేసినదాన్ని నువ్వు గుర్తుచేసుకోవాలి. **19** అంటే నువ్వు నీ కళ్లతో చూసిన గొప్ప తీర్పుల్ని,* నీ దేవుడైన యెహోవా నిన్ను బయటికి తీసుకురావడానికి చేసిన సూచనల్ని, అద్భుతాల్ని,[i] ఆయన బలమైన చేతిని, చాచిన బాహువును నువ్వు గుర్తుచేసుకోవాలి. నువ్వు ఎవరికైతే భయపడుతున్నావో ఆ జనాలన్నిటికీ నీ దేవుడైన యెహోవా అలాగే చేస్తాడు.[j] **20** వాళ్లలో మిగిలినవాళ్లు, నీ ముందుకు రాకుండా దాక్కున్నవాళ్లు నాశనమయ్యేవరకు నీ దేవుడైన యెహోవా వాళ్ల గుండెలు జారిపోయేలా చేస్తాడు.*[k] **21** వాళ్లను చూసి భయపడకు, ఎందుకంటే నీ దేవుడైన యెహోవా నీకు తోడుగా ఉన్నాడు;[l] ఆయన గొప్ప దేవుడు, సంభ్రమాశ్చర్యాలు పుట్టించే దేవుడు.[m]

**22** "నీ దేవుడైన యెహోవా ఖచ్చితంగా ఈ జనాల్ని మెల్లమెల్లగా నీ ముందు నుండి వెళ్లగొడతాడు. వాళ్లను త్వరగా నాశనం చేయడానికి ఆయన నిన్ను అనుమతించడు. లేదంటే, దేశం నిర్జనమై, అడవి జంతువుల సంఖ్య పెరిగి, వాటి వల్ల నీకు హాని కలుగుతుంది. **23** నీ దేవుడైన యెహోవా వాళ్లను నీ చేతికి అప్పగించి, వాళ్లు సమూలంగా నాశనమయ్యే వరకు వాళ్లను చిత్తుచిత్తుగా ఓడిస్తాడు. **24** ఆయన వాళ్ల రాజుల్ని నీ చేతికి అప్పగిస్తాడు,[a] నువ్వు వాళ్ల పేర్లను ఆకాశం కింద లేకుండా తుడిచిపెట్టేస్తావు.[b] నువ్వు వాళ్లను పూర్తిగా నిర్మూలించేవరకు ఎవ్వరూ నీకు ఎదురు నిలబడలేరు.[c] **25** నువ్వు వాళ్ల దేవుళ్ల చెక్కిన విగ్రహాల్ని మంటల్లో వేసి కాల్చేయాలి.[d] వాటి మీద ఉన్న వెండిబంగారాల్ని నువ్వు ఆశించకూడదు, నీకోసం వాటిని తీసుకోకూడదు,[e] లేదంటే నువ్వు వాటివల్ల ఉరిలో చిక్కుకుంటావు. ఎందుకంటే అవి నీ దేవుడైన యెహోవాకు అసహ్యమైనవి.[f] **26** దేవుడు అసహ్యించుకునే ఏ వస్తువునూ నువ్వు నీ ఇంట్లోకి తీసుకురాకూడదు. లేదంటే వాటితోపాటు దేవుడు నిన్ను కూడా నాశనం చేస్తాడు. నువ్వు వాటిని పూర్తిగా అసహ్యించుకోవాలి, ఈసడించుకోవాలి. ఎందుకంటే అవి నాశనం చేయబడాల్సినవి.

**8** "ఈ రోజు నేను నీకు ఇస్తున్న ప్రతీ ఆజ్ఞను నువ్వు జాగ్రత్తగా పాటించాలి. అలా చేస్తే నువ్వు ప్రాణాలతో ఉంటావు,[g] నీ ప్రజల సంఖ్య పెరుగుతుంది, నీ పూర్వీకులకు యెహోవా ప్రమాణం చేసిన దేశంలోకి అడుగుపెట్టి దాన్ని స్వాధీనం చేసుకుంటావు.[h] **2** నీకు వినయం నేర్పించడానికీ, నీ హృదయంలో ఏముందో తెలుసుకునేలా[i] అంటే నువ్వు ఆయన ఆజ్ఞల్ని పాటిస్తావో లేదో తెలుసుకునేలా నిన్ను పరీక్షించడానికీ[j] నీ దేవుడైన యెహోవా నిన్ను ఈ 40 సంవత్సరాలు ఎడారిలో నడిపించిన దారి అంతటినీ మర్చిపోకు.[k] **3** ఆయన నీకు వినయం నేర్పించాడు; అంతేకాదు, మనిషి రొట్టె వల్ల మాత్రమే జీవించడు కానీ యెహోవా నోటినుండి వచ్చే ప్రతీ మాట వల్ల జీవిస్తాడు[l] అని నువ్వు తెలుసుకునేలా ఆయన నిన్ను ఆకలితో ఉండనిచ్చి,[m] నీకు గానీ నీ పూర్వీకులకు గానీ తెలి

7:13 *అక్ష., "గర్భఫలాన్ని." 7:16 *అక్ష., "నీ కన్ను." 7:19 *లేదా "పరీక్షల్ని." 7:20 *లేదా "వాళ్లకు భయాందోళన కలిగిస్తాడు" అయ్యుంటుంది.

**7వ అధ్యా.**
a లేవీ 26:9
b ద్వితీ 33:29
c నిర్గ 23:26; కీర్త 127:3
d ద్వితీ 28:15, 27
e ద్వితీ 7:1, 2; ద్వితీ 20:16; యెహో 10:28
f ఆది 15:16; లేవీ 18:25; ద్వితీ 9:5
g నిర్గ 23:33; న్యా 2:2, 3; కీర్త 106:36
h ద్వితీ 31:6; కీర్త 27:1; యెష 41:10
i నెహె 9:10, 11; యిర్మీ 32:20
j యెహో 3:10
k నిర్గ 23:29; యెహో 2:9; యెహో 24:12
l సం 14:9
m 1స 4:7, 8

**2వ వరుస**
a యెహో 12:1
b నిర్గ 17:14
c ద్వితీ 11:25; యెహో 1:5; రోమా 8:31
d ద్వితీ 12:3; 1ది 14:12
e యెష 30:22
f ద్వితీ 27:15

**8వ అధ్యా.**
g సామె 3:1, 2
h ఆది 15:18
i ద్వితీ 13:3; సామె 17:3
j నిర్గ 16:4; నిర్గ 20:20
k ద్వితీ 2:7
l మత్త 4:4
m నిర్గ 16:3

యని మన్నాతో నిన్ను పోషించాడు.[a] 4 ఈ
40 సంవత్సరాలు, నువ్వు వేసుకున్న బట్టలు
పాతబడి చిరిగిపోలేదు, నీ కాళ్లు వాయలేదు.[b]
5 ఒక వ్యక్తి తన కుమారుణ్ణి సరిదిద్దినట్టు, నీ
దేవుడైన యెహోవా నిన్ను సరిదిద్దుతూ వచ్చా
డని[c] నీకు బాగా తెలుసు.

6 “నువ్వు నీ దేవుడైన యెహోవా మార్గాల్లో
నడుస్తూ, ఆయనకు భయపడుతూ ఉండడం
ద్వారా ఆయన ఆజ్ఞల్ని పాటించాలి. 7 ఎందు
కంటే నీ దేవుడైన యెహోవా నిన్ను మంచి దేశం
లోకి తీసుకొస్తున్నాడు.[d] అది నీటి ప్రవా
హాలు* ఉన్న దేశం; లోయ మైదానంలో, పర్వత
ప్రాంతంలో బావులు, నీటి ఊటలు పొంగిపొర్లు
తున్న దేశం; 8 అది గోధుమలు, బార్లీ, ద్రాక్ష
చెట్లు, అంజూర చెట్లు, దానిమ్మ చెట్లు ఉన్న దేశం;[e]
అది ఒలీవ నూనె, తేనె ఉన్న దేశం; 9 ఆ
దేశంలో ఆహార కొరత అనేదే ఉండదు, అక్కడ
నీకు ఏ లోటూ ఉండదు. ఆ దేశపు రాళ్లలో
ఇనుము ఉంటుంది, అక్కడి కొండల నుండి నువ్వు
రాగిని వెలికితీస్తావు.

10 “నువ్వు అక్కడ తిని, తృప్తి పొందిన
తర్వాత, నీ దేవుడైన యెహోవా నీకు ఇచ్చిన
మంచి దేశాన్ని బట్టి నువ్వు ఆయన్ని స్తుతిం
చాలి.[f] 11 నేడు నేను నీకు ఇస్తున్న ఆయన
ఆజ్ఞల్ని, న్యాయనిర్ణయాల్ని, శాసనాల్ని పాటిం
చడం మానేసి నీ దేవుడైన యెహోవాను
మర్చిపోయే పరిస్థితి రాకుండా చూసుకో.
12 నువ్వు తిని, తృప్తి పొంది, శ్రేష్ఠమైన ఇళ్లు
కట్టుకొని, వాటిలో నివసించినప్పుడు,[g] 13 నీ
పశువులూ మందలూ ఎక్కువయ్యి, నీ వెండి
బంగారాలు పెరిగి, నీకు ప్రతీది సమృద్ధిగా ఉన్న
ప్పుడు, 14 నీ హృదయంలో గర్వం మొదలై[h]
నీ దేవుడైన యెహోవాను మర్చిపోయే పరిస్థితి
రానివ్వకు. దాస్య గృహమైన ఐగుప్తు దేశంలో
నుండి ఆయన నిన్ను బయటికి తీసుకొచ్చాడు;[i]
15 విషసర్పాలూ తేళ్లూ తిరిగే, నీళ్లులేని
ఎండిన ప్రదేశాలున్న భయంకరమైన మహా
ఎడారి గుండా ఆయన నిన్ను నడిపించాడు.[j]
ఆయన చెకుముకి రాయి నుండి నీళ్లు ప్రవహిం
చేలా చేశాడు;[k] 16 నీ పూర్వీకులకు తెలియని
మన్నాతో ఎడారిలో ఆయన నిన్ను పోషించాడు;
నీకు వినయం నేర్పించడానికీ,[a] భవిష్యత్తులో
నీకు ప్రయోజనం చేకూరేలా నిన్ను పరీక్షించడా
నికీ ఆయన అలా చేశాడు.[b] 17 ఒకవేళ
నువ్వు నీ హృదయంలో, ‘నా సొంత శక్తితో, నా
చేతి బలంతో నేను ఈ ఆస్తిని సంపాదించు
కున్నాను’ అని అనుకుంటే,[c] 18 అలా ఆస్తిని
సంపాదించడానికి నీకు శక్తిని ఇస్తున్నది నీ దేవు
డైన యెహోవాయే అన్న విషయం గుర్తుంచుకో.[d]
తాను నీ పూర్వీకులకు ప్రమాణం చేసిన ఒప్పం
దాన్ని నెరవేర్చడానికే ఆయన అలా ఇస్తున్నాడు.
నేటివరకు ఆయన ఆ ఒప్పందాన్ని నెరవేరుస్తూనే
ఉన్నాడు.[e]

19 “ఒకవేళ నువ్వు ఎప్పుడైనా నీ దేవుడైన
యెహోవాను మర్చిపోయి, వేరే దేవుళ్లను అనుస
రించి, వాటిని పూజించి, వాటికి మొక్కితే మీరు
ఖచ్చితంగా నాశనమౌతారని నేను మిమ్మల్ని
హెచ్చరిస్తున్నాను.[f] 20 మీరు మీ దేవుడైన
యెహోవా స్వరం విననందువల్ల, మీ కళ్లముందు
యెహోవా నాశనం చేస్తున్న జనాల్లాగే మీరూ
నాశనమౌతారు.[g]

**9** “ఓ ఇశ్రాయేలూ, విను. నేడు నువ్వు
యొర్దాను నది దాటి[h] నీకన్నా బలమైన
గొప్ప జనాలూ, ఆకాశమంత ఎత్తైన ప్రాకారా
లుగల గొప్ప నగరాలూ ఉన్న దేశాన్ని[i]
స్వాధీనం చేసుకోబోతున్నావు.[j] 2 అక్కడి
ప్రజలు పొడుగ్గా, బలంగా ఉంటారు. వాళ్లు అనా
కీయులు.[k] వాళ్ల గురించి మీకు తెలుసు. అంతే
కాదు, ‘అనాకీయులకు ఎవరు ఎదురు నిలబడ
గలరు?’ అనే మాటను మీరు విన్నారు.
3 అయితే నేడు నువ్వు ఈ విషయం తెలుసు
కోవాలి, నీ దేవుడైన యెహోవా నీకు ముందుగా
ఈ నదిని దాటుతాడు.[l] ఆయన దహించే
అగ్ని,[m] ఆయన వాళ్లను సమూలంగా నాశనం
చేస్తాడు. యెహోవా నీకు ప్రమాణం చేసినట్టే
నువ్వు వాళ్లను త్వరగా వెళ్లగొట్టి నాశనం చేసేలా
ఆయన నీ కళ్ల ముందే వాళ్లను ఓడిస్తాడు.[n]

4 “నీ దేవుడైన యెహోవా వాళ్లను నీ ముందు
నుండి వెళ్లగొట్టినప్పుడు, ‘నా నీతి వల్లే యెహోవా
ఈ దేశాన్ని స్వాధీనపర్చుకోవడానికి నన్ను
ఇక్కడికి తీసుకొచ్చాడు’ అని నీ హృదయంలో

**8వ అధ్యా.**
a నిర్గ 16:31
కీర్త 78:24
b ద్వితీ 29:5
నెహె 9:21
c సామె 3:12
1కొ 11:32
హెబ్రీ 12:5-7
ప్రక 3:19
d నిర్గ 3:8
ద్వితీ 11:11, 12
e సం 13:23
f ద్వితీ 6:10-12
g హోషే 13:6
h ద్వితీ 9:4
ద్వితీ 32:15
i కీర్త 106:21
j ద్వితీ 1:19
యిర్మీ 2:6
k సం 20:11

**2వ వరుస**
a ద్వితీ 8:2
b హెబ్రీ 12:11
c హోషే 12:8
d కీర్త 127:1
హోషే 2:8
e ద్వితీ 7:12
f ద్వితీ 4:25, 26
ద్వితీ 30:17, 18
యెహో 23:12, 13
g దాని 9:11, 12

**9వ అధ్యా.**
h యెహో 4:19
i సం 13:28
j ద్వితీ 7:1
k సం 13:33
l ద్వితీ 1:30
ద్వితీ 20:4
ద్వితీ 31:3
m ద్వితీ 4:24
హెబ్రీ 12:29
n నిర్గ 23:31
ద్వితీ 7:23, 24

8:7 *లేదా “నీటి వాగులు.”

అనుకోకూడదు.[a] బదులుగా, ఆ జనాల దుష్టత్వం
వల్లే[b] యెహోవా వాళ్లను నీ ముందు నుండి వెళ్ల
గొడుతున్నాడు. **5** నువ్వు వాళ్ల దేశంలోకి అడు
గుపెట్టి, దాన్ని స్వాధీనం చేసుకోబోతున్నది నీ
నీతి వల్లో, నీ హృదయంలోని నిజాయితీ వల్లో
కాదు. బదులుగా, ఆ జనాల దుష్టత్వం వల్లే
యెహోవా వాళ్లను నీ ముందు నుండి వెళ్లగొ
డుతున్నాడు.[c] అంతేకాదు, నీ పూర్వీకులైన
అబ్రాహాము,[d] ఇస్సాకు,[e] యాకోబులకు[f] తాను
ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి యెహోవా
అలా చేస్తున్నాడు. **6** కాబట్టి నువ్వు స్వాధీన
పర్చుకోవడానికి నీ దేవుడైన యెహోవా నీకు
ఈ మంచి దేశాన్ని ఇస్తున్నది నీ నీతి వల్ల
కాదని తెలుసుకో. ఎందుకంటే మీరు తలబిరుసు
ప్రజలు.[g]

**7** "నువ్వు ఎడారిలో నీ దేవుడైన
యెహోవాకు ఎలా కోపం తెప్పించావో గుర్తుం
చుకో,[h] ఆ విషయం ఎప్పుడూ మర్చిపోకు. మీరు
ఐగుప్తు నుండి బయటికి వచ్చిన రోజు నుండి ఈ
చోటికి వచ్చేవరకు మీరు యెహోవా మీద తిరుగు
బాటు చేస్తూనే ఉన్నారు.[i] **8** హోరేబులో
కూడా మీరు యెహోవాకు కోపం తెప్పించారు. ఆ
సమయంలో యెహోవాకు మీ మీద ఎంత కోపం
వచ్చిందంటే, ఆయన మిమ్మల్ని సమూలంగా
నాశనం చేయాలనుకున్నాడు.[j] **9** నేను రాతి
పలకల్ని, అంటే యెహోవా మీతో చేసిన ఒప్పం
దపు రాతి పలకల్ని[k] అందుకోవడానికి ఆ పర్వతం
మీదికి వెళ్లినప్పుడు,[l] 40 పగళ్లు, 40 రాత్రులు
అక్కడే ఉన్నాను;[m] అక్కడ నేను ఏమీ తిన
లేదు, నీళ్లు కూడా తాగలేదు. **10** అప్పుడు
యెహోవా తన వేలితో రాసిన మాటలు ఉన్న
రెండు రాతి పలకల్ని నాకు ఇచ్చాడు. మీరంతా
సమావేశమైన రోజున, పర్వతం మీద అగ్నిలో
నుండి యెహోవా మీతో మాట్లాడిన మాటలన్నీ
వాటిమీద ఉన్నాయి.[n] **11** ఆ 40 పగళ్లు, 40
రాత్రులు గడిచిన తర్వాత యెహోవా నాకు ఆ
రెండు రాతి పలకల్ని అంటే ఒప్పందపు రాతి
పలకల్ని ఇచ్చాడు. **12** అప్పుడు యెహోవా
నాతో ఇలా అన్నాడు: 'నువ్వు లేచి త్వరగా ఇక్కడి
నుండి కిందికి వెళ్లు. ఎందుకంటే ఐగుప్తు నుండి
నువ్వు బయటికి తీసుకొచ్చిన నీ ప్రజలు చెడిపో
యారు.[o] వాళ్లు అనుసరించాలని నేను ఆజ్ఞా
పించిన మార్గం నుండి వాళ్లు చాలా త్వరగా
పక్కకుమళ్లారు. వాళ్లు తమ కోసం పోత* విగ్ర
హాన్ని తయారు చేసుకున్నారు.'[a] **13** తర్వాత
యెహోవా నాతో ఇలా అన్నాడు: 'నేను ఈ
ప్రజల్ని చూశాను. ఇదిగో! వీళ్లు తలబిరుసు
ప్రజలు.[b] **14** కాబట్టి, వీళ్లను సమూలంగా
నాశనం చేయనివ్వు, ఆకాశం కింద నుండి వీళ్ల
పేరును తుడిచేసి వీళ్లకన్నా నిన్ను బలమైన,
విస్తారమైన జనంగా చేయనివ్వు.'[c]

**15** "అప్పుడు నేను వెనక్కి తిరిగి పర్వతం దిగి
వచ్చాను, అప్పటికింకా పర్వతం అగ్నితో మండు
తూనే ఉంది.[d] నా రెండు చేతుల్లో ఆ రెండు
ఒప్పందపు పలకలు ఉన్నాయి.[e] **16** తర్వాత
నేను చూసినప్పుడు మీరు మీ దేవుడైన
యెహోవాకు వ్యతిరేకంగా పాపం చేశారని గమ
నించాను. మీరు పోతపోసిన దూడ విగ్రహాన్ని
చేసుకున్నారు. మీరు అనుసరించాలని యెహోవా
ఆజ్ఞాపించిన మార్గం నుండి చాలా త్వరగా పక్కకు
మళ్లారు.[f] **17** కాబట్టి నేను ఆ రెండు పల
కల్ని పట్టుకొని, నా రెండు చేతులతో వాటిని
కింద పారేసి, మీ కళ్లముందే ముక్కలుముక్కలు
చేశాను.[g] **18** తర్వాత నేను ముందులాగే 40
పగళ్లు, 40 రాత్రులు యెహోవా ఎదుట సాష్టాంగ
పడ్డాను. నేను ఏమీ తినలేదు, నీళ్లు కూడా
తాగలేదు.[h] మీరు యెహోవా దృష్టిలో చెడుగా
ప్రవర్తించి ఆయనకు కోపం తెప్పించడం ద్వారా
చేసిన పాపాలన్నిటిని బట్టి నేను అలా చేశాను.
**19** మీ మీద యెహోవాకు వచ్చిన విపరీతమైన
కోపాన్ని బట్టి[i] నేను చాలా భయపడ్డాను. ఆయ
నకు ఎంత కోపమొచ్చిందంటే, ఆయన మిమ్మల్ని
నాశనం చేయాలనుకున్నాడు. అయితే, ఈసారి
కూడా యెహోవా నా మనవి విన్నాడు.[j]

**20** "యెహోవాకు అహరోను మీద ఎంత కోప
మొచ్చిందంటే, ఆయన అతన్ని నాశనం చేయా
లనుకున్నాడు.[k] అయితే నేను ఆ సమ
యంలో అహరోను కోసం కూడా వేడుకున్నాను.
**21** తర్వాత నేను మీరు చేసిన పాపభరితమైన
వస్తువును, అంటే ఆ దూడ విగ్రహాన్ని[l] తీసుకొని,
అగ్నిలో కాల్చేశాను; దాన్ని చితగ్గొట్టి, ధూళి అంత
సన్నగా అయ్యేవరకు నలగ్గొట్టాను; తర్వాత ఆ

9:12 *లేదా "లోహపు."

**9వ అధ్యా.**

a ద్వితీ 7:7, 8; యెహె 36:22
b ఆది 15:16; ద్వితీ 12:31; ద్వితీ 18:9, 12
c లేవీ 18:25
d ఆది 13:14, 15; ఆది 17:1, 8
e ఆది 26:3
f ఆది 28:13
g నిర్గ 34:9; కీర్త 78:8
h ద్వితీ 9:22; కీర్త 78:40; హెబ్రీ 3:16
i నిర్గ 17:2; సం 11:4; సం 16:1, 2; సం 25:2, 3; ద్వితీ 31:27
j నిర్గ 32:4, 10
k నిర్గ 24:7
l నిర్గ 24:12; నిర్గ 31:18; నిర్గ 32:16
m నిర్గ 24:18
n నిర్గ 19:19; ద్వితీ 4:10-13
o నిర్గ 32:7

**2వ వరుస**

a నిర్గ 32:4
b నిర్గ 32:9
c నిర్గ 32:10
d నిర్గ 19:18
e నిర్గ 32:15
f నిర్గ 20:3, 4
g నిర్గ 32:19
h నిర్గ 34:28
i నిర్గ 32:10
j నిర్గ 32:11, 14; కీర్త 106:23
k నిర్గ 32:2, 21
l నిర్గ 32:4

ధూళిని పర్వతం నుండి పారుతున్న ప్రవాహంలో
పారేశాను.[a]
**22** "తర్వాత మీరు తబేరా[b] దగ్గర, మస్సా[c]
దగ్గర, కిబ్రోతు-హత్తావా[d] దగ్గర కూడా
యెహోవాకు కోపం తెప్పించారు. **23** ఆ
తర్వాత యెహోవా మిమ్మల్ని కాదేషు-బర్నేయ[e]
నుండి పంపిస్తూ, 'మీరు వెళ్లి, నేను మీకు ఖచ్చి
తంగా ఇవ్వబోయే దేశాన్ని స్వాధీనం చేసుకోండి!'
అని చెప్పినప్పుడు, మీరు మళ్లీ మీ దేవు
డైన యెహోవా ఆదేశానికి వ్యతిరేకంగా తిరుగు
బాటు చేశారు,[f] ఆయనపై విశ్వాసం చూపించ
లేదు,[g] ఆయనకు లోబడలేదు. **24** మీరు
నాకు తెలిసినప్పటి నుండి మీరు యెహోవా మీద
తిరుగుబాటు చేస్తూనే ఉన్నారు.
**25** "కాబట్టి నేను 40 పగళ్లు, 40 రాత్రులు
యెహోవా ఎదుట సాష్టాంగపడుతూనే ఉన్నాను.[h]
యెహోవా మిమ్మల్ని సమూలంగా నాశనం చేస్తా
నని చెప్పినందువల్ల నేను అలా సాష్టాంగ
పడ్డాను. **26** అప్పుడు నేను యెహోవాను ఇలా
వేడుకోవడం మొదలుపెట్టాను: 'సర్వోన్నత ప్రభు
వైన యెహోవా, నీ ప్రజల్ని నాశనం చేయకు.
వీళ్లు నీ సొత్తు,*[i] నువ్వు నీ శక్తితో# వీళ్లను
విడిపించావు, బలమైన చేతితో వీళ్లను ఐగుప్తు
నుండి బయటికి తీసుకొచ్చావు. **27** నీ సేవకు
లైన అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులను గుర్తు
చేసుకో.[j] ఈ ప్రజల మొండితనాన్ని, దుష్టత్వాన్ని,
పాపాన్ని పట్టించుకోకు.[k] **28** లేదంటే, నువ్వు
ఏ దేశంలో నుండైతే వీళ్లను బయటికి తీసు
కొచ్చావో ఆ దేశస్థులు ఇలా అనుకుంటారు:
"యెహోవా ఈ ప్రజలకు ఇస్తానని వాగ్దానం
చేసిన దేశానికి వాళ్లను తీసుకెళ్లలేకపోయాడు;
ఆయన వాళ్లను ద్వేషించాడు కాబట్టే ఎడారిలో
చంపేయడానికి వాళ్లను బయటికి తీసు
కొచ్చాడు."[l] **29** ఎంతైనా వీళ్లు నీ ప్రజలు, నీ
సొత్తు.*[m] వీళ్లను నువ్వు నీ గొప్ప శక్తితో, చాచిన
బాహువుతో బయటికి తీసుకొచ్చావు.'[n]

**10** "ఆ సమయంలో యెహోవా నాతో
ఇలా అన్నాడు: 'నువ్వు మొదటి పల
కల లాంటి రెండు రాతి పలకల్ని చెక్కుకొని,[o]
పర్వతం ఎక్కి నా దగ్గరికి రా; అలాగే నువ్వు
తుమ్మ కర్రతో ఒక మందసాన్ని* తయారు చేసు
కోవాలి. **2** నువ్వు పగలగొట్టిన మొదటి పల
కల మీదున్న మాటల్ని నేను ఆ పలకల మీద
రాస్తాను; నువ్వు వాటిని మందసంలో పెట్టాలి.'
**3** కాబట్టి నేను తుమ్మ కర్రతో ఒక మందసాన్ని
తయారుచేసి, మొదటి పలకల లాంటి రెండు
రాతి పలకల్ని చెక్కి, ఆ రెండు పలకల్ని నా
చేతిలో పట్టుకొని పర్వతం మీదికి వెళ్లాను.[a]
**4** మీరు సమావేశమైన రోజున,[b] పర్వతం మీద
అగ్నిలో నుండి యెహోవా మీతో మాట్లాడిన
మాటల్ని,[c] అంటే ఆయన అంతకుముందు రాసిన
ఆ పది ఆజ్ఞల్ని*[d] వాటిమీద రాశాడు;[e] ఆ తర్వాత
యెహోవా వాటిని నాకు ఇచ్చాడు. **5** అప్పుడు
నేను వెనక్కి తిరిగి పర్వతం మీద నుండి కిందికి
దిగి,[f] యెహోవా నాకు ఆజ్ఞాపించినట్టే వాటిని
నేను తయారుచేసిన మందసంలో పెట్టాను, అవి
ఇప్పటికీ అందులోనే ఉన్నాయి.
**6** "తర్వాత ఇశ్రాయేలీయులు బెయెరోతు
బెనేయాకాను నుండి మోసేరుకు బయల్దేరారు.
అక్కడే అహరోను చనిపోయి పాతిపెట్టబడ్డాడు,[g]
అతని కుమారుడైన ఎలియాజరు అతని
స్థానంలో యాజకునిగా సేవచేయడం మొదలు
పెట్టాడు.[h] **7** వాళ్లు అక్కడి నుండి గుద్గోదకు
బయల్దేరారు, ఆ తర్వాత గుద్గోద నుండి యొత్బా
తాకు[i] బయల్దేరారు, ఈ యొత్బాతా నీటి ప్రవా
హాలు* పారే ప్రదేశం.
**8** "ఆ సమయంలో, యెహోవా దేవుని
ఒప్పంద మందసాన్ని మోయడానికి,[j]
యెహోవాకు సేవచేసేలా ఆయన ముందు నిల
బడడానికి, ఆయన పేరున దీవించడానికి[k]
యెహోవా లేవి గోత్రాన్ని ప్రత్యేకపర్చాడు.[l] వాళ్లు
నేటివరకు అలాగే చేస్తున్నారు. **9** అందుకే
లేవీయులకు తమ సహోదరులతో పాటు భాగం
గానీ స్వాస్థ్యం గానీ లేదు. నీ దేవుడైన యెహోవా
వాళ్లకు చెప్పినట్టు యెహోవాయే వాళ్ల స్వాస్థ్యం.[m]
**10** మొదటిసారిలాగే నేను 40 పగళ్లు, 40
రాత్రులు పర్వతం మీద ఉండిపోయాను.[n] ఆ
సమయంలో కూడా యెహోవా నా మనవి

**9వ అధ్యా.**
a నిర్గ 32:20
b సం 11:3
c నిర్గ 17:7
d సం 11:4, 34
e సం 13:26
f సం 14:3, 4
g కీర్త 106:24, 25 హెబ్రీ 3:19
h నిర్గ 34:28
i నిర్గ 19:5 కీర్త 135:4
j నిర్గ 3:6 నిర్గ 6:8 ద్వితీ 9:5
k నిర్గ 32:31, 32
l నిర్గ 32:12 సం 14:15, 16
m 1రా 8:51 నెహె 1:10
n నిర్గ 6:6 ద్వితీ 4:20, 34

**10వ అధ్యా.**
o నిర్గ 34:1

**2వ వరుస**
a నిర్గ 34:4
b నిర్గ 19:17 ద్వితీ 5:22
c ద్వితీ 4:36 ద్వితీ 5:4
d నిర్గ 20:1 నిర్గ 34:28 ద్వితీ 4:13
e నిర్గ 32:15
f నిర్గ 34:29
g సం 20:23, 24 సం 33:31, 38
h సం 20:28
i సం 33:33
j సం 3:30, 31
k సం 6:23-27 ద్వితీ 21:5 2ది 30:27
l సం 1:50 సం 3:6 సం 8:14
m సం 18:20, 24 ద్వితీ 18:1
n నిర్గ 34:28

**9:26, 29** *లేదా "స్వాస్థ్యం." **9:26** #లేదా "గొప్పతనంతో."

**10:1** *లేదా "పెద్దపెట్టెను." **10:4** *అక్ష., "ఆ పది మాటల్ని." **10:7** *లేదా "నీటి వాగులు."

విన్నాడు. యెహోవా మిమ్మల్ని నాశనం చేయకూ
డదనుకున్నాడు.[a] **11** అప్పుడు యెహోవా
నాతో ఇలా అన్నాడు: 'నేను ఈ ప్రజలకు ఇస్తా
నని వాళ్ల పూర్వీకులకు ప్రమాణం చేసిన దేశం
లోకి వాళ్లు అడుగుపెట్టి దాన్ని స్వాధీనం చేసుకు
నేలా నువ్వు వాళ్లకు ముందుగా నడుస్తూ ఇక్కడి
నుండి బయల్దేరడానికి వాళ్లను సిద్ధపర్చు.'

**12** "ఓ ఇశ్రాయేలూ, నీ దేవుడైన యెహోవా
నిన్ను ఇంతకన్నా ఏమి అడుగుతున్నాడు:[b] నీ
దేవుడైన యెహోవాకు భయపడడం, ఆయన
మార్గాలన్నిట్లో నడవడం, ఆయన్ని ప్రేమిం
చడం, నీ నిండు హృదయంతో, నిండు
ప్రాణంతో* నీ దేవుడైన యెహోవాను సేవిం
చడం,[c] **13** నీ మంచి కోసం నేడు నేను నీకు
ఇస్తున్న యెహోవా ఆజ్ఞల్ని, శాసనాల్ని పాటిం
చడం, ఇంతే కదా. **14** ఇదిగో, ఆకాశ మహా
కాశాలు,* భూమి, అందులోని సమస్తం నీ దేవు
డైన యెహోవావే.[d] **15** అయితే యెహోవా నీ
పూర్వీకులకు దగ్గరై, వాళ్ల మీద తన ప్రేమ చూపిం
చాడు; జనాలన్నిట్లో వాళ్ల సంతానమైన మిమ్మల్ని
ఎంచుకున్నాడు. నేడు మీరు ఆయన ప్రజలు.
**16** ఇప్పుడు మీరు మీ హృదయాల్ని శుద్ధి చేసు
కొని,*[e] ఇంత మొండిగా ఉండడం మానుకోవాలి.[f]
**17** ఎందుకంటే, మీ దేవుడైన యెహోవా
దేవుళ్లకు దేవుడు,[g] ప్రభువులకు ప్రభువు, గొప్ప
వాడూ బలవంతుడూ అయిన దేవుడు, సంభ్ర
మాశ్చర్యాలు పుట్టించే దేవుడు; ఆయన ఎవ్వరి
విషయంలోనూ పక్షపాతం చూపించడు,[h] లంచం
తీసుకోడు. **18** ఆయన తండ్రిలేని పిల్లలకు,*
విధవరాళ్లకు న్యాయం తీరుస్తాడు;[i] పరదేశులకు
ఆహారాన్ని, బట్టల్ని ఇస్తూ వాళ్లను ప్రేమిస్తాడు.[j]
**19** మీరు కూడా పరదేశుల్ని ప్రేమించాలి, ఎందు
కంటే ఒకప్పుడు ఐగుప్తు దేశంలో మీరు పరదేశు
లుగా ఉన్నారు.[k]

**20** "నువ్వు నీ దేవుడైన యెహోవాకు భయ
పడాలి, ఆయన్నే సేవించాలి,[l] ఆయన్ని అంటి
పెట్టుకొని ఉండాలి, ఆయన పేరున ప్రమాణం
చేయాలి. **21** నువ్వు ఆయన్నే స్తుతించాలి.[a]
నువ్వు కళ్లారా చూసిన ఈ గొప్ప కార్యాల్ని,
సంభ్రమాశ్చర్యాలు పుట్టించే పనుల్ని నీ కోసం
చేసిన నీ దేవుడు ఆయనే.[b] **22** నీ పూర్వీ
కులు ఐగుప్తుకు వెళ్లినప్పుడు వాళ్లు 70
మంది మాత్రమే,[c] కానీ ఇప్పుడు నీ దేవుడైన
యెహోవా నిన్ను ఆకాశ నక్షత్రాలంతమందిని
చేశాడు.

**11** "నువ్వు నీ దేవుడైన యెహోవాను
ప్రేమించాలి,[d] ఎప్పుడూ ఆయనకు
లోబడి ఉండాలి, ఆయన శాసనాల్ని, న్యాయ
నిర్ణయాల్ని, ఆజ్ఞల్ని పాటించాలి. **2** నేను ఈ
రోజు మాట్లాడుతున్నది మీతోనే కానీ మీ దేవు
డైన యెహోవా ఇచ్చిన క్రమశిక్షణను,[e]
ఆయన గొప్పతనాన్ని,[f] బలమైన చేతిని, చాచిన
బాహువును చూడని, వాటి గురించి తెలియని
మీ కుమారులతో కాదు. ఈ విషయం మీకు
తెలుసు. **3** ఆయన ఐగుప్తులో, అంటే ఐగుప్తు
రాజైన ఫరోకు, అతని దేశమంతటికీ చేసిన సూచ
నల్ని, కార్యాల్ని వాళ్లు చూడలేదు; **4** అలాగే
ఆయన ఐగుప్తు సైన్యాలకు, అంటే ఫరో గుర్రా
లకు, యుద్ధ రథాలకు ఏమి చేశాడో వాళ్లు
చూడలేదు. ఆ సైన్యాలు మిమ్మల్ని వెంటాడి
నప్పుడు ఎర్రసముద్రంలోని నీళ్లు వాళ్లను ముంచే
శాయి, యెహోవా వాళ్లను శాశ్వతంగా* నాశనం
చేశాడు.[g] **5** మీరు ఇక్కడికి వచ్చేంత వరకు
ఎడారిలో ఆయన మీకోసం* ఏమి చేశాడో కూడా
మీ కుమారులు చూడలేదు. **6** రూబేను వంశా
నికి చెందిన ఏలీయాబు కుమారులైన దాతాను,
అబీరాములకు ఆయన ఏమి చేశాడో వాళ్లు
చూడలేదు. ఇశ్రాయేలీయులందరు చూస్తుండగా
భూమి నోరు తెరిచి వాళ్లిద్దర్ని, వాళ్ల ఇంటి
వాళ్లందర్నీ, వాళ్ల డేరాల్ని, వాళ్లను అనుసరిం
చిన ప్రతీ వ్యక్తిని, ప్రతీ జంతువును మింగేసింది.[h]
**7** యెహోవా చేసిన గొప్ప కార్యాలన్నిటినీ
కళ్లారా చూసింది మీరే.

**8** "నేడు నేను మీకు ఇస్తున్న ఆజ్ఞలన్నిటినీ
మీరు పాటించాలి. అప్పుడే మీరు బలవంతులై,
ఈ నది దాటి ఆ దేశాన్ని స్వాధీనం చేసుకు
నేలా అందులో అడుగుపెడతారు. **9** అంతే

**10వ అధ్యా.**
a నిర్గ 32:14
b మీకా 6:8
c లూకా 10:27
d 1ది 29:11; కీర్త 115:16
e ద్వితీ 30:6
f నిర్గ 34:9; ద్వితీ 9:6; ద్వితీ 31:27
g 2ది 2:5; కీర్త 97:9
h అపొ 10:34; రోమా 2:11
i కీర్త 68:5; యాకో 1:27
j లేవీ 19:10; ద్వితీ 24:14; కీర్త 146:9
k లేవీ 19:34
l లూకా 4:8

**2వ వరుస**
a నిర్గ 15:2; ప్రక 19:6
b 2స 7:23
c ఆది 46:27; నిర్గ 1:5; అపొ 7:14

**11వ అధ్యా.**
d ద్వితీ 6:5; మార్కు 12:30
e ద్వితీ 8:5; హెబ్రీ 12:6
f ద్వితీ 5:24
g నిర్గ 14:23, 28; హెబ్రీ 11:29
h సం 16:1, 32

**10:12** *పదకోశం చూడండి. **10:14** *లేదా "అత్యున్నతమైన ఆకాశాలు." **10:16** *లేదా "హృదయాలకు సున్నతి చేసుకొని." **10:18** *లేదా "అనాథలకు."

**11:4** *లేదా "నేటి వరకు." **11:5** *లేదా "మీకు."

కాదు, మీ పూర్వీకులకు, వాళ్ల సంతానానికి*
ఇస్తానని యెహోవా ప్రమాణం చేసిన[a] పాలు
తేనెలు ప్రవహించే దేశంలో[b] మీరు చాలాకాలం
జీవిస్తారు.[c]

**10** “మీరు స్వాధీనం చేసుకోబోయే దేశం
మీరు బయటికి వచ్చేసిన ఐగుప్తు దేశం లాంటిది
కాదు. మీరు అక్కడ ఉన్నప్పుడు విత్తనాలు విత్తి,
కూరగాయల తోటకు పెట్టినట్టు మీ కాళ్లతో*
నీళ్లు పెట్టేవాళ్లు. **11** కానీ మీరు నది దాటి
స్వాధీనం చేసుకోబోయే దేశం కొండలు, లోయ
మైదానాలు ఉన్న దేశం.[d] అది ఆకాశం నుండి
పడే వర్షపు నీటిని తాగుతుంది;[e] **12** అది నీ
దేవుడైన యెహోవా శ్రద్ధ చూపిస్తున్న దేశం.
సంవత్సరం పొడవునా నీ దేవుడైన యెహోవా
కళ్లు ఎప్పుడూ దాని మీద ఉంటాయి.

**13** “నేడు నేను మీకు ఇస్తున్న ఆజ్ఞలకు మీరు
శ్రద్ధగా లోబడుతూ, మీ దేవుడైన యెహోవాను
ప్రేమిస్తూ, మీ నిండు హృదయంతో, నిండు
ప్రాణంతో* ఆయన్ని సేవిస్తే,[f] **14** నేను కూడా
మీకు సకాలంలో వర్షాన్ని, అంటే తొలకరి
వానను,* కడవరి వానను# ఇస్తాను; మీరు
ధాన్యాన్ని, కొత్త ద్రాక్షారసాన్ని, నూనెను సమ
కూర్చుకుంటారు.[g] **15** నేను మీ పశువుల
కోసం పొలాల్లో పచ్చగడ్డిని కూడా మొలి
పిస్తాను. అంతేకాదు మీరు తిని, తృప్తిపొందు
తారు.[h] **16** అయితే మీరు పక్కకుమళ్లి, వేరే
దేవుళ్లను పూజించి, వాటికి మొక్కేలా మీ
హృదయం ప్రలోభానికి గురికాకుండా చూసు
కోండి.[i] **17** లేదంటే, యెహోవా కోపం మీ మీద
రగులుకుంటుంది. అప్పుడు ఆయన వర్షాలు పడ
కుండా ఆకాశాన్ని మూసేస్తాడు,[j] భూమి దాని
పంటను ఇవ్వదు; యెహోవా మీకు ఇవ్వబో
తున్న మంచి దేశంలో మీరు త్వరగా నాశనమై
పోతారు.[k]

---

**11:9** *అక్ష., “విత్తనానికి.” **11:10** *అంటే, కాళ్లతో జలచక్రాన్ని తొక్కడానికి లేదా నీటి పారుదల కోసం కాలువలు ఏర్పాటు చేయడానికి కాళ్ల బలాన్ని ఉపయోగించడం. **11:13** *పదకోశం చూడండి. **11:14** *తొలకరి వానలు దాదాపు అక్టోబరు మధ్యలో మొదలయ్యేవి. అనుబంధం B15 చూడండి. #కడవరి వానలు దాదాపు ఏప్రిల్ మధ్యలో మొదలయ్యేవి. అనుబంధం B15 చూడండి.

**11వ అధ్యా.**

a ఆది 13:14, 15; ఆది 26:3; ఆది 28:13
b యెహె 20:6
c సామె 3:1, 2
d ద్వితీ 1:7
e ద్వితీ 8:7
f ద్వితీ 10:12; మత్త 22:37
g ద్వితీ 8:7-9; ద్వితీ 28:12; యిర్మీ 14:22
h ద్వితీ 8:10
i ద్వితీ 8:19; ద్వితీ 29:18; హెబ్రీ 3:12
j ద్వితీ 28:15, 23; 1రా 8:35, 36; 2ది 7:13, 14
k ద్వితీ 8:19

**2వ వరుస**

a సామె 7:1-3
b ద్వితీ 6:6-9; సామె 22:6; ఎఫె 6:4
c ఆది 13:14, 15
d ద్వితీ 4:40
e ద్వితీ 6:5; లూకా 10:27
f ద్వితీ 13:4; యెహో 22:5
g నిర్గ 23:28; యెహో 3:10
h ద్వితీ 7:1; ద్వితీ 9:1, 5
i యెహో 14:9
j ఆది 15:18; నిర్గ 23:31
k ద్వితీ 7:24; యెహో 1:5
l నిర్గ 23:27; యెహో 2:9, 10; యెహో 5:1
m ద్వితీ 30:15
n ద్వితీ 28:1, 2; కీర్త 19:8, 11
o లేవీ 26:15, 16; యెష 1:20

**18** “ఈ నా మాటల్ని మీరు మీ హృద
యాల మీద, మీ మనసుల* మీద ముద్రించు
కోవాలి; వీటిని జ్ఞాపికగా మీ చేతికి కట్టు
కోవాలి; ఇవి మీ నుదుటి మీద# బాసికంలా
ఉండాలి.[a] **19** మీరు మీ ఇంట్లో కూర్చు
న్నప్పుడు, దారిలో నడుస్తున్నప్పుడు, పడుకునే
టప్పుడు, లేచేటప్పుడు వాటి గురించి మాట్లా
డుతూ వాటిని మీ పిల్లలకు బోధించండి.[b]
**20** వాటిని మీ ఇంటి గుమ్మాల మీద, మీ నగర
ద్వారాల మీద రాసుకోండి. **21** అలాచేస్తే,
యెహోవా మీ పూర్వీకులకు ఇస్తానని ప్రమాణం
చేసిన దేశంలో[c] మీరు, మీ కుమారులు చాలా
కాలం అంటే భూమికి పైన ఆకాశం ఉన్నంతకాలం
జీవిస్తారు.[d]

**22** “మీ దేవుడైన యెహోవాను ప్రేమిస్తూ,[e]
ఆయన మార్గాలన్నిట్లో నడుస్తూ, ఆయన్ని
అంటిపెట్టుకొని ఉండమని నేను ఇస్తున్న ఆజ్ఞను
మీరు జాగ్రత్తగా పాటిస్తూ దాని ప్రకారం జీవిస్తే,[f]
**23** యెహోవా ఈ జనాలన్నిటినీ మీ ముందు
నుండి వెళ్లగొడతాడు;[g] మీరు మీకన్నా ఎక్కువ
జనాభాగల గొప్ప జనాల్ని ఓడించి వాళ్ల దేశాన్ని
స్వాధీనం చేసుకుంటారు.[h] **24** మీరు అడుగు
పెట్టే ప్రతీచోటు మీది అవుతుంది.[i] మీ సరిహద్దు
ఎడారి నుండి లెబానోను వరకు, యూఫ్రటీసు నది
నుండి పడమటి సముద్రం* వరకు ఉంటుంది.[j]
**25** ఎవ్వరూ మీకు ఎదురు నిలవలేరు.[k] మీ
దేవుడైన యెహోవా మీకు వాగ్దానం చేసినట్టే,
ఆ దేశంలో మీరు అడుగుపెట్టే ప్రతీచోట ప్రజలు
మిమ్మల్ని చూసి భయపడేలా, బెదిరిపోయేలా
చేస్తాడు.[l]

**26** “ఇదిగో, నేడు నేను దీవెనను, శాపాన్ని
మీ ముందు పెడుతున్నాను:[m] **27** నేడు నేను
మీకు ఇస్తున్న, మీ దేవుడైన యెహోవా ఆజ్ఞ
లకు మీరు లోబడితే దీవెన పొందుతారు;[n]
**28** కానీ మీరు మీ దేవుడైన యెహోవా ఆజ్ఞలకు
లోబడకుండా, మీరు అనుసరించాలని నేడు నేను
మీకు ఆజ్ఞాపిస్తున్న మార్గం నుండి పక్కకుమళ్లి,
మీకు తెలియని దేవుళ్లను అనుసరిస్తే మీరు శపిం
చబడతారు.[o]

---

**11:18** *పదకోశంలో “ప్రాణం” చూడండి. #అక్ష., “మీ కళ్ల మధ్య.” **11:24** *అంటే, మహా సముద్రం, మధ్యధరా సముద్రం.

29 “మీ దేవుడైన యెహోవా మీరు స్వాధీనం
చేసుకోబోయే దేశంలోకి మిమ్మల్ని తీసుకొచ్చి
నప్పుడు మీరు గెరిజీము పర్వతం దగ్గర దీవె
నను, ఏబాలు పర్వతం దగ్గర శాపాన్ని ప్రకటిం
చాలి.*[a] 30 అవి యొర్దాను అవతల పడమటి
వైపున,* అంటే మోరే మహా వృక్షాల పక్కన, గిల్గా
లుకు ఎదురుగా, అరాబాలో నివసిస్తున్న కనానీ
యుల దేశంలో ఉన్నాయి. 31 ఇప్పుడు మీరు
మీ దేవుడైన యెహోవా మీకు ఇవ్వబోతున్న దేశం
లోకి ప్రవేశించి, దాన్ని స్వాధీనం చేసుకోవడానికి
యొర్దాను నది దాటబోతున్నారు. మీరు దాన్ని
స్వాధీనం చేసుకొని అందులో నివసించినప్పుడు,
32 నేడు నేను మీ ముందు పెడుతున్న శాస
నాలు, న్యాయనిర్ణయాలు అన్నిటినీ జాగ్రత్తగా
పాటించాలి.[b]

**12** “మీరు స్వాధీనం చేసుకోవడానికి మీ
పూర్వీకుల దేవుడైన యెహోవా మీకు
ఇవ్వబోతున్న దేశంలో మీరు బ్రతికి ఉన్నంత
కాలం, మీరు జాగ్రత్తగా పాటించాల్సిన నియ
మాలు, న్యాయనిర్ణయాలు ఇవే. 2 మీరు
ఓడించి స్వాధీనం చేసుకోబోయే జనాలు తమ
దేవుళ్లను పూజించిన చోట్లన్నిటినీ మీరు పూర్తిగా
నాశనం చేయాలి. అవి ఎత్తైన కొండల మీదున్నా,
పర్వతాల మీదున్నా, పచ్చని చెట్టు కిందున్నా
వాటిని మీరు నాశనం చేయాలి. 3 మీరు
వాళ్ల బలిపీఠాల్ని కూలగొట్టాలి, వాళ్ల పూజా
స్తంభాల్ని ధ్వంసం చేయాలి,[c] వాళ్ల పూజా కర్రల్ని*
అగ్నిలో కాల్చేయాలి, వాళ్ల దేవుళ్ల చెక్కుడు విగ్ర
హాల్ని ముక్కలుముక్కలు చేయాలి,[d] ఆ
చోటు నుండి వాటి పేర్లను పూర్తిగా తుడిచి
పెట్టేయాలి.[e]

4 “మీరు మీ దేవుడైన యెహోవాను వాళ్ల పద్ధ
తిలో ఆరాధించకూడదు.[f] 5 బదులుగా, మీ
దేవుడైన యెహోవా మీ గోత్రాలన్నిటి మధ్య తన
పేరును, తన నివాస స్థలాన్ని ఎక్కడ స్థాపించా
లనుకుంటే అక్కడికి వెళ్లి మీరు ఆయన్ని ఆరాధిం
చాలి.[g] 6 మీరు మీ దహనబలుల్ని, బలుల్ని,
పదోవంతుల్ని,* మీ కానుకల్ని,[h] మీ మొక్కు
బడి అర్పణల్ని, మీ స్వేచ్ఛార్పణల్ని,[a] మీ పశు
వుల్లో-మందల్లో మొదటి సంతానాన్ని[b] కూడా
అక్కడికే తీసుకురావాలి. 7 మీరు, మీ ఇంటి
వాళ్లు అక్కడ మీ దేవుడైన యెహోవా ముందు
భోజనం చేయాలి,[c] మీ దేవుడైన యెహోవా
మిమ్మల్ని దీవించాడు కాబట్టి మీరు మీ పను
లన్నిట్లో సంతోషించాలి.[d]

8 “మనం నేడు ఇక్కడ చేస్తున్నట్టు చేయ
కూడదు. మనలో ప్రతీ ఒక్కరు తమ దృష్టికి
ఏది సరైనదనిపిస్తే అది చేస్తున్నారు, 9 ఎందు
కంటే మీ దేవుడైన యెహోవా మీకు ఇస్తున్న
ఆ విశ్రాంతి స్థలంలో,[e] స్వాస్థ్యంలో మీరింకా అడు
గుపెట్టలేదు. 10 మీరు యొర్దాను నది దాటి,
స్వాధీనం చేసుకోవడానికి మీ దేవుడైన యెహోవా
మీకు ఇస్తున్న దేశంలో నివసించేటప్పుడు, ఆయన
ఖచ్చితంగా మీ చుట్టూ ఉన్న శత్రువులందరి నుండి
మీకు విశ్రాంతిని దయచేస్తాడు, మీరు సురక్షితంగా
నివసిస్తారు.[f] 11 నేను ఆజ్ఞాపిస్తున్న వాటన్ని
టినీ, అంటే మీ దహనబలుల్ని, బలుల్ని, పదో
వంతుల్ని, మీ కానుకల్ని, మీరు యెహోవాకు
ఇస్తానని మొక్కుబడి చేసుకున్న ప్రతీ అర్పణను
మీరు మీ దేవుడైన యెహోవా తన పేరును మహి
మపర్చడానికి ఎంచుకునే చోటుకు తీసు
కొస్తారు.[g] 12 మీరు, మీ కుమారులు, మీ
కూతుళ్లు, మీ దాసులు, మీ దాసురాళ్లు మీ దేవు
డైన యెహోవా ముందు సంతోషిస్తారు.[h] అంతే
కాదు, మీతోపాటు భాగంగానీ స్వాస్థ్యంగానీ ఇవ్వ
బడని, మీ నగరాల్లో నివసించే లేవీయులు కూడా
సంతోషిస్తారు.[i] 13 మీకు నచ్చిన వేరే ఏ చోటా
మీ దహనబలులు అర్పించకుండా జాగ్రత్తప
డండి.[j] 14 యెహోవా మీ గోత్రాలకు చెందిన
ప్రదేశాల్లో ఎక్కడైతే ఒక చోటును ఎంచుకుం
టాడో అక్కడ మాత్రమే మీరు మీ దహనబలుల్ని
అర్పించాలి, నేను మీకు ఆజ్ఞాపిస్తున్న ప్రతీదాన్ని
అక్కడే చేయాలి.[k]

15 “మీ నగరాలన్నిట్లో, మీ దేవుడైన
యెహోవా మిమ్మల్ని దీవించిన ప్రకారం మీకు
ఎప్పుడు తినాలనిపిస్తే అప్పుడు జంతువును
వధించి, దాని మాంసం తినొచ్చు. అపవిత్రుడైనా,
పవిత్రుడైనా దాన్ని తినొచ్చు; కొండజింకను,
జింకను తిన్నట్టు దాన్ని తినొచ్చు. 16 అయితే

**11వ అధ్యా.**
a ద్వితీ 27:12, 13; యెహో 8:33, 34
b ద్వితీ 5:32; ద్వితీ 12:32

**12వ అధ్యా.**
c నిర్గ 23:24
d ద్వితీ 7:25
e నిర్గ 23:13; యెహో 23:7
f లేవీ 18:3; ద్వితీ 12:31
g 2ది 7:12
h సం 18:19; ద్వితీ 12:11

**2వ వరుస**
a 1ది 29:9; ఎజ్రా 2:68
b ద్వితీ 12:17
c ద్వితీ 15:19, 20
d లేవీ 23:40; ద్వితీ 12:12, 18; ద్వితీ 14:23, 26; కీర్త 100:2; ఫిలి 4:4
e 1రా 8:56; 1ది 23:25
f ద్వితీ 33:28; 1రా 4:25
g ద్వితీ 16:2; ద్వితీ 26:2
h ద్వితీ 14:26; 1రా 8:66; నెహె 8:10
i సం 18:20, 24; ద్వితీ 10:9; ద్వితీ 14:28, 29; యెహో 13:14
j లేవీ 17:3, 4; 1రా 12:28
k 2ది 7:12

11:29 *లేదా “ఇవ్వాలి.” 11:30 *లేదా “సూర్యాస్తమయం వైపున.” 12:3 *పదకోశం చూడండి. 12:6 *లేదా “దశమభాగాల్ని.”

రక్తాన్ని మీరు తినకూడదు;[a] దాన్ని నీళ్లలా నేల
మీద పారబోయాలి.[b] **17** నీ ధాన్యంలో, కొత్త
ద్రాక్షారసంలో, నూనెలో పదోవంతుల్ని గానీ, నీ
పశువుల్లో-మందల్లో మొదటి సంతానాన్ని గానీ,
నువ్వు మొక్కుబడి చేసుకున్న ఏ అర్పణను గానీ,
నీ స్వేచ్ఛార్పణల్ని గానీ, నీ కానుకల్ని గానీ
నీ నగరాల లోపల తినడానికి నీకు అనుమతి
లేదు.[c] **18** వీటిని నువ్వు, నీ కుమారులు, నీ
కూతుళ్లు, నీ దాసులు, నీ దాసురాళ్లు, నీ నగరాల్లో
ఉంటున్న లేవీయులు నీ దేవుడైన యెహోవా
ముందు, నీ దేవుడైన యెహోవా ఎంచుకున్న చోట
తినాలి;[d] నీ పనులన్నిట్లో నువ్వు నీ దేవుడైన
యెహోవా ముందు సంతోషించాలి. **19** నువ్వు
నీ దేశంలో బ్రతికున్నంత కాలం లేవీయుల్ని
నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తపడు.[e]

**20** "నీ దేవుడైన యెహోవా నీకు వాగ్దానం
చేసినట్టే[f] ఆయన నీ సరిహద్దుల్ని విస్తరింపజేసి
నప్పుడు,[g] నీకు మాంసం తినాలనిపించి,
'నాకు మాంసం తినాలనుంది' అని నువ్వు
అంటే, నీకు తినాలని అనిపించినప్పుడల్లా నువ్వు
మాంసం తినొచ్చు.[h] **21** ఒకవేళ, నీ దేవు
డైన యెహోవా తన పేరును మహిమపర్చడానికి
ఎంచుకునే చోటు[i] నీకు చాలా దూరంగా ఉంటే,
నేను నీకు ఆజ్ఞాపించినట్టే, యెహోవా నీకు ఇచ్చిన
పశువుల్లో నుండి గానీ మందల్లో నుండి గానీ కొన్ని
టిని వధించి, నీ నగరాల లోపల దాన్ని తినాలి.
నీకు తినాలని అనిపించినప్పుడల్లా నువ్వు అలా
తినొచ్చు. **22** నువ్వు కొండజింకను, జింకను
తిన్నట్టు దాన్ని తినొచ్చు; అపవిత్రుడైనా, పవిత్రు
డైనా దాన్ని తినొచ్చు. **23** కాకపోతే ఒక్కటి,
రక్తాన్ని మాత్రం తినకూడదని దృఢంగా నిశ్చ
యించుకో.[j] ఎందుకంటే రక్తమే దాని ప్రాణం,[k]
నువ్వు మాంసంతో పాటు దాని ప్రాణాన్ని తిన
కూడదు. **24** నువ్వు దాన్ని తినకూడదు.
నువ్వు దాన్ని నీళ్లలా నేలమీద పారబోయాలి.[l]
**25** నువ్వు దాన్ని తినకూడదు; అప్పుడు నీకు, నీ
తర్వాత నీ పిల్లలకు మంచి జరుగుతుంది; ఎందు
కంటే నువ్వు యెహోవా దృష్టిలో సరైనది
చేస్తున్నావు. **26** నువ్వు యెహోవా ఎంచుకునే
చోటికి వెళ్తున్నప్పుడు కేవలం నీ పవిత్రమైన కాను
కల్ని, నీ మొక్కుబడి అర్పణల్ని మాత్రమే తీసు
కెళ్లాలి. **27** అక్కడ నీ దేవుడైన యెహోవా బలి
పీఠం మీద నీ దహనబలుల్ని అంటే వాటి
మాంసాన్ని, రక్తాన్ని అర్పించాలి;[a] నీ బలుల రక్తం
నీ దేవుడైన యెహోవా బలిపీఠం పక్కన
పోయబడాలి,[b] అయితే వాటి మాంసాన్ని నువ్వు
తినొచ్చు.

**28** "నేను నీకు ఆజ్ఞాపిస్తున్న ఈ మాటలన్ని
టికీ లోబడేలా జాగ్రత్తపడు. అప్పుడు నీకు, నీ
తర్వాత నీ కుమారులకు మంచి జరుగుతుంది,
ఎందుకంటే నువ్వు నీ దేవుడైన యెహోవా దృష్టిలో
మంచిది, సరైనది చేస్తున్నావు.

**29** "నువ్వు స్వాధీనం చేసుకోబోయే జనాల్ని
నీ దేవుడైన యెహోవా సమూలంగా నాశనం
చేశాక,[c] నువ్వు వాళ్ల దేశంలో నివసి
స్తున్నప్పుడు, **30** వాళ్లు నీ ముందు నుండి
సమూలంగా నాశనం చేయబడిన తర్వాత నువ్వు
ఉరిలో చిక్కుకోకుండా జాగ్రత్తపడు. 'ఈ జనాలు
తమ దేవుళ్లను ఎలా పూజించేవాళ్లో చెప్పండి,
నేనూ అలాగే చేస్తాను'[d] అంటూ నువ్వు వాళ్ల
దేవుళ్ల గురించి అడగకూడదు. **31** నువ్వు నీ
దేవుడైన యెహోవాను అలా ఆరాధించకూడదు.
ఎందుకంటే వాళ్లు తమ దేవుళ్ల కోసం, యెహోవా
ద్వేషించే ప్రతీ అసహ్యమైన పనిని చేస్తారు; ఆఖ
రికి తమ దేవుళ్లకు అర్పించడం కోసం తమ కుమా
రుల్ని, కూతుళ్లను అగ్నిలో వేసి కాల్చేస్తారు.[e]
**32** నేను మీకు ఆజ్ఞాపిస్తున్న ప్రతీ మాట ప్రకారం
నడుచుకునేలా మీరు జాగ్రత్తపడాలి.[f] మీరు
దానికి ఏమీ కలపకూడదు, దాన్నుండి ఏమీ తీసే
యకూడదు.[g]

**13** "ఒకవేళ నీ మధ్య ఒక ప్రవక్త గానీ,
కలలు కని భవిష్యత్తు చెప్పేవాడు గానీ
పుట్టుకొచ్చి, ఒక సూచన ఇవ్వడమో, భవిష్యత్తు
చెప్పడమో చేశాడనుకో. **2** అతను ఇచ్చిన
సూచన గానీ భవిష్యత్తు గురించి అతను చెప్పిన
మాట గానీ నిజంగానే జరిగి, 'నీకు తెలి
యని వేరే దేవుళ్లను అనుసరిద్దాం, పూజిద్దాం
రా' అని అతను నీతో అంటుంటే, **3** నువ్వు
ఆ ప్రవక్త మాటల్ని, ఆ కలలు కనేవాడి
మాటల్ని వినకూడదు.[h] ఎందుకంటే మీ దేవు
డైన యెహోవా మిమ్మల్ని పరీక్షిస్తున్నాడు;[i] మీరు
మీ దేవుడైన యెహోవాను నిండు హృదయంతో,

**12వ అధ్యా.**
a ఆది 9:4; లేవీ 7:26; లేవీ 17:10; అపొ 15:20, 29
b లేవీ 17:13; ద్వితీ 15:23
c ద్వితీ 14:22, 23
d ద్వితీ 14:26
e సం 18:21; ద్వితీ 14:27; 2ది 31:4; నెహె 10:38, 39; మలా 3:8
f ఆది 15:18; నిర్గ 34:24; ద్వితీ 11:24
g 1రా 4:21
h లేవీ 11:2-4
i ద్వితీ 14:23; 2ది 7:12
j లేవీ 3:17; ద్వితీ 12:16
k ఆది 9:4; లేవీ 17:11, 14
l లేవీ 17:13; ద్వితీ 15:23

**2వ వరుస**
a లేవీ 17:11
b లేవీ 4:29, 30
c నిర్గ 23:23; కీర్త 44:2
d ద్వితీ 7:16; యెహె 20:28
e లేవీ 18:3, 21; లేవీ 20:2; ద్వితీ 18:10-12; యిర్మీ 32:35
f యెహో 22:5
g ద్వితీ 4:2; యెహో 1:7

**13వ అధ్యా.**
h యెష 8:19; యిర్మీ 27:9
i ద్వితీ 8:2

నిండు ప్రాణంతో* ప్రేమిస్తున్నారో లేదో[a] ఆయన
తెలుసుకోవాలని అనుకుంటున్నాడు. **4** మీరు
మీ దేవుడైన యెహోవానే అనుసరించాలి,
ఆయనకే భయపడాలి, ఆయన ఆజ్ఞల్నే పాటిం
చాలి, ఆయన మాటే వినాలి; మీరు ఆయన్నే
సేవించాలి, ఆయన్నే అంటిపెట్టుకొని ఉండాలి.[b]
**5** అయితే ఆ ప్రవక్తను, కలలు కనేవాణ్ణి
చంపేయాలి.[c] ఎందుకంటే మిమ్మల్ని ఐగుప్తు
దేశం నుండి తీసుకొచ్చి, దాస్య గృహం నుండి
మిమ్మల్ని విడిపించిన మీ దేవుడైన యెహోవాకు
ఎదురుతిరిగేలా అతను మిమ్మల్ని ప్రేరేపిం
చాడు. మీరు నడవాలని మీ దేవుడైన యెహోవా
ఆజ్ఞాపించిన మార్గం నుండి అతను మిమ్మల్ని
పక్కకు మళ్లించడానికి ప్రయత్నించాడు. నువ్వు
నీ మధ్య నుండి చెడుతనాన్ని నిర్మూలించాలి.[d]

**6** “నీ తోడబుట్టినవాడు గానీ, నీ కుమారుడు
గానీ, నీ కూతురు గానీ, నీ ప్రియమైన భార్య గానీ,
నీ ప్రాణ స్నేహితుడు గానీ, ‘మనం వేరే దేవుళ్లను
పూజిద్దాం పద’ అంటూ రహస్యంగా నిన్ను
ప్రలోభపెట్టడానికి ప్రయత్నించారనుకో;[e] నీకు
గానీ, నీ పూర్వీకులకు గానీ తెలియని దేవుళ్లను,
**7** అంటే దగ్గరి ప్రాంతాల్లోని జనాల దేవుళ్లను
గానీ, దూర ప్రాంతాల్లోని జనాల దేవుళ్లను గానీ,
ఆ దేశంలో ఈ కొన నుండి ఆ కొన వరకు
నీ చుట్టూ ఉన్న జనాల దేవుళ్లను పూజిద్దా
మంటూ నిన్ను ప్రలోభపెట్టడానికి ప్రయత్నించా
రనుకో, **8** నువ్వు అతనికి లొంగిపోకూడదు,
అతని మాట వినకూడదు,[f] అతని మీద జాలి
గానీ కనికరం గానీ చూపించకూడదు, అతన్ని
కాపాడకూడదు. **9** బదులుగా నువ్వు అతన్ని
ఖచ్చితంగా చంపేయాలి.[g] అతన్ని చంపడానికి
మొట్టమొదటిగా నీ చెయ్యే అతని మీదికి లేవాలి,
ఆ తర్వాతే మిగతా ప్రజలందరి చేతులు లేవాలి.[h]
**10** నువ్వు అతన్ని రాళ్లతో కొట్టి చంపాలి;[i] ఎందు
కంటే అతను, దాస్య గృహమైన ఐగుప్తు
దేశం నుండి నిన్ను బయటికి తీసుకొచ్చిన నీ
దేవుడైన యెహోవా నుండి నిన్ను పక్కకు మళ్లిం
చడానికి ప్రయత్నించాడు. **11** అప్పుడు ఇశ్రా
యేలీయులంతా దాని గురించి విని, భయపడ
తారు; వాళ్లు నీ మధ్య ఇంకెప్పుడూ ఇలాంటి
చెడ్డపనేదీ చేయరు.[a]

**12** “నువ్వు స్వాధీనం చేసుకోవడానికి నీ
దేవుడైన యెహోవా నీకు ఇవ్వబోయే నగ
రాల్లోని ఒక దానిలో ఎవరైనా ఇలా అనడం
నువ్వు విన్నావనుకో, **13** ‘కొంతమంది పనికి
రానివాళ్లు మీ మధ్య పుట్టుకొచ్చి, “మనం వేరే
దేవుళ్లను పూజిద్దాం పద” అంటూ మీకు తెలి
యని దేవుళ్లను పూజించేలా తమ నగరవాసుల్ని
తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నారు.’
**14** అప్పుడు నువ్వు ఆ విషయాన్ని నిర్ధారించ
డానికి పూర్తిగా దర్యాప్తు చేయించాలి, విచారణ
జరిపించాలి;[b] ఆ హేయమైన పని నీ మధ్య
నిజంగా జరిగిందని తేలితే, **15** నువ్వు తప్ప
కుండా ఆ నగరవాసుల్ని ఖడ్గంతో చంపేయాలి.[c]
ఆ నగరాన్ని, పశువులతో సహా అందులోని
సమస్తాన్ని ఖడ్గంతో పూర్తిగా నాశనం చేయాలి.[d]
**16** తర్వాత నువ్వు ఆ నగరంలోని దోపుడు
సొమ్ము అంతటినీ నగరం నడివీధిలోకి తీసు
కొచ్చి, ఆ నగరాన్ని అగ్నితో కాల్చేయాలి. దాని
దోపుడుసొమ్ము నీ దేవుడైన యెహోవాకు దహ
నబలి అవుతుంది. ఆ నగరం ఎప్పటికీ శిథి
లాల దిబ్బగా ఉంటుంది. దాన్ని మళ్లీ ఎన్నడూ
తిరిగి కట్టకూడదు. **17** నాశనం కోసం ప్రత్యే
కించబడిన* వాటిలో నుండి దేన్నీ నువ్వు తీసు
కోకూడదు.[e] అప్పుడు యెహోవా తన కోపాగ్ని
నుండి పక్కకుమళ్లి, నీ మీద కరుణను, కనిక
రాన్ని చూపిస్తాడు; ఆయన నీ పూర్వీకు
లకు ప్రమాణం చేసినట్టే నువ్వు ఎక్కువ
మంది అయ్యేలా చేస్తాడు.[f] **18** నేడు నేను
నీకు ఇస్తున్న ఆజ్ఞలన్నిటినీ పాటించడం ద్వారా
నువ్వు నీ దేవుడైన యెహోవాకు లోబడాలి.
అలా నువ్వు నీ దేవుడైన యెహోవా దృష్టిలో
సరైనది చేస్తావు.[g]

**14** “మీరు మీ దేవుడైన యెహోవా
పిల్లలు.* చనిపోయిన వ్యక్తి కోసం
మీ శరీరాన్ని కోసుకోకూడదు,[h] మీ నొసటిని#
బోడి చేసుకోకూడదు.[i] **2** ఎందుకంటే మీరు

**13వ అధ్యా.**
a ద్వితీ 6:5; ద్వితీ 10:12; మత్త 22:37
b ద్వితీ 10:20
c ద్వితీ 18:20
d ద్వితీ 17:2, 3, 7; 1కొ 5:13
e 1రా 11:4; 2పే 2:1
f గల 1:8
g నిర్గ 22:20; నిర్గ 32:27; సం 25:5
h ద్వితీ 17:2, 3, 7
i లేవీ 20:2, 27

**2వ వరుస**
a ద్వితీ 17:13; 1తి 5:20
b ద్వితీ 19:15; 1తి 5:19
c ద్వితీ 17:4, 5; 2ది 28:6
d నిర్గ 22:20
e యెహో 6:18
f ఆది 22:15, 17; ఆది 26:3, 4
g ద్వితీ 6:18

**14వ అధ్యా.**
h లేవీ 19:28
i లేవీ 21:1, 5

13:3 *పదకోశం చూడండి.

13:17 *లేదా “నిషేధం ద్వారా పవిత్రపర్చబడిన.”
14:1 *అక్ష., “కుమారులు.” #అక్ష., “మీ కళ్ల మధ్య.”

మీ దేవుడైన యెహోవాకు పవిత్రమైన ప్రజలు;[a]
భూమ్మీదున్న జనాలన్నిట్లో యెహోవా మిమ్మల్ని
తన ప్రజలుగా, తన ప్రత్యేకమైన సొత్తుగా*
ఎంచుకున్నాడు.[b]

3 "అసహ్యకరమైన దేన్నీ మీరు తినకూ
డదు.[c] 4 అయితే ఈ జంతువుల్ని మీరు
తినొచ్చు:[d] ఎద్దు, గొర్రె, మేక, 5 జింక, కొండ
జింక, పొట్టిజింక, కొండ మేక, దుప్పి, అడవి గొర్రె,
కొండ గొర్రె. 6 పూర్తిగా చీలిన డెక్క* ఉండి,
నెమరు వేసే ఏ జంతువునైనా మీరు తినొచ్చు.
7 నెమరు వేసే జంతువుల్లో లేదా పూర్తిగా చీలిన
డెక్క ఉన్న జంతువుల్లో వీటిని మీరు తినకూడదు:
ఒంటె, చెవుల పిల్లి, పొట్టి కుందేలు.* ఎందు
కంటే ఇవి నెమరు వేస్తాయి కానీ వీటికి చీలిన
డెక్క ఉండదు. ఇవి మీకు అపవిత్రమైనవి.[e]
8 అలాగే పందిని కూడా మీరు తినకూడదు.
ఎందుకంటే దానికి చీలిన డెక్క ఉంటుంది కానీ
అది నెమరు వేయదు. అది మీకు అపవిత్రమైనది.
మీరు ఈ జంతువుల మాంసాన్ని తినకూడదు,
వాటి కళేబరాల్ని ముట్టకూడదు.

9 "నీళ్లలో ఉండే వాటన్నిట్లో రెక్కలు-పొలు
సులు ఉన్న దేన్నైనా మీరు తినొచ్చు.[f] 10 కానీ
రెక్కలు-పొలుసులు లేని దేన్నీ మీరు తినకూ
డదు. అవి మీకు అపవిత్రమైనవి.

11 "మీరు పవిత్రమైన ఏ పక్షినైనా తినొచ్చు.
12 అయితే వీటిని మీరు తినకూడదు: గద్ద,
బోరువ, నల్ల రాబందు,[g] 13 ఎర్ర గద్ద, నల్ల
గద్ద, ప్రతీ రకమైన గద్ద, 14 ప్రతీ రకమైన
కాకి, 15 నిప్పుకోడి, గుడ్లగూబ, సముద్ర
పక్షి,* ప్రతీ రకమైన డేగ, 16 చిన్న గుడ్లగూబ,
పొడుగు చెవుల గుడ్లగూబ, హంస, 17 గూడ
బాతు,* రాబందు, చెరువుకాకి, 18 సంకు
బుడి కొంగ, ప్రతీ రకమైన కొంగ, కూకుడు
గువ్వ, గబ్బిలం. 19 అలాగే రెక్కలు ఉండి
గుంపులుగుంపులుగా తిరిగే ప్రతీ ప్రాణి* మీకు
అపవిత్రమైనది. వాటిని మీరు తినకూడదు.
20 ఎగిరే ప్రాణుల్లో పవిత్రమైన ప్రతీదాన్ని మీరు
తినొచ్చు.

21 "చచ్చిన ఏ జంతువునూ మీరు తినకూ
డదు.[a] కానీ, మీ నగరాల్లో ఉన్న పరదేశు
లకు దాన్ని ఇవ్వొచ్చు, వాళ్లు దాన్ని తినొచ్చు;
లేదా మీరు దాన్ని పరదేశులకు అమ్మవచ్చు;
కానీ మీరు దాన్ని తినకూడదు, ఎందుకంటే
మీరు మీ దేవుడైన యెహోవాకు పవిత్రమైన
ప్రజలు.

"మేకపిల్లను దాని తల్లి పాలలో ఉడకబెట్ట
కూడదు.[b]

22 "మీరు ప్రతీ సంవత్సరం మీ పొలంలో
పండిన ప్రతీదానిలో పదోవంతును* ఖచ్చి
తంగా ఇవ్వాలి.[c] 23 మీరు మీ ధాన్యంలో, కొత్త
ద్రాక్షారసంలో, నూనెలో పదోవంతును, అలాగే
మీ పశువుల్లో-మందల్లో మొదటి సంతానాన్ని
మీ దేవుడైన యెహోవా తన పేరును మహి
మపర్చడానికి ఎంచుకునే చోట, ఆయన ముందు
తింటారు.[d] అలా మీరు ఎప్పుడూ మీ దేవుడైన
యెహోవాకు భయపడడం నేర్చుకుంటారు.[e]

24 "ఒకవేళ, నీ దేవుడైన యెహోవా తన
పేరును మహిమపర్చడానికి ఎంచుకునే చోటు
నీకు చాలా దూరంగా ఉంటే, అది నీకు
దూరంగా ఉన్నందువల్ల నువ్వు వాటన్నిటినీ
అక్కడికి తీసుకెళ్లలేకపోతే[f] (ఎందుకంటే నీ
దేవుడైన యెహోవా నిన్ను దీవిస్తాడు),
25 నువ్వు వాటిని అమ్మి, ఆ డబ్బును నీ చేత
పట్టుకొని, నీ దేవుడైన యెహోవా ఎంచుకునే
చోటుకు ప్రయాణించు. 26 అక్కడికి వెళ్లాక,
ఆ డబ్బుతో నీకు నచ్చిన వేటినైనా, అంటే ఎద్దులు,
గొర్రెలు, మేకలు, ద్రాక్షారసం, ఇతర మత్తుపానీ
యాలు, అలా నీకు ఇష్టమైన వేటినైనా నువ్వు
కొనుక్కోవచ్చు; నువ్వు, నీ ఇంటివాళ్లు అక్కడ
నీ దేవుడైన యెహోవా ముందు తిని, సంతో
షించాలి.[g] 27 నీ నగరాల్లో నివసించే లేవీ
యుల్ని నువ్వు నిర్లక్ష్యం చేయకూడదు,[h] ఎందు
కంటే వాళ్లకు నీతో పాటు భాగం గానీ, స్వాస్థ్యం
గానీ లేదు.[i]

28 "నువ్వు ప్రతీ మూడు సంవత్సరాల చివర్లో,
ఆ సంవత్సరం పండిన నీ పంటలో పదోవంత
అంతటినీ తీసుకొచ్చి, నీ నగరాల్లో జమ చేయాలి.[j]

**14వ అధ్యా.**
a లేవీ 19:2
లేవీ 20:26
ద్వితీ 28:9
1పే 1:15
b నిర్గ 19:5, 6
ద్వితీ 7:6
c లేవీ 11:43
లేవీ 20:25
అపొ 10:14
d లేవీ 11:2, 3
e లేవీ 11:4-8
f లేవీ 11:9, 10
g లేవీ 11:13-20

**2వ వరుస**
a నిర్గ 22:31
లేవీ 17:15
b నిర్గ 23:19
నిర్గ 34:26
c ద్వితీ 12:11
ద్వితీ 26:12
d ద్వితీ 12:5, 17
ద్వితీ 15:19, 20
e కీర్త 111:10
f ద్వితీ 12:5, 6
g ద్వితీ 12:7
ద్వితీ 26:11
h సం 18:21
2ది 31:4
1కొ 9:13
i సం 18:20
ద్వితీ 10:9
j ద్వితీ 26:12

**14:2** *లేదా "విలువైన సంపదగా." **14:6** *లేదా "గిట్ట." **14:7** *అంటే, రాక్ బ్యాడ్జర్. **14:15** *అంటే, సీ-గల్. **14:17** *అంటే, పెలికన్. **14:19** *లేదా "పురుగు."

**14:22** *లేదా "దశమభాగాన్ని."

**29** అప్పుడు, నీతో పాటు భాగం గానీ, స్వాస్థ్యం
గానీ లేని లేవీయులు, అలాగే నీ నగరాల్లో నివ
సిస్తున్న పరదేశులు, తండ్రిలేని పిల్లలు,* విధవ
రాళ్లు వచ్చి తృప్తిగా తింటారు.[a] దాన్నిబట్టి నీ
దేవుడైన యెహోవా నువ్వు చేసే ప్రతీ పనిలో
నిన్ను దీవిస్తాడు.[b]

**15** “ప్రతీ ఏడు సంవత్సరాల చివర్లో నువ్వు
విడుదల దయచేయాలి. **2** నువ్వు
విడుదల చేయాల్సిన పద్ధతి ఇది: అప్పు ఇచ్చిన
ప్రతీ వ్యక్తి, తన పొరుగువాడు తనకు అప్పుప
డిన దాన్నుండి అతన్ని విడుదల చేయాలి. డబ్బు
చెల్లించమని ఆ వ్యక్తి తన పొరుగువాణ్ణి గానీ
తన సహోదరుణ్ణి గానీ అడగకూడదు. ఎందు
కంటే అది యెహోవా కోసం దయచేసే విడు
దల.[c] **3** నీకు అప్పుపడిన దాన్ని చెల్లించమని
నువ్వు ఒక పరదేశిని అడగొచ్చు,[d] కానీ నీ
సహోదరుడు నీకు ఏమి అప్పుపడినా దాన్ని
చెల్లించమని అతన్ని అడగకూడదు. **4** నువ్వు
స్వాధీనం చేసుకోవడానికి నీ దేవుడైన యెహోవా
నీకు స్వాస్థ్యంగా ఇవ్వబోయే దేశంలో యెహోవా
నిన్ను ఖచ్చితంగా దీవిస్తాడు,[e] కాబట్టి నీ
మధ్య పేదవాళ్లు ఎవ్వరూ ఉండరు. **5** అయితే
నువ్వు నీ దేవుడైన యెహోవా స్వరానికి పూర్తిగా
లోబడుతూ, నేడు నేను నీకు ఇస్తున్న ఆజ్ఞలన్ని
టినీ జాగ్రత్తగా పాటిస్తేనే ఆయన నిన్ను అలా
దీవిస్తాడు.[f] **6** నీ దేవుడైన యెహోవా నీకు
వాగ్దానం చేసినట్టే ఆయన నిన్ను దీవిస్తాడు,
నువ్వు అనేక జనాలకు అప్పు* ఇస్తావు కానీ
నీకు మాత్రం అప్పు తీసుకోవాల్సిన అవసరం
రాదు; నువ్వు అనేక జనాల మీద అధికారం చెలా
యిస్తావు కానీ వాళ్లు నీ మీద అధికారం చెలా
యించరు.[g]

**7** “నీ దేవుడైన యెహోవా నీకు ఇచ్చే దేశం
లోని ఒక నగరంలో నీ మధ్య నివసిస్తున్న
నీ సహోదరుల్లో ఒకడు పేదవాడైతే, పేదవా
డైన నీ సహోదరుడి విషయంలో నువ్వు నీ
హృదయాన్ని కఠినపర్చుకోకూడదు, నీ చేతిని
బిగబట్టుకోకూడదు.[h] **8** నువ్వు నీ సహోద
రుని విషయంలో నీ చెయ్యి చాపి ఉదారంగా
ఇవ్వాలి,[a] అతనికి కావాల్సింది ఏదైనాసరే, అత
నికి కొదువగా ఉన్నది ఏదైనాసరే నువ్వు ఖచ్చి
తంగా అతనికి అప్పుగా* ఇవ్వాలి. **9** ‘విడు
దల చేయాల్సిన ఏడో సంవత్సరం దగ్గర్లో ఉంది’
అనే చెడ్డ ఆలోచన నీ హృదయంలో పెరగకుండా
జాగ్రత్తపడు. ఆ చెడ్డ ఆలోచన వల్ల నువ్వు పేద
వాడైన నీ సహోదరుని పట్ల ఉదారత చూపించ
కుండా, అతనికి ఏమీ ఇవ్వకుండా ఉండకూడదు.
ఒకవేళ అతను నీకు వ్యతిరేకంగా యెహోవాకు
మొరపెడితే, నువ్వు ఆయన దృష్టిలో పాపం చేసి
నవాడివౌతావు.[b] **10** నువ్వు అతనికి ఉదా
రంగా ఇవ్వాలి,[c] కానీ నువ్వు* సణుగుకుంటూ
ఇవ్వకూడదు. అప్పుడే నీ దేవుడైన యెహోవా
నువ్వు చేసే ప్రతీ కష్టంలో, ప్రతీ పనిలో నిన్ను
దీవిస్తాడు.[d] **11** దేశంలో పేదవాళ్లు ఎప్పుడూ
ఉంటారు.[e] అందుకే, ‘కష్టాల్లో ఉన్న పేదవాడైన
నీ సహోదరుడికి నీ చెయ్యి చాపి ఉదారంగా
ఇవ్వాలి’ అని నేను నీకు ఆజ్ఞాపిస్తున్నాను.[f]

**12** “హెబ్రీయులైన నీ సహోదరుల మధ్య
ఒక పురుషుడే గానీ స్త్రీయే గానీ నీకు అమ్మ
బడి, ఆరు సంవత్సరాలు సేవచేస్తే, ఏడో సంవత్స
రంలో నువ్వు అతన్ని లేదా ఆమెను విడుదల
చేయాలి.[g] **13** అయితే నువ్వు అతన్ని విడు
దల చేసేటప్పుడు అతన్ని వట్టి చేతులతో పంపిం
చకూడదు. **14** నువ్వు నీ మంద నుండి, కళ్లం*
నుండి, నూనె గానుగ నుండి, ద్రాక్ష గానుగ
నుండి కొంత అతనికి ఉదారంగా ఇవ్వాలి. నీ దేవు
డైన యెహోవా నిన్ను దీవించిన దాని ప్రకారం
నువ్వు అతనికి ఇవ్వాలి. **15** నువ్వు ఐగుప్తు
దేశంలో బానిసగా ఉండేవాడివని, నీ దేవుడైన
యెహోవా నిన్ను విడిపించాడని గుర్తుంచుకో.
అందుకే నువ్వు ఇలా చేయాలని నేడు నేను నీకు
ఆజ్ఞాపిస్తున్నాను.

**16** “కానీ అతను నీ దగ్గర ఉన్నన్ని రోజులు
సంతోషంగా ఉండడంవల్ల అతను నీ మీద, నీ
ఇంటివాళ్ల మీద ప్రేమతో, ‘నేను నిన్ను విడిచి
వెళ్లను!’ అని అంటే, **17** నువ్వు అతన్ని

---

**14:29** *లేదా “అనాథలు.” **15:6** *లేదా “తాకట్టు మీద అప్పు.”

**15:8** *లేదా “తాకట్టు మీద అప్పుగా.” **15:10** *అక్ష., “నీ హృదయం.” **15:14** *పదకోశం చూడండి.

**14వ అధ్యా.**
a నిర్గ 22:21; యాకో 1:27
b కీర్త 41:1; సామె 11:24; సామె 19:17; మలా 3:10; లూకా 6:35

**15వ అధ్యా.**
c ద్వితీ 31:10
d ద్వితీ 23:20
e ద్వితీ 28:8
f యెహో 1:7, 8
g ద్వితీ 28:13; 1రా 4:24, 25
h సామె 21:13; యాకో 2:15, 16; 1యో 3:17

**2వ వరుస**
a లేవీ 25:35; సామె 19:17; లూకా 6:34, 35; గల 2:10
b నిర్గ 22:22, 23; ద్వితీ 24:14, 15; సామె 21:13
c అపొ 20:35; 1తి 6:18; హెబ్రీ 13:16
d ద్వితీ 24:19; కీర్త 41:1
e మత్త 26:11
f సామె 3:27; మత్త 5:42; లూకా 12:33
g నిర్గ 21:2

తలుపు దగ్గరికి తీసుకెళ్లి, ఒక కదురుతో
అతని చెవిని గుచ్చాలి. అప్పుడతను జీవితాంతం
నీకు దాసుడౌతాడు. నీ దాసురాలి విషయంలో
కూడా నువ్వు అలాగే చేయాలి. **18** నువ్వు
అతన్ని విడుదల చేసినప్పుడు అతను వెళ్లిపోతే,
నువ్వు దాన్ని నష్టంగా పరిగణించకూడదు. ఎందు
కంటే, ఆ ఆరు సంవత్సరాల్లో అతను ఒక కూలి
వాడు చేసే సేవకు రెండింతల సేవ నీకు చేశాడు,
ప్రతీ పనిలో నీ దేవుడైన యెహోవా నిన్ను
దీవించాడు.

**19** "నువ్వు నీ పశువుల్లోని, మందలోని
మొదటి మగ సంతానాన్ని నీ దేవుడైన
యెహోవాకు ప్రతిష్ఠించాలి.[a] నీ పశువుల్లో*
మొదటి సంతానాన్ని ఉపయోగించి ఏ పనీ చేయ
కూడదు, నీ మందలో మొదటి సంతానం బొచ్చు
కత్తిరించకూడదు. **20** యెహోవా ఎంచుకునే
చోట నువ్వు, నీ ఇంటివాళ్లు ప్రతీ సంవత్సరం
నీ దేవుడైన యెహోవా ముందు దాన్ని తినాలి.[b]
**21** కానీ అది కుంటిది గానీ, గుడ్డిది గానీ, ఇంకే
దైనా తీవ్రమైన లోపం ఉన్నది గానీ అయితే,
దాన్ని నీ దేవుడైన యెహోవాకు అర్పించకూ
డదు.[c] **22** నువ్వు దాన్ని నీ నగరాల లోపల
తినాలి; ఒక కొండజింకనో, జింకనో తిన్నట్టు అప
విత్రులు, పవిత్రులు దాన్ని తినొచ్చు. **23** కానీ
దాని రక్తాన్ని నువ్వు తినకూడదు;[d] దాన్ని నీళ్లలా
నేలమీద పారబోయాలి.[e]

**16** "అబీబు* నెలను ఆచరిస్తూ నీ దేవు
డైన యెహోవాకు పస్కా పండుగ జరు
పుకోవాలి.[f] ఎందుకంటే అబీబు నెలలో, రాత్రి
వేళ నీ దేవుడైన యెహోవా ఐగుప్తు నుండి నిన్ను
బయటికి తీసుకొచ్చాడు. **2** యెహోవా తన
పేరును మహిమపర్చడానికి ఎంచుకునే చోట[g]
నువ్వు నీ మందలో నుండి, పశువుల్లో నుండి[h]
నీ దేవుడైన యెహోవాకు పస్కా బలి అర్పిం
చాలి.[i] **3** నువ్వు దానితోపాటు పులిసిందేదీ
తినకూడదు;[j] నువ్వు పడిన బాధలకు గుర్తుగా
ఉన్న పులవని రొట్టెను నువ్వు ఏడురోజుల పాటు
తినాలి, ఎందుకంటే నువ్వు ఐగుప్తు దేశం
నుండి హడావిడిగా బయటికి వచ్చావు.[k] నువ్వు
ఐగుప్తు దేశం నుండి బయటికి వచ్చిన
రోజును నీ జీవితాంతం గుర్తుపెట్టుకోవడానికి
నువ్వు అలా చేయాలి.[a] **4** ఏడురోజుల పాటు
నీ ప్రాంతాలన్నిట్లో పులిసిన పిండి అనేదే నీ
దగ్గర కనిపించకూడదు;[b] అలాగే మొదటి రోజు
సాయంత్రం నువ్వు బలి అర్పించిన మాంసంలో
ఏ కొంచెం కూడా రాత్రంతా, అంటే మరుసటి రోజు
ఉదయం వరకు ఉండకూడదు.[c] **5** నీ దేవుడైన
యెహోవా నీకు ఇస్తున్న నగరాల్లో ఏ నగరంలో
పడితే ఆ నగరంలో పస్కా బలి అర్పించకూడదు.
**6** నీ దేవుడైన యెహోవా తన పేరును మహి
మపర్చడానికి ఎంచుకునే చోట మాత్రమే నువ్వు
దాన్ని అర్పించాలి. నువ్వు ఐగుప్తు నుండి బయటికి
వచ్చిన తేదీన* సాయంత్రం సూర్యుడు అస్తమిం
చిన వెంటనే పస్కా బలిని అర్పించాలి.[d] **7** నీ
దేవుడైన యెహోవా ఎంచుకునే చోట[e] నువ్వు
దాన్ని వండుకొని తినాలి,[f] తెల్లవారిన తర్వాత
నువ్వు నీ డేరాలకు తిరిగెళ్లవచ్చు. **8** ఆరు
రోజుల పాటు నువ్వు పులవని రొట్టెలు తినాలి;
ఏడో రోజున నీ దేవుడైన యెహోవాకు ప్రత్యేక
సమావేశం ఉంటుంది. ఆ రోజున నువ్వు ఏ పనీ
చేయకూడదు.[g]

**9** "నువ్వు ఏడు వారాలు లెక్కించాలి. నువ్వు
నీ పొలంలోని పంట మీద కొడవలి పెట్టిన రోజు
నుండి ఏడు వారాలు లెక్కించాలి.[h] **10** తర్వాత
నువ్వు నీ దేవుడైన యెహోవా నిన్ను దీవిం
చిన దానికి తగ్గట్టు[i] స్వేచ్ఛార్పణ తీసుకొచ్చి
నీ దేవుడైన యెహోవాకు వారాల పండుగ జర
పాలి.[j] **11** నీ దేవుడైన యెహోవా తన పేరును
మహిమపర్చడానికి ఎంచుకునే చోట నువ్వు, నీ
కుమారులు, నీ కూతుళ్లు, నీ దాసులు, నీ దాసు
రాళ్లు, నీ నగరాల్లో నివసించే లేవీయులు, నీ
మధ్య ఉన్న పరదేశులు, తండ్రిలేని పిల్లలు,* విధ
వరాళ్లు అందరూ నీ దేవుడైన యెహోవా ముందు
సంతోషించాలి.[k] **12** నువ్వు ఐగుప్తులో బాని
సగా ఉండేవాడివని గుర్తుంచుకొని[l] ఈ నియ
మాల్ని పాటించు, వాటి ప్రకారం జీవించు.

**13** "నీ కళ్లంలో నుండి ధాన్యాన్ని, నీ నూనె
గానుగలో నుండి నూనెను, నీ ద్రాక్ష గానుగలో

**15వ అధ్యా.**
a సం 3:13; సం 18:15, 17
b ద్వితీ 12:5, 6; ద్వితీ 14:23
c ద్వితీ 17:1; మలా 1:8; హెబ్రీ 9:14
d ఆది 9:4; అపొ 15:20, 29
e లేవీ 17:10, 13

**16వ అధ్యా.**
f నిర్గ 12:14; లేవీ 23:5; 1కొ 5:7
g 1రా 8:29
h నిర్గ 12:5, 6; 2ది 35:7
i మత్త 26:17
j నిర్గ 13:3; లేవీ 23:6; సం 28:17; 1కొ 5:8
k నిర్గ 12:33

**2వ వరుస**
a నిర్గ 12:14; నిర్గ 13:8, 9
b నిర్గ 12:15; నిర్గ 13:7
c నిర్గ 12:10; నిర్గ 34:25
d నిర్గ 12:3, 6; సం 9:2, 3; మత్త 26:19, 20
e యోహా 2:13; యోహా 11:55
f నిర్గ 12:8; 2ది 35:13
g నిర్గ 12:16; లేవీ 23:8
h నిర్గ 23:16; నిర్గ 34:22; లేవీ 23:15
i 1కొ 16:2; 2కొ 8:12
j సం 28:26
k ద్వితీ 12:5-7
l నిర్గ 3:7

15:19 *అక్ష., "ఎద్దుల్లో." 16:1 *అనుబంధం B15 చూడండి.

16:6 *లేదా "నియమిత సమయంలో." 16:11 *లేదా "అనాథలు."

నుండి ద్రాక్షారసాన్ని సమకూర్చినప్పుడు, నువ్వు
ఏడురోజుల పాటు పర్ణశాలల* పండుగ జరు
పుకోవాలి.[a] **14** నువ్వు, నీ కుమారులు, నీ
కూతుళ్లు, నీ దాసులు, నీ దాసురాళ్లు, నీ నగ
రాల్లో నివసించే లేవీయులు, పరదేశులు, తండ్రి
లేని పిల్లలు, విధవరాళ్లు అందరూ ఆ పండుగలో
సంతోషించాలి.[b] **15** యెహోవా ఎంచుకునే
చోట నువ్వు నీ దేవుడైన యెహోవాకు ఏడు
రోజుల పాటు పండుగ జరుపుతావు;[c] నీ
దేవుడైన యెహోవా నీ పంట అంతటినీ, నీ పను
లన్నిటినీ దీవిస్తాడు[d] కాబట్టి నువ్వు ఖచ్చితంగా
సంతోషిస్తావు.[e]

**16** “నీ మధ్య ఉన్న పురుషులందరూ సంవత్స
రానికి మూడుసార్లు, అంటే పులవని రొట్టెల
పండుగ సమయంలో,[f] వారాల పండుగ సమ
యంలో, పర్ణశాలల* పండుగ సమయంలో నీ
దేవుడైన యెహోవా ఎంచుకునే చోట
ఆయన ముందు కనిపించాలి, ఎవ్వరూ వట్టి
చేతులతో యెహోవా ముందు కనిపించకూడదు.
**17** ప్రతీ ఒక్కరు తీసుకొచ్చే కానుక, నీ దేవు
డైన యెహోవా నిన్ను దీవించిన దానికి తగ్గట్టుగా
ఉండాలి.[g]

**18** “నీ దేవుడైన యెహోవా నీకు ఇస్తున్న
నగరాలన్నిట్లో ప్రతీ గోత్రానికి నువ్వు న్యాయ
మూర్తుల్ని, అధికారుల్ని నియమించాలి.[h] వాళ్లు
ప్రజలకు నీతిన్యాయాలతో తీర్పుతీర్చాలి.
**19** నువ్వు న్యాయాన్ని పక్కదారి పట్టించ
కూడదు,[i] పక్షపాతం చూపించకూడదు,[j] లంచం
తీసుకోకూడదు. ఎందుకంటే లంచం తెలివిగల
వాళ్ల కళ్లకు గుడ్డితనం కలిగిస్తుంది,[k] నిజాయితీ
పరుల తీర్పుల్ని మార్చేస్తుంది. **20** నువ్వు
న్యాయాన్ని, అవును న్యాయాన్ని మాత్రమే అను
సరించాలి.*[l] అప్పుడే నువ్వు ప్రాణాలతో ఉండి
నీ దేవుడైన యెహోవా నీకు ఇస్తున్న దేశాన్ని
స్వాధీనం చేసుకోగలుగుతావు.

**21** “నీ దేవుడైన యెహోవా కోసం నువ్వు
తయారుచేసుకునే బలిపీఠం దగ్గర పూజా
కర్రగా* ఏ రకమైన చెట్టునూ నాటకూడదు.[m]

**22** “అంతేకాదు నువ్వు నీ కోసం పూజా
స్తంభాన్ని నిలబెట్టుకోకూడదు,[a] అది నీ దేవుడైన
యెహోవాకు అసహ్యం.

**17** “నువ్వు నీ దేవుడైన యెహోవాకు
లోపం ఉన్న లేదా గాయపడిన ఎద్దును
గానీ, గొర్రెను గానీ అర్పించకూడదు; ఎందు
కంటే నీ దేవుడైన యెహోవా దాన్ని అసహ్యించు
కుంటాడు.[b]

**2** “నీ దేవుడైన యెహోవా నీకు ఇస్తున్న నగ
రాల్లో ఏదైనా ఒకదానిలో ఒక పురుషుడు గానీ,
స్త్రీ గానీ నీ దేవుడైన యెహోవా దృష్టిలో చెడ్డపని
చేస్తూ, ఆయన ఒప్పందాన్ని మీరుతూ కనిపించా
రనుకో;[c] **3** అతను లేదా ఆమె పక్కదారి పట్టి
వేరే దేవుళ్లను పూజిస్తూ, వాటికి లేదా సూర్యు
నికి గానీ, చంద్రునికి గానీ, ఆకాశ సైన్యమం
తటికి గానీ మొక్కుతూ[d] నేను ఆజ్ఞాపించని
దాన్ని చేస్తూ[e] కనిపించారనుకో. **4** ఎవరైనా
దాని గురించి నీకు చెప్పినప్పుడు లేదా నువ్వు
దాని గురించి విన్నప్పుడు, ఆ విషయం గురించి
పూర్తిగా దర్యాప్తు చేయాలి. ఇశ్రాయేలులో ఆ
అసహ్యమైన పని నిజంగానే జరిగిందని తేలితే,[f]
**5** నువ్వు ఆ చెడ్డపని చేసిన పురుషుణ్ణి లేదా స్త్రీని
నగర ద్వారాల దగ్గరికి తీసుకురావాలి; అతన్ని
లేదా ఆమెను రాళ్లతో కొట్టి చంపాలి.[g] **6** ఇద్దరి
లేదా ముగ్గురి సాక్ష్యం ఆధారంగా*[h] మాత్రమే
అతన్ని లేదా ఆమెను చంపాలి. ఒకే ఒక్క వ్యక్తి
సాక్ష్యం ఆధారంగా అతన్ని లేదా ఆమెను చంప
కూడదు.[i] **7** అతన్ని లేదా ఆమెను చంప
డానికి ముందుగా ఆ సాక్షుల చేతులే పైకి లేవాలి,
ఆ తర్వాతే ప్రజలందరి చేతులు లేవాలి. నువ్వు నీ
మధ్య నుండి చెడుతనాన్ని నిర్మూలించాలి.[j]

**8** “ఒకవేళ నీ నగరాల్లో ఒకదానిలో
నువ్వు తీర్పు చెప్పలేనంత కష్టమైన వివాదం
తలెత్తితే, అంటే రక్తం చిందించడానికి సంబం
ధించి గానీ,[k] న్యాయపరమైన హక్కుకు సంబం
ధించి గానీ, ఏదైనా క్రూరమైన పనికి సంబం
ధించి గానీ వివాదం తలెత్తితే, లేదా వేరే గొడవలు
తలెత్తితే, నువ్వు లేచి నీ దేవుడైన యెహోవా
ఎంచుకునే చోటికి వెళ్లాలి.[l] **9** నువ్వు లేవీయు

**16వ అధ్యా.**
a నిర్గ 23:16; లేవీ 23:34; ద్వితీ 31:10, 11; యోహా 7:2
b నెహె 8:10, 17; ప్రస 5:18
c లేవీ 23:36, 40; నెహె 8:18
d ద్వితీ 7:13; ద్వితీ 30:16
e ఫిలి 4:4; 1థె 5:16
f నిర్గ 23:14, 15
g 2కొ 8:12
h ద్వితీ 1:16; 2ది 19:4, 5
i నిర్గ 23:2
j ద్వితీ 1:17
k 1స 12:3; ప్రస 7:7
l మీకా 6:8
m నిర్గ 34:13

**2వ వరుస**
a నిర్గ 23:24; లేవీ 26:1

**17వ అధ్యా.**
b ద్వితీ 15:21; మలా 1:8
c ద్వితీ 4:23; ద్వితీ 13:6-9
d ద్వితీ 4:19
e ద్వితీ 13:12-15
f యోహా 7:51
g ద్వితీ 13:6, 10
h మత్త 18:16; యోహా 8:17; 1తి 5:19; హెబ్రీ 10:28
i సం 35:30; ద్వితీ 19:15
j ద్వితీ 13:5; 1కొ 5:13
k సం 35:11
l ద్వితీ 12:5; 1రా 3:16, 28; కీర్త 122:2, 5

**16:13, 16** *లేదా “తాత్కాలిక ఆశ్రయాల.” **16:20** *లేదా “వెంటాడాలి.” **16:21** *పదకోశం చూడండి.

**17:6** *అక్ష., “నోట.”

లైన యాజకుల దగ్గరికి, ఆ సమయంలో న్యాయా
ధిపతిగా సేవచేస్తున్న వ్యక్తి[a] దగ్గరికి వెళ్లి వివా
దాన్ని వాళ్ల ముందు పెట్టు. ఆ విషయంలో వాళ్లు
న్యాయం చెప్తారు.[b] **10** తర్వాత, యెహోవా
ఎంచుకున్న చోటు నుండి వాళ్లు నీకు చెప్పి
నదాని ప్రకారం నువ్వు చర్య తీసుకోవాలి.
వాళ్లు నీకు నిర్దేశించిన దానంతటి ప్రకారం
చేసేలా నువ్వు జాగ్రత్తపడాలి. **11** వాళ్లు నీకు
చూపించే చట్టం ప్రకారం, వాళ్లు చెప్పే న్యాయం
ప్రకారం నువ్వు చర్య తీసుకోవాలి.[c] వాళ్లు
నీకు చెప్పే న్యాయం నుండి నువ్వు కుడివైపుకు
గానీ ఎడమవైపుకు గానీ తిరగకూడదు.[d]
**12** అయితే, నీ దేవుడైన యెహోవాకు పరిచారం
చేస్తున్న యాజకుని మాటను గానీ, న్యాయాధి
పతి మాటను గానీ వినకుండా ఎవరైనా
అహంకారంగా ప్రవర్తిస్తే అతను చావాల్సిందే.[e]
నువ్వు ఇశ్రాయేలులో నుండి చెడుతనాన్ని నిర్మూ
లించాలి.[f] **13** అప్పుడు ప్రజలందరూ దాని
గురించి విని భయపడతారు, వాళ్లు ఇంకెప్పుడూ
అహంకారంగా ప్రవర్తించరు.[g]

**14** “నీ దేవుడైన యెహోవా నీకు ఇస్తున్న
దేశంలో నువ్వు అడుగుపెట్టి, దాన్ని స్వాధీనం
చేసుకొని, అందులో నివసిస్తున్నప్పుడు, ‘నా
చుట్టూ ఉన్న జనాలన్నిటిలాగే నేను కూడా
ఒక రాజును నియమించుకుంటాను’ అని నువ్వు
అనుకుంటే,[h] **15** అప్పుడు నువ్వు నీ దేవుడైన
యెహోవా ఎంచుకునే వ్యక్తినే రాజుగా నియమిం
చాలి.[i] నువ్వు నీ సహోదరుల్లో నుండే ఒకర్ని
రాజుగా నియమించాలి. నీ సహోదరుడుకాని
పరదేశిని నువ్వు నీ మీద రాజుగా నియమిం
చుకోకూడదు. **16** అయితే, అతను ఎక్కువ
గుర్రాల్ని సంపాదించుకోకూడదు[j] లేదా ఇంకా
ఎక్కువ గుర్రాల్ని సంపాదించడానికి ప్రజల్ని
ఐగుప్తుకు తిరిగెళ్లేలా చేయకూడదు;[k] ఎందు
కంటే, ‘మీరు మళ్లీ ఎన్నడూ ఈ మార్గం గుండా
తిరిగెళ్లకూడదు’ అని యెహోవా మీతో చెప్పాడు.
**17** అంతేకాదు అతని హృదయం పక్కదారి
పట్టకుండా ఉండేలా అతను ఎక్కువమంది
స్త్రీలను పెళ్లి చేసుకోకూడదు;[l] అలాగే విస్తా
రంగా వెండిబంగారాల్ని సంపాదించుకోకూడదు.[m]
**18** అతను రాజుగా సింహాసనాన్ని అధిష్ఠించి
నప్పుడు, లేవీయులైన యాజకుల దగ్గర ఉండే
ఈ ధర్మశాస్త్రాన్ని తీసుకొని తనకోసం ఒక పుస్త
కంలో* నకలు రాసుకోవాలి.[a]

**19** “అది అతని దగ్గర ఉండాలి, అతను తాను
జీవించినన్ని రోజులు దాన్ని చదవాలి;[b] అలా
అతను తన దేవుడైన యెహోవాకు భయపడడం
నేర్చుకొని, ఈ ధర్మశాస్త్రంలోని మాటలన్నిటినీ,
ఈ శాసనాల్ని పాటిస్తూ వాటి ప్రకారం జీవిం
చగలుగుతాడు.[c] **20** అప్పుడతను తన హృద
యంలో, తన సహోదరుల కన్నా తాను గొప్ప
వాణ్ణని అనుకోకుండా ఉంటాడు, అందులోని
ఆజ్ఞల నుండి కుడివైపుకు గానీ, ఎడమవైపుకు
గానీ తిరగకుండా ఉంటాడు. అలా అతను, అతని
కుమారులు చాలాకాలం పాటు ఇశ్రాయేలీయుల
మధ్య రాజ్య పరిపాలన చేస్తారు.

**18** “లేవీయులైన యాజకులకు, చెప్పా
లంటే, లేవి గోత్రమంతటికీ ఇశ్రాయే
లులో భాగం గానీ, స్వాస్థ్యం గానీ ఉండదు.
యెహోవాకు అగ్నితో అర్పించే అర్పణల్లో నుండి,
అంటే ఆయన స్వాస్థ్యంలో నుండి వాళ్లు తింటారు.[d]
**2** కాబట్టి వాళ్లకు తమ సహోదరుల మధ్య
స్వాస్థ్యం ఉండకూడదు. యెహోవా వాళ్లతో చెప్పి
నట్టు, ఆయనే వాళ్ల స్వాస్థ్యం.

**3** “ప్రజల దగ్గర నుండి వీటిని పొందే హక్కు
యాజకులకు ఉంటుంది: ఎవరైనా బలి అర్పించి
నప్పుడు, అది ఎద్దే గానీ, గొర్రే గానీ అతను దాని
జబ్బను, దవడల్ని, దాని పొట్టను యాజకునికి
ఇవ్వాలి. **4** మీ ధాన్యం నుండి, కొత్త ద్రాక్షా
రసం నుండి, నూనె నుండి ప్రథమఫలాల్ని; నీ
గొర్రెల బొచ్చు కత్తిరించి తీసిన మొదటి
ఉన్నిని యాజకునికి ఇవ్వాలి.[e] **5** ఎప్పుడూ
యెహోవా పేరున పరిచారం చేసేలా నీ దేవుడైన
యెహోవా నీ గోత్రాలన్నిట్లో నుండి అతన్ని, అతని
కుమారుల్ని ఎంచుకున్నాడు.[f]

**6** “కానీ మీ నగరాల్లో ఒక లేవీయుడు తాను
నివసిస్తున్న నగరాన్ని విడిచి, యెహోవా
ఎంచుకునే చోటికి*[g] వెళ్లాలని కోరుకుంటే,
**7** అక్కడ యెహోవా ముందు సేవచేస్తున్న

**17వ అధ్యా.**
*a* 1స 7:15, 16
*b* ద్వితీ 21:5
*c* మలా 2:7
*d* ద్వితీ 12:32
*e* సామె 11:2; హెబ్రీ 10:28
*f* ద్వితీ 13:5; 1కొ 5:13
*g* ద్వితీ 13:11; ద్వితీ 19:20
*h* 1స 8:5, 20; 1స 10:19
*i* 1స 9:17; 1స 10:24; 1స 16:12, 13
*j* ద్వితీ 20:1; 2స 8:4; కీర్త 20:7; సామె 21:31
*k* యెష 31:1
*l* 1రా 11:1-3; నెహె 13:26
*m* యోబు 31:24, 28; 1తి 6:9

**2వ వరుస**
*a* ద్వితీ 31:9, 26; 2రా 22:8
*b* 2ది 34:18
*c* కీర్త 1:2; కీర్త 119:97

**18వ అధ్యా.**
*d* సం 18:20, 24; ద్వితీ 10:9; యెహో 13:14, 33; 1కొ 9:13
*e* సం 18:8, 12; 2ది 31:4; నెహె 12:44
*f* ద్వితీ 10:8
*g* ద్వితీ 12:5, 6; కీర్త 26:8

**17:18** *లేదా “గ్రంథపు చుట్టలో.” **18:6** *అంటే, ఆరాధనకు కేంద్రంగా ఉండేలా యెహోవా ఎంచుకునే చోటు.

లేవీయులైన తన సహోదరులందరిలాగే అతను కూడా అక్కడ తన దేవుడైన యెహోవా పేరున పరిచారం చేయవచ్చు. **8** అతను కూడా వాళ్లతో సమానంగా ఆహారాన్ని పొందుతాడు. తన వారసత్వపు ఆస్తుల్ని అమ్మడం వల్ల వచ్చిన దానికి అదనంగా దాన్ని పొందుతాడు.

**9** “నీ దేవుడైన యెహోవా నీకు ఇస్తున్న దేశంలోకి నువ్వు ప్రవేశించిన తర్వాత ఆ జనాల అసహ్యకరమైన ఆచారాల్ని అనుకరించడానికి నువ్వు ప్రయత్నించకూడదు.[a] **10** ఇలాంటి వాళ్లు నీ మధ్య ఉండకూడదు: తన కుమారుణ్ణి లేదా కూతుర్ని అగ్నిలో వేసి కాల్చేవాడు,*[b] సోదె చెప్పేవాడు,[c] ఇంద్రజాలం చేసేవాడు,[d] శకునాలు చూసేవాడు,[e] మంత్రగాడు, **11** మంత్రం వేసి ఇతరుల్ని బంధించేవాడు, చనిపోయినవాళ్లతో మాట్లాడేవాణ్ణి గానీ భవిష్యత్తు చెప్పేవాణ్ణి గానీ సంప్రదించేవాడు, చనిపోయినవాళ్ల దగ్గర విచారణ చేసేవాడు.[f] **12** ఎందుకంటే ఇవి చేసే వాళ్లంతా యెహోవాకు అసహ్యులు, ఈ అసహ్యకరమైన ఆచారాల వల్లే నీ దేవుడైన యెహోవా వాళ్లను నీ ముందు నుండి వెళ్లగొడుతున్నాడు. **13** నీ దేవుడైన యెహోవా ముందు నువ్వు నిందలేని వ్యక్తిగా ఉండాలి.[g]

**14** “నువ్వు ఓడించి స్వాధీనం చేసుకోబోతున్న ఈ జనాలు ఇంద్రజాలం చేసేవాళ్ల[h] మాట, సోదె చెప్పేవాళ్ల[i] మాట వినేవాళ్లు; కానీ నీ దేవుడైన యెహోవా అలాంటిదేదీ నిన్ను చేయనివ్వలేదు. **15** నీ దేవుడైన యెహోవా నీకోసం నీ సహోదరుల్లో నుండి నాలాంటి ఒక ప్రవక్తను రప్పిస్తాడు. మీరు అతని మాట వినాలి.[j] **16** దేవుడు ఆ ప్రవక్తను ఎందుకు రప్పిస్తున్నాడంటే, హోరేబు దగ్గర సమావేశమైన రోజున[k] నువ్వు నీ దేవుడైన యెహోవాను ఇలా అడగమన్నావు: ‘నా దేవుడైన యెహోవా మాట్లాడుతున్నప్పుడు* నన్ను విననివ్వకు; ఈ గొప్ప అగ్నిని ఇక నన్ను చూడనివ్వకు, లేదంటే నేను చనిపోతాను.’[l] **17** అప్పుడు యెహోవా నాతో ఇలా అన్నాడు: ‘వాళ్లు అన్న మాట సరిగ్గానే ఉంది. **18** నేను వాళ్ల సహోదరుల్లో నుండి వాళ్ల కోసం నీలాంటి ఒక ప్రవక్తను రప్పిస్తాను,[a] అతని నోట నా మాటల్ని ఉంచుతాను,[b] నేను అతనికి ఆజ్ఞాపించినవాటన్నిటినీ అతను వాళ్లకు తెలియజేస్తాడు.[c] **19** నిజానికి, అతను నా పేరున మాట్లాడే నా మాటల్ని విననివాళ్లను నేను లెక్క అడుగుతాను.[d]

**20** “‘అహంకారంతో ఏ ప్రవక్తయినా నేను అతనికి ఆజ్ఞాపించని మాటను నా పేరున లేదా వేరే దేవుళ్ల పేరున చెప్తే, అతను చావాల్సిందే.[e] **21** ఒకవేళ నీ హృదయంలో, “అది యెహోవా చెప్పిన మాట కాదని మాకు ఎలా తెలుస్తుంది?” అని అనిపించవచ్చు. **22** ఆ ప్రవక్త యెహోవా పేరున మాట్లాడినప్పుడు ఆ మాట నెరవేరకపోతే లేదా అలా జరగకపోతే, అది యెహోవా చెప్పిన మాట కాదు. అది ఆ ప్రవక్త అహంకారంతో పలికిన మాట. నువ్వు అతనికి భయపడకూడదు.’

**19** “నీ దేవుడైన యెహోవా ఎవరి దేశాన్నైతే నీకు ఇస్తున్నాడో ఆ జనాల్ని నీ దేవుడైన యెహోవా నాశనం చేసిన తర్వాత, నువ్వు వాళ్లను స్వాధీనం చేసుకొని వాళ్ల నగరాల్లో, వాళ్ల ఇళ్లలో స్థిరపడినప్పుడు,[f] **2** నువ్వు స్వాధీనం చేసుకోవడానికి నీ దేవుడైన యెహోవా నీకు ఇస్తున్న దేశంలో నువ్వు మూడు నగరాల్ని వేరు చేయాలి.[g] **3** నువ్వు స్వాధీనం చేసుకోవడానికి నీ దేవుడైన యెహోవా నీకు ఇచ్చిన దేశాన్ని నువ్వు మూడు ప్రాంతాలుగా విభజించాలి; అలాగే, హత్య చేసిన ఏ వ్యక్తయినా ఆ నగరాల్లో ఒకదానికి పారిపోగలిగేలా దారుల్ని ఏర్పాటు చేయాలి.

**4** “ప్రాణాలు కాపాడుకోవడానికి అందులోకి పారిపోయే హంతకుని విషయంలో ఇలా జరగాలి: అతను అనుకోకుండా తన తోటివాణ్ణి చంపితే, అంతకుముందు ఆ వ్యక్తి మీద అతనికి ఎలాంటి ద్వేషం లేకపోతే;[h] **5** ఉదాహరణకు, అతను తన తోటివానితో కలిసి కట్టెలు కొట్టడానికి అడవికి వెళ్లి, గొడ్డలితో చెట్టును నరకడానికి తన చెయ్యి లేపినప్పుడు, కర్ర నుండి గొడ్డలి విడిపోయి ఎగిరివెళ్లి తోటివానికి తగిలి ఆ వ్యక్తి చనిపోతే, ఆ హంతకుడు ప్రాణాలతో ఉండడానికి ఈ నగరాల్లో ఒకదానికి పారిపో

**18వ అధ్యా.**
a లేవీ 18:26; ద్వితీ 12:30
b ద్వితీ 12:31; 2రా 16:1, 3; 2ది 28:1, 3; కీర్త 106:35-37; యిర్మీ 32:35
c 2రా 17:17; అపొ 16:16
d లేవీ 19:26; అపొ 19:19
e యెహె 21:21
f 1ది 10:13; యెష 8:19; గల 5:19, 20
g 2పే 3:14
h 2రా 21:1, 2, 6
i యెహో 13:22
j ఆది 49:10; లూకా 7:16; యోహా 1:45; యోహా 6:14; అపొ 3:22; అపొ 7:37
k నిర్గ 19:17
l నిర్గ 20:19

**2వ వరుస**
a నిర్గ 34:28; సం 12:3; మత్త 4:1, 2; మత్త 11:29; యోహా 5:46
b యోహా 17:8
c యోహా 12:49; హెబ్రీ 1:2
d అపొ 3:23
e ద్వితీ 13:1-5; యిర్మీ 28:11-17

**19వ అధ్యా.**
f ద్వితీ 7:1; ద్వితీ 9:1
g సం 35:14; యెహో 20:7, 9
h సం 35:15; ద్వితీ 4:42

18:10 *అక్ష., “అగ్ని గుండా దాటించేవాడు.”
18:16 *అక్ష., “స్వరాన్ని.”

వాలి.[a] 6 లేదంటే, ఆ నగరం చాలా దూరంలో ఉన్నందువల్ల, ప్రతీకారం తీర్చుకునే వ్యక్తి*[b] కోపావేశంలో# హంతకుణ్ణి వెంటాడి, అతన్ని పట్టుకొని చంపేస్తాడు. నిజానికి, ఆ హంతకుడికి తన తోటివాని మీద అంతకుముందు ఎలాంటి ద్వేషం లేదు కాబట్టి అతను మరణశిక్షకు అర్హుడు కాడు.[c] 7 అందుకే, 'మూడు నగరాల్ని వేరు చేయాలి' అని నేను నీకు ఆజ్ఞాపిస్తున్నాను.

8 "నీ దేవుడైన యెహోవా నీ పూర్వీకులకు ప్రమాణం చేసినట్టే నీ దేశపు సరిహద్దుల్ని విశాలపర్చి,[d] నీ పూర్వీకులకు ఇస్తానని తాను వాగ్దానం చేసిన దేశమంతటినీ[e] నీకు ఇచ్చినప్పుడు, 9 నువ్వు ఆ మూడు నగరాలకు ఇంకో మూడు నగరాలు కలపాలి.[f] అయితే నీ దేవుడైన యెహోవాను ప్రేమించాలని, ఎల్లప్పుడూ ఆయన మార్గాల్లో నడవాలని నేడు నేను నీకు ఇస్తున్న ఆజ్ఞలన్నిటినీ నువ్వు నమ్మకంగా పాటిస్తేనే[g] ఆయన ఆ దేశమంతటినీ నీకు ఇస్తాడు. 10 అలా, నీ దేవుడైన యెహోవా నీకు స్వాస్థ్యంగా ఇస్తున్న నీ దేశంలో ఏ నిర్దోషి రక్తమూ చిందించబడకుండా ఉంటుంది,[h] నీ మీదికి ఎలాంటి రక్తాపరాధమూ రాకుండా ఉంటుంది.[i]

11 "కానీ ఒక వ్యక్తి తన తోటివాణ్ణి ద్వేషించి,[j] అతని మీద దాడి చేయడానికి కాపుకాసి, అతన్ని తీవ్రంగా గాయపర్చినందువల్ల అతను చనిపోయాడనుకోండి. ఒకవేళ ఆ హంతకుడు ఈ నగరాల్లో ఒకదానికి పారిపోతే, 12 అతని నగర పెద్దలు అతన్ని అక్కడి నుండి పిలిపించి, ప్రతీకారం తీర్చుకునే వ్యక్తి చేతికి అతన్ని అప్పగించాలి, అతను చంపబడాలి.[k] 13 నువ్వు* అతని మీద జాలి పడకూడదు, ఒక నిర్దోషి రక్తం చిందించబడడం వల్ల కలిగిన అపరాధాన్ని నువ్వు ఇశ్రాయేలులో నుండి తీసేయాలి,[l] అప్పుడే నీకు మంచి జరుగుతుంది.

14 "నువ్వు స్వాధీనం చేసుకోవడానికి నీ దేవుడైన యెహోవా నీకు స్వాస్థ్యంగా ఇస్తున్న దేశాన్ని నువ్వు పొందినప్పుడు, పూర్వీకులు ఏర్పర్చిన నీ పొరుగువాని సరిహద్దు రాయిని నువ్వు జరపకూడదు.

15 "ఏదైనా తప్పు విషయంలో గానీ, పాపం విషయంలో గానీ ఒకే ఒక్కరు ఇచ్చే సాక్ష్యం ఆధారంగా ఒక వ్యక్తికి శిక్ష విధించకూడదు.*[a] ఇద్దరి లేదా ముగ్గురి సాక్ష్యం ఆధారంగా# ఆ విషయం నిర్ధారించబడాలి.[b] 16 ఎదుటి వ్యక్తికి హాని తలపెట్టాలనే ఉద్దేశంతో ఎవరైనా అబద్ధసాక్ష్యం చెప్పి, అతని మీద తప్పు మోపితే,[c] 17 వివాదం ఉన్న ఆ ఇద్దరు వ్యక్తులు యెహోవా ముందు, ఆ సమయంలో సేవ చేస్తున్న యాజకుల ముందు, న్యాయమూర్తుల ముందు నిలబడాలి.[d] 18 ఆ న్యాయమూర్తులు దాని గురించి పూర్తిగా దర్యాప్తు చేయాలి;[e] ఆ తర్వాత, సాక్ష్యం చెప్పిన వ్యక్తి అబద్ధ సాక్షి అనీ, అతను తన సహోదరుని మీద తప్పుడు నేరం మోపాడనీ తేలితే, 19 అతను కుట్రపన్ని తన సహోదరునికి తలపెట్టాలనుకున్న హానిని మీరు అతనికి చేయాలి,[f] అలా నువ్వు నీ మధ్య నుండి చెడుతనాన్ని నిర్మూలించాలి.[g] 20 మిగతా ప్రజలు దాని గురించి విని భయపడతారు, ఇంకెప్పుడూ అలాంటి చెడ్డపనేదీ నీ మధ్య చేయరు.[h] 21 నువ్వు* అతని మీద జాలి పడకూడదు:[i] ప్రాణానికి ప్రాణం, కంటికి కన్ను, పంటికి పన్ను, చేతికి చెయ్యి, కాలికి కాలు చెల్లించాలి.[j]

**20** "నువ్వు నీ శత్రువుల మీదికి యుద్ధానికి వెళ్లినప్పుడు, వాళ్లకు నీకన్నా ఎక్కువ గుర్రాలు, రథాలు, సైనిక దళాలు ఉండడం చూసి, వాళ్లకు భయపడకు. ఎందుకంటే ఐగుప్తు దేశం నుండి నిన్ను బయటికి తీసుకొచ్చిన నీ దేవుడైన యెహోవా నీకు తోడుగా ఉన్నాడు.[k] 2 మీరు యుద్ధానికి వెళ్లేముందు, యాజకుడు ప్రజల దగ్గరికి వెళ్లి వాళ్లతో మాట్లాడాలి.[l] 3 అతను వాళ్లతో ఇలా అనాలి: 'ఇశ్రాయేలీయులారా, వినండి. మీరు మీ శత్రువులతో యుద్ధం చేయబోతున్నారు. మీ హృదయంలో పిరికితనానికి చోటివ్వకండి. మీరు వాళ్లను చూసి భయపడకండి, బెదిరిపోకండి, వణికిపోకండి.

**19:6** *అక్ష., "రక్తం విషయంలో ప్రతీకారం తీర్చుకునే వ్యక్తి." #అక్ష., "మండుతున్న హృదయంతో."
**19:13, 21** *అక్ష., "నీ కన్ను."

**19:15** *అక్ష., "ఒకే ఒక్క సాక్షి అతని మీదికి లేవకూడదు." #అక్ష., "నోట."

**19వ అధ్యా.**
a సం 35:25
b సం 35:12, 19
c యెహో 20:4, 5
d ఆది 15:18 నిర్గ 23:31 ద్వితీ 11:24
e ఆది 28:14
f యెహో 20:7, 8
g ద్వితీ 11:22, 23
h సామె 6:16, 17
i ద్వితీ 21:6-9
j 1యో 3:15
k ఆది 9:6 నిర్గ 21:12 సం 35:16 ద్వితీ 27:24
l సం 35:33 2స 21:1

**2వ వరుస**
a సం 35:30
b మత్త 18:16 యోహా 8:17 2కొ 13:1 1తి 5:19
c నిర్గ 23:1 1రా 21:13 మార్కు 14:56
d ద్వితీ 17:8, 9
e ద్వితీ 13:14 ద్వితీ 17:4 2ది 19:6
f సామె 19:5
g ద్వితీ 21:20, 21 ద్వితీ 24:7 1కొ 5:13
h ద్వితీ 13:11 ద్వితీ 17:13 1తి 5:20
i ద్వితీ 19:13
j నిర్గ 21:23-25 లేవీ 24:20 మత్త 5:38

**20వ అధ్యా.**
k ద్వితీ 3:22 ద్వితీ 31:6 కీర్త 20:7 సామె 21:31
l సం 31:6

**4** ఎందుకంటే, మీ తరఫున మీ శత్రువులతో
పోరాడి మిమ్మల్ని కాపాడడానికి మీ దేవుడైన
యెహోవా మీతో కలిసి నడుస్తున్నాడు.’[a]

**5** “అధికారులు కూడా ప్రజలతో ఇలా
చెప్పాలి: ‘కొత్త ఇల్లు కట్టుకొని, గృహప్రవేశం
చేయని వ్యక్తి ఎవరైనా ఉంటే, అతను తన ఇంటికి
తిరిగెళ్లిపోవాలి. లేదంటే, అతను యుద్ధంలో చని
పోవచ్చు, అప్పుడు వేరే వ్యక్తి గృహప్రవేశం
చేస్తాడు. **6** ద్రాక్షతోట నాటి, దాని పండ్లను
తినని వ్యక్తి ఎవరైనా ఉంటే, అతను తన ఇంటికి
తిరిగెళ్లిపోవాలి. లేదంటే, అతను యుద్ధంలో చని
పోవచ్చు, అప్పుడు వేరే వ్యక్తి వాటిని తింటాడు.
**7** ఒక స్త్రీతో పెళ్లి నిశ్చయమైన వ్యక్తి ఎవ
రైనా ఉంటే, అతను తన ఇంటికి తిరిగెళ్లిపో
వాలి.[b] లేదంటే, అతను యుద్ధంలో చనిపోవచ్చు,
అప్పుడు వేరే వ్యక్తి ఆమెను పెళ్లి చేసుకుంటాడు.’
**8** అంతేకాదు అధికారులు ప్రజలతో ఈ మాట
కూడా చెప్పాలి: ‘భయస్థుడు, పిరికివాడు ఎవ
రైనా ఉంటే,[c] అతను తన ఇంటికి తిరిగెళ్లిపో
వాలి. లేదంటే అతను తనలాగే తన సహోదరులు
కూడా ధైర్యంకోల్పోయేలా చేస్తాడు.’*[d] **9** అధి
కారులు ప్రజలతో మాట్లాడడం అయిపోయిన
తర్వాత వాళ్లు, ప్రజల్ని నడిపించడానికి సైన్యాధి
కారుల్ని నియమించాలి.

**10** “నువ్వు ఏదైనా నగరం మీదికి యుద్ధానికి
వెళ్తుంటే, ముందు శాంతి ఒప్పందం కుదుర్చుకో
వడానికి రాయబారం పంపాలి.[e] **11** అవతలి
వాళ్లు దానికి సమ్మతించి, నీకోసం వాళ్ల నగర
ద్వారాల్ని తెరిస్తే, అందులోని ప్రజలందరూ నీకు
బానిసలై నీకు సేవ చేస్తారు.[f] **12** కానీ వాళ్లు
నీతో శాంతి ఒప్పందం కుదుర్చుకోవడానికి అంగీ
కరించకుండా నీతో యుద్ధానికి దిగితే, నువ్వు
ఆ నగరాన్ని ముట్టడి వేయాలి. **13** నీ దేవు
డైన యెహోవా ఖచ్చితంగా దాన్ని నీ చేతికి అప్ప
గిస్తాడు, నువ్వు ఆ నగరంలోని ప్రతీ పురు
షుణ్ణి ఖడ్గంతో చంపేయాలి. **14** అయితే
నువ్వు స్త్రీలను, పిల్లల్ని, పశువుల్ని, ఆ నగరంలో
ఉన్న ప్రతీదాన్ని, దాని దోపుడుసొమ్ము అంతటినీ
నీకోసం కొల్లగొట్టవచ్చు;[g] నీ దేవుడైన యెహోవా
నీకు అప్పగించిన నీ శత్రువుల దోపుడుసొమ్మును
నువ్వు తింటావు.[a]

**15** “నీకు చాలా దూరాన ఉన్న నగరాలన్ని
టికీ, అంటే నీకు దగ్గర్లో ఉన్న ఈ జనాలకు
చెందని నగరాలన్నిటికీ నువ్వు అలాగే చేస్తావు.
**16** కానీ నీ దేవుడైన యెహోవా నీకు స్వాస్థ్యంగా
ఇస్తున్న ఈ దేశంలోని జనాల నగరాల్లో ఏ మని
షినీ* నువ్వు బ్రతకనివ్వకూడదు.[b] **17** బదు
లుగా, నీ దేవుడైన యెహోవా నీకు ఆజ్ఞాపించి
నట్టే నువ్వు వాళ్లను అంటే హిత్తీయుల్ని,
అమోరీయుల్ని, కనానీయుల్ని, పెరిజ్జీయుల్ని,
హివ్వీయుల్ని, యెబూసీయుల్ని పూర్తిగా నాశనం
చేయాలి;[c] **18** లేదంటే, వాళ్లు తమ దేవుళ్ల
కోసం చేసిన అసహ్యకరమైన ఆచారాలన్నిటినీ
మీకు నేర్పించి, మీ దేవుడైన యెహోవాకు విరో
ధంగా మీతో పాపం చేయిస్తారు.[d]

**19** “నువ్వు ఒక నగరాన్ని ముట్టడి వేసి,
చాలా రోజులు దానితో పోరాడి దాన్ని చెరప
డితే, గొడ్డలితో దాని చెట్లను నాశనం చేయ
కూడదు. నువ్వు వాటి పండ్లను తినొచ్చు, కానీ
వాటిని నరికేయకూడదు.[e] ఒక మనిషిని ముట్టడి
వేసినట్టు పొలంలోని చెట్టును ముట్టడి వేస్తావా?
**20** ఆహారానికి పనికిరాదని తెలిసిన చెట్టును
మాత్రమే నువ్వు నాశనం చేయవచ్చు. నువ్వు
వాటిని నరికి, నీతో యుద్ధం చేస్తున్న నగ
రాన్ని పడగొట్టేంతవరకు వాటితో ముట్టడిదిబ్బ
కట్టవచ్చు.

**21** “నువ్వు స్వాధీనం చేసుకోవడానికి నీ
దేవుడైన యెహోవా నీకు ఇస్తున్న దేశం
లోని ఒక పొలంలో, హత్యకు గురైన ఒక వ్యక్తి శవం
కనబడితే, ఆ హత్య ఎవరు చేశారో తెలియకపోతే,
**2** నీ పెద్దలు, న్యాయమూర్తులు[f] అక్కడికి వెళ్లి
ఆ శవం దగ్గర నుండి చుట్టుపక్కల నగరాల
కున్న దూరాన్ని కొలవాలి. **3** తర్వాత ఆ
శవానికి దగ్గర్లో ఉన్న నగరానికి చెందిన
పెద్దలు మందలో నుండి ఎన్నడూ పనిలో పెట్టని,
ఎన్నడూ కాడి మోయని ఒక పెయ్యను తీసు
కోవాలి. **4** తర్వాత ఆ నగర పెద్దలు ఆ
పెయ్యను ఎన్నడూ దున్నని, విత్తనాలు విత్తని,

20:8 *లేదా “తన గుండెలాగే, తన సహోదరుల గుండెలు కూడా నీరుగారిపోయేలా చేస్తాడు.”

20:16 *లేదా “ఊపిరి తీసుకుంటున్న దేన్నీ.”

**20వ అధ్యా.**
a నిర్గ 14:14
యెహో 23:10
b ద్వితీ 24:5
c న్యా 7:3
d సం 13:33
సం 14:1-3
సం 32:9
ద్వితీ 1:28
e యెహో 11:19
f లేవీ 25:44, 46
యెహో 9:22, 27
g 2ది 14:13

**2వ వరుస**
a యెహో 22:8
b యెహో 6:17
యెహో 10:28
యెహో 11:11
c ద్వితీ 7:1
d నిర్గ 34:15
ద్వితీ 7:4
యెహో 23:12, 13
యెష 2:6
1కొ 5:6
1కొ 15:33
e నెహె 9:25

**21వ అధ్యా.**
f ద్వితీ 16:18

నీళ్లు పారుతున్న లోయలోకి* తోలుకెళ్లి, అక్కడ
దాని మెడ విరగ్గొట్టాలి.[a]
5 “లేవీయులైన యాజకులు అక్కడికి
వస్తారు. ఎందుకంటే తనకు పరిచారం చేయ
డానికి, యెహోవా పేరున దీవెనలు ప్రకటిం
చడానికి[b] నీ దేవుడైన యెహోవా వాళ్లను
ఎంచుకున్నాడు.[c] హింసకు సంబంధించిన ప్రతీ
వివాదాన్ని ఎలా పరిష్కరించాలో వాళ్లు చెప్తారు.[d]
6 ఆ శవానికి దగ్గర్లో ఉన్న నగరానికి చెందిన
పెద్దలందరూ, లోయలో మెడ విరగ్గొట్టబడిన
పెయ్య మీద తమ చేతులు కడుక్కొని,[e] 7 ఇలా
ప్రకటించాలి: ‘మా చేతులు ఈ రక్తాన్ని చిందించ
లేదు, ఈ రక్తం చిందించబడడాన్ని మా కళ్లు
చూడలేదు. 8 యెహోవా, నువ్వు విమోచిం
చిన నీ ప్రజలైన ఇశ్రాయేలీయుల మీద[f] ఈ
నేరం మోపకు, నిర్దోషి రక్తం చిందించబడడం
వల్ల కలిగిన అపరాధాన్ని నీ ప్రజలైన ఇశ్రా
యేలీయుల మీద ఉండనివ్వకు.’[g] అప్పుడు, ఆ
రక్తాపరాధం వాళ్ల మీద మోపబడదు. 9 అలా
నువ్వు యెహోవా దృష్టిలో సరైనది చేసి, నిర్దోషి
రక్తం చిందించబడడం వల్ల కలిగిన అపరాధాన్ని నీ
మధ్య నుండి తీసేస్తావు.

10 “నువ్వు నీ శత్రువుల మీదికి యుద్ధా
నికి వెళ్లినప్పుడు, నీ దేవుడైన యెహోవా నీకోసం
వాళ్లను ఓడించాక, నువ్వు వాళ్లను చెరపట్టావ
నుకో,[h] 11 అప్పుడు ఆ బందీల్లో నీకు ఒక
అందమైన స్త్రీ కనిపించి, నీకు ఆమె బాగా
నచ్చి, నువ్వు ఆమెను పెళ్లి చేసుకోవాలనుకుంటే,
12 ఆమెను నీ ఇంటికి తెచ్చుకోవచ్చు. తర్వాత
ఆమె గుండు చేసుకోవాలి, గోళ్లు కత్తిరించుకో
వాలి, 13 బందీగా వచ్చినప్పుడు ఆమె వేసు
కొనివున్న వస్త్రాలు మార్చుకొని నీ ఇంట్లో నివ
సించాలి. ఆమె ఒక నెలంతా తన తల్లిదండ్రుల
గురించి ఏడుస్తుంది.[i] ఆ తర్వాత నువ్వు ఆమెతో
లైంగిక సంబంధం పెట్టుకోవచ్చు; అప్పుడు నువ్వు
ఆమెకు భర్తవు అవుతావు, ఆమె నీకు భార్య అవు
తుంది. 14 కానీ ఆ తర్వాత ఆమె నీకు నచ్చ
కపోతే, ఆమె ఎక్కడికి వెళ్లాలనుకుంటే అక్కడికి
వెళ్లనివ్వాలి.[j] అయితే నువ్వు ఆమెను డబ్బులకు
అమ్మకూడదు, ఆమెతో కఠినంగా వ్యవహరించ
కూడదు, ఎందుకంటే నువ్వు ఆమెను అవమాన
పర్చావు.

15 “ఒకతనికి ఇద్దరు భార్యలు ఉన్నారను
కోండి, అతను ఒకామెను ఇంకొకామె కన్నా ఎక్కు
వగా ప్రేమిస్తున్నాడు;* ఆ ఇద్దరికీ కుమా
రులు పుట్టారు. అయితే వాళ్లలో పెద్దవాడు,
అతను తక్కువగా ప్రేమించే భార్య కుమారుడు.[a]
16 అతను తన కుమారులకు స్వాస్థ్యాన్ని ఇచ్చే
రోజున, తాను తక్కువగా ప్రేమించే భార్యకు
పుట్టిన పెద్ద కుమారుణ్ణి కాదని, ఎక్కువగా
ప్రేమించే భార్యకు పుట్టినవాణ్ణి పెద్ద కుమారు
డిగా పరిగణించకూడదు. 17 అతను తనకు
ఉన్నదానంతట్లో రెండు పాళ్లను తాను తక్కువగా
ప్రేమించే భార్య కుమారుడికి ఇవ్వడం ద్వారా
అతన్ని పెద్ద కుమారుడిగా గుర్తించాలి. ఎందు
కంటే ఆ కుమారుడే అతని శక్తికి* ప్రథమ
ఫలం. పెద్ద కుమారుడి స్థానాన్ని పొందే హక్కు ఆ
కుమారుడికే చెందుతుంది.[b]

18 “ఒకవేళ ఒక వ్యక్తికి తిరుగుబాటు
చేసే, మొండివాడైన కుమారుడు ఉన్నాడను
కోండి. అతను వాళ్ల నాన్నకు గానీ,
అమ్మకు గానీ లోబడట్లేదు;[c] వాళ్లు అతన్ని సరి
దిద్దడానికి ప్రయత్నించినా, అతను వాళ్ల మాట
వినట్లేదు.[d] 19 అలాంటప్పుడు అతని అమ్మా
నాన్నలు అతన్ని పట్టుకొని, నగర ద్వారం దగ్గ
రున్న పెద్దల దగ్గరికి తీసుకొచ్చి, 20 ఆ నగర
పెద్దలతో, ‘వీడు మా అబ్బాయి. వీడు చాలా
మొండివాడు, తిరుగుబాటుదారుడు; మా మాట
అస్సలు వినట్లేదు. వీడు తిండిబోతు,[e] తాగు
బోతు’[f] అని చెప్పాలి. 21 అప్పుడు ఆ నగ
రంలోని పురుషులందరూ అతన్ని రాళ్లతో కొట్టి
చంపాలి. అలా నువ్వు నీ మధ్య నుండి చెడుత
నాన్ని నిర్మూలించాలి. అప్పుడు ఇశ్రాయేలీయు
లందరూ దాని గురించి విని భయపడతారు.[g]

22 “ఒకతను మరణశిక్షకు తగిన పాపం
చేసి, చంపబడి,[h] కొయ్యకు వేలాడదీయబడ్డాడు
అనుకోండి.[i] 23 అలాంటప్పుడు అతని శవం
రాత్రంతా కొయ్య మీద ఉండకూడదు.[j]

**21:4** *లేదా “వాగు దగ్గరికి.”

**21:15** *లేదా “ఒకామెను ప్రేమిస్తున్నాడు, ఇంకొకామెను ద్వేషిస్తున్నాడు.” **21:17** *లేదా “పిల్లల్ని కనే శక్తికి.”

**21వ అధ్యా.**
a సం 35:33
b సం 6:23-27; 1ది 23:13
c నిర్గ 28:1
d ద్వితీ 17:8, 9
e కీర్త 26:6; మత్త 27:24
f 2స 7:23
g యెష 26:21; యిర్మీ 26:15
h సం 31:9; ద్వితీ 20:13, 14
i సం 20:29; ద్వితీ 34:8
j ద్వితీ 24:1

**2వ వరుస**
a ఆది 29:30, 33
b ఆది 25:31; 2ది 21:3
c నిర్గ 20:12; ద్వితీ 27:16; సామె 1:8; ఎఫె 6:1
d ద్వితీ 8:5; సామె 13:24; సామె 19:18; సామె 23:13; హెబ్రీ 12:9
e సామె 28:7
f రోమా 13:13; 1కొ 6:10; ఎఫె 5:18
g ద్వితీ 13:10, 11
h సం 25:5
i యెహో 10:26; అపొ 10:39
j యెహో 8:29; యెహో 19:31

బదులుగా, నువ్వు అతన్ని అదే రోజున పాతి
పెట్టేలా చూసుకోవాలి. ఎందుకంటే కొయ్య
మీద వేలాడదీయబడిన వ్యక్తి దేవుని శాపా
నికి గురైనవాడు.[a] నీ దేవుడైన యెహోవా నీకు
స్వాస్థ్యంగా ఇస్తున్న దేశాన్ని నువ్వు అపవిత్రం
చేయకూడదు.[b]

**22** “నీ సహోదరుని ఎద్దు గానీ, గొర్రె
గానీ దారితప్పి తిరగడం నువ్వు చూస్తే,
దాన్ని చూసి కూడా చూడనట్టు వదిలేయ
కూడదు.[c] నువ్వు తప్పకుండా దాన్ని నీ సహోద
రుని దగ్గరికి తీసుకెళ్లాలి. **2** కానీ నీ సహోద
రుడు నీకు దగ్గర్లో నివసించకపోతుంటే లేదా
అతను ఎవరో నీకు తెలియకపోతే నువ్వు
ఆ జంతువును నీ ఇంటికి తెచ్చుకోవాలి. నీ
సహోదరుడు దాని కోసం వెతుక్కుంటూ వచ్చే
వరకు అది నీ దగ్గరే ఉంటుంది. అతను వచ్చి
నప్పుడు నువ్వు దాన్ని అతనికి తిరిగిచ్చే
యాలి.[d] **3** నీ సహోదరుడు పోగొట్టుకున్న
గాడిద గానీ, వస్త్రం గానీ, ఇంకేదైనా గానీ నీకు
దొరికితే నువ్వు అలాగే చేయాలి. నువ్వు దాన్ని
చూసీచూడనట్టు వదిలేయకూడదు.

**4** “నీ సహోదరుని గాడిద గానీ, ఎద్దు గానీ
దారిలో కింద పడిపోవడం నువ్వు చూస్తే, దాన్ని
చూసి కూడా చూడనట్టు వదిలేయకూడదు. ఆ
జంతువును లేపడానికి నువ్వు నీ సహోదరునికి
తప్పకుండా సహాయం చేయాలి.[e]

**5** “స్త్రీ పురుషుడి బట్టలు వేసుకోకూడదు,
పురుషుడు స్త్రీ బట్టలు వేసుకోకూడదు. అలా
వేసుకునే ప్రతీ ఒక్కరు నీ దేవుడైన యెహోవాకు
అసహ్యులు.

**6** “నువ్వు దారిలో వెళ్తున్నప్పుడు చెట్టు మీదే
గానీ, నేల మీదే గానీ పక్షి పిల్లలు లేదా గుడ్లు
ఉన్న ఒక పక్షిగూడు నీకు కనిపిస్తే, వాటి తల్లి
ఆ పిల్లలమీద లేదా గుడ్ల మీద కూర్చొని ఉంటే,
నువ్వు తల్లిని దాని పిల్లలతో పాటు తీసుకో
కూడదు.[f] **7** నువ్వు ఖచ్చితంగా ఆ తల్లి పక్షిని
పంపించేయాలి, అయితే దాని పిల్లల్ని నువ్వు తీసు
కోవచ్చు. అలాచేస్తే నీకు మంచి జరుగుతుంది,
నువ్వు ఎక్కువకాలం బ్రతుకుతావు.

**8** “నువ్వు ఒక కొత్త ఇల్లు కట్టుకున్నప్పుడు,
ఎవరైనా దాని మీద నుండి కిందపడి నీ ఇంటి
మీదికి రక్తాపరాధం రాకుండా ఉండేలా నీ ఇంటి
పైకప్పుకు పిట్టగోడ కట్టాలి.[a]

**9** “నీ ద్రాక్షతోటలో రెండు రకాల విత్తనాల్ని
విత్తకూడదు.[b] లేదంటే, నువ్వు విత్తిన విత్తనం
నుండి, నీ ద్రాక్షతోట నుండి వచ్చిన ప్రతీది జప్తు
చేయబడి పవిత్రమైన స్థలానికి ఇవ్వబడుతుంది.

**10** “నువ్వు ఎద్దును, గాడిదను జతచేసి
భూమి దున్నకూడదు.[c]

**11** “ఉన్ని, నార కలిపి నేయబడిన బట్టల్ని
నువ్వు వేసుకోకూడదు.[d]

**12** “నువ్వు వేసుకునే బట్టలకు
నాలుగు అంచుల్లో కుచ్చు ముడులు తయారుచే
సుకోవాలి.[e]

**13** “ఒక వ్యక్తి ఒకామెను పెళ్లి చేసు
కొని, ఆమెతో లైంగిక సంబంధం పెట్టుకొని, ఆ
తర్వాత అతను ఆమెను ద్వేషించడం మొదలు
పెట్టి,* **14** ఆమె తప్పుడు ప్రవర్తనకు పాల్ప
డిందని ఆమె మీద నిందలు వేసి, ‘నేను ఈ
స్త్రీని పెళ్లి చేసుకున్నాను, కానీ ఈమెతో లైంగిక
సంబంధం పెట్టుకున్నప్పుడు, ఈమె కన్య అన
డానికి రుజువు కనిపించలేదు’ అని అంటూ ఆమె
పేరు పాడుచేశాడనుకోండి. **15** ఆ అమ్మాయి
తల్లిదండ్రులు ఆమె కన్య అనడానికి గల
రుజువును నగర ద్వారం దగ్గరున్న పెద్ద
లకు చూపించాలి. **16** ఆ అమ్మాయి తండ్రి ఆ
పెద్దలతో ఇలా చెప్పాలి: ‘నేను ఇతనికి నా
కూతుర్ని ఇచ్చి పెళ్లి చేశాను, కానీ ఇతను
ఆమెను ద్వేషిస్తున్నాడు.* **17** అంతేకాదు, “నీ
కూతురు కన్య అనడానికి నాకు ఆమె దగ్గర
రుజువు కనిపించలేదు” అని అంటూ ఆమె తప్పు
చేసిందని నిందిస్తున్నాడు. ఇదిగోండి, నా కూతురు
కన్య అనడానికి రుజువు ఇదే.’ తర్వాత వాళ్లు
నగర పెద్దల ముందు ఆ బట్టను పరుస్తారు.
**18** అప్పుడు ఆ నగర పెద్దలు[f] అతన్ని పట్టుకొని,
అతనికి క్రమశిక్షణ ఇస్తారు.[g] **19** వాళ్లు అత
నికి 100 వెండి షెకెల్‌ల* జరిమానా విధించి, ఆ
సొమ్మును ఆ అమ్మాయి తండ్రికి ఇస్తారు. ఎందు

**21వ అధ్యా.**
a గల 3:13
b సం 35:34

**22వ అధ్యా.**
c నిర్గ 23:4
d మత్త 7:12
e నిర్గ 23:5; లేవీ 19:18; లూకా 10:27; గల 6:10
f లేవీ 22:28; కీర్త 145:9; సామె 12:10; మత్త 10:29

**2వ వరుస**
a 2స 11:2; అపొ 10:9
b లేవీ 19:19
c సామె 12:10
d లేవీ 19:19
e సం 15:38; మత్త 23:2, 5
f నిర్గ 18:21; ద్వితీ 1:13; ద్వితీ 16:18
g ద్వితీ 25:2; సామె 10:13; సామె 19:29

**22:13** *లేదా “ఆమెను తిరస్కరించి.” **22:16** *లేదా “తిరస్కరిస్తున్నాడు.” **22:19** *అప్పట్లో ఒక షెకెల్ 11.4 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి.

కంటే అతను ఇశ్రాయేలులోని ఒక కన్య పేరు
పాడుచేశాడు.[a] తర్వాత ఆమె ముందులాగే అత
నికి భార్యగా ఉంటుంది. అతను జీవించినంత
కాలం ఆమెకు విడాకులు ఇవ్వకూడదు.

20 “కానీ ఒకవేళ ఆ నింద నిజమని తేలితే, ఆ
అమ్మాయి కన్య అనడానికి రుజువేమీ లేకపోతే,
21 వాళ్లు ఆమెను ఆమె తండ్రి ఇంటి గుమ్మం
దగ్గరికి తీసుకురావాలి. తర్వాత, ఆ నగరంలోని
పురుషులు ఆమెను రాళ్లతో కొట్టి చంపాలి, ఎందు
కంటే ఆమె తన తండ్రి ఇంట్లో లైంగిక పాపం చేసి*[b]
ఇశ్రాయేలులో అవమానకరమైన పని చేసింది.[c]
కాబట్టి నువ్వు నీ మధ్య నుండి చెడుతనాన్ని
నిర్మూలించాలి.[d]

22 “ఒకవేళ ఒక వ్యక్తి ఇంకొకరి భార్యతో
పడుకొని ఉన్నప్పుడు పట్టుబడితే, వాళ్లిద్దర్నీ
అంటే అలా పడుకున్న వ్యక్తిని, ఆ స్త్రీని చంపే
యాలి.[e] ఆ విధంగా నువ్వు ఇశ్రాయేలులో నుండి
చెడుతనాన్ని నిర్మూలించాలి.

23 “పెళ్లి నిశ్చయమైన కన్యను ఇంకొక పురు
షుడు నగరంలో చూసి, ఆమెతో పడుకుంటే,
24 మీరు వాళ్లిద్దర్నీ ఆ నగర ద్వారం దగ్గరికి తీసు
కొచ్చి, నగరంలో గట్టిగా అరవనందుకు ఆ అమ్మా
యిని, సాటిమనిషి భార్యను అవమానపర్చినం
దుకు అతన్ని రాళ్లతో కొట్టి చంపేయాలి.[f] అలా
నువ్వు నీ మధ్య నుండి చెడుతనాన్ని నిర్మూ
లించాలి.

25 “కానీ ఒకవేళ అతను పెళ్లి నిశ్చయమైన
ఆ అమ్మాయిని పొలంలో చూసి, బలవంతంగా
ఆమెతో పడుకుంటే, ఆమెతో పడుకున్న ఆ వ్యక్తిని
మాత్రమే చంపేయాలి; 26 కానీ ఆ అమ్మా
యిని ఏమీ చేయకూడదు. ఎందుకంటే, ఆమె మర
ణశిక్షకు తగిన పాపం చేయలేదు. ఇది కూడా,
ఒక వ్యక్తి తన సాటిమనిషి మీద దాడిచేసి హత్య
చేయడం లాంటిదే.[g] 27 ఎందుకంటే, అతను
ఆమెను పొలంలో చూశాడు, పెళ్లి నిశ్చయమైన
ఆ అమ్మాయి గట్టిగా అరిచింది, కానీ ఆమెను
కాపాడడానికి అక్కడ ఎవరూ లేరు.

28 “ఒకవేళ ఒకతను పెళ్లి నిశ్చయంకాని
ఒక కన్యను చూసి, ఆమెను పట్టుకొని, ఆమెతో
పడుకున్నాడనుకోండి. ఆ విషయం బయటపడి
నప్పుడు[a] 29 ఆమెతో పడుకున్న వ్యక్తి ఆ
అమ్మాయి తండ్రికి 50 వెండి షెకెల్‌లు ఇవ్వాలి,
అప్పుడామె అతని భార్య అవుతుంది.[b] అతను
ఆమెను అవమానపర్చాడు కాబట్టి, అతను తాను
జీవించినంత కాలం ఆమెకు విడాకులు ఇవ్వ
కూడదు.

30 “ఎవ్వరూ తన తండ్రి భార్యతో లైంగిక
సంబంధం పెట్టుకోకూడదు. అలాచేస్తే అతను తన
తండ్రిని అగౌరవపర్చినట్టే.*[c]

23 “వృషణాలు చితగ్గొట్టబడినవాడు
గానీ, పురుషాంగం కోసేయబడినవాడు
గానీ యెహోవా సమాజంలోకి రాకూడదు.[d]

2 “అక్రమ సంబంధం వల్ల పుట్టినవా
డెవ్వడూ యెహోవా సమాజంలోకి రాకూడదు.[e]
పదోతరం వరకు కూడా, అతని వంశస్థులెవ్వరూ
యెహోవా సమాజంలోకి రాకూడదు.

3 “ఏ అమ్మోనీయుడూ, మోయాబీయుడూ
యెహోవా సమాజంలోకి రాకూడదు.[f] పదో
తరం వరకు కూడా, వాళ్ల వంశస్థులెవ్వరూ
ఎన్నడూ యెహోవా సమాజంలోకి రాకూడదు;
4 ఎందుకంటే మీరు ఐగుప్తు నుండి బయటికి
వస్తున్నప్పుడు వాళ్లు మీకు ఆహారాన్ని, నీళ్లను
ఇచ్చి సహాయం చేయలేదు;[g] అలాగే మిమ్మల్ని
శపించడానికి, మెసొపొతమియలోని పెతోరు
నుండి బెయోరు కుమారుడైన బిలామును డబ్బు
లిచ్చి పిలిపించారు.[h] 5 కానీ నీ దేవుడైన
యెహోవా బిలాము మాట వినడానికి ఒప్పుకో
లేదు.[i] బదులుగా, నీ దేవుడైన యెహోవా ఆ
శాపాన్ని నీకోసం దీవెనగా మార్చాడు,[j] ఎందు
కంటే నీ దేవుడైన యెహోవా నిన్ను ప్రేమించాడు.[k]
6 నువ్వు బ్రతికి ఉన్నన్ని రోజులు ఎన్నడూ వాళ్ల
సంక్షేమం కోసం గానీ, వాళ్ల శ్రేయస్సు కోసం గానీ
పాటుపడకూడదు.[l]

7 “నువ్వు ఎదోమీయుణ్ణి ద్వేషించకూడదు,
ఎందుకంటే అతను నీ సహోదరుడు.[m]

“నువ్వు ఐగుప్తీయుణ్ణి ద్వేషించకూడదు,
ఎందుకంటే నువ్వు వాళ్ల దేశంలో పరదే
శిగా ఉండేవాడివి.[n] 8 వాళ్లకు పుట్టిన పిల్లల్లో

22:21 *లేదా “వేశ్యలా ప్రవర్తించి.”

22:30 *లేదా “తన తండ్రి వస్త్రం తీసినట్టే.”

**22వ అధ్యా.**
a మలా 2:16
b లేవీ 21:9
c హెబ్రీ 13:4
d లేవీ 11:45; 1కొ 5:13
e ఆది 20:3; నిర్గ 20:14; లేవీ 20:10; 1కొ 6:9, 10; 1కొ 6:18
f లేవీ 20:10; ద్వితీ 5:18; 1థె 4:3, 6; హెబ్రీ 13:4
g ఆది 4:8; సం 35:20, 21; యాకో 2:11

**2వ వరుస**
a ఆది 34:2, 5
b ఆది 34:11, 12; నిర్గ 22:16
c లేవీ 18:8; లేవీ 20:11; ద్వితీ 27:20; 1కొ 5:1

**23వ అధ్యా.**
d లేవీ 21:18, 20; యెష 56:4, 5
e లేవీ 20:10
f నెహె 13:1, 2
g న్యా 11:18
h సం 22:6; యెహో 24:9
i సం 22:35
j సం 23:11, 25; సం 24:10
k ద్వితీ 7:7, 8
l 2స 8:2; 2స 12:31
m ఆది 25:25, 26; సం 20:14
n ఆది 46:6; లేవీ 19:34

మూడోతరం వాళ్లు యెహోవా సమాజంలోకి
రావచ్చు.

9 "నువ్వు నీ శత్రువుతో యుద్ధానికి వెళ్లి
నప్పుడు, నిన్ను నువ్వు అపవిత్రపర్చుకోకుండా
జాగ్రత్తపడు.[a] 10 ఒకవేళ ఒక పురుషుడు
రాత్రిపూట వీర్యస్ఖలనం అవ్వడం వల్ల అపవి
త్రుడైతే, అతను పాలెం బయటికి వెళ్లాలి, మళ్లీ
పాలెంలోకి తిరిగి రాకూడదు. 11 సాయంత్ర
మైనప్పుడు అతను నీళ్లతో స్నానం చేసి, సూర్యాస్త
మయం సమయంలో పాలెంలోకి రావచ్చు.[b]
12 పాలెం బయట నీకు ఒక చోటు* ఉండాలి,
నువ్వు అక్కడికే వెళ్లాలి. 13 నీ సామాన్లలో
గసిక కూడా ఉండాలి. నువ్వు మలవిసర్జన
కోసం బయటికి వెళ్లినప్పుడు, ఆ గసికతో చిన్న
గుంట చేసి, తర్వాత నీ మలాన్ని కప్పేయాలి.
14 ఎందుకంటే, నీ దేవుడైన యెహోవా నిన్ను
విడిపించడానికి, నీ శత్రువుల్ని నీ చేతికి
అప్పగించడానికి నీ పాలెంలో తిరుగుతున్నాడు;[c]
నీ పాలెం పవిత్రంగా ఉండాలి.[d] లేదంటే
నీ మధ్య అశుద్ధమైనది ఏదైనా ఆయనకు కని
పించి, ఆయన మిమ్మల్ని విడిచిపెట్టిపోయే అవ
కాశం ఉంది.

15 "ఒక దాసుడు తన యజమాని దగ్గర
నుండి పారిపోయి నీ దగ్గరికి వస్తే నువ్వు
అతన్ని తిరిగి ఆ యజమానికి అప్పగించకూడదు.
16 నీ నగరాల్లో అతను ఎక్కడ ఉండాలనుకుంటే
అక్కడ, అతనికి నచ్చిన చోట అతను ఉండవచ్చు.
నువ్వు అతన్ని బాధించకూడదు.[e]

17 "ఇశ్రాయేలు కూతుళ్లలో గానీ,[f] కుమా
రుల్లో గానీ[g] ఎవ్వరూ ఆలయ వేశ్యలు కాకూ
డదు. 18 ఆడవేశ్య గానీ, మగవేశ్య* గానీ
మొక్కుబడి తీర్చుకోవడానికి తమ పడుపు
సొమ్మును నీ దేవుడైన యెహోవా మందిరానికి
తీసుకురాకూడదు. ఎందుకంటే వాళ్లిద్దరూ నీ
దేవుడైన యెహోవాకు అసహ్యులు.

19 "డబ్బు మీద గానీ, ఆహారం మీద గానీ,
వడ్డీ వసూలు చేసే అవకాశం ఉన్న దేనిమీద
గానీ నువ్వు నీ సహోదరుని దగ్గర వడ్డీ తీసుకో
కూడదు.[a] 20 నువ్వు ఒక పరదేశి దగ్గర
వడ్డీ తీసుకోవచ్చు కానీ నీ సహోదరుని దగ్గర
వడ్డీ తీసుకోకూడదు.[b] అప్పుడే, నువ్వు స్వాధీనం
చేసుకోబోయే దేశంలో నువ్వు చేసే ప్రతీ పనిలో
నీ దేవుడైన యెహోవా నిన్ను దీవిస్తాడు.[c]

21 "నువ్వు నీ దేవుడైన యెహోవాకు మొక్కు
బడి చేసుకుంటే,[d] దాన్ని చెల్లించే విషయంలో
ఆలస్యం చేయకు.[e] ఎందుకంటే నీ దేవుడైన
యెహోవా ఖచ్చితంగా దాన్ని నీ నుండి అడు
గుతాడు; ఆ మొక్కుబడి చెల్లించకపోతే, నువ్వు
పాపం చేసినట్టే.[f] 22 కానీ నువ్వు మొక్కుబడి
చేసుకోకపోతే, నీ మీద ఏ పాపం ఉండదు.[g]
23 నీ పెదాల నుండి వచ్చే మాటను నువ్వు నిల
బెట్టుకోవాలి,[h] నీ దేవుడైన యెహోవాకు స్వేచ్ఛా
ర్పణగా ఇస్తానని నీ నోటితో చేసిన మొక్కుబడిని
నువ్వు తీర్చాలి.[i]

24 "నువ్వు నీ పొరుగువాడి ద్రాక్షతోటలో
అడుగుపెడితే, నీ ఆకలి తీరేవరకు అందులోని
ద్రాక్షల్ని తినొచ్చు, కానీ ఒక్క ద్రాక్షను కూడా నీ
గంపలో వేసుకోకూడదు.[j]

25 "నువ్వు నీ పొరుగువాడి పంటచేనులోకి
వెళ్తే, దానిలోని వెన్నుల్ని చేతితో తుంచుకోవచ్చు,
కానీ నీ పొరుగువాడి ధాన్యం మీద కొడవలి పెట్ట
కూడదు.[k]

24 "ఒక వ్యక్తి ఓ స్త్రీని పెళ్లి చేసుకున్న
తర్వాత, ఆమెలో అసభ్యకరమైనది
ఏదైనా కనిపించడం వల్ల ఇక ఆమెతో కాపురం
చేయడానికి అతను ఇష్టపడకపోతే అతను
విడాకుల పత్రం రాసి,[l] ఆమె చేతికిచ్చి, ఆమెను
తన ఇంట్లో నుండి పంపించేయాలి.[m] 2 అతని
ఇంట్లో నుండి వెళ్లిపోయిన తర్వాత ఆమె ఇంకో
వ్యక్తిని పెళ్లి చేసుకోవచ్చు.[n] 3 రెండో వ్యక్తి
కూడా ఆమెను ద్వేషించి,* విడాకుల పత్రం రాసి,
ఆమె చేతికిచ్చి, ఆమెను తన ఇంట్లో నుండి పంపిం
చేస్తే, లేదా ఆమెను పెళ్లి చేసుకున్న ఆ రెండో వ్యక్తి
చనిపోతే, 4 ఆమెను తన ఇంట్లో నుండి పంపిం
చేసిన మొదటి భర్త ఆమెను మళ్లీ తన
భార్యగా చేసుకోకూడదు, ఎందుకంటే ఆమె అప
విత్రపర్చబడింది; అది యెహోవాకు అసహ్యం.

**23వ అధ్యా.**

a 1స 21:5; 2స 11:11
b లేవీ 15:31
c లేవీ 26:12
d 1పే 1:16
e నిర్గ 22:21
f లేవీ 19:29; లేవీ 21:9
g 1రా 14:24; 2రా 23:7

**2వ వరుస**

a నిర్గ 22:25; లేవీ 25:36, 37; నెహె 5:10; కీర్త 15:5
b సామె 28:8
c ద్వితీ 15:4; ద్వితీ 15:7, 10; సామె 19:17; లూకా 6:34, 35
d న్యా 11:30, 31; 1స 1:11
e యోనా 2:9
f ప్రస 5:4, 6
g ప్రస 5:5
h సం 30:2; కీర్త 15:4; సామె 20:25
i న్యా 11:35; 1స 14:24; మత్త 5:33
j మత్త 6:11; రోమా 13:10
k మత్త 12:1; లూకా 6:1

**24వ అధ్యా.**

l మత్త 5:31, 32; మార్కు 10:4, 11
m మలా 2:16; మత్త 1:19; మత్త 19:3-8
n లేవీ 21:7

23:12 *అంటే, మరుగుదొడ్డి. 23:18 *లేదా "కుక్క."

24:3 *లేదా "తిరస్కరించి."

నీ దేవుడైన యెహోవా నీకు స్వాస్థ్యంగా ఇస్తున్న
దేశంలోకి నువ్వు పాపాన్ని తీసుకురాకూడదు.

5 “కొత్తగా పెళ్లి చేసుకున్న పురుషుడు
సైన్యంలో సేవ చేయకూడదు, అతనికి వేరే
ఏ బాధ్యతలూ అప్పగించకూడదు. అతను
ఒక సంవత్సరం పాటు వాటన్నిటికీ దూరంగా
ఉంటూ, ఇంట్లోనే ఉండి తన భార్యను సంతోష
పెట్టాలి.[a]

6 “అప్పు ఇచ్చినప్పుడు ఎవ్వరూ తిరుగలిని
గానీ, దాని మీది రాయిని గానీ తాకట్టుగా* తీసు
కోకూడదు.[b] ఎందుకంటే అలాచేస్తే, ఒక వ్యక్తి
జీవనాన్ని# తాకట్టుగా తీసుకున్నట్టే.

7 “ఎవరైనా తన ఇశ్రాయేలు సహోదరుల్లో
ఒకర్ని అపహరించి, అతన్ని హింసించి, అతన్ని
అమ్మేస్తే,[c] ఆ అపహరించిన వ్యక్తిని చంపేయాలి.[d]
అలా నువ్వు నీ మధ్య నుండి చెడుతనాన్ని నిర్మూ
లించాలి.[e]

8 “కుష్ఠువ్యాధి* ఒక్కసారిగా బయటపడితే,
లేవీయులైన యాజకులు మీకు నిర్దేశించే వాటన్ని
టినీ చాలా జాగ్రత్తగా పాటించండి.[f] సరిగ్గా
నేను వాళ్లకు ఆజ్ఞాపించినట్టే చేసేలా చూసుకోండి.
9 మీరు ఐగుప్తు నుండి బయటికి వస్తున్నప్పుడు
దారిలో మీ దేవుడైన యెహోవా మిర్యాముకు
ఏమి చేశాడో గుర్తుంచుకోండి.[g]

10 “నువ్వు నీ పొరుగువాడికి ఏదైనా అప్పు
ఇస్తే,[h] అతను తాకట్టు పెడతానని మాటిచ్చిన
వస్తువును తెచ్చుకోవడానికి నువ్వు అతని
ఇంట్లోకి వెళ్లకూడదు. 11 నువ్వు బయటే నిల
బడి ఉండాలి, అప్పు తీసుకున్న వ్యక్తి తాను తాకట్టు
పెడుతున్న వస్తువును బయటికి తీసుకొచ్చి నీకు
ఇవ్వాలి. 12 ఒకవేళ ఆ వ్యక్తి పేదవాడైతే, ఆ
తాకట్టు వస్తువును నీ దగ్గరే పెట్టుకొని నిద్రపో
కూడదు.[i] 13 సూర్యుడు అస్తమించిన వెంటనే
నువ్వు ఖచ్చితంగా ఆ తాకట్టు వస్తువును అత
నికి తిరిగిచ్చేయాలి. అప్పుడు అతను ఆ వస్త్రాన్ని
కప్పుకొని నిద్రపోతాడు,[a] నిన్ను దీవిస్తాడు; నీ
దేవుడైన యెహోవా ముందు అది నీకు నీతిగా
ఎంచబడుతుంది.

14 “అవసరంలో ఉన్న పేదవాణ్ణి నువ్వు
కూలికి పెట్టుకున్నప్పుడు అతన్ని దగా చేయ
కూడదు. అతను నీ సహోదరుడే గానీ, నీ దేశం
లోని నగరాల్లో నివసిస్తున్న పరదేశే గానీ నువ్వు
అతన్ని దగా చేయకూడదు.[b] 15 నువ్వు అదే
రోజున, సూర్యుడు అస్తమించక ముందే అతని
కూలి డబ్బులు అతనికి ఇచ్చేయాలి;[c] ఎందుకంటే
అతను పేదవాడు, అతని జీవితం* ఆ డబ్బుల
పైనే ఆధారపడి ఉంది. ఒకవేళ నువ్వు అలా ఇవ్వ
కపోతే, అతను నీకు వ్యతిరేకంగా యెహోవాకు
మొరపెడతాడు, అప్పుడు నువ్వు పాపం చేసినవా
డివౌతావు.[d]

16 “పిల్లల తప్పుల్ని బట్టి తండ్రులకు మరణ
శిక్ష విధించకూడదు, తండ్రుల తప్పుల్ని బట్టి పిల్ల
లకు మరణశిక్ష విధించకూడదు.[e] ఒక వ్యక్తికి
కేవలం అతని సొంత పాపాన్ని బట్టే మరణశిక్ష
విధించాలి.[f]

17 “పరదేశికి గానీ, తండ్రిలేని పిల్లలకు#
గానీ న్యాయం తప్పి తీర్పు తీర్చకూడదు;[g] విధ
వరాలికి అప్పు ఇస్తున్నప్పుడు ఆమె వస్త్రాన్ని
తాకట్టుగా* తీసుకోకూడదు.[h] 18 ఒకప్పుడు
నువ్వు ఐగుప్తులో బానిసగా ఉండేవాడివని
గుర్తుంచుకో, నీ దేవుడైన యెహోవా నిన్ను
అక్కడి నుండి విడిపించాడు.[i] అందుకే నువ్వు ఇలా
చేయాలని నేను నీకు ఆజ్ఞాపిస్తున్నాను.

19 “నువ్వు నీ పొలంలో కోత కోసేటప్పుడు
అక్కడ ఒక పనను* మర్చిపోతే, దాన్ని తెచ్చు
కోవడానికి వెనక్కి వెళ్లకూడదు. పరదేశి కోసం,
తండ్రిలేని పిల్లల కోసం, విధవరాలి కోసం దాన్ని
వదిలేయాలి.[j] అప్పుడే నీ దేవుడైన యెహోవా
నువ్వు చేసే ప్రతీ పనిలో నిన్ను దీవిస్తాడు.[k]

20 “నువ్వు నీ ఒలీవ చెట్టు కొమ్మల నుండి
కాయల్ని రాలగొట్టేటప్పుడు, దాని కొమ్మల్ని
రెండోసారి అలా కొట్టకూడదు; మిగిలిన కాయల్ని
పరదేశి కోసం, తండ్రిలేని పిల్లల కోసం, విధవ
రాలి కోసం వదిలేయాలి.[l]

---

24:6, 17 *లేదా “జామీనుగా.” 24:6 #లేదా “ప్రాణాన్ని.” 24:8 *“కుష్ఠు” అని అనువదించిన హీబ్రూ పదానికి విస్తృత అర్థం ఉంది. ఇందులో ఒకరి నుండి ఒకరికి సోకే రకరకాల చర్మవ్యాధులు ఉన్నాయి. అంతేకాదు బట్టలకు లేదా ఇళ్లకు వచ్చే కొన్ని అంటువ్యాధులు కూడా ఇందులో ఉండవచ్చు.

24:15 *లేదా “ప్రాణం.” 24:17 #లేదా “అనాథలకు.” 24:19 *లేదా “ధాన్యపు వెన్నుల కట్టను.”

---

**24వ అధ్యా.**

a ద్వితీ 20:7
సామె 5:18
ప్రస 9:9
b నిర్గ 22:26, 27
c ఆది 37:28
ఆది 40:15
d నిర్గ 21:16
e ద్వితీ 19:18, 19
ద్వితీ 21:20, 21
f లేవీ 13:2, 15
మార్కు 1:44
లూకా 17:14
g సం 12:10, 15
h ద్వితీ 15:7, 8
సామె 3:27
i యోబు 24:9, 10

**2వ వరుస**

a నిర్గ 22:26, 27
b లేవీ 25:39, 43
సామె 14:31
c లేవీ 19:13
యిర్మీ 22:13
మత్త 20:8
d సామె 22:22, 23
యాకో 5:4
e 2ది 25:3, 4
f యెహె 18:20
g నిర్గ 22:21, 22
h నిర్గ 22:26, 27
i ద్వితీ 5:15
j లేవీ 19:9
లేవీ 23:22
రూతు 2:16
కీర్త 41:1
k ద్వితీ 15:7, 10
సామె 11:24
సామె 19:17
లూకా 6:38
2కొ 9:6
1యో 3:17
l లేవీ 19:10
ద్వితీ 26:13

**21** “నీ ద్రాక్షతోటలోని ద్రాక్షల్ని సమకూర్చు
కునేటప్పుడు, మిగిలిన ద్రాక్షల్ని ఏరుకోవడానికి
వెనక్కి వెళ్లకూడదు. పరదేశి కోసం, తండ్రిలేని
పిల్లల కోసం, విధవరాలి కోసం వాటిని వదిలే
యాలి. **22** నువ్వు ఐగుప్తులో బానిసగా ఉండే
వాడివని గుర్తుంచుకో. అందుకే నువ్వు ఇలా
చేయాలని నేను నీకు ఆజ్ఞాపిస్తున్నాను.

**25** “ఇద్దరు వ్యక్తుల మధ్య వివాదం
తలెత్తినప్పుడు, వాళ్లు న్యాయమూ
ర్తుల ముందుకు రావాలి.[a] ఆ న్యాయమూర్తులు
వాళ్లకు తీర్పు తీర్చి నీతిమంతుణ్ణి నిర్దోషిగా,
దుష్టుణ్ణి అపరాధిగా ప్రకటిస్తారు.[b] **2** ఒకవేళ
ఆ దుష్టుణ్ణి కొట్టాలని నిర్ణయిస్తే,[c] న్యాయమూర్తి
అతన్ని బోర్లా పడుకోబెట్టించి, తన సమక్షంలో
అతన్ని కొట్టిస్తాడు. అతను చేసిన చెడ్డపనికి తగి
నన్ని దెబ్బలే అతనికి పడాలి. **3** అతన్ని 40
దెబ్బల వరకు కొట్టవచ్చు,[d] అంతకన్నా ఎక్కువ
కొట్టకూడదు. ఒకవేళ ఇంకా ఎక్కువ దెబ్బలు
కొడితే నీ సహోదరుడు నీ దృష్టికి నీచుడిగా కని
పిస్తాడు.

**4** “నూర్చే ఎద్దు మూతికి చిక్కం వేయ
కూడదు.[e]

**5** “ఒక కుటుంబంలో సహోదరులు కలిసి
జీవిస్తున్నప్పుడు, వాళ్లలో ఒక వ్యక్తి కుమారులు
లేకుండానే చనిపోతే, చనిపోయిన వ్యక్తి భార్య
ఆ కుటుంబానికి చెందని బయటి వ్యక్తిని
పెళ్లి చేసుకోకూడదు. ఆమె భర్త సహోదరుడే
ఆమె దగ్గరికి వెళ్లి ఆమెను పెళ్లి చేసుకోవాలి;
అలా అతను తన బాధ్యతను* నిర్వర్తించాలి.[f]
**6** ఆమె కనే మొదటి కుమారుడు, చనిపోయిన
వ్యక్తి పేరు ఇశ్రాయేలులో నుండి తుడిచిపెట్టబడ
కుండా ఉండేలా[g] అతని పేరును నిలబెడతాడు.[h]

**7** “కానీ విధవరాలైన తన సహోదరుని
భార్యను పెళ్లిచేసుకోవడం అతనికి ఇష్టంలేక
పోతే, ఆమె నగర ద్వారం దగ్గరున్న పెద్దల దగ్గ
రికి వెళ్లి, ఇలా చెప్పాలి: ‘నా భర్త సహోదరుడు
ఇశ్రాయేలులో తన సహోదరుని పేరును నిల
బెట్టడానికి నిరాకరించాడు. నన్ను పెళ్లి చేసుకొని
తన బాధ్యతను నిర్వర్తించడానికి అతను ఒప్పు
కోలేదు.’ **8** అప్పుడు ఆ నగర పెద్దలు అతన్ని
పిలిపించి, అతనితో మాట్లాడాలి. అయినాసరే
అతను, ‘ఆమెను పెళ్లి చేసుకోవడం నాకు ఇష్టం
లేదు’ అని అదేపనిగా అంటుంటే, **9** విధవరా
లైన అతని సహోదరుని భార్య ఆ పెద్దల ఎదుట
అతని దగ్గరికి వెళ్లి, అతని కాలికి ఉన్న చెప్పు
తీసి,[a] అతని ముఖం మీద ఉమ్మివేసి, ‘తన
సహోదరుని వంశాన్ని నిలబెట్టని వ్యక్తికి ఇలా
చేయాలి’ అని అనాలి. **10** ఆ తర్వాత ఇశ్రా
యేలులో అతని వంశం,* ‘చెప్పు ఊడదీయబడిన
వాడి వంశం’ అని పిలవబడుతుంది.

**11** “ఇద్దరు వ్యక్తులు పోట్లాడుకుంటు
న్నప్పుడు, వాళ్లలో ఒకతని భార్య తన భర్తను
కొడుతున్న వ్యక్తి నుండి తన భర్తను కాపాడుకోవ
డానికి చెయ్యి చాపి ఆ వ్యక్తి మర్మాంగాల్ని పట్టు
కుంటే, **12** ఆమె చేతిని నరికేయాలి. నువ్వు*
ఆమె మీద జాలిపడకూడదు.

**13** “నీ సంచిలో రెండు రకాల తూకం
రాళ్లను అంటే పెద్దది ఒకటి, చిన్నది ఒకటి
ఉంచుకోకూడదు.[b] **14** నీ ఇంట్లో రెండు రకాల
కొలత పాత్రల్ని,* అంటే పెద్దది ఒకటి, చిన్నది
ఒకటి ఉంచుకోకూడదు.[c] **15** నువ్వు ఖచ్చిత
మైన, న్యాయమైన తూకంరాళ్లను; ఖచ్చిత
మైన, న్యాయమైన కొలతల్ని నీ దగ్గర ఉంచు
కోవాలి. అప్పుడే నీ దేవుడైన యెహోవా నీకు
ఇస్తున్న దేశంలో నువ్వు చాలాకాలం బ్రతుకు
తావు.[d] **16** ఇలాంటి విషయాల్లో అన్యా
యంగా నడుచుకునే ప్రతీ వ్యక్తిని నీ దేవుడైన
యెహోవా అసహ్యించుకుంటాడు.[e]

**17** “మీరు ఐగుప్తు నుండి బయటికి వస్తు
న్నప్పుడు దారిలో అమాలేకు నీకు ఏమి
చేశాడో గుర్తుచేసుకో.[f] **18** త్రోవలో అతను
నీకు ఎదురుపడి, నువ్వు అలసిపోయి నీరసంగా
ఉన్నప్పుడు, వెనక నడుస్తున్న వాళ్లందరి మీద
దాడి చేశాడు. అతను దేవునికి భయపడలేదు.
**19** నువ్వు స్వాధీనం చేసుకోవడానికి నీ దేవు
డైన యెహోవా నీకు స్వాస్థ్యంగా ఇస్తున్న దేశంలో

**25:5** *పదకోశంలో “మరిది ధర్మం” చూడండి.

**25:10** *లేదా “అతని ఇంటి పేరు.” అక్ష., “అతని పేరు.” **25:12** *అక్ష., “నీ కన్ను.” **25:14** *లేదా “రెండు రకాల ఈఫా కొలతల్ని.” అనుబంధం B14 చూడండి.

**25వ అధ్యా.**
a ద్వితీ 16:18; ద్వితీ 17:8, 9; ద్వితీ 19:16, 17
b నిర్గ 23:6; 2ది 19:6; సామె 17:15; సామె 31:9
c సామె 10:13; సామె 20:30; సామె 26:3; లూకా 12:48; హెబ్రీ 2:2
d 2కొ 11:24
e సామె 12:10; 1కొ 9:9; 1తి 5:18
f ఆది 38:7, 8; రూతు 4:5; మార్కు 12:19
g సం 27:1, 4
h ఆది 38:9; రూతు 4:10, 17

**2వ వరుస**
a రూతు 4:7
b సామె 11:1; సామె 20:10; మీకా 6:11
c లేవీ 19:36
d ద్వితీ 4:40
e లేవీ 19:35
f నిర్గ 17:8; సం 24:20

నీ చుట్టుపక్కల ఉన్న నీ శత్రువులందరి నుండి
నీ దేవుడైన యెహోవా నీకు విశ్రాంతిని ఇచ్చి
నప్పుడు,[a] అమాలేకు పేరు ఆకాశం కింద విన
బడకుండా తుడిచిపెట్టేయాలి.[b] నువ్వు ఈ విష
యాన్ని మర్చిపోకూడదు.

**26** “చివరికి నువ్వు నీ దేవుడైన యెహోవా
నీకు స్వాస్థ్యంగా ఇస్తున్న దేశంలోకి
ప్రవేశించి, దాన్ని స్వాధీనం చేసుకొని, అందులో
నివసిస్తున్నప్పుడు, **2** నీ దేవుడైన యెహోవా
నీకు ఇస్తున్న దేశంలో నీ భూమిలో పండిన పంట
అంతట్లో నుండి ప్రథమఫలాలు కొన్ని తీసుకొని,
ఒక గంపలో పెట్టుకొని, నీ దేవుడైన యెహోవా
తన పేరును మహిమపర్చడానికి ఎంచుకున్న
చోటుకు వెళ్లాలి.[c] **3** నువ్వు, ఆ సమయంలో
సేవచేస్తున్న యాజకుని దగ్గరికి వెళ్లి, అతనితో
ఇలా అనాలి: ‘మాకు ఇస్తానని యెహోవా మా
పూర్వీకులకు ప్రమాణం చేసిన దేశంలోకి[d] నేను
వచ్చానని నీ దేవుడైన యెహోవా ముందు ఈ
రోజు నేను ప్రకటిస్తున్నాను.’

**4** “అప్పుడు యాజకుడు నీ చేతిలో నుండి
ఆ గంపను తీసుకొని, నీ దేవుడైన యెహోవా
బలిపీఠం ముందు దాన్ని పెడతాడు. **5** తర్వాత
నువ్వు నీ దేవుడైన యెహోవా ముందు ఇలా ప్రక
టించాలి: ‘మా పూర్వీకుడు ఒక చోటి నుండి మరో
చోటికి సంచరించే* అరామీయుడు.[e] అతను
ఐగుప్తుకు వెళ్లి[f] అక్కడ పరదేశిగా నివసించాడు,
అప్పుడు అతని కుటుంబంలో కొద్దిమందే ఉండే
వాళ్లు.[g] కానీ అక్కడ అతను ఎంతోమంది ఉన్న
బలమైన గొప్ప జనం అయ్యాడు.[h] **6** ఐగుప్తీ
యులు మమ్మల్ని హింసించి, అణగదొక్కి, మాతో
వెట్టిచాకిరి చేయించారు.[i] **7** కాబట్టి మేము
మా పూర్వీకుల దేవుడైన యెహోవాకు మొర
పెట్టుకున్నాం, అప్పుడు యెహోవా మా మొర విని,
మేము పడుతున్న బాధల్ని, కష్టాల్ని చూశాడు,
వాళ్లు మమ్మల్ని ఎంతగా అణచివేస్తున్నారో
గమనించాడు.[j] **8** చివరికి యెహోవా భీకర
కార్యాలు, సూచనలు, అద్భుతాలు చేసి బలమైన
చేతితో, చాచిన బాహువుతో మమ్మల్ని ఐగుప్తు
నుండి బయటికి రప్పించాడు.[k] **9** తర్వాత
ఆయన మమ్మల్ని ఇక్కడికి తీసుకొచ్చి, పాలు
తేనెలు ప్రవహించే ఈ దేశాన్ని మాకు ఇచ్చాడు.[a]
**10** ఇప్పుడు నేను, యెహోవా నాకు ఇచ్చిన
భూమిలో పండిన పంటలోని ప్రథమఫలాల్ని
తీసుకొచ్చాను.’[b]

“నువ్వు వాటిని నీ దేవుడైన యెహోవా ముందు
పెట్టి, నీ దేవుడైన యెహోవా ముందు వంగి
నమస్కారం చేయాలి. **11** తర్వాత నువ్వు నీ
దేవుడైన యెహోవా నీకు, నీ ఇంటివాళ్లకు ఇచ్చిన
మంచివాటన్నిటిని బట్టి సంతోషించాలి; నువ్వే
కాదు, నీ మధ్య నివసించే లేవీయులు, పర
దేశులు కూడా సంతోషించాలి.[c]

**12** “మూడో సంవత్సరంలో, అంటే పదో
వంతు* ఇవ్వాల్సిన సంవత్సరంలో నువ్వు నీ పంట
అంతట్లో పదోవంతును సమకూర్చిన తర్వాత,[d]
నువ్వు దాన్ని లేవీయులకు, పరదేశులకు, తండ్రి
లేని పిల్లలకు,# విధవరాళ్లకు ఇవ్వాలి. నీ నగ
రాల లోపల వాళ్లు కడుపునిండా తింటారు.[e]
**13** తర్వాత నువ్వు నీ దేవుడైన యెహోవా
ముందు ఇలా అనాలి: ‘నువ్వు నాకు ఆజ్ఞాపించి
నట్టే నేను నా ఇంట్లో నుండి పవిత్రమైన భాగాన్ని
తీసేసి లేవీయులకు, పరదేశులకు, తండ్రిలేని
పిల్లలకు, విధవరాళ్లకు ఇచ్చాను.[f] నేను నీ
ఆజ్ఞల్ని మీరలేదు, వాటిని నిర్లక్ష్యం చేయలేదు.
**14** దుఃఖంలో ఉన్నప్పుడు నేను దానిలో నుండి
ఏమీ తినలేదు, అపవిత్రంగా ఉన్నప్పుడు
దానిలో నుండి ఏదీ తీసేయలేదు, చనిపోయిన
వాళ్ల కోసం దానిలో నుండి ఏదీ ఇవ్వలేదు.
నేను నా దేవుడైన యెహోవా స్వరానికి లోబడి,
నువ్వు నాకు ఆజ్ఞాపించిన వాటన్నిటినీ చేశాను.
**15** ఇప్పుడు నువ్వు నీ పవిత్ర నివాసమైన పర
లోకం నుండి కిందికి చూసి నీ ప్రజలైన ఇశ్రా
యేలీయుల్ని, అలాగే నువ్వు మా పూర్వీకులకు
ప్రమాణం చేసినట్టే[g] మాకు ఇచ్చిన ఈ పాలుతే
నెలు ప్రవహించే దేశాన్ని[h] దీవించు.’[i]

**16** “ఈ నియమాల్ని, న్యాయనిర్ణయాల్ని
పాటించమని నేడు నీ దేవుడైన యెహోవా నీకు
ఆజ్ఞాపిస్తున్నాడు. నువ్వు నీ నిండు హృద
యంతో, నీ నిండు ప్రాణంతో* వాటిని పాటిస్తూ,

**25వ అధ్యా.**
a యెహో 22:4
b నిర్గ 17:14; 1స 14:47, 48; 1స 15:1-3; 1ది 4:42, 43

**26వ అధ్యా.**
c నిర్గ 23:19; లేవీ 23:10; సం 18:8, 12; 2ది 6:6; 2ది 31:5; సామె 3:9
d ఆది 17:1, 8; ఆది 26:3
e ఆది 28:5; హోషే 12:12
f ఆది 46:3; అపో 7:15
g ఆది 46:27
h నిర్గ 1:7; ద్వితీ 10:22; కీర్త 105:24
i నిర్గ 1:11
j నిర్గ 3:9; నిర్గ 4:31; అపో 7:34
k నిర్గ 6:6; నిర్గ 7:3; ద్వితీ 4:33, 34

**2వ వరుస**
a నిర్గ 3:8; ద్వితీ 8:7, 8; యెహె 20:6
b ద్వితీ 26:2
c ద్వితీ 12:7; ద్వితీ 16:14
d ద్వితీ 12:5, 6; ద్వితీ 14:22
e ద్వితీ 14:28, 29; సామె 14:21; 1యో 3:17
f యాకో 1:27
g ఆది 15:18; ఆది 26:3
h ద్వితీ 8:7, 8
i నిర్గ 23:25

**26:5** *లేదా “నశించిపోయే స్థితిలో ఉన్న” అయ్యుంటుంది.

**26:12** *లేదా “దశమభాగం.” #లేదా “అనాథలకు.” **26:16** *పదకోశం చూడండి.

వాటి ప్రకారం జీవించాలి.[a] 17 నువ్వు ఆయన
మార్గాల్లో నడుస్తూ, ఆయన నియమాల్ని,[b]
ఆజ్ఞల్ని,[c] న్యాయనిర్ణయాల్ని[d] పాటిస్తూ, ఆయన
మాట వింటూ ఉండగా నీకు దేవుణ్ణి అవుతా
నని యెహోవా నేడు నీకు మాటిచ్చాడు.
18 అలాగే, ఆయన నీకు వాగ్దానం చేసినట్టే
మీరు ఆయన ప్రజలు, ఆయన ప్రత్యేకమైన
సొత్తు* అవుతామని,[e] ఆయన ఆజ్ఞలన్నిటినీ
పాటిస్తామని నేడు నువ్వు యెహోవాకు మాటి
చ్చావు. 19 మీరు మీ దేవుడైన యెహోవా
దృష్టికి పవిత్రమైన ప్రజలుగా ఉంటుండగా, తాను
వాగ్దానం చేసినట్టే మీకు కీర్తిప్రతిష్ఠల్ని, ఘన
తను ఇస్తూ, తాను సృష్టించిన ఇతర జనాలన్నిటి
కన్నా మిమ్మల్ని ఎక్కువగా హెచ్చిస్తానని[f] ఆయన
అన్నాడు.”[g]

**27** తర్వాత మోషే ఇశ్రాయేలు పెద్ద
లతో కలిసి ప్రజలకు ఇలా ఆజ్ఞాపిం
చాడు: “నేడు నేను మీకు ఇస్తున్న ప్రతీ
ఆజ్ఞను పాటించండి. 2 మీ దేవుడైన యెహోవా
మీకు ఇస్తున్న దేశంలోకి ప్రవేశించడానికి మీరు
యొర్దాను నది దాటే రోజున, పెద్దపెద్ద రాళ్లను
నిలబెట్టి వాటికి సున్నం వేయండి.[h] 3 మీరు
ఆ నది దాటిన తర్వాత ఈ ధర్మశాస్త్రంలోని
మాటలన్నిటినీ వాటిమీద రాయండి. అప్పుడే
మీరు మీ పూర్వీకుల దేవుడైన యెహోవా మీకు
ప్రమాణం చేసినట్టు, మీ దేవుడైన యెహోవా
మీకు ఇస్తున్న పాలుతేనెలు ప్రవహించే దేశంలోకి
ప్రవేశించగలుగుతారు.[i] 4 మీరు యొర్దాను
నది దాటిన తర్వాత, ఈ రోజు నేను మీకు
ఆజ్ఞాపిస్తున్నట్టు, ఆ రాళ్లను ఏబాలు పర్వతం[j]
మీద నిలబెట్టి, వాటికి సున్నం వేయాలి.
5 అంతేకాదు అక్కడ మీరు మీ దేవుడైన
యెహోవాకు రాళ్లతో బలిపీఠం కట్టాలి. ఆ రాళ్ల
మీద ఇనుప పనిముట్టు పడకూడదు.[k] 6 నీ
దేవుడైన యెహోవా బలిపీఠాన్ని నువ్వు చెక్కబ
డని రాళ్లతో కట్టాలి, దానిమీద నీ దేవు
డైన యెహోవాకు దహనబలులు అర్పించాలి.
7 నువ్వు సమాధాన బలులు[l] అర్పించి వాటిని
అక్కడే తినాలి,[m] నీ దేవుడైన యెహోవా ముందు
నువ్వు సంతోషించాలి.[n] 8 ఈ ధర్మశాస్త్రం
లోని మాటలన్నిటినీ ఆ రాళ్లమీద స్పష్టంగా
రాయాలి.”[a]

9 తర్వాత మోషే, అలాగే లేవీయులైన యాజ
కులు ఇశ్రాయేలు ప్రజలందరితో ఇలా అన్నారు:
“ఇశ్రాయేలు ప్రజలారా, నిశ్శబ్దంగా ఉండి ఈ
మాటలు వినండి. ఈరోజు మీరు మీ దేవుడైన
యెహోవా ప్రజలు అయ్యారు.[b] 10 మీరు మీ
దేవుడైన యెహోవా మాట* వినాలి, నేడు నేను
మీకు ఆజ్ఞాపిస్తున్న ఆయన ఆజ్ఞల్ని, ఆయన
నియమాల్ని పాటించాలి.”[c]

11 ఆ రోజు మోషే ప్రజలందరికీ ఇలా ఆజ్ఞా
పించాడు: 12 “మీరు యొర్దాను నది దాటి
నప్పుడు, ప్రజల్ని దీవించడానికి ఈ గోత్రాల
వాళ్లు గెరిజీము పర్వతం[d] మీద నిలబడ
తారు: షిమ్యోను, లేవి, యూదా, ఇశ్శాఖారు,
యోసేపు, బెన్యామీను. 13 శాపాన్ని ప్రకటిం
చడానికి ఈ గోత్రాల వాళ్లు ఏబాలు పర్వతం
మీద నిలబడతారు:[e] రూబేను, గాదు, ఆషేరు,
జెబూలూను, దాను, నఫ్తాలి. 14 అప్పుడు
లేవీయులు ఇశ్రాయేలు ప్రజలందరితో బిగ్గరగా
ఇలా అంటారు:

15 “ ‘చెక్కిన విగ్రహాన్ని గానీ,[f] పోత* విగ్ర
హాన్ని గానీ[g] తయారుచేసి, దాన్ని దాచిపెట్టిన
వాడు శాపగ్రస్తుడు; అది చేతిపనులు# చేసే వ్యక్తి
తన చేతులతో మలిచినది; అది యెహోవాకు
అసహ్యం.’[h] (అప్పుడు ప్రజలంతా ‘ఆమేన్!’△
అనాలి.)

16 “ ‘అమ్మను గానీ, నాన్నను గానీ నీచంగా
చూసేవాడు శాపగ్రస్తుడు.’[i] (అప్పుడు ప్రజలంతా
‘ఆమేన్!’ అనాలి.)

17 “ ‘తన పొరుగువాడి సరిహద్దు రాయిని
జరిపేవాడు శాపగ్రస్తుడు.’[j] (అప్పుడు ప్రజలంతా
‘ఆమేన్!’ అనాలి.)

18 “ ‘గుడ్డివాణ్ణి దారితప్పేలా చేసేవాడు
శాపగ్రస్తుడు.’[k] (అప్పుడు ప్రజలంతా ‘ఆమేన్!’
అనాలి.)

19 “ ‘పరదేశులకు గానీ, తండ్రిలేని పిల్ల

**26వ అధ్యా.**
a ద్వితీ 6:6, ద్వితీ 11:1, కీర్త 119:34, 1యో 5:3
b లేవీ 26:46
c ప్రస 12:13
d లేవీ 19:37
e ద్వితీ 14:2, ద్వితీ 29:10-13
f ద్వితీ 4:8
g ద్వితీ 7:6, ద్వితీ 28:1, 9

**27వ అధ్యా.**
h యెహో 8:30-32
i సం 13:26, 27
j ద్వితీ 11:29
k నిర్గ 20:25
l లేవీ 3:1
m లేవీ 7:15
n ద్వితీ 12:7

**2వ వరుస**
a నిర్గ 24:12
b నిర్గ 19:5, ద్వితీ 26:18
c 1రా 2:3, మత్త 19:17, 1యో 5:3
d ద్వితీ 11:29
e యెహో 8:33
f యెష 44:9
g లేవీ 19:4
h ద్వితీ 7:25
i ద్వితీ 21:18-21, సామె 20:20, సామె 30:17, మత్త 15:4
j ద్వితీ 19:14, సామె 23:10
k లేవీ 19:14

26:18 *లేదా “విలువైన సంపద.”

27:10 *అక్ష., “స్వరం.” 27:15 *లేదా “లోహపు.” #లేదా “చెక్క పని, లోహం పని.” △లేదా “అలాగే జరగాలి!”

లకు* గానీ, విధవరాళ్లకు గానీ న్యాయం తప్పి
తీర్పు తీర్చేవాడు శాపగ్రస్తుడు.’[a] (అప్పుడు ప్రజ
లంతా ‘ఆమేన్‌!’ అనాలి.)

**20** “‘తన తండ్రి భార్యతో పడుకునేవాడు
శాపగ్రస్తుడు, ఎందుకంటే అతను తన తండ్రిని
అవమానపర్చాడు.’*[b] (అప్పుడు ప్రజలంతా
‘ఆమేన్‌!’ అనాలి.)

**21** “‘ఏ జంతువుతోనైనా పడుకునేవాడు
శాపగ్రస్తుడు.’[c] (అప్పుడు ప్రజలంతా ‘ఆమేన్‌!’
అనాలి.)

**22** “‘తన సహోదరితో అంటే తన తండ్రి
కూతురితో గానీ, తల్లి కూతురితో గానీ పడు
కునేవాడు శాపగ్రస్తుడు.’[d] (అప్పుడు ప్రజలంతా
‘ఆమేన్‌!’ అనాలి.)

**23** “‘తన అత్తతో పడుకునేవాడు
శాపగ్రస్తుడు.’[e] (అప్పుడు ప్రజలంతా ‘ఆమేన్‌!’
అనాలి.)

**24** “‘మాటువేసి తన పొరుగువాణ్ణి చంపే
వాడు శాపగ్రస్తుడు.’[f] (అప్పుడు ప్రజలంతా
‘ఆమేన్‌!’ అనాలి.)

**25** “‘నిర్దోషిని చంపడానికి లంచం తీసుకు
నేవాడు శాపగ్రస్తుడు.’[g] (అప్పుడు ప్రజలంతా
‘ఆమేన్‌!’ అనాలి.)

**26** “‘ఈ ధర్మశాస్త్రంలోని మాటల్ని
పాటించనివాడు, వీటిని సమర్థించనివాడు
శాపగ్రస్తుడు.’[h] (అప్పుడు ప్రజలంతా ‘ఆమేన్‌!’
అనాలి.)

**28** “ఈ రోజు నేను నీకు ఇస్తున్న ఆజ్ఞ
లన్నిటినీ నువ్వు జాగ్రత్తగా పాటిం
చడం ద్వారా నీ దేవుడైన యెహోవా స్వరాన్ని
తప్పకుండా వింటే, నీ దేవుడైన యెహోవా నిన్ను
ఖచ్చితంగా భూమ్మీద ఉన్న ఇతర జనాలన్నిటి
కన్నా చాలా ఉన్నత స్థానంలో ఉంచుతాడు.[i]
**2** నువ్వు నీ దేవుడైన యెహోవా స్వరాన్ని
వింటూ ఉంటావు కాబట్టి ఈ దీవెనలన్నీ నీ మీద
సమృద్ధిగా కుమ్మరించబడతాయి:[j]

**3** “నువ్వు నగరంలో దీవెనలు పొందుతావు,
పొలంలో దీవెనలు పొందుతావు.

27:19 *లేదా “అనాథలకు.” 27:20 *లేదా “తన తండ్రి వస్త్రాన్ని తీశాడు.”

**27వ అధ్యా.**
a ద్వితీ 10:17, 18; మీకా 3:11; మలా 3:5; యాకో 1:27
b 1కొ 5:1
c నిర్గ 22:19; లేవీ 18:23
d లేవీ 20:17
e లేవీ 18:17; లేవీ 20:14
f నిర్గ 21:12; సం 35:31
g మత్త 27:3, 4
h ద్వితీ 28:15; గల 3:10

**28వ అధ్యా.**
i ద్వితీ 26:18, 19
j లేవీ 26:3, 4; సామె 10:22

**2వ వరుస**
a లేవీ 26:9; కీర్త 127:3; కీర్త 128:3
b ద్వితీ 26:2
c నిర్గ 23:25
d ద్వితీ 32:30; యెహో 10:11
e 2ది 14:13
f లేవీ 26:10; సామె 3:9, 10; మలా 3:10
g నిర్గ 19:6
h ద్వితీ 7:6
i యెష 43:10; దాని 9:19; అపొ 15:17
j సం 22:3; యెహో 5:1
k కీర్త 65:9
l లేవీ 26:4
m 1రా 4:21

**4** “నీ పిల్లలు* దీవెనలు పొందుతారు;[a] నీ
భూమి పంట, నీ పశువుల సంతానం అంటే
నీ దూడలు, నీ గొర్రెపిల్లలు దీవెనలు
పొందుతాయి.

**5** “నీ గంప,[b] పిండి పిసికే నీ గిన్నె దీవెనలు
పొందుతాయి.[c]

**6** “నీ పనులన్నిట్లో* నువ్వు దీవెనలు
పొందుతావు.

**7** “నీ మీద దాడి చేసే నీ శత్రువులు నీ ముందు
ఓడిపోయేలా యెహోవా చేస్తాడు.[d] వాళ్లు ఒక్క
వైపు నుండి నీ మీద దాడి చేస్తారు, కానీ
ఏడు వైపుల్లో నీ ముందు నుండి పారిపో
తారు.[e] **8** యెహోవా నీ కోసం నీ గోదాముల
మీదికి, నువ్వు చేసే ప్రతీ పని మీదికి దీవెన
వచ్చేలా ఆజ్ఞాపిస్తాడు;[f] నీ దేవుడైన యెహోవా
నీకు ఇస్తున్న దేశంలో ఆయన నిన్ను ఖచ్చి
తంగా దీవిస్తాడు. **9** నువ్వు నీ దేవుడైన
యెహోవా ఆజ్ఞల్ని పాటిస్తూ, ఆయన మార్గాల్లో
నడుస్తూ ఉంటావు కాబట్టి యెహోవా నీకు
ప్రమాణం చేసినట్టే[g] ఆయన నిన్ను తన కోసం
పవిత్రమైన జనంగా స్థాపిస్తాడు.[h] **10** నువ్వు
యెహోవా పేరుతో పిలవబడే జనమని[i] తెలుసు
కొని భూమ్మీదున్న జనాలన్నీ నీకు భయప
డతాయి.[j]

**11** “యెహోవా నీకు ఇస్తానని నీ పూర్వీకు
లకు ప్రమాణం చేసిన దేశంలో యెహోవా నీకు
చాలామంది పిల్లల్ని, ఎన్నో పశువుల్ని, ఫలవం
తమైన భూమిని ఇచ్చి సమృద్ధి కలగజేస్తాడు.[k]
**12** యెహోవా తన మంచి నిధిని అంటే ఆకా
శాన్ని తెరిచి నీ దేశం మీద సకాలంలో వర్షాన్ని
కురిపిస్తాడు,[l] నీ పనులన్నిటినీ దీవిస్తాడు.
నువ్వు అనేక జనాలకు అప్పు ఇస్తావు, కానీ నీకు
మాత్రం అప్పు తీసుకోవాల్సిన అవసరం రాదు.
**13** నువ్వు పాటించడానికి, వాటి ప్రకారం జీవిం
చడానికి ఈ రోజు నేను నీకు ఇస్తున్న నీ దేవు
డైన యెహోవా ఆజ్ఞలన్నిటికీ నువ్వు లోబడుతూ
ఉంటే యెహోవా నిన్ను తలగా చేస్తాడు కానీ
తోకగా కాదు; నువ్వు పైన ఉంటావు[m] కానీ కింద
కాదు. **14** ఈ రోజు నేను మీకు ఆజ్ఞాపిస్తున్న

28:4 *అక్ష., “గర్భఫలం.” 28:6 *లేదా “రాకపోకలన్నిట్లో.”

ఈ మాటలన్నిటి నుండి నువ్వు కుడికి గానీ ఎడ
మకు గానీ తిరిగి,[a] వేరే దేవుళ్లను అనుసరించి
వాటిని పూజించకూడదు.
**15** “ఈ రోజు నేను నీకు ఇస్తున్న ఆజ్ఞలన్ని
టినీ, శాసనాలన్నిటినీ నువ్వు జాగ్రత్తగా పాటిం
చకుండా, నీ దేవుడైన యెహోవా స్వరాన్ని విన
కుండా ఉంటే ఈ శాపాలన్నీ నీ మీదికి వస్తాయి,
నువ్వు వాటిని తప్పించుకోలేవు:[b]
**16** “నువ్వు నగరంలో శపించబడతావు,
పొలంలో శపించబడతావు.[c]
**17** “నీ గంప, పిండి పిసికే నీ గిన్నె శపించ
బడతాయి.[d]
**18** “నీ పిల్లలు* శపించబడతారు;[e] నీ భూమి
పంట, నీ దూడలు, నీ గొర్రెపిల్లలు శపించ
బడతాయి.[f]
**19** “నీ పనులన్నిట్లో* నువ్వు శపించబ
డతావు.
**20** “నువ్వు చేసిన చెడ్డపనుల వల్ల, నన్ను
విడిచిపెట్టినందువల్ల నువ్వు సమూలంగా నాశ
నమయ్యే వరకు, త్వరగా తుడిచిపెట్టుకుపోయే
వరకు నీ ప్రతీ పనిలో యెహోవా నీ మీదికి
శాపాన్ని, అయోమయాన్ని, శిక్షను పంపిస్తాడు.[g]
**21** నువ్వు స్వాధీనం చేసుకోబోయే దేశంలో
నిన్ను తుడిచిపెట్టే వరకు రోగం నీకు అంటు
కొని ఉండేలా యెహోవా నిన్ను మొత్తుతాడు.[h]
**22** యెహోవా నిన్ను క్షయతో, ఒళ్లు కాలిపోయే
జ్వరంతో,[i] మంటతో, జ్వరం వేడితో, ఖడ్గంతో,[j]
మంట పుట్టించే తెగులుతో, మొక్కల తెగులుతో*[k]
మొత్తుతాడు; నువ్వు తుడిచిపెట్టుకుపోయే వరకు
అవి నిన్ను వెంటాడతాయి. **23** నీ ఆకాశం
ఇనుములా, నీ భూమి రాగిలా మారతాయి.[l]
**24** యెహోవా నీ దేశం మీద కురిసే వర్షాన్ని ఇసు
కలా, ధూళిలా మార్చేస్తాడు. నువ్వు సమూలంగా
నాశనమయ్యే వరకు అవి ఆకాశం నుండి
కురుస్తాయి. **25** నువ్వు నీ శత్రువుల ముందు
ఓడిపోయేలా యెహోవా చేస్తాడు.[m] నువ్వు ఒక్క
వైపు నుండి వాళ్ల మీద దాడి చేస్తావు, కానీ
ఏడు వైపుల్లో వాళ్ల ముందు నుండి పారిపోతావు;
నీ పరిస్థితి చూసి భూమ్మీద ఉన్న రాజ్యాలన్నీ
జడుసుకుంటాయి.[a] **26** నీ కళేబరాలు ఆకా
శంలో ఎగిరే ప్రతీ పక్షికి, నేలమీద తిరిగే ప్రతీ
జంతువుకు ఆహారమౌతాయి, వాటిని అదిలించి
వెళ్లగొట్టేవాళ్లు ఎవ్వరూ ఉండరు.[b]
**27** “ఐగుప్తులో ఉండేలాంటి పొక్కులతో, అర్శ
మొలలతో, గజ్జితో, తామరతో యెహోవా
నిన్ను మొత్తుతాడు, వాటిని నువ్వు నయం
చేసుకోలేవు. **28** యెహోవా నిన్ను పిచ్చితో,
గుడ్డితనంతో[c] అయోమయంతో* మొత్తుతాడు.
**29** గుడ్డివాడు చీకట్లో తడవులాడినట్టు, నువ్వు
మిట్టమధ్యాహ్నం తడవులాడతావు,[d] నువ్వు
చేసే ఏ పనిలోనూ విజయం సాధించవు;
ఇతరులు నిన్ను ఎప్పుడూ దగా చేస్తూ, దోచు
కుంటూ ఉంటారు, నిన్ను కాపాడేవాళ్లు ఎవ్వరూ
ఉండరు.[e] **30** నీకు ఒక స్త్రీతో పెళ్లి నిశ్చయ
మౌతుంది కానీ వేరే వ్యక్తి ఆమెను చెరుపుతాడు.
నువ్వు ఇల్లు కడతావు కానీ అందులో నివసిం
చవు,[f] ద్రాక్షతోట నాటుతావు కానీ దాని పండ్లు
తినవు.[g] **31** నీ ఎద్దు నీ కళ్ల ముందే వధించబ
డుతుంది, కానీ దాని మాంసంలో కొంచెం
కూడా నువ్వు తినవు. నీ గాడిద నీ ముందే
దొంగిలించబడుతుంది, కానీ నువ్వు దాన్ని
తిరిగి తెచ్చుకోలేవు. నీ గొర్రెలు నీ శత్రువు
లకు ఇవ్వబడతాయి, కానీ వాటిని కాపాడే
వాళ్లు ఎవ్వరూ ఉండరు. **32** నువ్వు చూస్తుం
డగానే నీ కుమారుల్ని, కూతుళ్లను వేరే జనాలు
తీసుకెళ్లిపోతారు,[h] నువ్వు వాళ్ల కోసం ఎప్పుడూ
ఆత్రంగా ఎదురుచూస్తావు, కానీ నువ్వు ఏమీ
చేయలేవు. **33** నీకు తెలియని జనం నీ భూమి
పంటను, నీ కష్టార్జితాన్ని తినేస్తుంది;[i] ఇతరులు
నిన్ను ఎప్పుడూ దగా చేస్తూ, అణగదొక్కుతూ
ఉంటారు. **34** నీ కళ్లతో చూసేవాటిని బట్టి
నీకు పిచ్చెక్కుతుంది.
**35** “నీ మోకాళ్ల మీద, కాళ్ల మీద, అరికాలి
నుండి నడినెత్తి వరకు బాధాకరమైన, నయం
చేయలేని పొక్కులు వచ్చేలా చేసి యెహోవా
నిన్ను మొత్తుతాడు. **36** యెహోవా నిన్ను,
నువ్వు నియమించుకున్న రాజును నీకు
గానీ, నీ పూర్వీకులకు గానీ తెలియని దేశా

**28:18** *అక్ష., “గర్భఫలం.” **28:19** *లేదా “రాక పోకలన్నిట్లో.” **28:22** *అక్ష., “బూజుతో.”

**28:28** *లేదా “హృదయ దిగ్భ్రాంతితో.”

**28వ అధ్యా.**
a ద్వితీ 5:32; యెహో 1:7; యెష 30:21
b లేవీ 26:16, 17; దాని 9:11
c 1రా 17:1
d లేవీ 26:26
e విలా 2:11, 19; విలా 4:10
f లేవీ 26:20, 22
g యెహో 23:16
h లేవీ 26:25; యిర్మీ 24:10
i లేవీ 26:16
j లేవీ 26:33
k ఆమో 4:9
l లేవీ 26:19; ద్వితీ 11:17; 1రా 17:1
m లేవీ 26:14, 17; 1స 4:10

**2వ వరుస**
a యిర్మీ 29:18; లూకా 21:24
b యిర్మీ 7:33
c నిర్గ 4:11
d యెష 59:10
e న్యా 3:14; న్యా 6:1-5; నెహె 9:27
f యెష 5:9; విలా 5:2
g ఆమో 5:11; మీకా 6:15
h 2ది 29:9
i నెహె 9:37; యెష 1:7

నికి వెళ్లగొడతాడు.[a] నువ్వు అక్కడ చెక్కతో,
రాళ్లతో చేయబడిన వేరే దేవుళ్లను పూజిస్తావు.[b]
**37** యెహోవా నిన్ను ఏ జనాల మధ్యకైతే వెళ్లగొ
డతాడో ఆ జనాలన్నీ నీ పరిస్థితి చూసి జడుసు
కుంటాయి, నిన్ను ఈసడించుకుంటాయి,* అప
హాస్యం చేస్తాయి.[c]

**38** “నువ్వు నీ పొలంలో చాలా విత్తనాలు
విత్తుతావు కానీ కొంచెం పంటనే సమకూర్చు
కుంటావు,[d] ఎందుకంటే మిడతలు నీ పంటను
మింగేస్తాయి. **39** నువ్వు ద్రాక్షతోటలు నాటి
సేద్యం చేస్తావు కానీ వాటి ద్రాక్షారసం
తాగవు, ద్రాక్షపండ్లను సమకూర్చుకోవు,[e] ఎందు
కంటే పురుగులు వాటిని తినేస్తాయి. **40** నీ
ప్రాంతమంతట్లో ఒలీవ చెట్లు ఉంటాయి కానీ
కొంచెం ఒలీవ నూనెను కూడా నువ్వు రాసుకోవు,
ఎందుకంటే నీ ఒలీవ కాయలు రాలిపోతాయి.
**41** నువ్వు కుమారుల్ని, కూతుళ్లను కంటావు
కానీ వాళ్లు నీ వాళ్లుగా ఉండరు, ఎందుకంటే వాళ్లు
బందీలుగా తీసుకెళ్లబడతారు.[f] **42** నీ చెట్లన్ని
టినీ, నీ భూమి పంట అంతటినీ మిడతల*
దండ్లు తినేస్తాయి. **43** నీ మధ్య నివసిస్తున్న
పరదేశి నీ కన్నా ఉన్నతస్థాయికి వెళ్తూ ఉంటాడు,
నువ్వేమో అంతకంతకూ దిగజారుతూ ఉంటావు.
**44** అతను నీకు అప్పు ఇస్తాడు కానీ నువ్వు అత
నికి అప్పు ఇవ్వలేవు.[g] అతను తల అవుతాడు,
నువ్వు తోక అవుతావు.[h]

**45** “నువ్వు నీ దేవుడైన యెహోవా స్వరాన్ని
వినలేదు, ఆయన నీకు ఇచ్చిన ఆజ్ఞల్ని, శాస
నాల్ని పాటించలేదు కాబట్టి నువ్వు సమూలంగా
నాశనమయ్యే వరకు[i] ఈ శాపాలన్నీ[j] ఖచ్చి
తంగా నీ మీదికి వస్తాయి, నిన్ను వెంటాడి పట్టు
కుంటాయి.[k] **46** అవి నీ మీదికి, నీ సంతానం
మీదికి వస్తాయి; అవి ప్రతీ ఒక్కరికి శాశ్వ
తమైన సూచనగా, హెచ్చరికగా పనిచేస్తాయి.[l]
**47** ఎందుకంటే నీకు ప్రతీది సమృద్ధిగా
ఉన్నప్పుడు నువ్వు నీ దేవుడైన యెహోవాను
సంతోషంతో, హృదయానందంతో సేవించలేదు.[m]
**48** యెహోవా నీ శత్రువుల్ని నీ మీదికి
పంపిస్తాడు; నువ్వు ఆకలిదప్పులతో[n] వాళ్లకు సేవ
చేస్తావు,[a] నీకు సరైన బట్టలు ఉండవు, ప్రతీది నీకు
లోటుగా ఉంటుంది. నువ్వు సమూలంగా నాశన
మయ్యే వరకు ఆయన నీ మెడ మీద ఇనుప కాడి
పెడతాడు.

**49** “యెహోవా సుదూరాన ఉన్న అంటే
భూమి అంచున ఉన్న ఒక జనాన్ని నీ మీదికి
రప్పిస్తాడు.[b] ఆ జనం గద్దలా దూసుకొచ్చి నిన్ను
పట్టుకుంటుంది,[c] వాళ్ల భాష నీకు అర్థంకాదు;[d]
**50** వాళ్లు చూడడానికి చాలా క్రూరంగా
ఉంటారు; వాళ్లు వృద్ధుల మీద గానీ, పిల్లల మీద
గానీ దయ చూపించరు.[e] **51** నువ్వు సమూ
లంగా నాశనమయ్యే వరకు వాళ్లు నీ పశువుల
పిల్లల్ని, నీ భూమి పంటను తినేస్తారు. వాళ్లు
నిన్ను నాశనం చేసేవరకు ధాన్యాన్ని గానీ, కొత్త
ద్రాక్షారసాన్ని గానీ, నూనెను గానీ, పశు
వుల పిల్లల్ని గానీ, గొర్రెల-మేకల పిల్లల్ని
గానీ నీకు మిగల్చరు.[f] **52** వాళ్లు నిన్ను ముట్ట
డించి, నువ్వు నమ్ముకున్న నీ ఎత్తైన ప్రాకారాలు
కూలిపోయేవరకు నీ దేశంలోని నగరాలన్నిటి
లోపల నిన్ను బంధిస్తారు. అవును, వాళ్లు ఖచ్చి
తంగా నిన్ను ముట్టడించి, నీ దేవుడైన యెహోవా
నీకు ఇచ్చిన నీ దేశంలోని నగరాలన్నిటి లోపల
నిన్ను బంధిస్తారు.[g] **53** అప్పుడు నువ్వు నీ
సొంత పిల్లల్ని,* అంటే నీ దేవుడైన యెహోవా
నీకు అనుగ్రహించిన నీ కుమారుల, కూతుళ్ల
మాంసాన్ని తినాల్సి వస్తుంది.[h] ఎందుకంటే వాళ్లు
నిన్ను ముట్టడించినప్పుడు పరిస్థితి అంత
ఘోరంగా ఉంటుంది, నీ శత్రువు పెట్టే బాధలు
భయంకరంగా ఉంటాయి.

**54** “నీ మధ్య ఉన్న అత్యంత మృదుస్వభావి,
సున్నిత మనస్కుడు కూడా తన సహోదరుడి
మీద గానీ, తన ప్రియమైన భార్య మీద గానీ,
మిగిలివున్న తన కుమారుల మీద గానీ జాలి
చూపించడు. **55** అతను తింటున్న తన కుమా
రుల మాంసంలో కొంచెం కూడా వాళ్లతో పంచు
కోడు. ఎందుకంటే, శత్రువు ముట్టడించినప్పుడు
ఉండే ఘోరమైన పరిస్థితుల వల్ల, నీ నగ
రాల మీదికి శత్రువు తెచ్చే కష్టాల వల్ల అతని
దగ్గర ఇంకేమీ ఉండదు.[i] **56** నీ మధ్య, చాలా

**28:37** *లేదా “నీమీద సామెత చెప్పుకుంటాయి.”
**28:42** *లేదా “రెక్కల ధ్వని చేసే పురుగుల.”
**28:53** *అక్ష., “గర్భఫలాన్ని.”

**28వ అధ్యా.**
a 2రా 17:6; 2రా 25:7; 2ది 33:11; 2ది 36:5, 6
b యిర్మీ 16:13
c 1రా 9:8; 2ది 7:20; యిర్మీ 24:9; యిర్మీ 25:9
d యెష 5:10; హగ్గ 1:6
e జెఫ 1:13
f 2రా 24:14; యిర్మీ 52:15, 30
g సామె 22:7
h ఎజ్రా 9:7
i 2రా 17:20; యిర్మీ 24:10
j ద్వితీ 28:15; ద్వితీ 29:27
k ద్వితీ 11:26-28
l 1కొ 10:11
m ద్వితీ 12:7; నెహె 9:35
n యిర్మీ 44:27

**2వ వరుస**
a 2ది 12:8, 9; యిర్మీ 5:19
b యిర్మీ 6:22; హబ 1:6
c యిర్మీ 4:13; హోషే 8:1
d యిర్మీ 5:15
e 2ది 36:17; యెష 47:6; లూకా 19:44
f లేవీ 26:26; యిర్మీ 15:13
g 2రా 17:5; 2రా 25:1; లూకా 19:43
h 2రా 6:28; విలా 4:10; యెహె 5:10
i యిర్మీ 52:6

సుకుమారంగా పెరగడం వల్ల అరికాలు నేలమీద
పెట్టడానికి కూడా వెనకాడే మృదువైన, సున్నిత
మైన స్త్రీ[a] సైతం తన ప్రియమైన భర్త మీద
గానీ, కుమారుడి మీద గానీ, కూతురి మీద
గానీ జాలి చూపించదు. **57** ఆమె తాను కనే
కుమారుల మాంసాన్ని గానీ, చివరికి ప్రసవం
తర్వాత తన కాళ్ల మధ్య నుండి వచ్చే మావిని*
గానీ వాళ్లకు ఇవ్వాలనుకోదు; ఆమె రహస్యంగా
వాటిని తినేస్తుంది. ఎందుకంటే, శత్రువు ముట్ట
డించినప్పుడు పరిస్థితి అంత ఘోరంగా ఉంటుంది,
నీ నగరాల మీదికి శత్రువు తెచ్చే కష్టాలు అంత
భయంకరంగా ఉంటాయి.

**58** “ఈ గ్రంథంలో[b] రాయబడిన ఈ ధర్మ
శాస్త్రంలోని మాటలన్నిటినీ నువ్వు జాగ్రత్తగా
పాటించకపోతే, సంభ్రమాశ్చర్యాలు పుట్టించే
మహిమాన్వితమైన ఈ పేరుకు[c] అంటే నీ దేవు
డైన యెహోవా పేరుకు[d] నువ్వు భయపడక
పోతే, **59** చాలాకాలం పాటు పట్టి పీడించే
ఘోరమైన తెగుళ్లను, బాధాకరమైన రోగాల్ని
యెహోవా నీ మీదికి, నీ పిల్లల మీదికి రప్పిస్తాడు.[e]
**60** ఒకప్పుడు నువ్వు భయపడిన ఐగుప్తు
లోని రోగాలన్నిటినీ ఆయన నీ మీదికి తిరిగి
రప్పిస్తాడు, అవి నీకు అంటుకునే ఉంటాయి.
**61** అంతేకాదు, నువ్వు సమూలంగా నాశన
మయ్యే వరకు ఈ ధర్మశాస్త్ర గ్రంథంలో రాయబ
డని ప్రతీ రోగాన్ని, తెగులును కూడా యెహోవా నీ
మీదికి రప్పిస్తాడు. **62** మీరు మీ దేవుడైన
యెహోవా స్వరాన్ని వినలేదు కాబట్టి, మీ సంఖ్య
ఆకాశ నక్షత్రాలంత ఉన్నా,[f] అందులో చాలా కొద్ది
మందే మిగులుతారు.[g]

**63** “ఒకప్పుడు మిమ్మల్ని వర్ధిల్లజేయడానికి,
మీ సంఖ్య పెరిగేలా చేయడానికి యెహోవా ఎలా
గైతే చాలా సంతోషించాడో, అలాగే మిమ్మల్ని
నాశనం చేయడానికి, మిమ్మల్ని పూర్తిగా తుడి
చిపెట్టడానికి కూడా యెహోవా చాలా సంతో
షిస్తాడు; మీరు స్వాధీనం చేసుకోబోయే దేశంలో
నుండి మీరు పెరికేయబడతారు.

**64** “యెహోవా నిన్ను భూమి ఈ చివర నుండి
ఆ చివర వరకు అన్నిదేశాల్లోకి చెదరగొడతాడు;[h]
నువ్వు అక్కడ, నీకు గానీ నీ పూర్వీకులకు
గానీ తెలియని దేవుళ్లను అంటే చెక్కతో, రాళ్లతో
చేయబడిన దేవుళ్లను పూజించాల్సి వస్తుంది.[a]
**65** ఆ జనాల మధ్య నీకు నెమ్మది గానీ, నీ
అరికాలికి విశ్రాంతిచోటు గానీ ఉండదు.[b] బదు
లుగా, అక్కడ నీ హృదయం ఆందోళనతో నిండి
పోయేలా,[c] నీ కంటిచూపు మందగించేలా, నీకు
నిరాశ కలిగేలా యెహోవా చేస్తాడు.[d] **66** నీ
ప్రాణాలు గొప్ప అపాయంలో పడతాయి,
నువ్వు రాత్రింబగళ్లు భయంతో వణికిపోతావు;
నువ్వు ప్రాణాలతో ఉంటావన్న నమ్మకం కూడా
నీకు ఉండదు. **67** నువ్వు నీ హృదయంలో
ఉన్న విపరీతమైన భయం వల్ల, నీ కంటికి
కనిపించేవాటి వల్ల ఉదయమేమో ‘సాయం
కాలమైతే బాగుండు!’ అని, సాయంకాలమేమో
‘ఉదయమైతే బాగుండు!’ అని అనుకుంటావు.
**68** ‘నువ్వు మళ్లీ ఎన్నడూ దాన్ని చూడవు’ అని
నేను ఏ మార్గం గురించైతే చెప్పానో ఆ మార్గం
గుండా యెహోవా ఖచ్చితంగా నిన్ను ఓడలో
మళ్లీ ఐగుప్తుకు తీసుకొస్తాడు; అక్కడ మిమ్మల్ని
మీరు మీ శత్రువులకు దాసులుగా, దాసురాళ్లుగా
అమ్ముకోవాల్సి వస్తుంది, కానీ మిమ్మల్ని కొనే
వాళ్లు ఎవ్వరూ ఉండరు.”

**29** హోరేబు దగ్గర తాను ఇశ్రాయేలీ
యులతో చేసిన ఒప్పందం[e] కాకుండా,
మోయాబు దేశంలో ఇశ్రాయేలీయులతో ఈ
ఒప్పందం కూడా చేయమని యెహోవా మోషేకు
ఆజ్ఞాపించాడు. అందులోని మాటలు ఇవి.

**2** మోషే ఇశ్రాయేలీయులందర్నీ ఒకచోటికి
పిలిపించి వాళ్లతో ఇలా అన్నాడు: “ఐగుప్తు
దేశంలో మీ కళ్లముందు యెహోవా ఫరోకు, అతని
సేవకులందరికీ, అతని దేశమంతటికీ చేసిన
వాటన్నిటినీ మీరు చూశారు.[f] **3** అంటే, ఆ
గొప్ప తీర్పుల్ని,* ఆ గొప్ప సూచనల్ని, అద్భు
తాల్ని మీరు కళ్లారా చూశారు.[g] **4** అయితే
యెహోవా నేటివరకు మీకు అర్థంచేసుకోవడా
నికి హృదయాన్ని, చూడడానికి కళ్లను, విన
డానికి చెవులను ఇవ్వలేదు.[h] **5** ‘నేను 40
సంవత్సరాల పాటు మిమ్మల్ని ఎడారిలో నడిపిస్తు

**28వ అధ్యా.**
a విలా 4:5
b నిర్గ 24:7; ద్వితీ 31:26
c ద్వితీ 10:17; కీర్త 99:3
d నిర్గ 3:15; నిర్గ 6:3; నిర్గ 20:2; కీర్త 83:18; కీర్త 113:3; యెష 42:8
e లేవీ 26:21; దాని 9:12
f ద్వితీ 10:22
g ద్వితీ 4:27
h లేవీ 26:33; నెహె 1:8; లూకా 21:24

**2వ వరుస**
a ద్వితీ 4:27, 28
b ఆమో 9:4
c యెహె 12:19
d లేవీ 26:16, 36

**29వ అధ్యా.**
e నిర్గ 24:8
f నిర్గ 19:4; యెహో 24:5
g ద్వితీ 4:34; నెహె 9:10
h రోమా 11:8

28:57 *లేదా “మాయను.”

29:3 *లేదా “పరీక్షల్ని.”

న్నప్పుడు[a] మీ ఒంటిమీదున్న బట్టలు పాతబడి
చిరిగిపోలేదు, మీ కాళ్లకున్న చెప్పులు అరిగి
పోలేదు.[b] 6 అప్పుడు మీరు రొట్టె తినలేదు,
ద్రాక్షారసం గానీ ఏ మత్తుపానీయం గానీ తాగ
లేదు. నేను మీ దేవుడైన యెహోవానని మీరు
తెలుసుకోవడానికే అలా జరిగింది.' 7 చివ
రికి మీరు ఈ చోటికి చేరుకున్నప్పుడు హెష్బోను
రాజైన సీహోను,[c] బాషాను రాజైన ఓగు[d]
మనతో యుద్ధం చేయడానికి వచ్చారు, కానీ
మనం వాళ్లను ఓడించాం.[e] 8 తర్వాత మనం
వాళ్ల దేశాన్ని స్వాధీనం చేసుకొని, దాన్ని రూబే
నీయులకు, గాదీయులకు, మనష్షే అర్ధగోత్రం
వాళ్లకు స్వాస్థ్యంగా ఇచ్చాం.[f] 9 కాబట్టి మీరు
చేసే ప్రతీ పని సఫలం అయ్యేలా మీరు
ఈ ఒప్పందంలోని మాటల్ని పాటించండి, వీటికి
లోబడండి.[g]

10 "ఈ రోజు మీరంతా మీ దేవుడైన
యెహోవా ముందు నిలబడి ఉన్నారు; మీ గోత్ర
ప్రధానులు, మీ పెద్దలు, మీ అధికారులు, ఇశ్రా
యేలులోని ప్రతీ పురుషుడు, 11 మీ పిల్లలు,
మీ భార్యలు,[h] మీ పాలెంలో ఉన్న పరదేశులు,[i]
మీ కోసం కట్టెలు కొట్టేవాళ్ల దగ్గర నుండి నీళ్లు చేదే
వాళ్ల వరకు అందరూ ఇక్కడ నిలబడి
ఉన్నారు. 12 మీరు మీ దేవుడైన యెహోవా
ఒప్పందంలోకి ప్రవేశించడానికి ఇక్కడ ఉన్నారు,
నేడు మీ దేవుడైన యెహోవా ఒట్టేసి మీతో
ఆ ఒప్పందం చేస్తున్నాడు.[j] 13 ఆయన మీకు
వాగ్దానం చేసినట్టే, మీ పూర్వీకులైన అబ్రా
హాము,[k] ఇస్సాకు,[l] యాకోబులకు[m] ప్రమాణం
చేసినట్టే మిమ్మల్ని తన ప్రజలుగా స్థాపించ
డానికి,[n] తాను మీకు దేవునిగా ఉండడానికి[o]
ఆయన అలా చేస్తున్నాడు.

14 "నేను ఈ ఒప్పందం చేస్తున్నది, ఈ ఒట్టు
వేస్తున్నది మీ ఒక్కరితోనే కాదు, 15 నేడు
మన దేవుడైన యెహోవా ముందు ఇక్కడ మనతో
పాటు నిలబడివున్న వాళ్లతో, అలాగే నేడు ఇక్కడ
మనతోపాటు లేనివాళ్లతో కూడా చేస్తున్నాను.
16 (ఎందుకంటే, మనం ఐగుప్తు దేశంలో
ఎలా జీవించామో, ప్రయాణంలో మనం ఆయా
దేశాల్ని ఎలా దాటుకుంటూ వచ్చామో[p] మీకు
బాగా తెలుసు. 17 అప్పుడు మీరు వాళ్ల
మధ్య ఉన్న హేయమైన వస్తువుల్ని; చెక్కతో,
రాళ్లతో, వెండిబంగారాలతో చేయబడిన అస
హ్యమైన విగ్రహాల్ని*[a] చూసేవాళ్లు.) 18 ఆ
జనాల దేవుళ్లను పూజించడానికి మన దేవుడైన
యెహోవా నుండి తన హృదయం పక్కకుమళ్లు
తున్న పురుషుడు గానీ, స్త్రీ గానీ, కుటుంబం గానీ,
గోత్రం గానీ నేడు మీ మధ్య ఉండకుండా జాగ్రత్త
పడండి;[b] విషపూరితమైన ఫలాల్ని, మాచి
పత్రిని* ఉత్పత్తి చేసే వేరు మీ మధ్య ఉండకుండా
జాగ్రత్తపడండి.[c]

19 "ఒట్టేసి చెప్పిన ఈ మాటల్ని విని కూడా
ఎవరైనా, 'నేను నా మనసుకు నచ్చినట్టే నడు
చుకుంటాను, అయినా నాకు నెమ్మది ఉంటుంది'
అని తన హృదయంలో గొప్పలుపోతే, అతను
తన బాటలో ఉన్న ప్రతీదాన్ని* సర్వనాశనం
చేసుకుంటాడు. 20 యెహోవా అతన్ని క్షమిం
చడానికి ఇష్టపడడు.[d] బదులుగా, యెహోవా
గొప్ప కోపాగ్ని అతని మీద రగులుకుంటుంది,
ఈ గ్రంథంలో రాయబడిన శాపాలన్నీ ఖచ్చి
తంగా అతని మీదికి వస్తాయి,[e] యెహోవా అతని
పేరును ఆకాశం కింద లేకుండా తుడిచిపెడతాడు.
21 యెహోవా అతన్ని ఇశ్రాయేలు గోత్రా
లన్నిట్లో నుండి వేరు చేసి, ఈ ధర్మశాస్త్ర గ్రంథంలో
రాయబడిన ఒప్పందపు శాపాలన్నిటి ప్రకారం
అతన్ని శిక్షిస్తాడు.

22 "మీ భావి తరాలవాళ్లు, దూరదేశంలో
ఉన్న పరదేశులు ఈ దేశంలోని తెగుళ్లను, దీని
మీదికి యెహోవా రప్పించిన ఉపద్రవాల్ని చూసి
నప్పుడు, 23 అంటే యెహోవా తన కోపంతో,
ఆగ్రహంతో సొదొమ గొమొర్రాలను, అద్మా
సెబోయీములను[f] నాశనం చేసినట్టే[g] ఉప్పుతో,
అగ్నిగంధకాలతో ఈ దేశాన్ని నాశనం చేయడం,
దేశమంతట్లో ఎక్కడా విత్తడం గానీ, మొలకెత్తడం
గానీ, మొక్కలు మొలవడం గానీ జరగకపో
వడం చూసినప్పుడు 24 వాళ్లు, అలాగే అన్ని
దేశాల వాళ్లు, 'యెహోవా ఈ దేశానికి ఎందు

**29:17** *ఇక్కడ ఉపయోగించిన హీబ్రూ పదం పేడకు సంబంధించినది. తిరస్కార భావాన్ని వ్యక్తం చేసేందుకు దాన్ని వాడతారు. **29:18** *పదకోశం చూడండి. **29:19** *అక్ష., "ఎండిన దానితోపాటు చక్కగా నీరు పెట్టిన దాన్ని కూడా."

**29వ అధ్యా.**
a ద్వితీ 1:3; ద్వితీ 8:2
b ద్వితీ 8:4; నెహె 9:21; మత్త 6:31
c సం 21:26
d సం 21:33
e కీర్త 135:10, 11
f సం 32:33; ద్వితీ 3:12, 13
g ద్వితీ 4:6; ద్వితీ 8:18; యెహో 1:7, 8; 1రా 2:3; కీర్త 103:17, 18; లూకా 11:28
h నెహె 8:2
i నిర్గ 12:38
j ద్వితీ 1:3; ద్వితీ 29:1
k ఆది 17:1, 7; ఆది 22:16, 17
l ఆది 26:3
m ఆది 28:13
n నిర్గ 19:5; ద్వితీ 7:6; ద్వితీ 28:9
o నిర్గ 6:7; నిర్గ 29:45
p ద్వితీ 2:4

**2వ వరుస**
a సం 25:1, 2
b ద్వితీ 11:16; హెబ్రీ 3:12
c హెబ్రీ 12:15
d యెహో 24:19
e ద్వితీ 27:26; ద్వితీ 28:15
f ఆది 14:2
g ఆది 19:24; యూదా 7

కిలా చేశాడు?[a] ఆయన ఇలా తన కోపాగ్నిని
కుమ్మరించడానికి కారణమేమిటి?’ అని అడుగు
తారు. **25** అప్పుడు ప్రజలు ఇలా అంటారు:
‘ఎందుకంటే వాళ్లు తమ పూర్వీకుల దేవుడైన
యెహోవా తమను ఐగుప్తు దేశం నుండి బయ
టికి తీసుకొచ్చినప్పుడు తమతో చేసిన ఒప్పం
దాన్ని విడిచిపెట్టేశారు.[b] **26** వాళ్లు వెళ్లి,
తమకు తెలియని దేవుళ్లను, ఆయన పూజిం
చకూడదని చెప్పిన దేవుళ్లను పూజించారు,
వాటికి మొక్కారు.[c] **27** దాంతో యెహోవా ఈ
గ్రంథంలో రాయబడిన శాపాలన్నిటినీ ఈ దేశం
మీదికి తీసుకురావడం ద్వారా వాళ్లమీద
తన కోపాగ్నిని కుమ్మరించాడు.[d] **28** అలా
యెహోవా కోపంతో, ఆగ్రహంతో, మహా ఉగ్ర
తతో వాళ్లను తమ నేలలో నుండి పెకిలించి,[e] వేరే
దేశానికి వెళ్లగొట్టాడు, నేటివరకు వాళ్లు అక్కడే
ఉన్నారు.’[f]

**29** “దాచబడిన విషయాలు మన దేవు
డైన యెహోవాకు చెందుతాయి,[g] కానీ వెల్లడి
చేయబడిన విషయాలు శాశ్వతంగా మనకు,
మన కుమారులకు చెందుతాయి. మనం ఈ
ధర్మశాస్త్రంలోని మాటలన్నిటినీ పాటించాలన్న
ఉద్దేశంతోనే ఆయన వాటిని మనకు వెల్లడి
చేశాడు.[h]

**30** “ఈ మాటలన్నీ నెరవేరి, నేను నీ
ముందు ఉంచిన దీవెనలు, శాపాలు
నీమీదికి వచ్చినప్పుడు,[i] నీ దేవుడైన యెహోవా
నిన్ను ఏ దేశాలకైతే చెదరగొట్టాడో[j] ఆ
దేశాలన్నిట్లో నువ్వు వాటిని గుర్తుచేసుకొని,[k]
**2** నువ్వు, నీ కుమారులు నిండు హృదయంతో,
నిండు ప్రాణంతో* నీ దేవుడైన యెహోవా దగ్గ
రికి తిరిగొచ్చి,[l] నేడు నేను నీకు ఆజ్ఞాపిస్తున్న
వాటన్నిటి ప్రకారం ఆయన మాట వింటే,[m]
**3** నీ దేవుడైన యెహోవా, చెరలో ఉన్న నీ
ప్రజల్ని వెనక్కి తీసుకొచ్చి,[n] నీ మీద కరుణ
చూపించి,[o] నీ దేవుడైన యెహోవా నిన్ను ఏ
జనాల మధ్యకైతే చెదరగొట్టాడో ఆ జనాల
న్నిటి నుండి నిన్ను సమకూరుస్తాడు.[p] **4** ఒక
వేళ నీ ప్రజలు భూమి* కొన వరకు చెదరగొట్ట
బడినా సరే, అక్కడి నుండి కూడా నీ దేవు
డైన యెహోవా నిన్ను సమకూర్చి, వెనక్కి తీసు
కొస్తాడు.[a] **5** నీ దేవుడైన యెహోవా, నీ పూర్వీ
కులు స్వాధీనం చేసుకున్న దేశంలోకి నిన్ను
తీసుకొస్తాడు, నువ్వు దాన్ని స్వాధీనం చేసుకుం
టావు; ఆయన నిన్ను వర్ధిల్లజేస్తాడు, నీ సంఖ్య
నీ పూర్వీకుల కన్నా ఎక్కువయ్యేలా చేస్తాడు.[b]
**6** నువ్వు నీ నిండు హృదయంతో, నీ నిండు
ప్రాణంతో* నీ దేవుడైన యెహోవాను ప్రేమిస్తూ[c]
ప్రాణాలతో ఉండేలా నీ దేవుడైన యెహోవా
నీ హృదయాన్ని, నీ పిల్లల హృదయాన్ని శుద్ధి
చేస్తాడు.#[d] **7** తర్వాత నీ దేవుడైన యెహోవా
ఈ శాపాలన్నిటినీ నిన్ను ద్వేషించి హింసించిన నీ
శత్రువుల మీదికి రప్పిస్తాడు.[e]

**8** “అప్పుడు నువ్వు తిరిగొచ్చి నీ దేవుడైన
యెహోవా స్వరాన్ని వింటావు, నేడు నేను నీకు
ఇస్తున్న ఆయన ఆజ్ఞలన్నిటినీ పాటిస్తావు.
**9** నీ దేవుడైన యెహోవా నీ చేతి పను
లన్నిట్లో నిన్ను వర్ధిల్లజేస్తాడు;[f] నీ పిల్లల సంఖ్య,
నీ పశువుల సంఖ్య, నీ భూమి పంట వృద్ధి
అయ్యేలా చేస్తాడు; యెహోవా నీ పూర్వీకుల
విషయంలో చాలా సంతోషించినట్టే, నిన్ను వర్ధిల్ల
జేసే విషయంలో మళ్లీ చాలా సంతోషిస్తాడు.[g]
**10** ఎందుకంటే అప్పుడు నువ్వు నీ దేవుడైన
యెహోవా స్వరాన్ని వింటావు, ఈ ధర్మశాస్త్ర
గ్రంథంలో రాయబడిన ఆయన ఆజ్ఞల్ని, శాస
నాల్ని పాటిస్తావు; నువ్వు నీ నిండు హృదయంతో,
నీ నిండు ప్రాణంతో* నీ దేవుడైన యెహోవా దగ్గ
రికి తిరిగొస్తావు.[h]

**11** “నేడు నేను నీకు ఇస్తున్న ఈ ఆజ్ఞ
నువ్వు పాటించలేనంత కష్టమైనది కాదు,
నువ్వు అందుకోలేనంత దూరంలో కూడా లేదు.[i]
**12** ‘మేము దాన్ని విని పాటించేలా ఎవరు ఆకా
శానికి ఎక్కి మాకోసం దాన్ని తీసుకొస్తారు?’
అని మీరు అడగడానికి అది ఆకాశంలో లేదు.[j]
**13** లేదా ‘మేము దాన్ని విని పాటించేలా ఎవరు
సముద్రాన్ని దాటి మాకోసం దాన్ని తీసుకొ
స్తారు?’ అని అనడానికి అది సముద్రం అవ
తల లేదు. **14** నువ్వు దాన్ని పాటించేలా[k]

**29వ అధ్యా.**

a 1రా 9:8, 9; 2ది 7:21, 22; యిర్మీ 22:8, 9
b 1రా 19:10; యిర్మీ 31:32
c న్యా 2:12
d లేవీ 26:16
e 1రా 14:15; 2రా 17:18; లూకా 21:24
f ఎజ్రా 9:7; దాని 9:7
g రోమా 11:33
h కీర్త 78:5; ప్రస 12:13

**30వ అధ్యా.**

i ద్వితీ 11:26-28
j 2రా 17:6; 2ది 36:20
k 1రా 8:47; నెహె 1:9; యోవే 2:13
l యెష 55:7; 1యో 1:9
m ద్వితీ 4:29
n యిర్మీ 29:14
o విలా 3:22
p ఎజ్రా 1:2, 3; కీర్త 147:2; యిర్మీ 32:37; యెహె 34:13

**2వ వరుస**

a ద్వితీ 28:64; జెఫ 3:20
b నెహె 1:9
c ద్వితీ 6:5
d యిర్మీ 32:37, 39
e యిర్మీ 25:12; విలా 3:64; రోమా 12:19
f యెష 65:21, 22; మలా 3:10
g యిర్మీ 32:37, 41
h నెహె 1:9; అపొ 3:19
i యెష 45:19
j రోమా 10:6
k మత్త 7:21; యాకో 1:25

30:2, 6, 10 *పదకోశం చూడండి. 30:4 *అక్ష., “ఆకాశం.”

30:6 #అక్ష., “హృదయానికి సున్నతి చేస్తాడు.”

అది నీకు చాలా దగ్గరగా ఉంది, నీ నోట్లోనే, నీ
హృదయంలోనే ఉంది.[a]
15 “ఇదిగో నేడు జీవాన్ని, మంచిని; మర
ణాన్ని, చెడును నీ ముందు పెడుతున్నాను.[b]
16 నీ దేవుడైన యెహోవాను ప్రేమిస్తూ;
ఆయన మార్గాల్లో నడుస్తూ; ఆయన ఆజ్ఞల్ని,
శాసనాల్ని, న్యాయనిర్ణయాల్ని పాటిస్తూ నేడు
నేను నీకు ఇస్తున్న నీ దేవుడైన యెహోవా ఆజ్ఞ
లకు లోబడితే నువ్వు ప్రాణాలతో ఉంటావు,
నీ సంఖ్య పెరుగుతుంది, నువ్వు స్వాధీనం చేసు
కోబోయే దేశంలో నీ దేవుడైన యెహోవా నిన్ను
దీవిస్తాడు.

17 “కానీ ఒకవేళ నీ హృదయం పక్కకు
మళ్లి,[c] నువ్వు మాట వినకుండా, ప్రలోభా
నికి లొంగిపోయి వేరే దేవుళ్లకు మొక్కి
వాటిని పూజిస్తే, 18 మీరు ఖచ్చితంగా నాశ
నమౌతారని నేడు నేను మీకు చెప్తున్నాను.[d]
మీరు యొర్దాను నది దాటి స్వాధీనం చేసు
కోబోయే దేశంలో మీరు ఎక్కువకాలం జీవిం
చరు. 19 నేడు నేను జీవాన్ని-మరణాన్ని,
దీవెనను-శాపాన్ని మీ ముందు పెట్టి,[e] భూమ్యా
కాశాల్ని సాక్షులుగా ఉంచుతున్నాను. నువ్వు,
నీ వంశస్థులు ప్రాణాలతో ఉండేలా జీవాన్ని
కోరుకోవాలి.[f] 20 అందుకోసం నువ్వు నీ దేవు
డైన యెహోవాను ప్రేమిస్తూ,[g] ఆయన మాట
వింటూ, ఆయన్ని హత్తుకొని ఉండాలి.[h] ఎందు
కంటే ఆయనే నీ జీవం, ఆయన వల్లే నువ్వు
నీ పూర్వీకులైన అబ్రాహాము, ఇస్సాకు, యాకో
బులకు ఇస్తానని యెహోవా ప్రమాణం చేసిన
దేశంలో చాలాకాలం జీవిస్తావు.”

**31** తర్వాత మోషే వెళ్లి, ఇశ్రాయేలీయు
లందరితో ఈ మాటలు చెప్పాడు.
2 అతను వాళ్లతో ఇలా అన్నాడు: “ఇప్పుడు
నాకు 120 ఏళ్లు.[i] నేను ఇక మిమ్మల్ని నడి
పించలేను, ఎందుకంటే ‘నువ్వు ఈ యొర్దాను
నది దాటవు’ అని యెహోవా నాకు
చెప్పాడు.[j] 3 మీ ముందు నది దాటేది మీ
దేవుడైన యెహోవాయే. ఆయనే స్వయంగా
ఈ జనాల్ని మీ ముందు నుండి సమూల
నాశనం చేస్తాడు, మీరు వాళ్ల దేశాన్ని స్వాధీనం
చేసుకుంటారు.[k] యెహోవా చెప్పినట్టే, యెహో
షువ మిమ్మల్ని నది దాటిస్తాడు.[l] 4 అమో
రీయుల రాజులైన సీహోనును,[a] ఓగును,[b]
వాళ్ల దేశాన్ని సమూలంగా నాశనం చేసి
నప్పుడు యెహోవా వాళ్లకు ఏమి చేశాడో ఈ
జనాలకు కూడా అదే చేస్తాడు.[c] 5 యెహోవా
మీకోసం ఆ జనాల్ని ఓడిస్తాడు, అప్పుడు మీరు
నేనిచ్చిన ఆజ్ఞలన్నిటి ప్రకారం వాళ్లకు చేయాలి.[d]
6 ధైర్యంగా, నిబ్బరంగా ఉండండి.[e] భయపడ
కండి, వాళ్లను చూసి బెదిరిపోకండి;[f] ఎందుకంటే
స్వయంగా మీ దేవుడైన యెహోవాయే మీతో
పాటు నడుస్తున్నాడు. ఆయన మిమ్మల్ని విడిచి
పెట్టడు, వదిలేయడు.”[g]

7 తర్వాత మోషే యెహోషువను పిలిచి,
ఇశ్రాయేలీయులందరి కళ్లముందు అతనితో ఇలా
అన్నాడు: “ధైర్యంగా, నిబ్బరంగా ఉండు.[h] ఎందు
కంటే యెహోవా ఈ ప్రజలకు ఇస్తానని వాళ్ల
పూర్వీకులకు ప్రమాణం చేసిన దేశానికి వాళ్లను
తీసుకెళ్లేది నువ్వే; వాళ్లకు దాన్ని స్వాస్థ్యంగా
ఇచ్చేది నువ్వే. 8 స్వయంగా నీ దేవుడైన
యెహోవాయే నీ ముందు నడుస్తున్నాడు, ఆయన
నీకు తోడుగా ఉంటాడు.[i] ఆయన నిన్ను విడిచి
పెట్టడు, వదిలేయడు. నువ్వు భయపడకు, బెది
రిపోకు.”[j]

9 తర్వాత మోషే ఈ ధర్మశాస్త్రాన్ని రాసి,[k]
యెహోవా ఒప్పంద మందసాన్ని మోసే లేవీ
యులైన యాజకులకు, ఇశ్రాయేలు పెద్దలందరికీ
ఇచ్చాడు. 10 మోషే వాళ్లకు ఇలా ఆజ్ఞాపిం
చాడు: “ప్రతీ ఏడు సంవత్సరాల చివర్లో, విడు
దల సంవత్సరంలోని నియమిత సమయంలో,
పర్ణశాలల* పండుగప్పుడు,[l] 11 మీ దేవుడైన
యెహోవా ఎంచుకునే చోట ఇశ్రాయేలీయులం
దరూ ఆయన సన్నిధిలో కనబడినప్పుడు[m] మీరు
ఇశ్రాయేలీయులందరికీ ఈ ధర్మశాస్త్రాన్ని చదివి
వినిపించాలి.[n] 12 వాళ్లు విని మీ దేవుడైన
యెహోవా గురించి నేర్చుకొని, ఆయనకు భయ
పడుతూ ఈ ధర్మశాస్త్రంలోని మాటలన్నిటినీ
జాగ్రత్తగా పాటించేలా మీరు ప్రజల్ని అంటే పురు
షుల్ని, స్త్రీలను, పిల్లల్ని,* మీ నగరాల్లో ఉన్న
పరదేశుల్ని సమావేశపర్చండి.[o] 13 అప్పుడు
ఈ ధర్మశాస్త్రం తెలియని వాళ్ల కుమారులు

**30వ అధ్యా.**
a రోమా 10:8
b ద్వితీ 11:26
c ద్వితీ 29:18; హెబ్రీ 3:12
d యెహో 23:15; 1స 12:25
e ద్వితీ 11:26; ద్వితీ 27:26; ద్వితీ 28:2, 15
f ద్వితీ 32:47; యెహో 24:15
g ద్వితీ 10:12
h ద్వితీ 4:4

**31వ అధ్యా.**
i నిర్గ 7:7; ద్వితీ 34:7; అపొ 7:23
j సం 20:12; ద్వితీ 3:27
k ద్వితీ 9:3
l ద్వితీ 3:28; యెహో 1:2

**2వ వరుస**
a సం 21:23, 24
b సం 21:33, 35
c నిర్గ 23:23
d సం 33:52; ద్వితీ 7:2, 24
e యెహో 1:6; కీర్త 27:14
f సం 14:9
g ద్వితీ 4:31; యెహో 1:5; హెబ్రీ 13:5
h యెహో 10:25
i నిర్గ 33:14
j యెహో 1:9
k నిర్గ 34:27
l లేవీ 23:34
m ద్వితీ 16:16
n నెహె 8:7
o హెబ్రీ 10:25

31:10 *లేదా “తాత్కాలిక ఆశ్రయాల.” 31:12 *అక్ష., “చిన్నపిల్లల్ని.”

దాన్ని విని,[a] మీరు యొర్దాను నది దాటి స్వాధీనం
చేసుకోబోయే దేశంలో మీరు జీవించినంత కాలం
మీ దేవుడైన యెహోవాకు భయపడడం వాళ్లు
నేర్చుకుంటారు.”
**14** తర్వాత యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: “ఇదిగో! నువ్వు చనిపోయే సమయం
దగ్గరపడింది.[b] యెహోషువను తీసుకొని ఇద్దరూ
కలిసి ప్రత్యక్ష గుడారం దగ్గరికి రండి,
అప్పుడు నేను అతన్ని నాయకుడిగా నియ
మిస్తాను.”[c] దాంతో మోషే, యెహోషువ కలిసి
ప్రత్యక్ష గుడారం దగ్గరికి వెళ్లారు. **15** అప్పుడు
యెహోవా, ప్రత్యక్ష గుడారం దగ్గర మేఘస్తం
భంలో కనిపించాడు. ఆ మేఘస్తంభం ప్రత్యక్ష
గుడారపు ప్రవేశ ద్వారం దగ్గర నిలిచింది.[d]
**16** అప్పుడు యెహోవా మోషేతో ఇలా
అన్నాడు: “ఇదిగో! నువ్వు చనిపోబోతున్నావు,*
తర్వాత ఈ ప్రజలు తాము వెళ్లబోయే దేశంలో
తమ చుట్టూ ఉన్న వేరే దేవుళ్లను పూజిం
చడం# మొదలుపెడతారు.[e] వాళ్లు నన్ను విడిచి
పెడతారు,[f] నేను వాళ్లతో చేసిన ఒప్పందాన్ని
మీరుతారు.[g] **17** ఆ సమయంలో నా కోపం
వాళ్లమీద రగులుకుంటుంది,[h] నేను వాళ్లను విడి
చిపెట్టేస్తాను,[i] వాళ్లు నాశనం చేయబడే వరకు
నేను వాళ్లకు కనిపించకుండా నా ముఖాన్ని దాచు
కుంటాను.[j] వాళ్లు తమ మీదికి చాలా విపత్తులు,
కష్టాలు వచ్చిన తర్వాత,[k] ‘మన దేవుడు
మన మధ్య లేనందువల్లే కదా ఈ విపత్తులు
మనమీదికి వచ్చాయి?’ అని అనుకుంటారు.[l]
**18** అయినాసరే, వేరే దేవుళ్ల వైపు తిరిగి వాళ్లు
చేసిన చెడ్డ పనులన్నిటిని బట్టి నేను ఆ రోజున
వాళ్లకు కనిపించకుండా నా ముఖాన్ని ఇంకా
దాచుకునే ఉంటాను.[m]
**19** “ఇప్పుడు నీ కోసం ఈ పాట[n] రాసుకొని,
ఇశ్రాయేలీయులకు దీన్ని నేర్పించు.[o] ఈ పాట
ఇశ్రాయేలు ప్రజల మీద నా సాక్షిగా పనిచేసేలా
దీన్ని వాళ్లకు నేర్పించు.* **20** నేను ఏ దేశం
గురించైతే వాళ్ల పూర్వీకులకు ప్రమాణం చేశానో ఆ
పాలుతేనెలు ప్రవహించే దేశానికి[p] నేను వాళ్లను
తీసుకొచ్చిన తర్వాత వాళ్లు కడుపు నిండా తిని,
వర్ధిల్లినప్పుడు[a] వేరే దేవుళ్ల వైపు తిరిగి, వాటిని
పూజించి నన్ను అగౌరవపరుస్తారు, నా ఒప్పం
దాన్ని మీరుతారు.[b] **21** వాళ్ల మీదికి చాలా
విపత్తులు, కష్టాలు వచ్చినప్పుడు, ఈ పాట
వాళ్లకు ఒక సాక్ష్యంగా ఉంటుంది (ఎందుకంటే
వాళ్ల వంశస్థులు దీన్ని మర్చిపోకూడదు); నేను
ప్రమాణం చేసిన దేశంలోకి వాళ్లను తీసుకురా
కముందే, వాళ్లు ఎలాంటి మనోవైఖరి అలవర్చు
కున్నారో నాకు తెలుసు.”[c]
**22** కాబట్టి మోషే ఆ రోజు ఈ పాటను రాసి,
ఇశ్రాయేలీయులకు దాన్ని నేర్పించాడు.
**23** తర్వాత ఆయన* నూను కుమారుడైన
యెహోషువను నాయకుడిగా నియమించి[d] ఇలా
అన్నాడు: “ధైర్యంగా, నిబ్బరంగా ఉండు;[e] ఎందు
కంటే నేను ఇశ్రాయేలీయులకు ప్రమాణం చేసిన
దేశంలోకి వాళ్లను తీసుకెళ్లేది నువ్వే,[f] నేను నీకు
తోడుగా ఉంటాను.”
**24** మోషే ఈ ధర్మశాస్త్రంలోని మాటలన్నిటినీ
ఒక గ్రంథంలో రాయడం[g] పూర్తిచేసిన వెంటనే,
**25** యెహోవా ఒప్పంద మందసాన్ని మోసే లేవీ
యులకు మోషే ఇలా ఆజ్ఞాపించాడు: **26** “ఈ
ధర్మశాస్త్ర గ్రంథాన్ని[h] తీసుకొని, దీన్ని మీ దేవు
డైన యెహోవా ఒప్పంద మందసం పక్కన
పెట్టండి.[i] అక్కడ అది మీ మీద సాక్షిగా పని
చేస్తుంది. **27** ఎందుకంటే, మీరు ఎంత తిరు
గుబాటుదారులో,[j] ఎంత మొండివాళ్లో[k] నాకు
బాగా తెలుసు. నేను మీ మధ్య బ్రతికి ఉండగానే
మీరు యెహోవా మీద ఇంత తిరుగుబాటు చేశా
రంటే, నేను చనిపోయాక ఇంకెంత తిరుగు
బాటు చేస్తారో! **28** మీ గోత్ర పెద్దలందర్నీ, మీ
అధికారుల్ని ఒకచోట సమావేశపర్చండి. వాళ్లు
వింటుండగా, నేను భూమ్యాకాశాల్ని వాళ్లమీద
సాక్షులుగా తీసుకొని[l] ఈ మాటలు చెప్పాలి.
**29** ఎందుకంటే నేను చనిపోయాక మీరు ఖచ్చి
తంగా చాలా చెడుగా ప్రవర్తిస్తారు,[m] నేను మీకు
ఆజ్ఞాపించిన మార్గం నుండి పక్కకుమళ్లుతారు. ఆ
రోజుల చివర్లో ఖచ్చితంగా మీ మీదికి విపత్తు
వస్తుంది,[n] ఎందుకంటే మీరు యెహోవా దృష్టిలో

**31వ అధ్యా.**
a ద్వితీ 6:6, 7; ఎఫె 6:4
b సం 27:13
c ద్వితీ 3:28
d నిర్గ 33:9; నిర్గ 40:38
e న్యా 2:17; కీర్త 106:37-39
f 1రా 11:33
g న్యా 2:12, 20
h ద్వితీ 29:20
i 1ది 28:9; 2ది 15:2; 2ది 24:20
j కీర్త 104:29; యెహె 39:23
k నెహె 9:27
l న్యా 6:13
m యెష 59:2
n ద్వితీ 32:44
o ద్వితీ 4:9; ద్వితీ 11:19
p సం 13:26, 27

**2వ వరుస**
a నెహె 9:25
b నిర్గ 24:7; ద్వితీ 8:12-14; ద్వితీ 29:1; నెహె 9:26
c నిర్గ 16:4
d సం 27:18
e యెహో 1:6, 9
f ద్వితీ 3:28
g నిర్గ 34:27
h ద్వితీ 17:18; 2ది 34:14
i 1రా 8:9
j ద్వితీ 9:24; నెహె 9:26
k కీర్త 78:8
l ద్వితీ 30:19
m న్యా 2:19
n ద్వితీ 28:15

31:16 *అక్ష., “నీ తండ్రులతో నిద్రించబోతున్నావు.” #లేదా “ఆధ్యాత్మిక వ్యభిచారం చేయడం.” 31:19 *అక్ష., “వాళ్ల నోట ఉంచు.”

31:23 *దేవుడు అని స్పష్టమౌతోంది.

చెడు చేసి, మీ చేతి పనులతో ఆయనకు కోపం
తెప్పిస్తారు.”

30 తర్వాత ఇశ్రాయేలు సమాజమంతా
వింటుండగా, మోషే ఈ పాటలోని మాటల్ని
మొదటి నుండి చివరి వరకు మళ్లీ చెప్పాడు:

32 “ఆకాశమా, విను, నేను
మాట్లాడతాను;
భూమీ, నా నోటి మాటలు విను.
2 నా ఉపదేశం వానలా కురుస్తుంది;
నా మాటలు మంచు బిందువుల్లా,
గడ్డిమీద కురిసే జల్లులా,
పచ్చిక మీద పడే వర్షంలా ఉంటాయి.
3 నేను యెహోవా పేరును ప్రకటిస్తాను.[a]
మన దేవుని గొప్పతనం గురించి
చెప్తాను![b]
4 ఆయన ఆశ్రయదుర్గం,* ఆయన కార్యం
పరిపూర్ణం,[c]
ఆయన మార్గాలన్నీ న్యాయమైనవి.[d]
ఆయన నమ్మకమైన దేవుడు,[e]
ఆయన ఎన్నడూ అన్యాయం చేయడు;[f]
ఆయన నీతిమంతుడు, నిజాయితీపరుడు.[g]
5 కానీ వాళ్లే చెడుగా ప్రవర్తించారు.[h]
వాళ్లు ఆయన పిల్లలు కాదు, తప్పు
వాళ్లదే.[i]
వాళ్లు కుటిలమైన, వక్రమైన తరం![j]
6 మూర్ఖులారా, తెలివితక్కువ ప్రజలారా,
మీరు యెహోవాతో వ్యవహరించాల్సిన
పద్ధతి ఇదేనా?[k]
ఆయన మిమ్మల్ని ఉనికిలోకి తీసుకొచ్చిన
మీ తండ్రి కాదా?[l]
మిమ్మల్ని సృష్టించి, దృఢంగా స్థాపించింది
ఆయన కాదా?
7 పాత రోజుల్ని గుర్తుచేసుకోండి;
గడిచిన తరాల సంవత్సరాల గురించి
ఆలోచించండి.
మీ నాన్నను అడగండి, అతను మీకు
చెప్తాడు;[m]
మీ పెద్దల్ని అడగండి, వాళ్లు మీకు తెలియ
జేస్తారు.
8 సర్వోన్నతుడు జనాలకు స్వాస్థ్యాన్ని
ఇచ్చినప్పుడు,[a]
ఆదాము కుమారుల్ని* ఒకరి నుండి
ఒకర్ని వేరుచేసినప్పుడు,[b]
ఇశ్రాయేలీయుల సంఖ్యను బట్టి
ఆయన జనాల సరిహద్దును
నిర్ణయించాడు.[c]
9 ఎందుకంటే యెహోవా ప్రజలే
ఆయన భాగం;[d]
యాకోబు ఆయన ఆస్తి.[e]
10 ఆయన ఎడారి భూమిలో,[f]
భీకర ధ్వనులు వినిపించే నిర్జనమైన
ఎడారిలో[g] అతన్ని కనుగొన్నాడు,
అతనికి రక్షణ వలయంగా ఉంటూ, అతని
బాగోగులు చూసుకున్నాడు,[h]
తన కనుపాపలా కాపాడాడు.[i]
11 గద్ద తన గూడును కుదిపి,
తన పిల్లలకు పైన ఎగురుతూ,
రెక్కలు చాచి, వాటిని తీసుకొని,
తన రెక్కల మీద మోసినట్టు,[j]
12 యెహోవా ఒక్కడే అతన్ని* నడిపిస్తూ
వచ్చాడు;[k]
వేరే ఏ దేవుడూ అతనితో లేడు.[l]
13 ఆయన అతన్ని భూమ్మీది ఎత్తైన స్థలాల్ని
జయించేలా చేశాడు,[m]
దానివల్ల అతను పొలం పంటను తిన్నాడు.
ఆయన అతన్ని బండ నుండి వచ్చిన
తేనెతో పోషించాడు,
చెకుముకి రాయి నుండి వచ్చిన
నూనెతో,
14 పశువుల వెన్నతో, మంద పాలతో,
అతి శ్రేష్ఠమైన గొర్రెలతో,
బాషాను పొట్టేళ్లతో, మేకపోతులతో,
శ్రేష్ఠమైన గోధుమలతో అతన్ని
పోషించాడు;[n]
అతను ద్రాక్షారసం తాగాడు.

32:4 *అక్ష., “బండరాయి.”

32:8 *లేదా “మానవజాతిని” అయ్యుంటుంది.
32:12 *అంటే, యాకోబును.

32వ అధ్యా.
a యోహా 17:26
b 1ది 29:11
కీర్త 145:3
c 2స 22:31
కీర్త 18:2
కీర్త 19:7
యాకో 1:17
d కీర్త 33:5
e ద్వితీ 7:9
1పే 4:19
f ద్వితీ 25:16
g ఆది 18:25
h ద్వితీ 31:27
న్యా 2:19
i యెష 1:4
j లూకా 9:41
k యెష 1:2
l నిర్గ 4:22
ద్వితీ 32:18
యెష 63:16
m నిర్గ 13:14
కీర్త 44:1

2వ వరుస
a ఆది 10:5
కీర్త 115:16
b ఆది 11:9
c ఆది 15:18
నిర్గ 23:31
ద్వితీ 2:5, 19
అపొ 17:26
d నిర్గ 19:5
ద్వితీ 7:6
e కీర్త 78:71
f ద్వితీ 8:14, 15
g యిర్మీ 2:6
h నెహె 9:19, 20
i జెక 2:8
j నిర్గ 19:4
k ద్వితీ 1:31
l యెష 43:12
m ద్వితీ 33:29
n కీర్త 147:14

**15** యెషూరూను* లావైనప్పుడు, ఎదురు
తిరిగి కాలు జాడించాడు.
అతను కొవ్వుపట్టి, బలిసి, మందంగా
తయారయ్యాడు.[a]
తనను పుట్టించిన దేవుణ్ణి వదిలేశాడు,[b]
తనను రక్షించే ఆశ్రయదుర్గాన్ని# తృణీక
రించాడు.
**16** వాళ్లు వేరే దేవుళ్లను పూజించి ఆయనకు
రోషం పుట్టించారు,[c]
అసహ్యమైన పనులు చేస్తూ ఆయనకు
కోపం తెప్పించారు.[d]
**17** వాళ్లు దేవునికి కాదు, చెడ్డదూతలకు*
బలులు అర్పించారు,[e]
వాళ్లకు అప్పటివరకు తెలియని దేవుళ్లకు,
ఈమధ్యే పుట్టుకొచ్చిన కొత్త దేవుళ్లకు,
వాళ్ల పూర్వీకులకు తెలియని దేవుళ్లకు
బలులు అర్పిస్తూ వచ్చారు.
**18** వాళ్లు తమ తండ్రిని, తమ ఆశ్రయ
దుర్గాన్ని# మర్చిపోయారు,[f]
తమను కన్న దేవుణ్ణి గుర్తుంచుకోలేదు.[g]
**19** అది చూసినప్పుడు యెహోవా వాళ్లను
తిరస్కరించాడు,[h]
ఎందుకంటే తన కుమారులు, కూతుళ్లు
ఆయనకు కోపం తెప్పించారు.
**20** కాబట్టి ఆయన ఇలా అన్నాడు: ‘నేను
వాళ్లకు కనిపించకుండా నా ముఖాన్ని
దాచుకుంటాను;[i]
వాళ్ల సంగతి ఏమౌతుందో చూస్తాను.
ఎందుకంటే వాళ్లు భ్రష్ట తరం,[j]
వాళ్లు నమ్మకత్వమే లేని పిల్లలు.[k]
**21** వాళ్లు దేవుడుకాని దాన్ని పూజించి నాకు
రోషం పుట్టించారు;[l]
వాళ్ల వ్యర్థమైన విగ్రహాలతో నాకు కోపం
తెప్పించారు.[m]
కాబట్టి నేను కూడా జనంకాని దాన్ని ఉప
యోగించి వాళ్లకు రోషం పుట్టిస్తాను;[n]
మూర్ఖమైన జనంతో వాళ్లకు కోపం
తెప్పిస్తాను.[a]
**22** ఎందుకంటే, నా కోపం అగ్ని రాజేసింది,[b]
అది సమాధి* లోతుల వరకు
మండుతుంది,[c]
భూమిని, దాని పంటను
దహించేస్తుంది,
పర్వతాల పునాదుల్ని రగిలిస్తుంది.
**23** నేను వాళ్లమీదికి ఇంకా ఎక్కువ విపత్తులు
రప్పిస్తాను;
నా బాణాలన్నీ వాళ్లమీద ప్రయోగిస్తాను.
**24** వాళ్లు ఆకలితో క్షీణించిపోతారు,[d]
కాలిపోయే జ్వరం, భయంకరమైన నాశనం
వాళ్లను మింగేస్తాయి.[e]
నేను వాళ్ల మీదికి మృగాల కోరల్ని,[f]
మట్టిలో తిరిగే పాముల* విషాన్ని
పంపిస్తాను.
**25** బయటేమో ఖడ్గం వాళ్లను చంపుతుంది;[g]
లోపలేమో భయం వాళ్లను
చుట్టుముడుతుంది,[h]
యువకులు, కన్యలు,
పసిపిల్లలు, తలనెరసిన వాళ్లు, అందరి
పరిస్థితి అలాగే ఉంటుంది.[i]
**26** నేను ఇలా అని ఉండేవాణ్ణే: “నేను వాళ్లను
చెదరగొడతాను;
మనుషుల మధ్య వాళ్ల జ్ఞాపకమనేదే
లేకుండా చేస్తాను,”
**27** అయితే శత్రువులు దాన్ని తప్పుగా అర్థంచే
సుకొని,[j]
“మా సొంత శక్తితోనే గెలిచాం; ఇదంతా
చేసింది యెహోవా కాదు”
అని అనుకుంటారేమోనని[k]
శత్రువుల స్పందన గురించి ఆలోచించి*
ఆగాను.[l]
**28** వాళ్లు తెలివిలేని* జనం,
వాళ్లకు అవగాహనే లేదు.

**32వ అధ్యా.**
a ద్వితీ 31:20
నెహె 9:25
b యెష 1:4
హోషే 13:6
c న్యా 2:12
1రా 14:22
1కొ 10:21, 22
d 2రా 23:13
యెహె 8:17
e లేవీ 17:7
కీర్త 106:37
1కొ 10:20
f కీర్త 106:21
యెష 17:10
యిర్మీ 2:32
g ద్వితీ 4:34
h న్యా 2:14
కీర్త 78:59
i ద్వితీ 31:17
j ద్వితీ 32:5
యెష 65:2
మత్త 17:17
k యెష 1:2
l కీర్త 96:5
1కొ 10:21, 22
m 1స 12:10, 21
n హోషే 2:23
రోమా 9:25
రోమా 11:11
1పే 2:10

**2వ వరుస**
a రోమా 10:19
b విలా 4:11
c ఆమో 9:2
d ద్వితీ 28:53
e ద్వితీ 28:21, 22
f లేవీ 26:22
g విలా 1:20
h యెహె 7:15
i 2ది 36:17
విలా 2:21
j నిర్గ 32:12
సం 14:15, 16
k కీర్త 115:2
l 1స 12:22
యెహె 20:14

**32:15** *“నిజాయితీపరుడు” అని అర్థం. ఇది ఇశ్రాయేలుకు ఉపయోగించిన గౌరవపూర్వక బిరుదు. **32:15, 18** #అక్ష., “బండరాయిని.” **32:17** *పదకోశం చూడండి.

**32:22** *లేదా “షియోల్,” అంటే మానవజాతి సాధారణ సమాధి. పదకోశం చూడండి. **32:24** *లేదా “సరీసృపాల.” **32:27** *అక్ష., “భయపడి.” **32:28** *లేదా “సలహాను పట్టించుకోని” అయ్యుంటుంది.

29 వాళ్లకే గనుక తెలివి ఉంటే ఎంత
బాగుండేది![a] అప్పుడు వాళ్లు దీని
గురించి ధ్యానించేవాళ్లు.[b]
తమకు ఏమౌతుందో ఆలోచించేవాళ్లు.[c]
30 ఒక్క వ్యక్తి 1,000 మందిని ఎలా తరమ
గలడు?
ఇద్దరు వ్యక్తులు 10,000 మందిని ఎలా
పారిపోయేట్టు చేయగలరు?[d]
వాళ్ల ఆశ్రయదుర్గం* వాళ్లను
అమ్మేయడం వల్లే,[e]
యెహోవా వాళ్లను అప్పగించడం వల్లే అది
సాధ్యమైంది.
31 ఎందుకంటే వాళ్ల ఆశ్రయదుర్గం* మన
ఆశ్రయదుర్గం* లాంటిది కాదు,[f]
ఈ విషయం మన శత్రువులకు కూడా
అర్థమైంది.[g]
32 వాళ్ల ద్రాక్షతీగ సొదొమ నుండి,
గొమొర్రా పొలాల నుండి వచ్చింది.[h]
వాళ్ల ద్రాక్షపండ్లు విషపూరితమైనవి,
వాళ్ల ద్రాక్షగుత్తులు చేదైనవి.[i]
33 వాళ్ల ద్రాక్షారసం పాముల విషం,
అది తాచుపాముల క్రూర విషం.
34 నేను వాళ్ల పనులన్నిటికీ ముద్రవేసి,
వాటిని నా గోదాములో భద్రంచేశాను.[j]
35 పగతీర్చుకోవడం, ప్రతిఫలం
ఇవ్వడం నా పని,[k]
నియమిత సమయంలో వాళ్ల
కాలు జారినప్పుడు[l] నేను చర్య
తీసుకుంటాను,
వాళ్లమీదికి విపత్తు వచ్చే రోజు దగ్గర
పడింది,
వాళ్లమీదికి రావాల్సింది చాలా త్వరగా
వస్తుంది.’
36 యెహోవా తన ప్రజలకు న్యాయం
తీరుస్తాడు,[m]
తన సేవకుల బలం క్షీణించిపోవడం,
నిస్సహాయులు, బలహీనులు మాత్రమే
మిగిలివుండడం చూసి,
ఆయన వాళ్లమీద జాలిపడతాడు.*[n]

32:30, 31, 37 *అక్ష., “బండరాయి.” 32:36 *లేదా “విచారపడతాడు.”

**32వ అధ్యా.**
a కీర్త 81:13
b హోషే 14:9
c యిర్మీ 2:19
d 2ది 24:24
e న్యా 2:14 1స 12:9
f 1స 2:2
g నిర్గ 14:25 1స 4:8 ఎజ్రా 1:2, 3
h యూదా 7
i యెష 5:4 యిర్మీ 2:21
j రోమా 2:5
k నహూ 1:2 రోమా 12:19 హెబ్రీ 10:30
l కీర్త 73:12, 18
m హెబ్రీ 10:30
n న్యా 2:18 కీర్త 90:13 కీర్త 106:45 కీర్త 135:14

**2వ వరుస**
a న్యా 10:14
b హోషే 2:8 1కొ 10:20, 21
c యెష 41:4 యెష 48:12
d ద్వితీ 4:35
e 1స 2:6 కీర్త 68:20
f 2ది 21:16, 18
g సం 12:13 యిర్మీ 17:14
h యెష 43:13
i 1తి 1:17 ప్రక 10:5, 6
j నహూ 1:3
k యెష 1:24 యెష 59:18
l ఆది 12:2, 3 1రా 8:43 రోమా 3:29 రోమా 15:10
m 2రా 9:7 ప్రక 6:10

37 అప్పుడు ఆయన ఇలా అంటాడు: ‘వాళ్ల
దేవుళ్లు ఎక్కడ?[a]
వాళ్లు నమ్ముకున్న ఆశ్రయదుర్గం* ఎక్కడ?
38 ఆ దేవుళ్లు వాళ్ల బలుల కొవ్వును*
తినేవాళ్లు,
వాళ్ల పానీయార్పణల ద్రాక్షారసం
తాగేవాళ్లు.[b]
ఆ దేవుళ్లనే లేచివచ్చి మీకు సహాయం
చేయనివ్వండి.
వాళ్లనే మీ ఆశ్రయ స్థలం కానివ్వండి.
39 ఇదిగో నేను, నేనే దేవుణ్ణి[c] అని
తెలుసుకోండి,
నేను తప్ప వేరే ఏ దేవుడూ లేడు.[d]
చంపేవాణ్ణి నేనే, బ్రతికించేవాణ్ణి నేనే.[e]
గాయపర్చేవాణ్ణి నేనే,[f] బాగుచేసే
వాణ్ణి నేనే,[g]
నా చేతిలో నుండి విడిపించేవాళ్లు
ఎవ్వరూ లేరు.[h]
40 ఎందుకంటే నేను ఆకాశం వైపు నా
చెయ్యి ఎత్తి,
“అంతంలేని నా జీవంతోడు” అని
ప్రమాణం చేస్తాను.[i]
41 నేను మెరిసే నా ఖడ్గాన్ని సానబెట్టి
నప్పుడు,
తీర్పుతీర్చడానికి నా చేతిని సిద్ధం చేసి
నప్పుడు,[j]
నేను నా శత్రువుల మీద పగతీర్చు
కుంటాను,[k]
నన్ను ద్వేషించేవాళ్లకు ప్రతిఫలం ఇస్తాను.
42 నేను హతుల రక్తంతో, బందీల రక్తంతో
నా బాణాలను మత్తిల్లజేస్తాను,
నా ఖడ్గం మాంసం తింటుంది,
అది నా శత్రువుల నాయకుల తలల్ని
తింటుంది.’
43 దేశాల్లారా, ఆయన ప్రజలతో
సంతోషించండి,[l]
తన సేవకుల రక్తం విషయంలో ఆయన
ప్రతీకారం తీర్చుకుంటాడు,[m]

32:38 *లేదా “అతి శ్రేష్ఠమైన బలుల్ని.”

ఆయన తన శత్రువుల మీద పగ తీర్చు
కుంటాడు,[a]
తన ప్రజల దేశానికి ప్రాయశ్చిత్తం
చేస్తాడు."*

44 అలా మోషే, నూను కుమారుడైన
హోషేయ*[b] వచ్చి ప్రజలు వింటుండగా ఈ పాట
లోని మాటలన్నిటినీ చెప్పారు.[c] 45 మోషే
ఇశ్రాయేలీయులందరితో ఈ మాటలన్నీ చెప్పడం
పూర్తయ్యాక, 46 అతను వాళ్లతో ఇలా
అన్నాడు: "ఈ ధర్మశాస్త్రంలోని మాటలన్నిటినీ
జాగ్రత్తగా పాటించమని మీరు మీ కుమారులకు
ఆజ్ఞాపించేలా,[d] నేడు నేను మిమ్మల్ని హెచ్చరిస్తూ
చెప్తున్న ఈ మాటలన్నిటినీ మీ మనసులో ఉంచు
కోండి.[e] 47 ఎందుకంటే ఇది మీకు వట్టి మాట
కాదు, ఇది మీకు జీవం;[f] ఈ మాటను పాటిం
చడం వల్ల మీరు యొర్దాను నది దాటి స్వాధీనం
చేసుకోబోయే దేశంలో చాలాకాలం జీవిస్తారు."

48 అదే రోజున యెహోవా మోషేతో మాట్లాడి
ఇలా అన్నాడు: 49 "నువ్వు మోయాబు
దేశంలో యెరికో ఎదురుగా ఉన్న అబారీము
కొండ మీదికి[g] అంటే నెబో కొండ మీదికి వెళ్లి,[h]
నేను ఇశ్రాయేలీయులకు స్వాస్థ్యంగా ఇవ్వబో
తున్న కనాను దేశాన్ని[i] చూడు. 50 తర్వాత,
నీ అన్న అహరోను హోరు కొండమీద చనిపోయి[j]
తన ప్రజల దగ్గరికి చేర్చబడినట్టే,* నువ్వు కూడా
అక్కడ, అంటే నువ్వు ఎక్కబోతున్న ఆ కొండ
మీద చనిపోయి, నీ ప్రజల దగ్గరికి చేర్చబడతావు.
51 ఎందుకంటే మీరిద్దరూ సీను ఎడారిలో కాదే
షుకు చెందిన మెరీబా నీళ్ల దగ్గర ఇశ్రాయేలీ
యుల మధ్య నాకు నమ్మకంగా ఉండలేదు,[k]
ఇశ్రాయేలు ప్రజల ముందు నన్ను పవిత్రపర్చ
లేదు.[l] 52 నేను ఇశ్రాయేలీయులకు ఇస్తున్న
దేశాన్ని నువ్వు దూరం నుండి చూస్తావు, కానీ
నువ్వు అందులో అడుగుపెట్టవు."[m]

32:43 *లేదా "దేశాన్ని శుద్ధి చేస్తాడు." 32:44 *ఇది యెహోషువ అసలు పేరు. హోషేయ అనేది హోషాయా అనే పేరుకు సంక్షిప్త రూపం. దీనికి, "'యా' చేత రక్షించబడినవాడు; 'యా' రక్షించాడు" అని అర్థం. "యా" అనేది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం. 32:50 *మరణాన్ని కావ్యరూపంలో ఇలా వర్ణించారు.

32వ అధ్యా.
a మీకా 5:15
b సం 11:28
c ప్రక 15:3
d ద్వితీ 6:6, 7
e ద్వితీ 11:18
f లేవీ 18:5 ద్వితీ 30:19 రోమా 10:5
g సం 27:12
h ద్వితీ 34:1
i ఆది 10:19 ఆది 15:18 యెహో 1:3
j సం 20:28 సం 33:38
k సం 20:12, 13
l లేవీ 22:32 యెష 8:13
m సం 27:13, 14 ద్వితీ 3:27 ద్వితీ 34:4, 5

2వ వరుస

33వ అధ్యా.
a ఆది 49:28
b నిర్గ 19:18
c హబ 3:3
d దాని 7:10 యూదా 14
e కీర్త 68:17
f ద్వితీ 7:8 హోషే 11:1
g నిర్గ 19:6
h నిర్గ 19:23
i నిర్గ 20:19
j నిర్గ 24:8
k ద్వితీ 4:8 అపొ 7:53
l సం 1:44, 46
m యెష 44:2
n ఆది 49:3
o సం 26:7 యెహో 13:15
p ఆది 49:8 1ది 5:2
q కీర్త 78:68
r న్యా 1:2 2స 7:8, 9

# 33

సత్యదేవుని సేవకుడైన మోషే తాను
చనిపోవడానికి ముందు ఇశ్రాయేలీ
యుల్ని దీవిస్తూ మాట్లాడిన మాటలు.[a]
2 అతను ఇలా అన్నాడు:
"యెహోవా సీనాయి పర్వతం మీద నుండి
వచ్చాడు,[b]
శేయీరు నుండి వాళ్లమీద
ప్రకాశించాడు,
పారాను పర్వత ప్రాంతం నుండి మహి
మతో ప్రకాశించాడు,[c]
లక్షలాది పవిత్ర దూతలు ఆయనతో
పాటు ఉన్నారు,[d]
ఆయన కుడిపక్కన ఆయన యోధులు
ఉన్నారు.[e]
3 ఆయనకు తన ప్రజల మీద ఆప్యాయత
ఉంది,[f]
వాళ్ల పవిత్రులందరూ నీ చేతిలో
ఉన్నారు.[g]
వాళ్లు నీ పాదాల దగ్గర కూర్చున్నారు,[h]
నీ మాటలు వినడం మొదలుపెట్టారు.[i]
4 (మోషే మాకు ఒక ధర్మశాస్త్రాన్ని
ఇచ్చాడు,[j]
అది యాకోబు సమాజపు సొత్తు.)[k]
5 ఇశ్రాయేలు గోత్రాలన్నిటితో పాటు[l]
ప్రజల పెద్దలు సమావేశమైనప్పుడు,
ఆయన యెషూరూనులో*[m] రాజయ్యాడు.
6 రూబేను అంతరించిపోకుండా జీవించే
ఉండాలి,[n]
అతని మనుషుల సంఖ్య తగ్గకూడదు."[o]
7 అతను యూదాను ఇలా దీవించాడు:[p]
"యెహోవా, యూదా మొరను
ఆలకించు,[q]
నువ్వు అతన్ని తన ప్రజల దగ్గరికి తిరిగి
తీసుకురావాలి.
అతని బాహువులు అతనికి చెందిన వాటి
కోసం పోరాడాయి,
తన శత్రువులతో పోరాడడానికి నువ్వు
అతనికి సహాయం చేయాలి."[r]

33:5 *"నిజాయితీపరుడు" అని అర్థం. ఇది ఇశ్రాయేలుకు ఉపయోగించిన గౌరవపూర్వక బిరుదు.

8 లేవి గురించి అతను ఇలా అన్నాడు:[a]
"నీ* తుమ్మీము, ఊరీము[b] నీకు విశ్వసనీ
యంగా ఉన్న వ్యక్తికి[c] చెందుతాయి,
మస్సా దగ్గర నువ్వు అతన్ని పరీక్షించావు,[d]
మెరీబా నీళ్ల దగ్గర అతనితో పోరాడడం
మొదలుపెట్టావు,[e]
9 అతను తన తల్లిదండ్రుల గురించి, 'నేను
వాళ్లను పట్టించుకోలేదు' అని అన్నాడు.
అతను తన సహోదరుల్ని కూడా లెక్కచే
యలేదు,[f]
తన సొంత కుమారుల్ని లక్ష్యపెట్టలేదు.
అతను నీ మాటకు కట్టుబడి ఉన్నాడు,
నీ ఒప్పందాన్ని పాటించాడు.[g]
10 అతను నీ న్యాయనిర్ణయాల్ని యాకోబుకు
నేర్పించాలి,[h]
నీ ధర్మశాస్త్రాన్ని ఇశ్రాయేలుకు
బోధించాలి.[i]
నువ్వు ఇష్టపడే సువాసన వచ్చేలా అతను
నీకు ధూపం వేయాలి,[j]
నీ బలిపీఠం మీద పూర్తి అర్పణను
అర్పించాలి.[k]
11 యెహోవా, అతని బలాన్ని దీవించు,
అతని చేతుల పనిని స్వీకరించు,
అతన్ని ద్వేషించేవాళ్లు ఇక అతని మీదికి
లేవకుండా,
వాళ్ల కాళ్లను* విరగ్గొట్టు."
12 బెన్యామీను గురించి అతను ఇలా
అన్నాడు:[l]
"యెహోవాకు ప్రియమైన వ్యక్తి ఆయన
దగ్గర సురక్షితంగా ఉండాలి;
రోజంతా ఆయన అతనికి
ఆశ్రయమౌతాడు,
ఆయన భుజాల మధ్య అతను నివ
సిస్తాడు."
13 యోసేపు గురించి అతను ఇలా అన్నాడు:[m]
"యెహోవా అతని భూమిని
దీవించాలి;[n]
ఆకాశం నుండి వచ్చే శ్రేష్ఠమైన వాటితో,
మంచుతో, అగాధ జలాలతో,[a]
14 సూర్యుని వల్ల పెరిగే శ్రేష్ఠమైన వాటితో,
నెలనెలా పండే శ్రేష్ఠమైన పంటతో,[b]
15 పురాతన కాల పర్వతాల* నుండి వచ్చే
అతిశ్రేష్ఠమైన వాటితో,[c]
ఎల్లకాలం నిలిచే పర్వతాల నుండి వచ్చే
శ్రేష్ఠమైన వాటితో,
16 భూమి నుండి వచ్చే శ్రేష్ఠమైన వాటితో,
అందులో పండే ప్రతీదానితో,[d]
ముళ్లపొదలో నివసించే దేవుని[e] ఆమో
దంతో అతను దీవించబడాలి.
అవన్నీ యోసేపు తలమీదికి,
తన సహోదరుల నుండి వేరుచేయబడిన
వ్యక్తి నడినెత్తి మీదికి రావాలి.[f]
17 అతని వైభవం మొదట పుట్టిన ఎద్దు
వైభవం లాంటిది,
అతని కొమ్ములు అడవి ఎద్దు కొమ్ములు.
వాటితో అతను జనాల్ని నెట్టేస్తాడు,*
వాటన్నిటినీ భూమి సరిహద్దుల వరకు
నెట్టేస్తాడు.
ఎఫ్రాయిము సైన్యంలోని లక్షలమంది
పురుషులు,[g]
మనష్షే సైన్యంలోని వేలమంది పురుషులే
ఆ కొమ్ములు."
18 జెబూలూను గురించి అతను ఇలా
అన్నాడు:[h]
"జెబూలూనూ, నువ్వు బయటికి వెళ్లే
టప్పుడు సంతోషించు,
ఇశ్శాఖారూ, నువ్వు నీ డేరాల్లో
సంతోషించు.[i]
19 వాళ్లు జనాల్ని పర్వతం దగ్గరికి
పిలుస్తారు.
వాళ్లు అక్కడ నీతి బలులు అర్పిస్తారు.
వాళ్లు సముద్రంలోని విస్తారమైన
సంపదలతో,
ఇసుకలోని గుప్తనిధులతో* పోషించ
బడతారు."

33:8 *ఈ వచనంలో "నీ, నీకు, నువ్వు" అనే పదాలు దేవుణ్ణి సూచిస్తున్నాయి. 33:11 *లేదా "తుంట్లను."

33:15 *లేదా "తూర్పు పర్వతాల" అయ్యుంటుంది. 33:17 *లేదా "కుమ్ముతాడు." 33:19 *లేదా "కూడబెట్టిన సంపదలతో."

33వ అధ్యా.
a ఆది 49:5; సం 3:12
b నిర్గ 28:30; లేవీ 8:6, 8
c నిర్గ 32:26
d నిర్గ 17:7
e సం 20:13
f నిర్గ 32:27; లేవీ 10:6, 7
g మలా 2:4, 5
h ద్వితీ 17:9
i 2ది 17:8, 9; మలా 2:7
j నిర్గ 30:7; సం 16:40
k లేవీ 1:9
l ఆది 49:27
m ఆది 49:22
n యెహో 16:1

2వ వరుస
a ఆది 49:25
b లేవీ 26:5; కీర్త 65:9
c యెహో 17:17, 18
d ద్వితీ 8:7, 8
e నిర్గ 3:4; అపో 7:30
f ఆది 37:7; ఆది 49:26; 1ది 5:1, 2
g ఆది 48:19, 20
h ఆది 49:13
i ఆది 49:14

20 గాదు గురించి అతను ఇలా అన్నాడు:[a]
“గాదు సరిహద్దుల్ని విస్తరించేవాడు దీవించబడతాడు.[b]
అతను అక్కడ సింహంలా పడుకొని ఉంటాడు,
బాహువును, నడినెత్తిని చీల్చేయడానికి సిద్ధంగా ఉంటాడు.
21 అతను తన కోసం మొదటి భాగాన్ని ఎంచుకుంటాడు,[c]
ఎందుకంటే శాసనాల్ని ఇచ్చే వ్యక్తి కేటాయించిన భాగం అక్కడే ఉంది.[d]
ప్రజల పెద్దలు ఒకచోట సమావేశమౌతారు.
అతను యెహోవా నీతిని అమలు చేస్తాడు,
ఇశ్రాయేలు విషయంలో ఆయన న్యాయనిర్ణయాల్ని అమలు చేస్తాడు.”
22 దాను గురించి అతను ఇలా అన్నాడు:[e]
“దాను సింహం పిల్ల.[f]
అతను బాషాను నుండి దూకి వస్తాడు.”[g]
23 నఫ్తాలి గురించి అతను ఇలా అన్నాడు:[h]
“నఫ్తాలి యెహోవా ఆమోదంతో సంతృప్తిగా ఉన్నాడు,
దేవుని దీవెనలతో నిండిపోయాడు.
నువ్వు పడమటి ప్రాంతాన్ని, దక్షిణ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకో.”
24 ఆషేరు గురించి అతను ఇలా అన్నాడు:[i]
“అతను కుమారులతో దీవించబడ్డాడు.
అతను తన సహోదరుల అనుగ్రహం పొందాలి,
తన పాదాన్ని తైలంలో ముంచాలి.
25 నీ ద్వారపు గడియలు ఇనుపవి, రాగివి;[j]
నువ్వు జీవించినన్ని రోజులు సురక్షితంగా ఉంటావు.*
26 యెషూరూను[k] సేవించే సత్యదేవుని లాంటి వాళ్లు ఎవ్వరూ లేరు.[l]
ఆయన నీకు సహాయం చేయడానికి ఆకాశం గుండా స్వారీ చేస్తూ వస్తాడు,
తన తేజస్సుతో మేఘాల మీద స్వారీ చేస్తూ వస్తాడు.[m]
27 పురాతన కాలాల నుండి దేవుడు ఆశ్రయంగా ఉన్నాడు,[a]
ఆయన శాశ్వత బాహువులు నీ కింద ఉన్నాయి.[b]
శత్రువుల్ని ఆయన నీ ముందు నుండి వెళ్లగొడతాడు,[c]
‘వాళ్లను సమూలంగా నాశనం చేయి!’ అంటాడు.[d]
28 ఇశ్రాయేలు సురక్షితంగా నివసిస్తాడు,
యాకోబు ఊట ప్రత్యేకించబడుతుంది.
ధాన్యం, కొత్త ద్రాక్షారసం ఉండే దేశంలో,[e]
ఆకాశం నుండి మంచు బిందువులు కురిసే దేశంలో అతను ఉంటాడు.[f]
29 ఇశ్రాయేలూ, నువ్వు సంతోషంగా ఉంటావు![g]
నీలాంటి వాళ్లు ఎవరున్నారు?[h]
నువ్వు యెహోవా రక్షణను ఆస్వాదిస్తున్న జనానివి,[i]
ఆయన నీకు రక్షణ కవచంలా ఉన్నాడు,[j]
నీ మహిమాన్విత ఖడ్గంలా ఉన్నాడు.
నీ శత్రువులు వణుకుతూ నీ ముందుకు వస్తారు,[k]
నువ్వు వాళ్ల వీపుల* మీద నడుస్తావు.”

**34** తర్వాత మోషే మోయాబు ఎడారి
మైదానాల నుండి నెబో కొండ పైకి,[l]
పిస్గా కొండ శిఖరం మీదికి వెళ్లాడు,[m]
అది యెరికోకు ఎదురుగా ఉంది. యెహోవా
ఆ దేశమంతటినీ అతనికి చూపించాడు. అంటే
గిలాదు నుండి దాను వరకు, 2 నఫ్తాలి అంత
టినీ, ఎఫ్రాయిము-మనష్షేల ప్రాంతాన్ని, పడ
మటి సముద్రం*[n] వరకు యూదా ప్రాంతమం
తటినీ, 3 నెగెబును,[o] యొర్దాను ప్రాంతాన్ని,[p]
ఖర్జూర చెట్లుగల నగరమైన యెరికో లోయ మైదా
నాన్ని సోయరు[q] వరకు చూపించాడు.
4 తర్వాత యెహోవా అతనితో ఇలా
అన్నాడు: “‘నీ సంతానానికి* దీన్ని ఇస్తాను’
అని నేను అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులకు

33:25 *అక్ష., “నీ బలం నీ రోజుల్లాగే ఉంటుంది.”
33:29 *లేదా “ఎత్తైన స్థలాల” అయ్యుంటుంది.
34:2 *అంటే, మహా సముద్రం, మధ్యధరా సముద్రం.
34:4 *అక్ష., “విత్తనానికి.”

**33వ అధ్యా.**
a ఆది 49:19
b యెహో 13:24-28
c సం 32:1-5
d యెహో 22:1, 4
e ఆది 49:16
f న్యా 13:2, 24; న్యా 15:8, 20; న్యా 16:30
g యెహో 19:47
h ఆది 49:21
i ఆది 49:20
j ద్వితీ 8:7, 9
k యెష 44:2
l నిర్గ 15:11
m కీర్త 68:32-34

**2వ వరుస**
a కీర్త 46:11; కీర్త 91:2
b యెష 40:11
c ద్వితీ 9:3
d ద్వితీ 31:3, 4
e ద్వితీ 8:7, 8
f ద్వితీ 11:11
g కీర్త 33:12; కీర్త 144:15; కీర్త 146:5
h 2స 7:23; కీర్త 147:20
i కీర్త 27:1; యెష 12:2
j కీర్త 115:9
k కీర్త 66:3

**34వ అధ్యా.**
l ద్వితీ 32:49
m ద్వితీ 3:27
n నిర్గ 23:31; సం 34:2, 6; ద్వితీ 11:24
o యెహో 15:1
p ఆది 13:10
q ఆది 19:22, 23

ప్రమాణం చేసిన దేశం[a] ఇదే. నిన్ను ఈ దేశాన్ని
కళ్లారా చూడనిచ్చాను, కానీ నువ్వు నది దాటి
అక్కడికి వెళ్లవు.”[b]
**5** ఆ తర్వాత, యెహోవా అంతకుముందే
చెప్పినట్టు, యెహోవా సేవకుడైన మోషే
అక్కడే మోయాబు దేశంలో చనిపోయాడు.[c]
**6** ఆయన అతన్ని బేత్పెయోరు ఎదుట,
మోయాబు దేశంలోని ఒక మైదానంలో పాతి
పెట్టాడు. అతని సమాధి ఎక్కడ ఉందో నేటి
వరకు ఎవ్వరికీ తెలీదు.[d] **7** మోషే చనిపోయి
నప్పుడు అతని వయసు 120 ఏళ్లు.[e] అప్పటికి
అతని చూపు మందగించలేదు, అతని బలం తగ్గి
పోలేదు. **8** ఇశ్రాయేలు ప్రజలు మోయాబు
ఎడారి మైదానాల్లో 30 రోజులు మోషే గురించి
ఏడ్చారు.[f] చివరికి మోషే గురించి ఏడ్చే,
దుఃఖించే రోజులు ముగిశాయి.

**34వ అధ్యా.**
a ఆది 12:7, ఆది 26:3, ఆది 28:13
b సం 20:12
c ద్వితీ 32:50
d యూదా 9
e అపొ 7:23, అపొ 7:30, 36
f సం 20:29

**2వ వరుస**
a ద్వితీ 31:14, 1తి 4:14
b సం 27:18, 21, యెహో 1:16
c నిర్గ 33:11, సం 12:8
d ద్వితీ 18:15, అపొ 3:22, అపొ 7:37
e ద్వితీ 26:8, లూకా 24:19

**9** అంతకుముందు మోషే నూను కుమారు
డైన యెహోషువ మీద తన చెయ్యి ఉంచాడు[a]
కాబట్టి అతను తెలివితో* నిండిపోయాడు; ఆ
తర్వాత ఇశ్రాయేలీయులు అతని మాట వినడం
మొదలుపెట్టారు, యెహోవా మోషేకు ఆజ్ఞాపిం
చినట్టే వాళ్లు చేశారు.[b] **10** కానీ యెహోవాకు
ముఖాముఖిగా తెలిసిన[c] మోషే లాంటి ప్రవక్త[d]
ఇశ్రాయేలులో మళ్లీ ఇప్పటివరకు పుట్టలేదు.
**11** ఐగుప్తు దేశంలో ఫరో ముందు, అతని సేవకు
లందరి ముందు, అతని దేశమంతటి ముందు
చేయమని యెహోవా చెప్పి పంపించిన సూచ
నలన్నిటినీ, అద్భుతాలన్నిటినీ మోషే చేశాడు.
**12** అంతేకాదు అతను ఇశ్రాయేలీయులందరి
కళ్లముందు బలమైన చేతిని, అసాధారణ శక్తిని
ప్రదర్శించాడు.[e]

34:9 *లేదా “దేవుని పవిత్రశక్తి ఇచ్చిన తెలివితో.”

# యెహోషువ

## విషయసూచిక

1 యెహోవా యెహోషువను ప్రోత్సహించడం (1-9)
- ధర్మశాస్త్రాన్ని ధ్యానించాలి (8)
- యొర్దానును దాటడానికి ఏర్పాట్లు (10-18)

2 యెహోషువ ఇద్దరు గూఢచారుల్ని యెరికోకు పంపించడం (1-3)
- రాహాబు గూఢచారుల్ని దాచిపెట్టడం (4-7)
- రాహాబుకు మాటివ్వడం (8-21ఎ)
  - గుర్తుగా ఎర్ర తాడు (18)
- గూఢచారులు యెహోషువ దగ్గరికి తిరిగిరావడం (21బి-24)

3 ఇశ్రాయేలీయులు యొర్దానును దాటడం (1-17)

4 రాళ్లు జ్ఞాపకార్థంగా ఉంటాయి (1-24)

5 గిల్గాలులో సున్నతి (1-9)
- పస్కా ఆచరించడం; మన్నా ఆగిపోవడం (10-12)
- యెహోవా సైన్యానికి అధిపతి (13-15)

6 యెరికో ప్రాకారం కూలడం (1-21)
- రాహాబును, ఆమె కుటుంబాన్ని ప్రాణాలతో ఉండనిచ్చారు (22-27)

7 ఇశ్రాయేలీయులు హాయిలో ఓడిపోవడం (1-5)
- యెహోషువ ప్రార్థన (6-9)
- ఇశ్రాయేలీయులు ఓడిపోవడానికి కారణమైన పాపం (10-15)
- ఆకాను తప్పు బయటపడడం, రాళ్లతో చంపబడడం (16-26)

8 యెహోషువ హాయి నగరానికి మాటు వేయించడం (1-13)
- హాయిని స్వాధీనం చేసుకోవడం (14-29)
- ఏబాలు పర్వతం దగ్గర ధర్మశాస్త్రాన్ని చదవడం (30-35)

9 తెలివైన గిబియోనీయులు శాంతి కోసం చేసిన ప్రయత్నం (1-15)

గిబియోనీయుల మోసం
బయటపడడం (16-21)
గిబియోనీయుల్ని కట్టెలు ఏరేవాళ్లుగా, నీళ్లు తోడేవాళ్లుగా నియమించడం (22-27)

10 ఇశ్రాయేలీయులు గిబియోనును కాపాడడం (1-7)
యెహోవా ఇశ్రాయేలీయుల కోసం పోరాడడం (8-15)
పారిపోతున్న శత్రువుల మీద వడగండ్లు (11)
సూర్యుడు కదలకుండా నిలిచి పోవడం (12-14)
దాడిచేస్తున్న ఐదుగురు రాజులు చంపబడడం (16-28)
దక్షిణాన ఉన్న నగరాలు స్వాధీనం చేసుకోబడడం (29-43)

11 ఉత్తరాన ఉన్న నగరాలు స్వాధీనం చేసుకోబడడం (1-15)
యెహోషువ విజయాల వివరాలు (16-23)

12 యొర్దాను తూర్పు వైపున ఓడిపోయిన రాజులు (1-6)
యొర్దాను పడమటి వైపున ఓడిపోయిన రాజులు (7-24)

13 ఇంకా జయించాల్సిన దేశం (1-7)
యొర్దానుకు తూర్పు వైపున్న దేశాన్ని విభజించడం (8-14)
రూబేను గోత్రానికి వచ్చిన భూమి (15-23)
గాదు గోత్రానికి వచ్చిన భూమి (24-28)
తూర్పున మనష్షే గోత్రానికి వచ్చిన భూమి (29-32)
యెహోవాయే లేవీయుల ఆస్తి (33)

14 యొర్దానుకు పడమటి వైపున్న దేశాన్ని విభజించడం (1-5)
కాలేబు హెబ్రోనును స్వాస్థ్యంగా పొందడం (6-15)

15 యూదా గోత్రానికి వచ్చిన భూమి (1-12)
కాలేబు కూతురు భూమిని పొందడం (13-19)
యూదా నగరాలు (20-63)

16 యోసేపు వంశస్థులకు వచ్చిన భూమి (1-4)
ఎఫ్రాయిము గోత్రానికి వచ్చిన భూమి (5-10)

17 పశ్చిమాన మనష్షే గోత్రానికి వచ్చిన భూమి (1-13)
యోసేపు వంశస్థులకు అదనంగా భూమి రావడం (14-18)

18 మిగతా దేశాన్ని షిలోహులో పంచి ఇవ్వడం (1-10)
బెన్యామీను గోత్రానికి వచ్చిన భూమి (11-28)

19 షిమ్యోను గోత్రానికి వచ్చిన భూమి (1-9)
జెబూలూను గోత్రానికి వచ్చిన భూమి (10-16)
ఇశ్శాఖారు గోత్రానికి వచ్చిన భూమి (17-23)
ఆషేరు గోత్రానికి వచ్చిన భూమి (24-31)
నఫ్తాలి గోత్రానికి వచ్చిన భూమి (32-39)
దాను గోత్రానికి వచ్చిన భూమి (40-48)
యెహోషువకు వచ్చిన భూమి (49-51)

20 ఆశ్రయపురాలు (1-9)

21 లేవీయులకు ఇచ్చిన నగరాలు (1-42)
అహరోను వంశస్థులకు ఇచ్చినవి (9-19)
మిగతా కహాతీయులకు ఇచ్చినవి (20-26)
గెర్షోనీయులకు ఇచ్చినవి (27-33)
మెరారీయులకు ఇచ్చినవి (34-40)
యెహోవా వాగ్దానాలు నెరవేరాయి (43-45)

22 తూర్పున ఉన్న గోత్రాలు ఇంటికి తిరిగొచ్చాయి (1-8)
యొర్దాను దగ్గర బలిపీఠం కట్టడం (9-12)
బలిపీఠం ఎందుకు కట్టారో వివరించడం (13-29)
తగాదా పరిష్కరించబడడం (30-34)

23 ఇశ్రాయేలు నాయకులతో యెహోషువ చివరి మాటలు (1-16)
యెహోవా మాటల్లో ఒక్కటి కూడా తప్పిపోలేదు (14)

24 యెహోషువ ఇశ్రాయేలు చరిత్రను చెప్పడం (1-13)
యెహోవాను సేవించమని ప్రోత్సహించడం (14-24)
"నేనూ, నా కుటుంబం యెహోవాను సేవిస్తాం" (15)
ఇశ్రాయేలీయులతో యెహోషువ ఒప్పందం (25-28)
యెహోషువ మరణం, పాతిపెట్టబడడం (29-31)
షెకెములో యోసేపు ఎముకలు పాతిపెట్టబడడం (32)
ఎలియాజరు మరణం, పాతిపెట్టబడడం (33)

---

**1** యెహోవా సేవకుడైన మోషే చనిపోయిన తర్వాత, నూను కుమారుడూ మోషే పరిచారకుడూ[a] అయిన యెహోషువతో* యెహోవా ఇలా అన్నాడు: **2** "నా సేవకుడు మోషే చనిపోయాడు. కాబట్టి నువ్వు లేచి, నువ్వూ ఈ ప్రజలందరూ యొర్దాను నది దాటి, నేను వాళ్లకు అంటే ఇశ్రాయేలు ప్రజలకు ఇవ్వబోతున్న దేశానికి వెళ్లండి.[b] **3** నేను మోషేకు మాటిచ్చినట్టు, మీరు అడుగుపెట్టే ప్రతీ ప్రాంతాన్ని మీకు ఇస్తాను. **4** ఎడారి* మొదలుకొని లెబానోను వరకు, యూఫ్రటీసు మహా నది వరకు, అంటే హిత్తీయుల దేశమంతా, అలాగే పడమటి వైపు# మహా సముద్రం△ వరకు మీ ప్రాంతం ఉంటుంది.[c] **5** నువ్వు బ్రతికినంత కాలం ఎవ్వరూ నీ ముందు నిలవలేరు.[d] నేను మోషేకు తోడుగా ఉన్నట్టే నీకూ తోడుగా ఉంటాను.[e] నేను నిన్ను విడిచిపెట్టను, నిన్ను వదిలేయను.[f] **6** ధైర్యంగా, నిబ్బరంగా ఉండు.[g] ఎందుకంటే, నేను వీళ్ల పూర్వీకులకు ఇస్తానని మాటిచ్చిన దేశాన్ని ఈ ప్రజలు స్వాధీనం చేసుకునేలా నువ్వే నడిపిస్తావు.[h]

**7** "నువ్వైతే ధైర్యంగా, ఎంతో నిబ్బరంగా ఉండి నా సేవకుడైన మోషే నీకు ఆజ్ఞాపించిన ధర్మశాస్త్రమంతటినీ జాగ్రత్తగా పాటించు. దాని నుండి కుడివైపుకు గానీ ఎడమవైపుకు గానీ మళ్లొద్దు,[i] అప్పుడు నువ్వు వెళ్లే ప్రతీచోట తెలివిగా నడుచుకోగలుగుతావు.[j] **8** నువ్వు ధర్మశాస్త్రంలోని విషయాల గురించి మాట్లాడడం మానేయకూడదు,[a] దానిలో రాయబడి ఉన్నవాటన్నిటినీ జాగ్రత్తగా పాటించేలా పగలూ రాత్రీ దాన్ని ధ్యానించాలి;*[b] అప్పుడే నువ్వు విజయం సాధిస్తావు, తెలివిగా నడుచుకుంటావు.[c] **9** నేను నీకు ఆజ్ఞాపిస్తున్నాను; ధైర్యంగా, నిబ్బరంగా ఉండు. నువ్వు వెళ్లే ప్రతీ చోట నీ దేవుడైన యెహోవా నీకు తోడుగా ఉంటాడు కాబట్టి బెదిరిపోకు, భయపడకు."[d]

**10** అప్పుడు యెహోషువ ప్రజల అధికారులకు ఇలా ఆజ్ఞాపించాడు: **11** "పాలెం అంతటా తిరిగి ప్రజలకు ఈ ఆజ్ఞ ఇవ్వండి, 'ఆహారం సిద్ధం చేసుకోండి, మూడు రోజుల్లో మీరు యొర్దాను నది దాటి, స్వాధీనం చేసుకోవడానికి మీ దేవుడైన యెహోవా మీకు ఇస్తున్న దేశాన్ని స్వాధీనం చేసుకుంటారు.'"[e]

**12** తర్వాత రూబేనీయులతో, గాదీయులతో, మనష్షే అర్ధగోత్రం వాళ్లతో యెహోషువ ఇలా అన్నాడు: **13** "యెహోవా సేవకుడైన మోషే మీకు ఇచ్చిన ఈ ఆజ్ఞ గుర్తుచేసుకోండి:[f] 'మీ దేవుడైన యెహోవా మీకు విశ్రాంతి ఇస్తున్నాడు; ఆయన ఈ దేశాన్ని మీకు ఇచ్చాడు. **14** మీ భార్యలు, మీ పిల్లలు, మీ పశువులు యొర్దానుకు ఇవతలి వైపున* మోషే మీకు ఇచ్చిన ప్రాంతంలో ఉంటారు,[g] అయితే బలమైన యోధులైన[h] మీరు యుద్ధ పంక్తులు తీరి, మీ సహోదరుల కన్నా ముందు ఈ నది దాటాలి.[i] మీరు వాళ్లకు సహాయం చేయాలి, **15** యెహోవా మీకు ఇచ్చినట్టే మీ సహోదరులకు విశ్రాంతినిచ్చే వరకు, మీ దేవుడైన

**1:1** *"యెహోవాయే రక్షణ" అని అర్థం. **1:4** *పదకోశం చూడండి. #లేదా "సూర్యాస్తమయం వైపు." △అంటే, మధ్యధరా సముద్రం.

**1:8** *లేదా "చిన్న స్వరంతో చదవాలి; జాగ్రత్తగా చదవాలి." **1:14** *అంటే, తూర్పు వైపున.

**1వ అధ్యా.**
a సం 11:28
b ద్వితీ 3:28
c ఆది 15:18; సం 34:2, 3; ద్వితీ 1:7
d ద్వితీ 11:25
e నిర్గ 3:12
f ద్వితీ 31:6
g ద్వితీ 31:23
h ఆది 12:7; ఆది 15:18; ఆది 26:3
i ద్వితీ 5:32
j ద్వితీ 29:9; 1రా 2:3

**2వ వరుస**
a ద్వితీ 6:6; ద్వితీ 30:14
b ద్వితీ 17:18, 19; కీర్త 1:1, 2; 1తి 4:15; యాకో 1:25
c 1ది 22:13
d నిర్గ 23:27; ద్వితీ 31:7, 8
e ద్వితీ 9:1; యెహో 3:2, 3
f సం 32:20-22; యెహో 22:1-4
g ద్వితీ 3:19, 20; ద్వితీ 29:8; యెహో 13:8
h సం 1:3; సం 26:2
i ద్వితీ 3:18

యెహోవా వాళ్లకు ఇస్తున్న దేశాన్ని వాళ్లు కూడా
స్వాధీనం చేసుకునేంత వరకు మీరు వాళ్లకు
సహాయం చేయాలి. ఆ తర్వాత, మీరు ఆక్రమిం
చుకుని నివసించడానికి మీకు ఇవ్వబడిన
ప్రాంతానికి, అంటే యెహోవా సేవకుడైన మోషే
యొర్దానుకు తూర్పు వైపున మీకు ఇచ్చిన
ప్రాంతానికి తిరిగి రండి.’ ”[a]

**16** అప్పుడు వాళ్లు యెహోషువతో ఇలా
అన్నారు: “నువ్వు ఆజ్ఞాపించినవన్నీ చేస్తాం,
నువ్వు ఎక్కడికి పంపిస్తే అక్కడికి వెళ్తాం.[b]
**17** మోషే చెప్పిన వాటన్నిటికీ లోబడినట్టే నీకూ
లోబడతాం. నీ దేవుడైన యెహోవా మోషేకు
తోడుగా ఉన్నట్టే నీకూ తోడుగా ఉండాలి.[c]
**18** నీ ఆదేశాన్ని ఎదిరించి, నువ్వు ఇచ్చే
ప్రతీ ఆజ్ఞను పాటించని ఏ వ్యక్తి అయినాసరే
చంపబడతాడు.[d] నువ్వైతే ధైర్యంగా, నిబ్బరంగా
ఉండు.”[e]

**2** ఆ తర్వాత నూను కుమారుడైన యెహో
షువ రహస్యంగా ఇద్దరు మనుషుల్ని
షిత్తీము[f] నుండి గూఢచారులుగా పంపించాడు.
అతను వాళ్లకు ఇలా చెప్పాడు: “మీరు వెళ్లి
దేశాన్ని, ముఖ్యంగా యెరికోను పరిశీలించి
రండి.” కాబట్టి వాళ్లు యెరికోకు వెళ్లారు.
వాళ్లు అక్కడ రాహాబు[g] అనే వేశ్య ఇంటికి వెళ్లి
ఆమె ఇంట్లో బసచేశారు. **2** యెరికో రాజుకు,
“ఇదిగో! మన దేశాన్ని వేగుచూడడానికి రాత్రి
పూట ఇశ్రాయేలు మనుషులు వచ్చారు” అనే
వార్త అందింది. **3** అప్పుడు యెరికో రాజు
రాహాబుకు ఇలా కబురు పంపించాడు: “నీ దగ్గ
రికి వచ్చి నీ ఇంట్లో ఉంటున్న మనుషుల్ని బయ
టికి తీసుకురా. వాళ్లు దేశాన్నంతటినీ వేగు
చూడడానికి వచ్చారు.”

**4** అయితే ఆమె ఆ ఇద్దరు మనుషుల్ని
తీసుకెళ్లి దాచిపెట్టింది. ఆ తర్వాత ఆమె రాజు
పంపిన మనుషులతో ఇలా అంది: “వాళ్లు నా
దగ్గరికి వచ్చిన మాట నిజమే. కానీ వాళ్లు ఎక్కడి
నుండి వచ్చారో నాకు తెలీదు. **5** చీకటి పడి
నప్పుడు, నగర ద్వారం మూసేసే సమయా
నికి ఆ మనుషులు వెళ్లిపోయారు. వాళ్లు
ఎక్కడికి వెళ్లారో నాకు తెలీదు, అయితే
మీరు త్వరగా వాళ్ల వెనకాలే వెళ్తే వాళ్లను పట్టు

**1వ అధ్యా.**
a సం 32:33 యెహో 22:4, 9
b సం 32:17, 25
c సం 27:18, 20 ద్వితీ 34:9
d ద్వితీ 17:12
e ద్వితీ 31:7 యెహో 1:6, 9

**2వ అధ్యా.**
f సం 25:1 సం 33:49
g యెహో 6:17 మత్త 1:5 హెబ్రీ 11:31 యాకో 2:25

**2వ వరుస**
a న్యా 3:28 న్యా 12:5
b నిర్గ 3:8
c నిర్గ 23:27 ద్వితీ 2:25 ద్వితీ 11:25
d నిర్గ 15:15 యెహో 5:1
e నిర్గ 14:21 నిర్గ 15:13, 14
f సం 21:21-24
g సం 21:33, 34 ద్వితీ 3:3 యెహో 9:9, 10
h ద్వితీ 4:39 2ది 20:6 దాని 4:35
i యెహో 6:23

కోగలుగుతారు.” **6** (అయితే ఆమె వాళ్లను
మిద్దె* మీదికి తీసుకెళ్లి, వరుసగా పరిచివున్న
జనుప కట్టెల మధ్య వాళ్లను దాచిపెట్టింది.)
**7** దాంతో రాజు పంపిన మనుషులు వాళ్లను
వెతుక్కుంటూ యొర్దాను రేవుల*[a] దారిలో
వెళ్లారు. వాళ్లు బయటికి వెళ్లగానే నగర
ద్వారాన్ని మూసేశారు.

**8** ఆ ఇద్దరు మనుషులు పడుకునే
ముందు, ఆమె మిద్దె మీదున్న వాళ్ల దగ్గ
రికి వచ్చి, **9** వాళ్లతో ఇలా అంది: “యెహోవా
మీకు ఈ దేశాన్ని[b] ఇస్తాడని నాకు తెలుసు,
మీరంటే మాకు భయం పట్టుకుంది.[c] మీ వల్ల
మా దేశ ప్రజలందరి గుండెలు జారిపోయాయి.[d]
**10** ఎందుకంటే మీరు ఐగుప్తు* నుండి వస్తు
న్నప్పుడు యెహోవా మీ ముందు ఎర్రస
ముద్రం నీళ్లను ఎలా ఎండిపోయేలా చేశాడో,[e]
అమోరీయుల ఇద్దరు రాజులైన సీహోనును,[f]
ఓగును[g] మీరు ఏమి చేశారో, యొర్దాను అవ
తల# మీరు వాళ్లను ఎలా పూర్తిగా నాశనం
చేశారో మేము విన్నాం. **11** అది విన్నప్పుడు
మేము చాలా భయపడిపోయాం.* మిమ్మల్ని
ఎదిరించే ధైర్యం మాలో ఎవ్వరికీ లేదు. ఎందు
కంటే మీ దేవుడైన యెహోవా పైన ఆకాశంలో,
కింద భూమ్మీద దేవుడు.[h] **12** నేను మీ మీద
విశ్వసనీయ ప్రేమ చూపించాను కాబట్టి మీరు
కూడా నా తండ్రి ఇంటివాళ్లమీద విశ్వసనీయ
ప్రేమ చూపిస్తారని యెహోవా పేరున దయ
చేసి ప్రమాణం చేయండి; అంతేకాదు, నమ్మ
దానికి* ఒక సూచన ఇవ్వండి. **13** మీరు
నా తల్లిదండ్రుల, నా అన్నదమ్ముల, అక్కచెల్లెళ్ల
ప్రాణాల్ని, వాళ్ల తరఫు వాళ్లందరి ప్రాణాల్ని
కాపాడాలి, మేము చావకుండా మీరు మమ్మల్ని
రక్షించాలి.”[i]

**14** అప్పుడు వాళ్లు ఆమెతో ఇలా అన్నారు:
“మీ ప్రాణాలకు బదులుగా మా ప్రాణాలు ఇస్తాం!
మేము వచ్చిన పని గురించి మీరు చెప్పకుండా

**2:6** *లేదా “డాబా.” **2:7** *అంటే, నదిని నడుస్తూ దాటగలిగేలా లోతు తక్కువ ఉన్న ప్రదేశం. **2:10** *లేదా “ఈజిప్టు.” #అంటే, తూర్పు వైపున. **2:11** *లేదా “మా గుండెలు నీరుగారిపోయాయి.” **2:12** *లేదా “నమ్మదగిన.”

ఉంటే, యెహోవా మాకు ఈ దేశాన్ని ఇచ్చి
నప్పుడు మీ మీద విశ్వసనీయ ప్రేమను,
నమ్మకత్వాన్ని చూపిస్తాం.” **15** తర్వాత ఆమె
వాళ్లను ఒక తాడుతో కిటికీ నుండి కిందికి
దింపింది. ఎందుకంటే ఆమె ఇల్లు నగర
ప్రాకారం మీద ఉంది.[a] **16** అప్పుడు ఆమె
వాళ్లతో, “మిమ్మల్ని వెదికేవాళ్లకు మీరు దొరక
కుండా కొండలకు వెళ్లి మూడు రోజులు అక్కడే
దాక్కోండి. వాళ్లు వెనక్కి వచ్చిన తర్వాత, మీ
దారిన మీరు వెళ్లొచ్చు” అని అంది.

**17** ఆ మనుషులు ఆమెతో ఇలా అన్నారు:
“నువ్వు మాతో చేయించిన ప్రమాణానికి[b]
మేము కట్టుబడి ఉండాలంటే **18** మేము ఈ
దేశానికి వచ్చినప్పుడు, నువ్వు మమ్మల్ని
దింపిన కిటికీకి ఈ ఎర్ర తాడు కట్టాలి. నువ్వు
నీ తల్లిదండ్రుల్ని, నీ అన్నదమ్ముల్ని, నీ తండ్రి
ఇంటివాళ్లందర్నీ నీ ఇంట్లోకి తెచ్చుకోవాలి.[c]
**19** నీ ఇంట్లో నుండి ఎవరైనా బయటికి
వెళ్తే వాళ్ల చావుకు* వాళ్లే బాధ్యులౌతారు, మా
మీద అపరాధం ఉండదు. అయితే నీతోపాటు
నీ ఇంట్లో ఉన్న ఎవరికైనా హాని జరిగితే, వాళ్ల
చావుకు మేము బాధ్యులమౌతాం. **20** కానీ
మేము వచ్చిన పని గురించి నువ్వు ఎవరికైనా
చెప్తే,[d] నువ్వు మాతో చేయించిన ప్రమాణా
నికి మేము కట్టుబడి ఉండం.” **21** దానికి
ఆమె, “మీరు చెప్పినట్టే జరగాలి” అని అంది.

ఆమె ఆ మాట చెప్పి వాళ్లను పంపించే
సింది, వాళ్లు తమ దారిన వెళ్లిపోయారు.
ఆ తర్వాత ఆమె కిటికీకి ఎర్ర తాడు కట్టింది.
**22** అప్పుడు వాళ్లు అక్కడి నుండి కొండలకు
వెళ్లి తమను వెదుకుతున్నవాళ్లు తిరిగొచ్చే వరకు
మూడు రోజులు అక్కడే ఉన్నారు. వెదుకుతున్న
వాళ్లు ఈ ఇద్దరి కోసం అన్ని దారులు వెది
కారు కానీ వాళ్లు దొరకలేదు. **23** తర్వాత
ఆ ఇద్దరు మనుషులు కొండల నుండి కిందికి
దిగి, నది దాటి నూను కుమారుడైన యెహో
షువ దగ్గరికి వచ్చారు. వాళ్లు తమకు జరిగిన
వన్నీ అతనికి చెప్పారు. **24** వాళ్లు యెహోషు
వతో ఇలా అన్నారు: “యెహోవా ఆ దేశాన్నంతా
మనకు అప్పగించాడు.[e] నిజానికి, మనల్ని బట్టి
ఆ దేశంలో ఉన్న వాళ్లందరి గుండెలు జారి
పోయాయి.”[a]

**3** ఆ తర్వాత యెహోషువ ఉదయాన్నే లేచి,
అతనూ ఇశ్రాయేలీయులు* అందరూ
షిత్తీము[b] నుండి బయల్దేరి యొర్దాను నది దగ్గ
రికి వచ్చారు. వాళ్లు వెంటనే నది దాటే బదులు
ఆ రాత్రి అక్కడే గడిపారు.

**2** మూడు రోజుల తర్వాత, అధికారులు[c]
పాలెం అంతా తిరిగి, **3** ప్రజలకు ఇలా
ఆజ్ఞాపించారు: “మీ దేవుడైన యెహోవా
ఒప్పంద* మందసాన్ని# లేవీయులైన యాజ
కులు మోయడం[d] మీరు చూడగానే, మీరున్న
చోట నుండి బయల్దేరి దాని వెనక వెళ్లాలి.
**4** అయితే, మీరు దానికి దాదాపు 2,000
మూరల* దూరంలో ఉండాలి; అంతకుమించి
ఏమాత్రం దగ్గరికి వెళ్లకండి, అప్పుడు మీరు
వెళ్లాల్సిన దారి మీకు తెలుస్తుంది. ఎందుకంటే,
మీరు ఇంతకుముందు ఎప్పుడూ ఆ దారిలో
వెళ్లలేదు.”

**5** అప్పుడు యెహోషువ ప్రజలకు ఇలా
చెప్పాడు: “రేపు యెహోవా మీ మధ్య అద్భుత
మైన పనులు చేస్తాడు[e] కాబట్టి మిమ్మల్ని మీరు
పవిత్రపర్చుకోండి.”[f]

**6** తర్వాత యెహోషువ యాజకులతో,
“ఒప్పంద మందసాన్ని ఎత్తుకొని[g] ప్రజలకు
ముందుగా వెళ్లండి” అని చెప్పాడు. కాబట్టి
వాళ్లు ఒప్పంద మందసాన్ని ఎత్తుకొని ప్రజలకు
ముందుగా వెళ్లారు.

**7** ఆ తర్వాత యెహోవా యెహోషువతో
ఇలా అన్నాడు: “ఈ రోజు నేను ఇశ్రాయేలు
ప్రజలందరి దృష్టిలో నిన్ను ఘనపర్చడం మొద
లుపెడతాను.[h] అప్పుడు, నేను మోషేకు తోడుగా
ఉన్నట్టే[i] నీకూ తోడుగా ఉంటానని[j] వాళ్లు
తెలుసుకుంటారు. **8** ఒప్పంద మందసాన్ని
మోస్తున్న యాజకులకు నువ్వు ఈ ఆజ్ఞ
ఇవ్వు: ‘మీరు యొర్దాను నది నీళ్ల దగ్గరికి
చేరుకున్నప్పుడు ఆ నీళ్లలో కదలకుండా నిల
బడాలి.’ ”[k]

**2వ అధ్యా.**
a హెబ్రీ 11:31
b సం 30:2
c యెహో 6:23
d యెహో 2:14
e నిర్గ 23:31; యెహో 6:2; యెహో 21:44

**2వ వరుస**
a నిర్గ 15:14-16; యెహో 2:9-11; యెహో 5:1

**3వ అధ్యా.**
b సం 25:1; యెహో 2:1
c ద్వితీ 1:15; యెహో 1:10, 11
d సం 4:15; 1ది 15:2
e నిర్గ 34:10
f నిర్గ 19:10; లేవీ 20:7
g నిర్గ 25:10; సం 4:15
h యెహో 4:14
i నిర్గ 3:12; నిర్గ 14:31
j యెహో 1:5, 17
k యెహో 3:17

**2:19** *అక్ష., “రక్తానికి.”

**3:1** *అక్ష., “ఇశ్రాయేలు కుమారులు.” **3:3** *లేదా “నిబంధన.” #లేదా “పెద్దపెట్టెను.” **3:4** *దాదాపు 890 మీటర్లు (2,920 అడుగులు). అనుబంధం B14 చూడండి.

**9** యెహోషువ ఇశ్రాయేలీయులకు ఇలా చెప్పాడు: “మీరు ఇక్కడికి వచ్చి మీ దేవుడైన యెహోవా చెప్పేది వినండి.” **10** ఆ తర్వాత యెహోషువ ఇలా అన్నాడు: “జీవంగల దేవుడు మీ మధ్య ఉన్నాడనీ[a] ఆయన కనానీయుల్ని, హిత్తీయుల్ని, హివ్వీయుల్ని, పెరిజ్జీయుల్ని, గిర్గాషీయుల్ని, అమోరీయుల్ని, యెబూసీయుల్ని మీ ఎదుట నుండి తప్పకుండా వెళ్లగొడతాడనీ[b] మీరు దీనివల్ల తెలుసుకుంటారు. **11** ఇదిగో! భూమంతటికీ ప్రభువైన వ్యక్తి ఒప్పంద మందసం మీకు ముందుగా యొర్దాను నదిలోకి వెళ్తోంది. **12** ఇప్పుడు మీరు ఇశ్రాయేలు గోత్రాల నుండి, గోత్రానికి ఒకరు చొప్పున 12 మంది మనుషుల్ని ఎంపిక చేయండి.[c] **13** భూమంతటికీ ప్రభువైన యెహోవా మందసాన్ని మోస్తున్న యాజకుల పాదాలు యొర్దాను నీళ్లను తాకగానే, ఎగువ నుండి ప్రవహిస్తున్న యొర్దాను నది నీళ్లు ఆగిపోతాయి; అవి కదలకుండా గోడలా* నిలబడతాయి.”[d]

**14** కాబట్టి ప్రజలు యొర్దాను దాటడానికి తమ డేరాల దగ్గర నుండి బయల్దేరినప్పుడు, ఒప్పంద మందసాన్ని[e] మోస్తున్న యాజకులు వాళ్లకు ముందుగా వెళ్లారు. **15** మందసాన్ని మోస్తున్న యాజకులు యొర్దాను నది దగ్గరికి చేరుకొని, తమ పాదాల్ని నీళ్లలో పెట్టగానే (కోత కాలం అంతటా యొర్దాను నది గట్లు నీళ్లతో పొంగిపొర్లుతాయి),[f] **16** ఎగువ నుండి ప్రవహిస్తున్న నీళ్లు కదలకుండా నిలబడ్డాయి. అవి ఎంతో దూరాన, సారెతాను దగ్గరున్న ఆదాము అనే నగరం దగ్గర గోడలా* నిలబడ్డాయి. అదే సమయంలో దిగువన అరాబా సముద్రం వైపు, అంటే ఉప్పు సముద్రం# వైపు వెళ్తున్న నీళ్లు ఖాళీ అయ్యాయి. నీళ్లు ఆగిపోవడంతో ప్రజలు యెరికోకు ఎదురుగా నది దాటారు. **17** ఇశ్రాయేలు ప్రజలంతా పొడినేల మీద నది దాటుతుండగా,[g] యెహోవా ఒప్పంద మందసాన్ని మోస్తున్న యాజకులు యొర్దాను నది మధ్యలో అలాగే నిలబడివున్నారు.[h] అలా ఆ మొత్తం జనం యొర్దాను నది దాటింది.

**3:13, 16** *లేదా “ఆనకట్టలా.” **3:16** #అంటే, మృత సముద్రం.

# 4

ప్రజలందరూ యొర్దాను నది దాటిన వెంటనే, యెహోవా యెహోషువతో ఇలా అన్నాడు: **2** “నువ్వు గోత్రానికి ఒకరు చొప్పున ప్రజల్లో నుండి 12 మందిని ఎంచుకుని,[a] **3** వాళ్లకు ఇలా ఆజ్ఞాపించు: ‘యొర్దాను మధ్య నుండి, అంటే యాజకులు పాదాలు కదల్చకుండా నిలబడివున్న స్థలం[b] నుండి 12 రాళ్లు తీసుకొచ్చి వాటిని మీరు రాత్రి బస చేసే చోట ఉంచండి.’ ”[c]

**4** కాబట్టి యెహోషువ, గోత్రానికి ఒకరు చొప్పున ఇశ్రాయేలీయుల్లో నుండి తాను నియమించిన 12 మందిని పిలిచి, **5** వాళ్లకు ఇలా చెప్పాడు: “మీ దేవుడైన యెహోవా మందసాన్ని దాటి యొర్దాను మధ్యలోకి వెళ్లి, ఇశ్రాయేలీయుల గోత్రాల లెక్క ప్రకారం మీలో ప్రతీ ఒక్కరు తమ భుజాల మీద ఒక రాయిని మోసుకురావాలి. **6** ఆ రాళ్లు మీ మధ్య సూచనగా ఉండాలి. తర్వాత ఎప్పుడైనా మీ పిల్లలు,* ‘ఈ రాళ్లు ఇక్కడ ఎందుకు ఉన్నాయి?’ అని మిమ్మల్ని అడిగితే,[d] **7** మీరు వాళ్లకు ఇలా చెప్పాలి: ‘ఎందుకంటే, యెహోవా ఒప్పంద మందసం ముందు యొర్దాను నది నీళ్లు ఆగిపోయాయి.[e] ఆ మందసం యొర్దాను నదిని దాటినప్పుడు యొర్దాను నీళ్లు ఆగిపోయాయి. ఈ రాళ్లు ఇశ్రాయేలు ప్రజలకు ఎప్పటికీ జ్ఞాపకార్థంగా* ఉంటాయి.’ ”[f]

**8** ఇశ్రాయేలీయులు యెహోషువ ఆజ్ఞాపించినట్టే చేశారు. యెహోవా యెహోషువకు చెప్పినట్టే, వాళ్లు యొర్దాను మధ్య నుండి ఇశ్రాయేలీయుల గోత్రాల లెక్క ప్రకారం 12 రాళ్లను తీసుకున్నారు. వాళ్లు వాటిని తీసుకొచ్చి తాము రాత్రి బస చేయబోయే చోట ఉంచారు.

**9** యొర్దాను మధ్యలో, ఒప్పంద మందసాన్ని మోస్తున్న యాజకులు తమ పాదాల్ని నిలిపిన చోట[g] కూడా యెహోషువ 12 రాళ్లను ఉంచాడు. అవి ఈ రోజు వరకు అక్కడే ఉన్నాయి.

**10** మోషే యెహోషువకు ఆజ్ఞాపించిన వాటన్నిటి ప్రకారం, ప్రజలకు చెప్పమని యెహోవా యెహోషువకు ఆదేశించినవన్నీ పూర్తయ్యేవరకు మందసాన్ని మోస్తున్న యాజ

**4:6** *అక్ష., “కుమారులు.” **4:7** *లేదా “జ్ఞాపికగా.”

**3వ అధ్యా.**
a ద్వితీ 7:21
b నిర్గ 3:8; ద్వితీ 7:1; కీర్త 44:2
c యెహో 4:2, 3
d కీర్త 114:1, 3
e నిర్గ 25:10; యెహో 3:6; అపొ 7:44, 45
f యెహో 4:18; 1ది 12:15
g కీర్త 66:6
h యెహో 4:3

**2వ వరుస**

**4వ అధ్యా.**
a యెహో 3:12, 13
b యెహో 3:17
c యెహో 4:19, 20
d నిర్గ 13:14; ద్వితీ 6:20, 21; కీర్త 78:3, 4
e యెహో 3:13, 16
f ద్వితీ 4:9
g యెహో 3:17

కులు యొర్దాను మధ్యలో నిలబడేవున్నారు. ఈలోగా ప్రజలు త్వరత్వరగా నది దాటారు. **11** ప్రజలందరూ దాటిన వెంటనే, వాళ్లు చూస్తుండగా యాజకులు యెహోవా మందసాన్ని మోసుకుంటూ దాటారు.[a] **12** మోషే తమకు ఆజ్ఞాపించినట్టే[b] రూబేనీయులు, గాదీయులు, మనష్షే అర్ధగోత్రం వాళ్లు యుద్ధ పంక్తులు తీరి ఇతర ఇశ్రాయేలీయులకు ముందుగా నది దాటారు.[c] **13** ఆయుధాలు ధరించిన దాదాపు 40,000 మంది సైనికులు యెహోవా సన్నిధిలో యెరికో ఎడారి మైదానాలకు వెళ్లారు.

**14** ఆ రోజున యెహోవా ఇశ్రాయేలు ప్రజలందరి దృష్టిలో యెహోషువను ఘనపర్చాడు.[d] వాళ్లు మోషేను ఎంతో గౌరవించినట్టే[e] యెహోషువను కూడా అతను బ్రతికున్నంత కాలం ఎంతో గౌరవించారు.*

**15** ఆ తర్వాత యెహోవా యెహోషువతో ఇలా అన్నాడు: **16** “యొర్దానులో నుండి బయటికి రమ్మని సాక్ష్యపు మందసం[f] మోస్తున్న యాజకులకు ఆజ్ఞాపించు.” **17** కాబట్టి యెహోషువ, “యొర్దానులో నుండి బయటికి రండి” అని యాజకులకు ఆజ్ఞాపించాడు. **18** యెహోవా ఒప్పంద మందసాన్ని మోస్తున్న యాజకులు[g] యొర్దాను మధ్యలో నుండి బయటికి వచ్చి వాళ్ల పాదాల్ని తీరాన మోపినప్పుడు, యొర్దాను నది మళ్లీ ప్రవహించడం మొదలుపెట్టింది, దాని గట్లు అంతకుముందులా నీళ్లతో పొంగి పొర్లాయి.[h]

**19** మొదటి నెల పదో రోజున ప్రజలు యొర్దానులో నుండి బయటికి వచ్చి, యెరికో తూర్పు సరిహద్దున ఉన్న గిల్గాలులో బస చేశారు.[i]

**20** యొర్దాను నదిలో నుండి తీసుకొచ్చిన 12 రాళ్ల విషయానికొస్తే, యెహోషువ వాటిని గిల్గాలులో నిలబెట్టించాడు.[j] **21** ఆ తర్వాత అతను ఇశ్రాయేలీయులతో ఇలా అన్నాడు: “భవిష్యత్తులో మీ పిల్లలు, ‘ఈ రాళ్లు ఏమిటి?’ అని మిమ్మల్ని అడిగితే,[k] **22** మీరు మీ పిల్లలకు ఇలా వివరించాలి: ‘ఇశ్రాయేలీయులు పొడినేల మీద యొర్దాను నది దాటారు.[l]

4:14 *అక్ష., “భయపడ్డారు.”

**4వ అధ్యా.**
a యెహో 3:8, 17
b సం 32:20-22; సం 32:25-29
c యెహో 1:12, 14
d యెహో 3:7
e నిర్గ 14:31
f నిర్గ 25:22
g సం 4:15
h యెహో 3:13, 15
i యెహో 4:3; యెహో 5:8, 9; యెహో 10:6
j యెహో 4:8
k కీర్త 44:1
l యెహో 3:17; కీర్త 66:6

**2వ వరుస**
a నిర్గ 14:21; యెష 63:12; హెబ్రీ 11:29
b నిర్గ 9:16; నిర్గ 15:6; ద్వితీ 28:10; 1స 17:46; 2రా 19:19; కీర్త 106:8

**5వ అధ్యా.**
c ఆది 10:15, 16
d నిర్గ 15:15; యెహో 2:24
e ఆది 17:9-11
f యెహో 5:8, 9
g సం 14:29; ద్వితీ 2:14
h సం 14:22, 23
i సం 14:33; ద్వితీ 1:3
j ఆది 13:14, 15

**23** ప్రజలు ఎర్రసముద్రం దాటేవరకు మీ దేవుడైన యెహోవా వాళ్ల ఎదుట దాన్ని ఎండిపోయేలా చేసినట్టే,[a] మేము యొర్దాను నది దాటేవరకు మీ దేవుడైన యెహోవా మా ఎదుట యొర్దాను నీళ్లను ఎండిపోయేలా చేశాడు. **24** యెహోవా చెయ్యి ఎంత బలమైనదో భూమ్మీది ప్రజలందరూ తెలుసుకోవాలనీ,[b] మీరు మీ దేవుడైన యెహోవాకు ఎప్పుడూ భయపడాలనీ ఆయన అలా చేశాడు.’ ”

**5** ఇశ్రాయేలీయులు యొర్దాను నది దాటే వరకు యెహోవా వాళ్ల ఎదుట దాని నీళ్లను ఎండిపోయేలా చేశాడని యొర్దానుకు పడమటి వైపున్న* అమోరీయుల రాజులందరూ,[c] సముద్ర తీరాన ఉన్న కనానీయుల రాజులందరూ విన్నారు. అది విన్న వెంటనే వాళ్లు చాలా భయపడిపోయారు,#[d] ఇశ్రాయేలీయుల్ని బట్టి వాళ్లలో ఏమాత్రం ధైర్యం లేకుండా పోయింది.

**2** అప్పుడు యెహోవా యెహోషువకు ఇలా చెప్పాడు: “రాతి కత్తులు చేయించి ఇశ్రాయేలు పురుషులకు మళ్లీ రెండోసారి సున్నతి చేయించు.”[e] **3** కాబట్టి యెహోషువ రాతి కత్తులు చేయించి, గిబియత్-హారాలోతులో* ఇశ్రాయేలు పురుషులకు సున్నతి చేయించాడు.[f] **4** యెహోషువ వాళ్లకు సున్నతి ఎందుకు చేయించాడంటే, ఐగుప్తు నుండి వచ్చినవాళ్లలో పురుషులందరూ అంటే యోధులందరూ* ఐగుప్తు నుండి వచ్చాక, దారిలో ఎడారిలోనే చనిపోయారు.[g] **5** ఐగుప్తు నుండి వచ్చిన వాళ్లందరూ సున్నతి పొందారు, కానీ ఐగుప్తు నుండి వస్తున్నప్పుడు ఎడారి మార్గంలో పుట్టినవాళ్లంతా సున్నతి పొందలేదు. **6** ఇశ్రాయేలు జనమంతా చనిపోయేవరకు, అంటే ఐగుప్తు నుండి వచ్చి యెహోవా స్వరానికి లోబడని యోధులందరూ చనిపోయేవరకు[h] ఇశ్రాయేలీయులు 40 సంవత్సరాలు[i] ఎడారిలోనే నడిచారు. యెహోవా తన ప్రజలకు* ఇస్తానని వాళ్ల పూర్వీకులకు వాగ్దానం చేసిన దేశాన్ని,[j] అంటే పాలుతేనెలు

5:1 *అక్ష., “సముద్రం వైపున్న.” #లేదా “వాళ్ల గుండెలు నీరుగారిపోయాయి.” 5:3 *“ముందోళ్ల కొండ” అని అర్థం. 5:4 *లేదా “సైన్యంలో పని చేసే వయసున్న మగవాళ్లందరూ.” 5:6 *అక్ష., “మనకు.”

ప్రవహించే దేశాన్ని[a] వాళ్లను ఎన్నడూ చూడ
నివ్వనని యెహోవా వాళ్లతో ప్రమాణం చేశాడు.[b]
**7** కాబట్టి ఆయన వాళ్ల స్థానంలో వాళ్ల కుమా
రుల్ని ఈ దేశానికి తీసుకొచ్చాడు.[c] వీళ్లకు
యెహోషువ సున్నతి చేయించాడు; దారిలో
వీళ్లకు సున్నతి చేయించలేదు కాబట్టి వీళ్లు
సున్నతి పొందలేదు.

**8** జనం మొత్తం సున్నతి చేయించుకున్న
తర్వాత, వాళ్లు కోలుకునేంత వరకు పాలెంలోనే
ఉండిపోయారు.

**9** అప్పుడు యెహోవా యెహోషువతో ఇలా
అన్నాడు: “ఈ రోజు నేను ఐగుప్తు నిందను
మీ మీద నుండి తొలగించాను.”* అందుకే
నేటివరకు ఆ స్థలాన్ని గిల్గాలు#[d] అని
పిలుస్తున్నారు.

**10** ఇశ్రాయేలీయులు గిల్గాలులోనే ఉండిపో
యారు. వాళ్లు యెరికో ఎడారి మైదానాల్లో ఆ
నెల 14వ రోజు సాయంత్రం పస్కా ఆచరించారు.[e]
**11** పస్కా తర్వాతి రోజు నుండే వాళ్లు ఆ దేశ
పంటను అంటే పులవని రొట్టెల్ని,[f] వేయించిన
ధాన్యాన్ని తినడం మొదలుపెట్టారు. **12** వాళ్లు
ఆ దేశ పంటలో కొంత తిన్న రోజు నుండి
మన్నా ఆగిపోయింది; ఇశ్రాయేలీయులకు ఇక
మన్నా దొరకలేదు.[g] అయితే ఆ సంవత్సరంలో
వాళ్లు కనాను దేశపు పంటను తినడం మొదలు
పెట్టారు.[h]

**13** యెహోషువ యెరికో దగ్గర ఉన్నప్పుడు,
అతను తలెత్తి చూడగా చేతిలో కత్తి పట్టు
కొని ఉన్న[i] ఒక వ్యక్తి కనిపించాడు.[j] యెహో
షువ ఆయన దగ్గరికి వెళ్లి, “నువ్వు మా
వైపు ఉన్నావా, మా శత్రువుల వైపు ఉన్నావా?”
అని అడిగాడు. **14** దానికి ఆయన, “లేదు,
నేను యెహోవా సైన్యానికి అధిపతిగా వచ్చాను”[k]
అని అన్నాడు. వెంటనే యెహోషువ నేలమీద
సాగిలపడి, “నా ప్రభువు తన సేవకునికి ఏమి
చెప్పాలనుకుంటున్నాడు?” అని ఆయన్ని అడి
గాడు. **15** అప్పుడు యెహోవా సైన్యానికి అధి
పతి, “నీ పాదాలకు ఉన్న చెప్పులు తీసేయి.
నువ్వు నిలబడివున్న స్థలం పవిత్రమైనది” అని
యెహోషువకు చెప్పాడు. యెహోషువ వెంటనే
అలా చేశాడు.[a]

**6** ఇశ్రాయేలీయుల కారణంగా యెరికో నగర
ద్వారాన్ని గట్టిగా మూసేశారు; ఎవరూ
బయటికి వెళ్లడం లేదు, లోపలికి రావడం లేదు.[b]

**2** అప్పుడు యెహోవా యెహోషువతో ఇలా
అన్నాడు: “చూడు, నేను యెరికోను, దాని
రాజును, దాని బలమైన యోధుల్ని నీ చేతికి అప్ప
గించాను.[c] **3** యోధులైన మీరంతా నగరం
చుట్టూ ఒకసారి తిరగాలి. అలా మీరు ఆరు
రోజుల పాటు తిరగాలి. **4** ఏడుగురు యాజ
కులు ఏడు బూరల్ని* పట్టుకొని మందసం
ముందు వెళ్లే ఏర్పాటు చేయి. అయితే ఏడో
రోజున, మీరు నగరం చుట్టూ ఏడుసార్లు తిర
గాలి. అప్పుడు యాజకులు బూరలు ఊదాలి.[d]
**5** బూరలు ఊదినప్పుడు, మీరు ఆ శబ్దం* విన
గానే, ప్రజలందరూ పెద్దగా యుద్ధకేక వేయాలి.
అప్పుడు ఆ నగర ప్రాకారం కుప్పకూలు
తుంది,[e] ప్రజల్లో ప్రతీ ఒక్కరు నేరుగా నగరంలోకి
వెళ్లాలి.”

**6** కాబట్టి నూను కుమారుడైన యెహోషువ
యాజకుల్ని పిలిచి ఇలా చెప్పాడు: “ఒప్పంద
మందసాన్ని ఎత్తండి, ఏడుగురు యాజకులు
ఏడు బూరలు పట్టుకొని యెహోవా మందసం
ముందు నడవాలి.”[f] **7** తర్వాత అతను ప్రజ
లతో, “మీరు ముందుకు వెళ్తూ ఉండండి, నగరం
చుట్టూ తిరగండి; ఆయుధాలు ధరించినవాళ్లు[g]
యెహోవా మందసం ముందు నడవాలి” అని
చెప్పాడు. **8** యెహోషువ ప్రజలకు చెప్పినట్టే,
యెహోవా ఎదుట ఏడు బూరలు పట్టుకొని
ఉన్న ఏడుగురు యాజకులు ముందుకు నడుస్తూ
బూరలు ఊదుతున్నారు, యెహోవా ఒప్పంద
మందసం వాళ్ల వెనక వెళ్తూ ఉంది. **9** ఆయు
ధాలు ధరించినవాళ్లు బూరలు ఊదుతున్న
యాజకులకు ముందుగా నడిచారు. యాజ
కులు బూరలు ఊదుతూ ఉంటే, వెనకున్న సైన్యం
మందసం వెనకే నడిచింది.

**10** తర్వాత యెహోషువ ప్రజలకు ఇలా
ఆజ్ఞాపించాడు: “మీరు కేకలు వేయొద్దు, మీ

---

**5:9** *అక్ష., “దొర్లించాను.” #“దూరంగా దొర్లించడం” అని అర్థం.

**6:4** *అక్ష., “పొట్టేళ్ల కొమ్ముల్ని.” **6:5** *లేదా “సుదీర్ఘ శబ్దం.”

---

**5వ అధ్యా.**
*a* సం 13:26, 27; యెహె 20:6
*b* ద్వితీ 1:35
*c* సం 14:31
*d* యెహో 4:19; యెహో 5:3
*e* నిర్గ 12:24, 25; సం 9:5
*f* నిర్గ 12:18
*g* నిర్గ 16:35
*h* ద్వితీ 6:10-12
*i* నిర్గ 23:23; సం 22:23; 1ది 21:16
*j* ఆది 18:2; న్యా 13:6; అపొ 1:10
*k* నిర్గ 23:20; 1రా 22:19; దాని 10:13

**2వ వరుస**
*a* నిర్గ 3:4, 5

**6వ అధ్యా.**
*b* యెహో 2:9
*c* సం 14:9; ద్వితీ 7:24; నెహె 9:24
*d* న్యా 7:22
*e* హెబ్రీ 11:30
*f* సం 4:15
*g* సం 10:14, 18, 22; యెహో 1:12, 14

స్వరం వినిపించకూడదు. మీ నోటి నుండి ఒక్కమాట కూడా రాకూడదు. ఎప్పుడైతే నేను, ‘కేకలు వేయండి!’ అంటానో అప్పుడే మీరు కేకలు వేయాలి.” **11** అతను యెహోవా మందసం నగరం చుట్టూ ఒకసారి తిరిగే ఏర్పాటు చేశాడు. ఆ తర్వాత వాళ్లు పాలెంలోకి తిరిగొచ్చి, రాత్రి అక్కడే బసచేశారు.

**12** తర్వాతి రోజు యెహోషువ ఉదయాన్నే లేచాడు. యాజకులు యెహోవా మందసాన్ని ఎత్తారు.[a] **13** ఏడు బూరలు పట్టుకున్న ఏడుగురు యాజకులు యెహోవా మందసం ముందు నడుస్తూ బూరలు ఊదుతూ ఉన్నారు. ఆయుధాలు ధరించినవాళ్లు వాళ్లకు ముందుగా వెళ్తున్నారు. యాజకులు బూరలు ఊదుతూ ఉంటే, వెనకున్న సైన్యం యెహోవా మందసం వెనకే నడిచింది. **14** వాళ్లు రెండో రోజు నగరం చుట్టూ ఒకసారి తిరిగి, తర్వాత పాలెంలోకి తిరిగొచ్చారు. వాళ్లు ఆరు రోజులు అలాగే చేశారు.[b]

**15** ఏడో రోజున వాళ్లు పెందలాడే లేచి, తెల్లవారగానే నగరం చుట్టూ అదేవిధంగా ఏడుసార్లు తిరిగారు. ఆ రోజు మాత్రమే వాళ్లు నగరం చుట్టూ ఏడుసార్లు తిరిగారు.[c] **16** ఏడోసారి, యాజకులు బూరలు ఊదినప్పుడు, యెహోషువ ప్రజలకు ఇలా చెప్పాడు: “కేకలు వేయండి,[d] యెహోవా ఈ నగరాన్ని మీకు అప్పగించాడు! **17** ఈ నగరం, దీనిలో ఉన్న ప్రతీది పూర్తిగా నాశనం చేయబడాలి;[e] అదంతా యెహోవాది. రాహాబు అనే వేశ్య,[f] ఆమెతోపాటు ఆమె ఇంట్లో ఉన్నవాళ్లు మాత్రమే బ్రతికి ఉండవచ్చు. ఎందుకంటే ఆమె మనం పంపించిన గూఢచారుల్ని* దాచిపెట్టింది.[g] **18** అయితే నాశనం చేయబడాల్సినవాటికి మీరు దూరంగా ఉండాలి.[h] లేకపోతే మీరు వాటిని ఆశించి వాటిలో కొన్నిటిని తీసుకుంటారేమో.[i] అలాచేస్తే మీరు ఇశ్రాయేలు పాలెం మీదికి విపత్తు* తీసుకొచ్చి దాన్ని నాశనం చేసినవాళ్లౌతారు.[j] **19** అయితే వెండి బంగారమంతా అలాగే రాగి, ఇనుప వస్తువులన్నీ యెహోవాకు ప్రతిష్ఠితం.[k] అవి యెహోవా ఖజానాలోకి వెళ్లాలి.”[l]

6:17 *లేదా “సందేశకుల్ని.” 6:18 *లేదా “కష్టం.”

**20** ఆ తర్వాత బూరలు ఊదినప్పుడు ప్రజలు కేకలు వేశారు.[a] ప్రజలు బూరల శబ్దం విని పెద్దగా యుద్ధకేక వేయగానే ప్రాకారం కుప్పకూలింది.[b] ఆ తర్వాత ప్రజల్లో ప్రతీ ఒక్కరు నేరుగా నగరంలోకి వెళ్లి దాన్ని స్వాధీనం చేసుకున్నారు. **21** వాళ్లు నగరంలో ఉన్న సమస్తాన్ని అంటే స్త్రీలను, పురుషుల్ని, యౌవనుల్ని, ముసలివాళ్లను, ఎద్దుల్ని, గొర్రెల్ని, గాడిదల్ని కత్తితో చంపేశారు.[c]

**22** ఆ దేశాన్ని వేగుచూసిన ఇద్దరు మనుషులకు యెహోషువ ఇలా చెప్పాడు: “మీరు ఆ వేశ్య ఇంట్లోకి వెళ్లి, మీరు ఆమెకు ప్రమాణం చేసినట్టే ఆమెను, ఆమెకు చెందిన వాళ్లందర్నీ బయటికి తీసుకురండి.”[d] **23** కాబట్టి, వేగు చూసిన ఆ గూఢచారులు లోపలికి వెళ్లి రాహాబును, ఆమె తల్లిదండ్రుల్ని, అన్నదమ్ముల్ని, ఆమెకు చెందిన వాళ్లందర్నీ బయటికి తీసుకొచ్చారు; అవును, వాళ్లు ఆమె కుటుంబాన్నంతటినీ సురక్షితంగా బయటికి తీసుకొచ్చి,[e] ఇశ్రాయేలు పాలెం వెలుపల ఒక స్థలంలో ఉంచారు.

**24** ఆ తర్వాత వాళ్లు ఆ నగరాన్ని, దానిలో ఉన్న ప్రతీదాన్ని అగ్నితో కాల్చేశారు. అయితే వెండిబంగారాలతో పాటు రాగి, ఇనుప వస్తువుల్ని వాళ్లు యెహోవా మందిర ఖజానాకు ఇచ్చారు.[f] **25** కేవలం రాహాబు అనే వేశ్యను, ఆమె తండ్రి ఇంటివాళ్లను, ఆమెకు చెందిన వాళ్లందర్ని మాత్రం యెహోషువ ప్రాణాలతో ఉండనిచ్చాడు;[g] ఈ రోజు వరకు ఆమె ఇశ్రాయేలులోనే ఉంటోంది,[h] ఎందుకంటే యెరికోను వేగు చూడడానికి యెహోషువ పంపించిన గూఢచారుల్ని ఆమె దాచిపెట్టింది.[i]

**26** అప్పుడు యెహోషువ ఈ ప్రమాణం చేశాడు:* “ఈ యెరికో నగరాన్ని మళ్లీ నిర్మించడానికి ప్రయత్నించే వ్యక్తి యెహోవా ముందు శాపగ్రస్తుడిగా ఉంటాడు. అతను దీని పునాది వేసినప్పుడు అతని పెద్ద కుమారుడు చనిపోతాడు, దీని తలుపులు నిలబెట్టినప్పుడు అతని చిన్న కుమారుడు చనిపోతాడు.”[j]

6:26 *లేదా “ప్రజలతో ఈ ప్రమాణం చేయించాడు” అయ్యుంటుంది.

**6వ అధ్యా.**
a 1ది 15:2
b యెహో 6:3
c యెహో 6:4
d యెహో 6:5, 10
e లేవీ 27:29 ద్వితీ 7:2 ద్వితీ 20:16
f యెహో 2:1 మత్త 1:5 హెబ్రీ 11:31
g ఆది 12:3 యెహో 2:4, 6 యాకో 2:25
h ద్వితీ 7:26
i ద్వితీ 13:17 యెహో 7:11, 21
j యెహో 7:25
k సం 31:22, 23
l యెహో 6:24 1రా 7:51 1ది 18:11

**2వ వరుస**
a యెహో 6:4, 16
b యెహో 6:5 హెబ్రీ 11:30
c ద్వితీ 7:2 ద్వితీ 20:16
d యెహో 2:14 హెబ్రీ 11:31
e యెహో 2:12, 13 యెహో 2:17-19
f యెహో 6:19
g యెహో 2:14 యెహో 6:17, 22
h మత్త 1:5
i హెబ్రీ 6:10 యాకో 2:25
j 1రా 16:34

**27** ఆ విధంగా యెహోవా యెహోషువకు తోడుగా ఉన్నాడు,[a] అతని కీర్తి భూమంతటా వ్యాపించింది.[b]

**7** అయితే నాశనం చేయబడాల్సినవాటి విషయంలో ఇశ్రాయేలీయులు నమ్మకంగా ప్రవర్తించలేదు. యూదా గోత్రానికి చెందిన జెరహు మునిమనవడూ జబ్ది మనవడూ కర్మీ కుమారుడూ అయిన ఆకాను[c] నాశనం చేయబడాల్సినవాటిలో కొన్నిటిని తీసుకున్నాడు.[d] దాంతో యెహోవా కోపం ఇశ్రాయేలీయుల మీద రగులుకుంది.[e]

**2** ఆ తర్వాత యెహోషువ యెరికో నుండి హాయి నగరానికి[f] మనుషుల్ని పంపించాడు. అది బేతావెను దగ్గర్లో, బేతేలుకు[g] తూర్పున ఉంది. యెహోషువ వాళ్లతో, “మీరు వెళ్లి ఆ దేశాన్ని వేగు చూసి రండి” అని చెప్పాడు. దాంతో ఆ మనుషులు వెళ్లి హాయిని వేగుచూశారు. **3** వాళ్లు తిరిగొచ్చి అతనితో ఇలా అన్నారు: “ప్రజలందరూ వెళ్లాల్సిన అవసరంలేదు. హాయిని ఓడించడానికి రెండు మూడు వేలమంది సరిపోతారు. ప్రజలందర్నీ పంపించి వాళ్లు అలసిపోయేలా చేయొద్దు. అక్కడ కేవలం కొద్దిమందే ఉన్నారు.”

**4** కాబట్టి దాదాపు 3,000 మంది అక్కడికి వెళ్లారు. కానీ వాళ్లు హాయి ప్రజల ఎదుట నుండి పారిపోవాల్సి వచ్చింది.[h] **5** హాయివాళ్లు 36 మంది ఇశ్రాయేలీయుల్ని చంపారు, వాళ్లు ఇశ్రాయేలీయుల్ని ఆ నగర ద్వారం బయట నుండి షెబారీము* వరకు తరిమారు. గుట్ట కింది వరకు వాళ్లను చంపుకుంటూ వెళ్లారు. దాంతో ప్రజల ధైర్యం నీరుగారిపోయింది.#

**6** అప్పుడు యెహోషువ తన బట్టలు చింపుకొని యెహోవా మందసం ముందు సాయంత్రం వరకు సాష్టాంగపడ్డాడు; అతనూ ఇశ్రాయేలు పెద్దలూ అలాగే చేశారు. వాళ్లు తలలమీద దుమ్ము పోసుకుంటూ ఉన్నారు. **7** యెహోషువ ఇలా అన్నాడు: “అయ్యో, సర్వోన్నత ప్రభువైన యెహోవా, నువ్వు ఈ ప్రజల్ని అమోరీయులకు అప్పగించి నాశనం చేయడానికే యొర్దాను ఇవతలి వరకూ తీసుకొచ్చావా? మేము యొర్దాను అవతలి వైపే* ఉండిపోయుంటే ఎంత బాగుండేది! **8** యెహోవా, నన్ను క్షమించు, ఇశ్రాయేలీయులు తమ శత్రువుల ఎదుట నుండి పారిపోయారు,* ఇప్పుడు నేను ఏమి చెప్పగలను? **9** కనానీయులు, ఆ దేశ నివాసులందరూ ఇది వింటే, వాళ్లు మమ్మల్ని చుట్టుముట్టి భూమ్మీద మా పేరే లేకుండా తుడిచేస్తారు, అప్పుడు నీ గొప్ప పేరును నువ్వు ఎలా కాపాడుకుంటావు?”[a]

**10** అందుకు, యెహోవా యెహోషువతో ఇలా అన్నాడు: “లే! నువ్వు ఎందుకు ఇలా సాష్టాంగపడుతున్నావు? **11** ఇశ్రాయేలీయులు పాపం చేశారు. నేను పాటించమని వాళ్లకు ఆజ్ఞాపించిన నా ఒప్పందాన్ని[b] వాళ్లు మీరారు. నాశనం చేయబడాల్సినవాటిలో నుండి[c] వాళ్లు కొన్నిటిని తీసుకున్నారు, వాళ్లు వాటిని దొంగతనం చేసి,[d] రహస్యంగా తమ వస్తువులతోపాటు ఉంచుకున్నారు.[e] **12** అందుకే, ఇశ్రాయేలీయులు తమ శత్రువుల ముందు నిలవలేరు. వాళ్లు శత్రువులకు వెన్నుచూపి వాళ్ల దగ్గర నుండి పారిపోతారు, ఎందుకంటే వాళ్లు నాశనం చేయబడాల్సినవాళ్లు అయ్యారు. నాశనం చేయబడాల్సినవాళ్లను మీ మధ్య నుండి నిర్మూలించకపోతే నేను మీకు తోడుగా ఉండను.[f] **13** నువ్వు లేచి ప్రజల్ని పవిత్రపర్చు![g] వాళ్లకు ఇలా చెప్పు: ‘రేపు మిమ్మల్ని మీరు పవిత్రపర్చుకోండి, ఎందుకంటే ఇశ్రాయేలు దేవుడైన యెహోవా ఇలా చెప్తున్నాడు: “ఇశ్రాయేలీయులారా, నాశనం చేయబడాల్సినవాళ్లు మీ మధ్య ఉన్నారు. నాశనం చేయబడాల్సినవాళ్లను మీ మధ్య నుండి నిర్మూలించకపోతే మీరు మీ శత్రువుల ముందు నిలవలేరు. **14** మీరు ఉదయాన్నే మీ మీ గోత్రాల ప్రకారం రావాలి. అందులో యెహోవా ఎంపికచేసే[h] గోత్రం ముందుకు రావాలి. ఆ గోత్రంలోనివాళ్లు వంశాల ప్రకారం రావాలి, అందులో యెహోవా ఎంపికచేసే వంశం ముందుకు రావాలి. ఆ వంశంలోని వాళ్లు కుటుంబాల ప్రకారం రావాలి. అందులో

**6వ అధ్యా.**
a ద్వితీ 31:6; యెహో 1:5
b యెహో 9:1, 2; యెహో 9:9, 10

**7వ అధ్యా.**
c యెహో 22:20; 1ది 2:7
d ద్వితీ 7:26
e యెహో 6:17, 18
f ఆది 12:8
g ఆది 28:19
h లేవీ 26:14, 17; ద్వితీ 28:15, 25; ద్వితీ 32:30

**2వ వరుస**
a ద్వితీ 32:26, 27; కీర్త 106:8; కీర్త 143:11; యెహె 20:9
b నిర్గ 24:7
c యెహో 6:17
d నిర్గ 20:15
e యెహో 7:21
f ద్వితీ 7:26; యెహో 6:18; యెష 59:2
g నిర్గ 19:10
h సామె 16:33

7:5 *“రాతిగుట్టలు” అని అర్థం. #లేదా “గుండెలు నీరుగారిపోయాయి.”

7:7 *అంటే, తూర్పు వైపు. 7:8 *లేదా “శత్రువులకు వెన్ను చూపించారు.”

యెహోవా ఎంపికచేసే కుటుంబం నుండి ఒక్కొక్క
మనిషి ముందుకు రావాలి. **15** నాశనం
చేయబడాల్సినవాటితో పట్టుబడే వ్యక్తి అగ్నితో
కాల్చబడతాడు.[a] అతనూ, అతనికి చెందినవన్నీ
అగ్నితో కాల్చబడతాయి. ఎందుకంటే అతను
యెహోవా ఒప్పందాన్ని[b] మీరాడు, ఇశ్రాయే
లులో అవమానకరమైన పని చేశాడు.”’”

**16** కాబట్టి యెహోషువ ఆ తర్వాతి రోజు
ఉదయాన్నే లేచి ఇశ్రాయేలీయుల్ని గోత్రాల
ప్రకారం రప్పించాడు. అప్పుడు యూదా గోత్రం
ఎంపిక చేయబడింది. **17** యూదా వంశాల్ని
ముందుకు రప్పించినప్పుడు, జెరహీయుల
వంశం[c] ఎంపిక చేయబడింది. ఆ తర్వాత జెర
హీయుల వంశంలోని ఒక్కొక్క వ్యక్తిని ముందుకు
రప్పించినప్పుడు జబ్ది కుటుంబం ఎంపిక చేయబ
డింది. **18** చివరిగా జబ్ది కుటుంబంలోని
ఒక్కొక్క మనిషిని ముందుకు రప్పించినప్పుడు,
యూదా గోత్రానికి చెందిన జెరహు మునిమన
వడూ జబ్ది మనవడూ కర్మీ కుమారుడూ అయిన
ఆకాను ఎంపిక చేయబడ్డాడు.[d] **19** అప్పుడు
యెహోషువ ఆకానుతో ఇలా అన్నాడు: “నా
కుమారుడా, దయచేసి ఇశ్రాయేలు దేవుడైన
యెహోవాను ఘనపర్చి, ఆయన ముందు నీ
తప్పు ఒప్పుకో. నువ్వేమి చేశావో దయచేసి నాకు
చెప్పు. నా దగ్గర ఏమీ దాచొద్దు.”

**20** అప్పుడు ఆకాను యెహోషువకు ఇలా
చెప్పాడు: “అవును, ఇశ్రాయేలు దేవుడైన
యెహోవాకు వ్యతిరేకంగా పాపం చేసింది
నేనే. నేను ఏమి చేశానంటే, **21** కొల్లగొట్టిన
వాటిలో షీనారుకు[e] చెందిన ఒక అందమైన*
వస్త్రాన్ని, 200 షెకెల్‌ల# వెండిని, 50 షెకెల్‌ల
బరువున్న ఒక బంగారు కడ్డీని చూసినప్పుడు
నేను వాటిని ఆశించాను; అందుకే వాటిని తీసు
కున్నాను. అవి ఇప్పుడు నా డేరా లోపల నేలలో
దాచబడివున్నాయి; వెండిబంగారాలు వస్త్రం
కింద ఉన్నాయి.”

**22** వెంటనే యెహోషువ మనుషుల్ని పంపిం
చాడు, వాళ్లు డేరా దగ్గరికి పరుగెత్తుకొని
వెళ్లారు. అక్కడ అతని డేరాలో ఆ వస్త్రం
దాచబడివుంది, వెండిబంగారాలు దాని కింద
ఉన్నాయి. **23** వాళ్లు డేరా నుండి వాటిని బయ
టికి తీసి, యెహోషువ దగ్గరికి, ఇశ్రాయేలీయు
లందరి దగ్గరికి తీసుకొచ్చి, యెహోవా ముందు
ఉంచారు. **24** ఆ తర్వాత యెహోషువ, అతని
తోపాటు ఇశ్రాయేలీయులంతా జెరహు
కుమారుడైన ఆకానును,[a] వెండిని, అందమైన*
వస్త్రాన్ని, బంగారు కడ్డీని,[b] అలాగే అతని
కుమారుల్ని, కూతుళ్లను, అతని ఎద్దుల్ని, గాడి
దల్ని, మందల్ని, అతని డేరాను, అతనికి చెంది
నవాటన్నిటినీ ఆకోరు లోయకు[c] తీసుకొచ్చారు.
**25** అప్పుడు యెహోషువ ఇలా అన్నాడు:
“నువ్వు మా మీదికి ఎందుకు విపత్తు* తీసు
కొచ్చావు?[d] ఈ రోజు యెహోవా నీ మీదికి
విపత్తు తీసుకొస్తాడు.” తర్వాత ఇశ్రాయేలీయు
లంతా అతని మీద రాళ్లు రువ్వారు.[e] ఆ
తర్వాత వాళ్లను అగ్నితో కాల్చేశారు.[f] అలా ఇశ్రా
యేలీయులు వాళ్లందర్నీ రాళ్లతో కొట్టి చంపారు.
**26** తర్వాత వాళ్లు అతని మీద ఒక పెద్ద రాళ్ల
కుప్ప వేశారు. అది ఈ రోజు వరకు అక్కడే ఉంది.
అప్పుడు యెహోవా తీవ్రమైన కోపం చల్లారింది.[g]
అందుకే నేటివరకు ఆ స్థలానికి ఆకోరు* లోయ
అనే పేరు ఉంది.

**8** ఆ తర్వాత యెహోవా యెహోషువతో
ఇలా అన్నాడు: “నువ్వు భయపడకు, బెది
రిపోకు.[h] యోధులందర్నీ వెంటబెట్టుకుని హాయి
నగరం మీదికి వెళ్లు. చూడు, హాయి రాజును,
అతని ప్రజల్ని, అతని నగరాన్ని, అతని దేశాన్ని
నేను నీకు అప్పగించాను.[i] **2** యెరికోకు, దాని
రాజుకు చేసినట్టే[j] హాయి నగరానికి, దాని
రాజుకు చేయి. అయితే మీరు ఆ నగరాన్ని, దాని
పశువుల్ని దోచుకోవచ్చు. నువ్వు నగరం వెనక
మాటువేయించు.”

**3** కాబట్టి యెహోషువ, అలాగే యోధులం
దరూ హాయి నగరం మీదికి వెళ్లారు. యెహోషువ
30,000 మంది బలమైన యోధుల్ని ఎంచుకొని
వాళ్లను రాత్రిపూట పంపించాడు. **4** అతను
వాళ్లకు ఈ ఆజ్ఞ ఇచ్చాడు: “చూడండి, మీరు

**7వ అధ్యా.**
a యెహో 1:18; యెహో 7:25
b నిర్గ 24:7
c ఆది 38:30; సం 26:20; 1ది 2:4, 6
d సామె 16:33; అపొ 5:3
e ఆది 10:10

**2వ వరుస**
a యెహో 22:20
b యెహో 6:19
c యెహో 15:7, 12; యెష 65:10; హోషే 2:15
d యెహో 6:18; 1ది 2:7
e లేవీ 24:14; యెహో 1:18
f యెహో 7:15
g ద్వితీ 13:17

**8వ అధ్యా.**
h ద్వితీ 7:18; ద్వితీ 31:8; యెహో 1:9; యెష 12:2; రోమా 8:31
i కీర్త 44:3
j యెహో 6:2, 21

**7:21, 24** *లేదా “అధికారిక.” **7:21** #అప్పట్లో ఒక షెకెల్ 11.4 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి.

**7:25** *లేదా “కష్టం.” **7:26** *“విపత్తు; కష్టం” అని అర్థం.

నగరం వెనక పొంచివుండాలి. నగరానికి మరీ దూరంగా వెళ్లొద్దు, మీరందరూ సిద్ధంగా ఉండండి. **5** నేనూ, నాతో ఉన్న ప్రజలందరూ నగరం దగ్గరికి వెళ్తాం. వాళ్లు అంతకుముందులాగే మా మీదికి వచ్చినప్పుడు[a] మేము వాళ్ల ఎదుట నుండి పారిపోతాం. **6** మేము అంతకుముందులా వాళ్ల ఎదుట నుండి పారిపోతున్నామని అనుకొని వాళ్లు మమ్మల్ని తరుముతారు.[b] కానీ వాళ్లను నగరం నుండి దూరంగా బయటికి రప్పించేంతవరకు వాళ్ల ఎదుట నుండి పారిపోతాం. **7** అప్పుడు మీరు మాటువేసిన చోట నుండి లేచి నగరాన్ని స్వాధీనం చేసుకోవాలి; మీ దేవుడైన యెహోవా మీకు దాన్ని అప్పగిస్తాడు. **8** మీరు ఆ నగరాన్ని స్వాధీనం చేసుకున్న వెంటనే దాన్ని తగలబెట్టాలి.[c] మీరు యెహోవా మాట ప్రకారం చేయాలి. ఇది నా ఆదేశం."

**9** తర్వాత యెహోషువ వాళ్లను పంపించాడు, వాళ్లు మాటువేసే స్థలానికి వెళ్లారు; వాళ్లు బేతేలు, హాయి నగరాల మధ్య హాయికి పడమటి వైపు మాటువేశారు. అయితే యెహోషువ ఆ రాత్రి ప్రజలతోపాటు ఉన్నాడు.

**10** యెహోషువ ఉదయాన్నే లేచి, సైనికుల్ని సమకూర్చాడు. అతనూ, ఇశ్రాయేలీయుల పెద్దలూ ఆ సైనికుల్ని హాయి దగ్గరికి నడిపించారు. **11** అతనితోపాటు ఉన్న యోధులందరూ[d] ముందుకు సాగి హాయి నగరం ముందు వైపుకు వెళ్లారు. వాళ్లు దాని ఉత్తరం వైపు ఆగారు. వాళ్లకు, హాయి నగరానికి మధ్య లోయ మాత్రమే ఉంది. **12** ఈలోగా అతను దాదాపు 5,000 మందిని తీసుకొని బేతేలు,[e] హాయి నగరాల మధ్య హాయికి పడమటి వైపు మాటు వేయించాడు.[f] **13** కాబట్టి సైన్యంలోని ప్రధాన భాగాన్ని నగరం ఉత్తరం వైపు,[g] మాటువేసే వాళ్లను నగరం పడమటి వైపు ఉంచారు.[h] ఆ రాత్రి యెహోషువ లోయ మధ్యలోకి వెళ్లాడు.

**14** హాయి రాజు దీన్ని చూసిన వెంటనే అతనూ, నగరంలోని మనుషులూ త్వరగా ఉదయాన్నే ఇశ్రాయేలీయులతో యుద్ధం చేయడానికి ఎడారి మైదానం ఎదురుగా ఉన్న ఒక స్థలానికి వెళ్లారు. కానీ నగరం వెనక వైపున తమ కోసం ఇశ్రాయేలీయులు మాటువేసి ఉన్నారన్న సంగతి వాళ్లకు తెలీదు. **15** హాయి మనుషులు దాడిచేసినప్పుడు, యెహోషువతో పాటు ఇశ్రాయేలీయులంతా ఎడారివైపుకు వెళ్లే దారిలో పారిపోయారు.[a] **16** వీళ్లను తరమడానికి నగరంలో ఉన్న ప్రజలందరూ సమకూడారు. వాళ్లు యెహోషువను తరుముతూ నగరానికి దూరంగా వెళ్లారు. **17** హాయిలోగానీ బేతేలులోగానీ ఒక్క మనిషి కూడా మిగలకుండా అందరూ ఇశ్రాయేలీయుల్ని తరిమారు. వాళ్లు నగర ద్వారాల్ని పూర్తిగా తెరిచి ఉంచి ఇశ్రాయేలీయుల్ని తరిమారు.

**18** యెహోవా అప్పుడు యెహోషువతో ఇలా అన్నాడు: "నీ చేతిలో ఉన్న ఈటెను హాయి వైపు చాపు,[b] నేను ఆ నగరాన్ని నీ చేతికి ఇస్తాను."[c] కాబట్టి, యెహోషువ తన చేతిలో ఉన్న ఈటెను ఆ నగరం వైపు చాపాడు. **19** అతను తన చెయ్యి చాపగానే, మాటువేసి ఉన్నవాళ్లు తాము ఉన్న చోట నుండి నగరంలోకి పరుగెత్తుకొని వెళ్లి దాన్ని స్వాధీనం చేసుకున్నారు. వాళ్లు వెంటనే ఆ నగరాన్ని తగలబెట్టారు.[d]

**20** హాయి మనుషులు వెనక్కి తిరిగి చూసినప్పుడు, ఆ నగరం నుండి పొగ ఆకాశానికి లేవడం గమనించారు, వాళ్లు ఎటూ పారిపోలేకపోయారు. అప్పుడు ఎడారివైపు పారిపోతున్న ఇశ్రాయేలీయులు వెనక్కి తిరిగి, తమను తరుముతున్నవాళ్ల మీద దాడి చేశారు. **21** మాటువేసినవాళ్లు నగరాన్ని స్వాధీనం చేసుకోవడం, ఆ నగరం నుండి పొగ పైకి లేవడం యెహోషువతోపాటు ఇశ్రాయేలీయులంతా చూసినప్పుడు వాళ్లు వెనక్కి తిరిగి హాయి మనుషుల మీద దాడిచేశారు. **22** ఆ నగరాన్ని స్వాధీనం చేసుకున్న ఇశ్రాయేలీయులు హాయివాళ్ల మీద దాడిచేయడానికి నగరం నుండి బయటికి వచ్చారు. ఇశ్రాయేలీయుల్లో కొంతమంది ఇటువైపు, మరికొంతమంది అటువైపు ఉండడంతో హాయివాళ్లు మధ్యలో చిక్కుకుపోయారు. వాళ్లలో ఒక్కరు కూడా మిగలకుండా, తప్పించుకోకుండా ఇశ్రాయేలీయులు వాళ్లందర్నీ చంపారు.[e] **23** అయితే, వాళ్లు హాయి రాజును[f] ప్రాణాలతో పట్టుకొని యెహోషువ ముందుకు తీసుకొచ్చారు.

**8వ అధ్యా.**
a యెహో 7:5
b యెహో 8:16
c యెహో 8:19, 28
d యెహో 8:1, 3
e ఆది 28:19
f యెహో 8:2
g యెహో 8:5
h యెహో 8:4

**2వ వరుస**
a యెహో 8:6
b నిర్గ 17:11 యెహో 8:26
c ద్వితీ 7:24
d యెహో 8:8, 28
e లేవీ 27:29 ద్వితీ 7:2
f యెహో 8:29 యెహో 12:7, 9

24 ఇశ్రాయేలీయులు ఎడారిలో తమను
తరిమిన హాయి వాళ్లందర్నీ చంపిన తర్వాత,
వాళ్లలో చివరి వ్యక్తి కూడా కత్తితో చంప
బడ్డాక, ఇశ్రాయేలీయులందరూ హాయి నగరా
నికి తిరిగొచ్చి మిగతావాళ్లను కత్తితో చంపారు.
25 ఆ రోజు హాయి ప్రజల్లో మొత్తం
12,000 మంది స్త్రీపురుషులు చనిపోయారు.
26 హాయి ప్రజలందర్నీ నాశనం చేసేంతవ
రకు,[a] ఈటె పట్టుకున్న తన చేతిని యెహోషువ
దించలేదు.[b] 27 అయితే, యెహోవా యెహో
షువకు ఆజ్ఞాపించినట్టు,[c] ఇశ్రాయేలీయులు ఆ
నగరంలోని పశువుల్ని, దోపుడుసొమ్మును తీసు
కున్నారు.

28 అప్పుడు యెహోషువ హాయి నగ
రాన్ని కాల్చేసి దాన్ని శాశ్వతంగా పాడుది
బ్బగా మార్చాడు.[d] అది ఈ రోజు వరకు
అలాగే ఉంది. 29 అతను హాయి రాజును
సాయంత్రం వరకు కొయ్య* మీద వేలాడదీశాడు.
సూర్యుడు అస్తమించే సమయానికి యెహో
షువ అతని శవాన్ని కొయ్య మీద నుండి దించ
మని ఆదేశించాడు.[e] ఆ తర్వాత వాళ్లు శవాన్ని
నగర ప్రవేశ ద్వారం దగ్గర పడేసి, దానిమీద
పెద్ద రాళ్లకుప్ప వేశారు. ఈ రోజు వరకు అది
అక్కడే ఉంది.

30 ఆ సమయంలోనే యెహోషువ ఏబాలు
పర్వతం[f] మీద ఇశ్రాయేలు దేవుడైన యెహో
వాకు ఒక బలిపీఠం కట్టాడు. 31 యెహోవా
సేవకుడైన మోషే ఇశ్రాయేలీయులకు ఆజ్ఞా
పించినట్టే, “ఇనుప పనిముట్టు తగలని రాళ్లతో
బలిపీఠం కట్టాలి”[g] అని మోషే ధర్మశాస్త్ర
గ్రంథంలో[h] రాయబడి ఉన్నట్టే అతను దాన్ని
కట్టాడు. దానిమీద వాళ్లు యెహోవాకు దహనబ
లులు, సమాధాన బలులు అర్పించారు.[i]

32 ఆ తర్వాత, మోషే ఇశ్రాయేలీయుల
ముందు రాసిన[j] ధర్మశాస్త్రాన్ని యెహోషువ ఆ
రాళ్లమీద రాశాడు.[k] 33 ఇశ్రాయేలీయులం
దరూ, వాళ్ల పెద్దలు, అధికారులు, వాళ్ల న్యాయ
మూర్తులు యెహోవా ఒప్పంద మందసాన్ని
మోస్తున్న లేవీయులైన యాజకుల ఎదుట,
మందసానికి రెండు వైపులా నిలబడివున్నారు.
అక్కడ విదేశీయులు అలాగే స్థానికులు
ఉన్నారు.[a] యాజకులు ఇశ్రాయేలీయుల్ని దీవిం
చేలా (అంతకుముందు యెహోవా సేవకుడైన
మోషే ఆజ్ఞాపించినట్టే)[b] ఆ ప్రజల్లో సగం మంది
గెరిజీము పర్వతం ముందు, సగం మంది ఏబాలు
పర్వతం ముందు నిలబడివున్నారు.[c] 34 ఆ
తర్వాత అతను ధర్మశాస్త్ర గ్రంథంలో రాయబ
డినవాటన్నిటి ప్రకారం, ధర్మశాస్త్రంలోని మాట
లన్నిటినీ అంటే దీవెనల్ని,[d] శాపాల్ని[e] గట్టిగా
చదివాడు.[f] 35 స్త్రీలు, పిల్లలు, ఇశ్రాయేలీ
యుల మధ్య నివసిస్తున్న విదేశీయులతో
సహా[g] ఇశ్రాయేలు సమాజమంతటి ముందు
యెహోషువ మోషే ఆజ్ఞాపించిన వాటన్నిటినీ
ఒక్కమాట కూడా విడిచిపెట్టకుండా[h] గట్టిగా
చదివాడు.[i]

**9** యొర్దానుకు పడమటి[j] వైపున్న పర్వత
ప్రాంతంలో, షెఫేలాలో, మహా సముద్ర*
తీరమంతటా[k] అలాగే లెబానోనుకు ఎదురుగా
ఉన్న ప్రాంతంలోని రాజులందరూ అంటే హిత్తీ
యుల, అమోరీయుల, కనానీయుల, పెరిజ్జీ
యుల, హివ్వీయుల, యెబూసీయుల రాజులు[l]
ఆ వార్త విన్నప్పుడు 2 వాళ్లు యెహోషువతో,
ఇశ్రాయేలీయులతో యుద్ధం చేయడానికి ఒక్క
టయ్యారు.

3 యెహోషువ యెరికోకు,[m] హాయికి చేసి
నదాన్ని[n] గిబియోనీయులు[o] కూడా విన్నారు.
4 కాబట్టి వాళ్లు తెలివిగా* ప్రవర్తించారు; వాళ్లు
పాత సంచుల్లో ఆహారాన్ని, అలాగే చిరిగిపోయి
బాగుచేయబడిన పాత ద్రాక్షతిత్తుల్ని తమ గాడిద
లమీద వేసుకున్నారు; 5 అంతేకాదు వాళ్లు
అతుకువేసిన పాత చెప్పులు తొడుక్కొని, పాత
బట్టలు వేసుకున్నారు. ఎండిపోయి, ముక్కలు
ముక్కలైన రొట్టెలు వాళ్ల దగ్గర ఉన్నాయి.
6 వాళ్లు గిల్గాలులోని పాలెంలో[p] ఉన్న యెహో
షువ దగ్గరికి వచ్చి అతనితో, ఇశ్రాయేలీయు
లతో, “మేము దూరదేశం నుండి వచ్చాం. దయ
చేసి ఇప్పుడు మాతో ఒక ఒప్పందం చేయండి”
అని అన్నారు. 7 అయితే ఇశ్రాయేలీయులు

**8వ అధ్యా.**
a లేవీ 27:29
b నిర్గ 17:11; యెహో 8:18
c యెహో 8:2
d యెహో 8:8
e ద్వితీ 21:22, 23
f ద్వితీ 11:29; ద్వితీ 27:4, 5
g నిర్గ 20:25
h ద్వితీ 31:9; యెహో 1:8
i ద్వితీ 27:6, 7
j నిర్గ 24:4; నిర్గ 34:27
k ద్వితీ 27:2, 3

**2వ వరుస**
a లేవీ 24:22
b ద్వితీ 11:29
c ద్వితీ 27:12, 13
d ద్వితీ 28:2
e ద్వితీ 27:15; ద్వితీ 28:15
f ద్వితీ 31:9; నెహె 8:3
g సం 15:16
h ద్వితీ 12:32
i ద్వితీ 29:10, 11; ద్వితీ 31:12; నెహె 8:2

**9వ అధ్యా.**
j యెహో 12:7, 8
k సం 34:2, 6
l ఆది 15:18-21; నిర్గ 23:23; ద్వితీ 7:1
m యెహో 6:20
n యెహో 8:24
o యెహో 10:2
p యెహో 5:10

---

8:29 *లేదా “చెట్టు.”

9:1 *అంటే, మధ్యధరా సముద్రం. 9:4 *లేదా “యుక్తిగా.”

ఆ హివ్వీయులతో,[a] “మీరు మాకు దగ్గర్లోనే నివ
సిస్తున్నారేమో. మేము మీతో ఎలా ఒప్పందం
చేసుకోగలం?”[b] అన్నారు. **8** అప్పుడు వాళ్లు
యెహోషువతో, “మేము నీ సేవకులం”*
అన్నారు.

యెహోషువ వాళ్లను, “మీరెవరు? ఎక్కడి
నుండి వచ్చారు?” అని అడిగాడు. **9** దానికి
వాళ్లు అతనితో ఇలా అన్నారు: “నీ సేవకు
లమైన మేము నీ దేవుడైన యెహోవా పేరు
మీద ఉన్న గౌరవంతో ఎంతో దూరదేశం[c] నుండి
వచ్చాం. ఎందుకంటే మేము ఆయన కీర్తి గురించి,
ఐగుప్తులో ఆయన చేసిన వాటన్నిటి గురించి
విన్నాం;[d] **10** యొర్దాను అవతల* ఉన్న
అమోరీయుల ఇద్దరు రాజులకు అంటే హెష్బోను
రాజైన సీహోనుకు,[e] అష్తారోతులో ఉండే
బాషాను రాజైన ఓగుకు[f] ఆయన చేసినదంతా
మేము విన్నాం. **11** అందుకే మా పెద్దలు, మా
దేశ ప్రజలు మాకు ఇలా చెప్పారు: ‘ప్రయాణా
నికి కావాల్సిన ఆహారం తీసుకొని, వెళ్లి వాళ్లను
కలిసి, “మేము మీ సేవకులుగా ఉంటాం;[g] దయ
చేసి మాతో ఇప్పుడు ఒక ఒప్పందం చేయండి”[h]
అని వాళ్లతో చెప్పండి.’ **12** ఇక్కడ మీ దగ్గ
రికి రావడానికి మేము మా ఇళ్ల దగ్గర నుండి
బయల్దేరినప్పుడు మేము తెచ్చుకున్న ఈ రొట్టెలు
వేడిగా ఉన్నాయి. చూడండి, ఇప్పుడు ఇవి ఎండి
పోయి, ముక్కలైపోయాయి.[i] **13** మేము ఈ
ద్రాక్షతిత్తుల్ని నింపినప్పుడు ఇవి కొత్తవి, ఇప్పుడు
ఇవి చిరిగిపోయాయి.[j] చాలా దూరం ప్రయాణం
చేయడం వల్ల మా బట్టలు, చెప్పులు పాతవై
పోయాయి.”

**14** అప్పుడు ఇశ్రాయేలీయులు గిబియోనీ
యులు తెచ్చుకున్న ఆహారంలో కొంత తీసుకొని
పరిశీలించారు, అయితే వాళ్లు యెహోవా దగ్గర
విచారణ చేయలేదు.[k] **15** అప్పుడు యెహో
షువ వాళ్లతో సంధి చేసుకొని[l] వాళ్లను బ్రతక
నిచ్చేలా ఒప్పందం చేశాడు. సమాజ ప్రధానులు
ఆ మాటకు కట్టుబడివుంటామని ప్రమాణం
చేశారు.[m]

**16** వాళ్లు గిబియోనీయులతో ఒప్పందం
చేసిన మూడు రోజుల తర్వాత, ఆ గిబియోనీ
యులు దగ్గర్లోనే, తమ చుట్టుపక్కల ప్రాంతంలోనే
ఉంటున్నారని వాళ్లకు తెలిసింది. **17** అప్పుడు
ఇశ్రాయేలీయులు ప్రయాణించి మూడో రోజున
గిబియోనీయుల నగరాలకు వచ్చారు; గిబి
యోను,[a] కెఫీరా, బెయేరోతు, కిర్యత్యారీము[b]
అనేవి వాళ్ల నగరాలు. **18** కానీ ఇశ్రాయేలీ
యులు వాళ్లమీద దాడి చేయలేదు. ఎందు
కంటే సమాజ ప్రధానులు ఇశ్రాయేలు దేవు
డైన యెహోవా పేరున ఒట్టేసి వాళ్లకు ప్రమాణం
చేశారు.[c] కాబట్టి సమాజమంతా ఆ ప్రధానుల
మీద సణగడం మొదలుపెట్టారు. **19** అప్పుడు
ఆ ప్రధానులు సమాజమంతటితో ఇలా అన్నారు:
“మేము ఇశ్రాయేలు దేవుడైన యెహోవా పేరున
ఒట్టేసి వాళ్లకు ప్రమాణం చేశాం; అందుకే
మనం వాళ్లకు హాని చేయకూడదు. **20** మనం
ఇలా చేద్దాం: మేము వాళ్లకు ఒట్టేసి ప్రమాణం
చేశాం కాబట్టి దేవుని కోపం మనమీదికి
రాకుండా ఉండేలా మనం వాళ్లను బ్రతకనిద్దాం.”[d]
**21** ప్రధానులు ఇంకా ఇలా అన్నారు: “వాళ్లను
బ్రతకనిద్దాం. అయితే వాళ్లు సమాజమంతటి
కోసం కట్టెలు ఏరేవాళ్లుగా, నీళ్లు తోడేవాళ్లుగా
ఉంటారు.” ప్రధానులు గిబియోనీయులకు ఆ
విధంగానే మాట ఇచ్చారు.

**22** అప్పుడు యెహోషువ గిబియోనీయుల్ని
పిలిచి ఇలా అన్నాడు: “మీరు నిజానికి మాకు
దగ్గర్లోనే నివసిస్తూ, ‘మీకు చాలా దూర
ప్రాంతంలో ఉంటున్నాం’ అని చెప్పి మమ్మల్ని
ఎందుకు మోసం చేశారు?[e] **23** ఇప్పటినుండి
మీరు శపించబడినవాళ్లు.[f] మీరు ఎప్పుడూ
దాసుని స్థానంలోనే ఉంటారు. మీరు నా
దేవుని మందిరం కోసం కట్టెలు ఏరేవాళ్లుగా,
నీళ్లు తోడేవాళ్లుగా ఉంటారు.” **24** అప్పుడు
వాళ్లు యెహోషువతో ఇలా అన్నారు: “మీకు
ఈ దేశాన్నంతటినీ ఇవ్వమని, దానిలో ఉన్న
నివాసులందర్నీ మీ ఎదుట నుండి నాశనం చేయ
మని మీ దేవుడైన యెహోవా తన సేవకుడైన
మోషేకు ఆజ్ఞాపించాడన్న విషయం[g] నీ సేవకు
లైన మాకు తెలిసింది. అందుకే మీరు మమ్మల్ని
చంపేస్తారనే భయంతో[h] మేము ఇలా చేశాం.[i]

---

9:8 *లేదా “దాసులం.” 9:10 *అంటే, తూర్పు వైపున.

**9వ అధ్యా.**
a ఆది 10:15, 17; ఆది 34:2
b ద్వితీ 7:2; ద్వితీ 20:16-18
c ద్వితీ 20:10, 15
d నిర్గ 9:16; నిర్గ 15:13, 14; యెహో 2:9, 10
e సం 21:21-24
f సం 21:33-35
g ద్వితీ 20:10, 11
h యెహో 9:6
i యెహో 9:5
j యెహో 9:4
k సం 27:18, 21; 1స 30:7, 8
l యెహో 11:19
m 2స 21:2

**2వ వరుస**
a యెహో 10:2
b యెహో 18:11, 14; 1స 7:1; 1ది 13:5
c సం 30:2; ద్వితీ 6:13
d 2స 21:1; కీర్త 15:4; ప్రస 5:4, 6
e యెహో 9:6, 16
f ఆది 9:25, 26
g ద్వితీ 7:1; ద్వితీ 20:16
h ద్వితీ 2:25; ద్వితీ 11:25; యెహో 5:1
i హెబ్రీ 11:31

25 ఇప్పుడు మేము నీ చేతుల్లో ఉన్నాం.
నీ దృష్టికి ఏది మంచిదనిపిస్తే, ఏది సరైనదని
పిస్తే అది చేయి.” 26 అప్పుడు యెహోషువ
అలాగే చేశాడు; అతను వాళ్లను ఇశ్రాయేలీ
యుల చేతుల్లో నుండి రక్షించాడు, వాళ్లు గిబియో
నీయుల్ని చంపలేదు. 27 అయితే సమాజం
కోసం, యెహోవా ఎంపిక చేసే స్థలంలో[a] ఉండే
ఆయన బలిపీఠం కోసం కట్టెలు ఏరేవాళ్లుగా,
నీళ్లు తోడేవాళ్లుగా ఆ రోజు యెహోషువ వాళ్లను
నియమించాడు.[b] ఈ రోజు వరకు వాళ్లు అదే పని
చేస్తున్నారు.[c]

**10** యెహోషువ హాయి నగరాన్ని
స్వాధీనం చేసుకొని దాన్ని నాశనం
చేశాడనీ, యెరికోకు, దాని రాజుకు చేసినట్టే[d]
హాయికి, దాని రాజుకు చేశాడనీ,[e] గిబియో
నీయులు ఇశ్రాయేలీయులతో సంధి చేసుకొని[f]
వాళ్ల మధ్య ఉంటున్నారనీ యెరూషలేము రాజైన
అదోనీసెదెకు విన్నప్పుడు 2 అతను ఎంతో
భయపడ్డాడు.[g] ఎందుకంటే గిబియోను పెద్ద
నగరం, అది ఒక రాజనగరం లాంటిది. అది
హాయి కన్నా గొప్పది,[h] దాని మనుషులం
దరూ యోధులు. 3 దాంతో యెరూషలేము
రాజైన అదోనీసెదెకు హెబ్రోను[i] రాజైన హోహా
ముకు, యర్మూతు రాజైన పిరాముకు,
లాకీషు రాజైన యాఫీయకు, ఎగ్లోను రాజైన
దెబీరుకు[j] ఈ సందేశం పంపాడు: 4 “మీరు
వచ్చి నాకు సహాయం చేయండి. మనం గిబి
యోను మీద దాడి చేద్దాం. ఎందుకంటే వాళ్లు
యెహోషువతో, ఇశ్రాయేలీయులతో సంధి చేసు
కున్నారు.”[k] 5 కాబట్టి, అమోరీయుల[l] ఐదు
గురు రాజులు అంటే యెరూషలేము రాజు,
హెబ్రోను రాజు, యర్మూతు రాజు, లాకీషు
రాజు, ఎగ్లోను రాజు తమ సైన్యాలతో సమకూడి
గిబియోను దగ్గరికి వెళ్లి, దానితో యుద్ధం చేయ
డానికి దాన్ని చుట్టుముట్టారు.

6 అప్పుడు గిబియోనీయులు గిల్గాలులోని
పాలెంలో[m] ఉన్న యెహోషువకు ఈ సందేశం
పంపారు: “నీ దాసులమైన మమ్మల్ని విడిచిపె
ట్టకు.*[n] త్వరగా వచ్చి మమ్మల్ని రక్షించు!
మాకు సహాయం చేయి! కొండ ప్రాంతం
లోని అమోరీయుల రాజులందరూ మూకుమ్మ
డిగా మా మీద దాడిచేయడానికి వచ్చారు.”
7 కాబట్టి యెహోషువ సైనికులందరితో, బల
మైన యోధులందరితో కలిసి గిల్గాలు నుండి
బయల్దేరాడు.[a]

8 అప్పుడు యెహోవా యెహోషువతో ఇలా
అన్నాడు: “వాళ్లకు భయపడకు,[b] ఎందుకంటే
వాళ్లను నేను నీకు అప్పగించాను.[c] వాళ్లలో ఏ
ఒక్కరూ నీ ముందు నిలవలేరు.”[d] 9 యెహో
షువ గిల్గాలు నుండి రాత్రంతా నడిచి హఠాత్తుగా
వాళ్ల మీద దాడిచేశాడు. 10 యెహోవా ఇశ్రా
యేలీయుల ముందు వాళ్లను గందరగోళానికి
గురిచేశాడు.[e] దాంతో ఇశ్రాయేలీయులు వాళ్లను
గిబియోను దగ్గర ఘోరంగా హతం చేశారు.
వాళ్లను బేత్‌-హోరోనుకు ఎక్కే దారిలో తరు
ముతూ అజేకా, మక్కేదా వరకు వాళ్లను
చంపుకుంటూ వెళ్లారు. 11 వాళ్లు ఇశ్రాయేలీ
యుల నుండి పారిపోతూ బేత్‌-హోరోను నుండి
కిందికి దిగే మార్గంలో ఉన్నప్పుడు, ఆకాశం నుండి
యెహోవా వాళ్ల మీద పెద్దపెద్ద వడగండ్లు కురి
పించాడు. అలా అజేకా వరకు కురిపించాడు.
దాంతో వాళ్లు చనిపోయారు. నిజానికి ఇశ్రాయే
లీయులు కత్తులతో చంపినవాళ్ల కన్నా వడగండ్ల
వల్ల చనిపోయినవాళ్లే ఎక్కువ.

12 యెహోవా ఇశ్రాయేలీయుల కళ్ల
ముందు అమోరీయుల్ని పూర్తిగా ఓడించిన ఆ
రోజున, యెహోషువ ఇశ్రాయేలీయుల ఎదుట
యెహోవాతో ఇలా అన్నాడు:

“సూర్యుడా, గిబియోనుపై[f] కదలకుండా
నిలిచిపో,[g]
చంద్రుడా, అయ్యాలోను లోయపై
ఆగిపో!”

13 కాబట్టి ఇశ్రాయేలీయులు తమ శత్రు
వుల్ని ఓడించేంతవరకు సూర్యుడు అలాగే
నిలిచిపోయాడు, చంద్రుడు కదలకుండా ఆగి
పోయాడు. ఇది యాషారు గ్రంథంలో[h] రాయ
బడివుంది. సూర్యుడు ఆకాశం మధ్యలో కదల
కుండా అలాగే నిలిచిపోయాడు, దాదాపు
ఒక రోజంతా అస్తమించడానికి తొందరపడలేదు.
14 యెహోవా ఒక మనిషి మాట విన్న[i] అలాంటి
రోజు, దాని ముందుగానీ దాని తర్వాతగానీ

10:6 *లేదా “మా చెయ్యి విడవకు.”

**9వ అధ్యా.**
a 1రా 8:29; 2ది 6:6
b యెహో 9:21
c 1ది 9:2; ఎజ్రా 7:24; ఎజ్రా 8:17; నెహె 3:26; నెహె 7:60

**10వ అధ్యా.**
d యెహో 6:2, 21
e యెహో 8:24, 29
f యెహో 9:9, 15; యెహో 11:19
g ద్వితీ 2:25; ద్వితీ 11:25; యెహో 2:10, 11; యెహో 5:1
h యెహో 8:25
i ఆది 23:2; సం 13:22
j యెహో 12:7, 10-12
k యెహో 9:9, 15; యెహో 11:19
l ఆది 15:16
m యెహో 5:10
n యెహో 9:25, 27

**2వ వరుస**
a యెహో 8:3
b ద్వితీ 3:2; ద్వితీ 20:1
c ద్వితీ 7:24; యెహో 11:6
d యెహో 1:3-5
e కీర్త 44:3
f యెష 28:21
g 2రా 20:10; కీర్త 135:6; యెష 38:8
h 2స 1:17, 18
i ద్వితీ 9:18, 19; 1రా 17:22; యాకో 5:16

ఇంకెప్పుడూ రాలేదు. ఎందుకంటే యెహోవా
ఇశ్రాయేలీయుల తరఫున పోరాడాడు.[a]

**15** ఆ తర్వాత యెహోషువ ఇశ్రాయేలీయు
లందరితో కలిసి గిల్గాలులోని పాలెంలోకి తిరి
గొచ్చాడు.[b]

**16** ఈలోగా ఆ ఐదుగురు రాజులు పారి
పోయి, మక్కేదాలో ఉన్న గుహలో దాక్కున్నారు.[c]
**17** అప్పుడు, "ఆ ఐదుగురు రాజులు మక్కే
దాలో[d] ఉన్న గుహలో దాక్కున్నారు" అని
యెహోషువకు వార్త అందింది. **18** దాంతో
యెహోషువ ఇలా చెప్పాడు: "పెద్దపెద్ద రాళ్లను
దొర్లించి గుహ ద్వారాన్ని మూసేయండి, మను
షుల్ని కాపలా పెట్టండి. **19** అయితే మిగతా
వాళ్లు శత్రువుల్ని తరుముతూనే ఉండండి, వెనక
నుండి వాళ్ల మీద దాడిచేయండి.[e] వాళ్లను
వాళ్ల నగరాల్లోకి వెళ్లనివ్వకండి. ఎందుకంటే మీ
దేవుడైన యెహోవా వాళ్లను మీ చేతికి అప్ప
గించాడు."

**20** తమ శత్రువులు సమూలంగా నాశనం
అయ్యేంతవరకు యెహోషువ, ఇశ్రాయేలీయులు
వాళ్లను ఘోరంగా హతం చేశారు. అయితే
కొంతమంది తప్పించుకొని ప్రాకారాలుగల నగ
రాల్లోకి పారిపోయారు. **21** తర్వాత ప్రజలం
దరూ మక్కేదాలోని పాలెంలో ఉన్న యెహోషువ
దగ్గరికి క్షేమంగా తిరిగొచ్చారు. ఇశ్రాయేలీయు
లకు వ్యతిరేకంగా ఒక్కమాట అనడానికి కూడా
ఎవ్వరికీ ధైర్యం చాల్లేదు. **22** తర్వాత యెహో
షువ ఇలా అన్నాడు: "గుహ ద్వారాన్ని తెరిచి,
అందులో ఉన్న ఆ ఐదుగురు రాజుల్ని నా దగ్గ
రికి తీసుకురండి." **23** కాబట్టి వాళ్లు ఆ ఐదు
గురు రాజుల్ని, అంటే యెరూషలేము రాజును,
హెబ్రోను రాజును, యర్మూతు రాజును, లాకీషు
రాజును, ఎగ్లోను రాజును[f] గుహలో నుండి
అతని దగ్గరికి తీసుకొచ్చారు. **24** వాళ్లు ఆ
రాజుల్ని యెహోషువ దగ్గరికి తీసుకొచ్చి
నప్పుడు, అతను ఇశ్రాయేలీయులందర్నీ పిలి
పించి, తనతోపాటు యుద్ధానికి వచ్చిన సైన్యా
ధికారులతో ఇలా అన్నాడు: "మీరు ముందుకు
వచ్చి, మీ కాళ్లను ఈ రాజుల మెడల మీద
పెట్టండి." దాంతో వాళ్లు ముందుకు వచ్చి తమ
కాళ్లను ఆ రాజుల మెడల మీద పెట్టారు.[g]
**25** అప్పుడు యెహోషువ వాళ్లతో ఇలా
అన్నాడు: "మీరు భయపడకండి, బెదిరిపోకండి.[a]
ధైర్యంగా, నిబ్బరంగా ఉండండి. ఎందుకంటే మీరు
పోరాడుతున్న మీ శత్రువులందరికీ యెహోవా
ఇలాగే చేస్తాడు."[b]

**26** తర్వాత యెహోషువ ఆ రాజుల్ని చంపి,
ఐదు కొయ్యల* మీద వేలాడదీశాడు. సాయంత్రం
వరకు వాళ్ల శవాలు ఆ కొయ్యల మీదే వేలా
డుతూ ఉన్నాయి. **27** సాయంత్రం కావస్తు
న్నప్పుడు యెహోషువ వాళ్ల శవాల్ని కొయ్యల
మీద నుండి దించి[c] అంతకుముందు వాళ్లు
దాక్కున్న గుహలో పడేయమని ఆదేశించాడు.
ఆ తర్వాత గుహ ద్వారానికి పెద్దపెద్ద రాళ్లను
అడ్డంగా పెట్టారు. ఈ రోజు వరకు అవి అక్కడే
ఉన్నాయి.

**28** యెహోషువ ఆ రోజు మక్కేదాను[d]
స్వాధీనం చేసుకొని, దాని నివాసుల్ని కత్తితో
చంపాడు. అతను దాని రాజును, దానిలో ఉన్న
ప్రతీ ఒక్కర్ని చంపాడు,[e] అతను ఎవ్వర్నీ విడి
చిపెట్టలేదు, అతను యెరికో రాజుకు చేసినట్టే
మక్కేదా రాజుకు కూడా చేశాడు.

**29** అప్పుడు యెహోషువ ఇశ్రాయేలీయు
లందరితో కలిసి మక్కేదా నుండి లిబ్నాకు[f]
వెళ్లి, దానితో యుద్ధం చేశాడు. **30** యెహోవా
దాన్ని, దాని రాజును కూడా ఇశ్రాయేలీయుల
చేతికి అప్పగించాడు. వాళ్లు దానిలో ఉన్న ప్రతీ
ఒక్కర్ని కత్తితో చంపారు. వాళ్లు ఎవ్వర్నీ విడి
చిపెట్టలేదు. వాళ్లు యెరికో రాజుకు చేసినట్టే[g]
లిబ్నా రాజుకు కూడా చేశారు.

**31** తర్వాత యెహోషువ ఇశ్రాయేలీయులం
దరితో కలిసి లిబ్నా నుండి లాకీషుకు[h] వెళ్లి,
అక్కడ మకాం వేసి దానితో యుద్ధం చేశాడు.
**32** యెహోవా లాకీషును ఇశ్రాయేలీయుల
చేతికి అప్పగించాడు. వాళ్లు రెండో రోజు దాన్ని
స్వాధీనం చేసుకున్నారు. వాళ్లు లిబ్నాకు చేసి
నట్టే, లాకీషులో ఉన్న ప్రతీ ఒక్కర్ని కత్తితో
చంపారు.[i]

**33** అప్పుడు గెజెరు రాజైన[j] హోరాము లాకీ
షుకు సహాయం చేయడానికి వచ్చాడు. అయితే
యెహోషువ అతన్ని, అతని ప్రజల్ని చంపాడు;
వాళ్లలో ఒక్కర్ని కూడా మిగలనివ్వలేదు.

**10వ అధ్యా.**
a ద్వితీ 1:30 యెహో 23:3
b యెహో 5:10 యెహో 9:6
c యెహో 10:10
d యెహో 10:28
e ద్వితీ 28:7
f యెహో 10:3-5 యెహో 12:7, 10-12
g నిర్గ 23:27

**2వ వరుస**
a ద్వితీ 31:6
b ద్వితీ 7:18, 19
c ద్వితీ 21:22, 23 యెహో 8:29
d యెహో 15:20, 41
e ద్వితీ 20:16
f యెహో 15:20, 42 యెహో 21:13
g యెహో 6:2, 21
h యెహో 10:3, 4 యెహో 15:20, 39
i ద్వితీ 20:16
j యెహో 16:10 యెహో 21:20, 21 1రా 9:16

10:26 *లేదా "చెట్ల."

34 తర్వాత యెహోషువ ఇశ్రాయేలీయులం
దరితో కలిసి లాకీషు నుండి ఎగ్లోనుకు[a] వెళ్లి
అక్కడ మకాం వేసి దానితో యుద్ధం చేశాడు.
35 ఆ రోజు వాళ్లు దాన్ని స్వాధీనం చేసుకొని,
దాని నివాసుల్ని కత్తితో చంపారు. వాళ్లు లాకీ
షుకు చేసినట్టే ఆ రోజు ఎగ్లోనులో ఉన్న ప్రతీ
ఒక్కర్ని చంపారు.[b]

36 తర్వాత యెహోషువ ఇశ్రాయేలీయులం
దరితో కలిసి ఎగ్లోను నుండి హెబ్రోనుకు[c] వెళ్లి
దానితో యుద్ధం చేశాడు. 37 వాళ్లు హెబ్రో
నును స్వాధీనం చేసుకొని, దానిలో ఉన్న ప్రతీ
ఒక్కర్ని, దాని రాజును, దాని పట్టణాల నివాసు
లందర్నీ కత్తితో చంపారు. వాళ్లు ఎవ్వర్నీ విడిచి
పెట్టలేదు. ఎగ్లోను విషయంలో చేసినట్టే అతను
దాన్ని, దానిలో ఉన్న ప్రతీ ఒక్కర్ని నాశనం
చేశాడు.

38 చివర్లో యెహోషువ, ఇశ్రాయేలీయులం
దరితో కలిసి దెబీరు[d] వైపు వెళ్లి దానితో
యుద్ధం చేశాడు. 39 అతను దెబీరును, దాని
రాజును, దాని పట్టణాలన్నిటినీ స్వాధీనం చేసు
కున్నాడు; వాళ్లు దానిలో ఉన్న ప్రతీ ఒక్కర్ని
కత్తితో చంపారు.[e] వాళ్లు ఎవ్వర్నీ విడిచి
పెట్టలేదు.[f] హెబ్రోనుకు, లిబ్నాకు, లిబ్నా
రాజుకు చేసినట్టే అతను దెబీరుకు, దాని రాజుకు
చేశాడు.

40 యెహోషువ పర్వత ప్రాంతాలన్నిటినీ,
నెగెబు, షెఫేలా[g] ప్రాంతాలన్నిటినీ, ఏటవాలు
ప్రాంతాలన్నిటినీ, వాటి రాజులందర్నీ జయిం
చాడు. అతను ఎవ్వర్నీ విడిచిపెట్టలేదు; ఇశ్రా
యేలు దేవుడైన యెహోవా ఆజ్ఞాపించినట్టే[h]
అతను ప్రతీ ఒక్కర్ని* చంపాడు.[i] 41 యెహో
షువ కాదేషు-బర్నేయ[j] నుండి గాజా[k] వరకు,
గోషెను[l] దేశమంతటితోపాటు గిబియోను[m]
వరకు జయించాడు. 42 ఇశ్రాయేలీయుల
కోసం ఇశ్రాయేలు దేవుడైన యెహోవా యుద్ధం
చేస్తున్నాడు[n] కాబట్టి యెహోషువ ఆ రాజులంద
రితోపాటు వాళ్ల దేశాల్ని ఒకే కాలంలో స్వాధీనం
చేసుకున్నాడు. 43 ఆ తర్వాత యెహోషువ
ఇశ్రాయేలీయులందరితో కలిసి గిల్గాలులో ఉన్న
పాలెం[o] దగ్గరికి తిరిగొచ్చాడు.

# 11

11 జరిగినదాని గురించి విన్న వెంటనే
హాసోరు రాజైన యాబీను మాదోను
రాజైన యోబాబుకు, షిమ్రోను రాజుకు, అక్షాపు
రాజుకు కబురు పంపాడు. 2 అలాగే, ఉత్త
రాన ఉన్న పర్వత ప్రాంతంలో, కిన్నెరెతుకు దక్షి
ణాన ఉన్న మైదానాల్లో,* షెఫేలా ప్రాంతంలో,
పడమటి వైపు దోరు[a] ఏటవాలు ప్రాంతాల్లో
ఉన్న రాజులకు, 3 తూర్పు వైపున, పడ
మటి వైపున ఉన్న కనానీయులకు,[b] అమోరీయు
లకు,[c] హిత్తీయులకు, పెరిజ్జీయులకు, పర్వత
ప్రాంతంలో ఉన్న యెబూసీయులకు, మిస్పా
దేశంలోని హెర్మోను పర్వతం[d] దిగువన ఉన్న
హివ్వీయులకు[e] కబురు పంపాడు. 4 కాబట్టి
వాళ్లు సముద్రతీరంలోని ఇసుక రేణువులంత
విస్తారంగా ఉన్న తమ సైన్యాలన్నిటినీ వెంటబెట్టు
కొని, లెక్కలేనన్ని గుర్రాలతో, యుద్ధ రథాలతో
బయల్దేరారు. 5 ఈ రాజులందరూ కలుసు
కోవాలని నిర్ణయించుకుని, ఇశ్రాయేలీయులతో
యుద్ధం చేయడానికి మేరోము నీళ్ల దగ్గర మకాం
వేశారు.

6 అప్పుడు యెహోవా యెహోషువతో ఇలా
అన్నాడు: “వాళ్లకు భయపడకు. రేపు దాదాపు
ఈ సమయానికి నేను వాళ్లందర్నీ ఇశ్రా
యేలీయులకు అప్పగిస్తాను, మీరు వాళ్లందర్నీ
చంపేస్తారు. నువ్వు వాళ్ల గుర్రాల్ని కుంటివా
టిగా చేయాలి,[f] వాళ్ల రథాల్ని అగ్నిలో కాల్చే
యాలి.” 7 అప్పుడు యెహోషువ సైనికులంద
రితో కలిసి మేరోము నీళ్ల దగ్గర హఠాత్తుగా
వాళ్లమీద దాడిచేశాడు. 8 యెహోవా వాళ్లను
ఇశ్రాయేలీయుల చేతికి అప్పగించాడు.[g] ఇశ్రా
యేలీయులు వాళ్లను ఓడించి మహా సీదోను[h]
వరకు, మిశ్రేపోత్మాయిము[i] వరకు, తూర్పున
మిస్పే లోయ వరకు తరిమి, వాళ్లలో ఒక్కరు
కూడా మిగలకుండా అందర్నీ చంపారు.[j]
9 యెహోవా తనకు చెప్పినట్టే యెహోషువ
వాళ్లకు చేశాడు; అతను వాళ్ల గుర్రాల్ని కుంటివా
టిగా చేశాడు, వాళ్ల రథాల్ని అగ్నిలో కాల్చేశాడు.

10 అంతేకాదు, యెహోషువ ఆ తర్వాత
వెనక్కి వచ్చి హాసోరును స్వాధీనం చేసుకొని,

**10:40** *అక్ష., “ఊపిరి పీల్చుకునే ప్రతీ ఒక్కదాన్ని.”

**11:2** *లేదా “అరాబాలో.”

**10వ అధ్యా.**
a యెహో 10:3, 4; యెహో 12:7, 12; యెహో 15:20, 39
b ద్వితీ 20:16; యెహో 10:32
c ఆది 13:18; ఆది 23:19; సం 13:22; యెహో 10:3, 4; యెహో 15:13; యెహో 21:13
d యెహో 12:7, 13; యెహో 15:15
e ద్వితీ 7:2
f యెహో 11:14
g యెహో 9:1, 2; న్యా 1:9
h ద్వితీ 7:2; ద్వితీ 9:5
i ద్వితీ 20:16; యెహో 11:14
j సం 34:2, 4
k ద్వితీ 2:23
l యెహో 15:20, 51
m యెహో 11:16, 19
n ద్వితీ 1:30
o యెహో 4:19

**2వ వరుస**

**11వ అధ్యా.**
a యెహో 17:11; న్యా 1:27
b సం 13:29
c ఆది 15:16
d ద్వితీ 4:48
e ద్వితీ 7:1; ద్వితీ 20:17
f ద్వితీ 17:16; సామె 21:31
g యెహో 21:44
h యెహో 19:28, 31
i యెహో 13:1, 6
j ద్వితీ 20:16

దాని రాజును కత్తితో చంపాడు. ఎందుకంటే
ఒకప్పుడు ఈ రాజ్యాలన్నిట్లో హాసోరు ఎంతో
శక్తివంతమైనది. **11** వాళ్లు దానిలో ఉన్న ప్రతీ
ఒక్కర్నీ కత్తితో చంపి, నాశనం చేశారు.[a]
వాళ్లలో ఎవ్వర్నీ ప్రాణాలతో వదల్లేదు.[b] ఆ
తర్వాత అతను హాసోరును అగ్నితో కాల్చే
శాడు. **12** యెహోషువ ఈ రాజుల నగరా
లన్నిటినీ స్వాధీనంచేసుకొని, వాటి రాజులందర్నీ
కత్తితో చంపాడు.[c] యెహోవా సేవకుడైన మోషే
ఆజ్ఞాపించినట్టే, అతను వాళ్లను నాశనంచేశాడు.[d]
**13** ఇశ్రాయేలీయులు హాసోరును తప్ప మట్టి
దిబ్బల మీద ఉన్న ఏ నగరాన్నీ కాల్చేయ
లేదు; యెహోషువ హాసోరును మాత్రమే అలా
కాల్చాడు. **14** ఈ నగరాల దోపుడుసొమ్ము
అంతటినీ, పశువుల్ని ఇశ్రాయేలీయులు కొల్ల
గొట్టారు. కానీ వాళ్లు ప్రతీ ఒక్కర్నీ పూర్తిగా
నాశనం చేసేంతవరకు అందర్నీ కత్తితో
చంపారు.[e] వాళ్లు ఏ ఒక్కర్నీ బ్రతకనివ్వలేదు.[f]
**15** యెహోవా తన సేవకుడైన మోషేకు ఆజ్ఞా
పించినట్టు, మోషే యెహోషువకు ఆజ్ఞాపిం
చాడు.[g] యెహోషువ అలాగే చేశాడు.
యెహోవా మోషేకు ఆజ్ఞాపించినవాటిలో యెహో
షువ ఒక్కటి కూడా విడిచిపెట్టలేదు.[h]

**16** యెహోషువ ఈ దేశాన్నంతటినీ జయిం
చాడు; అంటే పర్వత ప్రాంతాన్ని, నెగెబు[i] అంత
టినీ, గోషెను, షెఫేలా,[j] అరాబా[k] ప్రాంతా
లన్నిటినీ, ఇశ్రాయేలు పర్వత ప్రాంతాన్ని,
దాని లోతట్టు ప్రాంతాన్ని,* **17** శేయీరు
దగ్గర ఉన్న హాలాకు కొండ నుండి హెర్మోను
పర్వతం[l] కింద ఉన్న లెబానోను లోయలోని
బయల్గాదు[m] వరకు ఉన్న ప్రాంతాల్ని జయిం
చాడు. అతను వాటి రాజులందర్నీ పట్టుకొని,
వాళ్లను ఓడించి చంపాడు. **18** యెహోషువ
చాలాకాలం పాటు ఈ రాజులందరితో యుద్ధం
చేశాడు. **19** గిబియోనులో నివసించే హివ్వీ
యులు తప్ప వేరే ఏ నగరమూ ఇశ్రాయేలీ
యులతో సంధి చేసుకోలేదు.[n] మిగతా నగరా
లన్నిటినీ ఇశ్రాయేలీయులు యుద్ధం చేసి
గెలిచారు.[o] **20** ఆ ప్రజలు ఇశ్రాయేలీయు
లతో యుద్ధం చేసేలా యెహోవా వాళ్ల హృద
యాల్ని మొండిగా తయారవ్వనిచ్చాడు.[a] వాళ్ల
మీద దయ చూపించకుండా వాళ్లను నాశనం
చేయడానికే దేవుడు అలా చేశాడు.[b] యెహోవా
మోషేకు ఆజ్ఞాపించినట్టు వాళ్లు పూర్తిగా నాశనం
చేయబడాలి.[c]

**21** అప్పుడు యెహోషువ పర్వత ప్రాంతం
నుండి, అంటే హెబ్రోను, దెబీరు, అనాబు నుండి,
యూదా పర్వత ప్రాంతమంతటి నుండి, ఇశ్రాయేలు
పర్వత ప్రాంతమంతటి నుండి అనాకీయుల్ని[d]
నిర్మూలించాడు. యెహోషువ వాళ్లను, వాళ్ల నగ
రాల్ని నాశనం చేశాడు.[e] **22** ఇక ఇశ్రాయేలీ
యుల దేశంలో అనాకీయులు ఎవ్వరూ మిగల్లేదు;
వాళ్లు గాజా,[f] గాతు,[g] అష్డోదు[h] ప్రాంతాల్లోనే
మిగిలారు.[i] **23** కాబట్టి యెహోవా మోషేకు
వాగ్దానం చేసినట్టే యెహోషువ దేశాన్నంత
టినీ స్వాధీనం చేసుకున్నాడు.[j] తర్వాత అతను
ఇశ్రాయేలీయులకు వాళ్లవాళ్ల గోత్రాల ప్రకారం,
వంతుల చొప్పున దేశాన్ని స్వాస్థ్యంగా ఇచ్చాడు.[k]
ఆ తర్వాత దేశం యుద్ధం లేకుండా ప్రశాం
తంగా ఉంది.[l]

# 12

ఇశ్రాయేలీయులు యొర్దానుకు
తూర్పున అర్నోను లోయ*[m] నుండి
హెర్మోను పర్వతం వరకు[n] ఉన్న రాజుల్ని,
అలాగే అరాబా తూర్పు ప్రాంతమంతటా ఉన్న
రాజుల్ని ఓడించి, వాళ్ల ప్రాంతాల్ని స్వాధీనం చేసు
కున్నారు. ఆ రాజులు ఎవరంటే: **2** అమోరీ
యుల రాజు సీహోను. అతను హెష్బోనులో నివ
సించాడు; అతను అర్నోను లోయ*[o] అంచున
ఉన్న అరోయేరు నగరం[p] మొదలుకొని, అంటే
అర్నోను లోయ మధ్య భాగం నుండి గిలాదు
సగభాగం వరకు, అంటే యబ్బోకు లోయ#
వరకు పరిపాలించాడు. ఇది అమ్మోనీయుల
సరిహద్దు. **3** అంతేకాక అతను కిన్నెరెతు
సముద్రం*[q] వరకు అరాబా తూర్పు ప్రాంతాన్ని;
అలాగే అరాబా సముద్రం వరకు, అంటే ఉప్పు
సముద్రం# వరకు తూర్పు దిక్కున బేత్యేషిమోతు
వైపుగా, దక్షిణాన పిస్గా కొండ[r] దిగువ ప్రాంతం
వరకు పరిపాలించాడు.

**11వ అధ్యా.**
a లేవీ 27:29
b ద్వితీ 20:16
c ద్వితీ 9:5
d ద్వితీ 7:2, 16
e ద్వితీ 7:2
f ద్వితీ 20:16
g ద్వితీ 3:28 ద్వితీ 7:1 ద్వితీ 31:7
h ద్వితీ 4:2, 5
i సం 13:17 ద్వితీ 1:7
j యెహో 10:40, 41
k యెహో 12:7, 8
l ద్వితీ 4:48 యెహో 13:8, 11
m యెహో 13:1, 5
n యెహో 9:7, 15
o ద్వితీ 20:17

**2వ వరుస**
a ద్వితీ 2:30
b ద్వితీ 7:2
c ద్వితీ 20:16
d ద్వితీ 1:28 యెహో 15:13, 14
e లేవీ 27:29 యెహో 24:11
f న్యా 1:18
g 1స 17:4
h 2ది 26:1, 6
i నిర్గ 23:28-30
j నిర్గ 23:27
k సం 26:53, 54 యెహో 14:1
l యెహో 14:15 యెహో 21:44

**12వ అధ్యా.**
m ద్వితీ 2:24
n ద్వితీ 3:8
o సం 21:13
p ద్వితీ 3:12
q యెహో 6:1
r ద్వితీ 3:27

**11:16** *లేదా "షెఫేలాను."

**12:1, 2** *లేదా "అర్నోను వాగు." **12:2** #లేదా "వాగు." **12:3** *అంటే, గెన్నేసరెతు సరస్సు, లేదా గలిలయ సముద్రం. #అంటే, మృత సముద్రం.

**4** బాషాను రాజు ఓగు. అతను రెఫాయీ
యుల చివరివాళ్లలో ఒకడు. అతను అష్తారోతు,
ఎద్రెయిలో నివసిస్తూ **5** హెర్మోను పర్వతం,
సల్కాతోపాటు, బాషాను ప్రాంతమంతటినీ పరి
పాలించాడు. అలాగే గెషూరీయుల, మాయకా
తీయుల[a] సరిహద్దు వరకు, హెష్బోను రాజైన
సీహోను[b] ప్రాంత సరిహద్దు వరకు గిలాదు సగ
భాగాన్ని అతను పరిపాలించాడు.

**6** యెహోవా సేవకుడైన మోషే, అలాగే
ఇశ్రాయేలీయులు ఆ రాజుల్ని ఓడించారు.[c]
తర్వాత యెహోవా సేవకుడైన మోషే ఆ దేశాన్ని
రూబేనీయులకు, గాదీయులకు, మనష్షే అర్ధ
గోత్రానికి ఆస్తిగా ఇచ్చాడు.[d]

**7** యొర్దానుకు పడమటి వైపున, అంటే
లెబానోను[e] లోయలోని బయల్గాదు నుండి
శేయీరు[f] దగ్గరున్న హాలాకు కొండ[g] వరకు
ఉన్న ప్రాంతంలోని రాజుల్ని యెహోషువ,
ఇశ్రాయేలీయులు ఓడించారు. ఆ తర్వాత
యెహోషువ వాళ్ల దేశాన్ని ఇశ్రాయేలు గోత్రా
లకు వాళ్లవాళ్ల వంతుల చొప్పున ఆస్తిగా
ఇచ్చాడు.[h] **8** అందులో పర్వత ప్రాంతం,
షెఫేలా, అరాబా, ఏటవాలు ప్రాంతాలు, ఎడారి,
నెగెబు[i] ఉన్నాయి. అవి హిత్తీయుల, అమోరీ
యుల,[j] కనానీయుల, పెరిజ్జీయుల, హివ్వీ
యుల, యెబూసీయుల ప్రాంతాలు.[k] ఆ రాజులు
ఎవరంటే:

**9** యెరికో రాజు; బేతేలు పక్కనున్న హాయి రాజు;[l]
**10** యెరూషలేము రాజు; హెబ్రోను రాజు;[m]
**11** యర్మూతు రాజు; లాకీషు రాజు;
**12** ఎగ్లోను రాజు; గెజెరు రాజు;[n]
**13** దెబీరు[o] రాజు; గెదెరు రాజు;
**14** హోర్మా రాజు; అరాదు రాజు;
**15** లిబ్నా రాజు; అదుల్లాము రాజు;
**16** మక్కేదా రాజు;[p] బేతేలు[q] రాజు;
**17** తప్పూయ రాజు; హెపెరు రాజు;
**18** ఆఫెకు రాజు; లష్షారోను రాజు;
**19** మాదోను రాజు; హాసోరు రాజు;[r]
**20** షిమ్రోన్మెరోను రాజు; అక్షాపు రాజు;
**21** తానాకు రాజు; మెగిద్దో రాజు;
**22** కెదెషు రాజు; కర్మెలులోని యొక్నెయాము[a] రాజు;
**23** దోరు ఏటవాలు ప్రాంతాల్లోని దోరు రాజు; గిల్గాలులోని గోయీము రాజు;
**24** తిర్సా రాజు; మొత్తం 31 మంది రాజులు.

**13** యెహోషువ బాగా ముసలివా
డయ్యాడు.[b] కాబట్టి, యెహోవా అత
నితో ఇలా అన్నాడు: “నువ్వు బాగా ముసలి
వాడివయ్యావు; కానీ స్వాధీనం చేసుకోవాల్సిన
దేశం ఇంకా చాలా ఉంది. **2** మిగిలిన దేశం
ఏదంటే:[c] ఫిలిష్తీయుల, గెషూరీయుల ప్రాంతా
లన్నీ,[d] **3** (ఐగుప్తుకు తూర్పున* ఉన్న నైలు
శాఖ# మొదలుకొని ఉత్తరాన ఉన్న ఎక్రోను సరి
హద్దు వరకు; ఒకప్పుడు దాన్ని కనానీ
యుల ప్రాంతంగా పరిగణించేవాళ్లు) వాటిలో
ఫిలిష్తీయుల ఐదుగురు పాలకుల[e] ప్రాంతాలు
అంటే గాజీయుల, అష్డోదీయుల,[f] అష్కెలోనీ
యుల,[g] గిత్తీయుల,[h] ఎక్రోనీయుల[i] ప్రాంతాలు
కూడా ఉన్నాయి; ఆవీయుల ప్రాంతం,[j] **4** అది
దక్షిణం వైపు ఉంది; కనానీయుల దేశమంతా;
సీదోనీయులకు[k] చెందిన మేరా మొదలుకొని
అమోరీయుల సరిహద్దు దగ్గర్లోని ఆఫెకు వరకు
ఉన్న ప్రాంతం; **5** గెబలీయుల[l] ప్రాంతం,
తూర్పు వైపు లెబానోను ప్రాంతమంతా, అంటే
హెర్మోను పర్వతం దిగువనున్న బయల్గాదు
నుండి లెబో-హమాతు*[m] వరకు ఉన్న ప్రాంతం;
**6** లెబానోను[n] నుండి మిశ్రేపొత్మాయిము వరకు
ఉన్న పర్వత ప్రాంతంలో నివసించే సీదోనీ
యుల ప్రాంతమంతా. నేను వాళ్లను ఇశ్రాయే
లీయుల ఎదుట నుండి వెళ్లగొడతాను.[o] నేను
నీకు ఆజ్ఞాపించినట్టే, నువ్వు దాన్ని ఇశ్రా
యేలీయులకు స్వాస్థ్యంగా నియమిస్తే సరిపో
తుంది.[p] **7** ఈ దేశాన్ని నువ్వు తొమ్మిది
గోత్రాలకు, మనష్షే అర్ధగోత్రానికి స్వాస్థ్యంగా
పంచి ఇవ్వాలి.”[q]

**8** మనష్షే మిగతా అర్ధగోత్రంతో పాటు
రూబేనీయులు, గాదీయులు యొర్దాను తూర్పు
వైపున మోషే తమకు స్వాస్థ్యంగా ఇచ్చిన

**12వ అధ్యా.**
a యెహో 13:13
b సం 21:26
c సం 21:23, 24
d ద్వితీ 3:12, 13
e యెహో 1:4
f ద్వితీ 2:12
g యెహో 11:16, 17
h యెహో 11:23
i యెహో 10:40
j ఆది 15:16
k నిర్గ 3:8; నిర్గ 23:23; ద్వితీ 7:1
l యెహో 8:29
m యెహో 10:23, 26
n యెహో 10:33
o యెహో 10:38
p యెహో 10:28
q న్యా 1:22
r యెహో 11:1, 10

**2వ వరుస**
a యెహో 21:34

**13వ అధ్యా.**
b యెహో 24:29
c నిర్గ 23:29, 30
d 1స 27:8
e 1స 6:4
f యెహో 15:20, 46
g న్యా 14:19
h 2స 21:19
i 1స 5:10
j ద్వితీ 2:23
k న్యా 1:31
l 1రా 5:18
m సం 34:2, 8
n ద్వితీ 3:25
o నిర్గ 23:30
p సం 34:17; యెహో 14:1
q సం 33:54

**13:3** *అక్ష., “ఎదురుగా.” #లేదా “షీహోరు.”
**13:5** *లేదా “హమాతు ప్రవేశ ద్వారం.”

భూమిని తీసుకున్నారు. యెహోవా సేవకుడైన
మోషే తమకు నియమించినట్టు వాళ్లు తీసు
కున్న ప్రాంతాలు ఏవంటే:[a] 9 అర్నోను
లోయ*[b] అంచున ఉన్న అరోయేరు నగరం
నుండి,[c] ఆ లోయ మధ్యలో ఉన్న నగరం
తోపాటు, దీబోను వరకు ఉన్న మేదెబా పీఠ
భూమంతా; 10 హెష్బోనులో నుండి పరిపా
లించిన అమోరీయుల రాజైన సీహోను కింద
ఉన్న నగరాలు; అవి అమ్మోనీయుల సరి
హద్దు[d] వరకు ఉన్నాయి; 11 అంతేకాదు
గిలాదు, అలాగే గెషూరీయుల, మాయకాతీ
యుల ప్రాంతం,[e] హెర్మోను పర్వత ప్రాంతమంతా,
సల్కా వరకు[f] ఉన్న బాషాను ప్రాంత
మంతా;[g] 12 అష్తారోతులో, ఎద్రెయిలో పరి
పాలించిన బాషాను రాజైన ఓగు రాజ్యమంతా.
(అతను రెఫాయీయుల చివరివాళ్లలో ఒకడు.)[h]
మోషే ఆ రాజుల్ని ఓడించి, వాళ్లను వెళ్ల
గొట్టాడు.[i] 13 కానీ ఇశ్రాయేలీయులు గెషూ
రీయుల్ని, మాయకాతీయుల్ని వెళ్లగొట్టలేదు.[j]
అందుకే గెషూరీయులు, మాయకాతీయులు ఈ
రోజు వరకు ఇశ్రాయేలీయుల మధ్య నివసి
స్తున్నారు.

14 మోషే లేవీయుల గోత్రానికి మాత్రమే
భూమి ఇవ్వలేదు.[k] ఇశ్రాయేలు దేవుడైన
యెహోవా వాళ్లకు వాగ్దానం చేసినట్టు,[l] ఆయ
నకు అగ్నితో అర్పించబడే అర్పణలే వాళ్ల ఆస్తి.[m]

15 మోషే ఆ తర్వాత రూబేనీయుల గోత్రా
నికి వాళ్లవాళ్ల కుటుంబాల ప్రకారం భూమి
ఇచ్చాడు. 16 వాళ్ల ప్రాంతం ఏదంటే: అర్నోను
లోయ* అంచున ఉన్న అరోయేరు నగరం
నుండి, ఆ లోయ మధ్యలో ఉన్న నగరంతోపాటు,
మేదెబా పీఠభూమంతా; 17 హెష్బోను, పీఠ
భూమి మీద ఉన్న దాని పట్టణాలన్నీ,[n]
దీబోను, బామోత్బయలు, బేత్బయల్మెయోను,[o]
18 యాహజు,[p] కెదేమోతు,[q] మేఫాతు,[r]
19 కిర్యతాయిము, సిబ్మా,[s] లోయను ఆనుకొని
ఉన్న కొండమీది శెరెత్షహరు, 20 బేత్పె
యోరు, పిస్గా ఏటవాలు ప్రాంతాలు,[t] బేత్యేషి
మోతు, 21 పీఠభూమి మీద ఉన్న నగరా
లన్నీ, హెష్బోనులో పరిపాలించిన అమోరీయుల
రాజైన సీహోను రాజ్యమంతా. మోషే అతన్ని, ఆ
దేశంలో నివసిస్తున్న మిద్యాను ప్రధానులూ
సీహోను సామంత రాజులూ* అయిన ఎవీని,
రేకెమును, సూరును, హూరును, రేబను[a]
ఓడించాడు.[b] 22 ఇశ్రాయేలీయులు వేరేవాళ్ల
తోపాటు బెయోరు కుమారుడైన బిలాము[c] అనే
సోదె చెప్పేవాణ్ణి[d] కత్తితో చంపారు. 23 రూబే
నీయుల సరిహద్దు యొర్దాను; రూబేనీయులు
తమ కుటుంబాల ప్రకారం ఈ ప్రాంతాలన్ని
టినీ వాటిలోని నగరాల్ని, పల్లెల్ని ఆస్తిగా
పొందారు.

24 అంతేకాదు, మోషే గాదు గోత్రానికి అంటే
గాదీయులకు వాళ్లవాళ్ల కుటుంబాల ప్రకారం
భూమి ఇచ్చాడు. 25 వాళ్ల ప్రాంతం ఏదంటే:
యాజెరు,[e] గిలాదు నగరాలన్నీ, రబ్బా[f]
సమీపంలోని అరోయేరు వరకు ఉన్న అమ్మో
నీయుల సగం దేశం;[g] 26 హెష్బోను నుండి
రామత్మిజ్పె, బెటొనీము వరకు, మహన
యీము[h] నుండి దెబీరు సరిహద్దు వరకు;
27 లోయలో అంటే హెష్బోను రాజైన
సీహోను రాజ్యంలోని మిగతా నగరాలైన బేత్-
హారాము, బేత్నిమ్రా,[i] సుక్కోతు,[j] సాఫోను.
వాళ్ల ప్రాంతం యొర్దాను తూర్పు తీరం
పొడవునా కిన్నెరెతు సముద్రం*[k] వరకు ఉంది.
28 గాదీయులు తమ కుటుంబాల ప్రకారం ఈ
ప్రాంతాన్ని, దానిలోని నగరాల్ని, పల్లెల్ని ఆస్తిగా
పొందారు.

29 అంతేకాదు, మనష్షే అర్ధగోత్రానికి, అంటే
మనష్షే గోత్రంలోని సగం మందికి వాళ్ల కుటుం
బాల ప్రకారం మోషే భూమి ఇచ్చాడు.[l]
30 వాళ్ల ప్రాంతం ఏదంటే: మహనయీము[m]
నుండి బాషాను ప్రాంతమంతా అంటే బాషాను
రాజైన ఓగు రాజ్యమంతా, బాషానులో ఉన్న
యాయీరులోని అన్ని గ్రామాలు,*[n] 60 పట్ట
ణాలు. 31 గిలాదులో సగభాగం, బాషాను
రాజైన ఓగు రాజ్యంలోని అష్తారోతు, ఎద్రెయి[o]
నగరాలు మనష్షే కుమారుడైన మాకీరు సంతా

13:9, 16 *లేదా “అర్నోను వాగు.”

13:21 *అంటే, సీహోను అధికారం కింద ఉన్న రాజులు. 13:27 *అంటే, గెన్నేసరెతు సరస్సు, లేదా గలిలయ సముద్రం. 13:30 *లేదా “డేరాలున్న గ్రామాలు.”

**13వ అధ్యా.**
a సం 32:33
b సం 21:13
c ద్వితీ 3:12
d సం 21:23, 24
e ద్వితీ 3:14
f 1ది 5:11
g యెహో 17:1
h ద్వితీ 3:11
i సం 21:23, 24; సం 21:33-35
j సం 33:55; యెహో 23:12, 13
k సం 18:20; ద్వితీ 10:9
l సం 18:24
m లేవీ 7:33-35
n సం 21:25, 26
o సం 32:37, 38
p సం 21:23
q ద్వితీ 2:26
r యెహో 21:8, 37
s సం 32:37, 38
t ద్వితీ 3:16, 17

**2వ వరుస**
a సం 31:7, 8
b ద్వితీ 2:30
c సం 22:5; 2పే 2:15
d సం 22:7
e సం 32:34, 35
f 2స 11:1
g యెహో 12:2; న్యా 11:13
h ఆది 32:2; యెహో 21:8, 38
i సం 32:34, 36
j ఆది 33:17
k సం 34:2, 11; ద్వితీ 3:16, 17; యోహా 6:1
l ద్వితీ 3:13
m 1ది 6:77, 80
n సం 32:40, 41
o సం 21:33

నానికి[a] అంటే మాకీరు సంతానంలో సగం
మందికి వాళ్ల కుటుంబాల ప్రకారం వచ్చాయి.
32 యెరికోకు తూర్పున, యొర్దాను అవ
తల ఉన్న మోయాబు ఎడారి మైదానాల్లో మోషే
వాళ్లకు ఇచ్చిన ప్రాంతాలు ఇవే.[b]
33 అయితే లేవీయుల గోత్రానికి మోషే
భూమి ఇవ్వలేదు.[c] ఇశ్రాయేలు దేవుడైన
యెహోవా వాళ్లకు వాగ్దానం చేసినట్టు, ఆయనే
వాళ్ల ఆస్తి.[d]

**14** కనాను దేశంలో ఇశ్రాయేలీయులు
స్వాస్థ్యంగా పొందిన ప్రాంతాలు ఇవే.
యాజకుడైన ఎలియాజరు, నూను కుమారుడైన
యెహోషువ, ఇశ్రాయేలు గోత్రాల పూర్వీకుల
కుటుంబాల పెద్దలు వాటిని ఇశ్రాయేలీయులకు
వారసత్వంగా ఇచ్చారు.[e] 2 తొమ్మిది గోత్రా
లవాళ్ల విషయంలో, అర్ధగోత్రం వాళ్ల విష
యంలో యెహోవా మోషే ద్వారా ఆజ్ఞా
పించినట్టు,[f] చీట్లు* వేసి వాళ్లకు భూమి
ఇచ్చారు.[g] 3 మిగతా రెండు గోత్రాలకు, అర్ధ
గోత్రానికి మోషే యొర్దాను అవతల* భూమి
ఇచ్చాడు.[h] అతను ఆ దేశంలో లేవీయులకు
భూమి ఇవ్వలేదు.[i] 4 యోసేపు వంశస్థుల్ని
మనష్షే, ఎఫ్రాయిము[j] అనే రెండు గోత్రాలుగా
పరిగణించారు;[k] లేవీయులకు దేశంలో భాగం
ఇవ్వలేదు. అయితే వాళ్లు నివసించడానికి నగ
రాల్ని,[l] వాళ్ల పశువులకు, మందలకు పచ్చి
కబయళ్లను ఇచ్చారు.[m] 5 అలా యెహోవా
మోషేకు ఆజ్ఞాపించినట్టు, ఇశ్రాయేలీయులు
దేశాన్ని భాగాలుగా విభజించారు.
6 తర్వాత యూదా వంశస్థులు గిల్గా
లులో[n] ఉన్న యెహోషువ దగ్గరికి వచ్చారు.
కనిజ్జీయుడూ, యెఫున్నె కుమారుడూ అయిన
కాలేబు[o] యెహోషువతో ఇలా అన్నాడు:
“కాదేషు-బర్నేయ[p] దగ్గర సత్యదేవుని సేవకు
డైన మోషేతో[q] యెహోవా నీ గురించి, నా
గురించి ఏమన్నాడో[r] నీకు బాగా తెలుసు.
7 దేశాన్ని వేగుచూడడానికి యెహోవా సేవకు
డైన మోషే నన్ను కాదేషు-బర్నేయ నుండి
పంపించినప్పుడు నాకు 40 ఏళ్లు;[s] నేను
వెనక్కి తిరిగొచ్చి, చూసినదాన్ని నిజాయి
తీగా, ఉన్నది ఉన్నట్టుగా అతనికి చెప్పాను.[a]
8 నాతో వచ్చిన నా సహోదరులు ప్రజల
ధైర్యాన్ని నీరుగార్చినా,* నేను నిండు హృద
యంతో# నా దేవుడైన యెహోవాను అనుసరిం
చాను.[b] 9 ఆ రోజున మోషే ఇలా ప్రమాణం
చేశాడు: ‘నా దేవుడైన యెహోవాను నువ్వు నిండు
హృదయంతో అనుసరించావు కాబట్టి, నువ్వు
నడిచిన దేశం, నీకూ నీ కుమారులకూ ఎప్ప
టికీ వారసత్వంగా ఉంటుంది.’ 10 ఇశ్రాయేలీ
యులు ఎడారిలో తిరిగిన కాలంలో యెహోవా
మోషేతో ఆ వాగ్దానం చేశాడు.[c] అప్పటినుండి ఈ
45 సంవత్సరాలు యెహోవా తాను మాటిచ్చి
నట్టు[d] నన్ను సజీవంగా ఉంచాడు;[e] ఇప్పుడు
నాకు 85 ఏళ్లు. 11 మోషే నన్ను పంపిం
చిన రోజున నేను ఎంత బలంగా ఉన్నానో ఈ
రోజు కూడా అంతే బలంగా ఉన్నాను. యుద్ధం
చేయడానికి, ఇతర పనులు చేయడానికి నాకు
అప్పుడెంత శక్తి ఉందో ఇప్పుడు కూడా అంతే
శక్తి ఉంది. 12 కాబట్టి, యెహోవా ఆ రోజు
వాగ్దానం చేసిన ఈ పర్వత ప్రాంతాన్ని నాకు
ఇవ్వు. అక్కడ అనాకీయులు ఉన్నారనీ, వాళ్లకు
ప్రాకారాలుగల గొప్ప నగరాలు ఉన్నాయనీ[f]
నువ్వు ఆ రోజు విన్నావు. అయితే యెహోవా
తప్పకుండా* నాతో ఉంటాడు,[g] యెహోవా
వాగ్దానం చేసినట్టు నేను వాళ్లను వెళ్లగొ
డతాను.”[h]
13 కాబట్టి యెహోషువ యెఫున్నె కుమా
రుడైన కాలేబును ఆశీర్వదించి అతనికి హెబ్రో
నును స్వాస్థ్యంగా ఇచ్చాడు.[i] 14 అందుకే ఈ
రోజు వరకు కనిజ్జీయుడూ యెఫున్నె కుమా
రుడూ అయిన కాలేబుకు హెబ్రోను స్వాస్థ్యంగా
ఉంది. ఎందుకంటే అతను ఇశ్రాయేలు దేవుడైన
యెహోవాను నిండు హృదయంతో అనుసరిం
చాడు.[j] 15 హెబ్రోనుకు అంతకుముందు కిర్య
తర్బా[k] అనే పేరు ఉండేది (అనాకీయుల్లో అర్బా
గొప్పవాడు). ఆ తర్వాత దేశం యుద్ధం లేకుండా
ప్రశాంతంగా ఉంది.[l]

---

**14:2** *పదకోశం చూడండి. **14:3** *అంటే, తూర్పు వైపున.

**14:8** *లేదా “గుండెల్ని నీరుగారిపోయేలా చేసినా.” #అక్ష., “పూర్తిగా; సంపూర్ణంగా.” **14:12** *లేదా “బహుశా.”

**13వ అధ్యా.**
a సం 32:39
b సం 32:33
c యెహో 18:7
d సం 18:24; సం 26:62, 63; ద్వితీ 18:1

**14వ అధ్యా.**
e సం 34:17; యెహో 19:51
f సం 34:13
g సం 33:54; సామె 16:33; అపో 13:19
h సం 32:29
i ద్వితీ 10:9; యెహో 13:14
j ఆది 48:19, 20
k ఆది 48:5; 1ది 5:2
l సం 35:7; యెహో 21:1, 2
m సం 35:2, 5
n యెహో 4:19
o సం 32:11, 12
p సం 13:26
q సం 12:7, 8
r ద్వితీ 1:35, 36
s సం 13:2, 6

**2వ వరుస**
a సం 13:30; సం 14:6, 7
b సం 32:11, 12
c సం 14:33
d యెహో 21:45
e సం 14:29, 30
f సం 13:22, 28
g రోమా 8:31
h న్యా 1:20
i యెహో 10:36, 37; యెహో 21:11, 12; 1ది 6:55, 56
j సం 14:24
k ఆది 23:2
l లేవీ 26:6

**15** యూదా గోత్రంవాళ్ల కుటుంబాలకు
కేటాయించిన* భూమి ఎదోము[a] సరి
హద్దు వరకు అంటే సీను ఎడారి వరకు, దక్షిణాన
నెగెబు చివరివరకు ఉంది. **2** వాళ్ల దక్షిణ
సరిహద్దు ఉప్పు సముద్రం* చిట్టచివర నుండి,
అంటే దక్షిణం వైపున్న దాని అఖాతం నుండి
మొదలైంది. **3** అది దక్షిణం వైపు అక్రబ్బీము
పర్వత మార్గం[b] వరకు సాగి సీను మీదుగా
విస్తరించింది; తర్వాత దక్షిణం నుండి కాదేషు-
బర్నేయ వరకు,[c] హెస్రోను మీదుగా అద్దారు
వరకు, అక్కడి నుండి కర్కాయు వైపు తిరిగింది.
**4** అక్కడి నుండి అస్మోను[d] మీదుగా ఐగుప్తు
వాగు* వరకు[e] విస్తరించి, సముద్రం# దగ్గర
ఆగిపోయింది. ఇది వాళ్ల దక్షిణ సరిహద్దు.

**5** తూర్పు సరిహద్దు యొర్దాను చివరి
వరకు ఉన్న ఉప్పు సముద్రం;* ఉత్తరం వైపు
మూలన ఉన్న సరిహద్దు ఏదంటే, యొర్దాను
చివర్లో ఉన్న సముద్ర తీరం. **6** ఆ సరిహద్దు
బేత్‌-హోగ్లా వరకు, అక్కడి నుండి బేతరాబా
ఉత్తరం వైపుగా సాగి, రూబేను కుమారుడైన
బోహను రాయి వరకు వ్యాపించింది. **7** ఆ
సరిహద్దు ఆకోరు లోయ[f] దగ్గర ఉన్న
దెబీరు వరకు విస్తరించి, అక్కడి నుండి ఉత్త
రంగా గిల్గాలు[g] వైపు తిరిగింది. వాగుకు దక్షి
ణాన ఉన్న అదుమ్మీముకు ఎక్కే మార్గానికి ఎదు
రుగా గిల్గాలు ఉంది; సరిహద్దు అక్కడి నుండి
ఏన్షెమెషు[h] నీళ్ల మీదుగా సాగి ఏన్రోగేలు[i] దగ్గర
ఆగింది. **8** ఆ సరిహద్దు బెన్‌హిన్నోము*
లోయ[j] మీదుగా దక్షిణాన యెబూసీయుల[k] ఏట
వాలు ప్రాంతం వరకు, అంటే యెరూషలేము[l]
వరకు కొనసాగి, అక్కడి నుండి పడమటి వైపు
హిన్నోము లోయకు ఎదురుగా ఉన్న పర్వత
శిఖరం వరకు వ్యాపించింది. అది ఉత్తరం వైపు
రెఫాయీము లోయ చిట్టచివరన ఉంది. **9** ఆ
సరిహద్దు పర్వత శిఖరం నుండి నెఫ్తోయ నీళ్ల
ఊట వరకు,[m] ఎఫ్రోను పర్వతం మీద ఉన్న నగ
రాల వరకు విస్తరించింది; అక్కడి నుండి బాలా
వరకు, అంటే కిర్యత్యారీము[a] వరకు విస్తరిం
చింది. **10** అది బాలా మీదుగా దాని పడమటి
వైపు ఉన్న శేయీరు పర్వతానికి, అక్కడి నుండి
ఉత్తరాన యారీము పర్వత ఏటవాలు ప్రాంతా
నికి, అంటే కెసాలోనుకు వ్యాపించి, అక్కడి నుండి
కింద ఉన్న బేత్షెమెషు[b] మీదుగా తిమ్నా[c] వరకు
విస్తరించింది. **11** అక్కడి నుండి ఉత్తరం వైపు
ఎక్రోను[d] ఏటవాలు ప్రాంతం వరకు, అక్కడి
నుండి షిక్రోను వరకు సాగి బాలా పర్వతం
మీదుగా యబ్నెయేలు వరకు విస్తరించి సముద్రం
దగ్గర ఆగింది.

**12** వాళ్ల పడమటి సరిహద్దు మహా
సముద్రం,*[e] దాని తీరం. యూదా వంశస్థు
లకు వాళ్లవాళ్ల కుటుంబాల ప్రకారం అన్నివైపులా
ఉన్న సరిహద్దులు ఇవే.

**13** యెహోవా యెహోషువకు ఆజ్ఞాపించి
నట్టే, అతను యెఫున్నె కుమారుడైన కాలేబుకు[f]
యూదా వంశస్థుల మధ్య ఒక భాగం ఇచ్చాడు.
అతనికి కిర్యతర్బాను (అర్బా అనాకీము
ప్రజల తండ్రి), అంటే హెబ్రోనును[g] ఇచ్చాడు.
**14** కాబట్టి అనాకు ముగ్గురు కుమారులైన
షేషయి, అహీమాను, తల్మయిలను[h] కాలేబు
అక్కడి నుండి వెళ్లగొట్టాడు.[i] వాళ్లు అనాకు
వంశస్థులు. **15** తర్వాత కాలేబు అక్కడి
నుండి వెళ్లి దెబీరు (దెబీరుకు అంతకుముందు
కిర్యత్సేఫెరు అనే పేరు ఉండేది) నివాసులతో
యుద్ధం చేశాడు.[j] **16** అప్పుడు కాలేబు ఇలా
అన్నాడు: “కిర్యత్సేఫెరు మీద దాడిచేసి దాన్ని
స్వాధీనం చేసుకునే వ్యక్తికి నా కూతురు
అక్సాను ఇచ్చి పెళ్లి చేస్తాను.” **17** అప్పుడు
కాలేబు సహోదరుడైన కనజు కుమారుడు ఒత్నీ
యేలు[k] దాన్ని స్వాధీనం చేసుకున్నాడు. కాబట్టి,
కాలేబు అతనికి తన కూతురు అక్సాను[l] ఇచ్చి
పెళ్లిచేశాడు. **18** ఆమె తన భర్త ఇంటికి వెళ్లే
టప్పుడు, తన తండ్రిని ఒక పొలం అడగమని
భర్తను తొందరపెట్టింది. ఆమె గాడిద మీద నుండి
దిగినప్పుడు* కాలేబు, “నీకు ఏమి కావాలి?”

---

**15:1** *లేదా “చీట్లు వేసి ఇచ్చిన.” **15:2, 5** *అంటే, మృత సముద్రం. **15:4** *పదకోశం చూడండి. #అంటే, మహా సముద్రం, మధ్యధరా సముద్రం. **15:8** *అక్ష., “హిన్నోము కుమారుడి.” **15:12** *అంటే, మధ్యధరా సముద్రం. **15:18** *లేదా “ఆమె గాడిద మీద ఉండి చప్పట్లు కొట్టినప్పుడు” అయ్యుంటుంది.

**15వ అధ్యా.**
a ఆది 36:19
b న్యా 1:36
c సం 34:4
d సం 34:2, 5
e 1రా 8:65
f యెహో 7:26
g యెహో 5:8, 9
h యెహో 18:17, 20
i 1రా 1:9
j యెహో 18:16, 20
2రా 23:10
k న్యా 1:21
l యెహో 18:28
m యెహో 18:15, 20

**2వ వరుస**
a యెహో 9:16, 17
2స 6:2
b యెహో 21:8, 16
c యెహో 19:43, 48
న్యా 14:1, 2
2ది 28:18
d 1స 7:14
2రా 1:2
e ద్వితీ 11:24
f సం 13:30
g ఆది 35:27
యెహో 20:7
యెహో 21:11, 12
h సం 13:22
న్యా 1:10, 20
i సం 13:33
యెహో 11:21
j యెహో 10:38, 39
k న్యా 3:9-11
l 1ది 2:49

అని ఆమెను అడిగాడు. **19** ఆమె, “దయ
చేసి నాకు ఒక దీవెన ఇవ్వు. నువ్వు దక్షిణాన*
నాకు ఒక భూమి ఇచ్చావు; గుల్లోతు-మయిము#
కూడా ఇవ్వు” అని అంది. అప్పుడు కాలేబు
ఆమెకు ఎగువ గుల్లోతును, దిగువ గుల్లోతును
ఇచ్చాడు.

**20** వాళ్లవాళ్ల కుటుంబాల ప్రకారం యూదా
గోత్రంవాళ్ల ఆస్తి ఇది.

**21** దక్షిణంవైపు చివరన, ఎదోము సరిహద్దు[a]
దగ్గరున్న యూదా గోత్రంవాళ్ల నగరాలు ఏవంటే:
కబ్సెయేలు, ఏదెరు, యాగూరు, **22** కీనా,
దిమోనా, అదాదా, **23** కెదెషు, హాసోరు,
యిత్నాను, **24** జీఫు, తెలెము, బెయాలోతు,
**25** హాసోరు హదత్తా, కెరీయోతు హెస్రోను,
అంటే హాసోరు, **26** అమాము, షేమ,
మోలాదా,[b] **27** హసర్గద్దా, హెష్మోను, బేత్-పె
లెతు, **28** హజర్షువలు, బెయేర్షెబా,[c] బిజ్యోత్యా,
**29** బాలా, ఈయ్యె, ఎజెము, **30** ఎల్తోలదు,
కెసీలు, హోర్మా,[d] **31** సిక్లగు,[e] మద్మన్నా,
సన్సన్నా, **32** లెబాయోతు, షిల్హిము, అయీను,
రిమ్మోను; మొత్తం 29 నగరాలు, వాటి పల్లెలు.

**33** షెఫేలాలో ఉన్న నగరాలు ఏవంటే: ఎష్తా
యోలు, జొర్యా,[f] అష్నా, **34** జానోహ, ఏన్గ
న్నీము, తప్పూయ, ఏనాము, **35** యర్మూతు,
అదుల్లాము,[g] శోకో, అజేకా, **36** షరా
యిము, అదీతాయిము, గెదేరా, గెదెరోతా
యిము;* మొత్తం 14 నగరాలు, వాటి పల్లెలు.

**37** సెనాను, హదాషా, మిగ్దోల్గాదు,
**38** దిలాను, మిస్పే, యొక్తయేలు, **39** లాకీషు,
బొస్కతు, ఎగ్లోను, **40** కబ్బోను, లహ్మాము,
కిత్లిషు, **41** గెదెరోతు, బేత్-దాగోను, నయమా,
మక్కేదా; మొత్తం 16 నగరాలు, వాటి పల్లెలు.

**42** లిబ్నా,[h] ఎతెరు, ఆషాను, **43** యిప్తా,
అష్నా, నెసీబు, **44** కెయీలా, అక్జీబు, మారేషా;
మొత్తం తొమ్మిది నగరాలు, వాటి పల్లెలు.

**45** ఎక్రోను, దాని చుట్టుపక్కల పట్ట
ణాలు, దాని పల్లెలు; **46** ఎక్రోను పడమటి

**15:19** *లేదా “నెగెబులో.” #“నీటి మడుగులు”
అని అర్థం. **15:36** *లేదా “గెదేరా, దాని గొర్రెల
దొడ్లు” అయ్యుంటుంది.

**15వ అధ్యా.**
*a* సం 34:2, 3
ద్వితీ 2:5
*b* యెహో 19:1, 2
*c* ఆది 21:31
*d* సం 14:44, 45
న్యా 1:17
*e* యెహో 19:1, 5
1స 27:5, 6
1ది 12:1
*f* న్యా 16:31
*g* 1స 22:1
*h* 2రా 8:22

**2వ వరుస**
*a* సం 34:2, 5
*b* యెహో 21:8, 14
*c* 1ది 6:57
*d* 1స 25:2, 3
*e* 1స 23:14
*f* యెహో 9:16, 17
1స 7:1
*g* 1స 23:29
*h* 1ది 11:4
*i* ఆది 10:15, 16
*j* సం 33:55
న్యా 19:11
2స 5:6

**16వ అధ్యా.**
*k* సం 33:54
సామె 16:33
*l* ఆది 49:22
ద్వితీ 33:13

వైపు నుండి అష్డోదును ఆనుకొని ఉన్న అన్ని
ప్రాంతాలు, వాటి పల్లెలు.

**47** అష్డోదు, దాని చుట్టుపక్కల పట్టణాలు,
దాని పల్లెలు; గాజా, దాని చుట్టుపక్కల పట్ట
ణాలు, దాని పల్లెలు; అక్కడి నుండి కిందికి
ఐగుప్తు వాగు వరకు, మహా సముద్రం,* దాని
తీర ప్రాంతం.[a]

**48** పర్వత ప్రాంతంలో ఉన్న నగరాలు ఏవంటే:
షామీరు, యత్తీరు,[b] శోకో, **49** దన్నా,
కిర్యత్సన్నా, అంటే దెబీరు, **50** అనాబు,
ఎష్టెమో,[c] ఆనీము, **51** గోషెను, హోలోను,
గీలో; మొత్తం 11 నగరాలు, వాటి పల్లెలు.

**52** అరాబు, దూమా, ఎషాను,
**53** యానీము, బేత్-తప్పూయ, అఫెకా,
**54** హుమ్టా, కిర్యతర్బా, అంటే హెబ్రోను,
సీయోరు; మొత్తం తొమ్మిది నగరాలు, వాటి
పల్లెలు.

**55** మాయోను,[d] కర్మెలు, జీఫు,[e] యుట్ట,
**56** యెజ్రెయేలు, యొక్దెయాము, జానోహ,
**57** కేయీను, గిబియా, తిమ్నా; మొత్తం పది నగ
రాలు, వాటి పల్లెలు.

**58** హల్హూలు, బేత్సూరు, గెదోరు,
**59** మారాతు, బేతనోతు, ఎల్తెకోను; మొత్తం ఆరు
నగరాలు, వాటి పల్లెలు.

**60** కిర్యత్బయలు, అంటే కిర్యత్యారీము,[f]
రబ్బా; మొత్తం రెండు నగరాలు, వాటి పల్లెలు.

**61** ఎడారిలో ఉన్న నగరాలు ఏవంటే: బేత
రాబా, మిద్దీను, సెకాకా, **62** నిబ్షాను, ఉప్పు
నగరం, ఏన్గెదీ;[g] మొత్తం ఆరు నగరాలు, వాటి
పల్లెలు.

**63** యెరూషలేములో నివసిస్తున్న[h] యెబూ
సీయుల[i] విషయానికొస్తే, యూదా ప్రజలు
వాళ్లను వెళ్లగొట్టలేకపోయారు.[j] కాబట్టి ఈ
రోజు వరకు యెబూసీయులు యూదా ప్రజలతో
కలిసి నివసిస్తున్నారు.

# 16

చీట్లు వేసినప్పుడు[k] యోసేపు వంశస్థు
లకు[l] వచ్చిన ప్రాంతం ఏదంటే,
యెరికో దగ్గర ఉన్న యొర్దాను నుండి యెరికో
తూర్పు వైపు ఉన్న నీళ్ల వరకు, యెరికో

**15:47** *అంటే, మధ్యధరా సముద్రం.

ఎదురుగా ఉన్న ఎడారి నుండి బేతేలు పర్వత
ప్రాంతం వరకు.[a] 2 అది లూజు దగ్గర ఉన్న
బేతేలు నుండి అర్కీయుల సరిహద్దు అయిన
అతారోతు వరకు కొనసాగింది, 3 తర్వాత
అది కిందికి పడమటి వైపు యఫ్లేతీయుల సరి
హద్దు వరకు, అక్కడి నుండి దిగువ బేత్-
హోరోను[b] సరిహద్దు వరకు, గెజెరు[c] వరకు
కొనసాగి సముద్రం దగ్గర ఆగిపోయింది.

4 అలా యోసేపు వంశస్థులైన మనష్షే,
ఎఫ్రాయిము గోత్రాలవాళ్లు తమ భూమిని
స్వాధీనం చేసుకున్నారు.[d] 5 వాళ్లవాళ్ల కుటుం
బాల ప్రకారం ఎఫ్రాయిము వంశస్థుల సరిహద్దు
ఇది: తూర్పు వైపు వాళ్ల సరిహద్దు అతారోతు-
అద్దారు నుండి ఎగువ బేత్-హోరోను[e] వరకు
సాగి, 6 సముద్రం వరకు విస్తరించింది. ఆ
సరిహద్దు ఉత్తరాన ఉన్న మిక్మెతాతు[f] నుండి
తూర్పు వైపుగా తానాత్షీలో వరకు చుట్టూ తిరిగి,
తూర్పున యానోహ వైపు కొనసాగింది. 7 ఆ
తర్వాత యానోహ నుండి కిందికి అతారోతు,
నయరా మీదుగా యెరికో[g] వరకు వెళ్లి,
యొర్దాను దాకా విస్తరించింది. 8 తప్పూయ[h]
నుండి ఆ సరిహద్దు పడమటి వైపు కానా
వాగు దాకా సాగి సముద్రం[i] దగ్గర ఆగిపో
యింది. వాళ్లవాళ్ల కుటుంబాల్ని బట్టి ఎఫ్రాయిము
గోత్రానికి వారసత్వంగా వచ్చిన భూమి ఇది.
9 మనష్షేకు వారసత్వంగా వచ్చిన ప్రాంతాల్లో
కూడా ఎఫ్రాయిము వంశస్థులకు కొన్ని నగ
రాలు, వాటి పల్లెలు ఉన్నాయి.

10 కానీ వాళ్లు గెజెరులో నివసిస్తున్న కనా
నీయుల్ని వెళ్లగొట్టలేదు. కనానీయులు ఈ
రోజు వరకు ఎఫ్రాయిమీయుల మధ్య నివసిస్తు
న్నారు.[j] వాళ్ల చేత ఎఫ్రాయిమీయులు వెట్టి
చాకిరి చేయించుకున్నారు.

**17** తర్వాత మనష్షే గోత్రం[k] పేరు మీద
చీటి[l] పడింది. ఎందుకంటే అతను
యోసేపు మొదటి సంతానం.[m] మనష్షే పెద్ద
కుమారుడూ గిలాదుకు తండ్రీ అయిన మాకీరు[n]
యోధుడు కాబట్టి అతనికి గిలాదు, బాషాను
ప్రాంతాలు వచ్చాయి.[o] 2 మనష్షే వంశస్థుల్లో
మిగతావాళ్లకు వాళ్లవాళ్ల కుటుంబాల ప్రకారం
అంటే అబీయెజరు కుమారుల,[p] హెలెకు కుమా
రుల, అశ్రీయేలు కుమారుల, షెకెము కుమా
రుల, హెపెరు కుమారుల, షెమీదా కుమారుల
పేర్ల మీద చీట్లు పడ్డాయి. కుటుంబాలవా
రీగా యోసేపు కుమారుడైన మనష్షే వంశస్థుల్లో
మగవాళ్లు వీళ్లు.[a] 3 మనష్షే కుమారుడు
మాకీరు, మాకీరు కుమారుడు గిలాదు,
గిలాదు కుమారుడు హెపెరు, హెపెరు కుమా
రుడు సెలోపెహాదు.[b] అయితే, సెలోపెహాదుకు
కూతుళ్లే కానీ కుమారులు లేరు. అతని
కూతుళ్ల పేర్లు: మహలా, నోయా, హొగ్లా,
మిల్కా, తిర్సా. 4 వాళ్లు యాజకుడైన ఎలి
యాజరు,[c] నూను కుమారుడైన యెహోషువ,
ప్రధానుల ఎదుటకు వచ్చి ఇలా అన్నారు: “మా
సహోదరుల మధ్య మాకు స్వాస్థ్యాన్ని ఇవ్వ
మని యెహోవాయే మోషేకు ఆజ్ఞాపించాడు.”[d]
కాబట్టి, యెహోవా ఆదేశించినట్టు, యెహోషువ
వాళ్ల తండ్రి సహోదరుల మధ్య వాళ్లకు
స్వాస్థ్యాన్ని ఇచ్చాడు.[e]

5 యొర్దానుకు అవతలి వైపు* ఉన్న
గిలాదు, బాషాను ప్రాంతాలే కాకుండా ఇంకో
పది వాటాలు మనష్షేకు వచ్చాయి.[f] 6 ఎందు
కంటే, మనష్షే కూతుళ్లకు అతని కుమారులతో
పాటు భూమి వారసత్వంగా వచ్చింది. గిలాదు
ప్రాంతం మనష్షే వంశస్థుల్లో మిగతావాళ్ల ఆస్తి
అయ్యింది.

7 మనష్షే గోత్రంవాళ్ల సరిహద్దు ఆషేరు
నుండి షెకెముకు[g] ఎదురుగా ఉన్న మిక్మెతాతు[h]
వరకు ఉంది, అక్కడి నుండి దక్షిణం* వైపు
ఏన్తప్పూయ నివాసుల ప్రాంతం వరకు కొనసా
గింది. 8 తప్పూయ ప్రాంతం[i] మనష్షే గోత్రా
నికి వచ్చింది, కానీ మనష్షే సరిహద్దు మీద
ఉన్న తప్పూయ నగరం ఎఫ్రాయిము వంశస్థు
లకు వెళ్లింది. 9 ఆ సరిహద్దు కిందికి దిగి,
కానా వాగు దక్షిణం వైపుకు సాగింది. మనష్షే
నగరాల మధ్య ఎఫ్రాయిము నగరాలు కూడా
ఉన్నాయి.[j] మనష్షే గోత్రం సరిహద్దు వాగుకు
ఉత్తరం వైపు కొనసాగి, సముద్రం దగ్గర ఆగి
పోయింది.[k] 10 దక్షిణం వైపు ప్రాంతం ఎఫ్రా
యిము వాళ్లది, ఉత్తరం వైపు ప్రాంతం మనష్షే
వాళ్లది. సముద్రం మనష్షేవాళ్ల సరిహద్దు.[l] మనష్షే

17:5 *అంటే, తూర్పు వైపు. 17:7 *అక్ష., “కుడి.”

**16వ అధ్యా.**
a యెహో 18:11, 13
b 1ది 7:24
c 1ది 7:20, 28
d ద్వితీ 33:13-15
యెహో 17:17, 18
e 2ది 8:1, 5
f యెహో 17:7
g యెహో 6:20, 26
h యెహో 17:8
i సం 34:2, 6
j సం 33:52, 55

**17వ అధ్యా.**
k ఆది 41:51
ఆది 46:20
ఆది 48:17, 18
l సం 33:54
m ద్వితీ 21:17
n ఆది 50:23
సం 26:29
1ది 7:14
o యెహో 13:31
p న్యా 6:11

**2వ వరుస**
a సం 26:29-32
b సం 26:33
c సం 27:1, 2
సం 34:17
యెహో 14:1
d సం 27:7, 11
e సం 36:6, 12
f యెహో 13:29
g యెహో 20:7
యెహో 24:1
1ది 6:66, 67
h యెహో 16:5, 6
i యెహో 16:8
j యెహో 16:9
k యెహో 16:8
l సం 34:2, 6

వాళ్ల ప్రాంతం ఉత్తరం వైపు ఆషేరువాళ్ల ప్రాంతం
వరకు, తూర్పు వైపు ఇశ్శాఖారువాళ్ల ప్రాంతం
వరకు వెళ్లింది.

**11** ఇశ్శాఖారు, ఆషేరు ప్రాంతాల్లో బేత్షె
యాను, ఇబ్లెయాము,[a] దోరు,[b] ఏన్దోరు,[c]
తానాకు,[d] మెగిద్దో నగరాలు, వాటిలోని నివా
సులు, ఆ నగరాల చుట్టుపక్కల పట్టణాలు
మనష్షే గోత్రానికి ఇవ్వబడ్డాయి. మూడు కొండ
ప్రాంతాలు మనష్షేకు ఇవ్వబడ్డాయి.

**12** కానీ మనష్షే వంశస్థులు ఈ నగరాల్ని
స్వాధీనం చేసుకోలేకపోయారు; కనానీయులు
మొండిగా అక్కడే ఉండిపోయారు. **13** ఇశ్రా
యేలీయుల బలం పెరిగినప్పుడు, వాళ్లు కనా
నీయుల చేత వెట్టిచాకిరి చేయించుకున్నారు,[e]
కానీ వాళ్లను పూర్తిగా వెళ్లగొట్టలేదు.[f]

**14** యోసేపు వంశస్థులు యెహోషువతో
ఇలా అన్నారు: "మాకు కేవలం ఒక్క చీటితో,
ఒక్క వాటా భూమి మాత్రమే ఎందుకు ఇచ్చావు?[g]
మేము చాలామందిమి, ఎందుకంటే ఇప్పటివరకు
యెహోవా మమ్మల్ని దీవించాడు."[h] **15** దానికి
యెహోషువ వాళ్లతో ఇలా అన్నాడు: "మీరు
చాలామంది ప్రజలైతే, వెళ్లి పెరిజ్జీయుల,[i] రెఫా
యీయుల దేశంలో[j] అడవి నరికి అక్కడ నివ
సించండి. ఎందుకంటే ఎఫ్రాయిము పర్వత
ప్రాంతం[k] మీకు చాలా ఇరుకుగా ఉంది."
**16** అప్పుడు యోసేపు వంశస్థులు ఇలా
అన్నారు: "మాకు పర్వత ప్రాంతం సరిపోవడం
లేదు, లోయలో ఉంటున్న కనానీయులందరి
దగ్గర అంటే బేత్షెయాను, దాని చుట్టుపక్కల పట్ట
ణాల్లో, అలాగే యెజ్రెయేలు లోయలో[l] ఉంటున్న
వాళ్ల దగ్గర చక్రాలకు ఇనుప కత్తులుగల యుద్ధ
రథాలు* ఉన్నాయి."[m] **17** కాబట్టి యెహో
షువ యోసేపు ఇంటివాళ్లకు, అంటే ఎఫ్రా
యిము వాళ్లకు, మనష్షే వాళ్లకు ఇలా చెప్పాడు:
"మీరు చాలామంది ఉన్నారు, మీకు చాలా శక్తి
ఉంది. మీకు వచ్చేది ఒక్క చీటి మాత్రమే కాదు,
**18** పర్వత ప్రాంతం కూడా మీది అవుతుంది.[n]
అది అడవే అయినా మీరు దాన్ని నరుకుతారు.
అది మీ ప్రాంత సరిహద్దు అవుతుంది. కనానీ
యులు బలవంతులైనా, వాళ్ల దగ్గర చక్రాలకు
ఇనుప కత్తులుగల యుద్ధ రథాలు* ఉన్నా మీరు
వాళ్లను వెళ్లగొడతారు."[a]

**18** అప్పుడు ఇశ్రాయేలీయుల సమాజ
మంతా షిలోహు[b] దగ్గర సమావేశ
మైంది, అక్కడ వాళ్లు ప్రత్యక్ష గుడారాన్ని[c] నిల
బెట్టారు. ఎందుకంటే అప్పటికే వాళ్లు దేశాన్ని
స్వాధీనం చేసుకున్నారు.[d] **2** అయితే ఇశ్రా
యేలీయుల ఏడు గోత్రాలకు ఇంకా భూమి కేటా
యించబడలేదు. **3** కాబట్టి యెహోషువ ఇశ్రా
యేలీయులతో ఇలా అన్నాడు: "మీరు ఇంకా
ఎంతకాలం వాయిదా వేస్తారు? మీ పూర్వీ
కుల దేవుడైన యెహోవా మీకు ఇచ్చిన
దేశాన్ని మీరు ఎప్పుడు వెళ్లి స్వాధీనం చేసుకుం
టారు?[e] **4** ప్రతీ గోత్రం నుండి ముగ్గుర్ని
నాకు ఇవ్వండి, నేను వాళ్లను పంపిస్తాను; వాళ్లు
వెళ్లి దేశమంతా నడిచి తమకు వారసత్వంగా
రావాల్సిన ప్రాంతాల ప్రకారం దాని వివరాలు
రాయాలి. తర్వాత వాళ్లు నా దగ్గరికి తిరిగిరా
వాలి. **5** వాళ్లు దాన్ని ఏడు భాగాలుగా విభ
జించుకోవాలి.[f] యూదావాళ్లు దక్షిణం వైపు తమ
భూభాగంలోనే ఉంటారు, యోసేపు కుటుంబం
వాళ్లు ఉత్తరం వైపు తమ భూభాగంలోనే
ఉంటారు. **6** మీరు దేశాన్ని ఏడు భాగాలుగా
విభజించి, ఆ వివరాలు రాసి ఇక్కడ నా దగ్గరికి
తీసుకురండి, నేను మన దేవుడైన యెహోవా
ముందు మీ కోసం చీట్లు వేస్తాను.[g] **7** అయితే
లేవీయులకు మీ మధ్య వంతు ఉండదు.[h] ఎందు
కంటే యెహోవాకు యాజకులుగా సేవచేయ
డమే వాళ్ల ఆస్తి;[i] గాదు, రూబేను, మనష్షే అర్ధ
గోత్రానికి[j] యెహోవా సేవకుడైన మోషే
యొర్దాను తూర్పు వైపున వారసత్వంగా ఇచ్చిన
భూమిని వాళ్లు ఇప్పటికే తీసుకున్నారు."

**8** అప్పుడు ఆ మనుషులు వెళ్లడానికి
సిద్ధమయ్యారు. దేశం వివరాలు రాయడానికి
వెళ్తున్నవాళ్లకు యెహోషువ ఇలా ఆజ్ఞాపించాడు:
"మీరు వెళ్లి దేశమంతటా నడుస్తూ దాని వివ
రాలు రాసుకొని నా దగ్గరికి రండి, నేను
ఇక్కడ షిలోహులో[k] యెహోవా ముందు మీ
కోసం చీట్లు వేస్తాను." **9** దాంతో ఆ మను
షులు వెళ్లి దేశమంతటా ప్రయాణం చేస్తూ, నగ
రాల ప్రకారం దాన్ని ఏడు భాగాలుగా చేసి ఆ

**17వ అధ్యా.**
a 2రా 9:27
b యెహో 12:7, 23
c 1స 28:7
d యెహో 12:7, 21
e న్యా 1:30
2ది 8:8
f నిర్గ 23:33
సం 33:55
ద్వితీ 20:16, 17
యెహో 23:12, 13
g సం 33:54
h ఆది 48:19
సం 26:34, 37
i నిర్గ 33:2
j ఆది 15:18-20
k యెహో 24:33
l న్యా 6:33
m ద్వితీ 20:1
న్యా 1:19
n యెహో 20:7
న్యా 4:5

**2వ వరుస**
a ద్వితీ 31:6
సామె 21:31

**18వ అధ్యా.**
b యెహో 19:51
న్యా 21:19
c 1స 1:3
1స 4:3
అపొ 7:44, 45
d సం 14:8
ద్వితీ 7:22
ద్వితీ 33:29
e సం 33:53, 55
f సం 34:13
యెహో 19:51
g సం 26:55
సం 33:54
యెహో 14:2
సామె 16:33
అపొ 13:19
h సం 18:20
యెహో 13:33
i ద్వితీ 10:9
ద్వితీ 18:1
j ద్వితీ 3:12, 13
k యెహో 19:51
న్యా 21:19

**17:16, 18** *అక్ష., "ఇనుప రథాలు."

వివరాల్ని పుస్తకంలో రాశారు. ఆ తర్వాత వాళ్లు
షిలోహులోని పాలెంలో ఉన్న యెహోషువ దగ్గ
రికి వచ్చారు. **10** అప్పుడు యెహోషువ షిలో
హులో యెహోవా ముందు వాళ్ల కోసం చీట్లు
వేశాడు. అక్కడ యెహోషువ వాళ్లవాళ్ల వాటాల
ప్రకారం ఇశ్రాయేలీయులకు దేశాన్ని పంచి
ఇచ్చాడు.[a]

**11** మొదటి చీటి వాళ్లవాళ్ల కుటుంబాల
ప్రకారం బెన్యామీను గోత్రానికి వచ్చింది. యూదా
ప్రజలకు,[b] యోసేపు ప్రజలకు[c] మధ్య ఉన్న
భూభాగం చీటి ద్వారా వాళ్లకు వచ్చింది.
**12** వాళ్ల ఉత్తర సరిహద్దు యొర్దాను దగ్గర
ప్రారంభమై, యెరికో[d] ఉత్తర ఏటవాలు ప్రాంతం
మీదుగా పడమటి వైపున్న పర్వతం వైపు
వ్యాపించి, బేతావెను[e] ఎడారి వరకు విస్తరిం
చింది. **13** అది అక్కడి నుండి లూజు నగరం
వరకు, అంటే బేతేలు[f] వరకు వెళ్లింది. అది
లూజు దక్షిణ ఏటవాలు ప్రాంతం మీదుగా సాగి,
అక్కడి నుండి కిందికి, దిగువ బేత్‌-హోరో
నుకు[g] దక్షిణం వైపు పర్వతం మీదున్న అతా
రోతు-అద్దారు వరకు వ్యాపించింది. **14** ఆ
సరిహద్దు, బేత్‌-హోరోనుకు ఎదురుగా ఉన్న
పర్వతం దగ్గర దక్షిణం వైపుకు తిరిగింది; అది
కిర్యత్బయలు లేదా కిర్యత్యారీము అనే యూదా
నగరం దగ్గర ఆగిపోయింది. అది పడమటి
సరిహద్దు.

**15** దక్షిణం వైపు సరిహద్దు కిర్యత్యారీము
చిట్టచివరి నుండి మొదలై పడమటి వైపు
విస్తరించింది; అది నెఫ్తోయ నీళ్ల ఊట వరకు
వెళ్లింది. **16** అది అక్కడి నుండి కిందికి బెన్‌
హిన్నోము* లోయ[h] ఎదురుగా ఉన్న పర్వతం
అడుగుభాగం వరకు వెళ్లింది; ఆ పర్వతం రెఫా
యీము[i] లోయలో ఉత్తరం వైపు ఉంది. సరి
హద్దు అక్కడి నుండి కిందికి హిన్నోము లోయ
వరకు, దక్షిణాన ఉన్న యెబూసీయుల ఏట
వాలు ప్రాంతం వరకు విస్తరించి, కిందికి ఏన్రో
గేలుకు[j] వెళ్లింది. **17** అది ఉత్తరం వైపు
తిరిగి ఏన్షెమెషు వైపు విస్తరించి, అక్కడి
నుండి అదుమ్మీముకు ఎక్కే మార్గానికి ఎదు
రుగా ఉన్న గెలీలోతు వరకు వెళ్లి, తర్వాత
కిందికి రూబేను కుమారుడైన బోహను రాయి[a]
వరకు వెళ్లింది. **18** అది అరాబాకు ఎదురుగా
ఉన్న ఉత్తర ఏటవాలు ప్రాంతం వైపుగా కొన
సాగి, అక్కడి నుండి కిందికి అరాబాకు వెళ్లింది.
**19** ఆ సరిహద్దు బేత్‌-హొగ్లా ఉత్తర ఏటవాలు
ప్రాంతానికి వెళ్లి, యొర్దానుకు దక్షిణాన ఉన్న
ఉప్పు సముద్రం* ఉత్తర తీరం దగ్గర ఆగిపో
యింది. ఇది దక్షిణ సరిహద్దు. **20** వాళ్ల
తూర్పు సరిహద్దు యొర్దాను. వాళ్లవాళ్ల కుటుం
బాల చొప్పున, అన్నివైపుల ఉన్న సరిహద్దుల
ప్రకారం బెన్యామీను వంశస్థులకు వారసత్వంగా
వచ్చిన భూమి ఇది.

**21** వాళ్లవాళ్ల కుటుంబాల ప్రకారం బెన్యా
మీను గోత్రంవాళ్ల నగరాలు ఇవి: యెరికో, బేత్‌-
హొగ్లా, యెమెక్కెసీసు, **22** బేతరాబా, సెమ
రాయిము, బేతేలు,[b] **23** ఆవీం, పారా, ఒఫ్రా,
**24** కెపరమ్మోని, ఒప్ని, గెబా;[c] మొత్తం 12 నగ
రాలు, వాటి పల్లెలు.

**25** గిబియోను,[d] రామా, బెయేరోతు,
**26** మిస్పె, కెఫీరా, మోసా, **27** రేకెము, ఇర్పె
యేలు, తరలా, **28** సేలా,[e] ఎలెపు, యెబూసు,
అంటే యెరూషలేము,[f] గిబియా,[g] కిర్యతు;
మొత్తం 14 నగరాలు, వాటి పల్లెలు.

వాళ్లవాళ్ల కుటుంబాల ప్రకారం బెన్యామీను
వంశస్థులకు వారసత్వంగా వచ్చిన భూమి ఇది.

**19** తర్వాత రెండో చీటి వాళ్లవాళ్ల కుటుం
బాల ప్రకారం షిమ్యోనుకు అంటే
షిమ్యోను గోత్రానికి[h] వచ్చింది. వాళ్లకు వార
సత్వంగా వచ్చిన భూమి యూదా భూభాగంలో
ఉంది.[i] **2** వాళ్లకు వారసత్వంగా వచ్చినవి
ఏవంటే: షెబతోపాటు బెయేర్షెబా,[j] మోలాదా,[k]
**3** హజర్షువలు,[l] బాలా, ఎజెము,[m] **4** ఎల్తో
లదు, బేతూలు, హోర్మా, **5** సిక్లగు,[n]
బేత్‌-మర్కాబోతు, హజర్సూసా, **6** బేత్‌-లెబా
యోతు,[o] షారూహెను; మొత్తం 13 నగరాలు,
వాటి పల్లెలు. **7** అయీను, రిమ్మోను, ఎతెరు,
ఆషాను;[p] నాలుగు నగరాలు, వాటి పల్లెలు.
**8** వాటితోపాటు బాలత్బెయేరు, అంటే దక్షిణపు
రామా వరకు ఉన్న వీటి చుట్టుపక్కల పల్లె
లన్నీ. వాళ్లవాళ్ల కుటుంబాల ప్రకారం షిమ్యోను

**18వ అధ్యా.**
a అపొ 13:19
b యెహో 15:1
c యెహో 16:1
d యెహో 2:1
e యెహో 7:2
f ఆది 28:18, 19
g యెహో 21:20, 22
h యిర్మీ 7:31 యిర్మీ 19:2 మత్త 5:22
i ద్వితీ 2:11
j 1రా 1:9

**2వ వరుస**
a ద్వితీ 19:14
b ఆది 12:8 1రా 12:28, 29
c యెహో 21:8, 17
d 1రా 3:4
e 2స 21:14
f 1ది 11:4 2ది 3:1
g 1స 10:26

**19వ అధ్యా.**
h ఆది 46:10
i ఆది 49:5, 7
j ఆది 21:31 ఆది 26:32, 33
k 1ది 4:28-31
l యెహో 15:21, 28
m యెహో 15:20, 29
n యెహో 15:21, 31 1స 27:6
o యెహో 15:21, 32
p 1ది 4:24, 32 1ది 6:59, 64

**18:16** *అక్ష., "హిన్నోము కుమారుడి."

**18:19** *అంటే, మృత సముద్రం.

గోత్రానికి వారసత్వంగా వచ్చిన భూమి ఇది.
**9** షిమ్యోను వంశస్థులకు వారసత్వంగా వచ్చిన
భూమి యూదాకు కేటాయించిన భూమిలో
నుండి తీసుకోబడింది. ఎందుకంటే యూదాకు
వాటాగా వచ్చిన భూమి వాళ్లకు చాలా ఎక్కు
వైంది. అందుకే షిమ్యోను వంశస్థులు యూదా
భూభాగంలోనే భూమిని పొందారు.[a]

**10** తర్వాత మూడో చీటి[b] వాళ్లవాళ్ల
కుటుంబాల ప్రకారం జెబూలూను వంశస్థు
లకు[c] వచ్చింది, వాళ్లకు వారసత్వంగా వచ్చిన
భూమి సరిహద్దు శారీదు వరకు విస్తరించింది.
**11** వాళ్ల సరిహద్దు పైకి పడమటి దిశలో
మరలా వరకు వెళ్లి, దబ్బాషతు మీదుగా యొక్నె
యాము ఎదుట ఉన్న లోయకు* విస్తరించింది.
**12** తర్వాత అది శారీదు నుండి సూర్యోదయ
దిశలో తూర్పు వైపుగా కిస్లోత్తాబోరు పొలిమే
రల వరకు సాగి, అక్కడి నుండి దాబెర
తుకు,[d] తర్వాత పైకి యాఫీయ వరకు వ్యాపిం
చింది. **13** అది తూర్పు వైపుగా సూర్యోదయ
దిక్కులో గత్-హెపెరు[e] వరకు సాగి, ఇత్కాచీను,
రిమ్మోను మీదుగా నేయా వరకు విస్తరించింది.
**14** ఉత్తరం వైపు సరిహద్దు చుట్టూ తిరిగి
హన్నాతోనుకు వెళ్లి, యిప్తాయేలు లోయ దగ్గర
ఆగింది. **15** వాటితో పాటు కట్టాతు, నహ
లాలు, షిమ్రోను,[f] ఇదలా, బేత్లెహేము;[g] మొత్తం
12 నగరాలు, వాటి పల్లెలు. **16** వాళ్లవాళ్ల
కుటుంబాల ప్రకారం జెబూలూను వంశస్థులు[h]
వారసత్వంగా పొందిన భూమి ఇది. ఈ నగ
రాలు, వాటి పల్లెలు వాళ్లకు వచ్చాయి.

**17** నాలుగో చీటి[i] వాళ్లవాళ్ల కుటుంబాల
ప్రకారం ఇశ్శాఖారుకు[j] అంటే ఇశ్శాఖారు వంశ
స్థులకు వచ్చింది. **18** వాళ్ల సరిహద్దు యెజ్రె
యేలు,[k] కెసుల్లోతు, షూనేము,[l] **19** హపరా
యిము, షీయోను, అనహరాతు, **20** రబ్బీతు,
కిష్యోను, అబెసు, **21** రెమెతు, ఏన్గన్నీము,[m]
ఏన్హద్దా, బేత్-పస్సెసు వరకు ఉంది. **22** ఆ సరి
హద్దు తాబోరు,[n] షహచీమా, బేత్షెమెషు వరకు
వెళ్లింది. వాళ్ల సరిహద్దు యొర్దాను దగ్గర
ఆగిపోయింది; మొత్తం 16 నగరాలు, వాటి
పల్లెలు. **23** వాళ్లవాళ్ల కుటుంబాల ప్రకారం
ఇశ్శాఖారు గోత్రంవాళ్లు[a] వారసత్వంగా పొందిన
భూమి ఇది. ఈ నగరాలు, వాటి పల్లెలు వాళ్లకు
వచ్చాయి.

**24** తర్వాత ఐదో చీటి[b] వాళ్లవాళ్ల కుటుం
బాల ప్రకారం ఆషేరు గోత్రానికి[c] వచ్చింది.
**25** వాళ్ల సరిహద్దు హెల్కతు,[d] హలి, బెతెను,
అక్షాపు, **26** అలమ్మెలెకు, అమాదు, మిషె
యలు వరకు ఉంది. అది పడమటి వైపు కర్మెలు[e]
వరకు, షీహోర్లిబ్నాతు వరకు వ్యాపించింది.
**27** అది వెనక్కి తూర్పు వైపుగా బేత్-దాగోనుకు
వెళ్లి జెబూలూను సరిహద్దును, యిప్తాయేలు
లోయ ఉత్తరం వైపును తాకుతూ బేతేమెకు,
నెయీయేలు వరకు సాగి కాబూల్ ఎడమ
వైపుకు విస్తరించి, **28** ఎబ్రోను, రెహోబు,
హమ్మోను, కానా మీదుగా మహా సీదోను[f] వరకు
వ్యాపించింది. **29** ఆ సరిహద్దు వెనక్కి వచ్చి
రామా మీదుగా ప్రాకారంగల తూరు నగరం[g]
వరకు విస్తరించింది. ఆ తర్వాత అది వెనక్కి
హోసాకు వెళ్లి, అక్జీబు ప్రాంతంలో ఉన్న
సముద్రం దగ్గర ఆగిపోయింది. **30** వాటితో
పాటు ఉమ్మా, ఆఫెకు,[h] రెహోబు;[i] మొత్తం
22 నగరాలు, వాటి పల్లెలు. **31** వాళ్లవాళ్ల
కుటుంబాల ప్రకారం ఆషేరు గోత్రంవాళ్లు[j] వార
సత్వంగా పొందిన భూమి ఇది. ఈ నగరాలు,
వాటి పల్లెలు వాళ్లకు వచ్చాయి.

**32** ఆరో చీటి[k] వాళ్లవాళ్ల కుటుంబాల
ప్రకారం నఫ్తాలి వంశస్థులకు వచ్చింది.
**33** వాళ్ల సరిహద్దు హెలెపు దగ్గర, జయనన్నీ
ములోని పెద్ద చెట్టు[l] దగ్గర మొదలై అదామెనె
కెబు, యబ్నెయేలు మీదుగా లక్కూము వరకు
విస్తరించింది; అది యొర్దాను దగ్గర ఆగిపో
యింది. **34** ఆ సరిహద్దు వెనక్కి పడమటి
వైపుగా అజ్నోత్తాబోరుకు వెళ్లి అక్కడి నుండి
హుక్కోకు వరకు విస్తరించింది. అది దక్షిణం
వైపు జెబూలూనును, పడమటి వైపు ఆషే
రును, తూర్పు వైపు యొర్దాను దగ్గర
యూదాను తాకింది. **35** ప్రాకారాలుగల వాళ్ల
నగరాలు ఏవంటే: జిద్దీము, జేరు, హమాతు,[m]
రక్కతు, కిన్నెరెతు, **36** అదామా, రామా,
హాసోరు,[n] **37** కెదెషు,[o] ఎద్రెయి, ఏన్హా
సోరు, **38** ఇరోను, మిగ్దలేలు, హొరేము,

---

**19:11** *లేదా “వాగుకు.”

**19వ అధ్యా.**
a న్యా 1:3
b యెహో 18:6
c ఆది 49:13
d యెహో 21:27, 28
e 2రా 14:25
f యెహో 12:7, 20
g న్యా 12:8
h సం 26:27
i సం 33:54
j ఆది 49:14
k యెహో 17:16 న్యా 6:33 1రా 21:1
l 1స 28:4 1రా 1:3 2రా 4:8
m యెహో 21:8, 29
n న్యా 4:6

**2వ వరుస**
a సం 26:25
b సం 26:55 యెహో 18:6
c ఆది 49:20
d యెహో 21:8, 31
e 1రా 18:19
f ఆది 10:15 న్యా 1:31
g 2స 5:11 1రా 5:1
h న్యా 1:31
i యెహో 21:8, 31
j సం 26:47
k సం 26:55 యెహో 18:6
l న్యా 4:11
m యెహో 21:32
n యెహో 11:10 న్యా 4:2 1స 12:9
o యెహో 20:7

బేతనాతు, బేత్షెమెషు;[a] మొత్తం 19 నగరాలు,
వాటి పల్లెలు. 39 వాళ్లవాళ్ల కుటుంబాల
ప్రకారం నఫ్తాలి గోత్రంవాళ్లు వారసత్వంగా
పొందిన భూమి ఇది. ఈ నగరాలు, వాటి పల్లెలు
వాళ్లకు వచ్చాయి.

40 ఏడో చీటి వాళ్లవాళ్ల కుటుంబాల
ప్రకారం దాను గోత్రానికి[b] వచ్చింది. 41 వాళ్లు
వారసత్వంగా పొందిన భూమి సరిహద్దు
జొర్యా,[c] ఎష్తాయోలు, ఇర్షెమెషు, 42 షెయ
ల్బీను, అయ్యాలోను,[d] ఇత్లా, 43 ఏలోను,
తిమ్నా, ఎక్రోను,[e] 44 ఎత్తెకే, గిబ్బెతోను,[f]
బాలాతు, 45 యెహుదు, బెనేబెరకు, గత్రి
మ్మోను,[g] 46 మేయర్కోను, రక్కోను; యొప్పే[h]
ఎదుట ఉన్న సరిహద్దు. 47 అయితే, దాను
గోత్రానికి ఇచ్చిన ప్రాంతం వాళ్లకు చాలా ఇరు
కైపోయింది.[i] కాబట్టి వాళ్లు లెషెము[j] మీదికి
యుద్ధానికి వెళ్లి దాన్ని ఆక్రమించుకొని కత్తితో
దానిలోని ప్రజల్ని చంపారు. తర్వాత వాళ్లు
దాన్ని స్వాధీనం చేసుకొని దానిలో స్థిరపడ్డారు.
వాళ్లు ఆ నగరానికి తమ పూర్వీకుడైన దాను
పేరు పెట్టారు. వాళ్లు దాని పేరును లెషెము
నుండి దానుగా మార్చారు. 48 వాళ్లవాళ్ల
కుటుంబాల ప్రకారం దాను గోత్రంవాళ్లు వార
సత్వంగా పొందిన భూమి ఇది. ఈ నగరాలు, వాటి
పల్లెలు వాళ్లకు వచ్చాయి.

49 ఆ విధంగా వాళ్లు, స్వాస్థ్యంగా ఇవ్వ
డానికి దేశాన్ని ప్రాంతాలుగా విభజించే పని
పూర్తిచేశారు. తర్వాత ఇశ్రాయేలీయులు నూను
కుమారుడైన యెహోషువకు తమ మధ్య
స్వాస్థ్యాన్ని ఇచ్చారు. 50 యెహోవా ఆదేశిం
చినట్టు, వాళ్లు అతను అడిగిన నగరాన్ని, అంటే
ఎఫ్రాయిము పర్వత ప్రాంతంలో ఉన్న తిమ్నత్సె
రహు[k] నగరాన్ని అతనికి ఇచ్చారు. అతను ఆ
నగరాన్ని మళ్లీ కట్టి అందులో స్థిరపడ్డాడు.

51 షిలోహులో[l] యెహోవా ఎదుట, ప్రత్యక్ష
గుడారపు[m] ప్రవేశ ద్వారం దగ్గర యాజకు
డైన ఎలియాజరు, నూను కుమారుడైన యెహో
షువ, ఇశ్రాయేలు గోత్రాల పూర్వీకుల కుటుం
బాల పెద్దలు చీట్లు వేసి పంచి ఇచ్చిన స్వాస్థ్యాలు
ఇవే. అలా వాళ్లు దేశాన్ని పంచిపెట్టడం పూర్తి
చేశారు.

**20** అప్పుడు యెహోవా యెహోషువకు
ఇలా చెప్పాడు: 2 "ఇశ్రాయేలీయు
లకు ఇలా చెప్పు, 'నేను మోషే ద్వారా మీకు
చెప్పిన ఆశ్రయపురాల్ని[a] మీ కోసం ఎంపిక
చేసుకోండి. 3 ఎందుకంటే ఒక వ్యక్తి అనుకో
కుండా లేదా పొరపాటున ఎవరినైనా చంపితే
అక్కడికి పారిపోవచ్చు. ప్రతీకారం తీర్చుకునే
వ్యక్తి* నుండి అవి మీకు ఆశ్రయం కల్పి
స్తాయి.[b] 4 అతను ఆ నగరాల్లో ఒకదానికి
పారిపోయి,[c] నగర ద్వార[d] ప్రవేశం దగ్గర నిల
బడి ఆ నగర పెద్దలకు తన విషయం చెప్పాలి.
అప్పుడు వాళ్లు అతన్ని నగరంలోకి తీసుకెళ్లి,
అతనికి ఒక స్థలం ఇవ్వాలి. అతను వాళ్లతో
పాటు నివసిస్తాడు. 5 ప్రతీకారం తీర్చుకునే
వ్యక్తి అతన్ని తరుముతుంటే, వాళ్లు అతన్ని
తరిమే వ్యక్తి చేతికి అప్పగించకూడదు; ఎందు
కంటే అతను తన తోటివాణ్ణి పొరపాటున
చంపాడు, కానీ అంతకుముందు అతనిపై ద్వేషం
లేదు.[e] 6 విచారణ కోసం అతను సమాజం
ముందు హాజరయ్యేంత వరకు ఆ నగరంలోనే
ఉండాలి.[f] ఆ సమయంలో ప్రధానయాజకునిగా
సేవచేస్తున్న వ్యక్తి చనిపోయేంత వరకు అతను
అక్కడే నివసించాలి.[g] తర్వాత, అతను ఏ నగరం
నుండి పారిపోయి వచ్చాడో ఆ నగరానికి తిరి
గెళ్లవచ్చు; తన నగరానికి, తన ఇంటికి వెళ్లి
పోవచ్చు.' "

7 కాబట్టి ఇశ్రాయేలీయులు నఫ్తాలి పర్వత
ప్రాంతంలోని గలిలయలో ఉన్న కెదెషును,[h]
ఎఫ్రాయిము పర్వత ప్రాంతంలో ఉన్న షెకె
మును,[i] యూదా పర్వత ప్రాంతంలో ఉన్న కిర్య
తర్బాను,[j] అంటే హెబ్రోనును ప్రత్యేకపర్చారు.*
8 అలాగే యెరికోకు తూర్పున యొర్దాను
ప్రాంతంలో రూబేను గోత్రంలో నుండి పీఠభూమి
మీది ఎడారిలో ఉన్న బెసెరును,[k] గాదు గోత్రంలో
నుండి గిలాదులో ఉన్న రామోతును,[l] మనష్షే
గోత్రంలో నుండి బాషానులో ఉన్న గోలానును[m]
ఎంపిక చేశారు.[n]

9 ఇవి ఇశ్రాయేలీయులందరి కోసం, వాళ్ల
మధ్య నివసిస్తున్న విదేశీయుల కోసం నియమిం

**20:3** *అక్ష., "రక్తం విషయంలో ప్రతీకారం తీర్చుకునే వ్యక్తి." **20:7** *లేదా "పవిత్రపర్చారు."

**19వ అధ్యా.**
a న్యా 1:33
b ఆది 49:17
c యెహో 15:20, 33; న్యా 13:2
d యెహో 10:12; యెహో 21:8, 24
e యెహో 15:20, 45
f యెహో 21:8, 23
g యెహో 21:8, 24
h యోనా 1:3; అపొ 9:36
i సం 33:54
j న్యా 18:7
k యెహో 24:29, 30
l న్యా 21:19; యిర్మీ 7:12
m యెహో 18:1, 8

**2వ వరుస**

**20వ అధ్యా.**
a నిర్గ 21:12, 13; సం 35:14, 15
b ఆది 9:6; నిర్గ 21:23; సం 35:26, 27
c ద్వితీ 19:3
d సామె 31:23
e ద్వితీ 19:4-6
f సం 35:12, 24
g సం 35:25
h యెహో 21:32
i ఆది 33:18; యెహో 21:20, 21
j యెహో 21:13
k 1ది 6:77, 78
l 1ది 6:77, 80
m యెహో 21:27; 1ది 6:71
n ద్వితీ 4:41-43

చబడిన నగరాలయ్యాయి. అనుకోకుండా ఎవరి
నైనా చంపిన వ్యక్తి ఆ నగరాలకు పారిపోయి,
అతను విచారణ కోసం సమాజం ముందు హాజ
రయ్యేలోపు ప్రతీకారం తీర్చుకునే వ్యక్తి చేతిలో
చావకుండా ఉండవచ్చు.[a]

**21** లేవీయుల పూర్వీకుల కుటుంబాల
పెద్దలు యాజకుడైన ఎలియాజరు[b]
దగ్గరికి, నూను కుమారుడైన యెహోషువ దగ్గ
రికి, ఇశ్రాయేలు గోత్రాల పూర్వీకుల కుటుం
బాల పెద్దల దగ్గరికి వచ్చారు. **2** ఆ పెద్దలు
కనాను దేశంలోని షిలోహులో[c] వాళ్లతో ఇలా
అన్నారు: “మేము నివసించడానికి నగరాలు,
మా పశువుల కోసం వాటి పచ్చికబయళ్లు
మాకు ఇవ్వాలని యెహోవా మోషే ద్వారా ఆజ్ఞా
పించాడు.”[d] **3** కాబట్టి యెహోవా ఆదేశించి
నట్టుగా ఇశ్రాయేలీయులు తమ స్వాస్థ్యంలో
నుండి లేవీయులకు నగరాలు,[e] వాటి పచ్చిక
బయళ్లు ఇచ్చారు.[f]

**4** మొదటి చీటి కహాతీయుల కుటుంబాల[g]
పేరు మీద వచ్చింది. యాజకుడైన అహరోను
వంశస్థులైన లేవీయులకు యూదా గోత్రంలో[h]
నుండి, షిమ్యోను గోత్రంలో[i] నుండి, బెన్యామీను
గోత్రంలో నుండి 13 నగరాలు చీటి ద్వారా ఇవ్వ
బడ్డాయి.

**5** మిగతా కహాతీయులకు ఎఫ్రాయిము
గోత్రంలోని, దాను గోత్రంలోని, మనష్షే అర్ధ
గోత్రంలోని కుటుంబాల్లో నుండి పది నగరాలు
కేటాయించబడ్డాయి.*

**6** గెర్షోనీయులకు[j] ఇశ్శాఖారు గోత్రంలోని,
ఆషేరు గోత్రంలోని, నఫ్తాలి గోత్రంలోని కుటుం
బాల నుండి, బాషానులో ఉన్న మనష్షే అర్ధగోత్రం
లోని కుటుంబాల నుండి 13 నగరాలు కేటాయిం
చబడ్డాయి.[k]

**7** మెరారీయులకు[l] వాళ్లవాళ్ల కుటుంబాల
ప్రకారం, రూబేను గోత్రంలో నుండి, గాదు
గోత్రంలో నుండి, జెబూలూను గోత్రంలో నుండి
12 నగరాలు కేటాయించబడ్డాయి.

**8** అలా ఇశ్రాయేలీయులు యెహోవా మోషే
ద్వారా ఆజ్ఞాపించినట్టే ఈ నగరాలు, వాటి
పచ్చికబయళ్లు చీట్లు వేసి లేవీయులకు
ఇచ్చారు.[a]

**9** యూదా గోత్రంలో నుండి, షిమ్యోను
గోత్రంలో నుండి వాళ్లు ఇచ్చిన నగరాల పేర్లు
ఇవే,[b] **10** లేవీయుల కుటుంబాల్లో కహాతీ
యులైన అహరోను కుమారులకు అవి ఇవ్వ
బడ్డాయి. ఎందుకంటే మొదటి చీటి వాళ్ల పేరు
మీద వచ్చింది. **11** ఇశ్రాయేలీయులు వాళ్లకు
యూదా పర్వత ప్రాంతంలోని కిర్యతర్బా[c] (అర్బా
అనాకీము ప్రజల తండ్రి), అంటే హెబ్రోను,[d]
దాని చుట్టుపక్కల పచ్చికబయళ్లు ఇచ్చారు.
**12** అయితే ఆ నగర పొలాల్ని, దాని పల్లెల్ని
వాళ్లు యెఫున్నె కుమారుడైన కాలేబుకు ఆస్తిగా
ఇచ్చారు.

**13** వాళ్లు యాజకుడైన అహరోను కుమా
రులకు, నరహత్య చేసినవాళ్ల ఆశ్రయపురమైన
హెబ్రోను,[e] దాని పచ్చికబయళ్లు; లిబ్నా,[f] దాని
పచ్చికబయళ్లు ఇచ్చారు, **14** యత్తీరు,[g] దాని
పచ్చికబయళ్లు; ఎష్టెమోయ, దాని పచ్చికబ
యళ్లు; **15** హోలోను,[h] దాని పచ్చికబయళ్లు;
దెబీరు,[i] దాని పచ్చికబయళ్లు; **16** అయీను,
దాని పచ్చికబయళ్లు; యుట్ట,[j] దాని పచ్చిక
బయళ్లు; బేత్షెమెషు, దాని పచ్చికబయళ్లు
ఇచ్చారు. ఈ రెండు గోత్రాల్లో నుండి మొత్తం
తొమ్మిది నగరాలు.

**17** బెన్యామీను గోత్రంలో నుండి గిబి
యోను,[k] దాని పచ్చికబయళ్లు; గెబా, దాని
పచ్చికబయళ్లు;[l] **18** అనాతోతు,[m] దాని
పచ్చికబయళ్లు; అల్మోను, దాని పచ్చికబయళ్లు
ఇచ్చారు; మొత్తం నాలుగు నగరాలు.

**19** అహరోను వంశస్థులైన యాజకులకు
మొత్తం 13 నగరాలు, వాటి పచ్చికబయళ్లు ఇవ్వ
బడ్డాయి.[n]

**20** లేవీయుల్లో మిగిలిన కహాతీయుల
కుటుంబాలకు చీట్లు వేసి ఎఫ్రాయిము గోత్రంలో
నుండి నగరాలు ఇచ్చారు. **21** ఇశ్రాయేలీ
యులు వాళ్లకు ఎఫ్రాయిము పర్వత ప్రాంతం
లోని నరహత్య చేసినవాళ్ల ఆశ్రయపురమైన[o]
షెకెము,[p] దాని పచ్చికబయళ్లు; గెజెరు,[q]
దాని పచ్చికబయళ్లు; **22** కిబ్సాయిము, దాని

21:5 *లేదా “చీటి ద్వారా ఇవ్వబడ్డాయి.”

**20వ అధ్యా.**
a ద్వితీ 21:5

**21వ అధ్యా.**
b సం 34:17
c యెహో 18:1
d లేవీ 25:33, 34 సం 35:2-4 యెహో 14:4
e సం 35:8
f ఆది 49:5, 7
g సం 3:27-31
h 1ది 6:54, 55
i యెహో 19:1
j సం 3:21, 22
k సం 32:33
l నిర్గ 6:19

**2వ వరుస**
a సం 35:2, 5
b 1ది 6:64, 65
c ఆది 23:2 ఆది 35:27 యెహో 15:13, 14 యెహో 20:7
d 2స 2:1 2స 15:10
e యెహో 15:20, 54
f యెహో 15:20, 42
g యెహో 15:20, 48
h యెహో 15:20, 51
i 1ది 6:57, 58
j యెహో 15:20, 55
k యెహో 9:3 యెహో 18:21, 25
l 1ది 6:57, 60
m యిర్మీ 1:1
n లేవీ 25:33, 34 సం 35:4
o సం 35:11, 15
p 1రా 12:1
q యెహో 16:10

పచ్చికబయళ్లు; బేత్-హోరోను,[a] దాని పచ్చిక
బయళ్లు ఇచ్చారు; మొత్తం నాలుగు నగరాలు.
23 దాను గోత్రంలో నుండి ఎత్తెకే, దాని
పచ్చికబయళ్లు; గిబ్బెతోను, దాని పచ్చిక
బయళ్లు; 24 అయ్యాలోను,[b] దాని పచ్చిక
బయళ్లు; గత్రిమ్మోను, దాని పచ్చికబయళ్లు
ఇచ్చారు; మొత్తం నాలుగు నగరాలు.
25 మనష్షే అర్ధగోత్రంలో నుండి తానాకు,
దాని పచ్చికబయళ్లు; గత్రిమ్మోను, దాని పచ్చిక
బయళ్లు ఇచ్చారు; మొత్తం రెండు నగరాలు.
26 కహాతీయుల మిగతా కుటుంబాలు
మొత్తం పది నగరాలు, వాటి పచ్చికబయళ్లు
పొందాయి.
27 లేవీయుల కుటుంబాల్లోని గెర్షోనీయులు
మనష్షే అర్ధగోత్రంలో నుండి నరహత్య చేసిన
వాళ్ల ఆశ్రయపురాన్ని అంటే బాషానులోని
గోలాను, దాని పచ్చికబయళ్లు; బెయెష్టెరా,
దాని పచ్చికబయళ్లు పొందారు; మొత్తం రెండు
నగరాలు.
28 ఇశ్శాఖారు గోత్రంలో నుండి కిష్యోను,
దాని పచ్చికబయళ్లు; దాబెరతు,[c] దాని
పచ్చికబయళ్లు; 29 యర్మూతు, దాని పచ్చిక
బయళ్లు; ఏన్గన్నీము, దాని పచ్చికబయళ్లు
ఇచ్చారు; మొత్తం నాలుగు నగరాలు.
30 ఆషేరు గోత్రంలో నుండి[d] మిషెయలు,
దాని పచ్చికబయళ్లు; అబ్దోను, దాని పచ్చిక
బయళ్లు; 31 హెల్కతు, దాని పచ్చికబయళ్లు;
రెహోబు,[e] దాని పచ్చికబయళ్లు ఇచ్చారు;
మొత్తం నాలుగు నగరాలు.
32 నఫ్తాలి గోత్రంలో నుండి నరహత్య చేసి
నవాళ్ల ఆశ్రయపురమైన[f] గలిలయలోని కెదెషు,
దాని పచ్చికబయళ్లు; హమ్మోత్దోరు, దాని పచ్చిక
బయళ్లు; కర్తాను, దాని పచ్చికబయళ్లు ఇచ్చారు;
మొత్తం మూడు నగరాలు.
33 వాళ్లవాళ్ల కుటుంబాల ప్రకారం గెర్షోనీ
యులకు మొత్తం 13 నగరాలు, వాటి పచ్చిక
బయళ్లు వచ్చాయి.
34 మిగిలిన లేవీయులకు అంటే మెరారీ
యుల కుటుంబాలకు[g] జెబూలూను గోత్రంలో
నుండి యొక్నెయాము, దాని పచ్చికబయళ్లు;
కర్తాము, దాని పచ్చికబయళ్లు; 35 దిమ్నా,
దాని పచ్చికబయళ్లు; నహలాలు,[a] దాని
పచ్చికబయళ్లు వచ్చాయి; మొత్తం నాలుగు
నగరాలు.
36 రూబేను గోత్రంలో నుండి బేసెరు,[b]
దాని పచ్చికబయళ్లు; యాహజు, దాని పచ్చిక
బయళ్లు;[c] 37 కెదేమోతు, దాని పచ్చిక
బయళ్లు; మేఫాతు, దాని పచ్చికబయళ్లు
ఇచ్చారు; మొత్తం నాలుగు నగరాలు.
38 గాదు గోత్రంలో నుండి[d] నరహత్య చేసి
నవాళ్ల ఆశ్రయపురమైన గిలాదులోని రామోతు,[e]
దాని పచ్చికబయళ్లు; మహనయీము,[f] దాని
పచ్చికబయళ్లు; 39 హెష్బోను,[g] దాని పచ్చిక
బయళ్లు; యాజెరు,[h] దాని పచ్చికబయళ్లు
ఇచ్చారు; మొత్తం నాలుగు నగరాలు.
40 లేవీయుల కుటుంబాల్లో మిగిలినవాళ్లకు
అంటే మెరారీయులకు వాళ్లవాళ్ల కుటుంబాల
ప్రకారం మొత్తం 12 నగరాలు కేటాయించ
బడ్డాయి.
41 ఇశ్రాయేలీయుల భూభాగంలో లేవీయు
లకు మొత్తం 48 నగరాలు, వాటి పచ్చికబయళ్లు
ఉన్నాయి.[i] 42 వాటిలో ప్రతీ నగరం చుట్టూ
పచ్చికబయళ్లు ఉన్నాయి.
43 ఆ విధంగా యెహోవా తాను ఇస్తానని
వాళ్ల పూర్వీకులకు ప్రమాణం చేసిన దేశాన్నంతా
ఇశ్రాయేలీయులకు ఇచ్చాడు.[j] వాళ్లు దాన్ని
స్వాధీనం చేసుకొని, దానిలో స్థిరపడ్డారు.[k]
44 అంతేకాదు, యెహోవా వాళ్ల పూర్వీకులకు
ప్రమాణం చేసినట్టు వాళ్లకు అన్నివైపులా
విశ్రాంతిని ఇచ్చాడు.[l] వాళ్ల శత్రువులంద
రిలో ఏ ఒక్కరూ వాళ్లకు ఎదురు నిలవలేకపో
యారు.[m] యెహోవా వాళ్ల శత్రువులందర్నీ వాళ్ల
చేతికి అప్పగించాడు.[n] 45 యెహోవా ఇశ్రా
యేలీయులకు చేసిన మంచి వాగ్దానాలన్నిట్లో
ఒక్కటి* కూడా తప్పిపోలేదు; అవన్నీ నిజ
మయ్యాయి.[o]

22 తర్వాత యెహోషువ రూబేనీయుల్ని,
గాదీయుల్ని, మనష్షే అర్ధగోత్రం
వాళ్లను పిలిపించి, 2 వాళ్లతో ఇలా అన్నాడు:

21:45 *లేదా “ఒక్క మాట.”

**21వ అధ్యా.**
a యెహో 16:1, 3; యెహో 18:11, 13
b యెహో 10:12; న్యా 1:35; 2ది 28:18
c యెహో 19:12, 16
d 1ది 6:74, 75
e న్యా 1:31
f సం 35:14, 15
g యెహో 21:7

**2వ వరుస**
a న్యా 1:30
b ద్వితీ 4:41-43; యెహో 20:8
c 1ది 6:78, 79
d 1ది 6:80, 81
e యెహో 20:8, 9; 1రా 22:3
f ఆది 32:2; 2స 2:8
g సం 21:26; సం 32:37
h సం 32:1
i సం 35:5, 7
j ఆది 13:14, 15; ఆది 15:18; ఆది 26:3; ఆది 28:4
k నిర్గ 23:30
l నిర్గ 33:14; ద్వితీ 12:10; యెహో 1:13; యెహో 11:23; యెహో 22:4
m ద్వితీ 28:7
n ద్వితీ 7:24; ద్వితీ 31:3
o 1రా 8:56; హెబ్రీ 6:18

“యెహోవా సేవకుడైన మోషే మీకు ఆజ్ఞాపించి
నవన్నీ మీరు చేశారు,[a] నేను మీకు ఆజ్ఞాపించిన
వాటన్నిటికీ మీరు లోబడ్డారు.[b] 3 ఈ రోజు
వరకు మీరు ఏనాడూ మీ సహోదరుల్ని విడిచి
పెట్టలేదు;[c] మీ దేవుడైన యెహోవా ఆజ్ఞను
మీరు పాటించారు.[d] 4 మీ దేవుడైన
యెహోవా మీ సహోదరులకు వాగ్దానం చేసి
నట్టే, ఇప్పుడు వాళ్లకు ఆయన విశ్రాంతి ఇచ్చాడు.
కాబట్టి ఇప్పుడు మీరు యెహోవా సేవకు
డైన మోషే యొర్దాను అవతలి వైపున* మీకు
ఆస్తిగా ఇచ్చిన[e] ప్రాంతంలోని మీ ఇళ్లకు తిరి
గెళ్లిపోవచ్చు. 5 అయితే మీరు మీ దేవుడైన
యెహోవాను ప్రేమిస్తూ,[f] ఆయన మార్గాలన్నిట్లో
నడుస్తూ,[g] ఆయన ఆజ్ఞల్ని పాటిస్తూ,[h] ఆయన్ని
హత్తుకొని ఉంటూ,[i] మీ నిండు హృదయంతో,
మీ నిండు ప్రాణంతో*[j] ఆయన్ని సేవిస్తూ[k]
యెహోవా సేవకుడైన మోషే మీకు ఇచ్చిన
ఆజ్ఞను, ధర్మశాస్త్రాన్ని పాటించే విషయంలో
చాలా జాగ్రత్తగా ఉండండి.”[l]

6 తర్వాత యెహోషువ వాళ్లను ఆశీర్వదించి
పంపించేశాడు, వాళ్లు తమ ఇళ్లకు వెళ్లి
పోయారు. 7 మనష్షే అర్ధగోత్రానికి మోషే
బాషానులో స్వాస్థ్యాన్ని ఇచ్చాడు; మిగతా
అర్ధగోత్రానికి యెహోషువ వాళ్ల సహోదరులతో
పాటు యొర్దానుకు పడమటి వైపున భూమిని
ఇచ్చాడు.[m] అంతేకాదు, వాళ్లను తమ ఇళ్లకు
పంపిస్తున్నప్పుడు యెహోషువ వాళ్లను ఆశీర్వ
దించి, 8 వాళ్లతో ఇలా అన్నాడు: “అనేక
సంపదలతో, విస్తారమైన పశువులతో, వెండి-
బంగారంతో, రాగి-ఇనుముతో, లెక్కలేనన్ని బట్ట
లతో మీ ఇళ్లకు తిరిగెళ్లండి.[n] మీ శత్రు
వుల దగ్గర దోచుకున్న సొమ్మును తీసుకెళ్లి మీ
సహోదరులతో పంచుకోండి.”[o]

9 తర్వాత రూబేనీయులు, గాదీయులు,
మనష్షే అర్ధగోత్రం వాళ్లు మిగతా ఇశ్రాయేలీ
యుల దగ్గర నుండి బయల్దేరారు; వాళ్లు
కనాను దేశంలోని షిలోహు నుండి గిలాదు
ప్రాంతానికి,[p] అంటే యెహోవా మోషే ద్వారా
ఆదేశించిన ప్రకారం తాము స్థిరపడిన తమ
స్వాస్థ్యానికి తిరిగొచ్చారు.[a] 10 రూబేనీ
యులు, గాదీయులు, మనష్షే అర్ధగోత్రం వాళ్లు
కనాను దేశంలోని యొర్దాను దగ్గరికి వచ్చి
నప్పుడు, వాళ్లు అక్కడ ఒక గొప్ప బలి
పీఠాన్ని కట్టారు. 11 “చూడండి! కనాను దేశ
సరిహద్దులో, ఇశ్రాయేలీయులకు చెందిన
యొర్దాను పడమటి భాగంలో రూబేనీయులు,
గాదీయులు, మనష్షే అర్ధగోత్రం వాళ్లు ఒక బలి
పీఠం కట్టారు” అనే వార్తను మిగతా ఇశ్రాయేలీ
యులు విన్నారు.[b] 12 ఇశ్రాయేలీయులు
దాని గురించి విన్నప్పుడు, వాళ్ల మీద యుద్ధం
చేయడానికి ఇశ్రాయేలీయుల సమాజమంతా
షిలోహు దగ్గర సమావేశమైంది.[c]

13 అప్పుడు ఇశ్రాయేలీయులు గిలాదు
ప్రాంతంలో ఉన్న రూబేనీయుల, గాదీయుల,
మనష్షే అర్ధగోత్రం వాళ్ల దగ్గరికి యాజకు
డైన ఎలియాజరు కుమారుడు ఫీనెహాసును[d]
పంపించారు, 14 అతనితోపాటు ఇశ్రాయేలు
గోత్రాలన్నిట్లో ఒక్కో పూర్వీకుల కుటుంబం
నుండి ఒక ప్రధానుడి చొప్పున పదిమంది ప్రధా
నుల్ని పంపించారు. వాళ్లందరూ ఇశ్రాయేలు వేల
మందిలో తమతమ పూర్వీకుల కుటుంబా
లకు పెద్దలు.[e] 15 వాళ్లు గిలాదు ప్రాంతంలో
ఉన్న రూబేనీయుల, గాదీయుల, మనష్షే
అర్ధగోత్రం వాళ్ల దగ్గరికి వచ్చి వాళ్లతో ఇలా
అన్నారు:

16 “యెహోవా సమాజమంతా చెప్పేదేమి
టంటే: ‘మీరు ఇశ్రాయేలు దేవునికి ఎందుకు
నమ్మకద్రోహం చేశారు?[f] మీరు ఒక బలి
పీఠాన్ని కట్టుకొని, యెహోవాకు వ్యతిరేకంగా
తిరుగుబాటు చేయడం ద్వారా ఈ రోజు మీరు
యెహోవాను అనుసరించడం మానేశారు.[g]
17 పెయోరు దగ్గర మనం చేసిన తప్పు
చాలదా? యెహోవా సమాజం మీదికి వచ్చిన
తెగులును మీరు మర్చిపోయారా?[h] ఆ పాపపు
ఫలితాల్ని మనం ఇప్పటికీ అనుభవిస్తున్నాం.
18 మీరు ఇప్పుడు యెహోవాను అనుసరించడం
మానేయాలనుకుంటున్నారా? ఈ రోజు మీరు
యెహోవాకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తే,
రేపు ఇశ్రాయేలు సమాజమంతటి మీద ఆయ
నకు ఆగ్రహం వస్తుంది.[i] 19 ఒకవేళ

22:4 *అంటే, తూర్పు వైపున. 22:5 *పదకోశం చూడండి.

**22వ అధ్యా.**
a సం 32:20-22
b యెహో 1:16
c యెహో 11:18
d సం 32:25-27
e సం 32:33
f ద్వితీ 6:5; ద్వితీ 11:1; మత్త 22:37
g ద్వితీ 10:12
h ద్వితీ 13:4; 1యో 5:3
i ద్వితీ 10:20; యెహో 23:8
j ద్వితీ 4:29; ద్వితీ 11:13; మార్కు 12:30, 33
k ద్వితీ 6:13; యెహో 24:15; లూకా 4:8
l ద్వితీ 12:32; 2రా 21:8
m యెహో 17:5
n ద్వితీ 28:8
o సం 31:27
p సం 32:1

**2వ వరుస**
a సం 32:33
b ద్వితీ 13:12-15
c యెహో 18:1; యెహో 19:51
d నిర్గ 6:25; సం 25:11; న్యా 20:28
e సం 1:16; ద్వితీ 1:13
f యెహో 22:11, 12
g ద్వితీ 12:13, 14
h సం 25:3, 9; ద్వితీ 4:3
i యెహో 7:1; 1ది 21:14

మీరు నివసిస్తున్న ప్రాంతం అపవిత్రమైనదైతే,
యెహోవా గుడారం ఉన్న[a] యెహోవా ప్రాంతా
నికి[b] వచ్చి మా మధ్య స్థిరపడండి. అంతేకానీ
యెహోవాకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయ
కండి. మన దేవుడైన యెహోవా బలిపీఠానికి
పోటీగా మీరు ఒక బలిపీఠాన్ని కట్టుకొని
మమ్మల్ని తిరుగుబాటుదారులుగా చేయకండి.[c]
**20** నాశనం చేయబడాల్సినవాటి విషయంలో
జెరహు కుమారుడైన ఆకాను[d] నమ్మకద్రోహా
నికి పాల్పడినప్పుడు, ఇశ్రాయేలు సమాజమం
తటి మీదికి దేవుని ఆగ్రహం రాలేదా?[e]
అతను చేసిన తప్పుకు చనిపోయింది అతను
ఒక్కడే కాదు.' "[f]

**21** అప్పుడు రూబేనీయులు, గాదీయులు,
మనష్షే అర్ధగోత్రం వాళ్లు ఇశ్రాయేలు వేలమం
దిలో పెద్దలైనవాళ్లతో[g] ఇలా అన్నారు:
**22** "దేవాది దేవుడైన యెహోవా! దేవాది
దేవుడైన యెహోవా![h] మేము ఎందుకు అలా
చేశామో ఆయనకు తెలుసు, ఇశ్రాయేలీయు
లకు కూడా తెలుస్తుంది. మేము తిరుగుబా
టుచేసి యెహోవాకు నమ్మకద్రోహం చేసి
వుంటే, ఈ రోజు మమ్మల్ని బ్రతకనివ్వకండి.
**23** యెహోవాను అనుసరించడం మానేసి ఆ
బలిపీఠం మీద దహనబలులు, ధాన్యార్పణలు,
సమాధాన బలులు అర్పించడానికి మేము
దాన్ని కట్టివుంటే, యెహోవా మమ్మల్ని శిక్షి
స్తాడు.[i] **24** కానీ మేము వేరే కారణంతో,
అంటే భవిష్యత్తులో మీ పిల్లలు మా పిల్లలతో
ఇలా అంటారేమో అనే భయంతోనే ఈ పని
చేశాం: "ఇశ్రాయేలు దేవుడైన యెహోవాతో మీకు
సంబంధమేమిటి? **25** రూబేనీయులారా, గాదీ
యులారా, మీకూ మాకూ మధ్య యెహోవా
యొర్దానును సరిహద్దుగా ఉంచాడు. మీకు
యెహోవాలో వంతు లేదు." అలా మీ పిల్లలు మా
పిల్లల్ని యెహోవాను ఆరాధించకుండా* అడ్డుకుం
టారేమో.

**26** "అందుకే మేము ఇలా చెప్పుకున్నాం,
'మనం ఒక బలిపీఠాన్ని కట్టుకుందాం. అయితే
అది దహనబలుల కోసమో బలుల కోసమో
కాదుగానీ, **27** మా దహనబలులతో, బలు
లతో, సమాధాన బలులతో[a] యెహోవాను
సేవిస్తామని మీకూ మాకూ మధ్య, అలాగే
మన తర్వాత వచ్చే మన వంశస్థులకూ*
మధ్య ఒక సాక్షిగా ఉండడానికి.[b] అప్పుడు,
భవిష్యత్తులో మీ పిల్లలు మా పిల్లలతో,
"మీకు యెహోవాలో వంతు లేదు" అని అన
కుండా ఉంటారు.' **28** అందుకే మేము ఇలా
అనుకున్నాం, 'భవిష్యత్తులో వాళ్లు మాతో, మా
వంశస్థులతో అలా అంటే, మేము ఈ విధంగా
చెప్తాం: "యెహోవా బలిపీఠం లాంటి ఈ
బలిపీఠాన్ని చూడండి. దీన్ని మా పూర్వీకులు
కట్టారు. వాళ్లు దాన్ని దహనబలుల కోసమో,
బలుల కోసమో కాదుగానీ మీకూ మాకూ మధ్య
సాక్షిగా ఉండడానికి కట్టారు." ' **29** మన
దేవుడైన యెహోవా గుడారం ఎదుట ఉన్న
ఆయన బలిపీఠానికి బదులుగా దహనబలులు,
ధాన్యార్పణలు, బలుల కోసం వేరే బలి
పీఠాన్ని కట్టి[c] యెహోవాకు వ్యతిరేకంగా
తిరుగుబాటు చేయడం, నేడు యెహోవాను
అనుసరించడాన్ని మానేయడం[d] మా ఊహకం
దని విషయం!"

**30** రూబేను, గాదు, మనష్షే వంశస్థులు
చెప్పిన మాటల్ని యాజకుడైన ఫీనెహాసు,
సమాజ ప్రధానులు, అతనితో ఉన్న ఇశ్రాయేలు
వేలమందిలో పెద్దలైనవాళ్లు విన్నప్పుడు వాళ్లు
సంతృప్తిపడ్డారు.[e] **31** అప్పుడు యాజకుడైన
ఎలియాజరు కుమారుడు ఫీనెహాసు రూబేను,
గాదు, మనష్షే వంశస్థులతో ఇలా అన్నాడు:
"యెహోవా మన మధ్య ఉన్నాడని ఈ రోజు
మాకు తెలిసింది, ఎందుకంటే మీరు యెహోవాకు
వ్యతిరేకంగా తిరుగుబాటు చేయలేదు. ఇప్పుడు
మీరు యెహోవా చేతిలో నుండి ఇశ్రాయేలీ
యుల్ని రక్షించారు."

**32** ఆ తర్వాత, యాజకుడైన ఎలి
యాజరు కుమారుడు ఫీనెహాసు, ప్రధానులు
గిలాదు ప్రాంతంలో ఉన్న రూబేనీయుల, గాదీ
యుల దగ్గర నుండి కనాను దేశానికి తిరి
గొచ్చి, వాళ్లు చెప్పిన మాటల్ని మిగతా
ఇశ్రాయేలీయులకు తెలియజేశారు. **33** అది
విని ఇశ్రాయేలీయులు సంతృప్తిపడ్డారు. తర్వాత

**22వ అధ్యా.**
a యెహో 18:1
b సం 34:2; యెహో 1:11
c ద్వితీ 12:13, 14
d యెహో 7:1
e యెహో 7:11, 15
f యెహో 7:5; యెహో 7:24, 25
g యెహో 22:13, 14
h ద్వితీ 10:17
i ద్వితీ 12:11, 13

**2వ వరుస**
a ద్వితీ 12:5, 6
b ఆది 31:48; యెహో 24:27
c ద్వితీ 12:14
d ద్వితీ 6:14
e యెహో 22:13, 14

22:25 *అక్ష., "భయపడకుండా."

22:27 *అక్ష., "తరాలకూ."

వాళ్లు దేవుణ్ణి స్తుతించారు. రూబేనీయులు,
గాదీయులు ఉంటున్న ప్రాంతాన్ని నాశనం చేసేం
దుకు వాళ్ల మీదికి యుద్ధానికి వెళ్లడం గురించి
వాళ్లు ఇంకేమీ మాట్లాడలేదు.

**34** కాబట్టి రూబేనీయులు, గాదీయులు ఆ
బలిపీఠానికి పేరు పెట్టి,* "యెహోవాయే సత్య
దేవుడు అని చెప్పడానికి ఇది మన మధ్య సాక్షి"
అని అన్నారు.

**23** యెహోవా ఇశ్రాయేలీయుల చుట్టూ
ఉన్న శత్రువులందరి నుండి వాళ్లకు
విశ్రాంతి ఇచ్చిన[a] చాలా రోజుల తర్వాత, యెహో
షువ బాగా ముసలివాడైనప్పుడు,[b] **2** అతను
ఇశ్రాయేలీయులందర్నీ, వాళ్ల పెద్దల్ని, నాయ
కుల్ని, న్యాయమూర్తుల్ని, అధికారుల్ని[c] పిలి
పించి,[d] వాళ్లతో ఇలా అన్నాడు: "నేను బాగా
ముసలివాణ్ణి అయ్యాను, వయసు పైబడింది.
**3** మీ దేవుడైన యెహోవా మీ కోసం ఈ దేశాల
న్నిటికీ చేసినదంతా మీరే స్వయంగా చూశారు,
మీ దేవుడైన యెహోవాయే మీ తరఫున పోరా
డాడు.[e] **4** చూడండి, పడమటి వైపున*
యొర్దాను నుండి మహా సముద్రం# వరకు నివ
సిస్తున్న దేశాలవాళ్లను నేను వెళ్లగొట్టి,[f] ఆ
ప్రాంతాన్ని చీట్లు వేసి నేను మీకు ఇచ్చాను;
ఇతర జనాలు ఇంకా ఆ ప్రాంతంలోనే
ఉన్నారు, అయినా ఆ ప్రాంతం మీదే.[g] **5** మీ
దేవుడైన యెహోవాయే వాళ్లను మీ ఎదుట
నుండి నెట్టేసి[h] మీ కోసం వాళ్లను బయటికి వెళ్ల
గొట్టాడు. మీ దేవుడైన యెహోవా మీకు వాగ్దానం
చేసినట్టే వాళ్ల దేశాన్ని మీరు స్వాధీనం చేసు
కున్నారు.[i]

**6** "కాబట్టి మీరు ఇప్పుడు మోషే
ధర్మశాస్త్ర గ్రంథంలో[j] రాయబడిన వాటన్నిటినీ
పాటించి, అమలు చేయడానికి చాలా
ధైర్యంగా ఉండాలి. దాని నుండి మీరు కుడివై
పుకు గానీ ఎడమవైపుకు గానీ ఎప్పుడూ
మళ్లకూడదు,[k] **7** మీ మధ్య మిగిలివున్న
ఈ దేశాలవాళ్లతో ఎన్నడూ కలవకూడదు.[a]
మీరు కనీసం వాళ్ల దేవుళ్ల పేర్లు కూడా
పలకకూడదు, వాళ్ల దేవుళ్ల పేరున ప్రమాణం
చేయకూడదు; మీరు ఎన్నడూ వాళ్ల దేవు
ళ్లను సేవించకూడదు, వాటికి మొక్కకూడదు.[b]
**8** బదులుగా, మీరు ఈ రోజు వరకు ఉన్నట్టే
మీ దేవుడైన యెహోవాను హత్తుకొని ఉండాలి.[c]
**9** యెహోవా శక్తివంతమైన గొప్ప దేశాల్ని
మీ ఎదుట నుండి వెళ్లగొడతాడు. ఈ రోజు
వరకు ఏ మనిషీ మీకు ఎదురు నిలవలేకపో
యాడు.[d] **10** మీలో ఒక్క మనిషి వెయ్యిమం
దిని తరుముతాడు.[e] ఎందుకంటే మీకు మాటి
చ్చినట్టే[f] మీ దేవుడైన యెహోవా మీ కోసం
యుద్ధం చేస్తున్నాడు.[g] **11** కాబట్టి మీ దేవుడైన
యెహోవాను ప్రేమించే విషయంలో[h] ఎల్లప్పుడూ
జాగ్రత్తగా ఉండండి.[i]

**12** "అయితే మీరు దేవుణ్ణి విడిచిపెట్టి, మీ
మధ్య మిగిలివున్న[j] ఈ దేశాల ప్రజల్ని హత్తు
కొని వాళ్లతో పెళ్లి సంబంధాలు కలుపుకొని,[k]
వాళ్లతో సహవసిస్తుంటే, **13** మీ దేవుడైన
యెహోవా మీ కోసం ఈ దేశాలవాళ్లను వెళ్లగొ
డుతూ ఉండడని[l] మీరు ఖచ్చితంగా తెలుసు
కోవాలి. మీ దేవుడైన యెహోవా మీకు ఇచ్చిన
ఈ మంచి దేశంలో ఉండకుండా మీరు నాశన
మయ్యేంతవరకు వాళ్లు మీకు బోనులా, ఉరిలా,
మీ వీపులమీద కొరడాలా, మీ కళ్లలో ముళ్లలా
తయారౌతారు.

**14** "చూడండి! నేను చనిపోబోతున్నాను,*
మీ దేవుడైన యెహోవా మీకు చెప్పిన మంచి
వాగ్దానాలన్నిట్లో ఒక్కమాట కూడా తప్పిపోలే
దని మీకు బాగా తెలుసు.# అవన్నీ మీ విష
యంలో నిజమయ్యాయి. వాటిలో ఒక్కమాట
కూడా తప్పిపోలేదు.[m] **15** అయితే మీ దేవు
డైన యెహోవా మీకు చెప్పిన మంచి వాగ్దానా
లన్నిటినీ మీ కోసం నెరవేర్చినట్టే,[n] యెహోవా
తాను వాగ్దానం చేసిన విపత్తులన్నిటినీ* మీ
మీదికి తీసుకొస్తాడు, మీ దేవుడైన యెహోవా

**22:34** *సందర్భాన్ని బట్టి చూస్తే, ఆ బలిపీఠానికి "సాక్షి" అని పేరు పెట్టివుంటారు. **23:4** *లేదా "సూర్యాస్తమయం వైపున." #అంటే, మధ్యధరా సముద్రం.

**23:14** *అక్ష., "నేను ఈ రోజు సర్వలోక మార్గంలో వెళ్తున్నాను." #అక్ష., "మీ నిండు హృదయంతో, మీ నిండు ప్రాణంతో మీకు బాగా తెలుసు." **23:15** *లేదా "శాపాలన్నిటినీ."

**23వ అధ్యా.**

a నిర్గ 33:14 లేవీ 26:6
b యెహో 13:1
c ద్వితీ 16:18
d ద్వితీ 31:28
e యెహో 10:11-14 యెహో 10:40, 42
f ద్వితీ 7:1
g యెహో 13:2-6
h నిర్గ 23:30 నిర్గ 33:2 ద్వితీ 11:23
i సం 33:53
j నిర్గ 24:7 ద్వితీ 17:18 ద్వితీ 31:26
k ద్వితీ 12:32 యెహో 1:7, 8

**2వ వరుస**

a నిర్గ 23:33 ద్వితీ 7:2
b నిర్గ 20:5
c ద్వితీ 10:20 యెహో 22:5
d యెహో 1:3-5
e లేవీ 26:8 న్యా 3:31 2స 23:8
f ద్వితీ 28:7
g నిర్గ 23:27 ద్వితీ 3:22
h ద్వితీ 6:5
i ద్వితీ 4:9 యెహో 22:5
j నిర్గ 23:29 యెహో 13:2-6
k నిర్గ 34:16 ద్వితీ 7:3 న్యా 3:6 1రా 11:4 ఎజ్రా 9:2
l న్యా 2:3, 21
m యెహో 21:45 1రా 8:56
n లేవీ 26:3-12

మీకు ఇచ్చిన ఈ మంచి దేశంలో ఉండకుండా
మిమ్మల్ని నాశనం చేస్తాడు.[a] **16** మీరు పాటిం
చాలని మీ దేవుడైన యెహోవా ఆజ్ఞాపించిన
ఒప్పందాన్ని మీరు మీరితే, మీరు వెళ్లి ఇతర
దేవుళ్లను సేవించి, వాటికి మొక్కితే యెహోవా
కోపం మీ మీద రగులుకుంటుంది;[b] ఆయన
మీకు ఇచ్చిన మంచి దేశంలో ఉండకుండా మీరు
త్వరగా నాశనమౌతారు.”

**24** అప్పుడు యెహోషువ ఇశ్రాయేలు
గోత్రాల వాళ్లందర్నీ షెకెము దగ్గర
సమావేశపర్చి, వాళ్ల పెద్దల్ని, నాయకుల్ని,
న్యాయమూర్తుల్ని, అధికారుల్ని పిలిపించాడు.[c]
వాళ్లు సత్యదేవుని ముందు నిలబడ్డారు.
**2** యెహోషువ ప్రజలందరితో ఇలా అన్నాడు:
“ఇశ్రాయేలు దేవుడైన యెహోవా ఇలా
చెప్తున్నాడు, ‘అబ్రాహాము, నాహోరుల తండ్రైన
తెరహుతో సహా మీ పూర్వీకులు[d] చాలాకాలం
క్రితం నది* అవతలి వైపు నివసించేవాళ్లు.[e] వాళ్లు
వేరే దేవుళ్లను సేవించేవాళ్లు.[f]

**3** “ ‘కొంతకాలం తర్వాత, నేను మీ పూర్వీ
కుడైన అబ్రాహామును[g] నది* అవతలి వైపు
నుండి తీసుకొచ్చి కనాను దేశమంతా నడిచేలా
చేశాను, అతని సంతానాన్ని# వృద్ధి చేశాను.[h]
అతనికి ఇస్సాకును ఇచ్చాను;[i] **4** ఇస్సాకుకు
యాకోబును, ఏశావును ఇచ్చాను.[j] ఏశావుకు
శేయీరు పర్వత ప్రాంతాన్ని ఆస్తిగా ఇచ్చాను;[k] ఆ
తర్వాత యాకోబు, అతని కుమారులు ఐగుప్తుకు
వెళ్లారు.[l] **5** తర్వాత నేను మోషేను, అహరో
నును పంపించి, ఐగుప్తును తెగుళ్లతో
బాధించి,[m] మిమ్మల్ని బయటికి తీసుకొచ్చాను.
**6** నేను మీ తండ్రుల్ని ఐగుప్తు నుండి బయ
టికి తీసుకొస్తున్నప్పుడు[n] వాళ్లు సముద్రం దగ్గ
రికి వచ్చారు. ఐగుప్తీయులు యుద్ధ రథాలతో,
రౌతులతో మీ తండ్రుల్ని తరుముతూ ఎర్ర
సముద్రం వరకు వచ్చారు.[o] **7** అప్పుడు మీ
తండ్రులు యెహోవాను వేడుకోవడం మొదలు
పెట్టారు. నేను వాళ్లకూ ఐగుప్తీయులకూ మధ్య
చీకటి కమ్ముకునేలా చేశాను, వాళ్ల మీదికి
సముద్రాన్ని రప్పించి వాళ్లను ముంచేశాను;[p]
నేను ఐగుప్తులో చేసింది మీరు కళ్లారా చూశారు.[q]
తర్వాత మీరు చాలా సంవత్సరాలు* ఎడారిలో
నివసించారు.[a]

**8** “ ‘తర్వాత నేను మిమ్మల్ని యొర్దాను అవ
తలి వైపున* అమోరీయులు నివసిస్తున్న దేశా
నికి తీసుకొచ్చాను. వాళ్లు మీతో యుద్ధం
చేశారు.[b] కానీ మీరు వాళ్ల దేశాన్ని స్వాధీనం
చేసుకునేలా నేను వాళ్లను మీ చేతికి అప్పగిం
చాను, మీ ఎదుట నుండి వాళ్లను నిర్మూలిం
చాను.[c] **9** తర్వాత మోయాబు రాజూ
సిప్పోరు కుమారుడూ అయిన బాలాకు లేచి
ఇశ్రాయేలీయులతో యుద్ధం చేశాడు. అతను
మిమ్మల్ని శపించడానికి బెయోరు కుమారుడైన
బిలామును పిలిపించాడు.[d] **10** అయితే నేను
బిలాము మాట వినలేదు.[e] కాబట్టి అతను
పదేపదే మిమ్మల్ని ఆశీర్వదించాడు,[f] అలా నేను
మిమ్మల్ని అతని చేతిలో నుండి కాపాడాను.[g]

**11** “ ‘తర్వాత మీరు యొర్దాను దాటి[h]
యెరికోకు[i] వచ్చారు. యెరికో నాయకులు,*
అమోరీయులు, పెరిజ్జీయులు, కనానీయులు,
హిత్తీయులు, గిర్గాషీయులు, హివ్వీయులు,
యెబూసీయులు మీతో యుద్ధం చేశారు. కానీ
నేను వాళ్లను మీ చేతికి అప్పగించాను.[j]
**12** మీరు రాకముందే వాళ్ల గుండెలు జారిపో
యేలా చేశాను.* అది, అమోరీయుల ఇద్దరు
రాజుల్ని వెళ్లగొట్టినట్టే, వాళ్లను మీ ఎదుట
నుండి వెళ్లగొట్టింది.[k] అది మీ కత్తి వల్లో, మీ
విల్లు వల్లో జరగలేదు.[l] **13** ఆ విధంగా, మీరు
కష్టపడని దేశాన్ని, మీరు కట్టని నగరాల్ని నేను
మీకు ఇచ్చాను.[m] మీరు వాటిలో స్థిరపడ్డారు.
మీరు నాటని ద్రాక్షతోటల, ఒలీవ తోటల పండ్లను
తింటున్నారు.’[n]

**14** “కాబట్టి, యెహోవాకు భయపడి
యథార్థంగా,# నమ్మకంగా△ ఆయన్ని సేవిం
చండి;[o] నది* అవతలి వైపున, అలాగే
ఐగుప్తులో మీ పూర్వీకులు సేవించిన దేవుళ్లను
తీసేసి[p] యెహోవాను సేవించండి. **15** అయితే
యెహోవాను సేవించడం మీకు ఇష్టం లేకపోతే,

**23వ అధ్యా.**
a లేవీ 26:14-17
b 2రా 24:20

**24వ అధ్యా.**
c నిర్గ 18:25
d ఆది 11:26, 27
e ఆది 11:28, 31
f యెహో 24:15
g ఆది 12:1; నెహె 9:7; అపొ 7:2
h ఆది 15:1, 5
i ఆది 21:3
j ఆది 25:26
k ద్వితీ 2:5
l ఆది 46:2, 3
m నిర్గ 11:1
n నిర్గ 12:37
o నిర్గ 14:9
p నిర్గ 14:20, 27; కీర్త 106:11
q నిర్గ 3:20; ద్వితీ 4:34

**2వ వరుస**
a సం 14:34
b సం 21:23
c నెహె 9:22
d సం 22:2, 5; ద్వితీ 23:3, 4
e సం 22:12
f సం 24:10
g సం 31:7, 49
h యెహో 3:17
i యెహో 5:10
j యెహో 11:16; యెహో 21:44; హెబ్రీ 11:30
k నిర్గ 23:28; యెహో 2:9, 10
l కీర్త 44:3
m యెహో 11:14
n ద్వితీ 6:10, 11; ద్వితీ 8:7, 8
o ఆది 17:1; ద్వితీ 10:12; ద్వితీ 18:13; 1స 12:24
p లేవీ 17:7; యెహె 23:8

**24:2, 3, 14** *అంటే, యూఫ్రటీసు. **24:3** #అక్ష., “విత్తనాన్ని.”

**24:7** *అక్ష., “రోజులు.” **24:8** *అంటే, తూర్పు వైపున. **24:11** *లేదా “జమీందారులు” అయ్యుంటుంది. **24:12** *లేదా “వాళ్లకు భయాందోళన కలిగించాను” అయ్యుంటుంది. **24:14** #లేదా “నింద లేని విధంగా.” △అక్ష., “సత్యంతో.”

మీరు ఎవర్ని సేవిస్తారో ఈ రోజే ఎంచుకోండి;[a]
నది* అవతలి వైపున మీ పూర్వీకులు సేవిం
చిన దేవుళ్లను సేవిస్తారో లేదా మీరు ఎవరి
ప్రాంతంలోనైతే నివసిస్తున్నారో ఆ అమోరీ
యుల దేవుళ్లను సేవిస్తారో[b] ఎంచుకోండి.
కానీ నేనూ, నా కుటుంబం యెహోవాను
సేవిస్తాం."

**16** అప్పుడు ప్రజలు ఇలా చెప్పారు:
"యెహోవాను విడిచిపెట్టి, వేరే దేవుళ్లను సేవిం
చడం మా ఊహకందని విషయం. **17** మన
దేవుడైన యెహోవాయే మనల్ని, మన తండ్రుల్ని
దాస్య గృహమైన ఐగుప్తు దేశం నుండి బయ
టికి తీసుకొచ్చాడు;[c] ఆయనే మన కళ్లముందు
గొప్ప సూచనలు చేశాడు,[d] మనం నడిచిన మార్గ
మంతటా, అలాగే మనం దాటుకుంటూ వచ్చిన
ప్రజలందరి మధ్య ఆయనే మనల్ని కాపా
డుతూ వచ్చాడు.[e] **18** మన కన్నా ముందు
ఈ దేశంలో నివసించిన అమోరీయులతో సహా
జనులందర్నీ యెహోవా వెళ్లగొట్టాడు. అందుకే
మేము కూడా యెహోవాను సేవిస్తాం, ఎందుకంటే
ఆయనే మన దేవుడు."

**19** అప్పుడు యెహోషువ ప్రజలతో ఇలా
అన్నాడు: "మీరు నిజంగా యెహోవాను సేవిం
చగలుగుతారా? ఎందుకంటే ఆయన పవిత్రు
డైన దేవుడు;[f] ఆయన సంపూర్ణ భక్తిని కోరే
దేవుడు.[g] ఆయన మీ అపరాధాల్ని,* పాపాల్ని
క్షమించడు.[h] **20** ఒకవేళ మీరు యెహోవాను
విడిచిపెట్టి అన్య దేవుళ్లను సేవిస్తే, మొదట్లో
ఆయన మీకు మేలు చేసినాసరే, మీకు వ్యతిరే
కంగా తిరిగి మిమ్మల్ని నాశనం చేస్తాడు."[i]

**21** అయితే ప్రజలు యెహోషువతో, "లేదు,
మేము యెహోవాను సేవిస్తాం!" అని అన్నారు.[j]
**22** అప్పుడు యెహోషువ ప్రజలతో ఇలా
అన్నాడు: "యెహోవాను సేవించాలని మీకు మీరే
నిర్ణయించుకున్నారు,[k] దానికి మీరే సాక్షులు."
అందుకు వాళ్లు, "అవును, దీనికి మేము
సాక్షులం" అన్నారు.

**23** "కాబట్టి, మీ మధ్య ఉన్న అన్య దేవుళ్లను
తీసేసి, ఇశ్రాయేలు దేవుడైన యెహోవా వైపు
మీ హృదయాల్ని తిప్పండి." **24** అప్పుడు,
ప్రజలు యెహోషువతో ఇలా అన్నారు: "మేము
మన దేవుడైన యెహోవాను సేవిస్తాం, మేము
ఆయన మాట వింటాం!"

**25** కాబట్టి యెహోషువ ఆ రోజున ప్రజ
లతో ఒక ఒప్పందం చేసి, వాళ్ల కోసం షెకెములో
ఒక నియమాన్ని, శాసనాన్ని స్థాపించాడు.
**26** అప్పుడు యెహోషువ దేవుని ధర్మశాస్త్ర
గ్రంథంలో[a] ఈ మాటల్ని రాసి, ఒక పెద్ద రాయి
తీసుకొని[b] యెహోవా పవిత్రమైన స్థలం దగ్గర
ఉన్న పెద్ద చెట్టు కింద దాన్ని నిలబెట్టాడు.

**27** యెహోషువ ప్రజలందరితో ఇలా
అన్నాడు: "చూడండి! ఈ రాయి మనకు సాక్షిగా
ఉంటుంది.[c] ఎందుకంటే, యెహోవా మనకు
చెప్పినవన్నీ ఇది విన్నది; మీరు మీ దేవుణ్ణి
తిరస్కరించకుండా ఇది మీకు సాక్షిగా ఉంటుంది."
**28** తర్వాత యెహోషువ ప్రజలందర్నీ వాళ్లవాళ్ల
ప్రాంతాలకు పంపించేశాడు.

**29** ఇవి జరిగిన తర్వాత, నూను కుమా
రుడూ యెహోవా సేవకుడూ అయిన యెహో
షువ చనిపోయాడు, అప్పుడు అతని వయసు
110 ఏళ్లు.[d] **30** అతన్ని తిమ్నత్సెరహులో[e]
అతని స్వాస్థ్యంలో పాతిపెట్టారు. అది ఎఫ్రా
యిము పర్వత ప్రాంతంలో గాయషు పర్వతా
నికి ఉత్తరాన ఉంది. **31** యెహోషువ బ్రతికు
న్నంత కాలం, అలాగే యెహోవా ఇశ్రాయేలీయుల
కోసం చేసిన పనులన్నీ తెలుసుకుని, యెహో
షువ కన్నా ఎక్కువకాలం జీవించిన పెద్దలు బ్రతి
కున్నంత కాలం ఇశ్రాయేలీయులు యెహోవాను
సేవిస్తూ వచ్చారు.[f]

**32** ఇశ్రాయేలీయులు ఐగుప్తు నుండి తీసు
కొచ్చిన యోసేపు ఎముకల్ని[g] షెకెములోని ఒక
పొలంలో పాతిపెట్టారు; యాకోబు ఆ పొలాన్ని
షెకెము తండ్రైన హమోరు కుమారుల దగ్గర[h]
100 వెండి రూకలకు కొన్నాడు;[i] అది యోసేపు
కుమారుల ఆస్తి అయ్యింది.[j]

**33** అలాగే, అహరోను కుమారుడైన ఎలి
యాజరు కూడా చనిపోయాడు.[k] వాళ్లు అతన్ని
ఎఫ్రాయిము పర్వత ప్రాంతంలో అతని కుమారు
డైన ఫీనెహాసుకు[l] ఇవ్వబడిన ఫీనెహాసు కొండ
మీద పాతిపెట్టారు.

**24వ అధ్యా.**
a ద్వితీ 30:19, 20; 1రా 18:21
b నిర్గ 23:32; ద్వితీ 7:25; న్యా 6:10; న్యా 10:6
c నిర్గ 19:4
d నిర్గ 14:31; ద్వితీ 4:34; ద్వితీ 29:2
e నిర్గ 23:23
f లేవీ 19:2; కీర్త 99:5; యెష 6:3; 1పే 1:15
g నిర్గ 20:5; నిర్గ 34:14; మత్త 4:10
h నిర్గ 23:20, 21; సం 14:35
i ద్వితీ 28:15, 20; యెహో 23:16; 2ది 15:2; యెష 63:10; యిర్మీ 17:13
j నిర్గ 19:8
k ద్వితీ 26:17; యెహో 24:15

**2వ వరుస**
a ద్వితీ 31:26
b ఆది 31:45
c ఆది 31:48
d న్యా 2:8, 9
e యెహో 19:49, 50
f ద్వితీ 31:12, 13; న్యా 2:7
g ఆది 50:25; నిర్గ 13:19; హెబ్రీ 11:22
h అపొ 7:15, 16
i ఆది 33:18, 19
j యెహో 20:7
k సం 3:4; సం 20:26
l నిర్గ 6:25; న్యా 20:28

**24:15** *అంటే, యూఫ్రటీసు. **24:19** *లేదా "తిరుగుబాటును."

# న్యాయాధిపతులు

విషయసూచిక

1 యూదా, షిమ్యోను గోత్రాలు జయించడం (1-20)

యెబూసీయులు యెరూషలేములోనే ఉండిపోవడం (21)

యోసేపు వంశస్థులు బేతేలును స్వాధీనం చేసుకోవడం (22-26)

కనానీయుల్ని పూర్తిగా వెళ్లగొట్టలేదు (27-36)

2 యెహోవా దూత హెచ్చరించడం (1-5)

యెహోషువ చనిపోవడం (6-10)

ఇశ్రాయేలీయుల్ని రక్షించడానికి న్యాయాధిపతుల్ని ఇవ్వడం (11-23)

3 యెహోవా ఇశ్రాయేలీయుల్ని పరీక్షించాడు (1-6)

ఒత్నీయేలు మొదటి న్యాయాధిపతి (7-11)

న్యాయాధిపతి ఏహూదు లావుగా ఉండే ఎగ్లోను రాజును చంపడం (12-30)

న్యాయాధిపతి షమ్గరు (31)

4 కనాను రాజైన యాబీను ఇశ్రాయేలీయుల్ని అణచివేయడం (1-3)

ప్రవక్త్రి దెబోరా, న్యాయాధిపతి బారాకు (4-16)

యాయేలు సైన్యాధిపతైన సీసెరాను చంపడం (17-24)

5 దెబోరా, బారాకుల విజయ గీతం (1-31)

నక్షత్రాలు సీసెరాతో యుద్ధం చేశాయి (20)

కీషోను వాగు పొంగిపొర్లింది (21)

యెహోవాను ప్రేమిస్తున్నవాళ్లు సూర్యునిలా ఉంటారు (31)

6 మిద్యానీయులు ఇశ్రాయేలీయుల్ని అణచివేయడం (1-10)

సహాయం ఉంటుందని న్యాయాధిపతి గిద్యోనుకు దేవదూత భరోసా ఇవ్వడం (11-24)

గిద్యోను బయలు బలిపీఠాన్ని పడగొట్టడం (25-32)

దేవుని పవిత్రశక్తి గిద్యోను మీద పనిచేయడం (33-35)

గొర్రెబొచ్చుతో పరీక్ష (36-40)

7 గిద్యోను, అతని 300 మంది (1-8)

గిద్యోను సైన్యం మిద్యానీయుల్ని ఓడించడం (9-25)

“యెహోవా ఖడ్గం! గిద్యోను ఖడ్గం!” (20)

మిద్యానీయుల దండులో గందరగోళం (21, 22)

8 ఎఫ్రాయిమువాళ్లు గిద్యోనుతో గొడవపడడం (1-3)

మిద్యాను రాజుల్ని తరిమి, చంపడం (4-21)

గిద్యోను రాజరికాన్ని వద్దనడం (22-27)

గిద్యోను జీవితం గురించిన వివరాలు (28-35)

9 అబీమెలెకు షెకెములో రాజవ్వడం (1-6)

యోతాము చెప్పిన ఉదాహరణ (7-21)

అబీమెలెకు హింసాత్మక పాలన (22-33)

అబీమెలెకు షెకెము మీద దాడి చేయడం (34-49)

అబీమెలెకును ఒక స్త్రీ గాయపర్చడం, అతను చనిపోవడం (50-57)

10 న్యాయాధిపతులు తోలా, యాయీరు (1-5)

ఇశ్రాయేలీయుల తిరుగుబాటు, పశ్చాత్తాపం (6-16)

అమ్మోనీయులు ఇశ్రాయేలీయుల్ని బెదిరించడం (17, 18)

11 న్యాయాధిపతి యెఫ్తా వెళ్లగొట్టబడ్డాడు, తర్వాత నాయకుడయ్యాడు (1-11)

యెఫ్తా అమ్మోనీయులతో తర్కించడం (12-28)

యెఫ్తా మొక్కుబడి, అతని కూతురు (29-40)

యెఫ్తా కూతురి అవివాహిత జీవితం (38-40)

12 ఎఫ్రాయిమువాళ్లతో పోరాటం (1-7)

షిబ్బోలెతు పరీక్ష (6)

న్యాయాధిపతులు ఇబ్సాను, ఏలోను, అబ్దోను (8-15)

13 దేవదూత మానోహను, అతని భార్యను సందర్శించడం (1-23)
సమ్సోను పుట్టడం (24, 25)

14 న్యాయాధిపతి సమ్సోను ఒక ఫిలిష్తీయ స్త్రీని పెళ్లిచేసుకోవాలని అనుకోవడం (1-4)
సమ్సోను యెహోవా పవిత్రశక్తితో సింహాన్ని చంపడం (5-9)
పెళ్లిలో సమ్సోను పొడుపుకథ (10-19)
సమ్సోను భార్య వేరే వ్యక్తికి ఇవ్వబడింది (20)

15 ఫిలిష్తీయుల మీద సమ్సోను ప్రతీకారం (1-20)

16 గాజాలో సమ్సోను (1-3)
సమ్సోను, దెలీలా (4-22)
సమ్సోను ప్రతీకారం, మరణం (23-31)

17 మీకా విగ్రహాలు, అతని యాజకుడు (1-13)

18 దాను గోత్రంవాళ్లు స్థలం కోసం వెదకడం (1-31)
మీకాకు చెందిన విగ్రహాల్ని, యాజకుణ్ణి పట్టుకెళ్లిపోవడం (14-20)
లాయిషు స్వాధీనం, దానికి దాను అని పేరు పెట్టడం (27-29)
దానులో విగ్రహపూజ (30, 31)

19 గిబియాలో బెన్యామీనీయుల లైంగిక నేరం (1-30)

20 బెన్యామీనీయులతో యుద్ధం (1-48)

21 బెన్యామీను గోత్రం నాశనంకాకుండా కాపాడడం (1-25)

**1** యెహోషువ చనిపోయిన తర్వాత[a] ఇశ్రా
యేలీయులు* యెహోవాను, “కనానీ
యుల మీద యుద్ధం చేయడానికి ముందుగా
మాలో ఎవరు వెళ్తారు?” అని అడిగారు.[b]
**2** దానికి యెహోవా, “యూదా గోత్రంవాళ్లు
వెళ్తారు.[c] ఇదిగో! నేను ఈ దేశాన్ని వాళ్ల చేతికి
అప్పగిస్తున్నాను”* అని చెప్పాడు. **3** అప్పుడు
యూదా గోత్రంవాళ్లు తమ సహోదరులైన
షిమ్యోను గోత్రంవాళ్లతో, “కనానీయుల మీద
యుద్ధం చేయడానికి మాతోపాటు మాకు ఇచ్చిన
ప్రాంతంలోకి[d] రండి. తర్వాత, మేము మీతోపాటు
మీకు ఇచ్చిన ప్రాంతంలోకి వస్తాం” అన్నారు.
దాంతో షిమ్యోనీయులు యూదావాళ్లతో కలిసి
వెళ్లారు.

**4** యూదా గోత్రంవాళ్లు యుద్ధానికి వెళ్లి
నప్పుడు యెహోవా కనానీయుల్ని, పెరిజ్జీయుల్ని
వాళ్ల చేతికి అప్పగించాడు; వాళ్లు బెజెకులో
10,000 మందిని ఓడించారు. **5** వాళ్లు బెజె
కులో అదోనీబెజెకును కనుగొని అక్కడ అతనితో
యుద్ధం చేశారు; వాళ్లు కనానీయుల్ని,[e] పెరిజ్జీ
యుల్ని[a] ఓడించారు. **6** అదోనీబెజెకు పారి
పోయినప్పుడు వాళ్లు అతన్ని తరిమి పట్టుకుని
అతని చేతుల, కాళ్ల బొటనవేళ్లు కోసేశారు.
**7** అప్పుడు అదోనీబెజెకు ఇలా అన్నాడు:
“తమ చేతుల, కాళ్ల బొటనవేళ్లు కోయబడిన
70 మంది రాజులు నా బల్ల కింద భోజనం
ఏరుకుంటున్నారు. నేను చేసినట్టే దేవుడు నాకు
చేశాడు.” తర్వాత వాళ్లు అతన్ని యెరూషలే
ముకు తీసుకొచ్చారు, అతను అక్కడే చని
పోయాడు.

**8** తర్వాత, యూదావాళ్లు యెరూషలేము మీద
యుద్ధం చేసి[b] దాన్ని స్వాధీనం చేసు
కున్నారు; వాళ్లు అందులోని ప్రజల్ని కత్తితో చంపి
ఆ నగరాన్ని తగలబెట్టారు. **9** దాని తర్వాత,
యూదావాళ్లు పర్వత ప్రాంతంలో, నెగెబులో,
షెఫేలాలో[c] నివసిస్తున్న కనానీయులతో యుద్ధం
చేయడానికి వెళ్లారు. **10** వాళ్లు హెబ్రోనులో
(హెబ్రోనుకు అంతకుముందు కిర్యతర్బా అనే
పేరు ఉండేది) నివసిస్తున్న కనానీయుల మీదికి
వెళ్లారు; వాళ్లు షేషయిని, అహీమానును, తల్మ
యిని నాశనం చేశారు.[d]

**11** వాళ్లు అక్కడి నుండి దెబీరు (దెబీరుకు
అంతకుముందు కిర్యత్సేఫెరు అనే పేరు ఉండేది)

**1వ అధ్యా.**
*a* యెహో 24:29
*b* సం 27:18, 21
న్యా 20:18
*c* ఆది 49:8
ద్వితీ 33:7
1ది 5:2
*d* యెహో 15:1
యెహో 19:1, 9
*e* ఆది 10:6

**2వ వరుస**
*a* ఆది 15:18-21
నిర్గ 3:8
1రా 9:20, 21
*b* యెహో 15:63
న్యా 1:21
*c* యెహో 11:16
యెహో 15:20, 33
*d* యెహో 11:21
యెహో 15:13, 14

**1:1** *అక్ష., “ఇశ్రాయేలు కుమారులు.” **1:2** *లేదా “అప్పగించాను.”

నివాసుల మీదికి వెళ్లారు.[a] **12** అప్పుడు
కాలేబు,[b] “కిర్యత్సేఫెరు మీద దాడిచేసి దాన్ని
స్వాధీనం చేసుకునే వ్యక్తికి నా కూతురు
అక్సాను ఇచ్చి పెళ్లిచేస్తాను”[c] అని అన్నాడు.
**13** అప్పుడు కాలేబు తమ్ముడైన కనజు కుమా
రుడు[d] ఒత్నీయేలు[e] దాన్ని స్వాధీనం చేసు
కున్నాడు. కాబట్టి కాలేబు అతనికి తన కూతురు
అక్సాను ఇచ్చి పెళ్లిచేశాడు. **14** ఆమె తన భర్త
ఇంటికి వెళ్లేటప్పుడు, తన తండ్రిని ఒక పొలం
అడగమని భర్తను తొందరపెట్టింది. ఆమె గాడిద
మీద నుండి దిగినప్పుడు* కాలేబు, “నీకు ఏమి
కావాలి?” అని ఆమెను అడిగాడు. **15** ఆమె
అతనితో, “దయచేసి నాకు ఒక దీవెన ఇవ్వు.
నువ్వు దక్షిణాన* నాకు ఒక భూమి ఇచ్చావు;
గుల్లోతు-మయిము# కూడా ఇవ్వు” అని అంది.
అప్పుడు కాలేబు ఆమెకు ఎగువ గుల్లోతును,
దిగువ గుల్లోతును ఇచ్చాడు.

**16** కేనీయుడైన మోషే మామ[f] వంశస్థులు[g]
యూదావాళ్లతో కలిసి ఖర్జూర చెట్ల నగరం*[h]
నుండి అరాదుకు[i] దక్షిణాన ఉన్న యూదా ఎడా
రికి# వచ్చారు. వాళ్లు అక్కడికి వచ్చి స్థానిక
ప్రజల మధ్య స్థిరపడ్డారు.[j] **17** అయితే యూదా
గోత్రంవాళ్లు తమ సహోదరులైన షిమ్యోను
గోత్రంవాళ్లతో కలిసి, జెఫతు నగరంలో నివ
సిస్తున్న కనానీయుల మీద దాడిచేసి ఆ నగ
రాన్ని నాశనం చేశారు.[k] కాబట్టి వాళ్లు దానికి
హోర్మా*[l] అనే పేరు పెట్టారు. **18** తర్వాత
యూదావాళ్లు గాజాను,[m] దాని ప్రాంతాన్ని,
అష్కెలోనును,[n] దాని ప్రాంతాన్ని, ఎక్రో
నును,[o] దాని ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్నారు.
**19** యెహోవా యూదావాళ్లకు తోడుగా ఉన్నాడు
కాబట్టి వాళ్లు పర్వత ప్రాంతాన్ని స్వాధీనం చేసు
కున్నారు; కానీ మైదానంలో నివసిస్తున్న ప్రజల్ని
వెళ్లగొట్టలేకపోయారు, ఎందుకంటే ఆ ప్రజల
దగ్గర చక్రాలకు ఇనుప కత్తులుగల యుద్ధ
రథాలు* ఉన్నాయి.[p] **20** మోషే వాగ్దానం చేసి
నట్టు వాళ్లు హెబ్రోనును కాలేబుకు ఇచ్చారు;[a]
అతను అనాకు ముగ్గురు కుమారుల్ని[b] అక్కడి
నుండి వెళ్లగొట్టాడు.

**21** అయితే బెన్యామీనీయులు యెరూష
లేములో నివసిస్తున్న యెబూసీయుల్ని వెళ్లగొట్ట
లేదు, కాబట్టి యెబూసీయులు ఈ రోజు వరకు
బెన్యామీనీయులతో కలిసి యెరూషలేములోనే
నివసిస్తున్నారు.[c]

**22** ఈలోగా యోసేపు వంశస్థులు[d] బేతేలు
మీదికి వెళ్లారు, యెహోవా వాళ్లకు తోడుగా
ఉన్నాడు.[e] **23** ఆ సమయంలో యోసేపు
వంశస్థులు బేతేలును (ఈ నగరానికి అంతకు
ముందు లూజు అనే పేరు ఉండేది)[f] వేగు
చూస్తున్నారు, **24** ఒకతను నగరం నుండి
బయటికి వెళ్లడం ఆ వేగులవాళ్లు చూశారు.
వాళ్లు అతనితో, “దయచేసి ఈ నగరంలోకి వెళ్లే
దారి మాకు చూపించు, మేము నీ మీద దయ*
చూపిస్తాం” అన్నారు. **25** అతను వాళ్లకు నగ
రంలోకి వెళ్లే దారి చూపించాడు. అప్పుడు
వాళ్లు ఆ నగరంలోని ప్రజల్ని కత్తితో చంపారు;
కానీ అతన్ని, అతని కుటుంబాన్నంతటినీ వెళ్లిపో
నిచ్చారు.[g] **26** అతను హిత్తీయుల ప్రాంతానికి
వెళ్లి ఒక నగరాన్ని కట్టి దానికి లూజు అని
పేరు పెట్టాడు, ఈ రోజు వరకు దానికి అదే
పేరు ఉంది.

**27** మనష్షే గోత్రంవాళ్లు బేత్షెయానును, దాని
చుట్టుపక్కల పట్టణాల్ని; తానాకును,[h] దాని
చుట్టుపక్కల పట్టణాల్ని; దోరును, దాని చుట్టు
పక్కల పట్టణాల్ని; ఇబ్లెయామును, దాని చుట్టు
పక్కల పట్టణాల్ని; మెగిద్దోను, దాని చుట్టుపక్కల
పట్టణాల్ని స్వాధీనం చేసుకోలేదు.[i] కనానీయులు
మొండిగా అక్కడే ఉండిపోయారు. **28** ఇశ్రా
యేలీయుల బలం పెరిగినప్పుడు వాళ్లు కనా
నీయుల చేత వెట్టిచాకిరి చేయించుకున్నారు,[j]
కానీ వాళ్లను పూర్తిగా వెళ్లగొట్టలేదు.[k]

**29** అలాగే ఎఫ్రాయిమీయులు కూడా గెజె
రులో నివసిస్తున్న కనానీయుల్ని వెళ్లగొట్టలేదు.
కనానీయులు గెజెరులో వాళ్ల మధ్యే నివసిస్తూ
వచ్చారు.[l]

**1వ అధ్యా.**
*a* యెహో 15:15
*b* సం 13:3, 6; ద్వితీ 1:35, 36; యెహో 14:13
*c* యెహో 15:16-19
*d* 1ది 4:13
*e* న్యా 3:9
*f* నిర్గ 3:1; నిర్గ 4:18; నిర్గ 18:1; సం 10:29
*g* సం 24:21; న్యా 4:11
*h* ద్వితీ 34:3; న్యా 3:13
*i* సం 21:1
*j* సం 10:29-32
*k* లేవీ 27:29; ద్వితీ 20:16
*l* యెహో 19:1, 4
*m* ఆది 10:19; యెహో 11:22
*n* న్యా 14:19
*o* యెహో 13:1-3
*p* ద్వితీ 20:1

**2వ వరుస**
*a* సం 14:24; యెహో 14:9
*b* సం 13:22
*c* యెహో 15:63; 2స 5:6
*d* యెహో 14:4
*e* ఆది 49:22, 24; యెహో 16:1; కీర్త 44:3
*f* ఆది 35:6
*g* యెహో 6:25; 1స 15:6
*h* యెహో 21:8, 25; న్యా 5:19
*i* యెహో 17:11, 12
*j* ఆది 9:25; 1రా 9:20, 21
*k* సం 33:55; ద్వితీ 7:2; ద్వితీ 20:16
*l* యెహో 16:10; 1రా 9:16

**1:14** *లేదా “ఆమె గాడిద మీద ఉండి చప్పట్లు కొట్టినప్పుడు” అయ్యుంటుంది. **1:15** *లేదా “నెగెబులో.” #“నీటి మడుగులు” అని అర్థం. **1:16** *అంటే, యెరికో. #పదకోశం చూడండి. **1:17** *“నాశనం కోసం ప్రతిష్ఠించడం” అని అర్థం. **1:19** *అక్ష., “ఇనుప రథాలు.”

**1:24** *అక్ష., “విశ్వసనీయ ప్రేమ.”

**30** జెబూలూను గోత్రంవాళ్లు కిత్రోనులో నివసిస్తున్నవాళ్లను, అలాగే నహలోలులో నివసిస్తున్నవాళ్లను వెళ్లగొట్టలేదు. కనానీయులు వాళ్ల మధ్యే నివసిస్తూ వచ్చారు; జెబూలూను గోత్రంవాళ్లు వాళ్లచేత వెట్టిచాకిరి చేయించుకున్నారు.[a]

**31** ఆషేరు గోత్రంవాళ్లు అక్కోలో నివసిస్తున్నవాళ్లను, అలాగే సీదోనులో,[b] అహ్లాబులో, అక్జీబులో, హెల్బాలో, అఫెకులో,[c] రెహోబులో[d] నివసిస్తున్నవాళ్లను వెళ్లగొట్టలేదు. **32** కాబట్టి ఆషేరీయులు దేశంలో ఉంటున్న కనానీయుల మధ్యే నివసిస్తూ వచ్చారు, ఎందుకంటే ఆషేరీయులు వాళ్లను వెళ్లగొట్టలేదు.

**33** నఫ్తాలి గోత్రంవాళ్లు బేత్షెమెషులో నివసిస్తున్నవాళ్లను, అలాగే బేతనాతులో నివసిస్తున్నవాళ్లను వెళ్లగొట్టలేదు; అయితే వాళ్లు దేశంలో ఉంటున్న కనానీయుల మధ్యే నివసిస్తూ వచ్చారు.[e] బేత్షెమెషు, బేతనాతు ప్రజలు వాళ్లకు వెట్టిచాకిరి చేసేవాళ్లయ్యారు.

**34** దాను గోత్రంవాళ్లను అమోరీయులు పర్వత ప్రాంతానికే పరిమితం చేశారు, ఎందుకంటే అమోరీయులు వాళ్లను దిగువనున్న మైదానంలోకి రానివ్వలేదు.[f] **35** అమోరీయులు హెరెసు కొండ, అయ్యాలోను,[g] షయల్బీము[h] ప్రాంతాల్ని విడిచిపెట్టకుండా అక్కడే ఉండిపోయారు. అయితే యోసేపు వంశస్థుల బలం పెరిగినప్పుడు వాళ్లు అమోరీయులతో వెట్టిచాకిరి చేయించుకున్నారు. **36** అక్రబ్బీము పర్వత మార్గం[i] నుండి, సెల నుండి పైకి ఉన్నది అమోరీయుల ప్రాంతం.

**2** తర్వాత యెహోవా దూత[j] గిల్గాలు[k] నుండి బోకీముకు వచ్చి ఇలా అన్నాడు: "నేను మిమ్మల్ని ఐగుప్తులో* నుండి మీ పూర్వీకులకు వాగ్దానం చేసిన దేశంలోకి తీసుకొచ్చాను.[l] అంతేకాదు నేను ఇలా అన్నాను, 'నేను మీతో చేసిన ఒప్పందాన్ని# ఎప్పుడూ మీరను.[m] **2** అయితే మీరు ఈ దేశ ప్రజలతో ఒప్పందం చేసుకోకూడదు,[n] మీరు వాళ్ల బలిపీఠాల్ని కూలగొట్టాలి.'[o] కానీ మీరు నా మాట వినలేదు.[p] మీరెందుకు అలా చేశారు? **3** అందుకే, 'నేను వాళ్లను మీ ఎదుట నుండి వెళ్లగొట్టను;[a] వాళ్లు మిమ్మల్ని ఉచ్చులో పడేస్తారు,[b] వాళ్ల దేవుళ్లు మిమ్మల్ని ప్రలోభపెట్టి నా నుండి దూరంగా లాక్కెళ్తారు'[c] అని కూడా చెప్పాను."

**4** యెహోవా దూత ఇశ్రాయేలీయులందరితో ఈ మాటలు అన్నప్పుడు ప్రజలు బిగ్గరగా ఏడ్వడం మొదలుపెట్టారు. **5** కాబట్టి వాళ్లు ఆ చోటికి బోకీము* అని పేరు పెట్టారు, వాళ్లు అక్కడ యెహోవాకు బలులు అర్పించారు.

**6** యెహోషువ ప్రజల్ని పంపించేసినప్పుడు, ఇశ్రాయేలీయుల్లో ప్రతీ ఒక్కరు ఆ దేశాన్ని స్వాధీనం చేసుకోవడానికి తమ స్వాస్థ్యానికి వెళ్లారు. **7** యెహోషువ బ్రతికున్నంత కాలం, అలాగే యెహోవా ఇశ్రాయేలీయుల కోసం చేసిన గొప్ప పనులన్నీ చూసి, యెహోషువ కన్నా ఎక్కువకాలం జీవించిన పెద్దలు బ్రతికున్నంత కాలం ప్రజలు యెహోవాను సేవిస్తూ వచ్చారు.[d] **8** ఆ తర్వాత, నూను కుమారుడూ యెహోవా సేవకుడూ అయిన యెహోషువ 110 ఏళ్ల వయసులో చనిపోయాడు.[e] **9** అతన్ని తిమ్నత్హెరెసులో అతని స్వాస్థ్యంలో[f] పాతిపెట్టారు. అది ఎఫ్రాయిము పర్వత ప్రాంతంలో గాయషు పర్వతానికి ఉత్తరాన ఉంది.[g] **10** ఆ తరం వాళ్లందరూ తమ పూర్వీకుల దగ్గరికి చేర్చబడ్డారు;* వాళ్ల తర్వాత, యెహోవా గురించి గానీ, ఆయన ఇశ్రాయేలీయుల కోసం చేసినవాటి గురించి గానీ తెలియని ఇంకో తరం పుట్టింది.

**11** కాబట్టి ఇశ్రాయేలీయులు యెహోవా దృష్టిలో చెడుగా ప్రవర్తించి, బయలు దేవుళ్లను సేవించారు.*[h] **12** అలా వాళ్లు తమను ఐగుప్తు దేశంలో నుండి బయటికి తీసుకొచ్చిన తమ తండ్రుల దేవుడైన యెహోవాను విడిచిపెట్టారు.[i] వాళ్లు వేరే దేవుళ్లను, అంటే తమ చుట్టూ ఉన్న ప్రజల దేవుళ్లను సేవించారు,[j] వాళ్లు ఆ దేవుళ్లకు మొక్కి యెహోవాకు కోపం తెప్పించారు.[k] **13** వాళ్లు యెహోవాను విడిచిపెట్టి

**2:1** *లేదా "ఈజిప్టులో." #లేదా "నిబంధనను."

**2:5** *"ఏడ్చేవాళ్లు" అని అర్థం. **2:10** *మరణాన్ని కావ్యరూపంలో ఇలా వర్ణించారు. **2:11** *లేదా "పూజించారు."

**1వ అధ్యా.**
a ద్వితీ 20:17
b యెహో 11:8
c యెహో 19:30, 31
d యెహో 21:8, 31
e ద్వితీ 7:2
f యెహో 19:47 న్యా 18:1
g యెహో 10:12
h యెహో 19:42, 48
i సం 34:2, 4 యెహో 15:3, 12

**2వ అధ్యా.**
j నిర్గ 23:20, 23 యెహో 5:13, 14
k యెహో 5:8, 9
l ఆది 12:7 ఆది 26:3
m ఆది 17:1, 7 లేవీ 26:42
n నిర్గ 23:32 2కొ 6:14
o నిర్గ 34:13
p న్యా 1:28

**2వ వరుస**
a న్యా 2:20-23
b యెహో 23:12, 13
c ద్వితీ 7:16 1రా 11:2
d యెహో 23:3 యెహో 24:31
e యెహో 24:29
f యెహో 19:49, 50
g యెహో 24:30
h న్యా 3:7 న్యా 10:6 1రా 18:17, 18
i ద్వితీ 31:16
j ద్వితీ 6:14
k నిర్గ 20:5

బయలును, అష్తారోతు విగ్రహాల్ని సేవించారు.[a]
**14** దాంతో యెహోవా కోపం ఇశ్రాయేలీయుల
మీద రగులుకుంది, ఆయన వాళ్లను దోచుకునే
వాళ్లకు అప్పగించాడు;[b] వాళ్లు ఇశ్రాయేలీయుల్ని
దోచుకున్నారు. ఆయన ఇశ్రాయేలీయుల్ని వాళ్ల
చుట్టూ ఉన్న శత్రువుల చేతికి అప్పగించాడు;*[c]
వాళ్లు ఇక ఏ మాత్రం తమ శత్రువుల్ని ఎదిరిం
చలేకపోయారు.[d] **15** యెహోవా చెప్పినట్టు,
యెహోవా వాళ్లకు ఒట్టేసినట్టు,[e] వాళ్లు వెళ్లిన
ప్రతీ చోట యెహోవా చెయ్యి వాళ్లకు వ్యతిరేకంగా
ఉంటూ వాళ్లమీద విపత్తు తీసుకొస్తూ ఉంది.[f]
దాంతో వాళ్లు తీవ్రమైన కష్టాల్లో చిక్కుకున్నారు.[g]
**16** అప్పుడు యెహోవా వాళ్ల కోసం న్యాయాధి
పతుల్ని ఇచ్చేవాడు, వాళ్లు దోచుకునేవాళ్ల చేతి
నుండి ప్రజల్ని రక్షించేవాళ్లు.[h]

**17** కానీ వాళ్లు న్యాయాధిపతుల మాట కూడా
వినకుండా వేరే దేవుళ్లను పూజిస్తూ,* వాటికి
వంగి నమస్కారం చేస్తూ వచ్చారు. వాళ్లు తమ
పూర్వీకులు నడిచిన మార్గం నుండి త్వరగా
పక్కకు మళ్లారు. వాళ్ల పూర్వీకులు యెహోవా
ఆజ్ఞల్ని పాటించారు కానీ వాళ్లు పాటించలేదు.
**18** యెహోవా ప్రజల కోసం న్యాయాధిపతుల్ని
ఇచ్చినప్పుడల్లా, యెహోవా ఆ న్యాయాధిపతికి
తోడుగా ఉంటూ అతను బ్రతికున్నంత కాలం
ప్రజల్ని వాళ్ల శత్రువుల చేతుల్లో నుండి రక్షించే
వాడు; ఎందుకంటే తమను అణచివేస్తున్నవాళ్ల[i]
కారణంగా, తమతో క్రూరంగా ప్రవర్తిస్తున్నవాళ్ల
కారణంగా ప్రజలు మూల్గుతుండడం చూసి
యెహోవా జాలిపడ్డాడు.*[j]

**19** కానీ ఆ న్యాయాధిపతి చనిపోయాక వాళ్లు
వేరే దేవుళ్లను అనుసరిస్తూ, వాళ్లను సేవిస్తూ,
వాళ్లకు మొక్కుతూ మళ్లీ తమ తండ్రుల కన్నా
ఇంకా చెడ్డగా ప్రవర్తించేవాళ్లు.[k] వాళ్లు తమ పద్ధ
తుల్ని, తమ మొండి ప్రవర్తనను మానుకోలేదు.
**20** చివరికి యెహోవా కోపం ఇశ్రాయేలీయుల
మీద రగులుకుంది;[l] ఆయనిలా అన్నాడు: “నేను
వాళ్ల పూర్వీకులతో చేసిన నా ఒప్పందాన్ని[m]
ఈ ప్రజలు మీరారు, వాళ్లు నాకు లోబడలేదు[n]
కాబట్టి, **21** యెహోషువ చనిపోయినప్పుడు
మిగిలివున్న దేశాల ప్రజల్లో ఒక్కర్ని కూడా నేను
వీళ్ల ఎదుట నుండి వెళ్లగొట్టను. **22** అలా,
ఇశ్రాయేలీయులు తమ తండ్రుల్లా యెహోవా
మార్గాన్ని పాటిస్తారో లేదో పరీక్షిస్తాను.”[a]
**23** కాబట్టి యెహోవా ఈ దేశాల ప్రజల్ని ఉండ
నిచ్చాడు. ఆయన వాళ్లను త్వరగా వెళ్లగొట్టలేదు,
ఆయన వాళ్లను యెహోషువ చేతికి అప్పగిం
చలేదు.

**3** కనానుతో యుద్ధం చేయని ఇశ్రాయేలీ
యులందర్నీ పరీక్షించడానికి యెహోవా
ఉండనిచ్చిన దేశాలవాళ్లు వీళ్లే[b] **2** (అంతకు
ముందు యుద్ధం చూడని ఇశ్రాయేలు తరాల
వాళ్లు అనుభవం సంపాదించుకుని, యుద్ధం
చేసేలా శిక్షణ పొందడానికే ఆయన వాళ్లను
ఉండనిచ్చాడు): **3** ఫిలిష్తీయుల ఐదుగురు
పాలకులు, కనానీయులందరూ, సీదోనీయులు,[c]
బయల్హెర్మోను పర్వతం నుండి లెబో-హమాతు*[d]
వరకు లెబానోను పర్వత ప్రాంతంలో[e] నివసి
స్తున్న హివ్వీయులు. **4** యెహోవా మోషే
ద్వారా వాళ్ల తండ్రులకు ఇచ్చిన ఆజ్ఞల్ని
ఇశ్రాయేలీయులు పాటిస్తారో లేదో వాళ్లను పరీ
క్షించి తెలుసుకోవడానికి ఆ దేశాలు ఉపయోగ
పడ్డాయి.[f] **5** కాబట్టి ఇశ్రాయేలీయులు కనానీ
యుల, హిత్తీయుల, అమోరీయుల, పెరిజ్జీయుల,
హివ్వీయుల, యెబూసీయుల మధ్య నివసిం
చారు.[g] **6** ఇశ్రాయేలీయులు వాళ్ల కూతుళ్లను
పెళ్లిచేసుకున్నారు, తమ కూతుళ్లను వాళ్ల కుమా
రులకు ఇచ్చారు; వాళ్ల దేవుళ్లను సేవించడం
మొదలుపెట్టారు.[h]

**7** అలా ఇశ్రాయేలీయులు యెహోవా దృష్టిలో
చెడుగా ప్రవర్తించారు; వాళ్లు తమ దేవుడైన
యెహోవాను మర్చిపోయి బయలు దేవుళ్లను,
పూజా కర్రల్ని*[i] సేవిస్తూ వచ్చారు.[j] **8** దాంతో
యెహోవా కోపం ఇశ్రాయేలీయుల మీద రగులు
కుంది, ఆయన వాళ్లను మెసొపొతమియ#
రాజైన కూషన్‌-రిషాతాయిము చేతికి అప్పగిం
చాడు.* ఇశ్రాయేలీయులు ఎనిమిది సంవత్స

**2వ అధ్యా.**
a న్యా 3:7; 1రా 11:5
b న్యా 3:8; 2రా 17:20; కీర్త 106:40, 41
c న్యా 4:2
d ద్వితీ 28:15, 25
e ద్వితీ 4:25, 26
f ద్వితీ 28:15
g న్యా 10:9
h న్యా 3:9; 1స 12:11; నెహె 9:27; కీర్త 106:43
i న్యా 4:3
j ద్వితీ 32:36; కీర్త 106:45
k న్యా 4:1; న్యా 8:33
l ద్వితీ 7:4; న్యా 10:7
m నిర్గ 24:3, 8; ద్వితీ 29:1; యెహో 23:16
n లేవీ 26:14, 17

**2వ వరుస**
a ద్వితీ 8:2; యెహో 23:12, 13

**3వ అధ్యా.**
b ద్వితీ 8:2; న్యా 2:10
c యెహో 13:1, 4
d సం 34:2, 8
e యెహో 13:1, 6
f న్యా 2:21, 22
g న్యా 1:29
h నిర్గ 34:15, 16; సం 25:1, 2; ద్వితీ 7:3, 4; 1రా 11:1, 4
i నిర్గ 34:13; ద్వితీ 12:3; ద్వితీ 16:21
j ద్వితీ 31:16; న్యా 2:11; న్యా 10:6

**2:14;** **3:8** *అక్ష., “అమ్మేశాడు.” **2:17** *లేదా “దేవుళ్లతో ఆధ్యాత్మిక వ్యభిచారం చేస్తూ.” **2:18** *లేదా “విచారపడ్డాడు.”

**3:3** *లేదా “హమాతు ప్రవేశ ద్వారం.” **3:7** *పదకోశం చూడండి. **3:8** #అక్ష., “అరామ్నహరాయిము.”

రాలు కూషన్‌-రిషాతాయిముకు సేవ చేశారు.
**9** ఇశ్రాయేలీయులు సహాయం కోసం
యెహోవాకు మొరపెట్టినప్పుడు,[a] యెహోవా
వాళ్లను రక్షించడానికి ఒత్నీయేలును[b] రక్షకు
డిగా ఇచ్చాడు;[c] అతను కాలేబు తమ్ముడైన
కనజు కుమారుడు. **10** యెహోవా పవిత్రశక్తి
అతని మీదికి వచ్చింది,[d] అతను ఇశ్రాయేలుకు
న్యాయాధిపతి అయ్యాడు. అతను యుద్ధానికి
వెళ్లినప్పుడు యెహోవా అతని చేతికి మెసొ
పొతమియ* రాజైన కూషన్‌-రిషాతాయిమును
అప్పగించాడు, అతను కూషన్‌-రిషాతాయిమును
ఓడించాడు. **11** ఆ తర్వాత దేశం 40 సంవత్స
రాల పాటు ప్రశాంతంగా ఉంది. తర్వాత కనజు
కుమారుడైన ఒత్నీయేలు చనిపోయాడు.

**12** ఇశ్రాయేలీయులు మళ్లీ యెహోవా
దృష్టిలో చెడుగా ప్రవర్తించడం మొదలు
పెట్టారు.[e] కాబట్టి మోయాబు[f] రాజైన ఎగ్లోను
ఇశ్రాయేలీయుల కన్నా బలంగా తయార
య్యేలా యెహోవా అనుమతించాడు, ఎందు
కంటే వాళ్లు యెహోవా దృష్టిలో చెడుగా ప్రవర్తిం
చారు. **13** అంతేకాదు, ఆయన వాళ్ల మీదికి
అమ్మోనీయుల్ని,[g] అమాలేకీయుల్ని[h] రప్పిం
చాడు. వాళ్లు ఇశ్రాయేలు మీద దాడిచేసి
ఖర్జూర చెట్ల నగరాన్ని[i] స్వాధీనం చేసుకు
న్నారు. **14** ఇశ్రాయేలీయులు 18 సంవత్స
రాల పాటు మోయాబు రాజైన ఎగ్లోనుకు
సేవ చేశారు.[j] **15** అప్పుడు ఇశ్రాయేలీయులు
సహాయం కోసం యెహోవాకు మొరపెట్టారు.[k]
కాబట్టి యెహోవా బెన్యామీనీయుడూ[l] గెరా
కుమారుడూ అయిన ఏహూదును[m] రక్షకునిగా
ఇచ్చాడు.[n] అతను ఎడమచేతి వాటం గలవాడు.[o]
కొంతకాలం తర్వాత ఇశ్రాయేలీయులు అతని
ద్వారా మోయాబు రాజైన ఎగ్లోనుకు కప్పం
పంపించారు. **16** ఈలోగా ఏహూదు రెండువై
పులా పదునున్న ఒక మూర* పొడవు కత్తిని
తయారుచేసుకున్నాడు, అతను దాన్ని తన బట్టల
లోపల తన కుడికాలి తొడకు కట్టుకున్నాడు.
**17** తర్వాత, అతను మోయాబు రాజైన ఎగ్లోను
దగ్గరికి వెళ్లి కప్పం ఇచ్చాడు. ఎగ్లోను చాలా
లావుగా ఉంటాడు.

**18** ఏహూదు కప్పం ఇచ్చిన తర్వాత
దాన్ని మోసుకొచ్చిన మనుషులతోపాటు వెళ్లి
పోయాడు. **19** అయితే వాళ్లు గిల్గాలులోని[a]
చెక్కుడు విగ్రహాల* దగ్గరికి చేరుకున్నాక,
ఏహూదు ఒక్కడే వెనక్కి వచ్చి, "రాజా, నీకో
రహస్యం చెప్పాలి" అన్నాడు. అప్పుడు రాజు,
"నిశ్శబ్దం!" అన్నాడు. దాంతో అతని సేవకు
లందరూ బయటికి వెళ్లిపోయారు. **20** రాజు
చల్లని తన మేడగదిలో ఒంటరిగా కూర్చొని
ఉన్నాడు, అప్పుడు ఏహూదు అతని దగ్గరికి
వచ్చి, "నేను దేవుని దగ్గర నుండి నీకో సందేశం
తీసుకొచ్చాను" అన్నాడు. దాంతో అతను తన
సింహాసనం* మీద నుండి లేచి నిలబడ్డాడు.
**21** అప్పుడు ఏహూదు తన ఎడమచేతితో కుడి
కాలి తొడకు ఉన్న కత్తిని తీసి ఆ రాజు కడుపులో
పొడిచాడు. **22** కత్తితోపాటు పిడి కూడా లోప
లికి దిగిపోయింది, ఏహూదు కత్తిని అతని కడు
పులో నుండి బయటికి తీయలేదు, దాంతో
కొవ్వు కత్తిని కప్పేసింది; అంతేకాక మలం కూడా
బయటికి వచ్చింది. **23** ఏహూదు తలుపుల్ని
మూసి వాటికి తాళం వేసి వరండా* గుండా బయ
టికి వెళ్లిపోయాడు. **24** అతను వెళ్లిపోయిన
తర్వాత రాజు సేవకులు తిరిగొచ్చి మేడగదికి
తాళం వేసివుండడం చూశారు. వాళ్లు, "అతను
చల్లని మేడగదిలో కాలకృత్యాలు తీర్చుకుం
టున్నాడేమో"* అని అనుకున్నారు. **25** ఎంత
సేపు ఎదురుచూసినా రాజు తలుపులు తీయ
కపోయే సరికి వాళ్లు కంగారుపడ్డారు; వాళ్లు
తాళంచెవితో తలుపులు తీసి చూసినప్పుడు, వాళ్ల
ప్రభువు చనిపోయి నేలమీద పడివున్నాడు!

**26** వాళ్లు తచ్చాడుతుండగా ఏహూదు పారి
పోయాడు, అతను చెక్కుడు విగ్రహాల్ని*[b]
దాటి క్షేమంగా శెయీరాకు చేరుకున్నాడు.
**27** అతను వచ్చి, ఎఫ్రాయిము పర్వత

**3వ అధ్యా.**
a ద్వితీ 4:30, న్యా 10:10, 15
b 1ది 4:13
c న్యా 2:16, 18, న్యా 3:15
d సం 11:16, 17, న్యా 6:34, న్యా 11:29, న్యా 14:5, 6, న్యా 15:14, 1స 11:6, 1స 16:13, 2ది 15:1
e న్యా 2:19
f ఆది 19:36, 37
g ఆది 19:36, 38, న్యా 11:4, 5
h నిర్గ 17:8, న్యా 6:3
i ద్వితీ 34:3
j ద్వితీ 28:48
k కీర్త 78:34
l ఆది 49:27
m న్యా 4:1
n న్యా 3:9
o న్యా 20:15, 16

**2వ వరుస**
a యెహో 4:19, యెహో 5:8, 9
b న్యా 3:19

**3:10** *అక్ష., "అరాము." **3:16** *బహుశా 38 సెంటీమీటర్ల (15 అంగుళాల) పొడవుండే చిన్న మూర కావచ్చు. అనుబంధం B14 చూడండి.

**3:19** *లేదా "రాతిగుట్టల" అయ్యుంటుంది. **3:20** *లేదా "ఆసనం." **3:23** *లేదా "కిటికీ" అయ్యుంటుంది. **3:24** *అక్ష., "పాదాల్ని కప్పుకుంటున్నాడేమో." **3:26** *లేదా "రాతిగుట్టల్ని" అయ్యుంటుంది.

ప్రాంతంలో[a] బూర* ఊదాడు;[b] అప్పుడు ఇశ్రా
యేలీయులు అతనితోపాటు పర్వత ప్రాంతం
నుండి కిందికి వచ్చారు, ఏహూదు వాళ్ల ముందు
నడిచాడు. 28 అప్పుడు ఏహూదు వాళ్లతో,
“మీ శత్రువులైన మోయాబీయుల్ని యెహోవా
మీ చేతికి అప్పగించాడు కాబట్టి నా వెంట
రండి” అన్నాడు. దాంతో వాళ్లు అతని వెంట
వెళ్లి, మోయాబీయులు తప్పించుకునే అవ
కాశం లేకుండా యొర్దాను రేవుల్ని* స్వాధీనం
చేసుకున్నారు. వాళ్లు ఎవ్వర్నీ ఆ రేవుల్ని దాట
నివ్వలేదు. 29 ఆ సమయంలో వాళ్లు దాదాపు
10,000 మంది మోయాబీయుల్ని చంపారు.[c]
వాళ్లందరూ బలవంతులు, శూరులు; వాళ్లలో
ఒక్కరు కూడా తప్పించుకోలేదు.[d] 30 అలా ఆ
రోజు మోయాబు ఇశ్రాయేలు చేతిలో ఓడిపో
యింది; తర్వాత దేశం 80 సంవత్సరాల పాటు
ప్రశాంతంగా ఉంది.[e]

31 ఏహూదు తర్వాత, అనాతు కుమారుడైన
షమ్గరు[f] ఇశ్రాయేలును రక్షించాడు. అతను పశు
వుల ముల్లుకర్రతో*[g] 600 మంది ఫిలిష్తీయుల్ని
చంపాడు.[h]

4 అయితే ఏహూదు చనిపోయిన తర్వాత
ఇశ్రాయేలీయులు మళ్లీ యెహోవా దృష్టిలో
చెడుగా ప్రవర్తించారు.[i] 2 కాబట్టి యెహోవా
వాళ్లను కనాను రాజైన యాబీను చేతికి అప్ప
గించాడు,*[j] అతను హాసోరులో పరిపాలిం
చాడు. అతని సైన్యాధిపతి సీసెరా, అతను
అన్యజనుల హరోషెతు# నగరంలో నివసించే
వాడు. 3 యాబీను* దగ్గర చక్రాలకు ఇనుప
కత్తులుగల 900 యుద్ధ రథాలు# ఉండేవి;[k]
అతను ఇశ్రాయేలీయుల్ని 20 సంవత్సరాల
పాటు క్రూరంగా అణచివేశాడు[l] కాబట్టి ఇశ్రా
యేలీయులు యెహోవాను వేడుకున్నారు.[m]

4 ఆ కాలంలో లప్పీదోతు భార్యయైన దెబోరా
ఇశ్రాయేలీయులకు న్యాయం తీరుస్తోంది, ఆమె
ఒక ప్రవక్త్రి.[n] 5 ఆమె ఎఫ్రాయిము పర్వత
ప్రాంతంలో, రామాకు[a] బేతేలుకు[b] మధ్యలో
తన ఖర్జూర చెట్టు* కింద కూర్చునేది. ఇశ్రా
యేలీయులు దేవుని తీర్పులు తెలుసుకోవడం
కోసం ఆమె దగ్గరికి వెళ్తుండేవాళ్లు. 6 ఆమె
కెదెషు-నఫ్తాలి[c] నుండి అబీనోయము కుమారు
డైన బారాకును[d] పిలిపించి అతనితో ఇలా
చెప్పింది, “ఇశ్రాయేలు దేవుడైన యెహోవా నీకు
ఇలా ఆజ్ఞాపిస్తున్నాడు: ‘నువ్వు తాబోరు కొండకు
బయల్దేరు;* నీతోపాటు నఫ్తాలి వాళ్లను, జెబూ
లూను వాళ్లను 10,000 మందిని తీసుకెళ్లు.
7 నేను యాబీను సైన్యాధిపతైన సీసెరాను,
అతనితోపాటు అతని యుద్ధ రథాల్ని, అతని
సైన్యాల్ని నీ దగ్గరికి కీషోను వాగుకు[e] రప్పి
స్తాను, అతన్ని నీ చేతికి అప్పగిస్తాను.’ ”[f]

8 అప్పుడు బారాకు ఆమెతో, “నువ్వూ నాతో
పాటు వస్తేనే నేను వెళ్తాను, నువ్వు నాతోపాటు
రాకపోతే నేను వెళ్లను” అన్నాడు. 9 అందుకు
ఆమె, “నేను తప్పకుండా నీతోపాటు వస్తాను.
కానీ నువ్వు చేసే ఈ యుద్ధంవల్ల ఘనత నీకు
రాదు, ఎందుకంటే యెహోవా సీసెరాను ఒక స్త్రీ
చేతికి అప్పగిస్తాడు”[g] అంది. అప్పుడు దెబోరా
లేచి బారాకుతో కలిసి కెదెషుకు[h] వెళ్లింది.
10 బారాకు జెబూలూను వాళ్లను, నఫ్తాలి
వాళ్లను[i] కెదెషుకు పిలిపించాడు; దాంతో
10,000 మంది అతని వెంట వెళ్లారు. దెబోరా
కూడా అతనితోపాటు వెళ్లింది.

11 అదే సమయంలో, కేనీయుడైన హెబెరు
ఇతర కేనీయుల[j] నుండి వేరుగా ఉంటున్నాడు;
కేనీయులు మోషే మామ[k] అయిన హోబాబు
వంశస్థులు. హెబెరు కెదెషు దగ్గరున్న జయనన్నీ
ములో ఒక పెద్ద చెట్టు దగ్గర్లో డేరా వేసుకున్నాడు.

12 అబీనోయము కుమారుడైన బారాకు
తాబోరు కొండ మీదికి వెళ్లాడని సీసెరాకు సమా
చారం అందింది.[l] 13 సీసెరా వెంటనే కీషోను
వాగుకు[m] వెళ్లడానికి తన యుద్ధ రథాలన్ని
టినీ అంటే చక్రాలకు ఇనుప కత్తులుగల 900
రథాల్నీ,* అలాగే అన్యజనుల హరోషెతులో
తనతోపాటు ఉన్న సైన్యాలన్నిటినీ ఒకచోట

**3వ అధ్యా.**
a న్యా 7:24
b న్యా 6:34; 1స 13:3
c ద్వితీ 28:7
d లేవీ 26:7, 8
e న్యా 3:11
f న్యా 5:6
g న్యా 15:3, 15; 1స 17:47, 50
h యెహో 13:1, 2

**4వ అధ్యా.**
i న్యా 2:19
j న్యా 2:14; న్యా 3:8; న్యా 10:7
k యెహో 17:16; న్యా 1:19
l ద్వితీ 28:48
m న్యా 2:18; న్యా 3:9; కీర్త 107:19
n నిర్గ 15:20; 2రా 22:14; లూకా 2:36; అపొ 21:8, 9

**2వ వరుస**
a యెహో 18:21, 25
b ఆది 28:17, 19
c యెహో 21:32
d హెబ్రీ 11:32
e 1రా 18:40; కీర్త 83:9
f ద్వితీ 20:1
g న్యా 4:21, 22; న్యా 5:24, 26
h యెహో 20:7, 9; యెహో 21:32
i న్యా 5:18
j సం 24:21; న్యా 1:16; 1స 15:6
k సం 10:29
l న్యా 4:6
m న్యా 5:20, 21

3:27 *అక్ష., “కొమ్ము.” 3:28 *అంటే, నదిని నడుస్తూ దాటగలిగేలా లోతు తక్కువ ఉన్న ప్రదేశం. 3:31 *పదకోశం చూడండి. 4:2 *అక్ష., “అమ్మేశాడు.” #అక్ష., “హరోషెతు-హగోయిము.” 4:3 *అక్ష., “అతని.” #అక్ష., “ఇనుప రథాలు.”

4:5 *అక్ష., “దెబోరా ఖర్జూర చెట్టు.” 4:6 *లేదా “కొండ మీద నీ మనుషుల్ని ఉంచు.” 4:13 *అక్ష., “ఇనుప రథాల్నీ.”

చేర్చాడు. **14** అప్పుడు దెబోరా బారాకుతో,
“లే, యెహోవా సీసెరాను నీ చేతికి అప్పగించేది
ఈ రోజే. యెహోవా నీకు ముందుగా వెళ్తున్నాడు
కదా” అంది. దాంతో బారాకు తాబోరు కొండ
దిగాడు, అతని వెనక 10,000 మంది దిగారు.
**15** అప్పుడు యెహోవా సీసెరాను, అతని
యుద్ధ రథాలన్నిటినీ, అతని సైన్యాన్నంతటినీ
బారాకు ఎదుట అయోమయంలో పడేశాడు.[a]
చివరికి సీసెరా తన రథం దిగి పారిపోయాడు.
**16** బారాకు యుద్ధ రథాల్ని, సైన్యాన్ని అన్య
జనుల హరోషెతు వరకు తరిమాడు. దాంతో
సీసెరా సైన్యమంతా కత్తిచేత కూలిపోయింది;
వాళ్లలో ఒక్కరు కూడా తప్పించుకోలేదు.[b]

**17** కానీ సీసెరా, కేనీయుడైన హెబెరు[c] భార్య
అయిన యాయేలు[d] డేరాకి పారిపోయాడు;
ఎందుకంటే హాసోరు రాజైన యాబీనుకు,[e] కేనీ
యుడైన హెబెరు ఇంటివాళ్లకు మధ్య శాంతి
ఉండేది. **18** అప్పుడు యాయేలు సీసెరాను
కలవడానికి బయటికి వచ్చి, “నా ప్రభూ, రా,
లోపలికి రా. భయపడకు” అంది. దాంతో అతను
ఆమె డేరా లోపలికి వెళ్లాడు, ఆమె అతనిమీద ఒక
కంబళి కప్పింది. **19** అతను, “నాకు దాహంగా
ఉంది, దయచేసి తాగడానికి కొంచెం నీళ్లు ఇవ్వు”
అని ఆమెను అడిగాడు. ఆమె పాలు ఉన్న
తోలుసంచి తెరిచి అతనికి తాగడానికి ఇచ్చి,[f]
మళ్లీ అతని మీద కంబళి కప్పింది. **20** అతను
ఆమెకు ఇలా చెప్పాడు: “డేరా ద్వారం దగ్గర
నిలబడి ఉండు; ఎవరైనా వచ్చి, ‘ఇక్కడ ఎవరైనా
మగ మనిషి ఉన్నాడా?’ అని అడిగితే, ‘లేదు’
అని చెప్పు.”

**21** అయితే హెబెరు భార్యయైన యాయేలు
ఒక డేరా మేకును, సుత్తిని తీసుకుంది. సీసెరా అల
సిపోయి గాఢనిద్రలో ఉన్నప్పుడు ఆమె మెల్లగా
అతని దగ్గరికి వచ్చి, మేకును అతని కణతల
గుండా భూమిలోకి దిగగొట్టింది, దాంతో అతను
చనిపోయాడు.[g]

**22** బారాకు సీసెరాను వెతుక్కుంటూ అక్కడికి
వచ్చినప్పుడు, యాయేలు అతన్ని కలవడానికి
బయటికి వచ్చి, “నువ్వు వెదుకుతున్న మని
షిని నీకు చూపిస్తాను, రా” అని అంది. అతను
ఆమెతోపాటు లోపలికి వెళ్లినప్పుడు, సీసెరా చని
పోయి పడివుండడం చూశాడు; డేరా మేకు అతని
కణతల గుండా దిగి ఉంది.

**23** అలా దేవుడు ఆ రోజున ఇశ్రాయేలీ
యుల ఎదుట కనాను రాజైన యాబీనును ఓడిం
చాడు.[a] **24** ఇశ్రాయేలీయులు కనాను రాజైన
యాబీనును నాశనం చేసేంతవరకు,[b] వాళ్ల చెయ్యి
కనాను రాజైన యాబీనుకు వ్యతిరేకంగా అంతకం
తకూ బలంగా తయారైంది.[c]

**5** ఆ రోజున దెబోరా,[d] అబీనోయము కుమా
రుడైన బారాకుతో[e] కలిసి ఇలా పాడింది:[f]

**2** “స్వచ్ఛందంగా యుద్ధానికి వెళ్లిన
ఇశ్రాయేలీయుల్ని బట్టి,[g]
తమ వెంట్రుకలు విరబోసుకున్న*
యోధుల్ని బట్టి
యెహోవాను స్తుతించండి!
**3** రాజులారా, వినండి! పాలకులారా,
ఆలకించండి!
నేను యెహోవాకు పాటలు పాడతాను.
ఇశ్రాయేలు దేవుడైన యెహోవాను[h]
స్తుతిస్తూ పాటలు పాడతాను.*[i]
**4** యెహోవా, నువ్వు శేయీరు నుండి
వెళ్లినప్పుడు,[j]
నువ్వు ఎదోము ప్రాంతం నుండి బయల్దేరి
నప్పుడు,
భూమి వణికింది, ఆకాశం నీటిని
కుమ్మరించింది,
మేఘాలు నీటిని కుమ్మరించాయి.
**5** యెహోవా ఎదుట* పర్వతాలు
కరిగిపోయాయి,#[k]
చివరికి సీనాయి కూడా ఇశ్రాయేలు
దేవుడైన యెహోవా[l] ఎదుట*
కరిగిపోయింది.[m]
**6** అనాతు కుమారుడైన షమ్గరు[n] రోజుల్లో,
యాయేలు[o] రోజుల్లో, దారులు
నిర్మానుష్యం అయ్యాయి;
ప్రయాణికులు వేరే దారుల్లో వెళ్లారు.

**4వ అధ్యా.**
a నిర్గ 14:24 యెహో 10:10
b లేవీ 26:7
c న్యా 4:11
d న్యా 5:24
e న్యా 4:1, 2
f న్యా 5:25
g న్యా 4:9 న్యా 5:26, 27

**2వ వరుస**
a హెబ్రీ 11:32, 33
b ద్వితీ 7:24
c ఆది 9:25

**5వ అధ్యా.**
d న్యా 4:4
e న్యా 4:6 హెబ్రీ 11:32
f నిర్గ 15:1 కీర్త 18: పైవిలాసం
g న్యా 4:10
h నిర్గ 20:2
i 2స 22:50 కీర్త 7:17
j ద్వితీ 33:2
k ద్వితీ 4:11
l నిర్గ 20:2
m నిర్గ 19:18 నెహె 9:13
n న్యా 3:31
o న్యా 4:17

**5:2** *ఇది బహుశా దేవునికి చేసుకున్న మొక్కుబడికి లేదా సమర్పణకు సూచన. **5:3** *లేదా “సంగీతం వాయిస్తాను.” **5:5** *అక్ష., “ముఖం ఎదుట.” #లేదా “కంపించాయి” అయ్యుంటుంది.

7 ఇశ్రాయేలు గ్రామాల్లో ఎవ్వరూ లేరు;
దెబోరానైన[a] నేను బయల్దేరే వరకు,
నేను ఇశ్రాయేలులో ఒక తల్లిగా లేచే
వరకు ఎవ్వరూ లేరు.[b]
8 వాళ్లు కొత్త దేవుళ్లను ఎంచుకున్నారు;[c]
అప్పుడు ద్వారాల దగ్గర యుద్ధం
జరిగింది.[d]
40,000 మంది ఇశ్రాయేలీయుల మధ్య,
ఒక్క డాలు గానీ, ఈటె గానీ
కనిపించలేదు.
9 ప్రజలతో కలిసి స్వచ్ఛందంగా వెళ్లిన[e]
ఇశ్రాయేలు సైన్యాధికారుల[f] పక్షాన నేను
ఉన్నాను.
యెహోవాను స్తుతించండి!
10 లేత రంగు గాడిదల మీద ప్రయాణించే
వాళ్లారా,
నాణ్యమైన తివాచీల మీద కూర్చునే
వాళ్లారా,
దారిలో నడిచే వాళ్లారా,
ఆలోచించండి!
11 నీళ్లున్న చోట్లలో, పశువులకు నీళ్లు తోడే
వాళ్ల మాటలు వినబడుతున్నాయి;
అక్కడ వాళ్లు యెహోవా నీతికార్యాల్ని,
ఇశ్రాయేలు గ్రామాల్లోని ఆయన
ప్రజలు చేసిన నీతికార్యాల్ని చెప్పుకుం
టున్నారు,
అప్పుడు యెహోవా ప్రజలు ద్వారం
దగ్గరికి వెళ్లారు.
12 దెబోరా,[g] మేలుకో! మేలుకో!
మేలుకొని ఒక పాట పాడు![h]
బారాకూ, లే![i] అబీనోయము కుమా
రుడా, నీ బందీలను తీసుకెళ్లు!
13 అప్పుడు, మిగిలినవాళ్లు ప్రముఖుల
దగ్గరికి వచ్చారు;
బలవంతులకు వ్యతిరేకంగా యెహోవా
ప్రజలు నా దగ్గరికి వచ్చారు.
14 ఎఫ్రాయిము నుండి వచ్చినవాళ్లు
లోయలో ఉన్నారు;
వాళ్లు నీ వెంట వస్తున్నారు, బెన్యామీనూ,
వాళ్లు నీ ప్రజల మధ్య ఉన్నారు.
సైన్యాధికారులు మాకీరు[a] నుండి
వెళ్లారు,
సైనికుల్ని నియమించేవాళ్లు*
జెబూలూను నుండి వెళ్లారు.
15 ఇశ్శాఖారులోని అధిపతులు దెబోరాతో
కలిసి వెళ్లారు,
ఇశ్శాఖారు దెబోరాతో పాటు వెళ్లినట్టే,
బారాకూ[b] ఆమెతోపాటు వెళ్లాడు.
అతను లోయ మైదానంలోకి కాలినడకన
పంపించబడ్డాడు.[c]
రూబేను కుటుంబాల వాళ్లు మాత్రం
ఎటూ తేల్చుకోలేకపోయారు.
16 మందల కోసం కాపరులు వాయించే
పిల్లనగ్రోవి* స్వరం వింటూ[d]
మీరు ఎందుకు రెండు బరువుల మధ్య
కూర్చున్నారు?
ఎందుకంటే రూబేను కుటుంబాల వాళ్లు
ఎటూ తేల్చుకోలేకపోయారు.
17 గిలాదు యొర్దాను అవతలే
నిలిచిపోయాడు;[e]
దాను ఎందుకు ఓడల దగ్గరే
ఉండిపోయాడు?[f]
ఆషేరు సముద్రతీరం దగ్గర ఖాళీగా
కూర్చున్నాడు,
అతను తన ఓడరేవుల దగ్గరే
ఉండిపోయాడు.[g]
18 జెబూలూను వాళ్లు, అలాగే
నఫ్తాలి వాళ్లు,
కొండలమీద[h] తమ ప్రాణాలకు
తెగించారు.[i]
19 రాజులు వచ్చారు, యుద్ధం చేశారు;
అప్పుడు కనాను రాజులు తానాకులో,
మెగిద్దో నీళ్ల దగ్గర[j] యుద్ధం చేశారు.[k]
వాళ్లు వెండిని దోపుడుసొమ్ముగా అస్సలు
తీసుకెళ్లలేదు.[l]

**5వ అధ్యా.**
a న్యా 4:4
b న్యా 4:5
c ద్వితీ 32:16, 17; న్యా 2:12
d న్యా 4:1-3
e న్యా 4:10
f న్యా 4:6
g న్యా 4:4
h న్యా 5:1
i న్యా 4:6

**2వ వరుస**
a సం 32:39
b న్యా 4:6; హెబ్రీ 11:32
c న్యా 4:14
d సం 32:1
e యెహో 22:9
f యెహో 19:46, 48
g యెహో 19:24, 29
h న్యా 4:14
i న్యా 4:6, 10
j న్యా 1:27
k న్యా 4:13
l న్యా 4:16

5:14 *లేదా “లేఖికుని పరికరాల్ని ఉపయోగించే వాళ్లు” అయ్యుంటుంది. 5:16 *అంటే, ఫ్లూటు.

20 ఆకాశం నుండి నక్షత్రాలు యుద్ధం
చేశాయి;
అవి తమ కక్ష్యల నుండి సీసెరాకు వ్యతి
రేకంగా పోరాడాయి.
21 కీషోను వాగు వాళ్లను
కొట్టుకుపోయింది,[a]
కీషోను వాగు పురాతన వాగు.
నా ప్రాణమా,* నువ్వు శక్తిమంతుల్ని
అణగదొక్కావు.
22 అతని యుద్ధ గుర్రాలు భీకరంగా దౌడు
తీస్తుంటే,
గుర్రాల డెక్కలు నేలను అదరగొట్టాయి.[b]
23 యెహోవా దూత ఇలా అన్నాడు, 'మేరో
జును శపించు,
అవును, దాని నివాసుల్ని శపించు,
ఎందుకంటే వాళ్లు యెహోవాకు సహా
యంగా రాలేదు,
బలవంతులతో కలిసి యెహోవాకు సహా
యంగా రాలేదు.'
24 కేనీయుడైన హెబెరు[c] భార్య యాయేలు[d]
స్త్రీలందరిలో ఎక్కువగా ఆశీర్వదించబ
డినది;
డేరాల్లో నివసిస్తున్న స్త్రీలందరిలో ఆమె
ఎక్కువగా ఆశీర్వదించబడినది.
25 అతను నీళ్లు అడిగాడు; ఆమె అతనికి
పాలు తెచ్చి ఇచ్చింది.
అందమైన ఒక పెద్ద గిన్నెలో మీగడ
పాలు* ఇచ్చింది.[e]
26 ఆమె తన చేతితో డేరా మేకును,
కుడిచేతితో పనివాడి చెక్కసుత్తిని
అందుకుంది.
ఆమె సీసెరాను సుత్తితో కొట్టింది, అతని
తలను చితగ్గొట్టింది,
అతని కణతల్ని పగలగొట్టి, పొడిచింది.[f]
27 ఆమె పాదాల మధ్య అతను కుప్పకూ
లాడు, కదలకుండా పడి ఉన్నాడు;
ఆమె పాదాల మధ్య అతను కుప్పకూలి,
పడిపోయాడు;

5:21 *పదకోశం చూడండి. 5:25 *లేదా "మీగడ."

**5వ అధ్యా.**
a న్యా 4:7, 13
కీర్త 83:9
b కీర్త 20:7
సామె 21:31
c న్యా 4:11
d న్యా 4:17
e న్యా 4:19
f న్యా 4:21, 22

**2వ వరుస**
a న్యా 4:15, 16
b కీర్త 83:9
c న్యా 3:10, 11
న్యా 3:30

**6వ అధ్యా.**
d న్యా 2:19
e ద్వితీ 28:15, 48
న్యా 2:14
నెహె 9:28
f సం 33:55

కుప్పకూలిన చోటే అతను చని
పోయాడు.
28 కిటికీలో నుండి ఒక స్త్రీ బయటికి
చూసింది,
కిటికీ జాలీలో నుండి సీసెరా తల్లి
చూసింది,
'అతని రథం ఇంకా రావట్లేదేంటి?
అతని రథాల చప్పుడు ఇంకా వినిపిం
చడం లేదేంటి?'[a]
29 ఆమె దగ్గరున్న ప్రముఖ స్త్రీలలో
అత్యంత తెలివిగలవాళ్లు ఆమెకు జవా
బిస్తారు;
అవును, ఆమె కూడా తనలోతాను ఇలా
అనుకుంటుంది,
30 'వాళ్లు దోపుడుసొమ్మును పంచుకుం
టున్నారేమో,
ప్రతీ యోధుడికి ఒక అమ్మాయి, ఇద్దరు
అమ్మాయిలు;
సీసెరాకు రంగు వేసిన గుడ్డ, అవును,
రంగు వేసిన గుడ్డ;
దోచుకునేవాళ్ల మెడల కోసం బుట్టాపని*
చేసిన వస్త్రం, రంగు వేసిన గుడ్డ,
బుట్టాపని చేసిన రెండు వస్త్రాలు
దోపుడుసొమ్ముగా దొరికివుంటాయి.'
31 కాబట్టి, యెహోవా, నీ శత్రువులందరూ
నాశనమవ్వాలి,[b]
కానీ నిన్ను ప్రేమించేవాళ్లు సూర్యునిలా
ప్రకాశించాలి."
దేశం ఆ తర్వాత 40 సంవత్సరాల పాటు ప్రశాం
తంగా ఉంది.[c]

6 అయితే ఇశ్రాయేలీయులు యెహోవా
దృష్టిలో మళ్లీ చెడుగా ప్రవర్తించారు,[d]
కాబట్టి యెహోవా వాళ్లను ఏడు సంవత్స
రాలు మిద్యానీయుల చేతికి అప్పగించాడు.[e]
2 మిద్యానీయులు ఇశ్రాయేలీయుల్ని అణచివే
యడం మొదలుపెట్టారు.[f] వాళ్ల కారణంగా ఇశ్రా
యేలీయులు కొండ ప్రాంతాల్లో, గుహల్లో, చేరు
కోవడానికి కష్టంగా ఉండే చోట్లలో తమ

5:30 *అంటే, ఎంబ్రాయిడరీ.

కోసం రహస్య స్థలాల్ని* ఏర్పాటు చేసుకున్నారు.[a]
**3** ఇశ్రాయేలీయులు విత్తనాలు విత్తినప్పుడల్లా
మిద్యానీయులు, అమాలేకీయులు,[b] తూర్పు
ప్రజలు[c] వచ్చి దాడి చేసేవాళ్లు. **4** వాళ్లు ఇశ్రా
యేలీయులకు ఎదురుగా మకాం వేసి, గాజా
వరకు దేశంలోని పంటనంతా నాశనం చేసేవాళ్లు;
ఇశ్రాయేలీయులు తినడానికి ఏమీ విడిచిపెట్టే
వాళ్లు కాదు; గొర్రెను గానీ, ఎద్దును గానీ, గాడి
దను గానీ ఉండనిచ్చేవాళ్లు కాదు.[d] **5** వాళ్లు
తమ పశువులతో, తమ డేరాలతో మిడతలంత
విస్తారంగా వచ్చేవాళ్లు;[e] వాళ్లను, వాళ్ల ఒంటెల్ని
లెక్కపెట్టడం అసాధ్యం,[f] వాళ్లు దేశాన్ని నాశనం
చేయడానికి వచ్చేవాళ్లు. **6** అలా, మిద్యానీ
యుల వల్ల ఇశ్రాయేలీయులు చాలా పేదవాళ్లు
అయ్యారు; దాంతో ఇశ్రాయేలీయులు సహాయం
కోసం యెహోవాకు మొరపెట్టారు.[g]

**7** మిద్యానీయుల కారణంగా ఇశ్రాయేలీ
యులు సహాయం కోసం యెహోవాకు మొరపెట్టి
నప్పుడు,[h] **8** యెహోవా ఒక ప్రవక్తను ఇశ్రా
యేలీయుల దగ్గరికి పంపించాడు, అతను
వాళ్లతో ఇలా చెప్పాడు: "ఇశ్రాయేలు దేవుడైన
యెహోవా ఇలా అంటున్నాడు, 'నేను మిమ్మల్ని
దాస్య గృహమైన ఐగుప్తు నుండి బయటికి తీసు
కొచ్చాను.[i] **9** నేను మిమ్మల్ని ఐగుప్తు చేతిలో
నుండి, మిమ్మల్ని అణచివేసిన వాళ్లందరి
చేతుల్లో నుండి రక్షించాను, మీ శత్రువుల్ని మీ
ఎదుట నుండి వెళ్లగొట్టి వాళ్ల దేశాన్ని మీకు
ఇచ్చాను.[j] **10** నేను మీతో, "నేను మీ దేవు
డైన యెహోవాను.[k] మీరు ఏ దేశంలో నివ
సిస్తున్నారో ఆ అమోరీయుల దేవుళ్లను మీరు
పూజించకూడదు"*[l] అని చెప్పాను. కానీ మీరు నా
మాట వినలేదు.' "[m]

**11** తర్వాత యెహోవా దూత వచ్చి[n] ఒఫ్రాలో
ఉన్న ఒక పెద్ద చెట్టు కింద కూర్చున్నాడు, ఆ
చెట్టు అబీయెజ్రీయుడైన[o] యోవాషుకు చెంది
నది. అతని కుమారుడైన గిద్యోను[p] మిద్యానీ
యులకు కనిపించకుండా చాటుగా ద్రాక్షతొట్టిలో
గోధుమల్ని నూరుస్తున్నాడు. **12** యెహోవా
దూత అతనికి కనిపించి, "బలమైన యోధుడా,
యెహోవా నీకు తోడుగా ఉన్నాడు"[a] అని
అన్నాడు. **13** అందుకు గిద్యోను ఆ దూతతో
ఇలా అన్నాడు: "క్షమించు నా ప్రభూ, యెహోవా
మాకు తోడుగా ఉంటే ఇవన్నీ మాకు
ఎందుకు జరిగాయి?[b] మా తండ్రులు, 'యెహోవా
మమ్మల్ని ఐగుప్తులో నుండి బయటికి తీసు
కొచ్చాడు'[c] అంటూ మాతో చెప్పిన[d] ఆయన
అద్భుతమైన పనులన్నీ ఏమైపోయాయి? ఇప్పుడు
యెహోవా మమ్మల్ని విడిచిపెట్టేశాడు,[e] ఆయన
మమ్మల్ని మిద్యానీయుల చేతికి అప్పగించాడు."
**14** అప్పుడు యెహోవా అతని వైపు తిరిగి ఇలా
చెప్పాడు: "వెళ్లు, నీకున్న బలంతో నువ్వు ఇశ్రాయే
లీయుల్ని మిద్యానీయుల చేతి నుండి రక్షిస్తావు.[f]
నిన్ను పంపిస్తున్నది నేనే కదా?" **15** అందుకు
గిద్యోను, "క్షమించు యెహోవా, నేను ఇశ్రాయే
లీయుల్ని ఎలా రక్షించగలను? ఇదిగో! నా
కుటుంబం* మనష్షే గోత్రంలో అన్నిటికన్నా తక్కు
వది, నేను నా తండ్రి ఇంటి వాళ్లందరిలో ఏమాత్రం
ప్రాముఖ్యత లేనివాణ్ణి" అన్నాడు. **16** అయితే
యెహోవా అతనితో, "నేను నీకు తోడుగా
ఉంటాను[g] కాబట్టి నువ్వు ఒక్క మనిషిని చంపి
నట్టు మిద్యానీయుల్ని చంపుతావు" అన్నాడు.

**17** అప్పుడు గిద్యోను ఆయనతో ఇలా
అన్నాడు: "నేను ఒకవేళ నీ దృష్టిలో అనుగ్రహం
పొందివుంటే, నాతో మాట్లాడుతుంది నువ్వే అని
గుర్తుపట్టేలా ఒక సూచన ఇవ్వు. **18** నేను
తిరిగొచ్చి, నా కానుకను నీ ముందు పెట్టేవరకు
దయచేసి ఇక్కడి నుండి వెళ్లిపోవద్దు."[h] అందుకు
ఆయన, "నువ్వు తిరిగొచ్చేవరకు నేను ఇక్కడే
ఉంటాను" అన్నాడు. **19** అప్పుడు గిద్యోను
లోపలికి వెళ్లి ఒక మేకపిల్లను సిద్ధం చేసి, ఒక
ఈఫా* పిండితో పులవని రొట్టెలు చేశాడు.[i]
అతను ఆ మాంసాన్ని ఒక గంపలో పెట్టి,
పులుసును ఒక వంటపాత్రలో పోసి, వాటిని
ఆయన దగ్గరికి తీసుకొచ్చి ఆ పెద్ద చెట్టు కింద
వడ్డించాడు.

**20** అప్పుడు సత్యదేవుని దూత అతనితో,
"మాంసాన్ని, పులవని రొట్టెల్ని తీసుకుని

6:2 *లేదా "నేలమాళిగల్ని" అయ్యుంటుంది. 6:10 *అక్ష., "భయపడకూడదు."

6:15 *లేదా "వంశం." 6:19 *దాదాపు 22 లీటర్లు (13 కిలోలు). అనుబంధం B14 చూడండి.

**6వ అధ్యా.**
a 1స 13:5, 6
b న్యా 3:13
c న్యా 8:10
d ద్వితీ 28:15, 33; ద్వితీ 28:31, 48
e న్యా 8:10
f న్యా 7:12
g ద్వితీ 4:30
h న్యా 2:18; కీర్త 107:19
i నిర్గ 20:2; లేవీ 26:13; న్యా 2:1
j యెహో 10:42; నెహె 9:24
k ద్వితీ 6:4
l యెహో 24:15
m ద్వితీ 28:15; న్యా 2:2; యిర్మీ 3:13
n న్యా 2:1
o యెహో 17:2; న్యా 6:24; న్యా 8:32
p ఆది 49:22, 24; హెబ్రీ 11:32

**2వ వరుస**
a న్యా 2:18
b న్యా 6:2
c నిర్గ 13:14
d ద్వితీ 4:9; కీర్త 44:1
e ద్వితీ 31:17; 2ది 15:2
f న్యా 8:22; హెబ్రీ 11:32
g ద్వితీ 20:3, 4; న్యా 2:18
h ఆది 18:3, 5; న్యా 13:15
i ఆది 18:6, 7; ఆది 19:1, 3

అక్కడున్న పెద్ద రాయి మీద పెట్టు, వాటి
మీద పులుసు పోయి” అన్నాడు. అతను అలాగే
చేశాడు. **21** యెహోవా దూత తన చేతిలో
ఉన్న కర్రను చాపి ఆ మాంసాన్ని, పులవని
రొట్టెల్ని తాకాడు; దాంతో ఆ రాయిలో నుండి
అగ్ని వచ్చి మాంసాన్ని, పులవని రొట్టెల్ని
దహించి వేసింది.[a] అప్పుడు యెహోవా దూత
అదృశ్యమయ్యాడు. **22** అప్పుడు, ఆయన
యెహోవా దూత[b] అని గిద్యోనుకు అర్థమైంది.

గిద్యోను వెంటనే, “అయ్యో, సర్వోన్నత
ప్రభువా యెహోవా, నేను యెహోవా దూతను
కళ్లారా చూశాను!”[c] అన్నాడు. **23** కానీ
యెహోవా అతనితో, “నీకు శాంతి కలగాలి.
భయపడకు;[d] నువ్వు చనిపోవు” అన్నాడు.
**24** అప్పుడు గిద్యోను అక్కడ యెహోవా కోసం
ఒక బలిపీఠం కట్టాడు, దాన్ని ఈ రోజు వరకు
యెహోవా-షాలోము* అని పిలుస్తున్నారు.[e] అది
ఇప్పటికీ అబీయెజ్రీయులకు చెందిన ఒఫ్రా
లోనే ఉంది.

**25** ఆ రాత్రి యెహోవా గిద్యోనుకు ఇలా
చెప్పాడు: “నీ తండ్రికి చెందిన కోడెదూడను,
అంటే ఏడేళ్ల వయసున్న రెండో కోడెదూడను
తీసుకో; నీ తండ్రికి చెందిన బయలు బలిపీఠాన్ని
పడగొట్టి, దాని పక్కనున్న పూజా కర్రను* నరి
కేయి.[f] **26** ఈ ఎత్తైన స్థలంలో రాళ్లను
వరుసగా పేర్చి, నీ దేవుడైన యెహోవాకు ఒక
బలిపీఠం కట్టు. తర్వాత రెండో కోడెదూడను తీసు
కుని, నువ్వు నరికిన పూజా కర్ర* చెక్కల మీద
దాన్ని దహనబలిగా అర్పించు.” **27** కాబట్టి
గిద్యోను తన సేవకుల్లో పదిమందిని తీసుకుని
యెహోవా చెప్పినట్టే చేశాడు. అయితే అతను
తన తండ్రి ఇంటివాళ్లకు, నగరంలోని ప్రజలకు
చాలా భయపడి పగలు కాకుండా రాత్రిపూట ఆ
పనిని చేశాడు.

**28** మర్నాడు ఉదయాన్నే ఆ నగర ప్రజలు
లేచినప్పుడు, బయలు బలిపీఠం పడగొట్ట
బడి ఉండడం, దాని పక్కనున్న పూజా కర్ర*
నరకబడి ఉండడం, కొత్తగా కట్టిన బలిపీఠం
మీద రెండో కోడెదూడ అర్పించబడి ఉండడం
చూశారు. **29** వాళ్లు ఒకరితో ఒకరు, “ఇది
ఎవరు చేశారు?” అని మాట్లాడుకున్నారు. విచా
రణ చేసిన తర్వాత వాళ్లు, “ఇది యోవాషు కుమా
రుడైన గిద్యోను పని” అన్నారు. **30** కాబట్టి
నగర ప్రజలు యోవాషుతో, “నీ కుమారుణ్ణి
బయటికి తీసుకురా, అతను చావాలి; ఎందు
కంటే అతను బయలు బలిపీఠాన్ని పడగొట్టాడు,
దాని పక్కనున్న పూజా కర్రను* నరికేశాడు”
అన్నారు. **31** అప్పుడు యోవాషు[a] తనతో
గొడవపడడానికి వచ్చిన వాళ్లందరితో, “మీరు
బయలు తరఫున వాదించాల్సిన అవసరం
ఉందా? మీరు బయలును రక్షించాలా? అతని తర
ఫున ఎవరైనా మాట్లాడితే వాళ్లు ఈ ఉదయం
చంపబడాలి.[b] బయలు బలిపీఠాన్ని ఎవరో పడ
గొట్టారు కాబట్టి బయలే గనుక దేవుడైతే
అతని తరఫున అతన్నే వాదించుకోనివ్వండి”[c]
అన్నాడు. **32** అతను, “బయలు బలిపీఠాన్ని
ఎవరో పడగొట్టారు కాబట్టి అతని తరఫున
అతన్నే వాదించుకోనివ్వండి” అని అంటూ ఆ
రోజు గిద్యోనుకు యెరుబ్బయలు* అని పేరు
పెట్టాడు.

**33** తర్వాత మిద్యానీయులందరూ,[d] అమాలే
కీయులందరూ,[e] తూర్పు ప్రజలందరూ ఏకమై,[f]
నదిని దాటి యెజ్రెయేలు లోయలోకి వచ్చి
అక్కడ దిగారు. **34** అప్పుడు యెహోవా
పవిత్రశక్తి గిద్యోను మీదికి వచ్చింది;*[g]
అతను బూర# ఊదాడు,[h] అబీయెజ్రీయులు[i]
అతనికి మద్దతుగా అతని దగ్గరికి వచ్చారు.
**35** అతను మనష్షే ప్రాంతమంతటికీ సందేశ
కుల్ని పంపించాడు, దాంతో వాళ్లు కూడా
మద్దతుగా వచ్చారు. అతను ఆషేరు, జెబూ
లూను, నఫ్తాలి ప్రాంతాలకు కూడా సందేశ
కుల్ని పంపించాడు, వాళ్లు అతన్ని కలవడానికి
వచ్చారు.

**36** అప్పుడు గిద్యోను సత్యదేవునితో ఇలా
అన్నాడు: “నువ్వు వాగ్దానం చేసినట్టు, నా
ద్వారా ఇశ్రాయేలీయుల్ని రక్షిస్తున్నట్లయితే,[j]
**37** నేను ఇక్కడ కళ్లంలో* గొర్రెబొచ్చును ఉంచు
తున్నాను, ఆ గొర్రెబొచ్చు మీద మాత్రమే మంచు

**6వ అధ్యా.**
a లేవీ 9:24; న్యా 13:19, 20; 1రా 18:38; 1ది 21:26; 2ది 7:1
b న్యా 13:8, 9; హెబ్రీ 13:2
c ఆది 16:7, 13; ఆది 32:24, 30; న్యా 13:21, 22; లూకా 1:11, 12
d దాని 10:19
e ఆది 22:14; నిర్గ 17:15
f నిర్గ 23:24; ద్వితీ 12:3

**2వ వరుస**
a న్యా 6:11
b ద్వితీ 13:5; ద్వితీ 17:2-5
c 1రా 18:26, 27; కీర్త 115:5; యిర్మీ 10:5
d సం 25:17, 18; న్యా 6:2
e నిర్గ 17:16; సం 24:20; ద్వితీ 25:19
f న్యా 6:3; న్యా 7:12
g న్యా 3:9, 10; న్యా 11:29; న్యా 13:24, 25; న్యా 14:6; న్యా 15:14; జెక 4:6
h న్యా 3:26, 27
i యెహో 17:2
j న్యా 6:14

**6:24** *“యెహోవాయే శాంతి” అని అర్థం. **6:25, 26, 28, 30, 37** *పదకోశం చూడండి.

**6:32** *“బయలునే వాదించుకోనివ్వండి” అని అర్థం. **6:34** *అక్ష., “కమ్ముకుంది.” #అక్ష., “కొమ్ము.”

పడి దాని చుట్టూ ఉన్న నేలంతా పొడిగా ఉంటే,
నువ్వు వాగ్దానం చేసినట్టు నా ద్వారా ఇశ్రాయేలీ
యుల్ని రక్షిస్తావని అప్పుడు నాకు తెలుస్తుంది.”
**38** సరిగ్గా అలాగే జరిగింది. అతను మర్నాడు
ఉదయాన్నే లేచి, ఆ గొర్రెబొచ్చును పిండాడు;
ఆ గొర్రెబొచ్చు నుండి ఒక పెద్ద గిన్నె నిండా
నీళ్లు వచ్చాయి. **39** అయితే గిద్యోను సత్యదే
వునితో ఇలా అన్నాడు: “నీ కోపం నా మీద రగు
లుకోనివ్వకు, ఇంకొక్కసారే నిన్ను అడగనివ్వు.
దయచేసి గొర్రెబొచ్చుతో నన్ను ఇంకొక్కసారి
పరీక్షించనివ్వు. దయచేసి, గొర్రెబొచ్చు మాత్రమే
పొడిగా ఉండి, నేలమీదంతా మంచు ఉండేలా
చేయి.” **40** ఆ రాత్రి దేవుడు సరిగ్గా అలాగే
చేశాడు; గొర్రెబొచ్చు మాత్రమే పొడిగా ఉండి,
నేలమీదంతా మంచు ఉంది.

**7** అప్పుడు యెరుబ్బయలు, అంటే గిద్యోను[a]
అలాగే అతనితోపాటు ఉన్న ప్రజలందరూ
ఉదయాన్నే లేచి హరోదు ఊట దగ్గర మకాం
వేశారు; వాళ్లకు ఉత్తరం వైపున ఉన్న లోయ
మైదానంలోని మోరే కొండ దగ్గర మిద్యాను
దండు దిగింది. **2** అప్పుడు యెహోవా గిద్యో
నుతో ఇలా అన్నాడు: “నీతోపాటు మరీ ఎక్కువ
మంది ఉన్నారు, నేను మిద్యానీయుల్ని వాళ్ల
చేతికి అప్పగించను.[b] లేదంటే ఇశ్రాయేలీయులు
తమ గురించి గొప్పలు చెప్పుకుంటూ, ‘మేము
మా సొంత శక్తితో* జయించాం’ అని నాతో
అంటారేమో.[c] **3** కాబట్టి, ‘ఎవరైతే భయపడు
తున్నారో, వణుకుతున్నారో వాళ్లు ఇంటికి వెళ్లిపో
వచ్చు’ అని దయచేసి ప్రజల ముందు ప్రక
టించు.”[d] దాంతో గిద్యోను ఆ మాటలు
చెప్పి వాళ్లను పరీక్షించాడు. అప్పుడు 22,000
మంది ఇంటికి వెళ్లిపోయారు; 10,000 మంది
మిగిలారు.

**4** అయినా యెహోవా గిద్యోనుతో ఇలా
అన్నాడు: “ఇప్పటికీ ఎక్కువమందే ఉన్నారు.
నేను వాళ్లను పరీక్షించేలా వాళ్లను నీళ్ల దగ్గ
రికి తీసుకెళ్లు. ‘ఇతను నీతోపాటు వస్తాడు’
అని నేను ఎవరి గురించి చెప్తానో అతను నీతో
పాటు వస్తాడు; ‘ఇతను నీతోపాటు రాడు’ అని
నేను ఎవరి గురించి చెప్తానో అతను నీతోపాటు
రాడు.” **5** కాబట్టి గిద్యోను ప్రజల్ని నీళ్ల దగ్గ
రికి తీసుకెళ్లాడు.

అప్పుడు యెహోవా గిద్యోనుతో, “మోకాళ్ల
మీద వంగి నీళ్లు తాగే వాళ్ల నుండి, చేతుల్లోకి
నీళ్లు తీసుకుని నాలుకతో గతికే* ప్రతీ ఒక్కర్ని
వేరు చేయి” అని చెప్పాడు. **6** చేతులతో నీళ్లు
తీసుకుని గతికిన వాళ్లు 300 మంది. మిగతా
వాళ్లు మోకాళ్ల మీద వంగి నీళ్లు తాగారు.

**7** అప్పుడు యెహోవా గిద్యోనుతో, “చేతులతో
నీళ్లు గతికిన ఈ 300 మందితో నేను మిమ్మల్ని
రక్షిస్తాను, నేను మిద్యానీయుల్ని నీ చేతికి అప్పగి
స్తాను.[a] మిగతా వాళ్లందర్నీ ఇళ్లకు పంపించేయి”
అని చెప్పాడు. **8** కాబట్టి వాళ్లు మిగతావాళ్ల
దగ్గరున్న ఆహారాన్ని, బూరల్ని* తీసుకున్నాక,
గిద్యోను వాళ్లను ఇళ్లకు పంపించేశాడు; అతను
300 మందిని మాత్రమే తనతో ఉండనిచ్చాడు.
అతనికి దిగువనున్న లోయ మైదానంలో
మిద్యాను దండు ఉంది.[b]

**9** ఆ రాత్రి యెహోవా గిద్యోనుకు ఇలా
చెప్పాడు: “లే, దండు మీద దాడి చేయి, నేను
దాన్ని నీ చేతికి అప్పగించాను.[c] **10** ఒకవేళ
దాడిచేయడానికి నీకు భయం అనిపిస్తే, నీ సేవకు
డైన పూరాతో కలిసి కింద ఉన్న దండు దగ్గరికి
వెళ్లు. **11** వాళ్లు ఏం మాట్లాడుకుంటున్నారో
విను, అప్పుడు నీకు దండు మీద దాడిచేయడానికి
ధైర్యం వస్తుంది.”* దాంతో గిద్యోను తన సేవకు
డైన పూరాతో కలిసి కింద ఉన్న ఆ దండు దగ్గరికి
వెళ్లాడు.

**12** మిద్యానీయులు, అమాలేకీయులు,
తూర్పు ప్రజలందరూ[d] మిడతల దండులా ఆ
లోయ మైదానాన్ని కప్పేశారు; వాళ్ల ఒంటెలు
సముద్రతీరంలోని ఇసుక రేణువుల్లా లెక్క
లేనన్ని ఉన్నాయి.[e] **13** గిద్యోను వెళ్లినప్పుడు,
ఒకతను తోటి వ్యక్తికి ఒక కల గురించి
చెప్తున్నాడు; అతను ఇలా అన్నాడు: “నాకు ఒక
కల వచ్చింది. దానిలో ఒక గుండ్రటి బార్లీ రొట్టె
మిద్యాను దండులోకి దొర్లుకుంటూ వచ్చింది.
అది ఒక డేరా దగ్గరికి వచ్చి దాన్ని చాలా గట్టిగా

---

7:2 *అక్ష., “చేతితో.”

7:5 *లేదా “కుక్కలా తాగే.” 7:8 *అక్ష., “కొమ్ముల్ని.” 7:11 *అక్ష., “నీ చేతులు బలపడతాయి.”

---

**7వ అధ్యా.**
a న్యా 6:11, 32
b 1స 14:6; 2ది 14:11
c 1స 17:47
d ద్వితీ 20:8

**2వ వరుస**
a న్యా 7:2
b న్యా 6:33
c న్యా 3:9, 10; న్యా 4:14
d న్యా 6:33
e న్యా 6:3, 5

ఢీ కొట్టడంతో ఆ డేరా పడిపోయింది.[a] అవును,
అది డేరాను తలకిందులు చేసింది; ఆ డేరా
పూర్తిగా పడిపోయింది.” 14 అప్పుడు ఆ
తోటివ్యక్తి అతనితో, “అది ఖచ్చితంగా ఇశ్రా
యేలీయుడూ యోవాషు కుమారుడూ అయిన
గిద్యోను కత్తే అయ్యుంటుంది.[b] దేవుడు మిద్యా
నును, దండు మొత్తాన్ని అతని చేతికి అప్పగిం
చాడు”[c] అన్నాడు.

15 అతను చెప్పిన కలను, దాని అర్థాన్ని విన్న
వెంటనే[d] గిద్యోను దేవునికి సాష్టాంగ నమస్కారం
చేశాడు. తర్వాత అతను ఇశ్రాయేలు దండు దగ్గ
రికి తిరిగొచ్చి, “లేవండి, యెహోవా మిద్యాను
దండును మీ చేతికి అప్పగించాడు” అన్నాడు.
16 అప్పుడు గిద్యోను 300 మందిని మూడు
గుంపులుగా విభజించి, వాళ్లందరికీ బూరల్ని,[e]
లోపల దివిటీలు ఉన్న పెద్ద కుండల్ని ఇచ్చాడు.
17 అతను వాళ్లకు ఇలా చెప్పాడు: “నన్ను గమ
నించండి, సరిగ్గా నేను చేసినట్టే చేయండి. నేను
దండు పొలిమేరకు వెళ్లినప్పుడు, నేను చేసినట్టే
మీరు చేయాలి. 18 నేనూ నాతోపాటు ఉన్న
వాళ్లందరూ బూర ఊదినప్పుడు మీరు కూడా
దండు చుట్టూరా బూరలు ఊది, ‘యెహోవా
ఖడ్గం! గిద్యోను ఖడ్గం!’ అని అరవాలి.”

19 రెండో జాము* మొదలై కాపలాదారులు
మారగానే గిద్యోను, అతనితోపాటు ఉన్న 100
మంది దండు పొలిమేరకు చేరుకున్నారు. వాళ్లు
బూరలు ఊది,[f] తమ చేతుల్లో ఉన్నపెద్ద కుండల్ని
పగలగొట్టారు.[g] 20 కాబట్టి మూడు గుంపుల
వాళ్లు బూరలు ఊది, పెద్ద కుండల్ని పగల
గొట్టారు. వాళ్లు తమ ఎడమచేతితో దివిటీలు
పట్టుకుని కుడిచేతితో బూరలు ఊది, “యెహోవా
ఖడ్గం! గిద్యోను ఖడ్గం!” అని అరవడం
మొదలుపెట్టారు. 21 ఈలోగా ప్రతీ ఒక్కరు
దండు చుట్టూ తమతమ స్థానాల్లో నిలబడ్డారు,
అప్పుడు శత్రు సైనికులందరూ కేకలు వేస్తూ
పారిపోయారు.[h] 22 ఆ 300 మంది ఇంకా
బూరలు ఊదుతూ ఉండగా, ఆ దండులోని
వాళ్లందరూ ఒకరినొకరు కత్తితో చంపుకునేలా
యెహోవా చేశాడు;[i] దాంతో సైన్యం సెరేరా
వైపుగా బేత్షిత్తా వరకు, తబ్బాతు దగ్గరున్న
ఆబేల్-మెహోలా[a] పొలిమేరల వరకు పారి
పోయింది.

23 అప్పుడు నఫ్తాలి, ఆషేరు గోత్రాల నుండి,
మొత్తం మనష్షే గోత్రం నుండి ఇశ్రాయేలీయులు
పిలవబడ్డారు;[b] వాళ్లు మిద్యానీయుల్ని తరి
మారు. 24 గిద్యోను ఎఫ్రాయిమువాళ్లు నివ
సిస్తున్న పర్వత ప్రాంతమంతటికీ సందేశకుల్ని
పంపించి ఇలా చెప్పాడు: “మీరు వెళ్లి మిద్యానీ
యుల మీద దాడి చేయండి. వాళ్ల కన్నా
ముందు యొర్దాను రేవుల్ని, బేత్బారా వరకున్న
దాని వాగుల్ని ఆక్రమించండి.” కాబట్టి ఎఫ్రా
యిము వాళ్లందరూ కలిసి, యొర్దాను రేవుల్ని,
బేత్బారా వరకున్న దాని వాగుల్ని ఆక్రమించారు.
25 అంతేకాదు వాళ్లు ఓరేబు, జెయేబు అనే
ఇద్దరు మిద్యాను అధిపతుల్ని పట్టుకున్నారు;
వాళ్లు ఓరేబును ఓరేబు బండమీద[c] చంపారు,
జెయేబును జెయేబు ద్రాక్షతొట్టి దగ్గర చంపారు.
వాళ్లు మిద్యానీయుల్ని తరుముతూ వెళ్లారు;[d]
వాళ్లు ఓరేబు, జెయేబు తలల్ని యొర్దాను
ప్రాంతంలో గిద్యోను దగ్గరికి తీసుకొచ్చారు.

8 అప్పుడు ఎఫ్రాయిమువాళ్లు గిద్యోనుతో,
“నువ్వు మాకు ఇలా ఎందుకు చేశావు?
నువ్వు మిద్యానీయుల మీద యుద్ధం చేయడానికి
వెళ్లినప్పుడు మమ్మల్ని ఎందుకు పిలవలేదు?”[e]
అన్నారు. వాళ్లు అతనితో బాగా గొడవపడ్డారు.[f]
2 కానీ అతను వాళ్లతో ఇలా అన్నాడు: “మీతో
పోలిస్తే నేను చేసింది ఎంత? ఎఫ్రాయిము పరిగె[g]
అబీయెజరు ద్రాక్ష కోత[h] కన్నా ఎక్కువ కాదా?
3 దేవుడు మిద్యాను అధిపతులైన ఓరేబును,
జెయేబును మీ చేతికే కదా అప్పగించాడు;[i] మీతో
పోలిస్తే నేను చేసింది ఎంత?” అతను ఈ మాట
అన్నప్పుడు వాళ్లు శాంతించారు.

4 తర్వాత గిద్యోను యొర్దాను దగ్గరికి వచ్చి
నది దాటాడు. అతను, అతనితో ఉన్న 300
మంది అలసిపోయారు, అయినా వాళ్లు శత్రు
వుల్ని తరుముతూనే ఉన్నారు. 5 అప్పుడు
అతను సుక్కోతువాళ్లతో, “దయచేసి నా వెంట
ఉన్నవాళ్లకు రొట్టెలు ఇవ్వండి, వాళ్లు అలసిపో
యారు; నేను మిద్యాను రాజులైన జెబహును,
సల్మున్నాను తరుముతున్నాను” అన్నాడు.

7వ అధ్యా.
a న్యా 6:16
b న్యా 6:14
c న్యా 7:7
d న్యా 7:11
e న్యా 7:8
f న్యా 7:8
g న్యా 7:16
h నిర్గ 14:25; 2రా 7:6, 7
i 2ది 20:23

2వ వరుస
a 1రా 19:16
b న్యా 6:35
c కీర్త 83:11; యెష 10:26
d న్యా 8:4

8వ అధ్యా.
e న్యా 7:2
f న్యా 12:1; 2ది 25:10
g న్యా 7:24
h న్యా 6:11, 34
i న్యా 7:24, 25

7:19 *అంటే, దాదాపు రాత్రి 10 గంటల నుండి దాదాపు రాత్రి 2 గంటల వరకు.

**6** కానీ సుక్కోతు అధిపతులు, “మేము నీ సైన్యా
నికి రొట్టెలు ఇవ్వడానికి నువ్వు ఇప్పటికే జెబ
హును, సల్మున్నానును పట్టుకున్నావా?” అన్నారు.
**7** అప్పుడు గిద్యోను, “మీరు ఈ మాట అన్నారు
కాబట్టి జెబహును, సల్మున్నానును యెహోవా నా
చేతికి అప్పగించినప్పుడు నేను ఎడారిలోని
ముళ్ల చెట్లతో మీ ఒళ్లు చీరేస్తాను”[a] అన్నాడు.
**8** అతను అక్కడి నుండి పెనూయేలుకు వెళ్లి,
అక్కడి వాళ్లనూ అలాగే అడిగాడు, కానీ పెనూ
యేలు ప్రజలు సుక్కోతు ప్రజలు ఇచ్చిన జవాబే
ఇచ్చారు. **9** కాబట్టి అతను పెనూయేలు ప్రజ
లతో కూడా, “నేను క్షేమంగా తిరిగొచ్చినప్పుడు
ఈ* గోపురాన్ని పడగొడతాను” అన్నాడు.[b]

**10** జెబహు, సల్మున్నా దాదాపు 15,000
మంది సైనికులతో కర్కోరులో ఉన్నారు. కత్తులు
ధరించిన 1,20,000 మంది చనిపోయారు కాబట్టి
తూర్పు ప్రజల మొత్తం సైన్యంలో[c] అంతమందే
మిగిలారు. **11** గిద్యోను నోబహుకు, యొగ్బె
హకు[d] తూర్పున డేరాల్లో నివసించేవాళ్ల దారిలో
వెళ్తూ, అప్రమత్తంగా లేని శత్రువుల దండు మీద
దాడి చేశాడు. **12** జెబహు, సల్మున్నా పారి
పోయినప్పుడు, గిద్యోను ఆ ఇద్దరు మిద్యాను
రాజుల్ని తరిమి పట్టుకుని, శత్రువుల దండు
మొత్తాన్ని భయాందోళనలకు గురిచేశాడు.

**13** తర్వాత యోవాషు కుమారుడైన గిద్యోను
యుద్ధం నుండి తిరిగొచ్చాడు, అతను హెరె
సుకు ఎక్కే దారి గుండా వచ్చాడు. **14** వచ్చే
దారిలో అతను ఒక సుక్కోతు యువకుణ్ణి పట్టు
కుని ప్రశ్నించాడు. ఆ యువకుడు 77 మంది
సుక్కోతు అధిపతుల, పెద్దల పేర్లను రాసి గిద్యో
నుకు ఇచ్చాడు. **15** అప్పుడు గిద్యోను సుక్కో
తువాళ్ల దగ్గరికి వెళ్లి ఇలా అన్నాడు: “‘మేము
అలసిపోయిన మనుషులకు రొట్టెలు ఇవ్వడానికి
నువ్వు ఇప్పటికే జెబహును, సల్మున్నానును పట్టు
కున్నావా?’ అంటూ మీరు ఎవరి గురించి నన్ను
హేళన చేశారో ఆ జెబహు, సల్మున్నా ఇక్కడ
ఉన్నారు.”[e] **16** తర్వాత అతను ఆ నగర
పెద్దల్ని పట్టుకుని, ఎడారిలోని ముళ్ల
చెట్లతో సుక్కోతువాళ్లకు* గుణపాఠం నేర్పాడు.[f]

**8:9** *లేదా “మీ.” **8:16** *లేదా “సుక్కోతు పెద్ద
లకు.”

**17** అంతేకాదు అతను పెనూయేలు గోపురాన్ని
పడగొట్టి,[a] ఆ నగర ప్రజల్ని చంపాడు.

**18** అతను జెబహును, సల్మున్నాను, “మీరు
తాబోరులో చంపింది ఎలాంటివాళ్లను?” అని
అడిగాడు. దానికి వాళ్లు, “వాళ్లు నీలాగే
ఉన్నారు, ప్రతీ ఒక్కరు రాకుమారుల్లా ఉన్నారు”
అని చెప్పారు. **19** అప్పుడు గిద్యోను, “వాళ్లు
నా సహోదరులు, మా అమ్మకు పుట్టినవాళ్లు.
యెహోవా జీవం తోడు, మీరు ఒకవేళ వాళ్లను
బ్రతకనిచ్చివుంటే నేను మిమ్మల్ని చంపాల్సిన
అవసరం ఉండేది కాదు” అన్నాడు. **20** అతను
తన పెద్ద కుమారుడు యెతెరుతో, “లేచి
వాళ్లను చంపు” అన్నాడు. కానీ ఆ యువకుడు
తన కత్తి ఎత్తలేదు; అతను ఇంకా యువకుడే
కాబట్టి భయపడ్డాడు. **21** అప్పుడు జెబహు,
సల్మున్నా గిద్యోనుతో, “నీకు అంత సత్తా ఉంటే*
నువ్వే లేచి మమ్మల్ని చంపు” అన్నారు. దాంతో
గిద్యోను లేచి జెబహును, సల్మున్నాను చంపి,[b]
వాళ్ల ఒంటెల మెడలకు ఉన్న చంద్రవంకల్ని తీసు
కున్నాడు.

**22** తర్వాత ఇశ్రాయేలీయులు గిద్యోనుతో,
“నువ్వు మిద్యానీయుల చేతిలో నుండి మమ్మల్ని
రక్షించావు[c] కాబట్టి నువ్వూ, నీ కుమారులూ, నీ
మనవళ్లూ మమ్మల్ని పరిపాలించండి” అన్నారు.
**23** కానీ గిద్యోను వాళ్లతో, “నేను మిమ్మల్ని పరి
పాలించను, నా కుమారుడు కూడా మిమ్మల్ని
పరిపాలించడు. యెహోవాయే మిమ్మల్ని పరిపా
లిస్తాడు”[d] అని అన్నాడు. **24** గిద్యోను ఇంకా
ఇలా అన్నాడు: “నేను మిమ్మల్ని ఒకటి అడు
గుతాను, మీలో ప్రతీ ఒక్కరు తాము దోచు
కున్న సొమ్ములో నుండి నాకు ఒక ముక్కు
పోగు ఇవ్వండి.” (ఓడిపోయినవాళ్లు ఇష్మాయే
లీయులు[e] కాబట్టి వాళ్ల ముక్కులకు బంగారు
పోగులు ఉండేవి.) **25** వాళ్లు, “మేము తప్ప
కుండా ఇస్తాం” అన్నారు. అప్పుడు వాళ్లు ఒక
గుడ్డను పరిచి, ప్రతీ ఒక్కరు తాము దోచు
కున్న సొమ్ములో నుండి ఒక ముక్కు పోగును
దానిమీద వేశారు. **26** చంద్రవంకలు, లోలా

**8:21** *లేదా “ఒక మనిషి బలాన్ని బట్టే అతనేంటో
తెలుస్తుంది కాబట్టి.”

**8వ అధ్యా.**
a న్యా 8:16
b న్యా 8:17
c న్యా 7:12
d సం 32:34, 35
e న్యా 8:5, 6
f న్యా 8:7

**2వ వరుస**
a న్యా 8:8, 9
b కీర్త 83:11
c న్యా 6:14
d నిర్గ 15:18; 1స 10:19; యెష 33:22; యెష 43:15
e ఆది 16:11; ఆది 25:13; ఆది 28:9; ఆది 37:28

కులు, మిద్యాను రాజులు ధరించిన ఊదా
రంగు ఉన్ని వస్త్రాలు, ఒంటెలకు ఉన్న కంఠా
భరణాలే[a] కాకుండా గిద్యోను అడిగిన బంగారు
ముక్కు పోగుల బరువు మొత్తం 1,700 షెకెల్ల*
బంగారం.

**27** గిద్యోను ఆ బంగారంతో ఒక ఏఫోదును
తయారుచేసి,[b] దాన్ని తన నగరమైన ఒఫ్రాలో[c]
ప్రదర్శించాడు. అక్కడ ఇశ్రాయేలీయులందరూ
దాన్ని పూజించారు;*[d] అది గిద్యోనుకు, అతని
ఇంటివాళ్లకు ఉచ్చులా మారింది.[e]

**28** అలా ఇశ్రాయేలీయులు మిద్యానీయుల్ని[f]
ఓడించారు, వాళ్లు మళ్లీ ఇశ్రాయేలీయుల్ని
సవాలు చేయలేదు;* గిద్యోను కాలంలో దేశం 40
సంవత్సరాల పాటు ప్రశాంతంగా ఉంది.[g]

**29** యోవాషు కుమారుడైన యెరుబ్బయలు[h]
ఇంటికి తిరిగొచ్చి అక్కడే ఉన్నాడు.

**30** గిద్యోనుకు 70 మంది కుమారులు
పుట్టారు, ఎందుకంటే అతనికి చాలామంది
భార్యలు ఉన్నారు. **31** షెకెములో ఉన్న అతని
ఉపపత్ని కూడా అతనికి ఒక కుమారుణ్ణి కన్నది,
గిద్యోను అతనికి అబీమెలెకు[i] అని పేరు పెట్టాడు.
**32** యోవాషు కుమారుడైన గిద్యోను మంచి
ముసలితనంలో చనిపోయాడు. అతన్ని అతని
తండ్రైన యోవాషు సమాధిలో పాతిపెట్టారు, అది
అబీయెజ్రీయులకు చెందిన ఒఫ్రాలో[j] ఉంది.

**33** గిద్యోను చనిపోయిన వెంటనే ఇశ్రాయేలీ
యులు మళ్లీ బయలు దేవుళ్లను పూజిం
చడం* మొదలుపెట్టారు,[k] వాళ్లు బయల్బెరీతును
తమ దేవుడిగా చేసుకున్నారు.[l] **34** ఇశ్రాయే
లీయులు తమ చుట్టూ ఉన్న శత్రువులందరి
చేతిలో నుండి తమను రక్షించిన[m] తమ దేవుడైన
యెహోవాను గుర్తుపెట్టుకోలేదు;[n] **35** అంతే
కాదు యెరుబ్బయలు, అంటే గిద్యోను ఇశ్రాయేలీ
యులకు చేసిన మేలంతటికీ ప్రతిఫలంగా వాళ్లు
అతని ఇంటివాళ్ల మీద కూడా విశ్వసనీయ ప్రేమ
చూపించలేదు.[o]

**8:26** *అప్పట్లో ఒక షెకెల్ 11.4 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి. **8:27** *లేదా "దానితో ఆధ్యాత్మిక వ్యభిచారం చేశారు." **8:28** *అక్ష., "మళ్లీ తల ఎత్తుకోలేదు." **8:33** *లేదా "దేవుళ్లతో ఆధ్యాత్మిక వ్యభిచారం చేయడం."

**8వ అధ్యా.**
a న్యా 8:21
b నిర్గ 28:6; న్యా 17:5
c న్యా 6:11
d న్యా 2:17
e కీర్త 106:36
f న్యా 6:1
g న్యా 3:11; న్యా 5:31
h న్యా 6:32; 1స 12:11
i న్యా 9:1, 2; 2స 11:21
j న్యా 6:11, 24
k న్యా 2:17, 19; న్యా 10:6
l న్యా 9:4
m కీర్త 106:43
n న్యా 3:7
o న్యా 9:16-18

**2వ వరుస**

**9వ అధ్యా.**
a న్యా 8:30, 31
b న్యా 8:30
c న్యా 8:33; న్యా 9:46
d న్యా 6:11; న్యా 8:27
e 2రా 11:1; 2ది 21:4
f ద్వితీ 17:14; 1స 8:7
g ద్వితీ 11:29; యెహో 8:33; యోహా 4:20

**9** కొంతకాలం తర్వాత, యెరుబ్బయలు
కుమారుడైన అబీమెలెకు[a] షెకెములోని
తన తల్లి సహోదరుల దగ్గరికి వెళ్లి, వాళ్లతో అలాగే
తన తాత ఇంటివాళ్లందరితో ఇలా అన్నాడు:
**2** "షెకెము నాయకులందర్నీ* దయచేసి ఇలా
అడగండి, 'మీకు ఏది మంచిది? యెరుబ్బయలు
70 మంది కుమారులందరూ[b] మిమ్మల్ని పరిపా
లించడమా? లేదా ఒక్క మనిషి మిమ్మల్ని పరి
పాలించడమా? నేను మీ రక్తసంబంధినని# గుర్తు
పెట్టుకోండి.' "

**3** అతని తల్లి సహోదరులు అతని తరఫున
షెకెము నాయకులందరితో ఆ మాట చెప్పారు.
దాంతో వాళ్లు* అబీమెలెకును అనుసరించ
డానికి మొగ్గు చూపారు; "అతను మన
సొంత సహోదరుడే కదా" అని వాళ్లు అన్నారు.
**4** అప్పుడు వాళ్లు బయల్బెరీతు[c] గుడిలో నుండి
70 వెండి రూకలు అతనికి ఇచ్చారు. అబీమె
లెకు ఆ డబ్బుతో పనీపాటాలేని కొంతమంది
పొగరుబోతు మనుషుల్ని తన వెంట ఉండడానికి
కూలికి పెట్టుకున్నాడు. **5** తర్వాత అతను
ఒఫ్రాలోని[d] తన తండ్రి ఇంటికి వెళ్లి తన సహోద
రుల్ని, అంటే యెరుబ్బయలు 70 మంది కుమా
రుల్ని ఒకే రాయి మీద చంపాడు.[e] యెరుబ్బయలు
చిన్న కుమారుడైన యోతాము దాక్కున్నాడు
కాబట్టి, అతను ఒక్కడే ప్రాణాలతో బయట
పడ్డాడు.

**6** అప్పుడు షెకెము నాయకులందరూ, బేత్
మిల్లో వాళ్లందరూ ఒకచోట సమావేశమై, షెకెము
లోని పెద్ద చెట్టు దగ్గరున్న స్తంభం పక్కన అబీమె
లెకును రాజును చేశారు.[f]

**7** యోతాముకు ఆ విషయం తెలిసినప్పుడు,
అతను వెంటనే వెళ్లి గెరిజీము పర్వత[g] శిఖరం
మీద నిలబడి, బిగ్గరగా వాళ్లతో ఇలా అన్నాడు:
"షెకెము నాయకులారా, నేను చెప్పేది వినండి,
అప్పుడు దేవుడు మీరు చెప్పేది వింటాడు.

**8** "ఒకసారి చెట్లు, తమ మీద ఒక
రాజుని అభిషేకించడానికి బయల్దేరాయి. అవి
ఒలీవ చెట్టును, 'మమ్మల్ని పరిపాలించు' అని

**9:2** *లేదా "జమీందారులందర్నీ" అయ్యుంటుంది. #అక్ష., "ఎముకనూ మాంసాన్నని." **9:3** *అక్ష., "వాళ్ల హృదయాలు."

అడిగాయి.[a] **9** కానీ ఒలీవ చెట్టు వాటితో,
‘దేవుణ్ణి, మనుషుల్ని ఘనపర్చే నా నూనెను
ఇవ్వడం మానేసి, నేను వెళ్లి మిగతా చెట్లను
పరిపాలించాలా?’* అంది. **10** తర్వాత అవి
అంజూర చెట్టుతో, ‘వచ్చి మమ్మల్ని పరిపా
లించు’ అన్నాయి. **11** కానీ అంజూర చెట్టు
వాటితో, ‘నా తియ్యదనాన్ని, నా మంచి పళ్లను
ఇవ్వడం మానేసి, నేను వెళ్లి మిగతా చెట్లను
పరిపాలించాలా?’* అని అంది. **12** తర్వాత
అవి ద్రాక్షచెట్టుతో, ‘వచ్చి మమ్మల్ని పరిపాలించు’
అన్నాయి. **13** ద్రాక్షచెట్టు వాటితో, ‘దేవుణ్ణి,
మనుషుల్ని సంతోషపెట్టే నా కొత్త ద్రాక్షారసాన్ని
ఇవ్వడం మానేసి, నేను వెళ్లి మిగతా చెట్లను పరి
పాలించాలా?’* అంది. **14** చివరిగా చెట్లన్నీ
ముళ్లచెట్టుతో, ‘వచ్చి మమ్మల్ని పరిపాలించు’
అన్నాయి.[b] **15** అందుకు ముళ్లచెట్టు వాటితో,
‘మీరు నిజంగా నన్ను రాజుగా అభిషేకించాలని
అనుకుంటే, వచ్చి నా నీడలో ఆశ్రయం పొందండి.
లేకపోతే, నాలో నుండి అగ్ని బయల్దేరి లెబానోను
లోని దేవదారు చెట్లను కాల్చేస్తుంది’ అంది.

**16** “మీరు ఇప్పుడు అబీమెలెకును రాజుగా
చేసి[c] నిజాయితీగా, గౌరవంగా ప్రవర్తించారా?
మీరు యెరుబ్బయలు మీద, అతని ఇంటివాళ్ల
మీద మంచితనం చూపించారా? మీరు అతనికి
ఇవ్వాల్సిన గౌరవం ఇచ్చారా? **17** నా తండ్రి
మీ కోసం పోరాడినప్పుడు,[d] మిద్యాను చేతిలో
నుండి మిమ్మల్ని రక్షించడానికి తన ప్రాణాలకు
తెగించాడు.[e] **18** కానీ ఈ రోజు మీరు నా
తండ్రి ఇంటివాళ్లకు వ్యతిరేకంగా లేచి, ఒకే రాయి
మీద అతని 70 మంది కుమారుల్ని చంపారు.[f]
తర్వాత మీరు అతని దాసి కుమారుడైన అబీ
మెలెకును[g] షెకెము నాయకుల మీద రాజును
చేశారు, అతను మీ సహోదరుడనే ఒకే ఒక్క
కారణంతో మీరలా చేశారు. **19** మీరు ఈ
రోజు యెరుబ్బయలుతో, అతని ఇంటివాళ్లతో
నిజాయితీగా, గౌరవంగా ప్రవర్తిస్తుంటే, మీరు
అబీమెలెకు విషయంలో సంతోషించాలి; అబీమె
లెకు కూడా మీ విషయంలో సంతోషించాలి.
**20** లేకపోతే, అబీమెలెకు నుండి అగ్ని వచ్చి
షెకెము, బేత్‌మిల్లో నాయకుల్ని కాల్చేయాలి;[h]
అలాగే షెకెము, బేత్‌మిల్లో నాయకుల నుండి
అగ్ని వచ్చి అబీమెలెకును కాల్చేయాలి.”[a]

**21** తర్వాత యోతాము[b] పారిపోయి బెయే
రుకు వెళ్లాడు, అతను తన సహోదరుడైన అబీమె
లెకుకు భయపడి అక్కడ నివసించాడు.

**22** అబీమెలెకు ఇశ్రాయేలు మీద మూడు
సంవత్సరాలు పరిపాలించాడు. **23** అప్పుడు
దేవుడు అబీమెలెకుకు, షెకెము నాయకులకు
మధ్య శత్రుత్వం కలిగేలా చేశాడు, వాళ్లు
అబీమెలెకుతో మోసపూరితంగా ప్రవర్తించారు.
**24** యెరుబ్బయలు 70 మంది కుమారుల్ని
క్రూరంగా హత్య చేసినందుకు ప్రతీకారం తీర్చు
కోవడానికి అలా జరిగింది; వాళ్లను చంపి
నందుకు వాళ్ల రక్తం విషయంలో వాళ్ల సహోదరు
డైన అబీమెలెకును, అలాగే తన సహోదరుల్ని
చంపడానికి అబీమెలెకుకు సహాయం చేసినం
దుకు షెకెము నాయకుల్ని బాధ్యుల్ని చేయడానికి
దేవుడు అలా చేశాడు.[c] **25** షెకెము నాయ
కులు అబీమెలెకు కోసం మాటు వేయడానికి
కొండల శిఖరాల మీద కొంతమందిని ఉంచారు,
వాళ్లు దారినపోయే ప్రతీ ఒక్కర్ని దోచుకునే
వాళ్లు. కొంతకాలానికి ఈ విషయం అబీమెలెకుకు
తెలిసింది.

**26** తర్వాత ఎబెదు కుమారుడైన గాలు, అతని
సహోదరులు షెకెములోకి[d] వచ్చారు; షెకెము
నాయకులు అతనిమీద నమ్మకం ఉంచారు.
**27** షెకెము ప్రజలు పొలంలోకి వెళ్లి తమ ద్రాక్ష
తోటల్లోని ద్రాక్షల్ని పోగుచేసి, వాటిని తొక్కి ఒక
పండుగ చేసుకున్నారు; తర్వాత తమ దేవుడి[e]
గుడిలోకి వెళ్లి తిని, తాగి అబీమెలెకును
తిట్టారు. **28** అప్పుడు ఎబెదు కుమారుడైన
గాలు ఇలా అన్నాడు: “మనం అతనికి సేవ చేయ
డానికి అబీమెలెకు ఎవడు? షెకెము* ఎవడు?
అబీమెలెకు యెరుబ్బయలు[f] కుమారుడే కదా?
జెబులు అతని అధికారే కదా? షెకెము తండ్రైన
హమోరు కుమారులకు సేవ చేయండి! అబీమె
లెకుకు మనం ఎందుకు సేవ చేయాలి? **29** ఈ
ప్రజలే గనుక నా అధికారం కింద ఉంటే, నేను

**9వ అధ్యా.**
a న్యా 8:22
b న్యా 9:6
c న్యా 9:6
d న్యా 7:9
e న్యా 8:28
f న్యా 9:5
g న్యా 8:30, 31
h న్యా 9:6, 49

**2వ వరుస**
a న్యా 9:39, 53
b న్యా 9:5
c ఆది 9:6; న్యా 9:5
d యెహో 21:20, 21; యెహో 24:1
e న్యా 8:33
f న్యా 6:32

**9:9, 11, 13** *అక్ష., “చెట్ల మీద ఊగాలా?”

**9:28** *బహుశా షెకెము అధికారైన జెబులును సూచిస్తుండవచ్చు.

అబీమెలెకును పడగొడతాను.” తర్వాత అతను
అబీమెలెకుతో, “నీ సైన్యాన్ని పెంచుకుని నాతో
యుద్ధానికి రా” అన్నాడు.

**30** ఎబెదు కుమారుడైన గాలు అన్న మాటల్ని
ఆ నగర అధిపతైన జెబులు విన్నప్పుడు
కోపంతో మండిపడ్డాడు. **31** అతను సందేశ
కుల ద్వారా రహస్యంగా* అబీమెలెకుకు ఈ
వార్త పంపించాడు: “చూడు! ఎబెదు కుమారు
డైన గాలు, అతని సహోదరులు ఇప్పుడు షెకె
ములో ఉన్నారు, వాళ్లు ఇక్కడ నగర ప్రజల్ని నీకు
వ్యతిరేకంగా ఉసిగొల్పుతున్నారు. **32** కాబట్టి
నువ్వు, నీ మనుషులు రాత్రిపూట వచ్చి పొలంలో
కాపు కాయండి. **33** పొద్దున సూర్యుడు ఉద
యించగానే నువ్వు త్వరగా లేచి నగరం మీద దాడి
చేయాలి; గాలు, అతని మనుషులు నీ మీదికి
వచ్చినప్పుడు, అతన్ని ఓడించడానికి ఏం చేయ
గలవో చేయి.”

**34** కాబట్టి అబీమెలెకు, అతనితో ఉన్న
ప్రజలందరూ రాత్రిపూట లేచి, నాలుగు గుంపు
లుగా ఏర్పడి షెకెము బయట కాపు కాశారు.
**35** ఎబెదు కుమారుడైన గాలు బయటికి వెళ్లి
నగర ద్వారం దగ్గర నిలబడి ఉన్నప్పుడు అబీమె
లెకు, అతనితో ఉన్న ప్రజలు మాటేసివున్న చోటు
నుండి లేచారు. **36** ప్రజలు రావడం చూసిన
గాలు జెబులుతో, “చూడు! అక్కడ కొండల శిఖ
రాల మీద నుండి ప్రజలు కిందికి వస్తున్నారు”
అన్నాడు. కానీ జెబులు అతనితో, “కొండల
నీడలు నీకు మనుషుల్లా కనిపిస్తున్నాయి”
అన్నాడు.

**37** తర్వాత గాలు, “చూడు! దేశం మధ్యలో
నుండి మనుషులు దిగి వస్తున్నారు, ఒక గుంపు
వాళ్లు మోననీములోని పెద్ద చెట్టు ఉన్న దారిలో
వస్తున్నారు” అన్నాడు. **38** జెబులు అతనితో,
“‘మనం అబీమెలెకుకు సేవ చేయడానికి అతను
ఎవడు?’ అన్న నీ ప్రగల్భాలు ఏమైపోయాయి?[a]
నువ్వు తిరస్కరించింది వీళ్లనే కదా? వెళ్లు, వాళ్లతో
యుద్ధం చేయి” అన్నాడు.

**39** అప్పుడు గాలు, షెకెము నాయకులకు
ముందు వెళ్లి అబీమెలెకుతో యుద్ధం చేశాడు.
**40** అబీమెలెకు గాలును తరిమాడు, అతను అబీ
మెలెకు ఎదుట నుండి పారిపోయాడు; నగర
ద్వారం దాకా చాలామంది ప్రజలు చచ్చిపడి
వున్నారు.

**41** అబీమెలెకు అరూమాలో నివసించాడు;
జెబులు[a] గాలును, అతని సహోదరుల్ని షెకెము
నుండి వెళ్లగొట్టాడు. **42** తర్వాతి రోజు ప్రజలు
నగరం నుండి బయటికి రావడం మొదలు
పెట్టారు, ఆ విషయం అబీమెలెకుకు తెలిసింది.
**43** దాంతో అతను మనుషుల్ని తీసుకెళ్లి వాళ్లను
మూడు గుంపులుగా చేసి నగరం బయట మాటు
వేశాడు. ప్రజలు నగరం నుండి బయటికి రావడం
చూసినప్పుడు అతను వాళ్లమీద దాడిచేసి వాళ్లను
చంపేశాడు. **44** అబీమెలెకు, అతనితో ఉన్న
గుంపులు దాడిచేస్తూ ముందుకు వెళ్లి నగర
ద్వారం దగ్గర నిలబడ్డారు, అదే సమయంలో
రెండు గుంపులవాళ్లు నగరం బయట ఉన్న
వాళ్లందరి మీద దాడిచేసి వాళ్లను చంపేశారు.
**45** అబీమెలెకు ఆ రోజంతా నగరం మీద యుద్ధం
చేసి, దాన్ని ఆక్రమించుకున్నాడు. అతను దాని
లోని ప్రజల్ని చంపేశాడు; తర్వాత ఆ నగరాన్ని
పడగొట్టి[b] ఆ స్థలం మీద ఉప్పు చల్లాడు.

**46** షెకెము బురుజులో నివసించే నాయకులం
దరూ ఈ విషయం గురించి విన్నప్పుడు వాళ్లు
వెంటనే ఏల్‌బెరీతు[c] గుడి లోపలి గదిలోకి వెళ్లి
దాక్కున్నారు. **47** షెకెము బురుజులో నివ
సించే నాయకులందరూ ఒకచోట చేరారని అబీ
మెలెకుకు తెలిసిన వెంటనే **48** అతను, అతని
తోపాటు ఉన్న వాళ్లందరూ సల్మోను కొండ
ఎక్కారు. అబీమెలెకు గొడ్డలిని చేతితో పట్టుకుని
ఒక చెట్టు కొమ్మను నరికి, ఎత్తి భుజం మీద
పెట్టుకుని తనతో ఉన్నవాళ్లతో ఇలా అన్నాడు:
“నేను ఏం చేయడం మీరు చూశారో, మీరూ
త్వరగా అలాగే చేయండి!” **49** కాబట్టి ప్రజ
లందరు కూడా కొమ్మల్ని నరికి అబీమెలెకు
వెంట వెళ్లారు. వాళ్లు ఆ కొమ్మల్ని ఆ లోపలి గది
చుట్టూ పెట్టి దానికి నిప్పు అంటించారు. దాంతో
షెకెము బురుజులో నివసించే వాళ్లందరూ,
అంటే దాదాపు 1,000 మంది స్త్రీపురుషులు చని
పోయారు.

**50** తర్వాత అబీమెలెకు తేబేసుకు వెళ్లి,
దాన్ని ముట్టడించి, ఆక్రమించుకున్నాడు.

---

9:31 *లేదా “కుయుక్తితో.”

**9వ అధ్యా.**
a న్యా 9:28, 29

**2వ వరుస**
a న్యా 9:30
b 1రా 12:25
c న్యా 8:33
న్యా 9:4, 27

**51** ఆ నగరం మధ్యలో బలమైన ఒక గోపురం
ఉంది; స్త్రీపురుషులందరూ, నగర నాయకులం
దరూ అందులోకి పారిపోయారు. వాళ్లు తలు
పులు మూసుకుని, ఆ గోపురం పైకప్పు మీదికి
ఎక్కారు. **52** అబీమెలెకు ఆ గోపురం దగ్గరికి
వెళ్లి దానిమీద దాడి చేశాడు. అతను ఆ గోపు
రానికి నిప్పు అంటించడానికి దాని ద్వారం దగ్గ
రికి వెళ్లాడు. **53** అప్పుడు ఒక స్త్రీ అబీమె
లెకు తలమీద ఒక తిరుగలి రాయి పడేసింది,
దాంతో అతని తల* పగిలింది.[a] **54** అతను
వెంటనే తన ఆయుధాలు మోసే సేవకుణ్ణి పిలిచి,
“నేను ఒక స్త్రీ చేతిలో చనిపోయానని వాళ్లు
నా గురించి చెప్పుకోకుండా నీ కత్తి దూసి నన్ను
చంపు” అన్నాడు. దాంతో ఆ సేవకుడు అబీమెలె
కును పొడవడంతో అతను చనిపోయాడు.

**55** అబీమెలెకు చనిపోవడం చూసినప్పుడు
ఇశ్రాయేలీయులందరూ తమ ఇళ్లకు వెళ్లి
పోయారు. **56** అబీమెలెకు తన 70 మంది
సహోదరుల్ని చంపి తన తండ్రికి కీడు చేసినం
దుకు దేవుడు ఆ విధంగా అతని మీద ప్రతీ
కారం తీర్చుకున్నాడు.[b] **57** అలాగే, షెకెము
వాళ్లు చేసిన కీడంతా వాళ్ల తలల మీదికే
వచ్చేలా దేవుడు చేశాడు. అలా యెరుబ్బయలు[c]
కుమారుడైన యోతాము శాపం[d] వాళ్ల మీదికి
వచ్చింది.

**10** అబీమెలెకు చనిపోయిన తర్వాత
ఇశ్రాయేలీయుల్ని రక్షించడానికి ఇశ్శా
ఖారు గోత్రానికి చెందిన తోలా బయల్దేరాడు;[e]
అతను దోదో కుమారుడైన పువ్వా కుమారుడు.
అతను ఎఫ్రాయిము పర్వత ప్రాంతంలోని షామీ
రులో నివసించాడు. **2** అతను 23 సంవత్స
రాలు ఇశ్రాయేలులో న్యాయాధిపతిగా ఉన్నాడు.
తర్వాత అతను చనిపోయాడు, అతన్ని షామీ
రులో పాతిపెట్టారు.

**3** అతని తర్వాత గిలాదుకు చెందిన
యాయీరు లేచాడు, అతను ఇశ్రాయేలులో
22 సంవత్సరాలు న్యాయాధిపతిగా ఉన్నాడు.
**4** అతనికి 30 మంది కుమారులు; వాళ్లు 30
గాడిదల మీద తిరిగేవాళ్లు. వాళ్లకు 30 నగ
రాలు ఉండేవి, వాటిని ఈ రోజు వరకు హవోత్-
యాయీరు[a] అని పిలుస్తున్నారు. అవి గిలాదు
ప్రాంతంలో ఉన్నాయి. **5** తర్వాత యాయీరు
చనిపోయాడు, అతన్ని కామోనులో పాతి
పెట్టారు.

**6** ఇశ్రాయేలీయులు మళ్లీ యెహోవా దృష్టిలో
చెడుగా ప్రవర్తించారు;[b] వాళ్లు బయలు
దేవుళ్లను, అష్తారోతు విగ్రహాల్ని, అరాము*
దేవుళ్లను, సీదోను దేవుళ్లను, మోయాబు
దేవుళ్లను,[c] అమ్మోనీయుల దేవుళ్లను,[d] ఫిలిష్తీ
యుల దేవుళ్లను[e] సేవించడం మొదలుపెట్టారు.[f]
వాళ్లు యెహోవాను విడిచిపెట్టారు, వాళ్లు
ఆయన్ని సేవించలేదు. **7** అప్పుడు యెహోవా
కోపం ఇశ్రాయేలీయుల మీద రగులుకుంది;
ఆయన వాళ్లను ఫిలిష్తీయుల చేతికి, అమ్మో
నీయుల చేతికి అప్పగించాడు.*[g] **8** వాళ్లు
ఆ సంవత్సరం ఇశ్రాయేలీయుల్ని కష్టాలు
పెట్టి తీవ్రంగా అణచివేశారు; యొర్దాను అవ
తల ఉన్న గిలాదులోని ఒకప్పటి అమోరీ
యుల దేశంలో నివసిస్తున్న ఇశ్రాయేలీయులం
దర్నీ వాళ్లు 18 సంవత్సరాలు అణగదొక్కారు.
**9** అమ్మోనీయులు యూదావాళ్లతో, బెన్యామీను
వాళ్లతో, ఎఫ్రాయిము ఇంటివాళ్లతో యుద్ధం చేయ
డానికి యొర్దాను నది కూడా దాటేవాళ్లు; దాంతో
ఇశ్రాయేలీయులకు తీవ్రమైన కష్టాలు వచ్చాయి.
**10** అప్పుడు ఇశ్రాయేలీయులు, “మా దేవా,
మేము నీకు వ్యతిరేకంగా పాపం చేశాం;
మా దేవుడివైన నిన్ను విడిచిపెట్టి బయలు
దేవుళ్లను సేవించాం”[h] అంటూ సహాయం కోసం
యెహోవాకు మొరపెట్టారు.[i]

**11** కానీ యెహోవా ఇశ్రాయేలీయులతో ఇలా
అన్నాడు: “నేను మిమ్మల్ని ఐగుప్తు నుండి,[j] అమో
రీయుల నుండి,[k] అమ్మోనీయుల నుండి, ఫిలిష్తీ
యుల నుండి[l] రక్షించలేదా? **12** అలాగే సీదో
నీయులు, అమాలేకీయులు, మిద్యానీయులు
మిమ్మల్ని అణచివేసినప్పుడు నేను మిమ్మల్ని
రక్షించలేదా? మీరు నాకు మొరపెట్టినప్పుడు,
నేను వాళ్ల చేతిలో నుండి మిమ్మల్ని రక్షిం
చాను. **13** కానీ మీరు నన్ను విడిచిపెట్టి వేరే
దేవుళ్లను సేవించారు.[m] అందుకే నేను

**9వ అధ్యా.**
a 2స 11:21
b ఆది 9:6; న్యా 9:5, 24
c న్యా 6:32
d న్యా 9:7, 20

**10వ అధ్యా.**
e న్యా 2:16

**2వ వరుస**
a ద్వితీ 3:14
b న్యా 2:19; న్యా 4:1; న్యా 6:1; నెహె 9:28
c సం 25:1, 2
d 1రా 11:5; 2రా 23:13
e న్యా 16:23; 1స 5:4; 2రా 1:2
f న్యా 3:7; కీర్త 106:36-38
g ద్వితీ 28:15, 48; ద్వితీ 31:17; న్యా 2:14; న్యా 4:2
h న్యా 2:13; న్యా 3:7; 1స 12:9, 10
i ద్వితీ 4:30
j నిర్గ 14:30
k సం 21:23-25
l న్యా 3:31
m న్యా 2:12

**9:53** *లేదా “కపాలం.”

**10:6** *లేదా “సిరియా.” **10:7** *అక్ష., “అమ్మేశాడు.”

మిమ్మల్ని మళ్లీ రక్షించను.[a] 14 మీరు ఎంచు
కున్న దేవుళ్ల దగ్గరికి వెళ్లి సహాయం కోసం
వేడుకోండి.[b] మీ కష్టకాలంలో వాళ్లనే మిమ్మల్ని
రక్షించమనండి.”[c] 15 కానీ ఇశ్రాయేలీయులు
యెహోవాతో, “మేము పాపం చేశాం. నీ దృష్టికి
ఏది మంచిదనిపిస్తే అది మాకు చేయి. దయచేసి
ఈ రోజు మాత్రం మమ్మల్ని రక్షించు” అన్నారు.
16 అంతేకాదు, వాళ్లు తమ మధ్య ఉన్న అన్య
దేవుళ్లను తీసేసి, యెహోవాను సేవించారు.[d]
దాంతో ఆయన ఇక ఇశ్రాయేలీయుల కష్టాల్ని
ఏమాత్రం సహించలేకపోయాడు.[e]

17 కొంతకాలానికి అమ్మోనీయులు[f] యుద్ధం
చేయడానికి సమకూడి, గిలాదులో మకాం
వేశారు. ఇశ్రాయేలీయులు సమకూడి మిస్పాలో
మకాం వేశారు. 18 అప్పుడు గిలాదు ప్రజలు,
అధిపతులు ఒకరితో ఒకరు ఇలా మాట్లాడు
కున్నారు: “అమ్మోనీయులతో యుద్ధం చేయడా
నికి ఎవరైతే నాయకత్వం వహిస్తారో[g] అతను
గిలాదు ప్రజలందరికీ అధిపతి అవుతాడు.”

**11** గిలాదుకు చెందిన యెఫ్తా[h] ఒక బల
మైన యోధుడు; అతను ఒక వేశ్య
కుమారుడు, అతని తండ్రి పేరు గిలాదు.
2 గిలాదు భార్య కూడా అతనికి కుమా
రుల్ని కన్నది. అయితే, వాళ్లు పెద్దవాళ్లు అయ్యాక
యెఫ్తాను వెళ్లగొట్టారు; వాళ్లు అతనితో, “నువ్వు
వేరే స్త్రీ కుమారుడివి కాబట్టి మన తండ్రి
ఆస్తిలో నీకు ఏమాత్రం భాగం రాదు” అన్నారు.
3 కాబట్టి యెఫ్తా తన సహోదరుల దగ్గర నుండి
పారిపోయి టోబు దేశంలో స్థిరపడ్డాడు. అక్కడ,
పనీపాటాలేని కొంతమంది యెఫ్తా దగ్గరికి వచ్చి,
అతని వెంట ఉన్నారు.

4 కొంతకాలం తర్వాత అమ్మోనీయులు ఇశ్రా
యేలీయులతో యుద్ధం చేశారు.[i] 5 అమ్మోనీ
యులు ఇశ్రాయేలీయులతో యుద్ధం చేసి
నప్పుడు, గిలాదు పెద్దలు టోబు దేశం నుండి
యెఫ్తాను వెనక్కి తీసుకురావడానికి వెంటనే
వెళ్లారు. 6 వాళ్లు యెఫ్తాతో, “వచ్చి మా సైన్యా
ధికారిగా ఉండు, అప్పుడు మనం అమ్మోనీ
యులతో యుద్ధం చేయగలుగుతాం” అన్నారు.
7 కానీ యెఫ్తా గిలాదు పెద్దలతో, “మీరే కదా
నన్ను ఎంతో ద్వేషించి నా తండ్రి ఇంటి నుండి
నన్ను వెళ్లగొట్టారు?[a] ఇప్పుడు మీకు కష్టాలు
వచ్చేసరికి నా దగ్గరికి వచ్చారా?” అన్నాడు.
8 అప్పుడు గిలాదు పెద్దలు యెఫ్తాతో, “అందుకే
మేము నీ దగ్గరికి తిరిగొచ్చాం. నువ్వు మాతో
పాటు వచ్చి అమ్మోనీయులతో యుద్ధం చేస్తే, మా
గిలాదు ప్రజలందరికీ నువ్వు నాయకుడివి అవు
తావు” అన్నారు.[b] 9 దానికి యెఫ్తా గిలాదు
పెద్దలతో, “అమ్మోనీయులతో యుద్ధం చేయ
డానికి మీరు నన్ను వెనక్కి తీసుకెళ్లినప్పుడు,
ఒకవేళ యెహోవా నా కోసం వాళ్లను ఓడిస్తే,
నేను తప్పకుండా మీ నాయకుడిని అవుతాను!”
అన్నాడు. 10 అందుకు గిలాదు పెద్దలు,
“యెహోవా మన మధ్య సాక్షిగా* ఉండాలి,
నువ్వు చెప్పినట్టు మేము చేయకపోతే ఆయన
మాకు తీర్పు తీర్చాలి” అని యెఫ్తాతో అన్నారు.
11 అప్పుడు యెఫ్తా గిలాదు పెద్దలతో వెళ్లాడు;
ప్రజలు అతన్ని తమ నాయకుడిగా, సైన్యాధికా
రిగా చేసుకున్నారు. యెఫ్తా అంతకుముందు తాను
చెప్పిన మాటలన్నిటినీ మిస్పాలో[c] యెహోవా
ఎదుట మళ్లీ చెప్పాడు.

12 తర్వాత, యెఫ్తా సందేశకుల ద్వారా
అమ్మోనీయుల[d] రాజుకు ఈ సందేశం పంపిం
చాడు: “నీకూ నాకూ మధ్య ఏ శత్రుత్వం ఉందని
నువ్వు నా దేశం మీదికి యుద్ధానికి వచ్చావు?”
13 దానికి అమ్మోనీయుల రాజు, “ఎందు
కంటే, ఇశ్రాయేలీయులు ఐగుప్తు నుండి వచ్చే
టప్పుడు అర్నోను నుండి[e] యబ్బోకు దాకా,
యొర్దాను వరకు[f] ఉన్న నా ప్రాంతాన్ని ఆక్ర
మించుకున్నారు.[g] దాన్ని ఇప్పుడు శాంతియు
తంగా తిరిగి ఇచ్చేయండి” అని యెఫ్తా పంపించిన
సందేశకులతో అన్నాడు. 14 అయితే యెఫ్తా
సందేశకుల్ని మళ్లీ అమ్మోనీయుల రాజు దగ్గరికి
పంపించి, 15 ఇలా చెప్పమన్నాడు:

“యెఫ్తా చెప్పేది ఏమిటంటే: ‘ఇశ్రాయే
లీయులు మోయాబీయుల ప్రాంతాన్ని[h] గానీ,
అమ్మోనీయుల ప్రాంతాన్ని గానీ ఆక్రమించు
కోలేదు,[i] 16 ఎందుకంటే, ఇశ్రాయేలీయులు
ఐగుప్తు నుండి వచ్చేటప్పుడు ఎడారి గుండా
ఎర్రసముద్రం వరకు[j] నడిచి కాదేషుకు[k]
చేరుకున్నారు. 17 అప్పుడు ఇశ్రాయేలీయులు

**10వ అధ్యా.**
a 2ది 15:2; మీకా 3:4
b 1రా 18:27
c యిర్మీ 2:28
d ద్వితీ 7:26
e 2ది 7:14; 2ది 33:13, 15; కీర్త 106:44; యెష 63:9
f ఆది 19:36, 38; న్యా 3:13
g న్యా 11:1

**11వ అధ్యా.**
h న్యా 12:7; 1స 12:11; హెబ్రీ 11:32
i న్యా 10:17

**2వ వరుస**
a న్యా 11:2
b న్యా 10:18
c న్యా 10:17; న్యా 11:34
d ఆది 19:36, 38
e సం 21:26
f ద్వితీ 3:16, 17
g సం 21:23, 24
h ఆది 19:36, 37; ద్వితీ 2:9
i ద్వితీ 2:19, 37
j సం 14:25
k సం 20:1

11:10 *అక్ష., “వినే వ్యక్తిగా.”

ఎదోము[a] రాజు దగ్గరికి సందేశకుల్ని పంపించి,
“దయచేసి మమ్మల్ని నీ దేశం గుండా వెళ్ల
నివ్వు” అని అడిగారు, కానీ దానికి ఎదోము
రాజు ఒప్పుకోలేదు. వాళ్లు మోయాబు[b] రాజుకు
కూడా సందేశం పంపించారు, అతను కూడా
ఒప్పుకోలేదు. దాంతో ఇశ్రాయేలీయులు కాదే
షులోనే నివసించారు.[c] **18** ఎడారి గుండా
నడుస్తున్నప్పుడు వాళ్లు ఎదోము, మోయాబు
దేశాల చుట్టూ తిరిగి ప్రయాణించారు.[d] వాళ్లు
మోయాబు దేశానికి తూర్పు వైపున[e]
ప్రయాణించి, అర్నోను ప్రాంతంలో డేరాలు
వేసుకున్నారు; కానీ వాళ్లు మోయాబు సరి
హద్దు[f] లోపలికి రాలేదు, ఎందుకంటే అర్నోను
మోయాబు సరిహద్దు.

**19** “ ‘ఆ తర్వాత ఇశ్రాయేలీయులు హెష్బో
నును పరిపాలిస్తున్న అమోరీయుల రాజైన
సీహోను దగ్గరికి సందేశకుల్ని పంపించి, “దయ
చేసి మమ్మల్ని నీ దేశం గుండా మా సొంత ప్రాంతా
నికి వెళ్లనివ్వు” అని అడిగారు.[g] **20** కానీ
సీహోను ఇశ్రాయేలీయుల్ని నమ్మలేదు కాబట్టి
వాళ్లను తన ప్రాంతం గుండా వెళ్లనివ్వలేదు; అతను
తన ప్రజలందర్నీ సమకూర్చి, ఇశ్రాయేలీయు
లతో యుద్ధం చేయడానికి యాహజులో మకాం
వేశాడు.[h] **21** అప్పుడు ఇశ్రాయేలు దేవుడైన
యెహోవా సీహోనును, అతని ప్రజలందర్నీ ఇశ్రా
యేలీయుల చేతికి అప్పగించాడు; దాంతో ఇశ్రా
యేలీయులు ఆ ప్రజల్ని ఓడించి, ఆ దేశ నివా
సులైన అమోరీయుల ప్రాంతాన్నంతటినీ స్వాధీనం
చేసుకున్నారు.[i] **22** అలా వాళ్లు, అర్నోను
నుండి యబ్బోకు దాకా, ఎడారి నుండి యొర్దాను
వరకు ఉన్న అమోరీయుల ప్రాంతమంతా
స్వాధీనం చేసుకున్నారు.[j]

**23** “ ‘ఇశ్రాయేలు దేవుడైన యెహోవాయే
తన ప్రజలైన ఇశ్రాయేలీయుల ఎదుట నుండి
అమోరీయుల్ని వెళ్లగొట్టాడు,[k] ఇప్పుడు మీరు ఆ
ఇశ్రాయేలీయుల్ని వెళ్లగొడతారా? **24** మీరు
స్వాధీనం చేసుకోవడానికి మీ దేవుడైన కెమోషు[l]
మీకిచ్చే ఏ ప్రాంతాన్నైనా మీరు స్వాధీనం
చేసుకోరా? అదేవిధంగా, మేము కూడా మా దేవు
డైన యెహోవా మా ఎదుట నుండి వెళ్లగొడు
తున్న ప్రతీ ఒక్కరి ప్రాంతాన్ని స్వాధీనం
చేసుకుంటాం.[a] **25** నువ్వు సిప్పోరు కుమా
రుడూ మోయాబు రాజూ అయిన బాలాకు[b]
కన్నా గొప్పవాడివా? అతను ఇశ్రాయేలీయు
లతో ఎప్పుడైనా తలపడ్డాడా? వాళ్లతో ఎప్పు
డైనా యుద్ధం చేశాడా? **26** గత 300 సంవత్స
రాలుగా ఇశ్రాయేలీయులు హెష్బోనులో, దాని
చుట్టుపక్కల పట్టణాల్లో;[c] అరోయేరులో, దాని
చుట్టుపక్కల పట్టణాల్లో; అర్నోను తీరాల్లో
ఉన్న నగరాలన్నిట్లో నివసిస్తున్నారు. అప్పుడు
నువ్వు వాటిని వెనక్కి తీసుకోవడానికి ఎన్నడూ
ప్రయత్నించలేదు ఎందుకని?[d] **27** నీకు వ్యతి
రేకంగా నేను ఏ పాపం చేయకపోయినా నువ్వు
నా మీద దాడి చేయడం తప్పు. న్యాయ
మూర్తి అయిన యెహోవా[e] ఈ రోజు ఇశ్రా
యేలీయులకు, అమ్మోనీయులకు మధ్య న్యాయం
తీర్చాలి.’ ”

**28** కానీ యెఫ్తా తనకు పంపిన సందేశాన్ని
అమ్మోనీయుల రాజు లెక్కచేయలేదు.

**29** యెహోవా పవిత్రశక్తి యెఫ్తా మీదికి
వచ్చింది;[f] అతను గిలాదు, మనష్షే గుండా
ప్రయాణించి గిలాదుకు చెందిన మిస్పేకు[g]
వచ్చాడు. అక్కడి నుండి అతను అమ్మోనీయుల
మీదికి వెళ్లాడు.

**30** అప్పుడు యెఫ్తా యెహోవాకు ఇలా
మొక్కుబడి చేసుకున్నాడు:[h] “నువ్వు అమ్మోనీ
యుల్ని నా చేతికి అప్పగిస్తే, **31** నేను వాళ్లతో
యుద్ధం చేసి క్షేమంగా తిరిగొచ్చినప్పుడు, నన్ను
కలుసుకోవడానికి ఎవరైతే నా ఇంటి గుమ్మంలో
నుండి బయటికి వస్తారో ఆ వ్యక్తి యెహోవాకు
ప్రతిష్ఠితం,[i] నేను ఆ వ్యక్తిని దహనబలిగా
అర్పిస్తాను.”[j]

**32** యెఫ్తా అమ్మోనీయులతో యుద్ధం చేయ
డానికి వెళ్లాడు; యెహోవా వాళ్లను అతని చేతికి
అప్పగించాడు. **33** అతను అరోయేరు నుండి
మిన్నీతు వరకు అలాగే ఆబేల్-కెరామీము వరకు
20 నగరాల వాళ్లను ఘోరంగా హతం చేశాడు.
అలా అమ్మోనీయులు ఇశ్రాయేలీయుల ముందు
ఓడిపోయారు.

**34** చివరికి యెఫ్తా మిస్పాలోని[k] తన ఇంటికి
వచ్చాడు, అప్పుడు ఇదిగో! అతని కూతురు

**11వ అధ్యా.**
a ఆది 36:1, సం 20:14, ద్వితీ 2:4
b ఆది 19:36, 37
c సం 20:22
d సం 21:4
e సం 21:11
f సం 21:13
g సం 21:21-26, ద్వితీ 2:26, 27
h ద్వితీ 2:32, 33
i యెహో 13:15, 21
j ద్వితీ 2:36
k నెహె 9:22
l 1రా 11:7

**2వ వరుస**
a నిర్గ 23:28, నిర్గ 34:11, సం 33:53, ద్వితీ 9:5, ద్వితీ 18:12
b సం 22:2, 3, యెహో 24:9
c సం 21:25
d సం 21:26
e యెష 33:22
f న్యా 3:9, 10, జెక 4:6
g న్యా 10:17
h ద్వితీ 23:21
i 1స 1:11
j 1స 1:24
k న్యా 10:17, న్యా 11:11

కంజీరను* వాయిస్తూ, నాట్యం చేస్తూ అతన్ని
కలుసుకోవడానికి వస్తోంది! అతనికి ఆమె
ఒక్కతే సంతానం, ఆమె తప్ప అతనికి కుమారులు
గానీ కూతుళ్లు గానీ లేరు. **35** యెఫ్తా ఆమెను
చూసినప్పుడు బట్టలు చింపుకుని, “అయ్యో, నా
కుమారీ! నువ్వు నా గుండెను బద్దలు చేశావు,
ఎందుకంటే నేను పంపించేస్తుంది నిన్నే. నేను
యెహోవాకు మాటిచ్చాను, దాన్ని వెనక్కి తీసుకో
లేను”[a] అన్నాడు.

**36** కానీ ఆమె అతనితో, “తండ్రీ, నువ్వు
యెహోవాకు మాటిచ్చివుంటే, నువ్వు మాటిచ్చి
నట్టే నాకు చేయి;[b] ఎందుకంటే యెహోవా
నీ కోసం నీ శత్రువులైన అమ్మోనీయుల మీద
పగ తీర్చుకున్నాడు” అంది. **37** తర్వాత ఆమె
తన తండ్రితో ఇలా అంది: “అయితే ఒక్క
మనవి, నన్ను రెండు నెలలపాటు ఒంటరిగా
ఉండనివ్వు; నన్ను కొండలకు వెళ్లనివ్వు, నా
కన్యాత్వం గురించి* నా స్నేహితురాళ్లతో కలిసి
ఏడ్వనివ్వు.”

**38** అందుకు యెఫ్తా, “వెళ్లు” అన్నాడు. అతను
ఆమెను రెండు నెలలపాటు పంపించాడు; ఆమె
తన స్నేహితురాళ్లతో కలిసి తన కన్యాత్వం గురించి
ఏడ్వడానికి కొండలకు వెళ్లింది. **39** రెండు
నెలలు అయ్యాక, ఆమె తన తండ్రి దగ్గరికి తిరి
గొచ్చింది. తర్వాత యెఫ్తా తన కూతురి విష
యంలో ఇచ్చిన మాటను నెరవేర్చాడు.[c] ఆమె
ఎన్నడూ పురుషునితో సంబంధం పెట్టుకోలేదు.
ఆ తర్వాత ఇశ్రాయేలులో ఒక ఆచారం*
మొదలైంది, అదేంటంటే: **40** ఇశ్రాయేలులోని
యువతులు గిలాదుకు చెందిన యెఫ్తా కూతుర్ని
మెచ్చుకోవడానికి ప్రతీ సంవత్సరం నాలుగు
రోజులు వెళ్లేవాళ్లు.

**12** అప్పుడు ఎఫ్రాయిమువాళ్లు ఒకచోట
కలుసుకున్నారు; వాళ్లు నది దాటి సఫో
నుకు* వచ్చి యెఫ్తాతో, “అమ్మోనీయులతో
యుద్ధం చేయడానికి నీతోపాటు రమ్మని నువ్వు
మమ్మల్ని ఎందుకు పిలవలేదు?[d] నిన్ను మీ ఇంటి
తోపాటు తగలబెడతాం” అన్నారు. **2** అయితే
యెఫ్తా వాళ్లతో ఇలా అన్నాడు: “నా ప్రజ
లతో కలిసి నేను అమ్మోనీయుల మీద పెద్ద
యుద్ధం చేశాను. నేను మీ సహాయం కోరాను,
కానీ మీరు వాళ్ల చేతిలో నుండి నన్ను కాపా
డలేదు. **3** మీరు నన్ను కాపాడరని నాకు అర్థ
మైనప్పుడు, నా ప్రాణాలకు తెగించి అమ్మోనీ
యుల మీదికి వెళ్లాలని నిర్ణయించుకున్నాను;[a]
యెహోవా వాళ్లను నా చేతికి అప్పగించాడు.
అలాంటిది ఈ రోజు నాతో గొడవపడడానికి
ఎందుకు వచ్చారు?”

**4** అప్పుడు యెఫ్తా గిలాదు[b] వాళ్లందర్నీ
సమకూర్చాడు. వాళ్లు, “ఎఫ్రాయిము, మనష్షే
లలో ఉన్న గిలాదు వాళ్లారా, మీరు ఎఫ్రాయిము
నుండి పారిపోయి వచ్చినవాళ్లు మాత్రమే” అని
అన్న ఎఫ్రాయిమువాళ్లతో యుద్ధం చేసి వాళ్లను
ఓడించారు. **5** గిలాదువాళ్లు యొర్దాను రేవుల
ప్రాంతాన్ని ఆక్రమించుకుని,[c] ఎఫ్రాయిమువాళ్లు
పారిపోకుండా అక్కడ మనుషుల్ని పెట్టారు.
ఎఫ్రాయిమువాళ్లలో ఎవరైనా, “దయచేసి నన్ను
దాటనివ్వు” అని అడిగితే వాళ్లు అతన్ని, “నువ్వు
ఎఫ్రాయిము వాడివా?” అని అడిగేవాళ్లు. అతను,
“కాదు!” అని అంటే, **6** వాళ్లు అతన్ని, “దయ
చేసి ‘షిబ్బోలెతు’ అను” అని అడిగేవాళ్లు. కానీ
అతనికి ఆ మాట సరిగ్గా పలకడం రాక “సిబ్బో
లెతు” అనేవాడు. అప్పుడు వాళ్లు అతన్ని పట్టు
కుని యొర్దాను రేవుల దగ్గర చంపేవాళ్లు. ఆ
విధంగా అప్పుడు 42,000 మంది ఎఫ్రాయిము
వాళ్లు చనిపోయారు.

**7** యెఫ్తా ఇశ్రాయేలులో ఆరు సంవత్సరాలు
న్యాయాధిపతిగా ఉన్నాడు. తర్వాత గిలాదుకు
చెందిన యెఫ్తా చనిపోయాడు, అతన్ని గిలాదులో
ఉన్న అతని నగరంలో పాతిపెట్టారు.

**8** అతని తర్వాత బేత్లెహేముకు చెందిన
ఇబ్సాను ఇశ్రాయేలులో న్యాయాధిపతిగా
ఉన్నాడు.[d] **9** అతనికి 30 మంది కుమారులు,
30 మంది కూతుళ్లు. అతను తన కూతుళ్లను
తన వంశం కానివాళ్లకు ఇచ్చి పెళ్లిచేశాడు, అలాగే
తన కుమారుల కోసం 30 మంది వేరే వంశం
స్త్రీలను తెచ్చాడు. అతను ఏడు సంవత్సరాలు
ఇశ్రాయేలులో న్యాయం తీర్చాడు. **10** తర్వాత

**11వ అధ్యా.**
a సం 30:2; కీర్త 15:4; ప్రస 5:4
b న్యా 11:30, 31
c 1స 1:22, 24

**12వ అధ్యా.**
d న్యా 8:1

**2వ వరుస**
a న్యా 11:29
b ద్వితీ 3:12, 13
c న్యా 3:28; న్యా 7:24
d న్యా 2:16

**11:34** *అంటే, గిలకల తప్పెట. **11:37** *లేదా “నేను ఎప్పుడూ పెళ్లి చేసుకోను కాబట్టి.” **11:39** *లేదా “నియమం.” **12:1** *లేదా “ఉత్తరం వైపుకు” అయ్యుంటుంది.

ఇబ్సాను చనిపోయాడు, అతన్ని బేత్లెహేములో
పాతిపెట్టారు.

**11** అతని తర్వాత, జెబూలూనుకు చెందిన
ఏలోను ఇశ్రాయేలులో న్యాయాధిపతిగా
ఉన్నాడు, అతను ఇశ్రాయేలులో పది సంవత్స
రాలు న్యాయం తీర్చాడు. **12** తర్వాత జెబూ
లూనుకు చెందిన ఏలోను చనిపోయాడు, అతన్ని
జెబూలూను ప్రాంతంలోని అయ్యాలోనులో పాతి
పెట్టారు.

**13** అతని తర్వాత పిరాతోనీయుడైన హిల్లేలు
కుమారుడు అబ్దోను ఇశ్రాయేలులో న్యాయాధి
పతిగా ఉన్నాడు. **14** అతనికి 40 మంది
కుమారులు, 30 మంది మనవళ్లు ఉండే
వాళ్లు; వాళ్లు 70 గాడిదల మీద తిరిగేవాళ్లు.
అతను ఇశ్రాయేలులో ఎనిమిది సంవత్సరాలు
న్యాయం తీర్చాడు. **15** తర్వాత పిరాతోనీయు
డైన హిల్లేలు కుమారుడు అబ్దోను చనిపోయాడు.
అతన్ని ఎఫ్రాయిము ప్రాంతంలోని అమాలేకీ
యుల[a] పర్వతంలో ఉన్న పిరాతోనులో పాతి
పెట్టారు.

**13** ఇశ్రాయేలీయులు మళ్లీ యెహోవా
దృష్టిలో చెడుగా ప్రవర్తించారు,[b]
దాంతో యెహోవా వాళ్లను 40 సంవత్సరాలు
ఫిలిష్తీయుల చేతికి అప్పగించాడు.[c]

**2** ఆ కాలంలో దాను[d] వంశానికి చెందిన
ఒకతను జొర్యాలో[e] నివసిస్తుండేవాడు, అతని
పేరు మానోహ.[f] అతని భార్య గొడ్రాలు, ఆమెకు
పిల్లలు లేరు.[g] **3** కొంతకాలానికి యెహోవా
దూత ఆమెకు కనిపించి ఆమెతో ఇలా అన్నాడు:
"ఇదిగో, నువ్వు గొడ్రాలివి, నీకు పిల్లలు
లేరు. అయితే నువ్వు గర్భవతివై ఒక కుమా
రుణ్ణి కంటావు.[h] **4** ఇప్పుడు నువ్వు జాగ్రత్తగా
ఉండాలి; నువ్వు ద్రాక్షారసాన్ని గానీ ఎలాంటి
మద్యాన్ని గానీ తాగొద్దు,[i] అపవిత్రమైనదేదీ
తినొద్దు.[j] **5** ఇదిగో! నువ్వు గర్భవతివై ఒక
కుమారుణ్ణి కంటావు. అతని తలమీద అస్సలు
మంగలికత్తె పడకూడదు,[k] ఎందుకంటే ఆ
బాబు పుట్టినప్పటి* నుండి దేవునికి నాజీరుగా
ఉంటాడు; అతను ఫిలిష్తీయుల చేతిలో నుండి
ఇశ్రాయేలీయుల్ని రక్షిస్తుంటాడు."[l]

**6** అప్పుడు ఆ స్త్రీ వెళ్లి తన భర్తతో ఇలా
చెప్పింది: "సత్యదేవుని సేవకుడు ఒకతను నా
దగ్గరికి వచ్చాడు, అతని రూపం సత్యదేవుని
దూతలా ఎంతో ఆశ్చర్యం కలిగించే విధంగా ఉంది.
అతను ఎక్కడి నుండి వచ్చాడో నేను అడగ
లేదు, అతను కూడా తన పేరు నాకు చెప్ప
లేదు.[a] **7** కానీ అతను, 'నువ్వు గర్భవతివై
ఒక కుమారుణ్ణి కంటావు. ఇప్పుడు నువ్వు ద్రాక్షా
రసాన్ని గానీ ఎలాంటి మద్యాన్ని గానీ తాగొద్దు,
అపవిత్రమైనదేదీ తినొద్దు. ఎందుకంటే ఆ బాబు
పుట్టినప్పటి* నుండి చనిపోయేవరకు దేవునికి
నాజీరుగా ఉంటాడు' అని చెప్పాడు."

**8** అప్పుడు మానోహ యెహోవాను ఇలా వేడు
కున్నాడు: "యెహోవా, పుట్టబోయే ఆ బాబును
మేము ఎలా పెంచాలో మాకు చెప్పడానికి,
నువ్వు ఇందాక పంపించిన సత్యదేవుని సేవ
కుణ్ణి దయచేసి మళ్లీ పంపించు." **9** సత్యదే
వుడు మానోహ ప్రార్థనను విన్నాడు. ఆ
స్త్రీ పొలంలో కూర్చొని ఉన్నప్పుడు సత్యదే
వుని దూత మళ్లీ ఆమె దగ్గరికి వచ్చాడు; ఆమె
భర్త మానోహ అప్పుడు ఆమెతోపాటు లేడు.
**10** ఆమె వెంటనే పరుగెత్తుకుంటూ వెళ్లి తన
భర్తతో, "ఇదిగో! ఆ రోజు నా దగ్గరికి వచ్చిన
అతను నాకు కనిపించాడు" అని చెప్పింది.[b]

**11** మానోహ లేచి తన భార్యతోపాటు వెళ్లాడు.
మానోహ అతని దగ్గరికి వచ్చి, "నా భార్యతో
మాట్లాడింది నువ్వేనా?" అని అడిగాడు, అతను
"నేనే" అన్నాడు. **12** అప్పుడు మానోహ, "నీ
మాటలు నిజం కావాలి! ఆ బాబు జీవితం ఎలా
ఉంటుంది? అతను ఏం చేస్తాడు?" అని అడి
గాడు.[c] **13** అందుకు యెహోవా దూత మానో
హకు ఇలా చెప్పాడు: "నేను నీ భార్యతో
చెప్పిన వాటన్నిటికీ ఆమె దూరంగా ఉండాలి.[d]
**14** ఆమె ద్రాక్షవల్లి నుండి వచ్చే దేన్నీ తిన
కూడదు, ద్రాక్షారసాన్ని గానీ ఎలాంటి మద్యాన్ని
గానీ తాగకూడదు;[e] అపవిత్రమైనదేదీ తిన
కూడదు.[f] నేను ఆమెకు ఆజ్ఞాపించిన వాటన్ని
టినీ ఆమె పాటించాలి."

**15** అప్పుడు మానోహ యెహోవా దూతతో,
"దయచేసి ఇక్కడే ఉండు, మేము నీ కోసం
ఒక మేకపిల్లను సిద్ధం చేస్తాం" అన్నాడు.[g]

**12వ అధ్యా.**
*a* ఆది 36:12
నిర్గ 17:16
సం 13:29
1స 15:2

**13వ అధ్యా.**
*b* న్యా 2:11, 19
న్యా 10:6
*c* యెహో 13:1-3
న్యా 10:7
*d* ఆది 49:16
*e* యెహో 15:20, 33
యెహో 19:41, 48
*f* న్యా 16:31
*g* ఆది 30:22, 23
*h* ఆది 18:10
1స 1:20
లూకా 1:11, 13
*i* సం 6:2, 3
లూకా 1:15
*j* లేవీ 11:26, 27
*k* సం 6:2, 5
*l* న్యా 2:16
న్యా 13:1
నెహె 9:27

**2వ వరుస**
*a* న్యా 13:17, 18
*b* న్యా 13:3
*c* న్యా 13:8
*d* న్యా 13:4
*e* సం 6:2, 3
*f* లేవీ 11:26, 27
*g* ఆది 18:5, 7
న్యా 6:18, 19
హెబ్రీ 13:2

**13:5, 7** *అక్ష., "గర్భంలో ఉన్నప్పటి."

**16** కానీ యెహోవా దూత మానోహతో, “నేను
ఒకవేళ ఉన్నా నీ ఆహారం తినను; నువ్వు
యెహోవాకు ఒక దహనబలి అర్పించాలనుకుంటే
అర్పించవచ్చు” అని చెప్పాడు. అతను యెహోవా
దూత అని మానోహకు తెలీదు. **17** అప్పుడు
మానోహ యెహోవా దూతను, “నీ మాటలు
నిజమైనప్పుడు మేము నిన్ను గౌరవించేలా నీ
పేరేమిటో చెప్పు”[a] అని అడిగాడు. **18** కానీ
యెహోవా దూత అతనితో, “నా పేరు అడగొద్దు,
ఎందుకంటే అది అద్భుతమైనది” అని అన్నాడు.

**19** అప్పుడు మానోహ మేకపిల్లను, అలాగే
ధాన్యార్పణను తీసుకుని ఒక రాయి మీద వాటిని
యెహోవాకు అర్పించాడు. మానోహ, అతని
భార్య చూస్తుండగా దేవుడు ఒక ఆశ్చర్యకరమైన
పని చేశాడు. **20** బలిపీఠం నుండి మంటలు
ఆకాశం వైపు లేస్తుండగా, యెహోవా దూత బలి
పీఠం నుండి లేస్తున్న ఆ మంటల్లో పైకి వెళ్లాడు.
మానోహ, అతని భార్య చూస్తుండగా ఇదంతా
జరిగింది. వెంటనే వాళ్లిద్దరు నేలమీద సాష్టాం
గపడ్డారు. **21** యెహోవా దూత మళ్లీ మానో
హకు, అతని భార్యకు కనిపించలేదు. అతను
యెహోవా దూత అని మానోహకు అప్పుడు అర్థ
మైంది.[b] **22** అప్పుడు మానోహ తన భార్యతో,
“మనం దేవుణ్ణి చూశాం, మనం ఖచ్చితంగా చని
పోతాం”[c] అన్నాడు. **23** కానీ మానోహ భార్య
అతనితో ఇలా అంది: “యెహోవా మనల్ని చంపా
లనుకుంటే, మన చేతులతో అర్పించిన దహన
బలిని, ధాన్యార్పణను అంగీకరించేవాడు కాదు.[d]
మనకు ఇవన్నీ చూపించేవాడు కాదు, ఈ విష
యాల్లో దేన్నీ మనకు చెప్పేవాడు కాదు.”

**24** తర్వాత ఆ స్త్రీ ఒక కుమారుణ్ణి కని,
అతనికి సమ్సోను[e] అని పేరు పెట్టింది. ఆ బాబు
ఎదుగుతుండగా యెహోవా అతన్ని ఆశీర్వ
దిస్తూ వచ్చాడు. **25** కొంతకాలానికి అతను
జొర్యా, ఎష్తాయోలు[f] మధ్య మహనెదానులో[g]
ఉన్నప్పుడు యెహోవా పవిత్రశక్తి అతన్ని ప్రేరే
పించడం[h] మొదలుపెట్టింది.

**14** అప్పుడు సమ్సోను తిమ్నాకు వెళ్లి
అక్కడ ఒక ఫిలిష్తీయుల అమ్మాయిని
చూశాడు. **2** కాబట్టి అతను తన తల్లిదండ్రు
లతో, “నేను తిమ్నాలో ఒక ఫిలిష్తీయుల
అమ్మాయిని చూశాను, మీరు ఆమెను తెచ్చి నాకు
పెళ్లి చేయండి” అన్నాడు. **3** కానీ అతని తల్లి
దండ్రులు, “నీ బంధువుల్లో, మన ప్రజలందరిలో
నీకు అమ్మాయే దొరకలేదా?[a] నువ్వు వెళ్లి సున్నతి
లేని ఫిలిష్తీయుల్లో నుండి భార్యను తెచ్చుకో
వాలా?” అన్నారు. కానీ సమ్సోను తన తండ్రితో,
“నా కోసం ఆమెను తీసుకురండి, ఆమె నాకు
సరైనది” అన్నాడు. **4** యెహోవాయే అలా
నడిపిస్తున్నాడని అతని తల్లిదండ్రులకు అర్థంకా
లేదు, ఎందుకంటే ఆ కాలంలో ఫిలిష్తీయులు
ఇశ్రాయేలీయుల్ని పరిపాలిస్తున్నారు కాబట్టి
సమ్సోను ఫిలిష్తీయులతో పోరాడే అవకాశం
కోసం చూస్తున్నాడు.[b]

**5** సమ్సోను తన తల్లిదండ్రులతో కలిసి
తిమ్నాకు వెళ్లాడు. అతను తిమ్నా ద్రాక్షతోటల
దగ్గరికి వచ్చేసరికి, ఇదిగో! ఒక కొదమ సింహం
గర్జిస్తూ అతనికి ఎదురొచ్చింది. **6** అప్పుడు
యెహోవా పవిత్రశక్తి అతన్ని శక్తిమంతుణ్ణి చేయ
డంతో[c] ఒక వ్యక్తి వట్టిచేతులతో మేకపిల్లను
రెండుగా చీల్చినట్టు సమ్సోను ఆ సింహాన్ని
రెండుగా చీల్చేశాడు. అయితే తాను చేసినదాని
గురించి అతను తన తండ్రికి గానీ తల్లికి గానీ
చెప్పలేదు. **7** తర్వాత అతను తిమ్నాకు వెళ్లి
ఆ స్త్రీతో మాట్లాడాడు, ఆమె సమ్సోను దృష్టికి
ఇంకా సరైనదిగానే అనిపించింది.[d]

**8** ఆ తర్వాత, సమ్సోను ఆమెను ఇంటికి తీసు
కురావడానికి[e] తిరిగెళ్తూ, సింహం కళేబరాన్ని
చూద్దామని అటువైపు తిరిగాడు. అక్కడ
సింహం కళేబరంలో తేనెటీగల గుంపు, తేనె
ఉండడం చూశాడు. **9** దాంతో అతను కొంచెం
తేనెను చేతుల్లోకి తీసుకుని నడుస్తూ తిన్నాడు.
అతను తన తల్లిదండ్రుల్ని కలుసుకున్నప్పుడు
వాళ్లు తినడానికి కొంచెం తేనె ఇచ్చాడు, అయితే
దాన్ని సింహం కళేబరంలో నుండి తీసినట్టు వాళ్లకు
చెప్పలేదు.

**10** సమ్సోను తండ్రి ఆ స్త్రీని చూడడానికి
వెళ్లాడు. అక్కడ సమ్సోను ఒక విందు ఏర్పాటు
చేశాడు; ఎందుకంటే, ఆ రోజుల్లో యువ
కులు అలా చేయడం ఆనవాయితీ. **11** ఫిలిష్తీ
యులు సమ్సోనును చూసినప్పుడు పెళ్లికుమారు
డితో పాటు ఉండడానికి 30 మంది యువకుల్ని

**13వ అధ్యా.**
a ఆది 32:29; న్యా 13:6
b న్యా 6:22, 23
c నిర్గ 33:20; యోహా 1:18
d న్యా 13:16
e హెబ్రీ 11:32
f యెహో 15:20, 33
g న్యా 18:11, 12
h న్యా 3:9, 10; న్యా 6:34; న్యా 11:29; 1స 11:6

**2వ వరుస**

**14వ అధ్యా.**
a ద్వితీ 7:3
b న్యా 13:1
c న్యా 13:24, 25
d న్యా 14:2
e ఆది 24:67; మత్త 1:24

తీసుకొచ్చారు. **12** అప్పుడు సమ్సోను వాళ్లతో ఇలా అన్నాడు: "దయచేసి మీకు ఒక పొడుపు కథ చెప్పనివ్వండి. విందు జరిగే ఏడురోజుల్లో మీరు దాన్ని విప్పి జవాబు చెప్తే నేను 30 నార దుస్తులు, 30 జతల బట్టలు మీకు ఇస్తాను. **13** ఒకవేళ మీరు జవాబు చెప్పలేకపోతే మీరు నాకు 30 నార దుస్తులు, 30 జతల బట్టలు ఇవ్వాలి." అందుకు వాళ్లు, "నీ పొడుపు కథను చెప్పు, మేము వినాలనుకుంటున్నాం" అన్నారు. **14** అప్పుడు సమ్సోను వాళ్లకిలా చెప్పాడు:

"తినే దానిలో నుండి తిండి
  వచ్చింది,
బలమైన దానిలో నుండి తియ్యనిది
  వచ్చింది."[a]

వాళ్లు ఆ పొడుపుకథను మూడు రోజుల పాటు విప్పలేకపోయారు. **15** నాలుగో రోజున వాళ్లు సమ్సోను భార్యతో, "నీ భర్త పొడుపు కథ అర్థాన్ని మాకు చెప్పేలా అతన్ని మాయ చేయి.[b] లేకపోతే మేము నిన్ను, నీ తండ్రి ఇంటి వాళ్లను తగలబెడతాం. మా ఆస్తుల్ని లాక్కోవడానికే మమ్మల్ని ఇక్కడికి ఆహ్వానించారా?" అని అన్నారు. **16** కాబట్టి సమ్సోను భార్య అతని ముందు ఏడుస్తూ, "నేనంటే నీకు ప్రేమ లేదు, నువ్వు నన్ను ద్వేషిస్తున్నావు.[c] నువ్వు నా ప్రజలకు ఒక పొడుపుకథ చెప్పావు, కానీ దాని అర్థాన్ని నాకు చెప్పలేదు" అని అంది. అందుకు సమ్సోను ఆమెతో, "నేను దాన్ని మా అమ్మానాన్నలకే చెప్పలేదు, అలాంటిది నీకు చెప్పాలా?" అన్నాడు. **17** కానీ ఆమె ఆ ఏడురోజుల విందులో మిగతా రోజులన్నీ అతని ముందు ఏడుస్తూనే ఉంది. ఆమె సమ్సోనును బాగా విసిగించడంతో చివరికి ఏడో రోజున అతను దాని అర్థాన్ని ఆమెకు చెప్పాడు. తర్వాత ఆమె దాన్ని తన ప్రజలకు చెప్పింది.[d] **18** ఏడో రోజున సూర్యాస్తమయానికి ముందు* ఆ నగర ప్రజలు సమ్సోనుకు ఇలా చెప్పారు:

"తేనె కన్నా తియ్యనిది ఏది?
సింహం కన్నా బలమైనది ఏది?"[e]

అప్పుడు సమ్సోను వాళ్లతో,

"మీరు నా పెయ్యతో దున్నకపోయుంటే,[a]
నా పొడుపుకథను విప్పేవాళ్లు కాదు"
  అని అన్నాడు.

**19** అప్పుడు యెహోవా పవిత్రశక్తి సమ్సోనును శక్తిమంతుణ్ణి చేసింది.[b] అతను అష్కెలోనుకు[c] వెళ్లి, అక్కడ 30 మంది పురుషుల్ని చంపి, వాళ్ల బట్టలు తీసుకుని పొడుపుకథ విప్పినవాళ్లకు ఇచ్చాడు.[d] సమ్సోను ఎంతో కోపంతో తన తండ్రి ఇంటికి వెళ్లిపోయాడు.

**20** అప్పుడు సమ్సోను భార్య[e] అతనితో ఉన్న యువకుల్లో ఒకతనికి ఇవ్వబడింది.[f]

**15** కొంతకాలం తర్వాత, గోధుమల కోత కాలంలో సమ్సోను ఒక మేకపిల్లను తీసుకుని తన భార్యను చూడడానికి వెళ్లాడు. అతను, "నేను పడక గదిలో* నా భార్య దగ్గరికి వెళ్లాలనుకుంటున్నాను" అన్నాడు. కానీ ఆమె తండ్రి సమ్సోనును లోపలికి వెళ్లనివ్వలేదు. **2** ఆమె తండ్రి ఇలా అన్నాడు: "నువ్వు ఆమెను నిజంగా ద్వేషిస్తున్నావని నేను అనుకున్నాను.[g] అందుకే నీతో ఉన్న యువకుల్లో ఒకతనికి ఆమెను ఇచ్చాను.[h] ఆమె చెల్లి ఆమెకన్నా అందంగా ఉంటుంది, దయచేసి ఆమెకు బదులు ఈమెను తీసుకో." **3** అయితే సమ్సోను ఇలా అన్నాడు: "ఈసారి నేను ఫిలిష్తీయులకు హాని చేస్తే వాళ్లు నన్ను తప్పు పట్టలేరు."

**4** కాబట్టి సమ్సోను వెళ్లి 300 నక్కల్ని పట్టుకొచ్చి, దివిటీల్ని తీసుకుని, రెండ్రెండు నక్కల తోకల్ని ముడివేశాడు; ఆ రెండు తోకల మధ్యలో ఒక దివిటీ పెట్టాడు. **5** తర్వాత అతను ఆ దివిటీల్ని వెలిగించి, ఆ నక్కల్ని ఫిలిష్తీయుల పంట చేలల్లోకి పంపించాడు. అతను పనల* నుండి, పంట చేల దాకా ప్రతీదాన్ని, అలాగే ద్రాక్షతోటల్ని, ఒలీవ తోటల్ని తగలబెట్టాడు.

**6** అప్పుడు ఫిలిష్తీయులు, "ఈ పని చేసింది ఎవరు?" అని అడిగారు. "తిమ్నా వాసి అల్లుడైన సమ్సోను ఈ పని చేశాడు. ఎందుకంటే సమ్సోను భార్యను ఆమె తండ్రి సమ్సోనుతో ఉన్న ఒక

---

**14:18** *లేదా "అతను లోపలి గదిలోకి వెళ్లడానికి ముందు" అయ్యుంటుంది.

**15:1** *లేదా "లోపలి గదిలో." **15:5** *లేదా "ధాన్యపు వెన్నుల కట్టల."

**14వ అధ్యా.**
a న్యా 14:8, 9
b న్యా 16:5
c న్యా 16:15
d న్యా 16:16, 18
e న్యా 14:14

**2వ వరుస**
a న్యా 14:15
b న్యా 13:24, 25
న్యా 14:6
న్యా 15:14
c యెహో 13:2, 3
న్యా 1:18
d న్యా 14:12
e న్యా 14:2
f న్యా 14:11
న్యా 15:1, 2

**15వ అధ్యా.**
g న్యా 14:17
h న్యా 14:11, 20

యువకునికి ఇచ్చాడు"[a] అని వాళ్లకు చెప్పారు.
దాంతో ఫిలిష్తీయులు వెళ్లి ఆమెను, ఆమె
తండ్రిని తగలబెట్టారు.[b] **7** అప్పుడు సమ్సోను
వాళ్లతో, "మీరు ఇలా చేశారు కాబట్టి, మీ మీద
పగ తీర్చుకునే వరకు నేను ఊరుకోను"
అన్నాడు.[c] **8** అతను ఒకరి తర్వాత ఒకర్ని
చంపుతూ, అలా చాలామందిని హతం చేశాడు.
తర్వాత అతను వెళ్లి, ఏతాము బండలోని
గుహలో* నివసించాడు.

**9** తర్వాత ఫిలిష్తీయులు వచ్చి యూదాలో
మకాం వేసి, లేహీ[d] అంతటా తిరగడం మొదలు
పెట్టారు. **10** అప్పుడు యూదావాళ్లు, "మీరెం
దుకు మా మీదికి వచ్చారు?" అన్నారు. దానికి
ఫిలిష్తీయులు, "మేము సమ్సోనును పట్టుకుని,*
అతను మాకు చేసినట్టే మేము అతనికి చేయ
డానికి వచ్చాం" అని చెప్పారు. **11** కాబట్టి
3,000 మంది యూదావాళ్లు ఏతాము బండ
లోని గుహలో* ఉన్న సమ్సోను దగ్గరికి వచ్చి,
"ఫిలిష్తీయులు మనల్ని పరిపాలిస్తున్నారని[e]
నీకు తెలీదా? మరి నువ్వు మాకు ఎందుకిలా
చేశావు?" అన్నారు. అందుకు సమ్సోను, "వాళ్లు
నాకు చేసినట్టే నేను వాళ్లకు చేశాను" అన్నాడు.
**12** కానీ వాళ్లు అతనితో, "నిన్ను పట్టు
కుని* ఫిలిష్తీయులకు అప్పగించడానికి వచ్చాం"
అన్నారు. అప్పుడు సమ్సోను వాళ్లతో, "మీరు
నన్ను చంపరని నాకు ఒట్టేయండి" అన్నాడు.
**13** అందుకు వాళ్లు, "లేదు, మేము నిన్ను
బంధించి వాళ్ల చేతికి అప్పగిస్తాం అంతే, మేము
మాత్రం నిన్ను చంపం" అన్నారు.

వాళ్లు రెండు కొత్త తాళ్లతో అతన్ని బంధించి,
ఏతాము బండలో నుండి తీసుకొచ్చారు.
**14** సమ్సోను లేహికి వచ్చినప్పుడు, అతన్ని
చూడగానే ఫిలిష్తీయులు విజయోత్సాహంతో
పెద్దగా కేకలు వేశారు. అప్పుడు యెహోవా పవి
త్రశక్తి సమ్సోనును శక్తిమంతుణ్ణి చేసింది,[f]
దాంతో అతని చేతులకు ఉన్న తాళ్లు
మంటల్లో కాలిన నారపోగుల్లా తెగిపోయాయి,
అతని చేతులమీద నుండి ఊడిపోయాయి.[g]
**15** సమ్సోనుకు, మగ గాడిద పచ్చి దవడ
ఎముక ఒకటి కనిపించింది; అతను చెయ్యి చాపి
దాన్ని అందుకుని దానితో 1,000 మంది పురు
షుల్ని చంపాడు.[a] **16** అప్పుడు సమ్సోను
ఇలా అన్నాడు:

"ఒక గాడిద దవడ ఎముకతో, ఒక
కుప్ప, రెండు కుప్పలు వేశాను!
ఒక గాడిద దవడ ఎముకతో 1,000
మందిని చంపాను."[b]

**17** అతను అలా అన్నాక, ఆ దవడ ఎము
కను పడేసి ఆ స్థలానికి రామత్లేహీ*[c] అని పేరు
పెట్టాడు. **18** అప్పుడు అతనికి బాగా దాహం
వేసింది, దాంతో అతను యెహోవాకు ఇలా
మొరపెట్టాడు: "నువ్వే నీ సేవకుడి చేతికి ఇంత
గొప్ప రక్షణను ఇచ్చావు. కానీ ఇప్పుడు నేను
దాహంతో చనిపోయి, సున్నతిలేని వాళ్ల చేతుల్లో
పడాలా?" **19** కాబట్టి దేవుడు లేహీలో ఒక
గుంటను తెరిచాడు, దానిలో నుండి నీళ్లు
ఉబికాయి.[d] నీళ్లు తాగాక సమ్సోనుకు శక్తి*
వచ్చింది, అతను తేరుకున్నాడు. అందుకే అతను
ఆ స్థలానికి ఏన్హక్కోరె# అని పేరు పెట్టాడు, అది
ఈ రోజు వరకు లేహీలోనే ఉంది.

**20** సమ్సోను ఫిలిష్తీయుల కాలంలో 20
సంవత్సరాలు ఇశ్రాయేలులో న్యాయాధిపతిగా
ఉన్నాడు.[e]

**16** ఒకసారి సమ్సోను గాజాకు వెళ్లి,
అక్కడ ఒక వేశ్యను చూసి ఆమె దగ్గరికి
వెళ్లాడు. **2** "సమ్సోను ఇక్కడికి వచ్చాడు"
అని గాజా ప్రజలకు తెలిసింది. కాబట్టి వాళ్లు
ఆ స్థలాన్ని చుట్టుముట్టి, నగర ద్వారం దగ్గర
రాత్రంతా అతని కోసం కాపు కాశారు. వాళ్లు,
"తెల్లవారాక అతన్ని చంపుదాం" అనుకుని
రాత్రంతా అక్కడే చప్పుడు చేయకుండా ఉన్నారు.
**3** అయితే సమ్సోను మధ్యరాత్రి వరకు అక్కడే
పడుకున్నాడు. తర్వాత అతను లేచి నగరం తలు
పుల్ని, వాటి రెండు ద్వారబంధాల్ని పట్టుకుని అడ్డ
గడియతోపాటు వాటిని ఊడబీకాడు. అతను
వాటిని తన భుజాల మీద వేసుకుని హెబ్రోనుకు

**15:8, 11** *లేదా "సందులో." **15:10, 12** *లేదా "కట్టేసి."

**15:17** *"దవడ ఎముకల కొండ" అని అర్థం.
**15:19** *పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి.
#"వేడుకునే వాని ఊట" అని అర్థం.

**15వ అధ్యా.**
a న్యా 14:11, 20
b న్యా 14:15
c న్యా 14:4
d 2స 23:11, 12
e న్యా 13:1
f న్యా 13:24, 25; న్యా 14:5, 6
g న్యా 16:9, 12

**2వ వరుస**
a న్యా 3:31
b న్యా 16:30
c న్యా 15:9
d నిర్గ 17:6
e ఆది 49:16; న్యా 2:16; న్యా 13:1, 5; న్యా 16:31; హెబ్రీ 11:32

ఎదురుగా ఉన్న కొండ శిఖరం మీదికి మోసు
కెళ్లాడు.
**4** ఆ తర్వాత, అతను శోరేకు లోయలో*
ఒక స్త్రీని ప్రేమించాడు, ఆమె పేరు దెలీలా.[a]
**5** కాబట్టి ఫిలిష్తీయుల పాలకులు ఆమె దగ్గరికి
వచ్చి ఇలా అన్నారు: "అతన్ని మాయ చేసి,*[b]
అతనికి అంత గొప్ప శక్తి ఎక్కడి నుండి వస్తుందో,
అతన్ని మేము ఎలా ఓడించి బంధించాలో, ఎలా
లొంగదీసుకోవాలో కనుక్కో. అలా చేయడానికి
నీకు ఒక్కొక్కరం 1,100 వెండి రూకలు ఇస్తాం."
**6** తర్వాత దెలీలా సమ్సోనుతో, "నీకు అంత
గొప్ప శక్తి ఎక్కడి నుండి వస్తుంది? నిన్ను వేటితో
కట్టి లొంగదీసుకోవచ్చు? దయచేసి నాకు చెప్పు"
అంది. **7** దానికి సమ్సోను, "ఎండని ఏడు
పచ్చి వింటి తీగలతో* నన్ను బంధిస్తే, నేను
బలహీనమైపోయి మామూలు మనిషిలా అవు
తాను" అని చెప్పాడు. **8** కాబట్టి ఫిలిష్తీయుల
పాలకులు ఎండని ఏడు పచ్చి వింటి తీగల్ని
ఆమెకు తెచ్చి ఇచ్చారు, ఆమె వాటితో సమ్సో
నును బంధించింది. **9** అప్పుడు వాళ్లు లోపలి
గదిలో కొంతమందిని మాటు వేయించారు.
ఆమె, "సమ్సోనూ! ఫిలిష్తీయులు వచ్చేశారు"
అని అరిచింది. దాంతో సమ్సోను, మంట తగ
లగానే నూలుపోగు తెగిపోయినంత సులభంగా
ఆ వింటి తీగల్ని తెంచేసుకున్నాడు.[c] అలా అతని
శక్తి వెనకున్న రహస్యం బయటపడలేదు.
**10** అప్పుడు దెలీలా సమ్సోనుతో, "ఇదిగో!
నువ్వు నన్ను వెర్రిదాన్ని చేసి* నాకు అబద్ధాలు
చెప్పావు. దయచేసి నిన్ను వేటితో బంధించ
వచ్చో చెప్పు" అంది. **11** అందుకు సమ్సోను
ఆమెతో, "ఏ పనికీ ఉపయోగించని కొత్త
తాళ్లతో నన్ను బంధిస్తే, నేను బలహీనమైపోయి
మామూలు మనిషిలా అవుతాను" అన్నాడు.
**12** దాంతో దెలీలా కొత్త తాళ్లను తీసుకుని
వాటితో అతన్ని బంధించి, "సమ్సోనూ! ఫిలిష్తీ
యులు వచ్చేశారు" అని అరిచింది. (ఈలోగా
వాళ్లు లోపలి గదిలో కొంతమందిని మాటు
వేయించారు.) అప్పుడు సమ్సోను తన చేతుల
కున్న తాళ్లను దారాల్లా తెంచేసుకున్నాడు.[d]

**16:4** *లేదా "వాగు దగ్గర." **16:5** *లేదా "ఒప్పించి." **16:7** *లేదా "స్నాయువులతో." **16:10** *లేదా "చిన్నచూపు చూసి."

**13** తర్వాత దెలీలా సమ్సోనుతో, "ఇప్పటి
దాకా నువ్వు నన్ను వెర్రిదాన్ని చేసి అబ
ద్ధాలు చెప్పావు.[a] నిన్ను వేటితో బంధించ
వచ్చో నాకు చెప్పు" అంది. అందుకు సమ్సోను
ఆమెతో, "నువ్వు నా తలకున్న ఏడు జడల్ని
మగ్గం దారంతో* అల్లితే నేను బలహీనుణ్ణి
అయిపోతాను" అన్నాడు. **14** కాబట్టి దెలీలా
సమ్సోను జడల్ని మేకుతో దిగ్గొట్టి, "సమ్సోనూ,
ఫిలిష్తీయులు వచ్చేశారు!" అని అరిచింది.
అప్పుడు సమ్సోను నిద్ర నుండి లేచి మగ్గం
మేకును, మగ్గం దారాన్ని ఊడదీసుకున్నాడు.
**15** అప్పుడు దెలీలా సమ్సోనుతో, "నీకు
నామీద నమ్మకమే లేనప్పుడు 'నిన్ను ప్రేమి
స్తున్నాను'[b] అని నాతో ఎలా అనగలుగుతు
న్నావు? ఈ మూడుసార్లు నువ్వు నన్ను వెర్రి
దాన్ని చేశావు, నీకు అంత గొప్ప శక్తి
ఎక్కడి నుండి వస్తుందో నువ్వు నాకు చెప్ప
లేదు"[c] అంది. **16** ఆమె ప్రతీరోజు అతన్ని
విసిగిస్తూ ఒత్తిడి చేస్తుండడంతో, చనిపోవాల
నుకునేంతగా అతని ప్రాణం విసిగిపోయింది.[d]
**17** చివరికి సమ్సోను అంతా ఆమెకు చెప్పేశాడు:
"ఇప్పటివరకు నా తలమీద మంగలికత్తి పడ
లేదు, ఎందుకంటే నేను పుట్టినప్పటి* నుండి దేవు
నికి నాజీరుగా ఉన్నాను.[e] ఎవరైనా నా జుట్టును
కత్తిరిస్తే నా శక్తి పోతుంది, నేను బలహీనమై
పోయి మిగతావాళ్లలా అవుతాను."
**18** సమ్సోను తన మనసులో ఉన్నదంతా
చెప్పాడని దెలీలాకు అర్థమైనప్పుడు ఆమె వెంటనే
ఫిలిష్తీయుల పాలకుల్ని పిలిపించింది.[f] "ఈసారి
రండి, అతను తన మనసులో ఉన్నదంతా నాకు
చెప్పాడు" అని వాళ్లకు కబురు పంపించింది.
దాంతో ఫిలిష్తీయుల పాలకులు డబ్బు తీసుకుని
ఆమె దగ్గరికి వచ్చారు. **19** ఆమె తన ఒడిలో
సమ్సోనును నిద్రపుచ్చి, ఒక మనిషిని పిలిచి
అతని చేత సమ్సోను తలమీద ఉన్న ఏడు
జడల్ని కత్తిరించింది. తర్వాత, అతని శక్తి
వెళ్లిపోతుండడంతో అతను ఆమె అదుపులోకి
వచ్చాడు. **20** అప్పుడు ఆమె, "సమ్సోనూ!
ఫిలిష్తీయులు వచ్చేశారు" అని అరిచింది.

**16:13** *లేదా "మగ్గం నిలువు పోగులతో." **16:17** *అక్ష., "నా తల్లి గర్భంలో ఉన్నప్పటి."

**16వ అధ్యా.**
a న్యా 16:18
b న్యా 14:15
c న్యా 15:14
d న్యా 16:9

**2వ వరుస**
a న్యా 16:7, 11
b న్యా 14:16
c న్యా 16:7
న్యా 16:11
న్యా 16:13
d న్యా 14:17
e సం 6:5
న్యా 13:5, 7
f న్యా 16:5

సమ్సోను నిద్ర లేచి, “నేను ఎప్పటిలాగే వెళ్లి
తప్పించుకుంటాను”[a] అని అనుకున్నాడు. కానీ
యెహోవా తనను విడిచిపెట్టాడని సమ్సో
నుకు తెలియలేదు. **21** కాబట్టి ఫిలిష్తీయులు
సమ్సోనును పట్టుకుని, అతని కళ్లు పీకే
శారు. తర్వాత అతన్ని గాజాకు తీసుకొచ్చి, రెండు
రాగి సంకెళ్లతో బంధించారు. అతను చెరసాలలో
తిరుగలి తిప్పేవాడయ్యాడు. **22** అయితే కత్తి
రించబడిన అతని తలవెంట్రుకలు మళ్లీ పెరగడం
మొదలుపెట్టాయి.[b]

**23** ఫిలిష్తీయుల పాలకులు తమ దేవుడైన
దాగోనుకు[c] పెద్ద ఎత్తున బలి అర్పించడానికి,
సంబరాలు చేసుకోవడానికి ఒకచోట సమకూ
డారు. వాళ్లు, “మన దేవుడు మన శత్రువైన
సమ్సోనును మన చేతికి అప్పగించాడు” అని
చెప్పుకున్నారు. **24** ప్రజలు తమ దేవుడి విగ్ర
హాన్ని చూసినప్పుడు, తమ దేవుణ్ణి ఇలా
స్తుతించారు: “మన దేశాన్ని సర్వనాశనం చేసి,[d]
మనలో చాలామందిని చంపిన[e] మన శత్రువును
మన దేవుడు మన చేతికి అప్పగించాడు.”

**25** వాళ్ల హృదయాలు ఉల్లాసంగా ఉండడంతో
వాళ్లు, “మనకు కొంచెం వినోదం అందించడానికి
సమ్సోనును పిలిపించండి” అన్నారు. దాంతో
వాళ్లు తమను ఆనందింపజేయడం కోసం సమ్సో
నును చెరసాల నుండి పిలిపించారు; అతన్ని
రెండు స్తంభాల మధ్య నిలబెట్టారు. **26** అప్పుడు
సమ్సోను తన చెయ్యి పట్టుకొని ఉన్న అబ్బా
యితో, “నేను ఈ గుడికి ఆధారంగా ఉన్న స్తంభా
లకు ఆనుకునేలా నన్ను వాటిని తాకనివ్వు”
అన్నాడు. **27** (ఆ సమయంలో ఆ గుడి స్త్రీపు
రుషులతో నిండిపోయి ఉంది. ఫిలిష్తీయుల పాల
కులందరూ అక్కడే ఉన్నారు. దాని పైకప్పు మీద
దాదాపు 3,000 మంది స్త్రీపురుషులు ఉన్నారు;
సమ్సోనును ఎగతాళి చేస్తుండగా వాళ్లు చూస్తూ
ఉన్నారు.)

**28** సమ్సోను[f] అప్పుడు యెహోవాను ఇలా
వేడుకున్నాడు: “సర్వోన్నత ప్రభువా, యెహోవా,
దయచేసి నన్ను గుర్తుచేసుకో; దేవా, దయచేసి
ఈ ఒక్కసారి నన్ను శక్తిమంతుణ్ణి చేయి;[g] నా
రెండు కళ్లలో ఒకదాని విషయంలో ఫిలిష్తీయుల
మీద పగ తీర్చుకోనివ్వు.”[h]

**29** తర్వాత సమ్సోను, గుడికి ఆధారంగా
మధ్యలో ఉన్న రెండు స్తంభాల్ని పట్టుకు
న్నాడు. అతను కుడిచేతిని ఒక స్తంభం మీద,
ఎడమచేతిని ఇంకో స్తంభం మీద ఆనించాడు.
**30** అప్పుడు సమ్సోను, “ఫిలిష్తీయులతో పాటు
నన్ను చనిపోనివ్వు!” అని అరిచి, తన పూర్తి
బలంతో వాటిని నెట్టాడు. దాంతో గుడి కూలి
అందులో ఉన్న పాలకుల మీద, ప్రజలందరి
మీద పడింది.[a] అలా, సమ్సోను తాను బ్రతికున్న
రోజుల్లో కన్నా తాను చనిపోతున్నప్పుడు ఎక్కువ
మందిని చంపాడు.[b]

**31** తర్వాత సమ్సోను సహోదరులు, అతని
తండ్రి ఇంటివాళ్లందరూ వచ్చి అతని మృత
దేహాన్ని తీసుకెళ్లారు. వాళ్లు జొర్యా,[c] ఎష్తాయోలు
మధ్యలో ఉన్న అతని తండ్రి మానోహ[d] సమా
ధిలో అతన్ని పాతిపెట్టారు. సమ్సోను ఇశ్రా
యేలులో 20 సంవత్సరాలు న్యాయాధిపతిగా
ఉన్నాడు.[e]

**17** ఎఫ్రాయిము పర్వత ప్రాంతంలో[f]
మీకా అనే ఒక వ్యక్తి ఉండేవాడు.
**2** అతను వాళ్ల అమ్మతో ఇలా అన్నాడు: “ఎవరో
నీ దగ్గర నుండి 1,100 వెండి రూకలు దొంగి
లించారు, నువ్వు ఆ దొంగను శపించడం
నేను విన్నాను. ఇదిగో, ఆ వెండి నా దగ్గరే
ఉంది, వాటిని తీసుకుంది నేనే.” అప్పుడు వాళ్ల
అమ్మ, “యెహోవా నా కుమారుణ్ణి దీవించాలి”
అంది. **3** అతను ఆ 1,100 వెండి రూకల్ని వాళ్ల
అమ్మకు తిరిగిచ్చేశాడు; కానీ ఆమె, “నేను ఆ
వెండిని యెహోవా కోసం ప్రతిష్ఠిస్తాను. వాటితో
నీ కోసం ఒక చెక్కుడు విగ్రహాన్ని, ఒక పోత*
విగ్రహాన్ని చేయించుకో.[g] ఇదిగో వాటిని మళ్లీ
నీకే ఇస్తున్నాను” అని చెప్పింది.

**4** అతను వెండిని వాళ్ల అమ్మకు తిరిగిచ్చే
శాక, ఆమె 200 వెండి రూకలు తీసి ఒక
కంసాలికి ఇచ్చింది. అతను ఒక చెక్కుడు విగ్ర
హాన్ని, ఒక పోత విగ్రహాన్ని తయారుచేశాడు;
వాటిని మీకా ఇంట్లో ఉంచారు. **5** ఈ మీకాకు
దేవుళ్ల గుడి ఒకటి ఉంది; అతను ఒక ఏఫో
దును,[h] గృహదేవతల విగ్రహాల్ని[i] తయారుచేసి,
తన కోసం యాజకునిగా సేవ చేయడానికి తన

17:3 *లేదా “లోహపు.”

**16వ అధ్యా.**
a న్యా 16:9; న్యా 16:12; న్యా 16:14
b న్యా 13:5
c 1స 5:4
d న్యా 15:4, 5
e న్యా 15:7, 8; న్యా 15:15, 16
f హెబ్రీ 11:32
g న్యా 14:5, 6; న్యా 14:19; న్యా 15:14
h న్యా 16:21

**2వ వరుస**
a న్యా 16:27
b న్యా 14:19; న్యా 15:7, 8; న్యా 15:15, 16
c న్యా 13:2
d న్యా 13:8
e న్యా 2:16; న్యా 15:20

**17వ అధ్యా.**
f యెహో 17:14, 15
g నిర్గ 20:4; లేవీ 26:1; ద్వితీ 27:15
h నిర్గ 28:6; న్యా 8:27
i ఆది 31:19

కుమారుల్లో ఒకతన్ని ప్రతిష్ఠించాడు.*[a] **6** ఆ
రోజుల్లో ఇశ్రాయేలీయులకు రాజు లేడు.[b] ప్రతీ
ఒక్కరు తమ దృష్టికి ఏది సరైనది అనిపిస్తే అది
చేస్తున్నారు.[c]

**7** ఆ కాలంలో యూదాలోని బేత్లెహేములో[d]
ఒక యువకుడు ఉండేవాడు. అతను ఒక
లేవీయుడు,[e] అతను కొంతకాలంగా యూదా
వంశస్థుల మధ్య నివసిస్తున్నాడు. **8** అతను
తాను నివసించడం కోసం ఒక స్థలం వెదక
డానికి యూదాలోని బేత్లెహేము నగరం నుండి
బయల్దేరాడు. అతను ప్రయాణిస్తూ, ఎఫ్రాయిము
పర్వత ప్రాంతంలో ఉన్న మీకా ఇంటికి
వచ్చాడు.[f] **9** అప్పుడు మీకా అతన్ని, "నువ్వు
ఎక్కడి నుండి వచ్చావు?" అని అడిగాడు.
దానికి అతను, "నేను యూదాలోని బేత్లెహే
ముకు చెందిన లేవీయుణ్ణి, నేను నివసించడానికి
ఒక స్థలం వెదుకుతున్నాను" అని చెప్పాడు.
**10** అందుకు మీకా అతనితో, "నాతో పాటు
ఉండి, నాకు తండ్రిగా,* యాజకునిగా సేవ చేయి.
నీకు భోజనంతో పాటు ఒక జత బట్టలు, సంవత్స
రానికి పది వెండి రూకలు ఇస్తాను" అన్నాడు.
దాంతో లేవీయుడు ఇంట్లోకి వెళ్లాడు. **11** అలా
ఆ లేవీయుడు మీకాతో పాటు ఉండడానికి ఒప్పు
కున్నాడు. అతను మీకా కుమారుల్లో ఒకడిలా
అయ్యాడు. **12** అంతేకాదు, మీకా తన కోసం
యాజకునిగా సేవ చేయడానికి ఆ లేవీయుణ్ణి
ప్రతిష్ఠించాడు.*[g] అతను మీకా ఇంట్లో నివసిం
చాడు. **13** అప్పుడు మీకా ఇలా అన్నాడు:
"ఒక లేవీయుడు నాకు యాజకుడు అయ్యాడు
కాబట్టి యెహోవా నాకు మేలు చేస్తాడని ఇప్పుడు
నాకు తెలుసు."

**18** ఆ రోజుల్లో ఇశ్రాయేలీయులకు రాజు
లేడు,[h] అప్పట్లో దాను గోత్రంవాళ్లు[i]
నివసించడానికి స్థలం కోసం చూస్తున్నారు.
ఎందుకంటే ఇశ్రాయేలు గోత్రాల మధ్య దాను
గోత్రంవాళ్లు సరిపడా స్వాస్థ్యం ఇంకా పొందలేదు.[j]

**2** కాబట్టి దాను వంశస్థులు దేశాన్ని
వేగు చూడడానికి, దాన్ని పరిశీలించడానికి
తమ గోత్రం నుండి సమర్థులైన ఐదుగురు మను
షుల్ని పంపించారు. వాళ్లు జొర్యాకు, ఎష్తాయో
లుకు[a] చెందినవాళ్లు. దాను వంశస్థులు వాళ్లతో,
"మీరు వెళ్లి, దేశాన్ని పరిశీలించండి" అని
చెప్పారు. దాంతో వాళ్లు ఎఫ్రాయిము పర్వత
ప్రాంతంలో ఉన్న మీకా ఇంటికి[b] వచ్చి, ఆ
రాత్రి అక్కడ ఉన్నారు. **3** వాళ్లు మీకా
ఇంటికి దగ్గర్లో ఉన్నప్పుడు, యువకుడైన ఆ
లేవీయుడి స్వరాన్ని* గుర్తుపట్టి అతని దగ్గరికి
వెళ్లి ఇలా అడిగారు: "నిన్ను ఇక్కడికి ఎవరు
తీసుకొచ్చారు? నువ్వు ఇక్కడ ఏం చేస్తున్నావు?
ఇక్కడ ఎందుకు ఉన్నావు?" **4** అందుకు ఆ
లేవీయుడు మీకా తనకు చేసింది వాళ్లకు చెప్తూ,
"అతని కోసం యాజకునిగా సేవ చేయడానికి
అతను నన్ను జీతానికి పెట్టుకున్నాడు"[c] అని
అన్నాడు. **5** అప్పుడు వాళ్లు, "మేము వెళ్లే
పని* సఫలం అవుతుందో లేదో దయచేసి దేవుణ్ణి
అడుగు" అని అతనితో అన్నారు. **6** అందుకు
ఆ యాజకుడు, "క్షేమంగా వెళ్లండి. మీ పనిలో*
యెహోవా మీతోపాటు ఉన్నాడు" అని వాళ్లకు
చెప్పాడు.

**7** ఆ ఐదుగురు మనుషులు ప్రయాణిస్తూ
లాయిషుకు[d] వచ్చారు. అక్కడి ప్రజలు సీదోనీ
యుల్లా ఎవరి మీదా ఆధారపడకుండా నివసిస్తుం
డడం వాళ్లు చూశారు. ఆ ప్రజలు ప్రశాంతంగా,
నిర్భయంగా ఉన్నారు.[e] దేశంలో వాళ్లను ఇబ్బంది
పెట్టే ఏ క్రూర పాలకుడూ లేడు. వాళ్లు సీదో
నీయులకు దూరంగా, ఎవరితోనూ సంబంధాలు
లేకుండా నివసిస్తున్నారు.

**8** ఆ ఐదుగురు మనుషులు జొర్యా, ఎష్తాయో
లులోని[f] తమ సహోదరుల దగ్గరికి తిరిగొచ్చి
నప్పుడు వాళ్లు, "మీరు వెళ్లిన పని ఏమైంది?" అని
అడిగారు. **9** అందుకు వాళ్లు ఇలా చెప్పారు:
"మనం వాళ్ల మీదికి వెళ్దాం. ఆ దేశం చాలా
మంచిగా ఉండడం మేము చూశాం. మీరెందుకు
సంకోచిస్తున్నారు? ఆలస్యం చేయకుండా వెళ్లి ఆ
దేశాన్ని స్వాధీనం చేసుకోండి. **10** మీరు అక్క
డికి వెళ్లినప్పుడు, ప్రజలు నిర్భయంగా ఉండడం,[g]
ఆ దేశం విశాలంగా ఉండడం మీరు గమనిస్తారు.

---

**17:5** *లేదా "ఒకతని చేతుల్ని అధికారంతో నింపాడు." **17:10** *లేదా "సలహాదారునిగా." **17:12** *లేదా "ఆ లేవీయుని చేతుల్ని అధికారంతో నింపాడు."

**18:3** *లేదా "యాసను." **18:5** *లేదా "మా ప్రయాణం." **18:6** *లేదా "ప్రయాణంలో."

---

**17వ అధ్యా.**

a సం 3:10; ద్వితీ 12:11, 13; 2ది 13:8, 9
b 1స 8:4, 5
c న్యా 21:25
d మీకా 5:2
e సం 3:45; యెహో 14:3; యెహో 18:7
f న్యా 17:1, 5
g సం 3:10; న్యా 17:5

**18వ అధ్యా.**

h న్యా 8:23; 1స 8:4, 5
i యెహో 19:40
j యెహో 19:47, 48; న్యా 1:34

**2వ వరుస**

a యెహో 19:41, 48
b న్యా 17:1, 5
c న్యా 17:9, 10
d యెహో 19:47, 48; న్యా 18:29
e న్యా 18:27
f యెహో 15:20, 33; న్యా 18:2
g న్యా 18:7, 27

దేవుడు దాన్ని మీ చేతికి అప్పగించాడు, ఆ
దేశంలో దేనికీ లోటు లేదు.”[a]
**11** అప్పుడు ఆయుధాలు ధరించిన 600
మంది దాను వంశస్థులు జొర్యా, ఎష్తాయోలు[b]
నుండి బయల్దేరారు. **12** వాళ్లు వెళ్లి యూదా
లోని కిర్యత్యారీము[c] దగ్గర మకాం వేశారు.
అందుకే ఆ స్థలాన్ని ఈ రోజు వరకు మహ
నెదాను*[d] అని పిలుస్తున్నారు, అది కిర్యత్యారీ
ముకు పడమటి వైపు ఉంది. **13** వాళ్లు అక్కడి
నుండి బయల్దేరి, ఎఫ్రాయిము పర్వత ప్రాంతా
నికి చేరుకుని అక్కడ మీకా ఇంటికి వచ్చారు.[e]
**14** అప్పుడు, లాయిషు ప్రాంతాన్ని వేగు చూడ
డానికి వెళ్లిన ఆ ఐదుగురు మనుషులు[f] తమ
సహోదరులతో ఇలా అన్నారు: “మీకు తెలుసా,
ఈ ఇళ్లలో ఒక ఏఫోదు, గృహదేవతల విగ్రహాలు,
ఒక చెక్కుడు విగ్రహం, ఒక పోత* విగ్రహం[g]
ఉన్నాయి. కాబట్టి ఇప్పుడు ఏమి చేయాలో మీరే
ఆలోచించండి.” **15** దాంతో వాళ్లు అక్కడ ఆగి,
మీకా ఇంటి దగ్గరున్న యువకుడైన లేవీయుని
ఇంటికి[h] వచ్చి అతని బాగోగులు అడిగారు.
**16** అప్పుడు, ఆయుధాలు ధరించివున్న 600
మంది దాను వంశస్థులు[i] ప్రవేశ ద్వారం దగ్గర
నిలబడివున్నారు. **17** దేశాన్ని వేగు చూడడా
నికి వెళ్లిన ఆ ఐదుగురు మనుషులు[j] చెక్కుడు
విగ్రహాన్ని, ఏఫోదును,[k] గృహదేవతల విగ్ర
హాల్ని,[l] పోత విగ్రహాన్ని[m] తీసుకోవడానికి లోప
లికి వెళ్లారు. (యాజకుడు[n] ఆయుధాలు ధరిం
చిన 600 మందితోపాటు ప్రవేశ ద్వారం దగ్గర
నిలబడివున్నాడు.) **18** వాళ్లు మీకా ఇంట్లోకి
వెళ్లి చెక్కుడు విగ్రహాన్ని, ఏఫోదును, గృహదేవ
తల విగ్రహాల్ని, పోత విగ్రహాన్ని తీసుకున్నారు.
అప్పుడు ఆ యాజకుడు వాళ్లతో, “మీరేం
చేస్తున్నారు?” అన్నాడు. **19** కానీ వాళ్లు అత
నితో ఇలా అన్నారు: “ఊరుకో, ఇంకేం మాట్లా
డొద్దు. మాతో వచ్చి మాకు తండ్రిగా,* యాజకు
నిగా ఉండు. నీకు ఏది మంచిది? ఒక మనిషి
ఇంటికి యాజకునిగా ఉండడమా?[o] లేదా ఇశ్రా
యేలులోని ఒక గోత్రానికి, వంశానికి యాజకు
నిగా ఉండడమా?”[a] **20** ఆ మాటలకు యాజ
కుడు సంతృప్తిపడి ఏఫోదును, గృహదేవతల
విగ్రహాల్ని, చెక్కుడు విగ్రహాన్ని[b] తీసుకుని
వాళ్లతో పాటు వెళ్లాడు.
**21** తర్వాత వాళ్లు పిల్లల్ని, మందల్ని, విలు
వైన వస్తువుల్ని తమ ముందు ఉంచి ప్రయాణం
కొనసాగించారు. **22** వాళ్లు మీకా ఇంటి నుండి
కొంత దూరం వెళ్లాక, మీకా చుట్టుపక్కల నివ
సిస్తున్నవాళ్లు ఒకచోట సమకూడారు. వాళ్లు
దాను వంశస్థుల్ని వెంబడించి వాళ్లను అందు
కున్నారు. **23** వాళ్లు దాను వంశస్థుల్ని కేకవేసి
పిలిచినప్పుడు, దాను వంశస్థులు వెనక్కి తిరిగి
మీకాను, “ఏంటి విషయం? ఎందుకు గుంపును
వెంటబెట్టుకుని వచ్చావు?” అని అడిగారు.
**24** అప్పుడు మీకా, “నేను చేసుకున్న నా
దేవుళ్లను మీరు తీసుకున్నారు, నా యాజ
కుణ్ణి కూడా తీసుకెళ్లారు. ఇంకా నాకు ఏమి
మిగిలింది? పైగా ‘ఏంటి విషయం’ అని నన్ను
అడుగుతున్నారా?” అన్నాడు. **25** అప్పుడు
దాను వంశస్థులు, “మామీద అరవకు, లేక
పోతే కోపంగా ఉన్న మనుషులు నీ మీద దాడి
చేస్తారేమో; అప్పుడు నీ ప్రాణం, నీ ఇంటివాళ్ల
ప్రాణాలు పోతాయి” అన్నారు. **26** ఆ మాట
అని దాను వంశస్థులు తమ దారిన వెళ్లిపోయారు;
వాళ్లు తనకన్నా బలంగా ఉండడం చూసి మీకా
వెనక్కి తిరిగి ఇంటికి వెళ్లిపోయాడు.
**27** దాను వంశస్థులు మీకా చేసుకున్న
దేవుళ్లను, అతని యాజకుణ్ణి తీసుకున్నాక,
లాయిషులో[c] ప్రశాంతంగా, నిర్భయంగా నివ
సిస్తున్న ప్రజల[d] దగ్గరికి వెళ్లారు. వాళ్లను కత్తితో
చంపి ఆ నగరాన్ని తగలబెట్టారు. **28** ఆ నగ
రాన్ని రక్షించేవాళ్లు ఎవ్వరూ లేరు, ఎందు
కంటే అది సీదోనుకు దూరంగా ఉంది; అంతే
కాదు వాళ్లకు ఎవ్వరితోనూ సంబంధాలు లేవు. ఆ
నగరం బేత్-రెహోబుకు[e] చెందిన లోయ మైదా
నంలో ఉంది. తర్వాత వాళ్లు ఆ నగరాన్ని మళ్లీ
కట్టి అందులో స్థిరపడ్డారు. **29** వాళ్లు ఇశ్రా
యేలు కుమారుడూ[f] తమ తండ్రీ అయిన దాను
పేరును ఆ నగరానికి పెట్టారు.[g] అయితే దానికి
అంతకుముందు లాయిషు అనే పేరు ఉండేది.[h]
**30** ఆ తర్వాత దాను వంశస్థులు తమ కోసం

**18:12** *“దాను శిబిరం” అని అర్థం. **18:14** *లేదా “లోహపు.” **18:19** *లేదా “సలహాదారు నిగా.”

**18వ అధ్యా.**
a నిర్గ 3:8; ద్వితీ 8:7-9
b న్యా 18:2
c 1స 7:1
d న్యా 13:24, 25
e న్యా 17:1, 5
f న్యా 18:2; న్యా 18:29
g ద్వితీ 27:15; న్యా 17:4, 5
h న్యా 17:7, 12; న్యా 18:30
i న్యా 18:11
j న్యా 18:2
k నిర్గ 28:6; న్యా 8:27
l ఆది 31:19
m లేవీ 19:4; ద్వితీ 27:15; న్యా 17:3-5
n న్యా 17:12
o న్యా 17:12

**2వ వరుస**
a న్యా 18:30
b న్యా 17:4, 5
c యెహో 19:47, 48; న్యా 18:29
d న్యా 18:7, 10
e సం 13:17, 21
f ఆది 30:6; ఆది 32:28
g యెహో 19:47, 48; న్యా 20:1; 1రా 4:25; 1రా 12:28, 29
h న్యా 18:7

చెక్కుడు విగ్రహాన్ని[a] నిలబెట్టుకున్నారు. ఆ దేశ
నివాసులు చెరగా తీసుకెళ్లబడిన రోజు వరకు,
మోషే మనవడూ గెర్షోము[b] కుమారుడూ అయిన
యోనాతాను,[c] అతని కుమారులు దాను వంశస్థు
లకు యాజకులుగా ఉన్నారు. **31** వాళ్లు మీకా
చేసిన చెక్కుడు విగ్రహాన్ని అక్కడ నిలబెట్టారు.
సత్యదేవుని మందిరం షిలోహులో[d] ఉన్నన్ని
రోజులు అది అక్కడే ఉంది.

**19** ఇశ్రాయేలీయులకు రాజు లేని ఆ
రోజుల్లో,[e] ఎఫ్రాయిము పర్వత
ప్రాంతంలోని[f] మారుమూల ప్రదేశంలో ఒక లేవీ
యుడు ఉండేవాడు; అతను యూదాలోని
బేత్లెహేముకు[g] చెందిన ఒక స్త్రీని ఉపపత్నిగా
తెచ్చుకున్నాడు. **2** అయితే ఆమె అతనికి
నమ్మకద్రోహం చేసింది; అతన్ని వదిలేసి యూదా
లోని బేత్లెహేములో ఉన్న తన తండ్రి ఇంటికి వెళ్లి
పోయింది. ఆమె నాలుగు నెలలు అక్కడే ఉంది.
**3** తర్వాత ఆమె భర్త, ఆమెను ఒప్పించి తిరిగి
తీసుకురావడానికి ఆమె దగ్గరికి వెళ్లాడు; అతని
తోపాటు అతని సేవకుడు ఉన్నాడు, రెండు గాడి
దలు ఉన్నాయి. ఆమె తన భర్తను తన తండ్రి
ఇంటి లోపలికి తీసుకొచ్చింది, అతన్ని చూసి ఆమె
తండ్రి సంతోషించాడు. **4** ఆ యువతి తండ్రి,
అంటే అతని మామ అతన్ని మూడు రోజులు
తన దగ్గరే ఉండేలా ఒప్పించాడు; వాళ్లు తింటూ
తాగుతూ ఉన్నారు, అతను రాత్రులు అక్కడే
గడిపాడు.

**5** నాలుగో రోజు, వాళ్లు బయల్దేరడానికి
పొద్దున్నే లేచినప్పుడు అతని మామ అతనితో,
"ఏమైనా తిను, నీకు శక్తి వస్తుంది; తర్వాత
వెళ్దువుగానీ" అన్నాడు. **6** కాబట్టి వాళ్లిద్దరూ
కూర్చుని కలిసి తిన్నారు, తాగారు. తర్వాత
అతని మామ అతనితో, "దయచేసి ఈ రాత్రి
ఇక్కడే ఉండి సంతోషంగా గడుపు"* అన్నాడు.
**7** అతను లేచి బయల్దేరబోతుండగా, అతని
మామ అతన్ని బ్రతిమాలుతూ ఉన్నాడు. దాంతో
అతను ఆ రాత్రి కూడా అక్కడే ఉండిపోయాడు.

**8** ఐదో రోజు, అతను బయల్దేరడానికి
పొద్దున్నే లేచినప్పుడు, అతని మామ, "దయ
చేసి ఏమైనా తిను, నీకు శక్తి వస్తుంది"
అన్నాడు. సాయంకాలం వరకు వాళ్లు సమయం
వెళ్లబుచ్చారు, వాళ్లిద్దరు భోంచేస్తూ ఉన్నారు.
**9** అతను లేచి తన ఉపపత్నిని, తన సేవకుణ్ణి
తీసుకుని వెళ్లబోతుండగా అతని మామ, అంటే ఆ
యువతి తండ్రి అతనితో ఇలా అన్నాడు: "చూడు!
సాయంత్రం కావస్తోంది. దయచేసి ఈ రాత్రి
ఇక్కడే ఉండిపో. కాసేపట్లో చీకటి పడుతుంది.
ఈ రాత్రి ఇక్కడే ఉండి సంతోషంగా గడుపు.
ఉదయాన్నే లేచి మీ ఇంటికి* బయల్దేరవచ్చు."
**10** కానీ అతను ఇంకో రాత్రి అక్కడ గడపా
లనుకోలేదు, కాబట్టి అతను లేచి ప్రయాణించి
యెబూసు దాకా, అంటే యెరూషలేము[a] దాకా
వచ్చాడు. అతనితోపాటు, జీను* వేసిన రెండు
గాడిదలు ఉన్నాయి, అలాగే అతని ఉపపత్ని,
సేవకుడు కూడా ఉన్నారు.

**11** వాళ్లు యెబూసుకు దగ్గర్లో ఉన్నప్పుడు
వెలుతురు దాదాపు తగ్గిపోయింది. దాంతో అతని
సేవకుడు అతన్ని, "మనం ఈ రాత్రి యెబూసీ
యుల నగరంలోనే ఆగి, ఇక్కడే ఉందామా?"
అని అడిగాడు. **12** కానీ అతని యజమాని
అతనితో, "మనం ఇశ్రాయేలీయులుకాని వాళ్ల
నగరంలో ఆగకూడదు. మనం గిబియా[b] దాకా
వెళ్దాం" అన్నాడు. **13** తర్వాత అతను తన
సేవకుడితో ఇలా అన్నాడు: "పద, మనం గిబి
యాకు గానీ రామాకు[c] గానీ చేరుకోవడానికి
ప్రయత్నిద్దాం. ఈ రాత్రి వాటిలో ఒకదానిలో
ఉందాం." **14** కాబట్టి వాళ్లు ప్రయాణం కొన
సాగించారు; వాళ్లు బెన్యామీనుకు చెందిన గిబి
యాకు దగ్గర్లో ఉన్నప్పుడు సూర్యుడు అస్త
మిస్తున్నాడు.

**15** కాబట్టి వాళ్లు అక్కడ ఆగి, ఆ రాత్రి ఉండ
డానికి గిబియా లోపలికి వెళ్లారు. వాళ్లు లోప
లికి వెళ్లి నగర వీధిలో కూర్చున్నారు, కానీ
ఆ రాత్రి వాళ్లను తమ ఇంట్లో ఉంచుకోవ
డానికి ఎవ్వరూ ముందుకురాలేదు.[d] **16** చివ
రికి ఆ సాయంకాలం, ఒక వృద్ధుడు పొలం
పని నుండి తిరిగొస్తున్నాడు. అతను ఎఫ్రా
యిము పర్వత ప్రాంతానికి[e] చెందినవాడు, కొంత

**18వ అధ్యా.**
a న్యా 17:1, 4; న్యా 18:18
b నిర్గ 2:21, 22
c న్యా 17:12
d నిర్గ 40:2; యెహో 18:1; 1స 1:3

**19వ అధ్యా.**
e 1స 8:4, 5
f యెహో 17:14, 15
g ఆది 35:19; మీకా 5:2

**2వ వరుస**
a యెహో 15:8, 63; యెహో 18:28; న్యా 1:8
b యెహో 18:28
c యెహో 18:21, 25
d ఆది 19:2
e న్యా 19:1

**19:6** *లేదా "నీ హృదయాన్ని ఉల్లాసంగా ఉంచుకో."

**19:9** *అక్ష., "డేరాకు." **19:10** *ఇది జంతువు మీద కూర్చోవడానికి దాని వీపు మీద వేసేది.

కాలంగా గిబియాలో ఉంటున్నాడు. కానీ ఆ నగర
నివాసులు మాత్రం బెన్యామీనీయులు.[a] **17** ఆ
వృద్ధుడు తల ఎత్తి, నగర వీధిలో ఉన్న ఆ
ప్రయాణికుణ్ణి చూసినప్పుడు, "నువ్వు ఎక్కడికి
వెళ్తున్నావు? ఎక్కడి నుండి వచ్చావు?" అని అడి
గాడు. **18** అందుకు అతను ఇలా చెప్పాడు:
"మేము యూదాలోని బేత్లెహేము నుండి ఎఫ్రా
యిము పర్వత ప్రాంతంలోని ఒక మారుమూల
ప్రదేశానికి వెళ్తున్నాం, నేను అక్కడివాణ్ణే. నేను
యూదాలోని బేత్లెహేముకు[b] వెళ్లాను, ఇప్పుడు
నేను యెహోవా మందిరానికి వెళ్తున్నాను,* కానీ
నన్ను ఎవ్వరూ తమ ఇంట్లోకి ఆహ్వానించట్లేదు.
**19** మా దగ్గర గాడిదలకు సరిపడా గడ్డి, మేత
ఉన్నాయి;[c] అలాగే నాకు, నా భార్యకు, నా సేవ
కుడికి కావాల్సిన రొట్టె,[d] ద్రాక్షారసం ఉన్నాయి.
మాకు కావాల్సినవన్నీ మా దగ్గర ఉన్నాయి."
**20** అయితే ఆ వృద్ధుడు, "నువ్వు క్షేమంగా
ఉండాలి! నీకేమైనా కావాల్సివస్తే నేను చూసు
కుంటాను. కానీ నగర వీధిలో మాత్రం రాత్రి
గడపవద్దు" అన్నాడు. **21** కాబట్టి ఆ వృద్ధుడు
అతన్ని తన ఇంట్లోకి తీసుకెళ్లాడు, గాడిదలకు
మేత పెట్టాడు. తర్వాత వాళ్లు కాళ్లు కడుక్కొని
తిన్నారు, తాగారు.

**22** వాళ్లు సంతోషంగా గడుపుతుండగా, ఆ నగ
రంలోని కొంతమంది పనికిమాలినవాళ్లు ఇంటిని
చుట్టుముట్టి తలుపులు బాదడం మొదలుపెట్టారు.
వాళ్లు ఆ ఇంటి యజమానియైన వృద్ధునితో, "నీ
ఇంటికి వచ్చిన ఆ మనిషిని బయటికి తీసుకురా,
మేము అతనితో సంభోగించాలి" అని అంటూ
ఉన్నారు.[e] **23** అప్పుడు ఆ ఇంటి యజమాని
బయటికి వచ్చి వాళ్లతో ఇలా అన్నాడు: "నా సహో
దరులారా, వద్దు, దయచేసి దుర్మార్గంగా ప్రవర్తిం
చకండి. ఆ మనిషి నా ఇంటికి వచ్చిన అతిథి. ఈ
నీచమైన పనికి ఒడిగట్టకండి. **24** ఇక్కడ కన్య
యైన నా కూతురు, అతని ఉపపత్ని ఉన్నారు.
నేను వాళ్లను బయటికి తెస్తాను, కావాలనుకుంటే
మీరు వాళ్లను అవమానించవచ్చు.[f] కానీ అతని
విషయంలో మీరు ఈ నీచమైన పనికి ఒడిగట్ట
కూడదు."

**25** అయితే ఆ మనుషులు అతని మాట
వినలేదు, కాబట్టి ఆ లేవీయుడు తన ఉపప
త్నిని[a] పట్టుకుని బయట ఉన్న వాళ్ల దగ్గ
రికి తీసుకొచ్చాడు. వాళ్లు ఆమెమీద అత్యాచారం
చేసి తెల్లారేదాకా రాత్రంతా ఆమెను అవమా
నిస్తూ ఉన్నారు. తెల్లవారుజామున వాళ్లు ఆమెను
పంపించేశారు. **26** తెల్లవారుజామున ఆ స్త్రీ,
తన భర్త* ఉన్న వృద్ధుని ఇంటి గుమ్మం దగ్గ
రికి వచ్చి, అక్కడ పడిపోయింది. వెలుగు వచ్చే
వరకు ఆమె అక్కడే పడి ఉంది. **27** ఉదయం
ఆమె భర్త లేచి, ప్రయాణం కొనసాగించడానికి
ఇంటి తలుపులు తెరిచినప్పుడు ఆ స్త్రీ, అంటే
అతని ఉపపత్ని ఇంటి గుమ్మం దగ్గర పడి ఉండడం
చూశాడు. ఆమె చేతులు గడప మీద ఉన్నాయి.
**28** అతను ఆమెతో, "లే, మనం వెళ్దాం" అని
అన్నాడు. కానీ ఆమెలో ఉలుకూ పలుకూ లేదు.
అప్పుడు అతను ఆమెను ఒక గాడిద మీద పెట్టి,
తన ఇంటికి బయల్దేరాడు.

**29** అతను ఇంటికి చేరుకున్నాక, వధించే
కత్తిని తీసుకుని తన ఉపపత్ని శవాన్ని 12
ముక్కలుగా కోసి, ఇశ్రాయేలులోని ఒక్కో
ప్రాంతానికి ఒక్కో ముక్కను పంపించాడు.
**30** అది చూసిన ప్రతీ ఒక్కరు, "ఇశ్రాయేలీ
యులు ఐగుప్తు నుండి వచ్చిన రోజు నుండి ఈ
రోజు వరకు ఇలాంటిది ఎప్పుడూ జరగలేదు,
ఎవరూ చూడలేదు. మీరు దీని గురించి ఆలో
చించి, చర్చించుకొని,[b] ఏం చేయాలో చెప్పండి"
అన్నారు.

**20** దాంతో, దాను[c] నుండి బెయేర్షెబా
వరకు, అలాగే గిలాదు ప్రాంతంలో[d]
ఉన్న ఇశ్రాయేలీయులందరూ వచ్చారు. సమాజ
మంతా మిస్పాలో యెహోవా ఎదుట ఐక్యంగా*
సమావేశమైంది.[e] **2** ప్రజలందరి ప్రధానులు,
అంటే ఇశ్రాయేలు గోత్రాల ప్రధానులందరూ
దేవుని ప్రజల సమాజంలో తమతమ స్థానాల్లోకి
వచ్చారు. అలాగే కత్తి ధరించిన 4,00,000
మంది సైనికులు[f] కూడా ఉన్నారు.

**3** ఇశ్రాయేలీయులు మిస్పాకు వెళ్లారని బెన్యా
మీనీయులు విన్నారు.

**19వ అధ్యా.**
*a* యెహో 18:21, 28
*b* న్యా 19:1, 2
*c* ఆది 24:32
*d* ఆది 18:5; ఆది 19:3
*e* ఆది 19:4, 5; లేవీ 20:13; రోమా 1:27; 1కొ 6:9, 10; యూదా 7
*f* ఆది 19:6-8

**2వ వరుస**
*a* న్యా 19:2
*b* న్యా 20:7

**20వ అధ్యా.**
*c* యెహో 19:47, 48; న్యా 18:29
*d* యెహో 22:9
*e* 1స 7:5; 1స 10:17; 2రా 25:23
*f* న్యా 20:17; 2స 24:9

**19:18** *లేదా "నేను యెహోవా మందిరంలో సేవ చేస్తాను" అయ్యుంటుంది.

**19:26** *అక్ష., "యజమాని." **20:1** *అక్ష., "ఒక్క మనిషిలా."

అప్పుడు ఇశ్రాయేలీయులు, “ఈ ఘోరం ఎలా
జరిగిందో చెప్పు”[a] అని అడిగారు. **4** అందుకు
ఆ లేవీయుడు,[b] అంటే చంపబడిన స్త్రీ భర్త
ఇలా చెప్పాడు: “నేను రాత్రి బస చేయడానికి నా
ఉపపత్నితో కలిసి బెన్యామీనీయులకు చెందిన
గిబియాకు వచ్చాను.[c] **5** రాత్రిపూట గిబియా
నివాసులు* నా మీదికి వచ్చి, ఇంటిని చుట్టు
ముట్టారు. వాళ్లు నన్ను చంపాలనుకున్నారు, కానీ
నా ఉపపత్ని మీద అత్యాచారం చేశారు, ఆమె
చనిపోయింది.[d] **6** దాంతో నేను ఆమె శవాన్ని
ముక్కలుముక్కలుగా కోసి, వాటిని ఇశ్రాయేలు
స్వాస్థ్యంలోని ప్రతీ ప్రాంతానికి పంపించాను;[e]
ఎందుకంటే వాళ్లు ఇశ్రాయేలులో అవమానకర
మైన, నీచమైన పని చేశారు. **7** కాబట్టి ఇశ్రా
యేలీయులైన మీరందరూ సలహా ఇవ్వండి, ఏం
చేయాలో చెప్పండి.”[f]

**8** అప్పుడు ప్రజలందరూ ఏకాభిప్రాయంతో*
లేచి ఇలా అన్నారు: “మనలో ఒక్కడు కూడా
తన డేరాకు గానీ తన ఇంటికి గానీ తిరి
గెళ్లడు. **9** మనం ఇప్పుడు గిబియాకు ఇలా
చేద్దాం: దాని మీదికి ఎవరు వెళ్లాలో మనం చీట్లు*
వేసుకుందాం.[g] **10** సైన్యానికి ఆహారం సమ
కూర్చడం కోసం ఇశ్రాయేలు గోత్రాలన్నిట్లో నుండి
100 మందిలో 10 మందిని, 1,000 మందిలో
100 మందిని, 10,000 మందిలో 1,000
మందిని తీసుకుందాం. బెన్యామీనుకు చెందిన గిబి
యావాళ్లు ఇశ్రాయేలులో నీచమైన పని చేశారు
కాబట్టి వాళ్లమీద ఆ సైన్యం చర్య తీసుకుంటుంది.”
**11** అలా ఇశ్రాయేలీయులందరూ ఆ నగరానికి
వ్యతిరేకంగా ఐక్యంగా* సమకూడారు.

**12** అప్పుడు ఇశ్రాయేలు గోత్రాల వాళ్లు,
బెన్యామీను గోత్రం వాళ్లందరికీ మనుషుల ద్వారా
ఇలా సందేశం పంపించారు: “మీ మధ్య ఇంత
ఘోరం ఎలా జరిగింది? **13** గిబియాలోని
ఆ పనికిమాలినవాళ్లను[h] అప్పగించండి. మేము
వాళ్లను చంపి ఇశ్రాయేలులో నుండి చెడుతనాన్ని
తీసేస్తాం.”[i] కానీ బెన్యామీనీయులు తమ సహో
దరులైన ఇశ్రాయేలీయుల మాట వినలేదు.

**14** అప్పుడు బెన్యామీనీయులు ఇశ్రాయేలీ
యులతో యుద్ధం చేయడానికి వాళ్లవాళ్ల నగ
రాల్లో నుండి వచ్చి గిబియాలో సమకూడారు.
**15** ఆ రోజున బెన్యామీనీయులు కత్తులు ధరిం
చిన 26,000 మందిని తమ నగరాల్లో నుండి
పోగుచేశారు, వాళ్లు కాకుండా 700 మంది ఎంపి
కచేయబడిన గిబియావాళ్లు ఉన్నారు. **16** ఆ
సైన్యంలో, 700 మంది ఎడమచేతి వాటం గల
ఎంపిక చేయబడిన సైనికులు ఉన్నారు. వాళ్లలో
ప్రతీ ఒక్కరు వడిసెల రాయితో తలవెంట్రుకను
కూడా గురి తప్పకుండా కొట్టగలరు.

**17** ఇశ్రాయేలీయులు బెన్యామీనీయుల్ని
కాకుండా, కత్తులు ధరించిన 4,00,000 మందిని
పోగుచేశారు,[a] వాళ్లలో ప్రతీ ఒక్కరు అనుభవం
గల యోధులు. **18** ఇశ్రాయేలీయులు లేచి
దేవుని దగ్గర విచారణ చేయడానికి[b] బేతేలుకు
వెళ్లారు. వాళ్లు, “బెన్యామీనీయులతో యుద్ధం
చేయడానికి మాలో ఎవరు నాయకత్వం వహిం
చాలి?” అని అడిగారు. అందుకు యెహోవా,
“యూదావాళ్లు నాయకత్వం వహించాలి” అని
చెప్పాడు.

**19** ఆ తర్వాత ఇశ్రాయేలీయులు ఉదయాన్నే
లేచి గిబియాకు ఎదురుగా మకాం వేశారు.

**20** అప్పుడు ఇశ్రాయేలీయులు వెళ్లి, బెన్యా
మీనీయులతో యుద్ధం చేయడానికి గిబియా
దగ్గర యుద్ధ పంక్తులు తీరారు. **21** బెన్యామీ
నీయులు గిబియాలో నుండి బయటికి వచ్చి,
ఆ రోజు 22,000 మంది ఇశ్రాయేలీయుల్ని
చంపారు. **22** అయితే ఇశ్రాయేలు సైన్యం
ధైర్యాన్ని చూపిస్తూ, మొదటి రోజు యుద్ధ
పంక్తులు తీరిన చోటే మళ్లీ యుద్ధ పంక్తులు
తీరారు. **23** అప్పుడు ఇశ్రాయేలీయులు వెళ్లి,
సాయంత్రం వరకు యెహోవా ఎదుట ఏడ్చారు;
వాళ్లు, “మేము మా సహోదరులైన బెన్యామీనీ
యులతో మళ్లీ యుద్ధం చేయడానికి వెళ్లాలా?”
అని యెహోవా దగ్గర విచారణ చేశారు.[c]
అందుకు యెహోవా, “వెళ్లండి” అని చెప్పాడు.

**24** కాబట్టి ఇశ్రాయేలీయులు రెండో రోజు
బెన్యామీనీయులతో యుద్ధం చేయడానికి వెళ్లారు.
**25** రెండో రోజు కూడా బెన్యామీనీయులు ఇశ్రా
యేలీయులతో యుద్ధం చేయడానికి గిబియాలో

**20వ అధ్యా.**
a న్యా 19:22
b న్యా 19:1, 2
c న్యా 19:12, 14
d న్యా 19:25, 26
e న్యా 19:29
f న్యా 19:30
g న్యా 20:18; సామె 16:33
h న్యా 19:22, 25
i ద్వితీ 13:5; ద్వితీ 17:7; ద్వితీ 22:22; 1కొ 5:6, 13

**2వ వరుస**
a న్యా 20:2
b నిర్గ 28:30; సం 27:21; న్యా 20:27
c న్యా 20:28

**20:5** *లేదా “జమీందారులు” అయ్యుంటుంది. **20:8, 11** *అక్ష., “ఒక్క మనిషిలా.” **20:9** *పదకోశం చూడండి.

నుండి బయటికి వచ్చి, కత్తులు ధరించిన
18,000 మంది ఇశ్రాయేలీయుల్ని చంపారు.[a]
**26** దాంతో ఇశ్రాయేలీయులందరూ బేతేలుకు
వెళ్లారు. వాళ్లు అక్కడ యెహోవా ఎదుట
కూర్చుని ఏడ్చారు;[b] వాళ్లు ఆ రోజు సాయంత్రం
దాకా ఉపవాసం ఉండి[c] యెహోవా ఎదుట దహ
నబలుల్ని,[d] సమాధాన బలుల్ని[e] అర్పించారు.
**27** ఆ తర్వాత ఇశ్రాయేలీయులు యెహోవా
దగ్గర విచారణ చేశారు,[f] ఎందుకంటే ఆ
రోజుల్లో సత్యదేవుని ఒప్పంద మందసం* అక్కడ
ఉండేది. **28** అహరోను మనవడూ ఎలియా
జరు కుమారుడూ అయిన ఫీనెహాసు[g] ఆ రోజుల్లో
మందసం ఎదుట సేవ చేస్తున్నాడు.* ఇశ్రాయేలీ
యులు, "మేము మా సహోదరులైన బెన్యామీనీ
యులతో యుద్ధం చేయడానికి మళ్లీ వెళ్లాలా,
వద్దా?" అని అడిగారు.[h] అందుకు యెహోవా,
"వెళ్లండి, రేపు నేను వాళ్లను మీ చేతికి అప్ప
గిస్తాను" అని చెప్పాడు. **29** అప్పుడు ఇశ్రాయే
లీయులు గిబియా చుట్టూ మనుషుల్ని మాటు
వేయించారు.[i]

**30** ఇశ్రాయేలీయులు మూడో రోజు బెన్యామీ
నీయుల మీదికి వెళ్లారు. వాళ్లు అంతకు
ముందులాగే గిబియా ఎదురుగా యుద్ధ పంక్తులు
తీరారు.[j] **31** వీళ్లతో యుద్ధం చేయడానికి
బెన్యామీనీయులు బయటికి వచ్చినప్పుడు, వాళ్లు
నగరం నుండి దూరంగా తీసుకెళ్లబడ్డారు.[k]
అప్పుడు బెన్యామీనీయులు ఇంతకుముందులాగే
రహదారుల్లో దాడిచేస్తూ, కొంతమందిని చంపడం
మొదలుపెట్టారు. వాటిలో ఒక రహదారి బేతే
లుకు వెళ్లేది, మరొకటి గిబియాకు వెళ్లేది.
పొలంలో వాళ్లు దాదాపు 30 మంది ఇశ్రాయే
లీయుల్ని చంపారు.[l] **32** కాబట్టి బెన్యామీనీ
యులు, "వాళ్లు ఇంతకుముందులాగే మన ఎదుట
ఓడిపోతున్నారు"[m] అని అనుకున్నారు. కానీ
ఇశ్రాయేలీయులు, "మనం పారిపోయి, వాళ్లను
నగరం నుండి దూరంగా రహదారుల్లోకి రప్పిద్దాం"
అని చెప్పుకున్నారు. **33** కాబట్టి ఇశ్రాయేలీ
యులందరూ తమ స్థానాల్లో నుండి లేచి బయల్తా
మారు దగ్గర యుద్ధ పంక్తులు తీరారు. అదే
సమయంలో మాటు వేసిన ఇశ్రాయేలీయులు
గిబియా సమీపంలో తామున్న చోటు నుండి బయ
టికి దూసుకొచ్చారు. **34** అలా ఇశ్రాయేలు
మొత్తంలో ఎంపికచేయబడిన 10,000 మంది
గిబియాకు ఎదురుగా వచ్చారు, అప్పుడు పెద్ద
ఎత్తున యుద్ధం జరిగింది. కానీ విపత్తు పొంచివుం
దని బెన్యామీనీయులకు తెలీదు.

**35** యెహోవా ఇశ్రాయేలీయుల ఎదుట
బెన్యామీనీయుల్ని ఓడించాడు.[a] ఆ రోజు ఇశ్రా
యేలీయులు బెన్యామీనులో 25,100 మందిని
చంపారు, వాళ్లందరూ కత్తులు ధరించినవాళ్లే.[b]

**36** అయితే ఇశ్రాయేలీయులు తమ ఎదుట
నుండి పారిపోతున్నప్పుడు, వాళ్లు ఓడిపోతారని
బెన్యామీనీయులు అనుకొన్నారు.[c] కానీ ఇశ్రాయే
లీయులు, గిబియా దగ్గర మాటువేసి ఉంచిన వాళ్ల
మీద నమ్మకంతో పారిపోయారు.[d] **37** మాటు
వేసినవాళ్లు వెంటనే గిబియా వైపు దూసుకెళ్లారు.
తర్వాత వాళ్లు అన్నివైపులా వెళ్లి, నగరంలోని
ప్రజలందర్నీ కత్తితో చంపారు.

**38** మాటు వేసినవాళ్లు నగరం నుండి పొగ
పైకి వచ్చేలా చేసి తమకు సంకేతమిచ్చేలా ఇశ్రా
యేలీయులు ముందే ఏర్పాటు చేసుకున్నారు.

**39** ఇశ్రాయేలీయులు యుద్ధం నుండి పారిపో
యినప్పుడు, బెన్యామీనీయులు దాడి చేయడం
మొదలుపెట్టి, దాదాపు 30 మంది ఇశ్రాయేలీ
యుల్ని చంపారు.[e] "ఇంతకుముందు యుద్ధంలో
లాగే వాళ్లు మళ్లీ మన ముందు ఓడిపో
తున్నారు చూడండి"[f] అని వాళ్లు అనుకున్నారు.
**40** అయితే దట్టమైన పొగ, సంకేతంలా నగరం
నుండి పైకి లేవడం మొదలైంది. బెన్యామీనీ
యులు వెనక్కి తిరిగి చూసినప్పుడు, నగరమంతా
తగలబడుతూ ఉంది, మంటలు ఆకాశం వైపు
లేస్తున్నాయి. **41** అప్పుడు ఇశ్రాయేలీయులు
వెనక్కి తిరిగి బెన్యామీనీయుల మీద దాడి
చేయడం మొదలుపెట్టారు, దాంతో విపత్తు
ముంచుకొచ్చిందని అర్థమై వాళ్లు భయపడ్డారు.
**42** కాబట్టి వాళ్లు ఇశ్రాయేలీయుల ఎదుట
నుండి ఎడారివైపు పారిపోయారు; కానీ ఇశ్రా
యేలీయులు వాళ్లను తరిమారు. నగరాల్లో
నుండి వస్తున్న ఇశ్రాయేలీయులు కూడా వాళ్లతో
కలిసి బెన్యామీనీయుల్ని చంపారు. **43** వాళ్లు

**20వ అధ్యా.**
a న్యా 20:21
b న్యా 20:23
c 2ది 20:3; ఎజ్రా 8:21
d లేవీ 1:3
e లేవీ 3:1
f సం 27:21; న్యా 20:18
g నిర్గ 6:25; సం 25:7
h న్యా 20:23
i యెహో 8:3, 4
j న్యా 20:20, 22
k న్యా 20:36
l న్యా 20:39
m న్యా 20:21, 25

**2వ వరుస**
a న్యా 20:28, 48
b న్యా 20:14, 15; న్యా 20:46
c న్యా 20:31
d న్యా 20:29
e న్యా 20:31
f న్యా 20:21, 25

**20:27** *లేదా "పెద్దపెట్టె." **20:28** *అక్ష., "నిలబడుతున్నాడు."

బెన్యామీనీయుల్ని అన్నివైపులా చుట్టుముట్టి,
తరుముతూ ఉన్నారు. వాళ్లు తూర్పు వైపున గిబి
యాకు ఎదురుగా బెన్యామీనీయుల్ని తొక్కేశారు.
**44** చివరికి 18,000 మంది బెన్యామీనీయులు
చనిపోయారు, వాళ్లందరూ బలమైన యోధులు.[a]

**45** మిగిలిన బెన్యామీనీయులు తిరిగి, ఎడా
రిలోని రిమ్మోను బండ దగ్గరికి పారిపోయారు.[b]
ఇశ్రాయేలీయులు రహదారుల్లో 5,000 మంది
బెన్యామీనీయుల్ని చంపారు; అంతేకాదు వాళ్లు
బెన్యామీనీయుల్ని గిదోము దాకా తరుము
కుంటూ వెళ్లి మరో 2,000 మందిని చంపారు.
**46** ఆ రోజున 25,000 మంది బెన్యామీనీయులు
చనిపోయారు, వాళ్లందరూ కత్తులు ధరించిన బల
మైన యోధులు.[c] **47** కానీ 600 మంది బెన్యా
మీనీయులు ఎడారిలోని రిమ్మోను బండ దగ్గరికి
పారిపోయారు. వాళ్లు అక్కడే నాలుగు నెలలు
నివసించారు.

**48** ఇశ్రాయేలీయులు వెనక్కి తిరిగి బెన్యామీ
నీయుల మీదికి వచ్చి, నగరంలో ఉన్న వాళ్లను
కత్తితో చంపారు; మిగిలిన సమస్తాన్ని, అంటే
మనుషుల్ని, పశువుల్ని చంపారు. అంతేకాదు
వాళ్లు తమ మార్గంలో ఉన్న నగరాలన్నిటినీ తగల
బెట్టారు.

**21** అప్పుడు ఇశ్రాయేలీయులు, తమలో
ఎవ్వరూ తమ కూతుర్ని బెన్యామీనీ
యులకు ఇచ్చి పెళ్లిచేయకూడదు[d] అని
మిస్పాలో ఒట్టు పెట్టుకున్నారు.[e] **2** తర్వాత,
ప్రజలు బేతేలుకు వచ్చి[f] అక్కడ సత్యదేవుని
ముందు సాయంత్రం వరకు కూర్చుని, పెద్దగా
ఏడుస్తూ ఉన్నారు. **3** వాళ్లు ఇలా అన్నారు:
"యెహోవా, ఇశ్రాయేలు దేవా, ఇశ్రాయేలులో
ఇలాంటిది ఎందుకు జరిగింది? ఈ రోజు ఇశ్రా
యేలులో నుండి ఒక గోత్రం లేకుండా పోయే
పరిస్థితి ఎందుకు వచ్చింది?" **4** తర్వాతి రోజు,
ప్రజలు ఉదయాన్నే లేచి దహనబలుల్ని, సమా
ధాన బలుల్ని[g] అర్పించడానికి అక్కడ ఒక బలి
పీఠం కట్టారు.

**5** అప్పుడు ఇశ్రాయేలీయులు, "మనతోపాటు
యెహోవా ఎదుట సమకూడడానికి ఇశ్రాయేలు
గోత్రాలన్నిట్లో ఎవరెవరు రాలేదు?" అని అడి
గారు. ఎందుకంటే తమతోపాటు మిస్పాలో

**20వ అధ్యా.**
a న్యా 20:15
b న్యా 21:13
c న్యా 20:15, 35

**21వ అధ్యా.**
d న్యా 21:18
e న్యా 20:1
f న్యా 20:18, 26
g లేవీ 3:1

**2వ వరుస**
a న్యా 21:1, 18
b లేవీ 5:4
లేవీ 19:12
మత్త 5:33
c న్యా 20:1
d న్యా 21:5
e యెహో 18:1
f న్యా 20:46, 47
g న్యా 21:8, 12
h న్యా 21:6

యెహోవా దగ్గరికి రానివాళ్లు ఖచ్చితంగా చంప
బడతారని వాళ్లు ఒట్టు పెట్టుకున్నారు. **6** తమ
సహోదరులైన బెన్యామీనీయులకు జరిగింది
చూసి ఇశ్రాయేలీయులు బాధపడ్డారు. వాళ్లు ఇలా
అన్నారు: "ఈ రోజు ఇశ్రాయేలులో నుండి ఒక
గోత్రం కొట్టివేయబడింది. **7** మన కూతుళ్లలో
ఎవ్వర్నీ వాళ్లకు భార్యలుగా ఇవ్వకూడదని[a]
మనం యెహోవా పేరున ప్రమాణం చేశాం[b]
కదా, మరిప్పుడు వాళ్లలో మిగిలినవాళ్లకు మనం
భార్యల్ని ఎలా తేవాలి?"

**8** అప్పుడు వాళ్లు, "ఇశ్రాయేలు గోత్రాల్లో
నుండి ఎవరెవరు మిస్పాలో యెహోవా ఎదుటికి
రాలేదు?"[c] అని అడిగారు. అయితే, యాబేష్గి
లాదు నుండి ఎవ్వరూ సమాజం ఉన్న పాలె
నికి రాలేదు. **9** ప్రజల్ని లెక్కపెట్టినప్పుడు
అక్కడ యాబేష్గిలాదు నివాసుల్లో ఒక్కరు కూడా
లేరని గమనించారు. **10** కాబట్టి ఇశ్రాయేలీ
యుల సమాజం అత్యంత బలవంతులైన 12,000
మందిని అక్కడికి పంపించారు. వాళ్లకు ఇలా ఆజ్ఞా
పించారు: "మీరు వెళ్లి యాబేష్గిలాదు నివాసుల్ని
కత్తితో చంపండి, స్త్రీలను, పిల్లల్ని కూడా విడిచి
పెట్టొద్దు.[d] **11** మీరు ఏం చేయాలంటే, ఆ నగ
రంలోని ప్రతీ పురుషుణ్ణి, కన్య కాని ప్రతీ స్త్రీని
చంపేయాలి." **12** వాళ్లు యాబేష్గిలాదు నివా
సుల్లో పురుషునితో ఎన్నడూ లైంగిక సంబంధాలు
పెట్టుకోని 400 మంది కన్యల్ని కనుగొన్నారు.
వాళ్లు ఆ అమ్మాయిల్ని కనాను దేశంలోని షిలో
హులో[e] ఉన్న పాలేనికి తీసుకొచ్చారు.

**13** అప్పుడు సమాజమంతా, రిమ్మోను బండ
దగ్గరున్న బెన్యామీనీయులతో[f] శాంతి కుదుర్చు
కుందామని వాళ్లకు సందేశం పంపించింది.
**14** కాబట్టి బెన్యామీనీయులు ఆ సమయంలో
వెనక్కి వచ్చారు. ఇశ్రాయేలీయులు తాము
యాబేష్గిలాదు స్త్రీలలో బ్రతకనిచ్చినవాళ్లను[g]
బెన్యామీనీయులకు ఇచ్చారు, అయితే ఆ స్త్రీలు
వాళ్లందరికీ సరిపోలేదు. **15** బెన్యామీనీయు
లకు జరిగినదాన్ని చూసి ప్రజలు బాధపడ్డారు.[h]
ఎందుకంటే యెహోవా ఇశ్రాయేలులోని మిగతా
గోత్రాల నుండి ఆ గోత్రాన్ని వేరు చేశాడు.
**16** అప్పుడు సమాజ పెద్దలు, "బెన్యామీ
నులో స్త్రీలందరూ నాశనమయ్యారు కదా, మరి

మిగిలినవాళ్లకు భార్యల్ని ఇవ్వడానికి మనమేం
చేయాలి?" అన్నారు. **17** తర్వాత వాళ్లు ఇలా
అన్నారు: "ఇశ్రాయేలు నుండి ఒక గోత్రం తుడి
చిపెట్టుకుపోకుండా మిగిలిన బెన్యామీనీయులకు
స్వాస్థ్యం ఉండాలి. **18** కానీ మనం మన
కూతుళ్లను వాళ్లకు భార్యలుగా ఇవ్వలేం; ఎందు
కంటే, 'బెన్యామీనీయులకు భార్యను ఇచ్చేవాడు
శపించబడినవాడు' అని ఇశ్రాయేలీయులు ఒట్టు
పెట్టుకున్నారు." [a]

**19** అప్పుడు వాళ్లు ఇలా అన్నారు: "ఇదిగో!
బేతేలుకు ఉత్తరాన, బేతేలు నుండి షెకె
ముకు వెళ్లే రహదారికి తూర్పున, లెబోనాకు
దక్షిణాన ఉన్న షిలోహులో[b] ప్రతీ సంవ
త్సరం యెహోవాకు ఒక పండుగ జరుగు
తుంది." **20** కాబట్టి వాళ్లు బెన్యామీనీయుల్ని
ఇలా ఆజ్ఞాపించారు: "మీరు వెళ్లి ద్రాక్షతోటల్లో
దాక్కొని ఉండండి. **21** షిలోహు యువతులు
వచ్చి నాట్యం* చేయడం మీరు చూసినప్పుడు,
మీలో ప్రతీ ఒక్కరు ద్రాక్షతోటల్లో నుండి బయ
టికి వచ్చి షిలోహు యువతుల్లో ఒకర్ని భార్యగా
పట్టుకోవాలి, తర్వాత మీరు బెన్యామీను ప్రాంతా
నికి వెళ్లిపోవాలి. **22** వాళ్ల తండ్రులు గానీ
సహోదరులు గానీ ఫిర్యాదు చేయడానికి మా
దగ్గరికి వస్తే, మేము వాళ్లకు ఇలా చెప్తాం: 'మేము
యుద్ధం చేసి వాళ్లలో ప్రతీ ఒక్కరికి భార్యను
ఇవ్వలేకపోయాం,[a] కాబట్టి వాళ్ల విషయంలో
మామీద దయ చూపించండి; పైగా మీ అంతట
మీరే మీ కూతుళ్లను వాళ్లకు ఇస్తే, మీరు ఒట్టు
మీరినట్టు అవుతుంది.' "[b]

**23** వాళ్లు చెప్పినట్టే బెన్యామీనీయులు
చేశారు. వాళ్లలో ప్రతీ ఒక్కరు నాట్యం చేస్తున్న
స్త్రీలలో నుండి ఒకర్ని భార్యగా ఎత్తుకెళ్లారు.
తర్వాత వాళ్లు తమ స్వాస్థ్యానికి తిరిగెళ్లి,
తమ నగరాల్ని మళ్లీ కట్టుకుని[c] వాటిలో స్థిర
పడ్డారు.

**24** అప్పుడు ఇశ్రాయేలీయుల్లో ప్రతీ ఒక్కరు
అక్కడి నుండి వాళ్లవాళ్ల గోత్రాలకు, వాళ్ల
వాళ్ల కుటుంబాలకు వెళ్లిపోయారు. ప్రతీ ఒక్కరు
అక్కడి నుండి తమ స్వాస్థ్యానికి బయల్దేరారు.

**25** ఆ రోజుల్లో ఇశ్రాయేలీయులకు రాజు
లేదు.[d] ప్రతీ ఒక్కరు తమ దృష్టికి ఏది సరైనది
అనిపిస్తే అది చేస్తున్నారు.

21:21 *లేదా "గుండ్రంగా తిరుగుతూ నాట్యం."

**21వ అధ్యా.**
a లేవీ 19:12; న్యా 21:1
b యెహో 18:1

**2వ వరుస**
a న్యా 21:12, 14
b న్యా 21:1, 18
c న్యా 20:48
d న్యా 17:6; 1స 8:4, 5

# రూతు

విషయసూచిక


1 ఎలీమెలెకు కుటుంబం మోయాబుకు తరలివెళ్లడం (1, 2)
నయోమి, ఓర్పా, రూతు విధవరాళ్లు అవడం (3-6)
రూతు నయోమికి, ఆమె దేవునికి విశ్వసనీయంగా ఉండడం (7-17)
నయోమి రూతుతో కలిసి బేత్లెహేముకు తిరిగెళ్లడం (18-22)

2 బోయజు పొలంలో రూతు పరిగె ఏరుకోవడం (1-3)
రూతు, బోయజు కలుసుకోవడం (4-16)
బోయజు చూపించిన దయ గురించి రూతు నయోమికి చెప్పడం (17-23)

3 నయోమి రూతుకు నిర్దేశాలివ్వడం (1-4)
కళ్లం దగ్గర రూతు, బోయజు (5-15)
రూతు నయోమి దగ్గరికి తిరిగెళ్లడం (16-18)

4 బోయజు తిరిగి కొనే వ్యక్తిగా వ్యవహరించడం (1-12)
బోయజు, రూతులకు ఓబేదు పుట్టడం (13-17)
దావీదు వంశావళి (18-22)

1 న్యాయాధిపతుల* కాలంలో,[a] దేశంలో
కరువు వచ్చింది; అప్పుడు ఒకతను తన
భార్యను, ఇద్దరు కుమారుల్ని తీసుకుని యూదా
లోని బేత్లెహేము[b] నుండి మోయాబు[c] ప్రాంతా
నికి పరదేశిగా వెళ్లాడు. 2 అతని పేరు ఎలీ
మెలెకు,* అతని భార్య పేరు నయోమి,# అతని
ఇద్దరు కుమారుల పేర్లు మహ్లోను,△ కిల్యోను.⊠
వాళ్లు యూదాలోని బేత్లెహేముకు చెందిన ఎఫ్రాతీ
యులు. వాళ్లు మోయాబు ప్రాంతానికి వెళ్లి అక్కడే
నివసించారు.

3 కొంతకాలానికి నయోమి భర్త ఎలీమె
లెకు చనిపోయాడు. ఇక ఆమెకు మిగిలింది,
ఆమె ఇద్దరు కుమారులే. 4 తర్వాత వాళ్లిద్దరు
మోయాబు స్త్రీలను పెళ్లి చేసుకున్నారు; ఒకామె
పేరు ఓర్పా, ఇంకొకామె పేరు రూతు.[d] వాళ్లక్కడ
దాదాపు పది సంవత్సరాలు ఉన్నారు. 5 ఆ
తర్వాత నయోమి ఇద్దరు కుమారులు మహ్లోను,
కిల్యోను కూడా చనిపోయారు. దాంతో ఆమెకు
భర్తే కాదు, కుమారులు కూడా లేకుండా
పోయారు. 6 కాబట్టి ఆమె తన ఇద్దరు
కోడళ్లతో కలిసి మోయాబు ప్రాంతం నుండి
బయల్దేరి తన సొంత దేశానికి తిరిగి ప్రయాణ
మైంది. ఎందుకంటే, యెహోవా మళ్లీ తన ప్రజల్ని
ఆశీర్వదించి వాళ్లకు ఆహారం ఇస్తున్నాడని ఆమె
మోయాబులో ఉన్నప్పుడు వింది.

7 ఆమె తన ఇద్దరు కోడళ్లతో కలిసి నివ
సిస్తున్న ప్రాంతాన్ని విడిచి బయల్దేరింది. వాళ్లు
అలా నడుస్తూ యూదా దేశానికి వెళ్తున్నప్పుడు
8 నయోమి తన ఇద్దరు కోడళ్లతో ఇలా అంది:
"మీరిద్దరూ మీ మీ తల్లుల ఇళ్లకు తిరిగెళ్లండి.
చనిపోయిన మీ భర్తల పట్ల, నా పట్ల మీరు
విశ్వసనీయ ప్రేమ చూపించినట్టే యెహోవా
కూడా మీ పట్ల విశ్వసనీయ ప్రేమ చూపించాలి;[e]
9 మీరిద్దరూ క్షేమంగా ఉండేలా* యెహోవా మీకు
భర్తల్ని ఇవ్వాలి."[f] తర్వాత ఆమె వాళ్లను ముద్దు
పెట్టుకుంది, వాళ్లు బిగ్గరగా ఏడ్చారు.
10 వాళ్లు ఆమెతో "లేదు, మేము నీతోపాటు నీ
ప్రజల దగ్గరికి వస్తాం" అని అంటూ ఉన్నారు.
11 కానీ నయోమి వాళ్లతో ఇలా అంది: "నా
కూతుళ్లారా, వెళ్లండి. మీరు నాతో రావడం దేనికి?
మీకు భర్తల్ని ఇవ్వడానికి నేను ఇంకా పిల్లల్ని కన
గలనా?[a] 12 నా కూతుళ్లారా, వెళ్లండి. నేను
చాలా ముసలిదాన్ని, నాది మళ్లీ పెళ్లి చేసుకునే
వయసు కాదు. ఒకవేళ ఈ రాత్రే నాకు పెళ్లయి,
కుమారులు పుట్టినా, 13 వాళ్లు పెద్దయ్యేంత
వరకు మీరు ఎదురుచూస్తూ ఉంటారా? వాళ్ల
కోసం మళ్లీ పెళ్లి చేసుకోకుండా ఉంటారా? నా
కూతుళ్లారా, వద్దు. మీ గురించి నాకు చాలా
బాధగా ఉంది. ఎందుకంటే, యెహోవా చెయ్యి
నాకు విరోధంగా తిరిగింది."[b]

14 మళ్లీ వాళ్లు బిగ్గరగా ఏడ్చారు. తర్వాత
ఓర్పా తన అత్తను ముద్దుపెట్టుకుని వెళ్లిపో
యింది. కానీ రూతు తన అత్తతోనే ఉండిపో
యింది. 15 కాబట్టి నయోమి రూతుతో ఇలా
అంది: "చూడు! నీ తోడికోడలు తన ప్రజల
దగ్గరికి, తన దేవుళ్ల దగ్గరికి తిరిగెళ్లిపోయింది.
నువ్వు కూడా ఆమెతోపాటు వెళ్లు."

16 కానీ రూతు ఇలా అంది: "నిన్ను విడి
చివెళ్లమని, నీతోపాటు రావద్దని నన్ను బ్రతిమా
లొద్దు; నువ్వు ఎక్కడికి వెళ్తే నేనూ అక్కడికి
వస్తాను, నువ్వు రాత్రి ఎక్కడ ఉంటే నేనూ అక్కడే
ఉంటాను. నీ ప్రజలే నా ప్రజలు, నీ దేవుడే నా
దేవుడు.[c] 17 నువ్వు ఎక్కడ చనిపోతే నేనూ
అక్కడే చనిపోతాను, అక్కడే పాతిపెట్టబడతాను.
చావు తప్ప ఇంకేదైనా నీ నుండి నన్ను వేరుచేస్తే
యెహోవా నన్ను తీవ్రంగా శిక్షించాలి."

18 రూతు తనతోనే వస్తానని పట్టుబట్టడం
చూసి నయోమి ఇక ఆమెను ఒప్పించే ప్రయత్నం
మానుకుంది. 19 అప్పుడు వాళ్లిద్దరూ తమ
ప్రయాణం కొనసాగించి బేత్లెహేముకు చేరు
కున్నారు.[d] వాళ్లు బేత్లెహేముకు రాగానే ఆ నగ
రమంతటా కలకలం మొదలైంది. అక్కడి స్త్రీలు,
"ఈమె నయోమి కదా?" అని అంటూ ఉన్నారు.
20 నయోమి ఆ స్త్రీలతో ఇలా అంది: "నన్ను
నయోమి# అని పిలవద్దు, మారా* అని పిలవండి.

1వ అధ్యా.
a న్యా 2:16
b మీకా 5:2
c ఆది 19:36, 37 ద్వితీ 2:9 న్యా 3:30
d మత్త 1:5
e నిర్గ 34:6 రూతు 2:20
f రూతు 3:1

2వ వరుస
a ద్వితీ 25:5, 6
b రూతు 1:20
c రూతు 2:11, 12
d రూతు 1:1, 2

1:1 *అక్ష., "న్యాయాధిపతులు న్యాయం తీర్చిన." 1:2 *"నా దేవుడు రాజు" అని అర్థం. 1:2, 20 #"మధురమైనది" అని అర్థం. 1:2 △"బల హీనపడు; జబ్బుపడు" అనే అర్థమున్న హీబ్రూ పదం నుండి వచ్చివుండవచ్చు. ⊠"క్షీణించిపోతున్న వాడు; అంతం కాబోతున్నవాడు" అని అర్థం. 1:9 *అక్ష., "విశ్రాంతి స్థలం పొందేలా."

1:20 *"చేదు" అని అర్థం.

ఎందుకంటే, సర్వశక్తిమంతుడు నా జీవితాన్ని చేదుమయం చేశాడు.[a] **21** నేను ఇక్కడి నుండి వెళ్లినప్పుడు నాకు అన్నీ ఉన్నాయి, కానీ యెహోవా నన్ను వట్టిచేతులతో తిరిగొచ్చేలా చేశాడు. యెహోవాయే నాకు విరోధి అయినప్పుడు, సర్వశక్తిమంతుడే నా మీదికి విపత్తు తీసుకొచ్చినప్పుడు[b] ఇక మీరు నన్ను నయోమి అని పిలవడం దేనికి?"

**22** ఇలా నయోమి మోయాబీయురాలైన తన కోడలు రూతుతో కలిసి మోయాబు ప్రాంతం[c] నుండి తిరిగొచ్చేసింది. వాళ్లు బార్లీ కోత మొదలయ్యే సమయంలో[d] బేత్లెహేముకు వచ్చారు.

**2** నయోమికి తన భర్త తరఫు బంధువు ఒకతను ఉన్నాడు; అతను చాలా ధనవంతుడు; అతని పేరు బోయజు,[e] అతను ఎలీమెలెకు వంశానికి చెందినవాడు.

**2** మోయాబీయురాలైన రూతు నయోమితో, "దయచేసి నన్ను పొలాల్లోకి వెళ్లనివ్వు. నేను వెళ్లి నా మీద దయ చూపించేవాళ్ల వెనక పరిగె ఏరుకుంటాను"[f] అంది. అప్పుడు నయోమి, "సరే అమ్మా,* వెళ్లు" అంది. **3** దాంతో ఆమె పొలాల్లోకి వెళ్లి కోత కోసేవాళ్ల వెనక పరిగె ఏరుకోవడం మొదలుపెట్టింది. అనుకోకుండా ఆమె ఎలీమెలెకు[g] వంశానికి చెందిన బోయజు[h] పొలంలోకి వచ్చింది. **4** సరిగ్గా అప్పుడే బోయజు బేత్లెహేము నుండి వచ్చి, కోత కోసేవాళ్లతో "యెహోవా మీకు తోడుండాలి" అన్నాడు. అందుకు వాళ్లు, "యెహోవా నిన్ను దీవించాలి" అన్నారు.

**5** తర్వాత బోయజు కోత కోసేవాళ్ల మీద అధికారిగా ఉన్న యువకుడిని, "ఆ అమ్మాయి ఎవరి తాలూకా?" అని అడిగాడు. **6** అందుకు ఆ యువకుడు ఇలా జవాబిచ్చాడు: "ఆ అమ్మాయి మోయాబీయురాలు.[i] ఆమె నయోమితోపాటు మోయాబు ప్రాంతం నుండి వచ్చింది.[j] **7** ఆమె, 'నేను పరిగె ఏరుకోవచ్చా?[k] కోత కోసేవాళ్లు వదిలేసిన ధాన్యపు వెన్నుల్ని* పోగేసుకోవచ్చా?' అని నన్ను అడిగింది. ఆమె పొద్దున వచ్చినప్పటి నుండి పనిచేస్తూనే ఉంది. ఇప్పుడే కాసేపు విశ్రాంతి తీసుకోవడానికి నీడపట్టున* కూర్చుంది."

**8** అప్పుడు బోయజు రూతుతో ఇలా అన్నాడు: "అమ్మా,* నా మాట విను. పరిగె ఏరుకోవడానికి వేరే పొలానికి వెళ్లకు, ఇంకెక్కడికీ వెళ్లకు; నా పొలంలో పనిచేసే అమ్మాయిలతోనే ఉండు.[a] **9** వాళ్లు ఎక్కడ కోత కోస్తున్నారో చూస్తూ, వాళ్లతోపాటే వెళ్లు. నిన్ను ఇబ్బంది పెట్టొద్దని* నా దగ్గర పనిచేసే అబ్బాయిలకు చెప్పాను. నీకు దాహం వేసినప్పుడు కుండల దగ్గరికెళ్లి ఆ అబ్బాయిలు చేదిన నీళ్లు తాగు."

**10** దాంతో ఆమె నేలమీద పడి సాష్టాంగ నమస్కారం చేసి అతనితో, "నేను నీ దృష్టిలో ఎందుకు దయ పొందానో, పరదేశినైన[b] నా గురించి నువ్వు ఎందుకు పట్టించుకుంటున్నావో తెలుసుకోవచ్చా?" అంది. **11** బోయజు ఆమెతో ఇలా అన్నాడు: "నీ భర్త చనిపోయిన తర్వాత నువ్వు నీ అత్త కోసం చేసిన దానంతటి గురించి నేను విన్నాను. అలాగే నువ్వు నీ తండ్రిని, తల్లిని, నీ బంధువుల దేశాన్ని విడిచి నీకు ఇంతకుముందు తెలియని ప్రజల దగ్గరికి రావడం గురించి కూడా నేను విన్నాను.[c] **12** నువ్వు చేసిన దానికి యెహోవా నీకు ప్రతిఫలం ఇవ్వాలి,[d] నువ్వు ఎవరి రెక్కల కిందైతే ఆశ్రయం పొందడానికి వచ్చావో ఆ ఇశ్రాయేలు దేవుడైన యెహోవా[e] నీకు తగిన జీతాన్ని* ఇవ్వాలి." **13** అందుకామె, "నా ప్రభువా, నీ దయ నా మీద ఇలాగే ఉండనివ్వు. ఎందుకంటే నేను నీ సేవకురాలిని కూడా కాదు, అయినా నువ్వు నన్ను ఓదార్చావు, నీ మాటలతో నీ సేవకురాలికి అభయమిచ్చావు" అని అంది.

**14** భోజన సమయమప్పుడు బోయజు ఆమెతో, "ఇక్కడికి వచ్చి భోజనం చేయి, నీ రొట్టె ముక్కను పుల్లటి ద్రాక్షారసంలో ముంచుకో" అన్నాడు. దాంతో ఆమె కోత కోసేవాళ్ల పక్కన కూర్చుంది. అప్పుడతను ఆమెకు కొంత వేయించిన ధాన్యాన్ని ఇచ్చాడు, ఆమె కడుపునిండా తింది, కొంత మిగిలింది కూడా. **15** ఆమె పరిగె

**1వ అధ్యా.**
a రూతు 1:13
b రూతు 1:3, 5
c సం 21:13; రూతు 1:1
d రూతు 2:23

**2వ అధ్యా.**
e రూతు 2:20; రూతు 4:21, 22; మత్త 1:5; లూకా 3:23, 32
f లేవీ 23:22; ద్వితీ 24:19
g రూతు 1:2
h రూతు 2:20
i రూతు 1:3, 4
j రూతు 1:16, 22
k లేవీ 23:22; ద్వితీ 24:19

**2వ వరుస**
a రూతు 2:22
b నిర్గ 23:9; లేవీ 19:34
c రూతు 1:14, 16
d రూతు 4:11, 17; మత్త 1:5, 16
e కీర్త 17:8; కీర్త 36:7; కీర్త 57:1; కీర్త 63:7

**2:2, 8** *అక్ష., "నా కూతురా." **2:7** *లేదా "పనల్ని" అయ్యుంటుంది.

**2:7** *లేదా "మంచె కింద; పందిరి కింద." **2:9** *లేదా "ముట్టొద్దని." **2:12** *లేదా "పూర్తి ప్రతిఫలాన్ని."

ఏరుకోవడానికి[a] లేచినప్పుడు బోయజు తన
దగ్గర పనిచేసే అబ్బాయిలకు ఇలా ఆజ్ఞాపిం
చాడు: "ఆమెను ధాన్యపు వెన్నుల* మధ్య కూడా
పరిగె ఏరుకోనివ్వండి, ఆమెను ఇబ్బంది పెట్ట
కండి.[b] 16 అంతేకాదు, మీరు పనల్లో నుండి
కొన్ని వెన్నుల్ని తీసి ఆమె ఏరుకోవడానికి వదిలే
యండి, ఆమెకు అడ్డు చెప్పకండి."

17 ఆమె సాయంత్రం వరకు పొలంలో పరిగె
ఏరుకుంటూనే ఉంది.[c] ఆమె తాను ఏరుకున్న
వెన్నుల్ని దుల్లగొట్టినప్పుడు, దాదాపు ఒక ఈఫా*
బార్లీ గింజలు వచ్చాయి. 18 ఆమె వాటిని
తీసుకుని నగరంలోకి వెళ్లింది. ఆమె ఏరుకొని
తెచ్చిన గింజల్ని ఆమె అత్త చూసింది. రూతు
తాను కడుపునిండా తిన్న తర్వాత మిగిలిన ఆహా
రాన్ని[d] కూడా తీసి అత్తకు ఇచ్చింది.

19 అప్పుడు నయోమి ఆమెతో, "ఇవాళ
నువ్వు ఎక్కడ పరిగె ఏరుకున్నావు? ఎక్కడ పని
చేశావు? నీ మీద దయ చూపించిన వ్యక్తి దీవించ
బడాలి"[e] అంది. దాంతో ఆమె తాను ఎవరి
పొలంలో పనిచేసిందో తన అత్తకు చెప్తూ,
"నేను ఇవాళ బోయజు అనే అతని పొలంలో
పని చేశాను" అంది. 20 అప్పుడు నయోమి
తన కోడలితో, "బ్రతికి ఉన్నవాళ్ల పట్ల, చనిపో
యినవాళ్ల పట్ల తన విశ్వసనీయ ప్రేమ చూపిం
చడం మానని యెహోవా అతన్ని దీవించాలి"[f]
అంది. ఆమె ఇంకా ఇలా అంది: "బోయజు
మన బంధువు.[g] అతను మనల్ని తిరిగి కొనగల
వ్యక్తుల్లో ఒకడు."*[h] 21 అప్పుడు మోయాబీ
యురాలైన రూతు ఇలా అంది: "అతను, 'నా
పంట మొత్తం కోత కోసేవరకు నా పనివాళ్ల
తోనే ఉండు' అని కూడా నాతో అన్నాడు."[i]
22 నయోమి తన కోడలు రూతుతో, "అమ్మా,*
నువ్వు వేరే పొలంలోకి వెళ్లి వేధింపులకు
లోనయ్యే కన్నా అతని పనమ్మాయిలతో కలిసి
పనిచేయడమే మంచిది" అంది.

23 కాబట్టి ఆమె బార్లీ కోత,[j] గోధుమల కోత
ముగిసే వరకు బోయజు దగ్గర పనిచేసే అమ్మా
యిలతోనే ఉండి పరిగె ఏరుకుంది. ఆమె తన అత్త
తోపాటే నివసిస్తూ ఉంది.[a]

3 అప్పుడామె అత్త నయోమి ఆమెతో ఇలా
అంది: "అమ్మా,* నువ్వొక ఇంటిదానివి
అయ్యేలా# నీ కోసం భర్తను△ వెతకాల్సిన
బాధ్యత నాకు లేదా?[b] 2 ఇదిగో, బోయజు
మన బంధువు.[c] నువ్వు పనిచేసింది అతని
పనమ్మాయిలతోనే. ఈ రాత్రి అతను కళ్లం*
దగ్గర బార్లీ గింజల్ని తూర్పారబట్టిస్తున్నాడు.
3 కాబట్టి స్నానం చేసి, కాస్త పరిమళ తైలం
పూసుకో; మంచి బట్టలు వేసుకుని కళ్లం దగ్గ
రికి వెళ్లు. అతను తిని, తాగే వరకు నువ్వు
అక్కడున్న సంగతి అతనికి తెలియనివ్వకు.
4 అతను పడుకునేటప్పుడు, అతను ఎక్కడ పడు
కుంటున్నాడో గమనించు; తర్వాత వెళ్లి అతని
పాదాల మీదున్న దుప్పటి తీసి, అక్కడే పడుకో.
అప్పుడు, నువ్వేం చేయాలో అతను నీకు
చెప్తాడు."

5 అందుకామె, "నువ్వు చెప్పిందంతా
చేస్తాను" అంది. 6 కాబట్టి ఆమె కళ్లం దగ్గ
రికి వెళ్లి, తన అత్త చెప్పిందంతా చేసింది.
7 బోయజు తిని, తాగి సంతోషంగా ఉన్నాడు.
తర్వాత అతను ధాన్యం కుప్ప పక్కన పడుకో
వడానికి వెళ్లాడు. అప్పుడామె నిశ్శబ్దంగా వచ్చి,
అతని పాదాల మీదున్న దుప్పటి తీసి పడు
కుంది. 8 అర్ధరాత్రి సమయంలో అతను చలికి
వణికిపోతూ ముందుకు వంగాడు, అప్పుడు తన
పాదాల దగ్గర ఒక అమ్మాయి పడుకొని ఉండడం
చూసి, 9 "ఎవరు నువ్వు?" అని అడిగాడు.
అందుకామె, "నేను రూతును, నీ సేవకురాలిని. నీ
వస్త్రాన్ని నీ సేవకురాలి మీద కప్పు, ఎందు
కంటే నువ్వు మమ్మల్ని తిరిగి కొనగల వ్యక్తివి"[d]
అని అంది. 10 అప్పుడతను ఇలా అన్నాడు:
"అమ్మా,* యెహోవా నిన్ను దీవించాలి. నువ్వు
ముందుకన్నా[e] ఈ సందర్భంలో ఎక్కువ విశ్వ
సనీయ ప్రేమను చూపించావు. ఎందుకంటే, పేద
వాళ్లేగానీ ధనికులేగానీ యువకుల దగ్గరికి
నువ్వు వెళ్లలేదు. 11 అమ్మా,* భయపడకు.

**2వ అధ్యా.**
a లేవీ 19:9; రూతు 2:2
b రూతు 2:9
c రూతు 2:7
d రూతు 2:14
e కీర్త 41:1
f నిర్గ 34:6; రూతు 1:8; కీర్త 36:7
g రూతు 2:1
h లేవీ 25:25; ద్వితీ 25:5, 6; రూతు 3:9, 12
i రూతు 2:8
j రూతు 1:22

**2వ వరుస**
a రూతు 1:16

**3వ అధ్యా.**
b రూతు 1:9
c రూతు 2:1, 20
d లేవీ 25:25; ద్వితీ 25:5, 6; రూతు 2:20
e రూతు 1:14, 16

---

**2:15** *లేదా "పనల" అయ్యుంటుంది. **2:17** *దాదాపు 22 లీటర్లు (13 కిలోలు). అనుబంధం B14 చూడండి. **2:20** *లేదా "తిరిగి కొనే (విడిపించే) హక్కు ఉన్న మన బంధువుల్లో ఒకడు." **2:22; 3:1, 10, 11** *అక్ష., "నా కూతురా."

**3:1** #లేదా "సురక్షితంగా ఉండేలా." △అక్ష., "విశ్రాంతి స్థలాన్ని." **3:2** *పదకోశం చూడండి.

నువ్వు అడిగిందంతా చేస్తాను,[a] నువ్వు చాలా
మంచిదానివని ఈ నగరంలో ఉన్న ప్రతీ
ఒక్కరికి తెలుసు. **12** నేను మిమ్మల్ని తిరిగి
కొనగల వ్యక్తిననే[b] మాట నిజమే, కానీ మిమ్మల్ని
తిరిగి కొనగల వ్యక్తి ఇంకొకతను ఉన్నాడు,
అతను నాకన్నా దగ్గరి బంధువు.[c] **13** ఈ రాత్రి
ఇక్కడే ఉండు, ఒకవేళ రేపు పొద్దున అతను
మిమ్మల్ని తిరిగి కొంటే మంచిది, అతన్నే కొననీ.[d]
కానీ ఒకవేళ అతనికి మిమ్మల్ని తిరిగి కొనడం
ఇష్టం లేకపోతే, యెహోవా జీవం తోడు నేనే
మిమ్మల్ని తిరిగి కొంటాను. తెల్లారేవరకు ఇక్కడే
పడుకో."

**14** కాబట్టి ఆమె తెల్లారేవరకు అతని పాదాల
దగ్గరే పడుకుని, ఒకరినొకరు గుర్తుపట్టేంత
వెలుతురు రాకముందే నిద్రలేచింది. అప్పుడతను
ఆమెతో, "ఒక స్త్రీ కళ్లం దగ్గరికి వచ్చిందనే
విషయం ఎవరికీ తెలియనివ్వకు" అన్నాడు.
**15** అంతేకాదు, "నువ్వు వేసుకున్న పైవస్త్రం
తీసుకొచ్చి, దాన్ని తెరిచి పట్టుకో" అన్నాడు. ఆమె
దాన్ని తెరిచి పట్టుకుంది, అప్పుడతను ఆరు కొల
తల* బార్లీ గింజలు అందులో పోసి, ఆమె మీద
పెట్టాడు. తర్వాత అతను నగరంలోకి వెళ్లాడు.

**16** ఆమె తన అత్త దగ్గరికి వెళ్లిపోయింది.
అప్పుడు నయోమి ఆమెను, "అమ్మా,* వెళ్లిన
పని ఏమైంది?"# అని అడిగింది. అప్పుడామె
బోయజు తనకు చేసిందంతా నయోమికి చెప్పింది.
**17** ఆమె ఇంకా ఇలా అంది: "అతను నాకు
ఈ ఆరు కొలతల బార్లీ గింజలు ఇచ్చి, 'మీ
అత్త దగ్గరికి వట్టి చేతులతో వెళ్లకు' అన్నాడు."
**18** అప్పుడు నయోమి ఆమెతో, "అమ్మా,* ఏమి
జరుగుతుందో నీకు తెలిసే వరకు ఇక్కడ కూర్చో,
ఎందుకంటే ఇవాళ ఈ విషయాన్ని తేల్చే వరకు
అతను విశ్రాంతి తీసుకోడు" అంది.

**4** బోయజు నగర ద్వారం[e] దగ్గరికి వెళ్లి అక్కడ
కూర్చున్నాడు. ఇదిగో! బోయజు చెప్పిన
దగ్గరి బంధువు*[f] అటుగా వెళ్తున్నాడు. అప్పుడు
బోయజు అతనితో, "ఓయీ, ఇలా వచ్చి
కూర్చో" అన్నాడు. అతను వచ్చి కూర్చున్నాడు.
**2** తర్వాత బోయజు నగరంలోని పదిమంది
పెద్దల్ని[a] పిలిపించి వాళ్లతో, "ఇక్కడ కూర్చోండి"
అన్నాడు. వాళ్లు కూర్చున్నారు.

**3** అప్పుడు బోయజు ఆ దగ్గరి బంధువుతో*[b]
ఇలా అన్నాడు: "మోయాబు ప్రాంతం నుండి తిరి
గొచ్చిన నయోమి,[c] మన సహోదరుడు ఎలీమె
లెకుకు[d] చెందిన భూమిని అమ్మాల్సిన పరిస్థితి
వచ్చింది. **4** కాబట్టి నేను ఆ విషయం నీకు
చెప్పాలనుకున్నాను. ఈ నగరవాసుల ముందు,
నా ప్రజల పెద్దల ముందు[e] దాన్ని కొను. నువ్వు
దాన్ని కొంటే కొను, ఒకవేళ నువ్వు కొనకపోతే ఆ
సంగతి నాతో చెప్పు. ఎందుకంటే, నీ తర్వాత దాన్ని
కొనే హక్కు ఉన్నది నాకే." అప్పుడతను, "దాన్ని
కొనడం నాకు ఇష్టమే" అన్నాడు.[f] **5** తర్వాత
బోయజు అతనితో, "నువ్వు నయోమి నుండి ఆ
భూమిని కొన్న రోజున, భర్త చనిపోయిన మోయా
బీయురాలైన రూతు నుండి కూడా దాన్ని కొనాలి.
అలా నువ్వు చనిపోయిన వ్యక్తి పేరును నిలిపి
అతని వారసత్వపు ఆస్తిని కాపాడాలి" అన్నాడు.[g]
**6** అప్పుడు ఆ దగ్గరి బంధువు* ఇలా అన్నాడు:
"నేను దాన్ని కొనలేను. ఎందుకంటే, నేను నా
సొంత వారసత్వపు ఆస్తిని పాడుచేసుకుంటా
నేమో. నా హక్కును తీసుకొని నువ్వే దాన్ని కొను,
నేను దాన్ని కొనలేను."

**7** తిరిగి కొనే హక్కుకు, దాన్ని బదిలీ చేయ
డానికి సంబంధించిన ప్రతీ వ్యవహారాన్ని చెల్లు
బాటు చేసేందుకు పూర్వం ఇశ్రాయేలులో ఉన్న
సంప్రదాయం ఏంటంటే, ఒక వ్యక్తి తన చెప్పు
తీసి[h] అవతలి వ్యక్తికి ఇవ్వాలి. ఇశ్రాయే
లులో ఒక ఒప్పందాన్ని ఖరారు చేయడానికి*
ఈ పద్ధతి పాటించేవాళ్లు. **8** కాబట్టి ఆ దగ్గరి
బంధువు* బోయజుతో, "దాన్ని నువ్వే కొను" అని
చెప్పి, తన చెప్పు తీసిచ్చాడు. **9** తర్వాత
బోయజు అక్కడున్న పెద్దలతో, ప్రజలందరితో
ఇలా అన్నాడు: "ఈ రోజు ఎలీమెలెకుకు, కిల్యో
నుకు, మహ్లోనుకు చెందినదంతా నేను నయోమి

**3వ అధ్యా.**
a రూతు 3:9
b లేవీ 25:25; రూతు 2:20
c రూతు 4:1
d రూతు 4:5

**4వ అధ్యా.**
e ద్వితీ 25:7; సామె 31:23
f రూతు 3:12

**2వ వరుస**
a ద్వితీ 16:18
b లేవీ 25:25; ద్వితీ 25:5, 6; రూతు 2:20; రూతు 3:9, 12
c రూతు 1:1, 6
d రూతు 1:2
e ఆది 23:18; యిర్మీ 32:9, 10
f రూతు 3:13
g ఆది 38:7, 8; ద్వితీ 25:5, 6
h ద్వితీ 25:7, 9

**3:15** *బహుశా సీయ కొలతలు కావచ్చు. దాదాపు 44 లీటర్లు (26 కిలోలు). అనుబంధం B14 చూడండి. **3:16, 18** *అక్ష., "నా కూతురా." **3:16** #అక్ష., "నువ్వు ఎవరు?" **4:1, 6, 8** *లేదా "తిరిగి కొనగల వ్యక్తి."

**4:3** *లేదా "తిరిగి కొనగల వ్యక్తితో." **4:7** *లేదా "ధృవీకరించడానికి."

నుండి కొంటున్నాను అనడానికి మీరే సాక్షులు.[a]
**10** అంతేకాదు మహ్లోను భార్యను అంటే
మోయాబీయురాలైన రూతును భార్యగా చేసు
కుంటున్నాను. అలా, చనిపోయిన వ్యక్తి పేరును
నిలిపి అతని వారసత్వాన్ని కాపాడతాను.[b] దాని
వల్ల, చనిపోయిన వ్యక్తి పేరు అతని సహోదరుల
మధ్య నుండి, అతని ఊరివాళ్ల మధ్య* నుండి చెరి
గిపోకుండా ఉంటుంది. ఈ రోజు మీరే దీనికి
సాక్షులు.”[c]

**11** అప్పుడు నగర ద్వారం దగ్గర ఉన్న ప్రజ
లందరు, పెద్దలు ఇలా అన్నారు: “మేము
సాక్షులం! నీ ఇంట్లోకి అడుగుపెడుతున్న
భార్యను యెహోవా దీవించాలి. ఆమె ఇశ్రాయేలీ
యులకు తల్లులైన రాహేలు, లేయాల్లా అవ్వాలి.[d]
నువ్వు ఎఫ్రాతాలో[e] వర్ధిల్లాలి, బేత్లెహేములో[f]
నీకు మంచిపేరు రావాలి. **12** ఈ యువతి
ద్వారా యెహోవా నీకు ఇచ్చే సంతానం[g] వల్ల నీ
ఇల్లు యూదా, తామారుల కుమారుడైన పెరెసు[h]
ఇంటిలా అవ్వాలి.”

**13** బోయజు రూతును పెళ్లి చేసుకుని,
ఆమెతో కలిశాడు. యెహోవా ఆమెను దీవిం
చడం వల్ల ఆమె గర్భం దాల్చి కుమారుణ్ణి కన్నది.
**14** అప్పుడు స్త్రీలు నయోమితో ఇలా అన్నారు:
“నేడు మీకు ఒక దగ్గరి బంధువు* ఉండేలా
చూసిన యెహోవా స్తుతించబడాలి! ఆయన పేరు
ఇశ్రాయేలులో చాటించబడాలి. **15** ఇతను*
నీ ప్రాణానికి ఊరటనిచ్చాడు, వృద్ధాప్యంలో
నిన్ను చూసుకుంటాడు. ఎందుకంటే నిన్ను
ప్రేమించే నీ కోడలికి, నీకు ఏడుగురు కుమారు
లకన్నా ఎక్కువైన నీ కోడలికి ఇతను పుట్టాడు.”
**16** నయోమి ఆ బిడ్డను చేతుల్లోకి తీసుకుని
హత్తుకుంది, ఆ బిడ్డ ఆలనాపాలనా చూసు
కుంది.* **17** అప్పుడు ఇరుగుపొరుగున ఉన్న
స్త్రీలు ఆ బాబుకు పేరు పెట్టారు. వాళ్లు, “నయో
మికి ఒక కుమారుడు పుట్టాడు” అంటూ, ఆ
బాబుకు ఓబేదు[a] అని పేరు పెట్టారు. అతను
దావీదు తండ్రైన యెష్షయికి[b] తండ్రి.

**18** పెరెసు వంశావళి[c] ఇది: పెరెసు ఎస్రో
నును[d] కన్నాడు, **19** ఎస్రోను రామును
కన్నాడు, రాము అమ్మీనాదాబును కన్నాడు,[e]
**20** అమ్మీనాదాబు[f] నయస్సోనును కన్నాడు,
నయస్సోను శల్మానును కన్నాడు, **21** శల్మాను
బోయజును కన్నాడు, బోయజు ఓబేదును
కన్నాడు, **22** ఓబేదు యెష్షయిని[g] కన్నాడు,
యెష్షయి దావీదును[h] కన్నాడు.

4:10 *అక్ష., “సొంత నగర ద్వారం.”

4:14 *లేదా “తిరిగి కొనగల వ్యక్తి.” 4:15 *అంటే, నయోమి మనవడు. 4:16 *లేదా “అతనికి దాది అయింది.”

**4వ అధ్యా.**
a ఆది 23:18; రూతు 4:4; యిర్మీ 32:12
b ఆది 38:7, 8; ద్వితీ 25:5, 6
c రూతు 4:4
d ఆది 28:3; ఆది 35:23-26; ఆది 46:15, 18; ఆది 46:22, 25
e ఆది 35:19
f రూతు 1:1; మీకా 5:2
g కీర్త 127:3
h ఆది 38:29; సం 26:20; మత్త 1:3

**2వ వరుస**
a మత్త 1:5; లూకా 3:23, 32
b 1స 17:12; యెష 11:1; రోమా 15:12
c రూతు 4:12; మత్త 1:2-6
d ఆది 46:12; సం 26:21; 1ది 2:5
e 1ది 2:9-15
f నిర్గ 6:23
g రూతు 4:17; 1స 16:1
h 2స 7:8; 1ది 2:13, 15

# సమూయేలు
## మొదటి గ్రంథం

విషయసూచిక


1 ఎల్కానా, అతని భార్యలు (1-8)
పిల్లలులేని హన్నా ఒక కుమారుడి కోసం ప్రార్థించడం (9-18)
సమూయేలు పుట్టడం, యెహోవాకు ఇవ్వబడడం (19-28)

2 హన్నా ప్రార్థన (1-11)
ఏలీ ఇద్దరు కుమారుల పాపాలు (12-26)
యెహోవా ఏలీ ఇంటికి తీర్పు తీర్చడం (27-36)

3 సమూయేలు ఒక ప్రవక్తగా ఉండేందుకు పిలవబడడం (1-21)

4 ఫిలిష్తీయులు మందసాన్ని స్వాధీనం చేసుకోవడం (1-11)
ఏలీ, అతని కుమారులు చనిపోవడం (12-22)

5 ఫిలిష్తీయుల ప్రాంతంలో మందసం (1-12)
దాగోనుకు అవమానం (1-5)
ఫిలిష్తీయులు బాధించబడడం (6-12)

6 ఫిలిష్తీయులు మందసాన్ని ఇశ్రాయేలుకు తిరిగి పంపించడం (1-21)

7 కిర్యత్యారీములో మందసం (1)
‘యెహోవాను మాత్రమే సేవించండి’ అని సమూయేలు ప్రోత్సహించడం (2-6)
మిస్పాలో ఇశ్రాయేలీయుల విజయం (7-14)
సమూయేలు ఇశ్రాయేలీయులకు న్యాయం తీర్చడం (15-17)

8 రాజు కావాలని ఇశ్రాయేలీయులు కోరడం (1-9)
సమూయేలు ప్రజల్ని హెచ్చరించడం (10-18)
రాజు కావాలన్న ప్రజల విన్నపాన్ని యెహోవా ఒప్పుకోవడం (19-22)

9 సమూయేలు సౌలును కలవడం (1-27)

10 సౌలును రాజుగా అభిషేకించడం (1-16)
సౌలును ప్రజల ముందుకు తీసుకురావడం (17-27)

11 సౌలు అమ్మోనీయుల్ని ఓడించడం (1-11)
సౌలును మళ్లీ రాజుగా ప్రకటించడం (12-15)

12 సమూయేలు వీడ్కోలు ప్రసంగం (1-25)
‘వ్యర్థమైన విగ్రహాల్ని అనుసరించకండి’ (21)
యెహోవా తన ప్రజల్ని విడిచిపెట్టడు (22)

13 సౌలు ఒక సైన్యాన్ని ఎంచుకోవడం (1-4)
సౌలు గర్వంగా ప్రవర్తించడం (5-9)
సమూయేలు సౌలును గద్దించడం (10-14)
ఇశ్రాయేలులో ఆయుధాలు లేవు (15-23)

14 మిక్మషులో యోనాతాను సాహస కార్యం (1-14)
ఇశ్రాయేలీయుల శత్రువుల్ని దేవుడు నాశనం చేయడం (15-23)
సౌలు తొందరపాటు ఒట్టు (24-46)
ప్రజలు రక్తంతో మాంసాన్ని తినడం (32-34)
సౌలు యుద్ధాలు; అతని కుటుంబం (47-52)

15 సౌలు అగగును చంపకుండా అవిధేయత చూపించడం (1-9)
సమూయేలు సౌలును గద్దించడం (10-23)
“బలి అర్పించడం కన్నా మాటకు లోబడడం మంచిది” (22)
దేవుడు సౌలును రాజుగా తిరస్కరించడం (24-29)
సమూయేలు అగగును చంపడం (30-35)

16 సమూయేలు దావీదును తర్వాతి రాజుగా అభిషేకించడం (1-13)
“యెహోవా హృదయాన్ని చూస్తాడు” (7)
దేవుని పవిత్రశక్తి సౌలు నుండి తీసేయబడడం (14-17)
దావీదు సౌలు కోసం వీణ వాయించేవాడు (18-23)

17 దావీదు గొల్యాతును ఓడించడం (1-58)
గొల్యాతు ఇశ్రాయేలీయుల్ని సవాలు చేయడం (8-10)
దావీదు ఆ సవాలును స్వీకరించడం (32-37)
దావీదు యెహోవా పేరున పోరాడడం (45-47)

18 దావీదు, యోనాతానుల స్నేహం (1-4)
దావీదు విజయాలు చూసి సౌలు అసూయపడడం (5-9)
సౌలు దావీదును చంపడానికి ప్రయత్నించడం (10-19)
దావీదు సౌలు కూతురైన మీకాలును పెళ్లి చేసుకోవడం (20-30)

19 సౌలు దావీదును ద్వేషిస్తూనే ఉండడం (1-13)
దావీదు సౌలు దగ్గర నుండి పారిపోవడం (14-24)

20 యోనాతాను దావీదు పట్ల విశ్వసనీయంగా ఉండడం (1-42)

21 దావీదు నోబులో సముఖపు రొట్టెలు తినడం (1-9)
దావీదు గాతులో పిచ్చివాడిలా నటించడం (10-15)

22 అదుల్లాములో, మిస్పాలో దావీదు (1-5)
సౌలు నోబు యాజకుల్ని చంపించడం (6-19)
అబ్యాతారు తప్పించుకోవడం (20-23)

23 దావీదు కెయీలా నగరాన్ని కాపాడడం (1-12)
సౌలు దావీదును తరమడం (13-15)
యోనాతాను దావీదును బలపర్చడం (16-18)
దావీదు సౌలు చేతుల్లో నుండి తృటిలో తప్పించుకోవడం (19-29)

24 దావీదు సౌలును చంపకపోవడం (1-22)
యెహోవా అభిషిక్తుని పట్ల దావీదు గౌరవం చూపించడం (6)

25 సమూయేలు చనిపోవడం (1)
నాబాలు దావీదు మనుషుల్ని అవమానించడం (2-13)
అబీగయీలు చేసిన తెలివైన పని (14-35)
‘యెహోవా జీవపు మూటలో భద్రంగా చుడతాడు’ (29)
తెలివితక్కువ నాబాలును యెహోవా మొత్తడం (36-38)
అబీగయీలు దావీదు భార్య కావడం (39-44)

26 దావీదు మళ్లీ సౌలును చంపకుండా వదిలేయడం (1-25)
యెహోవా అభిషిక్తుని పట్ల దావీదు గౌరవం చూపించడం (11)

27 ఫిలిష్తీయులు దావీదుకు సిక్లగును ఇవ్వడం (1-12)

28 ఏన్దోరులో, చనిపోయినవాళ్లను సంప్రదించే స్త్రీ దగ్గరికి సౌలు వెళ్లడం (1-25)

29 ఫిలిష్తీయులు దావీదును నమ్మకపోవడం (1-11)

30 అమాలేకీయులు సిక్లగు మీద దాడిచేసి, కాల్చేయడం (1-6)
దావీదు దేవుని సహాయంతో బలం పొందడం (6)
దావీదు అమాలేకీయుల్ని ఓడించడం (7-31)
దావీదు బందీలను తిరిగి తెచ్చుకోవడం (18, 19)
దోపుడుసొమ్ము విషయంలో దావీదు నియమం (23, 24)

31 సౌలు, అతని ముగ్గురు కుమారులు చనిపోవడం (1-13)

**1** ఎఫ్రాయిము పర్వత ప్రాంతంలోని రామ
తయిం-సోఫీములో[a] ఒక వ్యక్తి* ఉండే
వాడు. అతని పేరు ఎల్కానా.[b] అతను యెరో
హాము కుమారుడు. యెరోహాము ఎలీహు
కుమారుడు. ఎలీహు తోహు కుమారుడు.
తోహు, ఎఫ్రాయిము వాడైన సూపు కుమారుడు.
**2** ఎల్కానాకు ఇద్దరు భార్యలు. ఒకామె పేరు
హన్నా, ఇంకొకామె పేరు పెనిన్నా. పెనిన్నాకు
పిల్లలు ఉన్నారు కానీ హన్నాకు లేరు.
**3** ఎల్కానా, సైన్యాలకు అధిపతైన యెహోవాను
ఆరాధించడానికి,* బలులు అర్పించడానికి ప్రతీ
సంవత్సరం తన నగరం నుండి షిలోహుకు వెళ్లే
వాడు.[c] అక్కడే ఏలీ ఇద్దరు కుమారులైన
హొఫ్నీ, ఫీనెహాసు[d] యెహోవాకు యాజకులుగా
సేవ చేసేవాళ్లు.[e]

**4** ఒకరోజు ఎల్కానా బలి అర్పించినప్పుడు,
దానిలోని భాగాల్ని అతను తన భార్య పెని
న్నాకు, అలాగే ఆమె కుమారులందరికీ, కూతు
ళ్లందరికీ ఇచ్చాడు.[a] **5** కానీ హన్నాకు ఒక
ప్రత్యేక భాగాన్ని ఇచ్చాడు. ఎందుకంటే ఎల్కానా
హన్నాను ఎంతో ప్రేమించాడు; అయితే యెహోవా
ఆమెకు పిల్లల్ని ఇవ్వలేదు. **6** అంతేకాదు,
యెహోవా హన్నాకు పిల్లల్ని ఇవ్వలేదు కాబట్టి,
ఎల్కానా మరో భార్య పెనిన్నా హన్నాను బాధ
పెట్టాలని ఆమెను ఎప్పుడూ దెప్పిపొడిచేది.
**7** ప్రతీ సంవత్సరం ఆమె అలాగే చేసేది;
హన్నా యెహోవా మందిరానికి వెళ్లినప్పుడల్లా[b]
పెనిన్నా ఆమెను ఎంతగా దెప్పిపొడిచేదంటే
హన్నా ఏడ్చేది, భోజనం కూడా చేసేది కాదు.
**8** అయితే ఆమె భర్త ఎల్కానా ఆమెతో, “హన్నా,
ఎందుకు ఏడుస్తున్నావు? ఎందుకు భోజనం
చేయడం లేదు? ఎందుకంత బాధగా ఉన్నావు?
పదిమంది కుమారుల కన్నా నేను నీకు ఎక్కువ
కాదా?” అన్నాడు.

**9** వాళ్లు షిలోహులో తినడం, తాగడం పూర్త
యిన తర్వాత హన్నా లేచి బయటికి

---

**1:1** *లేదా “రామాకు చెందినవాడు, సూపు వంశస్థుడు.” **1:3** *లేదా “వంగి నమస్కరించడానికి.”

**1వ అధ్యా.**
*a* 1స 7:15, 17
*b* 1ది 6:22, 27
*c* నిర్గ 34:23; ద్వితీ 12:5, 6; యెహో 18:1; న్యా 21:19; లూకా 2:41
*d* 1స 2:12, 22; 1స 4:17
*e* సం 3:10; ద్వితీ 33:10; మలా 2:7

**2వ వరుస**
*a* లేవీ 7:15
*b* ద్వితీ 16:16; 1స 2:18, 19

వచ్చింది. ఆ సమయంలో యాజకుడైన ఏలీ యెహోవా ఆలయ*[a] ద్వారబంధం దగ్గర పీఠం మీద కూర్చొని ఉన్నాడు. **10** హన్నా ఎంతో దుఃఖంతో ఉంది. ఆమె యెహోవాకు ప్రార్థించడం[b] మొదలుపెట్టి విపరీతంగా ఏడుస్తోంది. **11** అప్పుడు ఆమె ఇలా ప్రమాణం చేసింది: "సైన్యాలకు అధిపతైన యెహోవా, నువ్వు నీ సేవకురాలినైన నా బాధను చూసి, నన్ను మర్చిపోకుండా గుర్తుపెట్టుకుని, నీ సేవకురాలినైన నాకు ఒక కుమారుణ్ణి ఇస్తే,[c] యెహోవా, ఆ అబ్బాయి తాను బ్రతికినన్ని రోజులు నిన్ను సేవించేలా అతన్ని నీకు ఇచ్చేస్తాను. అతని తల మీద మంగలికత్తి పడదు."[d]

**12** ఆమె చాలాసేపు యెహోవా ఎదుట ప్రార్థిస్తూ ఉండగా ఏలీ ఆమె నోటిని గమనిస్తూ ఉన్నాడు. **13** హన్నా తన మనసులోనే మాట్లాడుకుంటోంది, ఆమె పెదాలు మాత్రం వణుకుతున్నాయి కానీ మాటలు బయటికి వినిపించడం లేదు. అందుకే ఆమె తాగివుందని ఏలీ అనుకున్నాడు. **14** ఏలీ ఆమెతో, "ఎంతసేపు మత్తులో ఉంటావు? వెళ్లి, మత్తు దిగాక రా" అన్నాడు. **15** దానికి హన్నా ఇలా అంది: "లేదు ప్రభూ! నేను ఎంతో దుఃఖంలో ఉన్నాను; నేను ద్రాక్షారసాన్ని గానీ వేరే మద్యాన్ని గానీ తాగలేదు. కానీ యెహోవా ముందు నా హృదయాన్ని* కుమ్మరిస్తున్నాను.[e] **16** నీ సేవకురాలినైన నన్ను పనికిమాలినదానిగా ఎంచొద్దు. నేను ఇప్పటివరకు ఎంతో మనోవేదనతో, బాధతో మాట్లాడుతూ ఉన్నాను." **17** అప్పుడు ఏలీ, "క్షేమంగా వెళ్లు, ఇశ్రాయేలు దేవుడు నీ విన్నపాన్ని విని, నువ్వు కోరుకున్నదాన్ని నీకు అనుగ్రహించాలి" అన్నాడు.[f] **18** అందుకు హన్నా, "నీ సేవకురాలి మీద నీ దయ ఉండాలి" అంది. తర్వాత ఆమె తన దారిన వెళ్లిపోయింది, ఆమె భోజనం చేసింది, ఆ తర్వాత ఇంకెప్పుడూ ఆమె ముఖం బాధగా కనిపించలేదు.

**19** తర్వాత వాళ్లు పొద్దున్నే లేచి, యెహోవా ఎదుట సాష్టాంగపడ్డారు. ఆ తర్వాత రామాలో[g] ఉన్న తమ ఇంటికి తిరిగొచ్చారు. ఎల్కానా తన భార్య హన్నాతో కలిశాడు,* యెహోవా ఆమెను గుర్తుచేసుకున్నాడు.[a] **20** హన్నా ఒక సంవత్సరంలోపే* గర్భవతి అయ్యి ఒక కుమారుణ్ణి కన్నది. ఆమె అతనికి సమూయేలు# అని పేరు పెట్టింది.[b] ఎందుకంటే ఆమె ఇలా అంది: "నేను ఇతని కోసం యెహోవాను అడిగాను."

**21** కొంతకాలానికి ఎల్కానా తన కుటుంబమంతటితో కలిసి యెహోవాకు వార్షిక బలులు అర్పించడానికి,[c] తన మొక్కుబడి అర్పణ అర్పించడానికి వెళ్లాడు. **22** కానీ హన్నా వాళ్లతో పాటు వెళ్లలేదు.[d] ఆమె తన భర్తతో, "బాబు పాలు మానేయగానే అతన్ని యెహోవా మందిరానికి తీసుకొస్తాను; ఇక అప్పటినుండి అతను అక్కడే ఉంటాడు"[e] అని అంది. **23** అందుకు ఆమె భర్త ఎల్కానా ఆమెతో, "నీకు ఏది మంచిదనిపిస్తే అది చేయి. బాబుకు పాలు మాన్పించే వరకు నువ్వు ఇంట్లోనే ఉండు. నువ్వు చెప్పినదాన్ని యెహోవా నెరవేర్చాలి" అన్నాడు. దాంతో ఆమె ఇంట్లోనే ఉండి పాలు మాన్పించేంత వరకు తన కుమారుని ఆలనాపాలనా చూసుకుంది.

**24** ఆమె పాలు మాన్పించగానే బాబును షిలోహుకు తీసుకెళ్లింది. ఆమె మూడేళ్ల ఎద్దును, ఒక ఈఫా* పిండిని, పెద్ద పాత్రలో ద్రాక్షారసాన్ని[f] కూడా వెంట తీసుకెళ్లింది. ఆమె తన బాబును తీసుకొని షిలోహులో[g] ఉన్న యెహోవా మందిరానికి వచ్చింది. **25** తర్వాత వాళ్లు ఎద్దును వధించి ఆ అబ్బాయిని ఏలీ దగ్గరికి తీసుకెళ్లారు. **26** అప్పుడు ఆమె ఇలా అంది: "ప్రభూ! నీ జీవం తోడు, యెహోవాకు ప్రార్థించడానికి ఈ స్థలంలో నీతోపాటు నిలబడిన ఆ స్త్రీని నేనే.[h] **27** ఈ బాబు కోసమే నేను ప్రార్థించాను, నేను యెహోవాకు చేసుకున్న విన్నపాన్ని ఆయన అనుగ్రహించాడు.[i] **28** కాబట్టి ఇప్పుడు నేను అతన్ని యెహోవాకే ఇచ్చేస్తున్నాను.* అతను బ్రతికినన్ని రోజులు యెహోవాకే చెందుతాడు."

తర్వాత అతను# యెహోవాకు సాష్టాంగపడ్డాడు.

**1వ అధ్యా.**
a నిర్గ 25:8; 1స 3:3; 2స 7:2
b కీర్త 55:22; కీర్త 65:2
c ఆది 30:22
d సం 6:5
e కీర్త 42:6; కీర్త 62:8; కీర్త 142:2
f 1స 1:11
g 1స 1:1

**2వ వరుస**
a 1స 1:11; కీర్త 66:19; సామె 15:29
b ఆది 5:29; ఆది 41:51; నిర్గ 2:21, 22; మత్త 1:21
c 1స 1:3
d ద్వితీ 16:16
e 1స 1:11; 1స 2:11; 2ది 31:16
f సం 15:8-10
g యెహో 18:1
h 1స 1:15
i 1స 1:11, 17; కీర్త 66:19

**1:9** *అంటే, గుడారం. **1:15** *లేదా "ప్రాణాన్ని." పదకోశం చూడండి.

**1:19** *లేదా "లైంగిక సంబంధం పెట్టుకున్నాడు." **1:20** *లేదా "తగిన సమయంలో" అయ్యుంటుంది. #"దేవుని పేరు" అని అర్థం. **1:24** *దాదాపు 22 లీటర్లు (13 కిలోలు). అనుబంధం B14 చూడండి. **1:28** *అక్ష., "అప్పుగా ఇస్తున్నాను." #ఎల్కానాను సూచిస్తుందని స్పష్టమౌతోంది.

**2** అప్పుడు హన్నా ఇలా ప్రార్థించింది:
“నా హృదయం యెహోవాను బట్టి
సంతోషిస్తోంది;[a]
యెహోవా నా కొమ్మును* హెచ్చించాడు.
నా శత్రువులకు వ్యతిరేకంగా నేను
ధైర్యంగా మాట్లాడుతున్నాను,
ఎందుకంటే నేను నీ రక్షణ కార్యాల్ని బట్టి
సంతోషిస్తున్నాను.
**2** యెహోవా, నీలాంటి పవిత్రుడు
ఎవ్వరూ లేరు,
నీలాంటి వాళ్లు ఎవ్వరూ లేరు,[b]
మా దేవునిలాంటి ఆశ్రయదుర్గం*
ఏదీ లేదు.[c]
**3** గర్వంతో మాట్లాడుతూ ఉండకండి;
మీ నోటి నుండి ఎలాంటి అహంకారపు
మాటలు రానివ్వకండి,
ఎందుకంటే యెహోవాకు అన్నీ తెలుసు,[d]
మనుషుల పనుల్ని సరిగ్గా అంచనా
వేసేది ఆయనే.
**4** బలవంతుల విల్లులు ముక్కలయ్యాయి,
కానీ తడబడుతున్నవాళ్లు బలం
పొందారు.[e]
**5** ఒకప్పుడు బాగా తిన్నవాళ్లు ఆహారం
కోసం కూలికి వెళ్లాల్సి ఉంటుంది,
కానీ ఆకలిగా ఉన్నవాళ్లు ఇక ఆకలిగా
ఉండరు.[f]
గొడ్రాలు ఏడుగురికి జన్మనిచ్చింది,[g]
కానీ చాలామంది కుమారులు ఉన్న స్త్రీ
ఒంటరిదైపోయింది.*
**6** యెహోవా ప్రాణాన్ని తీయగలడు,
ప్రాణాన్ని కాపాడగలడు;*
సమాధికి# చేర్చగలడు, తిరిగి బ్రతికించ
గలడు.[h]
**7** యెహోవా ఒక మనిషిని పేదవాణ్ణి చేయ
గలడు, ధనవంతుణ్ణి చేయగలడు;[i]
ఆయన తగ్గించగలడు, హెచ్చించగలడు.[j]
**8** ఆయన ధూళి నుండి దీనుణ్ణి లేపుతాడు;
పేదవాళ్లను అధిపతులతోపాటు కూర్చో
బెట్టడానికి
వాళ్లను బూడిద కుప్ప* నుండి పైకి
ఎత్తుతాడు,[a]
వాళ్లకు గౌరవ ఆసనాన్ని ఇస్తాడు.
భూమి స్తంభాలు[b] యెహోవాకు చెందినవి
వాటిమీద ఆయన భూమిని ఉంచు
తున్నాడు.
**9** తన విశ్వసనీయుల అడుగుల్ని ఆయన
కాపాడతాడు,[c]
కానీ దుష్టులు చీకట్లో నాశనమౌతారు,[d]
ఎందుకంటే, మనిషి తన సొంత శక్తితో
గెలవడు.[e]
**10** యెహోవా తనతో పోరాడే వాళ్లను
ముక్కలుముక్కలు చేస్తాడు;#[f]
ఆయన ఆకాశం నుండి వాళ్లమీద ఉరు
ముతాడు.[g]
యెహోవా భూమంతటికీ తీర్పు
తీరుస్తాడు,[h]
ఆయన తన రాజుకు శక్తిని ఇస్తాడు[i]
తన అభిషిక్తుని కొమ్మును*
హెచ్చిస్తాడు.”[j]

**11** తర్వాత ఎల్కానా రామాలోని తన ఇంటికి
వెళ్లాడు; అయితే చిన్నవాడైన సమూయేలు
యాజకుడైన ఏలీ ఎదుట యెహోవాకు సేవ
చేస్తున్నాడు.*[k]
**12** ఏలీ కుమారులు దుష్టులు;[l] యెహోవా
అంటే వాళ్లకు గౌరవం లేదు. **13** ప్రజల
నుండి యాజకులకు రావాల్సిన వాటి విష
యంలో వాళ్లు ఏం చేసేవాళ్లంటే:[m] ఎవరైనా బలి
అర్పిస్తున్నప్పుడు, యాజకుని సేవకుడు మూడు
ముండ్లు ఉన్న గరిటె పట్టుకొచ్చి, మాంసం
ఉడుకుతున్నప్పుడు, **14** దాన్ని వంటపాత్రలో
లేదా రెండువైపులా పిడి ఉన్న వంటపాత్రలో
లేదా పెద్ద గిన్నెలో లేదా ఒకవైపు పిడి ఉన్న
వంటపాత్రలో గుచ్చేవాడు. ఆ గరిటెతోపాటు

**2:1, 10** *లేదా “బలాన్ని.” పదకోశంలో “కొమ్ము” చూడండి. **2:2** *అక్ష., “బండరాయి.” **2:5** *అక్ష., “ఎండిపోయింది.” **2:6** *లేదా “బ్రతికించగలడు.” #లేదా “షియోల్‌కి,” అంటే మానవ జాతి సాధారణ సమాధికి. పదకోశం చూడండి.

**2:8** *లేదా “చెత్త కుప్ప” అయ్యుంటుంది. **2:10** #లేదా “యెహోవాతో పోరాడే వాళ్లు భయకంపితులౌతారు” అయ్యుంటుంది. **2:11** *లేదా “పరిచారకుడు అయ్యాడు.”

**2వ అధ్యా.**
a కీర్త 13:6; లూకా 1:46
b నిర్గ 15:11; కీర్త 86:8; కీర్త 89:6
c ద్వితీ 32:4
d యోబు 36:4; యోబు 37:16; రోమా 11:33
e యెష 40:29
f లూకా 1:53
g 1స 1:11, 20
h ద్వితీ 32:39; యోబు 14:13; కీర్త 30:3; కీర్త 49:15; కీర్త 68:20; హోషే 13:14; యోహా 11:24; 1కొ 15:55
i ద్వితీ 8:18; ద్వితీ 28:12; 2ది 1:11, 12; యోబు 42:12; సామె 10:22
j కీర్త 75:7

**2వ వరుస**
a కీర్త 113:5, 7; లూకా 1:52
b కీర్త 102:25
c కీర్త 91:11; కీర్త 97:10; కీర్త 121:3
d కీర్త 37:28
e కీర్త 33:16; జెక 4:6
f నిర్గ 15:6
g 1స 7:10; 2స 22:14; కీర్త 18:13
h కీర్త 96:13; అపొ 17:31
i కీర్త 2:6; కీర్త 110:1; మత్త 28:18
j లూకా 1:69; అపొ 4:27
k 1స 1:11; 1స 3:1, 15
l 1స 2:22
m లేవీ 7:34

వచ్చే మాంసాన్ని యాజకుడు తనకోసం తీసు
కునేవాడు. షిలోహుకు వచ్చే ఇశ్రాయేలీయు
లందరి విషయంలో వాళ్లు అలాగే చేసేవాళ్లు.
**15** అంతేకాదు, బలి అర్పిస్తున్న వ్యక్తి కొవ్వును
దహించేముందే,[a] యాజకుని సేవకుడు వచ్చి
అతనితో, "యాజకుని కోసం కాల్చడానికి
మాంసం ఇవ్వు. అతను ఉడికిన మాంసాన్ని నీ
దగ్గర నుండి తీసుకోడు, పచ్చి మాంసమే కావాలి"
అనేవాడు. **16** ఆ వ్యక్తి యాజకుని సేవకు
నితో, "ముందు వాళ్లను కొవ్వును దహించనివ్వు,[b]
తర్వాత నీకు ఏమి కావాలో తీసుకో" అని అంటే,
ఆ సేవకుడు, "కాదు, నాకు ఇప్పుడే కావాలి; లేక
పోతే, బలవంతంగా తీసుకుంటాను!" అనేవాడు.
**17** ఈ విధంగా ఆ సేవకులు యెహోవా ఎదుట
చాలా ఘోరమైన పాపం చేశారు;[c] ఎందుకంటే
ఆ మనుషులు యెహోవా అర్పణల విషయంలో
అగౌరవంగా ప్రవర్తించారు.

**18** ఆ సమయంలో సమూయేలు చిన్నపిల్ల
వాడే అయినా, నారతో చేసిన ఏఫోదును[d]
వేసుకొని యెహోవా ఎదుట సేవచేసేవాడు.[e]
**19** ప్రతీ సంవత్సరం సమూయేలు తల్లి వార్షిక
బలులు అర్పించడానికి[f] తన భర్తతో కలిసి
వచ్చేటప్పుడు సమూయేలు కోసం చేతుల్లేని ఒక
చిన్న నిలువుటంగీ తయారుచేసి తీసుకొచ్చేది.
**20** ఏలీ ఎల్కానాను, అతని భార్యను దీవించి
ఎల్కానాతో, "నువ్వు యెహోవాకు ఇచ్చిన*[g]
పిల్లవాడి స్థానంలో యెహోవా ఈమె ద్వారా
నీకు ఒక పిల్లవాణ్ణి ఇవ్వాలి" అన్నాడు. తర్వాత
వాళ్లు ఇంటికి వెళ్లిపోయారు. **21** యెహోవా
హన్నాను గుర్తుచేసుకున్నాడు. దాంతో ఆమె గర్భ
వతి అయ్యి[h] మరో ముగ్గురు కుమారుల్ని, ఇద్దరు
కూతుళ్లను కన్నది. అయితే, పిల్లవాడైన సమూ
యేలు యెహోవా ఎదుట పెరుగుతూ ఉన్నాడు.[i]

**22** ఏలీ చాలా ముసలివాడయ్యాడు, అయితే
ఇశ్రాయేలీయులందరి విషయంలో తన కుమా
రులు చేస్తున్న ప్రతీదాన్ని,[j] అలాగే వాళ్లు ప్రత్యక్ష
గుడారపు ప్రవేశ ద్వారం దగ్గర సేవచేసే స్త్రీలతో
లైంగిక సంబంధాలు పెట్టుకుంటున్న సంగతిని[k]
అతను విన్నాడు. **23** అతను వాళ్లతో ఇలా
అనేవాడు: "మీరు చాలా చెడ్డపనులు చేస్తున్నా
రని ప్రజలు చెప్పుకుంటున్నారు, మీరు ఎందుకు
అలాంటి పనులు చేస్తున్నారు? **24** నా కుమా
రులారా, అలాంటివి ఆపండి. యెహోవా ప్రజల
మధ్య వ్యాప్తి అవుతున్న విషయాలు నాకు విన
బడుతున్నాయి. అవి మంచివి కావు. **25** ఒక
మనిషి ఇంకో మనిషి పట్ల పాపం చేస్తే ఎవరో
ఒకరు అతని కోసం యెహోవాకు విన్నవించుకో
వచ్చు;* కానీ ఒక మనిషి యెహోవా పట్ల పాపం
చేస్తే[a] అతని కోసం ఎవరు ప్రార్థించగలరు?"
అయితే, యెహోవా వాళ్లను చంపాలని నిశ్చయిం
చుకున్నాడు కాబట్టి వాళ్లు తమ తండ్రి మాట
వినలేదు.[b] **26** ఈలోగా పిల్లవాడైన సమూ
యేలు ఎదుగుతూ యెహోవా దయను, ప్రజల
దయను పొందుతూ ఉన్నాడు.[c]

**27** తర్వాత దేవుని ప్రవక్త ఒకతను ఏలీ దగ్గ
రికి వచ్చి ఇలా అన్నాడు: "యెహోవా ఇలా
చెప్తున్నాడు: 'నీ తండ్రి ఇంటివాళ్లు ఐగుప్తులో*
ఫరోకు# దాసులుగా ఉన్నప్పుడు వాళ్లకు
నన్ను నేను స్పష్టంగా తెలియజేసుకోలేదా?[d]
**28** నాకు యాజకునిగా సేవచేయడానికి, నా
బలిపీఠం మీదికి వెళ్లి[e] బలులు అర్పించ
డానికి, ధూపం వేయడానికి,* నా ఎదుట ఏఫోదు
వేసుకోవడానికి ఇశ్రాయేలు గోత్రాలన్నిట్లో నుండి
నేను నీ తండ్రిని ఎంచుకున్నాను;[f] ఇశ్రాయేలీ
యులు# అగ్నితో అర్పించే అర్పణలన్నిటినీ నేను
నీ పూర్వీకుని ఇంటివాళ్లకు ఇచ్చాను.[g] **29** నా
నివాస స్థలంలో[h] అర్పించమని నేను ఆజ్ఞాపించిన
నా బలుల్ని, నా అర్పణల్ని మీరు ఎందుకు అవ
మానిస్తున్నారు?* నా ప్రజలైన ఇశ్రాయేలీయులు
ఇచ్చే ప్రతీ అర్పణలోని శ్రేష్ఠమైన భాగాల్ని
తింటూ[i] నువ్వు నా కన్నా నీ కుమారుల్ని
ఎందుకు ఎక్కువగా ఘనపరుస్తున్నావు?

**30** "'అందుకే ఇశ్రాయేలు దేవుడైన యెహోవా
ఈ మాట చెప్తున్నాడు: "నీ ఇంటివాళ్లు, నీ
పూర్వీకుల ఇంటివాళ్లు నా ఎదుట ఎప్పుడూ

**2వ అధ్యా.**

a లేవీ 3:3-5
b లేవీ 3:16; లేవీ 7:25, 31
c 1స 2:29
d 2స 6:14
e 1స 2:11; 1స 3:15
f నిర్గ 23:14; 1స 1:3, 21
g 1స 1:27, 28
h ఆది 21:1, 2; 1స 1:19
i 1స 2:26; 1స 3:19
j 1స 2:12-17
k నిర్గ 38:8; లేవీ 21:6

**2వ వరుస**

a సం 15:31; 1స 2:17; 1స 3:13, 14
b సామె 29:1; సామె 30:17
c 1స 2:21
d నిర్గ 4:14, 27
e సం 18:7
f నిర్గ 28:1; లేవీ 8:12; సం 17:5, 8
g లేవీ 2:3; లేవీ 6:16; లేవీ 10:14; సం 5:9; సం 18:9
h నిర్గ 25:8; యెహో 18:1; 1స 1:3
i 1స 2:14-16

**2:20** *అక్ష., "అప్పు ఇచ్చిన."

**2:25** *లేదా "దేవుడు అతని కోసం మధ్యవర్తిగా ఉంటాడు" అయ్యుంటుంది. **2:27** *లేదా "ఈజిప్టులో." #లేదా "ఫరో ఇంటివాళ్లకు." **2:28** *లేదా "బలుల పొగ పైకిలేచేలా చేయడానికి" అయ్యుంటుంది. #అక్ష., "ఇశ్రాయేలు కుమారులు." **2:29** *అక్ష., "తన్నుతున్నారు?"

సేవచేస్తారని నేను చెప్పిన మాట నిజమే."[a]
కానీ యెహోవా ఇప్పుడు ఇలా ప్రకటిస్తున్నాడు:
"నేను దీన్ని ఇలాగే కొనసాగనివ్వను. ఎందుకంటే
నన్ను ఘనపర్చేవాళ్లను నేను ఘనపరుస్తాను,[b]
కానీ నన్ను అవమానించేవాళ్లు అవమానించబడ
తారు." **31** ఇదిగో! నేను నీ బలాన్ని, నీ
తండ్రి ఇంటివాళ్ల బలాన్ని తీసేసే* రోజులు రాబో
తున్నాయి. అప్పుడు నీ ఇంట్లో ఏ మనిషీ ముసలి
వాడయ్యేదాకా బ్రతకడు.[c] **32** ఇశ్రాయేలులో
అంతా మంచే జరుగుతున్నా నువ్వు మాత్రం నా
నివాసంలో ఒక శత్రువునే చూస్తావు,[d] నీ ఇంట్లో
ఎప్పటికీ ఏ మనిషీ ముసలివాడయ్యేదాకా
బ్రతకడు. **33** అయితే నీ ఇంటివాళ్లలో ఒక
వ్యక్తిని నా బలిపీఠం దగ్గర నుండి నేను తీసే
యను. అతను నీ చూపు మందగించేలా
చేస్తాడు, నీకు మనోవేదన తీసుకొస్తాడు; కానీ
నీ ఇంటివాళ్లలో ఎక్కువమంది మాత్రం కత్తితో
చంపబడతారు.[e] **34** నీ ఇద్దరు కుమారులు
హొఫ్నీ, ఫీనెహాసులకు జరిగేది నీకు సూచనగా
ఉంటుంది, వాళ్లిద్దరూ ఒకే రోజు చనిపోతారు.[f]
**35** తర్వాత నేను నా కోసం ఒక నమ్మకమైన
యాజకుణ్ణి నియమిస్తాను.[g] అతను నా హృద
యంలోని కోరిక ప్రకారం నడుచుకుంటాడు; నేను
అతని కోసం ఎక్కువకాలం ఉండే ఇంటిని కడ
తాను, అతను నా అభిషిక్తుని కోసం ఎప్పటికీ
యాజకునిగా సేవ చేస్తాడు. **36** నీ ఇంటివాళ్లు
ఎవరైనా మిగిలితే వాళ్లు జీతం కోసం, ఒక్క
రొట్టె ముక్క కోసం అతని దగ్గరికి వచ్చి,
వంగి నమస్కారం చేసి ఇలా వేడుకుంటారు:
"ఒక్క రొట్టె ముక్క తినేలా దయచేసి నన్ను కూడా
యాజకుణ్ణి చేయి." ' "[h]

**3** ఈలోగా, పిల్లవాడైన సమూయేలు యాజ
కుడైన ఏలీ ఎదుట యెహోవాకు సేవ
చేస్తున్నాడు.[i] కానీ ఆ రోజుల్లో యెహోవా వాక్యం
అరుదైపోయింది; దర్శనాలు[j] కూడా ఎక్కువగా
వచ్చేవి కావు.

**2** ఒకరోజు ఏలీ తన గదిలో పడుకొని
ఉన్నాడు, అతనికి చూపు మందగించి, ఏమీ కని
పించట్లేదు.[k] **3** దేవుని మందిరంలోని దీపాన్ని[l]

2:31 *అక్ష., "బాహువును నరికేసే."

**2వ అధ్యా.**
a నిర్గ 28:43
b కీర్త 18:20
కీర్త 91:14
c 1స 3:14
1స 4:11, 18
1స 22:18
1రా 2:27
d కీర్త 78:60, 61
e 1స 22:18, 21
f 1స 4:11, 17
g 1రా 2:27, 35
1ది 29:22
h లేవీ 2:3
సం 5:9

**3వ అధ్యా.**
i 1స 2:11, 18
j సం 12:6
1ది 17:15
k 1స 4:15
l లేవీ 24:2

**2వ వరుస**
a 1స 1:9
1స 3:15
b ఆమో 3:7
c 1స 4:17
d సం 23:19
1స 2:31-34
యెష 55:10, 11
e సం 15:30
1స 2:12, 17

ఇంకా ఆర్పేయలేదు, సమూయేలు యెహోవా
ఆలయంలో*[a] దేవుని మందసం# ఉన్న చోట
పడుకొని ఉన్నాడు. **4** అప్పుడు యెహోవా
సమూయేలును పిలిచాడు. అందుకు సమూ
యేలు, "ఇక్కడే ఉన్నాను" అని జవాబిచ్చాడు.
**5** అతను ఏలీ దగ్గరికి పరుగెత్తుకొని వెళ్లి,
"నువ్వు పిలిచావుగా, ఇదిగో వచ్చాను" అన్నాడు.
కానీ ఏలీ, "నేను పిలవలేదు. వెళ్లి పడుకో"
అన్నాడు. దాంతో సమూయేలు వెళ్లి పడుకు
న్నాడు. **6** యెహోవా మళ్లీ, "సమూయేలూ!"
అని పిలిచాడు. అప్పుడు సమూయేలు లేచి
ఏలీ దగ్గరికి వచ్చి, "నువ్వు పిలిచావుగా, ఇదిగో
వచ్చాను" అన్నాడు. కానీ ఏలీ, "నా కుమా
రుడా, నేను నిన్ను పిలవలేదు. వెళ్లి పడుకో"
అన్నాడు. **7** (సమూయేలు అప్పటికి ఇంకా
యెహోవాను పూర్తిగా తెలుసుకోలేదు, అతనికి
అప్పటికి ఇంకా యెహోవా వాక్యం వెల్లడికా
లేదు.)[b] **8** యెహోవా మళ్లీ మూడోసారి,
"సమూయేలూ!" అని పిలిచాడు. దాంతో అతను
లేచి ఏలీ దగ్గరికి వెళ్లి, "నువ్వు పిలిచావుగా,
ఇదిగో వచ్చాను" అన్నాడు.

ఆ పిల్లవాణ్ణి యెహోవాయే పిలుస్తున్నాడని
ఏలీకి అప్పుడు అర్థమైంది. **9** కాబట్టి ఏలీ
సమూయేలుతో ఇలా అన్నాడు: "నువ్వు వెళ్లి
పడుకో, ఆయన నిన్ను పిలిస్తే, 'చెప్పు యెహోవా,
నీ సేవకుడు వింటున్నాడు' అని అనాలి." దాంతో
సమూయేలు వెళ్లి తన స్థలంలో పడుకున్నాడు.

**10** యెహోవా మళ్లీ అంతకుముందులాగే,
"సమూయేలూ, సమూయేలూ!" అని పిలిచాడు.
అప్పుడు సమూయేలు, "చెప్పు, నీ సేవకుడు
వింటున్నాడు" అన్నాడు. **11** యెహోవా సమూ
యేలుతో ఇలా చెప్పాడు: "ఇదిగో! నేను ఇశ్రాయే
లులో ఒక పని చేయబోతున్నాను, దాని గురించి
వినేవాళ్ల రెండు చెవులు గింగురుమంటాయి.[c]
**12** ఏలీ విషయంలో, అతని ఇంటివాళ్ల విష
యంలో నేను చెప్పినవన్నీ, మొదటి నుండి చివరి
దాకా ఆ రోజున నెరవేరుస్తాను.[d] **13** ఈ తప్పు
విషయంలో నేను అతని కుటుంబాన్ని శాశ్వ
తంగా శిక్షిస్తున్నానని నువ్వు ఏలీకి చెప్పాలి.
తన కుమారులు దేవుణ్ణి దూషిస్తున్నారని[e] తెలి

3:3 *అంటే, గుడారం. #లేదా "పెద్దపెట్టె."

సినా[a] అతను వాళ్లను గద్దించలేదు.[b]
**14** అందుకే ఏలీ ఇంటివాళ్లు చేసిన తప్పు,
బలుల వల్ల గానీ అర్పణల వల్ల గానీ ఎప్ప
టికీ ప్రాయశ్చిత్తం కాదని నేను ఏలీ ఇంటివాళ్లకు
ప్రమాణపూర్వకంగా చెప్పాను.”[c]

**15** సమూయేలు ఉదయం వరకు పడు
కున్నాడు; తర్వాత అతను యెహోవా మందిరం
తలుపులు తెరిచాడు. సమూయేలు ఆ దర్శనం
గురించి ఏలీకి చెప్పడానికి భయపడ్డాడు.
**16** అయితే ఏలీ సమూయేలును, “నా కుమా
రుడా, సమూయేలూ!” అని పిలిచాడు.
అందుకు అతను, “ఇక్కడే ఉన్నాను” అన్నాడు.
**17** అప్పుడు ఏలీ, “ఆయన నీకు ఏ సందేశం
చెప్పాడు? దయచేసి నా దగ్గర దాన్ని దాచొద్దు.
ఆయన నీకు చెప్పినవాటిలో నువ్వు ఏ ఒక్క
మాట దాచినా దేవుడు నిన్ను తీవ్రంగా శిక్షించాలి”
అన్నాడు. **18** దాంతో సమూయేలు ఏదీ దాచ
కుండా అన్నీ ఏలీకి చెప్పాడు. అప్పుడు ఏలీ,
“అది యెహోవా ఇష్టం. ఆయన దృష్టికి ఏది
మంచిదనిపిస్తే అది చేయనీ” అన్నాడు.

**19** సమూయేలు ఎదుగుతూ ఉన్నాడు;
యెహోవాయే అతనికి తోడుగా ఉన్నాడు,[d]
ఆయన అతని మాటల్లో దేన్నీ తప్పిపోనివ్వ
లేదు. **20** సమూయేలు యెహోవా ప్రవక్తగా
నియమించబడ్డాడని దాను నుండి బెయేర్షెబా
వరకు ఇశ్రాయేలీయులందరూ తెలుసుకున్నారు.
**21** యెహోవా షిలోహులో దర్శనమిస్తూ
ఉన్నాడు. ఎందుకంటే యెహోవా వాక్యం ద్వారా
యెహోవా షిలోహులో సమూయేలుకు తన
గురించి వెల్లడి చేసుకున్నాడు.[e]

**4** ఆయన సమూయేలు ద్వారా ఇశ్రాయేలు
అంతటా మాట్లాడుతూ ఉన్నాడు.

తర్వాత ఇశ్రాయేలీయులు ఫిలిష్తీయులతో
యుద్ధం చేయడానికి వెళ్లారు; వాళ్లు ఎబెనెజరు
పక్కన మకాం వేశారు, ఫిలిష్తీయులు ఆఫె
కులో మకాం వేశారు. **2** ఫిలిష్తీయులు ఇశ్రా
యేలీయులతో పోరాడడానికి యుద్ధ పంక్తులు
తీరారు; యుద్ధం ఘోరంగా జరగడంతో
ఇశ్రాయేలీయులు ఫిలిష్తీయుల చేతుల్లో ఓడిపో
యారు, ఫిలిష్తీయులు యుద్ధభూమిలో దాదాపు
4,000 మందిని చంపారు. **3** ప్రజలు శిబిరం
లోకి తిరిగొచ్చినప్పుడు, ఇశ్రాయేలు పెద్దలు
ఇలా అన్నారు: “ఈ రోజు ఫిలిష్తీయుల చేతిలో
యెహోవా మనల్ని ఎందుకు ఓడిపోనిచ్చాడు?*[a]
మనం షిలోహు నుండి యెహోవా ఒప్పంద#
మందసాన్ని తీసుకొద్దాం;[b] అప్పుడు అది మనతో
ఉంటూ, మన శత్రువుల చేతుల్లో నుండి మనల్ని
కాపాడుతుంది.” **4** కాబట్టి ప్రజలు కొంతమం
దిని షిలోహుకు పంపించారు; వాళ్లు కెరూ
బుల పైన* సింహాసనంలో కూర్చున్న[c] సైన్యా
లకు అధిపతైన యెహోవా ఒప్పంద మందసాన్ని
అక్కడి నుండి తీసుకొచ్చారు. ఏలీ ఇద్దరు కుమా
రులైన హొఫ్నీ, ఫీనెహాసు[d] కూడా సత్యదేవుని
ఒప్పంద మందసంతో పాటు ఉన్నారు.

**5** యెహోవా ఒప్పంద మందసం శిబిరంలోకి
రాగానే ఇశ్రాయేలీయులందరూ గట్టిగా కేకలు
వేశారు, దాంతో భూమి కంపించింది. **6** ఆ
కేకలు విన్నప్పుడు ఫిలిష్తీయులు, “హెబ్రీయుల
శిబిరంలో ఎందుకంత గట్టిగా కేకలు విని
పిస్తున్నాయి?” అని చెప్పుకున్నారు. యెహోవా
మందసం శిబిరంలోకి వచ్చిందని తర్వాత వాళ్లకు
తెలిసింది. **7** దాంతో ఫిలిష్తీయులు భయ
పడ్డారు; వాళ్లు, “దేవుడు శిబిరంలోకి
వచ్చాడు!”[e] అని చెప్పుకున్నారు; అప్పుడు
వాళ్లు ఇలా అన్నారు: “ఇది మనకు అస్సలు
మంచిది కాదు. గతంలో ఇలాంటిది ఎప్పుడూ
జరగలేదు! **8** ఇది మనకు అస్సలు మంచిది
కాదు! ఈ గొప్ప దేవుని చేతుల్లో నుండి
మనల్ని ఎవరు రక్షిస్తారు? ఎడారిలో* అనేక
రకాల తెగుళ్లతో ఐగుప్తును హతం చేసింది
ఈ దేవుడే.[f] **9** ఫిలిష్తీయులారా, మగవాళ్లలా
ధైర్యంగా ఉండండి. అప్పుడే, హెబ్రీయులు
మీకు సేవచేసినట్టు,[g] మీరు వాళ్లకు సేవచేయ
కుండా ఉండగలుగుతారు; మగవాళ్లలా యుద్ధం
చేయండి!” **10** దాంతో ఫిలిష్తీయులు యుద్ధం
చేసి, ఇశ్రాయేలీయుల్ని ఓడించారు.[h] అప్పుడు
ఇశ్రాయేలీయుల్లో ప్రతీ ఒక్కరు తమతమ డేరా
లకు పారిపోయారు. పెద్ద ఎత్తున వధ జరిగింది;
ఇశ్రాయేలీయుల వైపు 30,000 మంది సైనికులు

**4:3** *అక్ష., “యెహోవా మనల్ని ఎందుకు ఓడిం
చాడు?” #లేదా “నిబంధన.” **4:4** *లేదా
“మధ్య” అయ్యుంటుంది. **4:8** *పదకోశం చూడండి.

**3వ అధ్యా.**
a 1స 2:22, 23
యోహా 15:22
యాకో 4:17
b ప్రస 8:11
c 1స 4:11
1స 22:21
1రా 2:27
d 1స 2:21
e 1స 3:1, 4
కీర్త 99:6

**2వ వరుస**

**4వ అధ్యా.**
a ద్వితీ 28:15, 25
ద్వితీ 32:30
న్యా 2:14
b 2స 15:25
c నిర్గ 25:18
సం 7:89
2రా 19:15
కీర్త 80:1
d 1స 2:12
e నిర్గ 14:25
నిర్గ 15:14
f నిర్గ 7:5
కీర్త 78:43, 51
g ద్వితీ 28:48
న్యా 10:7
న్యా 13:1
h లేవీ 26:14, 17
ద్వితీ 28:25
1స 4:2

చనిపోయారు. 11 అంతేకాదు, ఫిలిష్తీయులు
దేవుని మందసాన్ని స్వాధీనం చేసుకున్నారు;
ఏలీ ఇద్దరు కుమారులు హొఫ్నీ, ఫీనెహాసులు
చనిపోయారు.[a]

12 ఆ రోజు, బెన్యామీను గోత్రానికి చెందిన
ఒకతను యుద్ధభూమి నుండి పరుగెత్తుకొని షిలో
హుకు వచ్చాడు. అతని బట్టలు చిరిగిపోయి
ఉన్నాయి, అతని తలమీద దుమ్ము ఉంది.[b]
13 అతను వచ్చినప్పుడు ఏలీ, దారిపక్కన ఒక
పీఠం మీద కూర్చొని చూస్తూ ఉన్నాడు; ఎందు
కంటే సత్యదేవుని మందసం విషయంలో అతను
ఎంతో ఆందోళన పడుతున్నాడు.[c] ఆ వ్యక్తి నగ
రంలోకి వెళ్లి జరిగింది చెప్పాడు. అప్పుడు ఆ
నగరంలోని వాళ్లందరూ బోరున ఏడ్వడం మొద
లుపెట్టారు. 14 ఏలీ ఆ కేకలు విని, "ఏంటి
గోలగోలగా ఉంది?" అని అడిగాడు. అప్పుడు
అతను పరుగెత్తుకొచ్చి, జరిగింది ఏలీకి చెప్పాడు.
15 (ఏలీకి అప్పుడు 98 ఏళ్లు. అతని కళ్లు
తిన్నగా చూస్తున్నాయి, కానీ అతనికి ఏమీ కని
పించడంలేదు.)[d] 16 అతను ఏలీతో, "యుద్ధ
భూమి నుండి వచ్చింది నేనే! ఈ రోజే నేను
యుద్ధభూమి నుండి పారిపోయి వచ్చాను"
అన్నాడు. అప్పుడు ఏలీ అతన్ని, "నా కుమా
రుడా, ఏమి జరిగింది?" అని అడిగాడు. 17 ఆ
వార్త తెచ్చిన వ్యక్తి ఇలా వివరించాడు: "ఇశ్రా
యేలీయులు ఫిలిష్తీయుల ఎదుట నుండి పారి
పోయారు, ప్రజలు ఘోరంగా ఓడిపోయారు;[e]
నీ ఇద్దరు కుమారులైన హొఫ్నీ, ఫీనెహాసులు
కూడా చనిపోయారు,[f] సత్యదేవుని మందసం
స్వాధీనం చేసుకోబడింది."[g]

18 అతను సత్యదేవుని మందసం గురించి
చెప్పగానే ఏలీ, ద్వారం పక్కనున్న తన పీఠం మీద
నుండి వెనక్కి పడి, మెడ విరిగి చనిపోయాడు.
ఎందుకంటే అతను ముసలివాడు, పైగా చాలా
లావుగా ఉండేవాడు; అతను ఇశ్రాయేలులో 40
సంవత్సరాలు న్యాయం తీర్చాడు. 19 అతని
కోడలు, అంటే ఫీనెహాసు భార్య అప్పుడు గర్భ
వతి; ఆమె కాన్పు సమయం దగ్గరపడింది. సత్య
దేవుని మందసం స్వాధీనం చేసుకోబడిందని, తన
మామ, భర్త చనిపోయారని వినగానే ఆమెకు
ఉన్నట్టుండి పురిటినొప్పులు మొదలయ్యాయి,
ఆమె ప్రసవించింది. 20 ఆమె చనిపోతుం
డగా, ఆమె పక్కన నిలబడివున్న స్త్రీలు ఆమెతో,
"భయపడొద్దు, నీకు కుమారుడు పుట్టాడు" అని
చెప్పారు. కానీ ఆమె ఏమీ మాట్లాడలేదు, వాళ్ల
మాటల్ని పట్టించుకోలేదు. 21 అయితే ఆమె,
"ఇశ్రాయేలు మహిమ చెరలోకి తీసుకెళ్లబ
డింది"[a] అంటూ ఆ బాబుకు ఈకాబోదు*[b] అని
పేరు పెట్టింది. సత్యదేవుని మందసం స్వాధీనం
చేసుకోబడడాన్ని, తన మామ, తన భర్త చని
పోవడాన్ని[c] సూచిస్తూ ఆమె ఆ మాట అంది.
22 ఆమె ఇలా అంది: "ఇశ్రాయేలు మహిమ
చెరలోకి తీసుకెళ్లబడింది, ఎందుకంటే సత్య
దేవుని మందసం స్వాధీనం చేసుకోబడింది."[d]

5 ఫిలిష్తీయులు సత్యదేవుని మందసాన్ని
స్వాధీనం చేసుకున్నప్పుడు,[e] వాళ్లు
దాన్ని ఎబెనెజరు నుండి అష్డోదుకు తీసు
కొచ్చారు. 2 ఫిలిష్తీయులు సత్యదేవుని మంద
సాన్ని దాగోను గుడిలోకి తీసుకొచ్చి దాగోను
విగ్రహం పక్కన పెట్టారు.[f] 3 తర్వాతి రోజు
ఉదయాన్నే అష్డోదీయులు లేచి చూసినప్పుడు,
దాగోను విగ్రహం యెహోవా మందసం ఎదుట
నేలమీద బోర్లా పడివుంది.[g] దాంతో వాళ్లు ఆ
విగ్రహాన్ని లేపి మళ్లీ దాని స్థానంలో పెట్టారు.[h]
4 వాళ్లు ఆ తర్వాతి రోజు ఉదయాన్నే లేచి
చూసినప్పుడు, దాగోను విగ్రహం మళ్లీ యెహోవా
మందసం ఎదుట నేలమీద బోర్లా పడివుంది. ఆ
విగ్రహం తల, రెండు అరచేతులు నరికేయబడి
గుడి గడప దగ్గర పడివున్నాయి. దాని మొండెం*
మాత్రమే మిగిలివుంది. 5 అందుకే ఈ రోజు
వరకు దాగోను యాజకులు, అలాగే దాగోను
గుడిలోకి వెళ్లే వాళ్లందరూ అష్డోదులోని దాగోను
గుడి గడప మీద కాలుపెట్టరు.

6 యెహోవా* అష్డోదీయుల్ని శిక్షించాడు.
ఆయన అష్డోదులో, దాని పరిసర ప్రాంతాల్లో
ఉన్నవాళ్లను మొలలతో మొత్తి వాళ్లను తీవ్రంగా
బాధించాడు.[i] 7 జరుగుతున్న సంఘటనలు
చూసి అష్డోదువాళ్లు, "ఇశ్రాయేలు దేవుని మంద
సాన్ని మనతో ఉండనివ్వొద్దు; ఎందుకంటే ఆయన

4:21 *"మహిమ ఎక్కడ?" అని అర్థం. 5:4 *లేదా "చేపలా కనిపించే భాగం." 5:6 *అక్ష., "యెహోవా చెయ్యి."

4వ అధ్యా.
a 1స 2:31, 34
1స 4:3, 17
కీర్త 78:61, 64
b యెహో 7:6
c 1స 4:4
d 1స 3:2
e 1స 3:11
f 1స 2:34
g 1స 4:10, 11

2వ వరుస
a కీర్త 78:61
b 1స 14:3
c 1స 2:32, 34
1స 4:5, 11
d 1స 4:11
యిర్మీ 7:12

5వ అధ్యా.
e 1స 4:11
f న్యా 16:23
1ది 10:8-10
g నిర్గ 12:12
1ది 16:26
కీర్త 97:7
h యెష 46:6, 7
i 1స 6:5, 6

మనల్ని, మన దేవుడైన దాగోనును శిక్షించాడు”
అన్నారు. 8 దాంతో వాళ్లు ఫిలిష్తీయుల పాల
కులందర్నీ ఒక దగ్గరికి పిలిపించి, “ఇశ్రాయేలు
దేవుని మందసం విషయంలో ఏమి చేద్దాం?” అని
అడిగారు. దానికి వాళ్లు, “ఇశ్రాయేలు దేవుని
మందసాన్ని గాతుకు[a] పంపిద్దాం” అన్నారు.
అప్పుడు వాళ్లు ఇశ్రాయేలు దేవుని మందసాన్ని
అక్కడికి తీసుకెళ్లారు.

9 వాళ్లు ఆ మందసాన్ని అక్కడికి తీసు
కెళ్లాక, యెహోవా* ఆ నగరంలోని వాళ్లను శిక్షించి
వాళ్లలో ఎంతో భయం పుట్టించాడు. ఆయన
చిన్నాపెద్దా అనే తేడా లేకుండా ఆ నగరంలోని
వాళ్లందర్నీ మొత్తాడు, దాంతో వాళ్లకు మొలలు
వచ్చాయి.[b] 10 అప్పుడు వాళ్లు సత్యదేవుని
మందసాన్ని ఎక్రోనుకు[c] పంపించారు. కానీ సత్య
దేవుని మందసం ఎక్రోనుకు రాగానే ఎక్రోనీ
యులు, “మనల్ని, మన ప్రజల్ని చంపడానికే
వాళ్లు ఇశ్రాయేలు దేవుని మందసాన్ని మన దగ్గ
రికి తీసుకొచ్చారు!”[d] అని కేకలు వేయడం
మొదలుపెట్టారు. 11 అప్పుడు వాళ్లు ఫిలిష్తీ
యుల పాలకులందర్నీ ఒక దగ్గరికి పిలి
పించి, “ఇశ్రాయేలు దేవుని మందసాన్ని పంపిం
చేయండి. మనం, మన ప్రజలు చంపబడకుండా
ఆ మందసాన్ని దాని స్థలానికి పంపించండి” అని
చెప్పారు. ఎందుకంటే మరణభయం ఆ నగర
మంతా వ్యాపించింది; అక్కడ సత్యదేవుడు వాళ్లను
శిక్షిస్తూ ఉన్నాడు,[e] 12 చనిపోకుండా మిగిలి
నవాళ్లు మొలలతో బాధించబడ్డారు. ఆ నగర
ప్రజలు సహాయం కోసం పెట్టిన కేకలు ఆకా
శాన్నంటాయి.

**6** యెహోవా మందసం[f] ఫిలిష్తీయుల
ప్రాంతంలో ఏడు నెలలపాటు ఉంది.
2 అప్పుడు ఫిలిష్తీయులు యాజకుల్ని, సోదె
చెప్పేవాళ్లను[g] పిలిచి, “యెహోవా మందసం విష
యంలో మనం ఏమి చేయాలి? మనం ఆ మంద
సాన్ని దాని స్థలానికి తిరిగి ఎలా పంపించాలో
చెప్పండి” అని వాళ్లను అడిగారు. 3 దానికి
వాళ్లు ఇలా అన్నారు: “మీరు ఇశ్రాయేలు దేవుడైన
యెహోవా ఒప్పంద మందసాన్ని పంపిస్తున్నట్ల
యితే, అర్పణ లేకుండా దాన్ని పంపించకండి.
మీరు ఆయన దగ్గరికి అపరాధ పరిహారార్థ
బలిని తప్పకుండా పంపించాలి.[a] అప్పుడే మీకు
నయమౌతుంది, ఆయన మిమ్మల్ని ఇంకా
ఎందుకు శిక్షిస్తున్నాడో మీకు తెలియజేయబడు
తుంది.” 4 అప్పుడు ఫిలిష్తీయులు, “ఆయన
దగ్గరికి మనం ఏ అపరాధ పరిహారార్థ బలిని
పంపించాలి?” అని అడిగారు. దానికి వాళ్లు ఇలా
చెప్పారు: “ఫిలిష్తీయుల పాలకుల సంఖ్య
ప్రకారం,[b] ఐదు బంగారు మొలల్ని, ఐదు బంగారు
ఎలుకల్ని పంపించండి. ఎందుకంటే ఆ తెగుళ్లే
మీలో ప్రతీ ఒక్కర్ని, అలాగే మీ పాలకుల్ని బాధిం
చాయి. 5 మీకు వచ్చిన మొలల బొమ్మల్ని,
దేశాన్ని నాశనం చేస్తున్న మీ ఎలుకల బొమ్మల్ని
మీరు తయారుచేయాలి;[c] మీరు ఇశ్రాయేలు
దేవుణ్ణి ఘనపర్చాలి. అలాచేస్తే ఆయన మిమ్మల్ని,
మీ దేవుణ్ణి, మీ దేశాన్ని శిక్షించడం ఆపేస్తాడేమో.[d]
6 ఐగుప్తు ప్రజలు, ఫరో తమ హృదయాల్ని
కఠినం చేసుకున్నట్టు[e] మీరెందుకు మీ హృద
యాన్ని కఠినం చేసుకుంటారు? ఆయన వాళ్లను
శిక్షించినప్పుడు[f] వాళ్లు ఇశ్రాయేలీయుల్ని పంపిం
చేయాల్సి వచ్చింది, దాంతో ఇశ్రాయేలీయులు
అక్కడి నుండి బయల్దేరారు.[g] 7 ఇప్పుడు మీరు
ఒక కొత్త బండిని చేయించి, ఎప్పుడూ కాడి
మోయని రెండు పాడి ఆవుల్ని తీసుకొచ్చి ఆ
బండికి కట్టండి, కానీ వాటి దూడల్ని వాటి దగ్గర
నుండి ఇంటికి తీసుకెళ్లండి. 8 యెహోవా
మందసాన్ని ఆ బండిమీద పెట్టండి; ఆయనకు
అపరాధ పరిహారార్థ బలిగా మీరు పంపిస్తున్న
బంగారు వస్తువుల్ని ఒక పెట్టెలో ఉంచి, దాని
పక్కన పెట్టండి.[h] తర్వాత బండిని పంపించేసి
9 గమనిస్తూ ఉండండి. అది బేత్షెమెషుకు[i] వెళ్లే
దారి గుండా దాని సొంత ప్రాంతానికి వెళ్తే, ఆయన
వల్లే మనకు ఇంత పెద్ద కీడు వచ్చినట్టు. అలా
జరగకపోతే, ఆయన మనల్ని మొత్తలేదని,
అది కేవలం యాదృచ్ఛికంగా జరిగిందని మనకు
తెలుస్తుంది.”

10 అప్పుడు ప్రజలు ఆ విధంగానే చేశారు.
వాళ్లు రెండు పాడి ఆవుల్ని తీసుకొని,
వాటిని బండికి కట్టారు. దూడల్ని ఇంటిదగ్గరే
ఉంచారు. 11 తర్వాత వాళ్లు యెహోవా మంద
సాన్ని, అలాగే బంగారు ఎలుకలు, తమ మొలల

5:9 *అక్ష., “యెహోవా చెయ్యి.”

**5వ అధ్యా.**
a 1స 17:4
b 1స 5:6
c యెహో 15:20, 45
2రా 1:2
ఆమో 1:8
d 1స 5:7
e 1స 5:6, 9

**6వ అధ్యా.**
f 1స 4:11
1స 5:1
కీర్త 78:61
g ద్వితీ 18:9, 10
యెష 2:6

**2వ వరుస**
a 1స 6:4, 17
b యెహో 13:2, 3
1స 6:16
c 1స 6:18
d 1స 5:6, 11
e నిర్గ 7:13
నిర్గ 8:15
నిర్గ 14:17
f నిర్గ 9:14, 16
రోమా 9:17, 18
g నిర్గ 6:1
నిర్గ 11:1
నిర్గ 12:33
h 1స 6:3, 4
i యెహో 15:10, 12
యెహో 21:8, 16
2ది 28:18

బొమ్మలు ఉన్న పెట్టెను బండిమీద పెట్టారు.
12 ఆ ఆవులు తిన్నగా బేత్షెమెషుకు వెళ్లే దారిలో
నడిచాయి.[a] అవి 'అంబా' అని అరుస్తూ, కుడి
వైపుకు గానీ ఎడమవైపుకు గానీ తిరగకుండా ఒకే
రహదారిలో వెళ్లాయి. ఫిలిష్తీయుల పాలకులు
బేత్షెమెషు సరిహద్దు వరకు వాటి వెనకాలే నడి
చారు. 13 బేత్షెమెషు ప్రజలు అప్పుడు లోయ
మైదానంలో గోధుమ పంట కోస్తున్నారు. వాళ్లు
తలెత్తి చూసినప్పుడు వాళ్లకు మందసం కనిపిం
చింది. దాన్ని చూసి వాళ్లు ఎంతో సంతోషించారు.
14 ఆ బండి బేత్షెమెషుకు చెందిన యెహో
షువ పొలంలోకి వచ్చి అక్కడ ఒక పెద్ద బండ
దగ్గర ఆగింది. దాంతో వాళ్లు బండికున్న కర్రల్ని
చీల్చి, ఆ ఆవుల్ని[b] యెహోవాకు దహనబలిగా
అర్పించారు.

15 లేవీయులు[c] యెహోవా మందసాన్ని,
బంగారు వస్తువులు ఉన్న పెట్టెను కిందికి దించి,
వాటిని ఆ పెద్ద బండమీద పెట్టారు. ఆ రోజున
బేత్షెమెషు[d] ప్రజలు యెహోవాకు దహనబ
లుల్ని, వేరే బలుల్ని అర్పించారు.

16 ఫిలిష్తీయుల ఐదుగురు పాలకులు
దాన్ని చూసినప్పుడు, వాళ్లు అదే రోజు ఎక్రో
నుకు తిరిగొచ్చారు. 17 అపరాధ పరిహారార్థ
బలిగా ఫిలిష్తీయులు యెహోవాకు పంపించిన
బంగారు మొలలు ఏవంటే:[e] అష్డోదు[f] కోసం
ఒకటి, గాజా కోసం ఒకటి, అష్కెలోను కోసం
ఒకటి, గాతు[g] కోసం ఒకటి, ఎక్రోను[h] కోసం
ఒకటి. 18 అంతేకాదు, ఆ ఐదుగురు పాలకు
లకు చెందిన ఫిలిష్తీయుల నగరాలన్నిటి లెక్క
ప్రకారం, అంటే ప్రాకారాలుగల నగరాలతోపాటు
బయట ఉన్న గ్రామాల కోసం బంగారు ఎలుకల్ని
ఇచ్చారు.

వాళ్లు బేత్షెమెషుకు చెందిన యెహోషువ
పొలంలో యెహోవా మందసాన్ని ఉంచిన ఆ
పెద్ద బండ ఈ రోజు వరకు సాక్ష్యంగా ఉంది.
19 కానీ దేవుడు బేత్షెమెషు ప్రజల్ని చంపాడు,
ఎందుకంటే వాళ్లు యెహోవా మందసాన్ని తేరి
చూశారు. ఆయన 50,070 మందిని* చంపాడు.
యెహోవా వాళ్లను పెద్ద ఎత్తున హతం చేశాడు[i]
కాబట్టి ప్రజలు ఏడ్వడం మొదలుపెట్టారు.
20 బేత్షెమెషు ప్రజలు ఇలా అనుకున్నారు:
"పవిత్ర దేవుడైన ఈ యెహోవా ఎదుట ఎవరు
నిలవగలరు?[a] ఆయన మన దగ్గర నుండి వేరే
వాళ్ల దగ్గరికి వెళ్తే బావుండు!"[b] 21 అప్పుడు
వాళ్లు కిర్యత్యారీము[c] నివాసులకు సందేశకు
లతో ఈ కబురు పంపించారు: "ఫిలిష్తీయులు
యెహోవా మందసాన్ని వెనక్కి తీసుకొచ్చారు.
మీరు వచ్చి దీన్ని మీతోపాటు తీసుకెళ్లండి."[d]

7 అప్పుడు కిర్యత్యారీమువాళ్లు వచ్చి,
యెహోవా మందసాన్ని కొండమీద ఉన్న
అబీనాదాబు ఇంట్లోకి[e] తీసుకెళ్లారు; యెహోవా
మందసాన్ని కాపాడడానికి వాళ్లు అతని కుమా
రుడు ఎలియాజరును ప్రతిష్ఠించారు.

2 మందసం కిర్యత్యారీముకు వచ్చి చాలా
కాలం, అంటే మొత్తం 20 సంవత్సరాలు గడిచింది.
ఇశ్రాయేలీయులందరూ యెహోవాను వెదకడం*
మొదలుపెట్టారు.[f] 3 అప్పుడు సమూయేలు
ఇశ్రాయేలీయులందరితో ఇలా అన్నాడు: "మీరు
నిండు హృదయంతో యెహోవా దగ్గరికి తిరిగి
వస్తున్నట్లయితే, మీ మధ్య ఉన్న అన్యదేవుళ్లను,[g]
అష్తారోతు విగ్రహాల్ని[h] తీసేసి, మీ హృదయాన్ని
స్థిరంగా యెహోవా వైపు తిప్పి ఆయన్ని మాత్రమే
సేవించండి;[i] అప్పుడు ఆయన మిమ్మల్ని ఫిలిష్తీ
యుల చేతి నుండి కాపాడతాడు." 4 దాంతో
ఇశ్రాయేలీయులు బయలు దేవుళ్లను, అష్తారోతు
విగ్రహాల్ని తీసేసి యెహోవాను మాత్రమే
సేవించారు.

5 తర్వాత సమూయేలు ఇలా అన్నాడు:
"ఇశ్రాయేలీయులందర్నీ మిస్పా దగ్గర సమా
వేశపర్చండి.[j] నేను మీ తరఫున యెహోవాకు
ప్రార్థిస్తాను."[k] 6 కాబట్టి వాళ్లు మిస్పాలో
సమావేశమయ్యారు, వాళ్లు నీళ్లు తోడి యెహోవా
ముందు పోసి ఆ రోజు ఉపవాసం ఉన్నారు.[l]
వాళ్లు అక్కడ ఇలా అన్నారు: "మేము యెహోవాకు
వ్యతిరేకంగా పాపం చేశాం."[m] సమూయేలు
మిస్పాలో ఇశ్రాయేలీయుల మీద న్యాయమూ
ర్తిగా[n] సేవ చేయడం మొదలుపెట్టాడు.

7 ఇశ్రాయేలీయులు మిస్పాలో సమావేశ
మయ్యారని ఫిలిష్తీయులు విన్నప్పుడు, ఫిలిష్తీ
యుల పాలకులు[o] ఇశ్రాయేలీయులతో యుద్ధం

---

6:19 *అక్ష., "70 మందిని, 50,000 మందిని."

7:2 *లేదా "దుఃఖపడుతూ వెదకడం."

---

**6వ అధ్యా.**

a 1స 6:8, 9
b 1స 6:7
c సం 3:30, 31
d యెహో 21:8, 16
e 1స 6:4
f 1స 5:1
g 1స 5:8
h న్యా 1:18; 1స 5:10
i సం 4:15, 20; 1ది 13:10

**2వ వరుస**

a లేవీ 11:45
b సం 17:12, 13; 2స 6:8, 9; కీర్త 76:7
c యెహో 18:14; 1ది 13:5, 6
d 2ది 1:4

**7వ అధ్యా.**

e 2స 6:2, 4; 1ది 13:5, 7
f నెహె 9:28
g యెహో 24:14, 23; న్యా 3:7
h న్యా 10:6; 1రా 11:33
i ద్వితీ 10:20; ద్వితీ 13:4; లూకా 4:8
j న్యా 20:1; 2రా 25:23; యిర్మీ 40:6
k 1స 12:23; యాకో 5:16
l 2ది 20:3; నెహె 9:1; యోవే 2:12
m న్యా 10:10
n న్యా 2:18
o యెహో 13:2, 3; 1స 6:4

చేయడానికి వెళ్లారు. ఇశ్రాయేలీయులు దాని
గురించి విన్నప్పుడు వాళ్లు ఫిలిష్తీయుల్ని బట్టి
భయపడ్డారు. **8** కాబట్టి ఇశ్రాయేలీయులు
సమూయేలుతో, "మనకు సహాయం చేయమని,
ఫిలిష్తీయుల చేతిలో నుండి మనల్ని కాపాడమని
మన దేవుడైన యెహోవాకు ప్రార్థిస్తూ ఉండు"[a]
అన్నారు. **9** అప్పుడు సమూయేలు, పాలు
విడవని ఒక గొర్రెపిల్లను తీసుకొని యెహోవాకు
సంపూర్ణ దహనబలిగా[b] అర్పించాడు; తర్వాత
సమూయేలు, సహాయం చేయమని ఇశ్రాయేలీ
యుల తరఫున యెహోవాకు ప్రార్థించాడు,
యెహోవా అతనికి జవాబిచ్చాడు.[c] **10** సమూ
యేలు దహనబలిని అర్పిస్తుండగా, ఫిలిష్తీయులు
ఇశ్రాయేలీయుల మీద యుద్ధం చేయడానికి
వచ్చారు. ఆ రోజున యెహోవా ఫిలిష్తీయుల
మీదికి పెద్దపెద్ద ఉరుములు రప్పించి,[d]
వాళ్లను గందరగోళానికి గురిచేశాడు.[e] దాంతో
వాళ్లు ఇశ్రాయేలీయుల ముందు ఓడిపోయారు.[f]
**11** అప్పుడు ఇశ్రాయేలీయులు మిస్పా నుండి
బయల్దేరి ఫిలిష్తీయుల్ని తరుముతూ బేత్కారు
దక్షిణం వరకు వాళ్లను చంపుకుంటూ వెళ్లారు.
**12** తర్వాత సమూయేలు ఒక రాయి తీసుకొని[g]
మిస్పాకు, యెషానాకు మధ్య నిలబెట్టి, "ఇప్ప
టిదాకా యెహోవా మనకు సహాయం చేశాడు"[h]
అంటూ దానికి ఎబెనెజరు* అని పేరు పెట్టాడు.
**13** అలా ఫిలిష్తీయులు ఓడిపోయారు. వాళ్లు
మళ్లీ ఇశ్రాయేలు ప్రాంతంలోకి రాలేదు;[i] సమూ
యేలు బ్రతికున్నంత కాలం యెహోవా చెయ్యి
ఫిలిష్తీయులకు వ్యతిరేకంగా ఉంది.[j] **14** అంతే
కాదు, ఫిలిష్తీయులు ఎక్రోను నుండి గాతు
వరకు తీసుకున్న ఇశ్రాయేలు నగరాల్ని ఇశ్రాయే
లీయులు మళ్లీ చేజిక్కించుకున్నారు. ఫిలిష్తీ
యుల చేతిలో నుండి ఇశ్రాయేలీయులు తమ
ప్రాంతాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నారు.

ఇశ్రాయేలీయులకు, అమోరీయులకు మధ్య
కూడా శాంతి నెలకొంది.[k]

**15** సమూయేలు తాను బ్రతికున్నంత కాలం
ఇశ్రాయేలీయులకు న్యాయం తీరుస్తూ ఉన్నాడు.[l]
**16** ప్రతీ సంవత్సరం అతను బేతేలు,[m] గిల్గాలు,[n]
మిస్పా[a] ప్రాంతాలకు ప్రయాణిస్తూ ఆ ప్రాంతాల్లో
ఇశ్రాయేలీయులకు న్యాయం తీర్చేవాడు.
**17** అయితే అతని ఇల్లు రామాలో[b] ఉండేది
కాబట్టి అతను అక్కడికి తిరిగొచ్చేవాడు. అక్కడ
కూడా అతను ఇశ్రాయేలీయులకు న్యాయం తీర్చే
వాడు. అక్కడ అతను యెహోవాకు ఒక బలిపీఠం
కట్టాడు.[c]

**8** సమూయేలు ముసలివాడైనప్పుడు తన
కుమారుల్ని ఇశ్రాయేలు మీద న్యాయమూ
ర్తులుగా నియమించాడు. **2** అతని మొదటి
కుమారుని పేరు యోవేలు; రెండో కుమారుని
పేరు అబీయా;[d] వాళ్లు బెయేర్షెబాలో న్యాయ
మూర్తులుగా ఉండేవాళ్లు. **3** కానీ అతని
కుమారులు అతని మార్గాల్లో నడవలేదు;
వాళ్లు అక్రమ సంపాదన వైపు మొగ్గుచూపే
వాళ్లు,[e] లంచం తీసుకుంటూ[f] న్యాయాన్ని వక్రీ
కరించేవాళ్లు.[g]

**4** కొంతకాలానికి ఇశ్రాయేలు పెద్దలందరూ
కలిసి రామాలో ఉన్న సమూయేలు దగ్గరికి
వచ్చారు. **5** వాళ్లు అతనితో, "ఇదిగో! నీకు
వయసు మీదపడింది, కానీ నీ కుమారులు నీ
మార్గాల్లో నడవడం లేదు. కాబట్టి మిగతా దేశా
లన్నిటిలాగే మాకు న్యాయం తీర్చడానికి మా
కోసం ఒక రాజును నియమించు" అన్నారు.[h]
**6** అయితే, "మాకు న్యాయం తీర్చడానికి ఒక
రాజును ఇవ్వు" అని వాళ్లు అనడం సమూయే
లుకు నచ్చలేదు. అప్పుడు సమూయేలు
యెహోవాకు ప్రార్థించాడు; **7** యెహోవా
సమూయేలుతో ఇలా అన్నాడు: "ప్రజలు నీతో
చెప్పే ప్రతీ మాట విను; ఎందుకంటే వాళ్లు తిరస్క
రించింది నిన్ను కాదు, వాళ్లు తమ రాజుగా ఉండ
కుండా నన్నే తిరస్కరించారు.[i] **8** నేను వాళ్లను
ఐగుప్తు నుండి తీసుకొచ్చిన రోజు నుండి ఈ
రోజు వరకు వాళ్లు ఎలా ప్రవర్తించారో ఇప్పుడూ
అలాగే ప్రవర్తిస్తున్నారు; వాళ్లు నన్ను విడిచిపె
డుతూ[j] వేరే దేవుళ్లను సేవిస్తూ ఉంటారు,[k] నీ
విషయంలో కూడా వాళ్లు అలాగే ప్రవర్తిస్తున్నారు.
**9** ఇప్పుడు వాళ్ల మాట విను. అయితే నువ్వు
వాళ్లను గట్టిగా హెచ్చరించాలి; వాళ్లను పరిపా
లించే రాజుకు ఏమేమి అడిగే హక్కు ఉంటుందో
వాళ్లకు చెప్పు."

**7వ అధ్యా.**
a యెష 37:4
b లేవీ 1:10
c కీర్త 99:6
d 1స 2:10
e యెహో 10:10; న్యా 4:15
f ద్వితీ 28:7
g యెహో 4:9; యెహో 24:26
h కీర్త 44:3
i 1స 9:16; 1స 13:5
j 1స 14:22, 23; 1స 17:51
k ఆది 15:18, 21
l 1స 3:20; 1స 12:11; అపొ 13:20
m యెహో 16:1
n యెహో 15:7, 12; 1స 11:15

**2వ వరుస**
a 1స 7:5
b 1స 1:1; 1స 8:4; 1స 19:18
c నిర్గ 20:25

**8వ అధ్యా.**
d 1ది 6:28
e నిర్గ 18:21
f నిర్గ 23:8; ద్వితీ 16:19; కీర్త 15:5; సామె 29:4
g ద్వితీ 24:17
h ద్వితీ 17:14, 15; 1స 12:13; అపొ 13:21
i న్యా 8:23; 1స 10:19; 1స 12:12; యెష 33:22
j ద్వితీ 9:24
k న్యా 2:19

7:12 * "సహాయం చేసే రాయి" అని అర్థం.

10 కాబట్టి సమూయేలు, రాజు కావాలని
అడుగుతున్న ప్రజలకు యెహోవా మాట
లన్నీ చెప్పాడు. 11 అతను ఇలా అన్నాడు:
“మిమ్మల్ని పరిపాలించే రాజుకు వీటిని అడిగే
హక్కు ఉంటుంది:[a] అతను మీ కుమారుల్ని
తీసుకెళ్లి[b] తన రథాలు నడిపేవాళ్లుగా,[c] గుర్రపు
రౌతులుగా ఉపయోగించుకుంటాడు,[d] కొందరు
అతని రథాల ముందు పరుగెత్తాల్సి ఉంటుంది.
12 అతను వాళ్లను వేలమంది మీద, యాభై
మంది మీద అధిపతులుగా[e] నియమించుకుం
టాడు. కొందరు అతని పొలాన్ని దున్నుతారు,[f]
అతని పంట కోస్తారు,[g] అతని యుద్ధ ఆయు
ధాల్ని, అతని రథాల కోసం సామగ్రిని తయా
రుచేస్తారు.[h] 13 అతను మీ కూతుళ్లను తీసు
కెళ్లి లేపనాలు చేసేవాళ్లుగా,* వంటవాళ్లుగా,
రొట్టెలు చేసేవాళ్లుగా ఉపయోగించుకుంటాడు.[i]
14 మీ పొలాల్లో, మీ ద్రాక్షతోటల్లో, మీ ఒలీవ
తోటల్లో శ్రేష్ఠమైనవాటిని తీసుకొని[j] వాటిని తన
సేవకులకు ఇస్తాడు. 15 అతను మీ ధాన్యం
పంటలో, మీ ద్రాక్ష పంటలో పదోవంతును తీసు
కొని తన ఆస్థాన అధికారులకు, తన సేవకు
లకు ఇస్తాడు. 16 అతను మీ సేవకుల్ని, సేవ
కురాళ్లను, మీ శ్రేష్ఠమైన పశువుల్ని, మీ గాడిదల్ని
తీసుకొని తన పని కోసం ఉపయోగించుకుం
టాడు.[k] 17 అతను మీ మందల్లో పదోవం
తును తీసుకుంటాడు,[l] మీరు అతనికి
సేవకులౌతారు. 18 మీ కోసం మీరు ఎంచు
కున్న రాజు కారణంగా మీరు మొరపెట్టే రోజు
వస్తుంది,[m] కానీ ఆ రోజు యెహోవా మీకు జవా
బివ్వడు.”

19 అయితే, ప్రజలు సమూయేలు మాటల్ని
పట్టించుకోలేదు. వాళ్లు ఇలా అన్నారు: “లేదు,
మాకు రాజు కావాలని మేము తీర్మానించు
కున్నాం. 20 అప్పుడు మేము మిగతా దేశా
లన్నిటిలా ఉంటాం, మా రాజు మాకు న్యాయం
తీరుస్తాడు, మమ్మల్ని నడిపిస్తాడు, మా శత్రు
వులతో యుద్ధం చేస్తాడు.” 21 సమూయేలు
ప్రజల మాటలన్నీ విన్న తర్వాత వాటిని
యెహోవాకు చెప్పాడు. 22 యెహోవా సమూ
యేలుతో, “వాళ్ల మాట విను, వాళ్లను పరిపాలిం
చడానికి ఒక రాజును నియమించు”[a] అన్నాడు.
అప్పుడు సమూయేలు ఇశ్రాయేలీయులతో,
“మీలో ప్రతీ ఒక్కరు మీ మీ నగరాలకు వెళ్లాలి”
అని చెప్పాడు.

9 బెన్యామీను గోత్రానికి చెందిన కీషు[b] అనే
ఒక వ్యక్తి ఉండేవాడు. అతను అబీయేలు
కుమారుడు, అబీయేలు సెరోరు కుమారుడు,
సెరోరు బెకోరతు కుమారుడు, బెకోరతు అఫియ
కుమారుడు. బెన్యామీనీయుడైన[c] కీషు చాలా
సంపన్నుడు. 2 అతనికి సౌలు[d] అనే కుమా
రుడు ఉన్నాడు. అతను అందమైన యువకుడు.
ఇశ్రాయేలీయుల్లో అతనంత అందంగా ఎవ్వరూ
లేరు. అతను ప్రజలందరి కన్నా ఎత్తుగా
ఉండేవాడు.*

3 ఒకరోజు కీషుకు చెందిన గాడిదలు తప్పిపో
యినప్పుడు, అతను తన కుమారుడైన సౌలుకు
ఇలా చెప్పాడు: “దయచేసి సేవకుల్లో ఒకర్ని
వెంటబెట్టుకొని గాడిదల్ని వెదకడానికి వెళ్లు.”
4 వాళ్లు ఎఫ్రాయిము పర్వత ప్రాంతం గుండా,
షాలిషా ప్రాంతం గుండా వెళ్లారు కానీ అవి
కనిపించలేదు. వాళ్లు షయలీము ప్రాంతం గుండా
ప్రయాణించారు కానీ అవి అక్కడ కూడా లేవు.
వాళ్లు బెన్యామీనీయుల ప్రాంతమంతా ప్రయాణిం
చారు కానీ అవి కనిపించలేదు.

5 తర్వాత వాళ్లు సూపు ప్రాంతంలోకి వచ్చారు.
అప్పుడు సౌలు తనతో ఉన్న తన సేవకునితో,
“వెనక్కి వెళ్లిపోదాం పద, లేకపోతే మా నాన్న
గాడిదల గురించి కాకుండా మన గురించి కంగారు
పడడం మొదలుపెడతాడు” అని అన్నాడు.[e]
6 అయితే ఆ సేవకుడు, “ఇదిగో, ఈ నగరంలో
దేవుని సేవకుడు ఒకతను ఉన్నాడు. అతన్ని
అందరూ గౌరవిస్తారు. అతను చెప్పేవన్నీ తప్ప
కుండా నిజమౌతాయి.[f] మనం ఇప్పుడు అక్కడికి
వెళ్దాం. బహుశా మనం ఏ దారిలో వెళ్లాలో అతను
చెప్తాడేమో” అన్నాడు. 7 అప్పుడు సౌలు
తన సేవకునితో, “ఒకవేళ మనం వెళ్తే,
అతని కోసం మనం ఏమి తీసుకెళ్లగలం?
మన సంచుల్లో రొట్టెలే లేవు; సత్యదేవుని సేవ
కునికి కానుకగా తీసుకెళ్లడానికి మన దగ్గర

8:13 *లేదా “పరిమళ ద్రవ్యాలు చేసేవాళ్లుగా.”

9:2 *లేదా “ప్రజలందరూ అతని భుజాల వరకే ఉండే వాళ్లు.”

**8వ అధ్యా.**
a 1స 10:25
b 1స 14:52
c 1రా 9:22; 1రా 10:26
d 1రా 4:26
e 2స 18:1; 2రా 1:14; 1ది 27:1
f 1ది 27:26
g 1రా 4:7
h 1రా 4:26
i 1రా 4:22
j 1ది 27:28, 31
k 1రా 5:15, 16
l 1రా 4:22, 23
m 1రా 12:3, 4

**2వ వరుస**
a 1స 8:7; హోషే 13:11

**9వ అధ్యా.**
b 1స 14:51; 1ది 8:33; అపొ 13:21
c న్యా 21:17
d 1స 11:15; 1స 13:13; 1స 15:26; 1స 28:7; 1స 31:4; 2స 1:23
e 1స 10:2
f 1స 3:19

ఏమీ లేదు, ఏమైనా ఉందా?” అన్నాడు.
8 అందుకు ఆ సేవకుడు సౌలుతో ఇలా అన్నాడు:
“ఇదిగో! నా దగ్గర పావు షెకెల్* వెండి ఉంది.
నేను దాన్ని సత్యదేవుని సేవకునికి ఇస్తాను.
మనం ఏ దారిలో వెళ్లాలో అతను మనకు
చెప్తాడు.” 9 (ఒకప్పుడు ఇశ్రాయేలులో, ఒక
వ్యక్తి దేవుని దగ్గర విచారణ చేయడానికి వెళ్లే
టప్పుడు, “పద, మనం దీర్ఘదర్శి[a] దగ్గరికి
వెళ్దాం” అనేవాడు. ఇప్పుడు ప్రవక్త అని పిలవ
బడే వ్యక్తిని గతంలో దీర్ఘదర్శి అని పిలిచేవాళ్లు.)
10 అప్పుడు సౌలు తన సేవకునితో, “నువ్వు
చెప్పింది బాగుంది. మనం వెళ్దాం” అన్నాడు.
వాళ్లు సత్యదేవుని సేవకుడు ఉన్న నగరానికి
వెళ్లారు.

11 వాళ్లు నగరానికి ఎక్కి వెళ్తున్నప్పుడు, నీళ్లు
చేదుకోవడానికి వెళ్తున్న అమ్మాయిలు వాళ్లకు
కనిపించారు. వాళ్లు ఆ అమ్మాయిల్ని, “దీర్ఘదర్శి[b]
ఇక్కడ ఉన్నాడా?” అని అడిగారు. 12 వాళ్లు
ఇలా చెప్పారు: “ఉన్నాడు. అదిగో, అతను
మీకు కాస్త ముందు ఉన్నాడు. మీరు త్వరగా
వెళ్లండి, ఈ రోజు ప్రజలు ఉన్నత స్థలంలో[c]
బలి అర్పిస్తున్నారు,[d] అందుకే ఇవాళ అతను
నగరానికి వచ్చాడు. 13 మీరు నగరంలోకి
వెళ్లగానే అతను మీకు కనిపిస్తాడు. అతను
భోజనం చేయడం కోసం ఉన్నత స్థలానికి వెళ్లక
ముందే త్వరగా వెళ్లండి. అతను బలిని ఆశీర్వ
దిస్తాడు కాబట్టి అతను వచ్చేంతవరకు ప్రజలు
భోజనం చేయరు. అతను ఆశీర్వదించాకే ఆహ్వా
నించబడినవాళ్లు తినాలి. కాబట్టి మీరు వెంటనే
వెళ్తే అతన్ని చూస్తారు.” 14 దాంతో వాళ్లు నగ
రానికి ఎక్కి వెళ్లారు. వాళ్లు నగరంలోకి వస్తుం
డగా, సమూయేలు వాళ్లకు ఎదురయ్యాడు;
అతను వాళ్లను కలిసి, తనతోపాటు ఉన్నత స్థలా
నికి తీసుకెళ్లడానికి వస్తున్నాడు.

15 సౌలు రావడానికి ఒకరోజు ముందు
యెహోవా సమూయేలుకు ఇలా చెప్పాడు:
16 “రేపు దాదాపు ఈ సమయానికి నేను బెన్యా
మీను ప్రాంతానికి[e] చెందిన ఒక వ్యక్తిని నీ దగ్గ
రికి పంపిస్తాను. నువ్వు అతన్ని నా ప్రజలైన ఇశ్రా
యేలీయుల మీద నాయకునిగా అభిషేకించాలి.[a]
అతను నా ప్రజల్ని ఫిలిష్తీయుల చేతిలో నుండి
రక్షిస్తాడు. నేను నా ప్రజల బాధను చూశాను.
వాళ్ల మొర నా దగ్గరికి చేరింది.”[b] 17 సమూ
యేలు సౌలును చూసినప్పుడు, యెహోవా
సమూయేలుతో ఇలా అన్నాడు: “ ‘నా ప్రజల్ని
ఏలే* వ్యక్తి’ అని నేను నీతో చెప్పింది ఇతని
గురించే.”[c]

18 అప్పుడు సౌలు, ద్వారం దగ్గర సమూ
యేలును కలుసుకొని, “దీర్ఘదర్శి ఇల్లు ఎక్కడో
దయచేసి చెప్పు” అని అడిగాడు. 19 అందుకు
సమూయేలు సౌలుతో ఇలా అన్నాడు: “దీర్ఘ
దర్శిని నేనే. నా కన్నా ముందు ఉన్నత స్థలా
నికి వెళ్లు, ఈ రోజు నువ్వు నాతో కలిసి
భోజనం చేస్తావు.[d] నిన్ను రేపు పొద్దున్నే
పంపిస్తాను, నువ్వు తెలుసుకోవాలని అనుకుం
టున్నవన్నీ* నేను నీకు చెప్తాను. 20 మూడు
రోజుల క్రితం తప్పిపోయిన గాడిదల గురించైతే[e]
నువ్వు కంగారుపడకు, అవి దొరికాయి. అదీగాక,
ఇశ్రాయేలులో ఉన్న విలువైనవన్నీ నీవీ, నీ తండ్రి
ఇంటివాళ్లందరివీ కావా?”[f] 21 దానికి సౌలు
ఇలా అన్నాడు: “నేను ఇశ్రాయేలు గోత్రాల్లో అతి
చిన్నదైన బెన్యామీను గోత్రానికి[g] చెందినవాణ్ణి,
నా కుటుంబం బెన్యామీను గోత్రంలోని కుటుంబా
లన్నిట్లో చాలా తక్కువది, మరి నాతో ఎందుకలా
అన్నావు?”

22 తర్వాత సమూయేలు సౌలును, అతని
సేవకుణ్ణి భోజనశాలకు తీసుకెళ్లి, ఆహ్వానిం
చబడినవాళ్లలో చాలా ముఖ్యమైన స్థానంలో
కూర్చోబెట్టాడు; అక్కడ దాదాపు 30 మంది పురు
షులు ఉన్నారు. 23 సమూయేలు వంటవా
డితో, “నేను ‘పక్కన పెట్టు’ అని చెప్పి
నీకు ఇచ్చిన భాగాన్ని తీసుకురా” అన్నాడు.
24 అప్పుడు ఆ వంటవాడు, తొడనూ దాని
మీదున్న మాంసాన్నీ తీసుకొచ్చి సౌలు ముందు
పెట్టాడు. అప్పుడు సమూయేలు ఇలా అన్నాడు:
“ఇది, నీ కోసం ఉంచిన భాగం. ఇది నీ కోస
మని ఈ సందర్భం కోసం వాళ్లు ఉంచారు
కాబట్టి తిను. ఎందుకంటే, ‘నేను అతిథుల్ని

**9వ అధ్యా.**
a 1స 9:19; 2స 15:27; 1ది 9:22; 1ది 29:29
b 1స 9:19
c 1రా 3:2; 1ది 16:39; 2ది 1:3
d 1స 7:9; 1స 16:5
e యెహో 18:11

**2వ వరుస**
a 1స 10:1; 1స 15:1
b కీర్త 106:43, 44; కీర్త 107:19
c 1స 10:24; 1స 15:17; అపొ 13:21
d 1స 9:13, 24
e 1స 9:3
f 1స 8:5, 19; 1స 12:13
g న్యా 20:46, 47

9:8 *అప్పట్లో ఒక షెకెల్ 11.4 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి.

9:17 *లేదా “అదుపులో పెట్టే.” 9:19 *అక్ష., “నీ హృదయంలో ఉన్నవన్నీ.”

ఆహ్వానించాను’ అని వాళ్లకు చెప్పాను.” ఆ
రోజు సౌలు సమూయేలుతో కలిసి భోజనం
చేశాడు. 25 తర్వాత వాళ్లు ఉన్నత స్థలం[a]
నుండి నగరానికి దిగివెళ్లారు. సమూయేలు తన
ఇంటి మిద్దె మీద సౌలుతో మాట్లాడుతూ ఉన్నాడు.
26 తర్వాతి రోజు వాళ్లు పెందలాడే లేచారు,
సమూయేలు తెల్లవారుజామున మిద్దె మీదున్న
సౌలును పిలిచి ఇలా అన్నాడు: “తయారవ్వు,
నేను నిన్ను పంపిస్తాను.” అప్పుడు సౌలు తయా
రయ్యాడు; అతనూ, సమూయేలూ బయటికి
వెళ్లారు. 27 వాళ్లు నగర పొలిమేరల వైపు
దిగి వెళ్తున్నప్పుడు సమూయేలు సౌలుతో ఇలా
అన్నాడు: “సేవకుణ్ణి[b] మనకన్నా ముందు వెళ్ల
మని చెప్పు. నువ్వు మాత్రం ఇక్కడే నిలబడు.
నేను నీకు దేవుని నుండి వచ్చిన సందేశం
చెప్తాను.” దాంతో ఆ సేవకుడు ముందు వెళ్లి
పోయాడు.

**10** అప్పుడు సమూయేలు నూనె బుడ్డి
తీసుకొని, సౌలు తలమీద నూనె
పోశాడు.[c] అతను సౌలును ముద్దుపెట్టుకొని
ఇలా అన్నాడు: “యెహోవా నిన్ను తన ప్రజల
మీద[d] నాయకునిగా అభిషేకించాడు.[e] 2 ఈ
రోజు నువ్వు నా దగ్గర నుండి వెళ్లిపోయాక,
బెన్యామీను ప్రాంతంలోని సెల్సహులో ఉన్న
రాహేలు సమాధి[f] దగ్గర ఇద్దరు మనుషులు నీకు
కనిపిస్తారు. వాళ్లు నీతో ఇలా అంటారు: ‘నువ్వు
వెదకడానికి వెళ్లిన గాడిదలు దొరికాయి, కానీ
ఇప్పుడు మీ నాన్న గాడిదల సంగతి వదిలేసి[g]
మీ గురించి కంగారుపడుతున్నాడు. అతను, “నా
కుమారుడు ఇంతవరకు రాలేదు, నేనేం
చేయాలి?” అని అంటున్నాడు.’ 3 నువ్వు
అక్కడి నుండి తాబోరులోని పెద్ద చెట్టు వరకు
వెళ్లు; అక్కడ నీకు బేతేలులోని[h] సత్యదేవుని
దగ్గరికి వెళ్తున్న ముగ్గురు మనుషులు ఎదురౌ
తారు. వాళ్లలో ఒకతను మూడు మేకపిల్లల్ని,
ఇంకొకతను మూడు రొట్టెల్ని, మరొకతను
పెద్ద కుండలో ద్రాక్షారసాన్ని తీసుకెళ్లడం నువ్వు
చూస్తావు. 4 వాళ్లు నీ బాగోగుల గురించి
అడిగి నీకు రెండు రొట్టెలు ఇస్తారు, నువ్వు
వాళ్ల దగ్గర నుండి వాటిని తీసుకోవాలి. 5 ఆ
తర్వాత నువ్వు ఫిలిష్తీయుల సైనిక స్థావరం
ఉన్న సత్యదేవుని కొండ దగ్గరికి చేరుకుంటావు.
నువ్వు నగరానికి వచ్చినప్పుడు, ఉన్నత స్థలం
నుండి కిందికి వస్తున్న ప్రవక్తల గుంపు
ఒకటి నీకు కనిపిస్తుంది. వాళ్లు ప్రవచిస్తుండగా
ప్రజలు తంతివాద్యం, కంజీర,* పిల్లనగ్రోవి,#
వీణ△ వాయిస్తూ వాళ్ల ముందు వెళ్తుంటారు.
6 అప్పుడు యెహోవా పవిత్రశక్తి నీమీదికి
వస్తుంది,[a] నువ్వు వాళ్లతో కలిసి ప్రవచిస్తావు,
నువ్వు వేరే వ్యక్తిగా మారిపోతావు.[b] 7 ఈ
సూచనలు జరిగినప్పుడు, నీకు ఏమి చేయా
లనిపిస్తే అది చేయి. ఎందుకంటే సత్యదేవుడు
నీకు తోడుగా ఉన్నాడు. 8 తర్వాత నాకన్నా
ముందు గిల్గాలుకు[c] దిగివెళ్లు. దహనబలులు,
సమాధాన బలులు అర్పించడానికి నేను నీ దగ్గ
రికి వస్తాను. నేను నీ దగ్గరికి వచ్చే వరకు నువ్వు
ఏడురోజులు వేచివుండాలి. తర్వాత నేను వచ్చి
నువ్వు ఏంచేయాలో చెప్తాను.”

9 సౌలు సమూయేలు దగ్గర నుండి వెళ్లడా
నికి వెనక్కి తిరగగానే, దేవుడు సౌలు హృద
యాన్ని మార్చడం మొదలుపెట్టాడు, ఈ సూచ
నలన్నీ ఆ రోజు నిజమయ్యాయి. 10 కాబట్టి
సౌలు, అతని సేవకుడు అక్కడి నుండి కొండ దగ్గ
రికి వెళ్లారు, అక్కడ సౌలుకు ప్రవక్తల గుంపు
ఒకటి కనిపించింది. వెంటనే దేవుని పవిత్రశక్తి
అతని మీదికి వచ్చింది,[d] అతను వాళ్లతోపాటు
ప్రవచించడం మొదలుపెట్టాడు.[e] 11 సౌలు
ప్రవక్తలతోపాటు ప్రవచించడం చూసి అంత
కుముందు అతని గురించి తెలిసినవాళ్లందరూ,
“కీషు కుమారునికి ఏమైంది? సౌలు కూడా ఒక
ప్రవక్తా?” అని చెప్పుకున్నారు. 12 అప్పుడు
అక్కడున్న ఒకతను, “ఇంతకీ వాళ్ల తండ్రి
ఎవరు?” అన్నాడు. అలా, “సౌలు కూడా ఒక
ప్రవక్తా?” అనే సామెత* పుట్టింది.[f]

13 అతను ప్రవచించడం పూర్తయిన తర్వాత
ఉన్నత స్థలానికి వచ్చాడు. 14 తర్వాత సౌలు
వాళ్ల నాన్న సహోదరుడు సౌలును, అతని
సేవకుణ్ణి, “మీరు ఎక్కడికి వెళ్లారు?” అని అడి
గాడు. దానికి సౌలు, “గాడిదల్ని వెదకడానికి

**9వ అధ్యా.**
a 1స 9:13, 19
b 1స 9:3, 10

**10వ అధ్యా.**
c 1స 16:13; 2రా 9:2, 3
d నిర్గ 19:5; ద్వితీ 32:9
e 1స 9:16; అపొ 13:21
f ఆది 35:19
g 1స 9:3, 5
h ఆది 28:19, 22

**2వ వరుస**
a సం 11:25
b 1స 10:10
c 1స 7:15, 16; 1స 11:14
d న్యా 14:5, 6; 1స 11:6; 1స 16:13
e 1స 10:6; 1స 19:23
f 1స 19:24

**10:5** *అంటే, గిలకల తప్పెట. #అంటే, ఫ్లూటు. △ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు. **10:12** *లేదా “నానుడి.”

వెళ్లాం,[a] కానీ అవి అక్కడ కనిపించకపోయే
సరికి సమూయేలు దగ్గరికి వెళ్లాం” అన్నాడు.
**15** అప్పుడు సౌలువాళ్ల నాన్న సహోదరుడు,
“సమూయేలు నీతో ఏమన్నాడో దయచేసి నాకు
చెప్పు” అని అన్నాడు. **16** సౌలు అతనితో
ఇలా అన్నాడు: “గాడిదలు దొరికేశాయని అతను
మాకు చెప్పాడు.” కానీ తాను రాజు అవుతా
నని సమూయేలు చెప్పిన మాటను అతనికి
చెప్పలేదు.

**17** అప్పుడు సమూయేలు ఇశ్రాయేలీయుల్ని
మిస్పాలో యెహోవా ఎదుట సమావేశపర్చి,[b]
**18** వాళ్లతో ఇలా అన్నాడు: “ఇశ్రాయేలు దేవు
డైన యెహోవా ఇలా అంటున్నాడు: ‘ఇశ్రాయే
లీయుల్ని ఐగుప్తు నుండి బయటికి తీసుకొచ్చింది
నేనే; ఐగుప్తు చేతిలో నుండి,[c] మిమ్మల్ని అణ
చివేస్తున్న రాజ్యాలన్నిటి చేతిలో నుండి నేనే
మిమ్మల్ని రక్షించాను. **19** కానీ ఈ రోజు
మీరు, మీ కష్టాలన్నిటి నుండి, బాధలన్నిటి నుండి
మిమ్మల్ని రక్షించిన మీ దేవుడినైన నన్ను తిరస్క
రించి,[d] “లేదు, నువ్వు మా మీద ఒక రాజును
నియమించాలి” అన్నారు. ఇప్పుడు మీరు మీ
గోత్రాల ప్రకారం, మీ కుటుంబాల* ప్రకారం
యెహోవా ఎదుట నిలబడండి.’ ”

**20** దాంతో సమూయేలు ఇశ్రాయేలు గోత్రా
లన్నిటినీ ముందుకు రప్పించాడు,[e] అప్పుడు
బెన్యామీను గోత్రం ఎంపిక చేయబడింది.[f]
**21** తర్వాత అతను బెన్యామీను గోత్రంవాళ్లను
కుటుంబాల ప్రకారం ముందుకు రప్పించాడు.
అప్పుడు మత్రీయుల కుటుంబం ఎంపిక చేయబ
డింది. చివరికి, కీషు కుమారుడైన సౌలు
ఎంపిక చేయబడ్డాడు.[g] కానీ అతన్ని వెదక
డానికి వెళ్లినప్పుడు అతను ఎక్కడా కనిపించ
లేదు. **22** కాబట్టి వాళ్లు, “అతను ఇంకా ఇక్క
డికి రాలేదా?” అని యెహోవా దగ్గర విచారణ
చేశారు.[h] దానికి యెహోవా, “అదిగో అతను
సామాను మధ్య దాక్కున్నాడు” అని చెప్పాడు.
**23** కాబట్టి వాళ్లు పరుగెత్తుకొని వెళ్లి అక్కడి
నుండి అతన్ని తీసుకొచ్చారు. అతను ప్రజల
మధ్య నిలబడినప్పుడు అతను ప్రజలందరి కన్నా
ఎత్తుగా ఉన్నాడు.*[a] **24** సమూయేలు ప్రజ
లందరితో, “యెహోవా ఎంపిక చేసిన వ్యక్తిని[b]
చూశారా? ప్రజలందరిలో అతనిలాంటి వ్యక్తి లేనే
లేడు” అన్నాడు. అప్పుడు ప్రజలందరూ, “రాజు
దీర్ఘకాలం జీవించాలి!” అని కేకలు వేయడం
మొదలుపెట్టారు.

**25** రాజులకు ఏమేం అడిగే హక్కు ఉందో
సమూయేలు ప్రజలకు వివరించి,[c] వాటిని
ఒక పుస్తకంలో రాసి దాన్ని యెహోవా ముందు
పెట్టాడు. తర్వాత సమూయేలు ప్రజలందర్నీ వాళ్ల
వాళ్ల ఇళ్లకు పంపించాడు. **26** సౌలు కూడా
గిబియాలోని తన ఇంటికి వెళ్లాడు. యెహోవా
ఎవరి హృదయాల్ని కదిలించాడో ఆ యోధులు
అతని వెంట వెళ్లారు. **27** కానీ కొంతమంది
పనికిమాలినవాళ్లు, “ఈ వ్యక్తి మనల్ని ఎలా
రక్షిస్తాడు?”[d] అని అన్నారు. దాంతో వాళ్లు అతన్ని
చులకనగా చూసి, అతని కోసం ఏ కానుకా
తీసుకురాలేదు.[e] కానీ సౌలు దాని గురించి ఏమీ
మాట్లాడలేదు.

**11** తర్వాత అమ్మోనీయుడైన[f] నాహాషు
వచ్చి గిలాదులోని యాబేషుకు[g] ఎదు
రుగా మకాం వేశాడు. అప్పుడు యాబేషు వాళ్లం
దరూ నాహాషుతో, “మాతో ఒప్పందం చేసుకో,
మేము నీకు సేవ చేస్తాం” అన్నారు. **2** అమ్మోనీ
యుడైన నాహాషు వాళ్లతో, “నేను ఒక షరతు
మీద మీతో ఒప్పందం చేసుకుంటాను. నేను మీ
అందరి కుడి కళ్లను పీకేస్తాను. ఇశ్రాయేలీయు
లందర్నీ అవమానించడానికి నేనలా చేస్తాను”
అన్నాడు. **3** అప్పుడు యాబేషు పెద్దలు అత
నితో ఇలా అన్నారు: “మేము ఇశ్రాయేలు ప్రాంత
మంతటికీ సందేశకుల్ని పంపించేలా మాకు ఏడు
రోజులు గడువు ఇవ్వు. ఒకవేళ మమ్మల్ని
రక్షించేవాళ్లెవ్వరూ లేకపోతే మేము నీకు లొంగి
పోతాం.” **4** కొన్ని రోజులకు ఆ సందేశకులు
సౌలు సొంత ఊరైన గిబియాకు[h] వచ్చి ప్రజ
లతో ఆ మాటలు చెప్పారు. దాంతో ప్రజలందరూ
పెద్దగా ఏడ్చారు.

**5** అయితే సౌలు పశువుల్ని తోలుకుంటూ
పొలం నుండి వస్తున్నాడు. అతను, “ఈ ప్రజలకు

**10వ అధ్యా.**
a 1స 9:3
b 1స 7:5
c నిర్గ 13:14; ద్వితీ 4:34
d 1స 8:7; 1స 12:12
e యెహో 7:16-18; అపొ 1:24
f 1స 9:21
g అపొ 13:21
h న్యా 1:1; న్యా 20:18, 28; 1స 23:2

**2వ వరుస**
a 1స 9:2
b ద్వితీ 17:14, 15; 1స 9:17
c 1స 8:11-18
d 1స 11:12
e 1రా 10:1, 10; 2ది 17:5

**11వ అధ్యా.**
f ద్వితీ 2:19
g న్యా 21:8; 1స 31:11, 12
h 1స 10:26; 1స 14:2

**10:19** *లేదా “వెయ్యేసిమంది ప్రజల గుంపుల.”

**10:23** *లేదా “ప్రజలందరూ అతని భుజాల వరకే ఉన్నారు.”

ఏమైంది? వాళ్లు ఎందుకు ఏడుస్తున్నారు?” అని
అడిగాడు. వాళ్లు యాబేషువాళ్ల మాటల్ని అతనికి
చెప్పారు. 6 అతను ఆ మాటలు విన్నప్పుడు
దేవుని పవిత్రశక్తి అతని మీదికి వచ్చింది,[a]
అప్పుడు అతను కోపంతో రగిలిపోయాడు.
7 అతను రెండు ఎద్దుల్ని తీసుకొని ముక్కలు
ముక్కలు చేసి వాటిని సందేశకుల ద్వారా ఇశ్రా
యేలు ప్రాంతమంతటికీ పంపించి వాళ్లతో ఇలా
చెప్పించాడు: “ఎవరైతే సౌలును, సమూయేలును
అనుసరించరో వాళ్ల పశువులకు ఇలాగే జరు
గుతుంది!” అప్పుడు యెహోవా భయం ప్రజలకు
కలగడంతో వాళ్లు ఏక మనస్సుతో* వచ్చారు.
8 తర్వాత బెజెకులో సౌలు వాళ్లను లెక్కపెట్టి
నప్పుడు, ఇశ్రాయేలీయులు 3,00,000 మంది,
యూదావాళ్లు 30,000 మంది ఉన్నారు.
9 అప్పుడు వాళ్లు యాబేషు నుండి వచ్చిన సందే
శకులతో ఇలా అన్నారు: “గిలాదులోని యాబేషు
వాళ్లకు మీరు ఇలా చెప్పండి, ‘దాదాపు రేపు
మధ్యాహ్నం కల్లా మీరు రక్షించబడతారు.’” ఆ
సందేశకులు వెళ్లి యాబేషువాళ్లకు ఆ విషయం
చెప్పారు, దాంతో వాళ్లు ఎంతో సంతోషించారు.
10 కాబట్టి యాబేషువాళ్లు అమ్మోనీయులతో
ఇలా అన్నారు: “రేపు మేము మీకు లొంగిపోతాం.
మీకు ఏది మంచిదనిపిస్తే అది మాకు చేయ
వచ్చు.”[b]

11 తర్వాతి రోజు, సౌలు ప్రజల్ని మూడు
గుంపులుగా విభజించాడు. వాళ్లు వేకువ
జామున* అమ్మోనీయుల[c] శిబిరం మధ్యలోకి
చొచ్చుకొనిపోయి దాదాపు మధ్యాహ్నం వరకు
వాళ్లను చంపుతూనే ఉన్నారు. ప్రాణాలతో తప్పిం
చుకున్నవాళ్లు చెల్లాచెదురై, ఎవరి దారిన
వాళ్లు పారిపోయారు. 12 తర్వాత ప్రజలు
సమూయేలుతో, “‘సౌలు మనమీద రాజుగా
ఉంటాడా?’[d] అని అన్నవాళ్లు ఎక్కడ? వాళ్లను
మాకు అప్పగించు, మేము వాళ్లను చంపుతాం”
అన్నారు. 13 కానీ సౌలు, “ఈ రోజు
యెహోవా ఇశ్రాయేలీయుల్ని రక్షించాడు కాబట్టి
ఇవాళ ఎవ్వర్నీ చంపకూడదు”[e] అన్నాడు.

14 తర్వాత సమూయేలు ప్రజలతో, “పదండి,
మనం గిల్గాలుకు[a] వెళ్లి సౌలును మళ్లీ రాజుగా
ప్రకటిద్దాం”[b] అన్నాడు. 15 దాంతో ప్రజలం
దరూ గిల్గాలుకు వెళ్లారు; వాళ్లు గిల్గాలులో
యెహోవా ఎదుట సౌలును రాజును చేశారు.
తర్వాత వాళ్లు అక్కడ యెహోవా ఎదుట సమా
ధాన బలులు అర్పించారు. అప్పుడు సౌలు, ఇశ్రా
యేలీయులందరూ ఎంతో సంతోషంగా సంబరాలు
చేసుకున్నారు.[c]

12 చివర్లో సమూయేలు ఇశ్రాయేలీయు
లందరికీ ఇలా చెప్పాడు: “ఇదిగో
మీరు నన్ను అడిగినవన్నీ చేశాను. మిమ్మల్ని
పరిపాలించడానికి ఒక రాజును నియమించాను.[d]
2 ఇదిగో మిమ్మల్ని నడిపించే రాజు ఇక్కడ
ఉన్నాడు! నా విషయానికొస్తే, నేను ముసలివాణ్ణి
అయ్యాను, నా తల నెరిసింది. నా కుమారులు
ఇక్కడ మీ మధ్యే ఉన్నారు. నేను నా చిన్నప్పటి
నుండి ఈ రోజు వరకు మిమ్మల్ని నడిపించాను.[e]
3 ఇదిగో నేను ఇక్కడ ఉన్నాను. నాకు వ్యతిరే
కంగా ఏదైనా ఉంటే యెహోవా ఎదుట, ఆయన
అభిషిక్తుని[f] ఎదుట సాక్ష్యం చెప్పండి. నేను ఎవరి
ఎద్దునైనా, గాడిదనైనా తీసుకున్నానా?[g] ఎవరి
నైనా మోసం చేశానా, లేదా అణచివేశానా?
తీర్పును వక్రీకరించడానికి ఎవరి దగ్గరైనా లంచం
తీసుకున్నానా?[h] ఒకవేళ అలా చేసివుంటే, నేను
వాటిని మీకు తిరిగిచ్చేస్తాను.”[i] 4 దానికి
వాళ్లు, “నువ్వు మమ్మల్ని మోసం చేయలేదు,
అణచివేయలేదు, ఎవ్వరి దగ్గరా ఏమీ తీసు
కోలేదు” అన్నారు. 5 అప్పుడు సమూయేలు
వాళ్లతో, “నాలో మీకు ఏ తప్పూ కనిపించలేదు
అనడానికి యెహోవా, ఆయన అభిషిక్తుడు ఈ
రోజు నాకు సాక్షులుగా ఉన్నారు” అన్నాడు.
దానికి వాళ్లు, “ఆయన సాక్షిగా ఉన్నాడు”
అన్నారు.

6 తర్వాత సమూయేలు ప్రజలతో ఇలా
అన్నాడు: “మోషే, అహరోనుల్ని నియమించిన,
మీ పూర్వీకుల్ని ఐగుప్తు దేశం నుండి బయటికి
తీసుకొచ్చిన[j] యెహోవాయే సాక్షిగా ఉన్నాడు.
7 మీరు ఇక్కడికి వచ్చి నిలబడండి; మీ కోసం,
మీ పూర్వీకుల కోసం యెహోవా చేసిన నీతి
కార్యాల ఆధారంగా నేను యెహోవా ఎదుట మీకు
తీర్పు తీరుస్తాను.

**11వ అధ్యా.**
a న్యా 3:9, 10; న్యా 6:34; న్యా 11:29; న్యా 14:5, 6; 1స 10:10, 11; 1స 16:13
b 1స 11:3
c 1స 11:1
d 1స 10:26, 27
e 2స 19:22

**2వ వరుస**
a 1స 7:15, 16
b 1స 10:17, 24
c 1రా 1:39, 40; 2రా 11:12, 14; 1ది 12:39, 40

**12వ అధ్యా.**
d 1స 8:5; 1స 10:24; 1స 11:14, 15
e 1స 3:19
f 1స 9:16, 17; 1స 10:1
g సం 16:15
h ద్వితీ 16:19
i లేవీ 6:4
j నిర్గ 6:26

**11:7** *అక్ష., “ఒక్క మనిషిలా.” **11:11** *అంటే, దాదాపు రాత్రి 2 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు.

**8** “యాకోబు ఐగుప్తుకు వచ్చి,[a] మీ పూర్వీకులు సహాయం కోసం యెహోవాను వేడుకోవడం మొదలుపెట్టిన వెంటనే, యెహోవా వాళ్లను ఐగుప్తులో నుండి బయటికి నడిపించడానికి, వాళ్లను ఈ స్థలంలో నివసింపజేయడానికి మోషే, అహరోనుల్ని పంపించాడు.[b] **9** కానీ వాళ్లు తమ దేవుడైన యెహోవాను మర్చిపోయారు. దాంతో ఆయన వాళ్లను హాసోరు సైన్యాధిపతైన సీసెరా చేతికి, ఫిలిష్తీయుల చేతికి,[c] మోయాబు రాజు చేతికి[d] అప్పగించాడు.[e] వాళ్లు మీ పూర్వీకులతో యుద్ధం చేశారు. **10** అప్పుడు వాళ్లు సహాయం కోసం యెహోవాను వేడుకొని,[f] ‘మేము పాపం చేశాం. మేము యెహోవాను విడిచిపెట్టి, బయలు దేవుళ్లను, అష్తారోతు విగ్రహాల్ని పూజించాం; అయితే మేము నిన్ను సేవించేలా మా శత్రువుల చేతిలో నుండి మమ్మల్ని ఇప్పుడు రక్షించు’ అన్నారు. **11** అప్పుడు యెహోవా యెరుబ్బయలును,[g] బెదానును, యెఫ్తాను, సమూయేలును[h] పంపించి, మీ చుట్టూ ఉన్న శత్రువుల చేతిలో నుండి మిమ్మల్ని రక్షించి, మీరు సురక్షితంగా నివసించేలా చేశాడు.[i] **12** అమ్మోనీయుల రాజైన నాహాషు[j] మీ మీదికి రావడం చూసినప్పుడు మీరు, ‘లేదు, మాకు ఒక రాజు ఉండాలని తీర్మానించుకున్నాం!’ అని నాతో అంటూ వచ్చారు. మీ దేవుడైన యెహోవా మీకు రాజుగా[k] ఉన్నప్పటికీ మీరు అలా అన్నారు. **13** మీరు ఎంచుకున్న, మీరు కోరిన రాజు ఇక్కడ ఉన్నాడు. చూడండి! యెహోవా మీ మీద ఒక రాజును నియమించాడు.[l] **14** ఒకవేళ మీరు యెహోవాకు భయపడి,[m] ఆయన్ని సేవిస్తూ,[n] ఆయన మాట వింటూ,[o] యెహోవా ఆజ్ఞకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయకుండా ఉంటే, మీరూ మిమ్మల్ని పరిపాలించే రాజూ మీ దేవుడైన యెహోవాను అనుసరిస్తే మంచిది. **15** కానీ ఒకవేళ మీరు యెహోవా స్వరాన్ని వినకుండా, యెహోవా ఆజ్ఞకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తే, మిమ్మల్నీ మీ తండ్రుల్నీ యెహోవా* శిక్షిస్తాడు.[p] **16** ఇప్పుడు మీరు ఇక్కడికి వచ్చి నిలబడి, యెహోవా మీ కళ్లముందు చేయబోయే ఈ గొప్ప కార్యాన్ని చూడండి. **17** ఇవాళ గోధుమ కోత కోసే రోజు కదా, నేను ఉరుముల వర్షం కురిపించమని యెహోవాను కోరతాను; మీరు మీ కోసం ఒక రాజు కావాలని అడిగి[a] యెహోవా దృష్టిలో ఎంత చెడ్డపని చేశారో అప్పుడు మీరు గ్రహించి, అర్థం చేసుకోండి.”

**18** తర్వాత సమూయేలు యెహోవాకు ప్రార్థించాడు, యెహోవా ఆ రోజు ఉరుముల వర్షం కురిపించాడు. దాంతో ప్రజలందరూ యెహోవాకు, సమూయేలుకు ఎంతో భయపడ్డారు. **19** తర్వాత ప్రజలందరూ సమూయేలుతో ఇలా అన్నారు: “నీ సేవకులమైన మా కోసం నీ దేవుడైన యెహోవాకు ప్రార్థించు,[b] మాకు చనిపోవాలని లేదు, ఒక రాజు కావాలని అడిగి మేము మా పాపాల్ని పెంచుకున్నాం.”

**20** అప్పుడు సమూయేలు ప్రజలతో ఇలా అన్నాడు: “భయపడకండి. మీరు నిజంగానే ఈ పాపాలన్నీ చేశారు. అయితే, యెహోవాను అనుసరించడం మాత్రం మానేయకండి.[c] మీ నిండు హృదయాలతో[d] యెహోవాను సేవించండి. **21** వ్యర్థమైన విగ్రహాల్ని*[e] అనుసరించడానికి పక్కకు మళ్లకండి, అవి వ్యర్థమైనవి# కాబట్టి వాటి వల్ల ఏ ప్రయోజనం లేదు,[f] అవి రక్షించలేవు. **22** యెహోవా తన గొప్ప పేరు కోసం[g] తన ప్రజల్ని విడిచిపెట్టడు,[h] ఎందుకంటే మిమ్మల్ని తన ప్రజలుగా చేసుకోవాలని యెహోవా నిశ్చయించుకున్నాడు.[i] **23** నా విషయానికొస్తే, మీ కోసం ప్రార్థించడం ఆపేయడం ద్వారా యెహోవాకు వ్యతిరేకంగా పాపం చేయడం నా ఊహకందని విషయం. నేను మంచిదీ సరైనదీ అయిన మార్గాన్ని మీకు బోధిస్తూనే ఉంటాను. **24** మీరైతే యెహోవాకు భయపడండి,[j] మీ నిండు హృదయాలతో ఆయన్ని నమ్మకంగా* సేవించండి. ఆయన మీ కోసం ఎన్ని గొప్ప కార్యాలు చేశాడో చూడండి.[k] **25** కానీ ఒకవేళ మీరు మొండిగా చెడ్డపనులు చేస్తే మీరూ మీ రాజూ తుడిచిపెట్టుకుపోతారు.”[l]

**12:15** *అక్ష., “యెహోవా చెయ్యి.”

**12:21** *లేదా “వాస్తవంకాని వాటిని.” #లేదా “వాస్తవంకానివి.” **12:24** *అక్ష., “సత్యంతో.”

**12వ అధ్యా.**

*a* ఆది 46:6
*b* నిర్గ 3:9, 10
*c* న్యా 13:1
*d* న్యా 3:12
*e* న్యా 2:12, 14
*f* న్యా 2:18
*g* న్యా 6:32
*h* హెబ్రీ 11:32
*i* లేవీ 26:6
*j* 1స 11:1
*k* న్యా 8:23; 1స 8:7; యెష 33:22
*l* 1స 9:16, 17
*m* ద్వితీ 10:12; ద్వితీ 17:19
*n* యెహో 24:14
*o* ద్వితీ 13:4; ద్వితీ 28:2
*p* ద్వితీ 28:15; యెహో 24:20

**2వ వరుస**

*a* 1స 8:7; హోషే 13:11
*b* 1స 12:23
*c* ద్వితీ 31:29; యెహో 23:6
*d* ద్వితీ 6:5
*e* ద్వితీ 32:21; యిర్మీ 2:11
*f* కీర్త 115:4, 5
*g* యెహో 7:9; కీర్త 106:8; యిర్మీ 14:21; యెహె 20:14
*h* 1రా 6:13; రోమా 11:1
*i* నిర్గ 19:5; ద్వితీ 7:7
*j* కీర్త 111:10; ప్రస 12:13
*k* ద్వితీ 10:12, 21
*l* ద్వితీ 28:15, 36

**13** సౌలు రాజైనప్పుడు[a] అతనికి . . .*
ఏళ్లు; అతను రెండు సంవత్సరాలు
ఇశ్రాయేలీయుల్ని పరిపాలించాడు. **2** సౌలు
ఇశ్రాయేలీయుల్లో నుండి 3,000 మందిని
ఎంచుకున్నాడు. వాళ్లలో 2,000 మంది
సౌలుతోపాటు మిక్మషులో, బేతేలు దగ్గరున్న
పర్వత ప్రాంతంలో ఉండేవాళ్లు; 1,000 మంది
యోనాతానుతోపాటు[b] బెన్యామీనీయుల గిబి
యాలో[c] ఉండేవాళ్లు. సౌలు మిగతా ప్రజల్ని
వాళ్లవాళ్ల డేరాలకు పంపించేశాడు. **3** తర్వాత
యోనాతాను గెబాలో[d] ఉన్న ఫిలిష్తీయుల[e] సైనిక
స్థావరం మీద దాడిచేసి వాళ్లను ఓడిం
చాడు. ఫిలిష్తీయులు దాని గురించి విన్నారు.
అప్పుడు సౌలు ఇశ్రాయేలు దేశమంతటా బూర*
ఊదించి,[f] "హెబ్రీయులారా, వినండి!" అంటూ
ప్రకటన చేయించాడు. **4** "సౌలు ఫిలిష్తీయుల
సైనిక స్థావరం మీద దాడిచేసి వాళ్లను ఓడించాడు,
కాబట్టి ఇప్పుడు ఫిలిష్తీయులు ఇశ్రాయేలీయుల్ని
అసహ్యించుకుంటున్నారు" అనే వార్త ఇశ్రాయేలీ
యులందరూ విన్నారు. కాబట్టి ప్రజలు గిల్గా
లులో[g] సౌలును అనుసరించడానికి పిలిపిం
చబడ్డారు.

**5** ఫిలిష్తీయులు కూడా ఇశ్రాయేలీయులతో
యుద్ధం చేయడానికి సమకూడారు. వాళ్లు
30,000 యుద్ధ రథాలతో, 6,000 మంది గుర్ర
పురౌతులతో, సముద్రతీరంలోని ఇసుక రేణువు
లంత విస్తారమైన సైనికులతో వచ్చారు;[h] వాళ్లు
బేతావెనుకు[i] తూర్పు వైపున మిక్మషులో మకాం
వేశారు. **6** తాము కష్టంలో ఉన్నామని ఇశ్రా
యేలు ప్రజలకు అర్థమైంది, ఎందుకంటే వాళ్లు
ఎంతో బాధాకరమైన పరిస్థితిలో ఉన్నారు; దాంతో
వాళ్లు గుహల్లో,[j] బండ సందుల్లో, బండల్లో, నేల
మాళిగల్లో, గుంటల్లో దాక్కున్నారు. **7** కొంత
మంది హెబ్రీయులైతే యొర్దానును దాటి గాదు,
గిలాదు ప్రాంతాలకు[k] కూడా వెళ్లారు. కానీ
సౌలు మాత్రం గిల్గాలులోనే ఉన్నాడు, అతన్ని
అనుసరిస్తున్న ప్రజలందరూ భయంతో వణి
కిపోతున్నారు. **8** సమూయేలు నియమించిన
సమయం వరకు, అంటే ఏడురోజుల పాటు
సౌలు వేచివున్నాడు. కానీ సమూయేలు గిల్గా
లుకు రాలేదు. ప్రజలేమో సౌలు దగ్గర నుండి
చెదిరిపోతున్నారు. **9** చివరికి సౌలు, "దహన
బలిని, సమాధాన బలుల్ని నా దగ్గరికి తీసుకు
రండి" అన్నాడు. అప్పుడు అతను దహనబలిని
అర్పించాడు.[a]

**10** సౌలు దహనబలిని అర్పించడం పూర్తవ్వ
గానే సమూయేలు వచ్చాడు. దాంతో సౌలు
అతన్ని కలిసి పలకరించడానికి వెళ్లాడు.
**11** అప్పుడు సమూయేలు, "నువ్వు చేసిందే
మిటి?" అన్నాడు. దానికి సౌలు ఇలా జవా
బిచ్చాడు: "ప్రజలు నన్ను విడిచివెళ్తుండడం[b]
నేను చూశాను. నువ్వేమో నియమించిన సమ
యానికి రాలేదు. ఫిలిష్తీయులేమో మిక్మషులో
సమకూడుతున్నారు.[c] **12** కాబట్టి నేను,
'ఇప్పుడు ఫిలిష్తీయులు గిల్గాలులో నా మీదికి
వస్తారు, కానీ నేను ఇంకా యెహోవా అనుగ్ర
హాన్ని కోరలేదు' అని అనుకున్నాను. అందుకే
నేనే దహనబలిని అర్పించాను."

**13** అప్పుడు సమూయేలు సౌలుతో ఇలా
అన్నాడు: "నువ్వు తెలివితక్కువగా ప్రవర్తించావు.
నీ దేవుడైన యెహోవా నీకు ఇచ్చిన ఆజ్ఞకు
నువ్వు లోబడలేదు.[d] ఒకవేళ నువ్వు లోబడి
వుంటే, యెహోవా ఇశ్రాయేలు మీద నీ రాజ్యాన్ని
శాశ్వతంగా స్థిరపర్చేవాడు. **14** కానీ ఇప్పుడు
నీ రాజ్యం నిలవదు.[e] యెహోవా నీకు ఇచ్చిన
ఆజ్ఞకు నువ్వు లోబడలేదు[f] కాబట్టి యెహోవా
తన హృదయానికి నచ్చిన ఒక వ్యక్తిని కను
గొంటాడు.[g] యెహోవా అతన్ని తన ప్రజలమీద
నాయకునిగా నియమిస్తాడు."[h]

**15** తర్వాత సమూయేలు లేచి గిల్గాలు నుండి
బెన్యామీనీయుల గిబియాకు వెళ్లాడు. సౌలు
ప్రజల్ని లెక్కపెట్టాడు; అతనితో ఇంకా దాదాపు
600 మంది ఉన్నారు.[i] **16** సౌలు, అతని
కుమారుడైన యోనాతాను, వాళ్లతో ఇంకా ఉన్న
ప్రజలు బెన్యామీనీయుల గెబాలో[j] ఉన్నారు.
ఫిలిష్తీయులు మిక్మషులో[k] మకాం వేశారు.
**17** దాడిచేసే దళాలు మూడు దండ్లుగా ఫిలిష్తీ
యుల శిబిరం నుండి బయల్దేరేవి. ఒక దండు
ఒఫ్రాకు వెళ్లే దారిలో షూయాలు ప్రాంతా
నికి వెళ్లేది; **18** ఇంకో దండు బేత్-హోరోనుకు[l]
వెళ్లే దారిలో వెళ్లేది; మూడో దండు జెబోయిము

**13వ అధ్యా.**
a అపొ 13:21
b 1స 18:1; 2స 1:4; 2స 21:7
c యెహో 18:28; 1స 10:26
d యెహో 21:8, 17
e యెహో 13:2, 3; 1స 9:16
f న్యా 3:26, 27; న్యా 6:34; 2స 2:28
g యెహో 5:9
h ద్వితీ 20:1
i యెహో 7:2; యెహో 18:11, 12; 1స 14:23
j 1స 14:11
k సం 32:1, 33; యెహో 13:24, 25

**2వ వరుస**
a 1స 15:22, 23
b 1స 13:6, 8
c 1స 13:5
d 1స 15:11
e 1స 15:28
f సామె 11:2
g 1స 16:1; 2స 7:15; కీర్త 78:70; అపొ 13:22
h ఆది 49:10; 2స 5:2; 2స 7:8; 1ది 28:4
i 1స 13:7; 1స 14:2
j 1స 13:3
k 1స 13:2
l యెహో 10:11

**13:1** *హీబ్రూ మూలపాఠంలో సంఖ్య లేదు. **13:3** *అక్ష., "కొమ్ము."

లోయకు ఎదురుగా ఉన్న సరిహద్దుకు నడిపించే
దారిలో ఎడారి వైపు వెళ్లేది.

**19** ఆ సమయంలో ఇశ్రాయేలు దేశమం
తటా ఒక్క కమ్మరి కూడా లేడు. ఎందుకంటే
ఫిలిష్తీయులు ఇలా అనుకున్నారు: "అప్పుడే
హెబ్రీయులు ఒక్క ఖడ్గాన్ని గానీ ఈటెను గానీ
చేసుకోకుండా ఉంటారు." **20** దాంతో ఇశ్రా
యేలీయులందరూ తమ నాగటి నక్కులకు, తొల్లి
కలకు,* గొడ్డళ్లకు, కొడవళ్లకు పదును పెట్టించు
కోవడానికి ఫిలిష్తీయుల దగ్గరికి వెళ్లాల్సి
వచ్చేది. **21** నాగటినక్కులకు, తొల్లికలకు,
మూడు ముండ్ల పరికరాలకు, గొడ్డళ్లకు పదును
పెట్టించుకోవడానికి, మునికోలను బిగించడానికి
ఒక పిమ్* చెల్లించేవాళ్లు. **22** యుద్ధం జరిగే
రోజున సౌలు, యోనాతానుల వెంట ఉన్న
ప్రజల్లో ఎవ్వరి దగ్గర ఒక్క ఖడ్గం గానీ ఈటె
గానీ కనిపించలేదు;[a] సౌలు, అతని కుమారు
డైన యోనాతాను దగ్గర మాత్రమే ఆయుధాలు
ఉన్నాయి.

**23** ఫిలిష్తీయుల సైనిక దళం ఒకటి మిక్మషు
లోని[b] కనుమ దగ్గరికి వెళ్లింది.

**14** ఒకరోజు సౌలు కుమారుడైన
యోనాతాను[c] తన ఆయుధాలు
మోస్తున్న సేవకునితో, "పద, మనం అవతలి
వైపున్న ఫిలిష్తీయుల దండు దగ్గరికి వెళ్దాం"
అన్నాడు. అయితే యోనాతాను ఆ విషయాన్ని
తన తండ్రికి చెప్పలేదు. **2** అప్పుడు సౌలు
గిబియా[d] పొలిమేరల్లోని మిగ్రోనులో దానిమ్మ
చెట్టు కింద ఉన్నాడు. అతని వెంట దాదాపు 600
మంది ఉన్నారు.[e] **3** (అప్పుడు అహీటూబు[f]
కుమారుడైన అహీయా ఏఫోదును వేసుకొని
ఉన్నాడు.[g] అహీటూబు ఈకాబోదుకు[h] సహోద
రుడు, ఈకాబోదు ఫీనెహాసు[i] కుమారుడు. ఈ
ఫీనెహాసు, షిలోహులో[j] యెహోవా యాజకు
నిగా ఉన్న ఏలీ[k] కుమారుడు.) యోనా
తాను వెళ్లినట్టు సైనికులకు తెలీదు. **4** ఫిలిష్తీ
యుల దండు ఉన్న స్థలాన్ని చేరుకునేందుకు
యోనాతాను దాటడానికి ప్రయత్నిస్తున్న కనుమ
లకు ఇరువైపులా పంటి ఆకారంలో రెండు బండలు
ఉన్నాయి. వాటిలో ఒకదాని పేరు బొస్సేసు,
ఇంకొక దాని పేరు సెనే. **5** ఒక బండ ఉత్తరం
వైపున మిక్మషుకు ఎదురుగా స్తంభంలా నిలిచి
ఉంది. ఇంకొకటి దక్షిణం వైపున గెబాకు[a] ఎదు
రుగా ఉంది.

**6** అప్పుడు యోనాతాను తన ఆయుధాలు
మోసే వ్యక్తితో ఇలా చెప్పాడు: "పద, మనం అవ
తలి వైపున్న ఆ సున్నతిలేని మనుషుల[b]
దండు దగ్గరికి వెళ్దాం. బహుశా యెహోవా
మన పక్షాన చర్య తీసుకుంటాడేమో. ఎక్కువమం
దితోనైనా, తక్కువమందితోనైనా రక్షణ ఇచ్చే
విషయంలో యెహోవాను ఏదీ ఆపలేదు."[c]
**7** ఆయుధాలు మోసే వ్యక్తి యోనాతానుతో, "నీ
మనసుకు ఎలా అనిపిస్తే అలా చేయి. నీకు ఇష్ట
మైన చోటికి వెళ్లు, నువ్వు ఎక్కడికి వెళ్తే అక్కడికి
నీతో పాటు వస్తాను" అన్నాడు. **8** అప్పుడు
యోనాతాను ఇలా అన్నాడు: "మనం అవతలి
వైపు ఆ మనుషుల దగ్గరికి వెళ్లి మనల్ని మనం
వాళ్లకు కనబర్చుకుందాం. **9** ఒకవేళ వాళ్లు
మనతో, 'మేము మీ దగ్గరికి వచ్చే వరకు కద
లకుండా నిలబడండి!' అంటే, మనం వాళ్ల దగ్గరికి
వెళ్లకుండా ఉన్నచోటే నిలబడదాం. **10** అలా
కాక వాళ్లు, 'మా మీదికి రండి!' అంటే,
మనం వాళ్ల మీదికి వెళ్దాం; ఎందుకంటే యెహోవా
వాళ్లను మన చేతికి అప్పగిస్తాడు. ఇదే మనకు
సూచన."[d]

**11** తర్వాత ఆ ఇద్దరూ ఫిలిష్తీయుల దండుకు
తమను తాము కనబర్చుకున్నారు. అప్పుడు
ఫిలిష్తీయులు, "చూడండి! హెబ్రీయులు తాము
దాక్కున్న కన్నాల్లో నుండి బయటికి వస్తున్నారు"
అన్నారు.[e] **12** ఫిలిష్తీయుల దండులోని వాళ్లు
యోనాతానుతో, అతని ఆయుధాలు మోసే
వ్యక్తితో, "మా దగ్గరికి రండి. మీకు గుణపాఠం
నేర్పిస్తాం!"[f] అన్నారు. వెంటనే యోనాతాను తన
ఆయుధాలు మోసే వ్యక్తితో, "నా వెనక రా,
యెహోవా వాళ్లను ఇశ్రాయేలీయుల చేతికి అప్ప
గిస్తాడు"[g] అన్నాడు. **13** యోనాతాను తన
చేతులతో, కాళ్లతో పైకి ఎక్కాడు, ఆయుధాలు
మోసే వ్యక్తి అతని వెనక ఉన్నాడు; యోనా
తాను ఫిలిష్తీయుల మీద దాడి చేయడం

---

**13:20** *ఒకవైపు గొడ్డలి మొన, ఇంకోవైపు సన్నని పార ఉండే పనిముట్టు. **13:21** *దాదాపు 8 గ్రాముల బరువు ఉండే ఒక ప్రాచీన కొలత. అనుబంధం B14 చూడండి.

**13వ అధ్యా.**
a 1స 17:47, 50
b 1స 13:2; 1స 14:4, 5

**14వ అధ్యా.**
c 1స 14:49; 1స 18:1; 2స 1:4
d 1స 10:26
e 1స 13:15
f 1స 22:9
g నిర్గ 29:5; సం 27:21
h 1స 4:21
i 1స 2:12; 1స 4:17
j యెహో 18:1; 1స 1:3
k 1స 1:9

**2వ వరుస**
a 1స 13:2, 3
b ఆది 17:9, 10; న్యా 14:3; న్యా 15:18; 1స 17:36; 1ది 10:4
c న్యా 7:2; 2రా 6:15, 16; 2ది 14:11
d ఆది 24:14; న్యా 7:11; 1స 10:7
e 1స 13:6; 1స 14:22
f 1స 14:10
g 1స 14:6; 2స 5:23, 24; 2రా 6:15, 16

మొదలుపెట్టాడు. ఆయుధాలు మోసే వ్యక్తి
అతని వెనక వాళ్లను చంపుతూ ఉన్నాడు.
**14** యోనాతాను, అతని ఆయుధాలు మోసే వ్యక్తి
చేసిన మొదటి దాడిలో, వాళ్లు ఎకరం పొలం
లోని నాగటి చాలులో ఇంచుమించు సగం దూరం
లోపు* దాదాపు 20 మందిని చంపారు.

**15** అప్పుడు బయట శిబిరంలో ఉన్నవాళ్లూ,
ఫిలిష్తీయుల దండులో ఉన్నవాళ్లందరూ భయంతో
వణికిపోయారు, దాడిచేసే దళాలు[a] కూడా
వణికిపోయాయి. భూమి కంపించడం మొదలు
పెట్టింది; ఇవన్నీ దేవుని నుండి కలిగాయి.
**16** గందరగోళం అన్నివైపులా వ్యాపిస్తుండ
డాన్ని[b] బెన్యామీనీయుల గిబియాలోని[c] సౌలు
కావలివాళ్లు గమనించారు.

**17** అప్పుడు సౌలు తనతో ఉన్న సైని
కులతో, “దయచేసి లెక్కపెట్టి, ఎవరు మనల్ని
వదిలేసి వెళ్లారో చూడండి” అన్నాడు. వాళ్లు లెక్క
పెట్టినప్పుడు, యోనాతాను, అతని ఆయు
ధాలు మోసే వ్యక్తి అక్కడ లేరని తెలిసింది.
**18** అప్పుడు సౌలు అహీయాకు,[d] “సత్యదేవుని
మందసాన్ని ఇక్కడికి తీసుకురా!” అని చెప్పాడు.
(ఆ సమయంలో సత్యదేవుని మందసం ఇశ్రాయే
లీయులతోపాటు ఉంది.) **19** సౌలు యాజకు
నితో మాట్లాడుతుండగా, ఫిలిష్తీయుల శిబిరంలో
గందరగోళం అంతకంతకూ పెరుగుతూ ఉంది.
అప్పుడు సౌలు యాజకునితో, “నువ్వు చేస్తున్నది
ఆపేయి”* అన్నాడు. **20** దాంతో సౌలు, అత
నితో ఉన్న సైనికులు సమకూడి యుద్ధానికి
వెళ్లారు. అక్కడ ఫిలిష్తీయులు ఒకరి మీద ఒకరు
కత్తి దూసుకోవడం వాళ్లు గమనించారు. పరిస్థితి
చాలా గందరగోళంగా ఉంది. **21** అంతేకాదు,
గతంలో ఫిలిష్తీయుల పక్షం వహించి, వాళ్లతో
కలిసి శిబిరంలోకి వచ్చినవాళ్లు సౌలుతో,
యోనాతానుతో ఉన్న ఇశ్రాయేలీయుల దగ్గరికి
రావడం మొదలుపెట్టారు. **22** ఫిలిష్తీయులు
పారిపోయారని ఎఫ్రాయిము పర్వత ప్రాంతంలో
దాక్కున్న ఇశ్రాయేలీయులందరూ[e] విన్నప్పుడు
వాళ్లు కూడా యుద్ధంలో ఫిలిష్తీయుల్ని తరి
మారు. **23** అలా ఆ రోజు యెహోవా ఇశ్రా
యేలీయుల్ని రక్షించాడు.[a] యుద్ధం బేతావెను[b]
వరకు జరిగింది.

**24** అయితే ఆ రోజు ఇశ్రాయేలీయులు బాగా
అలసిపోయారు. ఎందుకంటే సౌలు సైనికులతో
ఇలా ఒట్టు వేయించాడు: “నేను నా శత్రువుల
మీద పగ తీర్చుకునేంతవరకు సాయంత్రం లోపు
ఎవరైనా ఏమైనా తింటే వాళ్లు శపించబడతారు!”
దాంతో ప్రజలెవ్వరూ ఏమీ తినలేదు.[c]

**25** అప్పుడు సైనికులందరూ* అడవిలోకి
వచ్చారు. నేలమీద తేనె ఉంది. **26** సైనికులు
అడవిలోకి వచ్చినప్పుడు తేనె కారుతుండడం
గమనించారు. కానీ ఒట్టుకు భయపడి వాళ్లలో
ఎవ్వరూ దాన్ని తినలేదు. **27** అయితే తన
తండ్రి ప్రజలతో ఒట్టు వేయించడం యోనా
తాను వినలేదు[d] కాబట్టి అతను తన చేతిలోని
కర్ర కొనను చాచి తేనెపట్టులో ముంచాడు.
దాన్ని తిన్నప్పుడు అతని కళ్లు మెరిశాయి.
**28** అప్పుడు వాళ్లలో ఒక సైనికుడు ఇలా
అన్నాడు: “‘ఈ రోజు ఎవరైనా ఏమైనా తింటే
అతను శపించబడతాడు!’[e] అని చెప్పి నీ
తండ్రి ప్రజలతో గట్టిగా ఒట్టు వేయించాడు.
అందుకే సైనికులు చాలా అలసిపోయారు.”
**29** అయితే యోనాతాను ఇలా అన్నాడు:
“ప్రజల్ని నా తండ్రి కష్టపెట్టాడు. నేను ఈ కొంచెం
తేనె తింటేనే నా కళ్లు ఎలా మెరిశాయో చూడండి.
**30** శత్రువుల దగ్గర కొల్లగొట్టిన వాటిలో నుండి
సైనికులు ఈ రోజు స్వేచ్ఛగా తినివుంటే[f] ఇంకెంత
బాగుండేది! అప్పుడు ఇంకా ఎక్కువమంది ఫిలిష్తీ
యులు చంపబడేవాళ్లు.”

**31** ఆ రోజున వాళ్లు ఫిలిష్తీయుల్ని
మిక్మషు నుండి అయ్యాలోను[g] వరకు చంపు
కుంటూ వెళ్లారు. దాంతో వాళ్లు బాగా అలసి
పోయారు. **32** అప్పుడు ప్రజలు కొల్లగొట్టిన
వాటి మీదికి ఆత్రంగా ఎగబడ్డారు. వాళ్లు గొర్రెల్ని,
పశువుల్ని, దూడల్ని తీసుకొని నేలమీద వధిం
చారు. వాళ్లు మాంసాన్ని రక్తంతోపాటు తిన్నారు.[h]
**33** కాబట్టి, “ఇదిగో! ప్రజలు మాంసాన్ని
రక్తంతోపాటు తింటూ యెహోవాకు వ్యతిరేకంగా
పాపం చేస్తున్నారు”[i] అనే వార్త సౌలుకు

---

**14:14** *అంటే, రెండు ఎద్దులు ఒక రోజులో దున్నేంత భూమిలో సగం. **14:19** *అక్ష., “నీ చేతిని వెనక్కి తీసుకో.”

**14:25** *అక్ష., “దేశమంతా.”

---

**14వ అధ్యా.**
a 1స 13:17
b 1స 14:20
c 1స 10:26
1స 14:2
d 1స 14:3
e 1స 13:6

**2వ వరుస**
a ద్వితీ 33:29
న్యా 2:18
b 1స 13:5
c లేవీ 5:4
సం 30:2
ద్వితీ 23:21
d 1స 14:17
e 1స 14:24
f 1స 14:26
g యెహో 10:12
h ఆది 9:4
లేవీ 3:17
లేవీ 17:10
ద్వితీ 12:16
అపొ 15:29
i ద్వితీ 12:23

అందింది. అప్పుడు అతను, "మీరు నమ్మకద్రోహా
నికి పాల్పడ్డారు. వెంటనే ఒక పెద్ద రాయి నా దగ్గ
రికి దొర్లించండి" అన్నాడు. **34** తర్వాత సౌలు
ఇలా అన్నాడు: "మీరు ప్రజల మధ్యలోకి వెళ్లి
వాళ్లతో, 'మీలో ప్రతీ ఒక్కరు తన ఎద్దును,
తన గొర్రెను తీసుకొచ్చి వాటిని ఇక్కడ వధించి,
ఆ తర్వాత తినాలి. మాంసాన్ని రక్తంతోపాటు
తిని యెహోవాకు వ్యతిరేకంగా పాపం చేయకండి'
అని చెప్పండి."[a] దాంతో ఆ రాత్రి వాళ్లలో ప్రతీ
ఒక్కరు తమ ఎద్దుల్ని తీసుకొచ్చి అక్కడ వధిం
చారు. **35** సౌలు యెహోవాకు ఒక బలిపీఠం
కట్టాడు.[b] అతను యెహోవా కోసం కట్టిన మొదటి
బలిపీఠం అది.

**36** తర్వాత సౌలు, "రండి, మనం రాత్రి
పూట ఫిలిష్తీయుల్ని తరిమి, తెల్లారేవరకు వాళ్లను
దోచుకుందాం. మనం ఒక్కర్ని కూడా ప్రాణాలతో
మిగలనివ్వద్దు" అన్నాడు. దానికి వాళ్లు, "నీ
దృష్టికి ఏది మంచిదనిపిస్తే అది చేయి" అన్నారు.
అప్పుడు యాజకుడు, "ఇక్కడ సత్యదేవుణ్ణి అడు
గుదాం"[c] అన్నాడు. **37** కాబట్టి సౌలు, "నేను
ఫిలిష్తీయుల్ని తరమాలా?[d] నువ్వు వాళ్లను ఇశ్రా
యేలు చేతికి అప్పగిస్తావా?" అని దేవుని దగ్గర
విచారణ చేశాడు. అయితే దేవుడు ఆ రోజు
అతనికి జవాబు ఇవ్వలేదు. **38** దాంతో సౌలు
ఇలా అన్నాడు: "ప్రజల ప్రధానులారా, మీరం
దరూ ఇక్కడికి వచ్చి ఈ రోజు ఏ పాపం జరి
గిందో కనుక్కోండి. **39** ఇశ్రాయేలును రక్షిం
చిన యెహోవా జీవం తోడు, ఆ పని
చేసింది నా కుమారుడు యోనాతానైనా సరే
అతను చావాలి." కానీ ప్రజలెవ్వరూ అతనికి
జవాబు ఇవ్వలేదు. **40** అప్పుడు సౌలు ఇశ్రా
యేలీయులందరితో, "మీరు ఒకవైపు ఉండండి,
నేనూ నా కుమారుడైన యోనాతానూ మరోవైపు
ఉంటాం" అన్నాడు. దానికి ప్రజలు, "నీ దృష్టికి
ఏది మంచిదనిపిస్తే అది చేయి" అని అతనితో
అన్నారు.

**41** అప్పుడు సౌలు యెహోవాతో, "ఇశ్రా
యేలు దేవా, తుమ్మీము[e] ద్వారా జవాబు ఇవ్వు"
అన్నాడు. అప్పుడు యోనాతాను, సౌలు ఎంపిక
చేయబడ్డారు, ప్రజలు విడుదల పొందారు.
**42** తర్వాత సౌలు, "నేనో, నా కుమారుడు
యోనాతానో తెలుసుకోవడానికి చీట్లు*
వేయండి" అన్నాడు. అప్పుడు యోనాతాను ఎంపి
కచేయబడ్డాడు. **43** అప్పుడు సౌలు, "నువ్వు
ఏం చేశావో చెప్పు" అని యోనాతానును అడి
గాడు. అందుకు అతను సౌలుతో, "నా చేతిలోని
కర్ర కొనకు ఉన్న కొంచెం తేనెను రుచి చూశా
నంతే. నేను చనిపోవడానికి సిద్ధమే!" అన్నాడు.

**44** అందుకు సౌలు, "యోనాతానూ, నువ్వు
చావకపోతే దేవుడు నన్ను తీవ్రంగా శిక్షించాలి"
అన్నాడు. **45** కానీ ప్రజలు సౌలుతో ఇలా
అన్నారు: "ఇశ్రాయేలుకు ఈ గొప్ప విజయాన్ని*
తీసుకొచ్చిన యోనాతాను[a] చనిపోవాలా? అలా
ఎన్నటికీ జరగకూడదు! యెహోవా జీవం తోడు,
అతని తలవెంట్రుకల్లో ఒక్కటి కూడా నేలమీద
పడకూడదు, ఎందుకంటే అతను ఈ రోజు చేసిన
పనిలో దేవుడు అతనికి సహాయం చేశాడు."[b]
అలా ప్రజలు యోనాతానును రక్షించారు,#
అతను చనిపోలేదు.

**46** సౌలు ఫిలిష్తీయుల్ని తరమడం ఆపేశాడు,
ఫిలిష్తీయులు తమ ప్రాంతానికి వెళ్లిపోయారు.

**47** సౌలు ఇశ్రాయేలు మీద తన రాజరికాన్ని
స్థిరపర్చుకున్నాడు; అతను అన్నివైపులా తన
శత్రువులందరితో, అంటే మోయాబీయులతో,[c]
అమ్మోనీయులతో,[d] ఎదోమీయులతో,[e] సోబా
రాజులతో,[f] ఫిలిష్తీయులతో[g] యుద్ధం చేశాడు.
అతను ఎక్కడికి వెళ్తే అక్కడ వాళ్లను ఓడించాడు.
**48** అతను ధైర్యంగా పోరాడి అమాలేకీయుల
మీద విజయం సాధించాడు;[h] తమను దోచుకునే
వాళ్ల చేతిలో నుండి ఇశ్రాయేలీయుల్ని రక్షించాడు.

**49** సౌలు కుమారులు ఎవరంటే
యోనాతాను, ఇష్వీ, మెల్కీషూవ.[i] అతనికి
ఇద్దరు కూతుళ్లు; పెద్ద కూతురి పేరు మేరబు,[j]
చిన్న కూతురి పేరు మీకాలు.[k] **50** సౌలు
భార్య పేరు అహీనోయము, ఆమె అహిమయస్సు
కూతురు. సౌలు సైన్యాధిపతి పేరు అబ్నేరు,[l]
అతను నేరు కుమారుడు. అబ్నేరు సౌలు
తండ్రికి సహోదరుడు. **51** సౌలు తండ్రి
కీషు;[m] అబ్నేరు తండ్రైన నేరు[n] అబీయేలుకు
కుమారుడు.

**14వ అధ్యా.**
a 1స 14:32
b 1స 7:15, 17
c సం 27:21; 1స 30:7, 8
d న్యా 1:1; 1స 30:8; 2స 5:19
e నిర్గ 28:30; ద్వితీ 33:8; ఎజ్రా 2:62, 63

**2వ వరుస**
a 1స 14:14
b 1స 14:6
c 1స 12:9
d 1స 11:11
e ఆది 36:8
f 2స 10:6
g 1స 9:16, 17
h నిర్గ 17:14; ద్వితీ 25:19
i 1స 31:2; 1ది 8:33
j 1స 18:17
k 1స 18:27; 1స 25:44; 2స 3:13; 2స 6:20
l 1స 17:55; 2స 2:8; 2స 3:27
m 1స 9:1
n 1రా 2:5

14:42 *పదకోశం చూడండి. 14:45 *లేదా "రక్షణను." #అక్ష., "విడిపించారు."

**52** సౌలు బ్రతికిన కాలమంతా ఫిలిష్తీయు
లతో భీకరంగా యుద్ధం చేశాడు.[a] అతను బలం
గానీ, ధైర్యం గానీ ఉన్న ఏ వ్యక్తిని చూసినా
సైన్యంలో చేర్చుకునేవాడు.[b]

## 15

తర్వాత సమూయేలు సౌలుతో ఇలా
అన్నాడు: “తన ప్రజలైన ఇశ్రాయేలీ
యుల మీద నిన్ను రాజుగా అభిషేకించ
డానికి[c] యెహోవా నన్ను పంపాడు. ఇప్పుడు
యెహోవా చెప్పేది విను.[d] **2** సైన్యాలకు అధి
పతైన యెహోవా చెప్పేదేమిటంటే: ‘ఇశ్రాయేలీ
యులు ఐగుప్తు నుండి వస్తుండగా అమాలేకీ
యులు వాళ్లకు వ్యతిరేకంగా లేచినందుకు[e]
నేను అమాలేకీయుల మీద పగతీర్చుకుంటాను.
**3** ఇప్పుడు వెళ్లి అమాలేకీయుల్ని చంపు.[f] వాళ్ల
దగ్గర ఉన్నవాటన్నిటితో పాటు వాళ్లను నాశనం
చేయి.[g] నువ్వు వాళ్లను విడిచిపెట్టకూడదు;*
నువ్వు వాళ్లను, అంటే మగవాళ్లనూ ఆడ
వాళ్లనూ పిల్లల్నీ చంటిబిడ్డల్నీ అందర్నీ చంపాలి;[h]
అలాగే ఎద్దుల్ని, గొర్రెల్ని, ఒంటెల్ని, గాడిదల్ని
కూడా నాశనం చేయాలి.’ ”[i] **4** అప్పుడు సౌలు
ప్రజల్ని పిలిపించి, తెలెయీములో వాళ్లను లెక్క
పెట్టాడు: 2,00,000 మంది సైనికులు, 10,000
మంది యూదావాళ్లు ఉన్నారు.[j]

**5** సౌలు అమాలేకు నగరం వరకు వెళ్లి,
లోయ* దగ్గర మాటు వేయించాడు.
**6** అప్పుడు సౌలు కేనీయులతో[k] ఇలా చెప్పాడు:
“నేను అమాలేకీయులతో పాటు మిమ్మల్ని తుడి
చిపెట్టకుండా వాళ్ల మధ్య నుండి వెళ్లిపోండి.[l]
ఎందుకంటే ఐగుప్తు నుండి బయటికి వచ్చిన
ప్పుడు ఇశ్రాయేలీయులందరి మీద మీరు
విశ్వసనీయ ప్రేమ చూపించారు.”[m] దాంతో
కేనీయులు అమాలేకీయుల మధ్య నుండి వెళ్లి
పోయారు. **7** తర్వాత సౌలు హవీలా[n] నుండి
ఐగుప్తు పక్కనున్న షూరు[o] వరకు అమాలేకీ
యుల్ని చంపాడు.[p] **8** అతను అమాలేకు
రాజైన అగగును[q] ప్రాణాలతో పట్టుకున్నాడు,
కానీ మిగతా ప్రజలందర్నీ కత్తితో చంపాడు.[r]
**9** అయితే సౌలు, అలాగే ప్రజలు అగగుతోపాటు
మందలో, పశువుల్లో శ్రేష్ఠమైనవాటిని, కొవ్విన
జంతువుల్ని, పొట్టేళ్లను, మంచి వాటన్నిటినీ చంప
కుండా వదిలేశారు.*[a] వాళ్లు వాటిని నాశనం
చేయడానికి ఇష్టపడలేదు. కానీ పనికిరాని, అన
వసరమైన వాటన్నిటినీ వాళ్లు నాశనం చేశారు.

**10** అప్పుడు యెహోవా వాక్యం సమూయేలు
దగ్గరికి వచ్చి ఇలా చెప్పింది: **11** “నేను
సౌలును రాజుగా చేసినందుకు విచారపడు
తున్నాను,* ఎందుకంటే అతను నన్ను అనుసరిం
చకుండా పక్కకు మళ్లాడు; అతను నా మాటల్ని
పాటించలేదు.”[b] అప్పుడు సమూయేలు చాలా
బాధపడ్డాడు, రాత్రంతా అతను యెహోవాకు
మొరపెడుతూనే ఉన్నాడు.[c] **12** సమూయేలు
సౌలును కలవడానికి ఉదయాన్నే లేచినప్పుడు,
“సౌలు కర్మెలుకు[d] వెళ్లాడు, అతను అక్కడ తన
కోసం ఒక స్థూపాన్ని నిలబెట్టించుకున్నాడు.[e] ఆ
తర్వాత అక్కడి నుండి గిల్గాలుకు వెళ్లాడు” అని
అతనికి తెలిసింది. **13** చివరికి సమూయేలు
సౌలు దగ్గరికి వచ్చినప్పుడు, సౌలు సమూయే
లుతో, “యెహోవా నిన్ను ఆశీర్వదించాలి.
నేను యెహోవా చెప్పిన మాటను పాటించాను”
అన్నాడు. **14** కానీ సమూయేలు, “మరి నా
చెవులకు వినబడుతున్న ఈ మంద శబ్దం, పశు
వుల శబ్దం ఏంటి?”[f] అన్నాడు. **15** దానికి
సౌలు ఇలా చెప్పాడు: “వాటిని అమాలేకీ
యుల దగ్గర నుండి తీసుకొచ్చారు, ఎందుకంటే నీ
దేవుడైన యెహోవాకు బలి ఇవ్వడానికి ప్రజలు
మందలో, పశువుల్లో శ్రేష్ఠమైన వాటిని ఉండ
నిచ్చారు.* కానీ మిగిలిన వాటన్నిటినీ మేము
నాశనం చేశాం.” **16** అప్పుడు సమూయేలు
సౌలుతో, “మాట్లాడకు! నిన్న రాత్రి యెహోవా
నాకు ఏమి చెప్పాడో నీకు చెప్తాను”[g] అన్నాడు.
దానికి సౌలు, “చెప్పు” అన్నాడు.

**17** సమూయేలు ఇలా చెప్పాడు: “నువ్వు
ఇశ్రాయేలు గోత్రాలకు నాయకుడిగా చేయబ
డినప్పుడు, యెహోవా నిన్ను ఇశ్రాయేలు
మీద రాజుగా అభిషేకించినప్పుడు[h] నువ్వు
చాలా తక్కువవాడివని నువ్వు అనుకోలేదా?[i]

**14వ అధ్యా.**
a ఆది 49:27; 1స 9:16, 17
b 1స 8:11; 1స 10:26

**15వ అధ్యా.**
c 1స 9:16; 1స 10:1
d 1స 12:14
e నిర్గ 17:8; సం 24:20; ద్వితీ 25:17, 18
f ద్వితీ 25:19; 1ది 4:43
g లేవీ 27:29; 1స 15:18
h ద్వితీ 9:1, 3
i ద్వితీ 13:17; యెహో 6:18
j 1స 11:8; 1స 13:15
k సం 10:29, 32; సం 24:21; న్యా 1:16
l ఆది 18:25; ఆది 19:12, 13; యెహో 6:17
m నిర్గ 18:9, 12
n ఆది 25:17, 18
o 1స 27:8
p 1స 14:47, 48
q 1స 15:33
r లేవీ 27:29; 1స 15:3

**2వ వరుస**
a యెహో 7:12
b 1స 13:13; 1స 15:3
c 1స 16:1
d యెహో 15:20, 55
e 2స 18:18
f 1స 15:3
g 1స 15:10, 11
h 1స 9:16; 1స 10:1
i 1స 9:21; 1స 10:22

**15:3** *లేదా “వాళ్లమీద కనికరం చూపించకూడదు.” **15:5** *లేదా “వాగు.”
**15:9** *లేదా “కనికరం చూపించారు.” **15:11** *లేదా “దుఃఖపడుతున్నాను.” **15:15** *లేదా “వాటిమీద కనికరం చూపించారు.”

18 యెహోవా ఆ తర్వాత నిన్ను ఒక పని మీద పంపిస్తూ, ‘వెళ్లి పాపులైన అమాలేకీయుల్ని నాశనం చేయి.[a] వాళ్లను పూర్తిగా నిర్మూలించే వరకు[b] వాళ్లతో పోరాడు’ అని చెప్పాడు. 19 మరి నువ్వు యెహోవా స్వరానికి ఎందుకు లోబడలేదు? దానికి బదులు నువ్వు దోపుడు సొమ్ము మీదికి ఆత్రంగా ఎగబడ్డావు,[c] యెహోవా దృష్టిలో చెడుగా ప్రవర్తించావు!”

20 అయితే సౌలు సమూయేలుతో ఇలా అన్నాడు: “కానీ నేను యెహోవా స్వరానికి లోబడ్డాను! యెహోవా నన్ను పంపించిన పని మీద వెళ్లాను; అమాలేకు రాజైన అగగును తీసుకొచ్చాను, అమాలేకీయుల్ని నాశనం చేశాను.[d] 21 అయితే ప్రజలు, గిల్గాలులో నీ దేవుడైన యెహోవాకు బలి అర్పించడానికి దోపుడు సొమ్ములో నుండి గొర్రెల్ని, పశువుల్ని అంటే నాశనం చేయాల్సిన వాటిలో నుండి శ్రేష్ఠమైనవి తీసుకున్నారు.”[e]

22 అప్పుడు సమూయేలు ఇలా అన్నాడు: “యెహోవాను ఏది ఎక్కువ సంతోషపెడుతుంది? జంతువుల్ని దహనబలులుగా అర్పించడమా[f] లేక యెహోవా మాటకు* లోబడడమా? చూడు! బలి అర్పించడం కన్నా లోబడడం మంచిది,[g] పొట్టేళ్ల కొవ్వును[h] అర్పించడం కన్నా మాట వినడం మంచిది. 23 ఎందుకంటే, తిరుగుబాటు చేయడం[i] సోదె చెప్పడమనే పాపంతో[j] సమానం, అహంకారంగా ప్రవర్తించడం మంత్రశక్తుల్ని ఉపయోగించడంతో, విగ్రహాల్ని పూజించడంతో* సమానం. నువ్వు యెహోవా మాటను[k] తిరస్కరించావు కాబట్టి నువ్వు రాజుగా ఉండకుండా ఆయన నిన్ను తిరస్కరించాడు.”[l]

24 అప్పుడు సౌలు సమూయేలుతో ఇలా అన్నాడు: “నేను పాపం చేశాను; నేను యెహోవా ఆజ్ఞను, నీ మాటల్ని మీరాను. ఎందుకంటే నేను ప్రజలకు భయపడి వాళ్ల మాట విన్నాను. 25 దయచేసి ఇప్పుడు నా పాపాన్ని క్షమించు, నేను యెహోవా ఎదుట సాష్టాంగపడడానికి తిరిగి నాతోపాటు రా.”[m] 26 కానీ సమూయేలు సౌలుతో, “నేను నీతోపాటు రాను, ఎందుకంటే నువ్వు యెహోవా మాటను తిరస్కరించావు, నువ్వు ఇశ్రాయేలు మీద రాజుగా కొనసాగకుండా యెహోవా నిన్ను తిరస్కరించాడు”[a] అన్నాడు. 27 సమూయేలు వెళ్లిపోవడానికి తిరుగుతుండగా, సౌలు సమూయేలు వేసుకున్న చేతుల్లేని నిలువుటంగీ అంచును పట్టుకున్నాడు. అయితే అది చిరిగిపోయింది. 28 అప్పుడు సమూయేలు సౌలుతో ఇలా అన్నాడు: “ఇదేవిధంగా యెహోవా ఈ రోజు ఇశ్రాయేలు రాజ్యాన్ని నీ నుండి తీసేశాడు, దాన్ని ఆయన నీకన్నా ఉత్తముడైన నీ తోటివాడికి ఇస్తాడు.[b] 29 ఇశ్రాయేలు మహోన్నతుడు[c] అబద్ధమాడడు,[d] మనసు మార్చుకోడు;* మనసు మార్చుకోవడానికి# ఆయన మనిషి కాదు.”[e]

30 అప్పుడు సౌలు ఇలా అన్నాడు: “నేను పాపం చేశాను, కానీ దయచేసి నా ప్రజల పెద్దల ముందు, ఇశ్రాయేలీయుల ముందు నన్ను ఘనపర్చు. నాతోపాటు రా, నేను నీ దేవుడైన యెహోవా ఎదుట సాష్టాంగపడతాను.”[f] 31 దాంతో సమూయేలు సౌలు వెనకాల వెళ్లాడు, సౌలు యెహోవా ఎదుట సాష్టాంగపడ్డాడు. 32 సమూయేలు, “అమాలేకు రాజైన అగగును నా దగ్గరికి తీసుకురండి” అన్నాడు. అప్పుడు అగగు అయిష్టంగా* సమూయేలు దగ్గరికి వెళ్లాడు; ఎందుకంటే అప్పటివరకు అతను, ‘ప్రాణాపాయం ఖచ్చితంగా తప్పిపోయింది’ అని అనుకుంటూ ఉన్నాడు. 33 అయితే సమూయేలు, “నీ కత్తి వల్ల స్త్రీలు పిల్లల్ని కోల్పోయి దుఃఖిస్తున్నట్టే, నీ తల్లి కూడా పిల్లలు లేనిదౌతుంది” అన్నాడు. ఆ మాట అని సమూయేలు గిల్గాలులో యెహోవా ఎదుట అగగును ముక్కలుముక్కలుగా నరికాడు.[g]

34 తర్వాత సమూయేలు రామాకు వెళ్లిపోయాడు, సౌలు గిబియాలోని తన ఇంటికి వెళ్లిపోయాడు. 35 సమూయేలు తాను చనిపోయే రోజు వరకు మళ్లీ సౌలును చూడలేదు, సమూయేలు సౌలు విషయంలో దుఃఖిస్తూ ఉన్నాడు.[h]

15:22 *అక్ష., “స్వరానికి.” 15:23 *అక్ష., “గృహదేవతల విగ్రహాలతో.”

15:29 *లేదా “విచారపడడు.” #లేదా “విచారపడడానికి.” 15:32 *లేదా “ధైర్యంగా” అయ్యుంటుంది.

**15వ అధ్యా.**
a 1స 15:3
b ద్వితీ 25:19
c ద్వితీ 13:17; 1స 15:9
d లేవీ 27:29; ద్వితీ 7:16; 1స 15:3, 9
e 1స 15:15
f యెష 1:11
g సామె 21:3; హోషే 6:6; మార్కు 12:33
h లేవీ 3:16
i 1స 12:15
j లేవీ 20:6; ద్వితీ 18:10, 12; 1ది 10:13
k 1స 15:3
l 1స 13:14; 1స 16:1; అపొ 13:22
m 1స 15:30

**2వ వరుస**
a 1స 13:14; 1స 16:1
b 1స 13:14; 1స 16:12, 13; అపొ 13:22
c 1ది 29:11
d తీతు 1:2; హెబ్రీ 6:18
e సం 23:19
f 1స 15:25
g నిర్గ 17:14; ద్వితీ 25:19; 1స 15:3
h 1స 16:1

సౌలును ఇశ్రాయేలు మీద రాజుగా చేసినందుకు
యెహోవా విచారపడ్డాడు.[a]

**16** చివరికి యెహోవా సమూయేలుతో
ఇలా అన్నాడు: “నువ్వు ఎంతకాలం
సౌలు కోసం దుఃఖిస్తావు?[b] ఇశ్రాయేలు మీద
రాజుగా పరిపాలించకుండా నేను అతన్ని తిరస్క
రించాను కదా.[c] నీ కొమ్ములో* నూనె నింపు
కొని[d] వెళ్లు. నిన్ను బేత్లెహేముకు చెందిన
యెష్షయి[e] దగ్గరికి పంపిస్తాను. ఎందుకంటే నా
కోసం అతని కుమారుల్లో ఒకతన్ని నేను
రాజుగా ఎంచుకున్నాను.”[f] **2** కానీ సమూ
యేలు, “నేనెలా వెళ్లగలను? ఈ విషయం
సౌలుకు తెలిస్తే నన్ను చంపేస్తాడు”[g] అన్నాడు.
దానికి యెహోవా ఇలా అన్నాడు: “నీ వెంట
ఒక పెయ్యను తీసుకెళ్లి, ‘నేను యెహోవాకు బలి
అర్పించడానికి వచ్చాను’ అని చెప్పు. **3** బలికి
యెష్షయిని ఆహ్వానించు; నువ్వు ఏమి చేయాలో
అప్పుడు నీకు తెలియజేస్తాను. నేను నీకు చెప్పే
వ్యక్తిని నా కోసం అభిషేకించాలి.”[h]

**4** సమూయేలు యెహోవా చెప్పినట్టే చేశాడు.
అతను బేత్లెహేముకు[i] వచ్చినప్పుడు, ఆ
నగర పెద్దలు అతన్ని కలుసుకునేందుకు భయ
పడి, వణికిపోతూ, “నువ్వు శాంతిగానే వస్తు
న్నావా?” అని అడిగారు. **5** దానికి అతను,
“శాంతిగానే వస్తున్నాను. నేను యెహోవాకు
బలి అర్పించడానికి వచ్చాను. మిమ్మల్ని మీరు
పవిత్రపర్చుకుని నాతోపాటు బలి దగ్గరికి
రండి” అని చెప్పాడు. తర్వాత అతను యెష్ష
యిని, అతని కుమారుల్ని పవిత్రపర్చాడు.
ఆ తర్వాత వాళ్లను బలి దగ్గరికి పిలిపిం
చాడు. **6** వాళ్లు వస్తుండగా సమూయేలు
ఏలీయాబును[j] చూసి, “యెహోవా అభిషే
కించిన వ్యక్తి ఖచ్చితంగా ఇతనే” అను
కున్నాడు. **7** కానీ యెహోవా సమూయేలుతో
ఇలా అన్నాడు: “అతని రూపాన్ని గానీ,
ఎత్తును గానీ పట్టించుకోకు.[k] నేను అతన్ని
తిరస్కరించాను. మనుషులు చూసినట్టు దేవుడు
చూడడు. మామూలు మనిషి, కంటికి కనిపించే
దాన్నే చూస్తాడు; కానీ యెహోవా హృదయాన్ని
చూస్తాడు.”[a] **8** తర్వాత యెష్షయి అబీనాదా
బును[b] పిలిచి, సమూయేలు ముందుకు తీసు
కొచ్చాడు; కానీ సమూయేలు, “యెహోవా ఇతన్ని
కూడా ఎంచుకోలేదు” అన్నాడు. **9** యెష్షయి
ఆ తర్వాత షమ్మాను[c] తీసుకొచ్చాడు; కానీ
సమూయేలు, “యెహోవా ఇతన్ని కూడా ఎంచుకో
లేదు” అన్నాడు. **10** అలా యెష్షయి తన ఏడు
గురు కుమారుల్ని సమూయేలు ముందుకు తీసు
కొచ్చాడు; కానీ సమూయేలు యెష్షయితో,
“వీళ్లలో ఎవ్వర్నీ యెహోవా ఎంచుకోలేదు”
అన్నాడు.

**11** చివరికి సమూయేలు యెష్షయిని, “నీ
కుమారులు ఇంతమందేనా?” అని అడిగాడు.
దానికి అతను, “చివరివాడు[d] ఇక్కడ లేడు; అతను
గొర్రెల్ని మేపుతున్నాడు”[e] అని చెప్పాడు. అప్పుడు
సమూయేలు యెష్షయితో, “అతన్ని పిలిపించు,
అతను ఇక్కడికి వచ్చేంతవరకు మనం భోజనా
నికి కూర్చోం” అన్నాడు. **12** దాంతో యెష్షయి
ఒక వ్యక్తిని పంపించి అతన్ని రప్పించాడు. అతను
చక్కని కళ్లతో, ఎర్రగా, అందంగా ఉన్నాడు.[f]
అప్పుడు యెహోవా, “నేను ఎంచుకున్నది
ఇతన్నే. నువ్వు లేచి, ఇతన్ని అభిషేకించు!”[g]
అని చెప్పాడు. **13** కాబట్టి సమూయేలు నూనె
ఉన్న కొమ్మును[h] తీసుకొని అతని అన్నల
ముందు అతన్ని అభిషేకించాడు. ఆ రోజు నుండి
యెహోవా పవిత్రశక్తి దావీదును శక్తిమంతుణ్ణి
చేయడం మొదలుపెట్టింది.[i] తర్వాత సమూయేలు
లేచి తన దారిన రామాకు[j] వెళ్లాడు.

**14** అప్పుడు యెహోవా సౌలు నుండి తన
పవిత్రశక్తిని తీసేశాడు.[k] దాంతో ప్రతికూల ఆలో
చనలు* అతన్ని భయపెట్టేలా యెహోవా అను
మతించాడు.[l] **15** సౌలు సేవకులు అతనితో
ఇలా అన్నారు: “ఇదిగో, ప్రతికూల ఆలోచనలు
నిన్ను భయపెట్టేలా దేవుడు అనుమతిస్తున్నాడు.
**16** కాబట్టి ప్రభూ, చక్కగా వీణ* వాయించే[m] ఒక
వ్యక్తిని వెదకమని నీ ఎదుట ఉన్న నీ సేవకులకు
దయచేసి ఆజ్ఞాపించు. దేవుడు నీకు ప్రతికూల
ఆలోచనలు రానిచ్చినప్పుడల్లా ఆ వ్యక్తి దాన్ని

**16:1** *పదకోశం చూడండి.

**16:14** *పదకోశంలో “రూ-ఆహ్; న్యూమా” చూడండి.

**16:16** *ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణ లాంటిది కాదు.

**15వ అధ్యా.**
a 1స 15:11

**16వ అధ్యా.**
b 1స 15:35
c 1స 15:23, 26
d 1రా 1:39
e రూతు 4:17; 1ది 2:12
f ఆది 49:10; 1స 13:14; కీర్త 78:70; అపొ 13:22
g 1స 22:17
h కీర్త 89:20
i రూతు 4:11; 1స 20:6
j 1స 17:28; 1ది 2:13
k 1స 10:21, 23

**2వ వరుస**
a 1రా 8:39; 1ది 28:9; కీర్త 7:9; సామె 24:12; యిర్మీ 17:10; అపొ 1:24
b 1స 17:13; 1ది 2:13
c 2స 13:3
d 1స 17:14
e 2స 7:8; కీర్త 78:70
f 1స 17:42
g 1స 13:14; కీర్త 89:20; అపొ 13:22
h 1స 16:1; 1రా 1:39
i సం 11:17; న్యా 3:9, 10; 1స 10:6; 2స 23:2
j 1స 1:1, 19
k 1స 18:12; 1స 28:15
l 1స 18:10; 1స 19:9
m సామె 22:29

వాయిస్తాడు, అప్పుడు నీకు ఊరట అనిపిస్తుంది.”
**17** దాంతో సౌలు తన సేవకులతో, “దయచేసి
చక్కగా వీణ వాయించే ఒక వ్యక్తిని వెదికి, నా దగ్గ
రికి తీసుకురండి” అన్నాడు.

**18** అప్పుడు సేవకుల్లో ఒకతను ఇలా
చెప్పాడు: “ఇదిగో! బేత్లెహేమువాసి అయిన
యెష్షయి కుమారుల్లో ఒకతను చక్కగా వాయిం
చడం నేను చూశాను. అతను ధైర్యవంతుడు, బల
మైన యోధుడు.[a] అతను బాగా మాట్లాడగ
లడు, అందగాడు,[b] యెహోవా అతనికి తోడుగా
ఉన్నాడు.”[c] **19** అప్పుడు సౌలు సందేశకుల
ద్వారా యెష్షయికి, “మంద దగ్గరున్న నీ కుమా
రుడైన దావీదును నా దగ్గరికి పంపించు”[d] అని
కబురు పంపించాడు. **20** దాంతో యెష్షయి
రొట్టెల్ని, ఒక తోలుసంచిలో ద్రాక్షారసాన్ని, ఒక
మేకపిల్లను గాడిద మీద పెట్టి తన కుమారుడైన
దావీదుతోపాటు వాటిని సౌలు దగ్గరికి పంపిం
చాడు. **21** అలా దావీదు సౌలు దగ్గరికి వచ్చి
అతనికి సేవ చేయడం మొదలుపెట్టాడు.[e] సౌలు
దావీదును ఎంతో ప్రేమించసాగాడు. అతను సౌలు
ఆయుధాల్ని మోసేవాడయ్యాడు. **22** తర్వాత
సౌలు యెష్షయికి ఈ సందేశం పంపాడు: “దయ
చేసి దావీదును నా సేవలో ఉండనివ్వు, అతను
నా దృష్టిలో దయ పొందాడు.” **23** దేవుడు
సౌలుకు ప్రతికూల ఆలోచనలు రానిచ్చినప్పు
డల్లా దావీదు వీణ తీసుకొని వాయించేవాడు.
అప్పుడు సౌలుకు ఉపశమనం, ఊరట కలిగేవి;
ప్రతికూల ఆలోచనలు పోయేవి.[f]

**17** తర్వాత ఫిలిష్తీయులు[g] యుద్ధం చేయ
డానికి తమ సైన్యాల్ని పోగుచేశారు.
వాళ్లు యూదాకు చెందిన శోకోలో[h] సమ
కూడి శోకో, అజేకా[i] మధ్య ఏఫెస్దమ్మీ
ములో[j] మకాం వేశారు. **2** సౌలు, ఇశ్రాయే
లీయులు సమకూడి, ఏలా లోయలో[k] మకాం
వేశారు. వాళ్లు ఫిలిష్తీయులతో యుద్ధం చేయ
డానికి యుద్ధ పంక్తులు తీరారు. **3** పర్వతానికి
ఒకవైపు ఫిలిష్తీయులు, ఇంకోవైపు ఇశ్రాయేలీ
యులు ఉన్నారు. వాళ్ల మధ్య లోయ ఉంది.

**4** అప్పుడు ఫిలిష్తీయుల శిబిరాల్లో నుండి వాళ్ల
తరఫున ఒక యోధుడు బయటికి వచ్చాడు;
అతని పేరు గొల్యాతు,[l] అతను గాతుకు[m] చెంది
నవాడు. అతని ఎత్తు ఆరు మూరల ఒక జేన.*
**5** అతని తలమీద రాగి శిరస్త్రాణం* ఉంది.
అతను పొలుసులుగల ఒక కవచం వేసుకొని
ఉన్నాడు. అతను వేసుకున్న రాగి కవచం[a] బరువు
5,000 షెకెల్‌లు.# **6** అతను కాళ్లకు రాగి
తొడుగులు వేసుకున్నాడు, అతని భుజాల మధ్య
చిన్న రాగి ఈటె[b] వేలాడుతూ ఉంది. **7** అతని
ఈటెకు ఉన్న కర్ర నేత నేసేవాళ్ల కర్రంత పెద్దగా
ఉంది,[c] అతని ఈటె కొన ఇనుపది, దాని బరువు
600 షెకెల్‌లు;* అతని డాలును మోస్తున్న వ్యక్తి
అతని ముందు నడుస్తున్నాడు. **8** అతను నిల
బడి, ఇశ్రాయేలు సైనికుల్ని గట్టిగా పిలుస్తూ[d]
ఇలా అన్నాడు: “మీరు యుద్ధ పంక్తులు తీరడానికి
ఎందుకు వచ్చారు? నేను ఫిలిష్తీయుణ్ణి కాదా,
మీరు సౌలు సేవకులు కారా? నాతో పోరాడ
డానికి మీ తరఫున ఇప్పుడు ఒక వ్యక్తిని ఎంచు
కుని అతన్ని నా మీదికి పంపించండి. **9** అతను
నాతో పోరాడి నన్ను చంపగలిగితే, మేము మీకు
సేవకులమౌతాం. కానీ నేను అతన్ని ఓడించి
అతన్ని చంపితే, మీరు మా సేవకులై మాకు సేవ
చేస్తారు.” **10** తర్వాత ఆ ఫిలిష్తీయుడు ఇలా
అన్నాడు: “నేను ఈ రోజు ఇశ్రాయేలు సైనికుల్ని
సవాలు చేస్తున్నాను.*[e] ఒక మనిషిని పంపిం
చండి, మేమిద్దరం తలపడతాం!”

**11** ఫిలిష్తీయుడు అన్న మాటలు విన్నప్పుడు
సౌలు, ఇశ్రాయేలీయులందరూ హడలిపో
యారు, చాలా భయపడ్డారు.

**12** దావీదు, యూదా బేత్లెహేముకు[f] చెందిన
ఎఫ్రాతీయుడైన[g] యెష్షయి[h] కుమారుడు. యెష్ష
యికి ఎనిమిది మంది కుమారులు.[i] సౌలు
రాజుగా ఉన్నప్పుడు యెష్షయి వృద్ధుడు.
**13** యెష్షయి పెద్ద కుమారులు ముగ్గురు సౌలు
వెంట యుద్ధానికి వెళ్లారు.[j] పెద్దవాడి పేరు ఏలీ
యాబు,[k] రెండోవాడి పేరు అబీనాదాబు,[l] మూడో
వాడి పేరు షమ్మా.[m] **14** దావీదు అందరికన్నా

**16వ అధ్యా.**
a 1స 17:32, 36; 1స 17:45, 46
b 1స 16:12
c 1స 18:12
d 1స 17:15
e సామె 22:29
f 1స 16:14; 1స 18:10; 1స 19:9

**17వ అధ్యా.**
g న్యా 3:1, 3; 1స 9:16; 1స 14:52
h 2ది 28:18
i యెహో 15:20, 35; యిర్మీ 34:7
j 1ది 11:12, 13
k 1స 21:9
l 1స 17:23
m యెహో 11:22; 2స 21:20, 21

**2వ వరుస**
a 1స 17:38, 39; 1రా 22:34
b 1స 17:45
c 1ది 20:5
d సం 33:55
e 1స 17:26; 2రా 19:22
f 1స 17:58; మీకా 5:2; మత్త 2:6
g ఆది 35:16, 19; రూతు 1:2
h రూతు 4:22
i 1ది 2:13-15
j సం 1:3
k 1స 16:6
l 1స 16:8
m 1స 16:9

**17:4** *అతని ఎత్తు దాదాపు 2.9 మీటర్లు (9 అడుగుల 5.75 అంగుళాలు). అనుబంధం B14 చూడండి. **17:5** *అంటే, హెల్మెట్. #దాదాపు 57 కిలోలు. అనుబంధం B14 చూడండి. **17:7** *దాదాపు 6.84 కిలోలు. అనుబంధం B14 చూడండి. **17:10** *లేదా “నిందిస్తున్నాను; హేళన చేస్తున్నాను.”

చిన్నవాడు,[a] పెద్దవాళ్లు ముగ్గురూ సౌలు వెంట
వెళ్లారు.
**15** దావీదు బేత్లెహేములోని తన తండ్రి
గొర్రెల్ని కాయడానికి[b] సౌలు దగ్గర నుండి వచ్చి
వెళ్తుండేవాడు. **16** అయితే, ఆ ఫిలిష్తీయుడు
40 రోజులపాటు ప్రతీరోజు ఉదయం, సాయంత్రం
వచ్చి ఇశ్రాయేలీయుల ముందు నిలబడుతూ
ఉన్నాడు.
**17** అప్పుడు యెష్షయి తన కుమారుడు దావీ
దుకు ఇలా చెప్పాడు: "వేయించిన ఈ ఈఫా*
ధాన్యాన్ని, ఈ పది రొట్టెల్ని తీసుకొని దయ
చేసి శిబిరంలోని నీ అన్నల దగ్గరికి త్వరగా వెళ్లు.
**18** వాళ్ల సహస్రాధిపతికి* ఈ పది జున్ను
ముక్కలు తీసుకెళ్లు; అంతేకాదు, నీ అన్నలు
ఎలా ఉన్నారో తెలుసుకొని వాళ్ల దగ్గర నుండి
ఏదో ఒక గుర్తు తీసుకురా." **19** అతని
అన్నలు సౌలుతో, మిగతా ఇశ్రాయేలీయులంద
రితో పాటు ఏలా లోయలో[c] ఫిలిష్తీయులతో
పోరాడుతున్నారు.[d]
**20** అప్పుడు దావీదు ఉదయాన్నే లేచి,
గొర్రెల్ని ఒకతనికి అప్పగించి, యెష్షయి తనకు
ఆజ్ఞాపించినట్టే వస్తువుల్ని సర్దుకొని బయల్దే
రాడు. అతను శిబిరం దగ్గరికి వచ్చేసరికి సైన్యం
యుద్ధకేకలు వేస్తూ యుద్ధభూమికి వెళ్తోంది.
**21** ఇశ్రాయేలీయులు, ఫిలిష్తీయులు ఎదురెదు
రుగా యుద్ధ పంక్తులు తీరారు. **22** దావీదు
వెంటనే తన వస్తువుల్ని సామాను చూసు
కునే వ్యక్తికి అప్పగించి యుద్ధభూమికి పరు
గులు తీశాడు. అతను అక్కడికి వెళ్లాక, తన
అన్నలు ఎలా ఉన్నారో అడిగాడు.[e]
**23** దావీదు వాళ్లతో మాట్లాడుతుండగా,
గాతుకు చెందిన ఫిలిష్తీయుడైన గొల్యాతు అనే
యోధుడు[f] వచ్చాడు. అతను ఫిలిష్తీయుల
సైనిక శిబిరం నుండి బయటికి వచ్చి ముందులాగే
మాట్లాడాడు,[g] దావీదు ఆ మాటలు విన్నాడు.
**24** ఇశ్రాయేలీయులందరూ అతన్ని చూసి భయ
పడి,[h] అతని దగ్గర నుండి పారిపోయారు.
**25** ఇశ్రాయేలీయులు ఇలా మాట్లాడుకున్నారు:

**17:17** *దాదాపు 22 లీటర్లు (13 కిలోలు). అను
బంధం B14 చూడండి. **17:18** *అంటే, 1,000
మంది మీద అధిపతి.

"ఆ వచ్చే వ్యక్తిని చూశారా? అతను ఇశ్రాయేలీ
యుల్ని సవాలు చేయడానికి*[a] వస్తున్నాడు.
అతన్ని చంపే వ్యక్తికి రాజు గొప్ప సంప
దలు ఇస్తాడు, తన కూతుర్ని ఇచ్చి పెళ్లి కూడా
చేస్తాడు,[b] అతని తండ్రి ఇంటివాళ్లకు పన్నులు,
సేవల నుండి మినహాయింపు ఇస్తాడు."
**26** దావీదు తన దగ్గర నిలబడివున్నవాళ్లను
ఇలా అడగడం మొదలుపెట్టాడు: "అక్కడున్న
ఆ ఫిలిష్తీయుణ్ణి చంపి, ఇశ్రాయేలు మీద
నుండి అవమానాన్ని తీసేసే వ్యక్తికి ఏమి ఇస్తారు?
జీవంగల దేవుని సైన్యాన్ని సవాలు చేయడానికి*
ఈ సున్నతిలేని ఫిలిష్తీయుడు ఎవడు?"[c]
**27** అప్పుడు ప్రజలు, "అతన్ని చంపే వ్యక్తికి ఇలా
చేస్తారు" అని అంతకుముందు చెప్పిందే అతనికి
చెప్పారు. **28** దావీదు వాళ్లతో మాట్లాడడం
అతని పెద్దన్న ఏలీయాబు[d] విన్నప్పుడు, అతనికి
దావీదు మీద కోపం వచ్చి ఇలా అన్నాడు: "నువ్వు
ఇక్కడికి ఎందుకు వచ్చావు? ఎడారిలోని ఆ
కొన్ని గొర్రెల్ని ఎవరికి అప్పగించావు?[e] నీ
అహంకారం, నీ హృదయంలోని చెడు ఉద్దేశాలు
నాకు బాగా తెలుసు; యుద్ధం చూడడానికే నువ్వు
ఇక్కడికి వచ్చావు." **29** దానికి దావీదు,
"నేను ఇప్పుడు ఏమి చేశాను? నేను ఒక ప్రశ్నేగా
అడుగుతున్నాను!" అన్నాడు. **30** అప్పుడు
దావీదు అతని దగ్గర నుండి ఇంకొకరి దగ్గరికి
వెళ్లి మళ్లీ అదే ప్రశ్న అడిగాడు,[f] ప్రజలు అంతకు
ముందు ఇచ్చిన జవాబే ఇచ్చారు.[g]
**31** దావీదు మాటల్ని విన్న కొంతమంది
వాటిని సౌలుకు తెలియజేశారు. దాంతో
సౌలు దావీదును పిలిపించాడు. **32** దావీదు
సౌలుతో ఇలా అన్నాడు: "అతన్ని బట్టి ఎవ్వరూ
ధైర్యం కోల్పోవద్దు, నీ సేవకుడినైన నేను వెళ్లి
ఆ ఫిలిష్తీయునితో పోరాడతాను."[h] **33** కానీ
సౌలు దావీదుతో, "నువ్వు ఆ ఫిలిష్తీయు
నితో పోరాడలేవు, నువ్వు కేవలం బాలుడివి,[i]
అతను చిన్నప్పటి నుండే యుద్ధ వీరుడు"* అని
అన్నాడు. **34** అప్పుడు దావీదు సౌలుతో ఇలా
అన్నాడు: "నీ సేవకుడినైన నేను నా తండ్రి
మందను కాస్తున్నప్పుడు ఒకసారి సింహం,[j]

**17:25, 26** *లేదా "నిందించడానికి; హేళన చేయ
డానికి." **17:33** *లేదా "సైనికుడు."

**17వ అధ్యా.**
*a* 1ది 2:13, 15
*b* 1స 16:11, 19
*c* 1స 17:2
1స 21:9
*d* 1స 9:16, 17
*e* 1స 17:17, 18
*f* 1స 17:4
*g* 1స 17:10
*h* 1స 17:11

**2వ వరుస**
*a* 1స 17:10
*b* యెహో 15:16
1స 14:49
1స 18:17, 21
*c* 1స 17:10
యిర్మీ 10:10
*d* 1స 16:6, 7
1ది 2:13
*e* 1స 17:20
*f* 1స 17:26
*g* 1స 17:25
*h* 1స 16:18
*i* 1స 17:42
*j* యెష 31:4

ఇంకోసారి ఎలుగుబంటి వచ్చి మంద నుండి
ఒక గొర్రెను ఎత్తుకెళ్లాయి. **35** నేను వాటి
వెంటబడి, వాటిని కొట్టి, వాటి నోటి నుండి
గొర్రెను రక్షించాను. అవి నా మీదికి లేచి
నప్పుడు, నేను వాటి దవడ పట్టుకొని వాటిని
కొట్టి చంపాను. **36** నీ సేవకుడు సింహాన్ని,
ఎలుగుబంటిని రెండిటినీ చంపాడు. సున్నతిలేని
ఈ ఫిలిష్తీయుడు కూడా వాటిలాగే అవుతాడు.
ఎందుకంటే అతను జీవంగల దేవుని సైన్యాల్ని
సవాలు చేశాడు."*[a] **37** దావీదు ఇంకా ఇలా
అన్నాడు: "సింహం, ఎలుగుబంటి పంజాల నుండి
నన్ను రక్షించిన యెహోవా ఆ ఫిలిష్తీయుని చేతి
నుండి కూడా నన్ను రక్షిస్తాడు."[b] అప్పుడు సౌలు
దావీదుతో, "వెళ్లు, యెహోవా నీకు తోడుగా
ఉండాలి" అన్నాడు.

**38** తర్వాత సౌలు తన యుద్ధ వస్త్రాల్ని దావీ
దుకు వేశాడు. అతని తలమీద రాగి శిరస్త్రాణం
పెట్టాడు, తర్వాత అతనికి కవచం ధరింపజేశాడు.
**39** దావీదు తన వస్త్రాల మీద కత్తి కట్టుకొని
వెళ్లడానికి ప్రయత్నించాడు కానీ అలవాటు లేక
నడవలేకపోయాడు. అప్పుడు దావీదు సౌలుతో,
"నేను వీటితో కదల్లేకపోతున్నాను. ఇవి నాకు
అలవాటు లేదు" అన్నాడు. అందుకే దావీదు
వాటిని తీసేశాడు. **40** తర్వాత అతను తన
చేతికర్రను తీసుకున్నాడు. వాగులో నుండి ఐదు
నున్నటి రాళ్లను ఏరుకొని వాటిని తన కాపరి
సంచి జేబులో పెట్టుకున్నాడు; అతని వడిసెల[c]
అతని చేతిలో ఉంది. అతను ఫిలిష్తీయుని వైపు
వెళ్లడం మొదలుపెట్టాడు.

**41** ఆ ఫిలిష్తీయుడు దావీదుకు దగ్గరగా
వస్తున్నాడు, అతని డాలును మోసే వ్యక్తి
అతని ముందు నడుస్తున్నాడు. **42** ఫిలిష్తీ
యుడు దావీదును చూసినప్పుడు, అతను కేవలం
ఎర్రగా, అందంగా ఉన్న బాలుడు[d] మాత్రమేనని
అతన్ని చిన్నచూపు చూసి, ఎగతాళి చేశాడు.
**43** ఆ ఫిలిష్తీయుడు దావీదుతో, "నేనేమైనా
కుక్కనా,[e] కర్ర పట్టుకొని నా మీదికి వస్తున్నావు?"
అన్నాడు. తర్వాత ఆ ఫిలిష్తీయుడు తన దేవుళ్ల
పేరున దావీదును శపించాడు. **44** అప్పుడు
అతను దావీదుతో, "రా, నీ మాంసాన్ని ఆకాశ
పక్షులకు, భూ జంతువులకు ఆహారంగా వేస్తాను"
అన్నాడు.

**45** అందుకు దావీదు ఫిలిష్తీయునితో ఇలా
అన్నాడు: "నువ్వు కత్తితో, ఈటెతో, చిన్న ఈటెతో
నా మీదికి వస్తున్నావు;[a] కానీ నేను, నువ్వు
సవాలు చేసిన* ఇశ్రాయేలు సైన్యాల దేవుని
పేరున,[b] అంటే సైన్యాలకు అధిపతైన యెహోవా
పేరున నీ మీదికి వస్తున్నాను.[c] **46** ఈ రోజే
యెహోవా నిన్ను నా చేతికి అప్పగిస్తాడు.[d]
నేను నిన్ను చంపి నీ తల నరికేస్తాను; ఈ
రోజు నేను ఫిలిష్తీయుల శిబిరంలోనివాళ్ల శవాల్ని
ఆకాశపక్షులకు, భూ జంతువులకు ఆహారంగా
వేస్తాను; అప్పుడు ఇశ్రాయేలులో ఒక దేవుడు
ఉన్నాడని భూమ్మీది ప్రజలందరూ తెలుసు
కుంటారు.[e] **47** యెహోవా రక్షించేది కత్తితోనో,
ఈటెతోనో కాదని[f] ఇక్కడికి వచ్చినవాళ్లందరూ
తెలుసుకుంటారు. ఎందుకంటే యుద్ధం యెహో
వాది.[g] ఆయన మీ అందర్నీ మా చేతికి అప్ప
గిస్తాడు."[h]

**48** అప్పుడు ఫిలిష్తీయుడు లేచి దావీదుతో
తలపడడానికి ఒక్కో అడుగు ముందుకు వేయ
సాగాడు, అయితే దావీదు ఫిలిష్తీయునితో తల
పడడానికి వేగంగా యుద్ధభూమి వైపు పరుగులు
తీశాడు. **49** దావీదు తన సంచిలో చెయ్యి
పెట్టి, ఒక రాయి తీసి వడిసెలతో విసిరి ఫిలిష్తీ
యుని నుదుటి మీద కొట్టాడు; ఆ రాయి అతని
నుదుటిలోకి దిగిపోవడంతో అతను నేలమీద
బోర్లా పడ్డాడు.[i] **50** అలా దావీదు ఒక వడి
సెలతో, ఒక రాయితో ఫిలిష్తీయుణ్ణి ఓడించాడు;
చేతిలో కత్తి లేకుండానే[j] దావీదు ఫిలిష్తీయుణ్ణి
చంపాడు. **51** దావీదు పరుగెత్తుకుంటూ వెళ్లి
అతని మీద నిలబడ్డాడు. తర్వాత అతను ఫిలిష్తీ
యుని కత్తి[k] పట్టుకొని దాన్ని ఒర నుండి
బయటికి లాగి, దానితో అతని తలను నరికి
అతను చనిపోయాడని నిర్ధారించుకున్నాడు. తమ
వీరుడు చనిపోవడం చూసి ఫిలిష్తీయులు పారి
పోయారు.[l]

**52** అప్పుడు ఇశ్రాయేలు ప్రజలు, యూదా
వాళ్లు లేచి పెద్దగా కేకలు వేస్తూ లోయ[m]
నుండి ఎక్రోను[n] ద్వారాల వరకు ఫిలిష్తీయుల్ని

**17:36** *లేదా "నిందించాడు; హేళన చేశాడు."

**17:45** *లేదా "నిందించిన; హేళన చేసిన."

**17వ అధ్యా.**
a 1స 17:10; యిర్మీ 10:10
b ద్వితీ 7:21; 2రా 6:16; హెబ్రీ 11:32-34
c న్యా 20:15, 16
d 1స 16:12; 1స 17:33
e 1స 24:14; 2స 16:9; 2రా 8:13

**2వ వరుస**
a 1స 17:4, 6
b 1స 17:10; 2రా 19:22
c 2స 5:10; హెబ్రీ 11:32-34
d ద్వితీ 9:1-3; యెహో 10:8
e నిర్గ 9:16; ద్వితీ 28:10; 1రా 8:43; 2రా 19:19; దాని 3:29
f కీర్త 44:6, 7; జెక 4:6
g 2ది 20:15; సామె 21:31
h ద్వితీ 20:4
i 1స 17:37; 2స 21:22
j న్యా 3:31; న్యా 15:15, 16; 1స 17:47
k 1స 21:9
l ద్వితీ 28:7; యెహో 23:10; హెబ్రీ 11:32-34
m 1స 17:2, 19
n యెహో 15:20, 45

తరిమారు. చంపబడిన ఫిలిష్తీయుల శవాలు
షరాయిము[a] నుండి గాతు, ఎక్రోను వరకు
దారి పొడవునా పడివున్నాయి. **53** ఇశ్రాయే
లీయులు ఫిలిష్తీయుల్ని తీవ్రంగా తరిమి, వెనక్కి
వచ్చి వాళ్ల శిబిరాల్ని దోచుకున్నారు.
**54** తర్వాత దావీదు ఫిలిష్తీయుని తలను
యెరూషలేముకు తీసుకొచ్చాడు. కానీ ఆ ఫిలి
ష్తీయుని ఆయుధాల్ని తన సొంత డేరాలో పెట్టు
కున్నాడు.[b]
**55** ఫిలిష్తీయునితో తలపడడానికి దావీదు
వెళ్లడం చూసిన క్షణంలో, సౌలు తన సైన్యా
ధిపతి అబ్నేరును,[c] “అబ్నేరూ, ఇతను ఎవరి
కుమారుడు?”[d] అని అడిగాడు. దానికి అబ్నేరు,
“రాజా, నీ జీవం తోడు, నాకు తెలీదు!” అన్నాడు.
**56** అప్పుడు రాజు, “ఈ అబ్బాయి ఎవరి కుమా
రుడో కనుక్కో” అని చెప్పాడు. **57** దావీదు
ఫిలిష్తీయుణ్ణి చంపి తిరిగొచ్చిన వెంటనే అబ్నేరు
అతన్ని వెంటబెట్టుకొని సౌలు ముందుకు
తీసుకొచ్చాడు. అప్పుడు దావీదు ఫిలిష్తీయుని
తలను పట్టుకొని ఉన్నాడు.[e] **58** అప్పుడు
సౌలు, “బాబూ, నువ్వు ఎవరి కుమారుడివి?”
అని అడిగాడు. దానికి దావీదు, “బేత్లెహేముకు
చెందిన[f] నీ సేవకుడైన యెష్షయి[g] కుమారుణ్ణి”
అన్నాడు.

**18** దావీదు సౌలుతో మాట్లాడడం పూర్తి
కాగానే యోనాతాను, దావీదులు
దగ్గరి స్నేహితులయ్యారు. యోనాతాను
దావీదును ప్రాణంగా ప్రేమించడం మొదలు
పెట్టాడు.[h] **2** ఆ రోజు నుండి సౌలు దావీ
దును తన దగ్గరే ఉంచుకున్నాడు, అతన్ని తన
తండ్రి ఇంటికి తిరిగి వెళ్లనివ్వలేదు.[i] **3** యోనా
తాను దావీదును ప్రాణంగా ప్రేమించాడు[j]
కాబట్టి వాళ్లిద్దరూ ఒప్పందం చేసుకున్నారు.[k]
**4** యోనాతాను తాను వేసుకున్న చేతుల్లేని
నిలువుటంగీని తీసి దావీదుకు ఇచ్చాడు. అలాగే
తన యుద్ధ వస్త్రాన్ని, తన కత్తిని, తన విల్లును,
తన దట్టీని కూడా ఇచ్చాడు. **5** ఆ తర్వాత
దావీదు యుద్ధాలకు వెళ్లడం మొదలుపెట్టాడు,
అతను సౌలు పంపించిన చోటల్లా విజయం
సాధించాడు.[*][l] దాంతో సౌలు దావీదును యోధుల
మీద నియమించాడు.[a] ఇది ప్రజలందరికీ, సౌలు
సేవకులకు నచ్చింది.
**6** దావీదు, మరితరులు ఫిలిష్తీయుల్ని చంపి
వెనక్కి వచ్చేటప్పుడు, సౌలు రాజుకు స్వాగతం
చెప్పడానికి ఇశ్రాయేలు నగరాలన్నిట్లో నుండి
స్త్రీలు కంజీరలతో,[*][b] మూడు తంతుల వాద్యా
లతో సంతోషంగా పాటలు పాడుతూ[c] నాట్యం
చేస్తూ ఎదురు వచ్చేవాళ్లు. **7** అలా సంబరాలు
జరుపుకుంటున్న స్త్రీలు ఇలా పాడేవాళ్లు:

“సౌలు వెయ్యిమంది శత్రువుల్ని
చంపాడు,
దావీదు పదివేలమంది శత్రువుల్ని
చంపాడు.”[d]

**8** అప్పుడు సౌలుకు ఎంతో కోపం వచ్చింది,[e] ఆ
పాట అతనికి నచ్చలేదు. అతను ఇలా అను
కున్నాడు: “దావీదు పదివేలమంది శత్రువుల్ని
చంపాడని, కానీ నేనేమో వెయ్యిమంది శత్రు
వుల్ని చంపానని వాళ్లు పొగిడారు. ఇక మిగిలింది
అతనికి రాజరికం ఇవ్వడమే!”[f] **9** ఆ రోజు
నుండి సౌలు దావీదును ఓ కంట కనిపెడుతూ
ఉన్నాడు.
**10** తర్వాతి రోజు, దేవుడు సౌలుకు ప్రతి
కూల ఆలోచనలు[*] రానిచ్చాడు.[g] దాంతో అతను
ఇంట్లో వింతగా[#] ప్రవర్తించడం మొదలు
పెట్టాడు. అప్పుడు దావీదు మిగతా సందర్భాల్లో
లాగే వీణ[△] వాయిస్తున్నాడు.[h] సౌలు చేతిలో ఒక
ఈటె ఉంది,[i] **11** అతను, ‘నేను దావీదును
గోడకు బిగిస్తాను!’ అనుకుంటూ రెండుసార్లు
దావీదు మీదికి ఈటె విసిరాడు.[j] కానీ
దావీదు అతని నుండి తప్పించుకున్నాడు.
**12** అప్పుడు సౌలు దావీదుకు భయపడ్డాడు.
ఎందుకంటే యెహోవా దావీదుకు తోడుగా
ఉన్నాడు,[k] కానీ ఆయన సౌలును విడిచిపెట్టాడు.
**13** కాబట్టి సౌలు దావీదును తన దగ్గర నుండి
పంపించేసి అతన్ని సహస్రాధిపతిగా[*] నియమిం
చాడు. దావీదు ఆ సైన్యాన్ని యుద్ధానికి నడి

**17వ అధ్యా.**
*a* యెహో 15:20, 36
*b* 1స 21:9
*c* 1స 14:50
*d* 1స 16:19, 21
*e* 1స 17:54
*f* 1స 17:12
*g* 1స 16:1; 1ది 2:13, 15; మత్త 1:6; లూకా 3:23, 32; అపొ 13:22

**18వ అధ్యా.**
*h* 1స 19:2; 1స 20:17, 41; 2స 1:26
*i* 1స 8:11; 1స 17:15
*j* సామె 17:17; సామె 18:24
*k* 1స 20:8, 42; 2స 9:1; 2స 21:7
*l* 1స 18:30

**2వ వరుస**
*a* 1స 14:52
*b* న్యా 11:34
*c* నిర్గ 15:20, 21; న్యా 5:1
*d* 1స 21:11
*e* ఆది 4:5; సామె 14:30
*f* 1స 15:27, 28; 1స 16:13; 1స 20:31; 1స 24:17, 20
*g* 1స 16:14
*h* 1స 16:16, 23
*i* 1స 19:9, 10
*j* 1స 20:33
*k* 1స 18:28, 29

**18:5** *లేదా “తెలివిగా నడుచుకున్నాడు.”

**18:6** *అంటే, గిలకల తప్పెట. **18:10** *పద కోశంలో “రూ-ఆహ్; న్యూమా” చూడండి. #లేదా “ప్రవక్తలా.” △ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు. **18:13** *అంటే, 1,000 మంది మీద అధిపతి.

పించేవాడు.[a] **14** దావీదు తాను చేసిన పనులన్నిట్లో విజయం సాధిస్తూ వచ్చాడు,* యెహోవా అతనికి తోడుగా ఉన్నాడు.[b] **15** దావీదు ఎంతో విజయం సాధిస్తుండడం చూసి సౌలు అతనికి భయపడ్డాడు. **16** కానీ ఇశ్రాయేలీయులందరూ, యూదావాళ్లందరూ దావీదును ఇష్టపడ్డారు. ఎందుకంటే అతను యుద్ధాల్లో వాళ్లకు నాయకత్వం వహించేవాడు.

**17** తర్వాత సౌలు దావీదుతో, “ఇదిగో నా పెద్ద కూతురు మేరబు.[c] ఆమెను నీకు ఇచ్చి పెళ్లి చేస్తాను.[d] అయితే, నువ్వు నా కోసం ధైర్యం చూపిస్తూ, యెహోవా యుద్ధాల్లో పోరాడాలి”[e] అన్నాడు. ఎందుకంటే సౌలు ఇలా అనుకున్నాడు: ‘నా చెయ్యి అతని మీద పడకూడదు. అతను ఫిలిష్తీయుల చేతిలో చావాలి.’[f] **18** అప్పుడు దావీదు సౌలుతో, “రాజుకు అల్లుణ్ణి కావడానికి నేనెంతటివాణ్ణి, ఇశ్రాయేలులో నా తండ్రి కుటుంబం ఎంతటిది?” అన్నాడు.[g] **19** అయితే, సౌలు కూతురైన మేరబును దావీదుకు ఇచ్చే సమయం వచ్చేసరికి, ఆమె అప్పటికే మెహోలతీయుడైన అద్రీయేలుకు[h] భార్యగా ఇవ్వబడింది.

**20** అయితే సౌలు కూతురైన మీకాలు[i] దావీదును ప్రేమించింది, ఆ విషయం తెలిసినప్పుడు సౌలు సంతోషించాడు. **21** సౌలు ఇలా అనుకున్నాడు: “దావీదుకు ఉచ్చుగా మారేలా ఆమెను దావీదుకు ఇచ్చి పెళ్లి చేస్తాను. అప్పుడు అతను ఫిలిష్తీయుల చేతిలో చనిపోతాడు.”[j] సౌలు దావీదుతో రెండోసారి, “నువ్వు ఈ రోజు నా అల్లుడివి అవుతావు” అన్నాడు. **22** అంతేకాదు, సౌలు తన సేవకులకు ఇలా ఆజ్ఞాపించాడు: “మీరు దావీదుతో రహస్యంగా మాట్లాడి అతనితో, ‘చూడు! రాజుకు నువ్వు నచ్చావు, అతని సేవకులందరికీ నువ్వంటే ఇష్టం. కాబట్టి ఇప్పుడు రాజుతో పెళ్లి సంబంధం కుదుర్చుకో’ అని చెప్పండి.” **23** సౌలు సేవకులు ఆ మాటలు దావీదుకు చెప్పినప్పుడు, అతను ఇలా అన్నాడు: “రాజుతో పెళ్లి సంబంధం కుదుర్చుకోవడం ఏమైనా చిన్న విషయం అనుకుంటున్నారా? నేనేమో పేదవాణ్ణి, అంతగా పేరులేనివాణ్ణి.”[a] **24** తర్వాత సౌలు సేవకులు దావీదు చెప్పిన మాటల్ని సౌలుకు తెలియజేశారు.

**25** అప్పుడు సౌలు ఇలా అన్నాడు: “‘రాజు తన శత్రువుల మీద పగతీర్చుకునేందుకు ఫిలిష్తీయుల 100 ముందోళ్లు*[b] తప్ప ఇంకేమీ కట్నంగా[c] అడగడం లేదు’ అని మీరు దావీదుతో అనాలి.” ఎందుకంటే, ఫిలిష్తీయుల చేతిలో దావీదు చనిపోవాలని సౌలు పన్నాగం పన్నుతున్నాడు. **26** సౌలు సేవకులు అతని మాటల్ని దావీదుకు తెలియజేశారు; రాజుతో పెళ్లి సంబంధం కుదుర్చుకోవడానికి దావీదు ఇష్టపడ్డాడు.[d] అయితే గడువు కన్నా ముందే, **27** దావీదు తన మనుషులతో వెళ్లి, 200 మంది ఫిలిష్తీయుల్ని చంపి, రాజుతో పెళ్లి సంబంధం కుదుర్చుకోవడానికి వాళ్లందరి ముందోళ్లను రాజు దగ్గరికి తీసుకొచ్చాడు. కాబట్టి, సౌలు తన కూతురు మీకాలును దావీదుకు ఇచ్చి పెళ్లి చేశాడు.[e] **28** యెహోవా దావీదుకు తోడుగా ఉన్నాడని,[f] తన కూతురు మీకాలు అతన్ని ప్రేమించిందని[g] సౌలుకు అర్థమైంది. **29** దాంతో సౌలు దావీదుకు ఇంకా భయపడ్డాడు, సౌలు బ్రతికినంత కాలం దావీదుకు శత్రువుగా ఉన్నాడు.[h]

**30** ఫిలిష్తీయుల అధిపతులు యుద్ధానికి వచ్చేవాళ్లు. అయితే వాళ్లు యుద్ధానికి వచ్చినప్పుడల్లా సౌలు సేవకులందరి కన్నా దావీదు ఎక్కువగా విజయం సాధించేవాడు;*[i] దానివల్ల అతనికి ఎంతో పేరు వచ్చింది.[j]

**19** ఆ తర్వాత సౌలు, తాను దావీదును చంపాలనుకుంటున్నానని తన కుమారుడు యోనాతానుకూ, తన సేవకులందరికీ చెప్పాడు.[k] **2** అయితే సౌలు కుమారుడైన యోనాతానుకు దావీదు అంటే ఎంతో ఇష్టం[l] కాబట్టి, యోనాతాను దావీదుతో ఇలా అన్నాడు: “నా తండ్రి సౌలు నిన్ను చంపాలనుకుంటు

**18వ అధ్యా.**
a 2స 5:2
b ఆది 39:2; యెహో 6:27; 1స 10:7; 1స 16:18
c 1స 14:49
d 1స 17:25
e 1స 25:28
f 1స 18:25
g 2స 7:18
h 2స 21:8
i 1స 14:49; 1స 19:11; 1స 25:44; 2స 3:13; 2స 6:16
j 1స 18:17

**2వ వరుస**
a 1స 18:18
b 1స 17:26, 36; 2స 3:14
c ఆది 29:18
d 1స 18:21
e 1స 17:25
f 1స 16:13; 1స 24:17, 20
g 1స 18:20
h 1స 18:9, 12; 1స 20:33
i 1స 18:5
j 2స 7:9

**19వ అధ్యా.**
k 1స 18:9; సామె 27:4
l 1స 18:1; సామె 18:24

**18:14** * లేదా “తెలివిగా నడుచుకుంటూ వచ్చాడు.”

**18:25** * అంటే, పురుషాంగం ముందు భాగంలో ఉండే చర్మం. **18:30** * లేదా “ఎక్కువ తెలివిగా నడుచుకునేవాడు.”

న్నాడు. రేపు ఉదయం జాగ్రత్తగా ఉండు, ఏదైనా రహస్య స్థలానికి వెళ్లి అక్కడ దాక్కో. **3** నువ్వు ఉండే పొలంలోకి నేను వచ్చి నా తండ్రి పక్కనే నిలబడతాను. నీ గురించి నా తండ్రితో మాట్లాడతాను, నాకేమైనా తెలిస్తే నీకు ఖచ్చితంగా చెప్తాను.”[a]

**4** కాబట్టి యోనాతాను తన తండ్రి సౌలుతో దావీదు గురించి మంచిగా మాట్లాడాడు.[b] అతను సౌలుతో ఇలా అన్నాడు: “రాజు తన సేవకుడైన దావీదు విషయంలో పాపం చేయకూడదు, ఎందుకంటే అతను నీ విషయంలో పాపం చేయలేదు. అదీగాక అతను నీ కోసం చేసిన పనులవల్ల నీకు మేలు జరిగింది. **5** అతను తన ప్రాణాలకు తెగించి ఫిలిష్తీయుణ్ణి చంపాడు,[c] అప్పుడు యెహోవా ఇశ్రాయేలీయులందరికీ గొప్ప విజయాన్ని* ఇచ్చాడు. అది చూసి నువ్వు ఎంతో సంతోషించావు. కాబట్టి కారణం లేకుండా దావీదును చంపి అమాయకుని రక్తం విషయంలో ఎందుకు పాపం చేస్తావు?”[d] **6** సౌలు యోనాతాను మాట విన్నాడు; “యెహోవా జీవం తోడు, నేను అతన్ని చంపను” అని సౌలు ప్రమాణం చేశాడు. **7** తర్వాత యోనాతాను దావీదును పిలిచి అతనికి ఈ విషయాలన్నీ చెప్పాడు. యోనాతాను దావీదును సౌలు దగ్గరికి తీసుకొచ్చాడు. దావీదు ముందులాగే సౌలు సేవలో కొనసాగాడు.[e]

**8** కొంతకాలానికి మళ్లీ యుద్ధం జరిగింది. అప్పుడు దావీదు ఫిలిష్తీయులతో యుద్ధం చేసి వాళ్లను ఘోరంగా హతం చేశాడు. వాళ్లు అతని ఎదుట నుండి పారిపోయారు.

**9** ఒకరోజు సౌలు ఈటె పట్టుకొని తన ఇంట్లో కూర్చొని ఉన్నప్పుడు యెహోవా అతనికి ప్రతికూల ఆలోచనలు* రానిచ్చాడు.[f] ఆ సమయంలో దావీదు వీణ# వాయిస్తున్నాడు.[g] **10** సౌలు ఈటెతో దావీదును గోడకు బిగించడానికి ప్రయత్నించాడు, కానీ దావీదు తప్పించుకున్నాడు. సౌలు విసిరిన ఈటె గోడలోకి దిగబడింది. దావీదు అక్కడి నుండి పారిపోయి, ఆ రాత్రి తప్పించుకున్నాడు. **11** ఆ తర్వాత సౌలు, దావీదు ఇంటిని గమనిస్తూ ఉండడానికి, ఉదయాన్నే అతన్ని చంపడానికి మనుషుల్ని పంపించాడు.[a] కానీ దావీదు భార్య మీకాలు అతనితో, “ఈ రాత్రి నువ్వు తప్పించుకోకపోతే, రేపటికల్లా చనిపోతావు” అంది. **12** వెంటనే మీకాలు దావీదును కిటికీలో నుండి కిందికి దింపింది. అలా అతను పారిపోయి తప్పించుకున్నాడు. **13** మీకాలు ఒక గృహదేవత విగ్రహాన్ని తీసుకొని మంచం మీద పెట్టింది, దావీదు తల ఉండే చోట మేక వెంట్రుకలతో అల్లిన గుడ్డను పెట్టి, దాన్ని బట్టతో కప్పింది.

**14** అప్పుడు సౌలు దావీదును పట్టుకోవడానికి మనుషుల్ని పంపించాడు. కానీ ఆమె వాళ్లతో, “అతనికి ఆరోగ్యం బాగోలేదు” అని చెప్పింది. **15** దాంతో సౌలు దావీదును చూడడానికి మళ్లీ మనుషుల్ని పంపిస్తూ, “అతన్ని చంపేలా మంచంతోపాటు అతన్ని తీసుకురండి” అని వాళ్లకు చెప్పాడు.[b] **16** వాళ్లు లోపలికి వచ్చినప్పుడు, మంచం మీద గృహదేవత విగ్రహం, దావీదు తల ఉండే చోట మేక వెంట్రుకలతో అల్లిన గుడ్డ వాళ్లకు కనిపించాయి. **17** అప్పుడు సౌలు మీకాలుతో, “నువ్వు ఎందుకిలా నన్ను మోసం చేశావు? నా శత్రువు[c] తప్పించుకునేలా అతన్ని ఎందుకు పంపించావు?” అన్నాడు. దానికి మీకాలు ఇలా చెప్పింది: “అతను నాతో, ‘నన్ను పంపించేయి, లేకపోతే నిన్ను చంపుతాను!’ అని అన్నాడు.”

**18** అలా దావీదు తప్పించుకొని పారిపోయి, రామాలో ఉన్న సమూయేలు దగ్గరికి[d] వెళ్లాడు. సౌలు తనకు చేసినదంతా అతను సమూయేలుకు చెప్పాడు. తర్వాత అతనూ సమూయేలూ అక్కడి నుండి వెళ్లిపోయి నాయోతులో ఉండిపోయారు.[e] **19** కొంతకాలానికి, “ఇదిగో! దావీదు రామాలోని నాయోతులో ఉన్నాడు!” అని సౌలుకు వార్త అందింది. **20** వెంటనే సౌలు దావీదును పట్టుకోవడానికి మనుషుల్ని పంపించాడు. వృద్ధ ప్రవక్తలు ప్రవచించడం, సమూయేలు నిలబడి వాళ్లకు నాయకత్వం వహించడం సౌలు మనుషులు చూసినప్పుడు, దేవుని పవిత్రశక్తి వాళ్ల మీదికి వచ్చింది.

---

**19:5** *లేదా “రక్షణను.” **19:9** *పదకోశంలో “రూ-ఆహ్; న్యూమా” చూడండి. #ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు.

**19వ అధ్యా.**
a 1స 20:9, 13; సామె 17:17
b 1స 22:14
c 1స 17:49
d 1స 20:32
e 1స 16:21; 1స 18:2, 13
f 1స 16:14
g 1స 18:10, 11

**2వ వరుస**
a కీర్త 59: పైవిలాసం, 3
b 1స 18:9
c 1స 18:29
d 1స 7:15, 17
e 1స 20:1

దాంతో వాళ్లు కూడా ప్రవక్తల్లా ప్రవర్తించడం
మొదలుపెట్టారు.
21 వాళ్లు ఆ విషయం సౌలుకు చెప్పినప్పుడు,
అతను వెంటనే వేరే మనుషుల్ని పంపించాడు,
వాళ్లు కూడా ప్రవక్తల్లా ప్రవర్తించడం మొదలు
పెట్టారు. దాంతో సౌలు మళ్లీ మూడో గుంపును
పంపించాడు. వాళ్లు కూడా ప్రవక్తల్లా ప్రవర్తించడం
మొదలుపెట్టారు. 22 చివరికి, సౌలు కూడా
రామాకు వెళ్లాడు. అతను సేఖులో ఉన్న పెద్ద
బావి దగ్గరికి వచ్చినప్పుడు, “సమూయేలు,
దావీదు ఎక్కడ ఉన్నారు?” అని అడిగాడు.
“రామాలోని నాయోతులో[a] ఉన్నారు” అని అత
నికి చెప్పారు. 23 సౌలు అక్కడి నుండి రామా
లోని నాయోతుకు వెళ్తున్నప్పుడు, దేవుని పవిత్ర
శక్తి అతని మీదికి కూడా వచ్చింది. దాంతో
అతను రామాలోని నాయోతుకు వచ్చేవరకు
దారిపొడవునా ప్రవక్తలా ప్రవర్తిస్తూ నడిచాడు.
24 సౌలు కూడా తన బట్టలు తీసేసి, సమూ
యేలు ముందు ప్రవక్తలా ప్రవర్తించాడు. అతను
ఆ రోజు పగలంతా, రాత్రంతా బట్టలు లేకుండా*
పడివున్నాడు. అందుకే, “సౌలు కూడా ఒక
ప్రవక్తా?”[b] అని వాళ్లు అంటారు.

**20** తర్వాత దావీదు రామాలోని నాయోతు
నుండి పారిపోయాడు. అయితే, అతను
యోనాతాను దగ్గరికి వచ్చి, “నేనేమి చేశాను?[c]
నా తప్పేంటి? నీ తండ్రి నన్ను చంపాలని
చూడడానికి నేను అతని విషయంలో ఏం పాపం
చేశాను?” అని అడిగాడు. 2 దానికి యోనా
తాను, “అలా జరగనే జరగదు![d] నువ్వు చని
పోవు. ఇదిగో! నా తండ్రి నాకు చెప్పకుండా
చిన్నపని గానీ, పెద్దపని గానీ చేయడు. అలాం
టిది ఈ విషయం నా దగ్గర ఎందుకు దాస్తాడు?
అలా జరగదు” అన్నాడు. 3 కానీ దావీదు
ఇలా అన్నాడు: “నేను నీ దయ పొందానని[e] నీ
తండ్రికి ఖచ్చితంగా తెలుసు కాబట్టి, ‘యోనాతా
నుకు ఈ విషయం తెలియనివ్వకూడదు, తెలిస్తే
బాధపడతాడు’ అని అనుకొని ఉంటాడు. అయితే
యెహోవా జీవం తోడు, నీ జీవం తోడు, నాకూ
మరణానికీ మధ్య ఒక్క అడుగు దూరం మాత్రమే
ఉంది!”[f]

4 అప్పుడు యోనాతాను దావీదుతో, “నువ్వు
ఏమి చెప్పినా, అది నీ కోసం చేస్తాను”
అన్నాడు. 5 దానికి దావీదు యోనాతానుతో
ఇలా అన్నాడు: “రేపు అమావాస్య;[a] నేను ఖచ్చి
తంగా రాజుతో భోజనానికి కూర్చోవాలి; నువ్వు
నన్ను పంపించేయి. నేను ఎల్లుండి సాయంత్రం
వరకు పొలంలో దాక్కుంటాను. 6 నేను లేనని
ఒకవేళ నీ తండ్రి గమనిస్తే, అప్పుడు నువ్వు,
‘దావీదు తన నగరంలో, అంటే బేత్లెహేములో[b]
తన కుటుంబమంతా అర్పించాల్సిన వార్షిక బలి
ఉందని, అందుకే త్వరగా అక్కడికి వెళ్లడానికి
అనుమతి ఇవ్వమని నన్ను బ్రతిమాలాడు’[c]
అని చెప్పు. 7 ఒకవేళ అతను, ‘మంచిది’ అని
అంటే, నీ సేవకుడు క్షేమమని అర్థం. కానీ అతను
కోప్పడితే, అతను నాకు హాని చేయాలని నిశ్చ
యించుకున్నాడని అర్థం చేసుకో. 8 నీ సేవకు
డినైన నా మీద విశ్వసనీయ ప్రేమ చూపించు;[d]
ఎందుకంటే యెహోవా ఎదుట నువ్వే నీ సేవకు
నితో ఒప్పందం చేశావు.[e] ఒకవేళ నేను తప్పు చేసి
ఉంటే[f] నువ్వే నన్ను చంపు. నన్ను నీ తండ్రికి
అప్పగించడం దేనికి?”
9 అందుకు యోనాతాను, “నీ విషయంలో
అలా చేయడం నా ఊహకందని విషయం!
నీకు హాని చేయాలని నా తండ్రి నిశ్చయిం
చుకున్నాడని నాకు తెలిస్తే, నీకు చెప్పకుండా
ఉంటానా?”[g] అని అన్నాడు. 10 అప్పుడు
దావీదు యోనాతానును, “ఒకవేళ నీ తండ్రి
నీతో కఠినంగా మాట్లాడితే ఆ విషయం నాకు
ఎవరు చెప్తారు?” అని అడిగాడు. 11 అప్పుడు
యోనాతాను దావీదుతో, “పద, మనం పొలంలోకి
వెళ్దాం” అన్నాడు. వాళ్లిద్దరూ పొలంలోకి వెళ్లారు.
12 యోనాతాను దావీదుతో ఇలా అన్నాడు:
“రేపు లేదా ఎల్లుండి ఈ సమయం లోపు నా
తండ్రిని అడుగుతాను. దీనికి ఇశ్రాయేలు దేవు
డైన యెహోవాయే సాక్షి. ఒకవేళ అతను
నీ విషయంలో సానుకూలంగా మాట్లాడితే
నేను నీకు కబురు పంపి ఆ విషయం
తెలియజేస్తాను. 13 కానీ, ఒకవేళ నా తండ్రి
నీకు హాని చేయాలని అనుకుంటే, నేను ఆ
విషయం నీకు చెప్తాను, నిన్ను క్షేమంగా పంపిం
చేస్తాను. నేను అలా చేయకపోతే, యెహోవా

**19వ అధ్యా.**
a 1స 19:18
b 1స 10:11

**20వ అధ్యా.**
c 1స 24:11
కీర్త 18:20
d 1స 19:6
e 1స 18:1
1స 19:2
f 1స 27:1

**2వ వరుస**
a సం 10:10
2ది 2:4
b 1స 16:4, 18
c 1స 20:28, 29
d సామె 17:17
e 1స 18:3
1స 23:18
f 1స 20:1
g 1స 19:2

---
19:24 *లేదా “చాలీచాలని బట్టలతో.”

ఆ హాని నా మీదికి రప్పించాలి, ఇంకా
ఎక్కువ హాని రప్పించాలి. యెహోవా ఒకప్పుడు
నా తండ్రికి తోడుగా ఉన్నట్టే,[a] నీకూ తోడుగా
ఉండాలి.[b] **14** నేను బ్రతికున్నప్పుడు, చివరికి
చనిపోయాక కూడా నువ్వు నా మీద యెహోవా
చూపించేలాంటి విశ్వసనీయ ప్రేమను చూపిం
చాలి.[c] **15** ఒకవేళ యెహోవా దావీదు శత్రు
వులందర్నీ భూమ్మీద నుండి తుడిచేసినా నువ్వు
మాత్రం నా ఇంటివాళ్ల మీద ఎప్పటికీ విశ్వస
నీయ ప్రేమను చూపిస్తూ ఉండు.”[d] **16** అలా
యోనాతాను దావీదు వంశంతో ఒప్పందం చేసు
కున్నాడు; అతను ఇంకా ఇలా అన్నాడు:
“యెహోవా దావీదు శత్రువుల్ని లెక్క అడుగు
తాడు.” **17** అప్పుడు యోనాతాను, తనమీద
దావీదుకు ఉన్న ప్రేమనుబట్టి మళ్లీ అతనితో
ప్రమాణం చేయించాడు. ఎందుకంటే యోనాతాను
దావీదును ప్రాణంగా ప్రేమించాడు.[e]

**18** తర్వాత యోనాతాను దావీదుతో ఇలా
అన్నాడు: “రేపు అమావాస్య,[f] నువ్వు కూర్చునే
చోటు ఖాళీగా ఉంటుంది కాబట్టి నా తండ్రి నీ
కోసం చూస్తాడు. **19** మూడో రోజు వచ్చేస
రికి అతను నీ గురించి ఖచ్చితంగా అడుగుతాడు;
నువ్వు ఆ రోజు* దాక్కున్న ఈ స్థలానికి వచ్చి,
ఈ రాయి దగ్గర ఉండాలి. **20** తర్వాత నేను
ఒక గురివైపు బాణాలు వేస్తున్నట్టుగా ఆ రాయికి
ఒకవైపు మూడు బాణాల్ని వేస్తాను. **21** నేను
సేవకుణ్ణి పంపిస్తూ, ‘వెళ్లి, బాణాల్ని వెదుకు’
అంటాను. నేను ఒకవేళ సేవకునితో, ‘ఇదిగో!
బాణాలు నీకు ఇటువైపు పడ్డాయి, వెళ్లి తీసు
కురా’ అని అంటే, నువ్వు వెనక్కి రావచ్చు.
యెహోవా జీవం తోడు, నువ్వు పూర్తిగా క్షేమ
మని, నీకు ప్రమాదమేమీ లేదని దానర్థం.
**22** కానీ, నేను ఆ కుర్రవాడితో, ‘అదిగో!
బాణాలు నీ అవతల పడ్డాయి’ అని అంటే,
నువ్వు వెళ్లిపో, ఎందుకంటే నువ్వు వెళ్లిపోవా
లని యెహోవా కోరుకుంటున్నాడు. **23** మనం
చేసుకున్న ఒప్పందం*[g] విషయానికొస్తే,
యెహోవాయే ఎల్లప్పుడూ నీకూ నాకూ మధ్య
సాక్షిగా ఉండాలి.”[h]

**24** కాబట్టి దావీదు పొలంలో దాక్కున్నాడు.
అమావాస్య వచ్చినప్పుడు, రాజు భోజనం
చేయడానికి తన స్థానంలో కూర్చున్నాడు.[a]
**25** రాజు ఎప్పటిలాగే గోడ వైపు ఉన్న
తన స్థానంలో కూర్చున్నాడు. అతనికి ఎదు
రుగా యోనాతాను కూర్చున్నాడు. అబ్నేరు[b]
సౌలు పక్కన కూర్చున్నాడు, కానీ దావీదు స్థానం
ఖాళీగా ఉంది. **26** సౌలు ఆ రోజు ఏమీ మాట్లా
డలేదు; ‘ఏదో కారణం వల్ల అతను పవిత్రంగా
లేడు.[c] అవును, అతను అపవిత్రుడై ఉంటాడు’
అని సౌలు అనుకున్నాడు. **27** అమావాస్య
తర్వాతి రోజు, అంటే రెండో రోజు కూడా
దావీదు స్థానం ఖాళీగానే ఉంది. అప్పుడు
సౌలు, “నిన్నా, ఈ రోజూ యెష్షయి కుమారుడు[d]
భోజనానికి రాలేదేంటి?” అని తన కుమారుడు
యోనాతానును అడిగాడు. **28** దానికి యోనా
తాను సౌలుతో ఇలా చెప్పాడు: “బేత్లెహేముకు
వెళ్లడానికి అనుమతి ఇవ్వమని దావీదు నన్ను
బ్రతిమాలాడు.[e] **29** అతను, ‘దయచేసి వెళ్ల
డానికి నాకు అనుమతిని ఇవ్వు, ఎందుకంటే ఆ
నగరంలో మా కుటుంబం బలి అర్పించాల్సి ఉంది,
నా సొంత సహోదరుడు నన్ను రమ్మన్నాడు. నీ
దయ నామీద ఉంటే, దయచేసి నా సహోద
రుల్ని చూడడానికి నన్ను వెళ్లనివ్వు’ అన్నాడు.
అందుకే అతను రాజు బల్ల దగ్గరికి రాలేదు.”
**30** అప్పుడు సౌలుకు యోనాతాను మీద విపరీ
తంగా కోపం వచ్చి, అతనితో ఇలా అన్నాడు:
“తిరుగుబాటుదారుడా,* నీకూ నీ తల్లికీ#
అవమానం కలిగేలా నువ్వు యెష్షయి కుమారుని
వైపు ఉండాలనుకుంటున్నావనే విషయం నాకు
తెలీదని అనుకుంటున్నావా? **31** యెష్షయి
కుమారుడు భూమ్మీద బ్రతికున్నంత కాలం
నువ్వూ, నీ రాజరికం నిలవదు.[f] కాబట్టి
ఇప్పుడు ఎవరినైనా పంపించి, అతన్ని నా దగ్గరికి
తీసుకురా, అతను చావాలి.”*[g]

**32** అయితే, యోనాతాను తన తండ్రి
సౌలుతో, “అతన్ని ఎందుకు చంపాలి?[h] అతను
ఏమి చేశాడు?” అన్నాడు. **33** అప్పుడు సౌలు

---

**20:19** *అక్ష., “పని రోజు.” **20:23** *లేదా “నిబంధన.”

**20:30** *లేదా “తిరుగుబాటుచేసేదాని కుమారుడా.” #అక్ష., “నీ తల్లి మానానికి.” **20:31** *అక్ష., “అతను మరణ పుత్రుడు.”

---

**20వ అధ్యా.**
a 1స 10:7; 1స 11:6
b 1స 16:13; 1స 17:37
c 2స 9:1, 3; 2స 9:6, 7
d 2స 21:7
e 1స 18:1, 3; 2స 1:26; సామె 18:24
f 1స 20:5
g 1స 20:13, 14
h 1స 20:42

**2వ వరుస**
a 1స 20:5
b 1స 14:50
c లేవీ 11:23, 24; లేవీ 15:4, 5; లేవీ 15:16, 18; సం 19:16
d 1స 17:12
e 1స 20:6
f 1స 18:8
g 1స 19:6, 10
h 1స 19:5; సామె 17:17; సామె 18:24

యోనాతానును చంపాలని అతని మీదికి ఈటె
విసిరాడు.[a] దాంతో తన తండ్రి దావీదును చంపా
లని నిశ్చయించుకున్నట్టు యోనాతానుకు అర్థ
మైంది.[b] **34** యోనాతాను వెంటనే బల్ల దగ్గర
నుండి చాలా కోపంగా లేచాడు. దావీదు విష
యంలో అతను బాధపడ్డాడు, పైగా తన తండ్రి
దావీదును అవమానించాడు కాబట్టి అతను ఆ
రోజు* ఏమీ తినలేదు.[c]

**35** ఉదయం యోనాతాను దావీదును కలవ
డానికి పొలానికి వెళ్లాడు. యోనాతానుతో
పాటు ఒక యువ సేవకుడు ఉన్నాడు.[d]
**36** అతను తన సేవకునితో, "దయచేసి పరు
గెత్తుకొని వెళ్లి, నేను వేసే బాణాల్ని వెదుకు"
అన్నాడు. దాంతో ఆ సేవకుడు పరుగెత్తుకొని
వెళ్లాడు. యోనాతాను సేవకుని అవతల
బాణం వేశాడు. **37** యోనాతాను బాణం వేసిన
చోటుకు ఆ సేవకుడు చేరుకున్నప్పుడు యోనా
తాను ఆ సేవకునితో, "బాణం నీ అవతల పడింది
కదా?" అని గట్టిగా అన్నాడు. **38** యోనా
తాను గట్టిగా తన సేవకునితో, "త్వరగా! త్వరగా
వెళ్లు! ఆలస్యం చేయొద్దు!" అన్నాడు. యోనా
తాను సేవకుడు ఆ బాణాల్ని తీసుకొని తన యజ
మాని దగ్గరికి వచ్చాడు. **39** నిజానికి ఏమి
జరుగుతుందో ఆ సేవకునికి అర్థంకాలేదు; యోనా
తాను, దావీదులకు మాత్రమే దాని గురించి
తెలుసు. **40** తర్వాత యోనాతాను తన సేవకు
నికి ఆయుధాలు ఇస్తూ, "వీటిని నగరానికి తీసు
కెళ్లు" అన్నాడు.

**41** ఆ సేవకుడు వెళ్లిపోయిన తర్వాత, దావీదు
దగ్గర్లో దక్షిణాన ఉన్న ఒక చోటు నుండి
లేచి నిలబడ్డాడు. తర్వాత అతను మోకాళ్లూని
మూడుసార్లు సాష్టాంగపడ్డాడు. వాళ్లు ఒకరి
నొకరు ముద్దు పెట్టుకున్నారు, ఒకరి గురించి
ఒకరు ఏడ్చారు. కానీ దావీదు ఎక్కువగా
ఏడ్చాడు. **42** యోనాతాను దావీదుతో ఇలా
అన్నాడు: "'యెహోవా నీకూ నాకూ మధ్య, నీ
వంశస్థులకూ నా వంశస్థులకూ మధ్య ఎప్పటికీ
సాక్షిగా ఉండాలి'[e] అంటూ మనిద్దరం యెహోవా
పేరున ప్రమాణం చేశాం[f] కాబట్టి ప్రశాంతంగా
వెళ్లు."

తర్వాత దావీదు లేచి అక్కడి నుండి వెళ్లిపో
యాడు, యోనాతాను నగరానికి తిరిగెళ్లాడు.

**21** తర్వాత దావీదు నోబులో[a] ఉన్న
యాజకుడైన అహీమెలెకు దగ్గరికి
వచ్చాడు. అహీమెలెకు దావీదును కలిసి
నప్పుడు భయంతో వణకడం మొదలుపెట్టాడు.
అతను దావీదును, "నువ్వు ఒక్కడివే ఉన్నా
వేంటి? నీతో ఎవరూ లేరేంటి?"[b] అని అడి
గాడు. **2** అందుకు దావీదు యాజకుడైన అహీ
మెలెకుతో ఇలా అన్నాడు: "రాజు ఒక పని
చేయమని నన్ను ఆదేశించాడు. కానీ అతను
నాతో, 'నేను నిన్ను పంపిస్తున్న పని గురించి,
నేను నీకు ఇచ్చిన ఆదేశాల గురించి ఎవ్వరికీ
ఏమీ చెప్పొద్దు' అన్నాడు. ఫలానా స్థలంలో కలుసు
కోవాలని నా మనుషులతో ముందే ఏర్పాటు చేసు
కున్నాను. **3** ఇప్పుడు నీ దగ్గర ఐదు రొట్టెలు
ఉంటే వాటిని నాకు ఇవ్వు, లేదా ఏది ఉంటే అది
ఇవ్వు." **4** కానీ యాజకుడు దావీదుతో ఇలా
అన్నాడు: "నా దగ్గర మామూలు రొట్టెలు లేవు.
పవిత్రమైన రొట్టెలు[c] మాత్రమే ఉన్నాయి. అయితే
నీ మనుషులు స్త్రీలకు దూరంగా ఉన్నట్లయితే
వాటిని తినొచ్చు."[d] **5** అప్పుడు దావీదు ఆ
యాజకునితో, "నేను అంతకుముందు యుద్ధా
లకు వెళ్లినప్పుడు మేము స్త్రీలకు దూరంగా
ఉన్నట్టే, ఇప్పుడు కూడా మేము ఖచ్చితంగా
వాళ్లకు దూరంగా ఉన్నాం.[e] మామూలు పనిమీద
ఉన్నప్పుడే నా మనుషుల శరీరాలు పవిత్రంగా
ఉన్నాయంటే ఈ రోజు ఇంకెంత పవిత్రంగా
ఉండాలి!" అన్నాడు. **6** దాంతో యాజకుడు
అతనికి పవిత్రమైన రొట్టెల్ని ఇచ్చాడు.[f] ఎందు
కంటే అప్పుడు సముఖపు రొట్టెలు* తప్ప వేరే
రొట్టెలు లేవు. వాటిని ఆ రోజే యెహోవా సన్నిధి
నుండి తీసేసి తాజా రొట్టెలు పెట్టారు.

**7** ఆ రోజు అక్కడ సౌలు సేవకుల్లో ఒకతను
యెహోవా ఎదుట ఉంచబడ్డాడు. అతని పేరు
దోయేగు.[g] అతను ఎదోమీయుడు,[h] సౌలు
కాపరులకు ప్రధానుడు.

**8** తర్వాత దావీదు అహీమెలెకుతో, "ఇక్కడ
నీ దగ్గర ఈటె గానీ, కత్తి గానీ ఉందా?

**20వ అధ్యా.**
a 1స 18:11; 1స 19:10
b 1స 20:6, 7
c 1స 18:1
d 1స 20:19-22
e 1స 23:18; 2స 9:7
f 1స 20:17, 23

**2వ వరుస**

**21వ అధ్యా.**
a 1స 22:9, 19
b 1స 18:13
c నిర్గ 25:30; లేవీ 24:5, 9; మత్త 12:3, 4
d నిర్గ 19:15; లేవీ 15:16; 2స 11:11
e లేవీ 15:18
f లేవీ 24:7-9; మార్కు 2:25, 26; లూకా 6:3, 4
g 1స 22:9; కీర్త 52: పైవిలాసం
h ఆది 36:1

20:34 *లేదా "అమావాస్య తర్వాతి రోజు."

21:6 *లేదా "సన్నిధి రొట్టెలు."

రాజు పని అత్యవసరమైనది కాబట్టి నా వెంట
నా కత్తి గానీ ఆయుధాలు గానీ తెచ్చుకోలేదు”
అన్నాడు. 9 అందుకు యాజకుడు, “నువ్వు
ఏలా లోయలో[a] చంపిన ఫిలిష్తీయుడైన గొల్యాతు
కత్తి[b] ఇక్కడ ఉంది. అది గుడ్డలో చుట్టబడి
ఏఫోదు[c] వెనక ఉంది. నీకు కావాలనుకుంటే
అది తీసుకో. ఇక్కడ అదొక్కటే ఉంది, దాన్ని
తీసుకో” అన్నాడు. అప్పుడు దావీదు, “అలాంటిది
మరొకటి లేదు. దాన్ని నాకు ఇవ్వు” అన్నాడు.

10 ఆ రోజు దావీదు లేచి మళ్లీ సౌలు నుండి
పారిపోతూ[d] చివరికి గాతులోని[e] ఆకీషు రాజు
దగ్గరికి వచ్చాడు. 11 ఆకీషు సేవకులు అత
నితో ఇలా అన్నారు: “ఇతను ఆ దేశ రాజు
దావీదు కాదా?

‘సౌలు వెయ్యిమంది శత్రువుల్ని
చంపాడు,
దావీదు పదివేలమంది శత్రువుల్ని
చంపాడు’

అని వాళ్లు నాట్యం చేస్తూ పాడింది ఇతని
గురించి కాదా?”[f]
12 వాళ్లు అన్న మాటల గురించి దావీదు ఆలో
చించినప్పుడు అతను గాతు రాజైన ఆకీ
షుకు చాలా భయపడ్డాడు.[g] 13 దాంతో
అతను వాళ్లముందు మతిస్థిమితం లేనివాడిలా
నటిస్తూ[h] వాళ్లమధ్య ఉన్నప్పుడు పిచ్చివాడిలా
ప్రవర్తించాడు. అతను ద్వారం తలుపుల మీద
గీతలు గీస్తూ, తన గడ్డం మీదికి ఉమ్మి కారుస్తూ
ఉన్నాడు. 14 చివరికి, ఆకీషు తన సేవకు
లతో ఇలా అన్నాడు: “మీరు చూశారు కదా,
ఇతను పిచ్చివాడు! ఇతన్ని ఎందుకు నా దగ్గ
రికి తీసుకొచ్చారు? 15 నా దగ్గర పిచ్చి
వాళ్లు తక్కువయ్యారని ఇంకో పిచ్చివాణ్ణి తీసు
కొచ్చారా? ఇతను అసలు నా ఇంట్లోకి రావచ్చా?”

**22** దాంతో దావీదు అక్కడి నుండి
బయల్దేరి[i] అదుల్లాము గుహకు పారి
పోయాడు.[j] అతని సహోదరులు, అతని తండ్రి
ఇంటివాళ్లందరూ అది విన్నప్పుడు, వాళ్లు
అతని దగ్గరికి వచ్చారు. 2 కష్టాల్లో, అప్పుల్లో,
బాధల్లో* ఉన్న వాళ్లందరూ అతని దగ్గరికి
చేరారు; అతను వాళ్లకు అధిపతి అయ్యాడు.
అతనితో దాదాపు 400 మంది ఉన్నారు.

3 ఆ తర్వాత దావీదు అక్కడి నుండి మోయా
బులోని మిస్పేకు వెళ్లి మోయాబు[a] రాజును,
“దేవుడు నా విషయంలో ఏమి చేస్తాడో నాకు
తెలిసేంతవరకు దయచేసి నా తల్లిదండ్రుల్ని నీ
దగ్గర ఉండనివ్వు” అని అడిగాడు. 4 అలా
దావీదు వాళ్లను మోయాబు రాజు దగ్గర
ఉంచాడు. దావీదు ఒక సురక్షితమైన స్థలంలో
దాక్కొని ఉన్నంతకాలం వాళ్లు ఆ రాజు దగ్గరే
ఉన్నారు.[b]

5 కొంతకాలం తర్వాత గాదు[c] ప్రవక్త దావీ
దుకు ఇలా చెప్పాడు: “నువ్వు ఆ స్థలంలో ఉండకు,
అక్కడి నుండి యూదా దేశంలోకి వెళ్లు.”[d]
దాంతో దావీదు అక్కడి నుండి హారెతు అడవిలోకి
వెళ్లాడు.

6 దావీదు, అతనితో ఉన్న మనుషులు కనిపిం
చారనే విషయం సౌలు విన్నాడు. అప్పుడు సౌలు
గిబియాలోని[e] ఉన్నత స్థలంలో పిచుల వృక్షం
కింద కూర్చొని ఉన్నాడు. అతని చేతిలో ఈటె
ఉంది. అతని సేవకులందరూ అతని చుట్టూ
ఉన్నారు. 7 అప్పుడు సౌలు తన చుట్టూ ఉన్న
తన సేవకులతో ఇలా అన్నాడు: “బెన్యామీనీ
యులారా, దయచేసి వినండి. యెష్షయి కుమా
రుడు[f] కూడా మీ అందరికీ పొలాలు,
ద్రాక్షతోటలు ఇస్తాడా? మీ అందర్నీ సహస్రాధిప
తులుగా,* శతాధిపతులుగా# నియమిస్తాడా?[g]
8 మీరందరూ నా మీద కుట్రపన్నారు! నా సొంత
కుమారుడే యెష్షయి కుమారునితో ఒప్పందం
చేసుకున్నాడని[h] ఎవ్వరూ నాకు చెప్పలేదు!
మీలో ఒక్కరికి కూడా నా మీద సానుభూతి
లేదు; నేడు జరుగుతున్నట్టు, నా కోసం మాటు
వేసేలా స్వయాన నా కుమారుడే నా సొంత సేవ
కుణ్ణి ఉసిగొల్పాడని మీలో ఎవ్వరూ నాకు చెప్ప
లేదు.”

9 అక్కడ సౌలు సేవకుల మీద అధికారిగా
ఉన్న దోయేగు[i] అనే ఎదోమీయుడు అప్పుడు
ఇలా అన్నాడు:[j] “యెష్షయి కుమారుడు నోబులో
ఉన్న అహీటూబు కుమారుడైన అహీమెలెకు[k]
దగ్గరికి రావడం నేను చూశాను. 10 అహీమె

---

22:2 *లేదా “తమ జీవితంతో అసంతృప్తిగా.”

22:7 *అంటే, 1,000 మంది మీద అధిపతులు. #అంటే, 100 మంది మీద అధిపతులు.

---

**21వ అధ్యా.**
a 1స 17:2, 50
b 1స 17:51, 54
c నిర్గ 28:6
d 1స 27:1
e యెహో 11:22; 1స 5:8; 1స 17:4; 1స 27:2; కీర్త 56: పైవిలాసం
f 1స 18:6-8; 1స 29:4, 5
g కీర్త 56:3, 6
h కీర్త 34: పైవిలాసం

**22వ అధ్యా.**
i 1స 21:10
j యెహో 15:20, 35; 2స 23:13; కీర్త 34:19; కీర్త 56:13

**2వ వరుస**
a రూతు 4:10, 17; 1స 14:47
b 1స 22:1
c 2స 24:11, 12; 1ది 21:9, 10; 1ది 29:29; 2ది 29:25
d 1స 23:3
e 1స 10:26
f రూతు 4:22
g 1స 8:11, 12
h 1స 18:3; 1స 20:17
i 1స 21:1, 7; కీర్త 52: పైవిలాసం
j కీర్త 52:2, 3
k 1స 14:3; 1స 22:20

లెకు అతని తరఫున యెహోవా దగ్గర విచారణ చేశాడు, అతనికి ఆహారం పెట్టాడు, ఫిలిష్తీయుడైన గొల్యాతు కత్తిని కూడా ఇచ్చాడు."[a] **11** వెంటనే సౌలు, యాజకుడైన అహీటూబు కుమారుడైన అహీమెలెకును, నోబులో ఉన్న అతని తండ్రి కుటుంబంలోని యాజకులందర్నీ పిలవడానికి మనుషుల్ని పంపించాడు. వాళ్లందరూ రాజు దగ్గరికి వచ్చారు.

**12** అప్పుడు సౌలు, "అహీటూబు కుమారుడా, దయచేసి విను!" అన్నాడు. దానికి అతను, "చెప్పు, ప్రభూ" అన్నాడు. **13** సౌలు అతనితో, "నువ్వు యెష్షయి కుమారునికి రొట్టెల్ని, కత్తిని ఇచ్చి, అతని తరఫున దేవుని దగ్గర విచారణ చేసి, నువ్వూ అతనూ నా మీద ఎందుకు కుట్రపన్నారు? నేడు జరుగుతున్నట్టు, అతను నా మీద తిరుగుబాటు చేస్తున్నాడు, నా కోసం మాటు వేశాడు" అని అన్నాడు. **14** దానికి అహీమెలెకు రాజుతో ఇలా అన్నాడు: "నీ సేవకులందరిలో దావీదు అంత నమ్మదగినవాళ్లు* ఎవరు ఉన్నారు?[b] అతను రాజు అల్లుడు,[c] నీ అంగరక్షకులకు అధిపతి, నీ ఇంట్లో గౌరవించబడే వ్యక్తి.[d] **15** నేను అతని తరఫున దేవుని దగ్గర విచారణ చేయడం ఇదే మొదటిసారా?[e] నీ మీద కుట్రపన్నడం నా ఊహకందని విషయం! నీ సేవకుడినైన నా మీద, నా తండ్రి ఇంటివాళ్ల మీద ఏ నేరం మోపవద్దు. ఎందుకంటే, నీ సేవకునికి వీటిలో ఏ ఒక్కటీ తెలీదు."[f]

**16** కానీ సౌలు రాజు ఇలా అన్నాడు: "అహీమెలెకూ, నువ్వు ఖచ్చితంగా చనిపోతావు,[g] నువ్వూ, నీ తండ్రి ఇంటివాళ్లందరూ చనిపోతారు."[h] **17** అప్పుడు రాజు తన చుట్టూ ఉన్న కాపలావాళ్లతో,* "మీరు వెళ్లి యెహోవా యాజకుల్ని చంపండి. ఎందుకంటే వాళ్లు దావీదుతో చేతులు కలిపారు! అతను పారిపోతున్నాడని వాళ్లకు తెలిసినా నాకు చెప్పలేదు!" అన్నాడు. కానీ రాజు సేవకులు యెహోవా యాజకుల్ని చంపడానికి తమ చెయ్యి ఎత్తాలనుకోలేదు. **18** తర్వాత రాజు దోయేగుతో,[i] "నువ్వు వెళ్లి యాజకుల్ని చంపు!" అన్నాడు. వెంటనే ఎదోమీయుడైన[j] దోయేగు వెళ్లి తానే స్వయంగా ఆ యాజకుల్ని చంపాడు. ఆ రోజున అతను నార ఏఫోదు వేసుకున్న 85 మందిని చంపాడు.[a] **19** అతను యాజకుల నగరమైన నోబులో[b] ఉన్నవాళ్లను కూడా కత్తితో చంపాడు; పురుషుల్ని, స్త్రీలను, పిల్లల్ని, చంటిబిడ్డల్ని, ఎద్దుల్ని, గాడిదల్ని, గొర్రెల్ని కత్తితో చంపాడు.

**20** అయితే అహీటూబు కుమారుడైన అహీమెలెకు కుమారుల్లో ఒకడైన అబ్యాతారు[c] తప్పించుకొని, దావీదును అనుసరించడానికి పారిపోయాడు. **21** అబ్యాతారు దావీదుతో, "సౌలు యెహోవా యాజకుల్ని చంపాడు" అని చెప్పాడు. **22** అప్పుడు దావీదు అబ్యాతారుతో ఇలా అన్నాడు: "ఎదోమీయుడైన దోయేగును అక్కడ చూసినప్పుడు, అతను తప్పకుండా సౌలుకు చెప్తాడని నాకు ఆ రోజే తెలుసు.[d] నీ తండ్రి ఇంట్లో ప్రతీ ఒక్కరి చావుకు నేనే బాధ్యుణ్ణి. **23** నువ్వు నాతో ఉండు. భయపడకు, నీ ప్రాణం తీయాలని చూసేవాళ్లు నా ప్రాణం తీయాలని చూస్తున్నారు; నువ్వు నా కాపుదలలో ఉన్నావు."[e]

**23** కొంతకాలం తర్వాత, "ఫిలిష్తీయులు కెయీలా[f] మీద యుద్ధం చేస్తున్నారు. వాళ్లు కళ్లాల్లోని* ధాన్యాన్ని దోచుకుంటున్నారు" అనే వార్త దావీదుకు అందింది. **2** అప్పుడు దావీదు, "నేను వెళ్లి ఆ ఫిలిష్తీయుల్ని హతం చేయనా?" అని యెహోవా దగ్గర విచారణ చేశాడు.[g] దానికి యెహోవా, "నువ్వు వెళ్లి ఫిలిష్తీయుల్ని హతం చేసి కెయీలాను రక్షించు" అని దావీదుకు చెప్పాడు. **3** కానీ దావీదు మనుషులు అతనితో, "ఇదిగో! మేము ఇక్కడ యూదాలో ఉండే ఇంత భయపడుతున్నాం;[h] అలాంటిది ఫిలిష్తీయుల సైన్యానికి వ్యతిరేకంగా[i] కెయీలాకు వెళ్లాలంటే ఇంకెంత భయపడతామో ఆలోచించు!" అన్నారు. **4** దాంతో దావీదు మళ్లీ యెహోవా దగ్గర విచారణ చేశాడు.[j] అప్పుడు యెహోవా అతనితో, "నువ్వు లేచి, కెయీలాకు వెళ్లు, ఎందుకంటే ఫిలిష్తీయుల్ని నీ చేతికి అప్పగిస్తాను"[k] అని చెప్పాడు. **5** కాబట్టి దావీదు తన మనుషులతో కెయీలాకు వెళ్లి, ఫిలిష్తీయులతో యుద్ధం చేశాడు; అతను వాళ్ల పశువుల్ని

22:14 *లేదా "నమ్మకమైనవాళ్లు." 22:17 *అక్ష., "పరుగెత్తేవాళ్లతో."
23:1 *పదకోశం చూడండి.

**22వ అధ్యా.**
a 1స 21:6, 9
b 1స 19:4; 1స 20:32; 1స 24:11; 1స 26:23
c 1స 17:25; 1స 18:27
d 1స 18:5, 13
e 1స 22:10
f 1స 21:1, 2
g 1స 14:44; 1స 20:31
h 1స 2:27, 32
i కీర్త 52: పైవిలాసం
j ఆది 25:30

**2వ వరుస**
a 1స 2:27, 31
b 1స 21:1; 1స 22:9
c 1స 23:6; 1స 30:7; 2స 20:25; 1రా 2:27
d 1స 21:1, 7
e 1రా 2:26

**23వ అధ్యా.**
f యెహో 15:20, 44
g 1స 30:8; 2స 5:19; కీర్త 37:5
h 1స 22:5
i 1స 13:5; 1స 14:52
j న్యా 6:39
k 1స 14:6; 2స 5:19

దోచుకొని, వాళ్లలో చాలామందిని హతం చేశాడు.
అలా దావీదు కెయీలా నివాసుల్ని రక్షించాడు.[a]

6 అహీమెలెకు కుమారుడు అబ్యాతారు[b]
కెయీలాలో దావీదు దగ్గరికి పారిపోయినప్పుడు,
అతని దగ్గర ఏఫోదు ఉంది. 7 “దావీదు కెయీ
లాకు వచ్చాడు” అనే వార్త సౌలుకు అందింది.
అప్పుడు సౌలు, “దేవుడు అతన్ని నాకు అప్పగిం
చాడు.[c] అతను ద్వారాలు, అడ్డగడియలు ఉన్న
నగరంలోకి ప్రవేశించి ఇరుక్కుపోయాడు” అని
అనుకున్నాడు. 8 కెయీలాకు వెళ్లి దావీదును,
అతని మనుషుల్ని చుట్టుముట్టేలా యుద్ధానికి
రమ్మని సౌలు ప్రజలందరికీ పిలుపు ఇచ్చాడు.
9 సౌలు తనమీద కుట్ర పన్నుతున్నాడని దావీ
దుకు తెలిసినప్పుడు అతను యాజకుడైన అబ్యా
తారుతో, “ఏఫోదును ఇక్కడికి తీసుకురా” అని
చెప్పాడు.[d] 10 తర్వాత దావీదు ఇలా
అన్నాడు: “ఇశ్రాయేలు దేవా, యెహోవా, నా
కారణంగా సౌలు కెయీలా నగరానికి వచ్చి
దాన్ని నాశనం చేయాలనుకుంటున్నాడని[e] నీ
సేవకుడినైన నేను విన్నాను. 11 కెయీలా
నాయకులు* నన్ను అతని చేతికి అప్పగిస్తారా? నీ
సేవకుడు విన్నట్టు సౌలు ఇక్కడికి వస్తాడా?
ఇశ్రాయేలు దేవా, యెహోవా, దయచేసి నీ సేవకు
నికి తెలియజేయి.” దానికి యెహోవా, “అతను
వస్తాడు” అని జవాబిచ్చాడు. 12 అప్పుడు
దావీదు, “కెయీలా నాయకులు నన్నూ, నా
మనుషుల్నీ సౌలు చేతికి అప్పగిస్తారా?” అని
అడిగాడు. దానికి యెహోవా, “వాళ్లు నిన్ను అప్ప
గిస్తారు” అని చెప్పాడు.

13 వెంటనే దావీదు తన దగ్గరున్న దాదాపు
600 మందితో[f] లేచి, కెయీలా నుండి ఎక్క
డికి వీలైతే అక్కడికి వెళ్లాడు. దావీదు కెయీలా
నుండి తప్పించుకున్నాడని సౌలుకు వార్త అందిన
ప్పుడు, అతను దావీదు కోసం అక్కడికి వెళ్లలేదు.
14 దావీదు ఎడారిలో చేరుకోవడానికి కష్టమైన
స్థలాల్లో, జీఫు[g] ఎడారిలోని పర్వత ప్రాంతంలో
నివసించాడు. సౌలు అతని కోసం వెదుకుతూనే
ఉన్నాడు[h] కానీ యెహోవా దావీదును అతని
చేతికి అప్పగించలేదు. 15 సౌలు తన
ప్రాణాన్ని తీయడానికి బయల్దేరాడన్న సంగతి,

23:11 *లేదా “జమీందారులు” అయ్యుంటుంది.

**23వ అధ్యా.**
a 1స 23:1
b 1స 22:20
c 1స 23:14
d సం 27:21; 1స 30:7
e 1స 22:19
f 1స 22:1, 2; 1స 25:13; 1స 30:9
g యెహో 15:20, 55; 1స 23:19; 1స 26:1
h 1స 18:29; 1స 20:33; 1స 27:1

**2వ వరుస**
a కీర్త 37:5; సామె 17:17
b 1స 16:13; 2స 2:4; 2స 5:3
c 1స 20:31; 1స 24:17, 20
d 1స 18:3; 1స 20:42
e 1స 10:26
f 1స 23:15
g 1స 23:24
h 1స 26:3
i 1స 26:1; కీర్త 54: పైవిలాసం
j కీర్త 54:3
k 1స 23:14
l ద్వితీ 1:7
m యెహో 15:20, 55; 1స 25:2, 3

హోరేషు దగ్గర జీఫు ఎడారిలో ఉన్నప్పుడు దావీ
దుకు తెలిసింది.*

16 అప్పుడు సౌలు కుమారుడైన యోనా
తాను హోరేషులో ఉన్న దావీదు దగ్గరికి వెళ్లి,
యెహోవా మీద నమ్మకం పెంచుకోవడానికి దావీ
దుకు సహాయం చేశాడు.[a] 17 అతను దావీ
దుతో, “భయపడకు, నా తండ్రి సౌలు నిన్ను పట్టు
కోలేడు; నువ్వు ఇశ్రాయేలు మీద రాజవుతావు,[b]
నేను నీ తర్వాతి స్థానంలో ఉంటాను; ఈ సంగతి నా
తండ్రి సౌలుకు కూడా తెలుసు”[c] అని అన్నాడు.
18 తర్వాత వాళ్లిద్దరూ యెహోవా ఎదుట
ఒప్పందం చేసుకున్నారు.[d] దావీదు హోరేషులో
ఉండిపోయాడు, యోనాతాను తన ఇంటికి వెళ్లి
పోయాడు.

19 తర్వాత జీఫు మనుషులు గిబియాలో[e]
ఉన్న సౌలు దగ్గరికి వెళ్లి ఇలా అన్నారు: “దావీదు
మాకు దగ్గర్లోనే ఉన్నాడు, అతను హోరేషులో[f]
చేరుకోవడానికి కష్టమైన స్థలాల్లో, యెషీమో
నుకు* దక్షిణాన[g] హకీలా కొండమీద[h] ఉన్నాడు.[i]
20 రాజా, నీకు ఎప్పుడు రావాలనిపిస్తే అప్పుడు
రా. మేము అతన్ని నీ చేతికి అప్పగిస్తాం.”[j]
21 దానికి సౌలు ఇలా అన్నాడు: “మీరు నా
మీద కనికరం చూపించారు కాబట్టి యెహోవా
మిమ్మల్ని దీవించాలి. 22 దయచేసి మీరు
వెళ్లి, అతను ఖచ్చితంగా ఎక్కడ ఉన్నాడో, అతను
అక్కడ ఉండడం ఎవరు చూశారో కనుక్కోవడా
నికి ప్రయత్నించండి. అతను చాలా యుక్తిగలవా
డని నేను విన్నాను. 23 అతను దాక్కునే స్థలా
లన్నీ ఎక్కడెక్కడ ఉన్నాయో జాగ్రత్తగా కనుక్కొని
రుజువులతో నా దగ్గరికి రండి. అప్పుడు నేను
మీతో వస్తాను; అతను గనుక దేశంలో ఉంటే,
యూదాలోని వేలమందిలో* కూడా నేను అతన్ని
వెదికి పట్టుకుంటాను.”

24 దాంతో వాళ్లు బయల్దేరి సౌలు కన్నా
ముందు జీఫుకు[k] వెళ్లారు. ఆ సమయంలో
దావీదు, అతని మనుషులు యెషీమోనుకు దక్షి
ణాన అరాబాలోని[l] మాయోను[m] ఎడారిలో

23:15 *లేదా “దావీదుకు తెలిసి భయపడ్డాడు” అయ్యుంటుంది. 23:19 *లేదా “ఎడారి; ఎండిన ప్రదేశం” అయ్యుంటుంది. 23:23 *లేదా “కుటుంబాలన్నిట్లో.”

ఉన్నారు. **25** తర్వాత సౌలు అతన్ని వెదక
డానికి తన మనుషులతో వచ్చాడు.[a] ఆ విషయం
దావీదు విన్నప్పుడు, అతను మాయోను ఎడా
రిలో ఉన్న బండ[b] దగ్గరికి వెళ్లి అక్కడ నివసిం
చాడు. అది విన్న సౌలు దావీదును తరుముతూ
మాయోను ఎడారిలోకి వచ్చాడు. **26** సౌలు
పర్వతానికి ఒకవైపుకు వచ్చినప్పుడు దావీదు,
అతని మనుషులు పర్వతానికి ఇంకోవైపున
ఉన్నారు. అప్పుడు దావీదు సౌలు నుండి తప్పిం
చుకోవడానికి త్వరత్వరగా వెళ్తున్నాడు;[c] కానీ
సౌలు, అతని మనుషులు దావీదును, అతని
మనుషుల్ని పట్టుకోవడానికి అంతకంతకూ దగ్గ
రగా వస్తూ ఉన్నారు.[d] **27** అయితే, ఒక సందే
శకుడు సౌలు దగ్గరికి వచ్చి, "త్వరగా రా, ఫిలిష్తీ
యులు దేశం మీద దాడి చేశారు!" అని అన్నాడు.
**28** అప్పుడు సౌలు దావీదును తరమడం ఆపి[e]
ఫిలిష్తీయుల్ని ఎదుర్కోవడానికి వెళ్లాడు. అందుకే
ఆ స్థలానికి వేరుపర్చే బండ అని పేరు పెట్టారు.
**29** తర్వాత దావీదు అక్కడి నుండి వెళ్లి ఏన్గెదీ[f]
దగ్గర, చేరుకోవడానికి కష్టమైన స్థలాల్లో నివ
సించాడు.

**24** సౌలు ఫిలిష్తీయుల్ని తరిమి వెనక్కి
వచ్చిన వెంటనే, "ఇదిగో! దావీదు
ఏన్గెదీ ఎడారిలో ఉన్నాడు"[g] అని అతనికి
చెప్పారు.
**2** దాంతో సౌలు ఇశ్రాయేలు అంతటి నుండి
3,000 మందిని ఎంచుకొని దావీదును, అతని
మనుషుల్ని పట్టుకోవడానికి కొండమేకలు ఉండే
నిటారైన కొండలకు వెళ్లాడు. **3** సౌలు దారిలో
ఉన్న రాతి గొర్రెల దొడ్ల దగ్గరికి వచ్చాడు. అక్కడ
ఒక గుహ ఉంది. అతను కాలకృత్యాలు తీర్చు
కోవడానికి* అందులోకి వెళ్లాడు. ఆ సమ
యంలో దావీదు, అతని మనుషులు గుహ వెనక[h]
కూర్చొని సేదదీరుతున్నారు. **4** దావీదు మను
షులు అతనితో, "ఇదిగో! యెహోవా నీ శత్రువును
నీ చేతికి అప్పగించాడు,[i] నీ దృష్టికి ఏది మంచి
దనిపిస్తే అది చేయడానికి ఆయన నిన్ను అను
మతిస్తున్నాడు" అన్నారు. దాంతో దావీదు
లేచి సౌలు వేసుకున్న చేతుల్లేని నిలువుటంగీ
అంచును మెల్లగా కోశాడు. **5** అయితే, సౌలు
అంగీ అంచును కోసినందుకు అతని మనస్సాక్షి
అతన్ని గద్దించసాగింది.*[a] **6** అప్పుడు అతను
తన మనుషులతో ఇలా అన్నాడు: "యెహోవా
దృష్టి నుండి చూస్తే, యెహోవా అభిషేకిం
చిన నా ప్రభువు మీద చెయ్యి ఎత్తి అతనికి
ఇలా చేయడం నా ఊహకందని విషయం. ఎందు
కంటే, అతను యెహోవా అభిషేకించిన వ్యక్తి."[b]
**7** ఈ మాటలు చెప్పి దావీదు తన మనుషుల్ని
సౌలు మీద దాడి చేయకుండా ఆపాడు.* సౌలు
గుహలో నుండి బయటికి వచ్చి తన దారిన వెళ్లి
పోయాడు.
**8** తర్వాత దావీదు లేచి గుహలో నుండి బయ
టికి వచ్చి, సౌలు వెనక నుండి, "నా ప్రభూ,
రాజా!" అని బిగ్గరగా పిలిచాడు.[c] సౌలు వెనక్కి
తిరిగి చూసినప్పుడు, దావీదు మోకాళ్లూని,
సాష్టాంగపడ్డాడు. **9** దావీదు సౌలుతో ఇలా
అన్నాడు: "'ఇదిగో! దావీదు నీకు హాని
చేయాలని చూస్తున్నాడు' అని చెప్పే మను
షుల మాటల్ని నువ్వు ఎందుకు వింటున్నావు?[d]
**10** గుహలో యెహోవా నిన్ను నాకు ఎలా అప్ప
గించాడో ఈ రోజు నువ్వు కళ్లారా చూశావు.
నిన్ను చంపమని నాకు ఒకరు చెప్పినప్పుడు,[e]
నేను నీ మీద జాలిపడి, 'నా ప్రభువు యెహోవా
అభిషేకించిన వ్యక్తి[f] కాబట్టి నేను అతని
మీద చెయ్యి ఎత్తను' అన్నాను. **11** ఇదిగో, నా
తండ్రీ, నా చేతిలో ఉన్న నీ అంగీ అంచును
చూడు; నేను నీ అంగీ అంచును కోసినప్పుడు,
నేను నిన్ను చంపగలిగేవాణ్ణే కానీ నేనలా చేయ
లేదు. నీకు హాని చేయాలనే ఉద్దేశం గానీ, నీ
మీద తిరుగుబాటు చేయాలనే ఉద్దేశం గానీ నాకు
లేదని, నేను నీ విషయంలో పాపం చేయలేదని[g]
నువ్వు ఇప్పుడు చూసి అర్థం చేసుకోవచ్చు. కానీ
నువ్వేమో నా ప్రాణం తీయాలని నన్ను వెంటాడు
తున్నావు.[h] **12** యెహోవా నీకూ నాకూ మధ్య
న్యాయం తీర్చాలి.[i] యెహోవా నా కోసం నీమీద
పగతీర్చుకోవాలి.[j] కానీ నా చెయ్యి మాత్రం నీ
మీదికి లేవదు.[k] **13** ఒక ప్రాచీన సామెత
చెప్తున్నట్టు, 'దుష్టుని నుండే దుష్టత్వం వస్తుంది.'
కానీ నా చెయ్యి మాత్రం నీ మీదికి లేవదు.

24:3 *అక్ష., "పాదాల్ని కప్పుకోవడానికి."

24:5 *లేదా "హృదయం నొచ్చుకుంది." 24:7 *లేదా "పంపించేశాడు" అయ్యుంటుంది.

**23వ అధ్యా.**
a 1స 26:2; కీర్త 54:3
b 1స 23:28
c కీర్త 31:22
d కీర్త 17:9
e కీర్త 54:7
f యెహో 15:20, 62; పర 1:14

**24వ అధ్యా.**
g 1స 23:28, 29
h కీర్త 57: పైవిలాసం; కీర్త 142: పైవిలాసం
i 1స 26:8, 23

**2వ వరుస**
a 2స 24:10
b నిర్గ 22:28; 1స 26:11; 2స 1:14; 1ది 16:22
c 1స 26:17
d 1స 26:19
e 1స 24:4
f 1స 9:16; 1స 10:1; 1స 26:9; కీర్త 105:15
g 1స 26:18; కీర్త 35:7
h 1స 23:14
i 1స 26:23
j ద్వితీ 32:35
k 1స 26:11

14 ఇశ్రాయేలు రాజు ఎవర్ని పట్టుకోవ
డానికి బయల్దేరాడు? ఎవర్ని తరుముతున్నాడు?
చచ్చిన కుక్కను కాదా? మిన్నల్లిని కాదా?[a]
15 యెహోవా న్యాయమూర్తిగా ఉండాలి,
ఆయన నీకూ నాకూ మధ్య న్యాయం తీర్చాలి.
ఆయన విషయాన్ని పరిశీలించి నా తరఫున
వాదిస్తాడు,[b] నాకు న్యాయం తీర్చి నీ చేతి నుండి
నన్ను రక్షిస్తాడు."

16 దావీదు మాట్లాడడం పూర్తవ్వగానే సౌలు,
"నా కుమారుడా దావీదూ, ఇది నీ స్వరమేనా?"[c]
అని అడిగి, పెద్దగా ఏడ్వడం మొదలుపెట్టాడు.
17 అతను దావీదుతో ఇలా అన్నాడు: "నువ్వు
నాకన్నా ఎక్కువ నీతిమంతుడివి, ఎందుకంటే
నువ్వు నాతో మంచిగా ప్రవర్తించావు, కానీ నేను
నీకు కీడు చేశాను.[d] 18 అవును, యెహోవా
నన్ను నీ చేతికి అప్పగించినా నువ్వు నన్ను
చంపకుండా నాతో మంచిగా ప్రవర్తించావని
ఈ రోజు చూపించావు.[e] 19 శత్రువు దొరికి
నప్పుడు ఎవరైనా హాని చేయకుండా అతని దారిన
అతన్ని పంపిస్తారా? నువ్వు ఈ రోజు నాకు
చేసినదాన్నిబట్టి యెహోవా నీకు మంచిని ప్రతి
ఫలంగా ఇస్తాడు.[f] 20 ఇదిగో! నువ్వు ఖచ్చి
తంగా రాజుగా పరిపాలిస్తావనీ,[g] నీ చేతిలో
ఇశ్రాయేలు రాజ్యం ఎప్పటికీ ఉంటుందనీ నాకు
తెలుసు. 21 ఇప్పుడు నువ్వు, నా తర్వాత నా
సంతానాన్ని తుడిచివేయవనీ, నా తండ్రి ఇంటి
నుండి నా పేరును కొట్టివేయవనీ[h] యెహోవా
పేరున నాకు ప్రమాణం చేయి."[i] 22 కాబట్టి
దావీదు సౌలుకు ప్రమాణం చేశాడు. తర్వాత
సౌలు ఇంటికి వెళ్లాడు.[j] అయితే దావీదు, అతని
మనుషులు వాళ్లు దాక్కున్న స్థలానికి వెళ్లారు.[k]

25 కొంతకాలానికి సమూయేలు[l] చని
పోయాడు; అతని కోసం ఏడ్వ
డానికి, రామాలోని అతని ఇంటి దగ్గర[m]
అతన్ని పాతిపెట్టడానికి ఇశ్రాయేలీయులందరూ
వచ్చారు. తర్వాత దావీదు లేచి పారాను ఎడా
రికి వెళ్లాడు.

2 మాయోనులో[n] ఒకతను ఉండేవాడు.
అతను కర్మెలులో*[o] పనిచేసేవాడు. అతను చాలా
ధనవంతుడు; అతనికి 3,000 గొర్రెలు, 1,000
మేకలు ఉండేవి. ఆ సమయంలో అతను
కర్మెలులో తన గొర్రెల బొచ్చు కత్తిరిస్తున్నాడు.
3 అతని పేరు నాబాలు,[a] అతని భార్య పేరు
అబీగయీలు.[b] ఆమె వివేచనగలది, అందంగా
ఉంటుంది. కానీ కాలేబు వంశస్థుడైన[c]
ఆమె భర్త కఠినుడు, చెడ్డగా ప్రవర్తించేవాడు.[d]
4 నాబాలు తన గొర్రెల బొచ్చు కత్తిరిస్తున్నాడని
ఎడారిలో ఉన్న దావీదు విన్నాడు. 5 కాబట్టి
దావీదు అతని దగ్గరికి పదిమంది యువకుల్ని
పంపిస్తూ వాళ్లకు ఇలా చెప్పాడు: "మీరు కర్మెలుకు
వెళ్లండి; నాబాలును కలిసి, నేను అతని బాగో
గుల గురించి అడిగానని చెప్పండి. 6 తర్వాత
ఇలా చెప్పండి, 'నువ్వు ఎక్కువకాలం బ్రతకాలి,
నువ్వు బాగుండాలి,* నీ ఇంటివాళ్లూ, నీకు ఉన్న
వన్నీ బాగుండాలి. 7 నువ్వు గొర్రెల బొచ్చు
కత్తిరిస్తున్నావని నేను విన్నాను. నీ గొర్రెల కాప
రులు మాతో ఉన్నప్పుడు మేము వాళ్లకు ఏ
హానీ చేయలేదు,[e] కర్మెలులో ఉన్నంతకాలం
వాళ్లు దేన్నీ పోగొట్టుకోలేదు. 8 నీ సేవకుల్ని
అడుగు, వాళ్లే చెప్తారు. నా యువకుల మీద
నీ దయ ఉండాలి, ఎందుకంటే సంతోషించే సమ
యంలో* మేము వచ్చాం. దయచేసి నువ్వు ఇవ్వ
గలిగింది ఏదైనా నీ సేవకులకు, నీ కుమారుడైన
దావీదుకు ఇవ్వు.' "[f]

9 అప్పుడు, దావీదు యువకులు వెళ్లి ఆ మాట
లన్నీ దావీదు పేరు మీద నాబాలుకు చెప్పారు.
వాళ్లు అలా చెప్పగానే, 10 నాబాలు దావీదు
సేవకులతో ఇలా అన్నాడు: "దావీదు ఎవడు?
యెష్షయి కుమారుడు ఎవడు? ఈ రోజుల్లో
చాలామంది తమ యజమానుల దగ్గర నుండి
తప్పించుకొని పారిపోతున్నారు.[g] 11 నేను నా
రొట్టెను, నీళ్లను, నా గొర్రెల బొచ్చు కత్తిరించే
వాళ్ల కోసం నేను వధించిన మాంసాన్ని తీసు
కొని ఎక్కడి నుండి వచ్చారో తెలియని మనుషు
లకు ఇవ్వాలా?"

12 దాంతో దావీదు యువకులు తిరి
గొచ్చి, అతను అన్న మాటలన్నిటినీ దావీదుకు
చెప్పారు. 13 వెంటనే దావీదు తన మనుషు

25:2 *ఇది యూదాలోని ఒక నగరం; కర్మెలు పర్వతం కాదు.

25:6 *లేదా "నీకు శాంతి ఉండాలి." 25:8 *అక్ష., "మంచి రోజున."

24వ అధ్యా.
a 1స 26:20
b 1స 25:39; కీర్త 35:1
c 1స 26:17
d 1స 26:21
e 1స 24:4, 10
f 1స 26:25; కీర్త 18:20
g 1స 13:14; 1స 15:28; 1స 18:8; 1స 20:31; 1స 23:17
h 2స 9:1; 2స 21:7
i లేవీ 19:12; ద్వితీ 6:13
j 1స 15:34
k 1స 23:29

25వ అధ్యా.
l 1స 1:20; 1స 2:18; 1స 3:20; కీర్త 99:6
m 1స 7:15, 17
n 1స 23:24
o యెహో 15:20, 55

2వ వరుస
a 1స 25:25
b 1స 27:3
c సం 13:6; సం 32:11, 12
d 1స 25:17, 21
e 1స 25:14-16
f ద్వితీ 15:7
g 1స 22:2

లతో, "మీలో ప్రతీ ఒక్కరు మీ మీ కత్తులు ధరిం
చండి!" అని చెప్పాడు.[a] అప్పుడు వాళ్లందరూ
తమ కత్తులు ధరించారు, దావీదు కూడా తన
కత్తి ధరించాడు; దావీదు వెంట దాదాపు 400
మంది వెళ్లారు, 200 మంది సామాను దగ్గర ఉండి
పోయారు.

**14** ఈలోగా, నాబాలు సేవకుడు ఒకతను
నాబాలు భార్య అబీగయీలుకు ఇలా చెప్పాడు:
"ఇదిగో! మన యజమానికి మంచి జరగా
లని కోరుకుంటున్నట్టు చెప్పడానికి ఎడారి
నుండి దావీదు మనుషుల్ని పంపించాడు. కానీ
అతను వాళ్లను అవమానిస్తూ గట్టిగా అరిచాడు.[b]
**15** వాళ్లు మాతో ఎంతో మంచిగా ఉన్నారు.
వాళ్లు మాకు ఎప్పుడూ హాని చేయలేదు. మేము
వాళ్లతోపాటు పొలంలో ఉన్నంతకాలం ఏ ఒక్కటీ
పోగొట్టుకోలేదు.[c] **16** మేము మందను కాస్తూ
వాళ్లతో ఉన్నంతకాలం, వాళ్లు రాత్రింబగళ్లు
మా చుట్టూ రక్షణ గోడలా ఉన్నారు. **17** మన
యజమాని మీదికి, అతని కుటుంబమంతటి
మీదికి ఖచ్చితంగా విపత్తు రాబోతోంది,[d] కాబట్టి
ఇప్పుడు నువ్వు ఏమి చేయాలో నిర్ణయించుకో.
అతను ఎంత పనికిమాలినవాడంటే,[e] అతనితో
ఎవ్వరూ మాట్లాడలేరు."

**18** అబీగయీలు[f] వెంటనే 200 రొట్టెల్ని,
రెండు పెద్ద కుండల్లో ద్రాక్షారసాన్ని, సిద్ధం చేసిన
ఐదు గొర్రెల్ని, ఐదు సీయ కొలతల* వేయిం
చిన ధాన్యాన్ని, 100 ఎండుద్రాక్ష రొట్టెల్ని, 200
అంజూర రొట్టెల్ని తీసుకొని వాటన్నిటినీ
గాడిదల మీద పెట్టించింది.[g] **19** తర్వాత ఆమె
తన సేవకులతో, "మీరు నా ముందు వెళ్లండి;
నేను మీ వెనక వస్తాను" అని చెప్పింది. కానీ తన
భర్త నాబాలుకు ఆమె ఏమీ చెప్పలేదు.

**20** ఆమె గాడిద మీద కిందికి వస్తుండగా
కొండ అడ్డుగా ఉండడంతో ఆమెవైపుగా వస్తున్న
దావీదు, అతని మనుషులు ఆమెను చూడ
లేదు. తర్వాత ఆమె వాళ్లను కలిసింది.
**21** అప్పటివరకు దావీదు ఇలా అంటూ
ఉన్నాడు: "నేను ఎడారిలో అతనికి ఉన్నవన్నీ
అనవసరంగా కాపాడుతూ వచ్చాను. అత
నికి చెందినదేదీ పోలేదు.[a] అయినాసరే, నేను
చేసిన మేలుకు బదులుగా అతను నాకు కీడే
చేస్తున్నాడు.[b] **22** నేను ఉదయం కల్లా అతనికి
చెందిన ఒక్క మగవాడినైనా బ్రతకనిస్తే, దేవుడు
దావీదు శత్రువుల మీద* పగ తీర్చుకోవాలి.
ఆయన వాళ్లను ఇంకా తీవ్రంగా శిక్షించాలి."

**23** అబీగయీలు దావీదును చూడగానే
త్వరత్వరగా గాడిద మీద నుండి దిగి, దావీదు
ముందు మోకాళ్లూని సాష్టాంగ నమస్కారం
చేసింది. **24** ఆ తర్వాత ఆమె అతని కాళ్లమీద
పడి ఇలా చెప్పింది: "నా ప్రభూ, ఆ నింద నా మీదికి
రానివ్వు; నీ సేవకురాలిని మాట్లాడనివ్వు, నీ సేవ
కురాలు చెప్పేది విను. **25** నా ప్రభూ, పనికి
మాలినవాడైన[c] ఆ నాబాలును దయచేసి పట్టిం
చుకోకు, అతను తన పేరుకు తగ్గట్టే ఉన్నాడు.
అతని పేరే నాబాలు,* మూర్ఖత్వం అతని
స్వభావం. కానీ, నా ప్రభువు పంపించిన మను
షుల్ని నీ సేవకురాలు చూడలేదు. **26** నా
ప్రభూ, యెహోవా జీవం తోడు, నీ జీవం తోడు, నీ
మీదికి రక్తాపరాధం రాకుండా,[d] నీ చేతులతో
నువ్వే పగతీర్చుకోకుండా* యెహోవాయే నిన్ను
ఆపాడు.[e] నీ శత్రువులూ, నా ప్రభువుకు హాని
చేయాలనుకునేవాళ్లూ నాబాలులా అవ్వాలి.
**27** నా ప్రభువు కోసం నీ సేవకురాలు తీసు
కొచ్చిన ఈ కానుకను*[f] నా ప్రభువును అను
సరిస్తున్న యువకులకు ఇవ్వు.[g] **28** దయ
చేసి నీ సేవకురాలి అపరాధాన్ని క్షమించు.
యెహోవా తప్పకుండా నా ప్రభువు ఇంటిని
చాలాకాలం కొనసాగనిస్తాడు.[h] ఎందుకంటే నా
ప్రభువు, యెహోవా యుద్ధాల్ని పోరాడు
తున్నాడు,[i] అలాగే, నీ రోజులన్నిట్లో ఎలాంటి
చెడు నీలో కనిపించలేదు.[j] **29** ఎవరైనా లేచి
నిన్ను తరిమి, నీ ప్రాణం తీయడానికి ప్రయత్నిం
చినప్పుడు, నీ దేవుడైన యెహోవా నా ప్రభువు
ప్రాణాన్ని జీవపు మూటలో భద్రంగా చుడతాడు.
కానీ నీ శత్రువుల ప్రాణాల్ని ఆయన వడిసెల

**25వ అధ్యా.**
a కీర్త 37:8; సామె 15:1; ప్రస 7:9
b 1స 25:10
c 1స 25:7
d 1స 25:13
e 1స 25:3
f 1స 25:3
g 2స 16:1; 2స 17:27-29

**2వ వరుస**
a 1స 25:7
b 1స 25:10; కీర్త 35:12
c 1స 25:17
d ఆది 9:6
e ఆది 20:6
f 1స 25:18
g 1స 22:2; 1స 25:13
h 1స 15:28; 2స 7:8, 11; 1రా 9:5
i 1స 17:45; 1స 18:17
j 1స 24:11; 1రా 15:5

25:18 *అప్పట్లో ఒక సీయ 7.33 లీటర్లతో (దాదాపు 10 కిలోలతో) సమానం. అనుబంధం B14 చూడండి.

25:22 *లేదా "దావీదు మీద" అయ్యుంటుంది. 25:25 *"తెలివితక్కువవాడు; మూర్ఖుడు" అని అర్థం. 25:26 *లేదా "రక్షణ సంపాదించుకోకుండా." 25:27 *అక్ష., "దీవెనను."

లోని రాళ్లలా విసురుతాడు. 30 యెహోవా
తాను వాగ్దానం చేసిన మంచి విషయాలన్నీ
నా ప్రభువు కోసం చేసి, ఆయన నిన్ను ఇశ్రా
యేలు మీద నాయకునిగా నియమించినప్పుడు,[a]
31 నా ప్రభువైన నువ్వు, కారణం లేకుండా రక్తం
చిందించావని, నీ చేతులతో నువ్వే పగతీర్చు
కున్నావని* నీ హృదయంలో బాధపడకుండా,
పశ్చాత్తాపపడకుండా ఉంటావు.[b] యెహోవా నా
ప్రభువైన నీకు మేలు చేసినప్పుడు, నీ సేవకు
రాల్ని గుర్తుచేసుకో.”

32 అప్పుడు దావీదు అబీగయీలుతో ఇలా
అన్నాడు, “ఈ రోజు నన్ను కలవడానికి నిన్ను
పంపించిన ఇశ్రాయేలు దేవుడైన యెహోవా
స్తుతించబడాలి! 33 నువ్వు మంచి వివేచనతో
ప్రవర్తించినందుకు దేవుడు నిన్ను దీవించాలి!
నా మీదికి రక్తాపరాధం రాకుండా,[c] నా చేతులతో
పగతీర్చుకోకుండా* నన్ను ఆపినందుకు నువ్వు
దీవెన పొందాలి. 34 నీకు హాని చేయకుండా[d]
నన్ను ఆపిన ఇశ్రాయేలు దేవుడైన యెహోవా
జీవం తోడు, నువ్వు నన్ను కలవడానికి త్వరగా
రాకపోయుంటే,[e] ఉదయానికల్లా నాబాలుకు
చెందిన ఒక్క మగవాడు కూడా మిగిలివుండే
వాడు కాదు.”[f] 35 దాంతో దావీదు తన కోసం
అబీగయీలు తెచ్చినవాటిని తీసుకొని ఆమెతో,
“నువ్వు ప్రశాంతంగా నీ ఇంటికి వెళ్లు. చూడు,
నేను నీ మాట విన్నాను. నీ కోరికను మన్నిస్తాను”
అన్నాడు.

36 తర్వాత అబీగయీలు నాబాలు దగ్గ
రికి వెళ్లింది. అతను తన ఇంట్లో ఒక
రాజులా విందు చేసుకుంటున్నాడు. నాబాలు*
చాలా ఉల్లాసంగా ఉన్నాడు, విపరీతంగా తాగి
ఉన్నాడు. అబీగయీలు తెల్లారేవరకు అతనికి
ఒక్కమాట కూడా చెప్పలేదు. 37 ఉదయం
నాబాలు మత్తు దిగిన తర్వాత, అతని భార్య ఆ
విషయాల్ని అతనికి చెప్పింది. అప్పుడు
అతని గుండె, చనిపోయిన వ్యక్తి గుండెలా
అయ్యింది. అతను రాయిలా బిగుసుకుపో
యాడు. 38 దాదాపు పది రోజుల తర్వాత
యెహోవా నాబాలును మొత్తడంతో అతను చని
పోయాడు.

39 నాబాలు చనిపోయాడని దావీదు విన్న
ప్పుడు, అతను ఇలా అన్నాడు: “యెహోవా
స్తుతించబడాలి. నాబాలు చేసిన అవమానం[a]
విషయంలో ఆయన నా తరఫున వాదించి,[b] తన
సేవకుడు ఏ తప్పూ చేయకుండా చూశాడు;[c]
యెహోవా నాబాలు చెడుతనాన్ని అతని తల
మీదికే రప్పించాడు!” తర్వాత దావీదు తాను
అబీగయీలును పెళ్లి చేసుకోవాలని అనుకుం
టున్నట్టు ఆమెకు కబురు పంపించాడు.
40 దాంతో దావీదు సేవకులు కర్మెలులో అబీగ
యీలు దగ్గరికి వచ్చి, “నిన్ను తన భార్యగా
చేసుకోవాలని దావీదు మమ్మల్ని నీ దగ్గరికి
పంపించాడు” అని ఆమెతో అన్నారు. 41 ఆమె
వెంటనే లేచి నేలమీద సాష్టాంగపడి, “ఒక సేవ
కురాలిగా నా ప్రభువు సేవకుల పాదాలు కడగ
డానికి[d] నేను సిద్ధంగా ఉన్నాను” అంది.
42 అప్పుడు అబీగయీలు[e] వెంటనే లేచి తన
గాడిదమీద బయల్దేరింది. ఆమె వెనక ఆమె ఐదు
గురు సేవకురాళ్లు నడుస్తూ వెళ్లారు. ఆమె దావీదు
మనుషులతోపాటు వెళ్లింది; దావీదుకు భార్య
అయ్యింది.

43 దావీదు యెజ్రెయేలుకు[f] చెందిన అహీ
నోయమును[g] కూడా పెళ్లి చేసుకున్నాడు. ఈ
ఇద్దరు స్త్రీలు అతని భార్యలయ్యారు.[h]

44 అయితే సౌలు తన కూతురూ, దావీదు
భార్యా అయిన మీకాలును[i] గల్లీముకు చెందిన
లాయిషు కుమారుడైన పల్తీకి[j] ఇచ్చాడు.

**26** కొంతకాలానికి జీఫు[k] మనుషులు గిబి
యాలో[l] ఉన్న సౌలు దగ్గరికి వచ్చి,
“దావీదు యెషీమోనుకు* ఎదురుగా ఉన్న
హకీలా కొండమీద దాక్కున్నాడు” అని చెప్పారు.[m]
2 దాంతో సౌలు లేచి ఇశ్రాయేలులో నుండి
ఎంపికచేయబడిన 3,000 మందిని తీసుకొని
దావీదును వెదకడం కోసం జీఫు ఎడారిలోకి
వెళ్లాడు.[n] 3 సౌలు యెషీమోనుకు ఎదురుగా
ఉన్న హకీలా కొండమీద దారి పక్కన మకాం
వేశాడు. దావీదు అప్పుడు ఎడారిలో నివ

25:31 *లేదా “రక్షణ సంపాదించుకున్నావని.”
25:33 *లేదా “రక్షణ సంపాదించుకోకుండా.”
25:36 *అక్ష., “నాబాలు హృదయం.”
26:1 *లేదా “ఎడారి; ఎండిన ప్రదేశం” అయ్యుంటుంది.

**25వ అధ్యా.**
a 1స 13:13, 14; 1స 23:17; 2స 6:21; 2స 7:8; కీర్త 89:20
b ద్వితీ 32:35; 1స 24:15
c ద్వితీ 19:10; 1స 25:26
d 1స 25:24
e 1స 25:18
f 1స 25:22

**2వ వరుస**
a 1స 25:10, 14
b 1స 24:15; కీర్త 35:1
c 1స 25:34
d ఆది 18:3, 4; లూకా 7:44
e 1స 25:3
f యెహో 15:20, 56
g 1స 27:3; 2స 3:2; 1ది 3:1
h 1స 30:5; 2స 5:13
i 1స 18:20
j 2స 3:14, 15

**26వ అధ్యా.**
k యెహో 15:20, 55
l న్యా 19:14; 1స 10:26
m 1స 23:14; 1స 23:19, 24; కీర్త 54: పైవిలాసం
n 1స 24:2

సిస్తున్నాడు. తనను వెదకడానికి సౌలు ఎడా
రిలోకి వచ్చాడని దావీదుకు తెలిసింది.
4 కాబట్టి సౌలు నిజంగా వచ్చాడో లేదో తెలుసు
కోవడానికి దావీదు గూఢచారుల్ని పంపించాడు.
5 తర్వాత దావీదు సౌలు ఉన్న స్థలానికి వెళ్లాడు.
సౌలు, అలాగే అతని సైన్యాధిపతీ నేరు కుమా
రుడూ అయిన అబ్నేరు[a] పడుకొనివున్న స్థలాన్ని
దావీదు చూశాడు; శిబిరంలో సౌలు పడుకొని
ఉన్నాడు. అతని చుట్టూ సైనికులు ఉన్నారు.
6 అప్పుడు దావీదు హిత్తీయుడైన[b] అహీమెలె
కును, సెరూయా కుమారుడూ[c] యోవాబు సహో
దరుడూ అయిన అబీషైను,[d] "శిబిరంలో ఉన్న
సౌలు దగ్గరికి నాతోపాటు ఎవరు వస్తారు?"
అని అడిగాడు. దానికి అబీషై, "నేను నీతో
వస్తాను" అన్నాడు. 7 దాంతో దావీదు, అబీషై
రాత్రిపూట సైనికులు ఉన్న చోటికి వెళ్లారు. అక్కడ
శిబిరంలో సౌలు నిద్రపోతుండడం, అతని తల
పక్కన అతని ఈటె నేలలో గుచ్చివుండడం వాళ్లు
చూశారు; అబ్నేరు, సైనికులు అతని చుట్టూ పడు
కొని ఉన్నారు.

8 అప్పుడు అబీషై దావీదుతో, "దేవుడు ఈ
రోజు నీ శత్రువును నీ చేతికి అప్పగించాడు.[e]
ఇప్పుడు దయచేసి ఒకే ఒక్కసారి అతన్ని ఈటెతో
భూమిలోకి గుచ్చేందుకు నన్ను అనుమతించు.
నేను రెండోసారి పొడవాల్సిన అవసరం ఉండదు"
అని అన్నాడు. 9 అయితే దావీదు అబీషైతో,
"అతనికి హాని చేయొద్దు, యెహోవా అభిషేకిం
చిన వ్యక్తి[f] మీద చెయ్యి ఎత్తి ఎవరు నిర్దోష
లుగా ఉండగలరు?"[g] అన్నాడు. 10 దావీదు
ఇంకా ఇలా అన్నాడు: "యెహోవా జీవం తోడు,
యెహోవాయే స్వయంగా అతన్ని చంపుతాడు,[h]
లేదా ఏదోకరోజు అందరిలా అతనూ చనిపో
తాడు,[i] లేదా యుద్ధానికి వెళ్లి అక్కడ నాశన
మౌతాడు.[j] 11 కానీ యెహోవా దృష్టి నుండి
చూస్తే, యెహోవా అభిషేకించిన వ్యక్తి మీద నా
చెయ్యి ఎత్తడం నా ఊహకందని విషయం![k] అతని
తల పక్కన ఉన్న ఈటెను, నీళ్ల కూజాను దయ
చేసి తీసుకురా, మనం వెళ్లిపోదాం." 12 అలా
దావీదు సౌలు తల పక్కనున్న ఈటెను, నీళ్ల
కూజాను తీసుకున్నాడు, వాళ్లు అక్కడి నుండి
వెళ్లిపోయారు. వాళ్లను ఎవ్వరూ చూడలేదు,[l]
గమనించలేదు, ఎవ్వరూ లేవలేదు. వాళ్లందరూ

**26వ అధ్యా.**
a 1స 14:50, 1స 17:55, 2స 2:8, 2స 3:27
b ఆది 10:15
c 2స 2:18, 1ది 2:15, 16
d 2స 16:9, 2స 18:5, 2స 23:18
e 1స 24:4, 1స 26:23
f 1స 10:1
g 1స 24:6, 2స 1:14, 1ది 16:22, కీర్త 20:6
h ద్వితీ 32:35, 1స 24:12, 1స 25:38, కీర్త 94:1, 23
i కీర్త 37:12, 13
j 1స 31:3, 6
k లేవీ 19:18, 1స 24:6, 1ది 16:22, కీర్త 105:15
l 1స 24:4

**2వ వరుస**
a 1స 14:50, 1స 17:55, 2స 2:8, 2స 3:8
b 1స 26:8
c 1స 9:16, 17, 1స 10:1
d 1స 26:11
e 1స 24:8, 16
f కీర్త 35:7
g 1స 24:9, 11
h 1స 24:9
i నిర్గ 19:5, ద్వితీ 26:18

నిద్రలో ఉన్నారు. ఎందుకంటే యెహోవా వాళ్లకు
గాఢనిద్ర కలిగించాడు. 13 తర్వాత దావీదు
అవతలి వైపుకు వెళ్లి, కాస్త దూరంలో ఉన్న కొండ
శిఖరం మీద నిలబడ్డాడు. వాళ్లకూ వీళ్లకూ మధ్య
చాలా దూరం ఉంది.

14 అప్పుడు దావీదు సౌలు సైన్యాన్ని, నేరు
కుమారుడైన అబ్నేరును[a] గట్టిగా పిలుస్తూ,
"అబ్నేరూ, నువ్వు జవాబివ్వవా?" అన్నాడు.
అందుకు అబ్నేరు, "రాజును పిలుస్తుంది
ఎవరు?" అన్నాడు. 15 దావీదు అబ్నేరుతో
ఇలా అన్నాడు: "నువ్వు యోధుడివి కాదా?
ఇశ్రాయేలులో నీలాంటివాళ్లు ఎవరైనా ఉన్నారా?
అలాంటిది నువ్వు నీ ప్రభువైన రాజుకు ఎందుకు
కాపలా కాయలేదు? నీ ప్రభువైన రాజును చంప
డానికి సైనికుల్లో ఒకడు అక్కడికి వచ్చాడు.[b]
16 నువ్వు చేసింది మంచిదికాదు. యెహోవా
జీవంతోడు, నువ్వు మరణశిక్షకు అర్హుడివి. ఎందు
కంటే నువ్వు యెహోవా అభిషేకించిన వ్యక్తి[c]
అయిన నీ ప్రభువుకు కాపలా కాయలేదు.
ఇప్పుడు చుట్టూ చూడు! రాజు తల పక్కన ఉన్న
అతని ఈటె, నీళ్ల కూజా ఎక్కడ ఉన్నాయి?"[d]

17 అప్పుడు సౌలు దావీదు స్వరాన్ని గుర్తు
పట్టి, "దావీదూ, నా కుమారుడా, ఇది నీ స్వర
మేనా?"[e] అని అడిగాడు. దానికి దావీదు, "నా
ప్రభువైన రాజా, ఇది నా స్వరమే" అన్నాడు.
18 దావీదు ఇంకా ఇలా అన్నాడు: "నా ప్రభువు
తన సేవకుణ్ణి ఎందుకు తరుముతున్నాడు?[f]
నేను ఏమి చేశాను? నేను చేసిన తప్పేంటి?[g]
19 నా ప్రభువైన రాజా, దయచేసి నీ సేవ
కుడు చెప్పేది విను, ఒకవేళ యెహోవాయే నిన్ను
నా మీదికి రేపి ఉంటే, ఆయన నా ధాన్యార్పణను
స్వీకరించాలి. కానీ ఒకవేళ మనుషులు నిన్ను
ఉసిగొల్పి ఉంటే,[h] వాళ్లు యెహోవా ఎదుట
శాపగ్రస్తులు అవుతారు. ఎందుకంటే వాళ్లు నాతో,
'వెళ్లి వేరే దేవుళ్లను పూజించు!' అంటూ నన్ను
ఈ రోజు యెహోవా ప్రజల*[i] నుండి దూరంగా
వెళ్లగొట్టారు. 20 ఇప్పుడు యెహోవా సన్ని
ధికి దూరంగా నా రక్తం నేలమీద పడనివ్వొద్దు.
కొండల్లో ఒక కౌజుపిట్టను తరుముతున్నట్టు

**26:19** *అక్ష., "స్వాస్థ్యం," ఇది ప్రజల్ని అలాగే వాళ్లు పొందిన భూమిని సూచించవచ్చు.

ఇశ్రాయేలు రాజు ఒక మిన్నల్లిని[a] వెదకడానికి
బయల్దేరాడు.”
21 అప్పుడు సౌలు, “నేను పాపం చేశాను.[b]
దావీదూ, నా కుమారుడా, వెనక్కి వచ్చేయి, నేను
ఇకమీదట నీకు ఏ హానీ చేయను. ఎందుకంటే
నువ్వు ఈ రోజు నా ప్రాణాన్ని ఎంతో విలువై
నదిగా చూశావు.[c] నిజమే, నేను మూర్ఖంగా
ప్రవర్తించి, ఘోరమైన తప్పు చేశాను” అన్నాడు.
22 అప్పుడు దావీదు ఇలా అన్నాడు:
“ఇదిగో రాజు ఈటె. యువకుల్లో ఎవరైనా
ఇక్కడికి వచ్చి దీన్ని తీసుకెళ్లొచ్చు. 23 ప్రతీ
ఒక్కరికి వాళ్లవాళ్ల నీతినిబట్టి, నమ్మకత్వాన్ని
బట్టి యెహోవాయే ప్రతిఫలమిస్తాడు.[d] ఎందు
కంటే, ఈ రోజు యెహోవా నిన్ను నా చేతికి
అప్పగించినా నేను మాత్రం యెహోవా అభిషే
కించిన వ్యక్తి మీద నా చెయ్యి ఎత్తడానికి ఇష్టపడ
లేదు.[e] 24 ఇదిగో! ఈ రోజు నీ ప్రాణం
నా దృష్టిలో అమూల్యమైనదిగా ఉన్నట్టే, నా
ప్రాణం కూడా యెహోవా దృష్టిలో అమూల్యమైన
దిగా ఉండాలి; ఆయన నన్ను కష్టాలన్నిట్లో
నుండి రక్షించాలి.”[f] 25 దానికి సౌలు దావీ
దుతో, “దావీదూ, నా కుమారుడా, నువ్వు దీవిం
చబడాలి. నువ్వు గొప్ప పనులు చేస్తావు, తప్ప
కుండా విజయం సాధిస్తావు”[g] అన్నాడు. తర్వాత
దావీదు తన దారిన వెళ్లిపోయాడు, సౌలు తన
చోటికి తిరిగెళ్లిపోయాడు.[h]

**27** అయితే, దావీదు తన హృదయంలో
ఇలా అనుకున్నాడు: “ఏదోకరోజు
నేను సౌలు చేతిలో చనిపోతాను. కాబట్టి నేను
ఫిలిష్తీయుల దేశానికి పారిపోవడం మంచిది;[i]
అప్పుడు సౌలు ఇశ్రాయేలు ప్రాంతాలన్నిట్లో నా
కోసం వెదకడం మానేస్తాడు,[j] నేను అతని
చేతిలో నుండి తప్పించుకుంటాను.” 2 దాంతో
దావీదు తనతో ఉన్న 600 మందితో[k] బయల్దేరి,
గాతు రాజూ మాయోకు కుమారుడూ అయిన
ఆకీషు[l] దగ్గరికి వెళ్లాడు. 3 దావీదు, అతని
మనుషులు వాళ్లవాళ్ల కుటుంబాలతో గాతులో
ఆకీషు దగ్గర నివసించారు. దావీదుతో అతని
ఇద్దరు భార్యలు ఉన్నారు; వాళ్లు, యెజ్రెయేలుకు
చెందిన అహీనోయము, చనిపోయిన నాబాలుకు
భార్యా కర్మెలువాసీ అయిన అబీగయీలు.[m]

4 దావీదు గాతుకు పారిపోయాడన్న వార్త
సౌలుకు అందినప్పుడు, అతను దావీదు కోసం
వెదకడం మానేశాడు.[a]
5 తర్వాత దావీదు ఆకీషుతో, “నీ దయ నా
మీద ఉంటే, ఏదైనా ఒక చిన్న నగరంలో
నేను నివసించేలా నాకు ఒక స్థలమివ్వు.
నీ సేవకుడు నీతోపాటు రాజనగరంలో నివ
సించడం దేనికి?” అన్నాడు. 6 కాబట్టి ఆకీషు
ఆ రోజు అతనికి సిక్లగు[b] నగరాన్ని ఇచ్చాడు.
అందుకే సిక్లగు నేటివరకు యూదా రాజులకు
చెందుతుంది.
7 దావీదు ఫిలిష్తీయుల దేశంలో నివసిం
చిన మొత్తం కాలం ఒక సంవత్సరం,
నాలుగు నెలలు.[c] 8 ఆ సమయంలో దావీదు
తన మనుషులతో కలిసి గెషూరీయుల్ని,[d] గెజె
రీయుల్ని, అమాలేకీయుల్ని[e] దోచుకోవడానికి
వెళ్లేవాడు. ఎందుకంటే వాళ్లు తెలెము మొద
లుకొని షూరు[f] వరకు, కింది వైపు ఐగుప్తు
దేశం వరకు ఉన్న ప్రాంతంలో నివసించేవాళ్లు.
9 దావీదు ఆ దేశం మీద దాడిచేసినప్పుడు స్త్రీని
గానీ పురుషుణ్ణి గానీ ప్రాణాలతో విడిచిపెట్టే
వాడు కాదు.[g] కానీ మందల్ని, పశువుల్ని, గాడి
దల్ని, ఒంటెల్ని, బట్టల్ని దోచుకొని ఆకీషు దగ్గ
రికి తిరిగొచ్చేవాడు. 10 ఆకీషు, “ఈ రోజు
నువ్వు ఎక్కడ దోచుకున్నావు?” అని అడిగే
వాడు. దానికి దావీదు, “యూదా దక్షిణాన”*[h]
అని గానీ, “యెరహ్మెయేలీయుల[i] ప్రాంతానికి
దక్షిణాన” అని గానీ, “కేనీయుల[j] ప్రాంతా
నికి దక్షిణాన” అని గానీ జవాబిచ్చేవాడు.
11 గాతుకు తీసుకురావాల్సి వస్తుందని దావీదు
స్త్రీని గానీ పురుషుణ్ణి గానీ ప్రాణాలతో విడిచి
పెట్టేవాడు కాదు. “‘దావీదు ఇలా చేశాడు’ అని
వాళ్లు మన గురించి వీళ్లకు చెప్పకూడదు” అని
దావీదు అనేవాడు. (ఫిలిష్తీయుల దేశంలో
ఉన్నంతకాలం అతను అలా చేస్తూ వచ్చాడు.)
12 కాబట్టి ఆకీషు, ‘అతను ఖచ్చితంగా తన ప్రజ
లైన ఇశ్రాయేలీయుల మధ్య అసహ్యకరమైన
వ్యక్తి అయ్యాడు. అందుకే అతను ఎప్పటికీ నా
సేవకునిగా ఉంటాడు’ అని అనుకొని దావీదును
నమ్మాడు.

27:10 *లేదా “నెగెబులో.”

**26వ అధ్యా.**
a 1స 24:14
b 1స 24:17
c 1స 24:10; 1స 26:11
d కీర్త 7:8; కీర్త 18:20
e 1స 24:6; 1స 26:9
f కీర్త 34:19
g 1స 24:19
h 1స 24:22; 1స 27:4

**27వ అధ్యా.**
i 1స 19:18; 1స 22:1, 5
j 1స 23:23
k 1స 25:13; 1స 30:9
l 1స 21:10, 14; 1స 27:12
m 1స 25:39, 42

**2వ వరుస**
a 1స 23:14; 1స 26:25
b యెహో 19:1, 5; 1స 30:1; 2స 1:1; 1ది 12:1, 20
c 1స 29:3
d యెహో 13:1, 2
e ఆది 36:12; నిర్గ 17:8, 14; సం 13:29; 2స 1:1
f ఆది 25:17, 18; నిర్గ 15:22; 1స 15:7
g ద్వితీ 25:19; 1స 15:3
h యెహో 15:1, 2
i 1ది 2:9
j సం 24:21; 1స 15:6

**28** ఆ రోజుల్లో ఫిలిష్తీయులు ఇశ్రాయే
లుతో యుద్ధం చేయడానికి తమ
సైన్యాల్ని సమకూర్చుకున్నారు. అప్పుడు ఆకీషు
దావీదుతో, “నువ్వూ, నీ మనుషులూ నాతో
పాటు యుద్ధానికి రావాలని నీకు తెలుసు కదా?”
అన్నాడు.[a] **2** దానికి దావీదు ఆకీషుతో, “నీ
సేవకుడు ఏమి చేస్తాడో నీకు బాగా తెలుసు”
అన్నాడు. ఆకీషు దావీదుతో, “అందుకే నేను
నిన్ను నా శాశ్వత అంగరక్షకునిగా నియమి
స్తాను” అన్నాడు.[b]

**3** అప్పటికి సమూయేలు చనిపోయాడు.
ఇశ్రాయేలీయులందరూ అతని గురించి ఏడ్చారు,
అతన్ని తన సొంత నగరమైన రామాలో[c]
పాతిపెట్టారు. చనిపోయినవాళ్లను సంప్రదించేవా
ళ్లను, సోదె చెప్పేవాళ్లను సౌలు దేశం నుండి వెళ్ల
గొట్టాడు.[d]

**4** ఫిలిష్తీయులు సమకూడి, షూనేముకు[e]
వెళ్లి అక్కడ మకాం వేశారు. దాంతో సౌలు
ఇశ్రాయేలీయులందర్నీ పోగుచేశాడు. వాళ్లు
గిల్బోవలో[f] మకాం వేశారు. **5** ఫిలిష్తీయుల
దండును చూసినప్పుడు సౌలు భయపడ్డాడు,
అతని గుండె దడదడ కొట్టుకుంది.[g] **6** సౌలు
యెహోవా దగ్గర విచారణ చేశాడు[h] కానీ
యెహోవా అతనికి కలల ద్వారా గానీ, ఊరీము[i]
ద్వారా గానీ, ప్రవక్తల ద్వారా గానీ అస్సలు
జవాబివ్వలేదు. **7** చివరికి సౌలు తన సేవ
కులతో, “చనిపోయినవాళ్లను సంప్రదించే స్త్రీని[j]
నా కోసం వెదకండి. నేను ఆమె దగ్గరికి వెళ్లి
ఆమెను అడుగుతాను” అన్నాడు. దానికి అతని
సేవకులు, “ఇదిగో! చనిపోయినవాళ్లను సంప్ర
దించే ఒక స్త్రీ ఏన్దోరులో[k] ఉంది” అని జవా
బిచ్చారు.

**8** దాంతో సౌలు మారువేషం వేసుకొని వేరే
బట్టలు ధరించి రాత్రిపూట తన ఇద్దరు మను
షుల్ని వెంటబెట్టుకొని ఆ స్త్రీ దగ్గరికి వెళ్లాడు.
అతను ఇలా అన్నాడు: “చనిపోయిన
వాళ్లను సంప్రదించే నీ సామర్థ్యం ఉపయోగించి,[l]
నేను నీకు చెప్పే వ్యక్తిని నా కోసం పైకి రప్పించి
భవిష్యత్తు గురించి దయచేసి నాకు చెప్పు.”
**9** అయితే ఆ స్త్రీ అతనితో, “సౌలు ఏమి
చేశాడో, చనిపోయినవాళ్లను సంప్రదించేవాళ్లను,
సోదె చెప్పేవాళ్లను దేశం నుండి ఎలా వెళ్ల
గొట్టాడో నీకు తెలిసే ఉండాలి.[a] మరి నేను
చంపబడేలా ఉరి పన్నడానికి నువ్వు ఎందుకు
ప్రయత్నిస్తున్నావు?”[b] అంది. **10** అప్పుడు
సౌలు ఆమెతో, “యెహోవా జీవం తోడు, ఈ విష
యంలో నీకు శిక్ష పడదు!” అంటూ యెహోవా
పేరున ప్రమాణం చేశాడు. **11** దానికి ఆ స్త్రీ,
“నేను నీ కోసం ఎవర్ని పైకి రప్పించాలి?”
అని అడిగింది. అతను, “నా కోసం సమూ
యేలును పైకి రప్పించు” అన్నాడు. **12** ఆ
స్త్రీ “సమూయేలును”*[c] చూసినప్పుడు గట్టిగా
కేకలు వేస్తూ సౌలుతో, “నువ్వు నన్ను
ఎందుకు మోసం చేశావు? నువ్వు సౌలువే!”
అని అంది. **13** అప్పుడు రాజు ఆమెను,
“భయపడకు, నీకేం కనిపిస్తోంది?” అని అడి
గాడు. ఆ స్త్రీ సౌలుతో, “దేవునిలాంటి ఒక
వ్యక్తి భూమిలో నుండి పైకి రావడం నాకు కని
పిస్తోంది” అంది. **14** వెంటనే అతను, “చూడ
డానికి అతను ఎలా ఉన్నాడు?” అని ఆమెను
అడిగాడు. దానికి ఆమె, “ఒక ముసలాయన పైకి
వస్తున్నాడు, అతను చేతుల్లేని నిలువుటంగీ వేసు
కొని ఉన్నాడు”[d] అంది. దాంతో సౌలు అది
“సమూయేలు” అని గుర్తుపట్టి, మోకాళ్లూని నేల
మీద సాష్టాంగపడ్డాడు.

**15** అప్పుడు “సమూయేలు” సౌలును,
“నన్ను పైకి రప్పించి ఎందుకు ఇబ్బందిపె
ట్టావు?” అని అడిగాడు. దానికి సౌలు, “నేను
పెద్ద కష్టంలో ఉన్నాను. ఫిలిష్తీయులు నాతో
పోరాడుతున్నారు, పైగా దేవుడు నన్ను విడిచి
పెట్టేశాడు. ఆయన అంతకుముందులా ప్రవక్తల
ద్వారా గానీ, కలల ద్వారా గానీ నాకు జవా
బివ్వడం లేదు;[e] అందుకే నేను ఏమి చేయాలో
తెలియజేస్తావని నిన్ను పిలిచాను”[f] అని
చెప్పాడు.

**16** అప్పుడు “సమూయేలు” ఇలా అన్నాడు:
“యెహోవాయే నిన్ను విడిచిపెట్టి[g] నీకు శత్రువు
అయ్యాక ఇప్పుడు నువ్వు నా దగ్గర విచా
రణ చేయడం దేనికి? **17** యెహోవా అంతకు
ముందు నా ద్వారా చెప్పిన విషయాన్ని చేస్తాడు.
యెహోవా నీ చేతిలో నుండి రాజ్యాన్ని తీసేసి నీ

**28వ అధ్యా.**
a 1స 27:12
b 1స 29:2
c 1స 25:1
d నిర్గ 22:18; లేవీ 19:31; లేవీ 20:6, 27; ద్వితీ 18:10, 11; ప్రక 21:8
e యెహో 19:17, 18; 2రా 4:8
f 1స 31:1; 2స 1:21; 2స 21:12
g 1స 28:20
h 1స 14:37
i నిర్గ 28:30; సం 27:21
j నిర్గ 22:18; లేవీ 19:31; లేవీ 20:6; 1స 15:23; 1స 28:3
k యెహో 17:11
l ద్వితీ 18:10, 11; 1ది 10:13

**2వ వరుస**
a 1స 28:3
b నిర్గ 22:18; లేవీ 20:27
c 1స 28:3
d 1స 15:27
e 1స 28:6
f లేవీ 19:31
g 1స 15:23; 1స 16:14

**28:12** *లేదా “సమూయేలులా కనిపించినదాన్ని.”

తోటివాడైన దావీదుకు ఇస్తాడు.[a] **18** నువ్వు
యెహోవా స్వరానికి లోబడలేదు, ఆయనకు
తీవ్రమైన కోపాన్ని తెప్పించిన అమాలేకీయుల్ని
నాశనం చేయలేదు.[b] అందుకే యెహోవా ఈ
రోజు నీకు ఇలా చేస్తున్నాడు. **19** అంతేకాదు,
యెహోవా ఇశ్రాయేలునూ, నిన్నూ ఫిలిష్తీయుల
చేతికి అప్పగిస్తాడు.[c] రేపు నువ్వూ,[d] నీ కుమా
రులూ[e] నాతోపాటు ఉంటారు. యెహోవా ఇశ్రా
యేలు సైన్యాన్ని కూడా ఫిలిష్తీయుల చేతికి అప్ప
గిస్తాడు."[f]

**20** వెంటనే సౌలు నేలమీద బోర్లాపడి,
"సమూయేలు" మాటల్ని బట్టి ఎంతో భయ
పడ్డాడు. అతను పగలంతా, రాత్రంతా ఏమీ తిన
లేదు కాబట్టి అతనిలో అస్సలు శక్తి లేదు.
**21** ఆ స్త్రీ సౌలు దగ్గరికి వచ్చినప్పుడు అతను
ఎంతో ఆందోళనగా కనిపించాడు. అప్పుడు
ఆమె అతనితో ఇలా అంది: "నీ సేవకురాలి
నైన నేను నువ్వు చెప్పిన మాటకు లోబడ్డాను,
నా ప్రాణాలకు తెగించి[g] నువ్వు చెప్పింది చేశాను.
**22** ఇప్పుడు నీ సేవకురాలు చెప్పేది దయచేసి
విను. నేను నీకు ఒక రొట్టె ముక్క వడ్డిస్తాను;
నువ్వు దాన్ని తిను, ప్రయాణం చేయడానికి నీకు
కాస్త శక్తి వస్తుంది." **23** కానీ అతను ఒప్పుకో
కుండా, "నేను తినను" అన్నాడు. అయితే అతని
సేవకులు, అలాగే ఆ స్త్రీ అతన్ని బ్రతిమాలుతూ
ఉండడంతో చివరికి సౌలు వాళ్ల మాట విని నేల
మీద నుండి లేచి మంచం మీద కూర్చున్నాడు.
**24** ఆ స్త్రీ ఇంట్లో కొవ్విన దూడ ఉంది. ఆమె
త్వరత్వరగా దాన్ని వధించింది;* పిండి తీసు
కొని దాన్ని పిసికి పులవని రొట్టెలు చేసింది.
**25** ఆమె వాటిని సౌలుకు, అతని సేవకులకు
వడ్డించడంతో వాళ్లు తిన్నారు. తర్వాత వాళ్లు లేచి
ఆ రాత్రి వెళ్లిపోయారు.[h]

**29** ఫిలిష్తీయులు[i] తమ సైన్యాలన్నిటినీ
ఆఫెకు దగ్గర సమకూర్చారు, ఇశ్రాయే
లీయులు యెజ్రెయేలులోని[j] ఊట దగ్గర మకాం
వేశారు. **2** ఫిలిష్తీయుల పాలకులు తమ
వందల, వేల సైనికుల గుంపులతో ముందుకు
సాగుతున్నారు. వాళ్ల వెనక దావీదు, అతని మను
షులు ఆకీషుతోపాటు ముందుకు సాగు
తున్నారు.[a] **3** కానీ ఫిలిష్తీయుల పాలకులు,
"ఈ హెబ్రీయులు ఇక్కడ ఎందుకు ఉన్నారు?"
అని అడిగారు. దానికి ఆకీషు వాళ్లతో, "ఇతను
దావీదు, ఇశ్రాయేలు రాజైన సౌలు సేవకుడు,
ఇతను సంవత్సరం లేదా అంతకన్నా ఎక్కువ
కాలం నుండే నా దగ్గర ఉంటున్నాడు.[b] ఇతను తన
రాజు దగ్గర నుండి పారిపోయి నా దగ్గరికి వచ్చి
నప్పటి నుండి ఈ రోజు వరకు నాకు ఇతనిలో
ఏ తప్పూ కనబడలేదు" అన్నాడు. **4** కానీ
ఫిలిష్తీయుల పాలకులు ఆకీషు మీద కోప్పడి
అతనితో ఇలా అన్నారు: "ఆ మనిషిని వెనక్కి
పంపించేయి.[c] నువ్వు అతనికి ఇచ్చిన స్థలానికి
అతన్ని వెళ్లనివ్వు. అతన్ని మనతో కలిసి యుద్ధా
నికి రానివ్వొద్దు; లేకపోతే యుద్ధం జరుగుతున్న
ప్పుడు అతను మనమీద దాడిచేస్తాడు.[d] మన
మనుషుల తలల్ని తన ప్రభువు దగ్గరికి తీసు
కెళ్లి అతని అనుగ్రహం పొందడానికి ఇంతకన్నా
మంచి మార్గం ఏముంటుంది?

**5** 'సౌలు వెయ్యిమంది శత్రువుల్ని
చంపాడు,
దావీదు పదివేలమంది శత్రువుల్ని
చంపాడు'
అని వాళ్లు నాట్యం చేస్తూ పాడింది ఈ దావీదు
గురించి కాదా?"[e]

**6** దాంతో ఆకీషు[f] దావీదును పిలిపించి ఇలా
అన్నాడు: "యెహోవా జీవం తోడు, నువ్వు నిజా
యితీపరుడివి, నువ్వు నా సైన్యంతో కలిసి
యుద్ధానికి రావడం నాకు ఇష్టం.[g] ఎందు
కంటే నువ్వు నా దగ్గరికి వచ్చినప్పటి నుండి
ఈ రోజు వరకు నీలో నాకు ఏ తప్పూ కనిపించ
లేదు.[h] కానీ మిగతా పాలకులకు నీ మీద
నమ్మకం లేదు.[i] **7** కాబట్టి క్షేమంగా వెనక్కి
వెళ్లు, ఫిలిష్తీయుల పాలకులకు ఇష్టంలేని ఏ
పనీ చేయకు." **8** అయితే దావీదు ఆకీషుతో,
"ఎందుకు? నేనేమి చేశాను? నీ సేవకుడినైన
నేను నీ దగ్గరికి వచ్చిన రోజు నుండి ఇప్పటి
వరకు నాలో నీకు ఏ తప్పు కనిపించింది? నా
ప్రభువైన రాజు శత్రువులతో పోరాడడానికి నేను
నీతోపాటు ఎందుకు రాకూడదు?" అని అన్నాడు.
**9** అప్పుడు ఆకీషు దావీదుతో ఇలా అన్నాడు:
"నా దృష్టిలో నువ్వు దేవుని దూత అంత మంచి

**28వ అధ్యా.**
a 1స 13:14
1స 15:28
1స 16:13
1స 24:20
b 1స 15:9
1ది 10:13
c 1స 28:1
1స 31:1
d 1స 31:5
e 1స 31:2
2స 2:8
f 1స 31:7
g లేవీ 20:27
h 1స 28:8

**29వ అధ్యా.**
i 1స 28:1
j యెహో 19:17, 18
1స 29:11

**2వ వరుస**
a 1స 28:2
b 1స 27:7, 12
c 1ది 12:19
d 1స 14:21
e 1స 18:7
1స 21:11
f 1స 21:10
1స 27:2
g 1స 28:2
h 1స 27:11, 12
i 1స 29:3, 9

28:24 * లేదా "బలి అర్పించింది."

వాడివి.[a] కానీ ఫిలిష్తీయుల పాలకులు, ‘అతన్ని మనతో కలిసి యుద్ధానికి రానివ్వొద్దు’ అన్నారు. **10** కాబట్టి నువ్వు, నీతో వచ్చిన మనుషులు ఉదయాన్నే లేవండి. పెందలాడే లేచి, వెలుతురు రాగానే బయల్దేరి వెళ్లండి.”

**11** దాంతో దావీదు, అతని మనుషులు ఫిలిష్తీయుల దేశానికి తిరిగెళ్లిపోవడానికి ఉదయాన్నే లేచారు. తర్వాత ఫిలిష్తీయులు యెజ్రెయేలుకు[b] వెళ్లారు.

**30** మూడో రోజు దావీదు, అతని మనుషులు సిక్లగుకు[c] వచ్చారు. ఈలోగా అమాలేకీయులు[d] దక్షిణ ప్రాంతాన్ని,* సిక్లగును దోచుకున్నారు. వాళ్లు సిక్లగు మీద దాడిచేసి దాన్ని అగ్నితో కాల్చేశారు. **2** చిన్నాపెద్దా అనే తేడా లేకుండా స్త్రీలతో సహా[e] నగరంలో ఉన్న వాళ్లందర్నీ బందీలుగా తీసుకెళ్లారు. వాళ్లు ఎవర్నీ చంపలేదు కానీ వాళ్లను తీసుకొని తమ దారిన వెళ్లిపోయారు. **3** దావీదు, అతని మనుషులు నగరానికి వచ్చేసరికి అది కాల్చేయబడి ఉండడం, తమ భార్యలు, కుమారులు, కూతుళ్లు బందీలుగా తీసుకెళ్లబడి ఉండడం చూశారు. **4** దాంతో దావీదు, అతనితో ఉన్న మనుషులు పెద్దగా ఏడ్వడం మొదలుపెట్టారు. ఇక ఏడ్వడానికి శక్తిలేనంత వరకు వాళ్లు ఏడ్చారు. **5** దావీదు ఇద్దరు భార్యలు, అంటే యెజ్రెయేలుకు చెందిన అహీనోయము, చనిపోయిన కర్మెలువాసి అయిన నాబాలు భార్య అబీగయీలు కూడా బందీలుగా తీసుకెళ్లబడ్డారు.[f] **6** ఆ మనుషులందరూ తమ కుమారుల్ని, కూతుళ్లను కోల్పోయి ఎంతో కోపంగా ఉండడం వల్ల, వాళ్లు దావీదును రాళ్లతో కొట్టాలనుకున్నారు. కాబట్టి దావీదు ఎంతో ఆందోళనపడ్డాడు. కానీ అతను తన దేవుడైన యెహోవా సహాయంతో బలం పొందాడు.[g]

**7** అప్పుడు దావీదు అహీమెలెకు కుమారుడూ యాజకుడూ అయిన అబ్యాతారుతో,[h] “దయచేసి ఏఫోదును ఇక్కడికి తీసుకురా”[i] అన్నాడు. దాంతో అబ్యాతారు ఏఫోదును దావీదు దగ్గరికి తీసుకొచ్చాడు. **8** దావీదు, “నేను ఈ దోపిడీ ముఠాను తరమనా? నేను వాళ్లను పట్టుకుంటానా?” అని యెహోవా దగ్గర విచారణ చేశాడు.[a] దానికి ఆయన ఇలా చెప్పాడు: “వాళ్లను తరుము, నువ్వు వాళ్లను తప్పకుండా పట్టుకుంటావు; ప్రతీదాన్ని, ప్రతీ ఒక్కర్ని రక్షిస్తావు.”[b]

**9** దావీదు వెంటనే తనతో ఉన్న 600 మందితో[c] బయల్దేరాడు, వాళ్లు బెసోరు వాగు* వరకు వెళ్లారు. కొంతమంది మనుషులు అక్కడే ఆగిపోయారు. **10** దావీదు 400 మందితో కలిసి తరుముతూ వెళ్లాడు; అయితే 200 మంది అలసిపోయి బెసోరు వాగు దాటలేక అక్కడే ఆగిపోయారు.[d]

**11** వాళ్లకు పొలంలో ఒక ఐగుప్తీయుడు కనిపించాడు, వాళ్లు అతన్ని దావీదు దగ్గరికి తీసుకొచ్చారు. వాళ్లు అతనికి తినడానికి ఆహారం, తాగడానికి నీళ్లు ఇచ్చారు, **12** అంతేకాదు ఒక అంజూర రొట్టె ముక్కను, రెండు ఎండుద్రాక్ష రొట్టెల్ని కూడా ఇచ్చారు. అవి తిన్నాక, అతనికి మళ్లీ బలం వచ్చింది. ఎందుకంటే అతను మూడు పగళ్లూ మూడు రాత్రులూ ఆహారం తినలేదు, నీళ్లు తాగలేదు. **13** అప్పుడు దావీదు అతన్ని, “నువ్వు ఎవరి సేవకుడివి? ఎక్కడి వాడివి?” అని అడిగాడు. దానికి అతను ఇలా చెప్పాడు: “నేను ఐగుప్తీయుణ్ణి, ఒక అమాలేకీయుడి సేవకుణ్ణి; మూడు రోజుల క్రితం నాకు ఒంట్లో బాలేకపోవడంతో నా యజమాని నన్ను వదిలేసి వెళ్లిపోయాడు. **14** మేము కెరేతీయుల[e] దక్షిణ ప్రాంతాన్ని,* యూదా ప్రాంతాన్ని, కాలేబు దక్షిణ ప్రాంతాన్ని*[f] దోచుకోవడానికి వెళ్లాం; సిక్లగును అగ్నితో కాల్చేశాం.” **15** అప్పుడు దావీదు అతన్ని, “ఆ దోపిడీ ముఠా దగ్గరికి నన్ను తీసుకెళ్తావా?” అని అడిగాడు. దానికి అతను, “నన్ను చంపనని, నా యజమానికి అప్పగించనని నువ్వు దేవుని మీద ఒట్టేస్తే నిన్ను ఆ దోపిడీ ముఠా దగ్గరికి తీసుకెళ్తాను” అన్నాడు.

**16** దాంతో అతను దావీదును ఆ దోపిడీ ముఠా చెదిరి ఉన్న ప్రాంతానికి తీసుకెళ్లాడు. వాళ్లు ఫిలిష్తీయుల దేశం నుండి, యూదా దేశం నుండి పెద్ద ఎత్తున దోపుడుసొమ్ము కొల్లగొట్టినందుకు తింటూ తాగుతూ సంబరాలు చేసుకుంటూ ఉన్నారు. **17** అప్పుడు దావీదు

**29వ అధ్యా.**
a 1స 27:12
b యెహో 19:17, 18; 1స 29:1

**30వ అధ్యా.**
c యెహో 15:21, 31; 1స 27:5, 6
d ఆది 36:12; నిర్గ 17:14; 1స 15:2; 1స 27:8
e 1స 27:3
f 1స 25:42; 1స 25:43
g కీర్త 18:6; కీర్త 31:1, 9; కీర్త 34:19; కీర్త 143:5
h 1స 22:20; 1రా 2:26
i 1స 23:9

**2వ వరుస**
a సం 27:21; న్యా 20:28; 1స 23:2, 11; 1స 28:6
b 1స 30:18; కీర్త 34:19
c 1స 23:13; 1స 27:2
d 1స 30:21
e 2స 8:18; 1రా 1:38; 1ది 18:17; యెహె 25:16; జెఫ 2:5
f యెహో 14:13

**30:1, 14** *లేదా “నెగెబును.”

**30:9** *పదకోశం చూడండి.

పొద్దున్నే చీకటితో మొదలుపెట్టి తర్వాతి రోజు
సాయంత్రం వరకు వాళ్లను చంపుతూ వెళ్లాడు;
ఒంటెల మీద పారిపోయిన 400 మంది తప్ప
ఇంకెవ్వరూ తప్పించుకోలేదు.[a] **18** అమాలేకీ
యులు దోచుకున్నవన్నీ దావీదు తిరిగి స్వాధీనం
చేసుకున్నాడు.[b] అతను తన ఇద్దరు భార్యల్ని
రక్షించాడు. **19** వాళ్లు చిన్నవాళ్ల నుండి పెద్ద
వాళ్ల వరకు ఏ ఒక్కర్నీ పోగొట్టుకోలేదు.
వాళ్లు తమ కుమారుల్ని, కూతుళ్లను, దోపుడు
సొమ్మును తిరిగి తెచ్చుకున్నారు;[c] దోచుకో
బడిన వాటన్నిటినీ దావీదు తిరిగి స్వాధీనం
చేసుకున్నాడు. **20** మందలన్నిటినీ, పశువు
లన్నిటినీ దావీదు దోచుకున్నాడు; వాటిని అతని
మనుషులు తమ సొంత పశువులకు ముందుగా
తోలుతూ, “ఇది దావీదు దోపుడుసొమ్ము” అని
చెప్పారు.

**21** తర్వాత దావీదు, అలసిపోయి తన వెంట
రాలేక బెసోరు వాగు దగ్గర ఉండిపోయిన 200
మంది దగ్గరికి వెళ్లాడు.[d] వాళ్లు దావీదును, అత
నితో ఉన్న మనుషుల్ని కలవడానికి వచ్చారు.
దావీదు వాళ్ల దగ్గరికి వచ్చినప్పుడు వాళ్ల బాగో
గులు అడిగాడు. **22** అయితే, దావీదుతో
వెళ్లినవాళ్లలో ప్రతీ దుర్మార్గుడు, పనికిమాలిన
వాడు ఇలా అన్నాడు: “వీళ్లు మనతో రాలేదు
కాబట్టి మనం తిరిగి తెచ్చుకున్న దోపుడు
సొమ్ములో వీళ్లకు ఏమీ ఇవ్వం; వీళ్లలో ప్రతీ
ఒక్కరు తమ భార్యల్ని, పిల్లల్ని మాత్రమే తీసుకెళ్లి
పోవచ్చు.” **23** కానీ దావీదు ఇలా అన్నాడు:
“నా సహోదరులారా, యెహోవా మనకు ఇచ్చి
నవాటితో మీరు ఇలా చేయకూడదు. ఆయన
మనల్ని కాపాడి, మనమీదికి వచ్చిన దోపిడీ
ముఠాను మన చేతికి అప్పగించాడు.[e] **24** ఈ
విషయంలో మీ మాట ఎవరు వింటారు?
యుద్ధానికి వెళ్లిన వ్యక్తికి వచ్చే భాగం, సామాను
దగ్గర కూర్చున్న వ్యక్తికి వచ్చే భాగం ఒకేలా
ఉంటుంది.[f] అందరూ కలిసి పంచుకోవాలి.”[g]
**25** ఆ రోజు నుండి అతను దాన్ని ఒక శాస
నంగా చేశాడు. నేటివరకు అది ఇశ్రాయేలులో ఒక
నియమంగా ఉంది.

**26** దావీదు సిక్లగుకు తిరిగొచ్చినప్పుడు
అతను, “యెహోవా శత్రువుల దగ్గర దోచు
కున్న సొమ్ములో నుండి మీ కోసం ఒక
కానుక”* అంటూ కొంత దోపుడుసొమ్మును
తన స్నేహితులైన యూదా పెద్దలకు పంపిం
చాడు. **27** అతను కానుకను బేతేలులో[a]
ఉన్నవాళ్లకు, నెగెబులోని* రామోతులో ఉన్న
వాళ్లకు, యత్తీరులో[b] ఉన్నవాళ్లకు, **28** అరో
యేరులో ఉన్నవాళ్లకు, షిఫ్మోతులో ఉన్నవాళ్లకు,
ఎష్టెమోయలో[c] ఉన్నవాళ్లకు, **29** రాకాలులో
ఉన్నవాళ్లకు, యెరహ్మెయేలీయుల[d] నగరాల్లో
ఉన్నవాళ్లకు, కేనీయుల[e] నగరాల్లో ఉన్నవా
ళ్లకు, **30** హోర్మాలో[f] ఉన్నవాళ్లకు, బోరాషా
నులో ఉన్నవాళ్లకు, అతాకులో ఉన్నవాళ్లకు,
**31** హెబ్రోనులో[g] ఉన్నవాళ్లకు, అలాగే దావీదు,
అతని మనుషులు తరచూ వెళ్లిన ప్రాంతాలన్నిట్లో
ఉన్నపెద్దలకు పంపించాడు.

**31** ఒకసారి ఫిలిష్తీయులు ఇశ్రాయేలీయు
లతో యుద్ధం చేస్తున్నారు.[h] ఇశ్రాయేలీ
యులు ఫిలిష్తీయుల ఎదుట నుండి పారి
పోయారు, వాళ్లలో చాలామంది గిల్బోవ పర్వతం[i]
మీద చంపబడ్డారు. **2** ఫిలిష్తీయులు సౌలును,
అతని కుమారుల్ని తరుముతూ వాళ్ల దగ్గరికి
వచ్చి, సౌలు కుమారులైన యోనాతానును,[j]
అబీనాదాబును, మెల్కీషూవను[k] చంపారు.
**3** ఫిలిష్తీయులు సౌలుతో తీవ్రంగా పోరాడు
తున్నారు; బాణాలు వేసేవాళ్లు అతన్ని చూసి
అతన్ని తీవ్రంగా గాయపర్చారు.[l] **4** అప్పుడు
సౌలు తన ఆయుధాలు మోసే వ్యక్తితో, “నువ్వు
నీ కత్తి దూసి నన్ను పొడువు, లేకపోతే సున్న
తిలేని ఈ మనుషులు[m] నాతో క్రూరంగా* వ్యవ
హరించి నన్ను చంపుతారు” అన్నాడు. కానీ అతను
చాలా భయపడిపోయి అలా చేయడానికి ఒప్పుకో
లేదు. దాంతో సౌలు తన కత్తిని తీసుకుని దాని మీద
పడ్డాడు.[n] **5** సౌలు చనిపోయాడని[o] అతని
ఆయుధాలు మోసేవాడు చూసినప్పుడు, అతను
కూడా తన కత్తి మీద పడి, సౌలుతోపాటు చని
పోయాడు. **6** ఆ విధంగా సౌలు, అతని
ముగ్గురు కుమారులు, అతని ఆయుధాలు మోసే
వాడు, అతని మనుషులందరూ ఆ రోజే చనిపో
యారు.[p] **7** ఇశ్రాయేలు సైన్యం పారిపోవడం,

30:26 *అక్ష., “దీవెన.” 30:27 *లేదా “దక్షిణాన ఉన్న.” 31:4 *లేదా “అవమానకరంగా.”

**30వ అధ్యా.**
a నిర్గ 17:14
b 1స 30:3
c 1స 30:8; కీర్త 34:19
d 1స 30:10
e 1స 30:8
f 1స 30:10
g సం 31:27; యెహో 22:8; కీర్త 68:12

**2వ వరుస**
a యెహో 19:4, 8
b యెహో 15:20, 48; యెహో 21:8, 14
c యెహో 15:20, 50; యెహో 21:8, 14
d 1స 27:10; 1ది 2:9
e న్యా 1:16; 1స 15:6
f సం 21:3; యెహో 19:1, 4; న్యా 1:17
g యెహో 14:13; 2స 2:1

**31వ అధ్యా.**
h 1స 14:52; 1స 29:1
i 1స 28:4; 2స 1:21; 1ది 10:1-5
j 1స 13:2
k 1ది 8:33
l 2స 1:4, 6
m 1స 17:26; 2స 1:20
n 1ది 10:4
o 1స 26:10; 1ది 10:13
p 1స 28:19; 1ది 10:6, 7

సౌలు, అతని కుమారులు చనిపోవడం లోయ
ప్రాంతంలోని, యొర్దాను ప్రాంతంలోని ఇశ్రాయేలీ
యులు చూసినప్పుడు వాళ్లు నగరాల్ని విడిచి
పెట్టి పారిపోయారు;[a] అప్పుడు ఫిలిష్తీయులు
వచ్చి వాటిని ఆక్రమించుకున్నారు.

8 తర్వాతి రోజు, చనిపోయినవాళ్ల వస్తు
వుల్ని దోచుకోవడానికి ఫిలిష్తీయులు వచ్చారు;
సౌలు, అతని ముగ్గురు కుమారులు గిల్బోవ
పర్వతం[b] మీద పడివుండడం వాళ్లు చూశారు.
9 దాంతో వాళ్లు అతని తల నరికి, అతని యుద్ధ
కవచం తొలగించి ఆ వార్తను తమ విగ్ర
హాల[c] గుళ్లలో, ప్రజల మధ్య చాటించమని[d]
ఫిలిష్తీయుల దేశమంతటికీ కబురు పంపించారు.
10 తర్వాత వాళ్లు అతని కవచాన్ని అష్తారోతు
విగ్రహాలు ఉన్న గుడిలో పెట్టి అతని శవాన్ని
బేత్షాను[a] నగర ప్రాకారానికి వేలాడదీశారు.
11 ఫిలిష్తీయులు సౌలుకు చేసింది యాబేష్గి
లాదు నివాసులు[b] విన్నప్పుడు, 12 యోధు
లందరూ లేచి రాత్రంతా ప్రయాణించి
బేత్షాను ప్రాకారానికి తగిలించివున్న సౌలు
శవాన్ని, అతని కుమారుల శవాల్ని దించారు.
వాళ్లు యాబేషుకు తిరిగొచ్చి అక్కడ వాటిని
దహించారు. 13 తర్వాత వాళ్ల ఎముకల్ని[c]
తీసుకొని యాబేషులో[d] పిచుల వృక్షం కింద
పాతిపెట్టారు. వాళ్లు ఏడురోజులు ఉపవాసం
ఉన్నారు.

**31వ అధ్యా.**
*a* 1స 13:6
*b* 1స 28:4; 1స 31:1; 2స 1:6; 1ది 10:8-12
*c* న్యా 16:23
*d* 2స 1:20

**2వ వరుస**
*a* యెహో 17:11; న్యా 1:27
*b* 1స 11:1, 9-11
*c* 2స 21:12
*d* 2స 2:4, 5

# సమూయేలు
## రెండో గ్రంథం

విషయసూచిక


1 సౌలు చనిపోయాడని దావీదు వినడం (1-16)
సౌలు, యోనాతాను గురించి దావీదు శోకగీతం (17-27)

2 దావీదు యూదా మీద రాజవ్వడం (1-7)
ఇష్బోషెతు ఇశ్రాయేలు మీద రాజవ్వడం (8-11)
దావీదు ఇంటికీ, సౌలు ఇంటికీ యుద్ధం (12-32)

3 దావీదు ఇంటివాళ్లు బలం పుంజుకున్నారు (1)
దావీదు కుమారులు (2-5)
అబ్నేరు దావీదు పక్షాన చేరడం (6-21)
యోవాబు అబ్నేరును చంపడం (22-30)
దావీదు అబ్నేరు గురించి ఏడ్వడం (31-39)

4 ఇష్బోషెతు హత్య (1-8)
ఆ హంతకుల్ని దావీదు చంపించడం (9-12)

5 ఇశ్రాయేలు అంతటి మీద దావీదు రాజవ్వడం (1-5)
యెరూషలేము స్వాధీనం (6-16)
సీయోను, దావీదు నగరం (7)
దావీదు ఫిలిష్తీయుల్ని ఓడించడం (17-25)

6 మందసాన్ని యెరూషలేముకు తీసుకురావడం (1-23)
ఉజ్జా మందసాన్ని పట్టుకున్నాడు, చంపబడ్డాడు (6-8)
మీకాలు దావీదును అసహ్యించుకోవడం (16, 20-23)

7 దావీదు ఆలయాన్ని కట్టడు (1-7)
రాజ్యం గురించి దావీదుతో ఒప్పందం (8-17)
దావీదు కృతజ్ఞతా ప్రార్థన (18-29)

8 దావీదు విజయాలు (1-14)
దావీదు ప్రభుత్వ నిర్వహణ (15-18)

9 మెఫీబోషెతు పట్ల దావీదు విశ్వసనీయ ప్రేమ (1-13)

10 అమ్మోను, సిరియా మీద విజయాలు (1-19)

11 బత్షెబతో దావీదు వ్యభిచారం (1-13)
దావీదు ఊరియాను చంపించడం (14-25)
దావీదు బత్షెబను భార్యగా చేసుకోవడం (26, 27)

12 నాతాను దావీదును గద్దించడం (1-15ఎ)
బత్షెబ కుమారుడు చనిపోవడం (15బి-23)
బత్షెబకు సొలొమోను పుట్టడం (24, 25)
అమ్మోనీయుల రబ్బా నగరాన్ని స్వాధీనం చేసుకోవడం (26-31)

13 తామారు మీద అమ్నోను అత్యాచారం (1-22)
అబ్షాలోము అమ్నోనును చంపడం (23-33)
అబ్షాలోము గెషూరుకు పారిపోవడం (34-39)

14 యోవాబు, తెకోవ స్త్రీ (1-17)
యోవాబు పథకమని దావీదుకు అర్థమవడం (18-20)
తిరిగిరావడానికి అబ్షాలోముకు అనుమతి దొరకడం (21-33)

15 అబ్షాలోము పన్నాగం, తిరుగుబాటు (1-12)
దావీదు యెరూషలేము నుండి పారిపోవడం (13-30)
అహీతోపెలు అబ్షాలోముతో చేతులు కలపడం (31)
అహీతోపెలు సలహాను పాడుచేయడానికి హూషై పంపించబడడం (32-37)

16 సీబా మెఫీబోషెతు మీద నిందలు వేయడం (1-4)
షిమీ దావీదును శపించడం (5-14)
అబ్షాలోము హూషైను చేర్చుకోవడం (15-19)
అహీతోపెలు సలహా (20-23)

17 హూషై అహీతోపెలు సలహాను పాడు చేయడం (1-14)
దావీదు హెచ్చరించబడి, అబ్షాలోము నుండి తప్పించుకోవడం (15-29)
బర్జిల్లయి, ఇతరులు ఆహార పదార్థాలు, అవసరమైన వస్తువులు తేవడం (27-29)

18 అబ్షాలోము ఓటమి, మరణం (1-18)
అబ్షాలోము మరణం గురించి దావీదుకు చెప్పడం (19-33)

19 దావీదు అబ్షాలోము గురించి ఏడ్వడం (1-4)
యోవాబు దావీదును గద్దించడం (5-8ఎ)
దావీదు యెరూషలేముకు తిరిగిరావడం (8బి-15)
షిమీ క్షమాపణ అడగడం (16-23)
మెఫీబోషెతు నిర్దోషి అని రుజువైంది (24-30)
బర్జిల్లయిని గౌరవించడం (31-40)
గోత్రాల మధ్య తగాదా (41-43)

20 షేబ తిరుగుబాటు; యోవాబు అమాశాను చంపడం (1-13)
షేబను వెంటాడి, తల నరికి చంపడం (14-22)
దావీదు ప్రభుత్వ నిర్వహణ (23-26)

21 సౌలు ఇంటి మీద గిబియోనీయులు పగతీర్చుకోవడం (1-14)
ఫిలిష్తీయుల మీద యుద్ధాలు (15-22)

22 దేవుని రక్షణ కార్యాల్ని బట్టి దావీదు స్తుతించడం (1-51)
"యెహోవా నా శైలం" (2)
యెహోవా విశ్వసనీయంగా ఉండేవాళ్లతో విశ్వసనీయంగా ఉంటాడు (26)

23 దావీదు చివరి మాటలు (1-7)
దావీదు బలమైన యోధుల సాహస కార్యాలు (8-39)

24 దావీదు జనాభాను లెక్క పెట్టించి పాపం చేయడం (1-14)
తెగులు వల్ల 70,000 మంది చనిపోవడం (15-17)
దావీదు బలిపీఠం కట్టడం (18-25)
ఖర్చు అవ్వని బలులు అర్పించడు (24)

1 సౌలు చనిపోయిన తర్వాత, దావీదు
అమాలేకీయుల్ని ఓడించి* తిరిగొచ్చి రెండు
రోజులు సిక్లగులో[a] ఉన్నాడు. 2 మూడో
రోజు, సౌలు శిబిరం నుండి ఒక వ్యక్తి వచ్చాడు.
అతని బట్టలు చిరిగిపోయి ఉన్నాయి, అతని
తలమీద దుమ్ము ఉంది. అతను దావీదు దగ్గ
రికి వచ్చి, నేలమీద పడి సాష్టాంగ నమస్కారం
చేశాడు.

3 దావీదు అతన్ని, “నువ్వు ఎక్కడి నుండి
వస్తున్నావు?” అని అడిగాడు. అతను, “నేను
ఇశ్రాయేలీయుల శిబిరం నుండి తప్పించుకొని
వస్తున్నాను” అన్నాడు. 4 దావీదు అతన్ని,
“దయచేసి ఏమి జరిగిందో చెప్పు” అని అడిగాడు.
దానికి అతను, “ప్రజలు యుద్ధం నుండి పారి
పోయారు, చాలామంది చనిపోయారు. సౌలు,
అతని కుమారుడు యోనాతాను కూడా చనిపో
యారు”[b] అన్నాడు. 5 ఆ వార్త తీసుకొచ్చిన
యువకుణ్ణి దావీదు ఇలా అడిగాడు: “సౌలు,
అతని కుమారుడు యోనాతాను చనిపోయారని
నీకెలా తెలుసు?” 6 దానికి ఆ యువకుడు
ఇలా చెప్పాడు: “అనుకోకుండా నేను అప్పుడు
గిల్బోవ పర్వతం[c] మీద ఉన్నాను. సౌలు తన
ఈటె మీద ఆనుకొని ఉన్నాడు. రథాలతోపాటు
గుర్రపురౌతులు అతనికి దగ్గరగా వచ్చారు.[d]
7 అతను చుట్టూ చూసినప్పుడు నేను కనిపిం
చాను, అతను నన్ను పిలిచాడు. నేను, ‘ఏమి
చేయాలో చెప్పు!’ అన్నాను. 8 అతను నన్ను,
‘నువ్వు ఎవరు?’ అని అడిగాడు. ‘నేను ఒక
అమాలేకీయున్ని’[e] అని చెప్పాను. 9 అప్పుడు
అతను, ‘దయచేసి నా దగ్గరికి వచ్చి నన్ను చంపు,
నేను ఇంకా బ్రతికే ఉన్నా, ఎంతో వేదన అనుభ
విస్తున్నాను’ అన్నాడు. 10 దాంతో నేను అతని
దగ్గరికి వెళ్లి అతన్ని చంపాను.[f] ఎందుకంటే, అంత
తీవ్రంగా గాయపడ్డాక అతను బ్రతకడని నాకు
తెలుసు. తర్వాత నేను అతని తల మీద ఉన్న
కిరీటాన్ని, అతని చేతి గొలుసును తీసుకొని నా
ప్రభువైన నీ దగ్గరికి వచ్చాను.”

11 అది విని దావీదు తన బట్టలు చింపు
కున్నాడు. అతనితో ఉన్న మనుషులు కూడా
అలాగే చేశారు. 12 సౌలు, అతని కుమారుడు
యోనాతాను, యెహోవా ప్రజలు, ఇశ్రాయేలు
ఇంటివాళ్లు[a] కత్తితో చంపబడ్డారు కాబట్టి వాళ్ల
గురించి దావీదు, అతనితో ఉన్న మనుషులు
దుఃఖిస్తూ ఏడుస్తూ సాయంత్రం వరకు ఉపవాస
మున్నారు.[b]

13 ఆ వార్త తీసుకొచ్చిన యువకుణ్ణి దావీదు,
“నువ్వు ఎక్కడి వాడివి?” అని అడిగాడు.
దానికి అతను, “నేను ఇశ్రాయేలులో నివసిస్తున్న
విదేశీయుడైన ఒక అమాలేకీయుని కుమారుణ్ణి”
అన్నాడు. 14 అప్పుడు దావీదు అతనితో ఇలా
అన్నాడు: “యెహోవా అభిషేకించిన వ్యక్తిని
చంపేలా నీ చెయ్యి ఎత్తడానికి నువ్వు ఎందుకు
భయపడలేదు?”[c] 15 అలా అన్నాక దావీదు
ఒక యువకుణ్ణి పిలిచి, “నువ్వు ముందుకు వచ్చి
అతన్ని చంపు” అన్నాడు. దాంతో ఆ యువకుడు
అతన్ని చంపాడు.[d] 16 దావీదు అతనితో ఇలా
అన్నాడు: “నీ చావుకు* నువ్వే బాధ్యుడివి. ఎందు
కంటే, ‘యెహోవా అభిషేకించిన వ్యక్తిని నేనే
చంపాను’[e] అని అంటూ నీమీద నువ్వే సాక్ష్యం
చెప్పుకున్నావు.”

17 అప్పుడు దావీదు సౌలు గురించి, అతని
కుమారుడైన యోనాతాను గురించి ఈ శోకగీతం
పాడాడు.[f] 18 “విల్లు” అనే పేరున్న ఈ శోక
గీతాన్ని యూదా ప్రజలకు నేర్పించాలని అతను
చెప్పాడు. అది యాషారు గ్రంథంలో[g] ఉంది:

19 “ఇశ్రాయేలూ, అందమైనవాళ్లు నీ
ఎత్తైన స్థలాల్లో హతులై పడివున్నారు.[h]
అయ్యో, బలాఢ్యులు ఎలా
కూలిపోయారు!
20 దీన్ని గాతులో చెప్పొద్దు;[i]
అష్కెలోను వీధుల్లో చాటించొద్దు,
అలాచేస్తే ఫిలిష్తీయుల కూతుళ్లు
సంతోషిస్తారు,
సున్నతిలేనివాళ్ల కూతుళ్లు ఆనందంతో
ఉప్పొంగుతారు.
21 గిల్బోవ పర్వతాల్లారా,[j]
ఇక మీ మీద మంచు గానీ, వర్షం గానీ
పడకూడదు,
పవిత్ర అర్పణలు ఇచ్చే పొలాలు
ఉండకూడదు,[k]

1వ అధ్యా.
a 1స 27:5, 6
b 1స 31:1, 6 1ది 10:4, 6
c 1స 28:4 1ది 10:1
d 1స 31:3 1ది 10:3
e నిర్గ 17:16 ద్వితీ 25:19 1స 15:20 1స 30:1
f 1స 31:4

2వ వరుస
a 1స 31:1
b 1స 31:11, 13
c సం 12:8 1స 24:6 1స 26:9 1స 31:4
d 2స 4:10
e 2స 1:6, 10
f 1స 31:6
g యెహో 10:13
h 1స 31:8
i 1స 31:9
j 1స 31:1 1ది 10:1
k లేవీ 27:16

1:1 *లేదా “హతం చేసి.”

1:16 *అక్ష., “రక్తానికి.”

ఎందుకంటే అక్కడ బలవంతుల డాలు
అపవిత్రపర్చబడింది,
సౌలు డాలు ఇక నూనెతో అభిషేకించ
బడదు.
22 శత్రువుల రక్తాన్ని చిందించకుండా,
బలవంతుల కొవ్వును చీల్చకుండా,
యోనాతాను విల్లు వెనక్కి రాదు,[a]
విజయం సాధించకుండా సౌలు
కత్తి వెనక్కిరాదు.[b]
23 సౌలు, యోనాతానులు బ్రతికున్నప్పుడు
ప్రియమైనవాళ్లు, ఇష్టులు;
మరణంలో వాళ్లు విడిపోలేదు.[c]
వాళ్లు గద్దలకన్నా వేగం గలవాళ్లు,[d]
సింహాలకన్నా బలం గలవాళ్లు.[e]
24 ఇశ్రాయేలు కూతుళ్లారా, సౌలు గురించి
ఏడ్వండి,
అతను, అలంకరించబడిన
ముదురు ఎరుపు బట్టల్ని మీకు
ధరింపజేశాడు,
మీ బట్టల మీద బంగారు నగలు
పెట్టాడు.
25 యుద్ధంలో బలవంతులు ఎలా
కూలిపోయారు!
నీ ఎత్తైన స్థలాల్లో యోనాతాను
హతుడై పడివున్నాడు![f]
26 నా సహోదరుడైన యోనాతానా,
నీ గురించి నేనెంతో బాధపడు
తున్నాను;
నువ్వు నాకు ఎంతో ప్రియమైనవాడివి.[g]
నామీద నీకున్న ప్రేమ స్త్రీలు చూపించే
ప్రేమకన్నా ఎంతో గొప్పది.[h]
27 బలవంతులు ఎలా కూలిపోయారు!
యుద్ధ ఆయుధాలు ఎలా నాశన
మయ్యాయి!"

**2** తర్వాత దావీదు, "నేను యూదా నగ
రాల్లో ఒకదానికి వెళ్లనా?" అని యెహోవా
దగ్గర విచారణ చేశాడు.[i] యెహోవా, "వెళ్లు"
అని చెప్పాడు. అప్పుడు దావీదు, "ఏ నగరానికి
వెళ్లాలి?" అని అడిగాడు. దానికి ఆయన, "హెబ్రో
నుకు వెళ్లు"[j] అని జవాబిచ్చాడు. 2 దాంతో
దావీదు తన ఇద్దరు భార్యల్ని, అంటే యెజ్రె
యేలుకు చెందిన అహీనోయమును, చనిపోయిన
కర్మెలువాసి అయిన నాబాలు భార్య అబీగయీ
లును[a] తీసుకొని అక్కడికి వెళ్లాడు. 3 దావీదు
తనతోపాటు ఉన్న మనుషుల్ని[b] వాళ్ల కుటుంబా
లతో సహా అక్కడికి తీసుకెళ్లాడు. వాళ్లు హెబ్రోను
చుట్టుపక్కల నగరాల్లో స్థిరపడ్డారు. 4 తర్వాత
యూదావాళ్లు వచ్చి అక్కడ దావీదును యూదా
వంశస్థుల మీద రాజుగా అభిషేకించారు.[c]

వాళ్లు దావీదుతో, "యాబేష్గిలాదు వాళ్లే
సౌలును పాతిపెట్టారు" అని చెప్పారు.
5 అప్పుడు దావీదు యాబేష్గిలాదు వాళ్ల దగ్గ
రికి సందేశకుల ద్వారా ఈ కబురు పంపిం
చాడు: "మీ ప్రభువైన సౌలును పాతిపెట్టి
అతనిమీద మీరు విశ్వసనీయ ప్రేమ చూపిం
చారు కాబట్టి యెహోవా మిమ్మల్ని దీవిం
చాలి.[d] 6 యెహోవా మీ మీద విశ్వసనీయ
ప్రేమ, నమ్మకత్వం చూపించాలి. మీరు ఇలా చేసి
నందుకు నేను కూడా మీ మీద దయ చూపిస్తాను.[e]
7 ఇప్పుడు మీ చేతుల్ని బలపర్చుకుని, ధైర్యంగా
ఉండండి. ఎందుకంటే, మీ ప్రభువైన సౌలు చని
పోయాడు, యూదా వంశస్థులు నన్ను వాళ్లమీద
రాజుగా అభిషేకించారు."

8 కానీ నేరు కుమారుడూ సౌలు సైన్యా
ధిపతీ అయిన అబ్నేరు,[f] సౌలు కుమారుడైన
ఇష్బోషెతును[g] మహనయీముకు[h] తీసుకొచ్చి
9 గిలాదు[i] మీద, ఆషేరీయుల మీద, యెజ్రె
యేలు[j] మీద, ఎఫ్రాయిము[k] మీద, బెన్యామీను
మీద, ఇశ్రాయేలు అంతటి మీద రాజును
చేశాడు. 10 సౌలు కుమారుడైన ఇష్బోషెతు
ఇశ్రాయేలు మీద రాజైనప్పుడు అతనికి 40 ఏళ్లు.
అతను రెండు సంవత్సరాలు పరిపాలించాడు.
కానీ యూదా వంశస్థులు మాత్రం దావీ
దుకు మద్దతిచ్చారు. 11 దావీదు హెబ్రోనులో
యూదా వంశస్థుల మీద రాజుగా ఉన్న కాలం
ఏడున్నర సంవత్సరాలు.

12 కొంతకాలానికి, నేరు కుమారుడైన
అబ్నేరు, సౌలు కుమారుడైన ఇష్బోషెతు
సేవకులు మహనయీము నుండి గిబియో
నుకు[l] వచ్చారు. 13 సెరూయా కుమారు
డైన[m] యోవాబు,[n] దావీదు సేవకులు కూడా

**1వ అధ్యా.**
a 1స 18:4
b 1స 14:47
c 1స 31:6
d యోబు 9:26
e సామె 30:30
f 1స 31:8
g 1స 18:1, 3
h 1స 20:17, 41; 1స 23:16-18; సామె 17:17

**2వ అధ్యా.**
i సం 27:21
j ఆది 23:2; యెహో 14:14; యెహో 20:7; 1రా 2:11

**2వ వరుస**
a 1స 25:42
b 1స 22:1, 2; 1స 27:2
c ఆది 49:10; 1స 15:24, 28; 1స 16:13; 2స 5:4, 5
d 1స 31:11-13
e 2స 9:7; 2స 10:2
f 1స 14:50; 1రా 2:5
g 2స 4:5-8; 2స 4:12
h ఆది 32:1, 2; యెహో 13:29, 30
i యెహో 13:8, 11
j యెహో 19:17, 18
k యెహో 16:5-8
l యెహో 10:12; యెహో 21:8, 17; 2స 20:8; 2ది 1:3
m 1ది 2:15, 16
n 2స 20:23; 1రా 1:5, 7

బయల్దేరి, గిబియోను కోనేరు దగ్గర వాళ్లను కలుసుకున్నారు; ఒక గుంపు కోనేరుకు ఇటువైపు కూర్చుంటే, ఇంకో గుంపు కోనేరుకు అటువైపు కూర్చుంది. **14** చివరికి అబ్నేరు యోవాబుతో, "యువకుల్ని లేచి మన ముందు పోరాడమందాం" అన్నాడు. దానికి యోవాబు, "సరే కానివ్వు" అన్నాడు. **15** దాంతో వాళ్లు, పోరాడడం కోసం సౌలు కుమారుడైన ఇష్బోషెతు గుంపు నుండి 12 మంది బెన్యామీనీయుల్ని, దావీదు సేవకుల్లో నుండి 12 మందిని ఎంచుకున్నారు. **16** వాళ్లలో ప్రతీ ఒక్కరు ఎదుటి వ్యక్తి తలను పట్టుకొని కత్తితో డొక్కలో పొడిచారు, అలా వాళ్లందరూ ఒకేసారి చనిపోయారు. కాబట్టి గిబియోనులోని ఆ స్థలానికి హెల్కత్-హస్సూరీము అనే పేరు వచ్చింది.

**17** ఆ రోజు ఘోరంగా యుద్ధం జరిగింది; చివరికి అబ్నేరు, అతని మనుషులు దావీదు సేవకుల ముందు ఓడిపోయారు. **18** సెరూయా ముగ్గురు కుమారులైన[a] యోవాబు,[b] అబీషై,[c] అశాహేలు[d] కూడా అక్కడ ఉన్నారు; అశాహేలు కొండజింక అంత వేగంగా పరుగెత్తగలడు. **19** అశాహేలు అబ్నేరును తరమడం మొదలుపెట్టాడు. అతను కుడివైపుకు గానీ ఎడమవైపుకు గానీ తిరగకుండా అబ్నేరును తరుముతూ ఉన్నాడు. **20** అబ్నేరు వెనక్కి తిరిగి చూసి, "అశాహేలూ, నువ్వేనా?" అని అడిగాడు. దానికి అతను, "అవును, నేనే" అన్నాడు. **21** అప్పుడు అబ్నేరు, "నువ్వు నీ కుడివైపుకు గానీ ఎడమవైపుకు గానీ తిరిగి యువకుల్లో ఒకర్ని పట్టుకో, అతని దగ్గర ఉన్నవి దోచుకో" అని అతనితో అన్నాడు. కానీ అశాహేలు అతన్ని తరమడం ఆపలేదు. **22** దాంతో అబ్నేరు అశాహేలుతో మళ్లీ ఇలా అన్నాడు: "నన్ను తరమడం ఆపు. లేకపోతే, నేను నిన్ను చంపుతాను. అప్పుడు నేను నీ సహోదరుడైన యోవాబు ముఖాన్ని ఎలా చూడగలను?" **23** కానీ అశాహేలు అబ్నేరును తరమడం ఎంతకీ ఆపలేదు. అప్పుడు అబ్నేరు ఈటె వెనక భాగంతో అశాహేలు పొత్తికడుపులో పొడిచాడు,[e] దాంతో ఈటె అతని వెనక భాగం నుండి బయటికి వచ్చింది; అశాహేలు అక్కడికక్కడే కుప్పకూలి చనిపోయాడు. అశాహేలు కుప్పకూలి చనిపోయిన చోటికి వచ్చిన ప్రతీ ఒక్కరు అక్కడ కాసేపు ఆగారు.

**24** తర్వాత యోవాబు, అబీషై అబ్నేరును తరమడం మొదలుపెట్టారు. సూర్యుడు అస్తమిస్తుండగా వాళ్లు అమ్మా అనే కొండ దగ్గరికి వచ్చారు, అది గిబియోను ఎడారికి* వెళ్లే దారిలో గీహకు ఎదురుగా ఉంది. **25** అక్కడ బెన్యామీనీయులు అబ్నేరు వెనక సమకూడి ఒక గుంపుగా ఏర్పడ్డారు. వాళ్లు ఒకానొక కొండ శిఖరం మీద నిలబడ్డారు. **26** అప్పుడు అబ్నేరు యోవాబుతో బిగ్గరగా ఇలా అన్నాడు: "మన కత్తుల రక్తదాహం ఎప్పటికీ తీరదా? దీని వల్ల చివరికి మిగిలేది తీవ్రమైన వేదన మాత్రమే అని నీకు తెలీదా? మరి, తమ సహోదరుల్ని తరమడం ఆపేయమని ప్రజలకు చెప్పడానికి నువ్వు ఇంకా ఎంత సమయం తీసుకుంటావు?" **27** దానికి యోవాబు ఇలా అన్నాడు: "సత్యదేవుని జీవం తోడు, నువ్వు ఈ మాట అనకపోతే, రేపు ఉదయానికి గాని ప్రజలు తమ సహోదరుల్ని తరమడం ఆపేవాళ్లు కాదు." **28** అప్పుడు యోవాబు బూర* ఊదడంతో అతని మనుషులు ఇశ్రాయేలు ప్రజల్ని తరమడం ఆపేశారు. పోరాటం ఆగిపోయింది.

**29** తర్వాత అబ్నేరు, అతని మనుషులు ఆ రాత్రంతా అరాబా[a] గుండా నడిచి యొర్దాను దాటారు. అక్కడి నుండి లోయ గుండా* నడిచి చివరికి మహనయీముకు[b] చేరుకున్నారు. **30** యోవాబు అబ్నేరును తరమడం ఆపేసిన తర్వాత ప్రజలందర్నీ ఒక దగ్గర సమకూర్చాడు. అశాహేలు కాకుండా దావీదు సేవకుల్లో 19 మంది తగ్గారు. **31** కానీ దావీదు సేవకులు బెన్యామీనీయుల్ని, అబ్నేరు మనుషుల్ని ఓడించారు, వాళ్ల మనుషుల్లో 360 మంది చనిపోయారు. **32** వాళ్లు అశాహేలును[c] తీసుకెళ్లి బేత్లెహేములోని[d] అతని తండ్రి సమాధిలో పాతిపెట్టారు. యోవాబు, అతని మనుషులు రాత్రంతా నడిచి ఉదయానికి హెబ్రోనుకు[e] చేరుకున్నారు.

**2వ అధ్యా.**
a 1ది 2:15, 16
b 2స 10:7; 2స 24:2; 1రా 11:15; 1ది 11:6
c 1స 26:6; 2స 20:6; 1ది 11:20
d 2స 3:27; 2స 23:24; 1ది 27:1, 7
e 2స 3:27

**2వ వరుస**
a ద్వితీ 1:7; యెహో 12:2, 3
b యెహో 21:8, 38; 2స 2:8
c 2స 2:18; 1ది 2:15, 16
d ఆది 35:19; రూతు 4:11; 1స 16:1
e 2స 2:1, 3; 1ది 11:1

**2:24** *పదకోశం చూడండి. **2:28** *అక్ష., "కొమ్ము." **2:29** *లేదా "బిత్రోను అంతటి గుండా" అయ్యుంటుంది.

3 సౌలు ఇంటివాళ్లకు, దావీదు ఇంటివాళ్లకు
మధ్య చాలాకాలం యుద్ధం కొనసాగింది;
దావీదు అంతకంతకూ బలం పుంజుకుంటూ
ఉన్నాడు,[a] సౌలు ఇంటివాళ్లు మెల్లమెల్లగా బలహీ
నమౌతూ ఉన్నారు.[b]

2 ఈలోగా, హెబ్రోనులో దావీదుకు కుమా
రులు పుట్టారు.[c] అతని మొదటి కుమారుడు
అమ్నోను,[d] అతను యెజ్రెయేలుకు చెందిన అహీ
నోయము[e] ద్వారా పుట్టాడు. 3 రెండో కుమా
రుడు కిల్యాబు, అతను చనిపోయిన కర్మెలువాసి
అయిన నాబాలు భార్య అబీగయీలు[f] ద్వారా
పుట్టాడు; మూడో కుమారుడు అబ్షాలోము,[g]
అతను గెషూరు రాజైన తల్మయి[h] కూతురు
మయకా ద్వారా పుట్టాడు. 4 నాలుగో కుమా
రుడు అదోనీయా, అతను హగ్గీతు ద్వారా
పుట్టాడు.[i] ఐదో కుమారుడు షెఫట్య, అతను అబీ
టలు ద్వారా పుట్టాడు. 5 ఆరో కుమారుడు
ఇత్రెయాము, అతను దావీదు భార్య ఎగ్లా ద్వారా
పుట్టాడు. వీళ్లు దావీదుకు హెబ్రోనులో పుట్టారు.

6 సౌలు ఇంటివాళ్లకు, దావీదు ఇంటివాళ్లకు
మధ్య యుద్ధం కొనసాగుతూ ఉండగా, సౌలు
ఇంటివాళ్లలో అబ్నేరు[j] తన స్థానాన్ని బలపర్చు
కుంటూ ఉన్నాడు. 7 సౌలుకు రిస్పా[k] అనే ఉప
పత్ని ఉండేది. ఆమె అయ్యా కూతురు. తర్వాత
ఇష్బోషెతు[l] అబ్నేరును, "నా తండ్రి ఉపపత్నితో
నువ్వు ఎందుకు సంబంధం పెట్టుకున్నావు?"[m]
అని అడిగాడు. 8 ఇష్బోషెతు మాటలకు అబ్నే
రుకు చాలా కోపం వచ్చి ఇలా అన్నాడు: "నేనే
మైనా యూదా కుక్కనా?* ఈ రోజు వరకు నేను
నీ తండ్రైన సౌలు ఇంటివాళ్లమీద, అతని సహో
దరుల మీద, అతని స్నేహితుల మీద విశ్వస
నీయ ప్రేమ చూపించాను. నేను నిన్ను దావీదు
చేతికి అప్పగించలేదు; అలాంటిది ఈ రోజు ఒక
స్త్రీ విషయంలో చేసిన తప్పు గురించి నువ్వు
నన్ను లెక్క అడుగుతున్నావా? 9 యెహోవా
దావీదుకు ప్రమాణం చేసినట్టే నేను అతనికి జరి
గించకపోతే, దేవుడు నన్ను తీవ్రంగా శిక్షించాలి.[n]
10 ఆయన సౌలు ఇంటివాళ్ల నుండి రాజ్యాన్ని
తీసేస్తానని, దాను నుండి బెయేర్షెబా వరకు[o]
ఇశ్రాయేలు మీద, యూదా మీద దావీదు సింహా
సనాన్ని స్థిరపరుస్తానని దావీదుకు వాగ్దానం
చేశాడు." 11 ఇష్బోషెతు అబ్నేరుకు భయ
పడ్డాడు కాబట్టి అతను ఇంకొక్క మాట కూడా
మాట్లాడలేకపోయాడు.[a]

12 అబ్నేరు వెంటనే సందేశకుల ద్వారా
దావీదుకు ఈ కబురు పంపించాడు: "ఈ దేశం
ఎవరిది? నాతో ఒప్పందం* చేయి. ఇశ్రా
యేలు మొత్తాన్ని నీవైపు తిప్పడానికి నేను చేయ
గలిగినదంతా చేస్తాను."[b] 13 దానికి దావీదు
ఇలా అన్నాడు: "మంచిది! నేను నీతో ఒప్పందం
చేస్తాను. కానీ నేను నిన్ను అడిగేది ఒక్కటే, నన్ను
చూడడానికి వచ్చేటప్పుడు సౌలు కూతురు మీకా
లును[c] తీసుకురా. లేకపోతే నా ముఖం చూసే
ప్రయత్నం చేయొద్దు." 14 తర్వాత దావీదు
సౌలు కుమారుడైన ఇష్బోషెతు[d] దగ్గరికి సందేశ
కుల్ని పంపించి ఇలా చెప్పాడు: "నా భార్య
మీకాలును నాకు ఇవ్వు. ఫిలిష్తీయుల 100
ముందోళ్లు* ఇచ్చి తనతో నా పెళ్లి నిశ్చయం చేసు
కున్నాను."[e] 15 దాంతో ఇష్బోషెతు మీకాలు
భర్తా, లాయిషు కుమారుడూ అయిన పల్తీయేలు[f]
దగ్గర నుండి మీకాలును తీసుకురావడానికి మను
షుల్ని పంపించాడు. 16 కానీ ఆమె భర్త ఆమె
తోపాటు నడుస్తూ, ఏడుస్తూ ఆమె వెనకాలే
బహూరీము[g] దాకా వచ్చాడు. అప్పుడు అబ్నేరు
అతనితో, "వెనక్కి వెళ్లు!" అన్నాడు. దాంతో
అతను వెనక్కి వెళ్లిపోయాడు.

17 ఈలోగా, అబ్నేరు ఇశ్రాయేలు పెద్దలకు
ఈ కబురు పంపించాడు: "దావీదు మీ మీద
రాజుగా ఉండాలని కొంతకాలం నుండి మీరు
కోరుకుంటున్నారు. 18 మీరు ఇప్పుడే చర్య
తీసుకోండి. ఎందుకంటే యెహోవా దావీదుతో
ఇలా అన్నాడు: 'నా ప్రజలైన ఇశ్రాయేలీయుల్ని
నా సేవకుడైన దావీదు[h] చేతి ద్వారా ఫిలిష్తీయుల
చేతిలో నుండి, వాళ్ల శత్రువులందరి చేతిలో నుండి
నేను కాపాడతాను.'" 19 తర్వాత అబ్నేరు
బెన్యామీనువాళ్లతో[i] మాట్లాడాడు. అతను ఇశ్రా
యేలు ప్రజలు, బెన్యామీను వంశస్థులందరూ
ఏకీభవించిన విషయాన్ని హెబ్రోనులో ఉన్న
దావీదుకు వ్యక్తిగతంగా చెప్పడానికి దావీదు
దగ్గరికి వెళ్లాడు.

3:8 *అక్ష., "కుక్క తలనా?"

3:12 *లేదా "నిబంధన." 3:14 *అంటే, పురు
షాంగం ముందు భాగంలో ఉండే చర్మం.

**3వ అధ్యా.**

a 1స 15:27, 28; 1స 24:17, 20; 1స 26:25
b 2స 2:17
c 1దిన 3:1-4
d 2స 13:1
e 1స 25:43
f 1స 25:42
g 2స 15:12
h 2స 13:37
i 1రా 1:5
j 2స 2:8
k 2స 21:8-11
l 2స 2:10
m 2స 16:21; 1రా 2:22
n 1స 15:27, 28; కీర్త 78:70; కీర్త 89:20
o న్యా 20:1; 2స 24:2

**2వ వరుస**

a 2స 3:39
b 2స 5:3
c 1స 18:20; 1స 19:11; 1ది 15:29
d 2స 2:10
e 1స 18:25, 27
f 1స 25:44
g 2స 16:5; 1రా 2:8
h 1స 13:14; 1స 15:27, 28; 1స 16:1, 13; కీర్త 89:3, 20; కీర్త 132:17; అపొ 13:22
i 1స 10:20, 21; 1ది 12:29

**20** అబ్నేరు 20 మందితో కలిసి దావీదును
కలవడానికి హెబ్రోనుకు వచ్చినప్పుడు, దావీదు
అబ్నేరుకు, అతనితో ఉన్న మనుషులకు విందు
ఏర్పాటు చేశాడు. **21** తర్వాత అబ్నేరు దావీ
దుతో, “నేను వెళ్లి ఇశ్రాయేలీయులందరూ నీతో
ఒప్పందం చేసేలా వాళ్లను ఒక దగ్గర సమకూ
రుస్తాను. అప్పుడు నువ్వు కోరుకున్న వాటన్నిటి
మీద నువ్వు రాజువు అవుతావు” అన్నాడు.
దాంతో దావీదు అబ్నేరును పంపించాడు. అతను
క్షేమంగా తన దారిన వెళ్లిపోయాడు.

**22** సరిగ్గా అప్పుడే, దావీదు సేవకులు,
అలాగే యోవాబు దోపిడీ చేసి తిరిగొచ్చారు,
వాళ్లు తమ వెంట పెద్ద మొత్తంలో దోపుడు
సొమ్ము తీసుకొచ్చారు. ఆ సమయానికి అబ్నేరు
దావీదుతో హెబ్రోనులో లేడు. ఎందుకంటే
దావీదు అతన్ని తన దారిన క్షేమంగా పంపిం
చాడు. **23** యోవాబు,[a] అతనితో ఉన్న సైన్య
మంతా వచ్చినప్పుడు, యోవాబుకు ఇలా
చెప్పారు: “నేరు[b] కుమారుడైన అబ్నేరు[c] రాజు
దగ్గరికి వచ్చాడు, రాజు అతన్ని పంపించేశాడు,
అతను క్షేమంగా తన దారిన వెళ్లిపోయాడు.”
**24** దాంతో యోవాబు రాజు దగ్గరికి వెళ్లి ఇలా
అన్నాడు: “నువ్వు చేసిందేమిటి? అబ్నేరు నీ దగ్గ
రికి వచ్చినప్పుడు నువ్వు అతన్ని ఏమీ చేయ
కుండా ఎందుకు వెళ్లనిచ్చావు? **25** నేరు కుమా
రుడైన అబ్నేరు ఎలాంటివాడో నీకు తెలుసు కదా!
నిన్ను మోసం చేసి నీ ప్రతీ కదలికను తెలుసు
కోవడానికి, నువ్వు చేస్తున్నవన్నీ తెలుసుకోవడా
నికే అతను ఇక్కడికి వచ్చాడు.”

**26** తర్వాత యోవాబు దావీదు దగ్గర నుండి
వెళ్లిపోయి అబ్నేరును తీసుకురావడానికి సందేశ
కుల్ని పంపించాడు. వాళ్లు అతన్ని సిరా బావి దగ్గర
నుండి వెనక్కి తీసుకొచ్చారు; కానీ దావీదుకు దాని
గురించి ఏమీ తెలీదు. **27** అబ్నేరు హెబ్రోనుకు
తిరిగొచ్చిన తర్వాత,[d] యోవాబు అతనితో ఒంట
రిగా మాట్లాడడానికి ద్వారం లోపల ఒక పక్కకు
తీసుకెళ్లాడు. అయితే అక్కడ యోవాబు అబ్నే
రును పొత్తికడుపులో పొడవడంతో అతను చని
పోయాడు;[e] తన సహోదరుడైన అశాహేలును
చంపినందుకు అతనలా చేశాడు.[f] **28** ఆ
తర్వాత దాని గురించి విన్నప్పుడు దావీదు ఇలా
అన్నాడు: “నేరు కుమారుడైన అబ్నేరు మరణం
విషయంలో నేనూ, నా రాజ్యం ఎప్పటికీ నిర్దోషు
లమని యెహోవాకు తెలుసు.[a] **29** ఆ దోషం
యోవాబు తలమీదికి,[b] అతని తండ్రి ఇంటివాళ్లం
దరి మీదికి రావాలి. యోవాబు ఇంట్లో స్రావంతో
బాధపడేవాడు[c] గానీ, కుష్ఠురోగి[d] గానీ, నూలు
వడికేవాడు* గానీ, కత్తివాత వల్ల చనిపోయే
వాడు గానీ, ఆహారంలేనివాడు[e] గానీ ఎప్ప
టికీ ఉండాలి!” **30** గిబియోను దగ్గర జరిగిన
యుద్ధంలో[f] అబ్నేరు[g] తమ సహోదరుడైన అశా
హేలును చంపినందుకు యోవాబు, అతని సహో
దరుడు అబీషై[h] అతన్ని చంపారు.

**31** తర్వాత దావీదు యోవాబుతో, అలాగే
అతనితో ఉన్న ప్రజలందరితో, “మీ బట్టలు
చింపుకొని, గోనెపట్ట కట్టుకుని అబ్నేరు గురించి
ఏడ్వండి” అన్నాడు. దావీదు రాజు స్వయంగా
పాడె వెనక నడుచుకుంటూ వెళ్లాడు.
**32** వాళ్లు అబ్నేరును హెబ్రోనులో సమాధి
చేశారు; అబ్నేరు సమాధి దగ్గర రాజు పెద్దగా
ఏడ్చాడు, ప్రజలందరూ ఏడ్చారు. **33** రాజు
అబ్నేరు గురించి ఇలా శోకగీతం పాడాడు:

“అబ్నేరు ఒక మూర్ఖుడిలా
చనిపోవాలా?
**34** నీ చేతులు కట్టేయబడలేదు,
నీ పాదాలకు సంకెళ్లు వేయబడలేదు.
నేరస్థుల ఎదుట ఒకడు చనిపోయినట్టు
నువ్వు చనిపోయావు.”[i]

అప్పుడు ప్రజలందరూ అతని గురించి మళ్లీ
ఏడ్చారు.

**35** తర్వాత, ఇంకా వెలుతురు ఉండగానే
ప్రజలందరూ దావీదుకు ఓదార్పు రొట్టె* ఇవ్వ
డానికి వచ్చారు; కానీ దావీదు, “సూర్యాస్తమ
యానికి ముందు నేను రొట్టెనైనా, మరేదైనా
రుచిచూస్తే దేవుడు నన్ను తీవ్రంగా శిక్షిం
చాలి!”[j] అని ప్రమాణం చేశాడు. **36** ప్రజలం
దరూ అది గమనించారు, వాళ్లకు అది నచ్చింది.
రాజు చేసినవన్నీ నచ్చినట్టే ఇది కూడా ప్రజలం

**3వ అధ్యా.**
a 2స 8:16
b 1స 14:51
c 1స 14:50; 2స 2:8, 22
d 2స 3:20
e 1రా 2:5
f 2స 2:22, 23

**2వ వరుస**
a ఆది 9:6; నిర్గ 21:12; సం 35:33; ద్వితీ 21:9
b కీర్త 7:16; కీర్త 55:23; సామె 5:22
c లేవీ 15:2
d లేవీ 13:44; సం 5:2
e ద్వితీ 27:24; కీర్త 109:2, 10
f 2స 2:23
g 2స 2:8
h 2స 2:24
i 1రా 2:31, 32
j న్యా 20:26

**3:29** *బహుశా స్త్రీలు చేసే పని చేయాల్సి వచ్చే అవిటివాడిని సూచిస్తుండవచ్చు. **3:35** *లేదా “దుఃఖపు రొట్టె.”

దరికీ నచ్చింది. **37** కాబట్టి నేరు కుమారుడైన
అబ్నేరు చంపబడడానికి రాజు బాధ్యుడు కాదని[a]
ఆ రోజు ప్రజలందరికీ, ఇశ్రాయేలీయులందరికీ
తెలిసింది. **38** అప్పుడు రాజు తన సేవకు
లతో ఇలా అన్నాడు: "ఈ రోజు ఇశ్రాయేలులో
ఒక అధిపతి, ఒక గొప్ప వ్యక్తి చనిపోయా
డని మీకు తెలీదా?[b] **39** నేను రాజుగా అభి
షేకించబడినా[c] ఈ రోజు బలహీనంగా ఉన్నాను.
ఈ మనుషులు, అంటే సెరూయా కుమారులు[d]
నా విషయంలో ఎంతో కఠినంగా వ్యవహరిం
చారు.[e] చెడు చేసిన వ్యక్తిని అతని చెడుతనాన్ని
బట్టి యెహోవా శిక్షించాలి."[f]

**4** అబ్నేరు హెబ్రోనులో చనిపోయాడని[g]
సౌలు కుమారుడు ఇష్బోషెతు*[h] విన్న
ప్పుడు, అతను ఎంతో భయపడ్డాడు,# ఇశ్రాయే
లీయులు అందరూ ఎంతో ఆందోళనపడ్డారు.
**2** సౌలు కుమారునికి చెందిన దోపిడీ ముఠా
లకు ఇద్దరు నాయకులు ఉండేవాళ్లు: ఒకతని
పేరు బయనా, ఇంకొకతని పేరు రేకాబు. వాళ్లు
బెన్యామీను గోత్రానికి చెందిన బెయేరోతీయుడైన
రిమ్మోను కుమారులు. (బెయేరోతును[i] కూడా
బెన్యామీనులో ఒక భాగంగా పరిగణించేవాళ్లు.
**3** బెయేరోతీయులు గిత్తయీముకు[j] పారి
పోయారు. వాళ్లు ఈ రోజు వరకు అక్కడ పరదేశు
లుగా నివసిస్తున్నారు.)

**4** సౌలు కుమారుడైన యోనాతానుకు[k]
కుంటివాడైన ఒక కుమారుడు ఉన్నాడు.[l] సౌలు,
యోనాతాను చనిపోయారనే వార్త యెజ్రెయేలు[m]
నుండి వచ్చినప్పుడు అతనికి ఐదేళ్లు. అప్పుడు
అతని దాది అతన్ని ఎత్తుకొని పారిపోయింది.
కానీ ఆమె అలా భయంతో పారిపోతున్నప్పుడు
అతను కింద పడిపోయి కుంటివాడయ్యాడు.
అతని పేరు మెఫీబోషెతు.[n]

**5** బెయేరోతీయుడైన రిమ్మోను కుమారులు
రేకాబు, బయనా బాగా ఎండకాస్తున్న సమ
యంలో ఇష్బోషెతు ఇంటికి వెళ్లారు. అతను
మధ్యాహ్నం పూట విశ్రాంతి తీసుకుంటున్నాడు.
**6** వాళ్లు గోధుమలు తెస్తున్నట్టు నటిస్తూ ఇంట్లోకి
వెళ్లి అతన్ని పొత్తికడుపులో కత్తితో పొడిచారు;
తర్వాత రేకాబు, అతని సహోదరుడు బయనా[a]
అక్కడి నుండి పారిపోయారు. **7** వాళ్లు ఇష్బో
షెతు ఇంట్లోకి వెళ్లినప్పుడు, అతను తన పడక
గదిలో మంచంమీద పడుకొని ఉన్నాడు. వాళ్లు
అతన్ని పొడిచి చంపారు. తర్వాత వాళ్లు అతని
తల నరికారు. వాళ్లు అతని తలను తీసు
కొని అరాబాకు వెళ్లే దారిలో రాత్రంతా నడి
చారు. **8** వాళ్లు అతని[b] తలను హెబ్రోనులో
ఉన్న దావీదు రాజు దగ్గరికి తీసుకొచ్చి, "నీ
ప్రాణం తీయాలని చూసిన[c] నీ శత్రువైన సౌలు[d]
కుమారుడు ఇష్బోషెతు తల ఇదిగో. ఈ రోజు
యెహోవా మా ప్రభువైన రాజు కోసం సౌలు
మీద, అతని వంశస్థుల మీద పగతీర్చుకున్నాడు"
అన్నారు.

**9** అయితే, దావీదు బెయేరోతీయుడైన
రిమ్మోను కుమారులతో అంటే రేకాబుతో, అతని
సహోదరుడైన బయనాతో ఇలా అన్నాడు: "కష్టా
లన్నిట్లో నుండి నన్ను రక్షించిన* యెహోవా[e]
జీవం తోడు, **10** ఒకతను వచ్చి, 'సౌలు చని
పోయాడు'[f] అని నాకు చెప్పినప్పుడు, అతను
నాకు మంచివార్త తెస్తున్నానని అనుకున్నాడు.
కానీ నేను అతన్ని పట్టుకొని సిక్లగులో
చంపాను.[g] అదే ఆ సందేశకుడికి నేను ఇచ్చిన
బహుమానం! **11** అలాంటిది దుష్టులు ఒక
నీతిమంతుణ్ణి అతని ఇంట్లోనే అతని మంచం
మీద చంపినందుకు నేను వాళ్లను ఇంకెంత ఎక్కు
వగా శిక్షించాలి! నేను అతని రక్తానికి మిమ్మల్ని
బాధ్యులుగా చేసి[h] మిమ్మల్ని భూమ్మీద లేకుండా
చేయొద్దా?" **12** వాళ్లను చంపమని దావీదు
తన యువకులకు ఆజ్ఞాపించాడు.[i] ఆ యువ
కులు వాళ్ల చేతుల్ని, పాదాల్ని నరికి వాళ్ల
శవాల్ని హెబ్రోనులోని కోనేరు దగ్గర వేలాడదీ
శారు,[j] అయితే ఇష్బోషెతు తలను మాత్రం తీసు
కెళ్లి హెబ్రోనులోని అబ్నేరు సమాధిలో పాతి
పెట్టారు.

**5** కొంతకాలానికి ఇశ్రాయేలు గోత్రాల వాళ్లం
దరూ హెబ్రోనులో దావీదు దగ్గరికి వచ్చి[k]
ఇలా అన్నారు: "ఇదిగో! మేము నీ రక్తసం
బంధులం.*[l] **2** గతంలో సౌలు మాకు రాజుగా

**3వ అధ్యా.**
a 2స 3:28; 1రా 2:5
b 1స 14:50; 2స 2:8; 2స 3:12
c 2స 2:4
d 1ది 2:15, 16
e 2స 19:13; 2స 20:10
f 2స 3:29; 1రా 2:5, 34

**4వ అధ్యా.**
g 2స 3:27
h 2స 2:8
i యెహో 9:17; యెహో 18:21, 25
j నెహె 11:31, 33
k 1స 20:16
l 2స 9:3
m 1స 29:1, 11
n 2స 9:13; 1ది 8:34

**2వ వరుస**
a 2స 4:2
b 2స 2:10
c 1స 18:10, 11; 1స 20:1, 33
d 1స 18:28, 29
e 1స 24:12; 1స 26:25; 2స 12:7; కీర్త 34:7
f 2స 1:2, 4
g 2స 1:13-15
h ఆది 9:6; నిర్గ 21:12; సం 35:16, 30
i కీర్త 55:23
j ద్వితీ 21:22

**5వ అధ్యా.**
k 2స 2:1, 11; 1ది 12:23
l 1ది 11:1-3

4:1 *అక్ష., "సౌలు కుమారుడు." #అక్ష., "అతని చేతులు బలహీనపడ్డాయి."

4:9 *లేదా "విడిపించిన." 5:1 *అక్ష., "నీ ఎముక, మాంసం."

ఉన్నప్పుడు, నువ్వే యుద్ధాల్లో ఇశ్రాయేలీయు
లకు నాయకత్వం వహించావు.[a] అంతేకాదు
యెహోవా నీతో ఇలా అన్నాడు: 'నువ్వు నా
ప్రజలైన ఇశ్రాయేలీయుల్ని కాస్తావు, నువ్వు
ఇశ్రాయేలు మీద నాయకుడివి అవుతావు.' "[b]
**3** అలా ఇశ్రాయేలు పెద్దలందరూ హెబ్రోనులో
రాజు దగ్గరికి వచ్చారు, దావీదు రాజు హెబ్రో
నులో యెహోవా ఎదుట వాళ్లతో ఒప్పందం
చేశాడు.[c] తర్వాత వాళ్లు దావీదును ఇశ్రాయేలు
మీద రాజుగా అభిషేకించారు.[d]

**4** దావీదు రాజైనప్పుడు అతని వయసు 30
ఏళ్లు, అతను 40 సంవత్సరాలు పరిపాలించాడు.
**5** అతను హెబ్రోనులో యూదా మీద ఏడున్నర
సంవత్సరాలు, యెరూషలేములో[e] ఇశ్రాయేలు,
యూదా అంతటిమీద 33 సంవత్సరాలు పరిపా
లించాడు. **6** దావీదు రాజు, అతని మనుషులు
యెరూషలేమును స్వాధీనం చేసుకోవడానికి
అక్కడ నివసిస్తున్న యెబూసీయుల[f] మీదికి
వెళ్లారు. యెబూసీయులు దావీదును, "నువ్వు
ఎప్పటికీ ఇక్కడికి రాలేవు! చివరికి గుడ్డివాళ్లు,
కుంటివాళ్లు కూడా నిన్ను వెళ్లగొడతారు" అని
హేళన చేశారు. వాళ్లు, 'దావీదు ఎప్పటికీ
ఇక్కడికి రాడు'[g] అనుకున్నారు. **7** అయితే,
దావీదు సీయోను కోటను స్వాధీనం చేసు
కున్నాడు. దాన్ని ఇప్పుడు దావీదు నగరం అని
పిలుస్తున్నారు.[h] **8** కాబట్టి దావీదు ఆ రోజు
ఇలా అన్నాడు: "యెబూసీయుల మీద దాడి
చేసేవాళ్లు 'కుంటివాళ్లను, గుడ్డివాళ్లను' చంప
డానికి నీటి సొరంగం గుండా వెళ్లాలి, వాళ్లంటే
దావీదుకు అసహ్యం!" అందుకే, "గుడ్డివాళ్లు,
కుంటివాళ్లు ఈ స్థలంలోకి ఎప్పటికీ ప్రవేశిం
చలేరు" అని అంటారు. **9** తర్వాత దావీదు
ఆ కోటలో నివసించడం మొదలుపెట్టాడు,
దానికి దావీదు నగరం అనే పేరు వచ్చింది;*
దావీదు మిల్లో#[i] మీద, అలాగే నగరంలో
ఆయా చోట్ల గోడల్ని, మిగతా భవనాల్ని కట్టిం
చడం మొదలుపెట్టాడు.[j] **10** అలా దావీదు
అంతకంతకూ గొప్పవాడౌతూ ఉన్నాడు,[k] సైన్యా
లకు దేవుడైన యెహోవా అతనికి తోడుగా
ఉన్నాడు.[a]

**11** తూరు రాజైన హీరాము[b] దావీదు దగ్గ
రికి సందేశకుల్ని, అలాగే దేవదారు మ్రానుల్ని,[c]
వడ్రంగుల్ని, గోడలు నిర్మించడానికి తాపీ పని
వాళ్లను పంపించాడు. వాళ్లు దావీదు కోసం
ఒక రాజభవనాన్ని కట్టడం మొదలుపెట్టారు.[d]
**12** యెహోవా తన ప్రజలైన ఇశ్రాయేలీయుల
కోసం[e] తనను ఇశ్రాయేలు మీద రాజుగా స్థిర
పర్చాడని,[f] తన రాజ్యాన్ని గొప్ప చేశాడని[g] దావీ
దుకు అర్థమైంది.

**13** దావీదు హెబ్రోను నుండి యెరూషలే
ముకు వచ్చిన తర్వాత ఇంకొంతమంది
ఉపపత్నుల్ని,[h] భార్యల్ని చేసుకున్నాడు. దావీ
దుకు ఇంకొంతమంది కుమారులు, కూతుళ్లు
పుట్టారు.[i] **14** యెరూషలేములో దావీదుకు
పుట్టినవాళ్ల పేర్లు ఇవి: షమ్మూయ, షోబాబు,
నాతాను,[j] సొలొమోను, **15** ఇభారు, ఏలీ
షూవ, నెపెగు, యాఫీయ, **16** ఎలీషామా,
ఎల్యాదా, ఎలీపేలెటు.

**17** దావీదు ఇశ్రాయేలు మీద రాజుగా అభి
షేకించబడ్డాడని విన్నప్పుడు, ఫిలిష్తీయులందరూ
అతనితో యుద్ధం చేయడానికి వచ్చారు.[k] దావీదు
దాని గురించి విన్నప్పుడు తాను దాక్కున్న
స్థలానికి వెళ్లిపోయాడు.[l] **18** అప్పుడు ఫిలిష్తీ
యులు వచ్చి రెఫాయీము లోయలో[m] తిరుగు
తున్నారు. **19** దాంతో దావీదు, "నేను ఫిలిష్తీ
యుల మీదికి వెళ్లనా? వాళ్లను నా చేతికి
అప్పగిస్తావా?" అని యెహోవా దగ్గర విచారణ
చేశాడు.[n] దానికి యెహోవా దావీదుతో, "వెళ్లు,
నేను తప్పకుండా ఫిలిష్తీయుల్ని నీ చేతికి
అప్పగిస్తాను"[o] అన్నాడు. **20** కాబట్టి దావీదు
బయల్పెరాజీముకు వచ్చి అక్కడ ఫిలిష్తీయుల్ని
హతం చేశాడు. అప్పుడు దావీదు, "నీళ్లు గోడను
కూల్చినట్టు, యెహోవా నా ఎదుట నా శత్రు
వుల్ని ఓడించాడు"[p] అన్నాడు. అందుకే అతను ఆ
స్థలానికి బయల్పెరాజీము*[q] అని పేరు పెట్టాడు.
**21** ఫిలిష్తీయులు తమ విగ్రహాల్ని అక్కడ వది
లేసి వెళ్లిపోయారు. దావీదు, అతని మనుషులు
వాటిని తీసుకెళ్లారు.

**5వ అధ్యా.**

a 1స 18:13 1స 25:28
b ఆది 49:10 1స 16:1 1స 25:30 2స 6:21 2స 7:8 1ది 28:4 కీర్త 78:71
c 2రా 11:17
d 1స 16:13 2స 2:4 అపొ 13:22
e ఆది 14:18
f నిర్గ 23:23 న్యా 1:8, 21
g 1ది 11:4-6
h నెహె 12:37
i 1రా 9:15, 24 2ది 32:5
j 1ది 11:7-9
k 1స 16:13 2స 3:1

**2వ వరుస**

a 1స 17:45
b 1రా 5:1, 8
c 2ది 2:3
d 2స 7:2
e 1రా 10:9 2ది 2:11
f 2స 7:16 కీర్త 41:11 కీర్త 89:21
g కీర్త 89:27
h 2స 15:16
i 1ది 3:5-9 1ది 14:3-7
j లూకా 3:23, 31
k కీర్త 2:2
l 1స 22:1, 5 1స 24:22 2స 23:14
m యెహో 15:8, 12 1ది 11:15 1ది 14:9
n సం 27:21
o 1ది 14:10-12
p 2స 22:41
q యెష 28:21

**5:9** *లేదా "అని అతను పేరుపెట్టాడు" అయ్యుంటుంది. #ఈ హీబ్రూ పదం, కోటలాంటి నిర్మాణాన్ని సూచిస్తుండవచ్చు. అక్ష., "మట్టిదిబ్బ."

**5:20** *"కూల్చడంలో నిపుణుడు" అని అర్థం.

**22** తర్వాత ఫిలిష్తీయులు మళ్లీ వచ్చి
రెఫాయీము లోయలో[a] తిరుగుతున్నారు.
**23** దావీదు యెహోవా దగ్గర విచారణ చేశాడు;
అయితే ఆయన ఇలా చెప్పాడు: "నువ్వు నేరుగా
వెళ్లొద్దు. బదులుగా, వాళ్ల వెనక నుండి చుట్టూ
తిరిగి, కంబళి చెట్ల ఎదురుగా వాళ్ల మీదికి
వెళ్లు. **24** కంబళి చెట్ల కొనల్లో ప్రజలు వస్తున్న
శబ్దం వినబడగానే నువ్వు చర్య తీసుకో. ఎందు
కంటే ఫిలిష్తీయుల సైన్యాన్ని హతం చేయడానికి
యెహోవా అప్పటికే నీకు ముందుగా వెళ్లివుం
టాడు." **25** దావీదు యెహోవా ఆజ్ఞాపించి
నట్టే చేశాడు. అతను ఫిలిష్తీయుల్ని గెబా[b] నుండి
గెజెరు[c] వరకు హతం చేశాడు.[d]

**6** దావీదు మళ్లీ ఇశ్రాయేలులో శ్రేష్ఠులైన సైని
కులందర్నీ సమకూర్చాడు. వాళ్లు 30,000
మంది. **2** కెరూబుల పైన* సింహాసనంలో
కూర్చున్న[e] సత్యదేవుని మందసాన్ని# తీసుకురా
వడానికి దావీదు తన మనుషులందరితో కలిసి
బాయిలా-యెహూదాకు బయల్దేరాడు.[f] ప్రజలు
దాని ఎదుట సైన్యాలకు అధిపతైన యెహోవా
పేరున ప్రార్థించేవాళ్లు.[g] **3** అయితే, వాళ్లు
సత్యదేవుని మందసాన్ని కొండమీద ఉన్న అబీ
నాదాబు ఇంటి[h] నుండి తీసుకురావడానికి దాన్ని
కొత్త బండిమీద పెట్టారు;[i] అబీనాదాబు కుమా
రులు ఉజ్జా, అహ్యో ఆ కొత్త బండి ముందు
నడుస్తున్నారు.

**4** అలా వాళ్లు కొండమీద ఉన్న అబీనా
దాబు ఇంటి నుండి సత్యదేవుని మందసాన్ని
తీసుకొస్తున్నారు. అహ్యో మందసం ముందు
నడుస్తున్నాడు. **5** దావీదు, ఇశ్రాయేలీయు
లందరూ సరళవృక్ష* చెక్కతో చేసిన అన్నిరకాల
వాద్యాలు, వీణలు,# ఇతర తంతివాద్యాలు,[j]
కంజీరలు,△[k] వేళ్లతో వాయించే ఇతర వాద్యాలు,
తాళాలు వాయిస్తూ[l] యెహోవా ఎదుట
వేడుక జరుపుకుంటున్నారు. **6** అయితే వాళ్లు
నాకోను కళ్లం* దగ్గరికి వచ్చేసరికి, బండిని లాగు
తున్న ఎద్దులు మందసాన్ని దాదాపు పడేయబో
యాయి. అప్పుడు ఉజ్జా తన చెయ్యి చాపి సత్యదే
వుని మందసాన్ని పట్టుకున్నాడు.[a] **7** దాంతో
యెహోవా కోపం ఉజ్జా మీద రగులుకుంది.
అతను అలా అగౌరవంగా ప్రవర్తించినందుకు[b]
సత్యదేవుడు అతన్ని అక్కడే చంపాడు.[c] అతను
అక్కడ సత్యదేవుని మందసం పక్కన చనిపో
యాడు. **8** యెహోవా ఆగ్రహం ఉజ్జా మీద
రగులుకుంది కాబట్టి దావీదుకు కోపం వచ్చింది;*
అందుకే, ఈ రోజు వరకు ఆ స్థలాన్ని
పెరెజ్-ఉజ్జా# అని పిలుస్తున్నారు. **9** ఆ రోజు
దావీదు యెహోవాకు భయపడి,[d] "యెహోవా
మందసం నా దగ్గరికి ఎలా వస్తుంది?" అన్నాడు.[e]
**10** యెహోవా మందసాన్ని దావీదు నగరంలో[f]
తాను ఉన్న చోటికి తీసుకెళ్లడానికి దావీదు
ఇష్టపడలేదు. బదులుగా, దావీదు దాన్ని
గిత్తీయుడైన ఓబేదెదోము ఇంటికి[g] తీసుకెళ్లే
ఏర్పాటు చేశాడు.

**11** యెహోవా మందసం గిత్తీయుడైన ఓబే
దెదోము ఇంట్లో మూడు నెలలు ఉంది;
దానివల్ల యెహోవా ఓబేదెదోమును, అతని ఇంటి
వాళ్లందర్నీ దీవిస్తూ వచ్చాడు.[h] **12** "సత్యదే
వుని మందసం ఉండడం వల్ల యెహోవా ఓబే
దెదోము ఇంటిని, అతనికి చెందినవాటన్నిటినీ
దీవించాడు" అనే వార్త దావీదు రాజుకు
అందింది. దాంతో దావీదు సత్యదేవుని మంద
సాన్ని ఓబేదెదోము ఇంటి నుండి దావీదు నగ
రానికి సంతోషంగా తీసుకురావడానికి వెళ్లాడు.[i]
**13** యెహోవా మందసాన్ని మోసేవాళ్లు[j] ఆరు
అడుగులు వేసినప్పుడు దావీదు ఒక ఎద్దును,
కొవ్విన ఒక జంతువును బలి అర్పించాడు.

**14** దావీదు పూర్తి శక్తితో యెహోవా ఎదుట
నాట్యం చేస్తున్నాడు; అప్పుడు దావీదు నార
ఏఫోదును వేసుకొని ఉన్నాడు. **15** దావీదు,
ఇశ్రాయేలీయులందరూ సంతోషంగా కేకలు
వేస్తూ,[k] బూరలు* ఊదుతూ[l] యెహోవా
మందసాన్ని[m] తీసుకొస్తున్నారు. **16** అయితే
యెహోవా మందసం దావీదు నగరంలోకి వచ్చి
నప్పుడు, సౌలు కూతురైన మీకాలు[n] కిటికీలో

**6:2** *లేదా "మధ్య" అయ్యుంటుంది. #లేదా "పెద్ద పెట్టెను." **6:5** *అంటే, జూనిపర్ చెట్టు. #ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు. △అంటే, గిలకల తప్పెట. **6:6** *పదకోశం చూడండి.

**6:8** *లేదా "దావీదు బాధపడ్డాడు." #"ఉజ్జా మీద కోపం కట్టలు తెంచుకోవడం" అని అర్థం. **6:15** *అక్ష., "కొమ్ములు."

**5వ అధ్యా.**
a 1ది 11:15; 1ది 14:13-17
b యెహో 18:21, 24
c యెహో 16:10
d లేవీ 26:7

**6వ అధ్యా.**
e నిర్గ 25:22; 1ది 13:6-11; కీర్త 80:1
f 1స 7:2; 1రా 8:1; 1ది 13:1-5
g ద్వితీ 20:4; 1స 1:3
h 1స 7:1
i నిర్గ 25:14; సం 7:9; యెహో 3:14
j 1స 10:5
k నిర్గ 15:20
l కీర్త 150:3-5

**2వ వరుస**
a సం 4:15; 1ది 15:2
b సామె 11:2
c లేవీ 10:1, 2; 1స 6:19
d 1స 6:20; కీర్త 119:120
e 1ది 13:12-14
f 2స 5:7
g 1ది 15:25
h ఆది 30:27; ఆది 39:5
i 1ది 15:25, 26; కీర్త 24:7; కీర్త 68:24
j సం 4:15; సం 7:9; 1ది 15:2, 15
k 1ది 15:16
l కీర్త 150:3
m నిర్గ 37:1; కీర్త 132:8
n 1స 14:49; 1స 18:20, 27; 2స 3:14

నుండి కిందికి చూసింది. దావీదు రాజు
యెహోవా ఎదుట గంతులు వేస్తూ, నాట్యం చేస్తూ
ఉండడం ఆమెకు కనిపించింది; దాంతో ఆమె
తన హృదయంలో అతన్ని నీచంగా చూసింది.[a]
**17** అలా వాళ్లు యెహోవా మందసాన్ని తీసు
కొచ్చి, దాని కోసం దావీదు వేయించిన
డేరాలో దాని స్థానంలో పెట్టారు.[b] తర్వాత దావీదు
యెహోవా ఎదుట దహనబలుల్ని,[c] సమాధాన
బలుల్ని[d] అర్పించాడు.[e] **18** దావీదు దహన
బలుల్ని, సమాధాన బలుల్ని అర్పించాక, సైన్యా
లకు అధిపతైన యెహోవా పేరున ప్రజల్ని దీవిం
చాడు. **19** అంతేకాదు అతను ప్రజలందరికీ,
అంటే ఇశ్రాయేలు సమాజమంతటిలో ప్రతీ పురు
షునికి, ప్రతీ స్త్రీకి ఒక భక్ష్యాన్ని,* ఒక ఖర్జూర
రొట్టెను, ఒక ఎండుద్రాక్ష రొట్టెను ఇచ్చాడు.
తర్వాత ప్రజలందరూ తమతమ ఇళ్లకు వెళ్లి
పోయారు.

**20** దావీదు తన సొంత ఇంటివాళ్లను ఆశీర్వ
దించడానికి తిరిగొచ్చినప్పుడు, సౌలు కూతురు
మీకాలు[f] అతన్ని కలవడానికి వచ్చింది. ఆమె
ఇలా అంది: "ఒక పిచ్చివాడు బట్టలు విప్పేసు
కున్నట్టు, ఈ రోజు ఇశ్రాయేలు రాజు తన సేవ
కుల దాసురాళ్ల కళ్లముందు బట్టలు విప్పేసుకొని
తనను తాను ఎంత బాగా ఘనపర్చుకున్నాడో!"[g]
**21** అందుకు దావీదు మీకాలుతో ఇలా అన్నాడు:
"నేను యెహోవా[h] ముందు సంబరాలు చేసు
కున్నాను. ఆయన నీ తండ్రినీ, అతని ఇంటి
వాళ్లందర్నీ కాకుండా నన్ను ఎంపిక చేసు
కొని, యెహోవా ప్రజలైన ఇశ్రాయేలీయులకు
నాయకునిగా నియమించాడు. అందుకే, నేను
యెహోవా ముందు సంబరాలు చేసుకుంటాను,
**22** నన్ను నేను ఇంకా ఎక్కువ తగ్గించుకుం
టాను. చివరికి నా దృష్టిలో కూడా నేను
అల్పుణ్ణి అవుతాను. కానీ నువ్వు అన్న ఆ దాసు
రాళ్ల చేత ఘనపర్చబడతాను." **23** కాబట్టి
సౌలు కూతురు మీకాలుకు[i] చనిపోయేంతవరకు
పిల్లలు పుట్టలేదు.

**7** రాజు తన రాజభవనంలో స్థిరపడి,[j] చుట్టు
పక్కల శత్రువులందరి నుండి యెహోవా
అతనికి విశ్రాంతి ఇచ్చాక, **2** రాజు నాతాను[k]
ప్రవక్తతో ఇలా అన్నాడు: "నేను ఇక్కడ దేవ
దారు మ్రానులతో[a] చేసిన ఇంట్లో నివసిస్తుంటే
సత్యదేవుని మందసమేమో డేరాలో ఉంది."[b]
**3** దానికి నాతాను, "యెహోవా నీకు తోడుగా
ఉన్నాడు, కాబట్టి నువ్వు వెళ్లి నీ మనసులో
ఏముంటే అది చేయి" అని దావీదు రాజుతో
అన్నాడు.[c]

**4** ఆ రాత్రే యెహోవా వాక్యం నాతాను దగ్గ
రికి వచ్చి ఇలా చెప్పింది: **5** "నువ్వు వెళ్లి నా
సేవకుడైన దావీదుకు ఇలా చెప్పు, 'యెహోవా
ఏమంటున్నాడంటే: "నేను నివసించడానికి నా
కోసం ఒక మందిరం కడతావా?[d] **6** ఇశ్రాయే
లీయుల్ని ఐగుప్తు* నుండి బయటికి తీసుకొచ్చి
నప్పటి నుండి ఈ రోజు వరకు నేను ఒక మంది
రంలో నివసించలేదు;[e] నేను ఒక డేరాలో, ఒక
గుడారంలో ఒక ప్రాంతం నుండి ఇంకో ప్రాంతా
నికి వెళ్తూ ఉన్నాను.[f] **7** నేను ఇశ్రాయేలీ
యులందరితో* ప్రయాణించిన కాలమంతటిలో,
నా ప్రజలైన ఇశ్రాయేలీయుల్ని కాయడానికి నేను
నియమించిన ఇశ్రాయేలు గోత్ర పెద్దల్లో ఎవ
రితోనైనా ఎప్పుడైనా, 'మీరు నా కోసం దేవ
దారు మ్రానులతో మందిరం ఎందుకు కట్టలేదు?'
అని ఒక్కమాటైనా అన్నానా?"' **8** ఇప్పుడు
నా సేవకుడైన దావీదుకు ఇలా చెప్పు, 'సైన్యా
లకు అధిపతైన యెహోవా ఇలా అంటున్నాడు:
"నేను గొర్రెల్ని కాసే నిన్ను[g] పచ్చికబయళ్లలో
నుండి తీసుకొచ్చి, నా ప్రజలైన ఇశ్రాయేలీయుల
మీద నాయకుణ్ణి చేశాను.[h] **9** నువ్వు ఎక్క
డికి వెళ్లినా నేను నీకు తోడు ఉంటాను,[i] నీ
ఎదుట నుండి నీ శత్రువులందర్నీ నాశనం
చేస్తాను;[j] నేను నీ పేరును గొప్ప చేస్తాను,[k] నువ్వు
భూమ్మీదున్న గొప్పవాళ్లలో ఒకడివి అవుతావు.
**10** నేను నా ప్రజలైన ఇశ్రాయేలీయులకు ఒక
స్థలం నియమించి వాళ్లు అందులో స్థిరపడేలా
చేస్తాను, వాళ్లు ఏ ఇబ్బందీ లేకుండా అక్కడ
నివసిస్తారు; గతంలో జరిగినట్టుగా దుష్టులు
ఇక వాళ్లను అణచివేయరు.[l] **11** నా ప్రజలైన
ఇశ్రాయేలీయుల మీద నేను న్యాయాధిపతుల్ని
నియమించిన[m] రోజు నుండి దుష్టులు వాళ్లను

**6వ అధ్యా.**
*a* 1ది 15:29
*b* 1ది 15:1
*c* లేవీ 1:3
*d* లేవీ 3:1
*e* 1ది 16:1-3
*f* 1స 18:27
*g* నిర్గ 22:28
*h* 1స 13:13, 14; 1స 15:27, 28; 1స 16:1, 12
*i* 1స 14:49; 2స 6:16

**7వ అధ్యా.**
*j* 1ది 17:1
*k* 2స 12:1; 1ది 29:29

**2వ వరుస**
*a* 2స 5:11
*b* 2స 6:17
*c* 1రా 8:17; 1ది 17:2; 1ది 22:7
*d* 1రా 5:3; 1రా 8:17-19; 1ది 17:4-6; 1ది 22:7, 8
*e* యెహో 18:1
*f* నిర్గ 40:18, 34
*g* 1స 16:11
*h* 2స 5:2; 1ది 17:7-10; 1ది 28:4; కీర్త 78:70, 71
*i* 1స 18:14; 2స 5:10
*j* 2స 22:1; కీర్త 18:37
*k* 1ది 14:2, 17
*l* న్యా 2:14; కీర్త 89:20, 22
*m* న్యా 2:16

6:19 *వడ ఆకారంలో ఉన్న రొట్టెను.

7:6 *లేదా "ఈజిప్టు." 7:7 *అక్ష., "ఇశ్రాయేలు కుమారులందరితో."

అణచివేస్తూ వచ్చారు. నేను నీ శత్రువులందరి
నుండి నీకు విశ్రాంతినిస్తాను.[a]

“ ‘ “అంతేకాదు, యెహోవా నీ కోసం ఒక రాజ
వంశాన్ని కడతాడని యెహోవా నీకు చెప్పాడు.[b]
**12** నీ రోజులు ముగిసిపోయి నువ్వు చనిపో
యాక,* నీ సంతానాన్ని,# అంటే నీ సొంత కుమా
రుణ్ణి రాజును చేసి అతని రాజ్యాన్ని స్థిరప
రుస్తాను.[c] **13** అతనే నా పేరు కోసం ఒక
మందిరం కడతాడు,[d] నేను అతని రాజ్య సింహాస
నాన్ని ఎప్పటికీ స్థిరపరుస్తాను.[e] **14** నేను అత
నికి తండ్రిని అవుతాను, అతను నాకు కుమా
రుడు అవుతాడు.[f] అతను తప్పు చేస్తే నేను
అతన్ని సరిదిద్దుతాను,* మనుషులు చేసినట్టు
నేను అతన్ని దెబ్బలతో శిక్షిస్తాను.[g] **15** నీ
ఎదుట నుండి నేను తొలగించిన సౌలు నుండి
దూరం చేసినట్టు, అతని నుండి నా విశ్వస
నీయ ప్రేమను దూరం చేయను.[h] **16** నీ రాజ
వంశం, నీ రాజ్యం నీ ఎదుట ఎప్పుడూ సురక్షి
తంగా ఉంటాయి; నీ సింహాసనం ఎల్లప్పుడూ
స్థిరపర్చబడుతుంది.” ’ ”[i]

**17** నాతాను ఆ మాటలన్నిటినీ, ఆ దర్శన
మంతటినీ దావీదుకు చెప్పాడు.

**18** అప్పుడు దావీదు రాజు వచ్చి
యెహోవా సన్నిధిలో కూర్చొని ఇలా అన్నాడు:
“సర్వోన్నత ప్రభువైన యెహోవా, నువ్వు నా
కోసం ఇంత చేయడానికి నేను ఎంతటివాణ్ణి?
నా కుటుంబం ఎంతటిది? **19** సర్వోన్నత ప్రభు
వైన యెహోవా, అది చాలదన్నట్టు, నీ సేవ
కుని రాజవంశం సుదూర భవిష్యత్తు వరకు
నిలుస్తుందని కూడా చెప్పావు; సర్వోన్నత ప్రభు
వైన యెహోవా, మనుషులందరికీ ఇది ఒక ఉప
దేశం.* **20** సర్వోన్నత ప్రభువైన యెహోవా,
నీ సేవకుడైన దావీదు నీతో ఇంకేమి అనగలడు?
నేను నీకు బాగా తెలుసు.[j] **21** నీ మాటను
బట్టి, నీ ఇష్టప్రకారం* నువ్వు ఈ గొప్ప
పనులన్నిటినీ చేసి వాటిని నీ సేవకునికి తెలి
యజేశావు.[a] **22** అందుకే, సర్వోన్నత ప్రభు
వైన యెహోవా నువ్వు నిజంగా గొప్పవాడివి.[b]
నీలాంటివాళ్లు ఎవ్వరూ లేరు.[c] నువ్వు తప్ప వేరే
దేవుడు లేడు; మా చెవులతో విన్నవన్నీ ఆ
విషయాన్ని బలపరుస్తున్నాయి. **23** నీ ప్రజ
లైన ఇశ్రాయేలీయుల్లా భూమ్మీద ఇంకే ప్రజలు
ఉన్నారు? దేవా, నువ్వు వెళ్లి వాళ్లను విడిపించి,
నీ ప్రజలుగా చేసుకున్నావు.[d] నువ్వు వాళ్ల కోసం
ఎంతో ఆశ్చర్యకరమైన గొప్ప పనులు చేసి, నీ
కోసం ఒక పేరు సంపాదించుకున్నావు.[e] ఐగుప్తు
నుండి నీ దగ్గరికి విడిపించుకున్న నీ ప్రజల కోసం
నువ్వు దేశాల్ని, వాళ్ల దేవుళ్లను వెళ్లగొట్టావు.
**24** నువ్వు ఇశ్రాయేలీయుల్ని శాశ్వతంగా నీ
ప్రజలుగా చేసుకున్నావు;[f] యెహోవా, నువ్వు
వాళ్లకు దేవుడివి అయ్యావు.

**25** “ఇప్పుడు యెహోవా దేవా, నీ
సేవకుని విషయంలో, అతని రాజవంశం విష
యంలో నువ్వు చేసిన వాగ్దానాన్ని శాశ్వత
కాలం నెరవేర్చు, నువ్వు మాటిచ్చినట్టే చేయి.[g]
**26** ‘సైన్యాలకు అధిపతైన యెహోవా ఇశ్రా
యేలీయులకు దేవుడు’ అని ప్రజలు అనేలా
నీ పేరు ఎప్పటికీ హెచ్చించబడాలి.[h] నీ సేవ
కుడైన దావీదు రాజవంశం నీ ఎదుట స్థిరపర్చ
బడాలి.[i] **27** సైన్యాలకు అధిపతైన యెహోవా,
ఇశ్రాయేలు దేవా, ‘నీ కోసం నేను ఒక రాజ
వంశాన్ని కడతాను’ అని నువ్వే నీ సేవకునికి
తెలియజేశావు. అందుకే నీ సేవకుడు నీకు
ఇలా ధైర్యంగా ప్రార్థన చేయగలుగుతున్నాడు.
**28** సర్వోన్నత ప్రభువైన యెహోవా, నువ్వే
సత్యదేవుడివి. నీ మాటలు సత్యం,[j] నువ్వు
ఈ మంచి విషయాల్ని నీ సేవకునికి వాగ్దానం
చేశావు. **29** కాబట్టి నీ సేవకుని రాజవంశం
ఎప్పటికీ నీ ఎదుట ఉండేలా నువ్వు దాన్ని
దీవిస్తూ ఉండాలి;[k] ఎందుకంటే, సర్వోన్నత
ప్రభువైన యెహోవా, వాగ్దానం చేసింది నువ్వే.
నీ దీవెనతో నీ సేవకుని రాజవంశం ఎప్పటికీ
దీవించబడాలి.”[l]

**8** కొంతకాలం తర్వాత దావీదు ఫిలిష్తీ
యుల్ని ఓడించి,[m] వాళ్లను లోబర్చు
కున్నాడు; అతను ఫిలిష్తీయుల చేతుల్లో నుండి
మెతెగమ్మాను స్వాధీనం చేసుకున్నాడు.

---

7:12 *అక్ష., “నీ పూర్వీకులతో నిద్రించాక.” #అక్ష., “విత్తనాన్ని.” 7:14 *అక్ష., “మనుషుల కర్రతో నేను అతన్ని గద్దిస్తాను.” 7:19 *లేదా “నియమం.” 7:21 *లేదా “నీ హృదయానికి అంగీకారమైన విధంగా.”

---

7వ అధ్యా.
a ద్వితీ 25:19
b 1రా 2:24; కీర్త 89:4
c ఆది 49:10; 1రా 8:20; 1ది 17:11-14; యెష 9:7; యెష 11:1; మత్త 21:9; మత్త 22:42; లూకా 1:32, 33; యోహా 7:42; అపొ 2:30
d 1రా 6:12; జెక 6:12, 13
e 1ది 28:7; కీర్త 89:4, 36
f మత్త 3:17; హెబ్రీ 1:5
g కీర్త 89:30, 32; యిర్మీ 52:3
h 1స 15:23, 26
i దాని 2:44; హెబ్రీ 1:8; ప్రక 11:15
j కీర్త 17:3

2వ వరుస
a కీర్త 25:14
b ద్వితీ 3:24
c కీర్త 83:18
d నిర్గ 3:8; యెష 63:9
e నిర్గ 9:16
f ద్వితీ 26:18
g కీర్త 89:20, 28
h కీర్త 72:19; మత్త 6:9; యోహా 12:28
i యెష 9:7
j సం 23:19; కీర్త 132:11; యోహా 17:17
k కీర్త 132:12
l 2స 22:51

8వ అధ్యా.
m యెహో 13:2, 3

**2** అతను మోయాబీయుల్ని ఓడించాడు,[a]
వాళ్లను నేలమీద పడుకోబెట్టి తాడుతో కొలి
చాడు. వాళ్లలో రెండు వంతుల మందిని చంప
డానికి, ఒక వంతు మందిని బ్రతకనివ్వడానికి
అతను అలా చేశాడు.[b] ఆ విధంగా మోయా
బీయులు దావీదుకు సేవకులై, అతనికి కప్పం
కట్టారు.[c]

**3** దావీదు సోబా రాజూ రెహోబు కుమా
రుడూ అయిన హదదెజరును ఓడించాడు.[d]
హదదెజరు యూఫ్రటీసు నది ప్రాంతాన్ని తిరిగి
తన అధీనంలోకి తెచ్చుకోవడానికి వెళ్తున్నప్పుడు
దావీదు అతన్ని ఓడించాడు.[e] **4** దావీదు
అతని దగ్గర నుండి 1,700 గుర్రపురౌతుల్ని,
20,000 మంది సైనికుల్ని పట్టుకున్నాడు.
తర్వాత, రథాల్ని లాగే 100 గుర్రాల్ని తప్ప మి
గతా వాటన్నిటినీ దావీదు కుంటివాటిగా
చేశాడు.[f]

**5** దమస్కుకు చెందిన సిరియన్లు సోబా
రాజైన హదదెజరుకు సహాయం చేయడానికి
వచ్చినప్పుడు, దావీదు 22,000 మంది సిరి
యన్లను చంపాడు. **6** తర్వాత దావీదు
దమస్కుకు చెందిన సిరియాలో సైనిక స్థావరాల్ని
ఏర్పాటు చేశాడు, సిరియన్లు దావీదుకు సేవకులై
అతనికి కప్పం కట్టారు. దావీదు వెళ్లిన చోటల్లా
యెహోవా అతనికి విజయాన్ని* ఇచ్చాడు.[g]
**7** అంతేకాదు, దావీదు హదదెజరు సేవకుల
దగ్గర నుండి బంగారంతో చేసిన గుండ్రటి డాళ్లను
తీసుకొని వాటిని యెరూషలేముకు తెచ్చాడు.
**8** హదదెజరు నగరాలైన బెతహు నుండి, బేరోతై
నుండి దావీదు రాజు పెద్ద మొత్తంలో రాగిని తీసు
కొచ్చాడు.

**9** దావీదు హదదెజరు సైన్యాన్నంతటినీ
ఓడించాడని హమాతు రాజైన తోయి విన్నాడు.
**10** అతను దావీదు బాగోగుల గురించి అడగ
డానికి, శుభాకాంక్షలు చెప్పడానికి తన కుమారు
డైన యోరామును దావీదు రాజు దగ్గరికి
పంపించాడు; దావీదు హదదెజరుతో పోరాడి,
అతన్ని ఓడించాడు కాబట్టి తోయి అలా చేశాడు
(ఎందుకంటే హదదెజరుకు, తోయికి మధ్య
చాలా యుద్ధాలు జరిగాయి); యోరాము వెండి,
బంగారు, రాగి వస్తువుల్ని తీసుకొని దావీదు
దగ్గరికి వచ్చాడు. **11** దావీదు తాను ఓడిం
చిన దేశాలన్నిటిలో నుండి తీసుకొచ్చిన వెండి
బంగారాలతో పాటు వాటిని కూడా యెహోవాకు
ప్రతిష్ఠించాడు.*[a] **12** దావీదు వాటిని సిరియా
నుండి, మోయాబు నుండి, అలాగే అమ్మోనీ
యుల నుండి, ఫిలిష్తీయుల నుండి, అమాలేకీ
యుల[b] నుండి, సోబా రాజూ రెహోబు కుమా
రుడూ అయిన హదదెజరు నుండి కొల్లగొట్టాడు.
**13** అంతేకాదు, ఉప్పులోయలో 18,000 మంది
ఎదోమీయుల్ని చంపి తిరిగొచ్చినప్పుడు దావీ
దుకు గొప్ప పేరు వచ్చింది.[c] **14** అతను ఎదో
ములో సైనిక స్థావరాల్ని స్థాపించాడు. ఎదోము
అంతటా అలా స్థాపించాడు, ఎదోమీయులం
దరూ అతనికి సేవకులయ్యారు.[d] దావీదు
వెళ్లిన చోటల్లా యెహోవా అతనికి విజయాన్ని*
ఇచ్చాడు.[e]

**15** దావీదు ఇశ్రాయేలు అంతటిమీద పరిపా
లిస్తూ[f] తన ప్రజలందరికీ నీతిన్యాయాలు[g] జరి
గిస్తూ ఉన్నాడు.[h] **16** సెరూయా కుమారుడైన
యోవాబు[i] సైన్యాధిపతిగా, అహీలూదు కుమా
రుడైన యెహోషాపాతు[j] వివరాలు నమోదు
చేసేవాడిగా ఉన్నాడు. **17** అహీటూబు కుమా
రుడైన సాదోకు,[k] అబ్యాతారు కుమారుడైన అహీ
మెలెకు యాజకులుగా, శెరాయా కార్యదర్శిగా
ఉన్నారు. **18** యెహోయాదా కుమారుడైన
బెనాయా[l] కెరేతీయుల మీద, పెలేతీయుల[m]
మీద అధికారిగా ఉన్నాడు. దావీదు కుమారులు
ముఖ్య అధికారులు* అయ్యారు.

**9** తర్వాత దావీదు ఇలా అడిగాడు: "యోనా
తానును బట్టి నేను విశ్వసనీయ ప్రేమ
చూపించేలా సౌలు ఇంటివాళ్లలో ఇంకా ఎవ
రైనా మిగిలివున్నారా?"[n] **2** సౌలు కుటుంబా
నికి సీబా[o] అనే ఒక సేవకుడు ఉండేవాడు.
వాళ్లు అతన్ని దావీదు దగ్గరికి పిలిపించారు.
రాజు అతన్ని, "సీబా అంటే నువ్వేనా?" అని అడి
గాడు. అతను, "నీ సేవకుడినైన నేనే అతన్ని"

**8వ అధ్యా.**
a సం 24:17; న్యా 3:29; 1స 14:47
b ద్వితీ 23:3-6
c 2రా 3:4
d 2స 10:6; 1రా 11:23; కీర్త 60: పైవిలాసం
e ఆది 15:18; నిర్గ 23:31; 1రా 4:21
f ద్వితీ 17:16; కీర్త 20:7
g ద్వితీ 7:24

**2వ వరుస**
a యెహో 6:19; 1రా 7:51; 1ది 22:14
b 1స 30:18
c 1ది 18:12, 13; కీర్త 60: పైవిలాసం
d ఆది 25:23, 26; ఆది 27:29, 37; సం 24:18
e కీర్త 60:12
f 2స 5:3, 5
g 1రా 3:6
h 1ది 18:14-17
i 2స 20:23; 1ది 11:6
j 2స 20:24; 1రా 4:3
k 2స 15:27; 1ది 6:8; 1ది 24:3
l 2స 23:20; 1రా 1:44; 1రా 2:35
m 2స 15:18; 2స 20:7

**9వ అధ్యా.**
n 1స 18:1, 3; 1స 20:15, 42
o 2స 16:1; 2స 19:17

**8:6, 14** *లేదా "రక్షణను."
**8:11** *లేదా "పవిత్రపర్చాడు." **8:18** *అక్ష., "యాజకులు."

అని చెప్పాడు. 3 రాజు అతన్ని, “నేను దేవుని
లాంటి విశ్వసనీయ ప్రేమ చూపించేలా సౌలు
ఇంటివాళ్లలో ఇంకా ఎవరైనా మిగిలివున్నారా?”
అని అడిగాడు. దానికి సీబా, “యోనాతాను
కుమారుడు ఒకతను ఇంకా ఉన్నాడు; అతని
రెండు కాళ్లూ కుంటివి”[a] అని రాజుకు జవా
బిచ్చాడు. 4 రాజు, “అతను ఎక్కడున్నాడు?”
అని అడిగాడు. దానికి సీబా, “అతను లోదెబా
రులో అమ్మీయేలు కుమారుడైన మాకీరు[b] ఇంట్లో
ఉన్నాడు” అని రాజుకు చెప్పాడు.

5 దావీదు రాజు వెంటనే అతని కోసం మను
షుల్ని పంపించి, లోదెబారులో అమ్మీయేలు కుమా
రుడైన మాకీరు ఇంటి నుండి అతన్ని రప్పిం
చాడు. 6 సౌలు మనవడూ యోనాతాను
కుమారుడూ అయిన మెఫీబోషెతు దావీదు దగ్గ
రికి రాగానే అతనికి సాష్టాంగ నమస్కారం
చేశాడు. అప్పుడు దావీదు, “మెఫీబోషెతు!” అని
పిలిచాడు. దానికి అతను, “ఇదిగో నీ సేవ
కుడు” అన్నాడు. 7 దావీదు అతనితో, “భయ
పడకు, నేను నీ తండ్రి యోనాతానును బట్టి తప్ప
కుండా నీ మీద విశ్వసనీయ ప్రేమ[c] చూపిస్తాను,
నీ తాత సౌలుకు చెందిన భూములన్నీ నీకు
తిరిగి ఇప్పిస్తాను, నువ్వు ఎప్పుడూ నా బల్ల దగ్గర
భోజనం చేస్తావు”[d] అన్నాడు.

8 అప్పుడు మెఫీబోషెతు సాష్టాంగపడి,
“చచ్చిన కుక్కలాంటి[e] నామీద నువ్వు దయ
చూపించడానికి నీ సేవకుడు ఎంతటివాడు?” అని
అన్నాడు. 9 రాజైన దావీదు సౌలు సేవకుడైన
సీబాను పిలిపించి ఇలా చెప్పాడు: “సౌలుకూ,
అతని ఇల్లంతటికీ చెందినవన్నీ నేను నీ యజ
మాని మనవడికి ఇస్తున్నాను.[f] 10 నువ్వు, నీ
కుమారులు, నీ సేవకులు అతని కోసం భూమిని
సాగుచేయాలి. నీ యజమాని మనవడికి చెంది
నవాళ్ల పోషణ కోసం నువ్వు దాని పంటను తీసు
కురావాలి. కానీ నీ యజమాని మనవడైన మెఫీ
బోషెతు మాత్రం ఎప్పుడూ నా బల్ల దగ్గర భోజనం
చేస్తాడు.”[g]

సీబాకు 15 మంది కుమారులు, 20
మంది సేవకులు ఉన్నారు.[h] 11 అప్పుడు
సీబా, “నా ప్రభువైన రాజు నీ సేవకునికి ఆజ్ఞా
పించినదంతా నీ సేవకుడు చేస్తాడు” అని
రాజుతో అన్నాడు. దాంతో మెఫీబోషెతు, రాజు
కుమారుల్లో ఒకడిలా దావీదు* బల్ల దగ్గర
భోజనం చేస్తూ వచ్చాడు. 12 అంతేకాదు,
మెఫీబోషెతుకు మీకా[a] అనే ఒక చిన్న బాబు
ఉన్నాడు; సీబా ఇంట్లో ఉన్నవాళ్లంతా మెఫీబోషె
తుకు సేవకులయ్యారు. 13 మెఫీబోషెతు
ఎప్పుడూ దావీదు రాజు బల్ల దగ్గర భోజనం చేసే
వాడు[b] కాబట్టి అతను యెరూషలేములో ఉండే
వాడు; అతని రెండు కాళ్లూ కుంటివి.[c]

**10** తర్వాత అమ్మోనీయుల[d] రాజు చని
పోయాడు. అతని స్థానంలో అతని
కుమారుడైన హానూను రాజయ్యాడు.[e]
2 అప్పుడు దావీదు, “నాహాషు నా మీద
విశ్వసనీయ ప్రేమ చూపించినట్టే నేను అతని
కుమారుడైన హానూను మీద విశ్వసనీయ
ప్రేమ చూపిస్తాను” అన్నాడు. తండ్రి కోల్పోయిన
హానూనును ఓదార్చడానికి దావీదు తన సేవ
కుల్ని పంపించాడు. దావీదు సేవకులు అమ్మోనీ
యుల దేశానికి వచ్చినప్పుడు, 3 అమ్మోనీ
యుల అధిపతులు తమ ప్రభువైన హానూనుతో,
“దావీదు నిన్ను ఓదార్చడానికి మనుషుల్ని
పంపించి నీ తండ్రి మీద గౌరవం చూపిస్తున్నా
డని అనుకుంటున్నావా? నగరం మొత్తాన్ని పరి
శీలించి, వేగుచూడడానికి, దాన్ని పడగొట్టడానికి
కాదా దావీదు నీ దగ్గరికి తన సేవకుల్ని పంపిం
చింది?” అని అన్నారు. 4 దాంతో హానూను
దావీదు సేవకుల్ని పట్టుకొని వాళ్ల గడ్డాల్ని
సగం వరకు గీయించి,[f] వాళ్ల బట్టల్ని పిరు
దుల వరకు కోయించి పంపించాడు. 5 వాళ్లు
ఘోరంగా అవమానించబడ్డారు కాబట్టి దావీ
దుకు ఆ విషయం తెలియగానే, వాళ్లను కలవ
డానికి మనుషుల్ని పంపించాడు; రాజు
వాళ్లకు ఈ సందేశం పంపించాడు: “మీ
గడ్డాలు పెరిగే వరకు యెరికోలోనే[g] ఉండి, ఆ
తర్వాత రండి.”

6 కొంతకాలానికి, తాము దావీదు దృష్టిలో
అసహ్యులమయ్యామని అమ్మోనీయులకు అర్థ
మైంది. దాంతో వాళ్లు మనుషుల్ని పంపించి
బేత్-రెహోబుకు[h] చెందిన సిరియన్లను, సోబాకు[i]
చెందిన సిరియన్లను, 20,000 మంది సైనికుల్ని

9:11 *లేదా “నా” అయ్యుంటుంది.

**9వ అధ్యా.**
a 2స 4:4
2స 9:13
2స 19:26
b 2స 17:27-29
c సామె 11:17
d 2స 19:28
సామె 11:25
e 1స 24:14
f 2స 9:1
2స 16:4
2స 19:29
g 2స 19:28
h 2స 19:17

**2వ వరుస**
a 1ది 8:34
1ది 9:40
b 2స 9:7
2స 19:28
c 2స 4:4

**10వ అధ్యా.**
d ఆది 19:36, 38
న్యా 10:7
న్యా 11:12, 33
1స 11:1
e 1ది 19:1-5
f లేవీ 19:27
g యెహో 18:21
h సం 13:21
i 2స 8:5

కిరాయికి తెచ్చుకున్నారు; అలాగే మయకా[a]
రాజును, అతనితో ఉన్న 1,000 మందిని, టోబు
మనుషుల్లో* 12,000 మందిని కిరాయికి తెచ్చు
కున్నారు.[b] **7** దావీదు దాని గురించి విన్న
ప్పుడు యోవాబును, అత్యంత బలవంతులైన తన
శూరుల్ని, వాళ్లతోపాటు సైన్యాన్నంతటినీ పంపిం
చాడు.[c] **8** అప్పుడు అమ్మోనీయులు వచ్చి,
నగర ప్రవేశ ద్వారం దగ్గర యుద్ధ పంక్తులు
తీరారు. టోబు మనుషులు,* మయకా మనుష
లతో పాటు సోబాకు, రెహోబుకు చెందిన సిరి
యన్లు వేరుగా బయట మైదానంలో ఉన్నారు.

**9** ముందు నుండి, వెనక నుండి సైన్యాలు తన
మీదికి దూసుకురావడం యోవాబు చూశాడు.
దాంతో అతను సిరియన్లను ఎదుర్కోవడానికి
ఇశ్రాయేలులో శ్రేష్ఠులైన కొంతమంది సైనికుల్ని
ఎంచుకొని వాళ్లను యుద్ధ పంక్తులు తీర్చాడు.[d]
**10** అతను మిగతావాళ్లను తన సహోదరుడైన
అబీషై[e] కింద ఉంచాడు. వాళ్లు యుద్ధ పంక్తులు తీరి
అమ్మోనీయుల్ని[f] ఎదుర్కోవడానికి అతను అలా
చేశాడు. **11** తర్వాత అతను ఇలా అన్నాడు:
“సిరియన్లను ఎదుర్కోవడం నాకు కష్టంగా ఉంటే,
నువ్వు వచ్చి సహాయం చేయి; అమ్మోనీయుల్ని
ఎదుర్కోవడం నీకు కష్టంగా ఉంటే, నేను వచ్చి
సహాయం చేస్తాను. **12** మన ప్రజల కోసం,
మన దేవుని నగరాల కోసం మనం నిబ్బరంగా,
ధైర్యంగా ఉండాలి,[g] అప్పుడు యెహోవా తన
దృష్టికి ఏది మంచిదో అది చేస్తాడు.”[h]

**13** తర్వాత యోవాబు, అతని మనుషులు
సిరియన్లతో యుద్ధం చేయడానికి ముందుకె
ళ్లారు. సిరియన్లు అతని ఎదుట నుండి
పారిపోయారు.[i] **14** సిరియన్లు పారిపోవడం
చూసి అమ్మోనీయులు అబీషై ఎదుట నుండి పారి
పోయి, నగరంలోకి వెళ్లారు. అమ్మోనీయులతో
యుద్ధం చేశాక యోవాబు యెరూషలేముకు తిరి
గొచ్చాడు.

**15** తాము ఇశ్రాయేలు చేతిలో ఓడిపో
యామని సిరియన్లు గమనించినప్పుడు, వాళ్లు
మళ్లీ పోగయ్యారు.[j] **16** అప్పుడు హదదె
జరు,[k] నది*[l] ప్రాంతంలోని సిరియన్లను పిలిపిం
చాడు. దాంతో వాళ్లు హదదెజరు సైన్యాధిపతైన
షోబకు నాయకత్వంలో హేలాముకు వచ్చారు.

**17** దావీదుకు ఆ విషయం తెలియగానే ఇశ్రా
యేలీయులందర్నీ సమకూర్చి, యొర్దాను నది
దాటి హేలాముకు వచ్చాడు. అప్పుడు సిరియన్లు
దావీదును ఎదుర్కోవడానికి యుద్ధ పంక్తులు
తీరి అతనితో యుద్ధం చేశారు.[a] **18** కానీ సిరి
యన్లు ఇశ్రాయేలీయుల ఎదుట నుండి పారి
పోయారు; దావీదు సిరియన్లకు చెందిన 700
మంది రథసారథుల్ని, 40,000 మంది గుర్రపు
రౌతుల్ని చంపాడు. అతను వాళ్ల సైన్యాధిపతైన
షోబకును కూడా చంపాడు.[b] **19** ఇశ్రాయేలు
చేతిలో ఓడిపోయామని హదదెజరు సేవకులైన
రాజులందరూ గమనించినప్పుడు, వాళ్లు వెంటనే
ఇశ్రాయేలుతో సంధి చేసుకొని వాళ్లకు సేవకు
లయ్యారు;[c] అప్పటినుండి సిరియన్లు అమ్మోనీ
యులకు సహాయం చేయడానికి భయపడ్డారు.

**11** సంవత్సరం ఆరంభంలో,* రాజులు
యుద్ధాలకు వెళ్లే కాలంలో, అమ్మో
నీయుల్ని నాశనం చేయడానికి దావీదు
యోవాబును, తన సేవకుల్ని, ఇశ్రాయేలు
సైన్యాన్నంతటినీ పంపించాడు. వాళ్లు రబ్బాను
ముట్టడించారు.[d] ఆ సమయంలో దావీదు యెరూ
షలేములోనే ఉన్నాడు.[e]

**2** ఒకరోజు సాయంత్రం దావీదు తన మంచం
మీద నుండి లేచి రాజభవనం మిద్దె మీద అటూ
ఇటూ నడుస్తున్నాడు. అతను మిద్దె మీద
నుండి ఒక స్త్రీ స్నానం చేయడం చూశాడు.
ఆమె ఎంతో అందంగా ఉంది. **3** దావీదు ఆమె
గురించి కనుక్కోవడానికి ఒక మనిషిని పంపిం
చాడు. అతను వచ్చి ఇలా చెప్పాడు: “ఆమె పేరు
బత్షెబ.[f] ఆమె ఏలీయాము కూతురు,[g] హిత్తీయు
డైన[h] ఊరియా[i] భార్య.” **4** అప్పుడు దావీదు
ఆమెను తీసుకురావడానికి[j] మనుషుల్ని పంపిం
చాడు. ఆమె అతని దగ్గరికి వచ్చింది, అతను
ఆమెతో సంబంధం పెట్టుకున్నాడు.[k] (ఆమె తన
అపవిత్రత* నుండి తనను తాను పవిత్రపర్చుకుం
టున్న సమయంలో ఇది జరిగింది)[l] తర్వాత ఆమె
తన ఇంటికి వెళ్లిపోయింది.

**10వ అధ్యా.**
a యెహో 13:13
b 1ది 19:6, 7
c 2స 23:8; 1ది 19:8, 9
d 1ది 19:10-13
e 1స 26:6; 2స 2:18; 2స 23:18; 1ది 2:15, 16
f సం 21:24
g ద్వితీ 31:6
h కీర్త 37:5; కీర్త 44:5; సామె 29:25
i 1ది 19:14, 15
j 1ది 19:16
k 2స 8:3-5
l ఆది 15:18; నిర్గ 23:31

**2వ వరుస**
a 1ది 19:17-19
b ద్వితీ 20:1; కీర్త 18:37, 38
c ఆది 15:18; ద్వితీ 20:10, 11

**11వ అధ్యా.**
d 2స 12:26
e 1ది 20:1
f 2స 12:24; 1రా 1:11
g 1ది 3:5, 9
h ఆది 10:15; ద్వితీ 20:17
i 2స 23:8, 39; 1రా 15:5
j నిర్గ 20:14, 17
k లేవీ 18:20; లేవీ 20:10; సామె 6:32; హెబ్రీ 13:4
l లేవీ 12:2; లేవీ 15:19; లేవీ 18:19

**10:6** *లేదా “ఇష్టోబు నుండి.” **10:8** *లేదా “ఇష్టోబు.” **10:16** *అంటే, యూఫ్రటీసు.

**11:1** *అంటే, వసంతకాలంలో. **11:4** *బహుశా రుతుస్రావ అపవిత్రత కావచ్చు.

**5** ఆమె గర్భవతి అయింది. ఆమె, “నేను
గర్భవతిని అయ్యాను” అని దావీదుకు కబురు
పంపించింది. **6** అప్పుడు దావీదు, “హిత్తీయు
డైన ఊరియాను నా దగ్గరికి పంపించు” అని
యోవాబుకు కబురు చేశాడు. కాబట్టి యోవాబు
ఊరియాను దావీదు దగ్గరికి పంపించాడు.
**7** ఊరియా తన దగ్గరికి వచ్చినప్పుడు దావీదు
అతన్ని, యోవాబు ఎలా ఉన్నాడో, సైనికులు
ఎలా ఉన్నారో, యుద్ధం ఎలా జరుగుతుందో అడి
గాడు. **8** తర్వాత దావీదు ఊరియాతో, “మీ
ఇంటికి వెళ్లి విశ్రాంతి తీసుకో” అన్నాడు.
ఊరియా రాజభవనం నుండి వెళ్లినప్పుడు
అతని వెనక, రాజు ఇచ్చిన కానుక* పంపిం
చబడింది. **9** అయితే, ఊరియా తన ఇంటికి
వెళ్లకుండా రాజభవనం ప్రవేశ ద్వారం దగ్గర తన
ప్రభువు సేవకులందరితోపాటు నిద్రపోయాడు.
**10** “ఊరియా తన ఇంటికి వెళ్లలేదు” అని దావీ
దుకు తెలిసింది. అప్పుడు దావీదు ఊరియాను,
“నువ్వు ఇప్పుడే కదా ప్రయాణం చేసి వచ్చావు.
నీ ఇంటికి ఎందుకు వెళ్లలేదు?” అని అడిగాడు.
**11** దానికి ఊరియా దావీదుతో ఇలా అన్నాడు:
“మందసం[a] అలాగే ఇశ్రాయేలు ప్రజలు, యూదా
వాళ్లు డేరాల్లో ఉంటున్నారు; నా ప్రభువు
యోవాబు, నా ప్రభువు సేవకులు బయట మైదా
నంలో మకాం వేసుకొని ఉన్నారు. అలాంటప్పుడు
నేను తినడానికి, తాగడానికి, నా భార్యతో పడుకో
వడానికి[b] నా ఇంటికి వెళ్లాలా? నీ జీవం తోడు, నీ
ఊపిరి తోడు, నేను ఆ పని చేయను!”

**12** అప్పుడు దావీదు ఊరియాతో, “ఈ రోజు
కూడా నువ్వు ఇక్కడే ఉండు, రేపు నిన్ను
పంపిస్తాను” అన్నాడు. దాంతో ఊరియా ఆ రోజు,
ఆ తర్వాతి రోజు యెరూషలేములోనే ఉన్నాడు.
**13** తర్వాత దావీదు తనతో కలిసి తినడానికి,
తాగడానికి ఊరియాను పిలిపించాడు. అతనికి
బాగా తాగించాడు. అయితే సాయంత్రమయ్యే
సరికి అతను తన ప్రభువు సేవకులతో కలిసి
తన పడక మీద పడుకోవడానికి వెళ్లాడు కానీ
తన ఇంటికి మాత్రం వెళ్లలేదు. **14** ఉదయం
దావీదు యోవాబుకు ఒక ఉత్తరం రాసి, ఊరియా
చేతికిచ్చి పంపించాడు. **15** అతను ఉత్తరంలో
ఇలా రాశాడు: “యుద్ధం తీవ్రంగా జరిగే ముందు
వరుసల్లో ఊరియాను ఉంచు, తర్వాత అతనికి
దెబ్బ తగిలి చనిపోయేలా మీరు అతని వెనక
నుండి వచ్చేయండి.”[a]

**16** యోవాబు నగరాన్ని జాగ్రత్తగా గమ
నిస్తున్నాడు, అతను ఊరియాను బలమైన
యోధులు ఉన్న స్థలంలో ఉంచాడు. **17** నగ
రంలోని మనుషులు బయటికి వచ్చి యోవాబుతో
పోరాడినప్పుడు, దావీదు సేవకులు కొంతమంది
చనిపోయారు. చనిపోయినవాళ్లలో హిత్తీయు
డైన ఊరియా కూడా ఉన్నాడు.[b] **18** అప్పుడు
యోవాబు యుద్ధం గురించిన వార్తలన్నీ దావీ
దుకు తెలియజేశాడు. **19** యోవాబు సందేశ
కున్ని ఇలా ఆదేశించాడు: “యుద్ధం గురించిన
వార్తలన్నీ నువ్వు రాజుకు చెప్పాక **20** రాజుకు
కోపం వచ్చి నీతో, ‘యుద్ధం చేయడానికి మీరు
నగరానికి అంత దగ్గరగా ఎందుకు వెళ్లాల్సి
వచ్చింది? ప్రాకారం మీద నుండి వాళ్లు బాణాలు
వేస్తారని మీకు తెలీదా? **21** ఎరుబ్బెషెతు[c]
కుమారుడైన అబీమెలెకును[d] ఎవరు చంపారు?
తేబేసులో ప్రాకారం మీద నుండి అతనిపై తిరు
గలి రాయి వేసి అతని చావుకు కారణమైంది
ఒక స్త్రీ కాదా? మీరు ప్రాకారానికి అంత దగ్గ
రగా ఎందుకు వెళ్లాల్సి వచ్చింది?’ అని అంటే,
నువ్వు ఇలా చెప్పు, ‘నీ సేవకుడు హిత్తీయుడైన
ఊరియా కూడా చనిపోయాడు.’”

**22** దాంతో ఆ సందేశకుడు వెళ్లి దావీ
దుకు చెప్పమని యోవాబు తనకు ఆదేశించి
నవన్నీ చెప్పాడు. **23** తర్వాత అతను దావీ
దుకు ఇలా చెప్పాడు: “వాళ్ల మనుషులు
మామీద పైచేయి సాధించారు. వాళ్లు మైదానంలో
మామీదికి వచ్చారు; కానీ మేము వాళ్లను వెనక్కి
నగర ప్రవేశ ద్వారం దగ్గరికి తరిమాం.
**24** బాణాలు వేసేవాళ్లు ప్రాకారం మీద నుండి
నీ సేవకుల మీద బాణాలు వేస్తూ ఉన్నారు.
రాజు సేవకుల్లో కొంతమంది చనిపోయారు; నీ
సేవకుడు హిత్తీయుడైన ఊరియా కూడా చని
పోయాడు.” **25** అప్పుడు దావీదు ఆ సందేశ
కునితో ఇలా అన్నాడు: “యోవాబుకు ఇలా చెప్పు:
‘ఈ విషయం గురించి నువ్వు ఆందోళనపడొద్దు.
యుద్ధంలో ఎవరైనా చనిపోవచ్చు. నగరం మీద

**11:8** *లేదా “రాజ భాగం,” అంటే, ఆతిథ్యం ఇచ్చే వ్యక్తి గౌరవనీయుడైన అతిథికి పంపించే భాగం.

**11వ అధ్యా.**
a 2స 6:17; 2స 7:2
b లేవీ 15:16; 1స 21:5

**2వ వరుస**
a కీర్త 51:14; సామె 3:29
b 2స 12:9
c న్యా 6:32; న్యా 7:1
d న్యా 9:50-53

నీ పోరాటాన్ని తీవ్రతరం చేసి దాన్ని జయించు.’
తర్వాత అతన్ని ప్రోత్సహించు.”

26 తన భర్త చనిపోయాడని ఊరియా భార్య
విన్నప్పుడు, ఆమె తన భర్త గురించి దుఃఖపడడం
మొదలుపెట్టింది. 27 దుఃఖించే రోజులు పూర్తి
కాగానే, దావీదు ఆమె కోసం మనుషుల్ని పంపించి
ఆమెను తన ఇంటికి తెప్పించుకున్నాడు. ఆమె
అతని భార్య అయింది. అతనికి ఒక కుమారుణ్ణి
కన్నది. కానీ దావీదు చేసిన పని యెహోవా
దృష్టిలో చాలా చెడ్డగా ఉంది.[a]

**12** కాబట్టి యెహోవా నాతానును[b]
దావీదు దగ్గరికి పంపించాడు. నాతాను
అతని దగ్గరికి వచ్చి[c] ఇలా చెప్పాడు: “ఒక నగ
రంలో ఇద్దరు మనుషులు ఉండేవాళ్లు, ఒకతను
ధనవంతుడు, మరొకతను పేదవాడు. 2 ధన
వంతుని దగ్గర ఎన్నో గొర్రెలు, పశువులు
ఉండేవి;[d] 3 కానీ పేదవాడి దగ్గర తాను
కొనుక్కున్న ఒక చిన్న ఆడ గొర్రెపిల్ల తప్ప
ఇంకేమీ లేదు.[e] అతను దాన్ని బాగా చూసుకునే
వాడు. అది అతనితో, అతని కుమారులతో పాటే
పెరిగింది. అతని దగ్గరున్న కొద్దిపాటి ఆహారం
నుండే అది తినేది, అతని గిన్నెలో నుండి తాగేది,
అతని చేతుల్లో నిద్రపోయేది. అది అతనికి కూతు
రిలా మారింది. 4 తర్వాత, ఆ ధనవంతుని
ఇంటికి ఒక వ్యక్తి వచ్చాడు. ధనవంతుడు తన
దగ్గరికి వచ్చిన ఆ వ్యక్తి కోసం భోజనం తయారు
చేయడానికి తన సొంత గొర్రెల్లో, పశువుల్లో
దేన్నీ తీసుకోలేదు. బదులుగా ఆ పేదవాడి గొర్రె
పిల్లను తీసుకొని, తన దగ్గరికి వచ్చిన వ్యక్తి
కోసం దాన్ని సిద్ధం చేశాడు.”[f]

5 అది వినగానే దావీదుకు ఆ వ్యక్తి మీద
చాలా కోపం వచ్చింది; అతను నాతానుతో
ఇలా అన్నాడు: “యెహోవా జీవం తోడు,
ఆ పని చేసిన మనిషి మరణశిక్షకు అర్హుడు!
6 అతను కనికరం చూపించకుండా అలా
చేశాడు కాబట్టి ఆ గొర్రెపిల్లకు బదులుగా నాలుగు
గొర్రెపిల్లలు ఇవ్వాలి.”[g]

7 అప్పుడు నాతాను దావీదుతో ఇలా
అన్నాడు: “ఆ మనిషివి నువ్వే! ఇశ్రాయేలు దేవ
డైన యెహోవా ఇలా చెప్తున్నాడు: ‘నేను
నిన్ను ఇశ్రాయేలు మీద రాజుగా అభిషేకించాను,[h]
నిన్ను సౌలు చేతిలో నుండి రక్షించాను.[a] 8 నీ
ప్రభువు ఇంటిని,[b] నీ ప్రభువు భార్యల్ని,[c] ఇశ్రా
యేలు, యూదా అంతటినీ నీకు ఇచ్చాను.[d] అవి
చాలవనుకుంటే, నేను నీకు ఇంకా ఎక్కువ ఇచ్చి
ఉండేవాణ్ణి.[e] 9 దేవుని దృష్టిలో చెడ్డపని చేసి
నువ్వు యెహోవా వాక్యాన్ని ఎందుకు చిన్న
చూపు చూశావు? నువ్వు హిత్తీయుడైన ఊరి
యాను కత్తితో చంపించావు![f] అమ్మోనీయుల
కత్తితో అతన్ని చంపించి, అతని భార్యను నీ
భార్యగా చేసుకున్నావు.[g] 10 కాబట్టి నీ ఇంటి
నుండి కత్తి ఎప్పటికీ తొలగిపోదు,[h] ఎందు
కంటే హిత్తీయుడైన ఊరియా భార్యను నీ
భార్యగా చేసుకొని నువ్వు నన్ను చిన్నచూపు
చూశావు.’ 11 యెహోవా ఇలా అంటున్నాడు:
‘నేను నీ ఇంట్లో నుండే నీమీదికి విపత్తు వచ్చేలా
చేస్తున్నాను;[i] నీ కళ్లముందే నీ భార్యల్ని తీసు
కొని వేరే మనిషికి* ఇస్తాను,[j] అతను పట్టపగలే
నీ భార్యలతో పడుకుంటాడు.[k] 12 నువ్వు
చేసింది రహస్యంగా చేశావు; కానీ నేను పట్టప
గలు ఇశ్రాయేలీయులందరి ముందు ఇలా
జరిగేలా చేస్తాను.’ ”

13 అప్పుడు దావీదు నాతానుతో, “నేను
యెహోవాకు వ్యతిరేకంగా పాపం చేశాను”[l]
అన్నాడు. అందుకు నాతాను దావీదుతో ఇలా
అన్నాడు: “అయితే యెహోవా నీ పాపాన్ని
క్షమిస్తాడు.[m] నువ్వు చనిపోవు.[n] 14 కానీ ఈ
విషయంలో నువ్వు యెహోవా పట్ల ఎంతో అగౌర
వంగా ప్రవర్తించావు కాబట్టి, నీకు ఇప్పుడే పుట్టిన
కుమారుడు ఖచ్చితంగా చనిపోతాడు.”

15 తర్వాత నాతాను తన ఇంటికి వెళ్లి
పోయాడు.

ఊరియా భార్యకు పుట్టిన దావీదు
కుమారుడు జబ్బుపడేలా యెహోవా చేశాడు.
16 దావీదు ఆ బాబు కోసం సత్యదేవుణ్ణి వేడు
కున్నాడు. దావీదు ఉపవాసముంటూ, రాత్రుళ్లు
తన గదిలోకి వెళ్లి నేలమీద పడుకునేవాడు.[o]
17 కాబట్టి అతని ఇంటి పెద్దలు అతని దగ్గర
నిలబడి, నేలమీద నుండి అతన్ని లేపడానికి
ప్రయత్నించారు కానీ అతను ఒప్పుకోలేదు,

12:11 *లేదా “నీ తోటివాడికి.”

**11వ అధ్యా.**
a ఆది 39:7-9; 1రా 15:5; కీర్త 5:6; కీర్త 11:4; హెబ్రీ 13:4

**12వ అధ్యా.**
b 1ది 17:1; 1ది 29:29
c కీర్త 51: పైవిలాసం
d 2స 5:13
e 2స 11:3
f 2స 11:4
g నిర్గ 22:1
h 2స 7:8

**2వ వరుస**
a 1స 18:10, 11; 1స 19:10; 1స 23:14
b 1స 15:26, 28
c 2స 3:7; 1రా 2:22
d 2స 5:5
e 2స 7:19
f నిర్గ 20:13
g నిర్గ 20:14, 17
h సం 14:18; 2స 13:32; 2స 18:33; గల 6:7
i 2స 12:15, 19; 2స 13:10-15; 2స 15:14
j నిర్గ 21:24; యోబు 31:9-11
k 2స 16:21, 22
l ఆది 39:9; కీర్త 32:5; కీర్త 51: పైవిలాసం, 4; సామె 28:13
m నిర్గ 34:6
n లేవీ 20:10; కీర్త 103:10
o 2స 12:22; యోనా 3:8, 9

వాళ్లతో కలిసి భోజనం చేయలేదు. 18 ఏడో
రోజు ఆ బాబు చనిపోయాడు. కానీ బాబు చని
పోయిన సంగతి దావీదుకు చెప్పడానికి అతని
సేవకులు భయపడ్డారు. వాళ్లు ఇలా అను
కున్నారు: “బాబు బ్రతికుండగా మనం అతనితో
మాట్లాడాం కానీ అతను మన మాట వినలేదు.
మరి ఇప్పుడు బాబు చనిపోయాడని మనం అత
నికి ఎలా చెప్పగలం? అతను ఏదైనా అఘా
యిత్యం చేసుకుంటాడేమో.”

19 తన సేవకులు గుసగుసలాడుకోవడం
దావీదు చూసినప్పుడు, బాబు చనిపోయాడని
అతనికి అర్థమైంది. దావీదు తన సేవకుల్ని,
“బాబు చనిపోయాడా?” అని అడిగాడు. వాళ్లు,
“చనిపోయాడు” అని చెప్పారు. 20 అప్పుడు
దావీదు నేలమీద నుండి లేచాడు. అతను
స్నానం చేసి, పరిమళ తైలం పూసుకొని,[a]
బట్టలు మార్చుకొని యెహోవా మందిరానికి[b]
వెళ్లి సాష్టాంగపడ్డాడు. ఆ తర్వాత అతను తన
ఇంట్లోకి* వెళ్లి భోజనం తీసుకురమ్మని చెప్పి
భోజనంచేశాడు. 21 అతని సేవకులు అతన్ని
ఇలా అడిగారు: “నువ్వు ఎందుకు ఇలా
చేశావు? బాబు బ్రతికున్నప్పుడేమో నువ్వు ఉప
వాసముండి ఏడుస్తూ ఉన్నావు; కానీ బాబు చని
పోగానే లేచి భోజనం చేశావు.” 22 దానికి
దావీదు ఇలా చెప్పాడు: “బాబు బ్రతికున్నప్పుడు
నేను, ‘యెహోవా నా మీద అనుగ్రహం చూపించి
బాబును బ్రతకనిస్తాడేమో’[c] అనుకుని ఉపవా
సముండి[d] ఏడ్చాను. 23 కానీ ఇప్పుడు బాబు
చనిపోయాడు, ఇక నేను ఎందుకు ఉపవాసం
ఉండాలి? నేను అతన్ని వెనక్కి తీసుకురాగలనా?[e]
నేను అతని దగ్గరికి వెళ్తాను[f] కానీ అతను నా దగ్గ
రికి తిరిగి రాడు.”[g]

24 తర్వాత దావీదు తన భార్య బత్షెబను[h]
ఓదార్చాడు. అతను ఆమె దగ్గరికి వెళ్లి ఆమెతో
పడుకున్నాడు. కొంతకాలానికి ఆమె ఒక కుమా
రుణ్ణి కన్నది, అతనికి సొలొమోను*[i] అని
పేరు పెట్టారు. యెహోవా అతన్ని ప్రేమించాడు.[j]
25 యెహోవా అతన్ని ప్రేమించాడు కాబట్టి
అతనికి యదీద్యా* అనే పేరు పెట్టమని ఆయన
నాతాను[a] ప్రవక్త ద్వారా సందేశం పంపించాడు.

26 యోవాబు అమ్మోనీయుల[b] రబ్బా[c]
నగరం మీద పోరాటాన్ని కొనసాగించి ఆ
రాజనగరాన్ని* స్వాధీనం చేసుకున్నాడు.[d]
27 అప్పుడు యోవాబు దావీదు దగ్గరికి సందేశ
కుల్ని పంపించి ఇలా అన్నాడు: “నేను రబ్బా
మీద యుద్ధం చేసి,[e] నీళ్ల నగరాన్ని* స్వాధీనం
చేసుకున్నాను. 28 ఇప్పుడు నువ్వు మిగతా
సైన్యాన్ని పోగుచేసి నగరం మీదికి వచ్చి దాన్ని
స్వాధీనం చేసుకో. లేకపోతే నేను ఆ నగరాన్ని
స్వాధీనం చేసుకున్నట్టు అవుతుంది, అప్పుడు
పేరు నాకు వస్తుంది.”*

29 దాంతో దావీదు సైన్యాన్నంతటినీ పోగు
చేసి రబ్బాకు వెళ్లి దానితో యుద్ధం చేసి, దాన్ని
స్వాధీనం చేసుకున్నాడు. 30 తర్వాత అతను
మల్కాము* తలమీద ఉన్న కిరీటాన్ని తీసు
కున్నాడు. రత్నాలు పొదిగివున్న ఆ బంగారు
కిరీటం బరువు ఒక తలాంతు.# ఆ కిరీటాన్ని
దావీదు తలమీద పెట్టారు. దావీదు ఆ నగరం
నుండి పెద్ద మొత్తంలో దోపుడుసొమ్ము[f] కూడా
తీసుకున్నాడు.[g] 31 అతను అక్కడి ప్రజల్ని
తీసుకొచ్చి, వాళ్లచేత రంపాలతో రాళ్లను కోయిం
చాడు, పదునైన ఇనుప పనిముట్లతో, ఇనుప
గొడ్డళ్లతో పని చేయించాడు, ఇటుకలు తయారు
చేయించాడు. అమ్మోనీయుల నగరాలన్నిటికీ
దావీదు అలాగే చేశాడు. చివరికి దావీదు, అతని
సైన్యమంతా యెరూషలేముకు తిరిగొచ్చారు.

13 దావీదు కుమారుడు అబ్షాలోముకు
తామారు అనే అందమైన చెల్లెలు
ఉంది.[h] దావీదు కుమారుడు అమ్నోను[i] ఆమెపై
మనసుపడ్డాడు. 2 అమ్నోను తన సహోదరి
తామారు గురించి ఎంతో దిగులుపడుతూ క్షీణించి

**12వ అధ్యా.**
a రూతు 3:3, 2స 14:2
b 2స 6:17
c యెష 38:3, 5; యోవే 2:13, 14; ఆమో 5:15; యోనా 3:8, 9
d 2స 12:16; యోవే 1:14
e ప్రస 9:6
f యోబు 30:23; ప్రస 3:20; అపో 2:29, 34; అపో 13:36
g ప్రస 9:5, 10
h 2స 11:3
i 1ది 3:5, 9; 1ది 22:9; 1ది 28:5; మత్త 1:6
j 2స 7:12; 1ది 29:1

**2వ వరుస**
a 2స 7:4, 5; 2స 12:1; 1రా 1:8
b ద్వితీ 23:3, 6
c ద్వితీ 3:11; యెహో 13:24, 25
d 2స 11:25; 1ది 20:1
e 2స 11:1
f 2స 8:11, 12
g 1ది 20:2, 3

**13వ అధ్యా.**
h 1ది 3:9
i 2స 3:2

12:20 *లేదా “రాజభవనంలోకి.” 12:24 *“శాంతి” అనే అర్థమున్న హీబ్రూ పదం నుండి వచ్చింది.

12:25 *“‘యా’కు ప్రియమైనవాడు” అని అర్థం. “యా” అనేది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం. 12:26 *లేదా “ఆ రాజ్య నగరాన్ని.” 12:27 *ఆ నగర నీటి వనరుల్ని సూచిస్తుండవచ్చు. 12:28 *అక్ష., “ఆ నగరం నా పేరుతో పిలవబడుతుంది.” 12:30 *బహుశా అమ్మోనీయుల దేవుని విగ్రహం కావచ్చు, వేరే చోట మోలెకు, మిల్కోము అని పిలవబడింది. #అప్పట్లో ఒక తలాంతు 34.2 కిలోలతో సమానం. అనుబంధం B14 చూడండి.

పోయాడు. తామారు కన్య కాబట్టి ఆమెను ఏమి
చేయాలన్నా సాధ్యంకాదని అమ్నోనుకు అనిపిం
చింది. 3 అమ్నోనుకు యెహోనాదాబు[a] అనే
స్నేహితుడు ఉన్నాడు, అతను దావీదు సహోద
రుడైన షిమ్యా[b] కుమారుడు; యెహోనాదాబు
ఎంతో జిత్తులమారి. 4 అతను అమ్నోనును,
"రాకుమారుడివైన నువ్వు రోజూ ఎందుకు అంత
దిగులుగా కనిపిస్తున్నావు? నాకు చెప్పొచ్చుగా?"
అని అడిగాడు. దానికి అమ్నోను అతనితో, "నేను
నా సహోదరుడైన అబ్షాలోము చెల్లెలు[c] తామారు
మీద మనసుపడ్డాను" అన్నాడు. 5 అప్పుడు
యెహోనాదాబు అతనితో ఇలా అన్నాడు:
"నువ్వు నీ మంచం మీద పడుకొని ఆరోగ్యం
బాగోలేనట్టు నటించు. మీ నాన్న నిన్ను చూడ
డానికి వచ్చినప్పుడు అతనితో, 'దయచేసి నా
సహోదరి తామారును నా దగ్గరికి వచ్చి నాకు
కొంచెం ఆహారం వడ్డించమను. అనారోగ్యంగా
ఉన్నవాళ్లకు ఇచ్చే ఆహారాన్ని* ఆమె నా కళ్ల
ముందు సిద్ధం చేసి వడ్డిస్తే నేను తింటాను' అని
చెప్పు."

6 దాంతో అమ్నోను పడుకొని ఆరోగ్యం
బాగోలేనట్టు నటించాడు. అప్పుడు రాజు అతన్ని
చూడడానికి వచ్చాడు. అమ్నోను రాజుతో, "నా
సహోదరి తామారు నా కళ్లముందు హృదయాకా
రంలో రెండు రొట్టెల్ని చేసేలా ఆమెను దయచేసి
నా దగ్గరికి పంపించు. నేను ఆమె వడ్డించే రొట్టెల్ని
తింటాను" అన్నాడు. 7 అప్పుడు దావీదు,
ఇంటి దగ్గరున్న తామారుకు, "నువ్వు దయ
చేసి నీ సహోదరుడైన అమ్నోను ఇంటికి వెళ్లి
అతని కోసం ఆహారం* సిద్ధం చేయి" అని కబురు
పంపించాడు. 8 కాబట్టి తామారు తన సహో
దరుడైన అమ్నోను ఇంటికి వెళ్లింది, అతను పడు
కొని ఉన్నాడు. ఆమె పిండిముద్ద తీసుకొని
అతని కళ్లముందు రొట్టెలు చేసి వాటిని కాల్చింది.
9 తర్వాత ఆమె పెనం తీసుకెళ్లి అతనికి వడ్డిం
చింది. కానీ అమ్నోను తినడానికి ఒప్పుకోకుండా
అక్కడున్న వాళ్లతో, "అందరూ నా దగ్గర నుండి
వెళ్లిపోండి!" అన్నాడు. దాంతో అందరూ అతని
దగ్గర నుండి వెళ్లిపోయారు.

10 అప్పుడు అమ్నోను తామారుతో,
"నువ్వు వడ్డించే ఆహారం* నేను తినడానికి
దాన్ని పడకగదిలోకి తీసుకురా" అన్నాడు.
అందుకు తామారు తాను చేసిన హృదయాకా
రంలో ఉన్న రొట్టెల్ని తీసుకొని పడకగ
దిలో ఉన్న తన సహోదరుడు అమ్నోను
దగ్గరికి వెళ్లింది. 11 తామారు రొట్టెల్ని తెచ్చి
నప్పుడు అతను ఆమెను పట్టుకొని, "నా సహో
దరీ, రా, నాతో పడుకో" అన్నాడు. 12 కానీ
ఆమె అతనితో ఇలా అంది: "నా సహోదరుడా,
వద్దు! నన్ను అవమానించకు, ఇలాంటిది ఇశ్రా
యేలులో జరగదు.[a] ఇలాంటి అవమానకరమైన
పని చేయకు.[b] 13 ఈ అవమానాన్ని నేను
ఎలా భరించగలను? ఇశ్రాయేలులో నిన్ను ఒక
నీచుడిగా చూస్తారు. దయచేసి నువ్వు రాజుతో
మాట్లాడు. నన్ను నీకు ఇవ్వడానికి అతను ఒప్పు
కుంటాడు." 14 కానీ అమ్నోను తామారు
మాట వినలేదు, అతను ఆమెపై అత్యాచారం
చేసి ఆమెను అవమానించాడు. 15 తర్వాత
అమ్నోను ఆమెను చాలా తీవ్రంగా ద్వేషించడం
మొదలుపెట్టాడు. అంతకుముందు ఆమెను
ప్రేమించినదానికన్నా ఎక్కువగా ద్వేషించాడు.
అమ్నోను ఆమెతో, "లే; ఇక్కడి నుండి వెళ్లిపో!"
అన్నాడు. 16 అప్పుడు ఆమె అతనితో, "నా
సహోదరుడా, వద్దు. నువ్వు ఇప్పుడు నన్ను
పంపించేయడం నువ్వు నాకు చేసినదాని కన్నా
ఘోరం!" అని అంది. కానీ అతను ఆమె మాట
వినలేదు.

17 అప్పుడు అమ్నోను తన యువ సేవ
కుణ్ణి పిలిచి, "ఈమెను నా కళ్లముందు నుండి
తీసుకెళ్లి, తలుపుకు గడిపెట్టు" అని చెప్పాడు.
18 (అప్పుడు ఆమె ఒక ప్రత్యేకమైన* వస్త్రం
వేసుకొని ఉంది. కన్యలైన రాకుమార్తెలు అలాంటి
బట్టలు వేసుకునేవాళ్లు.) దాంతో ఆ సేవకుడు
ఆమెను బయటికి తీసుకెళ్లి, తలుపుకు గడి
పెట్టాడు. 19 అప్పుడు తామారు తలమీద
బూడిద పోసుకొని,[c] తాను వేసుకున్న నాణ్య
మైన వస్త్రాన్ని చింపేసుకుంది; ఆమె తన చేతుల్ని
తలమీద పెట్టుకొని దారిపొడవునా ఏడుస్తూ
వెళ్లింది.

13:5 *లేదా "ఓదార్పు రొట్టెను." 13:7, 10 *లేదా "ఓదార్పు రొట్టె."

13:18 *లేదా "అలంకరించబడిన."

13వ అధ్యా.
a 2స 13:35
b 1స 16:9
1ది 2:13
c లేవీ 18:9
లేవీ 20:17

2వ వరుస
a లేవీ 18:9, 29
లేవీ 20:17
ద్వితీ 27:22
b ఆది 34:2, 7
న్యా 20:5, 6
c యెహో 7:6
ఎస్తే 4:1
యిర్మీ 6:26

**20** అప్పుడు ఆమె సహోదరుడైన అబ్షాలోము[a] ఆమెతో ఇలా అన్నాడు: “నీతో ఉన్నది నీ సహోదరుడు అమ్నోనే కదూ? నా సహోదరీ, ఊరుకో. అతను నీ సహోదరుడు.[b] నీ హృదయంలో దీని గురించే ఆలోచిస్తూ ఉండకు.” ఆ తర్వాత తామారు విడిగా, తన సహోదరుడైన అబ్షాలోము ఇంట్లో నివసించింది. **21** దావీదు రాజు ఈ విషయాలన్నీ విన్నప్పుడు అతనికి చాలా కోపం వచ్చింది.[c] కానీ అమ్నోను తన మొదటి కుమారుడు కాబట్టి అతనిమీద ప్రేమతో దావీదు అతన్ని బాధపెట్టాలనుకోలేదు. **22** అయితే, అబ్షాలోము అమ్నోనుతో మంచి గానీ చెడు గానీ ఏమీ మాట్లాడలేదు; అమ్నోను తన సహోదరి తామారును అవమానించాడు[d] కాబట్టి అబ్షాలోము అతన్ని ద్వేషించాడు.[e]

**23** రెండు సంవత్సరాలు గడిచిన తర్వాత, అబ్షాలోముకు చెందిన గొర్రెల బొచ్చు కత్తిరించే వాళ్లు ఎఫ్రాయిము[f] దగ్గర బయల్హాసోరులో ఉన్నారు. అప్పుడు అబ్షాలోము రాకుమారులందర్నీ విందుకు పిలిచాడు.[g] **24** అబ్షాలోము రాజు దగ్గరికి వచ్చి, “నీ సేవకుడు తన గొర్రెల బొచ్చు కత్తిరిస్తున్నాడు. దయచేసి రాజు, అతని సేవకులు నాతో రావాలి” అన్నాడు. **25** కానీ రాజు అబ్షాలోముతో, “నా కుమారుడా, వద్దు. మేమందరం వస్తే నీకు భారమైపోతాం” అన్నాడు. అబ్షాలోము ఎంత బ్రతిమాలినా, దావీదు వెళ్లడానికి ఒప్పుకోలేదు కానీ అతన్ని ఆశీర్వదించాడు. **26** అప్పుడు అబ్షాలోము, “నువ్వు రాకపోతే, దయచేసి నా సహోదరుడు అమ్నోనును నాతో పంపించు”[h] అన్నాడు. అందుకు రాజు, “అతను ఎందుకు నీతో రావాలి?” అని అబ్షాలోమును అడిగాడు. **27** కానీ అబ్షాలోము బ్రతిమాలడంతో దావీదు అమ్నోనును, రాకుమారులందర్నీ అతనితో పంపించాడు.

**28** తర్వాత అబ్షాలోము తన సేవకులకు ఇలా ఆజ్ఞాపించాడు: “గమనిస్తూ ఉండండి, అమ్నోను ద్రాక్షారసం తాగి అతని హృదయం సంతోషంగా ఉన్నప్పుడు, ‘అమ్నోనును చంపండి!’ అని నేను మీతో అంటాను. అప్పుడు మీరు అతన్ని చంపాలి. నేనే స్వయంగా మీకు ఆజ్ఞాపిస్తున్నాను కాబట్టి భయపడకండి. నిబ్బరంగా, ధైర్యంగా ఉండండి.” **29** దాంతో అబ్షాలోము సేవకులు అతను ఆజ్ఞాపించినట్టే అమ్నోనును చంపారు; అప్పుడు మిగతా రాకుమారులందరూ లేచి వాళ్లవాళ్ల కంచర గాడిదల మీద ఎక్కి పారిపోయారు. **30** వాళ్లు దారిలో ఉన్నప్పుడు, “అబ్షాలోము రాకుమారులందర్నీ చంపేశాడు, ఒక్కరు కూడా మిగల్లేదు” అనే వార్త దావీదుకు అందింది. **31** దాంతో రాజు లేచి తన బట్టలు చింపుకొని నేలమీద పడ్డాడు. అతని సేవకులందరూ అతని పక్కనే బట్టలు చింపుకొని నిలబడి ఉన్నారు.

**32** అయితే, దావీదు సహోదరుడైన షిమ్యా[a] కుమారుడు యెహోనాదాబు[b] ఇలా అన్నాడు: “వాళ్లు రాకుమారులందర్నీ చంపారని నా ప్రభువైన నువ్వు అనుకోవద్దు. అమ్నోను ఒక్కడే చనిపోయాడు.[c] ఇలా చేయమని అబ్షాలోము ఆజ్ఞాపించాడు. అమ్నోను తన సహోదరి[d] తామారును అవమానించిన[e] రోజు నుండే ఈ విధంగా చేయాలని అబ్షాలోము అనుకుంటూ ఉన్నాడు.[f] **33** ‘రాకుమారులందరూ చనిపోయారు’ అనే వార్తను నా ప్రభువైన రాజు పట్టించుకోవద్దు; అమ్నోను ఒక్కడే చనిపోయాడు.”

**34** ఈలోగా అబ్షాలోము పారిపోయాడు.[g] తర్వాత కావలివాడు తలెత్తి చూసినప్పుడు, తన వెనక ఉన్న పర్వతం పక్కనున్న దారిలో నుండి చాలామంది రావడం అతనికి కనిపించింది. **35** అప్పుడు యెహోనాదాబు[h] రాజుతో, “ఇదిగో! నీ సేవకుడు చెప్పినట్టే, రాకుమారులు తిరిగొచ్చారు” అన్నాడు. **36** అతని మాటలు పూర్తవగానే, రాకుమారులు బిగ్గరగా ఏడుస్తూ లోపలికి వచ్చారు; రాజు, అతని సేవకులందరూ కూడా విపరీతంగా ఏడ్చారు. **37** కానీ అబ్షాలోము గెషూరు రాజైన అమీహూదు కుమారుడు తల్మయి[i] దగ్గరికి పారిపోయాడు. దావీదు చాలా రోజులు తన కుమారుడైన అమ్నోను గురించి దుఃఖించాడు. **38** అబ్షాలోము పారిపోయి గెషూరుకు[j] వెళ్లి అక్కడ మూడు సంవత్సరాలు ఉన్నాడు.

**39** చివరికి దావీదు రాజు అబ్షాలోమును చూడాలనుకున్నాడు. ఎందుకంటే అతను అమ్నోను మరణం విషయంలో ఓదార్పు పొందాడు.

**13వ అధ్యా.**

a 2స 3:3; 2స 13:1
b లేవీ 18:9; ద్వితీ 27:22
c సామె 19:13
d ఆది 34:7
e సామె 18:19
f యోహా 11:54
g 1రా 1:9, 19
h కీర్త 55:21; సామె 10:18; సామె 26:24-26

**2వ వరుస**

a 1స 16:9; 1ది 2:13
b 2స 13:3
c 2స 12:10
d లేవీ 18:9, 29
e 2స 13:12-14
f ఆది 27:41; కీర్త 7:14; సామె 18:19
g 2స 13:38
h 2స 13:3
i 2స 3:3
j ద్వితీ 3:14; యెహో 12:4, 5; 2స 14:23

**14** రాజు హృదయం అబ్షాలోము కోసం
తపిస్తోందని[a] సెరూయా కుమారు
డైన యోవాబుకు[b] తెలిసింది. **2** కాబట్టి
యోవాబు తెకోవకు[c] మనుషుల్ని పంపించి
అక్కడి నుండి ఒక తెలివైన స్త్రీని పిలిపిం
చాడు. ఆమెకు ఇలా చెప్పాడు: “దయచేసి నువ్వు
దుఃఖంలో ఉన్నట్టు నటించు. శోక వస్త్రాల్ని
వేసుకో, తైలం పూసుకోవద్దు.[d] చనిపోయిన
వ్యక్తి గురించి చాలాకాలంగా దుఃఖిస్తున్న స్త్రీలా
నటించు. **3** తర్వాత రాజు దగ్గరికి వెళ్లి ఈ
విధంగా మాట్లాడు.” అప్పుడు యోవాబు ఆమెకు
ఏమి మాట్లాడాలో చెప్పాడు.

**4** తెకోవ స్త్రీ రాజు దగ్గరికి వెళ్లి సాష్టాం
గపడి, “రాజా! నాకు సహాయం చేయి” అంది.
**5** రాజు, “ఏమైంది?” అని ఆమెను అడిగాడు.
అందుకు ఆమె ఇలా అంది: “నేనొక విధవ
రాలిని, నా భర్త చనిపోయాడు. **6** నీ సేవకు
రాలినైన నాకు ఇద్దరు కుమారులు. వాళ్లిద్దరూ
పొలంలో కొట్టుకున్నారు. వాళ్లను విడదీసేవాళ్లు
ఎవరూ లేకపోవడంతో ఒకడు ఇంకొకడి మీద
దాడిచేసి చంపేశాడు. **7** ఇప్పుడు నా బంధువు
లందరూ నీ సేవకురాలినైన నా మీదికి లేచారు.
వాళ్లు, ‘తన సహోదరుణ్ణి చంపినవాణ్ణి అప్ప
గించు, అతను తన సహోదరుణ్ణి చంపాడు కాబట్టి
మేము అతన్ని చంపుతాం,[e] చివరికి వారసుణ్ణి
తుడిచేయాల్సి వచ్చినాసరే!’ అంటున్నారు. వాళ్లు
నాకు మిగిలివున్న చివరి నిప్పురవ్వను* కూడా
ఆర్పేసి నా భర్తకు ఈ భూమ్మీద పేరు గానీ,
వారసుడు గానీ లేకుండా చేస్తారు.”

**8** అప్పుడు రాజు ఆ స్త్రీతో, “నీ ఇంటికి వెళ్లు,
నీ గురించి నేను ఆజ్ఞ జారీ చేస్తాను” అన్నాడు.
**9** దానికి ఆ తెకోవ స్త్రీ రాజుతో ఇలా
అంది: “నా ప్రభువైన రాజా, ఆ దోషం నా
మీదికి, నా తండ్రి ఇంటివాళ్ల మీదికి రావాలి. కానీ
నువ్వూ, నీ రాజవంశం నిర్దోషులుగా ఉండాలి.”
**10** అప్పుడు రాజు ఆమెతో, “ఎవరైనా దీని
గురించి ఇంకా ఏమైనా మాట్లాడితే, వాళ్లను నా
దగ్గరికి తీసుకురా, వాళ్లు మళ్లీ ఎప్పుడూ నిన్ను
ఇబ్బంది పెట్టరు” అన్నాడు. **11** అందుకు
ఆమె, “రాజా, ప్రతీకారం తీర్చుకునే వ్యక్తి*[a]
నాశనం తీసుకొచ్చి నా కుమారుణ్ణి చంపకుండా
ఉండేలా దయచేసి నీ దేవుడైన యెహోవాను
గుర్తుచేసుకో” అంది. దానికి అతను, “యెహోవా
జీవం తోడు,[b] నీ కుమారుని వెంట్రుకల్లో
ఒక్కటి కూడా నేలమీద పడదు” అన్నాడు.
**12** అప్పుడు ఆ స్త్రీ, “నా ప్రభువైన రాజుతో నీ
సేవకురాలిని దయచేసి ఒక మాట చెప్పనివ్వు”
అని అంది. దానికి అతను, “చెప్పు” అన్నాడు.

**13** ఆ స్త్రీ ఇలా అంది: “మరి దేవుని ప్రజ
లకు[c] వ్యతిరేకంగా నువ్వు ఈ పని
ఎందుకు చేయాలనుకున్నావు? రాజు ఇలా
మాట్లాడితే తనను తానే దోషిగా చేసుకుం
టాడు. ఎందుకంటే రాజు, బహిష్కరించబడిన
తన సొంత కుమారుణ్ణి వెనక్కి తీసుకురా
వట్లేదు.[d] **14** మనం ఖచ్చితంగా చనిపోతాం,
నేలమీద పోసిన తర్వాత మళ్లీ వెనక్కి తెచ్చు
కోలేని నీళ్లలా అవుతాం. కానీ దేవుడు ప్రాణం
తీయడు, బహిష్కరించబడిన వ్యక్తి ఎప్పటికీ అదే
స్థితిలో ఎందుకు ఉండకూడదో ఆయన కార
ణాలు ఆలోచిస్తాడు. **15** ప్రజలు నన్ను భయ
పెట్టారు కాబట్టి నేను నా ప్రభువైన రాజుతో ఈ
మాట చెప్పడానికి వచ్చాను. నీ సేవకురాలినైన
నేను ఇలా అనుకున్నాను, ‘నేను రాజుతో మాట్లా
డతాను. బహుశా రాజు తన సేవకురాలినైన
నా విన్నపం ప్రకారం చేస్తాడేమో. **16** రాజు నా
మాట విని, నన్నూ నా ఒక్కగానొక్క కుమా
రుణ్ణీ దేవుడు మాకు ఇచ్చిన స్వాస్థ్యం నుండి
నిర్మూలించాలని చూస్తున్న వ్యక్తి చేతి నుండి
తన దాసురాలిని రక్షిస్తాడేమో.’[e] **17** మంచి
చెడులు వివేచించడంలో నా ప్రభువైన రాజు సత్య
దేవుని దూత లాంటివాడు కాబట్టి నీ సేవకు
రాలినైన నేను, ‘నా ప్రభువైన రాజు మాట నాకు
ఊరటనివ్వాలి’ అని అనుకున్నాను. నీ దేవుడైన
యెహోవా నీకు తోడుగా ఉండాలి.”

**18** అప్పుడు రాజు ఆ స్త్రీతో, “దయచేసి
నేను నిన్ను అడిగేది ఏదీ నా దగ్గర దాచొద్దు”
అన్నాడు. దానికి ఆమె, “నా ప్రభువైన రాజా,
దయచేసి అడుగు” అంది. **19** అప్పుడు రాజు,

**14:7** * అంటే, వంశస్థులు వస్తారనే చివరి ఆశ.

**14:11** * అక్ష., “రక్తం విషయంలో ప్రతీకారం తీర్చుకునే వ్యక్తి.”

**14వ అధ్యా.**
a 2స 13:39; 2స 18:33; 2స 19:2
b 2స 2:18; 1ది 2:15, 16
c 2ది 11:5, 6; 2ది 20:20; ఆమో 1:1
d ప్రస 9:8; దాని 10:3
e సం 35:19; ద్వితీ 19:11, 12

**2వ వరుస**
a సం 35:19, 27; ద్వితీ 19:6
b ద్వితీ 6:13; ప్రస 8:4
c నిర్గ 19:5; సం 6:27
d 2స 13:38
e 2స 14:2, 7

“నీతో ఈ మాటలన్నీ చెప్పించింది యోవాబే
కదా?”[a] అని అడిగాడు. దానికి ఆ స్త్రీ ఇలా
అంది: “నా ప్రభువైన రాజా, నీ జీవం తోడు,
నా ప్రభువైన రాజు సరిగ్గా చెప్పాడు. నీ సేవ
కుడైన యోవాబే నన్ను ఆదేశించాడు, నీ సేవకు
రాలినైన నేను నీతో అన్న మాటలన్నిటినీ అతనే
నాకు చెప్పాడు. **20** నువ్వు విషయాన్ని వేరే
కోణంలో చూసేలా నీ సేవకుడైన యోవాబే ఇది
చేశాడు, కానీ నా ప్రభువైన నీకు సత్యదేవుని
దూతలాంటి తెలివి ఉంది, దేశంలో జరుగుతున్న
వన్నీ నీకు తెలుసు.”

**21** తర్వాత రాజు యోవాబుతో, “సరే,
నేను ఆ పని చేస్తాను.[b] వెళ్లి, యువకుడైన
అబ్షాలోమును వెనక్కి తీసుకురా”[c] అన్నాడు.
**22** అప్పుడు యోవాబు సాష్టాంగపడి రాజును
స్తుతిస్తూ ఇలా అన్నాడు: “నా ప్రభువైన రాజా,
నేను నీ దయ పొందానని నీ సేవకుడినైన
నాకు ఈ రోజు తెలిసింది, ఎందుకంటే రాజా,
నువ్వు నీ సేవకుని విన్నపం ప్రకారం చేశావు.”
**23** తర్వాత యోవాబు లేచి గెషూరుకు[d] వెళ్లి
అబ్షాలోమును యెరూషలేముకు తీసుకొచ్చాడు.
**24** అయితే, రాజు ఇలా అన్నాడు: “అతను
తన ఇంటికి తిరిగెళ్లవచ్చు, కానీ నా ముఖాన్ని
చూడడానికి వీల్లేదు.” దాంతో అబ్షాలోము తన
ఇంటికి తిరిగెళ్లాడు, అతను రాజు ముఖాన్ని
చూడలేదు.

**25** అందం విషయంలో అబ్షాలోములా
పొగడ్తలు పొందినవాళ్లు ఇశ్రాయేలు అంతట్లో
ఎవ్వరూ లేరు. అరికాలి నుండి నడినెత్తి వరకు
అతనిలో ఏ లోపం లేదు. **26** అతను తన తల
వెంట్రుకల్ని కత్తిరించినప్పుడు అవి రాజ తూకం
రాయి* ప్రకారం 200 షెకెల్‌ల# బరువు ఉండేవి.
అతని తలవెంట్రుకలు అతనికి చాలా భారంగా
ఉండేవి కాబట్టి ప్రతీ సంవత్సరం చివర్లో వాటిని
కత్తిరించేవాడు. **27** అబ్షాలోముకు ముగ్గురు
కుమారులు,[e] ఒక కూతురు పుట్టారు. కూతురి
పేరు తామారు. ఆమె ఎంతో అందంగా ఉండేది.

**28** అబ్షాలోము పూర్తిగా రెండు సంవత్స
రాలు యెరూషలేములోనే ఉన్నాడు కానీ రాజు
ముఖాన్ని చూడలేదు.[a] **29** దాంతో అబ్షా
లోము, యోవాబును రాజు దగ్గరికి పంపించ
డానికి అతని కోసం కబురు పంపించాడు కానీ
యోవాబు అతని దగ్గరికి రాలేదు. అబ్షాలోము
మళ్లీ రెండోసారి అతని కోసం కబురు పంపించాడు
కానీ అప్పుడు కూడా అతను రావడానికి ఒప్పు
కోలేదు. **30** చివరికి అబ్షాలోము తన సేవకు
లతో, “యోవాబు పొలం నా పొలం పక్కనే
ఉంది, అందులో కొంత బార్లీ ఉంది. మీరు వెళ్లి ఆ
పొలాన్ని తగలబెట్టండి” అన్నాడు. దాంతో అబ్షా
లోము సేవకులు ఆ పొలాన్ని తగలబెట్టారు.
**31** అప్పుడు యోవాబు అబ్షాలోము ఇంటికి
వచ్చి, “నీ సేవకులు నా పొలాన్ని ఎందుకు తగ
లబెట్టారు?” అని అడిగాడు. **32** దానికి అబ్షా
లోము యోవాబుతో ఇలా అన్నాడు: “ఇదిగో!
నేను నీకు ఈ సందేశం పంపించాను: ‘నువ్వు
రా, రాజును ఇలా అడగడానికి నిన్ను అతని దగ్గ
రికి పంపిస్తాను, “నేను గెషూరు నుండి ఎందుకు
వచ్చాను?[b] నేను అక్కడే ఉండిపోయుంటే బాగుం
డేది. నేను నీ ముఖాన్ని చూడాలనుకుంటు
న్నాను. ఒకవేళ నేను ఏదైనా అపరాధం చేసి
ఉంటే, నువ్వు నన్ను చంపాలి.” ’ ”

**33** దాంతో యోవాబు రాజు దగ్గరికి వెళ్లి ఆ
విషయం అతనికి చెప్పాడు. అప్పుడు రాజు అబ్షా
లోమును పిలిచాడు; అతను రాజు దగ్గరికి వచ్చి
అతని ఎదుట సాష్టాంగపడ్డాడు. రాజు అబ్షాలో
మును ముద్దుపెట్టుకున్నాడు.[c]

**15** ఇదంతా జరిగిన తర్వాత, అబ్షాలోము
తన కోసం ఒక రథాన్ని, గుర్రాల్ని,
తన ముందు పరుగెత్తడానికి 50 మంది మను
షుల్ని సమకూర్చుకున్నాడు.[d] **2** అబ్షాలోము
ఉదయాన్నే లేచి, నగర ద్వారం[e] వైపు వెళ్లే
దారి పక్కన నిలబడేవాడు. తీర్పు కోసం ఎవరైనా
ఒక వ్యాజ్యంతో రాజు దగ్గరికి వస్తుంటే,[f] అబ్షా
లోము అతన్ని పిలిచి, “నువ్వు ఏ నగరం నుండి
వచ్చావు?” అని అడిగేవాడు. అతను, “నీ సేవ
కుడినైన నేను ఇశ్రాయేలు గోత్రాల్లో ఫలానా
దాని నుండి వచ్చాను” అని జవాబిచ్చేవాడు.
**3** అప్పుడు అబ్షాలోము అతనితో, “చూడు, నీ

**14వ అధ్యా.**
a 2స 14:1-3
b 2స 14:13
c 2స 13:38
d ద్వితీ 3:14; 2స 3:3; 2స 13:37
e 2స 18:18

**2వ వరుస**
a 2స 14:24
b 2స 14:23
c ఆది 45:15

**15వ అధ్యా.**
d 1స 8:11; 1రా 1:5; సామె 11:2
e ద్వితీ 25:7; రూతు 4:1
f 1స 8:20; 2స 8:15

**14:26** *ఇది రాజభవనంలో ఉండే ప్రామాణిక తూకం రాయి అయ్యుండొచ్చు, లేదా సామాన్య షెకెల్‌కు భిన్నమైన “రాజ” షెకెల్ అయ్యుండొచ్చు. #దాదాపు 2.3 కిలోలు. అనుబంధం B14 చూడండి.

వాదనలు సరైనవి, సముచితమైనవి; కానీ నీ
సమస్యను వినేవాళ్లు రాజు దగ్గర ఎవ్వరూ లేరు”
అనేవాడు. **4** అబ్షాలోము ఇంకా ఇలా అనే
వాడు: “నేను ఈ దేశానికి న్యాయమూర్తిగా
నియమించబడితే ఎంత బాగుంటుంది! అప్పుడు
వ్యాజ్యం గానీ తగాదా గానీ ఉన్న ప్రతీ వ్యక్తి
నా దగ్గరికి రాగలుగుతాడు, నేను అతనికి
న్యాయం జరిగేలా చూస్తాను.”

**5** ఎవరైనా అబ్షాలోముకు సాష్టాంగపడ
డానికి దగ్గరికి వస్తే, అతను తన చెయ్యి చాపి ఆ
వ్యక్తిని పట్టుకొని ముద్దుపెట్టేవాడు.[a] **6** తీర్పు
కోసం రాజు దగ్గరికి వచ్చే ఇశ్రాయేలీయులం
దరితో అబ్షాలోము ఈ విధంగా ప్రవర్తించే
వాడు; అలా అబ్షాలోము ఇశ్రాయేలీయుల హృద
యాల్ని దోచుకుంటూ ఉన్నాడు.[b]

**7** నాలుగు సంవత్సరాలు* గడిచాక, అబ్షా
లోము రాజుతో ఇలా అన్నాడు: “నేను
యెహోవాకు చేసుకున్న మొక్కుబడిని చెల్లించ
డానికి దయచేసి నన్ను హెబ్రోనుకు[c] వెళ్లనివ్వు.
**8** ఎందుకంటే, నీ సేవకుడినైన నేను సిరి
యాలోని గెషూరులో ఉన్నప్పుడు,[d] ‘యెహోవా
నన్ను యెరూషలేముకు తిరిగి తీసుకొస్తే, నేను
యెహోవాకు అర్పణ అర్పిస్తాను’* అని మొక్కు
బడి చేసుకున్నాను.”[e] **9** అప్పుడు రాజు అత
నితో, “క్షేమంగా వెళ్లు” అన్నాడు. అబ్షాలోము లేచి
హెబ్రోనుకు వెళ్లాడు.

**10** తర్వాత అబ్షాలోము ఇశ్రాయేలు గోత్రా
లన్నిటికీ వేగులవాళ్లను పంపిస్తూ వాళ్లకు ఇలా
చెప్పాడు: “మీరు బూర* శబ్దం వినగానే, ‘అబ్షా
లోము హెబ్రోనులో రాజయ్యాడు!’[f] అని చాటిం
చండి.” **11** అబ్షాలోముతోపాటు 200 మంది
యెరూషలేము నుండి హెబ్రోనుకు వెళ్లారు;
అబ్షాలోము వాళ్లను పిలిచాడు. జరుగుతున్న
విషయాలు తెలియక వాళ్లు అమాయకంగా
అక్కడికి వెళ్లారు. **12** అంతేకాదు, అబ్షాలోము
తాను బలులు అర్పిస్తున్నప్పుడు, దావీదు సల
హాదారుడూ[g] గిలోనీయుడూ అయిన అహీతో
పెలును[h] అతని నగరమైన గిలో[i] నుండి పిలిపిం
చాడు. కుట్ర అంతకంతకూ తీవ్రమౌతూ వచ్చింది,
అబ్షాలోముకు మద్దతు ఇచ్చేవాళ్ల సంఖ్య కూడా
పెరుగుతూ వచ్చింది.[a]

**13** కొంత సమయం గడిచాక, సమాచా
రాన్ని తెచ్చే వ్యక్తి దావీదు దగ్గరికి వచ్చి, “ఇశ్రా
యేలీయుల హృదయాలు అబ్షాలోము వైపుకు
మళ్లాయి” అని చెప్పాడు. **14** వెంటనే దావీదు
యెరూషలేములో తనతో ఉన్న తన సేవకులం
దరితో ఇలా అన్నాడు: “లేవండి, మనం
ఇక్కడి నుండి పారిపోదాం;[b] లేదంటే, అబ్షా
లోము చేతిలో నుండి మనలో ఎవ్వరం తప్పిం
చుకోలేం! త్వరపడండి, లేకపోతే అతను
వేగంగా వచ్చి మనల్ని పట్టుకొని, మనమీదికి
విపత్తు తీసుకొచ్చి, నగరంలోని ప్రజల్ని కత్తితో
చంపుతాడు!”[c] **15** అప్పుడు రాజు సేవకులు
రాజుతో, “మా ప్రభువైన రాజు ఏది నిర్ణయిస్తే
అది చేయడానికి నీ సేవకులమైన మేము సిద్ధంగా
ఉన్నాం” అన్నారు.[d] **16** దాంతో దావీదు తన
ఇంటివాళ్లందర్నీ వెంటబెట్టుకొని బయల్దేరాడు,
అయితే రాజభవనాన్ని చూసుకోవడం కోసం
తన పదిమంది ఉపపత్నుల్ని అక్కడే ఉంచాడు.[e]
**17** రాజు తన దారిలో వెళ్తూ ఉంటే ప్రజలందరూ
అతన్ని అనుసరిస్తున్నారు. వాళ్లు బేత్మెర్హాకు దగ్గర
ఆగారు.

**18** అతనితోపాటు బయల్దేరిన అతని సేవ
కులందరూ, కెరేతీయులందరూ, పెలేతీయులం
దరూ,[f] గాతు[g] నుండి అతన్ని అనుసరిం
చిన 600 మంది గిత్తీయులూ అతని పక్కన
నుండి వెళ్తుండగా రాజు వాళ్లను పరిశీలిం
చాడు. **19** అప్పుడు రాజు గిత్తీయుడైన ఇత్త
యితో[h] ఇలా అన్నాడు: “నువ్వు కూడా మాతో
రావడం దేనికి? నువ్వు వెనక్కి వెళ్లి కొత్త రాజు
తోపాటు ఉండు; ఎందుకంటే నువ్వు ఒక విదేశీ
యుడివి, అదీగాక నువ్వు నీ దేశానికి తిరిగెళ్లలేవు.
**20** నువ్వు ఈమధ్యే వచ్చావు, అలాంటిది ఎక్క
డికి వెళ్తానో తెలియని నాతోపాటు నిన్ను రమ్మని
ఎలా అడగగలను? నువ్వు వెనక్కి వెళ్లు, నీ
సహోదరుల్ని నీతోపాటు తీసుకెళ్లు, యెహోవా
నీ మీద విశ్వసనీయ ప్రేమను, నమ్మకత్వాన్ని
చూపించాలి!”[i] **21** కానీ ఇత్తయి రాజుతో
ఇలా అన్నాడు: “యెహోవా జీవం తోడు, నా

**15వ అధ్యా.**
a కీర్త 10:9; కీర్త 55:21; సామె 26:25
b సామె 11:9
c 2స 3:2
d 2స 13:38; 2స 14:23
e లేవీ 22:21
f 2స 2:1; 2స 5:1, 5; 1ది 3:4
g కీర్త 41:9; కీర్త 55:12, 13; యోహా 13:18
h 2స 16:23; 2స 17:14; 2స 23:8, 34
i యెహో 15:20, 51

**2వ వరుస**
a కీర్త 3:1; సామె 24:21
b 2స 19:9; కీర్త 3: పైవిలాసం
c 2స 12:11
d సామె 18:24
e 2స 12:11; 2స 16:21; 2స 20:3
f 2స 8:18; 2స 20:7; 1రా 1:38
g 1స 27:4; 1ది 18:1
h 2స 18:2
i 2స 2:5, 6; కీర్త 25:10; కీర్త 57:3; కీర్త 89:14

**15:7** *లేదా “40 సంవత్సరాలు” అయ్యుంటుంది.
**15:8** *లేదా “ఆరాధిస్తాను.” అక్ష., “సేవ చేస్తాను.”
**15:10** *అక్ష., “కొమ్ము.”

ప్రభువైన రాజు జీవం తోడు; చావైనా, బ్రతు
కైనా నా ప్రభువైన రాజు ఎక్కడుంటే, నీ సేవకుడు
అక్కడే ఉంటాడు!”[a] 22 అందుకు దావీదు
ఇత్తయితో, “సరే, లోయ దాటు” అన్నాడు. గిత్తీ
యుడైన ఇత్తయి తన మనుషులందరితో, పిల్లలం
దరితో కలిసి లోయ దాటాడు.

23 ప్రజలందరూ లోయ దాటుతుండగా
దేశంలో ఉన్నవాళ్లందరూ గట్టిగా ఏడుస్తూ
ఉన్నారు, అప్పుడు రాజు కిద్రోను లోయ[b]
పక్కన నిలబడివున్నాడు; ప్రజలందరూ లోయ
దాటి, ఎడారికి వెళ్లే దారిలోకి వెళ్తున్నారు.
24 సాదోకు[c] కూడా అక్కడే ఉన్నాడు. అతనితో
పాటు సత్యదేవుని ఒప్పంద మందసం[d] మోస్తున్న
లేవీయులందరూ ఉన్నారు;[e] వాళ్లు సత్యదేవుని
మందసాన్ని కింద పెట్టారు; అబ్యాతారు[f] కూడా
అక్కడికి వచ్చాడు. ఈలోగా ప్రజలందరూ నగరం
నుండి వచ్చి లోయ దాటారు. 25 కానీ రాజు
సాదోకుతో ఇలా అన్నాడు: “సత్యదేవుని
మందసం తీసుకొని నగరానికి తిరిగెళ్లు. నేను
యెహోవా దృష్టిలో అనుగ్రహం పొందితే, ఆయన
నన్ను వెనక్కి తీసుకొచ్చి, మందసాన్ని, మందసం
ఉండే స్థలాన్ని చూడనిస్తాడు.[g] 26 కానీ ఒక
వేళ ఆయన, ‘నువ్వంటే నాకు ఇష్టంలేదు’ అని
అంటే, ఆయన తన దృష్టికి ఏది మంచిదనిపిస్తే
అది నాకు చేయనీ.” 27 రాజు యాజకుడైన
సాదోకుకు ఇలా చెప్పాడు: “నువ్వు దీర్ఘదర్శివి[h]
కావా? నువ్వు క్షేమంగా నగరానికి తిరిగెళ్లు;
మీరు మీ ఇద్దరు కుమారుల్ని, అంటే నీ కుమా
రుడు అహిమయస్సును, అబ్యాతారు కుమా
రుడు యోనాతానును వెంటబెట్టుకొని వెళ్లండి.[i]
28 మీ దగ్గర నుండి కబురు వచ్చేంతవరకు నేను
ఎడారి రేవుల దగ్గరే ఉంటాను.”[j] 29 దాంతో
సాదోకు, అబ్యాతారు సత్యదేవుని మందసాన్ని
తిరిగి యెరూషలేముకు తీసుకెళ్లారు, వాళ్లు
అక్కడే ఉండిపోయారు.

30 దావీదు ఏడుస్తూ ఒలీవల కొండ[k]
ఎక్కుతున్నాడు; అతను తల కప్పుకొని,
చెప్పులు లేకుండా నడుస్తున్నాడు. అతనితో
ఉన్న ప్రజలు కూడా తలలు కప్పుకొని,
ఏడుస్తూ పైకి ఎక్కుతున్నారు. 31 “అబ్షాలో
ముతో[l] కలిసి కుట్ర పన్నుతున్నవాళ్లలో అహీ
తోపెలు కూడా ఉన్నాడు”[a] అనే వార్త దావీదుకు
అందింది. అప్పుడు దావీదు, “యెహోవా, దయ
చేసి అహీతోపెలు ఇచ్చే సలహా* మూర్ఖుడి సల
హాలా ఎంచబడేలా చూడు!”[b] అన్నాడు.[c]

32 దేవునికి నమస్కరించడానికి ప్రజలు
వచ్చే కొండశిఖరం దగ్గరికి దావీదు వచ్చి
నప్పుడు, అర్కీయుడైన[d] హూషై అతన్ని కలవ
డానికి అక్కడ వచ్చి ఉన్నాడు, అతని బట్టలు
చిరిగిపోయి ఉన్నాయి, అతని తలమీద దుమ్ము
ఉంది. 33 అయితే, దావీదు అతనితో ఇలా
అన్నాడు: “నువ్వు నాతో వస్తే, నాకు భారమౌ
తావు. 34 కానీ ఒకవేళ నువ్వు నగరానికి తిరి
గెళ్లి అబ్షాలోముతో, ‘రాజా, నేను నీ సేవకుణ్ణి.
గతంలో నేను నీ తండ్రికి సేవకునిగా ఉన్నాను,
కానీ ఇప్పుడు నేను నీ సేవకుణ్ణి’[e] అని
అంటే, ఆ తర్వాత నువ్వు నా కోసం అహీతో
పెలు సలహాను చెడగొట్టవచ్చు.[f] 35 అక్కడ
నీకు తోడుగా యాజకులైన సాదోకు, అబ్యాతారు
ఉన్నారు కదా? రాజు ఇంటి నుండి నువ్వు వినే
ప్రతీ విషయాన్ని యాజకులైన సాదోకుకు, అబ్యా
తారుకు చెప్పాలి.[g] 36 ఇదిగో! అక్కడ వాళ్ల
తోపాటు వాళ్ల ఇద్దరు కుమారులు, అంటే
సాదోకు కుమారుడు అహిమయస్సు,[h] అబ్యా
తారు కుమారుడు యోనాతాను[i] ఉన్నారు, నువ్వు
వినే ప్రతీ విషయం వాళ్ల ద్వారా నాకు చేర
వేయి.” 37 కాబట్టి, అబ్షాలోము యెరూషలే
ములోకి ప్రవేశిస్తుండగా దావీదు స్నేహితుడైన*
హూషై[j] నగరంలోకి వెళ్లాడు.

**16** దావీదు కొండశిఖరం[k] అవతల కొంచెం
దూరం వెళ్లిన తర్వాత, మెఫీబోషెతు[l]
సేవకుడైన సీబా[m] జీను* వేసిన రెండు గాడిదల్ని
తీసుకొని దావీదును కలవడానికి వచ్చాడు. వాటి
మీద 200 రొట్టెలు, 100 ఎండుద్రాక్ష రొట్టెలు,
100 వేసవికాల పండ్ల# రొట్టెలు, ఒక పెద్ద
కుండలో ద్రాక్షారసం ఉన్నాయి.[n] 2 అప్పుడు
రాజు సీబాతో, “నువ్వు వీటిని ఎందుకు
తెచ్చావు?” అన్నాడు. దానికి సీబా, “గాడిదలు

**15వ అధ్యా.**
a సామె 17:17; సామె 18:24
b 1రా 2:36, 37; 2ది 30:14; యోహా 18:1
c 2స 8:17; 1రా 1:8; 1రా 2:35; 1ది 6:8
d నిర్గ 37:1; లేవీ 16:2
e సం 4:15; 1ది 15:2
f 1స 22:20; 1స 30:7
g కీర్త 26:8; కీర్త 27:4
h 1స 9:9
i 2స 17:17
j 2స 17:16, 21
k మత్త 21:1; మత్త 24:3; అపొ 1:12
l కీర్త 3: పైవిలాసం

**2వ వరుస**
a కీర్త 41:9; కీర్త 55:12, 13; యోహా 13:18
b 2స 16:23; 2స 17:14
c కీర్త 3:7
d యెహో 16:1, 2
e 2స 16:18, 19
f 2స 17:7, 14
g 2స 17:15, 16
h 2స 18:19
i 2స 17:17; 1రా 1:42
j 2స 16:16; 1ది 27:33

**16వ అధ్యా.**
k 2స 15:30
l 2స 9:6
m 2స 9:2, 9
n 1స 25:18

**15:31** *లేదా “ఆలోచన.” **15:37** *లేదా “ఆంతరంగికుడైన.” **16:1** *ఇది జంతువు మీద కూర్చోవడానికి దాని వీపు మీద వేసేది. #ముఖ్యంగా అంజూర పండ్లు, బహుశా ఖర్జూర పండ్లు కూడా.

రాజు ఇంటివాళ్లు ఎక్కడానికి, రొట్టెలూ వేసవి
కాల పండ్లూ యువకులు తినడానికి, ద్రాక్షారసం
ఎడారిలో అలసిపోయేవాళ్లు తాగడానికి తీసు
కొచ్చాను" అన్నాడు.[a] 3 అప్పుడు రాజు, "నీ
యజమాని కుమారుడు* ఎక్కడ?"[b] అని అడి
గాడు. దానికి సీబా రాజుతో, " 'ఈ రోజు ఇశ్రా
యేలు ఇంటివాళ్లు మా తాత రాజ్యాన్ని నాకు తిరి
గిస్తారు' అని అంటూ అతను యెరూషలేములోనే
ఉండిపోయాడు"[c] అన్నాడు. 4 అప్పుడు రాజు
సీబాతో, "ఇదిగో! మెఫీబోషెతుకు చెందినవన్నీ
నీవి"[d] అన్నాడు. అందుకు సీబా, "నేను నీ ముందు
సాష్టాంగపడుతున్నాను. నా ప్రభువైన రాజా, నేను
నీ దృష్టిలో దయ పొందాలి"[e] అన్నాడు.

5 దావీదు రాజు బహూరీముకు చేరుకు
న్నప్పుడు, సౌలు కుటుంబానికి చెందిన
గెరా కుమారుడైన షిమీ[f] అనే వ్యక్తి దావీదు వైపు
వస్తూ గట్టిగా శాపనార్థాలు పెడుతున్నాడు.[g]
6 అతను దావీదు మీద, రాజు సేవకులందరి
మీద, అలాగే దావీదు కుడివైపు ఎడమవైపు ఉన్న
ప్రజలందరి మీద, యోధుల మీద రాళ్లు రువ్వుతూ
ఉన్నాడు. 7 షిమీ శాపనార్థాలు పెడుతూ ఇలా
అన్నాడు: "నరహంతకుడా! పనికిమాలినవాడా!
పో, వెళ్లిపో. 8 నువ్వు ఎవరి స్థానంలో రాజుగా
పరిపాలించావో ఆ సౌలు ఇంటివాళ్ల రక్తాప
రాధం అంతటినీ యెహోవా నీ మీదికి తీసు
కొచ్చాడు; అయితే యెహోవా రాజరికాన్ని నీ
కుమారుడైన అబ్షాలోము చేతికి అప్పగించాడు.
నువ్వు నరహంతకుడివి కాబట్టే నీ మీదికి విపత్తు
వచ్చింది!"[h]

9 అప్పుడు సెరూయా కుమారుడైన అబీషై
రాజుతో,[i] "ఈ చచ్చిన కుక్క[j] నా ప్రభు
వైన రాజును శపించడమా?[k] దయచేసి నన్ను
వెళ్లనివ్వు, వాడి తల నరికేస్తాను"[l] అన్నాడు.
10 కానీ రాజు ఇలా అన్నాడు: "సెరూయా
కుమారులారా, నాతో మీకేంటి?[m] అతన్ని శపించ
నివ్వండి;[n] 'దావీదును శపించు!' అని యెహోవా
అతనికి చెప్పాడు.[o] కాబట్టి, 'నువ్వు ఎందుకిలా
చేస్తున్నావు?' అని అతన్ని ఎవరు అడగగ
లరు?" 11 తర్వాత దావీదు అబీషైతో, తన
సేవకులందరితో ఇలా అన్నాడు: "నేను కన్న
నా సొంత కుమారుడే నా ప్రాణం తీయా
లని చూస్తున్నాడు,[a] అలాంటిది ఒక బెన్యామీనీ
యుడి[b] నుండి నేను ఇంతకన్నా ఏం ఆశించాలి!
అతన్ని వదిలేయండి, అతన్ని శపించనివ్వండి.
ఎందుకంటే యెహోవాయే అలా చేయమని అత
నికి చెప్పాడు! 12 యెహోవా బహుశా నా
బాధను చూస్తాడేమో,[c] షిమీ శాపనార్థాలకు బదు
లుగా యెహోవా నాకు దీవెనలు ఇస్తాడేమో."*[d]
13 అప్పుడు దావీదు, అతని మనుషులు దారిలో
ముందుకు వెళ్తూ ఉంటే, షిమీ దావీదుకు పక్క
నున్న కొండమీద నడుస్తూ శాపనార్థాలు
పెడుతూ,[e] రాళ్లు రువ్వుతూ, చాలా దుమ్ము ఎత్తి
పోస్తూ ఉన్నాడు.

14 చాలాసేపటి తర్వాత దావీదు, అత
నితో ఉన్న మనుషులందరూ బాగా అలసిపోయి
గమ్యస్థానం చేరుకున్నారు. వాళ్లు అక్కడ సేద
దీరారు.

15 ఈలోగా అబ్షాలోము, ఇశ్రాయేలీయు
లందరూ యెరూషలేముకు చేరుకున్నారు, అహీ
తోపెలు[f] అతనితోపాటే ఉన్నాడు. 16 దావీదు
స్నేహితుడూ* అర్కీయుడూ[g] అయిన హూషై[h]
అబ్షాలోము దగ్గరికి వచ్చి అతనితో, "రాజు
దీర్ఘకాలం జీవించాలి![i] రాజు దీర్ఘకాలం జీవిం
చాలి!" అన్నాడు. 17 అప్పుడు అబ్షాలోము
హూషైను, "నీ స్నేహితుని మీద నువ్వు
చూపించే విశ్వసనీయ ప్రేమ ఇదేనా? నీ స్నేహి
తునితోపాటు నువ్వెందుకు వెళ్లలేదు?" అని అడి
గాడు. 18 అందుకు హూషై అబ్షాలోముతో
ఇలా అన్నాడు: "లేదు. యెహోవా, ఈ ప్రజలు,
అలాగే ఇశ్రాయేలు వాళ్లందరూ ఎవర్ని ఎంచు
కున్నారో అతని వైపే నేను ఉంటాను. నేను అతని
తోపాటే ఉంటాను. 19 నేను మళ్లీ చెప్తున్నాను,
నేను ఎవర్ని సేవించాలి? అతని కుమారుణ్ణి
కాదా? నేను నీ తండ్రికి సేవ చేసినట్టే నీకూ సేవ
చేస్తాను."[j]

20 తర్వాత అబ్షాలోము అహీతోపెలును,
"నీ సలహా* చెప్పు.[k] మనం ఏమి చేయాలి?"
అని అడిగాడు. 21 దానికి అహీతోపెలు

16:3 *లేదా "మనవడు."

16:12 *లేదా "మళ్లీ మంచి చేస్తాడేమో." 16:16 *లేదా "ఆంతరంగికుడూ." 16:20 *లేదా "ఆలోచన."

**16వ అధ్యా.**

a 2స 17:27-29
b 2స 9:3
c 2స 19:25-27
d 2స 9:9, 10
e సామె 26:22
f 2స 19:16; 1రా 2:8, 44
g నిర్గ 22:28; ప్రస 10:20
h 1స 24:6, 7; 1స 26:9, 11; కీర్త 3:1, 2; కీర్త 7:1; కీర్త 71:10, 11
i 1ది 2:15, 16
j 1స 24:14
k నిర్గ 22:28
l 1స 26:8
m 2స 19:22; 1రా 2:5
n కీర్త 37:8; 1పే 2:23
o 2స 12:10

**2వ వరుస**

a 2స 12:11; 2స 15:14; 2స 17:12
b 2స 19:16
c ఆది 29:32; నిర్గ 3:7; కీర్త 25:18
d కీర్త 109:28
e 2స 16:5
f 2స 15:12, 31
g యెహో 16:1, 2
h 2స 15:32, 37; 1ది 27:33
i 1రా 1:25
j 2స 15:34
k కీర్త 37:12

అబ్షాలోముకు ఇలా చెప్పాడు: "రాజభవనాన్ని
చూసుకోవడానికి నీ తండ్రి ఉంచి వెళ్లిన
అతని ఉపపత్నులతో[a] సంబంధం పెట్టుకో.[b]
నువ్వు ఇలా చేసి నీ తండ్రిని అవమానించా
వని ఇశ్రాయేలీయులందరూ వింటారు, అప్పుడు
నీకు మద్దతు ఇచ్చేవాళ్లు ధైర్యం తెచ్చుకుంటారు."
**22** దాంతో వాళ్లు అబ్షాలోము కోసం మిద్దె[c]
మీద ఒక డేరా వేశారు, అతను ఇశ్రాయేలీయు
లందరి కళ్లముందు తన తండ్రి ఉపపత్నులతో
సంబంధం పెట్టుకున్నాడు.[d]

**23** ఆ రోజుల్లో అహీతోపెలు ఇచ్చే సల
హాను[e] సత్యదేవుని నుండి వచ్చే మాటగా ఎంచే
వాళ్లు. అహీతోపెలు ఇచ్చే సలహాలన్నిటినీ
దావీదు, అబ్షాలోము ఇద్దరూ అలాగే పరిగణిం
చేవాళ్లు.

**17** తర్వాత అహీతోపెలు అబ్షాలోముతో
ఇలా అన్నాడు: "దయచేసి నాకు అను
మతి ఇవ్వు. నేను 12,000 మంది మనుషుల్ని
ఎంచుకుని, లేచి ఈ రోజు రాత్రి దావీదును
తరుముతాను. **2** అతను అలసిపోయి, బల
హీనంగా ఉన్నప్పుడు[f] నేను అతని మీద దాడి
చేసి అతన్ని భయాందోళనలకు గురిచేస్తాను;
అప్పుడు అతనితో ఉన్న ప్రజలందరూ పారి
పోతారు, నేను రాజును మాత్రమే చంపుతాను.[g]
**3** తర్వాత నేను ప్రజలందర్నీ వెనక్కి నీ దగ్గరికి
తీసుకొస్తాను, నువ్వు వెతుకుతున్న వ్యక్తికి ఏమి
జరుగుతుందనే దానిమీదే ప్రజలందరూ తిరిగి
రావడం అనేది ఆధారపడివుంది. అప్పుడు ప్రజ
లందరూ ప్రశాంతంగా ఉంటారు." **4** ఆ
సలహా అబ్షాలోము దృష్టికి, ఇశ్రాయేలు పెద్దలం
దరి దృష్టికి ఎంతో సరైనదిగా అనిపించింది.

**5** అయితే అబ్షాలోము, "దయచేసి అర్కీయు
డైన హూషైను[h] కూడా పిలవండి, అతను ఏమి
చెప్తాడో విందాం" అన్నాడు. **6** దాంతో హూషై
అబ్షాలోము దగ్గరికి వచ్చాడు. అబ్షాలోము అత
నితో, "అహీతోపెలు ఈ సలహా ఇచ్చాడు. మనం
అతని సలహా ప్రకారం చేద్దామా? లేకపోతే, నీ
సలహా ఏంటో చెప్పు" అన్నాడు. **7** అప్పుడు
హూషై అబ్షాలోముతో ఇలా అన్నాడు: "అహీతో
పెలు ఇచ్చిన సలహా ఈ సందర్భంలో మంచిది
కాదు!"[i]

**8** హూషై ఇంకా ఇలా అన్నాడు: "నీ తండ్రి,
అతని మనుషులు బలవంతులని[a] నీకు బాగా
తెలుసు. పిల్లల్ని పోగొట్టుకున్న ఎలుగుబంటిలా
వాళ్లు ఎంతో తెగించి ఉన్నారు.[b] అదీగాక, నీ
తండ్రి యోధుడు,[c] అతను రాత్రిపూట ప్రజలతో
గడపడు. **9** ఈ క్షణంలో అతను ఏదో ఒక
గుహలో* గానీ వేరే స్థలంలో గానీ దాక్కొని
ఉంటాడు;[d] అతనే గనుక ముందు దాడిచేస్తే,
దాని గురించి వినేవాళ్లు, 'అబ్షాలోమును అను
సరిస్తున్నవాళ్లు ఓడిపోయారు!' అని అంటారు.
**10** అప్పుడు సింహం గుండె లాంటి[e] గుండె
ఉన్న ధైర్యవంతుడు కూడా భయంతో ఖచ్చితంగా
నీరుగారిపోతాడు. ఎందుకంటే నీ తండ్రి బల
వంతుడని,[f] అతనితో ఉన్న మనుషులు ధైర్య
వంతులని ఇశ్రాయేలీయులందరికీ తెలుసు.
**11** నేను ఇచ్చే సలహా ఏమిటంటే, దాను
నుండి బెయేర్షెబా వరకు[g] సముద్రపు ఇసుక రేణు
వులంత విస్తారంగా ఇశ్రాయేలీయులందర్నీ[h] నీ
దగ్గరికి సమకూర్చుకో, నువ్వే వాళ్లను యుద్ధంలో
నడిపించు. **12** అతను ఎక్కడ కనబడినా,
నేలమీద పడే మంచులా మనం అతని మీద
పడదాం; అప్పుడు అతను గానీ అతనితో ఉన్న
మనుషులు గానీ ఏ ఒక్కరూ తప్పించుకోలేరు.
**13** ఒకవేళ అతను నగరంలోకి పారిపోతే, ఇశ్రా
యేలీయులందరూ తాళ్లు తీసుకొని ఆ నగరానికి
వెళ్తారు; ఒక్క రాయి కూడా మిగలకుండా మనం
ఆ నగరాన్ని తాళ్లతో లోయలోకి లాగుదాం."

**14** అప్పుడు అబ్షాలోము, అతనితోపాటు
ఉన్న ఇశ్రాయేలు ప్రజలందరూ, "అహీతో
పెలు సలహా కన్నా అర్కీయుడైన హూషై
సలహా బాగుంది!"[i] అన్నారు. యెహోవా అబ్షా
లోము మీదికి విపత్తు తీసుకొచ్చేలా,[j] అహీతో
పెలు ఇచ్చిన తెలివైన సలహాను పాడుచేయాలని
యెహోవా నిశ్చయించుకున్నాడు.*[k]

**15** తర్వాత హూషై యాజకులైన సాదోకుకు,
అబ్యాతారుకు[l] ఇలా చెప్పాడు: "అబ్షాలోముకు,
ఇశ్రాయేలు పెద్దలకు అహీతోపెలు ఇలా సలహా
ఇచ్చాడు, నేను ఇలా సలహా ఇచ్చాను.
**16** మీరు వెంటనే దావీదుకు కబురు పంపించి

**16వ అధ్యా.**
a 2స 15:16
b లేవీ 18:8; లేవీ 20:11; 1రా 2:22
c 2స 11:2
d ద్వితీ 22:30; 2స 12:11, 12; 2స 20:3
e 2స 15:12; 2స 17:14, 23

**17వ అధ్యా.**
f 2స 16:14
g కీర్త 37:12; కీర్త 41:9; కీర్త 55:12, 13
h 2స 15:32; 2స 16:16
i 2స 15:34

**2వ వరుస**
a 1స 16:18; 2స 15:18; 2స 23:8, 18; 1దిన 11:26
b సామె 17:12
c 1స 17:50; 1స 18:7; 1స 19:8; 2స 10:18
d 1స 22:1; 1స 23:19
e ఆది 49:9; 2స 1:23; యెష 31:4
f 1స 18:5
g న్యా 20:1
h 1రా 4:20
i సామె 21:1
j ద్వితీ 2:30; 2ది 25:20
k 2స 15:31, 34; 2స 16:23; సామె 19:21; సామె 21:30
l 2స 15:35

**17:9** *లేదా "గుంటల్లో; కనుమల్లో." **17:14** *లేదా "ఆజ్ఞాపించాడు."

ఇలా హెచ్చరిక చేయండి: ‘ఈ రోజు రాత్రి ఎడా
రిలో ఉన్న రేవుల* దగ్గర ఉండకండి. తప్పకుండా
నది దాటి వెళ్లండి. లేకపోతే రాజు, అతనితో ఉన్న
ప్రజలందరూ తుడిచిపెట్టుకుపోవచ్చు.’ ”[a]

**17** యోనాతాను,[b] అహిమయస్సు[c] తమను
ఎవరూ చూడకూడదని నగరం బయట ఏన్రోగే
లులో[d] ఉంటున్నారు; అప్పుడు ఒక సేవకురాలు
వెళ్లి, విషయమంతా వాళ్లకు చెప్పింది, వాళ్లు దాని
గురించి దావీదు రాజుకు చెప్పడానికి వెళ్లారు.
**18** అయితే, ఒక యువకుడు వాళ్లను చూసి
ఆ విషయం అబ్షాలోముకు చెప్పాడు. దాంతో
వాళ్లిద్దరూ అక్కడి నుండి వెంటనే వెళ్లిపోయి
బహూరీములోని[e] ఒక వ్యక్తి ఇంటికి వచ్చారు,
అతని ఇంటి ఆవరణలో ఒక బావి ఉంది, వాళ్లు
దానిలోకి దిగారు, **19** అతని భార్య ఆ బావి
పైన ఒక బట్ట కప్పి, దానిమీద దంచిన ధాన్యాన్ని
ఆరబోసింది; ఆ విషయం ఎవ్వరికీ తెలీదు.
**20** అబ్షాలోము సేవకులు ఆమె ఇంటికి వచ్చి,
“అహిమయస్సు, యోనాతాను ఎక్కడ?” అని
ఆమెను అడిగారు. దానికి ఆ స్త్రీ, “వాళ్లు నది
వైపు వెళ్లారు” అని చెప్పింది.[f] ఆ మనుషులు
వాళ్లకోసం వెదికారు కానీ వాళ్లు దొరకలేదు.
దాంతో ఆ మనుషులు యెరూషలేముకు తిరి
గెళ్లారు.

**21** ఆ మనుషులు వెళ్లిపోయిన తర్వాత,
వాళ్లు బావిలో నుండి బయటికి వచ్చారు, వాళ్లు
వెళ్లి దావీదు రాజుకు విషయం చెప్పారు. వాళ్లు
అతనితో ఇలా అన్నారు: “మీరు లేచి వెంటనే నది
దాటండి, ఎందుకంటే అహీతోపెలు మీకు వ్యతిరే
కంగా ఇలా సలహా ఇచ్చాడు.” **22** వెంటనే
దావీదు, అతనితో ఉన్న ప్రజలందరూ లేచి
యొర్దాను నది దాటారు. తెల్లారేలోగా, ఒక్కరు
కూడా మిగలకుండా అందరూ యొర్దాను నది
దాటేశారు.

**23** తాను ఇచ్చిన సలహాను పాటించకపో
వడం చూసి అహీతోపెలు ఒక గాడిదకు జీను వేసి
తన సొంతూరులో[g] తన ఇంటికి వెళ్లాడు. తన
ఇంటివాళ్లకు సూచనలు ఇచ్చిన తర్వాత[h] అతను
ఉరేసుకున్నాడు.[i] అలా అతను చనిపోయాడు,
అతని పూర్వీకుల సమాధిలో అతన్ని పాతి
పెట్టారు.

**24** ఈలోగా, దావీదు మహనయీముకు[a]
వెళ్లాడు, అబ్షాలోము ఇశ్రాయేలీయులందరితో
కలిసి యొర్దాను నది దాటాడు. **25** అబ్షా
లోము యోవాబు[b] స్థానంలో అమాశాను[c] సైన్యా
ధిపతిగా చేశాడు; ఈ అమాశా, నాహాషు
కూతురైన అబీగయీలుతో[d] సంబంధం పెట్టు
కున్న ఇత్రా అనే ఇశ్రాయేలీయుని కుమారుడు.
ఆమె యోవాబు తల్లి సెరూయాకు సహోదరి.
**26** ఇశ్రాయేలు ప్రజలు, అలాగే అబ్షాలోము
గిలాదు ప్రాంతంలో[e] మకాం వేశారు.

**27** దావీదు మహనయీముకు రాగానే,
అమ్మోనీయుల రబ్బా[f] నగరం నుండి నాహాషు
కుమారుడైన షోబీ, లోదెబారు నుండి అమ్మీ
యేలు కుమారుడైన మాకీరు,[g] రోగెలీము
నుండి గిలాదీయుడైన బర్జిల్లయి[h] **28** పరు
పులు, పాత్రలు, కుండలు, గోధుమలు, బార్లీ,
పిండి, వేయించిన ధాన్యం, పెద్ద చిక్కుళ్లు,
చిక్కుడు గింజలు, ఎండబెట్టిన ధాన్యం తీసు
కొచ్చారు; **29** అలాగే తేనె, వెన్న, గొర్రెలు,
జున్ను* తీసుకొచ్చారు. వాళ్లు, “ఎడారిలో ప్రజలు
అలసిపోయుంటారు, వాళ్లు ఆకలితో, దాహంతో
ఉంటారు”[i] అని అనుకొని దావీదు కోసం, అత
నితో ఉన్న మనుషుల కోసం అవన్నీ తీసు
కొచ్చారు.[j]

**18** అప్పుడు దావీదు తనతో ఉన్న మను
షుల్ని లెక్కపెట్టి సహస్రాధిపతుల్ని,*
శతాధిపతుల్ని# నియమించాడు.[k] **2** దావీదు
వాళ్లను మూడు గుంపులు చేసి పంపించాడు;
ఒక గుంపు మీద యోవాబును,[l] మరో గుంపు
మీద యోవాబు సహోదరుడూ సెరూయా
కుమారుడూ[m] అయిన అబీషైను,[n] ఇంకో గుంపు
మీద గిత్తీయుడైన ఇత్తయిని[o] నియమించాడు.
అప్పుడు రాజు వాళ్లతో, “నేను కూడా మీతో
వస్తాను” అన్నాడు. **3** కానీ వాళ్లు, “నువ్వు
మాతో రాకూడదు,[p] మేము ఒకవేళ పారిపో
యినా, మాలో సగంమంది చనిపోయినా వాళ్లు
దాన్ని పట్టించుకోరు. నువ్వు మాలో 10,000
మందితో సమానం.[q] అందుకని, నువ్వు నగరం

---

**17:16** *లేదా “ఎడారి మైదానాల” అయ్యుంటుంది.

**17:29** *అక్ష., “పశువుల పెరుగు.” **18:1** *అంటే, 1,000 మంది మీద అధిపతులు. #అంటే, 100 మంది మీద అధిపతులు.

---

**17వ అధ్యా.**
a కీర్త 35:24, 25
b 1రా 1:42
c 2స 18:19
d యెహో 15:7, 12; 1రా 1:9
e 2స 16:5; 2స 19:16
f నిర్గ 1:19; యెహో 2:3-5; 1స 19:12, 14; 1స 21:2
g యెహో 15:20, 51; 2స 15:12
h 2రా 20:1
i 1స 31:4; 1రా 16:18; కీర్త 5:10; కీర్త 55:23; మత్త 27:3, 5; అపొ 1:18

**2వ వరుస**
a ఆది 32:1, 2; యెహో 13:24, 26
b 2స 8:16
c 2స 19:13; 2స 20:4, 10
d 1ది 2:16, 17
e సం 32:1; ద్వితీ 3:15
f ద్వితీ 3:11; యెహో 13:24, 25; 2స 12:26, 29
g 2స 9:3-5
h 2స 19:31, 32; 1రా 2:7
i 1స 25:18; 2స 16:2
j సామె 11:25

**18వ అధ్యా.**
k సామె 20:18
l 2స 8:16; 2స 10:7
m 1ది 2:15, 16
n 2స 23:18, 19
o 2స 15:19, 21
p 2స 21:17
q 2స 17:1-3; విలా 4:20

నుండే మాకు సహాయాన్ని పంపిస్తే బాగుంటుంది”
అన్నారు. **4** అప్పుడు రాజు వాళ్లతో, “మీకు
ఏది మంచిదనిపిస్తే అదే చేస్తాను” అన్నాడు.
కాబట్టి రాజు నగర ద్వారం పక్కన నిల
బడ్డాడు. వాళ్లందరూ వందలమంది చొప్పున, వేల
మంది చొప్పున బయటికి వెళ్లారు. **5** తర్వాత
రాజు యోవాబుకు, అబీషైకి, ఇత్తయికి ఈ ఆజ్ఞ
ఇచ్చాడు: “నా కోసం యువకుడైన అబ్షాలో
ముతో సున్నితంగా వ్యవహరించండి.”[a] రాజు
అబ్షాలోము గురించి అధిపతులందరికీ ఆ ఆజ్ఞ
ఇచ్చినప్పుడు ప్రజలందరూ విన్నారు.

**6** వాళ్లు ఇశ్రాయేలు ప్రజలతో యుద్ధం
చేయడానికి మైదానంలోకి వెళ్లారు. ఎఫ్రాయిము
అడవిలో యుద్ధం జరిగింది.[b] **7** అక్కడ ఇశ్రా
యేలు ప్రజలు[c] దావీదు సేవకుల చేతుల్లో ఓడి
పోయారు,[d] ఆ రోజు పెద్ద ఎత్తున వధ జరిగింది.
20,000 మంది చనిపోయారు. **8** యుద్ధం ఆ
ప్రాంతమంతా వ్యాపించింది. అంతేకాదు, ఆ రోజు
కత్తి వల్ల చనిపోయిన వాళ్లకన్నా అడవిలో అపా
యాల వల్ల చనిపోయినవాళ్లే ఎక్కువ.

**9** చివరికి, అబ్షాలోము దావీదు సేవకులకు
ఎదురయ్యాడు. అప్పుడు అతను కంచర గాడిద
మీద వెళ్తున్నాడు, అది ఒక పెద్ద చెట్టుకున్న
దట్టమైన కొమ్మల కిందికి వెళ్లినప్పుడు అతని
జుట్టు ఆ పెద్ద చెట్టులో చిక్కుకుపోయింది. అతని
గాడిద ముందుకు వెళ్లిపోయింది, దాంతో అతను
గాలిలో* వేలాడుతూ ఉన్నాడు. **10** ఒకతను
అది చూసి యోవాబుతో,[e] “ఇదిగో! అబ్షా
లోము ఒక పెద్ద చెట్టుకు వేలాడుతుండడం నేను
చూశాను” అని చెప్పాడు. **11** యోవాబు ఆ
వ్యక్తితో, “నువ్వు అది చూసివుంటే అక్కడికక్కడే
అతన్ని ఎందుకు చంపలేదు? అప్పుడు నేను సంతో
షంగా నీకు పది వెండి రూకలు, ఒక తోలు దట్టీ
ఇచ్చేవాణ్ణి కదా” అన్నాడు. **12** కానీ అతను
యోవాబుతో ఇలా అన్నాడు: “నాకు 1,000
వెండి రూకలు ఇచ్చినా, రాజు కుమారుని మీద
నా చెయ్యి ఎత్తలేను. ఎందుకంటే, ‘మీరు ఎవ
రైనా సరే, యువకుడైన అబ్షాలోము విషయంలో
జాగ్రత్తగా వ్యవహరించండి’[f] అని రాజు నీకు,
అబీషైకి, ఇత్తయికి ఆజ్ఞ ఇవ్వడం మేము విన్నాం.
**13** నేను ఆ మాటకు లోబడకుండా అతని ప్రాణం
తీసివుంటే, ఆ విషయం రాజుకు తెలియకుండా
పోదు, అప్పుడు నువ్వు కూడా నన్ను కాపాడేవా
డివి కాదు.” **14** అప్పుడు యోవాబు, “నీతో
నేను ఇక సమయం వృథా చేయను!” అని
చెప్పి మొనదేలిన మూడు కడ్డీల్ని* చేతితో పట్టు
కుని, చెట్టుకు వేలాడుతూ ఇంకా బ్రతికే ఉన్న
అబ్షాలోము గుండెలోకి దించాడు. **15** తర్వాత
యోవాబు ఆయుధాలు మోసిన పదిమంది సేవ
కులు వచ్చి అబ్షాలోము చనిపోయేంత వరకు
అతన్ని కొట్టారు.[a] **16** అప్పుడు యోవాబు
బూర* ఊదాడు. దాంతో దావీదు మనుషులు
ఇశ్రాయేలు ప్రజల్ని తరమడం ఆపేసి వెనక్కి
వచ్చారు; అలా యోవాబు ప్రజల్ని ఆపాడు.
**17** వాళ్లు అబ్షాలోమును తీసుకెళ్లి అడవిలో
ఉన్న ఒక పెద్ద గుంటలో పడేసి, అతని మీద
పెద్ద రాళ్లకుప్ప పోశారు.[b] ఇశ్రాయేలీయులం
దరూ తమ ఇళ్లకు పారిపోయారు.

**18** అబ్షాలోము బ్రతికున్నప్పుడు, “నా పేరు
నిలపడానికి నాకు కుమారులు లేరు”[c] అని
అనుకొని అతను ఒక స్తంభాన్ని తీసుకెళ్లి రాజు
లోయలో[d] నిలబెట్టించాడు. అతను ఆ స్తంభా
నికి తన పేరు పెట్టాడు. ఈ రోజు వరకు
అది ‘అబ్షాలోము స్మారక చిహ్నం’ అని పిలవ
బడుతోంది.

**19** సాదోకు కుమారుడైన అహిమయస్సు[e]
ఇలా అన్నాడు: “దయచేసి నన్ను పరుగెత్తుకొని
వెళ్లి రాజుకు ఈ వార్త చెప్పనివ్వు. ఎందుకంటే
యెహోవా అతన్ని తన శత్రువుల నుండి విడి
పించి అతనికి న్యాయం చేశాడు.”[f] **20** కానీ
యోవాబు అతనితో, “ఈ రోజు వార్త చెప్ప
డానికి నువ్వు వెళ్లడం లేదు. నువ్వు ఇంకో రోజు
వార్త చెప్పవచ్చు. స్వయంగా రాజు కుమారుడే
చనిపోయాడు[g] కాబట్టి ఈ రోజు వార్తను
నువ్వు చెప్పడం లేదు” అన్నాడు. **21** తర్వాత
యోవాబు ఒక కూషీయుడితో,[h] “నువ్వు వెళ్లి,
చూసింది రాజుకు చెప్పు” అన్నాడు. దాంతో ఆ
కూషీయుడు యోవాబుకు సాష్టాంగపడి అక్కడి

**18వ అధ్యా.**
a 2స 18:12
b 2స 17:26
c 2స 16:15
d కీర్త 3:7; సామె 24:21, 22
e 2స 8:16; 2స 18:2
f 2స 18:5

**2వ వరుస**
a 2స 12:10; సామె 2:22; సామె 20:20; సామె 30:17
b యెహో 7:24, 26; యెహో 8:29; యెహో 10:23, 27
c 2స 14:27
d ఆది 14:17
e 2స 15:35, 36; 2స 17:17
f కీర్త 9:4
g 2స 18:5
h ఆది 10:6

**18:9** *అక్ష., “ఆకాశానికి, భూమికి మధ్యలో.”
**18:14** *లేదా “చిన్న బాణాల్ని; ఈటెల్ని” అయ్యుంటుంది. **18:16** *అక్ష., “కొమ్ము.”

నుండి పరుగెత్తుకొని వెళ్లాడు. 22 సాదోకు
కుమారుడైన అహిమయస్సు మళ్లీ యోవాబుతో,
“ఏమైనా సరే, దయచేసి నన్ను కూడా కూషీ
యుని వెనక పరుగెత్తుకొని వెళ్లనివ్వు” అన్నాడు.
అయితే యోవాబు, “నా కుమారుడా, నువ్వు చెప్ప
డానికి ఏ వార్తా లేనప్పుడు నువ్వు ఎందుకు పరు
గెత్తుకొని వెళ్లాలి?” అన్నాడు. 23 అయినా
అతను, “ఏమైనా సరే, నన్ను పరుగెత్తుకొని
వెళ్లనివ్వు” అన్నాడు. దాంతో యోవాబు, “సరే,
పరుగెత్తు!” అన్నాడు. అప్పుడు అహిమయస్సు
యొర్దాను ప్రాంతం దారిలో పరుగెత్తుకుంటూ వెళ్లి
చివరికి కూషీయుణ్ణి దాటేశాడు.

24 అప్పుడు దావీదు, నగరం రెండు
ద్వారాల[a] మధ్య కూర్చొని ఉన్నాడు, కావలి
వాడు[b] గోడమీదుగా ద్వారం పైభాగం మీదికి
వెళ్లాడు. అతను తలెత్తి చూసినప్పుడు, ఒక
వ్యక్తి ఒంటరిగా పరుగెత్తుకుంటూ వస్తున్నాడు.
25 దాంతో ఆ కావలివాడు కేకవేసి రాజుకు ఆ
విషయం చెప్పాడు. అప్పుడు రాజు, “అతను ఒంట
రిగా వస్తుంటే గనుక, అతని దగ్గర ఏదో వార్త
ఉంది” అన్నాడు. అతను అంతకంతకూ దగ్గరికి
వస్తున్నప్పుడు, 26 కావలివానికి ఇంకో వ్యక్తి
పరుగెత్తుకుంటూ రావడం కనిపించింది. అప్పుడు
ఆ కావలివాడు కేకవేసి ద్వారపాలకునికి ఇలా
చెప్పాడు: “ఇదిగో! మరో వ్యక్తి ఒంటరిగా పరు
గెత్తుకుంటూ వస్తున్నాడు!” దానికి రాజు ఇలా
అన్నాడు: “ఇతను కూడా ఏదో వార్త తెస్తున్నాడు.”
27 కావలివాడు, “మొదట వ్యక్తి పరుగెత్తడం
చూస్తుంటే అతను సాదోకు కుమారుడైన అహి
మయస్సు[c] అనిపిస్తుంది” అని చెప్పాడు. దానికి
రాజు, “అతను మంచివాడు. అతను మంచి
వార్తతో వస్తాడు” అన్నాడు. 28 అప్పుడు
అహిమయస్సు, “అంతా క్షేమమే!” అని బిగ్గ
రగా రాజుతో అని అతనికి సాష్టాంగపడ్డాడు.
తర్వాత అతను ఇలా చెప్పాడు: “నీ దేవుడైన
యెహోవా స్తుతించబడాలి, ఆయన నా ప్రభు
వైన రాజు మీద తిరుగుబాటు చేసినవాళ్లను నీకు
అప్పగించాడు!”[d]

29 అయితే రాజు, “యువకుడైన అబ్షా
లోము క్షేమంగా ఉన్నాడా?” అని అడిగాడు.
దానికి అహిమయస్సు, “యోవాబు నీ సేవకు
డినైన నన్నూ, రాజు సేవకుణ్ణీ పంపించి
నప్పుడు అంతా కోలాహలంగా ఉండడం గమ
నించాను, కానీ అదేమిటో నాకు తెలియలేదు”[a]
అని చెప్పాడు. 30 దానికి రాజు, “వచ్చి పక్కన
నిలబడు” అన్నాడు. అతను వెళ్లి పక్కన నిల
బడ్డాడు.

31 తర్వాత కూషీయుడు వచ్చి,[b] “నా
ప్రభువా, రాజా, నీకో వార్త తెచ్చాను. నీ మీద
తిరుగుబాటు చేసిన వాళ్లందరి చేతిలో నుండి
యెహోవా నిన్ను విడిపించి ఈ రోజు నీకు న్యాయం
చేశాడు”[c] అని చెప్పాడు. 32 అయితే రాజు,
“యువకుడైన అబ్షాలోము క్షేమంగా ఉన్నాడా?”
అని ఆ కూషీయుణ్ణి అడిగాడు. దానికి అతను,
“నా ప్రభువైన రాజు శత్రువులందరూ, నీకు
హాని తలపెట్టాలని నీ మీద తిరుగుబాటు చేసిన
వాళ్లందరూ ఆ యువకుడిలా అవ్వాలి!”[d]
అన్నాడు.

33 అది విన్నప్పుడు రాజు కలవరపడి,
ద్వారం పైనున్న గదిలోకి వెళ్లి ఏడ్చాడు. అతను,
“నా కుమారుడా అబ్షాలోమా, నా కుమారుడా,
నా కుమారుడా అబ్షాలోమా! నీకు బదులు నేను
చనిపోయుంటే బాగుండేది, నా కుమారుడా అబ్షా
లోమా, నా కుమారుడా!” అని ఏడుస్తూ వెళ్లాడు.[e]

**19** “రాజు అబ్షాలోము గురించి ఏడుస్తూ,
దుఃఖిస్తున్నాడు”[f] అని యోవాబుకు
వార్త అందింది. 2 రాజు తన కుమారుని
గురించి దుఃఖిస్తున్నాడని ప్రజలందరూ విన్నారు
కాబట్టి ఆ రోజు వాళ్లు పొందిన విజయం*
సంతాపంగా మారింది. 3 యుద్ధం నుండి పారి
పోయినందుకు సిగ్గుపడుతున్న ప్రజల్లా ఆ రోజు
వాళ్లు నిశ్శబ్దంగా నగరానికి[g] తిరిగొచ్చారు.
4 రాజు తన ముఖాన్ని కప్పుకొని, “నా కుమా
రుడా అబ్షాలోమా! నా కుమారుడా అబ్షా
లోమా, నా కుమారుడా!” అని బిగ్గరగా ఏడుస్తూ
ఉన్నాడు.[h]

5 అప్పుడు యోవాబు, ఇంట్లో ఉన్న రాజు
దగ్గరికి వెళ్లి ఇలా అన్నాడు: “నేడు నీ
ప్రాణాన్ని, నీ కుమారుల,[i] కూతుళ్ల,[j] భార్యల,
ఉపపత్నుల[k] ప్రాణాల్ని రక్షించిన నీ సేవకులం
దర్నీ ఈ రోజు నువ్వు అవమానించావు.

**18వ అధ్యా.**
a 2స 18:4
b 2రా 9:17
c 2స 18:19
d 2స 22:47; కీర్త 144:1

**2వ వరుస**
a 2స 18:22
b 2స 18:21
c 2స 22:49; కీర్త 55:18; కీర్త 94:1; కీర్త 124:2, 3
d కీర్త 27:2
e 2స 12:10; 2స 17:14; 2స 19:1; సామె 19:13

**19వ అధ్యా.**
f 2స 18:5; 2స 18:14
g 2స 17:24
h 2స 18:33
i 2స 3:2-5; 2స 5:14-16
j 2స 13:1
k 2స 5:13; 2స 15:16

19:2 *లేదా “రక్షణ.”

**6** నిన్ను ద్వేషించేవాళ్లను నువ్వు ప్రేమిస్తున్నావు,
నిన్ను ప్రేమించేవాళ్లను ద్వేషిస్తున్నావు; నీకు నీ
అధిపతులన్నా, సేవకులన్నా లెక్కేలేదని ఈ రోజు
స్పష్టంగా చూపించావు; ఎందుకంటే, ఈ రోజు
అబ్షాలోము బ్రతికుండి, మేమందరం చనిపో
యుంటే నీకు బాగుండేదని నాకు ఖచ్చితంగా
తెలుసు. **7** ఇప్పుడు నువ్వు లేచి, వెళ్లి నీ సేవ
కులకు ధైర్యం చెప్పు. ఎందుకంటే యెహోవా
పేరున ప్రమాణం చేసి చెప్తున్నాను, నువ్వు
గనుక బయటికి వెళ్లకపోతే ఈ రోజు
రాత్రి ఒక్క మనిషి కూడా నీతో ఉండడు.
చిన్నప్పటి నుండి ఇప్పటివరకు నీకు వచ్చిన కష్టా
లతో పోలిస్తే అది చాలా ఘోరంగా ఉంటుంది.”
**8** దాంతో రాజు లేచి నగర ద్వారం దగ్గర
కూర్చున్నాడు. “రాజు ఇప్పుడు ద్వారం దగ్గర
కూర్చున్నాడు” అనే వార్త ప్రజలందరికీ తెలియజే
యబడింది. అప్పుడు ప్రజలందరూ రాజు
ముందుకు వచ్చారు.

కానీ ఇశ్రాయేలు ప్రజలు వాళ్లవాళ్ల
ఇళ్లకు పారిపోయారు.[a] **9** ఇశ్రాయేలు గోత్రా
లన్నిట్లో ఉన్న ప్రజలందరూ ఇలా వాదించుకు
న్నారు: “రాజు మన శత్రువుల నుండి మనల్ని
రక్షించాడు.[b] ఫిలిష్తీయుల నుండి మనల్ని
కాపాడాడు; కానీ అతను అబ్షాలోము కార
ణంగా దేశాన్ని విడిచి పారిపోవాల్సి వచ్చింది.[c]
**10** మనం రాజుగా అభిషేకించిన అబ్షాలోము[d]
యుద్ధంలో చనిపోయాడు.[e] కాబట్టి, రాజును
వెనక్కి తీసుకురావడానికి మీరెందుకు ఇప్పుడు
ఏమీ చేయట్లేదు?”

**11** దావీదు రాజు యాజకులైన సాదో
కుకు,[f] అబ్యాతారుకు[g] ఈ సందేశం పంపిం
చాడు: “యూదా పెద్దలతో[h] ఇలా చెప్పండి:
‘ఇశ్రాయేలీయులందరి మాట ఇంట్లో ఉన్న
రాజుకు చేరింది, అలాంటిది రాజును వెనక్కి
తన రాజభవనానికి తీసుకురావడానికి మీరెం
దుకు ఆలస్యం చేస్తున్నారు? **12** మీరు నా
సహోదరులు; మీరు నా రక్తసంబంధులు.*
మరి రాజును వెనక్కి తీసుకురావడానికి ఎందుకు
ఆలస్యం చేస్తున్నారు?’ **13** అంతేకాదు మీరు
అమాశాతో[i] ఇలా చెప్పండి: ‘నువ్వు నా రక్త
సంబంధివి* కావా? ఇప్పటినుండి యోవా
బుకు[a] బదులు నువ్వు నా సైన్యాధిపతిగా
ఉంటావు, అలా కాకపోతే దేవుడు నన్ను తీవ్రంగా
శిక్షించాలి.’ ”

**14** అలా దావీదు యూదా వాళ్లందర్నీ ఒప్పిం
చగలిగాడు, దాంతో వాళ్లు రాజుకు, “నువ్వూ,
నీ సేవకులందరూ వెనక్కి రండి” అని కబురు
పంపించారు.

**15** రాజు వెనక్కి బయల్దేరి యొర్దానుకు చేరు
కున్నాడు, యూదావాళ్లు రాజును కలుసుకొని,
అతన్ని యొర్దాను నది దాటించడానికి గిల్గా
లుకు[b] వచ్చారు. **16** బహూరీము నుండి గెరా
కుమారుడూ బెన్యామీనీయుడూ అయిన షిమీ[c]
కూడా దావీదు రాజును కలవడానికి యూదా
వాళ్లతో పాటు త్వరత్వరగా వచ్చాడు, **17** అత
నితోపాటు 1,000 మంది బెన్యామీనీయులు
ఉన్నారు. సౌలు కుటుంబానికి చెందిన సీబా[d]
అనే సేవకుడు కూడా తన 15 మంది కుమా
రులతో, 20 మంది సేవకులతో వచ్చాడు. అతను
త్వరత్వరగా రాజు కన్నా ముందే యొర్దాను నది
దగ్గరికి వచ్చాడు. **18** అతను* రాజు కుటుం
బాన్ని నది దాటించడానికి, రాజు ఇష్టప్రకారం
చేయడానికి రేవు దాటాడు. అయితే, దావీదు
యొర్దాను దాటబోతుండగా గెరా కుమారుడైన
షిమీ దావీదు రాజు ముందు సాష్టాంగపడ్డాడు.
**19** అతను రాజుతో ఇలా అన్నాడు: “నా ప్రభూ,
నన్ను అపరాధిగా ఎంచొద్దు, నా ప్రభువైన రాజు
యెరూషలేము నుండి వెళ్లిపోతున్న రోజు నీ సేవ
కుడు చేసిన తప్పును[e] గుర్తుపెట్టుకోవద్దు. రాజు
దాన్ని మనసులో ఉంచుకోవద్దు, **20** నేను
పాపం చేశానని నీ సేవకుడినైన నాకు బాగా
తెలుసు; అందుకే ఈ రోజు నా ప్రభువైన రాజును
కలవడానికి యోసేపు కుటుంబమంతటిలో నేనే
ముందుగా వచ్చాను.”

**21** వెంటనే సెరూయా కుమారుడైన[f]
అబీషై,[g] “యెహోవా అభిషేకించిన వ్యక్తిని శపిం
చినందుకు షిమీని చంపొద్దా?”[h] అన్నాడు.
**22** కానీ దావీదు, “సెరూయా కుమారులారా, ఈ
విషయంతో మీకేం సంబంధం?[i] ఈ రోజు మీరు

**19:12** *అక్ష., “నా ఎముక, మాంసం.”

**19:13** *అక్ష., “నా ఎముకవి, మాంసానివి.” **19:18** *లేదా “వాళ్లు” అయ్యుంటుంది.

**19వ అధ్యా.**
a 2స 18:17
b 1స 17:50, 1స 18:7, 1స 19:5, 2స 5:25, 2స 8:5
c 2స 15:14
d 2స 15:10, 12
e 2స 18:14
f 2స 8:17, 2స 15:25, 1రా 1:8
g 1స 22:20, 1స 30:7, 2స 15:24, 1ది 15:11, 12
h 2స 2:4
i 2స 17:25, 1ది 2:16, 17

**2వ వరుస**
a 2స 8:16, 2స 18:5, 14
b యెహో 5:9, 1స 11:14
c 2స 16:5, 1రా 2:8, 9
d 2స 9:2, 10, 2స 16:1
e 2స 16:5
f 2స 2:18
g 2స 23:18
h నిర్గ 22:28, 2స 16:7, 1రా 21:13
i 2స 3:39, 2స 16:10

నాకు వ్యతిరేకంగా ఎందుకు ప్రవర్తిస్తున్నారు?
నేడు ఇశ్రాయేలులో ఎవరైనా చంపబడవచ్చా?
నేను ఈ రోజు మళ్లీ ఇశ్రాయేలు మీద రాజును
కాదా?” అని అన్నాడు. 23 అప్పుడు రాజు
షిమీతో, “నిన్ను చంపను” అని ఒట్టేశాడు.[a]

24 సౌలు మనవడైన మెఫీబోషెతు[b] కూడా
రాజును కలవడానికి వచ్చాడు. రాజు వెళ్లిన
రోజు నుండి అతను క్షేమంగా తిరిగొచ్చేంత
వరకు మెఫీబోషెతు తన కాళ్లు కడుక్కో
లేదు, తన మీసాల్ని కత్తిరించుకోలేదు, బట్టల్ని
ఉతుక్కోలేదు. 25 అతను రాజును కలవ
డానికి యెరూషలేముకు* వచ్చినప్పుడు రాజు
అతన్ని, “మెఫీబోషెతూ, నువ్వు ఎందుకు నాతో
రాలేదు?” అని అడిగాడు. 26 దానికి అతను
ఇలా అన్నాడు: “నా ప్రభువా, రాజా, నా సేవ
కుడు[c] నన్ను మోసం చేశాడు. నేను కుంటి
వాణ్ణి[d] కాబట్టి, ‘నేను గాడిద ఎక్కి రాజుతోపాటు
వెళ్లేలా గాడిదకు జీను వేయి’ అని అన్నాను.
27 కానీ అతను నీ సేవకుని గురించి నా
ప్రభువైన రాజు దగ్గర లేనిపోనివి కల్పించి
చెప్పాడు.[e] అయితే నా ప్రభువైన రాజు సత్యదే
వుని దూత లాంటివాడు. కాబట్టి నీకు ఏది
మంచిదనిపిస్తే అది చేయి. 28 నా ప్రభువైన
రాజు చేత నా తండ్రి ఇంటివాళ్లందరూ చంపబడి
వుండేవాళ్లు. కానీ నువ్వు నీ సేవకుడినైన నన్ను
నీ బల్ల దగ్గర భోజనం చేసేవాళ్లతోపాటు కూర్చో
బెట్టావు.[f] కాబట్టి రాజుకు ఇంకా మొరపెట్టుకోవ
డానికి నాకు ఏ హక్కు ఉంది?”

29 అయితే, రాజు అతనితో, “దీని గురించి
నువ్వు ఇంకా ఎందుకు మాట్లాడుతున్నావు?
నువ్వూ, సీబా కలిసి పొలాన్ని పంచుకోవాలని
నేను నిర్ణయించాను” అన్నాడు.[g] 30 దానికి
మెఫీబోషెతు రాజుతో, “నా ప్రభువైన రాజు తన
ఇంటికి క్షేమంగా వచ్చాడు కాబట్టి మొత్తం అతన్నే
తీసుకోనివ్వు” అన్నాడు.

31 తర్వాత గిలాదీయుడైన బర్జిల్లయి[h]
రాజును యొర్దాను నది దగ్గరికి తీసుకెళ్లడానికి
రోగెలీము నుండి వచ్చాడు. 32 బర్జిల్లయి
చాలా ముసలివాడు, అతనికి 80 ఏళ్లు.
అతను ఎంతో ధనవంతుడు కాబట్టి రాజు
మహనయీములో ఉన్నప్పుడు అతనికి ఆహారం
పంపిస్తూ వచ్చాడు.[a] 33 కాబట్టి రాజు బర్జిల్ల
యితో, “నువ్వు నాతోపాటు నది దాటు,
నువ్వు యెరూషలేములో నా బల్ల దగ్గర భోజనం
చేస్తావు” అన్నాడు.[b] 34 కానీ బర్జిల్లయి
రాజుతో ఇలా అన్నాడు: “నేను రాజుతోపాటు
యెరూషలేముకు వెళ్లడానికి నేను ఇంకా ఎంత
కాలం బ్రతుకుతాను? 35 నాకు ఇప్పుడు 80
ఏళ్లు.[c] నేను మంచిచెడుల మధ్య తేడాను గుర్తు
పట్టగలనా? నీ సేవకుడినైన నాకు తినేవాటి,
తాగేవాటి రుచి తెలుస్తుందా? నేను ఇప్పటికీ
గాయనీ గాయకుల పాటల్ని వినగలనా?[d] మరి
నీ సేవకుడు నా ప్రభువైన రాజుకు ఎందుకు భార
మవ్వాలి? 36 నీ సేవకుడు రాజును యొర్దాను
దగ్గరికి తీసుకురాగలిగాడు, అది చాలు. రాజు
నాకు ఈ ప్రతిఫలం ఇవ్వడం దేనికి? 37 దయ
చేసి నీ సేవకుడినైన నన్ను వెనక్కి వెళ్లనివ్వు.
నేను నా నగరంలో నా తల్లిదండ్రుల సమా
ధికి దగ్గర్లో చనిపోతాను.[e] ఇదిగో నీ సేవకుడైన
కింహాము ఇక్కడ ఉన్నాడు.[f] నా ప్రభువైన రాజు
తోపాటు అతన్ని నది దాటనివ్వు. నీకు ఏది మంచి
దనిపిస్తే అది అతనికి చేయి.”

38 అప్పుడు రాజు ఇలా అన్నాడు:
“కింహాము నాతోపాటు నది దాటుతాడు. నీకు
ఏది మంచిదనిపిస్తే అది అతనికి చేస్తాను;
నువ్వు నన్ను ఏమి అడిగినా అది నీకు చేస్తాను.”
39 అప్పుడు ప్రజలందరూ యొర్దాను దాటడం
మొదలుపెట్టారు. రాజు నది దాటుతున్నప్పుడు
అతను బర్జిల్లయిని ముద్దుపెట్టుకొని[g] ఆశీర్వదిం
చాడు; బర్జిల్లయి తన ఇంటికి వెళ్లిపోయాడు.
40 రాజు నది దాటి గిల్గాలుకు[h] వెళ్లినప్పుడు,
కింహాము అతనితోపాటు వెళ్లాడు. యూదా ప్రజ
లందరూ, అలాగే ఇశ్రాయేలు ప్రజల్లో సగంమంది
రాజును నది దాటించారు.[i]

41 తర్వాత ఇశ్రాయేలు ప్రజలందరూ రాజు
దగ్గరికి వచ్చి, “నిన్నూ, నీ ఇంటివాళ్లనూ,
నీతో ఉన్న వాళ్లందర్నీ యొర్దాను మీదుగా తీసు
కురావడానికి మా సహోదరులైన యూదావాళ్లు
నిన్ను ఎందుకు రహస్యంగా తీసుకెళ్లారు?” అని

**19వ అధ్యా.**
a 1రా 2:8, 9
b 2స 9:3, 6; 2స 16:3, 4
c 2స 9:9
d 2స 4:4
e లేవీ 19:16; 2స 16:3
f 2స 9:7-10
g 2స 16:4
h 2స 17:27-29; 1రా 2:7

**2వ వరుస**
a సామె 3:27
b సామె 11:25
c కీర్త 90:10
d ప్రస 2:8
e ఆది 50:13
f 1రా 2:7
g ఆది 31:55; 1స 20:41; అపో 20:37
h 1స 11:14
i 2స 2:4

**19:25** *లేదా “యెరూషలేము నుండి” అయ్యుంటుంది.

అడిగారు.[a] 42 అప్పుడు యూదావాళ్లందరూ
ఇశ్రాయేలు ప్రజలతో, “రాజు మాకు బంధువు.[b]
దీని గురించి ఎందుకు కోప్పడుతున్నారు? రాజు
ఖర్చుతో మేము ఏమైనా తిన్నామా? లేదా మాకు
ఏమైనా బహుమానం ఇచ్చారా?” అన్నారు.

43 అయితే, ఇశ్రాయేలు ప్రజలు యూదా
వాళ్లతో, “రాజ్యంలో మాకు పది భాగాలు
ఉన్నాయి కాబట్టి దావీదు విషయంలో మీకన్నా
మాకు ఎక్కువ హక్కు ఉంది. అలాంటిది మీరు
మమ్మల్ని ఎందుకు చిన్నచూపు చూశారు? మన
రాజును వెనక్కి తీసుకురావడంలో ముందుం
డాల్సింది మేమే కదా?” అని అన్నారు. కానీ ఇశ్రా
యేలు ప్రజల మాట మీద యూదావాళ్ల మాటే
నెగ్గింది.

**20** ఆ సమయంలో, సమస్యలు సృష్టించే
షెబ[c] అనే ఒక బెన్యామీనీయుడు
ఉన్నాడు, అతను బిక్రి కుమారుడు. అతను
బూర* ఊది[d] ఇలా అన్నాడు: “మనకు దావీ
దులో ఏ భాగమూ లేదు. యెష్షయి కుమా
రునిలో మనకు ఏ వాటా లేదు.[e] ఇశ్రాయే
లీయులారా, మీలో ప్రతీ ఒక్కరు మీ మీ
దేవుళ్ల# దగ్గరికి వెళ్లిపోండి!”[f] 2 దాంతో ఇశ్రా
యేలీయులందరూ దావీదును అనుసరించడం
మానేసి బిక్రి కుమారుడైన షెబను అనుసరిం
చారు;[g] అయితే యొర్దాను నుండి యెరూషలేము
వరకు యూదావాళ్లు తమ రాజునే అంటిపెట్టు
కొని ఉన్నారు.[h]

3 దావీదు యెరూషలేములోని తన రాజ
భవనానికి[i] వచ్చిన తర్వాత, రాజభవనాన్ని
చూసుకోవడానికి తాను ఉంచివెళ్లిన పదిమంది
ఉపపత్నుల్ని[j] ఒక ఇంట్లో కాపలా కింద
ఉంచాడు. అతను వాళ్లను పోషించాడు కానీ
వాళ్లతో సంబంధం పెట్టుకోలేదు.[k] తమ భర్త
బ్రతికే ఉన్నా వాళ్లు విధవరాళ్లలా జీవిస్తూ చని
పోయేంతవరకు కాపలా కిందే ఉన్నారు.

4 అప్పుడు రాజు అమాశాతో,[l] “మూడు
రోజుల్లోగా యూదా మనుషుల్ని నా దగ్గరికి పిలి
పించు, నువ్వు కూడా ఇక్కడ ఉండాలి” అన్నాడు.

5 దాంతో అమాశా యూదావాళ్లను సమకూర్చ
డానికి వెళ్లాడు, కానీ అతను రాజు చెప్పిన గడువు
లోపు రాలేదు. 6 అప్పుడు దావీదు అబీషైతో[a]
ఇలా చెప్పాడు: “బిక్రి కుమారుడైన షెబ[b] మనకు
అబ్షాలోము కన్నా ఎక్కువ హాని చేయవచ్చు.[c]
అతను ప్రాకారాలుగల నగరాల్లోకి వెళ్లి మన
నుండి తప్పించుకోకుండా నువ్వు నీ ప్రభువు సేవ
కుల్ని తీసుకెళ్లి అతన్ని తరుము.” 7 కాబట్టి
యోవాబు[d] మనుషులు, కెరేతీయులు, పెలేతీ
యులు,[e] బలవంతులందరూ అబీషై వెంట
వెళ్లారు; వాళ్లు బిక్రి కుమారుడైన షెబను తర
మడానికి యెరూషలేము నుండి బయల్దేరారు.
8 వాళ్లు గిబియోనులోని[f] పెద్ద బండ దగ్గర్లో
ఉన్నప్పుడు అమాశా[g] వాళ్లను కలవడానికి
వచ్చాడు. ఆ సమయంలో యోవాబు యుద్ధ
వస్త్రాలు వేసుకొని ఉన్నాడు, అతని నడికట్టుకు
ఉన్న ఒరలో కత్తి ఉంది. అతను ముందుకు అడు
గులు వేసినప్పుడు, కత్తి కింద పడింది.

9 అప్పుడు యోవాబు అమాశాను, “నా
సహోదరుడా, నువ్వు క్షేమంగా ఉన్నావా?” అని
అడిగాడు. తర్వాత యోవాబు అమాశాను ముద్దు
పెట్టుకోవడానికి అన్నట్టు అతని గడ్డాన్ని తన కుడి
చేతితో పట్టుకున్నాడు. 10 యోవాబు చేతిలో
ఉన్న కత్తి విషయంలో అమాశా జాగ్రత్తగా లేదు.
ఆ కత్తితో యోవాబు అమాశాను పొత్తికడుపులో
పొడవడంతో[h] అతని పేగులు బయటికి వచ్చి
నేలమీద పడ్డాయి. యోవాబు అతన్ని మళ్లీ పొడ
వాల్సిన అవసరం రాలేదు; అతను ఒక్క పోటు
తోనే చనిపోయాడు. తర్వాత యోవాబు, అతని
సహోదరుడు అబీషై బిక్రి కుమారుడైన షెబను
తరిమారు.

11 యోవాబు యువకుల్లో ఒకడు అమాశా
పక్కన నిలబడి, “ఎవరైతే యోవాబు పక్షాన
ఉన్నారో, ఎవరైతే దావీదుకు చెందినవాళ్లో
వాళ్లు యోవాబును అనుసరించాలి!” అని అంటూ
ఉన్నాడు. 12 ఆ సమయంలో అమాశా దారి
మధ్యలో రక్తపు మడుగులో దొర్లుతూ
ఉన్నాడు, దారిలో వెళ్తున్న వాళ్లందరూ అతని
దగ్గరికి వచ్చి ఆగుతున్నారని ఆ యువకుడు
గమనించాడు. దాంతో అతను అమాశాను
అక్కడి నుండి పొలంలోకి లాగి అతని మీద ఒక

---

20:1 *అక్ష., “కొమ్ము.” #లేదా “డేరాల” అయ్యుంటుంది.

**19వ అధ్యా.**
a న్యా 8:1; న్యా 12:1; 2స 19:15
b కీర్త 78:68, 70

**20వ అధ్యా.**
c 2స 20:21
d న్యా 3:26, 27; 2స 15:10
e 2స 19:43
f 1రా 12:16
g సామె 24:21
h 2స 19:15; 2స 19:41, 42
i 2స 5:11
j 2స 15:16
k 2స 16:21, 22
l 2స 17:25; 2స 19:13; 1ది 2:17

**2వ వరుస**
a 1స 26:6; 2స 10:10; 2స 23:18; 1ది 18:12
b 2స 20:1
c 2స 15:12
d 2స 8:16
e 2స 8:18; 2స 15:18; 1రా 1:38
f యెహో 18:21, 25; యెహో 21:8, 17
g 2స 17:25; 2స 19:13
h 2స 3:27; 1రా 2:5

వస్త్రం కప్పాడు. **13** అతన్ని దారిలో నుండి లాగేసిన తర్వాత, బిక్రి కుమారుడైన షేబను[a] తరమడానికి అందరూ యోవాబును అనుసరించారు.

**14** షేబ ఇశ్రాయేలు గోత్రాలన్నిటి గుండా ప్రయాణిస్తూ బేత్‌-మయకాకు చెందిన ఆబేల్‌కు[b] చేరుకున్నాడు. బిక్రీయులు పోగై, వాళ్లు కూడా అతని వెంట ఆ నగరంలోకి వెళ్లారు.

**15** యోవాబు, అతని మనుషులు వచ్చి బేత్‌-మయకాకు చెందిన ఆబేల్‌లో అతన్ని ముట్టడించారు; ఆ నగరం ఒక ప్రాకారం లోపల ఉంది కాబట్టి వాళ్లు దానిమీద దాడిచేయడానికి దానికి ఎదురుగా ఒక ముట్టడిదిబ్బ కట్టారు. యోవాబు మనుషులందరూ ఆ ప్రాకారం పడగొట్టడానికి దాని కింద తవ్వడం మొదలుపెట్టారు. **16** అప్పుడు, తెలివిగల ఒక స్త్రీ నగరంలో నుండి బిగ్గరగా, “మనుషులారా, వినండి, వినండి! నేను యోవాబుతో మాట్లాడాలి, దయచేసి అతన్ని ఇక్కడికి రమ్మని చెప్పండి” అంది. **17** దాంతో అతను ఆమె దగ్గరికి వెళ్లాడు; ఆమె, “యోవాబువి నువ్వేనా?” అని అడిగింది, దానికి అతను, “అవును” అన్నాడు. ఆమె అతనితో, “నీ సేవకురాలు చెప్పేది విను” అంది. అతను, “వింటున్నాను” అన్నాడు. **18** ఆమె ఇలా అంది: “ ‘వాళ్లను ఆబేల్‌ నగరంలో సలహా అడగమనండి, సమస్య అంతటితో పరిష్కారం అవుతుంది’ అని ఒకప్పుడు అంటుండేవాళ్లు. **19** నేను ఇశ్రాయేలులో శాంతియుతమైన, నమ్మకమైన ప్రజల తరఫున మాట్లాడుతున్నాను. నువ్వు ఇశ్రాయేలులో తల్లిలాంటి ఒక నగరాన్ని నాశనం చేయాలని చూస్తున్నావు. యెహోవా ప్రజల్ని*[c] నువ్వు ఎందుకు నాశనం చేయాలి?” **20** అందుకు యోవాబు ఇలా అన్నాడు: “నేను దాన్ని నిర్మూలించి, నాశనం చేయడం అనేది నా ఊహకందని విషయం. **21** అసలు విషయం అది కాదు. ఎఫ్రాయిము పర్వత ప్రాంతానికి[d] చెందిన బిక్రి కుమారుడైన షేబ[e] దావీదు రాజు మీద తిరుగుబాటు చేశాడు. ఆ ఒక్కడిని మీరు అప్పగిస్తే, నేను నగరం దగ్గర నుండి వెళ్లిపోతాను.” అప్పుడు ఆ స్త్రీ యోవాబుతో, “ఇదిగో! అతని తలను ప్రాకారం మీద నుండి నీ దగ్గరికి పడేస్తాం!” అని అంది.

**22** వెంటనే తెలివిగల ఆ స్త్రీ ప్రజలందరి దగ్గరికి వెళ్లింది. వాళ్లు బిక్రి కుమారుడైన షేబ తల నరికి యోవాబు దగ్గరికి విసిరేశారు. అప్పుడు యోవాబు బూర ఊదాడు. దాంతో ప్రజలు ఆ నగరాన్ని విడిచి తమతమ ఇళ్లకు వెళ్లిపోయారు;[a] యోవాబు యెరూషలేములో ఉన్న రాజు దగ్గరికి తిరిగొచ్చాడు.

**23** యోవాబు ఇశ్రాయేలు సైన్యమంతటి మీద అధిపతిగా ఉన్నాడు;[b] యెహోయాదా[c] కుమారుడైన బెనాయా[d] కెరేతీయులమీద, పెలేతీయులమీద అధికారిగా ఉన్నాడు.[e] **24** వెట్టిచాకిరి చేసేవాళ్ల మీద అదోరాము[f] అధికారిగా ఉన్నాడు; అహీలూదు కుమారుడైన యెహోషాపాతు,[g] వివరాలు నమోదు చేసేవాడిగా ఉన్నాడు. **25** షెవా కార్యదర్శిగా, సాదోకు,[h] అబ్యాతారు[i] యాజకులుగా ఉన్నారు. **26** యాయీరీయుడైన ఈరా కూడా దావీదు ముఖ్య అధికారి* అయ్యాడు.

**21** దావీదు రోజుల్లో వరుసగా మూడు సంవత్సరాలు కరువు వచ్చింది.[j] కాబట్టి దావీదు యెహోవాను సంప్రదించాడు. అప్పుడు యెహోవా ఇలా చెప్పాడు: “సౌలు గిబియోనీయుల్ని చంపించాడు, అందుకే సౌలు మీద, అతని ఇంటివాళ్లమీద రక్తాపరాధం ఉంది.”[k] **2** దాంతో రాజు గిబియోనీయుల్ని[l] పిలిపించి వాళ్లతో మాట్లాడాడు. (నిజానికి, గిబియోనీయులు ఇశ్రాయేలీయులు కాదుగానీ అమోరీయుల్లో[m] మిగిలినవాళ్లు. వాళ్లను చంపం అని ఇశ్రాయేలీయులు ప్రమాణం చేశారు.[n] కానీ సౌలు ఇశ్రాయేలు, యూదా ప్రజల విషయంలో ఉన్న ఉత్సాహంతో వాళ్లను చంపాలని ప్రయత్నించాడు.) **3** దావీదు గిబియోనీయుల్ని, “మీరు యెహోవా ప్రజల్ని* ఆశీర్వదించాలంటే నేను మీ కోసం ఏమి చేయాలి? నేనెలా ప్రాయశ్చిత్తం చేయాలి?” అని అడిగాడు. **4** గిబియోనీయులు అతనితో, “సౌలు, అతని కుటుంబం

---

20:19; 21:3 *అక్ష., “స్వాస్థ్యాన్ని.”

20:26 *అక్ష., “యాజకుడు.”

**20వ అధ్యా.**
a 2స 20:1
b 1రా 15:20; 2రా 15:29
c నిర్గ 19:5; ద్వితీ 32:9
d యెహో 17:14, 15; న్యా 2:8, 9
e 2స 20:1

**2వ వరుస**
a ప్రస 9:14, 15; ప్రస 9:18
b 2స 8:16; 2స 19:13
c 1ది 12:27
d 2స 23:20; 1ది 27:5
e 2స 8:18; 2స 15:18; 1రా 1:38, 44
f 1రా 4:6; 1రా 12:18
g 1రా 4:3
h 2స 15:27
i 2స 17:15; 2స 19:11; 1రా 4:4

**21వ అధ్యా.**
j లేవీ 26:18, 20
k ఆది 9:6; నిర్గ 20:13; సం 35:30, 33
l యెహో 9:3, 27
m ఆది 10:15, 16
n యెహో 9:15

మాకు చేసింది, బంగారంతో గానీ వెండితో
గానీ ప్రాయశ్చిత్తం కాదు;[a] అలాగని ఇశ్రాయే
లులో మేము ఎవర్నీ చంపలేం" అన్నారు. దానికి
దావీదు, "మీరు ఏమి చెప్పినాసరే, దాన్ని మీ
కోసం చేస్తాను" అన్నాడు. **5** అప్పుడు వాళ్లు
రాజుతో ఇలా అన్నారు: "ఎవరైతే మమ్మల్ని
నిర్మూలించడానికి ప్రయత్నించి, ఇశ్రాయేలు
ప్రాంతంలో ఎక్కడా జీవించకుండా మమ్మల్ని
పూర్తిగా నాశనం చేయాలని కుట్ర పన్నారో[b]—
**6** ఆ వ్యక్తి కుమారుల్లో ఏడుగుర్ని మాకు అప్ప
గించాలి. మేము వాళ్లను చంపి, వాళ్ల శవాల్ని
యెహోవా రాజుగా ఎంచుకున్న సౌలుకు[c] చెందిన
గిబియాలో[d] యెహోవా ఎదుట వేలాడదీస్తాం."[e]
దానికి రాజు, "నేను వాళ్లను అప్పగిస్తాను"
అన్నాడు.

**7** అయితే, యెహోవా ఎదుట తాను, సౌలు
కుమారుడైన యోనాతాను చేసుకున్న ప్రమా
ణాన్ని బట్టి[f] సౌలు మనవడూ, యోనాతాను
కుమారుడూ అయిన మెఫీబోషెతు మీద దావీదు
రాజు కనికరం చూపించాడు.[g] **8** కాబట్టి
అయ్యా కూతురైన రిస్పా[h] సౌలుకు కన్న ఇద్దరు
కుమారుల్ని, అంటే అర్మోనిని, మెఫీబోషెతును
అలాగే సౌలు కూతురైన మీకాలు*[i] మెహోలతీ
యుడైన బర్జిల్లయి కుమారుడు అద్రీయేలుకు[j]
కన్న ఐదుగురు కుమారుల్ని రాజు తీసుకొచ్చాడు.
**9** తర్వాత దావీదు వాళ్లను గిబియోనీయులకు
అప్పగించాడు. వాళ్లు యెహోవా ఎదుట పర్వతం
మీద వాళ్ల శవాల్ని వేలాడదీశారు.[k] ఆ ఏడు
గురూ ఒకేసారి చనిపోయారు; వాళ్లు కోతకాలం
ఆరంభ రోజుల్లో, అంటే బార్లీ కోత ఆరంభంలో
చంపబడ్డారు. **10** అప్పుడు అయ్యా కూతురైన
రిస్పా[l] గోనెపట్ట తీసుకొని బండమీద పరిచింది.
కోతకాలం ఆరంభం నుండి ఆకాశం నుండి వర్షం
కురిసే వరకు ఆమె అలా చేసింది; ఆమె పగలు
ఆకాశపక్షుల్ని ఆ శవాలమీద వాలనివ్వలేదు,
అలాగే రాత్రుల్లు క్రూరమృగాల్ని వాటి దగ్గరికి
రానివ్వలేదు.

**11** అయ్యా కూతురూ, సౌలు ఉపపత్నీ
అయిన రిస్పా చేసినదాని గురించి దావీ
దుకు తెలిసింది. **12** దాంతో దావీదు వెళ్లి
సౌలు ఎముకల్ని, అతని కుమారుడు యోనా
తాను ఎముకల్ని యాబేష్గిలాదు నాయకుల*[a]
దగ్గర నుండి తెచ్చాడు. ఫిలిష్తీయులు గిల్బోవ
మీద సౌలును చంపిన రోజున వాళ్ల శవాల్ని
బేత్షాను నగర వీధిలో వేలాడదీశారు. యాబేష్గి
లాదు నాయకులు అక్కడి నుండి వాళ్ల శవాల్ని
ఎత్తుకెళ్లారు.[b] **13** దావీదు అక్కడి నుండి
సౌలు ఎముకల్ని, సౌలు కుమారుడైన యోనా
తాను ఎముకల్ని తీసుకొచ్చాడు. చంపబడిన*
మనుషుల ఎముకల్ని కూడా వాళ్లు సమ
కూర్చారు.[c] **14** తర్వాత వాళ్లు సౌలు ఎము
కల్ని, అతని కుమారుడైన యోనాతాను ఎము
కల్ని బెన్యామీను ప్రాంతంలోని సేలాలో[d] ఉన్న
సౌలు తండ్రి కీషు[e] సమాధిలో పాతిపెట్టారు.
వాళ్లు రాజు ఆజ్ఞాపించినవన్నీ చేసిన తర్వాత,
దేశం కోసం వాళ్లు చేసిన విన్నపాల్ని దేవుడు
విన్నాడు.[f]

**15** మళ్లీ ఫిలిష్తీయులకు, ఇశ్రాయేలీయు
లకు మధ్య యుద్ధం జరిగింది. దావీదు, అతని
మనుషులు వెళ్లి ఫిలిష్తీయులతో యుద్ధం చేశారు.
కానీ దావీదు అలసిపోయాడు. **16** రెఫా
యీము[g] వంశస్థుడైన ఇష్బిబేనోబ అనే వ్యక్తి
దావీదును చంపాలనుకున్నాడు. అతని దగ్గరున్న
రాగి ఈటె బరువు 300 షెకెల్‌లు.*[h] అతను
ధరించిన కత్తి కొత్తది. **17** వెంటనే సెరూయా
కుమారుడైన అబీషై[i] దావీదును ఆదుకోవడా
నికి వచ్చి[j] ఫిలిష్తీయుడి మీద దాడిచేసి చంపే
శాడు. అప్పుడు దావీదు మనుషులు దావీదుతో,
"ఇశ్రాయేలు దీపం[k] ఆరిపోకుండా ఉండేలా
నువ్వు మాతో ఇంకెప్పుడూ యుద్ధానికి రాకూ
డదు!"[l] అని ప్రమాణం చేశారు.

**18** తర్వాత గోబు దగ్గర ఫిలిష్తీయులతో
మళ్లీ యుద్ధం జరిగింది. ఆ యుద్ధంలో హూషా
తీయుడైన సిబ్బెకై[m] రెఫాయీము వంశస్థుడైన
సఫును చంపాడు.

**19** ఆ తర్వాత గోబులో మరోసారి ఫిలిష్తీ
యులతో యుద్ధం జరిగింది. ఆ యుద్ధంలో బేత్లెహే

**21:8** *లేదా "మేరబు" అయ్యుంటుంది.

**21:12** *లేదా "జమీందారుల" అయ్యుంటుంది. **21:13** *లేదా "వేలాడదీయబడిన." **21:16** *దాదాపు 3.42 కిలోలు. అనుబంధం B14 చూడండి.

**21వ అధ్యా.**
a సం 35:31
b 2స 21:1
c 1స 9:17
d 1స 10:26
e సం 25:4 ద్వితీ 21:22
f 1స 18:3 1స 20:42
g 2స 4:4 2స 9:10 2స 19:24
h 2స 3:7
i 1స 18:20 1స 25:44 2స 3:14 2స 6:23
j 1స 18:19
k సం 35:31 ద్వితీ 19:21
l 2స 3:7

**2వ వరుస**
a 2స 2:5
b 1స 28:4 1స 31:1 1స 31:11, 12 2స 1:6 1ది 10:8
c 2స 21:9
d యెహో 18:28
e 1స 9:1 1స 10:11
f యెహో 7:24-26 2స 24:25
g ద్వితీ 2:11
h 1స 17:4, 7 1ది 11:23
i 2స 23:18, 19
j 2స 22:19
k 1రా 11:36 1రా 15:4
l 2స 18:3
m 1ది 11:26, 29 1ది 27:1, 11

మువాసియైన యహరేయోరెగీము కుమారుడు
ఎల్హానా గిత్తీయుడైన గొల్యాతును చంపాడు.
గొల్యాతు ఈటెకు ఉన్న కర్ర, నేత నేసేవాళ్ల
కర్రంత పెద్దది.[a]

20 గాతులో మళ్లీ యుద్ధం జరిగింది, అక్కడ
చాలా ఎత్తుగా ఉన్న ఒక వ్యక్తి ఉన్నాడు. అతని
ఒక్కో చేతికి, ఒక్కో పాదానికి ఆరేసి వేళ్ల చొప్పున
మొత్తం 24 వేళ్లు ఉన్నాయి; అతను కూడా
రెఫాయీము వంశస్థుడే. 21 అతను ఇశ్రాయే
లీయుల్ని సవాలుచేస్తూ* ఉన్నాడు.[b] అప్పుడు
దావీదు సహోదరుడైన షిమీ[c] కుమారుడు
యోనాతాను అతన్ని చంపాడు.

22 ఈ నలుగురు గాతులో ఉన్న రెఫా
యీము వంశస్థులు; వాళ్లు దావీదు చేతిలో,
అతని సేవకుల చేతిలో చనిపోయారు.[d]

**22** యెహోవా దావీదును అతని శత్రువు
లందరి చేతిలో నుండి,[e] సౌలు చేతిలో[f]
నుండి రక్షించిన రోజున దావీదు యెహోవాకు ఈ
పాట పాడాడు.[g] 2 అతను ఇలా పాడాడు:

“యెహోవా నా శైలం,* నా కోట, నన్ను
రక్షించే దేవుడు.[h]
3 నా దేవుడే నా ఆశ్రయదుర్గం,*[i] నేను
ఆయన్ని ఆశ్రయిస్తాను,
ఆయనే నా డాలు,[j] నా రక్షణ కొమ్ము,#
నా సురక్షితమైన ఆశ్రయం,△[k]
నేను పారిపోయే స్థలం,[l] నా రక్షకుడు;[m]
ఆయన నన్ను దౌర్జన్యం నుండి
రక్షిస్తాడు.
4 స్తుతిపాత్రుడైన యెహోవాకు నేను
ప్రార్థిస్తాను,
నా శత్రువుల నుండి ఆయన నన్ను
రక్షిస్తాడు.
5 మరణ తరంగాలు నన్ను చుట్టు
ముట్టాయి;[n]
పనికిమాలినవాళ్లు ఆకస్మిక వరదల్లా
నన్ను భయపెట్టారు.
6 సమాధి* తాళ్లు నన్ను చుట్టుకున్నాయి;[a]
మరణపు ఉరులు నా ముందు పెట్ట
బడ్డాయి.[b]
7 నా శ్రమలో నేను యెహోవాకు
ప్రార్థించాను,[c]
నా దేవునికి మొరపెడుతూ వచ్చాను,
అప్పుడు ఆయన తన ఆలయంలో నుండి
నా మొర విన్నాడు,
సహాయం కోసం నేను పెట్టిన మొర
ఆయన దగ్గరికి చేరింది.[d]
8 అప్పుడు భూమి అదిరింది, ముందుకీ
వెనక్కీ కంపించింది;[e]
ఆకాశ పునాదులు వణికిపోయాయి,[f]
అవి ముందుకీ వెనక్కీ కంపించాయి,[g]
ఎందుకంటే ఆయనకు కోపం వచ్చింది.
9 ఆయన ముక్కు రంధ్రాల నుండి పొగ
లేచింది,
ఆయన నోటి నుండి దహించే అగ్ని
వచ్చింది;[h]
ఆయన నుండి మండుతున్న నిప్పులు
బయల్దేరాయి.
10 ఆయన ఆకాశాన్ని వంచుతూ కిందికి
దిగాడు,[i]
ఆయన పాదాల కింద కటిక చీకటి
ఉంది.[j]
11 ఆయన కెరూబు మీద[k] ఎగురుతూ
వచ్చాడు.
దేవదూత* రెక్కల మీద[l] ఆయన
కనిపించాడు.
12 అప్పుడు ఆయన నల్లని నీళ్లు, దట్టమైన
మేఘాలు ఉన్న చీకటిని
డేరాలా తన చుట్టూ వేసుకున్నాడు.[m]
13 ఆయన ఎదుట ఉన్న కాంతి నుండి
నిప్పులు వచ్చాయి.
14 అప్పుడు యెహోవా ఆకాశం నుండి
గర్జించసాగాడు;[n]

---

21:21 *లేదా “నిందిస్తూ; హేళనచేస్తూ.” 22:2 *లేదా “పెద్ద రాతిబండ.” 22:3 *అక్ష., “బండ రాయి.” #లేదా “నా బలమైన రక్షకుడు.” పదకోశంలో “కొమ్ము” చూడండి. △లేదా “ఎత్తైన స్థలం.”

22:6 *లేదా “షియోల్,” అంటే మానవజాతి సాధారణ సమాధి. పదకోశం చూడండి. 22:11 *లేదా “గాలి.” పదకోశంలో “రూ-ఆఖ్; న్యూమా” చూడండి.

---

**21వ అధ్యా.**
a 1స 17:4, 7
b 1స 17:10, 45; 2రా 19:22
c 1స 17:13; 1ది 2:13
d కీర్త 60:12

**22వ అధ్యా.**
e కీర్త 34:19
f కీర్త 18: పైవిలాసం
g నిర్గ 15:1; న్యా 5:1
h కీర్త 18:2, 3
i ద్వితీ 32:4; 1స 2:1, 2
j ఆది 15:1; ద్వితీ 33:29
k కీర్త 9:9; సామె 18:10
l కీర్త 59:16
m లూకా 1:46, 47; తీతు 3:4
n కీర్త 69:14

**2వ వరుస**
a కీర్త 116:3, 4
b కీర్త 18:5
c యోనా 2:2
d నిర్గ 3:7; కీర్త 34:15
e న్యా 5:4
f యోబు 26:11
g కీర్త 18:7-12
h యెష 30:27
i కీర్త 144:5
j ద్వితీ 4:11; 1రా 8:12; కీర్త 97:2
k కీర్త 80:1; కీర్త 99:1
l హెబ్రీ 1:7
m యోబు 36:29
n నిర్గ 19:16; 1స 2:10

సర్వోన్నతుడు తన స్వరాన్ని
వినిపించాడు.[a]
15 ఆయన తన బాణాలతో[b] వాళ్లను చెదర
గొట్టాడు;
మెరుపులు పంపించి వాళ్లను గందర
గోళంలో పడేశాడు.
16 సముద్ర అడుగుభాగం కనిపించింది;[c]
యెహోవా గద్దింపుతో, ఆయన
ముక్కు రంధ్రాల నుండి వేగంగా
వచ్చిన గాలితో[d]
భూమి పునాదులు బయటపడ్డాయి.
17 ఆయన పైనుండి చెయ్యి చాపి,
నన్ను పట్టుకొని లోతైన నీళ్లలో నుండి
పైకి లాగాడు.[e]
18 నా బలమైన శత్రువు నుండి, నాకన్నా
బలవంతులైన నా పగవాళ్ల నుండి
ఆయన నన్ను రక్షించాడు.[f]
19 నాకు విపత్తు వచ్చిన రోజున వాళ్లు
నన్ను ఎదిరించారు,[g]
అయితే యెహోవా నన్ను
ఆదుకున్నాడు.
20 ఆయన నన్ను సురక్షితమైన* స్థలంలోకి
తీసుకొచ్చాడు;
ఆయన నా విషయంలో సంతోషించాడు
కాబట్టి నన్ను రక్షించాడు.[h]
21 నా నీతిని బట్టి యెహోవా నాకు ప్రతిఫల
మిస్తాడు;[i]
నా చేతుల నిర్దోషత్వాన్ని* బట్టి నాకు
ప్రతిఫలమిస్తాడు.[j]
22 ఎందుకంటే, యెహోవా మార్గాల్ని నేను
అనుసరించాను,
నా దేవుణ్ణి విడిచిపెట్టడమనే తప్పు నేను
చేయలేదు.
23 ఆయన తీర్పులన్నీ[k] నా ముందు
ఉన్నాయి;
నేను ఆయన శాసనాల నుండి పక్కకు
మళ్లను.

24 నేను ఆయన ఎదుట ఎప్పటికీ నిందలేని
వాడిగా ఉంటాను,[a]
చెడుకు దూరంగా ఉంటాను.[b]
25 నా నీతిని బట్టి, ఆయన ముందు నా నిర్దో
షత్వాన్ని బట్టి
యెహోవా నాకు ప్రతిఫలమివ్వాలి.[c]
26 విశ్వసనీయంగా ఉండేవాళ్లతో నువ్వు
విశ్వసనీయంగా ఉంటావు;[d]
నిర్దోషులతో* నిర్దోషంగా
ప్రవర్తిస్తావు;[e]
27 నిజాయితీపరులతో నువ్వు నిజాయితీగా
ఉంటావు,[f]
వంకరబుద్ధి గలవాళ్లతో యుక్తిగా వ్యవ
హరిస్తావు.[g]
28 నువ్వు వినయస్థుల్ని రక్షిస్తావు,[h]
గర్విష్ఠుల్ని వ్యతిరేకిస్తావు, వాళ్లను కింద
పడేస్తావు.[i]
29 యెహోవా, నువ్వే నా దీపం;[j]
యెహోవాయే నా చీకటిని వెలుగుగా
మారుస్తాడు.[k]
30 నీ సహాయంతో నేను దోపిడీ ముఠాతో
పోరాడగలను;
దేవుని శక్తితో నేను ప్రాకారం మీదుగా
దూకగలను.[l]
31 సత్యదేవుని మార్గం పరిపూర్ణమైనది;
యెహోవా మాట స్వచ్ఛమైనది.[m]
తనను ఆశ్రయించేవాళ్లందరికీ ఆయన
ఒక డాలు.[n]
32 యెహోవా తప్ప దేవుడు ఎవరు?[o]
మన దేవుడు తప్ప ఆశ్రయదుర్గం*
ఎవరు?[p]
33 సత్యదేవుడే నా బలమైన కోట,[q]
ఆయనే నా మార్గాన్ని పరిపూర్ణం
చేస్తాడు.[r]
34 ఆయన నా కాళ్లను జింక కాళ్లలా
చేస్తాడు;

22:20 *లేదా "విశాలమైన." 22:21 *అక్ష., "స్వచ్ఛతను."

22:26 *లేదా "నిందలేని వాళ్లతో." 22:32 *అక్ష., "బండరాయి."

**22వ అధ్యా.**
a యెష 30:30
b కీర్త 7:13; కీర్త 77:17
c నిర్గ 14:21; కీర్త 114:3
d నిర్గ 15:8
e కీర్త 124:2-4; కీర్త 144:7
f కీర్త 3:7
g 1స 19:11; 1స 23:26; 2స 15:10
h కీర్త 149:4
i 1స 26:23
j కీర్త 18:20-24; కీర్త 24:3, 4
k ద్వితీ 6:1

**2వ వరుస**
a కీర్త 84:11
b సామె 14:16
c యోబు 34:11; కీర్త 18:24; సామె 5:21; హెబ్రీ 11:6
d కీర్త 37:28; కీర్త 97:10
e కీర్త 18:25-30
f మత్త 5:8; 1పే 1:16
g కీర్త 125:5
h యోబు 34:28
i దాని 4:37; 1పే 5:5
j కీర్త 27:1
k కీర్త 97:11
l ఫిలి 4:13; హెబ్రీ 11:33, 34
m కీర్త 12:6
n కీర్త 35:2; కీర్త 91:4
o యెష 44:6
p ద్వితీ 32:31
q కీర్త 27:1; యెష 12:2
r యెష 26:7

ఎత్తైన స్థలాల మీద నన్ను
నిలబెడతాడు.[a]
35 ఆయన, యుద్ధం కోసం నా చేతులకు
శిక్షణ ఇస్తాడు;
నా చేతులు రాగి విల్లును వంచగలవు.
36 నువ్వు నీ రక్షణ డాలును నాకు ఇస్తావు,
నీ వినయం నన్ను గొప్పవాణ్ణి చేస్తుంది.[b]
37 నువ్వు నా అడుగుల కోసం దారిని
వెడల్పు చేస్తావు;
నా పాదాలు జారవు.[c]
38 నేను నా శత్రువుల్ని తరిమి వాళ్లను
నిర్మూలిస్తాను;
వాళ్లు తుడిచిపెట్టుకుపోయేంత వరకు
నేను వెనక్కి రాను.
39 వాళ్లు మళ్లీ లేవకుండా నేను వాళ్లను
పూర్తిగా తుడిచిపెట్టి, నలగ్గొడతాను;[d]
వాళ్లు నా పాదాల కింద కూలతారు.
40 యుద్ధం కోసం నువ్వు నాకు
శక్తినిస్తావు;[e]
నా విరోధులు నా ఎదుట కూలిపోయేలా
చేస్తావు.[f]
41 నా శత్రువులు నా దగ్గర నుండి పారిపో
యేలా చేస్తావు;[g]
నన్ను ద్వేషించేవాళ్లను నేను అంతం
చేస్తాను.[h]
42 వాళ్లు సహాయం కోసం మొరపెడతారు,
కానీ రక్షించేవాళ్లెవ్వరూ ఉండరు;
వాళ్లు యెహోవాకు కూడా మొరపెడ
తారు, కానీ ఆయన వాళ్లకు జవా
బివ్వడు.[i]
43 నేను వాళ్లను భూమ్మీద ధూళి అంత
మెత్తగా నలగ్గొడతాను;
వాళ్లను పొడిలా చేసి వీధుల్లోని మట్టిలా
తొక్కుతాను.
44 తప్పులు పట్టే నా ప్రజల నుండి నువ్వు
నన్ను రక్షిస్తావు.[j]
దేశాల అధిపతిగా ఉండేందుకు నువ్వు
నన్ను కాపాడతావు;[k]
నాకు తెలియని ప్రజలు నన్ను
సేవిస్తారు.[l]
45 విదేశీయులు వచ్చి నాకు వంగి
నమస్కారం చేస్తారు;[a]
వాళ్లు నా గురించి విన్న విషయాలు
వాళ్లు నాకు లోబడేలా చేస్తాయి.
46 వాళ్లు ధైర్యం కోల్పోతారు;*
వాళ్లు వణుక్కుంటూ తమ కోటల్లో నుండి
బయటికి వస్తారు.
47 యెహోవా సజీవుడు! నా ఆశ్రయదుర్గం*[b]
స్తుతించబడాలి!
నన్ను రక్షించే ఆశ్రయదుర్గమైన# నా
దేవుడు హెచ్చించబడాలి.[c]
48 సత్యదేవుడు నా తరఫున పగతీర్చు
కుంటాడు;[d]
దేశదేశాల ప్రజల్ని నాకు
లోబరుస్తాడు;[e]
49 ఆయన నా శత్రువుల నుండి నన్ను కాపా
డతాడు.
నామీద దాడిచేసే వాళ్లకన్నా నన్ను
నువ్వు పైకి ఎత్తుతావు;[f]
దౌర్జన్యం చేసేవాడి నుండి నన్ను కాపా
డతావు.
50 అందుకే యెహోవా, అన్యజనుల మధ్య
నేను నీకు కృతజ్ఞతలు చెల్లిస్తాను,[g]
నీ పేరును స్తుతిస్తూ పాటలు
పాడతాను:*[h]
51 ఆయన తన రాజు కోసం గొప్ప రక్షణ
కార్యాలు చేస్తాడు;*[i]
తాను అభిషేకించిన దావీదు మీద,
అతని సంతానం# మీద ఎప్పటికీ విశ్వస
నీయ ప్రేమ చూపిస్తాడు."[j]

23 ఇవి దావీదు చివరి మాటలు:[k]
"యెష్షయి[l] కుమారుడైన
దావీదు మాట,
ఎత్తుగా హెచ్చించబడిన వ్యక్తి[m] మాట,
యాకోబు దేవుని చేత అభిషేకించబడి,[n]

22:46 *లేదా "వాడిపోతారు." 22:47 *అక్ష., "బండరాయి." #అక్ష., "బండరాయి అయిన." 22:50 *లేదా "సంగీతం వాయిస్తాను." 22:51 *లేదా "గొప్ప విజయాలు ఇస్తాడు." #అక్ష., "విత్తనం."

**22వ అధ్యా.**
a యెహో 33:15, 16; హబ 3:19
b కీర్త 113:6-8
c కీర్త 17:5
d నిర్గ 14:13
e 1స 23:5
f 1స 17:49; కీర్త 44:3, 5
g ఆది 49:8
h కీర్త 18:40
i 1స 28:6; సామె 1:28; యెష 1:15; మీకా 3:4
j 1స 30:6; 2స 15:12
k 2స 8:3; కీర్త 2:8; కీర్త 60:8
l కీర్త 18:43-45

**2వ వరుస**
a ద్వితీ 33:29
b ద్వితీ 32:4
c కీర్త 18:46; కీర్త 89:26
d 1స 25:29; 2స 18:19
e కీర్త 18:47; కీర్త 110:1; కీర్త 144:1, 2
f 2స 5:12
g ద్వితీ 32:43; కీర్త 117:1
h కీర్త 145:2; రోమా 15:9
i కీర్త 2:6; కీర్త 21:1
j కీర్త 89:20, 29; లూకా 1:32, 33

**23వ అధ్యా.**
k ఆది 49:1; ద్వితీ 33:1
l మత్త 1:6
m 2స 7:8
n 1స 16:13

ఇశ్రాయేలీయుల పాటలు మధురంగా
పాడిన గాయకుని* మాట.
2 యెహోవా పవిత్రశక్తి నా ద్వారా మాట్లా
డింది;[a]
ఆయన మాట నా నాలుక మీద ఉంది.[b]
3 ఇశ్రాయేలు దేవుడు మాట్లాడాడు;
ఇశ్రాయేలు ఆశ్రయదుర్గం*[c] నాకు ఇలా
చెప్పాడు:
'మనుషుల్ని పాలించే వ్యక్తి నీతిమంతుడై[d]
ఉండి,
దైవభయంతో పరిపాలిస్తే,[e]
4 అది సూర్యుడు ప్రకాశిస్తున్నప్పుడు ఉండే
ఉదయకాంతిలా,[f]
మబ్బుల్లేని పగటిలా ఉంటుంది.
వాన వెలిసిన తర్వాత వచ్చే వెలుగులా
ఉంటుంది,
అది భూమి నుండి గడ్డిని
మొలిపిస్తుంది.'[g]
5 నా కుటుంబం దేవుని ముందు అలాగే
ఉంది కదా?
ఎందుకంటే ఆయన నాతో శాశ్వత
ఒప్పందం చేశాడు,[h]
అన్ని వివరాలతో దాన్ని భద్రపర్చాడు.
అది నాకు పూర్తి రక్షణను, ఎంతో ఆనం
దాన్ని ఇస్తుంది,
ఆయన ఖచ్చితంగా దాన్ని వృద్ధి చేస్తాడు.[i]
6 కానీ పనికిమాలిన వాళ్లందరూ ముళ్ల
పొదల్లా పారేయబడతారు,[j]
వాటిని చేతులతో తీయలేం.
7 ఒక మనిషి వాటిని ముట్టుకోవాలను
కుంటే,
అతని దగ్గర ఇనుప పనిముట్టు, ఈటె
కర్ర ఉండాలి,
వాటిని అవి ఉన్న స్థలంలోనే అగ్నితో
పూర్తిగా కాల్చేయాలి."

8 దావీదు దగ్గరున్న బలమైన యోధుల పేర్లు
ఇవి:[k] తక్మోనీయుడైన యోషేబెష్షెబెతు, అతను
ముగ్గురు బలమైన యోధుల్లో అధిపతి.[l] అతను
ఒకసారి తన ఈటెతో 800 మందిని చంపాడు.
9 అతని తర్వాతివాడు ఎలియాజరు, అతను
అహోహీ కుమారుడైన దోదో[a] కుమారుడు.
ఫిలిష్తీయుల్ని సవాలు చేసినప్పుడు దావీదుతో
ఉన్న ముగ్గురు బలమైన యోధుల్లో ఎలియా
జరు ఒకడు. ఫిలిష్తీయులు అక్కడ యుద్ధా
నికి సమకూడినప్పుడు, ఇశ్రాయేలీయులు పారి
పోయారు; 10 కానీ అతను అక్కడే నిలబడి,
కత్తి పట్టుకోవడం వల్ల తన చెయ్యి బిగుసు
కుపోయి, అలసిపోయేంత వరకు ఫిలిష్తీయుల్ని
హతం చేస్తూనే ఉన్నాడు.[b] దాంతో ఆ రోజు
యెహోవా గొప్ప విజయాన్ని* ఇచ్చాడు;[c]
అప్పుడు ప్రజలు అతని వెనక వచ్చి, చనిపోయిన
వాళ్లను దోచుకున్నారు.

11 అతని తర్వాతివాడు హరారీయుడైన
ఆగే కుమారుడు షమ్మా. ఒకసారి ఫిలిష్తీయులు
లేహీలో ఒక చిక్కుడుకాయల చేను దగ్గర సమ
కూడారు; ప్రజలు ఫిలిష్తీయుల్ని చూసి పారి
పోయారు. 12 కానీ అతను చేను మధ్యలో
నిలబడి దాన్ని కాపాడాడు, అతను ఫిలిష్తీయుల్ని
హతం చేస్తూ వెళ్లాడు. దాంతో యెహోవా తన
ప్రజలకు గొప్ప విజయాన్ని* ఇచ్చాడు.[d]

13 ఒకసారి కోతకాలంలో 30 మంది అధి
పతుల్లో ముగ్గురు అదుల్లాము గుహ[e] వద్దనున్న
దావీదు దగ్గరికి వెళ్లారు. అప్పుడు ఫిలిష్తీయుల
దళం* రెఫాయీము లోయలో[f] మకాం వేసి
ఉంది. 14 ఆ సమయంలో దావీదు అక్కడ ఒక
సురక్షితమైన స్థలంలో ఉన్నాడు,[g] ఫిలిష్తీయుల
సైనిక స్థావరం ఒకటి బేత్లెహేములో ఉంది.
15 అప్పుడు దావీదు, "నేను బేత్లెహేము ద్వారం
దగ్గరున్న బావి నీళ్లు తాగితే ఎంత బాగుం
టుంది!" అంటూ తన కోరికను తెలియజేశాడు.
16 వెంటనే ఆ ముగ్గురు బలమైన యోధులు
ఫిలిష్తీయుల శిబిరంలోకి చొరబడి, బేత్లెహేము
ద్వారం దగ్గరున్న బావిలో నుండి నీళ్లు తోడి దావీదు
దగ్గరికి తీసుకొచ్చారు; కానీ దావీదు ఆ నీళ్లు తాగ
డానికి ఒప్పుకోకుండా వాటిని యెహోవా ముందు
పారబోశాడు.[h] 17 అతను ఇలా అన్నాడు:
"యెహోవా, నేను ఈ పని చేయడం నా ఊహకం

23:1 *లేదా "మధురమైనవాడి." 23:3 *అక్ష., "బండరాయి."

23:10, 12 *లేదా "రక్షణను." 23:13 *లేదా "డేరాల గ్రామం."

**23వ అధ్యా.**
a మార్కు 12:36
2తి 3:16
b అపొ 1:16
2పే 1:21
c ద్వితీ 32:4
d సామె 29:2
యెష 9:7
యెష 32:1
e నిర్గ 18:21
యెష 11:3
f మలా 4:2
మత్త 17:2
ప్రక 1:16
g కీర్త 72:1, 6
h 2స 7:16, 19
కీర్త 89:28, 29
కీర్త 132:11
i యెష 9:7
యెష 11:1
ఆమో 9:11
j కీర్త 37:10
k 2స 10:7
2స 20:7
l 1ది 11:11

**2వ వరుస**
a 1ది 27:1, 4
b న్యా 8:4
c న్యా 15:14, 16
1స 14:6
1స 19:5
d కీర్త 3:8
కీర్త 44:3
e యెహో 15:20, 35
1స 22:1
f యెహో 15:1, 8
2స 5:22
1ది 11:15-19
g 1స 22:1, 4
1ది 12:16
h లేవీ 9:9
లేవీ 17:13

దని విషయం! తమ ప్రాణాలకు తెగించి వెళ్లిన
ఈ మనుషుల రక్తాన్ని[a] నేను తాగాలా?” అలా
అతను ఆ నీళ్లు తాగడానికి ఒప్పుకోలేదు. అతని
దగ్గరున్న ముగ్గురు బలమైన యోధులు చేసిన
పనులు అవి.

**18** యోవాబు సహోదరుడూ సెరూయా
కుమారుడూ[b] అయిన అబీషై[c] మరో ముగ్గురు
బలమైన యోధుల్లో అధిపతి; అతను ఒక
సారి ఈటెతో 300 మందిని చంపాడు. అత
నికి ఆ మొదటి ముగ్గురికి ఉన్నలాంటి పేరే
ఉంది.[d] **19** అతను ఆ ముగ్గురిలో అత్యంత
ప్రసిద్ధి చెందినా, అతను వాళ్ల అధిపతైనా, మొదటి
ముగ్గురికి సమానుడు కాలేదు.

**20** యెహోయాదా కుమారుడైన బెనాయా[e]
ఎంతో ధైర్యం గలవాడు.* అతను కబ్సెయేలులో[f]
ఎన్నో సాహస కార్యాలు చేశాడు. అతను మోయా
బుకు చెందిన అరీయేలు ఇద్దరు కుమారుల్ని
చంపాడు. మంచు కురుస్తున్న ఒకరోజు అతను
నీటి గుంటలోకి దిగి ఒక సింహాన్ని చంపాడు.[g]
**21** అతను చాలా ఎత్తుగా ఉన్న ఒక ఐగుప్తీ
యుణ్ణి కూడా చంపాడు. ఆ ఐగుప్తీయుడి చేతిలో
ఈటె ఉన్నా, అతని మీదికి ఒక కర్రతో వెళ్లి అతని
చేతిలో నుండి ఈటెను లాక్కొని దానితోనే అతన్ని
చంపాడు. **22** ఈ పనులు యెహోయాదా
కుమారుడైన బెనాయా చేశాడు, అతనికి ఆ
ముగ్గురు బలమైన యోధులకున్నంత పేరు ఉంది.
**23** అతను ఆ ముప్పై మంది కన్నా ఎక్కువ
ప్రసిద్ధి చెందినా, ఆ ముగ్గురికి సమానుడు కాలేదు.
అయితే, దావీదు అతన్ని తన అంగరక్షకుల మీద
నియమించాడు.

**24** యోవాబు సహోదరుడైన అశాహేలు[h]
కూడా ఈ ముప్పై మందిలో ఉన్నాడు: బేత్లె
హేముకు చెందిన దోదో కుమారుడైన ఎల్హా
నాను,[i] **25** హరోదీయుడైన షమ్మా, హరోదీ
యుడైన ఎలీకా, **26** పల్తీయుడైన హేలెస్సు,[j]
తెకోవీయుడైన ఇక్కేషు కుమారుడు ఈరా,[k]
**27** అనాతోతీయుడైన[l] అబీయెజరు,[m] హూషా
తీయుడైన మెబున్నయి, **28** అహోహీయు
డైన సల్మోను, నెటోపాతీయుడైన మహరై,[n]
**29** నెటోపాతీయుడైన బయనా కుమారుడు
హేలెబు, బెన్యామీనీయుల గిబియాకు చెందిన
రీబై కుమారుడు ఇత్తయి, **30** పిరాతోనీయు
డైన బెనాయా,[a] గాయషు[b] వాగుల*
ప్రాంతానికి చెందిన హిద్దయి, **31** అర్బాతీయు
డైన అబీయల్బోను, బర్హుమీయుడైన అజ్మావెతు,
**32** షయల్బోనీయుడైన ఎల్యాహ్బా, యాషేను
కుమారుల్లో యోనాతాను, **33** హరారీయు
డైన షమ్మా, హరారీయుడైన షారారు కుమారుడు
అహీయాము, **34** మాయకాతీయుని కుమారు
డైన అహస్బయి కుమారుడు ఎలీపేలెటు, గీలోనీ
యుడైన అహీతోపెలు[c] కుమారుడు ఏలీయాము,
**35** కర్మెలీయుడైన హెజ్రో, అర్బీయుడైన పయరై,
**36** సోబాకు చెందిన నాతాను కుమారుడు
ఇగాలు, గాదీయుడైన బానీ, **37** అమ్మోనీ
యుడైన జెలెకు, బెయేరోతీయుడైన నహరై,
ఇతను సెరూయా కుమారుడైన యోవాబు
ఆయుధాలు మోసేవాడు, **38** ఇత్రీయుడైన
ఈరా, ఇత్రీయుడైన[d] గారేబు, **39** హిత్తీయు
డైన ఊరియా[e]—మొత్తం 37 మంది.

# 24

యెహోవా కోపం ఇశ్రాయేలు మీద
రగులుకుంది.[f] ఎందుకంటే, “నువ్వు
వెళ్లి ఇశ్రాయేలువాళ్లను, యూదావాళ్లను లెక్క
పెట్టు”[g] అని ఒకరు దావీదును ఇశ్రాయేలుకు
వ్యతిరేకంగా ఉసిగొల్పారు.*[h] **2** అప్పుడు,
దావీదు రాజు తన దగ్గర ఉన్న సైన్యాధిపతి
యోవాబుకు[i] ఇలా ఆజ్ఞాపించాడు: “దయచేసి
నువ్వు దాను నుండి బెయేర్షెబా వరకు[j] ఇశ్రా
యేలు గోత్రాలన్నిటి గుండా వెళ్లి ప్రజల పేర్లు
నమోదు చేయి, ప్రజలు ఎంతమంది ఉన్నారో
నాకు తెలుస్తుంది.” **3** అయితే యోవాబు
రాజుతో, “ప్రజల్ని నీ దేవుడైన యెహోవా 100
రెట్లు వృద్ధి చేయాలి, నా ప్రభువైన రాజు కళ్లు
అది చూడాలి; కానీ నా ప్రభువైన రాజా,
నువ్వు ఇలాంటి పని ఎందుకు చేయాలనుకుం
టున్నావు?” అన్నాడు.

**4** కానీ యోవాబు, సైన్యాధిపతుల మాట
మీద రాజు మాటే నెగ్గింది. దాంతో వాళ్లు ఇశ్రా
యేలు ప్రజల పేర్లు నమోదు చేయడానికి

**23వ అధ్యా.**
*a* ఆది 9:4; లేవీ 17:10
*b* 2స 2:18; 1ది 2:15, 16
*c* 1స 26:6; 2స 21:17
*d* 1ది 11:20, 21
*e* 2స 8:18; 2స 20:23; 1రా 1:8; 1రా 2:29; 1ది 27:5, 6
*f* యెహో 15:21
*g* 1ది 11:22-25; సామె 30:30
*h* 2స 2:18, 23; 1ది 2:15, 16; 1ది 27:1, 7
*i* 1ది 11:26-41
*j* 1ది 27:1, 10
*k* 1ది 27:1, 9
*l* యెహో 21:8, 18; యిర్మీ 1:1
*m* 1ది 27:1, 12
*n* 1ది 27:1, 13

**2వ వరుస**
*a* 1ది 27:1, 14
*b* న్యా 2:8, 9
*c* 2స 15:31; 2స 16:23; 2స 17:23; 1ది 27:33
*d* 1ది 2:53
*e* 2స 11:3

**24వ అధ్యా.**
*f* 2స 21:1
*g* 1ది 27:23, 24
*h* 1ది 21:1-3
*i* 2స 8:16
*j* న్యా 20:1

**23:20** * అక్ష., “వీరుని కుమారుడు.”

**23:30** * పదకోశం చూడండి. **24:1** * లేదా “దావీదు ఉసిగొల్పబడ్డాడు.”

రాజు ఎదుట నుండి వెళ్లిపోయారు.[a] **5** వాళ్లు
యొర్దాను దాటి అరోయేరులో,[b] నగరానికి కుడి
పక్కన* లోయ# మధ్యలో గాదీయుల ప్రాంతం
వైపు యాజెరు వైపు మకాం వేశారు. **6** తర్వాత
వాళ్లు గిలాదుకు,[c] తహ్తింహోద్షీ ప్రాంతానికి
వెళ్లారు. అక్కడి నుండి వాళ్లు దానాయాను
మీదుగా సీదోను[d] వైపు తిరిగారు. **7** తర్వాత
వాళ్లు తూరు కోటకు, హివ్వీయుల,[e] కనానీ
యుల నగరాలన్నిటికీ వెళ్లి, చివరికి యూదాకు
చెందిన నెగెబులోని[f] బెయేర్షెబా[g] దగ్గర ఆగారు.
**8** అలా వాళ్లు దేశమంతా సంచరించి తొమ్మిది
నెలల 20 రోజుల తర్వాత యెరూషలేముకు
వచ్చారు. **9** యోవాబు ప్రజల సంఖ్యను దావీ
దుకు తెలియజేశాడు. కత్తి దూయగలవాళ్లు
ఇశ్రాయేలులో 8,00,000 మంది, యూదాలో
5,00,000 మంది ఉన్నారు.[h]

**10** కానీ ప్రజల్ని లెక్కపెట్టిన తర్వాత దావీదు
మనస్సాక్షి* అతన్ని గద్దించింది.[i] దాంతో దావీదు
యెహోవాతో ఇలా అన్నాడు: "నేను ఈ పని చేసి
చాలా పెద్ద పాపం చేశాను.[j] యెహోవా, నేనెంతో
మూర్ఖంగా ప్రవర్తించాను; దయచేసి నీ సేవకుని
తప్పును క్షమించు."[k] **11** ఉదయం దావీదు
నిద్రలేచినప్పుడు, దావీదు కోసం దర్శనాలు
చూసే గాదు[l] ప్రవక్త దగ్గరికి యెహోవా వాక్యం
వచ్చి ఇలా చెప్పింది: **12** "నువ్వు వెళ్లి దావీ
దుకు ఇలా చెప్పు, 'యెహోవా ఏమంటున్నా
డంటే: "నేను నీ ముందు మూడు విషయాలు
పెడుతున్నాను. వాటిలో ఏది నీమీదికి తీసు
కురమ్మంటావో చెప్పు." ' "[m] **13** దాంతో గాదు
దావీదు దగ్గరికి వచ్చి ఇలా చెప్పాడు: "నీ దేశం
మీదికి ఏడు సంవత్సరాలు కరువు రావాలా?[n]
లేదా నీ శత్రువులు నిన్ను తరుముతుంటే నువ్వు
మూడు నెలలు పారిపోతావా?[o] లేదా నీ దేశంలో
మూడు రోజులు తెగులు రావాలా?[p] నన్ను పంపిం
చిన ఆయనకు నేను ఏం జవాబివ్వాలో జాగ్రత్తగా
ఆలోచించుకొని చెప్పు." **14** అప్పుడు దావీదు
గాదుతో ఇలా అన్నాడు: "నేను పెద్ద చిక్కులో
పడ్డాను. అయితే మనుషుల చేతిలో పడడం[q]
కన్నా యెహోవా చేతిలో పడడమే మనకు
మంచిది,[a] ఎందుకంటే ఆయన ఎంతో కరుణగల
దేవుడు."[b]

**15** అప్పుడు యెహోవా ఉదయం నుండి
నిర్ణీత సమయం వరకు ఇశ్రాయేలు మీద తెగులు
రప్పించాడు.[c] దాంతో దాను నుండి బెయేర్షెబా
వరకు[d] 70,000 మంది చనిపోయారు.[e]
**16** దేవదూత యెరూషలేమును నాశనం చేయ
డానికి దానివైపు తన చెయ్యి చాపినప్పుడు,
యెహోవా విపత్తు విషయంలో దుఃఖపడ్డాడు.*[f]
అప్పుడు ప్రజల్లో నాశనం కలిగిస్తున్న దూతతో
ఆయన, "చాలు! నీ చెయ్యి దించు" అన్నాడు.
ఆ సమయంలో యెహోవా దూత యెబూసీయు
డైన[g] అరౌనా కళ్లం[h] దగ్గర ఉన్నాడు.

**17** ప్రజల్ని హతం చేస్తున్న దేవదూతను
దావీదు చూసినప్పుడు, అతను యెహోవాతో
ఇలా అన్నాడు: "పాపం చేసింది నేను, తప్పు
చేసింది నేను; కానీ గొర్రెల్లాంటి[i] వీళ్లేం చేశారు?
దయచేసి నీ చెయ్యి నా మీదికి, నా తండ్రి ఇంటివాళ్ల
మీదికి రానివ్వు."[j]

**18** కాబట్టి ఆ రోజు గాదు దావీదు దగ్గ
రికి వచ్చి, "నువ్వు లేచి యెబూసీయుడైన
అరౌనా కళ్లంలో యెహోవా కోసం ఒక బలిపీఠం
కట్టు"[k] అని చెప్పాడు. **19** దాంతో దావీదు,
గాదు ద్వారా యెహోవా ఆజ్ఞాపించినట్టు అక్క
డికి వెళ్లాడు. **20** రాజు, అతని సేవకులు
తన దగ్గరికి రావడం చూసి అరౌనా వెంటనే
బయటికి వచ్చి రాజు ముందు సాష్టాంగపడ్డాడు.
**21** అరౌనా దావీదును, "నా ప్రభువైన రాజు
తన సేవకుని దగ్గరికి ఎందుకు వచ్చాడు?" అని
అడిగాడు. దానికి దావీదు, "నేను నీ కళ్లాన్ని కొన
డానికి వచ్చాను. ప్రజల మీదికి వచ్చిన తెగులు
ఆగిపోయేలా[l] నేను ఇక్కడ యెహోవాకు ఒక
బలిపీఠం కట్టాలి" అన్నాడు. **22** కానీ అరౌనా
దావీదుతో ఇలా అన్నాడు: "నా ప్రభువైన రాజా,
దీన్ని తీసుకొని నీకు ఏది మంచిదనిపిస్తే అది
అర్పించు. ఇదిగో, దహనబలి కోసం ఎద్దులు,
కట్టెల కోసం నూర్చే పనిముట్టు, పశువుల
కాడి ఇక్కడ ఉన్నాయి. **23** రాజా, అరౌనా
అనే నేను వీటన్నిటినీ రాజుకు ఇస్తున్నాను."
తర్వాత అరౌనా రాజుతో ఇలా అన్నాడు: "నీ

**24వ అధ్యా.**
a సం 1:2
b యెహో 13:8, 9
c సం 32:40
d ఆది 10:15; ఆది 49:13; యెహో 11:8
e యెహో 11:19
f యెహో 15:1
g ఆది 21:31
h సం 2:32; సం 26:51; 1ది 21:5, 6; 1ది 27:23
i 1స 24:5; రోమా 2:15
j 2స 12:13
k కీర్త 130:3; హోషే 14:2; 1యో 1:9
l 1స 22:5; 1ది 29:29
m సామె 3:12
n లేవీ 26:18, 20; 2స 21:1
o లేవీ 26:14, 17
p లేవీ 26:16
q 2ది 28:1, 5

**2వ వరుస**
a హెబ్రీ 12:6
b కీర్త 103:8; కీర్త 119:156
c సం 16:46; 1ది 27:24
d 2స 24:2
e 1ది 21:14, 15
f కీర్త 78:38; యిర్మీ 26:19; యోవే 2:13
g ఆది 10:15, 16; యెహో 15:8
h 2ది 3:1
i కీర్త 95:7
j 1ది 21:16, 17
k 1ది 21:18-23; 2ది 3:1
l సం 16:46, 47; సం 25:8; 2స 24:15

---
**24:5** *లేదా "దక్షిణాన." #లేదా "వాగు."
**24:10** *లేదా "హృదయం."
**24:16** *లేదా "విచారపడ్డాడు."

దేవుడైన యెహోవా నీ మీద అనుగ్రహం
చూపించాలి.”
**24** అయితే రాజు అరౌనాతో, “అలాకాదు,
నేను దాన్ని వెల ఇచ్చి కొనాల్సిందే. వెల
ఇవ్వకుండా తీసుకున్న* వాటిని నేను నా దేవు
డైన యెహోవాకు దహనబలులుగా అర్పించను”
అన్నాడు. కాబట్టి దావీదు కళ్లాన్ని, పశువుల్ని 50
షెకెల్‌ల* వెండి ఇచ్చి కొన్నాడు.[a]
**25** దావీదు
అక్కడ యెహోవాకు ఒక బలిపీఠం కట్టి[b]
దహనబలుల్ని, సమాధాన బలుల్ని అర్పించాడు.
అప్పుడు దేశం కోసం వాళ్లు చేసిన విన్నపాల్ని
యెహోవా విన్నాడు.[c] దాంతో ఇశ్రాయేలు మీదికి
వచ్చిన తెగులు ఆగిపోయింది.

24:24 *లేదా “నాకు ఏ ఖర్చూ అవ్వని.”

24:24 *అప్పట్లో ఒక షెకెల్ 11.4 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి.

2వ వరుస

24వ అధ్యా.
a 1ది 21:24-28
b నిర్గ 20:25
1ది 22:1
c 2స 21:14
2ది 33:13

# రాజులు

## మొదటి గ్రంథం

విషయసూచిక


1 దావీదు, అబీషగు (1-4)
అదోనీయా రాజు అవ్వాలనుకోవడం (5-10)
నాతాను, బత్షెబ చర్య తీసుకోవడం (11-27)
సొలొమోనును అభిషేకించమని దావీదు ఆదేశించడం (28-40)
అదోనీయా బలిపీఠం దగ్గరికి పారిపోవడం (41-53)

2 దావీదు సొలొమోనుకు నిర్దేశాలు ఇవ్వడం (1-9)
దావీదు చనిపోవడం; సొలొమోను రాజవ్వడం (10-12)
అదోనీయా తన కుట్ర వల్ల చనిపోవడం (13-25)
అబ్యాతారును వెళ్లగొట్టడం; యోవాబును చంపడం (26-35)
షిమీని చంపడం (36-46)

3 సొలొమోను ఫరో కూతుర్ని పెళ్లి చేసుకోవడం (1-3)
యెహోవా సొలొమోనుకు కలలో కనిపించడం (4-15)
సొలొమోను తెలివి కోసం అడగడం (7-9)
ఇద్దరు తల్లుల మధ్య సొలొమోను న్యాయం తీర్చడం (16-28)

4 సొలొమోను పరిపాలన (1-19)
సొలొమోను పాలనలో సమృద్ధి (20-28)
ద్రాక్షచెట్టు కింద, అంజూర చెట్టు కింద సురక్షితంగా నివసించడం (25)
సొలొమోను తెలివి, సామెతలు (29-34)

5 హీరాము రాజు నిర్మాణ సామాగ్రి ఇవ్వడం (1-12)
సొలొమోను వెట్టిచాకిరి చేయించిన వాళ్లు (13-18)

6 సొలొమోను ఆలయాన్ని నిర్మించడం (1-38)
అత్యంత లోపలి గది (19-22)
కెరూబులు (23-28)
చెక్కడాలు, తలుపులు, లోపలి ప్రాంగణం (29-36)
దాదాపు ఏడేళ్లలో ఆలయం పూర్తయింది (37, 38)

7 సొలొమోను రాజభవనం (1-12)
నైపుణ్యంగల హీరాము చేసిన పనులు (13-47)
రెండు రాగి స్తంభాలు (15-22)
పోత పోసిన సముద్రం (23-26)
పది రాగి బండ్లు, రాగి గంగాళాలు (27-39)
బంగారు వస్తువుల తయారీ పూర్తయింది (48-51)

8 మందసాన్ని ఆలయంలోకి తేవడం (1-13)
సొలొమోను ప్రజలతో మాట్లాడడం (14-21)
సొలొమోను ఆలయ ప్రతిష్ఠాపన ప్రార్థన (22-53)
సొలొమోను ప్రజల్ని దీవించడం (54-61)
బలులు, ప్రతిష్ఠాపన పండుగ (62-66)

9 యెహోవా సొలొమోనుకు మళ్లీ కలలో కనిపించడం (1-9)
హీరాము రాజుకు సొలొమోను కానుక (10-14)
సొలొమోను చేపట్టిన వేర్వేరు నిర్మాణ పనులు (15-28)

10 షేబ దేశపు రాణి సొలొమోనును సందర్శించడం (1-13)
సొలొమోను గొప్ప సంపదలు (14-29)

11 సొలొమోను భార్యలు అతని హృదయాన్ని తిప్పేయడం (1-13)
సొలొమోనుకు వ్యతిరేకంగా లేచిన వాళ్లు (14-25)
యరొబాముకు పది గోత్రాలు ఇస్తాననే వాగ్దానం (26-40)
సొలొమోను చనిపోవడం; రెహబాము రాజవ్వడం (41-43)

12 రెహబాము కఠినంగా జవాబివ్వడం (1-15)
పది గోత్రాల తిరుగుబాటు (16-19)
యరొబాము ఇశ్రాయేలు రాజవ్వడం (20)
ఇశ్రాయేలుతో యుద్ధం చేయొద్దని రెహబాముకు చెప్పడం (21-24)
యరొబాము దూడ ఆరాధన (25-33)

13 బేతేలులోని బలిపీఠానికి వ్యతిరేకంగా ప్రవచనం (1-10)
బలిపీఠం బద్దలవ్వడం (5)
దేవుని సేవకుడి అవిధేయత (11-34)

14 యరొబాముకు వ్యతిరేకంగా అహీయా ప్రవచనం (1-20)
రెహబాము యూదాను పరిపాలించడం (21-31)
షీషకు దాడి (25, 26)

15 అబీయాము, యూదా రాజు (1-8)
ఆసా, యూదా రాజు (9-24)
నాదాబు, ఇశ్రాయేలు రాజు (25-32)
బయెషా, ఇశ్రాయేలు రాజు (33, 34)

16 బయెషాకు వ్యతిరేకంగా యెహోవా తీర్పు (1-7)
ఏలా, ఇశ్రాయేలు రాజు (8-14)
జిమ్రీ, ఇశ్రాయేలు రాజు (15-20)
ఒమ్రీ, ఇశ్రాయేలు రాజు (21-28)
అహాబు, ఇశ్రాయేలు రాజు (29-33)
హీయేలు యెరికోను మళ్లీ నిర్మించడం (34)

17 ఏలీయా ప్రవక్త కరువు గురించి ప్రవచించడం (1)
కాకులు ఏలీయాకు ఆహారం తేవడం (2-7)
ఏలీయా సారెపతులో ఒక విధవరాలిని సందర్శించడం (8-16)
విధవరాలి కుమారుడు చనిపోవడం, బ్రతకడం (17-24)

18 ఏలీయా ఓబద్యాను, అహాబును కలవడం (1-18)
కర్మెలు దగ్గర ఏలీయా, బయలు ప్రవక్తలు (19-40)
‘రెండు అభిప్రాయాల మధ్య ఊగిసలాట’ (21)
మూడున్నర సంవత్సరాల కరువు ముగియడం (41-46)

19 యెజెబెలు కోపం వల్ల ఏలీయా పారిపోవడం (1-8)
యెహోవా హోరేబు దగ్గర ఏలీయాకు కనిపించడం (9-14)
హజాయేలును, యెహూను, ఎలీషాను అభిషేకించమని ఏలీయాకు చెప్పడం (15-18)
ఏలీయా తర్వాతి ప్రవక్తగా ఎలీషా నియామకం (19-21)

20 సిరియన్లు అహాబు మీద యుద్ధం (1-12)
అహాబు సిరియన్లను ఓడించడం (13-34)
అహాబుకు వ్యతిరేకంగా ప్రవచనం (35-43)

21 అహాబు నాబోతు ద్రాక్షతోటను ఆశించడం (1-4)

నాబోతును చంపడానికి యెజెబెలు కుట్ర (5-16)
అహాబుకు వ్యతిరేకంగా ఏలీయా సందేశం (17-26)
అహాబు తనను తాను తగ్గించుకోవడం (27-29)
22 యెహోషాపాతు అహాబుతో పొత్తు పెట్టుకోవడం (1-12)
ఓటమి గురించి మీకాయా ప్రవచనం (13-28)
దేవదూత అహాబును వెర్రివాణ్ణి చేయడం (21, 22)
రామోత్గిలాదు దగ్గర అహాబు చనిపోవడం (29-40)
యెహోషాపాతు యూదాను పరిపాలించడం (41-50)
అహజ్యా, ఇశ్రాయేలు రాజు (51-53)

**1** దావీదు రాజు బాగా ముసలివాడయ్యాడు,[a]
ఎన్ని దుప్పట్లు కప్పినా అతనికి వెచ్చ
దనం కలగడం లేదు. **2** కాబట్టి దావీదు
సేవకులు అతనితో, “మా ప్రభువైన రాజా,
నీ కోసం కన్యయైన ఒక అమ్మాయిని వెదక
నివ్వు; ఆమె రాజుకు సేవచేస్తూ రాజు బాగో
గులు చూసుకుంటుంది. మా ప్రభువైన రాజుకు
వెచ్చదనం కలిగేలా ఆమె రాజు కౌగిట్లో పడు
కుంటుంది” అన్నారు. **3** వాళ్లు ఒక అందమైన
అమ్మాయి కోసం ఇశ్రాయేలు ప్రాంతమంతటా
వెదికి, షూనేమీయురాలైన[b] అబీషగును[c] చూసి
ఆమెను రాజు దగ్గరికి తీసుకొచ్చారు. **4** ఆ
అమ్మాయి చాలా అందంగా ఉండేది; ఆమె రాజు
బాగోగులు చూసుకుంటూ అతనికి సేవచేస్తూ
ఉండేది; కానీ రాజు ఆమెతో లైంగిక సంబంధం
పెట్టుకోలేదు.
**5** ఈలోగా, హగ్గీతు కుమారుడైన అదో
నీయా,[d] “నేను రాజునవుతాను!” అంటూ తనను
తాను హెచ్చించుకున్నాడు. అతను ఒక
రథాన్ని చేయించుకుని, తన ముందు పరుగెత్త
డానికి గుర్రపురౌతుల్ని, 50 మంది మనుషుల్ని
ఏర్పాటు చేసుకున్నాడు.[e] **6** అయితే అతని
తండ్రి అతన్ని, “నువ్వు ఇలా ఎందుకు చేశావు?”
అంటూ ఎప్పుడూ నిలదీయలేదు.* అదోనీయా
కూడా చాలా అందంగా ఉంటాడు, అతను అబ్షా
లోము తర్వాత పుట్టినవాడు. **7** అదోనీయా
సెరూయా కుమారుడైన యోవాబుతో, యాజకు
డైన అబ్యాతారుతో[f] మాట్లాడాడు; వాళ్లు అత
నికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు.[g]
**8** అయితే యాజకుడైన సాదోకు,[a] యెహో
యాదా కుమారుడైన బెనాయా,[b] నాతాను[c]
ప్రవక్త, షిమీ,[d] రేయీ, దావీదు బలమైన
యోధులు[e] అదోనీయాకు మద్దతివ్వలేదు.
**9** ఒకరోజు అదోనీయా, ఏన్రోగేలు దగ్గర్లోని
జోహెలేతు రాయి దగ్గర గొర్రెల్ని, పశువుల్ని,
కొవ్విన జంతువుల్ని బలి అర్పించాడు;[f] అతను
రాకుమారులైన తన సహోదరులందర్నీ, రాజు
సేవకులైన యూదా మనుషులందర్నీ దానికి
ఆహ్వానించాడు. **10** కానీ అతను నాతాను
ప్రవక్తను, బెనాయాను, బలమైన యోధుల్ని, తన
సహోదరుడు సొలొమోనును ఆహ్వానించలేదు.
**11** అప్పుడు నాతాను,[g] సొలొమోను తల్లియైన[h]
బత్షెబ[i] దగ్గరికి వెళ్లి ఇలా అన్నాడు: “హగ్గీతు
కుమారుడైన అదోనీయా[j] రాజయ్యాడని, మన
ప్రభువైన దావీదుకు దాని గురించి ఏమీ తెలీ
దని నువ్వు వినలేదా? **12** కాబట్టి దయచేసి నా
సలహా విను; అప్పుడే నువ్వు నీ ప్రాణాన్ని, నీ
కుమారుడైన సొలొమోను ప్రాణాన్ని రక్షించు
కుంటావు.[k] **13** నువ్వు దావీదు రాజు దగ్గరికి
వెళ్లి, ‘నా ప్రభువైన రాజా, “నా తర్వాత నీ
కుమారుడైన సొలొమోను రాజవుతాడు, అతనే
నా సింహాసనం మీద కూర్చుంటాడు”[l] అని
నువ్వే నీ సేవకురాలితో ప్రమాణం చేశావు కదా?
మరి అదోనీయా ఎందుకు రాజయ్యాడు?’ అని
అడుగు. **14** నువ్వు రాజుతో మాట్లాడుతుం
డగా నేను నీ వెనకవచ్చి, నువ్వు చెప్పేది నిజమని
రాజుతో అంటాను.”
**15** కాబట్టి బత్షెబ రాజు దగ్గరికి, అతని
లోపలి గదిలోకి వెళ్లింది. రాజు బాగా

**1:6** *లేదా “బాధపెట్టలేదు; గద్దించలేదు.”

**1వ అధ్యా.**
*a* 2స 5:4; 1ది 29:26, 27
*b* యెహో 19:17, 18
*c* 1రా 2:17, 22
*d* 2స 3:2, 4; 1ది 3:1, 2
*e* 2స 15:1
*f* 2స 20:25
*g* 1రా 2:22

**2వ వరుస**
*a* 2స 8:17
*b* 2స 20:23; 1ది 27:5
*c* 2స 7:2; 2స 12:1
*d* 1రా 4:7, 18
*e* 2స 23:8; 1ది 11:10
*f* 2స 15:12
*g* 2స 7:4, 5
*h* 2స 12:24
*i* 2స 11:3, 27
*j* 2స 3:2, 4
*k* న్యా 9:4-6; 1రా 1:21; 2రా 11:1
*l* 1ది 22:9; 1ది 28:5; 1ది 29:1

ముసలివాడయ్యాడు, షూనేమీయురాలైన అబీ
షగు[a] రాజుకు సేవచేస్తూ ఉంది. 16 బత్షెబ
రాజుకు సాష్టాంగ నమస్కారం చేసింది;
అప్పుడు రాజు, "నీకేం కావాలి?" అని అడి
గాడు. 17 ఆమె ఇలా అంది: "నా ప్రభూ,
'నా తర్వాత నీ కుమారుడైన సొలొమోను రాజ
వుతాడు, అతనే నా సింహాసనం మీద కూర్చుం
టాడు' అని నువ్వే నీ దేవుడైన యెహోవా పేరున
నీసేవకురాలితోప్రమాణంచేశావు.[b] 18 కానీ
ఇప్పుడేమో అదోనీయా రాజయ్యాడు, నా ప్రభు
వైన రాజుకు దాని గురించి ఏమీ తెలీదు.[c]
19 అదోనీయా పెద్ద సంఖ్యలో ఎద్దుల్ని, కొవ్విన
జంతువుల్ని, గొర్రెల్ని బలి అర్పించి రాకుమారు
లందర్నీ, యాజకుడైన అబ్యాతారును, సైన్యాధిప
తైన యోవాబును ఆహ్వానించాడు.[d] కానీ నీ
సేవకుడైన సొలొమోనును మాత్రం ఆహ్వానించ
లేదు.[e] 20 నా ప్రభువైన రాజా, నీ తర్వాత నా
ప్రభువైన రాజు సింహాసనం మీద ఎవరు
కూర్చుంటారో నువ్వు చెప్తావని ఇశ్రాయేలీయు
లందరి కళ్లు నీవైపే చూస్తున్నాయి. 21 లేక
పోతే నా ప్రభువైన రాజా, నువ్వు చనిపోగానే,*
నన్నూ నా కుమారుడైన సొలొమోనునూ ద్రోహు
లుగా ఎంచుతారు."

22 ఆమె రాజుతో ఇంకా మాట్లాడుతుం
డగా నాతాను ప్రవక్త లోపలికి వచ్చాడు.[f]
23 "ఇదిగో, నాతాను ప్రవక్త వచ్చాడు!"
అని రాజుకు తెలియజేశారు. అతను రాజు
ముందుకు వచ్చి సాష్టాంగ నమస్కారం చేశాడు.
24 నాతాను ఇలా అన్నాడు: "నా ప్రభువైన
రాజా, 'నా తర్వాత అదోనీయా రాజవుతాడు,
అతనే నా సింహాసనం మీద కూర్చుంటాడు'[g]
అని నువ్వు చెప్పావా? 25 ఎందుకంటే, అతను
ఈ రోజు పెద్ద సంఖ్యలో ఎద్దుల్ని, కొవ్విన
జంతువుల్ని, గొర్రెల్ని బలి అర్పించడానికి
వెళ్లాడు.[h] అతను రాకుమారులందర్నీ, సైన్యాధి
పతుల్ని, యాజకుడైన అబ్యాతారును ఆహ్వానిం
చాడు.[i] వాళ్లు అక్కడ అతనితో కలిసి తింటూ
తాగుతూ, 'అదోనీయా రాజు దీర్ఘకాలం జీవిం
చాలి!' అని అంటూ ఉన్నారు. 26 అయితే
అతను నీ సేవకుడినైన నన్ను గానీ, యాజకు
డైన సాదోకును గానీ, యెహోయాదా కుమారు
డైన బెనాయాను[a] గానీ, నీ సేవకుడైన సొలొమో
నును గానీ పిలవలేదు. 27 నా ప్రభువైన
రాజా, నువ్వే ఆ విధంగా ఆజ్ఞ ఇచ్చావా?
నా ప్రభువైన రాజా, నీ తర్వాత నీ సింహాసనం
మీద ఎవరు కూర్చుంటారో నువ్వు నీ సేవకుడినైన
నాకు చెప్పలేదు."

28 అప్పుడు దావీదు రాజు, "బత్షెబను పిల
వండి" అన్నాడు. ఆమె లోపలికి వచ్చి రాజు
ఎదుట నిలబడింది. 29 రాజు ఆమెతో ఇలా
ఒట్టేశాడు: "కష్టాలన్నిట్లో నుండి నన్ను రక్షిం
చిన*[b] యెహోవా జీవం తోడు, 30 'నా
తర్వాత నీ కుమారుడైన సొలొమోను రాజవు
తాడు, అతనే నా సింహాసనం మీద నా
స్థానంలో కూర్చుంటాడు' అని ఇశ్రాయేలు దేవు
డైన యెహోవా పేరున నేను నీతో ప్రమాణం
చేసినట్టే ఈ రోజు జరిగిస్తాను." 31 అప్పుడు
బత్షెబ రాజుకు సాష్టాంగ నమస్కారం చేసి, "నా
ప్రభువైన దావీదు రాజు సదాకాలం జీవిం
చాలి!" అంది.

32 వెంటనే దావీదు రాజు, "యాజకు
డైన సాదోకును, నాతాను ప్రవక్తను, యెహో
యాదా[c] కుమారుడైన బెనాయాను[d] పిలిపిం
చండి" అన్నాడు. దాంతో వాళ్లు రాజు ముందుకు
వచ్చారు. 33 రాజు వాళ్లకు ఇలా చెప్పాడు:
"మీ ప్రభువు సేవకుల్ని మీతోపాటు తీసుకొని,
నా కుమారుడైన సొలొమోనును నా కంచర
గాడిద మీద ఎక్కించి[e] గిహోనుకు[f] తీసు
కెళ్లండి. 34 యాజకుడైన సాదోకు, నాతాను
ప్రవక్త అక్కడ సొలొమోనును ఇశ్రాయేలు మీద
రాజుగా అభిషేకిస్తారు.[g] అప్పుడు మీరు బూర*
ఊదుతూ, 'సొలొమోను రాజు దీర్ఘకాలం జీవిం
చాలి!' అని కేకలు వేయండి.[h] 35 అతను తిరి
గొస్తున్నప్పుడు మీరు అతని వెంట రావాలి.
అతను వచ్చి నా సింహాసనం మీద కూర్చుని,
నా స్థానంలో రాజవుతాడు; నేను అతన్ని ఇశ్రా
యేలు మీద, యూదా మీద నాయకునిగా నియ
మిస్తాను." 36 వెంటనే యెహోయాదా కుమా
రుడైన బెనాయా రాజుతో ఇలా అన్నాడు:

**1వ అధ్యా.**
a 1రా 1:1, 3
b 1రా 1:13; 1ది 22:9, 10
c 1రా 1:5, 11
d 1రా 1:7
e 1రా 1:9, 10
f 1రా 1:14
g 1రా 1:5
h 2స 15:12
i 1రా 1:5, 7

**2వ వరుస**
a 1ది 27:5
b కీర్త 71:23; కీర్త 103:4
c 1రా 1:8
d 2స 20:23; 2స 23:20; 1ది 27:5
e 1రా 1:38; లూకా 19:33-35
f 2ది 32:30
g 1స 16:13
h 1స 10:1, 24; 2స 15:10; 2రా 11:12

**1:21** *అక్ష., "పూర్వీకులతో నిద్రించగానే."

**1:29** *లేదా "విడిపించిన." **1:34** *అక్ష., "కొమ్ము."

“ఆమేన్! నా ప్రభువైన రాజు దేవుడైన యెహోవా
ఆ విధంగానే చేయాలి. **37** యెహోవా నా
ప్రభువైన రాజుకు తోడుగా ఉన్నట్టే సొలొమో
నుకు కూడా తోడుగా ఉండాలి,[a] ఆయన సొలొ
మోను సింహాసనాన్ని నా ప్రభువైన దావీదు
రాజు సింహాసనం కన్నా గొప్పదిగా చేయాలి.”[b]

**38** అప్పుడు యాజకుడైన సాదోకు, నాతాను
ప్రవక్త, యెహోయాదా కుమారుడైన బెనాయా,[c]
కెరేతీయులు, పెలేతీయులు[d] వెళ్లి దావీదు
రాజు కంచర గాడిద మీద సొలొమోనును
ఎక్కించి[e] అతన్ని గీహోనుకు[f] తీసుకొచ్చారు.
**39** తర్వాత యాజకుడైన సాదోకు, డేరాలో[g]
నుండి నూనె ఉన్న కొమ్మును*[h] తీసుకొచ్చి
సొలొమోనును అభిషేకించాడు;[i] వాళ్లు బూర#
ఊదడం మొదలుపెట్టారు. అప్పుడు ప్రజలం
దరూ, “సొలొమోను రాజు దీర్ఘకాలం జీవిం
చాలి!” అని కేకలు వేయడం మొదలుపెట్టారు.
**40** ఆ తర్వాత ప్రజలందరూ పిల్లనగ్రోవులు*
ఊదుతూ, ఎంతో సంతోషిస్తూ అతని వెనక
వచ్చారు, ఆ శబ్దానికి భూమి కంపించింది.[j]

**41** అదోనీయా, అతను ఆహ్వానించిన వాళ్లం
దరూ విందు ముగించేటప్పుడు, వాళ్లకు ఆ
శబ్దం వినిపించింది.[k] బూర శబ్దం వినగానే
యోవాబు, “నగరం ఎందుకింత గోలగోలగా
ఉంది?” అన్నాడు. **42** అతను మాట్లాడుతుం
డగానే యాజకుడైన అబ్యాతారు కుమారుడు
యోనాతాను[l] వచ్చాడు. అప్పుడు అదోనీయా,
“రా, నువ్వు మంచివాడివి* కాబట్టి మంచివార్తే
తెచ్చుంటావు” అన్నాడు. **43** కానీ యోనా
తాను అదోనీయాతో ఇలా అన్నాడు: “లేదు! మన
ప్రభువైన దావీదు రాజు సొలొమోనును రాజును
చేశాడు. **44** రాజు సొలొమోనుతో పాటు
యాజకుడైన సాదోకును, నాతాను ప్రవక్తను,
యెహోయాదా కుమారుడైన బెనాయాను, కెరేతీ
యుల్ని, పెలేతీయుల్ని పంపించాడు; వాళ్లు
అతన్ని రాజు కంచర గాడిద మీద ఎక్కిం
చారు.[m] **45** యాజకుడైన సాదోకు, నాతాను
ప్రవక్త గీహోనులో సొలొమోనును రాజుగా
అభిషేకించారు. తర్వాత వాళ్లు అక్కడి నుండి
సంతోషిస్తూ వచ్చారు, అందుకే నగరం గోల
గోలగా ఉంది. మీకు వినిపించిన శబ్దం అదే.
**46** అంతేకాదు, సొలొమోను రాజసింహాసనం
మీద కూర్చున్నాడు. **47** అలాగే, రాజు సేవ
కులు మన ప్రభువైన దావీదు రాజుకు శుభాకాం
క్షలు తెలపడానికి వచ్చి, ‘నీ దేవుడు, సొలొమోను
పేరును నీ పేరు కన్నా ఎక్కువ ఘనమైనదిగా
చేయాలి, ఆయన సొలొమోను సింహాసనాన్ని నీ
సింహాసనం కన్నా గొప్పదిగా చేయాలి!’ అన్నారు.
అప్పుడు రాజు తన మంచం మీద దేవునికి వంగి
నమస్కారం చేశాడు. **48** రాజు ఇంకా ఇలా
అన్నాడు: ‘ఈ రోజు నా సింహాసనం మీద కూర్చో
వడానికి ఒకతన్ని ఇచ్చి, దాన్ని నా కళ్లారా చూడ
నిచ్చిన ఇశ్రాయేలు దేవుడైన యెహోవాకు స్తుతి
కలగాలి!’ ”

**49** ఆ మాటలు వినగానే అదోనీయా ఆహ్వా
నించిన వాళ్లందరూ చాలా భయపడి, ప్రతీ ఒక్కరు
లేచి తమ దారిన వెళ్లిపోయారు. **50** అదో
నీయా కూడా సొలొమోనుకు భయపడి,
లేచి వెళ్లి బలిపీఠం కొమ్ముల్ని పట్టుకున్నాడు.[a]
**51** అప్పుడు, “అదోనీయా సొలొమోను రాజుకు
భయపడుతున్నాడు; అతను బలిపీఠం కొమ్ముల్ని
పట్టుకుని, ‘సొలొమోను రాజు తన సేవకుడి
నైన నన్ను కత్తితో చంపడని ముందు నాకు ఒట్టే
యాలి’ అంటున్నాడు” అని సొలొమోనుకు వార్త
అందింది. **52** అందుకు సొలొమోను, “అతను
గనుక నమ్మకస్థుడైతే, అతని తలవెంట్రుకల్లో
ఒక్కటి కూడా నేలమీద పడదు; కానీ అతనిలో
ఏదైనా చెడు కనిపిస్తే[b] అతను చనిపోవాల్సిందే”
అన్నాడు. **53** కాబట్టి, అదోనీయాను బలి
పీఠం దగ్గర నుండి తీసుకురమ్మని సొలొమోను
రాజు మనుషుల్ని పంపించాడు. అతను వచ్చి
సొలొమోను రాజుకు వంగి నమస్కారం చేశాడు.
తర్వాత సొలొమోను అతనితో, “నీ ఇంటికి వెళ్లు”
అన్నాడు.

**2** దావీదు చనిపోయే సమయం దగ్గరపడి
నప్పుడు, అతను తన కుమారుడు
సొలొమోనుకు ఈ నిర్దేశాలు ఇచ్చాడు:
**2** “నేను చనిపోబోతున్నాను,* కాబట్టి నువ్వు
నిబ్బరంగా,[c] ధైర్యంగా ఉండు.[d] **3** మోషే

**1వ అధ్యా.**
a 1ది 28:20
b 1రా 3:12; 1రా 10:23; కీర్త 72:8
c 1ది 27:5
d 2స 15:18; 1ది 18:17
e 1రా 1:33; మత్త 21:7
f 2ది 32:30
g 2స 6:17
h నిర్గ 30:23-25; 1స 16:13
i 1ది 29:22
j 1స 4:5
k 1రా 1:9, 25
l 2స 15:36; 2స 17:17
m 1రా 1:33, 34

**2వ వరుస**
a నిర్గ 21:14; నిర్గ 38:1, 2; 1రా 2:28
b 1రా 2:23

**2వ అధ్యా.**
c ద్వితీ 31:6; యెహో 1:6; 1ది 28:20
d 1రా 3:7

**1:39** *పదకోశం చూడండి. #అక్ష., “కొమ్ము.” **1:40** *అంటే, ఫ్లూటు. **1:42** *లేదా “యోగ్యుడివి.”

**2:2** *అక్ష., “నేను సర్వలోక మార్గంలో వెళ్తున్నాను.”

ధర్మశాస్త్రంలో రాయబడినట్టు, నువ్వు నీ దేవు
డైన యెహోవా మార్గాల్లో నడుస్తూ, ఆయన శాస
నాల్ని, ఆజ్ఞల్ని, తీర్పుల్ని, జ్ఞాపికల్ని పాటిస్తూ
ఆయనకు లోబడాలి;[a] అప్పుడే నువ్వు ఏ పని
చేసినా, ఎక్కడికి వెళ్లినా విజయం సాధిస్తావు.*
4 ‘నీ కుమారులు తమ నిండు హృదయంతో,
నిండు ప్రాణంతో* నా ముందు నమ్మకంగా నడుచు
కుంటూ,[b] తమ ప్రవర్తన విషయంలో జాగ్రత్తగా
ఉంటే, ఇశ్రాయేలు సింహాసనం మీద కూర్చునే
ఒక వ్యక్తి నీ రాజవంశంలో ఎప్పుడూ ఉంటాడు’[c]
అని యెహోవా నా విషయంలో చేసిన తన
వాగ్దానాన్ని నిలబెట్టుకుంటాడు.

5 “సెరూయా కుమారుడైన యోవాబు నాకు,
ఇశ్రాయేలు ఇద్దరు సైన్యాధిపతులకు అంటే నేరు
కుమారుడైన అబ్నేరుకు,[d] యెతెరు కుమారు
డైన అమాశాకు[e] ఏమి చేశాడో నీకు బాగా
తెలుసు. అతను యుద్ధం లేని సమయంలో
వాళ్లను చంపి, రక్తం చిందించాడు;[f] అతను
తన నడుముకు ఉన్న దట్టీమీద, తన కాళ్లకున్న
చెప్పులమీద రక్తం మరకలు అంటించుకున్నాడు.
6 నువ్వు నీ తెలివిని ఉపయోగించు, అతని నెర
సిన వెంట్రుకల్ని ప్రశాంతంగా సమాధిలోకి* వెళ్ల
నివ్వొద్దు.[g]

7 “అయితే నువ్వు గిలాదుకు చెందిన
బర్జిల్లయి[h] కుమారుల మీద విశ్వసనీయ ప్రేమ
చూపించాలి, నీ బల్ల దగ్గర భోజనం చేసేవాళ్లలో
వాళ్లూ ఉండాలి. ఎందుకంటే నేను నీ సహోద
రుడైన అబ్షాలోము నుండి పారిపోయినప్పుడు[i]
వాళ్లు నాకు మద్దతిచ్చారు.[j]

8 “బహూరీముకు చెందిన గెరా అనే బెన్యామీ
నీయుడి కుమారుడైన షిమీ కూడా నీకు దగ్గర్లో
నివసిస్తున్నాడు. నేను మహనయీముకు వెళ్తున్న
రోజున[k] అతను నన్ను తీవ్రంగా శపించాడు;[l]
అయితే అతను యొర్దాను దగ్గర నన్ను కల
వడానికి వచ్చినప్పుడు, ‘నేను నిన్ను కత్తితో
చంపను’ అని యెహోవా పేరున అతనికి
ప్రమాణం చేశాను.[m] 9 ఇప్పుడు అతన్ని శిక్షిం
చకుండా వదలొద్దు;[a] నువ్వు తెలివిగలవాడివి,
అతనికి ఏం చేయాలో నీకు తెలుసు. నువ్వు
అతని నెరసిన వెంట్రుకల్ని రక్తంతో సమాధిలోకి*
పంపించాలి.”[b]

10 తర్వాత దావీదు చనిపోయాడు,* అతన్ని
దావీదు నగరంలో పాతిపెట్టారు.[c] 11 దావీదు
ఇశ్రాయేలు మీద పరిపాలించిన కాలం 40
సంవత్సరాలు. అతను హెబ్రోనులో[d] 7 సంవత్స
రాలు, యెరూషలేములో 33 సంవత్సరాలు పరి
పాలించాడు.[e]

12 తర్వాత సొలొమోను తన తండ్రైన దావీదు
సింహాసనం మీద కూర్చున్నాడు, అతని రాజరికం
అంతకంతకూ స్థిరపర్చబడింది.[f]

13 కొంతకాలానికి, హగ్గీతు కుమారుడైన
అదోనీయా, సొలొమోను తల్లియైన బత్షెబ
దగ్గరికి వచ్చాడు. అప్పుడు ఆమె, “నువ్వు
మంచి ఉద్దేశంతోనే వస్తున్నావా?” అని అడి
గింది; అతను, “అవును” అన్నాడు. 14 తర్వాత
అతను, “నేను నీకో మాట చెప్పాలి” అన్నాడు.
ఆమె, “చెప్పు” అంది. 15 అతను ఇలా
చెప్పాడు: “రాజరికం నాకు రావాల్సిందని నీకు
బాగా తెలుసు, అంతేకాదు నేను రాజు అవు
తానని ఇశ్రాయేలీయులందరూ అనుకున్నారు;[g]
కానీ రాజరికం నాకు కాకుండా, నా సహోద
రునికి దక్కింది. ఎందుకంటే యెహోవాయే అత
నికి రాజరికాన్ని ఇచ్చాడు.[h] 16 కానీ
ఇప్పుడు నేను నిన్ను ఒకేఒక్క కోరిక కోరు
తున్నాను, దాన్ని కాదనొద్దు.” అందుకు ఆమె,
“అడుగు” అంది. 17 అతను, “షూనేమీయు
రాలైన అబీషగును[i] నాకు భార్యగా ఇవ్వమని
దయచేసి సొలొమోను రాజును అడుగు, అతను
నీ మాట కాదనడు” అన్నాడు. 18 దానికి
బత్షెబ, “మంచిది! నీ గురించి రాజుతో మాట్లాడ
తాను” అంది.

19 కాబట్టి బత్షెబ, అదోనీయా గురించి
మాట్లాడడానికి సొలొమోను రాజు దగ్గరికి
వెళ్లింది. రాజు వెంటనే, ఆమెను కలుసుకోవ
డానికి లేచి వంగి నమస్కారం చేశాడు. అతను
సింహాసనం మీద కూర్చొని, తన తల్లి తన
కుడివైపున కూర్చునేలా ఆమె కోసం ఒక

2:3 *లేదా “తెలివిగా నడుచుకుంటావు.” 2:4 *పదకోశం చూడండి. 2:6, 9 *లేదా “షియోల్‌లోకి,” అంటే మానవజాతి సాధారణ సమాధిలోకి. పదకోశం చూడండి.

2:10 *అక్ష., “తన పూర్వీకులతో నిద్రించాడు.”

**2వ అధ్యా.**
a ద్వితీ 17:18-20; ప్రస 12:13
b ద్వితీ 6:5; 2రా 20:3; 2రా 23:3; 2ది 17:3; మత్త 22:37
c 2స 7:12, 16; 1రా 8:25; 1ది 17:11; కీర్త 132:11, 12
d 2స 3:27, 30
e 2స 17:25; 2స 20:10; 1ది 2:17
f సం 35:33; 2స 3:28
g 2స 3:29; 1రా 2:31-34
h 2స 19:31
i 2స 15:14
j 2స 17:27-29
k 2స 17:24
l 2స 16:5-7
m 2స 19:23

**2వ వరుస**
a నిర్గ 22:28
b 1రా 2:44, 46
c 2స 5:7; 1ది 11:7; 1ది 29:26, 27; అపొ 2:29
d 1ది 12:23
e 2స 5:4, 5
f 2స 7:8, 12; 1ది 29:23; 2ది 1:1; కీర్త 89:36, 37; కీర్త 132:12
g 1రా 1:5, 25
h 1ది 22:9
i 1రా 1:1, 3

సింహాసనం వేయించాడు. **20** అప్పుడు బత్షెబ,
“నేను నిన్ను ఒక చిన్న కోరిక కోరతాను, కాద
నకు” అంది. అందుకు రాజు, “అమ్మా అడుగు, నీ
మాట కాదనను” అన్నాడు. **21** ఆమె, “షూనే
మీయురాలైన అబీషగును నీ సహోదరుడు అదో
నీయాకు భార్యగా ఇవ్వు” అని అడిగింది.
**22** అప్పుడు సొలొమోను తన తల్లితో, “నువ్వు
అదోనీయా కోసం షూనేమీయురాలైన అబీష
గును ఎందుకు అడుగుతున్నావు? అతను నా
అన్న[a] కాబట్టి నువ్వు అతని కోసం రాజరికం
కూడా అడగవచ్చు కదా?[b] పైగా యాజకుడైన
అబ్యాతారు, సెరూయా కుమారుడైన యోవాబు[c]
కూడా అతనికి మద్దతిస్తున్నారు”[d] అన్నాడు.

**23** తర్వాత సొలొమోను రాజు యెహోవా
పేరున ఇలా ప్రమాణం చేశాడు: “అదోనీయా
ఇలా అడిగినందుకు అతను తన ప్రాణాలు
కోల్పోకపోతే దేవుడు నన్ను తీవ్రంగా శిక్షించాలి.
**24** తాను వాగ్దానం చేసినట్టుగా, నా తండ్రైన
దావీదు సింహాసనం మీద నన్ను కూర్చోబెట్టి,
నా పరిపాలనను స్థిరపర్చి,[e] నా కోసం ఒక
రాజవంశాన్ని కట్టిన[f] యెహోవా జీవం తోడు,
అదోనీయా ఈ రోజు చంపబడతాడు.”[g]
**25** వెంటనే రాజైన సొలొమోను యెహోయాదా
కుమారుడైన బెనాయాను[h] పంపించాడు; అతను
వెళ్లి అదోనీయా మీద దాడిచేశాడు, దాంతో
అతను చనిపోయాడు.

**26** తర్వాత, రాజు యాజకుడైన అబ్యాతా
రుతో,[i] “నువ్వు అనాతోతులోని[j] నీ పొలాల దగ్గ
రికి వెళ్లిపో! నువ్వు చావాల్సిన వాడివి. కానీ
నువ్వు నా తండ్రి దావీదు ఎదుట సర్వోన్నత
ప్రభువైన యెహోవా మందసాన్ని* మోశావు,[k]
నా తండ్రి కష్టాలన్నిట్లో పాలుపంచుకున్నావు[l]
కాబట్టి ఈ రోజు నేను నిన్ను చంపను” అన్నాడు.
**27** షిలోహులో[m] ఏలీ ఇంటికి వ్యతిరేకంగా
వచ్చిన యెహోవా మాటను[n] నెరవేర్చడం కోసం,
సొలొమోను అబ్యాతారును యెహోవా యాజకు
నిగా ఉండకుండా వెళ్లగొట్టాడు.

**28** జరిగినదంతా యోవాబుకు తెలిసిన
ప్పుడు అతను యెహోవా గుడారానికి[o] పారి
పోయి, బలిపీఠం కొమ్ముల్ని పట్టుకున్నాడు.
యోవాబు అబ్షాలోముకు మద్దతివ్వలేదు[a] కానీ
అదోనీయాకు మద్దతిచ్చాడు.[b] **29** “యోవాబు
యెహోవా గుడారానికి పారిపోయాడు, అతను
అక్కడ బలిపీఠం పక్కన ఉన్నాడు” అని రాజైన
సొలొమోనుకు తెలిసింది. కాబట్టి అతను యెహో
యాదా కుమారుడైన బెనాయాను పంపించి,
“వెళ్లి అతన్ని చంపు” అని చెప్పాడు. **30** దాంతో
బెనాయా యెహోవా గుడారం దగ్గరికి వెళ్లి యోవా
బుతో, “రాజు ఆజ్ఞాపిస్తున్నాడు, బయటికి రా”
అన్నాడు. కానీ అతను, “లేదు, నేనిక్కడే చనిపో
తాను” అన్నాడు. అప్పుడు బెనాయా రాజు దగ్గ
రికి తిరిగెళ్లి, యోవాబు మాటల్ని అతనికి
చెప్పాడు. **31** అప్పుడు రాజు అతనితో ఇలా
చెప్పాడు: “అతను చెప్పినట్టే చేయి; అతన్ని
చంపి పాతిపెట్టు; అతను సరైన కారణం లేకుండా
చిందించిన రక్తాన్ని[c] నా మీద నుండి, నా తండ్రి
ఇంటి మీద నుండి తీసేయి. **32** యెహోవా
అతని చావుకు* అతన్నే బాధ్యునిగా ఎంచు
తాడు; ఎందుకంటే అతను తనకన్నా నీతిమంతు
లైన, ఉత్తములైన ఇద్దర్ని, అంటే ఇశ్రాయేలు
సైన్యాధిపతీ నేరు కుమారుడూ[d] అయిన అబ్నే
రును,[e] యూదా సైన్యాధిపతీ యెతెరు కుమా
రుడూ[f] అయిన అమాశాను[g] నా తండ్రి దావీదుకు
తెలియకుండా కత్తితో చంపాడు. **33** వాళ్ల రక్తం
విషయంలో యోవాబు, అతని వంశస్థులు
ఎల్లప్పుడూ బాధ్యులుగా ఉండాలి;*[h] కానీ
యెహోవా ఇచ్చే శాంతి నిరంతరం దావీదుతో,
అతని వంశస్థులతో, అతని రాజవంశంతో,
అతని సింహాసనంతో ఉండాలి.” **34** అప్పుడు
యెహోయాదా కుమారుడైన బెనాయా వెళ్లి,
యోవాబు మీద దాడిచేసి అతన్ని చంపాడు,
అతన్ని ఎడారిలోని* అతని ఇంట్లో పాతిపెట్టారు.
**35** తర్వాత రాజు, యోవాబు స్థానంలో యెహో
యాదా కుమారుడైన బెనాయాను[i] సైన్యాధిప
తిగా, అబ్యాతారు స్థానంలో సాదోకును[j] యాజకు
నిగా నియమించాడు.

**36** తర్వాత రాజు షిమీని[k] పిలిపించి ఇలా
చెప్పాడు: “యెరూషలేములో ఒక ఇల్లు కట్టుకొని

---

2:26 *లేదా “పెద్దపెట్టెను.”

2:32 *అక్ష., “రక్తానికి.” 2:33 *అక్ష., “వాళ్ల రక్తం యోవాబు, అతని వంశస్థుల తలల మీదికి ఎప్పటికీ తిరిగిరావాలి.” 2:34 *పదకోశం చూడండి.

---

**2వ అధ్యా.**

a 1ది 3:1, 2, 5
b 2స 16:21
c 2స 8:16
d 1రా 1:7
e 1ది 22:9, 10
f 2స 7:11; 1ది 17:10
g 1రా 1:51, 52
h 2స 8:18; 1రా 1:8; 1ది 27:5
i 1స 22:20; 1రా 1:7
j యెహో 21:8, 18; యిర్మీ 1:1
k 1స 23:6; 2స 15:24; 1ది 15:11, 12
l 1స 22:22, 23
m యెహో 18:1
n 1స 2:31; 1స 3:12
o 1ది 21:29

**2వ వరుస**

a 2స 18:14
b 1రా 1:7
c ఆది 9:6; నిర్గ 21:14; సం 35:33; ద్వితీ 19:13; 1రా 2:5
d 2స 2:8
e 2స 3:26, 27
f 2స 17:25
g 2స 20:10
h 2స 3:29
i 1ది 11:24; 1ది 27:5
j 1స 2:35; 1ది 6:50, 53; 1ది 12:28; 1ది 16:37, 39; 1ది 24:3
k 1రా 2:8

అక్కడే నివసించు; అక్కడి నుండి వేరే ఏ ప్రాంతా
నికీ వెళ్లొద్దు. 37 నువ్వు ఏ రోజైతే బయ
టికి వెళ్లి కిద్రోను లోయ[a] దాటుతావో, ఆ రోజే
ఖచ్చితంగా చనిపోతావు. నీ చావుకు* నువ్వే
బాధ్యుడివి అవుతావు." 38 అందుకు షిమీ
రాజుతో, "నా ప్రభువైన రాజా, నువ్వు చెప్పింది
బాగానే ఉంది, నువ్వు చెప్పినట్టే నీ సేవకుడు
చేస్తాడు" అన్నాడు. కాబట్టి షిమీ చాలారోజుల
పాటు యెరూషలేములోనే ఉన్నాడు.

39 కానీ మూడు సంవత్సరాల చివర్లో,
షిమీకి చెందిన ఇద్దరు దాసులు పారిపోయి,
గాతు రాజైన మయకా కుమారుడు ఆకీషు[b] దగ్గ
రికి వెళ్లారు. "ఇదిగో! నీ దాసులు గాతులో
ఉన్నారు" అని ఎవరో షిమీకి చెప్పినప్పుడు,
40 షిమీ వెంటనే తన గాడిద మీద జీను*
వేసుకుని, తన దాసుల్ని వెదకడానికి గాతు
లోని ఆకీషు దగ్గరికి వెళ్లాడు. షిమీ తన దాసు
లతో పాటు గాతు నుండి తిరిగొచ్చినప్పుడు,
41 సొలొమోనుకు, "షిమీ యెరూషలేము
నుండి గాతుకు వెళ్లి, తిరిగొచ్చాడు" అని వార్త
అందింది. 42 అప్పుడు రాజు షిమీని పిలిపించి
ఇలా అన్నాడు: "'ఏ రోజైతే నువ్వు ఇక్కడి
నుండి వేరే ప్రాంతానికి వెళ్తావో, ఆ రోజే ఖచ్చి
తంగా చనిపోతావు' అని నేను నిన్ను హెచ్చ
రించి, యెహోవా పేరున నీతో ఒట్టు వేయించాను
కదా? నువ్వు అప్పుడు, 'నువ్వు చెప్పింది బాగానే
ఉంది, నేను అలాగే చేస్తాను' అని అన్నావు కదా?[c]
43 మరైతే, నువ్వు యెహోవా ముందు వేసిన
ఒట్టును, నేను నీకు ఇచ్చిన ఆజ్ఞను
ఎందుకు మీరావు?" 44 రాజు షిమీతో ఇంకా
ఇలా అన్నాడు: "నువ్వు నా తండ్రైన దావీదుకు
చేసిన హాని అంతటి గురించి నీకు బాగా తెలుసు,[d]
యెహోవా ఆ హానిని నీ తల మీదికే తిరిగి
రప్పిస్తాడు.[e] 45 కానీ యెహోవా సొలొమోను
రాజును ఆశీర్వదించి,[f] దావీదు సింహాసనాన్ని
నిరంతరం స్థిరపరుస్తాడు." 46 అప్పుడు రాజు
యెహోయాదా కుమారుడైన బెనాయాకు ఆజ్ఞ
ఇవ్వడంతో అతను వెళ్లి షిమీ మీద దాడిచేసి
అతన్ని చంపాడు.[g]

ఆ విధంగా సొలొమోను పరిపాలనలో రాజ్యం
స్థిరపడింది.[a]

# 3

సొలొమోను ఐగుప్తు* రాజైన ఫరోతో పెళ్లి
సంబంధం కుదుర్చుకున్నాడు. అతను ఫరో
కూతుర్ని పెళ్లి చేసుకుని[b] ఆమెను దావీదు నగ
రానికి[c] తీసుకొచ్చాడు. అతను తన రాజభవ
నాన్ని,[d] యెహోవా మందిరాన్ని,[e] యెరూషలేము
చుట్టూ ప్రాకారాన్ని[f] కట్టించడం పూర్తి చేసేంతవ
రకు ఆమెను అక్కడే ఉంచాడు. 2 కానీ ప్రజలు
ఇంకా ఉన్నత స్థలాల మీద బలులు అర్పిస్తూనే
ఉన్నారు,[g] ఎందుకంటే యెహోవా పేరు కోసం
అప్పటికి ఇంకా ఒక మందిరం కట్టబడలేదు.[h]
3 సొలొమోను తన తండ్రైన దావీదు శాసనాల
ప్రకారం నడుచుకుంటూ యెహోవాను ప్రేమిస్తూ
ఉన్నాడు; అయితే అతను కూడా ఉన్నత స్థలాల
మీద బలులు, దహనబలులు అర్పిస్తూ ఉన్నాడు.[i]

4 రాజు బలులు అర్పించడానికి గిబియో
నుకు వెళ్లాడు, ఎందుకంటే అది చాలా ప్రాముఖ్య
మైన* ఉన్నత స్థలం.[j] సొలొమోను ఆ బలి
పీఠం మీద 1,000 దహనబలులు అర్పించాడు.[k]
5 గిబియోనులో యెహోవా సొలొమోనుకు
రాత్రిపూట కలలో కనిపించి, "నేను నీకు ఏమి
ఇవ్వాలో కోరుకో" అని అడిగాడు.[l] 6 అప్పుడు
సొలొమోను ఇలా అన్నాడు: "నీ సేవకుడూ నా
తండ్రీ అయిన దావీదు నీ ముందు నమ్మకంగా,
నీతిగా, నిజాయితీగల హృదయంతో నడుచు
కున్నాడు కాబట్టి నువ్వు అతని మీద ఎంతో
విశ్వసనీయ ప్రేమ చూపించావు. అతని సింహా
సనం మీద కూర్చోవడానికి అతనికి ఒక కుమా
రుణ్ణి ఇచ్చి[m] నేటివరకు నువ్వు అతని మీద
ఈ గొప్ప విశ్వసనీయ ప్రేమను చూపిస్తూ
వచ్చావు. 7 నా దేవా యెహోవా, నేను చిన్న
వాణ్ణి, అనుభవం లేనివాణ్ణి,[n] అయినా నీ సేవ
కుడినైన నన్ను నా తండ్రి దావీదు స్థానంలో
రాజును చేశావు. 8 నీ సేవకుడు నువ్వు ఎంచు
కున్న ప్రజల్ని[o] పరిపాలిస్తున్నాడు, వాళ్లు లెక్క
పెట్టలేనంత విస్తారమైన ప్రజలు. 9 కాబట్టి
నీ ప్రజలకు న్యాయం తీర్చేలా, మంచిచెడుల
మధ్య తేడాను గుర్తించేలా[p] నీ సేవకు
నికి లోబడే హృదయం దయచేయి;[q] ఇంత

**2వ అధ్యా.**
a 2స 15:23 2రా 23:6 యోహా 18:1
b 1స 21:10 1స 27:2
c 1రా 2:38
d 2స 16:5, 13
e కీర్త 7:16 సామె 5:22
f కీర్త 21:6 కీర్త 72:17
g 1రా 2:8, 9

**2వ వరుస**
a 2ది 1:1 సామె 16:12

**3వ అధ్యా.**
b ద్వితీ 7:3, 4 1రా 7:8 1రా 9:24 1రా 11:1 నెహె 13:25-27
c 2స 5:7 1ది 11:7
d 1రా 7:1
e 1రా 8:17-19
f 1రా 9:15
g 2ది 33:17
h ద్వితీ 12:5, 6 1రా 5:3 1ది 28:6
i 1స 7:9 1స 10:8 1ది 21:26
j 1ది 16:39, 40 1ది 21:29
k 2ది 1:3-6
l 2ది 1:7-10
m 1రా 2:1, 4
n 1ది 29:1 యిర్మీ 1:6
o నిర్గ 19:5, 6
p హెబ్రీ 5:14
q కీర్త 72:1 కీర్త 119:34

2:37 *అక్ష., "రక్తానికి." 2:40 *ఇది జంతువు మీద కూర్చోవడానికి దాని వీపు మీద వేసేది.

3:1 *లేదా "ఈజిప్టు." 3:4 *అక్ష., "గొప్ప."

విస్తారంగా ఉన్న* నీ ప్రజలకు ఎవరు న్యాయం
తీర్చగలరు?”
**10** సొలొమోను అలా కోరుకోవడం
యెహోవాకు నచ్చింది.[a] **11** దేవుడు అత
నితో ఇలా అన్నాడు: “నువ్వు నీ కోసం దీర్ఘాయు
ష్షును గానీ, సిరిసంపదల్ని గానీ, నీ శత్రువుల
ప్రాణాల్ని గానీ అడగకుండా, న్యాయపరమైన
విషయాల్లో సరైన నిర్ణయాలు తీసుకోవడానికి*
కావాల్సిన అవగాహన కోసం అడిగావు కాబట్టి,[b]
**12** నువ్వు అడిగింది నేను ఇస్తాను.[c] నేను నీకు
తెలివి, అవగాహన గల హృదయాన్ని ఇస్తాను;[d]
నీకు ముందు నీ లాంటివాళ్లు ఎవ్వరూ లేనట్టే,
నీ తర్వాత కూడా నీ లాంటివాళ్లు ఎవ్వరూ
ఉండరు.[e] **13** అంతేకాదు, నువ్వు అడగని
వాటిని కూడా నీకు ఇస్తాను,[f] నీకు సిరిసంప
దలు, ఘనత రెండూ ఇస్తాను;[g] కాబట్టి నీ జీవి
తకాలంలో నీ లాంటి రాజు ఇంకెవ్వరూ ఉండరు.[h]
**14** నీ తండ్రి దావీదులా నువ్వు నా నియమాల్ని,
ఆజ్ఞల్ని పాటిస్తూ నా మార్గాల్లో నడిస్తే[i] నీకు
దీర్ఘాయుష్షును కూడా ఇస్తాను.”[j]

**15** సొలొమోను నిద్ర లేచినప్పుడు, అది కల
అని అతనికి అర్థమైంది. అప్పుడు అతను యెరూ
షలేముకు వెళ్లి యెహోవా ఒప్పంద* మందసం
ఎదుట నిలబడి దహనబలుల్ని, సమాధాన
బలుల్ని[k] అర్పించి, తన సేవకులందరికీ విందు
ఏర్పాటు చేశాడు.

**16** ఒకరోజు ఇద్దరు వేశ్యలు రాజు దగ్గరికి
వచ్చి, అతని ముందు నిలబడ్డారు. **17** మొదటి
స్త్రీ ఇలా చెప్పింది: “నా ప్రభూ, నేనూ ఈ స్త్రీ ఒకే
ఇంట్లో ఉంటున్నాం. ఆమె ఇంట్లో ఉన్నప్పుడు నేను
ఒక బిడ్డను కన్నాను. **18** నేను బిడ్డను కన్న
మూడో రోజున ఈమె కూడా బిడ్డను కన్నది.
మాతోపాటు ఇంట్లో ఇంకెవరూ లేరు, మేమిద్ద
రమే ఉన్నాం. **19** రాత్రిపూట ఈమె తన బిడ్డ
మీద పడుకోవడంతో ఆ బిడ్డ చనిపోయాడు.
**20** నీ దాసురాలినైన నేను నిద్రపోతుండగా,
ఆమె మధ్యరాత్రి లేచి నా పక్కలో ఉన్న నా కుమా
రుణ్ణి తీసుకొని తన కౌగిట్లో పెట్టుకుంది, చని
పోయిన తన కుమారుణ్ణి నా కౌగిట్లో ఉంచింది.
**21** నేను నా బిడ్డకు పాలు ఇవ్వడానికి ఉదయం
లేచి చూసేసరికి, బిడ్డ చనిపోయి ఉన్నాడు.
అప్పుడు నేను ఆ బిడ్డను జాగ్రత్తగా పరిశీలించి
చూస్తే, వాడు నా బిడ్డ కాదని నాకు అర్థమైంది.”
**22** అయితే రెండో స్త్రీ, “కాదు, బ్రతికున్నవాడే నా
బిడ్డ, చనిపోయినవాడు నీ బిడ్డ!” అంది. మొదటి
స్త్రీ, “లేదు, చనిపోయినవాడే నీ బిడ్డ, బ్రతికున్న
వాడు నా బిడ్డ” అని అంటూ ఉంది. అలా వాళ్లు
రాజు ముందు వాదించుకున్నారు.

**23** చివరికి రాజు ఇలా అన్నాడు: “ఈమె,
‘బ్రతికున్నవాడు నా బిడ్డ, చనిపోయినవాడు నీ
బిడ్డ!’ అంటోంది; కానీ ఆమె, ‘లేదు, చనిపో
యినవాడు నీ బిడ్డ, బ్రతికున్నవాడు నా బిడ్డ!’
అంటోంది.” **24** ఆ తర్వాత రాజు, “ఒక
కత్తిని తీసుకురండి” అన్నాడు. వాళ్లు రాజు దగ్గరికి
ఒక కత్తి తీసుకొచ్చారు. **25** అప్పుడు రాజు,
“బ్రతికున్న బిడ్డను రెండు ముక్కలుగా నరికి,
ఈమెకో సగం ఆమెకో సగం ఇవ్వండి” అని
చెప్పాడు. **26** ఆ మాట వినగానే, బ్రతికున్న
బిడ్డ తల్లికి తన బిడ్డ మీద మమకారం పొంగు
కొచ్చి, రాజును ఇలా బ్రతిమాలింది: “నా ప్రభూ!
దయచేసి బ్రతికున్న బిడ్డను ఆమెకే ఇచ్చేయండి!
ఎట్టి పరిస్థితుల్లోనూ బిడ్డను చంపొద్దు!” అయితే
రెండో స్త్రీ, “బిడ్డ నాకుగానీ నీకుగానీ దక్క
కూడదు! మీరు ఆ బిడ్డను రెండు ముక్కలు
చేయండి!” అని అంటూ ఉంది. **27** అప్పుడు
రాజు ఇలా చెప్పాడు: “బ్రతికున్న బిడ్డను మొదటి
స్త్రీకి ఇవ్వండి! ఎట్టి పరిస్థితుల్లోనూ వాణ్ణి చంప
కండి, ఆమే ఆ బిడ్డ తల్లి.”

**28** రాజు చెప్పిన ఆ తీర్పు గురించి ఇశ్రా
యేలీయులందరూ విన్నారు; న్యాయం తీర్చడా
నికి దేవుడు అతనికి తెలివి ఇవ్వడం[a] చూసి
వాళ్లు రాజుకు భయపడ్డారు.[b]

**4** రాజైన సొలొమోను ఇశ్రాయేలు అంతటి
మీద పరిపాలన చేశాడు.[c] **2** అతని
ముఖ్య అధికారులు* వీళ్లు: సాదోకు[d] కుమారు
డైన అజర్యా యాజకుడు; **3** షీషా కుమా
రులైన ఎలీహోరెపు, అహీయా కార్యదర్శులు;[e]
అహీలూదు కుమారుడైన యెహోషాపాతు

3:9 *లేదా “మొండివాళ్లైన” అయ్యుంటుంది. అక్ష., “భారమైన.” 3:11 *అక్ష., “వ్యాజ్యాలు వినడానికి.” 3:15 *లేదా “నిబంధన.”

4:2 *లేదా “అధిపతులు.”

**3వ అధ్యా.**
a సామె 15:8
b 1ది 22:12; 1ది 29:19; 2ది 1:11, 12; సామె 16:16
c ప్రస 1:16; 1యో 5:14
d 1రా 4:29; సామె 2:3-5; యాకో 1:5
e మత్త 12:42
f కీర్త 84:11; మత్త 6:33; ఎఫె 3:20
g 1రా 4:21; ప్రస 7:11
h 1రా 10:23
i 1రా 15:5
j కీర్త 21:4; కీర్త 91:14, 16; సామె 3:13, 16
k లేవీ 7:11

**2వ వరుస**
a 1రా 3:9, 10
b 1ది 29:23-25; కీర్త 72:5

**4వ అధ్యా.**
c 2ది 9:30; ప్రస 1:12
d 1ది 6:8; 1ది 27:16, 17
e 2స 8:17

వివరాలు నమోదు చేసే వ్యక్తి; **4** యెహో
యాదా కుమారుడైన బెనాయా[a] సైన్యాధి
పతి; సాదోకు, అబ్యాతారు[b] యాజకులు;
**5** నాతాను[c] కుమారుడైన అజర్యా ఉప పాల
కుల మీద అధికారి; నాతాను కుమారుడైన
జాబూదు యాజకుడు, అలాగే రాజుకు స్నేహి
తుడు;[d] **6** అహీషారు రాజభవనాన్ని పర్యవే
క్షించేవాడు; అబ్దా కుమారుడైన అదోనీరాము[e]
వెట్టిచాకిరి చేసేవాళ్ల[f] మీద అధికారి.

**7** సొలొమోను ఇశ్రాయేలు అంతటిలో 12
మంది ఉప పాలకుల్ని నియమించాడు; వాళ్లు
రాజుకు, అతని ఇంటివాళ్లకు ఆహారం సమకూర్చే
వాళ్లు. సంవత్సరంలోని ఒక్కో నెలలో ఒక్కొక్కరు
ఆహారం సమకూర్చాలి.[g] **8** ఆ ఉప పాలకులు
వీళ్లు: ఎఫ్రాయిము పర్వత ప్రాంతంలో హూరు
కుమారుడు; **9** మాకస్సులో, షయల్బీములో,
బేత్షెమెషులో, ఏలోన్బేధానానులో దెకెరు కుమా
రుడు; **10** అరుబ్బోతులో హెసెదు కుమా
రుడు (ఇతనికి శోకో మీద, హెపెరు ప్రాంత
మంతటి మీద అధికారం ఉంది); **11** దోరు
కొండలన్నిట్లో అబీనాదాబు కుమారుడు (అతని
భార్య సొలొమోను కూతురైన టాపాతు);
**12** తానాకులో, మెగిద్దోలో,[h] మొత్తం బేత్షె
యానులో,[i] బేత్షెయాను నుండి ఆబేల్-మెహోలా
వరకు, యొక్మెయాము[j] ప్రాంతం వరకు అహీ
లూదు కుమారుడైన బయనా. ఈ బేత్షెయాను
యెజ్రెయేలు దిగువన సారెతాను పక్కన ఉంది.
**13** రామోత్గిలాదులో[k] గెబెరు కుమారుడు (ఇత
నికి మనష్షే కుమారుడైన యాయీరు గ్రామాల*[l]
మీద అధికారం ఉంది, అవి గిలాదులో[m]
ఉన్నాయి; ఇతనికి బాషానులోని[n] అర్గోబు
ప్రాంతం[o] మీద, అంటే ప్రాకారాలు, రాగి అడ్డగడి
యలు గల 60 పెద్ద నగరాలపై కూడా అధికారం
ఉంది); **14** మహనయీములో[p] ఇద్దో కుమా
రుడైన అహీనాదాబు; **15** నఫ్తాలిలో అహిమ
యస్సు (ఇతను సొలొమోను మరో కూతురైన
బాశెమతును పెళ్లి చేసుకున్నాడు); **16** ఆషే
రులో, బెయాలోతులో హూషై కుమారు
డైన బయనా; **17** ఇశ్శాఖారులో పరూ
యహు కుమారుడైన యెహోషాపాతు;
**18** బెన్యామీనులో[a] ఏలా కుమారుడైన షిమీ;[b]
**19** గిలాదు[c] ప్రాంతంలో, అంటే అమోరీయుల
రాజైన సీహోను[d] ప్రాంతంలో, బాషాను రాజైన
ఓగు[e] ప్రాంతంలో ఊరి కుమారుడైన గెబెరు.
అంతేకాదు, దేశంలోని ఈ మిగతా ఉప పాల
కులందరి మీద ఒక ఉప పాలకుడు అధికారిగా
ఉండేవాడు.

**20** యూదా, ఇశ్రాయేలు వాళ్లు సముద్ర
తీరాన ఇసుక రేణువులంత విస్తారంగా ఉన్నారు;[f]
వాళ్లు తింటూ, తాగుతూ, సంతోషిస్తూ ఉన్నారు.[g]
**21** సొలొమోను, నది*[h] దగ్గర నుండి ఫిలిష్తీ
యుల దేశం వరకు, ఐగుప్తు సరిహద్దు వరకు
ఉన్న రాజ్యాలన్నిటి మీద పరిపాలన చేశాడు.
ఆ రాజ్యాలు అతనికి కప్పం కడుతూ, సొలొమోను
బ్రతికున్నంత కాలం అతనికి సేవ చేశాయి.[i]

**22** సొలొమోను రాజభవనంలో ప్రతీరోజు
భోజనానికి 30 కొర్ కొలతల* మెత్తని పిండి,
60 కొర్ కొలతల మామూలు పిండి, **23** 10
కొవ్విన ఎద్దులు, పచ్చికబయళ్లలో మేసే 20
ఎద్దులు, 100 గొర్రెలు, కొన్ని దుప్పులు, కొండ
జింకలు, మగ జింకలు, కొవ్విన పక్షులు అవసర
మయ్యేవి. **24** అతనికి తిప్సహు నుండి గాజా[j]
వరకు నదికి ఇటువైపున్న* ప్రతీదాని మీద,[k]
అలాగే నదికి ఇటువైపున్న రాజులందరి మీద
కూడా అధికారం ఉండేది; అతని ప్రాంతాలన్నిట్లో,
చుట్టూరా శాంతి ఉండేది.[l] **25** సొలొమోను
రోజులన్నిట్లో దాను నుండి బెయేర్షెబా వరకు
యూదా, ఇశ్రాయేలు ప్రజల్లో ప్రతీ ఒక్కరు వాళ్ల
వాళ్ల ద్రాక్షచెట్టు కింద, అంజూర చెట్టు కింద సురక్షి
తంగా నివసించారు.

**26** సొలొమోను రథాల్ని లాగే గుర్రాల కోసం
4,000* గుర్రపు శాలలు, అలాగే 12,000
గుర్రాలు ఉండేవి.#[m]

**27** ఈ ఉప పాలకులు సొలొమోను రాజు

**4వ అధ్యా.**
a 1రా 1:8; 1రా 2:35; 1ది 27:5
b 1రా 2:26
c 1రా 1:9, 10
d 2స 15:37
e 2స 20:24; 1రా 5:14; 1రా 12:18
f 1రా 9:15
g 1ది 27:1
h 2రా 23:29
i యెహో 17:11; 1స 31:8, 10
j యెహో 21:34
k ద్వితీ 4:41-43; 1రా 22:3
l ద్వితీ 3:14
m సం 32:1
n యెహో 13:8, 11
o ద్వితీ 3:4
p ఆది 32:1, 2; 2స 2:8, 9

**2వ వరుస**
a యెహో 18:11
b 1రా 1:8
c యెహో 17:1
d సం 21:21
e ద్వితీ 3:4
f ఆది 22:15, 17
g ప్రస 2:24
h ఆది 15:18; నిర్గ 23:31; 2స 8:3; కీర్త 72:8-10
i కీర్త 72:10
j ఆది 10:19
k యెహో 1:4
l 1రా 5:4; 1ది 22:9; కీర్త 72:7
m ద్వితీ 17:15, 16; 1రా 10:24-26; 2ది 1:14, 17

**4:13** *లేదా "డేరాలున్న గ్రామాల."

**4:21** *అంటే, యూఫ్రటీసు. **4:22** *అప్పట్లో ఒక కొర్ 220 లీటర్లతో సమానం. అనుబంధం B14 చూడండి. **4:24** *అంటే, యూఫ్రటీసు నదికి పడమటి వైపున్న. **4:26** *కొన్ని రాతప్రతుల్లో ఇక్కడ, అలాగే 2 దిన వృత్తాంతాలు 9:25లో ఈ సంఖ్య కనిపిస్తుంది. వేరే రాతప్రతుల్లో 40,000 అని ఉంది. #లేదా "గుర్రపు రౌతులు ఉండేవాళ్లు."

కోసం, అలాగే అతని బల్ల దగ్గర భోజనం చేసే
ప్రతీ ఒక్కరి కోసం ఆహారం సమకూర్చేవాళ్లు.
ప్రతీ ఒక్కరు తమకు నియమించిన నెలలో సమ
కూర్చేవాళ్లు, ఏమీ తక్కువ కాకుండా చూసుకునే
వాళ్లు.[a] **28** అంతేకాదు ఎక్కడెక్కడైతే అవ
సరం ఉంటుందో, అక్కడ గుర్రాల కోసం, రథాల్ని
లాగే గుర్రాల కోసం వాళ్లు తమతమ వాటా
ప్రకారం బార్లీ, గడ్డి కూడా తెచ్చేవాళ్లు.

**29** దేవుడు సొలొమోనుకు ఎంతో ఎక్కువగా
తెలివిని, వివేచనను, సముద్రతీరాన ఉన్న ఇసుక
అంత విస్తారమైన అవగాహన గల హృదయాన్ని
ఇచ్చాడు.[b] **30** సొలొమోను తెలివి తూర్పు
దేశస్థులందరి తెలివిని, ఐగుప్తు ప్రజల తెలివి[c]
అంతటినీ మించిపోయింది. **31** అతను వేరే
మనుషుల కన్నా తెలివిగలవాడు; ఎజ్రాహీయు
డైన ఏతాను[d] కన్నా, మహోలు కుమారులైన
హేమాను,[e] కల్కోలు,[f] దర్దల కన్నా తెలివిగల
వాడు; అతని ఖ్యాతి చుట్టుపక్కల దేశాలన్నిట్లో
వ్యాపించింది.[g] **32** అతను 3,000 సామె
తలు చెప్పాడు,*[h] 1,005 పాటలు[i] కట్టాడు.
**33** సొలొమోను, లెబానోనులో పెరిగే దేవదారు
చెట్టు నుండి గోడ మీద పెరిగే హిస్సోపు[j] వరకు
రకరకాల చెట్ల గురించి; అలాగే జంతువుల
గురించి,[k] పక్షుల* గురించి,[l] పాకే ప్రాణుల#
గురించి,[m] చేపల గురించి మాట్లాడాడు.
**34** సొలొమోను తెలివిగల మాటల్ని వినడానికి
అన్నిదేశాల ప్రజలు, అతని తెలివి గురించి విన్న
రాజులందరూ అతని దగ్గరికి వచ్చేవాళ్లు.[n]

**5** సొలొమోను తన తండ్రి స్థానంలో రాజుగా
అభిషేకించబడ్డాడని విని తూరు[o] రాజైన
హీరాము అతని దగ్గరికి సేవకుల్ని పంపిం
చాడు; హీరాము దావీదుకు ఎప్పుడూ
మంచి స్నేహితుడు.*[p] **2** అప్పుడు సొలొ
మోను హీరాముకు ఈ సందేశం పంపించాడు:[q]
**3** "యెహోవా నా తండ్రైన దావీదు శత్రువుల్ని
అతని పాదాల కింద ఉంచేంత వరకు అతను చాలా
మంది శత్రువులతో యుద్ధం చేయాల్సివచ్చింది.

**4వ అధ్యా.**
a 1రా 4:7
b 1రా 10:23; 2ది 1:10; సామె 2:6
c అపొ 7:22
d కీర్త 89: పైవిలాసం
e కీర్త 88: పైవిలాసం
f 1ది 2:4, 6
g 1రా 10:1, 7; లూకా 11:31
h సామె 1:1; ప్రస 12:9
i పర 1:1
j నిర్గ 12:22
k సామె 30:30
l సామె 30:19
m సామె 6:6; సామె 30:25
n 2ది 9:1, 23

**5వ అధ్యా.**
o యెహె 27:3
p 2స 5:11
q 2ది 2:3

**2వ వరుస**
a 2స 7:5; 1ది 22:7, 8
b 1రా 4:24, 25
c సామె 16:7
d 2స 7:12, 13; 1ది 22:9, 10; 2ది 2:4
e 1రా 6:9, 20
f 2ది 2:8
g 2ది 2:11, 12
h 2స 6:5; 1రా 6:15; 2ది 3:5
i 2ది 2:15, 16; ఎజ్రా 3:7

అందుకే అతను తన దేవుడైన యెహోవా పేరు
కోసం ఒక మందిరాన్ని కట్టించలేకపోయాడని
నీకు బాగా తెలుసు.[a] **4** కానీ ఇప్పుడు నా దేవు
డైన యెహోవా అన్నివైపుల నుండి నాకు విశ్రాంతి
ఇచ్చాడు.[b] నాకు శత్రువులు ఎవ్వరూ లేరు,
ఎలాంటి ఆపదలూ లేవు.[c] **5** అందుకే, 'నీ
సింహాసనం మీద నీ స్థానంలో నేను ఉంచబోయే
నీ కుమారుడే నా పేరు కోసం ఒక మందిరం కడ
తాడు'[d] అని యెహోవా నా తండ్రైన దావీదుకు
వాగ్దానం చేసినట్టు, నేను నా దేవుడైన యెహోవా
పేరు కోసం ఒక మందిరం కట్టించాలనుకుం
టున్నాను. **6** కాబట్టి నా కోసం లెబానోను
లోని దేవదారు చెట్లను[e] నరకమని నీ ప్రజ
లకు ఆజ్ఞాపించు. నా సేవకులు నీ సేవకులతో
కలిసి పనిచేస్తారు, నువ్వు నిర్ణయించే జీతాన్ని
నేను నీ సేవకులకు ఇస్తాను; సీదోనీయుల్లా చెట్లు
నరికేవాళ్లు మాలో ఎవ్వరూ లేరని నీకు బాగా
తెలుసు."[f]

**7** సొలొమోను మాటల్ని విన్నప్పుడు
హీరాము ఎంతో సంతోషిస్తూ ఇలా అన్నాడు: "ఈ
గొప్ప* జనాన్ని పరిపాలించడానికి దావీదుకు
ఒక తెలివిగల కుమారుణ్ణి ఇచ్చిన యెహోవా
ఈ రోజు స్తుతించబడాలి!"[g] **8** అప్పుడు
హీరాము సొలొమోనుకు ఇలా సందేశం పంపిం
చాడు: "నువ్వు పంపిన సందేశాన్ని విన్నాను.
నువ్వు అడిగినట్టే దేవదారు, సరళవృక్ష*
మ్రానుల్ని[h] నీకు పంపిస్తాను. **9** నా సేవకులు
వాటిని లెబానోను నుండి సముద్రం దగ్గరికి తీసు
కొస్తారు, నేను వాటిని కలిపి కట్టించి, సముద్రం
మీదుగా నువ్వు నాకు చెప్పే చోటికి పంపిస్తాను.
అక్కడ నేను వాటిని విడదీయిస్తాను, మీరు వాటిని
మోసుకొని వెళ్లవచ్చు. దానికి ప్రతిఫలంగా నేను
నా ఇంటివాళ్ల కోసం అడిగే భోజన పదార్థాల్ని
నువ్వు ఏర్పాటుచేయి."[i]

**10** కాబట్టి హీరాము సొలొమోను అడిగి
నన్ని దేవదారు, సరళవృక్ష మ్రానుల్ని పంపిం
చాడు. **11** సొలొమోను హీరాము ఇంటివాళ్ల
కోసం ఆహారంగా 20,000 కొర్ కొలతల* గోధు
మల్ని, 20 కొర్ కొలతల అతి శ్రేష్ఠమైన ఒలీవ

**4:32** *లేదా "కూర్చాడు." **4:33** *లేదా "ఎగిరే ప్రాణుల." #వీటిలో సరీసృపాలు, కీటకాలు కూడా ఉండివుండవచ్చు. **5:1** *లేదా "దావీదును ఎప్పుడూ ప్రేమించాడు."

**5:7** *లేదా "విస్తారమైన." **5:8** *అంటే, జూనిపర్ చెట్టు. **5:11** *అప్పట్లో ఒక కొర్ 220 లీటర్లతో సమానం. అనుబంధం B14 చూడండి.

నూనెను హీరాముకు ఇచ్చాడు. సొలొమోను
అలా ప్రతీ సంవత్సరం హీరాముకు ఇచ్చాడు.[a]
**12** యెహోవా తాను వాగ్దానం చేసినట్టే సొలొ
మోనుకు తెలివిని ఇచ్చాడు.[b] సొలొమోనుకు,
హీరాముకు మధ్య మంచి సంబంధాలు ఉండేవి,
వాళ్లిద్దరూ సంధి* చేసుకున్నారు.
**13** సొలొమోను రాజు ఇశ్రాయేలు అంతటి
నుండి 30,000 మంది మనుషుల్ని వెట్టిచా
కిరి చేయడానికి పిలిపించాడు.[c] **14** అతను
వంతుల వారీగా ప్రతీనెల 10,000 మందిని లెబా
నోనుకు పంపించేవాడు. వాళ్లు ఒక నెల లెబానో
నులో పనిచేసేవాళ్లు, రెండు నెలలు ఇంటి దగ్గర
ఉండేవాళ్లు; ఆ వెట్టిచాకిరి చేసేవాళ్ల మీద అదోనీ
రాము[d] అధికారిగా ఉన్నాడు. **15** సొలొ
మోను దగ్గర 70,000 మంది మామూలు పని
వాళ్లు,* 80,000 మంది పర్వతాల్లో రాళ్లు
కొట్టేవాళ్లు[e] ఉన్నారు.[f] **16** అంతేకాదు, పని
వాళ్లను పర్యవేక్షించడానికి 3,300 మంది ఉప
పాలకులు[g] సొలొమోను దగ్గర ఉన్నారు.
**17** రాజాజ్ఞ ప్రకారం, చెక్కిన రాళ్లతో[h] మందిరా
నికి పునాది[i] వేయడానికి వాళ్లు పెద్దపెద్ద రాళ్లను,
ఖరీదైన రాళ్లను[j] తవ్వి తీశారు. **18** అలా
సొలొమోనుకు, హీరాముకు చెందిన నిర్మాణ
పనివాళ్లు, గెబలీయులు[k] రాళ్లను చెక్కారు;
మందిర నిర్మాణం కోసం మ్రానుల్ని, రాళ్లను సిద్ధం
చేశారు.

**6** ఇశ్రాయేలీయులు* ఐగుప్తు దేశం నుండి
బయటికి వచ్చిన[l] 480వ సంవత్సరంలో,
అంటే సొలొమోను ఇశ్రాయేలు మీద రాజైన
నాలుగో సంవత్సరం, జీవ్# నెలలో[m] (అంటే
రెండో నెలలో) అతను యెహోవా మందిరాన్ని△
కట్టించడం మొదలుపెట్టాడు.[n] **2** సొలొమోను
రాజు యెహోవాకు కట్టిన మందిరం* పొడవు
60 మూరలు,# వెడల్పు 20 మూరలు, ఎత్తు 30
మూరలు.[a] **3** ఆలయం* ముందున్న వసారా[b]
వెడల్పు మందిరం వెడల్పుతో సమానం. అది 20
మూరలు ఉంది. మందిరం ముందు నుండి లెక్కిస్తే
ఆ వసారా పది మూరలు ఉంటుంది.
**4** అతను మందిరం కోసం, బయటివైపు ఇరు
కుగా లోపలివైపు వెడల్పుగా ఉండే కిటికీలు[c]
చేయించాడు. **5** అంతేకాదు, అతను మందిరం
గోడ పక్కన ఒక నిర్మాణం చేయించాడు; అది
మందిరం గోడల చుట్టూ, అంటే ఆలయం* గోడల
చుట్టూ అలాగే అత్యంత లోపలి గది[d] గోడల
చుట్టూ సాగింది. అతను అందులో గదులు కట్టిం
చాడు.[e] **6** ఆ పక్కనున్న గదుల్లో, కింది
అంతస్తు గదులు ఐదు మూరల వెడల్పు, మధ్య
అంతస్తు గదులు ఆరు మూరల వెడల్పు, పై
అంతస్తు గదులు ఏడు మూరల వెడల్పు ఉన్నాయి.
దూలాల్ని మందిరం గోడల్లోకి దూర్చకుండా
ఉండేందుకు సొలొమోను మందిరం చుట్టూ ఆధా
రాల్ని చేయించాడు.[f]
**7** మందిరాన్ని కడుతున్నప్పుడు అక్కడ
సుత్తుల శబ్దం గానీ గొడ్డళ్ల శబ్దం గానీ మరే
ఇతర ఇనుప పనిముట్ల శబ్దం గానీ వినబడ
కుండా, ముందే గని దగ్గర సిద్ధం చేసిన
రాళ్లతో[g] దాన్ని కట్టారు. **8** పక్క గదుల్లోని
కింది అంతస్తు గదుల్లోకి వెళ్లే మార్గం మందిరా
నికి దక్షిణం* వైపున ఉంది;[h] కింది అంతస్తు నుండి
మధ్య అంతస్తులోకి, మధ్య అంతస్తు నుండి పై
అంతస్తులోకి వెళ్లేందుకు వలయాకారంలో మెట్లు
ఉన్నాయి. **9** సొలొమోను, మందిర నిర్మా
ణాన్ని కొనసాగించి దాన్ని పూర్తిచేశాడు;[i] అతను
మందిరాన్ని దేవదారు మ్రానులతో, దేవదారు
పలకలతో కప్పించాడు.[j] **10** అతను మందిరం
చుట్టూ గదుల్ని కట్టించాడు,[k] ఒక్కొక్క గది ఎత్తు
ఐదు మూరలు; ఆ గదులు దేవదారు దూలాలతో
మందిరానికి కలపబడ్డాయి.
**11** ఈలోగా యెహోవా వాక్యం సొలొమోను
దగ్గరికి వచ్చి ఇలా చెప్పింది: **12** “నువ్వు నా
శాసనాల ప్రకారం నడిస్తే, నా తీర్పుల్ని అమలు
చేస్తే, నా ఆజ్ఞలన్నిటినీ పాటిస్తూ వాటికి అను

**5వ అధ్యా.**
a 2ది 2:10
b 1రా 3:12; 1రా 4:29; యాకో 1:5
c 1రా 9:15
d 2స 20:24; 1రా 4:6; 1రా 12:18
e 1ది 22:15
f యెహో 16:10; 1రా 9:20-22; 2ది 2:2; 2ది 2:17, 18; 2ది 8:7-9
g 1రా 9:23
h 1రా 6:7
i ప్రక 21:14
j 1రా 7:9; 1ది 22:2
k యెహో 13:1, 5

**6వ అధ్యా.**
l నిర్గ 12:14, 51
m 1రా 6:37
n 1ది 28:11, 12; 2ది 3:1, 2

**2వ వరుస**
a 2ది 3:3; ఎజ్రా 6:3
b 2ది 3:4
c యెహె 41:26
d లేవీ 16:2; 2ది 5:7; హెబ్రీ 9:3
e 1రా 6:10; యెహె 41:5, 26
f యెహె 41:6, 7
g 1రా 5:17
h యెహె 41:11
i 1రా 6:38
j 1రా 5:6; 1రా 6:20
k 1రా 6:5

5:12 *లేదా “ఒప్పందం.” 5:15 *లేదా “బరువులు మోసేవాళ్లు.” 6:1 *అక్ష., “ఇశ్రాయేలు కుమారులు.” #అనుబంధం B15 చూడండి. △అనుబంధం B8 చూడండి. 6:2 *ఈ సందర్భంలో ఇది పవిత్ర స్థలం, అతి పవిత్ర స్థలం ఉన్న భాగాన్ని మాత్రమే సూచిస్తోంది. #అప్పట్లో ఒక మూర 44.5 సెంటీమీటర్లతో (17.5 అంగుళాలతో) సమానం. అనుబంధం B14 చూడండి.

6:3 *బహుశా పవిత్ర స్థలాన్ని సూచిస్తుండవచ్చు. 6:5 *ఇక్కడ పవిత్ర స్థలాన్ని సూచిస్తోంది. 6:8 *అక్ష., “కుడి.”

గుణంగా జీవిస్తే,[a] నేను కూడా నీ తండ్రి
దావీదుకు చేసిన వాగ్దానాన్ని, ముఖ్యంగా
నువ్వు కట్టిస్తున్న ఈ మందిరం విషయంలో
నేను చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటాను.[b]
**13** అంతేకాదు, నేను ఇశ్రాయేలీయుల మధ్య
నివసిస్తాను,[c] నేను నా ప్రజలైన ఇశ్రాయేలీ
యుల్ని విడిచిపెట్టను.”[d]

**14** సొలొమోను, మందిరం పూర్తయ్యే
వరకు దాని నిర్మాణాన్ని కొనసాగించాడు.
**15** అతను మందిరం లోపలి గోడల్ని దేవదారు
పలకలతో కట్టించాడు. లోపలి గోడల్ని చెక్క
పలకలతో కప్పించాడు; మందిరం అడుగు నుండి
పైకప్పున ఉన్న దూలాల వరకు అతను వాటితో
కప్పించాడు. మందిరం నేలను సరళవృక్ష పలక
లతో[e] కప్పించాడు. **16** అతను మందిరం వెనక
గోడ నుండి 20 మూరలు కొలిచి, నేల నుండి
పైనున్న దూలాల దాకా దేవదారు పలకలతో ఒక
గది కట్టించాడు; అతను దాని లోపల* అత్యంత
లోపలి గదిని,[f] అంటే అతి పవిత్ర స్థలాన్ని[g] కట్టిం
చాడు. **17** దాని ముందున్న మందిర భాగం,
అంటే ఆలయం*[h] 40 మూరలు ఉంది.
**18** మందిరం లోపలవున్న దేవదారు పలకల
మీద గుండ్రటి పండ్లు,[i] వికసించిన పువ్వులు[j]
చెక్కబడ్డాయి. లోపల ఉన్నవన్నీ దేవదారు
పలకలే; ఒక్క రాయి కూడా బయటికి కనిపిం
చలేదు.

**19** తర్వాత అతను, యెహోవా ఒప్పంద
మందసాన్ని పెట్టడానికి[k] మందిరంలోని అత్యంత
లోపలి గదిని[l] సిద్ధం చేశాడు. **20** అత్యంత
లోపలి గది పొడవు 20 మూరలు, వెడల్పు
20 మూరలు, ఎత్తు 20 మూరలు;[m] అతను
దాన్ని స్వచ్ఛమైన బంగారు రేకుతో కప్పిం
చాడు; ధూపవేదికను[n] దేవదారు చెక్కలతో
కప్పించాడు. **21** సొలొమోను, మందిరంలోని
లోపలి భాగాన్ని స్వచ్ఛమైన బంగారు రేకుతో
కప్పించాడు;[o] అలాగే బంగారు రేకుతో కప్ప
బడిన అత్యంత లోపలి గదికి[p] ఎదురుగా
బంగారు గొలుసుల్ని పెట్టించాడు. **22** అతను
మందిరం మొత్తాన్ని బంగారు రేకుతో కప్పిం
చాడు. అలాగే అత్యంత లోపలి గది దగ్గర్లో
ఉన్న ధూపవేదిక మొత్తాన్ని బంగారు రేకుతో
కప్పించాడు.[a]

**23** అత్యంత లోపలి గదిలో పైన్ చెట్టు కల
పతో* రెండు కెరూబుల్ని[b] చేయించాడు, ఒక్కో
దాని ఎత్తు పది మూరలు.[c] **24** మొదటి
కెరూబు ఒక రెక్క ఐదు మూరలు ఉంది, మరో
రెక్క ఐదు మూరలు ఉంది. మొదటి రెక్క అంచు
నుండి రెండో రెక్క అంచు వరకు పది మూరలు
ఉంది. **25** రెండో కెరూబు రెక్కలు కూడా
పది మూరలు ఉన్నాయి. కెరూబులు రెండూ
ఒకే పరిమాణంలో, ఒకే ఆకారంలో ఉన్నాయి.
**26** మొదటి కెరూబు ఎత్తు రెండో కెరూబు
ఎత్తులాగే పది మూరలు ఉంది. **27** తర్వాత
సొలొమోను, కెరూబుల్ని[d] అతి పవిత్ర స్థలం
లోపల పెట్టించాడు. కెరూబుల రెక్కలు చాపబడి
వున్నాయి కాబట్టి ఒక కెరూబు రెక్క ఒక
గోడను, రెండో కెరూబు రెక్క ఇంకో గోడను
తాకుతున్నాయి; అలాగే వాటి రెక్కలు మందిరం
మధ్యభాగం వైపుకు చాపబడివున్నాయి, కాబట్టి
ఆ రెక్కలు ఒకదానికొకటి తాకుతున్నాయి.
**28** అతను కెరూబుల్ని బంగారు రేకుతో
కప్పించాడు.

**29** అలాగే అతను మందిరంలోని లోపలి,
బయటి గదుల గోడలన్నిటి మీద* చుట్టూరా
కెరూబుల్ని,[e] ఖర్జూర చెట్లను,[f] వికసించిన
పువ్వుల్ని[g] చెక్కించాడు. **30** అంతేకాదు, మంది
రంలోని లోపలి, బయటి గదుల నేలను బంగారు
రేకుతో కప్పించాడు. **31** అత్యంత లోపలి గది
ప్రవేశ ద్వారం కోసం పైన్ చెట్టు కలపతో తలు
పుల్ని, పక్క స్తంభాల్ని, ద్వారబంధాల్ని ఐదో
భాగంగా* చేయించాడు. **32** రెండు తలుపులు
పైన్ చెట్టు కలపతో చేసినవి. అతను వాటి
మీద కెరూబుల్ని, ఖర్జూర చెట్లను, వికసిం
చిన పువ్వుల్ని చెక్కించాడు; అతను తలుపుల్ని
బంగారు రేకుతో కప్పించాడు, అలాగే కెరూబుల్ని,
ఖర్జూర చెట్లను బంగారు రేకుతో కప్పించాడు.

**6:16** *అంటే, మందిరం లోపల. **6:17** *అంటే, అతి పవిత్ర స్థలం ముందున్న పవిత్ర స్థలం.

**6:23** *అక్ష., “నూనె చెట్టు కలపతో,” అలెప్పో పైన్ కావచ్చు. **6:29** *అక్ష., “లోపలా, బయటా.” **6:31** *బహుశా ద్వారబంధం నిర్మాణాన్ని లేదా తలుపుల పరిమాణాన్ని సూచిస్తుండవచ్చు.

**6వ అధ్యా.**
a ద్వితీ 17:18, 19; 1రా 8:25; 1ది 28:9
b 2స 7:13; 1ది 22:9
c నిర్గ 25:8; లేవీ 26:12; కీర్త 132:13
d 1ది 28:20
e 2ది 3:5
f 1రా 6:5
g 2ది 3:8, 9; హెబ్రీ 9:3
h హెబ్రీ 9:2
i 1రా 7:24
j నిర్గ 25:33
k నిర్గ 40:21; 1రా 8:6
l హెబ్రీ 9:3
m 1రా 6:16
n నిర్గ 30:1
o నిర్గ 26:29; 2ది 3:7
p నిర్గ 26:33

**2వ వరుస**
a నిర్గ 30:1, 3; నిర్గ 40:5
b ఆది 3:24; 2రా 19:15; కీర్త 99:1
c 2ది 3:10-13; 2ది 5:8
d కీర్త 80:1; యెష 37:16; హెబ్రీ 9:4, 5
e 2ది 3:14
f యెహె 41:17, 18
g నిర్గ 25:33; 1రా 6:18

**33** అదేవిధంగా, ఆలయం* ప్రవేశ ద్వారం కోసం
అతను పైన్ చెట్టు కలపతో ద్వారబంధాల్ని
నాలుగో భాగంగా# చేయించాడు. **34** అతను
సరళవృక్ష కలపతో రెండు తలుపుల్ని చేయిం
చాడు. ఒక్కో తలుపుకి ఇరుసుల మీద తిరిగే
రెండు మడత రెక్కలు ఉన్నాయి.[a] **35** అతను
తలుపుల మీద కెరూబుల్ని, ఖర్జూర చెట్లను, విక
సించిన పువ్వుల్ని చెక్కించాడు; వాటిని బంగారు
రేకుతో కప్పించాడు.

**36** అతను లోపలి ప్రాంగణాన్ని[b] మూడు
వరుసల చెక్కిన రాళ్లతో, ఒక వరుస దేవదారు
దూలాలతో కట్టించాడు.[c]

**37** 4వ సంవత్సరం జీవ్* నెలలో యెహోవా
మందిరానికి పునాది వేయబడింది;[d] **38** 11వ
సంవత్సరం బూలు* నెలలో (అంటే ఎని
మిదో నెలలో) నమూనా ప్రకారం,[e] అన్ని వివ
రాలతో సహా మందిరం పూర్తయింది; అలా సొలొ
మోను ఏడు సంవత్సరాల పాటు మందిరాన్ని
కట్టించాడు.

**7** తర్వాత, సొలొమోను తన రాజభవ
నాన్ని కట్టించుకున్నాడు, దాన్ని పూర్తిచేయ
డానికి[f] అతనికి 13 సంవత్సరాలు పట్టింది.[g]

**2** తర్వాత, అతను లెబానోను అడవి
గృహాన్ని[h] కట్టించాడు. దాని పొడవు 100
మూరలు,* వెడల్పు 50 మూరలు, ఎత్తు 30
మూరలు; దాన్ని నాలుగు వరుసల దేవ
దారు స్తంభాలపై కట్టించాడు. ఆ స్తంభాల మీద
దేవదారు దూలాలు[i] వేశారు. **3** స్తంభాల
మీద ఉంచిన అడ్డ దూలాల మీద పల
కలు అమర్చారు; అవి వరుసకు 15 చొప్పున
45 ఉన్నాయి. **4** దానికి, చట్రం* ఉన్న కిటి
కీలు మూడు వరుసల్లో ఉన్నాయి. మూడు
వరుసల్లో ప్రతీ కిటికీకి ఎదురుగా మరో
కిటికీ ఉంది. **5** మూడు వరుసల్లో ఎదురెదు
రుగా ఉన్న కిటికీలకు ఉన్నట్టే దాని గుమ్మాలన్ని
టికీ, ద్వారబంధాలన్నిటికీ చతురస్రాకారంలో*
చట్రాలు ఉన్నాయి.

**6** ఆ తర్వాత, స్తంభాల మంటపాన్ని* కట్టిం
చాడు; దాని పొడవు 50 మూరలు, వెడల్పు 30
మూరలు. దాని ముందు, స్తంభాలు ఉన్న మరో
వసారాను కట్టించి దానికి పైకప్పు వేయించాడు.

**7** అతను న్యాయం తీర్చేందుకు, సింహాసన
మందిరాన్ని*[a] అంటే తీర్పు మందిరాన్ని[b] కూడా
కట్టించాడు. దాన్ని నేల నుండి పైన దూలాల దాకా
దేవదారు చెక్కలతో కప్పారు.

**8** మందిరం వెనక మరో ప్రాంగణంలో[c] అతను
నివసించడానికి రాజభవనాన్ని కట్టించాడు, ఈ
భవనాన్ని కూడా దానిలాగే కట్టించాడు. సొలొ
మోను తాను పెళ్లి చేసుకున్న ఫరో కూతురు
కోసం ఆ మందిరం లాంటి ఇంకో భవనాన్ని కూడా
కట్టించాడు.[d]

**9** ఇవన్నీ కొలత ప్రకారం చెక్కిన, రాతి రంపా
లతో అన్నివైపులా కోయబడిన ఖరీదైన రాళ్లతో[e]
నిర్మించబడ్డాయి. పునాది నుండి గోడ పైభాగం
దాకా, బయటివైపున గొప్ప ప్రాంగణం[f] వరకు
అదేవిధంగా నిర్మించబడ్డాయి. **10** పునాది
ఖరీదైన పెద్దపెద్ద రాళ్లతో వేయబడింది; కొన్ని
రాళ్లు పది మూరల పొడవు, మరికొన్ని
రాళ్లు ఎనిమిది మూరల పొడవు ఉన్నాయి.
**11** వీటిపైన, కొలత ప్రకారం చెక్కిన ఖరీ
దైన రాళ్లను అలాగే దేవదారు కలపను వేశారు.
**12** యెహోవా మందిరం లోపలి ప్రాంగణానికి,[g]
మందిర వసారాకి[h] వేసినట్టే గొప్ప ప్రాంగణం
చుట్టూ మూడు వరుసల చెక్కిన రాళ్లు, ఒక వరుస
దేవదారు దూలాలు వేశారు.

**13** సొలొమోను రాజు హీరాము[i] కోసం
కబురు పంపి, అతన్ని తూరు నుండి రప్పించాడు.
**14** అతను నఫ్తాలి గోత్రానికి చెందిన ఒక విధవ
రాలి కుమారుడు, అతని తండ్రి తూరుకు
చెందిన రాగి పనివాడు.[j] హీరాముకు రాగితో*
చేసే పనులన్నిట్లో గొప్ప నైపుణ్యం, అవగాహన,[k]
అనుభవం ఉన్నాయి. కాబట్టి అతను సొలొమోను

**6వ అధ్యా.**
a యెహె 41:24, 25
b నిర్గ 27:9; 2ది 4:9; 2ది 7:7
c 1రా 7:12
d 1రా 6:1
e 1ది 28:11, 12

**7వ అధ్యా.**
f ప్రస 2:4, 5
g 1రా 9:10
h 1రా 10:16, 17; యెష 22:8
i 1రా 5:8

**2వ వరుస**
a 1రా 10:18; కీర్త 122:2, 5
b 1రా 3:9, 28; సామె 20:8
c 2రా 20:4
d 1రా 3:1; 1రా 9:24; 2ది 8:11
e 1రా 5:17
f 2ది 4:9
g 1రా 6:36; 2ది 4:9; 2ది 7:7
h 1రా 6:3
i 1రా 7:40; 2ది 2:13, 14
j 2ది 4:16
k నిర్గ 36:1

6:33 *ఇక్కడ పవిత్ర స్థలాన్ని సూచిస్తోంది. #అక్ష., "నాలుగో భాగానికి చెందినదిగా." బహుశా ద్వారబంధం నిర్మాణాన్ని లేదా తలుపుల పరిమాణాన్ని సూచిస్తుండవచ్చు. **6:37, 38** *అనుబంధం B15 చూడండి. **7:2** *అప్పట్లో ఒక మూర 44.5 సెంటీమీటర్లతో (17.5 అంగుళాలతో) సమానం. అనుబంధం B14 చూడండి. **7:4** *లేదా "ఫ్రేము."

**7:5** *లేదా "నాలుగు వైపులున్న; దీర్ఘ చతురస్రాకారంలో." **7:6, 7** *లేదా "వసారాను." **7:14** *లేదా "కంచుతో," ఇక్కడ అలాగే ఈ అధ్యాయంలోని తర్వాతి చోట్లలో.

రాజు దగ్గరికి వచ్చి రాజు చెప్పిన పనులన్నిటినీ
చేశాడు.

**15** అతను రెండు రాగి స్తంభాల్ని పోతపో
యించాడు;[a] రెండు స్తంభాల్లో ఒక్కోదాని
ఎత్తు 18 మూరలు, ఒక్కోదాని చుట్టుకొలత 12
మూరలు.*[b] **16** అతను స్తంభాల పైన పెట్ట
డానికి రాగితో పోత పోసిన రెండు స్తంభ శీర్షాల్ని
చేశాడు. ఒక శీర్షం ఎత్తు ఐదు మూరలు, రెండో
శీర్షం ఎత్తు ఐదు మూరలు. **17** స్తంభాల పైన
ఉన్న శీర్షాలకు మెలితిప్పిన గొలుసులతో చేసిన
అల్లికలు ఉన్నాయి;[c] ఒక శీర్షానికి ఏడు,
ఇంకో శీర్షానికి ఏడు ఉన్నాయి. **18** తర్వాత
అతను స్తంభాల పైన ఉన్న శీర్షాల్ని కప్ప
డానికి, అల్లిక చుట్టూ రెండు వరుసల్లో దానిమ్మ
పండ్లను చేశాడు; రెండు శీర్షాలకు అలాగే
చేశాడు. **19** వసారా దగ్గర స్తంభాల పైనున్న
శీర్షాలు కలువ పువ్వు ఆకారంలో ఉన్నాయి, వాటి
ఎత్తు నాలుగు మూరలు. **20** శీర్షాలు రెండు
స్తంభాల పైన ఉన్నాయి, అవి అల్లికను ఆనుకొని
ఉన్న గుండ్రటి భాగానికి కాస్త పైన ఉన్నాయి.
ప్రతీ శీర్షం చుట్టూరా 200 దానిమ్మ పండ్లు వరు
సల్లో ఉన్నాయి.[d]

**21** అతను స్తంభాల్ని ఆలయ* వసారాకు
ఎదురుగా నిలబెట్టించాడు.[e] అతను కుడివైపున#
ఒక స్తంభాన్ని నిలబెట్టించి దానికి యాకీను△
అని పేరు పెట్టాడు, ఎడమవైపున⊠ ఇంకో
స్తంభాన్ని నిలబెట్టించి దానికి బోయజు□ అని
పేరు పెట్టాడు.[f] **22** స్తంభాల పైభాగం కలువ
పువ్వు ఆకారంలో ఉంది. అలా స్తంభాల నిర్మాణం
పూర్తయింది.

**23** తర్వాత అతను లోహంతో సముద్రం*
పోత పోయించాడు.[g] అది గుండ్రంగా ఉంది,
అది ఒక అంచు నుండి ఇంకో అంచు వరకు
10 మూరలు ఉంది; దాని ఎత్తు 5 మూరలు,
దాని చుట్టుకొలత 30 మూరలు.#[h] **24** దాని
అంచు కింద, చుట్టూరా గుండ్రటి అలంకారాలు[a]
ఉన్నాయి. మూరకు పది చొప్పున అవి
సముద్రం చుట్టూరా ఉన్నాయి. అవి రెండు వరు
సల్లో సముద్రంతో కలిపి పోత పోయబడ్డాయి.
**25** ఆ సముద్రం 12 ఎద్దుల మీద ఉంది;[b] 3
ఎద్దులు ఉత్తరం వైపుకు, 3 ఎద్దులు పడమటి
వైపుకు, 3 ఎద్దులు దక్షిణం వైపుకు, 3 ఎద్దులు
తూర్పు వైపుకు తిరిగి ఉన్నాయి. వాటిమీద
సముద్రం ఉంది. ఎద్దుల వెనక భాగాలు మధ్య
వైపుకు ఉన్నాయి. **26** ఆ సముద్రం బెత్తెడు*
మందం ఉంది. దాని అంచు గిన్నె అంచులా, వికసిం
చిన కలువ పువ్వులా చేయబడింది; దానిలో
2,000 బాత్ కొలతల# నీళ్లు పడతాయి.

**27** తర్వాత అతను రాగితో పది బండ్లు*[c]
చేశాడు. ప్రతీ బండి నాలుగు మూరల పొడవు,
నాలుగు మూరల వెడల్పు, మూడు మూరల ఎత్తు
ఉంది. **28** ఆ బండ్లు ఇలా నిర్మించబడ్డాయి:
వాటికి పక్క పలకలు ఉన్నాయి, ఆ పక్క పలకలు
అడ్డ కడ్డీల మధ్య ఉన్నాయి. **29** అడ్డ కడ్డీల
మధ్య ఉన్న ఆ పక్క పలకల మీద సింహాల,[d]
ఎద్దుల, కెరూబుల[e] రూపాలు ఉన్నాయి; అడ్డ
కడ్డీల మీద కూడా అవే రూపాలు ఉన్నాయి.
వేలాడే దండల్లాంటి ఆకారాలు సింహాల, ఎద్దుల
పైనా కిందా ఉన్నాయి. **30** ప్రతీ బండికి
నాలుగు రాగి చక్రాలు, రాగి ఇరుసులు ఉన్నాయి.
బండి నాలుగు మూలల్లో వాటికి ఆధారాలు
ఉన్నాయి. ఆ ఆధారాలు గంగాళం కింద ఉన్నాయి,
ప్రతీ ఆధారం పక్కన దండల్లాంటి ఆకారాలు
ఉన్నాయి; అవి ఆధారాలతో పాటు పోత పోయ
బడ్డాయి. **31** గంగాళం మూతి, బండి పైభాగం
లోపల ఉంది; గంగాళం పైకి ఒక మూర ఉంది.
దాని మూతి గుండ్రంగా ఉంది, ఆధారాలతో పాటు
దాని పీఠం ఒకటిన్నర మూరల ఎత్తు ఉంది.
గంగాళం పైభాగంలో చెక్కిన ఆకారాలు ఉన్నాయి.
బండి పక్క పలకలు గుండ్రంగా కాకుండా చతు
రస్రాకారంలో ఉన్నాయి. **32** పక్క పలకల
కింద నాలుగు చక్రాలు ఉన్నాయి, చక్రాల

**7వ అధ్యా.**
a 1రా 7:21
b 2రా 25:13, 17; 2ది 3:15; యిర్మీ 52:21
c 2రా 25:17; 2ది 4:12, 13
d 2రా 25:17; 2ది 3:16; యిర్మీ 52:22, 23
e 1రా 6:3; యెహె 40:48
f 2ది 3:17
g నిర్గ 30:18; 2రా 25:13
h 2ది 4:2-5

**2వ వరుస**
a 1రా 6:18
b యిర్మీ 52:20
c 2రా 25:16; యిర్మీ 52:17
d యెహె 41:19
e ఆది 3:24; నిర్గ 25:18; 1రా 6:27; 2ది 3:7; యెహె 41:17, 18

**7:15** *లేదా “ఒక్కొక్కదాన్ని చుట్టడానికి 12 మూరల కొలనూలు పట్టింది.” **7:21** *ఇక్కడ పవిత్ర స్థలాన్ని సూచిస్తోంది. #లేదా “దక్షిణం వైపున.” △“ఆయన [అంటే, యెహోవా] గట్టిగా స్థిర పర్చాలి” అని అర్థం. ⊠లేదా “ఉత్తరం వైపున.” □బహుశా “శక్తితో” అనే అర్థం ఉండవచ్చు. **7:23** *లేదా “జలాశయం.” #లేదా “దాన్ని చుట్టడానికి 30 మూరల కొలనూలు పట్టింది.”

**7:26** *దాదాపు 7.4 సెంటీమీటర్లు (2.9 అంగుళాలు). అనుబంధం B14 చూడండి. #అప్పట్లో ఒక బాత్ 22 లీటర్లతో సమానం. అనుబంధం B14 చూడండి. **7:27** *లేదా “నీటి బండ్లు.”

ఆధారాలు బండికి అమర్చబడివున్నాయి. ఒక్కో
చక్రం ఎత్తు ఒకటిన్నర మూరలు. **33** చక్రా
లన్నీ రథచక్రాల్లా చేయబడ్డాయి. వాటి ఆధా
రాలు, చట్రాలు, ఊసలు, నడిమి దిమ్మలు ఇవన్నీ
లోహంతో పోత పోసినవి. **34** ప్రతీ బండికి
నాలుగు మూలల్లో నాలుగు ఆధారాలు ఉన్నాయి;
బండి ఆధారాలు బండితో పాటే* పోత పోయ
బడ్డాయి. **35** బండి పైభాగం మీద గుండ్రటి
ఆకారంలో ఒక పట్టీ ఉంది, దాని ఎత్తు అర మూర.
బండి పైభాగం మీద వాటి పక్క పలకలు, వాటిని
పట్టివుంచే భాగాలు# ఇవన్నీ కలిపి* పోత పోయ
బడ్డాయి. **36** దాని పక్క పలకల మీద, వాటిని
పట్టివుంచే భాగాల మీద ఎక్కడెక్కడైతే చోటు
ఉందో అక్కడ అతను కెరూబుల్ని, సింహాల్ని,
ఖర్జూర చెట్లను చెక్కాడు. అలాగే వాటి చుట్టూ
దండల్లాంటి ఆకారాల్ని పెట్టాడు.[a] **37** అతను
పది బండ్లను ఇలాగే చేశాడు;[b] అవన్నీ ఒకే కొల
తలో, ఒకే ఆకారంలో ఒకేలా పోత పోయ
బడ్డాయి.[c]

**38** అతను పది రాగి గంగాళాలు[d] చేశాడు,
వాటిలో ఒక్కొక్క దానిలో 40 బాత్ కొలతల
నీళ్లు పడతాయి. ప్రతీ గంగాళం నాలుగు మూరలు
ఉంది.* ఆ పది బండ్లలో ఒక్కోదానికి ఒక్కో
గంగాళం ఉంది. **39** తర్వాత అతను మందిరం
కుడివైపున ఐదు బండ్లను, ఎడమవైపున ఐదు
బండ్లను పెట్టాడు; సముద్రాన్ని మందిరం కుడివై
పున, ఆగ్నేయ దిక్కులో పెట్టించాడు.[e]

**40** హీరాము[f] పళ్లేల్ని, పారల్ని,[g] గిన్నెల్ని[h]
కూడా చేశాడు.

అలా హీరాము యెహోవా మందిరం విష
యంలో సొలొమోను రాజు చేయమన్న పనం
తటినీ పూర్తిచేశాడు. అతను వీటిని చేశాడు:[i]
**41** రెండు స్తంభాలు,[j] రెండు స్తంభాల మీదున్న
గుండ్రటి స్తంభ శీర్షాలు; రెండు స్తంభాల
మీదున్న రెండు గుండ్రటి శీర్షాల్ని కప్పడానికి
రెండు అల్లికలు;[k] **42** రెండు స్తంభాల మీదున్న
రెండు గుండ్రటి శీర్షాల్ని కప్పే రెండు అల్లికల్లో
ఒక్కో అల్లిక కోసం రెండు వరుసల దానిమ్మ

**7:34, 35** *లేదా "ఒకే భాగంగా." **7:35** #లేదా "ఫ్రేములు." **7:38** *లేదా "వ్యాసం నాలుగు మూరలు."

**7వ అధ్యా.**
a 1రా 6:29; 1రా 6:32
b 1రా 7:27
c 1రా 7:15, 46; 2ది 4:3
d నిర్గ 30:18
e 2ది 4:6, 10
f 1రా 7:13; 2ది 2:13
g నిర్గ 27:3; 2రా 25:14
h నిర్గ 24:6
i 2ది 4:11-17
j 1రా 7:15
k 1రా 7:17

**2వ వరుస**
a 1రా 7:20
b 1రా 7:27
c 1రా 7:38
d 1రా 7:23
e 1ది 22:14, 16
f నిర్గ 37:25
g నిర్గ 37:10
h నిర్గ 37:17; ప్రక 1:20
i నిర్గ 37:23
j యిర్మీ 52:18
k నిర్గ 25:29
l 1రా 6:31
m 1రా 6:33
n 2స 8:10-12

**8వ అధ్యా.**
o ప్రస 1:1
p 1ది 11:5
q 2స 6:17

పండ్లు చొప్పున 400 దానిమ్మ పండ్లు;[a]
**43** పది బండ్లు,[b] బండ్ల మీదున్న పది గంగా
ళాలు;[c] **44** సముద్రం,[d] సముద్రం కిందవున్న
12 ఎద్దులు; **45** బాల్చీలు, పారలు, గిన్నెలు,
అలాగే పాత్రలన్నీ; యెహోవా మందిరం కోసం
సొలొమోను రాజు చేయమన్నట్టు, హీరాము
వీటిని మెరుగుపెట్టిన రాగితో చేశాడు.
**46** రాజు వాటిని యొర్దాను ప్రాంతంలో సుక్కో
తుకు, సారెతానుకు మధ్య బంకమట్టి అచ్చుల్లో
పోత పోయించాడు.

**47** పాత్రలు చాలా ఎక్కువ ఉండడంతో సొలొ
మోను వాటన్నిటి బరువు తూకం వేయించలేదు.
కాబట్టి ఎంత రాగి ఉపయోగించబడిందో తెలియ
లేదు.[e] **48** యెహోవా మందిరం కోసం సొలొ
మోను వీటన్నిటినీ చేయించాడు: బంగారు ధూప
వేదిక,[f] సముఖపు రొట్టెలు* పెట్టడానికి బంగారు
బల్ల;[g] **49** స్వచ్ఛమైన బంగారు దీపస్తం
భాలు,[h] అత్యంత లోపలి గదికి ఎదురుగా కుడివై
పున ఐదు దీపస్తంభాలు, ఎడమవైపున ఐదు
దీపస్తంభాలు; బంగారంతో చేసిన వికసించిన
పువ్వులు, దీపాలు, పట్టుకార్లు;[i] **50** స్వచ్ఛ
మైన బంగారంతో చేసిన పళ్లేలు, ఒత్తులు కత్తిరించే
కత్తెరలు,[j] పాత్రలు, గిన్నెలు,[k] నిప్పు పాత్రలు;
లోపలి మందిరం, అంటే అతి పవిత్ర స్థలం తలు
పుల[l] కోసం, అలాగే ఆలయ మందిరపు* తలు
పుల[m] కోసం బంగారు ఆధారాలు.

**51** అలా సొలొమోను రాజు యెహోవా మంది
రానికి సంబంధించి చేయాల్సిన పని అంతటినీ
పూర్తి చేశాడు. తర్వాత అతను, తన తండ్రి
దావీదు ప్రతిష్ఠించిన* వాటిని[n] మందిరంలోకి
తీసుకొచ్చాడు; అతను వెండిబంగారాల్ని, వస్తు
వుల్ని యెహోవా మందిర ఖజానాల్లో పెట్టాడు.

**8** అప్పుడు సొలొమోను ఇశ్రాయేలు పెద్దల్ని,
గోత్ర పెద్దలందర్నీ, ఇశ్రాయేలు పూర్వీకుల
కుటుంబాల ప్రధానుల్ని సమావేశపర్చాడు.[o]
వాళ్లు దావీదు నగరం నుండి, అంటే సీయోను[p]
నుండి యెహోవా ఒప్పంద మందసాన్ని తీసుకురా
వడానికి[q] యెరూషలేములో ఉన్న సొలొమోను

**7:48** *లేదా "సన్నిధి రొట్టెలు." **7:50** *బహుశా పవిత్ర స్థలాన్ని సూచిస్తుండవచ్చు. **7:51** *అక్ష., "పవిత్రపర్చిన."

రాజు దగ్గరికి వచ్చారు. **2** ఏతనీము* నెలలో,
అంటే ఏడో నెలలో జరిగే పండుగ# సమయంలో[a]
ఇశ్రాయేలీయులందరూ సొలొమోను రాజు
ముందు సమావేశమయ్యారు. **3** అలా ఇశ్రా
యేలు పెద్దలందరూ వచ్చినప్పుడు యాజకులు
మందసాన్ని ఎత్తారు.[b] **4** వాళ్లు యెహోవా
మందసాన్ని, ప్రత్యక్ష గుడారాన్ని,[c] గుడారం
లోని పవిత్ర పాత్రలన్నిటినీ తీసుకొచ్చారు.
యాజకులు, లేవీయులు వాటిని తీసుకొచ్చారు.
**5** అప్పుడు సొలొమోను రాజు, అలాగే అతని
దగ్గరికి పిలిపించబడిన ఇశ్రాయేలు సమాజ
మంతా మందసం ముందు ఉన్నారు. అప్పుడు
లెక్కపెట్టలేనన్ని గొర్రెల్ని, పశువుల్ని బలి
అర్పించారు.[d]

**6** అప్పుడు యాజకులు యెహోవా ఒప్పంద
మందసాన్ని దాని స్థానంలోకి,[e] అంటే మందిరం
లోని అత్యంత లోపలి గది అయిన అతి పవిత్ర
స్థలంలోకి తీసుకొచ్చి, కెరూబుల రెక్కల కింద
ఉంచారు.[f]

**7** కెరూబుల రెక్కలు మందసం మీదికి చాప
బడి ఉన్నాయి. ఆ కెరూబులు మందసాన్ని, దాని
కర్రల్ని కప్పేశాయి.[g] **8** ఆ కర్రలు[h] ఎంత పొడ
వుగా ఉన్నాయంటే వాటి కొనలు అత్యంత లోపలి
గదికి ఎదురుగా ఉన్న పవిత్ర స్థలం నుండి కన
బడేవి, కానీ బయటి నుండి కనబడేవి కావు. అవి
ఈ రోజు వరకు అక్కడే ఉన్నాయి. **9** మంద
సంలో రెండు రాతి పలకలు[i] తప్ప ఇంకేమీ లేవు.
ఇశ్రాయేలీయులు ఐగుప్తు నుండి బయటికి వస్తు
న్నప్పుడు,[j] యెహోవా వాళ్లతో ఒప్పందం చేసిన
సమయంలో,[k] హోరేబు దగ్గర మోషే ఆ రెండు
రాతి పలకల్ని మందసంలో ఉంచాడు.[l]

**10** యాజకులు పవిత్ర స్థలం నుండి బయటికి
వచ్చినప్పుడు, యెహోవా మందిరం మేఘంతో[m]
నిండిపోయింది. **11** ఆ మేఘం వల్ల యాజ
కులు అక్కడ నిలబడి సేవ చేయలేకపోయారు,
ఎందుకంటే యెహోవా మందిరం యెహోవా మహి
మతో నిండిపోయింది.[n] **12** అప్పుడు సొలొ
మోను ఇలా అన్నాడు: "యెహోవా, నువ్వు దట్ట
మైన చీకట్లో[o] నివసిస్తావని చెప్పావు.

8:2 *అనుబంధం B15 చూడండి. #అంటే, పర్ణశాలల పండుగ.

**13** నేను నీ కోసం ఒక ఉన్నతమైన మందిరాన్ని,
నువ్వు శాశ్వతంగా నివసించడానికి ఒక నివాస
స్థలాన్ని నిర్మించాను."[a]

**14** తర్వాత రాజు ప్రజలవైపు తిరిగి, ఇశ్రా
యేలు సమాజమంతా నిలబడి ఉండగా వాళ్లం
దర్నీ దీవించడం మొదలుపెట్టాడు.[b] **15** సొలొ
మోను ఇలా అన్నాడు: "తన నోటితో నా
తండ్రైన దావీదుకు వాగ్దానం చేసి, తన చేతితో
దాన్ని నెరవేర్చిన ఇశ్రాయేలు దేవుడైన యెహోవా
స్తుతించబడాలి. ఆయన ఇలా వాగ్దానం చేశాడు:
**16** 'నేను నా ప్రజలైన ఇశ్రాయేలీయుల్ని ఐగుప్తు
నుండి బయటికి తీసుకొచ్చినప్పటి నుండి, నా
పేరు అక్కడ ఉండేలా[c] ఒక మందిరం కట్టడానికి
ఇశ్రాయేలు గోత్రాలన్నిట్లో ఏ నగరాన్నీ ఎంచు
కోలేదు; అయితే నా ప్రజలైన ఇశ్రాయేలీయుల
మీద నాయకునిగా దావీదును ఎంచుకున్నాను.'
**17** ఇశ్రాయేలు దేవుడైన యెహోవా పేరు కోసం
ఒక మందిరం కట్టాలని నా తండ్రైన దావీదు
తన హృదయంలో కోరుకున్నాడు.[d] **18** కానీ
యెహోవా నా తండ్రైన దావీదుతో ఇలా అన్నాడు,
'నా పేరు కోసం ఒక మందిరం కట్టాలని నీ
హృదయంలో కోరుకున్నావు, అది మంచిదే.
**19** అయితే, ఆ మందిరాన్ని నువ్వు కట్టవు, నీకు
పుట్టబోయే* నీ కుమారుడు నా పేరు కోసం మంది
రాన్ని కడతాడు.'[e] **20** యెహోవా తన వాగ్దా
నాన్ని నెరవేర్చాడు. యెహోవా వాగ్దానం చేసినట్టే,
నా తండ్రైన దావీదు స్థానంలో నేను రాజునై,
ఇశ్రాయేలు సింహాసనం మీద కూర్చున్నాను.
ఇశ్రాయేలు దేవుడైన యెహోవా పేరు కోసం
మందిరాన్ని కూడా కట్టాను,[f] **21** యెహోవా
మన పూర్వీకుల్ని ఐగుప్తు దేశం నుండి
బయటికి తీసుకొస్తున్నప్పుడు ఆయన వాళ్లతో
చేసిన ఒప్పందపు రాతి పలకలు ఉన్న మందసం[g]
కోసం అందులో ఒక స్థలాన్ని కూడా ఏర్పాటు
చేశాను."

**22** తర్వాత సొలొమోను ఇశ్రాయేలు సమా
జమంతా చూస్తుండగా, యెహోవా బలిపీఠం
ఎదుట నిలబడి ఆకాశం వైపు చేతులు చాపి,[h]
**23** ఇలా అన్నాడు: "ఇశ్రాయేలు దేవా,
యెహోవా, పైన ఆకాశంలో గానీ కింద భూమ్మీద

8:19 *అక్ష., "నీ గర్భవాసం నుండి వచ్చే."

**8వ అధ్యా.**
a లేవీ 23:34; ద్వితీ 16:13
b 1ది 15:2, 15
c నిర్గ 40:2
d 1ది 16:1
e నిర్గ 26:33; ప్రక 11:19
f కీర్త 80:1; యెహె 10:5
g నిర్గ 25:20
h నిర్గ 37:4
i ద్వితీ 4:13; హెబ్రీ 9:4
j నిర్గ 19:1; సం 10:11, 12
k నిర్గ 24:8
l నిర్గ 40:20
m నిర్గ 40:34; లేవీ 16:2
n నిర్గ 40:35; యెహె 10:4; యెహె 43:4; యెహె 44:4; అపొ 7:55; ప్రక 21:23
o ద్వితీ 5:22; కీర్త 18:11; కీర్త 97:2

**2వ వరుస**
a కీర్త 78:69; కీర్త 132:13, 14
b 2ది 6:3-11
c ద్వితీ 12:11
d 2స 7:1-3; 1ది 17:1, 2
e 2స 7:12, 13
f 1ది 28:5, 6
g నిర్గ 34:28; ద్వితీ 9:9; ద్వితీ 31:26
h 2ది 6:12

గానీ నీలాంటి దేవుడు లేడు.[a] నిండు హృద
యంతో నీ ముందు నడుచుకునే నీ సేవకుల
విషయంలో నువ్వు నీ ఒప్పందానికి కట్టుబడివుం
టావు, వాళ్లమీద విశ్వసనీయ ప్రేమ చూపిస్తావు.[b]
24 నీ సేవకుడైన నా తండ్రి దావీదుకు నువ్వు
చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నావు. నీ నోటితో
నువ్వే ఆ వాగ్దానం చేశావు, ఈ రోజు నువ్వే నీ
చేతితో దాన్ని నెరవేర్చావు.[c] 25 ఇశ్రాయేలు
దేవా, యెహోవా, నువ్వు నీ సేవకుడైన నా
తండ్రి దావీదుకు చేసిన ఈ వాగ్దానాన్ని ఇప్పుడు
నిలబెట్టుకో: ‘నువ్వు నా ఎదుట నడుచుకున్నట్టు,
నీ కుమారులు కూడా తమ ప్రవర్తన విషయంలో
జాగ్రత్తగా ఉంటే, ఇశ్రాయేలు సింహాసనం మీద
నా ఎదుట కూర్చునే ఒక వ్యక్తి నీ వంశంలో
ఎప్పుడూ ఉంటాడు’ అని నువ్వు అన్నావు.[d]
26 ఇశ్రాయేలు దేవా, నీ సేవకుడైన నా తండ్రి
దావీదుకు నువ్వు చేసిన ఆ వాగ్దానాన్ని దయచేసి
నెరవేర్చు.

27 “అయితే, దేవుడు నిజంగా భూమ్మీద నివ
సిస్తాడా?[e] ఇదిగో! ఆకాశ మహాకాశాలే నీకు
సరిపోవు;[f] అలాంటిది, నేను కట్టించిన ఈ
మందిరం ఎలా సరిపోతుంది?[g] 28 నా దేవా,
యెహోవా, ఇప్పుడు నీ సేవకుని ప్రార్థనను,
అనుగ్రహం కోసం చేసే విన్నపాన్ని ఆలకించు;
ఈ రోజు, సహాయం కోసం నీ సేవకుడు పెట్టే
మొరను, నీ ఎదుట చేస్తున్న ప్రార్థనను విను.
29 ‘నా పేరు ఇక్కడ ఉంటుంది’[h] అని నువ్వు ఏ
మందిరం గురించైతే చెప్పావో, దానివైపుకు
తిరిగి నీ సేవకుడు చేసే ప్రార్థనను వినేలా నీ
కళ్లు రాత్రింబగళ్లు ఈ మందిరాన్ని కనిపెట్టుకొని
ఉండాలి.[i] 30 అనుగ్రహం కోసం నీ సేవకుడు
చేసే విన్నపాన్ని, ఈ స్థలం వైపు తిరిగి నీ ప్రజ
లైన ఇశ్రాయేలీయులు చేసే విన్నపాన్ని విను,
నువ్వు పరలోకంలోని నీ నివాస స్థలం[j] నుండి
వినాలి; అవును, నువ్వు విని క్షమించాలి.[k]

31 “ఒక వ్యక్తి తన తోటివాడి విషయంలో
తప్పు చేశాడని నిందించబడితే, ఆ తోటి
వాడు అతనితో ఒట్టు* వేయించవచ్చు. అతను
తాను ఒట్టు వేసిన కారణంగా ఈ మందిరం
లోని నీ బలిపీఠం ముందుకు వచ్చినప్పుడు,
32 నువ్వు పరలోకం నుండి విని నీ సేవకులకు
న్యాయం తీర్చాలి. దుష్టుణ్ణి అపరాధిగా* తీర్పు
తీర్చి, అతను చేసిన తప్పును అతని తలమీదికే
రప్పించాలి; నీతిమంతుణ్ణి నిర్దోషిగా# తీర్పుతీర్చి,
అతని నీతిని బట్టి అతనికి ప్రతిఫలం ఇవ్వాలి.[a]

33 “నీ ప్రజలైన ఇశ్రాయేలీయులు నీకు వ్యతి
రేకంగా పాపం చేస్తూ ఉండడం వల్ల శత్రువు
చేతిలో ఓడిపోయినప్పుడు,[b] వాళ్లు నీ దగ్గరికి
తిరిగొచ్చి నీ పేరును మహిమపర్చి,[c] అనుగ్రహం
కోసం ఈ మందిరంలో ప్రార్థించి మొరపెట్టు
కుంటే,[d] 34 నువ్వు పరలోకం నుండి విని,
నీ ప్రజలైన ఇశ్రాయేలీయుల పాపాన్ని క్షమించి,
వాళ్ల పూర్వీకులకు నువ్వు ఇచ్చిన దేశానికి
వాళ్లను వెనక్కి తీసుకురావాలి.

35 “వాళ్లు నీకు వ్యతిరేకంగా పాపం చేస్తూ
ఉండడం వల్ల[e] ఆకాశం మూయబడి వర్షాలు
కురవనప్పుడు,[f] నువ్వు వాళ్లను బాధించిన కార
ణంగా వాళ్లు ఈ స్థలం వైపు తిరిగి ప్రార్థించి,
నీ పేరును మహిమపర్చి, తమ పాపాల నుండి
వెనక్కి తిరిగితే,[g] 36 నువ్వు పరలోకం నుండి
విని, నీ సేవకులూ నీ ప్రజలూ అయిన ఇశ్రాయే
లీయుల పాపాన్ని క్షమించాలి, వాళ్లు నడవాల్సిన
మంచి మార్గం గురించి వాళ్లకు ఉపదేశించాలి;[h]
నీ ప్రజలకు నువ్వు వారసత్వంగా ఇచ్చిన నీ
దేశంలో వర్షం కురిపించాలి.[i]

37 “దేశంలో కరువు గానీ,[j] తెగులు గానీ,
వడగాలి గానీ, మొక్కల తెగులు* గానీ,[k]
మిడతల దండు గానీ తిండిబోతు మిడతలు#
గానీ వస్తే; లేదా శత్రువు వాళ్ల దేశంలోని ఏ నగ
రాన్నైనా ముట్టడిస్తే, లేదా వేరే ఏదైనా తెగులు
గానీ రోగం గానీ వస్తే; 38 ఏ మనిషి గానీ
నీ ప్రజలైన ఇశ్రాయేలీయులందరూ గానీ (ఎందు
కంటే, ప్రతీ ఒక్కరికి వాళ్ల హృదయంలో ఉన్న
వేదన తెలుసు)[l] ఈ మందిరం వైపు చేతులు
చాపి ఎలాంటి ప్రార్థన చేసినా, అనుగ్రహం
కోసం ఎలాంటి విన్నపం చేసినా,[m] 39 నువ్వు

8:31 *ఇక్కడ ఒట్టు అని అనువదించిన హీబ్రూ పదంలో, తప్పుగా ఒట్టువేయడం వల్ల వచ్చే శిక్ష కూడా ఉంది.

8:32 *అక్ష., “దుష్టునిగా.” #అక్ష., “నీతిమంతునిగా.” 8:37 *అక్ష., “బూజు.” #లేదా “గొల్లభామలు.”

**8వ అధ్యా.**
a నిర్గ 15:11; 1స 2:2; 2స 7:22
b ద్వితీ 7:9; 2ది 6:14-17
c 2స 7:12, 13
d 1రా 2:4; కీర్త 132:12
e యెష 66:1
f కీర్త 148:13; యిర్మీ 23:24
g 2ది 2:6; 2ది 6:18-21; నెహె 9:6; అపో 17:24
h నిర్గ 20:24; 2స 7:13
i దాని 6:10; 1పే 3:12
j కీర్త 33:13
k 2ది 7:13, 14; దాని 9:19

**2వ వరుస**
a యోబు 34:11
b లేవీ 26:14, 17; యెహో 7:8, 11; 2రా 17:6, 7
c నెహె 1:11
d 2రా 19:19, 20
e యెహె 14:13
f లేవీ 26:19
g 2ది 6:26, 27
h యెష 30:20; యెష 54:13
i 1రా 18:1
j లేవీ 26:16; 2రా 6:25
k ద్వితీ 28:21, 22; ఆమో 4:9
l సామె 14:10
m 2ది 33:12, 13

నీ నివాస స్థలమైన పరలోకం[a] నుండి విని,
క్షమించి, చర్య తీసుకోవాలి; ప్రతీ ఒక్కరికి వాళ్ల
వాళ్ల ప్రవర్తన అంతటినిబట్టి ప్రతిఫలం ఇవ్వాలి.[b]
ఎందుకంటే వాళ్ల హృదయం నీకు తెలుసు
(ప్రతీ మనిషి హృదయం నిజంగా నీకు మాత్రమే
తెలుసు).[c] **40** అప్పుడు నువ్వు మా పూర్వీకు
లకు ఇచ్చిన దేశంలో తాము బ్రతికినంత కాలం
నీకు భయపడతారు.

**41** "అంతేకాదు, నీ ప్రజలుకాని వాళ్లు, అంటే
ఇశ్రాయేలీయులుకాని విదేశీయులు ఎవరైనా నీ
పేరు* గురించి విని దూరదేశం నుండి వస్తే[d]
**42** (వాళ్లు నీ గొప్ప పేరు గురించి, నీ బలమైన
చెయ్యి గురించి, చాచిన బాహువు గురించి విని),
వాళ్లు వచ్చి ఈ మందిరం వైపు తిరిగి ప్రార్థిస్తే,
**43** నువ్వు నీ నివాస స్థలమైన పరలోకం నుండి
విని, ఆ విదేశీయులు నిన్ను కోరేవన్నీ నువ్వు
చేయాలి. అప్పుడు భూమ్మీది దేశాలవాళ్లందరూ
నీ పేరును తెలుసుకొని, నీ ప్రజలైన ఇశ్రాయే
లీయుల్లాగే నీకు భయపడతారు.[e] అలాగే నేను
కట్టించిన ఈ మందిరానికి నీ పేరు పెట్టబడిందని
తెలుసుకుంటారు.

**44** "నువ్వు పంపించే దారిలో, నీ ప్రజలు
తమ శత్రువు మీద యుద్ధానికి వెళ్లినప్పుడు,[f]
వాళ్లు నువ్వు ఎంచుకున్న నగరం[g] వైపు, నీ
పేరు కోసం నేను కట్టించిన మందిరం వైపు తిరిగి
యెహోవాకు ప్రార్థిస్తే,[h] **45** వాళ్ల ప్రార్థనను,
అనుగ్రహం కోసం వాళ్లు చేసే విన్నపాన్ని నువ్వు
పరలోకంనుండి విని వాళ్లకు న్యాయం చేయి.

**46** "వాళ్లు నీకు వ్యతిరేకంగా పాపం చేసి
నప్పుడు (ఎందుకంటే, పాపం చేయని వ్యక్తి
ఎవ్వరూ లేరు),[i] నీకు వాళ్లమీద ఎంతో కోప
మొచ్చి నువ్వు వాళ్లను శత్రువు చేతికి అప్పగిస్తే,
ఆ శత్రువు వాళ్లను దూరదేశానికి గానీ దగ్గరి
దేశానికి గానీ బందీలుగా తీసుకెళ్తే;[j] **47** వాళ్లు
బందీలుగా తీసుకెళ్లబడిన దేశంలో తమ తప్పు
తెలుసుకొని,[k] నీ దగ్గరికి తిరిగొచ్చి,[l] తాము బందీ
లుగా ఉన్న దేశంలో, 'మేము పాపం చేశాం, తప్పు
చేశాం; చెడ్డగా ప్రవర్తించాం' [m] అంటూ అనుగ్రహం
కోసం నిన్ను వేడుకొని,[n] **48** తమను బందీ
లుగా తీసుకెళ్లిన శత్రువుల దేశంలో వాళ్లు నిండు
హృదయంతో, నిండు ప్రాణంతో* నీ దగ్గరికి తిరి
గొచ్చి, నువ్వు వాళ్ల పూర్వీకులకు ఇచ్చిన దేశం
వైపు, నువ్వు ఎంచుకున్న నగరం వైపు, నీ పేరు
కోసం నేను కట్టించిన ఈ మందిరం వైపు తిరిగి
నీకు ప్రార్థిస్తే,[a] **49** నువ్వు నీ నివాస స్థలమైన
పరలోకం నుండి వాళ్ల ప్రార్థనను, అనుగ్రహం
కోసం వాళ్లు చేసే విన్నపాన్ని విని వాళ్లకు
న్యాయం చేసి, **50** నీకు వ్యతిరేకంగా పాపం
చేసిన నీ ప్రజల్ని క్షమించు. వాళ్లు నీకు వ్యతి
రేకంగా చేసిన అపరాధాలన్నిటినీ క్షమించు. వాళ్ల
శత్రువులు వాళ్ల మీద జాలి చూపించేలా చేయి,
అప్పుడు వాళ్లు నీ ప్రజల మీద జాలి చూపిస్తారు[b]
**51** (ఎందుకంటే, వాళ్లు నీ ప్రజలు, నీ ఆస్తి;[c]
నువ్వు వాళ్లను ఐగుప్తులో నుండి, అంటే ఇనుప
కొలిమిలో నుండి బయటికి తీసుకొచ్చావు).[d]
**52** అనుగ్రహం కోసం నీ సేవకుడు చేసే
విన్నపం మీద, నీ ప్రజలైన ఇశ్రాయేలీయులు చేసే
విన్నపం మీద నీ దృష్టి నిలుపు; వాళ్లు నీకు
ఎప్పుడు ప్రార్థించినా* చెవులారా ఆలకించు.[e]
**53** సర్వోన్నత ప్రభువా, యెహోవా, నువ్వు మా
పూర్వీకుల్ని ఐగుప్తు నుండి బయటికి తీసుకొస్తు
న్నప్పుడు, నీ సేవకుడైన మోషేద్వారా తెలియజేసి
నట్టు, నువ్వు భూమ్మీదున్న దేశాలన్నిటిలో నుండి
వాళ్లను నీ ఆస్తిగా ప్రత్యేకపర్చావు."[f]

**54** సొలొమోను యెహోవాకు ఈ ప్రార్థనంత
టినీ, అనుగ్రహం కోసం విన్నపాన్ని చేయడం
ముగించిన తర్వాత, అతను యెహోవా బలిపీఠం
ఎదుట నుండి లేచాడు. అతను అప్పటివ
రకు అక్కడ మోకాళ్లూని ఆకాశంవైపు
చేతులు చాపి ప్రార్థిస్తూ ఉన్నాడు. **55** తర్వాత
అతను నిలబడి ఇశ్రాయేలు సమాజమంత
టినీ బిగ్గరగా ఇలా దీవించాడు: **56** "తాను
వాగ్దానం చేసినట్టు తన ప్రజలైన ఇశ్రాయేలీ
యులకు విశ్రాంతి స్థలాన్ని ఇచ్చిన యెహోవా
స్తుతించబడాలి;[g] ఆయన తన సేవకుడైన
మోషే ద్వారా చేసిన మంచి వాగ్దానమంతటిలో
ఒక్కమాట కూడా తప్పిపోలేదు.[h] **57** మన
దేవుడైన యెహోవా మన పూర్వీకులతో ఉన్నట్టే
మనతో కూడా ఉండాలి.[i] ఆయన మనల్ని

**8వ అధ్యా.**
a యెష 63:15
b యోబు 34:11
c 1స 16:7
1ది 28:9
యిర్మీ 17:10
d సం 9:14
రూతు 1:16
2రా 5:15
యెష 56:6, 7
అపో 8:27
e కీర్త 102:15
f నిర్గ 23:31
1రా 20:13
g కీర్త 78:68
h 2ది 14:11
2ది 20:5, 6
i కీర్త 51:5
కీర్త 130:3
ప్రస 7:20
రోమా 3:23
1యో 1:8
j ద్వితీ 28:15, 36
2రా 17:6
2రా 25:21
k లేవీ 26:40
l ద్వితీ 30:1, 2
m నెహె 1:6
కీర్త 106:6
సామె 28:13
దాని 9:5
n ద్వితీ 4:27, 29
2ది 33:12, 13

**2వ వరుస**
a దాని 6:10
b 2ది 30:9
ఎజ్రా 7:28
నెహె 2:7, 8
c నిర్గ 19:5
ద్వితీ 9:26
d ద్వితీ 4:20
e కీర్త 86:5
కీర్త 145:18
f నిర్గ 19:6
ద్వితీ 32:9
g 1రా 4:24, 25
h ద్వితీ 10:11
యెహో 21:45
i ద్వితీ 31:6
యెహో 1:5
2ది 32:7
కీర్త 46:7

8:41 *లేదా "ప్రఖ్యాతి."

8:48 *పదకోశం చూడండి. 8:52 *లేదా "నిన్ను ఏమి అడిగినా."

విడిచిపెట్టకుండా, వదిలేయకుండా ఉండాలి.[a]
**58** మనం ఆయన మార్గాల్లో నడిచేలా, పాటించ
మని ఆయన మన పూర్వీకులకు చెప్పిన
తన ఆజ్ఞలకు, నియమాలకు, తీర్పులకు మనం
లోబడేలా ఆయన మన హృదయాల్ని తనవై
పుకు తిప్పుకోవాలి.[b] **59** అనుగ్రహం కోసం
నేను యెహోవాను వేడుకున్న ఈ మాటల్ని
మన దేవుడైన యెహోవా రాత్రింబగళ్లు గుర్తుం
చుకుని, ప్రతీరోజు అవసరాన్ని బట్టి ఆయన
తన సేవకునికి, తన ప్రజలైన ఇశ్రాయేలీ
యులకు న్యాయం చేయాలి. **60** అప్పుడు
భూమ్మీది ప్రజలందరూ యెహోవాయే సత్యదే
వుడని, ఆయన తప్ప వేరొక దేవుడు లేడని[c]
తెలుసుకుంటారు![d] **61** కాబట్టి మీరు ఈ
రోజు చేస్తున్నట్టే మన దేవుడైన యెహోవా నియ
మాల ప్రకారం నడుచుకుంటూ, ఆయన ఆజ్ఞల్ని
పాటిస్తూ సంపూర్ణ* హృదయంతో[e] ఆయన్ని
సేవించండి."

**62** అప్పుడు రాజు, అతనితోపాటు ఉన్న
ఇశ్రాయేలీయులందరూ యెహోవా ఎదుట
పెద్ద ఎత్తున బలులు అర్పించారు. **63** సొలొ
మోను 22,000 ఎద్దుల్ని, 1,20,000 గొర్రెల్ని
యెహోవాకు సమాధాన బలులుగా[f] అర్పించాడు.
అలా రాజు, ఇశ్రాయేలీయులందరూ యెహోవా
మందిరాన్ని ప్రతిష్ఠించారు.[g] **64** రాజు ఆ
రోజున దహనబలుల్ని, ధాన్యార్పణల్ని, సమా
ధాన బలుల కొవ్విన భాగాల్ని అర్పించాల్సి ఉంది
కాబట్టి అతను యెహోవా మందిరం ఎదుట
ఉన్న ప్రాంగణం మధ్యభాగాన్ని పవిత్రపర్చాడు.
ఎందుకంటే యెహోవా ఎదుట ఉన్న రాగి బలి
పీఠం[h] దహనబలులకు, ధాన్యార్పణలకు, సమా
ధాన బలుల కొవ్విన[i] భాగాలకు సరిపోలేదు.
**65** ఆ సమయంలో సొలొమోను ఇశ్రాయేలీ
యులందరితో, అంటే లెబో-హమాతు* నుండి
కింద ఐగుప్తు వాగు#[j] వరకు ఉన్న గొప్ప సమా
జంతో కలిసి మన దేవుడైన యెహోవా ఎదుట
7 రోజులు, తర్వాత మరో 7 రోజులు, మొత్తం
14 రోజులు పండుగ జరిపాడు.[k] **66** తర్వాతి*
రోజు అతను ప్రజల్ని పంపించేశాడు. వాళ్లు
రాజును దీవించి, యెహోవా తన సేవకుడైన
దావీదు మీద, తన ప్రజలైన ఇశ్రాయేలీయుల
మీద చూపించిన మంచితనం[a] అంతటిని బట్టి
ఉల్లాసంతో, హృదయానందంతో తమ ఇళ్లకు వెళ్లి
పోయారు.

**9** సొలొమోను యెహోవా మందిరాన్ని, రాజ
భవనాన్ని, తాను కోరుకున్న ప్రతీ
దాన్ని కట్టించడం పూర్తిచేసిన తర్వాత,[b]
**2** యెహోవా గిబియోనులో కనిపించినట్టే సొలొ
మోనుకు రెండోసారి కలలో కనిపించాడు.
**3** యెహోవా అతనితో ఇలా అన్నాడు: "నువ్వు
నా ముందు చేసిన ప్రార్థనను, అనుగ్రహం కోసం
నువ్వు చేసిన విన్నపాన్ని నేను విన్నాను. నా
పేరును శాశ్వతంగా అక్కడ ఉంచడం ద్వారా,[c]
నువ్వు కట్టిన ఈ మందిరాన్ని నేను పవిత్ర
పర్చాను; నా దృష్టి, నా హృదయం ఎప్పుడూ
అక్కడ ఉంటాయి.[d] **4** అయితే నువ్వు నేను
ఆజ్ఞాపించినవన్నీ చేస్తూ[e] నా నియమాలకు,
తీర్పులకు లోబడుతూ[f] నీ తండ్రి దావీదులా
నా ఎదుట యథార్థ హృదయంతో,[g] నిజాయి
తీగా[h] నడుచుకుంటే,[i] **5** 'ఇశ్రాయేలు సింహా
సనం మీద కూర్చునే ఒక వ్యక్తి నీ రాజవం
శంలో ఎప్పుడూ ఉంటాడు'[j] అని నేను నీ తండ్రి
దావీదుకు వాగ్దానం చేసినట్టు, ఇశ్రాయేలు మీద
నీ రాజ్య సింహాసనాన్ని ఎల్లప్పుడూ స్థిరప
రుస్తాను. **6** అయితే మీరు గానీ, మీ
కుమారులు గానీ నన్ను అనుసరించడం
మానేసి, నేను మీకు ఇచ్చిన నా ఆజ్ఞల్ని, శాస
నాల్ని పాటించకుండా, వెళ్లి వేరే దేవుళ్లను
సేవించి వాటికి మొక్కితే,[k] **7** నేను ఇశ్రాయేలీ
యులకు ఇచ్చిన దేశం నుండి వాళ్లను కొట్టి
వేస్తాను,[l] నా పేరు కోసం నేను పవిత్రపర్చిన
ఈ మందిరాన్ని నా కళ్లముందు ఉండకుండా
తీసేస్తాను,[m] అన్నిదేశాలు ఇశ్రాయేలీయుల్ని
ఈసడించుకుంటాయి,* అపహాస్యం చేస్తాయి.[n]
**8** ఈ మందిరం శిథిలాల దిబ్బ అవుతుంది.[o] దీని
పక్కన నుండి వెళ్లే ప్రతీ ఒక్కరు ఆశ్చర్యంగా
చూస్తూ, ఈల వేస్తూ, 'యెహోవా ఈ దేశాన్ని, ఈ

**8:61** *లేదా "పూర్తిగా అంకితమైన." **8:65** *లేదా "హమాతు ప్రవేశ ద్వారం." #పదకోశం చూడండి. **8:66** *అక్ష., "ఎనిమిదో," అంటే, రెండో ఏడురోజుల సమయం తర్వాతి రోజు.

**9:7** *లేదా "ఇశ్రాయేలీయుల మీద సామెత చెప్పుకుంటాయి."

**8వ అధ్యా.**
a యెష 41:10, హెబ్రీ 13:5
b కీర్త 86:11, 2థె 3:5
c ద్వితీ 4:35, 39, యెష 44:6
d 1స 17:46, యెహె 36:23
e ద్వితీ 18:13, 2రా 20:3, 1ది 28:9, మత్త 22:37
f లేవీ 3:1
g ఎజ్రా 6:16, నెహె 12:27
h 2ది 4:1
i లేవీ 3:16
j ఆది 15:18, సం 34:5, 8
k లేవీ 23:34

**2వ వరుస**
a కీర్త 31:19, యెష 63:7, యిర్మీ 31:12

**9వ అధ్యా.**
b 2ది 8:1, ప్రస 2:4
c ద్వితీ 12:5, 6, 1రా 8:28, 29
d 2ది 6:40, 2ది 16:9, కీర్త 132:13
e ప్రస 12:13
f 2ది 7:17, 18
g కీర్త 78:70, 72
h 1ది 29:17
i 1రా 3:6
j 2స 7:16, 17, 1రా 2:4, కీర్త 89:20, 29
k 1రా 11:4
l లేవీ 18:28, ద్వితీ 4:26, 2స 7:14, 2రా 17:22, 23, కీర్త 89:30-32
m 2రా 25:9, 10, 2ది 15:2
n కీర్త 44:14
o 2ది 36:19, యెష 64:11

మందిరాన్ని ఎందుకు ఇలా చేశాడు?’ అని చెప్పు
కుంటారు.[a] **9** అప్పుడు వాళ్లు ఇలా అంటారు,
‘ఎందుకంటే వాళ్లు తమ పూర్వీకుల్ని ఐగుప్తు
దేశం నుండి బయటికి తీసుకొచ్చిన తమ దేవుడైన
యెహోవాను విడిచిపెట్టారు; వేరే దేవుళ్లను హత్తు
కుని వాటికి మొక్కి, వాటిని సేవించారు. అందుకే
యెహోవా వాళ్ల మీద ఈ విపత్తునంతటినీ తీసు
కొచ్చాడు.’ ”[b]

**10** సొలొమోను 20 సంవత్సరాల్లో రెండు
భవనాల్ని అంటే యెహోవా మందిరాన్ని, రాజభ
వనాన్ని కట్టించడం పూర్తిచేశాడు.[c] **11** తూరు
రాజైన హీరాము[d] సొలొమోనుకు దేవదారు, సర
ళవృక్ష మ్రానుల్ని, సొలొమోను కోరుకున్నంత
బంగారాన్ని పంపించాడు. కాబట్టి సొలొమోను
రాజు హీరాముకు గలిలయ ప్రాంతంలో 20 నగ
రాల్ని ఇచ్చాడు. **12** సొలొమోను తనకిచ్చిన
నగరాల్ని చూడడానికి హీరాము తూరు నుండి
వచ్చాడు, కానీ అవి అతనికి నచ్చలేదు.*
**13** అతను, “నా సహోదరుడా, నువ్వు నాకు
ఇలాంటి నగరాలు ఇచ్చావేంటి?” అన్నాడు.
కాబట్టి అవి నేటివరకు కాబూల్ దేశం* అని
పిలవబడుతున్నాయి. **14** ఈలోపు హీరాము
సొలొమోను రాజుకు 120 తలాంతుల* బంగారం
పంపించాడు.[e]

**15** సొలొమోను యెహోవా మందిరాన్ని,
తన రాజభవనాన్ని, మిల్లోను,*[f] యెరూషలేము
ప్రాకారాన్ని, అలాగే హాసోరును,[g] మెగిద్దోను,[h]
గెజెరును[i] కట్టించడం కోసం వెట్టిచాకిరి చేయ
డానికి పిలిపించిన వాళ్ల[j] వివరాలు ఇవి.
**16** (ఐగుప్తు రాజైన ఫరో గెజెరును స్వాధీనం
చేసుకుని దాన్ని అగ్నితో కాల్చేశాడు. అతను ఆ
నగరంలో నివసిస్తున్న కనానీయుల్ని[k] కూడా
చంపాడు. అతను ఆ నగరాన్ని తన కూతు
రికి అంటే సొలొమోను భార్యకు పెళ్లి కానుకగా*
ఇచ్చాడు.) **17** సొలొమోను గెజెరును, దిగువ
బేత్‌-హోరోనును పటిష్ఠం చేశాడు;[a] **18** అంతే
కాదు బాలాతును,[b] ఇశ్రాయేలు దేశంలో* ఎడా
రిలో ఉన్న తామారును, **19** అలాగే సొలొ
మోను తన గోదాముల నగరాలన్నిటినీ, రథాల
నగరాల్ని,[c] గుర్రపురౌతుల నగరాల్ని కట్టించాడు.
అతను యెరూషలేములో, లెబానోనులో, తన
పరిపాలన కింద ఉన్న దేశమంతటిలో తాను
కోరుకున్న ప్రతీది కట్టించాడు. **20** ఇశ్రాయే
లీయులుకాని అమోరీయుల, హిత్తీయుల, పెరిజ్జీ
యుల, హివ్వీయుల, యెబూసీయుల[d] వంశస్థుల
విషయానికొస్తే, **21** అంటే దేశంలో ఇశ్రా
యేలీయులు నాశనం చేయలేకపోయిన మిగిలి
నవాళ్ల విషయానికొస్తే, ఈ రోజు వరకు
సొలొమోను వాళ్లతో వెట్టిచాకిరి చేయిస్తున్నాడు.[e]
**22** అయితే సొలొమోను ఇశ్రాయేలీయుల్లో
ఎవర్నీ దాసులుగా చేయలేదు.[f] వాళ్లు అతని
యోధులుగా, సేవకులుగా, అధిపతులుగా, అధి
కారులుగా, అలాగే అతని రథసారథుల మీద,
గుర్రపురౌతుల మీద అధిపతులుగా ఉన్నారు.
**23** సొలొమోను పనుల్ని చూసుకునే ముఖ్య ఉప
పాలకులు 550 మంది ఉన్నారు, వీళ్లు పనివాళ్ల
మీద పర్యవేక్షకులు.[g]

**24** ఫరో కూతురు[h] దావీదు నగరం నుండి
తన సొంత ఇంటికి వచ్చింది. ఆ ఇంటిని సొలొ
మోను ఆమె కోసం కట్టించాడు; ఆ తర్వాత అతను
మిల్లోను* కట్టించాడు.

**25** సొలొమోను యెహోవా కోసం కట్టిం
చిన బలిపీఠం మీద సంవత్సరానికి మూడుసార్లు[i]
దహనబలుల్ని, సమాధాన బలుల్ని అర్పించే
వాడు;[j] అంతేకాదు యెహోవా ఎదుట ఉన్న
బలిపీఠం మీద బలులు అర్పించి వాటి పొగ
పైకిలేచేలా చేశాడు. అలా అతను మందిరాన్ని
పూర్తిచేశాడు.[k]

**26** అంతేకాదు, సొలొమోను రాజు ఎసో
న్గెబెరులో[l] ఒక నౌకాదళాన్ని కూడా తయారు
చేశాడు. ఈ ఎసోన్గెబెరు, ఎదోము దేశంలో
ఎర్రసముద్రం తీరాన ఏలతు దగ్గర ఉంది.[m]
**27** హీరాము అనుభవమున్న నావికులైన తన

**9:12** *అక్ష., “అతని దృష్టికి సరైనవి అనిపించ లేదు.” **9:13** *లేదా “పనికిరాని దేశం” అయ్యుంటుంది. **9:14** *అప్పట్లో ఒక తలాంతు 34.2 కిలోలతో సమానం. అనుబంధం B14 చూడండి. **9:15, 24** *ఈ హీబ్రూ పదం, కోటలాంటి నిర్మాణాన్ని సూచిస్తుండవచ్చు. అక్ష., “మట్టిదిబ్బను.” **9:16** *లేదా “కట్నంగా.”

**9:18** *అక్ష., “దేశం లోపల.”

**9వ అధ్యా.**
a ద్వితీ 29:24, 25; యిర్మీ 22:8, 9
b ద్వితీ 28:64; యిర్మీ 5:19; యిర్మీ 12:7
c 1రా 6:37–7:1
d 1రా 5:1, 7
e 1రా 10:21
f 2స 5:9; 1రా 11:27; 2రా 12:20
g యెహో 19:32, 36
h యెహో 17:11; న్యా 5:19; 2రా 9:27
i న్యా 1:29
j 1రా 4:6; 1రా 5:13
k యెహో 16:10

**2వ వరుస**
a యెహో 16:1, 3; 2ది 8:4-6
b యెహో 19:44, 48
c 1రా 4:26
d సం 13:29; ద్వితీ 7:1; న్యా 1:21
e ఆది 9:25
f లేవీ 25:39
g 1రా 5:16; 2ది 2:18
h 1రా 3:1; 2ది 8:11
i నిర్గ 23:14
j 2ది 8:12, 13
k 2ది 8:16
l ద్వితీ 2:8
m 2ది 8:17, 18

సేవకుల్ని సొలొమోను సేవకులతో కలిసి పనిచే
యడానికి ఆ నౌకాదళంతో పాటు పంపించాడు.[a]
28 వాళ్లు ఓఫీరుకు[b] వెళ్లి, అక్కడి నుండి 420
తలాంతుల బంగారాన్ని సొలొమోను రాజు దగ్గ
రికి తీసుకొచ్చారు.

10 షేబ దేశపు రాణి, యెహోవా పేరు వల్ల
సొలొమోనుకు కలిగిన పేరుప్రఖ్యా
తుల గురించి విన్నది.[c] కాబట్టి ఆమె చిక్కు
ప్రశ్నలతో* సొలొమోనును పరీక్షించడానికి
వచ్చింది.[d] 2 ఆమె గొప్ప పరివారంతో యెరూ
షలేముకు వచ్చింది;[e] ఒంటెల మీద సాంబ్రాణి
తైలం,[f] పెద్ద మొత్తంలో బంగారం, రత్నాలు తీసు
కొచ్చింది. ఆమె సొలొమోను దగ్గరికి వచ్చి తన
మనసులో ఉన్న వాటన్నిటి గురించి అతనితో
మాట్లాడింది. 3 సొలొమోను ఆమె ప్రశ్నలన్ని
టికీ జవాబు చెప్పాడు. వాటిలో రాజు వివరిం
చలేనిదంటూ ఏదీ లేదు.

4 షేబ దేశపు రాణి సొలొమోను తెలివి
అంతటినీ[g] అతను కట్టించిన రాజభవనాన్ని,
5 అతని బల్ల మీది ఆహారాన్ని,[h] అతని అధికా
రులు బల్ల దగ్గర కూర్చోవడానికి చేసిన
ఏర్పాట్లను, అతని సేవకులు ఆహారం వడ్డించే
తీరును, వాళ్ల బట్టల్ని, గిన్నెలు అందించేవాళ్లను,
యెహోవా మందిరంలో అతను క్రమంగా అర్పించే
దహనబలుల్ని చూసినప్పుడు ఆమె ఆశ్చర్యంలో
మునిగిపోయింది.* 6 ఆమె రాజుతో ఇలా
అంది: “నువ్వు సాధించినవాటి* గురించి, నీ
తెలివి గురించి నేను నా దేశంలో విన్న విష
యాలు నిజం. 7 అయితే నేను ఇక్కడికి వచ్చి
కళ్లారా చూసేవరకు వాటిని నమ్మలేదు. నిజా
నికి, వాటిలో సగం కూడా నాకు చెప్పబడలేదు.
నీ తెలివి, సిరిసంపదలు నేను విన్నదాని కన్నా
చాలా ఎక్కువ. 8 నీ మనుషులు ధన్యులు,*
నీతో ఎప్పుడూ ఉంటూ తెలివిగల నీ మాటలు
వినే నీ సేవకులు ధన్యులు![i] 9 నీ విష
యంలో సంతోషించి నిన్ను ఇశ్రాయేలు సింహా
సనం మీద కూర్చోబెట్టిన నీ దేవుడైన యెహోవా
స్తుతించబడాలి.[j] ఇశ్రాయేలు మీద యెహోవాకు
శాశ్వత ప్రేమ ఉంది కాబట్టి, నీతిన్యాయాలు
జరిగించడానికి ఆయన నిన్ను రాజుగా నియమిం
చాడు.”

10 ఆమె రాజుకు 120 తలాంతుల* బంగారం,
పెద్ద మొత్తంలో సాంబ్రాణి తైలం,[a] రత్నాలు
ఇచ్చింది.[b] షేబ దేశపు రాణి సొలొమోనుకు
ఇచ్చినంత పెద్ద మొత్తంలో సాంబ్రాణి తైలం దేశం
లోకి మళ్లీ ఎప్పుడూ రాలేదు.

11 ఓఫీరు నుండి బంగారం తీసుకొచ్చిన
హీరాము నౌకాదళం[c] అక్కడి నుండి పెద్ద ఎత్తున
చందనపు మ్రానుల్ని,[d] అమూల్యమైన రాళ్లను
కూడా తీసుకొచ్చింది.[e] 12 రాజు ఆ చంద
నపు మ్రానులతో యెహోవా మందిరం కోసం,
రాజభవనం కోసం ఆధారాల్ని, గాయకుల కోసం
వీణల్ని,* తంతివాద్యాల్ని చేయించాడు.[f] నేటి
వరకు అలాంటి చందనపు మ్రానులు దేశంలోకి
మళ్లీ ఎప్పుడూ రాలేదు, దేశంలో ఎప్పుడూ కన
బడలేదు.

13 సొలొమోను రాజు కూడా తన ఔదా
ర్యాన్ని బట్టి షేబ దేశపు రాణికి కానుకలు
ఇచ్చాడు. వాటితోపాటు, ఆమె కోరుకున్న, అడి
గిన ప్రతీది ఇచ్చాడు. తర్వాత ఆమె తన సేవకు
లతో తన దేశానికి తిరిగెళ్లిపోయింది.[g]

14 ప్రతీ సంవత్సరం, సొలొమోను దగ్గరికి
666 తలాంతుల బంగారం వచ్చేది.[h] 15 అదీ
కాక అతనికి వ్యాపారస్థుల నుండి, వర్తకుల
నుండి, అరబీయుల రాజులందరి నుండి, దేశ అధి
పతులందరి నుండి ఆదాయం వచ్చేది.

16 సొలొమోను రాజు మిశ్రిత బంగారంతో
200 పెద్ద డాళ్లను చేయించాడు[i] (ఒక్కో పెద్ద
డాలుకు 600 షెకెల్‌ల* బంగారం పట్టింది)[j]
17 అలాగే మిశ్రిత బంగారంతో 300 చిన్న
డాళ్లను* చేయించాడు (ఒక్కో చిన్న డాలుకు
మూడు మినాల# బంగారం పట్టింది).

---

**10:1** *లేదా “పొడుపు కథలతో.” **10:5** *లేదా “ఆమెకు ఊపిరి ఆగినంత పనైంది.” **10:6** *లేదా “నీ మాటల.” **10:8** *లేదా “సంతోషంగా ఉంటారు.”

**10:10** *అప్పట్లో ఒక తలాంతు 34.2 కిలోలతో సమానం. అనుబంధం B14 చూడండి. **10:12** *ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు. **10:16** *అప్పట్లో ఒక షెకెల్ 11.4 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి. **10:17** *లేదా “కేడెములను.” ఎక్కువగా విలుకాండ్రు వీటిని తీసుకెళ్లేవాళ్లు. #హీబ్రూ లేఖనాల్లో ఒక మినా 570 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి.

**9వ అధ్యా.**
a 1రా 5:12
b ఆది 10:29; 1ది 29:3, 4; కీర్త 45:9

**10వ అధ్యా.**
c 1రా 4:29
d మత్త 12:42
e కీర్త 72:10
f నిర్గ 25:3, 6; 2రా 20:13
g 1రా 3:28; ప్రస 12:9
h 1రా 4:22
i సామె 8:34
j 1రా 5:7

**2వ వరుస**
a ఆది 43:11
b కీర్త 72:10
c 1రా 9:27, 28; కీర్త 45:9
d 2ది 2:8
e 2ది 9:10, 11
f 2ది 5:12; కీర్త 150:3
g 2ది 9:12
h 2ది 9:13, 14
i 1రా 14:25, 26
j 2ది 9:15, 16

రాజు వాటిని లెబానోను అడవి గృహంలో[a]
పెట్టించాడు.
18 రాజు ఒక గొప్ప దంతపు సింహాసనాన్ని[b]
కూడా చేయించి, దాన్ని మేలిమి బంగారు రేకుతో
కప్పించాడు. 19 ఆ సింహాసనానికి ఆరు మెట్లు
ఉన్నాయి, దానికి ఒక చిన్న గుండ్రటి పైకప్పులాం
టిది ఉంది. సింహాసనానికి రెండువైపులా చేతులు
పెట్టుకోవడానికి ఊతలున్నాయి. ఆ ఊతల
పక్కన రెండు సింహాలు[c] నిలబడి ఉన్నాయి.
20 ఆరు మెట్ల మీద ఈ చివర ఒకటి ఆ చివర
ఒకటి చొప్పున మొత్తం 12 సింహాలు ఉన్నాయి.
వేరే ఏ రాజ్యంలో అలాంటిది తయారు చేయబ
డలేదు.

21 సొలొమోను రాజు తాగే పాత్రలన్నీ బంగా
రువి, లెబానోను అడవి గృహంలో[d] ఉన్న పాత్ర
లన్నీ స్వచ్ఛమైన బంగారంతో చేసినవి. వెండితో
చేసినవేవీ లేవు. సొలొమోను రోజుల్లో వెండికి
అసలు విలువే లేదు. 22 రాజుకు తర్షీషు
ఓడలతో[e] ఒక నౌకాదళం ఉండేది. అది హీరాము
నౌకాదళంతోపాటు సముద్రంలో ప్రయాణించేది.
మూడు సంవత్సరాలకు ఒకసారి తర్షీషు నౌకా
దళం బంగారాన్ని, వెండిని, దంతాల్ని,[f] కోతుల్ని,
నెమళ్లను తీసుకొచ్చేది.

23 ఆ విధంగా, సొలొమోను రాజు సిరిసం
పదల్లో,[g] తెలివిలో భూరాజులందర్నీ మించిపో
యాడు.[h] 24 దేవుడు సొలొమోనుకు తెలివి
అనుగ్రహించాడు,[i] అతని తెలివిగల మాటల్ని
వినాలనే ఉద్దేశంతో భూమంతటా ఉన్న ప్రజలు
అతన్ని చూడడానికి వచ్చేవాళ్లు. 25 వాళ్లలో
ప్రతీ ఒక్కరు వెండి వస్తువులు, బంగారు వస్తు
వులు, బట్టలు, ఆయుధాలు, సాంబ్రాణి తైలం,
గుర్రాలు, కంచర గాడిదలు కానుకగా తీసుకొచ్చే
వాళ్లు; ఇలా ప్రతీ సంవత్సరం జరిగేది.

26 సొలొమోను రథాల్ని, గుర్రాల్ని* సమ
కూర్చుకుంటూ వచ్చాడు; అతని దగ్గర 1,400
రథాలు, 12,000 గుర్రాలు ఉండేవి,#[j] అతను
వాటిని రథాల నగరాల్లో, అలాగే యెరూషలే
ములో తన దగ్గర ఉంచుకున్నాడు.[k]

27 రాజు, రాళ్లంత విస్తారంగా వెండిని, షెఫే
లాలోని అత్తి చెట్లంత విస్తారంగా దేవదారు
మ్రానుల్ని యెరూషలేములో ఉంచాడు.[a]

28 సొలొమోను దగ్గరున్న గుర్రాలు ఐగుప్తు
నుండి దిగుమతి చేసుకున్నవి; రాజు వర్తకుల
గుంపు గుర్రాల మందల్ని* ఒకే# ధరకు కొనే
వాళ్లు.[b] 29 ఐగుప్తు నుండి దిగుమతి చేసు
కున్న ఒక్కో రథం ధర 600 వెండి రూకలు,
ఒక్కో గుర్రం ధర 150 వెండి రూకలు;
అలా దిగుమతి చేసుకున్నవాటిని హిత్తీయుల[c]
రాజులందరికీ, సిరియా రాజులకు ఎగుమతి
చేసేవాళ్లు.

**11** అయితే, సొలొమోను రాజు ఫరో
కూతుర్నే కాక[d] చాలామంది విదేశీ
స్త్రీలను ఇష్టపడ్డాడు.[e] వాళ్లలో మోయా
బీయులు,[f] అమ్మోనీయులు,[g] ఎదోమీయులు,
సీదోనీయులు,[h] హిత్తీయులు[i] ఉన్నారు.
2 యెహోవా ఆ దేశాలవాళ్ల గురించే, "మీరు
వాళ్లతో కలవకూడదు;* ఎందుకంటే, మీరు వాళ్ల
దేవుళ్లను అనుసరించేలా వాళ్లు మీ హృదయాల్ని
ఖచ్చితంగా తిప్పేస్తారు"[j] అని ఇశ్రాయేలీయులకు
చెప్పాడు. అయినా సొలొమోను వాళ్లతో చాలా
సన్నిహితంగా ఉన్నాడు, వాళ్లను ఇష్టపడ్డాడు.
3 అతనికి రాకుమార్తెలైన 700 మంది భార్యలు,
300 మంది ఉపపత్నులు ఉన్నారు. అతని
భార్యలు మెల్లమెల్లగా అతని హృదయాన్ని తిప్పే
శారు.* 4 సొలొమోను ముసలివాడైనప్పుడు[k]
వేరే దేవుళ్లను అనుసరించేలా అతని భార్యలు
అతని హృదయాన్ని తిప్పేశారు,[l] దాంతో అతని
హృదయం తన తండ్రైన దావీదు హృదయంలా
తన దేవుడైన యెహోవా పట్ల సంపూర్ణంగా* లేదు.
5 సొలొమోను సీదోనీయుల దేవత అష్తారో
తును,[m] అమ్మోనీయుల అసహ్యమైన దేవుడు
మిల్కోమును[n] పూజించాడు. 6 సొలొమోను
యెహోవా దృష్టిలో చెడుగా ప్రవర్తించాడు,

**10వ అధ్యా.**
a 1రా 7:2
b కీర్త 122:2, 5
c ఆది 49:9; సం 23:24; సం 24:9
d 1రా 7:2
e ఆది 10:4; కీర్త 72:10; యెహె 27:12; యోనా 1:3
f 1రా 10:18
g ప్రస 5:19
h 1రా 3:12, 13; 1రా 4:29; 2ది 9:22-24
i సామె 2:6
j ద్వితీ 17:15, 16; 1రా 4:26
k 2ది 1:14; 2ది 9:25

**2వ వరుస**
a 2ది 1:15; 2ది 9:27
b 2ది 1:16, 17; 2ది 9:28
c యెహో 1:4

**11వ అధ్యా.**
d 1రా 3:1
e ద్వితీ 17:15, 17; నెహె 13:26
f ఆది 19:36, 37
g 1రా 14:21
h 1రా 16:30, 31
i ఆది 26:34, 35
j నిర్గ 34:16; ద్వితీ 7:3; యెహో 23:12, 13; 2కొ 6:14
k 1రా 11:42
l ద్వితీ 7:3, 4; నెహె 13:26
m న్యా 2:11, 13; న్యా 10:6; 1స 7:3
n జెఫ 1:5

---

**10:26** *లేదా "గుర్రపురౌతుల్ని." #లేదా "గుర్రపురౌతులు ఉండేవాళ్లు."

**10:28** *లేదా "ఐగుప్తు నుండి, కవే నుండి దిగుమతి చేసుకున్నవి; రాజు వర్తకులు కవే నుండి వాటిని" అయ్యుంటుంది. కవే అనేది బహుశా కిలికియను సూచిస్తుండవచ్చు. #లేదా "నిర్ణీత." **11:2** *లేదా "పెళ్లి సంబంధాలు కుదుర్చుకోకూడదు." **11:3** *లేదా "అతని భార్యల ప్రభావం అతని మీద బలంగా ఉంది." **11:4** *లేదా "పూర్తిగా అంకితమై."

అతను తన తండ్రి దావీదులా[a] యెహోవాను
సంపూర్ణంగా* అనుసరించలేదు.

7 ఆ సమయంలోనే అతను యెరూషలే
ముకు ఎదురుగా ఉన్న కొండమీద మోయా
బుకు చెందిన అసహ్యమైన దేవుడైన కెమో
షుకు ఒక ఉన్నత స్థలాన్ని,[b] అమ్మోనీయుల
అసహ్యమైన దేవుడైన మోలెకుకు[c] మరో ఉన్నత
స్థలాన్ని కట్టించాడు.[d] 8 తమ దేవుళ్లకు
బలులు అర్పిస్తూ వాటి పొగను పైకిలేచేలా చేసే
తన విదేశీ భార్యలందరి కోసం అతను అలా
చేశాడు.

9 సొలొమోను హృదయం ఇశ్రాయేలు దేవు
డైన యెహోవా నుండి పక్కకు మళ్లింది[e] కాబట్టి,
యెహోవాకు అతనిమీద చాలా కోపం వచ్చింది;
ఆయన అంతకుముందు సొలొమోనుకు రెండు
సార్లు ప్రత్యక్షమై,[f] 10 ఈ విషయం గురించే,
అంటే ఇతర దేవుళ్లను అనుసరించకూడదనే[g]
దాని గురించే హెచ్చరించాడు. కానీ యెహోవా
ఆజ్ఞాపించినవాటికి సొలొమోను లోబడలేదు.
11 కాబట్టి యెహోవా సొలొమోనుకు ఇలా
చెప్పాడు: "నువ్వు ఇలా చేసి, నీకు నేను ఆజ్ఞా
పించినట్టు నా ఒప్పందానికి, నా శాసనా
లకు కట్టుబడివుండలేదు కాబట్టి, నేను ఖచ్చి
తంగా నీ దగ్గర నుండి రాజ్యాన్ని తీసేసి, నీ
సేవకుల్లో ఒకరికి ఇస్తాను.[h] 12 అయితే, నీ
తండ్రి దావీదుకు నేను ఇచ్చిన మాటను బట్టి నీ
జీవితకాలంలో అలా చేయను. అయితే, నీ కుమా
రుని చేతిలో నుండి దాన్ని తీసేస్తాను,[i] 13 కానీ
మొత్తం రాజ్యాన్ని తీసేయను.[j] నా సేవకుడైన
దావీదును బట్టి, నేను ఎంచుకున్న యెరూషలే
మును బట్టి[k] ఒక గోత్రాన్ని నీ కుమారునికి
ఇస్తాను."[l]

14 తర్వాత యెహోవా సొలొమోనుకు వ్యతి
రేకంగా ఎదోము రాజ కుటుంబానికి చెందిన
ఎదోమీయుడైన హదదు[m] అనే ఒక శత్రువును
రేపాడు.[n] 15 గతంలో దావీదు ఎదోమును
ఓడించినప్పుడు,[o] చంపబడినవాళ్లను పాతిపెట్ట
డానికి సైన్యాధిపతైన యోవాబు వెళ్లాడు,
అతను ఎదోములో ప్రతీ మగవాణ్ణి చంపాలని

11:6 *అక్ష., "పూర్తిగా."

**11వ అధ్యా.**
a 1రా 15:5
b లేవీ 26:30
సం 33:52
2రా 21:1, 3
c లేవీ 18:21
అపొ 7:43
d 2రా 23:13
e ద్వితీ 7:3, 4
సామె 4:23
f 1రా 3:5
1రా 9:2
g 2ది 7:19, 20
h 2రా 17:21
i 2ది 10:18, 19
j 2స 7:12, 15
k ద్వితీ 12:11
l 1రా 12:20
2ది 11:1
m ఆది 27:40
n 2స 7:12, 14
o 2స 8:13

**2వ వరుస**
a సం 10:12
b 1రా 2:10
c 1రా 2:34
d 1రా 11:14
e 2స 8:3
f 2స 10:18
g 2స 8:5
1రా 19:15
యెష 7:8

చూశాడు. 16 (ఎదోములోని ప్రతీ మగవాణ్ణి
చంపేంతవరకు యోవాబు, ఇశ్రాయేలు సైన్య
మంతా అక్కడే ఆరు నెలలు ఉన్నారు.)
17 కానీ హదదు ఎదోమీయులైన తన తండ్రి
సేవకుల్లో కొందరితో కలిసి ఐగుప్తుకు పారి
పోయాడు; అప్పుడు హదదు చిన్న పిల్లవాడు.
18 వాళ్లు మిద్యాను నుండి బయల్దేరి పారా
నుకు వచ్చారు. వాళ్లు పారాను[a] నుండి మను
షుల్ని వెంటబెట్టుకొని ఐగుప్తుకు, ఐగుప్తు రాజైన
ఫరో దగ్గరికి వచ్చారు. ఫరో అతనికి ఒక ఇల్లు,
ఆహారం ఏర్పాటు చేశాడు, భూమిని ఇచ్చాడు.
19 హదదు ఫరో దృష్టిలో దయ పొందాడు
కాబట్టి ఫరో అతనికి తన భార్య చెల్లెల్ని అంటే
తహ్పెనేసు రాణి చెల్లెల్ని ఇచ్చి పెళ్లి చేశాడు.
20 కొంతకాలానికి, తహ్పెనేసు చెల్లెలు అతనికి
గెనుబతు అనే ఒక కుమారుణ్ణి కన్నది. తహ్పె
నేసు ఆ బాబును ఫరో ఇంట్లో పెంచింది.* గెను
బతు ఫరో కుమారులతో పాటు ఫరో ఇంట్లో ఉండి
పోయాడు.

21 దావీదు చనిపోయాడని,*[b] సైన్యాధిపతి
యోవాబు కూడా చనిపోయాడని[c] ఐగుప్తులో
ఉన్న హదదు విన్నాడు. అప్పుడు అతను ఫరోతో,
"నేను నా దేశానికి వెళ్తాను, నన్ను పంపించు"
అన్నాడు. 22 కానీ ఫరో అతనితో, "నా
దగ్గర నీకు ఏమి తక్కువైందని నువ్వు ఇప్పుడు నీ
దేశానికి వెళ్లాలనుకుంటున్నావు?" అన్నాడు.
దానికి అతను, "ఏమీ తక్కువ కాలేదు, అయినా
దయచేసి నన్ను పంపించు" అన్నాడు.

23 దేవుడు సొలొమోనుకు వ్యతిరేకంగా
ఇంకో శత్రువును రేపాడు.[d] అతను ఎల్యాదా
కుమారుడైన రెజోను. అతను తన యజ
మాని అయిన సోబా రాజు హదదెజరు[e]
దగ్గర నుండి పారిపోయాడు. 24 దావీదు
సోబా మనుషుల్ని ఓడించినప్పుడు*[f] రెజోను
కొందరు మనుషుల్ని పోగుచేసుకొని దోపిడీ
ముఠాకు అధిపతి అయ్యాడు. వాళ్లు దమస్కుకు[g]
వెళ్లి అక్కడ స్థిరపడి దమస్కులో పరిపాలిం
చడం మొదలుపెట్టారు. 25 అతను సొలొ

11:20 *లేదా "పాలు మాన్పించింది" అయ్యుంటుంది.
11:21 *అక్ష., "తన పూర్వీకులతో నిద్రించాడని."
11:24 *అక్ష., "చంపినప్పుడు."

మోను రోజులన్నిట్లో ఇశ్రాయేలుకు శత్రువుగా
ఉన్నాడు. అతను హదదులాగే ఇశ్రాయేలీ
యులకు హాని చేశాడు. అతను సిరియాను
పరిపాలిస్తున్నప్పుడు ఇశ్రాయేలీయుల్ని ఎంతో
ద్వేషించాడు.

26 నెబాతు కుమారుడైన యరొబాము[a] అనే
ఒకతను ఉన్నాడు. అతను జెరేదాకు చెందిన
ఒక ఎఫ్రాయిమీయుడు; అతను సొలొమోను
సేవకుల్లో ఒకడు,[b] అతని తల్లి పేరు జెరూహా.
ఆమె విధవరాలు. అతను కూడా రాజు మీద
తిరుగుబాటు చేయడం మొదలుపెట్టాడు.
27 అతను రాజు మీద ఎందుకు తిరుగు
బాటు చేశాడంటే: సొలొమోను మిల్లో* కట్టి[c]
తన తండ్రి దావీదు నగరాన్ని[d] పటిష్ఠం
చేశాడు. 28 యరొబాము సమర్థుడైన యువ
కుడు. అతను కష్టపడి పనిచేసేవాడని సొలొ
మోను చూసినప్పుడు, అతన్ని యోసేపు గోత్రానికి
చెందిన వెట్టి పనివాళ్లందరి మీద పర్యవేక్ష
కునిగా[e] నియమించాడు. 29 ఒకసారి యరొ
బాము యెరూషలేము నుండి వెళ్తున్నప్పుడు
షిలోనీయుడైన అహీయా[f] అనే ప్రవక్త అతన్ని
దారిలో కలిశాడు. అప్పుడు అహీయా కొత్త
వస్త్రాన్ని వేసుకొని ఉన్నాడు. పొలంలో
వాళ్లిద్దరే ఉన్నారు. 30 అహీయా తాను వేసు
కున్న కొత్త వస్త్రాన్ని 12 ముక్కలుగా చింపాడు.
31 తర్వాత అతను యరొబాముతో ఇలా
అన్నాడు:

“నువ్వు పది ముక్కల్ని తీసుకో. ఎందు
కంటే, ఇశ్రాయేలు దేవుడైన యెహోవా ఇలా
అంటున్నాడు: ‘ఇదిగో నేను సొలొమోను చేతిలో
నుండి రాజ్యాన్ని లాగేసి నీకు పది గోత్రాలు
ఇస్తాను.[g] 32 కానీ నా సేవకుడైన దావీదు
కోసం,[h] ఇశ్రాయేలు గోత్రాలన్నిట్లో నుండి నేను
ఎంచుకున్న నగరమైన యెరూషలేము కోసం[i]
ఒక గోత్రం అతని దగ్గరే ఉంటుంది.[j] 33 ఇశ్రా
యేలీయులు నన్ను విడిచిపెట్టి సీదోనీయుల
దేవత అష్తారోతుకు, మోయాబువాళ్ల దేవుడు
కెమోషుకు, అమ్మోనీయుల దేవుడు మిల్కో
ముకు సాష్టాంగపడుతున్నారు కాబట్టి నేను అలా
చేస్తాను.[a] సొలొమోను తండ్రైన దావీదు చేసి
నట్టు వాళ్లు నా దృష్టిలో సరైనది చేయ
లేదు, నా శాసనాల్ని, తీర్పుల్ని పాటించలేదు,
నా మార్గాల్లో నడవలేదు. 34 కానీ నేను
అతని చేతిలో నుండి మొత్తం రాజ్యాన్ని తీసే
యను. నేను ఎంచుకున్న నా సేవకుడైన దావీదు
కోసం అతన్ని తన జీవిత కాలమంతా ప్రధాను
డిగా ఉంచుతాను.[b] ఎందుకంటే దావీదు నా ఆజ్ఞ
లకు, శాసనాలకు లోబడ్డాడు. 35 అయితే
నేను అతని కుమారుని చేతిలో నుండి రాజరి
కాన్ని తీసేసి, నీకు పది గోత్రాల్ని ఇస్తాను.[c]
36 అతని కుమారునికి ఒక గోత్రాన్ని ఇస్తాను.
ఆ విధంగా నా పేరు ఉంచడానికి నేను
ఎంచుకున్న యెరూషలేము నగరంలో, నా
సేవకుడైన దావీదుకు నా ఎదుట ఒక
దీపం ఎప్పుడూ ఉంటుంది.[d] 37 నేను నిన్ను
ఎంచుకుంటాను. నువ్వు కోరుకున్నవాటన్నిటి
మీద నువ్వు పరిపాలిస్తావు, నువ్వు ఇశ్రా
యేలు మీద రాజవుతావు. 38 నేను నీకు ఆజ్ఞా
పించేవాటన్నిటికీ లోబడుతూ, నా సేవకుడైన
దావీదులా[e] నా శాసనాలకు, ఆజ్ఞలకు లోబ
డుతూ నా మార్గాల్లో నడిస్తే, నా దృష్టికి
సరైనది చేస్తే, నేను నీకు తోడుగా ఉంటాను.
నేను దావీదుకు కట్టినట్టు, నీకు ఒక శాశ్వత
రాజవంశాన్ని కడతాను,[f] నీకు ఇశ్రాయే
లును ఇస్తాను. 39 నేను ఈ కారణంగా
దావీదు వంశస్థుల్ని అవమానపరుస్తాను,[g] కానీ
ఎప్పటికీ అలా చేస్తూ ఉండను.’ ”[h]

40 కాబట్టి సొలొమోను యరొబామును
చంపడానికి ప్రయత్నించాడు. కానీ యరొ
బాము ఐగుప్తుకు పారిపోయి, ఐగుప్తు రాజైన
షీషకు[i] దగ్గరికి వెళ్లాడు;[j] సొలొమోను చనిపోయే
వరకు అతను అక్కడే ఉన్నాడు.

41 సొలొమోను మిగతా చరిత్ర, అంటే అతను
చేసిన పనులన్నిటి గురించి, అతని తెలివి
గురించి సొలొమోను చరిత్ర గ్రంథంలో రాయబడి
ఉంది.[k] 42 సొలొమోను యెరూషలేములో
ఇశ్రాయేలు అంతటి మీద పరిపాలించిన కాలం
40 సంవత్సరాలు. 43 తర్వాత సొలొమోను
చనిపోయాడు,* అతన్ని తన తండ్రైన దావీదు

**11:27** *ఈ హీబ్రూ పదం, కోటలాంటి నిర్మాణాన్ని సూచిస్తుండవచ్చు. అక్ష., “మట్టిదిబ్బ.”

**11:43** *అక్ష., “తన పూర్వీకులతో నిద్రించాడు.”

**11వ అధ్యా.**
a 1రా 11:31, 1రా 12:32, 1రా 14:10, 2ది 11:14, 2ది 13:3, 20
b 1రా 9:22
c 1రా 9:15, 24
d 2స 5:7
e 1రా 5:16
f 1రా 14:2, 2ది 9:29
g 1రా 12:16
h ఆది 49:10
i ద్వితీ 12:5, 6, 1రా 11:13, కీర్త 132:13
j 1రా 12:20, 2ది 11:1

**2వ వరుస**
a ద్వితీ 28:15, 2ది 15:2
b 1రా 9:4, 5, కీర్త 89:49, కీర్త 132:17, యెష 9:7
c 1రా 12:20, 2ది 10:16
d 2స 7:29, 1రా 15:4, 2రా 8:19
e 1రా 15:5
f 2స 7:11
g 1రా 12:16
h ఆది 49:10, యెష 11:1, లూకా 1:32, 33
i 1రా 14:25
j 2ది 10:2
k 2ది 9:29-31

నగరంలో పాతిపెట్టారు; అతని స్థానంలో అతని
కుమారుడు రెహబాము[a] రాజయ్యాడు.

12 ఇశ్రాయేలీయులందరూ రెహబా
మును రాజును చేయడానికి షెకె
ముకు[b] రావడంతో అతను షెకెముకు వచ్చాడు.[c]
2 నెబాతు కుమారుడైన యరొబాము ఆ సంగతి
విన్నాడు (అతను సొలొమోను రాజు కారణంగా
ఐగుప్తుకు పారిపోయి అక్కడే నివసిస్తున్నాడు),[d]
3 అప్పుడు ప్రజలు యరొబామును పిలిపిం
చారు. తర్వాత యరొబాము, ఇశ్రాయేలు సమాజ
మంతా రెహబాము దగ్గరికి వచ్చి ఇలా అన్నారు:
4 "నీ తండ్రి మా కాడిని కఠినంగా చేశాడు.[e]
అయితే నీ తండ్రి నియమించిన కఠినమైన సేవను
నువ్వు సులువుగా మార్చిస్తే, అతను మా మీద
పెట్టిన బరువైన* కాడిని తేలిక చేస్తే మేము నీకు
సేవ చేస్తాం."

5 అందుకు అతను వాళ్లతో, "మీరు వెళ్లి
మూడు రోజుల తర్వాత నా దగ్గరికి రండి"
అన్నాడు. దాంతో ప్రజలు వెళ్లిపోయారు.[f]
6 అప్పుడు రెహబాము రాజు తన తండ్రి సొలొ
మోను బ్రతికున్నప్పుడు అతనికి సేవ చేసిన
పెద్దల్ని* సంప్రదించి, "ఈ ప్రజలకు ఏం చెప్పాలో
సలహా ఇవ్వండి" అని అడిగాడు. 7 వాళ్లు
ఇలా చెప్పారు: "నువ్వు ఈ రోజు ఈ ప్రజలకు
సేవకుడివై, వాళ్ల విన్నపాన్ని ఒప్పుకుని వాళ్లకు
అనుకూలమైన జవాబు ఇస్తే, వాళ్లు ఎప్పుడూ నీ
సేవకులుగా ఉంటారు."

8 అయితే, అతను పెద్దలు* ఇచ్చిన సలహాను
పట్టించుకోకుండా, తనతోపాటు పెరిగి ఇప్పుడు
తనకు సేవ చేస్తున్న యువకుల్ని సలహా అడి
గాడు.[g] 9 అతను వాళ్లతో, "'నీ తండ్రి మా
మీద పెట్టిన కాడిని తేలిక చేయి' అని నన్ను
అడిగిన ఈ ప్రజలకు నేను ఏం చెప్పాలో సలహా
ఇవ్వండి" అన్నాడు. 10 అతనితోపాటు పెరి
గిన యువకులు అతనితో ఇలా అన్నారు: "'నీ
తండ్రి మా కాడిని భారంగా చేశాడు, కానీ
నువ్వు దాన్ని తేలిక చేయి' అని నిన్ను అడి
గిన ఈ ప్రజలతో ఇలా చెప్పు, 'నా చిటికెన వేలు
నా తండ్రి నడుము కన్నా పెద్దదిగా ఉంటుంది.
11 నా తండ్రి మీ మీద బరువైన కాడిని
మోపాడు, కానీ నేను దాన్ని ఇంకా బరువైనదిగా
చేస్తాను. నా తండ్రి మిమ్మల్ని మామూలు కొర
డాలతో శిక్షించాడు, కానీ నేను ముళ్ల కొరడాలతో
శిక్షిస్తాను.'"

12 "మూడో రోజున నా దగ్గరికి రండి"
అని రెహబాము రాజు చెప్పినట్టే, యరొబామూ
మిగతా ప్రజలందరూ మూడో రోజున అతని
దగ్గరికి వచ్చారు.[a] 13 అయితే, పెద్దలు*
ఇచ్చిన సలహాను పట్టించుకోకుండా రాజు ప్రజ
లకు కఠినంగా జవాబిచ్చాడు. 14 యువకులు
ఇచ్చిన సలహా ప్రకారం అతను వాళ్లతో
ఇలా అన్నాడు: "నా తండ్రి మీ కాడిని బరు
వుగా చేశాడు, నేను దాన్ని ఇంకా బరువుగా
చేస్తాను. నా తండ్రి మిమ్మల్ని మామూలు కొర
డాలతో శిక్షించాడు, కానీ నేను ముళ్ల కొరడా
లతో శిక్షిస్తాను." 15 అలా రాజు ప్రజల
మాట వినలేదు; యెహోవా షిలోనీయుడైన
అహీయా ద్వారా నెబాతు కుమారుడైన యరొ
బాముకు చేసిన వాగ్దానాన్ని నెరవేర్చడానికి[b]
యెహోవాయే పరిస్థితుల్ని అలా మలుపు
తిప్పాడు.[c]

16 రాజు తమ మాట వినలేదని ఇశ్రాయేలీ
యులందరూ గమనించినప్పుడు, వాళ్లు రాజుతో
ఇలా అన్నారు: "దావీదుతో మాకు ఏ సంబం
ధమూ లేదు, యెష్షయి కుమారునిలో మాకు
ఏ వాటా లేదు. ఇశ్రాయేలీయులారా, మీ
దేవుళ్ల దగ్గరికి తిరిగెళ్లండి. దావీదూ, ఇక నీ
ఇంటిని నువ్వే చూసుకో!" ఆ మాట అని
ఇశ్రాయేలీయులు తమ ఇళ్లకు* వెళ్లిపోయారు.[d]
17 అయితే రెహబాము యూదా నగరాల్లో నివ
సిస్తున్న ఇశ్రాయేలీయుల మీద పరిపాలన కొన
సాగించాడు.[e]

18 తర్వాత రెహబాము రాజు అదోరామును[f]
ఇశ్రాయేలు ప్రజల దగ్గరికి పంపించాడు; అతను
వెట్టిపని చేయడానికి పిలిపించబడిన వాళ్ల
మీద అధికారి. అయితే ఇశ్రాయేలు ప్రజలం
దరూ అతన్ని రాళ్లతో కొట్టి చంపారు. రెహ
బాము రాజు ఎలాగోలా తన రథం ఎక్కి
యెరూషలేముకు పారిపోయాడు.[g] 19 ఇశ్రా

**11వ అధ్యా.**
a 1ది 3:10; 2ది 13:7; మత్త 1:7

**12వ అధ్యా.**
b ఆది 12:6; యెహో 20:7, 9; న్యా 9:1, 2; అపొ 7:15, 16
c 2ది 10:1-4
d 1రా 11:26, 40
e 1స 8:11-18; 1రా 4:7
f 2ది 10:5-7
g 2ది 10:8-11

**2వ వరుస**
a 2ది 10:12-15
b 1రా 11:31
c ద్వితీ 2:30; 2ది 22:7; రోమా 9:18
d 2ది 10:16, 17
e 1రా 11:12, 13; 2ది 11:13, 16
f 2స 20:24; 1రా 4:6; 1రా 5:13, 14
g 2ది 10:18, 19

12:4 *లేదా "అణచివేసే." 12:6 *లేదా "వృద్ధుల్ని." 12:8, 13 *లేదా "వృద్ధులు."

12:16 *అక్ష., "డేరాలకు."

యేలీయులు ఈ రోజు వరకు దావీదు ఇంటివాళ్ల
మీద తిరుగుబాటు చేస్తూనే ఉన్నారు.[a]
20 యరొబాము తిరిగొచ్చాడని వినగానే
ఇశ్రాయేలీయులందరూ అతన్ని సమాజం దగ్గ
రికి పిలిపించి, అతన్ని ఇశ్రాయేలు అంతటి
మీద రాజును చేశారు.[b] యూదా గోత్రం ఒక్కటే
దావీదు ఇంటివాళ్లకు నమ్మకంగా ఉంది.[c]

21 రెహబాము యెరూషలేముకు వచ్చిన
వెంటనే యూదా ఇంటివాళ్లందరిలో నుండి, బెన్యా
మీను గోత్రం నుండి 1,80,000 మంది
శిక్షణ పొందిన* యోధుల్ని సమకూర్చాడు.
సొలొమోను కుమారుడైన రెహబాము రాజరి
కాన్ని తిరిగి సంపాదించుకోవడం కోసం ఇశ్రా
యేలు ఇంటివాళ్లతో యుద్ధం చేయడానికి అలా
చేశాడు.[d] 22 అప్పుడు సత్యదేవుని వాక్యం
షెమయా[e] ప్రవక్త* దగ్గరికి వచ్చి ఇలా చెప్పింది:
23 "యూదా రాజైన సొలొమోను కుమారుడు
రెహబాముతో, యూదా, బెన్యామీను ఇంటి వాళ్లం
దరితో, మిగతా ప్రజలందరితో ఇలా చెప్పు,
24 'యెహోవా చెప్పేదేమిటంటే: "మీరు మీ
సహోదరులైన ఇశ్రాయేలు ప్రజలతో యుద్ధం
చేయడానికి వెళ్లకూడదు. మీలో ప్రతీ ఒక్కరు
తమ ఇళ్లకు తిరిగెళ్లిపోవాలి, ఎందుకంటే నేనే
ఇలా జరిగేలా చేశాను."' "[f] దాంతో వాళ్లు
యెహోవా మాటకు లోబడి, యెహోవా చెప్పి
నట్టు ఇళ్లకు వెళ్లిపోయారు.

25 తర్వాత యరొబాము ఎఫ్రాయిము పర్వత
ప్రాంతంలోని షెకెమును[g] పటిష్ఠం చేసి అక్కడ
నివసించాడు. అతను అక్కడి నుండి బయల్దేరి
పెనూయేలును[h] పటిష్ఠం చేశాడు. 26 యరొ
బాము తన హృదయంలో ఇలా అనుకున్నాడు:
"ఇప్పుడు రాజ్యం దావీదు ఇంటివాళ్లకు తిరి
గెళ్తుంది.[i] 27 ఈ ప్రజలు యెరూషలేములోని
యెహోవా మందిరంలో బలులు అర్పించడానికి
వెళ్తూ ఉంటే,[j] వీళ్ల హృదయం కూడా తమ
ప్రభువూ యూదా రాజూ అయిన రెహబాము
వైపు తిరుగుతుంది. అప్పుడు వాళ్లు నన్ను చంపి
యూదా రాజైన రెహబాము దగ్గరికి తిరిగెళ్తారు."
28 రాజు తన సలహాదారులతో సంప్రదించాక,
రెండు బంగారు దూడల్ని తయారుచేయించి[k] ప్రజ
లతో ఇలా అన్నాడు: "యెరూషలేముకు వెళ్లడం
మీకు చాలా కష్టం. ఇశ్రాయేలూ, ఐగుప్తు దేశం
నుండి నిన్ను తీసుకొచ్చిన నీ దేవుడు ఇదే."[a]
29 తర్వాత యరొబాము ఆ దూడల్లో ఒకదాన్ని
బేతేలులో,[b] మరోదాన్ని దానులో[c] పెట్టించాడు.
30 అది ప్రజలు పాపం చేయడానికి కారణ
మైంది.[d] వాళ్లు దూడను పూజించడానికి దాను
వరకు వెళ్లడం మొదలుపెట్టారు.

31 యరొబాము ఉన్నత స్థలాల్లో పూజా
మందిరాల్ని కట్టించి, లేవీయులుకాని సామాన్య
ప్రజల్ని యాజకులుగా నియమించాడు.[e]
32 అతను ఎనిమిదో నెల 15వ రోజున,
యూదాలో జరుపుకునే పండుగలాంటి[f] ఒక
పండుగను కూడా ఏర్పాటు చేశాడు. బేతేలులో[g]
తాను చేయించిన బలిపీఠం మీద, తాను చేయిం
చిన దూడలకు అతను బలులు అర్పించాడు;
అంతేకాదు బేతేలులో తాను కట్టించిన ఉన్నత
స్థలాల కోసం అతను యాజకుల్ని నియ
మించాడు. 33 అతను సొంతగా నిర్ణయించిన
నెలలో అంటే ఎనిమిదో నెల 15వ రోజున,
తాను బేతేలులో కట్టించిన బలిపీఠం మీద
బలులు అర్పించడం మొదలుపెట్టాడు. అతను
ఇశ్రాయేలు ప్రజల కోసం ఒక పండుగను
ఏర్పాటు చేశాడు; అతను బలులు అర్పించడా
నికి, వాటి పొగను పైకిలేచేలా చేయడానికి బలి
పీఠం ఎక్కాడు.

**13** యెహోవా ఆజ్ఞ ప్రకారం దేవుని సేవ
కుడు[h] ఒకతను యూదా నుండి బేతే
లుకు వచ్చాడు. ఆ సమయంలో యరొబాము
బలులు అర్పించి వాటి పొగ పైకిలేచేలా చేయ
డానికి, బలిపీఠం[i] పక్కన నిలబడివున్నాడు.
2 అప్పుడు ఆ ప్రవక్త యెహోవా ఆజ్ఞాపించి
నట్టు బలిపీఠంతో గట్టిగా ఇలా అన్నాడు: "బలి
పీఠమా, బలిపీఠమా! యెహోవా ఏం చెప్తున్నా
డంటే: 'ఇదిగో! దావీదు వంశంలో యోషీయా[j]
అనే కుమారుడు పుడతాడు! నీ మీద బలులు
అర్పించి వాటి పొగ పైకిలేచేలా చేసే ఉన్నత
స్థలాల యాజకుల్ని అతను నీ మీద బలి
అర్పిస్తాడు, అతను మనుషుల ఎముకల్ని నీ మీద
కాలుస్తాడు.' "[k] 3 దేవుని సేవకుడైన ఆ వ్యక్తి
ఆ రోజు ఒక సూచన* ఇచ్చాడు; అతను ఇలా

**12వ అధ్యా.**
a 2రా 17:21
b 1రా 11:30, 31
c 1రా 11:12, 13 హోషే 11:12
d 2ది 11:1-4 2ది 25:5
e 2ది 12:5
f 1రా 11:30, 31
g 1రా 12:1
h ఆది 32:30 న్యా 8:13, 17
i 1రా 11:38
j ద్వితీ 12:5, 6
k నిర్గ 20:4 2రా 10:29

**2వ వరుస**
a నిర్గ 32:4, 8 2ది 11:15, 16
b ఆది 12:8, 9 ఆది 28:19
c ఆది 14:14 ద్వితీ 34:1 న్యా 18:29 న్యా 20:1
d 2రా 10:31 2రా 17:21-23
e సం 3:10 1రా 13:33 2ది 11:14 2ది 13:9
f లేవీ 23:34
g ఆమో 7:13

**13వ అధ్యా.**
h 2రా 23:16, 17
i 1రా 12:32 ఆమో 3:14
j 2రా 21:24 2రా 22:1
k 2రా 23:15, 16 2ది 34:33

12:21 *అక్ష., "ఎంపిక చేయబడిన." 12:22 *అక్ష., "సత్యదేవుని మనిషి."

13:3 *లేదా "గుర్తు."

అన్నాడు: “యెహోవా చెప్పిన సూచన* ఇదే:
ఇదిగో! బలిపీఠం బద్దలౌతుంది, దానిమీద ఉన్న
బూడిద# ఒలికిపోతుంది.”
4 సత్యదేవుని సేవకుడు బేతేలులోని బలిపీ
ఠంతో గట్టిగా మాట్లాడిన మాటల్ని విన్న వెంటనే
యరొబాము బలిపీఠం మీద నుండి చెయ్యి చాపి,
“అతన్ని పట్టుకోండి”[a] అన్నాడు. వెంటనే యరొ
బాము చెయ్యి ఎండిపోయింది,* అతను దాన్ని
వెనక్కి తీసుకోలేకపోయాడు.[b] 5 అప్పుడు,
సత్యదేవుని సేవకునికి యెహోవా చెప్పిన
సూచన* ప్రకారం బలిపీఠం బద్దలైంది, బలిపీఠం
మీద నుండి బూడిద ఒలికిపోయింది.
6 అప్పుడు రాజు సత్యదేవుని సేవకునితో,
“దయచేసి నీ దేవుడైన యెహోవా అనుగ్రహం
కోసం వేడుకో, నా చెయ్యి బాగయ్యేలా నా
కోసం ప్రార్థించు”[c] అన్నాడు. దాంతో సత్యదే
వుని సేవకుడు యెహోవా అనుగ్రహం కోసం
వేడుకున్నాడు, అప్పుడు రాజు చెయ్యి బాగైంది.
7 తర్వాత రాజు సత్యదేవుని సేవకునితో,
“నాతోపాటు ఇంటికి వచ్చి కాస్త భోజనం చేయి.
నేను నీకు ఒక కానుక ఇస్తాను” అన్నాడు.
8 కానీ సత్యదేవుని సేవకుడు రాజుతో ఇలా
అన్నాడు: “నీ రాజభవనంలో సగం ఇచ్చినా
సరే, నేను నీతో రాను; ఈ స్థలంలో రొట్టె తినను,
నీళ్లు తాగను. 9 ఎందుకంటే, ‘నువ్వు ఆహారం
తినకూడదు, నీళ్లు తాగకూడదు; నువ్వు వచ్చిన
దారిలో తిరిగెళ్లకూడదు’ అని యెహోవా నాకు
ఆజ్ఞాపించాడు.” 10 కాబట్టి అతను వేరే
దారిలో వెళ్లిపోయాడు, అతను బేతేలుకు వచ్చిన
దారిలో తిరిగెళ్లలేదు.
11 బేతేలులో వృద్ధుడైన ఒక ప్రవక్త నివ
సిస్తున్నాడు; అతని కుమారులు ఇంటికి వచ్చి
ఆ రోజు బేతేలులో సత్యదేవుని సేవకుడు చేసిన
వన్నీ, అతను రాజుతో చెప్పిన మాటల్నీ తమ
తండ్రికి తెలియజేశారు. వాళ్లు ఆ విషయాన్ని
చెప్పినప్పుడు 12 వాళ్ల తండ్రి, “అతను ఏ
దారిలో వెళ్లాడు?” అని వాళ్లను అడిగాడు. వాళ్లు
అతనికి, యూదాకు చెందిన సత్యదేవుని సేవ
కుడు వెళ్లిన దారిని చూపించారు. 13 అప్పుడు

13:3, 5 *లేదా “గుర్తు.” 13:3 #లేదా “కొవ్వు బూడిద,” అంటే, బలి ఇచ్చే జంతువుల కొవ్వులో నానిన బూడిద. 13:4 *లేదా “చచ్చుబడింది.”

**13వ అధ్యా.**
a 2ది 16:10; యిర్మీ 20:2
b 2రా 6:18
c నిర్గ 10:16, 17; సం 21:7; యిర్మీ 37:3; అపొ 8:24

**2వ వరుస**
a 1రా 13:1
b 1రా 13:30; 2రా 23:17, 18

అతను తన కుమారులతో, “నా కోసం గాడిద
మీద జీను వేయండి” అని చెప్పాడు. వాళ్లు గాడిద
మీద జీను వేశారు, అతను దాని మీదికి ఎక్కి
బయల్దేరాడు.
14 ఆ వృద్ధ ప్రవక్త సత్యదేవుని సేవకుడు
వెళ్లిన దారిలో వెళ్లి, అతను ఒక పెద్ద చెట్టు కింద
కూర్చొనివుండడం చూసి, “యూదా నుండి వచ్చిన
సత్యదేవుని సేవకుడివి[a] నువ్వేనా?” అని అడి
గాడు. అతను, “నేనే” అన్నాడు. 15 అప్పుడు
ఆ వృద్ధ ప్రవక్త, “నాతోపాటు ఇంటికి వచ్చి
భోజనం చేయి” అని అడిగాడు. 16 కానీ
అతను ఇలా చెప్పాడు: “నేను నీతోపాటు వెనక్కి
రాలేను, నీ ఆహ్వానాన్ని స్వీకరించలేను; నీతో
పాటు ఈ స్థలంలో భోజనం చేయలేను, నీళ్లు తాగ
లేను. 17 ఎందుకంటే, ‘నువ్వు అక్కడ ఆహారం
తినకూడదు, నీళ్లు తాగకూడదు; నువ్వు వచ్చిన
దారిలో తిరిగెళ్లకూడదు’ అని యెహోవా నాకు
ఆజ్ఞాపించాడు.” 18 అందుకు ఆ వృద్ధ ప్రవక్త
ఇలా అన్నాడు: “నేనూ నీలాగే ఒక ప్రవక్తను.
ఒక దేవదూత యెహోవా మాటను నాకు చెప్తూ,
‘అతను భోజనం చేసి, నీళ్లు తాగేలా అతన్ని
వెనక్కి నీ ఇంటికి తీసుకెళ్లు’ అని నాతో అన్నాడు.”
(ఆ వృద్ధ ప్రవక్త అతనికి అబద్ధం చెప్పాడు.)
19 దాంతో అతను ఆ వృద్ధ ప్రవక్త ఇంట్లో భోజనం
చేయడానికి, నీళ్లు తాగడానికి అతనితోపాటు
వెనక్కి వెళ్లాడు.
20 వాళ్లు బల్ల దగ్గర కూర్చొని ఉన్నప్పుడు,
అతన్ని వెనక్కి తీసుకొచ్చిన వృద్ధ ప్రవక్త దగ్గ
రికి యెహోవా వాక్యం వచ్చింది; 21 అతను
యూదా నుండి వచ్చిన సత్యదేవుని సేవకు
నితో గట్టిగా ఇలా అన్నాడు: “యెహోవా ఏం
చెప్తున్నాడంటే: ‘నువ్వు యెహోవా ఆదేశానికి
వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి, నీ దేవుడైన
యెహోవా నీకు ఇచ్చిన ఆజ్ఞను పాటించకుండా,
22 ఏ స్థలం గురించైతే “నువ్వు భోజనం చేయ
కూడదు, నీళ్లు తాగకూడదు” అని నీకు చెప్పబ
డిందో ఆ స్థలంలో భోజనం చేయడానికి, నీళ్లు
తాగడానికి నువ్వు వెనక్కి వచ్చావు కాబట్టి నీ
మృతదేహం నీ పూర్వీకుల సమాధిలోకి
వెళ్లదు.’ ”[b]
23 సత్యదేవుని సేవకుడు భోజనం చేసి,
నీళ్లు తాగాక వృద్ధ ప్రవక్త తాను వెనక్కి తీసు

కొచ్చిన ప్రవక్త కోసం గాడిద మీద జీను వేశాడు.
24 అప్పుడు అతను తన దారిన వెళ్లిపోయాడు,
అయితే దారిలో ఒక సింహం ఎదురొచ్చి అతన్ని
చంపింది.[a] అతని మృతదేహం దారిలో పడి
వుంది; దాని పక్కన గాడిద నిలబడివుంది.
సింహంకూడా మృతదేహంపక్కనే నిలబడివుంది.
25 మృతదేహం దారిలో పడివుండడం, దాని
పక్కనే సింహం నిలబడివుండడం ఆ దారిలో వెళ్లే
మనుషులు చూశారు. వాళ్లు వచ్చి ఆ వృద్ధ
ప్రవక్త ఉంటున్న నగరంలో ఆ విషయం గురించి
చెప్పారు.

26 అతన్ని దారిలో నుండి వెనక్కి తీసుకొ
చ్చిన వృద్ధ ప్రవక్త దాని గురించి విన్న వెంటనే
ఇలా అన్నాడు: “అతను యెహోవా ఆదేశానికి
లోబడని[b] సత్యదేవుని సేవకుడు. అందుకే
యెహోవా అతనికి చెప్పినట్టే,[c] అతన్ని చీల్చి
చంపడానికి యెహోవా అతన్ని సింహానికి అప్ప
గించాడు.” 27 ఆ వృద్ధ ప్రవక్త తన కుమారు
లకు, “నా కోసం గాడిద మీద జీను వేయండి”
అని చెప్పాడు, వాళ్లు గాడిద మీద జీను వేశారు.
28 అతను, దారిలో మృతదేహం పడివుండడం,
దాని పక్కన గాడిద, సింహం నిలబడివుండడం
చూశాడు. సింహం మృతదేహాన్ని తినలేదు, గాడి
దను చీల్చేయలేదు. 29 అతను సత్యదేవుని
సేవకుని మృతదేహాన్ని ఎత్తి, గాడిద మీద
పెట్టాడు. తర్వాత, దుఃఖించడం కోసం, ఆ మృత
దేహాన్ని పాతిపెట్టడం కోసం దాన్ని తన నగ
రానికి తీసుకొచ్చాడు. 30 అతను ఆ మృతదే
హాన్ని తన సొంత సమాధిలో ఉంచాడు;
అప్పుడు వాళ్లు, “అయ్యో! నా సహోదరుడా”
అని అతని గురించి ఏడుస్తూ ఉన్నారు.
31 అతన్ని పాతిపెట్టాక, వృద్ధ ప్రవక్త తన కుమా
రులకు ఇలా చెప్పాడు: “నేను చనిపోయి
నప్పుడు, సత్యదేవుని సేవకుణ్ణి పాతిపెట్టిన స్థలం
లోనే మీరు నన్ను పాతిపెట్టాలి. అతని ఎముకల
పక్కనే నా ఎముకల్ని ఉంచండి.[d] 32 బేతే
లులోని బలిపీఠానికి వ్యతిరేకంగా, సమరయ
నగరాల్లోని ఉన్నత స్థలాల మీద ఉన్న పూజా
మందిరాలన్నిటికీ[e] వ్యతిరేకంగా అతను ప్రక
టించిన యెహోవా మాట తప్పకుండా నిజమౌ
తుంది.”[f]

33 ఇది జరిగాక కూడా యరొబాము తన
చెడు మార్గాన్ని విడిచిపెట్టలేదు; అతను సామాన్య
ప్రజల్ని ఉన్నత స్థలాలకు యాజకులుగా
నియమిస్తూనే ఉన్నాడు.[a] యాజకుడు అవ్వా
లని కోరుకున్న ప్రతీ ఒక్కర్ని అతను యాజ
కులుగా నియమించేవాడు.* “ఇతన్ని ఉన్నత
స్థలాలకు యాజకునిగా ఉండనిద్దాం” అని యరొ
బాము అంటుండేవాడు.[b] 34 యరొబాము
ఇంటివాళ్లు చేసిన పాపం[c] వల్ల వాళ్లు నాశనమ
య్యారు, భూమ్మీద నుండి పూర్తిగా నిర్మూల
మయ్యారు.[d]

**14** ఆ సమయంలో యరొబాము కుమా
రుడైన అబీయాకు జబ్బు చేసింది.
2 కాబట్టి యరొబాము తన భార్యకు ఇలా
చెప్పాడు: “దయచేసి లేచి, నువ్వు యరొబాము
భార్యవని ఎవరూ గుర్తుపట్టకుండా మారువేషం
వేసుకుని షిలోహుకు వెళ్లు. ఇదిగో! అక్కడ
అహీయా ప్రవక్త ఉన్నాడు. ఈ ప్రజల మీద
నేను రాజును అవుతానని నాతో చెప్పింది అతనే.[e]
3 పది రొట్టెలు, అప్పాలు, ఒక జాడీ తేనె తీసు
కుని అతని దగ్గరికి వెళ్లు. మన బాబుకి ఏమి
జరుగుతుందో అతను నీకు చెప్తాడు.”

4 యరొబాము భార్య తన భర్త చెప్పినట్టే
చేసింది. ఆమె లేచి షిలోహుకు[f] వెళ్లి అహీయా
ఇంటికి వచ్చింది. అహీయా కళ్లు తిన్నగా
చూస్తున్నాయి, కానీ వయసు మీద పడడం వల్ల
అతనికి ఏమీ కనిపించడం లేదు.

5 అయితే యెహోవా అహీయాతో ఇలా
అన్నాడు: “ఇదిగో యరొబాము కుమారుడికి
జబ్బు చేసింది, కాబట్టి అతని భార్య తన కుమా
రుడి గురించి నీ దగ్గర విచారణ చేయడానికి
వస్తోంది. నువ్వు ఆమెకు ఏం చెప్పాలో నీకు
చెప్తాను.* ఆమె మారువేషంలో నీ దగ్గరికి
వస్తుంది.”

6 ఆమె గుమ్మం లోపలికి వస్తున్నప్పుడు,
ఆమె అడుగుల చప్పుడు వినగానే అహీయా
ఇలా అన్నాడు: “యరొబాము భార్యా, లోపలికి
రా. నువ్వు ఎందుకు మారువేషం వేసుకున్నావు?

**13వ అధ్యా.**
a 2స 6:7
1రా 20:35, 36
2రా 17:25
b 1రా 13:9
c 1రా 13:21, 22
d 2రా 23:17, 18
e లేవీ 26:30
1రా 12:29, 31
f 2రా 23:15, 19

**2వ వరుస**
a 1రా 12:25, 31
b 2ది 11:14, 15
c 1రా 16:30, 31
2రా 3:1, 3
2రా 10:31
2రా 13:1, 2
d 1రా 14:10
1రా 15:25-29
2రా 17:22, 23

**14వ అధ్యా.**
e 1రా 11:30, 31
f యెహో 18:1
1స 4:3

**13:33** *లేదా “వాళ్ల చేతుల్ని అధికారంతో నింపే
వాడు.” **14:5** *లేదా “నువ్వు ఆమెకు ఫలానా
విధంగా చెప్పాలి.”

నీకు కఠినమైన సందేశం చెప్పమని దేవుడు నాకు
ఆజ్ఞాపించాడు. **7** వెళ్లి యరొబాముతో ఇలా
చెప్పు, 'ఇశ్రాయేలు దేవుడైన యెహోవా ఏమం
టున్నాడంటే: "నేను నిన్ను నీ ప్రజల్లో నుండి
ఎంచుకుని, నా ప్రజలైన ఇశ్రాయేలీయుల మీద
నాయకునిగా చేశాను.[a] **8** దావీదు ఇంటివాళ్ల
నుండి రాజ్యాన్ని తీసేసి నీకు ఇచ్చాను.[b] కానీ
నువ్వు నా సేవకుడైన దావీదులాంటి వాడివి
కాలేదు. అతను నా దృష్టికి ఏది మంచిదో
అదే చేస్తూ, నా ఆజ్ఞల్ని పాటించి, తన నిండు
హృదయంతో నన్ను అనుసరించాడు.[c] **9** కానీ
నువ్వు నీకు ముందున్న వాళ్లందరికన్నా ఘోర
మైన పనులు చేశావు; నువ్వు వేరే దేవుణ్ణి, పోత*
విగ్రహాల్ని చేయించుకుని నాకు కోపం తెప్పిం
చావు,[d] నన్ను విడిచిపెట్టేశావు.[e] **10** అందుకే
నేను యరొబాము ఇంటి మీదికి విపత్తు తీసు
కొస్తున్నాను. ఇశ్రాయేలులో నిస్సహాయులు, బల
హీనులతో సహా యరొబాము ఇంట్లోని ప్రతీ మగ
వాణ్ణి నేను నిర్మూలిస్తాను; ఒకడు పేడ పూర్తిగా
పోయేంతవరకు ఊడ్చినట్టు నేను యరొబాము
ఇంటిని పూర్తిగా ఊడ్చేస్తాను![f] **11** యరొబా
ముకు చెందినవాళ్లు ఎవరైనా నగరంలో చనిపోతే
కుక్కలు వాళ్లను తింటాయి; పొలంలో చనిపోతే
ఆకాశపక్షులు వాళ్లను తింటాయి, యెహోవాయే
ఈ మాట చెప్పాడు." '

**12** "ఇప్పుడు లేచి, నీ ఇంటికి వెళ్లు. నువ్వు
నగరంలో అడుగుపెట్టినప్పుడు మీ బాబు చనిపో
తాడు. **13** ఇశ్రాయేలు ప్రజలందరూ అతని
గురించి దుఃఖిస్తారు, అతన్ని పాతిపెడతారు.
యరొబాము కుటుంబంలో ఆ అబ్బాయి ఒక్కడే
సమాధి చేయబడతాడు; ఎందుకంటే యరొబాము
ఇంటివాళ్లలో అతని ఒక్కడిలోనే ఇశ్రాయేలు దేవు
డైన యెహోవా ఏదో మంచిని చూశాడు.
**14** యెహోవా ఇశ్రాయేలు మీద ఒక రాజును
నియమిస్తాడు, అతను సమయం వచ్చినప్పుడు
యరొబాము ఇంటిని నాశనం చేస్తాడు.[g] కావా
లనుకుంటే దేవుడు ఇప్పుడే ఆ పని చేయగలడు.
**15** ఇశ్రాయేలు ప్రజలు పూజా కర్రల్ని*[h] చేసు
కుని యెహోవాకు కోపం తెప్పించారు కాబట్టి
యెహోవా ఇశ్రాయేలును కొడతాడు, అప్పుడు
అది నీళ్ల మీద అటూఇటూ కదలాడే
రెల్లులా అవుతుంది. ఆయన వాళ్ల పూర్వీకు
లకు ఇచ్చిన ఈ మంచి దేశం నుండి ఇశ్రాయే
లీయుల్ని పూర్తిగా పెరికివేసి,[a] వాళ్లను నది*
అవతలి వైపుకు చెదరగొడతాడు.[b] **16** యరొ
బాము చేసిన పాపాలవల్ల, అతను ఇశ్రాయేలీ
యులతో చేయించిన పాపంవల్ల[c] ఆయన ఇశ్రా
యేలీయుల్ని విడిచిపెట్టేస్తాడు."

**17** అప్పుడు యరొబాము భార్య లేచి తన
దారిన వెళ్లింది, ఆమె తిర్సాకు వచ్చింది. ఆమె
ఇంటి గడప దగ్గరికి వస్తుండగా బాబు చని
పోయాడు. **18** యెహోవా తన సేవకుడైన
అహీయా ప్రవక్త ద్వారా చెప్పిన మాట ప్రకారం
వాళ్లు ఆ బాబును పాతిపెట్టారు, ఇశ్రాయేలు ప్రజ
లందరూ అతని గురించి దుఃఖించారు.

**19** యరొబాము మిగతా చరిత్ర, అంటే
అతను ఎలా యుద్ధం చేశాడో,[d] ఎలా పరిపా
లించాడో ఇశ్రాయేలు రాజుల చరిత్ర గ్రంథంలో
రాయబడివుంది. **20** యరొబాము పరిపాలిం
చిన కాలం 22 సంవత్సరాలు, తర్వాత అతను
చనిపోయాడు.*[e] అతని కుమారుడైన నాదాబు
అతని స్థానంలో రాజయ్యాడు.[f]

**21** యూదాలో, సొలొమోను కుమారుడైన
రెహబాము రాజుగా ఉన్నాడు. రాజైనప్పుడు
రెహబాముకు 41 ఏళ్లు. యెహోవా ఇశ్రాయేలు
గోత్రాలన్నిట్లో తన పేరును ఉంచడానికి[g] ఎంచు
కున్న యెరూషలేము[h] నగరంలో అతను 17
సంవత్సరాలు పరిపాలించాడు. రెహబాము తల్లి
అమ్మోనీయురాలైన నయమా.[i] **22** యూదా
వాళ్లు యెహోవా దృష్టికి చెడు చేస్తూ ఉన్నారు.[j]
తాము చేసిన పాపాలవల్ల వాళ్లు తమ పూర్వీకుల
కన్నా ఎక్కువగా ఆయనకు కోపం తెప్పించారు.[k]
**23** వాళ్లు కూడా ఎత్తైన ప్రతీ కొండమీద,[l]
పచ్చని ప్రతీ చెట్టు కింద[m] ఉన్నత స్థలాలు,
పూజా స్తంభాలు, పూజా కర్రలు*[n] చేసుకుంటూ
ఉన్నారు. **24** ఆలయ వేశ్యలు* కూడా
దేశంలో ఉండేవాళ్లు.[o] ఇశ్రాయేలీయులు తమ

**14వ అధ్యా.**
a 1రా 11:30, 31; 1రా 12:20
b 1రా 12:16
c 1రా 15:5; అపొ 13:22
d ద్వితీ 27:15; 2ది 11:15
e నెహె 9:26
f 1రా 15:25-29
g 1రా 15:25-29
h ద్వితీ 12:3

**2వ వరుస**
a ద్వితీ 8:7-9; ద్వితీ 29:28; యెహో 23:15; 2రా 17:6
b 2రా 15:29; 2రా 18:11
c 1రా 12:28-30; 1రా 13:33, 34
d 2ది 12:15; 2ది 13:3
e 2ది 13:20
f 1రా 15:25
g నిర్గ 20:24; ద్వితీ 12:5, 6; 1రా 8:16, 17
h కీర్త 78:68; కీర్త 132:13
i 1రా 11:1; 2ది 12:13
j 1రా 11:7
k యెష 65:2
l యెష 65:7
m ద్వితీ 12:2, 3; యెష 57:5; యిర్మీ 2:20; హోషే 4:13
n లేవీ 26:1
o ద్వితీ 23:17, 18; 1రా 15:11, 12; 1రా 22:46; 2రా 23:7; హోషే 4:14

**14:9** *లేదా "లోహపు." **14:15, 23** *పదకోశం చూడండి.

**14:15** *అంటే, యూఫ్రటీసు. **14:20** *అక్ష., "తన పూర్వీకులతో నిద్రించాడు." **14:24** *లేదా "మగ వేశ్యలు."

ఎదుట నుండి యెహోవా వెళ్లగొట్టిన దేశాలు
చేసిన అసహ్యకరమైన పనులన్నిటిని చేశారు.
25 రెహబాము రాజు పరిపాలన ఐదో
సంవత్సరంలో, ఐగుప్తు రాజైన షీషకు[a]
యెరూషలేము మీదికి వచ్చాడు.[b] 26 అతను
యెహోవా మందిరంలోని ఖజానాల్ని, రాజభవ
నంలోని ఖజానాల్ని కొల్లగొట్టాడు.[c] సొలొమోను
చేయించిన బంగారు డాళ్లన్నిటితో పాటు ప్రతీ
దాన్ని తీసుకెళ్లిపోయాడు.[d] 27 కాబట్టి రెహ
బాము రాజు వాటి స్థానంలో రాగి డాళ్లను
చేయించి, రాజభవన ద్వారాన్ని కాపలా కాస్తున్న
కాపలాదారుల* అధిపతుల చేతికి వాటిని అప్ప
గించాడు. 28 రాజు యెహోవా మందిరానికి
వచ్చినప్పుడల్లా కాపలాదారులు వాటిని మోసు
కుంటూ వచ్చేవాళ్లు; తర్వాత వాటిని కాపలాదా
రుల గదిలో తిరిగి పెట్టేవాళ్లు.
29 రెహబాము మిగతా చరిత్ర, అంటే
అతను చేసినవన్నీ యూదా రాజుల చరిత్ర
గ్రంథంలో రాయబడివున్నాయి.[e] 30 రెహబా
ముకు, యరొబాముకు మధ్య ఎప్పుడూ
యుద్ధాలు జరిగేవి. 31 తర్వాత రెహబాము
చనిపోయాడు,* అతన్ని దావీదు నగరంలో అతని
పూర్వీకులతో పాటు పాతిపెట్టారు. అతని తల్లి
పేరు నయమా, ఆమె అమ్మోనీయురాలు.[f] అతని
స్థానంలో అతని కుమారుడు అబీయాము#[g]
రాజయ్యాడు.

15 నెబాతు కుమారుడైన యరొబాము
రాజు[h] పరిపాలనలోని 18వ సంవత్స
రంలో అబీయాము యూదా మీద రాజయ్యాడు.[i]
2 అతను యెరూషలేములో మూడు సంవత్స
రాలు పరిపాలించాడు. అతని తల్లి పేరు
మయకా,[j] ఆమె అబీషాలోము మనవరాలు.
3 అబీయాము కూడా తన తండ్రి చేసిన
పాపాల్నే చేశాడు; అతని పూర్వీకుడైన దావీదు
హృదయంలా అతని హృదయం తన దేవుడైన
యెహోవా పట్ల సంపూర్ణంగా* లేదు.
4 అయితే, దావీదు కోసం[k] అతని దేవుడైన
యెహోవా, అబీయాము తర్వాత అతని కుమా
రుణ్ణి రాజుగా నియమించి, యెరూషలేమును
కాపాడాడు. అలా ఆయన యెరూషలేములో అత
నికి ఒక దీపాన్ని ఇచ్చాడు.[a] 5 ఎందుకంటే,
దావీదు యెహోవా దృష్టిలో సరైనది చేశాడు;
హిత్తీయుడైన ఊరియా విషయంలో[b] తప్ప
దావీదు తన జీవితాంతం దేవుడు తనకు ఆజ్ఞాపిం
చిన వాటన్నిటినీ పాటించాడు. 6 రెహబాము
బ్రతికున్నంత కాలం అతనికి, యరొబాముకు
మధ్య యుద్ధం జరుగుతూనే ఉంది.
7 అబీయాము మిగతా చరిత్ర, అంటే అతను
చేసినవన్నీ యూదా రాజుల చరిత్ర గ్రంథంలో
రాయబడివున్నాయి.[c] అబీయాముకు, యరొబా
ముకు మధ్య కూడా యుద్ధం జరిగింది.[d]
8 తర్వాత అబీయాము చనిపోయాడు,* అతన్ని
దావీదు నగరంలో పాతిపెట్టారు; అతని స్థానంలో
అతని కుమారుడు ఆసా[e] రాజయ్యాడు.
9 ఇశ్రాయేలు రాజైన యరొబాము పరిపాల
నలోని 20వ సంవత్సరంలో ఆసా యూదాను
పరిపాలించడం మొదలుపెట్టాడు. 10 అతను
యెరూషలేములో 41 సంవత్సరాలు పరిపాలిం
చాడు. అతని అవ్వ పేరు మయకా, ఆమె అబీ
షాలోము మనవరాలు. 11 ఆసా తన పూర్వీ
కుడైన దావీదులా యెహోవా దృష్టిలో సరైనది
చేశాడు.[f] 12 అతను ఆలయ వేశ్యల్ని* దేశం
నుండి వెళ్లగొట్టాడు,[g] తన పూర్వీకులు చేయిం
చిన అసహ్యమైన విగ్రహాలన్నిటినీ#[h] తీసేశాడు.
13 అంతేకాదు, ఆసా తన అవ్వ మయకాను[i]
రాజమాత స్థానంలో నుండి తీసేశాడు. ఎందు
కంటే ఆమె పూజా కర్రను* పూజించడానికి
ఒక అసహ్యమైన విగ్రహాన్ని చేయించుకుంది.
ఆసా ఆ అసహ్యమైన విగ్రహాన్ని నరికి,[j] దాన్ని
కిద్రోను లోయలో కాల్చేశాడు.[k] 14 అయితే
ఉన్నత స్థలాలు మాత్రం తీసేయబడలేదు.[l]
అయినా ఆసా జీవించిన కాలమంతా# అతని
హృదయం యెహోవా పట్ల సంపూర్ణంగా* ఉంది.

14:27 *అక్ష., “పరుగెత్తేవాళ్ల.” 14:31; 15:8 *అక్ష., “తన పూర్వీకులతో నిద్రించాడు.” 14:31 #అబీయా అని కూడా పిలవబడ్డాడు. 15:3, 14 *లేదా “పూర్తిగా అంకితమై.”

15:12 *లేదా “మగవేశ్యల్ని.” #ఇక్కడ ఉపయోగించిన హీబ్రూ పదం పేడకు సంబంధించినది. తిరస్కార భావాన్ని వ్యక్తం చేసేందుకు దాన్ని వాడతారు. 15:13 *పదకోశం చూడండి. 15:14 #అక్ష., “రోజులన్నిట్లో.”

**14వ అధ్యా.**
a 1రా 11:40
b 2ది 12:2-4
c 1రా 7:51; 1రా 15:18; 2రా 18:14, 15; 2రా 24:12, 13
d 1రా 10:16, 17; 2ది 12:9-11
e 1ది 27:24; 2ది 12:15
f 2ది 12:13
g మత్త 1:7

**15వ అధ్యా.**
h 1రా 12:20
i 2ది 13:1, 2
j 2ది 11:20-22
k 2స 7:8, 12; కీర్త 89:33-37; యిర్మీ 33:20, 21

**2వ వరుస**
a 1రా 11:36; కీర్త 132:13, 17
b 2స 11:4, 15; కీర్త 51: పైవిలాసం
c 2ది 13:22
d 2ది 13:3
e మత్త 1:7
f 2ది 14:2-5; 2ది 14:11
g 1రా 14:24; 1రా 22:45, 46
h 1రా 11:7; 1రా 14:22, 23
i 2ది 11:18, 20
j ద్వితీ 7:5; 2రా 18:1, 4; 2ది 34:1, 4
k 2స 15:23; యోహా 18:1
l సం 33:52; ద్వితీ 12:2; 1రా 22:41, 43

**15** తాను, తన తండ్రి ప్రతిష్ఠించిన* వెండి
బంగారాల్ని, వేర్వేరు వస్తువుల్ని[a] ఆసా యెహోవా
మందిరంలోకి తీసుకొచ్చాడు.
**16** ఆసాకు, ఇశ్రాయేలు రాజైన బయెషాకు[b]
మధ్య ఎప్పుడూ యుద్ధం జరుగుతూ ఉండేది.
**17** కాబట్టి ఇశ్రాయేలు రాజైన బయెషా యూదా
మీదికి వచ్చి, రామాను[c] కట్టించడం* మొదలు
పెట్టాడు. యూదా రాజైన ఆసా దగ్గర నుండి
ఎవ్వరూ రాకుండా, అతని దగ్గరికి ఎవ్వరూ వెళ్ల
కుండా# చేయడానికి బయెషా అలా చేశాడు.[d]
**18** అప్పుడు ఆసా యెహోవా మందిరంలోని
ఖజనాల్లో, రాజభవనంలోని ఖజనాల్లో మిగిలి
వున్న వెండిబంగారమంతా తీసి వాటిని తన సేవ
కులకు అప్పగించాడు. ఆసా వాటిని దమస్కులో
ఉంటున్న సిరియా రాజైన బెన్హదదుకు పంపిం
చాడు;[e] అతను టబ్రిమ్మోను కుమారుడు,
హెజ్యోను మనవడు. ఆసా అతనికి ఈ సందేశం
పంపాడు: **19** "నాకూ నీకూ మధ్య, నా తండ్రికీ
నీ తండ్రికీ మధ్య సంధి* ఉంది. నేను వెండి
బంగారాల్ని కానుకగా పంపిస్తున్నాను. నువ్వు
వచ్చి, ఇశ్రాయేలు రాజైన బయెషా నా దగ్గర
నుండి వెళ్లిపోయేలా, అతనితో నువ్వు చేసు
కున్న సంధిని# రద్దు చేసుకో." **20** బెన్హదదు
ఆసా రాజు మాటకు ఒప్పుకుని, తన సైన్యాధిప
తుల్ని ఇశ్రాయేలు నగరాల మీదికి పంపించాడు.
వాళ్లు ఈయోనును,[f] దానును,[g] ఆబేల్-బేత్-
మయకాను, కిన్నెరెతు అంతటిని, నఫ్తాలి ప్రాంత
మంతటినీ నాశనం చేశారు. **21** బయెషా
అది విన్న వెంటనే రామాను కట్టించడం* ఆపే
శాడు; అతను తిర్సాలో[h] నివసిస్తూ ఉన్నాడు.
**22** అప్పుడు రాజైన ఆసా ఒక్కర్ని కూడా విడి
చిపెట్టకుండా యూదా వాళ్లందర్నీ పిలిపిం
చాడు, వాళ్లు రామాను కట్టించడానికి బయెషా
ఉపయోగించిన రాళ్లను, మ్రానుల్ని మోసు
కెళ్లారు. రాజైన ఆసా వాటితో బెన్యామీనులోని
గెబాను,[i] మిస్పాను[j] కట్టించాడు.*

**23** ఆసా మిగతా చరిత్రంతటి గురించి, అంటే
అతని బలమంతటి గురించి, అతను చేసిన పను
లన్నిటి గురించి, అతను కట్టించిన* నగరాల
గురించి యూదా రాజుల చరిత్ర గ్రంథంలో రాయ
బడివుంది. అయితే ఆసా ముసలివాడైనప్పుడు
అతని పాదాల్లో ఒక జబ్బు వచ్చింది.[a]
**24** తర్వాత ఆసా చనిపోయాడు,* ఆసాను
అతని పూర్వీకులతో పాటు అతని పూర్వీకుడైన
దావీదు నగరంలో పాతిపెట్టారు. అతని
స్థానంలో అతని కుమారుడు యెహోషాపాతు[b]
రాజయ్యాడు.
**25** యూదా రాజైన ఆసా పరిపాలనలోని
రెండో సంవత్సరంలో యరొబాము కుమారుడైన
నాదాబు[c] ఇశ్రాయేలు మీద రాజయ్యాడు; అతను
ఇశ్రాయేలును రెండు సంవత్సరాలు పరిపాలిం
చాడు. **26** అతను యెహోవా దృష్టికి చెడు
చేస్తూనే వచ్చాడు; తన తండ్రి ఇశ్రాయేలీయు
లతో చేయించిన పాపాల్నే[d] అతనూ చేస్తూ తన
తండ్రి మార్గంలో నడిచాడు.[e] **27** ఇశ్శాఖారు
కుటుంబానికి చెందిన అహీయా కుమారుడైన
బయెషా అతని మీద కుట్ర పన్నాడు. బయెషా
ఫిలిష్తీయులకు చెందిన గిబ్బెతోనులో[f] నాదా
బును చంపాడు. ఆ సమయంలో నాదాబు,
ఇశ్రాయేలు ప్రజలందరూ గిబ్బెతోనును ముట్ట
డిస్తున్నారు. **28** యూదా రాజైన ఆసా పరిపా
లనలోని మూడో సంవత్సరంలో బయెషా నాదా
బును చంపి అతని స్థానంలో రాజయ్యాడు.
**29** అతను రాజైన వెంటనే యరొబాము ఇంటి
వాళ్లందర్నీ చంపేశాడు. యరొబాముకు చెందిన
వాళ్లలో ప్రాణాలతో ఉన్న వాళ్లెవర్నీ అతను విడి
చిపెట్టలేదు; షిలోనీయుడైన అహీయా అనే
తన సేవకుని ద్వారా యెహోవా చెప్పినట్టు[g]
అతను వాళ్లను నిర్మూలించాడు. **30** యరొ
బాము చేసిన పాపాలవల్ల, అతను ఇశ్రాయేలీ
యులతో చేయించిన పాపాలవల్ల, అతను ఇశ్రా
యేలు దేవుడైన యెహోవాకు తీవ్రంగా కోపం
తెప్పించడం వల్ల అలా జరిగింది. **31** నాదాబు
మిగతా చరిత్ర, అంటే అతను చేసినవన్నీ ఇశ్రా
యేలు రాజుల చరిత్ర గ్రంథంలో రాయబడి

**15వ అధ్యా.**
a 1ది 26:26, 27
b 1రా 16:3, 12
c యెహో 18:21, 25
d 2ది 16:1-6
e 2ది 16:7
f 2రా 15:29
g న్యా 18:29; 1రా 12:28, 29
h 1రా 14:17; పర 6:4
i యెహో 21:8, 17
j యెహో 18:21, 26; న్యా 20:1; 1స 7:5; యిర్మీ 40:6

**2వ వరుస**
a 2ది 16:11-14
b 1రా 22:42; 2ది 17:3, 4; 2ది 18:1; 2ది 19:4; మత్త 1:8
c 1రా 14:20
d 1రా 12:28-30; 1రా 13:33
e 1రా 14:7, 9
f యెహో 19:44, 48; యెహో 21:20, 23; 1రా 16:15
g 1రా 14:9, 10

**15:15** *లేదా "పవిత్రపర్చిన." **15:17, 21** *లేదా "పటిష్ఠం చేయడం; తిరిగి కట్టించడం." **15:17** #లేదా "ఆసా ప్రాంతం నుండి ఎవ్వరూ బయటికి రాకుండా, ఎవ్వరూ అందులోకి వెళ్లకుండా." **15:19** *లేదా "ఒప్పందం." #లేదా "ఒప్పందాన్ని." **15:22** *లేదా "పటిష్ఠం చేశాడు; తిరిగి కట్టించాడు."

**15:23** *లేదా "పటిష్ఠం చేసిన; తిరిగి కట్టించిన." **15:24** *అక్ష., "తన పూర్వీకులతో నిద్రించాడు."

వున్నాయి. **32** ఆసాకు, ఇశ్రాయేలు రాజైన
బయెషాకు మధ్య ఎప్పుడూ యుద్ధం జరుగుతూ
ఉండేది.[a]

**33** యూదా రాజైన ఆసా పరిపాలనలోని
మూడో సంవత్సరంలో, అహీయా కుమారుడైన
బయెషా తిర్సాలో ఇశ్రాయేలు అంతటి మీద
రాజయ్యాడు. అతను 24 సంవత్సరాలు పరి
పాలించాడు.[b] **34** అతను యెహోవా దృష్టికి
చెడు చేస్తూనే వచ్చాడు;[c] యరొబాము ఇశ్రాయే
లీయులతో చేయించిన పాపాల్నే అతనూ చేస్తూ
యరొబాము మార్గంలో నడిచాడు.[d]

**16** అప్పుడు బయెషాకు వ్యతిరేకంగా
యెహోవా వాక్యం హనానీ[e] కుమారు
డైన యెహూ[f] దగ్గరికి వచ్చి ఇలా చెప్పింది:
**2** “నేను నిన్ను మట్టిలో నుండి లేపి, నా ప్రజ
లైన ఇశ్రాయేలీయుల మీద నాయకుణ్ణి చేశాను;[g]
కానీ నువ్వు యరొబాము మార్గంలో నడుస్తూ నా
ప్రజలైన ఇశ్రాయేలీయులు పాపం చేయడానికి
కారణం అయ్యావు; వాళ్లు తమ పాపాలతో నాకు
కోపం తెప్పించారు.[h] **3** కాబట్టి నేను బయె
షాను, అతని ఇంటిని పూర్తిగా నిర్మూలించబో
తున్నాను, అతని ఇంటిని నెబాతు కుమారుడైన
యరొబాము ఇంటిలా చేస్తాను.[i] **4** బయెషాకు
చెందినవాళ్లు ఎవరైనా నగరంలో చనిపోతే
కుక్కలు వాళ్లను తింటాయి; ఎవరైనా పొలంలో
చనిపోతే ఆకాశపక్షులు తింటాయి.”

**5** బయెషా మిగతా చరిత్ర, అంటే అతను
చేసిన పనులు, అతని పరాక్రమ కార్యాలు ఇశ్రా
యేలు రాజుల చరిత్ర గ్రంథంలో రాయబడి
వున్నాయి. **6** తర్వాత బయెషా చనిపో
యాడు,* అతన్ని తిర్సాలో[j] పాతిపెట్టారు. అతని
స్థానంలో అతని కుమారుడైన ఏలా రాజయ్యాడు.
**7** అంతకుముందు, హనానీ కుమారుడైన
యెహూ ప్రవక్త ద్వారా యెహోవా వాక్యం బయె
షాకు, అతని ఇంటివాళ్లకు వ్యతిరేకంగా వచ్చింది.
ఎందుకంటే బయెషా యరొబాము ఇంటివాళ్లలా
తయారై, తన పనులతో యెహోవాకు కోపం
తెప్పించి, ఆయన దృష్టిలో చాలా చెడుగా ప్రవర్తిం
చాడు, అంతేకాదు నాదాబును కూడా చంపాడు.[k]

**8** యూదా రాజైన ఆసా పరిపాలనలోని
26వ సంవత్సరంలో బయెషా కుమారుడైన
ఏలా తిర్సాలో ఇశ్రాయేలు మీద రాజయ్యాడు.
అతను రెండు సంవత్సరాలు పరిపాలించాడు.
**9** అతని సేవకుని పేరు జిమ్రీ, అతను ఏలాకు
చెందిన యుద్ధరథాల దళంలో సగభాగానికి
అధిపతి. రాజు ఒకరోజు తిర్సాలో, రాజభవ
నానికి అధికారైన అర్సా ఇంట్లో బాగా తాగి
మత్తుగా ఉన్నప్పుడు, జిమ్రీ అతని మీద కుట్ర
పన్నాడు. **10** జిమ్రీ, ఇంట్లోకి వచ్చి ఏలాను
చంపి,[a] అతని స్థానంలో రాజయ్యాడు. యూదా
రాజైన ఆసా పరిపాలనలోని 27వ సంవత్సరంలో
ఇది జరిగింది. **11** అతను రాజై, సింహాసనం
మీద కూర్చున్న వెంటనే అతను బయెషా ఇంటి
వాళ్లందర్నీ చంపేశాడు. అతను ప్రతీ మగవాణ్ణి
చంపాడు, బయెషా బంధువుల్ని,* స్నేహితుల్ని
ఎవ్వర్నీ వదల్లేదు. **12** అలా, యెహూ ప్రవక్త
ద్వారా యెహోవా బయెషాకు వ్యతిరేకంగా చెప్పి
నట్టు[b] జిమ్రీ బయెషా ఇంటివాళ్లందర్నీ నిర్మూ
లించాడు. **13** బయెషా, అతని కుమారుడైన
ఏలా చేసిన పాపాలన్నిటి వల్ల, వాళ్లు తమ వ్యర్థ
మైన విగ్రహాలతో[c] ఇశ్రాయేలు దేవుడైన
యెహోవాకు కోపం తెప్పించి ఇశ్రాయేలు ప్రజల
చేత చేయించిన పాపాలవల్ల అలా జరిగింది.
**14** ఏలా మిగతా చరిత్ర, అంటే అతను చేసిన
పనులన్నీ ఇశ్రాయేలు రాజుల చరిత్ర గ్రంథంలో
రాయబడివున్నాయి.

**15** యూదా రాజైన ఆసా పరిపాలనలోని
27వ సంవత్సరంలో, జిమ్రీ ఏడురోజుల పాటు
తిర్సాలో పరిపాలించాడు; ఆ సమయంలో ఇశ్రా
యేలు సైనికులు ఫిలిష్తీయులకు చెందిన గిబ్బె
తోను[d] ఎదురుగా దిగారు. **16** జిమ్రీ కుట్ర
పన్ని రాజును చంపాడనే వార్త ఆ సైనికులకు
తెలిసింది. దాంతో ఇశ్రాయేలు ప్రజలందరూ ఆ
రోజున, సైన్యాధిపతైన ఒమ్రీని[e] శిబిరంలో
ఇశ్రాయేలు మీద రాజును చేశారు. **17** ఒమ్రీ,
అతనితో ఉన్న ఇశ్రాయేలు ప్రజలందరూ
గిబ్బెతోను నుండి తిర్సాకు వెళ్లి దాన్ని ముట్టడిం
చారు. **18** నగరం స్వాధీనం చేసుకోబడిందని

**16:6** *అక్ష., “తన పూర్వీకులతో నిద్రించాడు.”

**16:11** *లేదా “అతని రక్తం విషయంలో ప్రతీకారం తీర్చుకునేవాళ్లను.”

**15వ అధ్యా.**
a 2ది 12:15
b 1రా 16:8
c 1రా 16:7
d 1రా 12:28-30; 1రా 13:33

**16వ అధ్యా.**
e 2ది 16:7
f 2ది 19:2; 2ది 20:34
g 1స 2:8
h 1రా 13:33
i 1రా 14:10, 11; 1రా 15:29
j 1రా 15:21, 33
k 1రా 15:25-29

**2వ వరుస**
a 2రా 9:31
b 1రా 16:1-3
c ద్వితీ 32:21; 1స 12:21; 2రా 17:15; యెష 41:29
d యెహో 19:44, 48; యెహో 21:20, 23; 1రా 15:27
e 2రా 8:26; మీకా 6:16

గమనించిన జిమ్రీ రాజభవనంలోని పటిష్ఠ
మైన బురుజులోకి వెళ్లి రాజభవనాన్ని తగల
బెట్టాడు, అతను ఆ మంటల్లో చనిపోయాడు.[a]
**19** జిమ్రీ యరొబాము మార్గంలో నడుస్తూ,
యెహోవా దృష్టిలో చెడుగా ప్రవర్తిస్తూ చేసిన
పాపాలవల్ల, అతను ఇశ్రాయేలీయులతో చేయిం
చిన పాపాలవల్ల[b] అతనికి అలా జరిగింది.
**20** జిమ్రీ మిగతా చరిత్ర గురించి, అతను చేసిన
కుట్ర గురించి ఇశ్రాయేలు రాజుల చరిత్ర
గ్రంథంలో రాయబడివుంది.

**21** అప్పుడు ఇశ్రాయేలు ప్రజలు రెండు వర్గా
లుగా చీలిపోయారు. ఒక వర్గంవాళ్లు గీనతు
కుమారుడైన తిబ్నీని రాజును చేయాలని అతన్ని
అనుసరించారు, ఇంకో వర్గంవాళ్లు ఒమ్రీని
అనుసరించారు. **22** అయితే గీనతు కుమా
రుడైన తిబ్నీ అనుచరుల్ని ఒమ్రీ అనుచ
రులు ఓడించారు. తిబ్నీ చనిపోయాడు, ఒమ్రీ
రాజయ్యాడు.

**23** యూదా రాజైన ఆసా పరిపాలనలోని
31వ సంవత్సరంలో, ఒమ్రీ ఇశ్రాయేలు మీద
రాజయ్యాడు; అతను 12 సంవత్సరాలు పరిపా
లించాడు. అతను తిర్సాలో ఆరు సంవత్సరాలు
పరిపాలించాడు. **24** అతను షెమెరు నుండి
సమరయ పర్వతాన్ని రెండు తలాంతుల*
వెండికి కొని, ఆ పర్వతం మీద ఒక నగ
రాన్ని నిర్మించాడు. అతను తాను కట్టిన నగ
రానికి, ఆ పర్వతం పాత యజమాని షెమెరు
పేరునుబట్టి సమరయ#[c] అనే పేరు పెట్టాడు.
**25** ఒమ్రీ యెహోవా దృష్టికి చెడు చేస్తూ
వచ్చాడు, అతను తనకు ముందున్న వాళ్లంద
రికన్నా ఘోరంగా ప్రవర్తించాడు.[d] **26** అతను
నెబాతు కుమారుడైన యరొబాము మార్గా
లన్నిట్లో నడిచాడు, యరొబాము ఇశ్రాయేలీ
యులతో చేయించిన పాపాన్నే అతనూ చేశాడు.
ఇశ్రాయేలీయులు తమ వ్యర్థమైన విగ్రహా
లతో ఇశ్రాయేలు దేవుడైన యెహోవాకు కోపం
తెప్పించారు.[e] **27** ఒమ్రీ మిగతా చరిత్ర, అంటే
అతను చేసిన పనులు, అతని పరాక్రమ
కార్యాలు ఇశ్రాయేలు రాజుల చరిత్ర గ్రంథంలో
రాయబడివున్నాయి. **28** తర్వాత ఒమ్రీ చని
పోయాడు,* అతన్ని సమరయలో పాతిపెట్టారు.
అతని స్థానంలో అతని కుమారుడు అహాబు[a]
రాజయ్యాడు.

**29** యూదా రాజైన ఆసా పరిపాలనలోని
38వ సంవత్సరంలో, ఒమ్రీ కుమారుడైన అహాబు
ఇశ్రాయేలు మీద రాజయ్యాడు; అతను సమ
రయలో[b] ఇశ్రాయేలును 22 సంవత్సరాలు పరి
పాలించాడు. **30** ఒమ్రీ కుమారుడైన అహాబు
తనకు ముందున్న వాళ్లందరికన్నా యెహోవా
దృష్టికి ఘోరంగా ప్రవర్తించాడు.[c] **31** అతను
నెబాతు కుమారుడైన యరొబాము చేసిన
పాపాల్ని[d] చేయడం చాలదన్నట్టు, సీదోనీయుల[e]
రాజు ఎత్బయలు కూతురైన యెజెబెలును[f]
కూడా పెళ్లిచేసుకుని, బయలును సేవించడం,[g]
దానికి మొక్కడం మొదలుపెట్టాడు. **32** అంతే
కాదు, అతను సమరయలో కట్టించిన బయలు
గుడిలో[h] బయలు కోసం ఒక బలిపీఠాన్ని నిర్మిం
చాడు. **33** అహాబు పూజా కర్రను* కూడా
చేయించాడు.[i] అతను తనకు ముందున్న ఇశ్రా
యేలు రాజులందరికన్నా ఇశ్రాయేలు దేవుడైన
యెహోవాకు కోపం తెప్పించే పనులు ఎక్కువగా
చేశాడు.

**34** అతని రోజుల్లో బేతేలుకు చెందిన
హీయేలు యెరికోను మళ్లీ నిర్మించాడు. అతను
దానికి పునాది వేసినప్పుడు అతని పెద్ద కుమా
రుడు అబీరాము చనిపోయాడు, దాని తలు
పులు నిలబెట్టినప్పుడు అతని చిన్న కుమా
రుడు సెగూబు చనిపోయాడు. యెహోవా నూను
కుమారుడైన యెహోషువ ద్వారా చెప్పిన మాట
ప్రకారం అలా జరిగింది.[j]

**17** గిలాదు ప్రాంతానికి[k] చెందిన తిష్బీ
యుడైన ఏలీయా*[l] అహాబుతో ఇలా
అన్నాడు: "నేను సేవిస్తున్న# ఇశ్రాయేలు దేవు
డైన యెహోవా జీవం తోడు, నేను చెప్పేంతవరకు
కొన్ని సంవత్సరాల పాటు మంచుగానీ వర్షంగానీ
పడదు!"[m]

**16వ అధ్యా.**
a న్యా 9:53, 54; 1స 31:4; 2స 17:23
b 1రా 12:28-30; 1రా 14:7, 9
c 1రా 20:1; 2రా 17:24; అపో 8:5
d మీకా 6:16
e 1రా 13:33

**2వ వరుస**
a 1రా 16:33; 1రా 21:4; 1రా 21:20-22
b 1రా 16:23, 24; యెష 7:9
c 1రా 16:25; 1రా 21:25; 2రా 3:1, 2
d 1రా 12:28-30
e ఆది 10:15
f 1రా 18:4, 19; 1రా 21:7; ప్రక 2:20
g న్యా 10:6; 2రా 10:19; 2రా 17:16
h 2రా 10:21, 27
i నిర్గ 34:13; 2రా 10:26, 28; 2రా 13:6
j యెహో 6:26

**17వ అధ్యా.**
k యెహో 22:9
l 1రా 17:15, 16; 1రా 17:22, 24; 1రా 18:36, 38; 1రా 18:46; 2రా 2:8, 11; లూకా 1:17; యోహా 1:19, 21
m ద్వితీ 28:15, 23; యిర్మీ 14:22; లూకా 4:25; యాకో 5:17

**16:24** *అప్పట్లో ఒక తలాంతు 34.2 కిలోలతో సమానం. అనుబంధం B14 చూడండి. #"షెమెరు వంశానికి చెందినది" అని అర్థం.

**16:28** *అక్ష., "తన పూర్వీకులతో నిద్రించాడు." **16:33** *పదకోశం చూడండి. **17:1** *"నా దేవుడు యెహోవా" అని అర్థం. #అక్ష., "నేను ఎవరి ముందు నిలబడ్డానో ఆ."

2 యెహోవా వాక్యం ఏలీయా దగ్గరికి వచ్చి
ఇలా చెప్పింది: 3 “నువ్వు ఇక్కడి నుండి
తూర్పు వైపు వెళ్లి, యొర్దాను తూర్పున ఉన్న
కెరీతు లోయ* దగ్గర దాక్కో. 4 నువ్వు ఆ
వాగు నీళ్లు తాగాలి, అక్కడ నీకు ఆహారం
అందించమని నేను కాకులకు ఆజ్ఞ ఇస్తాను.”[a]
5 ఏలీయా వెంటనే వెళ్లి, యెహోవా మాట
ప్రకారం యొర్దాను తూర్పున ఉన్న కెరీతు
లోయ* దగ్గర నివసించాడు. 6 కాకులు అత
నికి ఉదయం వేళ రొట్టెను, మాంసాన్ని
అలాగే సాయంత్రం వేళ రొట్టెను, మాంసాన్ని
తెస్తూ ఉన్నాయి. అతను వాగు నీళ్లు తాగుతూ
ఉన్నాడు.[b] 7 కానీ దేశంలో వర్షాలు లేకపోవ
డంతో, కొన్ని రోజులకు వాగు ఎండిపోయింది.[c]

8 అప్పుడు యెహోవా వాక్యం అతని దగ్గ
రికి వచ్చి ఇలా చెప్పింది: 9 “నువ్వు లేచి, సీదో
నుకు చెందిన సారెపతుకు వెళ్లి అక్కడే ఉండు.
నీకు ఆహారం అందించమని అక్కడ ఒక విధ
వరాలికి ఆజ్ఞ ఇస్తాను.”[d] 10 కాబట్టి అతను
లేచి సారెపతుకు వెళ్లాడు. అతను నగర ద్వారం
దగ్గరికి వచ్చినప్పుడు, అక్కడ ఒక విధవరాలు
పుల్లలు ఏరుకుంటూ ఉంది. అతను ఆమెను
పిలిచి, “దయచేసి, నేను తాగడానికి ఒక గిన్నెలో
కొంచెం నీళ్లు తీసుకురా” అన్నాడు.[e] 11 ఆమె
తేవడానికి వెళ్తుండగా ఏలీయా ఆమెతో, “దయ
చేసి నీ చేతితో ఒక రొట్టె ముక్కను కూడా
తీసుకురా” అన్నాడు. 12 అందుకు ఆమె
ఇలా అంది: “నీ దేవుడైన యెహోవా జీవం తోడు,
నా దగ్గర అస్సలు రొట్టెలు లేవు; పెద్ద జాడీలో
పిడికెడు పిండి, చిన్న బుడ్డిలో కొంచెం నూనె
మాత్రమే ఉన్నాయి.[f] ఇప్పుడు నేను కొన్ని పుల్లలు
ఏరుకుని, ఇంటికి వెళ్లి నా కోసం, నా కుమారుని
కోసం ఏదైనా చేస్తాను. ఇదే మా చివరి భోజనం,
తర్వాత మేము చనిపోతాం.”

13 అప్పుడు ఏలీయా ఆమెతో ఇలా అన్నాడు:
“భయపడకు. ఇంటికి వెళ్లి నువ్వు చెప్పినట్టే
చేయి. ఉన్న పిండితో ముందు నా కోసం ఒక
చిన్న గుండ్రటి రొట్టె చేసి తీసుకురా. తర్వాత
నీ కోసం, నీ కుమారుని కోసం ఏమైనా
చేసుకో. 14 ఎందుకంటే ఇశ్రాయేలు దేవుడైన
యెహోవా ఇలా చెప్తున్నాడు: ‘యెహోవా నేల
మీద వర్షం కురిపించే రోజు వరకు, పెద్ద జాడీలోని
పిండి అయిపోదు, చిన్న బుడ్డిలోని నూనె అయి
పోదు.’ ”[a] 15 ఆమె వెళ్లి ఏలీయా చెప్పినట్టే
చేసింది; ఏలీయాతోపాటు ఆమె, ఆమె ఇంటి
వాళ్లు చాలా రోజులపాటు భోజనం చేశారు.[b]
16 యెహోవా ఏలీయా ద్వారా చెప్పినట్టే, పెద్ద
జాడీలోని పిండి, చిన్న బుడ్డిలోని నూనె అయి
పోలేదు.

17 ఇవి జరిగిన తర్వాత, ఇంటి యజమాను
రాలైన ఆ స్త్రీ కుమారునికి జబ్బు చేసింది, జబ్బు
ముదరడంతో అతని ఊపిరి ఆగిపోయింది.[c]
18 అప్పుడు ఆమె ఏలీయాను, “సత్యదేవుని
సేవకుడా, నేను నీకు వ్యతిరేకంగా ఏమి
చేశాను?* నా అపరాధాన్ని నాకు గుర్తు చేసి నా
కుమారుణ్ణి చంపడానికే నువ్వు వచ్చావా?” అని
అడిగింది.[d] 19 కానీ ఏలీయా ఆమెతో, “నీ
కుమారుణ్ణి ఇలా ఇవ్వు” అన్నాడు. అప్పుడు
ఏలీయా ఆమె చేతుల్లో నుండి బాబును తీసుకుని,
తాను ఉంటున్న మేడగదిలోకి వెళ్లాడు. ఆ అబ్బా
యిని తన మంచం మీద పడుకోబెట్టాడు.[e]
20 ఏలీయా యెహోవాకు ఇలా ప్రార్థించాడు:
“యెహోవా, నా దేవా,[f] నేను ఉంటున్న ఈ విధ
వరాలి కుమారుణ్ణి చంపి ఆమె మీదికి
కూడా హాని తీసుకొస్తున్నావా?” 21 ఏలీయా
మూడుసార్లు బాబు మీదికి వంగి, “యెహోవా, నా
దేవా, దయచేసి ఈ అబ్బాయిని మళ్లీ బ్రతికించు”
అని యెహోవాకు ప్రార్థించాడు. 22 ఏలీయా
విన్నపాన్ని యెహోవా విన్నాడు,[g] బాబుకి ప్రాణం
తిరిగొచ్చింది, బాబు బ్రతికాడు.[h] 23 ఏలీయా
ఆ అబ్బాయిని మేడగదిలో నుండి ఇంట్లోకి తీసు
కొచ్చి, వాళ్ల అమ్మకి ఇచ్చాడు. ఏలీయా ఇలా
అన్నాడు: “ఇదిగో, నీ కుమారుడు బ్రతికాడు.”[i]
24 అప్పుడు ఆ స్త్రీ ఏలీయాతో ఇలా అంది:
“నువ్వు నిజంగా దేవుని సేవకుడివని, నువ్వు
చెప్పిన యెహోవా మాట సత్యమని నాకు ఇప్పుడు
తెలిసింది.”[j]

**18** కొంతకాలం తర్వాత, కరువు వచ్చిన
మూడో సంవత్సరంలో[k] యెహోవా
వాక్యం ఏలీయా దగ్గరికి వచ్చి ఇలా చెప్పింది:

**17వ అధ్యా.**
a కీర్త 37:25; మత్త 6:11
b సం 11:23; న్యా 15:19
c 1రా 18:5
d లూకా 4:25, 26
e హెబ్రీ 11:32, 37
f 2రా 4:2

**2వ వరుస**
a కీర్త 34:10; కీర్త 37:17, 19; ఫిలి 4:19
b మత్త 10:41, 42; లూకా 4:25, 26
c 2రా 4:19, 20
d యోబు 13:26
e 2రా 4:21, 32
f కీర్త 99:6
g యాకో 5:16
h ద్వితీ 32:39; 1స 2:6; 2రా 4:32, 34; 2రా 13:21; లూకా 7:15; లూకా 8:54, 55; యోహా 5:28, 29; యోహా 11:44; అపొ 9:40, 41; అపొ 20:9, 10; రోమా 14:9; హెబ్రీ 11:17, 19
i హెబ్రీ 11:35
j యోహా 3:2

**18వ అధ్యా.**
k లూకా 4:25; యాకో 5:17

17:3, 5 *లేదా “కెరీతు వాగు.”

17:18 *లేదా “నాతో నీకేం పని?”

“నువ్వు వెళ్లి అహాబుకు కనిపించు, నేను
నేల మీద వర్షం కురిపించబోతున్నాను.”[a]
**2** దాంతో ఏలీయా అహాబుకు కనబడ
డానికి వెళ్లాడు, అప్పుడు సమరయలో కరువు
తీవ్రంగా ఉంది.[b]

**3** ఈలోపు అహాబు, రాజభవనాన్ని చూసు
కునే ఓబద్యాను పిలిపించాడు. (ఓబద్యా
యెహోవా పట్ల ఎంతో భయభక్తులు గలవాడు,
**4** యెజెబెలు[c] యెహోవా ప్రవక్తల్ని చంపుతు
న్నప్పుడు, ఓబద్యా ఒక్కో గుహలో 50
మంది చొప్పున 100 మంది ప్రవక్తల్ని దాచి
పెట్టాడు; అతను వాళ్లకు ఆహారం, నీళ్లు
ఇచ్చి పోషించాడు.) **5** అహాబు ఓబద్యాకు
ఇలా చెప్పాడు: “దేశమంతటా ఉన్న ఊటలన్నిటి
దగ్గరికి, లోయలన్నిటి* దగ్గరికి వెళ్లు. మన
గుర్రాలు, కంచర గాడిదలు చావకుండా వాటికి
సరిపడా గడ్డి మనకు దొరుకుతుందేమో; అప్పుడు
కనీసం కొన్ని జంతువులైనా బ్రతికుంటాయి.”
**6** కాబట్టి వాళ్లిద్దరూ తాము వెళ్లబోయే దేశాన్ని
భాగాలుగా విభజించుకుని అహాబు ఒక దారిలో,
ఓబద్యా ఇంకో దారిలో వెళ్లారు.

**7** ఓబద్యా తన దారిలో వెళ్తుంటే, ఏలీయా
అతన్ని కలవడానికి వచ్చాడు. ఓబద్యా వెంటనే
అతన్ని గుర్తుపట్టి సాష్టాంగ నమస్కారం చేసి,
“నువ్వు నా ప్రభువైన ఏలీయావే కదూ?”
అన్నాడు.[d] **8** అందుకు ఏలీయా అతనితో,
“అవును, నేనే. వెళ్లి, ఏలీయా ఇక్కడ ఉన్నా
డని నీ ప్రభువుతో చెప్పు” అన్నాడు. **9** కానీ
ఓబద్యా ఇలా అన్నాడు: “నేనేమి పాపం
చేశాను? అహాబు నీ సేవకుడినైన నన్ను
చంపేలా అతని చేతికి నన్ను ఎందుకు అప్ప
గిస్తున్నావు? **10** నీ దేవుడైన యెహోవా జీవం
తోడు, నా ప్రభువు నిన్ను వెదకడానికి మను
షుల్ని పంపించని దేశంగానీ రాజ్యంగానీ లేదు.
‘అతను ఇక్కడ లేడు’ అని ఆ దేశాల
వాళ్లు, రాజ్యాలవాళ్లు చెప్పినప్పుడు, వాళ్లు
నిజంగా నిన్ను చూడలేదని వాళ్లతో ప్రమాణం
చేయించేవాడు.[e] **11** నువ్వు ఇప్పుడు, ‘వెళ్లి,
ఏలీయా ఇక్కడ ఉన్నాడని నీ ప్రభువుతో చెప్పు’
అని అంటున్నావు, **12** నేను నీ దగ్గర నుండి
వెళ్లాక, యెహోవా పవిత్రశక్తి నిన్ను నాకు తెలి
యని ఒక స్థలానికి తీసుకెళ్తుంది.[a] నేను అహా
బుతో చెప్పాక, నువ్వు అతనికి కనిపించకపోతే
అతను నన్ను ఖచ్చితంగా చంపేస్తాడు. నీ
సేవకుడినైన నేను చిన్నప్పటి నుండి యెహోవా
పట్ల భయభక్తులు గలవాణ్ణి. **13** యెజెబెలు
యెహోవా ప్రవక్తల్ని చంపుతున్నప్పుడు నేనేమి
చేశానో, నేను ఒక్కో గుహలో 50 మంది
చొప్పున 100 మంది యెహోవా ప్రవక్తల్ని దాచి
పెట్టి వాళ్లకు ఏ విధంగా ఆహారం, నీళ్లు
అందిస్తూ వచ్చానో[b] నా ప్రభువైన నువ్వు విన
లేదా? **14** కానీ నువ్వేమో నాతో, ‘వెళ్లి,
ఏలీయా ఇక్కడ ఉన్నాడని నీ ప్రభువుతో చెప్పు’
అని అంటున్నావు. అతను నన్ను ఖచ్చితంగా
చంపేస్తాడు.” **15** అయితే ఏలీయా, “నేను
సేవిస్తున్న* సైన్యాలకు అధిపతైన యెహోవా
జీవం తోడు, ఈ రోజు నేను అతనికి కనిపిస్తాను”
అన్నాడు.

**16** కాబట్టి ఓబద్యా అహాబును కలవడానికి
వెళ్లి, అతనికి విషయం చెప్పాడు. అహాబు ఏలీ
యాను కలవడానికి బయల్దేరాడు.

**17** అహాబు ఏలీయాను చూడగానే, “ఇశ్రా
యేలు మీదికి గొప్ప శ్రమ తీసుకొచ్చిన నువ్వు
వచ్చేశావా?” అన్నాడు.

**18** అందుకు ఏలీయా ఇలా అన్నాడు: “ఇశ్రా
యేలు మీదికి గొప్ప శ్రమ తీసుకొచ్చింది నేను
కాదు; యెహోవా ఆజ్ఞల్ని విడిచిపెట్టి, బయలు
దేవుళ్లను అనుసరించి నువ్వూ నీ తండ్రి ఇంటి
వాళ్లే శ్రమ తీసుకొచ్చారు.[c] **19** ఇప్పుడు ఇశ్రా
యేలు ప్రజలందర్నీ, అలాగే యెజెబెలు బల్ల
దగ్గర భోజనం చేస్తున్న 450 మంది బయలు
ప్రవక్తల్ని, అషేరాదేవి*[d] 400 మంది ప్రవక్తల్ని
నా దగ్గరికి కర్మెలు[e] పర్వతం మీదికి పిలిపించు.”
**20** కాబట్టి అహాబు ఇశ్రాయేలు ప్రజలందరికీ
కబురు పంపించి, ప్రవక్తల్ని కర్మెలు పర్వతం మీద
పోగుచేశాడు.

**21** అప్పుడు ఏలీయా ప్రజలందరి దగ్గరికి
వెళ్లి, “మీరు ఎంతకాలం రెండు అభిప్రాయాల

**18వ అధ్యా.**
a కీర్త 65:9, 10; యిర్మీ 14:22
b లేవీ 26:26; ద్వితీ 28:24
c 1రా 16:31
d 2రా 1:8
e 1రా 17:2, 3

**2వ వరుస**
a 2రా 2:15, 16; మత్త 4:1; అపొ 8:39
b 1రా 18:4
c నిర్గ 20:4; 1రా 9:9; 1రా 16:30-33
d 1రా 16:33
e యెహో 19:26, 31

**18:5** *లేదా “వాగులన్నిటి.”

**18:15** *అక్ష., “నేను ఎవరి ముందు నిలబడ్డానో ఆ.”

**18:19** *లేదా “పూజా కర్ర.” పదకోశం చూడండి.

మధ్య ఊగిసలాడుతుంటారు?*[a] యెహోవా
సత్యదేవుడైతే ఆయన్ని అనుసరించండి;[b] ఒకవేళ
బయలు సత్యదేవుడైతే అతన్ని అనుసరించండి!”
అన్నాడు. కానీ ప్రజలు జవాబుగా ఒక్క
మాట కూడా మాట్లాడలేదు. **22** ఏలీయా
ప్రజలతో ఇలా అన్నాడు: “యెహోవా ప్రవక్తల్లో
నేను ఒక్కడినే మిగిలాను,[c] కానీ బయలు
ప్రవక్తలు 450 మంది ఉన్నారు. **23** మాకు
రెండు కోడెదూడలు ఇవ్వండి. వాళ్లు ఒక
కోడెదూడను తీసుకొని దాన్ని ముక్కలుగా కోసి
కట్టెల మీద పెట్టాలి, కానీ దానికి నిప్పు అంటిం
చకూడదు. నేను ఇంకో కోడెదూడను సిద్ధం చేసి
దాన్ని కట్టెల మీద పెడతాను, కానీ దానికి నిప్పు
అంటించను. **24** అప్పుడు మీరు మీ దేవుని[d]
పేరున ప్రార్థన చేయాలి, నేను యెహోవా పేరున
ప్రార్థన చేస్తాను. ఏ దేవుడైతే అగ్నిని పంపించి
జవాబు ఇస్తాడో ఆయనే సత్యదేవుడు.”[e] దానికి
ప్రజలందరూ, “నువ్వు చెప్పింది బాగుంది”
అన్నారు.

**25** అప్పుడు ఏలీయా బయలు ప్రవక్తలతో
ఇలా అన్నాడు: “మీరు ఎక్కువమంది ఉన్నారు
కాబట్టి ముందు మీరే ఒక కోడెదూడను ఎంచు
కొని దాన్ని సిద్ధం చేయండి. తర్వాత మీ దేవుని
పేరున ప్రార్థన చేయండి, కానీ మీరు దానికి
నిప్పు అంటించకూడదు.” **26** దాంతో వాళ్లు
తమకు ఇవ్వబడిన కోడెదూడను తీసుకుని,
సిద్ధం చేశారు. వాళ్లు, “బయలా, మాకు జవా
బివ్వు” అంటూ ఉదయం నుండి మధ్యాహ్నం
వరకు బయలు పేరున ప్రార్థిస్తూ ఉన్నారు. కానీ
ఏ స్వరం వినిపించలేదు, ఎవ్వరూ జవాబివ్వ
లేదు.[f] వాళ్లు తాము కట్టిన బలిపీఠం చుట్టూ
గంతులు వేస్తూ ఉన్నారు. **27** దాదాపు
మధ్యాహ్న సమయంలో ఏలీయా వాళ్లను ఎగ
తాళి చేస్తూ, “ఇంకా గట్టిగా అరవండి! ఎంతైనా
అతను దేవుడు కదా![g] బహుశా అతను ఏదైనా
ఆలోచనలో మునిగిపోయాడేమో లేదా కాల
కృత్యాలు తీర్చుకుంటున్నాడేమో.* లేక నిద్రపో
తున్నాడేమో, అతన్ని ఎవరైనా నిద్ర లేపా
లేమో!” అన్నాడు. **28** వాళ్లు గట్టిగట్టిగా కేకలు
వేస్తూ, తమ ఆచారం ప్రకారం, ఒళ్లంతా బాగా రక్తం
కారే వరకు తమ శరీరాల్ని కత్తులతో, ఈటెలతో
కోసుకున్నారు. **29** మధ్యాహ్న సమయం
దాటిపోయింది, సాయంత్రం ధాన్యార్పణ అర్పించే
సమయం వరకు వాళ్లు పిచ్చిపట్టిన వాళ్లలా*
ప్రవర్తిస్తూ ఉన్నారు. కానీ ఏ స్వరం వినిపించ
లేదు, ఎవ్వరూ జవాబివ్వలేదు; ఎవ్వరూ వాళ్లను
పట్టించుకోలేదు.[a]

**30** చివరికి ఏలీయా ప్రజలందరితో, “నా
దగ్గరికి రండి” అన్నాడు. కాబట్టి ప్రజలం
దరూ అతని దగ్గరికి వచ్చారు. అప్పుడు ఏలీయా
పడగొట్టబడివున్న యెహోవా బలిపీఠాన్ని బాగు
చేశాడు.[b] **31** ఆ తర్వాత ఏలీయా, “ఇకమీ
దట నీ పేరు ఇశ్రాయేలు” అని యెహోవా
ఎవరికైతే చెప్పాడో, ఆ యాకోబు[c] కుమా
రుల గోత్రాల లెక్క ప్రకారం 12 రాళ్లను తీసు
కున్నాడు. **32** ఏలీయా ఆ రాళ్లతో యెహోవా
పేరున ఒక బలిపీఠం కట్టాడు.[d] అతను
బలిపీఠం చుట్టూ ఒక కందకం తవ్వించాడు, అది
రెండు సీయ కొలతల* విత్తనాలు నాటేంత పెద్ద
స్థలం. **33** ఆ తర్వాత అతను కట్టెల్ని చక్కగా
పేర్చి, కోడెదూడను ముక్కలుగా కోసి, ఆ కట్టెల
మీద ఉంచాడు.[e] తర్వాత ఏలీయా, “నాలుగు
పెద్ద కుండల నిండా నీళ్లు నింపి దహనబలి
మీద, కట్టెల మీద పోయండి” అని చెప్పాడు.
**34** ఆ తర్వాత, “మళ్లీ అలాగే చేయండి”
అని చెప్పాడు, వాళ్లు అలాగే చేశారు. ఏలీయా
ఇంకోసారి, “మూడోసారి అలాగే చేయండి”
అని చెప్పాడు, కాబట్టి వాళ్లు మూడోసారి
కూడా అలాగే చేశారు. **35** దాంతో నీళ్లు బలి
పీఠం చుట్టూ పొర్లాయి, అతను కందకాన్ని కూడా
నీళ్లతో నింపాడు.

**36** దాదాపు సాయంత్రం ధాన్యార్పణ అర్పించే
సమయంలో,[f] ఏలీయా ప్రవక్త ముందుకొచ్చి
ఇలా ప్రార్థించాడు: “యెహోవా, అబ్రాహాముకు,[g]
ఇస్సాకుకు,[h] ఇశ్రాయేలుకు దేవా, ఇశ్రాయేలులో
నువ్వు దేవుడివని, నేను నీ సేవకుడినని, నీ

**18:21** *లేదా “రెండు ఊత కర్రలతో గెంతుతుంటారు?” **18:27** *లేదా “ప్రయాణం చేస్తున్నాడేమో” అయ్యుంటుంది.

**18:29** *లేదా “ప్రవక్తల్లా.” **18:32** *అప్పట్లో ఒక సీయ 7.33 లీటర్లతో (దాదాపు 10 కిలోలతో) సమానం. అనుబంధం B14 చూడండి.

**18వ అధ్యా.**

a యిర్మీ 2:11; హోషే 10:2; మత్త 12:30; 1కొ 10:21; 2కొ 6:14, 15
b నిర్గ 20:5; యెహో 24:15; 1స 7:3; కీర్త 100:3
c 1రా 19:9, 10
d న్యా 6:31
e లేవీ 9:23, 24; ద్వితీ 4:24; న్యా 6:21; 1ది 21:26; 2ది 7:1
f యెష 45:20; యిర్మీ 10:5; దాని 5:23; హబ 2:18, 19; 1కొ 8:4
g యెష 41:23

**2వ వరుస**

a యెష 44:19, 20
b 1రా 19:14
c ఆది 32:28, 30; ఆది 35:10; యెష 48:1
d నిర్గ 20:25; ద్వితీ 27:6
e ఆది 22:9; లేవీ 1:7, 8
f నిర్గ 29:41
g ఆది 26:24
h ఆది 28:13

మాట ప్రకారమే నేను ఇవన్నీ చేశానని ఈ
రోజు తెలియజేయి.[a] **37** యెహోవా, నాకు
జవాబివ్వు! యెహోవా అనే నువ్వే సత్యదేవుడి
వని, నువ్వు వాళ్ల హృదయాల్ని మళ్లీ నీ వైపుకు
తిప్పుతున్నావని[b] ఈ ప్రజలు తెలుసుకునేలా
నాకు జవాబివ్వు.”

**38** అప్పుడు యెహోవా పంపించిన అగ్ని దిగి
వచ్చి దహనబలిని, కట్టెల్ని, రాళ్లను, మట్టిని
దహించివేసింది;[c] కందకంలోని నీళ్లను ఎండి
పోజేసింది.[d] **39** ప్రజలందరూ దాన్ని చూసి
వెంటనే సాష్టాంగపడి, “యెహోవాయే సత్యదే
వుడు! యెహోవాయే సత్యదేవుడు!” అన్నారు.
**40** అప్పుడు ఏలీయా, “బయలు ప్రవక్తల్ని
పట్టుకోండి! వాళ్లలో ఒక్కర్ని కూడా తప్పించుకో
నివ్వకండి!” అని ప్రజలకు చెప్పాడు. వెంటనే
ప్రజలు వాళ్లను పట్టుకున్నారు, ఏలీయా వాళ్లను
కీషోను వాగు[e] దగ్గరికి తీసుకొచ్చి అక్కడ
వాళ్లను వధించాడు.[f]

**41** తర్వాత ఏలీయా అహాబుతో, “నువ్వు వెళ్లి
తిని తాగు, ఎందుకంటే కుండపోత వర్షం శబ్దం
వినిపిస్తోంది” అన్నాడు.[g] **42** కాబట్టి అహాబు
తిని తాగడానికి వెళ్లిపోయాడు. ఏలీయా
కర్మెలు పర్వత శిఖరం మీదికి వెళ్లి మోకాళ్లూని,
తన తలను మోకాళ్ల మధ్య పెట్టుకున్నాడు.[h]
**43** అప్పుడు ఏలీయా తన సేవకుడితో, “దయ
చేసి వెళ్లి, సముద్రం వైపు చూడు” అని
చెప్పాడు. అతను పైకి ఎక్కి చూసి, “అక్కడ
ఏమీ లేదు” అని చెప్పాడు. ఏలీయా ఏడుసార్లు,
“వెళ్లి చూడు” అని చెప్పాడు. **44** ఏడోసారి
అతని సేవకుడు, “ఇదిగో! మనిషి చెయ్యి అంత
చిన్న మేఘం సముద్రం నుండి పైకి లేస్తూ ఉంది”
అని చెప్పాడు. అప్పుడు ఏలీయా అతనితో ఇలా
అన్నాడు: “నువ్వు అహాబు దగ్గరికి వెళ్లి, ‘రథాన్ని
సిద్ధం చేసుకుని వెళ్లు! లేకపోతే నువ్వు కుండ
పోత వర్షంలో చిక్కుకుంటావు!’ అని చెప్పు.”
**45** ఈలోగా ఆకాశం మేఘాలతో చీకటిమయ
మైంది, గాలి వీచింది, కుండపోతగా వర్షం కురి
సింది;[i] అహాబు రథమెక్కి ప్రయాణిస్తూ యెజ్రెయే
లుకు[j] చేరుకున్నాడు. **46** అయితే యెహోవా
చెయ్యి ఏలీయాను బలపర్చడంతో అతను తన
వస్త్రాన్ని నడుము చుట్టూ కట్టుకొని పరుగెత్తు
కుంటూ అహాబు కన్నా ముందే యెజ్రెయేలుకు
చేరుకున్నాడు.

**19** ఏలీయా చేసినదంతా, అలాగే అతను
ప్రవక్తలందర్నీ కత్తితో చంపిన
సంగతి అహాబు[a] యెజెబెలుకు[b] చెప్పాడు.
**2** అప్పుడు యెజెబెలు ఒక సందేశకుడి ద్వారా
ఏలీయాకు ఈ కబురు పంపింది: “రేపు ఈ
సమయానికి నిన్ను, నువ్వు చంపిన ప్రవక్తల్లా
చేయకపోతే దేవుళ్లు నన్ను తీవ్రంగా శిక్షించాలి!”
**3** దాంతో అతను భయపడిపోయి, తన ప్రాణం
కాపాడుకోవడానికి పారిపోయాడు.[c] అతను
యూదాకు చెందిన[d] బెయేర్షెబాకు వచ్చాడు,
తన సేవకుణ్ణి అక్కడ విడిచిపెట్టి వెళ్లాడు.
**4** ఏలీయా ఒకరోజు ప్రయాణమంత దూరం
ఎడారిలోకి వెళ్లి, ఒక చిన్న చెట్టు కింద
కూర్చున్నాడు; అతను చనిపోవాలని కోరు
కున్నాడు. ఏలీయా ఇలా అన్నాడు: “యెహోవా,
ఇక చాలు, నా ప్రాణం తీసేయి.[e] నేను నా
పూర్వీకులకన్నా గొప్పవాణ్ణి కాదు.”

**5** ఏలీయా ఆ చిన్న చెట్టు కింద పడుకొని
నిద్రపోయాడు. అయితే ఉన్నట్టుండి ఒక దేవ
దూత అతన్ని ముట్టుకుని,[f] “లేచి తిను” అని
అన్నాడు.[g] **6** ఏలీయా చూసినప్పుడు, తన
తల దగ్గర వేడి రాళ్ల మీద ఒక గుండ్రటి రొట్టె,
ఒక కూజాలో నీళ్లు ఉన్నాయి. అతను తిని తాగి
మళ్లీ పడుకున్నాడు. **7** తర్వాత యెహోవా
దూత రెండోసారి వచ్చి అతన్ని ముట్టుకొని,
“లేచి తిను, నీ శక్తికి మించిన ప్రయాణం నువ్వు
చేయాల్సి ఉంది” అని చెప్పాడు. **8** దాంతో
ఏలీయా లేచి తిని తాగాడు, ఆ ఆహారం వల్ల
వచ్చిన శక్తితో అతను 40 పగళ్లు, 40 రాత్రులు
ప్రయాణించి సత్యదేవుని పర్వతమైన హోరే
బుకు[h] చేరుకున్నాడు.

**9** అక్కడ అతను ఒక గుహలోకి[i] వెళ్లి ఆ
రాత్రి అందులోనే ఉన్నాడు; అప్పుడు యెహోవా
అతన్ని, “ఏలీయా, నువ్వు ఇక్కడ ఏం
చేస్తున్నావు?” అని అడిగాడు. **10** అందుకు
ఏలీయా ఇలా అన్నాడు: “నేను సైన్యాలకు దేవు
డైన యెహోవాను ఎంతో ఉత్సాహంతో సేవిం
చాను;[j] ఇశ్రాయేలు ప్రజలు నీ ఒప్పందాన్ని
విడిచిపెట్టారు,[k] నీ బలిపీఠాల్ని పడగొట్టారు, నీ

**18వ అధ్యా.**
a సం 16:28; యెహో 11:42
b యిర్మీ 31:18; యెహె 33:11
c లేవీ 9:23, 24; న్యా 6:21; 2ది 7:1
d 1రా 18:23, 24
e న్యా 5:20, 21; కీర్త 83:9
f ద్వితీ 13:1-5; ద్వితీ 18:20
g 1రా 17:1
h యాకో 5:17, 18
i 1స 12:18; యోబు 38:37
j యెహో 19:17, 18; 1రా 21:1

**2వ వరుస**

**19వ అధ్యా.**
a 1రా 16:29
b 1రా 16:31
c నిర్గ 2:15; 1స 27:1
d యెహో 15:21, 28
e సం 11:15; యోబు 3:21; యోనా 4:3
f దాని 10:8-10; అపొ 12:7
g కీర్త 34:7; హెబ్రీ 1:7, 14
h నిర్గ 3:1; నిర్గ 19:18; మలా 4:4
i హెబ్రీ 11:32, 38
j నిర్గ 20:4, 5; సం 25:11; కీర్త 69:9
k ద్వితీ 29:24, 25; 1రా 8:9

ప్రవక్తల్ని కత్తితో చంపారు;[a] నేను ఒక్కడినే
మిగిలాను. ఇప్పుడు వాళ్లు నా ప్రాణం తీయా
లని చూస్తున్నారు."[b] **11** అయితే ఆయన,
"నువ్వు బయటికి వెళ్లి, పర్వతం మీద యెహోవా
ఎదుట నిలబడు" అని చెప్పాడు. ఇదిగో!
యెహోవా ఏలీయా పక్కన నుండి వెళ్లాడు,[c]
అప్పుడు ఒక బలమైన పెనుగాలి యెహోవా
ఎదుట పర్వతాల్ని బద్దలుచేసి, బండల్ని పగ
లగొట్టింది,[d] అయితే యెహోవా ఆ గాలిలో
లేదు. గాలి తర్వాత ఒక భూకంపం[e]
వచ్చింది, కానీ యెహోవా ఆ భూకంపంలో లేదు.
**12** భూకంపం తర్వాత అగ్నిజ్వాలలు రేగాయి,[f]
కానీ యెహోవా ఆ అగ్నిలో కూడా లేదు.
అగ్ని తర్వాత ఒక ప్రశాంతమైన, మెల్లని స్వరం
వినబడింది.[g] **13** అది వినగానే ఏలీయా
తన ముఖాన్ని తన అధికారిక వస్త్రంతో కప్పు
కొని[h] బయటికి వెళ్లి, గుహ ప్రవేశ ద్వారం
దగ్గర నిలబడ్డాడు. అప్పుడు ఒక స్వరం,
"ఏలీయా, ఇక్కడ ఏం చేస్తున్నావు?" అని అడి
గింది. **14** అందుకు ఏలీయా ఇలా అన్నాడు:
"నేను సైన్యాలకు దేవుడైన యెహోవాను ఎంతో
ఉత్సాహంతో సేవించాను; ఇశ్రాయేలు ప్రజలు
నీ ఒప్పందాన్ని విడిచిపెట్టారు,[i] నీ బలిపీ
ఠాల్ని పడగొట్టారు, నీ ప్రవక్తల్ని కత్తితో చంపారు;
నేను ఒక్కడినే మిగిలాను. ఇప్పుడు వాళ్లు నా
ప్రాణం తీయాలని చూస్తున్నారు."[j]

**15** అప్పుడు యెహోవా ఏలీయాతో ఇలా
అన్నాడు: "నువ్వు దమస్కు ఎడారికి తిరి
గెళ్లి, హజాయేలును[k] సిరియా మీద రాజుగా
అభిషేకించు. **16** అలాగే నింషీ మనవడైన
యెహూను[l] ఇశ్రాయేలు మీద రాజుగా అభి
షేకించు, ఆబేల్-మెహోలాకు చెందిన షాపాతు
కుమారుడు ఎలీషాను* నీ స్థానంలో ప్రవక్తగా
అభిషేకించు.[m] **17** హజాయేలు కత్తి నుండి
తప్పించుకున్నవాళ్లను[n] యెహూ చంపుతాడు;[o]
యెహూ కత్తి నుండి తప్పించుకున్నవాళ్లను
ఎలీషా చంపుతాడు.[p] **18** అంతేకాదు, బయ
లుకు మోకరించని,[q] అతన్ని ముద్దు పెట్టుకోని[r]
7,000 మంది ఇశ్రాయేలులో ఇంకా నాకు మిగిలి
వున్నారు."[s]

**19:16** *"దేవుడే రక్షణ" అని అర్థం.

**19వ అధ్యా.**
a 1రా 18:4
b రోమా 11:2, 3
c నిర్గ 33:22
d యెష 29:6
e 1స 14:15; కీర్త 68:8; నహూ 1:5
f ద్వితీ 4:11
g నిర్గ 34:5, 6
h నిర్గ 3:6
i ద్వితీ 31:20; కీర్త 78:37; యెష 1:4; యిర్మీ 22:9
j రోమా 11:2, 3
k 2రా 8:7, 8; ఆమో 1:4
l 2రా 9:1-3; 2రా 9:30-33
m 2రా 2:9, 15
n 2రా 8:12; 2రా 10:32; 2రా 13:3
o 2రా 9:14, 24; 2రా 10:6, 7; 2రా 10:23, 25
p 2రా 2:23, 24
q నిర్గ 20:5
r హోషే 13:2
s రోమా 11:4

**2వ వరుస**
a 2రా 2:8
b నిర్గ 24:13; 2రా 2:3; 2రా 3:11

**20వ అధ్యా.**
c 2స 8:6; 2రా 5:2; యెష 9:12
d 2రా 8:7
e ద్వితీ 28:52; 2రా 6:24; 2రా 17:5
f 1రా 16:29
g ద్వితీ 28:15, 48

**19** కాబట్టి ఏలీయా అక్కడి నుండి వెళ్లి
షాపాతు కుమారుడైన ఎలీషాను చూశాడు.
ఎలీషా ఆ సమయంలో 12 జతల ఎద్దులతో
పొలం దున్నుతున్నాడు, అతను చివర్లో ఉన్న
12వ జత ఎద్దులతో పాటు ఉన్నాడు. ఏలీయా
అతని దగ్గరికి వెళ్లి తన అధికారిక వస్త్రాన్ని[a]
అతని మీద వేశాడు. **20** అప్పుడు ఎలీషా
ఎద్దుల్ని విడిచిపెట్టి ఏలీయా వెనక పరుగెత్తు
కుంటూ వెళ్లి, "దయచేసి నా తల్లిదండ్రులకు
వీడ్కోలు చెప్పనివ్వు.* తర్వాత నేను నిన్ను అను
సరిస్తాను" అన్నాడు. అందుకు ఏలీయా, "సరే
వెళ్లు, నేను నిన్ను ఆపట్లేదు" అన్నాడు.
**21** కాబట్టి ఎలీషా వెనక్కి వెళ్లి, ఒక జత ఎద్దుల్ని
తీసుకుని వాటిని బలి అర్పించాడు; అతను కాడి
మ్రానులతో ఎద్దుల మాంసం ఉడికించి, ప్రజలకు
ఇచ్చాడు. వాళ్లు తిన్నారు. తర్వాత అతను లేచి
ఏలీయాను అనుసరించి, అతనికి సేవ చేయడం
మొదలుపెట్టాడు.[b]

**20** తర్వాత సిరియా[c] రాజైన బెన్హదదు[d]
తన సైన్యమంతటినీ, 32 మంది వేరే
రాజుల్ని, వాళ్ల గుర్రాల్ని, రథాల్ని సమకూర్చు
కొని సమరయతో యుద్ధం చేయడానికి దాన్ని
ముట్టడించాడు.[e] **2** అతను నగరంలో ఉన్న
ఇశ్రాయేలు రాజైన అహాబు[f] దగ్గరికి సందేశ
కుల ద్వారా ఈ సందేశం పంపించాడు:
"బెన్హదదు చెప్పేదేమిటంటే, **3** 'నీ వెండిబంగా
రాలు నావి; నీ భార్యల్లో, కుమారుల్లో శ్రేష్ఠమై
నవాళ్లు నా సొంతం.'" **4** దానికి ఇశ్రాయేలు
రాజు ఇలా చెప్పాడు: "నా ప్రభువైన రాజా, నీ
మాట ప్రకారమే నేనూ, నా దగ్గర ఉన్నవన్నీ నీ
సొంతం."[g]

**5** తర్వాత ఆ సందేశకులు మళ్లీ వచ్చి ఇలా
చెప్పారు: "బెన్హదదు చెప్పేదేమిటంటే, '"నీ వెండి
బంగారాల్ని, నీ భార్యల్ని, నీ కుమారుల్ని నువ్వు
నాకు ఇవ్వాలి" అని నేను నీకు సందేశం
పంపించాను. **6** అయితే రేపు ఈ సమయానికి
నేను నా సేవకుల్ని నీ దగ్గరికి పంపిస్తాను; వాళ్లు
నీ ఇంటిని, నీ సేవకుల ఇళ్లను జాగ్రత్తగా పరిశీ
లించి విలువైన వస్తువులన్నిటినీ స్వాధీనం చేసు
కొని తీసుకెళ్లిపోతారు.'"

**19:20** *అక్ష., "ముద్దు పెట్టుకోనివ్వు."

**7** అప్పుడు ఇశ్రాయేలు రాజు, దేశ పెద్దలం
దర్నీ పిలిపించి వాళ్లతో ఇలా అన్నాడు: "ఈ
మనిషి మన మీదికి ఎలా విపత్తు తీసుకురావా
లని అనుకుంటున్నాడో చూడండి! అతను నా
భార్యల్ని, నా కుమారుల్ని, నా వెండిబంగా
రాల్ని అడిగాడు, నేను దానికి అడ్డు చెప్పలేదు."
**8** దానికి పెద్దలందరూ, ప్రజలందరూ, "అతను
చెప్పినట్టు చేయొద్దు, దానికి ఒప్పుకోవద్దు"
అన్నారు. **9** కాబట్టి అతను బెన్హదదు సందేశ
కులతో ఇలా అన్నాడు: "నా ప్రభువైన రాజుతో
ఇలా చెప్పండి, 'నువ్వు నీ సేవకుణ్ణి మొదట అడి
గినదంతా చేస్తాను, కానీ ఇది మాత్రం చేయ
లేను.'" దాంతో సందేశకులు వెళ్లి ఆ మాటను
బెన్హదదుకు చెప్పారు.

**10** అప్పుడు బెన్హదదు అతనికి ఈ సందే
శాన్ని పంపించాడు: "నాతోపాటు వచ్చినవాళ్లలో
ప్రతీ ఒక్కరికి పిడికెడు మట్టి ఇవ్వడానికి సరి
పడా మట్టి సమరయలో మిగిలితే, దేవుళ్లు నన్ను
తీవ్రంగా శిక్షించాలి!" **11** దానికి ఇశ్రాయేలు
రాజు, "అతనితో ఇలా చెప్పండి: 'కవచం వేసు
కున్న వ్యక్తి, అది తీసేసిన వ్యక్తిలా గొప్పలు
చెప్పుకోకూడదు'"*[a] అన్నాడు. **12** బెన్హదదు,
అతనితో ఉన్న రాజులు తమ డేరాల్లో* ద్రాక్షా
రసం తాగుతున్నప్పుడు అతనికి ఆ వార్త తెలి
సింది; వెంటనే అతను, "దాడి చేయడానికి సిద్ధ
మవ్వండి!" అని తన సేవకులకు ఆజ్ఞాపించాడు.
వాళ్లు నగరం మీద దాడి చేయడానికి సిద్ధ
మయ్యారు.

**13** అయితే ఒక ప్రవక్త ఇశ్రాయేలు రాజైన
అహాబు[b] దగ్గరికి వచ్చి ఇలా చెప్పాడు:
"యెహోవా ఏం చెప్తున్నాడంటే, 'ఈ పెద్ద సమూ
హమంతటినీ చూశావా? దాన్ని ఈ రోజు నీ
చేతికి అప్పగిస్తున్నాను. అప్పుడు నేను యెహోవా
నని నువ్వు తెలుసుకుంటావు.'"[c] **14** దానికి
అహాబు, "ఇది ఎవరి ద్వారా జరుగుతుంది?"
అని అడిగాడు. అందుకు ఆ ప్రవక్త, "'ప్రాంతాల
అధిపతుల సహాయకుల ద్వారా' అని యెహోవా
చెప్తున్నాడు" అన్నాడు. తర్వాత అహాబు,
"యుద్ధం ముందు ఎవరు మొదలుపెట్టాలి?" అని
అడిగాడు, దానికి అతను, "నువ్వే!" అని
చెప్పాడు.

**15** అప్పుడు అహాబు ప్రాంతాల అధిపతుల
సహాయకుల్ని లెక్కపెట్టాడు, వాళ్లు 232 మంది
ఉన్నారు; తర్వాత అతను సైనికులందర్నీ లెక్క
పెట్టాడు, వాళ్లు 7,000 మంది ఉన్నారు.
**16** వాళ్లు మధ్యాహ్నం నగరం నుండి బయటికి
వచ్చారు; ఆ సమయంలో బెన్హదదు తనకు సహా
యంగా వచ్చిన 32 మంది రాజులతో పాటు
డేరాల్లో* బాగా తాగి ఉన్నాడు. **17** ప్రాంతాల
అధిపతుల సహాయకులు మొదట బయటికి
వచ్చినప్పుడు, బెన్హదదు వెంటనే విషయం కను
క్కోవడానికి మనుషుల్ని పంపించాడు. వాళ్లు బెన్హ
దదు దగ్గరికి తిరిగొచ్చి, "సమరయ మను
షులు నగరం నుండి బయటికి వచ్చారు" అని
చెప్పారు. **18** అప్పుడు అతను, "వాళ్లు సంధి
చేసుకోవడానికి వస్తే, వాళ్లను ప్రాణాలతో పట్టు
కోండి; ఒకవేళ వాళ్లు యుద్ధం చేయడానికే వచ్చినా
వాళ్లను ప్రాణాలతో పట్టుకోండి" అన్నాడు.
**19** అయితే ప్రాంతాల అధిపతుల సహాయకులు,
వాళ్ల వెనక వస్తున్న సైన్యాలు నగరం నుండి బయ
టికి వచ్చి, **20** తమ శత్రువుల్ని చంపారు.
దాంతో సిరియన్లు పారిపోయారు,[a] ఇశ్రాయేలు
ప్రజలు వాళ్లను తరిమారు; సిరియా రాజైన
బెన్హదదు గుర్రం ఎక్కి, కొంతమంది గుర్రపురౌతు
లతో పాటు తప్పించుకున్నాడు. **21** అయితే
ఇశ్రాయేలు రాజు బయల్దేరి గుర్రాల్ని, రథాల్ని
నాశనం చేస్తూ వచ్చాడు, అతను సిరియన్లను
ఘోరంగా ఓడించాడు.*

**22** తర్వాత ఆ ప్రవక్త[b] ఇశ్రాయేలు రాజు
దగ్గరికి వచ్చి ఇలా చెప్పాడు: "వెళ్లి, నిన్ను
నువ్వు బలపర్చుకో, నువ్వు ఏం చేయాలో ఆలో
చించు;[c] ఎందుకంటే వచ్చే సంవత్సరం ప్రారం
భంలో* సిరియా రాజు మళ్లీ నీ మీదికి వస్తాడు."[d]

**23** సిరియా రాజు సేవకులు అతనితో ఇలా
అన్నారు: "వాళ్ల దేవుడు పర్వతాల దేవుడు,
అందుకే వాళ్లు మనమీద గెలిచారు. ఒకవేళ
మనం మైదానంలో వాళ్లతో యుద్ధం చేస్తే, వాళ్ల
మీద గెలుస్తాం. **24** నువ్వు ఇంకో పని కూడా

**20వ అధ్యా.**
a సామె 16:18
సామె 27:1
ప్రస 7:8
b 1రా 16:29
c నిర్గ 14:18
కీర్త 37:20

**2వ వరుస**
a లేవీ 26:8
ద్వితీ 28:7
b 1రా 20:13
c సామె 20:18
d 2స 11:1

**20:11** *లేదా "యుద్ధం మొదలవ్వక ముందే దాన్ని గెలిచినట్టు గొప్పలు చెప్పుకోకు." **20:12, 16** *లేదా "పర్ణశాలల్లో."

**20:21** *లేదా "హతం చేశాడు." **20:22** *అంటే, వచ్చే వసంతకాలంలో.

చేయాలి, రాజులందర్నీ[a] వాళ్లవాళ్ల స్థానాల్లో
నుండి తీసేసి, వాళ్ల స్థానంలో అధిపతుల్ని నియ
మించు. 25 నువ్వు కోల్పోయినంత సైన్యాన్ని
మళ్లీ పోగుచేయి,* గుర్రం స్థానంలో గుర్రాన్ని,
రథం స్థానంలో రథాన్ని సిద్ధం చేయి. మనం
వాళ్లతో మైదానంలో యుద్ధం చేద్దాం, అప్పుడు
మనం తప్పకుండా వాళ్లను ఓడిస్తాం." సిరియా
రాజు వాళ్ల సలహా విని అలాగే చేశాడు.

26 సంవత్సరం ప్రారంభంలో* బెన్హదదు సిరి
యన్లను సమకూర్చి ఇశ్రాయేలు మీద యుద్ధం
చేయడానికి ఆఫెకుకు[b] వచ్చాడు. 27 ఇశ్రా
యేలు ప్రజలు కూడా సమకూడి, అవసర
మైనవి సిద్ధం చేసుకుని సిరియన్లను ఎదుర్కో
వడానికి బయల్దేరారు. వాళ్లు సిరియన్లకు
ఎదురుగా మకాం వేసినప్పుడు, వాళ్లు రెండు
చిన్న మేకల మందల్లా కనిపించారు, కానీ సిరి
యన్లు మాత్రం ఆ ప్రాంతమంతా నిండివున్నారు.[c]
28 అప్పుడు సత్యదేవుని సేవకుడు ఇశ్రాయేలు
రాజు దగ్గరికి వచ్చి ఇలా అన్నాడు: "యెహోవా
ఏమి చెప్తున్నాడంటే, 'యెహోవా పర్వతాల
దేవుడే కానీ మైదానాల దేవుడు కాదని సిరి
యన్లు అన్నారు కాబట్టి నేను ఈ పెద్ద సమూ
హాన్నంతా నీ చేతికి అప్పగిస్తాను,[d] అప్పుడు
నేను యెహోవానని నువ్వు తప్పకుండా తెలుసు
కుంటావు.'"[e]

29 వాళ్లు ఎదురెదురుగా మకాం వేసుకుని
ఏడురోజులు ఉన్నారు, ఏడో రోజు యుద్ధం మొద
లైంది. ఇశ్రాయేలు ప్రజలు ఒక్క రోజే 1,00,000
మంది సిరియా సైనికుల్ని చంపారు. 30 మిగ
తావాళ్లు ఆఫెకు[f] నగరంలోకి పారిపోయారు.
అయితే ప్రాకారం కూలి మిగిలినవాళ్లలో 27,
000 మంది మీద పడింది. బెన్హదదు కూడా పారి
పోయి నగరంలోకి వెళ్లి ఒక లోపలి గదిలో
దాక్కున్నాడు.

31 అప్పుడు బెన్హదదు సేవకులు అతనితో
ఇలా అన్నారు: "ఇదిగో, ఇశ్రాయేలు రాజులు
కరుణ* గలవాళ్లు అని మేము విన్నాం. కాబట్టి
దయచేసి మమ్మల్ని నడుముకు గోనెపట్ట కట్టు
కుని, తలకు తాళ్లు చుట్టుకుని ఇశ్రాయేలు రాజు
దగ్గరికి వెళ్లనివ్వు. బహుశా అతను నిన్ను బ్రత
కనిస్తాడేమో."[a] 32 దాంతో వాళ్లు నడుముకు
గోనెపట్ట కట్టుకుని, తలకు తాళ్లు చుట్టు
కుని ఇశ్రాయేలు రాజు దగ్గరికి వచ్చి, "దయ
చేసి తనను బ్రతకనివ్వమని నీ సేవకుడైన బెన్హ
దదు వేడుకుంటున్నాడు" అని చెప్పారు. అందుకు
రాజు, "అతను ఇంకా బ్రతికేవున్నాడా? అతను
నా సహోదరుడు" అన్నాడు. 33 ఆ మను
షులు దాన్ని ఒక మంచి శకునంగా భావించి,
రాజు తన మనసులో ఉన్నదే చెప్పాడని గ్రహించి
వెంటనే, "అవును, బెన్హదదు నీ సహోదరుడు"
అని అన్నారు. రాజు, "వెళ్లి అతన్ని తీసుకురండి"
అన్నాడు. అప్పుడు బెన్హదదు ఇశ్రాయేలు రాజు
దగ్గరికి వచ్చాడు. రాజు అతన్ని రథం మీదికి ఎక్కిం
చుకున్నాడు.

34 బెన్హదదు ఇశ్రాయేలు రాజుతో ఇలా
అన్నాడు: "నా తండ్రి నీ తండ్రి దగ్గర నుండి తీసు
కున్న నగరాల్ని నీకు తిరిగిచ్చేస్తాను, నా తండ్రి
సమరయలో చేసినట్టుగా నువ్వు దమస్కులో
వ్యాపార కేంద్రాల్ని స్థాపించుకోవచ్చు."

దానికి అహాబు, "ఈ ఒప్పందం మీద నేను
నిన్ను వెళ్లనిస్తాను" అని అన్నాడు.

అలా అతను బెన్హదదుతో ఒక ఒప్పందం చేసు
కుని అతన్ని వెళ్లనిచ్చాడు.

35 యెహోవా ఆజ్ఞ ప్రకారం, ప్రవక్తల కుమా
రుల్లో*[b] ఒకతను తన తోటివ్యక్తితో, "దయ
చేసి నన్ను కొట్టు" అన్నాడు. కానీ అతను కొట్ట
డానికి ఒప్పుకోలేదు. 36 కాబట్టి అతను తన
తోటివ్యక్తితో, "నువ్వు యెహోవా మాట* విన
లేదు కాబట్టి, నువ్వు నా దగ్గర నుండి వెళ్లిన
వెంటనే ఒక సింహం నిన్ను చంపుతుంది" అని
చెప్పాడు. ఆ వ్యక్తి అతని దగ్గర నుండి వెళ్లాక, ఒక
సింహం వచ్చి అతన్ని చంపింది.

37 అతను మరో వ్యక్తిని చూసి, "దయచేసి
నన్ను కొట్టు" అన్నాడు. ఆ వ్యక్తి అతన్ని కొట్టి
గాయపర్చాడు.

**20వ అధ్యా.**
a 1రా 20:1, 16
b 2రా 13:17
c న్యా 6:5, 6; 1స 13:5; 2ది 32:7
d ద్వితీ 32:26, 27; యెహె 20:9; యెహె 36:22
e నిర్గ 6:7; నిర్గ 7:5; కీర్త 83:18; యెహె 6:14; యెహె 39:7
f 1రా 20:26

**2వ వరుస**
a యోనా 3:8, 9
b 2రా 2:3

20:25 *అక్ష., "లెక్క పెట్టు." 20:26 *అంటే, వసంతకాలంలో. 20:31 *లేదా "విశ్వసనీయ ప్రేమ."

20:35 *"ప్రవక్తల కుమారులు" అనే మాట బహుశా ప్రవక్తలకు ఉపదేశించే పాఠశాలను లేదా ప్రవక్తల సంఘాన్ని సూచిస్తుండవచ్చు. 20:36 *అక్ష., "స్వరం."

38 తర్వాత ఆ ప్రవక్త వెళ్లి, తనను గుర్తు
పట్టకుండా కళ్లకు ఒక పట్టీ కట్టుకుని రాజు
కోసం దారి పక్కన వేచి ఉన్నాడు. 39 రాజు
దారిలో వెళ్తుండగా అతను రాజుతో గట్టిగా ఇలా
చెప్పాడు: “నీ సేవకుడినైన నేను యుద్ధం తీవ్రంగా
జరుగుతున్న చోటికి వెళ్లాను, అక్కడ ఒకతను
యుద్ధం నుండి బయటికి వస్తూ ఒక ఖైదీని
నా దగ్గరికి తీసుకొచ్చి, ‘ఇతన్ని కాపలా కాయి.
ఒకవేళ ఇతను తప్పించుకుంటే ఇతని ప్రాణా
నికి బదులు నీ ప్రాణం ఇవ్వాల్సి ఉంటుంది,[a] లేదా
ఒక తలాంతు* వెండి ఇవ్వాలి’ అని చెప్పాడు.
40 అయితే, నీ సేవకుడినైన నేను ఏదో పని
మీద అటూఇటూ తిరుగుతుంటే, ఉన్నట్టుండి
అతను కనబడకుండా పోయాడు.” అప్పుడు ఇశ్రా
యేలు రాజు అతనితో ఇలా అన్నాడు: “నీకు ఆ
శిక్షే పడాలి, నీకు నువ్వే తీర్పు తీర్చుకున్నావు.”
41 వెంటనే అతను కళ్లకు ఉన్న పట్టీ తీసే
శాడు; అప్పుడు అతను ప్రవక్తల్లో ఒకడని[b]
ఇశ్రాయేలు రాజు గుర్తుపట్టాడు. 42 అతను
ఇలా అన్నాడు: “యెహోవా ఏం చెప్తున్నాడంటే,
‘నాశనం చేయబడాలని నేను చెప్పిన వ్యక్తిని
నువ్వు నీ చేతిలో నుండి తప్పించుకోనిచ్చావు;[c]
అందుకే అతనికి బదులు నువ్వు చనిపోతావు,[d]
అతని ప్రజలకు బదులు నీ ప్రజలు చనిపో
తారు.’ ”[e] 43 దాంతో ఇశ్రాయేలు రాజు
ముఖం చిన్నబుచ్చుకొని, నిరాశగా సమరయ
లోని[f] తన ఇంటికి వెళ్లాడు.

**21** వీటి తర్వాత ఒక సంఘటన జరి
గింది. యెజ్రెయేలువాడైన నాబోతుకు
ఒక ద్రాక్షతోట ఉంది, అది యెజ్రెయేలులో[g]
సమరయ రాజైన అహాబు రాజభవనం పక్కన
ఉంది. 2 అహాబు నాబోతుతో ఇలా అన్నాడు:
“నీ ద్రాక్షతోట నా భవనం దగ్గర ఉంది కాబట్టి
కూరగాయల తోటగా వాడుకోవడానికి దాన్ని
నాకు ఇవ్వు. దానికి బదులు నీకు అంతకన్నా
మంచి ద్రాక్షతోటను ఇస్తాను. లేదా నువ్వు కావా
లనుకుంటే, దాని విలువను డబ్బు రూపంలో
ఇస్తాను.” 3 కానీ నాబోతు అహాబుతో, “నా
పూర్వీకుల నుండి వారసత్వంగా వచ్చినదాన్ని
నీకు ఇవ్వడం నా ఊహకందని విషయం.
ఎందుకంటే యెహోవా దాన్ని నిషేధించాడు”[a]
అని అన్నాడు. 4 “నా పూర్వీకుల నుండి వార
సత్వంగా వచ్చినదాన్ని నీకు ఇవ్వను” అని
యెజ్రెయేలువాడైన నాబోతు అన్న మాటను బట్టి
అహాబు ముఖం మాడ్చుకుని, దిగాలుగా ఇంట్లోకి
వచ్చాడు. అతను మంచం మీద పడుకొని
ముఖం పక్కకు తిప్పుకున్నాడు, భోజనం కూడా
వద్దన్నాడు.

5 అతని భార్య యెజెబెలు[b] అతని దగ్గ
రికి వచ్చి, “నువ్వు ఎందుకింత బాధగా ఉన్నావు?
భోజనం కూడా వద్దంటున్నావు?” అని అడిగింది.
6 అందుకు అతను ఇలా చెప్పాడు: “నేను యెజ్రె
యేలువాడైన నాబోతుతో, ‘నీ ద్రాక్షతోటను నాకు
అమ్ము. లేదా, నీకిష్టమైతే దానికి బదులు
మరో ద్రాక్షతోటను ఇస్తాను’ అని అన్నాను.
కానీ అతను, ‘నా ద్రాక్షతోటను నీకు ఇవ్వను’
అన్నాడు.” 7 దానికి అహాబు భార్య యెజె
బెలు, “నువ్వు ఇశ్రాయేలు మీద రాజువు కాదా?
లేచి ఏమైనా తిను, సంతోషంగా ఉండు. యెజ్రె
యేలువాడైన నాబోతు ద్రాక్షతోటను నేను నీకు
ఇప్పిస్తాను”[c] అంది. 8 అప్పుడు ఆమె అహాబు
పేరుతో ఉత్తరాలు రాసి, వాటిమీద అతని ముద్ర
వేసి[d] నాబోతు నగరంలోని పెద్దలకు,[e] ప్రము
ఖులకు పంపించింది. 9 ఆమె ఉత్తరాల్లో ఇలా
రాసింది: “ఒక ఉపవాస దినాన్ని చాటించి, నాబో
తును ప్రజలందరి ముందు కూర్చోబెట్టండి.
10 ఇద్దరు పనికిమాలినవాళ్లను అతని ముందు
కూర్చోబెట్టి, ‘నువ్వు దేవుణ్ణి, రాజును శపిం
చావు!’[f] అని వాళ్లచేత అతనికి వ్యతిరేకంగా
సాక్ష్యం చెప్పించండి.[g] తర్వాత అతన్ని బయటికి
తీసుకెళ్లి, రాళ్లతో కొట్టి చంపండి.”[h]

11 నాబోతు నగరం వాళ్లు, అంటే ఆ నగ
రంలోని పెద్దలు, ప్రముఖులు యెజెబెలు
తమకు పంపిన ఉత్తరాల్లో రాసివున్నట్టే చేశారు.
12 వాళ్లు ఒక ఉపవాస దినాన్ని చాటించి,
నాబోతును ప్రజలందరి ముందు కూర్చోబెట్టారు.
13 తర్వాత ఇద్దరు పనికిమాలినవాళ్లు అతని
ముందు కూర్చొని, “నాబోతు దేవుణ్ణి, రాజును
శపించాడు” అని ప్రజలందరి ముందు సాక్ష్యం
చెప్పడం మొదలుపెట్టారు.[i] తర్వాత ప్రజలు

20:39 *అప్పట్లో ఒక తలాంతు 34.2 కిలోలతో సమానం. అనుబంధం B14 చూడండి.

**20వ అధ్యా.**
a 2రా 10:24; అపో 12:19; అపో 16:27
b 1రా 20:35
c లేవీ 27:29; 1స 15:9; యిర్మీ 48:10
d 1రా 22:31, 35; 2ది 18:33
e 2రా 6:24; 2రా 8:12; 2ది 18:16
f 1రా 16:29

**21వ అధ్యా.**
g యెహో 19:17, 18

**2వ వరుస**
a లేవీ 25:23; సం 36:7
b 1రా 16:31; 1రా 18:4; 1రా 19:2; 1రా 21:25
c మీకా 2:1; మీకా 7:3
d నెహె 9:38; ఎస్తే 8:8
e ద్వితీ 16:18
f నిర్గ 22:28
g నిర్గ 20:16; ద్వితీ 17:6
h లేవీ 24:16; యోహా 10:33
i ఆమో 5:12; హబ 1:4

అతన్ని నగరం బయటికి తీసుకెళ్లి, రాళ్లతో కొట్టి చంపారు.[a] **14** ఆ తర్వాత వాళ్లు యెజెబెలుకు, “నాబోతును రాళ్లతో కొట్టి చంపారు”[b] అని కబురు పంపించారు.

**15** నాబోతును రాళ్లతో కొట్టి చంపారనే వార్త వినగానే యెజెబెలు అహాబుతో ఇలా అంది: “నువ్వు లేచి, యెజ్రెయేలువాడైన నాబోతు నీకు అమ్మనని చెప్పిన అతని ద్రాక్షతోటను స్వాధీనం చేసుకో,[c] నాబోతు ఇప్పుడు ప్రాణాలతో లేడు. అతను చనిపోయాడు.” **16** నాబోతు చనిపోయాడని వినగానే అహాబు లేచి, యెజ్రెయేలువాడైన నాబోతు ద్రాక్షతోటను స్వాధీనం చేసుకోవడానికి బయల్దేరాడు.

**17** అప్పుడు యెహోవా వాక్యం తిష్బీయుడైన ఏలీయా[d] దగ్గరికి వచ్చి ఇలా చెప్పింది: **18** “నువ్వు లేచి, సమరయలో ఉన్న ఇశ్రాయేలు రాజైన అహాబును[e] కలవడానికి వెళ్లు. అతను నాబోతు ద్రాక్షతోటలో ఉన్నాడు. అతను దాన్ని స్వాధీనం చేసుకోవడానికి వెళ్లాడు. **19** నువ్వు అతనికి ఇలా చెప్పాలి, ‘యెహోవా చెప్పేదేమిటంటే: “నువ్వు ఒక వ్యక్తిని హత్య చేసి,[f] అతని ఆస్తిని కూడా లాక్కున్నావు కదా?” ’[g] తర్వాత అతనితో ఇలా చెప్పు, ‘ “కుక్కలు ఏ స్థలంలో నాబోతు రక్తాన్ని నాకాయో, అదే స్థలంలో అవి నీ రక్తాన్ని నాకుతాయి” అని యెహోవా చెప్తున్నాడు.’ ”[h]

**20** అప్పుడు అహాబు ఏలీయాతో, “నా శత్రువా, నేను నీ చేతికి చిక్కానా!”[i] అని అన్నాడు. దానికి ఏలీయా ఇలా అన్నాడు: “అవును, నువ్వు నా చేతికి చిక్కావు. దేవుడు ఇలా చెప్పాడు: ‘నువ్వు యెహోవా దృష్టిలో చెడు చేయాలని తీర్మానించుకున్నావు*[j] కాబట్టి **21** ఇదిగో నేను నీ మీదికి విపత్తు తీసుకొస్తున్నాను, నిన్ను నిర్మూలిస్తాను; ఇశ్రాయేలులో ఉన్న నిస్సహాయులతో, బలహీనులతో సహా అహాబు కుటుంబంలో ఉన్న ప్రతీ మగవాణ్ణి పూర్తిగా నాశనం చేస్తాను.[k] **22** నేను నీ ఇంటిని నెబాతు కుమారుడైన యరొబాము ఇంటిలా,[l] అహీయా కుమారుడైన బయెషా ఇంటిలా[m] చేస్తాను. ఎందుకంటే నువ్వు నాకు కోపం తెప్పించావు, ఇశ్రాయేలీయులతో పాపం చేయించావు.’ **23** అంతేకాదు, యెజెబెలు గురించి యెహోవా ఇలా చెప్పాడు: ‘యెజ్రెయేలులోని పొలంలో కుక్కలు యెజెబెలును తింటాయి.[a] **24** అహాబుకు చెందిన వాళ్లు ఎవరైనా నగరంలో చనిపోతే కుక్కలు వాళ్లను తింటాయి, ఎవరైనా పొలంలో చనిపోతే వాళ్లను ఆకాశపక్షులు తింటాయి.[b] **25** నిజానికి, తన భార్య అయిన యెజెబెలు ప్రోద్బలంతో[c] యెహోవా దృష్టిలో చెడు చేయాలని గట్టిగా తీర్మానించుకున్న* అహాబులాంటి వ్యక్తి ఎవ్వరూ లేరు.[d] **26** యెహోవా ఇశ్రాయేలీయుల ఎదుట నుండి వెళ్లగొట్టిన అమోరీయుల్లా అతను అసహ్యమైన విగ్రహాల్ని* పూజిస్తూ ఎంతో నీచంగా ప్రవర్తించాడు.’ ”[e]

**27** ఆ మాటలు వినగానే అహాబు బట్టలు చింపుకొని, గోనెపట్ట కట్టుకున్నాడు; అతను ఉపవాసం ఉంటూ, గోనెపట్టతోనే పడుకుంటూ, బాధగా నడుస్తూ ఉన్నాడు. **28** అప్పుడు యెహోవా వాక్యం తిష్బీయుడైన ఏలీయా దగ్గరికి వచ్చి ఇలా చెప్పింది: **29** “అహాబు నా ఎదుట తనను తాను ఎలా తగ్గించుకున్నాడో చూశావా?[f] అతను నా ఎదుట తనను తాను తగ్గించుకున్నాడు కాబట్టి, నేను ఆ విపత్తును అతని జీవితకాలంలో తీసుకురాను. అతని కుమారుని రోజుల్లో అహాబు ఇంటి మీదికి విపత్తు తీసుకొస్తాను.”[g]

**22** మూడు సంవత్సరాల పాటు ఇశ్రాయేలుకు, సిరియాకు మధ్య యుద్ధం జరగలేదు. **2** మూడో సంవత్సరంలో యూదా రాజైన యెహోషాపాతు[h] ఇశ్రాయేలు రాజు దగ్గరికి వెళ్లాడు.[i] **3** అప్పుడు ఇశ్రాయేలు రాజు తన సేవకులతో, “రామోత్గిలాదు[j] మనదని మీకు తెలుసా? అయినా మనం దాన్ని సిరియా రాజు చేతి నుండి వెనక్కి తీసుకోవడానికి సంకోచిస్తున్నాం” అన్నాడు. **4** అతను యెహోషాపాతును, “రామోత్గిలాదు దగ్గర యుద్ధం చేయడానికి

---

21:20 *అక్ష., “నిన్ను నువ్వు అమ్ముకున్నావు.”

21:25 *అక్ష., “తనను తాను అమ్ముకున్న.”

21:26 *ఇక్కడ ఉపయోగించిన హీబ్రూ పదం పేడకు సంబంధించినది. తిరస్కార భావాన్ని వ్యక్తం చేసేందుకు దాన్ని వాడతారు.

**21వ అధ్యా.**
a 2రా 9:25, 26; ప్రస 4:1
b ప్రస 5:8; ప్రస 8:14; హబ 1:13
c 1రా 21:7
d 1రా 17:1
e 1రా 16:29
f ఆది 4:8, 10
g ద్వితీ 5:21; హబ 2:9
h 1రా 22:37, 38; 2రా 9:25, 26
i 1రా 18:17; ఆమో 5:10
j 1రా 16:30
k 2రా 9:7-9; 2రా 10:7, 17
l 1రా 15:25-29
m 1రా 16:3, 11

**2వ వరుస**
a 2రా 9:10, 35
b 1రా 14:11; 1రా 16:4
c 1రా 16:31; 2ది 22:2, 3; ప్రక 2:20
d 1రా 16:30
e నిర్గ 23:28; ద్వితీ 9:5
f కీర్త 78:34
g 2రా 9:25, 26; 2రా 10:7, 11

**22వ అధ్యా.**
h 1రా 15:24
i 2ది 18:2, 3
j యెహో 20:8, 9; 1రా 4:7, 13

నువ్వు నాతో వస్తావా?” అని అడిగాడు. దానికి
యెహోషాపాతు ఇశ్రాయేలు రాజుతో, “నువ్వూ
నేనూ ఒక్కటే. నా ప్రజలు నీ ప్రజలే, నా
గుర్రాలు నీ గుర్రాలే” అన్నాడు.[a]
**5** అయితే యెహోషాపాతు ఇశ్రాయేలు
రాజుతో, “దయచేసి ముందు యెహోవా మాట
కోసం విచారణ చేయి”[b] అన్నాడు.[c] **6** దాంతో
ఇశ్రాయేలు రాజు దాదాపు 400 మంది ప్రవక్తల్ని
సమకూర్చి, “నేను రామోత్గిలాదు మీదికి యుద్ధా
నికి వెళ్లాలా? వద్దా?” అని వాళ్లను అడిగాడు.
వాళ్లు, “వెళ్లు, యెహోవా దాన్ని రాజు చేతికి
అప్పగిస్తాడు” అని చెప్పారు.
**7** అప్పుడు యెహోషాపాతు, “ఇక్కడ
యెహోవా ప్రవక్త ఒక్కరు కూడా లేరా? ఉంటే,
మనం అతని ద్వారా కూడా దేవుని దగ్గర విచా
రణ చేద్దాం” అన్నాడు.[d] **8** దానికి ఇశ్రాయేలు
రాజు యెహోషాపాతుతో, “ఒకతను ఉన్నాడు,
మనం అతని ద్వారా యెహోవా దగ్గర విచారణ
చేయవచ్చు.[e] కానీ అతనంటే నాకు అసహ్యం,[f]
ఎందుకంటే అతను నా విషయంలో చెడునే తప్ప
మంచిని ఎప్పుడూ ప్రవచించడు.[g] అతను ఇమ్లా
కుమారుడైన మీకాయా” అని అన్నాడు. అయితే
యెహోషాపాతు, “రాజా, నువ్వు అలా మాట్లాడ
కూడదు” అన్నాడు.
**9** కాబట్టి ఇశ్రాయేలు రాజు ఒక ఆస్థాన అధి
కారిని పిలిచి, “ఇమ్లా కుమారుడైన మీకా
యాను వెంటనే తీసుకురా” అని చెప్పాడు.[h]
**10** ఆ సమయంలో ఇశ్రాయేలు రాజు, యూదా
రాజైన యెహోషాపాతు రాజ వస్త్రాలు ధరిం
చుకుని, సమరయ ప్రవేశ ద్వారం దగ్గరున్న
ఖాళీ స్థలంలో తమ సింహాసనాల మీద కూర్చొ
నివున్నారు; ప్రవక్తలందరూ వాళ్ల ముందు
ప్రవచిస్తూ ఉన్నారు.[i] **11** అప్పుడు కెనయనా
కుమారుడైన సిద్కియా ఇనుప కొమ్ములు చేయిం
చుకుని ఇలా అన్నాడు: “యెహోవా ఏం చెప్తు
న్నాడంటే, ‘నువ్వు సిరియన్లను పూర్తిగా నిర్మూ
లించే వరకు వీటితో వాళ్లను పొడుస్తావు.’ ”*
**12** మిగతా ప్రవక్తలందరూ అదేవిధంగా ప్రవ
చిస్తూ, “నువ్వు రామోత్గిలాదుకు వెళ్లు, నువ్వు
విజయం సాధిస్తావు; యెహోవా దాన్ని రాజు
చేతికి అప్పగిస్తాడు” అని అంటూ ఉన్నారు.
**13** కాబట్టి మీకాయాను పిలవడానికి వెళ్లిన
వ్యక్తి మీకాయాతో, “ప్రవక్తలందరూ ఒక్కటిగా
రాజుకు అనుకూలమైన మాటే చెప్పారు. దయ
చేసి నువ్వు కూడా వాళ్లలా అనుకూలంగా
మాట్లాడు” అని చెప్పాడు.[a] **14** కానీ మీకాయా,
“యెహోవా జీవం తోడు, యెహోవా నాకు ఏది
చెప్తే అదే చెప్తాను” అన్నాడు. **15** మీకాయా
రాజు దగ్గరికి వచ్చినప్పుడు రాజు అతన్ని,
“మీకాయా, మేము రామోత్గిలాదు మీదికి యుద్ధా
నికి వెళ్లాలా? వద్దా?” అని అడిగాడు. మీకాయా
వెంటనే, “వెళ్లు, నువ్వు విజయం సాధిస్తావు;
యెహోవా దాన్ని రాజు చేతికి అప్పగిస్తాడు”
అని చెప్పాడు. **16** అప్పుడు రాజు అతనితో,
“నాతో నిజం మాత్రమే మాట్లాడాలని నేను
యెహోవా పేరున నీతో ఎన్నిసార్లు ఒట్టు వేయిం
చాలి?” అన్నాడు. **17** కాబట్టి మీకాయా ఇలా
చెప్పాడు: “ఇశ్రాయేలీయులందరూ కాపరిలేని
గొర్రెల్లా పర్వతాల మీద చెదిరిపోయి ఉండడం[b]
నేను చూస్తున్నాను. ‘వీళ్లకు యజమాని లేడు.
ప్రతీ ఒక్కర్ని తమ ఇళ్లకు ప్రశాంతంగా తిరిగెళ్లనీ’
అని యెహోవా అన్నాడు.”
**18** అప్పుడు ఇశ్రాయేలు రాజు యెహో
షాపాతుతో, “ఇతను నా విషయంలో చెడునే
తప్ప మంచిని ప్రవచించడని నీకు చెప్పానుగా?”
అన్నాడు.[c]
**19** అప్పుడు మీకాయా ఇలా అన్నాడు:
“యెహోవా చెప్పే మాట వినండి: యెహోవా తన
సింహాసనం మీద కూర్చొనివుండడం,[d] పర
లోక సైన్యమంతా ఆయన కుడిపక్కన, ఎడమ
పక్కన నిలబడివుండడం నేను చూశాను.[e]
**20** అప్పుడు యెహోవా, ‘అహాబు రామోత్గిలాదు
మీదికి వెళ్లి అక్కడ చనిపోయేలా అతన్ని ఎవరు
వెర్రివాణ్ణి చేస్తారు?’ అని అడిగాడు. ఒక
దేవదూత ఒక మాట చెప్తుంటే, ఇంకో దేవదూత
ఇంకో మాట చెప్తున్నాడు. **21** తర్వాత ఒక
దేవదూత*[f] యెహోవా ముందుకు వచ్చి నిల
బడి, ‘నేను అతన్ని వెర్రివాణ్ణి చేస్తాను’ అన్నాడు.

**22:11** *లేదా “నెడతావు.”

**22:21** *పదకోశంలో “రూ-ఆహ్; న్యూమా” చూడండి.

**22వ అధ్యా.**
a 2రా 3:7; 2ది 19:2
b సం 27:21
c 2ది 18:4, 5
d 2రా 3:11; 2ది 18:6, 7
e 1రా 18:4
f 1రా 21:20; 2ది 36:16
g యెష 30:9, 10; యిర్మీ 38:4
h 2ది 18:8-11
i యెహె 13:2, 3

**2వ వరుస**
a 2ది 18:12-16
b ద్వితీ 28:15, 25
c 2ది 18:17
d యెష 6:1; యెహె 1:26
e 2ది 18:18-22; యోబు 1:6; దాని 7:9, 10; మత్త 18:10; ప్రక 5:11
f కీర్త 104:4; హెబ్రీ 1:7, 14

'నువ్వు ఆ పని ఎలా చేస్తావు?' అని యెహోవా
అడిగాడు. 22 దానికి ఆ దేవదూత, 'నేను
వెళ్లి అతని ప్రవక్తలందరూ అబద్ధం చెప్పేలా
చేస్తాను' [a] అన్నాడు. అప్పుడు ఆయన, 'నువ్వు
అతన్ని వెర్రివాణ్ణి చేస్తావు, తప్పకుండా విజయం
సాధిస్తావు. వెళ్లి ఆ పని చేయి' అన్నాడు.
23 ఈ ప్రవక్తలందరి చేత నీకు అబద్ధం చెప్పిం
చేలా యెహోవా ఒక దేవదూతను అనుమతిం
చాడు,[b] కానీ యెహోవా నీ మీదికి విపత్తు
వస్తుందని ప్రకటించాడు."[c]

24 అప్పుడు కెనయనా కుమారుడైన
సిద్కియా వచ్చి మీకాయాను చెంపమీద కొట్టి,
"నీతో మాట్లాడడానికి యెహోవా పవిత్రశక్తి* నా
దగ్గర నుండి ఏ దారిలో వెళ్లింది?" అన్నాడు.[d]
25 అందుకు మీకాయా, "నువ్వు దాక్కోవడానికి
లోపలి గదిలోకి వెళ్లే రోజున, అది ఏ దారిలో
వెళ్లిందో నీకే తెలుస్తుంది" అని చెప్పాడు.
26 అప్పుడు ఇశ్రాయేలు రాజు ఇలా ఆజ్ఞాపిం
చాడు: "మీకాయాను తీసుకెళ్లి, నగర అధిప
తైన ఆమోనుకు, రాజు కుమారుడైన యోవా
షుకు అప్పగించండి. 27 ' "ఇతన్ని చెరసాలలో
పెట్టి,[e] నేను క్షేమంగా తిరిగొచ్చేవరకు కొంచెం
ఆహారం, నీళ్లు మాత్రమే ఇవ్వండి" అని
రాజు ఆజ్ఞాపిస్తున్నాడు' అని వాళ్లకు చెప్పండి."
28 అయితే మీకాయా, "నువ్వు ఒకవేళ నిజంగా
క్షేమంగా తిరిగొస్తే యెహోవా నాతో మాట్లాడ
నట్టే"[f] అన్నాడు. అతను ఇంకా ఇలా అన్నాడు:
"ప్రజలారా, మీరందరూ దీన్ని గుర్తుంచుకోండి."

29 తర్వాత ఇశ్రాయేలు రాజు, యూదా
రాజైన యెహోషాపాతు రామోత్గిలాదు దగ్గరికి
వెళ్లారు.[g] 30 ఇశ్రాయేలు రాజు యెహోషాపా
తుతో ఇలా చెప్పాడు: "నేను మారువేషం
వేసుకుని యుద్ధంలోకి వెళ్తాను, కానీ నువ్వు
నీ రాజవస్త్రాలు వేసుకోవాలి." కాబట్టి ఇశ్రా
యేలు రాజు మారువేషం వేసుకుని[h] యుద్ధం
లోకి వెళ్లాడు. 31 అయితే సిరియా రాజు తన
32 మంది రథాధిపతులకు[i] ఇలా ఆజ్ఞ ఇచ్చాడు:
"మీరు ఇశ్రాయేలు రాజుతోనే తప్ప చిన్న
వాళ్లతో గానీ గొప్పవాళ్లతో గానీ ఎవ్వరితో పోరా
డకండి." 32 ఆ రథాధిపతులు యెహోషాపా
తును చూడగానే, "ఇశ్రాయేలు రాజు ఖచ్చితంగా
ఇతనే" అని అనుకున్నారు. కాబట్టి వాళ్లు అత
నితో యుద్ధం చేయడానికి అతని వైపు వెళ్లారు;
దాంతో యెహోషాపాతు సహాయం కోసం కేకలు
వేయడం మొదలుపెట్టాడు. 33 అతను ఇశ్రా
యేలు రాజు కాదని రథాధిపతులు గమనిం
చినప్పుడు వాళ్లు వెంటనే అతన్ని తరమడం
ఆపేశారు.

34 అయితే ఒకతను ఊరికే గురిచూడ
కుండా ఒక బాణం వేసినప్పుడు, అది ఇశ్రాయేలు
రాజు కవచంలోని భాగాల మధ్యలోకి దిగింది.
దాంతో రాజు తన రథసారథితో, "నాకు తీవ్రంగా
గాయమైంది, రథం వెనక్కి తిప్పి యుద్ధంలో*
నుండి నన్ను బయటికి తీసుకెళ్లు" అని చెప్పాడు.[a]
35 ఆ రోజంతా తీవ్రంగా యుద్ధం జరిగింది;
రాజును సిరియన్లకు ఎదురుగా రథంలో నిల
బెట్టాల్సి వచ్చింది. అతని గాయం నుండి వచ్చే
రక్తం రథం లోపలి భాగంలోకి కారింది, అతను
సాయంత్రం వేళ చనిపోయాడు.[b] 36 దాదాపు
సూర్యాస్తమయం వేళ, "అందరూ తమతమ నగ
రాలకు, ప్రాంతాలకు వెళ్లిపోండి!" అని సైని
కులకు చాటించారు.[c] 37 ఆ విధంగా రాజు
చనిపోయాడు, అతన్ని సమరయకు తీసుకొచ్చి
పాతిపెట్టారు. 38 వాళ్లు అతని యుద్ధ రథాన్ని
సమరయ కోనేరులో కడుగుతుండగా కుక్కలు
అతని రక్తాన్ని నాకాయి, వేశ్యలు అక్కడ స్నానం
చేశారు.* ఇది యెహోవా చెప్పిన మాట ప్రకారం
జరిగింది.[d]

39 అహాబు మిగతా చరిత్ర గురించి, అంటే
అతను చేసిన పనులన్నిటి గురించి, అతను
కట్టించిన దంతపు రాజభవనం[e] గురించి,
అతను కట్టించిన నగరాలన్నిటి గురించి ఇశ్రా
యేలు రాజుల చరిత్ర గ్రంథంలో రాయబడి
ఉంది. 40 తర్వాత అహాబు చనిపోయాడు;*[f]
అతని స్థానంలో అతని కుమారుడు అహజ్యా[g]
రాజయ్యాడు.

22:24 *పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి.

22:34 *అక్ష., "శిబిరంలో." 22:38 *లేదా "వేశ్యలు స్నానం చేసే చోట కడుగుతుండగా కుక్కలు అతని రక్తాన్ని నాకాయి" అయ్యుంటుంది. 22:40 *అక్ష., "తన పూర్వీకులతో నిద్రించాడు."

22వ అధ్యా.
a 1రా 22:6
b యెహె 14:9
c 1రా 20:42
d 2ది 18:23-27
e హెబ్రీ 11:32, 36
f సం 16:28, 29
g 2ది 18:28-32
h 2ది 35:22
i 1రా 20:1

2వ వరుస
a 2ది 18:33, 34
b 1రా 20:42
c 1రా 22:17
d 1రా 21:18, 19
e 1రా 10:22 యెహె 27:15
f 1రా 16:28
g 2రా 1:2 2ది 20:35

**41** ఇశ్రాయేలు రాజైన అహాబు పరిపాలనలోని నాలుగో సంవత్సరంలో, ఆసా కుమారుడైన యెహోషాపాతు[a] యూదా మీద రాజయ్యాడు. **42** రాజైనప్పుడు యెహోషాపాతుకు 35 ఏళ్లు, అతను యెరూషలేములో 25 సంవత్సరాలు పరిపాలించాడు. అతని తల్లి పేరు అజూబా, ఆమె షిల్హీ కూతురు. **43** అతను తన తండ్రి ఆసా మార్గమంతటిలో[b] నడుస్తూ ఉన్నాడు. అతను దాని నుండి పక్కకు మళ్లలేదు, అతను యెహోవా దృష్టికి సరైనది చేశాడు.[c] అయితే ఉన్నత స్థలాలు మాత్రం తీసేయబడలేదు, ప్రజలు ఇంకా ఉన్నత స్థలాల మీద బలులు అర్పిస్తూ, వాటి పొగ పైకిలేచేలా చేస్తూనే ఉన్నారు.[d] **44** యెహోషాపాతు ఇశ్రాయేలు రాజుతో శాంతియుత సంబంధాలు నెలకొల్పుకున్నాడు.[e] **45** యెహోషాపాతు మిగతా చరిత్ర గురించి, అంటే అతని పరాక్రమ కార్యాల గురించి, అతను యుద్ధం చేసిన విధానం గురించి యూదా రాజుల చరిత్ర గ్రంథంలో రాయబడివుంది. **46** అతని తండ్రి ఆసా రోజుల్లో, ఆలయ వేశ్యలు*[f] కొంతమంది ఇంకా మిగిలారు, యెహోషాపాతు వాళ్లను కూడా దేశంలో లేకుండా చేశాడు.[g]

**47** ఆ రోజుల్లో ఎదోములో[h] రాజు లేదు; ఒక అధికారి రాజుగా పరిపాలన చేసేవాడు.[i]

22:46 *లేదా "మగవేశ్యలు."

**22వ అధ్యా.**

a 1ది 3:10 2ది 17:1 2ది 20:31 మత్త 1:8
b 1రా 15:11 2ది 14:11 2ది 15:8
c 2ది 17:3
d ద్వితీ 12:14 1రా 15:14
e 2ది 18:1
f ద్వితీ 23:17, 18
g 1రా 15:11, 12
h ఆది 36:1, 9
i 2రా 8:20-22 కీర్త 108:9

**2వ వరుస**

a 1రా 9:26 2ది 20:35-37
b 2ది 21:1, 5
c 2రా 1:2
d 1రా 16:30 1రా 21:25
e 1రా 12:28-30 1రా 13:33
f 1రా 16:31, 32
g నిర్గ 20:3 నిర్గ 34:14

**48** ఓఫీరు నుండి బంగారం తీసుకురావడం కోసం యెహోషాపాతు తర్షీషు ఓడల్ని* కూడా చేయించాడు; కానీ అవి వెళ్లలేదు, అవి ఎసోన్గెబెరు దగ్గర బద్దలైపోయాయి.[a] **49** అప్పుడు అహాబు కుమారుడైన అహజ్యా యెహోషాపాతుతో, "నా సేవకుల్ని నీ సేవకులతో పాటు ఓడల్లో వెళ్లనివ్వు" అన్నాడు, కానీ యెహోషాపాతు ఒప్పుకోలేదు.

**50** తర్వాత యెహోషాపాతు చనిపోయాడు,* అతన్ని అతని పూర్వీకులతో పాటు అతని పూర్వీకుడైన దావీదు నగరంలో పాతిపెట్టారు. అతని స్థానంలో అతని కుమారుడు యెహోరాము[b] రాజయ్యాడు.

**51** యూదా రాజైన యెహోషాపాతు పరిపాలనలోని 17వ సంవత్సరంలో, అహాబు కుమారుడైన అహజ్యా[c] సమరయలో ఇశ్రాయేలు మీద రాజయ్యాడు. అతను ఇశ్రాయేలును రెండు సంవత్సరాలు పరిపాలించాడు. **52** అతను యెహోవా దృష్టిలో చెడ్డపనులు చేస్తూ, తన తల్లిదండ్రుల మార్గంలో,[d] ఇశ్రాయేలీయులతో పాపం చేయించిన నెబాతు కుమారుడైన యరొబాము మార్గంలో నడిచాడు.[e] **53** అతను బయలును సేవిస్తూ,[f] దానికి మొక్కుతూ, తన తండ్రిలాగే ఇశ్రాయేలు దేవుడైన యెహోవాకు కోపం తెప్పిస్తూ ఉన్నాడు.[g]

22:48 *పదకోశం చూడండి. 22:50 *అక్ష., "తన పూర్వీకులతో నిద్రించాడు."

# రాజులు

## రెండో గ్రంథం

### విషయసూచిక

1 అహజ్యా చనిపోతాడని ఏలీయా చెప్పడం (1-18)

2 ఏలీయాను సుడిగాలిలో పైకి తీసుకెళ్లడం (1-18)
ఏలీయా అధికారిక వస్త్రాన్ని ఎలీషా తీసుకోవడం (13, 14)
ఎలీషా యెరికో నీళ్లను బాగుచేయడం (19-22)
ఎలుగుబంట్లు బేతేలు పిల్లల్ని చంపడం (23-25)

3 యెహోరాము, ఇశ్రాయేలు రాజు (1-3)
ఇశ్రాయేలు మీద మోయాబు తిరుగుబాటు (4-25)
మోయాబు ఓడిపోవడం (26, 27)

4 ఎలీషా, విధవరాలి నూనెను ఎక్కువ చేయడం (1-7)

షూనేము స్త్రీ ఆతిథ్యం (8-16)
ఆమెకు కుమారుడు పుట్టడం; చనిపోవడం (17-31)
చనిపోయిన కుమారుణ్ణి ఎలీషా బ్రతికించడం (32-37)
ఎలీషా పులుసులో విషం తీసేయడం (38-41)
ఎలీషా రొట్టెల్ని ఎక్కువ చేయడం (42-44)

5 నయమాను కుష్ఠురోగాన్ని ఎలీషా బాగుచేయడం (1-19)
అత్యాశ వల్ల గేహజీకి కుష్ఠు రావడం (20-27)

6 ఎలీషా గొడ్డలిని పైకి తేలేలా చేయడం (1-7)
ఎలీషా, సిరియన్లు (8-23)
ఎలీషా పరిచారకుని కళ్లు తెరవబడడం (16, 17)
సిరియన్లకు గుడ్డితనం కలగడం (18, 19)
ముట్టడి కింద ఉన్న సమరయలో కరువు (24-33)

7 కరువు ముగుస్తుందని ఎలీషా చెప్పడం (1, 2)
సిరియన్ల శిబిరంలో ఆహారం దొరకడం (3-15)
ఎలీషా ప్రవచనం నెరవేరడం (16-20)

8 షూనేము స్త్రీ ఆస్తిని తిరిగి పొందడం (1-6)
ఎలీషా, బెన్హదదు, హజాయేలు (7-15)
యెహోరాము, యూదా రాజు (16-24)
అహజ్యా, యూదా రాజు (25-29)

9 యెహూను ఇశ్రాయేలు రాజుగా అభిషేకించడం (1-13)
యెహూ యెహోరామును, అహజ్యాను చంపడం (14-29)
యెజెబెలును చంపడం; కుక్కలు ఆమె మాంసాన్ని తినడం (30-37)

10 యెహూ అహాబు ఇంటివాళ్లను చంపడం (1-17)
యెహోనాదాబు యెహూతో చేతులు కలపడం (15-17)
యెహూ బయలును పూజించేవాళ్లను చంపడం (18-27)
యెహూ పరిపాలన (28-36)

11 అతల్యా సింహాసనాన్ని చేజిక్కించుకోవడం (1-3)
యెహోయాషును రహస్యంగా రాజును చేయడం (4-12)
అతల్యాను చంపడం (13-16)
యెహోయాదా తెచ్చిన మార్పులు (17-21)

12 యెహోయాషు, యూదా రాజు (1-3)
యెహోయాషు ఆలయాన్ని బాగుచేయడం (4-16)
సిరియన్ల దాడి (17, 18)
యెహోయాషును చంపడం (19-21)

13 యెహోయాహాజు, ఇశ్రాయేలు రాజు (1-9)
యెహోయాషు, ఇశ్రాయేలు రాజు (10-13)
ఎలీషా యెహోయాషు ఉత్సాహాన్ని పరీక్షించడం (14-19)
ఎలీషా మరణం; అతని ఎముకలు తగిలి ఒక వ్యక్తి బ్రతకడం (20, 21)
ఎలీషా చివరి ప్రవచనం నెరవేరడం (22-25)

14 అమజ్యా, యూదా రాజు (1-6)
ఎదోముతో, ఇశ్రాయేలుతో యుద్ధం (7-14)
ఇశ్రాయేలు రాజైన యెహోయాషు చనిపోవడం (15, 16)
అమజ్యా చనిపోవడం (17-22)
యరొబాము II, ఇశ్రాయేలు రాజు (23-29)

15 అజర్యా, యూదా రాజు (1-7)
ఇశ్రాయేలు చివరి రాజులు: జెకర్యా (8-12), షల్లూము (13-16), మెనహేము (17-22), పెకహ్యా (23-26), పెకహు (27-31)
యోతాము, యూదా రాజు (32-38)

16 ఆహాజు, యూదా రాజు (1-6)
ఆహాజు అష్షూరీయులకు కానుక ఇవ్వడం (7-9)
ఆహాజు అన్యుల బలిపీఠంలాంటి బలిపీఠాన్ని చేయించడం (10-18)
ఆహాజు చనిపోవడం (19, 20)

17 హోషేయ, ఇశ్రాయేలు రాజు (1-4)
ఇశ్రాయేలు నాశనమవడం (5, 6)
మతభ్రష్టత్వం వల్ల ఇశ్రాయేలీయులు బందీలుగా వెళ్లడం (7-23)

విదేశీయులు సమరయ నగరాల్లో స్థిరపడడం (24-26)
సమరయుల మిశ్రిత ఆరాధన (27-41)
18 హిజ్కియా, యూదా రాజు (1-8)
ఇశ్రాయేలు నాశనమైన విధానం (9-12)
సన్హెరీబు యూదా మీదికి రావడం (13-18)
రబ్షాకే యెహోవాను దూషించడం (19-37)
19 హిజ్కియా యెషయా ద్వారా దేవుని సహాయం కోరడం (1-7)
సన్హెరీబు యెరూషలేమును బెదిరించడం (8-13)
హిజ్కియా ప్రార్థన (14-19)
దేవుని జవాబును యెషయా తెలియజేయడం (20-34)
దేవదూత 1,85,000 మంది అష్షూరీయుల్ని చంపడం (35-37)
20 హిజ్కియాకు జబ్బు చేయడం, కోలుకోవడం (1-11)
బబులోను నుండి వచ్చిన సందేశకులు (12-19)
హిజ్కియా చనిపోవడం (20, 21)
21 మనష్షే, యూదా రాజు; అతని పాపాలు (1-18)
యెరూషలేము నాశనం చేయబడుతుంది (12-15)
ఆమోను, యూదా రాజు (19-26)
22 యోషీయా, యూదా రాజు (1, 2)
ఆలయాన్ని బాగుచేయడానికి నిర్దేశాలు (3-7)
ధర్మశాస్త్ర గ్రంథం దొరకడం (8-13)
విపత్తు గురించి హుల్దా ప్రవచించడం (14-20)
23 యోషీయా తెచ్చిన మార్పులు (1-20)
పస్కాను ఆచరించడం (21-23)
యోషీయా తెచ్చిన మరికొన్ని మార్పులు (24-27)
యోషీయా చనిపోవడం (28-30)
యెహోయాహాజు, యూదా రాజు (31-33)
యెహోయాకీము, యూదా రాజు (34-37)
24 యెహోయాకీము తిరుగుబాటు, మరణం (1-7)
యెహోయాకీను, యూదా రాజు (8, 9)
బబులోనుకు బందీలుగా తీసుకెళ్లిన మొదటి గుంపు (10-17)
సిద్కియా, యూదా రాజు; అతని తిరుగుబాటు (18-20)
25 నెబుకద్నెజరు యెరూషలేమును ముట్టడించడం (1-7)
యెరూషలేము, దాని ఆలయం నాశనమవడం; బందీలుగా తీసుకెళ్లిన రెండో గుంపు (8-21)
గెదల్యాను అధికారిగా నియమించడం (22-24)
గెదల్యాను చంపడం; ప్రజలు ఐగుప్తుకు పారిపోవడం (25, 26)
యెహోయాకీను బబులోనులో విడుదలవ్వడం (27-30)

**1** అహాబు చనిపోయిన తర్వాత మోయాబు[a]
ఇశ్రాయేలు మీద తిరుగుబాటు చేసింది.
2 ఒకరోజు అహజ్యా సమరయలోని తన
మేడగదికి ఉన్న జాలీ నుండి కింద పడి గాయ
పడ్డాడు. దాంతో అతను సందేశకుల్ని పంపించి,
"మీరు ఎక్రోను[b] దేవుడైన బయల్జెబూబు దగ్గ
రికి వెళ్లి, నేను ఈ గాయం నుండి కోలుకుం
టానో లేదో విచారణ చేయండి" అని
చెప్పాడు. 3 అప్పుడు యెహోవా దూత తిష్బీ
యుడైన ఏలీయాకు*[a] ఇలా చెప్పాడు: "నువ్వు
లేచి, సమరయ రాజు పంపించిన సందేశ
కుల్ని కలుసుకొని వాళ్లతో ఇలా చెప్పు, 'ఇశ్రా
యేలులో దేవుడు లేడనుకొని మీరు ఎక్రోను దేవు
డైన బయల్జెబూబు దగ్గర విచారణ చేయడానికి
వెళ్తున్నారా?[b] 4 అందుకే, యెహోవా రాజుతో
ఇలా చెప్తున్నాడు: "నువ్వు పడుకొనివున్న పరుపు
మీద నుండి లేవవు, నువ్వు ఖచ్చితంగా చని

**1వ అధ్యా.**
a ఆది 19:36, 37
2స 8:2
కీర్త 60:8
b యెహో 13:2, 3
1స 5:10

**2వ వరుస**
a 1రా 17:1
1రా 18:36
b యెష 8:19

1:3 * "నా దేవుడు యెహోవా" అని అర్థం.

పోతావు.”’” ఏలీయా ఆ మాటలు చెప్పి వెళ్లి
పోయాడు.
5 సందేశకులు రాజు దగ్గరికి తిరిగి రాగానే
రాజు, “మీరు వెనక్కి ఎందుకు వచ్చారు?” అని
వాళ్లను అడిగాడు. 6 వాళ్లు అతనితో ఇలా
చెప్పారు: “మమ్మల్ని కలవడానికి ఒక వ్యక్తి
వచ్చాడు, అతను మాతో ఇలా అన్నాడు,
‘మిమ్మల్ని పంపించిన రాజు దగ్గరికి తిరిగెళ్లి
అతనితో ఇలా చెప్పండి, “యెహోవా ఏమం
టున్నాడంటే: ‘ఇశ్రాయేలులో దేవుడు లేడను
కొని నువ్వు ఎక్రోను దేవుడైన బయల్జె
బూబు దగ్గర విచారణ చేయడానికి మనుషుల్ని
పంపిస్తున్నావా? అందుకే, నువ్వు పడుకొని
ఉన్న పరుపు మీద నుండి లేవవు, నువ్వు ఖచ్చి
తంగా చనిపోతావు.’”’”[a] 7 అప్పుడు రాజు,
“మీ దగ్గరికి వచ్చి ఈ మాటలు చెప్పిన
వ్యక్తి చూడడానికి ఎలా ఉంటాడు?” అని అడి
గాడు. 8 వాళ్లు రాజుతో, “అతను వెంట్రుక
లతో నేసిన వస్త్రం[b] వేసుకున్నాడు, అతని నడు
ముకు తోలు దట్టీ ఉంది”[c] అని చెప్పారు.
వెంటనే రాజు, “అతను తిష్బీయుడైన ఏలీయానే”
అన్నాడు.
9 అప్పుడు రాజు ఏలీయా దగ్గరికి, 50 మంది
మీద అధిపతిగా ఉన్న వ్యక్తిని, అతని 50 మంది
సైనికుల్ని పంపించాడు. అతను ఏలీయా దగ్గ
రికి వచ్చినప్పుడు, ఏలీయా కొండ శిఖరం మీద
కూర్చొని ఉన్నాడు. ఆ అధిపతి ఏలీయాతో,
“సత్యదేవుని సేవకుడా,[d] కిందికి రమ్మని రాజు
చెప్తున్నాడు” అని అన్నాడు. 10 అయితే,
ఏలీయా 50 మంది సైనికుల మీద అధిపతిగా
ఉన్న ఆ వ్యక్తితో, “నేను దేవుని సేవకుడినైతే,
ఆకాశం నుండి అగ్ని దిగివచ్చి,[e] నిన్నూ నీ
50 మంది మనుషుల్నీ దహించాలి” అన్నాడు.
అప్పుడు ఆకాశం నుండి అగ్ని దిగివచ్చి అతన్ని,
అతని 50 మందిని దహించేసింది.
11 దాంతో రాజు మళ్లీ ఏలీయా దగ్గరికి, 50
మంది మీద అధిపతిగా ఉన్న ఇంకో వ్యక్తిని,
అతని 50 మంది సైనికుల్ని పంపించాడు. అతను
ఏలీయా దగ్గరికి వెళ్లి, “సత్యదేవుని సేవకుడా,
త్వరగా కిందికి రమ్మని రాజు చెప్తున్నాడు” అని
అన్నాడు. 12 ఏలీయా వాళ్లతో, “నేను సత్య

1వ అధ్యా.
a 1ది 10:13, 14
b 1రా 19:19 జెక 13:4 హెబ్రీ 11:32, 37
c మత్త 3:4
d ద్వితీ 33:1
e సం 11:1 సం 16:35 లూకా 9:54 యూదా 7

2వ వరుస
a యెహో 13:2, 3
b 2రా 1:3
c 2రా 3:1 2రా 9:22
d 2రా 8:16
e 1రా 22:51

దేవుని సేవకుడినైతే, ఆకాశం నుండి అగ్ని దిగి
వచ్చి, నిన్నూ నీ 50 మంది మనుషుల్నీ దహిం
చాలి” అన్నాడు. అప్పుడు దేవుని అగ్ని ఆకాశం
నుండి దిగివచ్చి అతన్ని, అతని 50 మందిని
దహించేసింది.
13 తర్వాత రాజు మళ్లీ ఏలీయా దగ్గరికి, 50
మంది మీద అధిపతిగా ఉన్న మూడో వ్యక్తిని,
అతని 50 మంది సైనికుల్ని పంపించాడు. అయితే
ఆ మూడో అధిపతి ఏలీయా దగ్గరికి వెళ్లి అతని
ముందు మోకాళ్లూని, దయ చూపించమని వేడు
కుంటూ ఇలా అన్నాడు: “సత్యదేవుని సేవకుడా,
దయచేసి నా ప్రాణం, నీ సేవకులైన ఈ 50
మంది మనుషుల ప్రాణం నీ దృష్టికి విలువైన
దిగా ఉండాలి. 14 ఆకాశం నుండి అగ్ని దిగి
వచ్చి ఇప్పటికే 50 మంది సైనికుల మీద అధి
పతులుగా ఉన్న ఆ ఇద్దర్నీ, వాళ్ల 50 మందినీ
దహించేసింది. కాబట్టి నా మీద కరుణ చూపించి
నన్ను బ్రతకనివ్వు.”
15 అప్పుడు యెహోవా దూత ఏలీయాతో,
“నువ్వు దిగి అతనితోపాటు వెళ్లు, అతనికి
భయపడకు” అని చెప్పాడు. దాంతో అతను
లేచి ఆ అధిపతితోపాటు రాజు దగ్గరికి
వెళ్లాడు. 16 ఏలీయా రాజుతో ఇలా అన్నాడు,
“యెహోవా ఏమి చెప్తున్నాడంటే: ‘నువ్వు
ఎక్రోను[a] దేవుడైన బయల్జెబూబు దగ్గర విచా
రణ చేయడానికి సందేశకుల్ని పంపించావు.
ఇశ్రాయేలులో దేవుడు లేడనుకొని అలా పంపిం
చావా?[b] నువ్వు ఆయన దగ్గర ఎందుకు విచా
రణ చేయలేదు? కాబట్టి, నువ్వు పడుకొనివున్న
పరుపు మీద నుండి లేవవు, నువ్వు ఖచ్చి
తంగా చనిపోతావు.’” 17 ఏలీయా ద్వారా
యెహోవా చెప్పినట్టే అతను చనిపోయాడు; అత
నికి కుమారుడు లేడు కాబట్టి అతని స్థానంలో
యెహోరాము*[c] రాజయ్యాడు. అతను యూదా
రాజైన యెహోషాపాతు కుమారుడు యెహో
రాము[d] పరిపాలనలోని రెండో సంవత్సరంలో
రాజయ్యాడు.
18 అహజ్యా[e] మిగతా చరిత్ర, అంటే అతను
చేసిన పనులు ఇశ్రాయేలు రాజుల చరిత్ర
గ్రంథంలో రాయబడివున్నాయి.

1:17 * అంటే, అహజ్యా సహోదరుడు.

2 యెహోవా ఏలీయాను[a] సుడిగాలిలో ఆకా
శానికి తీసుకెళ్లే సమయం వచ్చినప్పుడు[b]
ఏలీయా, ఎలీషా[c] గిల్గాలు[d] నుండి బయల్దే
రారు. 2 అప్పుడు ఏలీయా ఎలీషాతో, "దయ
చేసి నువ్వు ఇక్కడే ఉండు. యెహోవా నన్ను
బేతేలుకు వెళ్లమన్నాడు" అని అన్నాడు. కానీ
ఎలీషా, "యెహోవా జీవం తోడు, నీ జీవం
తోడు, నేను నిన్ను విడిచిపెట్టను" అన్నాడు.
వాళ్లు బేతేలుకు[e] వెళ్లారు. 3 తర్వాత బేతేలు
లోని ప్రవక్తల కుమారులు* ఎలీషా దగ్గరికి
వచ్చి, "యెహోవా నీ యజమానిని తీసుకెళ్తున్నా
డని, నీ నాయకుడు నిన్ను విడిచివెళ్తున్నాడని
నీకు తెలుసా?"[f] అన్నారు. దానికి అతను, "నాకు
తెలుసు, దాని గురించి మాట్లాడకండి" అన్నాడు.

4 తర్వాత ఏలీయా, "ఎలీషా, దయచేసి
నువ్వు ఇక్కడే ఉండు. యెహోవా నన్ను యెరి
కోకు[g] వెళ్లమన్నాడు" అని అన్నాడు. కానీ
ఎలీషా, "యెహోవా జీవం తోడు, నీ జీవం
తోడు, నేను నిన్ను విడిచిపెట్టను" అన్నాడు.
వాళ్లు యెరికోకు వచ్చారు. 5 అప్పుడు యెరి
కోలోని ప్రవక్తల కుమారులు ఎలీషా దగ్గరికి
వచ్చి, "యెహోవా నీ యజమానిని తీసుకెళ్తున్నా
డని, నీ నాయకుడు నిన్ను విడిచివెళ్తున్నాడని
నీకు తెలుసా?" అన్నారు. దానికి అతను, "నాకు
తెలుసు, దాని గురించి మాట్లాడకండి" అన్నాడు.

6 తర్వాత ఏలీయా ఎలీషాతో, "దయ
చేసి నువ్వు ఇక్కడే ఉండు. యెహోవా నన్ను
యొర్దానుకు వెళ్లమన్నాడు" అని అన్నాడు. కానీ
అతను, "యెహోవా జీవం తోడు, నీ జీవం
తోడు, నేను నిన్ను విడిచిపెట్టను" అన్నాడు.
దాంతో వాళ్లిద్దరూ ప్రయాణాన్ని కొనసాగించారు.
7 ప్రవక్తల కుమారుల్లో 50 మంది వాళ్ల వెనకే
వచ్చి, వాళ్లిద్దరూ యొర్దాను నది దగ్గర నిలబ
డివున్నప్పుడు దూరం నుండి గమనిస్తూ ఉన్నారు.
8 అప్పుడు, ఏలీయా తన అధికారిక వస్త్రాన్ని[h]
తీసి, చుట్టి, దానితో నీళ్లమీద కొట్టాడు. దాంతో ఆ
నది రెండుగా విడిపోయింది, వాళ్లిద్దరూ పొడినేల
మీద నడిచి ఆ నది దాటారు.[i]

2:3 *"ప్రవక్తల కుమారులు" అనే మాట బహుశా ప్రవక్తలకు ఉపదేశించే పాఠశాలను లేదా ప్రవక్తల సంఘాన్ని సూచిస్తుండవచ్చు.

**2వ అధ్యా.**
a 1రా 17:1
b 2రా 2:11
c 1రా 19:16
d 2రా 4:38
e ఆది 28:18, 19; 1రా 12:28, 29; 2రా 2:23
f 1రా 19:16
g యెహో 6:26; 1రా 16:34
h 1రా 19:19
i నిర్గ 14:21, 22; యెహో 3:17; 2రా 2:13, 14

**2వ వరుస**
a ద్వితీ 21:17
b ద్వితీ 34:9; 1రా 19:16; లూకా 1:17
c 2రా 6:17; కీర్త 68:17
d 2ది 21:5, 12; యోహా 3:13
e 2రా 13:14
f 2స 1:11, 12; యోబు 1:19, 20
g 1రా 19:19; 2రా 1:8; జెక 13:4; మత్త 3:4
h యోహా 3:13; 2రా 2:8
i సం 11:24, 25; సం 27:18, 20; 2రా 2:9
j 1రా 18:11, 12

9 వాళ్లు నది దాటగానే ఏలీయా ఎలీ
షాతో, "దేవుడు నన్ను నీ దగ్గర నుండి
తీసుకెళ్లకముందే నీ కోసం నన్నేమి చేయమం
టావో అడుగు" అన్నాడు. దానికి ఎలీషా,
"దయచేసి నీలో ఉన్న దేవుని పవిత్రశక్తిలో
రెండు పాళ్లు[a] నాకు ఇవ్వు"[b] అని అడిగాడు.
10 అప్పుడు ఏలీయా, "నువ్వు కష్టమైనదాన్ని
అడిగావు. దేవుడు నన్ను నీ దగ్గర నుండి తీసు
కెళ్తున్నప్పుడు నువ్వు నన్ను చూస్తే, నువ్వు అడి
గినట్టు జరుగుతుంది; నువ్వు చూడకపోతే, అలా
జరగదు" అన్నాడు.

11 వాళ్లు అలా మాట్లాడుతూ నడుస్తుండగా,
ఉన్నట్టుండి ఒక అగ్ని రథం, అగ్ని గుర్రాలు[c]
వాళ్లిద్దర్నీ వేరు చేశాయి, ఏలీయా సుడిగా
లిలో ఆకాశానికి వెళ్లాడు.[d] 12 ఎలీషా అది
చూస్తూ, "నా తండ్రీ, నా తండ్రీ! ఇదిగో,
ఇశ్రాయేలు రథం, దాని గుర్రపురౌతులు!"[e] అని
కేకలు వేయడం మొదలుపెట్టాడు. ఏలీయా అత
నికి ఇక కనిపించలేదు, అప్పుడు ఎలీషా తన
వస్త్రాల్ని పట్టుకొని రెండు ముక్కలుగా చించాడు.[f]
13 తర్వాత అతను ఏలీయా మీద నుండి పడి
పోయిన అధికారిక వస్త్రాన్ని[g] తీసుకొని,
యొర్దాను నది దగ్గరికి తిరిగొచ్చి ఒడ్డున
నిలబడ్డాడు. 14 అతను ఏలీయా అధికారిక
వస్త్రాన్ని తీసుకొని దానితో నీళ్లమీద కొట్టి,
"ఏలీయా దేవుడైన యెహోవా ఎక్కడ?" అన్నాడు.
అప్పుడు ఆ నది రెండుగా విడిపోయింది, ఎలీషా
నది దాటాడు.[h]

15 యెరికోలోని ప్రవక్తల కుమారులు
దూరం నుండి అతన్ని చూసి, "ఏలీయాలోని
పవిత్రశక్తి ఎలీషా మీద నిలిచింది"[i] అన్నారు.
వాళ్లు అతన్ని కలుసుకోవడానికి వచ్చి అతనికి
సాష్టాంగ నమస్కారం చేశారు. 16 వాళ్లు అత
నితో, "ఇదిగో నీ సేవకుల దగ్గర సమర్థు
లైన 50 మంది మనుషులు ఉన్నారు. నీ
యజమానిని వెదకడానికి దయచేసి వాళ్లను వెళ్ల
నివ్వు. బహుశా యెహోవా పవిత్రశక్తి* అతన్ని
ఎత్తి, ఏదైనా ఒక పర్వతం మీద గానీ,
లోయలో గానీ పడేసివుంటుంది"[j] అన్నారు.
అయితే అతను, "వాళ్లను పంపించొద్దు" అన్నాడు.

2:16 *లేదా "గాలి." పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి.

**17** కానీ వాళ్లు పదేపదే అడుగుతూ అతన్ని
ఇబ్బంది పెట్టడంతో అతను, "సరే, వాళ్లను పంపిం
చండి" అన్నాడు. వాళ్లు ఆ 50 మందిని పంపిం
చారు. వాళ్లు మూడు రోజులపాటు ఏలీయా
కోసం వెదికారు కానీ అతను దొరకలేదు.
**18** వాళ్లు తిరిగొచ్చినప్పుడు ఎలీషా యెరికోలో[a]
ఉన్నాడు. అతను, "వెళ్లొద్దని నేను మీకు చెప్పాను
కదా?" అన్నాడు.

**19** కొంతకాలం తర్వాత ఆ నగరంవాళ్లు ఎలీ
షాతో, "మా యజమాని అయిన నువ్వు
చూస్తున్నట్టు ఈ నగరం సరైన స్థలంలో ఉంది;[b]
కానీ ఇక్కడి నీళ్లు మంచివి కావు, అందుకే
భూమి ఫలించట్లేదు"* అన్నారు. **20** అప్పుడు
అతను, "ఒక కొత్త చిన్న గిన్నెలో ఉప్పువేసి
నా దగ్గరికి తీసుకురండి" అన్నాడు. వాళ్లు
దాన్ని తీసుకొచ్చారు. **21** తర్వాత అతను నీళ్ల
ఊట దగ్గరికి వెళ్లి అందులో ఉప్పువేసి[c] ఇలా
అన్నాడు: "యెహోవా ఏమి చెప్తున్నాడంటే,
'నేను ఈ నీళ్లను బాగుచేశాను. ఇక నుండి ఈ
నీళ్ల కారణంగా మరణించడం గానీ ఫలించకపో
వడం* గానీ జరగదు.'" **22** ఎలీషా చెప్పినట్టే,
ఆ నీళ్లు ఈ రోజు వరకు మంచిగా ఉన్నాయి.

**23** ఎలీషా అక్కడి నుండి బేతేలుకు బయల్దే
రాడు. దారిలో కొంతమంది చిన్న పిల్లలు నగ
రంలో నుండి బయటికి వచ్చి, "బట్టతలవాడా,
ఇక్కడి నుండి వెళ్లిపో! బట్టతలవాడా, వెళ్లిపో!"
అంటూ అతన్ని ఎగతాళి చేస్తూ ఉన్నారు.[d]
**24** చివరికి, అతను వెనక్కి తిరిగి వాళ్లను చూసి
యెహోవా పేరున వాళ్లను శపించాడు. అప్పుడు
అడవిలో నుండి రెండు ఆడ ఎలుగుబంట్లు[e] వచ్చి
ఆ పిల్లల్లో 42 మందిని ముక్కలుముక్కలుగా
చీల్చేశాయి.[f] **25** అతను అక్కడి నుండి కర్మెలు
పర్వతానికి[g] వెళ్లి, తర్వాత సమరయకు తిరి
గొచ్చాడు.

**3** యూదా రాజైన యెహోషాపాతు పరిపా
లనలోని 18వ సంవత్సరంలో, అహాబు
కుమారుడైన యెహోరాము[h] సమరయలో ఇశ్రా
యేలు మీద రాజయ్యాడు. అతను 12 సంవత్స
రాలు పరిపాలించాడు. **2** అతను యెహోవా
దృష్టిలో చెడు చేస్తూ వచ్చాడు, అయితే తన తల్లి
దండ్రులు చేసినంత చెడు చేయలేదు, ఎందుకంటే
అతను తన తండ్రి చేయించిన బయలు పూజా
స్తంభాన్ని తీసేశాడు.[a] **3** అయితే నెబాతు
కుమారుడైన యరొబాము ఇశ్రాయేలీయులతో
చేయించిన పాపాల్నే[b] ఇతను కూడా చేశాడు.
అతను వాటిని విడిచిపెట్టలేదు.

**4** మోయాబు రాజైన మేషా దగ్గర విస్తార
మైన గొర్రెలు ఉండేవి. అతను 1,00,000 గొర్రె
పిల్లల్ని, బొచ్చు కత్తిరించని 1,00,000 పొట్టేళ్లను
ఇశ్రాయేలు రాజుకు కప్పం చెల్లించేవాడు.
**5** అయితే, అహాబు చనిపోగానే[c] మోయాబు
రాజు ఇశ్రాయేలు రాజు మీద తిరుగుబాటు
చేశాడు.[d] **6** కాబట్టి, ఆ సమయంలో యెహో
రాము రాజు సమరయ నుండి బయల్దేరి, ఇశ్రా
యేలు ప్రజలందర్నీ పోగు చేశాడు. **7** అతను
యూదా రాజైన యెహోషాపాతుకు కూడా ఈ
సందేశాన్ని పంపించాడు: "మోయాబు రాజు
నా మీద తిరుగుబాటు చేశాడు. మోయాబు
మీద యుద్ధం చేయడానికి నువ్వు నాతోపాటు
వస్తావా?" దానికి అతను, "నేను వస్తాను.[e]
నువ్వూ నేనూ ఒక్కటే. నా ప్రజలు నీ ప్రజలే.
నా గుర్రాలు నీ గుర్రాలే" అన్నాడు.[f] **8** తర్వాత
యెహోషాపాతు, "మనం ఏ మార్గంలో వెళ్లాలి?"
అని అడిగాడు. యెహోరాము, "ఎదోము ఎడారి*
మార్గంలో" అని చెప్పాడు.

**9** తర్వాత ఇశ్రాయేలు రాజు, యూదా
రాజుతో, ఎదోము రాజుతో[g] కలిసి బయల్దే
రాడు. వాళ్లు చుట్టూ తిరిగి ఏడురోజులు
ప్రయాణించిన తర్వాత, సైనికులకు, వాళ్లతో
ఉన్న పశువులకు నీళ్లు లేకుండా పోయాయి.
**10** అప్పుడు ఇశ్రాయేలు రాజు, "అయ్యో!
మోయాబు చేతికి అప్పగించడానికే రాజులైన
మన ముగ్గుర్ని యెహోవా ఒక చోట చేర్చాడు!"
అని అన్నాడు. **11** అప్పుడు యెహోషాపాతు,
"మనం యెహోవా దగ్గర విచారణ చేయడానికి
ఇక్కడ యెహోవా ప్రవక్త ఒక్కరూ లేరా?"[h] అని
అడిగాడు. దానికి ఇశ్రాయేలు రాజు సేవ
కుల్లో ఒకడు, "షాపాతు కుమారుడైన ఎలీషా[i]

---

**2:19** *లేదా "గర్భస్రావాలు అవుతున్నాయి" అయ్యుంటుంది. **2:21** *లేదా "గర్భస్రావాలు అవడం" అయ్యుంటుంది.

**3:8** *పదకోశం చూడండి.

---

**2వ అధ్యా.**
a యెహో 6:26, 1రా 16:34
b ద్వితీ 34:1-3
c నిర్గ 15:23-25, 2రా 4:38-41
d 2ది 36:15, 16, లూకా 10:16
e సామె 17:12
f 2రా 1:10
g 2రా 4:25

**3వ అధ్యా.**
h 2రా 1:17

**2వ వరుస**
a 1రా 16:30-33
b 1రా 12:28-30
c 1రా 22:37
d 2స 8:2
e 2ది 19:2
f 1రా 22:3, 4
g 2స 8:14
h 1రా 22:7
i 1రా 19:16, 2రా 2:15

ఉన్నాడు, అతను ఏలీయా చేతుల మీద నీళ్లు
పోసేవాడు”*[a] అని చెప్పాడు. **12** అప్పుడు
యెహోషాపాతు, “అతను మనకు యెహోవా
మాటను తెలియజేస్తాడు” అన్నాడు. దాంతో
ఇశ్రాయేలు రాజు, యెహోషాపాతు, ఎదోము
రాజు ఎలీషా దగ్గరికి వెళ్లారు.

**13** ఎలీషా ఇశ్రాయేలు రాజుతో, “నాతో
నీకేం పని?[b] నీ తండ్రి ప్రవక్తల దగ్గరికి, నీ
తల్లి ప్రవక్తల దగ్గరికి వెళ్లు”[c] అన్నాడు. అయితే
ఇశ్రాయేలు రాజు అతనితో, “లేదు, మోయాబు
చేతికి అప్పగించడానికి యెహోవాయే రాజులైన
మా ముగ్గుర్ని ఒక చోట చేర్చాడు” అన్నాడు.
**14** అందుకు ఎలీషా ఇలా అన్నాడు: “నేను
సేవిస్తున్న* సైన్యాలకు అధిపతైన యెహోవా
జీవం తోడు, యూదా రాజైన యెహోషాపాతు
మీద నాకు గౌరవం లేకపోయుంటే,[d] నేను నిన్ను
చూసేవాణ్ణి కాదు, పట్టించుకునేవాణ్ణి కాదు.[e]
**15** ఇప్పుడు, నా దగ్గరికి వీణ* వాయించే ఒక
వ్యక్తిని[f] తీసుకురండి.” ఆ వ్యక్తి వీణ వాయించడం
మొదలుపెట్టగానే, యెహోవా పవిత్రశక్తి# ఎలీషా
మీదికి వచ్చింది.[g] **16** అతను ఇలా అన్నాడు,
“యెహోవా ఏం చెప్తున్నాడంటే: ‘ఈ లోయలో*
ఒకదాని తర్వాత ఒకటి గుంటలు తవ్వుకుంటూ
వెళ్లండి, **17** ఎందుకంటే యెహోవా ఇలా
చెప్తున్నాడు: “మీరు గాలిని చూడరు, వర్షాన్ని
చూడరు; అయినా ఈ లోయ* నీళ్లతో నిండిపో
తుంది,[h] మీరు ఆ నీళ్లు తాగుతారు, మీ పశు
వులు, మిగతా జంతువులు కూడా తాగుతాయి.” ’
**18** అయితే, ఇది యెహోవా దృష్టికి చాలా చిన్న
విషయం.[i] ఆయన మోయాబును కూడా మీ
చేతికి అప్పగిస్తాడు.[j] **19** మీరు ప్రాకారంగల
ప్రతీ నగరాన్ని,[k] ప్రతీ మంచి నగరాన్ని నాశనం
చేయాలి; ప్రతీ మంచి చెట్టును నరికేయాలి, నీటి
ఊటలన్నిటినీ పూడ్చేయాలి, ప్రతీ మంచి
పొలాన్ని రాళ్లతో నింపి నాశనం చేయాలి.”[l]

**20** తర్వాతి రోజు పొద్దున్నే, ఉదయం
ధాన్యార్పణ అర్పించే సమయంలో,[m] ఉన్నట్టుండి
ఎదోము వైపు నుండి నీళ్లు రావడంతో ఆ లోయ
నీళ్లతో నిండిపోయింది.

**21** తమతో యుద్ధం చేయడానికి రాజులు
వచ్చారని మోయాబీయులందరూ విన్నారు.
దాంతో వాళ్లు ఆయుధాలు ధరించగల వాళ్లందర్నీ
పోగుచేసుకొని సరిహద్దు దగ్గరికి వచ్చి అక్కడ
ఉన్నారు. **22** వాళ్లు ఉదయాన్నే లేచినప్పుడు,
సూర్య కిరణాలు నీళ్లమీద పడి ప్రకాశించాయి;
ఆ నీళ్లు, అవతలి వైపున్న మోయాబీయులకు
రక్తంలా ఎర్రగా కనిపించాయి. **23** అప్పుడు
వాళ్లు, “ఇది రక్తం! ఖచ్చితంగా ఆ రాజులు ఒకరి
నొకరు కత్తితో చంపుకున్నారు. కాబట్టి, మోయాబీ
యులారా, పదండి దోపుడుసొమ్ము దగ్గరికి
వెళ్దాం!”[a] అన్నారు. **24** వాళ్లు ఇశ్రాయేలు
శిబిరంలోకి వచ్చినప్పుడు, ఇశ్రాయేలీయులు
లేచి వాళ్లను చంపడం మొదలుపెట్టారు, దాంతో
వాళ్లు ఇశ్రాయేలీయుల దగ్గర నుండి పారిపో
యారు.[b] ఇశ్రాయేలీయులు మోయాబీయుల్ని
చంపుతూ మోయాబులోకి దూసుకెళ్లారు.
**25** వాళ్లు నగరాల్ని పడగొట్టారు, ప్రతీ మంచి
పొలం మీద ఒక్కొక్కరు ఒక్కో రాయి విసిరి దాన్ని
రాళ్లతో నింపేశారు; ప్రతీ నీటి ఊటను పూడ్చే
శారు,[c] ప్రతీ మంచి చెట్టును నరికేశారు.[d] చివ
రికి కీర్హరెశెతు[e] రాతి ప్రాకారాలు మాత్రమే మిగి
లాయి, వడిసెల విసిరేవాళ్లు దాన్ని చుట్టుముట్టి
దానిమీద దాడిచేశారు.

**26** యుద్ధంలో ఓడిపోయామని మోయాబు
రాజుకు అర్థమైనప్పుడు, అతను కత్తులు ధరిం
చిన 700 మందిని వెంటబెట్టుకొని ఎదోము రాజు
దగ్గరికి చొచ్చుకొని వెళ్లడానికి ప్రయత్నించాడు;[f]
కానీ అది వాళ్ల వల్ల అవ్వలేదు. **27** అప్పుడు
అతను, తన స్థానంలో పరిపాలించబోయే తన
పెద్ద కుమారుణ్ణి ప్రాకారం మీద దహనబలిగా
అర్పించాడు.[g] దానివల్ల ఇశ్రాయేలీయుల మీద
చాలా కోపం రగులుకుంది. దాంతో వాళ్లు అక్కడి
నుండి తమ దేశానికి తిరిగొచ్చారు.

**4** ప్రవక్తల కుమారుల[h] భార్యల్లో ఒకామె
ఎలీషా దగ్గరికి వచ్చి ఇలా వేడుకుంది:
“నీ సేవకుడైన నా భర్త చనిపోయాడు, అతను
యెహోవా పట్ల భయభక్తులతో జీవించేవా
డని[i] నీకు బాగా తెలుసు. ఇప్పుడు నా ఇద్దరు

**3వ అధ్యా.**
a 1రా 19:19, 21
b 1స 2:30; యెహె 14:3
c న్యా 10:14; 1రా 18:19; 1రా 22:6
d 2ది 17:3, 4; 2ది 19:3, 4
e సామె 15:29
f 1స 10:5; 1ది 25:1
g 1రా 18:46; యెహె 1:3; అపొ 11:21
h కీర్త 107:35
i యిర్మీ 32:17; మార్కు 10:27
j ద్వితీ 28:7
k ద్వితీ 3:5
l 2రా 3:25
m నిర్గ 29:39, 40

**2వ వరుస**
a నిర్గ 15:9, 10
b లేవీ 26:7
c ఆది 26:15; 2ది 32:4
d 2రా 3:19
e యెష 16:7
f 2రా 3:9
g ద్వితీ 12:31; 2ది 28:1, 3; కీర్త 106:37, 38

**4వ అధ్యా.**
h 2రా 2:3, 5
i 1రా 19:18

**3:11** *లేదా “అతను ఏలీయా సేవకుడు.” **3:14** *అక్ష., “నేను ఎవరి ముందు నిలబడ్డానో ఆ.” **3:15** *ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణ లాంటిది కాదు. #అక్ష., “చెయ్యి.” **3:16** *లేదా “వాగులో.” **3:17** *లేదా “వాగు.”

పిల్లల్ని దాసులుగా తీసుకెళ్లడానికి అప్పులవాడు
వచ్చాడు.” 2 అందుకు ఎలీషా ఆమెతో, “నీకు
ఏ సహాయం కావాలి? మీ ఇంట్లో ఏమి ఉన్నాయో
చెప్పు” అన్నాడు. ఆమె, “నీ సేవకురాలి దగ్గర
ఒక జాడీ నూనె తప్ప ఏమీ లేదు” అంది.[a]
3 అప్పుడు అతను, “బయటికి వెళ్లి, నీ ఇరుగుపొ
రుగు వాళ్లందరి దగ్గర ఖాళీ పాత్రలు అడిగి తీసుకో.
వీలైనన్ని ఎక్కువ పాత్రలు తీసుకో. 4 తర్వాత
నువ్వు, నీ కుమారులు ఇంట్లోకి వెళ్లి తలుపులు
వేసుకోండి. ఆ పాత్రలన్నిట్లో నూనె నింపి, నిండిన
వాటిని పక్కన పెట్టండి” అన్నాడు. 5 దాంతో
ఆమె అతని దగ్గర నుండి వెళ్లిపోయింది.

ఆమె, ఆమె కుమారులు ఇంట్లోకి వెళ్లి తలు
పులు వేసుకున్నారు. వాళ్లు ఆమెకు పాత్రలు
అందిస్తూ ఉంటే ఆమె వాటిలో నూనె పోస్తూ
ఉంది.[b] 6 పాత్రలు నిండిపోయాక, ఆమె తన
కుమారుల్లో ఒకరితో, “మరో పాత్రను నా దగ్గ
రికి తీసుకురా”[c] అంది. కానీ అతను, “పాత్ర
లన్నీ అయిపోయాయి” అన్నాడు. అప్పుడు నూనె
రావడం ఆగిపోయింది.[d] 7 ఆమె సత్యదేవుని
సేవకుని దగ్గరికి వచ్చి జరిగిన విషయం చెప్పింది.
అతను, “నువ్వు వెళ్లి నూనెను అమ్మి నీ అప్పులు
తీర్చేసుకో. మిగిలినదానితో నువ్వు, నీ కుమా
రులు బ్రతకవచ్చు” అని చెప్పాడు.

8 ఒకరోజు ఎలీషా షూనేముకు[e] వెళ్లి
నప్పుడు, ఆ ఊర్లోని ప్రముఖురాలైన ఒక
స్త్రీ అతన్ని భోజనానికి రమ్మని బ్రతిమాలింది.[f]
కాబట్టి ఎలీషా ఆ దారిలో వెళ్లే ప్రతీసారి ఆమె
ఇంట్లో భోజనం చేసేవాడు. 9 ఒకసారి ఆమె
తన భర్తతో ఇలా అంది: “ఈ దారిలో ఎప్పుడూ
వెళ్తుండే ఆ మనిషి దేవుని పవిత్ర సేవకుడని
నాకు తెలుసు. 10 కాబట్టి మనం మేడ మీద
ఒక చిన్న గది[g] కట్టించి అతని కోసం అందులో
ఒక మంచాన్ని, బల్లను, పీఠాన్ని, దీపస్తంభాన్ని
పెడదాం. అతను మన దగ్గరికి వచ్చినప్పుడల్లా
అందులో ఉంటాడు.”[h]

11 తర్వాత ఒకరోజు ఎలీషా అక్కడికి వచ్చి,
పడుకోవడానికి ఆ మేడగదిలోకి వెళ్లాడు.
12 అప్పుడు అతను తన సేవకుడైన గేహజీతో,[i]
“ఆ షూనేము[j] స్త్రీని పిలువు” అన్నాడు.
అతను ఆమెను పిలిచాడు, ఆమె వచ్చి
ఎలీషా ముందు నిలబడింది. 13 అతను గేహ
జీతో ఇలా చెప్పాడు: “దయచేసి ఆమెను ఇలా
అడుగు, ‘నువ్వు మా కోసం ఇంత శ్రమ తీసు
కున్నావు.[a] నేను నీ కోసం ఏమి చేయాలి?[b]
నేను నీ గురించి రాజుతో గానీ సైన్యాధిపతితో
గానీ మాట్లాడాలా?’ ”[c] అందుకు ఆమె, “నాకు
ఏ ఇబ్బందీ లేదు. నా ప్రజల మధ్య క్షేమం
గానే ఉన్నాను” అంది. 14 ఎలీషా, “అలాగైతే,
నేను ఆమె కోసం ఏమి చేయాలి?” అని అడి
గాడు. అప్పుడు గేహజీ, “ఆమెకు కుమారుడు
లేడు,[d] ఆమె భర్త ముసలివాడు” అని చెప్పాడు.
15 వెంటనే ఎలీషా, “ఆమెను పిలువు” అన్నాడు.
గేహజీ ఆమెను పిలిచాడు, ఆమె వచ్చి గుమ్మం
దగ్గర నిలబడింది. 16 ఎలీషా ఆమెతో, “వచ్చే
సంవత్సరం ఈ సమయానికి నువ్వు కుమారుణ్ణి
ఎత్తుకుంటావు”[e] అన్నాడు. కానీ ఆమె, “నా
యజమానీ, నువ్వు సత్యదేవుని సేవకుడివి. నీ
సేవకురాలితో అబద్ధాలు చెప్పకు” అంది.

17 ఎలీషా చెప్పినట్టే ఆ స్త్రీ గర్భవతి అయ్యి,
తర్వాతి సంవత్సరం అదే సమయానికి ఒక
కుమారుణ్ణి కన్నది. 18 ఆ బాబు కాస్త పెద్దవా
డయ్యాడు; ఒకరోజు అతను, కోత కోసేవాళ్లతో
పాటు ఉన్న తన తండ్రి దగ్గరికి వెళ్లాడు.
19 ఆ పిల్లవాడు తన తండ్రితో, “అయ్యో! నా
తల చాలా నొప్పిగా ఉంది!” అని అంటూ
ఉన్నాడు. అప్పుడు అతని తండ్రి ఒక సేవకు
డితో, “బాబును ఎత్తుకొని వాళ్లమ్మ దగ్గరికి
తీసుకెళ్లు” అని చెప్పాడు. 20 ఆ సేవకుడు ఆ
బాబును వాళ్ల అమ్మ దగ్గరికి తీసుకెళ్లాడు, బాబు
మధ్యాహ్నం వరకు ఆమె ఒడిలో కూర్చొని చని
పోయాడు.[f] 21 అప్పుడు ఆమె బాబును మేడ
గదిలోకి తీసుకెళ్లి, సత్యదేవుని సేవకుని మంచం[g]
మీద పడుకోబెట్టి, తలుపులు మూసేసి వచ్చే
సింది. 22 తర్వాత ఆమె తన భర్తను పిలిచి,
“దయచేసి నా దగ్గరికి ఒక సేవకుణ్ణి, ఒక గాడి
దను పంపించు, నేను సత్యదేవుని సేవకుని దగ్గ
రికి త్వరగా వెళ్లి వస్తాను” అంది. 23 అయితే
అతను, “ఈ రోజు అమావాస్య గానీ[h] విశ్రాంతి
రోజు* గానీ కాదే, అయినా ఈరోజు అతని దగ్గరికి
ఎందుకు వెళ్తున్నావు?” అన్నాడు. అందుకు ఆమె,
“కంగారేమీ లేదు, అంతా బాగానే ఉంది” అని

**4వ అధ్యా.**
a 1రా 17:9, 12
b మార్కు 6:41; మార్కు 8:6-8; యోహా 2:7-9
c మత్త 14:19
d యెహో 5:12; 1రా 17:14
e యెహో 19:17, 18
f ఆది 19:1-3; న్యా 13:15
g న్యా 3:20; 1రా 17:19
h మత్త 10:41; రోమా 12:13; హెబ్రీ 13:2
i 2రా 5:25-27; 2రా 8:4
j యెహో 19:17, 18

**2వ వరుస**
a రోమా 16:6
b 2రా 4:1, 2; హెబ్రీ 6:10
c 2రా 8:3
d ఆది 15:2; ఆది 30:1
e ఆది 18:10
f 1రా 17:17
g 2రా 4:9, 10
h సం 10:10; సం 28:11

4:23 *లేదా “సబ్బాతు.”

చెప్పింది. **24** ఆమె గాడిద మీద జీను* వేసి, తన సేవకునితో, “త్వరగా పోనివ్వు. నేను చెప్తే తప్ప నెమ్మదిగా పోనివ్వద్దు” అంది.

**25** ఆమె కర్మెలు పర్వతం దగ్గర ఉన్న సత్యదేవుని సేవకుని దగ్గరికి వెళ్లింది. సత్యదేవుని సేవకుడు ఆమెను దూరం నుండి చూడగానే, తన సేవకుడైన గేహజీతో ఇలా అన్నాడు: “చూడు! ఆ షూనేము స్త్రీ వచ్చింది. **26** దయచేసి ఆమె దగ్గరికి పరుగెత్తుకొని వెళ్లి, ‘నువ్వు, నీ భర్త క్షేమమేనా? మీ అబ్బాయి క్షేమమేనా?’ అని అడుగు.” దానికి ఆమె, “అంతా క్షేమమే” అంది. **27** ఆమె పర్వతం దగ్గర ఉన్న సత్యదేవుని సేవకుని దగ్గరికి రాగానే అతని పాదాలు పట్టుకుంది.[a] అప్పుడు గేహజీ ఆమెను పక్కకు నెట్టాలని ఆమె దగ్గరికి వచ్చాడు; అయితే సత్యదేవుని సేవకుడు, “ఆమెను వదిలేయి, ఆమె తీవ్రమైన వేదనలో ఉంది; కారణమేమిటో నాకు తెలీదు, యెహోవా నాకు చెప్పలేదు” అన్నాడు. **28** అప్పుడు ఆమె, “నాకు ఒక కుమారుడు కావాలని నా ప్రభువైన నిన్ను నేను అడిగానా? నాకు లేనిపోని ఆశలు పెట్టొద్దని నేను చెప్పలేదా?” అంది.[b]

**29** వెంటనే ఎలీషా గేహజీతో, “నీ బట్టల్ని నడుము చుట్టూ గట్టిగా కట్టుకొని[c] నా కర్రను చేతితో పట్టుకొని వెళ్లు. దారిలో ఎవరైనా ఎదురైతే పలకరించొద్దు, నిన్ను ఎవరైనా పలకరిస్తే జవాబివ్వొద్దు. వెళ్లి నా కర్రను ఆ అబ్బాయి ముఖం మీద పెట్టు” అని చెప్పాడు. **30** అప్పుడు ఆ అబ్బాయి తల్లి, “యెహోవా జీవం తోడు, నీ జీవం తోడు, నువ్వు వస్తే తప్ప నేను ఇక్కడి నుండి వెళ్లను” అంది.[d] దాంతో ఎలీషా లేచి ఆమెతో పాటు వెళ్లాడు. **31** గేహజీ వాళ్లకు ముందుగా వెళ్లి కర్రను అబ్బాయి ముఖం మీద పెట్టాడు, కానీ ఆ అబ్బాయి ఏమీ మాట్లాడలేదు, అతనిలో ఏ స్పందనా లేదు.[e] గేహజీ ఎలీషా దగ్గరికి వచ్చి, “అబ్బాయి లేవలేదు” అని చెప్పాడు.

**32** ఎలీషా ఇంట్లోకి వచ్చినప్పుడు, అతను బాబు చనిపోయి తన మంచం మీద పడివుండడం చూశాడు.[f] **33** ఎలీషా గదిలోకి వెళ్లి, తలుపులు మూసేశాడు, లోపల వాళ్లిద్దరే ఉన్నారు. అతను యెహోవాకు ప్రార్థించడం మొదలుపెట్టాడు.[a] **34** తర్వాత అతను మంచం ఎక్కి బాబు నోరు మీద తన నోటిని, బాబు కళ్ల మీద తన కళ్లను, బాబు అరచేతుల మీద తన అరచేతుల్ని ఉంచి అతని మీద చాచుకొని పడుకున్నాడు. అప్పుడు ఆ పిల్లవాడి శరీరం వేడెక్కడం మొదలైంది.[b] **35** ఎలీషా ఇంట్లో* అటూఇటూ తిరుగుతూ మళ్లీ మంచం ఎక్కి ఆ బాబు మీద చాచుకొని పడుకున్నాడు. అప్పుడు ఆ అబ్బాయి ఏడుసార్లు తుమ్మి, తర్వాత కళ్లు తెరిచాడు.[c] **36** అప్పుడు ఎలీషా గేహజీని పిలిచి, “ఆ షూనేము స్త్రీని పిలువు” అన్నాడు. గేహజీ ఆమెను పిలిచాడు, ఆమె ఎలీషా దగ్గరికి వచ్చింది. ఎలీషా ఆమెతో, “నీ కుమారుణ్ణి ఎత్తుకో”[d] అన్నాడు. **37** ఆమె లోపలికి వచ్చి అతని పాదాల దగ్గర పడి అతనికి సాష్టాంగ నమస్కారం చేసింది, తర్వాత తన పిల్లవాణ్ణి ఎత్తుకొని బయటికి వెళ్లింది.

**38** ఎలీషా గిల్గాలుకు తిరిగొచ్చినప్పుడు, దేశంలో కరువు ఉంది.[e] ప్రవక్తల కుమారులు[f] అతని ఎదుట కూర్చొని ఉన్నారు; అప్పుడు అతను తన సేవకునితో,[g] “నువ్వు పొయ్యి మీద పెద్ద పాత్రను పెట్టి, ప్రవక్తల కుమారుల కోసం పులుసు తయారుచేయి” అన్నాడు. **39** కాబట్టి వాళ్లలో ఒకతను కూరగాయలు ఏరుకోవడానికి పొలానికి వెళ్లాడు, అతను ఒక పిచ్చి చెట్టును చూసి దాని కాయల్ని కోసి వాటిని తన వస్త్రంలో నింపుకున్నాడు; తర్వాత వెనక్కి వచ్చి వాటిని తరిగి, పులుసు పాత్రలో వేశాడు. అవి ఏం కాయలో అతనికి తెలీదు. **40** వాళ్లు దాన్ని ప్రవక్తల కుమారులకు వడ్డించారు, వాళ్లు ఆ పులుసును తినగానే, “సత్యదేవుని సేవకుడా, పాత్రలో విషం* ఉంది” అని కేకలు వేశారు. వాళ్లు దాన్ని తినలేకపోయారు. **41** అప్పుడు ఎలీషా, “కొంచెం పిండి తీసుకురండి” అన్నాడు. అతను దాన్ని పాత్రలో వేసి, “ప్రవక్తల కుమారులకు వడ్డించండి” అన్నాడు. ఆ తర్వాత పాత్రలో హానికరమైనది ఏదీ లేదు.[h]

4:24 *ఇది జంతువు మీద కూర్చోవడానికి దాని వీపు మీద వేసేది.

4:35 *లేదా “ఆ గదిలో.” 4:40 *అక్ష., “మరణం.”

**4వ అధ్యా.**

a మత్త 28:9
b 2రా 4:16
c 1రా 18:46
d మత్త 15:22, 28
e మత్త 17:15, 16; మార్కు 9:17, 18
f 2రా 4:21

**2వ వరుస**

a 1రా 17:19, 20; యోహా 11:41; అపో 9:40
b 1రా 17:21, 22; అపో 20:9, 10
c 2రా 8:1, 5
d హెబ్రీ 11:35
e ద్వితీ 28:23, 24; 2రా 8:1; యెహె 14:13
f 2రా 2:3, 5
g 2రా 4:12
h నిర్గ 15:23-25; 2రా 2:19-21

42 బయల్షాలిషా[a] నుండి ఒక వ్యక్తి వచ్చాడు.
అతను మొదటి పంటతో చేసిన 20 బార్లీ రొట్టెల్ని,[b]
ఒక సంచిలో కొత్త ధాన్యాన్ని సత్యదేవుని సేవకుని
దగ్గరికి తీసుకొచ్చాడు.[c] అప్పుడు ఎలీషా, “వాటిని
ప్రజలకు వడ్డించు, వాళ్లు తింటారు” అన్నాడు.
43 అయితే అతని సేవకుడు, “వీటిని 100
మందికి ఎలా వడ్డించాలి?” అని అడిగాడు.[d]
దానికి ఎలీషా ఇలా అన్నాడు: “వాటిని
ప్రజలకు వడ్డించు, వాళ్లు తింటారు; ఎందుకంటే
యెహోవా ఇలా చెప్తున్నాడు, ‘వాళ్లు తింటారు,
కొంత ఆహారం మిగులుతుంది కూడా.’ ”[e]
44 అప్పుడు అతను ప్రజలకు వడ్డించాడు.
యెహోవా చెప్పినట్టే వాళ్లు తిన్నారు, కొంత
ఆహారం మిగిలింది కూడా.[f]

**5** సిరియా రాజు సైన్యాధిపతైన నయమాను
ఒక ప్రముఖమైన వ్యక్తి. రాజు అతన్ని ఎంతో
గౌరవించేవాడు, ఎందుకంటే యెహోవా అతని
ద్వారా సిరియాకు విజయాన్ని* ఇచ్చాడు. అతను
బలమైన యోధుడు, కానీ అతను కుష్ఠురోగి.
2 ఒకసారి సిరియన్లు ఇశ్రాయేలు దేశం మీద
దాడి చేసినప్పుడు, అక్కడి నుండి ఒక అమ్మా
యిని బందీగా తీసుకొచ్చారు. ఆమె నయమాను
భార్యకు సేవకురాలైంది. 3 ఆమె తన యజ
మానురాలితో, “నా ప్రభువు సమరయలోని
ప్రవక్త[g] దగ్గరికి వెళ్తే ఎంత బాగుంటుంది! అతను
నా ప్రభువు కుష్ఠురోగాన్ని బాగుచేస్తాడు”[h] అని
చెప్పింది. 4 అప్పుడు అతను* రాజు దగ్గరికి
వెళ్లి ఇశ్రాయేలుకు చెందిన ఆ పాప చెప్పిన
మాటల్ని తెలియజేశాడు.

5 అప్పుడు సిరియా రాజు, “వెళ్లు! నేను
ఇశ్రాయేలు రాజుకు ఒక ఉత్తరం పంపిస్తాను”
అన్నాడు. దాంతో నయమాను పది తలాం
తుల* వెండిని, 6,000 బంగారు రూకల్ని,
పది జతల బట్టల్ని వెంట తీసుకొని వెళ్లాడు.
6 అతను ఇశ్రాయేలు రాజు దగ్గరికి ఉత్త
రాన్ని తీసుకొచ్చాడు. అందులో ఇలా ఉంది: “ఈ
ఉత్తరంతోపాటు నా సేవకుడైన నయమానును
పంపిస్తున్నాను. నువ్వు అతని కుష్ఠురోగాన్ని
బాగుచేయాలి.” 7 ఇశ్రాయేలు రాజు ఆ
ఉత్తరం చదవగానే, బట్టలు చింపుకుని, “ఇతని
కుష్ఠురోగాన్ని బాగుచేయమని చెప్పి ఇతన్ని నా
దగ్గరికి పంపించాడు! ఎవరినైనా చంపడానికి,
బ్రతికించడానికి నేనేమైనా దేవుణ్ణా?[a] అతను
నాతో ఎలా గొడవ పెట్టుకోవాలనుకుంటున్నాడో
చూడండి” అన్నాడు.

8 ఇశ్రాయేలు రాజు తన బట్టలు చింపుకున్నా
డని సత్యదేవుని సేవకుడైన ఎలీషా వినగానే,
అతను రాజు దగ్గరికి ఈ సందేశం పంపించాడు:
“నువ్వు ఎందుకు నీ బట్టలు చింపుకున్నావు?
దయచేసి అతన్ని నా దగ్గరికి రానివ్వు, అప్పుడు
ఇశ్రాయేలులో ఒక ప్రవక్త ఉన్నాడని అత
నికి అర్థమౌతుంది.”[b] 9 దాంతో నయమాను
తన గుర్రాలతో, యుద్ధ రథాలతో వచ్చి ఎలీషా
ఇంటి ద్వారం దగ్గర నిలబడ్డాడు. 10 అయితే,
ఎలీషా ఒక సందేశకుని ద్వారా నయమానుకు
ఈ కబురు పంపించాడు: “నువ్వు వెళ్లి యొర్దాను
నదిలో ఏడుసార్లు[c] స్నానం చేయి,[d] అప్పుడు
నీ శరీరం బాగౌతుంది, నువ్వు శుద్ధుడివి అవు
తావు.” 11 అప్పుడు నయమానుకు కోపం
వచ్చింది, అతను అక్కడి నుండి వెళ్లిపోతూ ఇలా
అన్నాడు: “అతను బయటికి నా దగ్గరికి వచ్చి
ఇక్కడ నిలబడి, తన దేవుడైన యెహోవా పేరున
ప్రార్థన చేసి, తన చేతిని కుష్ఠురోగం ఉన్న
చోట ఆడించి దాన్ని బాగుచేస్తాడని నేను అను
కున్నాను. 12 దమస్కులో[e] ఉన్న అబానా,
ఫర్పరు నదులు ఇశ్రాయేలు నదులన్నిటికన్నా
శ్రేష్ఠమైనవి కావా? నేను వాటిలో స్నానం చేసి
శుద్ధుణ్ణి కాలేనా?” అతను ఆ మాట అని కోపంగా
తిరిగెళ్లిపోయాడు.

13 అతని సేవకులు అతని దగ్గరికి వచ్చి,
“ప్రభూ, ఒకవేళ ఆ ప్రవక్త ఏదైనా కష్టమైన
పని చేయమంటే నువ్వు చేసేవాడివి కదా? అలాం
టిది, ‘స్నానం చేసి శుద్ధుడివి అవ్వు’ అనే
కదా అతను చెప్పాడు, అది ఇంకెంత సులభ
మైన పని” అన్నారు. 14 దాంతో నయ
మాను సత్యదేవుని సేవకుడు చెప్పినట్టు యొర్దాను
నదికి వెళ్లి అందులో ఏడుసార్లు మునిగాడు.[f]
అప్పుడు అతని శరీరం బాగై, చిన్న పిల్లవాడి
శరీరంలా అయ్యింది,[g] అతను శుద్ధుడయ్యాడు.[h]

**4వ అధ్యా.**
a 1స 9:3, 4
b యోహా 6:9
c 1స 9:6, 7
d మత్త 14:17, మార్కు 8:4
e మత్త 14:20, మార్కు 8:8
f లూకా 9:17, యోహా 6:13

**5వ అధ్యా.**
g 1రా 19:16
h మత్త 8:2, మత్త 11:5, లూకా 4:27

**2వ వరుస**
a ద్వితీ 32:39
b 1రా 17:24, 1రా 19:16, 2రా 3:11, 12, 2రా 8:4
c లేవీ 14:7, సం 19:4
d యోహా 9:6, 7
e యెష 7:8
f 2రా 5:10
g యోబు 33:25
h లూకా 4:27, లూకా 5:13

5:1 *లేదా “రక్షణను.” 5:4 *నయమానును సూచిస్తుండవచ్చు. 5:5 *అప్పట్లో ఒక తలాంతు 34.2 కిలోలతో సమానం. అనుబంధం B14 చూడండి.

15 తర్వాత అతను తన పరివారమంతటితో
పాటు సత్యదేవుని సేవకుని దగ్గరికి తిరి
గొచ్చి,[a] అతని ముందు నిలబడి, “ఇశ్రాయే
లులో తప్ప భూమ్మీద ఇంకెక్కడా దేవుడు లేడని[b]
నాకు ఇప్పుడు అర్థమైంది. దయచేసి నీ సేవకు
డినైన నేను ఇచ్చే కానుకను* తీసుకో” అన్నాడు.
16 అయితే ఎలీషా, “నేను సేవిస్తున్న*
యెహోవా జీవం తోడు, నేను దాన్ని తీసుకోను”[c]
అన్నాడు. నయమాను ఎంత బ్రతిమాలినా
ఎలీషా దాన్ని తీసుకోలేదు. 17 చివరికి నయ
మాను ఇలా అన్నాడు: “అలా కాకపోతే,
దయచేసి నీ సేవకుడినైన నాకు ఈ దేశపు
మట్టిలో రెండు కంచర గాడిదలు మోసేంత మట్టిని
ఇప్పించు. ఇకమీదట నీ సేవకుడు యెహోవాకు
తప్ప వేరే ఏ దేవుళ్లకు దహనబలిని గానీ,
బలిని గానీ అర్పించడు. 18 కానీ యెహోవా
నీ సేవకుణ్ణి ఈ ఒక్క విషయంలో క్షమించాలి:
నా ప్రభువైన రాజు వంగి నమస్కారం చేయ
డానికి రిమ్మోను గుడికి వెళ్లినప్పుడు, అతను నా
చెయ్యి మీద ఆనుకుంటాడు కాబట్టి నేను కూడా
రిమ్మోను గుడిలో వంగి నమస్కారం చేయాల్సి
వస్తుంది. నేను రిమ్మోను గుడిలో వంగి
నమస్కారం చేసినప్పుడు, యెహోవా నీ సేవ
కుణ్ణి క్షమించాలి.” 19 అప్పుడు ఎలీషా అత
నితో, “ప్రశాంతంగా వెళ్లు” అన్నాడు. అతను
ఎలీషా దగ్గర నుండి బయల్దేరి కొంతదూరం
వెళ్లాక, 20 సత్యదేవుని సేవకుడైన[d] ఎలీషాకు
పరిచారం చేసే గేహజీ[e] ఇలా అనుకున్నాడు:
‘నా యజమాని సిరియావాడైన ఈ నయమాను[f]
ఇచ్చిన కానుకను తీసుకోకుండా అతన్ని వెళ్లిపో
నిచ్చాడు. యెహోవా జీవం తోడు, నేను అతని
వెనకాలే పరుగెత్తుకుంటూ వెళ్లి అతని దగ్గర
ఏమైనా తీసుకుంటాను.’ 21 దాంతో గేహజీ
నయమాను వెనకే పరుగెత్తాడు. ఎవరో తన వెనక
పరుగెత్తుకుంటూ రావడం నయమాను చూసి
నప్పుడు, అతన్ని కలవడానికి తన రథం మీద
నుండి దిగి, “అంతా క్షేమమేనా?” అని అడిగాడు.
22 అతను ఇలా అన్నాడు: “అంతా క్షేమమే. నా
యజమాని నన్ను పంపిస్తూ, ‘ఎఫ్రాయిము పర్వత
ప్రాంతంలోని ప్రవక్తల కుమారుల్లో నుండి ఇద్దరు
యువకులు ఇప్పుడే నా దగ్గరికి వచ్చారు. దయ
చేసి వాళ్ల కోసం ఒక తలాంతు వెండిని, రెండు
జతల బట్టల్ని ఇవ్వు’ అని నీతో చెప్పమన్నాడు.”[a]
23 అప్పుడు నయమాను, “ఒకటి కాదు, రెండు
తలాంతులు తీసుకో” అన్నాడు. అతను గేహజీని
బ్రతిమాలి[b] రెండు జతల బట్టల్ని, రెండు తలాం
తుల వెండిని రెండు సంచుల్లో పెట్టి తన సేవకుల్లో
ఇద్దరికి ఇచ్చాడు. ఆ సేవకులు వాటిని మోస్తూ
గేహజీ ముందు నడిచారు.

24 గేహజీ ఓపెలుకు* చేరుకున్నప్పుడు ఆ
సేవకుల చేతుల్లో నుండి వాటిని తీసుకొని ఇంట్లో
పెట్టి వాళ్లను పంపించేశాడు. వాళ్లు వెళ్లిపోయిన
తర్వాత, 25 అతను లోపలికి వచ్చి తన యజ
మాని పక్కన నిలబడ్డాడు. అప్పుడు ఎలీషా
అతన్ని, “గేహజీ, నువ్వు ఎక్కడి నుండి వచ్చావు?”
అని అడిగాడు. అతను, “నీ సేవకుడినైన నేను
ఎక్కడికీ వెళ్లలేదు” అన్నాడు.[c] 26 అప్పుడు
ఎలీషా అతనితో ఇలా అన్నాడు: “నువ్వు అతని
వెనకాలే వెళ్లడం, అతను నిన్ను కలవడానికి తన
రథం మీద నుండి దిగడం నాకు తెలియదను
కున్నావా? వెండిని, బట్టల్ని, ఒలీవ తోటల్ని, ద్రాక్ష
తోటల్ని, గొర్రెల్ని, పశువుల్ని, సేవకుల్ని, సేవ
కురాళ్లను తీసుకోవడానికి ఇది సమయమా?[d]
27 కాబట్టి నయమాను కుష్ఠురోగం[e] నీకు, నీ
వంశస్థులకు ఎప్పటికీ ఉంటుంది.” వెంటనే కుష్ఠు
రోగం వచ్చి అతని శరీరం మంచులా తెల్లగా
అయ్యింది,[f] దాంతో అతను ఎలీషా ముందు నుండి
వెళ్లిపోయాడు.

**6** తర్వాత, ప్రవక్తల కుమారులు[g] ఎలీషాతో
ఇలా అన్నారు: “చూడు! మేము ఉంటున్న
స్థలం మాకు బాగా ఇరుకైపోయింది. 2 దయ
చేసి మమ్మల్ని యొర్దానుకు వెళ్లనివ్వు. అక్కడి
నుండి ఒక్కొక్కరం ఒక్కో మ్రాను తెచ్చుకొని మా
కోసం నివాస స్థలాన్ని కట్టుకుంటాం.” దానికి
అతను, “వెళ్లండి” అన్నాడు. 3 అప్పుడు
వాళ్లలో ఒకతను, “నీ సేవకులమైన మాతోపాటు
నువ్వు కూడా వస్తావా?” అని అడిగాడు. అతను,

5:15 *అక్ష., “దీవెనను.” 5:16 *అక్ష., “నేను ఎవరి ముందు నిలబడ్డానో ఆ.”

5:24 *సమరయలోని ఒక స్థలం, అది ఒక కొండ గానీ దుర్గం గానీ కావచ్చు.

**5వ అధ్యా.**
a లూకా 17:15, 16
b కీర్త 96:4, 5; యెష 43:10
c మత్త 10:8
d 1రా 17:24
e 2రా 4:12; 2రా 8:4
f 2రా 5:1; లూకా 4:27

**2వ వరుస**
a 2రా 5:5
b 2రా 5:16
c అపొ 5:8, 9
d మత్త 10:8; లూకా 12:15; అపొ 20:33; 1తి 6:10
e 2రా 5:1
f నిర్గ 4:6; సం 12:10

**6వ అధ్యా.**
g 2రా 2:3, 5; 2రా 9:1

“వస్తాను” అన్నాడు. **4** ఎలీషా వాళ్ల వెంట
వెళ్లాడు. వాళ్లు యొర్దాను దగ్గరికి వచ్చి, చెట్లు నర
కడం మొదలుపెట్టారు. **5** వాళ్లలో ఒకతను
చెట్టు నరుకుతుంటే గొడ్డలి* ఊడి నీళ్లలో పడింది.
అప్పుడు అతను, “అయ్యో, నా యజమానీ,
నేను దాన్ని అరువు తెచ్చుకున్నాను!” అన్నాడు.
**6** సత్యదేవుని సేవకుడు, “అది ఎక్కడ పడింది?”
అని అడిగాడు. అతను గొడ్డలి పడిన చోటును
ఎలీషాకు చూపించాడు. అప్పుడు ఎలీషా ఒక
చెక్క ముక్కను నరికి అక్కడ పడేసి ఆ
గొడ్డలి తేలేలా చేశాడు. **7** దాన్ని పైకి తీయ
మని ఎలీషా చెప్పాడు. ఆ వ్యక్తి తన చెయ్యి చాపి
ఆ గొడ్డలిని తీశాడు.

**8** సిరియా రాజు ఇశ్రాయేలుతో యుద్ధం
చేయడానికి వెళ్లాడు.[a] అతను తన సేవకు
లతో చర్చించిన తర్వాత, “నేను మీతోపాటు
ఫలానా స్థలంలో మకాం వేస్తాను” అన్నాడు.
**9** అప్పుడు సత్యదేవుని సేవకుడు,[b] “ఫలానా
స్థలానికి వెళ్లొద్దు, సిరియన్లు అక్కడికి వస్తు
న్నారు” అని ఇశ్రాయేలు రాజుకు కబురు పంపిం
చాడు. **10** కాబట్టి ఇశ్రాయేలు రాజు, సత్యదే
వుని సేవకుడు తనను హెచ్చరించిన స్థలంలో
ఉన్న తన ప్రజల్ని అప్రమత్తం చేశాడు. సత్య
దేవుని సేవకుడు హెచ్చరిస్తూ ఉండడంతో రాజు
ఆ స్థలానికి దూరంగా ఉన్నాడు. ఇలా చాలాసార్లు
జరిగింది.[c]

**11** దాంతో సిరియా రాజుకు చాలా కోపం
వచ్చింది. అతను తన సేవకుల్ని పిలిపించి,
“మనలో ఇశ్రాయేలు రాజు వైపు ఉన్నదెవరు?
చెప్పండి” అని అడిగాడు. **12** అప్పుడు అతని
సేవకుల్లో ఒకడు, “నా ప్రభువైన రాజా! మాలో
ఎవ్వరూ లేరు. ఇశ్రాయేలులో ఉన్న ఎలీషా ప్రవక్తే
నువ్వు నీ పడకగదిలో మాట్లాడే విషయాల్ని
ఇశ్రాయేలు రాజుకు చెప్తున్నాడు”[d] అని అన్నాడు.
**13** అప్పుడు సిరియా రాజు, “మీరు వెళ్లి అతను
ఎక్కడ ఉన్నాడో కనుక్కోండి. నేను అతన్ని పట్టు
కోవడానికి మనుషుల్ని పంపిస్తాను” అన్నాడు.
తర్వాత రాజుకు, “అతను దోతానులో[e] ఉన్నాడు”
అనే వార్త అందింది. **14** వెంటనే అతను
గుర్రాల్ని, యుద్ధ రథాల్ని, ఒక పెద్ద సైన్యాన్ని అక్క
డికి పంపించాడు; వాళ్లు రాత్రిపూట వచ్చి ఆ నగ
రాన్ని చుట్టుముట్టారు.

**15** సత్యదేవుని సేవకుని పరిచారకుడు ఉద
యాన్నే లేచి బయటికి వెళ్లినప్పుడు, గుర్రాలు,
యుద్ధ రథాలు నగరాన్ని చుట్టుముట్టడం
చూశాడు. ఆ పరిచారకుడు వెంటనే ఎలీ
షాతో, “అయ్యో, నా యజమానీ! మనం ఇప్పుడు
ఏమి చేద్దాం?” అన్నాడు. **16** అందుకు ఎలీషా,
“భయపడకు![a] వాళ్ల దగ్గర ఉన్నవాళ్ల కన్నా
మన దగ్గర ఉన్నవాళ్లే ఎక్కువ”[b] అన్నాడు.
**17** అప్పుడు ఎలీషా, “యెహోవా, అతను
చూసేలా దయచేసి అతని కళ్లు తెరువు”[c] అని
ప్రార్థించడం మొదలుపెట్టాడు. వెంటనే యెహోవా
ఆ పరిచారకుని కళ్లు తెరిచాడు, దాంతో అతను
చూడగలిగాడు; ఎలీషా చుట్టూరా పర్వత ప్రాంత
మంతా అగ్ని గుర్రాలతో, అగ్ని యుద్ధ రథాలతో[d]
నిండివుండడం[e] అతనికి కనిపించింది.

**18** సిరియన్లు తన దగ్గరికి వచ్చినప్పుడు
ఎలీషా యెహోవాకు, “దయచేసి ఈ ప్రజ
లకు గుడ్డితనం కలుగజేయి” అని ప్రార్థించాడు.[f]
ఎలీషా ప్రార్థించినట్టే ఆయన వాళ్లకు గుడ్డితనం
కలుగజేశాడు. **19** అప్పుడు ఎలీషా వాళ్లతో,
“మీరు వెళ్లాల్సిన దారి ఇది కాదు, మీరు వెళ్లా
ల్సిన నగరం ఇది కాదు. నా వెంట రండి, మీరు
వెదుకుతున్న వ్యక్తి దగ్గరికి నేను మిమ్మల్ని తీసు
కెళ్తాను” అన్నాడు. కానీ అతను వాళ్లను సమర
యకు[g] తీసుకెళ్లాడు.

**20** వాళ్లు సమరయకు వచ్చినప్పుడు ఎలీషా,
“యెహోవా, వాళ్లు చూసేలా వాళ్ల కళ్లు తెరువు”
అని ప్రార్థించాడు. యెహోవా వాళ్ల కళ్లు తెరిచాడు.
అప్పుడు వాళ్లకు తాము సమరయ మధ్యలో
ఉన్నామని అర్థమైంది. **21** ఇశ్రాయేలు రాజు
వాళ్లను చూసినప్పుడు ఎలీషాను, “నా తండ్రీ,
నేను వాళ్లను చంపనా? వాళ్లను చంపనా?” అని
అడిగాడు. **22** కానీ ఎలీషా, “నువ్వు వాళ్లను
చంపకూడదు. నువ్వు యుద్ధంలో* చెరపట్టిన
వాళ్లను చంపుతావా? వాళ్లకు ఆహారం, నీళ్లు
ఇవ్వు; వాళ్లు తిని, తాగి[h] తమ ప్రభువు దగ్గరికి
తిరిగెళ్తారు” అని చెప్పాడు. **23** దాంతో రాజు

**6వ అధ్యా.**
a 1రా 20:1, 34; 1రా 22:31
b 1రా 17:24
c మత్త 2:12
d దాని 2:22, 28
e ఆది 37:16, 17

**2వ వరుస**
a నిర్గ 14:13; కీర్త 3:6
b 2స 22:31; 2ది 32:7; కీర్త 18:2; కీర్త 27:3; కీర్త 46:7; కీర్త 55:18; కీర్త 118:11; రోమా 8:31
c అపొ 7:56
d 2రా 2:11; కీర్త 68:17; జెక 6:1
e కీర్త 34:7; మత్త 26:53
f ఆది 19:10, 11
g 1రా 16:29
h సామె 25:21; రోమా 12:20

6:5 *లేదా “గొడ్డలి ఇనుప భాగం.”

6:22 *లేదా “నీ ఖడ్గంతో, నీ వింటితో.”

వాళ్ల కోసం ఒక పెద్ద విందు ఏర్పాటు చేశాడు;
వాళ్లు తిన్నారు, తాగారు; తర్వాత రాజు వాళ్లను
వాళ్ల ప్రభువు దగ్గరికి తిరిగి పంపించాడు. అప్పటి
నుండి సిరియా దోపిడీ ముఠాలు[a] మళ్లీ ఎప్పుడూ
ఇశ్రాయేలు దేశంలోకి రాలేదు.

**24** తర్వాత సిరియా రాజైన బెన్హదదు తన
సైన్యాన్నంతా పోగుచేసుకొని, సమరయ మీదికి
వెళ్లి ముట్టడించాడు.[b] **25** దానివల్ల సమర
యలో తీవ్రమైన కరువు ఏర్పడింది.[c] వాళ్లు
ఎక్కువకాలం ముట్టడించడంతో గాడిద
తల[d] 80 వెండి రూకలు, ఒక క్యాబ్ కొల
తలో* నాలుగో వంతు పావురం రెట్ట 5 వెండి
రూకలు పలికే పరిస్థితి వచ్చింది. **26** ఒక
రోజు ఇశ్రాయేలు రాజు ప్రాకారం మీద
నడుస్తుంటే ఒక స్త్రీ, "నా ప్రభువైన రాజా!
మాకు సహాయం చేయి" అని కేకలు వేసింది.
**27** అప్పుడు అతను, "యెహోవా నీకు
సహాయం చేయకపోతే నేను ఎలా నీకు సహాయం
చేయగలను? నేను ధాన్యాన్ని గానీ, ద్రాక్షార
సాన్ని గానీ, నూనెను గానీ నీకు ఇవ్వగలనా?"
అన్నాడు. **28** తర్వాత రాజు ఆమెను, "నీ
సమస్య ఏమిటి?" అని అడిగాడు. ఆమె ఇలా
చెప్పింది: "ఈమె నాతో, 'నీ కుమారుణ్ణి ఇవ్వు,
ఈ రోజు వాణ్ణి తిందాం, రేపు నా కుమారుణ్ణి
తిందాం' అని అంది.[e] **29** కాబట్టి మేము నా
కుమారుణ్ణి ఉడికించి తిన్నాం.[f] మరుసటి రోజు
నేను ఆమెతో, 'నీ కుమారుణ్ణి ఇవ్వు, మనం వాణ్ణి
తిందాం' అన్నాను. కానీ ఆమె తన కుమారుణ్ణి
దాచిపెట్టింది."

**30** ఆమె మాటలు వినగానే రాజు తన బట్టలు
చింపుకున్నాడు.[g] అతను ప్రాకారం మీద నుండి
వెళ్తున్నప్పుడు, అతను తన బట్టల లోపల*
గోనెపట్ట కట్టుకుని ఉండడం ప్రజలు గమ
నించారు. **31** తర్వాత రాజు ఇలా అన్నాడు:
"నేను షాపాతు కుమారుడైన ఎలీషా తలను
ఈ రోజు తీయించకపోతే దేవుడు నన్ను తీవ్రంగా
శిక్షించాలి!"[h]

**32** ఎలీషా తన ఇంట్లో కూర్చొని ఉన్నాడు,
పెద్దలు అతనితో కూర్చొని ఉన్నారు. రాజు తనకు
ముందుగా ఒక సందేశకుణ్ణి పంపించాడు. ఆ
సందేశకుడు రాకముందే ఎలీషా ఆ పెద్ద
లతో ఇలా అన్నాడు: "నా తల తీయించడానికి
హంతకుని కుమారుడు[a] ఎలా ఒక మనిషిని
పంపించాడో చూడండి. మీరు గమనిస్తూ ఉండండి,
ఆ సందేశకుడు రాగానే తలుపు మూసేసి
అతను లోపలికి రాకుండా తలుపును గట్టిగా
పట్టుకోండి. అతని వెనకాలే అతని ప్రభువు అడు
గుల చప్పుడు మీకు వినిపిస్తుంది." **33** ఎలీషా
వాళ్లతో అలా మాట్లాడుతూ ఉండగానే, ఆ సందే
శకుడు ఎలీషా దగ్గరికి వచ్చాడు. అప్పుడు రాజు,
"ఈ విపత్తు యెహోవా వల్లే వచ్చింది. అలాం
టప్పుడు నేను ఇంకా ఎందుకు యెహోవా కోసం
కనిపెట్టుకొని ఉండాలి?" అన్నాడు.

**7** అప్పుడు ఎలీషా ఇలా అన్నాడు,
"యెహోవా చెప్తున్న మాట* వినండి.
యెహోవా చెప్పేదేమిటంటే: 'రేపు దాదాపు ఈ
సమయానికి సమరయ ద్వారం# దగ్గర, ఒక
సీయ కొలత△ మెత్తని పిండి ఒక షెకెల్‌కు,⊠
రెండు సీయ కొలతల బార్లీ ఒక షెకెల్‌కు దొరు
కుతాయి.'"[b] **2** అప్పుడు రాజుకు నమ్మకస్థు
డైన సహాయాధికారి సత్యదేవుని సేవకునితో,
"యెహోవా ఆకాశ తూములు* తెరిచినా, ఇది
సాధ్యమౌతుందా?"[c] అన్నాడు. దానికి ఎలీషా,
"నువ్వు దాన్ని కళ్లారా చూస్తావు,[d] కానీ దాన్ని
తినవు"[e] అన్నాడు.

**3** నగర ద్వారం దగ్గర నలుగురు కుష్ఠు
రోగులు ఉన్నారు.[f] వాళ్లు ఒకరితో ఒకరు ఇలా
అనుకున్నారు: "మనం చనిపోయేదాకా ఇక్కడ
కూర్చొనివుండడం దేనికి? **4** నగరంలో కరువు
ఉంది[g] కాబట్టి అక్కడికి వెళ్తే చనిపోతాం.
ఇక్కడే కూర్చొని ఉన్నా ఎలాగూ చనిపోతాం.
కాబట్టి మనం సిరియన్ల శిబిరానికి వెళ్దాం. వాళ్లు
మనల్ని బ్రతకనిస్తే బ్రతుకుదాం, చంపితే చని

**6వ అధ్యా.**
a 2రా 5:2
b ద్వితీ 28:52; 1రా 20:1
c లేవీ 26:26; ద్వితీ 28:15, 17
d ద్వితీ 14:3; యెహె 4:14
e లేవీ 26:29; ద్వితీ 28:53-57; యెహె 5:10
f విలా 4:10
g ఆది 37:29; 1రా 21:27
h యిర్మీ 38:4

**2వ వరుస**
a 1రా 18:13; 1రా 21:9, 10

**7వ అధ్యా.**
b ద్వితీ 32:36; 2రా 7:18
c సం 14:11
d సం 11:23
e 2రా 7:17
f లేవీ 13:45, 46
g 2రా 6:25

**6:25** *అప్పట్లో ఒక క్యాబ్ 1.22 లీటర్లతో సమానం. అనుబంధం B14 చూడండి. **6:30** *లేదా "ఒంటి మీద."

**7:1** *లేదా "వాక్యం." #లేదా "సంతల." △అప్పట్లో ఒక సీయ 7.33 లీటర్లతో (దాదాపు 10 కిలోలతో) సమానం. అనుబంధం B14 చూడండి. ⊠అప్పట్లో ఒక షెకెల్ 11.4 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి. **7:2** *లేదా "ప్రవాహ ద్వారాలు."

పోదాం.” **5** సాయంత్రం చీకటిపడ్డాక వాళ్లు
లేచి సిరియన్ల శిబిరం దగ్గరికి వెళ్లారు. వాళ్లు సిరి
యన్ల శిబిరం అంచుకు చేరుకున్నప్పుడు, వాళ్లకు
అక్కడ ఎవ్వరూ కనిపించలేదు.

**6** యెహోవా అంతకుముందు సిరియా శిబిరం
లోని వాళ్లకు యుద్ధ రథాల శబ్దం, గుర్రాల శబ్దం,
ఒక పెద్ద సైన్యం శబ్దం వినబడేలా చేశాడు.[a]
దాంతో వాళ్లు ఒకరితో ఒకరు, “ఇదిగో! ఇశ్రా
యేలు రాజు మన మీద యుద్ధం చేయ
డానికి హిత్తీయుల రాజులకు, ఐగుప్తు* రాజు
లకు డబ్బులు ఇచ్చి పిలిపించాడు!” అని
చెప్పుకున్నారు. **7** కాబట్టి వాళ్లు వెంటనే లేచి
సాయంత్రం చీకట్లో పారిపోయారు; వాళ్లు తమ
డేరాల్ని, గుర్రాల్ని, గాడిదల్ని, శిబిరాన్నంతటినీ
ఉన్నదున్నట్టు వదిలేసి ప్రాణాలు కాపాడుకోవ
డానికి పారిపోయారు.

**8** ఆ కుష్ఠురోగులు శిబిరం అంచుకు వచ్చి ఒక
డేరాలోకి వెళ్లి తినడం తాగడం మొదలుపెట్టారు.
వాళ్లు అక్కడి నుండి వెండిబంగారాల్ని, బట్టల్ని
తీసుకెళ్లి దాచిపెట్టారు. తర్వాత వెనక్కి వచ్చి
ఇంకో డేరాలోకి వెళ్లి అందులోని వస్తువుల్ని తీసు
కెళ్లి దాచిపెట్టారు.

**9** చివరికి వాళ్లు ఇలా అనుకున్నారు: “మనం
చేసేది సరైనది కాదు. ఈ మంచివార్తను ఇత
రులకు చెప్పాలి. తెల్లారేవరకు ఏమీ చెప్పకుండా
ఉంటే మనకు శిక్షపడుతుంది. మనం వెళ్లి, ఈ
విషయాన్ని రాజభవనం దగ్గర తెలియజేద్దాం.”
**10** వాళ్లు వెళ్లి, నగర ద్వారపాలకులకు బిగ్గ
రగా ఇలా చెప్పారు: “మేము సిరియన్ల శిబిరం
లోకి వెళ్లాం, అక్కడ ఎవ్వరూ లేరు. మాకు అక్కడ
ఎవరి శబ్దం వినిపించలేదు. కట్టేసివున్న గుర్రాలు,
గాడిదలు మాత్రమే ఉన్నాయి, వాళ్లు డేరాల్ని
ఉన్నవి ఉన్నట్టుగానే వదిలేసి వెళ్లిపోయారు.”
**11** వెంటనే ద్వారపాలకులు రాజభవనంలోని
మనుషుల్ని బిగ్గరగా పిలిచి, ఆ విషయం చెప్పారు.

**12** వెంటనే రాజు రాత్రిపూట లేచి తన సేవకు
లతో ఇలా అన్నాడు: “సిరియన్ల పథకం
ఏమిటో నేను చెప్తాను. మనం ఆకలితో ఉన్నా
మని[b] సిరియన్లకు తెలుసు. కాబట్టి, ‘ఇశ్రా
యేలు ప్రజలు నగరం నుండి బయటికి వస్తారు,
వాళ్లను ప్రాణాలతో పట్టుకొని నగరంలోకి ప్రవే
శిద్దాం’ [a] అని అనుకుంటూ వాళ్లు శిబిరాన్ని విడి
చిపెట్టి పొలంలో దాక్కున్నారు.” **13** అప్పుడు
రాజు సేవకుల్లో ఒకతను ఇలా అన్నాడు: “దయ
చేసి, కొంతమంది మనుషుల్ని నగరంలో మిగి
లిన ఐదు గుర్రాల్ని తీసుకొని పంపిద్దాం.
ఇక్కడ ఉండే ఇశ్రాయేలీయులందరికీ ఏమి జరు
గుతుందో వాళ్లకూ అదే జరుగుతుంది. ఇప్పటి
వరకు నాశనమైన ఇశ్రాయేలీయులందరికీ జరి
గిందే వాళ్లకూ జరుగుతుంది. అందుకే వాళ్లను
పంపించి చూద్దాం.” **14** దాంతో ఆ మనుషులు
గుర్రాల్ని కట్టిన రెండు రథాల్ని తీసుకున్నారు.
రాజు వాళ్లతో, “మీరు వెళ్లి చూడండి” అని
చెప్పి వాళ్లను సిరియన్ల శిబిరానికి పంపించాడు.
**15** వాళ్లు సిరియన్ల వెనక యొర్దాను వరకు
వెళ్లారు; సిరియన్లు భయంతో పారిపోతూ పారే
సిన బట్టలు, పాత్రలు ఆ దారిపొడవునా
ఉన్నాయి. ఆ సందేశకులు వెనక్కి వచ్చి, రాజుకు
విషయం చెప్పారు.

**16** అప్పుడు ప్రజలు బయటికి వెళ్లి సిరి
యన్ల శిబిరాన్ని దోచుకున్నారు. యెహోవా చెప్పి
నట్టే, ఒక సీయ కొలత మెత్తని పిండి ఒక
షెకెల్‌కు, రెండు సీయ కొలతల బార్లీ ఒక
షెకెల్‌కు అమ్మారు.[b] **17** రాజు, తన నమ్మ
కస్థుడైన సహాయాధికారిని ద్వారం దగ్గర అధి
కారిగా నియమించాడు. అయితే, ప్రజలు ఆ
అధికారిని ద్వారం దగ్గర తొక్కడంతో అతను చని
పోయాడు, రాజు సత్యదేవుని సేవకుని దగ్గ
రికి వచ్చినప్పుడు, అతను రాజుతో చెప్పినట్టే అది
జరిగింది. **18** “రేపు దాదాపు ఈ సమయానికి
సమరయ ద్వారం దగ్గర, రెండు సీయ కొల
తల బార్లీ ఒక షెకెల్‌కు, ఒక సీయ కొలత
మెత్తని పిండి ఒక షెకెల్‌కు దొరుకుతాయి” అని
సత్యదేవుని సేవకుడు రాజుతో అన్నట్టే జరిగింది.[c]
**19** కానీ ఆ సహాయాధికారి సత్యదేవుని సేవకు
నితో, “యెహోవా ఆకాశ తూములు తెరిచినా,
ఇలాంటిది సాధ్యమౌతుందా?” అన్నాడు. దానికి
ఎలీషా, “నువ్వు దాన్ని కళ్లారా చూస్తావు, కానీ
దాన్ని తినవు” అన్నాడు. **20** అతనికి అలాగే
జరిగింది. ప్రజలు అతన్ని ద్వారం దగ్గర తొక్క
డంతో అతను చనిపోయాడు.

**7వ అధ్యా.**
*a* ద్వితీ 28:7
2స 5:24
*b* 2రా 6:25
2రా 6:28, 29

**2వ వరుస**
*a* యెహో 8:4, 12
న్యా 20:29, 37
*b* సం 23:19
2రా 7:1
యెష 55:10, 11
*c* 2రా 7:1, 2

7:6 * లేదా “ఈజిప్టు.”

8 ఎలీషా తాను బ్రతికించిన అబ్బాయి[a]
తల్లితో ఇలా అన్నాడు: "ఒక కరువు రాబో
తుందని యెహోవా ప్రకటించాడు,[b] అది ఏడు
సంవత్సరాల పాటు దేశంలో ఉంటుంది. కాబట్టి
నువ్వు, నీ ఇంటివాళ్లు ఇక్కడి నుండి బయల్దేరి
మీకు వీలైన చోట పరదేశులుగా జీవించండి."
2 ఆ స్త్రీ సత్యదేవుని సేవకుడు చెప్పినట్టే చేసింది.
ఆమె తన ఇంటివాళ్లతో పాటు ఫిలిష్తీయుల
దేశానికి[c] వెళ్లి అక్కడ ఏడు సంవత్సరాలు నివ
సించింది.

3 ఆ ఏడు సంవత్సరాల తర్వాత, ఆమె ఫిలిష్తీ
యుల దేశం నుండి తన దేశానికి తిరిగొచ్చి
తన ఇంటి కోసం, పొలం కోసం మనవి
చేయడానికి రాజు దగ్గరికి వెళ్లింది. 4 ఆ సమ
యంలో రాజు, సత్యదేవుని సేవకుని పరిచారకు
డైన గేహజీతో మాట్లాడుతున్నాడు; రాజు అతన్ని,
"ఎలీషా చేసిన గొప్ప పనులన్నిటి[d] గురించి దయ
చేసి నాకు చెప్పు" అని అడిగాడు. 5 చని
పోయిన అబ్బాయిని ఎలీషా ఎలా బ్రతికించాడో[e]
గేహజీ రాజుకు వివరిస్తుండగా, ఎలీషా బ్రతికిం
చిన బాబు తల్లి తన ఇంటి కోసం, పొలం కోసం
మనవి చేయడానికి[f] రాజు దగ్గరికి వచ్చింది.
వెంటనే గేహజీ, "నా ప్రభువైన రాజా, ఆ స్త్రీ
ఈమే, ఎలీషా బ్రతికించిన ఈమె కుమా
రుడు ఇతనే" అన్నాడు. 6 అప్పుడు రాజు
ఏమి జరిగిందో చెప్పమని ఆమెను అడిగాడు.
ఆమె జరిగిన విషయం రాజుకు చెప్పింది. రాజు
ఆమె కోసం ఒక ఆస్థాన అధికారిని నియమించి,
"ఆమెకు చెందినవన్నీ, ఆమె దేశాన్ని విడిచి
పెట్టి వెళ్లిన రోజు నుండి ఇప్పటివరకు ఆమె
పొలంలో పండినవన్నీ ఆమెకు తిరిగి ఇప్పించు"
అని చెప్పాడు.

7 ఒకసారి సిరియా రాజైన బెన్హదదుకు[g]
జబ్బు చేసింది, ఆ సమయంలో ఎలీషా
దమస్కుకు[h] వెళ్లాడు. "సత్యదేవుని సేవకుడు[i]
ఇక్కడికి వచ్చాడు" అనే వార్త రాజుకు అందింది.
8 అప్పుడు రాజు హజాయేలుతో,[j] "నువ్వు ఒక
కానుక తీసుకొని వెళ్లి సత్యదేవుని సేవకుణ్ణి
కలువు.[k] నేను ఈ జబ్బు నుండి కోలుకుంటానో
లేదో అతన్ని యెహోవా దగ్గర విచారణ చేయ
మను" అని చెప్పాడు. 9 హజాయేలు దమ
స్కులోని అన్నిరకాల మంచి వస్తువుల్ని 40
ఒంటెల మీద ఎక్కించి వాటిని కానుకగా తీసు
కుని ఎలీషాను కలవడానికి వెళ్లాడు; అతను
ఎలీషా దగ్గరికి వచ్చి అతని ముందు నిలబడి
ఇలా అన్నాడు: "నీ కుమారుడూ, సిరియా రాజూ
అయిన బెన్హదదు నన్ను నీ దగ్గరికి పంపించాడు;
తన జబ్బు నయమౌతుందో లేదో అతను నిన్ను
అడగమన్నాడు." 10 ఎలీషా అతనికి ఇలా
చెప్పాడు: "నువ్వు వెళ్లి అతనితో, 'ఖచ్చితంగా
కోలుకుంటావు' అని చెప్పు, అయితే అతను
తప్పకుండా చనిపోతాడని యెహోవా నాకు
తెలియజేశాడు."[a] 11 సత్యదేవుని సేవకుడు
ఆ మాట చెప్పాక, హజాయేలుకు ఇబ్బంది అని
పించే దాకా అతన్నే చూస్తూ ఉన్నాడు, తర్వాత
సత్యదేవుని సేవకుడు ఏడ్వడం మొదలుపెట్టాడు.
12 అప్పుడు హజాయేలు, "నా ప్రభూ, ఎందుకు
ఏడుస్తున్నావు?" అని అడిగాడు. దానికి ఎలీషా
ఇలా అన్నాడు: "ఎందుకంటే నువ్వు ఇశ్రాయేలు
ప్రజలకు ఎలాంటి హాని చేస్తావో నాకు తెలుసు.[b]
నువ్వు వాళ్ల ప్రాకారాలుగల నగరాల్ని తగల
బెడతావు, వాళ్ల యోధుల్ని కత్తితో చంపుతావు,
పిల్లల్ని ముక్కలుముక్కలు చేస్తావు, గర్భిణీ స్త్రీల
కడుపులు చీలుస్తావు."[c] 13 దానికి హజా
యేలు, "నీ సేవకుడినైన నేను ఒక మామూలు
కుక్కను, నేను అలాంటి పని ఎలా చేయగలను?"
అన్నాడు. అయితే ఎలీషా, "నువ్వు సిరియా
మీద రాజు అవుతావని యెహోవా నాకు తెలియ
జేశాడు" అన్నాడు.[d]

14 అప్పుడు హజాయేలు ఎలీషా దగ్గర నుండి
తన ప్రభువు దగ్గరికి తిరిగొచ్చాడు. రాజు హజా
యేలును, "ఎలీషా నీకు ఏమి చెప్పాడు?" అని
అడిగాడు. అతను, "నువ్వు తప్పకుండా కోలుకుం
టావని చెప్పాడు"[e] అని అన్నాడు. 15 అయితే
మరుసటి రోజు, హజాయేలు ఒక దుప్పటిని
తీసుకొని నీళ్లలో ముంచి, రాజు చనిపోయేం
తవరకు దాన్ని అతని ముఖం మీద పెట్టి
ఉంచాడు.[f] తర్వాత అతని స్థానంలో హజాయేలు
రాజయ్యాడు.[g]

16 ఇశ్రాయేలు రాజూ అహాబు కుమా
రుడూ అయిన యెహోరాము పరిపాలనలోని
ఐదో సంవత్సరంలో,[h] యెహోషాపాతు యూదా

**8వ అధ్యా.**
a 2రా 4:32-35
b లేవీ 26:19; ద్వితీ 28:15, 23; 1రా 17:1
c యెహో 13:2, 3
d 2రా 2:14; 2రా 2:20, 21; 2రా 3:17; 2రా 4:4, 7; 2రా 6:5-7; 2రా 7:1
e 2రా 4:32-35
f సం 36:9
g 1రా 20:1; 2రా 6:24
h యెష 7:8
i 1రా 17:24
j 1రా 19:15
k 1స 9:8; 1రా 14:2, 3

**2వ వరుస**
a 2రా 8:15
b 2రా 10:32; 2రా 12:17; 2రా 13:3; ఆమో 1:3
c ద్వితీ 28:63; ఆమో 1:13
d 1రా 19:15
e 2రా 8:10
f 1రా 16:8, 10; 2రా 11:1; 2రా 15:8, 10
g 1రా 19:15
h 2రా 1:17

మీద రాజుగా ఉండగానే అతని కుమారు
డైన యెహోరాము[a] యూదా మీద రాజయ్యాడు.
**17** రాజైనప్పుడు అతనికి 32 ఏళ్లు, అతను
యెరూషలేములో ఎనిమిది సంవత్సరాలు పరి
పాలించాడు. **18** అతను అహాబు కూతుర్ని
పెళ్లి చేసుకున్నాడు[b] కాబట్టి అహాబు ఇంటివాళ్ల
లాగే[c] అతను ఇశ్రాయేలు రాజుల మార్గంలో నడి
చాడు;[d] అతను యెహోవా దృష్టికి చెడు చేస్తూ
ఉన్నాడు.[e] **19** అయితే యెహోవా తన సేవకు
డైన దావీదును బట్టి[f] యూదా రాజ్యాన్ని నాశనం
చేయాలనుకోలేదు. ఎందుకంటే ఆయన దావీ
దుకు, అతని కుమారులకు ఎప్పుడూ ఒక
దీపాన్ని ఇస్తానని వాగ్దానం చేశాడు.[g]

**20** యెహోరాము రోజుల్లో ఎదోమువాళ్లు
యూదా మీద తిరుగుబాటు చేసి[h] సొంత రాజును
నియమించుకున్నారు.[i] **21** కాబట్టి యెహో
రాము తన రథాలన్నిటినీ తీసుకొని జాయీరుకు
వెళ్లాడు. అతను రాత్రిపూట లేచి తననూ, రథాధి
పతుల్నీ చుట్టుముడుతున్న ఎదోమీయుల్ని ఓడిం
చాడు; దాంతో సైనికులు తమ డేరాలకు పారి
పోయారు. **22** అయినాసరే ఎదోమువాళ్లు ఈ
రోజు వరకు యూదా మీద తిరుగుబాటు చేస్తూనే
ఉన్నారు; ఆ సమయంలో లిబ్నావాళ్లు[j] కూడా
తిరుగుబాటు చేశారు.

**23** యెహోరాము మిగతా చరిత్ర, అంటే
అతను చేసిన పనులన్నీ యూదా రాజుల చరిత్ర
గ్రంథంలో రాయబడివున్నాయి. **24** తర్వాత
యెహోరాము చనిపోయాడు;* అతన్ని దావీదు
నగరంలో అతని పూర్వీకులతోపాటు పాతి
పెట్టారు.[k] అతని స్థానంలో అతని కుమారుడు
అహజ్యా[l] రాజయ్యాడు.

**25** ఇశ్రాయేలు రాజూ అహాబు కుమా
రుడూ అయిన యెహోరాము పరిపాలనలోని
12వ సంవత్సరంలో, యూదా రాజైన యెహో
రాము కుమారుడు అహజ్యా రాజయ్యాడు.[m]
**26** రాజైనప్పుడు అతనికి 22 ఏళ్లు, అతను
యెరూషలేములో ఒక సంవత్సరం పరిపా
లించాడు. అతని తల్లి పేరు అతల్యా.[n]
ఆమె ఇశ్రాయేలు రాజైన ఒమ్రీ[o] మనవరాలు.*

**27** అతను అహాబు ఇంటివాళ్ల మార్గంలో
నడుస్తూ,[a] వాళ్లలా యెహోవా దృష్టికి చెడు చేస్తూ
ఉన్నాడు. ఎందుకంటే అతను అహాబు ఇంటి
వాళ్లకు బంధువు.[b] **28** అతను సిరియా రాజైన
హజాయేలుతో యుద్ధం చేయడానికి అహాబు
కుమారుడైన యెహోరాముతో పాటు రామో
త్గిలాదుకు[c] వెళ్లినప్పుడు, సిరియన్లు యెహోరా
మును గాయపర్చారు.[d] **29** సిరియా రాజైన
హజాయేలుతో రామా దగ్గర యుద్ధం చేసి
నప్పుడు, సిరియన్లు చేసిన గాయాల నుండి
కోలుకోవడానికి[e] యెహోరాము రాజు యెజ్రె
యేలుకు తిరిగొచ్చాడు.[f] అహాబు కుమారుడైన
యెహోరాము గాయపడ్డాడు* కాబట్టి, అతన్ని
చూడడానికి యూదా రాజూ యెహోరాము
కుమారుడూ అయిన అహజ్యా యెజ్రెయేలుకు
వెళ్లాడు.

**9** అప్పుడు ఎలీషా ప్రవక్త, ప్రవక్తల కుమా
రుల్లో ఒకతన్ని పిలిచి ఇలా చెప్పాడు:
"నీ బట్టల్ని నడుము చుట్టూ గట్టిగా కట్టుకొని,
త్వరగా ఈ నూనె బుడ్డి తీసుకొని రామోత్గిలా
దుకు[g] వెళ్లు. **2** అక్కడికి వెళ్లాక, నింషీ మన
వడూ యెహోషాపాతు కుమారుడూ అయిన
యెహూ[h] కోసం వెతుకు; నువ్వు వెళ్లి అతని
సహోదరుల మధ్యలో నుండి అతన్ని పిలిచి,
లోపలి గదిలోకి తీసుకెళ్లు. **3** తర్వాత నూనె
బుడ్డి తీసుకొని అతని తలమీద నూనె పోసి ఇలా
అను, 'యెహోవా చెప్పేదేమిటంటే: "నేను నిన్ను
ఇశ్రాయేలు మీద రాజుగా అభిషేకిస్తున్నాను." '[i]
తర్వాత తలుపు తెరిచి వెంటనే అక్కడి నుండి
పారిపో."

**4** కాబట్టి ఆ ప్రవక్త కుమారుడు రామోత్గిలా
దుకు బయల్దేరాడు. **5** అతను అక్కడికి చేరు
కున్నప్పుడు, సైన్యాధిపతులు అక్కడ కూర్చొని
ఉన్నారు. అతను, "అధిపతీ, నీకు ఒక సందేశం
తెచ్చాను" అన్నాడు. దానికి యెహూ, "మాలో
ఎవరికి?" అని అడిగాడు. ఆ సేవకుడు, "అధి
పతీ, నీకే" అని చెప్పాడు. **6** దాంతో యెహూ
లేచి ఇంట్లోకి వెళ్లాడు; అతను యెహూ తల
మీద నూనె పోసి ఇలా అన్నాడు: "ఇశ్రాయేలు
దేవుడైన యెహోవా చెప్పేదేమిటంటే: 'నేను నిన్ను

**8:24** *అక్ష., "తన పూర్వీకులతో నిద్రించాడు."
**8:26** *అక్ష., "కూతురు."
**8:29** *లేదా "అనారోగ్యంగా ఉన్నాడు."

**8వ అధ్యా.**
a 1రా 22:50; 2ది 21:3, 5
b 2రా 8:26, 27; 2ది 18:1
c 1రా 16:32, 33; 1రా 21:25
d 1రా 12:28-30
e 2ది 21:6, 7
f ఆది 49:10; 2స 7:16, 17
g 1రా 11:36; కీర్త 132:17
h ఆది 27:40; 2స 8:14
i 1రా 22:47; 2ది 21:8-10
j యెహో 21:13; 2రా 19:8
k 1రా 2:10; 2ది 21:18-20
l 1ది 3:10, 11; 2ది 21:16, 17; 2ది 22:1, 2
m 2రా 9:29
n 2రా 11:1; 2రా 11:13, 16
o 1రా 16:16, 23

**2వ వరుస**
a 1రా 16:33
b 2రా 8:16, 18; 2ది 22:3, 4
c యెహో 21:38; 1రా 22:2, 3
d 1రా 19:17; 2ది 22:5
e 2రా 9:15
f యెహో 19:17, 18; 1రా 21:1; 2ది 22:6

**9వ అధ్యా.**
g 2రా 8:25, 28
h 1రా 19:16, 17
i 2ది 22:7

యెహోవా ప్రజల మీద, అంటే ఇశ్రాయేలు మీద
రాజుగా అభిషేకిస్తున్నాను.[a] **7** నువ్వు నీ ప్రభు
వైన అహాబు ఇంటివాళ్లను చంపాలి; యెజెబెలు
చేతిలో చనిపోయిన నా సేవకులైన ప్రవక్తల
రక్తం విషయంలో, యెహోవా సేవకులందరి రక్తం
విషయంలో నేను ప్రతీకారం తీర్చుకుంటాను.[b]
**8** అహాబు ఇంటివాళ్లందరూ నశించిపోతారు;
ఇశ్రాయేలులోని నిస్సహాయులతో, బలహీను
లతో సహా అహాబు కుటుంబంలో ఉన్న ప్రతీ మగ
వాణ్ణి నేను నిర్మూలిస్తాను.[c] **9** నేను అహాబు
ఇంటిని, నెబాతు కుమారుడైన యరొబాము
ఇంటిలా,[d] అహీయా కుమారుడైన బయెషా
ఇంటిలా[e] చేస్తాను. **10** యెజెబెలు విషయాని
కొస్తే, యెజ్రెయేలు పొలంలో కుక్కలు ఆమెను
తింటాయి.[f] ఎవరూ ఆమెను పాతిపెట్టరు.’” ఆ
సేవకుడు ఆ మాటలు చెప్పి, తలుపు తెరిచి పారి
పోయాడు.[g]

**11** యెహూ తన ప్రభువు సేవకుల దగ్గరికి
తిరిగొచ్చినప్పుడు వాళ్లు, “అంతా బాగానే
ఉంది కదా? నిన్ను కలవడానికి ఆ పిచ్చి
వాడు ఎందుకు వచ్చాడు?” అని అడిగారు.
దానికి అతను, “మీకు అతని గురించి, అలాంటి
వాళ్లు మాట్లాడే మాటల గురించి తెలుసు
కదా” అన్నాడు. **12** కానీ వాళ్లు, “విషయం
అది కాదు! దయచేసి నిజం చెప్పు” అన్నారు.
అప్పుడు యెహూ అతని మాటల్ని వాళ్లకు ఇలా
తెలియజేశాడు: “‘“నేను నిన్ను ఇశ్రాయేలు
మీద రాజుగా అభిషేకిస్తున్నాను” అని యెహోవా
చెప్తున్నాడు’ అని అతను నాతో అన్నాడు.”[h]
**13** వెంటనే వాళ్లలో ప్రతీ ఒక్కరు తమ బట్టల్ని
తీసి అతని కాళ్ల కింద మెట్ల మీద పరిచారు;[i]
వాళ్లు బూర* ఊది, “యెహూ రాజయ్యాడు!”
అని అరిచారు.[j] **14** తర్వాత నింషీ మనవడూ
యెహోషాపాతు కుమారుడూ అయిన యెహూ[k]
యెహోరాము మీద కుట్రపన్నాడు.

ఆ సమయంలో యెహోరాము, ఇశ్రాయేలు
ప్రజలు రామోత్గిలాదు[l] దగ్గర ఉండి, సిరియా
రాజైన హజాయేలు[m] నుండి దాన్ని కాపాడు
తున్నారు. **15** తర్వాత రాజైన యెహోరాము
యెజ్రెయేలుకు[n] తిరిగొచ్చాడు. సిరియా రాజైన
హజాయేలుతో యుద్ధం చేసినప్పుడు సిరియన్లు
చేసిన గాయాల నుండి కోలుకోవడానికి యెహో
రాము అక్కడికి వచ్చాడు.[a]

అప్పుడు యెహూ సైన్యాధిపతులతో ఇలా
అన్నాడు: “మీరు నావైపు ఉంటే, ఈ నగరంలో
నుండి ఎవరూ బయటికి వెళ్లకుండా, వాళ్లు
వెళ్లి యెజ్రెయేలులో ఈ విషయం చెప్పకుండా
చూడండి.” **16** తర్వాత యెహూ తన రథం
ఎక్కి యెజ్రెయేలుకు వెళ్లాడు. ఎందుకంటే యెహో
రాము అక్కడ గాయాలతో పడుకొని ఉన్నాడు;
యెహోరామును చూడడానికి యూదా రాజైన
అహజ్యా అక్కడికి వెళ్లాడు. **17** ఆ సమ
యంలో, యెజ్రెయేలు గోపురం మీద ఒక కావ
లివాడు నిలబడివున్నాడు; అతనికి యెహూ
మనుషులు ఒక పెద్ద గుంపుగా రావడం కని
పించింది. అతను వెంటనే, “నాకు ఒక పెద్ద
గుంపు కనిపిస్తుంది” అన్నాడు. అప్పుడు యెహో
రాము, “వాళ్లను కలవడానికి ఒక గుర్రపురౌ
తును పంపించి, ‘మీరు శాంతిగా వస్తున్నారా?’
అని వాళ్లను అడగమను” అని చెప్పాడు.
**18** కాబట్టి ఒక గుర్రపురౌతు యెహూ దగ్గరికి
వెళ్లి ఇలా అన్నాడు: “‘నువ్వు శాంతిగా
వస్తున్నావా?’ అని రాజు అడగమన్నాడు.” కానీ
యెహూ, “శాంతితో నీకేం పని? నా వెనక రా!”
అన్నాడు.

అప్పుడు కావలివాడు రాజుకు ఇలా తెలియ
జేశాడు: “ఆ సందేశకుడు వాళ్ల దగ్గరికి వెళ్లాడు,
కానీ వెనక్కి రాలేదు.” **19** కాబట్టి రాజు
రెండో గుర్రపురౌతును పంపించాడు; అతను వాళ్ల
దగ్గరికి వెళ్లి ఇలా అన్నాడు: “‘నువ్వు శాంతిగా
వస్తున్నావా?’ అని రాజు అడుగుతున్నాడు.” కానీ
యెహూ, “శాంతితో నీకేం పని? నా వెనక రా!”
అన్నాడు.

**20** అప్పుడు కావలివాడు, “ఆ సందేశకుడు
వాళ్ల దగ్గరికి వెళ్లాడు కానీ వెనక్కి రాలేదు;
ఆ వచ్చే వ్యక్తి రథాన్ని నడిపే తీరు చూస్తుంటే,
అతను నింషీ మనవడైన* యెహూ అనిపిస్తుంది;
ఎందుకంటే అతను పిచ్చివాడిలా నడుపుతాడు”
అని అన్నాడు. **21** అప్పుడు యెహోరాము,
“రథాన్ని సిద్ధం చేయండి!” అన్నాడు. అతని యుద్ధ

**9వ అధ్యా.**
a 1రా 19:16
b 1రా 18:4; 1రా 19:2; 1రా 21:15, 25; లూకా 18:7
c 1రా 21:20, 21
d 1రా 15:28, 29
e 1రా 16:11, 12
f 1రా 21:23
g 2రా 9:3
h 2రా 9:6
i మత్త 21:7
j 2స 15:10; 1రా 1:34, 39
k 1రా 19:16
l 2రా 8:28
m 1రా 19:15; 2రా 8:15; 2రా 10:32
n యెహో 19:17, 18; 1రా 21:1

**2వ వరుస**
a 2ది 22:6

9:13 *అక్ష., “కొమ్ము.”

9:20 *అక్ష., “కుమారుడైన.”

రథాన్ని సిద్ధంచేశారు. ఇశ్రాయేలు రాజైన యెహో
రాము, యూదా రాజైన అహజ్యా[a] యెహూను
కలవడానికి తమ యుద్ధ రథాల్లో బయల్దేరారు.
యెహూ వాళ్లకు యెజ్రెయేలువాడైన నాబోతు
పొలంలో[b] ఎదురయ్యాడు.

22 యెహోరాము యెహూను చూడగానే,
“యెహూ, నువ్వు శాంతిగా వస్తున్నావా?” అని
అడిగాడు. కానీ అతను, “మీ అమ్మ యెజెబెలు
వ్యభిచారం చేస్తూ, విపరీతంగా మంత్రతంత్రాలు
చేసినంత కాలం[c] శాంతి ఎలా ఉంటుంది?”[d]
అన్నాడు. 23 ఆ మాట వినగానే యెహో
రాము పారిపోవడానికి తన రథాన్ని తిప్పాడు.
అతను అహజ్యాతో, “మనం మోసపోయాం
అహజ్యా!” అన్నాడు. 24 అప్పుడు యెహూ
తన విల్లును తీసుకొని యెహోరాము భుజాల
మధ్య బాణం వేశాడు, ఆ బాణం అతని
గుండెను చీల్చుకుని బయటికి వచ్చింది, దాంతో
అతను తన యుద్ధ రథంలోనే కుప్పకూలాడు.
25 యెహూ తన సహాయాధికారి బిద్కరుతో
ఇలా అన్నాడు: “అతన్ని ఎత్తి యెజ్రెయేలువా
డైన నాబోతు పొలంలో పడేయి.[e] నీకు గుర్తుందా,
మనిద్దరం అతని తండ్రి అహాబు వెనక రథాల్లో
వెళ్తున్నప్పుడు యెహోవాయే అతనికి వ్యతిరే
కంగా ఈ తీర్పు ప్రకటించాడు:[f] 26 ‘“నేను
నిన్న నాబోతు రక్తాన్ని, అతని కుమారుల రక్తాన్ని
ఖచ్చితంగా చూశాను”[g] అని యెహోవా ప్రక
టిస్తున్నాడు, “ఈ పొలంలోనే నేను నీ మీద ప్రతీ
కారం తీర్చుకుంటాను”[h] అని యెహోవా ప్రక
టిస్తున్నాడు.’ కాబట్టి యెహోవా మాట ప్రకారం,
నువ్వు అతన్ని ఎత్తి పొలంలో పడేయి.”[i]

27 యూదా రాజైన అహజ్యా[j] జరిగింది
చూసి, తోటకు* వెళ్లే దారిలో పారిపోయాడు.
(తర్వాత యెహూ అతన్ని తరిమి, “అతన్ని
కూడా చంపండి!” అన్నాడు. అహజ్యా ఇబ్లె
యాము[k] పక్కన ఉన్న గూరుకు వెళ్తున్నప్పుడు,
వాళ్లు రథంలో ఉన్న అతనిమీద దాడిచే
శారు. అయితే, అతను మెగిద్దోకు పారిపోయి
అక్కడ చనిపోయాడు. 28 తర్వాత అతని సేవ
కులు అతన్ని ఒక రథంలో యెరూషలేముకు
తీసుకొచ్చారు. వాళ్లు అహజ్యాను దావీదు
నగరంలో[a] అతని పూర్వీకులతోపాటు అతని
సమాధిలో పాతిపెట్టారు. 29 అహాబు కుమా
రుడైన యెహోరాము పరిపాలనలోని 11వ
సంవత్సరంలో అహజ్యా[b] యూదా మీద
రాజయ్యాడు.)

30 యెహూ యెజ్రెయేలుకు[c] వచ్చినప్పుడు,
ఆ విషయం యెజెబెలుకు[d] తెలిసింది. దాంతో
ఆమె తన కళ్లకు కాటుక పెట్టుకుని, జుట్టును
అలంకరించుకొని కిటికీలో నుండి కిందికి
చూసింది. 31 యెహూ ద్వారం గుండా లోప
లికి వస్తుండగా ఆమె, “తన ప్రభువును చంపిన
జిమ్రీకి ఏం జరిగిందో గుర్తుందా?”[e] అంది.
32 అప్పుడు యెహూ తల పైకెత్తి కిటికీ వైపు
చూసి, “నా వైపు ఎవరు ఉన్నారు? ఎవరు?”[f]
అని అడిగాడు. వెంటనే ఇద్దరు ముగ్గురు ఆస్థాన
అధికారులు పైనుండి అతనివైపు చూశారు.
33 అతను, “ఆమెను కిందికి పడేయండి!”
అన్నాడు. వాళ్లు ఆమెను కిందికి పడేశారు, ఆమె
రక్తంలో కొంచెం గోడమీద, గుర్రాలమీద చిమ్మింది.
యెహూ తన గుర్రాలతో ఆమెను తొక్కించాడు.
34 తర్వాత యెహూ లోపలికి వెళ్లి తిని, తాగాడు.
ఆ తర్వాత యెహూ ఇలా అన్నాడు: “దయచేసి
ఈ శపించబడిన స్త్రీ సంగతి చూడండి, ఆమెను
పాతిపెట్టండి. ఎంతైనా ఆమె రాజు కూతురు
కదా.”[g] 35 అయితే ఆమెను పాతిపెట్టడానికి
వెళ్లినప్పుడు వాళ్లకు ఆమె పుర్రె, పాదాలు, అర
చేతులు తప్ప ఇంకేమీ దొరకలేదు.[h] 36 వాళ్లు
వెనక్కి వచ్చి ఆ విషయం యెహూకు చెప్పారు;
అప్పుడు అతను ఇలా అన్నాడు: “తిష్బీయుడైన
ఏలీయా ద్వారా యెహోవా చెప్పిన ఈ మాట
నేడు నెరవేరింది:[i] ‘యెజ్రెయేలు పొలంలో
కుక్కలు యెజెబెలు మాంసాన్ని తింటాయి.[j]
37 “ఈమె యెజెబెలు” అని ఎవరూ గుర్తుపట్ట
కుండా ఈమె శవం యెజ్రెయేలులోని పొలంలో
ఎరువుగా మారుతుంది.’ ”

**10** అహాబుకు[k] సమరయలో 70 మంది
కుమారులు ఉన్నారు. యెహూ ఉత్త
రాలు రాసి సమరయలోని యెజ్రెయేలు అధి
పతులకు, పెద్దలకు, అహాబు పిల్లల సంరక్ష
కులకు పంపించాడు.[l] ఆ ఉత్తరాల్లో ఇలా ఉంది:
2 “మీ ప్రభువు కుమారులు మీ దగ్గర ఉన్నారు;
యుద్ధ రథాలు, గుర్రాలు, ప్రాకారంగల ఒక

9:27 * అక్ష., “తోట భవనానికి.”

**9వ అధ్యా.**
a 2రా 8:25; 2రా 8:29; 2ది 22:7
b 1రా 21:1, 15
c లేవీ 20:6; ద్వితీ 18:10; 1రా 18:19
d 1రా 16:31; 1రా 18:4; 1రా 19:2; 1రా 21:7
e 1రా 21:19
f 1రా 21:29
g ఆది 4:8, 10; కీర్త 9:12; కీర్త 72:14
h ఆది 9:5; లేవీ 24:17
i 1రా 21:24
j 2రా 8:29; 2ది 22:7
k యెహో 17:11

**2వ వరుస**
a 2స 5:7
b 2రా 8:24; 2ది 22:2
c 1రా 21:1
d 1రా 16:31; 1రా 21:25
e 1రా 16:15-19
f నిర్గ 32:26; కీర్త 94:16
g 1రా 16:31
h 2రా 9:10
i యెష 55:10, 11
j 1రా 21:23

**10వ అధ్యా.**
k 1రా 16:29
l 1రా 21:8

నగరం, ఆయుధాలు కూడా మీకు ఉన్నాయి. ఈ ఉత్తరం మీకు అందగానే **3** మీ ప్రభువు కుమారుల్లో ఎంతో ఉత్తముడైన, యోగ్యుడైన* ఒకతన్ని ఎంపిక చేసి, అతన్ని అతని తండ్రి సింహాసనం మీద కూర్చోబెట్టండి. తర్వాత మీ ప్రభువు ఇంటివాళ్ల కోసం పోరాడండి.”

**4** అయితే వాళ్లు భయపడిపోయి, “ఇద్దరు రాజులు అతని ముందు నిలవలేకపోయారు,[a] మనం ఎలా నిలవగలం?” అని అనుకున్నారు **5** కాబట్టి రాజభవన పర్యవేక్షకుడు, ఆ నగర అధిపతి, పెద్దలు, పిల్లల సంరక్షకులు యెహూకు, “మేము నీ సేవకులం, నువ్వు మాకు చెప్పే ప్రతీది చేస్తాం. మేము ఎవర్నీ రాజును చేయం. నీ దృష్టికి ఏది మంచిదనిపిస్తే అది చేయి” అని సందేశం పంపించారు.

**6** తర్వాత యెహూ వాళ్లకు రెండో ఉత్తరం పంపించాడు, అందులో ఇలా ఉంది: “మీరు నావైపు ఉండి నాకు లోబడడానికి ఇష్టపడితే, మీ ప్రభువు కుమారుల తలలు తీసుకొని రేపు ఈ సమయానికి యెజ్రెయేలులో నా దగ్గరికి రండి.”

రాజు 70 మంది కుమారులు ఆ నగర ప్రముఖుల దగ్గర ఉన్నారు. వాళ్లు ఆ పిల్లల్ని పెంచుతున్నారు. **7** ఆ ఉత్తరం అందగానే, వాళ్లు ఆ 70 మంది రాకుమారుల్ని చంపారు;[b] వాళ్ల తలల్ని గంపల్లో పెట్టి, యెజ్రెయేలులో యెహూ దగ్గరికి పంపించారు. **8** అప్పుడు సందేశకుడు వచ్చి, “వాళ్లు రాకుమారుల తలల్ని తీసుకొచ్చారు” అని యెహూతో చెప్పాడు. దానికి యెహూ, “వాటిని నగర ప్రవేశ ద్వారం దగ్గర రెండు కుప్పలుగా పోసి, ఉదయం వరకు అలాగే ఉంచండి” అని చెప్పాడు. **9** తర్వాతి రోజు ఉదయం, యెహూ బయటికి వెళ్లి ప్రజలందరి ముందు నిలబడి ఇలా అన్నాడు: “మీరు నిర్దోషులు.* నేనే నా ప్రభువు మీద కుట్రపన్ని అతన్ని చంపాను,[c] మరి వీళ్లందర్నీ ఎవరు చంపారు? **10** కాబట్టి యెహోవా అహాబు ఇంటికి వ్యతిరేకంగా చెప్పిన యెహోవా మాటల్లో ఒక్కమాట కూడా నెరవేరకుండా పోదని తెలుసుకోండి;[a] యెహోవా తన సేవకుడైన ఏలీయా ద్వారా చెప్పింది నెరవేర్చాడు.”[b] **11** అంతేకాదు, యెహూ యెజ్రెయేలులో మిగిలిన అహాబు ఇంటివాళ్లందర్నీ, అతని ప్రముఖులందర్నీ, అతని స్నేహితులందర్నీ, అతని పూజారులందర్నీ చంపాడు;[c] అహాబుకు చెందినవాళ్లలో ఏ ఒక్కర్నీ అతను ప్రాణాలతో విడిచిపెట్టలేదు.[d]

**12** తర్వాత యెహూ సమరయకు బయల్దేరాడు. దారిలో కాపరులకు చెందిన గొర్రెబొచ్చు కత్తిరించే ఇల్లు ఒకటి ఉంది. **13** అక్కడ యెహూకు యూదా రాజైన అహజ్యా[d] సహోదరులు ఎదురయ్యారు. అతను వాళ్లను, “మీరు ఎవరు?” అని అడిగాడు. వాళ్లు, “మేము అహజ్యా సహోదరులం; రాకుమారుల బాగోగుల్ని, రాజమాత కుమారుల బాగోగుల్ని తెలుసుకోవడానికి వెళ్తున్నాం” అన్నారు. **14** వెంటనే యెహూ తన మనుషులతో, “వాళ్లను ప్రాణాలతో పట్టుకోండి!” అన్నాడు. వాళ్లు అహజ్యా సహోదరుల్ని ప్రాణాలతో పట్టుకొని, గొర్రెబొచ్చు కత్తిరించే ఇంటి దగ్గరున్న బావి వద్ద వాళ్లను చంపారు. మొత్తం 42 మందిని చంపారు. యెహూ వాళ్లలో ఎవ్వర్నీ ప్రాణాలతో వదల్లేదు.[e]

**15** యెహూ అక్కడి నుండి వెళ్తుండగా, రేకాబు[f] కుమారుడైన యెహోనాదాబు[g] అతనికి ఎదురయ్యాడు, అతను యెహూను కలవడానికి వస్తున్నాడు. అతను పలకరించినప్పుడు* యెహూ అతన్ని, “నా హృదయం నీ హృదయం పట్ల విశ్వసనీయంగా ఉన్నట్టు నీ హృదయం నా హృదయం పట్ల విశ్వసనీయంగా ఉందా?” అని అడిగాడు.

దానికి యెహోనాదాబు, “ఉంది” అన్నాడు.

“అలాగైతే, నీ చెయ్యి అందివ్వు” అని యెహూ అన్నాడు.

అతను యెహూకు చెయ్యి అందించాడు, యెహూ అతన్ని తన రథంలోకి ఎక్కించుకున్నాడు. **16** అప్పుడు యెహూ, “యెహోవా విషయంలో నాకెంత రోషం* ఉందో[i] నాతోపాటు వచ్చి చూడు” అన్నాడు. యెహూ అతన్ని

**10వ అధ్యా.**
a 2రా 9:24, 27
b 1రా 21:21
c 2రా 9:14, 24

**2వ వరుస**
a 1స 15:29; యెష 14:27
b 1రా 21:19-24; 2రా 9:7, 36
c 1రా 18:19; 2రా 23:19, 20
d 1రా 21:21
e 2రా 8:29; 2రా 9:21, 27; 2ది 22:1
f 2ది 22:8
g 1ది 2:55
h యిర్మీ 35:6, 19
i సం 25:11; 1రా 19:10

**10:3** *లేదా “నిజాయితీపరుడైన.” **10:9** *లేదా “నీతిమంతులు.”

**10:15** *లేదా “దీవించినప్పుడు.” **10:16** *లేదా “ఆసక్తి.”

తన యుద్ధ రథంలో తీసుకెళ్లాడు. **17** తర్వాత
యెహూ సమరయకు వచ్చి, ఏలీయా ద్వారా
యెహోవా చెప్పినట్టు,[a] సమరయలో మిగిలి
వున్న అహాబు ఇంటివాళ్లందర్నీ చంపి, వాళ్లను
పూర్తిగా నాశనం చేశాడు.[b]

**18** తర్వాత, యెహూ ప్రజలందర్నీ సమ
కూర్చి వాళ్లతో ఇలా అన్నాడు: "అహాబు
బయలును కొద్దిగానే పూజించాడు,[c] కానీ
యెహూ అతన్ని ఇంకా ఎక్కువగా పూజిస్తాడు.
**19** కాబట్టి బయలు ప్రవక్తలందర్నీ,[d] అతన్ని
పూజించే వాళ్లందర్నీ, అతని పూజారులందర్నీ[e]
నా దగ్గరికి పిలిపించండి. ఒక్కరు కూడా తప్పిపో
కూడదు. ఎందుకంటే నేను బయలుకు ఒక గొప్ప
బలి అర్పించబోతున్నాను. ఎవరైనా రాకపోతే
వాళ్లు ప్రాణాలతో ఉండరు." అయితే బయలును
పూజించేవాళ్లను నాశనం చేయాలని యెహూ
యుక్తిగా అలా చేశాడు.

**20** యెహూ ఇంకా ఇలా అన్నాడు: "బయలు
కోసం ఒక ప్రత్యేక సమావేశాన్ని చాటిం
చండి." వాళ్లు అతను చెప్పినట్టే చాటిం
చారు. **21** తర్వాత యెహూ ఇశ్రాయేలు అంత
టికీ కబురు పంపించడంతో బయలును పూజించే
వాళ్లందరూ వచ్చారు. వాళ్లలో అక్కడికి రాని
వాళ్లంటూ ఎవ్వరూ లేరు. వాళ్లు బయలు గుడి
లోకి[f] వచ్చారు, బయలు గుడి ఆ చివర
నుండి ఈ చివర వరకు వాళ్లతో నిండిపో
యింది. **22** అప్పుడు యెహూ బట్టల గది
అధికారితో, "బయలును పూజించే వాళ్లందరికీ
బట్టలు తెప్పించు" అన్నాడు. అతను వాళ్ల కోసం
బట్టలు తెప్పించాడు. **23** తర్వాత యెహూ,
రేకాబు కుమారుడైన యెహోనాదాబు[g] బయలు
గుడిలోకి వెళ్లారు. యెహూ బయలును పూజించే
వాళ్లతో, "జాగ్రత్తగా వెదకండి, ఇక్కడ బయలును
పూజించేవాళ్లు తప్ప యెహోవా ఆరాధకు
లెవ్వరూ ఉండకూడదు" అన్నాడు. **24** చివ
రికి, వాళ్లు బలులు, దహనబలులు అర్పించ
డానికి లోపలికి వచ్చారు. యెహూ ముందుగానే
తన మనుషుల్లో 80 మందిని బయట ఉంచి,
"నేను మీ చేతికి అప్పగించేవాళ్లలో ఎవరైనా
తప్పించుకుంటే, వాళ్ల ప్రాణాలకు బదులు మీ
ప్రాణాలు పోతాయి" అన్నాడు.

**10వ అధ్యా.**
a 1రా 21:20, 21; 2రా 9:26
b 2రా 9:8; 2ది 22:7
c 1రా 16:32, 33; 1రా 18:22
d 2రా 3:13
e 2రా 10:11
f 1రా 16:30, 32
g 2రా 10:15; యిర్మీ 35:6, 19

**2వ వరుస**
a నిర్గ 32:26, 27; ద్వితీ 13:6-9; యెహె 9:5
b లేవీ 26:1
c ద్వితీ 7:25
d లేవీ 26:30; ద్వితీ 7:5
e 1రా 16:30, 32
f 1రా 12:28-30; 1రా 13:33; హోషే 8:6
g 1రా 21:21
h 2రా 13:1, 10; 2రా 14:23; 2రా 15:8, 12
i ద్వితీ 10:12; హోషే 1:4
j 1రా 12:28-30; 1రా 13:34; 1రా 14:16
k 1రా 19:17; 2రా 8:12; 2రా 13:22
l సం 32:33; యెహో 22:9

**25** దహనబలి అర్పించడం పూర్తైన తర్వాత,
యెహూ తన కాపలావాళ్లకు,* సహాయాధికారు
లకు ఇలా ఆజ్ఞాపించాడు: "మీరు లోపలికి వచ్చి
వాళ్లను చంపండి! ఒక్కర్ని కూడా తప్పించుకో
నివ్వకండి!"[a] దాంతో కాపలావాళ్లు, సహాయాధి
కారులు వాళ్లను కత్తితో చంపి బయట పడేశారు,
అలా వాళ్లు చంపుకుంటూ బయలు గుడిలోని
గర్భాలయం# వరకు వెళ్లారు. **26** తర్వాత
వాళ్లు బయలు గుడిలోని పూజా స్తంభాల్ని[b]
బయటికి తీసుకొచ్చి, ప్రతీదాన్ని తగలబెట్టారు.[c]
**27** వాళ్లు బయలు పూజా స్తంభాన్ని పడ
గొట్టారు,[d] బయలు గుడిని[e] కూలగొట్టి దాన్ని
మరుగుదొడ్డిగా మార్చారు. అది ఈ రోజు వరకు
అలాగే ఉంది.

**28** అలా యెహూ ఇశ్రాయేలులో
బయలు పూజను పూర్తిగా నిర్మూలించాడు.
**29** అయితే, యెహూ నెబాతు కుమారుడైన
యరొబాము ఇశ్రాయేలుతో చేయించిన పాపాల్ని
విడిచిపెట్టలేదు. యెహూ బేతేలులో, దానులో
బంగారు దూడల్ని అలాగే ఉండనిచ్చాడు.[f]
**30** కాబట్టి యెహోవా యెహూతో ఇలా
అన్నాడు: "నువ్వు అహాబు ఇంటికి వ్యతిరేకంగా
నేను చేయాలనుకున్నవన్నీ[g] చేసి చక్కగా ప్రవ
ర్తించావు, నా దృష్టికి సరైనది చేశావు; అందుకే,
నీ కుమారులు నాలుగు తరాల వరకు
ఇశ్రాయేలు సింహాసనం మీద కూర్చుంటారు."[h]
**31** అయితే యెహూ తన నిండు హృదయంతో
ఇశ్రాయేలు దేవుడైన యెహోవా ధర్మశాస్త్రం
ప్రకారం నడుచుకునే విషయంలో జాగ్రత్తపడ
లేదు.[i] యరొబాము ఇశ్రాయేలుతో చేయించిన
పాపాల్ని[j] యెహూ విడిచిపెట్టలేదు.

**32** ఆ రోజుల్లో యెహోవా ఇశ్రాయేలు
ప్రాంతాల్ని ఒక్కొక్కటిగా వేరేవాళ్ల అధీనంలోకి
వెళ్లనిచ్చాడు. హజాయేలు ఇశ్రాయేలు ప్రాంత
మంతటి మీద దాడి చేస్తూ ఉన్నాడు.[k]
**33** యొర్దాను తూర్పు వైపున్న ప్రాంతం మొద
లుకొని, గాదీయులు, రూబేనీయులు, మనష్షే
యులు నివసించే గిలాదు ప్రాంతమంతటి[l] మీద

---

**10:25** * అక్ష., "పరుగెత్తేవాళ్లకు." # అక్ష., "నగరం," బహుశా ఒక దుర్గం లాంటి నిర్మాణం కావచ్చు.

అతను దాడిచేశాడు. దానిలో అర్నోను లోయ*
దగ్గర ఉన్న అరోయేరు నుండి గిలాదు, బాషాను
వరకు ఉన్న ప్రాంతాలు ఉన్నాయి.[a]
**34** యెహూ మిగతా చరిత్ర, అంటే అతను
చేసిన పనులన్నిటి గురించి, అతని బలమంతటి
గురించి ఇశ్రాయేలు రాజుల చరిత్ర గ్రంథంలో
రాయబడివుంది. **35** తర్వాత యెహూ చని
పోయాడు,* అతన్ని సమరయలో పాతిపెట్టారు;
అతని స్థానంలో అతని కుమారుడు యెహో
యాహాజు[b] రాజయ్యాడు. **36** యెహూ సమ
రయలో ఇశ్రాయేలు మీద పరిపాలించిన కాలం
మొత్తం 28 సంవత్సరాలు.

**11** అహజ్యా తల్లియైన అతల్యా[c] తన
కుమారుడు చనిపోవడం చూసి
నప్పుడు,[d] ఆమె రాజవంశం* మొత్తాన్ని
నాశనం చేసింది.[e] **2** అయితే, యెహోరాము
రాజు కూతురూ అహజ్యా సహోదరీ అయిన
యెహోషెబ, అహజ్యా కుమారుడైన యెహో
యాషును[f] దాచిపెట్టింది. ఆమె చంపబడబోయే
రాకుమారుల్లో నుండి అతన్ని రహస్యంగా తీసు
కెళ్లి అతన్ని, అతని దాదిని లోపలి పడకగ
దిలో ఉంచింది. వాళ్లు అతన్ని అతల్యాకు కనబడ
కుండా ఏదో విధంగా దాచిపెట్టారు కాబట్టి అతను
చంపబడలేదు. **3** అతను ఆరు సంవత్సరాలు
యెహోవా మందిరంలో దాచబడి, ఆమె దగ్గర
ఉన్నాడు. ఆ సమయంలో అతల్యా దేశాన్ని పరిపా
లిస్తూ ఉంది.

**4** ఏడో సంవత్సరంలో యెహోయాదా, రాజ
అంగరక్షకుల మీద, రాజభవన కాపలావాళ్ల*
మీద ఉన్న శతాధిపతుల్ని#[g] రమ్మని కబురు
చేశాడు. అతను వాళ్లను యెహోవా మందిరం
దగ్గరికి పిలిపించాడు. అతను వాళ్లతో ఒక
ఒప్పందం△ చేసి, యెహోవా మందిరంలో వాళ్లతో
ఒట్టు వేయించి, తర్వాత వాళ్లకు రాకుమా
రుణ్ణి చూపించాడు.[h] **5** యెహోయాదా వాళ్లకు
ఇలా ఆజ్ఞాపించాడు: "మీరు ఏమి చేయాలంటే,
మీలో మూడోవంతు మంది విశ్రాంతి రోజున
పనిలోకి వచ్చి, రాజభవనాన్ని గట్టిగా కాపలా
కాయాలి,[a] **6** ఇంకో మూడోవంతు మంది
పునాది ద్వారం దగ్గర ఉండాలి, మరో మూడో
వంతు మంది రాజభవన కాపలాదారుల వెన
కున్న ద్వారం దగ్గర ఉండాలి. మీరు వంతులవా
రీగా మందిరాన్ని కాపలా కాయాలి. **7** విశ్రాంతి
రోజున పనికి వెళ్లాల్సిన అవసరం లేని మీ
రెండు విభాగాలవాళ్లు రాజును కాపాడడానికి
యెహోవా మందిరాన్ని గట్టిగా కాపలా కాయాలి.
**8** మీలో ప్రతీ ఒక్కరు ఆయుధాలు చేతపట్టు
కుని రాజుకు అన్నివైపులా కాపలా కాయాలి.
ఎవరైనా సైనిక పంక్తుల్లోకి ప్రవేశిస్తే, వాళ్లను
చంపాలి. రాజు ఎక్కడికి వెళ్లినా* మీరు అతని
వెంట ఉండాలి."

**9** ఆ శతాధిపతులు[b] యాజకుడైన యెహో
యాదా ఆజ్ఞాపించినట్టే చేశారు. వాళ్లలో ప్రతీ
ఒక్కరు విశ్రాంతి రోజున పని చేస్తున్న తమ
మనుషుల్ని, అలాగే విశ్రాంతి రోజున పనికి
వెళ్లాల్సిన అవసరం లేని తమ మనుషుల్ని
వెంటబెట్టుకొని యాజకుడైన యెహోయాదా
దగ్గరికి వచ్చారు.[c] **10** అప్పుడు యాజకుడు,
యెహోవా మందిరంలో ఉన్న దావీదు రాజు
ఈటెల్ని, గుండ్రటి డాళ్లను శతాధిపతులకు
ఇచ్చాడు. **11** రాజభవన కాపలాదారులు[d]
ఆయుధాలు పట్టుకొని మందిరం కుడివైపు నుండి
ఎడమవైపు వరకు, బలిపీఠం[e] పక్కన, మందిరం
పక్కన, రాజు చుట్టూ తమతమ స్థానాల్లో నిల
బడ్డారు. **12** అప్పుడు యెహోయాదా రాజు
కుమారుణ్ణి[f] బయటికి తీసుకొచ్చి అతని తల
మీద కిరీటాన్ని, దేవుని ధర్మశాస్త్ర గ్రంథపు
చుట్టను[g] పెట్టాడు. వాళ్లు అతన్ని రాజును చేసి
అభిషేకించారు. తర్వాత వాళ్లు చప్పట్లు
కొడుతూ, "రాజు దీర్ఘకాలం జీవించాలి!" అని
అరిచారు.[h]

**13** ప్రజలు పరుగెత్తుతున్న శబ్దం విన్న
ప్పుడు, అతల్యా వెంటనే యెహోవా మందిరంలో
ఉన్న ప్రజల దగ్గరికి వచ్చింది.[i] **14** ఆచారం
ప్రకారం రాజు అక్కడ స్తంభం పక్కన నిలబడి

**10:33** *లేదా "అర్నోను వాగు." **10:35** *అక్ష., "తన పూర్వీకులతో నిద్రించాడు." **11:1** *అక్ష., "రాజ్య విత్తనం." **11:4** *అక్ష., "పరుగెత్తేవాళ్ల." #అంటే, 100 మంది మీద అధిపతులు. △లేదా "సంధి."

**11:8** *అక్ష., "అతను బయటికి వెళ్లినప్పుడు, అతను లోపలికి వచ్చినప్పుడు."

**10వ అధ్యా.**
a ద్వితీ 3:13-16, ద్వితీ 28:63, యెహో 13:8-12
b 2రా 13:1

**11వ అధ్యా.**
c 2రా 8:26, 2రా 11:20, 2ది 21:5, 6, 2ది 24:7
d 2రా 9:27
e 2ది 21:4, 2ది 22:10-12
f 2రా 12:1
g 1రా 14:27
h 2ది 23:1-3

**2వ వరుస**
a 1రా 7:1, 2ది 23:4-7
b 2రా 11:4
c 2ది 23:8-11
d 1రా 14:27
e 1రా 8:22, 2ది 4:1
f 2రా 11:2
g నిర్గ 25:21, నిర్గ 31:18
h 1రా 1:39, 40
i 2ది 23:12-15

ఉండడం ఆమె చూసింది.[a] అధిపతులు, బాకాలు
ఊదేవాళ్లు[b] రాజు పక్కన ఉన్నారు, దేశం
లోని ప్రజలందరూ సంతోషిస్తూ బాకాలు ఊదు
తున్నారు. అప్పుడు అతల్యా తన బట్టలు
చింపుకొని, "కుట్ర! కుట్ర!" అని అరిచింది.
**15** అప్పుడు యాజకుడైన యెహోయాదా,
సైన్యం మీద నియమించబడిన శతాధిపతులకు[c]
ఇలా ఆజ్ఞాపించాడు: "పంక్తుల మధ్య నుండి
ఆమెను బయటికి తీసుకెళ్లండి, ఎవరైనా ఆమె
వెనక వస్తే వాళ్లను కత్తితో చంపండి!" అయితే,
"యెహోవా మందిరంలో ఆమెను చంపొద్దు"
అని అతను చెప్పాడు. **16** దాంతో వాళ్లు
ఆమెను పట్టుకొని, రాజభవనంలోకి[d] గుర్రాలు
ప్రవేశించే చోటికి తీసుకొచ్చి ఆమెను చంపారు.
**17** తర్వాత యెహోయాదా, యెహోవా ప్రజ
లుగా కొనసాగుతామని యెహోవాకు, రాజుకు,
ప్రజలకు మధ్య ఒక ఒప్పందం చేయించాడు.[e]
అంతేకాదు రాజుకు, ప్రజలకు మధ్య కూడా ఒక
ఒప్పందం చేయించాడు.[f] **18** తర్వాత ఆ దేశ
ప్రజలందరూ బయలు గుడికి వచ్చి దాని బలిపీ
ఠాల్ని పడగొట్టారు,[g] దాని విగ్రహాల్ని ముక్కలు
ముక్కలు చేశారు;[h] బయలు పూజారైన మత్తా
నును బలిపీఠాల ఎదురుగా చంపారు.[i]
తర్వాత యాజకుడు యెహోవా మందిరం మీద
పర్యవేక్షకుల్ని నియమించాడు.[j] **19** అంతే
కాదు, రాజును యెహోవా మందిరం నుండి
తీసుకురావడానికి అతను శతాధిపతుల్ని,[k] రాజ
అంగరక్షకుల్ని, రాజభవన కాపలాదారుల్ని,[l] దేశ
ప్రజలందర్నీ పిలిపించాడు. వాళ్లు రాజును రాజ
భవన కాపలాదారుల ద్వారం గుండా రాజభ
వనంలోకి తీసుకొచ్చారు, అతను రాజుల సింహా
సనం మీద కూర్చున్నాడు.[m] **20** అతల్యా,
రాజభవనం దగ్గర కత్తితో చంపబడింది కాబట్టి
దేశ ప్రజలందరూ సంతోషించారు, నగరం ప్రశాం
తంగా ఉంది.
**21** యెహోయాషు[n] రాజైనప్పుడు అతనికి
ఏడేళ్లు.[o]

**12** యెహూ[p] పరిపాలనలోని ఏడో
సంవత్సరంలో యెహోయాషు[q] రాజ
య్యాడు, అతను యెరూషలేములో 40 సంవత్స
రాలు పరిపాలించాడు. అతని తల్లి బెయేర్షెబాకు
చెందిన జిబ్యా.[a] **2** యాజకుడైన యెహో
యాదా తనకు ఉపదేశించిన రోజులన్నిట్లో,
యెహోయాషు యెహోవా దృష్టిలో సరైనది
చేస్తూ ఉన్నాడు. **3** అయితే ఉన్నత స్థలాలు[b]
మాత్రం తీసేయబడలేదు; ప్రజలు ఇంకా ఉన్నత
స్థలాల మీద బలులు అర్పిస్తూ, వాటి పొగ
పైకిలేచేలా చేస్తూనే ఉన్నారు.
**4** యెహోయాషు యాజకులకు ఇలా
చెప్పాడు: "పవిత్రమైన అర్పణలుగా యెహోవా
మందిరానికి వచ్చే డబ్బంతటినీ[c] తీసుకోండి.
అంటే ప్రతీ వ్యక్తి పన్నుగా* చెల్లించాల్సిన
డబ్బును,[d] ఒట్టు పెట్టుకున్నవాళ్లు ఇచ్చే
డబ్బును, ప్రతీ వ్యక్తి తన హృదయంలో నిర్ణ
యించుకొని యెహోవా మందిరానికి తీసు
కొచ్చే డబ్బును[e] తీసుకోండి. **5** యాజకులే
స్వయంగా దాతల* దగ్గర నుండి డబ్బు తీసు
కొని, మందిరంలో పాడైన చోట్లను మరమ్మతు
చేయడం కోసం దాన్ని ఉపయోగించాలి."[f]
**6** అయితే, యెహోయాషు రాజు పరి
పాలన 23వ సంవత్సరం వరకు యాజకులు
ఇంకా మందిరానికి మరమ్మతులు చేయలేదు.[g]
**7** కాబట్టి రాజైన యెహోయాషు యాజకుడైన
యెహోయాదాను,[h] మిగతా యాజకుల్ని పిలిచి,
"మందిరానికి ఉన్న పగుళ్లను మీరు ఎందుకు
బాగుచేయడం లేదు? మందిరాన్ని బాగుచే
యడం కోసం ఉపయోగిస్తే తప్ప, దాతల
దగ్గర నుండి ఇక డబ్బులు తీసుకోకండి" అని
చెప్పాడు.[i] **8** దాంతో, ప్రజల దగ్గర నుండి ఇక
డబ్బులు తీసుకోకూడదని, మందిరాన్ని బాగు
చేసే బాధ్యత తీసుకోకూడదని యాజకులు నిర్ణ
యించుకున్నారు.
**9** అప్పుడు యాజకుడైన యెహోయాదా ఒక
పెట్టె[j] తీసుకొని దాని మూతకు ఒక రంధ్రం
చేసి, దాన్ని బలిపీఠం పక్కన పెట్టించాడు;
ఆ పెట్టె యెహోవా మందిరంలోకి ప్రవేశించే
వాళ్లకు కుడివైపున ఉంది. ద్వారపాలకులుగా
సేవచేసే యాజకులు యెహోవా మందిరం
లోకి వచ్చే డబ్బంతటినీ అందులోనే వేసే
వాళ్లు.[k] **10** యాజకులకు ఆ పెట్టెలో చాలా

**12:4** *లేదా "నిర్ణయించబడిన విలువగా." **12:5** *లేదా "పరిచయస్థులు."

**11వ అధ్యా.**
a 2రా 23:3
b 2ది 5:12
c 2రా 11:4; 2ది 23:9
d 1రా 7:1
e 1స 10:25; 2స 5:3
f 2ది 23:16, 17
g ద్వితీ 12:3
h ద్వితీ 7:25
i ద్వితీ 13:5
j 2ది 23:18-21
k 2రా 11:4, 15
l 1రా 14:27
m 2స 7:8, 16
n 2రా 11:2
o 2ది 24:1

**12వ అధ్యా.**
p 1రా 19:16; 2రా 10:30
q 2రా 11:2; 1ది 3:10, 11

**2వ వరుస**
a 2ది 24:1, 2
b సం 33:52
c 2ది 31:12
d నిర్గ 30:13; 2ది 24:9
e నిర్గ 25:2; నిర్గ 35:21
f 2ది 24:7
g 2ది 24:5
h 2రా 11:4; 2ది 23:1; 2ది 24:15
i 2ది 24:6
j 2ది 24:8; మార్కు 12:41; లూకా 21:1
k 2ది 24:10

డబ్బులు కనిపించినప్పుడల్లా వాళ్లు ఆ విష
యాన్ని రాజు కార్యదర్శికి, ప్రధానయాజకునికి
చెప్పేవాళ్లు; వాళ్లు వచ్చి యెహోవా మందిరానికి
వచ్చిన ఆ డబ్బును పోగుచేసి* లెక్కపెట్టేవాళ్లు.[a]
**11** లెక్కపెట్టిన డబ్బును యెహోవా మంది
రంలో జరుగుతున్న పని మీద నియమించబడిన
వాళ్లకు ఇచ్చేవాళ్లు. వాళ్లు దాన్ని యెహోవా
మందిరంలో పనిచేస్తున్న వడ్రంగులకు, నిర్మాణ
కులకు చెల్లించేవాళ్లు,[b] **12** అలాగే తాపీ పని
వాళ్లకు, రాళ్లు కొట్టేవాళ్లకు చెల్లించేవాళ్లు. అంతే
కాదు వాళ్లు ఆ డబ్బుతో యెహోవా మందిరాన్ని
బాగుచేయడానికి కావాల్సిన మ్రానుల్ని, చెక్కిన
రాళ్లను కూడా కొన్నారు. మందిరాన్ని బాగు
చేయడానికి అయిన మిగతా ఖర్చులన్నిటి కోసం
కూడా ఆ డబ్బును ఉపయోగించారు.

**13** అయితే, యెహోవా మందిరం కోసం వెండి
పాత్రల్ని, ఒత్తులు కత్తిరించే కత్తెరల్ని, గిన్నెల్ని,
బాకాల్ని[c] చేయించడానికి గానీ ఇతర వెండిబం
గారు వస్తువుల్ని చేయించడానికి గానీ యెహోవా
మందిరంలోకి వచ్చిన ఆ డబ్బును ఉపయో
గించలేదు.[d] **14** వాళ్లు ఆ డబ్బును పనిచేసి
నవాళ్లకు మాత్రమే ఇచ్చేవాళ్లు, వాళ్లు దాన్ని
యెహోవా మందిరాన్ని బాగుచేయడానికి ఉప
యోగించారు. **15** మరమ్మతు పనిని చూసు
కునేవాళ్లు నమ్మకస్థులు కాబట్టి, వాళ్లు పనివాళ్లకు
ఇచ్చిన డబ్బు విషయంలో వాళ్లను లెక్క అడి
గేవాళ్లు కాదు.[e] **16** అయితే, అపరాధ పరిహా
రార్థ బలుల డబ్బుల్ని,[f] పాపపరిహారార్థ బలుల
డబ్బుల్ని యెహోవా మందిరం మరమ్మతు కోసం
ఉపయోగించలేదు; ఆ డబ్బులు యాజకులకు
చెందుతాయి.[g]

**17** అప్పుడే సిరియా రాజైన హజాయేలు[h]
గాతు[i] మీద యుద్ధం చేసి దాన్ని స్వాధీనం
చేసుకున్నాడు. తర్వాత అతను యెరూష
లేము మీద దాడిచేయాలని నిర్ణయించుకున్నాడు.[j]
**18** అప్పుడు యూదా రాజైన యెహోయాషు
తన పూర్వీకులూ యూదా రాజులూ అయిన
యెహోషాపాతు, యెహోరాము, అహజ్యా ప్రతి
ష్ఠించిన పవిత్ర అర్పణలన్నిటినీ, అలాగే తన
పవిత్ర అర్పణల్ని, యెహోవా మందిరంలోని,
రాజభవనంలోని ఖజానాల్లో ఉన్న బంగారమంతా
తీసి సిరియా రాజైన హజాయేలుకు పంపిం
చాడు.[a] దాంతో అతను యెరూషలేము మీద
దాడి చేయకుండా వెళ్లిపోయాడు.

**19** యెహోయాషు మిగతా చరిత్ర, అంటే
అతను చేసిన పనులన్నీ యూదా రాజుల చరిత్ర
గ్రంథంలో రాయబడివున్నాయి. **20** అయితే,
అతని సేవకులు కలిసి అతని మీద కుట్రపన్ని,[b]
సిల్లాకు వెళ్లే దారిలో ఉన్న మిల్లో*[c] కోటలో#
అతన్ని చంపారు. **21** షిమాతు కుమారుడైన
యోజాకారు, షోమేరు కుమారుడైన యెహో
జాబాదు అనే అతని సేవకులు అతని మీద
దాడిచేసి చంపారు.[d] అతన్ని దావీదు నగ
రంలో తన పూర్వీకులతోపాటు పాతిపెట్టారు.
అతని స్థానంలో అతని కుమారుడు అమజ్యా
రాజయ్యాడు.[e]

**13** యూదా రాజూ అహజ్యా[f] కుమా
రుడూ అయిన యెహోయాషు[g] పరి
పాలనలోని 23వ సంవత్సరంలో, యెహూ
కుమారుడైన యెహోయాహాజు[h] సమర
యలో ఇశ్రాయేలు మీద రాజయ్యాడు. అతను
17 సంవత్సరాలు పరిపాలించాడు. **2** యెహో
యాహాజు యెహోవా దృష్టికి చెడు చేస్తూ
వచ్చాడు, అతను నెబాతు కుమారుడైన యరొ
బాము ఇశ్రాయేలుతో చేయించిన పాపాన్నే[i]
చేస్తూ వచ్చాడు. అతను దాని నుండి పక్కకు
మళ్లలేదు. **3** కాబట్టి యెహోవా కోపం[j] ఇశ్రా
యేలు మీద రగులుకుంది;[k] ఆయన ఇశ్రా
యేలును సిరియా రాజైన హజాయేలు చేతికి,[l]
అతని కుమారుడైన బెన్హదదు[m] చేతికి అప్ప
గిస్తూ వచ్చాడు.

**4** కొంతకాలానికి, యెహోయాహాజు
యెహోవా అనుగ్రహం కోసం వేడుకున్నప్పుడు
యెహోవా అతని ప్రార్థన విన్నాడు. సిరియా
రాజు ఇశ్రాయేలు ప్రజల్ని అణచివేయడం
ఆయన చూశాడు.[n] **5** కాబట్టి సిరియా చేతిలో
నుండి ఇశ్రాయేలు ప్రజల్ని విడిపించడానికి
యెహోవా వాళ్లకు ఒక రక్షకుణ్ణి ఇచ్చాడు.[o]

**12వ అధ్యా.**
a 2ది 24:11
b 2రా 22:4-6; 2ది 24:12
c సం 10:2; 2ది 5:12
d 2ది 24:14
e 2రా 22:7
f లేవీ 5:15
g లేవీ 7:7; సం 18:8
h 1రా 19:15; 2రా 8:13; 2రా 10:32
i 1ది 18:1
j 2ది 24:23

**2వ వరుస**
a 1రా 15:18; 2రా 16:8; 2రా 18:15
b 2ది 24:25, 26; 2ది 25:27
c 2స 5:9; 1రా 9:15, 24; 2ది 32:5
d 2రా 14:1, 5
e 2ది 24:27

**13వ అధ్యా.**
f 2రా 8:26; 2రా 9:27
g 2రా 11:2, 21
h 2రా 10:30, 35
i 1రా 12:28-30; 1రా 13:33; 1రా 14:16
j హెబ్రీ 12:29
k లేవీ 26:14, 17
l 1రా 19:17; 2రా 8:12
m 2రా 13:24
n నిర్గ 3:7; న్యా 10:16; 2రా 14:26, 27
o నెహె 9:27

**12:10** *లేదా "సంచుల్లో పెట్టి." అక్ష., "కట్టి."

**12:20** *ఈ హీబ్రూ పదం, కోటలాంటి నిర్మాణాన్ని సూచిస్తుండవచ్చు. అక్ష., "మట్టిదిబ్బ." #లేదా "బేత్ మిల్లో దగ్గర."

దాంతో ఇశ్రాయేలీయులు ముందులాగే* తమ
ఇళ్లలో నివసించగలిగారు. 6 (అయితే వాళ్లు,
యరొబాము ఇశ్రాయేలుతో చేయించిన యరొ
బాము ఇంటివాళ్ల పాపాన్ని విడిచిపెట్టలేదు.[a]
ఇశ్రాయేలీయులు ఆ పాపాన్ని చేస్తూనే ఉన్నారు,
సమరయలో పూజా కర్ర*[b] అలాగే ఉంది.)
7 యెహోయాహాజు సైన్యంలో 50 మంది గుర్రపు
రౌతులు, 10 రథాలు, 10,000 మంది సైని
కులు మాత్రమే మిగిలారు. ఎందుకంటే సిరియా
రాజు, గోధుమలు నూర్చేటప్పుడు దుమ్మును
తొక్కినట్టు వాళ్లను తొక్కి[c] నాశనం చేశాడు.[d]

8 యెహోయాహాజు మిగతా చరిత్ర, అంటే
అతను చేసిన పనులన్నిటి గురించి, అతని
పరాక్రమ కార్యాల గురించి ఇశ్రాయేలు రాజుల
చరిత్ర గ్రంథంలో రాయబడివుంది. 9 తర్వాత
యెహోయాహాజు చనిపోయాడు.* అతన్ని సమ
రయలో పాతిపెట్టారు;[e] అతని స్థానంలో అతని
కుమారుడు యెహోయాషు రాజయ్యాడు.

10 యూదా రాజైన యెహోయాషు పరి
పాలనలోని 37వ సంవత్సరంలో, యెహోయా
హాజు కుమారుడైన యెహోయాషు[f] సమర
యలో ఇశ్రాయేలు మీద రాజయ్యాడు. అతను
16 సంవత్సరాలు పరిపాలించాడు. 11 అతను
యెహోవా దృష్టికి చెడు చేస్తూ వచ్చాడు,
అతను నెబాతు కుమారుడైన యరొబాము ఇశ్రా
యేలుతో చేయించిన పాపాలన్నిటినీ విడిచిపెట్ట
కుండా వాటిని చేస్తూ వచ్చాడు.[g]

12 యెహోయాషు మిగతా చరిత్ర గురించి,
అంటే అతను చేసిన పనులన్నిటి గురించి, అతని
పరాక్రమ కార్యాల గురించి, అతను యూదా
రాజైన అమజ్యాతో ఎలా యుద్ధం చేశాడనే[h] దాని
గురించి ఇశ్రాయేలు రాజుల చరిత్ర గ్రంథంలో
రాయబడివుంది. 13 తర్వాత యెహోయాషు
చనిపోయాడు,* అతని సింహాసనం మీద యరొ
బాము#[i] కూర్చున్నాడు. యెహోయాషును ఇశ్రా
యేలు రాజులతోపాటు సమరయలో పాతి
పెట్టారు.[j]

14 తర్వాత ఎలీషాకు[a] జబ్బు చేసింది,
ఆ అనారోగ్యంతోనే కొంతకాలానికి అతను చని
పోయాడు. అతను అనారోగ్యంగా ఉన్నప్పుడు
ఇశ్రాయేలు రాజైన యెహోయాషు అతని దగ్గరికి
వచ్చి అతని గురించి ఏడుస్తూ, "నా తండ్రీ!
నా తండ్రీ! ఇశ్రాయేలు రథం, దాని గుర్రపు
రౌతులు!" అన్నాడు.[b] 15 అప్పుడు ఎలీషా
అతనితో, "విల్లును, బాణాల్ని తీసుకో" అన్నాడు.
అతను ఒక విల్లును, బాణాల్ని తీసుకున్నాడు.
16 తర్వాత ఎలీషా ఇశ్రాయేలు రాజుతో,
"విల్లును నీ చేతిలోకి తీసుకో" అన్నాడు.
అతను దాన్ని చేతిలోకి తీసుకున్నాడు. ఎలీషా
తన చేతుల్ని రాజు చేతుల మీద ఉంచాడు.
17 తర్వాత ఎలీషా, "తూర్పు వైపున్న కిటికీ
తెరువు" అన్నాడు. రాజు ఆ కిటికీ తెరిచాడు.
అప్పుడు ఎలీషా, "బాణం వేయి!" అన్నాడు.
అతను బాణం వేశాడు. అప్పుడు ఎలీషా,
"యెహోవా విజయ* బాణం, సిరియా మీద
విజయ* బాణం! నువ్వు సిరియాను పూర్తిగా
నాశనం చేసేంతవరకు ఆఫెకు[c] దగ్గర సిరియా
వాళ్లను ఓడిస్తావు"# అన్నాడు.

18 తర్వాత ఎలీషా, "బాణాలు తీసుకో"
అన్నాడు. ఇశ్రాయేలు రాజు బాణాలు తీసు
కున్నాడు. అప్పుడు ఎలీషా అతనితో, "నేలను
కొట్టు" అన్నాడు. అతను నేలను మూడుసార్లు
కొట్టి ఆపేశాడు. 19 అది చూసినప్పుడు సత్య
దేవుని సేవకునికి రాజు మీద చాలా కోపం
వచ్చింది. ఎలీషా రాజుతో ఇలా అన్నాడు:
"నువ్వు నేలను ఐదారుసార్లు కొట్టివుండాల్సింది!
అప్పుడు నువ్వు సిరియాను పూర్తిగా నాశనం
చేసేంతవరకు వాళ్లను ఓడించేవాడివి, కానీ
ఇప్పుడు నువ్వు సిరియావాళ్లను మూడుసార్లు
మాత్రమే ఓడిస్తావు."[d]

20 తర్వాత ఎలీషా చనిపోయాడు, అతన్ని
సమాధి చేశారు. సంవత్సరం ప్రారంభంలో*
మోయాబీయుల దోపిడీ ముఠాలు[e] దేశంలోకి
వచ్చేవి. 21 చనిపోయిన ఒకతన్ని పాతిపెడు
తున్న కొంతమంది ఆ దోపిడీ ముఠాను చూశారు.
వెంటనే వాళ్లు ఆ శవాన్ని ఎలీషా సమాధిలో

**13వ అధ్యా.**
a 2రా 10:29; 2రా 17:21
b ద్వితీ 7:5; 1రా 14:15; 1రా 16:33
c ఆమో 1:3
d 2రా 8:12; 2రా 10:32
e 2రా 10:35
f 2రా 14:1
g 2రా 10:29
h 2రా 14:8, 13
i 2రా 14:28
j 2రా 10:35; 2రా 13:9

**2వ వరుస**
a 1రా 19:16
b 2రా 2:11, 12
c 1స 29:1; 1రా 20:26
d 2రా 13:25
e 2రా 1:1; 2రా 24:2

**13:5** *అంటే ప్రశాంతంగా, సురక్షితంగా. **13:6** *పదకోశం చూడండి. **13:9, 13** *అక్ష., "తన పూర్వీకులతో నిద్రించాడు." **13:13** #అంటే, యరొబాము II.

**13:17** *లేదా "రక్షణ." #లేదా "హతం చేస్తావు." **13:20** *బహుశా వసంతకాలంలో కావచ్చు.

పడేసి అక్కడి నుండి పారిపోయారు. ఎలీషా
ఎముకలు తాకగానే అతను బ్రతికి,[a] లేచి నిల
బడ్డాడు.
**22** సిరియా రాజైన హజాయేలు[b] యెహో
యాహాజు రోజులన్నిట్లో ఇశ్రాయేలును అణచి
వేశాడు.[c] **23** అయితే, యెహోవా అబ్రాహా
ముతో,[d] ఇస్సాకుతో,[e] యాకోబుతో చేసిన
ఒప్పందాన్ని బట్టి[f] వాళ్లమీద అనుగ్రహం, కరుణ,
శ్రద్ధ చూపించాడు.[g] ఆయన వాళ్లను నాశనం
చేయాలనుకోలేదు, ఈ రోజు వరకు ఆయన
వాళ్లను తన ఎదుట నుండి వెళ్లగొట్టలేదు.
**24** సిరియా రాజైన హజాయేలు చనిపోయి
నప్పుడు, అతని స్థానంలో అతని కుమా
రుడు బెన్హదదు రాజయ్యాడు. **25** యెహోయా
హాజు కుమారుడైన యెహోయాషు, హజాయేలు
కుమారుడైన బెన్హదదు దగ్గర నుండి కొన్ని
నగరాల్ని తిరిగి స్వాధీనం చేసుకున్నాడు.
హజాయేలు వాటిని గతంలో యెహోయా
హాజుతో యుద్ధం చేసినప్పుడు ఆక్రమించుకు
న్నాడు. యెహోయాషు బెన్హదదును మూడుసార్లు
ఓడించి,*[h] ఆ ఇశ్రాయేలు నగరాల్ని మళ్లీ
స్వాధీనం చేసుకున్నాడు.

**14** ఇశ్రాయేలు రాజూ యెహోయాహాజు
కుమారుడూ అయిన యెహోయాషు[i]
పరిపాలనలోని రెండో సంవత్సరంలో, యూదా
రాజైన యెహోయాషు కుమారుడు అమజ్యా
రాజయ్యాడు. **2** రాజైనప్పుడు అతనికి 25
ఏళ్లు, అతను యెరూషలేములో 29 సంవత్స
రాలు పరిపాలించాడు. అతని తల్లి యెరూషలే
ముకు చెందిన యెహోయద్దీను.[j] **3** అమజ్యా
యెహోవా దృష్టిలో సరైనది చేస్తూ వచ్చాడు,
కానీ తన పూర్వీకుడైన దావీదులా నడుచుకో
లేదు.[k] అతను ప్రతీది తన తండ్రి యెహోయాషు
చేసినట్టు చేశాడు.[l] **4** అయితే, ఉన్నత స్థలాలు
మాత్రం తీసేయబడలేదు;[m] ప్రజలు ఇంకా
ఉన్నత స్థలాల మీద బలులు అర్పిస్తూ, వాటి
పొగ పైకిలేచేలా చేస్తూనే ఉన్నారు.[n] **5** రాజ్యం
పూర్తిగా తన అధీనంలోకి రాగానే అతను,
రాజైన తన తండ్రిని చంపిన సేవకుల్ని
చంపాడు.[o] **6** అయితే, “కుమారుల పాపాల్ని
బట్టి తండ్రులకు మరణశిక్ష విధించకూడదు,
తండ్రుల పాపాల్ని బట్టి కుమారులకు మరణశిక్ష
విధించకూడదు; ప్రతి ఒక్కరికీ వాళ్లవాళ్ల పాపాల్ని
బట్టే మరణశిక్ష విధించాలి”[a] అని మోషే
ధర్మశాస్త్ర గ్రంథంలో రాయబడిన యెహోవా
ఆజ్ఞ ప్రకారం అతను హంతకుల కుమా
రుల్ని చంపలేదు. **7** అతను ఉప్పులోయలో
10,000 మంది ఎదోమీయుల్ని[b] హతం చేశాడు,[c]
యుద్ధం చేసి సెల నగరాన్ని స్వాధీనం చేసు
కున్నాడు;[d] దాన్ని ఈ రోజు వరకు యొక్తయేలు
అని పిలుస్తున్నారు.
**8** తర్వాత అమజ్యా, ఇశ్రాయేలు రాజైన
యెహూ మనవడూ యెహోయాహాజు కుమా
రుడూ అయిన యెహోయాషు దగ్గరికి సందే
శకుల్ని పంపించి, “రా, మనం యుద్ధంలో తల
పడదాం” అన్నాడు.[e] **9** దానికి ఇశ్రాయేలు
రాజైన యెహోయాషు, యూదా రాజైన
అమజ్యాకు ఈ సందేశం పంపించాడు: “లెబానో
నులోని ముళ్లపొద లెబానోనులోని దేవదారు
చెట్టు దగ్గరికి, ‘నా కుమారునికి నీ కూతుర్ని
ఇచ్చి పెళ్లి చేయి’ అని సందేశం పంపిం
చింది. అయితే లెబానోనుకు చెందిన ఒక అడవి
మృగం ఆ దారిలో వెళ్తూ ఆ ముళ్లపొదను తొక్కే
సింది. **10** నిజమే, నువ్వు ఎదోమును ఓడిం
చావు,[f] దాన్నిబట్టి నీ హృదయం గర్వపడు
తోంది. నీ ఘనతను ఆస్వాదించు, అయితే
నువ్వు నీ రాజభవనంలోనే ఉండిపో. నువ్వు
విపత్తును కొనితెచ్చుకోవడం, నువ్వూ నీతో
పాటు యూదా నాశనం కావడం ఎందుకు?”
**11** కానీ అమజ్యా వినలేదు.[g]
దాంతో ఇశ్రాయేలు రాజైన యెహోయాషు
బయల్దేరాడు. యూదాకు చెందిన బేత్షెమెషు[h]
దగ్గర అతనూ, యూదా రాజైన అమజ్యా
తలపడ్డారు.[i] **12** యూదా ఇశ్రాయేలు చేతిలో
ఓడిపోయింది, దాంతో వాళ్లలో ప్రతీ ఒక్కరు
వాళ్ల ఇంటికి* పారిపోయారు. **13** ఇశ్రా
యేలు రాజైన యెహోయాషు, బేత్షెమెషు దగ్గర
అహజ్యా మనవడూ యెహోయాషు కుమారుడూ
యూదా రాజూ అయిన అమజ్యాను పట్టుకొని
యెరూషలేముకు వచ్చాడు; అతను ఎఫ్రాయిము

**13వ అధ్యా.**
a యోహా 11:44; హెబ్రీ 11:35
b 1రా 19:15
c 2రా 8:12; 2రా 10:32
d ఆది 13:14-16
e ఆది 26:3
f ఆది 28:13; కీర్త 105:8; మీకా 7:20
g 2రా 14:26, 27
h 2రా 13:19

**14వ అధ్యా.**
i 2రా 13:10
j 2ది 25:1-4
k 1రా 15:5
l 2ది 24:2
m 1రా 15:14
n 2రా 12:1, 3
o 2రా 12:20; 2ది 24:25

**2వ వరుస**
a ద్వితీ 24:16
b 2రా 8:20
c 2స 8:13; 1ది 18:12
d 2ది 25:11, 12
e 2ది 25:17-19
f 2రా 14:7
g 2ది 25:15, 16
h యెహో 15:10, 12; యెహో 21:8, 16
i 2ది 25:20-24

13:25 *లేదా “హతం చేసి.”

14:12 *అక్ష., “డేరాకు.”

ద్వారం[a] నుండి మూల ద్వారం[b] వరకు యెరూష
లేము ప్రాకారాన్ని 400 మూరలు* పడగొట్టాడు.
**14** అతను యెహోవా మందిరంలో, రాజభవనం
ఖజానాల్లో ఉన్న మొత్తం వెండిబంగారాల్ని, వస్తు
వులన్నిటినీ, అలాగే బందీలను తీసుకొని సమర
యకు తిరిగొచ్చాడు.
**15** యెహోయాషు మిగతా చరిత్ర, అంటే
అతను చేసిన పనుల గురించి, అతని పరాక్రమ
కార్యాల గురించి, అతను యూదా రాజైన
అమజ్యాతో ఎలా పోరాడాడనే దాని గురించి
ఇశ్రాయేలు రాజుల చరిత్ర గ్రంథంలో రాయ
బడివుంది. **16** తర్వాత యెహోయాషు చని
పోయాడు;* అతన్ని ఇశ్రాయేలు రాజులతోపాటు
సమరయలో పాతిపెట్టారు;[c] అతని స్థానంలో
అతని కుమారుడు యరొబాము#[d] రాజయ్యాడు.
**17** ఇశ్రాయేలు రాజూ యెహోయాహాజు
కుమారుడూ అయిన యెహోయాషు చనిపో
యిన తర్వాత,[e] యూదా రాజూ యెహోయాషు
కుమారుడూ అయిన అమజ్యా[f] 15 సంవత్స
రాలు జీవించాడు.[g] **18** అమజ్యా మిగతా
చరిత్ర, యూదా రాజుల చరిత్ర గ్రంథంలో రాయ
బడివుంది. **19** తర్వాత యెరూషలేములో
కొంతమంది అతని మీద కుట్ర పన్నారు;[h] దాంతో
అతను లాకీషుకు పారిపోయాడు, కానీ
వాళ్లు అతని వెనక లాకీషుకు మనుషుల్ని
పంపించి అతన్ని అక్కడ చంపించారు.
**20** అతని శవాన్ని గుర్రాల మీద వెనక్కి తీసు
కొచ్చి, యెరూషలేములోని దావీదు నగ
రంలో అతని పూర్వీకులతోపాటు పాతిపెట్టారు.[i]
**21** తర్వాత యూదా ప్రజలందరూ అమజ్యా
స్థానంలో అతని కుమారుడు అజర్యాను*[j]
రాజును చేశారు. అప్పుడు అతని వయసు
16 ఏళ్లు.[k] **22** రాజు* చనిపోయిన# తర్వాత,
అజర్యా ఏలతు[a] నగరాన్ని తిరిగి నిర్మించి, దాన్ని
మళ్లీ యూదా వశం చేశాడు.[b]
**23** యూదా రాజూ యెహోయాషు కుమా
రుడూ అయిన అమజ్యా పరిపాలనలోని 15వ
సంవత్సరంలో, ఇశ్రాయేలు రాజైన యెహో
యాషు కుమారుడు యరొబాము[c] సమరయలో
రాజయ్యాడు; అతను 41 సంవత్సరాలు పరిపా
లించాడు. **24** అతను యెహోవా దృష్టికి చెడు
చేస్తూనే ఉన్నాడు. అతను నెబాతు కుమారుడైన
యరొబాము ఇశ్రాయేలుతో చేయించిన పాపా
లన్నిటినీ విడిచిపెట్టలేదు.[d] **25** అతను లెబో-
హమాతు*[e] నుండి అరాబా సముద్రం#[f] వరకు
ఇశ్రాయేలు సరిహద్దును మళ్లీ స్వాధీనం చేసు
కున్నాడు. ఇశ్రాయేలు దేవుడైన యెహోవా, గత్-
హెపెరుకు[g] చెందిన ప్రవక్తా అమిత్తయి కుమా
రుడూ అయిన యోనా[h] అనే తన సేవకుని
ద్వారా చెప్పిన మాట ప్రకారం అది జరిగింది.
**26** ఎందుకంటే ఇశ్రాయేలు ప్రజలు పడుతున్న
తీవ్రమైన వేదనల్ని యెహోవా చూశాడు.[i] ఇశ్రా
యేలుకు సహాయం చేయడానికి ఎవ్వరూ లేరు;
కనీసం నిస్సహాయులు, బలహీనులు కూడా లేరు.
**27** అయితే, ఇశ్రాయేలు పేరును ఆకాశం
కింద నుండి తుడిచివేయనని యెహోవా వాగ్దానం
చేశాడు[j] కాబట్టి, ఆయన వాళ్లను యెహోయాషు
కుమారుడైన యరొబాము ద్వారా కాపాడాడు.[k]
**28** యరొబాము మిగతా చరిత్ర, అంటే
అతను చేసిన పనులన్నిటి గురించి, అతని
పరాక్రమ కార్యాల గురించి, అతను ఎలా యుద్ధం
చేశాడో, అతను దమస్కు,[l] హమాతు[m] నగరాల్ని
ఎలా ఇశ్రాయేలులోని యూదా వశం చేశాడో
ఇశ్రాయేలు రాజుల చరిత్ర గ్రంథంలో రాయబడి
వుంది. **29** తర్వాత యరొబాము చనిపోయి,*
తన పూర్వీకులైన ఇశ్రాయేలు రాజులతోపాటు
పాతిపెట్టబడ్డాడు; అతని స్థానంలో అతని కుమా
రుడు జెకర్యా[n] రాజయ్యాడు.

**15** ఇశ్రాయేలు రాజైన యరొబాము#
పరిపాలనలోని 27వ సంవత్సరంలో,
యూదా రాజైన అమజ్యా[o] కుమారుడు

**14:13** *దాదాపు 178 మీటర్లు (584 అడుగులు). అనుబంధం B14 చూడండి. **14:16** *అక్ష., "తన పూర్వీకులతో నిద్రించాడు." **14:16; 15:1** #అంటే, యరొబాము II. **14:21** *"యెహోవా సహాయం చేశాడు" అని అర్థం. 2 రాజులు 15:13; 2 దిన వృత్తాంతాలు 26:1-23; యెషయా 6:1; జెకర్యా 14:5లో అతను ఉజ్జియా అని పిలవబడ్డాడు. **14:22** *అంటే, అతని తండ్రైన అమజ్యా. #అక్ష., "తన పూర్వీకులతో నిద్రించిన."

**14:25** *లేదా "హమాతు ప్రవేశ ద్వారం." #అంటే, ఉప్పు సముద్రం, లేదా మృత సముద్రం. **14:29** *అక్ష., "తన పూర్వీకులతో నిద్రించి."

**14వ అధ్యా.**
a నెహె 8:16; నెహె 12:38, 39
b యిర్మీ 31:38; జెక 14:10
c 2రా 10:35; 2రా 13:9
d హోషే 1:1; ఆమో 1:1; ఆమో 7:10
e 2రా 13:10
f 2రా 14:1
g 2ది 25:25-28
h 2రా 12:20
i 1రా 2:10
j మత్త 1:8
k 2రా 15:1, 2; 2ది 26:1

**2వ వరుస**
a ద్వితీ 2:8; 1రా 9:26; 2రా 16:6
b 2ది 26:2
c హోషే 1:1; ఆమో 1:1
d 1రా 12:28-30; 1రా 13:34; కీర్త 106:20
e సం 13:21; సం 34:2, 7, 8
f ద్వితీ 3:16, 17
g యెహో 19:10, 13
h యోనా 1:1; మత్త 12:39
i నిర్గ 3:7; న్యా 10:16; కీర్త 106:43, 44
j యిర్మీ 31:20
k 2రా 13:4, 5
l 2స 8:6
m 2ది 8:3
n 2రా 15:8

**15వ అధ్యా.**
o 2రా 14:1

అజర్యా*[a] రాజయ్యాడు.[b] **2** రాజైనప్పుడు
అతని వయసు 16 ఏళ్లు, అతను యెరూ
షలేములో 52 సంవత్సరాలు పరిపాలిం
చాడు. అతని తల్లి యెరూషలేముకు చెందిన
యెకొల్యా. **3** అతను తన తండ్రి అమజ్యాలాగే
యెహోవా దృష్టిలో సరైనది చేస్తూ వచ్చాడు.[c]
**4** అయితే, ఉన్నత స్థలాలు మాత్రం తీసేయబడ
లేదు,[d] ప్రజలు ఇంకా ఉన్నత స్థలాల మీద
బలులు అర్పిస్తూ, వాటి పొగ పైకిలేచేలా
చేస్తూనే ఉన్నారు.[e] **5** యెహోవా అజర్యాను
మొత్తడంతో అతను చనిపోయే రోజు వరకు కుష్ఠు
రోగిగానే[f] ఉన్నాడు. అతను వేరుగా ఒక ఇంట్లో
ఉన్నాడు.[g] ఆ సమయంలో రాజు కుమారుడైన
యోతాము[h] రాజభవనాన్ని చూసుకుంటూ దేశ
ప్రజలకు న్యాయం తీరుస్తూ ఉన్నాడు.[i]
**6** అజర్యా[j] మిగతా చరిత్ర, అంటే అతను చేసిన
పనులన్నీ యూదా రాజుల చరిత్ర గ్రంథంలో
రాయబడివున్నాయి. **7** తర్వాత అజర్యా చని
పోయాడు.*[k] అతన్ని దావీదు నగరంలో
అతని పూర్వీకులతోపాటు పాతిపెట్టారు; అతని
స్థానంలో అతని కుమారుడు యోతాము
రాజయ్యాడు.

**8** యూదా రాజైన అజర్యా[l] పరిపాలన
లోని 38వ సంవత్సరంలో, యరొబాము
కుమారుడైన జెకర్యా[m] సమరయలో ఇశ్రా
యేలు మీద రాజయ్యాడు; అతను ఆరు
నెలలు పరిపాలించాడు. **9** అతను తన పూర్వీ
కుల్లాగే యెహోవా దృష్టికి చెడు చేశాడు.
అతను నెబాతు కుమారుడైన యరొబాము ఇశ్రా
యేలుతో చేయించిన పాపాల్ని విడిచిపెట్టలేదు.[n]
**10** తర్వాత యాబేషు కుమారుడైన షల్లూము
అతని మీద కుట్రపన్ని, ఇబ్లెయాము[o] దగ్గర
అతన్ని చంపాడు.[p] అతన్ని చంపి అతని స్థానంలో
షల్లూము రాజయ్యాడు. **11** జెకర్యా మిగతా
చరిత్ర, ఇశ్రాయేలు రాజుల చరిత్ర గ్రంథంలో
రాయబడివుంది. **12** యెహోవా యెహూతో,
"నీ కుమారులు నాలుగు తరాల వరకు[a] ఇశ్రా
యేలు సింహాసనం మీద కూర్చుంటారు"[b] అని
చెప్పిన మాట ఆ విధంగా నెరవేరింది.

**13** యూదా రాజైన ఉజ్జియా*[c] పరిపాల
నలోని 39వ సంవత్సరంలో యాబేషు కుమా
రుడైన షల్లూము రాజయ్యాడు; అతను సమర
యలో ఒక నెల పరిపాలించాడు. **14** తర్వాత
గాదీ కుమారుడైన మెనహేము తిర్సా[d] నుండి
సమరయకు వచ్చి, యాబేషు కుమారుడైన షల్లూ
మును చంపాడు.[e] తర్వాత అతని స్థానంలో మెన
హేము రాజయ్యాడు. **15** షల్లూము మిగతా
చరిత్ర గురించి, అతను పన్నిన కుట్ర గురించి
ఇశ్రాయేలు రాజుల చరిత్ర గ్రంథంలో రాయ
బడివుంది. **16** మెనహేము తిప్సహుకు వచ్చి
నప్పుడు ఆ నగరంవాళ్లు ద్వారాలు తీయలేదు
కాబట్టి, అతను తిర్సా నుండి తిప్సహు మీదికి
వచ్చి దానిలో, దాని చుట్టుపక్కల ప్రాంతంలో
ఉన్నవాళ్లందర్నీ చంపాడు. అందులోని గర్భిణీ
స్త్రీల కడుపులు చీల్చాడు.

**17** యూదా రాజైన అజర్యా పరిపాలన
లోని 39వ సంవత్సరంలో, గాదీ కుమారు
డైన మెనహేము ఇశ్రాయేలు మీద రాజయ్యాడు;
అతను సమరయలో పది సంవత్సరాలు పరిపా
లించాడు. **18** అతను యెహోవా దృష్టికి చెడు
చేస్తూ ఉన్నాడు. అతను బ్రతికున్నంత కాలం
నెబాతు కుమారుడైన యరొబాము ఇశ్రాయే
లుతో చేయించిన పాపాలన్నిటినీ విడిచిపెట్ట
లేదు.[f] **19** అష్షూరు రాజైన పూలు[g] ఇశ్రా
యేలు దేశం మీద దాడి చేయడానికి వచ్చాడు;
అప్పుడు మెనహేము, రాజ్యాన్ని సుస్థిరం చేసు
కోవడానికి తనకు సహాయం చేసినందుకు అత
నికి 1,000 తలాంతుల* వెండిని ఇచ్చాడు.[h]
**20** అష్షూరు రాజుకు వెండిని ఇవ్వడానికి, మెన
హేము ప్రముఖులైన ధనవంతుల్లో ఒక్కొక్కరి
నుండి 50 షెకెల్‌ల* వెండి వసూలు చేశాడు.[i]
అప్పుడు అష్షూరు రాజు దాడి విరమించు
కొని వెళ్లిపోయాడు. **21** మెనహేము[j] మిగతా

**15:1** *"యెహోవా సహాయం చేశాడు" అని అర్థం. 2 రాజులు 15:13; 2 దినవృత్తాంతాలు 26:1-23; యెషయా 6:1; జెకర్యా 14:5లో అతను ఉజ్జియా అని పిలవబడ్డాడు. **15:7** *అక్ష., "తన పూర్వీకులతో నిద్రించాడు."

**15:13** *ఇది అజర్యాకు ఇంకో పేరు. **15:19** *అప్పట్లో ఒక తలాంతు 34.2 కిలోలతో సమానం. అనుబంధం B14 చూడండి. **15:20** *అప్పట్లో ఒక షెకెల్ 11.4 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి.

**15వ అధ్యా.**
a 2రా 14:21
b 2ది 26:1, 3
c 2ది 26:4, 5
d సం 33:52
e ద్వితీ 12:13, 14; 1రా 22:41, 43; 2రా 14:1, 4
f సం 12:10; 2రా 5:27
g లేవీ 13:45, 46
h 2రా 15:32
i 2ది 26:16-21
j 2ది 26:22, 23
k యెష 6:1
l 2రా 14:21
m 2రా 14:29
n 1రా 12:28-30; 1రా 13:33; 1రా 14:16
o యెహో 17:11
p హోషే 1:4; ఆమో 7:9

**2వ వరుస**
a 2రా 13:1, 10; 2రా 14:23, 29
b 2రా 10:30
c 2ది 26:1
d 1రా 14:17; 1రా 15:21; 1రా 16:8, 17
e 2రా 15:10
f 1రా 12:28-30; 1రా 13:33; 1రా 14:16
g 1ది 5:26
h 2రా 12:18; 2రా 16:8
i 2రా 23:35
j 2రా 15:14

చరిత్ర, అంటే అతను చేసిన పనులన్నీ ఇశ్రాయేలు రాజుల చరిత్ర గ్రంథంలో రాయబడివున్నాయి.
22 తర్వాత మెనహేము చనిపోయాడు.* అతని స్థానంలో అతని కుమారుడు పెకహ్యా రాజయ్యాడు.

23 యూదా రాజైన అజర్యా పరిపాలనలోని 50వ సంవత్సరంలో మెనహేము కుమారుడైన పెకహ్యా సమరయలో ఇశ్రాయేలు మీద రాజయ్యాడు; అతను రెండు సంవత్సరాలు పరిపాలించాడు.
24 అతను యెహోవా దృష్టికి చెడు చేస్తూ ఉన్నాడు. అతను నెబాతు కుమారుడైన యరొబాము ఇశ్రాయేలుతో చేయించిన పాపాల్ని విడిచిపెట్టలేదు.[a]
25 తర్వాత పెకహ్యా సహాయాధికారీ రెమల్యా కుమారుడూ అయిన పెకహు[b] అతని మీద కుట్ర పన్ని అర్గోబు, అరీహేనులతో కలిసి అతన్ని సమరయలో రాజభవనంలోని పటిష్ఠమైన బురుజులో చంపాడు. అతని వెంట 50 మంది గిలాదు మనుషులు ఉన్నారు; అతను పెకహ్యాను చంపి అతని స్థానంలో రాజయ్యాడు.
26 పెకహ్యా మిగతా చరిత్ర, అంటే అతను చేసిన పనులన్నీ ఇశ్రాయేలు రాజుల చరిత్ర గ్రంథంలో రాయబడివున్నాయి.

27 యూదా రాజైన అజర్యా పరిపాలనలోని 52వ సంవత్సరంలో, రెమల్యా కుమారుడైన పెకహు[c] సమరయలో ఇశ్రాయేలు మీద రాజయ్యాడు; అతను 20 సంవత్సరాలు పరిపాలించాడు.
28 అతను యెహోవా దృష్టికి చెడు చేస్తూ ఉన్నాడు. అతను నెబాతు కుమారుడైన యరొబాము ఇశ్రాయేలుతో చేయించిన పాపాల్ని విడిచిపెట్టలేదు.[d]
29 ఇశ్రాయేలు రాజైన పెకహు రోజుల్లో, అష్షూరు రాజైన తిగ్లత్పిలేసెరు[e] ఈయోను, ఆబేల్-బేత్-మయకా,[f] యానోహా, కెదెషు,[g] హాసోరు, గిలాదు,[h] గలిలయ ప్రాంతాలమీద, నఫ్తాలి ప్రాంతమంతటి[i] మీద దాడిచేసి వాటిని స్వాధీనం చేసుకున్నాడు. అతను అక్కడి నివాసుల్ని అష్షూరుకు బందీలుగా తీసుకెళ్లాడు.[j]
30 తర్వాత ఏలా కుమారుడైన హోషేయ[k] రెమల్యా కుమారుడైన పెకహు మీద కుట్రపన్ని, అతని మీద దాడిచేసి చంపాడు; అతను ఉజ్జియా కుమారుడైన యోతాము[a] పరిపాలనలోని 20వ సంవత్సరంలో పెకహు స్థానంలో రాజయ్యాడు.
31 పెకహు మిగతా చరిత్ర, అంటే అతను చేసిన పనులన్నీ ఇశ్రాయేలు రాజుల చరిత్ర గ్రంథంలో రాయబడివున్నాయి.

32 ఇశ్రాయేలు రాజూ రెమల్యా కుమారుడూ అయిన పెకహు పరిపాలనలోని రెండో సంవత్సరంలో, యూదా రాజైన ఉజ్జియా[b] కుమారుడు యోతాము[c] రాజయ్యాడు.
33 రాజైనప్పుడు అతని వయసు 25 ఏళ్లు; అతను యెరూషలేములో 16 సంవత్సరాలు పరిపాలించాడు. అతని తల్లి సాదోకు కూతురైన యెరూషా.[d]
34 యోతాము తన తండ్రి ఉజ్జియాలాగే యెహోవా దృష్టిలో సరైనది చేస్తూ వచ్చాడు.[e]
35 అయితే, ఉన్నత స్థలాలు మాత్రం తీసేయబడలేదు, ప్రజలు ఇంకా ఉన్నత స్థలాల మీద బలులు అర్పిస్తూ, వాటి పొగ పైకిలేచేలా చేస్తూనే ఉన్నారు.[f] యెహోవా మందిర పైద్వారాన్ని కట్టించింది ఈ యోతామే.[g]
36 యోతాము మిగతా చరిత్ర, అంటే అతను చేసిన పనులు యూదా రాజుల చరిత్ర గ్రంథంలో రాయబడివున్నాయి.
37 ఆ రోజుల్లో యెహోవా సిరియా రాజైన రెజీనును, రెమల్యా కుమారుడైన పెకహును[h] యూదా మీదికి పంపించడం మొదలుపెట్టాడు.[i]
38 తర్వాత యోతాము చనిపోయాడు,* అతన్ని తన పూర్వీకుడైన దావీదు నగరంలో అతని పూర్వీకులతోపాటు పాతిపెట్టారు. అతని స్థానంలో అతని కుమారుడు ఆహాజు రాజయ్యాడు.

16 రెమల్యా కుమారుడైన పెకహు పరిపాలనలోని 17వ సంవత్సరంలో, యూదా రాజైన యోతాము కుమారుడు ఆహాజు[j] రాజయ్యాడు.
2 రాజైనప్పుడు అతని వయసు 20 ఏళ్లు, అతను యెరూషలేములో 16 సంవత్సరాలు పరిపాలించాడు. అతను తన పూర్వీకుడైన దావీదు చేసినట్టు తన దేవుడైన యెహోవా దృష్టిలో సరైనది చేయలేదు.[k]
3 బదులుగా, అతను ఇశ్రాయేలు రాజుల మార్గంలో[l] నడిచాడు; అతను, యెహోవా ఇశ్రాయేలీయుల ఎదుట నుండి వెళ్లగొట్టిన దేశాల అసహ్యమైన

15:22, 38 *అక్ష., "తన పూర్వీకులతో నిద్రించాడు."

**15వ అధ్యా.**
a 1రా 12:28-30; 1రా 13:33
b 2ది 28:6
c యెష 7:1, 4
d 1రా 13:33
e 2రా 16:7; 1ది 5:26; 2ది 28:19, 20
f 1రా 15:20
g యెహో 20:7, 9
h సం 32:40
i యెష 9:1
j ద్వితీ 28:64; 2రా 17:22, 23; యెష 8:4
k 2రా 17:1

**2వ వరుస**
a 2ది 27:1
b 2రా 14:21
c 2ది 27:7; మత్త 1:9
d 2ది 27:1
e 2ది 27:2
f సం 33:52; ద్వితీ 12:14
g 2ది 27:3
h 2రా 15:27; 2ది 28:6
i 2రా 16:5; యెష 7:1, 2

**16వ అధ్యా.**
j యెష 1:1; యెష 7:1; హోషే 1:1; మీకా 1:1; మత్త 1:9
k 2ది 28:1-4
l 1రా 12:28-30; 1రా 16:33

ఆచారాల్ని పాటిస్తూ,[a] చివరికి తన సొంత కుమా
రుణ్ణి అగ్నిలో వేసి కాల్చాడు.*[b] **4** అంతేకాదు,
అతను ఉన్నత స్థలాల[c] మీద, కొండల మీద,
పచ్చని ప్రతీ చెట్టు[d] కింద బలులు అర్పిస్తూ, వాటి
పొగ పైకిలేచేలా చేస్తూ వచ్చాడు.

**5** ఆ సమయంలోనే సిరియా రాజైన రెజీను,
ఇశ్రాయేలు రాజూ రెమల్యా కుమారుడూ
అయిన పెకహు యెరూషలేము మీద యుద్ధానికి
వచ్చారు.[e] వాళ్లు ఆహాజు ఉన్న నగరాన్ని ముట్ట
డించారు కానీ దాన్ని స్వాధీనం చేసుకోలేకపో
యారు. **6** అప్పుడే సిరియా రాజైన రెజీను
ఏలతును[f] మళ్లీ ఎదోముకు అప్పగించాడు,
తర్వాత అతను యూదుల్ని* ఏలతు నుండి వెళ్ల
గొట్టాడు. ఎదోమీయులు ఏలతు నగరంలోకి
వచ్చి, ఈ రోజు వరకు అక్కడే ఉన్నారు.
**7** అప్పుడు ఆహాజు, అష్షూరు రాజైన తిగ్లత్పి
లేసెరుకు,[g] "నేను నీ సేవకుణ్ణి, నీ కుమారుణ్ణి.
నువ్వు ఇక్కడికి వచ్చి నా మీద దాడి చేస్తున్న
సిరియా రాజు చేతి నుండి, ఇశ్రాయేలు రాజు చేతి
నుండి నన్ను రక్షించు" అని సందేశం పంపించాడు.
**8** ఆహాజు యెహోవా మందిరంలో, రాజభవన
ఖజానాల్లో ఉన్న వెండిబంగారాల్ని తీసి అష్షూరు
రాజుకు కానుకగా పంపించాడు.[h] **9** దాంతో
అష్షూరు రాజు అతని మనవి విని దమస్కుకు వెళ్లి
దాన్ని స్వాధీనం చేసుకున్నాడు; అక్కడి ప్రజల్ని
కీరుకు బందీలుగా తీసుకెళ్లాడు,[i] రెజీనును
చంపాడు.[j]

**10** తర్వాత, ఆహాజు రాజు అష్షూరు రాజైన
తిగ్లత్పిలేసెరును కలుసుకోవడానికి దమస్కుకు
వెళ్లాడు. ఆహాజు రాజు దమస్కులో ఉన్న బలిపీ
ఠాన్ని చూసి, దాని రూపురేఖల్ని, తయారీ విధా
నాన్ని వివరించే నమూనాను యాజకుడైన ఊరి
యాకు పంపించాడు;[k] **11** దమస్కు నుండి
ఆహాజు రాజు పంపించిన నిర్దేశాలన్నిటి ప్రకారం
యాజకుడైన ఊరియా[l] ఒక బలిపీఠం
కట్టాడు.[m] ఆహాజు రాజు దమస్కు నుండి తిరి
గొచ్చే లోపే యాజకుడైన ఊరియా దాన్ని
కట్టడం పూర్తిచేశాడు. **12** రాజు దమస్కు
నుండి తిరిగొచ్చి బలిపీఠం చూశాడు, అతను

**16:3** *అక్ష., "అగ్ని గుండా దాటించాడు." **16:6** *లేదా "యూదా మనుషుల్ని."

**16వ అధ్యా.**
a ద్వితీ 12:29-31
b లేవీ 20:2, 3; 2ది 33:1, 6; యిర్మీ 7:31
c సం 33:52
d ద్వితీ 12:2
e 2రా 15:37; 2ది 28:5, 6
f 2రా 14:21, 22
g 2రా 15:29
h 1రా 15:18, 19
i ఆమో 1:4, 5
j యెష 9:11
k ద్వితీ 12:30
l యెష 8:2
m యిర్మీ 23:11; యెహె 22:26

**2వ వరుస**
a 2ది 28:22, 23; 2ది 28:25
b 2ది 4:1
c యెష 8:2
d నిర్గ 29:39-41
e 2ది 28:23
f 2రా 16:11
g 1రా 7:27, 28
h 1రా 7:38; 2ది 4:6
i 1రా 7:23, 25
j 2ది 28:24; 2ది 29:19
k 2ది 28:26, 27
l 2రా 18:1; 2ది 29:1; యెష 1:1; హోషే 1:1; మత్త 1:9

దాని దగ్గరికి వెళ్లి దానిమీద అర్పణలు అర్పిం
చాడు.[a] **13** అతను ఆ బలిపీఠం మీద తన
దహనబలుల్ని, ధాన్యార్పణల్ని అర్పించి వాటి
పొగ పైకిలేచేలా చేస్తూ ఉన్నాడు; అంతేకాదు,
దానిమీద పానీయార్పణల్ని పోశాడు, సమాధాన
బలుల రక్తాన్ని చిలకరించాడు. **14** తర్వాత
అతను మందిరం ముందు భాగంలో, యెహోవా
సన్నిధిలో ఉన్న రాగి బలిపీఠాన్ని[b] దాని స్థానంలో
నుండి తీసేశాడు; అది అతను కట్టించిన బలి
పీఠానికి, యెహోవా మందిరానికి మధ్య ఉండేది.
అతను దాన్ని తీసి తన సొంత బలిపీఠానికి ఉత్తరం
వైపున పెట్టించాడు. **15** అప్పుడు ఆహాజు
రాజు యాజకుడైన ఊరియాకు[c] ఇలా ఆజ్ఞా
పించాడు: "పెద్ద బలిపీఠం మీద ఉదయ
కాల దహనబలిని, సాయంకాల ధాన్యార్పణను,[d]
రాజు దహనబలిని, ధాన్యార్పణను, అలాగే ప్రజ
లందరి దహనబలుల్ని, ధాన్యార్పణల్ని, పానీ
యార్పణల్ని దహించు.[e] దహనబలుల రక్తాన్నం
తటినీ, ఇతర బలుల రక్తాన్నంతటినీ నువ్వు
దానిమీదే చిలకరించాలి. రాగి బలిపీఠం విష
యానికొస్తే, దాన్ని ఏమి చేయాలో నేను నిర్ణ
యిస్తాను." **16** ఆహాజు రాజు ఆజ్ఞాపించిన
ప్రతీది యాజకుడైన ఊరియా చేశాడు.[f]

**17** తర్వాత ఆహాజు రాజు, బండ్లకు ఉన్న పక్క
పలకల్ని ముక్కలు చేయించి,[g] వాటిమీద ఉన్న
గంగాళాలు తీయించాడు;[h] రాగి ఎద్దుల మీద
ఉన్న సముద్రాన్ని తీయించి,[i] రాళ్లు పరిచిన నేల
మీద పెట్టించాడు.[j] **18** మందిరంలో విశ్రాంతి
రోజు కోసం కట్టిన మంటపాన్ని, అలాగే రాజు
యెహోవా మందిరంలోకి వచ్చే ప్రవేశ మార్గాన్ని
అతను మందిరం నుండి తొలగించాడు; అతను
ఇదంతా అష్షూరు రాజు కోసం చేశాడు.

**19** ఆహాజు మిగతా చరిత్ర, అంటే అతను
చేసిన పనులు యూదా రాజుల చరిత్ర
గ్రంథంలో రాయబడివున్నాయి.[k] **20** తర్వాత
ఆహాజు చనిపోయాడు;* అతన్ని దావీదు నగ
రంలో తన పూర్వీకులతోపాటు పాతిపెట్టారు;
అతని స్థానంలో అతని కుమారుడు హిజ్కియా#[l]
రాజయ్యాడు.

**16:20** *అక్ష., "తన పూర్వీకులతో నిద్రించాడు." #"యెహోవా బలపరుస్తాడు" అని అర్థం.

**17** యూదా రాజైన ఆహాజు పరిపాలన
లోని 12వ సంవత్సరంలో, ఏలా కుమా
రుడైన హోషేయ[a] సమరయలో ఇశ్రాయేలు మీద
రాజయ్యాడు; అతను తొమ్మిది సంవత్సరాలు
పరిపాలించాడు. **2** అతను యెహోవా దృష్టికి
చెడు చేస్తూ ఉన్నాడు, కానీ తనకు ముందున్న
ఇశ్రాయేలు రాజులంత కాదు. **3** అష్షూరు
రాజైన షల్మనేసెరు హోషేయ మీద దాడి
చేశాడు,[b] దాంతో హోషేయ అతనికి సేవ
కుడై అతనికి కప్పం చెల్లించడం మొదలు
పెట్టాడు.[c] **4** అయితే, హోషేయ తన మీద
కుట్ర పన్నుతున్నాడని అష్షూరు రాజుకు
తెలిసింది. ఎందుకంటే హోషేయ ఐగుప్తు రాజైన
సో దగ్గరికి సందేశకుల్ని పంపించాడు,[d] పైగా
ముందు సంవత్సరాల్లోలాగా అష్షూరు రాజుకు
కప్పం చెల్లించలేదు. దాంతో అష్షూరు రాజు అత
నికి సంకెళ్లు వేసి, చెరసాలలో వేశాడు.

**5** అష్షూరు రాజు దేశం మొత్తం మీద దండె
త్తాడు; అతను సమరయకు వచ్చి, మూడు సంవ
త్సరాలు దాన్ని ముట్టడించాడు. **6** హోషేయ
పరిపాలనలోని తొమ్మిదో సంవత్సరంలో, అష్షూరు
రాజు సమరయను స్వాధీనం చేసుకున్నాడు.[e]
అతను ఇశ్రాయేలు ప్రజల్ని అష్షూరుకు బందీ
లుగా తీసుకెళ్లి[f] హాలహులో, గోజాను నది[g] దగ్గ
రున్న హాబోరులో, మాదీయుల నగరాల్లో నివసిం
పజేశాడు.

**7** ఇశ్రాయేలీయులు, ఐగుప్తు రాజైన ఫరో
చేతిలో నుండి తమను విడిపించి, ఐగుప్తు దేశం
నుండి తమను బయటికి తీసుకొచ్చిన తమ దేవు
డైన యెహోవాకు వ్యతిరేకంగా పాపం చేశారు
కాబట్టి ఇలా జరిగింది. ఇశ్రాయేలీయులు వేరే
దేవుళ్లను పూజించారు,[h] **8** యెహోవా ఇశ్రా
యేలీయుల ఎదుట నుండి వెళ్లగొట్టిన దేశాల
ఆచారాల్ని, ఇశ్రాయేలు రాజులు ప్రవేశపెట్టిన
ఆచారాల్ని వాళ్లు పాటించారు.

**9** ఇశ్రాయేలీయులు తమ దేవుడైన
యెహోవా దృష్టికి సరైనవికాని వాటిని చేస్తూ
వచ్చారు. వాళ్లు కావలిబురుజు మొదలుకొని
ప్రాకారాలుగల నగరాల వరకు తమ నగరా
లన్నిట్లో* ఉన్నత స్థలాల్ని కడుతూ వచ్చారు.[a]
**10** వాళ్లు ఎత్తైన ప్రతీ కొండ మీద, ప్రతీ పచ్చని
చెట్టు కింద పూజా స్తంభాల్ని, పూజా కర్రల్ని*
నిలబెట్టుకుంటూ వచ్చారు;[b] **11** యెహోవా
వాళ్ల ఎదుట నుండి వెళ్లగొట్టిన దేశాల ప్రజల్లా
వాళ్లు ఉన్నత స్థలాలన్నిటి మీద బలులు
అర్పించి వాటి పొగ పైకిలేచేలా చేసేవాళ్లు.[c]
వాళ్లు చెడ్డపనులు చేస్తూ యెహోవాకు కోపం
తెప్పించారు.

**12** యెహోవా వేటి గురించైతే, "మీరు వాటిని
పూజించకూడదు!" అని చెప్పాడో[d] ఆ అసహ్య
మైన విగ్రహాల్నే* వాళ్లు పూజిస్తూ వచ్చారు.[e]
**13** యెహోవా తన ప్రవక్తలందరి ద్వారా, దర్శ
నాలు చూసేవాళ్లందరి ద్వారా, "మీ చెడు
మార్గాల్ని మానుకోండి![f] నేను మీ పూర్వీకు
లకు ఆజ్ఞాపించిన, నా సేవకులైన ప్రవక్తల
ద్వారా మీకు ఇచ్చిన నా ఆజ్ఞల్ని, నా శాసనాల్ని,
ధర్మశాస్త్రమంతటినీ పాటించండి" అని ఇశ్రా
యేలును, యూదాను హెచ్చరిస్తూ వచ్చాడు.[g]
**14** కానీ వాళ్లు వినలేదు, వాళ్లు తమ దేవు
డైన యెహోవా మీద విశ్వాసం చూపించని తమ
పూర్వీకుల్లాగే మొండిగా ప్రవర్తిస్తూ వచ్చారు.[h]
**15** వాళ్లు ఆయన నియమాల్ని, వాళ్ల పూర్వీకు
లతో ఆయన చేసిన ఒప్పందాన్ని,[i] వాళ్లను
హెచ్చరించడానికి ఆయన ఇచ్చిన జ్ఞాపికల్ని
తిరస్కరిస్తూ వచ్చారు;[j] వాళ్లు, యెహోవా అను
కరించకూడదని ఆజ్ఞాపించిన చుట్టుపక్కల
దేశాల ప్రజల్ని అనుకరిస్తూ,[k] వ్యర్థమైన విగ్ర
హాల్ని పూజిస్తూ,[l] వాళ్లు కూడా పనికిమాలిన
వాళ్లుగా తయారయ్యారు.[m]

**16** వాళ్లు తమ దేవుడైన యెహోవా ఆజ్ఞ
లన్నిటినీ విడిచిపెడుతూ వచ్చారు; వాళ్లు
పోతపోసిన రెండు దూడల విగ్రహాల్ని,
పూజా కర్రను*[n] చేసుకున్నారు, ఆకాశ సైన్య
మంతటికీ మొక్కారు,[o] బయలును పూజించారు.[p]
**17** అంతేకాదు తమ కుమారుల్ని, కూతుళ్లను

**17వ అధ్యా.**
a 2రా 15:30
b 2రా 18:9; యెష 10:5, 6; హోషే 10:14, 15
c 2రా 18:14
d యెష 31:1
e హోషే 13:16
f లేవీ 26:32, 33; ద్వితీ 4:27; ద్వితీ 28:64; 1రా 14:15
g 1ది 5:26
h నిర్గ 20:5

**2వ వరుస**
a హోషే 12:11
b నిర్గ 34:13; ద్వితీ 12:2; యెష 57:5
c లేవీ 20:23
d నిర్గ 20:3-5; లేవీ 26:1; ద్వితీ 4:23
e 1రా 12:28-30; 1రా 21:25, 26
f యెష 55:7
g 2ది 24:18, 19; 2ది 36:15, 16; యిర్మీ 25:4
h ద్వితీ 1:32; ద్వితీ 31:27
i ద్వితీ 5:2; ద్వితీ 29:12
j హోషే 4:6
k ద్వితీ 12:30
l ద్వితీ 32:21; 1స 12:21
m కీర్త 115:4-8; యెష 44:9
n 1రా 14:15; 1రా 16:33
o ద్వితీ 4:19; యిర్మీ 8:2
p 1రా 16:30, 31; 1రా 22:51, 53; 2రా 10:21; 2రా 23:4, 5

**17:9** *అంటే, తక్కువ జనాభా, ఎక్కువ జనాభా అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో. **17:10, 16** *పదకోశం చూడండి. **17:12** *ఇక్కడ ఉపయోగించిన హీబ్రూ పదం పేడకు సంబంధించినది. తిరస్కార భావాన్ని వ్యక్తం చేసేందుకు దాన్ని వాడతారు.

అగ్నిలో వేసి కాల్చారు;*[a] సోదెను అభ్యసిం
చారు,[b] శకునాలు చూశారు, యెహోవాకు కోపం
వచ్చేలా ఆయన దృష్టికి చెడు చేయడంలో మునిగి
పోయారు.#

18 దాంతో యెహోవాకు ఇశ్రాయేలీయుల
మీద చాలా కోపం వచ్చింది, ఆయన వాళ్లను
తన కళ్లముందు నుండి తీసేశాడు.[c] ఒక్క యూదా
గోత్రాన్ని తప్ప ఎవర్నీ మిగలనివ్వలేదు.

19 అయితే, యూదావాళ్లు కూడా తమ దేవు
డైన యెహోవా ఆజ్ఞల్ని పాటించలేదు;[d] వాళ్లు
కూడా ఇశ్రాయేలు ప్రజల ఆచారాల్నే అనుసరిం
చారు.[e] 20 యెహోవా ఇశ్రాయేలు వంశస్థు
లందర్నీ తిరస్కరించి వాళ్లను అవమానించాడు,
వాళ్లను దోపిడీదారుల చేతులకు అప్పగించాడు.
ఆయన వాళ్లను పూర్తిగా తన ఎదుట నుండి
వెళ్లగొట్టేంతవరకు అలా చేశాడు. 21 ఆయన
దావీదు ఇంటివాళ్ల నుండి ఇశ్రాయేలువాళ్లను
వేరు చేశాడు, వాళ్లు నెబాతు కుమారుడైన యరొ
బామును రాజుగా చేసుకున్నారు.[f] కానీ యరొ
బాము ఇశ్రాయేలీయులు యెహోవాను అనుస
రించడం మానేయడానికి, ఘోరమైన పాపం
చేయడానికి కారకుడయ్యాడు. 22 ఇశ్రా
యేలు ప్రజలు యరొబాము చేసిన పాపాలన్నీ
చేస్తూ వచ్చారు.[g] వాళ్లు వాటిని విడిచిపెట్టలేదు,
23 యెహోవా తన సేవకులైన ప్రవక్తలందరి
ద్వారా ప్రకటించినట్టే, ఆయన ఇశ్రాయేలు
ప్రజల్ని తన కళ్లముందు నుండి తీసేసేంత వరకు
అలా జరిగింది.[h] కాబట్టి ఇశ్రాయేలు ప్రజలు
అష్షూరు దేశానికి బందీలుగా తీసుకెళ్లబడ్డారు;[i]
వాళ్లు ఈ రోజు వరకు అక్కడే ఉన్నారు.

24 తర్వాత అష్షూరు రాజు బబులోను, కూతా,
అవ్వా, హమాతు, సెపర్వయీము[j] నుండి ప్రజల్ని
తీసుకొచ్చి ఇశ్రాయేలీయులకు బదులు వాళ్లను
సమరయ నగరాల్లో నివసింపజేశాడు; వాళ్లు
సమరయను స్వాధీనం చేసుకొని దాని నగరాల్లో
నివసించారు. 25 వాళ్లు అక్కడ నివసించడం
మొదలుపెట్టినప్పుడు యెహోవాను ఆరాధించ
లేదు.* అందుకే యెహోవా వాళ్ల మధ్యకు
సింహాల్ని పంపించాడు,[a] అవి వాళ్లలో కొంత
మందిని చంపాయి. 26 అప్పుడు అష్షూరు
రాజుకు, “నువ్వు బందీలుగా తీసుకెళ్లి సమరయ
నగరాల్లో ఉంచిన ప్రజలకు ఆ దేశపు మతం,*
ఆ దేశపు దేవుడు తెలీదు. కాబట్టి ఆయన వాళ్ల
మధ్యకు సింహాల్ని పంపిస్తున్నాడు, అవి వాళ్లను
చంపుతున్నాయి; ఎందుకంటే వాళ్లలో ఎవరికీ ఆ
దేశపు మతం, ఆ దేశపు దేవుడు తెలీదు” అనే
వార్త అందింది.

27 కాబట్టి అష్షూరు రాజు ఇలా ఆజ్ఞాపిం
చాడు: “అక్కడి నుండి బందీలుగా తీసుకెళ్లబడిన
యాజకుల్లో ఒకర్ని వెనక్కి తీసుకురండి. అతను
అక్కడ నివసించి వాళ్లకు ఆ దేశపు మతం
గురించి, ఆ దేశపు దేవుని గురించి బోధిస్తాడు.”
28 దాంతో వాళ్లు సమరయ నుండి బందీలుగా
తీసుకెళ్లిన యాజకుల్లో ఒకతను వెనక్కి వచ్చి
బేతేలులో[b] నివసించాడు. యెహోవాను ఎలా
ఆరాధించాలో* అతను ప్రజలకు బోధించడం
మొదలుపెట్టాడు.[c]

29 అయితే, ప్రతీ దేశంవాళ్లు తమ సొంత
దేవుళ్లను చేసుకున్నారు, వాళ్లు వాటిని సమర
యులు ఉన్నత స్థలాల మీద కట్టిన గుళ్లలో
ఉంచారు; ప్రతీ దేశంవాళ్లు తాము నివసిస్తున్న
నగరాల్లో అలా చేశారు. 30 బబులోనువాళ్లు
సుక్కోత్బెనోతును చేసుకున్నారు, కూతా మను
షులు నెర్గలును చేసుకున్నారు, హమాతు[d]
మనుషులు అషీమాను చేసుకున్నారు, 31 ఆవీ
యులు నిబ్హజును, తర్తాకును చేసుకున్నారు.
సెపర్వీయులు తమ కుమారుల్ని సెపర్వయీము
దేవుళ్లు[e] అయిన అద్రమ్మెలెకు, అనెమ్మెలెకు
కోసం మంటల్లో కాల్చేవాళ్లు. 32 ఆ ప్రజలు
యెహోవాను ఆరాధించినా, ఉన్నత స్థలాల
కోసం సాధారణ ప్రజల్ని పూజారులుగా నియ
మించేవాళ్లు; ఆ పూజారులు ఉన్నత స్థలాల
మీదున్న గుళ్లలో ప్రజల కోసం సేవచేసే
వాళ్లు.[f] 33 అలా వాళ్లు యెహోవాను ఆరా
ధించినా, తాము ఏ దేశాల నుండి వచ్చారో
ఆ దేశాల మతాన్ని* బట్టి తమ సొంత దేవుళ్లను
పూజించారు.[g]

---

17:17 *అక్ష., “అగ్ని గుండా దాటించారు.” #అక్ష., “తమను తాము అమ్ముకుంటూ ఉన్నారు.” 17:25 *లేదా “యెహోవాకు భయపడలేదు.”

17:26 *లేదా “మతాచారాలు.” 17:28 *లేదా “యెహోవాకు ఎలా భయపడాలో.” 17:33 *లేదా “మతాచారాల్ని.”

---

**17వ అధ్యా.**

a 2రా 16:1, 3
b ద్వితీ 18:10; మీకా 5:12
c యెహో 23:12, 13; యెష 42:24
d 1రా 14:22; యిర్మీ 3:8
e యెహె 23:4, 11
f 1రా 12:20
g 1రా 12:28-30
h ద్వితీ 28:45, 63; 1రా 14:16; హోషే 1:4; ఆమో 5:27; మీకా 1:6
i 2రా 18:11
j 2రా 19:11, 13

**2వ వరుస**

a నిర్గ 23:29
b ఆది 28:18, 19; యెహో 16:1; 1రా 12:28, 29
c యోహా 4:20-22
d 2రా 17:24
e 2రా 18:34
f 1రా 12:31, 32; 1రా 13:33
g 2రా 17:24, 41

34 ఈ రోజు వరకు వాళ్లు తమ పాత
మతాల్నే* అనుసరిస్తున్నారు. వాళ్లలో ఎవ్వరూ
యెహోవాను ఆరాధించడం లేదు;# ఆయన శాస
నాల్ని, ఆయన తీర్పుల్ని, యెహోవా ఎవరి పేరు
నైతే ఇశ్రాయేలుగా మార్చాడో ఆ యాకోబు[a]
కుమారులకు ఆయన ఇచ్చిన ధర్మశాస్త్రాన్ని,
ఆజ్ఞల్ని పాటించడం లేదు. 35 యెహోవా
ఇశ్రాయేలీయులతో ఒప్పందం చేసినప్పుడు[b]
వాళ్లకు ఇలా ఆజ్ఞాపించాడు: “మీరు వేరే
దేవుళ్లను పూజించకూడదు, మీరు వాళ్లకు
మొక్కడం గానీ సేవించడం గానీ బలులు
అర్పించడం గానీ చేయకూడదు.[c] 36 గొప్ప
శక్తితో, చాచిన బాహువుతో మిమ్మల్ని ఐగుప్తు
దేశం నుండి బయటికి తీసుకొచ్చిన యెహో
వానే[d] మీరు ఆరాధించాలి,[e] ఆయనకే మీరు వంగి
నమస్కారం చేయాలి, ఆయనకే మీరు బలులు
అర్పించాలి. 37 ఆయన మీ కోసం రాయించిన
శాసనాల్ని, తీర్పుల్ని, ధర్మశాస్త్రాన్ని,[f] ఆజ్ఞల్ని
మీరు ఎప్పుడూ జాగ్రత్తగా పాటించాలి, మీరు
వేరే దేవుళ్లను పూజించకూడదు. 38 నేను
మీతో చేసిన ఒప్పందాన్ని మీరు మర్చిపోకూ
డదు,[g] మీరు వేరే దేవుళ్లను పూజించకూడదు.
39 మీరు మీ దేవుడైన యెహోవానే ఆరాధిం
చాలి. ఎందుకంటే ఆయనే మీ శత్రువులందరి
చేతిలో నుండి మిమ్మల్ని రక్షిస్తాడు.”
40 అయితే వాళ్లు దాన్ని పాటించకుండా తమ
పాత మతాన్ని* అనుసరించారు.[h] 41 అలా
ఆ దేశాలవాళ్లు యెహోవా పట్ల భయభ
క్తులు చూపిస్తూనే[i] తమ చెక్కుడు విగ్రహాల్ని
కూడా పూజిస్తూ వచ్చారు. ఈ రోజు వరకు
వాళ్ల కుమారులు, మనవళ్లు తమ పూర్వీకుల్లాగే
చేస్తున్నారు.

18 ఇశ్రాయేలు రాజూ ఏలా కుమారుడూ
అయిన హోషేయ[j] పరిపాలన మూడో
సంవత్సరంలో, యూదా రాజైన ఆహాజు[k] కుమా
రుడు హిజ్కియా[l] రాజయ్యాడు. 2 రాజై
నప్పుడు అతనికి 25 ఏళ్లు, అతను యెరూ
షలేములో 29 సంవత్సరాలు పరిపాలించాడు.

17:34 *లేదా “మతాచారాల్నే.” #లేదా “యెహోవాకు భయపడడం లేదు.” 17:40 *లేదా “మతాచారాల్ని.”

**17వ అధ్యా.**
a ఆది 32:28
b నిర్గ 19:5; ద్వితీ 29:1
c నిర్గ 20:3-5; నిర్గ 34:14; ద్వితీ 5:9
d నిర్గ 6:6
e ద్వితీ 6:12, 13
f ద్వితీ 31:9
g ద్వితీ 4:23
h 2రా 17:34
i ఎజ్రా 4:1, 2

**18వ అధ్యా.**
j 2రా 15:30; 2రా 17:1
k 2రా 16:2, 20
l 2ది 28:27; మత్త 1:9

**2వ వరుస**
a 2ది 29:1, 2
b 1రా 15:5
c 2రా 20:3; 2ది 31:20, 21; కీర్త 119:128
d సం 33:52; 1రా 3:2; 2రా 14:1, 4
e ద్వితీ 7:5; ద్వితీ 12:3; 2ది 31:1
f సం 21:8, 9
g 2రా 19:15; 2ది 32:7, 8
h ద్వితీ 10:20; యెహో 23:8
i 2రా 16:7
j 2ది 28:18, 19; యెష 14:28, 29
k 2రా 17:3-6
l హోషే 13:16; ఆమో 3:11; మీకా 1:6
m యెష 8:4; ఆమో 6:1, 7

అతని తల్లి, జెకర్యా కూతురైన అబీ.*[a]
3 అతను తన పూర్వీకుడైన దావీదులా[b]
యెహోవా దృష్టిలో సరైనది చేస్తూ వచ్చాడు.[c]
4 ఉన్నత స్థలాల్ని తీయించింది,[d] పూజా
స్తంభాల్ని ముక్కలుముక్కలు చేసింది, పూజా
కర్రను* నరికించింది[e] అతనే. అంతేకాదు అతను
మోషే చేయించిన రాగి సర్పాన్ని[f] కూడా ముక్క
లుముక్కలు చేశాడు; ఇశ్రాయేలీయులు అప్పటి
వరకు దానికి బలులు అర్పిస్తూ వాటి పొగ పైకి
లేచేలా చేస్తూ వచ్చారు; అది రాగి సర్ప విగ్రహం#
అని పిలవబడేది. 5 హిజ్కియా ఇశ్రాయేలు
దేవుడైన యెహోవా మీద నమ్మకం ఉంచాడు;[g]
యూదా రాజులందరిలో అతని తర్వాత గానీ,
అతనికి ముందు గానీ అతనిలాంటివాళ్లు ఎవ్వరూ
లేరు. 6 హిజ్కియా యెహోవాను హత్తుకొని
ఉన్నాడు,[h] ఆయన్ని అనుసరించడం మానేయ
లేదు; యెహోవా మోషేకు ఇచ్చిన ఆజ్ఞల్ని
అతను పాటిస్తూ ఉన్నాడు. 7 యెహోవా అత
నికి తోడుగా ఉన్నాడు. అతను ఎక్కడికి వెళ్లినా
తెలివిగా ప్రవర్తించాడు. హిజ్కియా అష్షూరు
రాజు మీద తిరుగుబాటు చేశాడు, అతన్ని సేవిం
చడానికి ఒప్పుకోలేదు.[i] 8 అంతేకాదు అతను
కావలిబురుజు నుండి ప్రాకారాలుగల నగరాల
వరకు,* గాజా, దాని ప్రాంతాల వరకు ఫిలిష్తీ
యుల్ని ఓడించాడు.[j]

9 రాజైన హిజ్కియా పరిపాలనలోని నాలుగో
సంవత్సరంలో, అంటే ఇశ్రాయేలు రాజైన ఏలా
కుమారుడు హోషేయ పరిపాలనలోని ఏడో
సంవత్సరంలో, అష్షూరు రాజైన షల్మనేసెరు
సమరయ మీదికి వచ్చి దాన్ని ముట్టడించడం
మొదలుపెట్టాడు.[k] 10 మూడు సంవత్సరాల
చివర్లో వాళ్లు దాన్ని స్వాధీనం చేసుకున్నారు;[l]
వాళ్లు హిజ్కియా పరిపాలనలోని ఆరో సంవత్స
రంలో, అంటే ఇశ్రాయేలు రాజైన హోషేయ
పరిపాలనలోని తొమ్మిదో సంవత్సరంలో సమ
రయను స్వాధీనం చేసుకున్నారు. 11 తర్వాత
అష్షూరు రాజు ఇశ్రాయేలు ప్రజల్ని అష్షూ
రుకు బందీలుగా తీసుకెళ్లి[m] వాళ్లను హాలహులో,

18:2 *ఇది అబీయాకు సంక్షిప్త రూపం. 18:4 *పదకోశం చూడండి. #లేదా “నెహుష్టాన్.” 18:8 *అంటే, తక్కువ జనాభా, ఎక్కువ జనాభా అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో.

గోజాను నది దగ్గరున్న హాబోరులో, మాదీయుల
నగరాల్లో నివసింపజేశాడు.[a] **12** ఇశ్రాయేలు
ప్రజలు తమ దేవుడైన యెహోవా మాట* విన
కుండా ఆయన ఒప్పందాన్ని, యెహోవా సేవకు
డైన మోషే ఆజ్ఞాపించిన వాటన్నిటినీ మీరుతూ
ఉన్నారు కాబట్టి అలా జరిగింది.[b] వాళ్లు వినలేదు,
లోబడలేదు.

**13** హిజ్కియా రాజు పరిపాలనలోని 14వ
సంవత్సరంలో, అష్షూరు[c] రాజైన సన్హెరీబు ప్రాకా
రాలుగల యూదా నగరాలన్నిటి మీదికి వచ్చి,
వాటిని స్వాధీనం చేసుకున్నాడు.[d] **14** దాంతో
యూదా రాజైన హిజ్కియా లాకీషులో ఉన్న
అష్షూరు రాజుకు, “తప్పు నాదే. నా మీద
దాడి చేయకుండా వెనక్కి వెళ్లు. నువ్వు నాకు
ఏ జరిమానా విధించినా దాన్ని చెల్లిస్తాను” అని
సందేశం పంపించాడు. అప్పుడు అష్షూరు రాజు
యూదా రాజైన హిజ్కియాకు 300 తలాంతుల*
వెండిని, 30 తలాంతుల బంగారాన్ని జరిమానా
విధించాడు. **15** కాబట్టి హిజ్కియా యెహోవా
మందిరంలో, అలాగే రాజభవనంలోని ఖజా
నాల్లో ఉన్న వెండినంతా ఇచ్చాడు.[e] **16** ఆ
సమయంలో, యూదా రాజైన హిజ్కియా తాను
అంతకుముందు బంగారు రేకుతో కప్పించిన
యెహోవా మందిర తలుపుల్ని,[f] ద్వారబంధాల్ని[g]
తీయించి* అష్షూరు రాజుకు ఇచ్చాడు.

**17** తర్వాత, అష్షూరు రాజు లాకీషు[h] నుండి
ఒక పెద్ద సైన్యంతో తర్తానును,* రబ్సారీసును,#
రబ్షాకేను△ యెరూషలేములో ఉన్న హిజ్కియా
రాజు దగ్గరికి పంపించాడు.[i] వాళ్లు యెరూషలే
ముకు వచ్చి, చాకలివాడి పొలానికి వెళ్లే రహదారి
పక్కనున్న పైకొలను కాలువ దగ్గర నిలబడ్డారు.[j]
**18** వాళ్లు రాజును బయటికి రమ్మని పిలిచి
నప్పుడు, హిల్కీయా కుమారుడూ రాజభవనం
మీద అధికారీ అయిన ఎల్యాకీము,[k] కార్యదర్శి
అయిన షెబ్నా,[l] ఆసాపు కుమారుడూ వివరాలు
నమోదు చేసేవాడూ అయిన యోవాహు వాళ్ల
దగ్గరికి వెళ్లారు.

**19** అప్పుడు రబ్షాకే వాళ్లతో ఇలా అన్నాడు:
“దయచేసి హిజ్కియాతో ఈ మాట చెప్పండి,
‘గొప్ప రాజైన అష్షూరు రాజు ఏమంటున్నాడంటే:
“ఏం చూసుకొని నువ్వు ఇంత ధైర్యంగా ఉన్నావు?[a]
**20** నువ్వు, ‘యుద్ధం చేయడానికి వ్యూహం, శక్తి
నా దగ్గర ఉన్నాయి’ అని అంటున్నావు; అవన్నీ
వట్టి మాటలు. ఎవర్ని నమ్ముకొని నువ్వు నా
మీద తిరుగుబాటు చేస్తున్నావు?[b] **21** ఇదిగో!
నలిగిన రెల్లు లాంటి ఈ ఐగుప్తు ఆదుకుంటుందని
నువ్వు నమ్ముతున్నావు,[c] ఎవరైనా దాన్ని ఆను
కుంటే అది వాళ్ల అరచేతిలో గుచ్చుకుంటుంది.
తనను నమ్ముకునే వాళ్లందరికీ ఐగుప్తు రాజైన
ఫరో అలాంటివాడే. **22** మీరు ఒకవేళ, ‘మేము
మా దేవుడైన యెహోవాను నమ్ముకున్నాం’[d]
అంటారేమో; ఆయన ఉన్నత స్థలాల్నే, బలిపీ
ఠాల్నే కదా హిజ్కియా తొలగించి[e] యూదా,
యెరూషలేము వాళ్లతో, ‘మీరు యెరూషలేము
లోని ఈ బలిపీఠం ముందు మాత్రమే వంగి నమ
స్కరించాలి’ అని చెప్తున్నాడు?” ’[f] **23** కాబట్టి
ఇప్పుడు దయచేసి నా ప్రభువైన అష్షూరు
రాజుతో ఒక పందెం కాయి: నేను నీకు 2,000
గుర్రాల్ని ఇస్తాను, నీకు చేతనైతే వాటికి సరిపో
యేంత మంది రౌతుల్ని తీసుకురా.[g] **24** అలాం
టిది, రథాల కోసం, రౌతుల కోసం ఐగుప్తు మీద
నమ్మకం పెట్టుకున్న నువ్వు నా ప్రభువు సేవ
కుల్లో అత్యల్పుడైన ఒక్క అధిపతినైనా ఎలా తరి
మికొట్టగలవు? **25** యెహోవా ఆదేశం లేకుం
డానే నేను ఈ దేశాన్ని నాశనం చేయడానికి
వచ్చానా? ‘ఈ దేశం మీదికి వెళ్లి దాన్ని నాశనం
చేయి’ అని యెహోవాయే స్వయంగా నాతో
చెప్పాడు.”

**26** అప్పుడు హిల్కీయా కుమారుడైన ఎల్యా
కీము, షెబ్నా,[h] యోవాహు రబ్షాకేతో[i] ఇలా
అన్నారు: “దయచేసి నీ సేవకులమైన మాతో
అరామిక్* భాషలో[j] మాట్లాడు, మాకు ఆ
భాష అర్థమౌతుంది; ప్రాకారం మీదున్న ప్రజ
లకు వినిపించేలా యూదుల భాషలో మాతో
మాట్లాడకు.”[k] **27** కానీ రబ్షాకే వాళ్లతో ఇలా
అన్నాడు: “కేవలం మీ ప్రభువుకు, మీకు
మాత్రమే ఈ మాటలు చెప్పమని నా ప్రభువు

**18వ అధ్యా.**
a 2రా 17:6; 1ది 5:26
b ద్వితీ 8:20; 1రా 14:15
c యెష 10:5
d 2ది 32:1; యెష 36:1
e 2రా 12:18; 2రా 16:8; 2ది 16:2, 3
f 1రా 6:33-35
g 2ది 29:1, 3
h యెహో 15:20, 39; 2ది 11:5, 9
i 2ది 32:9
j యెష 36:2, 3
k 2రా 19:2; యెష 22:20-24
l యెష 22:15-19

**2వ వరుస**
a 2ది 32:10; యెష 36:4-10
b 2రా 18:7
c యెష 30:1, 2
d 2ది 32:8
e 2ది 31:1
f ద్వితీ 12:11, 13; 2ది 32:12
g యెష 10:12, 13
h 2రా 18:18
i 2రా 18:17
j ఎజ్రా 4:7; దాని 2:4
k యెష 36:11, 12

**18:12** *అక్ష., “స్వరం.” **18:14** *అప్పట్లో ఒక తలాంతు 34.2 కిలోలతో సమానం. అనుబంధం B14 చూడండి. **18:16** *అక్ష., “నరికి.” **18:17** *లేదా “సైన్యాధికారిని.” #లేదా “ముఖ్య ఆస్థాన అధికారిని.” △లేదా “ముఖ్య పానదాయకుడిని.”

**18:26** *లేదా “సిరియా.”

నన్ను పంపించాడా? ఈ ప్రాకారం మీద కూర్చున్న
వాళ్లతో కూడా అతను ఈ మాటలు చెప్ప
మన్నాడు. మీతో పాటు వాళ్లు కూడా తమ
మలాన్ని తింటారు, తమ మూత్రాన్ని తాగుతారు.”
**28** అప్పుడు రబ్షాకే నిలబడి యూదుల
భాషలో బిగ్గరగా ఇలా అన్నాడు: “గొప్ప
రాజైన అష్షూరు రాజు చెప్పేది వినండి.[a]
**29** రాజు ఇలా చెప్తున్నాడు, ‘హిజ్కియా మాటలు
విని మోసపోకండి, అతను నా చేతిలో నుండి
మిమ్మల్ని కాపాడలేడు.[b] **30** “యెహోవా
తప్పకుండా మనల్ని రక్షిస్తాడు, ఈ నగరం
అష్షూరు రాజు చేతికి అప్పగించబడదు” అని
హిజ్కియా చెప్తున్న మాటల్ని విని యెహోవా
మీద నమ్మకం పెట్టుకోకండి.[c] **31** హిజ్కియా
చెప్పేది వినకండి, ఎందుకంటే అష్షూరు రాజు
ఇలా అంటున్నాడు: “నాతో సంధి చేసుకొని
లొంగిపోండి, అప్పుడు మీలో ప్రతీ ఒక్కరు తమ
సొంత ద్రాక్షచెట్టు పండ్లను, సొంత అంజూర చెట్టు
పండ్లను తింటారు, సొంత బావిలోని నీళ్లు తాగు
తారు, **32** తర్వాత నేను వచ్చి, మిమ్మల్ని
మీ దేశం లాంటి ఒక దేశానికి,[d] అంటే ధాన్యం,
కొత్త ద్రాక్షారసం, ఆహారం, ద్రాక్షతోటలు, ఒలీవ
చెట్లు, తేనె ఉండే దేశానికి తీసుకెళ్తాను. అప్పుడు
మీరు చనిపోకుండా బ్రతికుంటారు. హిజ్కియా
మాట వినొద్దు. ‘యెహోవా మనల్ని రక్షి
స్తాడు’ అని చెప్తూ అతను మిమ్మల్ని మోసం
చేస్తున్నాడు. **33** దేశాలు పూజించే దేవుళ్లలో
ఏ దేవుడైనా అష్షూరు రాజు చేతిలో నుండి తన
దేశాన్ని రక్షించుకోగలిగాడా? **34** హమాతు,[e]
అర్పాదు దేవుళ్లు ఏమయ్యారు? సెపర్వయీము,[f]
హేన, ఇవ్వా దేవుళ్లు ఏమయ్యారు? వాళ్లు నా
చేతిలో నుండి సమరయను రక్షించారా?[g]
**35** యెహోవా యెరూషలేమును నా చేతిలో
నుండి కాపాడతాడని నమ్మడానికి, ఈ దేశాలు
పూజించిన దేవుళ్లలో ఎవరు తమ దేశాన్ని నా
చేతిలో నుండి రక్షించారు?” ’ ”[h]

**36** అయితే ప్రజలు ఒక్కమాట కూడా అత
నికి బదులివ్వకుండా మౌనంగా ఉండిపోయారు;
ఎందుకంటే, “మీరు అతనికి బదులివ్వకూడదు”
అని రాజు ఆదేశించాడు.[i] **37** అప్పుడు
హిల్కీయా కుమారుడూ రాజభవనం మీద అధి
కారీ అయిన ఎల్యాకీము, కార్యదర్శి అయిన
షెబ్నా, ఆసాపు కుమారుడూ వివరాలు నమోదు
చేసేవాడూ అయిన యోవాహు తమ బట్టలు
చింపుకొని హిజ్కియా దగ్గరికి వచ్చి రబ్షాకే
మాటల్ని అతనికి చెప్పారు.

**19** హిజ్కియా రాజు ఆ మాటలు విన
గానే తన బట్టలు చింపుకొని, గోనె
పట్ట కట్టుకొని యెహోవా మందిరంలోకి వెళ్లాడు.[a]
**2** తర్వాత అతను రాజభవనం మీద అధికా
రైన ఎల్యాకీమును, కార్యదర్శి షెబ్నాను, యాజ
కుల్లో పెద్దల్ని ఆమోజు కుమారుడైన యెషయా
ప్రవక్త[b] దగ్గరికి పంపించాడు. వాళ్లు గోనె
పట్ట కట్టుకున్నారు. **3** వాళ్లు యెషయాతో
ఇలా అన్నారు: “హిజ్కియా ఇలా చెప్తున్నాడు, ‘ఈ
రోజు శ్రమ, దూషణ,* అవమానం ఉన్న రోజు;
ప్రసవించే సమయం వచ్చింది, కానీ కనడానికి
శక్తి చాలట్లేదు.[c] **4** నీ దేవుడైన యెహోవా
బహుశా రబ్షాకే మాటల్ని విని, నీ దేవుడైన
యెహోవా తాను విన్న మాటలన్నిటిని బట్టి
అతన్ని శిక్షిస్తాడేమో. జీవంగల దేవుణ్ణి దూషించ
డానికి[d] అతని ప్రభువైన అష్షూరు రాజే అతన్ని
పంపించాడు. కాబట్టి బ్రతికున్న మిగతా ప్రజల
కోసం ప్రార్థన చేయి.’ ”[e]

**5** హిజ్కియా రాజు సేవకులు యెషయా దగ్గ
రికి వెళ్లినప్పుడు,[f] **6** యెషయా వాళ్లతో ఇలా
అన్నాడు: “మీరు మీ ప్రభువుతో ఇలా చెప్పాలి,
‘యెహోవా ఏమంటున్నాడంటే: “నువ్వు విన్న
మాటల్ని బట్టి, అంటే అష్షూరు రాజు సేవకులు
నన్ను దూషిస్తూ అన్న మాటల్ని బట్టి[g] భయ
పడకు.[h] **7** నేను అతని మనసులో ఒక ఆలో
చన పెడుతున్నాను, ఒక వార్త విని అతను తన
దేశానికి తిరిగెళ్లిపోతాడు; అతను తన స్వదేశం
లోనే కత్తితో చంపబడేలా నేను చేస్తాను.” ’ ”[i]

**8** అష్షూరు రాజు లాకీషు[j] నుండి వెళ్లిపో
యాడని రబ్షాకే విన్నప్పుడు అతను రాజు దగ్గ
రికి తిరిగెళ్లాడు. అప్పుడు రాజు లిబ్నా
మీద యుద్ధం చేస్తున్నాడు.[k] **9** ఇతియోపియా
రాజైన తిర్హాకా తనతో యుద్ధం చేయడానికి
వచ్చాడని అష్షూరు రాజుకు కబురు అందింది.
కాబట్టి అతను మళ్లీ హిజ్కియా దగ్గరికి

**18వ అధ్యా.**
a యెష 36:13-20
b 2ది 32:15
c 2రా 19:32-34
d 2రా 17:6
e సం 13:21
f 2రా 17:24
g 2రా 17:6
h 2రా 19:17-19
2ది 32:15
యెష 37:23
i యెష 36:21, 22

**2వ వరుస**

**19వ అధ్యా.**
a యెష 37:1-4
b యెష 1:1
c యెష 26:17, 18
d 1స 17:45
2రా 18:35
e 2స 22:7
2ది 20:9
2ది 32:20
కీర్త 50:15
f యెష 37:5-7
g 2రా 18:17
h ద్వితీ 20:3
యెష 41:10
యెష 51:7
i 2ది 32:21
యెష 37:37, 38
j 2రా 18:14
k యెష 37:8-13

19:3 *లేదా “నింద.”

సందేశకుల్ని పంపించి[a] ఇలా అన్నాడు:
10 “యూదా రాజైన హిజ్కియాతో మీరు ఇలా
చెప్పాలి, ‘ “యెరూషలేము అష్షూరు రాజు చేతికి
అప్పగించబడదు” అని నువ్వు నమ్ముకున్న నీ
దేవుడు చెప్పే మాటలు విని మోసపోవద్దు.[b]
11 ఇదిగో! అష్షూరు రాజులు దేశాలన్నిటికీ
ఏం చేశారో, వాటిని ఎలా సమూలంగా
నాశనం చేశారో నువ్వు విన్నావు కదా.[c] నువ్వు
మాత్రం తప్పించుకుంటావని అనుకుంటున్నావా?
12 నా పూర్వీకులు నాశనం చేసిన దేశాల
దేవుళ్లు వాటిని కాపాడగలిగారా? గోజాను,
హారాను,[d] రెజెపు ఏమయ్యాయి? తెలశ్శా
రులో నివసించిన ఏదెను ప్రజలు ఏమయ్యారు?
13 హమాతు రాజు ఎక్కడ? అర్పాదు రాజు
ఎక్కడ? సెపర్వయీము, హేన, ఇవ్వా నగరాల
రాజులు ఎక్కడ?’ ”[e]

14 హిజ్కియా ఆ సందేశకుల చేతిలో
నుండి ఉత్తరాల్ని తీసుకొని చదివాడు. తర్వాత
హిజ్కియా యెహోవా మందిరానికి వెళ్లి వాటిని*
యెహోవా ముందు పరిచాడు.[f] 15 తర్వాత
హిజ్కియా యెహోవా ముందు ఇలా ప్రార్థిం
చాడు:[g] “కెరూబుల పైన* సింహాసనంలో
కూర్చున్న యెహోవా,[h] ఇశ్రాయేలు దేవా,
భూమ్మీదున్న రాజ్యాలన్నిట్లో నువ్వు మాత్రమే
సత్యదేవుడివి.[i] భూమ్యాకాశాల్ని నువ్వే చేశావు.
16 యెహోవా, దయచేసి చెవిపెట్టి విను![j]
యెహోవా, దయచేసి కళ్లు తెరిచి చూడు![k] జీవం
గల దేవుణ్ణి దూషించడానికి సన్హెరీబు పంపిన
మాటల్ని విను. 17 యెహోవా, అష్షూరు
రాజులు ఆయా ప్రజల్ని, వాళ్ల దేశాల్ని నాశనం
చేసిన మాట నిజమే.[l] 18 వాళ్లు ఆ దేశాల
దేవుళ్లను అగ్నిలో కాల్చేశారు. ఎందుకంటే అవి
దేవుళ్లు కావు,[m] కేవలం మనుషుల చేతిపనులు;[n]
చెక్కలు, రాళ్లు మాత్రమే. అందుకే వాళ్లు వాటిని
నాశనం చేయగలిగారు. 19 అయితే ఇప్పుడు
యెహోవా, మా దేవా, దయచేసి అతని చేతిలో
నుండి మమ్మల్ని రక్షించు. యెహోవా, అప్పుడు
భూమ్మీదున్న రాజ్యాలన్నీ నువ్వు మాత్రమే దేవు
డివని తెలుసుకుంటాయి.”[o]

19:14 *అక్ష., “దాన్ని.” 19:15 *లేదా “మధ్య” అయ్యుంటుంది.

**19వ అధ్యా.**
a 2రా 18:17
b 2ది 32:15
c 2రా 17:5; 2ది 32:10, 13; యెష 10:8-11
d ఆది 11:31
e 2రా 17:24; 2రా 18:33, 34
f 1రా 8:30; యెష 37:14-20
g 2ది 32:20
h నిర్గ 25:22
i 1ది 29:10, 11
j 1రా 8:29; కీర్త 65:2
k 2ది 16:9; దాని 9:18
l 2రా 16:8, 9; 2రా 17:6, 24
m యెష 41:29
n యిర్మీ 10:3
o కీర్త 83:17, 18; యెష 45:5, 6

**2వ వరుస**
a 2రా 19:15
b యెష 37:21, 22
c 2రా 19:10
d 2రా 18:30; యెష 10:12, 13
e యెష 37:23-25
f 2రా 18:17
g 2ది 32:17; యెష 10:10, 11
h కీర్త 33:11; యెష 14:24; యెష 46:10
i యెష 37:26, 27

20 అప్పుడు ఆమోజు కుమారుడైన
యెషయా హిజ్కియాకు ఈ సందేశం పంపాడు:
“ఇశ్రాయేలు దేవుడైన యెహోవా చెప్పేదేమి
టంటే, ‘అష్షూరు రాజైన సన్హెరీబు గురించి నువ్వు
చేసిన ప్రార్థన[a] నేను విన్నాను.[b] 21 యెహోవా
అతని గురించి ఈ మాట చెప్పాడు:

“సీయోను కన్య నిన్ను తిరస్కరిస్తుంది,
ఆమె నిన్ను హేళన చేస్తుంది.
యెరూషలేము కూతురు నిన్ను చూసి తల
ఆడిస్తుంది.
22 నువ్వు నిందించింది, దూషించింది
ఎవర్ని?[c]
నీ గొంతునూ, అహంకారంతో నిండిన
నీ కళ్లనూ పైకెత్తింది ఎవరి మీద?[d]
ఇశ్రాయేలు పవిత్ర దేవుని మీదే కదా![e]
23 నీ సందేశకుల[f] ద్వారా నువ్వు
యెహోవాను నిందించి[g]
ఇలా అన్నావు,
‘నా యుద్ధ రథాల సమూహంతో
నేను పర్వత శిఖరాల మీదికి
ఎక్కుతాను,
లెబానోను మారుమూల ప్రాంతాల్ని చేరు
కుంటాను.
దాని ఎత్తైన దేవదారు చెట్లను, దాని శ్రేష్ఠ
మైన సరళవృక్షాల్ని* నరికేస్తాను.
దాని సుదూర ప్రాంతాల్లోకి, దాని దట్టమైన
అడవుల్లోకి ప్రవేశిస్తాను.
24 నేను బావులు తవ్వి విదేశీయుల నీళ్లు
తాగుతాను;
అరికాళ్లతో ఐగుప్తు వాగులన్నీ* ఎండిపో
జేస్తాను.’
25 నువ్వు వినలేదా? నేను దీన్ని ఎప్పుడో నిర్ణ
యించాను.*
చాలాకాలం క్రితమే దాన్ని
సిద్ధం చేశాను.#
ఇప్పుడు అది జరిగేలా చేస్తాను.[h]
ప్రాకారాలుగల నగరాల్ని నువ్వు శిథిలాల
కుప్పలుగా మారుస్తావు.[i]

19:23 *అంటే, జూనిపర్ చెట్లు. 19:24 *లేదా “నైలు నది కాలువలన్నీ.” 19:25 *అక్ష., “చేశాను.” #లేదా “తయారు చేశాను.”

26 వాటి నివాసులు నిస్సహాయులౌతారు;
వాళ్లు భయపడిపోతారు, అవమానాల
పాలు అవుతారు.
వాళ్లు పొలంలోని మొక్కల్లా, పచ్చగడ్డిలా
తయారౌతారు,[a]
తూర్పు గాలికి వాడిపోయిన పైకప్పుల
మీది గడ్డిలా అవుతారు.
27 అయితే నువ్వు ఎప్పుడు కూర్చుంటావో,
ఎప్పుడు బయటికి వెళ్తావో, ఎప్పుడు
లోపలికి వస్తావో,
ఎప్పుడు నా మీద కోపంగా ఉంటావో నాకు
బాగా తెలుసు,[b]
28 ఎందుకంటే నా మీద నీకున్న కోపం
గురించి,[c] నీ రంకెల గురించి నాకు విన
బడింది.[d]
కాబట్టి నేను నా కొక్కెం నీ ముక్కుకు తగి
లించి, నీ నోటికి కళ్లెం వేసి
నువ్వు వచ్చిన దారినే నిన్ను వెనక్కి నడి
పిస్తాను."[e]

29 "'ఇది నీకు* సూచనగా ఉంటుంది: ఈ
సంవత్సరం మీరు దానంతటదే పండే పంటను#
తింటారు. రెండో సంవత్సరం, దాని నుండి
మొలిచిన ధాన్యాన్ని తింటారు;[f] అయితే మూడో
సంవత్సరం మాత్రం మీరు విత్తనాలు విత్తి
పంట కోస్తారు, ద్రాక్షతోటలు నాటి వాటి పండ్లు
తింటారు.[g] 30 యూదా ఇంటివాళ్లలో తప్పిం
చుకున్నవాళ్లు, అంటే మిగిలినవాళ్లు[h] కిందికి
వేరు తన్ని, పైకి ఎదిగి* ఫలిస్తారు. 31 ఎందు
కంటే మిగిలినవాళ్లు యెరూషలేము నుండి,
తప్పించుకున్నవాళ్లు సీయోను పర్వతం నుండి
బయల్దేరతారు. సైన్యాలకు అధిపతైన యెహోవా
ఆసక్తితో దీన్ని జరిగిస్తాడు.[i]

32 "'కాబట్టి అష్షూరు రాజు గురించి
యెహోవా ఇలా చెప్తున్నాడు:
"అతను ఈ నగరంలోకి రావడం గానీ,
ఒక బాణం వేయడం గానీ,
డాలుతో ఎదిరించడం గానీ,
ముట్టడిదిబ్బ కట్టడం గానీ
జరగదు.[a]
33 అతను వచ్చిన దారినే వెళ్లిపోతాడు;
అతను ఈ నగరంలో అడుగుపెట్టడు" అని
యెహోవా ప్రకటిస్తున్నాడు.
34 "నేను నా కోసం,[b] నా సేవకుడైన
దావీదు కోసం[c]
ఈ నగరాన్ని కాపాడి సంరక్షిస్తాను."'"[d]

35 ఆ రాత్రే యెహోవా దూత బయల్దేరి,
అష్షూరీయుల శిబిరంలో 1,85,000 మంది
పురుషుల్ని చంపేశాడు.[e] ప్రజలు పొద్దున్నే
లేచి చూసినప్పుడు అన్నీ శవాలే కనిపించాయి.[f]
36 కాబట్టి అష్షూరు రాజైన సన్హెరీబు అక్కడి
నుండి బయల్దేరి, నీనెవెకు[g] తిరిగెళ్లి అక్కడే ఉండి
పోయాడు.[h] 37 అతను తన దేవుడైన నిస్రోకు
గుడిలో వంగి నమస్కారం చేస్తున్నప్పుడు,
అతని సొంత కుమారులు అద్రమ్మెలెకు, షరె
జెరు కత్తితో అతన్ని చంపి, అరారాతు[i] దేశా
నికి పారిపోయారు. తర్వాత అతని కుమారుడు
ఏసర్హద్దోను[j] అతని స్థానంలో రాజయ్యాడు.

20 ఆ రోజుల్లో హిజ్కియాకు జబ్బు చేసి
చనిపోయే స్థితిలో ఉన్నాడు.[k] అప్పుడు
ఆమోజు కుమారుడైన యెషయా ప్రవక్త
వచ్చి అతనితో ఇలా అన్నాడు, "యెహోవా
ఇలా చెప్తున్నాడు: 'నువ్వు ఈ జబ్బు నుండి
కోలుకోవు, నువ్వు చనిపోతావు; కాబట్టి నీ
ఇంటివాళ్లకు అవసరమైన నిర్దేశాలివ్వు.'"[l]
2 దాంతో హిజ్కియా గోడవైపు ముఖం తిప్పుకొని
యెహోవాకు ఇలా ప్రార్థించడం మొదలుపెట్టాడు:
3 "యెహోవా, నిన్ను బ్రతిమాలుతున్నాను.
నేను సంపూర్ణ హృదయంతో నీ ముందు ఎలా
నమ్మకంగా నడుచుకున్నానో దయచేసి గుర్తుచే
సుకో; నీ దృష్టిలో ఏది మంచిదో అదే నేను
చేశాను."[m] తర్వాత హిజ్కియా విపరీతంగా
ఏడుస్తూ ఉన్నాడు.

4 యెషయా ఇంకా మధ్య ఆవరణ దాకా వెళ్ల
కముందే యెహోవా వాక్యం అతని దగ్గరికి
వచ్చి ఇలా చెప్పింది:[n] 5 "నువ్వు వెనక్కి వెళ్లి,
నా ప్రజల నాయకుడైన హిజ్కియాతో ఇలా
చెప్పు, 'నీ పూర్వీకుడైన దావీదు దేవుడు
యెహోవా ఏమంటున్నాడంటే: "నేను నీ ప్రార్థన
విన్నాను. నీ కన్నీళ్లు చూశాను.[o] ఇదిగో నేను

**19వ అధ్యా.**
a యెష 40:7
b యెష 37:28, 29; హెబ్రీ 4:13
c కీర్త 46:6; యెష 10:5, 15
d 2రా 18:35; యెష 10:12, 13
e 2రా 19:33
f లేవీ 25:4-6
g యెష 37:30-32
h యెష 10:20
i యెష 59:17; జెక 1:14, 15

**2వ వరుస**
a 2ది 32:22; యెష 10:24
b 1స 12:22; యెష 43:25; యెహె 36:22
c యిర్మీ 23:5
d యెష 31:5
e 2ది 32:21; యెష 31:8
f నిర్గ 12:30; యెష 37:36-38
g యోనా 1:2
h 2రా 19:7, 28
i ఆది 8:4
j ఎజ్రా 4:2

**20వ అధ్యా.**
k 2ది 32:24
l యెష 38:1-3
m 2ది 31:20, 21; కీర్త 25:7; కీర్త 119:49
n యెష 38:4-6
o కీర్త 39:12

**19:29** *అంటే, హిజ్కియాకు. #లేదా "కిందపడిన ధాన్యపు గింజల నుండి వచ్చే పంటను." **19:30** *లేదా "మొక్కల్లా వేళ్లూనుకొని."

నిన్ను బాగుచేస్తున్నాను.[a] మూడో రోజున నువ్వు యెహోవా మందిరానికి వెళ్తావు.[b] **6** నేను నీ ఆయుష్షును ఇంకో 15 సంవత్సరాలు పొడిగిస్తాను; అంతేకాదు నిన్నూ, ఈ నగరాన్నీ అష్షూరు రాజు చేతి నుండి రక్షిస్తాను;[c] నా కోసం, నా సేవకుడైన దావీదు కోసం ఈ నగరాన్ని కాపాడతాను.” ’ ”[d]

**7** అప్పుడు యెషయా, “ఎండు అంజూర పండ్ల ముద్దను తీసుకురండి” అన్నాడు. వాళ్లు దాన్ని తెచ్చి హిజ్కియా పుండు మీద పెట్టారు, తర్వాత అతను మెల్లమెల్లగా కోలుకున్నాడు.[e]

**8** అంతకుముందు హిజ్కియా యెషయాను, “యెహోవా నన్ను బాగుచేస్తాడని, నేను మూడో రోజున యెహోవా మందిరానికి వెళ్తానని అనడానికి సూచన ఏంటి?”[f] అని అడిగాడు. **9** దానికి యెషయా ఇలా అన్నాడు: “యెహోవా తాను చెప్పిన మాట నెరవేరుస్తాడని నీకు చూపించడానికి యెహోవా ఈ సూచన ఇచ్చాడు: మెట్ల* మీద నీడ పది మెట్లు ముందుకు రావాలా లేదా వెనక్కి వెళ్లాలా?[g] నీకు ఏది కావాలి?” **10** అప్పుడు హిజ్కియా, “నీడ పది మెట్లు ముందుకు రావడం సులువే, పది మెట్లు వెనక్కి వెళ్లడమే కష్టం” అన్నాడు. **11** దాంతో యెషయా ప్రవక్త యెహోవాకు ప్రార్థించాడు. అప్పుడు ఆయన, ఆహాజు మెట్ల మీద అప్పటికే కిందికి దిగిన నీడను పది మెట్లు వెనక్కి వెళ్లేలా చేశాడు.[h]

**12** ఆ సమయంలో బబులోను రాజూ బలదాను కుమారుడూ అయిన బెరోదక్బలదాను హిజ్కియాకు జబ్బు చేసిందని విని అతనికి ఉత్తరాల్ని, కానుకను పంపాడు.[i] **13** హిజ్కియా ఆ సందేశకుల్ని ఆహ్వానించి* తన ధనాగారమంతటినీ అంటే వెండిబంగారాల్ని, సాంబ్రాణి తైలాన్ని, ప్రశస్తమైన మరో తైలాన్ని, తన ఆయుధశాలను, తన ఖజానాల్లో ఉన్నవన్నీ వాళ్లకు చూపించాడు.[j] తన రాజభవనంలో, తన రాజ్యమంతటిలో హిజ్కియా వాళ్లకు చూపించనిదంటూ ఏదీ లేదు.

20:9 *బహుశా నీడ గడియారంలోలా ఈ మెట్లను సమయాన్ని కొలవడానికి ఉపయోగించి ఉండవచ్చు.
20:13 *లేదా “వాళ్లు చెప్పింది విని.”

**20వ అధ్యా.**

a ద్వితీ 32:39, కీర్త 41:3, కీర్త 103:3, కీర్త 147:3
b కీర్త 66:13, కీర్త 116:12-14
c 2ది 32:22, యెష 10:24
d 2రా 19:34, యెష 37:35
e యెష 38:21, 22
f న్యా 6:17, యెష 7:11
g యెష 38:7, 8
h యెహో 10:12, 2ది 32:31
i యెష 39:1, 2
j 2ది 32:27

**2వ వరుస**

a యెష 39:3, 4
b యెష 39:5-7
c 2రా 24:12, 13, 2రా 25:13, 2ది 36:7, 18, యిర్మీ 27:21, 22, దాని 1:2
d 2రా 24:12
e దాని 1:19, దాని 2:49
f కీర్త 141:5
g యెష 39:8
h యోహా 9:11
i 2ది 32:30
j 2రా 21:16, 2ది 33:11-13

**21వ అధ్యా.**

k 1ది 3:13, మత్త 1:10
l ద్వితీ 12:30, 31, 2ది 33:2-6, 2ది 36:14, యోహా 16:51

**14** తర్వాత యెషయా ప్రవక్త హిజ్కియా రాజు దగ్గరికి వచ్చి, “ఆ మనుషులు నీతో ఏం మాట్లాడారు? వాళ్లు ఎక్కడి నుండి వచ్చారు?” అని అడిగాడు. దానికి హిజ్కియా, “వాళ్లు బబులోను అనే దూరదేశం నుండి వచ్చారు” అని చెప్పాడు.[a] **15** యెషయా అతన్ని, “వాళ్లు నీ రాజభవనంలో ఏమి చూశారు?” అని అడిగాడు. దానికి హిజ్కియా, “వాళ్లు నా రాజభవనంలో ఉన్న ప్రతీది చూశారు. నా ఖజానాల్లో నేను వాళ్లకు చూపించనిదంటూ ఏదీ లేదు” అన్నాడు.

**16** అప్పుడు యెషయా హిజ్కియాతో ఇలా అన్నాడు: “యెహోవా చెప్తున్న ఈ మాట విను,[b] **17** ‘ఇదిగో! నీ రాజభవనంలో ఉన్నవన్నీ, ఈ రోజు వరకు నీ పూర్వీకులు కూడబెట్టినవన్నీ బబులోనుకు తీసుకెళ్లబడే రోజులు రాబోతున్నాయి.[c] ఏదీ మిగలదు’ అని యెహోవా అంటున్నాడు. **18** ‘వాళ్లు నీ సొంత కుమారుల్ని, అంటే నీకు పుట్టబోయే కుమారుల్లో కొందర్ని తీసుకెళ్లిపోతారు;[d] వాళ్లు బబులోను రాజభవనంలో ఆస్థాన అధికారులు అవుతారు.’ ”[e]

**19** దానికి హిజ్కియా యెషయాతో, “నువ్వు చెప్పిన యెహోవా మాట మంచిదే” అన్నాడు.[f] అతను ఇంకా ఇలా అన్నాడు: “నేను బ్రతికినంత కాలం* శాంతి, భద్రత# ఉంటే మేలే.”[g]

**20** హిజ్కియా మిగతా చరిత్ర, అంటే అతని బలమంతటి గురించి, అతను కోనేరును,[h] కాలువను కట్టి నీళ్లను నగరంలోకి ఎలా తీసుకొచ్చాడనే[i] దాని గురించి యూదా రాజుల చరిత్ర గ్రంథంలో రాయబడివుంది. **21** తర్వాత హిజ్కియా చనిపోయాడు;* అతని స్థానంలో అతని కుమారుడు మనష్షే[j] రాజయ్యాడు.

## 21

మనష్షే[k] రాజైనప్పుడు అతనికి 12 ఏళ్లు. అతను యెరూషలేములో 55 సంవత్సరాలు పరిపాలించాడు. అతని తల్లి పేరు హెఫ్సిబా. **2** అతను ఇశ్రాయేలు ప్రజల ఎదుట నుండి యెహోవా వెళ్లగొట్టిన దేశాల అసహ్యమైన ఆచారాలు పాటిస్తూ యెహోవా దృష్టికి చెడు చేశాడు.[l] **3** అతను తన తండ్రి

20:19 *అక్ష., “నా రోజుల్లో.” #అక్ష., “సత్యం.”
20:21 *అక్ష., “తన పూర్వీకులతో నిద్రించాడు.”

హిజ్కియా నాశనం చేసిన ఉన్నత స్థలాల్ని[a] మళ్లీ
కట్టించాడు. అతను ఇశ్రాయేలు రాజైన అహా
బులా బయలుకు బలిపీఠాలు కట్టించాడు, ఒక
పూజా కర్రను* కూడా చేయించాడు.[b] అతను
ఆకాశ సైన్యమంతటికీ మొక్కి వాటిని సేవిం
చాడు.[c] **4** యెహోవా ఏ మందిరం గురించైతే,
“యెరూషలేములో నా పేరు ఉంచుతాను”[d] అని
అన్నాడో, ఆ యెహోవా మందిరంలో అతను
బలిపీఠాల్ని కూడా కట్టించాడు. **5** యెహోవా
మందిరంలోని రెండు ప్రాంగణాల్లో[e] అతను
ఆకాశ సైన్యమంతటికీ[f] బలిపీఠాలు కట్టించాడు.
**6** అతను తన సొంత కుమారుణ్ణి అగ్నిలో
వేసి కాల్చాడు;* ఇంద్రజాలం చేశాడు, శకు
నాలు చూశాడు, చనిపోయినవాళ్లను సంప్రదిం
చేవాళ్లను, భవిష్యత్తు చెప్పేవాళ్లను నియమిం
చాడు.[g] అతను యెహోవా దృష్టిలో విపరీతంగా
చెడ్డపనులు చేసి ఆయనకు కోపం తెప్పించాడు.

**7** మనష్షే తాను చేయించిన పూజా కర్ర*[h]
విగ్రహాన్ని# మందిరంలో పెట్టించాడు. ఆ మందిరం
గురించే యెహోవా దావీదుతో, అతని కుమారు
డైన సొలొమోనుతో ఇలా అన్నాడు: “నేను ఈ
మందిరంలో, అలాగే ఇశ్రాయేలు గోత్రాలన్నిట్లో
నుండి నేను ఎంచుకున్న యెరూషలేములో నా
పేరును శాశ్వతంగా ఉంచుతాను. **8** ఇశ్రాయే
లీయులు నేను వాళ్లకు ఆజ్ఞాపించిన వాటన్నిటినీ,
వాళ్లు పాటించాలని నా సేవకుడైన మోషే ఆజ్ఞా
పించిన ధర్మశాస్త్రమంతటినీ జాగ్రత్తగా పాటిస్తే,
వాళ్ల పూర్వీకులకు నేను ఇచ్చిన దేశం నుండి వాళ్లు
ఎప్పటికీ అటూఇటూ వెళ్లరు.”[i] **9** అయితే
ఇశ్రాయేలీయులు దేవుని మాటకు లోబడలేదు;
మనష్షే వాళ్లను తప్పుదారిలో నడిపిస్తూ, ఇశ్రా
యేలీయుల ఎదుట నుండి యెహోవా నిర్మూలిం
చిన దేశాల[j] ప్రజల కన్నా ఎక్కువ చెడ్డపనులు
వాళ్లతో చేయించాడు.

**10** యెహోవా తన సేవకులైన ప్రవక్తల ద్వారా
ఇలా చెప్తూ వచ్చాడు:[k] **11** “యూదా రాజైన
మనష్షే ఈ అసహ్యమైన పనులన్నీ చేశాడు;
అతను తనకు ముందున్న అమోరీయులం

21:3, 7 *పదకోశం చూడండి. 21:6 *అక్ష., “అగ్ని గుండా దాటించాడు.” 21:7 #లేదా “చెక్కుడు విగ్రహాన్ని.”

**21వ అధ్యా.**
a 2రా 18:1, 4
b 2రా 23:4
c ద్వితీ 4:19
d ద్వితీ 12:5; 2స 7:12, 13; 1రా 8:29; 1రా 9:3
e 1రా 7:12
f యెహె 8:16
g లేవీ 19:26; లేవీ 20:27; ద్వితీ 18:10, 11
h 2రా 23:6
i ద్వితీ 28:1; 1ది 17:9
j ద్వితీ 7:1
k 2ది 33:10; 2ది 36:15, 16; యిర్మీ 7:25; మత్త 23:37

**2వ వరుస**
a ఆది 15:16
b లేవీ 18:24, 25; 2రా 24:3; యిర్మీ 15:4
c 2రా 22:16, 17; యిర్మీ 19:3; మీకా 3:12
d యెష 28:17; విలా 2:8
e 2రా 17:6; యెహె 23:33
f 1రా 21:21; 2రా 10:11
g యిర్మీ 25:9
h లేవీ 26:25; ద్వితీ 28:63; ద్వితీ 32:9; 2రా 17:18
i ద్వితీ 9:21; ద్వితీ 31:29; న్యా 2:11, 13
j 2రా 24:3, 4; యిర్మీ 2:34; మత్త 23:30; హెబ్రీ 11:37
k 2రా 21:23, 26
l మత్త 1:10
m 2ది 33:21

దరి[a] కన్నా చెడ్డగా ప్రవర్తించి,[b] అసహ్యమైన
తన విగ్రహాలతో* యూదావాళ్లు పాపం చేయ
డానికి కారకుడయ్యాడు. **12** అందుకే ఇశ్రా
యేలు దేవుడైన యెహోవా చెప్పేదేమిటంటే:
‘ఇదిగో! నేను యెరూషలేము మీద, యూదా
మీద ఎలాంటి విపత్తు తీసుకురాబోతున్నా
నంటే, దాని గురించి వినే వాళ్లెవరికైనా రెండు
చెవులు గింగురుమంటాయి.[c] **13** నేను సమ
రయను కొలిచిన కొలనూలుతోనే[d] యెరూష
లేమును కొలుస్తాను,[e] అహాబు ఇంటికి ఉప
యోగించిన లంబసూత్రాన్నే* ఉపయోగిస్తాను.[f]
ఒక వ్యక్తి గిన్నెను కడిగి, తుడిచి, బోర్లించినట్టు
నేను యెరూషలేమును శుభ్రంగా తుడిచేస్తాను.[g]
**14** నేను నా స్వాస్థ్యంలో మిగిలినవాళ్లను విడిచి
పెట్టేస్తాను, వాళ్లను తమ శత్రువుల చేతికి అప్ప
గిస్తాను. వాళ్ల శత్రువులందరూ వాళ్లను బందీ
లుగా తీసుకెళ్తారు, వాళ్లను దోచుకుంటారు,[h]
**15** ఎందుకంటే వాళ్ల పూర్వీకులు ఐగుప్తు నుండి
బయటికి వచ్చిన రోజు నుండి ఈ రోజు వరకు నా
దృష్టిలో చెడ్డపనులు చేస్తూ, నాకు కోపం తెప్పిస్తూ
ఉన్నారు.’ ”[i]

**16** యూదావాళ్లు యెహోవా దృష్టికి చెడుగా
ప్రవర్తించి పాపం చేయడానికి మనష్షే కారకు
డయ్యాడు. అంతేకాదు అతను, పెద్ద ఎత్తున అమా
యకుల రక్తాన్ని చిందించి యెరూషలేమును ఈ
చివర నుండి ఆ చివర వరకు రక్తంతో నింపేశాడు.[j]
**17** మనష్షే మిగతా చరిత్ర, అంటే అతను చేసిన
అన్ని పనులు, అతను చేసిన పాపాలు యూదా
రాజుల చరిత్ర గ్రంథంలో రాయబడివున్నాయి.
**18** తర్వాత మనష్షే చనిపోయాడు,* అతన్ని
తన రాజభవన తోటలో, అంటే ఉజ్జా తోటలో
పాతిపెట్టారు;[k] అతని స్థానంలో అతని కుమా
రుడు ఆమోను రాజయ్యాడు.

**19** ఆమోను[l] రాజైనప్పుడు అతని వయసు
22 ఏళ్లు; అతను యెరూషలేములో రెండు
సంవత్సరాలు పరిపాలించాడు.[m] అతని తల్లి పేరు

21:11 *ఇక్కడ ఉపయోగించిన హీబ్రూ పదం పేడకు సంబంధించినది. తిరస్కార భావాన్ని వ్యక్తం చేసేందుకు దాన్ని వాడతారు. 21:13 *లేదా “మట్టపుగుండునే.” 21:18 *అక్ష., “తన పూర్వీకులతో నిద్రించాడు.”

మెషుల్లెమెతు. ఆమె యొట్బకు చెందిన హారూసు కూతురు. **20** అతను తన తండ్రి మనష్షేలాగే యెహోవా దృష్టికి చెడు చేస్తూ వచ్చాడు.[a] **21** ఆమోను తన తండ్రి నడిచిన మార్గాలన్నిట్లో నడుస్తూ వచ్చాడు. అతను తన తండ్రి సేవించిన అసహ్యమైన విగ్రహాల్నే సేవిస్తూ, వాటికి మొక్కుతూ ఉన్నాడు.[b] **22** అలా ఆమోను తన పూర్వీకుల దేవుడైన యెహోవాను విడిచిపెట్టాడు; అతను యెహోవా మార్గంలో నడవలేదు.[c] **23** కొంతకాలం తర్వాత ఆమోను సేవకులు అతని మీద కుట్రపన్ని, అతన్ని తన ఇంట్లోనే చంపారు. **24** అయితే, దేశ ప్రజలు ఆమోను రాజు మీద కుట్రపన్నిన వాళ్లందర్నీ చంపి, అతని స్థానంలో అతని కుమారుడైన యోషీయాను రాజును చేశారు.[d] **25** ఆమోను మిగతా చరిత్ర, అంటే అతను చేసిన పనులు యూదా రాజుల చరిత్ర గ్రంథంలో రాయబడివున్నాయి. **26** ఆమోనును ఉజ్జా తోటలో ఉన్న అతని సమాధిలో పాతిపెట్టారు.[e] అతని స్థానంలో అతని కుమారుడు యోషీయా[f] రాజయ్యాడు.

**22** యోషీయా[g] రాజైనప్పుడు అతనికి ఎనిమిదేళ్లు; అతను యెరూషలేములో 31 సంవత్సరాలు పరిపాలించాడు.[h] అతని తల్లి పేరు యెదీదా. ఆమె బొస్కతుకు[i] చెందిన అదాయా కూతురు. **2** యోషీయా యెహోవా దృష్టిలో సరైనది చేస్తూ తన పూర్వీకుడైన దావీదు మార్గాలన్నిట్లో నడిచాడు,[j] అతను వాటి నుండి కుడివైపుకు గానీ ఎడమవైపుకు గానీ తిరగలేదు.

**3** యోషీయా రాజు తన పరిపాలనలోని 18వ సంవత్సరంలో మెషుల్లాము మనవడూ, అజల్యా కుమారుడూ, కార్యదర్శీ అయిన షాఫానును యెహోవా మందిరానికి పంపిస్తూ[k] ఇలా చెప్పాడు: **4** “నువ్వు ప్రధానయాజకుడైన హిల్కీయా[l] దగ్గరికి వెళ్లు; యెహోవా మందిరంలోకి వచ్చే డబ్బంతటినీ,[m] అంటే ద్వారపాలకులు ప్రజల దగ్గర సేకరించిన డబ్బంతటినీ పోగుచేయమని చెప్పు.[n] **5** వాళ్లు ఆ డబ్బును యెహోవా మందిరంలో జరుగుతున్న పనిని పర్యవేక్షిస్తున్నవాళ్లకు ఇవ్వాలి; వాళ్లు ఆ డబ్బును యెహోవా మందిరాన్ని* బాగుచేసే పనివాళ్లకు ఇస్తారు,[a] **6** అంటే నైపుణ్యంగల పనివాళ్లకు, నిర్మాణకులకు, తాపీ పనివాళ్లకు ఇస్తారు; అంతేకాదు ఆ డబ్బుతో మందిరాన్ని బాగుచేయడానికి కావాల్సిన మ్రానుల్ని, చెక్కిన రాళ్లను కొంటారు.[b] **7** అయితే వాళ్లకు ఇచ్చిన డబ్బు విషయంలో వాళ్లను లెక్క అడగాల్సిన అవసరం లేదు, వాళ్లు నమ్మకస్థులు.”[c]

**8** తర్వాత ప్రధానయాజకుడైన హిల్కీయా, “యెహోవా మందిరంలో నాకు ధర్మశాస్త్ర గ్రంథం[d] దొరికింది” అని కార్యదర్శి అయిన షాఫానుతో[e] అన్నాడు. హిల్కీయా ఆ గ్రంథాన్ని షాఫానుకు ఇచ్చాడు, అతను దాన్ని చదవడం మొదలుపెట్టాడు.[f] **9** తర్వాత కార్యదర్శి అయిన షాఫాను, రాజు దగ్గరికి వెళ్లి ఇలా చెప్పాడు: “నీ సేవకులు మందిరంలో ఉన్న డబ్బును సేకరించి* దాన్ని యెహోవా మందిరంలో జరుగుతున్న పనిని పర్యవేక్షించేవాళ్లకు అప్పగించారు.”[g] **10** కార్యదర్శి అయిన షాఫాను రాజుతో ఇంకా ఇలా అన్నాడు: “యాజకుడైన హిల్కీయా నాకు ఒక గ్రంథం[h] ఇచ్చాడు.” తర్వాత షాఫాను ఆ గ్రంథాన్ని రాజు ముందు చదవడం మొదలుపెట్టాడు.

**11** ధర్మశాస్త్ర గ్రంథంలోని మాటలు వినగానే, రాజు తన బట్టలు చింపుకున్నాడు.[i] **12** తర్వాత అతను యాజకుడైన హిల్కీయాకు, షాఫాను కుమారుడైన అహీకాముకు,[j] మీకాయా కుమారుడైన అక్బోరుకు, కార్యదర్శి అయిన షాఫానుకు, రాజ సేవకుడైన అశాయాకు ఈ ఆజ్ఞ ఇచ్చాడు: **13** “మీరు వెళ్లి, దొరికిన ఈ గ్రంథంలో రాయబడిన వాటిగురించి నా తరఫున, ప్రజల తరఫున, యూదావాళ్లందరి తరఫున యెహోవా దగ్గర విచారణ చేయండి; యెహోవా మనమీద చాలా కోపంగా ఉన్నాడు.[k] ఎందుకంటే మన పూర్వీకులు ఈ గ్రంథంలోని మాటలకు లోబడలేదు. మన విషయంలో రాయబడిన వాటన్నిటి ప్రకారం వాళ్లు నడుచుకోలేదు.”

**14** అప్పుడు యాజకుడైన హిల్కీయా, అహీకాము, అక్బోరు, షాఫాను, అశాయా కలిసి

**22:5** *లేదా “మందిరానికి ఉన్న పగుళ్లను.” **22:9** *అక్ష., “బయటికి కుమ్మరించి.”

**21వ అధ్యా.**
a 2ది 33:22, 23
b 2రా 21:1, 3
c 2రా 22:16, 17; యిర్మీ 2:13
d 2ది 33:25
e 2రా 21:18
f మత్త 1:10

**22వ అధ్యా.**
g 1రా 13:2; యిర్మీ 1:2; జెఫ 1:1
h 2ది 34:1, 2
i యెహో 15:20, 39
j 1రా 15:5
k 2ది 34:8
l 1ది 6:13
m 2రా 12:4, 5; 2ది 24:8
n 2రా 12:9; 2ది 34:9

**2వ వరుస**
a 2రా 12:11, 12; 2ది 34:10
b 2ది 34:11
c 2రా 12:15; 2ది 34:12
d ద్వితీ 31:24-26
e 2రా 22:3
f 2ది 34:14, 15
g 2ది 34:16-18
h ద్వితీ 31:9
i 2ది 34:19-21; యోవే 2:13
j 2రా 25:22; యిర్మీ 26:24
k ద్వితీ 4:24; ద్వితీ 29:27; ద్వితీ 31:17

హుల్దా అనే ప్రవక్త్రి[a] దగ్గరికి వెళ్లారు. ఆమె,
బట్టల గది మీద అధికారైన షల్లూము భార్య.
షల్లూము హర్హషు మనవడు, తిక్వా కుమారుడు.
హుల్దా యెరూషలేములోని రెండో భాగంలో నివ
సిస్తోంది, వాళ్లు అక్కడ ఆమెతో మాట్లాడారు.[b]
**15** ఆమె వాళ్లతో ఇలా అంది: “ఇశ్రాయేలు
దేవుడైన యెహోవా చెప్పేదేమిటంటే, ‘మిమ్మల్ని
నా దగ్గరికి పంపించిన వ్యక్తితో ఇలా చెప్పండి:
**16** “యెహోవా చెప్పేదేమిటంటే, ‘నేను ఈ
స్థలం మీదికి, దాని నివాసుల మీదికి విపత్తు
తీసుకొస్తాను, యూదా రాజు ఆ గ్రంథంలో చది
విన మాటలన్నిటినీ[c] నేను నెరవేరుస్తాను.
**17** వాళ్లు నన్ను విడిచిపెట్టి, వేరే దేవుళ్లకు
బలులు అర్పిస్తూ వాటి పొగ పైకిలేచేలా చేస్తూ,[d]
తమ చేతి పనులన్నిటితో[e] నాకు కోపం తెప్పిం
చారు. కాబట్టి ఈ స్థలం మీద నా కోపాగ్ని రగులు
కుంటుంది, అది ఆరిపోదు.’ ”[f] **18** యెహోవా
దగ్గర విచారణ చేయమని మిమ్మల్ని పంపిం
చిన యూదా రాజుకు మీరు ఇలా చెప్పాలి,
“నువ్వు విన్న మాటల గురించి ఇశ్రాయేలు దేవు
డైన యెహోవా చెప్పేదేమిటంటే: **19** ‘ఈ స్థలం
గురించి, దాని నివాసుల గురించి నేను చెప్పిన
మాటల్ని విన్నప్పుడు, అంటే వాళ్ల పరిస్థి
తిని చూసి ప్రజలు భయపడతారని, వాళ్లను
శపిస్తారని నేను చెప్పిన మాటల్ని విన్నప్పుడు నీ
హృదయం స్పందించింది; యెహోవా ఎదుట
నిన్ను నువ్వు తగ్గించుకొని,[g] నీ బట్టల్ని చింపు
కొని[h] నా ఎదుట ఏడ్చావు; కాబట్టి నేను నీ
ప్రార్థన విన్నాను అని యెహోవా చెప్తున్నాడు.
**20** అందుకే నేను నిన్ను నీ పూర్వీకుల దగ్గ
రికి చేరుస్తాను,* నువ్వు శాంతిగా సమాధిలోకి
చేర్చబడతావు, నేను ఈ స్థలం మీదికి తీసుకొచ్చే
విపత్తు అంతటినీ నువ్వు చూడవు.’ ” ’ ” వాళ్లు
రాజు దగ్గరికి వచ్చి ఆ మాటలు చెప్పారు.

**23** అప్పుడు రాజు కబురు పంపించి
యూదా, యెరూషలేము పెద్దలందర్నీ
పిలిపించాడు.[i] **2** తర్వాత అతను యూదా
వాళ్లందరితో, యెరూషలేము నివాసులందరితో,
యాజకులతో, ప్రవక్తలతో, తక్కువవాళ్లు-గొప్ప
వాళ్లు అనే తేడా లేకుండా ప్రజలందరితో
కలిసి యెహోవా మందిరానికి వెళ్లాడు. అతను
యెహోవా మందిరంలో దొరికిన ఒప్పంద[a] గ్రంథం
లోని[b] మాటలన్నిటినీ వాళ్లకు చదివి వినిపిం
చాడు.[c] **3** యోషీయా రాజు స్తంభం పక్కన
నిలబడి, ఆ గ్రంథంలో రాయబడిన ఒప్పందంలోని
మాటల్ని పాటిస్తూ యెహోవాను అనుసరిస్తా
నని, నిండు హృదయంతో, నిండు ప్రాణంతో*
ఆయన ఆజ్ఞల్ని, జ్ఞాపికల్ని, శాసనాల్ని పాటిస్తా
నని యెహోవా ఎదుట ఒప్పందం చేశాడు.#[d]
ప్రజలందరూ ఆ ఒప్పందానికి అంగీకరించారు.[e]

**4** తర్వాత రాజు బయలు కోసం, పూజా
కర్ర*[f] కోసం, ఆకాశ సైన్యమంతటి కోసం చేసిన
పాత్రలన్నిటినీ యెహోవా మందిరంలో నుండి
బయటికి తీసుకురమ్మని ప్రధానయాజకుడైన
హిల్కీయాకు,[g] సహాయ యాజకులకు, ద్వారపా
లకులకు ఆజ్ఞాపించాడు; వాటిని యెరూషలేము
బయట కిద్రోను ఏటవాలు ప్రాంతాల మీద కాల్చే
శాడు, వాటి బూడిదను బేతేలుకు[h] తీసుకెళ్లాడు.
**5** యూదా నగరాల్లో, యెరూషలేము చుట్టు
పక్కల ప్రాంతాల్లో ఉన్నత స్థలాల మీద బలులు
అర్పించి వాటి పొగ పైకిలేచేలా చేయడానికి
యూదా రాజులు నియమించిన అన్యదేవుళ్ల
పూజారుల్నీ; అలాగే బయలుకు, సూర్యచంద్రు
లకు, రాశిచక్రంలోని నక్షత్రరాశులకు, ఆకాశ
సైన్యమంతటికీ[i] బలులు అర్పిస్తూ వాటి పొగ
పైకిలేచేలా చేస్తున్నవాళ్లనూ అతను వెళ్లగొట్టాడు.
**6** అతను యెహోవా మందిరంలో ఉన్న పూజా
కర్రను*[j] యెరూషలేము బయటికి, అంటే
కిద్రోను లోయకు తీసుకొచ్చి, దాన్ని కాల్చి,[k]
పొడి చేసి, ఆ పొడిని సామాన్య ప్రజల సమా
ధుల మీద చల్లాడు.[l] **7** అతను యెహోవా
మందిరంలోని ఆలయ వేశ్యల#[m] ఇళ్లను కూడా
పడగొట్టించాడు. అక్కడే స్త్రీలు పూజా కర్ర*
కోసం డేరాల్ని అల్లేవాళ్లు.

**8** తర్వాత అతను యాజకులందర్నీ యూదా
నగరాల నుండి బయటికి రప్పించాడు; గెబా[n]

**22వ అధ్యా.**
a నిర్గ 15:20
న్యా 4:4
నెహె 6:14
లూకా 2:36
అపొ 21:8, 9
b 2ది 34:22-28
c 2రా 22:8
d నిర్గ 20:3
ద్వితీ 32:17
న్యా 2:12
యిర్మీ 2:11
e యెష 2:8
f ద్వితీ 32:22
యెష 33:14
యిర్మీ 7:20
యెహె 20:48
g 1రా 21:29
యాకో 4:6
h 2రా 22:11

**23వ అధ్యా.**
i 2ది 34:29, 30

**2వ వరుస**
a నిర్గ 24:8
b ద్వితీ 31:26
c 2రా 22:8
d 2రా 11:17
2ది 15:10, 12
e యెహో 24:24, 25
2ది 34:31, 32
f 2రా 21:1, 7
2ది 34:4
g 2రా 22:4
h 1రా 12:28, 29
i 2రా 21:1, 3
యిర్మీ 8:1, 2
j 2రా 21:1, 7
k ద్వితీ 7:25
l 2ది 34:4
m లేవీ 18:22
ద్వితీ 23:17, 18
1రా 15:11, 12
1రా 22:46
n యెహో 21:17, 19
1రా 15:22

22:20 *మరణాన్ని కావ్యరూపంలో ఇలా వర్ణించారు.

23:3, 4, 6, 7 *పదకోశం చూడండి. 23:3 #లేదా “ఒప్పందాన్ని పునరుద్ధరించాడు.” 23:7 #లేదా “మగవేశ్యల.”

నుండి బెయేర్షెబా[a] వరకు యాజకులు బలులు అర్పిస్తూ వాటి పొగ పైకిలేచేలా చేస్తూ వచ్చిన ఉన్నత స్థలాల్ని అతను పూజకు పనికిరాకుండా చేశాడు. అతను నగర అధిపతైన యెహోషువ ద్వార ప్రవేశం దగ్గరున్న ఉన్నత స్థలాల్ని కూడా పడగొట్టాడు. అవి నగర ద్వారం గుండా వచ్చే వాళ్లకు ఎడమవైపు ఉండేవి. **9** ఉన్నత స్థలాల యాజకులు యెరూషలేములోని యెహోవా బలిపీఠం దగ్గర సేవచేయలేదు,[b] కానీ తమ సహోదరులతోపాటు పులవని రొట్టెల్ని మాత్రం తిన్నారు. **10** అంతేకాదు, అతను బెన్‌హిన్నోము* లోయలో[c] ఉన్న తోఫెతును[d] పూజకు పనికిరాకుండా చేశాడు. ఎవ్వరూ తమ కుమారుణ్ణి గానీ కూతుర్ని గానీ మోలెకు కోసం అగ్నిలో వేసి కాల్చకుండా#[e] అలా చేశాడు. **11** అతను యూదా రాజులు సూర్యునికి ప్రతిష్ఠించిన గుర్రాలు, మంటపాల్లో ఉన్న ఆస్థాన అధికారి నెతన్మెలకు గది* గుండా యెహోవా మందిరంలోకి రాకుండా నిషేధించాడు; సూర్యునికి ప్రతిష్ఠించిన రథాల్ని[f] అగ్నిలో కాల్చేశాడు. **12** అంతేకాదు, యూదా రాజులు ఆహాజు మేడగది పైకప్పు మీద కట్టించిన బలిపీఠాల్ని,[g] అలాగే యెహోవా మందిరంలోని రెండు ప్రాంగణాల్లో మనష్షే కట్టించిన బలిపీఠాల్ని[h] అతను పడగొట్టాడు. అతను వాటిని నలగ్గొట్టి, వాటి పొడిని కిద్రోను లోయలో చల్లాడు. **13** అతను యెరూషలేముకు ఎదురుగా నాశనమనే పర్వతానికి* దక్షిణాన# ఉన్న ఉన్నత స్థలాల్ని పూజకు పనికిరాకుండా చేశాడు. ఆ ఉన్నత స్థలాల్ని ఇశ్రాయేలు రాజైన సొలొమోను సీదోనీయుల అసహ్యమైన దేవత అష్తారోతు కోసం, మోయాబువాళ్ల అసహ్యమైన దేవుడు కెమోషు కోసం, అమ్మోనీయుల అసహ్యమైన దేవుడు మిల్కోము[i] కోసం కట్టించాడు. **14** యోషీయా పూజా స్తంభాల్ని ముక్కలుముక్కలుగా పగలగొట్టి, పూజా కర్రల్ని* నరికి[a] వాటి స్థలాల్ని మనుషుల ఎముకలతో నింపేశాడు. **15** అంతేకాదు, ఇశ్రాయేలీయులు పాపం చేయడానికి కారణమైన బేతేలులోని బలిపీఠాన్ని, నెబాతు కుమారుడైన యరొబాము కట్టించిన ఉన్నత స్థలాన్ని అతను పడగొట్టించాడు.[b] అతను ఆ బలిపీఠాన్ని, ఉన్నత స్థలాన్ని పడగొట్టి, ఉన్నత స్థలాన్ని కాల్చి, పొడి చేశాడు; అలాగే పూజా కర్రను* కాల్చేశాడు.[c]

**16** యోషీయా పక్కకు తిరిగి చూసినప్పుడు అతనికి కొండ మీద సమాధులు కనిపించాయి. అతను ఆ సమాధుల్లో నుండి ఎముకలు తీయించి, వాటిని ఆ బలిపీఠం మీద కాల్చి దాన్ని పూజకు పనికిరాకుండా చేశాడు. యెహోవా తన ప్రవక్త ద్వారా ముందే చెప్పినట్టు అలా జరిగింది.[d] **17** తర్వాత యోషీయా, “నాకు అక్కడ కనిపిస్తున్న ఆ సమాధి రాయి ఏమిటి?” అని అడిగాడు. దానికి ఆ నగరంవాళ్లు, “అది యూదాకు చెందిన సత్యదేవుని సేవకుడి[e] సమాధి. నువ్వు బేతేలులోని బలిపీఠానికి చేసినవాటి గురించి అతను ముందే చెప్పాడు” అని అన్నారు. **18** అప్పుడు యోషీయా, “అతన్ని విశ్రాంతి తీసుకోనివ్వండి, అతని ఎముకల్ని ఎవరూ కదిలించకండి” అన్నాడు. దాంతో వాళ్లు అతని ఎముకల్ని, అలాగే సమరయ నుండి వచ్చిన ప్రవక్త ఎముకల్ని కదిలించలేదు.[f]

**19** ఇశ్రాయేలు రాజులు దేవునికి కోపం తెప్పించేలా సమరయ నగరాల్లోని ఉన్నత స్థలాల మీద కట్టిన గుళ్లన్నిటినీ[g] కూడా అతను తీయించాడు. అతను బేతేలులో ఉన్నవాటికి చేసినట్టే వాటికి కూడా చేశాడు.[h] **20** అతను అక్కడున్న ఉన్నత స్థలాల యాజకులందర్నీ బలిపీఠాల మీద చంపాడు; వాటి మీద మనుషుల ఎముకల్ని కాల్చాడు.[i] తర్వాత యెరూషలేముకు తిరిగొచ్చాడు.

**21** అప్పుడు రాజు, “ఈ ఒప్పంద గ్రంథంలో రాయబడినట్టు[j] మీ దేవుడైన యెహోవాకు పస్కాను ఆచరించండి”[k] అని ప్రజలందరికీ ఆజ్ఞాపించాడు. **22** ఇశ్రాయేలీయులకు న్యాయం

---

**23:10** *అక్ష., “హిన్నోము కుమారుల.” పదకోశంలో “గెహెన్నా” చూడండి. #అక్ష., “అగ్ని గుండా దాటించకుండా.” **23:11** *లేదా “భోజనాల గది.” **23:13** *అంటే, ఒలీవల కొండ; ముఖ్యంగా, దక్షిణ చిట్టచివరి కొనను ‘అపరాధ కొండ’ అని కూడా అనేవాళ్లు. #అక్ష., “కుడివైపున.” అంటే, తూర్పు వైపు తిరిగినప్పుడు దక్షిణం వైపు.

**23:14, 15** *పదకోశం చూడండి.

---

**23వ అధ్యా.**
a ఆది 21:31
b యెహె 44:10; మలా 2:7, 8
c యెహో 15:8
d యిర్మీ 7:31
e 2రా 16:2, 3; యిర్మీ 32:35
f ద్వితీ 4:19; యెహె 8:16
g యిర్మీ 19:13; జెఫ 1:4, 5
h 2రా 21:1, 5
i 1రా 11:5, 7; జెఫ 1:4, 5

**2వ వరుస**
a నిర్గ 23:24; ద్వితీ 7:5; 2ది 34:1, 3
b 1రా 12:28, 33
c 2ది 34:6, 7
d 1రా 13:2
e 1రా 13:1
f 1రా 13:30, 31
g 1రా 12:25, 31; 1రా 13:32; 2రా 17:9
h 2ది 34:6, 7
i 1రా 13:2
j నిర్గ 12:3-14
k 2ది 35:1

తీర్చిన న్యాయాధిపతుల రోజుల నుండి గానీ
ఇశ్రాయేలు, యూదా రాజులందరి రోజుల
న్నిట్లో గానీ ఈ విధంగా పస్కా ఆచరించబడ
లేదు.[a] **23** యోషీయా పరిపాలనలోని 18వ
సంవత్సరంలో యెరూషలేములో యెహోవాకు
ఆ పస్కాను ఆచరించారు.

**24** అంతేకాదు యోషీయా, చనిపోయిన
వాళ్లను సంప్రదించేవాళ్లను, భవిష్యత్తు చెప్పేవా
ళ్లను,[b] గృహదేవతల విగ్రహాల్ని,[c] అసహ్యమైన
విగ్రహాల్ని,* యూదా దేశంలో, యెరూషలే
ములో కనిపించిన అసహ్యమైన వాటన్నిటినీ
నిర్మూలించాడు. యాజకుడైన హిల్కీయాకు
యెహోవా మందిరంలో దొరికిన గ్రంథంలో[d]
రాయబడిన ధర్మశాస్త్రం మాటల్ని పాటించడానికి[e]
యోషీయా అలా చేశాడు. **25** మోషే ధర్మ
శాస్త్రమంతటి ప్రకారం నిండు హృదయంతో,
నిండు ప్రాణంతో,*[f] పూర్తి బలంతో యెహోవా
దగ్గరికి తిరిగొచ్చిన అతనిలాంటి రాజు అత
నికి ముందు గానీ అతని తర్వాత గానీ
ఎవ్వరూ లేరు.

**26** అయినాసరే, యెహోవా కోపం యూదా
మీద రగులుకుంటూనే ఉంది, ఎందుకంటే మనష్షే
చాలా చెడ్డపనులు చేసి ఆయనకు కోపం తెప్పిం
చాడు.[g] **27** యెహోవా ఇలా అన్నాడు:
“నేను నా ఎదుట నుండి ఇశ్రాయేలును తీసే
సినట్టు[h] యూదాను కూడా తీసేస్తాను;[i] నేను
ఎంచుకున్న ఈ యెరూషలేము నగరాన్ని, అలాగే
‘నా పేరు ఎప్పుడూ అక్కడ ఉంటుంది’[j] అని
దేని గురించైతే చెప్పానో ఆ మందిరాన్ని నేను
తిరస్కరిస్తాను.”

**28** యోషీయా మిగతా చరిత్ర, అంటే అతను
చేసిన పనులన్నీ యూదా రాజుల చరిత్ర
గ్రంథంలో రాయబడివున్నాయి. **29** అతని
రోజుల్లో ఐగుప్తు రాజైన ఫరో నెకో యూఫ్రటీసు
నది దగ్గర అష్షూరు రాజుకు సహాయం చేయ
డానికి వచ్చాడు, యోషీయా నెకోతో యుద్ధం
చేయడానికి వెళ్లాడు; అయితే నెకో యోషీయాను
చూసినప్పుడు అతన్ని మెగిద్దో[k] దగ్గర చంపాడు.

**23:24** *ఇక్కడ ఉపయోగించిన హీబ్రూ పదం పేడకు సంబంధించినది. తిరస్కార భావాన్ని వ్యక్తం చేసేందుకు దాన్ని వాడతారు. **23:25** *పదకోశం చూడండి.

**30** దాంతో యోషీయా సేవకులు అతని మృత
దేహాన్ని ఒక రథంలో మెగిద్దో నుండి యెరూ
షలేముకు తీసుకొచ్చి, అతని సమాధిలో పాతి
పెట్టారు. తర్వాత దేశ ప్రజలు యోషీయా
కుమారుడైన యెహోయాహాజును అభిషేకించి
అతని తండ్రి స్థానంలో రాజును చేశారు.[a]

**31** రాజైనప్పుడు యెహోయాహాజుకు[b] 23
ఏళ్లు, అతను యెరూషలేములో మూడు
నెలలు పరిపాలించాడు. అతని తల్లి పేరు
హమూటలు.[c] ఆమె లిబ్నాకు చెందిన యిర్మీయా
కూతురు. **32** యెహోయాహాజు తన పూర్వీ
కుల్లా యెహోవా దృష్టికి చెడు చేయడం మొదలు
పెట్టాడు.[d] **33** ఫరో నెకో[e] యెహోయాహా
జును హమాతు దేశంలోని రిబ్లాలో బంధించి,[f]
అతన్ని యెరూషలేములో పరిపాలించకుండా
చేశాడు; తర్వాత దేశం మీద 100 తలాం
తుల* వెండిని, ఒక తలాంతు బంగారాన్ని
జరిమానా విధించాడు.[g] **34** అంతేకాదు, ఫరో
నెకో యోషీయా కుమారుడైన ఎల్యాకీమును
అతని తండ్రి స్థానంలో రాజుగా చేసి, అతని
పేరును యెహోయాకీముగా మార్చాడు; కానీ
యెహోయాహాజును ఐగుప్తుకు తీసుకెళ్లాడు,[h]
అతను అక్కడ కొంతకాలానికి చనిపోయాడు.[i]
**35** యెహోయాకీము వెండిబంగారాల్ని ఫరోకు
ఇచ్చాడు; అయితే ఫరో అడిగిన వెండిని ఇవ్వ
డానికి అతను ప్రజల మీద పన్ను విధించాల్సి
వచ్చింది. అతను పన్నుగా నిర్ణయించిన వెండిబం
గారాల్ని దేశ ప్రజల్లో ప్రతీ ఒక్కరి దగ్గర వసూలు
చేసి ఫరో నెకోకు ఇచ్చాడు.

**36** రాజైనప్పుడు యెహోయాకీముకు[j] 25
ఏళ్లు, అతను యెరూషలేములో 11 సంవత్స
రాలు పరిపాలించాడు. అతని తల్లి పేరు జెబూదా.
ఆమె రూమాకు చెందిన పెదాయా కూతురు.
**37** యెహోయాకీము తన పూర్వీకులందరిలా[k]
యెహోవా దృష్టికి చెడు చేస్తూ వచ్చాడు.[l]

**24** యెహోయాకీము రోజుల్లో, బబు
లోను రాజైన నెబుకద్నెజరు[m] యూదా
మీదికి వచ్చాడు. యెహోయాకీము నెబుకద్నెజ
రుకు మూడు సంవత్సరాలు సేవచేసి, ఆ తర్వాత

**23:33** *అప్పట్లో ఒక తలాంతు 34.2 కిలోలతో సమానం. అనుబంధం B14 చూడండి.

**23వ అధ్యా.**
a 2ది 35:18, 19
b లేవీ 19:31 ద్వితీ 18:10, 11 2రా 21:1, 6 యెష 8:19
c ఆది 31:19
d 2రా 22:8
e సం 33:52 ద్వితీ 12:2
f ద్వితీ 4:29
g 2రా 21:11, 12 2రా 24:3, 4 యిర్మీ 15:4
h 2రా 18:11 2రా 21:13
i ద్వితీ 29:28 2రా 25:11 యెహె 23:33
j ద్వితీ 12:5 1రా 8:29 1రా 9:3
k 1రా 9:15 2ది 35:20-25 జెక 12:11

**2వ వరుస**
a 2ది 36:1, 2
b యిర్మీ 22:11
c 2రా 24:18
d 2రా 21:1, 2 2రా 21:19-21
e 2రా 23:29
f యిర్మీ 39:5 యిర్మీ 52:10
g 2ది 36:3
h 2ది 36:4, 5
i యిర్మీ 22:11, 12
j యిర్మీ 1:3 యిర్మీ 22:18, 19
k 2ది 28:24, 25 2ది 33:1, 4
l యిర్మీ 26:21 యిర్మీ 36:22-24

**24వ అధ్యా.**
m దాని 1:1 దాని 4:33

అతని మీద తిరుగుబాటు చేశాడు. **2** తర్వాత
యెహోవా యెహోయాకీము మీదికి కల్దీ
యుల,[a] సిరియన్ల, మోయాబీయుల, అమ్మోనీ
యుల దోపిడీ ముఠాల్ని పంపించడం మొదలు
పెట్టాడు. యెహోవా తన సేవకులైన ప్రవక్తల
ద్వారా చెప్పిన మాట ప్రకారమే, యూదాను
నాశనం చేయడానికి దాని మీదికి దోపిడీ
ముఠాల్ని పంపిస్తూ వచ్చాడు.[b] **3** యెహోవా
ఆజ్ఞ వల్లే యూదాకు అలా జరిగింది. ఆయన
వాళ్లను తన ఎదుట నుండి తీసేయాలను
కున్నాడు.[c] ఎందుకంటే మనష్షే ఎన్నో పాపాలు
చేశాడు, **4** అతను అమాయకుల రక్తాన్ని
చిందించి[d] వాళ్ల రక్తంతో యెరూషలేమును నింపే
శాడు; అందుకే యెహోవా యూదాను క్షమించ
డానికి ఇష్టపడలేదు.[e]

**5** యెహోయాకీము మిగతా చరిత్ర, అంటే
అతను చేసిన పనులన్నీ యూదా రాజుల చరిత్ర
గ్రంథంలో రాయబడివున్నాయి. **6** తర్వాత
యెహోయాకీము చనిపోయాడు;*[f] అతని
స్థానంలో అతని కుమారుడు యెహోయాకీను
రాజయ్యాడు.

**7** బబులోను రాజు, ఐగుప్తు వాగు*[g] మొద
లుకొని యూఫ్రటీసు నది[h] వరకున్న ఐగుప్తు
రాజు ప్రాంతాలన్నిటినీ స్వాధీనం చేసుకోవ
డంతో[i] ఐగుప్తు రాజు మళ్లీ ఎప్పుడూ తన సైన్యాన్ని
బయటికి పంపించలేదు.

**8** రాజైనప్పుడు యెహోయాకీను[j] వయసు
18 ఏళ్లు. అతను యెరూషలేములో మూడు
నెలలు పరిపాలించాడు. అతని తల్లి పేరు
నెహుష్తా. ఆమె యెరూషలేముకు చెందిన ఎల్నా
తాను కూతురు. **9** యెహోయాకీను తన
తండ్రిలాగే యెహోవా దృష్టికి చెడు చేస్తూ
వచ్చాడు. **10** ఆ సమయంలో బబులోను
రాజైన నెబుకద్నెజరు సేవకులు యెరూషలేము
మీదికి వచ్చి దాన్ని ముట్టడించారు. **11** తన
సేవకులు యెరూషలేమును ముట్టడిస్తున్న
ప్పుడు బబులోను రాజైన నెబుకద్నెజరు అక్కడికి
వచ్చాడు.

**12** యూదా రాజైన యెహోయాకీను తన
తల్లితో, సేవకులతో, అధిపతులతో, ఆస్థాన అధి
కారులతో పాటు[a] బబులోను రాజుకు లొంగిపో
యాడు;[b] బబులోను రాజు తన పరిపాలన
లోని ఎనిమిదో సంవత్సరంలో అతన్ని బందీగా
తీసుకెళ్లాడు.[c] **13** తర్వాత బబులోను రాజు
యెహోవా మందిరంలో, రాజభవనంలో ఉన్న
సంపదలన్నిటినీ తీసుకెళ్లిపోయాడు.[d] ఇశ్రా
యేలు రాజైన సొలొమోను చేయించిన
యెహోవా మందిరంలోని బంగారు పాత్రలన్ని
టినీ[e] అతను ముక్కలుముక్కలు చేయించాడు.
యెహోవా ముందే చెప్పినట్టు ఇదంతా జరిగింది.
**14** అతను యెరూషలేము వాళ్లందర్నీ, అధిప
తులందర్నీ,[f] బలమైన యోధులందర్నీ, నైపుణ్యం
గల పనివాళ్లందర్నీ, కమ్మరి వాళ్లందర్నీ* మొత్తం
10,000 మందిని బందీలుగా తీసుకెళ్లాడు.[g]
అతను నిరుపేదల్ని తప్ప దేశంలో ఎవర్నీ ఉండ
నివ్వలేదు.[h] **15** అలా అతను యెహోయాకీ
నును బబులోనుకు బందీగా తీసుకెళ్లాడు;[i] అతని
తల్లిని, భార్యల్ని, ఆస్థాన అధికారుల్ని, దేశం
లోని ప్రముఖుల్ని యెరూషలేము నుండి బబులో
నుకు బందీలుగా తీసుకెళ్లాడు. **16** అంతేకాదు
బబులోను రాజు యెరూషలేములో ఉన్న 7,000
మంది యోధులందర్నీ, అలాగే 1,000 మంది
నైపుణ్యంగల పనివాళ్లను, కమ్మరి వాళ్లను*
బందీలుగా తీసుకెళ్లాడు. వాళ్లందరూ బలవం
తులు, యుద్ధ నైపుణ్యం గలవాళ్లు. **17** బబు
లోను రాజు, యెహోయాకీను స్థానంలో అతని
చిన్నాన్న మత్తన్యాను రాజుగా చేసి, అతని
పేరును సిద్కియాగా[j] మార్చాడు.

**18** రాజైనప్పుడు సిద్కియా వయసు 21 ఏళ్లు,
అతను యెరూషలేములో 11 సంవత్సరాలు పరి
పాలించాడు. అతని తల్లి పేరు హమూటలు.
ఆమె లిబ్నాకు చెందిన యిర్మీయా కూతురు.
**19** అతను యెహోయాకీములాగే యెహోవా
దృష్టిలో చెడ్డపనులు చేస్తూ వచ్చాడు.[k]
**20** యెహోవా కోపం వల్లే యెరూషలేములో,
యూదాలో ఇవన్నీ జరిగాయి, చివరికి ఆయన
వాటిని తన ఎదుట నుండి వెళ్లగొట్టాడు. సిద్కియా
బబులోను రాజుకు ఎదురుతిరిగాడు.[l]

**24వ అధ్యా.**
a హబ 1:6
b లేవీ 26:27, 28; ద్వితీ 28:15; 2రా 23:27
c లేవీ 26:33; ద్వితీ 4:26
d యిర్మీ 2:34; యిర్మీ 19:4
e యిర్మీ 15:1; విలా 3:42
f యిర్మీ 22:18, 19; యిర్మీ 36:30
g సం 34:2, 5
h ఆది 15:18; 1రా 4:21
i యిర్మీ 46:2
j యిర్మీ 24:1; యిర్మీ 37:1

**2వ వరుస**
a యిర్మీ 29:1, 2
b 2ది 36:9, 10; యిర్మీ 24:1; యెహె 17:12
c యిర్మీ 52:28
d 2రా 20:13, 17
e 1రా 7:48-50; ఎజ్రా 1:7; దాని 5:2
f దాని 1:3, 6
g యిర్మీ 24:1
h 2రా 25:12
i యిర్మీ 22:24, 25
j 1ది 3:15; 2ది 36:10-12
k యిర్మీ 24:8; యిర్మీ 38:5, 6; యెహె 21:25
l 2రా 23:27; యిర్మీ 38:17; యెహె 17:12-15

**24:6** *అక్ష., "తన పూర్వీకులతో నిద్రించాడు." **24:7** *పదకోశం చూడండి.
**24:14** *లేదా "రక్షణ గోడలు కట్టేవాళ్లందర్నీ" అయ్యుంటుంది. **24:16** *లేదా "రక్షణ గోడలు కట్టే వాళ్లను" అయ్యుంటుంది.

**25** సిద్కియా పరిపాలనలోని తొమ్మిదో
సంవత్సరం పదో నెల పదో రోజున,
బబులోను రాజైన నెబుకద్నెజరు[a] తన సైన్య
మంతటితో యెరూషలేము మీదికి వచ్చాడు.[b]
అతను దానికి ఎదురుగా మకాం వేసి, దాని
చుట్టూ ముట్టడిదిబ్బ కట్టాడు,[c] **2** రాజైన
సిద్కియా పరిపాలనలోని 11వ సంవత్సరం
వరకు నగరం ముట్టడి కింద ఉంది. **3** నాలుగో
నెల తొమ్మిదో రోజున నగరంలో కరువు తీవ్ర
మైంది,[d] దేశ ప్రజలకు ఆహారం లేకుండా
పోయింది. **4** నగర ప్రాకారం పడగొట్టబ
డింది.[e] కల్దీయులు నగరాన్ని చుట్టుముడుతుం
డగా, రాత్రిపూట సైనికులందరూ రాజు తోట
దగ్గర రెండు గోడల మధ్య ఉన్న ద్వారం
గుండా పారిపోయారు; సిద్కియా రాజు అరాబా
మార్గంలో పారిపోయాడు. **5** అయితే కల్దీ
యుల సైన్యం రాజును తరిమి యెరికో
ఎడారి మైదానాల్లో అతన్ని పట్టుకుంది, దాంతో
అతని సైన్యాలన్నీ అతని దగ్గర నుండి చెదిరి
పోయాయి. **6** వాళ్లు సిద్కియా రాజును పట్టు
కుని[f] రిబ్లా దగ్గరున్న బబులోను రాజు దగ్గ
రికి తీసుకొచ్చారు; అక్కడ అతనికి శిక్ష
విధించబడింది. **7** వాళ్లు సిద్కియా కళ్లముందే
అతని కుమారుల్ని చంపారు; తర్వాత నెబుకద్నె
జరు సిద్కియాను గుడ్డివాణ్ణి చేసి, అతన్ని రాగి
సంకెళ్లతో బంధించి బబులోనుకు తీసుకొచ్చాడు.[g]

**8** ఐదో నెల ఏడో రోజున, అంటే బబులోను
రాజైన నెబుకద్నెజరు పరిపాలన 19వ సంవత్స
రంలో, రాజ సంరక్షకుల అధిపతీ బబులోను రాజు
సేవకుడూ అయిన నెబూజరదాను యెరూషలే
ముకు వచ్చాడు.[h] **9** అతను యెహోవా మంది
రాన్ని,[i] రాజభవనాన్ని, యెరూషలేములోని
ఇళ్లన్నిటినీ తగలబెట్టాడు;[j] అంతేకాదు ప్రము
ఖుల ఇళ్లన్నిటినీ తగలబెట్టాడు. **10** రాజ
సంరక్షకుల అధిపతితో ఉన్న కల్దీయుల సైన్య
మంతా యెరూషలేము చుట్టూ ఉన్న ప్రాకారాల్ని
పడగొట్టింది. **11** రాజ సంరక్షకుల అధిపతైన
నెబూజరదాను ఆ నగరంలో మిగిలిన ప్రజల్ని,
బబులోను రాజు పక్షాన చేరినవాళ్లను,
మిగతా ప్రజలందర్నీ బందీలుగా తీసుకెళ్లాడు.[k]
**12** అయితే రాజ సంరక్షకుల అధిపతి కొంత
మంది నిరుపేదల్ని దేశంలో ఉండనిచ్చి, వాళ్లను
ద్రాక్షతోటల్లో పనికి పెట్టాడు, వాళ్లతో వెట్టిచా
కిరి చేయించాడు. **13** కల్దీయులు యెహోవా
మందిరంలో ఉన్న రాగి స్తంభాల్ని, యెహోవా
మందిరంలో ఉన్న బండ్లను, రాగి సముద్రాన్ని
ముక్కలుముక్కలు చేసి ఆ రాగిని బబులోనుకు
తీసుకెళ్లారు.[a] **14** అంతేకాదు, ఆలయ సేవ
కోసం ఉపయోగించే బాల్చీల్ని, పారల్ని, ఒత్తులు
కత్తిరించే కత్తెరల్ని, గిన్నెల్ని, రాగి పాత్రలన్ని
టినీ తీసుకెళ్లారు. **15** రాజ సంరక్షకుల అధి
పతి మేలిమి బంగారంతో,[b] వెండితో చేయబ
డిన నిప్పు పాత్రల్ని, గిన్నెల్ని తీసుకెళ్లాడు.[c]
**16** యెహోవా మందిరం కోసం సొలొమోను
చేయించిన రెండు స్తంభాలు, సముద్రం, బండ్ల విష
యానికొస్తే, వాటన్నిటి రాగి బరువు ఎంతో
తూచడం సాధ్యం కాదు. **17** ప్రతీ స్తంభం ఎత్తు
18 మూరలు,* దాని మీద ఉన్న స్తంభ శీర్షం
రాగిది; శీర్షం ఎత్తు మూడు మూరలు; శీర్షం
చుట్టూ ఉన్న అల్లిక, దానిమ్మ పండ్లు రాగితో
చేసినవి.[d] ఆ రెండు స్తంభాలు చూడడానికి ఒకేలా
ఉంటాయి.

**18** రాజ సంరక్షకుల అధిపతి ముఖ్య
యాజకుడైన శెరాయాను,[e] రెండో యాజకుడైన
జెఫన్యాను,[f] ముగ్గురు ద్వారపాలకుల్ని కూడా
తీసుకెళ్లాడు.[g] **19** అతను సైనికుల మీద అధి
కారిగా ఉన్న ఒక ఆస్థాన అధికారినీ, నగరంలో
ఉన్న ఐదుగురు రాజు సలహాదారుల్నీ, ప్రజల్ని
సైన్యంలో చేర్చే సైన్యాధిపతి కార్యదర్శినీ, నగ
రంలో కనిపించిన 60 మంది సామాన్య ప్రజల్నీ
తీసుకెళ్లాడు. **20** రాజ సంరక్షకుల అధిపతైన
నెబూజరదాను[h] వాళ్లను రిబ్లాలో ఉన్న బబు
లోను రాజు దగ్గరికి తీసుకొచ్చాడు. **21** బబు
లోను రాజు, హమాతు[i] దేశంలో ఉన్న రిబ్లాలో
వాళ్లను చంపించాడు. అలా యూదావాళ్లు తమ
దేశంలో నుండి చెరలోకి వెళ్లారు.[j]

**22** బబులోను రాజైన నెబుకద్నెజరు,
యూదా దేశంలో తాను వదిలిపెట్టి వెళ్లిన ప్రజల
మీద గెదల్యాను అధికారిగా నియమిం
చాడు. ఈ గెదల్యా షాఫాను[k] మనవడు,

**25వ అధ్యా.**
a యిర్మీ 27:8; యిర్మీ 43:10
b యిర్మీ 34:2; యెహె 24:1, 2
c యెష 29:3; యిర్మీ 32:2, 28; యిర్మీ 52:4, 5; యెహె 4:1, 2; యెహె 21:21, 22
d ద్వితీ 28:53; విలా 4:4; యెహె 4:16; యెహె 5:10, 12
e యిర్మీ 21:4; యెహె 33:21
f యిర్మీ 21:7
g యెహె 12:12, 13; యెహె 17:16
h విలా 4:12
i 1రా 9:8; యెష 64:11; యిర్మీ 7:14; మీకా 3:12
j యిర్మీ 34:22
k యిర్మీ 52:15, 30; యెహె 5:2

**2వ వరుస**
a యిర్మీ 52:17-20
b 1రా 7:48, 50
c 2ది 36:18; ఎజ్రా 1:7, 10, 11; దాని 5:2
d 1రా 7:16, 20; యిర్మీ 52:21-23
e ఎజ్రా 7:1
f యిర్మీ 21:1, 2
g యిర్మీ 52:24-27
h 2రా 25:8; యిర్మీ 40:1
i సం 34:2, 8
j ద్వితీ 28:36, 64; 2రా 23:27; యిర్మీ 25:11
k 2రా 22:8

**25:17** *అప్పట్లో ఒక మూర 44.5 సెంటీమీటర్లతో (17.5 అంగుళాలతో) సమానం. అనుబంధం B14 చూడండి.

అహీకాము[a] కుమారుడు.[b] **23** బబులోను
రాజు గెదల్యాను నియమించాడని వినగానే
సైన్యాధిపతులందరూ, వాళ్ల మనుషులందరూ
మిస్పాలో ఉన్న గెదల్యా దగ్గరికి వచ్చారు. వాళ్లు
ఎవరంటే: నెతన్యా కుమారుడైన ఇష్మాయేలు;
కారేహ కుమారుడైన యోహానాను; నెటోపాతీ
యుడైన తన్హుమెతు కుమారుడు శెరాయా;
మాయకాతీయుని కుమారుడైన యజన్యా; వాళ్ల
మనుషులు.[c] **24** గెదల్యా వాళ్లతో, వాళ్ల
మనుషులతో ప్రమాణం చేసి ఇలా అన్నాడు: "కల్దీ
యులకు సేవకులుగా ఉండడానికి భయ
పడకండి. ఈ దేశంలో నివసిస్తూ బబులోను
రాజుకు సేవ చేయండి, అప్పుడు మీకు మంచి జరు
గుతుంది."[d]

**25** ఏడో నెలలో, ఎలీషామా మనవడూ
నెతన్యా కుమారుడూ అయిన ఇష్మాయేలు[e] పది
మంది మనుషులతో వచ్చాడు. ఈ ఇష్మాయేలు
రాజవంశానికి* చెందినవాడు. వాళ్లు గెదల్యా
మీద దాడి చేసి అతన్ని చంపారు, గెదల్యాతో
పాటు మిస్పాలో ఉన్న యూదుల్ని, కల్దీయుల్ని
కూడా చంపారు.[a] **26** తర్వాత సైన్యాధిపతు
లతో సహా తక్కువవాళ్లు-గొప్పవాళ్లు అనే తేడా
లేకుండా ప్రజలందరూ లేచి ఐగుప్తుకు పారి
పోయారు.[b] వాళ్లు కల్దీయులకు భయపడి అలా
వెళ్లారు.[c]

**27** యూదా రాజైన యెహోయాకీను[d]
బందీగా వెళ్లిన 37వ సంవత్సరం, 12వ నెల,
27వ రోజున, అంటే బబులోను రాజు
ఎవీల్మెరోదకు తాను రాజైన సంవత్సరంలో,
యూదా రాజైన యెహోయాకీనును చెరసాల
నుండి విడుదల చేశాడు.[e] **28** అతను యెహో
యాకీనుతో దయగా మాట్లాడి, బబులోనులో
తన దగ్గరున్న ఇతర రాజుల సింహాసనాల కన్నా
అతనికి ఉన్నతమైన సింహాసనాన్ని ఇచ్చాడు.
**29** కాబట్టి యెహోయాకీను తన ఖైదీ వస్త్రాల్ని
తీసేసి, తాను బ్రతికున్నంత కాలం రాజు బల్ల
దగ్గర భోజనం చేస్తూ వచ్చాడు. **30** యెహో
యాకీను బ్రతికున్నంత కాలం ప్రతీరోజు రాజు
అతనికి ఆహారం ఇస్తూ వచ్చాడు.

25:25 *అక్ష., "రాజ్య విత్తనానికి."

**25వ అధ్యా.**
*a* యిర్మీ 26:24
*b* యిర్మీ 40:5, 6
*c* యిర్మీ 40:7-9
*d* యిర్మీ 27:12
*e* యిర్మీ 40:15

**2వ వరుస**
*a* యిర్మీ 41:1, 2
*b* యిర్మీ 42:14 యిర్మీ 43:4, 7
*c* యిర్మీ 41:17, 18
*d* 2రా 24:8, 12 యిర్మీ 24:1 మత్త 1:11
*e* యిర్మీ 52:31-34

# దినవృత్తాంతాలు

## మొదటి గ్రంథం

### విషయసూచిక


1 ఆదాము నుండి అబ్రాహాము వరకు (1-27)
అబ్రాహాము వంశస్థులు (28-37)
ఎదోమీయులు, వాళ్ల రాజులు, షేకులు (38-54)

2 ఇశ్రాయేలు 12 మంది కుమారులు (1, 2)
యూదా వంశస్థులు (3-55)

3 దావీదు వంశస్థులు (1-9)
దావీదు రాజవంశం (10-24)

4 ఇతర యూదా వంశస్థులు (1-23)
యబ్బేజు, అతని ప్రార్థన (9, 10)
షిమ్యోను వంశస్థులు (24-43)

5 రూబేను వంశస్థులు (1-10)
గాదు వంశస్థులు (11-17)
హగ్రీయీలను జయించడం (18-22)
మనష్షే అర్ధగోత్రం వాళ్లు (23-26)

6 లేవి వంశస్థులు (1-30)
ఆలయ గాయకులు (31-47)
అహరోను వంశస్థులు (48-53)
లేవీయులు స్థిరపడ్డ ప్రాంతాలు (54-81)

7 ఇశ్శాఖారు వంశస్థులు (1-5), బెన్యామీను వంశస్థులు (6-12), నఫ్తాలి వంశస్థులు (13), మనష్షే వంశస్థులు (14-19), ఎఫ్రాయిము వంశస్థులు (20-29), ఆషేరు వంశస్థులు (30-40)

8 బెన్యామీను వంశస్థులు (1-40)
సౌలు వంశం (33-40)

9 చెర నుండి తిరిగొచ్చినవాళ్ల వంశావళులు (1-34)
సౌలు వంశం మళ్లీ చెప్పబడింది (35-44)

10 సౌలు, అతని కుమారులు చనిపోవడం (1-14)

11 ఇశ్రాయేలీయులందరూ దావీదును రాజుగా అభిషేకించడం (1-3)
దావీదు సీయోనును స్వాధీనం చేసుకోవడం (4-9)
దావీదు బలమైన యోధులు (10-47)

12 దావీదు రాజరికానికి మద్దతు ఇచ్చిన వాళ్లు (1-40)

13 మందసాన్ని కిర్యత్యారీము నుండి తీసుకురావడం (1-14)
ఉజ్జా చంపబడడం (9, 10)

14 దావీదు రాజుగా స్థిరపర్చబడ్డాడు (1, 2)
దావీదు కుటుంబం (3-7)
ఫిలిష్తీయుల్ని ఓడించడం (8-17)

15 లేవీయులు మందసాన్ని యెరూషలేముకు మోసుకురావడం (1-29)
మీకాలు దావీదును నీచంగా చూడడం (29)

16 మందసాన్ని డేరాలో పెట్టడం (1-6)
దావీదు కృతజ్ఞతా గీతం (7-36)
“యెహోవా రాజయ్యాడు!” (31)
మందసం ముందు జరిగే సేవ (37-43)

17 దావీదు ఆలయాన్ని కట్టడు (1-6)
రాజ్యం గురించి దావీదుతో ఒప్పందం (7-15)
దావీదు కృతజ్ఞతా ప్రార్థన (16-27)

18 దావీదు విజయాలు (1-13)
దావీదు పరిపాలన (14-17)

19 అమ్మోనీయులు దావీదు సందేశకుల్ని అవమానించడం (1-5)
అమ్మోనును, సిరియాను ఓడించడం (6-19)

20 రబ్బాను స్వాధీనం చేసుకోవడం (1-3)
ఫిలిష్తీయుల భారీకాయుల్ని చంపడం (4-8)

21 దావీదు ప్రజల్ని లెక్కించడం (1-6)
యెహోవా శిక్షించడం (7-17)
దావీదు బలిపీఠం కట్టడం (18-30)

22 దావీదు ఆలయం కోసం అవసరమైనవి సిద్ధం చేయడం (1-5)
దావీదు సొలొమోనుకు నిర్దేశాలు ఇవ్వడం (6-16)
సొలొమోనుకు సహాయం చేయమని అధిపతులకు ఆజ్ఞాపించడం (17-19)

23 దావీదు లేవీయుల్ని వ్యవస్థీకరించడం (1-32)
అహరోను, అతని కుమారులు ప్రత్యేకపర్చబడ్డారు (13)

24 దావీదు యాజకుల్ని 24 విభాగాలుగా విభజించడం (1-19)
ఇతర లేవీయుల బాధ్యతలు (20-31)

25 దేవుని మందిరం కోసం సంగీతకారులు, గాయకులు (1-31)

26 ద్వారపాలకుల విభాగాలు (1-19)
ఖజానాల అధికారులు, ఇతర అధికారులు (20-32)

27 రాజు సేవలో ఉన్న అధికారులు (1-34)

28 ఆలయ నిర్మాణం గురించి దావీదు ప్రసంగం (1-8)
సొలొమోనుకు నిర్దేశాలు, నిర్మాణ నమూనా ఇవ్వడం (9-21)

29 ఆలయం కోసం ఇచ్చిన కానుకలు (1-9)
దావీదు ప్రార్థన (10-19)
ప్రజలు సంతోషించడం; సొలొమోను రాజవ్వడం (20-25)
దావీదు చనిపోవడం (26-30)

**1** ఆదాము,
షేతు,[a]
ఎనోషు,
2 కేయినాను,
మహలలేలు,[b]
యెరెదు,
3 హనోకు,[c]
మెతూషెల,
లెమెకు,[d]
4 నోవహు,[e]
షేము,[f] హాము, యాపెతు.
5 యాపెతు కుమారులు: గోమెరు,
మాగోగు, మాదయి, యావాను, తుబాలు,[g]
మెషెకు, తీరసు.
6 గోమెరు కుమారులు: అష్కనజు,
రీఫతు, తోగర్మా.[h]
7 యావాను కుమారులు: ఎలీషా, తర్షీషు,
కిత్తీము, రోదానీము.
8 హాము కుమారులు: కూషు, మిస్రాయిము,
పూతు, కనాను.
9 కూషు కుమారులు: సెబా, హవీలా,
సబ్తా, రాయమా, సబ్తకా.
రాయమా కుమారులు: షేబ, దెదాను.[i]
10 కూషు నిమ్రోదును కన్నాడు. భూమ్మీద
మొట్టమొదటి పరాక్రమశాలి ఇతనే.
11 మిస్రాయిము కుమారులు: లూదు,[j]
అనాము, లెహాబు, నఫ్తుహు, 12 పత్రుసు,[k]
కస్లూహు (ఇతని నుండే ఫిలిష్తీయులు
వచ్చారు), కఫ్తోరు.[l]
13 కనాను కుమారులు: మొదటి కుమా
రుడు సీదోను, హేతు; 14 అలాగే యెబూ
సీయులు, అమోరీయులు,[m] గిర్గాషీయులు,[n]
15 హివ్వీయులు, అర్కీయులు, సినీయులు,
16 అర్వదీయులు,[o] సెమారీయులు, హమా
తీయులు.
17 షేము కుమారులు: ఏలాము,[p] అస్సూరు,[q]
అర్పక్షదు, లూదు, అరాము;
అలాగే* ఊజు, హూలు, గెతెరు, మాష.[r]

1:17 *తర్వాత ఉన్నవాళ్లు అరాము కుమారులు. ఆది కాండం 10:23 చూడండి.

18 అర్పక్షదు షేలహును[a] కన్నాడు,
షేలహు ఏబెరును కన్నాడు.
19 ఏబెరుకు ఇద్దరు కుమారులు పుట్టారు.
ఒకతని పేరు పెలెగు.*[b] అతని జీవితకాలం
లోనే ప్రపంచ జనాభా చెదిరిపోయింది#
కాబట్టి అతనికి ఆ పేరు పెట్టారు. అతని సహో
దరుని పేరు యొక్తాను.
20 యొక్తాను కుమారులు: అల్మోదాదు,
షెలపు, హసర్మావెతు, యెరహు,[c]
21 హదోరము, ఊజాలు, దిక్లాను,
22 ఓబాలు, అబీమాయేలు, షేబ,
23 ఓఫీరు,[d] హవీలా,[e] యోబాబు; వీళ్లంతా
యొక్తాను కుమారులు.
24 షేము,
అర్పక్షదు,
షేలహు,
25 ఏబెరు,
పెలెగు,[f]
రయూ,[g]
26 సెరూగు,[h]
నాహోరు,[i]
తెరహు,[j]
27 అబ్రాము, అంటే అబ్రాహాము.[k]
28 అబ్రాహాము కుమారులు: ఇస్సాకు,[l]
ఇష్మాయేలు.[m]
29 వాళ్ల వంశస్థులు: ఇష్మాయేలు పెద్ద కుమా
రుడు నెబాయోతు,[n] తర్వాత కేదారు,[o] అద్బ
యేలు, మిబ్శాము,[p] 30 మిష్మా, దూమా,
మశ్శా, హదదు, తేమా, 31 యెతూరు,
నాపీషు, కెదెమా. వీళ్లు ఇష్మాయేలు కుమారులు.
32 అబ్రాహాము ఉపపత్ని కెతూరా[q] జిమ్రా
నును, యొక్షానును, మెదానును, మిద్యానును,[r]
ఇష్బాకును, షూవహును[s] కన్నది.
యొక్షాను కుమారులు: షేబ, దెదాను.[t]
33 మిద్యాను కుమారులు: ఏయిఫా,[u] ఏఫెరు,
హనోకు, అబీదా, ఎల్దాయా.
వీళ్లంతా కెతూరా మనవళ్లు.
34 అబ్రాహాము ఇస్సాకును కన్నాడు.[v]
ఇస్సాకు కుమారులు: ఏశావు,[w] ఇశ్రాయేలు.[x]

1:19 *"విభజన" అని అర్థం. #అక్ష., "భూమి విభ జించబడింది."

**1వ అధ్యా.**
a ఆది 4:25
b ఆది 5:12, 15
c హెబ్రీ 11:5
d ఆది 5:25, 28
e ఆది 5:29
f ఆది 11:10
g యెష 66:19
h యెహె 27:14
i ఆది 10:7
j యిర్మీ 46:9
k యెహె 29:14
l ద్వితీ 2:23 ఆమో 9:7
m ఆది 15:16 సం 13:29 ద్వితీ 3:8
n ద్వితీ 7:1
o యెహె 27:11
p ఎజ్రా 4:9
q యెహె 27:23
r ఆది 10:22, 23

**2వ వరుస**
a ఆది 11:14
b ఆది 11:19
c ఆది 10:26-29
d 1రా 9:28
e ఆది 2:11 ఆది 25:18
f ఆది 11:19
g ఆది 11:21
h ఆది 11:23
i ఆది 11:25
j ఆది 11:26
k ఆది 17:5
l ఆది 21:3
m ఆది 16:11, 12
n ఆది 28:9
o యెహె 27:21
p ఆది 25:13-15
q ఆది 25:1-4
r ఆది 37:28
s యోబు 2:11
t యెష 21:13
u యెష 60:6
v అపొ 7:8
w ఆది 25:25
x ఆది 32:28

**35** ఏశావు కుమారులు: ఎలీఫజు, రగూ
యేలు, యూషు, యాలాము, కోరహు.[a]
**36** ఎలీఫజు కుమారులు: తేమాను,[b]
ఓమారు, సెపో, గాతాము, కనజు, తిమ్నా,
అమాలేకు.[c]
**37** రగూయేలు కుమారులు: నహతు,
జెరహు, షమ్మా, మిజ్జ.[d]
**38** శేయీరు[e] కుమారులు: లోతాను,
శోబాలు, సిబ్యోను, అనా, దిషోను, ఏసెరు,
దీషాను.[f]
**39** లోతాను కుమారులు: హోరీ,
హోమాము. లోతాను సహోదరి తిమ్నా.[g]
**40** శోబాలు కుమారులు: అల్వాను, మాన
హతు, ఏబాలు, షెపో, ఓనాము.
సిబ్యోను కుమారులు: అయ్యా, అనా.[h]
**41** అనా కుమారుడు* దిషోను.
దిషోను కుమారులు: హెమ్దాను, ఎష్బాను,
ఇత్రాను, కెరాను.[i]
**42** ఏసెరు[j] కుమారులు: బిల్హాను, జవాను,
అకాను.
దీషాను కుమారులు: ఊజు, అరాను.[k]
**43** ఇశ్రాయేలీయుల్ని* ఏ రాజూ పరిపాలిం
చక ముందు, ఎదోము దేశంలో[l] పరిపాలించిన
రాజులు వీళ్లే:[m] బెయోరు కుమారుడు బెల; అతని
నగరం పేరు దిన్హాబా. **44** బెల చనిపోయాక,
అతని స్థానంలో బొస్రాకు[n] చెందిన జెరహు కుమా
రుడు యోబాబు రాజయ్యాడు. **45** యోబాబు
చనిపోయాక, అతని స్థానంలో తేమానీయుల
దేశానికి చెందిన హుషాము రాజయ్యాడు.
**46** హుషాము చనిపోయాక, అతని స్థానంలో
బెదెదు కుమారుడైన హదదు రాజయ్యాడు.
అతను మోయాబు ప్రాంతంలో మిద్యానును ఓడిం
చాడు. అతని నగరం పేరు అవీతు. **47** హదదు
చనిపోయాక, అతని స్థానంలో మశ్రేకాకు చెందిన
శమ్లా రాజయ్యాడు. **48** శమ్లా చనిపోయాక,
నది తీరాన ఉన్న రహెబోతుకు చెందిన షావూలు
అతని స్థానంలో రాజయ్యాడు. **49** షావూలు
చనిపోయాక, అతని స్థానంలో అక్బోరు
కుమారుడైన బయల్-హానాను రాజయ్యాడు.
**50** బయల్-హానాను చనిపోయాక, అతని
స్థానంలో హదదు* రాజయ్యాడు. అతని నగరం
పేరు పాయు, అతని భార్య పేరు మహేతబేలు.
ఆమె మత్రేదు కూతురు. మత్రేదు మేజా
హాబు కూతురు. **51** తర్వాత హదదు చని
పోయాడు.
ఎదోము షేక్‌లు:* షేక్ తిమ్నా, షేక్ అల్వా,
షేక్ యతేతు, **52** షేక్ అహోలీబామా, షేక్
ఏలా, షేక్ పీనోను, **53** షేక్ కనజు, షేక్
తేమాను, షేక్ మిబ్సారు, **54** షేక్ మగ్దీయేలు,
షేక్ ఈరాము. వీళ్లు ఎదోము షేక్‌లు.

**2** ఇశ్రాయేలు కుమారులు: రూబేను,[a]
షిమ్యోను, లేవి,[b] యూదా,[c] ఇశ్శాఖారు,[d]
జెబూలూను,[e] **2** దాను,[f] యోసేపు,[g] బెన్యా
మీను,[h] నఫ్తాలి,[i] గాదు,[j] ఆషేరు.[k]
**3** యూదా కుమారులు: ఏరు, ఓనాను,
షేలహు. వీళ్లు షూయ కూతురు ద్వారా
యూదాకు పుట్టారు, ఆమె కనానీయురాలు.[l]
యూదా పెద్ద కుమారుడైన ఏరు యెహోవా
దృష్టిలో చెడుగా ప్రవర్తించాడు కాబట్టి ఆయన
అతన్ని చంపాడు. **4** యూదా కోడలు తామారు
యూదాకు పెరెసును,[m] జెరహును కన్నది.
యూదాకు మొత్తం ఐదుగురు కుమారులు.
**5** పెరెసు కుమారులు: ఎస్రోను, హామూలు.
**6** జెరహు కుమారులు: జిమ్రీ, ఏతాను,
హేమాను, కల్కోలు, దార. మొత్తం ఐదుగురు.
**7** కర్మీ కుమారుడు* ఆకారు;# ఇతను,
నాశనం చేయబడాల్సినవాటి విషయంలో
నమ్మకద్రోహానికి పాల్పడి ఇశ్రాయేలీయుల
మీదికి విపత్తు△ తీసుకొచ్చాడు.[n]
**8** ఏతాను కుమారుడు* అజర్యా.
**9** ఎస్రోను కుమారులు: యెరహ్మెయేలు,
రాము,[o] కెలూబై.*
**10** రాము అమ్మీనాదాబును కన్నాడు.
అమ్మీనాదాబు నయస్సోనును కన్నాడు.

**1వ అధ్యా.**
a ఆది 36:4, 5
b ఓబ 9
c ఆది 36:11, 12
d ఆది 36:13
e ఆది 36:8
f ఆది 36:20, 21
g ఆది 36:22
h ఆది 36:23, 24
i ఆది 36:25, 26
j 1ది 1:38
k ఆది 36:27, 28
l ఆది 32:3
m ఆది 36:31-39
n యిర్మీ 49:13

**2వ వరుస**

**2వ అధ్యా.**
a ఆది 49:3, 4
b ఆది 49:5-7
c ఆది 49:8-12 హెబ్రీ 7:14
d ఆది 49:14, 15
e ఆది 49:13
f ఆది 49:16-18
g ఆది 49:22-26
h ఆది 49:27
i ఆది 49:21
j ఆది 49:19
k ఆది 49:20
l ఆది 38:2-5
m లూకా 3:23, 33
n ద్వితీ 7:26 యెహో 6:18
o రూతు 4:19-21 మత్త 1:3

**1:41; 2:7, 8** *అక్ష., "కుమారులు." **1:43** *అక్ష., "ఇశ్రాయేలు కుమారుల్ని."

**1:50** *ఆదికాండం 36:39లో ఉన్న "హదరు" ఇతనే. **1:51** *షేక్ అంటే గోత్రపు పెద్ద. **2:7** #"విపత్తు తీసుకొచ్చేవాడు; కష్టం తీసుకొచ్చేవాడు" అని అర్థం. యెహోషువ 7:1లో ఆకాను అని కూడా పిలవబడ్డాడు. △లేదా "కష్టం." **2:9** *18, 19, 42 వచనాల్లో కాలేబు అని కూడా పిలవబడ్డాడు.

నయస్సోను[a] యూదా వంశస్థులకు ప్రధా
నుడు. **11** నయస్సోను శల్మాను కన్నాడు.[b]
శల్మా బోయజును కన్నాడు. **12** బోయజు
ఓబేదును కన్నాడు. ఓబేదు యెష్షయిని[c]
కన్నాడు. **13** యెష్షయి తన పెద్ద కుమా
రుడు ఏలీయాబును, రెండో కుమారుడు అబీ
నాదాబును, మూడో కుమారుడు షిమ్యాను,[d]
**14** నాలుగో కుమారుడు నెతనేలును, ఐదో
కుమారుడు రద్దయిని, **15** ఆరో కుమారుడు
ఓజెమును, ఏడో కుమారుడు దావీదును[e]
కన్నాడు. **16** వాళ్ల సహోదరీలు సెరూయా,
అబీగయీలు.[f] సెరూయా ముగ్గురు కుమా
రుల పేర్లు అబీషై,[g] యోవాబు,[h] అశాహేలు.[i]
**17** అబీగయీలు అమాశాను[j] కన్నది.
అమాశా తండ్రి ఇష్మాయేలీయుడైన యెతెరు.

**18** ఎస్రోను కుమారుడైన కాలేబు* తన
భార్య అజూబా ద్వారా, యెరీయోతు ద్వారా
యేషెరును, షోబాబును, అర్దోనును కన్నాడు.
**19** అజూబా చనిపోయిన తర్వాత కాలేబు
ఎఫ్రాతును[k] పెళ్లి చేసుకున్నాడు; ఆమె అత
నికి హూరును[l] కన్నది. **20** హూరు ఊరిని
కన్నాడు. ఊరి బెసలేలును[m] కన్నాడు.

**21** తర్వాత ఎస్రోను, గిలాదు తండ్రైన
మాకీరు[n] కూతురుతో సంబంధం పెట్టుకు
న్నాడు. ఎస్రోనుకు 60 ఏళ్లు ఉన్నప్పుడు అతను
ఆమెను పెళ్లి చేసుకున్నాడు. ఆమె అతనికి సెగూ
బును కన్నది. **22** సెగూబు యాయీరును[o]
కన్నాడు; యాయీరుకు గిలాదు ప్రాంతంలో[p]
23 నగరాలు ఉండేవి. **23** తర్వాత గెషూరు
వాళ్లు,[q] సిరియావాళ్లు[r] వీళ్ల దగ్గర నుండి హవోత్‌
యాయీరును,[s] కెనాతును,[t] దాని చుట్టుపక్కల
పట్టణాల్ని, అలా మొత్తం 60 నగరాల్ని తీసు
కున్నారు. వీళ్లందరూ గిలాదు తండ్రైన మాకీరు
వంశస్థులు.

**24** కాలేబు-ఎఫ్రాతాలో ఎస్రోను[u] చనిపో
యిన తర్వాత, ఎస్రోను భార్య అబీయా అత
నికి అష్షూరును[v] కన్నది. అష్షూరు తెకోవకు[w]
తండ్రి.*

2:18, 42 *9వ వచనంలో కెలూబై అని కూడా పిలవబడ్డాడు. 2:24 *ఈ అధ్యాయంలోని కొన్ని పేర్లు, మనుషుల్ని కాకుండా స్థలాల్ని సూచించవచ్చు. ఆ సందర్భాల్లో “తండ్రి” అనే మాట, స్థాపించిన వ్యక్తిని సూచిస్తుండవచ్చు.

**2వ అధ్యా.**

a మత్త 1:4, 5
b లూకా 3:23, 32
c రూతు 4:17, 22; 1స 16:1
d 1స 16:6-10
e 1స 17:12; మత్త 1:6
f 2స 17:25
g 2స 21:17; 2స 23:18, 19
h 2స 8:16; 1ది 11:6
i 2స 2:18; 2స 3:30; 2స 23:24
j 2స 19:13; 1రా 2:5
k 1ది 4:4
l నిర్గ 17:12; నిర్గ 24:14
m నిర్గ 31:2-5; నిర్గ 37:1
n ఆది 50:23; యెహో 17:1; 1ది 7:14
o ద్వితీ 3:14; యెహో 13:29, 30
p సం 32:40, 41
q 2స 3:3; 2స 13:38
r 2స 8:6
s 1రా 4:13
t సం 32:42
u ఆది 46:12
v 1ది 4:5
w నెహె 3:5

**2వ వరుస**

a 1ది 2:9

**25** ఎస్రోను మొదటి కుమారుడైన యెర
హ్మెయేలు కుమారులు: మొదటి కుమారు
డైన రాము అలాగే బూనా, ఓరెను,
ఓజెము, అహీయా. **26** యెరహ్మెయేలుకు
ఇంకో భార్య ఉండేది, ఆమె పేరు అటారా.
ఆమె ఓనాముకు తల్లి. **27** యెరహ్మెయేలు
మొదటి కుమారుడైన రాము కుమారులు:
మయజు, యామీను, ఏకెరు. **28** ఓనాము
కుమారులు: షమ్మయి, యాదా. షమ్మయి
కుమారులు: నాదాబు, అబీషూరు.
**29** అబీషూరు భార్య పేరు అబీహాయిలు;
ఆమె అతనికి అహ్బానును, మొలీదును
కన్నది. **30** నాదాబు కుమారులు: సెలెదు,
అప్పయీము. అయితే సెలెదు పిల్లలు
లేకుండా చనిపోయాడు. **31** అప్పయీము
కుమారుడు* ఇషీ. ఇషీ కుమారుడు*
షేషాను, షేషాను కుమారుడు* అహ్లాయి.
**32** షమ్మయి సహోదరుడైన యాదా కుమా
రులు: యెతెరు, యోనాతాను. అయితే
యెతెరు పిల్లలు లేకుండా చనిపోయాడు.
**33** యోనాతాను కుమారులు: పేలెతు, జాజా.
వీళ్లు యెరహ్మెయేలు వంశస్థులు.

**34** షేషానుకు కూతుళ్లే గానీ కుమా
రులు లేరు. షేషానుకు యర్హా అనే సేవ
కుడు ఉన్నాడు, అతను ఐగుప్తీయుడు.
**35** షేషాను తన సేవకుడైన యర్హాకు తన
కూతుర్ని ఇచ్చి పెళ్లిచేశాడు. ఆమె అతనికి
అత్తయిని కన్నది. **36** అత్తయి నాతానును
కన్నాడు. నాతాను జాబాదును కన్నాడు.
**37** జాబాదు ఎప్లాలును కన్నాడు. ఎప్లాలు
ఓబేదును కన్నాడు. **38** ఓబేదు యెహూను
కన్నాడు. యెహూ అజర్యాను కన్నాడు.
**39** అజర్యా హేలెస్సును కన్నాడు. హేలెస్సు
ఎలాశాను కన్నాడు. **40** ఎలాశా సిస్మా
యీని కన్నాడు. సిస్మాయీ షల్లూమును
కన్నాడు. **41** షల్లూము యెకమ్యాను
కన్నాడు. యెకమ్యా ఎలీషామాను కన్నాడు.

**42** యెరహ్మెయేలు సహోదరుడైన
కాలేబు*[a] కుమారులు: జీఫుకు తండ్రైన
మేషా కాలేబు మొదటి కుమారుడు; అలాగే

2:31 *అక్ష., “కుమారులు.”

హెబ్రోనుకు తండ్రైన మారేషా కుమా
రులు. 43 హెబ్రోను కుమారులు: కోరహు,
తప్పూయ, రేకెము, షెమ. 44 షెమ
యోర్కెయాము తండ్రైన రహమును కన్నాడు.
రేకెము షమ్మయిని కన్నాడు. 45 షమ్మయి
కుమారుడు మాయోను. మాయోను బేత్సూ
రుకు[a] తండ్రి. 46 కాలేబు ఉపపత్ని
అయిన ఏయిఫా హారానును, మోజాను, గాజే
జును కన్నది. హారాను గాజేజును కన్నాడు.
47 యెహ్దాయి కుమారులు: రెగెము,
యోతాము, గేషాను, పెలెటు, ఏయిఫా,
షయపు. 48 కాలేబు ఉపపత్ని మయకా
షెబెరును, తిర్హనాను కన్నది. 49 కొంత
కాలం తర్వాత ఆమె షయపును కన్నది.
షయపు మద్మన్నాకు[b] తండ్రి; ఆమె షెవాను
కూడా కన్నది. షెవా మక్బేనాకు, గిబ్యాకు[c]
తండ్రి. కాలేబు కూతురి పేరు అక్సా.[d]
50 వీళ్లు కాలేబు వంశస్థులు.

ఎఫ్రాతా[e] మొదటి కుమారుడైన హూరు[f]
కుమారులు: కిర్యత్యారీము[g] తండ్రైన శోబాలు,
51 బేత్లెహేము[h] తండ్రైన శల్మా, బేత్గాదేరు
తండ్రైన హారేపు. 52 కిర్యత్యారీము తండ్రైన
శోబాలు కుమారులు: హారోయే, మను
హోతు ప్రజల్లో సగంమంది. 53 కిర్యత్యా
రీము కుటుంబాలు ఇవి: ఇత్రీయులు,[i]
పూతీయులు, షుమ్మాతీయులు, మిష్రాయీ
యులు. వాళ్ల నుండే సొరాతీయులు,[j] ఎష్తా
యులీయులు[k] వచ్చారు. 54 శల్మా కుమా
రులు: బేత్లెహేము వాళ్లు,[l] నెటోపాతీయులు,
అతారోతు-బేత్-యోవాబు వాళ్లు, మాన
హతు వాళ్లలో సగంమంది, జారీయులు.
55 యబ్బేజులోని శాస్త్రుల కుటుంబాలు
ఇవి: తిరాతీయులు, షిమ్యాతీయులు, శూకో
తీయులు. వీళ్లు కేనీయులు,[m] రేకాబు ఇంటి
వాళ్లకు[n] తండ్రైన హమాతు వంశస్థులు.

3 హెబ్రోనులో దావీదుకు పుట్టిన కుమా
రులు: మొదటి కుమారుడు అమ్నోను,
అతని తల్లి యెజ్రెయేలుకు చెందిన అహీనో
యము; రెండో కుమారుడు దానియేలు,
అతని తల్లి కర్మెలీయురాలైన అబీగయీలు;[o]
2 మూడో కుమారుడు అబ్షాలోము,[p] అతను
గెషూరు రాజైన తల్మయి కూతురైన మయకా
ద్వారా పుట్టాడు; నాలుగో కుమారుడు అదో
నీయా,[a] అతను హగ్గీతు ద్వారా పుట్టాడు;
3 ఐదో కుమారుడు షెఫట్య, అతని తల్లి అబీ
టలు; ఆరో కుమారుడు ఇత్రెయాము, అతను
దావీదు భార్య ఎగ్లా ద్వారా పుట్టాడు. 4 ఈ
ఆరుగురు హెబ్రోనులో దావీదుకు పుట్టారు;
అతను హెబ్రోనులో ఏడున్నర సంవత్సరాలు,
యెరూషలేములో 33 సంవత్సరాలు పరిపా
లించాడు.

5 యెరూషలేములో దావీదుకు పుట్టిన
వాళ్లు:[b] షిమ్యా, షోబాబు, నాతాను,[c] సొలొ
మోను;[d] ఈ నలుగురు అమ్మీయేలు కూతురైన
బత్షెబ ద్వారా పుట్టారు. 6 దావీదుకు మరో
తొమ్మిది మంది కుమారులు ఉన్నారు, వాళ్లు:
ఇభారు, ఎలీషామా, ఎలీపేలెటు, 7 నోగహు,
నెపెగు, యాఫీయ, 8 ఎలీషామా, ఎల్యాదా,
ఎలీపేలెటు. 9 ఉపపత్నుల కుమారులు
కాకుండా వాళ్లంతా దావీదు కుమారులు;
తామారు వాళ్ల సహోదరి.

10 సొలొమోను కుమారుడు రెహబాము;
రెహబాము కుమారుడు అబీయా, అబీయా
కుమారుడు ఆసా, ఆసా కుమారుడు యెహో
షాపాతు, 11 యెహోషాపాతు కుమారుడు
యెహోరాము, యెహోరాము కుమారుడు
అహజ్యా, అహజ్యా కుమారుడు యెహోయాషు,
12 యెహోయాషు కుమారుడు అమజ్యా,
అమజ్యా కుమారుడు అజర్యా, అజర్యా కుమా
రుడు యోతాము, 13 యోతాము కుమా
రుడు ఆహాజు, ఆహాజు కుమారుడు హిజ్కియా,
హిజ్కియా కుమారుడు మనష్షే, 14 మనష్షే
కుమారుడు ఆమోను, ఆమోను కుమారుడు
యోషీయా. 15 యోషీయా కుమారులు:
మొదటి కుమారుడు యోహానాను, రెండో
కుమారుడు యెహోయాకీము,[e] మూడో కుమా
రుడు సిద్కియా,[f] నాలుగో కుమారుడు
షల్లూము. 16 యెహోయాకీము కుమారుడు
యెకొన్యా,[g] యెకొన్యా కుమారుడు సిద్కియా.
17 ఖైదీ అయిన యెకొన్యా కుమారులు:
షయల్తీయేలు, 18 మల్కీరాము, పెదాయా,
షెనజ్జరు, యెకమ్యా, హోషామా, నెదబ్యా.

**2వ అధ్యా.**
a యెహో 15:20, 58
b యెహో 15:21, 31
c యెహో 15:20, 57
d యెహో 15:16, 17
e 1ది 2:19
f నిర్గ 17:12 నిర్గ 24:14
g యెహో 15:9, 12
h ఆది 35:19 యోహా 7:42
i 1ది 11:10, 40
j 1ది 4:2
k యెహో 15:20, 33
l ఆది 35:19 మత్త 2:1
m న్యా 1:16 న్యా 4:11 1స 15:6
n యిర్మీ 35:6, 19

**3వ అధ్యా.**
o 1స 25:2, 39
p 2స 13:28, 37 2స 18:14

**2వ వరుస**
a 1రా 1:5, 11
b 1ది 14:3-7
c లూకా 3:23, 31
d మత్త 1:7
e 2రా 23:34
f 2రా 24:17 2ది 36:11
g 2రా 24:6, 8 2రా 25:27 ఎస్తే 2:6

**19** పెదాయా కుమారులు జెరుబ్బాబెలు,[a] షిమీ;
జెరుబ్బాబెలు కుమారులు మెషుల్లాము, హనన్యా
(షెలోమీతు వాళ్ల సహోదరి); **20** అతనికి
హషుబా, ఓహెలు, బెరెక్యా, హసద్యా, యూష
బెస్హెదు అనే మరో ఐదుగురు కుమారులు కూడా
ఉన్నారు. **21** హనన్యా కుమారులు పెలట్యా,
యెషాయా; యెషాయా కుమారుడు* రెఫాయా;
రెఫాయా కుమారుడు* అర్నాను; అర్నాను కుమా
రుడు* ఓబద్యా; ఓబద్యా కుమారుడు* షెకన్యా;
**22** షెకన్యాకు ఒక కుమారుడు, మనవళ్లు
ఉన్నారు: అతని కుమారుడు షెమయా, అలాగే
షెమయా కుమారులు హట్టూషు, ఇగాలు, బారి
యహు, నెయర్యా, షాపాతు; మొత్తం ఆరు
గురు. **23** నెయర్యా కుమారులు: ఎల్యోయేనై,
హిజ్కియా, అజ్రీకాము; మొత్తం ముగ్గురు.
**24** ఎల్యోయేనై కుమారులు: హోదవ్యా, ఎల్యా
షీబు, పెలాయా, అక్కూబు, యోహానాను,
దెలాయ్యా, అనాని; మొత్తం ఏడుగురు.

**4** యూదా కుమారులు: పెరెసు,[b]
ఎస్రోను,[c] కర్మీ, హూరు,[d] శోబాలు.[e]
**2** శోబాలు కుమారుడైన రెవాయా యహ
తును కన్నాడు; యహతు అహూమైని, లహ
దును కన్నాడు. ఇవి సొరాతీయుల[f] కుటుం
బాలు. **3** ఏతాము[g] తండ్రి* కుమారులు:
యెజ్రెయేలు, ఇష్మా, ఇద్బాషు (వీళ్ల సహో
దరి పేరు హజ్జెలెల్పోని), **4** గెదోరు తండ్రైన
పెనూయేలు, హూషా తండ్రైన ఏసెరు.
వీళ్లు ఎఫ్రాతా మొదటి కుమారుడూ బేత్లె
హేము[h] తండ్రీ అయిన హూరు[i] కుమారులు.
**5** తెకోవ[j] తండ్రైన అష్హూరుకు[k] హెలా,
నయరా అనే ఇద్దరు భార్యలు ఉన్నారు.
**6** నయరా అతనికి అహుజామును, హెపెరును,
తేమనీని, హయహష్తారీని కన్నది. వీళ్లు నయరా
కుమారులు. **7** హెలా కుమారులు: జెరెతు,
ఇస్హారు, ఎత్నాను. **8** కోజు ఆనూబుకు, జోబే
బాకు, హారుము కుమారుడైన అహర్హేలు కుటుం
బాలకు తండ్రి అయ్యాడు.

**9** యబ్బేజు తన సహోదరులకన్నా ఘను
డయ్యాడు; అతని తల్లి, "వేదనతో ఇతన్ని
కన్నాను" అంటూ అతనికి యబ్బేజు* అని పేరు
పెట్టింది. **10** యబ్బేజు ఇశ్రాయేలు దేవుణ్ణి,
"నువ్వు నన్ను ఆశీర్వదించి, నా ప్రాంతం విస్త
రించేలా చేయి. నాకు ఎలాంటి హానీ జరగకుండా
నాకు ఎప్పుడూ తోడుగా ఉండి, నన్ను విపత్తు
నుండి రక్షించు!" అని వేడుకున్నాడు. దేవుడు
అతను కోరినట్టు చేశాడు.

**11** షూవహు సహోదరుడైన కెలూబు మెహీ
రును కన్నాడు; మెహీరు ఎష్తోనును కన్నాడు.
**12** ఎష్తోను బేత్రఫాను, పాసెయను, ఈర్నా
హాషు తండ్రైన తెహిన్నాను కన్నాడు. వీళ్లు రేకా
వాళ్లు. **13** కనజు కుమారులు: ఒత్నీయేలు,[a]
శెరాయా; ఒత్నీయేలు కుమారుడు* హతతు.
**14** మెయానొత్తై ఒఫ్రాను కన్నాడు. శెరాయా
యోవాబును కన్నాడు, ఇతను గెహరాషీము*
నివాసుల తండ్రి, వాళ్లకు చేతిపనుల్లో నైపుణ్యం
ఉండేది కాబట్టి ఆ పేరు వచ్చింది.

**15** యెఫున్నె కుమారుడైన కాలేబు[b]
కుమారులు: ఈరూ, ఏలా, నయము; ఏలా
కుమారుడు* కనజు. **16** యెహల్లెలేలు
కుమారులు: జీఫు, జీఫా, తీర్యా, అశర్యేలు.
**17** ఎజ్రా కుమారులు: యెతెరు, మెరెదు, ఏఫెరు,
యాలోను; ఆమె* మిర్యామును, షమ్మయిని,
ఎష్టెమోయకు తండ్రైన ఇష్బాహును కన్నది.
**18** (యూదురాలైన అతని భార్య, గెదోరు
తండ్రైన యెరెదును, శోకో తండ్రైన హెబెరును,
జానోహ తండ్రైన యెకూతీయేలును కన్నది.)
వీళ్లు ఫరో కూతురైన బిత్యా కుమారులు, ఈమె
మెరెదు భార్య.

**19** హోదీయా భార్యకు, అంటే నహము
సహోదరికి పుట్టిన కుమారులు గర్మీయుడైన
కెయీలాను, మాయకాతీయుడైన ఎష్టెమో
యను కన్నారు. **20** షీమోను కుమారులు:
అమ్నోను, రిన్నా, బెన్హానాను, తీలోను. ఇషీ
కుమారులు: జోహేతు, బెన్జోహేతు.

---

**3:21; 4:13, 15** *అక్ష., "కుమారులు." **4:3** *ఈ అధ్యాయంలోని కొన్ని పేర్లు, మనుషుల్ని కాకుండా స్థలాల్ని సూచించవచ్చు. ఆ సందర్భాల్లో "తండ్రి" అనే మాట, స్థాపించిన వ్యక్తిని సూచిస్తుండవచ్చు.

**4:9** *యబ్బేజు అనే పేరుకు "వేదన" అనే అర్థమున్న హీబ్రూ పదంతో సంబంధం ఉండవచ్చు. **4:14** *"చేతిపనుల్లో నైపుణ్యం ఉన్నవాళ్ల లోయ" అని అర్థం. **4:17** *18వ వచనంలో ఉన్న బిత్యాను సూచిస్తుండవచ్చు.

---

**3వ అధ్యా.**
a ఎజ్రా 5:2; మత్త 1:12; లూకా 3:23, 27

**4వ అధ్యా.**
b ఆది 38:29; రూతు 4:18; మత్త 1:3
c ఆది 46:12
d నిర్గ 17:12; నిర్గ 24:14; 1ది 2:19
e 1ది 2:50
f 1ది 2:53
g 2ది 11:5, 6
h మీకా 5:2
i 1ది 2:19
j 2ది 11:5, 6
k 1ది 2:24

**2వ వరుస**
a యెహో 15:16, 17; న్యా 3:9, 11
b సం 32:11, 12; యెహో 15:13

**21** యూదా కుమారుడైన షేలహు[a] కుమారులు: లేకా తండ్రైన ఏరు, మారేషా తండ్రైన లద్దాయి, నాణ్యమైన బట్టలు తయారుచేసే అష్బేయ వంశస్థులు, **22** మోయాబు స్త్రీలను పెళ్లి చేసుకున్న యోకీమీ, కోజేబా మనుషులు, యోవాషు, శారాపు; అలాగే యాషూబిలెహేము. ఈ వివరాలు ప్రాచీనమైనవి. **23** వీళ్లు నెతాయీములో, గెదేరాలో నివసించిన కుమ్మరులు. వాళ్లు అక్కడ నివసిస్తూ రాజు కోసం పనిచేశారు.

**24** షిమ్యోను కుమారులు:[b] నెమూయేలు, యామీను, యారీబు, జెరహు, షావూలు.[c] **25** షావూలు కుమారుడు షల్లూము, షల్లూము కుమారుడు మిబ్శాము, మిబ్శాము కుమారుడు మిష్మా. **26** మిష్మా వంశస్థులు: అతని కుమారుడు హమ్మూయేలు, హమ్మూయేలు కుమారుడు జక్కూరు, జక్కూరు కుమారుడు షిమీ. **27** షిమీకి 16 మంది కుమారులు, ఆరుగురు కూతుళ్లు; అయితే అతని సహోదరులకు ఎక్కువ మంది కుమారులు లేరు; వాళ్ల కుటుంబాల్లో ఎవరికీ యూదా మనుషులకు ఉన్నంతమంది కుమారులు లేరు.[d] **28** వాళ్లు నివాసమున్న నగరాలు: బెయేర్షెబా, మోలాదా,[e] హజర్షువలు,[f] **29** బిల్హా, ఎజెము,[g] తోలాదు, **30** బెతూయేలు,[h] హోర్మా,[i] సిక్లగు,[j] **31** బేత్‌-మర్కాబోతు, హాజర్సూసా, బేత్బీరీ, షరాయిము. దావీదు పరిపాలన మొదలుపెట్టేంత వరకు వాళ్లు ఆ నగరాల్లోనే నివసించారు.

**32** వాళ్లు నివసించిన నగరాలు: ఏతాము, అయీను, రిమ్మోను, తోకెను, ఆషాను;[k] మొత్తం ఐదు నగరాలు, **33** అలాగే బయలు వరకున్న వాటి చుట్టుపక్కల పల్లెలు. ఇవి వాళ్ల వంశావళి పట్టికల్లో నమోదైన పేర్లు, వాళ్లు నివసించిన ప్రాంతాలు. **34** ఇంకా మెషోబాబు, యమ్లేకు, అమజ్యా కుమారుడైన యోషా, **35** యోవేలు, అశీయేలు మునిమనవడూ శెరాయా మనవడూ యోషిబ్యా కుమారుడూ అయిన యెహూ, **36** అలాగే ఎల్యోయేనై, యహకోబా, యెషోహాయా, అశాయా, అదీయేలు, యెశీమీయేలు, బెనాయా, **37** అలాగే జీజా; ఇతను షిపి కుమారుడు, షిపి అల్లోను కుమారుడు, అల్లోను యెదాయా కుమారుడు, యెదాయా షిమ్రీ కుమారుడు, షిమ్రీ షెమయా కుమారుడు; **38** వంశావళిలో పేర్లతో ప్రస్తావించబడిన వీళ్లు తమ కుటుంబాలకు ప్రధానులు; వాళ్ల పూర్వీకుల కుటుంబాలు వృద్ధి అయ్యాయి. **39** వాళ్లు తమ మందల కోసం పచ్చికబయళ్లను వెదకడానికి లోయకు తూర్పు వైపున్న గెదోరు ద్వారం దగ్గరికి వెళ్లారు. **40** చివరికి వాళ్లకు సారవంతమైన, మంచి పచ్చికబయళ్లు కనిపించాయి. ఆ ప్రాంతం విశాలంగా, నెమ్మదిగా, ప్రశాంతంగా ఉంది. అంతకుముందు అక్కడ హాము వంశస్థులు[a] నివసించేవాళ్లు. **41** వంశావళి పట్టికలో పేర్లు నమోదైన వీళ్లు, యూదా రాజైన హిజ్కియా[b] రోజుల్లో అక్కడికి వచ్చి అక్కడ నివసిస్తున్న హాము వంశస్థుల, మెయోనీయుల డేరాల్ని పడగొట్టారు. వాళ్లను పూర్తిగా నాశనం చేశారు; అక్కడ తమ మందలకు పచ్చికబయళ్లు ఉన్నాయి కాబట్టి వాళ్ల స్థలాన్ని ఆక్రమించుకున్నారు.

**42** షిమ్యోనీయుల్లో కొంతమంది, అంటే 500 మంది, ఇషీ కుమారులైన పెలట్యా, నెయర్యా, రెఫాయా, ఉజ్జీయేలు నాయకత్వం కింద శేయీరు పర్వతం[c] దగ్గరికి వెళ్లారు. **43** వాళ్లు అక్కడికి తప్పించుకొని పారిపోయిన మిగతా అమాలేకీయుల్ని చంపి,[d] ఈ రోజు వరకు అక్కడే నివసిస్తున్నారు.

**5** ఇశ్రాయేలు మొదటి కుమారుడైన రూబేను[e] కుమారుల వివరాలు కింద నమోదు చేయబడ్డాయి. అతను మొదటి కుమారుడే అయినా, అతను తన తండ్రి పడకను అపవిత్రపర్చాడు*[f] కాబట్టి, అతని జ్యేష్ఠత్వపు హక్కు ఇశ్రాయేలు కుమారుడైన యోసేపు కుమారులకు ఇవ్వబడింది.[g] కాబట్టి ఇశ్రాయేలు కుటుంబ వంశావళి పట్టికలో రూబేను మొదటి కుమారుడిగా నమోదు చేయబడలేదు. **2** యూదా[h] తన సహోదరుల కన్నా గొప్పవాడే అయినా, నాయకుడు కాబోయే వ్యక్తి అతని నుండే వచ్చినా,[i] జ్యేష్ఠత్వపు హక్కు మాత్రం యోసేపుకు వచ్చింది. **3** ఇశ్రాయేలు పెద్ద కుమారుడైన రూబేను కుమారులు: హనోకు, పల్లు, హెస్రోను, కర్మీ.[j] **4** యోవేలు వంశస్థులు: అతని కుమా

**5:1** *లేదా “అగౌరవపర్చాడు.”

**4వ అధ్యా.**
a ఆది 38:2, 5; సం 26:20
b ఆది 46:10
c సం 26:12, 13
d సం 26:22
e యెహో 15:21, 26
f యెహో 15:21, 28; యెహో 19:1, 3; నెహె 11:25-27
g యెహో 15:21, 29
h యెహో 19:1, 4
i న్యా 1:17
j యెహో 15:20, 31; యెహో 19:1, 5; 1స 27:5, 6
k యెహో 19:1, 7

**2వ వరుస**
a ఆది 10:6, 20
b 2ది 29:1
c ఆది 36:8
d నిర్గ 17:14, 16; 1స 15:7

**5వ అధ్యా.**
e ఆది 29:32; ఆది 49:3, 4
f ఆది 35:22
g ఆది 49:22, 26; యెహో 14:4
h ఆది 49:8, 10; సం 2:3; సం 10:14; న్యా 1:1, 2; కీర్త 60:7
i మత్త 2:6; హెబ్రీ 7:14
j ఆది 46:9; నిర్గ 6:14

రుడు షెమయా, షెమయా కుమారుడు గోగు,
గోగు కుమారుడు షిమీ, **5** షిమీ కుమారుడు
మీకా, మీకా కుమారుడు రెవాయా, రెవాయా
కుమారుడు బయలు, **6** బయలు కుమా
రుడు బెయేర; ఇతన్ని అష్షూరు రాజైన
తిగ్లత్పిలేసెరు[a] బందీగా తీసుకెళ్లాడు; బెయేర
రూబేనీయులకు ప్రధానుడు. **7** వాళ్ల కుటుం
బాల వంశావళి పట్టిక ప్రకారం అతని సహో
దరులు: నాయకుడైన యెహీయేలు, జెకర్యా,
**8** బెల; ఇతను ఆజాజు కుమారుడు; ఆజాజు
షెమ కుమారుడు; షెమ యోవేలు కుమా
రుడు; బెల ఇంటివాళ్లు అరోయేరులో,[b] అలాగే
నెబో, బయల్మెయోను[c] వరకు నివసించారు.
**9** వాళ్ల పశువుల సంఖ్య గిలాదు ప్రాంతంలో[d]
వృద్ధి అయ్యింది కాబట్టి, వాళ్లు తూర్పున యూఫ్ర
టీసు నది[e] దగ్గర ఎడారి* సరిహద్దు వరకు స్థిర
పడ్డారు. **10** సౌలు రోజుల్లో, వాళ్లు హగ్రీయా
లతో యుద్ధం చేసి వాళ్లను ఓడించారు. దాంతో
గిలాదుకు తూర్పున ఉన్న ప్రాంతమంతట్లో వాళ్లు
తమ డేరాల్లో నివసించారు.

**11** గాదు వంశస్థులు వాళ్లకు పక్కనే,
బాషాను దేశంలో సల్కా[f] వరకు నివసించారు.
**12** బాషానులో యోవేలు నాయకుడు, రెండో
నాయకుడు షాపాము. వాళ్లతోపాటు యహ్నై,
షాపాతు కూడా నాయకులుగా ఉన్నారు.
**13** వాళ్ల పూర్వీకుల కుటుంబాలకు చెందిన వాళ్ల
సహోదరులు: మిఖాయేలు, మెషుల్లాము, షేబ,
యోరై, యకాను, జీయ, ఏబెరు; మొత్తం
ఏడుగురు. **14** వీళ్లు హూరీ కుమారుడైన అబీ
హాయిలు కుమారులు. హూరీ యారోయ కుమా
రుడు; యారోయ గిలాదు కుమారుడు; గిలాదు
మిఖాయేలు కుమారుడు; మిఖాయేలు యెషీషై
కుమారుడు; యెషీషై యహదో కుమారుడు.
యహదో బూజు కుమారుడు. **15** గూనీ మన
వడూ అబ్దీయేలు కుమారుడూ అయిన అహీ
వాళ్ల పూర్వీకుల కుటుంబానికి పెద్ద. **16** వాళ్లు
గిలాదులో, బాషానులో,[g] వాటి చుట్టుపక్కల
పట్టణాల్లో, షారోనులో పచ్చికబయళ్లు విస్త
రించివున్న ప్రాంతం వరకు నివసించారు.
**17** యూదా రాజైన యోతాము[h] రోజుల్లో,
ఇశ్రాయేలు రాజైన యరొబాము* రోజుల్లో
వాళ్లందరూ వంశావళి పట్టికలో నమోదు చేయ
బడ్డారు.

**18** రూబేనీయుల, గాదీయుల, మనష్షే అర్ధ
గోత్రం వాళ్ల సైన్యంలో డాళ్లు, కత్తులు, విల్లులు
ధరించిన 44,760 మంది బలమైన యోధులు
ఉన్నారు. వాళ్లు యుద్ధంలో శిక్షణ పొందినవాళ్లు.
**19** వాళ్లు హగ్రీయీలతో, యెతూరు, నాపీషు,[a]
నోదాబు వంశస్థులతో యుద్ధం చేశారు.[b]
**20** ఆ యుద్ధంలో దేవుడు వాళ్లకు సహాయం చేసి
హగ్రీయీలను, వాళ్లతోపాటు ఉన్నవాళ్లందర్నీ
అప్పగించాడు. ఎందుకంటే యుద్ధంలో సహాయం
చేయమని వాళ్లు దేవుణ్ణి వేడుకున్నారు; అంతే
కాదు వాళ్లు ఆయనమీద నమ్మకం ఉంచారు
కాబట్టి ఆయన వాళ్ల మొర విన్నాడు.[c]
**21** వాళ్లు వాళ్ల పశువుల్ని, అంటే 50,000
ఒంటెల్ని, 2,50,000 గొర్రెల్ని, 2,000 గాడిదల్ని,
అలాగే 1,00,000 మంది ప్రజల్ని పట్టుకున్నారు.
**22** యుద్ధం చేసింది సత్యదేవుడే[d] కాబట్టి శత్రు
వులు చాలామంది చనిపోయారు. వాళ్లు బందీ
లుగా తీసుకెళ్లబడేంత వరకు ఆ ప్రజల దేశంలోనే
నివసించారు.[e]

**23** మనష్షే అర్ధగోత్రం వాళ్లు బాషాను నుండి
బయల్హెర్మోను, శెనీరు, హెర్మోను పర్వతం[f]
వరకు ఉన్న ప్రాంతంలో నివసించారు. వాళ్లు
చాలామంది ఉన్నారు. **24** వాళ్ల పూర్వీకుల
కుటుంబాల పెద్దలు: ఏఫెరు, ఇషీ, ఎలీయేలు,
అజ్రీయేలు, యిర్మీయా, హోదవ్యా, యహదీ
యేలు; వాళ్లు బలమైన యోధులు, పేరు పొంది
నవాళ్లు, తమ పూర్వీకుల కుటుంబాలకు పెద్దలు.
**25** అయితే వాళ్లు తమ పూర్వీకుల దేవునికి
నమ్మకద్రోహం చేసి, వాళ్ల ఎదుట నుండి ఆయన
నిర్మూలించిన దేశ ప్రజల దేవుళ్లను పూజిం
చారు.*[g] **26** కాబట్టి ఇశ్రాయేలు దేవుడు
అష్షూరు రాజైన పూలు (అంటే, అష్షూరు రాజైన
తిగ్లత్పిలేసెరు)[h] మనసును రేపాడు.[i] దాంతో
అతను రూబేనీయుల్ని, గాదీయుల్ని, మనష్షే అర్ధ
గోత్రం వాళ్లను బందీలుగా తీసుకెళ్లాడు. వాళ్లను
హాలహు, హాబోరు, హారా, గోజాను నది దగ్గ

**5వ అధ్యా.**
a 2రా 16:7
b ద్వితీ 2:36
c సం 32:34, 38 యెహో 13:15, 17 యెహె 25:9, 10
d యెహో 22:9
e ఆది 15:18 యెహో 1:4 2స 8:3
f ద్వితీ 3:8, 10
g ద్వితీ 32:14
h 2ది 27:1 యెష 1:1 హోషే 1:1 మీకా 1:1

**2వ వరుస**
a ఆది 25:13, 15
b 1ది 5:10
c కీర్త 20:7
d యెహో 10:42 1స 17:45, 47 2ది 20:15
e 2రా 15:29
f ద్వితీ 4:47, 48
g ద్వితీ 5:7-9 న్యా 2:17 2రా 17:10, 11
h 2రా 15:19, 29
i ఎజ్రా 1:1 సామె 21:1

**5:9** *పదకోశం చూడండి.

**5:17** *అంటే, యరొబాము II. **5:25** *లేదా "దేవుళ్లతో ఆధ్యాత్మిక వ్యభిచారం చేశారు."

రికి తీసుకెళ్లాడు.[a] వాళ్లు ఈ రోజు వరకు అక్కడే
ఉన్నారు.

**6** లేవి కుమారులు: గెర్షోను, కహాతు,[b]
మెరారి.[c] **2** కహాతు కుమారులు:
అమ్రాము, ఇస్హారు,[d] హెబ్రోను, ఉజ్జీయేలు.[e]
**3** అమ్రాము పిల్లలు:* అహరోను,[f] మోషే,[g]
మిర్యాము.[h] అహరోను కుమారులు: నాదాబు,
అబీహు,[i] ఎలియాజరు,[j] ఈతామారు.[k]
**4** ఎలియాజరు ఫీనెహాసును కన్నాడు;[l] ఫీనె
హాసు అబీషూవను కన్నాడు. **5** అబీషూవ
బుక్కీని కన్నాడు; బుక్కీ ఉజ్జీని కన్నాడు.
**6** ఉజ్జీ జెరహ్యాను కన్నాడు; జెరహ్యా మెరాయో
తును కన్నాడు. **7** మెరాయోతు అమర్యాను
కన్నాడు; అమర్యా అహీటూబును[m] కన్నాడు.
**8** అహీటూబు సాదోకును[n] కన్నాడు; సాదోకు
అహిమయస్సును[o] కన్నాడు. **9** అహిమ
యస్సు అజర్యాను కన్నాడు; అజర్యా యోహానా
నును కన్నాడు. **10** యోహానాను అజర్యాను
కన్నాడు. అతను యెరూషలేములో సొలొమోను
కట్టిన మందిరంలో యాజకునిగా సేవచేశాడు.

**11** అజర్యా అమర్యాను కన్నాడు;
అమర్యా అహీటూబును కన్నాడు. **12** అహీ
టూబు సాదోకును[p] కన్నాడు; సాదోకు షల్లూ
మును కన్నాడు. **13** షల్లూము హిల్కీయాను[q]
కన్నాడు; హిల్కీయా అజర్యాను కన్నాడు.
**14** అజర్యా శెరాయాను[r] కన్నాడు; శెరాయా
యెహోజాదాకును[s] కన్నాడు. **15** యెహోవా
నెబుకద్నెజరు ద్వారా యూదావాళ్లను, యెరూ
షలేమువాళ్లను బందీలుగా తీసుకెళ్లినప్పుడు ఈ
యెహోజాదాకు బందీగా వెళ్లాడు.

**16** లేవి కుమారులు: గెర్షోము,* కహాతు,
మెరారి. **17** గెర్షోము కుమారులు: లిబ్నీ,
షిమీ.[t] **18** కహాతు కుమారులు: అమ్రాము,
ఇస్హారు, హెబ్రోను, ఉజ్జీయేలు.[u] **19** మెరారి
కుమారులు: మహలి, మూషి.

తమ పూర్వీకుల పేర్ల ప్రకారం లేవీయుల
కుటుంబాలు ఇవి:[v] **20** గెర్షోము[w] కుమారుడు
లిబ్నీ, లిబ్నీ కుమారుడు యహతు, యహతు
కుమారుడు జిమ్మా, **21** జిమ్మా కుమారుడు
యోవాహు, యోవాహు కుమారుడు ఇద్దో,
ఇద్దో కుమారుడు జెరహు, జెరహు కుమా
రుడు యెయతిరయి. **22** కహాతు వంశస్థులు:*
అతని కుమారుడు అమ్మీనాదాబు, అమ్మీనాదాబు
కుమారుడు కోరహు,[a] కోరహు కుమారుడు
అస్సీరు, **23** అస్సీరు కుమారుడు ఎల్కానా,
ఎల్కానా కుమారుడు ఎబ్యాసాపు,[b] ఎబ్యాసాపు
కుమారుడు అస్సీరు, **24** అస్సీరు కుమారుడు
తాహతు, తాహతు కుమారుడు ఊరియేలు, ఊరి
యేలు కుమారుడు ఉజ్జియా, ఉజ్జియా కుమా
రుడు షావూలు. **25** ఎల్కానా కుమారులు:
అమాశై, అహీమోతు. **26** ఇంకో ఎల్కానా
వంశస్థులు: అతని కుమారుడు జోఫై, జోఫై
కుమారుడు నహతు, **27** నహతు కుమా
రుడు ఏలీయాబు, ఏలీయాబు కుమారుడు యెరో
హాము, యెరోహాము కుమారుడు ఎల్కానా.[c]
**28** సమూయేలు[d] కుమారులు: మొదటి కుమా
రుడు యోవేలు, రెండో కుమారుడు అబీయా.[e]
**29** మెరారి వంశస్థులు:* మహలి,[f] మహలి
కుమారుడు లిబ్నీ, లిబ్నీ కుమారుడు షిమీ,
షిమీ కుమారుడు ఉజ్జా, **30** ఉజ్జా కుమారుడు
షిమ్యా, షిమ్యా కుమారుడు హగ్గీయా, హగ్గీయా
కుమారుడు అశాయా.

**31** మందసం* యెహోవా మందిరంలోకి
వచ్చిన తర్వాత పాటలు పాడే విషయంలో నాయ
కత్వం వహించడానికి దావీదు వీళ్లను నియమిం
చాడు.[g] **32** సొలొమోను యెరూషలేములో
యెహోవా మందిరాన్ని కట్టేంతవరకు,[h] గుడారం
దగ్గర అంటే ప్రత్యక్ష గుడారం దగ్గర పాటలు
పాడే బాధ్యత వాళ్లకు ఉండేది; వాళ్లకు నిర్దేశించబ
డినట్టు వాళ్లు సేవచేశారు.[i] **33** తమ కుమారు
లతో కలిసి అలా సేవచేసినవాళ్లు: కహాతీయుల్లో
గాయకుడైన హేమాను;[j] ఇతను యోవేలు[k]
కుమారుడు, యోవేలు సమూయేలు కుమా
రుడు, **34** సమూయేలు ఎల్కానా[l] కుమా
రుడు, ఎల్కానా యెరోహాము కుమారుడు, ఎలీ
యేలు తోయహు కుమారుడు, **35** తోయహు
సూపు కుమారుడు, సూపు ఎల్కానా కుమా

**6:3, 22, 29** *అక్ష., "కుమారులు." **6:16** *1వ వచనంలో గెర్షోను అని కూడా పిలవబడ్డాడు.

**6:31** *లేదా "పెద్దపెట్టె."

**5వ అధ్యా.**
a 2రా 17:6

**6వ అధ్యా.**
b సం 3:27
c సం 26:57
d నిర్గ 6:21
e నిర్గ 6:22; లేవీ 10:4
f 1ది 23:13
g అపొ 7:37, 38
h నిర్గ 15:20
i లేవీ 10:1
j సం 3:32; ద్వితీ 10:6
k నిర్గ 28:1; సం 4:28; 1ది 24:2, 4
l నిర్గ 6:25; సం 25:11
m 2స 8:17
n 1రా 1:8; 1రా 2:35
o 2స 15:27, 36
p నెహె 11:11
q 2ది 34:14
r 2రా 25:18
s హగ్గ 1:1
t సం 3:18
u సం 3:19, 20
v సం 26:57
w సం 3:18

**2వ వరుస**
a సం 16:1, 32; సం 26:10, 11; యూదా 11
b నిర్గ 6:24
c 1స 1:1
d 1స 1:20
e 1స 8:1, 2
f నిర్గ 6:19; 1ది 23:21
g 2స 6:17; 1ది 15:16
h 1రా 6:14
i 2ది 35:15
j 1ది 15:16, 17
k 1స 8:1, 2
l 1స 1:1

రుడు, ఎల్కానా మహతు కుమారుడు, మహతు
అమాశై కుమారుడు, 36 అమాశై ఎల్కానా
కుమారుడు, ఎల్కానా యోవేలు కుమారుడు,
యోవేలు అజర్యా కుమారుడు, అజర్యా జెఫన్యా
కుమారుడు, 37 జెఫన్యా తాహతు కుమా
రుడు, తాహతు అస్సీరు కుమారుడు, అస్సీరు
ఎబ్యాసాపు కుమారుడు, ఎబ్యాసాపు కోరహు
కుమారుడు, 38 కోరహు ఇస్హారు కుమా
రుడు, ఇస్హారు కహాతు కుమారుడు, కహాతు
లేవి కుమారుడు, లేవి ఇశ్రాయేలు కుమారుడు.

39 హేమాను కుడిపక్కన అతని సహోదరు
డైన ఆసాపు[a] నిలబడి సేవచేశాడు; ఆసాపు
బెరెక్యా కుమారుడు, బెరెక్యా షిమ్యా కుమారుడు,
40 షిమ్యా మిఖాయేలు కుమారుడు, మిఖా
యేలు బయశేయా కుమారుడు, బయశేయా
మల్కీయా కుమారుడు, 41 మల్కీయా ఎత్నీ
కుమారుడు, ఎత్నీ జెరహు కుమారుడు, జెరహు
అదాయా కుమారుడు, 42 అదాయా ఏతాను
కుమారుడు, ఏతాను జిమ్మా కుమారుడు, జిమ్మా
షిమీ కుమారుడు, 43 షిమీ యహతు కుమా
రుడు, యహతు గెర్షోము కుమారుడు, గెర్షోము
లేవి కుమారుడు.

44 వాళ్ల సహోదరులైన మెరారి వంశస్థులు[b]
హేమాను ఎడమపక్కన నిలబడేవాళ్లు; వాళ్లలో
ఏతాను[c] ఒకడు; అతను కీషీ కుమారుడు, కీషీ
అబ్దీ కుమారుడు, అబ్దీ మల్లూకు కుమా
రుడు, 45 మల్లూకు హషబ్యా కుమారుడు,
హషబ్యా అమజ్యా కుమారుడు, అమజ్యా
హిల్కీయా కుమారుడు, 46 హిల్కీయా అమ్జీ
కుమారుడు, అమ్జీ బానీ కుమారుడు, బానీ
షెమెరు కుమారుడు, 47 షెమెరు మహలి
కుమారుడు, మహలి మూషి కుమారుడు, మూషి
మెరారి కుమారుడు, మెరారి లేవి కుమారుడు.

48 వాళ్ల సహోదరులైన లేవీయులు గుడా
రంలో, అంటే సత్యదేవుని మందిరంలో చేసే
సేవ అంతటి కోసం నియమించబడ్డారు.*[d]
49 అహరోను, అతని కుమారులు[e] సత్య
దేవుని సేవకుడైన మోషే ఆజ్ఞాపించిన దానంతటి
ప్రకారం ఇశ్రాయేలీయుల కోసం ప్రాయశ్చిత్తం
చేయడానికి[f] దహనబలుల్ని అర్పించే బలి
పీఠం[a] మీద బలులు అర్పిస్తూ, ధూపవేదిక మీద
ధూపద్రవ్యం కాలుస్తూ పొగ పైకిలేచేలా చేసే
వాళ్లు,[b] అతి పవిత్రమైన విషయాలకు సంబంధిం
చిన విధులు నిర్వర్తించేవాళ్లు. 50 అహరోను[c]
వంశస్థులు: అతని కుమారుడు ఎలియాజరు;[d]
ఎలియాజరు కుమారుడు ఫీనెహాసు, ఫీనెహాసు
కుమారుడు అబీషూవ, 51 అబీషూవ కుమా
రుడు బుక్కీ, బుక్కీ కుమారుడు ఉజ్జీ, ఉజ్జీ కుమా
రుడు జెరహ్యా, 52 జెరహ్యా కుమారుడు మెరా
యోతు, మెరాయోతు కుమారుడు అమర్యా,
అమర్యా కుమారుడు అహీటూబు,[e] 53 అహీ
టూబు కుమారుడు సాదోకు,[f] సాదోకు కుమా
రుడు అహిమయస్సు.

54 వాళ్లు తమ ప్రాంతంలో ఈ స్థలాల్లో శిబి
రాలు* వేసుకున్నారు: కహాతీయుల కుటుంబా
నికి చెందిన అహరోను వంశస్థులకు మొదటి
చీటి# పడింది కాబట్టి, 55 వాళ్లకు యూదా
ప్రాంతంలో హెబ్రోను, దాని చుట్టుపక్కల పచ్చిక
బయళ్లు ఇచ్చారు.[g] 56 అయితే ఆ నగర
పొలాల్ని, దాని పల్లెల్ని యెఫున్నె కుమారుడైన
కాలేబుకు ఇచ్చారు.[h] 57 అహరోను వంశస్థు
లకు ఆశ్రయపురాలైన*[i] హెబ్రోను;[j] లిబ్నా,[k]
దాని పచ్చికబయళ్లు; యత్తీరు;[l] ఎష్టెమోయ,
దాని పచ్చికబయళ్లు ఇచ్చారు;[m] 58 అలాగే
హీలేను, దాని పచ్చికబయళ్లు; దెబీరు,[n] దాని
పచ్చికబయళ్లు; 59 ఆషాను,[o] దాని పచ్చిక
బయళ్లు; బేత్షెమెషు,[p] దాని పచ్చికబయళ్లు;
60 బెన్యామీను గోత్రంలో నుండి గెబా,[q] దాని
పచ్చికబయళ్లు; అలెమెతు, దాని పచ్చిక
బయళ్లు; అనాతోతు,[r] దాని పచ్చికబయళ్లు
ఇచ్చారు. వాళ్ల వంశస్థులకు మొత్తం 13 నగరాలు
ఇచ్చారు.[s]

61 మిగతా కహాతీయులకు వేరే గోత్రాలకు
చెందిన కుటుంబాల నుండి, మనష్షే అర్ధగోత్రం
నుండి పది నగరాలు కేటాయించారు.*[t]

62 గెర్షోమీయులకు, వాళ్ల కుటుంబాలకు
ఇశ్శాఖారు గోత్రంలో నుండి, ఆషేరు గోత్రంలో

**6వ అధ్యా.**
a 1ది 25:1; 2ది 5:12; కీర్త 50: పైవిలాసం
b 1ది 23:6
c 1ది 15:16, 17
d సం 3:5-7
e నిర్గ 28:1; సం 3:10
f నిర్గ 30:10; లేవీ 4:20; లేవీ 17:11; 2ది 29:24

**2వ వరుస**
a నిర్గ 29:38
b నిర్గ 30:7
c నిర్గ 6:23
d నిర్గ 28:1; సం 3:32
e 2స 8:17
f 1రా 2:35
g సం 13:22; యెహో 21:8, 11
h యెహో 14:13; న్యా 1:20
i సం 35:12, 13
j యెహో 20:7, 9
k యెహో 15:20, 42
l యెహో 15:20, 48
m యెహో 21:13-16
n న్యా 1:11
o 1ది 4:24, 32
p యెహో 15:10, 12
q యెహో 18:21, 24
r యెహో 21:8, 18; యిర్మీ 1:1
s యెహో 21:4
t యెహో 21:5

6:48 *అక్ష., "ఇవ్వబడ్డారు."

6:54 *లేదా "ప్రాకారాలుగల శిబిరాలు." #పద కోశం చూడండి. 6:57 *లేదా యెహోషువ 21:13 అనుగుణంగా, "ఆశ్రయపురమైన" అయ్యుంటుంది. 6:61 *లేదా "చీటి వేసి ఇచ్చారు."

నుండి, నఫ్తాలి గోత్రంలో నుండి, బాషానులో
మనష్షే గోత్రంలో నుండి 13 నగరాలు కేటా
యించారు.[a]
63 మెరారీయులకు, వాళ్ల కుటుంబాలకు
రూబేను గోత్రంలో నుండి, గాదు గోత్రంలో నుండి,
జెబూలూను గోత్రంలో నుండి 12 నగరాల్ని చీటి
వేసి కేటాయించారు.[b]
64 అలా ఇశ్రాయేలీయులు లేవీయులకు ఆ
నగరాలు, వాటి పచ్చికబయళ్లు ఇచ్చారు.[c]
65 అంతేకాదు వాళ్లు చీటి వేసి, యూదా
గోత్రంలో నుండి, షిమ్యోను గోత్రంలో నుండి,
బెన్యామీను గోత్రంలో నుండి నగరాల్ని ఇచ్చారు;
ఆ నగరాల పేర్లు ప్రస్తావించబడ్డాయి.
66 కహాతీయుల కుటుంబాలు కొన్ని, ఎఫ్రా
యిము గోత్రంలో నుండి నగరాల్ని తమ
ప్రాంతంగా పొందాయి.[d] 67 ఆ కుటుంబాలకు
ఎఫ్రాయిము పర్వత ప్రాంతంలో ఉన్న ఆశ్రయపు
రాలైన* షెకెము, దాని పచ్చికబయళ్లు; గెజెరు,[e]
దాని పచ్చికబయళ్లు ఇచ్చారు, 68 అలాగే
యొక్మెయాము, దాని పచ్చికబయళ్లు; బేత్-
హోరోను,[f] దాని పచ్చికబయళ్లు; 69 అయ్యా
లోను,[g] దాని పచ్చికబయళ్లు; గత్రిమ్మోను,[h]
దాని పచ్చికబయళ్లు ఇచ్చారు; 70 కహాతీ
యుల మిగతా కుటుంబాలకు మనష్షే అర్ధ
గోత్రంలో నుండి ఆనేరు, దాని పచ్చిక
బయళ్లు; బిలియాము, దాని పచ్చికబయళ్లు
ఇచ్చారు.
71 వాళ్లు గెర్షోమీయులకు మనష్షే అర్ధగోత్రపు
కుటుంబం నుండి బాషానులోని గోలాను,[i] దాని
పచ్చికబయళ్లు; అష్తారోతు, దాని పచ్చికబయళ్లు
కేటాయించారు;[j] 72 ఇశ్శాఖారు గోత్రంలో
నుండి కెదెషు, దాని పచ్చికబయళ్లు; దాబె
రతు,[k] దాని పచ్చికబయళ్లు;[l] 73 రామోతు,
దాని పచ్చికబయళ్లు; ఆనేము, దాని పచ్చికబ
యళ్లు ఇచ్చారు; 74 ఆషేరు గోత్రంలో నుండి
మాషాలు, దాని పచ్చికబయళ్లు; అబ్దోను,
దాని పచ్చికబయళ్లు;[m] 75 హుక్కోకు, దాని
పచ్చికబయళ్లు; రెహోబు,[n] దాని పచ్చికబయళ్లు
ఇచ్చారు; 76 నఫ్తాలి గోత్రంలో నుండి గలిల
యలోని[a] కెదెషు,[b] దాని పచ్చికబయళ్లు;
హమ్మోను, దాని పచ్చికబయళ్లు; కిర్యతాయిము,
దాని పచ్చికబయళ్లు ఇచ్చారు.
77 వాళ్లు మెరారీయుల్లో మిగతావాళ్లకు
జెబూలూను గోత్రంలో[c] నుండి రిమ్మోనో,
దాని పచ్చికబయళ్లు; తాబోరు, దాని పచ్చికబ
యళ్లు ఇచ్చారు; 78 యెరికో దగ్గర యొర్దాను
ప్రాంతంలో, యొర్దానుకు తూర్పున ఉన్న
ప్రాంతంలో, రూబేను గోత్రంలో నుండి వాళ్లకు
ఎడారిలో ఉన్న బేసెరు, దాని పచ్చికబయళ్లు;
యాహజు,[d] దాని పచ్చికబయళ్లు ఇచ్చారు,
79 కెదేమోతు,[e] దాని పచ్చికబయళ్లు; మేఫాతు,
దాని పచ్చికబయళ్లు ఇచ్చారు; 80 గాదు
గోత్రంలో నుండి గిలాదులోని రామోతు, దాని
పచ్చికబయళ్లు; మహనయీము,[f] దాని పచ్చి
కబయళ్లు; 81 హెష్బోను,[g] దాని పచ్చికబ
యళ్లు; యాజెరు,[h] దాని పచ్చికబయళ్లు ఇచ్చారు.

**7** ఇశ్శాఖారు కుమారులు: తోలా, పువ్వా,
యాషూబు, షిమ్రోను;[i] మొత్తం నలుగురు.
2 తోలా కుమారులు: ఉజ్జీ, రెఫాయా, యెరీ
యేలు, యహ్మయి, యిబ్శాము, షెమూయేలు.
వీళ్లు తమ పూర్వీకుల కుటుంబాలకు పెద్దలు.
తోలా నుండి బలమైన యోధులు వచ్చారు;
దావీదు రోజుల్లో వాళ్ల సంఖ్య 22,600. 3 ఉజ్జీ
వంశస్థులు:* ఇజ్రహయా, ఇజ్రహయా కుమారు
లైన మిఖాయేలు, ఓబద్యా, యోవేలు, ఇష్షీయా.
ఈ ఐదుగురు తమ కుటుంబాలకు పెద్దలు.#
4 వాళ్లకు చాలామంది భార్యలు, కుమారులు
ఉన్నారు, కాబట్టి తమ పూర్వీకుల కుటుంబాల
ప్రకారం వాళ్ల వంశస్థుల్లో యుద్ధానికి సిద్ధంగా
ఉన్న సైనికులు 36,000 మంది ఉన్నారు.
5 ఇశ్శాఖారు కుటుంబాలన్నిట్లో ఉన్న వాళ్ల
సహోదరులు బలమైన యోధులు; వంశావళి
పట్టికలో నమోదు చేయబడినదాని ప్రకారం
వాళ్ల సంఖ్య 87,000.[j]
6 బెన్యామీను కుమారులు:[k] బెల,[l] బేకెరు,[m]
యెదీయవేలు;[n] మొత్తం ముగ్గురు. 7 బెల
కుమారులు: ఎస్బోను, ఉజ్జీ, ఉజ్జీయేలు, యెరీ
మోతు, ఈరీ; మొత్తం ఐదుగురు. వీళ్లు తమ
పూర్వీకుల కుటుంబాలకు పెద్దలు, బలమైన

6:67 *లేదా యెహోషువ 21:21 అనుగుణంగా, “ఆశ్రయపురమైన” అయ్యుంటుంది.

7:3 *అక్ష., “కుమారులు.” #అక్ష., “ప్రధానులు.”

**6వ అధ్యా.**
a యెహో 21:27-33
b యెహో 21:34-40
c సం 35:2-4
d యెహో 21:20-26
e యెహో 16:10
f యెహో 10:11
g యెహో 10:12 న్యా 1:35
h యెహో 19:45, 48
i ద్వితీ 4:41-43
j యెహో 21:27
k యెహో 19:12, 16
l యెహో 21:8, 28
m యెహో 21:8, 30
n యెహో 19:28, 31 న్యా 1:31

**2వ వరుస**
a మత్త 3:13
b యెహో 20:7, 9 యెహో 21:32, 33
c యెహో 21:34-39
d సం 21:23
e ద్వితీ 2:26
f ఆది 32:1, 2 2స 2:8
g సం 21:26
h సం 32:1

**7వ అధ్యా.**
i ఆది 46:13
j సం 26:25
k సం 26:38, 39
l 1ది 8:1
m ఆది 46:21
n 1ది 7:10

యోధులు. వాళ్ల వంశావళి పట్టికలో నమోదై
నవాళ్లు 22,034 మంది.[a] **8** బేకెరు కుమా
రులు: జెమీరా, యోవాషు, ఎలీయెజెరు, ఎల్యో
యేనై, ఒమ్రీ, యెరేమోతు, అబీయా, అనాతోతు,
ఆలెమెతు. వీళ్లందరూ బేకెరు కుమారులు.
**9** వాళ్ల పూర్వీకుల కుటుంబాల పెద్దల ప్రకారం,
వాళ్ల వంశావళి పట్టికలో 20,200 మంది బల
మైన యోధులు ఉన్నారు. **10** యెదీయవేలు[b]
వంశస్థులు బిల్హాను, బిల్హాను కుమారులు; బిల్హాను
కుమారులు: యూషు, బెన్యామీను, ఏహూదు,
కెనయనా, జేతాను, తర్షీషు, అహీషహరు.
**11** వీళ్లందరూ యెదీయవేలు కుమారులు; వాళ్ల
పూర్వీకుల కుటుంబాల పెద్దల ప్రకారం, వాళ్లలో
యుద్ధానికి సిద్ధంగా ఉన్న బలమైన యోధులు
17,200 మంది ఉన్నారు.

**12** షుప్పీమువాళ్లు, హుప్పీమువాళ్లు ఈరు[c]
కుమారులు; హూషీమువాళ్లు అహేరు
కుమారులు.

**13** నఫ్తాలి కుమారులు:[d] యహసయేలు,
గూనీ, యేసెరు, షల్లూము. వీళ్లు బిల్హా
వంశస్థులు.*[e]

**14** మనష్షే[f] వంశస్థులు: అశ్రీయేలు, ఇతన్ని
సిరియాకు చెందిన మనష్షే ఉపపత్ని కన్నది.
(ఆమె గిలాదు తండ్రైన మాకీరును[g] కన్నది.
**15** మాకీరు హుప్పీముకు, షుప్పీముకు పెళ్లిళ్లు
చేశాడు. వాళ్ల సహోదరి పేరు మయకా.)
రెండోవాడి పేరు సెలోపెహాదు;[h] అయితే సెలో
పెహాదుకు కూతుళ్లు మాత్రమే ఉన్నారు.[i]
**16** మాకీరు భార్య మయకా ఒక కుమారుణ్ణి
కని అతనికి పెరెషు అని పేరు పెట్టింది; అతని
తమ్ముడి పేరు షెరెషు; షెరెషు కుమారులు:
ఊలాము, రేకెము. **17** ఊలాము కుమా
రుడు* బెదాను. వీళ్లందరూ, మనష్షే మన
వడూ మాకీరు కుమారుడూ అయిన గిలాదు
వంశస్థులు. **18** అతని సహోదరి హమ్మోలె
కెతు. ఆమె ఇషోదును, అబీయెజరును, మహ
లాను కన్నది. **19** షెమీదా కుమారులు: అహె
యాను, షెకెము, లికీ, అనీయాము.

**20** ఎఫ్రాయిము వంశస్థులు:[j] షూతలహు,[k]
అతని కుమారుడు బెరెదు, బెరెదు కుమారుడు
తాహతు, తాహతు కుమారుడు ఎలాదా, ఎలాదా
కుమారుడు తాహతు, **21** తాహతు కుమా
రుడు జాబాదు, జాబాదు కుమారుడు షూత
లహు, ఏసెరు, ఎల్యాదు. ఆ దేశంలో పుట్టిన
గాతు[a] మనుషులు ఎఫ్రాయిము వంశస్థుల పశు
వుల్ని తీసుకెళ్లడానికి వచ్చినప్పుడు ఏసెరును,
ఎల్యాదును చంపారు. **22** అప్పుడు వాళ్ల తండ్రి
ఎఫ్రాయిము చాలా రోజులపాటు దుఃఖించాడు,
అతని సహోదరులు అతని దగ్గరికి వచ్చి
ఓదార్చేవాళ్లు. **23** తర్వాత ఎఫ్రాయిము తన
భార్యతో కలిశాడు, ఆమె గర్భవతి అయ్యి
ఒక కుమారుణ్ణి కన్నది. తన కుటుంబం మీదికి
విపత్తు వచ్చిన సమయంలో ఆమె అతన్ని కన్నది
కాబట్టి ఎఫ్రాయిము అతనికి బెరీయా* అని పేరు
పెట్టాడు. **24** అతని కూతురు షెయెరా; ఆమె
దిగువ బేత్‌-హోరోనును,[b] ఎగువ బేత్‌-హోరో
నును[c] అలాగే ఉజ్జెన్షెయెరాను కట్టించింది.
**25** రెపహు, రెషెపు ఎఫ్రాయిము వంశస్థులు.
రెషెపు కుమారుడు తెలహు, తెలహు కుమారుడు
తహను, **26** తహను కుమారుడు లద్దాను,
లద్దాను కుమారుడు అమీహూదు, అమీ
హూదు కుమారుడు ఎలీషామా, **27** ఎలీ
షామా కుమారుడు నూను, నూను కుమారుడు
యెహోషువ.*[d]

**28** ఎఫ్రాయిము వంశస్థులు స్థిరపడిన
ప్రాంతాలు ఇవి: బేతేలు,[e] దాని చుట్టుపక్కల పట్ట
ణాలు; తూర్పు వైపు నహరా, పడమటి వైపు
గెజెరు, దాని చుట్టుపక్కల పట్టణాలు; షెకెము,
దాని చుట్టుపక్కల పట్టణాలు; అయ్యా,* దాని
చుట్టుపక్కల పట్టణాల వరకు; **29** మనష్షే
వంశస్థుల పక్కన బేత్షెయాను,[f] దాని చుట్టు
పక్కల పట్టణాలు; తానాకు,[g] దాని చుట్టుపక్కల
పట్టణాలు; మెగిద్దో[h] దాని చుట్టుపక్కల పట్ట
ణాలు; దోరు,[i] దాని చుట్టుపక్కల పట్టణాలు.
ఈ ప్రాంతాల్లో ఇశ్రాయేలు కుమారుడైన యోసేపు
వంశస్థులు నివసించారు.

**30** ఆషేరు కుమారులు: ఇమ్నా, ఇష్వా,
ఇష్వీ, బెరీయా.[j] వాళ్ల సహోదరి శెరహు.[k]
**31** బెరీయా కుమారులు: హెబెరు, మల్కీయేలు.

---

**7:13, 17** *అక్ష., "కుమారులు."

**7:23** *"విపత్తుతో" అని అర్థం. **7:27** *"యెహోవాయే రక్షణ" అని అర్థం. **7:28** *లేదా "గాజా" అయ్యుంటుంది; అయితే ఇది ఫిలిష్తీయుల గాజా కాదు.

---

**7వ అధ్యా.**

a సం 26:41
b 1ది 7:6
c 1ది 7:7
d సం 26:48, 49
e ఆది 30:3, 8; ఆది 46:24, 25
f ఆది 41:50, 51
g ఆది 50:23; సం 26:29; ద్వితీ 3:15
h సం 26:33
i సం 27:1, 7
j సం 1:33
k సం 26:35

**2వ వరుస**

a 1స 7:14; 1స 17:4
b యెహో 16:1, 3
c యెహో 16:5; యెహో 21:20, 22; 2ది 8:3, 5
d నిర్గ 33:11; సం 11:28; సం 32:11, 12; ద్వితీ 34:9; యెహో 1:1
e ఆది 28:16, 19; యెహో 16:1, 2
f యెహో 17:11; 1స 31:8, 10
g న్యా 5:1, 19
h న్యా 1:27; 1రా 9:15
i 1రా 4:7, 11
j సం 26:44, 45
k ఆది 46:17

మల్కీయేలు బిర్జాయీతుకు తండ్రి. **32** హెబె
రుకు యప్లేటు, షోమేరు, హోతాము, వాళ్ల
సహోదరి షూయ పుట్టారు. **33** యప్లేటు
కుమారులు: పాసకు, బింహాలు, అష్వాతు. వీళ్లు
యప్లేటు కుమారులు. **34** షెమెరు* కుమా
రులు: అహీ, రోగా, యెహుబ్బా, అరాము.
**35** అతని సహోదరుడైన హేలెము* కుమా
రులు: జోపహు, ఇమ్నా, షెలెషు, ఆమాలు.
**36** జోపహు కుమారులు: సూయ, హర్నెపెరు,
షూయాలు, బేరీ, ఇమ్రా, **37** బేసెరు, హోదు,
షమ్మా, షిల్షా, ఇత్రాను, బెయేర. **38** యెతెరు
కుమారులు: యెఫున్నె, పిస్పా, అరా. **39** ఉల్లా
కుమారులు: ఆరహు, హన్నీయేలు, రిజెయా.
**40** వీళ్లందరూ ఆషేరు వంశస్థులు; వీళ్లు తమ
పూర్వీకుల కుటుంబాల పెద్దలు, ఎంపిక చేయబ
డినవాళ్లు, బలమైన యోధులు, ప్రధానుల
పెద్దలు; వాళ్ల వంశావళి పట్టిక ప్రకారం[a] వాళ్లలో
యుద్ధానికి సిద్ధంగా ఉన్నవాళ్లు 26,000 మంది
ఉన్నారు.[b]

**8** బెన్యామీను[c] తన మొదటి కుమారు
డైన బెలను,[d] రెండో కుమారుడైన అష్బే
లును,[e] మూడో కుమారుడైన అహరహును,
**2** నాలుగో కుమారుడైన నోహాను, ఐదో కుమా
రుడైన రాఫాను కన్నాడు. **3** బెల కుమారులు:
అద్దారు, గెరా,[f] అబీహూదు, **4** అబీషూవ,
నయమాను, అహోయహు, **5** గెరా, షెఫూ
ఫాను, హూరాము. **6** గెబా[g] నివాసుల పూర్వీ
కుల కుటుంబాలకు పెద్దలైన ఏహూదు కుమా
రులు మానహతుకు బందీలుగా తీసుకెళ్లబడ్డారు.
వాళ్లు: **7** నయమాను, అహీయా, గెరా; వాళ్లు
బందీలుగా తీసుకెళ్లబడినప్పుడు గెరా వాళ్లకు
నాయకత్వం వహించాడు. అతను ఉజ్జాను, అహీ
హూదును కన్నాడు. **8** మోయాబీయుల్ని
పంపించేసిన తర్వాత షహరయీము మోయాబు
ప్రాంతంలో పిల్లల్ని కన్నాడు. అతని భార్యలు
హూషీము, బయరా.* **9** అతను తన భార్య
హోదెషు ద్వారా యోబాబును, జిబ్యాను,

**7:34** *32వ వచనంలో షోమేరు అని కూడా పిలవబడ్డాడు. **7:35** *ఇతను బహుశా 32వ వచనంలోని హోతాము అయ్యుంటాడు. **8:8** *లేదా “అతను తన భార్యలైన హూషీమును, బయరాను పంపించేసిన తర్వాత” అయ్యుంటుంది.

**7వ అధ్యా.**
*a* నిర్గ 30:14
*b* సం 1:41; సం 26:47

**8వ అధ్యా.**
*c* ఆది 35:16, 18
*d* 1ది 7:6
*e* ఆది 46:21
*f* ఆది 46:21
*g* యెహో 21:8, 17; 1స 13:16

**2వ వరుస**
*a* నెహె 6:2
*b* ఎజ్రా 2:1, 33
*c* యెహో 19:42, 48; యెహో 21:8, 24
*d* యెహో 9:15, 17; యెహో 21:8, 17; 1ది 21:29
*e* 1ది 9:35-38
*f* 1స 14:50
*g* 1స 9:1, 2; 1స 11:15
*h* 1స 14:45
*i* 1స 14:49
*j* 1స 31:2

మేషాను, మల్కామును, **10** యెవూజును,
షాక్యాను, మిర్మాను కన్నాడు. వీళ్లు అతని కుమా
రులు, పూర్వీకుల కుటుంబాల పెద్దలు.
**11** షహరయీము హూషీము ద్వారా అబీ
టూబును, ఎల్పయలును కన్నాడు. **12** ఎల్ప
యలు కుమారులు: ఏబెరు, మిషాము, షెమెదు
(ఇతను ఓనోను,[a] లోదును,[b] దాని చుట్టు
పక్కల పట్టణాల్ని కట్టించాడు), **13** బెరీయా,
షెమ. వీళ్లు అయ్యాలోను[c] నివాసుల పూర్వీకుల
కుటుంబాల పెద్దలు. వీళ్లు గాతు నివాసుల్ని
వెళ్లగొట్టారు. **14** అలాగే అహ్యో, షాషకు,
యెరేమోతు, **15** జెబద్యా, అరాదు, ఏదెరు,
**16** మిఖాయేలు, ఇష్పా, యోహా; వీళ్లు
బెరీయా కుమారులు; **17** జెబద్యా, మెషు
ల్లాము, హిజికి, హెబెరు, **18** ఇష్మెరై,
ఇజ్లీయా, యోబాబు; వీళ్లు ఎల్పయలు కుమా
రులు; **19** అలాగే యాకీము, జిఖ్రీ,
జబ్ది, **20** ఎలీయేనై, జిల్లెతై, ఎలీయేలు,
**21** అదాయా, బెరాయా, షిమ్రాతు; వీళ్లు
షిమీ కుమారులు; **22** ఇష్పాను, ఏబెరు,
ఎలీయేలు, **23** అబ్దోను, జిఖ్రీ, హానాను,
**24** హనన్యా, ఏలాము, అంతోతీయా,
**25** ఇఫెదయా, పెనూయేలు; వీళ్లు షాషకు
కుమారులు; **26** షంషెరై, షెహర్యా, అతల్యా,
**27** యహరెష్యా, ఏలీయా, జిఖ్రీ; వీళ్లు యెరో
హాము కుమారులు. **28** వీళ్లు వంశాల
ప్రకారం పూర్వీకుల కుటుంబాలకు పెద్దలు. ఈ
పెద్దలు యెరూషలేములో నివసించారు.

**29** గిబియోనుకు తండ్రైన యెహీయేలు గిబి
యోనులో[d] నివసించాడు. అతని భార్య పేరు
మయకా.[e] **30** అతని మొదటి కుమారుడు
అబ్దోను, మిగతావాళ్లు సూరు, కీషు, బయలు,
నాదాబు, **31** గెదోరు, అహ్యో, జెకెరు.
**32** మిక్లోతు షిమ్యాను కన్నాడు. వాళ్లందరూ
యెరూషలేములో తమ సహోదరుల* దగ్గర నివ
సించారు.

**33** నేరు[f] కీషును కన్నాడు; కీషు
సౌలును కన్నాడు;[g] సౌలు యోనాతానును,[h]
మెల్కీషూవను,[i] అబీనాదాబును,[j] ఎష్బయ

**8:32** *అంటే, తోటి బెన్యామీనీయులు.

లును* కన్నాడు.[a] 34 యోనాతాను మెరీబ్బ
యలును*[b] కన్నాడు. మెరీబ్బయలు మీకాను
కన్నాడు.[c] 35 మీకా కుమారులు: పీతోను,
మెలెకు, తరేయ, ఆహాజు. 36 ఆహాజు
యెహోయాదాను కన్నాడు; యెహోయాదా ఆలె
మెతును, అజ్మావెతును, జిమ్రీని కన్నాడు.
జిమ్రీ మోజాను కన్నాడు. 37 మోజా
బిన్యాను కన్నాడు, బిన్యా రాపాను కన్నాడు,
రాపా ఎలాశాను కన్నాడు, ఎలాశా ఆజేలును
కన్నాడు. 38 ఆజేలుకు ఆరుగురు కుమా
రులు; వాళ్ల పేర్లు అజ్రీకాము, బోకెరు, ఇష్మా
యేలు, షెయర్యా, ఓబద్యా, హానాను. వీళ్లందరూ
ఆజేలు కుమారులు. 39 అతని సహోదరు
డైన ఏషెకు కుమారులు వీళ్లు: మొదటి
కుమారుడు ఊలాము, రెండో కుమారుడు
యూషు, మూడో కుమారుడు ఎలీపేలెటు.
40 ఊలాము కుమారులు బలమైన యోధులు,
విల్లును ఉపయోగించడంలో నేర్పరులు; వాళ్లకు
చాలామంది కుమారులు, మనవళ్లు ఉన్నారు.
వాళ్లు మొత్తం 150 మంది. వీళ్లందరూ బెన్యామీను
వంశస్థులు.

**9** ఇశ్రాయేలీయులందరూ వంశాల ప్రకారం
నమోదు చేయబడ్డారు, వాళ్ల పేర్లు ఇశ్రా
యేలు రాజుల గ్రంథంలో రాయబడ్డాయి. యూదా
వాళ్లు నమ్మకద్రోహానికి పాల్పడ్డారు కాబట్టి
వాళ్లు బబులోనుకు బందీలుగా తీసుకెళ్ల
బడ్డారు.[d] 2 తమ నగరాల్లోని తమ ప్రాంతా
లకు మొదట తిరిగొచ్చిన వాళ్లలో కొంతమంది
ఇశ్రాయేలీయులు, యాజకులు, లేవీయులు,
ఆలయ సేవకులు* ఉన్నారు.[e] 3 యూదా,[f]
బెన్యామీను,[g] ఎఫ్రాయిము, మనష్షే వంశస్థుల్లో
కొంతమంది యెరూషలేములో స్థిరపడ్డారు.
వాళ్లు: 4 యూదా కుమారుడైన పెరెసు[h]
వంశస్థుల్లో అమీహూదు కుమారుడైన ఊతై;
అమీహూదు ఒమ్రీ కుమారుడు, ఒమ్రీ ఇమ్రీ
కుమారుడు, ఇమ్రీ బానీ కుమారుడు. 5 షిలో
నీయుల్లో, తన తండ్రి ఇంట్లో పెద్ద కుమారు
డైన అశాయా, అతని కుమారులు. 6 అలాగే
జెరహు కుమారుల్లో[a] యెవుయేలు, వాళ్ల 690
మంది సహోదరులు.

7 బెన్యామీను వంశస్థుల్లో: హాసెనూయా
మునిమనవడూ హోదవ్యా మనవడూ మెషు
ల్లాము కుమారుడూ అయిన సల్లు; 8 యెరో
హాము కుమారుడైన ఇబ్నెయా; మిక్రి మన
వడూ ఉజ్జీ కుమారుడూ అయిన ఏలా; ఇబ్నీయా
మునిమనవడూ రగూయేలు మనవడూ షెఫట్యా
కుమారుడూ అయిన మెషుల్లాము. 9 అలాగే
వంశావళి పట్టికలో నమోదైన వాళ్ల సహోద
రులు 956 మంది. వీళ్లందరూ తమ పూర్వీకుల
కుటుంబాలకు పెద్దలు.

10 యాజకుల్లో: యెదాయా, యెహోయా
రీబు, యాకీను,[b] 11 హిల్కీయా కుమారుడైన
అజర్యా; హిల్కీయా మెషుల్లాము కుమారుడు,
మెషుల్లాము సాదోకు కుమారుడు, సాదోకు
మెరాయోతు కుమారుడు, మెరాయోతు సత్యదే
వుని మందిర* అధిపతైన అహీటూబు కుమా
రుడు; 12 మల్కీయా మునిమనవడూ పషూరు
మనవడూ యెరోహాము కుమారుడూ అయిన
అదాయా; అదీయేలు కుమారుడైన మశై; అదీ
యేలు యహజేరా కుమారుడు, యహజేరా
మెషుల్లాము కుమారుడు, మెషుల్లాము మెషిల్లే
మీతు కుమారుడు, మెషిల్లేమీతు ఇమ్మేరు కుమా
రుడు; 13 అలాగే తమ పూర్వీకుల కుటుం
బాలకు పెద్దలైన వాళ్ల సహోదరులు 1,760
మంది; వాళ్లు బలవంతులు, సత్యదేవుని మంది
రంలో సేవ చేయడానికి అందుబాటులో ఉన్న
సమర్థులు.

14 లేవీయుల్లో: మెరారి వంశస్థుడైన
హషబ్యా మునిమనవడూ అజ్రీకాము మనవడూ
హష్షూబు కుమారుడూ అయిన షెమయా;[c]
15 బక్బక్కరు, హెరెషు, గాలాలు, ఆసాపు ముని
మనవడూ జిఖ్రీ మనవడూ మీకా కుమారుడూ
అయిన మత్తన్యా; 16 యెదూతూను మునిమ
నవడూ గాలాలు మనవడూ షెమయా కుమా
రుడూ అయిన ఓబద్యా; ఎల్కానా మనవడూ
ఆసా కుమారుడూ అయిన బెరెక్యా; ఇతను నెటో
పాతీయుల[d] పల్లెల్లో నివసించేవాడు.

**8వ అధ్యా.**
a 2స 2:8 1ది 9:39-44
b 2స 4:4
c 2స 9:12

**9వ అధ్యా.**
d యిర్మీ 39:9
e యెహో 9:3, 27 ఎజ్రా 2:43-54 ఎజ్రా 2:70 ఎజ్రా 8:20 నెహె 7:73 నెహె 11:3
f నెహె 11:4, 5
g నెహె 11:7-9
h ఆది 46:12 1ది 2:4

**2వ వరుస**
a 1ది 2:4, 6
b నెహె 11:10-14
c నెహె 11:15
d 1ది 2:54 నెహె 12:28

8:33 *ఇష్బోషెతు అని కూడా పిలవబడ్డాడు.
8:34 *మెఫీబోషెతు అని కూడా పిలవబడ్డాడు.
9:2 *లేదా "నెతీనీయులు." అక్ష., "ఇవ్వబడిన వాళ్లు."
9:11 *లేదా "ఆలయ."

17 ద్వారపాలకుల్లో:[a] షల్లూము, అక్కూబు,
టల్మోను, అహీమాను; వాళ్ల సహోదరుడైన
షల్లూము వాళ్లకు నాయకుడు. 18 అతను
అంతకుముందు తూర్పు వైపున రాజ ద్వారం[b]
దగ్గర ఉండేవాడు. వీళ్లు లేవీయుల పాలె
ములకు ద్వారపాలకులు. 19 కోరహు ముని
మనవడూ ఎబ్యాసాపు మనవడూ కోరే కుమా
రుడూ అయిన షల్లూము, అతని పూర్వీకుల
కుటుంబాలకు చెందిన కహాతీయులైన అతని
సహోదరులు గుడారం ద్వారపాలకులుగా ఉంటూ
సేవకు సంబంధించిన పనులు చూసుకునేవాళ్లు.
వాళ్ల తండ్రులు ప్రవేశమార్గం దగ్గర కాపలా
కాస్తూ యెహోవా పాలెమును చూసుకునేవాళ్లు.
20 ఎలియాజరు[c] కుమారుడైన ఫీనెహాసు[d]
అంతకుముందు వాళ్లకు నాయకుడు; యెహోవా
అతనికి తోడుగా ఉండేవాడు. 21 మెషెలెమ్యా
కుమారుడైన జెకర్యా[e] ప్రత్యక్ష గుడారపు ప్రవేశ
ద్వారం దగ్గర ద్వారపాలకుడు.

22 గడపల దగ్గర ద్వారపాలకులుగా
ఎంపిక చేయబడిన వాళ్లందరూ 212 మంది.
వాళ్లు తమ వంశావళి పట్టిక ప్రకారం[f] తమ
పల్లెల్లో ఉండేవాళ్లు. వాళ్లు నమ్మదగినవాళ్లు
కాబట్టి దావీదు, దీర్ఘదర్శి[g] సమూయేలు వాళ్లను
ఆ పనుల్లో నియమించారు. 23 వాళ్లూ, వాళ్ల
కుమారులూ యెహోవా మందిరం ద్వారాలకు
అంటే గుడారం ద్వారాలకు కాపలా కాసేవాళ్లు.[h]
24 ద్వారపాలకులు నాలుగు దిక్కుల్లో అంటే
తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ దిక్కుల్లో
ఉండేవాళ్లు.[i] 25 అప్పుడప్పుడు, వాళ్లతో కలిసి
ఏడురోజులు సేవచేయడానికి వాళ్ల సహోద
రులు తమ పల్లెల నుండి రావాల్సి ఉంటుంది.
26 లేవీయులైన నలుగురు ప్రధాన* ద్వారపా
లకులు సత్యదేవుని మందిరంలోని గదుల#
మీద, ఖజానాల మీద అధికారులుగా నియమిం
చబడ్డారు,[j] ఎందుకంటే వాళ్లందరూ నమ్మకస్థులు.
27 వాళ్లు సత్యదేవుని మందిరం చుట్టూ తమ
తమ స్థానాల్లో నిలబడి, రాత్రంతా కాపలా కాసే
వాళ్లు. ఎందుకంటే కాపలా కాసే బాధ్యత
వాళ్లది, అంతేకాదు వాళ్ల దగ్గర తాళంచెవి
ఉండేది; వాళ్లు ప్రతీరోజు ఉదయం మందిర తలు
పులు తెరిచేవాళ్లు.

28 వాళ్లలో కొందరు సేవా పాత్రల్ని చూసు
కునేవాళ్లు;[a] ఆ పాత్రల్ని లోపలికి తీసుకొచ్చిన
ప్పుడు, బయటికి తీసుకెళ్లినప్పుడు వాటిని లెక్క
పెట్టేవాళ్లు. 29 వాళ్లలో కొంతమంది ఇతర
పాత్రల మీద, పవిత్ర పాత్రలన్నిటి[b] మీద,
మెత్తని పిండి,[c] ద్రాక్షారసం,[d] నూనె,[e] సాంబ్రాణి,[f]
సాంబ్రాణి తైలాల[g] మీద నియమించబడ్డారు.
30 యాజకుల కుమారుల్లో కొంతమంది
సాంబ్రాణి తైలంతో లేపనాన్ని తయారుచేసేవాళ్లు.
31 లేవీయుల్లో మత్తిత్యా నమ్మకస్థుడు కాబట్టి
అతను పెనం మీద కాల్చేవాటి[h] మీద అధి
కారిగా ఉండేవాడు. అతను కోరహు వంశస్థుడైన
షల్లూము మొదటి కుమారుడు. 32 కహాతీ
యులైన వాళ్ల సహోదరుల్లో కొంతమంది సము
ఖపు రొట్టెల*[i] మీద నియమించబడ్డారు, వాళ్లు
ప్రతీ విశ్రాంతి రోజున# వాటిని తయారు
చేసేవాళ్లు.[j]

33 లేవీయుల పూర్వీకుల కుటుంబాల పెద్ద
లైన వీళ్లు గాయకులు. వీళ్లు గదుల్లో* ఉండే
వాళ్లు; వీళ్లు రాత్రింబగళ్లు తమ పనిలో నిమ
గ్నమై ఉండాలి కాబట్టి వేరే పనులు చేయాల్సిన
అవసరం లేదు. 34 వంశావళి పట్టికల్లో
నమోదుచేయబడిన ప్రకారం, వీళ్లు లేవీయుల
పూర్వీకుల కుటుంబాల పెద్దలు, నాయకులు.
వీళ్లు యెరూషలేములో నివసించారు.

35 గిబియోనుకు తండ్రైన యెహీయేలు గిబి
యోనులో[k] నివసించాడు. అతని భార్య పేరు
మయకా. 36 అతని మొదటి కుమారుడు
అబ్దోను, మిగతావాళ్లు సూరు, కీషు, బయలు,
నేరు, నాదాబు, 37 గెదోరు, అహ్యో, జెకర్యా,
మిక్లోతు. 38 మిక్లోతు షిమ్యాను* కన్నాడు.
వాళ్లందరూ యెరూషలేములో తమ సహోద
రుల# దగ్గర నివసించారు. 39 నేరు[l] కీషును
కన్నాడు; కీషు సౌలును కన్నాడు;[m] సౌలు యోనా
తానును,[n] మెల్కీషూవను,[o] అబీనాదాబును,[p]

**9వ అధ్యా.**
a ఎజ్రా 2:1, 42; నెహె 11:19
b నెహె 3:29
c నిర్గ 6:25; సం 3:32
d సం 25:11, 13; యెహో 22:30; న్యా 20:28
e 1ది 26:14, 19
f 1ది 9:1
g 1స 9:9
h 2ది 23:16, 19; నెహె 12:45
i 1ది 26:14-16
j 1ది 26:20; 1ది 28:11, 12; 2ది 31:12

**2వ వరుస**
a సం 1:50
b 1రా 8:4
c లేవీ 2:1; 1ది 23:29
d లేవీ 23:12, 13
e నిర్గ 27:20
f లేవీ 2:1, 2
g నిర్గ 25:3, 6
h లేవీ 2:5, 7
i 2ది 2:4; 2ది 13:11
j లేవీ 24:6, 8
k యెహో 21:8, 17
l 1స 14:50
m 1స 9:1, 2; 1స 11:15
n 1స 14:45; 1స 18:1; 2స 1:23
o 1స 14:49
p 1స 31:2

9:26 *అక్ష., "బలవంతులైన." #లేదా "భోజనాల గదుల."

9:32 *లేదా "సన్నిధి రొట్టెల." #లేదా "సబ్బాతు రోజున." 9:33 *లేదా "భోజనాల గదుల్లో." 9:38 *అక్ష., "షిమ్యామును." #అంటే, తోటి బెన్యామీనీయులు.

ఎష్బయలును కన్నాడు. **40** యోనాతాను
మెరీబ్బయలును[a] కన్నాడు. మెరీబ్బయలు
మీకాను కన్నాడు.[b] **41** మీకా కుమారులు:
పీతోను, మెలెకు, తహ్రేయ, ఆహాజు.
**42** ఆహాజు యరాను కన్నాడు; యరా ఆలెమె
తును, అజ్మావెతును, జిమ్రీని కన్నాడు. జిమ్రీ
మోజాను కన్నాడు. **43** మోజా బిన్యాను
కన్నాడు, బిన్యా రెఫాయాను కన్నాడు, రెఫాయా
ఎలాశాను కన్నాడు, ఎలాశా ఆజేలును కన్నాడు.
**44** ఆజేలుకు ఆరుగురు కుమారులు; వాళ్లపేర్లు
అజ్రీకాము, బోకెరు, ఇష్మాయేలు, షెయర్యా,
ఓబద్యా, హానాను. వీళ్లు ఆజేలు కుమారులు.

**10** ఒకసారి ఫిలిష్తీయులు ఇశ్రాయేలీ
యులతో యుద్ధం చేస్తున్నారు. ఇశ్రా
యేలీయులు ఫిలిష్తీయుల ఎదుట నుండి
పారిపోయారు; వాళ్లలో చాలామంది గిల్బోవ
పర్వతం మీద చంపబడ్డారు.[c] **2** ఫిలిష్తీయులు
సౌలును, అతని కుమారుల్ని తరుముతూ వాళ్ల
దగ్గరికి వచ్చి, సౌలు కుమారులైన యోనాతా
నును, అబీనాదాబును, మెల్కీషూవను[d]
చంపారు. **3** ఫిలిష్తీయులు సౌలుతో తీవ్రంగా
పోరాడుతున్నారు, బాణాలు వేసేవాళ్లు అతన్ని
చూసి అతన్ని గాయపర్చారు.[e] **4** అప్పుడు
సౌలు తన ఆయుధాలు మోసే వ్యక్తితో, “నువ్వు
నీ కత్తి దూసి నన్ను పొడువు, లేకపోతే సున్నతి
లేని ఈ మనుషులు నాతో క్రూరంగా* వ్యవహ
రించి నన్ను చంపుతారు”[f] అన్నాడు. కానీ అతను
చాలా భయపడిపోయి అలా చేయడానికి ఒప్పు
కోలేదు. దాంతో సౌలు తన కత్తిని తీసుకొని
దాని మీద పడ్డాడు.[g] **5** సౌలు చనిపోయాడని
అతని ఆయుధాలు మోసేవాడు చూసినప్పుడు,
అతను కూడా తన కత్తి మీద పడి చనిపోయాడు.
**6** ఆ విధంగా సౌలు, అతని ముగ్గురు కుమారులు
చనిపోయారు; అతని ఇంటివాళ్లందరూ అతని
తోపాటు చనిపోయారు.[h] **7** సైన్యం పారిపో
వడం, సౌలు, అతని కుమారులు చనిపోవడం
లోయలో ఉన్న ఇశ్రాయేలీయులందరూ చూసి
నప్పుడు, వాళ్లు తమ నగరాల్ని విడిచిపెట్టి పారి
పోయారు; అప్పుడు ఫిలిష్తీయులు వచ్చి వాటిని
ఆక్రమించుకున్నారు.
**8** తర్వాతి రోజు, చనిపోయినవాళ్ల వస్తు
వుల్ని దోచుకోవడానికి ఫిలిష్తీయులు వచ్చారు;
సౌలు, అతని కుమారులు గిల్బోవ పర్వతం
మీద పడివుండడం వాళ్లు చూశారు.[a] **9** వాళ్లు
అతన్ని దోచుకొని, అతని తల నరికి, అతని
యుద్ధ కవచాన్ని తీసుకెళ్లారు; ఆ వార్తను తమ
విగ్రహాల గుళ్లలో,[b] ప్రజల మధ్య చాటించమని
ఫిలిష్తీయుల దేశమంతటికీ కబురు పంపించారు.
**10** తర్వాత వాళ్లు సౌలు కవచాన్ని తమ దేవుని
గుడిలో పెట్టి, అతని తలను దాగోను గుడిలో
వేలాడదీశారు.[c]

**11** ఫిలిష్తీయులు సౌలుకు చేసినదంతా గిలా
దులోని యాబేషువాళ్లందరూ[d] విన్నప్పుడు,[e]
**12** వాళ్లలో యోధులందరూ లేచి సౌలు, అతని
కుమారుల శవాల్ని తెచ్చారు. వాటిని యాబేషుకు
తీసుకొచ్చి, వాళ్ల ఎముకల్ని యాబేషులోని ఒక
వృక్షం కింద పాతిపెట్టారు.[f] వాళ్లు ఏడురోజులు
ఉపవాసం ఉన్నారు.

**13** అలా, సౌలు యెహోవాకు నమ్మకద్రోహం
చేశాడు కాబట్టి చనిపోయాడు. అతను యెహోవా
మాటకు లోబడలేదు,[g] అంతేకాదు అతను
చనిపోయినవాళ్లను సంప్రదించే స్త్రీ దగ్గరికి
వెళ్లాడు;[h] **14** అతను యెహోవా దగ్గర విచా
రణ చేసే బదులు అలా చేశాడు. అందుకే ఆయన
సౌలును చంపి, యెష్షయి కుమారుడైన దావీ
దుకు రాజరికాన్ని అప్పగించాడు.[i]

**11** కొంతకాలానికి ఇశ్రాయేలీయులం
దరూ హెబ్రోనులో[j] ఉన్న దావీదు దగ్గ
రికి వచ్చి ఇలా అన్నారు: “ఇదిగో! మేము నీ
రక్తసంబంధులం.*[k] **2** గతంలో సౌలు రాజుగా
ఉన్నప్పుడు, నువ్వే యుద్ధాల్లో ఇశ్రాయేలీ
యులకు నాయకత్వం వహించావు.[l] అంతేకాదు
నీ దేవుడైన యెహోవా నీతో ఇలా అన్నాడు:
‘నువ్వు నా ప్రజలైన ఇశ్రాయేలీయుల్ని కాస్తావు,
నువ్వు నా ప్రజలైన ఇశ్రాయేలు మీద నాయ
కుడివి అవుతావు.’ ”[m] **3** ఇశ్రాయేలు పెద్దలం
దరూ హెబ్రోనులో ఉన్న దావీదు రాజు దగ్గరికి
వచ్చినప్పుడు, అతను అక్కడ యెహోవా ఎదుట
వాళ్లతో ఒప్పందం* చేశాడు. తర్వాత వాళ్లు,

**9వ అధ్యా.**
a 2స 4:4
b 2స 9:12

**10వ అధ్యా.**
c 1స 31:1-5; 2స 1:21, 25
d 1ది 8:33
e 1స 26:9, 10
f న్యా 16:21, 23
g 1ది 10:13
h 1స 31:6, 7

**2వ వరుస**
a 1స 28:4; 1స 31:8-10
b న్యా 16:23, 24
c 1స 5:2
d 1స 11:1
e 1స 31:11-13
f 2స 2:5; 2స 21:12
g 1స 13:13; 1స 15:22, 23
h లేవీ 20:6; 1స 28:7
i రూతు 4:17; 1స 13:14; 1స 15:27, 28; 2స 5:3

**11వ అధ్యా.**
j సం 13:22; 2స 2:1; 2స 5:5; 1ది 12:23
k 2స 5:1, 2
l 1స 18:6, 13
m 2స 6:21; 2స 7:8, 9; కీర్త 78:70, 71

10:4 *లేదా “అవమానకరంగా.”

11:1 *అక్ష., “నీ ఎముక, మాంసం.” 11:3 *లేదా “నిబంధన.”

సమూయేలు ద్వారా యెహోవా చెప్పిన మాట
ప్రకారం[a] దావీదును ఇశ్రాయేలు మీద రాజుగా
అభిషేకించారు.[b]

4 ఆ తర్వాత దావీదు, అలాగే ఇశ్రాయేలీయు
లందరూ యెబూసీయులు[c] నివసిస్తున్న యెరూ
షలేముకు, అంటే యెబూసుకు[d] బయల్దేరారు.
5 యెబూసీయులు దావీదును, “నువ్వు ఎప్ప
టికీ ఇక్కడికి రాలేవు!” అని హేళన చేశారు.[e]
అయితే దావీదు సీయోను కోటను[f] స్వాధీనం
చేసుకున్నాడు, దాన్ని ఇప్పుడు దావీదు నగరం[g]
అని పిలుస్తున్నారు. 6 దావీదు ఇలా అన్నాడు:
“యెబూసీయుల మీద మొదట ఎవరు దాడి
చేస్తారో అతను సైన్యాధిపతి అవుతాడు.” అప్పుడు
సెరూయా కుమారుడైన యోవాబు[h] మొదట
దాని మీదికి వెళ్లాడు, అతను సైన్యాధిపతి
అయ్యాడు. 7 తర్వాత దావీదు ఆ కోటలో
నివసించడం మొదలుపెట్టాడు. అందుకే దానికి
దావీదు నగరం అనే పేరు వచ్చింది. 8 అతను
మిల్లో* దగ్గర నుండి దాని చుట్టూ ఉన్న
ప్రాంతాల్లో గోడల్ని, మిగతా భవనాల్ని కట్టిం
చడం మొదలుపెట్టాడు, యోవాబు మిగతా నగ
రాన్ని తిరిగి కట్టించాడు. 9 అలా దావీదు
అంతకంతకూ గొప్పవాడౌతూ ఉన్నాడు,[i] సైన్యా
లకు అధిపతైన యెహోవా అతనికి తోడుగా
ఉన్నాడు.

10 దావీదు దగ్గరున్న బలమైన యోధుల్లో
అధిపతులు వీళ్లే. యెహోవా ఇశ్రాయేలుకు
వాగ్దానం చేసినట్టు, దావీదును రాజుగా చేసే
విషయంలో వీళ్లు ఇశ్రాయేలీయులందరితో పాటు
పూర్తి మద్దతు ఇచ్చారు.[j] 11 దావీదు దగ్గ
రున్న బలమైన యోధుల పట్టిక ఇది: హక్మో
నీయుడి కుమారుడైన యాషాబాము,[k] అతను
ముగ్గురు బలమైన యోధుల్లో అధిపతి.[l] యాషా
బాము ఒకసారి తన ఈటెతో 300 మందిని
చంపాడు.[m] 12 అతని తర్వాతివాడు ఎలియా
జరు,[n] అతను అహోహీయుడైన[o] దోదో కుమా
రుడు. ముగ్గురు బలమైన యోధుల్లో ఎలి
యాజరు ఒకడు. 13 ఒకసారి ఫిలిష్తీయులు
ఇశ్రాయేలీయులతో యుద్ధం చేయడానికి పస్ద
మ్మీములో సమకూడినప్పుడు అతను దావీదుతో
పాటు ఉన్నాడు.[a] అక్కడ ఒక బార్లీ* చేను ఉంది;
ప్రజలు ఫిలిష్తీయుల్ని చూసి పారిపోయారు.
14 కానీ అతను ఆ చేను మధ్యలో నిలబడి
దాన్ని కాపాడాడు, అతను ఫిలిష్తీయుల్ని హతం
చేస్తూ వెళ్లాడు. అలా యెహోవా తన ప్రజలకు
గొప్ప విజయాన్ని* ఇచ్చాడు.[b]

15 ఒకసారి 30 మంది అధిపతుల్లో ముగ్గురు
దావీదు దగ్గరికి వచ్చారు, అప్పుడు దావీదు
బండ దగ్గర, అంటే అదుల్లాము గుహ దగ్గర
ఉన్నాడు;[c] ఫిలిష్తీయుల సైన్యం రెఫాయీము
లోయలో మకాం వేసి ఉంది.[d] 16 ఆ సమ
యంలో దావీదు అక్కడ ఒక సురక్షితమైన
స్థలంలో ఉన్నాడు, ఫిలిష్తీయుల సైనిక స్థావరం
ఒకటి బేత్లెహేములో ఉంది. 17 అప్పుడు
దావీదు, “నేను బేత్లెహేము[e] ద్వారం దగ్గరున్న
బావి నీళ్లు తాగితే ఎంత బాగుంటుంది!” అంటూ
తన కోరికను తెలియజేశాడు. 18 దాంతో ఆ
ముగ్గురు ఫిలిష్తీయుల శిబిరంలోకి చొరబడి,
బేత్లెహేము ద్వారం దగ్గరున్న బావిలో నుండి
నీళ్లు తోడి దావీదు దగ్గరికి తీసుకొచ్చారు; కానీ
దావీదు ఆ నీళ్లు తాగడానికి ఒప్పుకోకుండా
వాటిని యెహోవా ముందు పారబోశాడు.
19 అతను ఇలా అన్నాడు: “నా దేవుడంటే నాకు
గౌరవం ఉంది కాబట్టి నేను ఈ పని చేయడం
నా ఊహకందని విషయం! తమ ప్రాణాలకు
తెగించిన ఈ మనుషుల రక్తాన్ని నేను తాగాలా?[f]
వాళ్లు ప్రాణాలకు తెగించి మరీ ఈ నీళ్లు తీసు
కొచ్చారు.” అలా దావీదు ఆ నీళ్లు తాగడానికి
ఒప్పుకోలేదు. అతని దగ్గరున్న ముగ్గురు బల
మైన యోధులు చేసిన పనులు ఇవి.

20 యోవాబు సహోదరుడైన[g] అబీషై[h] మరో
ముగ్గురిలో అధిపతి అయ్యాడు; అతను ఒక
సారి ఈటెతో 300 మందిని చంపాడు. అత
నికి ఆ మొదటి ముగ్గురికి ఉన్నలాంటి పేరే ఉంది.[i]
21 అతను ఆ మరో ముగ్గురిలో మిగతా ఇద్దరి
కన్నా ఎంతో ప్రసిద్ధి చెందాడు, అతను వాళ్ల అధి
పతి; అయినా అతను మొదటి ముగ్గురికి సమా
నుడు కాలేదు.

**11వ అధ్యా.**
a 1స 15:27, 28
b 1స 16:13; 2స 2:4; 2స 5:3
c ఆది 10:15, 16; ఆది 15:18, 21; నిర్గ 3:17
d యెహో 15:63; న్యా 1:21; న్యా 19:10
e 2స 5:6-10
f 1రా 8:1; కీర్త 2:6; కీర్త 48:2
g 1రా 2:10
h 2స 2:18
i 2స 3:1
j 1స 16:12, 13
k 1ది 27:1, 2
l 2స 23:8
m యెహో 23:10
n 2స 23:9, 10; 2స 23:15-17
o 1ది 8:1, 4

**2వ వరుస**
a 1స 17:1
b కీర్త 18:50
c 1స 22:1
d యెహో 15:8, 12; 2స 23:13-17
e 1స 20:6
f ఆది 9:4; లేవీ 17:10
g 2స 3:30
h 1స 26:6; 2స 2:18; 2స 18:2
i 2స 23:18, 19

**11:8** *ఈ హీబ్రూ పదం, కోటలాంటి నిర్మాణాన్ని సూచిస్తుండవచ్చు. అక్ష., “మట్టిదిబ్బ.”

**11:13** *లేదా “బార్లీతో నిండిన.” **11:14** *లేదా “రక్షణను.”

**22** యెహోయాదా కుమారుడైన బెనాయా[a]
ఎంతో ధైర్యం గలవాడు.* అతను కబ్సెయేలులో[b]
ఎన్నో సాహస కార్యాలు చేశాడు. అతను మోయా
బుకు చెందిన అరీయేలు ఇద్దరు కుమారుల్ని
చంపాడు. మంచు కురుస్తున్న ఒకరోజు అతను
నీటి గుంటలోకి దిగి ఒక సింహాన్ని చంపాడు.[c]
**23** అతను చాలా ఎత్తుగా ఉన్న, అంటే ఐదు
మూరల* ఎత్తున్న ఒక ఐగుప్తీయుణ్ణి[d] కూడా
చంపాడు. ఆ ఐగుప్తీయుడి చేతిలో నేత నేసేవాళ్ల
కర్ర లాంటి ఈటె[e] ఉన్నా, అతను ఆ ఐగుప్తీ
యుడి మీదికి ఒక కర్రతో వెళ్లి అతని
చేతిలో నుండి ఈటెను లాక్కొని దానితోనే
అతన్ని చంపాడు.[f] **24** ఈ పనులు యెహో
యాదా కుమారుడైన బెనాయా చేశాడు, అత
నికి ఆ ముగ్గురు బలమైన యోధులకున్నంత పేరు
ఉంది. **25** అతను ఆ ముప్పై మంది కన్నా
ఎక్కువ ప్రసిద్ధి చెందినా, ఆ ముగ్గురికి సమా
నుడు కాలేదు.[g] అయితే, దావీదు అతన్ని తన
అంగరక్షకుల మీద నియమించాడు.

**26** సైన్యంలో ఉన్న బలమైన యోధులు
ఎవరంటే: యోవాబు సహోదరుడైన అశా
హేలు,[h] బేత్లెహేముకు చెందిన దోదో కుమారు
డైన ఎల్హానాను,[i] **27** హరోరీయుడైన షమ్మా,
పెలోనీయుడైన హేలెస్సు, **28** తెకోవీయుడైన
ఇక్కేషు కుమారుడు ఈరా,[j] అనాతోతీయుడైన
అబీయెజరు,[k] **29** హూషాతీయుడైన సిబ్బెకై,[l]
అహోహీయుడైన ఈలై, **30** నెటోపాతీయు
డైన మహరై,[m] నెటోపాతీయుడైన బయనా
కుమారుడు హేలెదు,[n] **31** బెన్యామీనీయుల[o]
గిబియాకు చెందిన రీబై కుమారుడు ఈతయి,
పిరాతోనీయుడైన బెనాయా, **32** గాయషు[p]
వాగుల* ప్రాంతానికి చెందిన హూరై, అర్బా
తీయుడైన అబీయేలు, **33** బహరూమీయు
డైన అజ్మావెతు, షయల్బోనీయుడైన ఎల్యాహ్బా,
**34** గిజోనీయుడైన హాషేము కుమారులు,
హరారీయుడైన షాగే కుమారుడు యోనా
తాను, **35** హరారీయుడైన శాకారు కుమా
రుడు అహీయాము, ఊరు కుమారుడైన
ఎలీఫాలు, **36** మెకేరాతీయుడైన హెపెరు,
పెలోనీయుడైన అహీయా, **37** కర్మెలీయుడైన
హెజ్రో, ఎజ్బయి కుమారుడైన నయరై,
**38** నాతాను సహోదరుడైన యోవేలు, హగ్రీ
కుమారుడైన మిబ్హారు, **39** అమ్మోనీయుడైన
జెలెకు, బెరోతీయుడైన నహరై; ఇతను సెరూయా
కుమారుడైన యోవాబు ఆయుధాలు మోసే
వాడు, **40** ఇత్రీయుడైన ఈరా, ఇత్రీయుడైన
గారేబు, **41** హిత్తీయుడైన ఊరియా,[a]
అహ్లాయి కుమారుడైన జాబాదు, **42** రూబేనీ
యుడైన షీజా కుమారుడు అదీనా, అతను రూబే
నీయుల్లో ఒక అధిపతి, అలాగే అతనితో ఉన్న
30 మందికి అధిపతి; **43** మయకా కుమా
రుడైన హానాను, మిత్నీయుడైన యెహోషాపాతు,
**44** అష్తెరాతీయుడైన ఉజ్జీయా, అరోయేరీయు
డైన హోతాము కుమారులు షామా, యెహీ
యేలు; **45** షిమ్రీ కుమారుడైన యెదీయ
వేలు, తిజీయుడైన అతని సహోదరుడు యోహా;
**46** మహవీయుడైన ఎలీయేలు, ఎల్నయము
కుమారులైన యెరీబై, యోషవ్యా, మోయా
బీయుడైన ఇత్మా; **47** ఎలీయేలు, ఓబేదు,
మెజోబాయావాడైన యహశీయేలు.

**12** కీషు కుమారుడైన సౌలు కార
ణంగా దావీదు స్వేచ్ఛగా తిరగలేక
పోతున్న సమయంలో,[b] సిక్లగులో[c] ఉన్న దావీదు
దగ్గరికి వచ్చినవాళ్లు వీళ్లు; యుద్ధంలో దావీ
దుకు మద్దతిచ్చిన బలమైన యోధుల్లో వీళ్లు
ఉన్నారు.[d] **2** వాళ్ల దగ్గర విల్లులు ఉండేవి;
వాళ్లు కుడిచేతితోనూ ఎడమచేతితోనూ[e] వడిసెల
విసరగలరు,[f] విల్లుతో బాణాలు వేయగలరు.
వాళ్లు బెన్యామీనుకు[g] చెందిన సౌలు సహోద
రులు. **3** అహీయెజెరు వాళ్ల అధిపతి, అతని
తర్వాతివాడు యోవాషు; వీళ్లిద్దరూ గిబియా
తీయుడైన[h] షెమాయా కుమారులు; అజ్మావెతు[i]
కుమారులైన యెజీయేలు, పెలెటు, బెరాకా,
అనాతోతీయుడైన యెహూ, **4** గిబియోనీ
యుడైన[j] ఇష్మయా; బలమైన యోధుడైన
ఇతను ఆ ముప్పై మందిలో[k] ఒకడు, ముప్పై
మందికి అధిపతి; అలాగే యిర్మీయా, యహజీ
యేలు, యోహానాను, గెదేరాతీయుడైన యోజా

**11:22** *అక్ష., "వీరుని కుమారుడు." **11:23** *అతని ఎత్తు దాదాపు 2.23 మీటర్లు (7.3 అడుగులు). అనుబంధం B14 చూడండి. **11:32** *పద కోశం చూడండి.

**11వ అధ్యా.**
a 1రా 4:4; 1ది 27:1, 5
b యెహో 15:21
c న్యా 14:5, 6; 1స 17:36, 37; 2స 23:20-23
d 1స 17:4
e 1స 17:7
f 1స 17:51
g 1ది 11:19
h 2స 2:18, 23; 1ది 27:1, 7
i 2స 23:24-39
j 1ది 27:1, 9
k 1ది 27:1, 12
l 2స 21:18; 1ది 27:1, 11
m 1ది 27:1, 13
n 1ది 27:1, 15
o న్యా 20:15; 1ది 12:1, 2
p యెహో 24:30

**2వ వరుస**
a 2స 11:3, 17; 2స 12:9; 1రా 15:5

**12వ అధ్యా.**
b 1స 27:1
c 1స 27:5, 6; 2స 1:1
d 1ది 11:10
e న్యా 3:15; న్యా 20:15, 16
f 1స 17:49
g ఆది 49:27
h 1స 11:4
i 1ది 11:26, 33
j యెహో 9:3
k 1ది 11:15

బాదు, 5 ఎలూజై, యెరీమోతు, బెయల్యా,
షెమర్యా, హారీపీయుడైన షెఫట్య, 6 కోరహీ
యులైన ఎల్కానా, ఇష్షీయా, అజరేలు, యోహె
జెరు, యాషాబాము,[a] 7 గెదోరువాడైన యెరో
హాము కుమారులు యోహేలా, జెబద్యా.

8 కొంతమంది గాదీయులు ఎడారిలో తలదా
చుకున్న[b] దావీదు పక్షాన చేరారు; వాళ్లు బల
మైన యోధులు, యుద్ధ నైపుణ్యం ఉన్న సైని
కులు; వాళ్లు పెద్ద డాలు, బల్లెం పట్టుకుని
ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు; వాళ్ల ముఖాలు
సింహాల ముఖాల్లా ఉంటాయి, వాళ్లు పర్వ
తాల మీద కొండజింకల అంత వేగంగా పరు
గెత్తుతారు. 9 వాళ్లలో ఏసెరు అధిపతి, రెండో
వాడు ఓబద్యా, మూడోవాడు ఏలీయాబు,
10 నాలుగోవాడు మిష్మన్నా, ఐదోవాడు
యిర్మీయా, 11 ఆరోవాడు అత్తయి, ఏడో
వాడు ఎలీయేలు, 12 ఎనిమిదోవాడు యోహా
నాను, తొమ్మిదోవాడు ఎల్జాబాదు, 13 పదో
వాడు యిర్మీయా, పదకొండోవాడు మక్బన్నయి.
14 వీళ్లు గాదీయులు,[c] సైన్యంలో అధిపతులు.
వాళ్లలో అత్యంత బలహీనుడు 100 మందితో
సమానం, అత్యంత బలవంతుడు 1,000 మందితో
సమానం.[d] 15 మొదటి నెలలో యొర్దాను
నది గట్ల మీదుగా పొంగిపొర్లుతున్నప్పుడు వీళ్లు
నది దాటారు. వాళ్లు లోతట్టు ప్రాంతాల్లో నివ
సిస్తున్న వాళ్లందర్నీ తూర్పు వైపుకు, పడమటి
వైపుకు తరిమేశారు.

16 కొంతమంది బెన్యామీనీయులు, యూదా
వాళ్లు కూడా దావీదు దాక్కున్న చోటికి[e] వచ్చారు.
17 అప్పుడు దావీదు బయటికి వచ్చి వాళ్లతో
ఇలా అన్నాడు: "మీరు నాకు సహాయం చేయ
డానికి నా దగ్గరికి శాంతిగా వచ్చివుంటే, మనం
స్నేహితులం అవుతాం. కానీ నేను ఏ తప్పూ
చేయకపోయినా నన్ను నా శత్రువులకు అప్ప
గించడానికి మీరు వచ్చివుంటే, మన పూర్వీ
కుల దేవుడు అది చూసి తీర్పు తీర్చాలి."[f]
18 అప్పుడు ఆ ముప్పై మందికి అధిపతైన
అమాశై మీదికి పవిత్రశక్తి వచ్చింది,*[g] అతను
ఇలా అన్నాడు:

"దావీదూ, మేము నీ వాళ్లం; యెష్షయి
కుమారుడా, మేము నీతో ఉన్నాం.[h]
నీకు శాంతి కలగాలి, నీకు సహాయం
చేసేవాళ్లకు శాంతి కలగాలి,
ఎందుకంటే నీ దేవుడు నీకు సహాయం
చేస్తున్నాడు."[a]

దావీదు వాళ్లను ఆహ్వానించి, వాళ్లను కూడా
సైన్యాల్లో అధిపతులుగా నియమించాడు.

19 మనష్షేవాళ్లలో నుండి కూడా కొంతమంది
సౌలును విడిచిపెట్టి దావీదు దగ్గరికి వచ్చారు,
ఆ సమయంలో దావీదు సౌలుతో యుద్ధం చేయ
డానికి ఫిలిష్తీయులతో పాటు వచ్చాడు; అయితే
దావీదు ఫిలిష్తీయులకు సహాయం చేయలేదు,
ఎందుకంటే ఫిలిష్తీయుల పాలకులు[b] ఒకరితో
ఒకరు మాట్లాడుకుని, "ఇతను తన ప్రభువు
సౌలు దగ్గరికి వెళ్లిపోతాడు, అది మన
ప్రాణాలకే ప్రమాదం" అని చెప్పి దావీదును
పంపించేశారు.[c] 20 దావీదు సిక్లగుకు[d] వెళ్లి
నప్పుడు, అతని దగ్గరికి వెళ్లిన మనష్షేవాళ్లు
ఎవరంటే: అద్నా, యోజాబాదు, యెదీయవేలు,
మిఖాయేలు, యోజాబాదు, ఎలీహు, జిల్లెతై;
వీళ్లు వేలమంది మనష్షేవాళ్ల మీద అధిపతులు.[e]
21 వాళ్లు దోపిడీ ముఠాను ఎదిరించడంలో దావీ
దుకు సహాయం చేశారు, ఎందుకంటే వాళ్లం
దరూ బలమైన యోధులు, ధైర్యవంతులు;[f] వాళ్లు
సైన్యంలో అధిపతులు అయ్యారు. 22 ప్రజలు
దావీదుకు సహాయం చేయడానికి రోజూ అతని
దగ్గరికి వస్తూ ఉన్నారు,[g] చివరికి ఆ సైన్యం
దేవుని సైన్యమంత గొప్ప సైన్యం అయ్యింది.[h]

23 యెహోవా ఆదేశం ప్రకారం సౌలు రాజరి
కాన్ని దావీదుకు ఇవ్వడానికి, హెబ్రోనులో ఉన్న
దావీదు దగ్గరికి వచ్చినవాళ్ల[i] సంఖ్య ఇది, వీళ్లు
యుద్ధం కోసం సిద్ధంగా ఉన్న యోధులు.[j]
24 పెద్ద డాళ్లు, ఈటెలు ధరించి యుద్ధానికి
సిద్ధంగా ఉన్న యూదావాళ్లు 6,800 మంది.
25 షిమ్యోనీయుల్లో నుండి బలమైన, ధైర్యంగల
సైనికులు 7,100 మంది.

26 లేవీయుల్లో నుండి 4,600 మంది.
27 అహరోను కుమారులకు[k] నాయకుడైన
యెహోయాదా,[l] అతనితో పాటు 3,700 మంది,
28 అలాగే బలం, ధైర్యం ఉన్న యువకుడైన
సాదోకు,[m] అతనితో పాటు అతని పూర్వీకుల
కుటుంబానికి చెందిన 22 మంది అధిపతులు.

**12వ అధ్యా.**
a సం 26:10, 11
b 1స 23:14, 29 1స 24:22 1ది 11:16
c ఆది 49:19 ద్వితీ 33:20
d లేవీ 26:8
e 1స 22:1 1స 23:14 1స 24:22
f 1స 24:12, 15 1స 26:23 కీర్త 7:6
g న్యా 6:34 న్యా 13:24, 25
h 2స 15:21

**2వ వరుస**
a కీర్త 54:4
b న్యా 3:1, 3
c 1స 29:2-4
d 1స 30:1
e ద్వితీ 33:17
f 1ది 5:23, 24 1ది 11:10
g 2స 2:3
h 2స 3:1
i 2స 2:1 2స 5:1
j 1స 16:1, 13 1ది 11:10
k 1ది 6:49
l 1ది 27:1, 5
m 2స 8:17 1రా 1:8 1రా 2:35 1ది 6:1, 8 1ది 27:16, 17

12:18 *అక్ష., "కమ్ముకుంది."

29 సౌలు సహోదరులైన బెన్యామీనీయుల్లో[a] నుండి 3,000 మంది; వాళ్లలో చాలామంది అప్పటివరకు సౌలుకు, అతని కుటుంబానికి నమ్మకంగా ఉన్నారు. 30 ఎఫ్రాయిమీయుల్లో నుండి బలం, ధైర్యం ఉన్న 20,800 మంది; వాళ్లు తమ పూర్వీకుల కుటుంబాల్లో పేరున్న వాళ్లు.

31 దావీదును రాజుగా చేయడానికి, మనష్షే అర్ధగోత్రంలో నుండి పేర్లతో ఎంపిక చేయబడిన 18,000 మంది. 32 ఇశ్శాఖారు గోత్రంలో నుండి 200 మంది అధిపతులు, అలాగే వాళ్ల కింద ఉన్న వాళ్ల సహోదరులందరూ. ఆ అధిపతులు పరిస్థితుల్ని అర్థం చేసుకొని, ఇశ్రాయేలీయులు ఏం చేయాలో గ్రహించినవాళ్లు. 33 జెబూలూను గోత్రంలో నుండి అన్నిరకాల ఆయుధాలు ధరించి, యుద్ధానికి సిద్ధంగా ఉన్న 50,000 మంది సైనికులు; వాళ్లందరూ పూర్తి విశ్వసనీయతతో దావీదు దగ్గరికి వచ్చారు.* 34 నఫ్తాలి గోత్రంలో నుండి 1,000 మంది అధిపతులు, వాళ్లతో పాటు పెద్ద డాళ్లు, ఈటెలు ధరించిన 37,000 మంది. 35 దాను గోత్రంలో నుండి యుద్ధానికి సిద్ధంగా ఉన్న 28,600 మంది. 36 ఆషేరు గోత్రంలో నుండి యుద్ధానికి సిద్ధంగా ఉన్న 40,000 మంది సైనికులు.

37 యొర్దాను అవతలి వైపు ఉన్న[b] రూబేనీయుల్లో, గాదీయుల్లో, మనష్షే అర్ధగోత్రం వాళ్లలో నుండి అన్నిరకాల యుద్ధ ఆయుధాలు ధరించిన 1,20,000 మంది సైనికులు. 38 వాళ్లందరూ యుద్ధ పంక్తులు తీరగలవాళ్లు; వాళ్లు దావీదును ఇశ్రాయేలు అంతటి మీద రాజుగా చేయడానికి సంపూర్ణ హృదయంతో హెబ్రోనుకు వచ్చారు, మిగతా ఇశ్రాయేలీయులు కూడా దావీదును రాజుగా చేయాలని ఐక్యంగా* కోరుకున్నారు.[c] 39 వాళ్ల సహోదరులు వాళ్ల కోసం ఏర్పాట్లు చేయడంతో వాళ్లు తింటూ, తాగుతూ దావీదుతోపాటు అక్కడే మూడు రోజులు ఉన్నారు. 40 అంతేకాదు దగ్గర్లో ఉన్నవాళ్లు, అలాగే ఇశ్శాఖారు, జెబూలూను, నఫ్తాలి అంత దూరంలో ఉన్నవాళ్లు కూడా గాడిదల మీద, ఒంటెల మీద, కంచర గాడిదల మీద, పశువుల మీద ఆహారాన్ని తెస్తూ ఉన్నారు; వాళ్లు పెద్ద మొత్తంలో పిండిని, అంజూర రొట్టెల్ని, ఎండుద్రాక్ష రొట్టెల్ని, ద్రాక్షారసాన్ని, నూనెను, పశువుల్ని, గొర్రెల్ని తెస్తూ ఉన్నారు; ఎందుకంటే ఇశ్రాయేలులో సంతోషం వెల్లివిరిసింది.

12:33 *లేదా "దావీదు దగ్గరికి వచ్చిన వాళ్లెవ్వరూ ద్వంద్వ హృదయంగల వాళ్లు కాదు." 12:38 *లేదా "ఒకే హృదయంతో."

**13** దావీదు సహస్రాధిపతులతో,* శతాధిపతులతో,# ఇతర నాయకులందరితో మాట్లాడాడు.[a] 2 తర్వాత దావీదు ఇశ్రాయేలు సమాజమంతటితో ఇలా అన్నాడు: "మీ దృష్టికి మంచిదనిపిస్తే, మన దేవుడైన యెహోవాకు అంగీకారమైతే, వచ్చి మనతో కలవమని ఇశ్రాయేలు ప్రాంతాలన్నిట్లో ఉన్న మన మిగతా సహోదరులకు, పచ్చికబయళ్లు గల తమ నగరాల్లో నివసిస్తున్న యాజకులకు, లేవీయులకు[b] కబురు పంపిద్దాం. 3 మన దేవుని మందసాన్ని వెనక్కి తీసుకొద్దాం."[c] వాళ్లు సౌలు రోజుల్లో దాన్ని నిర్లక్ష్యం చేశారు.[d] 4 ఆ మాట ప్రజలందరికీ సరైనదిగా అనిపించింది కాబట్టి సమాజమంతా అలా చేయడానికి ఒప్పుకుంది. 5 కాబట్టి దావీదు కిర్యత్యారీము నుండి సత్యదేవుని మందసాన్ని తీసుకురావడానికి, ఐగుప్తు* నది నుండి# లెబో-హమాతు△[e] వరకు ఉన్న ఇశ్రాయేలీయులందర్నీ సమావేశపర్చాడు.[f]

6 కెరూబుల పైన* సింహాసనంలో కూర్చున్న[g] సత్యదేవుని మందసాన్ని తీసుకురావడానికి దావీదు, ఇశ్రాయేలీయులందరూ యూదాకు చెందిన బాలాకు,[h] అంటే కిర్యత్యారీముకు వెళ్లారు. ఆ మందసం దగ్గర ప్రజలు యెహోవా పేరున ప్రార్థించేవాళ్లు. 7 అయితే వాళ్లు సత్యదేవుని మందసాన్ని ఒక కొత్త బండిమీద పెట్టి[i] అబీనాదాబు ఇంటి నుండి తీసుకొచ్చారు; ఉజ్జా, అహ్యో ఆ బండి ముందు నడుస్తున్నారు.[j] 8 దావీదు, ఇశ్రాయేలీయులందరూ పాటలు పాడుతూ, వీణలూ* ఇతర తంతివాద్యాలూ కంజీ

13:1 *అంటే, 1,000 మంది మీద అధిపతులు. #అంటే, 100 మంది మీద అధిపతులు. 13:5 *లేదా "ఈజిప్టు." #లేదా "షీహోరు నుండి." △లేదా "హమాతు ప్రవేశ ద్వారం." 13:6 *లేదా "మధ్య" అయ్యుంటుంది. 13:8 *ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు.

**12వ అధ్యా.**
a 1ది 8:1, 33; 1ది 12:1, 2
b సం 32:33; యెహో 13:8
c ఆది 49:8, 10; 1ది 11:10

**2వ వరుస**

**13వ అధ్యా.**
a 1ది 15:25
b సం 35:2
c 1స 7:2
d 1స 14:18
e సం 34:2, 8
f 1స 6:21–7:1; 2స 6:1, 2; 1ది 15:3
g నిర్గ 25:22; సం 7:89; 1స 4:4; 2స 6:2
h యెహో 15:9, 12
i నిర్గ 37:5
j 2స 6:3-8

రలూ*[a] తాళాలూ వాయిస్తూ,[b] బాకాలు
ఊదుతూ[c] తమ పూర్తి శక్తితో సత్యదేవుని ఎదుట
వేడుక జరుపుకుంటున్నారు. **9** అయితే వాళ్లు
కీదోను కళ్లం* దగ్గరికి వచ్చేసరికి, బండిని లాగు
తున్న ఎద్దులు మందసాన్ని దాదాపు పడేయ
బోయాయి. అప్పుడు ఉజ్జా తన చెయ్యి చాపి
మందసాన్ని పట్టుకున్నాడు. **10** మందసం
వైపు చెయ్యి చాపినందుకు యెహోవా కోపం ఉజ్జా
మీద రగులుకుంది. ఆయన ఉజ్జాను చంపాడు,[d]
అతను అక్కడే దేవుని ఎదుట చనిపోయాడు.[e]
**11** యెహోవా ఆగ్రహం ఉజ్జా మీద రగులుకుంది
కాబట్టి దావీదుకు కోపం వచ్చింది;* అందుకే ఈ
రోజు వరకు ఆ స్థలాన్ని పెరెజ్-ఉజ్జా# అని
పిలుస్తున్నారు.

**12** ఆ రోజు దావీదు సత్యదేవునికి భయ
పడి, "సత్యదేవుని మందసాన్ని నా దగ్గరికి
ఎలా తీసుకురావాలి?" అన్నాడు.[f] **13** కాబట్టి
దావీదు, మందసాన్ని దావీదు నగరంలో తాను
ఉన్న చోటికి తీసుకురాకుండా గిత్తీయుడైన ఓబే
దెదోము ఇంటికి తీసుకెళ్లే ఏర్పాటు చేశాడు.
**14** సత్యదేవుని మందసం ఓబేదెదోము ఇంటి
వాళ్ల దగ్గర ఉంది; అది మూడు నెలలు అతని
ఇంట్లో ఉంది. దానివల్ల యెహోవా ఓబేదెదోము
ఇంటివాళ్లను, అతనికి ఉన్నవాటన్నిటినీ దీవిస్తూ
వచ్చాడు.[g]

**14** తూరు రాజైన హీరాము[h] దావీదు
దగ్గరికి సందేశకుల్ని పంపించాడు;
దావీదు కోసం ఒక రాజభవనాన్ని కట్టడానికి
అతను దేవదారు మ్రానుల్ని, తాపీ పనివా
ళ్లను,* వడ్రంగుల్ని పంపించాడు.[i] **2** యెహోవా
తనను ఇశ్రాయేలు మీద రాజుగా స్థిరపర్చా
డని,[j] తన ప్రజలైన ఇశ్రాయేలీయుల కోసం
తన రాజరికాన్ని గొప్ప చేశాడని దావీదుకు
అర్థమైంది.[k]

**3** దావీదు యెరూషలేములో ఇంకొంత
మందిని పెళ్లిచేసుకున్నాడు,[l] అతనికి ఇంకొం
తమంది కుమారులు, కూతుళ్లు పుట్టారు.[m]
**4** యెరూషలేములో దావీదుకు పుట్టినవాళ్ల
పేర్లు[a] ఇవి: షమ్మూయ, షోబాబు, నాతాను,[b]
సొలొమోను,[c] **5** ఇభారు, ఏలీషూవ, ఎల్పా
లెటు, **6** నోగహు, నెపెగు, యాఫీయ,
**7** ఎలీషామా, బెయెల్యెదా, ఎలీపేలెటు.

**8** దావీదు ఇశ్రాయేలీయులందరి మీద
రాజుగా అభిషేకించబడ్డాడని విన్నప్పుడు,[d] ఫిలి
ష్తీయులందరూ అతనితో యుద్ధం చేయడా
నికి వచ్చారు.[e] దావీదు దాని గురించి విని,
వాళ్ల మీదికి వెళ్లాడు. **9** ఫిలిష్తీయులు రెఫా
యీము లోయలో[f] నివసిస్తున్నవాళ్ల మీద
దాడి చేయడం మొదలుపెట్టారు. **10** అప్పుడు
దావీదు, "నేను ఫిలిష్తీయుల మీదికి వెళ్లనా?
వాళ్లను నా చేతికి అప్పగిస్తావా?" అని
దేవుని దగ్గర విచారణ చేశాడు. దానికి
యెహోవా అతనితో, "వెళ్లు, నేను వాళ్లను
తప్పకుండా నీ చేతికి అప్పగిస్తాను" అన్నాడు.[g]
**11** దాంతో దావీదు బయల్పెరాజీముకు[h] వెళ్లి,
అక్కడ ఫిలిష్తీయుల్ని హతం చేశాడు. అప్పుడు
దావీదు, "నీళ్లు గోడను కూల్చినట్టు, సత్య
దేవుడు నా శత్రువుల్ని నా చేత ఓడించాడు"
అన్నాడు. అందుకే ఆ స్థలానికి బయల్పెరాజీము*
అనే పేరు వచ్చింది. **12** ఫిలిష్తీయులు తమ
దేవుళ్ల విగ్రహాల్ని అక్కడ వదిలేసి పారిపో
యారు; దావీదు ఆజ్ఞాపించడంతో వాటిని
మంటల్లో కాల్చేశారు.[i]

**13** తర్వాత ఫిలిష్తీయులు మళ్లీ లోయలో
దాడి చేశారు.[j] **14** దావీదు మళ్లీ దేవుని
దగ్గర విచారణ చేశాడు; అయితే సత్యదే
వుడు ఇలా చెప్పాడు: "నువ్వు నేరుగా వాళ్ల
మీదికి వెళ్లొద్దు. బదులుగా, వాళ్ల వెనకాల నుండి
చుట్టూ తిరిగి, కంబళి చెట్ల ఎదురుగా వాళ్ల
మీదికి వెళ్లు.[k] **15** కంబళి చెట్ల కొనల్లో ప్రజలు
వస్తున్న శబ్దం వినబడగానే దాడిచేయి. ఎందు
కంటే ఫిలిష్తీయుల సైన్యాన్ని హతం చేయడానికి
సత్యదేవుడు అప్పటికే నీకు ముందుగా వెళ్లివుం
టాడు."[l] **16** దావీదు సత్యదేవుడు ఆజ్ఞా
పించినట్టే చేశాడు.[m] దావీదు, అతని మనుషులు
ఫిలిష్తీయుల సైన్యాన్ని గిబియోను నుండి
గెజెరు[n] వరకు తరుముతూ హతం చేశారు.

**13వ అధ్యా.**
a నిర్గ 15:20
b 1ది 25:1
c 2ది 5:13
d సం 4:15
e లేవీ 10:1, 2
f 2స 6:9-11
g ఆది 30:27 ఆది 39:5

**14వ అధ్యా.**
h 1రా 5:6, 8
i 2స 5:11, 12
j కీర్త 89:20, 21
k 2స 7:8
l ద్వితీ 17:17
m 2స 5:13-16

**2వ వరుస**
a 1ది 3:5-9
b లూకా 3:23, 31
c 1రా 1:47 మత్త 1:6
d 1ది 11:3
e 2స 5:17 కీర్త 2:2
f 2స 5:18, 22 2స 23:13
g 2స 5:19-21
h యెష 28:21
i ద్వితీ 7:25
j 2స 5:22-25
k యెహో 8:2 కీర్త 18:34
l ద్వితీ 23:14 న్యా 4:14
m ఆది 6:22 నిర్గ 39:32
n యెహో 16:10

13:8 *అంటే, గిలకల తప్పెట. 13:9 *పదకోశం చూడండి. 13:11 *లేదా "దావీదు బాధపడ్డాడు." #"ఉజ్జా మీద కోపం కట్టలు తెంచుకోవడం" అని అర్థం. 14:1 *లేదా "గోడలు నిర్మించేవాళ్లను."

14:11 *"కూల్చడంలో నిపుణుడు" అని అర్థం.

**17** దావీదు ఖ్యాతి అన్నిదేశాల్లో వ్యాపించింది,
దేశాలన్నీ దావీదుకు భయపడేలా యెహోవా
చేశాడు.[a]

**15** దావీదు తన కోసం దావీదు నగ
రంలో ఇళ్లు కట్టించుకుంటూ ఉన్నాడు;
అలాగే అతను సత్యదేవుని మందసం కోసం
ఒక స్థలాన్ని సిద్ధం చేసి, దానికోసం ఒక
డేరా వేయించాడు.[b] **2** అప్పుడు దావీదు ఇలా
చెప్పాడు: "సత్యదేవుని మందసాన్ని లేవీయులు
తప్ప ఎవ్వరూ మోయకూడదు; యెహోవా
మందసాన్ని మోయడానికి, ఎల్లప్పుడూ తనకు
సేవచేయడానికి యెహోవా లేవీయుల్ని ఎంచు
కున్నాడు."[c] **3** తర్వాత, దావీదు తాను
సిద్ధం చేసిన స్థలానికి యెహోవా మంద
సాన్ని తీసుకురావడానికి ఇశ్రాయేలీయు
లందర్నీ యెరూషలేములో సమావేశపర్చాడు.[d]
**4** అతను అహరోను వంశస్థుల్ని,[e] లేవి
వంశస్థుల్ని[f] సమకూర్చాడు; వాళ్లు ఎవరంటే:
**5** కహాతీయుల నుండి అధిపతైన ఊరియేలు,
అతని సహోదరులు 120 మంది; **6** మెరారీ
యుల నుండి అధిపతైన అశాయా,[g] అతని సహో
దరులు 220 మంది; **7** గెర్షోమీయుల నుండి
అధిపతైన యోవేలు,[h] అతని సహోదరులు 130
మంది; **8** ఎలీషాపాను[i] వంశస్థుల నుండి అధి
పతైన షెమయా, అతని సహోదరులు 200
మంది; **9** హెబ్రోను వంశస్థుల నుండి అధిప
తైన ఎలీయేలు, అతని సహోదరులు 80 మంది;
**10** ఉజ్జీయేలు[j] వంశస్థుల నుండి అధిపతైన
అమ్మీనాదాబు, అతని సహోదరులు 112 మంది.
**11** అంతేకాదు, అతను యాజకులైన సాదో
కును,[k] అబ్యాతారును;[l] లేవీయులైన ఊరియే
లును, అశాయాను, యోవేలును, షెమయాను,
ఎలీయేలును, అమ్మీనాదాబును పిలిపించి,
**12** వాళ్లకు ఇలా చెప్పాడు: "మీరు లేవీయుల
పూర్వీకుల కుటుంబాల పెద్దలు. మీరూ, మీ సహో
దరులూ మిమ్మల్ని మీరు పవిత్రపర్చుకొని, ఇశ్రా
యేలు దేవుడైన యెహోవా మందసాన్ని నేను సిద్ధం
చేసిన స్థలానికి తీసుకురండి. **13** మొదటిసారి
మందసాన్ని తీసుకొస్తున్నప్పుడు మీరు దాన్ని
మోయలేదు,[m] మనం సరైన పద్ధతి[n] ఏమిటో
తెలుసుకోవడానికి ప్రయత్నించలేదు; అందుకే
మన దేవుడైన యెహోవా కోపం మనమీద రగులు
కొంది."[a] **14** కాబట్టి యాజకులు, లేవీ
యులు ఇశ్రాయేలు దేవుడైన యెహోవా మంద
సాన్ని తీసుకురావడానికి తమను తాము
పవిత్రపర్చుకున్నారు.

**15** అప్పుడు లేవీయులు, యెహోవా మోషే
ద్వారా ఆజ్ఞాపించినట్టు, సత్యదేవుని మందసాన్ని
కర్రలతో[b] భుజాల మీద పెట్టుకొని మోశారు.
**16** తర్వాత దావీదు, సంగీత వాద్యాలతో
అంటే తంతివాద్యాలతో, వీణలతో,*[c] తాళా
లతో[d] సంతోషంగా పాటలు పాడడానికి గాయ
కులైన తమ సహోదరుల్ని నియమించమని లేవీ
యుల అధిపతులకు చెప్పాడు.

**17** కాబట్టి లేవీయులు యోవేలు కుమారు
డైన హేమానును,[e] అతని సహోదరుల్లో నుండి
బెరెక్యా కుమారుడైన ఆసాపును,[f] తమ సహో
దరులైన మెరారీయుల్లో నుండి కూషా
యాహు కుమారుడైన ఏతానును[g] నియమిం
చారు. **18** వాళ్లతోపాటు రెండో విభాగానికి[h]
చెందిన వాళ్ల సహోదరులైన జెకర్యా, బేను, యహ
జీయేలు, షెమీరామోతు, యెహీయేలు, ఉన్నీ,
ఏలీయాబు, బెనాయా, మయశేయా, మత్తిత్యా,
ఎలీపెలేహు, మిక్నేయాహు అలాగే ద్వారపా
లకులైన ఓబేదెదోము, యెహీయేలు ఉన్నారు.
**19** గాయకులైన హేమాను,[i] ఆసాపు,[j] ఏతాను
రాగి తాళాలు[k] వాయించాలి; **20** జెకర్యా,
అజీయేలు, షెమీరామోతు, యెహీయేలు, ఉన్నీ,
ఏలీయాబు, మయశేయా, బెనాయా అల
మోతు* స్వరంలో[l] తంతివాద్యాలు వాయించారు.
**21** మత్తిత్యా,[m] ఎలీపెలేహు, మిక్నేయాహు,
ఓబేదెదోము, యెహీయేలు, అజజ్యా షెమినీతు*
స్వరంలో[n] వీణలు వాయిస్తూ సంగీత నిర్దేశకు
లుగా పని చేశారు. **22** లేవీయుల అధిప
తైన కెనన్యా[o] సామాన్లు మోసే పనిని చూసుకు
నేవాడు, ఎందుకంటే అతను నిపుణుడు.
**23** బెరెక్యా, ఎల్కానా మందసానికి కాపలాదా
రులు. **24** యాజకులైన షెబన్యా, యెహోషా
పాతు, నెతనేలు, అమాశై, జెకర్యా, బెనాయా,
ఎలీయెజెరు సత్యదేవుని మందసం ముందు

**15:16** *ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణ లాంటిది కాదు. **15:20, 21** *పదకోశం చూడండి.

**14వ అధ్యా.**
a ద్వితీ 2:25; ద్వితీ 11:25; యెహో 2:9

**15వ అధ్యా.**
b 2స 7:1, 2; కీర్త 132:1-5
c సం 4:15
d 2స 6:12
e సం 3:2, 3
f 1ది 6:1
g 1ది 6:29, 30
h 1ది 23:6-8
i నిర్గ 6:18, 22
j నిర్గ 6:16, 18
k 2స 8:17
l 1స 22:20; 1రా 2:27, 35
m 2స 6:3
n సం 4:15; ద్వితీ 31:9

**2వ వరుస**
a 2స 6:8
b నిర్గ 25:14; సం 4:6; 2ది 5:9
c కీర్త 33:2
d 1ది 16:5; 2ది 5:12, 13
e 1ది 6:31, 33; 1ది 25:5
f 1ది 6:31, 39; 1ది 25:1, 2; కీర్త 83: పైవిలాసం
g 1ది 6:31, 44
h 1ది 25:9
i 1ది 6:31-33
j 1ది 25:1
k 1ది 13:8
l కీర్త 46: పైవిలాసం
m 1ది 16:4, 5
n కీర్త 6: పైవిలాసం
o 1ది 15:27

పెద్దగా బాకాలు ఊదారు;[a] ఓబేదెదోము,
యెహీయా మందసానికి కాపలాదారులుగా
కూడా సేవ చేశారు.

**25** అప్పుడు దావీదు, ఇశ్రాయేలు పెద్దలు,
సహస్రాధిపతులు* ఓబేదెదోము[b] ఇంటి నుండి
యెహోవా ఒప్పంద మందసాన్ని తీసుకురావ
డానికి సంతోషంగా వెళ్లారు.[c] **26** యెహోవా
ఒప్పంద మందసాన్ని మోస్తున్న లేవీయులకు
సత్యదేవుడు సహాయం చేశాడు కాబట్టి వాళ్లు
ఏడు కోడెదూడల్ని, ఏడు పొట్టేళ్లను బలి అర్పిం
చారు.[d] **27** మందసాన్ని మోస్తున్న లేవీయు
లందరి లాగే, గాయకుల్లాగే, సామాన్లు మోస్తున్న
గాయకుల మీద అధికారైన కెనన్యాలాగే దావీదు
నాణ్యమైన వస్త్రంతో చేయబడిన చేతుల్లేని నిలు
వుటంగీని వేసుకున్నాడు; అలాగే నార ఏఫో
దును కూడా వేసుకున్నాడు.[e] **28** ఇశ్రాయేలీ
యులందరూ సంతోషంగా కేకలు వేస్తూ,[f]
బూరలూ* బాకాలూ ఊదుతూ,[g] తాళాల్ని
వాయిస్తూ, తంతివాద్యాల్నీ వీణల్నీ బిగ్గరగా
వాయిస్తూ[h] యెహోవా ఒప్పంద మందసాన్ని
తీసుకొచ్చారు.

**29** అయితే యెహోవా ఒప్పంద మందసం
దావీదు నగరానికి వచ్చినప్పుడు,[i] సౌలు కూతు
రైన మీకాలు[j] కిటికీలో నుండి కిందికి చూసింది.
దావీదు రాజు గంతులు వేస్తూ, సంబరాలు చేసు
కుంటూ ఉండడం ఆమెకు కనిపించింది; దాంతో
ఆమె తన హృదయంలో అతన్ని నీచంగా
చూసింది.[k]

**16** అలా వాళ్లు సత్యదేవుని మందసాన్ని
తీసుకొచ్చి, దాని కోసం దావీదు వేయిం
చిన డేరాలో ఉంచారు;[l] వాళ్లు సత్యదేవుని
ఎదుట దహనబలుల్ని, సమాధాన బలుల్ని అర్పిం
చారు.[m] **2** దావీదు దహనబలుల్ని,[n] సమా
ధాన బలుల్ని[o] అర్పించాక, యెహోవా పేరున
ప్రజల్ని దీవించాడు. **3** అంతేకాదు, దావీదు
ఇశ్రాయేలీయులందరికీ అంటే ప్రతీ పురుషునికి,
స్త్రీకి ఒక గుండ్రటి రొట్టె, ఒక ఖర్జూర
రొట్టె, ఒక ఎండుద్రాక్ష రొట్టె పంచిపెట్టాడు.
**4** తర్వాత అతను యెహోవా ఒప్పంద మందసం
ముందు సేవ చేయడానికి, ఇశ్రాయేలు దేవు
డైన యెహోవాను ఘనపర్చడానికి,* ఆయనకు
కృతజ్ఞతలు, స్తుతులు చెల్లించడానికి లేవీయుల్లో
కొంతమందిని నియమించాడు.[a] **5** వాళ్లలో
ఆసాపు[b] అధిపతి, అతని తర్వాతివాడు జెకర్యా;
అలాగే యెహీయేలు, షెమీరామోతు, యెహీ
యేలు, మత్తిత్యా, ఏలీయాబు, బెనాయా, ఓబేదె
దోము, యెహీయేలు[c] తంతివాద్యాలు, వీణలు*[d]
వాయించారు. ఆసాపు తాళాలు వాయించాడు.[e]
**6** యాజకులైన బెనాయా, యహజీయేలు సత్య
దేవుని ఒప్పంద మందసం ముందు బాకాలు
ఊదుతూ ఉన్నారు.

**7** దావీదు ఆ రోజే మొదటిసారి యెహోవాకు
ఒక కృతజ్ఞతా గీతాన్ని రచించి, దాన్ని పాడమని
ఆసాపును,[f] అతని సహోదరుల్ని నిర్దేశించాడు.
ఆ గీతం ఇది:

**8** “యెహోవాకు కృతజ్ఞతలు
చెల్లించండి,[g] ఆయన పేరున
ప్రార్థించండి,
దేశదేశాల ప్రజల మధ్య ఆయన
కార్యాలు తెలియజేయండి![h]
**9** ఆయనకు పాటలు పాడండి, ఆయన్ని
స్తుతిస్తూ పాటలు పాడండి,*[i]
ఆయన చేసిన అద్భుతమైన పనులన్నిటి
గురించి ధ్యానించండి.#[j]
**10** ఆయన పవిత్రమైన పేరు గురించి
గొప్పలు చెప్పుకోండి.[k]
యెహోవాను వెతికేవాళ్ల హృదయాలు
ఉల్లసించాలి.[l]
**11** యెహోవాను, ఆయన బలాన్ని
వెతకండి.[m]
ఎప్పుడూ ఆయన దయను* వెతకండి.[n]
**12** ఆయన చేసిన ఆశ్చర్యకార్యాల్ని,*
అద్భుతాల్ని,

---

**15:25** *అంటే, 1,000 మంది మీద అధిపతులు. **15:28** *అక్ష., “కొమ్ములూ.”

**16:4** *అక్ష., “గుర్తు చేయడానికి.” **16:5** *ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు. **16:9** *లేదా “సంగీతం వాయించండి.” #లేదా “మాట్లాడండి” అయ్యుంటుంది. **16:11** *అక్ష., “ముఖాన్ని.” **16:12** *లేదా “అద్భుతమైన పనుల్ని.”

**15వ అధ్యా.**
a 1ది 16:4, 6
b 1ది 13:14
c 2స 6:4, 5; 2స 6:12
d 2స 6:13
e 2స 6:14, 15
f 1ది 13:8
g 1ది 16:4, 6
h 2స 6:5
i 1ది 17:1
j 1స 18:27; 2స 3:13, 14
k 2స 6:16

**16వ అధ్యా.**
l 1రా 8:1; 1ది 15:1
m 2స 6:17-19; 1రా 8:5
n లేవీ 1:3
o లేవీ 3:1

**2వ వరుస**
a సం 18:2
b 1ది 6:31, 39
c 1ది 15:18
d 1ది 15:21
e 1ది 15:17, 19
f 1ది 6:31, 39
g కీర్త 106:1
h కీర్త 67:2; కీర్త 105:1-6; యెష 12:4
i 2స 23:1; ఎఫె 5:19
j కీర్త 107:43
k లేవీ 22:32; యెష 45:25; యిర్మీ 9:24
l 1ది 28:9; ఫిలి 4:4
m ఆమో 5:4; జెఫ 2:3
n కీర్త 24:5, 6

ఆయన ప్రకటించిన తీర్పుల్ని గుర్తుచేసు
కోండి.[a]
13 ఆయన సేవకుడైన ఇశ్రాయేలు
సంతానమా,*[b]
ఆయన ఎంచుకున్న యాకోబు
వంశస్థులారా,[c] గుర్తుచేసుకోండి.
14 ఆయనే మన దేవుడైన యెహోవా.[d]
ఆయన తీర్పులు లోకమంతటా అమ
లులో ఉన్నాయి.[e]
15 ఆయన ఒప్పందాన్ని ఎప్పుడూ గుర్తుపెట్టు
కోండి,
ఆయన చేసిన వాగ్దానాన్ని* వెయ్యి
తరాల వరకు గుర్తుపెట్టుకోండి,[f]
16 అది ఆయన అబ్రాహాముతో చేసిన
ఒప్పందం,[g]
ఇస్సాకుకు ఒట్టేసి చేసిన ప్రమాణం,[h]
17 ఆయన దాన్ని యాకోబుకు ఒక
ఆదేశంలా,[i]
ఇశ్రాయేలుకు శాశ్వత ఒప్పందంలా
స్థిరపరుస్తూ
18 ఇలా అన్నాడు: 'నేను కనాను దేశాన్ని
నీకు ఇస్తాను,[j]
వారసత్వ ఆస్తిగా దాన్ని మీకు పంచి
ఇస్తాను.'[k]
19 ఆయన ఈ మాట అన్నప్పుడు మీరు
కొద్దిమందే ఉన్నారు,
అవును, చాలా తక్కువమంది ఉన్నారు,
ఆ దేశంలో పరదేశులుగా ఉన్నారు.[l]
20 వాళ్లు ఒక దేశం నుండి ఇంకో దేశానికి,
ఒక రాజ్యం నుండి ఇంకో రాజ్యానికి తిరు
గుతూ ఉన్నారు.[m]
21 ఆయన ఏ మనిషినీ వాళ్లకు హాని చేయ
నివ్వలేదు,[n]
బదులుగా వాళ్ల కోసం రాజుల్ని
గద్దించాడు,[o]
22 'నా అభిషిక్తుల్ని ముట్టకండి,
నా ప్రవక్తలకు ఏ హానీ చేయకండి' అని
వాళ్లతో అన్నాడు.[p]

23 భూమ్మీదున్న సమస్త ప్రజలారా,
యెహోవాకు పాటలు పాడండి!
ప్రతీరోజు ఆయన రక్షణను
ప్రకటించండి![a]
24 దేశాల మధ్య ఆయన మహిమను,
దేశదేశాల ప్రజలందరి మధ్య
ఆయన అద్భుతమైన పనుల్ని
చాటించండి.
25 యెహోవా గొప్పవాడు, అత్యంత స్తుతి
పాత్రుడు.
దేవుళ్లందరి కంటే పూజనీయుడు.*[b]
26 దేశదేశాల ప్రజలు పూజించే దేవుళ్లం
దరూ వ్యర్థమైన దేవుళ్లు,[c]
కానీ యెహోవా ఆకాశాన్ని తయారు
చేసిన దేవుడు.[d]
27 ఘనత, వైభవం ఆయన సన్నిధిలో
ఉన్నాయి;[e]
బలం, సంతోషం ఆయన నివాస స్థలంలో
ఉన్నాయి.[f]
28 దేశదేశాల కుటుంబాల్లారా,
యెహోవాకు తగిన ఘనత ఆయనకు
ఇవ్వండి;
యెహోవా మహిమను బట్టి, బలాన్ని
బట్టి ఆయనకు తగిన ఘనత
ఇవ్వండి.[g]
29 యెహోవా పేరుకు తగిన మహిమ
ఆయనకు చెల్లించండి;[h]
కానుక తీసుకొని ఆయన ముందుకు
రండి.[i]
పవిత్రమైన బట్టలు వేసుకుని*
యెహోవాకు వంగి నమస్కారం
చేయండి.#[j]
30 భూమ్మీదున్న సమస్త ప్రజలారా, ఆయన
ముందు వణకండి!
భూమి* స్థిరంగా స్థాపించబడింది; దాన్ని
కదిలించలేరు.#[k]

16:13 *లేదా "వంశస్థులారా." అక్ష., "విత్తనమా."
16:15 *అక్ష., "ఆయన ఆజ్ఞాపించిన మాటను."
16:25 *లేదా "సంభ్రమాశ్చర్యాలు పుట్టించేవాడు."
16:29 *లేదా "ఆయన పవిత్రతకు ఉన్న వైభవాన్ని బట్టి" అయ్యుంటుంది. #లేదా "ఆరాధించండి."
16:30 *లేదా "పండే భూమి." #లేదా "అది ఊగిసలాడదు."

16వ అధ్యా.
a కీర్త 111:2-4
b యెష 41:8
c కీర్త 135:4
d కీర్త 95:7
e కీర్త 105:7-11
f ద్వితీ 7:9
g ఆది 15:18
ఆది 17:1, 2
h ఆది 26:3-5
i ఆది 28:14
j ఆది 12:7
ఆది 17:8
ఆది 35:12
k ద్వితీ 32:8
l ఆది 34:30
ద్వితీ 26:5
కీర్త 105:12-15
m ఆది 20:1
ఆది 46:6
n ఆది 31:7, 42
o ఆది 12:17
ఆది 20:3
p ఆది 20:7

2వ వరుస
a కీర్త 40:10
కీర్త 96:1-6
b నిర్గ 15:11
c యెష 45:20
1కొ 8:4
d యెష 44:24
e ద్వితీ 33:26
కీర్త 8:1
f 1తి 1:11
g కీర్త 68:34
కీర్త 96:7-13
h ద్వితీ 28:58
నెహె 9:5
కీర్త 148:13
i 1ది 29:3-5
మత్త 5:23
j ద్వితీ 26:10
k కీర్త 104:5
ప్రస 1:4

31 ఆకాశం సంతోషించాలి, భూమి
ఆనందించాలి;[a]
‘యెహోవా రాజయ్యాడు!’ అని దేశాల
మధ్య చాటించండి.[b]
32 సముద్రం, దానిలో ఉన్నవన్నీ సంతో
షంతో ఘోషించాలి;
పొలాలు, వాటిలో ఉన్నవన్నీ
ఉల్లసించాలి.
33 అడవిలో ఉన్న చెట్లు యెహోవా ముందు
సంతోషంతో కేకలు వేయాలి,
ఎందుకంటే ఆయన, భూమికి తీర్పు తీర్చ
డానికి వస్తున్నాడు.*
34 యెహోవాకు కృతజ్ఞతలు చెల్లించండి,
ఆయన మంచివాడు;[c]
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది.[d]
35 ఇలా చెప్పండి: ‘మా రక్షకుడివైన దేవా,
మమ్మల్ని కాపాడు,[e]
మమ్మల్ని సమకూర్చి, దేశాల నుండి
మమ్మల్ని రక్షించు,
అప్పుడు మేము నీ పవిత్రమైన పేరుకు
కృతజ్ఞతలు చెల్లిస్తాం,[f]
నిన్ను సంతోషంగా స్తుతిస్తాం.*[g]
36 ఇశ్రాయేలు దేవుడైన యెహోవా
శాశ్వతకాలం* స్తుతించబడాలి.’ ”

అప్పుడు ప్రజలంతా “ఆమేన్!”# అన్నారు;
వాళ్లు యెహోవాను స్తుతించారు.

37 తర్వాత దావీదు ఆసాపును,[h] అతని సహో
దరుల్ని యెహోవా ఒప్పంద మందసం దగ్గర
ఉంచాడు. ప్రతీరోజు జరగాల్సిన సేవ ప్రకారం,[i]
వాళ్లు మందసం ముందు ఎప్పుడూ సేవ చేయ
డానికి అలా ఉంచాడు.[j] 38 అలాగే ఓబేదెదో
మును, అతని సహోదరులు 68 మందిని, యెదూ
తూను కుమారుడైన ఓబేదెదోమును, హోసాను
కాపలాదారులుగా ఉంచాడు; 39 యాజకు
డైన సాదోకును,[k] అతని తోటి యాజకుల్ని గిబి
యోను దగ్గర ఉన్నత స్థలం[a] మీదున్న యెహోవా
గుడారం ముందు ఉంచాడు. 40 దహన
బలులు అర్పించే బలిపీఠం మీద యెహోవాకు
క్రమంగా ఉదయం, సాయంత్రం దహనబలుల్ని
అర్పించడానికి, యెహోవా ఇశ్రాయేలుకు ఆజ్ఞా
పించిన ధర్మశాస్త్రంలో రాయబడిన వాటన్నిటిని
చేయడానికి[b] దావీదు వాళ్లను అక్కడ ఉంచాడు.
41 వాళ్లతోపాటు హేమాను, యెదూతూను,[c]
ఎంపిక చేయబడిన పురుషుల్లో మిగిలినవాళ్లు
ఉన్నారు; వాళ్లు యెహోవాకు కృతజ్ఞతలు చెల్లిం
చేవాళ్లు,[d] ఎందుకంటే “ఆయన విశ్వసనీయ
ప్రేమ ఎప్పటికీ ఉంటుంది.”[e] 42 బాకాలు
ఊదడం కోసం, తాళాలు వాయించడం కోసం,
సత్యదేవుణ్ణి స్తుతించేందుకు* ఉపయోగించే ఇతర
వాద్యాల్ని వాయించడం కోసం వాళ్ల దగ్గర
హేమాను,[f] యెదూతూను ఉన్నారు; యెదూ
తూను కుమారులు[g] ద్వారం దగ్గర అధికారులు.
43 తర్వాత ప్రజలందరూ తమ ఇళ్లకు వెళ్లి
పోయారు, దావీదు తన ఇంటివాళ్లను దీవించ
డానికి వెళ్లాడు.

17 దావీదు తన రాజభవనంలో స్థిరప
డిన తర్వాత నాతాను[h] ప్రవక్తతో ఇలా
అన్నాడు: “నేను ఇక్కడ దేవదారు మ్రానులతో
చేసిన ఇంట్లో నివసిస్తుంటే[i] యెహోవా ఒప్పంద
మందసమేమో డేరాలో ఉంది.”[j] 2 దానికి
నాతాను, “సత్యదేవుడు నీకు తోడుగా ఉన్నాడు
కాబట్టి, నీ మనసులో ఏముంటే అది చేయి” అని
దావీదుతో అన్నాడు.

3 ఆ రాత్రే దేవుని వాక్యం నాతాను దగ్గరికి
వచ్చి ఇలా చెప్పింది: 4 “నువ్వు వెళ్లి నా సేవ
కుడైన దావీదుకు ఇలా చెప్పు, ‘యెహోవా ఏమం
టున్నాడంటే: “నేను నివసించడానికి నా కోసం
ఒక మందిరాన్ని కట్టేది నువ్వు కాదు.[k] 5 ఇశ్రా
యేలీయుల్ని బయటికి తీసుకొచ్చినప్పటి నుండి
ఈ రోజు వరకు నేను ఒక మందిరంలో నివ
సించలేదు; నేను ఒక డేరా నుండి ఇంకో
డేరాకు, ఒక గుడారం నుండి ఇంకో గుడారానికి*
వెళ్తూ ఉన్నాను.[l] 6 నేను ఇశ్రాయేలీయులంద

16వ అధ్యా.
a కీర్త 97:1
b ప్రక 19:6
c 2ది 5:13 లూకా 18:19
d కీర్త 103:17 యిర్మీ 31:3 విలా 3:22
e కీర్త 68:20
f కీర్త 122:4
g యెష 43:21
h 1ది 15:16, 17
i నిర్గ 29:38 2ది 13:11 ఎజ్రా 3:4
j 1ది 16:4-6
k 1ది 12:28

2వ వరుస
a 1రా 3:4
b నిర్గ 29:39 2ది 2:4
c 1ది 25:1
d 1ది 16:4
e 2ది 5:13 ఎజ్రా 3:11
f 1ది 6:31, 33 1ది 15:16, 17
g 1ది 25:1, 3

17వ అధ్యా.
h 1రా 1:8 1ది 29:29
i 1ది 14:1
j 2స 7:1-3 1ది 15:1 2ది 1:4
k 2స 7:4-7 1ది 22:7, 8
l నిర్గ 40:2 సం 4:24, 25 2స 6:17

16:33 *లేదా “వచ్చాడు.” 16:35 *లేదా “నీ స్తుతిని బట్టి సంతోషిస్తాం.” 16:36 *లేదా “శాశ్వత కాలం నుండి శాశ్వతకాలం వరకు.” #లేదా “అలాగే జరగాలి!”

17:42 *లేదా “కీర్తించడానికి.” 17:5 *బహుశా “ఒక డేరా స్థలం నుంచి మరోదానికి, ఒక నివాస స్థలం నుంచి మరోదానికి” అనే అర్థం ఉండవచ్చు.

రితో ప్రయాణించిన కాలమంతటిలో, నా ప్రజల్ని
కాయడానికి నేను నియమించిన ఇశ్రాయేలు
న్యాయాధిపతుల్లో ఎవరితోనైనా ఎప్పుడైనా,
‘మీరు నా కోసం దేవదారు మ్రానులతో
మందిరం ఎందుకు కట్టలేదు?’ అని ఒక్కమాటైనా
అన్నానా?” ’

7 “ఇప్పుడు నా సేవకుడైన దావీదుకు ఇలా
చెప్పు, ‘సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా
అంటున్నాడు: “నేను గొర్రెల్ని కాసే నిన్ను
పచ్చికబయళ్లలో నుండి తీసుకొచ్చి, నా ప్రజ
లైన ఇశ్రాయేలీయుల మీద నాయకుణ్ణి చేశాను.[a]
8 నువ్వు ఎక్కడికి వెళ్లినా నేను నీకు తోడు
ఉంటాను,[b] నీ ఎదుట నుండి నీ శత్రువులం
దర్నీ నాశనం చేస్తాను;[c] నేను నీ పేరును గొప్ప
చేస్తాను, నువ్వు భూమ్మీదున్న గొప్పవాళ్లలో ఒక
డివి అవుతావు.[d] 9 నేను నా ప్రజలైన ఇశ్రా
యేలీయులకు ఒక స్థలం నియమించి వాళ్లు
అందులో స్థిరపడేలా చేస్తాను; వాళ్లు ఏ ఇబ్బందీ
లేకుండా అక్కడ నివసిస్తారు; గతంలో జరిగి
నట్టుగా దుష్టులు ఇక వాళ్లను అణచివేయరు.
10 నా ప్రజలైన ఇశ్రాయేలీయుల మీద నేను
న్యాయాధిపతుల్ని నియమించిన రోజు నుండి
దుష్టులు వాళ్లను అణచివేస్తూ వచ్చారు. నేను
నీ శత్రువులందర్నీ ఓడిస్తాను. అంతేకాదు నేను
చెప్తున్నాను, ‘యెహోవా నీ కోసం ఒక రాజవం
శాన్ని కడతాడు.’

11 “ ‘ “నీ రోజులు ముగిసిపోయి నువ్వు చని
పోయాక,* నీ సంతానాన్ని,# అంటే నీ కుమా
రుల్లో ఒకర్ని రాజును చేసి[e] అతని రాజరి
కాన్ని స్థిరపరుస్తాను.[f] 12 అతనే నా కోసం
ఒక మందిరాన్ని కడతాడు,[g] నేను అతని సింహాస
నాన్ని ఎప్పటికీ స్థిరపరుస్తాను.[h] 13 నేను అత
నికి తండ్రిని అవుతాను, అతను నాకు కుమా
రుడు అవుతాడు.[i] నీకు ముందున్న వ్యక్తి నుండి
దూరం చేసినట్టు,[j] అతని నుండి నా విశ్వసనీయ
ప్రేమను దూరం చేయను.[k] 14 అతను నా
సింహాసనం మీద ఎప్పటికీ కూర్చునేలా
చేస్తాను;[l] అతని పరిపాలన, అతని రాజవంశం
శాశ్వతంగా ఉంటాయి.” ’ ”[m]

15 నాతాను ఆ మాటలన్నిటినీ, ఆ దర్శనమం
తటినీ దావీదుకు చెప్పాడు.

16 అప్పుడు దావీదు రాజు వచ్చి యెహోవా
సన్నిధిలో కూర్చొని ఇలా అన్నాడు: “యెహోవా
దేవా, నువ్వు నా కోసం ఇంత చేయడానికి
నేను ఎంతటివాణ్ణి? నా కుటుంబం ఎంత
టిది?[a] 17 దేవా, అది చాలదన్నట్టు, నీ సేవ
కుని రాజవంశం సుదూర భవిష్యత్తు వరకు
నిలుస్తుందని[b] కూడా చెప్పావు; యెహోవా దేవా,
నేను ఇంకా హెచ్చించబడాల్సిన వ్యక్తిని* అన్నట్టు
నన్ను చూశావు. 18 నువ్వు నాకు ఇచ్చిన
ఘనత విషయంలో నీ సేవకుడైన దావీదు నీతో
ఇంకేమి అనగలడు? నీ దాసుడు నీకు బాగా
తెలుసు. 19 యెహోవా, నువ్వు నీ సేవకుడి
కోసం నీ ఇష్టప్రకారం* ఈ గొప్ప పనులన్నిటినీ
చేసి, నీ గొప్పతనాన్ని తెలియజేసుకున్నావు.[c]
20 యెహోవా, నీలాంటివాళ్లు ఎవ్వరూ లేరు,[d]
నువ్వు తప్ప వేరే దేవుడు లేడు;[e] మా చెవులతో
విన్నవన్నీ ఆ విషయాన్ని బలపరుస్తున్నాయి.
21 నీ ప్రజలైన ఇశ్రాయేలీయుల్లా భూమ్మీద
ఇంకే ప్రజలు ఉన్నారు?[f] సత్యదేవుడివైన
నువ్వు వాళ్లను విడిపించి నీ ప్రజలుగా చేసు
కున్నావు.[g] ఐగుప్తు నుండి నువ్వు విడిపించిన నీ
ప్రజల ఎదుట నుండి జనాల్ని వెళ్లగొట్టి,[h] ఎంతో
ఆశ్చర్యకరమైన గొప్ప పనులు చేసి నీ కోసం
ఒక పేరు సంపాదించుకున్నావు.[i] 22 నువ్వు
ఇశ్రాయేలీయుల్ని శాశ్వతంగా నీ ప్రజలుగా చేసు
కున్నావు;[j] యెహోవా, నువ్వు వాళ్లకు దేవుడివి
అయ్యావు.[k] 23 ఇప్పుడు యెహోవా, నీ సేవ
కుని విషయంలో, అతని రాజవంశం విష
యంలో నువ్వు చేసిన వాగ్దానం శాశ్వతకాలం
నమ్మదగినదిగా ఉండాలి. నువ్వు మాటిచ్చినట్టే
చేయి. 24 ‘ఇశ్రాయేలు దేవుడూ సైన్యాలకు
అధిపతీ అయిన యెహోవా నిజంగా ఇశ్రాయేలీ
యులకు దేవుడు’ అని ప్రజలు అనేలా నీ పేరు
శాశ్వతంగా ఉండాలి,* అది ఎప్పటికీ హెచ్చించబ
డాలి;[l] నీ సేవకుడైన దావీదు రాజవంశం నీ

---

**17:11** *అక్ష., “నువ్వు నీ పూర్వీకులతో ఉండడానికి వెళ్లాక.” #అక్ష., “విత్తనాన్ని.”

**17:17** *లేదా “ఉన్నత స్థాయిలో ఉన్నవాణ్ణి.” **17:19** *లేదా “నీ హృదయానికి అంగీకారమైన విధంగా.” **17:24** *లేదా “నమ్మకమైనదిగా నిరూపించబడాలి.”

---

**17వ అధ్యా.**

a 1స 16:11, 12 కీర్త 78:70, 71
b 2స 8:6
c 1స 25:29 కీర్త 89:20, 22
d 1స 18:30
e 1రా 8:20
f యిర్మీ 23:5
g 1రా 5:5
h యెష 9:7 దాని 2:44
i లూకా 9:35 హెబ్రీ 1:5
j 1ది 10:13, 14
k యెష 55:3
l దాని 2:44 యోహా 1:49 2పే 1:11
m యిర్మీ 33:20, 21 లూకా 1:32, 33 హెబ్రీ 1:8 ప్రక 3:21

**2వ వరుస**

a 2స 7:18-20
b మత్త 22:42 అపో 13:34 ప్రక 22:16
c 2స 7:21-24
d నిర్గ 15:11
e యెష 43:10
f ద్వితీ 4:7 కీర్త 147:20
g నిర్గ 19:5 కీర్త 77:15
h ద్వితీ 7:1 యెహో 10:42 యెహో 21:44
i ద్వితీ 4:34 నెహె 9:10 యెష 63:12 యెహె 20:9
j 1స 12:22
k ఆది 17:7 ద్వితీ 7:6, 9
l 2ది 6:33 కీర్త 72:19 మత్త 6:9 యోహా 12:28

ఎదుట స్థిరపర్చబడాలి.[a] **25** నా దేవా,
నీ సేవకుని కోసం ఒక రాజవంశాన్ని కట్టా
లనుకుంటున్నావని నువ్వే నీ సేవకునికి
తెలియజేశావు. అందుకే నీ సేవకుడు నీకు
ఇలా ధైర్యంగా ప్రార్థన చేయగలుగుతున్నాడు.
**26** యెహోవా, నువ్వే సత్యదేవుడివి, నువ్వు నీ
సేవకుడి గురించి ఈ మంచి విషయాల్ని వాగ్దానం
చేశావు. **27** కాబట్టి నీ సేవకుని రాజవంశం
ఎప్పటికీ నీ ఎదుట ఉండేలా నువ్వు దాన్ని
దీవిస్తూ ఉండాలి; ఎందుకంటే యెహోవా, నువ్వే
దాన్ని దీవించావు, అది ఎప్పటికీ దీవించబడిన
దిగా ఉంటుంది.”

**18** కొంతకాలం తర్వాత దావీదు ఫిలిష్తీ
యుల్ని ఓడించి, వాళ్లను లోబర్చు
కున్నాడు; అతను ఫిలిష్తీయుల చేతుల్లో నుండి
గాతును,[b] దాని చుట్టుపక్కల పట్టణాల్ని
స్వాధీనం చేసుకున్నాడు.[c] **2** తర్వాత దావీదు
మోయాబును ఓడించాడు;[d] మోయాబీయులు
దావీదుకు సేవకులై, అతనికి కప్పం కట్టారు.[e]

**3** దావీదు సోబా[f] రాజైన హదదెజరును[g]
హమాతు[h] దగ్గర ఓడించాడు. హదదెజరు
యూఫ్రటీసు నది వరకు తన రాజ్యాన్ని విస్త
రింపజేయడానికి వెళ్తున్నప్పుడు దావీదు అతన్ని
ఓడించాడు.[i] **4** దావీదు అతని దగ్గర నుండి
1,000 రథాల్ని, 7,000 మంది గుర్రపురౌ
తుల్ని, 20,000 మంది సైనికుల్ని పట్టు
కున్నాడు.[j] తర్వాత, రథాల్ని లాగే 100
గుర్రాల్ని తప్ప మిగతా వాటన్నిటినీ కుంటివా
టిగా చేశాడు.[k] **5** దమస్కుకు చెందిన సిరి
యన్లు సోబా రాజైన హదదెజరుకు సహాయం
చేయడానికి వచ్చినప్పుడు, దావీదు 22,000
మంది సిరియన్లను చంపాడు. **6** తర్వాత
దావీదు దమస్కుకు చెందిన సిరియాలో సైనిక
స్థావరాల్ని ఏర్పాటు చేశాడు; సిరియన్లు దావీ
దుకు సేవకులై అతనికి కప్పం కట్టారు. దావీదు
వెళ్లిన చోటల్లా యెహోవా అతనికి విజయాన్ని*
ఇచ్చాడు.[l] **7** అంతేకాదు, దావీదు హదదెజరు
సేవకుల దగ్గర నుండి బంగారంతో చేసిన గుండ్రటి
డాళ్లను తీసుకుని, వాటిని యెరూషలేముకు
తెచ్చాడు. **8** హదదెజరు నగరాలైన టిబ్హతు
నుండి, కూను నుండి దావీదు పెద్ద మొత్తంలో
రాగిని తీసుకొచ్చాడు. ఆ రాగితో సొలొమోను
రాగి సముద్రాన్ని,[a] స్తంభాల్ని, రాగి పాత్రల్ని
చేయించాడు.[b]

**9** దావీదు సోబా రాజైన హదదెజరు
సైన్యాన్నంతటినీ ఓడించాడని హమాతు రాజైన
తోయి విన్నప్పుడు,[c] **10** అతను వెంటనే
దావీదు బాగోగుల గురించి అడగడానికి, శుభా
కాంక్షలు చెప్పడానికి తన కుమారుడైన హదో
రమును దావీదు రాజు దగ్గరికి పంపించాడు;
దావీదు హదదెజరుతో పోరాడి, అతన్ని ఓడిం
చాడు కాబట్టి తోయి అలా చేశాడు (ఎందుకంటే
హదదెజరుకు, తోయికి మధ్య చాలా యుద్ధాలు
జరిగాయి); హదోరము అన్నిరకాల వెండి,
బంగారు, రాగి వస్తువుల్ని తీసుకొని దావీదు దగ్గ
రికి వచ్చాడు. **11** దావీదు రాజు దేశాలన్నిటి
నుండి, అంటే ఎదోము నుండి, మోయాబు నుండి,
అలాగే అమ్మోనీయుల[d] నుండి, ఫిలిష్తీయుల[e]
నుండి, అమాలేకీయుల[f] నుండి కొల్లగొట్టిన వెండి
బంగారాలతో పాటు వాటిని కూడా యెహోవాకు
ప్రతిష్ఠించాడు.*[g]

**12** సెరూయా[h] కుమారుడైన అబీషై[i] ఉప్పు
లోయలో 18,000 మంది ఎదోమీయుల్ని
హతం చేశాడు.[j] **13** అతను ఎదోములో
సైనిక స్థావరాల్ని స్థాపించాడు. ఎదోమీయులం
దరూ దావీదు సేవకులయ్యారు.[k] దావీదు
వెళ్లిన చోటల్లా యెహోవా అతనికి విజయాన్ని*
ఇచ్చాడు.[l] **14** దావీదు ఇశ్రాయేలు అంతటి
మీద పరిపాలిస్తూ[m] తన ప్రజలందరికీ నీతిన్యా
యాలు జరిగిస్తూ ఉన్నాడు.[n] **15** సెరూయా
కుమారుడైన యోవాబు సైన్యాధిపతిగా,[o]
అహీలూదు కుమారుడైన యెహోషాపాతు[p]
వివరాలు నమోదు చేసేవాడిగా ఉన్నాడు.
**16** అహీటూబు కుమారుడైన సాదోకు, అబ్యా
తారు కుమారుడైన అహీమెలెకు యాజకులుగా,
షవ్షా కార్యదర్శిగా ఉన్నారు. **17** యెహో
యాదా కుమారుడైన బెనాయా కెరేతీయుల[q]
మీద, పెలెతీయుల[r] మీద అధికారిగా ఉన్నాడు.
దావీదు కుమారులు రాజు తర్వాతి స్థానంలో
ముఖ్య అధికారులుగా ఉన్నారు.

**17వ అధ్యా.**
a కీర్త 89:35, 36

**18వ అధ్యా.**
b 1స 5:8; 2స 1:20
c 2స 8:1
d సం 24:17
e 2స 8:2; 2రా 3:4
f 1స 14:47; 2స 10:6; కీర్త 60: పైవిలాసం
g 1రా 11:23
h 2ది 8:3
i ఆది 15:18; నిర్గ 23:31
j కీర్త 20:7
k ద్వితీ 17:16; కీర్త 33:17
l 1ది 17:8

**2వ వరుస**
a 1రా 7:23
b 1రా 7:15, 45
c 2స 8:9-11
d 1ది 20:1
e 2స 5:25
f 1స 27:8, 9; 1స 30:18, 20
g యెహో 6:19; 2ది 5:1
h 1ది 2:15, 16
i 1స 26:6; 2స 3:30; 2స 10:10; 2స 20:6; 2స 21:17
j 2స 8:13, 14
k ఆది 25:23; ఆది 27:40
l కీర్త 18:48; కీర్త 144:10
m 1రా 2:11
n 2స 8:15-18; 2స 23:3, 4; కీర్త 78:70-72
o 1ది 11:6
p 1రా 4:3
q 1స 30:14; జెఫ 2:5
r 1రా 1:38

**18:6, 13** *లేదా “రక్షణను.”

**18:11** *లేదా “పవిత్రపర్చాడు.”

**19** తర్వాత అమ్మోనీయుల రాజైన
నాహాషు చనిపోయాడు, అతని
స్థానంలో అతని కుమారుడు రాజయ్యాడు.[a]
**2** అప్పుడు దావీదు, “నాహాషు నా మీద విశ్వ
సనీయ ప్రేమ చూపించాడు కాబట్టి, నేను అతని
కుమారుడైన హానూను మీద విశ్వసనీయ ప్రేమ
చూపిస్తాను” అన్నాడు.[b] తండ్రిని కోల్పోయిన
హానూనును ఓదార్చడానికి దావీదు సందే
శకుల్ని పంపించాడు. దావీదు సేవకులు హానూ
నును ఓదార్చడానికి అమ్మోనీయుల[c] దేశానికి
వచ్చినప్పుడు, **3** అమ్మోనీయుల అధిపతులు
హానూనుతో, “దావీదు నిన్ను ఓదార్చడానికి
మనుషుల్ని పంపించి నీ తండ్రి మీద గౌరవం
చూపిస్తున్నాడని అనుకుంటున్నావా? అతని సేవ
కులు నీ దగ్గరికి వచ్చింది అంతా పరిశీ
లించి, నిన్ను పడగొట్టడానికి, దేశాన్ని వేగు
చూడడానికి కాదా?” అని అన్నారు. **4** దాంతో
హానూను దావీదు సేవకుల్ని పట్టుకొని వాళ్ల
గడ్డాలు గీయించి,[d] వాళ్ల బట్టల్ని పిరుదుల వరకు
కోయించి పంపించాడు. **5** వాళ్లు ఘోరంగా
అవమానించబడ్డారు కాబట్టి దావీదుకు వాళ్ల
గురించి తెలియగానే, వాళ్లను కలవడానికి వేరే
మనుషుల్ని పంపించాడు; దావీదు రాజు వాళ్లకు
ఈ సందేశం పంపించాడు: “మీ గడ్డాలు పెరిగే
వరకు యెరికోలోనే[e] ఉండి, ఆ తర్వాత రండి.”

**6** కొంతకాలానికి, తాము దావీదు దృష్టిలో
అసహ్యులమయ్యామని అమ్మోనీయులకు అర్థ
మైంది. దాంతో హానూను, అమ్మోనీయులు
1,000 తలాంతుల* వెండి ఇచ్చి మెసొపొత
మియ# నుండి, అరాము-మయకా నుండి, సోబా
నుండి రథాల్ని, గుర్రపురౌతుల్ని కిరాయికి తెచ్చు
కున్నారు.[f] **7** అలా వాళ్లు 32,000 రథాల్ని,
మయకా రాజును, అతని ప్రజల్ని కిరాయికి
తెచ్చుకున్నారు. తర్వాత వాళ్లు వచ్చి మేదెబా[g]
ఎదుట మకాం వేశారు. అమ్మోనీయులు తమ
నగరాల నుండి పోగై యుద్ధం చేయడానికి
వచ్చారు.

**8** దావీదు దాని గురించి విన్నప్పుడు యోవా
బును,[h] అత్యంత బలవంతులైన తన శూరుల్ని,
వాళ్లతోపాటు సైన్యాన్నంతటినీ పంపించాడు.[a]
**9** అప్పుడు అమ్మోనీయులు వచ్చి, నగర ప్రవేశ
ద్వారం దగ్గర యుద్ధ పంక్తులు తీరారు. అక్కడికి
వచ్చిన రాజులు వేరుగా మైదానంలో ఉన్నారు.

**10** ముందు నుండి, వెనక నుండి సైన్యాలు తన
మీదికి దూసుకురావడం యోవాబు చూశాడు.
దాంతో అతను సిరియన్లను ఎదుర్కోవడానికి
ఇశ్రాయేలులో శ్రేష్ఠులైన కొంతమంది సైనికుల్ని
ఎంచుకొని వాళ్లను యుద్ధ పంక్తులు తీర్చాడు.[b]
**11** అతను మిగతావాళ్లను తన సహోదరుడైన
అబీషై[c] కింద ఉంచాడు. వాళ్లు యుద్ధ పంక్తులు
తీరి అమ్మోనీయుల్ని ఎదుర్కోవడానికి అతను
అలా చేశాడు. **12** తర్వాత అతను ఇలా
అన్నాడు: “సిరియన్లను[d] ఎదుర్కోవడం నాకు
కష్టంగా ఉంటే, నువ్వు వచ్చి సహాయం చేయి;
అమ్మోనీయుల్ని ఎదుర్కోవడం నీకు కష్టంగా
ఉంటే, నేను వచ్చి సహాయం చేస్తాను. **13** మన
ప్రజల కోసం, మన దేవుని నగరాల కోసం
మనం నిబ్బరంగా, ధైర్యంగా ఉండాలి,[e] అప్పుడు
యెహోవా తన దృష్టికి ఏది మంచిదో అది
చేస్తాడు.”

**14** తర్వాత యోవాబు, అతని మనుషులు
సిరియన్లతో యుద్ధం చేయడానికి ముందుకెళ్లారు,
సిరియన్లు అతని ఎదుట నుండి పారిపోయారు.[f]
**15** సిరియన్లు పారిపోవడం చూసి అమ్మోనీ
యులు కూడా అబీషై ఎదుట నుండి పారిపోయి,
నగరంలోకి వెళ్లారు. తర్వాత యోవాబు యెరూ
షలేముకు తిరిగొచ్చాడు.

**16** తాము ఇశ్రాయేలు చేతిలో ఓడిపోయా
మని గమనించిన సిరియన్లు సందేశకుల్ని
పంపించి, నది* ప్రాంతంలోని[g] సిరియన్లను పిలి
పించారు. హదదెజరు సైన్యాధిపతైన షోపకు
వాళ్లకు నాయకునిగా ఉన్నాడు.[h]

**17** దావీదుకు ఆ విషయం తెలియగానే ఇశ్రా
యేలీయులందర్నీ సమకూర్చి యొర్దాను నదిని
దాటి, వాళ్లకు ఎదురుగా తన సైన్యాన్ని యుద్ధ
పంక్తులు తీర్చాడు. దావీదు సిరియన్లను
ఎదుర్కోవడానికి యుద్ధ పంక్తులు తీర్చినప్పుడు,
వాళ్లు అతనితో యుద్ధం చేశారు.[i] **18** కానీ
వాళ్లు ఇశ్రాయేలీయుల ఎదుట నుండి పారి

**19వ అధ్యా.**
a 2స 10:1-5
b 2స 9:7
c ఆది 19:36, 38
d లేవీ 19:27
e 1రా 16:34
f 1స 14:47; 2స 8:3; 2స 10:6
g యెహో 13:8, 9
h 2స 8:16

**2వ వరుస**
a 2స 10:7, 8; 2స 23:8
b 2స 10:9-12
c 1ది 11:20, 21
d 2స 8:5
e ద్వితీ 31:6; యెహో 1:9
f లేవీ 26:7, 8; ద్వితీ 28:7; 2స 10:13, 14
g 2స 8:3
h 2స 10:15, 16
i 2స 10:17-19

19:6 *అప్పట్లో ఒక తలాంతు 34.2 కిలోలతో సమానం. అనుబంధం B14 చూడండి. #అక్ష., “అరామ్నహరాయిము.”

19:16 *అంటే, యూఫ్రటీసు.

పోయారు; దావీదు సిరియన్లకు చెందిన 7,000
మంది రథసారథుల్ని, 40,000 మంది సైనికుల్ని
చంపాడు. వాళ్ల సైన్యాధిపతైన షోపకును కూడా
చంపాడు. **19** ఇశ్రాయేలు చేతిలో ఓడిపోయా
మని[a] హదదెజరు సేవకులు గమనించినప్పుడు,
వాళ్లు వెంటనే దావీదుతో సంధి చేసుకొని
అతనికి సేవకులయ్యారు;[b] అప్పటినుండి సిరి
యన్లు అమ్మోనీయులకు సహాయం చేయడానికి
ఇష్టపడలేదు.

**20** సంవత్సరం ఆరంభంలో,* రాజులు
యుద్ధాలకు వెళ్లేకాలంలో, యోవాబు[c]
ఒక సైన్యాన్ని తీసుకెళ్లి అమ్మోనీయుల దేశాన్ని
నాశనం చేశాడు; అతను వెళ్లి, రబ్బాను[d] ముట్ట
డించాడు. ఆ సమయంలో దావీదు యెరూషలే
ములోనే ఉన్నాడు.[e] యోవాబు రబ్బా మీద దాడి
చేసి దాన్ని పడగొట్టాడు.[f] **2** తర్వాత, దావీదు
మల్కాము* తలమీద ఉన్న కిరీటాన్ని తీసు
కున్నాడు. ఆ బంగారు కిరీటం బరువు ఒక
తలాంతు.# ఆ కిరీటంలో రత్నాలు పొదిగివు
న్నాయి; ఆ కిరీటాన్ని దావీదు తలమీద పెట్టారు.
అతను ఆ నగరం నుండి పెద్ద మొత్తంలో దోపు
డుసొమ్ము కూడా తీసుకున్నాడు.[g] **3** దావీదు
అక్కడి ప్రజల్ని తీసుకొచ్చి, వాళ్లచేత రంపాలతో
రాళ్లను కోయించాడు, పదునైన ఇనుప పని
ముట్లతో, గొడ్డళ్లతో పని చేయించాడు.[h] అమ్మోనీ
యుల నగరాలన్నిటికీ దావీదు అలాగే చేశాడు.
చివరికి దావీదు, అతని సైన్యమంతా యెరూష
లేముకు తిరిగొచ్చారు.

**4** తర్వాత గెజెరు దగ్గర ఇశ్రాయేలీయులకు,
ఫిలిష్తీయులకు యుద్ధం జరిగింది. ఆ యుద్ధంలో
హూషాతీయుడైన సిబ్బెకై[i] రెఫాయీము[j] వంశ
స్థుడైన సిప్పయిని చంపాడు, దాంతో ఫిలిష్తీ
యులు లొంగిపోయారు.

**5** ఆ తర్వాత ఫిలిష్తీయులతో మరోసారి
యుద్ధం జరిగింది, ఆ యుద్ధంలో యాయీరు
కుమారుడైన ఎల్హానా గిత్తీయుడైన గొల్యాతు[k]
సహోదరుడైన లహ్మీని చంపాడు. అతని ఈటెకు
ఉన్న కర్ర, నేత నేసేవాళ్ల కర్రంత పెద్దది.[l]

**6** గాతులో[a] మళ్లీ యుద్ధం జరిగింది, అక్కడ
చాలా ఎత్తుగా ఉన్న ఒక వ్యక్తి ఉన్నాడు.[b] అతని
ఒక్కో చేతికి, ఒక్కో పాదానికి ఆరేసి వేళ్ల చొప్పున
మొత్తం 24 వేళ్లు ఉన్నాయి; అతను కూడా
రెఫాయీము వంశస్థుడే.[c] **7** అతను ఇశ్రాయే
లీయుల్ని సవాలుచేస్తూ* ఉన్నాడు.[d] అప్పుడు
దావీదు సహోదరుడైన షిమ్యా[e] కుమారుడు
యోనాతాను అతన్ని చంపాడు.

**8** వీళ్లు గాతులో[f] ఉన్న రెఫాయీము[g]
వంశస్థులు; వీళ్లు దావీదు చేతిలో, అతని
సేవకుల చేతిలో చనిపోయారు.

**21** తర్వాత సాతాను* ఇశ్రాయేలుకు వ్యతి
రేకంగా లేచి, ఇశ్రాయేలీయుల్ని లెక్క
పెట్టేలా దావీదును ప్రేరేపించాడు.[h] **2** దాంతో
దావీదు యోవాబుకు,[i] ప్రజల అధిపతులకు ఇలా
ఆజ్ఞాపించాడు: "మీరు వెళ్లి, బెయేర్షెబా నుండి
దాను[j] వరకు ఉన్న ఇశ్రాయేలీయుల్ని లెక్కపెట్టి
ఆ వివరాలు నాకు చెప్పండి, వాళ్లు ఎంత
మంది ఉన్నారో నాకు తెలుస్తుంది." **3** అయితే
యోవాబు ఇలా అన్నాడు: "యెహోవా తన
ప్రజల్ని 100 రెట్లు వృద్ధి చేయాలి! నా ప్రభువైన
రాజా, వాళ్లందరూ నీ సేవకులే కాదా? నా ప్రభూ,
నువ్వు ఎందుకిలా చేయాలనుకుంటున్నావు? నీ
కారణంగా ఇశ్రాయేలు మీదికి ఎందుకు అప
రాధం రావాలి?"

**4** అయితే యోవాబు మాట మీద రాజు మాటే
నెగ్గడంతో, యోవాబు బయల్దేరి ఇశ్రాయేలు
అంతటా సంచరించి, తర్వాత యెరూషలేముకు
తిరిగొచ్చాడు.[k] **5** యోవాబు ప్రజల సంఖ్యను
దావీదుకు తెలియజేశాడు. కత్తి దూయగల
వాళ్లు ఇశ్రాయేలు ప్రజలందరిలో 11,00,000
మంది, యూదాలో 4,70,000 మంది ఉన్నారు.[l]
**6** అయితే యోవాబు లేవి, బెన్యామీను గోత్రాల
వాళ్లను ఆ సంఖ్యలో చేర్చలేదు,[m] ఎందు
కంటే రాజు చెప్పిన మాట అతనికి అస్సలు
నచ్చలేదు.[n]

**7** దావీదు చేసిన పని వల్ల సత్యదేవు
నికి కోపం వచ్చింది, కాబట్టి ఆయన ఇశ్రా
యేలును శిక్షించాడు. **8** అప్పుడు దావీదు

**19వ అధ్యా.**
a కీర్త 18:39
b 1ది 14:17; కీర్త 18:44

**20వ అధ్యా.**
c 1ది 11:6
d ద్వితీ 3:11
e 2స 11:1
f 2స 12:26
g 2స 8:11, 12; 2స 12:30, 31
h 1రా 9:20, 21
i 2స 21:18; 1ది 11:26, 29
j ద్వితీ 3:13
k 1స 17:4, 7; 1స 21:9
l 2స 21:19; 1ది 11:23, 24

**2వ వరుస**
a యెహో 11:22; 1స 7:14
b సం 13:33; ద్వితీ 2:10; ద్వితీ 3:11
c 2స 21:16; 2స 21:20-22
d 1స 17:10; 2రా 19:22
e 1ది 2:13
f 1స 17:4
g ద్వితీ 2:11

**21వ అధ్యా.**
h 2స 24:1-3
i 2స 8:16
j న్యా 18:29; 2స 17:11
k 2స 24:4, 8
l 2స 24:9
m సం 1:47
n 1ది 27:23, 24

**20:1** *అంటే, వసంతకాలంలో. **20:2** *2 సమూయేలు 12:30 అధస్సూచి చూడండి. #దాదాపు 34.2 కిలోలు. అనుబంధం B14 చూడండి.

**20:7** *లేదా "నిందిస్తూ; హేళనచేస్తూ." **21:1** *లేదా "ఎదిరించేవాడు" అయ్యుంటుంది.

సత్యదేవునితో ఇలా అన్నాడు: “నేను ఈ పని చేసి
చాలా పెద్ద పాపం చేశాను.[a] నేనెంతో మూర్ఖంగా
ప్రవర్తించాను, దయచేసి నీ సేవకుని తప్పును
క్షమించు.”[b] **9** అప్పుడు యెహోవా దావీదు
కోసం దర్శనాలు చూసే గాదుకు[c] ఇలా చెప్పాడు:
**10** “నువ్వు వెళ్లి దావీదుకు ఇలా చెప్పు,
‘యెహోవా ఏమంటున్నాడంటే: “నేను నీ ముందు
మూడు విషయాలు పెడుతున్నాను. వాటిలో
ఏది నీ మీదికి తీసుకురమ్మంటావో చెప్పు.” ’ ”
**11** గాదు దావీదు దగ్గరికి వచ్చి ఇలా అన్నాడు:
“యెహోవా చెప్పేదేమిటంటే, ‘వీటిలో నీకు ఏది
కావాలో ఎంచుకో, **12** మూడు సంవత్సరాలు
కరువు రావడమా?[d] నీ శత్రువుల కత్తి నిన్ను తరు
ముతుంటే, నువ్వు వాళ్ల చేతిలో మూడు నెలలు
ఓడిపోవడమా?[e] మూడు రోజులు యెహోవా
కత్తితో శిక్ష పడడమా, అంటే దేశంలో తెగులు
వచ్చి,[f] యెహోవా దూత ఇశ్రాయేలు ప్రాంత
మంతటినీ నాశనం చేయడమా?’[g] నన్ను పంపిం
చిన ఆయనకు నేను ఏం జవాబివ్వాలో జాగ్ర
త్తగా ఆలోచించుకొని చెప్పు.” **13** అప్పుడు
దావీదు గాదుతో ఇలా అన్నాడు: “నేను పెద్ద
చిక్కులో పడ్డాను. అయితే మనుషుల చేతిలో
పడడం కన్నా[h] యెహోవా చేతిలో పడడమే నాకు
మంచిది, ఎందుకంటే ఆయన ఎంతో కరుణగల
దేవుడు.”[i]

**14** కాబట్టి యెహోవా ఇశ్రాయేలు మీదికి
తెగులు[j] రప్పించాడు. దాంతో ఇశ్రాయేలులో
70,000 మంది చనిపోయారు.[k] **15** అంతే
కాదు, యెరూషలేమును నాశనం చేయడానికి
సత్యదేవుడు ఒక దేవదూతను పంపించాడు;
అయితే ఆ దూత యెరూషలేమును నాశనం
చేయడంమొదలుపెట్టగానే, యెహోవా అది చూసి
తన ప్రజల విషయంలో దుఃఖపడ్డాడు.*[l] నాశనం
చేస్తున్న ఆ దేవదూతతో ఆయన, “చాలు![m] నీ
చెయ్యి దించు” అన్నాడు. అప్పుడు, యెహోవా
దూత యెబూసీయుడైన[n] ఒర్నాను కళ్లం[o] దగ్గర
ఉన్నాడు.

**16** దావీదు తలెత్తి చూసినప్పుడు, యెహోవా
దూత భూమికీ ఆకాశానికీ మధ్య నిలబడి
వున్నాడు. ఆ దూత చేతిలో ఉన్న కత్తి[a] యెరూష
లేము వైపు చాపబడివుంది. గోనెపట్ట కట్టుకొ
నివున్న[b] దావీదు, పెద్దలు వెంటనే నేలమీద
సాష్టాంగపడ్డారు.[c] **17** దావీదు సత్యదేవునితో
ఇలా అన్నాడు: “ప్రజల్ని లెక్కపెట్టమని చెప్పింది
నేనే కదా? పాపం చేసింది నేను, తప్పు చేసింది
నేను;[d] కానీ గొర్రెల్లాంటి వీళ్లేం చేశారు? నా
దేవా యెహోవా, దయచేసి నీ చెయ్యి నా మీదికి,
నా తండ్రి ఇంటివాళ్ల మీదికి రానివ్వు; నీ ప్రజల
మీదికి ఈ తెగులు తీసుకురాకు.”[e]

**18** అప్పుడు, యెబూసీయుడైన ఒర్నాను కళ్లం
దగ్గరికి వెళ్లి, అక్కడ యెహోవాకు ఒక బలి
పీఠం కట్టించమని దావీదుకు ఆజ్ఞాపించ
మని యెహోవా దూత గాదుతో[f] చెప్పాడు.[g]
**19** కాబట్టి గాదు ద్వారా యెహోవా చెప్పిన
మాట ప్రకారం దావీదు అక్కడికి వెళ్లాడు.
**20** ఆ సమయంలో ఒర్నాను గోధుమల్ని నూర్చు
తున్నాడు, అతను వెనక్కి తిరిగినప్పుడు దేవ
దూత కనిపించాడు; అది చూసి అతను, అతనితో
ఉన్న అతని నలుగురు కుమారులు దాక్కున్నారు.
**21** దావీదు ఒర్నాను దగ్గరికి వచ్చినప్పుడు
అతను దావీదును చూసి, వెంటనే కళ్లం దగ్గర
నుండి బయటికి వచ్చి దావీదు ముందు సాష్టాంగ
పడ్డాడు. **22** అప్పుడు దావీదు ఒర్నానుతో,
“కళ్లం ఉన్న ఈ స్థలాన్ని నాకు అమ్ము,* నేను
ఇక్కడ యెహోవాకు ఒక బలిపీఠం కట్టాలి. ప్రజల
మీదికి వచ్చిన తెగులు ఆగిపోయేలా[h] దీన్ని
నాకు పూర్తి వెలకు అమ్ము” అన్నాడు.
**23** అయితే ఒర్నాను దావీదుతో, “ఇది నీదే అను
కొని తీసుకో, నా ప్రభువైన రాజుకు ఏది మంచిద
నిపిస్తే అది చేయాలి. ఇదిగో, నేను దహన
బలుల కోసం ఎద్దులు, కట్టెల కోసం నూర్చే
పనిముట్టును,[i] ధాన్యార్పణ కోసం గోధు
మల్ని ఇస్తున్నాను. ఇవన్నీ నీకు ఇస్తున్నాను”
అన్నాడు.

**24** అయితే దావీదు రాజు ఒర్నానుతో, “లేదు,
నేను దాన్ని పూర్తి వెలకు కొనాల్సిందే; నీకు
చెందినదాన్ని తీసుకుని నేను యెహోవాకు
ఇవ్వను, వెల ఇవ్వకుండా తీసుకున్న* వాటిని

**21వ అధ్యా.**
a 2స 12:13
b 2స 24:10-14; కీర్త 25:11; కీర్త 51:1
c 1ది 29:29
d లేవీ 26:26
e లేవీ 26:14, 17
f లేవీ 26:25
g 2రా 19:35
h 2ది 28:9
i నిర్గ 34:6; కీర్త 51:1; యెష 55:7; విలా 3:22
j సం 16:46
k 2స 24:15, 16
l నిర్గ 32:14; ద్వితీ 32:36
m కీర్త 90:13
n 2స 5:6
o 2ది 3:1

**2వ వరుస**
a సం 22:31; యెహో 5:13
b 2రా 19:1
c 2స 24:17
d కీర్త 51:4
e నిర్గ 32:12; సం 16:22
f 2స 24:11
g 2స 24:18-23; 2ది 3:1
h సం 25:8
i యెష 28:27

**21:15** *లేదా “విచారపడ్డాడు.”

**21:22** *అక్ష., “ఇవ్వు.” **21:24** *లేదా “నాకు ఏ ఖర్చూ అవ్వని.”

నేను దహనబలులుగా అర్పించను” అన్నాడు.[a]
**25** కాబట్టి దావీదు ఆ స్థలం కోసం ఒర్నా
నుకు 600 షెకెల్‌ల* బంగారం తూచి
ఇచ్చాడు. **26** దావీదు అక్కడ యెహోవాకు
ఒక బలిపీఠం కట్టి[b] దహనబలుల్ని, సమాధాన
బలుల్ని అర్పించాడు; అతను యెహోవా పేరున
ప్రార్థించాడు, అప్పుడు దేవుడు ఆకాశం నుండి
అగ్ని పంపించి, దహనబలులు అర్పించే బలి
పీఠం మీద ఉన్న వాటిని దహించడం ద్వారా
దావీదుకు జవాబిచ్చాడు.[c] **27** తర్వాత, కత్తిని
తిరిగి ఒరలో పెట్టమని యెహోవా దూతకు ఆజ్ఞా
పించాడు.[d] **28** యెబూసీయుడైన ఒర్నాను
కళ్లం దగ్గర యెహోవా తనకు జవాబిచ్చాడని
చూసిన దావీదు అక్కడ బలులు అర్పిస్తూ
ఉన్నాడు. **29** అయితే ఎడారిలో మోషే
చేయించిన యెహోవా గుడారం, అలాగే దహ
నబలులు అర్పించే బలిపీఠం ఆ సమయంలో
గిబియోనులోని ఉన్నత స్థలం మీద ఉన్నాయి.[e]
**30** అయితే దావీదు యెహోవా దూత పట్టు
కున్న ఖడ్గానికి భయపడి, దేవుని దగ్గర విచారణ
చేయడానికి అక్కడికి వెళ్లలేకపోయాడు.

**22** తర్వాత దావీదు ఇలా అన్నాడు: “ఇది
సత్యదేవుడైన యెహోవా మందిరం,
ఇది ఇశ్రాయేలీయులు దహనబలులు అర్పించే
బలిపీఠం.”[f]

**2** అప్పుడు దావీదు ఇశ్రాయేలు దేశంలో ఉన్న
పరదేశుల్ని[g] ఒకచోట పోగుచేయమని ఆజ్ఞా
పించాడు; అతను వాళ్లను సత్యదేవుని మందిర
నిర్మాణం కోసం రాళ్లను తొలిచి, వాటిని చెక్కే
పనిలో పెట్టాడు.[h] **3** ద్వారాల తలుపులకు
కావాల్సిన మేకుల కోసం, బందుల కోసం పెద్ద
మొత్తంలో ఇనుమును, అలాగే రాగిని కూడా
దావీదు సిద్ధం చేశాడు; ఆ రాగి, తూకం వేయ
లేనంత విస్తారంగా ఉంది.[i] **4** వాటితోపాటు
అతను లెక్కలేనన్ని దేవదారు మ్రానుల్ని[j] సిద్ధం
చేశాడు. ఎందుకంటే సీదోనీయులు,[k] తూరు
వాళ్లు[l] పెద్ద మొత్తంలో దేవదారు మ్రానుల్ని
దావీదు దగ్గరికి తెచ్చారు. **5** దావీదు ఇలా
అన్నాడు: “నా కుమారుడు సొలొమోను చిన్న
వాడు, అనుభవం లేనివాడు;*[a] యెహోవా
కోసం కట్టబోయే మందిరం చాలా వైభవంగా
ఉండాలి,[b] దాని పేరుప్రఖ్యాతుల గురించి, దాని
అందం గురించి[c] దేశాలన్నిట్లో తెలియాలి.[d]
కాబట్టి నేను అతనికి అవసరమైనవి సిద్ధం
చేస్తాను.” అలా దావీదు తాను చనిపోకముందు
పెద్ద మొత్తంలో వస్తువుల్ని సిద్ధం చేశాడు.

**6** అంతేకాదు దావీదు తన కుమారుడు సొలొ
మోనును పిలిపించి, ఇశ్రాయేలు దేవుడైన
యెహోవా కోసం ఒక మందిరాన్ని కట్ట
మని ఆదేశించాడు. **7** దావీదు తన కుమా
రుడైన సొలొమోనుతో ఇలా అన్నాడు: “నా
దేవుడైన యెహోవా పేరు కోసం ఒక మంది
రాన్ని కట్టాలనేది నా హృదయ కోరిక.[e]
**8** కానీ యెహోవా వాక్యం నా దగ్గరికి వచ్చి
ఇలా చెప్పింది: ‘నువ్వు చాలా రక్తం చిందించావు,
పెద్దపెద్ద యుద్ధాలు చేశావు. నువ్వు నా ఎదుట
భూమ్మీద ఎంతో రక్తాన్ని చిందించావు కాబట్టి నా
పేరు కోసం ఒక మందిరాన్ని నువ్వు కట్టవు.[f]
**9** ఇదిగో! నీకు ఒక కుమారుడు పుడతాడు,
అతను శాంతిపరుడిగా* ఉంటాడు; నేను అతని
చుట్టూ ఉన్న శత్రువులందరి నుండి అతనికి
విశ్రాంతి ఇస్తాను;[g] అతని పేరు సొలొమోను#
అని పిలవబడుతుంది, నేను అతని రోజుల్లో ఇశ్రా
యేలుకు శాంతిని, నెమ్మదిని అనుగ్రహిస్తాను.[h]
**10** అతనే నా పేరు కోసం ఒక మందిరం కడ
తాడు.[i] అతను నాకు కుమారుడు అవుతాడు,
నేను అతనికి తండ్రిని అవుతాను.[j] నేను ఇశ్రా
యేలు మీద అతని రాజ్య సింహాసనాన్ని ఎప్పటికీ
స్థిరపరుస్తాను.’[k]

**11** “నా కుమారుడా, యెహోవా నీకు తోడుగా
ఉండాలి; ఆయన నీ గురించి చెప్పినట్టు, నీ దేవు
డైన యెహోవా మందిరాన్ని కట్టడంలో నువ్వు
సఫలం అవ్వాలి.[l] **12** యెహోవా నీకు ఇశ్రా
యేలు మీద అధికారం ఇచ్చినప్పుడు, నువ్వు నీ
దేవుడైన యెహోవా ధర్మశాస్త్రాన్ని పాటించేలా
ఆయన నీకు బుద్ధిని, అవగాహనను ఇవ్వాలి;[m]

**21వ అధ్యా.**
a 2స 24:24, 25
b నిర్గ 20:25
c లేవీ 9:23, 24; 1రా 18:38; 2ది 7:1
d 2స 24:16; కీర్త 103:20
e 1రా 3:4; 1ది 16:39; 2ది 1:3

**22వ అధ్యా.**
f ద్వితీ 12:5, 6; 2స 24:18; 2ది 3:1
g 1రా 9:20, 21; 2ది 2:17, 18
h 1రా 5:15, 17; 1రా 6:7; 1రా 7:9
i 1రా 7:47
j 2స 5:11
k 1రా 5:6, 8
l 2ది 2:3

**2వ వరుస**
a 1రా 3:7
b 2ది 2:5
c హగ్గ 2:3
d కీర్త 68:29
e ద్వితీ 12:5, 6; 2స 7:2; కీర్త 132:3-5
f 1ది 17:4
g 2స 7:12, 13; 1రా 4:25
h కీర్త 72:7
i 1రా 5:5
j 2స 7:14; హెబ్రీ 1:5
k 1ది 17:12-14; కీర్త 89:35, 36
l 1ది 28:20
m 2ది 1:10

**21:25** *అప్పట్లో ఒక షెకెల్ 11.4 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి.

**22:5** *లేదా “కోమలమైనవాడు.” **22:9** *అక్ష., “విశ్రాంతిపరుడిగా.” #“శాంతి” అనే అర్థమున్న హీబ్రూ పదం నుండి వచ్చింది.

**13** యెహోవా ఇశ్రాయేలుకు ఇవ్వమని మోషేకు
ఆజ్ఞాపించిన నియమాల్ని, తీర్పుల్ని నువ్వు
జాగ్రత్తగా పాటిస్తే,[a] విజయం సాధిస్తావు.[b]
ధైర్యంగా, నిబ్బరంగా ఉండు. భయపడకు, బెదిరి
పోకు.[c] **14** ఇదిగో నేను ఎంతో ప్రయాసపడి
యెహోవా మందిరం కోసం 1,00,000 తలాం
తుల* బంగారాన్ని, 10,00,000 తలాంతుల
వెండిని, చాలా విస్తారంగా రాగిని, ఇనుమును
సిద్ధం చేశాను,[d] వాటిని తూకం వేయడం సాధ్యం
కాదు; నేను మ్రానుల్ని, రాళ్లను కూడా సిద్ధం
చేశాను;[e] నువ్వు వాటితోపాటు మరికొన్ని సమ
కూర్చు. **15** పెద్ద సంఖ్యలో పనివాళ్లు, అంటే
రాళ్లు కొట్టేవాళ్లు, తాపీ పనివాళ్లు,[f] వడ్రంగులు,
అన్నిరకాల నైపుణ్యాలు ఉన్న పనివాళ్లు[g] నీ
దగ్గర ఉన్నారు. **16** లెక్కించలేనంత బంగారం,
వెండి, రాగి, ఇనుము ఉన్నాయి. నువ్వు లేచి
పని మొదలుపెట్టు, యెహోవా నీకు తోడుగా
ఉండాలి.”[h]

**17** తర్వాత దావీదు, తన కుమారుడైన
సొలొమోనుకు సహాయం చేయమని ఇశ్రా
యేలు అధిపతులందరికీ ఆజ్ఞాపించాడు, అత
నిలా చెప్పాడు: **18** “మీ దేవుడైన యెహోవా
మీకు తోడుగా ఉన్నాడు కదా? ఆయన అన్నివై
పులా మీకు విశ్రాంతి ఇచ్చాడు కదా? దేశ నివా
సుల్ని ఆయన నా చేతికి అప్పగించాడు; దేశం
యెహోవా, ఆయన ప్రజల ఆధిపత్యం కిందికి
వచ్చింది. **19** ఇప్పుడు మీరు నిండు హృద
యంతో, నిండు ప్రాణంతో* మీ దేవుడైన
యెహోవాను వెదకాలని నిశ్చయించుకోండి;[i]
యెహోవా ఒప్పంద మందసాన్ని, సత్యదేవుని
పవిత్రమైన పాత్రల్ని యెహోవా పేరు కోసం కట్ట
బడే మందిరంలోకి[j] తెచ్చేలా[k] సత్యదేవుడైన
యెహోవా పవిత్రమైన స్థలాన్ని కట్టడం మొదలు
పెట్టండి.”[l]

**23** దావీదు ముసలివాడై, మరణానికి దగ్గ
రపడినప్పుడు తన కుమారుడైన సొలొ
మోనును ఇశ్రాయేలు మీద రాజును చేశాడు.[m]
**2** అప్పుడు దావీదు ఇశ్రాయేలు అధిపతులం
దర్నీ, యాజకుల్ని,[a] లేవీయుల్ని[b] సమ
కూర్చాడు. **3** 30 ఏళ్లు, అంతకన్నా ఎక్కువ
వయసున్న లేవీయులు లెక్కించబడ్డారు;[c] వాళ్ల
సంఖ్య 38,000. **4** వాళ్లలో 24,000 మంది
యెహోవా మందిర పనిని పర్యవేక్షించేవాళ్లు;
6,000 మంది అధికారులుగా, న్యాయమూర్తు
లుగా ఉండేవాళ్లు;[d] **5** 4,000 మంది ద్వార
పాలకులుగా[e] ఉండేవాళ్లు. అంతేకాక, 4,000
మంది దేవుణ్ణి స్తుతించడానికి దావీదు చేయించిన
వాద్యాలతో యెహోవాను స్తుతించేవాళ్లు.[f]

**6** తర్వాత దావీదు, లేవి కుమారులైన గెర్షోను,
కహాతు, మెరారి వంశస్థుల ప్రకారం వాళ్లను
విభాగాలుగా వ్యవస్థీకరించాడు.*[g] **7** గెర్షోనీ
యుల్లో నుండి లద్దాను, షిమీ. **8** లద్దాను
కుమారులు వీళ్లు: అధిపతైన యెహీయేలు,
జేతాము, యోవేలు;[h] మొత్తం ముగ్గురు.
**9** షిమీ కుమారులు వీళ్లు: షెలోమోతు, హజీ
యేలు, హారాను; మొత్తం ముగ్గురు. వీళ్లు లద్దాను
పూర్వీకుల కుటుంబాలకు పెద్దలు. **10** షిమీ
కుమారులు వీళ్లు: యహతు, జీనా, యూషు,
బెరీయా. ఈ నలుగురు షిమీ కుమారులు.
**11** వాళ్లలో యహతు అధిపతి, రెండోవాడు
జీజా. అయితే యూషుకు, బెరీయాకు ఎక్కువ
మంది పిల్లలు లేరు కాబట్టి వాళ్లు ఒకే పూర్వీకుల
కుటుంబంగా లెక్కించబడ్డారు. వాళ్లకు ఒకే పని
అప్పగించబడింది.

**12** కహాతు కుమారులు: అమ్రాము,
ఇస్హారు,[i] హెబ్రోను, ఉజ్జీయేలు;[j] మొత్తం నలు
గురు. **13** అమ్రాము కుమారులు: అహ
రోను,[k] మోషే.[l] అయితే అతి పవిత్ర స్థలాన్ని
ప్రతిష్ఠించడానికి, యెహోవా ఎదుట బలులు
అర్పించడానికి, ఆయనకు సేవ చేయడానికి,
ఆయన పేరున ఎల్లప్పుడూ ప్రజల్ని ఆశీర్వదిం
చడానికి[m] అహరోనూ అతని కుమారులూ శాశ్వ
తంగా ప్రత్యేకపర్చబడ్డారు.[n] **14** సత్యదేవుని
సేవకుడైన మోషే విషయానికొస్తే, అతని కుమా
రులు లేవీయుల గోత్రంవాళ్ల మధ్య లెక్కించ
బడ్డారు. **15** మోషే కుమారులు: గెర్షోము,[o]
ఎలీయెజెరు.[p] **16** గెర్షోము కుమారుల్లో
షెబూయేలు[q] అధిపతి. **17** ఎలీయెజెరు

**22వ అధ్యా.**
a 1ది 28:7
b ద్వితీ 17:18, 19; యెహో 1:8; 1రా 2:3; 1ది 28:7; కీర్త 19:8, 11
c యెహో 1:6, 9; 1ది 28:20
d 1ది 29:6, 7
e 1ది 29:2-4
f 1రా 6:7; 1రా 7:9
g 1రా 7:13, 14
h 2ది 1:1
i ద్వితీ 4:29; 2ది 20:3; దాని 9:3
j ద్వితీ 12:21; 1రా 8:29; 1రా 9:3
k 1రా 8:6, 21
l 1రా 6:1

**23వ అధ్యా.**
m 1రా 1:33, 39

**2వ వరుస**
a నిర్గ 29:8, 9
b సం 3:6
c సం 4:2, 3
d ద్వితీ 16:18; 1ది 26:29; 2ది 19:8
e 1ది 26:12
f 1ది 6:31, 32
g 2ది 8:14; 2ది 31:2
h 1ది 26:21, 22
i నిర్గ 6:21
j నిర్గ 6:18
k నిర్గ 4:14
l నిర్గ 6:20, 26
m లేవీ 9:22; సం 6:23-27; ద్వితీ 21:5
n నిర్గ 28:1
o నిర్గ 2:21, 22
p నిర్గ 18:3, 4
q 1ది 26:24

**22:14** *అప్పట్లో ఒక తలాంతు 34.2 కిలోలతో సమానం. అనుబంధం B14 చూడండి. **22:19** *పద కోశం చూడండి.

**23:6** *లేదా “విభజించాడు.”

వంశస్థుల్లో* రెహబ్యా[a] అధిపతి; ఎలీయెజెరుకు
కుమారులు ఇంకెవ్వరూ లేరు, కానీ రెహబ్యా
కుమారులు మాత్రం చాలామంది ఉన్నారు.
18 ఇస్హారు కుమారుల్లో[b] షెలోమీతు[c] అధిపతి.
19 హెబ్రోను కుమారులు వీళ్లు: అధిపతైన
యెరీయా, రెండోవాడు అమర్యా, మూడోవాడు
యహజీయేలు, నాలుగోవాడు యెక్మెయాము.[d]
20 ఉజ్జీయేలు కుమారుల్లో[e] మీకా అధిపతి,
రెండోవాడు ఇష్షీయా.

21 మెరారి కుమారులు: మహలి, మూషి.[f]
మహలి కుమారులు: ఎలియాజరు, కీషు.
22 ఎలియాజరు చనిపోయాడు, అతనికి
కూతుళ్లే గానీ కుమారులు లేరు. కాబట్టి వాళ్లను
వాళ్ల బంధువులైన* కీషు కుమారులు పెళ్లి చేసు
కున్నారు. 23 మూషి కుమారులు: మహలి,
ఏదెరు, యెరేమోతు; మొత్తం ముగ్గురు.

24 వీళ్లు తమ పూర్వీకుల కుటుంబాల
ప్రకారం, పూర్వీకుల కుటుంబ పెద్దల ప్రకారం
నమోదు చేయబడిన లేవి వంశస్థులు. 20 ఏళ్లు,
అంతకన్నా ఎక్కువ వయసున్న లేవీయులు తమ
పేర్ల ప్రకారం యెహోవా మందిరంలో సేవ చేయ
డానికి లెక్కించబడ్డారు, పట్టికలో నమోదు
చేయబడ్డారు. 25 ఎందుకంటే దావీదు ఇలా
అన్నాడు: "ఇశ్రాయేలు దేవుడైన యెహోవా
తన ప్రజలకు విశ్రాంతి ఇచ్చాడు,[g] ఆయన
యెరూషలేములో ఎప్పటికీ నివసిస్తాడు.[h]
26 అంతేకాదు, లేవీయులు గుడారాన్ని గానీ సేవ
కోసం ఉపయోగించే దాని ఉపకరణాల్ని గానీ
మోయాల్సిన అవసరం లేదు."[i] 27 దావీదు
ఇచ్చిన చివరి ఆదేశాల ప్రకారం 20 ఏళ్లు, అంత
కన్నా ఎక్కువ వయసున్న లేవీయులు లెక్కిం
చబడ్డారు. 28 యెహోవా మందిర సేవలో
అహరోను కుమారులకు[j] సహాయం చేయడం,
ప్రాంగణాల్ని,[k] భోజనాల గదుల్ని చూసుకోవడం,
పవిత్రమైన ప్రతీదాన్ని శుద్ధి చేయడం, సత్యదే
వుని మందిర సేవకు అవసరమైన ఏ పనినైనా
చూసుకోవడం లేవీయుల బాధ్యత. 29 అంతే
కాదు సముఖపు రొట్టెలు,*[l] ధాన్యార్పణ కోసం

23:17 *అక్ష., "కుమారుల్లో." 23:22 *అక్ష., "సహోదరులైన." 23:29 *లేదా "సన్నిధి రొట్టెలు."

**23వ అధ్యా.**
a 1ది 26:25
b సం 3:27
c 1ది 24:20, 22
d 1ది 24:20, 23
e నిర్గ 6:22
f నిర్గ 6:19
g 2స 7:1
h 1రా 8:12, 13; కీర్త 135:21
i సం 4:15
j సం 3:9
k 1రా 6:36
l లేవీ 24:5, 6; 1ది 9:32

**2వ వరుస**
a నిర్గ 29:1, 2; లేవీ 2:4
b లేవీ 7:12
c నిర్గ 29:39
d 1ది 16:4, 37
e నిర్గ 20:10
f సం 10:10; కీర్త 81:3
g ద్వితీ 16:16

**24వ అధ్యా.**
h లేవీ 10:1
i నిర్గ 6:23; నిర్గ 28:1
j సం 26:61
k సం 16:39, 40
l 2స 8:17
m సామె 16:33

మెత్తని పిండి, పులవని పిండితో చేసే అప్ప
డాలు,[a] పెనం మీద కాల్చే రొట్టెలు, నూనెతో
కలిపిన పిండి,[b] అలాగే అన్ని పరిమాణా
లకు, కొలతలకు సంబంధించిన విషయాల్లో
వాళ్లు సహాయం చేసేవాళ్లు. 30 వాళ్లు ప్రతీ
రోజు ఉదయం[c] అలాగే సాయంత్రం నిలబడి
యెహోవాకు కృతజ్ఞతలు, స్తుతులు చెల్లించాలి.[d]
31 ధర్మశాస్త్రంలో రాయబడినదాని ప్రకారం
విశ్రాంతి రోజుల్లో,[e] అమావాస్య రోజుల్లో,[f] అలాగే
పండుగ సమయాల్లో[g] యెహోవాకు దహన
బలుల్ని అర్పించినప్పుడల్లా వాళ్లు సహాయం చేసే
వాళ్లు; వాళ్లు యెహోవా ముందు క్రమంగా ఆ
పని చేసేవాళ్లు. 32 అంతేకాదు ప్రత్యక్ష గుడా
రానికి, పవిత్ర స్థలానికి సంబంధించిన సేవ చేసే
వాళ్లు. అలాగే యెహోవా మందిరంలో తమ
సహోదరులకు, అంటే అహరోను కుమారులకు
సహాయం చేసేవాళ్లు.

**24** అహరోను వంశస్థుల విభాగాలు ఇవి:
అహరోను కుమారులు నాదాబు,
అబీహు,[h] ఎలియాజరు, ఈతామారు.[i]
2 అయితే నాదాబు, అబీహు తమ తండ్రి కన్నా
ముందే చనిపోయారు,[j] వాళ్లకు కుమారులు లేరు.
ఎలియాజరు,[k] ఈతామారు మాత్రం యాజకు
లుగా సేవ చేస్తూ ఉన్నారు. 3 దావీదు, ఎలి
యాజరు కుమారుల్లో నుండి సాదోకుతో,[l] ఈతా
మారు కుమారుల్లో నుండి అహీమెలెకుతో కలిసి
అహరోను వంశస్థుల్ని వాళ్ల సేవ కోసం విభా
గాలుగా విభజించాడు. 4 ఈతామారు కుమా
రుల్లో కన్నా ఎలియాజరు కుమారుల్లో ఎక్కువ
మంది అధిపతులు ఉన్నారు కాబట్టి, వాళ్లను
దానికి తగ్గట్టుగా విభజించారు; ఎలియాజరు
కుమారుల్లో 16 మంది తమ పూర్వీకుల కుటుం
బాలకు పెద్దలుగా ఉన్నారు, ఈతామారు కుమా
రుల్లో 8 మంది తమ పూర్వీకుల కుటుంబాలకు
పెద్దలుగా ఉన్నారు.

5 అంతేకాదు, పవిత్ర స్థల అధిపతులు, సత్య
దేవుని సేవచేసే అధిపతులు ఎలియాజరు కుమా
రుల్లోనూ ఈతామారు కుమారుల్లోనూ ఉన్నారు.
కాబట్టి ఒక గుంపును ఇంకో గుంపుతో పాటు
చీట్లు[m] వేసి వాళ్లను విభజించారు. 6 అప్పుడు
నెతనేలు కుమారుడూ లేవీయుల కార్యదర్శి

అయిన షెమయా, రాజు ఎదుట, అధిపతుల
ఎదుట, యాజకుడైన సాదోకు[a] ఎదుట, అబ్యా
తారు[b] కుమారుడైన అహీమెలెకు[c] ఎదుట,
యాజకుల అలాగే లేవీయుల పూర్వీకుల
కుటుంబాల పెద్దల ఎదుట వాళ్ల పేర్లను నమోదు
చేశాడు; ఎలియాజరు కుమారుల్లో నుండి ఒక
పూర్వీకుల కుటుంబం ఎంచుకోబడింది, అలాగే
ఈతామారు కుమారుల్లో నుండి ఒక పూర్వీకుల
కుటుంబం ఎంచుకోబడింది.

**7** మొదటి చీటి యెహోయారీబుకు వచ్చింది;
రెండో చీటి యెదాయాకు, **8** మూడో చీటి హారీ
ముకు, నాలుగో చీటి శెయొరీముకు, **9** ఐదో
చీటి మల్కీయాకు, ఆరో చీటి మీయామి
నుకు, **10** ఏడో చీటి హక్కోజుకు, ఎనిమిదో
చీటి అబీయాకు,[d] **11** తొమ్మిదో చీటి యేషూ
వకు, పదో చీటి షెకన్యాకు, **12** పదకొండో
చీటి ఎల్యాషీబుకు, పన్నెండో చీటి యాకీముకు,
**13** పదమూడో చీటి హుప్పాకు, పద్నాలుగో
చీటి యెషెబాబుకు, **14** పదిహేనో చీటి
బిల్గాకు, పదహారో చీటి ఇమ్మేరుకు, **15** పది
హేడో చీటి హెజీరుకు, పద్దెనిమిదో చీటి
హప్పిస్సేసుకు, **16** పందొమ్మిదో చీటి పెతహ
యాకు, ఇరవయ్యో చీటి యెహెజ్కేలుకు,
**17** ఇరవై ఒకటో చీటి యాకీనుకు, ఇరవై రెండో
చీటి గామూలుకు, **18** ఇరవై మూడో చీటి
దెలాయ్యాకు, ఇరవై నాలుగో చీటి మయజ్యాకు
వచ్చింది.

**19** యెహోవా మందిరంలోకి వచ్చి సేవ చేయ
డానికి, వాళ్ల కోసం చేసిన అధికారిక ఏర్పాటు
అది.[e] అది ఇశ్రాయేలు దేవుడైన యెహోవా
అహరోనుకు ఆజ్ఞాపించినట్టు, వాళ్ల పూర్వీకు
డైన అహరోను నియమించిన పద్ధతి ప్రకారం
చేయబడింది.

**20** మిగతా లేవీయుల్లో వీళ్లు: అమ్రాము[f]
కుమారుల్లో షూబాయేలు;[g] షూబాయేలు కుమా
రుల్లో యెహెదయా; **21** రెహబ్యా[h] కుమా
రుల్లో అధిపతైన ఇష్షీయా; **22** ఇస్హారీయుల్లో
షెలోమోతు;[i] షెలోమోతు కుమారుల్లో
యహతు; **23** హెబ్రోను కుమారుల్లో అధిప
తైన యెరీయా,[j] రెండోవాడైన అమర్యా, మూడో
వాడైన యహజీయేలు, నాలుగోవాడైన యెక్మె
యాము; **24** ఉజ్జీయేలు కుమారుల్లో మీకా;
మీకా కుమారుల్లో షామీరు. **25** మీకా సహో
దరుడు ఇష్షీయా; ఇష్షీయా కుమారుల్లో జెకర్యా.
**26** మెరారి[a] కుమారులు: మహలి,
మూషి; యహజీయాహు కుమారుల్లో బెనో.
**27** మెరారి వంశస్థుల్లో: యహజీయాహు కుమా
రుల్లో బెనో, షోహము, జక్కూరు, ఇబ్రీ;
**28** మహలి కుమారుల్లో ఎలియాజరు; ఈ
ఎలియాజరుకు కుమారులు లేరు;[b] **29** కీషు
కుమారుల్లో యెరహ్మెయేలు; **30** మూషి
కుమారులు: మహలి, ఏదెరు, యెరీమోతు.

వీళ్లు తమ పూర్వీకుల కుటుంబాల ప్రకారం
లేవి కుమారులు. **31** వాళ్లు కూడా తమ
సహోదరులైన అహరోను కుమారులు చేసినట్టే
రాజైన దావీదు ఎదుట, సాదోకు ఎదుట, అహీ
మెలెకు ఎదుట, యాజకుల అలాగే లేవీ
యుల పూర్వీకుల కుటుంబాల పెద్దల ఎదుట
చీట్లు[c] వేశారు. పెద్దవాళ్ల పూర్వీకుల కుటుంబం
అలాగే చిన్నవాళ్ల పూర్వీకుల కుటుంబం ఒకేలా
ఎంచబడింది.

**25** అంతేకాదు దావీదు, అలాగే ఆలయ
సేవ అధిపతులు కలిసి ఆసాపు,
హేమాను, యెదూతూను[d] కుమారుల్లో కొంత
మందిని ప్రత్యేకపర్చారు; వీణలతో,* తంతివాద్యా
లతో,[e] తాళాలతో[f] ప్రవచిస్తూ సేవ చేయడంకోసం
వాళ్లను అలా ప్రత్యేకపర్చారు. ఆ సేవ కోసం
నియమించబడిన వాళ్ల పట్టిక ఇది, **2** ఆసాపు
కుమారుల్లో: జక్కూరు, యోసేపు, నెతన్యా,
అషర్యేలా; వీళ్లు ఆసాపు నిర్దేశం కింద ఉండే
వాళ్లు. ఆసాపు, రాజు నిర్దేశంలో ప్రవచించేవాడు.
**3** యెదూతూను[g] కుమారుల్లో: గెదల్యా, జెరీ,
యెషయా, షిమీ, హషబ్యా, మత్తిత్యా,[h] వీళ్లు
మొత్తం ఆరుగురు; వీళ్లు వీణతో ప్రవచిస్తూ,
యెహోవాకు కృతజ్ఞతలు, స్తుతులు చెల్లించే[i]
తమ తండ్రి యెదూతూను నిర్దేశం కింద ఉండే
వాళ్లు. **4** హేమాను[j] కుమారుల్లో: బక్కీ
యాహు, మత్తన్యా, ఉజ్జీయేలు, షెబూయేలు,
యెరీమోతు, హనన్యా, హనానీ, ఎలీయ్యాతా,
గిద్దల్తీ, రోమమ్తీయెజెరు, యొష్బెకాషా,

**25:1** * ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు.

**24వ అధ్యా.**
a 1రా 2:35
b 2స 19:11; 1రా 1:5, 7
c 2స 8:17
d లూకా 1:5
e 2రా 11:9; లూకా 1:8, 23
f నిర్గ 6:18
g 1ది 23:16; 1ది 26:24
h 1ది 23:17
i 1ది 23:18
j 1ది 26:31

**2వ వరుస**
a ఆది 46:11
b 1ది 23:22
c సామె 16:33

**25వ అధ్యా.**
d 1ది 16:41, 42; 2ది 5:11, 12; 2ది 35:15
e 1స 10:5
f 1ది 15:16
g 1ది 16:41, 42
h 1ది 15:16, 18
i ఎఫె 5:19
j 1ది 15:16, 19

మల్లోతి, హోతీరు, మహజీయోతు. **5** వీళ్లం
దరూ హేమాను కుమారులు; అతను రాజు
కోసం దర్శనాలు చూసేవాడు, సత్యదేవుణ్ణి మహి
మపర్చడానికి దేవుని మాటల్ని రాజుకు ప్రక
టించేవాడు; సత్యదేవుడు హేమానుకు 14 మంది
కుమారుల్ని, ముగ్గురు కూతుళ్లను ఇచ్చాడు.
**6** సత్యదేవుని మందిర సేవ కోసం తాళాలతో,
తంతివాద్యాలతో, వీణలతో[a] యెహోవా మంది
రంలో పాటలు పాడడానికి వీళ్లందరూ తమ తండ్రి
నిర్దేశం కింద ఉండేవాళ్లు.
ఆసాపు, యెదూతూను, హేమాను రాజు నిర్దేశం
కింద ఉండేవాళ్లు.

**7** వీళ్లూ, యెహోవాకు పాటలు పాడడంలో
శిక్షణ పొందిన వీళ్ల సహోదరులూ మొత్తం 288
మంది, వీళ్లంతా ప్రవీణులు. **8** కాబట్టి గొప్ప
వాళ్లు-తక్కువవాళ్లు, ప్రవీణులు-నేర్చుకునేవాళ్లు
అనే తేడా లేకుండా అందరూ చీట్లు[b] వేసుకుని
బాధ్యతల్ని పంచుకున్నారు.

**9** మొదటి చీటి ఆసాపు కుమారుడైన
యోసేపు[c] పేరున వచ్చింది, రెండో చీటి గెద
ల్యాకు[d] వచ్చింది (అతను, అతని సహోద
రులు, అతని కుమారులు మొత్తం 12
మంది); **10** మూడో చీటి జక్కూరుకు[e]
వచ్చింది, అతని కుమారులు, అతని సహోద
రులు మొత్తం 12 మంది; **11** నాలుగో చీటి
యిజ్రీకి వచ్చింది, అతని కుమారులు, అతని
సహోదరులు మొత్తం 12 మంది; **12** ఐదో చీటి
నెతన్యాకు[f] వచ్చింది, అతని కుమారులు, అతని
సహోదరులు మొత్తం 12 మంది; **13** ఆరో
చీటి బక్కీయాహుకు వచ్చింది, అతని కుమా
రులు, అతని సహోదరులు మొత్తం 12
మంది; **14** ఏడో చీటి యెషర్యేలాకు వచ్చింది,
అతని కుమారులు, అతని సహోదరులు మొత్తం
12 మంది; **15** ఎనిమిదో చీటి యెషయాకు
వచ్చింది, అతని కుమారులు, అతని సహోద
రులు మొత్తం 12 మంది; **16** తొమ్మిదో చీటి
మత్తన్యాకు వచ్చింది, అతని కుమారులు, అతని
సహోదరులు మొత్తం 12 మంది; **17** పదో
చీటి షిమీకి వచ్చింది, అతని కుమారులు, అతని
సహోదరులు మొత్తం 12 మంది; **18** పద
కొండో చీటి అజరేలుకు వచ్చింది, అతని కుమా
రులు, అతని సహోదరులు మొత్తం 12 మంది;
**19** పన్నెండో చీటి హషబ్యాకు వచ్చింది, అతని
కుమారులు, అతని సహోదరులు మొత్తం 12
మంది; **20** పదమూడో చీటి షూబాయేలుకు[a]
వచ్చింది, అతని కుమారులు, అతని సహోద
రులు మొత్తం 12 మంది; **21** పద్నాలుగో చీటి
మత్తిత్యాకు వచ్చింది, అతని కుమారులు, అతని
సహోదరులు మొత్తం 12 మంది; **22** పది
హేనో చీటి యెరేమోతుకు వచ్చింది, అతని కుమా
రులు, అతని సహోదరులు మొత్తం 12 మంది;
**23** పదహారో చీటి హనన్యాకు వచ్చింది, అతని
కుమారులు, అతని సహోదరులు మొత్తం 12
మంది; **24** పదిహేడో చీటి యొష్బెకాషాకు
వచ్చింది, అతని కుమారులు, అతని సహోద
రులు మొత్తం 12 మంది; **25** పద్దెనిమిదో
చీటి హనానీకి వచ్చింది, అతని కుమారులు,
అతని సహోదరులు మొత్తం 12 మంది;
**26** పందొమ్మిదో చీటి మల్లోతికి వచ్చింది, అతని
కుమారులు, అతని సహోదరులు మొత్తం 12
మంది; **27** ఇరవయ్యో చీటి ఎలీయ్యాతాకు
వచ్చింది, అతని కుమారులు, అతని సహోద
రులు మొత్తం 12 మంది; **28** ఇరవై ఒకటో
చీటి హోతీరుకు వచ్చింది, అతని కుమారులు,
అతని సహోదరులు మొత్తం 12 మంది;
**29** ఇరవై రెండో చీటి గిద్దల్తీకి[b] వచ్చింది, అతని
కుమారులు, అతని సహోదరులు మొత్తం 12
మంది; **30** ఇరవై మూడో చీటి మహజీయో
తుకు[c] వచ్చింది, అతని కుమారులు, అతని
సహోదరులు మొత్తం 12 మంది; **31** ఇరవై
నాలుగో చీటి రోమమ్తీయెజెరుకు[d] వచ్చింది,
అతని కుమారులు, అతని సహోదరులు మొత్తం
12 మంది.

**26** ద్వారపాలకుల[e] విభాగాలు ఈ
విధంగా ఉన్నాయి: కోరహీయుల్లో
మెషెలెమ్యా,[f] అతను ఆసాపు వంశస్థుడైన కోరే
కుమారుడు. **2** మెషెలెమ్యా కుమారులు ఎవ
రంటే: మొదటివాడైన జెకర్యా, రెండోవాడైన యెదీ
యయేలు, మూడోవాడైన జెబద్యా, నాలుగోవా
డైన యత్నీయేలు, **3** ఐదోవాడైన ఏలాము,
ఆరోవాడైన యెహోహానాను, ఏడోవాడైన ఎల్యో
యేనై. **4** ఓబేదెదోము కుమారులు ఎవరంటే:

**25వ అధ్యా.**

a 1ది 13:8; 1ది 15:16; 1ది 16:5
b సామె 16:33
c 1ది 25:1, 2
d 1ది 25:1, 3
e 1ది 25:1, 2
f 1ది 25:1, 2

**2వ వరుస**

a 1ది 25:1, 4
b 1ది 25:1, 4
c 1ది 25:1, 4
d 1ది 25:1, 4

**26వ అధ్యా.**

e 1ది 9:2, 22; 2ది 23:16, 19
f 1ది 26:14, 19

మొదటివాడైన షెమయా, రెండోవాడైన యెహో
జాబాదు, మూడోవాడైన యోవాహు, నాలుగోవా
డైన శాకారు, ఐదోవాడైన నెతనేలు, **5** ఆరో
వాడైన అమ్మీయేలు, ఏడోవాడైన ఇశ్శాఖారు,
ఎనిమిదోవాడైన పెయుల్లెతై; ఆ విధంగా దేవుడు
ఓబేదెదోమును ఆశీర్వదించాడు.

**6** అతని కుమారుడైన షెమయాకు కుమా
రులు పుట్టారు; వాళ్లు బలవంతులు, సమర్థులు
కాబట్టి తమ పూర్వీకుల కుటుంబాలకు నాయ
కులుగా ఉండేవాళ్లు. **7** షెమయా కుమా
రులు: ఒత్ని, రెఫాయేలు, ఓబేదు, ఎల్జా
బాదు; అతని సహోదరులైన ఎలీహు, సెమక్యా
కూడా సమర్థులే. **8** వీళ్లందరూ ఓబేదెదోము
వంశస్థులు; వాళ్లూ, వాళ్ల కుమారులూ,
వాళ్ల సహోదరులూ సమర్థులు, సేవ చేయ
డానికి అర్హులు; ఓబేదెదోముకు చెందిన
వాళ్లు మొత్తం 62 మంది. **9** మెషెలెమ్యాకు[a]
మొత్తం 18 మంది కుమారులు, సహోద
రులు ఉన్నారు; వాళ్లు సమర్థులు. **10** మెరారి
వంశస్థుడైన హోసాకు కుమారులు ఉన్నారు.
షిమ్రీ వాళ్లకు అధిపతి, అతను మొదటి కుమా
రుడు కాకపోయినా అతని తండ్రి అతన్ని అధి
పతిగా నియమించాడు. **11** హిల్కీయా రెండో
వాడు, టెబల్యాహు మూడోవాడు, జెకర్యా
నాలుగోవాడు. హోసా కుమారులు, సహోద
రులు మొత్తం 13 మంది.

**12** ఈ ద్వారపాలకుల విభాగాల్లో, అధిపతు
లకు కూడా తమ సహోదరుల్లాగే యెహోవా
మందిరంలోని సేవకు సంబంధించిన బాధ్యతలు
ఉన్నాయి. **13** కాబట్టి వేర్వేరు ద్వారాల దగ్గర
కాపలా కాయడానికి, తమ పూర్వీకుల కుటుం
బాల ప్రకారం తక్కువవాళ్లు, గొప్పవాళ్లు అందరూ
చీట్లు[b] వేశారు. **14** తూర్పు వైపున్న ద్వారం
కోసం చీటి వేసినప్పుడు అది షెలెమ్యా పేరున
పడింది. అతని కుమారుడైన జెకర్యా తెలివిగల*
సలహాదారుడు; వాళ్లు చీట్లు వేసినప్పుడు, ఉత్తరం
వైపున్న ద్వారం అతనికి వచ్చింది. **15** దక్షిణం
వైపున్న ద్వారం ఓబేదెదోముకు వచ్చింది, అతని
కుమారులు[c] గోదాముల మీద నియమించ
బడ్డారు. **16** పడమటి వైపున్న ద్వారం షుప్పీ
ముకు, హోసాకు[a] వచ్చింది; అది పైకి వెళ్లే రహ
దారి దగ్గర్లోని షల్లెకెతు ద్వారం దగ్గర ఉండేది;
కాపలాకాసే గుంపులు పక్కపక్కన ఉండేవి.
**17** తూర్పు వైపున ఆరుగురు లేవీయులు ఉండే
వాళ్లు; ప్రతీరోజు ఉత్తరం వైపున నలుగురు,
దక్షిణం వైపున నలుగురు ఉండేవాళ్లు; గోదాముల
దగ్గర ఇద్దరేసి చొప్పున రెండు గుంపులు ఉండేవి.[b]
**18** పడమటి వైపున్న వరండాను కాపలా కాయ
డానికి రహదారి[c] దగ్గర నలుగురు, వరండా
దగ్గర ఇద్దరు ఉండేవాళ్లు. **19** ఇవి కోరహీ
యుల వంశస్థుల్లో, మెరారీయుల వంశస్థుల్లో
ద్వారపాలకుల విభాగాలు.

**20** లేవీయుల విషయానికొస్తే, సత్యదేవుని
మందిర ఖజానాల మీద, ప్రతిష్ఠించిన* వస్తు
వులు ఉన్న ఖజానాల మీద అహీయా అధికా
రిగా ఉండేవాడు.[d] **21** లద్దాను కుమారుల్లో:
అంటే గెర్షోనీయుడైన లద్దాను కుమారుల్లో
యెహీయేలీ;[e] అతను గెర్షోనీయుడైన లద్దానుకు
చెందిన పూర్వీకుల కుటుంబాల పెద్దల్లో ఒకడు.
**22** యెహీయేలీ కుమారులు: జేతాము, అతని
సహోదరుడైన యోవేలు. వాళ్లు యెహోవా
మందిర ఖజానాల[f] మీద అధికారులుగా
ఉండేవాళ్లు. **23** అమ్రామీయుల్లో నుండి ఇస్హా
రీయులు, హెబ్రోనీయులు, ఉజ్జీయేలీయులు;[g]
**24** మోషే మనవడూ గెర్షోము కుమారుడూ
అయిన షెబూయేలు గోదాముల మీద అధికా
రిగా ఉన్నాడు. **25** అతని సహోదరులైన ఎలీ
యెజెరు[h] వంశస్థుల విషయానికొస్తే, ఎలీయె
జెరు కుమారుడు రెహబ్యా,[i] రెహబ్యా కుమారుడు
యెషయా, యెషయా కుమారుడు యోరాము,
యోరాము కుమారుడు జిఖ్రీ, జిఖ్రీ కుమారుడు
షెలోమోతు. **26** దావీదు రాజు,[j] పూర్వీకుల
కుటుంబాల పెద్దలు,[k] సహస్రాధిపతులు,* శతా
ధిపతులు,# సైన్యాధిపతులు ప్రతిష్ఠించిన△ వస్తు
వులున్న ఖజానాలన్నిటి[l] మీద ఈ షెలోమోతు,
అతని సహోదరులు అధికారులుగా ఉన్నారు.

---

**26:14** *లేదా "బుద్ధిగల."

**26:20** *లేదా "పవిత్రపర్చిన; సమర్పించిన."

**26:26** *అంటే, 1,000 మంది మీద అధిపతులు. #అంటే, 100 మంది మీద అధిపతులు. △లేదా "పవిత్రపర్చిన."

---

**26వ అధ్యా.**
a 1ది 26:14, 19
b సామె 16:33
c 1ది 26:4, 5

**2వ వరుస**
a 1ది 26:10, 11
b 1ది 26:15
c 1ది 26:16
d 1రా 7:51; 1రా 14:25, 26; 1ది 9:26; 1ది 18:10, 11
e 1ది 29:8
f 1రా 15:18
g సం 3:27
h నిర్గ 18:3, 4
i 1ది 23:17
j 1ది 29:3, 4
k 1ది 29:6, 7
l సం 31:50; 1ది 18:10, 11

27 యుద్ధాల్లో[a] కొల్లగొట్టిన వాటిలో[b] నుండి
కొంతభాగాన్ని యెహోవా మందిర నిర్వహణ
కోసం వాళ్లు పవిత్రపర్చారు; 28 అలాగే దీర్ఘ
దర్శి[c] అయిన సమూయేలు, కీషు కుమారుడైన
సౌలు, నేరు కుమారుడైన అబ్నేరు,[d] సెరూయా[e]
కుమారుడైన యోవాబు[f] ప్రతిష్ఠించిన వాటన్ని
టినీ కూడా వాళ్లే చూసుకునేవాళ్లు. ఎవ
రైనా దేన్నైనా ప్రతిష్ఠిస్తే అది షెలోమీతు,* అతని
సహోదరుల పర్యవేక్షణ కింద ఉంచబడేది.

29 ఇస్హారీయుల్లో[g] కెనన్యా, అతని కుమా
రులు ఇశ్రాయేలు మీద అధికారులుగా, న్యాయ
మూర్తులుగా[h] దేవుని మందిరం బయటి బాధ్య
తల్ని నిర్వహించడానికి నియమించబడ్డారు.

30 హెబ్రోనీయుల్లో[i] హషబ్యా, అతని సహో
దరులు యొర్దాను పడమటి వైపున్న ప్రాంతంలో
ఇశ్రాయేలు కార్యనిర్వహణను చూసుకునేవాళ్లు;
వాళ్లు యెహోవా సేవకు, రాజు సేవకు సంబం
ధించిన పనులన్నిటి విషయంలో బాధ్యత వహిం
చేవాళ్లు; వాళ్లు మొత్తం 1,700 మంది, వాళ్లు
సమర్థులు. 31 హెబ్రోనీయుల్లో, తమ కుటుం
బాల వంశావళి పట్టిక ప్రకారం యెరీయా[j]
హెబ్రోనీయుల అధిపతి. దావీదు పరిపాలన
40వ సంవత్సరంలో,[k] కొంతమంది దావీదు మను
షులు హెబ్రోనీయుల్లో బలవంతులు, సమర్థులు
అయిన పురుషుల కోసం వెదికారు. అలాంటి
వాళ్లను గిలాదులోని యాజెరులో[l] కను
గొన్నారు. 32 యెరీయా సహోదరులు మొత్తం
2,700 మంది; వాళ్లు సమర్థులు, పూర్వీకుల
కుటుంబాలకు పెద్దలు. కాబట్టి రాజైన దావీదు
సత్యదేవునికి, రాజుకు సంబంధించిన పనుల
న్నిటి కోసం వాళ్లను రూబేనీయుల మీద,
గాదీయుల మీద, మనష్షే అర్ధగోత్రం మీద నియ
మించాడు.

**27** ఇది ఇశ్రాయేలీయుల, అంటే పూర్వీ
కుల కుటుంబాల పెద్దల, సహస్రాధిప
తుల,* శతాధిపతుల,#[m] అధికారుల సంఖ్య;
వీళ్లు సంవత్సరంలో ప్రతీ నెల వంతులవా
రీగా, విభాగాలకు సంబంధించిన ప్రతీ విష
యంలో రాజుకు సేవ చేసేవాళ్లు;[a] ప్రతీ విభా
గంలో 24,000 మంది ఉండేవాళ్లు.

2 మొదటి నెలలో మొదటి విభాగం మీద జబ్దీ
యేలు కుమారుడైన యాషాబాము[b] ఉండేవాడు,
అతని విభాగంలో 24,000 మంది ఉండేవాళ్లు.
3 ఇతను పెరెసు వంశస్థుడు;[c] మొదటి నెలలో
సేవ చేయడానికి నియమించబడిన గుంపుల అధి
పతులందరికీ ఇతను నాయకుడు. 4 రెండో
నెలలోని విభాగానికి అహోహీయుడైన[d] దోదై[e]
అధిపతి, వాళ్లలో మిక్లోతు నాయకుడు; అతని
విభాగంలో 24,000 మంది ఉండేవాళ్లు.
5 మూడో నెలలో సేవ చేయడానికి నియమిం
చబడిన మూడో గుంపుకు ముఖ్య యాజకు
డైన యెహోయాదా[f] కుమారుడు బెనాయా[g]
అధిపతి, అతని విభాగంలో 24,000 మంది ఉండే
వాళ్లు. 6 ఈ బెనాయా ఆ ముప్పై మంది బల
మైన యోధుల్లో ఒకడు, ఆ ముప్పై మందికి
అధిపతి; అతని విభాగానికి అతని కుమారుడైన
అమ్మీజాబాదు అధిపతి. 7 నాలుగో నెలలో
నాలుగో అధిపతి యోవాబు సహోదరుడైన[h]
అశాహేలు,[i] అతని తర్వాత అతని కుమారుడు
జెబద్యా అధిపతి; అతని విభాగంలో 24,000
మంది ఉండేవాళ్లు. 8 ఐదో నెలలో ఐదో అధి
పతి ఇశ్రాహేతీయుడైన షమ్హూతు, అతని విభా
గంలో 24,000 మంది ఉండేవాళ్లు. 9 ఆరో
నెలలో ఆరో అధిపతి తెకోవీయుడైన[j] ఇక్కేషు
కుమారుడు ఈరా,[k] అతని విభాగంలో 24,000
మంది ఉండేవాళ్లు. 10 ఏడో నెలలో ఏడో అధి
పతి ఎఫ్రాయిమీయులకు చెందిన పెలోనీయుడైన
హేలెస్సు,[l] అతని విభాగంలో 24,000 మంది
ఉండేవాళ్లు. 11 ఎనిమిదో నెలలో ఎనిమిదో
అధిపతి జెరహీయులకు[m] చెందిన హూషాతీయు
డైన సిబ్బెకై,[n] అతని విభాగంలో 24,000 మంది
ఉండేవాళ్లు. 12 తొమ్మిదో నెలలో తొమ్మిదో
అధిపతి బెన్యామీనీయులకు చెందిన అనాతోతీ
యుడైన[o] అబీయెజరు,[p] అతని విభాగంలో
24,000 మంది ఉండేవాళ్లు. 13 పదో నెలలో
పదో అధిపతి జెరహీయులకు[q] చెందిన నెటోపా
తీయుడైన మహరై,[r] అతని విభాగంలో 24,000
మంది ఉండేవాళ్లు. 14 పదకొండో నెలలో పద
కొండో అధిపతి ఎఫ్రాయిము గోత్రానికి చెందిన

---

26:28 *లేదా “షెలోమోతు.” 27:1 *అంటే, 1,000 మంది మీద అధిపతులు. #అంటే, 100 మంది మీద అధిపతులు.

**26వ అధ్యా.**
a యెహో 6:19
b సం 31:28
c 1స 9:9
d 1స 14:50
e 2స 2:18
f 2స 20:23
g 1ది 23:12
h ద్వితీ 17:9; 2ది 19:8
i 1ది 23:12
j 1ది 23:19
k 1ది 29:26, 27
l యెహో 13:24, 25; యెహో 21:8, 39

**27వ అధ్యా.**
m నిర్గ 18:25; ద్వితీ 1:15; 1స 8:11, 12

**2వ వరుస**
a 1ది 28:1
b 1ది 11:11
c సం 26:20, 21
d 1ది 8:1, 4
e 2స 23:9
f 1ది 12:27
g 2స 23:20-23; 1రా 4:4
h 1ది 2:15, 16
i 2స 2:18; 2స 23:8, 24
j 2ది 11:5, 6; ఆమో 1:1
k 2స 23:8, 26
l 1ది 11:10, 27
m సం 26:20
n 2స 21:18
o 1ది 6:60, 64
p 2స 23:8, 27
q సం 26:20
r 2స 23:8, 28

పిరాతోనీయుడైన బెనాయా,[a] అతని విభాగంలో
24,000 మంది ఉండేవాళ్లు. **15** పన్నెండో
నెలలో పన్నెండో అధిపతి ఒత్నీయేలు సంతతికి
చెందిన నెటోపాతీయుడైన హెల్దయి, అతని
విభాగంలో 24,000 మంది ఉండేవాళ్లు.

**16** వీళ్లు ఇశ్రాయేలు గోత్రాల నాయకులు:
రూబేనీయుల్లో జిఖ్రీ కుమారుడైన ఎలీయెజెరు;
షిమ్యోనీయుల్లో మయకా కుమారుడైన షెఫట్య;
**17** లేవి గోత్రంలో కెమూయేలు కుమారు
డైన హషబ్యా; అహరోను వంశస్థుల్లో సాదోకు;
**18** యూదా గోత్రంలో దావీదు సహోదరుల్లో ఒక
డైన ఎలీహు;[b] ఇశ్శాఖారు గోత్రంలో మిఖా
యేలు కుమారుడైన ఒమ్రీ; **19** జెబూలూను
గోత్రంలో ఓబద్యా కుమారుడైన ఇష్మయా;
నఫ్తాలి గోత్రంలో అజ్రీయేలు కుమారుడైన
యెరీమోతు; **20** ఎఫ్రాయిమీయుల్లో అజజ్యా
కుమారుడైన హోషేయ; మనష్షే అర్ధగోత్రంలో
పెదాయా కుమారుడైన యోవేలు; **21** గిలా
దులోని మనష్షే అర్ధగోత్రంలో జెకర్యా కుమారు
డైన ఇద్దో; బెన్యామీను గోత్రంలో అబ్నేరు[c] కుమా
రుడైన యహశీయేలు; **22** దాను గోత్రంలో
యెరోహాము కుమారుడైన అజరేలు. వీళ్లు ఇశ్రా
యేలు గోత్రాల అధిపతులు.

**23** దావీదు 20 సంవత్సరాలు, అంతకన్నా
తక్కువ వయసు ఉన్నవాళ్లను లెక్కపెట్టలేదు,
ఎందుకంటే ఇశ్రాయేలీయుల్ని ఆకాశ నక్షత్రా
లంత మందిని చేస్తానని యెహోవా
వాగ్దానం చేశాడు.[d] **24** సెరూయా కుమారు
డైన యోవాబు లెక్కించడం మొదలుపెట్టాడు,
కానీ దాన్ని పూర్తి చేయలేదు; అలా లెక్కించడం
వల్ల దేవుని కోపం ఇశ్రాయేలు మీదికి వచ్చింది;[e]
దావీదు రాజు చరిత్ర వివరాల్లో ఆ సంఖ్య నమోదు
చేయబడలేదు.

**25** రాజు ఖజానాల[f] మీద అదీయేలు
కుమారుడైన అజ్మావెతు అధికారి. పొలాల్లో,
నగరాల్లో, గ్రామాల్లో, కోటల్లో ఉన్న గోదా
ముల* మీద ఉజ్జియా కుమారుడైన యోనా
తాను అధికారి. **26** భూమిని సాగుచేసే
పొలం పనివాళ్ల మీద కెలూబు కుమారుడైన
ఎజ్రీ అధికారి. **27** రామాతీయుడైన షిమీ
ద్రాక్షతోటల మీద అధికారి; కోతకోసిన ద్రాక్ష
లతో తయారుచేసిన ద్రాక్షారసాన్ని నిల్వచేసే
గోదాముల మీద షిప్మోతీయుడైన జబ్ది అధికారి.
**28** షెఫేలాలోని[a] ఒలీవ తోటల మీద, అత్తి చెట్ల[b]
మీద గెదెరీయుడైన బయల్-హానాను అధికారి;
నూనెను నిల్వచేసే స్థలం మీద యోవాషు
అధికారి. **29** షారోనులో[c] మేతమేసే మందల
మీద షారోనీయుడైన షిట్రయి అధికారి,
లోయ మైదానాల్లోని మందల మీద అద్లాయి
కుమారుడైన షాపాతు అధికారి. **30** ఒంటెల
మీద ఇష్మాయేలీయుడైన ఓబీలు అధికారి,
గాడిదల మీద మేరోనోతీయుడైన యెహెద్యాహు
అధికారి. **31** గొర్రెల, మేకల మందల మీద
హగ్రీయుడైన యాజీజు అధికారి. వీళ్లందరూ
దావీదు రాజు ఆస్తి మీద నియమించబడిన అధి
కారులు.

**32** దావీదు సహోదరుని కుమారుడైన
యోనాతాను[d] ఒక సలహాదారుడు, అవగాహన
ఉన్నవాడు, కార్యదర్శి; హక్మోనీ కుమారుడైన
యెహీయేలు రాకుమారుల్ని[e] చూసుకునేవాడు.
**33** అహీతోపెలు[f] రాజు సలహాదారుడు,
అర్కీయుడైన హూషై[g] రాజు స్నేహితుడు.*
**34** అహీతోపెలు తర్వాత, బెనాయా[h] కుమారు
డైన యెహోయాదా, అబ్యాతారు సలహాదారులు;
యోవాబు[i] రాజు సైన్యాధిపతి.

**28** తర్వాత దావీదు ఇశ్రాయేలు అధి
పతులందర్నీ, అంటే గోత్రాల అధిప
తుల్ని, రాజుకు పరిచర్య చేసే విభాగాల అధి
పతుల్ని,[j] సహస్రాధిపతుల్ని,* శతాధిపతుల్ని,#[k]
రాజుకూ అతని కుమారులకూ[l] చెందిన మొత్తం
ఆస్తినీ మందల్నీ చూసుకునే అధిపతుల్ని,[m]
ఆస్థాన అధికారుల్ని, బలవంతులూ సమర్థులూ
అయిన ప్రతీ ఒక్కర్ని యెరూషలేములో సమా
వేశపర్చాడు. **2** దావీదు లేచి నిలబడి ఇలా
అన్నాడు:

"నా సహోదరులారా, నా ప్రజలారా, నేను
చెప్పేది వినండి. యెహోవా ఒప్పంద మందసం
కోసం విశ్రాంతి స్థలంగా, మన దేవుని పాదపీఠంగా

**27వ అధ్యా.**
a 2స 23:8, 30
b 1స 16:1, 6; 1స 17:28
c 1స 14:50; 2స 3:27
d ఆది 15:5
e 2స 24:2, 15; 1ది 21:6, 7
f 2రా 18:15

**2వ వరుస**
a 2ది 26:9, 10
b 2ది 9:27
c యెష 35:2
d 2స 13:3; 2స 21:21
e 1ది 3:1-9
f 2స 15:12; 2స 16:23; 2స 17:23
g 2స 16:16, 17
h 2స 23:20-23; 1రా 2:35
i 1ది 11:6

**28వ అధ్యా.**
j 1ది 27:1
k నిర్గ 18:25
l 1ది 3:1-9
m 1ది 27:25, 29

**27:25** *లేదా "ఖజానాల."

**27:33** *లేదా "ఆంతరంగికుడు." **28:1** *అంటే, 1,000 మంది మీద అధిపతులు. #అంటే, 100 మంది మీద అధిపతులు.

ఒక మందిరం కట్టాలనేది నా హృదయ కోరిక;[a]
దాన్ని కట్టడానికి నేను ఏర్పాట్లు చేశాను.[b]
3 కానీ సత్యదేవుడు నాతో, ‘నా పేరు కోసం ఒక
మందిరాన్ని నువ్వు కట్టవు, ఎందుకంటే నువ్వు
యుద్ధాలు చేసి రక్తం చిందించావు’ అని అన్నాడు.[c]
4 అయితే నేను ఇశ్రాయేలు మీద శాశ్వతంగా
రాజు అయ్యేలా, ఇశ్రాయేలు దేవుడైన యెహోవా
నా తండ్రి ఇంటి వాళ్లందరిలో నన్ను ఎంచు
కున్నాడు.[d] ఆయన యూదాను నాయకునిగా
ఎంచుకున్నాడు,[e] యూదా గోత్రంలో నా తండ్రి
ఇంటిని ఎంచుకున్నాడు; ఇశ్రాయేలు అంతటి
మీద నన్ను రాజును చేయడానికి ఆయన
నా తండ్రి కుమారుల్లో నన్ను ఆమోదించాడు.[f]
5 యెహోవా నాకు చాలామంది కుమారుల్ని
ఇచ్చాడు, యెహోవా రాజరిక సింహాసనం మీద
కూర్చొని ఇశ్రాయేలును పరిపాలించడానికి[g]
వాళ్లందరిలో నా కుమారుడైన సొలొమోనును
ఆయన ఎంచుకున్నాడు.[h]

6 “ఆయన నాతో ఇలా అన్నాడు, ‘నీ కుమా
రుడైన సొలొమోనే నా మందిరాన్ని, నా
ప్రాంగణాల్ని కడతాడు; ఎందుకంటే నేను అతన్ని
నా కుమారునిగా ఎంచుకున్నాను, నేను అత
నికి తండ్రిని అవుతాను.[i] 7 అతను ఇప్పుడు
చేస్తున్నట్టుగా నా ఆజ్ఞల్ని, నా న్యాయనిర్ణయాల్ని
దృఢ నిశ్చయంతో పాటిస్తే[j] నేను అతని రాజరి
కాన్ని శాశ్వతంగా స్థిరపరుస్తాను.’[k] 8 కాబట్టి
యెహోవా సమాజమైన ఇశ్రాయేలీయులందరి
కళ్లముందు, మన దేవుని ముందు నేను చెప్పే
దేమిటంటే: మీ దేవుడైన యెహోవా ఆజ్ఞలన్ని
టినీ తెలుసుకుని, వాటిని పాటించండి; అప్పుడు
మీరు మంచి దేశంలోనే ఉంటారు, మీ తర్వాత
మీ కుమారులకు దాన్ని శాశ్వత ఆస్తిగా అంద
జేస్తారు.

9 “నా కుమారుడా, సొలొమోనా, నీ తండ్రి
దేవుణ్ణి తెలుసుకుని, సంపూర్ణ* హృదయంతో,
ఇష్టపూర్వకంగా# ఆయన్ని సేవించు;[l] ఎందుకంటే
యెహోవా హృదయాలన్నిటినీ పరిశీలిస్తాడు,[m]
ఆయన ప్రతీ ఆలోచనను, ఉద్దేశాన్ని గ్రహి
స్తాడు.[a] నువ్వు ఆయన్ని వెదికితే ఆయన్ని కను
గొంటావు;[b] కానీ నువ్వు ఆయన్ని విడిచిపె
డితే, ఆయన నిన్ను శాశ్వతంగా తిరస్కరిస్తాడు.[c]
10 ఇదిగో, పవిత్రమైన స్థలంగా ఉండేందుకు ఒక
మందిరాన్ని కట్టడానికి యెహోవా నిన్ను ఎంచు
కున్నాడు. ధైర్యంగా ఉండి, పని చేయి.”

11 తర్వాత దావీదు వసారాకు,[d] మందిరా
నికి సంబంధించిన వేర్వేరు గదులకు, నిల్వచేసే
గదులకు, మేడ గదులకు, లోపలి గదులకు,
ప్రాయశ్చిత్త మూత మందిరానికి*[e] సంబంధిం
చిన నిర్మాణ నమూనాను[f] తన కుమారు
డైన సొలొమోనుకు ఇచ్చాడు. 12 యెహోవా
మందిరంలోని ప్రాంగణాలకు,[g] దాని చుట్టూ
ఉన్న అన్ని భోజనాల గదులకు, సత్యదేవుని
మందిర ఖజానాలకు, ప్రతిష్ఠించిన* వస్తు
వులు ఉంచే ఖజానాలకు[h] సంబంధించి పవిత్ర
శక్తి# ద్వారా తనకు వెల్లడిచేయబడిన ప్రతీదాని
నిర్మాణ నమూనాను దావీదు సొలొమోనుకు
ఇచ్చాడు. 13 అలాగే యాజకుల, లేవీయుల
విభాగాల[i] గురించి, యెహోవా మందిర సేవ
లోని బాధ్యతలన్నిటి గురించి, యెహోవా
మందిర సేవలో ఉపయోగించే పాత్రలన్నిటి
గురించి నిర్దేశాలు ఇచ్చాడు. 14 అంతేకాదు
వేర్వేరు సేవల్లో ఉపయోగించే బంగారు పాత్ర
లన్నిటి కోసం ఎంత బంగారం వాడాలో,
వేర్వేరు సేవల్లో ఉపయోగించే వెండి పాత్ర
లన్నిటి కోసం ఎంత వెండి వాడాలో దావీదు నిర్దే
శాలు ఇచ్చాడు. 15 ఆయా బంగారు దీపస్తం
భాల,[j] వాటి బంగారు దీపాల బరువును అలాగే
ఆయా వెండి దీపస్తంభాల, వాటి దీపాల బరువును
కూడా తెలియజేశాడు. 16 అలాగే, సముఖపు
రొట్టెలు* పెట్టే బల్లల్లో[k] ఒక్కో బల్లకు ఎంత
బంగారం వాడాలో, వెండి బల్లల కోసం ఎంత
వెండి వాడాలో, 17 స్వచ్ఛమైన బంగారంతో
చేసే ముళ్ల గరిటల, గిన్నెల, కూజాల బరువు
ఎంత ఉండాలో, చిన్న బంగారు గిన్నెల్లో[l] అలాగే
చిన్న వెండి గిన్నెల్లో ఒక్కోదాని బరువు ఎంత

**28వ అధ్యా.**

a కీర్త 132:3-5
b 1ది 22:2-4
c 1ది 22:7, 8
d 1స 16:1, 13; కీర్త 89:20
e ఆది 49:10; 1ది 5:2; కీర్త 60:7
f 1స 16:11, 12
g 1ది 17:14
h 1ది 22:9
i 2స 7:13, 14
j 1రా 6:12
k కీర్త 72:8
l ద్వితీ 10:12
m 1స 16:7; సామె 17:3; ప్రక 2:23

**2వ వరుస**

a ద్వితీ 31:21; కీర్త 139:2
b మత్త 7:7; హెబ్రీ 11:6; యాకో 4:8
c ద్వితీ 31:17; 2ది 15:2; హెబ్రీ 10:38
d 2ది 3:4
e లేవీ 16:2; 1రా 6:19
f హెబ్రీ 8:5
g 1రా 6:36; 1రా 7:12
h 1ది 9:26; 1ది 26:20
i 1ది 24:1
j 2ది 4:7
k 2ది 4:8, 19
l 1రా 7:48, 50

28:9 *లేదా “పూర్తిగా అంకితమైన.” #లేదా “సంతోష హృదయంతో.” పదకోశంలో “ప్రాణం” చూడండి.

28:11 *లేదా “కరుణా పీఠం మందిరానికి.” 28:12 *లేదా “పవిత్రపర్చిన; సమర్పించిన.” #పదకోశంలో “రూ-ఆహ్; న్యూమా” చూడండి. 28:16 *లేదా “సన్నిధి రొట్టెలు.”

ఉండాలో తెలియజేశాడు. **18** ధూపవేదిక[a] కోసం ఎంత మేలిమి బంగారం వాడాలో, అలాగే రథం ప్రతీక[b] కోసం, అంటే తమ రెక్కల్ని చాచి యెహోవా ఒప్పంద మందసాన్ని కప్పే బంగారు కెరూబుల[c] కోసం ఎంత మేలిమి బంగారం వాడాలో తెలియజేశాడు. **19** దావీదు ఇలా అన్నాడు: "యెహోవా చెయ్యి నా మీద ఉంది, నిర్మాణ నమూనాకు[d] సంబంధించిన వివరాలన్నిటినీ రాసేలా[e] ఆయన నాకు లోతైన అవగాహన ఇచ్చాడు."

**20** అప్పుడు దావీదు తన కుమారుడు సొలొమోనుతో ఇలా చెప్పాడు: "ధైర్యంగా, నిబ్బరంగా ఉండి, పని చేయి. నా దేవుడైన యెహోవా నీకు తోడుగా ఉన్నాడు కాబట్టి భయపడకు, బెదిరిపోకు.[f] ఆయన నిన్ను విడిచిపెట్టడు, నిన్ను వదిలేయడు;[g] యెహోవా మందిర సేవకు సంబంధించిన పనంతా పూర్తయ్యే వరకు ఆయన నీకు తోడుగా ఉంటాడు. **21** సత్యదేవుని మందిర సేవంతటి కోసం యాజకుల, లేవీయుల[h] విభాగాలు[i] సిద్ధంగా ఉన్నాయి. అన్ని రకాల పనుల్ని ఇష్టంగా చేసే నైపుణ్యంగల పనివాళ్లు[j] నీ దగ్గర ఉన్నారు; అలాగే నీ నిర్దేశాలన్నిటినీ పాటించే అధిపతులు,[k] ప్రజలందరు ఉన్నారు."

**29** అప్పుడు, దావీదు రాజు సమాజమంతటితో ఇలా అన్నాడు: "దేవుడు ఎంచుకున్న నా కుమారుడైన సొలొమోను[l] చిన్నవాడు, అనుభవం లేనివాడు;* కానీ ఈ పని చాలా గొప్పది, ఎందుకంటే ఇది మనిషి కోసం కాదు, యెహోవా దేవుని కోసం కట్టబోయే ఆలయం.#[m] **2** నా దేవుని మందిరం కోసం నేను ఎంతో ప్రయాసపడి బంగారం పని కోసం బంగారాన్ని, వెండి పని కోసం వెండిని, రాగి పని కోసం రాగిని, ఇనుప పని కోసం ఇనుమును,[n] కలప పని కోసం మ్రానుల్ని,[o] అలాగే సులిమాని రాళ్లను, సున్నంతో అమర్చే రాళ్లను, రంగురంగుల చిన్న అలంకరణ రాళ్లను, ప్రతీ విధమైన అమూల్యమైన రాళ్లను, విస్తారంగా పాలరాళ్లను సిద్ధం చేశాను. **3** అంతేకాదు, నా దేవుని మందిరం మీదున్న ఇష్టం వల్ల,[p] పవిత్ర మందిరం కోసం నేను సిద్ధం చేసిన వాటన్నిటితోపాటు నా సొంత బంగారాన్ని, వెండిని[a] కూడా నా దేవుని మందిరానికి ఇస్తున్నాను. **4** గదుల గోడలకు పూత పూయడానికి 3,000 తలాంతుల* ఓఫీరు బంగారాన్ని,[b] 7,000 తలాంతుల మేలిమి వెండిని ఇస్తున్నాను, **5** బంగారం పని కోసం బంగారాన్ని, వెండి పని కోసం వెండిని, నైపుణ్యంగల పనివాళ్లు చేసే పనంతటి కోసం అవసరమైన వాటిని ఇస్తున్నాను. ఇప్పుడు ఈ రోజు ఎవరెవరు యెహోవాకు కానుకలు ఇవ్వాలనుకుంటున్నారు?"[c]

**6** అప్పుడు పూర్వీకుల కుటుంబాల అధిపతులు, ఇశ్రాయేలు గోత్రాల అధిపతులు, సహస్రాధిపతులు,* శతాధిపతులు,#[d] రాజు పని చూసుకునే అధిపతులు[e] స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. **7** వాళ్లు సత్యదేవుని మందిర సేవ కోసం 5,000 తలాంతుల బంగారాన్ని, 10,000 దారిక్‌లను,* 10,000 తలాంతుల వెండిని, 18,000 తలాంతుల రాగిని, 1,00,000 తలాంతుల ఇనుమును ఇచ్చారు. **8** ఎవరి దగ్గరైతే రత్నాలు ఉన్నాయో, వాళ్లు వాటిని గెర్షోనీయుడైన[f] యెహీయేలు[g] సంరక్షణ కింద ఉన్న యెహోవా మందిర ఖజానాకు ఇచ్చారు. **9** ప్రజలు సంపూర్ణ హృదయంతో యెహోవాకు ఈ స్వేచ్ఛార్పణలు ఇచ్చారు కాబట్టి వాళ్లు సంతోషించారు,[h] రాజైన దావీదు కూడా ఎంతో సంతోషించాడు.

**10** అప్పుడు సమాజంలోని ప్రజలందరి కళ్ల ఎదుట దావీదు యెహోవాను ఇలా స్తుతించాడు: "మా తండ్రీ, ఇశ్రాయేలు దేవా, యెహోవా, నువ్వు శాశ్వతకాలం* స్తుతించబడాలి. **11** యెహోవా, గొప్పతనం,[i] బలం,[j] తేజస్సు, వైభవం, ఘనత[k] నీకే చెందుతాయి. ఎందుకంటే ఆకాశంలో, భూమ్మీద ఉన్న ప్రతీది నీదే.[l] యెహోవా, రాజ్యం నీది.[m] అందరి మీద నిన్ను నువ్వు హెచ్చించుకుంటున్నావు.

**28వ అధ్యా.**
a 1రా 7:48
b కీర్త 18:10
c నిర్గ 25:20; 1స 4:4; 1రా 6:23
d 1ది 28:11
e నిర్గ 25:9, 40
f ద్వితీ 31:6; యెహో 1:6, 9; రోమా 8:31
g యెహో 1:5
h 1ది 24:20
i 1ది 24:1
j నిర్గ 36:1, 2
k 1ది 28:1

**29వ అధ్యా.**
l 1ది 28:5
m 2ది 2:4
n 1ది 22:3, 16
o 1ది 22:4, 14
p కీర్త 26:8; కీర్త 27:4; కీర్త 122:1

**2వ వరుస**
a 1ది 21:24
b యోబు 28:16
c నిర్గ 35:5
d నిర్గ 18:25
e 1ది 27:25, 29; 1ది 27:31
f 1ది 6:1
g 1ది 26:22
h 2కొ 9:7
i కీర్త 145:3; 1తి 1:17
j ప్రక 5:13
k 1ది 16:27; కీర్త 8:1
l కీర్త 24:1; యెష 42:5
m కీర్త 103:19; మత్త 6:10

**29:1** *లేదా "కోమలమైనవాడు." #లేదా "కోట; భవనం."

**29:4** *అప్పట్లో ఒక తలాంతు 34.2 కిలోలతో సమానం. అనుబంధం B14 చూడండి. **29:6** *అంటే, 1,000 మంది మీద అధిపతులు. #అంటే, 100 మంది మీద అధిపతులు. **29:7** *డారిక్ ఒక పారసీక బంగారు నాణెం. అనుబంధం B14 చూడండి. **29:10** *లేదా "శాశ్వతకాలం నుండి శాశ్వతకాలం వరకు."

12 ఐశ్వర్యాన్ని, మహిమను ఇచ్చేది నువ్వే,[a]
నువ్వు అన్నిటి మీద పరిపాలన చేస్తున్నావు;[b]
శక్తి,[c] బలం[d] నీ చేతిలో ఉన్నాయి, నీ చెయ్యి
ఎవరినైనా గొప్ప చేయగలదు,[e] అందరికీ
బలాన్ని ఇవ్వగలదు.[f] 13 ఇప్పుడు మా
దేవా, మేము నీకు కృతజ్ఞతలు చెప్తున్నాం, నీ
రమ్యమైన పేరును స్తుతిస్తున్నాం.

14 “అయినా, ఇలా స్వేచ్ఛార్పణలు ఇవ్వ
డానికి నేను ఎంతటివాణ్ణి? నా ప్రజలు ఎంత
టివాళ్లు? ఎందుకంటే అన్నీ నీ నుండే
వచ్చాయి; నీ చేతి నుండి వచ్చిన వాటినే
మేము నీకు ఇచ్చాం. 15 మా పూర్వీకులంద
రిలా మేము నీ సమక్షంలో పరదేశులం, వలసదా
రులం.[g] భూమ్మీద మా జీవితాలు నీడలాంటివి,[h]
అస్థిరమైనవి. 16 మా దేవా, యెహోవా, నీ
పవిత్రమైన పేరు కోసం నీకు ఒక మందిరాన్ని
కట్టడానికి మేము సిద్ధం చేసిన ఈ సంపదంతా
నీ చేతి నుండి వచ్చిందే, ఇదంతా నీదే.
17 నా దేవా, నువ్వు హృదయాన్ని పరిశీలిస్తా
వనీ,[i] ఒక వ్యక్తి యథార్థతను* చూసి సంతోషి
స్తావనీ[j] నాకు బాగా తెలుసు. నేను నిజాయితీ
గల హృదయంతో వీటన్నిటినీ స్వచ్ఛందంగా
ఇచ్చాను, ఇక్కడున్న నీ ప్రజలు నీకు స్వేచ్ఛార్ప
ణలు ఇవ్వడం చూసి ఎంతో సంతోషిస్తున్నాను.
18 మా పూర్వీకులైన అబ్రాహాముకు, ఇస్సా
కుకు, ఇశ్రాయేలుకు దేవా, యెహోవా, ఈ ఉద్దే
శాలు, ఆలోచనలు నీ ప్రజల హృదయాల్లో ఎప్ప
టికీ ఉండేలా చేయి, వాళ్ల హృదయాల్ని
నీ వైపుకు తిప్పుకో.[k] 19 నా కుమారుడైన
సొలొమోను సంపూర్ణ* హృదయంతో[l] నీ
ఆజ్ఞల్ని, నీ జ్ఞాపికల్ని, నీ నియమాల్ని పాటిం
చేలా[m] అతనికి సహాయం చేయి. సొలొమోను
వీటన్నిటినీ చేసేలా నేను దేని కోసమైతే
ఏర్పాట్లు చేశానో[n] ఆ ఆలయాన్ని# కట్టేలా అత
నికి సహాయం చేయి.”

20 తర్వాత దావీదు సమాజంలోని వాళ్లం
దరితో, “ఇప్పుడు మీ దేవుడైన యెహోవాను
స్తుతించండి” అని చెప్పాడు. అప్పుడు వాళ్లందరూ
తమ పూర్వీకుల దేవుడైన యెహోవాను స్తుతిం
చారు; యెహోవా ముందు, రాజు ముందు సాష్టాం
గపడ్డారు. 21 వాళ్లు యెహోవాకు బలులు
అర్పిస్తూ ఉన్నారు; ఆ రోజు, ఆ తర్వాతి రోజు
యెహోవాకు దహనబలులు[a] అర్పిస్తూ ఉన్నారు;
వాళ్లు 1,000 కోడెదూడల్ని, 1,000 పొట్టేళ్లను,
1,000 మగ గొర్రెపిల్లల్ని, వాటి పానీయార్ప
ణల్ని[b] అర్పించారు. వాళ్లు ఇశ్రాయేలీయులం
దరి కోసం పెద్ద ఎత్తున బలులు అర్పించారు.[c]
22 వాళ్లు ఆ రోజు యెహోవా ఎదుట గొప్ప
సంతోషంతో తింటూ, తాగుతూ ఉన్నారు;[d] వాళ్లు
దావీదు కుమారుడైన సొలొమోనును రెండోసారి
రాజును చేసి, అతన్ని యెహోవా ఎదుట నాయకు
నిగా అభిషేకించారు;[e] అలాగే సాదోకును యాజ
కునిగా అభిషేకించారు.[f] 23 సొలొమోను తన
తండ్రైన దావీదు స్థానంలో రాజుగా యెహోవా
సింహాసనం మీద కూర్చున్నాడు,[g] అతను
వర్ధిల్లాడు; ఇశ్రాయేలీయులందరూ అతనికి విధే
యులయ్యారు. 24 అధిపతులందరూ,[h] బల
మైన యోధులందరూ,[i] అలాగే దావీదు రాజు
కుమారులందరూ[j] రాజైన సొలొమోనుకు విధే
యులయ్యారు. 25 యెహోవా సొలొమో
నును ఇశ్రాయేలీయులందరి కళ్లముందు ఎంతో
గొప్ప చేశాడు, అతనికి ముందున్న ఏ ఇశ్రాయేలు
రాజుకూ లేనంత రాజరిక వైభవాన్ని సొలొమో
నుకు ఇచ్చాడు.[k]

26 యెష్షయి కుమారుడైన దావీదు ఇశ్రా
యేలు అంతటినీ పరిపాలించాడు, 27 అతను
ఇశ్రాయేలు మీద పరిపాలించిన కాలం 40
సంవత్సరాలు. దావీదు హెబ్రోనులో 7 సంవత్స
రాలు,[l] యెరూషలేములో 33 సంవత్సరాలు పరి
పాలించాడు.[m] 28 దావీదు దీర్ఘాయుష్షును,
ఐశ్వర్యాన్ని, ఘనతను అనుభవించి మంచి
ముసలితనంలో తృప్తిగా చనిపోయాడు.[n] అతని
స్థానంలో అతని కుమారుడు సొలొమోను రాజ
య్యాడు.[o] 29 రాజైన దావీదు చరిత్ర మొదటి
నుండి చివరివరకూ, దీర్ఘదర్శి సమూయేలు,
నాతాను ప్రవక్త,[p] దర్శనాలు చూసే గాదు[q]
రాసిన పుస్తకాల్లో ఉంది. 30 వాటిలో అతని
రాజరికం గురించి, అతని పరాక్రమ కార్యాల
గురించి, అలాగే అతనికి, ఇశ్రాయేలుకు, చుట్టు
పక్కల రాజ్యాలన్నిటికీ సంబంధించిన సంఘట
నల గురించి కూడా రాయబడివుంది.

---

**29:17** *లేదా “నిజాయితీని.” **29:19** *లేదా “పూర్తిగా అంకితమైన.” #లేదా “కోటను; భవనాన్ని.”

**29వ అధ్యా.**
a ద్వితీ 8:18; సామె 10:22; ఫిలి 4:19
b 2ది 20:6
c యెష 40:26
d ద్వితీ 3:24; ఎఫె 1:19; ప్రక 15:3
e 2ది 1:11, 12
f 2ది 16:9; కీర్త 18:32; యెష 40:29
g లేవీ 25:23; హెబ్రీ 11:13
h యోబు 14:1, 2; యాకో 4:13, 14
i 1ది 28:9
j సామె 11:20; సామె 15:8; హెబ్రీ 1:9
k కీర్త 10:17; కీర్త 86:11
l మార్కు 12:30
m 1రా 6:12
n 1ది 22:14

**2వ వరుస**
a లేవీ 1:3
b లేవీ 23:12, 13; సం 15:5
c 1రా 8:63, 64
d ద్వితీ 12:7; 2ది 7:10; నెహె 8:12
e 1రా 1:38-40
f 1రా 2:35
g 1ది 28:5
h 1ది 22:17
i 1ది 28:1
j 1ది 3:1-9
k 1రా 3:12; 2ది 1:1, 12; ప్రస 2:9
l 2స 2:11
m 2స 5:4, 5
n 1రా 1:1
o 1రా 2:10-12
p 2స 7:2; 2స 12:1
q 1ది 21:9, 10

# దినవృత్తాంతాలు

## రెండో గ్రంథం

విషయసూచిక


1 సొలొమోను తెలివి ఇవ్వమని కోరుకోవడం (1-12)
సొలొమోను సిరిసంపదలు (13-17)

2 ఆలయ నిర్మాణానికి ఏర్పాట్లు (1-18)

3 సొలొమోను ఆలయ నిర్మాణం మొదలుపెట్టడం (1-7)
అతి పవిత్ర స్థలం (8-14)
రెండు రాగి స్తంభాలు (15-17)

4 బలిపీఠం, సముద్రం, గంగాళాలు (1-6)
దీపస్తంభాలు, బల్లలు, ప్రాంగణాలు (7-11ఎ)
ఆలయ మిగతా పనులు పూర్తవ్వడం (11బి-22)

5 ఆలయ ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు (1-14)
మందసాన్ని ఆలయానికి తీసుకురావడం (2-10)

6 సొలొమోను ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడడం (1-11)
సొలొమోను ప్రతిష్ఠాపన ప్రార్థన (12-42)

7 ఆలయం యెహోవా మహిమతో నిండడం (1-3)
ప్రతిష్ఠాపన సంబరాలు (4-10)
సొలొమోనుకు యెహోవా కలలో కనిపించడం (11-22)

8 సొలొమోను ఇతర నిర్మాణాలు (1-11)
ఆలయంలో ఆరాధన సంస్థీకరించబడడం (12-16)
సొలొమోను నౌకాదళం (17, 18)

9 సొలొమోను దగ్గరికి షేబ దేశపు రాణి రావడం (1-12)
సొలొమోను ఐశ్వర్యం (13-28)
సొలొమోను మరణం (29-31)

10 రెహబాము మీద ఇశ్రాయేలు తిరుగుబాటు (1-19)

11 రెహబాము పరిపాలన (1-12)
విశ్వసనీయులైన లేవీయులు యూదాకు వచ్చేయడం (13-17)
రెహబాము కుటుంబం (18-23)

12 యెరూషలేము మీద షీషకు దాడి (1-12)
రెహబాము పరిపాలన ముగింపు (13-16)

13 అబీయా, యూదా రాజు (1-22)
అబీయా యరొబామును ఓడించడం (3-20)

14 అబీయా మరణం (1)
ఆసా, యూదా రాజు (2-8)
ఆసా 10,00,000 మంది ఇతియోపీయుల్ని ఓడించడం (9-15)

15 ఆసా తెచ్చిన మార్పులు (1-19)

16 సిరియాతో ఆసా ఒప్పందం (1-6)
ఆసాను హనానీ మందలించడం (7-10)
ఆసా మరణం (11-14)

17 యెహోషాపాతు, యూదా రాజు (1-6)
నగరాలకు వెళ్లి బోధించడం (7-9)
యెహోషాపాతు సైనిక బలం (10-19)

18 యెహోషాపాతు అహాబుతో పొత్తు పెట్టుకోవడం (1-11)
ఓడిపోతారని మీకాయా ప్రవచించడం (12-27)
రామోత్గిలాదు దగ్గర అహాబు చంపబడడం (28-34)

19 యెహూ యెహోషాపాతును మందలించడం (1-3)
యెహోషాపాతు తెచ్చిన మార్పులు (4-11)

20 ఇరుగుపొరుగు దేశాలు యూదా మీద దండెత్తడం (1-4)
యెహోషాపాతు సహాయం కోసం ప్రార్థించడం (5-13)
యెహోవా జవాబివ్వడం (14-19)
యూదాను అద్భుతంగా కాపాడడం (20-30)

యెహోషాపాతు పరిపాలన ముగింపు (31-37)

21 యెహోరాము, యూదా రాజు (1-11)
ఏలీయా రాసిన లేఖ (12-15)
యెహోరాము ఘోరమైన ముగింపు (16-20)

22 అహజ్యా, యూదా రాజు (1-9)
అతల్యా సింహాసనాన్ని చేజిక్కించుకోవడం (10-12)

23 యెహోయాదా జోక్యం చేసుకోవడం; యెహోయాషును రాజును చేయడం (1-11)
అతల్యా చంపబడడం (12-15)
యెహోయాదా తెచ్చిన మార్పులు (16-21)

24 యెహోయాషు పరిపాలన (1-3)
యెహోయాషు ఆలయాన్ని బాగు చేయించడం (4-14)
యెహోయాషు మతభ్రష్టత్వం (15-22)
యెహోయాషు హత్య (23-27)

25 అమజ్యా, యూదా రాజు (1-4)
ఎదోముతో యుద్ధం (5-13)
అమజ్యా విగ్రహపూజ (14-16)
ఇశ్రాయేలు రాజైన యెహోయాషుతో యుద్ధం (17-24)
అమజ్యా మరణం (25-28)

26 ఉజ్జియా, యూదా రాజు (1-5)
ఉజ్జియా సైనిక విజయాలు (6-15)
గర్విష్ఠి ఉజ్జియాకు కుష్ఠువ్యాధి రావడం (16-21)
ఉజ్జియా మరణం (22, 23)

27 యోతాము, యూదా రాజు (1-9)

28 ఆహాజు, యూదా రాజు (1-4)
సిరియా చేతిలో, ఇశ్రాయేలు చేతిలో ఓడిపోవడం (5-8)
ఓదేదు ఇశ్రాయేలును హెచ్చరించడం (9-15)
యూదా అణచివేయబడడం (16-19)
ఆహాజు విగ్రహపూజ; అతని మరణం (20-27)

29 హిజ్కియా, యూదా రాజు (1, 2)
హిజ్కియా తెచ్చిన మార్పులు (3-11)
ఆలయాన్ని పవిత్రపర్చడం (12-19)
ఆలయ సేవలు మళ్లీ ప్రారంభం (20-36)

30 హిజ్కియా పస్కాను ఆచరించడం (1-27)

31 హిజ్కియా అబద్ధ ఆరాధనను తొలగించడం (1)
యాజకులకు, లేవీయులకు సహాయం చేయడం (2-21)

32 సన్హెరీబు యెరూషలేము మీద దండెత్తడం (1-8)
సన్హెరీబు యెహోవాను దూషించడం (9-19)
దేవదూత అష్షూరు సైన్యాన్ని చంపడం (20-23)
హిజ్కియా అనారోగ్యం, గర్వం (24-26)
హిజ్కియా సాధించినవి, మరణం (27-33)

33 మనష్షే, యూదా రాజు (1-9)
చెడుతనం విషయంలో మనష్షే పశ్చాత్తాపం (10-17)
మనష్షే మరణం (18-20)
ఆమోను, యూదా రాజు (21-25)

34 యోషీయా, యూదా రాజు (1, 2)
యోషీయా తెచ్చిన మార్పులు (3-13)
ధర్మశాస్త్రం గ్రంథం దొరకడం (14-21)
విపత్తు గురించి హుల్దా ప్రవచనం (22-28)
యోషీయా గ్రంథాన్ని ప్రజలకు చదివి వినిపించడం (29-33)

35 యోషీయా పస్కాను ఘనంగా ఏర్పాటు చేయడం (1-19)
యోషీయాను ఫరో నెకో చంపడం (20-27)

36 యెహోయాహాజు, యూదా రాజు (1-3)
యెహోయాకీము, యూదా రాజు (4-8)
యెహోయాకీను, యూదా రాజు (9, 10)
సిద్కియా, యూదా రాజు (11-14)
యెరూషలేము నాశనం (15-21)
ఆలయాన్ని తిరిగి నిర్మించమని కోరెషు శాసనం (22, 23)

1 దావీదు కుమారుడైన సొలొమోను రాజ
రికం అంతకంతకూ స్థిరపడుతూ వచ్చింది.
అతని దేవుడైన యెహోవా అతనికి తోడుగా
ఉంటూ అతన్ని ఎంతో గొప్పవాణ్ణి చేశాడు.[a]
2 సొలొమోను ఇశ్రాయేలీయులందర్నీ,
సహస్రాధిపతుల్ని,* శతాధిపతుల్ని,# న్యాయ
మూర్తుల్ని, ఇశ్రాయేలు అంతటా ఉన్న ప్రధా
నులందర్నీ, పూర్వీకుల కుటుంబాల పెద్దల్ని
పిలిపించాడు. 3 అప్పుడు సొలొమోను, సమా
జమంతా గిబియోనులోని ఉన్నత స్థలానికి[b]
వెళ్లారు, ఎందుకంటే అక్కడ సత్యదేవుని ప్రత్యక్ష
గుడారం ఉంది. దాన్ని యెహోవా సేవకుడైన మోషే
ఎడారిలో* చేయించాడు. 4 అయితే, దావీదు
సత్యదేవుని మందసాన్ని* కిర్యత్యారీము నుండి
తాను సిద్ధం చేసిన స్థలానికి తీసుకొచ్చాడు;[c]
అతను దాని కోసం యెరూషలేములో ఒక డేరా
వేయించాడు.[d] 5 హూరు మనవడూ ఊరి
కుమారుడూ అయిన బెసలేలు[e] తయారుచేసిన
రాగి బలిపీఠం[f] యెహోవా గుడారం ఎదుట
ఉంచబడింది; సొలొమోను, ఇశ్రాయేలు సమాజం
దాని ఎదుట ప్రార్థించేవాళ్లు.* 6 అప్పుడు,
సొలొమోను యెహోవా ఎదుట అక్కడ అర్ప
ణలు అర్పించాడు. అతను ప్రత్యక్ష గుడారం దగ్గ
రున్న రాగి బలిపీఠం మీద 1,000 దహనబలులు
అర్పించాడు.[g]

7 ఆ రోజు రాత్రి దేవుడు సొలొమోనుకు
కలలో కనిపించి, “నేను నీకు ఏమి ఇవ్వాలో
కోరుకో” అని అడిగాడు.[h] 8 అప్పుడు సొలొ
మోను దేవునితో ఇలా అన్నాడు: “నువ్వు
నా తండ్రి దావీదు మీద ఎంతో విశ్వసనీయ
ప్రేమ చూపించావు,[i] నన్ను అతని స్థానంలో
రాజును చేశావు.[j] 9 యెహోవా దేవా, నువ్వు
నా తండ్రి దావీదుకు చేసిన వాగ్దానం నెరవేరాలి.[k]
భూమ్మీద ధూళి అంత విస్తారంగా ఉన్న ప్రజల[l]
మీద నువ్వు నన్ను రాజును చేశావు. 10 ఈ
ప్రజల్ని నడిపించడానికి కావాల్సిన తెలివిని,
జ్ఞానాన్ని నాకు ఇవ్వు;[m] లేకపోతే ఈ నీ గొప్ప
జనానికి ఎవరు న్యాయం తీర్చగలరు?”[n]

11 అప్పుడు దేవుడు సొలొమోనుతో ఇలా
అన్నాడు: “నువ్వు ఐశ్వర్యాన్ని గానీ, సిరిసంప
దల్ని గానీ, ఘనతను గానీ, నిన్ను ద్వేషిస్తున్న
వాళ్ల ప్రాణాన్ని గానీ, దీర్ఘాయుష్షును గానీ అడ
గకుండా నేను నిన్ను రాజుగా చేసిన నా ప్రజలకు
న్యాయం తీర్చడానికి తెలివిని, జ్ఞానాన్ని ఇవ్వ
మని అడిగావు, నువ్వు మనస్ఫూర్తిగా ఇలా కోరు
కున్నావు కాబట్టి,[a] 12 తెలివిని, జ్ఞానాన్ని
నీకు ఇస్తాను; అంతేకాదు నీకు ముందు
గానీ, నీ తర్వాత గానీ ఏ రాజుకూ లేనంత
ఐశ్వర్యాన్ని, సిరిసంపదల్ని, ఘనతను కూడా
నీకు ఇస్తాను.”[b]

13 తర్వాత సొలొమోను గిబియోనులోని
ఉన్నత స్థలం[c] నుండి, అంటే ప్రత్యక్ష గుడారం
నుండి యెరూషలేముకు వచ్చాడు; అతను ఇశ్రా
యేలు మీద పరిపాలన చేశాడు. 14 సొలొ
మోను రథాల్ని, గుర్రాల్ని* సమకూర్చుకుంటూ
వచ్చాడు; అతని దగ్గర 1,400 రథాలు,
12,000 గుర్రాలు ఉండేవి,#[d] అతను వాటిని
రథాల నగరాల్లో,[e] అలాగే యెరూషలేములో
తన దగ్గర ఉంచుకున్నాడు.[f] 15 రాజు,
రాళ్లంత విస్తారంగా వెండిబంగారాల్ని,[g] షెఫే
లాలోని అత్తి చెట్లంత విస్తారంగా దేవదారు
మ్రానుల్ని యెరూషలేములో ఉంచాడు.[h]
16 సొలొమోను దగ్గరున్న గుర్రాలు ఐగుప్తు*
నుండి దిగుమతి చేసుకున్నవి;[i] రాజు వర్త
కుల గుంపు గుర్రాల మందల్ని# ఒకే△
ధరకు కొనేవాళ్లు.[j] 17 ఐగుప్తు నుండి దిగు
మతి చేసుకున్న ఒక్కో రథం ధర 600 వెండి
రూకలు, ఒక్కో గుర్రం ధర 150 వెండి రూకలు;
అలా దిగుమతి చేసుకున్నవాటిని హిత్తీయుల
రాజులందరికీ, సిరియా రాజులకు ఎగుమతి
చేసేవాళ్లు.

2 సొలొమోను యెహోవా పేరు కోసం
ఒక మందిరాన్ని,[k] తన కోసం ఒక రాజ
భవనాన్ని[l] కట్టమని ఆదేశించాడు. 2 సొలొ

**1వ అధ్యా.**
a 1ది 29:25; ప్రస 2:9; మత్త 6:28, 29; మత్త 12:42
b 1రా 3:4; 1ది 21:29
c 1ది 13:5
d 1ది 16:1
e నిర్గ 31:2-5
f నిర్గ 38:1, 2
g 1రా 3:4
h 1రా 3:5-9
i 2స 7:8
j 1ది 28:5; కీర్త 89:28, 29
k 2స 7:12; 1ది 28:6; కీర్త 132:11
l ఆది 13:14, 16
m సామె 2:6; యాకో 1:5
n కీర్త 72:1, 2

**2వ వరుస**
a 1రా 3:10-13; 1రా 3:28
b 1ది 29:25; 2ది 9:22; ప్రస 2:9
c 1రా 3:4
d ద్వితీ 17:16; 1రా 4:26
e 2ది 8:5, 6
f 2ది 9:25
g 1రా 10:21
h 1రా 10:27; 2ది 9:27
i 2ది 9:28
j 1రా 10:28, 29

**2వ అధ్యా.**
k ద్వితీ 12:11; 1ది 22:10
l 1రా 7:1

**1:2** *అంటే, 1,000 మంది మీద అధిపతులు. #అంటే, 100 మంది మీద అధిపతులు. **1:3** *పద కోశం చూడండి. **1:4** *లేదా “పెద్దపెట్టెను.” **1:5** *లేదా “అక్కడ దేవుని దగ్గర విచారణ చేసేవాళ్లు.”

**1:14** *లేదా “గుర్రపురౌతుల్ని.” #లేదా “గుర్రపు రౌతులు ఉండేవాళ్లు.” **1:16** *లేదా “ఈజిప్టు.” #లేదా “ఐగుప్తు నుండి, కవే నుండి దిగుమతి చేసుకున్నవి; రాజు వర్తకులు వాటిని కవే నుండి” అయ్యుంటుంది. కవే అనేది బహుశా కిలికియను సూచిస్తుండవచ్చు. △లేదా “నిర్ణీత.”

మోను 70,000 మందిని మామూలు పని
వాళ్లుగా,[*] 80,000 మందిని పర్వతాల్లో రాళ్లు
కొట్టేవాళ్లుగా,[a] 3,600 మందిని వాళ్లమీద పర్య
వేక్షకులుగా నియమించాడు.[b] **3** అంతేకాదు,
సొలొమోను తూరు రాజైన హీరాముకు[c] ఈ
సందేశం పంపించాడు: “నా తండ్రైన దావీదు
ఒక రాజభవనాన్ని కట్టించుకోవడానికి నువ్వు నా
తండ్రికి దేవదారు మ్రానుల్ని పంపించినట్టే[d] నాకు
కూడా పంపించు. **4** నా దేవుడైన యెహోవాకు
ప్రతిష్ఠించడానికి,[*] ఆయన ఎదుట పరిమళ
ధూపం వేయడానికి,[e] ఎప్పుడూ ఉంచే సముఖపు
రొట్టెలు[#] ఉంచడానికి,[f] అలాగే ప్రతీరోజు
ఉదయం, సాయంత్రం,[g] విశ్రాంతి రోజుల్లో,[△][h]
అమావాస్య రోజుల్లో,[i] మా దేవుడైన యెహోవా
పండుగ కాలాల్లో[j] దహనబలులు అర్పించడం
కోసం నేను ఆయన పేరు కోసం ఒక మందిరం
కట్టిస్తాను. వీటిని చేసే బాధ్యత ఇశ్రాయేలీ
యులకు ఎల్లప్పుడూ ఉంది. **5** నేను కట్టించే
మందిరం చాలా గొప్పదిగా ఉంటుంది, ఎందుకంటే
మా దేవుడు ఇతర దేవుళ్లందరి కన్నా గొప్పవాడు.
**6** ఆయన కోసం ఒక మందిరాన్ని ఎవరు కట్టగ
లరు? ఆకాశ మహాకాశాలే ఆయనకు సరిపోవు.[k]
అలాంటిది ఆయన కోసం ఒక మందిరం కట్టడా
నికి నేనెంతటివాణ్ణి? నేను చేయగలిగిందల్లా,
ఆయన ఎదుట బలులు అర్పించి వాటి పొగ
పైకిలేచేలా చేయడానికి ఒక మందిరం కట్ట
డమే. **7** బంగారంతో, వెండితో, రాగితో, ఇను
ముతో, ఊదారంగు ఉన్నితో, ముదురు ఎరుపు
రంగు దారంతో, నీలంరంగు దారంతో పనిచేసే
నైపుణ్యం ఉండి, చెక్కేపని చేయగల వ్యక్తిని నా దగ్గ
రికి పంపించు.[l] నా తండ్రి దావీదు ఎంపిక చేసిన
నైపుణ్యంగల నా పనివాళ్లతో[m] కలిసి అతను
యూదాలో, యెరూషలేములో పనిచేస్తాడు.
**8** అలాగే లెబానోను నుండి దేవదారు, సరళ
వృక్ష,[*][n] చందన మ్రానుల్ని[o] పంపించు. ఎందు
కంటే, లెబానోను చెట్లను[p] నరకడంలో నీ సేవకు
లకు చాలా అనుభవముందని నాకు తెలుసు. నా
సేవకులు నీ సేవకులతో కలిసి పనిచేసి[a]
**9** పెద్ద ఎత్తున దూలాల్ని సిద్ధం చేస్తారు. ఎందు
కంటే నేను కట్టే మందిరం ఎంతో అద్భుతంగా
ఉంటుంది. **10** నేను నీ సేవకులకు, మ్రానుల్ని
నరికేవాళ్లకు 20,000 కొర్ కొలతల[*] గోధు
మల్ని, 20,000 కొర్ కొలతల బార్లీని, 20,000
బాత్ కొలతల[#] ద్రాక్షారసాన్ని, 20,000 బాత్
కొలతల నూనెను ఆహారంగా ఇస్తాను.”[b]

**11** అప్పుడు తూరు రాజైన హీరాము సొలొ
మోనుకు ఈ సందేశం పంపించాడు: “యెహోవా
తన ప్రజల్ని ప్రేమిస్తున్నాడు కాబట్టి ఆయన
నిన్ను వాళ్ల మీద రాజును చేశాడు.”
**12** హీరాము ఇంకా ఇలా అన్నాడు: “ఆకాశాన్నీ
భూమినీ చేసిన ఇశ్రాయేలు దేవుడైన యెహోవా
స్తుతించబడాలి; ఎందుకంటే ఆయన బుద్ధి, అవగా
హన ఉన్న[c] ఒక తెలివిగల కుమారుణ్ణి దావీదు
రాజుకు ఇచ్చాడు,[d] అతను యెహోవా కోసం
ఒక మందిరాన్ని, తన కోసం ఒక రాజభవనాన్ని
కడతాడు. **13** నేను నీ దగ్గరికి హూరామబీ
అనే పనివాణ్ణి పంపిస్తున్నాను; అతను అవగా
హన, నైపుణ్యం ఉన్నవాడు.[e] **14** అతని తల్లి
దాను వంశస్థురాలు, అతని తండ్రి తూరు
దేశస్థుడు; అతను బంగారంతో, వెండితో,
రాగితో, ఇనుముతో, రాళ్లతో, కలపతో, ఊదా
రంగు ఉన్నితో, నీలంరంగు దారంతో, నాణ్య
మైన వస్త్రంతో, ముదురు ఎరుపు రంగు దారంతో
చేసే పనుల్లో అనుభవం గలవాడు.[f] అతను అన్ని
రకాల చెక్కే పనులు చేయగలడు, ఏ నమూనా
ఇచ్చినా చేయగలడు.[g] అతను నైపుణ్యంగల నీ
పనివాళ్లతో, అలాగే నా ప్రభువైన నీ తండ్రి దావీ
దుకు చెందిన నైపుణ్యంగల పనివాళ్లతో కలిసి
పనిచేస్తాడు. **15** నా ప్రభువైన నువ్వు నీ సేవ
కులకు మాటిచ్చినట్టు గోధుమల్ని, బార్లీని,
నూనెను, ద్రాక్షారసాన్ని పంపించు.[h] **16** నీకు
కావాల్సినన్ని చెట్లను మేము లెబానోనులో
నరికి,[i] వాటిని కలిపి కట్టించి సముద్రం మీదుగా
యొప్పేకు[j] తీసుకొస్తాం, అక్కడి నుండి నువ్వు
వాటిని యెరూషలేముకు తీసుకెళ్లవచ్చు.”[k]

---

**2:2** *లేదా “బరువులు మోసేవాళ్లుగా.” **2:4** *లేదా “పవిత్రపర్చడానికి.” #లేదా “సన్నిధి రొట్టెలు.” △లేదా “సబ్బాతు రోజుల్లో.” **2:8** *అంటే, జూనిపర్ చెట్టు.

**2:10** *అప్పట్లో ఒక కొర్ 220 లీటర్లతో సమానం. అనుబంధం B14 చూడండి. #అప్పట్లో ఒక బాత్ 22 లీటర్లతో సమానం. అనుబంధం B14 చూడండి.

---

**2వ అధ్యా.**
a 1రా 5:15
b 1రా 5:16; 1రా 9:22; 2ది 2:17, 18
c 1రా 5:1
d 2స 5:11
e నిర్గ 30:7
f నిర్గ 25:30
g సం 28:4
h సం 28:9
i సం 28:11
j ద్వితీ 16:16
k 1రా 8:27; యెష 66:1; అపొ 17:24
l 1రా 7:13, 14
m 1ది 22:15
n 1రా 5:6, 8; 2ది 3:5
o 1రా 10:11
p 1రా 5:9

**2వ వరుస**
a 1రా 5:14
b 1రా 5:11
c 2ది 1:11, 12
d 1రా 5:7
e 1రా 7:13, 14; 2ది 4:11-16
f 2ది 3:14
g నిర్గ 31:2-5
h 2ది 2:10
i 1రా 5:6, 8
j యెహో 19:46, 48; ఎజ్రా 3:7
k 1రా 5:9

**17** తర్వాత సొలొమోను తన తండ్రి దావీదు చేసినట్టే[a] ఇశ్రాయేలులో ఉన్న విదేశీ పురుషులందర్నీ[b] లెక్కపెట్టించాడు; వాళ్లు 1,53,600 మంది ఉన్నారు. **18** అతను వాళ్లలో 70,000 మందిని మామూలు పనివాళ్లుగా,* 80,000 మందిని పర్వతాల్లో రాళ్లు కొట్టే వాళ్లుగా,[c] 3,600 మందిని వాళ్ల మీద పర్యవేక్షకులుగా నియమించాడు.[d]

**3** తర్వాత సొలొమోను యెరూషలేములో మోరీయా పర్వతం[e] మీద, యెబూసీయుడైన ఒర్నాను కళ్లం* మీద దావీదు సిద్ధం చేసిన స్థలంలో[f] యెహోవా మందిరాన్ని కట్టించడం మొదలుపెట్టాడు.[g] అంతకుముందు ఆ స్థలంలోనే అతని తండ్రైన దావీదుకు యెహోవా ప్రత్యక్షమయ్యాడు.[h] **2** సొలొమోను తన పరిపాలన నాలుగో సంవత్సరం, రెండో నెల, రెండో రోజున దాన్ని కట్టించడం మొదలుపెట్టాడు. **3** పాత కొలత* ప్రకారం, సత్యదేవుని మందిరాన్ని కట్టించడానికి సొలొమోను వేసిన పునాది పొడవు 60 మూరలు, వెడల్పు 20 మూరలు.[i] **4** ముందున్న వసారా వెడల్పు మందిరం వెడల్పుతో సమానం. అది 20 మూరలు ఉంది. దాని ఎత్తు 120;* అతను దాని లోపలి భాగాన్ని స్వచ్ఛమైన బంగారు రేకుతో కప్పించాడు.[j] **5** అతను పెద్ద గదిని సరళవృక్షం పలకలతో కప్పించి, దాన్ని మేలిమి బంగారు రేకుతో కప్పించాడు.[k] అతను దాన్ని ఖర్జూర చెట్టు చిత్రాలతో,[l] గొలుసులతో అలంకరించాడు.[m] **6** అంతేకాదు, ఆ మందిరాన్ని అందమైన రత్నాలతో పొదిగించాడు;[n] అతను పర్వయీము నుండి వచ్చిన బంగారాన్ని[o] ఉపయోగించాడు. **7** అతను మందిరాన్ని, దూలాల్ని, గడపల్ని, దాని గోడల్ని, దాని తలుపుల్ని బంగారు రేకుతో కప్పించాడు;[a] గోడల మీద కెరూబుల్ని చెక్కించాడు.[b]

**8** తర్వాత సొలొమోను అతి పవిత్ర స్థలాన్ని[c] చేయించాడు; దాని పొడవు 20 మూరలు, అది మందిరం వెడల్పుతో సమానం. దాని వెడల్పు 20 మూరలు. అతను దాన్ని 600 తలాంతుల* మేలిమి బంగారు రేకులతో కప్పించాడు.[d] **9** అతను మేకుల కోసం ఉపయోగించిన బంగారం బరువు 50 షెకెల్‌లు;* అతను పైగదుల్ని బంగారు రేకుతో కప్పించాడు.

**10** తర్వాత సొలొమోను అతి పవిత్ర స్థలంలో రెండు కెరూబుల్ని చేయించి, వాటిని బంగారు రేకుతో కప్పించాడు.[e] **11** ఆ కెరూబుల రెక్కల[f] మొత్తం పొడవు 20 మూరలు; మొదటి కెరూబు ఒక రెక్క పొడవు ఐదు మూరలు, అది మందిరం గోడను తాకుతుంది; రెండో రెక్క పొడవు ఐదు మూరలు, అది రెండో కెరూబు రెక్కల్లో ఒకదాన్ని తాకుతుంది. **12** రెండో కెరూబు ఒక రెక్క పొడవు ఐదు మూరలు, అది మందిరం మరో గోడను తాకుతుంది; రెండో రెక్క పొడవు ఐదు మూరలు, అది మొదటి కెరూబు రెక్కల్లో ఒకదాన్ని తాకుతుంది. **13** చాపివున్న ఆ కెరూబుల రెక్కలు 20 మూరల పొడవు ఉన్నాయి. ఆ కెరూబులు తమ పాదాల మీద నిలబడి ఉన్నాయి. వాటి ముఖాలు లోపలి వైపుకు* తిరిగివున్నాయి.

**14** అంతేకాదు అతను నీలంరంగు దారంతో, ఊదారంగు ఉన్నితో, ముదురు ఎరుపు రంగు దారంతో, నాణ్యమైన వస్త్రంతో తెరను[g] తయారుచేయించి, దానిమీద కెరూబు బొమ్మల్ని కుట్టించాడు.[h]

**15** తర్వాత అతను మందిరం ముందు భాగంలో రెండు స్తంభాల్ని[i] చేయించాడు. వాటి ఎత్తు 35 మూరలు, ఒక్కో స్తంభం మీద ఉన్న శీర్షం ఎత్తు ఐదు మూరలు.[j] **16** అతను గొలుసుల్ని చేయించి శీర్షాల చుట్టూ వేలాడదీయించాడు, అతను 100 దానిమ్మ పండ్లను

---

**2:18** *లేదా “బరువులు మోసేవాళ్లుగా.” **3:1** *పదకోశం చూడండి. **3:3** *అప్పట్లో ఒక ప్రామాణిక మూర 44.5 సెంటీమీటర్లతో (17.5 అంగుళాలతో) సమానం; అయితే “పాత కొలత” అనేది 51.8 సెంటీమీటర్లతో (20.4 అంగుళాలతో) సమానమైన పొడవైన మూరను సూచిస్తుందని కొందరి అభిప్రాయం. అనుబంధం B14 చూడండి. **3:4** *ఇది ఏ కొలతో ఖచ్చితంగా చెప్పలేం.

**3:8** *అప్పట్లో ఒక తలాంతు 34.2 కిలోలతో సమానం. అనుబంధం B14 చూడండి. **3:9** *అప్పట్లో ఒక షెకెల్ 11.4 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి. **3:13** *అంటే, పవిత్ర స్థలం వైపుకు.

---

**2వ అధ్యా.**
a 1ది 22:2
b 2ది 8:7, 8
c 1రా 5:17, 18; 1ది 22:15
d 1రా 5:15, 16

**3వ అధ్యా.**
e ఆది 22:2, 14
f 2స 24:18; 1ది 21:22
g 1రా 6:1; 1రా 6:37
h 2స 24:25; 1ది 21:18
i 1రా 6:2
j 1రా 6:3
k 1రా 6:15, 22
l 1రా 6:29
m 1రా 6:21
n 1ది 29:2, 8
o 1ది 29:3, 4

**2వ వరుస**
a నిర్గ 26:29
b నిర్గ 26:1; 1రా 6:29
c నిర్గ 26:33; 1రా 8:6; హెబ్రీ 9:24
d 1రా 6:20
e 1రా 6:23-28
f 1రా 8:6; 1ది 28:18
g మత్త 27:51; హెబ్రీ 10:19, 20
h నిర్గ 26:31, 33
i 2రా 25:13
j 1రా 7:15-22; 2రా 25:17; 2ది 4:11-13; యిర్మీ 52:22, 23

చేయించి ఆ గొలుసులకు తగిలించాడు.
**17** అతను ఆలయం ముందు భాగంలో కుడి
వైపు* ఒక స్తంభాన్ని, ఎడమవైపు# ఒక స్తంభాన్ని
నిలబెట్టించాడు. అతను కుడివైపు స్తంభానికి
యాకీను△ అని, ఎడమవైపు స్తంభానికి
బోయజు⊠ అని పేరుపెట్టాడు.

**4** తర్వాత అతను* రాగి బలిపీఠం[a] చేయిం
చాడు. దాని పొడవు 20 మూరలు, వెడల్పు
20 మూరలు, ఎత్తు 10 మూరలు.
**2** అతను లోహంతో సముద్రం*[b] పోత పోయిం
చాడు. అది గుండ్రంగా ఉంది, అది ఒక
అంచు నుండి ఇంకో అంచు వరకు 10 మూరలు
ఉంది, దాని ఎత్తు 5 మూరలు, దాని చుట్టు
కొలత 30 మూరలు.#[c] **3** దాని కింద, అలాగే
చుట్టూరా గుండ్రటి అలంకారాలు[d] ఉన్నాయి.
మూరకు పది చొప్పున అవి సముద్రం చుట్టూరా
ఉన్నాయి. ఆ అలంకారాలు రెండు వరుసల్లో
ఉన్నాయి. అవి సముద్రంతో కలిపి పోత పోయ
బడ్డాయి. **4** ఆ సముద్రం 12 ఎద్దుల మీద
ఉంది;[e] 3 ఎద్దులు ఉత్తరం వైపుకు, 3 ఎద్దులు
పడమటి వైపుకు, 3 ఎద్దులు దక్షిణం వైపుకు, 3
ఎద్దులు తూర్పు వైపుకు తిరిగి ఉన్నాయి; వాటి
మీద సముద్రం ఉంది. ఎద్దుల వెనక భాగాలు
మధ్యవైపుకు ఉన్నాయి. **5** సముద్రం బెత్తెడు*
మందం ఉంది; దాని అంచు గిన్నె అంచులా,
వికసించిన కలువ పువ్వులా చేయబడింది. ఆ
జలాశయంలో 3,000 బాత్ కొలతల# నీళ్లు
పడతాయి.
**6** అంతేకాదు, అతను పది గంగాళాలు
చేయించి కుడివైపు ఐదు, ఎడమవైపు ఐదు
పెట్టించాడు.[f] వాటిలోని నీళ్లతో దహనబలికి
ఉపయోగించేవాటిని కడిగేవాళ్లు.[g] సముద్రాన్ని
మాత్రం యాజకులు కాళ్లూచేతులు కడుక్కోవ
డానికి ఉపయోగించేవాళ్లు.[h]

**3:17** *లేదా "దక్షిణం వైపు." #లేదా "ఉత్తరం వైపు." △"ఆయన [అంటే, యెహోవా] గట్టిగా స్థిర పర్చాలి" అని అర్థం. ⊠బహుశా "శక్తితో" అనే అర్థం ఉండవచ్చు. **4:1** *అంటే, సొలొమోను. **4:2** *లేదా "జలాశయం." #లేదా "దాన్ని చుట్టడానికి 30 మూరల కొలనూలు పట్టింది." **4:5** *దాదాపు 7.4 సెంటీమీటర్లు (2.9 అంగుళాలు). అనుబంధం B14 చూడండి. #అప్పట్లో ఒక బాత్ 22 లీటర్లతో సమానం. అనుబంధం B14 చూడండి.

**4వ అధ్యా.**
a నిర్గ 38:1, 2; 1రా 8:22
b నిర్గ 30:20; నిర్గ 38:8
c 1రా 7:23-26
d 1రా 6:18
e యిర్మీ 52:20
f 1రా 7:38, 39
g లేవీ 1:9; లేవీ 9:14
h నిర్గ 29:4

**2వ వరుస**
a 1ది 28:12, 15
b నిర్గ 37:17
c నిర్గ 40:24
d 2ది 4:19
e నిర్గ 27:9; లేవీ 6:16; 1రా 6:36
f 1రా 7:12
g 1రా 7:39
h నిర్గ 27:3
i 1రా 7:40-46
j 2ది 3:17
k 1రా 7:17
l 1రా 7:20
m యిర్మీ 52:22
n 1రా 7:27, 38
o 1రా 7:23, 25
p నిర్గ 38:3
q 2ది 2:13, 14
r యెహో 13:27, 28
s 1రా 7:47; 1ది 22:3, 14; యిర్మీ 52:20
t 2రా 24:13
u నిర్గ 37:25, 26; ప్రక 8:3
v నిర్గ 25:23, 24; 1రా 7:48-50; 2ది 4:8

**7** తర్వాత అతను, నిర్దేశించబడిన ప్రకారం[a]
పది బంగారు దీపస్తంభాల్ని[b] చేయించి ఆల
యంలో కుడివైపు ఐదు, ఎడమవైపు ఐదు
పెట్టించాడు.[c]
**8** అతను పది బల్లల్ని కూడా చేయిం
చాడు. అతను వాటిని ఆలయంలో కుడివైపు
ఐదు, ఎడమవైపు ఐదు పెట్టించాడు;[d] అంతేకాదు
అతను 100 బంగారు గిన్నెల్ని చేయించాడు.
**9** తర్వాత అతను యాజకుల ప్రాంగణాన్ని,[e]
గొప్ప ప్రాంగణాన్ని,[f] వాటి కోసం తలుపుల్ని
చేయించి, ఆ తలుపుల్ని రాగి రేకుతో కప్పించాడు.
**10** అతను సముద్రాన్ని కుడివైపున ఆగ్నేయ
దిక్కులో పెట్టించాడు.[g]
**11** హీరాము, బూడిదను ఎత్తే బాల్చీల్ని,
పారల్ని, గిన్నెల్ని[h] కూడా చేశాడు.
అలా హీరాము సత్యదేవుని మందిరం విష
యంలో సొలొమోను రాజు చేయమన్న
పనిని పూర్తిచేశాడు. అతను వీటిని చేశాడు:[i]
**12** రెండు స్తంభాలు,[j] రెండు స్తంభాల మీదున్న
గుండ్రటి స్తంభ శీర్షాలు; రెండు స్తంభాల మీదున్న
రెండు గుండ్రటి శీర్షాల్ని కప్పడానికి రెండు అల్లి
కలు;[k] **13** స్తంభాల మీదున్న రెండు గుండ్రటి
శీర్షాల్ని కప్పే రెండు అల్లికల్లో ఒక్కో అల్లిక
కోసం రెండు వరుసల దానిమ్మ పండ్ల[l] చొప్పున
మొత్తం 400 దానిమ్మ పండ్లు;[m] **14** పది
బండ్లు,* బండ్ల మీదున్న పది గంగాళాలు;[n]
**15** సముద్రం, దాని కిందవున్న 12 ఎద్దులు;[o]
**16** బాల్చీలు, పారలు, ముళ్ల గరిటెలు,[p] వాటికి
సంబంధించిన పాత్రలన్నీ; యెహోవా మందిరం
కోసం సొలొమోను రాజు చేయమన్నట్టు హూరా
మబీవు[q] వీటిని మెరుగుపెట్టిన రాగితో చేశాడు.
**17** రాజు వాటిని యొర్దాను ప్రాంతంలో సుక్కో
తుకు,[r] జెరేదాకు మధ్య బంకమట్టి అచ్చుల్లో
పోత పోయించాడు. **18** సొలొమోను ఈ
పాత్రలన్నిటినీ పెద్ద సంఖ్యలో చేయించాడు. రాగి
ఎంత ఉపయోగించబడిందో తెలియలేదు.[s]
**19** సత్యదేవుని మందిరం కోసం సొలొమోను
వీటన్నిటినీ చేయించాడు:[t] బంగారు ధూప
వేదిక,[u] సముఖపు రొట్టెల* కోసం బల్లలు;[v]

**4:14** *లేదా "నీటి బండ్లు." **4:19** *లేదా "సన్నిధి రొట్టెల."

**20** నియమం ప్రకారం అత్యంత లోపలి గది
ఎదుట వెలిగించడానికి స్వచ్ఛమైన బంగారు
దీపస్తంభాలు, వాటి దీపాలు;[a] **21** బంగా
రంతో, అంటే అత్యంత స్వచ్ఛమైన బంగారంతో
చేసిన వికసించిన పువ్వులు, దీపాలు, పట్టు
కార్లు; **22** స్వచ్ఛమైన బంగారంతో చేసిన
ఒత్తులు కత్తిరించే కత్తెరలు, పాత్రలు, గిన్నెలు,
నిప్పు పాత్రలు; అతను అతి పవిత్ర స్థలం తలు
పుల్ని,[b] ఆలయ మందిరపు* తలుపుల్ని బంగా
రంతో చేయించాడు.[c]

**5** అలా సొలొమోను యెహోవా మందిరా
నికి సంబంధించి చేయాల్సిన పని అంత
టినీ పూర్తి చేశాడు.[d] తర్వాత అతను, తన
తండ్రి దావీదు ప్రతిష్ఠించిన* వాటిని[e] మందిరం
లోకి తీసుకొచ్చాడు; అతను వెండిబంగారాల్ని,
వస్తువులన్నిటినీ సత్యదేవుని మందిర ఖజానాల్లో
పెట్టాడు.[f] **2** అప్పుడు సొలొమోను ఇశ్రా
యేలు పెద్దల్ని, గోత్ర పెద్దలందర్నీ, ఇశ్రాయేలు
పూర్వీకుల కుటుంబాల ప్రధానుల్ని సమావేశ
పర్చాడు. వాళ్లు దావీదు నగరం నుండి,[g] అంటే
సీయోను నుండి యెహోవా ఒప్పంద* మందసాన్ని
తీసుకురావడానికి యెరూషలేముకు వచ్చారు.[h]
**3** ఏడో నెలలో జరిగే పండుగ* సమయంలో[i]
ఇశ్రాయేలీయులందరూ రాజు ముందు సమావేశ
మయ్యారు.

**4** అలా ఇశ్రాయేలు పెద్దలందరూ వచ్చి
నప్పుడు లేవీయులు మందసాన్ని ఎత్తారు.[j]
**5** వాళ్లు మందసాన్ని, ప్రత్యక్షగుడారాన్ని,[k] గుడా
రంలోని పవిత్ర పాత్రలన్నిటినీ తీసుకొచ్చారు.
యాజకులు, లేవీయులు* వాటిని తీసుకొచ్చారు.
**6** అప్పుడు సొలొమోను రాజు, అలాగే అతని
దగ్గరికి పిలిపించబడిన ఇశ్రాయేలు సమాజ
మంతా మందసం ముందు ఉన్నారు. అప్పుడు
లెక్కపెట్టలేనన్ని గొర్రెల్ని, పశువుల్ని బలి అర్పిం
చారు.[l] **7** తర్వాత యాజకులు యెహోవా
ఒప్పంద మందసాన్ని దాని స్థానంలోకి, అంటే
మందిరంలోని అత్యంత లోపలి గది అయిన
అతి పవిత్ర స్థలంలోకి తీసుకొచ్చి, కెరూబుల
రెక్కల కింద ఉంచారు.[a] **8** కెరూబుల రెక్కలు
మందసం మీదికి చాపబడి ఉన్నాయి. ఆ కెరూ
బులు మందసాన్ని, దాని కర్రల్ని[b] కప్పేశాయి.
**9** ఆ కర్రలు ఎంత పొడవుగా ఉన్నాయంటే వాటి
కొనలు అత్యంత లోపలి గదికి ఎదురుగా ఉన్న
పవిత్ర స్థలం నుండి కనబడేవి, కానీ బయటి నుండి
కనబడేవి కావు. అవి ఈ రోజు వరకు అక్కడే
ఉన్నాయి. **10** మందసంలో రెండు పలకలు
తప్ప ఇంకేమీ లేవు. ఇశ్రాయేలీయులు ఐగుప్తు
నుండి బయటికి వస్తున్నప్పుడు,[c] యెహోవా
వాళ్లతో ఒప్పందం చేసిన సమయంలో,[d] హోరేబు
దగ్గర మోషే ఆ రెండు పలకల్ని మందసంలో
ఉంచాడు.[e]

**11** యాజకులు పవిత్ర స్థలం నుండి బయ
టికి వచ్చినప్పుడు (అక్కడున్న అన్ని విభా
గాల[f] యాజకులు తమను తాము పవిత్రపర్చు
కున్నారు),[g] **12** ఆసాపుకు,[h] హేమానుకు,[i]
యెదూతూనుకు,[j] అలాగే వాళ్ల కుమారులకు,
సహోదరులకు చెందిన లేవి గాయకులందరూ[k]
నాణ్యమైన వస్త్రాలు వేసుకొని తాళాలు, తంతి
వాద్యాలు, వీణలు* పట్టుకొని ఉన్నారు; వాళ్లు
బలిపీఠానికి తూర్పు వైపున నిలబడివు
న్నారు. వాళ్లతోపాటు 120 మంది యాజకులు
బాకాలు ఊదుతున్నారు.[l] **13** బాకాలు ఊదే
వాళ్లు, గాయకులు ఒకే స్వరంతో యెహోవాను
స్తుతిస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు; “ఆయన
మంచివాడు; ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది”[m] అని వాళ్లు యెహోవాను స్తుతిస్తు
న్నప్పుడు బాకాల, తాళాల, ఇతర సంగీత
వాద్యాల శబ్దం మారుమోగుతోంది; అప్పుడు,
యెహోవా మందిరం మేఘంతో నిండిపోయింది.[n]
**14** ఆ మేఘం వల్ల యాజకులు అక్కడ నిల
బడి సేవ చేయలేకపోయారు, ఎందుకంటే సత్య
దేవుని మందిరం యెహోవా మహిమతో నిండిపో
యింది.[o]

**6** అప్పుడు సొలొమోను ఇలా అన్నాడు:
“యెహోవా, నువ్వు దట్టమైన చీకట్లో నివ
సిస్తావని చెప్పావు.[p] **2** ఇప్పుడు నేను నీ కోసం

---

4:22 *ఇది పవిత్ర స్థలాన్ని సూచిస్తోంది. 5:1 *లేదా “పవిత్రపర్చిన.” 5:2 *లేదా “నిబంధన.” 5:3 *అంటే, పర్ణశాలల పండుగ. 5:5 *లేదా “లేవీయులైన యాజకులు.”

5:12 *ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు.

---

**4వ అధ్యా.**
a నిర్గ 25:31, 37
b 1రా 6:31, 32
c 1రా 6:33-35

**5వ అధ్యా.**
d 1రా 6:38
e 1ది 22:14
f 1రా 7:51; 1ది 26:26
g 2స 6:12; 2ది 1:4
h కీర్త 2:6
i లేవీ 23:34; 2ది 7:8
j నిర్గ 25:14; సం 4:15; 1రా 8:3-5; 1ది 15:2, 15
k నిర్గ 40:35; సం 4:29, 31
l 2స 6:13

**2వ వరుస**
a 1రా 6:20, 23
b నిర్గ 25:14
c నిర్గ 19:1
d నిర్గ 19:5; నిర్గ 24:7
e నిర్గ 34:1; నిర్గ 40:20
f 1ది 24:1
g సం 8:21
h 1ది 6:31, 39
i 1ది 6:31, 33
j 1ది 16:41; 1ది 25:1, 6; 1ది 25:3
k 1ది 15:16
l 1ది 15:24
m 1ది 16:34
n నిర్గ 40:34, 35; 1రా 8:10, 11
o 2ది 7:1, 2; యెహె 10:4; ప్రక 21:23

**6వ అధ్యా.**
p నిర్గ 20:21; 1రా 8:12, 13; కీర్త 97:2

ఒక ఉన్నతమైన మందిరాన్ని, నువ్వు శాశ్వతంగా నివసించడానికి ఒక నివాస స్థలాన్ని నిర్మించాను.”[a]

**3** తర్వాత రాజు ప్రజలవైపు తిరిగి, ఇశ్రాయేలు సమాజమంతా నిలబడి ఉండగా వాళ్లందర్నీ దీవించడం మొదలుపెట్టాడు.[b] **4** అతను ఇలా అన్నాడు: “తన నోటితో నా తండ్రైన దావీదుకు వాగ్దానం చేసి, తన చేతితో దాన్ని నెరవేర్చిన ఇశ్రాయేలు దేవుడైన యెహోవా స్తుతించబడాలి. ఆయన ఇలా వాగ్దానం చేశాడు, **5** ‘నేను నా ప్రజల్ని ఐగుప్తు దేశం నుండి బయటికి తీసుకొచ్చినప్పటి నుండి, నా పేరు అక్కడ ఉండేలా ఒక మందిరం[c] కట్టడానికి ఇశ్రాయేలు గోత్రాలన్నిట్లో నేను ఏ నగరాన్నీ ఎంచుకోలేదు; అలాగే నా ప్రజలైన ఇశ్రాయేలీయుల మీద నాయకునిగా నేను ఎవ్వర్నీ ఎంచుకోలేదు. **6** కానీ నా పేరు అక్కడ ఉండేలా నేను యెరూషలేమును[d] ఎంచుకున్నాను; నా ప్రజలైన ఇశ్రాయేలీయుల మీద నాయకునిగా దావీదును ఎంచుకున్నాను.’[e] **7** ఇశ్రాయేలు దేవుడైన యెహోవా పేరు కోసం ఒక మందిరం కట్టాలని నా తండ్రైన దావీదు తన హృదయంలో కోరుకున్నాడు.[f] **8** కానీ యెహోవా నా తండ్రైన దావీదుతో ఇలా అన్నాడు, ‘నా పేరు కోసం ఒక మందిరం కట్టాలని నీ హృదయంలో కోరుకున్నావు, అది మంచిదే. **9** అయితే, ఆ మందిరాన్ని నువ్వు కట్టవు, నీకు పుట్టబోయే* నీ కుమారుడు నా పేరు కోసం ఒక మందిరాన్ని కడతాడు.’[g] **10** యెహోవా తన వాగ్దానాన్ని నెరవేర్చాడు. యెహోవా వాగ్దానం చేసినట్టే,[h] నా తండ్రైన దావీదు స్థానంలో నేను రాజునై, ఇశ్రాయేలు సింహాసనం మీద కూర్చున్నాను.[i] ఇశ్రాయేలు దేవుడైన యెహోవా పేరు కోసం మందిరాన్ని కూడా కట్టాను, **11** యెహోవా ఇశ్రాయేలు ప్రజలతో చేసిన ఒప్పందపు రాతి పలకలు ఉన్న మందసాన్ని[j] నేను అక్కడ ఉంచాను.”

**12** తర్వాత సొలొమోను ఇశ్రాయేలు సమాజమంతా చూస్తుండగా, యెహోవా బలిపీఠం ఎదుట నిలబడి ఆకాశం వైపు చేతులు చాపాడు.[k] **13** (సొలొమోను ఒక రాగి వేదిక చేయించి, దాన్ని ప్రాంగణం[a] మధ్యలో పెట్టించాడు. దాని పొడవు ఐదు మూరలు,* వెడల్పు ఐదు మూరలు, ఎత్తు మూడు మూరలు; అతను దాని మీద నిలబడ్డాడు.) అతను ఇశ్రాయేలు సమాజమంతా చూస్తుండగా మోకాళ్లూని ఆకాశం వైపు చేతులు చాపి,[b] **14** ఇలా అన్నాడు: “ఇశ్రాయేలు దేవా, యెహోవా, ఆకాశంలో గానీ భూమ్మీద గానీ నీలాంటి దేవుడు లేడు. నిండు హృదయంతో నీ ముందు నడుచుకునే నీ సేవకుల విషయంలో నువ్వు నీ ఒప్పందానికి కట్టుబడివుంటావు, వాళ్ల మీద విశ్వసనీయ ప్రేమ చూపిస్తావు.[c] **15** నీ సేవకుడైన నా తండ్రి దావీదుకు నువ్వు చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నావు.[d] నీ నోటితో నువ్వే ఆ వాగ్దానం చేశావు, ఈ రోజు దాన్ని నీ చేతితో నెరవేర్చావు.[e] **16** ఇశ్రాయేలు దేవా, యెహోవా, నువ్వు నీ సేవకుడైన నా తండ్రి దావీదుకు చేసిన ఈ వాగ్దానాన్ని ఇప్పుడు నిలబెట్టుకో: ‘నువ్వు నా ఎదుట నడుచుకున్నట్టు, నీ కుమారులు కూడా నా ధర్మశాస్త్రం ప్రకారం నడుస్తూ తమ ప్రవర్తన విషయంలో జాగ్రత్తగా ఉంటే, ఇశ్రాయేలు సింహాసనం మీద నా ఎదుట కూర్చునే ఒక వ్యక్తి నీ వంశంలో ఎప్పుడూ ఉంటాడు’[f] అని నువ్వు అన్నావు.[g] **17** ఇశ్రాయేలు దేవా, యెహోవా, నీ సేవకుడైన దావీదుకు నువ్వు చేసిన ఆ వాగ్దానాన్ని నెరవేర్చు.

**18** “అయితే, దేవుడు నిజంగా మనుషులతో భూమ్మీద నివసిస్తాడా?[h] ఇదిగో! ఆకాశ మహాకాశాలే నీకు సరిపోవు;[i] అలాంటిది, నేను కట్టించిన ఈ మందిరం ఎలా సరిపోతుంది?[j] **19** నా దేవా, యెహోవా, ఇప్పుడు నీ సేవకుని ప్రార్థనను, అనుగ్రహం కోసం చేసే విన్నపాన్ని ఆలకించు; సహాయం కోసం నీ సేవకుడు పెట్టే మొరను, నీ ఎదుట చేస్తున్న ప్రార్థనను విను. **20** నీ పేరు అక్కడ ఉంటుందని నువ్వు ఏ మందిరం గురించైతే చెప్పావో,[k] దానివైపుకు తిరిగి నీ సేవకుడు చేసే ప్రార్థనను వినేలా నీ కళ్లు రాత్రింబగళ్లు ఈ మందిరాన్ని కనిపెట్టుకొని

6:9 *అక్ష., “నీ గర్భవాసం నుండి వచ్చే.”

6:13 *అప్పట్లో ఒక మూర 44.5 సెంటీమీటర్లతో (17.5 అంగుళాలతో) సమానం. అనుబంధం B14 చూడండి.

**6వ అధ్యా.**
a కీర్త 132:13, 14
b 1రా 8:14-21
c ద్వితీ 12:5, 6
d కీర్త 48:1
e 2స 7:8; 1ది 28:4
f 2స 7:2; 1రా 5:3
g 1ది 17:4
h 1ది 17:11
i 1ది 28:5; 1ది 29:23
j నిర్గ 40:20; 1రా 8:9
k 1రా 8:22

**2వ వరుస**
a 1రా 6:36
b 1రా 8:54
c ద్వితీ 7:9; 1రా 8:23-26
d 1రా 3:6
e 2స 7:12, 13; 1ది 22:10
f కీర్త 132:12
g 1రా 2:4
h అపొ 7:48
i 2ది 2:6; యెష 40:12; అపొ 17:24
j 1రా 8:27-30; యెష 66:1
k ద్వితీ 26:2

ఉండాలి. 21 సహాయం కోసం నీ సేవకుడు
చేసే విన్నపాల్ని, ఈ స్థలం వైపు తిరిగి నీ
ప్రజలైన ఇశ్రాయేలీయులు చేసే విన్నపాల్ని[a]
విను, నువ్వు నీ నివాస స్థలమైన పరలోకం నుండి
వినాలి;[b] అవును, నువ్వు విని క్షమించాలి.[c]

22 “ఒక వ్యక్తి తన తోటివాడి విషయంలో
తప్పు చేశాడని నిందించబడితే, ఆ తోటివాడు
అతనితో ఒట్టు* వేయించవచ్చు. అతను తాను
ఒట్టు వేసిన కారణంగా ఈ మందిరంలోని నీ బలి
పీఠంముందుకు వచ్చినప్పుడు, 23 నువ్వు పర
లోకం నుండి విని నీ సేవకులకు న్యాయం తీర్చాలి.
దుష్టుడికి తగిన ప్రతిఫలం ఇచ్చి, అతను చేసిన
తప్పును అతని తలమీదికే రప్పించాలి;[d] నీతి
మంతుణ్ణి నిర్దోషిగా* తీర్పుతీర్చి, అతని నీతిని
బట్టి అతనికి ప్రతిఫలం ఇవ్వాలి.[e]

24 “నీ ప్రజలైన ఇశ్రాయేలీయులు నీకు వ్యతి
రేకంగా పాపం చేస్తూ ఉండడం వల్ల శత్రువు
చేతిలో ఓడిపోయినప్పుడు,[f] వాళ్లు నీ దగ్గ
రికి తిరిగొచ్చి నీ పేరును మహిమపర్చి,[g] అను
గ్రహం కోసం ఈ మందిరంలో ప్రార్థించి[h] మొర
పెట్టుకుంటే, 25 నువ్వు పరలోకం[i] నుండి
విని, నీ ప్రజలైన ఇశ్రాయేలీయుల పాపాన్ని
క్షమించి, వాళ్లకూ వాళ్ల పూర్వీకులకూ నువ్వు
ఇచ్చిన దేశానికి వాళ్లను వెనక్కి తీసుకురావాలి.[j]

26 “వాళ్లు నీకు వ్యతిరేకంగా పాపం చేస్తూ
ఉండడం వల్ల ఆకాశం మూయబడి వర్షాలు కుర
వనప్పుడు,[k] నువ్వు వాళ్లను బాధించిన కార
ణంగా వాళ్లు ఈ స్థలం వైపు తిరిగి ప్రార్థించి, నీ
పేరును మహిమపర్చి, తమ పాపాల నుండి
వెనక్కి తిరిగితే, 27 నువ్వు పరలోకం నుండి
విని, నీ సేవకులూ నీ ప్రజలూ అయిన
ఇశ్రాయేలీయుల పాపాన్ని క్షమించాలి, వాళ్లు
నడవాల్సిన మంచి మార్గం గురించి వాళ్లకు ఉప
దేశించాలి;[l] నీ ప్రజలకు నువ్వు వారసత్వంగా
ఇచ్చిన నీ దేశంలో వర్షం కురిపించాలి.

28 “దేశంలో కరువు[m] గానీ, తెగులు[n] గానీ,
వడగాలి గానీ, మొక్కల తెగులు*[o] గానీ, మిడతల

6:22 *ఇక్కడ ఒట్టు అని అనువదించిన హీబ్రూ పదంలో, తప్పుగా ఒట్టువేయడం వల్ల వచ్చే శిక్ష కూడా ఉంది. 6:23 *అక్ష., “నీతిమంతునిగా.” 6:28 *అక్ష., “బూజు.”

**6వ అధ్యా.**
a దాని 6:10
b 2రా 19:20; 2ది 30:27
c 2ది 7:12-14; మీకా 7:18
d యోబు 34:11
e యెష 3:10, 11; యెహె 18:20
f లేవీ 26:14, 17; యెహో 7:8, 11
g దాని 9:3, 19
h ఎజ్రా 9:5
i యెష 57:15
j కీర్త 106:47
k ద్వితీ 28:23; యెహె 14:13
l యెష 30:20, 21; యెష 54:13
m రూతు 1:1
n ద్వితీ 28:21, 22
o ఆమో 4:9

**2వ వరుస**
a ద్వితీ 28:38; యోవే 1:4
b 2ది 32:1
c దాని 6:10
d 2ది 20:5, 6
e 2ది 33:13
f కీర్త 130:4
g 1ది 28:9; యిర్మీ 11:20
h నిర్గ 12:48; రూతు 1:16; 2రా 5:15; యెష 56:6, 7; అపొ 8:27
i కీర్త 22:27; కీర్త 46:10
j యెహో 8:1; న్యా 1:1, 2; 1స 15:3
k 2ది 14:11
l యెష 37:36

దండు గానీ, తిండిబోతు మిడతలు*[a] గానీ
వస్తే; లేదా శత్రువులు వాళ్ల దేశంలోని ఏ నగ
రాన్నైనా ముట్టడిస్తే,[b] లేదా వేరే ఏదైనా తెగులు
గానీ రోగం గానీ వస్తే; 29 ఏ మనిషి గానీ
నీ ప్రజలైన ఇశ్రాయేలీయులందరూ గానీ (ఎందు
కంటే, ప్రతీ ఒక్కరికి వాళ్లవాళ్ల వేదన, బాధ
తెలుసు) ఈ మందిరం వైపు చేతులు చాపి[c]
ఎలాంటి ప్రార్థన చేసినా,[d] అనుగ్రహం కోసం
ఎలాంటి విన్నపం చేసినా,[e] 30 నువ్వు నీ
నివాస స్థలమైన పరలోకం నుండి విని,
క్షమించాలి;[f] ప్రతీ ఒక్కరికి వాళ్లవాళ్ల ప్రవర్తన
అంతటినిబట్టి ప్రతిఫలం ఇవ్వాలి. ఎందుకంటే
వాళ్ల హృదయం నీకు తెలుసు (మనిషి
హృదయం నిజంగా నీకు మాత్రమే తెలుసు),[g]
31 అప్పుడు నువ్వు మా పూర్వీకులకు ఇచ్చిన
దేశంలో తాము బ్రతికినంత కాలం నీ మార్గాల్లో
నడుస్తూ నీకు భయపడతారు.

32 “అంతేకాదు, నీ ప్రజలుకాని వాళ్లు,
అంటే ఇశ్రాయేలీయులుకాని విదేశీయులు ఎవ
రైనా నీ గొప్ప పేరు* గురించి, నీ బలమైన చెయ్యి
గురించి, చాచిన బాహువు గురించి విని దూర
దేశం నుండి వస్తే,[h] వాళ్లు వచ్చి ఈ మందిరం
వైపు తిరిగి ప్రార్థిస్తే, 33 నువ్వు నీ నివాస స్థల
మైన పరలోకం నుండి విని, ఆ విదేశీయులు
నిన్ను కోరేవన్నీ నువ్వు చేయాలి. అప్పుడు
భూమ్మీది దేశాలవాళ్లందరూ నీ పేరును
తెలుసుకొని,[i] నీ ప్రజలైన ఇశ్రాయేలీయుల్లాగే
నీకు భయపడతారు. అలాగే నేను కట్టించిన
ఈ మందిరానికి నీ పేరు పెట్టబడిందని తెలుసు
కుంటారు.

34 “నువ్వు పంపించే దారిలో, నీ ప్రజలు
తమ శత్రువుల మీద యుద్ధానికి వెళ్లినప్పుడు,[j]
వాళ్లు నువ్వు ఎంచుకున్న ఈ నగరం వైపు, నీ
పేరు కోసం నేను కట్టించిన మందిరం వైపు
తిరిగి నీకు ప్రార్థిస్తే,[k] 35 వాళ్ల ప్రార్థనను, అను
గ్రహం కోసం వాళ్లు చేసే విన్నపాన్ని నువ్వు
పరలోకం నుండి విని వాళ్లకు న్యాయం చేయి.[l]

36 “వాళ్లు నీకు వ్యతిరేకంగా పాపం చేసి
నప్పుడు (ఎందుకంటే పాపం చేయని వ్యక్తి

6:28 *లేదా “గొల్లభామలు.” 6:32 *లేదా “ప్రఖ్యాతి.”

ఎవ్వరూ లేరు),[a] నీకు వాళ్లమీద ఎంతో కోప
మొచ్చి నువ్వు వాళ్లను శత్రువు చేతికి అప్పగిస్తే,
ఆ శత్రువు వాళ్లను దూరదేశానికి గానీ దగ్గరి
దేశానికి గానీ బందీలుగా తీసుకెళ్తే;[b] **37** వాళ్లు
బందీలుగా తీసుకెళ్లబడిన దేశంలో తమ తప్పు
తెలుసుకొని, నీ దగ్గరికి తిరిగొచ్చి, తాము బందీ
లుగా ఉన్న దేశంలో, 'మేము పాపం చేశాం, తప్పు
చేశాం; చెడ్డగా ప్రవర్తించాం' అంటూ అనుగ్రహం
కోసం నిన్ను వేడుకొని,[c] **38** తాము బందీ
లుగా తీసుకెళ్లబడిన దేశంలో వాళ్లు నిండు
హృదయంతో, నిండు ప్రాణంతో* నీ దగ్గరికి తిరి
గొచ్చి,[d] నువ్వు వాళ్ల పూర్వీకులకు ఇచ్చిన
దేశం వైపు, నువ్వు ఎంచుకున్న నగరం వైపు,
నీ పేరు కోసం నేను కట్టించిన ఈ మందిరం
వైపు తిరిగి నీకు ప్రార్థిస్తే,[e] **39** నువ్వు నీ
నివాస స్థలమైన పరలోకం నుండి వాళ్ల ప్రార్థ
నను, అనుగ్రహం కోసం వాళ్లు చేసే విన్నపాన్ని
విని వాళ్లకు న్యాయం చేసి,[f] నీకు వ్యతిరేకంగా
పాపం చేసిన నీ ప్రజల్ని క్షమించు.

**40** "నా దేవా, ఈ స్థలంలో* చేసే ప్రార్థనల
వైపు దయచేసి నీ దృష్టి నిలిపి, చెవులారా
ఆలకించు.[g] **41** యెహోవా దేవా, ఇప్పుడు నీ
బలాన్ని సూచించే నీ మందసంతోపాటు నీ
విశ్రాంతి స్థలంలోకి[h] ప్రవేశించు. యెహోవా
దేవా, నీ యాజకులు రక్షణను ధరించుకో
వాలి, నీ విశ్వసనీయులు నీ మంచితనాన్ని
బట్టి ఉల్లసించాలి.[i] **42** యెహోవా దేవా, నీ
అభిషిక్తుణ్ణి[j] తిరస్కరించకు. నీ సేవకుడైన
దావీదు మీద నీకున్న విశ్వసనీయ ప్రేమను
గుర్తుంచుకో."[k]

**7** సొలొమోను ప్రార్థన చేయడం ముగించ
గానే, ఆకాశం నుండి అగ్ని దిగివచ్చి[l]
దహనబలిని, బలుల్ని దహించేసింది, మందిరం
యెహోవా మహిమతో నిండిపోయింది.[m]
**2** యెహోవా మందిరం యెహోవా మహిమతో
నిండిపోవడంవల్ల యాజకులు యెహోవా మంది
రంలోకి ప్రవేశించలేకపోయారు.[n] **3** అగ్ని
దిగిరావడం, యెహోవా మహిమ మందిరం మీద
ఉండడం ఇశ్రాయేలు ప్రజలంతా చూస్తూ
ఉన్నారు; వాళ్లు కిందికి వంగి రాతి నేలపై
సాష్టాంగపడి, "ఎందుకంటే ఆయన మంచి
వాడు; ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది" అని అంటూ యెహోవాకు కృతజ్ఞతలు
చెప్పారు.

**4** అప్పుడు రాజు, అలాగే ప్రజలందరూ
యెహోవా ఎదుట బలులు అర్పించారు.[a]
**5** సొలొమోను రాజు 22,000 ఎద్దుల్ని, 1,20,
000 గొర్రెల్ని బలిగా అర్పించాడు. అలా
రాజు, ప్రజలందరూ సత్యదేవుని మందిరాన్ని
ప్రతిష్ఠించారు.[b] **6** అప్పుడు యాజకులు తమ
స్థానాల్లో నిలబడివున్నారు; లేవీయులు కూడా
యెహోవాకు పాటలు పాడేటప్పుడు ఉపయో
గించే వాద్యాలు పట్టుకొని నిలబడివున్నారు.[c]
(దావీదు వాళ్లతో* కలిసి స్తుతించేటప్పుడు,
"ఎందుకంటే ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్ప
టికీ ఉంటుంది" అని అంటూ యెహోవాకు కృత
జ్ఞతలు చెల్లించడానికి ఆ వాద్యాల్ని చేయిం
చాడు.) యాజకులు వాళ్ల ఎదురుగా బిగ్గరగా
బాకాలు ఊదుతున్నారు.[d] ఆ సమయంలో ఇశ్రా
యేలీయులందరూ నిలబడి ఉన్నారు.

**7** సొలొమోను దహనబలుల్ని,[e] సమాధాన
బలుల కొవ్విన భాగాల్ని అర్పించాల్సి ఉంది
కాబట్టి అతను యెహోవా మందిరం ఎదుట ఉన్న
ప్రాంగణం మధ్యభాగాన్ని పవిత్రపర్చాడు. ఎందు
కంటే సొలొమోను చేయించిన రాగి బలిపీఠం[f]
దహనబలులకు, ధాన్యార్పణలకు,[g] కొవ్విన
భాగాలకు సరిపోలేదు.[h] **8** ఆ సమయంలో
సొలొమోను ఇశ్రాయేలీయులందరితో, అంటే
లెబో-హమాతు# నుండి కింద ఐగుప్తు వాగు*
వరకు[i] ఉన్న గొప్ప సమాజంతో కలిసి ఏడు
రోజుల పాటు పండుగ ఆచరించాడు.[j] **9** వాళ్లు
బలిపీఠం ప్రతిష్ఠాపనను ఏడురోజులు, పండు
గను ఏడురోజులు జరుపుకున్నారు; ఎనిమిదో
రోజున* ప్రత్యేక సమావేశం జరుపుకున్నారు.[k]
**10** సొలొమోను ఏడో నెల 23వ రోజున ప్రజల్ని
వాళ్ల ఇళ్లకు పంపించాడు. యెహోవా దావీదు
మీద, సొలొమోను మీద, తన ప్రజలైన ఇశ్రాయే

**6:38; 7:8** *పదకోశం చూడండి. **6:40** *లేదా "ఈ స్థలానికి సంబంధించి."

**7:6** *లేవీయుల్ని సూచిస్తుండవచ్చు. **7:8** #లేదా "హమాతు ప్రవేశ ద్వారం." **7:9** *పండుగ తర్వాతి రోజు, లేదా 15వ రోజు.

**6వ అధ్యా.**
a కీర్త 130:3; ప్రస 7:20; రోమా 3:23
b లేవీ 26:34; 1రా 8:46-50; దాని 9:7
c లేవీ 26:40; ఎజ్రా 9:6; నెహె 1:6; కీర్త 106:6; దాని 9:5
d ద్వితీ 30:1-3; 1స 7:3; దాని 9:2, 3
e దాని 6:10
f యిర్మీ 51:36, 37
g 2ది 7:15; 2ది 16:9; కీర్త 65:2; యెష 37:17
h 1ది 28:2
i కీర్త 65:4; కీర్త 132:8-10
j 1రా 1:34; కీర్త 18:50
k అపొ 13:34

**7వ అధ్యా.**
l లేవీ 9:24; 1ది 21:26
m నిర్గ 40:34, 35
n 1రా 8:11

**2వ వరుస**
a 1రా 8:62, 63
b ఎజ్రా 6:16
c 1ది 25:7; 2ది 5:11, 12
d 2ది 5:13
e లేవీ 1:3
f 2ది 4:1
g లేవీ 2:1
h లేవీ 4:8-10; 1రా 8:64-66
i సం 34:2, 5, 8
j లేవీ 23:34; ద్వితీ 16:13
k లేవీ 23:36

లీయుల మీద చూపించిన మంచితనాన్ని బట్టి
వాళ్లు ఉల్లాసంతో,[a] హృదయానందంతో తమ
ఇళ్లకు వెళ్లిపోయారు.[b]

**11** అలా సొలొమోను యెహోవా మంది
రాన్ని, రాజభవనాన్ని కట్టించడం పూర్తిచే
శాడు. యెహోవా మందిరానికి, తన రాజభ
వనానికి సంబంధించి అతను అనుకున్న ప్రతీది
విజయవంతంగా పూర్తిచేశాడు. **12** రాత్రిపూట
యెహోవా సొలొమోనుకు కలలో కనిపించి[c]
ఇలా అన్నాడు: “నేను నీ ప్రార్థన విన్నాను,
నా కోసం బలి అర్పించే మందిరంగా నేను ఈ
స్థలాన్ని ఎంచుకున్నాను.[d] **13** నేను ఆకాశం
మూయడం వల్ల వర్షాలు కురవనప్పుడు,
దేశాన్ని నాశనం చేయమని మిడతలకు* ఆజ్ఞా
పించినప్పుడు, నా ప్రజల మధ్యకు తెగులును
పంపించినప్పుడు, **14** నా పేరుతో పిలవ
బడిన నా ప్రజలు[e] తమను తాము తగ్గించు
కొని,[f] ప్రార్థించి నా కోసం వెదికి, తమ చెడు
మార్గాల్ని విడిచిపెడితే,[g] నేను పరలోకం నుండి
వాళ్ల ప్రార్థనలు విని వాళ్ల పాపాల్ని క్షమిస్తాను,
వాళ్ల దేశాన్ని బాగుచేస్తాను. **15** ఈ స్థలంలో
చేసే ప్రార్థనల మీద నా దృష్టి నిలుపు
తాను, వాటిని చెవులారా ఆలకిస్తాను. **16** నా
పేరు శాశ్వతంగా ఇక్కడ ఉండేలా నేను ఈ
మందిరాన్ని ఎంచుకొని, దాన్ని పవిత్రపర్చాను;[h]
నా దృష్టి, నా హృదయం ఎప్పుడూ ఇక్కడ
ఉంటాయి.[i]

**17** “నువ్వు నేను ఆజ్ఞాపించినవన్నీ చేస్తూ నీ
తండ్రి దావీదులా నా ఎదుట నడుచుకుంటే, నా
శాసనాలకు, తీర్పులకు లోబడితే, **18** ‘ఇశ్రా
యేలును పరిపాలించే వ్యక్తి నీ రాజవంశంలో
ఎప్పుడూ ఉంటాడు’[j] అని నేను నీ తండ్రి దావీ
దుతో ఒప్పందం చేసినట్టు[k] నీ రాజ్య సింహాస
నాన్ని స్థిరపరుస్తాను. **19** కానీ మీరు పక్కకు
మళ్లి, నేను మీకు ఇచ్చిన నా శాసనాల్ని, ఆజ్ఞల్ని
వదిలేస్తే, వెళ్లి వేరే దేవుళ్లను సేవించి వాటికి
మొక్కితే,[l] **20** నేను ఇశ్రాయేలీయులకు
ఇచ్చిన నా దేశం నుండి వాళ్లను పెకిలించి,[m]
నా పేరు కోసం నేను పవిత్రపర్చిన ఈ మంది
రాన్ని నా కళ్లముందు ఉండకుండా తీసేస్తాను,
అన్నిదేశాలు దాన్ని ఈసడించుకుంటాయి,* అప
హాస్యం చేస్తాయి.[a] **21** ఈ మందిరం శిథిలాల
దిబ్బ అవుతుంది. దీని పక్కన నుండి వెళ్లే ప్రతీ
ఒక్కరు ఆశ్చర్యంగా చూస్తూ,[b] ‘యెహోవా ఈ
దేశాన్ని, ఈ మందిరాన్ని ఎందుకు ఇలా
చేశాడు?’ అని చెప్పుకుంటారు.[c] **22** అప్పుడు
వాళ్లు ఇలా అంటారు, ‘ఎందుకంటే, వాళ్లు ఐగుప్తు
దేశం నుండి తమను బయటికి తీసుకొచ్చిన
తమ పూర్వీకుల దేవుడైన యెహోవాను విడిచి
పెట్టారు;[d] వేరే దేవుళ్లను హత్తుకొని వాటికి
మొక్కి, వాటిని సేవించారు.[e] అందుకే ఆయన
వాళ్ల మీద ఈ విపత్తునంతటినీ తీసుకొచ్చాడు.’ ”[f]

**8** సొలొమోను 20 సంవత్సరాల్లో యెహోవా
మందిరాన్ని, తన రాజభవనాన్ని కట్టిం
చడం పూర్తిచేశాడు.[g] **2** ఆ తర్వాత అతను
హీరాము[h] ఇచ్చిన నగరాల్ని మళ్లీ కట్టించి, ఇశ్రా
యేలీయులు* అక్కడ స్థిరపడేలా చేశాడు.
**3** అంతేకాదు, సొలొమోను హమాతు-సోబాకు
వెళ్లి దాన్ని స్వాధీనం చేసుకున్నాడు. **4** తర్వాత
అతను ఎడారిలో ఉన్న తద్మోరును, అలాగే
హమాతులో తాను కట్టించిన గోదాముల నగ
రాలన్నిటినీ[i] పటిష్ఠం చేశాడు. **5** అంతేకాదు
ఎగువ బేత్-హోరోను, దిగువ బేత్-హోరోను[j]
నగరాలకు ప్రాకారాలు కట్టించి, ద్వారాలు, అడ్డ
గడియలు అమర్చి వాటిని పటిష్ఠం చేశాడు,
**6** అలాగే బాలాతును,[k] తన గోదాముల నగ
రాలన్నిటినీ, రథాల నగరాలన్నిటినీ,[l] గుర్రపురౌ
తుల నగరాల్ని కట్టించాడు. సొలొమోను
యెరూషలేములో, లెబానోనులో, తన పరిపాలన
కింద ఉన్న దేశమంతటిలో తాను కోరుకున్న
ప్రతీది కట్టించాడు.

**7** ఇశ్రాయేలీయులుకాని హిత్తీయుల, అమో
రీయుల, పెరిజ్జీయుల, హివ్వీయుల, యెబూసీ
యుల[m] వంశస్థుల విషయానికొస్తే,[n] **8** అంటే
దేశంలో ఇశ్రాయేలీయులు నాశనం చేయని మిగి
లినవాళ్ల[o] విషయానికొస్తే, ఈ రోజు వరకు
సొలొమోను వాళ్లతో వెట్టిచాకిరి చేయిస్తు

**7వ అధ్యా.**
a ద్వితీ 16:15
b 2ది 6:41
c 2ది 1:7
d ద్వితీ 12:5, 6 కీర్త 78:68
e యెష 43:10
f లేవీ 26:41 2ది 33:12, 13
g యెష 55:7
h ద్వితీ 12:21
i 2ది 6:20
j 1రా 2:4
k కీర్త 89:28, 29
l నిర్గ 20:5
m ద్వితీ 4:25, 26 2రా 17:20

**2వ వరుస**
a ద్వితీ 28:37 యిర్మీ 24:9
b 2ది 29:8 దాని 9:12
c ద్వితీ 29:24, 25 2రా 25:8, 9 యిర్మీ 22:8, 9
d 2ది 15:2
e యెష 2:8 యిర్మీ 2:11
f 2ది 36:17

**8వ అధ్యా.**
g 1రా 6:37, 38 1రా 7:1
h 1రా 5:1
i 1రా 9:17-19
j యెహో 16:1, 3 1ది 7:24
k యెహో 19:44, 48
l 1రా 4:26
m ఆది 15:18-21 సం 13:29
n 1రా 9:20-23
o యెహో 15:63 యెహో 17:12

**7:13** *లేదా “గొల్లభామలకు.”

**7:20** *లేదా “దాని మీద సామెత చెప్పుకుంటాయి.”

**8:2** *అక్ష., “ఇశ్రాయేలు కుమారులు.”

న్నాడు.[a] 9 అయితే సొలొమోను ఇశ్రాయేలీ
యుల్లో ఎవర్నీ తన పని కోసం దాసులుగా
చేసుకోలేదు.[b] వాళ్లు అతని యోధులుగా, అతని
అధికారుల మీద అధిపతులుగా, అతని రథ
సారథుల మీద, గుర్రపురౌతుల మీద అధిపతు
లుగా ఉన్నారు.[c] 10 సొలొమోను రాజు దగ్గర
ముఖ్య ఉప పాలకులు 250 మంది ఉన్నారు,
వీళ్లు పనివాళ్ల మీద పర్యవేక్షకులు.[d]

11 సొలొమోను ఫరో కూతురి కోసం ఒక
భవనం కట్టించి,[e] ఆమెను దావీదు నగరం
నుండి ఆ భవనానికి తీసుకొచ్చాడు. అతను
ఇలా అనుకున్నాడు: "ఆమె నా భార్యే అయినా,
ఆమె ఇశ్రాయేలు రాజైన దావీదు రాజభవనంలో
ఉండకూడదు. ఎందుకంటే, యెహోవా మందసం
ఏ స్థలాలకు వచ్చిందో ఆ స్థలాలు పవిత్రమైనవి."[f]

12 తర్వాత సొలొమోను, వసారాకు[g] ఎదు
రుగా తాను కట్టించిన యెహోవా బలిపీఠం[h]
మీద యెహోవాకు దహనబలులు[i] అర్పించాడు.
13 మోషే ఇచ్చిన ఆజ్ఞ ప్రకారం అతను ప్రతీ
రోజు అర్పించాల్సిన బలుల్ని, విశ్రాంతి రోజుల్లో,[j]
అమావాస్య రోజుల్లో అర్పించాల్సిన బలుల్ని,[k]
సంవత్సరంలో మూడుసార్లు జరుపుకోవాల్సిన
నియామక పండుగల్లో,[l] అంటే పులవని రొట్టెల
పండుగలో,[m] వారాల పండుగలో,[n] పర్ణశాలల*
పండుగలో[o] అర్పించాల్సిన బలుల్ని అర్పించాడు.
14 అంతేకాదు, అతను తన తండ్రి దావీదు
పెట్టిన నియమం ప్రకారం, తమకు అప్పగిం
చబడిన సేవల్ని చేయడానికి యాజకుల విభా
గాల్ని[p] నియమించాడు; అలాగే ప్రతీరోజు జర
గాల్సిన పద్ధతి ప్రకారం దేవుణ్ణి స్తుతించడానికి,[q]
యాజకుల దగ్గర సేవ చేయడానికి లేవీ
యుల్ని వాళ్లవాళ్ల పనుల్లో నియమించాడు. తమ
తమ విభాగాల ప్రకారం ఆయా ద్వారాల దగ్గర
ద్వారపాలకుల్ని నియమించాడు.[r] సొలొమోను
ఇదంతా సత్యదేవుని సేవకుడైన దావీదు ఆజ్ఞ
ప్రకారం చేశాడు. 15 గోదాముల విషయంలో
గానీ ఇంకే విషయంలో గానీ రాజు యాజకులకు,
లేవీయులకు ఇచ్చిన ఆజ్ఞ నుండి వాళ్లు తప్పిపో
లేదు. 16 యెహోవా మందిరం పునాది వేయ
బడిన రోజు[a] నుండి అది పూర్తయ్యేంత వరకు
సొలొమోను పనులన్నీ ఒక క్రమపద్ధతిలో జరి
గాయి.* ఆ విధంగా యెహోవా మందిర నిర్మాణం
పూర్తయింది.

17 అప్పుడే సొలొమోను ఎదోము దేశంలో
సముద్ర తీరాన ఉన్న ఎసోన్గెబెరుకు,[b] ఏలతుకు[c]
వెళ్లాడు. 18 హీరాము[d] తన సేవకులకు
ఓడల్ని, అనుభవంగల నావికుల్ని ఇచ్చి సొలొ
మోను దగ్గరికి పంపించాడు. వాళ్లు సొలొమోను
సేవకులతోపాటు ఓఫీరుకు[e] వెళ్లి, అక్కడి నుండి
450 తలాంతుల* బంగారాన్ని[f] సొలొమోను
రాజు దగ్గరికి తీసుకొచ్చారు.[g]

9 షేబ దేశపు రాణి[h] సొలొమోను పేరుప్రఖ్యా
తుల గురించి విన్నది. కాబట్టి ఆమె చిక్కు
ప్రశ్నలతో* సొలొమోనును పరీక్షించడానికి
యెరూషలేముకు వచ్చింది. ఆమె గొప్ప పరి
వారంతో ఒంటెల మీద సాంబ్రాణి తైలం, పెద్ద
మొత్తంలో బంగారం,[i] రత్నాలు తీసుకొచ్చింది.
ఆమె సొలొమోను దగ్గరికి వచ్చి తన మనసులో
ఉన్న వాటన్నిటి గురించి అతనితో మాట్లాడింది.
2 సొలొమోను ఆమె ప్రశ్నలన్నిటికీ జవాబు
చెప్పాడు. వాటిలో సొలొమోను వివరించలేని
దంటూ ఏదీ లేదు.

3 షేబ దేశపు రాణి సొలొమోను తెలివిని,[j]
అతను కట్టించిన రాజభవనాన్ని,[k] 4 అతని
బల్ల మీది ఆహారాన్ని,[l] అతని అధికారులు బల్ల
దగ్గర కూర్చోవడానికి చేసిన ఏర్పాట్లను, అతని
సేవకులు ఆహారం వడ్డించే తీరును, వాళ్ల
బట్టల్ని, గిన్నెలు అందించేవాళ్లను, వాళ్ల బట్టల్ని,
యెహోవా మందిరంలో అతను క్రమంగా
అర్పించే దహనబలుల్ని[m] చూసినప్పుడు ఆమె
ఆశ్చర్యంలో మునిగిపోయింది.* 5 ఆమె
రాజుతో ఇలా అంది: "నువ్వు సాధించిన
వాటి* గురించి, నీ తెలివి గురించి నేను నా
దేశంలో విన్న విషయాలు నిజం. 6 అయితే

8:13 *లేదా "తాత్కాలిక ఆశ్రయాల."

8:16 *లేదా "చక్కగా వ్యవస్థీకరించబడ్డాయి; పూర్తయ్యాయి." 8:18 *అప్పట్లో ఒక తలాంతు 34.2 కిలోలతో సమానం. అనుబంధం B14 చూడండి. 9:1 *లేదా "పొడుపు కథలతో." 9:4 *లేదా "ఆమెకు ఊపిరి ఆగినంత పనైంది." 9:5 *లేదా "నీ మాటల."

8వ అధ్యా.
a యెహో 16:10; 2ది 2:17, 18
b లేవీ 25:39
c 1స 8:11, 12
d 1రా 5:16; 1రా 9:23; 2ది 2:18
e 1రా 7:8
f నిర్గ 29:43
g 1రా 6:3
h 2ది 4:1
i లేవీ 1:3
j సం 28:9
k సం 28:11-15
l ద్వితీ 16:16
m లేవీ 23:6
n లేవీ 23:15, 16
o లేవీ 23:34
p 1ది 24:1
q 1ది 6:31, 32; 1ది 16:37, 42; 1ది 25:1
r 1ది 26:1

2వ వరుస
a 1రా 6:1
b సం 33:1, 35; 1రా 22:48
c ద్వితీ 2:8; 1రా 9:26-28; 2రా 14:21, 22; 2రా 16:6
d 2స 5:11
e 1రా 22:48; కీర్త 45:9
f 1రా 10:22
g ప్రస 2:8

9వ అధ్యా.
h మత్త 12:42; లూకా 11:31
i కీర్త 72:15
j 1రా 3:28; ప్రస 12:9
k 1రా 10:4-9
l 1రా 4:22, 23
m 2ది 8:12, 13

నేను ఇక్కడికి వచ్చి కళ్లారా చూసేవరకు వాటిని
నమ్మలేదు.[a] నిజానికి, నీ గొప్ప తెలివితేటల
గురించి సగం కూడా నాకు చెప్పబడలేదు.[b] నేను
విన్నదాని కన్నా నువ్వు చాలా గొప్పవాడివి.[c]
**7** నీ మనుషులు ధన్యులు,* నీతో ఎప్పుడూ
ఉంటూ తెలివిగల నీ మాటలు వినే నీ సేవకులు
ధన్యులు! **8** నీ దేవుడైన యెహోవా స్తుతించబ
డాలి, నీ దేవుడైన యెహోవా నీ విషయంలో
సంతోషించి నిన్ను తన ప్రతినిధిగా తన సింహా
సనం మీద రాజుగా కూర్చోబెట్టాడు. నీ దేవుడు
ఇశ్రాయేలును ప్రేమిస్తున్నాడు[d] కాబట్టి ఇశ్రా
యేలు శాశ్వతంగా కొనసాగేలా నీతిన్యాయాలు
జరిగించడానికి ఆయన నిన్ను దాని మీద
రాజుగా నియమించాడు.”

**9** ఆమె రాజుకు 120 తలాంతుల* బంగారం,[e]
పెద్ద మొత్తంలో సాంబ్రాణి తైలం, రత్నాలు
ఇచ్చింది. షేబ దేశపు రాణి సొలొమోనుకు ఇచ్చి
నంత పెద్ద మొత్తంలో సాంబ్రాణి తైలం దేశంలోకి
మళ్లీ ఎప్పుడూ రాలేదు.[f]

**10** అంతేకాదు, ఓఫీరు నుండి బంగారం తీసు
కొచ్చిన హీరాము సేవకులు, సొలొమోను
సేవకులు[g] చందనపు మ్రానుల్ని, అమూల్య
మైన రాళ్లను కూడా తీసుకొచ్చారు.[h] **11** రాజు
ఆ చందనపు మ్రానులతో యెహోవా మందిరం
కోసం, రాజభవనం[i] కోసం మెట్లను,[j] గాయకుల
కోసం వీణల్ని,* తంతివాద్యాల్ని[k] చేయించాడు.
అలాంటి చందనపు మ్రానులు యూదా దేశంలో
అంతకుముందు ఎప్పుడూ కనబడలేదు.

**12** సొలొమోను రాజు షేబ దేశపు రాణి కోరు
కున్న, అడిగిన ప్రతీదీ ఇచ్చాడు. ఆమె రాజు
కోసం తీసుకొచ్చిన వాటికన్నా ఎక్కువ* ఇచ్చాడు.
తర్వాత ఆమె తన సేవకులతో తన దేశానికి
తిరిగెళ్లింది.[l]

**13** ప్రతీ సంవత్సరం, సొలొమోను దగ్గరికి
666 తలాంతుల బంగారం వచ్చేది,[m] **14** అదీ
కాక వ్యాపారస్థులు, వర్తకులు అతని దగ్గరికి
వస్తువులు తెచ్చేవాళ్లు; అరబీయుల రాజులం
దరూ, దేశ అధిపతులందరూ సొలొమోను దగ్గ
రికి బంగారం, వెండి తీసుకొచ్చేవాళ్లు.[a]

**15** సొలొమోను రాజు మిశ్రిత బంగారంతో
200 పెద్ద డాళ్లను చేయించాడు[b] (ఒక్కో
డాలుకు 600 షెకెల్‌ల* మిశ్రిత బంగారం
పట్టింది)[c] **16** అలాగే మిశ్రిత బంగారంతో
300 చిన్న డాళ్లను* చేయించాడు (ఒక్కో చిన్న
డాలుకు మూడు మినాల# బంగారం పట్టింది).
రాజు వాటిని లెబానోను అడవి గృహంలో[d]
పెట్టించాడు.

**17** రాజు ఒక గొప్ప దంతపు సింహాసనాన్ని
కూడా చేయించి, దాన్ని స్వచ్ఛమైన బంగారు
రేకుతో కప్పించాడు.[e] **18** ఆ సింహాసనానికి
ఆరు మెట్లు ఉన్నాయి, దానికి ఒక బంగారు
పాదపీఠం జతచేయబడివుంది. సింహాసనానికి
రెండువైపులా చేతులు పెట్టుకోవడానికి ఊత
లున్నాయి. ఆ ఊతల పక్కన రెండు సింహాలు[f]
నిలబడి ఉన్నాయి. **19** ఆరు మెట్ల మీద ఈ
చివర ఒకటి ఆ చివర ఒకటి చొప్పున మొత్తం
12 సింహాలు[g] ఉన్నాయి. వేరే ఏ రాజ్యంలో అలాం
టిది తయారు చేయబడలేదు. **20** సొలొ
మోను రాజు తాగే పాత్రలన్నీ బంగారువి, లెబా
నోను అడవి గృహంలో ఉన్న పాత్రలన్నీ
స్వచ్ఛమైన బంగారంతో చేసినవి. వెండితో
చేసినవేవీ లేవు, సొలొమోను రోజుల్లో వెండికి
అసలు విలువే లేదు.[h] **21** ఎందుకంటే, రాజు
నౌకలు హీరాము సేవకులతోపాటు[i] తర్షీ
షుకు[j] వెళ్లేవి. మూడు సంవత్సరాలకు ఒకసారి
తర్షీషు నౌకలు బంగారాన్ని, వెండిని, దంతాల్ని,[k]
కోతుల్ని, నెమళ్లను తీసుకొచ్చేవి.

**22** ఆ విధంగా, సొలొమోను రాజు సిరి
సంపదల్లో, తెలివిలో భూరాజులందర్నీ మించి
పోయాడు.[l] **23** సత్యదేవుడు సొలొమోనుకు
తెలివి అనుగ్రహించాడు, అతని తెలివిగల

**9వ అధ్యా.**
a లూకా 11:31
b ప్రస 1:16
c 1రా 4:31, 34; 2ది 1:11, 12
d 2ది 2:11
e కీర్త 72:10
f 1రా 10:10
g 1రా 9:27, 28; 1రా 10:22; 2ది 8:18
h 1రా 10:11, 12
i 1రా 7:1
j 1రా 6:8
k 1ది 25:1; కీర్త 92:3
l 1రా 10:13
m 1రా 10:14, 15; 2ది 1:15; కీర్త 68:29; కీర్త 72:15

**2వ వరుస**
a కీర్త 72:10
b 2ది 12:9
c 1రా 10:16, 17
d 1రా 7:2
e 1రా 10:18-20
f ఆది 49:9
g సం 23:24
h 1రా 10:21, 22; 1రా 10:27
i 1రా 9:27
j కీర్త 72:10; యోనా 1:3
k 1రా 10:18
l 1రా 3:12, 13; 1రా 4:29; 1రా 10:23-25

**9:7** *లేదా “సంతోషంగా ఉంటారు.” **9:9** *అప్పట్లో ఒక తలాంతు 34.2 కిలోలతో సమానం. అనుబంధం B14 చూడండి. **9:11** *ఇది ప్రాచీన కాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు. **9:12** *లేదా “వాటి విలువకు సమానమైన కానుకలు కూడా” అయ్యుంటుంది.

**9:15** *అప్పట్లో ఒక షెకెల్ 11.4 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి. **9:16** *లేదా “కేడెములను.” ఎక్కువగా విలుకాండ్రు వీటిని తీసుకెళ్లేవాళ్లు. #హీబ్రూ లేఖనాల్లో ఒక మినా 570 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి.

మాటల్ని వినాలనే ఉద్దేశంతో భూరాజులందరూ
అతన్ని చూడడానికి వచ్చేవాళ్లు.[a] 24 వాళ్లలో
ప్రతీ ఒక్కరు వెండి వస్తువులు, బంగారు వస్తు
వులు, బట్టలు,[b] ఆయుధాలు, సాంబ్రాణి తైలం,
గుర్రాలు, కంచర గాడిదలు కానుకగా తీసు
కొచ్చేవాళ్లు; ఇలా ప్రతీ సంవత్సరం జరిగేది.
25 సొలొమోను గుర్రాల కోసం, రథాల కోసం
4,000 గుర్రపు శాలలు అలాగే 12,000
గుర్రాలు ఉండేవి,*[c] అతను వాటిని రథాల నగ
రాల్లో, అలాగే యెరూషలేములో తన దగ్గర
ఉంచుకున్నాడు.[d] 26 నది* దగ్గర నుండి
ఫిలిష్తీయుల దేశం వరకు, ఐగుప్తు సరిహద్దు
వరకు ఉన్న రాజులందరి మీద సొలొమోను
పరిపాలన చేశాడు.[e] 27 రాజు, రాళ్లంత విస్తా
రంగా వెండిని, షెఫేలాలోని అత్తి చెట్లంత విస్తా
రంగా దేవదారు మ్రానుల్ని యెరూషలేములో
ఉంచాడు.[f] 28 ఐగుప్తు నుండి, ఇతర దేశా
లన్నిటి నుండి సొలొమోను దగ్గరికి గుర్రాలు
తెచ్చేవాళ్లు.[g]

29 సొలొమోను మిగతా చరిత్ర[h] మొదటి
నుండి చివరి వరకు నాతాను[i] ప్రవక్త రాసిన పుస్త
కంలో, షిలోనీయుడైన అహీయా[j] ప్రవచన పుస్త
కంలో, దర్శనాలు చూసే ఇద్దో నెబాతు కుమారు
డైన యరొబాము[k] గురించి రాసిన దర్శనాల
గ్రంథంలో[l] రాయబడివుంది. 30 సొలొమోను
యెరూషలేములో ఇశ్రాయేలు అంతటి మీద 40
సంవత్సరాలు పరిపాలించాడు. 31 తర్వాత
సొలొమోను చనిపోయాడు.* అతన్ని తన
తండ్రైన దావీదు నగరంలో[m] పాతిపెట్టారు;
అతని స్థానంలో అతని కుమారుడు రెహబాము
రాజయ్యాడు.[n]

**10** ఇశ్రాయేలీయులందరూ రెహబా
మును రాజును చేయడానికి షెకె
ముకు[o] రావడంతో అతను షెకెముకు
వచ్చాడు.[p] 2 నెబాతు కుమారుడైన యరొ
బాము[q] ఆ సంగతి విన్నప్పుడు (అతను సొలొ
మోను రాజు కారణంగా ఐగుప్తుకు పారిపోయి
అక్కడే నివసిస్తున్నాడు)[r] ఐగుప్తు నుండి తిరిగి
వచ్చాడు. 3 అప్పుడు ప్రజలు యరొబామును
పిలిపించారు. యరొబాము, ఇశ్రాయేలీయులం
దరూ రెహబాము దగ్గరికి వచ్చి ఇలా అన్నారు:
4 "నీ తండ్రి మా కాడిని కఠినంగా చేశాడు.[a]
అయితే నీ తండ్రి నియమించిన కఠినమైన సేవను
నువ్వు సులువుగా మారిస్తే, అతను మా మీద
పెట్టిన బరువైన* కాడిని తేలిక చేస్తే మేము నీకు
సేవ చేస్తాం."

5 అందుకు అతను వాళ్లతో, "మూడు రోజుల
తర్వాత నా దగ్గరికి రండి" అన్నాడు. దాంతో
ప్రజలు వెళ్లిపోయారు.[b] 6 అప్పుడు రెహ
బాము రాజు తన తండ్రి సొలొమోను బ్రతికు
న్నప్పుడు అతనికి సేవ చేసిన పెద్దల్ని* సంప్ర
దించి, "ఈ ప్రజలకు ఏం చెప్పాలో సలహా
ఇవ్వండి" అని అడిగాడు. 7 వాళ్లు ఇలా
చెప్పారు: "నువ్వు ఈ ప్రజలతో మంచిగా ఉంటూ,
వాళ్లను సంతోషపెట్టి, వాళ్లకు అనుకూలమైన
జవాబు ఇస్తే, వాళ్లు ఎప్పుడూ నీ సేవకులుగా
ఉంటారు."

8 అయితే, అతను పెద్దలు* ఇచ్చిన సలహాను
పట్టించుకోకుండా, తనతోపాటు పెరిగి ఇప్పుడు
తనకు సేవ చేస్తున్న యువకుల్ని సలహా అడి
గాడు.[c] 9 అతను వాళ్లతో, " 'నీ తండ్రి మా
మీద పెట్టిన కాడిని తేలిక చేయి' అని నన్ను
అడిగిన ఈ ప్రజలకు నేను ఏం చెప్పాలో సలహా
ఇవ్వండి" అన్నాడు. 10 అతనితోపాటు పెరి
గిన యువకులు అతనితో ఇలా అన్నారు: " 'నీ
తండ్రి మా కాడిని భారంగా చేశాడు, కానీ నువ్వు
దాన్ని తేలిక చేయి' అని నిన్ను అడిగిన ఈ ప్రజ
లతో ఇలా చెప్పు, 'నా చిటికెన వేలు నా తండ్రి
నడుము కన్నా పెద్దదిగా ఉంటుంది. 11 నా
తండ్రి మీ మీద బరువైన కాడిని మోపాడు,
కానీ నేను దాన్ని ఇంకా బరువైనదిగా చేస్తాను.
నా తండ్రి మిమ్మల్ని మామూలు కొరడా
లతో శిక్షించాడు, కానీ నేను ముళ్ల కొరడాలతో
శిక్షిస్తాను.' "

12 "మూడో రోజున నా దగ్గరికి రండి"
అని రెహబాము రాజు చెప్పినట్టే, యరొ
బామూ మిగతా ప్రజలందరూ మూడో రోజున

**9వ అధ్యా.**

a 1రా 3:28; 1రా 4:34; 2ది 1:12; సామె 2:6
b మత్త 6:29
c ద్వితీ 17:16; 1రా 4:26
d 1రా 10:26
e 1రా 4:21
f 1రా 10:27; 1ది 27:28
g 1రా 10:28; 2ది 1:16
h 1రా 11:41-43
i 2స 7:2; 2స 12:1; 1రా 1:8; 1ది 29:29
j 1రా 11:30, 31; 1రా 14:2; 1రా 14:6, 10
k 1రా 11:26
l 2ది 12:15; 2ది 13:22
m 2స 5:9; 1రా 2:10
n 1రా 14:21

**10వ అధ్యా.**

o యెహో 20:7; యెహో 24:1; న్యా 9:1
p 1రా 12:1-4
q 1రా 11:28
r 1రా 11:40

**2వ వరుస**

a 1స 8:11-18; 1రా 4:7
b 1రా 12:5-7
c 1రా 12:8-11

9:25 *లేదా "గుర్రపురౌతులు ఉండేవాళ్లు." 9:26 *అంటే, యూఫ్రటీసు. 9:31 *అక్ష., "తన పూర్వీకులతో నిద్రించాడు."

10:4 *లేదా "అణచివేసే." 10:6 *లేదా "వృద్ధుల్ని." 10:8 *లేదా "వృద్ధులు."

అతని దగ్గరికి వచ్చారు.[a] **13** అయితే, రెహ
బాము రాజు వాళ్లకు కఠినంగా జవాబిచ్చాడు.
అలా అతను పెద్దలు* ఇచ్చిన సలహాను పట్టిం
చుకోలేదు. **14** యువకులు ఇచ్చిన సలహా
ప్రకారం అతను వాళ్లతో ఇలా అన్నాడు: "నేను
మీ కాడిని ఇంకా బరువుగా చేస్తాను, దాని బరు
వును మరింత పెంచుతాను. నా తండ్రి మిమ్మల్ని
మామూలు కొరడాలతో శిక్షించాడు, కానీ నేను
ముళ్లకొరడాలతో శిక్షిస్తాను." **15** అలా రాజు
ప్రజల మాట వినలేదు; యెహోవా షిలోనీయు
డైన అహీయా ద్వారా నెబాతు కుమారు
డైన యరొబాముకు చేసిన వాగ్దానాన్ని నెరవేర్చ
డానికి[b] సత్యదేవుడే పరిస్థితుల్ని అలా మలుపు
తిప్పాడు.[c]

**16** రాజు తమ మాట వినలేదు కాబట్టి
ఇశ్రాయేలీయులందరూ రాజుతో ఇలా అన్నారు:
"దావీదుతో మాకు ఏ సంబంధమూ లేదు,
యెష్షయి కుమారునిలో మాకు ఏ వాటా లేదు.
ఇశ్రాయేలీయులారా, ప్రతీ ఒక్కరు మీ దేవుళ్ల
దగ్గరికి తిరిగెళ్లండి! దావీదూ, ఇక నీ ఇంటిని
నువ్వే చూసుకో."[d] ఆ మాట అని ఇశ్రాయే
లీయులందరూ తమ ఇళ్లకు* వెళ్లిపోయారు.[e]

**17** అయితే రెహబాము యూదా నగరాల్లో
నివసిస్తున్న ఇశ్రాయేలీయుల మీద పరిపాలన
కొనసాగించాడు.[f]

**18** తర్వాత రెహబాము రాజు హదోరమును[g]
ఇశ్రాయేలీయుల దగ్గరికి పంపించాడు; అతను
వెట్టిపని చేయడానికి పిలిపించబడినవాళ్ల మీద
అధికారి. అయితే ఇశ్రాయేలీయులు అతన్ని
రాళ్లతో కొట్టి చంపారు. రెహబాము రాజు ఎలా
గోలా తన రథం ఎక్కి యెరూషలేముకు పారి
పోయాడు.[h] **19** ఇశ్రాయేలీయులు ఈ రోజు
వరకు దావీదు ఇంటివాళ్ల మీద తిరుగుబాటు
చేస్తూనే ఉన్నారు.

**11** రెహబాము యెరూషలేముకు వచ్చిన
వెంటనే యూదా, బెన్యామీను[i] గోత్రాల
నుండి 1,80,000 మంది శిక్షణ పొందిన*
యోధుల్ని సమకూర్చాడు. రాజ్యాన్ని తిరిగి
సంపాదించుకోవడం కోసం ఇశ్రాయేలువాళ్లతో
యుద్ధం చేయడానికి రెహబాము అలా చేశాడు.[a]
**2** అప్పుడు యెహోవా వాక్యం సత్యదేవుని సేవ
కుడైన షెమయా[b] దగ్గరికి వచ్చి ఇలా
చెప్పింది: **3** "యూదా రాజైన సొలొమోను
కుమారుడు రెహబాముతో, యూదాలో, బెన్యా
మీనులో ఉన్న ఇశ్రాయేలీయులందరితో ఇలా
చెప్పు, **4** 'యెహోవా చెప్పేదేమిటంటే: "మీరు
మీ సహోదరులతో యుద్ధం చేయడానికి వెళ్ల
కూడదు. మీలో ప్రతీ ఒక్కరు తమ ఇళ్లకు తిరి
గెళ్లిపోవాలి, ఎందుకంటే నేనే ఇలా జరిగేలా
చేశాను."'"[c] దాంతో వాళ్లు యెహోవా మాటకు
లోబడి, తమ ఇళ్లకు వెళ్లిపోయారు. వాళ్లు యరొ
బాము మీదికి వెళ్లలేదు.

**5** రెహబాము యెరూషలేములో నివసిస్తూ,
యూదాలో ప్రాకారాలుగల నగరాల్ని కట్టించాడు.
**6** అలా అతను పటిష్ఠం చేసిన నగరాలు ఏవంటే:
బేత్లెహేము,[d] ఏతాము, తెకోవ,[e] **7** బేత్సూరు,
శోకో,[f] అదుల్లాము,[g] **8** గాతు,[h] మారేషా,
జీఫు,[i] **9** అదోరయీము, లాకీషు,[j] అజేకా,[k]
**10** జొర్యా, అయ్యాలోను,[l] హెబ్రోను;[m] ఇవి
యూదాలో, బెన్యామీనులో ప్రాకారాలుగల నగ
రాలు. **11** అంతేకాదు, అతను ప్రాకారాలు
గల నగరాల్ని పటిష్ఠం చేసి అక్కడ సైన్యాధి
కారుల్ని పెట్టాడు. వాళ్లకు ఆహారాన్ని, నూనెను,
ద్రాక్షారసాన్ని ఏర్పాటు చేశాడు. **12** అతను
ఆ నగరాలన్నిట్లో పెద్ద డాళ్లను, ఈటెల్ని ఉంచి
వాటిని ఎంతో పటిష్ఠం చేశాడు. యూదా, బెన్యా
మీను అతని అధీనంలోనే ఉండిపోయాయి.

**13** ఇశ్రాయేలు అంతటా ఉన్న యాజ
కులు, లేవీయులు తమ ప్రాంతాలన్నిటి నుండి
వచ్చేసి రెహబాము పక్షాన నిలబడ్డారు.
**14** లేవీయులు తమ పచ్చికబయళ్లను, తమ
ఆస్తుల్ని[n] విడిచిపెట్టి యూదాకు, యెరూషలే
ముకు వచ్చారు; ఎందుకంటే యరొబాము,
అతని కుమారులు వాళ్లను యెహోవా యాజ
కులుగా సేవ చేయనివ్వకుండా వెళ్లగొట్టారు.[o]
**15** తర్వాత యరొబాము ఉన్నత స్థలాల కోసం,
మేకల్లాంటి చెడ్డదూతల*[p] కోసం, తాను చేయిం

**10:13** *లేదా "వృద్ధులు." **10:16** *అక్ష., "డేరాలకు." **11:1** *అక్ష., "ఎంపిక చేయబడిన."

**11:15** *అక్ష., "మేకల." పదకోశంలో "చెడ్డదూతలు" చూడండి.

**10వ అధ్యా.**
a 1రా 12:12-15
b 1రా 11:29-31
c ద్వితీ 2:30; 2స 17:14
d 1రా 11:32
e 1రా 12:16, 17
f 1రా 11:35, 36
g 2స 20:24; 1రా 4:6
h 1రా 12:18, 19

**11వ అధ్యా.**
i ఆది 49:27; 2ది 14:8

**2వ వరుస**
a 1రా 12:21-24
b 2ది 12:15
c 1రా 11:31; 2ది 10:15
d ఆది 35:19; మత్త 2:1
e ఆమో 1:1
f 2ది 28:18
g 1స 22:1
h 1ది 18:1
i 1స 23:14
j 2ది 32:9
k యెహో 10:10; యిర్మీ 34:7
l యెహో 19:42, 48
m యెహో 14:14, 15; 2స 2:1
n సం 35:2, 3
o 1రా 12:31, 32
p లేవీ 17:7

చిన దూడల[a] కోసం సొంత యాజకుల్ని నియమిం
చాడు.[b] **16** ఇశ్రాయేలు గోత్రాలన్నిట్లో, ఇశ్రా
యేలు దేవుడైన యెహోవాను వెదకాలని తమ
హృదయంలో నిశ్చయించుకున్నవాళ్లు తమ
పూర్వీకుల దేవుడైన యెహోవాకు బలులు అర్పిం
చడానికి యాజకులతో, లేవీయులతో పాటు
యెరూషలేముకు వచ్చారు.[c] **17** మూడు సంవ
త్సరాల పాటు వాళ్లు యూదా రాజరికాన్ని బల
పర్చి సొలొమోను కుమారుడైన రెహబాముకు
మద్దతిస్తూ ఉన్నారు. ఎందుకంటే మూడు సంవ
త్సరాల పాటు వాళ్లు దావీదు మార్గంలో, సొలొ
మోను మార్గంలో నడిచారు.

**18** తర్వాత రెహబాము మాహలతును పెళ్లి
చేసుకున్నాడు. ఆమె దావీదు కుమారుడైన యెరీ
మోతుకు, యెష్షయి కుమారుడైన ఏలీయాబు[d]
కూతురు అబీహాయిలుకు పుట్టిన కూతురు.
**19** కొంతకాలం తర్వాత వాళ్లకు యూషు,
షెమర్యా, జహము అనే కుమారులు పుట్టారు.
**20** ఆ తర్వాత రెహబాము అబ్షాలోము[e] మనవ
రాలైన మయకాను పెళ్లిచేసుకున్నాడు. కొంతకా
లానికి వాళ్లకు అబీయా,[f] అత్తయి, జీజా, షెలో
మీతు పుట్టారు. **21** రెహబాముకు 18 మంది
భార్యలు, 60 మంది ఉపపత్నులు ఉన్నారు. అత
నికి 28 మంది కుమారులు, 60 మంది కూతుళ్లు
పుట్టారు. అయితే రెహబాము అబ్షాలోము మనవ
రాలైన మయకాను ఎక్కువగా ప్రేమించాడు.[g]
**22** అందుకే అతను మయకా కుమారుడైన అబీ
యాను రాజును చేయాలనుకుని అతన్ని అతని
సహోదరుల మీద అధిపతిగా, నాయకునిగా
నియమించాడు. **23** అయితే, రెహబాము
తెలివిగా* ప్రవర్తించి తన కుమారుల్లో కొంతమం
దిని యూదా, బెన్యామీను ప్రాంతాలన్నిటికీ అంటే
ప్రాకారాలుగల నగరాలన్నిటికీ[h] పంపించాడు;
వాళ్లకు కావాల్సినవి సమృద్ధిగా ఏర్పాటు చేసి,
చాలామందితో పెళ్లిళ్లు చేశాడు.

**12** రెహబాము రాజరికం బాగా స్థిరపడి,[i]
అతను బలపడగానే యెహోవా ధర్మ
శాస్త్రాన్ని విడిచిపెట్టాడు;[j] ఇశ్రాయేలు ప్రజలం
దరూ అలాగే చేశారు. **2** వాళ్లు యెహోవాకు
నమ్మకద్రోహం చేశారు కాబట్టి రెహబాము రాజు
పరిపాలనలోని ఐదో సంవత్సరంలో, ఐగుప్తు
రాజైన షీషకు[a] యెరూషలేము మీదికి వచ్చాడు.
**3** అతను 1,200 రథాలతో, 60,000 గుర్ర
పురౌతులతో, అలాగే లిబియావాళ్లకు, సుక్కీ
మువాళ్లకు, ఇతియోపీయులకు చెందిన లెక్క
లేనన్ని సైన్యాలతో ఐగుప్తు నుండి వచ్చాడు.[b]
**4** అతను యూదాకు చెందిన ప్రాకారాలు
గల నగరాల్ని స్వాధీనం చేసుకుంటూ చివరికి
యెరూషలేము వరకు వచ్చాడు.

**5** అప్పుడు షెమయా[c] ప్రవక్త రెహబాము
దగ్గరికి, షీషకుకు భయపడి యెరూషలేములో
సమకూడిన యూదా అధిపతుల దగ్గరికి వచ్చి
వాళ్లతో ఇలా అన్నాడు: "యెహోవా ఇలా
చెప్తున్నాడు, 'మీరు నన్ను విడిచిపెట్టారు కాబట్టి
నేను కూడా మిమ్మల్ని షీషకు చేతికి విడిచి
పెట్టాను.'"[d] **6** అప్పుడు ఇశ్రాయేలు అధిప
తులు, రాజు తమను తాము తగ్గించుకొని,[e]
"యెహోవా చేసింది సరైనదే" అన్నారు.
**7** వాళ్లు తమను తాము తగ్గించుకోవడం
యెహోవా చూసినప్పుడు, యెహోవా వాక్యం
షెమయా దగ్గరికి వచ్చి ఇలా చెప్పింది: "వాళ్లు
తమను తాము తగ్గించుకున్నారు. నేను వాళ్లను
నాశనం చేయను,[f] త్వరలోనే వాళ్లను రక్షిస్తాను.
నేను షీషకు ద్వారా యెరూషలేము మీద నా
ఆగ్రహాన్ని కుమ్మరించను. **8** కానీ వాళ్లు
అతని సేవకులౌతారు; నన్ను సేవించడానికీ,
ఇతర దేశాల రాజుల్ని* సేవించడానికీ మధ్య
తేడా ఏమిటో అప్పుడు వాళ్లు తెలుసుకుంటారు."

**9** కాబట్టి, ఐగుప్తు రాజైన షీషకు యెరూష
లేము మీదికి వచ్చాడు. అతను యెహోవా మంది
రంలోని ఖజానాల్ని,[g] రాజభవనంలోని ఖజా
నాల్ని కొల్లగొట్టాడు. సొలొమోను చేయించిన
బంగారు డాళ్లతోపాటు ప్రతీదాన్ని తీసుకెళ్లిపో
యాడు.[h] **10** కాబట్టి రెహబాము రాజు వాటి
స్థానంలో రాగి డాళ్లను చేయించి, రాజభ
వన ద్వారాన్ని కాపలా కాస్తున్న కాపలాదా
రుల* అధిపతుల చేతికి వాటిని అప్పగిం
చాడు. **11** రాజు యెహోవా మందిరానికి

11:23 *లేదా "అవగాహనతో."

12:8 *అక్ష., "రాజ్యాల్ని." 12:10 *అక్ష., "పరుగెత్తేవాళ్ల."

**11వ అధ్యా.**
a 1రా 12:26, 28
b 1రా 13:33
c ద్వితీ 12:11; 1ది 22:1; 2ది 15:8, 9; 2ది 30:10, 11
d 1స 16:6; 1స 17:13
e 2స 13:1; 2స 18:33
f 1రా 15:1; 2ది 12:16; మత్త 1:7
g ద్వితీ 17:17
h 2ది 11:5, 11

**12వ అధ్యా.**
i 2ది 11:17
j ద్వితీ 32:15; 2ది 26:11, 16

**2వ వరుస**
a 1రా 11:40; 1రా 14:25
b నహూ 3:9
c 1రా 12:22-24
d ద్వితీ 28:15; 2ది 15:2
e 2ది 33:10, 12
f 1రా 21:29; 2ది 34:26, 27
g 1రా 7:51
h 1రా 10:16, 17; 1రా 14:25-28

వచ్చినప్పుడల్లా కాపలాదారులు వాటిని మోసు
కుంటూ అతనితోపాటు వచ్చేవాళ్లు; తర్వాత
వాటిని కాపలాదారుల గదిలో తిరిగి పెట్టేవాళ్లు.
**12** రాజు తనను తాను తగ్గించుకున్నాడు కాబట్టి
యెహోవా కోపం అతని మీద నుండి మళ్లింది.[a]
ఆయన వాళ్లను పూర్తిగా నాశనం చేయలేదు.[b]
అంతేకాదు, యూదావాళ్లలో కొన్ని మంచి విష
యాలు కనిపించాయి.[c]

**13** రెహబాము రాజు యెరూషలేములో తన
స్థానాన్ని బలపర్చుకొని పరిపాలనను కొనసా
గించాడు; రాజైనప్పుడు రెహబాము వయసు
41 ఏళ్లు, యెహోవా ఇశ్రాయేలు గోత్రాల
న్నిట్లో తన పేరును ఉంచడానికి ఎంచుకున్న
యెరూషలేము నగరంలో అతను 17 సంవత్స
రాలు పరిపాలించాడు. అతని తల్లి అమ్మోనీయు
రాలైన[d] నయమా. **14** అయితే, రెహబాము
యెహోవాను వెదకడానికి తన హృదయంలో
నిశ్చయించుకోలేదు[e] కాబట్టి చెడుగా ప్రవ
ర్తించాడు.

**15** రెహబాము చరిత్ర మొదటి నుండి చివరి
వరకు షెమయా ప్రవక్త,[f] అలాగే దర్శనాలు
చూసే ఇద్దో[g] రాసిన వంశావళుల పట్టికలో ఉంది.
రెహబాముకూ యరొబాముకూ మధ్య ఎప్పుడూ
యుద్ధాలు జరుగుతుండేవి.[h] **16** తర్వాత
రెహబాము చనిపోయాడు,* అతన్ని దావీదు నగ
రంలో[i] పాతిపెట్టారు; అతని స్థానంలో అతని
కుమారుడు అబీయా[j] రాజయ్యాడు.

**13** యరొబాము రాజు పరిపాలనలోని
18వ సంవత్సరంలో, అబీయా
యూదా మీద రాజయ్యాడు.[k] **2** అతను
యెరూషలేములో మూడు సంవత్సరాలు పరిపా
లించాడు. అతని తల్లి పేరు మీకాయా,[l] ఆమె గిబి
యాకు[m] చెందిన ఊరియేలు కూతురు. ఒక
సారి అబీయాకు, యరొబాముకు మధ్య యుద్ధం
జరిగింది.[n]

**3** అబీయా, శిక్షణ పొందిన* 4,00,000
మంది బలమైన యోధులతో[o] యుద్ధానికి
వెళ్లాడు. యరొబాము కూడా శిక్షణ పొందిన*
8,00,000 మంది బలమైన యోధులతో అతని
మీదికి వచ్చాడు. **4** అప్పుడు అబీయా ఎఫ్రా
యిము పర్వత ప్రాంతంలోని సెమరాయిము
పర్వతం మీద నిలబడి ఇలా అన్నాడు: “యరొ
బామూ, ఇశ్రాయేలు ప్రజలారా, మీరంతా
నేను చెప్పేది వినండి. **5** ఇశ్రాయేలు దేవుడైన
యెహోవా ఉప్పు ఒప్పందం*[a] చేసి దావీ
దుకు, అతని కుమారులకు[b] ఇశ్రాయేలు మీద
రాజ్యాధికారాన్ని శాశ్వతంగా ఇచ్చాడని[c] మీకు
తెలీదా? **6** కానీ దావీదు కుమారుడైన సొలొ
మోను సేవకుడూ, నెబాతు కుమారుడూ అయిన
యరొబాము[d] తన యజమాని మీద తిరుగు
బాటు చేశాడు.[e] **7** పనీపాటాలేని కొంత
మంది పనికిమాలినవాళ్లు అతని దగ్గరికి
వచ్చారు. సొలొమోను కుమారుడైన రెహ
బాము యువకునిగా, అంత ధైర్యంలేనివాడిగా
ఉన్నప్పుడు వాళ్లు అతని మీద పైచేయి సాధిం
చారు. దాంతో అతను వాళ్లను ఎదిరించలేక
పోయాడు.

**8** “మీరు ఎక్కువమంది ఉన్నారు, యరొ
బాము మీకు దేవుళ్లుగా చేయించిన బంగారు
దూడలు[f] మీ దగ్గర ఉన్నాయి కాబట్టి దావీదు
కుమారుల చేతుల్లో ఉన్న యెహోవా రాజ్యాన్ని
ఎదిరించగలమని మీరు అనుకుంటున్నారు.
**9** అహరోను వంశస్థులైన యెహోవా యాజ
కుల్ని, లేవీయుల్ని మీరు వెళ్లగొట్టలేదా?[g] ఇతర
దేశాల ప్రజల్లాగే మీరు మీ సొంత యాజ
కుల్ని నియమించుకోలేదా?[h] ఒక కోడెదూడను,
ఏడు పొట్టేళ్లను తీసుకొచ్చే ప్రతీ వ్యక్తి దేవుళ్లు
కాని విగ్రహాలకు యాజకుడు అవుతున్నాడు.
**10** అయితే మా విషయానికొస్తే, యెహోవాయే
మా దేవుడు,[i] మేము ఆయన్ని విడిచిపెట్ట
లేదు; అహరోను వంశస్థులైన మా యాజ
కులు యెహోవాకు పరిచారం చేస్తున్నారు, లేవీ
యులు వాళ్లకు సహాయం చేస్తున్నారు.
**11** వాళ్లు పరిమళ ధూపంతోపాటు[j] ప్రతీ
రోజు ఉదయం, సాయంత్రం యెహోవాకు
దహనబలులు అర్పిస్తూ వాటి పొగ పైకిలే
చేలా చేస్తున్నారు;[k] స్వచ్ఛమైన బంగారంతో

**12:16** *అక్ష., “తన పూర్వీకులతో నిద్రించాడు.”
**13:3** *అక్ష., “ఎంపిక చేయబడిన.”
**13:5** *అంటే, శాశ్వతమైన, మార్పులేని ఒప్పందం.

**12వ అధ్యా.**
a 2ది 33:10, 12
b విలా 3:22
c ఆది 18:23-25; 1రా 14:1, 13; 2ది 19:2, 3
d ద్వితీ 23:3; 1రా 11:1; 1రా 14:21
e 1స 7:3; 1రా 18:21; మార్కు 12:30
f 1రా 12:22-24
g 2ది 9:29; 2ది 13:22
h 1రా 14:30, 31
i 2స 5:9
j మత్త 1:7

**13వ అధ్యా.**
k 1రా 15:1, 2
l 2ది 11:20, 21
m యెహో 18:28; 1స 10:26
n 1రా 15:6
o 2ది 11:1

**2వ వరుస**
a కీర్త 89:28, 29
b 2స 7:12, 13; 1ది 17:11, 14; లూకా 1:32
c ఆది 49:10; 2స 7:8; కీర్త 78:70, 71
d 2ది 10:2
e 1రా 11:26, 27; 1రా 12:20
f 1రా 12:26, 28; 2ది 11:15
g 2ది 11:14
h 1రా 12:31, 33; 1రా 13:33
i 2ది 11:16
j నిర్గ 30:1
k నిర్గ 29:39

చేసిన బల్లమీద సముఖపు రొట్టెలు*[a]
ఉన్నాయి; వాళ్లు ప్రతీరోజు సాయంత్రం
బంగారు దీపస్తంభాన్ని,[b] దాని దీపాల్ని వెలి
గిస్తున్నారు.[c] ఎందుకంటే మేము మా దేవుడైన
యెహోవా పట్ల మాకున్న బాధ్యతను నెరవే
రుస్తున్నాం; కానీ మీరు ఆయన్ని విడిచిపెట్టారు.
**12** ఇదిగో! సత్యదేవుడు మాకు తోడుగా
ఉంటూ మమ్మల్ని నడిపిస్తున్నాడు. మీకు వ్యతి
రేకంగా యుద్ధ ధ్వని చేయడానికి బాకాలు ఊదే
ఆయన యాజకులు కూడా మాతో ఉన్నారు.
ఇశ్రాయేలు ప్రజలారా, మీ పూర్వీకుల దేవుడైన
యెహోవాకు వ్యతిరేకంగా పోరాడకండి, మీరు
విజయం సాధించరు.”[d]

**13** అయితే యరొబాము యూదావాళ్ల వెనక
మనుషుల్ని మాటు వేయించాడు; అలా యూదా
వాళ్లకు ఎదురుగా అతని ప్రధాన సైన్యం,
వెనక అతను మాటు వేయించినవాళ్లు ఉన్నారు.
**14** యూదావాళ్లు వెనక్కి తిరిగినప్పుడు, ముందు
నుండి, వెనక నుండి తమమీద దాడి జరు
గుతోందని వాళ్లకు అర్థమైంది. దాంతో వాళ్లు
యెహోవాకు మొరపెట్టారు;[e] ఆ సమయంలో
యాజకులు బాకాలు గట్టిగా ఊదుతున్నారు.
**15** యూదావాళ్లు యుద్ధకేకలు వేశారు. వాళ్లు
యుద్ధకేకలు వేసినప్పుడు, సత్యదేవుడు అబీయా
ఎదుట, యూదా ఎదుట యరొబామును, ఇశ్రా
యేలు ప్రజలందర్నీ ఓడించాడు. **16** ఇశ్రాయే
లీయులు యూదావాళ్ల ఎదుట నుండి పారి
పోయారు. దేవుడు వాళ్లను యూదావాళ్ల చేతికి
అప్పగించాడు. **17** అబీయా, అతని ప్రజలు
వాళ్లను ఘోరంగా హతం చేశారు. ఇశ్రాయేలు
వాళ్లలో శిక్షణ పొందిన* 5,00,000 మంది
సైనికులు చనిపోయారు. **18** అలా ఆ సమ
యంలో ఇశ్రాయేలు ప్రజలు ఓడిపోయి అవ
మానించబడ్డారు. యూదావాళ్లు తమ పూర్వీ
కుల దేవుడైన యెహోవా మీద ఆధారపడ్డారు
కాబట్టి వాళ్లు ఇశ్రాయేలు ప్రజల మీద
పైచేయి సాధించారు.[f] **19** అబీయా యరొబా
మును తరుముతూ అతని దగ్గర నుండి
బేతేలు,[g] యెషానా, ఎఫ్రోను[h] అనే నగ
రాల్ని, వాటి చుట్టుపక్కల పట్టణాల్ని స్వాధీనం
చేసుకున్నాడు. **20** అబీయా కాలంలో యరొ
బాము మళ్లీ బలం పుంజుకోలేకపోయాడు;
తర్వాత యెహోవా అతన్ని మొత్తడంతో అతను
చనిపోయాడు.[a]

**21** కానీ అబీయా అంతకంతకూ బలపడ్డాడు.
కొంతకాలానికి, అతను 14 మందిని పెళ్లి చేసు
కున్నాడు,[b] అతనికి 22 మంది కుమారులు,
16 మంది కూతుళ్లు పుట్టారు. **22** అబీయా
మిగతా చరిత్ర, అంటే అతని పనులు, అతని
మాటలు ఇద్దో ప్రవక్త పుస్తకంలో*[c] రాయబడి
ఉన్నాయి.

**14** తర్వాత అబీయా చనిపోయాడు,*
అతన్ని దావీదు నగరంలో[d] పాతి
పెట్టారు; అతని స్థానంలో అతని కుమారుడు
ఆసా రాజయ్యాడు. అతని రోజుల్లో దేశం పది
సంవత్సరాల పాటు ప్రశాంతంగా ఉంది.

**2** ఆసా తన దేవుడైన యెహోవా దృష్టిలో
మంచిది, సరైనది చేశాడు. **3** అతను అన్య
దేవుళ్ల బలిపీఠాల్ని,[e] ఉన్నత స్థలాల్ని తీయిం
చాడు, పూజా స్తంభాల్ని పగలగొట్టించి,[f]
పూజా కర్రల్ని* నరికించాడు.[g] **4** అంతేకాదు,
తమ పూర్వీకుల దేవుడైన యెహోవాను వెద
కమని, ధర్మశాస్త్రాన్ని, ఆజ్ఞల్ని పాటించమని
అతను యూదావాళ్లకు చెప్పాడు. **5** అతను
యూదా నగరాలన్నిట్లో నుండి ఉన్నత స్థలాల్ని,
ధూపస్తంభాల్ని తీయించాడు;[h] అతని పరి
పాలనలో రాజ్యంలో ఎలాంటి ఇబ్బందీ కలగ
లేదు. **6** యెహోవా అతనికి విశ్రాంతి ఇవ్వ
డంతో ఆ సంవత్సరాల్లో దేశం ప్రశాంతంగా ఉంది,[i]
అతని మీద ఏ యుద్ధం జరగలేదు. కాబట్టి
అతను యూదాలో ప్రాకారాలుగల నగరాల్ని
కట్టించాడు.[j] **7** ఆసా యూదావాళ్లతో ఇలా
అన్నాడు: “మనం ఈ నగరాల్ని కట్టి, వాటిని
ప్రాకారాలతో, బురుజులతో,[k] ద్వారాలతో, అడ్డ
గడియలతో పటిష్ఠం చేద్దాం. దేశం ఇంకా మన
చేతుల్లోనే ఉంది. ఎందుకంటే మనం మన దేవు

**13:11** *లేదా “సన్నిధి రొట్టెలు.” **13:17** *అక్ష., “ఎంపిక చేయబడిన.”

**13:22** *లేదా “కథనంలో; వ్యాఖ్యానంలో.” **14:1** *అక్ష., “తన పూర్వీకులతో నిద్రించాడు.” **14:3** *పదకోశం చూడండి.

**13వ అధ్యా.**
a నిర్గ 25:30
b నిర్గ 25:31
c నిర్గ 27:20
d సం 10:9
e 2ది 14:11, 2ది 18:31
f 2రా 18:1, 5, 1ది 5:20, 2ది 16:8, కీర్త 22:5, కీర్త 37:5, నహూ 1:7
g 1రా 12:28, 29
h యోహా 11:54

**2వ వరుస**
a 1స 25:38, 1రా 14:20, అపో 12:21-23
b ద్వితీ 17:17
c 2ది 9:29, 2ది 12:15

**14వ అధ్యా.**
d 2స 5:9
e ద్వితీ 7:5
f నిర్గ 23:24
g 1రా 14:22, 23, 2రా 18:1, 4
h 2ది 34:1, 4
i 2ది 15:15, సామె 16:7
j 2ది 11:5
k 2ది 32:2, 5

డైన యెహోవాను వెదికాం. మనం ఆయన్ని వెదికాం కాబట్టి ఆయన అన్నివైపుల నుండి మనకు విశ్రాంతినిచ్చాడు." దాంతో వాళ్లు నిర్మాణ పనుల్ని పూర్తిచేయగలిగారు.[a]

**8** ఆసా సైన్యంలో పెద్ద డాళ్లు, ఈటెలు ధరించిన 3,00,000 మంది యూదావాళ్లు ఉన్నారు. అలాగే బెన్యామీనుకు చెందిన 2,80,000 మంది బలమైన యోధులు ఉన్నారు; వాళ్ల దగ్గర చిన్న డాళ్లు,* విల్లులు ఉన్నాయి.[b]

**9** తర్వాత ఇతియోపీయుడైన జెరహు 10,00,000 మంది సైన్యంతో, 300 రథాలతో యూదావాళ్ల మీదికి వచ్చాడు.[c] అతను మారేషాకు[d] చేరుకున్నప్పుడు, **10** ఆసా అతని మీదికి వెళ్లాడు; వాళ్లు మారేషా దగ్గర ఉన్న జెపాతా లోయలో యుద్ధ పంక్తులు తీరారు. **11** అప్పుడు ఆసా తన దేవుడైన యెహోవాకు ఇలా ప్రార్థించాడు:[e] "యెహోవా, నువ్వు సహాయం చేసేవాళ్లు బలవంతులా,* బలహీనులా అనేది నీకు లెక్క కాదు.[f] మా దేవా, యెహోవా, మేము నీ మీద ఆధారపడుతున్నాం,[g] మాకు సహాయం చేయి, మేము నీ పేరున ఈ సమూహం మీదికి వచ్చాం.[h] యెహోవా, నువ్వు మా దేవుడివి. మామూలు మనిషిని నీ మీద గెలవనివ్వకు."[i]

**12** కాబట్టి యెహోవా ఆసా ఎదుట, యూదా ఎదుట ఇతియోపీయుల్ని ఓడించాడు, వాళ్లు పారిపోయారు.[j] **13** ఆసా, అతనితో ఉన్న ప్రజలు గెరారు[k] వరకు వాళ్లను తరిమారు; ఇతియోపీయుల్లో ఒక్కరు కూడా మిగలకుండా అందరూ చనిపోయారు. వాళ్లు యెహోవా చేతిలో, ఆయన సైన్యం చేతిలో పూర్తిగా నాశనమయ్యారు. తర్వాత యూదావాళ్లు పెద్ద ఎత్తున దోపుడుసొమ్మును తీసుకెళ్లారు. **14** అంతేకాదు, యెహోవా భయం గెరారు చుట్టూ ఉన్న నగరాలన్నిటినీ ఆవరించడంతో వాళ్లు వాటిని నాశనం చేశారు; ఆ నగరాలన్నిట్లో చాలా వస్తువులు ఉండడంతో వాటన్నిటినీ దోచుకున్నారు. **15** అంతేకాదు, పశువుల్ని కాసేవాళ్ల డేరాల మీద కూడా దాడిచేసి పెద్ద ఎత్తున గొర్రెల్ని, ఒంటెల్ని పట్టుకున్నారు. తర్వాత యెరూషలేముకు తిరిగొచ్చారు.

**15** ఓదేదు కుమారుడైన అజర్యా మీదికి దేవుని పవిత్రశక్తి వచ్చింది. **2** అతను ఆసా దగ్గరికి వెళ్లి ఇలా అన్నాడు: "ఆసా, యూదా ప్రజలారా, బెన్యామీను ప్రజలారా, అందరూ నేను చెప్పేది వినండి! మీరు యెహోవాతో ఉన్నంతకాలం ఆయన మీతో ఉంటాడు;[a] మీరు ఆయన్ని వెదికితే ఆయన మీకు దొరుకుతాడు,[b] కానీ మీరు ఆయన్ని విడిచిపెడితే ఆయన మిమ్మల్ని విడిచిపెడతాడు.[c] **3** ఇశ్రాయేలీయులు చాలాకాలంపాటు* సత్యదేవుడు గానీ, బోధించే ఒక యాజకుడు గానీ, ధర్మశాస్త్రం గానీ లేకుండా ఉన్నారు.[d] **4** అయితే కష్టాలు వచ్చినప్పుడు వాళ్లు ఇశ్రాయేలు దేవుడైన యెహోవా దగ్గరికి తిరిగొచ్చి ఆయన్ని వెదికారు, ఆయన వాళ్లకు దొరికాడు.[e] **5** ఆ కాలంలో ఆయా ప్రాంతాల నివాసుల మధ్య ఏమాత్రం శాంతి లేకపోవడంతో ఎవ్వరూ క్షేమంగా ప్రయాణం చేయలేకపోయేవాళ్లు.* **6** ఒక ప్రాంతం మరో ప్రాంతాన్ని, ఒక నగరం మరో నగరాన్ని నాశనం చేస్తూ ఉండేది. ఎందుకంటే వాళ్లు ఎన్నో రకాల కష్టాలతో గందరగోళంలో ఉండేలా దేవుడు చేశాడు.[f] **7** కానీ మీరైతే నిబ్బరంగా ఉండండి, నిరుత్సాహపడకండి.*[g] ఎందుకంటే, మీ పనికి ప్రతిఫలం దొరుకుతుంది."

**8** ఆసా అజర్యా మాటల్ని, ఓదేదు ప్రవక్త ప్రవచనాన్ని వినగానే ధైర్యం తెచ్చుకొని యూదా, బెన్యామీను ప్రాంతమంతటి నుండి, ఎఫ్రాయిము పర్వత ప్రాంతంలో అతను స్వాధీనం చేసుకున్న నగరాల్లో నుండి అసహ్యమైన విగ్రహాల్ని తీసేసి,[h] యెహోవా మందిర వసారా ఎదుట ఉన్న యెహోవా బలిపీఠాన్ని[i] తిరిగి కట్టించాడు. **9** అతను యూదా, బెన్యామీను వాళ్లందర్నీ, అలాగే వాళ్లమధ్య నివసిస్తున్న విదేశీయుల్ని ఎఫ్రాయిము, మనష్షే, షిమ్యోను

**14వ అధ్యా.**
a కీర్త 127:1
b 2ది 11:1, 12; 2ది 13:3
c 2ది 16:8
d యెహో 15:20, 44; 2ది 11:5, 8
e నిర్గ 14:10; 1ది 5:20; 2ది 32:20
f న్యా 7:7; 1స 14:6
g 2ది 13:12; 2ది 32:7, 8
h 1స 17:45; కీర్త 20:5; సామె 18:10
i యెహో 7:9; కీర్త 9:19
j ద్వితీ 28:7
k ఆది 20:1

**2వ వరుస**

**15వ అధ్యా.**
a యాకో 4:8
b యెష 55:6
c 1ది 28:9; హెబ్రీ 10:38
d ద్వితీ 33:8, 10; 2ది 17:8, 9; మలా 2:7
e కీర్త 106:43, 44; యెష 55:7
f ద్వితీ 28:15, 48
g యెహో 1:9; 1ది 28:20
h 2రా 23:24
i 2ది 8:12

**14:8** *లేదా "కేడెములు." ఎక్కువగా విలుకాండ్రు వీటిని తీసుకెళ్లేవాళ్లు. **14:11** *అక్ష., "ఎక్కువ మందా."

**15:3** *అక్ష., "చాలా రోజులు." **15:5** *అక్ష., "బయటికి వెళ్లేవాళ్లకు గానీ లోపలికి వచ్చేవాళ్లకు గానీ ఏమాత్రం శాంతి లేదు." **15:7** *అక్ష., "మీ చేతుల్ని దించకండి."

ప్రాంతాల నుండి సమకూర్చాడు.[a] అతని
దేవుడైన యెహోవా అతనికి తోడుగా ఉన్నా
డని వాళ్లు చూసినప్పుడు పెద్ద సంఖ్యలో
ఇశ్రాయేలు ప్రాంతాన్ని విడిచిపెట్టి అతని దగ్గ
రికి వచ్చారు. **10** అలా వాళ్లు ఆసా పరి
పాలనలోని 15వ సంవత్సరం, మూడో నెలలో
యెరూషలేములో సమకూర్చబడ్డారు. **11** ఆ
రోజున వాళ్లు తాము తీసుకొచ్చిన దోపు
డుసొమ్ములో నుండి 700 ఎద్దుల్ని, 7,000
గొర్రెల్ని యెహోవాకు బలి అర్పించారు.
**12** అంతేకాదు, తమ పూర్వీకుల దేవుడైన
యెహోవాను నిండు హృదయంతో, నిండు
ప్రాణంతో* వెదకాలని ఒప్పందం చేసుకున్నారు.[b]
**13** ఇశ్రాయేలు దేవుడైన యెహోవాను వెదక
నివాళ్లు, వాళ్లు చిన్నవాళ్లే గానీ, పెద్దవాళ్లే
గానీ, పురుషులే గానీ, స్త్రీలే గానీ చంపబ
డతారు.[c] **14** వాళ్లు పెద్ద స్వరంతో సంతోషంగా
కేకలు వేస్తూ, బాకాలు, బూరలు* ఊదుతూ
యెహోవాకు ప్రమాణం చేశారు. **15** యూదా
వాళ్లందరూ నిండు హృదయంతో ప్రమాణం
చేశారు కాబట్టి వాళ్లు దాన్నిబట్టి ఉల్లసించారు;
వాళ్లు ఆయన్ని ఉత్సాహంగా వెదికారు, ఆయన
వాళ్లకు దొరికాడు.[d] యెహోవా అన్నివైపుల
నుండి వాళ్లకు విశ్రాంతినిస్తూ ఉన్నాడు.[e]

**16** అంతేకాదు, రాజైన ఆసా తన అవ్వ మయ
కాను రాజమాత స్థానంలో నుండి తీసేశాడు.
ఎందుకంటే, ఆమె పూజా కర్రను* పూజించ
డానికి ఒక అసహ్యమైన విగ్రహాన్ని చేయిం
చుకుంది.[f] అతను ఆ అసహ్యమైన విగ్రహాన్ని
నరికి, ముక్కలు చేసి, దాన్ని కిద్రోను లోయలో
కాల్చేశాడు.[g] **17** కానీ ఇశ్రాయేలులో ఉన్నత
స్థలాలు మాత్రం తీసేయబడలేదు.[h] అయినా
ఆసా జీవించిన కాలమంతా* అతని హృదయం
దేవుని పట్ల సంపూర్ణంగా# ఉంది.[i] **18** తాను,
తన తండ్రి ప్రతిష్ఠించిన* వెండిబంగారాల్ని,
వేర్వేరు వస్తువుల్ని ఆసా సత్యదేవుని మంది
రంలోకి తీసుకొచ్చాడు.[j] **19** ఆసా పరిపాలన
లోని 35వ సంవత్సరం వరకు యుద్ధాలు జర
గలేదు.[a]

**16** ఆసా పరిపాలనలోని 36వ సంవత్స
రంలో, ఇశ్రాయేలు రాజైన బయెషా[b]
యూదా మీదికి వచ్చి రామాను[c] కట్టించడం*
మొదలుపెట్టాడు. యూదా రాజైన ఆసా దగ్గర
నుండి ఎవ్వరూ రాకుండా, అతని దగ్గరికి ఎవ్వరూ
వెళ్లకుండా# చేయడానికి బయెషా అలా చేశాడు.[d]
**2** అప్పుడు ఆసా యెహోవా మందిరంలోని ఖజా
నాల్లో, రాజభవనంలోని ఖజానాల్లో ఉన్న వెండి
బంగారాల్ని తీసి[e] దమస్కులో ఉంటున్న సిరియా
రాజైన బెన్హదదుకు పంపించాడు;[f] ఆసా అతనికి
ఈ సందేశం పంపాడు: **3** "నాకూ నీకూ మధ్య,
నా తండ్రికీ నీ తండ్రికీ మధ్య సంధి* ఉంది.
నేను వెండిబంగారాల్ని పంపిస్తున్నాను. నువ్వు
వచ్చి, ఇశ్రాయేలు రాజైన బయెషా నా దగ్గర
నుండి వెళ్లిపోయేలా, అతనితో నువ్వు చేసుకున్న
సంధిని# రద్దు చేసుకో."

**4** బెన్హదదు ఆసా రాజు మాటకు ఒప్పుకుని,
తన సైన్యాధిపతుల్ని ఇశ్రాయేలు నగరాల మీదికి
పంపించాడు. వాళ్లు ఈయోనును,[g] దానును,[h]
ఆబేల్-మయీమును, నఫ్తాలి నగరాల్లోని గోదా
ములన్నిటినీ నాశనం చేశారు.[i] **5** బయెషా
అది విన్న వెంటనే రామాను కట్టించడం*
ఆపేశాడు. **6** ఆసా యూదావాళ్లందర్నీ తీసు
కెళ్లాడు, వాళ్లు రామాను[j] కట్టించడానికి బయెషా
ఉపయోగించిన రాళ్లను, మ్రానుల్ని మోసు
కెళ్లారు.[k] రాజైన ఆసా వాటితో గెబాను,[l]
మిస్పాను[m] కట్టించాడు.*

**7** అప్పుడు దీర్ఘదర్శి హనానీ,[n] యూదా రాజైన
ఆసా దగ్గరికి వచ్చి ఇలా అన్నాడు: "నువ్వు
నీ దేవుడైన యెహోవా మీద ఆధారపడకుండా,
సిరియా రాజు మీద ఆధారపడ్డావు* కాబట్టి,
సిరియా రాజు సైన్యం నీ చేతిలో నుండి
తప్పించుకుంది.[o] **8** ఇతియోపీయుల దగ్గర,

**15:12, 16** *పదకోశం చూడండి. **15:14** *అక్ష., "కొమ్ములు." **15:17** *అక్ష., "రోజులన్నిట్లో." #లేదా "పూర్తిగా అంకితమై." **15:18** *లేదా "పవిత్రపర్చిన."

**16:1, 5** *లేదా "పటిష్ఠం చేయడం; తిరిగి కట్టించడం." **16:1** #లేదా "ఆసా ప్రాంతం నుండి ఎవ్వరూ బయటికి రాకుండా, ఎవ్వరూ అందులోకి వెళ్లకుండా." **16:3** *లేదా "ఒప్పందం." #లేదా "ఒప్పందాన్ని." **16:6** *లేదా "పటిష్ఠం చేశాడు; తిరిగి కట్టించాడు." **16:7** *అక్ష., "అనుకున్నావు."

**15వ అధ్యా.**
a 2ది 11:16; 2ది 30:25
b ద్వితీ 4:29; 2రా 23:3; నెహె 10:28, 29
c నిర్గ 22:20
d 2ది 15:2
e సామె 16:7
f ద్వితీ 13:6-9
g 1రా 15:13, 14
h 1రా 14:22, 23; 1రా 22:43; 2రా 14:3, 4; 2రా 23:19, 20
i 1రా 8:61
j 1రా 7:51; 1రా 15:15; 1ది 26:26

**2వ వరుస**
a 2ది 14:1

**16వ అధ్యా.**
b 1రా 15:25, 27
c యెహో 18:21, 25
d 1రా 15:17-19
e 1రా 7:51
f 1రా 20:1; 2రా 12:18; 2రా 16:8
g 2రా 15:29
h న్యా 18:29
i 1రా 15:20-22
j యెహో 18:21, 25
k 1రా 15:17
l యెహో 18:21, 24; 1ది 6:60, 64
m యెహో 18:21, 26; న్యా 20:1
n 1రా 16:1; 2ది 19:2; 2ది 20:34
o యిర్మీ 17:5

లిబియావాళ్ల దగ్గర ఎన్నో రథాలు, గుర్రపు
రౌతులు గల గొప్ప సైన్యం ఉంది కదా?
అయినా నువ్వు యెహోవా మీద ఆధారపడ్డావు
కాబట్టి ఆయన వాళ్లను నీ చేతికి అప్పగించాడు.[a]
9 ఎవరి హృదయమైతే తన పట్ల సంపూర్ణంగా*
ఉంటుందో వాళ్ల తరఫున తన బలం# చూపించ
డానికి[b] యెహోవా కళ్లు భూమంతటా సంచరిస్తూ
ఉన్నాయి.[c] నువ్వు ఈ విషయంలో మూర్ఖంగా
ప్రవర్తించావు; ఇప్పటినుండి నీ మీద యుద్ధాలు
జరుగుతాయి.”[d]

10 అయితే, దీర్ఘదర్శి చెప్పిన ఆ మాటల్ని
బట్టి ఆసా నొచ్చుకొని, అతని మీద బాగా కోప్పడి
చెరసాలలో* వేయించాడు. అదే సమయంలో
ఆసా మిగతా ప్రజల్ని కూడా అణచివేయడం
మొదలుపెట్టాడు. 11 ఆసా చరిత్ర మొదటి
నుండి చివరి వరకు యూదా, ఇశ్రాయేలు రాజుల
గ్రంథంలో రాయబడివుంది.[e]

12 ఆసా పరిపాలనలోని 39వ సంవత్సరంలో
అతనికి పాదాల్లో ఒక జబ్బు వచ్చింది. చివ
రికి అది బాగా ముదిరిపోయింది; అనారోగ్యంతో
ఉన్నప్పుడు కూడా అతను యెహోవా సహాయం
కోసం కాకుండా వైద్యుల సహాయం కోసం వెది
కాడు. 13 తర్వాత ఆసా చనిపోయాడు;*[f]
అతను తన పరిపాలనలోని 41వ సంవత్సరంలో
చనిపోయాడు. 14 అప్పుడు అతన్ని, దావీదు
నగరంలో[g] అతను తన కోసం తొలిపించుకున్న
గొప్ప సమాధిలో పాతిపెట్టారు. సాంబ్రాణి తైలం,
అలాగే రకరకాల సుగంధ ద్రవ్యాలతో కలిపి
చేసిన ఒక ప్రత్యేకమైన లేపనంతో నింపబడిన
పాడె మీద అతన్ని ఉంచారు.[h] అంతేకాదు, అతని
గౌరవార్థం ఒక గొప్ప మంటను వేశారు.*

**17** ఆసా స్థానంలో అతని కుమారుడు
యెహోషాపాతు[i] రాజయ్యాడు; అతను
ఇశ్రాయేలులో తన రాజరికాన్ని బలపర్చు
కున్నాడు. 2 అతను యూదాలోని ప్రాకారా
లుగల నగరాలన్నిట్లో సైనిక దళాల్ని ఉంచాడు;
అతను యూదా దేశంలో, తన తండ్రి ఆసా
స్వాధీనం చేసుకున్న ఎఫ్రాయిము నగరాల్లో[a]
సైనిక స్థావరాల్ని ఏర్పాటు చేశాడు. 3 యెహో
షాపాతు తన పూర్వీకుడైన దావీదు నడిచిన
మార్గంలో నడిచాడు,[b] అతను బయలు దేవు
ళ్లను సేవించలేదు కాబట్టి యెహోవా అతనికి
తోడుగా ఉంటూ వచ్చాడు. 4 అతను తన
తండ్రి సేవించిన దేవుణ్ణి వెదికి[c] ఆయన ఆజ్ఞల
ప్రకారం నడుచుకున్నాడే గానీ, ఇశ్రాయేలు పద్ధ
తుల ప్రకారం నడుచుకోలేదు.[d] 5 యెహోవా
అతని రాజరికాన్ని స్థిరపర్చాడు;[e] యూదా
వాళ్లందరూ యెహోషాపాతుకు కానుకలు ఇస్తూ
ఉన్నారు; అతనికి ఎంతో ఐశ్వర్యం, ఘనత కలి
గాయి.[f] 6 అతను యెహోవా మార్గాల్ని అను
సరించడానికి ధైర్యం తెచ్చుకొని, యూదాలోని
ఉన్నత స్థలాల్ని,[g] పూజా కర్రల్ని* కూడా
తీయించాడు.[h]

7 యెహోషాపాతు తన పరిపాలనలోని
మూడో సంవత్సరంలో తన అధిపతులైన బెన్హ
యీలును, ఓబద్యాను, జెకర్యాను, నెతనేలును,
మీకాయాను పిలిపించి యూదా నగరాల్లో బోధిం
చడానికి వాళ్లను పంపించాడు. 8 వాళ్లతో
పాటు లేవీయులైన షెమయా, నెతన్యా,
జెబద్యా, అశాహేలు, షెమీరామోతు, యెహోనా
తాను, అదోనీయా, టోబీయా, టోబదోనీయా,
అలాగే యాజకులైన[i] ఎలీషామా, యెహోరాము
ఉన్నారు. 9 వాళ్లు యెహోవా ధర్మశాస్త్ర
గ్రంథాన్ని తమతోపాటు తీసుకెళ్లి యూదాలో
బోధించడం మొదలుపెట్టారు,[j] వాళ్లు యూదా
నగరాలన్నిట్లో సంచరిస్తూ ప్రజలకు బోధించారు.

10 యూదా చుట్టుపక్కల రాజ్యాలన్నిట్లో
యెహోవా భయం ఆవరించింది, కాబట్టి
వాళ్లు యెహోషాపాతుతో యుద్ధం చేయలేదు.
11 ఫిలిష్తీయులు యెహోషాపాతు దగ్గరికి
కానుకల్ని, డబ్బును కప్పంగా తీసుకొచ్చారు.
అరబీయులు తమ మందల్లో నుండి 7,700
పొట్టేళ్లను, 7,700 మేకపోతుల్ని అతని దగ్గరికి
తీసుకొచ్చారు.

12 యెహోషాపాతు అంతకంతకూ గొప్పవా
డౌతూ ఉన్నాడు;[k] అతను యూదాలో ప్రాకారా

**16వ అధ్యా.**
a 2ది 14:9, 11; కీర్త 37:39, 40
b 1పే 3:12
c జెక 4:10
d 1రా 15:32
e 1రా 15:23
f 1రా 15:24
g 2స 5:7
h మార్కు 16:1; లూకా 23:55, 56; యోహా 19:40

**17వ అధ్యా.**
i 1రా 15:24; 1రా 22:41

**2వ వరుస**
a 2ది 15:8
b 2స 8:15
c ద్వితీ 4:29; 2ది 26:1, 5
d 1రా 12:28-30; 1రా 13:33
e 1రా 9:4, 5; కీర్త 132:12
f 2ది 18:1
g 1రా 22:42, 43
h ద్వితీ 7:5
i ద్వితీ 33:8, 10; మలా 2:7
j ద్వితీ 31:11; యెహో 1:7, 8; నెహె 8:7
k 2ది 18:1

**16:9** *లేదా “పూర్తిగా అంకితమై.” #లేదా “మద్దతు.” **16:10** *అక్ష., “బొండ గృహంలో.” **16:13** *అక్ష., “తన పూర్వీకులతో నిద్రించాడు.” **16:14** *ఆసా మృతదేహాన్ని కాదుగానీ సుగంధ ద్రవ్యాల్ని కాల్చారని స్పష్టమౌతోంది.

**17:6** *పదకోశం చూడండి.

లుగల స్థలాల్ని,[a] గోదాముల నగరాల్ని[b]
కడుతూ వచ్చాడు. **13** అతను యూదా నగ
రాల్లో పెద్దపెద్ద పనులు చేయించాడు.
అతను యెరూషలేములో సైనికుల్ని, బల
మైన యోధుల్ని ఉంచాడు. **14** తమ
కుటుంబాల ప్రకారం వాళ్ల వివరాలు ఇవి:
యూదా గోత్రంలోని సహస్రాధిపతుల్లో* అద్నా
అనే అధిపతి, అతనితోపాటు ఉన్న 3,00,
000 మంది బలమైన యోధులు.[c] **15** అతని
కింద, అధిపతైన యెహోహానాను, అతనితో
పాటు ఉన్న 2,80,000 మంది. **16** అద్నా
కింద జిఖ్రీ కుమారుడైన అమస్యా కూడా
ఉన్నాడు; అతను యెహోవా సేవ కోసం స్వచ్ఛం
దంగా ముందుకొచ్చాడు. అతనితోపాటు 2,00,
000 మంది బలమైన యోధులు ఉన్నారు.
**17** బెన్యామీను[d] గోత్రంలో నుండి ఎల్యాదా
అనే బలమైన యోధుడు, అతనితోపాటు
విల్లు, డాలు ధరించిన 2,00,000 మంది.[e]
**18** అతని కింద యెహోజాబాదు, అతనితో
పాటు సైన్యంలో సేవచేయగల 1,80,000
మంది. **19** యూదా అంతటా ఉన్న ప్రాకారా
లుగల నగరాల్లో[f] రాజు నియమించిన కొంత
మందితో పాటు ఈ అధిపతులు కూడా రాజుకు
సేవ చేశారు.

**18** యెహోషాపాతుకు ఎంతో ఐశ్వర్యం,
ఘనత కలిగాయి;[g] అయితే, అతను
అహాబుతో పెళ్లి సంబంధం కుదుర్చుకున్నాడు.[h]
**2** కొన్ని సంవత్సరాల తర్వాత, అతను సమర
యలో ఉన్న అహాబు దగ్గరికి వెళ్లాడు.[i] అహాబు
అతని కోసం, అతనితో ఉన్న మనుషుల కోసం
ఎన్నో గొర్రెల్ని, పశువుల్ని వధించాడు.* రామోత్గి
లాదు[j] మీద దాడిచేయడానికి తనతోపాటు
రమ్మని అతన్ని బలవంతపెట్టాడు.# **3** ఇశ్రా
యేలు రాజైన అహాబు యూదా రాజైన
యెహోషాపాతును, "నాతోపాటు రామోత్గిలా
దుకు వస్తావా?" అని అడిగాడు. దానికి యెహో
షాపాతు, "నువ్వూ నేనూ ఒక్కటే, నా ప్రజలు
నీ ప్రజలే. యుద్ధంలో నేను నీకు సహాయం
చేస్తాను" అన్నాడు.

**4** అయితే యెహోషాపాతు ఇశ్రాయేలు
రాజుతో, "దయచేసి ముందు యెహోవా మాట
కోసం విచారణ చేయి" అన్నాడు.[a] **5** దాంతో
ఇశ్రాయేలు రాజు 400 మంది ప్రవక్తల్ని సమ
కూర్చి, "నేను రామోత్గిలాదు మీదికి యుద్ధానికి
వెళ్లాలా? వద్దా?" అని వాళ్లను అడిగాడు. వాళ్లు,
"వెళ్లు, సత్యదేవుడు దాన్ని రాజు చేతికి అప్ప
గిస్తాడు" అని చెప్పారు.

**6** అప్పుడు యెహోషాపాతు, "ఇక్కడ
యెహోవా ప్రవక్త ఒక్కరు కూడా లేరా?[b]
ఉంటే, మనం అతని ద్వారా కూడా దేవుని
దగ్గర విచారణ చేద్దాం" అన్నాడు.[c] **7** దానికి
ఇశ్రాయేలు రాజు యెహోషాపాతుతో, "ఒకతను
ఉన్నాడు,[d] మనం అతని ద్వారా యెహోవా దగ్గర
విచారణ చేయవచ్చు. కానీ అతనంటే నాకు
అసహ్యం, ఎందుకంటే అతను నా విషయంలో
చెడునే తప్ప మంచిని ప్రవచించడు.[e] అతను
ఇమ్లా కుమారుడైన మీకాయా" అని అన్నాడు.
అయితే యెహోషాపాతు, "రాజా, నువ్వు అలా
మాట్లాడకూడదు" అన్నాడు.

**8** కాబట్టి ఇశ్రాయేలు రాజు ఒక ఆస్థాన
అధికారిని పిలిచి, "ఇమ్లా కుమారుడైన మీకా
యాను వెంటనే తీసుకురా" అని చెప్పాడు.[f]
**9** ఆ సమయంలో ఇశ్రాయేలు రాజు, యూదా
రాజైన యెహోషాపాతు రాజవస్త్రాలు ధరించు
కొని, సమరయ ప్రవేశ ద్వారం దగ్గరున్న
ఖాళీ స్థలంలో తమ సింహాసనాల మీద కూర్చొ
నివున్నారు; ప్రవక్తలందరూ వాళ్ల ముందు
ప్రవచిస్తూ ఉన్నారు. **10** అప్పుడు కెనయనా
కుమారుడైన సిద్కియా ఇనుప కొమ్ములు చేయిం
చుకుని ఇలా అన్నాడు: "యెహోవా ఏం చెప్తున్నా
డంటే, 'నువ్వు సిరియన్లను పూర్తిగా నిర్మూ
లించే వరకు వీటితో వాళ్లను పొడుస్తావు.' "*
**11** మిగతా ప్రవక్తలందరూ అదేవిధంగా ప్రవ
చిస్తూ, "నువ్వు రామోత్గిలాదుకు వెళ్లు,
నువ్వు విజయం సాధిస్తావు;[g] యెహోవా
దాన్ని రాజు చేతికి అప్పగిస్తాడు" అని అంటూ
ఉన్నారు.

**12** కాబట్టి మీకాయాను పిలవడానికి వెళ్లిన
వ్యక్తి మీకాయాతో, "ప్రవక్తలందరూ ఒక్క

**17వ అధ్యా.**
a 2ది 14:2, 6
b 1రా 9:19; 2ది 8:3, 4
c 2ది 13:3; 2ది 26:11-13
d ఆది 49:27
e 2ది 14:8
f 2ది 11:5, 23

**18వ అధ్యా.**
g 2ది 17:5
h 1రా 16:28, 33; 1రా 21:25
i 1రా 22:2-4; 2ది 19:2
j ద్వితీ 4:41-43; 1ది 6:77, 80

**2వ వరుస**
a 2స 2:1; 1రా 22:5, 6
b 2రా 3:11
c 1రా 22:7, 8
d 1రా 18:4; 1రా 19:9, 10
e యిర్మీ 38:4
f 1రా 22:9-12
g మీకా 3:5

**17:14** *అంటే, 1,000 మంది మీద అధిపతులు.
**18:2** *లేదా "బలి అర్పించాడు." #లేదా "ఒప్పించాడు."
**18:10** *లేదా "నెడతావు."

టిగా రాజుకు అనుకూలమైన మాటే చెప్పారు.
దయచేసి నువ్వు కూడా వాళ్లలా[a] అనుకూ
లంగా మాట్లాడు” అని చెప్పాడు.[b] **13** కానీ
మీకాయా, “యెహోవా జీవం తోడు, నా
దేవుడు నాకు ఏది చెప్తే అదే చెప్తాను”
అన్నాడు.[c] **14** మీకాయా రాజు దగ్గరికి వచ్చి
నప్పుడు రాజు అతన్ని, “మీకాయా, మేము
రామోత్గిలాదు మీదికి యుద్ధానికి వెళ్లాలా?
వద్దా?” అని అడిగాడు. మీకాయా వెంటనే, “వెళ్లు,
నువ్వు విజయం సాధిస్తావు; వాళ్లు నీ చేతికి అప్ప
గించబడతారు” అని చెప్పాడు. **15** అప్పుడు
రాజు అతనితో, “నాతో నిజం మాత్రమే మాట్లా
డాలని నేను యెహోవా పేరున నీతో ఎన్నిసార్లు
ఒట్టు వేయించాలి?” అన్నాడు. **16** కాబట్టి
మీకాయా ఇలా చెప్పాడు: “ఇశ్రాయేలీయులం
దరూ కాపరిలేని గొర్రెల్లా పర్వతాల మీద చెది
రిపోయి ఉండడం నేను చూస్తున్నాను.[d] ‘వీళ్లకు
యజమాని లేడు. ప్రతీ ఒక్కర్ని తమ ఇళ్లకు
ప్రశాంతంగా తిరిగెళ్లనీ’ అని యెహోవా
అన్నాడు.”

**17** అప్పుడు ఇశ్రాయేలు రాజు యెహో
షాపాతుతో, “ఇతను నా విషయంలో చెడునే
తప్ప మంచిని ప్రవచించడని నీకు చెప్పానుగా?”
అన్నాడు.[e]

**18** అప్పుడు మీకాయా ఇలా అన్నాడు:
“యెహోవా చెప్పే మాట వినండి: యెహోవా
తన సింహాసనం మీద కూర్చొనివుండడం,[f] పర
లోక సైన్యమంతా[g] ఆయన కుడిపక్కన,
ఎడమపక్కన నిలబడివుండడం నేను చూశాను.[h]
**19** అప్పుడు యెహోవా, ‘ఇశ్రాయేలు రాజైన
అహాబు రామోత్గిలాదు మీదికి వెళ్లి అక్కడ చని
పోయేలా అతన్ని ఎవరు వెర్రివాణ్ణి చేస్తారు?’
అని అడిగాడు. ఒక దేవదూత ఒక మాట
చెప్తుంటే, ఇంకో దేవదూత ఇంకో మాట చెప్తు
న్నాడు. **20** తర్వాత ఒక దేవదూత*[i]
యెహోవా ముందుకు వచ్చి నిలబడి, “నేను
అతన్ని వెర్రివాణ్ణి చేస్తాను” అన్నాడు. ‘నువ్వు ఆ
పని ఎలా చేస్తావు?’ అని యెహోవా అడిగాడు.
**21** దానికి ఆ దేవదూత, ‘నేను వెళ్లి అతని ప్రవక్త
లందరూ అబద్ధం చెప్పేలా చేస్తాను’ అన్నాడు.
అప్పుడు ఆయన, ‘నువ్వు అతన్ని వెర్రివాణ్ణి
చేస్తావు, తప్పకుండా విజయం సాధిస్తావు. వెళ్లి
ఆ పని చేయి’ అన్నాడు. **22** ఈ ప్రవక్తల
చేత నీకు అబద్ధం చెప్పించేలా యెహోవా
ఒక దేవదూతను అనుమతించాడు,[a] కానీ
యెహోవా నీ మీదికి విపత్తు వస్తుందని ప్రకటిం
చాడు.”

**23** అప్పుడు కెనయనా కుమారుడైన
సిద్కియా[b] వచ్చి మీకాయాను[c] చెంపమీద
కొట్టి,[d] “నీతో మాట్లాడడానికి యెహోవా
పవిత్రశక్తి నా దగ్గర నుండి ఏ దారిలో
వెళ్లింది?” అన్నాడు.[e] **24** అందుకు మీకాయా,
“నువ్వు దాక్కోవడానికి లోపలి గదిలోకి వెళ్లే
రోజున, అది ఏ దారిలో వెళ్లిందో నీకే తెలు
స్తుంది” అని చెప్పాడు. **25** అప్పుడు ఇశ్రా
యేలు రాజు ఇలా ఆజ్ఞాపించాడు: “మీకా
యాను తీసుకెళ్లి, నగర అధిపతైన ఆమోనుకు,
రాజు కుమారుడైన యోవాషుకు అప్పగించండి.
**26** ‘“ఇతన్ని చెరసాలలో పెట్టి,[f] నేను క్షేమంగా
తిరిగొచ్చేవరకు కొంచెం ఆహారం, నీళ్లు మాత్రమే
ఇవ్వండి” అని రాజు ఆజ్ఞాపిస్తున్నాడు’ అని
వాళ్లకు చెప్పండి.” **27** అయితే మీకాయా,
“నువ్వు ఒకవేళ నిజంగా క్షేమంగా తిరిగొస్తే
యెహోవా నాతో మాట్లాడనట్టే”[g] అన్నాడు.
అతను ఇంకా ఇలా అన్నాడు: “ప్రజలారా, మీరం
దరూ దీన్ని గుర్తుంచుకోండి.”

**28** తర్వాత ఇశ్రాయేలు రాజు, యూదా
రాజైన యెహోషాపాతు రామోత్గిలాదు దగ్గరికి
వెళ్లారు.[h] **29** ఇశ్రాయేలు రాజు యెహోషా
పాతుతో ఇలా చెప్పాడు: “నేను మారువేషం
వేసుకుని యుద్ధంలోకి వెళ్తాను, కానీ నువ్వు నీ
రాజవస్త్రాలు వేసుకోవాలి.” కాబట్టి ఇశ్రాయేలు
రాజు మారువేషం వేసుకున్నాడు, వాళ్లు యుద్ధం
లోకి వెళ్లారు. **30** అయితే సిరియా రాజు తన
రథాధిపతులకు ఇలా ఆజ్ఞ ఇచ్చాడు: “మీరు
ఇశ్రాయేలు రాజుతోనే తప్ప చిన్నవాళ్లతో గానీ
గొప్పవాళ్లతో గానీ ఎవ్వరితో పోరాడకండి.”
**31** ఆ రథాధిపతులు యెహోషాపాతును చూడ
గానే, “ఇశ్రాయేలు రాజు ఇతనే” అని అను
కున్నారు. కాబట్టి వాళ్లు అతనితో యుద్ధం
చేయడానికి అతని వైపు వెళ్లారు; దాంతో

**18వ అధ్యా.**
a యెష 30:9, 10
b 1రా 22:13-17
c యిర్మీ 23:28; అపొ 20:27
d లేవీ 26:14, 17; సం 27:16, 17
e 1రా 22:18
f యెష 6:1; యెహె 1:26; ప్రక 20:11
g యోబు 1:6; దాని 7:9, 10
h 1రా 22:19-23
i కీర్త 104:4

**2వ వరుస**
a యెష 19:14; యెహె 14:9
b 2ది 18:10
c 2ది 18:7
d యిర్మీ 20:2; మార్కు 14:65
e 1రా 22:24-28
f 2ది 16:10; అపొ 5:18
g సం 16:29
h యెహో 20:8; 1రా 22:29-33; 2ది 18:2

**18:20** *పదకోశంలో “రూ-ఆహ్; న్యూమా” చూడండి.

యెహోషాపాతు సహాయం కోసం కేకలు వేయడం
మొదలుపెట్టాడు.[a] యెహోవా అతనికి సహాయం
చేశాడు, దేవుడు వెంటనే అతని దగ్గర
నుండి వాళ్లు పక్కకు వెళ్లిపోయేలా చేశాడు.
**32** అతను ఇశ్రాయేలు రాజు కాదని రథాధిప
తులు గమనించినప్పుడు వాళ్లు వెంటనే అతన్ని
తరమడం ఆపేశారు.

**33** అయితే ఒకతను ఊరికే గురిచూడ
కుండా ఒక బాణం వేసినప్పుడు, అది ఇశ్రాయేలు
రాజు కవచంలోని భాగాల మధ్యలోకి దిగింది.
దాంతో రాజు తన రథసారథితో, “నాకు తీవ్రంగా
గాయమైంది, రథం వెనక్కి తిప్పి యుద్ధంలో నుండి
నన్ను బయటికి తీసుకెళ్లు” అని చెప్పాడు.[b]
**34** ఆ రోజంతా తీవ్రంగా యుద్ధం జరిగింది;
సాయంత్రం వరకు ఇశ్రాయేలు రాజును సిరి
యన్లకు ఎదురుగా రథంలో నిలబెట్టాల్సి వచ్చింది.
అతను సూర్యాస్తమయ సమయంలో చని
పోయాడు.[c]

**19** యూదా రాజైన యెహోషాపాతు
యెరూషలేములోని తన రాజభవ
నానికి క్షేమంగా* తిరిగొచ్చాడు.[d] **2** అప్పుడు
దర్శనాలు చూసే హనానీ[e] కుమారుడైన
యెహూ,[f] యెహోషాపాతు రాజును కలవ
డానికి వచ్చాడు. అతను రాజుతో ఇలా అన్నాడు:
“నువ్వు దుష్టులకు సహాయం చేయడం,[g]
యెహోవాను ద్వేషించేవాళ్లను ప్రేమించడం సరైన
దేనా?[h] అందుకే, యెహోవాకు నీ మీద కోపం
వచ్చింది. **3** అయితే, నీలో కొన్ని మంచి విష
యాలు ఉన్నాయని దేవుడు చూశాడు.[i] నువ్వు
దేశంలో నుండి పూజా కర్రల్ని* తీయించావు,
సత్యదేవుణ్ణి వెదకడానికి నీ హృదయాన్ని సిద్ధం
చేసుకున్నావు.”#[j]

**4** యెహోషాపాతు యెరూషలేములో నివ
సిస్తూ ఉన్నాడు. అతను మళ్లీ బెయేర్షెబా
నుండి ఎఫ్రాయిము పర్వత ప్రాంతం[k] వరకు
ఉన్న ప్రజల దగ్గరికి వెళ్లి, తమ పూర్వీకుల దేవు
డైన యెహోవా దగ్గరికి తిరిగి రమ్మని వాళ్లను
ప్రోత్సహించాడు.[l] **5** అతను యూదా దేశ
మంతటా ప్రాకారాలుగల నగరాలన్నిట్లో న్యాయ
మూర్తుల్ని కూడా నియమించాడు.[a] **6** అతను
న్యాయమూర్తులకు ఇలా చెప్పాడు: “మీరు మను
షుల కోసం కాదు యెహోవా కోసం న్యాయం
తీరుస్తున్నారు, మీరు తీర్పు తీర్చేటప్పుడు
ఆయన మీతో ఉంటాడు[b] కాబట్టి మీరు మనసు
పెట్టి పనిచేయండి. **7** మీకు యెహోవా అంటే
భయం ఉండాలి.[c] మన దేవుడైన యెహోవా
అన్యాయం చేయడు,[d] పక్షపాతం చూపించడు,[e]
లంచం తీసుకోడు[f] కాబట్టి మీ పని విషయంలో
జాగ్రత్తగా ఉండండి.”

**8** యెహోషాపాతు యెరూషలేములో కూడా
లేవీయుల్లో, యాజకుల్లో కొంతమందిని, ఇశ్రా
యేలు పూర్వీకుల కుటుంబాల పెద్దల్లో కొంత
మందిని యెహోవా కోసం న్యాయమూర్తు
లుగా సేవచేయడానికీ, యెరూషలేము నివాసుల
న్యాయపరమైన సమస్యల్ని పరిష్కరించడానికీ
నియమించాడు.[g] **9** అతను వాళ్లకు ఇలా
ఆజ్ఞాపించాడు: “యెహోవా మీద భయంతో,
నమ్మకంతో, సంపూర్ణ* హృదయంతో మీరు ఇలా
చేయాలి: **10** వేరే నగరాల్లో నివసిస్తున్న మీ
సహోదరులు, రక్తం చిందించడానికి సంబంధిం
చిన ఒక వ్యాజ్యాన్ని[h] మీ దగ్గరికి తెస్తే లేదా
ఫలానా చట్టం గురించో, ఆజ్ఞ గురించో, శాస
నాల గురించో, తీర్పుల గురించో ఏదైనా ప్రశ్నతో
మీ దగ్గరికి వస్తే, వాళ్లు యెహోవా ఎదుట అప
రాధులు కాకుండా మీరు వాళ్లను హెచ్చరించాలి;
లేకపోతే ఆయన కోపం మీ మీదికి, మీ సహోద
రుల మీదికి వస్తుంది. మీరు అపరాధులు
కాకుండా ఉండాలంటే మీరు అలా చేయాలి.
**11** యెహోవాకు సంబంధించిన వ్యాజ్యాలన్నిటి
విషయంలో ముఖ్య యాజకుడైన అమర్యా మీ
మీద అధికారిగా ఉంటాడు.[i] రాజుకు సంబం
ధించిన వ్యాజ్యాలన్నిటి విషయంలో ఇష్మా
యేలు కుమారుడూ యూదా గోత్రానికి నాయ
కుడూ అయిన జెబద్యా అధికారిగా ఉంటాడు.
లేవీయులు మీ కింది అధికారులుగా ఉంటారు.
ధైర్యంగా ఉంటూ పని చేయండి, మంచి చేసే
వాళ్లకు* యెహోవా తోడుగా ఉండాలి.”[j]

---

**19:1** *లేదా “శాంతిగా.” **19:3** *పదకోశం చూడండి. #లేదా “నీ హృదయంలో నిశ్చయించుకున్నావు.”

**19:9** *లేదా “పూర్తిగా అంకితమైన.” **19:11** *లేదా “మంచికి.”

---

**18వ అధ్యా.**
a నిర్గ 14:10; 2ది 13:14
b 1రా 22:34, 35
c 2ది 18:22

**19వ అధ్యా.**
d 2ది 18:31, 32
e 2ది 16:7
f 1రా 16:1
g 1రా 21:25
h కీర్త 139:21
i 1రా 14:1, 13
j 2ది 17:3-6
k యెహో 17:14, 15
l 2ది 15:8

**2వ వరుస**
a ద్వితీ 16:18
b ద్వితీ 1:16, 17; కీర్త 82:1
c నిర్గ 18:21
d ఆది 18:25; ద్వితీ 32:4
e అపొ 10:34; రోమా 2:11; 1పే 1:17
f ద్వితీ 10:17; ద్వితీ 16:19
g ద్వితీ 17:9; ద్వితీ 21:5; ద్వితీ 25:1
h ద్వితీ 17:8
i మలా 2:7
j 2ది 15:2

**20** తర్వాత మోయాబీయులు,[a] అమ్మో
నీయులు కొంతమంది అమ్మోనీము
వాళ్లతో* కలిసి యెహోషాపాతుతో యుద్ధం
చేయడానికి వచ్చారు. **2** అప్పుడు యెహోషా
పాతుకు ఈ వార్త అందింది: "సముద్ర* ప్రాంతం
నుండి, ఎదోము[b] నుండి ఒక పెద్ద సమూహం
నీ మీదికి వచ్చింది; వాళ్లు హససోన్‌-తామా
రులో, అంటే ఏన్గెదీలో ఉన్నారు." **3** అది
విని యెహోషాపాతు భయపడి యెహోవాను
వెదకాలని నిశ్చయించుకున్నాడు.[c] కాబట్టి ఉప
వాసం ఉండమని యూదా అంతటా చాటించాడు.
**4** అప్పుడు యూదా ప్రజలు యెహోవా దగ్గర
విచారణ చేయడానికి సమకూడారు;[d] యెహోవా
నిర్దేశం అడగడానికి వాళ్లు యూదా నగరాలన్నిటి
నుండి వచ్చారు.

**5** అప్పుడు యెహోషాపాతు యెహోవా మంది
రంలో కొత్త ప్రాంగణం ఎదుట యూదా, యెరూష
లేము సమాజం మధ్యలో నిలబడి, **6** ఇలా
ప్రార్థించాడు:

"మా పూర్వీకుల దేవా, యెహోవా, నువ్వు
మాత్రమే పరలోకంలో దేవుడివి.[e] నీకు దేశాల
రాజ్యాలన్నిటి మీద ఆధిపత్యం ఉంది.[f] నీ
చేతిలో శక్తి, బలం ఉన్నాయి, నీకు వ్యతిరేకంగా
ఎవ్వరూ నిలబడలేరు.[g] **7** మా దేవా, నువ్వు
నీ ప్రజలైన ఇశ్రాయేలీయుల ఎదుట నుండి
ఈ దేశ నివాసుల్ని వెళ్లగొట్టి, నీ స్నేహితు
డైన అబ్రాహాము[h] సంతానానికి* దాన్ని శాశ్వత
ఆస్తిగా ఇచ్చావు. **8** వాళ్లు దానిలో స్థిరపడి నీ
పేరు కోసం అక్కడ ఒక పవిత్రమైన స్థలాన్ని
కట్టారు,[i] వాళ్లు ఇలా అన్నారు, **9** 'కత్తి
వల్లో, శిక్ష వల్లో, తెగులు వల్లో, కరువు
వల్లో మా మీదికి విపత్తు వస్తే, మేము ఈ
మందిరం ఎదుట, నీ ఎదుట నిలబడి (ఎందు
కంటే, నువ్వు నీ పేరు కోసం ఈ మందిరాన్ని
ఎంచుకున్నావు) కష్టాల్లో మాకు సహాయం చేయ
మని ప్రార్థించినప్పుడు, నువ్వు మా ప్రార్థన విని
మమ్మల్ని రక్షించాలి.'[j] **10** ఇదిగో అమ్మోను,
మోయాబు, శేయీరు పర్వత ప్రాంతం వాళ్లు[k]
ఏమి చేస్తున్నారో చూడు. ఐగుప్తు దేశం నుండి
బయటికి వచ్చేటప్పుడు నువ్వు ఇశ్రాయేలీయుల్ని
వాళ్ల మీద దండెత్తనివ్వలేదు. ఇశ్రాయేలీయులు
వాళ్లను పూర్తిగా నాశనం చేయకుండా వాళ్ల
దగ్గర నుండి వెళ్లిపోయారు.[a] **11** ఇప్పుడు
వాళ్లు మాకు ఇలా ప్రతిఫలం ఇస్తున్నారు,
నువ్వు మాకు వారసత్వంగా ఇచ్చిన నీ దేశం
నుండి మమ్మల్ని వెళ్లగొట్టడానికి వస్తున్నారు.[b]
**12** మా దేవా, నువ్వు వాళ్లను శిక్షించవా?[c] మా
మీదికి వస్తున్న ఈ పెద్ద సమూహాన్ని ఎదిరించ
డానికి మా శక్తి చాలదు; ఏమి చేయాలో
మాకు తెలియట్లేదు,[d] మా కళ్లు నీ వైపే
చూస్తున్నాయి."[e]

**13** ఆ సమయంలో, యూదావాళ్లందరూ తమ
భార్యలతో, పిల్లలతో,* పసి పిల్లలతో యెహోవా
ఎదుట నిలబడివున్నారు.

**14** అప్పుడు యెహోవా పవిత్రశక్తి సమాజం
మధ్యలో ఉన్న యహజీయేలు మీదికి వచ్చింది;
యహజీయేలు జెకర్యా కుమారుడు, జెకర్యా
బెనాయా కుమారుడు, బెనాయా యెహీయేలు
కుమారుడు, యెహీయేలు లేవీయుడైన మత్తన్యా
కుమారుడు, మత్తన్యా ఆసాపు వంశస్థుడు.
**15** అతను ఇలా అన్నాడు: "యూదా ప్రజలారా,
యెరూషలేము నివాసులారా, యెహోషాపాతు
రాజా, మీరందరూ జాగ్రత్తగా వినండి! యెహోవా
చెప్తున్నదేమిటంటే, 'ఈ పెద్ద సమూహాన్ని చూసి
మీరు భయపడకండి, బెదిరిపోకండి; ఎందు
కంటే యుద్ధం మీది కాదు, దేవునిది.[f] **16** రేపు
వాళ్ల మీదికి వెళ్లండి. వాళ్లు జీజు కనుమ
దారిలో వస్తారు; మీరు వాళ్లను యెరూవేలు
ఎడారి ఎదుట ఉన్న లోయ* చివర్లో చూస్తారు.
**17** ఈ యుద్ధంలో మీరు పోరాడాల్సిన అవ
సరం లేదు. మీరు మీ స్థానాల్లో స్థిరంగా నిలబడి,[g]
యెహోవా ఇచ్చే రక్షణను చూడండి.*[h] యూదా,
యెరూషలేమా, భయపడకండి, బెదిరిపోకండి.[i]
రేపు వాళ్ల మీదికి వెళ్లండి, యెహోవా మీకు
తోడుగా ఉంటాడు.' "[j]

**18** వెంటనే యెహోషాపాతు నేలమీద

**20:1** *లేదా "మెయోనీయులతో" అయ్యుంటుంది. **20:2** *మృత సముద్రం అని స్పష్టమౌతోంది. **20:7** *అక్ష., "విత్తనానికి."

**20:13** *అక్ష., "కుమారులతో." **20:16** *లేదా "వాగు." **20:17** *లేదా "యెహోవా మిమ్మల్ని ఎలా రక్షిస్తాడో చూడండి."

**20వ అధ్యా.**
a 2స 8:2; కీర్త 83:2, 6
b యెహో 15:1
c 2ది 19:1, 3
d ద్వితీ 4:29-31
e 1రా 8:23; మత్త 6:9
f దాని 4:17
g 1ది 29:12; యెష 40:15, 17; దాని 4:35
h ఆది 12:7; నెహె 9:7, 8; యెష 41:8; యాకో 2:23
i 2ది 2:4
j 1రా 8:33, 34
k ఆది 36:8

**2వ వరుస**
a సం 20:17, 18; ద్వితీ 2:5, 9, 19
b న్యా 11:23, 24; కీర్త 83:2, 4
c న్యా 11:27, 28; కీర్త 7:6
d 2రా 6:15, 16
e 2ది 14:11; కీర్త 25:15; కీర్త 62:1
f ద్వితీ 1:29, 30; యెహో 11:4, 6; 2ది 32:7, 8
g యెష 30:15
h నిర్గ 14:13, 14; నిర్గ 15:2; 1స 2:1; 1ది 16:23; విలా 3:26
i ద్వితీ 31:8; యెహో 10:25
j సం 14:9; 2ది 15:2

సాష్టాంగపడ్డాడు; యూదావాళ్లందరూ, యెరూష
లేము నివాసులందరూ యెహోవా ఎదుట
సాష్టాంగపడి, యెహోవాను ఆరాధించారు.
**19** అప్పుడు కహాతు,[a] కోరహు వంశస్థులైన
లేవీయులు లేచి ఇశ్రాయేలు దేవుడైన యెహో
వాను పెద్ద స్వరంతో స్తుతించారు.[b]

**20** వాళ్లు తర్వాతి రోజు ఉదయాన్నే లేచి
తెకోవ[c] ఎడారికి వెళ్లారు. వాళ్లు వెళ్తుండగా,
యెహోషాపాతు లేచి నిలబడి ఇలా అన్నాడు:
"యూదా ప్రజలారా, యెరూషలేము నివా
సులారా, నేను చెప్పేది వినండి! మీ దేవుడైన
యెహోవా మీద విశ్వాసముంచండి, అప్పుడు
మీరు స్థిరంగా నిలబడగలుగుతారు.* ఆయన
ప్రవక్తల మీద విశ్వాసముంచండి,[d] అప్పుడు
మీరు విజయం సాధిస్తారు."

**21** యెహోషాపాతు ప్రజల్ని సంప్రదించిన
తర్వాత, యెహోవాకు పాటలు పాడడానికి,
పవిత్రమైన బట్టలు ధరించి స్తుతించడానికి
మనుషుల్ని నియమించాడు.[e] వాళ్లు సైనికుల
ముందు నడుస్తూ, "యెహోవాకు కృతజ్ఞతలు
చెల్లించండి, ఎందుకంటే ఆయన విశ్వసనీయ
ప్రేమ ఎప్పటికీ ఉంటుంది"[f] అని పాడాలి.

**22** వాళ్లు ఆనందంగా స్తుతులు పాడడం
మొదలుపెట్టినప్పుడు, యెహోవా యూదా మీద
దండెత్తిన అమ్మోను, మోయాబు, శేయీరు
పర్వత ప్రాంతంవాళ్ల మీద మాటు వేయిం
చాడు. దాంతో వాళ్లు ఒకరినొకరు చంపు
కున్నారు.[g] **23** అమ్మోనీయులు, మోయాబీ
యులు శేయీరు పర్వత[h] ప్రాంతంవాళ్ల మీద
దాడిచేసి, వాళ్లను నిర్మూలించారు; వాళ్లు
శేయీరు నివాసుల్ని నాశనం చేసిన తర్వాత,
ఒకరినొకరు చంపుకున్నారు.[i]

**24** యూదావాళ్లు ఎడారిలోని[j] కావలిబు
రుజు దగ్గరికి వచ్చి ఆ సమూహం వైపు
చూసినప్పుడు, వాళ్లకు అక్కడ నేలమీద పడి
వున్న వాళ్ల శవాలు కనిపించాయి;[k] వాళ్లలో
ఎవ్వరూ మిగల్లేదు. **25** దాంతో యెహోషా
పాతు, అతని ప్రజలు వాళ్ల దగ్గర నుండి దోపుడు
సొమ్ము తీసుకోవడానికి వచ్చారు. అక్కడ వాళ్లకు
విస్తారంగా వస్తువులు, బట్టలు, అమూల్యమైన
వస్తువులు కనిపించాయి. వాళ్లు ఆ శవాల మీద
నుండి వాటిని తీసుకున్నారు. వాళ్లు ఇక
మోయలేనంత వరకు వాటిని తీసుకున్నారు.[a]
ఆ దోపుడుసొమ్ము చాలా ఉండడంతో వాటిని
తీసుకెళ్లడానికి మూడు రోజులు పట్టింది.
**26** నాలుగో రోజున వాళ్లు బెరాకా లోయ
దగ్గర సమావేశమై యెహోవాను స్తుతించారు.*
అందుకే ఆ స్థలానికి వాళ్లు బెరాకా# లోయ అని
పేరు పెట్టారు.[b] ఈ రోజు వరకు దానికి ఆ
పేరే ఉంది.

**27** తర్వాత, యెహోవా తమ శత్రువుల
మీద తమకు విజయాన్ని ఇచ్చినందుకు యూదా,
యెరూషలేము మనుషులందరూ సంతోషంగా[c]
యెరూషలేముకు తిరిగొచ్చారు; యెహోషాపాతు
వాళ్ల ముందు నడిచాడు. **28** వాళ్లు తంతి
వాద్యాలు, వీణలు,*[d] బాకాలు[e] వాయిస్తూ
యెరూషలేముకు వచ్చి, యెహోవా మందిరా
నికి[f] వెళ్లారు. **29** యెహోవా ఇశ్రాయేలు
శత్రువులతో పోరాడాడని అన్ని రాజ్యాల వాళ్లు
విన్నప్పుడు దేవుని భయం వాళ్లను ఆవరించింది.[g]
**30** అలా యెహోషాపాతు రాజ్యం ప్రశాంతంగా
ఉంది, అతని దేవుడు అతనికి అన్నివైపులా
విశ్రాంతి ఇచ్చాడు.[h]

**31** యెహోషాపాతు యూదాను పరిపా
లిస్తూ ఉన్నాడు. రాజైనప్పుడు అతని వయసు
35 ఏళ్లు, అతను యెరూషలేములో 25 సంవ
త్సరాలు పరిపాలించాడు. అతని తల్లి పేరు
అజూబా, ఆమె షిల్హీ కూతురు.[i] **32** యెహోషా
పాతు తన తండ్రి ఆసా మార్గంలోనే[j] నడుస్తూ
వచ్చాడు, అతను దాని నుండి పక్కకు
మళ్లలేదు; అతను యెహోవా దృష్టికి సరైనది
చేశాడు.[k] **33** అయితే, ఉన్నత స్థలాలు
మాత్రం తీసేయబడలేదు,[l] ప్రజలు తమ పూర్వీ
కుల దేవుడి కోసం తమ హృదయాల్ని ఇంకా
సిద్ధం చేసుకోలేదు.[m]

**34** యెహోషాపాతు మిగతా చరిత్ర మొదటి
నుండి చివరి వరకు, హనానీ[n] కుమారుడైన
యెహూ[o] రాసిన పుస్తకంలో ఉంది. ఆ విషయాలు

20:20 *లేదా "సహించగలుగుతారు."

20:26 *అక్ష., "దీవించారు." #"దీవెన" అని అర్థం.
20:28 *ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణ లాంటిది కాదు.

**20వ అధ్యా.**
a 1ది 23:12
b 1ది 15:16
c 2ది 11:5, 6
d నిర్గ 14:31 నిర్గ 19:9
e 1ది 15:16
f నిర్గ 34:6
g న్యా 7:22 1స 14:20
h ద్వితీ 2:5
i నిర్గ 14:25 యెహె 38:21
j 2ది 20:16
k నిర్గ 14:30 కీర్త 110:5, 6 యెష 37:36

**2వ వరుస**
a నిర్గ 12:35 2రా 7:15, 16
b నిర్గ 17:14, 15 1స 7:12
c 1స 2:1 కీర్త 20:5 కీర్త 30:1
d 2స 6:5 1ది 16:5
e సం 10:8 1ది 13:8 2ది 29:26
f కీర్త 116:19
g నిర్గ 15:13, 14 యెహో 9:3, 9 2ది 17:10
h యెహో 23:1 2స 7:1 2ది 15:15
i 1రా 22:41, 42
j 1రా 15:11
k 2ది 17:3, 4 2ది 19:2, 3
l 1రా 15:14 1రా 22:43 2ది 17:1, 6
m 1రా 18:21
n 2ది 16:7
o 1రా 16:1 2ది 19:2

ఇశ్రాయేలు రాజుల గ్రంథంలో చేర్చబడ్డాయి.
**35** తర్వాత యూదా రాజైన యెహోషాపాతు
ఇశ్రాయేలు రాజైన అహజ్యాతో చేతులు కలి
పాడు, ఈ అహజ్యా చాలా చెడ్డగా ప్రవర్తించాడు.[a]
**36** తర్షీషుకు వెళ్లే నౌకల్ని[b] నిర్మించడానికి
యెహోషాపాతు అతనితో చేతులు కలిపాడు,
వాళ్లు ఎసోన్గెబెరులో[c] నౌకల్ని నిర్మించారు.
**37** అయితే మారేషాకు చెందిన దోదావాహు
కుమారుడైన ఎలీయెజెరు యెహోషాపాతుకు
వ్యతిరేకంగా ప్రవచిస్తూ, "నువ్వు అహజ్యాతో
చేతులు కలిపావు కాబట్టి, యెహోవా నీ పనిని
నాశనం చేస్తాడు"[d] అని చెప్పాడు. కాబట్టి ఆ
నౌకలు బద్దలైపోయాయి,[e] అవి తర్షీషుకు వెళ్ల
లేకపోయాయి.

**21** తర్వాత యెహోషాపాతు చని
పోయాడు;* అతన్ని దావీదు నగరంలో
అతని పూర్వీకులతోపాటు పాతిపెట్టారు; అతని
స్థానంలో అతని కుమారుడు యెహోరాము
రాజయ్యాడు. **2** అతని సహోదరులు, అంటే
యెహోషాపాతు కుమారులు ఎవరంటే, అజర్యా,
యెహీయేలు, జెకర్యా, అజర్యా, మిఖాయేలు,
షెఫట్య; వీళ్లందరూ ఇశ్రాయేలు రాజైన
యెహోషాపాతు కుమారులు. **3** వాళ్ల తండ్రి
వాళ్లకు యూదాలోని ప్రాకారాలుగల నగరాల్ని[f]
ఇచ్చాడు, అలాగే వెండి, బంగారం రూపంలో
ఎన్నో బహుమానాల్ని, విలువైన వస్తువుల్ని
ఇచ్చాడు; అయితే యెహోరాము[g] పెద్ద కుమా
రుడు కాబట్టి అతనికి రాజ్యాన్ని ఇచ్చాడు.

**4** యెహోరాము తన తండ్రి రాజ్యాన్ని తన
అధీనంలోకి తెచ్చుకున్న తర్వాత, తన సహో
దరులందర్నీ, అలాగే కొంతమంది ఇశ్రాయేలు
అధిపతుల్ని కత్తితో చంపి తన స్థానాన్ని సుస్థిరం
చేసుకున్నాడు.[h] **5** యెహోరాము రాజైన
ప్పుడు అతనికి 32 ఏళ్లు, అతను యెరూష
లేములో ఎనిమిది సంవత్సరాలు పరిపాలిం
చాడు.[i] **6** అతను అహాబు కూతుర్ని పెళ్లి
చేసుకున్నాడు[j] కాబట్టి అహాబు ఇంటివాళ్ల
లాగే అతను ఇశ్రాయేలు రాజుల మార్గంలో
నడిచాడు;[k] అతను యెహోవా దృష్టికి చెడు
చేస్తూ ఉన్నాడు. **7** కానీ యెహోవా తాను దావీ
దుతో చేసిన ఒప్పందం[a] కారణంగా దావీదు
వంశాన్ని నాశనం చేయాలనుకోలేదు. ఎందు
కంటే ఆయన దావీదుకు, అతని కుమారు
లకు ఎప్పుడూ ఒక దీపాన్ని ఇస్తానని వాగ్దానం
చేశాడు.[b]

**8** అతని రోజుల్లో ఎదోమువాళ్లు యూదా
మీద తిరుగుబాటు చేసి[c] సొంత రాజును
నియమించుకున్నారు.[d] **9** కాబట్టి యెహో
రాము తన సైన్యాధికారుల్ని, రథాలన్నిటినీ తీసు
కొని అక్కడికి వెళ్లాడు. అతను రాత్రిపూట
లేచి తననూ, రథాధిపతుల్నీ చుట్టుముడుతున్న
ఎదోమీయుల్ని ఓడించాడు. **10** అయినాసరే
ఎదోమువాళ్లు ఈ రోజు వరకు యూదా మీద
తిరుగుబాటు చేస్తూనే ఉన్నారు. ఆ సమయంలో
లిబ్నావాళ్లు[e] కూడా యెహోరాము మీద తిరుగు
బాటు చేశారు. ఎందుకంటే అతను తన పూర్వీ
కుల దేవుడైన యెహోవాను విడిచిపెట్టాడు.[f]
**11** అంతేకాదు, అతను యూదా పర్వతాల
మీద ఉన్నత స్థలాల్ని[g] కట్టించి, యెరూషలేము
నివాసులు దేవునికి నమ్మకద్రోహం చేయడా
నికి* కారకుడయ్యాడు. అతను యూదాను తప్పు
దారి పట్టించాడు.

**12** కొంతకాలానికి, ఏలీయా[h] ప్రవక్త నుండి
అతనికి ఒక లేఖ అందింది; దానిలో ఇలా ఉంది:
"నీ పూర్వీకుడైన దావీదు దేవుడు యెహోవా
చెప్పేదేమిటంటే, 'నువ్వు నీ తండ్రి యెహో
షాపాతు మార్గాల్లో[i] గానీ యూదా రాజైన
ఆసా మార్గాల్లో[j] గానీ నడవలేదు. **13** కానీ
నువ్వు ఇశ్రాయేలు రాజుల మార్గంలో[k] నడి
చావు; యూదావాళ్లు, యెరూషలేము నివాసులు
అహాబు ఇంటివాళ్లలాగే[l] దేవుని పట్ల నమ్మక
ద్రోహానికి[m] పాల్పడేలా* చేశావు. నీ కన్నా
ఉత్తములైన నీ తండ్రి ఇంటివాళ్లను, అంటే నీ
సొంత సహోదరుల్ని చంపావు.[n] **14** కాబట్టి
యెహోవా నీ ప్రజల మీద, నీ కుమారుల మీద,
నీ భార్యల మీద, నీ ఆస్తి అంతటి మీద పెద్ద
విపత్తు తీసుకొస్తున్నాడు. **15** పేగులకు వచ్చే
ఒక జబ్బుతోపాటు చాలా రకాల జబ్బులతో

**20వ అధ్యా.**
a 2రా 1:2, 16
b 1రా 10:22, 23
c సం 33:1, 35; ద్వితీ 2:8; 1రా 9:26
d 2ది 19:2; కీర్త 127:1
e 1రా 22:48

**21వ అధ్యా.**
f 2ది 11:5, 23
g 2రా 8:16
h న్యా 9:5, 6
i 2రా 8:17-19
j 2ది 22:2; నెహె 13:26
k 1రా 14:7, 9; హోషే 4:1

**2వ వరుస**
a 2స 23:5; కీర్త 89:20, 28; యిర్మీ 33:20, 21
b 2స 7:12, 16; 1రా 11:36; కీర్త 132:11
c ఆది 27:40
d 1రా 22:47; 2రా 8:20-22
e యెహో 21:13; 2రా 19:8
f 2ది 15:2; యిర్మీ 2:13
g ద్వితీ 12:2
h 2రా 2:1, 11
i 2ది 17:3
j 1రా 15:11; 2ది 14:2, 5
k 1రా 16:25, 33
l 2రా 9:22
m నిర్గ 34:15; యిర్మీ 3:8
n 2ది 21:4

**21:1** *అక్ష., "తన పూర్వీకులతో నిద్రించాడు."

**21:11** *లేదా "ఆధ్యాత్మిక వ్యభిచారం చేయడానికి."

**21:13** *లేదా "ఆధ్యాత్మిక వ్యభిచారం చేసేలా."

నువ్వు బాధపడతావు. ఆ జబ్బు రోజురోజుకీ
ముదిరి చివరికి నీ పేగులు బయటికి వస్తాయి.’ ”
**16** యెహోవా యెహోరాము మీదికి ఫిలిష్తీ
యుల్ని,[a] ఇతియోపీయుల దగ్గరున్న అరబీ
యుల్ని[b] రేపాడు.[c] **17** వాళ్లు యూదా మీద
దండెత్తి దానిలోకి చొచ్చుకొని వచ్చి, రాజభవ
నంలో ఉన్న సంపదంతా దోచుకున్నారు;[d] వాళ్లు
యెహోరాము కుమారుల్ని, భార్యల్ని కూడా
తీసుకెళ్లారు; అతనికి తన చిన్న కుమారు
డైన యెహోయాహాజు*[e] మాత్రమే మిగిలాడు.
**18** ఇదంతా జరిగిన తర్వాత, యెహోవా
అతన్ని పేగులకు సంబంధించిన ఒక నయంకాని
జబ్బుతో మొత్తాడు.[f] **19** కొంతకాలం గడిచాక
అంటే సరిగ్గా రెండు సంవత్సరాలు పూర్తయ్యాక,
జబ్బు వల్ల అతని పేగులు బయటికి వచ్చాయి;
అతను జబ్బుతో తీవ్రంగా బాధపడి చని
పోయాడు; ప్రజలు అతని పూర్వీకులకు చేసి
నట్టు, అతని గౌరవార్థం మంట వేయలేదు.[g]
**20** రాజైనప్పుడు అతని వయసు 32 ఏళ్లు;
అతను యెరూషలేములో ఎనిమిది సంవత్స
రాలు పరిపాలించాడు. అతను చనిపోయిన
ప్పుడు ఎవ్వరూ బాధపడలేదు. అతన్ని దావీదు
నగరంలో పాతిపెట్టారు[h] కానీ రాజుల సమా
ధుల్లో పాతిపెట్టలేదు.[i]

**22** తర్వాత, యెరూషలేము నివాసులు
యెహోరాము స్థానంలో అతని చిన్న*
కుమారుడైన అహజ్యాను రాజును చేశారు.
ఎందుకంటే అరబీయులతో పాటు యూదా
శిబిరం మీదికి వచ్చిన దోపిడీ ముఠా అతని
మిగతా పెద్ద కుమారులందర్నీ చంపింది.[j] కాబట్టి
యెహోరాము కుమారుడైన అహజ్యా యూదా
రాజుగా పరిపాలించడం మొదలుపెట్టాడు.[k]
**2** రాజైనప్పుడు అహజ్యా వయసు 22 ఏళ్లు,
అతను యెరూషలేములో ఒక సంవత్సరం పరి
పాలించాడు. అతని తల్లి పేరు అతల్యా.[l] ఆమె
ఒమ్రీ[m] మనవరాలు.

**3** అహజ్యా తన తల్లి సలహాలు విని చాలా
చెడుగా ప్రవర్తించాడు, అతను కూడా అహాబు
ఇంటివాళ్ల మార్గాల్లో నడిచాడు.[a] **4** అతను
అహాబు ఇంటివాళ్లలా యెహోవా దృష్టికి చెడు
చేస్తూ ఉన్నాడు, ఎందుకంటే అతని తండ్రి చని
పోయిన తర్వాత వాళ్లే అతని సలహాదా
రులు అయ్యారు. అది అతని నాశనానికే
దారి తీసింది. **5** అతను వాళ్ల సలహా విని,
సిరియా రాజైన హజాయేలుతో[b] యుద్ధం చేయ
డానికి ఇశ్రాయేలు రాజూ అహాబు కుమా
రుడూ అయిన యెహోరాముతో పాటు రామోత్గి
లాదుకు[c] వెళ్లాడు. అక్కడ విలుకాండ్రు
యెహోరామును గాయపర్చారు. **6** సిరియా
రాజైన హజాయేలుతో రామా దగ్గర యుద్ధం
చేసినప్పుడు, సిరియన్లు చేసిన గాయాల నుండి
కోలుకోవడానికి అతను యెజ్రెయేలుకు[d] తిరి
గొచ్చాడు.[e]

అహాబు కుమారుడైన యెహోరాము[f] గాయ
పడ్డాడు*[g] కాబట్టి అతన్ని చూడడానికి యూదా
రాజూ యెహోరాము[h] కుమారుడూ అయిన
అహజ్యా# యెజ్రెయేలుకు వెళ్లాడు. **7** అయితే
యెహోరామును చూడడానికి వెళ్లినప్పుడు
దేవుడు అహజ్యా మీదికి విపత్తు తీసుకొ
చ్చాడు; అతను అక్కడికి వెళ్లాక, నింషీ మన
వడైన* యెహూను కలవడానికి యెహోరా
ముతో పాటు వెళ్లాడు.[i] యెహోవా అహాబు
ఇంటివాళ్లను నాశనం చేయడానికి యెహూను
అభిషేకించాడు.[j] **8** యెహూ అహాబు ఇంటి
వాళ్లమీద తీర్పును అమలు చేయడం మొదలు
పెట్టినప్పుడు అతనికి యూదా అధిపతులు,
అహజ్యా పరిచారకులైన అతని సహోదరుల
కుమారులు కనిపించారు; యెహూ వాళ్లను
చంపాడు.[k] **9** తర్వాత యెహూ అహజ్యాను
వెదకడానికి మనుషుల్ని పంపించాడు; వాళ్లు
సమరయలో దాక్కున్న అహజ్యాను పట్టుకొని
యెహూ దగ్గరికి తీసుకొచ్చారు. తర్వాత వాళ్లు
అతన్ని చంపారు; అయితే, “ఇతను యెహోవాను
నిండు హృదయంతో వెదికిన యెహోషాపాతు
మనవడు”[l] అని చెప్పి అతన్ని పాతిపెట్టారు.[m]
రాజ్యాన్ని పరిపాలించగలవాళ్లు అహజ్యా కుటుం
బంలో ఇంకెవ్వరూ లేరు.

---

**21:17** *అహజ్యా అని కూడా పిలవబడ్డాడు. **22:1** *లేదా “అందరికన్నా చిన్న.”

**22:6** *లేదా “అనారోగ్యం పాలయ్యాడు.” #కొన్ని హీబ్రూ రాతప్రతుల్లో “అజర్యా.” **22:7** *అక్ష., “కుమారుడైన.”

---

**21వ అధ్యా.**
a యెహో 13:1, 2; 2స 8:1
b 2ది 17:11
c 1రా 11:14; 2ది 33:11; యెష 10:5
d 1రా 14:25, 26
e 2ది 22:1
f అపొ 12:21-23
g 2ది 16:13, 14; యిర్మీ 34:4, 5
h 1రా 2:10
i 2ది 24:24, 25; 2ది 28:27

**22వ అధ్యా.**
j 2ది 21:16, 17
k 2రా 8:24-26
l 2రా 11:1; 2రా 11:13, 16; 2ది 24:7
m 1రా 16:28

**2వ వరుస**
a 1రా 16:33; 2రా 8:27, 28; మీకా 6:16
b 2రా 8:15; 2రా 10:32
c 1రా 22:3; 2ది 18:14
d యెహో 19:18, 23
e 2రా 9:15
f 2రా 3:1
g 2రా 9:16
h 2రా 8:16
i 1రా 19:16; 2రా 9:20, 21
j 2రా 9:6, 7
k 2రా 10:10-14
l 2ది 17:3, 4
m 2రా 9:27, 28

**10** అహజ్యా తల్లియైన అతల్యా[a] తన కుమారుడు చనిపోవడం చూసినప్పుడు, ఆమె యూదా రాజవంశం* మొత్తాన్ని నాశనం చేసింది.[b] **11** అయితే, రాజు కూతురైన యెహోషబతు అహజ్యా కుమారుడైన యెహోయాషును[c] దాచిపెట్టింది. ఆమె చంపబడబోయే రాకుమారుల్లో నుండి అతన్ని రహస్యంగా తీసుకెళ్లి అతన్ని, అతని దాదిని లోపలి పడకగదిలో ఉంచింది. యెహోరాము[d] రాజు కూతురైన యెహోషబతు (ఆమె యాజకుడైన యెహోయాదా[e] భార్య, అహజ్యా సహోదరి) అతల్యాకు కనబడకుండా అతన్ని ఏదో విధంగా దాచిపెట్టింది. దాంతో అతల్యా అతన్ని చంపలేదు.[f] **12** అతను ఆరు సంవత్సరాలు సత్యదేవుని మందిరంలో దాచబడి, వాళ్ల దగ్గర ఉన్నాడు. ఆ సమయంలో అతల్యా దేశాన్ని పరిపాలిస్తూ ఉంది.

**23** ఏడో సంవత్సరంలో, యెహోయాదా ధైర్యంగా ప్రవర్తించాడు. అతను శతాధిపతులతో,* అంటే యెరోహాము కుమారుడైన అజర్యాతో, యెహోహానాను కుమారుడైన ఇష్మాయేలుతో, ఓబేదు కుమారుడైన అజర్యాతో, అదాయా కుమారుడైన మయశేయాతో, జిఖ్రీ కుమారుడైన ఎలీషాపాతుతో ఒక ఒప్పందం# చేశాడు.[g] **2** అప్పుడు వాళ్లు యూదా అంతటికీ వెళ్లి యూదా నగరాలన్నిట్లో నుండి లేవీయుల్ని,[h] ఇశ్రాయేలు పూర్వీకుల కుటుంబాల పెద్దల్ని సమకూర్చారు. వాళ్లు యెరూషలేముకు వచ్చినప్పుడు, **3** ఆ సమాజమంతా సత్యదేవుని మందిరంలో రాజుతో ఒక ఒప్పందం చేసింది.[i] తర్వాత యెహోయాదా వాళ్లతో ఇలా అన్నాడు:

“ఇదిగో! దావీదు కుమారుల గురించి యెహోవా వాగ్దానం చేసినట్టు రాజు కుమారుడు పరిపాలిస్తాడు.[j] **4** మీరు ఏమి చేయాలంటే: విశ్రాంతి రోజున పని చేయడానికి వచ్చే యాజకుల్లో, లేవీయుల్లో మూడోవంతు మంది ద్వారపాలకులుగా[k] ఉండాలి;[l] **5** ఇంకో మూడోవంతు మంది రాజభవనం[m] దగ్గర, మరో మూడోవంతు మంది పునాది ద్వారం దగ్గర కాపలా కాయాలి; ప్రజలందరూ యెహోవా మందిర ప్రాంగణాల్లో[a] ఉంటారు. **6** పరిచారం చేస్తున్న యాజకుల్ని, లేవీయుల్ని[b] తప్ప యెహోవా మందిరంలోకి ఎవ్వర్నీ రానివ్వొద్దు. వాళ్లు ప్రతిష్ఠించబడిన వాళ్లు కాబట్టి లోపలికి రావచ్చు; ప్రజలందరూ యెహోవా పట్ల తమ బాధ్యతను నెరవేర్చాలి. **7** లేవీయుల్లో ప్రతీ ఒక్కరు ఆయుధాలు చేత పట్టుకుని రాజుకు అన్నివైపులా కాపలా కాయాలి. ఎవరైనా మందిరంలోకి ప్రవేశిస్తే వాళ్లు చంపబడతారు. రాజు ఎక్కడికి వెళ్లినా* మీరు అతని వెంట ఉండాలి.”

**8** లేవీయులు, యూదావాళ్లందరూ యాజకుడైన యెహోయాదా ఆజ్ఞాపించినట్టే చేశారు. కాబట్టి వాళ్లలో ప్రతీ ఒక్కరు విశ్రాంతి రోజున పని చేస్తున్న తమ మనుషుల్ని, అలాగే విశ్రాంతి రోజున పనికి వెళ్లాల్సిన అవసరం లేని తమ మనుషుల్ని వెంటబెట్టుకొని వెళ్లారు.[c] ఎందుకంటే యాజకుడైన యెహోయాదా ఆయా విభాగాలవాళ్లకు[d] తమ బాధ్యతల నుండి సెలవు ఇవ్వలేదు. **9** తర్వాత యాజకుడైన యెహోయాదా, సత్యదేవుని మందిరంలో[e] ఉన్న దావీదు రాజు ఈటెల్ని, చిన్న డాళ్లను,* గుండ్రటి డాళ్లను[f] శతాధిపతులకు[g] ఇచ్చాడు. **10** తర్వాత ఆయుధాలు* చేతపట్టుకొని ఉన్న వాళ్లందర్నీ అతను మందిరం కుడివైపు నుండి ఎడమవైపు వరకు, బలిపీఠం పక్కన, మందిరం పక్కన, రాజు చుట్టూ నిలబెట్టించాడు. **11** అప్పుడు వాళ్లు రాజు కుమారుణ్ణి[h] బయటికి తీసుకొచ్చి అతని తలమీద కిరీటాన్ని, దేవుని ధర్మశాస్త్ర గ్రంథపు చుట్టను[i] పెట్టి అతన్ని రాజును చేశారు. యెహోయాదా, అతని కుమారులు అతన్ని అభిషేకించారు. తర్వాత వాళ్లు, “రాజు దీర్ఘకాలం జీవించాలి!” అని అరిచారు.[j]

**12** ప్రజలు పరుగెత్తుతున్న శబ్దం, రాజును స్తుతిస్తున్న శబ్దం విన్నప్పుడు అతల్యా వెంటనే యెహోవా మందిరంలో ఉన్న ప్రజల దగ్గరికి వచ్చింది.[k] **13** అక్కడ ప్రవేశ ద్వారం దగ్గర

**22వ అధ్యా.**
a 2ది 22:2
b 2రా 11:1-3
c 2రా 11:21
d 2రా 8:16
e 2ది 23:1
f 2స 7:12, 13; 1రా 15:4; 2ది 21:7

**23వ అధ్యా.**
g 2రా 11:4
h 2ది 8:14
i 2స 5:3
j 2స 7:8, 12; 1రా 2:4; 1రా 9:5; కీర్త 89:20, 29
k 2రా 11:5-8; 1ది 9:22-25; 1ది 26:1
l 1ది 24:3
m 1రా 7:1

**2వ వరుస**
a 1రా 7:12
b 1ది 23:28, 32
c 2రా 11:9-12
d 1ది 24:1; 1ది 26:1
e 1ది 26:26, 27; 2ది 5:1
f 2స 8:7
g 2రా 11:4
h 2రా 11:2
i ద్వితీ 17:18
j 1స 10:1, 24
k 2రా 11:13-16

22:10 *అక్ష., “రాజ్య విత్తనం.” 23:1 *అంటే, 100 మంది మీద అధిపతులు. #లేదా “సంధి.”

23:7 *అక్ష., “అతను బయటికి వెళ్లినప్పుడు, అతను లోపలికి వచ్చినప్పుడు.” 23:9 *లేదా “కేడెములను.” ఎక్కువగా విలుకాండ్రు వీటిని తీసుకెళ్లేవాళ్లు. 23:10 *లేదా “విసిరే ఆయుధాలు.”

రాజు స్తంభం పక్కన నిలబడి ఉండడం ఆమె
చూసింది. అధిపతులు,[a] బాకాలు ఊదేవాళ్లు
రాజు పక్కన ఉన్నారు, దేశంలోని ప్రజలందరూ
సంతోషిస్తూ[b] బాకాలు ఊదుతున్నారు. సంగీత
వాద్యాలు పట్టుకొని ఉన్న గాయకులు స్తుతి
పాటల్ని నిర్దేశిస్తున్నారు.* అప్పుడు అతల్యా తన
బట్టలు చింపుకొని, “కుట్ర! కుట్ర!” అని అరి
చింది. **14** కానీ యాజకుడైన యెహోయాదా,
సైన్యం మీద నియమించబడిన శతాధిపతుల్ని
బయటికి రప్పించి ఇలా ఆజ్ఞాపించాడు: “పంక్తుల
మధ్య నుండి ఆమెను బయటికి తీసుకెళ్లండి, ఎవ
రైనా ఆమె వెనక వస్తే వాళ్లను కత్తితో చంపండి!”
అయితే, “యెహోవా మందిరంలో ఆమెను
చంపొద్దు” అని అతను చెప్పాడు. **15** దాంతో
వాళ్లు ఆమెను పట్టుకున్నారు; రాజభవనానికి
చెందిన గుర్రపు ద్వార ప్రవేశం దగ్గరికి తీసుకురా
గానే ఆమెను చంపేశారు.

**16** అప్పుడు యెహోయాదా, యెహోవా
ప్రజలుగా కొనసాగుతామని తనకూ, ప్రజ
లందరికీ, రాజుకూ మధ్య ఒప్పందం చేశాడు.[c]
**17** తర్వాత ప్రజలందరూ బయలు గుడికి వచ్చి
దాన్ని పడగొట్టారు,[d] దాని బలిపీఠాల్ని, దాని
విగ్రహాల్ని ముక్కలుముక్కలు చేశారు;[e] బయలు
పూజారైన మత్తానును బలిపీఠాల ఎదురుగా
చంపారు.[f] **18** ఆ తర్వాత యెహోయాదా
యెహోవా మందిరాన్ని చూసుకునే బాధ్యతను,
యెహోవా మందిర పర్యవేక్షణ కోసం దావీదు
విభాగాలుగా నియమించిన యాజకుల, లేవీ
యుల చేతికి అప్పగించాడు. మోషే ధర్మ
శాస్త్రంలో రాయబడినట్టు[g] యెహోవాకు అర్పిం
చాల్సిన దహనబలుల్ని దావీదు నిర్దేశం ప్రకారం
ఉల్లాసంగా పాటలు పాడుతూ అర్పించాలని అలా
నియమించాడు.[h] **19** అంతేకాదు, ఏవిధంగా
నైనా అపవిత్రులైనవాళ్లు యెహోవా మందిరం
లోకి ప్రవేశించకుండా దాని ద్వారాల దగ్గర ద్వార
పాలకుల్ని[i] కూడా ఉంచాడు. **20** తర్వాత
అతను శతాధిపతుల్ని,[j] ప్రముఖుల్ని, ప్రజల
పాలకుల్ని, దేశ ప్రజలందర్నీ వెంటబెట్టుకొని
యెహోవా మందిరం నుండి రాజును తీసు
కెళ్లాడు. వాళ్లు పైద్వారం గుండా రాజభవనా
నికి వచ్చి, రాజును రాజ్య సింహాసనం[a] మీద
కూర్చోబెట్టారు.[b] **21** అతల్యా కత్తితో చంపబ
డింది కాబట్టి దేశ ప్రజలందరూ సంతోషించారు,
నగరం ప్రశాంతంగా ఉంది.

**24** యెహోయాషు రాజైనప్పుడు అత
నికి ఏడేళ్లు.[c] అతను యెరూషలేములో
40 సంవత్సరాలు పరిపాలించాడు. అతని తల్లి
బెయేర్షెబాకు[d] చెందిన జిబ్యా. **2** అతను
యాజకుడైన యెహోయాదా బ్రతికున్నంత
కాలం యెహోవా దృష్టిలో సరైనది చేస్తూ
ఉన్నాడు.[e] **3** యెహోయాదా అతనికి ఇద్దరు
స్త్రీలతో పెళ్లి చేశాడు. అతనికి కుమారులు,
కూతుళ్లు పుట్టారు.

**4** కొంతకాలం తర్వాత యెహోయాషు,
యెహోవా మందిరాన్ని బాగుచేయాలని[f] తన
హృదయంలో కోరుకున్నాడు. **5** అప్పుడు
అతను యాజకుల్ని, లేవీయుల్ని పిలిపించి,
వాళ్లతో ఇలా అన్నాడు: “ప్రతీ సంవత్సరం
మీ దేవుని మందిరాన్ని బాగుచేయడానికి, మీరు
యూదా నగరాలకు వెళ్లి ఇశ్రాయేలీయులందరి
దగ్గర డబ్బులు సేకరించండి;[g] మీరు ఈ పనిని
వెంటనే చేయండి.” కానీ లేవీయులు ఆ పనిని
వెంటనే చేయలేదు.[h] **6** కాబట్టి యెహోయాషు
రాజు ముఖ్య యాజకుడైన యెహోయాదాను
పిలిచి అతనితో ఇలా అన్నాడు:[i] “సాక్ష్యపు
గుడారం[j] కోసం యెహోవా సేవకుడైన మోషే
ఆజ్ఞాపించిన పవిత్రమైన పన్నును[k] అంటే ఇశ్రా
యేలు సమాజం ఇవ్వాల్సిన పవిత్రమైన పన్నును
యూదా, యెరూషలేముల నుండి తీసుకురమ్మని
నువ్వు లేవీయుల్ని ఎందుకు అడగలేదు? **7** ఆ
దుష్టురాలైన అతల్యా[l] కుమారులు సత్యదే
వుని మందిరంలోకి చొరబడి,[m] యెహోవా మంది
రంలోని పవిత్రమైన వస్తువులన్నిటినీ బయలు
దేవుళ్ల కోసం ఉపయోగించారు.” **8** రాజు
ఆజ్ఞాపించినట్టు వాళ్లు ఒక పెట్టెను[n] చేయించి,
దాన్ని బయట యెహోవా మందిర ద్వారం దగ్గర
ఉంచారు.[o] **9** తర్వాత, ఎడారిలో సత్యదేవుని
సేవకుడైన మోషే ఇశ్రాయేలీయులకు విధించిన
పవిత్రమైన పన్నును[p] యెహోవా దగ్గరికి తీసు
కురమ్మని యూదా, యెరూషలేము అంతటా

**23వ అధ్యా.**
a 2ది 23:1
b 1రా 1:39, 40
c 2రా 11:17, 18; 2ది 34:1, 31
d 2రా 10:27, 28
e ద్వితీ 12:3; 2ది 34:1, 4
f ద్వితీ 13:5; 1రా 18:40
g నిర్గ 29:38; సం 28:2
h 1ది 23:6; 1ది 23:30, 31
i 1ది 9:26; 1ది 26:1, 13
j 2రా 11:9

**2వ వరుస**
a 1రా 7:7
b 2రా 11:19, 20

**24వ అధ్యా.**
c 2రా 11:21
d ఆది 21:14; 2స 3:10; 2రా 12:1
e 2రా 12:2
f 2రా 22:3-5
g 2రా 12:4, 5; 2ది 29:1, 3; 2ది 34:9, 10
h 2రా 12:6
i 2రా 12:7
j సం 1:50
k నిర్గ 30:12-16
l 2ది 22:2, 3
m 2ది 28:24
n మార్కు 12:41
o 2రా 12:9
p నిర్గ 30:12-16; నెహె 10:32; మత్త 17:24

23:13 *లేదా “సంకేతం ఇస్తున్నారు.”

చాటించారు. **10** అధిపతులందరూ, ప్రజలం
దరూ సంతోషంగా[a] విరాళాలు తెస్తూ పెట్టె నిండే
తవరకు* దానిలో వేస్తూ వచ్చారు.
**11** లేవీయులకు ఆ పెట్టెలో చాలా డబ్బులు
కనిపించినప్పుడల్లా వాళ్లు దాన్ని రాజు దగ్గరికి
తెచ్చేవాళ్లు. అప్పుడు రాజు కార్యదర్శి, ముఖ్య
యాజకుని అధికారి వచ్చి ఆ పెట్టెను ఖాళీ
చేసేవాళ్లు.[b] తర్వాత దాన్ని దాని స్థానంలో
పెట్టేవాళ్లు. వాళ్లు ప్రతీరోజు అలా చేసేవాళ్లు.
అలా వాళ్లు విస్తారంగా డబ్బు సమకూర్చారు.
**12** రాజు, యెహోయాదా ఆ డబ్బును యెహోవా
మందిర పనిని పర్యవేక్షిస్తున్నవాళ్లకు ఇచ్చే
వాళ్లు. వాళ్లు ఆ డబ్బుతో యెహోవా మందిరాన్ని
బాగుచేయడానికి రాళ్లు చెక్కేవాళ్లను, నైపుణ్యం
గల పనివాళ్లను, అలాగే యెహోవా మందిరాన్ని
బాగుచేయడానికి[c] ఇనుము, రాగి పనివాళ్లను
కూలికి తెచ్చేవాళ్లు. **13** పర్యవేక్షకులు పనిని
ప్రారంభించారు, వాళ్ల పర్యవేక్షణలో మరమ్మతు
పని కొనసాగింది. వాళ్లు సత్యదేవుని మందిరాన్ని
మునుపటి స్థితికి తీసుకొచ్చి దాన్ని పటిష్ఠం
చేశారు. **14** వాళ్లు ఆ పని పూర్తిచేయగానే,
మిగిలిన డబ్బును రాజు దగ్గరికి, యెహో
యాదా దగ్గరికి తీసుకొచ్చారు. వాళ్లు ఆ డబ్బును
యెహోవా మందిరం కోసం పాత్రల్ని, పరిచారం
కోసం, అర్పణల కోసం ఉపయోగించే పాత్రల్ని,
వెండి-బంగారు గిన్నెల్ని, పాత్రల్ని[d] చేయించ
డానికి ఉపయోగించారు. యెహోయాదా బ్రతి
కున్నంత కాలం యెహోవా మందిరంలో ప్రతీరోజు
దహనబలులు[e] అర్పించబడుతూ ఉండేవి.

**15** యెహోయాదా చాలాకాలం జీవించి ముస
లివాడై తృప్తిగా చనిపోయాడు; చనిపోయి
నప్పుడు అతని వయసు 130 ఏళ్లు.
**16** అతను సత్యదేవునికి, ఆయన మందిరా
నికి సంబంధించి ఇశ్రాయేలులో మంచిపనులు
చేశాడు[f] కాబట్టి అతన్ని దావీదు నగరంలో
రాజులతోపాటు పాతిపెట్టారు.[g]

**17** యెహోయాదా చనిపోయిన తర్వాత
యూదా అధిపతులు రాజు దగ్గరికి వచ్చి అత
నికి సాష్టాంగపడ్డారు, రాజు వాళ్ల మాట విన్నాడు.
**18** ప్రజలు తమ పూర్వీకుల దేవుడైన యెహోవా
మందిరాన్ని విడిచిపెట్టి పూజా కర్రల్ని,*
విగ్రహాల్ని పూజించడం మొదలుపెట్టారు. దాంతో
వాళ్ల అపరాధం కారణంగా యూదా మీదికి,
యెరూషలేము మీదికి దేవుని కోపం వచ్చింది.
**19** యెహోవా వాళ్లను మళ్లీ తన దగ్గరికి తీసుకు
రావడానికి ప్రవక్తల్ని పంపిస్తూ ఉన్నాడు. ఆ
ప్రవక్తలు వాళ్లను హెచ్చరిస్తూ* ఉన్నా వాళ్లు
వినడానికి ఇష్టపడలేదు.[a]

**20** యాజకుడైన యెహోయాదా కుమా
రుడు[b] జెకర్యా మీదికి దేవుని పవిత్రశక్తి
వచ్చింది.* అప్పుడు అతను ప్రజల కన్నా కాస్త
ఎత్తులో నిలబడి వాళ్లతో ఇలా అన్నాడు: "సత్య
దేవుడు చెప్తున్నదేమిటంటే, 'మీరు యెహోవా
ఆజ్ఞల్ని ఎందుకు మీరుతున్నారు? మీరు వర్ధి
ల్లరు! మీరు యెహోవాను విడిచిపెట్టారు కాబట్టి
ఆయన కూడా మిమ్మల్ని విడిచిపెడతాడు.' "[c]
**21** అప్పుడు వాళ్లు అతని మీద కుట్రపన్ని,[d]
రాజాజ్ఞ ప్రకారం అతన్ని యెహోవా మంది
రంలోని ప్రాంగణంలో రాళ్లతో కొట్టి చంపారు.[e]
**22** అలా యెహోయాషు రాజు, జెకర్యా తండ్రైన
యెహోయాదా తనమీద చూపించిన విశ్వస
నీయ ప్రేమను మర్చిపోయి, అతని కుమారుణ్ణి
చంపాడు. జెకర్యా చనిపోతూ ఇలా అన్నాడు:
"యెహోవా దీన్ని చూసి, నిన్ను లెక్క అడగాలి."[f]

**23** సంవత్సరం ప్రారంభంలో* సిరియా సైన్యం
యెహోయాషు మీదికి వచ్చింది. వాళ్లు యూదా
మీద, యెరూషలేము మీద దాడిచేశారు.[g] వాళ్లు
ప్రజల అధిపతులందర్నీ చంపారు,[h] వాళ్లు తమ
దోపుడుసొమ్ము అంతటినీ దమస్కు రాజుకు
పంపించారు. **24** దండెత్తిన సిరియా సైన్యంలో
కొంతమందే ఉన్నా, యెహోవా వాళ్ల చేతికి చాలా
పెద్ద సైన్యాన్ని అప్పగించాడు.[i] ఎందుకంటే ప్రజలు
తమ పూర్వీకుల దేవుడైన యెహోవాను విడిచి
పెట్టారు; కాబట్టి వాళ్లు* యెహోయాషును శిక్షిం
చారు. **25** వాళ్లు అతని దగ్గర నుండి వెళ్లి
నప్పుడు (ఎందుకంటే వాళ్లు అతన్ని తీవ్రంగా

**24వ అధ్యా.**
a 1ది 29:9
b 2రా 12:10
c 2రా 12:11, 12; 2ది 34:10, 11
d నిర్గ 37:16; సం 7:84
e సం 28:3
f 2ది 23:1
g 1రా 2:10

**2వ వరుస**
a 2రా 17:13, 14; 2ది 36:15, 16; యిర్మీ 7:25, 26
b 2ది 23:11
c ద్వితీ 29:24, 25; 1ది 28:9; 2ది 15:2
d యిర్మీ 11:19
e మత్త 23:35; లూకా 11:51
f ఆది 9:5; కీర్త 94:1; యిర్మీ 11:20; హెబ్రీ 10:30
g 2రా 12:17
h 2ది 24:17, 18
i లేవీ 26:17, 37; ద్వితీ 32:30

**24:10** *లేదా "వాళ్లందరూ ఇచ్చేంతవరకు" అయ్యుంటుంది.

**24:18** *పదకోశం చూడండి. **24:19** *లేదా "వాళ్లకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్తూ." **24:20** *అక్ష., "కమ్ముకుంది." **24:23** *అక్ష., "సంవత్సరం మారుతున్నప్పుడు." **24:24** *అంటే, సిరియన్లు.

గాయపర్చారు*), అతని సేవకులు అతని మీద
కుట్రపన్నారు. ఎందుకంటే అతను యాజకు
డైన యెహోయాదా కుమారుల# రక్తాన్ని చిందిం
చాడు.[a] వాళ్లు అతన్ని అతని మంచం మీదే
చంపారు.[b] వాళ్లు అతన్ని దావీదు నగరంలో[c]
పాతిపెట్టారు కానీ రాజుల సమాధుల్లో పాతి
పెట్టలేదు.[d]
**26** అతని మీద కుట్రపన్నినవాళ్లు[e] ఎవ
రంటే: అమ్మోనీయురాలైన షిమాతు కుమారుడు
జాబాదు, మోయాబీయురాలైన షిమ్రీతు కుమా
రుడు యెహోజాబాదు. **27** అతని కుమా
రుల్ని గురించిన, అతనికి వ్యతిరేకంగా చెప్ప
బడిన తీర్పుల గురించిన,[f] సత్యదేవుని మందిరం
బాగుచేయడం[g] గురించిన విషయాలన్నీ రాజుల
గ్రంథంలోని రాతల్లో* నమోదు చేయబడ్డాయి.
అతని స్థానంలో అతని కుమారుడు అమజ్యా
రాజయ్యాడు.

**25** అమజ్యా రాజైనప్పుడు అతనికి 25
ఏళ్లు; అతను యెరూషలేములో 29
సంవత్సరాలు పరిపాలించాడు. అతని తల్లి
యెరూషలేముకు చెందిన యెహోయద్దాను.[h]
**2** అమజ్యా యెహోవా దృష్టిలో సరైనది చేస్తూ
ఉన్నాడు, కానీ సంపూర్ణహృదయంతో చేయలేదు.
**3** రాజ్యం పూర్తిగా తన అధీనంలోకి రాగానే
అతను, రాజైన తన తండ్రిని హత్య చేసిన తన
సేవకుల్ని చంపాడు.[i] **4** అయితే, "కుమారుల
పాపాల్ని బట్టి తండ్రులు చనిపోకూడదు, తండ్రుల
పాపాల్ని బట్టి కుమారులు చనిపోకూడదు;
ప్రతీ ఒక్కరు వాళ్లవాళ్ల పాపాల్ని బట్టే చనిపో
వాలి" అని మోషే ధర్మశాస్త్ర గ్రంథంలో రాయ
బడిన యెహోవా ఆజ్ఞ ప్రకారం[j] అతను వాళ్ల
కుమారుల్ని చంపలేదు.
**5** తర్వాత అమజ్యా యూదావాళ్లందర్నీ సమ
కూర్చాడు, అతను యూదా, బెన్యామీను
వాళ్లందర్నీ పూర్వీకుల కుటుంబాలవారీగా నిలబె
ట్టించి వాళ్లమీద సహస్రాధిపతుల్ని,* శతాధిప
తుల్ని# నియమించాడు.[k] అతను 20 ఏళ్లు, అంత
కన్నా ఎక్కువ వయసు ఉన్నవాళ్లను నమోదు
చేయించాడు.[a] ఈటె, పెద్ద డాలు పట్టుకొని
సైన్యంలో సేవచేయగల 3,00,000 మంది
శిక్షణ పొందిన* యోధులు ఉన్నట్టు తేలింది.
**6** అంతేకాదు, అతను 100 వెండి తలాంతులు*
ఇచ్చి ఇశ్రాయేలు నుండి 1,00,000 మంది బల
మైన యోధుల్ని తెచ్చుకున్నాడు. **7** అయితే,
సత్యదేవుని సేవకుడు ఒకతను అమజ్యా దగ్గ
రికి వచ్చి ఇలా అన్నాడు: "రాజా, ఇశ్రాయేలు
సైన్యాన్ని నీతోపాటు తీసుకెళ్లొద్దు. ఎందుకంటే
యెహోవా ఇశ్రాయేలు ప్రజలతో లేడు,[b] ఎఫ్రా
యిమీయుల్లో ఏ ఒక్కరితో లేడు. **8** అందుకే
నువ్వు ఒక్కడివే యుద్ధానికి వెళ్లి ధైర్యంగా
పోరాడు. లేకపోతే, సత్యదేవుడు నిన్ను శత్రువు
ఎదుట పడేయగలడు, ఎందుకంటే దేవునికి
సహాయం చేసే శక్తి ఉంది,[c] పడేసే శక్తి ఉంది."
**9** అప్పుడు అమజ్యా, "మరి ఇశ్రాయేలు సైన్యా
లకు నేను ఇచ్చిన 100 తలాంతుల మాటే
మిటి?" అని సత్యదేవుని సేవకుణ్ణి అడిగాడు.
దానికి అతను, "యెహోవా అంతకన్నా ఎక్కువే
ఇవ్వగలడు"[d] అన్నాడు. **10** కాబట్టి అమజ్యా
ఎఫ్రాయిము నుండి తన దగ్గరికి వచ్చిన
సైన్యాల్ని వాళ్ల ప్రాంతానికి పంపించేశాడు. దాంతో
వాళ్లకు యూదావాళ్ల మీద చాలా కోపం వచ్చింది,
వాళ్లు చాలా కోపంగా తమ ప్రాంతానికి తిరి
గెళ్లారు.
**11** అప్పుడు అమజ్యా ధైర్యం తెచ్చుకొని
తన సొంత సైన్యాల్ని ఉప్పులోయలోకి[e] నడి
పించాడు. అక్కడ అతను 10,000 మంది
శేయీరు మనుషుల్ని చంపాడు.[f] **12** యూదా
సైనికులు 10,000 మందిని ప్రాణాలతో పట్టు
కున్నారు. వాళ్లు శేయీరు మనుషుల్ని కొండ
శిఖరం పైకి తీసుకెళ్లి, అక్కడి నుండి కిందికి పడే
శారు, వాళ్లందరూ ముక్కలుముక్కలు అయ్యారు.
**13** అయితే తనతోపాటు యుద్ధానికి రావద్దని
అమజ్యా వెనక్కి పంపించేసిన సైనికులు[g] యూదా
నగరాల మీద దాడులు చేయడం మొదలు
పెట్టారు. వాళ్లు సమరయ[h] నుండి బేత్-హోరోను[i]

**24:25** *లేదా "అతను చాలా జబ్బులతో ఉన్నాడు." #లేదా "కుమారుడి." గౌరవం చూపించడానికి బహువచనం ఉపయోగించి ఉండవచ్చు. **24:27** *లేదా "కథనంలో; వ్యాఖ్యానంలో." **25:5** *అంటే, 1,000 మంది మీద అధిపతులు. #అంటే, 100 మంది మీద అధిపతులు.

**25:5** *అక్ష., "ఎంపిక చేయబడిన." **25:6** *అప్పట్లో ఒక తలాంతు 34.2 కిలోలతో సమానం. అనుబంధం B14 చూడండి.

**24వ అధ్యా.**
a 2ది 24:20, 21
b 2రా 12:20
c 2స 5:9; 1రా 2:10
d 2ది 21:16, 20; 2ది 28:27
e 2రా 12:21
f 2ది 24:20
g 2ది 24:13

**25వ అధ్యా.**
h 2రా 14:1-6
i 2ది 24:26
j ద్వితీ 24:16
k 1స 8:11, 12

**2వ వరుస**
a సం 1:2, 3
b 2ది 19:2
c 2ది 14:11; 2ది 20:6
d 1స 2:7; సామె 10:22; హగ్గ 2:8
e 2స 8:13; కీర్త 60: పైవిలాసం
f 2రా 14:7; 2ది 20:10, 11
g 2ది 25:9
h 1రా 16:29
i 2ది 8:3, 5

వరకు అలా చేస్తూ వచ్చారు; వాళ్లు 3,000
మందిని చంపి చాలా దోపుడుసొమ్మును తీసు
కెళ్లారు.
14 అయితే, అమజ్యా ఎదోమీయుల్ని హతం
చేసి వెనక్కి వచ్చిన తర్వాత, అతను శేయీరు
వాళ్ల దేవుళ్లను తెచ్చుకొని, వాటిని తనకు
దేవుళ్లుగా నిలబెట్టించాడు.[a] అతను వాటికి
వంగి నమస్కరించడం, బలులు అర్పించి వాటి
పొగ పైకిలేచేలా చేయడం మొదలుపెట్టాడు.
15 దాంతో యెహోవాకు అమజ్యా మీద చాలా
కోపం వచ్చింది, ఆయన ఒక ప్రవక్తను అతని
దగ్గరికి పంపించాడు. అతను అమజ్యాతో ఇలా
అన్నాడు: “నీ చేతిలో నుండి తమ సొంత ప్రజల్ని
కాపాడని ఈ దేవుళ్లను నువ్వు ఎందుకు పూజి
స్తున్నావు?”[b] 16 ఆ ప్రవక్త మాట్లాడుతూ
ఉండగా రాజు, “మేము ఏమైనా నిన్ను సలహా
అడిగామా?[c] ఇక ఆపు![d] లేకపోతే నేను నిన్ను
చంపించాల్సి ఉంటుంది” అన్నాడు. దాంతో ప్రవక్త
మాట్లాడడం ఆపేశాడు, కానీ అతను ఇలా
అన్నాడు: “నువ్వు ఇలా చేసి, నా సలహా విన
లేదు కాబట్టి దేవుడు నిన్ను నాశనం చేయాలని
నిర్ణయించుకున్నాడు.”[e]
17 యూదా రాజైన అమజ్యా తన సలహాదా
రులతో సంప్రదించిన తర్వాత, ఇశ్రాయేలు రాజైన
యెహూ మనవడూ యెహోయాహాజు కుమా
రుడూ అయిన యెహోయాషుకు ఈ సందేశం
పంపించాడు: “రా, మనం యుద్ధంలో తల
పడదాం.”*[f] 18 దానికి ఇశ్రాయేలు రాజైన
యెహోయాషు, యూదా రాజైన అమజ్యాకు ఈ
సందేశం పంపించాడు: “లెబానోనులోని ముళ్ల
పొద లెబానోనులోని దేవదారు చెట్టు దగ్గరికి,
‘నా కుమారునికి నీ కూతుర్ని ఇచ్చి పెళ్లి
చేయి’ అని సందేశం పంపించింది. అయితే
లెబానోనుకు చెందిన ఒక అడవి మృగం
ఆ దారిలో వెళ్తూ ఆ ముళ్లపొదను తొక్కేసింది.
19 ‘ఇదిగో! నేను ఎదోమును ఓడించాను’*[g] అని
నువ్వు అనుకున్నావు. దాన్నిబట్టి నీ హృదయం
గర్వపడుతోంది, ఘనతను కోరుకుంటోంది.
అయితే ఇప్పుడు నువ్వు నీ రాజభవనంలోనే
ఉండిపో. నువ్వు విపత్తును కొనితెచ్చుకోవడం,
నువ్వూ నీతోపాటు యూదా నాశనం అవడం
ఎందుకు?”
20 కానీ అమజ్యా వినలేదు.[a] వాళ్లు ఎదోము
దేవుళ్లను పూజించారు[b] కాబట్టి వాళ్లను శత్రు
వుల చేతికి అప్పగించాలని సత్యదేవుడే అలా
చేశాడు.[c] 21 దాంతో ఇశ్రాయేలు రాజైన
యెహోయాషు బయల్దేరాడు; యూదాకు చెందిన
బేత్షెమెషు[d] దగ్గర అతనూ, యూదా రాజైన
అమజ్యా తలపడ్డారు. 22 యూదా ఇశ్రా
యేలు చేతిలో ఓడిపోయింది, దాంతో వాళ్లలో
ప్రతీ ఒక్కరు వాళ్లవాళ్ల ఇళ్లకు* పారి
పోయారు. 23 ఇశ్రాయేలు రాజైన యెహో
యాషు, బేత్షెమెషు దగ్గర యెహోయాహాజు*
మనవడూ యెహోయాషు కుమారుడూ యూదా
రాజూ అయిన అమజ్యాను పట్టుకొని యెరూ
షలేముకు తీసుకొచ్చాడు; అతను ఎఫ్రాయిము
ద్వారం[e] నుండి మూల ద్వారం[f] వరకు యెరూష
లేము ప్రాకారాన్ని 400 మూరలు# పడ
గొట్టాడు. 24 అతను సత్యదేవుని మందిరంలో
ఓబేదెదోము పర్యవేక్షణలో, రాజభవన ఖజా
నాల్లో ఉన్న మొత్తం వెండిబంగారాల్ని,
వస్తువులన్నిటినీ, అలాగే బందీలను తీసుకొని[g]
సమరయకు తిరిగొచ్చాడు.
25 ఇశ్రాయేలు రాజూ యెహోయాహాజు
కుమారుడూ అయిన యెహోయాషు[h] చని
పోయిన తర్వాత, యూదా రాజూ యెహోయాషు
కుమారుడూ అయిన అమజ్యా[i] 15 సంవత్స
రాలు జీవించాడు.[j] 26 అమజ్యా మిగతా
చరిత్ర మొదటి నుండి చివరి వరకు యూదా,
ఇశ్రాయేలు రాజుల గ్రంథంలో రాయబడివుంది.
27 అమజ్యా యెహోవాను అనుసరించడం
మానేసినప్పటి నుండి యెరూషలేములో కొంత
మంది అతనిమీద కుట్ర పన్నుతూ ఉన్నారు;[k]
దాంతో అతను లాకీషుకు పారిపోయాడు,
కానీ వాళ్లు అతని వెనక లాకీషుకు మను
షుల్ని పంపించి అక్కడ అతన్ని చంపించారు.
28 అతని శవాన్ని గుర్రాల మీద వెనక్కి తీసు

25:17 *లేదా “ముఖాముఖిగా కలుద్దాం.” 25:19 *అక్ష., “నువ్వు ఎదోమును ఓడించావు.”

25:22 *అక్ష., “డేరాలకు.” 25:23 *అహజ్యా అని కూడా పిలవబడ్డాడు. #దాదాపు 178 మీటర్లు (584 అడుగులు). అనుబంధం B14 చూడండి.

**25వ అధ్యా.**
a నిర్గ 20:3, 5; ద్వితీ 7:25; 2ది 28:22, 23
b 2ది 24:20; కీర్త 115:8; యిర్మీ 2:5; యిర్మీ 10:5
c 2ది 16:10; 2ది 18:25, 26
d యెష 30:10
e 1స 2:25; సామె 29:1
f 2రా 14:8-10
g 2ది 25:11

**2వ వరుస**
a 2రా 14:11-14
b 2ది 25:14
c 2ది 22:7
d యెహో 21:8, 16; 1స 6:19
e నెహె 8:16; నెహె 12:38, 39
f 2ది 26:9; యిర్మీ 31:38; జెక 14:10
g 1రా 7:51; 1రా 15:18; 2రా 24:12, 13; 2రా 25:13-15; 2ది 12:9
h 2రా 13:10
i 2రా 14:1
j 2రా 14:17-20
k 2రా 12:20; 2రా 15:8, 10; 2రా 21:23

కొచ్చి, యూదా నగరంలో అతని పూర్వీకులతో
పాటు పాతిపెట్టారు.

26 తర్వాత యూదా ప్రజలందరూ
అమజ్యా స్థానంలో అతని కుమారుడు
ఉజ్జియాను[a] రాజును చేశారు. అప్పుడు అతని
వయసు 16 ఏళ్లు. 2 అమజ్యా రాజు చని
పోయిన* తర్వాత, ఉజ్జియా ఏలతు[b] నగ
రాన్ని తిరిగి నిర్మించి, దాన్ని మళ్లీ యూదా వశం
చేశాడు.[c] 3 రాజైనప్పుడు ఉజ్జియా[d] వయసు
16 ఏళ్లు, అతను యెరూషలేములో 52 సంవత్స
రాలు పరిపాలించాడు. అతని తల్లి యెరూష
లేముకు చెందిన యెకొల్యా.[e] 4 అతను తన
తండ్రి అమజ్యాలాగే యెహోవా దృష్టిలో సరై
నది చేస్తూ ఉన్నాడు.[f] 5 జెకర్యా బ్రతికున్నంత
కాలం అతను దేవుణ్ణి వెదుకుతూ ఉన్నాడు;
సత్యదేవునికి భయపడడం జెకర్యా అతనికి
నేర్పించాడు. ఉజ్జియా యెహోవాను వెదికినంత
కాలం సత్యదేవుడు అతన్ని ఆశీర్వదించాడు.[g]

6 అతను ఫిలిష్తీయుల[h] మీదికి వెళ్లి వాళ్లతో
యుద్ధం చేసి గాతు,[i] యబ్నె,[j] అష్డోదు[k] ప్రాకా
రాల్ని పడగొట్టాడు. తర్వాత అష్డోదు ప్రాంతంలో,
ఫిలిష్తీయుల ప్రాంతంలో నగరాలు కట్టించాడు.
7 ఫిలిష్తీయులతో, గూర్బయలులో నివసి
స్తున్న అరబీయులతో,[l] మెయోనీయులతో
అతను యుద్ధం చేసినప్పుడు సత్యదేవుడు అత
నికి సహాయం చేశాడు. 8 అమ్మోనీయులు[m]
ఉజ్జియాకు కప్పం చెల్లించడం మొదలు
పెట్టారు. అతను చాలా శక్తిమంతుడు అవ్వ
డంతో అతని పేరుప్రఖ్యాతులు క్రమంగా ఐగుప్తు
వరకు వ్యాపించాయి. 9 అంతేకాదు ఉజ్జియా
యెరూషలేములో మూల ద్వారం[n] దగ్గర,
లోయ ద్వారం[o] దగ్గర, ఆధార గోడ దగ్గర
బురుజులు కట్టించి,[p] వాటిని పటిష్ఠం చేశాడు.
10 అతను ఎడారిలో గోపురాలు[q] కట్టించాడు,
ఎన్నో బావులు తవ్వించాడు* (ఎందుకంటే, అత
నికి విస్తారంగా పశుసంపద ఉంది); అతను షెఫే
లాలో, మైదానంలో# కూడా అదేవిధంగా చేశాడు.
అతనికి వ్యవసాయమంటే ఇష్టం కాబట్టి పర్వ
తాల్లో, కర్మెలులో అతనికి వ్యవసాయదారులు,
ద్రాక్షతోట పనివాళ్లు ఉండేవాళ్లు.

11 అంతేకాదు, ఉజ్జియా దగ్గర యుద్ధానికి
సిద్ధంగా ఉన్న ఒక సైన్యం ఉండేది. వాళ్లు
విభాగాలుగా యుద్ధాలకు వెళ్లేవాళ్లు. రాజు
అధిపతుల్లో ఒకడైన హనన్యా పర్యవేక్షణలో,
కార్యదర్శి[a] యెహీయేలు అలాగే అధికారి మయ
శేయా వాళ్లను లెక్కించి నమోదు చేశారు.[b]
12 ఈ బలమైన యోధుల మీద 2,600
మంది పూర్వీకుల కుటుంబాల పెద్దలు ఉన్నారు.
13 వాళ్ల కింద యుద్ధానికి సిద్ధంగా ఉన్న 3,07,
500 మంది సైనికులు ఉన్నారు. రాజు తరఫున
శత్రువుతో పోరాడే ఈ సైన్యం చాలా శక్తివంతమై
నది.[c] 14 ఉజ్జియా సైన్యమంతటికీ డాళ్లు,
ఈటెలు,[d] శిరస్త్రాణాలు,* కవచాలు,[e] విల్లులు,
వడిసెలలు[f] ఇచ్చాడు. 15 అంతేకాదు, నిపు
ణులు రూపొందించిన యుద్ధ యంత్రాల్ని
యెరూషలేములో చేయించాడు; వాటిని బురు
జుల[g] మీద, ప్రాకారాల మూలల మీద పెట్టిం
చాడు. అవి బాణాల్ని, పెద్దపెద్ద రాళ్లను విసర
గలవు. దేవుడు అతనికి ఎంతగానో సహాయం
చేశాడు కాబట్టి అతను బలవంతుడయ్యాడు.
దాంతో అతని ఖ్యాతి సుదూర ప్రాంతాలకు
వ్యాపించింది.

16 అయితే, అతను శక్తిమంతుడు అవ్వగానే
అతని హృదయం గర్వించింది, అది అతని నాశ
నానికి దారితీసింది. అతను ధూపవేదిక మీద
ధూపం వేయడానికి యెహోవా ఆలయంలోకి
ప్రవేశించి తన దేవుడైన యెహోవా పట్ల నమ్మ
కద్రోహానికి పాల్పడ్డాడు.[h] 17 వెంటనే యాజ
కుడైన అజర్యా, అలాగే ధైర్యవంతులైన 80
మంది ఇతర యెహోవా యాజకులు అతని
వెనకే లోపలికి వెళ్లారు. 18 వాళ్లు రాజైన ఉజ్జి
యాను ఎదిరించి ఇలా అన్నారు: "ఉజ్జియా,
నువ్వు యెహోవాకు ధూపం వేయడం సరికాదు![i]
యాజకులు మాత్రమే ధూపం వేయాలి, ఎందు
కంటే వాళ్లు అహరోను వంశస్థులు,[j] పవిత్రపర్చ
బడినవాళ్లు. పవిత్రమైన స్థలం నుండి బయ
టికి వెళ్లు. నువ్వు నమ్మకద్రోహానికి పాల్పడ్డావు,

**26వ అధ్యా.**
a మత్త 1:8
b 1రా 9:26; 2రా 16:6
c 2రా 14:22
d యెష 1:1; యెష 6:1
e 2రా 15:2
f 2రా 14:1, 3
g 2ది 14:7; కీర్త 1:2, 3
h 2స 8:1; 2ది 21:16; యెష 14:29
i 1ది 18:1
j యెహో 15:11, 12
k యెహో 15:20, 46; 1స 5:1
l 2ది 17:11
m ఆది 19:36, 38; న్యా 11:15
n 2రా 14:13; యిర్మీ 31:38; జెక 14:10
o నెహె 3:13
p 2ది 14:2, 7
q 2రా 9:17

**2వ వరుస**
a 2ది 24:11
b సం 1:2, 3; 2స 24:9
c 2ది 11:1; 2ది 13:3; 2ది 14:8; 2ది 17:14; 2ది 25:5
d 2ది 11:5, 12
e 1స 17:4, 5
f న్యా 20:16; 1స 17:49; 1ది 12:1, 2
g 2ది 14:2, 7
h సం 1:51
i సం 16:39, 40; సం 18:7
j 1ది 23:13

**26:2** *అక్ష., "తన పూర్వీకులతో నిద్రించిన."
**26:10** *లేదా "తొలిపించాడు," బహుశా రాతిలో నుండి కావచ్చు. #లేదా "పీఠభూమిలో."
**26:14** *అంటే, హెల్మెట్.

దీనివల్ల యెహోవా దేవుని నుండి నీకు ఏ
ఘనతా రాదు.”

**19** కానీ ధూపం వేయాలని ధూపపాత్ర పట్టు
కొని ఉన్న ఉజ్జియాకు చాలా కోపం వచ్చింది;[a]
అతను యెహోవా మందిరంలో ధూపవేదిక
పక్కన యాజకులతో కోపంగా మాట్లాడుతుం
డగా, వాళ్ల కళ్లముందే అతని నుదుటి మీద
కుష్ఠువ్యాధి[b] వచ్చింది. **20** ముఖ్య యాజకు
డైన అజర్యా, యాజకులందరూ అతనివైపు
చూసినప్పుడు, అతని నుదుటి మీద కుష్ఠు
కనిపించింది! యెహోవా అతన్ని మొత్తాడు కాబట్టి
అతన్ని అక్కడి నుండి త్వరగా బయటికి పంపిం
చేశారు, అతను కూడా త్వరత్వరగా వెళ్లి
పోయాడు.

**21** ఉజ్జియా రాజు తాను చనిపోయే రోజు
వరకు కుష్ఠురోగిగానే ఉన్నాడు, అతను కుష్ఠు
రోగిగా వేరే ఇంట్లో నివసించాడు.[c] అతను
యెహోవా మందిరానికి వెళ్లడానికి అనుమతించ
బడలేదు. అతని కుమారుడైన యోతాము రాజ
భవనాన్ని చూసుకుంటూ దేశ ప్రజలకు న్యాయం
తీరుస్తూ ఉన్నాడు.[d]

**22** ఉజ్జియా మిగతా చరిత్రను మొదటి నుండి
చివరి వరకు ఆమోజు కుమారుడైన యెషయా
ప్రవక్త నమోదు చేశాడు.[e] **23** తర్వాత
ఉజ్జియా చనిపోయాడు,* అతన్ని అతని పూర్వీ
కులతోపాటు పాతిపెట్టారు. “అతను కుష్ఠురోగి”
అని చెప్పి రాజుల సమాధుల బయట ఉన్న
స్థలంలో అతన్ని పాతిపెట్టారు. అతని స్థానంలో
అతని కుమారుడు యోతాము[f] రాజయ్యాడు.

**27** యోతాము[g] రాజైనప్పుడు అతని
వయసు 25 ఏళ్లు; అతను యెరూ
షలేములో 16 సంవత్సరాలు పరిపాలిం
చాడు. అతని తల్లి సాదోకు కూతురైన
యెరూషా. **2** అతను తన తండ్రి ఉజ్జియాలాగే
యెహోవా దృష్టిలో సరైనది చేస్తూ ఉన్నాడు,[h]
కానీ తన తండ్రిలా యెహోవా ఆలయంలో
చొరబడలేదు.[i] అయితే ప్రజలు మాత్రం చెడ్డగా
ప్రవర్తిస్తూ ఉన్నారు. **3** అతను యెహోవా
మందిర పైద్వారాన్ని కట్టించాడు;[j] అతను
ఓపెలు[a] గోడ మీద చాలా నిర్మాణపని చేయిం
చాడు. **4** అంతేకాదు, అతను యూదా పర్వత
ప్రాంతంలో[b] నగరాల్ని,[c] అడవి ప్రాంతాల్లో
కోటల్ని,[d] బురుజుల్ని[e] కట్టించాడు. **5** అతను
అమ్మోనీయుల[f] రాజు మీద యుద్ధం చేసి చివ
రికి వాళ్లను ఓడించాడు. దాంతో అమ్మోనీయులు
ఆ సంవత్సరంలో అతనికి 100 తలాంతుల*
వెండిని, 10,000 కొర్ కొలతల# గోధుమల్ని,
10,000 కొర్ కొలతల బార్లీని చెల్లించారు.
అమ్మోనీయులు రెండో సంవత్సరంలో, మూడో
సంవత్సరంలో కూడా అదేవిధంగా చెల్లించారు.[g]
**6** యోతాము తన దేవుడైన యెహోవా మార్గాల్లో
నడవాలని నిశ్చయించుకున్నాడు కాబట్టి అతను
రోజురోజుకీ బలవంతుడౌతూ ఉన్నాడు.

**7** యోతాము మిగతా చరిత్ర, అంటే అతను
చేసిన యుద్ధాలన్నిటి గురించి, అతని మార్గాల
గురించి ఇశ్రాయేలు, యూదా రాజుల గ్రంథంలో
రాయబడివుంది.[h] **8** రాజైనప్పుడు అతని
వయసు 25 ఏళ్లు; అతను యెరూషలేములో
16 సంవత్సరాలు పరిపాలించాడు.[i] **9** తర్వాత
యోతాము చనిపోయాడు,* అతన్ని దావీదు నగ
రంలో[j] పాతిపెట్టారు. అతని స్థానంలో అతని
కుమారుడు ఆహాజు రాజయ్యాడు.[k]

**28** ఆహాజు[l] రాజైనప్పుడు అతని వయసు
20 ఏళ్లు, అతను యెరూషలేములో
16 సంవత్సరాలు పరిపాలించాడు. అతను
తన పూర్వీకుడైన దావీదు చేసినట్టు యెహోవా
దృష్టిలో సరైనది చేయలేదు.[m] **2** అతను ఇశ్రా
యేలు రాజుల మార్గాల్లో నడిచాడు,[n] బయలు
దేవుళ్ల పోత* విగ్రహాల్ని కూడా చేయించాడు.[o]
**3** అంతేకాదు, అతను యెహోవా ఇశ్రాయేలీ
యుల ఎదుట నుండి వెళ్లగొట్టిన దేశాల అసహ్య
మైన ఆచారాల్ని పాటిస్తూ[p] బెన్‌హిన్నోము*
లోయలో బలులు అర్పించి, వాటి పొగ పైకిలే
చేలా చేశాడు; తన కుమారుల్ని అగ్నిలో

**26వ అధ్యా.**
a 2ది 16:10; 2ది 25:15, 16
b సం 12:10; 2రా 5:27
c లేవీ 13:45, 46; సం 12:14, 15
d 2రా 15:5-7
e యెష 1:1; యెష 6:1
f 2రా 15:32

**27వ అధ్యా.**
g యెష 1:1; హోషే 1:1; మీకా 1:1; మత్త 1:9
h 2ది 26:3, 4
i 2ది 26:16-18
j యిర్మీ 26:10

**2వ వరుస**
a 2ది 33:1, 14; నెహె 3:26
b యెహో 14:12, 13
c 2ది 11:5; 2ది 14:2, 7
d 2ది 17:12
e 2రా 9:17; 2ది 26:9, 10
f న్యా 11:4; 2స 10:6; 2ది 20:1; యిర్మీ 49:1
g 2ది 26:8
h 2రా 15:36
i 2రా 15:33
j 2స 5:9
k 2రా 15:38

**28వ అధ్యా.**
l హోషే 1:1; మీకా 1:1; మత్త 1:9
m 2రా 16:2
n 1రా 12:26, 28; 1రా 16:33
o నిర్గ 34:17
p ద్వితీ 12:31

**26:23; 27:9** *అక్ష., “తన పూర్వీకులతో నిద్రించాడు.”

**27:5** *అప్పట్లో ఒక తలాంతు 34.2 కిలోలతో సమానం. అనుబంధం B14 చూడండి. #అప్పట్లో ఒక కొర్ 220 లీటర్లతో సమానం. అనుబంధం B14 చూడండి. **28:2** *లేదా “లోహపు.” **28:3** *అక్ష., “హిన్నోము కుమారుడి.” పదకోశంలో “గెహెన్నా” చూడండి.

కాల్చాడు.[a] 4 అతను ఉన్నత స్థలాల మీద,[b]
కొండల మీద, పచ్చని ప్రతీ చెట్టు కింద
బలులు అర్పిస్తూ,[c] వాటి పొగ పైకిలేచేలా చేస్తూ
ఉన్నాడు.

5 కాబట్టి, అతని దేవుడైన యెహోవా అతన్ని
సిరియా రాజు చేతికి అప్పగించాడు.[d] వాళ్లు
అతన్ని ఓడించి, చాలామందిని దమస్కుకు[e]
బందీలుగా తీసుకెళ్లారు. దేవుడు అతన్ని ఇశ్రా
యేలు రాజు చేతికి కూడా అప్పగించాడు.
ఇశ్రాయేలు రాజు అతన్ని ఘోరంగా ఓడించాడు.
6 రెమల్యా కుమారుడైన పెకహు[f] ఒక్క రోజు
లోనే యూదావాళ్లలో ధైర్యవంతులైన 1,20,000
మందిని చంపాడు. ఎందుకంటే వాళ్లు తమ పూర్వీ
కుల దేవుడైన యెహోవాను విడిచిపెట్టారు.[g]
7 ఎఫ్రాయిమీయుడైన జిఖ్రీ అనే యోధుడు
రాకుమారుడైన మయశేయాను, రాజభవనాన్ని
పర్యవేక్షిస్తున్న అజ్రీకామును, రాజు తర్వాతి
వాడైన ఎల్కానాను చంపాడు. 8 అంతేకాదు,
ఇశ్రాయేలీయులు తమ సహోదరులైన యూదా
వాళ్లలో నుండి 2,00,000 మంది స్త్రీలను,
కుమారుల్ని, కూతుళ్లను బందీలుగా తీసుకెళ్లారు;
వాళ్లు పెద్ద ఎత్తున దోపుడుసొమ్మును తీసుకొని
సమరయకు[h] వెళ్లిపోయారు.

9 అయితే అక్కడ ఓదేదు అనే యెహోవా
ప్రవక్త ఉన్నాడు. అతను సమరయకు వస్తున్న
సైన్యానికి ఎదురుగా వెళ్లి ఇలా అన్నాడు: "ఇదిగో!
మీ పూర్వీకుల దేవుడైన యెహోవా యూదా
మీద కోపంగా ఉన్నాడు కాబట్టి ఆయన వాళ్లను
మీ చేతికి అప్పగించాడు,[i] అయితే మీరు
ఆకాశాన్నంటినంత కోపంతో వాళ్లను చంపారు.
10 ఇప్పుడు మీరు యూదా, యెరూషలేము
ప్రజల్ని మీ సేవకులుగా, సేవకురాళ్లుగా చేసు
కోవాలనుకుంటున్నారు.[j] మీరు కూడా మీ
దేవుడైన యెహోవా ఎదుట అపరాధులే కదా?
11 ఇప్పుడు నా మాట విని మీ సహోదరుల్లో
నుండి బందీలుగా తీసుకొచ్చినవాళ్లను వెనక్కి
పంపించేయండి, ఎందుకంటే యెహోవా కోపాగ్ని
మీ మీద రగులుతూ ఉంది."

12 అప్పుడు ఎఫ్రాయిము అధిపతుల్లో కొంత
మంది, అంటే యెహోహానాను కుమారుడైన
అజర్యా, మెషిల్లేమోతు కుమారుడైన బెరెక్యా,
షల్లూము కుమారుడైన యెహిజ్కియా, హద్లాయ
కుమారుడైన అమాశా యుద్ధం నుండి తిరి
గొస్తున్న వాళ్లను అడ్డుకుని, 13 వాళ్లతో ఇలా
అన్నారు: "బందీలను ఇక్కడికి తీసుకురావద్దు,
అలాచేస్తే మనం యెహోవా ఎదుట అపరాధుల
మౌతాం. ఇప్పటికే మన అపరాధం చాలా ఎక్కు
వగా ఉంది, ఇశ్రాయేలు మీద దేవుని కోపాగ్ని
రగులుతూ ఉంది. మీరు మన పాపాల్ని,
అపరాధాన్ని ఇంకా పెంచాలనుకుంటున్నారా?"
14 అప్పుడు సైనికులు బందీలను, దోపుడు
సొమ్మును[a] అధిపతులకు, సమాజమంతటికీ
అప్పగించారు. 15 అప్పుడు, నియమించబ
డిన కొంతమంది లేచి బందీలను తీసుకెళ్లి, బట్ట
లులేని వాళ్లందరికీ దోపుడుసొమ్ములో నుండి
బట్టలు ఇచ్చారు. వాళ్లకు బట్టలు, చెప్పులు,
ఆహారం, నీళ్లు, ఒంటికి రాసుకోవడానికి నూనె
ఇచ్చారు. అంతేకాదు, బలహీనంగా ఉన్నవాళ్లను
గాడిదల మీద ఎక్కించి, ఖర్జూర చెట్ల నగర
మైన యెరికోలోని వాళ్ల సహోదరుల దగ్గరికి
తీసుకొచ్చారు. తర్వాత వాళ్లు సమరయకు తిరి
గెళ్లిపోయారు.

16 ఆ సమయంలో ఆహాజు రాజు అష్షూరు
రాజుల సహాయాన్ని కోరాడు.[b] 17 ఎదోమీ
యులు మళ్లీ యూదా మీద దండెత్తి, దానిమీద
దాడి చేసి బందీలను తీసుకెళ్లారు. 18 ఫిలిష్తీ
యులు[c] కూడా యూదాకు చెందిన షెఫేలాలోని[d]
నగరాల మీద, నెగెబు మీద దాడులు చేసి బేత్షె
మెషు,[e] అయ్యాలోను,[f] గెదెరోతు, శోకో, దాని
చుట్టుపక్కల పట్టణాల్ని, తిమ్నా,[g] దాని చుట్టు
పక్కల పట్టణాల్ని, గిమ్జో, దాని చుట్టుపక్కల పట్ట
ణాల్ని స్వాధీనం చేసుకున్నారు; తర్వాత వాళ్లు
అక్కడ స్థిరపడ్డారు. 19 ఇశ్రాయేలు రాజైన
ఆహాజు కారణంగా యెహోవా యూదాను అణచి
వేశాడు, ఎందుకంటే అతను యెహోవాకు ఎంతో
నమ్మకద్రోహం చేశాడు, అతని వల్ల యూదా
ప్రజలు అదుపులేకుండా ప్రవర్తించారు.

20 కొంతకాలానికి అష్షూరు రాజైన తిగ్లత్పిలే
సెరు[h] ఆహాజు మీదికి వచ్చాడు, అతను ఆహా
జుకు సహాయం చేసే బదులు అతనికి బాధ
కలిగించాడు.[i] 21 ఆహాజు యెహోవా ఆల
యంలో, రాజభవనంలో, అధిపతుల ఇళ్లలో
ఉన్నవన్నీ తీసి[j] అష్షూరు రాజుకు కానుక

**28వ అధ్యా.**
a 2ది 33:1, 6; యిర్మీ 7:31
b లేవీ 26:30
c యెష 57:4, 5
d 2రా 16:5, 6; 2ది 24:24
e 2స 8:6; 1ది 18:5
f 2రా 15:37; యెష 7:1
g 2ది 15:2; కీర్త 73:27
h 1రా 16:23, 24; 1రా 22:51
i న్యా 2:14; న్యా 3:8
j లేవీ 25:39, 46; 2ది 8:9

**2వ వరుస**
a 2ది 28:8
b 2రా 16:7, 8; యెష 7:10-12
c 2ది 26:1, 6
d 2ది 26:10
e యెహో 15:10, 12
f 2ది 11:10
g న్యా 14:1
h 2రా 15:29; 2రా 16:7, 8; 1ది 5:26
i 2రా 17:5; యెష 7:20
j 2రా 18:15, 16; 2ది 12:9

పంపించాడు; కానీ దానివల్ల అతనికి ఏ మేలు జరగలేదు. **22** కష్టకాలంలో ఆహాజు రాజు ఇంకా ఎక్కువగా యెహోవాకు నమ్మకద్రోహం చేశాడు. **23** తాను ఎవరి చేతుల్లో నైతే ఓడిపోయాడో ఆ దమస్కువాళ్ల దేవుళ్లకు అతను బలులు అర్పించడం మొదలుపెట్టాడు;[a] "సిరియా రాజుల దేవుళ్లు వాళ్లకు సహాయం చేస్తున్నారు కాబట్టి వాళ్లు నాకు సహాయం చేసేలా నేను ఆ దేవుళ్లకు బలి అర్పిస్తాను"[b] అని అతను అనుకున్నాడు. కానీ ఆ దేవుళ్ల వల్ల అతనికీ, ఇశ్రాయేలు ప్రజలందరికీ హానే జరిగింది. **24** అంతేకాదు, ఆహాజు సత్యదేవుని మందిరంలోని పాత్రల్ని పోగు చేయించాడు; తర్వాత వాటిని ముక్కలుముక్కలు చేయించి,[c] యెహోవా మందిరం తలుపులు మూయించాడు,[d] అతను యెరూషలేములోని అన్ని మూలల్లో తన కోసం బలిపీఠాలు కట్టించుకున్నాడు. **25** అతను యూదా నగరాలన్నిట్లో, ఇతర దేవుళ్ల కోసం బలులు అర్పించి వాటి పొగ పైకిలేచేలా చేయడానికి ఉన్నత స్థలాలు కట్టించాడు,[e] అతను తన పూర్వీకుల దేవుడైన యెహోవాకు కోపం తెప్పించాడు.

**26** అతని మిగతా చరిత్ర, అంటే మొదటి నుండి చివరి వరకు అతని వ్యవహారాలు యూదా, ఇశ్రాయేలు రాజుల గ్రంథంలో రాయబడివున్నాయి. **27** తర్వాత ఆహాజు చనిపోయాడు,* అతన్ని యెరూషలేము నగరంలో పాతిపెట్టారు. కానీ అతన్ని ఇశ్రాయేలు రాజుల సమాధుల స్థలంలో పాతిపెట్టలేదు.[f] అతని స్థానంలో అతని కుమారుడు హిజ్కియా రాజయ్యాడు.

**29** హిజ్కియా[g] రాజైనప్పుడు అతనికి 25 ఏళ్లు, అతను యెరూషలేములో 29 సంవత్సరాలు పరిపాలించాడు. అతని తల్లి, జెకర్యా కూతురైన అబీయా.[h] **2** అతను తన పూర్వీకుడైన దావీదులా[i] యెహోవా దృష్టిలో సరైనది చేస్తూ ఉన్నాడు.[j] **3** అతను తన పరిపాలనలోని మొదటి సంవత్సరం, మొదటి నెలలో యెహోవా మందిరం తలుపులు తెరిపించి వాటిని బాగుచేయించాడు.[a] **4** తర్వాత అతను యాజకుల్ని, లేవీయుల్ని పిలిపించి, తూర్పున ఉన్న విశాల స్థలంలో వాళ్లను సమావేశపర్చాడు. **5** అతను వాళ్లతో ఇలా అన్నాడు: "లేవీయులారా, నేను చెప్పేది వినండి. ఇప్పుడు మిమ్మల్ని మీరు పవిత్రపర్చుకొని[b] మీ పూర్వీకుల దేవుడైన యెహోవా మందిరాన్ని పవిత్రపర్చండి; పవిత్ర స్థలం నుండి అపవిత్రమైన వాటిని తీసేయండి.[c] **6** మన తండ్రులు నమ్మకద్రోహానికి పాల్పడి, మన దేవుడైన యెహోవా దృష్టికి చెడు చేశారు.[d] వాళ్లు ఆయన్ని విడిచిపెట్టి యెహోవా గుడారం వైపు నుండి తమ ముఖాల్ని తిప్పేసుకున్నారు, వాళ్లు ఆయనకు తమ వీపు చూపించారు.[e] **7** అంతేకాదు వాళ్లు వసారా ద్వారాల్ని[f] మూసేశారు, దీపాల్ని[g] ఆర్పారు; వాళ్లు పవిత్ర స్థలంలో ఇశ్రాయేలు దేవునికి ధూపం వేయడం,[h] దహనబలులు[i] అర్పించడం మానేశారు. **8** కాబట్టి, యెహోవా కోపం యూదా మీదికి, యెరూషలేము మీదికి వచ్చింది;[j] ఆయన వాటికి చేసింది చూసి ప్రజలు భయభ్రాంతులకు, ఆశ్చర్యానికి లోనౌతున్నారు, ఎగతాళి చేస్తున్నారు.* మీరు దాన్ని కళ్లారా చూస్తున్నారు కదా?[k] **9** అందుకే మన పూర్వీకులు కత్తితో చంపబడ్డారు,[l] మన కుమారులు, కూతుళ్లు, మన భార్యలు బందీలుగా వెళ్లారు.[m] **10** మన మీద రగులుకున్న ఇశ్రాయేలు దేవుడైన యెహోవా కోపం పక్కకు మళ్లేలా ఆయనతో ఒక ఒప్పందం చేయాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.[n] **11** నా కుమారులారా, ఇది నిర్లక్ష్యంగా ఉండాల్సిన* సమయం కాదు; ఎందుకంటే, తన ముందు నిలబడి తన పరిచారకులుగా సేవచేయడానికి,[o] తనకు బలులు అర్పించి వాటి పొగ పైకిలేచేలా చేయడానికి యెహోవా మిమ్మల్ని ఎంచుకున్నాడు."[p]

**12** అప్పుడు లేవీయులైన వీళ్లు లేచి నిలబడ్డారు: కహాతీయుల్లో[q] అమాశై కుమారుడు మహతు, అజర్యా కుమారుడు యోవేలు; మెరారీయుల్లో[r] అబ్దీ కుమారుడు కీషు, యెహల్లెలేలు కుమారుడు అజర్యా; గెర్షో

**28వ అధ్యా.**
a 2రా 16:10-13; 2ది 25:14
b యిర్మీ 44:18
c 2రా 16:17
d 1రా 6:33, 34; 2ది 29:7
e 1రా 14:22, 23; 2రా 15:32, 35; 2ది 21:5, 11; 2ది 33:1, 3
f 2ది 21:16, 20; 2ది 33:20

**29వ అధ్యా.**
g యెష 1:1; హోషే 1:1; మత్త 1:10
h 2రా 18:1, 2
i 1రా 15:5; 2రా 18:3
j 2ది 31:20

**2వ వరుస**
a 1రా 6:33, 34; 2ది 28:24
b 1ది 15:11, 12
c 2రా 18:4
d 2ది 28:22, 23; యిర్మీ 44:21
e యిర్మీ 2:27; యెహె 8:16
f 1రా 6:33, 34
g లేవీ 24:2
h నిర్గ 30:8
i నిర్గ 29:38
j 2ది 24:18
k లేవీ 26:32; ద్వితీ 28:15, 25
l లేవీ 26:14, 17
m 2ది 28:5-8
n 2ది 15:10-13
o సం 3:6; ద్వితీ 10:8
p 1ది 23:13
q సం 4:2, 3; 1ది 23:12
r 1ది 23:21

28:27 *అక్ష., "తన పూర్వీకులతో నిద్రించాడు."

29:8 *లేదా "ఈల వేస్తున్నారు." 29:11 *లేదా "విశ్రాంతి తీసుకోవాల్సిన."

నీయుల్లో[a] జిమ్మా కుమారుడు యోవాహు,
యోవాహు కుమారుడు ఏదెను; **13** ఎలీ
షాపాను కుమారుల్లో షిమ్రీ, యెవుయేలు;
ఆసాపు కుమారుల్లో[b] జెకర్యా, మత్తన్యా;
**14** హేమాను కుమారుల్లో[c] యెహీయేలు,
షిమీ; యెదూతూను[d] కుమారుల్లో షెమయా,
ఉజ్జీయేలు. **15** అప్పుడు వాళ్లు తమ సహోద
రుల్ని సమకూర్చి, యెహోవా మాట ప్రకారం
రాజు ఆజ్ఞాపించినట్టు తమను తాము పవిత్ర
పర్చుకొని యెహోవా మందిరాన్ని పవిత్రపర్చ
డానికి వచ్చారు.[e] **16** తర్వాత యాజకులు
యెహోవా మందిరాన్ని పవిత్రపర్చడానికి లోప
లికి వెళ్లారు, వాళ్లు యెహోవా ఆలయంలో
కనిపించిన అపవిత్రమైన వాటన్నిటినీ బయ
టికి తెచ్చి, యెహోవా మందిర ప్రాంగణం[f] దగ్గర
ఉంచారు. లేవీయులు వాటిని బయటికి తీసు
కొచ్చి కిద్రోను లోయలో పడేశారు.[g] **17** అలా
వాళ్లు మొదటి నెల, మొదటి రోజున పవిత్ర
పర్చడం మొదలుపెట్టి, ఎనిమిదో రోజున
యెహోవా మందిర వసారా[h] దగ్గరికి వచ్చారు.
వాళ్లు యెహోవా మందిరాన్ని ఎనిమిది రోజుల
పాటు పవిత్రపర్చారు, వాళ్లు మొదటి నెల 16వ
రోజున ఆ పనిని పూర్తిచేశారు.

**18** తర్వాత వాళ్లు హిజ్కియా రాజు దగ్గరికి
వచ్చి ఇలా చెప్పారు: "మేము యెహోవా మంది
రాన్నంతటినీ, దహనబలులు అర్పించే బలిపీ
ఠాన్ని,[i] దాని పాత్రలన్నిటినీ,[j] సముఖపు
రొట్టెల* బల్లను,[k] దాని పాత్రలన్నిటినీ పవిత్ర
పర్చాం. **19** ఆహాజు రాజు తన పరిపాలనలో
నమ్మకద్రోహానికి పాల్పడినప్పుడు పక్కన పెట్టే
సిన పాత్రలన్నిటినీ[l] మేము సిద్ధం చేసి పవిత్ర
పర్చాం,[m] అవి ఇప్పుడు యెహోవా బలిపీఠం
ముందు ఉన్నాయి."

**20** తర్వాత హిజ్కియా రాజు ఉదయాన్నే
లేచి, నగర అధిపతుల్ని సమకూర్చాడు, వాళ్లు
యెహోవా మందిరానికి వెళ్లారు. **21** వాళ్లు
రాజ్యం కోసం, పవిత్రమైన స్థలం కోసం,
యూదా కోసం పాపపరిహారార్థ బలిగా ఏడు
ఎద్దుల్ని, ఏడు పొట్టేళ్లను, ఏడు మగ గొర్రె
పిల్లల్ని, ఏడు మేకపోతుల్ని తీసుకొచ్చారు.[n]
వాటిని యెహోవా బలిపీఠం మీద అర్పించమని
అహరోను వంశస్థులైన యాజకులకు హిజ్కియా
ఆజ్ఞాపించాడు. **22** అప్పుడు వాళ్లు పశువుల్ని
వధించారు,[a] యాజకులు ఆ రక్తాన్ని తీసు
కెళ్లి బలిపీఠం మీద చిలకరించారు;[b] తర్వాత
వాళ్లు పొట్టేళ్లను వధించి, వాటి రక్తాన్ని బలి
పీఠం మీద చిలకరించారు; మగ గొర్రెపిల్లల్ని
వధించి, వాటి రక్తాన్ని బలిపీఠం మీద చిలకరిం
చారు. **23** తర్వాత వాళ్లు పాపపరిహారార్థ
బలి మేకపోతుల్ని రాజు ఎదుటికి, సమాజం ఎదు
టికి తీసుకొచ్చి, వాటిమీద చేతులు ఉంచారు.
**24** యాజకులు వాటిని వధించి, పాపపరిహా
రార్థ బలిగా అర్పించారు. ఇశ్రాయేలీయులందరి
కోసం ప్రాయశ్చిత్తం చేయడానికి వాళ్లు వాటి
రక్తాన్ని బలిపీఠం మీద పోశారు. ఎందుకంటే
ఇశ్రాయేలీయులందరి కోసం దహనబలిని, పాప
పరిహారార్థ బలిని అర్పించాలని రాజు ఆజ్ఞా
పించాడు.

**25** ఈలోగా తాళాలు, తంతివాద్యాలు,
వీణలు* పట్టుకొని యెహోవా మందిరంలో
నిలబడమని హిజ్కియా లేవీయులకు ఆజ్ఞాపిం
చాడు.[c] పాటలు పాడడం కోసం దావీదు, అలాగే
రాజు కోసం దర్శనాలు చూసే గాదు,[d] నాతాను[e]
ప్రవక్త ఏర్పాటు చేసిన పద్ధతి ప్రకారం[f] అలా
నిలబెట్టించాడు. ఆ పద్ధతిని యెహోవాయే తన
ప్రవక్తల ద్వారా తెలియజేశాడు. **26** కాబట్టి
లేవీయులు దావీదు చేయించిన వాద్యాలతో,
యాజకులు బాకాలతో[g] నిలబడి ఉన్నారు.

**27** తర్వాత బలిపీఠం మీద దహనబలి[h]
అర్పించమని హిజ్కియా ఆజ్ఞాపించాడు. దహన
బలి అర్పించడం మొదలుపెట్టినప్పుడు, ఇశ్రా
యేలు రాజైన దావీదు చేయించిన వాద్యాల్ని
అనుసరిస్తూ యెహోవాకు పాట పాడడం అలాగే
బాకాలు ఊదడం ప్రారంభమైంది. **28** పాట
పాడుతుండగా, బాకాల శబ్దం మోగుతుండగా
సమాజమంతా సాష్టాంగపడ్డారు. దహనబలి
అర్పించడం పూర్తయ్యేవరకు ఇలా జరిగింది.
**29** బలి అర్పించడం పూర్తవ్వగానే రాజు, అతని
తోపాటు ఉన్నవాళ్లందరూ సాష్టాంగపడ్డారు.

---

29:18 *లేదా "సన్నిధి రొట్టెల."

29:25 *ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణ లాంటిది కాదు.

---

**29వ అధ్యా.**
a 1ది 23:7
b 1ది 15:16, 17; 1ది 25:1, 2
c 1ది 25:5
d 1ది 25:1
e 2ది 29:5
f 1రా 6:36
g 2రా 23:4, 6; 2ది 15:16; యోహా 18:1
h 1రా 6:3; 1ది 28:11
i 2ది 4:1
j 1రా 7:40
k 1రా 7:48
l 2ది 28:1, 2; 2ది 28:24
m 2ది 29:5
n లేవీ 4:3; లేవీ 4:13, 14; సం 15:22-24

**2వ వరుస**
a లేవీ 4:4
b లేవీ 4:7, 18
c 1ది 25:1, 6; 2ది 9:11
d 2స 24:11, 12; 1ది 29:29
e 2స 7:2; 2స 12:1
f 1ది 28:12, 13; 2ది 8:12, 14
g సం 10:8; 1ది 15:24
h లేవీ 1:3, 4

**30** అప్పుడు హిజ్కియా, అధిపతులు దావీదు
కీర్తనలతో,[a] దర్శనాలు చూసే ఆసాపు కీర్తన
లతో[b] యెహోవాను స్తుతించమని లేవీయులకు
ఆజ్ఞాపించారు. వాళ్లు ఎంతో ఉల్లాసంగా కీర్తనలు
పాడారు, సాష్టాంగపడ్డారు.

**31** అప్పుడు హిజ్కియా ఇలా అన్నాడు:
"మీరు యెహోవా కోసం ప్రత్యేకపర్చబడ్డారు
కాబట్టి మీరు వచ్చి యెహోవా మందిరం
లోకి బలుల్ని, కృతజ్ఞతార్పణల్ని తీసుకురండి."
దాంతో సమాజంవాళ్లు బలుల్ని, కృతజ్ఞతార్ప
ణల్ని తీసుకురావడం మొదలుపెట్టారు; ఇవ్వా
లని కోరుకున్న ప్రతీ ఒక్కరు దహనబ
లులు తీసుకొచ్చారు.[c] **32** వాళ్లు దహనబలి
కోసం 70 పశువుల్ని, 100 పొట్టేళ్లను, 200
మగ గొర్రెపిల్లల్ని తీసుకొచ్చారు. వాటన్నిటినీ
యెహోవాకు దహనబలిగా తీసుకొచ్చారు.[d]
**33** పవిత్రమైన అర్పణలుగా 600 పశువుల్ని,
3,000 గొర్రెల్ని తీసుకొచ్చారు. **34** అయితే,
దహనబలి జంతువులన్నిటి చర్మం ఒలవడానికి
తగినంత మంది యాజకులు లేరు. కాబట్టి, వాళ్ల
సహోదరులైన లేవీయులు ఆ పని పూర్తయి,
యాజకులు తమను తాము పవిత్రపర్చుకునేంత
వరకు[e] వాళ్లకు సహాయం చేశారు;[f] తమను
తాము పవిత్రపర్చుకునే విషయంలో యాజకుల
కన్నా లేవీయులు ఎంతో శ్రద్ధ చూపించారు.*
**35** అంతేకాదు, అక్కడ ఎన్నో దహనబలులతో[g]
పాటు, సమాధాన బలుల కొవ్వు,[h] దహనబలుల
కోసం పానీయార్పణలు[i] ఉన్నాయి. ఆ విధంగా
యెహోవా మందిర సేవ మునుపటి స్థితికి తీసు
కురాబడింది.* **36** సత్యదేవుడు ప్రజల కోసం
చేసినదాన్నిబట్టి హిజ్కియా, అలాగే ప్రజలందరూ
ఉల్లసించారు.[j] ఎందుకంటే, ఇదంతా చాలా
త్వరగా జరిగిపోయింది.

**30** ఇశ్రాయేలు దేవుడైన యెహోవాకు
పస్కా పండుగ ఆచరించేందుకు యెరూ
షలేములోని యెహోవా మందిరానికి రమ్మని[k]
హిజ్కియా ఇశ్రాయేలు, యూదా ప్రజలందరికీ[l]
కబురు పంపించాడు. అతను ఎఫ్రాయిము,
మనష్షే వాళ్లకు[m] ఉత్తరాలు కూడా రాసి పంపిం
చాడు. **2** అయితే రాజు, అతని అధిపతులు,
యెరూషలేములోని సమాజమంతా పస్కాను
రెండో నెలలో ఆచరించాలని నిర్ణయించారు.[a]
**3** యాజకులు తగినంతమంది తమను తాము
పవిత్రపర్చుకోలేదు,[b] అలాగే యెరూషలేములో
ప్రజలు సమకూడలేదు కాబట్టి వాళ్లు ఆ
పండుగను సరైన సమయంలో ఆచరించలేకపో
యారు.[c] **4** ఈ ఏర్పాటు రాజుకూ, సమాజ
మంతటికీ సరైనదని అనిపించింది. **5** కాబట్టి,
బెయేర్షెబా నుండి దాను[d] వరకు ఇశ్రాయేలు
ప్రాంతమంతటా ప్రకటన చేయించి, యెరూష
లేములో ఇశ్రాయేలు దేవుడైన యెహోవాకు
పస్కా ఆచరించడానికి ప్రజల్ని ఆహ్వానించా
లని వాళ్లు నిర్ణయించారు. ధర్మశాస్త్రం నిర్దేశించి
నట్టు, వాళ్లు ఒక సమూహంగా దాన్ని ఆచరిం
చలేదు.[e]

**6** అప్పుడు రాజాజ్ఞ ప్రకారం రాజు, అతని
అధిపతులు రాసిన ఉత్తరాలు తీసుకొని వార్తాహ
రులు* ఇశ్రాయేలు, యూదా అంతటికీ వెళ్లి ఇలా
చాటించారు: "ఇశ్రాయేలు ప్రజలారా, అబ్రాహా
ముకు, ఇస్సాకుకు, ఇశ్రాయేలుకు దేవుడైన
యెహోవా దగ్గరికి తిరిగిరండి. అప్పుడు అష్షూరు
రాజుల చేతిలో నుండి తప్పించుకున్న మిగిలిన
వాళ్ల దగ్గరికి ఆయన తిరిగొస్తాడు.[f] **7** మీరు
మీ పూర్వీకుల్లా, మీ సహోదరుల్లా ఉండకండి;
వాళ్లు తమ పూర్వీకుల దేవుడైన యెహోవా పట్ల
నమ్మకద్రోహానికి పాల్పడ్డారు. అందుకే ఆయన
వాళ్ల మీదికి నాశనాన్ని తీసుకొచ్చాడు. మీరు
దాన్ని కళ్లారా చూస్తున్నారు.[g] **8** మీరు మీ
పూర్వీకుల్లా మొండిగా ఉండకండి.[h] యెహోవాకు
లోబడండి, ఆయన శాశ్వతంగా పవిత్రపర్చిన
ఆయన పవిత్రమైన స్థలానికి వచ్చి,[i] మీ దేవు
డైన యెహోవాను సేవించండి. అప్పుడు ఆయన
కోపాగ్ని మీ మీద నుండి మళ్లుతుంది.[j] **9** మీరు
యెహోవా దగ్గరికి తిరిగొస్తే మీ సహోద
రుల్ని, మీ కుమారుల్ని బందీలుగా తీసుకెళ్లిన
వాళ్లు వాళ్లమీద కరుణ చూపించి,[k] వాళ్లను
ఈ దేశానికి తిరిగి రానిస్తారు.[l] ఎందుకంటే, మీ
దేవుడైన యెహోవా కనికరం,* కరుణ గల

**29వ అధ్యా.**
a 2స 23:1
b 1ది 16:7
c లేవీ 1:3
d 1రా 3:4; 1రా 8:63; 1ది 29:21, 22
e 2ది 30:2, 3
f సం 8:19; 2ది 30:17; 2ది 35:10, 11
g 2ది 29:32
h లేవీ 3:1; లేవీ 3:14-16
i సం 15:5
j 2ది 30:12

**30వ అధ్యా.**
k నిర్గ 12:43; లేవీ 23:5; ద్వితీ 16:2; 2ది 35:1
l 2ది 11:14, 16
m 2ది 34:1, 6, 7

**2వ వరుస**
a సం 9:10, 11
b 2ది 29:34
c నిర్గ 12:18
d న్యా 18:29
e 2ది 35:18
f 2రా 15:29; 1ది 5:26; 2ది 28:20, 21
g 2ది 29:8, 9
h నిర్గ 32:9
i ద్వితీ 12:5, 6; కీర్త 132:13
j 2ది 29:10
k 1రా 8:49, 50
l ద్వితీ 30:1-3

**29:34** *అక్ష., "నిజాయితీగల హృదయంతో ఉన్నారు." **29:35** *లేదా "సిద్ధం చేయబడింది."

**30:6** *అక్ష., "పరుగెత్తేవాళ్లు." **30:9** *లేదా "దయ."

దేవుడు.[a] మీరు ఆయన దగ్గరికి తిరిగొస్తే ఆయన
తన ముఖాన్ని పక్కకు తిప్పుకోడు.”[b]
10 వార్తాహరులు* ఎఫ్రాయిము, మనష్షే,
చివరికి జెబూలూను ప్రాంతమంతటా ఉన్న
ఒక్కో నగరానికి వెళ్లారు.[c] కానీ ప్రజలు
వాళ్లను హేళన చేశారు, ఎగతాళి చేశారు.[d]
11 అయితే ఆషేరు, మనష్షే, జెబూలూను
గోత్రాల్లో కొంతమంది తమను తాము తగ్గించు
కొని యెరూషలేముకు వచ్చారు.[e] 12 సత్యదే
వుని అనుగ్రహం యూదావాళ్ల మీద ఉండడంతో
వాళ్లు యెహోవా మాట ప్రకారం రాజు, అధిప
తులు ఆజ్ఞాపించినదాన్ని ఐక్యంగా* చేశారు.
13 రెండో నెలలో[f] పులవని రొట్టెల పండుగ[g]
ఆచరించడానికి యెరూషలేములో చాలామంది
ప్రజలు సమకూడారు; అది చాలా పెద్ద
సమూహం. 14 వాళ్లు లేచి యెరూషలేములో
ఉన్న బలిపీఠాల్ని, ధూపవేదికలన్నిటినీ[h] తొల
గించి[i] వాటిని కిద్రోను లోయలో పడేశారు.
15 వాళ్లు రెండో నెల 14వ రోజున పస్కా బలి
జంతువును వధించారు. యాజకులు, లేవీయులు
సిగ్గుపడి, తమను తాము పవిత్రపర్చుకొని
యెహోవా మందిరంలోకి దహనబలుల్ని తీసు
కొచ్చారు. 16 సత్యదేవుని సేవకుడైన మోషే
ధర్మశాస్త్రం నిర్దేశించిన ప్రకారం వాళ్లు తమతమ
స్థానాల్లో నిలబడ్డారు; యాజకులు లేవీయుల
చేతిలో నుండి రక్తాన్ని తీసుకొని బలిపీఠం
మీద చిలకరించారు.[j] 17 తమను తాము
పవిత్రపర్చుకోనివాళ్లు సమాజంలో చాలామంది
ఉన్నారు; వాళ్లందర్నీ యెహోవా కోసం
పవిత్రపర్చడానికి పస్కా బలి జంతువుల్ని
వధించే బాధ్యత లేవీయులకు అప్పగించబ
డింది.[k] 18 చాలామంది ప్రజలు ముఖ్యంగా
ఎఫ్రాయిము, మనష్షే,[l] ఇశ్శాఖారు, జెబూ
లూను ప్రజలు తమను తాము పవిత్రపర్చుకో
లేదు. అయినా వాళ్లు ధర్మశాస్త్రంలో రాయబ
డినదానికి విరుద్ధంగా పస్కాను తిన్నారు.
అయితే హిజ్కియా వాళ్ల కోసం ఇలా ప్రార్థించాడు:
“మంచివాడైన యెహోవా[m] క్షమించాలి,
19 పవిత్రతకు సంబంధించిన ప్రమాణం ప్రకారం
తమను తాము పవిత్రపర్చుకోకపోయినా,[n]
తమ పూర్వీకుల దేవుడూ సత్యదేవుడూ అయిన
యెహోవాను వెదకడానికి హృదయాన్ని సిద్ధం
చేసుకున్న ప్రతీ ఒక్కర్ని[a] ఆయన క్షమించాలి.”
20 యెహోవా హిజ్కియా ప్రార్థన విని, ప్రజల్ని
క్షమించాడు.*
21 అలా యెరూషలేములోని ఇశ్రాయేలీ
యులు ఎంతో సంతోషంగా[b] ఏడురోజులు పుల
పని రొట్టెల పండుగను ఆచరించారు.[c] లేవీ
యులు, యాజకులు ప్రతీరోజు యెహోవాను
స్తుతించారు, తమ వాద్యాల్ని బిగ్గరగా వాయిస్తూ[d]
యెహోవాను స్తుతించారు. 22 అంతేకాదు,
హిజ్కియా యెహోవాను వివేచనతో* సేవించిన
లేవీయులందరితో మాట్లాడి, వాళ్లను ప్రోత్సహిం
చాడు. వాళ్లు ఆ పండుగలో ఏడురోజుల పాటు
తింటూ,[e] సమాధాన బలులు[f] అర్పిస్తూ, తమ
పూర్వీకుల దేవుడైన యెహోవాకు కృతజ్ఞతలు
చెల్లిస్తూ ఉన్నారు.
23 తర్వాత సమాజమంతా మరో ఏడు
రోజులు దాన్ని ఆచరించాలని నిర్ణయించింది.
కాబట్టి వాళ్లు సంతోషంగా మరో ఏడురోజులు
దాన్ని ఆచరించారు.[g] 24 యూదా రాజైన
హిజ్కియా సమాజం కోసం 1,000 ఎద్దుల్ని,
7,000 గొర్రెల్ని విరాళంగా ఇచ్చాడు. అధిప
తులు సమాజం కోసం 1,000 ఎద్దుల్ని,
10,000 గొర్రెల్ని విరాళంగా ఇచ్చారు;[h] పెద్ద
సంఖ్యలో యాజకులు తమను తాము పవిత్ర
పర్చుకుంటూ ఉన్నారు.[i] 25 యూదా సమాజ
మంతా, యాజకులు, లేవీయులు, ఇశ్రాయేలు
నుండి వచ్చిన సమాజమంతా,[j] ఇశ్రాయేలు దేశం
నుండి వచ్చిన విదేశీయులు, యూదాలో నివ
సిస్తున్న విదేశీయులు[k] సంతోషిస్తూ ఉన్నారు.
26 అప్పుడు యెరూషలేములో ఎంతో సంతోషం
వెల్లివిరిసింది. ఎందుకంటే ఇశ్రాయేలు రాజైన
దావీదు కుమారుడు సొలొమోను రోజుల
నుండి యెరూషలేములో అలాంటిది జరగలేదు.[l]
27 చివర్లో లేవీయులైన యాజకులు నిల
బడి ప్రజల్ని దీవించారు;[m] దేవుడు వాళ్ల ప్రార్థన
విన్నాడు, వాళ్ల ప్రార్థన ఆయన పవిత్ర నివాస
స్థలమైన పరలోకానికి చేరింది.

30:10 *అక్ష., “పరుగెత్తేవాళ్లు.” 30:12 *లేదా “ఒకే హృదయంతో.”

30:20 *అక్ష., “బాగుచేశాడు.” 30:22 *లేదా “బుద్ధితో.”

**30వ అధ్యా.**
a నిర్గ 34:6; కీర్త 86:5; మీకా 7:18
b 2ది 15:2; యెష 55:7; యాకో 4:8
c 2ది 30:1
d 2ది 36:15, 16
e 2ది 11:14, 16
f సం 9:10, 11
g లేవీ 23:6
h 2ది 28:24
i 2రా 18:22
j లేవీ 1:5
k 2ది 29:34
l 2ది 30:1
m కీర్త 86:5
n సం 9:6, 10

**2వ వరుస**
a 2ది 19:2, 3; ఎజ్రా 7:10
b ద్వితీ 12:5, 7; నెహె 8:10
c లేవీ 23:6
d 2ది 29:25
e లేవీ 23:6
f లేవీ 3:1
g 1రా 8:65
h 2ది 35:7, 8
i 2ది 29:34
j 2ది 30:11, 18
k నిర్గ 12:49
l 1రా 8:65, 66
m సం 6:23-26; ద్వితీ 10:8

**31** పండుగ అయిపోయిన తర్వాత,
అక్కడున్న ఇశ్రాయేలీయులందరూ
యూదా నగరాలకు వెళ్లి, యూదా, బెన్యా
మీను అంతటా అలాగే ఎఫ్రాయిము, మనష్షే
ప్రాంతాల్లో[a] ఉన్న పూజా స్తంభాల్ని ముక్కలు
ముక్కలు చేశారు,[b] పూజా కర్రల్ని* నరికారు;[c]
ఉన్నత స్థలాల్ని,[d] బలిపీఠాల్ని పడగొట్టారు;[e]
వాటిని పూర్తిగా నాశనం చేశారు. తర్వాత ఇశ్రా
యేలీయులందరూ తమతమ నగరాలకు, ఇళ్లకు
తిరిగెళ్లిపోయారు.

**2** తర్వాత యాజకుల, లేవీయుల విభాగాలు[f]
చేయాల్సిన సేవ ప్రకారం హిజ్కియా ఆయా విభా
గాల్లో వాళ్లను నియమించాడు.[g] వాళ్లు దహన
బలులు, సమాధాన బలులు అర్పించడానికి,
యెహోవా ప్రాంగణాల్లోని* ద్వారాల్లో పరిచారం
చేయడానికి, కృతజ్ఞతాస్తుతులు చెల్లించడానికి
వాళ్లను అలా నియమించాడు.[h] **3** యెహోవా
ధర్మశాస్త్రంలో రాయబడినదాని ప్రకారం దహన
బలుల కోసం, అంటే ఉదయం, సాయంత్రం అర్పిం
చాల్సిన బలులతోపాటు,[i] విశ్రాంతి రోజుల్లో,[j]
అమావాస్య రోజుల్లో,[k] పండుగ రోజుల్లో[l] అర్పిం
చాల్సిన దహనబలుల కోసం రాజు ఆస్తిలో నుండి
కొంతభాగం ఇవ్వబడింది.[m]

**4** అంతేకాదు, యాజకులు, లేవీయులు
యెహోవా ధర్మశాస్త్రాన్ని ఖచ్చితంగా పాటిం
చేలా* వాళ్లకు ఇవ్వాల్సిన భాగాన్ని ఇవ్వమని
అతను యెరూషలేములో నివసిస్తున్న ప్రజలకు
ఆజ్ఞాపించాడు.[n] **5** ఆ ఆజ్ఞ జారీ కాగానే ఇశ్రా
యేలీయులు ధాన్యంలో, కొత్త ద్రాక్షారసంలో,
నూనెలో, తేనెలో, అలాగే పొలంలో పండే
వాటన్నిట్లో నుండి పెద్ద ఎత్తున ప్రథమఫ
లాల్ని[o] తెచ్చారు; వాళ్లు ప్రతీదానిలో పదోవం
తును విస్తారంగా తీసుకొచ్చారు.[p] **6** యూదా
నగరాల్లో నివసిస్తున్న ఇశ్రాయేలు, యూదా
ప్రజలు కూడా పశువుల్లో, గొర్రెల్లో నుండి పదో
వంతును, తమ దేవుడైన యెహోవాకు ప్రతిష్ఠిం
చిన పవిత్ర వస్తువుల్లో నుండి పదోవంతును[q]
తీసుకొచ్చారు. వాటిని తీసుకొచ్చి కుప్పలుగా
వేశారు. **7** మూడో నెలలో[a] వాళ్లు తమ విరా
ళాల్ని కుప్పలుగా వేయడం మొదలుపెట్టారు,
ఏడో నెలలో[b] దాన్ని ముగించారు. **8** ప్రజలు
తీసుకొచ్చిన విరాళాల్ని చూసి హిజ్కియా, అధి
పతులు యెహోవాను స్తుతించారు, ఆయన ప్రజ
లైన ఇశ్రాయేలీయుల్ని దీవించారు.

**9** ప్రజలు తెచ్చిన ఆ విరాళాల గురించి
హిజ్కియా యాజకుల్ని, లేవీయుల్ని అడిగాడు,
**10** అప్పుడు సాదోకు వంశస్థుడూ ముఖ్య యాజ
కుడూ అయిన అజర్యా ఇలా అన్నాడు:
“యెహోవా మందిరంలోకి విరాళాలు తీసుకు
రావడం[c] మొదలుపెట్టినప్పటి నుండి ప్రజలు
తృప్తిగా తింటున్నారు, ఇంకా చాలా మిగిలిపో
తోంది. యెహోవా తన ప్రజల్ని ఆశీర్వదించాడు,
అందుకే ఇంత పెద్ద మొత్తంలో మిగిలిపోతోంది.”[d]

**11** అప్పుడు హిజ్కియా, యెహోవా మంది
రంలో నిల్వచేసే గదుల్ని*[e] సిద్ధం చేయ
మని వాళ్లకు చెప్పాడు; వాళ్లు సిద్ధం చేశారు.
**12** వాళ్లు విరాళాల్ని, పదోవంతుల్ని,*[f] పవిత్ర
మైన వస్తువుల్ని మందిరంలోకి నమ్మకంగా
తీసుకొస్తూ ఉన్నారు; లేవీయుడైన కొనన్యా
వీటన్నిటి మీద అధికారిగా నియమించబడ్డాడు,
అతని సహోదరుడైన షిమీ రెండో అధికారి.
**13** హిజ్కియా రాజు కొనన్యాకు, అతని సహోద
రుడు షిమీకి సహాయం చేసే అధికారులుగా
యెహీయేలును, అజజ్యాను, నహతును, అశా
హేలును, యెరీమోతును, యోజాబాదును, ఎలీ
యేలును, ఇస్మక్యాహును, మహతును, బెనా
యాను నియమించాడు; అజర్యా సత్యదేవుని
మందిర అధికారిగా ఉన్నాడు. **14** తూర్పు
వైపున ద్వారపాలకునిగా ఉన్న లేవీయుడూ[g]
ఇమ్నా కుమారుడూ అయిన కోరే, సత్యదే
వుని స్వేచ్ఛార్పణల[h] మీద అధికారిగా ఉన్నాడు,
యెహోవాకు ఇచ్చిన విరాళాల్ని,[i] అతి పవిత్ర
మైన వస్తువుల్ని[j] అతను పంచిపెట్టేవాడు.
**15** అతని కింద యాజకుల నగరాల్లో[k] ఏదెను,
మీన్యామీను, యేషూవ, షెమయా, అమర్యా,
షెకన్యా ఉన్నారు. వీళ్లు నమ్మకస్థులు కాబట్టి
చిన్నవాళ్లు, పెద్దవాళ్లు అనే తేడా లేకుండా ఆయా

**31:1** *పదకోశం చూడండి. **31:2** *అక్ష., “శిబిరాల్లోని.” **31:4** *లేదా “ధర్మశాస్త్రానికి పూర్తిగా అంకితమయ్యేలా.”

**31:11** *లేదా “భోజనాల గదుల్ని.” **31:12** *లేదా “దశమభాగాల్ని.”

**31వ అధ్యా.**
a 2ది 30:1, 18
b నిర్గ 23:24
c ద్వితీ 7:5; 2రా 18:1, 4; 2ది 14:2, 3; 2ది 34:1, 3
d ద్వితీ 12:2
e 2ది 23:16, 17
f 1ది 23:6; 1ది 24:1
g 2ది 8:14
h 1ది 23:13; 1ది 23:27-30
i నిర్గ 29:39
j సం 28:9
k సం 10:10
l ద్వితీ 16:16
m 2ది 30:24
n సం 18:21; నెహె 10:38, 39
o నిర్గ 22:29; నిర్గ 23:19; సం 18:12; నెహె 10:37
p సామె 3:9
q లేవీ 27:30; ద్వితీ 14:28

**2వ వరుస**
a లేవీ 23:16
b లేవీ 23:24
c సం 18:8
d మలా 3:10
e నెహె 10:38, 39; నెహె 12:44
f లేవీ 27:30; ద్వితీ 14:28
g 1ది 26:17, 19
h ద్వితీ 12:5, 6; ద్వితీ 16:10
i సం 18:8
j లేవీ 2:10; లేవీ 7:1
k యెహో 21:19

విభాగాల్లో[a] ఉన్న తమ సహోదరులకు సమా
నంగా పంచిపెట్టే బాధ్యత వీళ్లకు అప్పగించ
బడింది. **16** అంతేకాదు, వంశావళి పట్టికలో
నమోదైనవాళ్లకు కూడా వాళ్లు పంచిపెట్టేవాళ్లు;
అంటే రోజూ యెహోవా ఆలయంలో సేవచేయ
డానికి, తమ విభాగాల్లో పనులు చేయడానికి
వచ్చే మగవాళ్లకు, అలాగే మూడేళ్లు అంతకన్నా
ఎక్కువ వయసున్న వాళ్ల కుమారులకు పంచి
పెట్టేవాళ్లు.

**17** యాజకులు తమ పూర్వీకుల కుటుంబాల
ప్రకారం[b] వంశావళి పట్టికలో నమోదు చేయ
బడ్డారు; 20 ఏళ్లు, అంతకన్నా ఎక్కువ వయసున్న
లేవీయులు[c] తమ విభాగాల పనుల ప్రకారం[d]
వంశావళి పట్టికలో నమోదు చేయబడ్డారు.
**18** ఆ వంశావళి పట్టికలో వాళ్ల భార్యలు, కుమా
రులు, కూతుళ్లు, చిన్న పిల్లలతో సహా వాళ్ల
కుటుంబ సభ్యులందరూ చేర్చబడ్డారు. (పవిత్ర
మైన పనులు వాళ్లకు అప్పగించబడ్డాయి కాబట్టి
తాము ఎప్పుడూ పవిత్రంగా ఉండేలా చూసు
కునేవాళ్లు.) **19** తమ నగరాల బయట* నివ
సిస్తున్న అహరోను వంశస్థులైన యాజకులు[e]
కూడా దానిలో చేర్చబడ్డారు. యాజకుల్లో ప్రతీ
పురుషునికి, లేవీయుల వంశావళి పట్టికలో
చేర్చబడిన ప్రతీ ఒక్కరికి ఆహారం పంచిపెట్టడా
నికి నగరాలన్నిట్లో కొంతమంది నియమించ
బడ్డారు.

**20** హిజ్కియా యూదా అంతటా అలా
చేశాడు. అతను తన దేవుడైన యెహోవా దృష్టిలో
మంచిది, సరైనది చేస్తూ ఆయనకు నమ్మకంగా
ఉన్నాడు. **21** తన దేవుణ్ణి ఆరాధించడానికి
అతను చేపట్టిన ప్రతీ పనిని, అది సత్యదేవుని
మందిర సేవకు సంబంధించిందే గానీ[f] ధర్మశాస్త్రా
నికి, ఆజ్ఞకు సంబంధించిందే గానీ అతను దాన్ని
నిండు హృదయంతో చేశాడు, వాటిలో విజయం
సాధించాడు.

**32** హిజ్కియా నమ్మకంగా ఈ పనులన్ని
టినీ[g] చేసిన తర్వాత, అష్షూరు రాజైన
సన్హెరీబు యూదా మీద దండెత్తాడు. అతను ప్రాకా
రాలున్న నగరాల్లోకి చొరబడి, వాటిని స్వాధీనం
చేసుకోవాలని ముట్టడించాడు.[h]

**2** యెరూషలేము మీద యుద్ధం చేయడానికి
సన్హెరీబు వచ్చాడని హిజ్కియా చూసినప్పుడు
**3** అతను తన అధిపతులతో, తన యోధులతో
మాట్లాడి, నగరం బయట ఉన్న నీటి ఊటల్ని[a]
నిలిపేయాలని నిర్ణయించాడు; వాళ్లు అతనికి
మద్దతు ఇచ్చారు. **4** చాలామంది ప్రజలు
సమకూడి ఆ ప్రాంతంలో ప్రవహించే ఊటలన్ని
టినీ, నీటి ప్రవాహాన్ని నిలిపేశారు; "అష్షూరు
రాజులు వచ్చినప్పుడు వాళ్లకు పుష్కలంగా నీళ్లు
దొరకకూడదు" అని వాళ్లు అనుకున్నారు.

**5** అంతేకాదు హిజ్కియా దృఢ నిశ్చయంతో,
పడిపోయిన ప్రాకారమంతటినీ మళ్లీ కట్టించి,
దానిమీద బురుజులు నిర్మించాడు; అతను
బయట మరో ప్రాకారాన్ని కట్టించాడు. అతను
దావీదు నగరపు మిల్లోను*[b] కూడా బాగుచే
యించాడు, అలాగే పెద్ద ఎత్తున ఆయుధాల్ని,#
డాళ్లను చేయించాడు. **6** తర్వాత హిజ్కియా
ప్రజలమీద సైన్యాధిపతుల్ని నియమించి,
వాళ్లను నగర ద్వారం దగ్గర ఉన్న వీధిలో సమా
వేశపర్చి ఇలా ప్రోత్సహించాడు: **7** "ధైర్యంగా,
నిబ్బరంగా ఉండండి; అష్షూరు రాజును, అత
నితో ఉన్న సమూహాన్నంతటినీ చూసి భయపడ
కండి, బెదిరిపోకండి.[c] ఎందుకంటే అతనితో
ఉన్నవాళ్ల కన్నా మనతో ఉన్నవాళ్లే ఎక్కువ.[d]
**8** అతను మనుషుల బలం మీద ఆధారపడు
తున్నాడు, కానీ మనకు సహాయం చేయడానికి,
మన యుద్ధాల్లో పోరాడడానికి మన దేవుడైన
యెహోవా మనకు తోడుగా ఉన్నాడు."[e] యూదా
రాజైన హిజ్కియా చెప్పిన మాటలు విని ప్రజలు
బలం పొందారు.[f]

**9** ఆ తర్వాత, అష్షూరు రాజైన సన్హెరీబు తన
బలగమంతటితో* లాకీషు[g] దగ్గర ఉన్నప్పుడు,
తన సేవకుల్ని యెరూషలేముకు పంపించాడు.
అతను యూదా రాజైన హిజ్కియాకు, యెరూ
షలేములోని యూదా వాళ్లందరికి[h] ఈ సందేశం
పంపించాడు:

**10** "అష్షూరు రాజైన సన్హెరీబు చెప్తున్నదేమి
టంటే, 'యెరూషలేము ముట్టడి వేయబడు

**31వ అధ్యా.**
a 1ది 24:1
b 1ది 24:4
c సం 4:2, 3; సం 8:24; 1ది 23:24
d 1ది 23:6
e లేవీ 25:33, 34; సం 35:2; యెహో 21:13
f 2ది 29:35

**32వ అధ్యా.**
g 2ది 31:20
h 2రా 18:7, 13; యెష 36:1

**2వ వరుస**
a 2రా 20:20
b 2స 5:9; 1రా 9:24; 1రా 11:27; 2రా 12:20
c 2రా 19:6
d ద్వితీ 31:6, 8; యెహో 1:6, 9; 2రా 6:16, 17; 2ది 20:15
e సం 14:9; ద్వితీ 20:1, 4; యెహో 10:42; యిర్మీ 17:5
f 2ది 20:20
g యెష 37:8
h 2రా 18:17; యెష 36:2

**31:19** *అక్ష., "పచ్చికబయళ్ల పొలాల్లో."

**32:5** *ఈ హీబ్రూ పదం, కోటలాంటి నిర్మాణాన్ని సూచిస్తుండవచ్చు. అక్ష., "మట్టిదిబ్బను." #లేదా "విసిరే ఆయుధాల్ని." **32:9** *లేదా "తన మొత్తం సైనిక బలంతో, వైభవంతో."

తుంటే, మీరు దేనిమీద నమ్మకం పెట్టుకొని
అందులోనే ఉన్నారు?[a] 11 "మన దేవుడైన
యెహోవా మనల్ని అష్షూరు రాజు చేతిలో నుండి
రక్షిస్తాడు" అని అంటూ మీరు కరువుతో,
దాహంతో చనిపోయేలా హిజ్కియా మిమ్మల్ని
తప్పుదారి పట్టిస్తున్నాడు.[b] 12 మీ దేవుని
ఉన్నత స్థలాల్ని,[c] బలిపీఠాల్ని[d] తీసేసి, "మీరు
ఒక్క బలిపీఠం ఎదుటే వంగి నమస్కరించాలి,
దానిమీదే మీ బలులు అర్పించి వాటి పొగ పైకి
లేచేలా చేయాలి" అని యూదావాళ్లకు, యెరూ
షలేమువాళ్లకు చెప్పింది ఈ హిజ్కియానే కదా?[e]
13 నేనూ, నా పూర్వీకులూ వేరే దేశాల
ప్రజలందరికీ ఏమి చేశామో మీకు తెలీదా?[f]
వేరే దేశాల ప్రజల దేవుళ్లు నా చేతిలో నుండి
తమ దేశాన్ని రక్షించుకోగలిగారా?[g] 14 మీ
దేవుడు మిమ్మల్ని నా చేతిలో నుండి రక్షిస్తాడని
అనుకోవడానికి, నా పూర్వీకులు నాశనం
చేసిన ఈ దేశాలవాళ్ల దేవుళ్లందరిలో ఎవరైనా
తమ ప్రజల్ని నా చేతిలో నుండి రక్షించగలిగారా?[h]
15 హిజ్కియా చేతిలో మోసపోకండి, తప్పుదారి
పట్టకండి![i] అతని మీద నమ్మకం పెట్టుకోకండి,
ఏ దేశాల దేవుళ్లు గానీ రాజ్యాల దేవుళ్లు గానీ
నా చేతిలో నుండి, నా పూర్వీకుల చేతిలో నుండి
తమ ప్రజల్ని రక్షించలేకపోయారు. కాబట్టి, మీ
దేవుడు మిమ్మల్ని నా చేతిలో నుండి ఏ మాత్రం
రక్షించలేడు!' "[j]

16 సన్హెరీబు సేవకులు సత్యదేవుడైన
యెహోవాను, ఆయన సేవకుడైన హిజ్కి
యాను ఇంకా ఎగతాళి చేస్తూ మాట్లాడారు.
17 ఇశ్రాయేలు దేవుడైన యెహోవాను అవమా
నించడానికి,[k] ఆయనకు వ్యతిరేకంగా మాట్లాడ
డానికి సన్హెరీబు ఇలా ఉత్తరాలు కూడా రాశాడు:[l]
"వేరే దేశాల దేవుళ్లు తమ ప్రజల్ని నా
చేతిలో నుండి రక్షించలేకపోయినట్టే,[m] హిజ్కియా
దేవుడు కూడా తన ప్రజల్ని నా చేతిలో
నుండి రక్షించలేడు." 18 వాళ్లు ప్రాకారం
మీద ఉన్న యెరూషలేము ప్రజల్ని భయపెట్టి,
బెదిరిపోయేలా చేసి నగరాన్ని స్వాధీనం చేసు
కోవడానికి ఆ ప్రజలతో బిగ్గరగా యూదుల
భాషలో మాట్లాడుతూ వచ్చారు.[n] 19 వాళ్లు
భూమ్మీది ప్రజల దేవుళ్లకు అంటే మనుషుల
చేతితో చేసిన దేవుళ్లకు వ్యతిరేకంగా మాట్లా
డినట్టే, యెరూషలేము దేవునికి వ్యతిరేకంగా
మాట్లాడారు. 20 అయితే హిజ్కియా రాజు,
ఆమోజు కుమారుడైన యెషయా ప్రవక్త[a] దీని
గురించి ప్రార్థిస్తూ, సహాయం కోసం పరలోకంలో
ఉన్న దేవునికి మొరపెడుతూ ఉన్నారు.[b]

21 అప్పుడు యెహోవా ఒక దేవదూతను
పంపించి అష్షూరు రాజు శిబిరంలో ఉన్న ప్రతీ
బలమైన యోధుణ్ణి, నాయకుణ్ణి, అధిపతిని చంపే
శాడు.[c] దాంతో అష్షూరు రాజు అవమానంతో
తన దేశానికి వెళ్లిపోయాడు. తర్వాత అతను
తన దేవుని గుడిలోకి వెళ్లినప్పుడు అతని కుమా
రుల్లో కొంతమంది అతన్ని కత్తితో చంపారు.[d]
22 అలా యెహోవా హిజ్కియాను, యెరూష
లేము నివాసుల్ని అష్షూరు రాజైన సన్హెరీబు
చేతిలో నుండి, మిగతావాళ్లందరి చేతిలో నుండి
రక్షించి అన్నివైపుల నుండి వాళ్లకు విశ్రాంతి
నిచ్చాడు. 23 చాలామంది యెరూషలేములో
యెహోవాకు కానుకల్ని, యూదా రాజైన హిజ్కి
యాకు శ్రేష్ఠమైన వస్తువుల్ని తీసుకొచ్చారు.[e] ఆ
తర్వాత అన్ని దేశాలవాళ్లు హిజ్కియాను ఎంతో
గౌరవించారు.

24 ఆ రోజుల్లో హిజ్కియాకు జబ్బు చేసి
చనిపోయే స్థితిలో ఉన్నాడు. అప్పుడు అతను
యెహోవాకు ప్రార్థన చేశాడు.[f] ఆయన హిజ్కి
యాకు జవాబిచ్చి, ఒక సూచన* ఇచ్చాడు.[g]
25 కానీ హిజ్కియా తనకు జరిగిన మేలు విష
యంలో కృతజ్ఞత చూపించలేదు; ఎందుకంటే
అతని హృదయం గర్వించింది; దానివల్ల అతని
మీదికి, యూదా, యెరూషలేము మీదికి దేవుని
కోపం వచ్చింది. 26 అయితే, హిజ్కియా తన
హృదయ గర్వాన్ని తీసేసుకున్నాడు,[h] యెరూష
లేము నివాసులు కూడా తమను తాము
తగ్గించుకున్నారు. దాంతో హిజ్కియా రోజుల్లో
యెహోవా కోపం వాళ్ల మీదికి రాలేదు.[i]

27 హిజ్కియాకు విస్తారంగా సిరిసంపదలు,
ఘనత కలిగాయి.[j] అతను వెండిని, బంగా
రాన్ని, అమూల్యమైన రాళ్లను, సాంబ్రాణి తైలాన్ని,
డాళ్లను, మంచి వస్తువులన్నిటినీ ఉంచడానికి

32:24 *లేదా "గుర్తు."

**32వ అధ్యా.**

a 2రా 18:19; యెష 36:4
b 2రా 18:29, 30; 2రా 19:10
c 2రా 18:1, 4
d 2ది 31:1
e 2రా 18:22; యెష 36:7
f 2రా 15:29; 2రా 17:5; యెష 37:12
g 2రా 18:33, 34; 2రా 19:17, 18
h నిర్గ 14:3; నిర్గ 15:9
i 2రా 18:29
j నిర్గ 5:2; ద్వితీ 32:27; దాని 3:14, 15
k యెష 37:29
l 2రా 19:14
m 2రా 17:6; 2రా 19:12
n 2రా 18:26, 28; యెష 36:11, 13

**2వ వరుస**

a 2రా 19:2, 20; యెష 37:2
b 2రా 19:14, 15; 2ది 14:11
c కీర్త 76:5
d 2రా 19:35-37; యెష 37:37, 38
e 1రా 4:21; 2ది 17:1, 5
f యెష 38:1, 2
g 2రా 20:5, 9; 2ది 32:31; యెష 38:8
h యిర్మీ 26:18, 19
i 2రా 20:19
j 2ది 1:11, 12; 2ది 17:1, 5

గోదాములు కట్టించుకున్నాడు.[a] **28** అతను
ధాన్యం, కొత్త ద్రాక్షారసం, నూనె కోసం నిల్వ
చేసే స్థలాల్ని, అలాగే రకరకాల పశువు
లన్నిటి కోసం, మందల కోసం శాలల్ని కట్టించాడు.
**29** అతను నగరాల్ని, అలాగే విస్తారంగా
జంతువుల్ని, మందల్ని, పశువుల్ని కూడా
సంపాదించుకున్నాడు. దేవుడు అతనికి విస్తా
రంగా సంపదలు ఇచ్చాడు. **30** గీహోను[b]
ఎగువ కాలువకు అడ్డుకట్ట కట్టించి,[c] ఆ
నీళ్లను నేరుగా పడమటి వైపుగా దావీదు నగ
రానికి[d] మళ్లించింది హిజ్కియానే. హిజ్కియా
తాను చేసిన ప్రతీ పనిలో విజయం సాధించాడు.
**31** అయితే, దేశంలో జరిగిన సూచన*[e] గురించి
అడగడానికి బబులోను అధిపతులు తమ ప్రతి
నిధుల్ని అతని దగ్గరికి పంపించినప్పుడు,[f] సత్య
దేవుడు అతన్ని పరీక్షించి,[g] అతని హృదయంలో
ఉన్నదంతా తెలుసుకోవడానికి[h] అతన్ని ఒంట
రిగా విడిచిపెట్టాడు.

**32** హిజ్కియా మిగతా చరిత్ర గురించి,
అతను విశ్వసనీయ ప్రేమతో చేసిన పనుల[i]
గురించి ఆమోజు కుమారుడైన యెషయా
ప్రవక్త దర్శన గ్రంథంలో,[j] యూదా, ఇశ్రా
యేలు రాజుల గ్రంథంలో రాయబడివుంది.
**33** తర్వాత హిజ్కియా చనిపోయాడు,* అతన్ని
దావీదు వంశస్థుల సమాధులున్న స్థలాలకు ఎక్కి
వెళ్లే దారిలో పాతిపెట్టారు;[k] అతను మరణిం
చినప్పుడు యూదా వాళ్లందరు, యెరూషలేము
నివాసులు అతన్ని ఘనపర్చారు. అతని స్థానంలో
అతని కుమారుడు మనష్షే రాజయ్యాడు.

**33** మనష్షే[l] రాజైనప్పుడు అతనికి 12
ఏళ్లు. అతను యెరూషలేములో 55
సంవత్సరాలు పరిపాలించాడు.[m]

**2** అతను ఇశ్రాయేలు ప్రజల ఎదుట
నుండి యెహోవా వెళ్లగొట్టిన దేశాల అసహ్య
మైన ఆచారాలు పాటిస్తూ యెహోవా దృష్టికి
చెడు చేశాడు.[n] **3** అతను తన తండ్రి
హిజ్కియా పడగొట్టిన ఉన్నత స్థలాల్ని మళ్లీ
కట్టించాడు.[o] అతను బయలు దేవుళ్లకు బలి
పీఠాలు కట్టించాడు, పూజా కర్రల్ని* చేయిం
చాడు, ఆకాశ సైన్యమంతటికీ మొక్కి వాటిని
సేవించాడు.[a] **4** యెహోవా ఏ మందిరం గురిం
చైతే, "యెరూషలేములో నా పేరు ఎప్పుడూ
ఉంటుంది"[b] అని అన్నాడో, ఆ యెహోవా మంది
రంలో అతను బలిపీఠాల్ని కూడా కట్టించాడు.[c]
**5** యెహోవా మందిరంలోని రెండు ప్రాంగ
ణాల్లో[d] అతను ఆకాశ సైన్యమంతటికీ బలిపీ
ఠాలు కట్టించాడు. **6** అతను తన సొంత కుమా
రుల్ని బెన్‌హిన్నోము* లోయలో[e] అగ్నిలో వేసి
కాల్చాడు;#[f] అతను ఇంద్రజాలం చేశాడు,[g] శకు
నాలు చూశాడు, క్షుద్రవిద్య అభ్యసించాడు; చని
పోయినవాళ్లను సంప్రదించేవాళ్లను, భవిష్యత్తు
చెప్పేవాళ్లను[h] నియమించాడు. అతను యెహోవా
దృష్టిలో విపరీతంగా చెడ్డపనులు చేసి ఆయనకు
కోపం తెప్పించాడు.

**7** మనష్షే తాను చేయించిన చెక్కుడు
విగ్రహాన్ని సత్యదేవుని మందిరంలో పెట్టిం
చాడు.[i] ఆ మందిరం గురించే దేవుడు దావీ
దుతో, అతని కుమారుడైన సొలొమోనుతో ఇలా
అన్నాడు: "నేను ఈ మందిరంలో, అలాగే ఇశ్రా
యేలు గోత్రాలన్నిట్లో నుండి నేను ఎంచుకున్న
యెరూషలేములో నా పేరును శాశ్వతంగా ఉంచు
తాను.[j] **8** ఇశ్రాయేలీయులు నేను వాళ్లకు
ఆజ్ఞాపించిన వాటన్నిటినీ, మోషే ద్వారా ఇవ్వ
బడిన ధర్మశాస్త్రమంతటినీ, శాసనాల్ని, న్యాయ
నిర్ణయాల్ని జాగ్రత్తగా పాటిస్తే వాళ్ల పూర్వీకు
లకు నేను ఇచ్చిన దేశం నుండి వాళ్లను
ఎప్పటికీ వెళ్లగొట్టను." **9** మనష్షే యూదా
వాళ్లను, యెరూషలేము నివాసుల్ని తప్పుదారిలో
నడిపిస్తూ, ఇశ్రాయేలీయుల ఎదుట నుండి
యెహోవా నిర్మూలించిన దేశాల ప్రజల కన్నా
ఘోరమైన పనులు వాళ్లతో చేయించాడు.[k]

**10** యెహోవా మనష్షేతో, అతని ప్రజ
లతో మాట్లాడుతూ వచ్చాడు; కానీ వాళ్లు
ఆయన మాటల్ని పట్టించుకోలేదు.[l] **11** దాంతో
యెహోవా వాళ్లమీదికి అష్షూరు రాజు సైన్యాధి

**32వ అధ్యా.**
*a* 1రా 9:17-19
*b* 1రా 1:33, 45
*c* 2ది 32:4
*d* 2స 5:9
*e* 2రా 20:8-11
*f* 2రా 20:12; యెష 39:1
*g* ఆది 22:1
*h* ద్వితీ 8:2; కీర్త 7:9; కీర్త 139:23
*i* 2ది 31:20, 21
*j* యెష 1:1
*k* 1రా 11:43

**33వ అధ్యా.**
*l* మత్త 1:10
*m* 2రా 21:1
*n* 2రా 21:2-6
*o* 2రా 18:1, 4

**2వ వరుస**
*a* ద్వితీ 4:19; 2రా 23:5
*b* ద్వితీ 12:11; 2ది 6:6
*c* 2రా 16:10, 11
*d* 1రా 6:36; 1రా 7:12
*e* యెహో 15:8, 12; 2రా 23:10
*f* 2రా 16:1, 3
*g* లేవీ 19:26
*h* లేవీ 20:6; ద్వితీ 18:10, 11
*i* 2రా 23:6
*j* 2రా 21:7-9; 2రా 23:27; 2ది 7:16
*k* లేవీ 18:24; యెహో 24:8; 2రా 21:11, 16
*l* 2ది 36:15, 16

**32:31** *లేదా "గుర్తు." **32:33** *అక్ష., "తన పూర్వీకులతో నిద్రించాడు."

**33:3** *పదకోశం చూడండి. **33:6** *అక్ష., "హిన్నోము కుమారుడి." #అక్ష., "అగ్ని గుండా దాటించాడు."

పతుల్ని రప్పించాడు; వాళ్లు మనష్షేను కొక్కేలతో*
పట్టుకొని, రెండు రాగి సంకెళ్లతో బంధించి బబు
లోనుకు తీసుకెళ్లారు. **12** అతను వేదన అను
భవిస్తున్నప్పుడు, అనుగ్రహం కోసం తన దేవు
డైన యెహోవాను బ్రతిమాలాడు, తన
పూర్వీకుల దేవుని ఎదుట తనను తాను ఎంత
గానో తగ్గించుకున్నాడు. **13** అతను దేవునికి
ప్రార్థిస్తూ ఉన్నాడు, దేవుడు అతని విన్న
పాన్ని బట్టి కదిలించబడ్డాడు, అనుగ్రహం
కోసం అతను చేసిన ప్రార్థనను విన్నాడు.
ఆయన మనష్షే యెరూషలేముకు తిరిగొచ్చి తన
రాజరికాన్ని మళ్లీ పొందేలా చేశాడు.[a] అప్పుడు
యెహోవాయే సత్యదేవుడని మనష్షే తెలుసు
కున్నాడు.[b]

**14** ఆ తర్వాత అతను లోయలో* ఉన్న గీహో
నుకు[c] పడమటి వైపు దావీదు నగరం[d] బయటి
గోడను కట్టించాడు. దాన్ని చేపల ద్వారం[e]
వరకు, అక్కడి నుండి ఓపెలు[f] చుట్టూ కట్టించాడు.
అతను దాన్ని ఎంతో ఎత్తుగా కట్టించాడు.
అంతేకాదు, అతను యూదాలోని ప్రాకారాలుగల
నగరాలన్నిట్లో సైన్యాధిపతుల్ని నియమించాడు.
**15** తర్వాత అతను యెహోవా మందిరంలో
నుండి అన్య దేవుళ్లను, విగ్రహాన్ని తీయిం
చాడు.[g] అతను యెహోవా మందిర పర్వతం
మీద, యెరూషలేములో తాను కట్టించిన బలి
పీఠాలన్నిటినీ తీయించి,[h] వాటిని నగరం బయట
పారవేయించాడు. **16** అంతేకాదు, అతను
యెహోవా బలిపీఠాన్ని సిద్ధం చేయించి,[i] దాని
మీద సమాధాన బలుల్ని,[j] కృతజ్ఞతార్పణల్ని[k]
అర్పించడం మొదలుపెట్టాడు; ఇశ్రాయేలు దేవు
డైన యెహోవాను సేవించమని అతను యూదా
వాళ్లకు చెప్పాడు. **17** అయినా, ప్రజలు ఇంకా
ఉన్నత స్థలాల మీద బలులు అర్పిస్తూ ఉన్నారు,
అయితే వాళ్లు తమ దేవుడైన యెహోవాకే వాటిని
అర్పించారు.

**18** మనష్షే మిగతా చరిత్ర, అంటే అతను
తన దేవునికి చేసిన ప్రార్థన గురించి, దర్శనాలు
చూసేవాళ్లు ఇశ్రాయేలు దేవుడైన యెహోవా
పేరున అతనితో చెప్పిన మాటల గురించి, ఇశ్రా
యేలు రాజుల చరిత్ర గ్రంథంలో రాయబడివుంది.
**19** అంతేకాదు అతని ప్రార్థన[a] గురించి, అతని
విన్నపం అనుగ్రహించబడడం గురించి, అతని
పాపాలన్నిటి గురించి, అతని నమ్మకద్రోహం
గురించి,[b] అతను తనను తాను తగ్గించుకోక
ముందు ఎక్కడెక్కడ ఉన్నత స్థలాల్ని కట్టించాడు,
పూజా కర్రల్ని,* చెక్కిన విగ్రహాల్ని నిలబెట్టిం
చాడు[c] అనే వాటి గురించి అతని కోసం దర్శ
నాలు చూసేవాళ్లు రాసిన గ్రంథాల్లో రాయబ
డివుంది. **20** తర్వాత మనష్షే చనిపోయాడు,*
అతన్ని అతని ఇంటి దగ్గర పాతిపెట్టారు;
అతని స్థానంలో అతని కుమారుడు ఆమోను
రాజయ్యాడు.[d]

**21** ఆమోను[e] రాజైనప్పుడు అతని వయసు
22 ఏళ్లు; అతను యెరూషలేములో రెండు సంవ
త్సరాలు పరిపాలించాడు.[f] **22** అతను తన
తండ్రి మనష్షేలాగే యెహోవా దృష్టికి చెడు చేస్తూ
వచ్చాడు.[g] ఆమోను తన తండ్రి మనష్షే చేయిం
చిన చెక్కుడు విగ్రహాలన్నిటికీ[h] బలి అర్పిస్తూ,
వాటిని పూజిస్తూ ఉన్నాడు. **23** కానీ అతను
తన తండ్రి మనష్షేలా[i] యెహోవా ఎదుట
తనను తాను తగ్గించుకోలేదు;[j] పైగా ఆమోను
తన అపరాధాన్ని ఎంతో పెంచుకున్నాడు.
**24** కొంతకాలం తర్వాత అతని సేవకులు అతని
మీద కుట్రపన్ని,[k] అతన్ని తన ఇంట్లోనే చంపారు.
**25** అయితే, దేశ ప్రజలు ఆమోను రాజు మీద
కుట్రపన్నిన వాళ్లందర్నీ చంపి,[l] అతని స్థానంలో
అతని కుమారుడైన యోషీయాను[m] రాజును
చేశారు.

**34** యోషీయా[n] రాజైనప్పుడు అతనికి
ఎనిమిదేళ్లు; అతను యెరూషలే
ములో 31 సంవత్సరాలు పరిపాలించాడు.[o]
**2** యోషీయా యెహోవా దృష్టిలో సరైనది చేస్తూ
తన పూర్వీకుడైన దావీదు మార్గాల్లో నడిచాడు,
అతను వాటి నుండి కుడివైపుకు గానీ ఎడమ
వైపుకు గానీ తిరగలేదు.

**3** యోషీయా తన పరిపాలనలోని 8వ
సంవత్సరంలో, ఇంకా బాలుడిగా ఉన్నప్పుడే తన

33:11 *లేదా "బండ సందుల్లో" అయ్యుంటుంది.
33:14 *లేదా "వాగు దగ్గర."
33:19 *పదకోశం చూడండి. 33:20 *అక్ష., "తన పూర్వీకులతో నిద్రించాడు."

**33వ అధ్యా.**
a యెష 1:18
b దాని 4:25
c 2ది 32:30
d 2స 5:9; 2ది 32:2, 5
e నెహె 3:3
f 2ది 27:1, 3
g 2రా 21:1, 7
h 2రా 21:1, 4, 5
i 2ది 29:18
j లేవీ 3:1
k లేవీ 7:12

**2వ వరుస**
a 2ది 33:12, 13
b 2రా 21:2, 9
c 2రా 21:3, 7
d 2రా 21:18, 19
e మత్త 1:10
f 2రా 21:19-24
g 2ది 33:1, 2
h 2రా 21:1, 7
i 2ది 33:12, 13
j యిర్మీ 8:12
k 2రా 12:20; 2ది 25:27
l 2ది 25:1, 3
m 2రా 21:25, 26

**34వ అధ్యా.**
n 1రా 13:2; జెఫ 1:1; మత్త 1:10
o 2రా 22:1, 2

పూర్వీకుడైన దావీదు దేవుణ్ణి వెదకడం మొదలు
పెట్టాడు;[a] 12వ సంవత్సరంలో ఉన్నత స్థలాల్ని,[b]
పూజా కర్రల్ని,* చెక్కిన విగ్రహాల్ని,[c] పోత#
విగ్రహాల్ని తీయించి యూదా, యెరూషలేమును
శుభ్రం చేయడం ప్రారంభించాడు.[d] 4 అతని
సమక్షంలో వాళ్లు బయలు బలిపీఠాల్ని పడ
గొట్టారు, అతను వాటి పైన ఉన్న ధూపస్తంభాల్ని
పగలగొట్టాడు. అంతేకాదు పూజా కర్రల్ని,*
చెక్కిన విగ్రహాల్ని, పోత విగ్రహాల్ని ముక్కలు
ముక్కలుగా నరికి, వాటిని పొడిగా చేసి ఆ
పొడిని వాటికి బలి అర్పించినవాళ్ల సమా
ధుల మీద చల్లించాడు.[e] 5 అతను పూజారుల
ఎముకల్ని వాళ్ల బలిపీఠాల మీదే కాల్చాడు.[f] అలా
అతను యూదాను, యెరూషలేమును శుభ్రం
చేశాడు.

6 అతను మనష్షేలో, ఎఫ్రాయిములో,[g]
షిమ్యోనులో, నఫ్తాలి వరకు ఉన్న నగరాల్లో,
అలాగే వాటి చుట్టుపక్కల శిథిలాల్లో ఉన్న
7 బలిపీఠాల్ని పడగొట్టాడు; పూజా కర్రల్ని,*
చెక్కిన విగ్రహాల్ని[h] పగలగొట్టి వాటిని పొడిగా
చేశాడు. అతను ఇశ్రాయేలు దేశమంతటా ఉన్న
ధూపస్తంభాలన్నిటినీ పగలగొట్టి,[i] ఆ తర్వాత
యెరూషలేముకు తిరిగొచ్చాడు.

8 యోషీయా తన పరిపాలనలోని 18వ
సంవత్సరంలో దేశాన్ని, ఆలయాన్ని శుభ్రం
చేసిన తర్వాత, అతను తన దేవుడైన యెహోవా
మందిరాన్ని బాగుచేయడానికి అజల్యా కుమా
రుడైన షాఫానును,[j] నగర అధిపతైన మయ
శేయాను, వివరాలు నమోదు చేసే యోహా
హాజు కుమారుడైన యోవాహాను పంపించాడు.[k]
9 వాళ్లు దేవుని మందిరానికి తీసుకురాబడిన
డబ్బును ప్రధానయాజకుడైన హిల్కీయాకు
అప్పగించారు. ద్వారపాలకులుగా సేవచేస్తున్న
లేవీయులు ఆ డబ్బును మనష్షే, ఎఫ్రాయిము
వాళ్ల నుండి, మిగతా ఇశ్రాయేలు ప్రజల[l] నుండి,
యూదా, బెన్యామీనువాళ్ల నుండి, యెరూషలేము
నివాసుల నుండి సేకరించారు. 10 ఆ డబ్బును
యెహోవా మందిరంలో జరుగుతున్న పనిని
పర్యవేక్షిస్తున్నవాళ్లకు ఇచ్చారు. యెహోవా మంది

34:3, 4, 7 *పదకోశం చూడండి. 34:3 #లేదా “లోహపు.”

రంలోని పనివాళ్లు ఆ డబ్బును మందిరాన్ని బాగు
చేయడానికి, మరమ్మతు చేయడానికి ఉపయోగిం
చారు. 11 చెక్కిన రాళ్లను, ఆధారాలుగా ఉంచే
మ్రానుల్ని కొనడానికి, యూదా రాజుల అశ్రద్ధ
వల్ల పాడైపోయిన భవనాల కోసం దూలాల్ని కొన
డానికి నైపుణ్యంగల పనివాళ్లకు, నిర్మాణకులకు
ఆ డబ్బును ఇచ్చారు.[a]

12 ఆ మనుషులు ఆ పనిని నమ్మకంగా
చేశారు.[b] వాళ్ల మీద మెరారీయులైన[c] యహతు,
ఓబద్యా, కహాతీయులైన[d] జెకర్యా, మెషుల్లాము
అనే లేవీయులు పర్యవేక్షకులుగా నియమించ
బడ్డారు. నైపుణ్యంగల సంగీతకారులైన లేవీయు
లందరూ[e] 13 మామూలు పనివాళ్ల* మీద
నియమించబడ్డారు, అలాగే వాళ్లు అన్నిరకాల
సేవలకు సంబంధించిన పనులు చేసే వాళ్లం
దరి మీద పర్యవేక్షకులుగా ఉన్నారు; లేవీయుల్లో
కొంతమంది కార్యదర్శులుగా, అధికారులుగా,
ద్వారపాలకులుగా ఉన్నారు.[f]

14 యెహోవా మందిరానికి తీసుకురా
బడిన డబ్బును[g] వాళ్లు బయటికి తెస్తుండగా,
మోషే ద్వారా యెహోవా ఇచ్చిన ధర్మశాస్త్ర
గ్రంథం[h] యాజకుడైన హిల్కీయాకు కనిపిం
చింది.[i] 15 హిల్కీయా అప్పుడు కార్యదర్శి
అయిన షాఫానుతో, “యెహోవా మందిరంలో
నాకు ధర్మశాస్త్ర గ్రంథం దొరికింది” అని చెప్పి ఆ
గ్రంథాన్ని షాఫానుకు ఇచ్చాడు. 16 షాఫాను
ఆ గ్రంథాన్ని రాజు దగ్గరికి తీసుకొచ్చి ఇలా
అన్నాడు: “నీ సేవకులు వాళ్లకు అప్పగించిన
పనంతటినీ చేస్తున్నారు. 17 వాళ్లు యెహోవా
మందిరంలో ఉన్న డబ్బును సేకరించి,*
దాన్ని పర్యవేక్షకులకు, పనివాళ్లకు ఇచ్చారు.”
18 కార్యదర్శి అయిన షాఫాను రాజుతో ఇంకా
ఇలా అన్నాడు: “యాజకుడైన హిల్కీయా నాకు
ఒక గ్రంథం ఇచ్చాడు.”[j] తర్వాత షాఫాను ఆ
గ్రంథాన్ని రాజు ముందు చదవడం మొదలు
పెట్టాడు.[k]

19 ధర్మశాస్త్రంలోని మాటలు వినగానే రాజు
తన బట్టలు చింపుకున్నాడు.[l] 20 తర్వాత
రాజు యాజకుడైన హిల్కీయాకు, షాఫాను

34:13 *లేదా “బరువులు మోసేవాళ్ల.” 34:17 *అక్ష., “బయటికి కుమ్మరించి.”

**34వ అధ్యా.**
a 2ది 15:2
b 2ది 33:17
c 2ది 33:21, 22
d 2రా 23:4, 14
e 2రా 23:6
f 1రా 13:2; 2రా 23:16
g 2రా 23:19; 2ది 30:1
h 2రా 17:41
i 2ది 31:1
j 2రా 22:12
k 2రా 22:3-6
l 2ది 30:11, 18

**2వ వరుస**
a 2రా 12:11, 12
b 2రా 12:15
c 1ది 23:6
d 2ది 20:19
e 1ది 25:1
f 2ది 8:14
g 2రా 22:4
h లేవీ 26:46
i ద్వితీ 17:18; ద్వితీ 31:24-26; యెహో 1:8; 2రా 22:8
j 2రా 22:8
k ద్వితీ 17:18, 19
l 2రా 22:11-13

కుమారుడైన అహీకాముకు,[a] మీకా కుమారు
డైన అబ్దోనుకు, కార్యదర్శి అయిన షాఫానుకు,
రాజు సేవకుడైన అశాయాకు ఈ ఆజ్ఞ ఇచ్చాడు:
**21** “మీరు వెళ్లి, దొరికిన ఈ గ్రంథంలో
రాయబడిన వాటిగురించి నా తరఫున, ఇశ్రాయే
లులో, యూదాలో మిగిలివున్న ప్రజల తర
ఫున యెహోవా దగ్గర విచారణ చేయండి; మన
పూర్వీకులు ఈ గ్రంథంలో రాయబడిన మాట
లన్నిటికీ లోబడలేదు. అలా వాళ్లు యెహోవా
ఆజ్ఞల్ని పాటించలేదు కాబట్టి యెహోవా తీవ్ర
మైన కోపం మనమీద కుమ్మరించబడబో
తుంది.”[b]

**22** అప్పుడు హిల్కీయా, అలాగే రాజు పంపిం
చినవాళ్లు హుల్దా అనే ప్రవక్త్రి[c] దగ్గరికి వెళ్లారు.
ఆమె, బట్టల గది మీద అధికారైన షల్లూము
భార్య. షల్లూము హర్హషు మనవడు, తిక్వా
కుమారుడు. హుల్దా యెరూషలేములోని రెండో
భాగంలో నివసిస్తోంది; వాళ్లు అక్కడ ఆమెతో
మాట్లాడారు.[d] **23** ఆమె వాళ్లతో ఇలా అంది:
“ఇశ్రాయేలు దేవుడైన యెహోవా చెప్పేదేమి
టంటే, ‘మిమ్మల్ని నా దగ్గరికి పంపించిన
వ్యక్తితో ఇలా చెప్పండి: **24** “యెహోవా చెప్పేదే
మిటంటే, ‘నేను ఈ స్థలం మీదికి, దాని నివాసుల
మీదికి విపత్తు తీసుకొస్తాను,[e] వాళ్లు యూదా రాజు
ముందు చదివిన ఆ గ్రంథంలో రాయబడిన శాపా
లన్నీ తీసుకొస్తాను.[f] **25** వాళ్లు నన్ను విడిచి
పెట్టి,[g] వేరే దేవుళ్లకు బలులు అర్పిస్తూ వాటి
పొగ పైకిలేచేలా చేస్తూ తమ చేతి పను
లన్నిటితో నాకు కోపం తెప్పించారు.[h] కాబట్టి
ఈ స్థలం మీద నా కోపాగ్ని కుమ్మరిస్తాను,
అది ఆరిపోదు.’ ”[i] **26** యెహోవా దగ్గర విచా
రణ చేయమని మిమ్మల్ని పంపించిన యూదా
రాజుకు మీరు ఇలా చెప్పాలి, ‘నువ్వు విన్న
మాటల[j] గురించి ఇశ్రాయేలు దేవుడైన యెహోవా
చెప్పేదేమిటంటే: **27** “ఈ స్థలం గురించి, దాని
నివాసుల గురించి దేవుడు చెప్పిన మాటల్ని
విన్నప్పుడు నీ హృదయం స్పందించింది, దేవుని
ముందు నిన్ను నువ్వు తగ్గించుకున్నావు; నువ్వు
నా ఎదుట నిన్ను నువ్వు తగ్గించుకొని, నీ బట్టల్ని
చింపుకొని నా ఎదుట ఏడ్చావు కాబట్టి నేను నీ
ప్రార్థన విన్నాను[k] అని యెహోవా చెప్తున్నాడు.
**28** అందుకే నేను నిన్ను నీ పూర్వీకుల దగ్గరికి
చేరుస్తాను,* నువ్వు శాంతిగా సమాధిలోకి చేర్చ
బడతావు; నేను ఈ స్థలం మీదికి, దాని నివా
సుల మీదికి తీసుకొచ్చే విపత్తు అంతటినీ నువ్వు
చూడవు.’ ” ’ ”[a]

వాళ్లు రాజు దగ్గరికి వచ్చి ఆ మాటలు
చెప్పారు. **29** అప్పుడు రాజు కబురు పంపించి
యూదా, యెరూషలేము పెద్దలందర్నీ పిలిపిం
చాడు.[b] **30** తర్వాత రాజు యూదా వాళ్లంద
రితో, యెరూషలేము నివాసులతో, యాజకు
లతో, లేవీయులతో, తక్కువవాళ్లు-గొప్పవాళ్లు
అనే తేడా లేకుండా ప్రజలందరితో కలిసి
యెహోవా మందిరానికి వెళ్లాడు. అతను
యెహోవా మందిరంలో దొరికిన ఒప్పంద గ్రంథం
లోని మాటలన్నిటినీ వాళ్లకు చదివి వినిపిం
చాడు.[c] **31** రాజు తన స్థానంలో నిలబడి, ఆ
గ్రంథంలో[d] రాయబడిన ఒప్పందంలోని మాటల్ని
పాటిస్తూ యెహోవాను అనుసరిస్తానని, నిండు
హృదయంతో, నిండు ప్రాణంతో*[e] ఆయన
ఆజ్ఞల్ని, జ్ఞాపికల్ని, శాసనాల్ని పాటిస్తానని
యెహోవా ఎదుట ఒప్పందం చేశాడు.#[f]
**32** అంతేకాదు, దానికి కట్టుబడి ఉండమని
అతను యెరూషలేము, బెన్యామీను వాళ్లం
దర్నీ ప్రోత్సహించాడు. దాంతో యెరూషలేము
నివాసులు దేవునితో, అంటే తమ పూర్వీ
కుల దేవునితో చేసిన ఒప్పందం ప్రకారం
ప్రవర్తించారు.[g] **33** తర్వాత యోషీయా ఇశ్రా
యేలీయుల ప్రాంతాలన్నిట్లో నుండి అసహ్యమైన
వాటిని* తీయించి,[h] ఇశ్రాయేలులో ప్రతీ ఒక్కరు
తమ దేవుడైన యెహోవాను సేవించేలా చేశాడు.
అతను బ్రతికున్నంత కాలం# ప్రజలు తమ పూర్వీ
కుల దేవుడైన యెహోవాను అనుసరించడం
మానలేదు.

**35** యోషీయా యెరూషలేములో యెహో
వాకు పస్కా[i] ఏర్పాటు చేశాడు, వాళ్లు
మొదటి నెల 14వ రోజున[j] పస్కా బలి జంతు
వును వధించారు.[k] **2** అతను యాజకుల్ని
వాళ్లవాళ్ల పనుల్లో నియమించి, యెహోవా మంది

**34వ అధ్యా.**
a 2రా 25:22
యిర్మీ 40:14
b ద్వితీ 30:17, 18
ద్వితీ 31:16
ద్వితీ 31:24-26
యెహో 1:8
c నిర్గ 15:20
న్యా 4:4
లూకా 2:36
అపొ 21:8, 9
d 2రా 22:14-20
e యిర్మీ 35:17
f లేవీ 26:16
ద్వితీ 28:15
ద్వితీ 30:17, 18
దాని 9:11
g ద్వితీ 28:20
h 2రా 21:1, 3, 6
2ది 28:1, 3
i ద్వితీ 29:22, 23
యిర్మీ 7:20
j 2ది 34:19
k 2ది 32:26
2ది 33:11, 13

**2వ వరుస**
a 1రా 21:29
యెష 39:8
b 2రా 23:1
c 2రా 23:2
2ది 17:3, 9
నెహె 8:3
d ద్వితీ 31:24-26
2రా 22:8
e ద్వితీ 6:5
f ఎజ్రా 10:3
g 2ది 30:1, 12
2ది 33:1, 16
h 2రా 23:5

**35వ అధ్యా.**
i నిర్గ 12:3-11
2రా 23:21
j లేవీ 23:5
ద్వితీ 16:1
k నిర్గ 12:21

**34:28** *మరణాన్ని కావ్యరూపంలో ఇలా వర్ణించారు. **34:31** *పదకోశం చూడండి. #లేదా “ఒప్పందాన్ని పునరుద్ధరించాడు.” **34:33** *లేదా “విగ్రహాల్ని.” #అక్ష., “అతని రోజులన్నిట్లో.”

రంలో తమకు నియమించబడిన సేవను చేయ
మని వాళ్లను ప్రోత్సహించాడు.[a] **3** తర్వాత
అతను, యెహోవాకు ప్రతిష్ఠించబడి ఇశ్రాయే
లీయులందరికీ ఉపదేశకులుగా ఉన్న లేవీ
యులకు[b] ఇలా చెప్పాడు: "ఇశ్రాయేలు రాజైన
దావీదు కుమారుడు సొలొమోను కట్టించిన
మందిరంలో పవిత్ర మందసాన్ని పెట్టండి;[c] ఇకమీ
దట మీరు దాన్ని మీ భుజాల మీద మోయ
కూడదు.[d] మీరు మీ దేవుడైన యెహోవాకు,
ఆయన ప్రజలైన ఇశ్రాయేలీయులకు సేవచే
యండి. **4** ఇశ్రాయేలు రాజైన దావీదు, అతని
కుమారుడు సొలొమోను రాసి ఇచ్చిన నిర్దేశా
లకు అనుగుణంగా, మీ మీ విభాగాల ప్రకారం మీ
పూర్వీకుల కుటుంబాలవారీగా సిద్ధమవ్వండి.[e]
**5** మీ సహోదరులైన ప్రజల పూర్వీకుల కుటుం
బాలవారీగా మీరు పవిత్ర స్థలంలో నిలబడండి.
అక్కడున్న ప్రతీ పూర్వీకుల కుటుంబానికి ఒక
లేవీయుల కుటుంబం సేవచేయాలి. **6** మీరు
పస్కా బలి జంతువును వధించి,[f] మిమ్మల్ని
మీరు పవిత్రపర్చుకుని, మోషే ద్వారా యెహోవా
ఇచ్చిన ఆజ్ఞను పాటించేలా మీ సహోదరుల
కోసం ఏర్పాట్లు చేయండి."

**7** అక్కడికి వచ్చిన ప్రజలందరూ పస్కా బలి
జంతువుల్ని అర్పించడం కోసం యోషీయా రాజు
తన సొంత మందలో నుండి 30,000 మగ గొర్రె
పిల్లల్ని, మగ మేకపిల్లల్ని, అలాగే 3,000 పశు
వుల్ని విరాళంగా ఇచ్చాడు.[g] **8** అతని అధి
పతులు కూడా ప్రజల కోసం, యాజకుల
కోసం, లేవీయుల కోసం స్వేచ్ఛార్పణగా విరాళం
ఇచ్చారు. సత్యదేవుని మందిర నాయకులైన
హిల్కీయా,[h] జెకర్యా, యెహీయేలు యాజకులకు
2,600 పస్కా బలి జంతువుల్ని, 300 పశువుల్ని
విరాళంగా ఇచ్చారు. **9** కొనన్యా, అతని సహో
దరులైన షెమయా, నెతనేలుతోపాటు లేవీయుల
అధిపతులైన హషబ్యా, యెహీయేలు, యోజా
బాదు లేవీయులకు 5,000 పస్కా బలి జంతు
వుల్ని, 500 పశువుల్ని ఇచ్చారు.

**10** పండుగ కోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి.
రాజు ఆజ్ఞాపించినట్టు యాజకులు తమ
స్థానాల్లో, లేవీయులు తమ విభాగాల ప్రకారం[i]
నిలబడ్డారు. **11** వాళ్లు పస్కా బలి జంతువుల్ని
వధించారు;[a] వాళ్లు ఇచ్చిన రక్తాన్ని యాజకులు
బలిపీఠం మీద చిలకరించారు,[b] ఆ సమ
యంలో లేవీయులు ఆ జంతువుల చర్మాన్ని
ఒలుస్తున్నారు.[c] **12** ఆ తర్వాత పూర్వీకుల
కుటుంబాల ప్రకారం ఉన్న ప్రజలకు పంచిపెట్ట
డానికి దహనబలుల్ని సిద్ధం చేశారు. మోషే
గ్రంథంలో రాయబడినదాని ప్రకారం వాటిని
యెహోవాకు అర్పించడానికి అలా చేశారు. పశు
వుల విషయంలో కూడా వాళ్లు అలాగే చేశారు.
**13** ఆచారం ప్రకారం వాళ్లు పస్కా బలి జంతు
వును నిప్పుల మీద వండారు;*[d] వాళ్లు పవిత్ర
మైన అర్పణల్ని పాత్రల్లో, పెద్ద గిన్నెల్లో, పెనాల
మీద వండి వాటిని త్వరత్వరగా ప్రజలందరి దగ్గ
రికి తీసుకొచ్చారు. **14** తర్వాత లేవీయులు
తమ కోసం, యాజకుల కోసం పస్కా భోజనం
సిద్ధం చేసుకున్నారు. ఎందుకంటే అహరోను
వంశస్థులైన యాజకులు రాత్రివరకు దహన
బలుల్ని, కొవ్వును అర్పిస్తూ ఉన్నారు. అలా లేవీ
యులు తమ కోసం, అహరోను వంశస్థులైన
యాజకుల కోసం ఏర్పాట్లు చేసుకున్నారు.

**15** దావీదు,[e] ఆసాపు,[f] హేమాను, అలాగే
రాజు కోసం దర్శనాలు చూసే యెదూతూను[g]
ఆజ్ఞాపించినదాని ప్రకారం గాయకులైన ఆసాపు
కుమారులు[h] తమ స్థానాల్లో ఉన్నారు; ద్వార
పాలకులు ఆయా ద్వారాల దగ్గర ఉన్నారు.[i]
వాళ్ల కోసం వాళ్ల సహోదరులైన లేవీయులు
పస్కా భోజనాన్ని సిద్ధం చేశారు కాబట్టి వాళ్లు
తమ సేవను విడిచి వెళ్లాల్సిన అవసరం రాలేదు.
**16** ఆ రోజు పస్కాను ఆచరించడానికి,[j]
యెహోవా బలిపీఠం మీద దహనబలులు అర్పిం
చడానికి సంబంధించి యెహోవా ఆజ్ఞాపించిన
వన్నీ సిద్ధం చేశారు. యోషీయా రాజు ఇచ్చిన
ఆజ్ఞ ప్రకారం వాటిని చేశారు.[k]

**17** అప్పుడు అక్కడున్న ఇశ్రాయేలీయులు
పస్కాను ఆచరించారు, వాళ్లు ఏడురోజుల పాటు
పులవని రొట్టెల పండుగను ఆచరించారు.[l]
**18** సమూయేలు ప్రవక్త రోజుల నుండి ఇశ్రా
యేలులో అలాంటి పస్కా ఎప్పుడూ ఆచరించ
బడలేదు; యోషీయా, యాజకులు, లేవీయులు,
అక్కడున్న యూదా, ఇశ్రాయేలు వాళ్లందరూ,

**35వ అధ్యా.**
a 2ది 23:18; 2ది 31:2
b ద్వితీ 33:10; 2ది 17:8, 9; నెహె 8:7, 8
c 1రా 6:38; 2ది 5:7
d సం 4:15; 1ది 23:25, 26
e 1ది 23:6; 2ది 8:14
f నిర్గ 12:21; 2ది 30:1, 15
g 2ది 30:24
h 2రా 23:4; 2ది 34:14
i 1ది 23:6

**2వ వరుస**
a నిర్గ 12:3, 6
b 2ది 30:16
c 2ది 29:34
d నిర్గ 12:8; ద్వితీ 16:6, 7
e 1ది 23:5
f 1ది 25:1, 2
g 1ది 16:41, 42; 1ది 25:3
h 1ది 16:37
i 1ది 26:12, 13
j లేవీ 23:5
k 2రా 23:21
l నిర్గ 12:15; లేవీ 23:6; ద్వితీ 16:3; 2ది 30:1, 21

**35:13** *లేదా "కాల్చారు" అయ్యుంటుంది.

యెరూషలేము నివాసులు ఆచరించిన ఆ పస్కా
లాంటి పస్కాను వేరే ఏ ఇశ్రాయేలు రాజూ
ఆచరించలేదు.[a] **19** యోషీయా పరిపాలన
లోని 18వ సంవత్సరంలో ఆ పస్కాను ఆచ
రించారు.

**20** ఇదంతా జరిగి, యోషీయా ఆలయాన్ని
సిద్ధం చేసిన తర్వాత, ఐగుప్తు రాజైన నెకో[b]
యూఫ్రటీసు నది దగ్గర ఉన్న కర్కెమీషు
వద్ద యుద్ధం చేయడానికి వచ్చాడు. అప్పుడు
యోషీయా అతని మీదికి వెళ్లాడు.[c] **21** అప్పుడు
నెకో తన సందేశకులతో యోషీయాకు ఈ కబురు
పంపించాడు: "యూదా రాజా, దీనితో నీకేం
సంబంధం? ఈ రోజు నేను నీ మీదికి రాలేదు,
నేను వేరే దేశం మీద పోరాటం చేస్తున్నాను,
దేవుడు నన్ను త్వరపడమని చెప్తున్నాడు. నాకు
తోడుగా ఉన్న దేవుణ్ణి వ్యతిరేకించకు, అదే నీకు
మంచిది. లేకపోతే ఆయన నిన్ను నాశనం
చేస్తాడు." **22** అయితే, యోషీయా అతని
దగ్గర నుండి వెళ్లిపోకుండా ఐగుప్తు రాజుతో
యుద్ధం చేయడానికి మారువేషం వేసుకొని
వెళ్లాడు.[d] దేవుని నోటి మాటగా నెకో చెప్పిన
మాటను వినకుండా, అతను మెగిద్దో మైదా
నంలో[e] యుద్ధం చేయడానికి వచ్చాడు.

**23** విలుకాండ్రు యోషీయా రాజు మీద
బాణాలు వేశారు. అప్పుడు రాజు తన సేవకు
లతో, "నేను తీవ్రంగా గాయపడ్డాను, నన్ను
ఇక్కడి నుండి తీసుకెళ్లండి" అని చెప్పాడు.
**24** దాంతో అతని సేవకులు అతన్ని రథం మీద
నుండి దించి, అతని రెండో యుద్ధ రథం మీద
అతన్ని ఉంచి యెరూషలేముకు తీసుకొచ్చారు.
అతను చనిపోయాడు, అతన్ని తన పూర్వీకుల
సమాధిలో పాతిపెట్టారు;[f] యోషీయా చనిపో
యినందుకు యూదా, యెరూషలేము వాళ్లందరూ
దుఃఖించారు. **25** యిర్మీయా[g] యోషీయా
గురించి శోకగీతాలు పాడాడు; ఈ రోజు వరకు
గాయకులు, గాయకురాళ్లు[h] అందరూ తమ
శోకగీతాల్లో యోషీయా గురించి పాడతారు;
వాటిని పాడడం అనేది ఇశ్రాయేలులో ఒక
ఆచారం* అయింది, అవి శోకగీతాల పుస్తకంలో
రాయబడివున్నాయి.

**26** యోషీయా మిగతా చరిత్ర, అంటే
యెహోవా ధర్మశాస్త్రంలో రాయబడినవాటిని
పాటించే విషయంలో అతను విశ్వసనీయ
ప్రేమతో చేసిన పనుల గురించి, **27** అతను
మొదటి నుండి చివరి వరకు చేసిన పనుల గురించి
ఇశ్రాయేలు, యూదా రాజుల గ్రంథంలో రాయబ
డివుంది.[a]

**36** తర్వాత దేశ ప్రజలు, యోషీయా
స్థానంలో అతని కుమారుడు యెహో
యాహాజును[b] యెరూషలేములో రాజును
చేశారు.[c] **2** రాజైనప్పుడు యెహోయాహా
జుకు 23 ఏళ్లు, అతను యెరూషలేములో మూడు
నెలలు పరిపాలించాడు. **3** అయితే, ఐగుప్తు
రాజు యెరూషలేములో అతన్ని రాజుగా తొల
గించి, దేశం మీద 100 తలాంతుల* వెండిని, ఒక
తలాంతు బంగారాన్ని జరిమానా విధించాడు.[d]
**4** అంతేకాదు, ఐగుప్తు రాజైన నెకో[e] యెహో
యాహాజు సహోదరుడైన ఎల్యాకీమును యూదా
మీద, యెరూషలేము మీద రాజుగా నియమించి,
అతని పేరును యెహోయాకీముగా మార్చాడు;
కానీ, అతని సహోదరుడైన యెహోయాహాజును
ఐగుప్తుకు తీసుకెళ్లాడు.[f]

**5** రాజైనప్పుడు యెహోయాకీముకు[g] 25
ఏళ్లు, అతను యెరూషలేములో 11 సంవత్సరాలు
పరిపాలించాడు, అతను తన దేవుడైన యెహోవా
దృష్టికి చెడు చేస్తూ వచ్చాడు. **6** బబులోను
రాజైన నెబుకద్నెజరు[h] అతని మీదికి వచ్చి,
అతన్ని రెండు రాగి సంకెళ్లతో బంధించి బబులో
నుకు తీసుకెళ్లాలనుకున్నాడు.[i] **7** నెబుకద్నె
జరు యెహోవా మందిర పాత్రల్లో కొన్నిటిని బబు
లోనుకు తీసుకెళ్లి, తన రాజభవనంలో ఉంచాడు.[j]
**8** యెహోయాకీము మిగతా చరిత్ర, అంటే
అతను చేసిన అసహ్యమైన పనులు, అతని
గురించిన చెడ్డ విషయాలు ఇశ్రాయేలు, యూదా
రాజుల గ్రంథంలో రాయబడివున్నాయి; అతని
స్థానంలో అతని కుమారుడు యెహోయాకీను
రాజయ్యాడు.

**9** రాజైనప్పుడు యెహోయాకీను[k] వయసు

**35వ అధ్యా.**

a 2రా 23:22, 23; 2ది 30:5, 26
b యిర్మీ 46:2
c 2రా 23:29
d 1రా 22:30
e న్యా 1:27; న్యా 5:19; జెక 12:11; ప్రక 16:16
f 2రా 23:30; 2ది 34:28
g యిర్మీ 1:1
h యిర్మీ 9:17, 20

**2వ వరుస**

a 2రా 23:28

**36వ అధ్యా.**

b 1ది 3:15; యిర్మీ 22:11
c 2రా 23:30, 31
d 2రా 18:14; 2రా 23:33
e 2రా 23:29; యిర్మీ 46:2
f యిర్మీ 22:11, 12
g యిర్మీ 26:20, 21; యిర్మీ 36:32
h 2రా 24:1; 2రా 25:1; యిర్మీ 25:1
i 2రా 24:16; దాని 1:1
j ఎజ్రా 1:7; దాని 1:2; దాని 5:2
k యిర్మీ 22:24; మత్త 1:12

35:25 *లేదా "నియమం."

36:3 *అప్పట్లో ఒక తలాంతు 34.2 కిలోలతో సమానం. అనుబంధం B14 చూడండి.

18 ఏళ్లు. అతను యెరూషలేములో మూడు నెలల
పది రోజులు పరిపాలించాడు; అతను యెహోవా
దృష్టికి చెడు చేస్తూ వచ్చాడు. **10** సంవత్సరం
ప్రారంభంలో,* నెబుకద్నెజరు రాజు యెహోయా
కీనును, యెహోవా మందిరంలోని విలువైన వస్తు
వుల్ని[a] బబులోనుకు తీసుకురావడానికి మను
షుల్ని పంపించాడు.[b] తర్వాత నెబుకద్నెజరు
యెహోయాకీను తండ్రి సహోదరుడైన సిద్కి
యాను యూదా, యెరూషలేము మీద రాజును
చేశాడు.[c]

**11** రాజైనప్పుడు సిద్కియా వయసు 21
ఏళ్లు, అతను యెరూషలేములో 11 సంవత్సరాలు
పరిపాలించాడు.[d] **12** అతను తన దేవుడైన
యెహోవా దృష్టిలో చెడ్డపనులు చేస్తూ వచ్చాడు.
అతను యెహోవా ఆదేశం ప్రకారం మాట్లాడిన
యిర్మీయా ప్రవక్త ముందు తనను తాను తగ్గిం
చుకోలేదు.[e] **13** అతను, దేవుని మీద తనతో
ఒట్టు వేయించిన నెబుకద్నెజరు రాజు మీద కూడా
తిరుగుబాటు చేశాడు;[f] అతను మొండిగా, కఠిన
హృదయంతో ప్రవర్తించాడు, ఇశ్రాయేలు దేవు
డైన యెహోవా వైపు తిరగడానికి ఇష్టపడలేదు.
**14** యాజకుల్లో ప్రధానులందరూ, అలాగే
ప్రజలు ఘోరంగా నమ్మకద్రోహం చేస్తూ, ఇతర
దేశాల అసహ్యమైన వాటన్నిటినీ ఆచరిస్తూ
ఉన్నారు, యెరూషలేములో యెహోవా పవిత్ర
పర్చిన ఆయన ఆలయాన్ని వాళ్లు అపవిత్రం
చేశారు.[g]

**15** వాళ్ల పూర్వీకుల దేవుడైన యెహోవా తన
ప్రజల మీద, తన నివాస స్థలం మీద కనికర
పడ్డాడు కాబట్టి ఆయన తన సందేశకుల ద్వారా
వాళ్లను హెచ్చరిస్తూ వచ్చాడు; ఆయన పదేపదే
వాళ్లను హెచ్చరించాడు. **16** కానీ వాళ్లు సత్య
దేవుని సందేశకుల్ని హేళన చేస్తూ, ఆయన
మాటల్ని తిరస్కరిస్తూ,[h] ఆయన ప్రవక్తల్ని ఎగ
తాళి చేస్తూ వచ్చారు.[i] వాళ్లు ఇక బాగుపడని
స్థితికి చేరుకునేవరకు అలా చేస్తూ ఉన్నారు.
అప్పుడు యెహోవా ఆగ్రహం తన ప్రజల మీదికి
వచ్చింది.[j]

**17** ఆయన వాళ్ల మీదికి కల్దీయుల రాజును
రప్పించాడు; అతను వాళ్ల పవిత్రమైన స్థలంలో
వాళ్ల యౌవనుల్ని కత్తితో చంపాడు;[a] అతను
యువకుల మీద గానీ, యువతుల మీద
గానీ, ముసలివాళ్ల మీద గానీ, అనారోగ్యంగా
ఉన్నవాళ్ల మీద గానీ కనికరం చూపించ
లేదు.[b] దేవుడు ప్రతీది అతని చేతికి అప్ప
గించాడు.[c] **18** అతను సత్యదేవుని మందిరం
లోని చిన్నా పెద్దా పాత్రలన్నిటిని; యెహోవా
మందిరంలోని ఖజానాల్ని; రాజు, అతని అధి
పతుల ఖజానాల్ని, అలాగే ప్రతీదాన్ని బబులో
నుకు తీసుకొచ్చాడు.[d] **19** అతను సత్యదేవుని
మందిరాన్ని తగలబెట్టాడు,[e] యెరూషలేము
ప్రాకారాన్ని పడగొట్టాడు, దాని పటిష్ఠమైన బురు
జులన్నిటినీ అగ్నితో కాల్చేసి, విలువైన ప్రతీ
దాన్ని నాశనం చేశాడు.[f] **20** కత్తితో చంపబడ
నివాళ్లను అతను బబులోనుకు బందీలుగా
తీసుకెళ్లాడు;[g] పారసీక* రాజ్య పరిపాలన మొద
లయ్యేంతవరకు వాళ్లు అతనికి, అతని కుమారు
లకు సేవకులుగా ఉన్నారు;[h] **21** యిర్మీయా
ద్వారా యెహోవా చెప్పిన మాట నెరవేరడానికి
అలా జరిగింది.[i] దేశం అప్పటివరకు ఆచరించని
విశ్రాంతి సంవత్సరాల్ని ఆచరించేంతవరకు అది
నిర్జనంగా ఉంది.[j] అది నిర్జనంగా ఉన్న రోజు
లన్నీ, అంటే 70 సంవత్సరాలు పూర్తయ్యేవరకు[k]
విశ్రాంతిని అనుభవించింది.*

**22** పారసీక రాజైన కోరెషు[l] పరిపాలన
మొదటి సంవత్సరంలో, అతను తన రాజ్యమం
తటా ఒక ప్రకటన చేయించేలా యెహోవా
అతని మనసును ప్రేరేపించాడు; యిర్మీయా
ద్వారా యెహోవా చెప్పిన మాట నెరవేరడానికి
అలా జరిగింది.[m] పారసీక రాజైన కోరెషు ఆ
ప్రకటనను ఇలా రాయించాడు: **23** “పారసీక
రాజైన కోరెషు చెప్పేదేమిటంటే, ‘పరలోక దేవు
డైన యెహోవా భూమ్మీదున్న రాజ్యాలన్నిటినీ
నాకు అప్పగించాడు. ఆయన యూదాలోని
యెరూషలేములో తన కోసం ఒక మందిరం కట్టిం
చమని నన్ను ఆదేశించాడు.[n] మీ మధ్య ఆయన
ప్రజలు ఎవరైతే ఉన్నారో వాళ్లు అక్కడికి వెళ్ల
వచ్చు,[o] వాళ్ల దేవుడైన యెహోవా వాళ్లకు తోడుగా
ఉండాలి.’ ”

**36వ అధ్యా.**
a 2రా 24:13; యిర్మీ 27:17, 18
b 2రా 24:10; యిర్మీ 29:1, 2; యెహె 1:2
c 2రా 24:17
d యిర్మీ 52:1-3
e యిర్మీ 21:1, 2; యిర్మీ 34:2; యిర్మీ 38:14, 24
f యెహె 17:12-15
g 2రా 16:11; యెహె 8:10, 11
h యిర్మీ 5:12
i యిర్మీ 20:7
j కీర్త 74:1

**2వ వరుస**
a ద్వితీ 28:25; కీర్త 79:2; యెహె 9:7
b విలా 2:21
c ద్వితీ 28:49-51
d 2రా 20:16, 17; యిర్మీ 27:19-22; యిర్మీ 52:17
e కీర్త 74:4-7
f 1రా 9:7; కీర్త 79:1
g కీర్త 137:1
h యిర్మీ 27:6, 7
i యిర్మీ 25:9
j లేవీ 26:34
k యిర్మీ 25:12
l యెష 45:1
m యిర్మీ 29:14; యిర్మీ 33:10, 11
n యెష 44:28
o ఎజ్రా 7:12, 13

36:10 *బహుశా వసంతకాలంలో కావచ్చు.

36:20 *లేదా “పర్షియా.” 36:21 *లేదా “సబ్బాతును ఆచరించింది.”

# ఎజ్రా

## విషయసూచిక


1 ఆలయాన్ని తిరిగి కట్టమని కోరెషు రాజు ఆజ్ఞ (1-4)
బబులోను నుండి బందీలు తిరిగిరావడానికి ఏర్పాట్లు (5-11)

2 తిరిగొచ్చిన బందీల జాబితా (1-67)
ఆలయ సేవకులు (43-54)
సొలొమోను సేవకుల వంశస్థులు (55-57)
ఆలయం కోసం స్వేచ్ఛార్పణలు (68-70)

3 బలిపీఠం కట్టి, బలులు అర్పించారు (1-7)
ఆలయాన్ని తిరిగికట్టే పని మొదలవడం (8, 9)
ఆలయ పునాది వేయబడింది (10-13)

4 ఆలయాన్ని తిరిగికట్టే పనికి వ్యతిరేకత (1-6)
శత్రువులు అర్తహషస్త రాజుకు ఫిర్యాదు చేయడం (7-16)
అర్తహషస్త జవాబు (17-22)
ఆలయ నిర్మాణం ఆగిపోయింది (23, 24)

5 యూదులు ఆలయ నిర్మాణాన్ని తిరిగి మొదలుపెట్టారు (1-5)
దర్యావేషు రాజుకు తత్తెనై ఉత్తరం (6-17)

6 దర్యావేషు వెదికించి, ఆజ్ఞ జారీ చేయడం (1-12)
ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేసి, ప్రతిష్ఠించడం (13-18)
పస్కాను ఆచరించడం (19-22)

7 ఎజ్రా యెరూషలేముకు వచ్చాడు (1-10)
ఎజ్రాకు అర్తహషస్త ఉత్తరం (11-26)
ఎజ్రా యెహోవాను స్తుతించడం (27, 28)

8 ఎజ్రాతోపాటు బయల్దేరిన వాళ్ల జాబితా (1-14)
ప్రయాణ ఏర్పాట్లు (15-30)
బబులోను నుండి బయల్దేరి, యెరూషలేముకు చేరుకోవడం (31-36)

9 ఇశ్రాయేలీయులు అన్యుల్ని పెళ్లి చేసుకున్నారు (1-4)
పాపాలు ఒప్పుకుంటూ ఎజ్రా ప్రార్థించడం (5-15)

10 విదేశీ భార్యల్ని పంపించేయమని ఒప్పందం (1-14)
విదేశీ భార్యల్ని పంపించేశారు (15-44)


**1** పారసీక* రాజైన కోరెషు[a] పరిపాలన
మొదటి సంవత్సరంలో, అతను తన రాజ్య
మంతటా ఒక ప్రకటన చేయించేలా యెహోవా
అతని మనసును ప్రేరేపించాడు; యిర్మీయా
ద్వారా యెహోవా చెప్పిన మాట[b] నెరవేరడానికి
అలా జరిగింది. పారసీక రాజైన కోరెషు ఆ ప్రకట
నను ఇలా రాయించాడు:[c]
**2** “పారసీక రాజైన కోరెషు చెప్పేదేమిటంటే,
‘పరలోక దేవుడైన యెహోవా భూమ్మీదున్న
రాజ్యాలన్నిటినీ నాకు అప్పగించాడు.[d] ఆయన
యూదాలోని యెరూషలేములో తన కోసం
ఒక మందిరం కట్టించమని నన్ను ఆదేశించాడు.[a]
**3** మీ మధ్య ఆయన ప్రజలు ఎవరైతే ఉన్నారో
వాళ్లకు వాళ్ల దేవుడు తోడుగా ఉండాలి. వాళ్లు
యూదాలో ఉన్న యెరూషలేముకు వెళ్లి ఇశ్రా
యేలు దేవుడైన యెహోవా మందిరాన్ని తిరిగి
కట్టాలి. ఆయనే సత్యదేవుడు. యెరూషలేములో
ఆయన మందిరం ఉండేది.* **4** ఆయన
ప్రజల్లో ఎవరైతే పరదేశుల్లా నివసిస్తున్నారో[b]
వాళ్లు ఏ ప్రాంతంలో ఉన్నాసరే, వాళ్ల పొరుగు
వాళ్లు వాళ్లకు వెండిని, బంగారాన్ని, వస్తువుల్ని,

**1:1** *లేదా “పర్షియా.”

**1:3** *లేదా “ఆయన యెరూషలేములో ఉన్నాడు” అయ్యుంటుంది.

**1వ అధ్యా.**
a యెష 45:1; దాని 10:1
b యిర్మీ 25:12; యిర్మీ 29:14; యిర్మీ 33:10, 11
c 2ది 36:22, 23
d దాని 4:34, 35

**2వ వరుస**
a యెష 44:28
b 2రా 17:6; యిర్మీ 9:16

పశువుల్ని ఇచ్చి సహాయం చేయాలి, అలాగే
యెరూషలేములోని సత్యదేవుని మందిరం కోసం
స్వేచ్ఛార్పణను ఇవ్వాలి.’ ”[a]

5 అప్పుడు యూదా, బెన్యామీను పూర్వీకుల
కుటుంబాల పెద్దలు, యాజకులు, లేవీయులు,
సత్యదేవుడు ఎవరెవరి మనసును ప్రేరేపించాడో
వాళ్లందరూ, యెరూషలేముకు వెళ్లి యెహోవా
మందిరాన్ని తిరిగి కట్టడానికి సిద్ధమయ్యారు.
6 వాళ్ల పొరుగువాళ్లు వెండిబంగారు పాత్రలు,
వస్తువులు, పశువులు, ఇతర విలువైన వస్తు
వులు ఇచ్చి వాళ్లకు సహాయం చేశారు,* అలాగే
స్వేచ్ఛార్పణల్ని ఇచ్చారు.

7 నెబుకద్నెజరు యెరూషలేము నుండి తీసు
కెళ్లి, తన దేవుని గుడిలో పెట్టించిన యెహోవా
మందిరంలోని పాత్రల్ని కూడా కోరెషు రాజు
బయటికి తెప్పించాడు.[b] 8 పారసీక రాజైన
కోరెషు తన కోశాధికారి మిత్రిదాతు ద్వారా
వాటిని బయటికి తెప్పించాడు, మిత్రిదాతు
యూదా ప్రధానుడైన షేష్బజ్జరు* కోసం వాటి
లెక్క రాశాడు.[c]

9 వాటి వివరాలు ఇవి: బుట్ట ఆకారంలో
ఉన్న బంగారు పాత్రలు 30, బుట్ట ఆకారంలో
ఉన్న వెండి పాత్రలు 1,000, వేరే పాత్రలు 29,
10 బంగారు గిన్నెలు చిన్నవి 30, వెండి
గిన్నెలు చిన్నవి 410, వేరే పాత్రలు 1,000.
11 బంగారు, వెండి పాత్రలు మొత్తం కలిపి
5,400. చెరలో ఉన్నవాళ్లు[d] బబులోను నుండి
యెరూషలేముకు తీసుకురాబడినప్పుడు షేష్బ
జ్జరు వీటన్నిటినీ తీసుకొచ్చాడు.

2 చెరలో నుండి తిరిగొచ్చిన సంస్థాన ప్రజలు
వీళ్లే.[e] వీళ్లను బబులోను రాజైన నెబుకద్నె
జరు చెరపట్టుకుపోయాడు,[f] వాళ్లు ఆ తర్వాత
యెరూషలేముకు, యూదాలోని తమతమ నగ
రాలకు తిరిగొచ్చారు.[g] 2 వీళ్లు జెరుబ్బా
బెలు,[h] యేషూవ,*[i] నెహెమ్యా, శెరాయా, రెయే
లాయా, మొర్దెకై, బిల్షాను, మిస్పారు, బిగ్వయి,
రెహూము, బయనాతో పాటు వచ్చారు.

ఆ ఇశ్రాయేలు పురుషుల సంఖ్య ఇది:[a]
3 పరోషు వంశస్థులు 2,172 మంది;
4 షెఫట్య వంశస్థులు 372 మంది; 5 ఆరహు[b]
వంశస్థులు 775 మంది; 6 పహత్మోయాబు
వంశంలో[c] యేషూవ, యోవాబు వంశస్థులు
2,812 మంది; 7 ఏలాము వంశస్థులు[d]
1,254 మంది; 8 జత్తూ వంశస్థులు[e] 945
మంది; 9 జక్కయి వంశస్థులు 760 మంది;
10 బానీ వంశస్థులు 642 మంది; 11 బేబై
వంశస్థులు 623 మంది; 12 అజ్గాదు వంశ
స్థులు 1,222 మంది; 13 అదొనీకాము
వంశస్థులు 666 మంది; 14 బిగ్వయి వంశ
స్థులు 2,056 మంది; 15 ఆదీను వంశ
స్థులు 454 మంది; 16 హిజ్కియా కుటుంబా
నికి చెందిన అటేరు వంశస్థులు 98 మంది;
17 బెజయి వంశస్థులు 323 మంది; 18 యోరా
వంశస్థులు 112 మంది; 19 హాషుము వంశ
స్థులు[f] 223 మంది; 20 గిబ్బారు వంశస్థులు
95 మంది; 21 బేత్లెహేమువాళ్లు 123 మంది;
22 నెటోపావాళ్లు 56 మంది; 23 అనా
తోతువాళ్లు[g] 128 మంది; 24 అజ్మావెతు
వాళ్లు 42 మంది; 25 కిర్యత్యారీము, కెఫీరా,
బెయేరోతు నగరాలవాళ్లు 743 మంది;
26 రామా,[h] గెబా నగరాలవాళ్లు 621 మంది;
27 మిక్మషువాళ్లు 122 మంది; 28 బేతేలు,
హాయి నగరాలవాళ్లు 223 మంది; 29 నెబో
వాళ్లు[i] 52 మంది; 30 మగ్బీషు వంశస్థులు
156 మంది; 31 ఇంకో ఏలాము వంశస్థులు
1,254 మంది; 32 హారీము వంశస్థులు
320 మంది; 33 లోదు, హాదీదు, ఓనో వంశ
స్థులు 725 మంది; 34 యెరికోవాళ్లు
345 మంది; 35 సెనాయా వంశస్థులు
3,630 మంది.

36 యాజకులు: యేషూవ[j] కుటుంబానికి
చెందిన యెదాయా[k] వంశస్థులు 973 మంది;
37 ఇమ్మేరు వంశస్థులు[l] 1,052 మంది;
38 పషూరు వంశస్థులు[m] 1,247 మంది;
39 హారీము వంశస్థులు[n] 1,017 మంది.

40 లేవీయులు:[o] హోదవ్యా వంశంలో
యేషూవ, కద్మీయేలు[p] వంశస్థులు 74 మంది.

1:6 *అక్ష., “వాళ్ల చేతుల్ని బలపర్చారు.” 1:8 *ఎజ్రా 2:2; 3:8లో ఉన్న జెరుబ్బాబెలు ఇతనే కావచ్చు. 2:2 *హగ్గయి 1:1; జెకర్యా 3:1లో ఉన్న “యెహోషువ” ఇతనే.

1వ అధ్యా.
a నిర్గ 35:21; 1ది 29:9; ఎజ్రా 7:14-16
b 2రా 24:11, 13; ఎజ్రా 6:5; దాని 1:1, 2; దాని 5:2
c హగ్గ 1:1, 14; హగ్గ 2:23
d 2రా 24:14, 15; 2ది 36:20

2వ అధ్యా.
e ఎజ్రా 8:1
f 2రా 24:15, 16; 2రా 25:11
g నెహె 7:6, 7
h ఎజ్రా 1:8, 11; హగ్గ 1:14; మత్త 1:12
i ఎజ్రా 3:8; జెక 3:1

2వ వరుస
a నెహె 7:8-38
b నెహె 6:17, 18
c ఎజ్రా 10:30, 44; నెహె 3:11
d ఎజ్రా 10:26, 44
e ఎజ్రా 10:27, 44
f ఎజ్రా 10:33, 44
g యిర్మీ 1:1
h యెహో 18:21, 25
i ఎజ్రా 10:43, 44
j 1ది 24:3, 11
k 1ది 9:2, 10; నెహె 11:3, 10
l ఎజ్రా 10:20, 44
m ఎజ్రా 10:22, 44
n ఎజ్రా 10:21, 44
o నెహె 7:43
p ఎజ్రా 3:9; నెహె 12:8, 24

41 గాయకులు:[a] ఆసాపు వంశస్థులు[b] 128
మంది. 42 ద్వారపాలకులు:[c] షల్లూము వంశ
స్థులు, అటేరు వంశస్థులు, టల్మోను[d] వంశ
స్థులు, అక్కూబు[e] వంశస్థులు, హటీటా వంశ
స్థులు, షోబయి వంశస్థులు; మొత్తం 139 మంది.
43 ఆలయ సేవకులు:*[f] జీహా, హశూపా,
టబ్బాయోతు వంశస్థులు, 44 కేరోసు, సీయహా,
పాదోను వంశస్థులు, 45 లెబానా, హగాబా,
అక్కూబు వంశస్థులు, 46 హాగాబు, షల్మయి,
హానాను వంశస్థులు, 47 గిద్దేలు, గహరు,
రెవాయా వంశస్థులు, 48 రెజీను, నెకోదా,
గజ్జాము వంశస్థులు, 49 ఉజ్జా, పాసెయ,
బేసాయి వంశస్థులు, 50 అస్నా, మెయోనీం,
నెపూసీము వంశస్థులు, 51 బక్బూకు,
హకూపా, హర్హూరు వంశస్థులు, 52 బజ్లుతు,
మెహీదా, హర్షా వంశస్థులు, 53 బర్కోసు,
సీసెరా, తెమహు వంశస్థులు, 54 నెజీయహు,
హటీపా వంశస్థులు.

55 సొలొమోను సేవకుల వంశస్థులు:
సొటయి, సోపెరెతు, పెరూదా వంశస్థులు,[g]
56 యహలా, దర్కోను, గిద్దేలు వంశస్థులు,
57 షెఫట్య, హట్టీలు, పొకెరెతు హజెబాయీము,
ఆమీ వంశస్థులు.

58 ఆలయ సేవకులు,* సొలొమోను సేవ
కుల వంశస్థులు మొత్తం 392 మంది.

59 తేల్మెలహు, తేల్హర్షా, కెరూబు, అద్దాను,
ఇమ్మేరు నుండి వచ్చినవాళ్లు తాము ఏ పూర్వీ
కుల కుటుంబానికి చెందినవాళ్లో రుజువు
చేసుకోలేకపోయారు; వాళ్లు ఇశ్రాయేలీయులని
నిరూపించుకోలేకపోయారు. వాళ్లు ఎవరంటే:[h]
60 దెలాయ్యా వంశస్థులు, టోబీయా వంశస్థులు,
నెకోదా వంశస్థులు; మొత్తం 652 మంది.
61 యాజకుల వంశస్థుల్లో: హబాయ్యా వంశ
స్థులు, హక్కోజు వంశస్థులు,[i] బర్జిల్లయి వంశ
స్థులు. ఈ బర్జిల్లయి, గిలాదీయుడైన బర్జిల్లయి[j]
కూతుళ్లలో ఒకర్ని పెళ్లిచేసుకున్నాడు కాబట్టి అత
నికి ఆ పేరు వచ్చింది. 62 వీళ్లు తమ వంశా
వళిని నిర్ధారించుకోవడానికి తమ కుటుంబాల
పేర్లను గ్రంథాల్లో వెతికారు, కానీ అవి కనిపిం
చలేదు. దాంతో వాళ్లు యాజకత్వానికి అనర్హు
లయ్యారు.*[a] 63 ఊరీము, తుమ్మీము సహా
యంతో సంప్రదించే[b] ఒక యాజకుడు వచ్చేవరకు
వాళ్లు అతి పవిత్రమైన వాటిని తినకూడదని[c] అధి
పతి* వాళ్లకు చెప్పాడు.

64 సమాజం మొత్తం 42,360 మంది.[d]
65 వాళ్లతోపాటు 7,337 మంది దాసులు, దాసు
రాళ్లు; 200 మంది గాయనీ గాయకులు కూడా
ఉన్నారు. 66 వాళ్ల దగ్గర 736 గుర్రాలు, 245
కంచర గాడిదలు, 67 435 ఒంటెలు, 6,720
గాడిదలు ఉన్నాయి.

68 వాళ్లు యెరూషలేములోని యెహోవా
మందిరానికి చేరుకున్నప్పుడు, పూర్వీకుల కుటుం
బాల పెద్దల్లో కొంతమంది, సత్యదేవుని మంది
రాన్ని దాని స్థలంలోనే[e] తిరిగి కట్టడం* కోసం
స్వేచ్ఛార్పణలు ఇచ్చారు.[f] 69 తమకు ఉన్నం
తలో వాళ్లు నిర్మాణానికి సంబంధించిన ఖజానాకు
61,000 బంగారు డ్రక్మాలను,* 5,000 వెండి
మినాలను,#[g] యాజకుల కోసం 100 పొడవాటి
అంగీలను ఇచ్చారు. 70 యాజకులు, లేవీ
యులు, కొంతమంది ప్రజలు, గాయకులు, ద్వార
పాలకులు, ఆలయ సేవకులు* తమ నగరాల్లో
స్థిరపడ్డారు. మిగతా ఇశ్రాయేలీయులందరూ
తమతమ నగరాల్లో స్థిరపడ్డారు.[h]

3 ఏడో నెల[i] మొదలయ్యాక ఇశ్రాయేలీ
యులు* తమ నగరాల్లో ఉన్నారు; వాళ్లు
ఒకే మనస్సుతో యెరూషలేములో సమావేశ
మయ్యారు. 2 యెహోజాదాకు కుమారుడైన
యేషూవ,[j] అతని తోటి యాజకులు, షయల్తీ
యేలు[k] కుమారుడైన జెరుబ్బాబెలు,[l] అతని
సహోదరులు లేచి సత్యదేవుని సేవకుడైన మోషే

**2వ అధ్యా.**

a నెహె 7:44
b 1ది 15:16, 17; నెహె 11:3, 17
c నెహె 7:45
d 1ది 9:2, 17; నెహె 11:3, 19
e నెహె 12:25, 26
f యెహో 9:3, 27; 1ది 9:2; నెహె 3:26; నెహె 7:46-56
g నెహె 7:57-60
h నెహె 7:61-65
i నెహె 3:21
j 2స 17:27-29; 1రా 2:7

**2వ వరుస**

a సం 3:10
b నిర్గ 28:30; సం 27:21; 1స 28:6
c లేవీ 6:26; సం 18:11
d నెహె 7:66-69; యెష 10:21; యిర్మీ 23:3
e 2ది 3:1
f నిర్గ 35:5; 1ది 29:5; నెహె 7:70-72
g ఎజ్రా 8:25
h నెహె 7:73

**3వ అధ్యా.**

i 1రా 8:2
j హగ్గ 1:1
k 1ది 3:17; మత్త 1:12
l ఎజ్రా 1:7, 8; లూకా 3:23, 27

2:43, 58, 70 *లేదా "నెతీనీయులు." అక్ష., "ఇవ్వ బడినవాళ్లు."

2:62 *లేదా "అపవిత్రులు అవ్వడంవల్ల యాజకత్వం నుండి తొలగించబడ్డారు." 2:63 *లేదా "తిర్షాతా," సంస్థాన అధిపతికి ఉపయోగించే ఒక పారసీక బిరుదు. 2:68 *లేదా "నిలబెట్టడం." 2:69 *8.4 గ్రాముల పారసీక బంగారు డారిక్‌తో సమానమని భావించబడుతోంది. ఇది గ్రీకు లేఖనాల్లో ఉన్న డ్రక్మా కాదు. అనుబంధం B14 చూడండి. #హీబ్రూ లేఖనాల్లో ఒక మినా 570 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి. 3:1 *అక్ష., "ఇశ్రాయేలు కుమారులు."

ధర్మశాస్త్రంలో రాయబడినట్టు దహనబలులు
అర్పించడానికి ఇశ్రాయేలు దేవుని బలిపీఠం
కట్టారు.[a]

3 వాళ్లు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు
భయపడినా,[b] బలిపీఠాన్ని అది ఒకప్పుడు ఉన్న
చోటనే నిలిపారు. వాళ్లు దాని మీద యెహో
వాకు దహనబలులు అర్పించడం మొదలుపె
ట్టారు. ఉదయం, సాయంకాలం అర్పించాల్సిన
దహనబలులు[c] అర్పించడం మొదలుపెట్టారు.
4 అప్పుడు వాళ్లు ధర్మశాస్త్రంలో రాయబడినట్టు
పర్ణశాలల* పండుగను జరుపుకున్నారు,[d] లెక్క
ప్రకారం ఒక్కోరోజు అర్పించాల్సిన దహన
బలుల్ని,[e] ఏ రోజుకు ఆ రోజు అర్పించారు.
5 ఆ తర్వాత వాళ్లు రోజూ అర్పించే దహనబ
లుల్ని,[f] అమావాస్య రోజుల్లో అర్పించే అర్ప
ణల్ని,[g] యెహోవా ప్రతిష్ఠిత పండుగ కాలాలన్ని
టిలో అర్పించే అర్పణల్ని[h] అర్పించారు. ఇంకా
యెహోవాకు ఇష్టపూర్వకంగా ఇచ్చిన వాళ్లందరి
స్వేచ్ఛార్పణల్ని[i] కూడా అర్పించారు. 6 ఏడో
నెల[j] మొదటి రోజు నుండి వాళ్లు యెహోవాకు
దహనబలులు అర్పించడం మొదలుపెట్టారు.
అయితే యెహోవా ఆలయ పునాది ఇంకా వేయ
బడలేదు.

7 వాళ్లు రాళ్లు కొట్టేవాళ్లకు,[k] నైపుణ్యంగల
పనివాళ్లకు[l] డబ్బులిచ్చారు. అంతేకాదు, పార
సీక రాజైన కోరెషు తమకు ఇచ్చిన అనుమతి
ప్రకారం,[m] లెబానోను నుండి యొప్పే వరకు
సముద్రం మీదుగా దేవదారు మ్రానుల్ని తీసు
కురావడానికి[n] సీదోనీయులకు, తూరువాళ్లకు
ఆహారాన్ని, పానీయాన్ని, నూనెను ఇచ్చారు.

8 వాళ్లు యెరూషలేములోని సత్యదేవుని
మందిరానికి వచ్చిన తర్వాత రెండో సంవత్సరం,
రెండో నెలలో షయల్తీయేలు కుమారుడైన
జెరుబ్బాబెలు, యెహోజాదాకు కుమారుడైన
యేషూవ, వాళ్ల మిగతా సహోదరులు, యాజ
కులు, లేవీయులు, అలాగే చెర నుండి యెరూషలే
ముకు వచ్చిన వాళ్లందరూ[o] పనిని మొదలు
పెట్టారు; వాళ్లు యెహోవా మందిర పని
మీద పర్యవేక్షకులుగా సేవచేయడానికి 20
సంవత్సరాలు అంతకన్నా ఎక్కువ వయసున్న
లేవీయుల్ని నియమించారు. 9 కాబట్టి యూదా
కుమారులైన యేషూవ, కద్మీయేలు, యేషూవ
కుమారులు, అతని సహోదరులు, కద్మీయేలు
కుమారులు, అలాగే లేవీయులైన హేనా
దాదు వంశస్థులు,[a] వాళ్ల కుమారులు, వాళ్ల బంధు
వులు సత్యదేవుని మందిరంలో పనిచేసేవాళ్లను
పర్యవేక్షించారు.

10 కట్టేవాళ్లు యెహోవా ఆలయ పునా
దిని వేసినప్పుడు,[b] ఆలయ వస్త్రాలు వేసుకున్న
యాజకులు బాకాలు[c] పట్టుకుని, లేవీయులైన
ఆసాపు కుమారులు తాళాల్ని పట్టుకుని ఇశ్రా
యేలు రాజైన దావీదు నిర్దేశం ప్రకారం[d]
యెహోవాను స్తుతించడానికి లేచి నిలబడ్డారు.
11 వాళ్లు ఒకరి తర్వాత ఒకరు యెహోవాను
స్తుతిస్తూ ఆయనకు కృతజ్ఞతలు చెల్లిస్తూ వంతుల
వారీగా ఇలా పాడడం[e] మొదలుపెట్టారు: “ఎందు
కంటే, ఆయన మంచివాడు; ఇశ్రాయేలు మీద
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ ఉంటుంది.”[f]
తర్వాత ప్రజలందరూ యెహోవా మందిర
పునాది వేయబడినందుకు బిగ్గరగా యెహోవాను
స్తుతించారు. 12 పాత మందిరాన్ని చూసిన
వృద్ధులు,[g] అంటే చాలామంది యాజకులు, లేవీ
యులు, పూర్వీకుల కుటుంబాల పెద్దలు ఆ
మందిర పునాది వేయబడుతుండడం చూసి
నప్పుడు పెద్దగా ఏడ్చారు; అదే సమయంలో
చాలామంది ఇతరులు సంతోషంతో గట్టిగా కేకలు
వేశారు.[h] 13 ప్రజలు చాలా గట్టిగా అరుస్తుం
డడంతో ఆ అరుపులు చాలా దూరం వరకు విని
పించాయి. కాబట్టి ఎవరు సంతోషంతో కేకలు
వేస్తున్నారో, ఎవరు ఏడుస్తున్నారో ప్రజలకు అర్థం
కాలేదు.

4 చెర నుండి తిరిగొచ్చినవాళ్లు[i] ఇశ్రాయేలు
దేవుడైన యెహోవాకు ఆలయాన్ని కడు
తున్నారనే విషయం యూదుల, బెన్యామీనీయుల
శత్రువులు[j] విన్నప్పుడు, 2 వాళ్లు వెంటనే
జెరుబ్బాబెలు దగ్గరికి, పూర్వీకుల కుటుంబాల
పెద్దల దగ్గరికి వచ్చి, “మమ్మల్ని కూడా మీతో
కలిసి కట్టనివ్వండి; మేమూ మీలాగే మీ దేవుణ్ణి
ఆరాధిస్తున్నాం;[k] మమ్మల్ని ఇక్కడికి తీసుకొ
చ్చిన అష్షూరు రాజైన ఏసర్హద్దోను[l] కాలం నుండి
మేము ఆయనకు బలులు అర్పిస్తూ ఉన్నాం” అని

3:4 *లేదా “తాత్కాలిక ఆశ్రయాలు.”

**3వ అధ్యా.**
a నిర్గ 20:24 నిర్గ 40:29
b ఎజ్రా 4:4
c సం 28:3, 4
d నిర్గ 23:16 లేవీ 23:34
e నిర్గ 29:38 సం 29:12, 13
f నిర్గ 29:39, 42
g సం 10:10 కీర్త 81:3
h ద్వితీ 16:16
i ద్వితీ 12:5, 6
j సం 29:1
k 1రా 5:17
l ఎజ్రా 5:8
m ఎజ్రా 1:2, 3 ఎజ్రా 6:3, 4
n యెహో 19:46, 48 1ది 22:3, 4 2ది 2:10, 16
o నెహె 7:6, 7

**2వ వరుస**
a నెహె 3:18
b జెక 4:9
c సం 10:8
d 1ది 6:31, 32 1ది 23:5 1ది 25:1
e నిర్గ 15:21 నెహె 12:24
f 2ది 7:3
g 1రా 6:22 హగ్గ 2:3
h కీర్త 126:1, 6 యెష 35:10 జెక 4:9

**4వ అధ్యా.**
i ఎజ్రా 2:1, 64
j ఎజ్రా 4:6-8 నెహె 4:7, 8
k 2రా 17:33, 34
l 2రా 17:24 2రా 19:36, 37

అన్నారు. **3** అయితే జెరుబ్బాబెలు, యేషూవ,
ఇశ్రాయేలు మిగతా పూర్వీకుల కుటుంబాల
పెద్దలు, “మాతో కలిసి మా దేవుని కోసం మంది
రాన్ని కట్టే హక్కు మీకు లేదు.[a] పారసీక రాజైన
కోరెషు మాకు ఆజ్ఞాపించినట్టు[b] మేము మాత్రమే
ఇశ్రాయేలు దేవుడైన యెహోవాకు మందిరాన్ని
కడతాం” అన్నారు.

**4** అప్పుడు చుట్టూ ఉన్న ప్రజలు యూదా
వాళ్ల ధైర్యాన్ని నీరుగారుస్తూ,* నిర్మాణ పని విష
యంలో వాళ్లను నిరుత్సాహపరుస్తూ వచ్చారు.[c]
**5** వాళ్లు యూదా ప్రజల్ని వ్యతిరేకించడానికి,
వాళ్ల ప్రణాళికల్ని చెడగొట్టడానికి సలహాదారు
లకు డబ్బులిచ్చారు.[d] పారసీక రాజైన కోరెషు
కాలమంతా అలాగే రాజైన దర్యావేషు[e] పరిపా
లన వరకు వాళ్లు అదేవిధంగా చేస్తూ వచ్చారు.
**6** వాళ్లు అహష్వేరోషు పరిపాలన ఆరంభంలో
యూదా, యెరూషలేము నివాసుల మీద నింద
మోపుతూ ఒక లేఖ రాశారు. **7** అంతే
కాదు, పారసీక రాజైన అర్తహషస్త కాలంలో
బిష్లాము, మిత్రిదాతు, టాబెయేలు, అలాగే అత
నితో ఉన్న మిగతా సహోద్యోగులు రాజైన
అర్తహషస్తకు లేఖ రాశారు; వాళ్లు దాన్ని
అరామిక్‌లోకి[f] అనువదించి అరామిక్ అక్షరా
లతో రాశారు.*

**8** * ప్రభుత్వ ముఖ్య అధికారైన రెహూము,
శాస్త్రి అయిన షిమ్షయి యెరూషలేముకు వ్యతి
రేకంగా అర్తహషస్త రాజుకు ఇలా లేఖ
రాశారు: **9** (దీన్ని ప్రభుత్వ ముఖ్య అధికారైన
రెహూము, శాస్త్రి అయిన షిమ్షయి, వాళ్లతో
ఉన్న మిగతా సహోద్యోగులు, న్యాయమూర్తులు,
కింది స్థాయి అధిపతులు, కార్యదర్శులు, ఎరెకు[g]
ప్రజలు, బబులోనీయులు, సూస[h] నివాసులు,
అంటే ఏలామీయులు,[i] **10** అలాగే ఘనుడూ
గౌరవనీయుడూ అయిన ఆస్నప్పరు చెరగా
తీసుకెళ్లి, సమరయ నగరాల్లో[j] నివసింపజేసిన
మిగతా దేశాల ప్రజలు, నది అవతలి ప్రాంతం
లోని* మిగతావాళ్లు రాశారు. **11** వాళ్లు అత
నికి పంపిన లేఖ నకలు ఇది.)

“అర్తహషస్త రాజుకు, నది అవతలి ప్రాంతంలో
ఉన్న మీ సేవకులు రాస్తున్న లేఖ: **12** మీ
దగ్గర నుండి మా ప్రాంతానికి వచ్చిన యూదులు
యెరూషలేముకు చేరుకున్నారని మీకు తెలియ
జేస్తున్నాం. వాళ్లు, తిరుగుబాటు చేసే దుష్ట నగ
రాన్ని మళ్లీ కడుతున్నారు. వాళ్లు ప్రాకారాల్ని
కట్టడం పూర్తిచేస్తున్నారు,[a] పునాదుల్ని బాగు
చేస్తున్నారు. **13** ఈ నగరాన్ని తిరిగి కడితే,
దీని ప్రాకారాలు పూర్తయితే, వాళ్లు మీకు పన్ను
గానీ కప్పం గానీ[b] సుంకం గానీ చెల్లించరని రాజైన
మీరు తెలుసుకోవాలి. అది రాజుల ఖజానాలకు
నష్టం కలిగిస్తుంది. **14** మేము రాజు* ఉప్పు
తినేవాళ్లం కాబట్టి, రాజుకు నష్టం వాటిల్లుతుంటే
చూస్తూ ఉండడం సరికాదు. అందుకే దీన్ని మీ
దృష్టికి తీసుకురావాలని ఈ లేఖ పంపిస్తున్నాం.
**15** మీ పూర్వీకుల దస్తావేజుల్ని[c] తనిఖీ చేయా
లని అలా పంపిస్తున్నాం. ఆ దస్తావేజుల్ని
తనిఖీ చేస్తే, ఈ నగరం తిరుగుబాటు చేసే నగ
రమని, అది రాజులకు, సంస్థానాలకు హాని
కరమైనదని, పూర్వకాలాల నుండి ఆ నగరంలో
రాజద్రోహాన్ని పురికొల్పేవాళ్లు ఉన్నారని మీకు
తెలుస్తుంది. అందుకే ఆ నగరం నాశనం చేయ
బడింది.[d] **16** ఒకవేళ ఆ నగరం మళ్లీ కట్టబ
డితే, దాని ప్రాకారాలు పూర్తయితే, నది[e] అవ
తలి ప్రాంతం మీద మీకు నియంత్రణ* ఉండదని
రాజైన మీకు తెలియజేస్తున్నాం.”

**17** అప్పుడు రాజు, ప్రభుత్వ ముఖ్య అధి
కారైన రెహూముకు, శాస్త్రి అయిన షిమ్షయికి,
సమరయలోని వీళ్ల మిగతా సహోద్యోగులకు,
నది అవతలి ప్రాంతంలో ఉన్న మిగతావాళ్లకు ఈ
సందేశం పంపించాడు:

“మీకు క్షేమం కలగాలి! **18** మీరు మాకు
పంపిన లేఖ నా ముందు స్పష్టంగా చదవబ
డింది.* **19** నా ఆజ్ఞ మేరకు దస్తావేజుల్ని
తనిఖీ చేశారు. అందులో తేలిందేమిటంటే, పూర్వ

**4వ అధ్యా.**
a నెహె 2:19, 20; యోహా 4:9, 22
b 2ది 36:23; ఎజ్రా 1:1-3; ఎజ్రా 6:3, 4
c నెహె 6:9
d నెహె 6:10-12
e ఎజ్రా 4:24; ఎజ్రా 5:5; ఎజ్రా 6:1
f 2రా 18:26
g ఆది 10:9, 10
h నెహె 1:1; ఎస్తే 1:2; దాని 8:2
i ఆది 10:22; యెష 11:11; యిర్మీ 49:35, 36
j 2రా 17:24

**2వ వరుస**
a నెహె 1:3
b 2రా 23:35; నెహె 5:4
c ఎస్తే 2:23; ఎస్తే 6:1
d యిర్మీ 52:3
e ద్వితీ 11:24

**4:4** *అక్ష., “చేతుల్ని బలహీనపరుస్తూ.” **4:7** *లేదా “అది అరామిక్‌లో రాయబడి, తర్వాత అనువదించబడింది” అయ్యుంటుంది. **4:8** *ఎజ్రా 4:8 నుండి 6:18 వరకు మొదట్లో అరామిక్‌లో రాయబడింది.

**4:10** *ఇది యూఫ్రటీసు నదికి పడమటి వైపున్న ప్రాంతాల్ని సూచిస్తుంది. **4:14** *లేదా “రాజభవనం.” **4:16** *లేదా “ప్రాంతంలో మీకు భాగం.” **4:18** *లేదా “అనువదించబడి చదవబడింది” అయ్యుంటుంది.

కాలం నుండి ఈ నగర ప్రజలు రాజుల మీద తిర
గబడుతూ వచ్చారు. ఆ నగరంలో తిరుగుబాట్లు,
విప్లవాలు చోటుచేసుకున్నాయి.[a] **20** యెరూ
షలేమును పరిపాలించిన శక్తివంతమైన రాజులు
నది అవతలి ప్రాంతాన్నంతా పరిపాలించారు.
వాళ్లకు పన్ను, కప్పం, సుంకం చెల్లించబడేవి.
**21** అయితే ఇప్పుడు నిర్మాణ పనిని ఆపేయ
మని ఆ మనుషులకు ఆజ్ఞ జారీ చేయండి. నేను
ఆజ్ఞ జారీ చేసేంతవరకు ఆ నగరాన్ని మళ్లీ నిర్మిం
చకూడదు. **22** ఈ విషయంలో అశ్రద్ధ చేయ
కుండా చర్య తీసుకోండి. అప్పుడు రాజుకు ఇంకా
నష్టం కలగకుండా ఉంటుంది.”[b]

**23** రాజైన అర్తహషస్త పంపిన అధికార పత్రం
నకలు రెహూము, శాస్త్రి అయిన షిమ్షయి,
వాళ్లతో ఉన్న మిగతా సహోద్యోగుల ముందు చద
వబడింది; ఆ తర్వాత వాళ్లు వెంటనే యెరూష
లేములోని యూదుల దగ్గరికి వెళ్లి బలవంతంగా
వాళ్ల పనిని ఆపుజేయించారు. **24** అప్పుడు
యెరూషలేములోని దేవుని మందిర పని ఆగి
పోయింది; పారసీక రాజైన దర్యావేషు పరిపా
లనలో రెండో సంవత్సరం వరకు అలాగే నిలిచి
పోయింది.[c]

**5** అప్పుడు ప్రవక్తలైన హగ్గయి,[d] ఇద్దో[e]
మనవడైన జెకర్యా[f] యూదులకు తోడుగా
ఉన్న ఇశ్రాయేలు దేవుని పేరున యూదాలో,
యెరూషలేములో ఉన్న యూదులకు ప్రవచిం
చారు. **2** దాంతో షయల్తీయేలు కుమారుడైన
జెరుబ్బాబెలు,[g] యెహోజాదాకు కుమారుడైన
యేషూవ[h] యెరూషలేములోని దేవుని మంది
రాన్ని తిరిగి కట్టడం ప్రారంభించారు.[i] దేవుని
ప్రవక్తలు వాళ్లతో ఉండి వాళ్లకు సహాయం
చేశారు.[j] **3** ఆ సమయంలో నది అవతలి
ప్రాంతానికి* అధిపతైన తత్తెనై, షెతర్బోజ్నయి,
వాళ్ల సహోద్యోగులు వాళ్ల దగ్గరికి వచ్చి, “ఈ
మందిరాన్ని కట్టమని, దీని నిర్మాణాన్ని పూర్తిచే
యమని ఎవరు మీకు ఆజ్ఞ జారీ చేశారు?” అని
అడిగారు. **4** ఆ తర్వాత వాళ్లు, “ఈ నిర్మాణ
పని చేస్తున్న వాళ్ల పేర్లు ఏమిటి?” అని వాళ్లను
అడిగారు. **5** కానీ దేవుని దృష్టి యూదుల
పెద్దల మీద ఉంది,[a] కాబట్టి దర్యావేషు దగ్గ
రికి ఒక నివేదిక పంపబడి, దానికి సంబంధించిన
అధికార పత్రం వెనక్కి వచ్చేంతవరకు వాళ్లు ఆ
పనిని ఆపుజేయించలేదు.

**6** నది అవతలి ప్రాంతానికి అధిపతైన తత్తెనై,
షెతర్బోజ్నయి, నది అవతలి ప్రాంతానికి కింది
స్థాయి అధిపతులైన వాళ్ల సహోద్యోగులు
దర్యావేషు రాజుకు పంపిన లేఖ నకలు ఇది;
**7** వాళ్లు అతనికి పంపిన లేఖలో ఇలా రాశారు:
“దర్యావేషు రాజుకు:
“మీకు క్షేమం కలగాలి! **8** మేము యూదా
సంస్థానంలోని మహాదేవుని మందిరం దగ్గరికి
వెళ్లాం. అది పెద్దపెద్ద రాళ్లతో నిర్మించబడుతోంది.
గోడల్లో దూలాల్ని అమరుస్తున్నారు. ప్రజలు
ఉత్సాహంగా పనిచేస్తున్నారు. వాళ్లు కష్టపడి పని
చేస్తూ పనిని ముందుకు తీసుకెళ్తున్నారని మీకు
తెలియజేస్తున్నాం. **9** అప్పుడు మేము వాళ్ల
పెద్దల్ని, ‘ఈ మందిరాన్ని కట్టమని, దీని నిర్మా
ణాన్ని పూర్తిచేయమని ఎవరు మీకు ఆజ్ఞ జారీ
చేశారు?’ అని అడిగాం.[b] **10** మీకు తెలియ
జేయడానికి మేము వాళ్ల పేర్లను కూడా అడిగాం.
నాయకత్వం వహించేవాళ్ల పేర్లను మీకు రాయ
డానికి అలా అడిగాం.

**11** “దానికి వాళ్లు ఇలా జవాబిచ్చారు:
‘మేము భూమ్యాకాశాల దేవుని సేవకులం.
చాలా సంవత్సరాల క్రితం నిర్మించబడిన మంది
రాన్ని మేము తిరిగి కడుతున్నాం. ఒక గొప్ప
ఇశ్రాయేలు రాజు దాన్ని కట్టించి పూర్తిచే
శాడు.[c] **12** అయితే, మా తండ్రులు పర
లోక దేవునికి కోపం తెప్పించడం వల్ల[d] ఆయన
వాళ్లను బబులోను రాజూ కల్దీయుడూ అయిన
నెబుకద్నెజరు చేతికి అప్పగించాడు.[e] అతను
ఈ మందిరాన్ని పడగొట్టి,[f] ప్రజల్ని బబులో
నుకు బందీలుగా తీసుకెళ్లాడు.[g] **13** అయితే,
కోరెషు బబులోనుకు రాజైన మొదటి సంవత్స
రంలో, దేవుని మందిరాన్ని తిరిగి కట్టమనే ఆజ్ఞను
కోరెషు రాజు జారీ చేశాడు.[h] **14** అంతేకాదు,
నెబుకద్నెజరు యెరూషలేములోని దేవుని ఆల
యంలో నుండి తీసుకెళ్లి, బబులోను గుడిలో
పెట్టిన వెండిబంగారు పాత్రల్ని కోరెషు రాజు బబు
లోను గుడిలో నుండి బయటికి తెప్పించాడు.[i] అవి

**5:3** *ఇది యూఫ్రటీసు నదికి పడమటి వైపున్న ప్రాంతాల్ని సూచిస్తుంది.

**4వ అధ్యా.**
a 2రా 18:1, 7; 2రా 24:20; ఎజ్రా 4:15
b ఎజ్రా 4:13
c ఎజ్రా 5:5; ఎజ్రా 6:1; హగ్గ 1:14, 15

**5వ అధ్యా.**
d హగ్గ 1:1
e నెహె 12:1, 4
f జెక 1:1
g మత్త 1:12
h జెక 6:11
i ఎజ్రా 3:2, 8
j ఎజ్రా 6:14; హగ్గ 2:4, 21; జెక 4:7

**2వ వరుస**
a ఎజ్రా 7:6, 28; ఎజ్రా 8:22
b ఎజ్రా 5:3, 4
c 1రా 7:51
d ద్వితీ 31:17; 2ది 34:24, 25
e 2రా 24:1; 2రా 25:1
f 2రా 25:8, 9
g 2రా 25:11
h ఎజ్రా 1:1-3
i 2రా 25:14, 15; 2ది 36:7, 18

కోరెషు అధిపతిగా నియమించిన షేష్బజ్జరు*[a] అనే వ్యక్తికి ఇవ్వబడ్డాయి. **15** కోరెషు షేష్బజ్జరుకు ఇలా చెప్పాడు: “ఈ పాత్రలు తీసుకొని వెళ్లి యెరూషలేములోని ఆలయంలో పెట్టు. దేవుని మందిరం అది ఒకప్పుడు ఉన్న స్థలంలోనే తిరిగి కట్టబడాలి.”[b] **16** తర్వాత షేష్బజ్జరు వచ్చి యెరూషలేములోని దేవుని మందిరానికి పునాదులు వేశాడు;[c] అప్పటినుండి ఇప్పటివరకు అది నిర్మాణ దశలోనే ఉంది, ఇంకా పూర్తికాలేదు.’[d]

**17** “రాజా, ఇప్పుడు మీ దృష్టికి సరైనదనిపిస్తే, కోరెషు రాజు యెరూషలేములోని దేవుని మందిరాన్ని తిరిగి కట్టమని ఆజ్ఞ జారీ చేశాడో లేదో తెలుసుకోవడానికి అక్కడ బబులోనులోని రాజు ఖజానాలో తనిఖీ చేయించండి;[e] తర్వాత ఈ విషయంపై మీ నిర్ణయాన్ని మాకు తిరిగి పంపండి.”

**6** కాబట్టి దర్యావేషు రాజు ఒక ఆజ్ఞ జారీ చేశాడు. దాంతో బబులోనులో విలువైన వస్తువుల్ని ఉంచే దస్తావేజుల భవనంలో వెదికారు. **2** అప్పుడు మాదీయ సంస్థానంలోని ఎగ్బతానాలో ఉన్న కోటలో ఒక గ్రంథపు చుట్ట దొరికింది. అందులో ఈ సందేశం రాసి ఉంది:

**3** “రాజైన కోరెషు తన పరిపాలన మొదటి సంవత్సరంలో, యెరూషలేములోని దేవుని మందిరానికి సంబంధించి ఒక ఆజ్ఞ జారీ చేశాడు:[f] ‘వాళ్లు బలులు అర్పించాల్సిన స్థలంగా మందిరాన్ని తిరిగి కట్టాలి. దాని పునాదుల్ని గట్టిగా వేయాలి; దాని ఎత్తు 60 మూరలు,* వెడల్పు 60 మూరలు ఉండాలి.[g] **4** దాని గోడల్ని మూడు వరుసల పెద్ద రాళ్లతో, ఒక వరుస దూలాలతో కట్టాలి;[h] ఖర్చులు రాజు ఖజానా నుండి చెల్లించాలి.[i] **5** అంతేకాదు, నెబుకద్నెజరు యెరూషలేములోని దేవుని ఆలయంలో నుండి బబులోనుకు తీసుకొచ్చిన వెండిబంగారు పాత్రల్ని[j] తిరిగిచ్చేయాలి. వాటిని యెరూషలేము ఆలయంలో వాటి స్థలంలో పెట్టాలి. దేవుని మందిరంలో వాటిని పెట్టాలి.’[k]

**6** “కాబట్టి, నది అవతలి ప్రాంతానికి* అధిపతైన తత్తెనై, షెతర్బోజ్నయి, నది అవతలి ప్రాంతానికి కింది స్థాయి అధిపతులైన మీ సహోద్యోగులు[a] ఆ స్థలానికి దూరంగా ఉండండి. **7** ఆ దేవుని మందిర పనిలో జోక్యం చేసుకోకండి. యూదుల అధిపతి, యూదుల పెద్దలు ఆ దేవుని మందిరాన్ని అది ఒకప్పుడు ఉన్న చోటే తిరిగి కడతారు. **8** అంతేకాదు, ఆ దేవుని మందిరాన్ని తిరిగి కట్టడానికి యూదుల పెద్దల కోసం మీరు ఏమి చేయాలనే దాని గురించి ఈ ఆజ్ఞ జారీ చేస్తున్నాను: వాళ్ల పని ఆగకుండా జరిగేలా,[b] ఖర్చులకు కావాల్సినవాటిని వెంటనే ఇస్తూ ఉండాలి. వాటిని రాజు ఖజానా నుండి,[c] నది అవతలి ప్రాంతంలో వసూలు చేయబడిన పన్ను నుండి ఇవ్వాలి. **9** అవసరమైన ప్రతీదాన్ని, అంటే పరలోక దేవునికి దహనబలి అర్పించడానికి కావాల్సిన కోడెదూడలు,[d] పొట్టేళ్లు,[e] గొర్రెపిల్లలు,[f] ఇంకా గోధుమలు,[g] ఉప్పు,[h] ద్రాక్షారసం,[i] నూనె[j] యెరూషలేములోని యాజకులు అడిగినవి ఏవైనా ప్రతీరోజు వాళ్లకు తప్పకుండా ఇస్తూ ఉండాలి. **10** అప్పుడు వాళ్లు క్రమంగా పరలోక దేవునికి అర్పణలు అర్పిస్తూ ఉండగలుగుతారు; రాజు క్షేమం కోసం, అతని కుమారుల క్షేమం కోసం ప్రార్థన చేస్తారు.[k] **11** నేను జారీ చేసే మరో ఆజ్ఞ ఏమిటంటే, ఎవరైనా ఈ శాసనాన్ని మీరితే అతని ఇంటి దూలం పీకేయబడుతుంది, అతను దానిమీద వేలాడదీయబడతాడు. ఆ వ్యక్తి తప్పు చేసినందువల్ల అతని ఇల్లు బహిరంగ మరుగుదొడ్డిగా* చేయబడుతుంది. **12** ఈ శాసనాన్ని మీరడానికి, యెరూషలేములోని ఆ దేవుని మందిరాన్ని నాశనం చేయడానికి ఏ రాజైనా, ప్రజలైనా చెయ్యి ఎత్తితే, తన పేరును అక్కడ ఉంచిన దేవుడు[l] వాళ్లను నాశనం చేయాలి. దర్యావేషు అనే నేను ఈ ఆజ్ఞ జారీ చేస్తున్నాను. ఇది వెంటనే జరగాలి.”

**13** అప్పుడు, నది అవతలి ప్రాంతానికి అధిపతైన తత్తెనై, షెతర్బోజ్నయి,[m] వాళ్ల సహోద్యో

**5వ అధ్యా.**
a ఎజ్రా 1:8, 11; హగ్గ 1:1, 14
b ఎజ్రా 1:2, 7
c ఎజ్రా 3:10; హగ్గ 2:18; జెక 4:9
d ఎజ్రా 4:23, 24
e 2ది 36:22, 23; ఎజ్రా 6:3, 4

**6వ అధ్యా.**
f 2ది 36:22, 23; ఎజ్రా 1:1-3
g 1రా 6:2
h ఎజ్రా 3:7; ఎజ్రా 5:8
i ఎజ్రా 7:20; యెష 49:23
j 2రా 25:13-15; 2ది 36:7, 18; దాని 1:1, 2; దాని 5:2
k ఎజ్రా 1:8, 11

**2వ వరుస**
a ఎజ్రా 5:3, 6
b ఎజ్రా 5:5
c ఎజ్రా 7:20; హగ్గ 2:7, 8
d లేవీ 1:3, 5
e లేవీ 1:10
f సం 28:3
g లేవీ 2:1
h లేవీ 2:13
i సం 15:5
j నిర్గ 27:20; లేవీ 2:4
k ఎజ్రా 7:23
l ద్వితీ 12:5, 6; 2ది 7:16
m ఎజ్రా 5:6

**5:14** *ఎజ్రా 2:2; 3:8లో ఉన్న జెరుబ్బాబెలు ఇతనే కావచ్చు. **6:3** *దాదాపు 26.7 మీటర్లు (87.6 అడుగులు). అనుబంధం B14 చూడండి.

**6:6** *ఇది యూఫ్రటీసు నదికి పడమటి వైపున్న ప్రాంతాల్ని సూచిస్తుంది. **6:11** *లేదా “చెత్త కుప్పగా; పెంట కుప్పగా” అయ్యుంటుంది.

గులు రాజైన దర్యావేషు ఆజ్ఞాపించినదంతా
వెంటనే చేశారు. **14** హగ్గయి ప్రవక్త,[a] ఇద్దో
మనవడైన జెకర్యా[b] ప్రవచిస్తూ ప్రోత్సహించ
డంతో యూదుల పెద్దలు నిర్మాణాన్ని కొనసా
గించి, పనిని ముందుకు తీసుకెళ్లారు.[c] వాళ్లు
ఇశ్రాయేలు దేవుని ఆజ్ఞ ప్రకారం,[d] అలాగే
కోరెషు,[e] దర్యావేషు, పారసీక రాజైన అర్తహ
షస్త[f] ఆజ్ఞ ప్రకారం నిర్మాణాన్ని పూర్తిచేశారు.
**15** వాళ్లు రాజైన దర్యావేషు పరిపాలన ఆరో
సంవత్సరంలో అదారు* నెల, మూడో రోజుకల్లా
మందిరాన్ని పూర్తిచేశారు.

**16** అప్పుడు ఇశ్రాయేలీయులు, యాజకులు,
లేవీయులు,[g] చెర నుండి తిరిగొచ్చిన మిగతా
వాళ్లు దేవుని మందిరాన్ని సంతోషంగా ప్రతిష్ఠిం
చారు.* **17** వాళ్లు దేవుని మందిర ప్రతిష్ఠా
పన కోసం 100 ఎద్దుల్ని, 200 పొట్టేళ్లను,
400 గొర్రెపిల్లల్ని అర్పించారు. అలాగే ఇశ్రాయే
లీయులందరి కోసం, ఇశ్రాయేలీయుల గోత్రాల
లెక్క ప్రకారం 12 మేకపోతుల్ని పాపపరి
హారార్థ బలిగా అర్పించారు.[h] **18** మోషే
గ్రంథంలో రాసివున్న ప్రకారం,[i] వాళ్లు యెరూష
లేములోని దేవుని సేవ కోసం యాజకుల్ని, లేవీ
యుల్ని వాళ్లవాళ్ల విభాగాల చొప్పున[j] నియ
మించారు.

**19** చెర నుండి వచ్చినవాళ్లు మొదటి నెల[k]
14వ రోజున పస్కాను జరుపుకున్నారు.
**20** యాజకులు, లేవీయులు అనే తేడా లేకుండా
వాళ్లు తమను తాము శుద్ధి చేసుకున్నారు.[l] అలా
వాళ్లందరూ శుద్ధులయ్యారు; వాళ్లు చెర నుండి
తిరిగొచ్చిన వాళ్లందరి కోసం, తోటి యాజ
కుల కోసం, తమ కోసం పస్కా బలిని వధిం
చారు. **21** అప్పుడు, చెర నుండి తిరిగొచ్చిన
ఇశ్రాయేలీయులు, అలాగే ఇశ్రాయేలు దేవుడైన
యెహోవాను ఆరాధించడానికి దేశంలోని జనాల
అపవిత్రత నుండి తమను తాము శుద్ధి చేసు
కుని వాళ్లతో కలిసిన ప్రతీ ఒక్కరు తిన్నారు.[m]
**22** అంతేకాదు, వాళ్లు ఆనందంగా ఏడురోజులు
పులవని రొట్టెల పండుగ[n] కూడా చేసుకున్నారు.
ఎందుకంటే, యెహోవా వాళ్లకు సంతోషాన్ని
ఇచ్చాడు, అలాగే అష్షూరు రాజు హృదయాన్ని
వాళ్లకు అనుకూలంగా ఉండేలా చేశాడు.[a] దాని
వల్ల ఇశ్రాయేలు దేవుడైన సత్యదేవుని మందిర
పని విషయంలో అతను వాళ్లకు సహాయం
చేశాడు.*

**7** ఈ సంగతులు జరిగిన తర్వాత, పార
సీక రాజైన అర్తహషస్త పరిపాలనలో[b]
ఎజ్రా*[c] తిరిగొచ్చాడు; అతను శెరాయా[d] కుమా
రుడు, శెరాయా అజర్యా కుమారుడు, అజర్యా
హిల్కీయా[e] కుమారుడు, **2** హిల్కీయా
షల్లూము కుమారుడు, షల్లూము సాదోకు
కుమారుడు, సాదోకు అహీటూబు కుమారుడు,
**3** అహీటూబు అమర్యా కుమారుడు, అమర్యా
అజర్యా కుమారుడు, అజర్యా[f] మెరాయోతు
కుమారుడు, **4** మెరాయోతు జెరహ్యా కుమా
రుడు, జెరహ్యా ఉజ్జీ కుమారుడు, ఉజ్జీ
బుక్కీ కుమారుడు, **5** బుక్కీ అబీషూవ కుమా
రుడు, అబీషూవ ఫీనెహాసు[g] కుమారుడు,
ఫీనెహాసు ఎలియాజరు[h] కుమారుడు, ఎలియా
జరు ముఖ్య యాజకుడైన అహరోను[i] కుమా
రుడు. **6** ఈ ఎజ్రా బబులోను నుండి వచ్చాడు.
ఇతను ఇశ్రాయేలు దేవుడైన యెహోవా ఇచ్చిన
మోషే ధర్మశాస్త్రంలో ఆరితేరిన శాస్త్రి.*[j]
అతని దేవుడైన యెహోవా# అతనికి తోడుగా
ఉన్నాడు కాబట్టి అతను కోరిన ప్రతీదాన్ని రాజు
ఇచ్చాడు.

**7** అర్తహషస్త పరిపాలన ఏడో సంవత్స
రంలో కొంతమంది ఇశ్రాయేలీయులు, యాజ
కులు, లేవీయులు,[k] గాయకులు,[l] ద్వారపాల
కులు,[m] ఆలయ సేవకులు*[n] యెరూషలేముకు
వెళ్లారు. **8** రాజు పరిపాలన ఏడో సంవత్సరం,
ఐదో నెలలో ఎజ్రా యెరూషలేముకు వచ్చాడు.
**9** అతని దేవుడు అతనికి తోడుగా ఉన్నాడు[o]
కాబట్టి అతను మొదటి నెల మొదటి
రోజున బబులోను నుండి ప్రయాణం మొదలు
పెట్టి, ఐదో నెల మొదటి రోజున యెరూష

6:15 *అనుబంధం B15 చూడండి. 6:16 *లేదా “సమర్పించారు.”

6:22 *అక్ష., “వాళ్ల చేతుల్ని బలపర్చాడు.” 7:1 *“సహాయం” అని అర్థం. 7:6 *లేదా “నకలు రాసే వ్యక్తి.” #అక్ష., “యెహోవా చెయ్యి.” 7:7 *లేదా “నెతీనీయులు.” అక్ష., “ఇవ్వబడినవాళ్లు.”

**6వ అధ్యా.**
a హగ్గ 1:12
b ఎజ్రా 5:1, 2; జెక 1:1, 7; జెక 6:15
c ఎజ్రా 3:8; ఎజ్రా 4:3
d హగ్గ 1:8
e 2ది 36:23; ఎజ్రా 1:2, 3; యెష 44:28
f ఎజ్రా 7:12, 13
g 1ది 9:2; నెహె 7:73
h 2ది 7:5
i సం 3:6
j 1ది 23:6
k నిర్గ 12:2, 14; లేవీ 23:5; ద్వితీ 16:1; ఎస్తే 3:7
l నిర్గ 30:19, 20; లేవీ 21:8; లేవీ 22:2, 3
m నిర్గ 12:48; సం 9:14
n నిర్గ 12:17; లేవీ 23:6

**2వ వరుస**
a ఎజ్రా 7:27; సామె 21:1

**7వ అధ్యా.**
b నెహె 2:1
c నెహె 8:2; నెహె 12:26
d 1ది 6:14
e 2రా 22:8
f 2ది 31:10
g సం 25:11; న్యా 20:28
h నిర్గ 6:23, 25; సం 3:32; ద్వితీ 10:6
i నిర్గ 7:1; నిర్గ 28:1
j నెహె 8:1, 4
k ఎజ్రా 8:18, 19
l 1ది 6:31, 32
m 1ది 9:22-27
n 1ది 9:2; ఎజ్రా 8:20
o ఎజ్రా 8:22

లేముకు చేరుకున్నాడు. **10** ఎజ్రా యెహోవా
ధర్మశాస్త్రాన్ని పరిశోధించడానికి, దాన్ని పాటిం
చడానికి,[a] అందులోని నియమాల్ని, తీర్పుల్ని
ఇశ్రాయేలీయులకు బోధించడానికి[b] తన హృద
యాన్ని సిద్ధం చేసుకున్నాడు.*

**11** యాజకుడూ, శాస్త్రి,* అలాగే యెహోవా
ఆజ్ఞల్ని, ఇశ్రాయేలీయులకు ఆయన ఇచ్చిన
నియమాల్ని అధ్యయనం చేయడంలో ప్రవీ
ణుడూ* అయిన ఎజ్రాకు రాజైన అర్తహషస్త
ఇచ్చిన లేఖ నకలు ఇది:

**12** # "రాజాధిరాజైన అర్తహషస్త,[c] యాజ
కుడూ పరలోక దేవుని ధర్మశాస్త్రంలో శాస్త్రి*
అయిన ఎజ్రాకు రాసేదేమిటంటే: నీకు పరిపూర్ణ
శాంతి కలగాలి! ఇప్పుడు **13** నా రాజ్యంలో
ఉన్న ఇశ్రాయేలు ప్రజల్లో, వాళ్ల యాజకుల్లో, లేవీ
యుల్లో ఎవరైనా నీతో కలిసి యెరూషలే
ముకు వెళ్లాలనుకుంటే, వాళ్లు వెళ్లొచ్చని నేను
ఒక ఆజ్ఞ జారీ చేశాను.[d] **14** నీ దగ్గరున్న*
మీ దేవుని ధర్మశాస్త్రాన్ని యూదా, యెరూష
లేము ప్రజలు పాటిస్తున్నారో లేదో చూడ
డానికి రాజు, అతని ఏడుగురు సలహాదారులు
నిన్ను పంపిస్తున్నారు; **15** అలాగే రాజు,
అతని సలహాదారులు యెరూషలేములో నివా
సముంటున్న ఇశ్రాయేలు దేవునికి స్వచ్ఛందంగా
ఇచ్చిన వెండిబంగారాల్ని తీసుకెళ్లు; **16** బబు
లోను సంస్థానం అంతటా నీకు దొరికే వెండి,
బంగారం అంతటితో పాటు, యెరూషలేములోని
తమ దేవుని మందిరానికి ప్రజలు, యాజకులు
స్వచ్ఛందంగా ఇచ్చే కానుక[e] కూడా తీసుకెళ్లు.
**17** నువ్వు ఆ డబ్బుతో ఎద్దుల్ని,[f] పొట్టేళ్లను,[g]
గొర్రెపిల్లల్ని[h] వాటితోపాటు అర్పించే ధాన్యార్ప
ణల్ని,[i] పానీయార్పణల్ని[j] వెంటనే కొనాలి.
నువ్వు వాటిని యెరూషలేములోని మీ దేవుని
మందిర బలిపీఠం మీద అర్పించాలి.

**18** "మిగిలిన వెండిబంగారాలతో మీ దేవుని
ఇష్టప్రకారం నీకు, నీ సహోదరులకు ఏది మంచి
దనిపిస్తే అది చేయవచ్చు. **19** నీ దేవుని
మందిర సేవ కోసం నీకు ఇచ్చిన పాత్రలన్ని
టినీ నువ్వు యెరూషలేములోని దేవుని ముందు
ఉంచాలి.[a] **20** నీ దేవుని మందిరానికి కావా
ల్సినవి ఇంకేవైనా నువ్వు ఇవ్వాల్సివస్తే వాటిని
రాజు ఖజానాలో నుండి తీసుకో.[b]

**21** "అర్తహషస్త రాజు అనే నేను నది
అవతలి ప్రాంతంలో# ఉన్న కోశాధికారులంద
రికీ ఆజ్ఞాపించేదేమిటంటే, యాజకుడూ పర
లోక దేవుని ధర్మశాస్త్రంలో శాస్త్రి* అయిన
ఎజ్రా[c] మిమ్మల్ని అడిగేవన్నీ వెంటనే ఇవ్వాలి,
**22** 100 తలాంతుల* వరకు వెండిని, 100 కొర్
కొలతల# వరకు గోధుమల్ని, 100 బాత్
కొలతల△ వరకు ద్రాక్షారసాన్ని,[d] 100 బాత్
కొలతల వరకు నూనెను,[e] విస్తారంగా ఉప్పును[f]
ఇవ్వాలి. **23** పరలోక దేవుడు ఆజ్ఞాపించిన
ప్రతీది ఆయన మందిరం కోసం ఉత్సాహంగా
చేయాలి.[g] అప్పుడు రాజు రాజ్యం మీదికి,
అతని కుమారుల మీదికి పరలోక దేవుని కోపం
రాకుండా ఉంటుంది.[h] **24** అంతేకాదు యాజ
కుల్లో, లేవీయుల్లో, సంగీతకారుల్లో,[i] ద్వారపాల
కుల్లో, ఆలయ సేవకుల్లో,*[j] ఈ దేవుని మందిర
పని చేసేవాళ్లలో ఎవ్వరి మీదా ఎలాంటి పన్ను
గానీ కప్పం గానీ[k] సుంకం గానీ విధించకూడదని
మీకు ఆజ్ఞాపిస్తున్నాను.

**25** "ఎజ్రా, నువ్వు నీ దేవుని నుండి పొందిన
తెలివి ప్రకారం, నది అవతలి ప్రాంతంలో ఉన్న
ప్రజలందరికీ, అంటే నీ దేవుని నియమాలు తెలి
సిన వాళ్లందరికీ తీర్పు తీర్చడానికి వాళ్ల మీద
నగర అధికారుల్ని,* న్యాయమూర్తుల్ని నియ
మించు; ఎవరికైనా ఆ నియమాలు తెలియక
పోతే నువ్వు వాళ్లకు బోధించాలి.[l] **26** నీ
దేవుని ధర్మశాస్త్రాన్ని, రాజు చేసిన చట్టాన్ని

**7వ అధ్యా.**
a ద్వితీ 5:1 ద్వితీ 17:10
b ద్వితీ 33:8, 10 మలా 2:7
c ఎజ్రా 6:14 నెహె 2:1
d ఎజ్రా 1:2, 3
e ఎజ్రా 1:5, 6 ఎజ్రా 8:25
f లేవీ 1:3
g లేవీ 1:10
h సం 28:3
i సం 15:4
j సం 15:5

**2వ వరుస**
a ఎజ్రా 8:30
b ఎజ్రా 6:3, 4 ఎజ్రా 6:8
c ఎజ్రా 7:6 నెహె 8:2
d సం 15:5
e నిర్గ 27:20 లేవీ 2:1
f లేవీ 2:13
g ఎజ్రా 1:2
h ఎజ్రా 6:9, 10
i 1ది 15:16
j 1ది 9:2
k నెహె 5:4
l నెహె 8:2, 3

**7:10** *లేదా "తన హృదయంలో తీర్మానించుకున్నాడు." **7:11, 12, 21** *లేదా "నకలు రాసే వ్యక్తి." **7:12** #ఎజ్రా 7:12 నుండి 7:26 వరకు మొదట్లో అరామిక్‌లో రాయబడింది. **7:14** *అక్ష., "నీ చేతిలో ఉన్న."

**7:21** #ఇది యూఫ్రటీసు నదికి పడమటి వైపున్న ప్రాంతాల్ని సూచిస్తుంది. **7:22** *అప్పట్లో ఒక తలాంతు 34.2 కిలోలతో సమానం. అనుబంధం B14 చూడండి. #అప్పట్లో ఒక కొర్ 220 లీటర్లతో సమానం. అనుబంధం B14 చూడండి. △అప్పట్లో ఒక బాత్ 22 లీటర్లతో సమానం. అనుబంధం B14 చూడండి. **7:24** *లేదా "నెతీనీయుల్లో." అక్ష., "ఇవ్వబడినవాళ్లలో." **7:25** *పదకోశం చూడండి.

పాటించని వాళ్లెవరికైనా వెంటనే తీర్పుతీర్చాలి; అంటే మరణశిక్ష గానీ దేశ బహిష్కరణ గానీ జరిమానా గానీ ఖైదు గానీ విధించాలి.”

**27** యెరూషలేములోని యెహోవా మందిరాన్ని అందంగా తీర్చిదిద్దాలనే ఆలోచనను రాజు హృదయంలో పెట్టిన మన పూర్వీకుల దేవుడైన యెహోవా స్తుతించబడాలి![a] **28** ఆయన రాజు ఎదుట, అతని సలహాదారుల[b] ఎదుట, అతని గొప్పగొప్ప అధిపతులందరి ఎదుట నా మీద విశ్వసనీయ ప్రేమ చూపించాడు.[c] నా దేవుడైన యెహోవా నాకు తోడుగా ఉన్నాడు కాబట్టి నేను ధైర్యం తెచ్చుకున్నాను, నాతో పాటు రావడానికి ఇశ్రాయేలులోని నాయకుల్ని* సమకూర్చాను.

**8** రాజైన అర్తహషస్త పరిపాలనలో బబులోను నుండి నాతోపాటు బయల్దేరిన పూర్వీకుల కుటుంబాల పెద్దల వంశావళి ఇదే:[d] **2** ఫీనెహాసు[e] కుమారుల్లో గెర్షోము, ఈతామారు[f] కుమారుల్లో దానియేలు, దావీదు కుమారుల్లో హట్టూషు; **3** షెకన్యా కుమారుల్లో, పరోషు కుమారుల్లో జెకర్యా, అతనితోపాటు నమోదైన 150 మంది పురుషులు; **4** పహత్మోయాబు కుమారుల్లో[g] జెరహ్యా కుమారుడైన ఎల్యోయేనై, అతనితోపాటు 200 మంది పురుషులు; **5** జత్తూ కుమారుల్లో[h] యహజీయేలు కుమారుడైన షెకన్యా, అతనితోపాటు 300 మంది పురుషులు; **6** ఆదీను కుమారుల్లో[i] యోనాతాను కుమారుడైన ఎబెదు, అతనితోపాటు 50 మంది పురుషులు; **7** ఏలాము కుమారుల్లో[j] అతల్యా కుమారుడైన యెషాయా, అతనితోపాటు 70 మంది పురుషులు; **8** షెఫట్య కుమారుల్లో[k] మిఖాయేలు కుమారుడైన జెబద్యా, అతనితోపాటు 80 మంది పురుషులు; **9** యోవాబు కుమారుల్లో యెహీయేలు కుమారుడైన ఓబద్యా, అతనితోపాటు 218 మంది పురుషులు; **10** బానీ కుమారుల్లో యోసిప్యా కుమారుడైన షెలోమీతు, అతనితోపాటు 160 మంది పురుషులు; **11** బేబై కుమారుల్లో[l] బేబై కుమారుడైన జెకర్యా, అతనితోపాటు 28 మంది పురుషులు; **12** అజ్గాదు కుమారుల్లో[a] హక్కాటాను కుమారుడైన యోహానాను, అతనితోపాటు 110 మంది పురుషులు; **13** అదొనీకాము కుమారుల్లో[b] మిగిలిన వాళ్లు; వాళ్ల పేర్లు: ఎలీపేలెటు, యెహీయేలు, షెమయా, వాళ్లతోపాటు 60 మంది పురుషులు; **14** బిగ్వయి కుమారుల్లో[c] ఊతై, జబ్బూదు, వాళ్లతోపాటు 70 మంది పురుషులు.

**15** నేను అహవా వైపు పారే నది దగ్గర వాళ్లను సమకూర్చాను.[d] అక్కడ మేము మూడు రోజులు డేరాలు వేసుకొని ఉన్నాం. కానీ నేను ప్రజల్ని, యాజకుల్ని పరిశీలించినప్పుడు లేవీయుల్లో ఒక్కరు కూడా నాకు అక్కడ కనిపించలేదు. **16** అప్పుడు నేను నాయకులైన ఎలీయెజెరును, అరీయేలును, షెమయాను, ఎల్నాతానును, యారీబును, ఎల్నాతానును, నాతానును, జెకర్యాను, మెషుల్లామును, వాళ్లతోపాటు ఉపదేశకులైన యోయారీబును, ఎల్నాతానును పిలిపించాను. **17** నేను కాసిప్యా అనే ప్రాంతంలో ఉన్న నాయకుడైన ఇద్దో విషయంలో వాళ్లకు ఒక ఆజ్ఞ ఇచ్చాను. మన దేవుని మందిరం కోసం పరిచారకుల్ని తీసుకురమ్మని కాసిప్యాలో ఉన్న ఇద్దోకు, ఆలయ సేవకులైన* అతని సహోదరులకు చెప్పమన్నాను. **18** మన దేవుడు మాకు సహాయం చేశాడు కాబట్టి, వాళ్లు షేరేబ్యా అనే తెలివిగల* వ్యక్తిని తీసుకొచ్చారు. అతను మహలి[e] కుమారుల్లో ఒకడు. మహలి ఇశ్రాయేలు కుమారుడైన లేవికి మనవడు. షేరేబ్యాతోపాటు[f] అతని కుమారుల్ని, అతని సహోదరుల్ని మొత్తం 18 మంది పురుషుల్ని తీసుకొచ్చారు. **19** అలాగే హషబ్యాను, అతనితోపాటు మెరారీయుల్లో[g] నుండి యెషాయాను, అతని సహోదరుల్ని, వాళ్ల కుమారుల్ని మొత్తం 20 మంది పురుషుల్ని తీసుకొచ్చారు. **20** వాళ్లతోపాటు, తమ పేర్లు నమోదు చేయబడిన 220 మంది ఆలయ సేవకులు* ఉన్నారు; దావీదు, అధిపతులు లేవీయులకు సహాయం చేయడానికి ఆ ఆలయ సేవకుల్ని ఇచ్చారు.

**7వ అధ్యా.**
a ఎజ్రా 6:22; సామె 21:1; యెష 60:13
b ఎజ్రా 7:14
c ఎజ్రా 9:9; నెహె 1:11

**8వ అధ్యా.**
d ఎజ్రా 7:7
e 1ది 6:3, 4
f నిర్గ 6:23
g ఎజ్రా 2:1, 6
h ఎజ్రా 2:1, 8; ఎజ్రా 10:27, 44
i ఎజ్రా 2:1, 15
j ఎజ్రా 2:1, 7
k ఎజ్రా 2:1, 4
l ఎజ్రా 2:1, 11; ఎజ్రా 10:28, 44

**2వ వరుస**
a ఎజ్రా 2:1, 12
b నెహె 7:6, 18
c ఎజ్రా 2:1, 14
d ఎజ్రా 8:31
e సం 3:20
f ఎజ్రా 8:24, 25
g 1ది 6:16

**7:28** *అక్ష., “పెద్దల్ని.”

**8:17** *లేదా “నెతీనీయులైన.” అక్ష., “ఇవ్వబడినవాళ్లయిన.” **8:18** *లేదా “బుద్ధిగల.” **8:20** *లేదా “నెతీనీయులు.” అక్ష., “ఇవ్వబడినవాళ్లు.”

**21** అప్పుడు నేను, మన దేవుని ముందు మమ్మల్ని మేము తగ్గించుకోవడానికి, మా ప్రయాణం కోసం, మా కోసం, మా పిల్లల కోసం, మా వస్తువులన్నిటి కోసం ఆయన నిర్దేశం కోరడానికి ఉపవాసం ఉందామని అహావా నది దగ్గర ఒక ప్రకటన చేయించాను. **22** "మా దేవుడు తనను వెదికే వాళ్లందరికీ సహాయం చేస్తాడు.[a] కానీ తనను విడిచిపెట్టే వాళ్లందరికీ వ్యతిరేకంగా ఆయన తన శక్తిని, కోపాన్ని చూపిస్తాడు"[b] అని మేము రాజుతో అన్నాం కాబట్టి దారిలో శత్రువుల నుండి మమ్మల్ని కాపాడడానికి సైనికుల్ని, గుర్రపురౌతుల్ని ఇవ్వమని రాజును అడగడానికి నాకు సిగ్గేసింది. **23** అందుకే ఈ విషయం గురించి మేము ఉపవాసం ఉండి, మన దేవుణ్ణి వేడుకున్నాం. ఆయన మా మొర విన్నాడు.[c]

**24** తర్వాత నేను యాజకుల ప్రధానుల్లో 12 మందిని, అంటే షేరేబ్యాను, హషబ్యాను,[d] వాళ్లతోపాటు వాళ్ల పదిమంది సహోదరుల్ని ఎంచుకున్నాను. **25** రాజు, అతని సలహాదారులు, అతని అధిపతులు, ఆ ప్రాంతంలోని ఇశ్రాయేలీయులందరూ మన దేవుని మందిరం కోసం విరాళంగా ఇచ్చిన వెండిబంగారాల్ని, పాత్రల్ని తూచి వాళ్లకు అప్పగించాను.[e] **26** అలా నేను 650 తలాంతుల* వెండిని, 2 తలాంతుల బరువున్న 100 వెండి పాత్రల్ని, 100 తలాంతుల బంగారాన్ని తూచి వాళ్ల చేతికి అప్పగించాను. **27** అందులో 1,000 దారిక్‌ల* విలువగల 20 చిన్న బంగారు గిన్నెలు, ఎర్రగా మెరిసే 2 నాణ్యమైన రాగి పాత్రలు కూడా ఉన్నాయి. ఇవి బంగారమంత అమూల్యమైనవి.

**28** నేను వాళ్లతో ఇలా అన్నాను: "మీరు యెహోవాకు ప్రతిష్ఠించబడినవాళ్లు;[f] పాత్రలు కూడా ప్రతిష్ఠించబడినవి. వెండిబంగారాలు మీ పూర్వీకుల దేవుడైన యెహోవాకు స్వేచ్ఛార్పణ. **29** యెరూషలేములోని యెహోవా మందిర గదుల్లో* యాజకుల-లేవీయుల ప్రధానుల ముందు, ఇశ్రాయేలు పూర్వీకుల కుటుంబాల అధిపతుల ముందు మీరు వాటిని తూచే వరకు వాటిని జాగ్రత్తగా చూసుకోండి."[a] **30** అప్పుడు యాజకులు, లేవీయులు యెరూషలేములోని మన దేవుని మందిరానికి తీసుకురావడం కోసం తమకు తూచి ఇచ్చిన వెండిబంగారాల్ని, పాత్రల్ని తీసుకున్నారు.

**31** చివరికి మేము మొదటి నెల[b] 12వ రోజున అహావా నది దగ్గర నుండి యెరూషలేముకు బయల్దేరాం.[c] మన దేవుడు మాకు తోడుగా ఉండి శత్రువుల చేతుల్లో నుండి, దారిలో మాటువేసే వాళ్ల నుండి మమ్మల్ని కాపాడాడు. **32** మేము యెరూషలేముకు వచ్చి[d] అక్కడ మూడు రోజులు ఉన్నాం. **33** నాలుగో రోజున మన దేవుని మందిరంలో మేము వెండిబంగారాల్ని, పాత్రల్ని తూచి[e] యాజకుడైన ఊరియా కుమారుడు మెరేమోతుకు[f] అప్పగించాం. ఫీనెహాసు కుమారుడైన ఎలియాజరు అతనితో ఉన్నాడు. వాళ్లతోపాటు లేవీయులైన యేషూవ కుమారుడు యోజాబాదు,[g] బిన్నూయి[h] కుమారుడు నోవద్యా ఉన్నారు. **34** అన్నిటినీ లెక్కపెట్టి, తూచి, వాటి మొత్తం బరువెంతో రాశారు. **35** చెర నుండి వచ్చినవాళ్లు, అంటే అంతకుముందు చెరలో ఉన్నవాళ్లు ఇశ్రాయేలు దేవునికి దహనబలులు అర్పించారు. ఇశ్రాయేలీయులందరి కోసం 12 ఎద్దుల్ని,[i] 96 పొట్టేళ్లను,[j] 77 మగ గొర్రెపిల్లల్ని, పాపపరిహారార్థ బలిగా 12 మేకపోతుల్ని[k] అర్పించారు; ఇదంతా యెహోవాకు దహనబలి.[l]

**36** తర్వాత మేము రాజు ఆదేశాల్ని[m] రాజు ప్రాంత పాలకులకు,* నది[n] అవతలి ప్రాంత# అధిపతులకు అందించాం. వాళ్లు ప్రజలకు, సత్య దేవుని మందిరానికి మద్దతు ఇచ్చారు.[o]

**9** ఈ విషయాలు జరిగిన వెంటనే అధిపతులు నా దగ్గరికి వచ్చి ఇలా చెప్పారు: "ఇశ్రాయేలు ప్రజలు, యాజకులు, లేవీయులు

**8వ అధ్యా.**
a 2ది 16:9; ఎజ్రా 7:6; ఎజ్రా 7:28; జెక 4:6
b 2ది 15:2
c 2ది 7:14; యిర్మీ 29:10, 12; యిర్మీ 50:4, 5
d ఎజ్రా 8:18, 19
e ఎజ్రా 7:14-16; ఎజ్రా 7:19
f లేవీ 21:6-8; యెష 52:11

**2వ వరుస**
a ఎజ్రా 7:19; ఎజ్రా 8:33
b ఎస్తే 3:7
c ఎజ్రా 8:15, 21
d ఎజ్రా 7:8
e ఎజ్రా 7:19; ఎజ్రా 8:29
f నెహె 3:4, 21
g నెహె 8:7
h నెహె 12:1, 8
i లేవీ 1:3
j లేవీ 1:10
k లేవీ 22:18, 19
l ఎజ్రా 7:17
m ఎజ్రా 7:21
n ఆది 15:18
o ఎజ్రా 6:13

**8:26** *అప్పట్లో ఒక తలాంతు 34.2 కిలోలతో సమానం. అనుబంధం B14 చూడండి. **8:27** *దారిక్ ఒక పారసీక బంగారు నాణెం. అనుబంధం B14 చూడండి. **8:29** *లేదా "భోజనశాలల్లో."

**8:36** *మూలపాఠంలో, "రాజ్య సంరక్షకులు" అనే అర్థం ఉన్న పారసీక బిరుదును ఉపయోగించారు. ఇక్కడ అది పారసీక సామ్రాజ్యంలోని సంస్థాన అధిపతుల్ని సూచిస్తుంది. #ఇది యూఫ్రటీసు నదికి పడమటి వైపున్న ప్రాంతాల్ని సూచిస్తుంది.

చుట్టుపక్కల దేశాల ప్రజల నుండి, అంటే కనా
నీయుల, హిత్తీయుల, పెరిజ్జీయుల, యెబూసీ
యుల, అమ్మోనీయుల, మోయాబీయుల, ఐగు
ప్తీయుల,[a] అమోరీయుల[b] నుండి, వాళ్ల
అసహ్యమైన ఆచారాల నుండి తమను తాము
వేరుపర్చుకోలేదు.[c] **2** వాళ్లూ, వాళ్ల కుమా
రులూ ఆ దేశాల స్త్రీలలో కొంతమందిని పెళ్లి
చేసుకున్నారు.[d] ఇప్పుడు వాళ్లు, అంటే పవిత్ర
మైన ప్రజలు*[e] చుట్టుపక్కల దేశాల ప్రజ
లతో కలిసిపోయారు.[f] ఈ పాపంలో ముఖ్యమైన
దోషులు అధిపతులు, ఉప పాలకులే.”

**3** ఇది విన్న వెంటనే నేను నా వస్త్రాన్ని,
చేతుల్లేని నిలువుటంగీని చింపుకుని, నా జుట్టును,
గడ్డాన్ని పీక్కుని, దిగ్భ్రాంతికి లోనై కూర్చుం
డిపోయాను. **4** అప్పుడు ఇశ్రాయేలు దేవుని
మాటల మీద భయభక్తులున్న వాళ్లందరూ చెర
నుండి తిరిగొచ్చిన వాళ్ల పాపాన్ని బట్టి నా చుట్టూ
చేరారు. సాయంకాల ధాన్యార్పణ[g] అర్పించే
సమయం వరకు నేను దిగ్భ్రాంతికి లోనై అలాగే
కూర్చుండిపోయాను.

**5** సాయంకాల ధాన్యార్పణ[h] అర్పించే సమ
యంలో, చిరిగిపోయిన బట్టలతో బాధపడుతూ
కూర్చున్న నేను ఆ చోటు నుండి లేచాను. నేను
మోకాళ్లూని నా దేవుడైన యెహోవా వైపు
చేతులు చాపి, **6** ఇలా అన్నాను: “నా దేవా,
నీ వైపు ముఖం ఎత్తాలంటే నాకు సిగ్గుగా,
ఇబ్బందిగా ఉంది. నా దేవా, మేము ఎన్నో
పాపాలు చేశాం. మా అపరాధం ఆకాశాన్నం
టింది.[i] **7** మా పూర్వీకుల రోజుల నుండి నేటి
వరకు మేము ఎన్నో అపరాధాలు చేశాం;[j] మా
దోషాల్ని బట్టి నువ్వు మమ్మల్ని, మా రాజుల్ని,
మా యాజకుల్ని వేరే దేశాల రాజుల చేతికి అప్ప
గించావు; మేము కత్తితో చంపబడ్డాం,[k] చెరగా
తీసుకెళ్లబడ్డాం,[l] దోచుకోబడ్డాం,[m] అవమానాల
పాలయ్యాం. ఇప్పుడు మేము అదే పరిస్థి
తిలో ఉన్నాం.[n] **8** కానీ మా దేవా, యెహోవా,
నువ్వు మిగిలినవాళ్లను తిరిగిరానిచ్చి, నీ పవిత్ర
స్థలంలో మాకు సురక్షితమైన స్థానాన్నిచ్చి
ఇప్పుడు క్షణకాలం మా మీద అనుగ్రహం చూపిం
చావు;[o] మా దేవా, అలా నువ్వు మా కళ్లు
ప్రకాశించేలా, మా దాసత్వంలో మేము కాస్త
తేరుకునేలా చేశావు. **9** మేము దాసులమే[a]
అయినా, మా దేవుడివైన నువ్వు మమ్మల్ని మా
దాసత్వంలో విడిచిపెట్టేయలేదు; మేము తేరు
కుని మా దేవుని మందిరాన్ని తిరిగి కట్టేలా,[b]
దాని శిథిలాల్ని బాగుచేసేలా, అలాగే యూదా,
యెరూషలేములో మాకు రక్షణ గోడ* ఉండేలా
నువ్వు పారసీక రాజుల ముందు మామీద నీ విశ్వ
సనీయ ప్రేమ చూపించావు.[c]

**10** “అయితే మా దేవా, ఇదంతా జరిగాక
ఇప్పుడు మేము ఏమి అనగలం? మేము నీ
ఆజ్ఞల్ని విడిచిపెట్టాం. **11** నువ్వు నీ సేవకు
లైన ప్రవక్తల ద్వారా వాటిని ఇస్తూ ఇలా
అన్నావు: ‘మీరు స్వాధీనం చేసుకోబోయే దేశం,
ఆ దేశాల ప్రజల అశుద్ధతను బట్టి, వాళ్ల అసహ్య
మైన ఆచారాల్ని బట్టి అశుద్ధమైపోయింది. వాళ్లు
దాన్ని ఈ చివర నుండి ఆ చివర వరకు
తమ అపవిత్రతతో నింపేశారు.[d] **12** కాబట్టి,
మీ కూతుళ్లను వాళ్ల కుమారులకు ఇవ్వకండి.
వాళ్ల కూతుళ్లను మీ కుమారుల కోసం తీసుకో
కండి;[e] వాళ్ల శాంతి కోసం, శ్రేయస్సు కోసం మీరు
ఎప్పటికీ పాటుపడకూడదు.[f] అప్పుడు మీరు
బలంగా తయారై, దేశంలోని మంచివాటిని తిని,
మీ కుమారులకు దాన్ని శాశ్వత ఆస్తిగా ఇవ్వ
గలుగుతారు.’ **13** మా చెడ్డపనుల్ని బట్టి, మా
గొప్ప దోషాన్ని బట్టి ఇదంతా మాకు జరిగింది.
కానీ మా దేవా, నువ్వైతే మా తప్పులకు తగినట్టు
మమ్మల్ని శిక్షించలేదు,[g] బదులుగా ఇక్కడున్న
మమ్మల్ని తిరిగి రానిచ్చావు.[h] **14** మేము మళ్లీ
నీ ఆజ్ఞల్ని మీరి, ఈ అసహ్యమైన పనులు చేసే
ప్రజలతో పెళ్లి సంబంధాలు[i] కుదుర్చుకుంటామా?
అలాచేస్తే, మాలో ఎవ్వరూ మిగలకుండా,
తప్పించుకోకుండా మమ్మల్ని పూర్తిగా నాశనం
చేసేంతగా నీకు కోపం రాదా? **15** ఇశ్రా
యేలు దేవా, యెహోవా, నువ్వు నీతిమంతు
డివి.[j] అందుకే నేటివరకు మాలో కొందరు
ఇంకా మిగిలివున్నారు. ఇప్పుడు మేము మా అప
రాధంతో నీ ముందు ఉన్నాం. ఇంత జరిగిన
తర్వాత నీ ముందు నిలబడే అర్హత మాలో ఎవ్వరికీ
లేదు.”[k]

**9వ అధ్యా.**
a లేవీ 18:3
b ఆది 15:16
c లేవీ 20:23; ద్వితీ 12:29, 30
d నిర్గ 34:15, 16; ఎజ్రా 10:44
e నిర్గ 19:5, 6
f నెహె 13:1, 3
g నిర్గ 29:41
h సం 28:4, 5
i దాని 9:7
j సం 32:14; 2ది 29:6
k 2రా 10:32; 2ది 36:17
l 2రా 17:22, 23; 2రా 25:6, 7
m 2రా 17:20
n నెహె 9:32
o నెహె 9:31; కీర్త 138:7

**2వ వరుస**
a నెహె 9:36, 37
b ఎజ్రా 6:14; జెక 4:9
c ఎజ్రా 1:1-3
d లేవీ 18:24; ద్వితీ 12:30, 31; ద్వితీ 18:9-11
e నిర్గ 23:32; నిర్గ 34:15, 16; ద్వితీ 7:3, 4; యెహో 23:12, 13
f ద్వితీ 23:3, 6
g కీర్త 103:8, 10; విలా 3:22
h కీర్త 106:46
i ఎజ్రా 9:1; నెహె 13:23
j నెహె 9:33; దాని 9:7
k కీర్త 130:3; కీర్త 143:2

**9:2** *అక్ష., “పవిత్రమైన విత్తనం.”

**9:9** *లేదా “రాతి గోడ.”

10 ఎజ్రా సత్యదేవుని మందిరం ముందు
ప్రార్థిస్తూ,[a] పాపాల్ని ఒప్పుకుంటూ,
ఏడుస్తూ, సాష్టాంగపడుతుండగా, ఇశ్రాయేలు
పురుషులు, స్త్రీలు, పిల్లలు పెద్ద గుంపుగా అతని
చుట్టూ చేరారు. ప్రజలు కూడా విపరీతంగా
ఏడుస్తున్నారు. 2 అప్పుడు ఏలాము[b] కుమా
రుల్లో ఒకడైన యెహీయేలు[c] కుమారుడు షెకన్యా
ఎజ్రాతో ఇలా అన్నాడు: "మేము చుట్టుపక్కల
దేశాల స్త్రీలను పెళ్లి చేసుకుని మా దేవునికి నమ్మ
కద్రోహం చేశాం.[d] అయినా ఇశ్రాయేలీయులకు
ఇంకా ఆశ మిగిలేవుంది. 3 ఇప్పుడు మనం
యెహోవా నిర్దేశం ప్రకారం, మన దేవుని ఆజ్ఞల
పట్ల భయభక్తులున్న వాళ్ల నిర్దేశం ప్రకారం,[e]
ఈ భార్యలందర్నీ, వాళ్లకు పుట్టిన పిల్లల్ని పంపిం
చేలా మన దేవునితో ఒక ఒప్పందం* చేసు
కుందాం.[f] మనం ధర్మశాస్త్రం ప్రకారం నడుచు
కుందాం. 4 లే, ఈ బాధ్యత నీది; మేము నీకు
మద్దతిస్తాం. ధైర్యంగా ఉండి చర్య తీసుకో."
5 అప్పుడు ఎజ్రా లేచి, ఆ మాట ప్రకారం
చేసేలా యాజకుల, లేవీయుల, ఇశ్రాయేలీ
యులందరి ప్రధానులతో ఒట్టు వేయించాడు.[g]
వాళ్లు ఒట్టేశారు. 6 తర్వాత ఎజ్రా సత్యదే
వుని మందిరం ముందు నుండి లేచి, ఎల్యాషీబు
కుమారుడైన యెహోహానాను గదిలోకి* వెళ్లాడు.
ఎజ్రా అక్కడికి వెళ్లినా ఆహారం తినలేదు, నీళ్లు
తాగలేదు. ఎందుకంటే చెర నుండి తిరిగొచ్చిన
ప్రజల నమ్మకద్రోహాన్ని బట్టి అతను దుఃఖిస్తూనే
ఉన్నాడు.[h]

7 తర్వాత వాళ్లు, చెర నుండి తిరిగొచ్చిన
వాళ్లంతా యెరూషలేములో సమావేశమవ్వాలని
యూదా అంతటా, అలాగే యెరూషలేములో ఒక
ప్రకటన చేయించారు; 8 అధిపతుల, పెద్దల
నిర్ణయం ప్రకారం ఎవరైనా మూడు రోజుల్లో
రాకపోతే, ఆ వ్యక్తి వస్తువులన్నీ స్వాధీనం
చేసుకోబడతాయి;* చెర నుండి తిరిగొచ్చినవాళ్ల
సమాజం నుండి అతను వెలివేయబడతాడు.[i]
9 కాబట్టి యూదా, బెన్యామీను పురుషులం
దరూ మూడు రోజుల్లో, అంటే తొమ్మిదో నెల,
20వ రోజున యెరూషలేములో సమావేశ
మయ్యారు. ప్రజలందరూ సత్యదేవుని మందిర
ప్రాంగణంలో కూర్చున్నారు; పరిస్థితి ప్రాముఖ్య
తను బట్టి, భారీ వర్షాన్ని బట్టి వాళ్లు వణికిపో
తున్నారు.

10 అప్పుడు యాజకుడైన ఎజ్రా లేచి వాళ్లతో
ఇలా అన్నాడు: "విదేశీ స్త్రీలను పెళ్లి చేసు
కుని[a] మీరు నమ్మకద్రోహం చేశారు. అలా
మీరు ఇశ్రాయేలీయుల అపరాధాన్ని పెంచారు.
11 ఇప్పుడు మీ పూర్వీకుల దేవుడైన యెహోవా
ముందు మీ పాపాన్ని ఒప్పుకుని, ఆయన ఇష్ట
ప్రకారం నడుచుకోండి. చుట్టుపక్కల దేశాల
ప్రజల నుండి, ఈ విదేశీ భార్యల నుండి మిమ్మల్ని
మీరు వేరుపర్చుకోండి."[b] 12 దానికి అక్కడ
సమావేశమైన వాళ్లందరూ బిగ్గరగా ఇలా జవాబి
చ్చారు: "నువ్వు చెప్పినట్టు చేయడం మా బాధ్యత.
13 అయితే ప్రజలు చాలామంది ఉన్నారు, అంతే
కాదు ఇది వర్షాకాలం. కాబట్టి బయట నిలబ
డివుండడం సాధ్యం కాదు. పైగా ఇది ఒకట్రెండు
రోజుల్లో పూర్తయ్యే పని కాదు. ఎందుకంటే
ఈ విషయంలో పాపం చేసినవాళ్లు మాలో
చాలామంది ఉన్నారు. 14 కాబట్టి దయచేసి
సమాజమంతటి తరఫున మా అధిపతుల్ని ప్రాతి
నిధ్యం వహించనివ్వండి;[c] ఈ విషయంలో మా
దేవుని తీవ్రమైన కోపం మా మీద నుండి తొలగి
పోయేలా, మా నగరాల్లో విదేశీ స్త్రీలను పెళ్లి
చేసుకున్న వాళ్లందరూ ఆయా నగరాల పెద్దలతో,
న్యాయమూర్తులతో పాటు ఫలానా సమయానికి
రావాలి."

15 అయితే అశాహేలు కుమారుడైన యోనా
తాను, తిక్వా కుమారుడైన యహజ్యా దీనికి
అభ్యంతరం చెప్పారు. లేవీయులైన మెషుల్లాము,
షబ్బెతై[d] వాళ్లకు మద్దతు ఇచ్చారు. 16 కానీ
చెర నుండి తిరిగొచ్చినవాళ్లు మాత్రం ముందు
నిర్ణయించబడినట్టే చేశారు; యాజకుడైన ఎజ్రా,
అలాగే పేర్లు నమోదు చేయబడిన పూర్వీకుల
కుటుంబాల పెద్దలందరూ విషయాన్ని పరిశీలిం
చడానికి పదో నెల, మొదటి రోజున వేరుగా
సమావేశమయ్యారు; 17 వాళ్లు, మొదటి నెల
మొదటి రోజుకల్లా విదేశీ స్త్రీలను పెళ్లి చేసు
కున్న పురుషులందరి సంగతి పరిశీలించారు.
18 యాజకుల కుమారుల్లో కొంతమంది విదేశీ
స్త్రీలను పెళ్లి చేసుకున్నట్టు తేలింది.[e] వాళ్లెవ

---

10:3 *లేదా "నిబంధన." 10:6 *లేదా "భోజనశాలలోకి." 10:8 *లేదా "నిషేధించబడతాయి."

**10వ అధ్యా.**
a ఎజ్రా 9:5, 6
b ఎజ్రా 2:1, 7
c ఎజ్రా 10:26, 44
d ఎజ్రా 9:2
e ఎజ్రా 9:4
f 2రా 11:17; 2ది 29:10; 2ది 34:31
g నెహె 10:28-30
h ఎజ్రా 9:3, 4; దాని 9:3-5
i ఎజ్రా 7:26

**2వ వరుస**
a నెహె 13:23
b ద్వితీ 7:3, 4; నెహె 13:3; 2కొ 6:17
c ఎజ్రా 9:1
d నెహె 8:7; నెహె 11:16
e ఎజ్రా 9:1, 2; నెహె 13:28; యెహె 44:22; మలా 2:7, 8

రంటే: యేషూవ[a] కుమారుల్లో యెహోజా
దాకు కుమారుడు, అతని సహోదరులైన
మయశేయా, ఎలీయెజెరు, యారీబు, గెదల్యా.
**19** అయితే వాళ్లు తమ భార్యల్ని పంపించేస్తా
మని మాటిచ్చారు. వాళ్లు అపరాధులు కాబట్టి
తమ అపరాధం కోసం మంద నుండి ఒక పొట్టే
లును అర్పిస్తారు.[b]

**20** పాపం చేసిన మిగతావాళ్లు ఎవరంటే:
ఇమ్మేరు[c] కుమారుల్లో హనానీ, జెబద్యా;
**21** హారీము[d] కుమారుల్లో మయశేయా,
ఏలీయా, షెమయా, యెహీయేలు, ఉజ్జియా.
**22** పషూరు కుమారుల్లో[e] ఎల్యోయేనై, మయ
శేయా, ఇష్మాయేలు, నెతనేలు, యోజాబాదు,
ఎలాశా. **23** లేవీయుల్లో: యోజాబాదు, షిమీ,
కెలాయా (అంటే కెలిథా), పెతహయా, యూదా,
ఎలీయెజెరు; **24** గాయకుల్లో: ఎల్యాషీబు,
ద్వారపాలకుల్లో షల్లూము, తెలెము, ఊరి.

**25** ఇశ్రాయేలీయుల్లో: పరోషు కుమారుల్లో[f]
రమ్యా, యిజ్జీయా, మల్కీయా, మీయామిను, ఎలి
యాజరు, మల్కీయా, బెనాయా; **26** ఏలాము
కుమారుల్లో[g] మత్తన్యా, జెకర్యా, యెహీయేలు,[h]
అబ్దీ, యెరేమోతు, ఏలీయా; **27** జత్తూ కుమా
రుల్లో[i] ఎల్యోయేనై, ఎల్యాషీబు, మత్తన్యా, యెరే
మోతు, జాబాదు, అజీజా; **28** బేబై కుమా
రుల్లో[a] యెహోహానాను, హనన్యా, జబ్బయి,
అత్లాయి; **29** బానీ కుమారుల్లో మెషుల్లాము,
మల్లూకు, అదాయా, యాషూబు, షెయాలు, యెరే
మోతు; **30** పహత్మోయాబు కుమారుల్లో[b]
అద్నా, కెలాలు, బెనాయా, మయశేయా, మత్తన్యా,
బెసలేలు, బిన్నూయి, మనష్షే; **31** హారీము
కుమారుల్లో[c] ఎలీయెజెరు, ఇష్షీయా,
మల్కీయా,[d] షెమయా, షిమ్యోను, **32** బెన్యా
మీను, మల్లూకు, షెమర్యా; **33** హాషుము[e]
కుమారుల్లో మత్తెనై, మత్తత్తా, జాబాదు, ఎలీపే
లెటు, యెరేమై, మనష్షే, షిమీ; **34** బానీ
కుమారుల్లో మాద్దై, అమ్రాము, ఊయేలు,
**35** బెనాయా, బేదయా, కెలూహు, **36** వన్యా,
మెరేమోతు, ఎల్యాషీబు, **37** మత్తన్యా, మత్తెనై,
యహశావు; **38** బిన్నూయి కుమారుల్లో షిమీ,
**39** షెలెమ్యా, నాతాను, అదాయా, **40** మక్న
ద్బయి, షాషయి, షారాయి, **41** అజరేలు,
షెలెమ్యా, షెమర్యా, **42** షల్లూము, అమర్యా,
యోసేపు; **43** నెబో కుమారుల్లో యెహీ
యేలు, మత్తిత్యా, జాబాదు, జెబీనా, యద్దయి,
యోవేలు, బెనాయా. **44** వీళ్లందరూ విదేశీ
స్త్రీలను పెళ్లి చేసుకున్నవాళ్లు;[f] వీళ్లు తమ
భార్యల్ని వాళ్ల పిల్లలతో సహా పంపించేశారు.[g]

**10వ అధ్యా.**
a ఎజ్రా 2:1, 2 ఎజ్రా 3:2 జెక 6:11
b లేవీ 5:17, 18
c 1ది 24:3, 14 ఎజ్రా 2:1, 37
d 1ది 24:3, 8 ఎజ్రా 2:1, 39
e ఎజ్రా 2:1, 38
f ఎజ్రా 2:1, 3 నెహె 3:25
g ఎజ్రా 2:1, 7 ఎజ్రా 8:1, 7
h ఎజ్రా 10:2
i ఎజ్రా 2:1, 8

**2వ వరుస**
a ఎజ్రా 2:1, 11 ఎజ్రా 8:1, 11
b ఎజ్రా 2:1, 6
c ఎజ్రా 2:1, 32
d నెహె 3:11
e ఎజ్రా 2:1, 19 నెహె 8:4
f ద్వితీ 7:3, 4
g ఎజ్రా 10:16, 17

# నెహెమ్యా

## విషయసూచిక


1 యెరూషలేము నుండి వార్త (1-3)
నెహెమ్యా ప్రార్థన (4-11)

2 నెహెమ్యాను యెరూషలేముకు పంపడం (1-10)
నెహెమ్యా నగర ప్రాకారాల్ని పరిశీలించడం (11-20)

3 ప్రాకారాల్ని తిరిగి కట్టడం (1-32)

4 వ్యతిరేకత ఉన్నా పని ఆగలేదు (1-14)
ఆయుధాలు పట్టుకొని పని చేయడం (15-23)

5 నెహెమ్యా అన్యాయాన్ని అడ్డుకున్నాడు (1-13)
నెహెమ్యా నిస్వార్థ స్ఫూర్తి (14-19)

6 నిర్మాణ పనికి వ్యతిరేకత ఆగలేదు (1-14)
52 రోజుల్లో ప్రాకారం పూర్తయింది (15-19)

7 నగర ద్వారాలు, ద్వారపాలకులు (1-4)
చెర నుండి తిరిగొచ్చినవాళ్ల జాబితా (5-69)
ఆలయ సేవకులు (46-56)
సొలొమోను సేవకుల వంశస్థులు (57-60)
పని కోసం విరాళాలు (70-73)

8 ధర్మశాస్త్రాన్ని ప్రజలకు చదివి వివరించారు (1-12)

పర్ణశాలల పండుగ ఆచరించారు (13-18)

9 ప్రజలు పాపాల్ని ఒప్పుకున్నారు (1-38)

యెహోవా క్షమించే దేవుడు (17)

10 ప్రజలు ధర్మశాస్త్రాన్ని పాటిస్తామని చెప్పారు (1-39)

"మన దేవుని మందిరాన్ని మేము నిర్లక్ష్యం చేయం" (39)

11 యెరూషలేములో మళ్లీ ప్రజలు నివసించడం (1-36)

12 యాజకులు, లేవీయులు (1-26)

ప్రాకారాల్ని ప్రతిష్ఠించడం (27-43)

ఆలయ సేవకు మద్దతు (44-47)

13 నెహెమ్యా తీసుకొచ్చిన మరిన్ని మార్పులు (1-31)

పదోవంతు ఇవ్వాలి (10-13)

విశ్రాంతి రోజును అపవిత్రపర్చకూడదు (15-22)

విదేశీ స్త్రీలను పెళ్లిచేసుకోవడం తప్పు (23-28)


**1** ఇవి హకల్యా కుమారుడైన నెహెమ్యా*[a]
మాటలు: 20వ సంవత్సరం, కిస్లేవు#
నెలలో నేను షూషను△[b] కోటలో⊠ ఉన్నాను.
**2** అప్పుడు నా సహోదరుల్లో ఒకడైన హనానీ[c]
కొంతమంది మనుషులతో కలిసి యూదా నుండి
వచ్చాడు. నేను వాళ్లను చెర నుండి తిరిగొచ్చిన
మిగతా యూదుల[d] గురించి, యెరూషలేము
గురించి అడిగాను. **3** అందుకు వాళ్లు ఇలా
చెప్పారు: "చెర నుండి తిరిగొచ్చిన మిగిలినవాళ్లు
యూదా సంస్థానంలో ఘోరమైన పరిస్థితుల
మధ్య, అవమానాల మధ్య బ్రతుకుతున్నారు.[e]
యెరూషలేము ప్రాకారాలు పడిపోయాయి,[f]
దాని ద్వారాలు అగ్నితో కాల్చేయబడ్డాయి."[g]
**4** ఆ మాటలు వినగానే నేను కూర్చుని కొన్ని
రోజుల పాటు ఏడుస్తూ, దుఃఖిస్తూ, ఉపవాసం
ఉంటూ[h] పరలోక దేవుని ముందు ప్రార్థిస్తూ
ఉన్నాను. **5** నేను ఇలా ప్రార్థించాను: "పర
లోక దేవా, యెహోవా, సంభ్రమాశ్చర్యాలు
పుట్టించే గొప్ప దేవా, నిన్ను ప్రేమించి, నీ
ఆజ్ఞల్ని పాటించేవాళ్ల విషయంలో నువ్వు నీ

**1:1** *"'యా' ఓదారుస్తాడు" అని అర్థం. "యా" అనేది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం. #అనుబంధం B15 చూడండి. △లేదా "సూస." ⊠లేదా "రాజ భవనంలో; దుర్గంలో."

**1వ అధ్యా.**
a నెహె 5:14; నెహె 10:1
b ఎస్తే 1:2; దాని 8:2
c నెహె 7:2
d యిర్మీ 52:30
e 1రా 9:7; నెహె 9:36, 37; కీర్త 79:4
f 2రా 25:10
g నెహె 2:17; విలా 1:4
h 2ది 20:3; ఎజ్రా 8:21

**2వ వరుస**
a ద్వితీ 7:9; దాని 9:4
b లూకా 18:7
c 2ది 29:6; ఎజ్రా 9:6
d సం 36:13; ద్వితీ 12:1; నెహె 9:34
e కీర్త 106:6
f లేవీ 26:33; ద్వితీ 4:27
g ద్వితీ 30:1-4
h ద్వితీ 12:5; కీర్త 132:13

ఒప్పందాన్ని* నిలబెట్టుకుంటావు, వాళ్లమీద
విశ్వసనీయ ప్రేమ చూపిస్తావు.[a] **6** దయచేసి
నువ్వు చెవిపెట్టి, నా మీద దృష్టి ఉంచి నీ సేవకుడి
నైన నేను ఈ రోజు నీకు చేస్తున్న ప్రార్థనను ఆల
కించు. నీ సేవకులైన ఇశ్రాయేలీయుల గురించి
నేను రాత్రింబగళ్లు నీకు ప్రార్థిస్తున్నాను.[b] ఇశ్రా
యేలీయులు నీకు వ్యతిరేకంగా చేసిన పాపాల్ని
కూడా ఒప్పుకుంటున్నాను. నేనూ, నా తండ్రి
ఇంటివాళ్లూ పాపం చేశాం.[c] **7** నీ సేవకుడైన
మోషేకు నువ్వు ఇచ్చిన ఆజ్ఞల్ని, నియమాల్ని,
న్యాయనిర్ణయాల్ని పాటించకుండా[d] మేము
నిజంగా నీ ముందు చాలా చెడ్డగా ప్రవర్తించాం.[e]
**8** "నీ సేవకుడైన మోషేకు నువ్వు ఆజ్ఞా
పించిన ఈ మాటను* దయచేసి గుర్తుచేసుకో:
'ఒకవేళ మీరు నమ్మకద్రోహుల్లా ప్రవర్తిస్తే నేను
మిమ్మల్ని జనాల మధ్యకు చెదరగొడతాను.[f]
**9** కానీ మీరు నా దగ్గరికి తిరిగొచ్చి, నా ఆజ్ఞల్ని
పాటించి, వాటికి విధేయత చూపిస్తే, మీరు భూమి
అంచుల వరకు చెదిరిపోయినా సరే అక్కడి నుండి
మిమ్మల్ని సమకూరుస్తాను,[g] నా పేరును ఉంచ
డానికి నేను ఎంచుకున్న చోటుకు[h] మిమ్మల్ని
తీసుకొస్తాను.' **10** వాళ్లు నీ సేవకులు, నీ

**1:5** *లేదా "నిబంధనను." **1:8** *లేదా "నువ్వు ఇచ్చిన ఈ హెచ్చరికను."

ప్రజలు. నువ్వే నీ గొప్ప శక్తితో, బలమైన చేతితో
వాళ్లను విడిపించావు.[a] **11** యెహోవా, దయ
చేసి నీ సేవకుని ప్రార్థనను, నీ పేరుకు సంతో
షంగా భయపడే నీ సేవకుల ప్రార్థనను చెవిపెట్టి
విను; దయచేసి నేడు నీ సేవకుని పని సఫల
మయ్యేలా చేయి, రాజుకు నా మీద కనికరం కలి
గేలా చూడు."[b]

ఆ రోజుల్లో నేను రాజుకు గిన్నె అందించేవాణ్ణి.

**2** అర్తహషస్త రాజు పరిపాలన[c] 20వ
సంవత్సరం[d] నీసాను* నెలలో, రాజు
ముందు ద్రాక్షారసం ఉంచబడింది. ఎప్పటిలాగే
నేను ద్రాక్షారసం తీసుకుని రాజుకు అందిం
చాను.[e] నేను అంతకుముందు ఎప్పుడూ అతని
ముందు దిగులుగా లేను. **2** దాంతో రాజు
నాతో ఇలా అన్నాడు: "నువ్వు ఆరోగ్యంగానే
ఉన్నా ఎందుకింత దిగులుగా కనబడుతున్నావు?
నీ మనసులో ఏదో బాధ ఉంది, అందుకే దిగు
లుగా ఉన్నావు." అప్పుడు నేను చాలా భయ
పడ్డాను.

**3** నేను రాజుతో ఇలా అన్నాను: "రాజు దీర్ఘ
కాలం జీవించాలి! నా పూర్వీకుల సమా
ధులు ఉన్న నగరం పాడుబడివుంది, దాని
ద్వారాలు అగ్నితో కాల్చేయబడ్డాయి; అలాం
టప్పుడు నేను దిగులుగా ఎందుకు ఉండను?"[f]
**4** అప్పుడు రాజు, "నీకేం కావాలి?" అని అడి
గాడు. వెంటనే నేను పరలోక దేవునికి ప్రార్థన
చేసి,[g] **5** రాజుతో ఇలా అన్నాను: "రాజా, నీకు
ఇష్టమైతే, నీ సేవకుడి మీద నీ దయ ఉంటే,
నా పూర్వీకుల సమాధులు ఉన్న నగరాన్ని నేను
తిరిగి కట్టేలా నన్ను యూదాకు పంపించు."[h]
**6** ఆ సమయంలో రాణి రాజు పక్కనే కూర్చొని
వుంది. రాజు నన్ను, "నీ ప్రయాణానికి ఎంతకాలం
పడుతుంది? నువ్వు మళ్లీ ఎప్పుడు వస్తావు?"
అని అడిగాడు. అలా రాజు నన్ను పంపించడానికి
ఇష్టపడ్డాడు,[i] నేను ఇంతకాలమని రాజుతో
చెప్పాను.[j]

**7** తర్వాత నేను రాజుతో ఇలా అన్నాను:
"రాజుకు ఇష్టమైతే, నేను వాళ్ల ప్రాంతాల గుండా
సురక్షితంగా ప్రయాణించి యూదాకు చేరుకు
నేలా నది అవతలి ప్రాంత*[a] అధిపతులకు ఉత్త
రాలు రాయించి నాకు ఇవ్వాలి. **8** అలాగే
'మందిరపు కోట'[b] ద్వారాల కోసం, నగర ప్రాకా
రాల[c] కోసం, నేను ఉండబోయే ఇంటి కోసం
కలపను ఇచ్చేలా రాజు అడవిని చూసుకునే
ఆసాపుకు కూడా ఒక ఉత్తరం ఇవ్వాలి." నా
దేవుడు నాకు సహాయం చేశాడు కాబట్టి రాజు
వాటిని నాకు ఇచ్చాడు.[d]

**9** చివరికి నేను నది అవతలి ప్రాంత అధి
పతుల దగ్గరికి వచ్చి రాజు ఇచ్చిన ఉత్తరాల్ని
వాళ్లకు అందజేశాను. రాజు నాతోపాటు సైన్యా
ధిపతుల్ని, గుర్రపురౌతుల్ని కూడా పంపించాడు.
**10** హోరోనీయుడైన సన్బల్లటు,[e] అమ్మోనీయు
డైన[f] టోబీయా[g] అనే అధికారి* దాని గురించి
విన్నప్పుడు, ఇశ్రాయేలీయులకు మేలు చేయ
డానికి ఒక వ్యక్తి వచ్చాడని వాళ్లకు చాలా కోపం
వచ్చింది.

**11** నేను కొంతకాలం ప్రయాణించి యెరూ
షలేముకు వచ్చాను, అక్కడ మూడు రోజులు
ఉన్నాను. **12** రాత్రిపూట నేనూ, ఇంకొంత
మందీ లేచాం. యెరూషలేము విషయంలో ఏమి
చేయాలనే దాని గురించి నా దేవుడు నా
మనసులో పెట్టిన ఆలోచనను నేను ఎవ్వరికీ
చెప్పలేదు. నేను ఎక్కిన జంతువు తప్ప నా దగ్గర
వేరే ఏ జంతువూ లేదు. **13** నేను రాత్రిపూట
బయల్దేరి లోయ ద్వారం[h] గుండా పెద్ద పాము
ఊట ఎదుట నుండి బూడిద కుప్పల ద్వారానికి
వెళ్లాను. పడిపోయిన యెరూషలేము ప్రాకా
రాల్ని, అగ్నితో కాల్చేయబడిన దాని ద్వారాల్ని[i]
పరిశీలించాను. **14** తర్వాత, ఊట ద్వారం[j]
మీదుగా రాజు కోనేరు దగ్గరికి వెళ్లాను. నేను
ఎక్కిన జంతువు ముందుకు వెళ్లడానికి అక్కడ
సరిపడా స్థలం లేదు. **15** అయినా రాత్రివేళ
ప్రాకారాన్ని పరిశీలించుకుంటూ లోయ*[k]
పై దాకా వెళ్లాను. తర్వాత వెనక్కి తిరిగి, లోయ
ద్వారం గుండా తిరిగొచ్చాను.

**16** నేను ఎక్కడికి వెళ్లానో, ఏమి చేశానో ఉప
పాలకులకు తెలీదు. ఎందుకంటే యూదు

**1వ అధ్యా.**
a లేవీ 25:42; ద్వితీ 9:26, 29
b 1రా 8:49, 50; ఎజ్రా 7:6; కీర్త 106:46; సామె 21:1

**2వ అధ్యా.**
c ఎజ్రా 7:1; నెహె 13:6
d నెహె 1:1
e నెహె 1:11
f నెహె 1:2, 3
g 1స 1:13
h దాని 9:25
i నెహె 1:11
j నెహె 5:14; నెహె 13:6

**2వ వరుస**
a యెహో 1:4; ఎజ్రా 5:3
b నెహె 7:2
c నెహె 1:3
d ఎజ్రా 7:6; ఎజ్రా 7:21
e నెహె 4:1; నెహె 6:2
f నెహె 13:1
g నెహె 2:19; నెహె 4:3; నెహె 6:14; నెహె 13:7
h 2ది 26:9
i నెహె 1:3; విలా 1:4
j నెహె 3:15; నెహె 12:37
k 2స 15:23; యోహా 18:1

2:1 *అనుబంధం B15 చూడండి.

2:7 *ఇది యూఫ్రటీసు నదికి పడమటి వైపున్న ప్రాంతాల్ని సూచిస్తుంది. 2:10 *అక్ష., "సేవకుడు." 2:15 *లేదా "వాగు."

లకు, యాజకులకు, ప్రముఖులకు, ఉప పాల
కులకు, మిగతా పనివాళ్లకు నేను ఇంకా ఏమీ
చెప్పలేదు. **17** చివరికి నేను వాళ్లతో ఇలా
అన్నాను: "మనం ఎంత ఘోరమైన పరిస్థితిలో
ఉన్నామో, యెరూషలేము ఎలా పాడుబడిపో
యిందో, దాని ద్వారాలు ఎలా అగ్నితో కాల్చే
యబడ్డాయో మీరు చూస్తున్నారు. రండి, ఈ
అవమానం ఇకమీదట కొనసాగకుండా యెరూ
షలేము ప్రాకారాల్ని తిరిగి కడదాం." **18** ఆ
తర్వాత, నా దేవుడు ఎలా నాకు తోడుగా
ఉన్నాడో[a] వాళ్లకు చెప్పాను. అలాగే రాజు
నాతో చెప్పిన మాటలు[b] కూడా వాళ్లకు చెప్పాను.
దాంతో వాళ్లు, "పదండి, మనం కడదాం"
అన్నారు. కాబట్టి వాళ్లు మంచిపని కోసం ఒకరి
నొకరు ప్రోత్సహించుకున్నారు.*[c]

**19** హోరోనీయుడైన సన్బల్లటు, అమ్మోనీ
యుడైన[d] టోబీయా[e] అనే అధికారి,* అరబీయు
డైన[f] గెషెము అది విన్నప్పుడు వాళ్లు మమ్మల్ని
ఎగతాళి చేస్తూ,[g] "మీరేం చేస్తున్నారు? రాజు
మీద తిరుగుబాటు చేస్తున్నారా?"[h] అని అంటూ
మమ్మల్ని చిన్నచూపు చూశారు. **20** అయితే
నేను వాళ్లతో, "పరలోక దేవుడే మాకు విజ
యాన్ని ఇస్తాడు.[i] ఆయన సేవకులమైన మేము
లేచి కడతాం; కానీ మీకు యెరూషలేములో
వంతుగానీ, హక్కుగానీ, దాని చరిత్రలో భాగం
గానీ లేదు"[j] అన్నాను.

**3** ప్రధానయాజకుడైన ఎల్యాషీబు,[k] యాజ
కులైన అతని సహోదరులు లేచి గొర్రెల
ద్వారాన్ని[l] కట్టే పని మొదలుపెట్టారు. వాళ్లు
దాన్ని ప్రతిష్ఠించి,*[m] దాని తలుపుల్ని అమ
ర్చారు; వాళ్లు దాన్ని మేయా గోపురం[n] వరకు,
హనన్యేలు గోపురం[o] వరకు ప్రతిష్ఠించారు.
**2** వాళ్ల పక్కన యెరికోవాళ్లు[p] కట్టారు. వాళ్ల
పక్కన ఇమ్రీ కుమారుడైన జక్కూరు కట్టాడు.

**3** హస్సెనాయా కుమారులు చేపల
ద్వారాన్ని[q] కట్టారు; వాళ్లు దాని దూలాల్ని
అమర్చి,[r] దాని తలుపుల్ని, గడియల్ని, అడ్డ
గడియల్ని బిగించారు. **4** వాళ్ల పక్కన
హక్కోజు మనవడూ ఊరియా కుమారుడూ
అయిన మెరేమోతు[a] ప్రాకారాన్ని బాగుచే
శాడు, వాళ్ల పక్కన మెషేజబెయేలు కుమారుడైన
బెరెక్యా కుమారుడు మెషుల్లాము[b] బాగుచేశాడు.
వాళ్ల పక్కన బయనా కుమారుడైన సాదోకు బాగు
చేశాడు. **5** వాళ్ల పక్కన తెకోవీయులు[c] బాగు
చేశారు, కానీ వాళ్లలోని ప్రముఖులు తమ యజ
మానుల సేవలో పాలుపంచుకునేంత వినయం
చూపించలేదు.

**6** పాసెయ కుమారుడైన యోయాదా,
బెసోద్యా కుమారుడైన మెషుల్లాము పాత
నగర ద్వారాన్ని[d] బాగుచేశారు; వాళ్లు దాని
దూలాల్ని అమర్చి, దాని తలుపుల్ని, గడియల్ని,
అడ్డగడియల్ని బిగించారు. **7** వాళ్ల పక్కన
గిబియోనీయుడైన[e] మెలట్యా, మేరోనోతీయుడైన
యాదోను బాగుచేశారు. వీళ్లు గిబియోనుకు,
మిస్పాకు[f] చెందినవాళ్లు, అలాగే నది అవతలి
ప్రాంత*[g] అధిపతి అధికారం కింద ఉన్నవాళ్లు.
**8** వాళ్ల పక్కన హర్హయా కుమారుడైన ఉజ్జీ
యేలు అనే కంసాలి బాగుచేశాడు, అతని
పక్కన లేపనాలు చేసే* హనన్యా బాగుచేశాడు;
వాళ్లు యెరూషలేములో వెడల్పు గోడ[h] వరకు
రాళ్లు పరిచారు. **9** వాళ్ల పక్కన హూరు కుమా
రుడూ యెరూషలేము ప్రాంత సగభాగానికి అధి
పతీ అయిన రెఫాయా బాగుచేశాడు. **10** వాళ్ల
పక్కన హరూమపు కుమారుడైన యెదాయా
తన ఇంటి ఎదురుగా బాగుచేశాడు. అతని
పక్కన హషబ్నెయా కుమారుడైన హట్టూషు
బాగుచేశాడు.

**11** హారీము[i] కుమారుడైన మల్కీయా,
పహత్మోయాబు[j] కుమారుడైన హష్షూబు మరో
భాగాన్ని,* అలాగే పొయ్యిల గోపురాన్ని[k]
మరమ్మతు చేశారు. **12** వాళ్ల పక్కన హల్లో
హెషు కుమారుడూ యెరూషలేము ప్రాంత సగ
భాగానికి అధిపతీ అయిన షల్లూము తన
కూతుళ్లతో కలిసి బాగుచేశాడు.

**13** హానూను, జానోహ[l] నివాసులు లోయ
ద్వారాన్ని[m] మరమ్మతు చేశారు; వాళ్లు దాన్ని

**2:18** *అక్ష., "తమ చేతుల్ని బలపర్చుకు న్నారు." **2:19** *అక్ష., "సేవకుడు." **3:1** *లేదా "సమర్పించి."

**3:7** *ఇది యూఫ్రటీసు నదికి పడమటి వైపున్న ప్రాంతాల్ని సూచిస్తుంది. **3:8** *లేదా "పరిమళ ద్రవ్యాలు చేసే." **3:11** *లేదా "కొలిచిన భాగాన్ని."

**2వ అధ్యా.**
a ఎజ్రా 7:6, 28; నెహె 2:7, 8
b దాని 9:25
c హగ్గ 1:14
d నెహె 13:1, 2
e నెహె 6:14
f నెహె 4:7; నెహె 6:1, 2
g కీర్త 79:4
h నెహె 6:6
i కీర్త 127:1
j ఎజ్రా 4:1-3

**3వ అధ్యా.**
k నెహె 12:10; నెహె 13:4, 28
l యోహా 5:2
m నెహె 12:30
n నెహె 12:38, 39
o యిర్మీ 31:38; జెక 14:10
p ఎజ్రా 2:1, 34
q 2ది 33:1, 14; జెఫ 1:10
r నెహె 2:7, 8

**2వ వరుస**
a ఎజ్రా 8:33; నెహె 3:21
b నెహె 3:30; నెహె 6:17, 18
c నెహె 3:27; ఆమో 1:1
d నెహె 12:38, 39
e 2స 21:2
f 2ది 16:6; యిర్మీ 40:6
g ఆది 15:18
h నెహె 12:38
i ఎజ్రా 2:1, 32
j ఎజ్రా 2:1, 6
k నెహె 12:38
l యెహో 15:20, 34; నెహె 11:25, 30
m 2ది 26:9

కట్టి, దాని తలుపుల్ని, గడియల్ని, అడ్డగడి
యల్ని బిగించారు. వాళ్లు బూడిద కుప్పల
ద్వారం[a] వరకు 1,000 మూరల* ప్రాకా
రాన్ని మరమ్మతు చేశారు. **14** రేకాబు కుమా
రుడూ బేత్‌-హక్కెరెము[b] ప్రాంత అధిపతీ
అయిన మల్కీయా బూడిద కుప్పల ద్వారాన్ని
బాగుచేశాడు; అతను దాన్ని కట్టి, దాని తలు
పుల్ని, గడియల్ని, అడ్డగడియల్ని బిగించాడు.

**15** కొల్హోజె కుమారుడూ మిస్పా[c] ప్రాంత
అధిపతీ అయిన షల్లూను ఊట ద్వారాన్ని[d]
బాగుచేశాడు; అతను దాన్ని కట్టి, దానికి
పైకప్పు వేసి, తలుపుల్ని, గడియల్ని, అడ్డగ
డియల్ని బిగించాడు. ఇంకా అతను రాజు తోట[e]
పక్కనున్న కాలువ కోనేరు*[f] గోడను, దావీదు
నగరం[g] నుండి కిందికి వెళ్లే మెట్ల[h] వరకు
మరమ్మతు చేశాడు.

**16** అతని పక్కన అజ్బూకు కుమారుడూ
బేత్సూరు[i] ప్రాంత సగభాగానికి అధిపతీ
అయిన నెహెమ్యా బాగుచేశాడు; అతను దావీ
దుకు చెందిన సమాధుల ప్రాంతం[j] ఎదుటి నుండి
కృత్రిమ కోనేరు[k] వరకు, యోధుల ఇంటి వరకు
బాగుచేశాడు.

**17** అతని పక్కన బానీ కుమారుడైన
రెహూము పర్యవేక్షణలో లేవీయులు మరమ్మతు
చేశారు. అతని పక్కన కెయీలా[l] ప్రాంత సగ
భాగానికి అధిపతైన హషబ్యా తన ప్రాంతాన్ని
బాగుచేశాడు. **18** అతని పక్కన వాళ్ల సహో
దరులు బాగుచేశారు; హేనాదాదు కుమారుడూ
కెయీలా ప్రాంత సగభాగానికి అధిపతీ అయిన
బవ్వై వాళ్ల మీద పర్యవేక్షకుడిగా ఉన్నాడు.

**19** అతని పక్కన యేషూవ[m] కుమారుడూ
మిస్పాకు అధిపతీ అయిన ఏసెరు మరో
భాగాన్ని, అంటే ఆధార గోడ[n] దగ్గరున్న ఆయు
ధశాలకు ఎక్కే దారికి ఎదురుగా ఉన్న భాగాన్ని
మరమ్మతు చేశాడు.

**20** అతని పక్కన జబ్బయి[o] కుమారుడైన
బారూకు ఎంతో ఉత్సాహంగా పనిచేసి మరో
భాగాన్ని, అంటే ఆధార గోడ దగ్గర నుండి ప్రధాన
యాజకుడైన ఎల్యాషీబు[a] ఇంటి ముందు వరకు
బాగుచేశాడు.

**21** అతని పక్కన హక్కోజు కుమారు
డైన ఊరియా కుమారుడు మెరేమోతు[b] మరో
భాగాన్ని, అంటే ఎల్యాషీబు ఇంటి ముంగిటి నుండి
ఎల్యాషీబు ఇంటి చివరి వరకు బాగుచేశాడు.

**22** అతని పక్కన యొర్దాను ప్రాంతానికి*[c]
చెందిన యాజకులు బాగుచేశారు. **23** వాళ్ల
పక్కన బెన్యామీను, హష్షూబు తమ ఇళ్లకు ఎదు
రుగా బాగుచేశారు. వాళ్ల పక్కన అనన్యా
కుమారుడైన మయశేయా కుమారుడు అజర్యా
తన ఇంటి దగ్గర్లో బాగుచేశాడు. **24** అతని
పక్కన హేనాదాదు కుమారుడైన బిన్నూయి
మరో భాగాన్ని, అంటే అజర్యా ఇంటి దగ్గర
నుండి ఆధార గోడ[d] వరకు, మూల వరకు బాగు
చేశాడు.

**25** అతని పక్కన ఊజై కుమారుడైన
పాలాలు ఆధార గోడకు, కాపలాదారుల
ప్రాంగణం[e] దగ్గరున్న రాజభవనం[f] నుండి పైకి
లేచే గోపురానికి ఎదురుగా ఉన్న భాగాన్ని బాగు
చేశాడు; అతని పక్కన పరోషు[g] కుమారుడైన
పెదాయా మరమ్మతు చేశాడు.

**26** ఓపెలులో[h] నివసించిన ఆలయ సేవ
కులు*[i] తూర్పు వైపున నీటి ద్వారం[j] ఎదుటి
వరకు, బయటికి పొడుచుకు వచ్చిన గోపురం
వరకు బాగుచేశారు.

**27** వాళ్ల పక్కన తెకోవీయులు[k] మరో
భాగాన్ని, అంటే బయటికి పొడుచుకు వచ్చిన
మహా గోపురం ఎదుటి నుండి ఓపెలు గోడ వరకు
బాగుచేశారు.

**28** యాజకుల్లో ప్రతీ ఒక్కరు తమ ఇళ్ల
ముందు గుర్రపు ద్వారం[l] నుండి అవతలి భాగాన్ని
బాగుచేశారు.

**29** వాళ్ల పక్కన ఇమ్మేరు కుమారుడైన
సాదోకు[m] తన ఇంటి ఎదురుగా బాగుచేశాడు.
అతని పక్కన షెకన్యా కుమారుడూ తూర్పు
ద్వారం కాపలాదారుడూ[n] అయిన షెమయా
బాగుచేశాడు.

---

**3:13** *దాదాపు 445 మీటర్లు (1,460 అడుగులు). అనుబంధం B14 చూడండి. **3:15** *లేదా "షెలా కోనేరు."

**3:22** *లేదా "దగ్గర్లోని ప్రాంతానికి" అయ్యుంటుంది. **3:26** *లేదా "నెతీనీయులు." అక్ష., "ఇవ్వబడిన వాళ్లు."

---

**3వ అధ్యా.**

a నెహె 2:13
b యిర్మీ 6:1
c యెహో 18:21, 26
d నెహె 2:14; నెహె 12:37
e యిర్మీ 39:4
f యెష 22:9
g 2స 5:7
h నెహె 12:37
i యెహో 15:20, 58; 2ది 11:5-7
j 1రా 2:10; 2ది 16:13, 14
k నెహె 2:14
l యెహో 15:20, 44
m ఎజ్రా 2:1, 40
n 2ది 26:9; నెహె 3:24
o ఎజ్రా 10:28, 44

**2వ వరుస**

a నెహె 3:1; నెహె 13:4
b ఎజ్రా 8:33
c ఆది 13:10
d నెహె 3:19
e యిర్మీ 37:21
f 2స 5:11; నెహె 12:37
g ఎజ్రా 2:1, 3
h 2ది 27:1, 3; 2ది 33:1, 14; నెహె 11:21
i యెహో 9:3, 27; 1ది 9:2; ఎజ్రా 2:43-54; ఎజ్రా 8:17, 20
j నెహె 8:1; నెహె 12:37
k నెహె 3:5
l యిర్మీ 31:40
m నెహె 13:13
n 1ది 9:17, 18

30 అతని పక్కన షెలెమ్యా కుమారుడైన
హనన్యా, జాలాపు ఆరో కుమారుడైన హానూను
మరో భాగాన్ని బాగుచేశారు.

అతని పక్కన బెరెక్యా కుమారుడైన
మెషుల్లాము[a] తన పెద్ద గది ముందు బాగు
చేశాడు.

31 అతని పక్కన కంసాలి సమాజ సభ్యుడైన
మల్కీయా ఆలయ సేవకుల,*[b] వర్తకుల ఇంటి
వరకు, తనిఖీ ద్వారం ఎదురుగా, మూలనున్న
పై గది వరకు బాగుచేశాడు.

32 మూలనున్న పై గదికీ గొర్రెల ద్వారా
నికీ[c] మధ్య ఉన్న భాగాన్ని కంసాలులు, వర్త
కులు మరమ్మతు చేశారు.

**4** మేము ప్రాకారాన్ని తిరిగి కడుతున్నామని
విన్న వెంటనే సన్బల్లటుకు[d] కోపం
వచ్చింది, అతనికి అది ఏమాత్రం నచ్చలేదు.
అతను యూదుల్ని ఎగతాళి చేస్తూ ఉన్నాడు.
2 అతను తన సహోదరుల ముందు, సమ
రయ సైన్యం ముందు ఇలా అన్నాడు: "బలహీ
నులైన ఈ యూదులు ఏమి చేస్తున్నారు?
వాళ్లంతటవాళ్లే దాన్ని పూర్తి చేస్తారా? బలులు
అర్పిస్తారా? అదంతా ఒక్కరోజులోనే పూర్తవు
తుందా? దుమ్ము పట్టిన రాళ్లకుప్పల్లో ఉన్న
కాలిపోయిన రాళ్లకు వాళ్లు మళ్లీ ప్రాణం
పోస్తారా?"[e]

3 అతని పక్కనే నిలబడివున్న అమ్మోనీయు
డైన[f] టోబీయా[g] ఇలా అన్నాడు: "వాళ్లు కడు
తున్న దాని మీదికి ఒక నక్క ఎక్కినా చాలు వాళ్ల
రాతి గోడ పడిపోతుంది."

4 మా దేవా, ఆలకించు, ఎందుకంటే వాళ్లు
మమ్మల్ని చిన్నచూపు చూస్తున్నారు.[h] వాళ్ల
నిందల్ని వాళ్ల తలల మీదికే రప్పించు.[i] వాళ్లు
దోపుడుసొమ్ము అయ్యేలా, వేరే దేశంలో బందీ
లయ్యేలా చేయి. 5 వాళ్ల తప్పుల్ని కప్పేయకు,
వాళ్ల పాపాల్ని తుడిచేయకు. వాటిని నీ ముందు
నుండి తుడిచేయకు.[j] ఎందుకంటే వాళ్లు ప్రాకా
రాన్ని కట్టేవాళ్లను అవమానించారు.

6 కాబట్టి మేము ప్రాకారాన్ని కడుతూనే
ఉన్నాం. నగరం చుట్టూరా ప్రాకారం సగం ఎత్తు
వరకు కట్టబడింది. ప్రజలు మనసుపెట్టి పని
చేస్తూ ఉన్నారు.

7 సన్బల్లటు, టోబీయా,[a] అరబీయులు,[b]
అమ్మోనీయులు, అష్డోదీయులు[c] యెరూషలేము
ప్రాకారాల మరమ్మతు పని ముందుకు సాగు
తోందని, ప్రాకారంలోని పగుళ్లు మూసేయబడు
తున్నాయని విన్న వెంటనే వాళ్లకు చాలా
కోపమొచ్చింది. 8 వాళ్లంతా కలిసి యెరూష
లేముకు వచ్చి, దాని మీద యుద్ధం చేసి,
అక్కడ అలజడి సృష్టించాలని పథకం వేశారు.
9 కానీ మేము మా దేవునికి ప్రార్థించి, వాళ్ల నుండి
మమ్మల్ని మేము కాపాడుకోవడానికి పగలూ
రాత్రీ కాపలా పెట్టాం.

10 అయితే యూదావాళ్లు ఇలా అన్నారు:
"పనిచేసేవాళ్ల* బలం తగ్గిపోయింది, శిథిలాలు
ఇంకా చాలా ఉన్నాయి; మనం ప్రాకారాన్ని ఎప్ప
టికీ పూర్తి చేయలేం."

11 మా శత్రువులు మాత్రం ఇలా అంటూ
ఉన్నారు: "వాళ్లకు తెలిసేలోపే, వాళ్లు మనల్ని
చూసేలోపే, మనం వాళ్ల మధ్యకు వెళ్లి, వాళ్లను
చంపి, పని ఆపేద్దాం."

12 వాళ్ల దగ్గర్లో నివసిస్తున్న యూదులు
వచ్చినప్పుడల్లా, "వాళ్లు అన్నివైపుల నుండి మన
మీదికి వస్తారు" అని పదేపదే* మాతో అనేవాళ్లు.

13 కాబట్టి నేను ప్రాకారం వెనక చాలా
కిందికి ఉన్న రక్షణలేని స్థలాల దగ్గర కొంతమం
దిని కాపలా పెట్టాను. వాళ్లను కుటుంబాలవారీగా
వాళ్ల కత్తులతో, ఈటెలతో, విల్లులతో కాపలా
ఉంచాను. 14 వాళ్లు భయపడడం నేను చూసి
నప్పుడు వెంటనే లేచి ప్రముఖులతో,[d] ఉప
పాలకులతో, మిగతా ప్రజలతో ఇలా అన్నాను:
"వాళ్లకు భయపడకండి.[e] సంభ్రమాశ్చర్యాలు
పుట్టించే గొప్ప దేవుడైన యెహోవాను[f] గుర్తుచే
సుకోండి; మీ సహోదరుల కోసం, మీ కుమారుల
కోసం, మీ కూతుళ్ల కోసం, మీ భార్యల కోసం, మీ
ఇళ్ల కోసం పోరాడండి."

15 వాళ్లు చేస్తున్నది మాకు తెలిసిపోయిం
దని, సత్యదేవుడు వాళ్ల పథకాన్ని చెడగొట్టాడని

3:31 *లేదా "నెతీనీయుల." అక్ష., "ఇవ్వబడినవాళ్ల."

4:10 *లేదా "బరువులు మోసేవాళ్ల." 4:12 *అక్ష., "పదిసార్లు."

3వ అధ్యా.
a నెహె 6:17, 18
b నెహె 3:26
c నెహె 3:1
యోహా 5:2

4వ అధ్యా.
d నెహె 2:10
నెహె 6:1, 2
నెహె 13:28
e నెహె 4:10
f నెహె 13:1, 2
g నెహె 2:19
h కీర్త 123:3
i కీర్త 79:12
j యిర్మీ 18:23

2వ వరుస
a నెహె 4:3
b నెహె 2:19
c యెహో 13:2, 3
నెహె 13:23
d నెహె 13:17
e సం 14:9
ద్వితీ 20:3
యెహో 1:9
f ద్వితీ 7:21
ద్వితీ 10:17

మా శత్రువులు విన్నప్పుడు మాలో ప్రతీ ఒక్కరం
మా పని చేయడానికి ప్రాకారం దగ్గరికి తిరి
గెళ్లాం. **16** ఆ రోజు నుండి నా మనుషుల్లో
సగంమంది పని చేసేవాళ్లు.[a] ఇంకో సగంమంది
ఈటెల్ని, డాళ్లను, విల్లుల్ని, కవచాల్ని ధరించే
వాళ్లు. అధిపతులు[b] యూదా ఇంటివాళ్లందరికి
మద్దతిస్తూ వాళ్ల వెనక నిలబడేవాళ్లు. **17** ఆ
యూదులు ప్రాకారాన్ని కడుతున్నారు. బరువులు
మోసేవాళ్లు ఒక చేతితో పనిచేస్తూ ఇంకో చేతితో
ఆయుధం* పట్టుకున్నారు. **18** పనిచేసే ప్రతీ
ఒక్కరు తమ నడుముకు కత్తి కట్టుకున్నారు.
బూర* ఊదేవాడు[c] నా పక్కన నిలబడ్డాడు.

**19** తర్వాత నేను ప్రముఖులకు, ఉప పాల
కులకు, మిగతా ప్రజలకు ఇలా చెప్పాను:
"చేయాల్సిన పని చాలా ఉంది. ప్రాకారం మీద
మనం ఒకరికొకరం చాలా దూరంగా ఉన్నాం.
**20** మీరు బూర శబ్దం విన్నప్పుడు, మా దగ్గరికి
వచ్చేయండి. మన దేవుడు మన కోసం యుద్ధం
చేస్తాడు."[d]

**21** కాబట్టి మేము పని చేస్తూనే ఉన్నాం.
అదే సమయంలో, మిగతా సగంమంది తెల్లవారు
జాము నుండి నక్షత్రాలు కనిపించే వరకు ఈటెలు
పట్టుకొనివున్నారు. **22** అప్పుడు నేను ప్రజ
లతో, "ప్రతీ ఒక్కరు తనతన సహాయకునితో
కలిసి రాత్రి యెరూషలేము లోపలే గడపాలి,
వాళ్లు రాత్రిపూట మనకు కాపలా కాస్తారు,
పగలు పని చేస్తారు" అని చెప్పాను. **23** కాబట్టి
మాలో ఎవ్వరమూ, అంటే నేను గానీ, నా సహో
దరులు గానీ, నా సేవకులు[e] గానీ, నా వెన
కాల వచ్చిన కాపలాదారులు గానీ ఎప్పుడూ మా
బట్టల్ని తీసేయలేదు. ప్రతీ ఒక్కరం కుడిచేతితో
ఆయుధాల్ని పట్టుకునే ఉండేవాళ్లం.

**5** అయితే కొంతమంది పురుషులు, వాళ్ల
భార్యలు యూదులైన తమ సహోద
రుల మీద గట్టిగా ఫిర్యాదు చేశారు.[f] **2** కొంత
మంది, "మా కుమారులు, కూతుళ్లతో కలిపి
మేము చాలామందిమి ఉన్నాం. మేము బ్రతి
కుండాలంటే, తినడానికి మాకు ధాన్యం కావాలి"
అన్నారు. **3** ఇంకొంతమంది, "కరువు సమ
యంలో ధాన్యం కోసం మేము మా పొలాల్ని,
ద్రాక్షతోటల్ని, మా ఇళ్లను తాకట్టు పెడు
తున్నాం" అన్నారు. **4** మరికొంతమందేమో
ఇలా అన్నారు: "రాజుకు కప్పం కట్టడానికి మా
పొలాల్ని, ద్రాక్షతోటల్ని తాకట్టు పెట్టి డబ్బు
అప్పుతెచ్చుకున్నాం.[a] **5** మేమూ మా సహోద
రుల లాంటివాళ్లమే. మా పిల్లలు కూడా వాళ్ల
పిల్లల లాంటివాళ్లే; అయినా మేము మా కుమా
రుల్ని, కూతుళ్లను బానిసత్వానికి అప్పగించాల్సి
వచ్చింది. మా కూతుళ్లలో కొంతమంది ఇప్పటికే
బానిసలుగా ఉన్నారు.[b] కానీ ఈ విషయంలో
మేము ఏమీ చేయలేకపోతున్నాం. ఎందుకంటే
మా పొలాలు, మా ద్రాక్షతోటలు వేరేవాళ్ల చేతుల్లో
ఉన్నాయి."

**6** వాళ్ల ఫిర్యాదుల్ని, వాళ్ల మాటల్ని విన్న
ప్పుడు నాకు చాలా కోపం వచ్చింది. **7** నేను
సమస్య గురించి జాగ్రత్తగా ఆలోచించాను; ఈ
సమస్య గురించి ప్రముఖులతో, ఉప పాలకు
లతో మాట్లాడి, "మీలో ప్రతీ ఒక్కరు మీ సొంత
సహోదరుని దగ్గర వడ్డీ* వసూలు చేస్తున్నారు"[c]
అని మందలించాను.

అంతేకాదు, వాళ్ల గురించి నేను ఒక పెద్ద
సమావేశాన్ని ఏర్పాటు చేశాను. **8** నేను
వాళ్లతో, "దేశాలకు అమ్మేయబడిన మన సొంత
యూదా సహోదరుల్ని మేము సాధ్యమైనంత
వరకు విడిపించాం. అలాంటిది ఇప్పుడు మీరు
మీ సొంత సహోదరుల్ని అమ్మేస్తారా?[d] మేము
వాళ్లను మళ్లీ కొనాలా?" అన్నాను. దాంతో వాళ్ల
నోటి వెంట మాట రాలేదు, వాళ్లు మౌనంగా ఉండి
పోయారు. **9** తర్వాత నేను ఇలా అన్నాను:
"మీరు చేసే పని మంచిదికాదు. మీరు మన దేవు
నికి భయపడి[e] నడుచుకోవాలి కదా, అప్పుడే కదా
మన శత్రుదేశాల వాళ్లు మనల్ని నిందించకుండా
ఉంటారు. **10** అంతేకాదు నేనూ, నా సహోద
రులూ, నా సహాయకులూ వాళ్లకు డబ్బును,
ధాన్యాన్ని అప్పుగా ఇస్తున్నాం. దయచేసి మనం
వడ్డీకి ఇవ్వడం ఆపేద్దాం.[f] **11** దయచేసి ఈ
రోజే వాళ్ల పొలాల్ని, వాళ్ల ద్రాక్షతోటల్ని, వాళ్ల
ఒలీవ తోటల్ని, వాళ్ల ఇళ్లను అలాగే డబ్బులో,
ధాన్యంలో, కొత్త ద్రాక్షారసంలో, నూనెలో వాళ్ల

4:17 *లేదా "విసిరే ఆయుధం." 4:18 *అక్ష., "కొమ్ము."

5:7 *లేదా "అక్రమ వడ్డీ."

**4వ అధ్యా.**
a నెహె 5:16
b నెహె 11:1
c సం 10:9; 2ది 13:12
d ద్వితీ 1:30; యెహో 23:10
e నెహె 13:19

**5వ అధ్యా.**
f ద్వితీ 15:9

**2వ వరుస**
a ద్వితీ 28:15, 33; నెహె 9:36, 37
b నిర్గ 21:7; ద్వితీ 15:12
c నిర్గ 22:25; ద్వితీ 23:19; కీర్త 15:5; యెహె 22:12
d లేవీ 25:35; ద్వితీ 15:7, 8; యిర్మీ 34:8, 9
e లేవీ 25:36; నెహె 5:15
f యెహె 18:5, 8

దగ్గర వడ్డీగా వసూలు చేస్తున్న వందో వంతును*
మీరు వాళ్లకు తిరిగిచ్చేయండి.”[a]

12 దానికి వాళ్లు, “అవన్నీ మేము వాళ్లకు
తిరిగిచ్చేస్తాం. వాళ్లను ఇంకేమీ అడగం. సరిగ్గా
నువ్వు చెప్పినట్టే చేస్తాం” అన్నారు. అప్పుడు
నేను యాజకుల్ని పిలిపించి, తప్పుచేసినవాళ్లతో
ఒట్టు వేయించాను. 13 అంతేకాదు, నేను నా
వస్త్రపు మడతల్ని దులిపి ఇలా అన్నాను: “ఈ
వాగ్దానం నిలబెట్టుకోని ప్రతీ వ్యక్తిని సత్యదే
వుడు అతని ఇంటి నుండి, అతని ఆస్తి నుండి
ఈ విధంగా దులిపేయాలి. అతను ఈ విధంగా
దులిపేయబడాలి, అతని దగ్గర ఏమీ మిగల
కూడదు.” దానికి సమాజమంతా “ఆమేన్!”*
అన్నారు. వాళ్లు యెహోవాను స్తుతించారు.
ప్రజలు తాము ఒట్టేసినట్టే చేశారు.

14 అంతేకాదు, రాజు నన్ను యూదా
ప్రాంతంలో వాళ్ల అధిపతిగా[b] నియమించిన
రోజు నుండి, అంటే అర్తహషస్త రాజు పరిపాలన[c]
20వ సంవత్సరం[d] నుండి 32వ సంవత్సరం[e]
వరకు, 12 సంవత్సరాల పాటు నేను గానీ, నా
సహోదరులు గానీ అధిపతి ఆహార ఖర్చుల్ని
తీసుకోలేదు.[f] 15 కానీ నాకు ముందున్న అధి
పతులు ప్రజల మీద భారం మోపారు; వాళ్లు
రొట్టె, ద్రాక్షారసం కోసం ప్రతీరోజు 40 షెకెల్‌ల*
వెండిని ప్రజల దగ్గర వసూలు చేసేవాళ్లు. అంతే
కాదు, వాళ్ల సహాయకులు ప్రజల్ని అణచివే
శారు. కానీ నేను దేవునికి భయపడి[g] అలా
చేయలేదు.[h]

16 అంతేకాదు, నేను ప్రాకారాన్ని కట్టే
పనిలో కూడా సహాయం చేశాను, మేము ఒక్క
పొలం కూడా సంపాదించుకోలేదు;[i] నా సహాయ
కులంతా పని చేయడానికి అక్కడ సమకూడారు.
17 నాతోపాటు 150 మంది యూదులు,
ఉప పాలకులు, ఇంకా ఆయా దేశాల నుండి
మా దగ్గరికి వచ్చినవాళ్లు భోజనం చేసేవాళ్లు.
18 ప్రతీరోజు ఒక ఎద్దు, ఆరు మంచి గొర్రెలు,
కొన్ని పక్షులు నాకోసం* సిద్ధం చేయబడేవి.
ప్రతీ పది రోజులకు ఒకసారి అన్నిరకాల ద్రాక్షా
రసం మాకు పుష్కలంగా ఉండేది. అయినా అధి
పతి ఆహార ఖర్చులు నేను అడగలేదు. ఎందు
కంటే ప్రజలు అప్పటికే రాజు సేవలో భారాన్ని
మోస్తున్నారు. 19 నా దేవా, ఈ ప్రజల తర
ఫున నేను చేసినదానంతటిని బట్టి నన్ను గుర్తు
పెట్టుకొని ఆశీర్వదించు.[a]

6 సన్బల్లటు, టోబీయా,[b] అరబీయుడైన[c]
గెషెము, మా మిగతా శత్రువులు నేను
ప్రాకారాన్ని తిరిగి కట్టాననీ,[d] దానిలో పగుళ్లేవీ
మిగిలి లేవనీ వినగానే (కానీ ఆ సమయా
నికి నేను ఇంకా ద్వారాలకు తలుపులు బిగిం
చలేదు),[e] 2 సన్బల్లటు, గెషెము “రా, ఓనో[f]
లోయ మైదానం గ్రామాల్లో కలుసుకోవడానికి
మనం ఒక సమయాన్ని నిర్ణయించుకుందాం”
అని నాకు సందేశం పంపించారు. నిజానికి వాళ్లు
నాకు హాని చేయాలని కుట్ర పన్నుతున్నారు.
3 అందుకే నేను వాళ్ల దగ్గరికి సందేశకుల్ని
పంపించి ఇలా చెప్పాను: “నేను ఒక గొప్ప
పనిలో ఉన్నాను, అక్కడికి రాలేను. నేను ఈ
పని వదిలిపెట్టి మీ దగ్గరికి వస్తే, పని ఆగి
పోతుంది.” 4 వాళ్లు అదే సందేశాన్ని నాలుగు
సార్లు పంపారు, నేను ప్రతీసారి అదే జవాబు
ఇచ్చాను.

5 కాబట్టి సన్బల్లటు తన సహాయకునితో
అదే సందేశాన్ని ఐదోసారి పంపిస్తూ, తెరిచివున్న
ఒక ఉత్తరాన్ని అతని చేతికి ఇచ్చి పంపాడు.
6 అందులో ఇలా రాసివుంది: “నువ్వూ,
యూదులూ తిరుగుబాటు చేయడానికి కుట్ర
పన్నుతున్నారని[g] ఇతర దేశాలవాళ్లు చెప్పుకుం
టున్నారు, గెషెము[h] కూడా అదే అంటున్నాడు.
అందుకే నువ్వు ప్రాకారాన్ని కడుతున్నావు; ఈ
వార్తల్ని బట్టి నువ్వు వాళ్లకు రాజువు అవుతావని
తెలుస్తోంది. 7 అంతేకాదు, ‘యూదాలో ఒక
రాజు ఉన్నాడు!’ అని యెరూషలేము అంతటా నీ
గురించి ప్రకటించడానికి నువ్వు ప్రవక్తల్ని నియ
మించావు, ఇప్పుడు ఈ విషయాలు రాజుకు
తెలియజేయబడతాయి. కాబట్టి రా, మనం దీని
గురించి మాట్లాడుకుందాం.”

8 అయితే నేను అతనికి, “నువ్వు చెప్తున్నవా
టిలో ఒక్కటి కూడా నిజంకాదు. అవన్నీ నువ్వు

**5వ అధ్యా.**
a నెహె 5:3
b నెహె 10:1
c ఎజ్రా 8:1
d నెహె 2:1
e నెహె 13:6
f 1కొ 9:14, 15; 2థె 3:8
g నెహె 5:9
h 2కొ 11:9; 2కొ 12:14
i అపొ 20:33; 2కొ 12:17

**2వ వరుస**
a నెహె 13:14; కీర్త 18:24; యెష 38:3; మలా 3:16

**6వ అధ్యా.**
b నెహె 2:10; నెహె 4:3
c నెహె 2:19; నెహె 4:7
d దాని 9:25
e నెహె 3:1, 3
f 1ది 8:12; నెహె 11:31, 35
g ఎజ్రా 4:14, 15
h నెహె 2:19

**5:11** *లేదా “ఒక శాతాన్ని,” అంటే, నెలసరి వడ్డీని.
**5:13** *లేదా “అలాగే జరగాలి!” **5:15** *అప్పట్లో
ఒక షెకెల్ 11.4 గ్రాములతో సమానం. అనుబంధం B14
చూడండి. **5:18** *లేదా “నా ఖర్చుతో.”

ఊహించుకున్నవే” అని జవాబు పంపించాను.
**9** ఎందుకంటే వాళ్లందరూ మమ్మల్ని భయపెట్ట
డానికి ప్రయత్నించారు. వాళ్లు ఇలా అను
కున్నారు: “ఈ పనిలో వాళ్ల చేతులు బలహీన
మౌతాయి, ఆ పని పూర్తికాదు.”[a] అయితే నా
చేతుల్ని బలపర్చమని నేను ఇప్పుడు
ప్రార్థిస్తున్నాను.[b]

**10** తర్వాత నేను మహేతబేలు మనవడూ
దెలాయ్యా కుమారుడూ అయిన షెమయా ఇంటికి
వెళ్లాను. అక్కడ అతను బంధించబడివున్నాడు.
అతను, “మనం ఒక సమయం అనుకుని సత్య
దేవుని మందిరంలో, ఆలయం లోపల కలుసు
కొని ఆలయం తలుపుల్ని మూసేద్దాం; ఎందు
కంటే వాళ్లు రాత్రి నిన్ను చంపడానికి వస్తున్నారు”
అని అన్నాడు. **11** కానీ నేను, “నాలాంటి వ్యక్తి
పారిపోవచ్చా? నాలాంటి వ్యక్తి ఆలయం లోప
లికి వెళ్లి ప్రాణాలతో ఉండగలడా?[c] నేను వెళ్లను!”
అని అన్నాను. **12** దేవుడు అతన్ని పంపలేదు
కానీ, టోబీయా, సన్బల్లటులే[d] అతనికి డబ్బు
లిచ్చి నాకు వ్యతిరేకంగా అలా చెప్పించారని
అప్పుడు నాకు అర్థమైంది. **13** నన్ను భయ
పెట్టడానికి, నాతో పాపం చేయించడానికి వాళ్లు
అతనికి డబ్బులిచ్చారు. అప్పుడు నా పేరు పాడు
చేసి, నన్ను నిందించడానికి వాళ్ల దగ్గర ఆధారాలు
ఉంటాయి.

**14** నా దేవా, టోబీయాను,[e] సన్బల్లటును,
వాళ్లు చేసిన పనుల్ని తప్పకుండా గుర్తుం
చుకో. అలాగే నన్ను భయపెట్టాలని అదేప
నిగా ప్రయత్నించిన ప్రవక్త్రి నోవద్యాను, మిగతా
ప్రవక్తల్ని కూడా తప్పకుండా గుర్తుంచుకో.

**15** ఏలూలు* నెల, 25వ రోజున ప్రాకారం
పూర్తయింది. అది 52 రోజుల్లో పూర్తయింది.

**16** అది విని మా శత్రువులందరూ, దాన్ని
చూసి చుట్టుపక్కల దేశాల వాళ్లందరూ చాలా
సిగ్గుపడ్డారు.[f] ఈ పని మా దేవుని సహాయంతోనే
జరిగిందని వాళ్లు గ్రహించారు. **17** ఆ రోజుల్లో
యూదా ప్రముఖులు[g] టోబీయాకు ఎన్నో ఉత్త
రాలు పంపిస్తుండేవాళ్లు. టోబీయా వాటికి జవా
బిస్తుండేవాడు. **18** యూదాలోని చాలామంది
అతనికి మద్దతు ఇస్తామని ప్రమాణం చేశారు.

6:15 * అనుబంధం B15 చూడండి.

**6వ అధ్యా.**
a ఎజ్రా 4:4
b కీర్త 68:35
కీర్త 138:3
యెష 41:10
c సం 1:51
సం 18:7
2ది 26:18, 19
d నెహె 2:10
e నెహె 4:3, 4
f నెహె 4:7
కీర్త 129:5
g నెహె 5:7

**2వ వరుస**
a ఎజ్రా 2:1, 5
b నెహె 3:4
c నెహె 6:9
నెహె 6:10, 13

**7వ అధ్యా.**
d నెహె 2:17
నెహె 6:15
దాని 9:25
e నెహె 3:1,
6, 13
f 1ది 26:1
ఎజ్రా 2:1, 42
g 1ది 9:33
ఎజ్రా 2:1, 41
h ఎజ్రా 3:8
i నెహె 1:2
j నెహె 2:8
k నెహె 5:15
l నెహె 11:1
m 1ది 9:1
ఎజ్రా 2:59, 62
n 2రా 25:1
o 2రా 24:12, 14
యిర్మీ 52:15,
28
p ఎజ్రా 2:1
q ఎజ్రా 1:8, 11
జెక 4:9
మత్త 1:12
r ఎజ్రా 5:2
హగ్గ 1:14
జెక 3:1

ఎందుకంటే, టోబీయా ఆరహు[a] కుమారుడైన
షెకన్యాకు అల్లుడు; అలాగే టోబీయా కుమా
రుడైన యెహోహానాను, బెరెక్యా కుమారు
డైన మెషుల్లాము[b] కూతుర్ని పెళ్లి చేసుకున్నాడు.
**19** అంతేకాదు, వాళ్లు అతని గురించి నాకు
ఎప్పుడూ మంచి విషయాలు చెప్పేవాళ్లు, తర్వాత
నేను ఏమి అన్నానో అతనికి చెప్పేవాళ్లు. అప్పుడు
టోబీయా నన్ను భయపెట్టడానికి[c] ఉత్తరాలు
పంపేవాడు.

**7** ప్రాకారం తిరిగి కట్టబడగానే[d] నేను తలు
పుల్ని ఏర్పాటుచేశాను;[e] ద్వారపాలకుల్ని,[f]
గాయకుల్ని,[g] లేవీయుల్ని[h] నియమించాను.
**2** తర్వాత నా సహోదరుడైన హనానీని,[i] కోట[j]
అధిపతైన హనన్యాని యెరూషలేము మీద నియ
మించాను. ఎందుకంటే, హనన్యా ఎంతో నమ్మ
కస్థుడు, ఎంతోమంది కన్నా సత్యదేవునికి ఎక్కు
వగా భయపడేవాడు.[k] **3** నేను వాళ్లకు ఇలా
చెప్పాను: “మధ్యాహ్నం ఎండ వచ్చేంతవరకు
యెరూషలేము ద్వారాల్ని తెరవకూడదు, ద్వార
పాలకులు కాపలాగా నిలబడి ఉన్నప్పుడే తలు
పుల్ని మూసేసి, గడియ వేయాలి. యెరూషలేము
నివాసుల్ని కాపలాగా నియమించాలి. వాళ్లలో
ప్రతీ ఒక్కరు తమకు నియమించబడిన స్థానాల్లో
తమ ఇంటికి ఎదురుగా కాపలా కాయాలి.”
**4** ఇప్పుడు నగరం విశాలంగా, పెద్దగా ఉంది.
దానిలో కొంతమంది ప్రజలే ఉన్నారు,[l] ఇళ్లు ఇంకా
తిరిగి కట్టబడలేదు.

**5** కానీ ప్రముఖుల్ని, ఉప పాలకుల్ని,
ప్రజల్ని సమకూర్చి వాళ్లను వంశాల ప్రకారం
నమోదు చేయాలనే[m] ఆలోచనను నా దేవుడు
నా మనసులో పెట్టాడు. అప్పుడు నేను, మొదట
వచ్చినవాళ్ల వంశావళుల వివరాలున్న గ్రంథాన్ని
కనుగొన్నాను. అందులో నాకు ఈ వివరాలు కని
పించాయి:

**6** చెరలో నుండి తిరిగొచ్చిన సంస్థాన ప్రజలు
వీళ్లే. వీళ్లను బబులోను రాజైన నెబుకద్నెజరు[n]
చెరపట్టుకుపోయాడు,[o] వీళ్లు ఆ తర్వాత యెరూ
షలేముకు, యూదాకు, ప్రతీ ఒక్కరు తమతమ
నగరాలకు తిరిగొచ్చారు,[p] **7** వీళ్లు జెరుబ్బా
బెలు,[q] యేషూవ,[r] నెహెమ్యా, అజర్యా,
రయమ్యా, నహమానీ, మొర్దెకై, బిల్షాను,

మిస్పెరేతు, బిగ్వయి, నెహూము, బయనాతో
పాటు వచ్చారు.
ఆ ఇశ్రాయేలు పురుషుల సంఖ్య ఇది:[a]
**8** పరోషు వంశస్థులు 2,172 మంది; **9** షెఫట్య
వంశస్థులు 372 మంది; **10** ఆరహు వంశ
స్థులు 652 మంది; **11** పహత్మోయాబు[b]
వంశంలో యేషూవ, యోవాబు[c] వంశస్థులు
2,818 మంది; **12** ఏలాము[d] వంశస్థులు
1,254 మంది; **13** జత్తూ వంశస్థులు 845
మంది; **14** జక్కయి వంశస్థులు 760 మంది;
**15** బిన్నూయి వంశస్థులు 648 మంది;
**16** బేబై వంశస్థులు 628 మంది; **17** అజ్గాదు
వంశస్థులు 2,322 మంది; **18** అదొనీకాము
వంశస్థులు 667 మంది; **19** బిగ్వయి వంశ
స్థులు 2,067 మంది; **20** ఆదీను వంశస్థులు
655 మంది; **21** హిజ్కియా కుటుంబా
నికి చెందిన అటేరు వంశస్థులు 98 మంది;
**22** హాషుము వంశస్థులు 328 మంది;
**23** బెజయి వంశస్థులు 324 మంది;
**24** హారీపు వంశస్థులు 112 మంది; **25** గిబి
యోను[e] వంశస్థులు 95 మంది; **26** బేత్లెహే
మువాళ్లు, నెటోపావాళ్లు 188 మంది; **27** అనా
తోతువాళ్లు 128 మంది; **28** బేతజ్మావెతువాళ్లు
42 మంది; **29** కిర్యత్యారీము,[f] కెఫీరా, బెయే
రోతు నగరాలవాళ్లు 743 మంది; **30** రామా,
గెబా నగరాలవాళ్లు 621 మంది; **31** మిక్మషు
వాళ్లు 122 మంది; **32** బేతేలు,[g] హాయి నగరా
లవాళ్లు 123 మంది; **33** ఇంకో నెబోవాళ్లు 52
మంది; **34** ఇంకో ఏలాము వంశస్థులు 1,254
మంది; **35** హారీము వంశస్థులు 320 మంది;
**36** యెరికోవాళ్లు 345 మంది; **37** లోదు,
హాదీదు, ఓనో వంశస్థులు 721 మంది;
**38** సెనాయా వంశస్థులు 3,930 మంది.

**39** యాజకులు:[h] యేషూవ కుటుంబానికి
చెందిన యెదాయా వంశస్థులు 973 మంది;
**40** ఇమ్మేరు వంశస్థులు 1,052 మంది;
**41** పషూరు[i] వంశస్థులు 1,247 మంది;
**42** హారీము[j] వంశస్థులు 1,017 మంది.

**43** లేవీయులు:[k] హోదెవా వంశంలో
యేషూవ, కద్మీయేలు[l] వంశస్థులు 74 మంది.
**44** గాయకులు:[m] ఆసాపు[n] వంశస్థులు
148 మంది. **45** ద్వారపాలకులు:[a] షల్లూము
వంశస్థులు, అటేరు వంశస్థులు, టల్మోను వంశ
స్థులు, అక్కూబు[b] వంశస్థులు, హటీటా వంశ
స్థులు, షోబయి వంశస్థులు; మొత్తం 138 మంది.

**46** ఆలయ సేవకులు:*[c] జీహా, హశూపా,
టబ్బాయోతు వంశస్థులు, **47** కేరోసు, సీయహా,
పాదోను వంశస్థులు, **48** లెబానా, హగాబా,
షల్మయి వంశస్థులు, **49** హానాను, గిద్దేలు,
గహరు వంశస్థులు, **50** రెవాయా, రెజీను,
నెకోదా వంశస్థులు, **51** గజ్జాము, ఉజ్జా,
పాసెయ వంశస్థులు, **52** బేసాయి, మెయోనీం,
నెఫూషేసీము* వంశస్థులు, **53** బక్బూకు,
హకూపా, హర్హూరు వంశస్థులు, **54** బజ్లీతు,
మెహీదా, హర్షా వంశస్థులు, **55** బర్కోసు,
సీసెరా, తెమహు వంశస్థులు, **56** నెజీయహు,
హటీపా వంశస్థులు.

**57** సొలొమోను సేవకుల వంశస్థులు:[d]
సొటయి, సోపెరెతు, పెరూదా వంశస్థులు,
**58** యహలా, దర్కోను, గిద్దేలు వంశస్థులు,
**59** షెఫట్య, హట్టీలు, పొకెరెతు హజెబాయీము,
ఆమోను వంశస్థులు. **60** ఆలయ సేవ
కులు,*[e] సొలొమోను సేవకుల వంశస్థులు మొత్తం
392 మంది.

**61** తేల్మెలహు, తేల్హర్షా, కెరూబు, అద్దాను,
ఇమ్మేరు నుండి వచ్చినవాళ్లు తాము ఏ పూర్వీ
కుల కుటుంబానికి చెందినవాళ్లో రుజువు
చేసుకోలేకపోయారు; వాళ్లు ఇశ్రాయేలీయులని
నిరూపించుకోలేకపోయారు. వాళ్లు ఎవరంటే:[f]
**62** దెలాయ్యా వంశస్థులు, టోబీయా వంశ
స్థులు, నెకోదా వంశస్థులు; మొత్తం 642 మంది.
**63** యాజకుల్లో: హబాయ్యా వంశస్థులు,
హక్కోజు[g] వంశస్థులు, బర్జిల్లయి వంశస్థులు. ఈ
బర్జిల్లయి, గిలాదీయుడైన బర్జిల్లయి[h] కూతుళ్లలో
ఒకర్ని పెళ్లిచేసుకున్నాడు కాబట్టి అతనికి ఆ పేరు
వచ్చింది. **64** వీళ్లు తమ వంశావళిని నిర్ధారిం
చుకోవడానికి తమ కుటుంబాల పేర్లను గ్రంథాల్లో
వెతికారు, కానీ అవి కనిపించలేదు.

---

**7:46, 60** *లేదా "నెతీనీయులు." అక్ష., "ఇవ్వబడిన వాళ్లు." **7:52** *ఎజ్రా 2:50లో ఉన్న "నెపూసీము" ఇతనే.

**7వ అధ్యా.**
a ఎజ్రా 2:2-35
b ఎజ్రా 10:30, 44
c ఎజ్రా 8:1, 9
d ఎజ్రా 10:26, 44
e యెహో 11:19; 2స 21:2; నెహె 3:7
f 1స 7:2
g 1రా 12:32
h ఎజ్రా 2:36-39
i ఎజ్రా 10:22, 44
j 1ది 24:3, 8
k ఎజ్రా 2:40
l ఎజ్రా 3:9
m 1ది 25:7; ఎజ్రా 2:41
n 1ది 6:31, 39

**2వ వరుస**
a ఎజ్రా 2:42; నెహె 7:1
b 1ది 9:2, 17; నెహె 11:19; నెహె 12:25
c యెహో 9:3, 27; 1ది 9:2; ఎజ్రా 2:43-54; ఎజ్రా 2:58
d ఎజ్రా 2:55-58; నెహె 11:3
e యెహో 9:3, 27; నెహె 3:26
f ఎజ్రా 2:59-63
g 1ది 24:3, 10; నెహె 3:21
h 2స 17:27-29; 2స 19:31; 1రా 2:7

దాంతో వాళ్లు యాజకత్వానికి అనర్హు
లయ్యారు.*[a] 65 ఊరీము, తుమ్మీము[b] సహా
యంతో సంప్రదించే ఒక యాజకుడు వచ్చేవరకు
వాళ్లు అతి పవిత్రమైన వాటిని[c] తినకూడదని
అధిపతి*[d] వాళ్లకు చెప్పాడు.

66 సమాజం మొత్తం 42,360 మంది.[e]
67 వాళ్లతోపాటు 7,337 మంది దాసులు,
దాసురాళ్లు;[f] 245 మంది గాయనీ గాయ
కులు[g] కూడా ఉన్నారు. 68 వాళ్ల దగ్గర
736 గుర్రాలు, 245 కంచర గాడిదలు,
69 435 ఒంటెలు, 6,720 గాడిదలు ఉన్నాయి.

70 పూర్వీకుల కుటుంబాల పెద్దల్లో కొంత
మంది పనికోసం విరాళాలు ఇచ్చారు.[h] అధిపతి*
1,000 బంగారు ద్రక్మాలు,# 50 గిన్నెలు, యాజ
కులు ధరించే 530 పొడవాటి అంగీలు[i] ధనాగా
రానికి ఇచ్చాడు. 71 పూర్వీకుల కుటుంబాల
పెద్దల్లో కొంతమంది నిర్మాణానికి సంబంధించిన
ధనాగారానికి 20,000 బంగారు ద్రక్మాలు,
2,200 వెండి మినాలు* ఇచ్చారు. 72 మిగతా
ప్రజలు 20,000 బంగారు ద్రక్మాలు, 2,000
వెండి మినాలు, యాజకులు ధరించే 67 పొడ
వాటి అంగీలు ఇచ్చారు.

73 యాజకులు, లేవీయులు, ద్వారపాల
కులు, గాయకులు,[j] కొంతమంది ప్రజలు,
ఆలయ సేవకులు,* మిగతా ఇశ్రాయేలీయులం
దరూ తమతమ నగరాల్లో స్థిరపడ్డారు.[k] ఏడో
నెల వచ్చేసరికి[l] ఇశ్రాయేలీయులు తమ నగ
రాల్లో స్థిరపడ్డారు.[m]

# 8

అప్పుడు ప్రజలందరూ నీటి ద్వారం[n]
ఎదుట ఉన్న వీధిలో ఐక్యంగా సమకూ
డారు; వాళ్లు యెహోవా ఇశ్రాయేలీయులకు ఆజ్ఞా
పించిన మోషే ధర్మశాస్త్ర గ్రంథాన్ని[o] తీసుకు
రమ్మని శాస్త్రి* అయిన ఎజ్రాకు[a] చెప్పారు.
2 కాబట్టి యాజకుడైన ఎజ్రా ఏడో నెల[b] మొదటి
రోజున సమాజమంతటి ముందుకు, అంటే స్త్రీపు
రుషుల ముందుకు, విని అర్థంచేసుకోగల వాళ్లం
దరి ముందుకు ధర్మశాస్త్రాన్ని తీసుకొచ్చాడు.[c]
3 అతను నీటి ద్వారం ఎదుట ఉన్న వీధి ముందు
ఉదయం నుండి మధ్యాహ్నం వరకు స్త్రీపురు
షులకు, అర్థంచేసుకోగలిగే వాళ్లందరికీ ధర్మ
శాస్త్రాన్ని బిగ్గరగా చదివి వినిపించాడు.[d] ప్రజలు
ధర్మశాస్త్రంలోని విషయాల్ని శ్రద్ధగా విన్నారు.[e]
4 శాస్త్రి* అయిన ఎజ్రా ఆ సందర్భం కోసం
తయారు చేయబడిన చెక్క పీఠం మీద నిల
బడ్డాడు; అతని కుడివైపున మత్తిత్యా, షెమ,
అనాయా, ఊరియా, హిల్కీయా, మయశేయా;
అతని ఎడమవైపున పెదాయా, మిషాయేలు,
మల్కీయా,[f] హాషుము, హష్బద్దానా, జెకర్యా,
మెషుల్లాము నిలబడివున్నారు.

5 ప్రజలందరూ చూస్తుండగా ఎజ్రా
గ్రంథాన్ని తెరిచాడు; అతను ప్రజలందరికన్నా
ఎత్తులో నిలబడివున్నాడు. అతను దాన్ని తెరుస్తుం
డగా ప్రజలంతా లేచి నిలబడ్డారు. 6 తర్వాత
ఎజ్రా సత్యదేవుడూ గొప్పదేవుడూ అయిన
యెహోవాను స్తుతించాడు, అప్పుడు ప్రజలంతా
చేతులు పైకెత్తి, “ఆమేన్!* ఆమేన్!” అన్నారు.[g]
వాళ్లు మోకాళ్లూని తలలు వంచి యెహోవాకు
సాష్టాంగ నమస్కారం చేశారు. 7 ప్రజలు నిల
బడి ఉండగా, లేవీయులైన యేషూవ, బానీ,
షేరేబ్యా,[h] యామీను, అక్కూబు, షబ్బెతై,
హోదీయా, మయశేయా, కెలీటా, అజర్యా,
యోజాబాదు,[i] హానాను, పెలాయా ప్రజలకు
ధర్మశాస్త్రాన్ని వివరిస్తూ ఉన్నారు.[j] 8 వాళ్లు
ఆ గ్రంథాన్ని, అంటే సత్యదేవుని ధర్మశాస్త్రాన్ని
బిగ్గరగా చదువుతూ, దాన్ని స్పష్టంగా వివరిస్తూ,
ఆ మాటల అర్థాన్ని చెప్పారు. అలా వాళ్లు, చదు
వుతున్న దాన్ని అర్థం చేసుకోవడానికి ప్రజలకు
సహాయం చేశారు.[k]

9 ధర్మశాస్త్రంలోని మాటలు వింటున్న
ప్పుడు ప్రజలందరూ ఏడ్వడం మొదలుపె
ట్టారు. దాంతో అధిపతిగా* ఉన్న నెహెమ్యా,

---

7:64 *లేదా “అపవిత్రులు అవ్వడంవల్ల యాజకత్వం నుండి తొలగించబడ్డారు.” 7:65, 70; 8:9 *లేదా “తిర్షాతా,” సంస్థాన అధిపతికి ఉపయోగించే ఒక పారసీక బిరుదు. 7:70 #8.4 గ్రాముల పారసీక బంగారు డారిక్‌తో సమానమని భావించబడుతోంది. ఇది గ్రీకు లేఖనాల్లో ఉన్న ద్రక్మా కాదు. అనుబంధం B14 చూడండి. 7:71 *హీబ్రూ లేఖనాల్లో ఒక మినా 570 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి. 7:73 *లేదా “నెతీనీయులు.” అక్ష., “ఇవ్వబడిన వాళ్లు.”

8:1, 4 *లేదా “నకలు రాసే వ్యక్తి.” 8:6 *లేదా “అలాగే జరగాలి!”

---

**7వ అధ్యా.**
a సం 18:7
b నిర్గ 28:30; 1స 28:6
c లేవీ 2:3; సం 18:8, 9
d నెహె 8:9; నెహె 10:1
e ఎజ్రా 2:64-67
f లేవీ 25:44
g నిర్గ 15:21; 1స 18:6
h ఎజ్రా 2:68, 69
i లేవీ 6:10
j నెహె 7:1
k నెహె 11:20
l లేవీ 23:24, 27; 1రా 8:2; ఎజ్రా 3:1
m ఎజ్రా 2:70

**8వ అధ్యా.**
n నెహె 3:26; నెహె 12:37
o లేవీ 27:34; ద్వితీ 31:9; యెహో 1:8

**2వ వరుస**
a ఎజ్రా 7:6
b లేవీ 23:24; 1రా 8:2
c ద్వితీ 31:12; 2ది 17:8, 9; మలా 2:7
d అపొ 13:15; అపొ 15:21
e అపొ 16:14; అపొ 17:11
f నెహె 12:40, 42
g ద్వితీ 27:26
h నెహె 9:4
i ఎజ్రా 8:33; నెహె 11:16
j ద్వితీ 33:8, 10
k లూకా 24:27; అపొ 8:30, 31

యాజకుడూ శాస్త్రి* అయిన ఎజ్రా,[a] ప్రజ
లకు బోధిస్తున్న లేవీయులు ప్రజలందరికీ ఇలా
చెప్పారు: "ఈ రోజు మీ దేవుడైన యెహోవాకు
పవిత్రమైన రోజు.[b] మీరు దుఃఖించకండి, ఏడ్వ
కండి." 10 నెహెమ్యా వాళ్లకు ఇలా చెప్పాడు:
"మీరు వెళ్లి మంచి పదార్థాలు* తినండి, తియ్యనిది
తాగండి, ఏమీ లేనివాళ్లకు కొంత ఆహారం పంపిం
చండి;[c] ఎందుకంటే ఈ రోజు మన ప్రభువుకు
పవిత్రమైన రోజు, మీరు విచారంగా ఉండకండి;
ఎందుకంటే, యెహోవా ఇచ్చే సంతోషమే మీకు
బలమైన దుర్గం."# 11 అలాగే లేవీయులు
కూడా, "ఊరుకోండి! ఈ రోజు పవిత్రమైన రోజు,
విచారంగా ఉండకండి" అంటూ ప్రజలందర్నీ
ఓదార్చారు. 12 అప్పుడు ప్రజలందరూ తిన
డానికి, తాగడానికి, తమ ఆహారాన్ని ఇతరులతో
పంచుకోవడానికి, సంబరాలు చేసుకోవడానికి
వెళ్లిపోయారు.[d] ఎందుకంటే, వాళ్లకు వివరించ
బడిన విషయాలు వాళ్లకు అర్థమయ్యాయి.[e]

13 రెండో రోజు, పూర్వీకుల కుటుంబాల
పెద్దలందరూ, యాజకులు, లేవీయులు ధర్మ
శాస్త్రంలోని మాటల్ని ఇంకా లోతుగా అర్థం చేసు
కోవడానికి శాస్త్రి* అయిన ఎజ్రా చుట్టూ సమా
వేశమయ్యారు. 14 ఏడో నెలలో, పండుగ
సమయంలో ఇశ్రాయేలీయులు పర్ణశాలల్లో*
నివసించాలని[f] యెహోవా మోషే ద్వారా ఆజ్ఞా
పించినట్టు ధర్మశాస్త్రంలో రాయబడివుండడం
వాళ్లు కనుగొన్నారు. 15 అంతేకాదు, "రాయ
బడిన ప్రకారం పర్ణశాలల్ని కట్టుకోవడానికి
పర్వత ప్రాంతానికి వెళ్లి ఒలీవ, పైన్, గొంజి,
ఖర్జూర చెట్ల కొమ్మల్ని, ఇతర చెట్ల కొమ్మల్ని
పట్టుకురండి" అంటూ అన్ని నగరాల్లోనూ,
యెరూషలేము అంతటా చాటించాలని[g] వాళ్లు
అర్థం చేసుకున్నారు.

16 కాబట్టి ప్రజలు వెళ్లి తమ కోసం పర్ణ
శాలల్ని కట్టుకోవడానికి వాటిని తెచ్చుకున్నారు.
ప్రతీ ఒక్కరు తమ ఇళ్లమీద, తమ ఆవర
ణల్లో, సత్యదేవుని మందిరపు ప్రాంగణాల్లో,[h] నీటి
ద్వారపు[a] వీధిలో, ఎఫ్రాయిము ద్వారపు[b] వీధిలో
వాటిని కట్టుకున్నారు. 17 చెర నుండి తిరి
గొచ్చిన సమాజమంతా పర్ణశాలలు కట్టుకుని
వాటిలో నివసించారు. నూను కుమారుడైన
యెహోషువ[c] కాలం నుండి ఆ రోజు వరకు ఇశ్రా
యేలీయులు ఆ విధంగా జరుపుకోలేదు. అప్పుడు
వాళ్లు ఎంతో సంతోషించారు.[d] 18 మొదటి
రోజు నుండి చివరిరోజు వరకు ప్రతీరోజు సత్య
దేవుని ధర్మశాస్త్ర గ్రంథం చదవబడింది.[e] వాళ్లు
ఏడురోజులు పండుగను ఆచరించారు, ఎనిమిదో
రోజున నియమం ప్రకారం ప్రత్యేక సమావేశం
జరుపుకున్నారు.[f]

**9** ఆ నెల 24వ రోజున ఇశ్రాయేలీయులు
సమావేశమయ్యారు; వాళ్లు గోనెపట్ట కట్టు
కొని, తలమీద బూడిద పోసుకొని ఉపవాసం
ఉన్నారు.[g] 2 అప్పుడు ఇశ్రాయేలు వంశాల
వాళ్లు వేరే దేశాల వాళ్లందరి నుండి తమను
తాము ప్రత్యేకపర్చుకున్నారు,[h] వాళ్లు నిలబడి
తమ పాపాలు, తమ తండ్రుల పాపాలు ఒప్పు
కున్నారు.[i] 3 తర్వాత తాము ఉన్న చోట నిల
బడి దాదాపు మూడు గంటలపాటు తమ దేవు
డైన యెహోవా ధర్మశాస్త్ర గ్రంథాన్ని బిగ్గరగా
చదివారు;[j] మరో మూడు గంటలపాటు పాపాలు
ఒప్పుకుంటూ తమ దేవుడైన యెహోవాకు
సాష్టాంగపడుతూ ఉన్నారు.

4 యేషూవ, బానీ, కద్మీయేలు, షెబన్యా,
బున్నీ, షేరేబ్యా,[k] బానీ, కెనానీ లేవీయుల పీఠం
మీద నిలబడి[l] తమ దేవుడైన యెహోవాకు గట్టిగా
మొరపెట్టారు. 5 లేవీయులైన యేషూవ, కద్మీ
యేలు, బానీ, హషబ్నెయా, షేరేబ్యా, హోదీయా,
షెబన్యా, పెతహయా ఇలా అన్నారు: "నిలబడి,
మీ దేవుడైన యెహోవాను శాశ్వతకాలం* స్తుతిం
చండి.[m] దేవా, సమస్తమైన దీవెనకు, స్తుతికి
మించిన నీ మహిమగల పేరును వాళ్లు
స్తుతించాలి.

6 "నువ్వు మాత్రమే యెహోవావు;[n]
నువ్వు ఆకాశ మహాకాశాల్ని, వాటి సైన్యమం
తటినీ సృష్టించావు; భూమినీ దానిమీద ఉన్న
సమస్తాన్నీ, సముద్రాలనూ వాటిలో ఉన్న

**8వ అధ్యా.**
a ఎజ్రా 7:11
b లేవీ 23:24
c ఎస్తే 9:19
d కీర్త 126:1-3
e నెహె 8:8
f లేవీ 23:34, 42
ద్వితీ 16:13, 16
యోహా 7:2
g లేవీ 23:4
h 1రా 6:36
1రా 7:12
2ది 4:9
2ది 20:5

**2వ వరుస**
a నెహె 3:26
నెహె 8:1, 3
b 2రా 14:13
నెహె 12:38, 39
c యెహో 1:1
d ద్వితీ 16:14, 15
e ద్వితీ 31:10-12
f లేవీ 23:34, 36

**9వ అధ్యా.**
g యెహో 7:6
యోనా 3:5, 6
h ఎజ్రా 9:1, 2
నెహె 13:3
i లేవీ 26:40
ఎజ్రా 9:6
కీర్త 106:6
దాని 9:8
j నెహె 8:3, 8
k నెహె 8:7
l నెహె 8:4
m యిర్మీ 33:10, 11
n ద్వితీ 6:4

8:9 *లేదా "నకలు రాసే వ్యక్తి." 8:10 *అక్ష., "కొవ్వినవి." #లేదా "బలం." 8:13 *లేదా "నకలు రాసే వ్యక్తి." 8:14 *లేదా "తాత్కాలిక ఆశ్రయాల్లో."

9:5 *లేదా "శాశ్వతకాలం నుండి శాశ్వతకాలం వరకు."

సమస్తాన్నీ సృష్టించావు. నువ్వే వాటన్నిటినీ సజీ
వంగా ఉంచుతున్నావు, ఆకాశ సైన్యం నీకు వంగి
నమస్కారం చేస్తోంది. **7** అబ్రామును ఎంచు
కొని,[a] అతన్ని కల్దీయుల ప్రాంతమైన ఊరు
నుండి తీసుకొచ్చి[b] అతనికి అబ్రాహాము అని
పేరు పెట్టిన[c] సత్యదేవుడైన యెహోవావు
నువ్వే. **8** అతని హృదయం నీకు నమ్మకంగా
ఉందని నువ్వు చూశావు.[d] అందుకే నువ్వు కనా
నీయుల, హిత్తీయుల, అమోరీయుల, పెరిజ్జీ
యుల, యెబూసీయుల, గిర్గాషీయుల దేశాన్ని
అతనికీ, అతని సంతానానికీ* ఇస్తానని అత
నితో ఒప్పందం చేశావు;[e] నువ్వు నీతిమంతుడివి
కాబట్టి నీ వాగ్దానాల్ని నిలబెట్టుకున్నావు.

**9** “ఐగుప్తులో* మా పూర్వీకుల బాధల్ని
నువ్వు చూశావు,[f] ఎర్రసముద్రం దగ్గర వాళ్ల
మొర విన్నావు. **10** ఫరో, అతని సేవకులంతా,
అతని దేశంలోని ప్రజలంతా నీ ప్రజల పట్ల
గర్వంగా ప్రవర్తించారని[g] నీకు తెలుసు. అందుకే
నువ్వు వాళ్లకు వ్యతిరేకంగా సూచనలు, అద్భు
తాలు చేశావు;[h] ఈ రోజు వరకు నిలిచి
ఉండే గొప్ప పేరు తెచ్చుకున్నావు.[i] **11** వాళ్లు
సముద్రం గుండా పొడి నేల మీద దాటి
వెళ్లేలా వాళ్ల ముందు సముద్రాన్ని విడగొట్టావు.[j]
అల్లకల్లోలంగా ఉన్న నీళ్లలోకి రాయిని విసిరే
సినట్టు వాళ్లను తరిమేవాళ్లను అగాధ జలా
ల్లోకి విసిరేశావు.[k] **12** పగలు మేఘస్తంభంతో,
రాత్రుల్లు వాళ్లు వెళ్లాల్సిన దారిలో వెలుగు
ఇవ్వడానికి అగ్నిస్తంభంతో వాళ్లను నడిపించావు.[l]
**13** నువ్వు సీనాయి పర్వతం మీదికి దిగి
వచ్చి,[m] పరలోకం నుండి వాళ్లతో మాట్లాడావు.[n]
వాళ్లకు సరైన న్యాయనిర్ణయాల్ని, సత్యమైన*
నియమాల్ని, మంచి విధుల్ని, ఆజ్ఞల్ని ఇచ్చావు.[o]
**14** పవిత్రమైన నీ విశ్రాంతి రోజు*[p] గురించి
నువ్వు వాళ్లకు తెలియజేశావు. నీ సేవకు
డైన మోషే ద్వారా ఆజ్ఞల్ని, నియమాల్ని, ధర్మ
శాస్త్రాన్ని వాళ్లకు ఇచ్చావు. **15** వాళ్లు ఆక
లితో ఉన్నప్పుడు నువ్వు ఆకాశం నుండి వాళ్లకు
ఆహారం ఇచ్చావు,[q] వాళ్లకు దాహమేసినప్పుడు
బండ నుండి నీళ్లు రప్పించావు;[a] నువ్వు వాళ్లకు
ఇస్తానని వాగ్దానం చేసిన దేశంలోకి ప్రవేశిం
చమని, దాన్ని స్వాధీనం చేసుకోమని వాళ్లకు
చెప్పావు.

**16** “కానీ వాళ్లు, అంటే మా పూర్వీకులు
అహంకారంగా ప్రవర్తించారు,[b] మొండిగా తయా
రయ్యారు,[c] వాళ్లు నీ ఆజ్ఞలకు లోబడేవాళ్లు
కాదు. **17** వాళ్లు వినడానికి ఇష్టపడలేదు,[d]
వాళ్ల మధ్య నువ్వు చేసిన అసాధారణ కార్యాల్ని
వాళ్లు గుర్తుంచుకోలేదు; వాళ్లు మొండిగా తయారై,
ఐగుప్తు బానిసత్వంలోకి తిరిగెళ్లడానికి తమ మీద
ఒక నాయకుణ్ణి నియమించుకున్నారు.[e] కానీ
నువ్వు క్షమించడానికి సిద్ధంగా ఉండే దేవుడివి,
కనికరం,* కరుణ, ఓర్పు గలవాడివి,# ఎంతో
విశ్వసనీయ ప్రేమను△ చూపించేవాడివి;[f] అందుకే
నువ్వు వాళ్లను విడిచిపెట్టలేదు.[g] **18** వాళ్లు
తమకోసం పోతపోసిన ఒక దూడ విగ్రహాన్ని
చేసుకుని, ‘ఐగుప్తు నుండి మనల్ని బయటికి
తీసుకొచ్చిన మన దేవుడు ఇదే’ అని అన్నారు,[h]
వాళ్లు తమ పనులతో నిన్ను ఘోరంగా అవ
మానించారు. **19** అప్పుడు కూడా నువ్వు
గొప్ప కరుణ చూపించావు, వాళ్లను ఎడా
రిలో* విడిచిపెట్టలేదు.[i] పగలు వాళ్లను నడిపిం
చిన మేఘస్తంభం గానీ, రాత్రుల్లు వాళ్లు వెళ్లాల్సిన
దారిలో వెలుగిచ్చిన అగ్నిస్తంభం గానీ వాళ్ల
మీద నుండి వెళ్లిపోలేదు.[j] **20** వాళ్లు లోతైన
అవగాహనతో నడుచుకునేలా నువ్వు వాళ్లకు నీ
పవిత్రశక్తిని* ఇచ్చావు,[k] వాళ్లకు మన్నా ఇవ్వడం
ఆపలేదు.[l] వాళ్లు దాహంతో ఉన్నప్పుడు నీళ్లు
ఇచ్చావు.[m] **21** 40 సంవత్సరాలు ఎడారిలో
వాళ్లకు ఆహారం పెట్టావు.[n] వాళ్లకు ఏదీ తక్కువ
కాలేదు. వాళ్ల బట్టలు పాతబడి చిరిగిపోలేదు,[o]
వాళ్ల కాళ్లకు వాపు రాలేదు.

**22** “రాజ్యాల్ని, జనాల్ని వాళ్లకు అప్ప
గించి, దేశాన్ని కొంచెంకొంచెంగా వాళ్లకు పంచి
ఇచ్చావు.[p] అప్పుడు వాళ్లు హెష్బోను రాజైన
సీహోను ప్రాంతాన్ని, బాషాను రాజైన ఓగు
ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్నారు. **23** వాళ్ల

**9వ అధ్యా.**
a ఆది 12:1, 2
b ఆది 11:31
c ఆది 17:5
d ఆది 22:10-12
e ఆది 15:18
f నిర్గ 2:23-25 నిర్గ 3:7
g నిర్గ 5:2
h నిర్గ 7:3 ద్వితీ 6:22
i నిర్గ 9:16
j నిర్గ 14:21, 22
k నిర్గ 15:1, 5, 10
l నిర్గ 13:21 నిర్గ 14:19, 20
m నిర్గ 19:11
n ద్వితీ 4:10, 36
o ద్వితీ 4:8
p నిర్గ 16:29 నిర్గ 20:8-11 ద్వితీ 5:12-14
q నిర్గ 16:4

**2వ వరుస**
a నిర్గ 17:6
b సం 14:44
c ద్వితీ 9:6
d సం 14:11, 41
e సం 14:1, 4
f నిర్గ 34:6 సం 14:18
g ద్వితీ 4:31
h నిర్గ 32:1, 4
i సం 14:19, 20
j నిర్గ 40:38 సం 9:15
k సం 11:17, 25
l నిర్గ 16:14, 15
m సం 20:8
n నిర్గ 16:35 సం 14:33 ద్వితీ 2:7
o ద్వితీ 29:5
p యెహో 11:23

9:8 *అక్ష., “విత్తనానికీ.” 9:9 *లేదా “ఈజిప్తులో.” 9:13 *లేదా “నమ్మదగిన.” 9:14 *లేదా “సబ్బాతు.”

9:17 *లేదా “దయ.” #లేదా “కోప్పడే విషయంలో నిదానించేవాడివి.” △లేదా “ప్రేమపూర్వక దయను.” 9:19 *పదకోశం చూడండి. 9:20 *అక్ష., “మంచి పవిత్రశక్తి.”

పిల్లలు ఆకాశ నక్షత్రాలంతమంది అయ్యేలా
చేశావు.[a] తర్వాత నువ్వు, ఈ దేశంలోకి
ప్రవేశించి దీన్ని స్వాధీనం చేసుకోమని వాళ్ల
పూర్వీకులకు వాగ్దానం చేసిన దేశంలోకి వాళ్లను
తీసుకొచ్చావు.[b] **24** కాబట్టి వాళ్ల పిల్లలు ఆ
దేశంలోకి ప్రవేశించి, దాన్ని స్వాధీనం చేసు
కున్నారు.[c] నువ్వు ఆ దేశంలో నివసిస్తున్న కనా
నీయుల్ని వాళ్ల ముందు ఓడించి, వాళ్లకు నచ్చి
నట్టు చేసుకోవడానికి ఆ దేశ రాజుల్ని, జనాల్ని
వాళ్ల చేతికి అప్పగించావు. **25** వాళ్లు ప్రాకా
రాలుగల నగరాల్ని,[d] సారవంతమైన* దేశాన్ని[e]
స్వాధీనం చేసుకున్నారు. వాళ్లు అన్నిరకాల
మంచి వస్తువులు ఉన్న ఇళ్లను, అప్పటికే తవ్వి
ఉన్న బావుల్ని, ద్రాక్షతోటల్ని, ఒలీవ తోటల్ని,
విస్తారంగా ఉన్న పండ్ల చెట్లను స్వాధీనం
చేసుకున్నారు. కాబట్టి వాళ్లు తిని, తృప్తిపడి,
పుష్టినొంది, నీ గొప్ప మంచితనాన్ని బట్టి ఎంతో
సంతోషించారు.

**26** “అయితే తర్వాత వాళ్లు అవిధేయులై, నీ
మీద తిరుగుబాటు చేశారు,[f] నీ ధర్మశాస్త్రాన్ని
తిరస్కరించారు. వాళ్లను నీ దగ్గరికి తిరిగి
తీసుకురావడానికి హెచ్చరించిన నీ ప్రవక్తల్ని
చంపారు, వాళ్లు నిన్ను ఘోరంగా అవమా
నించారు.[g] **27** అందుకే నువ్వు వాళ్లను వాళ్ల
శత్రువుల చేతికి అప్పగించావు.[h] ఆ శత్రువులు
వాళ్లను బాధపెడుతూ వచ్చారు.[i] కానీ కష్టాల్లో
వాళ్లు నీకు మొరపెట్టినప్పుడల్లా నువ్వు పర
లోకం నుండి వినేవాడివి; నీ గొప్ప కరుణ వల్ల,
వాళ్ల శత్రువుల చేతిలో నుండి వాళ్లను రక్షించ
డానికి రక్షకుల్ని ఇచ్చేవాడివి.[j]

**28** “కానీ వాళ్లు ఉపశమనం పొందగానే
మళ్లీ నీ దృష్టిలో చెడ్డగా ప్రవర్తించేవాళ్లు,[k] నువ్వు
వాళ్లను వాళ్ల శత్రువుల చేతికి అప్పగించేవా
డివి. ఆ శత్రువులు వాళ్ల మీద అధికారం చెలా
యించేవాళ్లు.*[l] తర్వాత వాళ్లు మళ్లీ తిరిగొచ్చి
నీ సహాయం అర్థించేవాళ్లు;[m] నువ్వు పరలోకం
నుండి విని, నీ గొప్ప కరుణను బట్టి పదేపదే
వాళ్లను కాపాడుతూ వచ్చావు.[n] **29** వాళ్లు నీ
దగ్గరికి తిరిగొచ్చి నీ ధర్మశాస్త్రాన్ని పాటించా
లని నువ్వు వాళ్లను హెచ్చరించినా, వాళ్లు
గర్వంగా ప్రవర్తించి నీ ఆజ్ఞల్ని వినడానికి ఇష్టప
డలేదు;[a] వాళ్లు నీ విధులకు వ్యతిరేకంగా పాపం
చేశారు, నిజానికి వాటిని పాటించేవాళ్లకు అవి
జీవాన్ని ఇస్తాయి.[b] కానీ వాళ్లు మొండిగా తిరస్క
రించారు, తలబిరుసుగా తయారయ్యారు. వాళ్లు
వినడానికి ఇష్టపడలేదు. **30** ఎన్నో సంవత్స
రాల పాటు నువ్వు వాళ్ల విషయంలో ఓర్పు
చూపించావు.[c] నీ పవిత్రశక్తి ద్వారా నీ ప్రవక్తల
చేత వాళ్లను హెచ్చరిస్తూ వచ్చావు కానీ వాళ్లు
వినడానికి ఇష్టపడలేదు. చివరికి నువ్వు వాళ్లను
చుట్టుపక్కల దేశాలవాళ్లకు అప్పగించావు.[d]
**31** నీ గొప్ప కరుణ వల్ల నువ్వు వాళ్లను పూర్తిగా
నాశనం చేయలేదు,[e] విడిచిపెట్టలేదు. ఎందు
కంటే నువ్వు కనికరం,* కరుణ గల దేవుడివి.[f]

**32** “అయితే ఇప్పుడు, మా దేవా, గొప్ప
దేవా, బలమైన దేవా, సంభ్రమాశ్చర్యాలు పుట్టించే
దేవా, నీ ఒప్పందాన్ని నిలబెట్టుకొని విశ్వసనీయ
ప్రేమ చూపించిన దేవా,[g] అష్షూరు రాజుల[h]
కాలం నుండి ఈ రోజు వరకు మా మీదికి,
మా రాజుల మీదికి, మా అధిపతుల మీదికి,
మా యాజకుల[i] మీదికి, మా ప్రవక్తల[j]
మీదికి, మా పూర్వీకుల మీదికి, నీ ప్రజలందరి
మీదికి వచ్చిన కష్టాలన్నిటినీ మర్చిపోకు.
**33** ఇవన్నీ మా మీదికి వచ్చినా సరే నువ్వు
మాత్రం నీతిమంతుడివే; ఎందుకంటే నువ్వు నమ్మ
కంగా ప్రవర్తించావు, మేమే చెడ్డగా ప్రవర్తించాం.[k]
**34** మా రాజులు, అధిపతులు, యాజకులు,
పూర్వీకులు నీ ధర్మశాస్త్రాన్ని పాటించలేదు; నీ
ఆజ్ఞల్ని గానీ, నువ్వు హెచ్చరించడానికి ఇచ్చిన
జ్ఞాపికల్ని* గానీ వాళ్లు పట్టించుకోలేదు.
**35** వాళ్లు తమ రాజ్యంలో ఉండి, నువ్వు వాళ్లకు
దయచేసిన విస్తారమైన మంచితనాన్ని ఆనం
దిస్తూ, నువ్వు వాళ్లకు ఇచ్చిన విశాలమైన, సార
వంతమైన* దేశంలో నివసించినప్పుడు కూడా
వాళ్లు నిన్ను సేవించలేదు,[l] తమ చెడు ప్రవర్తన
నుండి పక్కకు మళ్లలేదు. **36** అందుకే ఇప్పుడు
మేము దాసులుగా ఉన్నాం;[m] ఆ దేశ ఫలాల్ని,
దాని మంచి పదార్థాల్ని తినమని నువ్వు మా

**9వ అధ్యా.**
a ఆది 15:1, 5
b ఆది 12:7; ఆది 26:3
c యెహో 21:43
d ద్వితీ 3:4, 5
e ద్వితీ 8:7-9
f ద్వితీ 31:20; ద్వితీ 32:15; న్యా 2:12
g 2రా 21:11; కీర్త 106:38
h న్యా 2:14
i ద్వితీ 31:17
j న్యా 2:18; న్యా 3:9, 15; 1స 12:11; 2రా 13:4, 5
k న్యా 2:19
l న్యా 4:1, 2; న్యా 6:1
m న్యా 6:6
n కీర్త 106:43-45

**2వ వరుస**
a 2రా 17:13, 14; 2ది 24:19
b లేవీ 18:5
c రోమా 10:21
d 2ది 36:15, 16; యెష 42:24
e యోహా 14:22
f నిర్గ 34:6; ద్వితీ 4:31
g ద్వితీ 7:9; దాని 9:4
h 2రా 17:6
i యిర్మీ 34:18-20
j విలా 4:13, 14
k దాని 9:5
l ద్వితీ 28:47; ద్వితీ 32:15
m ద్వితీ 28:48; ఎజ్రా 9:9

9:25, 35 *లేదా “సమృద్ధిగల.” 9:28 *లేదా “వాళ్లను నలగ్గొట్టేవాళ్లు.”

9:31 *లేదా “దయ.” 9:34 *లేదా “హెచ్చరికల్ని.”

పూర్వీకులకు ఇచ్చిన దేశంలో మేము దాసులుగా
ఉన్నాం. 37 మా పాపాల వల్ల, ఈ దేశంలోని
విస్తారమైన పంట నువ్వు మా మీద ఉంచిన రాజు
లకే వెళ్తోంది.[a] వాళ్లు మా మీద, మా పశువుల
మీద ఇష్టమొచ్చినట్టు ఏలుతున్నారు. మేము పెద్ద
కష్టంలో ఉన్నాం.

38 “అందుకే దీనంతటినీ దృష్టిలో పెట్టు
కొని, మేము రాతపూర్వకంగా ఒక స్థిరమైన
ఒప్పందం చేస్తున్నాం;[b] మా అధిపతులు, లేవీ
యులు, యాజకులు దానిమీద ముద్ర వేసి
ధృవీకరించారు.”[c]

**10** దానిమీద ముద్ర వేసి ధృవీకరించిన
వాళ్లు[d] ఎవరంటే: అధిపతీ* హకల్యా
కుమారుడూ అయిన నెహెమ్యా, సిద్కియా,
2 శెరాయా, అజర్యా, యిర్మీయా, 3 పషూరు,
అమర్యా, మల్కీయా, 4 హట్టూషు, షెబన్యా,
మల్లూకు, 5 హారీము,[e] మెరేమోతు, ఓబద్యా,
6 దానియేలు,[f] గిన్నెతోను, బారూకు, 7 మెషు
ల్లాము, అబీయా, మీయామిను, 8 మయజ్యా,
బిల్గయి, షెమయా; వీళ్లు యాజకులు.

9 ముద్ర వేసిన లేవీయులు ఎవరంటే:
అజన్యా కుమారుడైన యేషూవ, హేనాదాదు
కుమారుల్లో బిన్నూయి, కద్మీయేలు,[g]
10 వాళ్ల సహోదరులైన షెబన్యా, హోదీయా,
కెలీటా, పెలాయా, హానాను, 11 మీకా,
రెహోబు, హషబ్యా, 12 జక్కూరు, షేరేబ్యా,[h]
షెబన్యా, 13 హోదీయా,బానీ,బెనీను.

14 ముద్ర వేసిన ప్రజల పెద్దలు ఎవరంటే:
పరోషు, పహత్మోయాబు,[i] ఏలాము, జత్తూ,
బానీ, 15 బున్నీ, అజ్గాదు, బేబై, 16 అదో
నీయా, బిగ్వయి, ఆదీను, 17 అటేరు, హిజ్కియా,
అజ్జూరు, 18 హోదీయా, హాషుము, బెజయి,
19 హారీపు, అనాతోతు, నేబై, 20 మగ్పీ
యాషు, మెషుల్లాము, హెజీరు, 21 మెషేజ
బెయేలు, సాదోకు, యద్దూవ, 22 పెలట్యా,
హానాను, అనాయా, 23 హోషేయ, హనన్యా,
హష్షూబు, 24 హల్లోహెషు, పిల్హా, షోబేకు,
25 రెహూము, హషబ్నా, మయశేయా,
26 అహీయా, హానాను, ఆనాను,
27 మల్లూకు, హారీము, బయనా.

10:1 *లేదా “తిర్షాతా,” సంస్థాన అధిపతికి ఉపయోగించే ఒక పారసీక బిరుదు.

9వ అధ్యా.
a ద్వితీ 28:15, 33
నెహె 5:4
b 2రా 23:3
2ది 15:12
ఎజ్రా 10:3
c నెహె 10:28, 29

10వ అధ్యా.
d నెహె 9:38
e ఎజ్రా 2:1, 39
f ఎజ్రా 8:1, 2
g ఎజ్రా 3:9
నెహె 12:8
h నెహె 12:24
i నెహె 7:6, 11

2వ వరుస
a నెహె 8:1
నెహె 9:2
b నిర్గ 34:15, 16
ద్వితీ 7:3, 4
c నిర్గ 12:16
సం 29:1, 12
d నిర్గ 20:10
e నిర్గ 23:10, 11
లేవీ 25:4, 5
f ద్వితీ 15:1-3
g నిర్గ 30:13
h లేవీ 24:5-7
i నిర్గ 29:40, 41
j సం 28:9
k సం 28:11-13
1ది 23:31
l ద్వితీ 16:16
m లేవీ 16:15

28 మిగతా ప్రజలు, అంటే యాజకులు, లేవీ
యులు, ద్వారపాలకులు, గాయకులు, ఆలయ
సేవకులు,* సత్యదేవుని ధర్మశాస్త్రాన్ని పాటించ
డానికి చుట్టుపక్కల దేశాల ప్రజల నుండి తమను
తాము ప్రత్యేకపర్చుకున్న ప్రతీ ఒక్కరు,[a] వాళ్ల
భార్యలు, వాళ్ల కుమారులు, కూతుళ్లు, జ్ఞానం,
అవగాహన# ఉన్న వాళ్లందరూ 29 తమ
సహోదరులతో, ప్రముఖులతో కలిసి, సత్య
దేవుడు తన సేవకుడైన మోషే ద్వారా ఇచ్చిన
సత్యదేవుని ధర్మశాస్త్రం ప్రకారం నడుచుకుంటా
మని, మన ప్రభువైన యెహోవా ఆజ్ఞలన్నిటినీ,
ఆయన న్యాయనిర్ణయాల్ని, ఆయన విధుల్ని
జాగ్రత్తగా పాటిస్తామని ప్రమాణం చేశారు.
అలా చేయకపోతే తమ మీదికి శాపం రావా
లని ఒట్టు పెట్టుకున్నారు. 30 మేము మా
కూతుళ్లను దేశాల ప్రజలకు ఇచ్చి పెళ్లి చేయం,
వాళ్ల కూతుళ్లను మా కుమారుల కోసం తీసుకోం.[b]

31 దేశాల ప్రజలు విశ్రాంతి రోజున వస్తు
వుల్ని, అన్నిరకాల ధాన్యాన్ని అమ్మడానికి
తెస్తే, విశ్రాంతి రోజున[c] గానీ పవిత్రమైన మరో
రోజున[d] గానీ వాళ్ల దగ్గర ఏమీ కొనం. ఏడో
సంవత్సరం భూమిని సాగుచేయం,[e] అప్పులన్నీ
మాఫీ చేస్తాం.[f]

32 అంతేకాదు, మన దేవుని మందిర
సేవ కోసం ప్రతీ ఒక్కరు ప్రతీ సంవత్సరం
షెకెల్‌లో* మూడో వంతు ఇవ్వాలని[g] మాకు
మేమే నియమం పెట్టుకున్నాం; 33 సముఖపు
రొట్టెల*[h] కోసం, క్రమంగా అర్పించే ధాన్యార్పణ[i]
కోసం, విశ్రాంతి రోజుల్లో,[j] అమావాస్య రోజుల్లో[k]
క్రమంగా అర్పించే దహనబలి కోసం, నియ
మిత పండుగల[l] కోసం, పవిత్రమైన వాటి కోసం,
ఇశ్రాయేలీయులకు ప్రాయశ్చిత్తం చేయడానికి
పాపపరిహారార్థ బలుల[m] కోసం, మన దేవుని
మందిర పనంతటి కోసం అలా ఇవ్వాలనుకున్నాం.

34 అంతేకాదు, ధర్మశాస్త్రంలో రాసివున్న
ప్రకారం ప్రతీ సంవత్సరం నియమిత కాలాల్లో,

10:28 *లేదా “నెతీనీయులు.” అక్ష., “ఇవ్వబడిన వాళ్లు.” #లేదా “అర్థం చేసుకునే వయసు” అయ్యుంటుంది. 10:32 *అప్పట్లో ఒక షెకెల్ 11.4 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి. 10:33 *లేదా “సన్నిధి రొట్టెలు.”

మన దేవుడైన యెహోవా బలిపీఠం మీద దహిం
చడం కోసం[a] యాజకులు, లేవీయులు, ప్రజలు
పూర్వీకుల కుటుంబాల వారీగా మన దేవుని
మందిరానికి తీసుకురావాల్సిన కలప గురించి
మేము చీట్లు* వేశాం. **35** అలాగే మేము ప్రతీ
సంవత్సరం మా భూముల పంటల్లో ప్రథమ
ఫలాల్ని, అన్నిరకాల పండ్ల చెట్ల ప్రథమఫలాల్ని
కూడా యెహోవా మందిరానికి తీసుకొస్తాం.[b]
**36** అంతేకాదు, ధర్మశాస్త్రంలో రాసివున్న
ప్రకారం మా కుమారుల్లో మొదటి సంతానాన్నీ,
మా జంతువుల్లో, మా పశువుల్లో, మందల్లో తొలి
చూలునూ తీసుకొస్తాం.[c] మేము వాటిని మన
దేవుని మందిరానికి, మన దేవుని మంది
రంలో సేవ చేసే యాజకుల దగ్గరికి తీసుకొస్తాం.[d]
**37** దంచిన ధాన్యంలో ప్రథమఫలాల్ని,[e] మా
కానుకల్ని, అన్నిరకాల చెట్ల ఫలాల్ని,[f] కొత్త
ద్రాక్షారసాన్ని, నూనెను[g] యాజకుల దగ్గరికి,
మన దేవుని మందిరపు నిల్వచేసే గదుల్లోకి*[h]
తెస్తాం. వాటితో పాటు మా పంటల్లో నుండి
పదోవంతును# లేవీయుల కోసం తెస్తాం.[i] ఎందు
కంటే, లేవీయులే మా వ్యవసాయ నగరాలన్నిట్లో
నుండి పదోవంతు సేకరిస్తారు.

**38** లేవీయులు పదోవంతు సేకరించే
టప్పుడు అహరోను వంశస్థుడైన యాజకుడు
లేవీయులతో ఉండాలి; లేవీయులు ఆ పదో
వంతు నుండి పదోవంతును మన దేవుని
మందిరానికి ఇవ్వాలి,[j] గోదాములోని నిల్వచేసే
గదుల్లోకి* తీసుకురావాలి. **39** ఎందుకంటే
ఇశ్రాయేలీయులు, లేవి వంశస్థులు కానుకగా
తెచ్చే ధాన్యాన్ని, కొత్త ద్రాక్షారసాన్ని, నూనెను[k]
తీసుకురావాల్సింది నిల్వచేసే గదుల్లోకే.*[l] పవిత్ర
మైన స్థలం పాత్రలు, సేవ చేసే యాజకులు, ద్వార
పాలకులు, గాయకులు ఉండేది అక్కడే. మన
దేవుని మందిరాన్ని మేము నిర్లక్ష్యం చేయం.[m]

**11** ప్రజల అధిపతులు యెరూషలేములో
నివసించారు;[n] కానీ ప్రతీ పదిమం
దిలో ఒకరు పవిత్ర నగరమైన యెరూషలే
ములో నివసించేలా వాళ్లను తీసుకురావడానికి
మిగతా ప్రజలు చీట్లు వేశారు.[a] మిగతా
తొమ్మిదిమంది ఇతర నగరాల్లో నివసించారు.
**2** యెరూషలేములో నివసించడానికి స్వచ్ఛం
దంగా ముందుకు వచ్చిన వాళ్లందర్నీ ప్రజలు
దీవించారు.

**3** యెరూషలేములో నివసించిన యూదా
సంస్థాన అధిపతులు వీళ్లు. (ఇశ్రాయేలీయుల్లో,
యాజకుల్లో, లేవీయుల్లో, ఆలయ సేవకుల్లో,*[b]
సొలొమోను సేవకుల వంశస్థుల్లో[c] మిగిలిన
వాళ్లు యూదాలోని ఇతర నగరాల్లో నివసిం
చారు; ప్రతీ ఒక్కరు తమతమ నగరాల్లో తమ
సొంత వాటాలో నివసించారు.[d]

**4** యూదా, బెన్యామీను ప్రజల్లో కొంతమంది
కూడా యెరూషలేములో నివసించారు.) యూదా
ప్రజల్లో ఉజ్జియా కుమారుడైన అతాయా;
ఉజ్జియా జెకర్యా కుమారుడు, జెకర్యా అమర్యా
కుమారుడు, అమర్యా షెఫట్య కుమారుడు,
షెఫట్య మహలలేలు కుమారుడు, మహలలేలు
పెరెసు[e] వంశస్థుడు. **5** అలాగే బారూకు
కుమారుడైన మయశేయా; బారూకు కొల్హోజె
కుమారుడు, కొల్హోజె హజాయా కుమారుడు,
హజాయా అదాయా కుమారుడు, అదాయా
యోయారీబు కుమారుడు, యోయారీబు జెకర్యా
కుమారుడు, జెకర్యా షేలానీయుని కుమారుడు.
**6** యెరూషలేములో నివసించిన పెరెసు వంశ
స్థులందరూ 468 మంది బలాఢ్యులు.

**7** బెన్యామీను ప్రజల్లో: మెషుల్లాము కుమా
రుడైన సల్లు;[f] మెషుల్లాము యోవేదు కుమా
రుడు, యోవేదు పెదాయా కుమారుడు,
పెదాయా కోలాయా కుమారుడు, కోలాయా
మయశేయా కుమారుడు, మయశేయా ఈతీ
యేలు కుమారుడు, ఈతీయేలు యెషాయా
కుమారుడు. **8** అతని తర్వాత గబ్బయి,
సల్లయి; మొత్తం 928 మంది; **9** జిఖ్రీ కుమా
రుడైన యోవేలు వాళ్ల పర్యవేక్షకుడు; హసె
నూయా కుమారుడైన యూదా ఆ నగరానికి ఉప
అధిపతి.

**10** యాజకుల్లో: యోయారీబు కుమా
రుడైన యెదాయా, యాకీను,[g] **11** శెరాయా;

---

**10:34** *పదకోశం చూడండి. **10:37, 38** *లేదా "భోజనశాలల్లోకి." **10:37** #లేదా "దశమ భాగాల్ని." **10:39** *లేదా "భోజనశాలల్లోకే."

**11:3** *లేదా "నెతీనీయుల్లో." అక్ష., "ఇవ్వబడిన వాళ్లలో."

---

**10వ అధ్యా.**
a లేవీ 1:7; లేవీ 6:12, 13
b నిర్గ 23:19; సం 18:8, 13; ద్వితీ 26:2
c నిర్గ 13:2; సం 18:15
d సం 18:8, 11; 1కొ 9:13
e సం 15:20
f లేవీ 27:30
g సం 18:8, 12; ద్వితీ 18:1, 4
h 2ది 31:11
i సం 18:21
j సం 18:26
k ద్వితీ 14:23
l ద్వితీ 12:5, 6
m నెహె 13:10, 11

**11వ అధ్యా.**
n నెహె 7:4

**2వ వరుస**
a సామె 16:33
b యెహో 9:3, 27; ఎజ్రా 8:17
c ఎజ్రా 2:58
d ఎజ్రా 2:70
e సం 26:20
f 1ది 9:3, 7
g 1ది 9:10-13

ఈ శెరాయా హిల్కీయా కుమారుడు, హిల్కీయా
మెషుల్లాము కుమారుడు, మెషుల్లాము సాదోకు
కుమారుడు, సాదోకు మెరాయోతు కుమా
రుడు, మెరాయోతు సత్యదేవుని మందిర* అధి
పతైన అహీటూబు[a] కుమారుడు; **12** అలాగే
మందిర పని చేసిన అతని సహోదరులు; మొత్తం
822 మంది; అలాగే యెరోహాము కుమారు
డైన అదాయా; యెరోహాము పెలల్యా కుమా
రుడు, పెలల్యా అమ్జీ కుమారుడు, అమ్జీ
జెకర్యా కుమారుడు, జెకర్యా పషూరు[b]
కుమారుడు, పషూరు మల్కీయా కుమా
రుడు; **13** పూర్వీకుల కుటుంబాల పెద్దలైన
అతని సహోదరులు; మొత్తం 242 మంది;
అలాగే అజరేలు కుమారుడైన అమష్షయి; అజ
రేలు అహజై కుమారుడు, అహజై మెషిల్లేమోతు
కుమారుడు, మెషిల్లేమోతు ఇమ్మేరు కుమారుడు;
**14** బలాఢ్యులూ ధైర్యవంతులూ అయిన వాళ్ల
సహోదరులు; మొత్తం 128 మంది. వాళ్ల పర్యవేక్ష
కుడు జబ్దీయేలు, ఇతను ఒక ప్రముఖ కుటుంబా
నికి చెందినవాడు.

**15** లేవీయుల్లో: హష్షూబు కుమారుడైన
షెమయా; హష్షూబు అజ్రీకాము కుమారుడు,
అజ్రీకాము హషబ్యా కుమారుడు, హషబ్యా
బున్నీ కుమారుడు; **16** లేవీయుల పెద్దల్లో
షబ్బెతై,[c] యోజాబాదు;[d] వాళ్లు సత్యదేవుని
మందిరం బయటి విషయాల్ని చూసుకునేవాళ్లు.
**17** అలాగే మీకా కుమారుడైన మత్తన్యా;[e]
మీకా జబ్ది కుమారుడు, జబ్ది ఆసాపు కుమా
రుడు. మత్తన్యా స్తుతులు పాడడంలో నాయ
కత్వం వహిస్తూ ప్రార్థన చేసేటప్పుడు స్తుతి
చెల్లించేవాడు.[f] అతని సహాయకుడైన బక్బుక్యా,
షమ్మూయ కుమారుడైన అబ్దా; షమ్మూయ
గాలాలు కుమారుడు, గాలాలు యెదూతూను[g]
కుమారుడు. **18** పవిత్ర నగరంలోని లేవీయు
లందరూ 284 మంది.

**19** ద్వారపాలకులు అక్కూబు, టల్మోను,[h]
అలాగే ద్వారాల దగ్గర కాపలా కాసే వాళ్ల సహో
దరులు; మొత్తం 172 మంది.

**20** ఇశ్రాయేలీయుల్లో, యాజకుల్లో, లేవీ
యుల్లో మిగతావాళ్లు యూదాలోని ఇతర నగరా
లన్నిట్లో నివసించారు; ప్రతీ ఒక్కరు తమకు
వారసత్వంగా వచ్చిన స్థలంలో* నివసించారు.
**21** ఆలయ సేవకులు*[a] ఓపెలులో[b] నివసిం
చారు; జీహా, గిష్పా ఆలయ సేవకుల# మీద అధి
కారులు.

**22** యెరూషలేములోని లేవీయుల మీద
బానీ కుమారుడైన ఉజ్జీ పర్యవేక్షకుడు; బానీ
హషబ్యా కుమారుడు, హషబ్యా మత్తన్యా
కుమారుడు, మత్తన్యా మీకా కుమారుడు,
మీకా గాయకులైన ఆసాపు వంశస్థుల్లో
ఒకడు; ఉజ్జీ సత్యదేవుని మందిర పని మీద
అధికారి. **23** గాయకుల కోసం అప్పుడు ఒక
రాజాజ్ఞ[c] ఉండేది, వాళ్ల రోజువారీ అవస
రాలు తీర్చడానికి ఒక నిర్దిష్ట ఏర్పాటు ఉండేది.
**24** పెతహయా ప్రజలకు సంబంధించిన అన్ని
విషయాల్లో రాజుకు సలహాదారుడిగా* ఉండే
వాడు. ఈ పెతహయా మెషేజబెయేలు కుమా
రుడు, మెషేజబెయేలు యూదా కుమారుడైన
జెరహు వంశస్థుడు.

**25** పొలాలున్న పల్లెల విషయానికొస్తే,
యూదా ప్రజలు కొంతమంది కిర్యతర్బాలో,[d]
దాని చుట్టుపక్కల పట్టణాల్లో; దీబోనులో, దాని
చుట్టుపక్కల పట్టణాల్లో; యెకబ్సెయేలులో,[e]
దాని పల్లెల్లో నివసించారు. **26** అలాగే
యేషూవలో, మోలాదాలో,[f] బేత్-పెలెతులో,[g]
**27** హజర్షువలులో,[h] బెయేర్షెబాలో, దాని
చుట్టుపక్కల పట్టణాల్లో; **28** సిక్లగులో,[i]
మెకోనాలో, దాని చుట్టుపక్కల పట్టణాల్లో;
**29** ఏన్రిమ్మోనులో,[j] జొర్యాలో,[k] యర్మూతులో,
**30** జానోహలో,[l] అదుల్లాములో, దాని పల్లెల్లో;
లాకీషులో,[m] దాని పొలాల్లో; అజేకాలో,[n] దాని
చుట్టుపక్కల పట్టణాల్లో నివసించారు. వాళ్లు
బెయేర్షెబా నుండి హిన్నోము లోయ[o] వరకు స్థిర
పడ్డారు.*

**31** బెన్యామీను ప్రజలు గెబాలో,[p] మిక్మ
షులో, ఆయాలో, అలాగే బేతేలులో,[q]

**11:11** *లేదా "ఆలయ."

**11:20** *లేదా "తమ స్వాస్థ్యంలో." **11:21** *లేదా "నెతీనీయులు." అక్ష., "ఇవ్వబడినవాళ్లు." #లేదా "నెతీనీయుల." అక్ష., "ఇవ్వబడినవాళ్ల." **11:24** *అక్ష., "రాజు చేతి దగ్గర." **11:30** *లేదా "డేరాలు వేసుకొని నివసించారు."

**11వ అధ్యా.**
a 1ది 6:12
b యిర్మీ 21:1, 2
c ఎజ్రా 10:14, 15
d ఎజ్రా 8:33 నెహె 8:7
e నెహె 12:25
f 1ది 16:4
g 1ది 16:41, 42
h ఎజ్రా 2:1, 42

**2వ వరుస**
a ఎజ్రా 2:1, 58
b 2ది 27:1, 3
c ఎజ్రా 6:3, 9 ఎజ్రా 7:21-24
d ఆది 23:2 యెహో 14:15
e యెహో 15:21 2స 23:20
f యెహో 15:21, 26 యెహో 19:1, 2
g యెహో 15:21, 27
h యెహో 19:1, 3
i యెహో 15:21, 31 యెహో 19:1, 5 1స 27:5, 6
j యెహో 15:21, 32
k యెహో 15:20, 33 యెహో 19:40, 41
l యెహో 15:20, 34 నెహె 3:13
m యెహో 15:20, 39 యెష 37:8
n యెహో 15:20, 35
o యెహో 15:8, 12 2రా 23:10
p యెహో 18:21, 24
q ఆది 28:19 యెహో 18:11, 13

దాని చుట్టుపక్కల పట్టణాల్లో నివసించారు;
32 అలాగే అనాతోతులో,[a] నోబులో,[b] అన
న్యాలో, 33 హాసోరులో, రామాలో,[c] గిత్తయీ
ములో, 34 హాదీదులో, జెబోయిములో,
నెబల్లాటులో, 35 లోదులో, ఓనోలో,[d] చేతి
పని వారి లోయలో నివసించారు. 36 అంత
కుముందు యూదాలో నివసించిన కొన్ని లేవీ
యుల గుంపులు బెన్యామీను ప్రాంతంలో
స్థిరపడ్డాయి.

**12** షయల్తీయేలు[e] కుమారుడైన జెరుబ్బా
బెలుతో,[f] యేషూవతో[g] బయల్దేరిన
యాజకులు, లేవీయులు వీళ్లే: శెరాయా,
యిర్మీయా, ఎజ్రా, 2 అమర్యా, మల్లూకు,
హట్టూషు, 3 షెకన్యా, రెహూము, మెరేమోతు,
4 ఇద్దో, గిన్నెతోయి, అబీయా, 5 మీయా
మిను, మయద్యా, బిల్గా, 6 షెమయా,
యోయారీబు, యెదాయా, 7 సల్లు, ఆమోకు,
హిల్కీయా, యెదాయా. యేషూవ రోజుల్లో
వీళ్లు యాజకుల్లో, వాళ్ల సహోదరుల్లో పెద్దలుగా
ఉండేవాళ్లు.

8 లేవీయులు ఎవరంటే: యేషూవ,
బిన్నూయి, కద్మీయేలు,[h] షేరేబ్యా, యూదా,
మత్తన్యా.[i] ఈ మత్తన్యా తన సహోదరులతో
కలిసి కృతజ్ఞతా గీతాలకు నాయకత్వం వహిం
చాడు. 9 వీళ్లకు ఎదురుగా వీళ్ల సహోదరు
లైన బక్బుక్యా, ఉన్నీ కాపలా పనుల
కోసం* నిలబడ్డారు. 10 యేషూవ యోయా
కీమును కన్నాడు, యోయాకీము ఎల్యాషీబును[j]
కన్నాడు, ఎల్యాషీబు యోయాదాను[k] కన్నాడు.
11 యోయాదా యోనాతానును కన్నాడు,
యోనాతాను యద్దూవను కన్నాడు.

12 యోయాకీము రోజుల్లో పూర్వీకుల
కుటుంబాల పెద్దలైన యాజకులు వీళ్లు:
శెరాయా కుటుంబానికి మెరాయా; యిర్మీయా
కుటుంబానికి హనన్యా; 13 ఎజ్రా కుటుంబా
నికి మెషుల్లాము; అమర్యా కుటుంబానికి
యెహోహానాను; 14 మల్లూకీ కుటుంబానికి
యోనాతాను; షెబన్యా కుటుంబానికి యోసేపు;
15 హారీము[l] కుటుంబానికి అద్నా; మెరా
యోతు కుటుంబానికి హెల్కయి; 16 ఇద్దో
కుటుంబానికి జెకర్యా; గిన్నెతోను కుటుంబానికి
మెషుల్లాము; 17 అబీయా కుటుంబానికి జిఖ్రీ;
మీన్యామీను కుటుంబానికి . . . ;* మోవద్యా
కుటుంబానికి పిల్టయి; 18 బిల్గా కుటుంబా
నికి షమ్మూయ; షెమయా కుటుంబానికి
యెహోనాతాను; 19 యోయారీబు కుటుంబా
నికి మత్తెనై; యెదాయా కుటుంబానికి ఉజ్జీ;
20 సల్లయి కుటుంబానికి కల్లయి; ఆమోకు
కుటుంబానికి ఏబెరు; 21 హిల్కీయా కుటుం
బానికి హషబ్యా; యెదాయా కుటుంబానికి
నెతనేలు.

22 ఎల్యాషీబు, యోయాదా, యోహానాను,
యద్దూవ రోజుల్లో, అంటే పారసీకుడైన దర్యా
వేషు పరిపాలనా కాలం వరకు లేవీయుల,
యాజకుల పూర్వీకుల కుటుంబాల పెద్దలు
నమోదు చేయబడ్డారు.

23 పూర్వీకుల కుటుంబాల పెద్దలైన లేవీ
యులు, ఎల్యాషీబు కుమారుడైన యోహానాను
రోజుల వరకు చరిత్ర పుస్తకంలో నమోదు చేయ
బడ్డారు. 24 లేవీయుల పెద్దలు ఎవరంటే,
హషబ్యా, షేరేబ్యా, కద్మీయేలు[a] కుమారుడైన
యేషూవ;[b] కాపలాదారులైన వాళ్ల సహోద
రులు సత్యదేవుని సేవకుడైన దావీదు నిర్దేశాల
ప్రకారం[c] స్తుతించడానికి, కృతజ్ఞతలు చెల్లించ
డానికి వాళ్లకు ఎదురుగా గుంపులవారీగా నిల
బడేవాళ్లు. 25 మత్తన్యా,[d] బక్బుక్యా, ఓబద్యా,
మెషుల్లాము, టల్మోను, అక్కూబు[e] ద్వారపా
లకులు.[f] వాళ్లు ద్వారాల దగ్గరున్న నిల్వచేసే
గదులకు కాపలా ఉన్నారు. 26 వీళ్లు యోజా
దాకు మనవడూ యేషూవ[g] కుమారుడూ
అయిన యోయాకీము రోజుల్లో, అధిపతైన
నెహెమ్యా, యాజకుడూ శాస్త్రి* అయిన ఎజ్రా[h]
రోజుల్లో సేవ చేశారు.

27 యెరూషలేము ప్రాకారాన్ని ప్రతిష్ఠించే
టప్పుడు, ఆ సందర్భాన్ని కృతజ్ఞతా గీతా
లతో,[i] తాళాలతో, తంతివాద్యాలతో, వీణలతో*
సంతోషంగా జరుపుకోవడం కోసం వాళ్లు లేవీ

12:9 *లేదా “సేవ సమయంలో” అయ్యుంటుంది.

12:17 *హీబ్రూ మూలపాఠంలో ఇక్కడ ఒక పేరు తీసేయబడిందని స్పష్టమౌతోంది. 12:26 *లేదా “నకలు రాసే వ్యక్తి.” 12:27 *ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు.

**11వ అధ్యా.**
a యెహో 21:8, 18
b 1స 21:1
c యెహో 18:21, 25
d 1ది 8:12; ఎజ్రా 2:1, 33

**12వ అధ్యా.**
e మత్త 1:12
f ఎజ్రా 1:8, 11
g జెక 3:1
h ఎజ్రా 2:1, 40
i 1ది 9:2, 15; నెహె 11:17
j నెహె 3:1
k నెహె 13:28
l ఎజ్రా 2:1, 39

**2వ వరుస**
a ఎజ్రా 2:1, 40
b నెహె 8:7
c 1ది 16:4; 1ది 23:28, 30
d 1ది 9:2, 15
e 1ది 9:17; ఎజ్రా 2:1, 42; నెహె 11:1, 19
f 1ది 9:22-27
g ఎజ్రా 3:2, 8
h ఎజ్రా 7:1, 6
i 2ది 5:13; 2ది 7:6

యుల్ని వెదికి, లేవీయులు నివసించే ప్రాంతా
లన్నిటి నుండి వాళ్లను యెరూషలేముకు
తీసుకొచ్చారు. **28** శిక్షణ పొందిన గాయ
కులు* ఆ ప్రాంతం# నుండి, యెరూషలేము
చుట్టుప్రక్కల ప్రాంతాలన్నిటి నుండి, నెటోపాతీ
యుల[a] పల్లెల నుండి వచ్చారు. **29** అలాగే
బేత్-గిల్గాలు[b] నుండి, గెబా,[c] అజ్మావెతు[d]
పొలాల నుండి వచ్చారు. ఎందుకంటే, గాయకులు
యెరూషలేము చుట్టుపక్కల ప్రాంతాలన్నిట్లో
తమకోసం పల్లెల్ని కట్టుకున్నారు. **30** యాజ
కులు, లేవీయులు తమను తాము పవిత్రపర్చు
కున్నారు. వాళ్లు ప్రజల్ని, ద్వారాల్ని,[e] ప్రాకా
రాన్ని[f] శుద్ధి చేశారు.[g]

**31** తర్వాత నేను యూదా అధిపతుల్ని
ప్రాకారం మీదికి తీసుకొచ్చాను. అంతేకాదు,
కృతజ్ఞతా గీతాలు పాడే రెండు పెద్ద బృందాల్ని,
వాటిని అనుసరించే గుంపుల్ని నియమిం
చాను. ఒక బృందం ప్రాకారం మీద కుడివైపుకు
బూడిద కుప్పల ద్వారం[h] వైపుగా నడిచింది.
**32** హోషయా, యూదా అధిపతుల్లో సగం
మంది వాళ్ల వెనక నడిచారు; **33** వాళ్లతో
అజర్యా, ఎజ్రా, మెషుల్లాము, **34** యూదా,
బెన్యామీను, షెమయా, యిర్మీయా నడిచారు.
**35** వాళ్లతోపాటు యాజకుల కుమారుల్లో కొంత
మంది తమ బాకాలు[i] పట్టుకొని నడిచారు, వాళ్లెవ
రంటే: జెకర్యా; ఇతను యోనాతాను కుమారుడు,
యోనాతాను షెమయా కుమారుడు, షెమయా
మత్తన్యా కుమారుడు, మత్తన్యా మీకాయా కుమా
రుడు, మీకాయా జక్కూరు కుమారుడు, జక్కూరు
ఆసాపు[j] కుమారుడు; **36** అలాగే అతని
సహోదరులైన షెమయా, అజరేలు, మిలలై,
గిలలై, మాయి, నెతనేలు, యూదా, హనానీ
సత్యదేవుని సేవకుడైన దావీదు చేయించినలాంటి
సంగీత వాద్యాలు[k] పట్టుకొని నడిచారు; శాస్త్రి*
అయిన ఎజ్రా[l] వాళ్ల ముందు నడిచాడు.
**37** ఊట ద్వారం[m] దగ్గర వాళ్లు నేరుగా ముందుకు
సాగిపోయారు, వాళ్లు దావీదు ఇంటికి పైనున్న
ఏటవాలు గోడ మీదుగా, దావీదు నగరం[n] మెట్ల[o]
మీదుగా వెళ్లారు, అక్కడి నుండి తూర్పున నీటి
ద్వారం[a] వైపుకు నడిచారు.

**38** కృతజ్ఞతా గీతాలు పాడే మరో బృందం
వాళ్లకు వ్యతిరేక దిశలో* నడిచింది; నేను సగం
మంది ప్రజలతో దాని వెనక వెళ్లాను; వాళ్లు
ప్రాకారం మీద పొయ్యిల గోపురాన్ని[b] దాటి,
వెడల్పు గోడ[c] మీదుగా, **39** ఎఫ్రాయిము
ద్వారం[d] మీదుగా, పాత నగర ద్వారం[e] మీదుగా,
చేపల ద్వారం[f] మీదుగా, హనన్యేలు గోపురం[g]
మీదుగా, మేయా గోపురం మీదుగా, గొర్రెల
ద్వారం[h] మీదుగా నడిచారు; వాళ్లు కాపలాదా
రుని ద్వారం దగ్గరికి వచ్చి ఆగిపోయారు.

**40** తర్వాత కృతజ్ఞతా గీతాలు పాడే రెండు
బృందాలు సత్యదేవుని మందిరం ముందు నిల
బడ్డాయి; నేను, నాతో ఉన్న సగంమంది ఉప పాల
కులు అక్కడికి వచ్చి నిలబడ్డాం; **41** యాజకు
లైన ఎల్యాకీము, మయశేయా, మీన్యామీను,
మీకాయా, ఎల్యోయేనై, జెకర్యా, హనన్యా
బాకాలు పట్టుకొని నిలబడ్డారు; **42** వాళ్లతో
పాటు మయశేయా, షెమయా, ఎలియాజరు,
ఉజ్జీ, యెహోహానాను, మల్కీయా, ఏలాము,
ఏసెరు ఉన్నారు. ఇజ్రహయా పర్యవేక్షణ కింద
గాయకులు పెద్దగా పాడారు.

**43** ఆ రోజున వాళ్లు ఎన్నో బలుల్ని అర్పిం
చారు, సంతోషించారు.[i] ఎందుకంటే సత్యదేవుడు
వాళ్లకు ఎంతో ఆనందాన్ని కలిగించాడు. స్త్రీలు,
పిల్లలు కూడా సంతోషించారు;[j] దాంతో యెరూ
షలేములోని సంబరాలు చాలా దూరం వరకు
వినిపించాయి.[k]

**44** ఆ రోజున విరాళాల్ని,[l] అంటే ప్రథమ
ఫలాల్ని,[m] పదోవంతుల్ని*[n] నిల్వచేసే గదుల[o]
మీద మనుషులు నియమించబడ్డారు. వాళ్లు
యాజకుల కోసం, లేవీయుల కోసం[p] ధర్మశాస్త్రం
నియమించిన భాగాల్ని నగరాల్లోని పొలాల
నుండి ఆ గదుల్లో సమకూర్చాలి.[q] సేవ చేస్తున్న
యాజకుల వల్ల, లేవీయుల వల్ల యూదా ప్రజలు
ఎంతో సంతోషించారు. **45** వాళ్లు తమ దేవుని
సేవ చేయడం, పవిత్రపర్చడానికి సంబంధించి
తమ బాధ్యతను నిర్వర్తించడం మొదలుపెట్టారు;

**12వ అధ్యా.**
a 1ది 2:54; 1ది 9:2, 16; నెహె 7:6, 26
b యెహో 15:7, 12
c యెహో 21:8, 17; నెహె 11:31
d ఎజ్రా 2:1, 24
e నెహె 7:1
f నెహె 6:15
g నిర్గ 19:10
h నెహె 2:13; నెహె 3:13
i సం 10:2; 2ది 5:12
j 1ది 25:1, 2
k 1ది 23:5
l నెహె 8:4
m నెహె 2:14
n 2స 5:7, 9
o నెహె 3:15

**2వ వరుస**
a నెహె 3:26; నెహె 8:1
b నెహె 3:11
c నెహె 3:8
d 2రా 14:13; నెహె 8:16
e నెహె 3:6
f 2ది 33:14; నెహె 3:3
g యిర్మీ 31:38; జెక 14:10
h నెహె 3:1; యోహా 5:2
i ఎజ్రా 6:16, 17
j యిర్మీ 31:13
k ఎజ్రా 3:10, 13
l నెహె 10:39
m నెహె 10:35-37
n నెహె 10:38; నెహె 13:12, 13
o 2ది 31:11
p సం 18:21
q నిర్గ 34:26; సం 15:18, 19; ద్వితీ 26:2

**12:28** *అక్ష., "గాయకుల కుమారులు." #అంటే, యొర్దాను చుట్టుపక్కల ప్రాంతం. **12:36** *లేదా "నకలు రాసే వ్యక్తి."

**12:38** *లేదా "ఎదురుగా." **12:44** *లేదా "దశమభాగాల్ని."

దావీదు, అతని కుమారుడైన సొలొమోను నిర్దే
శాల ప్రకారం గాయకులు, ద్వారపాలకులు
కూడా తమ బాధ్యతలు నిర్వర్తించారు.
46 పూర్వం దావీదు, ఆసాపు రోజుల్లో గాయ
కులకు సంగీత నిర్దేశకులు ఉండేవాళ్లు;
అలాగే దేవుని స్తుతిగీతాలకు, కృతజ్ఞతా
గీతాలకు సంగీత నిర్దేశకులు ఉండేవాళ్లు.[a]
47 జెరుబ్బాబెలు[b] రోజుల్లో, నెహెమ్యా రోజుల్లో
ఇశ్రాయేలీయులందరూ గాయకులకు, ద్వార
పాలకులకు రోజువారీ అవసరాలకు తగ్గట్టు
భోజన పదార్థాలు ఇచ్చేవాళ్లు.[c] వాళ్లు లేవీయు
లకు కూడా భాగం ఇచ్చేవాళ్లు,[d] లేవీయులు
అహరోను వంశస్థులకు భాగం ఇచ్చేవాళ్లు.

**13** ఆ రోజు వాళ్లు ప్రజలకు మోషే
గ్రంథాన్ని చదివి వినిపించారు;[e]
అందులో, అమ్మోనీయులు గానీ మోయాబీ
యులు గానీ సత్యదేవుని సమాజంలోకి ఎప్ప
టికీ ప్రవేశించకూడదని[f] రాసివుంది; 2 ఎందు
కంటే వాళ్లు ఇశ్రాయేలీయులకు ఆహారాన్ని,
నీళ్లను ఇవ్వలేదు; బదులుగా వాళ్లు ఇశ్రాయేలీ
యుల్ని శపించడానికి బిలాముకు డబ్బులి
చ్చారు. అయితే మన దేవుడు ఆ శాపాన్ని
ఆశీర్వాదంగా మార్చాడు.[g] 3 ప్రజలు ధర్మ
శాస్త్రాన్ని వినగానే, ఇశ్రాయేలీయుల్లో నుండి
విదేశీయుల సంతతి* వాళ్లందర్నీ వేరుచేయడం
మొదలుపెట్టారు.[h]

4 దీనికి ముందు, మన దేవుని మందిరపు
నిల్వచేసే గదుల్ని*[i] యాజకుడైన ఎల్యాషీబు
చూసుకునేవాడు; అతను టోబీయాకు[j] బంధువు.
5 ఎల్యాషీబు టోబీయాకు నిల్వచేసే గదుల్లో*
ఒక పెద్ద గదిని ఇచ్చాడు; దానిలో అంతకు
ముందు ధాన్యార్పణను, సాంబ్రాణిని, పాత్రల్ని,
లేవీయులకు, గాయకులకు, ద్వారపాలకులకు
చెందాల్సిన ధాన్యంలో, కొత్త ద్రాక్షారసంలో,
నూనెలో పదోవంతును,# అలాగే యాజకుల
కోసం వచ్చే విరాళాన్ని ఉంచేవాళ్లు.[k]

6 ఆ సమయం అంతటిలో నేను
యెరూషలేములో లేను. నేను బబులోను
రాజైన అర్తహషస్త పరిపాలనలోని[a] 32వ
సంవత్సరంలో[b] రాజు దగ్గరికి వెళ్లాను; కొంత
కాలం తర్వాత నేను రాజును సెలవు అడి
గాను. 7 తర్వాత నేను యెరూషలేముకు
వచ్చినప్పుడు, ఎల్యాషీబు టోబీయా[c] కోసం
సత్యదేవుని మందిర ప్రాంగణంలో ఒక నిల్వ
చేసే గదిని ఇచ్చి ఎంత ఘోరమైన పని
చేశాడో గమనించాను. 8 అది చూసి నాకు
చాలా కోపం వచ్చింది. దాంతో నేను అందులో
నుండి టోబీయా సామానంతా బయట పారే
శాను. 9 ఆ తర్వాత నేను ఆజ్ఞాపించడంతో
వాళ్లు నిల్వచేసే గదుల్ని* శుద్ధి చేశారు; అప్పుడు
నేను ధాన్యార్పణ, సాంబ్రాణిలతోపాటు[d] సత్య
దేవుని మందిర పాత్రల్ని[e] తిరిగి అందులో
పెట్టించాను.

10 అంతేకాదు, లేవీయులకు ఇవ్వాల్సిన
భాగాల్ని[f] వాళ్లకు ఇవ్వడంలేదని[g] కూడా నేను
గమనించాను; అందుకే సేవచేసే లేవీయులు,
గాయకులు తమతమ పొలాలకు వెళ్లిపోయారు.[h]
11 దాంతో నేను ఉప పాలకుల్ని[i] మందలిస్తూ,
"సత్యదేవుని మందిరం ఎందుకు నిర్లక్ష్యం చేయ
బడుతోంది?"[j] అని అడిగాను. తర్వాత నేను లేవీ
యుల్ని సమకూర్చి, మళ్లీ వాళ్లను వాళ్లవాళ్ల
పనుల్లో పెట్టాను. 12 యూదా వాళ్లందరూ
ధాన్యంలో, కొత్త ద్రాక్షారసంలో, నూనెలో పదో
వంతును[k] నిల్వచేసే గదుల్లోకి తీసుకొచ్చారు.[l]
13 తర్వాత నేను యాజకుడైన షెలెమ్యాను,
శాస్త్రి* అయిన సాదోకును, లేవీయుల్లో పెదా
యాను నిల్వచేసే గదుల మీద నియమించాను.
మత్తన్యా మనవడూ జక్కూరు కుమారుడూ
అయిన హానానును వాళ్లకు సహాయకునిగా
నియమించాను. ఎందుకంటే, వీళ్లకు నమ్మకస్థు
లని మంచిపేరు ఉంది. తమ సహోదరులకు
భాగాల్ని పంచిపెట్టాల్సిన బాధ్యత వీళ్లదే.

14 నా దేవా, ఈ విషయంలో నన్ను గుర్తు
పెట్టుకో.[m] నా దేవుని మందిరం విషయంలో,
దాని సేవల* విషయంలో నేను విశ్వసనీయ
ప్రేమతో చేసిన పనుల్ని మర్చిపోకు.[n]

15 ఆ రోజుల్లో యూదాలోని ప్రజలు
విశ్రాంతి రోజున[o] ద్రాక్షతొట్లను తొక్కడం,

**12వ అధ్యా.**
a 1ది 25:1, 6
b ఎజ్రా 3:2; హగ్గ 1:12; లూకా 3:23, 27
c నెహె 11:23
d సం 18:21

**13వ అధ్యా.**
e ద్వితీ 31:11; అపొ 15:21
f ద్వితీ 23:3, 6
g సం 23:8; సం 24:10
h ఎజ్రా 10:10, 11; నెహె 9:1, 2
i నెహె 10:37, 38
j నెహె 2:10
k నెహె 12:44

**2వ వరుస**
a ఎజ్రా 7:1; నెహె 2:1
b నెహె 5:14
c నెహె 4:7
d లేవీ 2:14, 15
e నెహె 10:39
f నెహె 10:37; నెహె 12:47
g మలా 3:8
h సం 35:2
i ఎజ్రా 9:2
j నెహె 10:39
k సం 18:21
l నెహె 10:38, 39; మలా 3:10
m నెహె 5:19
n హెబ్రీ 6:10
o నిర్గ 20:10; నిర్గ 34:21; నిర్గ 35:2

13:3 *లేదా "మిశ్రమ సంతతి." 13:4, 9 *లేదా "భోజనశాలల్ని." 13:5 *లేదా "భోజనశాలల్లో." #లేదా "దశమభాగాన్ని."

13:13 *లేదా "నకలు రాసే వ్యక్తి." 13:14 *లేదా "సంరక్షణ."

ధాన్యాన్ని తీసుకొచ్చి గాడిదల మీదికి ఎక్కిం
చడం, విశ్రాంతి రోజున యెరూషలేములోకి
ద్రాక్షారసం, ద్రాక్ష పండ్లు, అంజూర పండ్లు,
అన్నిరకాల సరుకులు తీసుకురావడం[a] నేను
చూశాను. కాబట్టి ఆ రోజున సరుకులు
అమ్మడం గురించి నేను వాళ్లను హెచ్చరించాను.*
**16** నగరంలో నివసిస్తున్న తూరు దేశంవాళ్లు
చేపల్ని, అన్నిరకాల సరుకుల్ని యెరూషలేము
లోకి తీసుకొచ్చి విశ్రాంతి రోజున యూదా
ప్రజలకు అమ్ముతున్నారు.[b] **17** అందుకే నేను
యూదాలోని ప్రముఖుల్ని మందలిస్తూ ఇలా
అన్నాను: “మీరు చేస్తున్న ఈ చెడ్డపని
ఏమిటి? మీరు విశ్రాంతి రోజును అపవిత్రం
చేశారు. **18** మీ పూర్వీకులు కూడా ఇలాగే
చేశారు. అందుకే మన దేవుడు ఈ విపత్తునంతా
మన మీదికి, ఈ నగరం మీదికి తీసుకొచ్చాడు.
విశ్రాంతి రోజును అపవిత్రం చేసి[c] ఇప్పుడు
మీరు ఇశ్రాయేలీయుల మీదికి ఇంకా తీవ్రమైన
కోపాన్ని రప్పిస్తున్నారు.”

**19** చీకటి పడకముందే, అంటే విశ్రాంతి రోజు
మొదలవకముందే యెరూషలేము ద్వారాలు
మూసేయమని నేను ఆజ్ఞాపించాను. అంతేకాదు
విశ్రాంతి రోజు ముగిసేవరకు ద్వారాలు తెర
వకూడదని చెప్పాను. విశ్రాంతి రోజున ఎలాంటి
సరుకూ లోపలికి రాకుండా నా సేవకుల్లో కొంత
మందిని ద్వారాల దగ్గర ఉంచాను. **20** కాబట్టి
వర్తకులు, అన్నిరకాల సరుకులు అమ్మేవాళ్లు
ఒకట్రెండుసార్లు రాత్రిపూట యెరూషలేము
బయటే గడిపారు. **21** అప్పుడు నేను వాళ్లను
హెచ్చరిస్తూ, “మీరు ఎందుకు రాత్రంతా ప్రాకారం
ముందు బస చేస్తున్నారు? మీరు మళ్లీ ఇలా
చేస్తే మిమ్మల్ని బలవంతంగా ఇక్కడి నుండి పంపిం
చేస్తాను” అన్నాను. ఇక అప్పటినుండి వాళ్లు
విశ్రాంతి రోజున రాలేదు.

**22** లేవీయులు తమను తాము క్రమంగా
శుద్ధి చేసుకోవాలని, విశ్రాంతి రోజును పవి
త్రంగా ఉంచడం[d] కోసం వచ్చి ద్వారాల్ని కాపలా
కాయాలని వాళ్లకు చెప్పాను. నా దేవా, నా
విషయంలో దీన్ని కూడా గుర్తుంచుకొని, నీ విస్తార
మైన విశ్వసనీయ ప్రేమను బట్టి నా మీద జాలి
చూపించు.[a]

**23** ఆ రోజుల్లో అష్డోదు,[b] అమ్మోను,
మోయాబు[c] స్త్రీలను పెళ్లి చేసుకున్న
యూదుల్ని[d] కూడా చూశాను. **24** వాళ్ల కుమా
రుల్లో సగంమంది అష్డోదీయుల భాషను, సగం
మంది వేర్వేరు జనాల భాషల్ని మాట్లాడుతు
న్నారు, కానీ వాళ్లలో ఎవ్వరికీ యూదుల భాష
రాదు. **25** కాబట్టి నేను వాళ్లను మందలించి,
గట్టిగా హెచ్చరించాను. నేను కొంతమంది పురు
షుల్ని కొట్టి,[e] వాళ్ల తలవెంట్రుకలు పీకి,
వాళ్లతో దేవుని పేరున ఒట్టు వేయించాను.
వాళ్లతో ఇలా అన్నాను: “మీ కూతుళ్లను వాళ్ల
కుమారులకు ఇవ్వకూడదు, వాళ్ల కూతుళ్లలో
ఎవ్వర్నీ మీ కుమారుల కోసం గానీ మీ
కోసం గానీ తీసుకోకూడదు.[f] **26** ఇశ్రాయేలు
రాజైన సొలొమోను పాపం చేసింది దానివల్లే
కదా? దేశదేశాల్లో అతనిలాంటి రాజు ఎక్కడా
లేడు;[g] అతని దేవుడు అతన్ని ప్రేమించాడు,[h]
అందుకే ఆయన సొలొమోనును ఇశ్రాయేలు
అంతటి మీద రాజుగా నియమించాడు. చివరికి
అతనితో కూడా విదేశీ భార్యలు పాపం చేయిం
చారు.[i] **27** ఇప్పుడు మీరు విదేశీ స్త్రీలను
పెళ్లి చేసుకొని మన దేవునికి నమ్మకద్రోహం
చేయడం ఎంత ఘోరమైన విషయం?”[j]

**28** ప్రధానయాజకుడైన ఎల్యాషీబు[k] కుమా
రుడైన యోయాదా[l] కుమారుల్లో ఒకతను హోరో
నీయుడైన సన్బల్లటు[m] కూతుర్ని పెళ్లి చేసు
కున్నాడు. దాంతో అతన్ని నా దగ్గర నుండి
తరిమేశాను.

**29** నా దేవా, వాళ్లను గుర్తుంచుకో. ఎందు
కంటే వాళ్లు యాజకత్వాన్ని,[n] యాజకులతో, లేవీ
యులతో చేయబడిన ఒప్పందాన్ని[o] అపవిత్ర
పర్చారు.

**30** నేను విదేశీయుల ప్రభావం* అంతటి
నుండి వాళ్లను శుద్ధి చేశాను; యాజకుల్ని, లేవీ
యుల్ని వాళ్లవాళ్ల సేవల్లో నియమించాను;[p]
**31** నియమిత సమయాల్లో కలపను, ప్రథమ
ఫలాల్ని అందించే ఏర్పాటు చేశాను.[q]

నా దేవా, నన్ను గుర్తుపెట్టుకొని ఆశీర్వదించు.[r]

**13:15** *లేదా “సరుకులు అమ్మవద్దని ఆ రోజున వాళ్లను హెచ్చరించాను” అయ్యుంటుంది.

**13:30** *లేదా “అపవిత్రత.”

**13వ అధ్యా.**
a యిర్మీ 17:21, 27
b నెహె 10:31
c నిర్గ 20:8-10
d ద్వితీ 5:12

**2వ వరుస**
a నెహె 5:19; నెహె 13:14; నెహె 13:30, 31
b యెహో 13:2, 3
c ద్వితీ 23:3, 4
d ఎజ్రా 9:1, 2; ఎజ్రా 10:10; 2కొ 6:14
e ద్వితీ 25:2; ఎజ్రా 7:26
f ద్వితీ 7:3, 4; నెహె 10:30
g 1రా 3:12, 13; 2ది 9:22
h 2స 12:24
i 1రా 11:1-5
j ఎజ్రా 10:2
k నెహె 3:1; నెహె 13:4
l నెహె 12:10
m నెహె 2:10; నెహె 6:14
n నిర్గ 40:15; సం 25:11-13
o మలా 2:4
p 1ది 23:6; 1ది 25:1
q నెహె 10:34
r నెహె 5:19

# ఎస్తేరు

## విషయసూచిక

**1** షూషనులో అహష్వేరోషు రాజు విందు (1-9)

వష్తి రాణి మాట వినలేదు (10-12)

రాజు తన జ్ఞానుల్ని సంప్రదించడం (13-20)

రాజాజ్ఞ జారీ అవ్వడం (21, 22)

**2** కొత్త రాణి కోసం అన్వేషణ (1-14)

ఎస్తేరు రాణి అయింది (15-20)

మొర్దెకై, కుట్రను బయటపెట్టాడు (21-23)

**3** రాజు హామానును హెచ్చించాడు (1-4)

యూదుల్ని నాశనం చేయడానికి హామాను కుట్ర (5-15)

**4** మొర్దెకై దుఃఖించడం (1-5)

మొర్దెకై ఎస్తేరును జోక్యం చేసుకోమని చెప్పడం (6-17)

**5** ఎస్తేరు రాజు ముందుకు రావడం (1-8)

హామాను కోపం, అహంకారం (9-14)

**6** రాజు మొర్దెకైని సన్మానించాడు (1-14)

**7** ఎస్తేరు హామాను కుట్రను బయట పెట్టడం (1-6ఎ)

హామాను కొయ్య మీద అతన్నే వేలాడదీశారు (6బి-10)

**8** మొర్దెకైకి పదోన్నతి (1, 2)

ఎస్తేరు రాజును వేడుకోవడం (3-6)

రాజు ఇంకో ఆజ్ఞ (7-14)

యూదులకు ఉపశమనం, ఆనందం (15-17)

**9** యూదుల విజయం (1-19)

పూరీము పండుగను స్థాపించడం (20-32)

**10** మొర్దెకై గొప్పవాడవ్వడం (1-3)

**1** అహష్వేరోషు* పరిపాలిస్తున్న రోజుల్లో,
అంటే భారతదేశం# నుండి ఇతియోపియా△
వరకున్న 127 సంస్థానాలను[a] పరిపాలించిన
అహష్వేరోషు కాలంలో, **2** అహష్వేరోషు
రాజు షూషను*[b] కోటలోని# తన రాజ సింహా
సనం మీద కూర్చున్న రోజుల్లో, **3** అతని పరి
పాలనలోని మూడో సంవత్సరంలో, అతను తన
అధిపతులందరికీ, సేవకులందరికీ గొప్ప విందు
ఏర్పాటు చేశాడు. పారసీక-మాదీయ[c] సైన్యం,
ప్రముఖులు, సంస్థానాధిపతులు అతని ముందు

**1:1** *దర్యావేషు మహారాజు (దర్యావేషు హిస్టాస్పిస్) కుమారుడైన అర్తహషస్త I అని భావించబడుతోంది. #లేదా "హిందూదేశం." △లేదా "కూషు." **1:2, 5** *లేదా "సూస." **1:2** #లేదా "రాజభవనంలోని; దుర్గంలోని."

**1వ అధ్యా.**

*a* ఎస్తే 8:9; దాని 6:1

*b* ఎజ్రా 4:9; నెహె 1:1; దాని 8:2

*c* ఎజ్రా 1:2; యెష 21:2; యిర్మీ 51:11; దాని 5:28

ఉన్నారు. **4** అతను తన మహిమాన్విత రాజ్య
సంపదను, తన ఘనతను, తన గొప్పతనపు వైభ
వాన్ని చాలా రోజులపాటు, అంటే 180 రోజుల
పాటు వాళ్లకు చూపించాడు. **5** ఆ రోజులు
ముగిసిన తర్వాత, రాజు షూషను* కోటలో#
ఉన్న గొప్పవాళ్ల నుండి సామాన్యుల వరకు
అందరికీ రాజభవనం తోట ఆవరణలో ఏడు
రోజుల పాటు గొప్ప విందు ఏర్పాటు చేశాడు.
**6** అక్కడ నార వస్త్రాలు, సన్నని నూలు
వస్త్రాలు, సన్నని పోగులతో పేనిన తాళ్లు కట్టిన
నీలిరంగు తెరలు, వెండి ఉంగరాల్లో ఊదారంగు
ఉన్నితో చేసిన తాళ్లు, పాలరాతి స్తంభాలు; చలు
వరాళ్లు, పాలరాయి, ముత్యాలు, నలుపు రంగు

**1:5** #లేదా "రాజభవనంలో; దుర్గంలో."

చలువరాళ్లు పర్చిన దారిలో వెండిబంగారు ఆస
నాలు* ఉన్నాయి.

**7** అక్కడ బంగారు గిన్నెల్లో* ద్రాక్షారసాన్ని
అందించారు, ప్రతీ గిన్నె మిగతావాటి కన్నా
ప్రత్యేకమైనది, రాజు హోదాకు తగ్గట్టు
రాజు తాగే ద్రాక్షారసాన్ని విస్తారంగా అందిం
చారు. **8** తాగమని ఎవరూ అతిథుల్ని బలవం
తపెట్టలేదు,* ఎందుకంటే అలా చేయకూడదనే
నియమం ఇవ్వబడింది; ఎవరికి నచ్చినంత వాళ్లు
తాగేలా ఏర్పాట్లు చేయమని రాజు తన రాజభవ
నంలోని అధికారులకు ఆజ్ఞాపించాడు.

**9** వష్తి రాణి[a] కూడా రాజైన అహష్వే
రోషు రాజగృహంలో* స్త్రీల కోసం గొప్ప విందు
ఏర్పాటు చేసింది.

**10** ఏడో రోజున, అహష్వేరోషు రాజు
ద్రాక్షారసం తాగి చాలా సంతోషంగా ఉన్నప్పుడు,
అతను తన వ్యక్తిగత సేవకులైన ఏడుగురు
ఆస్థాన అధికారుల్ని అంటే మెహూమాను, బిజ్తా,
హర్బోనా,[b] బిగ్తా, అబగ్తా, జేతరు, కర్కసులను
పిలిచి **11** రాణిని తన ముందుకు తీసుకు
రమ్మని చెప్పాడు. అతను ప్రజలకు, అధిపతు
లకు వష్తి రాణి అందాన్ని చూపించాలను
కున్నాడు. అందుకే రాచ కిరీటం* ధరించుకొని
రమ్మని వాళ్ల ద్వారా ఆమెకు కబురు పంపాడు.
ఆమె చాలా అందగత్తె. **12** అయితే ఆస్థాన
అధికారుల ద్వారా రాజు ఇచ్చిన ఆజ్ఞ ప్రకారం
అతని ముందుకు వెళ్లడానికి వష్తి రాణి తిరస్క
రిస్తూ ఉంది. దాంతో రాజుకు చాలా కోపం
వచ్చింది, అతను లోలోపల ఆగ్రహంతో రగిలి
పోయాడు.

**13** అప్పుడు రాజు ఇలాంటివాటి* విష
యంలో లోతైన అవగాహన ఉన్న జ్ఞానులతో
మాట్లాడాడు (రాజు తనకు సంబంధించిన దేని
గురించైనా చట్టం విషయంలో, న్యాయపరమైన
వివాదాల విషయంలో మంచి పట్టు ఉన్న
వాళ్లందర్ని అలా సంప్రదించేవాడు. **14** కర్షెనా,
షెతారు, అద్మాతా, తర్షీషు, మెరెసు, మర్సెనా,
మెమూకాను అనేవాళ్లు అతనికి సన్నిహి
తులు. ఈ ఏడుగురు పారసీక-మాదీయ అధిప
తులు,[a] వీళ్లకు రాజు ముందుకు వెళ్లే ప్రత్యేక
అవకాశం ఉండేది. వీళ్లు రాజ్యంలో అత్యున్నత
స్థానాల్లో ఉండేవాళ్లు). **15** రాజు ఇలా అడి
గాడు: “ఆస్థాన అధికారుల ద్వారా అహష్వే
రోషు రాజు ఇచ్చిన ఆజ్ఞకు లోబడనందుకు
వష్తి రాణిపై చట్టప్రకారం ఎలాంటి చర్య తీసు
కోవాలి?”

**16** అప్పుడు రాజు ముందు, అధిపతుల
ముందు మెమూకాను ఇలా అన్నాడు: “వష్తి రాణి
రాజుకు వ్యతిరేకంగా మాత్రమే కాదు, అహష్వే
రోషు రాజు సంస్థానాలన్నిట్లో ఉన్న అధిపతులం
దరికీ, ప్రజలందరికీ వ్యతిరేకంగా తప్పు
చేసింది.[b] **17** ఎందుకంటే రాణి చేసిన దాని
గురించి స్త్రీలందరికీ తెలిసిపోతుంది, అప్పుడు
వాళ్లు తమ భర్తల్ని నీచంగా చూస్తూ, ‘అహష్వే
రోషు రాజు వష్తి రాణిని తన ముందుకు తీసుకుర
మ్మని చెప్పాడు, కానీ ఆమె అలా వెళ్లడానికి తిరస్క
రించింది’ అని అంటారు. **18** రాణి చేసిన దాని
గురించి తెలిసిన పారసీక-మాదీయ అధిపతుల
భార్యలు ఈరోజే రాజు అధిపతులందరితో ఆ
విషయం గురించి మాట్లాడతారు. వాళ్లు తమ
భర్తల్ని చాలా నీచంగా చూస్తారు, భర్తలకు వాళ్ల
మీద విపరీతమైన కోపం వస్తుంది. **19** ఒకవేళ
రాజు దృష్టికి మంచిదనిపిస్తే, అతను ఒక
రాజాజ్ఞను జారీ చేయాలి, మార్చడానికి వీల్లే
కుండా[c] అది పారసీక-మాదీయ చట్టాల్లో రాయ
బడాలి. అదేంటంటే, వష్తి ఇంకెప్పుడూ అహష్వే
రోషు రాజు ముందుకు రాకూడదు; రాజు ఆమె
కన్నా మంచి స్త్రీని రాణిగా నియమించాలి.
**20** రాజు పరిపాలనలోని సువిశాల సామ్రాజ్య
మంతటా ఆ ఆజ్ఞ గురించి చాటించబడిన
తర్వాత, గొప్పవాళ్ల నుండి సామాన్యుల వరకు
స్త్రీలందరూ తమ భర్తల్ని గౌరవిస్తారు.”

**21** ఆ ఆలోచన రాజుకు, అధిపతులకు
నచ్చింది; దాంతో రాజు మెమూకాను చెప్పినట్టే
చేశాడు. **22** కాబట్టి ప్రతీ భర్త తన ఇంటికి
యజమానిగా* ఉండాలని, తన సొంత ప్రజల

---

**1:6** *లేదా “విశాలమైన కుర్చీలు.” **1:7** *లేదా “పానీయ పాత్రల్లో.” **1:8** *లేదా “తాగే విషయంలో హద్దులు పెట్టలేదు.” **1:9** *లేదా “రాజభవనంలో.” **1:11** *లేదా “తలపాగా.” **1:13** *లేదా “పద్ధతుల.” అక్ష., “కాలాల.”

**1:22** *లేదా “అధిపతిగా.”

---

**1వ అధ్యా.**
*a* ఎస్తే 1:12
ఎస్తే 2:1, 17
*b* ఎస్తే 7:9

**2వ వరుస**
*a* ఎజ్రా 7:14
*b* ఎస్తే 1:12
*c* ఎస్తే 8:8
దాని 6:8

భాషలో మాట్లాడాలని రాజు తన రాజ
సంస్థానాలన్నిటికీ వాటివాటి సొంత లిపిలో,
ప్రతీ జనానికి వాళ్ల మాతృభాషలో ఉత్తరాలు
పంపించాడు.[a]

**2** ఇవన్నీ జరిగి అహష్వేరోషు[b] రాజు కోపం
తగ్గిపోయినప్పుడు, అతను వష్తి చేసిన
దాన్ని,[c] ఆమెపై తీసుకున్న చర్యను[d] గుర్తు
చేసుకున్నాడు. **2** అప్పుడు రాజు వ్యక్తిగత
సేవకులు ఇలా అన్నారు: “రాజు కోసం, యౌవ
నంలో ఉన్న అందమైన కన్యల్ని వెతికించాలి.
**3** రాజు తన సామ్రాజ్యంలోని సంస్థానాల
న్నిట్లో[e] అధికారుల్ని నియమించాలి, వాళ్లు
యౌవనంలో ఉన్న అందమైన కన్యలందర్నీ
షూషను* కోటలోని# స్త్రీల గృహానికి△ తీసుకు
రావాలి. ఆ కన్యల్ని రాజుగారి నపుంసకుడూ,
స్త్రీల సంరక్షకుడూ అయిన హేగే పరిరక్షణ
కింద ఉంచాలి.[f] సుగంధ తైలాలతో వాళ్ల
సౌందర్య పోషణ కోసం ఏర్పాట్లు చేయించాలి.⊠
**4** రాజుకు అందరికన్నా ఎక్కువగా నచ్చిన
యువతి వష్తి స్థానంలో రాణి అవుతుంది.”[g] ఆ
సలహా రాజుకు నచ్చడంతో అతను దాన్ని అమలు
చేశాడు.

**5** షూషను*[h] కోటలో# మొర్దెకై[i] అనే ఒక
యూదుడు ఉండేవాడు. ఇతను బెన్యామీను[j]
గోత్రానికి చెందిన కీషు మునిమనవడు, షిమీ
మనవడు, యాయీరు కుమారుడు. **6** బబు
లోను రాజైన నెబుకద్నెజరు యూదా రాజైన
యెకొన్యాను*[k] యెరూషలేము నుండి బందీగా
తీసుకెళ్లినప్పుడు, యెకొన్యాతో పాటు బందీలుగా
వెళ్లిన వాళ్లలో అతను# ఒకడు. **7** ఈ మొర్దెకై
తన తండ్రి సహోదరుని కూతురైన హదస్సాకు,*
అంటే ఎస్తేరుకు సంరక్షకుడు,[l] ఎందుకంటే
ఆమెకు అమ్మానాన్నలు లేరు. ఆ యువతి రూప
వతి. ఆమె చాలా ఆకర్షణీయంగా ఉండేది. ఆమె
అమ్మానాన్నలు చనిపోయిన తర్వాత మొర్దెకై
ఆమెను తన సొంత కూతురిలా పెంచాడు.
**8** రాజు ఆజ్ఞ, అలాగే రాజు చేసిన చట్టం
చాటించబడి, చాలామంది యువతులు షూషను*
కోటలో# హేగే సంరక్షణ కిందికి[a] తీసుకురాబ
డినప్పుడు ఎస్తేరు కూడా రాజగృహానికి, స్త్రీల
సంరక్షకుడైన హేగే పరిరక్షణ కిందికి తీసుకు
రాబడింది.

**9** ఆ యువతి హేగేకు చాలా నచ్చింది, ఆమె
అతని అనుగ్రహాన్ని* పొందింది. కాబట్టి అతను
వెంటనే ఆమె సౌందర్య పోషణ కోసం,#[b]
ఆహారం కోసం ఏర్పాట్లు చేశాడు. అలాగే రాజ
గృహం నుండి ఏడుగురు యువతుల్ని ఎంచు
కుని ఆమెకు సేవకురాళ్లుగా నియమించాడు.
అంతేకాదు ఆమెను, ఆమె సేవకురాళ్లను స్త్రీల
గృహంలో△ శ్రేష్ఠమైన స్థలానికి మార్చాడు.
**10** ఎస్తేరు తన ప్రజల[c] గురించి గానీ తన
బంధువుల గురించి గానీ ఏమీ చెప్పలేదు.
ఎందుకంటే, ఆ వివరాలు ఎవరికీ చెప్పొద్దని
మొర్దెకై[d] ముందే ఆమెకు నిర్దేశమిచ్చాడు.[e]
**11** ఎస్తేరు ఎలా ఉందో, ఆమెకు ఏమి జరు
గుతుందో తెలుసుకోవడానికి మొర్దెకై ప్రతీ
రోజు స్త్రీల గృహ* ఆవరణ ముందు నడుస్తూ
ఉండేవాడు.

**12** స్త్రీల కోసం సూచించబడిన 12
నెలల సౌందర్య పోషణ పూర్తయిన తర్వాత,
ప్రతీ యువతి తన వంతు ప్రకారం అహష్వే
రోషు రాజు దగ్గరికి వెళ్లేది. ఎందుకంటే,
వాళ్లు రాజు దగ్గరికి వెళ్లాలంటే తమ సౌందర్య
పోషణను* పూర్తి చేసుకోవాలి. వాళ్లకు ఆరు
నెలలపాటు గోపరస తైలంతో,[f] ఆరు నెలల
పాటు సాంబ్రాణి తైలం,[g] వేర్వేరు లేపనా
లతో సౌందర్య పోషణ# చేసేవాళ్లు. **13** ఆ
తర్వాతే ఒక యువతి రాజు దగ్గరికి వెళ్లడానికి
సిద్ధంగా ఉండేది, స్త్రీల గృహం* నుండి రాజగృ
హానికి వెళ్లేటప్పుడు ఆమె ఏది అడిగితే అది
ఇచ్చేవాళ్లు. **14** సాయంత్రం ఆమె రాజు దగ్గ
రికి వెళ్లేది, మరుసటి ఉదయం స్త్రీల రెండో

**2:3, 5, 8** *లేదా “సూస.” **2:3** #లేదా “రాజభవనంలోని; దుర్గంలోని.” △లేదా “అంతఃపురానికి.” ⊠లేదా “వాళ్లకు మర్దనలు చేయించాలి.” **2:5, 8** #లేదా “రాజభవనంలో; దుర్గంలో.” **2:6** *2 రాజులు 24:8లో యెహోయాకీను అని పిలవబడింది ఇతనే. #కీషును గానీ మొర్దెకైని గానీ సూచిస్తుండవచ్చు. **2:7** *“గొంజి చెట్టు” అని అర్థం.

**2:9** *లేదా “విశ్వసనీయ ప్రేమను.” #లేదా “మర్దనల కోసం.” △లేదా “అంతఃపురంలో.” **2:11, 13** *లేదా “అంతఃపురం.” **2:12** *లేదా “తమ మర్దనలు.” #లేదా “స్త్రీల మర్దనలు.”

**1వ అధ్యా.**
a ఎస్తే 3:12, 14

**2వ అధ్యా.**
b ఎస్తే 1:1
c ఎస్తే 1:12
d ఎస్తే 1:19
e ఎస్తే 8:9
f ఎస్తే 2:15
g ఎస్తే 1:19
h ఎజ్రా 4:9; నెహె 1:1; ఎస్తే 1:2; దాని 8:2
i ఎస్తే 3:2; ఎస్తే 10:3
j ఆది 49:27; 1స 9:21
k 2రా 24:14, 15; 1ది 3:16; 2ది 36:9, 10; యిర్మీ 22:28; యిర్మీ 24:1; యిర్మీ 37:1; యిర్మీ 52:31; మత్త 1:11
l ఎస్తే 2:15

**2వ వరుస**
a ఎస్తే 2:3
b ఎస్తే 2:12
c ఎస్తే 3:8
d ఎస్తే 2:7
e ఎస్తే 4:12-14
f సామె 7:17; పర 3:6
g ఆది 43:11; 1రా 10:2; 2రా 20:13

గృహానికి* వెళ్లేది. అక్కడ ఆమె, ఉపపత్నుల
సంరక్షకుడూ రాజుగారి నపుంసకుడూ[a] అయిన
షయష్గజు పరిరక్షణలో ఉంటుంది. రాజుకు ఆమె
ఎంతో నచ్చి, రాజు ఆమెను పేరు పెట్టి పిలిపిస్తే
తప్ప ఆమె మళ్లీ రాజు దగ్గరికి వెళ్లకూడదు.[b]

**15** తర్వాత మొర్దెకై తండ్రి సహోదరుడైన
అబీహాయిలు కూతురి వంతు, అంటే మొర్దెకై
తన సొంత కూతురిలా పెంచిన ఎస్తేరు[c]
వంతు వచ్చింది. అప్పుడు ఆమె, స్త్రీల సంర
క్షకుడూ రాజుగారి నపుంసకుడూ అయిన
హేగే సూచించినవి తప్ప మరేవీ అడగలేదు.
(అప్పటివరకు ఎస్తేరు తనను చూసిన వాళ్లందరి
అనుగ్రహాన్ని పొందుతూ ఉంది.) **16** అహష్వే
రోషు పరిపాలనలోని ఏడో సంవత్సరం[d] పదో
నెలలో, అంటే టెబేతు* నెలలో రాజగృహం
లోని అహష్వేరోషు రాజు దగ్గరికి ఎస్తేరు తీసు
కెళ్లబడింది. **17** రాజు మిగతా యువతులం
దరి కన్నా ఎస్తేరును ఎక్కువగా ప్రేమించాడు;
ఆమె మిగతా కన్యలందరికన్నా ఎక్కువగా
అతని అనుగ్రహాన్ని, ఆమోదాన్ని* పొందింది.
కాబట్టి అతను ఆమె తల మీద రాచ కిరీటం#
పెట్టి, వష్తి స్థానంలో ఆమెను రాణిని
చేశాడు.[e] **18** అప్పుడు రాజు తన అధిప
తులందరికీ, సేవకులందరికీ ఎస్తేరు గౌరవార్థం
గొప్ప విందు ఏర్పాటు చేశాడు. తర్వాత
అతను తన సంస్థానాల్లో విడుదల ప్రకటిం
చాడు, రాజు తన హోదాకు తగ్గట్టు బహుమతులు
ఇస్తూ వచ్చాడు.

**19** రెండోసారి కన్యలందర్నీ*[f] సమకూర్చి
నప్పుడు, మొర్దెకై రాజగృహ ద్వారం దగ్గర
కూర్చొని ఉన్నాడు. **20** మొర్దెకై నిర్దేశించినట్టే
ఎస్తేరు తన బంధువుల గురించి, తన ప్రజల
గురించి ఏమీ చెప్పలేదు;[g] మొర్దెకై సంరక్షణలో
ఉన్నప్పుడు చేసినట్టే, ఇప్పుడు కూడా ఎస్తేరు
అతను తనకు చెప్పినవన్నీ చేస్తూ వచ్చింది.[h]

**21** ఆ రోజుల్లో మొర్దెకై రాజగృహ ద్వారం
దగ్గర కూర్చొని ఉన్నప్పుడు, రాజు దగ్గర

---

**2:14** *లేదా "రెండో అంతఃపురానికి." **2:16** *అనుబంధం B15 చూడండి. **2:17** *లేదా "విశ్వసనీయ ప్రేమను." #లేదా "తలపాగా." **2:19** *లేదా "యువతులందర్నీ."

ద్వారపాలకులుగా పనిచేసే బిగ్తాను, తెరెషు
అనే ఇద్దరు ఆస్థాన అధికారులు కోపంతో
అహష్వేరోషు రాజును చంపడానికి కుట్ర
పన్నారు. **22** అయితే మొర్దెకై దాని గురించి
తెలుసుకుని, వెంటనే ఎస్తేరు రాణికి చెప్పాడు.
అప్పుడు ఎస్తేరు మొర్దెకై పేరుతో* రాజుకు ఆ
సంగతి చెప్పింది. **23** కాబట్టి దాని గురించి
విచారణ జరిగింది, చివరికి అది నిజమని
తేలింది, ఆ ఇద్దర్నీ కొయ్య మీద వేలాడదీశారు;
ఇదంతా రాజు సమక్షంలో చరిత్ర వృత్తాంతాల
గ్రంథంలో రాయబడింది.[a]

**3** ఈ సంగతులు జరిగిన తర్వాత అహష్వే
రోషు రాజు అగాగీయుడైన[b] హమ్మెదాతా
కుమారుడు హామానుకు[c] పదోన్నతిని ఇచ్చి,
తన దగ్గరున్న మిగతా అధిపతులందరి కన్నా
అతన్ని ఉన్నత స్థానంలో పెట్టాడు.[d] **2** రాజ
గృహ ద్వారం దగ్గరున్న రాజ సేవకులం
దరూ హామాను ముందు వంగి, సాష్టాంగ
నమస్కారం చేసేవాళ్లు. ఎందుకంటే అతని
ముందు అలా చేయాలని రాజు ఆజ్ఞ జారీచే
శాడు. అయితే మొర్దెకై అతనికి వంగి నమ
స్కరించడానికి, సాష్టాంగపడడానికి నిరాకరిం
చాడు. **3** దాంతో రాజగృహ ద్వారం దగ్గరున్న
రాజ సేవకులు మొర్దెకైని, "నువ్వు రాజాజ్ఞను
ఎందుకు పట్టించుకోవట్లేదు?" అని అడిగారు.
**4** ప్రతీరోజు వాళ్లు అతన్ని అలా అడుగుతూ
ఉండేవాళ్లు, కానీ అతను వాళ్ల మాటలు పట్టిం
చుకునేవాడు కాదు. అప్పుడు వాళ్లు మొర్దెకై
ప్రవర్తనకు శిక్ష పడుతుందో లేదో చూద్దామని
దాని గురించి హామానుకు చెప్పారు;[e] ఎందు
కంటే తాను ఒక యూదుణ్ణని[f] మొర్దెకై వాళ్లకు
చెప్పాడు.

**5** మొర్దెకై తనకు వంగి, సాష్టాంగ నమ
స్కారం చేయడానికి నిరాకరించడం హామాను
చూసినప్పుడు, హామానుకు చాలా కోపం
వచ్చింది.[g] **6** అయితే మొర్దెకై ఒక్కడినే
చంపడం అతని దృష్టికి చాలా చిన్నదిగా కనిపిం
చింది. ఎందుకంటే మొర్దెకై ప్రజల గురించి
కూడా వాళ్లు అతనికి చెప్పారు. కాబట్టి
అహష్వేరోషు సామ్రాజ్యమంతటా ఉన్న మొర్దెకై

---

**2:22** *లేదా "తరఫున."

**2వ అధ్యా.**
a ఎస్తే 2:3
b ఎస్తే 4:11
c ఎస్తే 2:7
d ఎస్తే 1:3
e ఎస్తే 1:19
ఎస్తే 4:14
f ఎస్తే 2:3, 4
g ఎస్తే 2:5, 6
ఎస్తే 3:8
h ఎస్తే 2:7, 10

**2వ వరుస**
a ఎస్తే 6:1, 2

**3వ అధ్యా.**
b నిర్గ 17:16
సం 24:7
ద్వితీ 25:19
1స 15:8, 32
c ఎస్తే 3:10
ఎస్తే 8:7
ఎస్తే 9:24
d ఎస్తే 1:14
e దాని 6:13
f ఎస్తే 2:5
g ఎస్తే 5:9

ప్రజలైన యూదులందర్నీ సమూలంగా నాశనం
చేయడానికి హామాను ప్రయత్నాలు మొదలు
పెట్టాడు.
**7** కాబట్టి ఏ నెలలో, ఏ రోజున అలా
నాశనం చేయాలో నిర్ణయించడానికి, అహష్వే
రోషు రాజు పరిపాలనలోని 12వ సంవత్సరం[a]
మొదటి నెలలో, అంటే నీసాను* నెలలో హామాను
ఎదుట వాళ్లు పూరు (అంటే, చీటి) వేశారు.[b]
చీటి# 12వ నెల మీద, అంటే అదారు* నెల
మీద పడింది.[c] **8** తర్వాత హామాను అహష్వే
రోషు రాజుతో ఇలా అన్నాడు: "ఒక జనం మీ
సామ్రాజ్యంలోని సంస్థానాలన్నిట్లో[d] ఉన్న జనాల
మధ్య చెదిరిపోయి ఉంది.[e] వాళ్ల చట్టాలు మిగతా
జనాలకన్నా భిన్నమైనవి; వాళ్లు రాజు చట్టాలకు
లోబడరు, వాళ్లను అలా వదిలేయడం రాజుకు
మంచిదికాదు. **9** ఒకవేళ రాజుకు ఇష్టమైతే,
వాళ్లు నాశనం చేయబడాలని ఒక శాసనాన్ని
రాయించాలి. రాజు ఖజానాలో ఉంచడానికి
నేను అధికారులకు 10,000 వెండి తలాంతులు*
ఇస్తాను."#

**10** దాంతో రాజు తన చేతికున్న ముద్ర-
ఉంగరం తీసి,[f] అగాగీయుడైన[g] హమ్మెదాతా
కుమారుడు హామానుకు ఇచ్చాడు;[h] ఈ హామాను
యూదుల శత్రువు. **11** రాజు హామానుతో,
"వెండిని, ఆ ప్రజల్ని నీ చేతికి అప్పగిస్తున్నాను,
వాళ్లకు ఏమి చేస్తే బావుంటుందని నీకనిపిస్తే
అది చేయి" అన్నాడు. **12** మొదటి నెల 13వ
తేదీన రాజు దగ్గర పనిచేసే కార్యదర్శుల్ని పిలి
పించారు.[i] వాళ్లు హామాను ఆజ్ఞలన్నిటినీ రాసి[j]
రాజు కింద ఉండే ప్రాంత పాలకులకు,# సంస్థా
నాల్ని చూసుకునే అధిపతులకు, ఆయా జనాల
అధిపతులకు పంపించారు. ప్రతీ సంస్థానానికి
దాని సొంత లిపిలో, ప్రతీ జనానికి వాళ్ల మాతృ
భాషలో రాసి పంపించారు. వాటిని అహష్వే
రోషు రాజు పేరున రాసి, రాజు ముద్ర-ఉంగరంతో
వాటికి ముద్రవేశారు.[k]

**13** వార్తాహరుల ద్వారా ఆ ఉత్తరాల్ని రాజు
పరిపాలనలోని సంస్థానాలన్నిటికీ పంపించారు.
అదారు అనే 12వ నెల, 13వ తేదీన ఒకేరోజున
యూదులందర్నీ, అంటే వాళ్లలో యువకుల్ని,
ముసలివాళ్లను, పిల్లల్ని, స్త్రీలను చంపేయాలని,
వాళ్లను సమూలంగా నాశనం చేయాలని,[a] వాళ్ల
ఆస్తుల్ని స్వాధీనం చేసుకోవాలని ఆ ఉత్త
రాల ద్వారా ఆజ్ఞాపించారు.[b] **14** అంతేకాదు,
ప్రజలందరూ ఆ రోజు కోసం సిద్ధంగా ఉండేలా
ప్రతీ సంస్థానంలో ఆ తాకీదు ప్రతిని ఒకదాన్ని
చట్టంగా జారీ చేసి, చాటింపు వేయాలి.
**15** రాజు ఆజ్ఞాపించిన దాని ప్రకారం వార్తాహ
రులు హుటాహుటిన బయల్దేరారు,[c] ఆ చట్టం
షూషను*[d] కోటలో# జారీ అయ్యింది; రాజు,
హామాను ద్రాక్షారసం తాగడానికి కూర్చున్నారు,
కానీ షూషను* నగరమంతటా గందరగోళం
నెలకొంది.

**4** జరిగిందంతా[e] మొర్దెకైకి[f] తెలిసినప్పుడు,
అతను తన బట్టలు చింపుకొని, గోనె
పట్ట కట్టుకొని, బూడిద చల్లుకున్నాడు. తర్వాత
అతను చాలా వేదనతో గట్టిగట్టిగా ఏడుస్తూ
నగరం మధ్యలోకి వెళ్లాడు. **2** అతను రాజ
గృహ ద్వారం వరకు మాత్రమే వెళ్లాడు, కానీ
లోపలికి వెళ్లలేదు. ఎందుకంటే గోనెపట్ట కట్టు
కొని ఎవ్వరూ రాజగృహ ద్వారం లోపలికి
ప్రవేశించకూడదు. **3** రాజు శాసనం చాటించ
బడిన ప్రతీ సంస్థానంలో,[g] యూదులు దుఃఖంలో
మునిగిపోయారు; వాళ్లంతా ఉపవాసముంటూ,[h]
ఏడుస్తూ, విలపిస్తూ ఉన్నారు. చాలామంది గోనె
పట్ట కట్టుకొని, బూడిదలో కూర్చున్నారు.[i]
**4** ఎస్తేరు సేవకురాళ్లు, ఆమె దగ్గర సేవ చేసే
నపుంసకులు వచ్చి ఆ సంగతి గురించి చెప్పి
నప్పుడు రాణి ఎంతో మనోవేదనకు గురైంది.
అప్పుడు ఆమె మొర్దెకై వేసుకోవడానికి బట్టలు
పంపించింది, అతను గోనెపట్ట తీసేసి వాటిని
వేసుకోవాలని అలా పంపింది. కానీ అతను
వాటిని తీసుకోలేదు. **5** అప్పుడు ఎస్తేరు,
రాజుగారి నపుంసకుల్లో ఒకడైన హతాకును పిలి
చింది. అతను ఎస్తేరు దగ్గర సేవ చేయ

**3వ అధ్యా.**
a ఎస్తే 1:3; ఎస్తే 2:16
b ఎస్తే 9:24
c ఎస్తే 9:1
d ఎస్తే 1:1
e ద్వితీ 4:27; నెహె 1:8; యిర్మీ 50:17
f ఆది 41:42
g సం 24:7; 1స 15:8, 32
h ఎస్తే 3:1; ఎస్తే 8:2
i ఎస్తే 8:9
j దాని 6:8
k ఎస్తే 8:8; దాని 6:17

**2వ వరుస**
a ఎస్తే 9:1
b ఎస్తే 8:11, 12
c ఎస్తే 8:14
d ఎజ్రా 4:9; నెహె 1:1; దాని 8:2

**4వ అధ్యా.**
e ఎస్తే 3:8-11
f ఎస్తే 2:5
g ఎస్తే 1:1
h 2ది 20:3; ఎజ్రా 8:21
i దాని 9:3

**3:7** *అనుబంధం B15 చూడండి. **3:7, 12** #పద కోశం చూడండి. **3:9** *అప్పట్లో ఒక తలాంతు 34.2 కిలోలతో సమానం. అనుబంధం B14 చూడండి. #లేదా "ఈ పని చేసేవాళ్ల కోసం నేను రాజు ఖజానాకు 10,000 వెండి తలాంతులు ఇస్తాను" అయ్యుంటుంది.

**3:15** *లేదా "సూస." #లేదా "రాజభవనంలో; దుర్గంలో."

డానికి రాజు నియమించిన వ్యక్తి. ఎస్తేరు అతన్ని
మొర్దెకై దగ్గరికి వెళ్లి అసలేం జరిగిందో,
మొర్దెకై ఎందుకలా ఉన్నాడో తెలుసుకోమని
ఆజ్ఞాపించింది.

6 కాబట్టి హతాకు నగర వీధిలో రాజగృహ
ద్వారం ఎదుట ఉన్న మొర్దెకై దగ్గరికి వెళ్లాడు.
7 అప్పుడు మొర్దెకై తనకు జరిగిందంతా
అతనికి చెప్పాడు, అలాగే హామాను యూదుల్ని
నాశనం చేయడానికి[a] రాజు ఖజానాకు సరిగ్గా
ఎంత డబ్బు[b] ఇస్తానని మాటిచ్చాడో కూడా
చెప్పాడు. 8 అంతేకాదు, యూదుల్ని సమూ
లంగా నాశనం చేయడం గురించి షూషనులో*
జారీ అయిన తాకీదు[c] ప్రతి ఒకటి అతనికి
ఇచ్చాడు. అతను దాన్ని ఎస్తేరుకు చూపించి,
దాని గురించి వివరించాలి; ఆమెను రాజు దగ్గ
రికి వెళ్లి అతని అనుగ్రహం కోసం బ్రతిమా
లమని, తన ప్రజల కోసం రాజును నేరుగా వేడు
కోమని నిర్దేశించాలి.[d]

9 హతాకు ఎస్తేరు దగ్గరికి తిరిగొచ్చి,
మొర్దెకై మాటల్ని ఆమెకు చెప్పాడు.
10 అప్పుడు ఎస్తేరు, మొర్దెకైతో[e] ఇలా చెప్ప
మని హతాకును పంపింది: 11 "పురుషుడే
గానీ స్త్రీయే గానీ రాజు పిలవనిదే రాజగృహ
లోపలి ఆవరణలోకి[f] వెళ్తే ఏమౌతుందో రాజు
సేవకులందరికీ, రాజు సంస్థానాల్లోని ప్రజలంద
రికీ తెలుసు. అలాంటప్పుడు ఒక్కటే నియమం
వర్తిస్తుంది: అలా వెళ్లిన వ్యక్తిని చంపేయాలి;
రాజు తన బంగారు దండాన్ని ఆ వ్యక్తి వైపు
చాపితేనే ఆ వ్యక్తి ప్రాణాలతో ఉంటాడు.[g] గత
30 రోజులుగా నాకు రాజు నుండి పిలుపు అంద
లేదు."

12 ఎస్తేరు పంపిన సమాచారం విన్న
తర్వాత మొర్దెకై 13 ఎస్తేరుకు ఇలా జవా
బిచ్చాడు: "నువ్వు రాజ కుటుంబంలో ఉన్నం
తమాత్రాన మిగతా యూదులందరితో
పాటు చనిపోకుండా ప్రాణాలతో బయటపడతా
వని అనుకోకు. 14 ఒకవేళ ఈ సమ
యంలో నువ్వు మౌనంగా ఉంటే యూదులకు
సహాయం, విడుదల మరోవైపు నుండి వస్తాయి;[h]
కానీ నువ్వూ నీ తండ్రి ఇంటివాళ్లూ తుడిచి
పెట్టుకుపోతారు. ఎవరికి తెలుసు, బహుశా
ఇలాంటి సమయం కోసమే నువ్వు రాణివయ్యా
వేమో!"[a]

15 అప్పుడు ఎస్తేరు మొర్దెకైకి ఇలా జవా
బిచ్చింది: 16 "వెళ్లి, షూషనులో* ఉన్న
యూదులందర్నీ సమకూర్చు, అందరూ కలిసి
నా కోసం ఉపవాసం ఉండండి.[b] మూడురోజుల
పాటు[c] పగలూరాత్రీ ఏమీ తినకండి, తాగకండి.
నేను కూడా నా సేవకురాళ్లతో పాటు ఉపవాసం
ఉంటాను. నేను రాజ నియమానికి వ్యతిరేకంగా
రాజు సముఖంలోకి వెళ్తాను, ఒకవేళ నేను చని
పోవాల్సి వస్తే చనిపోతాను." 17 అప్పుడు
మొర్దెకై అక్కడి నుండి వెళ్లిపోయి, ఎస్తేరు తనకు
నిర్దేశించిందంతా చేశాడు.

**5** మూడో రోజు[d] ఎస్తేరు తన రాచవస్త్రాల్ని
ధరించుకొని, రాజగృహ లోపలి ఆవర
ణలో రాజగృహానికి* ఎదురుగా నిలబడింది.
అప్పుడు రాజు రాజగృహంలో ప్రవేశ ద్వారానికి
ఎదురుగా తన రాజ సింహాసనం మీద కూర్చొని
వున్నాడు. 2 ఆవరణలో ఎస్తేరు రాణి నిలబడి
వుండడం చూసిన వెంటనే రాజుకు ఆమె మీద
దయ కలిగింది, అతను తన చేతిలో ఉన్న
బంగారు దండాన్ని ఎస్తేరు వైపుకు చాపాడు.[e]
ఎస్తేరు, దగ్గరికి వచ్చి ఆ దండం కొనను
ముట్టుకుంది.

3 రాజు ఆమెతో, "ఎస్తేరు రాణీ, ఏంటి ఇలా
వచ్చావు? నీ మనవి ఏంటి? నా రాజ్యంలో
సగం* అడిగినా సరే నీకిస్తాను!" అన్నాడు.
4 అందుకు ఎస్తేరు, "రాజుకు ఇష్టమైతే, రాజు
కోసం ఈ రోజు నేను సిద్ధం చేసిన విందుకు రాజు,
హామాను[f] కలిసి రావాలి" అని అంది.
5 కాబట్టి రాజు, "ఎస్తేరు కోరినట్టే హామానును
త్వరగా రమ్మనండి" అని తన మనుషులకు
చెప్పాడు. అలా రాజు, హామాను కలిసి ఎస్తేరు
సిద్ధంచేసిన విందుకు వెళ్లారు.

6 విందు చివర్లో, ద్రాక్షారసం తాగే సమ
యంలో రాజు ఎస్తేరుతో, "నీ విన్నపం ఏంటి?
అది నీకిస్తాను! నీ మనవి ఏంటి? నా

4:8, 16 *లేదా "సూసలో."

5:1 *లేదా "రాజభవనానికి." 5:3 *లేదా "సగం వరకు."

**4వ అధ్యా.**
a ఎస్తే 3:8, 13
b ఎస్తే 3:9
c ఎస్తే 3:14, 15
d ఎస్తే 2:20
e ఎస్తే 2:5, 7
f ఎస్తే 5:1
g ఎస్తే 5:2; ఎస్తే 8:4
h 1స 12:22; యెష 54:17

**2వ వరుస**
a ఎస్తే 2:17
b 2ది 20:3; ఎజ్రా 8:21
c ఎస్తే 5:1

**5వ అధ్యా.**
d ఎస్తే 4:16
e ఎస్తే 4:11; ఎస్తే 8:4
f ఎస్తే 3:1, 10

రాజ్యంలో సగం* అడిగినా సరే నీకు ఇస్తాను!”
అన్నాడు.[a] **7** అప్పుడు ఎస్తేరు ఇలా అంది: “నా
విన్నపం, నా మనవి ఏంటంటే: **8** రాజు
దయ నామీద ఉంటే, నేను వేడుకున్నది
ఇవ్వడం, అలాగే నా మనవి ప్రకారం చేయడం
రాజుకు ఇష్టమైతే, రేపు నేను మీ కోసం సిద్ధం
చేయబోయే విందుకు రాజు, హామాను కలిసి
రావాలి; నాకు ఏం కావాలో రేపు నేను రాజుకు
చెప్తాను.”

**9** ఆ రోజు హామాను సంతోషంతో, హృదయా
నందంతో బయటికి వచ్చాడు. అతను రాజగృహ
ద్వారం దగ్గర మొర్దెకైని చూశాడు. అయితే తాను
రాగానే అతను లేచి నిలబడకపోవడం, తనకు
భయపడకపోవడం గమనించినప్పుడు హామా
నుకు మొర్దెకై మీద విపరీతమైన కోపం వచ్చింది.[b]
**10** అయినా హామాను తన కోపాన్ని అణుచు
కొని తన ఇంటికి వెళ్లిపోయాడు. తర్వాత అతను
తన స్నేహితుల్ని, తన భార్య జెరెషును[c] పిలి
పించాడు. **11** హామాను తనకున్న గొప్ప
సంపదల గురించి, తనకు చాలామంది కుమా
రులు[d] ఉండడం గురించి, రాజు తనకు పదోన్న
తిని ఇచ్చి అధిపతులకన్నా, రాజ సేవకులకన్నా
తనను ఉన్నత స్థానంలో ఉంచడం[e] గురించి
గొప్పలు చెప్పుకున్నాడు.

**12** హామాను ఇంకా ఇలా అన్నాడు: “అంతే
కాదు, ఎస్తేరు రాణి తాను సిద్ధం చేసిన విందుకు
రాజుతోపాటు నన్ను తప్ప ఇంకెవర్నీ ఆహ్వా
నించలేదు.[f] రేపటి విందుకు కూడా రాజుతో
పాటు రమ్మని ఆమె నన్ను ఆహ్వానించింది.[g]
**13** అయితే రాజగృహ ద్వారం దగ్గర యూదు
డైన ఆ మొర్దెకై కనిపించినంత కాలం ఇవేవీ
నన్ను సంతోషపెట్టలేవు.” **14** దాంతో అతని
భార్య జెరెషు, అతని స్నేహితులందరు ఇలా
అన్నారు: “50 మూరల* ఎత్తున్న కొయ్య ఒకటి
నిలబెట్టించు. ఉదయం వెళ్లి, మొర్దెకైని ఆ కొయ్య
మీద వేలాడదీయించమని[h] రాజుతో చెప్పు.
తర్వాత రాజుతో కలిసి వెళ్లి విందును ఆస్వా
దించు.” హామానుకు ఆ సలహా నచ్చి ఒక
కొయ్యను నిలబెట్టించాడు.

**5:6** *లేదా “సగం వరకు.” **5:14** *దాదాపు 22.3 మీటర్లు (73 అడుగులు). అనుబంధం B14 చూడండి.

**5వ అధ్యా.**
a ఎస్తే 7:2
b ఎస్తే 3:2-5
c ఎస్తే 5:14; ఎస్తే 6:13
d ఎస్తే 9:7-10
e ఎస్తే 3:1
f ఎస్తే 5:5
g ఎస్తే 5:8
h ఎస్తే 6:4; ఎస్తే 7:9

**2వ వరుస**

**6వ అధ్యా.**
a ఎస్తే 10:2
b ఎస్తే 2:21, 23
c ఎస్తే 5:14
d ఎస్తే 4:11
e ఎస్తే 3:1
f ఎస్తే 3:2; ఎస్తే 5:11
g ఎస్తే 8:15
h ఆది 41:42, 43

**6** ఆ రాత్రి రాజుకు నిద్రపట్టలేదు. దాంతో
అతను చరిత్ర వృత్తాంతాల గ్రంథాన్ని[a]
తెప్పించుకున్నాడు, దాన్ని అతనికి చదివి వినిపిం
చారు. **2** అందులో, రాజు దగ్గర ద్వారపాలకు
లుగా సేవచేసిన బిగ్తాను, తెరెషు అనే ఇద్దరు
ఆస్థాన అధికారులు అహష్వేరోషు రాజును
చంపడానికి పన్నిన కుట్ర గురించి మొర్దెకై తెలి
యజేశాడని రాసివుంది.[b] **3** అప్పుడు రాజు,
“అలా చేసినందుకు మొర్దెకైని ఎలా సన్మానిం
చారు, ఏ బహుమతులు ఇచ్చారు?” అని అడి
గాడు. అందుకు రాజు వ్యక్తిగత సేవకులు,
“అలాంటివేవీ అతనికి ఇవ్వలేదు” అని జవా
బిచ్చారు.

**4** తర్వాత రాజు, “ఆవరణలో ఉన్నది
ఎవరు?” అని అడిగాడు. ఆ సమయంలో,
హామాను తాను సిద్ధం చేసిన కొయ్య మీద
మొర్దెకైని వేలాడదీయించడం గురించి రాజుతో
మాట్లాడడానికి[c] రాజగృహ* బయటి ఆవరణ
లోకి[d] వచ్చాడు. **5** రాజు సేవకులు, “ఆవర
ణలో నిల్చున్నది హామాను”[e] అని జవాబిచ్చారు.
అప్పుడు రాజు, “అతన్ని లోపలికి రమ్మనండి”
అన్నాడు.

**6** హామాను లోపలికి వచ్చినప్పుడు రాజు
అతన్ని, “రాజు ఎవరినైనా సన్మానించాలను
కుంటే అతనికి ఏమేం చేయాలి?” అని అడి
గాడు. అప్పుడు హామాను తన మనసులో, “రాజు
నన్ను కాకుండా ఇంకెవర్ని సన్మానించాలను
కుంటాడు?” అని అనుకున్నాడు.[f] **7** కాబట్టి
హామాను రాజుతో ఇలా చెప్పాడు: “రాజు ఎవ
రినైనా సన్మానించాలనుకుంటే, **8** రాజు వేసు
కునే రాజవస్త్రాన్ని,[g] రాజు ఎక్కే గుర్రాన్ని తెప్పిం
చాలి, ఆ గుర్రం తలమీద తలాటం* పెట్టాలి.
**9** తర్వాత ఆ వస్త్రాన్ని, గుర్రాన్ని రాజు అధిప
తుల్లోని ప్రముఖుల్లో ఒకరికి అప్పగించాలి, వాళ్లు
రాజు సన్మానించాలనుకునే వ్యక్తికి ఆ వస్త్రం
తొడిగి, అతన్ని ఆ గుర్రం మీద నగర వీధిలో ఊరే
గించాలి. వాళ్లు అతని ముందు బిగ్గరగా, ‘రాజు
సన్మానించాలనుకునే వ్యక్తికి ఇలాంటి సత్కారం
జరుగుతుంది!’ అని చాటాలి.”[h] **10** వెంటనే

**6:4** *లేదా “రాజభవనం.” **6:8** *లేదా “తురాయి.”

రాజు హామానుతో, “నువ్వు త్వరగా రాజ
వస్త్రాన్ని, గుర్రాన్ని తీసుకొని, రాజగృహ ద్వారం
దగ్గర కూర్చునే యూదుడైన మొర్దెకైకి నువ్వు
చెప్పినట్టే చేయి. నువ్వు చెప్పిన దానిలో ఏ
ఒక్కటీ చేయడం మర్చిపోకు” అన్నాడు.

**11** కాబట్టి హామాను రాజవస్త్రాన్ని,
గుర్రాన్ని తీసుకొని, ఆ వస్త్రాన్ని మొర్దెకైకి[a]
తొడిగి, ఆ గుర్రం మీద అతన్ని నగర వీధిలో
ఊరేగిస్తూ, “రాజు సన్మానించాలనుకునే వ్యక్తికి
ఇలాంటి సత్కారం జరుగుతుంది!” అని అతని
ముందు చాటాడు. **12** తర్వాత మొర్దెకై రాజ
గృహ ద్వారం దగ్గరికి తిరిగెళ్లిపోయాడు, కానీ
హామాను తన ముఖాన్ని కప్పుకొని ఏడుస్తూ
హడావిడిగా తన ఇంటికి వెళ్లిపోయాడు.
**13** హామాను తనకు జరిగినదంతా తన భార్య
జెరెషుకు,[b] తన స్నేహితులందరికీ చెప్పిన
ప్పుడు అతని సలహాదారులు,* అతని భార్య
జెరెషు ఇలా అన్నారు: “ఎవరి ముందైతే
నీ పతనం మొదలైందో ఆ మొర్దెకై యూదా
వంశస్థుడైతే, నువ్వు అతని మీద గెలవలేవు;
నువ్వు ఖచ్చితంగా అతని ముందు ఓడిపోతావు.”

**14** వాళ్లు ఇంకా అతనితో మాట్లాడుతుండ
గానే, రాజు ఆస్థాన అధికారులు వచ్చి హామా
నును తొందరపెట్టి, ఎస్తేరు ఏర్పాటు చేసిన
విందుకు తీసుకెళ్లారు.[c]

**7** అలా రాజు, హామాను[d] కలిసి ఎస్తేరు
రాణి ఏర్పాటు చేసిన విందుకు వచ్చారు.
**2** రెండో రోజు కూడా విందు చివర్లో, ద్రాక్షా
రసం తాగే సమయంలో రాజు ఎస్తేరుతో, “ఎస్తేరు
రాణీ, నీ విన్నపం ఏంటి? అది నీకిస్తాను! నీ
మనవి ఏంటి? నా రాజ్యంలో సగం* అడిగినా
సరే నీకిస్తాను!” అన్నాడు.[e] **3** అప్పుడు ఎస్తేరు
రాణి ఇలా అంది: “రాజా! నామీద నీ దయ
ఉంటే, నీకు ఇష్టమైతే నాకు ప్రాణభిక్ష పెట్టు,
ఇదే నా విన్నపం; నా ప్రజల[f] ప్రాణాలు కాపాడు,
ఇదే నా మనవి. **4** ఎందుకంటే నేను, నా
ప్రజలు అమ్మేయబడ్డాం;[g] మమ్మల్ని చంపబో
తున్నారు, సమూలంగా నాశనం చేయబో
తున్నారు.[a] మేము కేవలం దాసులుగా, దాసు
రాళ్లుగా అమ్మబడి ఉంటే, నేను మౌనంగా ఉండే
దాన్ని. కానీ ఈ విపత్తు వల్ల రాజుకు చాలా నష్టం
కలుగుతుంది, కాబట్టి ఇలా జరగనివ్వకూడదు.”

**5** అప్పుడు అహష్వేరోషు రాజు ఎస్తేరు
రాణిని, “ఎవరతను? ఇలాంటి పని చేయడానికి
తెగించిన ఆ వ్యక్తి ఎక్కడున్నాడు?” అని అడి
గాడు. **6** అందుకు ఎస్తేరు, “ఆ విరోధి, శత్రువు
ఈ చెడ్డ హామానే!” అని అంది.

రాజును, రాణిని చూసి హామాను భయంతో
వణికిపోయాడు. **7** రాజు చాలా కోపంతో
ద్రాక్షారసపు విందు నుండి లేచి, రాజభవనం
తోటలోకి వెళ్లాడు; కానీ హామాను తన
ప్రాణాలు కాపాడమని ఎస్తేరు రాణిని బ్రతిమా
లడానికి లేచి నిలబడ్డాడు, ఎందుకంటే రాజు
తనను శిక్షించాలని నిశ్చయించుకున్నట్టు అత
నికి అర్థమైంది. **8** రాజు రాజభవనం తోట
నుండి ద్రాక్షారసపు విందు జరిగిన గృహా
నికి తిరిగొచ్చినప్పుడు, ఎస్తేరు పరుపు మీద
హామాను పడివుండడం చూసి, “వీడు నా
ఇంట్లోనే రాణిపై అత్యాచారం చేయడానికి కూడా
తెగించాడా?” అని అరిచాడు. రాజు నోటి
నుండి ఆ మాట రావడం ఆలస్యం, హామాను
తలకు ముసుగు వేశారు. **9** అప్పుడు రాజు
ఆస్థాన అధికారుల్లో ఒకడైన హర్బోనా,[b] “రాజు
ప్రాణాల్ని కాపాడిన సమాచారం అందించిన[c]
మొర్దెకై కోసం హామాను ఒక కొయ్యను కూడా
సిద్ధం చేశాడు.[d] 50 మూరల* ఎత్తున్న ఆ కొయ్య
హామాను ఇంటి దగ్గర నిలబెట్టబడివుంది” అని
చెప్పాడు. దాంతో రాజు, “ఆ కొయ్య మీద వీణ్ణే
వేలాడదీయండి” అని అన్నాడు. **10** కాబట్టి
వాళ్లు, మొర్దెకై కోసం హామాను సిద్ధం చేసిన
కొయ్య మీద హామానునే వేలాడదీశారు,
అప్పుడు రాజు కోపం చల్లారింది.

**8** ఆ రోజు, అహష్వేరోషు రాజు యూదుల
శత్రువైన హామాను[e] ఇంటిని[f] ఎస్తేరు
రాణికి ఇచ్చేశాడు; అలాగే మొర్దెకై రాజు
ముందుకు వచ్చాడు, ఎందుకంటే మొర్దెకై తనకు
ఏమౌతాడో[g] ఎస్తేరు చెప్పింది. **2** అప్పుడు

6:13 *లేదా “జ్ఞానులు.” 7:2 *లేదా “సగం వరకు.”

7:9 *దాదాపు 22.3 మీటర్లు (73 అడుగులు). అనుబంధం B14 చూడండి.

**6వ అధ్యా.**
a ఎస్తే 2:5, 6
b ఎస్తే 5:10, 14
c ఎస్తే 5:8

**7వ అధ్యా.**
d ఎస్తే 3:1
e ఎస్తే 5:3, 6
f ఎస్తే 2:5, 7
g ఎస్తే 3:8, 9

**2వ వరుస**
a ఎస్తే 3:13
ఎస్తే 4:7, 8
b ఎస్తే 1:10
c ఎస్తే 6:2
d ఎస్తే 5:14

**8వ అధ్యా.**
e ఎస్తే 3:8
ఎస్తే 9:24
f ఎస్తే 5:11
g ఎస్తే 2:5, 7

రాజు హామాను నుండి తీసేసుకున్న తన ముద్ర-
ఉంగరం తీసి[a] మొర్దెకైకి ఇచ్చాడు. ఎస్తేరు మొర్దె
కైని హామాను ఇంటిమీద అధికారిగా నియ
మించింది.[b]

**3** అంతేకాదు, ఎస్తేరు మళ్లీ రాజుతో మాట్లా
డింది. ఆమె అతని పాదాల మీద పడి ఏడుస్తూ
అగాగీయుడైన హామాను యూదులకు హాని
చేయడానికి పన్నిన కుట్రను అడ్డుకోమని ప్రాధే
యపడింది.[c] **4** రాజు ఎస్తేరు వైపు బంగారు
దండాన్ని చాపాడు,[d] అప్పుడు ఎస్తేరు లేచి రాజు
ముందు నిలబడి **5** ఇలా అంది: “రాజుకు
నచ్చితే, రాజు అనుగ్రహం నా మీద ఉంటే,
రాజుకు సరైనదనిపిస్తే, రాజుకు నా మీద ఇష్టం
ఉంటే, రాజు సంస్థానాలన్నిట్లో ఉన్న యూదుల్ని
నాశనం చేయడానికి అగాగీయుడైన[e] హమ్మె
దాతా కుమారుడు హామాను కుట్రపన్ని రాయిం
చిన తాకీదుల్ని రద్దు చేసేలా ఒక శాసనాన్ని
రాయించాలి.[f] **6** నా ప్రజల మీదికి విపత్తు
రావడం చూసి నేనెలా తట్టుకోగలను? నా బంధు
వులు నశించిపోవడం చూసి నేనెలా తట్టుకో
గలను?”

**7** అప్పుడు అహష్వేరోషు రాజు ఎస్తేరు
రాణితో, యూదుడైన మొర్దెకైతో ఇలా అన్నాడు:
“ఇదిగో! హామాను యూదుల మీద దాడి చేయ
డానికి కుట్ర పన్నినందుకు నేను అతని ఇంటిని
ఎస్తేరుకు ఇచ్చాను,[g] అతన్ని కొయ్యకు వేలాడ
దీయించాను.[h] **8** ఇప్పుడు మీరు యూదులకు
మంచి జరిగేలా ఏమి రాస్తే బాగుంటుందో అది
రాజు పేరున రాసి, రాజు ముద్ర-ఉంగరంతో
దానికి ముద్ర వేయండి. ఎందుకంటే రాజు పేరున
రాసి, రాజు ముద్ర-ఉంగరంతో ముద్ర వేసిన
శాసనాన్ని రద్దు చేయడం సాధ్యం కాదు.”[i]

**9** కాబట్టి సీవాను* అనే మూడో నెల, 23వ
రోజున రాజు కార్యదర్శుల్ని పిలిపించారు.
మొర్దెకై యూదులకు, ప్రాంత పాలకులకు,#[j]
అధిపతులకు, భారతదేశం నుండి ఇతియో
పియా వరకున్న 127 సంస్థానాల్లోని సంస్థానా
ధిపతులకు[k] ఆజ్ఞాపించినదంతా వాళ్లు రాశారు;
వాళ్లు ప్రతీ సంస్థానానికి దాని సొంత లిపిలో,
ప్రతీ జనానికి వాళ్ల మాతృభాషలో, యూదులకు
వాళ్ల సొంత లిపిలో, భాషలో రాశారు.

**10** అతను ఆ తాకీదుల్ని అహష్వేరోషు
రాజు పేరున రాయించి, రాజు ముద్ర-ఉంగ
రంతో ముద్ర వేసి,[a] వాటిని వార్తాహరు
లకు ఇచ్చాడు; వాళ్లు ఉత్తరాలు చేరవేయ
డానికి వాడే, వేగంగా పరుగెత్తే రాచగుర్రాల
మీద వెళ్లారు. **11** ఆయా నగరాలన్నిట్లో ఉన్న
యూదులు సమకూడి తమ ప్రాణాల్ని కాపా
డుకునేందుకు, తమ మీద దాడిచేసే అవకాశం
ఉన్న ఎలాంటి బలగాలనైనా చంపి, సమూలంగా
నాశనం చేసి, వాళ్ల ఆస్తుల్ని కొల్లగొట్టేందుకు
రాజు ఇచ్చిన అనుమతి ఆ తాకీదుల్లో ఉంది. ఆ
బలగాలు ఏ జనానికి చెందినవైనా, ఏ సంస్థానా
నికి చెందినవైనా, స్త్రీలైనా, పిల్లలైనా యూదులు
వాళ్లను నాశనం చేయవచ్చు.[b] **12** అహష్వే
రోషు రాజు పరిపాలనలోని సంస్థానాలన్నిట్లో
ఒకేరోజున, అంటే అదారు* అనే 12వ నెల,
13వ తేదీన ఇదంతా జరగాలి.[c] **13** సంస్థా
నాలన్నిట్లో ఆ తాకీదు ప్రతిని* ఒక చట్టంగా
జారీ చేయాలి. ఆ రోజు యూదులు తమ శత్రు
వుల మీద ప్రతీకారం తీర్చుకోవడానికి[d] సిద్ధంగా
ఉండేలా దాన్ని అన్ని జనాలకు చాటింపు వేయిం
చాలి. **14** ఉత్తరాలు చేరవేయడానికి ఉపయో
గించే రాచగుర్రాల మీద వెళ్లే వార్తాహరులు
రాజాజ్ఞ మేరకు త్వరత్వరగా, వేగంగా వెళ్లారు.
షూషను*[e] కోటలో# కూడా ఆ చట్టం జారీ
అయింది.

**15** అప్పుడు మొర్దెకై రాజు సన్నిధి నుండి
వెళ్లిపోయాడు. ఆ సమయంలో అతను నీలం,
తెలుపు రంగులుగల రాజవస్త్రాన్ని, మహి
మాన్విత బంగారు కిరీటాన్ని, ఊదారంగు
ఉన్నితో చేసిన శ్రేష్ఠమైన పైవస్త్రాన్ని ధరించి
ఉన్నాడు.[f] షూషను* నగరం ఆనందంతో కేకలు
వేసింది. **16** యూదులకు ఉపశమనం దొరి
కింది, వాళ్లు ఆనందించారు, ఉల్లసించారు,
ప్రజల గౌరవం పొందారు. **17** రాజు శాసనం,
చట్టం చేరుకున్న సంస్థానాలన్నిట్లో, నగరా

**8వ అధ్యా.**
a ఆది 41:41, 42; ఎస్తే 3:10; దాని 6:17
b దాని 2:48
c ఎస్తే 3:9; ఎస్తే 7:4; ఎస్తే 9:24, 25
d ఎస్తే 4:11
e నిర్గ 17:16; సం 24:7; ద్వితీ 25:19; 1స 15:8, 33
f ఎస్తే 3:12, 14
g ఎస్తే 8:1
h ఎస్తే 7:10
i దాని 6:8, 15
j దాని 6:1
k ఎస్తే 9:3

**2వ వరుస**
a ఎస్తే 8:2
b ఎస్తే 9:5-10
c ఎస్తే 3:13; ఎస్తే 9:1, 2; ఎస్తే 9:16, 17
d కీర్త 149:6, 7
e ఎజ్రా 4:9; నెహె 1:1; ఎస్తే 1:2; దాని 8:2
f ఎస్తే 6:7, 8

**8:9, 12** *అనుబంధం B15 చూడండి. **8:9** #పద
కోశం చూడండి.

**8:13** *లేదా “తాకీదులోని మాటల్ని.” **8:14, 15**
*లేదా “సూస.” **8:14** #లేదా “రాజభవనంలో;
దుర్గంలో.”

లన్నిట్లో యూదులు విందులు-వేడుకలు జరుపుకుంటూ ఆనందిస్తూ, ఉల్లసిస్తూ ఉన్నారు. దేశంలోని చాలా జనాల ప్రజలు యూదులుగా మారారు,[a] ఎందుకంటే వాళ్లందరికీ యూదులంటే చాలా భయం పట్టుకుంది.

**9** అదారు* అనే 12వ నెల, 13వ రోజున[b] అంటే రాజాజ్ఞను, శాసనాన్ని అమలుచేసే రోజున,[c] యూదుల శత్రువులు యూదుల మీద పైచేయి సాధించాలని అనుకున్నారు కానీ పరిస్థితి తారుమారైంది. ఆ రోజు యూదులు తమను ద్వేషించిన వాళ్లను ఓడించారు.[d] **2** అహష్వేరోషు రాజు సంస్థానాలన్నిట్లో[e] ఉన్న యూదులు తమకు హాని చేయాలని చూస్తున్న వాళ్లమీద దాడిచేయడానికి తమతమ నగరాల్లో సమకూడారు. ఒక్కరు కూడా వాళ్లకు ఎదురు నిలవలేకపోయారు. ఎందుకంటే, జనాలన్నిటికీ యూదులంటే చాలా భయం పట్టుకుంది.[f] **3** సంస్థానాధిపతులు, ప్రాంత పాలకులు,*[g] అధిపతులు, రాజుకు సంబంధించిన పనుల్ని చూసుకునేవాళ్లు అందరూ యూదులకు మద్దతిచ్చారు. ఎందుకంటే వాళ్లు మొర్దెకైకి భయపడ్డారు. **4** రాజగృహంలో* మొర్దెకై చాలా పెద్ద అధికారి అయ్యాడు.[h] సంస్థానాలన్నిట్లో అతని కీర్తి వ్యాపిస్తూ ఉంది, ఎందుకంటే మొర్దెకై అధికారం అంతకంతకూ పెరుగుతూ ఉంది.

**5** యూదులు తమ శత్రువులందర్నీ కత్తితో చంపి, సమూలంగా నాశనం చేశారు; వాళ్లు తమను ద్వేషించిన వాళ్లందరికీ తమకు నచ్చినట్టు చేశారు.[i] **6** షూషను*[j] కోటలో# యూదులు 500 మంది పురుషుల్ని చంపి, నాశనం చేశారు. **7** అలాగే యూదులు వీళ్లను కూడా చంపారు: పర్షందాతా, దల్ఫోను, అస్పాతా, **8** పోరాతా, అదల్యా, అరీదాతా, **9** పర్మష్తా, అరీసై, అరీదై, వైజాతా. **10** ఈ పదిమంది హమ్మెదాతా కుమారుడూ యూదుల శత్రువూ అయిన హామాను[k] కుమారులు. యూదులు వాళ్లను చంపారు కానీ వాళ్ల ఆస్తుల్ని దోచుకోలేదు.[a]

**11** ఆ రోజు షూషను* కోటలో# చంపబడిన వాళ్ల సంఖ్యను రాజుకు తెలియజేశారు.

**12** రాజు ఎస్తేరు రాణితో ఇలా అన్నాడు: “షూషను* కోటలో# యూదులు 500 మంది పురుషుల్ని, హామాను పదిమంది కుమారుల్ని చంపేశారు. మరి రాజు మిగతా సంస్థానాల సంగతేంటి, అక్కడ వాళ్లేం చేశారు?[b] ఎస్తేరు రాణీ, ఇప్పుడు నీ విన్నపం ఏంటి? అలా జరిగేలా చేస్తాను. నీ మనవి ఇంకేమైనా ఉందా? నువ్వు కోరినట్టే చేస్తాను.” **13** అప్పుడు ఎస్తేరు ఇలా అంది: “రాజుకు ఇష్టమైతే,[c] షూషనులో* ఉన్న యూదులు రేపు కూడా ఇవాళ్టి చట్టం ప్రకారమే చేసేలా అనుమతి ఇవ్వాలి;[d] హామాను పదిమంది కుమారుల్ని కొయ్యకు వేలాడదీయించాలి.”[e] **14** దాంతో రాజు అలా జరిగేలా ఆదేశాలు ఇచ్చాడు. షూషనులో* ఒక చట్టం జారీ అయింది, హామాను పదిమంది కుమారుల్ని కొయ్యకు వేలాడదీశారు.

**15** షూషనులో* ఉన్న యూదులు అదారు నెల 14వ తేదీన[f] కూడా సమకూడి, షూషనులో* 300 మంది పురుషుల్ని చంపారు, కానీ వాళ్ల ఆస్తుల్ని దోచుకోలేదు.

**16** రాజు మిగతా సంస్థానాల్లోని యూదులు కూడా సమకూడి తమ ప్రాణాల్ని కాపాడుకున్నారు.[g] వాళ్లు తమ శత్రువుల్ని మట్టుబెట్టారు,[h] తమను ద్వేషించిన వాళ్లలో 75,000 మందిని చంపేశారు; కానీ వాళ్ల ఆస్తుల్ని దోచుకోలేదు. **17** అదంతా అదారు నెల 13వ తేదీన జరిగింది, 14వ తేదీన వాళ్లు విశ్రాంతి తీసుకున్నారు; ఆ రోజు వాళ్లు విందులు చేసుకుంటూ, సంతోషంగా గడిపారు.

**18** షూషనులోని* యూదులు 13వ తేదీన,[i] 14వ తేదీన[j] సమకూడి, 15వ తేదీన విశ్రాంతి తీసుకున్నారు; ఆ రోజు వాళ్లు విందులు చేసుకుంటూ, సంతోషంగా గడిపారు. **19** అయితే, మిగతా పట్టణాల్లో నివసిస్తున్న యూదులు అదారు నెల 14వ తేదీన విందులు ఆరగిస్తూ,

**8వ అధ్యా.**
a జెక 8:23

**9వ అధ్యా.**
b ఎస్తే 3:7; ఎస్తే 8:11, 12
c ఎస్తే 3:13
d ద్వితీ 32:36; 2స 22:41
e ఎస్తే 1:1
f ఎస్తే 8:17
g దాని 6:1
h ఎస్తే 8:15
i ఎస్తే 8:11
j ఎజ్రా 4:9; నెహె 1:1; ఎస్తే 1:2; దాని 8:2
k ఎస్తే 3:8, 10; ఎస్తే 7:4-6

**2వ వరుస**
a ఎస్తే 8:11; ఎస్తే 9:16
b ఎస్తే 9:16
c ఎస్తే 5:8; ఎస్తే 7:3; ఎస్తే 8:5
d ఎస్తే 8:11
e ఎస్తే 7:10
f ఎస్తే 9:21, 22
g ఎస్తే 7:3
h ఎస్తే 8:13; కీర్త 149:6, 7
i ఎస్తే 9:1, 2
j ఎస్తే 9:13, 15

**9:1** *అనుబంధం B15 చూడండి. **9:3** *పదకోశం చూడండి. **9:4** *లేదా “రాజభవనంలో.” **9:6, 11, 12** *లేదా “సూస.” **9:6, 11, 12** #లేదా “రాజభవనంలో; దుర్గంలో.”

**9:13-15** *లేదా “సూసలో.” **9:18** *లేదా “సూసలోని.”

సంతోషిస్తూ, వేడుకలు చేసుకున్నారు,[a] ఒకరి
కొకరు ఆహారం పంపుకున్నారు.[b]

**20** మొర్దెకై[c] ఈ సంఘటనల్ని నమోదు
చేసి, అహష్వేరోషు రాజు సంస్థానాలన్నిట్లో
ఉన్న యూదులందరికీ అంటే దగ్గర్లో ఉన్న
వాళ్లకు, దూరంలో ఉన్నవాళ్లకు అధికారిక ఉత్త
రాలు పంపాడు. **21** ప్రతీ సంవత్సరం అదారు
నెల 14వ తేదీని, అలాగే 15వ తేదీని పండు
గలా ఆచరించాలని ఆదేశించాడు. **22** ఎందు
కంటే, ఆ తేదీల్లో యూదులు తమ శత్రువుల
నుండి విశ్రాంతి పొందారు; ఆ నెల, వాళ్ల దుఃఖం
సంతోషంగా, వాళ్ల వేదనంతా[d] వేడుక రోజుగా
మారింది. వాళ్లు ఆ రోజుల్లో విందులు ఆర
గిస్తూ, సంతోషిస్తూ, ఒకరికొకరు ఆహారం పంపు
కుంటూ, పేదవాళ్లకు కానుకలిస్తూ పండుగలా
జరుపుకోవాలి.

**23** యూదులు తాము ప్రారంభించిన వేడు
కను కొనసాగించడానికి, ఉత్తరంలో మొర్దెకై
తమకు ఆదేశించినట్టు చేయడానికి అంగీక
రించారు. **24** ఎందుకంటే, అగాగీయుడైన[e]
హమ్మెదాతా కుమారుడూ యూదుల శత్రువూ
అయిన హామాను[f] యూదుల్ని నాశనం
చేయాలని వాళ్లమీద కుట్రపన్నాడు;[g] అతను
యూదుల్ని భయాందోళనలకు గురిచేయడానికి,
వాళ్లను నాశనం చేయడానికి పూరు వేశాడు.[h]
పూరు అంటే చీటి. **25** అయితే ఎస్తేరు తన
ముందుకు వచ్చినప్పుడు రాజు, "యూదుల
మీద అతను పన్నిన కుట్ర[i] అతని తలమీదికే
రావాలి" అని ఉత్తరాల ద్వారా ఆదేశాలిచ్చాడు;[j]
వాళ్లు అతన్ని, అతని కుమారుల్ని కొయ్యకు వేలా
డదీశారు.[k] **26** అందుకే పూరు* అనే పేరును
బట్టి[l] వాళ్లు ఆ రోజుల్ని పూరీము అని పిలిచారు.
ఆ ఉత్తరంలో రాసిన వాటన్నిటిని బట్టి, ఆ విష
యానికి సంబంధించి వాళ్లు చూసినదాన్ని బట్టి,
వాళ్ల మీదికి వచ్చినదాన్ని బట్టి **27** యూదులు
తాము, తమ తర్వాతి తరాలవాళ్లు, తమతో
కలిసే వాళ్లందరు[m] ఈ రెండు రోజుల్ని తప్పకుండా
వేడుకగా జరుపుకుంటామని, ఉత్తరంలో చెప్పి
నట్టే ప్రతీ సంవత్సరం ఆ సమయంలో ఆ రెండు
రోజుల్ని ఆచరిస్తామని తీర్మానించుకున్నారు.
**28** తరతరాలపాటు ప్రతీ కుటుంబం, ప్రతీ
సంస్థానం, ప్రతీ నగరం ఈ రెండు రోజుల్ని
గుర్తు చేసుకోవాలి, ఆచరించాలి; యూదులు ఈ
పూరీము రోజుల్ని ఆచరించడం మానకూడదు,
వాళ్ల తర్వాతి తరాలవాళ్లు వాటిని గుర్తు చేసుకో
వడం మర్చిపోకూడదు.

**29** తర్వాత అబీహాయిలు కూతురైన ఎస్తేరు
రాణి, యూదుడైన మొర్దెకై పూరీము ఆచర
ణను ఖరారు చేస్తూ పూర్తి అధికారంతో
రెండో ఉత్తరం రాశారు. **30** అతను అహష్వే
రోషు రాజు సామ్రాజ్యంలోని 127 సంస్థానాల్లో[a]
ఉన్న యూదులందరికీ స్నేహపూర్వకమైన,
నమ్మదగిన మాటలతో అధికారిక ఉత్తరాలు
పంపాడు.[b] **31** యూదుడైన మొర్దెకై, అలాగే
ఎస్తేరు రాణి ఆదేశించినట్టే,[c] తామూ తమ
తర్వాతి తరాలవాళ్లూ పాటించాలని తీర్మానించు
కున్నట్టే[d] ఉపవాసం ఉంటూ,[e] ప్రార్థనలు చేస్తూ[f]
పూరీము రోజుల్ని వాటి తేదీల్లో ఆచరించాలనే
విషయాన్ని ఆ ఉత్తరాల ద్వారా ఖరారు చేశాడు.
**32** ఎస్తేరు ఇచ్చిన ఆజ్ఞ పూరీము[g] గురించిన
ఈ విషయాల్ని ఖరారు చేసింది, ఇదంతా ఒక
గ్రంథంలో రాయబడింది.

**10** అహష్వేరోషు రాజు తన సామ్రాజ్య
మంతటా, అంటే దేశంలో అలాగే
సముద్ర ద్వీపాల్లో ఉన్న ప్రజలతో వెట్టిచాకిరి
చేయించాడు.

**2** అతను చేసిన శక్తివంతమైన, గొప్పగొప్ప
పనులు; అలాగే రాజు మొర్దెకైని[h] ఉన్నత
స్థానంలోకి తీసుకురావడానికి[i] సంబంధించిన
పూర్తి వివరాలు మాదీయ-పారసీక[j] రాజుల
చరిత్ర గ్రంథంలో[k] నమోదయ్యాయి. **3** అహ
ష్వేరోషు రాజు తర్వాత అత్యంత ప్రముఖ
స్థానం యూదుడైన మొర్దెకైదే. అతను యూదుల
మధ్య గొప్పవాడిగా ఎంచబడ్డాడు, తన
సహోదరులైన యూదులందరూ అతన్ని గౌరవిం
చేవాళ్లు. అతను తన ప్రజల మంచి కోసం పాటు
పడుతూ, వాళ్ల వంశస్థుల శ్రేయస్సు కోసం కృషి
చేశాడు.

**9:26** *"పూరు," అంటే "చీటి" అని అర్థం. "పూరీము" అనే బహువచన రూపం, యూదులు తమ పవిత్ర క్యాలెండరులోని 12వ నెలలో జరుపుకునే పండుగను సూచిస్తుంది. అనుబంధం B15 చూడండి.

**9వ అధ్యా.**
a కీర్త 124:2, 6
b నెహె 8:10
c ఎస్తే 2:5, 6
d ఎస్తే 4:1-3
e నిర్గ 17:16; సం 24:7; ద్వితీ 25:19; 1స 15:8, 33
f ఎస్తే 3:1
g ఎస్తే 3:8, 9
h ఎస్తే 3:7
i ఎస్తే 8:3
j ఎస్తే 8:10
k ఎస్తే 5:14; ఎస్తే 7:10; ఎస్తే 9:14
l ఎస్తే 3:7
m లేవీ 24:22; ఎస్తే 8:17

**2వ వరుస**
a ఎస్తే 1:1
b ఎస్తే 8:9
c ఎస్తే 9:20, 21
d ఎస్తే 9:27
e 2ది 20:3
f ఎస్తే 4:1
g ఎస్తే 9:26

**10వ అధ్యా.**
h ఎస్తే 2:5, 6
i ఎస్తే 8:15; దాని 2:48
j ఎస్తే 1:3; దాని 6:15
k ఎజ్రా 4:15; ఎస్తే 6:1

# యోబు

విషయసూచిక


1 యోబు యథార్థత, సంపద (1-5)
యోబు ఉద్దేశాల్ని సాతాను ప్రశ్నించాడు (6-12)
యోబు ఆస్తిని, పిల్లల్ని కోల్పోయాడు (13-19)
యోబు దేవుణ్ణి నిందించలేదు (20-22)

2 యోబు ఉద్దేశాల్ని సాతాను మళ్లీ ప్రశ్నించాడు (1-5)
యోబు శరీరాన్ని మొత్తడానికి సాతానును అనుమతించడం (6-8)
యోబు భార్య, "దేవుణ్ణి దూషించి చచ్చిపో!" అంది (9, 10)
యోబు ముగ్గురు సహచరులు రావడం (11-13)

3 యోబు తాను పుట్టిన రోజును శపించడం (1-26)
తాను ఎందుకు బాధపడుతున్నానని ప్రశ్నించడం (20, 21)

4 ఎలీఫజు మొదటిసారి మాట్లాడడం (1-21)
అతను యోబు యథార్థతను హేళన చేశాడు (7, 8)
అతను ఒక అదృశ్యశక్తి సందేశాన్ని చెప్పాడు (12-17)
'దేవుడు తన సేవకుల్ని నమ్మడు' (18)

5 ఎలీఫజు ఇంకా మాట్లాడడం (1-27)
'దేవుడు తెలివిగలవాళ్లు తమ కుట్రలో తామే చిక్కుకునేలా చేస్తాడు' (13)
'దేవుడు ఇచ్చే క్రమశిక్షణను యోబు తిరస్కరించకూడదు' (17)

6 యోబు జవాబు (1-30)
బాధతో అరవడాన్ని సమర్థించుకున్నాడు (2-6)
అతన్ని ఓదార్చేవాళ్లు మోసగాళ్లు (15-18)
"నిజాయితీగా మాట్లాడే మాటలు బాధపెట్టవు!" (25)

7 యోబు జవాబు కొనసాగుతుంది (1-21)
జీవితం బలవంతపు సేవ లాంటిది (1, 2)
"నన్నెందుకు గురిగా చేసుకున్నావు?" (20)

8 బిల్దదు మొదటిసారి మాట్లాడడం (1-22)
యోబు కుమారులు పాపం చేశారని ఆరోపించడం (4)
'నువ్వు స్వచ్ఛంగా జీవించివుంటే దేవుడు నిన్ను కాపాడతాడు' (6)
యోబు భక్తిహీనుడని ఆరోపించడం (13)

9 యోబు జవాబు (1-35)
మనిషి దేవునితో పోరాడలేడు (2-4)
'దేవుడు పరిశోధించలేని వాటిని చేస్తాడు' (10)
దేవునితో ఎవరూ వాదించలేరు (32)

10 యోబు జవాబు కొనసాగుతుంది (1-22)
'దేవుడు నాతో ఎందుకు పోరాడుతున్నాడు?' (2)
యోబుకు, దేవునికి మధ్య తేడా (4-12)
'నాకు కాస్త ఉపశమనం దొరకాలి' (20)

11 జోఫరు మొదటిసారి మాట్లాడడం (1-20)
యోబు మాటలు వ్యర్థమైనవని నిందించడం (2, 3)
చెడు చేయొద్దని యోబుకు చెప్పడం (14)

12 యోబు జవాబు (1-25)
"నేను మీకన్నా తక్కువవాణ్ణేం కాదు" (3)
'నన్ను చూసి నవ్వుకుంటున్నారు' (4)
'తెలివి దేవుని దగ్గర ఉంది' (13)
దేవుడు న్యాయమూర్తులు, రాజుల కన్నా గొప్పవాడు (17, 18)

13 యోబు జవాబు కొనసాగుతుంది (1-28)
'నేను దేవునితోనే మాట్లాడతాను' (3)
"మీరంతా పనికిరాని వైద్యులు" (4)
"నేను నిర్దోషినని నాకు తెలుసు" (18)
దేవుడు తనను ఎందుకు శత్రువులా చూస్తున్నాడని అడిగాడు (24)

14 యోబు జవాబు కొనసాగుతుంది (1-22)
మనిషి కష్టాలతో కొంతకాలమే బ్రతుకుతాడు (1)

“చెట్టుకు కూడా ఒక ఆశ ఉంటుంది” (7)
‘నువ్వు నన్ను సమాధిలో దాచిపెడితే ఎంత బావుంటుంది!’ (13)
“మనిషి చనిపోతే మళ్లీ బ్రతకగలడా?” (14)
తన చేతుల పనిని చూడాలని దేవుడు ఎంతో కోరుకుంటాడు (15)

15 ఎలీఫజు రెండోసారి మాట్లాడడం (1-35)
యోబుకు దైవభయం లేదని ఆరోపించడం (4)
యోబు అహంకారి అని నిందించడం (7-9)
‘దేవుడు తన దూతల్ని నమ్మట్లేదు’ (15)
‘వేదనలు పడేవాడు దుష్టుడు’ (20-24)

16 యోబు జవాబు (1-22)
“మీరు నన్ను ఓదార్చే బదులు నా బాధను పెంచుతున్నారు!” (2)
దేవుడు తనను గురిగా పెట్టుకున్నాడని చెప్పడం (12)

17 యోబు జవాబు కొనసాగుతుంది (1-16)
“ఎగతాళి చేసేవాళ్లు నన్ను చుట్టు ముట్టారు” (2)
‘ఆయన నన్ను సామెతగా చేశాడు’ (6)
“సమాధే నా ఇల్లు అవుతుంది” (13)

18 బిల్దదు రెండోసారి మాట్లాడడం (1-21)
పాపులకు వచ్చే పర్యవసానాల్ని వర్ణించాడు (5-20)
యోబుకు దేవుడు తెలీదని ఆరోపించాడు (21)

19 యోబు జవాబు (1-29)
తన “స్నేహితుల” గద్దింపుల్ని తిరస్కరించాడు (1-6)
అందరూ తనను వదిలేశారని అన్నాడు (13-19)
“నా విమోచకుడు సజీవుడు” (25)

20 జోఫరు రెండోసారి మాట్లాడడం (1-29)
యోబు తనను అవమానించినట్టు భావించాడు (2, 3)
యోబు దుష్టుడని ఆరోపించాడు (5)
పాపం చేయడం యోబుకు ఇష్టమని అన్నాడు (12, 13)

21 యోబు జవాబు (1-34)
‘దుష్టులు ఎందుకు వర్ధిల్లుతున్నారు?’ (7-13)
“ఓదార్చేవాళ్ల” నిజస్వరూపం బయట పెట్టాడు (27-34)

22 ఎలీఫజు మూడోసారి మాట్లాడడం (1-30)
“మనిషి వల్ల దేవునికి వచ్చే లాభం ఏంటి?” (2, 3)
యోబు స్వార్థపరుడని, అన్యాయస్థుడని నిందించాడు (6-9)
‘దేవుని దగ్గరికి తిరిగొస్తే మళ్లీ పూర్వస్థితికి వస్తావు’ (23)

23 యోబు జవాబు (1-17)
తన వ్యాజ్యాన్ని దేవుని ముందు పెట్టాలని కోరుకున్నాడు (1-7)
దేవుణ్ణి కనుగొనలేకపోయానని అన్నాడు (8, 9)
“నేను పక్కకు తిరగకుండా ఆయన దారి లోనే నడిచాను” (11)

24 యోబు జవాబు కొనసాగుతుంది (1-25)
‘దేవుడు ఎందుకు ఒక తీర్పు రోజును నియమించట్లేదు?’ (1)
దేవుడు దుష్టత్వాన్ని అనుమతిస్తున్నాడని అనడం (12)
పాపం చేసేవాళ్లకు చీకటి అంటే ఇష్టం (13-17)

25 బిల్దదు మూడోసారి మాట్లాడడం (1-6)
‘మనిషి దేవుని ముందు నిర్దోషిగా ఎలా ఉండగలడు?’ (4)
మనిషి యథార్థత వ్యర్థమని చెప్పాడు (5, 6)

26 యోబు జవాబు (1-14)
“శక్తిలేని వాడికి నువ్వు ఎంత బాగా సహాయం చేశావు!” (1-4)
‘దేవుడు భూమిని ఏ ఆధారం లేకుండా వేలాడదీశాడు’ (7)
‘దేవుని మార్గాల అంచులు మాత్రమే’ (14)

27 యోబు యథార్థంగా ఉండాలని నిశ్చయించుకున్నాడు (1-23)

"నా యథార్థతను విడిచిపెట్టను" (5)
భక్తిహీనులకు ఆశ ఉండదు (8)
"ఇంత వ్యర్థమైన మాటలు ఎందుకు మాట్లాడుతున్నారు?" (12)
దుష్టులకు చివరికి ఏమీ ఉండదు (13-23)

28 భూమ్మీది సంపదలకు, తెలివికి మధ్య తేడాను యోబు వివరించడం (1-28)
ఖనిజాలు తీయడానికి మనిషి చేసే ప్రయత్నాలు (1-11)
తెలివి ముత్యాల కన్నా విలువైనది (18)
యెహోవాకు భయపడడమే నిజమైన తెలివి (28)

29 తనకు కష్టాలు రాకముందున్న మంచి రోజుల్ని యోబు గుర్తుచేసుకున్నాడు (1-25)
నగర ద్వారం దగ్గర గౌరవించబడ్డాడు (7-10)
న్యాయంగా జీవించిన రోజులు (11-17)
ప్రతీఒక్కరు అతని సలహా వినేవాళ్లు (21-23)

30 మారిన తన పరిస్థితిని యోబు వివరించడం (1-31)
పనికిమాలినవాళ్లు ఎగతాళి చేస్తున్నారు (1-15)
దేవుని నుండి ఏ సహాయం లేనట్టు అనిపించడం (20, 21)
'నా చర్మం నల్లబడింది' (30)

31 యోబు తన యథార్థతను సమర్థించుకోవడం (1-40)
"నా కళ్లతో ఒప్పందం చేసుకున్నాను" (1)
దేవుడు తనను త్రాసులో కొలవాలని అడిగాడు (6)
వ్యభిచారం చేసేవాడు కాదు (9-12)
డబ్బును ప్రేమించేవాడు కాదు (24, 25)
విగ్రహాల్ని పూజించేవాడు కాదు (26-28)

32 యువకుడైన ఎలీహు మాట్లాడడం మొదలుపెట్టాడు (1-22)
యోబు మీద, అతని సహచరుల మీద కోప్పడ్డాడు (2, 3)
మాట్లాడేముందు గౌరవంతో వేచివున్నాడు (6, 7)
వయసు వల్లే ఒక వ్యక్తి తెలివిగలవాడు అవ్వడు (9)
ఎలీహు మాట్లాడడానికి ఆత్రంగా ఉన్నాడు (18-20)

33 యోబు స్వనీతిని బట్టి ఎలీహు గద్దించాడు (1-33)
విమోచన క్రయధనం దొరికింది (24)
యౌవన బలం తిరిగొస్తుంది (25)

34 దేవుని న్యాయాన్ని, మార్గాల్ని ఎలీహు సమర్థించాడు (1-37)
దేవుడు తనకు న్యాయం చేయలేదని యోబు అన్నాడు (5)
సత్యదేవుడు ఎన్నడూ చెడుగా ప్రవర్తించడు (10)
యోబుకు జ్ఞానం లేదు (35)

35 యోబు వాదన తప్పు అని ఎలీహు అన్నాడు (1-16)
తాను దేవుని కన్నా నీతిమంతుణ్ణి అని యోబు అన్నాడు (2)
దేవుడు ఎత్తులో ఉంటాడు, పాపం ఆయన మీద ప్రభావం చూపించదు (5, 6)
యోబు దేవుని కోసం వేచివుండాలి (14)

36 దేవుని గొప్పతనాన్ని ఎలీహు ఘనపర్చాడు (1-33)
లోబడితే వర్ధిల్లుతారు; భక్తిహీనులు తిరస్కరించబడతారు (11-13)
'దేవుని లాంటి ఉపదేశకుడు ఎవరు?' (22)
యోబు దేవుణ్ణి ఘనపర్చాలి (24)
"మనం గ్రహించగలిగే దానికన్నా దేవుడు చాలా గొప్పవాడు" (26)
దేవుడు వర్షాన్ని, ఉరుముల్ని అదుపు చేస్తాడు (27-33)

37 ప్రకృతి శక్తులు దేవుని గొప్పతనాన్ని వెల్లడి చేస్తున్నాయి (1-24)
దేవుడు మనుషుల పనుల్ని ఆపేయగలడు (7)
'దేవుని అద్భుతమైన పనుల గురించి ఆలోచించు' (14)

దేవుణ్ణి అర్థంచేసుకోవడం మన శక్తికి మించింది (23)

ఏ మనిషీ తాను తెలివిగలవాడినని అనుకోకూడదు (24)

38 మనిషి ఎంత తక్కువవాడో యెహోవా నేర్పించాడు (1-41)

‘భూమి సృష్టించబడినప్పుడు నువ్వు ఎక్కడ ఉన్నావు?’ (4-6)

దేవుని కుమారులు సంతోషంగా పాటలు పాడారు (7)

ప్రకృతిలో ఉన్నవాటి గురించి ప్రశ్నలు (8-32)

“ఆకాశ నియమాలు” (33)

39 మనిషికి తెలిసింది ఎంత తక్కువో జంతు సృష్టి చూపిస్తుంది (1-30)

కొండమేకలు, జింకలు (1-4)

అడవి గాడిద (5-8)

అడవి ఎద్దు (9-12)

నిప్పుకోడి (13-18)

గుర్రం (19-25)

డేగ, గద్ద (26-30)

40 యెహోవా అడిగిన మరికొన్ని ప్రశ్నలు (1-24)

తాను ఏమీ చెప్పలేనని యోబు ఒప్పుకున్నాడు (3-5)

“నా న్యాయాన్ని నువ్వు ప్రశ్నిస్తావా?” (8)

దేవుడు బహేమోత్ బలాన్ని వర్ణించడం (15-24)

41 దేవుడు అద్భుతమైన లివ్యాతన్‌ను వర్ణించడం (1-34)

42 యోబు యెహోవాకు జవాబివ్వడం (1-6)

ముగ్గురు సహచరుల్ని గద్దించడం (7-9)

యెహోవా యోబును మళ్లీ పూర్వస్థితికి తీసుకొచ్చాడు (10-17)

యోబు కుమారులు, కూతుళ్లు (13-15)

---

**1** ఊజు దేశంలో యోబు*[a] అనే ఒక
తను ఉండేవాడు. అతను నింద లేనివాడు,
నిజాయితీపరుడు;#[b] అతను దేవుని పట్ల భయ
భక్తులు కలిగి చెడుతనానికి దూరంగా ఉండేవాడు.
**2** అతనికి ఏడుగురు కుమారులు, ముగ్గురు
కూతుళ్లు ఉండేవాళ్లు. **3** అతనికి 7,000
గొర్రెలు; 3,000 ఒంటెలు; 1,000* పశువులు;
500 ఆడ గాడిదలు ఉండేవి; అతనికి చాలామంది
పనివాళ్లు కూడా ఉండేవాళ్లు. తూర్పు దేశస్థులంద
రిలో అతను గొప్పవాడు.

**4** అతని కుమారుల్లో ప్రతీ ఒక్కరు తమ వంతు
ప్రకారం* తమ ఇంట్లో విందు ఏర్పాటు చేసి,
దానికి తమ ముగ్గురు సహోదరీలను ఆహ్వా
నించేవాళ్లు. **5** ఆ విందు రోజులు పూర్తయిన
తర్వాత యోబు వాళ్లను పవిత్రపర్చడానికి పిలి
పించేవాడు. ఎందుకంటే, “నా పిల్లలు* పాపం
చేశారేమో, తమ హృదయంలో దేవుణ్ణి దూషించా
రేమో” అని యోబు అనుకునేవాడు. అతను ఉద
యాన్నే లేచి వాళ్లలో ప్రతీ ఒక్కరి కోసం దహన
బలులు అర్పించేవాడు.[a] యోబు ఎప్పుడూ అలాగే
చేసేవాడు.[b]

**6** సత్యదేవుని కుమారులు*[c] యెహోవా
సన్నిధిలో నిలబడే[d] రోజు ఒకటి వచ్చింది,
అప్పుడు సాతాను[e] కూడా వాళ్లతోపాటు వచ్చి
నిలబడ్డాడు.[f]

**7** యెహోవా సాతానును, “నువ్వు ఎక్కడి
నుండి వచ్చావు?” అని అడిగాడు. అందుకు
సాతాను యెహోవాతో, “నేను భూమ్మీద
అటూఇటూ తిరుగుతూ అంతటా సంచరించి
వచ్చాను”[g] అన్నాడు. **8** అప్పుడు యెహోవా
సాతానుతో ఇలా అన్నాడు: “నువ్వు నా సేవ

---

**1:1** *బహుశా “శత్రుత్వానికి గురైనవాడు” అనే అర్థం ఉండవచ్చు. #లేదా “నిజాయితీగా నడుచుకునే యథార్థవంతుడు.” **1:3** *అక్ష., “500 జతల.” **1:4** *లేదా “నియమిత రోజున.”

**1:5** *అక్ష., “కుమారులు.” **1:6** *లేదా “దేవదూతలు.”

**1వ అధ్యా.**
*a* యోహా 14:14, యాకో 5:10, 11
*b* ఆది 6:9

**2వ వరుస**
*a* ఆది 8:20, ఆది 12:7, 8
*b* ఆది 18:17, 19
*c* ఆది 6:2, ద్వితీ 33:2, యోబు 38:7
*d* 1రా 22:19, కీర్త 103:20, దాని 7:13
*e* జెక 3:1, మత్త 4:1, 3, లూకా 22:31, యోహా 13:2, ప్రక 12:9
*f* యోబు 2:1-3
*g* 1పే 5:8

కుడైన యోబును గమనించావా? భూమ్మీద అతని
లాంటివాళ్లు ఎవరూ లేరు. అతను నింద
లేనివాడు, నిజాయితీపరుడు;*[a] అతను దేవుని
పట్ల భయభక్తులు కలిగి చెడుతనానికి దూరంగా
ఉన్నాడు.” **9** అందుకు సాతాను యెహోవాతో
ఇలా అన్నాడు: “యోబు ఊరికే దేవునిపట్ల
భయభక్తులు కలిగి ఉన్నాడా?[b] **10** నువ్వు
అతని చుట్టూ, అతని ఇంటివాళ్ల చుట్టూ, అత
నికున్న వాటన్నిటి చుట్టూ కంచె వేశావు కదా.[c]
నువ్వు అతని చేతుల కష్టాన్ని దీవించావు,[d] దాని
వల్ల అతని పశుసంపద దేశంలో ఎంతగానో
విస్తరించింది. **11** అయితే, ఇప్పుడు నువ్వు నీ
చెయ్యి చాపి అతనికున్న వాటన్నిటినీ తీసేయి,
అతను ఖచ్చితంగా నీ ముఖం మీదే నిన్ను
దూషిస్తాడు.” **12** అప్పుడు యెహోవా సాతా
నుతో, “ఇదిగో! అతనివన్నీ నీ వశంలో*
ఉన్నాయి. అయితే అతనికి మాత్రం ఏ హానీ
చేయకు!” అన్నాడు. దాంతో సాతాను యెహోవా
సన్నిధి నుండి వెళ్లిపోయాడు.[e]

**13** ఒకరోజు యోబు కుమారులు, కూతుళ్లు
అతని పెద్ద కుమారుడి ఇంట్లో భోజనం చేస్తూ,
ద్రాక్షారసం తాగుతూ ఉండగా,[f] **14** ఒక సేవ
కుడు యోబు దగ్గరికి వచ్చి ఇలా చెప్పాడు:
“పశువులు పొలం దున్నుతున్నాయి, గాడిదలు
వాటి పక్కన మేస్తున్నాయి. **15** ఇంతలో సెబా
యీయులు దాడిచేసి వాటిని పట్టుకుపోయారు,
సేవకుల్నేమో కత్తితో చంపేశారు. ఆ విషయం
నీకు చెప్పడానికి నేనొక్కడినే తప్పించుకొని
వచ్చాను.”

**16** అతను మాట్లాడుతుండగానే ఇంకొకతను
వచ్చి ఇలా చెప్పాడు: “ఆకాశం నుండి దేవుని
అగ్ని* దిగివచ్చి గొర్రెల్ని, సేవకుల్ని పూర్తిగా
దహించేసింది! ఆ విషయం నీకు చెప్పడానికి
నేనొక్కడినే తప్పించుకొని వచ్చాను.”

**17** అతను ఇంకా మాట్లాడుతుండగానే మరొ
కతను వచ్చి ఇలా చెప్పాడు: “కల్దీయులు[g]
మూడు గుంపులుగా వచ్చి దాడిచేసి ఒంటెల్ని
పట్టుకుపోయారు, సేవకుల్నేమో కత్తితో చంపే
శారు. ఆ విషయం నీకు చెప్పడానికి నేనొక్కడినే
తప్పించుకొని వచ్చాను.”

**18** అతను ఇంకా మాట్లాడుతుండగానే మరో
సేవకుడు వచ్చి ఇలా చెప్పాడు: “నీ కుమా
రులు, కూతుళ్లు నీ పెద్ద కుమారుడి ఇంట్లో
భోజనం చేస్తూ, ద్రాక్షారసం తాగుతూ ఉండగా,
**19** అకస్మాత్తుగా ఎడారి* నుండి పెద్ద సుడిగాలి
వచ్చి ఇంటి నాలుగు మూలల్ని కొట్టడంతో అది ఆ
యౌవనుల మీద కూలి వాళ్లు చనిపోయారు. ఆ
విషయం నీకు చెప్పడానికి నేనొక్కడినే తప్పించు
కొని వచ్చాను.”

**20** అప్పుడు యోబు లేచి తన వస్త్రాన్ని
చింపుకొని, తలవెంట్రుకలు గొరిగించుకున్నాడు;
తర్వాత అతను నేలమీద పడి, వంగి నమస్కారం
చేసి **21** ఇలా అన్నాడు:

“నేను నా తల్లి గర్భం నుండి దిగంబరిగా
వచ్చాను,
దిగంబరిగానే వెళ్లిపోతాను.[a]
యెహోవాయే ఇచ్చాడు,[b] యెహోవాయే
తీసేసుకున్నాడు.
యెహోవా పేరు స్తుతించబడుతూ
ఉండాలి.”

**22** ఈ విషయాలన్నిటిలో యోబు ఏ పాపం
చేయలేదు, దేవుడు తప్పు చేశాడని నిందించలేదు.

**2** తర్వాత సత్యదేవుని కుమారులు*[c]
యెహోవా సన్నిధిలో నిలబడే[d] ఇంకో రోజు
వచ్చింది. అప్పుడు సాతాను కూడా వాళ్లతోపాటు
వచ్చి యెహోవా ముందు నిలబడ్డాడు.[e]

**2** యెహోవా సాతానును, “నువ్వు ఎక్కడి
నుండి వచ్చావు?” అని అడిగాడు. అందుకు
సాతాను యెహోవాతో, “నేను భూమ్మీద అటూ
ఇటూ తిరుగుతూ అంతటా సంచరించి వచ్చాను”[f]
అన్నాడు. **3** అప్పుడు యెహోవా సాతా
నుతో ఇలా అన్నాడు: “నువ్వు నా సేవకు
డైన యోబును గమనించావా? భూమ్మీద అతని
లాంటివాళ్లు ఎవరూ లేరు. అతను నింద లేని
వాడు, నిజాయితీపరుడు;*[g] అతను దేవుని
పట్ల భయభక్తులు కలిగి చెడుతనానికి దూరంగా

**1:8; 2:3** *లేదా “నిజాయితీగా నడుచుకునే యథార్థవంతుడు.” **1:12** *అక్ష., “చేతిలో.” **1:16** *లేదా “మెరుపులు” అయ్యుంటుంది.

**1:19** *పదకోశం చూడండి. **2:1** *లేదా “దేవదూతలు.”

**1వ అధ్యా.**
a ఆది 6:9
b ప్రక 12:10
c ఆది 15:1; ఆది 31:7
d ఆది 26:12
e యోబు 2:7
f యోబు 1:4
g ఆది 11:28

**2వ వరుస**
a ఆది 3:19; కీర్త 49:17; ప్రస 5:15; ప్రస 12:7; 1తి 6:7
b ప్రస 5:19; యాకో 1:17

**2వ అధ్యా.**
c ఆది 6:2; ద్వితీ 33:2; యోబు 38:7
d కీర్త 103:20; దాని 7:13
e యోబు 1:6-8
f 1పే 5:8
g ఆది 6:9

ఉన్నాడు. ఏ కారణం లేకుండా అతన్ని నాశనం
చేసేలా నువ్వు అతనికి వ్యతిరేకంగా నన్ను
ప్రేరేపించినా,[a] అతను ఇంకా తన యథార్థ
తను విడిచిపెట్టలేదు.”[b] **4** అయితే సాతాను
యెహోవాతో ఇలా అన్నాడు: “చర్మానికి బదు
లుగా చర్మాన్ని, తన ప్రాణాన్ని కాపాడుకోవ
డానికి తనకున్నవన్నీ మనిషి ఇచ్చేస్తాడు.
**5** ఇప్పుడు నువ్వు నీ చెయ్యి చాపి అతని శరీ
రాన్ని* బాధిస్తే, అతను ఖచ్చితంగా నీ ముఖం
మీదే నిన్ను దూషిస్తాడు.”[c]

**6** అప్పుడు యెహోవా సాతానుతో, “ఇదిగో!
అతను నీ వశంలో* ఉన్నాడు! అయితే అతని
ప్రాణం మాత్రం తీయకు!” అన్నాడు. **7** దాంతో
సాతాను యెహోవా సన్నిధి నుండి వెళ్లిపోయి,
యోబును అరికాలి నుండి నడినెత్తి వరకు బాధా
కరమైన పుండ్లతో[d] మొత్తాడు. **8** యోబు
గోక్కోవడానికి ఒక మట్టి పెంకు తీసుకొని
బూడిదలో కూర్చున్నాడు.[e]

**9** చివరికి అతని భార్య అతనితో, “నువ్వు
ఇంకా యథార్థతను విడిచిపెట్టవా? దేవుణ్ణి
దూషించి చచ్చిపో!” అంది. **10** అయితే
అతను ఆమెతో, “నువ్వు తెలివితక్కువదానిలా
మాట్లాడుతున్నావు. మనం సత్యదేవుని నుండి
మేలును మాత్రమే స్వీకరించాలా? కీడును స్వీక
రించకూడదా?”[f] అన్నాడు. ఈ విషయాలన్ని
టిలో యోబు తన పెదాలతో ఏ పాపమూ
చేయలేదు.[g]

**11** యోబు మీదికి వచ్చిన విపత్తులన్నిటి
గురించి విని అతని ముగ్గురు సహచరులు* వాళ్ల
వాళ్ల ఊళ్ల నుండి వచ్చారు. వాళ్లెవరంటే: తేమా
నీయుడైన ఎలీఫజు,[h] షూహీయుడైన[i] బిల్దదు,[j]
నయమాతీయుడైన జోఫరు.[k] వాళ్లు ముగ్గురూ
ముందే అనుకున్నట్టు ఒకచోట కలుసుకుని
యోబు మీద సానుభూతి చూపించడానికి,
అతన్ని ఓదార్చడానికి వచ్చారు. **12** వాళ్లు
దూరం నుండి అతన్ని చూసి గుర్తుపట్టలేక
పోయారు. వాళ్లు గట్టిగట్టిగా ఏడుస్తూ బట్టలు
చింపుకొని, గాల్లోకి దుమ్ము ఎగజల్లుతూ, తలల
మీద దుమ్ము పోసుకున్నారు.[a] **13** వాళ్లు ఏడు
రోజుల పాటు పగలూరాత్రీ అతనితో కలిసి
నేల మీద కూర్చున్నారు. అతను తీవ్రంగా వేదన
పడుతుండడం[b] చూసి ఎవ్వరూ అతనితో ఒక్క
మాట కూడా మాట్లాడలేదు.

**3** ఆ తర్వాత యోబు నోరు తెరిచి, తాను
పుట్టిన రోజును శపించడం మొదలుపె
ట్టాడు.[c] **2** యోబు ఇలా అన్నాడు:

**3** “నేను పుట్టిన రోజు,
‘మగపిల్లాడు పుట్టాడు!’ అని చెప్పుకున్న
రాత్రి నశించిపోవాలి.[d]
**4** ఆ రోజు చీకటైపోవాలి.
పైనున్న దేవుడు దాన్ని ఏమాత్రం పట్టిం
చుకోకూడదు;
ఏ వెలుగూ దానిమీద
ప్రకాశించకూడదు.
**5** కటిక చీకటి* దాన్ని సొంతం చేసు
కోవాలి.
కారుమబ్బు దాన్ని కమ్ముకోవాలి.
భయంకరమైన చీకటి దాని వెలుగును
మింగేయాలి.
**6** కటిక చీకటి ఆ రాత్రిని
పట్టుకోవాలి;[e]
సంవత్సరంలోని మిగతా రోజులతోపాటు
అది సంతోషించకూడదు,
అది ఏ నెలలోనూ చేరకూడదు.
**7** ఆ రాత్రి ఎవ్వరూ పుట్టకపోతే
బావుండేది;
సంతోష ధ్వనులు వినబడకపోతే
బావుండేది.
**8** శపించేవాళ్లు, లివ్యాతన్‌ను*[f] నిద్రలేప
గలిగేవాళ్లు
దాన్ని శపించాలి.
**9** దాని వేకువ* చుక్కలు చీకటైపోవాలి;
పగటి కోసం అది చూసే ఎదురుచూపులు
వృథా అవ్వాలి,

2:5 *అక్ష., “ఎముకను, మాంసాన్ని.” 2:6 *అక్ష., “చేతిలో.” 2:11 *లేదా “పరిచయస్థులు.”

3:5 *లేదా “చీకటి, మరణఛాయ.” 3:8 *మొసలి లేదా మరో శక్తివంతమైన పెద్ద నీటిప్రాణిని సూచిస్తుందని కొంతమంది అభిప్రాయం. 3:9 *లేదా “సంధ్య వెలుగు.”

**2వ అధ్యా.**
a యోబు 1:11
b యోబు 27:5
c లేవీ 24:15, 16; యోబు 1:11, 12; ప్రక 12:10
d యోబు 30:30
e యిర్మీ 6:26
f యోబు 1:21
g యాకో 5:10, 11
h యోబు 4:1; యోబు 15:1; యోబు 22:1; యోబు 42:7, 9
i ఆది 25:1, 2
j యోబు 8:1; యోబు 18:1; యోబు 25:1
k యోబు 11:1; యోబు 20:1

**2వ వరుస**
a యెహె 27:30, 31
b యోబు 16:6

**3వ అధ్యా.**
c యిర్మీ 20:14, 15
d యోబు 10:18, 19; యిర్మీ 15:10
e యోబు 10:18, 19
f యోబు 41:1, 10; కీర్త 104:25, 26

ఉదయ కిరణాలు దానిమీద ప్రసరించ
కూడదు.
10 ఎందుకంటే, నేను కష్టాన్ని చూడకుండా
ఉండేలా
అది నా తల్లి గర్భాన్ని మూసేయలేదు.[a]
11 పుట్టినప్పుడే నేనెందుకు చనిపోలేదు?
గర్భం నుండి బయటపడగానే నేనెందుకు
నశించిపోలేదు?[b]
12 నన్నెందుకు మోకాళ్ల మీదికి తీసు
కున్నారు?
ఎందుకు పాలిచ్చారు?
13 లేకపోతే ఈపాటికి నేను ప్రశాంతంగా
పడుకుని ఉండేవాణ్ణి;[c]
నిద్రపోయి విశ్రాంతి తీసుకుంటూ
ఉండేవాణ్ణి;[d]
14 భూరాజులతో పాటు, వాళ్ల సలహాదారు
లతో పాటు నిద్రిస్తూ ఉండేవాణ్ణి,
వాళ్లు తమ కోసం కట్టుకున్న స్థలాలు
ఇప్పుడు శిథిలాలయ్యాయి;*
15 లేదా బంగారాన్ని సంపాదించుకుని,
తమ ఇళ్లను వెండితో నింపుకున్న
అధిపతులతో నిద్రిస్తూ ఉండేవాణ్ణి.
16 నేను పడిపోయిన పిండంలా,
ఎన్నడూ వెలుగు చూడని బిడ్డలా ఉంటే
బావుండేది.
17 దుష్టులు కూడా అక్కడ ఏ ఆందోళన
లేకుండా ఉంటారు;
అలసిపోయిన వాళ్లు అక్కడ విశ్రాంతి
తీసుకుంటారు.[e]
18 ఖైదీలంతా అక్కడ ప్రశాంతంగా
ఉంటారు;
తమతో బలవంతంగా పనిచేయించేవాళ్ల
స్వరం వాళ్లకు అక్కడ వినబడదు.
19 సామాన్యులు, గొప్పవాళ్లు అందరూ
అక్కడ సమానం,[f]
దాసుడు తన యజమాని నుండి విడు
దల పొందుతాడు.
20 ఆయన బాధల్లో ఉన్నవాళ్లకు వెలుగును,
తీవ్రమైన వేదనలో ఉన్నవాళ్లకు[a]
జీవాన్ని ఎందుకు ఇవ్వాలి?
21 వాళ్లు చావు కోసం ఎదురుచూస్తున్నా,
దాచబడిన నిధుల్ని వెదికినట్టు
వెదుకుతున్నా
అది వాళ్లకు ఎందుకు దొరకట్లేదు?[b]
22 అది దొరికినప్పుడు వాళ్లు ఎంతో సంతో
షిస్తారు,
సమాధిని చూసి చాలా ఆనందిస్తారు.
23 దారి తెలియనివాళ్లకు, తాను చుట్టూ
కంచె వేసినవాళ్లకు[c]
దేవుడు ఎందుకు వెలుగు ఇస్తున్నాడు?
24 నిట్టూర్పులే నాకు ఆహారమయ్యాయి,[d]
నా మూల్గులు[e] నీళ్లలా పారుతున్నాయి.
25 నేను ఏదైతే జరగకూడదు అనుకున్నానో
అదే జరిగింది,
దేనికైతే భయపడ్డానో అదే నా మీదికి
వచ్చింది.
26 మనశ్శాంతి, నెమ్మది, విశ్రాంతి నాకు
కరువయ్యాయి,
కష్టాలు మాత్రం వస్తూనే ఉన్నాయి.”

4 అప్పుడు తేమానీయుడైన ఎలీఫజు[f] ఇలా
అన్నాడు:
2 “ఎవరైనా నీతో మాట్లాడడానికి
ప్రయత్నిస్తే నువ్వు అసహనానికి
గురౌతావా?
అయినా, మాట్లాడకుండా ఎవరు
ఉండగలరు?
3 నిజమే, నువ్వు చాలామందిని సరి
దిద్దావు,
బలహీనమైన చేతుల్ని నువ్వు బలపర్చే
వాడివి.
4 నీ మాటలు తడబడేవాళ్లను పైకి లేపేవి,
వణుకుతున్న మోకాళ్లను నువ్వు బల
పర్చేవాడివి.
5 అయితే ఇప్పుడు నీకే ఆ పరిస్థితి
వచ్చింది, నువ్వు ఉక్కిరిబిక్కిరి అవు
తున్నావు;

3:14 *లేదా “వాళ్లు తమ కోసం నిర్జన స్థలాల్ని కట్టు
కున్నారు” అయ్యుంటుంది.

**3వ అధ్యా.**
a యోబు 10:18
b యిర్మీ 20:17, 18
c ప్రస 9:5, 10
d యోహా 11:11
e కీర్త 146:4
ప్రస 9:10
యెష 57:1, 2
f యోబు 30:23
కీర్త 49:10, 12
ప్రస 8:8
ప్రస 9:2

**2వ వరుస**
a 1స 1:10
2రా 4:27
b సం 11:11, 15
1రా 19:3, 4
యోబు 7:15, 16
యోనా 4:2, 3
c యోబు 12:14
యోబు 19:8
d కీర్త 102:9, 10
e కీర్త 22:1
కీర్త 38:8

**4వ అధ్యా.**
f యోబు 2:11
యోబు 15:1
యోబు 22:1
యోబు 42:7, 9

అది నీ దాకా వచ్చింది, నువ్వు దిగులుపడుతున్నావు.
6 దేవుని పట్ల నీకున్న భక్తి నీకు ధైర్యం ఇవ్వట్లేదా?
నీ యథార్థత[a] నీలో ఆశ నింపట్లేదా?
7 దయచేసి గుర్తుతెచ్చుకో, నిర్దోషి నశించిపోవడం గానీ,
నిజాయితీపరుడు నాశనమవ్వడం గానీ ఎప్పుడైనా జరిగిందా?
8 నేను గమనించినంతవరకు, కీడును దున్నేవాళ్లు కీడును,
కష్టాల్ని విత్తేవాళ్లు కష్టాల్ని కోస్తారు.
9 దేవుని శ్వాస వల్ల వాళ్లు నాశనమౌతారు,
ఆయన కోపం వల్ల వాళ్లు అంతమౌతారు.
10 సింహం గర్జిస్తుంది, కొదమ సింహం గుర్రుమంటుంది,
అయితే బలమైన సింహాల పళ్లు కూడా విరిగిపోతాయి.
11 ఆహారం లేక సింహం చచ్చిపోతుంది,
సింహం పిల్లలు చెదిరిపోతాయి.
12 ఒక మాట రహస్యంగా నా చెవిన పడింది,
దాని గుసగుస శబ్దం నాకు వినిపించింది.
13 రాత్రివేళ మనుషులు గాఢనిద్రలోకి జారుకునే సమయంలో
నా మనసును కలవరపెట్టే దర్శనాలు నాకు వచ్చాయి.
14 నేను గజగజ వణికిపోయాను,
నా ఎముకలన్నీ భయంతో నిండిపోయాయి.
15 నా ముఖం మీదుగా ఏదో* దాటివెళ్లింది;
నా ఒంటి మీది వెంట్రుకలు నిక్కబొడుచుకున్నాయి.
16 తర్వాత అది కదలకుండా నిలబడింది,
దాని రూపాన్ని నేను గుర్తుపట్టలేకపోయాను.
ఏదో ఆకారం నా కళ్లముందు ఉంది;
నిశ్శబ్దం ఆవరించింది, ఇలా ఒక స్వరం వినిపించింది:
17 ‘మనిషి దేవుని కన్నా నీతిమంతుడిగా ఉండగలడా?
తన సృష్టికర్త కన్నా పవిత్రుడిగా ఉండగలడా?’
18 ఇదిగో! ఆయన తన సేవకుల్ని నమ్మడు,
తన దూతల్లో* కూడా తప్పులు వెదుకుతాడు.
19 అలాంటప్పుడు, మట్టిలో[a] పునాది వేసిన బంకమట్టి ఇళ్లలో నివసిస్తూ
చిమ్మెటలా ఇట్టే నలిపేయబడే వాళ్లను ఎలా నమ్ముతాడు?
20 ఉదయం నుండి సాయంత్రం వరకు వాళ్లు పూర్తిగా నలిపేయబడతారు;
వాళ్లు శాశ్వతంగా నశించిపోతారు, ఎవరూ దాన్ని పట్టించుకోరు.
21 వాళ్లు తాళ్లు పీకేసిన డేరాల్లా ఉన్నారు,
వాళ్లు తెలివి లేకుండానే చనిపోతారు.

5 “దయచేసి వేడుకో! నీకు జవాబిచ్చేవాళ్లు ఎవరైనా ఉన్నారా?
సహాయం కోసం పవిత్రుల్లో ఎవరివైపు నువ్వు తిరుగుతావు?
2 చిరాకు తెలివితక్కువవాణ్ణి,
ఈర్ష్య వివేకంలేనివాణ్ణి చంపుతుంది.
3 తెలివితక్కువవాడు వర్ధిల్లడం నేను చూశాను,
అయితే హఠాత్తుగా అతని నివాసం శపించబడింది.
4 అతని కుమారులు ఏమాత్రం సురక్షితంగా ఉండరు,
వాళ్లు నగర ద్వారం దగ్గర నలగ్గొట్టబడతారు,[b] వాళ్లను రక్షించేవాళ్లు ఎవ్వరూ ఉండరు.
5 ఆకలితో ఉన్నవాళ్లు అతని పంటను తింటారు,
ముళ్లకంపల్లో నుండి కూడా దాన్ని తీసుకుంటారు,
అతని సంపదల్ని వేరేవాళ్లు లాక్కుంటారు.

4:15 *లేదా “అదృశ్య శక్తి.” పదకోశంలో “రూ-ఆహ్; న్యూమా” చూడండి.

4:18 *లేదా “సందేశకుల్లో.”

4వ అధ్యా.
a యోబు 1:1

2వ వరుస
a ఆది 3:19

5వ అధ్యా.
b సామె 22:22
ఆమో 5:12

6 ఎందుకంటే, హానికరమైనవి మట్టిలో
నుండి రావు,
కష్టాలు నేలలో నుండి మొలకెత్తవు.
7 నిప్పురవ్వలు పైకి లేవడం ఎంత నిజమో,
మనిషి కష్టాల కోసమే పుట్టాడన్నది
కూడా అంతే నిజం.
8 నేనే గనుక నీ స్థానంలో ఉంటే, దేవునికి
మొరపెట్టుకుంటాను,
ఆయనకే నా వ్యాజ్యాన్ని అప్పగిస్తాను.
9 ఆయన గొప్పవాటిని, పరిశోధించలేని
వాటిని,
లెక్కలేనన్ని ఆశ్చర్యకార్యాల్ని చేస్తాడు.
10 ఆయన భూమికి వర్షాన్ని ఇస్తాడు,
పొలాల్లోకి నీళ్లు పంపుతాడు.
11 దీనుల్ని పైకి లేపుతాడు,
నిరాశలో ఉన్నవాళ్లను రక్షణతో
హెచ్చిస్తాడు.
12 వంచకుల పన్నాగాల్ని భగ్నం చేసి,
వాళ్ల పనులు సఫలం కాకుండా
చూస్తాడు.
13 ఆయన, తెలివిగలవాళ్లు తమ
కుయుక్తిలో తామే చిక్కుకునేలా
చేస్తాడు,[a]
అలా యుక్తిగలవాళ్ల పన్నాగాల్ని తలకిం
దులు చేస్తాడు.
14 వాళ్లకు పగలే చీకటిలా ఉంటుంది,
రాత్రివేళ తడవులాడినట్టు వాళ్లు పట్ట
పగలు తడవులాడతారు.
15 ఖడ్గాల్లాంటి వాళ్ల నాలుకల నుండి ఆయనే
కాపాడతాడు,
బలవంతుల చేతిలో నుండి పేదవాళ్లను
రక్షిస్తాడు,
16 అలా దీనుల్లో ఆశ చిగురింపజేస్తాడు,
అనీతిమంతుల నోళ్లు మూతపడతాయి.
17 దేవుడు గద్దించే వ్యక్తి సంతోషంగా
ఉంటాడు;
కాబట్టి సర్వశక్తిమంతుడు ఇచ్చే క్రమశిక్ష
ణను తిరస్కరించకు!

**5వ అధ్యా.**
*a* 1కొ 3:19

**2వ వరుస**
*a* సామె 12:18

18 ఆయన గాయపరుస్తాడు, అయితే కట్టు
కూడా కడతాడు;
ఆయన విరగ్గొడతాడు, కానీ స్వయంగా
తన చేతులతోనే బాగుచేస్తాడు.
19 ఆరు విపత్తుల నుండి ఆయన నిన్ను
కాపాడతాడు,
ఏడవది కూడా నీకు ఏ హానీ
చేయదు.
20 కరువు వచ్చినప్పుడు ఆయన నిన్ను చని
పోకుండా కాపాడతాడు,*
యుద్ధ సమయంలో ఖడ్గం నుండి
రక్షిస్తాడు.
21 కొరడా లాంటి నాలుక[a] నుండి నువ్వు
కాపాడబడతావు,
విపత్తు వచ్చినప్పుడు నువ్వు భయపడవు.
22 నాశనాన్ని, ఆకలిని చూసి నువ్వు
నవ్వుతావు,
అడవి జంతువులకు నువ్వు భయపడవు.
23 పొలంలోని రాళ్లు నీకు హాని చేయవు,*
అడవి జంతువులు నీతో శాంతిగా
ఉంటాయి.
24 నువ్వు నీ డేరా సురక్షితంగా* ఉందనే
ధైర్యంతో ఉంటావు,
నీ మందను పరిశీలించినప్పుడు వాటిలో
ఏ ఒక్కటీ తక్కువ కాదు.
25 నీకు చాలామంది పిల్లలు ఉంటారు,
నీ వంశస్థులు భూమ్మీది పచ్చికలా విస్త
రిస్తారు.
26 సకాలంలో సమకూర్చిన
ధాన్యపు పనల్లా*
నువ్వు సమాధికి చేరుకున్నప్పుడు కూడా
బలంగానే ఉంటావు.
27 చూడు! మేము దీన్ని క్షుణ్ణంగా
పరిశీలించాం, ఇది వాస్తవం.
విని అర్థం చేసుకో."

5:20 *అక్ష., "మరణం నుండి విడిపిస్తాడు." 5:23 *లేదా "నీతో ఒప్పందం చేసుకుంటాయి." 5:24 *అక్ష., "శాంతిగా." 5:26 *లేదా "ధాన్యపు వెన్నుల కట్టల్లా."

6 అప్పుడు యోబు ఇలా జవాబిచ్చాడు:
2 “నా వేదన[a] పూర్తిగా తూచబడితే
బావుండు!
నా ఆపదతో పాటు దాన్ని త్రాసులో
ఉంచితే బావుండు!
3 అది సముద్రపు ఇసుక కన్నా బరువుగా
ఉంది.
అందుకే నేను వెర్రిమాటలు*
మాట్లాడాను.[b]
4 సర్వశక్తిమంతుని బాణాలు నాలోకి
దూసుకెళ్లాయి,
నా శరీరం వాటి విషాన్ని తాగుతోంది;[c]
దేవుడు నా మీద దాడి చేస్తున్నాడు, నేను
చాలా భయపడుతున్నాను.
5 గడ్డి ఉండగా అడవి గాడిద[d] ఓండ్ర పెడు
తుందా?
మేత ఉండగా ఎద్దు రంకె వేస్తుందా?
6 రుచిలేని ఆహారాన్ని ఉప్పు కలపకుండా
తింటారా?
గుడ్డు సొనకు రుచి ఉంటుందా?
7 వాటిని ముట్టుకోవడం కూడా నాకు ఇష్ట
ముండదు.
అవి నాకు కలుషితమైన ఆహారం
లాంటివి.
8 నా విన్నపం నెరవేరితే బావుండు,
దేవుడు నా కోరికను తీరిస్తే బావుండు!
9 నన్ను నలగ్గొట్టడం దేవునికి ఇష్టమవ్వాలి,
ఆయన తన చెయ్యి చాపి నన్ను
చంపేయాలి![e]
10 చివరికి అది కూడా నాకు ఓదార్పు
నిస్తుంది;
తీవ్రమైన బాధలో ఉన్నా నేను ఆనం
దంతో గంతులు వేస్తాను,
ఎందుకంటే, పవిత్రుడైన దేవుని[f]
మాటల్ని నేను తిరస్కరించలేదు.
11 ఇంకా ఎదురుచూస్తూ ఉండే శక్తి
నాకుందా?[g]
నా కోసం ఏం మంచి మిగిలివుందని
నేనింకా బ్రతకాలి?
12 నా బలం రాళ్ల లాంటిదా?
నా శరీరం రాగితో చేయబడిందా?
13 ఎవరూ నాకు సహాయం చేయట్లేదు,
మరి నాకు నేను ఏ విధంగా సహాయం
చేసుకోగలను?
14 సాటిమనిషి పట్ల విశ్వసనీయ ప్రేమ
చూపించకుండా ఉండేవాడు,[a]
సర్వశక్తిమంతునికి భయపడడం కూడా
మానేస్తాడు.[b]
15 నా స్నేహితులు* చలికాలపు వాగులా
నమ్మదగని వాళ్లు,[c]
వాళ్లు చలికాలంలో ప్రవహించి ఎండి
పోయే కాలువల్లా ఉన్నారు.
16 అవి మంచు వల్ల నల్లబడతాయి,
కరిగే మంచు వాటిలో దాగివుంటుంది.
17 అయితే వేసవికాలంలో అవి ఎండిపోయి
లేకుండా పోతాయి;
ఎండలు ఎక్కువైనప్పుడు ఇంకిపోతాయి.
18 అవి వంపులు తిరుగుతూ ప్రవహిస్తాయి;
ఎడారిలోకి వెళ్లి కనుమరుగౌతాయి.
19 తేమా[d] వర్తకులు వాటి కోసం
చూస్తారు;
షేబ[e] ప్రయాణికులు* వాటి కోసం
ఎదురుచూస్తారు.
20 వాటిని నమ్ముకున్నందుకు వాళ్లు
సిగ్గుపడతారు;
నిరాశపడడానికే వాళ్లు అక్కడికి వస్తారు.
21 మీరు కూడా నాకు అలానే ఉన్నారు;[f]
నాకు వచ్చిన కష్టం ఎంత ఘోరమైనదో
చూసి భయపడుతున్నారు.[g]
22 ‘నాకేమైనా ఇవ్వండి’ అని నేను మీతో
అన్నానా?
లేదా మీ ఆస్తిలో నుండి నాకొక
బహుమానం ఇవ్వమని అడిగానా?
23 శత్రువు చేతి నుండి నన్ను
కాపాడమని గానీ

6:3 *లేదా “దురుసుగా, ఆలోచించకుండా.”

6:15 *అక్ష., “సొంత సహోదరులు.” 6:19 *లేదా “సెబాయీయుల ప్రయాణికుల గుంపు.”

**6వ అధ్యా.**
a కీర్త 31:9
b ప్రస 7:7; యాకో 3:2
c సామె 18:14
d యోబు 24:5
e సం 11:11, 15; 1రా 19:3, 4; యోనా 4:3
f లేవీ 19:2; హోషే 11:9
g యోబు 7:6, 7; కీర్త 103:15, 16

**2వ వరుస**
a సామె 3:3; సామె 19:22; హోషే 6:6; జెక 7:9
b 1యో 3:17
c యోబు 19:19; కీర్త 38:11
d యెష 21:13, 14
e యోబు 1:14, 15
f యోబు 13:4
g కీర్త 38:11

అణచివేసేవాళ్ల నుండి రక్షించమని* గానీ
అడిగానా?
24 నాకు ఉపదేశించండి, నేను మౌనంగా
ఉంటాను;[a]
నా తప్పేంటో తెలుసుకునేలా నాకు
సహాయం చేయండి.
25 నిజాయితీగా మాట్లాడే మాటలు బాధ
పెట్టవు![b]
కానీ మీ గద్దింపుల వల్ల ఏమైనా ప్రయో
జనం ఉందా?[c]
26 నా మాటల్ని సరిదిద్దాలని మీరు అనుకుం
టున్నారా?
అవి కృంగిపోయినవాడి మాటలు,[d]
గాలికి కొట్టుకుపోయే మాటలు.
27 మీరు అనాథల కోసం చీట్లు* వేస్తారు,[e]
మీ సొంత స్నేహితుణ్ణే అమ్మేస్తారు![f]
28 కాబట్టి ఇటు తిరిగి నా వైపు చూడండి,
నేను మీతో అబద్ధాలు చెప్పను.
29 దయచేసి ఇంకోసారి ఆలోచించండి,
నన్ను తప్పుగా అర్థం చేసుకోకండి;
అవును, ఇంకోసారి ఆలోచించండి, నేను
ఇప్పటికీ నీతిమంతుణ్ణే.
30 నా నాలుక అన్యాయంగా మాట్లాడు
తోందా?
నా అంగిలి తప్పును పసిగట్టలేదా?

7 “భూమ్మీద మనిషి జీవితం బలవంతపు
సేవ లాంటిది.
అతని రోజులు కూలివాడి రోజుల
లాంటివి.[g]
2 దాసునిలా అతను నీడ కోసం తపిస్తాడు,
కూలివాడిలా తన జీతం కోసం ఎదురు
చూస్తాడు.[h]
3 కొన్ని నెలలపాటు వ్యర్థమైన జీవితం
నాకు నియమించబడింది,
కష్టాలతో నిండిన రాత్రులు నాకోసం
లెక్కించబడ్డాయి.[i]
4 నేను పడుకున్నప్పుడు, ‘ఎప్పుడు
లేస్తానో?’ అని అనుకుంటాను,[j]
అయితే రాత్రి గడిచేకొద్దీ, తెల్లారే*
వరకు నిద్రపట్టక అటూఇటూ దొర్లు
తుంటాను.
5 నా ఒంటి నిండా పురుగులు, మట్టిపెళ్లలే
ఉన్నాయి;[a]
నా చర్మమంతా పక్కులతో నిండిపోయి
చీము కారుతోంది.[b]
6 నా రోజులు నేతగాడి నాడె కన్నా త్వరగా
గడిచిపోతున్నాయి,[c]
ఎలాంటి ఆశాభావం లేకుండానే ముగిసి
పోతున్నాయి.[d]
7 దేవా, నా జీవితం గాలి లాంటిదని,[e]
నా కన్ను ఇంకెప్పుడూ సంతోషాన్ని*
చూడదని గుర్తుచేసుకో.
8 ఇప్పుడు నన్ను చూసే కళ్లు ఇంకెప్పుడూ
నన్ను చూడవు;
నీ కళ్లు నా కోసం చూస్తాయి, కానీ నేను
ఉండను.[f]
9 విడిపోయి కనుమరుగయ్యే మేఘంలాగే,
సమాధిలోకి* వెళ్లే వ్యక్తి మళ్లీ
పైకి రాడు.[g]
10 అతను మళ్లీ తన ఇంటికి తిరిగెళ్లడు,
అతని స్థలం ఇక అతన్ని
గుర్తుపట్టదు.[h]
11 అందుకే నేను మౌనంగా ఉండను.
నా హృదయంలోని* వేదనను బట్టి
మాట్లాడతాను;
తీవ్రమైన మనోవేదనతో[i] ఫిర్యాదు
చేస్తాను.
12 నువ్వు నా మీద కాపలా ఉంచడానికి
నేను సముద్రాన్నా? భారీ సముద్ర
ప్రాణినా?
13 నేను, ‘నా మంచం నన్ను ఓదారుస్తుంది;
నా పరుపు నాకు ఉపశమనాన్ని
ఇస్తుంది’ అని అనుకున్నప్పుడు

6:23 *అక్ష., “విడిపించమని.” 6:27 *పదకోశం చూడండి.

7:4 *లేదా “వేకువ సంధ్య వెలుగు.” 7:7 *అక్ష., “మంచిని.” 7:9 *లేదా “షియోల్‌లోకి,” అంటే మానవజాతి సాధారణ సమాధిలోకి. పదకోశం చూడండి. 7:11 *పదకోశంలో “రూ-ఆఖ్; న్యూమా” చూడండి.

**6వ అధ్యా.**
a యోబు 32:11, 12
b సామె 12:18; సామె 25:11
c యోబు 16:2, 3; యోబు 21:34
d యోబు 10:1
e యోబు 31:21, 22; మలా 3:5
f ఆది 37:28

**7వ అధ్యా.**
g యోబు 14:5, 6; కీర్త 39:4
h లేవీ 19:13; ద్వితీ 24:15
i కీర్త 6:6
j యోబు 2:8; యోబు 30:17

**2వ వరుస**
a యోబు 30:19
b యోబు 30:30
c కీర్త 102:11; కీర్త 103:15; కీర్త 144:4
d యోబు 17:15
e కీర్త 89:47; ప్రస 2:11
f యోబు 7:21; యాకో 4:14
g యోబు 10:21; యోబు 14:12; కీర్త 78:39; ప్రస 9:10
h కీర్త 103:15, 16; కీర్త 146:4; ప్రస 9:5
i 1స 1:10; యోబు 10:1; సామె 14:10

14 నువ్వు కలలతో నన్ను భయపెడతావు,
దర్శనాలతో నన్ను బెదరగొడతావు,
15 ఇంతకన్నా ఊపిరాడక చావడమే
నాకు మేలు,
అవును, ఈ శరీరంతో బ్రతకడం కన్నా
చావడమే నయం.[a]
16 నా జీవితం మీద నాకు విరక్తి కలిగింది;[b]
ఇక బ్రతకాలని లేదు.
నన్నిలా వదిలేయి, ఎందుకంటే నా
రోజులు ఊపిరిలాంటివి.[c]
17 నువ్వు మనిషి గురించి ఇంతగా పట్టించు
కోవడానికి,
అతని మీద దృష్టి నిలపడానికి అతను
ఏపాటివాడు?[d]
18 నువ్వు ప్రతీ ఉదయం అతని మీద
ఎందుకు దృష్టిపెడుతున్నావు?
ప్రతీక్షణం అతన్ని ఎందుకు పరీ
క్షిస్తున్నావు?[e]
19 నువ్వు నా మీద నుండి నీ దృష్టి పక్కకు
తిప్పుకోవా?
కనీసం గుటక వేసేంత సేపైనా నన్ను విడి
చివెళ్లవా?[f]
20 మనుషులు చేసే ప్రతీది
గమనించే దేవా,[g]
ఒకవేళ నేను పాపం చేసినా, నీకెలా హాని
చేయగలను?
నన్నెందుకు గురిగా చేసుకున్నావు?
నేను నీకు భారంగా తయారయ్యానా?
21 నువ్వు నా అపరాధాన్ని ఎందుకు
మన్నించవు?
నా తప్పును ఎందుకు క్షమించవు?
త్వరలోనే నేను మట్టిలో నిద్రిస్తాను,[h]
నువ్వు నాకోసం చూస్తావు, కానీ నేను
ఉండను.”

**8** అప్పుడు షూహీయుడైన[i] బిల్దదు[j] ఇలా
అన్నాడు:
2 “ఎంతసేపు నువ్విలా మాట్లాడుతూ
ఉంటావు?[k]
నీ నోటి మాటలు సుడిగాలి లాంటివి!*
3 దేవుడు న్యాయాన్ని పక్కదారి పట్టిస్తాడా?
సర్వశక్తిమంతుడు నీతిని తారుమారు
చేస్తాడా?
4 ఒకవేళ నీ పిల్లలు* ఆయనకు వ్యతిరే
కంగా పాపం చేశారేమో,
అందుకే ఆయన వాళ్ల తిరుగుబాటును
బట్టి వాళ్లను శిక్షించాడు;
5 అయితే ఇప్పుడు నువ్వు దేవుని
వైపు చూస్తే,[a]
దయ చూపించమని సర్వశక్తిమంతుణ్ణి
వేడుకుంటే,
6 నిజంగా నువ్వు స్వచ్ఛంగా, నిజాయితీగా
జీవించివుంటే,[b]
ఆయన నీ మీద దృష్టిపెడతాడు,
మళ్లీ నిన్ను సరైన స్థానంలో ఉంచుతాడు.
7 నీ ఆరంభం చిన్నగా ఉన్నా
నీ భవిష్యత్తు గొప్పగా ఉంటుంది.[c]
8 దయచేసి, ముందటి తరంవాళ్లను
అడిగిచూడు,
వాళ్ల తండ్రులు కనుగొన్న వాటిమీద
దృష్టిపెట్టు.[d]
9 ఎందుకంటే, మనం కేవలం నిన్న గాక
మొన్న పుట్టినవాళ్లం, మనకేమీ తెలీదు,
భూమ్మీద మన రోజులు నీడ లాంటివి.
10 వాళ్లు నీకు ఉపదేశించరా?
తమకు తెలిసినవాటిని నీకు చెప్పరా?
11 చిత్తడినేల లేని చోట జమ్ము,*
నీళ్లులేని చోట రెల్లు ఏపుగా
పెరుగుతాయా?
12 అది మొగ్గ దశలో ఉండగానే, ఇంకా
కోయక ముందే,
మిగతా మొక్కల కన్నా త్వరగా ఎండిపో
తుంది.
13 దేవుణ్ణి మర్చిపోయే వాళ్లందరికీ అదే గతి
పడుతుంది,
భక్తిహీనుల* ఆశ నశించిపోతుంది.

8:2 *లేదా “వ్యర్థమైనవి.”

8:4 *అక్ష., “కుమారులు.” 8:11 *లేదా “పప్పైరస్.” 8:13 *లేదా “మతభ్రష్టుల.”

**7వ అధ్యా.**
a యోబు 3:20, 21
b ఆది 27:46; 1రా 19:4; యోబు 10:1; యోనా 4:3
c కీర్త 62:9; కీర్త 144:4; ప్రస 6:12
d కీర్త 8:4; కీర్త 103:15; కీర్త 144:3
e యోబు 23:10
f యోబు 14:6
g యోబు 34:21; సామె 5:21; యిర్మీ 16:17; హెబ్రీ 4:13; 1పే 3:12
h ఆది 3:19; కీర్త 104:29; ప్రస 12:7

**8వ అధ్యా.**
i ఆది 25:1, 2; యోబు 42:9
j యోబు 18:1; యోబు 25:1
k యోబు 11:3

**2వ వరుస**
a యోబు 5:8, 9; యోబు 11:13; యోబు 22:23
b యోబు 1:8
c యోబు 11:14, 17
d యోబు 15:17, 18

14 వాళ్ల నమ్మకం వమ్ము అవుతుంది,
అది సాలెగూడు అంత బలహీనమైనది.
15 అతను తన ఇంటిమీద ఆనుకుంటాడు,
కానీ అది నిలవదు;
దానిమీద ఒరుగుతాడు, కానీ అది కూలి
పోతుంది.
16 అతను ఎండలో ఉన్న పచ్చని మొక్క
లాంటివాడు,
అతని కొమ్మలు తోటంతా వ్యాపిస్తాయి.[a]
17 అతని వేళ్లు రాళ్లకుప్పలో పెనవేసు
కుంటాయి;
అతను రాళ్ల మధ్య ఒక ఇల్లు కోసం*
చూస్తాడు.
18 కానీ అతను తన స్థలంలో నుండి పీకేయ
బడినప్పుడు,
ఆ స్థలం, 'నేను నిన్నెప్పుడూ చూడలేదు'[b]
అంటూ అతన్ని తిరస్కరిస్తుంది.
19 అవును, అతను అలా మాయమై
పోతాడు;[c]
తర్వాత వేరేవాళ్లు ధూళిలో నుండి పైకి
లేస్తారు.
20 ఖచ్చితంగా, దేవుడు యథార్థవంతుల్ని*
తిరస్కరించడు;
ఆయన చెడ్డవాళ్లకు మద్దతివ్వడు,
21 చివరికి ఆయన నీ నోటిని నవ్వుతో,
నీ పెదాలను ఆనంద ధ్వనులతో
నింపుతాడు.
22 నిన్ను ద్వేషించేవాళ్లు సిగ్గుపడతారు,
దుష్టుల డేరా ఇక ఉండదు."

9 అప్పుడు యోబు ఇలా అన్నాడు:
2 "అది నిజమని నాకు తెలుసు.
కానీ దేవుని ముందు మనిషి ఎలా నిర్దో
షిగా ఉండగలడు?[d]
3 ఎవరైనా ఆయనతో వాదించాలని అను
కుంటే,*[e]
ఆయన వేసే వెయ్యి ప్రశ్నల్లో ఒక్కదానికి
కూడా అతను జవాబివ్వలేడు.
4 ఆయన తెలివిగలవాడు,* మహా
శక్తిమంతుడు.[a]
ఆయన్ని ఎదిరించి దెబ్బతినని
వాళ్లెవరు?[b]
5 ఆయన పర్వతాల్ని కదిలిస్తాడు,*
అయినా ఆ సంగతి ఎవ్వరికీ తెలీదు;
కోపంతో వాటిని తలకిందులు చేస్తాడు.
6 ఆయన భూమిని కుదిపేసి దాని స్థానం
నుండి కదిలిస్తాడు,
దాని పునాదులు ఊగిపోయేలా
చేస్తాడు.[c]
7 ప్రకాశించవద్దని సూర్యునికి ఆజ్ఞాపిస్తాడు,
నక్షత్రాలు కనబడకుండా చేస్తాడు;[d]
8 ఆయనే స్వయంగా ఆకాశాన్ని
పరుస్తున్నాడు,[e]
సముద్రంలోని ఎత్తైన అలల్ని తొక్కు
తున్నాడు.[f]
9 యాష్,* కెసిల్,# కిమా△
నక్షత్రరాశుల్ని,[g]
దక్షిణ నక్షత్రరాశుల్ని ఆయనే చేశాడు;
10 ఆయన గొప్పవాటిని, పరిశోధించలేని
వాటిని,[h]
లెక్కలేనన్ని అద్భుత కార్యాల్ని చేస్తాడు.[i]
11 ఆయన నా పక్క నుండి వెళ్తాడు, కానీ
నేను ఆయన్ని చూడలేను;
నన్ను దాటి వెళ్తాడు, కానీ నేను గమనిం
చలేను.
12 ఆయన దేన్నైనా లాక్కున్నప్పుడు, ఎవరు
అడ్డుకోగలరు?
'నువ్వేం చేస్తున్నావు?' అని ఆయనతో
ఎవరు అనగలరు?[j]
13 దేవుడు తన కోపాన్ని అణుచుకోడు;[k]
రాహాబుకు*[l] సహాయం చేసేవాళ్లు కూడా
ఆయనకు వంగి నమస్కారం చేస్తారు.

8వ అధ్యా.
a యోబు 5:3
b యోబు 20:9
c యోబు 20:5

9వ అధ్యా.
d ద్వితీ 32:4 కీర్త 143:1, 2 రోమా 3:23
e యోబు 40:2 రోమా 9:20

2వ వరుస
a యోబు 36:5 కీర్త 104:24 యెష 40:26 దాని 2:20
b సామె 14:16 సామె 28:14 యెష 30:1 దాని 5:18, 20 జెక 7:12 రోమా 2:5
c కీర్త 75:3
d ఆది 1:16
e ఆది 1:1 కీర్త 33:6 యెష 44:24
f యోబు 38:8-11
g యోబు 38:31 ఆమో 5:8
h యెష 40:28 రోమా 11:33
i కీర్త 40:5
j దాని 4:35 రోమా 9:20
k ద్వితీ 32:22
l యోబు 26:12

8:17 *లేదా "రాళ్ల ఇంటి వైపు." 8:20 *లేదా "నిందలేనివాళ్లను." 9:3 *లేదా "ఆయన్ని న్యాయస్థానానికి తీసుకెళ్లాలని అనుకుంటే."

9:4 *అక్ష., "హృదయంలో తెలివిగలవాడు." 9:5 *లేదా "తీసేస్తాడు." 9:9 *పెద్ద ఎలుగుబంటి (అర్స మేజర్) నక్షత్రరాశి కావచ్చు. #మృగశీర్ష నక్షత్రరాశి కావచ్చు. △వృషభ నక్షత్రరాశిలోని సప్తఋషి నక్షత్రాలు కావచ్చు. 9:13 *ఒక భారీ సముద్రప్రాణి కావచ్చు.

14 అలాంటిది నేను ఆయనకు జవాబిస్తు
న్నప్పుడు
ఆయనతో వాదించడానికి ఇంకెంత
జాగ్రత్తగా నా మాటల్ని ఎంచుకోవాలి!
15 ఒకవేళ నేను నిర్దోషినే అయినా, ఆయ
నకు జవాబిచ్చే సాహసం చేయను.[a]
కరుణ చూపించమని మాత్రమే నా
న్యాయమూర్తిని* వేడుకోగలను.
16 నేను ఆయనకు మొరపెట్టినా, ఆయన
నాకు జవాబిస్తాడా?
ఆయన నా స్వరాన్ని వింటాడనే నమ్మకం
నాకు లేదు.
17 ఎందుకంటే, ఆయన తుఫానుతో నన్ను
నలగ్గొడుతున్నాడు,
ఏ కారణం లేకుండానే నా గాయాల్ని
ఎక్కువ చేస్తున్నాడు.[b]
18 ఆయన నాకు ఊపిరాడనివ్వట్లేదు;
నన్ను కష్టాలతో ముంచెత్తుతున్నాడు.
19 విషయం శక్తి గురించైతే, ఆయనే
బలవంతుడు.[c]
ఒకవేళ విషయం న్యాయం గురించైతే,
ఆయన 'నన్ను లెక్క అడిగేవాళ్లు
ఎవరు?'* అని అంటాడు.
20 ఒకవేళ నేను సరిగ్గా ఉన్నా, నా నోరే
నన్ను ఖండిస్తుంది;
నేను నా యథార్థతను కాపాడుకున్నా,*
ఆయన నన్ను దోషిగా ప్రకటిస్తాడు.
21 నేను నా యథార్థతను కాపాడుకున్నా,*
నాకు ఏం జరుగుతుందో నాకు తెలీదు;
ఈ జీవితం నాకొద్దు.#
22 ఏం తేడా లేదు, అంతా ఒక్కటే.
అందుకే నేను, 'ఆయన నిర్దోషుల్ని,*
దుష్టుల్ని ఒకేలా నాశనం చేస్తాడు'
అంటున్నాను.

9:15 *లేదా "నా ప్రత్యర్థిని" అయ్యుంటుంది. 9:19 *లేదా "న్యాయస్థానానికి రమ్మనేవాళ్లు ఎవరు?" 9:20, 21 *లేదా "ఒకవేళ నేను నిర్దోషినైనా." 9:21 #లేదా "నాకు అసహ్యం." 9:22 *లేదా "యథార్థతను కాపాడుకునేవాళ్లను."

9వ అధ్యా.
a యోబు 10:15
b యోబు 2:3 యోబు 34:5, 6
c యెష 40:28

2వ వరుస
a 1యో 5:19
b యోబు 7:6 కీర్త 90:10 యాకో 4:14
c యోబు 21:6
d కీర్త 73:13
e యిర్మీ 2:22 మలా 3:2
f యెష 45:9 రోమా 9:20

23 అకస్మాత్తుగా వరద ముంచుకొచ్చి
నాశనం చేస్తే,
నిర్దోషుల కష్టాన్ని చూసి ఆయన
నవ్వుతాడు.
24 భూమి చెడ్డవాళ్ల చేతికి
అప్పగించబడింది;[a]
ఆయన దాని న్యాయమూర్తుల కళ్లకు
గంతలు కడతాడు.
ఆయన కాకపోతే ఇంకెవరు అలా
చేయగలరు?
25 నా రోజులు, పరుగెత్తేవాడి కన్నా వేగంగా
గడిచిపోతున్నాయి;[b]
ఏ మంచీ చూడకుండానే అవి గతించి
పోతున్నాయి.
26 రెల్లు పడవల్లా, ఎర మీదికి
దూసుకొచ్చే గద్దల్లా
అవి వేగంగా సాగిపోతున్నాయి.
27 ఒకవేళ నేను, 'నా దుఃఖాన్ని మర్చి
పోతాను,
నా ముఖం బాధగా పెట్టుకోకుండా సంతో
షంగా ఉంటాను' అని అనుకుంటే
28 అప్పటికీ నా బాధలన్నిటిని బట్టి నేను
భయపడుతూ ఉంటాను,[c]
నువ్వు నన్ను నిర్దోషిగా ఎంచవని నాకు
తెలుసు.
29 నేను దోషిగా* ఎంచబడతాను.
అలాంటప్పుడు, నేను ఎందుకు వృథాగా
ప్రయాసపడాలి?[d]
30 కరిగే మంచుతో నన్ను నేను శుభ్రం
చేసుకున్నా,
సబ్బుతో నా చేతులు కడుక్కున్నా,[e]
31 నువ్వు నన్ను బురద గుంటలో
ముంచుతావు,
అప్పుడు నా బట్టలు కూడా నన్ను
అసహ్యించుకుంటాయి.
32 నేను ఆయనకు జవాబివ్వడానికి,
ఇద్దరం కలిసి న్యాయస్థానానికి వెళ్లడానికి
ఆయన నాలా మనిషి కాదు.[f]

9:29 *అక్ష., "దుష్టుడిగా."

33 మాకు న్యాయమూర్తిగా ఉండి,
మా మధ్య న్యాయం తీర్చేవాళ్లు*
ఎవరూ లేరు.
34 ఆయన నన్ను కొట్టడం ఆపేస్తే,
ఆయన గురించిన భయం నన్ను బెదర
గొట్టకుండా ఉంటే,[a]
35 నేను నిర్భయంగా ఆయనతో
మాట్లాడతాను,
ఎందుకంటే, నేను భయపడుతూ
మాట్లాడేవాణ్ణి కాదు.

10 "నా జీవితం మీద నాకు విరక్తి
కలిగింది.[b]
నా బాధంతా నేను వెళ్లగక్కుతాను.
తీవ్రమైన వేదనను బట్టి మాట్లాడతాను!
2 నేను దేవునితో ఇలా అంటాను: 'నన్ను
దోషిగా ప్రకటించకు.
నాతో ఎందుకు పోరాడుతున్నావో చెప్పు.
3 దుష్టుల సలహాను ఆమోదిస్తూ
నన్ను అణచివేయడం వల్ల,
నీ చేతుల పనిని[c] నీచంగా చూడడం వల్ల
నీకేం వస్తుంది?
4 నీ కళ్లు మనిషి కళ్ల లాంటివా?
నువ్వు మనిషి చూసినట్టు చూస్తావా?
5 నీ రోజులు మనిషి రోజుల లాంటివా?
నీ సంవత్సరాలు మనిషి సంవత్సరాల
లాంటివా?[d]
6 మరి ఎందుకు నాలో తప్పులు వెదుకు
తున్నావు?
నా పాపాల కోసం ఎందుకు
చూస్తున్నావు?[e]
7 నేను దోషిని కాదని నీకు తెలుసు;[f]
నీ చేతిలో నుండి ఎవరూ నన్ను
కాపాడలేరు.[g]
8 స్వయంగా నీ చేతులతో రూపొందించి
నన్ను తయారుచేశావు,[h]
కానీ ఇప్పుడు నన్ను పూర్తిగా నాశనం
చేస్తున్నావు.
9 నువ్వు బంకమట్టితో నన్ను చేశావని[a]
దయచేసి గుర్తుచేసుకో,
అయితే ఇప్పుడు నన్ను తిరిగి మట్టికి
చేరేలా చేస్తున్నావు.[b]
10 నువ్వు పాలలా నన్ను పోశావు కదా?
పెరుగులా నన్ను తోడుబెట్టావు కదా?
11 నువ్వు నాకు చర్మాన్ని, మాంసాన్ని
బట్టల్లా తొడిగావు,
ఎముకలతో, కండరాలతో నన్ను
అల్లావు.[c]
12 నాకు జీవాన్ని ఇచ్చావు, నా మీద విశ్వస
నీయ ప్రేమ చూపించావు;
శ్రద్ధతో నా ప్రాణాన్ని* భద్రంగా
కాపాడావు.[d]
13 అయితే నన్నిలా కష్టపెట్టాలని మనసులో
అనుకున్నావు.
ఇవన్నీ నువ్వే చేశావని నాకు తెలుసు.
14 ఒకవేళ నేను పాపం చేస్తే, నువ్వు నన్ను
గమనిస్తావు,[e]
నా తప్పును క్షమించవు.
15 నేను దోషినైతే, నాకు శ్రమ!
ఒకవేళ నేను నిర్దోషినే అయినా, నా తల
ఎత్తుకోలేను,[f]
ఎందుకంటే అవమానాలు, కష్టాలు నన్ను
ముంచెత్తుతున్నాయి.[g]
16 ఒకవేళ నేను తల ఎత్తితే, నువ్వు
సింహంలా నన్ను వేటాడతావు[h]
మళ్లీ నామీద నీ శక్తిని ప్రదర్శిస్తావు.
17 నాకు వ్యతిరేకంగా కొత్తకొత్త సాక్షుల్ని
తీసుకొస్తావు,
నామీద ఇంకా ఎక్కువ కోపం
చూపిస్తావు;
ఒకదాని తర్వాత ఒకటి కష్టాలు నన్ను
ముంచెత్తుతున్నాయి.
18 అసలు నన్ను తల్లి గర్భంలో నుండి
ఎందుకు బయటికి తీసుకొచ్చావు?[i]
ఏ కన్నూ నన్ను చూడకముందే నేను చని
పోయుంటే బావుండేది!

9:33 *లేదా "మధ్యవర్తి."

10:12 *లేదా "ఊపిరిని." పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి.

**9వ అధ్యా.**
a యోబు 13:21

**10వ అధ్యా.**
b సం 11:11, 15; 1రా 19:3, 4; యోబు 7:16; యోనా 4:3
c యోబు 14:15; కీర్త 138:8; యెష 64:8
d కీర్త 90:2
e యోబు 10:14
f యోబు 1:8; కీర్త 139:1
g ద్వితీ 32:39
h కీర్త 119:73; కీర్త 139:13-16

**2వ వరుస**
a ఆది 2:7; యెష 45:9; యెష 64:8; రోమా 9:21
b ఆది 3:19; కీర్త 104:29; ప్రస 12:7
c కీర్త 139:15
d కీర్త 8:4
e కీర్త 139:1
f యోబు 9:15
g కీర్త 119:153
h యెష 38:13
i యోబు 3:11; యిర్మీ 20:18

19 అప్పుడు నేను ఉనికిలోకే రానట్టు
ఉండేది;
తల్లి గర్భం నుండి నేరుగా నన్ను సమా
ధికి తీసుకెళ్లేవాళ్లు.'
20 నా రోజులు ఏపాటివి?[a] ఆయన నన్నిలా
వదిలేయాలి;
ఆయన తన కళ్లను నా మీద నుండి
పక్కకు తిప్పుకోవాలి, అప్పుడు నాకు
కాస్త ఉపశమనం* దొరుకుతుంది.[b]
21 ఎందుకంటే, త్వరలోనే నేను తిరిగిరాని
చోటికి,[c]
కటిక చీకటి* ఉన్న దేశానికి
వెళ్లిపోతాను,[d]
22 గాఢాంధకారం కమ్ముకున్న దేశానికి,
కారుచీకటిగా, అస్తవ్యస్తంగా ఉన్న దేశా
నికి వెళ్లిపోతాను.
అక్కడ వెలుగు కూడా చీకటిలా
ఉంటుంది."

11 అప్పుడు నయమాతీయుడైన జోఫరు[e]
ఇలా అన్నాడు:
2 "నీ మాటలన్నిటికీ ఎవరో ఒకరు
జవాబు చెప్పకపోతే ఎలా?
ఎక్కువగా మాట్లాడినంత మాత్రాన ఒక
వ్యక్తి* నిర్దోషి అవుతాడా?
3 నీ వ్యర్థమైన మాటలతో ప్రజల నోళ్లు
మూయిస్తావా?
నీ ఎగతాళి మాటల్ని బట్టి ఎవరూ నిన్ను
గద్దించరా?[f]
4 ఎందుకంటే, 'నా బోధ స్వచ్ఛమైనది,[g]
నేను నీ దృష్టిలో పవిత్రంగా ఉన్నాను'
అని నువ్వు అంటున్నావు.[h]
5 దేవుడే తన నోరు తెరిచి
నీతో మాట్లాడితే ఎంత బావుంటుంది![i]
6 అప్పుడు ఆయన తెలివికి సంబంధించిన
రహస్యాల్ని నీకు తెలియజేస్తాడు,
ఎందుకంటే తెలివికి* ఎన్నో కోణాలు
ఉన్నాయి.
దేవుడు నీ తప్పుల్లో కొన్నిటిని గుర్తుచేసు
కోవట్లేదని నువ్వు గ్రహిస్తావు.
7 దేవుని లోతైన విషయాల్ని నువ్వు తెలు
సుకోగలవా?
సర్వశక్తిమంతుని గొప్పతనపు హద్దును*
నువ్వు కనిపెట్టగలవా?
8 అది ఆకాశం కన్నా ఎత్తైనది. నువ్వు ఏం
చేయగలవు?
అది సమాధి* కన్నా లోతైనది. నువ్వు
ఏం తెలుసుకోగలవు?
9 అది భూమి కన్నా పెద్దది,*
సముద్రం కన్నా విశాలమైనది.
10 ఆయన వెళ్తూవెళ్తూ ఎవరినైనా
బంధించి, న్యాయస్థానాన్ని సమావేశ
పరిస్తే,
ఎవరు ఆయన్ని అడ్డుకోగలరు?
11 ఎవరు మోసగాళ్లో ఆయనకు తెలుసు.
చెడును చూసినప్పుడు, ఆయన దాన్ని
పట్టించుకోడా?
12 అడవి గాడిద కడుపున మనిషి* పుట్టి
నప్పుడు మాత్రమే
తెలివిలేనివాడికి అవగాహన వస్తుంది.
13 నువ్వు నీ హృదయాన్ని సిద్ధం చేసుకుని,
ఆయన వైపు చేతులు చాపు;
14 ఒకవేళ నువ్వు ఏదైనా తప్పు చేస్తూ ఉంటే
దాన్ని మానేయి,
నీ డేరాల్లో ఎలాంటి చెడ్డపనులూ జరగ
నివ్వకు.
15 అప్పుడు నువ్వు నిర్దోషిగా తల ఎత్తు
కోవచ్చు;
ఏ భయమూ లేకుండా స్థిరంగా
ఉండవచ్చు.
16 అప్పుడు నువ్వు నీ కష్టాల్ని మర్చి
పోతావు;

**10వ అధ్యా.**
a యోబు 7:6; యోబు 14:1, 2; కీర్త 39:5, 6; కీర్త 103:15, 16
b యోబు 9:27
c యోబు 7:9; కీర్త 115:17; యెష 38:11
d యోబు 38:17; కీర్త 88:12; ప్రస 9:10

**11వ అధ్యా.**
e యోబు 20:1; యోబు 42:9
f యోబు 12:4
g యోబు 6:10
h యోబు 6:29; యోబు 10:7
i యోబు 38:1

10:20 *లేదా "సంతోషం." 10:21 *లేదా "చీకటి, మరణఛాయ." 11:2 *లేదా "గొప్పలు చెప్పుకునేవాడు."

11:6 *లేదా "ఆచరణాత్మక తెలివికి." 11:7 *లేదా "గురించిన ప్రతీ విషయాన్ని." 11:8 *లేదా "షియోల్," అంటే మానవజాతి సాధారణ సమాధి. పదకోశం చూడండి. 11:9 *అక్ష., "పొడవైనది." 11:12 *లేదా "అడవి గాడిద మనిషిగా."

దాటిపోయిన నీటి ప్రవాహంలా వాటిని
మర్చిపోతావు.
17 నీ జీవితం మిట్టమధ్యాహ్న వెలుగు కన్నా
ప్రకాశవంతంగా ఉంటుంది;
దాని చీకటి కూడా ఉదయకాంతిలా
ఉంటుంది.
18 నువ్వు ఆశాభావంతో ధైర్యంగా ఉంటావు,
చుట్టూ చూసి ఏ భయం లేకుండా పడు
కుంటావు.
19 నువ్వు పడుకున్నప్పుడు, నిన్ను భయపెట్టే
వాళ్లు ఎవ్వరూ ఉండరు,
చాలామంది నీ దయను కోరుకుంటారు.
20 అయితే దుష్టుల కళ్లు క్షీణించిపోతాయి;
పారిపోవడానికి వాళ్లకు ఏ చోటూ
ఉండదు,
వాళ్లకు చావు తప్ప ఇంకే ఆశా
ఉండదు."[a]

12 అప్పుడు యోబు ఇలా అన్నాడు:
2 "నిజంగా, అన్నీ మీకే తెలుసు,
తెలివి మీతోపాటే అంతరించిపోతుంది!
3 అయితే నాకు కూడా అవగాహన ఉంది.
నేను మీకన్నా తక్కువవాణ్ణేం కాదు.
ఈ విషయాలు తెలియని వాళ్లెవరు?
4 జవాబు కోసం దేవునికి మొరపెట్టుకుం
టున్న[b] నన్ను చూసి
నా సహచరులు నవ్వుకుంటున్నారు.[c]
నీతిమంతుణ్ణి, నిందలేనివాణ్ణి చూసి
అంతా నవ్వుకుంటారు.
5 నిశ్చింతగా ఉన్నవాళ్లు విపత్తును హేళన
చేస్తారు,
అది తడబడేవాళ్ల మీదికే వస్తుందని
వాళ్లనుకుంటారు.
6 దోపిడీ దొంగల డేరాలు నెమ్మదిగా
ఉన్నాయి,[d]
దేవునికి కోపం తెప్పించేవాళ్లు క్షేమంగా
ఉన్నారు,[e]
వాళ్ల దేవుడు వాళ్ల చేతుల్లోనే ఉన్నాడు.
7 దయచేసి జంతువుల్ని అడుగు, అవి నీకు
ఉపదేశిస్తాయి;
ఆకాశపక్షుల్ని అడుగు, అవి నీకు
చెప్తాయి.
8 భూమి గురించి ఆలోచించు,* అది నీకు
బోధిస్తుంది;
సముద్రంలోని చేపలు నీకు ప్రకటిస్తాయి.
9 యెహోవా చెయ్యే అవన్నీ చేసిందని
వీటిలో దేనికి తెలీదు?
10 ప్రతీ జీవి ప్రాణం, ప్రతీ మనిషి ఊపిరి*
ఆయన చేతిలోనే ఉన్నాయి.[a]
11 నాలుక* ఆహారాన్ని రుచి చూసినట్టు,
చెవి మాటల్ని పరీక్షించదా?[b]
12 వృద్ధుల దగ్గర తెలివి ఉంటుంది.[c]
దీర్ఘాయుష్షు వల్ల అవగాహన వస్తుంది.
13 తెలివి, బలం ఆయన దగ్గర ఉన్నాయి,[d]
ఆయన సంకల్పం, అవగాహన గల
దేవుడు.[e]
14 ఆయన దేన్నైనా పడగొడితే, దాన్ని తిరిగి
కట్టడం అసాధ్యం;[f]
ఆయన మూసినదాన్ని ఎవరూ
తెరవలేరు.
15 ఆయన వర్షం కురిపించకపోతే, అన్నీ
ఎండిపోతాయి;[g]
ఆయన వర్షం కురిపించినప్పుడు, నీళ్లు
భూమిని ముంచెత్తుతాయి.[h]
16 బలం, తెలివి* ఆయన దగ్గర ఉన్నాయి;[i]
దారితప్పేవాళ్లు, దారి తప్పించేవాళ్లు
ఆయన చేతిలో ఉన్నారు;
17 ఆయన, సలహాదారుల్ని వట్టికాళ్లతో
నడిపిస్తాడు,*
న్యాయమూర్తుల్ని వెర్రివాళ్లను
చేస్తాడు.[j]
18 రాజుల అధికారాన్ని కొట్టివేసి,[k]
వాళ్లను బానిసలుగా చేస్తాడు.
19 యాజకుల్ని వట్టికాళ్లతో నడిపిస్తాడు,[l]
బలంగా పాతుకుపోయిన వాళ్లను పడ
దోస్తాడు;[m]

12:8 *లేదా "భూమితో మాట్లాడు" అయ్యుంటుంది. 12:10 *పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి. 12:11 *అక్ష., "అంగిలి." 12:16 *లేదా "ఆచరణాత్మక తెలివి." 12:17 *లేదా "ఏమీ లేనివాళ్లుగా చేస్తాడు."

11వ అధ్యా.
a యోబు 8:13, 14; యోబు 18:5, 14

12వ అధ్యా.
b కీర్త 91:15; మీకా 7:7
c యోబు 16:10; యోబు 17:2; యోబు 30:1; కీర్త 22:7; హెబ్రీ 11:36
d కీర్త 37:35; కీర్త 73:12; యిర్మీ 12:1
e యోబు 21:7, 9

2వ వరుస
a సం 16:22; కీర్త 104:30; ప్రస 12:7; యెహె 18:4
b యోబు 34:3
c యోబు 32:6, 7
d యోబు 9:4; దాని 2:20
e యోబు 36:5; కీర్త 147:5; యెష 40:14; యిర్మీ 10:12; రోమా 11:34
f యూదా 7
g ఆది 8:1; నిర్గ 14:21; నహూ 1:4
h ఆది 6:17
i రోమా 1:20
j యెష 29:14; యెష 44:25
k దాని 2:21
l యిర్మీ 14:18
m లూకా 1:52

20 నమ్మకమైన సలహాదారుల నోళ్లు
మూసేస్తాడు,
వృద్ధుల* వివేకాన్ని తీసేస్తాడు;
21 ప్రముఖుల్ని అవమానాలపాలు చేస్తాడు,[a]
బలవంతుల్ని బలహీనులుగా చేస్తాడు;
22 చీకట్లోని లోతైన విషయాల్ని వెల్లడి
చేస్తాడు,[b]
కటిక చీకటిని వెలుగులోకి తీసుకొస్తాడు;
23 దేశాల్ని గొప్పవిగా చేసి నాశనం చేస్తాడు;
దేశాల్ని విస్తరింపజేసి చెరలోకి తీసు
కెళ్తాడు.
24 ప్రజల నాయకుల అవగాహనను తీసేసి,
వాళ్లు దారులు లేని పనికిరాని ప్రదేశాల్లో
తిరిగేలా చేస్తాడు.[c]
25 వాళ్లు వెలుగులేని చోట చీకట్లో తడవులా
డతారు;[d]
ఆయన వాళ్లను తాగినవాళ్లలా తూలే
టట్టు చేస్తాడు.[e]

13 "ఇదంతా నా కన్ను చూసింది,
నా చెవి విని అర్థంచేసుకుంది.
2 మీకు తెలిసింది నాకూ తెలుసు;
నేను మీకన్నా తక్కువవాణ్ణేం కాదు.
3 నాకైతే సర్వశక్తిమంతునితోనే మాట్లాడాల
నుంది;
దేవునితోనే నా వ్యాజ్యాన్ని వాదించాల
నుంది.[f]
4 మీరేమో అబద్ధాలతో నా పేరు పాడు
చేస్తున్నారు;
మీరంతా పనికిరాని వైద్యులు.[g]
5 మీరు ఏమీ మాట్లాడకుండా నిశ్శబ్దంగా
ఉంటే,
తెలివిగలవాళ్లని అనిపించుకుంటారు.[h]
6 దయచేసి నా వాదనల్ని వినండి,
నా పెదాల విన్నపాల్ని ఆలకించండి.
7 మీరు దేవుని పక్షాన అన్యాయంగా
మాట్లాడతారా?
ఆయన తరఫున మోసకరంగా
మాట్లాడతారా?

12:20 *లేదా "పెద్దల."

8 మీరు ఆయన వైపు ఉంటారా?*
సత్యదేవుని తరఫున వాదించడానికి
ప్రయత్నిస్తారా?
9 ఆయన మిమ్మల్ని పరిశీలించడం[a] మీకు
మంచిదా?
మనిషిని మోసం చేసినట్టు మీరు
ఆయన్ని మోసం చేయగలరా?
10 మీరు రహస్యంగా పక్షపాతం చూపించ
డానికి ప్రయత్నిస్తే,
ఆయన ఖచ్చితంగా మిమ్మల్ని
గద్దిస్తాడు.[b]
11 ఆయన గొప్పతనమే మిమ్మల్ని భయపె
డుతుంది కదా!
ఆయన గురించిన భయం మిమ్మల్ని ఆవ
రిస్తుంది కదా!
12 మీ జ్ఞాన వాక్కులు బూడిద సామెతలు;
మీ అడ్డుగోడలు* బలహీనమైన మట్టి
గోడలు.
13 మీరు మౌనంగా ఉంటే నేను
మాట్లాడతాను.
ఆ తర్వాత నాకేం జరిగితే అది
జరుగుతుంది!
14 నన్ను నేను ప్రమాదంలో పడేసుకుం
టున్నాను,
నా ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుం
టున్నాను.
15 ఆయన నన్ను చంపినా, నేను ఎదురు
చూస్తూనే ఉంటాను;[c]
ఆయన ముఖం ముందు నా వ్యాజ్యాన్ని
వాదిస్తాను.*
16 అప్పుడు ఆయన నా రక్షణ అవుతాడు,[d]
ఎందుకంటే భక్తిహీనులు* ఎవరూ
ఆయన ముందుకు రాలేరు.[e]
17 నా మాటల్ని శ్రద్ధగా వినండి;
నేను చెప్పేది ఆలకించండి.

13:8 *లేదా "ఆయన పట్ల పక్షపాతం చూపిస్తారా?" 13:12 *లేదా "డాళ్లు." 13:15 *లేదా "నా మార్గాల్ని సమర్థించుకుంటాను." 13:16 *లేదా "మతభ్రష్టులు."

**12వ అధ్యా.**
a కీర్త 107:40
b దాని 2:22
c కీర్త 107:40
d ద్వితీ 28:29
e కీర్త 107:27

**13వ అధ్యా.**
f యోబు 23:3, 4
యోబు 31:35
g యోబు 16:2
h సామె 17:28
యాకో 1:19

**2వ వరుస**
a కీర్త 139:23
యిర్మీ 17:10
b కీర్త 50:20, 21
యాకో 2:9
c యోబు 19:25
కీర్త 23:4
d నిర్గ 15:2
కీర్త 27:1
యెష 12:2
e యోబు 27:8
యోబు 36:13
యెష 33:14

18 చూడండి, నేను నా వ్యాజ్యాన్ని సిద్ధం
చేసుకున్నాను;
నేను నిర్దోషినని నాకు తెలుసు.
19 నాతో వాదించే వాళ్లెవరు?
నేను మౌనంగా ఉండాల్సి వస్తే నా ప్రాణం
పోతుంది!*
20 దేవా, రెండింటిని నాకు
దయచేయి చాలు,
అప్పుడు నేను నీ ముందు దాక్కోను:
21 బరువైన నీ చేతిని నా నుండి దూరంగా
తీసేయి,
నీ గురించిన భయం నన్ను బెదరగొట్ట
నివ్వకు.[a]
22 నువ్వైనా నన్ను పిలువు, నేను
జవాబిస్తాను,
లేదా నన్నైనా మాట్లాడనిచ్చి, నాకు
జవాబివ్వు.
23 నేను చేసిన తప్పులేంటి, పాపాలేంటి?
నా అపరాధాన్ని, నా పాపాన్ని నాకు తెలి
యజేయి.
24 ఎందుకు నీ ముఖాన్ని దాచుకుం
టున్నావు?[b]
ఎందుకు నన్ను శత్రువులా
చూస్తున్నావు?[c]
25 గాలికి ఎగిరిపోయే ఆకును నువ్వు భయ
పెడతావా?
గడ్డిపోచను తరుముతావా?
26 నువ్వు నామీద తీవ్రమైన ఆరోపణలు
నమోదు చేస్తూ ఉన్నావు,
నా యౌవనకాల పాపాలకు నన్ను లెక్క
అడుగుతున్నావు.
27 నా పాదాల్ని బొండలో పెట్టావు,
నా మార్గాలన్నిటినీ క్షుణ్ణంగా పరిశీ
లిస్తున్నావు,
నా అడుగుజాడల్ని జాగ్రత్తగా గమ
నిస్తున్నావు.

13:19 *లేదా "ఎవరైనా వాదించగలిగితే, నేను మౌనంగా ఉండి చనిపోతాను" అయ్యుంటుంది.

**13వ అధ్యా.**
a యోబు 9:34, 35
యోబు 33:6, 7
b కీర్త 10:1
కీర్త 13:1
కీర్త 44:24
c యోబు 16:9
యోబు 19:11
యోబు 33:8-11

**2వ వరుస**

**14వ అధ్యా.**
a కీర్త 39:5, 6
యాకో 4:14
b ఆది 3:19
ఆది 47:9
కీర్త 90:10
ప్రస 2:23
c కీర్త 103:15, 16
యెష 40:6
యాకో 1:10, 11
1పే 1:24
d 1ది 29:15
కీర్త 102:11
కీర్త 144:4
e కీర్త 143:2
f ఆది 5:3
కీర్త 51:5
రోమా 5:12
g కీర్త 39:4
h కీర్త 39:13
i ప్రస 3:19, 20
ప్రస 9:10

28 అందుకే, కుళ్లిపోయిన పదార్థంలా,
చిమ్మెట తినేసిన వస్త్రంలా మనిషి* కుళ్లి
పోతున్నాడు.

14 "స్త్రీకి పుట్టిన మనిషి కొంతకాలమే
బ్రతుకుతాడు,[a]
అదీ కష్టాలూ కన్నీళ్లతో.[b]
2 అతను పువ్వులా వికసించి, వాడి
పోతాడు;*[c]
నీడలా పారిపోయి కనుమరుగౌతాడు.[d]
3 అవును, నువ్వు అతని మీద దృష్టి
నిలిపావు,
నీతోపాటు అతన్ని* న్యాయస్థానానికి
తీసుకొస్తున్నావు.[e]
4 అపవిత్రుడికి పవిత్రుడు పుడతాడా?[f]
పుట్టడు!
5 అతని ఆయుష్షు నిర్ణయించబడివుంటే,
అతని నెలల సంఖ్య నీ చేతిలో ఉంది;
అతను దాటి వెళ్లకుండా నువ్వు అతనికి
ఒక హద్దు పెట్టావు.[g]
6 అతను విశ్రాంతి తీసుకునేలా, కూలి
వాడిలా తన పని ముగించేవరకు,
అతని మీద నుండి నీ చూపు పక్కకు
తిప్పుకో.[h]
7 చెట్టుకు కూడా ఒక ఆశ ఉంటుంది.
దాన్ని నరికేస్తే మళ్లీ చిగురిస్తుంది,
దాని లేత కొమ్మలు పెరుగుతూనే
ఉంటాయి.
8 భూమిలో దాని వేరు పాతబడినా,
మట్టిలో దాని మొద్దు ఎండిపోయినా,
9 నీటి వాసన తగలగానే అది చిగు
రిస్తుంది;
లేత మొక్కలా కొమ్మలు తొడుగుతుంది.
10 కానీ మనిషి చనిపోతే నిస్సహాయంగా
పడివుంటాడు;
ప్రాణం పోయాక అతను ఎక్కడికి
వెళ్లినట్టు?[i]

13:28 *అక్ష., "అతను," యోబును సూచిస్తుండవచ్చు. 14:2 *లేదా "తుంచేయబడతాడు" అయ్యుంటుంది. 14:3 *అక్ష., "నన్ను."

11 సముద్రంలోని నీళ్లు ఆవిరైపోతాయి,
నది ఇంకిపోయి ఎండిపోతుంది.
12 అలాగే మనిషి కూడా పడుకుని ఇక లేవడు.[a]
ఆకాశం లేకుండా పోయేంతవరకు అతను మేల్కోడు,
ఎవరూ అతన్ని నిద్రలేపరు.[b]
13 నువ్వు నన్ను సమాధిలో* దాచిపెడితే,[c]
నీ కోపం చల్లారేవరకు నన్ను చాటున ఉంచితే,
ఇంత సమయమని నియమించి తర్వాత నన్ను గుర్తుచేసుకుంటే ఎంత బావుంటుంది![d]
14 మనిషి చనిపోతే మళ్లీ బ్రతకగలడా?[e]
నాకు విడుదల కలిగేవరకు,[f]
నా నిర్బంధ సేవ రోజులన్నీ నేను వేచి ఉంటాను.
15 నువ్వు పిలుస్తావు, నేను నీకు జవాబిస్తాను.[g]
నీ చేతుల పనిని చూడాలని నువ్వు ఎంతో కోరుకుంటావు.
16 ఇప్పుడైతే నువ్వు నా ప్రతీ అడుగును లెక్కపెడుతున్నావు;
నా పాపాల కోసమే చూస్తున్నావు.
17 నా అపరాధాన్ని సంచిలో పెట్టి ముద్ర వేశావు,
నా తప్పును జిగురుతో ముద్ర వేశావు.
18 పర్వతం పడిపోయి ముక్కలైపోయినట్టు,
బండరాయి దాని స్థానం నుండి పక్కకు తొలిగినట్టు,
19 నీళ్లు రాళ్లను అరగదీసినట్టు,
నీటి ప్రవాహానికి మట్టి కొట్టుకుపోయినట్టు,
నువ్వు మనిషి ఆశను నాశనం చేశావు.
20 అతను నశించిపోయేవరకు నువ్వు అతని మీద పైచేయి సాధిస్తూ ఉంటావు;[h]
అతని రూపాన్ని వికారంగా మార్చి అతన్ని పంపించేస్తావు.
21 అతని కుమారులు ఘనత పొందుతారు, కానీ ఆ విషయం అతనికి తెలీదు;
వాళ్లు అవమానం పొందుతారు, అయినా అతను దాన్ని గ్రహించలేడు.[a]
22 బ్రతికున్నంత వరకే అతనికి బాధ తెలుస్తుంది;
ప్రాణం ఉన్నంత వరకే అతను దుఃఖిస్తాడు."

**15** అప్పుడు తేమానీయుడైన ఎలీఫజు[b] ఇలా అన్నాడు:
2 "తెలివిగలవాడు వ్యర్థమైన మాటలు మాట్లాడతాడా?*
తూర్పు గాలితో# తన కడుపు నింపుకుంటాడా?
3 కేవలం మాటలతో సరిదిద్దడం వల్ల ఉపయోగం ఉండదు,
వట్టి మాటల వల్ల ప్రయోజనం ఉండదు.
4 నువ్వు దేవుని పట్ల భయభక్తులు తగ్గిస్తున్నావు,
ఇతరులు దేవుని గురించి ధ్యానించకుండా చేస్తున్నావు.
5 నువ్వు ఏం మాట్లాడాలో నీ అపరాధమే నీకు నేర్పిస్తోంది,*
నువ్వు మోసకరమైన మాటలు ఎంచుకుంటున్నావు.
6 నేను కాదు, నీ నోరే నిన్ను తప్పుపడుతుంది,
నీ పెదాలే నీ మీద సాక్ష్యం చెప్తున్నాయి.[c]
7 మొట్టమొదట పుట్టిన మనిషివి నువ్వేనా?
నువ్వు కొండల కన్నా ముందే పుట్టావా?
8 నువ్వు దేవుని రహస్యాల్ని వినేవాడివా?
తెలివి నీకే సొంతమా?
9 మాకు తెలియనిది, నీకు తెలిసింది ఏమిటి?[d]
మాకు అర్థం కానిది, నీకు అర్థమైంది ఏమిటి?

**14వ అధ్యా.**
a ప్రస 9:5
ప్రస 12:5
b కీర్త 13:3
యోహా 11:11
అపొ 7:59, 60
c 1స 2:6
యెష 57:1, 2
d లూకా 23:42
యోహా 5:28, 29
హెబ్రీ 11:35
e యోహా 11:25
అపొ 26:8
1కొ 15:12
ప్రక 20:13
f యోబు 19:25
g దాని 12:13
యోహా 5:28, 29
యోహా 11:43, 44
h ప్రస 8:8
యెష 57:16

**2వ వరుస**
a ప్రస 9:5, 6

**15వ అధ్యా.**
b యోబు 2:11
యోబు 4:1
c యోబు 42:8
d యోబు 13:2
యోబు 16:2

14:13 *లేదా "షియోల్‌లో," అంటే మానవజాతి సాధారణ సమాధిలో. పదకోశం చూడండి.

15:2 *లేదా "వ్యర్థమైన జ్ఞానంతో జవాబిస్తాడా?" #లేదా "హానికరమైన ఆలోచనలతో." 15:5 *లేదా "నీ అపరాధం నీ నోటికి శిక్షణనిస్తోంది."

10 మాలో తలనెరసిన వాళ్లు, వృద్ధులు,
మీ నాన్న కన్నా వయసులో చాలా పెద్ద
వాళ్లు ఉన్నారు.[a]
11 దేవుడిచ్చే ఓదార్పు, మృదువైన మాటలు
నీకు సరిపోవా?
12 నీ హృదయం ఎందుకు నిన్ను అదుపు
చేస్తోంది?
నీ కళ్లు ఎందుకు కోపంతో ఎర్రబడ్డాయి?
13 నువ్వు ఏకంగా దేవుని మీదే కోప్పడు
తున్నావు,
అందుకే నువ్విలా మాట్లాడుతున్నావు.
14 శుద్ధుడిగా ఉండడానికి మనిషి
ఏపాటివాడు?
నీతిమంతునిగా ఉండడానికి స్త్రీకి పుట్టిన
వాడు ఏపాటివాడు?[b]
15 ఇదిగో! ఆయన తన దూతల్నే*
నమ్మట్లేదు,
ఆకాశం కూడా ఆయన దృష్టికి పవిత్ర
మైనది కాదు.[c]
16 అలాంటప్పుడు నీచుడి పరిస్థితి, అవినీతి
పరుడి పరిస్థితి ఏంటి?[d]
నీళ్లు తాగినట్టుగా చెడు చేసే వ్యక్తి
సంగతేంటి?
17 నేను నీకు చెప్తాను, విను!
నేను చూసినవాటిని నీకు వివరిస్తాను.
18 అవి జ్ఞానులు తమ తండ్రుల దగ్గర
నేర్చుకున్నవి,[e]
వాళ్లు వాటిని దాచకుండా వివరించారు.
19 దేశం వాళ్లకు మాత్రమే ఇవ్వబడింది,
వేరేవాళ్లెవ్వరూ వాళ్ల మధ్య
నివసించలేదు.
20 దుష్టుడు బ్రతికినంతకాలం వేదనలు
అనుభవిస్తూనే ఉంటాడు,
నిరంకుశ పాలకుని సంవత్సరాలన్నీ
ముగిసేవరకు అతను వేదన
పడుతూనే ఉంటాడు.
21 అతని చెవుల్లో భయంకరమైన శబ్దాలు
మారుమోగుతాయి;[f]

15వ అధ్యా.
a యోబు 32:6
b యోబు 25:4
c యోబు 25:5, 6
యోబు 42:7
d యోబు 4:18, 19
e యోబు 8:8
f యోబు 18:11
యోబు 20:25

2వ వరుస
a యోబు 18:12
b యోబు 4:9

ప్రశాంతంగా ఉన్న సమయంలో బంది
పోట్లు అతని మీద దాడిచేస్తారు.
22 చీకటి నుండి తప్పించుకుంటాననే
నమ్మకం అతనికి ఉండదు;[a]
అతను ఖడ్గానికి నియమించబడ్డాడు.
23 అతను ఆహారం కోసం అటూఇటూ
తిరుగుతూ “అది ఎక్కడ ఉంది?”
అంటాడు.
చీకటి రోజు దగ్గర్లోనే ఉందని అతనికి
బాగా తెలుసు.
24 కష్టాలు, వేదనలు అతన్ని భయపెడుతూ
ఉంటాయి;
దాడి చేయడానికి సిద్ధంగా ఉన్న రాజులా
అవి అతని మీదికి వస్తాయి.
25 ఎందుకంటే, అతను ఏకంగా దేవుని
మీదికే తన చెయ్యి ఎత్తుతున్నాడు,
సర్వశక్తిమంతుణ్ణి ధిక్కరించడానికి
ప్రయత్నిస్తున్నాడు;*
26 అతను దిట్టమైన, బలమైన తన డాలుతో
మొండిగా ఆయన మీదికి దూసు
కెళ్తున్నాడు;
27 అతని ముఖం కొవ్వు పట్టింది,
అతని తుంట్లు కొవ్వుతో లావెక్కాయి;
28 అతను నాశనం కాబోయే నగరాల్లో,
ఎవరూ నివసించని ఇళ్లలో నివసిస్తాడు,
అవి రాళ్లకుప్పల్లా తయారౌతాయి.
29 అతను ధనవంతుడవ్వడు, అతని సంప
దలు పెరగవు,
అతని ఆస్తిపాస్తులు దేశంలో విస్తరించవు.
30 అతను చీకటిని తప్పించుకోడు;
అగ్నిజ్వాల అతని లేత కొమ్మను* ఎండి
పోజేస్తుంది,
దేవుని# నోటి ఊపిరికి అతను నాశన
మౌతాడు.[b]
31 అతను తప్పుదారి పట్టి వ్యర్థమైన వాటిని
నమ్ముకోకూడదు,
వాటివల్ల అతనికి ఏమీ రాదు;

15:15 *అక్ష., “పవిత్రుల్నే.”

15:25 *లేదా “సర్వశక్తిమంతుని మీద గెలవడానికి ప్రయత్నిస్తున్నాడు.” 15:30 *అంటే, బాగా తానని ఆశను. #అక్ష., “ఆయన.”

32 అతను బ్రతికుండగానే ఇదంతా జరుగు
తుంది,
అతని కొమ్మలు ఎన్నడూ విస్తరించవు.[a]
33 అతను పిందెలు రాలిన ద్రాక్షచెట్టులా,
పూత రాలిన ఒలీవ చెట్టులా ఉంటాడు.
34 భక్తిహీనుల* గుంపు ఫలించదు,[b]
లంచగొండ్ల డేరాల్ని అగ్ని
దహించేస్తుంది.
35 వాళ్లు చెడును కడుపున మోసి,
దుష్టత్వాన్ని కంటారు,
వాళ్ల కడుపు నిండా మోసమే."

16 అప్పుడు యోబు ఇలా అన్నాడు:
2 "నేను ఇలాంటివి చాలా విన్నాను.
మీరు నన్ను ఓదార్చే బదులు నా బాధను
పెంచుతున్నారు![c]
3 వ్యర్థమైన మాటలకు అంతే లేదా?
నువ్వు* ఎందుకు ఇలా మాట్లాడు
తున్నావు?
4 నేనూ మీలా మాట్లాడగలను.
మీరు నా స్థానంలో ఉంటే
నేనూ మిమ్మల్ని విమర్శించగలను,
మిమ్మల్ని చూసి తల ఆడించగలను.[d]
5 కానీ నేనలా చేయను.
బదులుగా నా నోటి మాటలతో
మిమ్మల్ని బలపరుస్తాను,
నా ఓదార్పు మాటలు మీకు ఉపశమ
నాన్నిస్తాయి.[e]
6 నేను మాట్లాడినా, నా బాధ పోదు,[f]
మాట్లాడడం ఆపినా, నా బాధ తగ్గదు.
7 కానీ ఇప్పుడు ఆయన నన్ను అలసిపో
యేలా చేశాడు;[g]
నా ఇంటివాళ్లందర్నీ నాశనం చేశాడు.
8 అంతేకాదు నువ్వు నన్ను పట్టుకున్నావు,
ప్రజలు దాన్ని చూశారు;
కాబట్టి బక్కచిక్కిన నా శరీరమే నాకు
వ్యతిరేకంగా లేచి, నా ముఖం మీదే
సాక్ష్యం చెప్తోంది.
9 ఆయన కోపంతో నన్ను ముక్కలు
ముక్కలుగా చీల్చేశాడు, నా మీద పగ
పెంచుకుంటున్నాడు.[a]
నన్ను చూసి పళ్లు కొరుకుతున్నాడు.
నా శత్రువు తన కంటి చూపుతో నన్ను
పొడుస్తున్నాడు.[b]
10 వాళ్లు నన్ను మింగడానికి పెద్దగా నోరు
తెరిచారు,[c]
ఎగతాళి చేస్తూ నా చెంపల మీద
కొట్టారు;
పెద్దసంఖ్యలో నాకు వ్యతిరేకంగా సమకూ
డుతున్నారు.[d]
11 దేవుడు నన్ను యువకుల మూకకు అప్ప
గిస్తున్నాడు,
దుష్టుల చేతుల్లోకి నెడుతున్నాడు.[e]
12 హాయిగా ఉన్న నన్ను ఆయన ముక్కలు
ముక్కలు చేశాడు;[f]
నా మెడ పట్టుకుని నన్ను నలగ్గొట్టాడు;
నన్ను తన గురిగా పెట్టుకున్నాడు.
13 ఆయన విలుకాండ్రు నన్ను చుట్టుముడు
తున్నారు;[g]
ఆయన నా మూత్రపిండాల్ని పొడిచాడు,[h]
నా మీద ఏమాత్రం కనికరపడట్లేదు;
నా పైత్యరసాన్ని నేలమీద పార
బోస్తున్నాడు.
14 గోడను బద్దలు కొట్టినట్టు, ఆయన నన్ను
పదేపదే విరగ్గొడుతున్నాడు;
యోధునిలా నామీదికి దూసు
కొస్తున్నాడు.
15 నా చర్మాన్ని కప్పుకోవడానికి నేను గోనె
పట్ట కుట్టుకున్నాను,[i]
నా ఘనతను* మట్టిలో పాతిపెట్టాను.[j]
16 ఏడ్చీఏడ్చీ నా ముఖం ఎర్రబడింది,[k]
నా కళ్ల చుట్టూ నల్లటి వలయాలు*
ఏర్పడ్డాయి,
17 నా చేతులు ఏ దౌర్జన్యం చేయకపోయినా,
నా ప్రార్థన స్వచ్ఛంగా ఉన్నా నాకీ
పరిస్థితి వచ్చింది.

15:34 *లేదా "మతభ్రష్టుల." 16:3 *అంటే, ఎలీఫజు.

16:15 *లేదా "బలాన్ని." అక్ష., "కొమ్మును." 16:16 *లేదా "మరణఛాయ."

15వ అధ్యా.
a యోబు 22:15, 16
b యోబు 8:11-13

16వ అధ్యా.
c యోబు 13:4, 5
యోబు 19:2, 3
d కీర్త 109:25
మత్త 27:39
e సామె 27:9
మత్త 7:12
రోమా 12:15
1పే 3:8
f యోబు 2:13
g యోబు 7:3

2వ వరుస
a యోబు 10:16
b యోబు 33:8-10
c కీర్త 22:13
d కీర్త 35:15
e కీర్త 27:12
f యోబు 1:12, 17
g యోబు 7:20
h కీర్త 73:21
i 1రా 21:27
2రా 6:30
j యోబు 30:19
కీర్త 7:5
k కీర్త 6:6
కీర్త 31:9
విలా 1:16

18 భూమీ, నా రక్తాన్ని కప్పేయకు![a]
నా మొర ఎప్పుడూ వినిపిస్తూనే ఉండాలి!
19 ఇప్పటికీ నా సాక్షి పరలోకంలో ఉన్నాడు;
నా తరఫున సాక్ష్యమిచ్చే వ్యక్తి ఎత్తైన
స్థలాల్లో ఉన్నాడు.
20 నేను దేవుని ముందు కన్నీళ్లు విడుస్తూ
ఉంటే,*[b]
నా సహచరులేమో నన్ను ఎగతాళి
చేస్తున్నారు.[c]
21 మనిషికీ, మనిషికీ మధ్య ఉన్నట్టు,
నాకూ, దేవునికీ మధ్య ఒక మధ్యవర్తి
ఉండాలి.[d]
22 కొన్ని సంవత్సరాలు గడిచాక
నేను తిరిగిరాలేని దారిలో వెళ్లిపోతాను.[e]

17 "నా జీవశక్తి* నీరసించిపోయింది,
నా రోజులు ముగిసిపోయాయి;
సమాధి నాకోసం ఎదురుచూస్తోంది.[f]
2 ఎగతాళి చేసేవాళ్లు నన్ను చుట్టు
ముట్టారు,[g]
నా కన్ను వాళ్ల తిరుగుబాటు స్వభావాన్ని
గమనిస్తోంది.
3 దేవా, దయచేసి నాకు సహాయం
చేస్తానని* మాటివ్వు.
నువ్వు కాకపోతే ఇంకెవరు నాకు
సహాయం చేస్తారు?#[h]
4 నువ్వు వాళ్ల హృదయానికి వివేచన
దొరకకుండా చేశావు;[i]
అందుకే నువ్వు వాళ్లను హెచ్చించట్లేదు.
5 ఒకపక్క తన పిల్లల కళ్లు క్షీణిస్తూ ఉంటే,
అతను తన స్నేహితుల్ని వాటాలు తీసు
కోమని అంటాడు.
6 ఆయన, దేశదేశాల ప్రజలు నన్ను ఈస
డించుకునేలా* చేశాడు,[j]
వాళ్లు నా ముఖం మీద ఉమ్మేస్తున్నారు.[k]

16:20 *లేదా "నా కళ్లు నిద్రలేకుండా దేవుని వైపు చూస్తూ ఉంటే" అయ్యుంటుంది. 17:1 *పద కోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి. 17:3 *లేదా "హామీగా ఉంటానని." #లేదా "హామీగా ఉంటారు?" 17:6 *లేదా "నా మీద సామెత చెప్పుకునేలా."

16వ అధ్యా.
a ఆది 4:8, 10
కీర్త 72:14
b కీర్త 40:1
కీర్త 142:2
c యోబు 12:4
d యోబు 31:35
e యోబు 7:9
యోబు 14:10
ప్రస 12:5

17వ అధ్యా.
f కీర్త 88:3, 4
యెష 38:10
g కీర్త 35:16
హెబ్రీ 11:36
h సామె 17:18
i 2స 17:14
యెష 6:10
మత్త 11:25
j కీర్త 69:11, 12
k యోబు 30:9, 10

2వ వరుస
a యోబు 16:16
కీర్త 6:7
కీర్త 31:9
b కీర్త 119:165
c కీర్త 24:3, 4
కీర్త 84:5, 7
d యోబు 6:29
e యోబు 7:6
యోబు 9:25
యెష 38:10
f యాకో 4:13, 14
g ప్రస 12:5, 7
h యోబు 10:21, 22
i కీర్త 49:7, 9
కీర్త 143:7
j యోబు 7:6
యోబు 14:19
యోబు 19:10
k ఆది 3:19
యోబు 3:19

7 బాధతో నా కంటిచూపు మందగిస్తోంది,[a]
నా కాళ్లూచేతులు చాలా సన్నబడ్డాయి.
8 అది చూసి నిజాయితీపరులు ఆశ్చర్యపో
తున్నారు,
భక్తిహీనుల్ని* చూసి నిర్దోషులు కలవర
పడుతున్నారు.
9 నీతిమంతుడు తన దారిని అంటిపెట్టుకునే
ఉంటాడు,[b]
శుద్ధమైన చేతులు గలవాడు ఇంకా బల
వంతుడౌతాడు.[c]
10 అయినా మీరంతా వచ్చి మీ వాదనను
కొనసాగించవచ్చు,
ఎందుకంటే, మీలో తెలివిగలవాళ్లు
ఒక్కరూ నాకు కనిపించలేదు.[d]
11 నా రోజులు ముగిసిపోయాయి;[e]
నా ప్రణాళికలు, నా హృదయ కోరికలు
నాశనమైపోయాయి.[f]
12 వాళ్లు రాత్రి స్థానంలో పగలును పెడుతూ,
'కాసేపట్లో వెలుగు రాబోతుంది, ఎందు
కంటే ఇప్పుడు చీకటిగా ఉంది కదా'
అంటారు.
13 ఇంకాసేపు వేచివుంటే సమాధే* నా ఇల్లు
అవుతుంది;[g]
నేను చీకట్లో నా పరుపు
వేసుకుంటాను.[h]
14 గోతితో,* 'నువ్వే నా తండ్రివి!' అని,[i]
పురుగుతో, 'నువ్వే నా తల్లివి, సహోద
రివి!' అని అంటాను.
15 నాకు ఇక ఆశ ఎక్కడుంది?[j]
నాకు మంచి జరుగుతుందని ఎవరికి
అనిపిస్తుంది?
16 మనమంతా కలిసి మట్టికి
చేరినప్పుడు,[k]
అది# సమాధి* అడ్డగడియల దగ్గరికి
దిగిపోతుంది."

17:8 *లేదా "మతభ్రష్టుల్ని." 17:13, 16 *లేదా "షియోల్," అంటే మానవజాతి సాధారణ సమాధి. పదకోశం చూడండి. 17:14 *లేదా "సమాధితో." 17:16 #అంటే, నా ఆశ.

**18** అప్పుడు షూహీయుడైన బిల్దదు[a] ఇలా అన్నాడు:
2 “మీరు ఎంతసేపు ఇలా మాట్లాడు
తుంటారు?
కాస్త అవగాహన చూపించండి, అప్పుడు
మేం మాట్లాడగలుగుతాం.
3 మీరెందుకు మమ్మల్ని జంతువుల్లా
చూస్తున్నారు?[b]
ఎందుకు మమ్మల్ని మూర్ఖుల్లా* ఎంచు
తున్నారు?
4 నువ్వు కోపంతో నిన్ను నువ్వు ముక్కలు
ముక్కలుగా చీల్చేసుకున్నా,
నీకోసం భూమి విడిచిపెట్టబడుతుందా?
బండరాయి దాని స్థానం నుండి పక్కకు
జరుగుతుందా?
5 అవును, దుష్టుడి దీపం ఆరిపోతుంది,
అతని నిప్పు మండదు.[c]
6 అతని డేరాలోని వెలుగు చీకటైపోతుంది,
అతని దీపం ఆరిపోతుంది.
7 బలమైన అతని అడుగులు
చిన్నవౌతాయి,
అతని సలహానే అతన్ని పడిపోయేలా
చేస్తుంది.[d]
8 ఎందుకంటే, అతని పాదాలు అతన్ని వల
లోకి నడిపిస్తాయి,
అతను దానిలో చిక్కుకుపోతాడు.
9 అతని మడిమె బోనులో ఇరుక్కు
పోతుంది,
అతనికి ఉచ్చు బిగుసుకుంటుంది.[e]
10 అతని కోసం నేలమీద చాటుగా ఉరి
ఉంచబడుతుంది,
అతని దారిలో వల ఉంటుంది.
11 భయాలు అన్నివైపులా అతన్ని చుట్టుము
డతాయి,[f]
అడుగడుగునా అతన్ని వెంటాడతాయి.
12 అతని బలం క్షీణిస్తుంది,
విపత్తు[g] వల్ల అతను కుంటుతాడు.
13 అత్యంత ప్రాణాంతకమైన వ్యాధి*
అతని చర్మాన్ని, కాళ్లను, చేతుల్ని
తినేస్తుంది.
14 సురక్షితంగా ఉన్న తన డేరాలో నుండి
అతను పెరికేయబడతాడు,[a]
ఘోరమైన మరణం దగ్గరికి తీసుకెళ్ల
బడతాడు.
15 అతని డేరాలో పరాయివాళ్లు నివసిస్తారు;
అతని ఇంటిమీద గంధకం చల్లుతారు.[b]
16 కింద అతని వేర్లు ఎండిపోతాయి,
పైన అతని కొమ్మలు వాడిపోతాయి.
17 అతని జ్ఞాపకం భూమ్మీద నుండి తుడిచి
పెట్టుకుపోతుంది,
వీధిలో అతని పేరు ఎవరికీ తెలీదు.*
18 అతను వెలుగులో నుండి చీకట్లోకి గెంటే
యబడతాడు,
ఫలవంతమైన నేల నుండి తరిమేయ
బడతాడు.
19 తన ప్రజల మధ్య అతనికి సంతానం
గానీ, వంశం గానీ ఉండదు,
అతను నివసిస్తున్న* చోట అతని వాళ్లె
వరూ మిగలరు.
20 అతని రోజు వచ్చినప్పుడు, పడమటి
వైపున్న ప్రజలు ఆశ్చర్యపోతారు,
తూర్పు వైపున్న ప్రజలు భయభ్రాంతు
లకు గురౌతారు.
21 తప్పుచేసేవాడి డేరాలకు,
దేవుణ్ణి తెలుసుకోనివాడి స్థలానికి ఇలా
జరుగుతుంది.”

**19** అప్పుడు యోబు ఇలా అన్నాడు:
2 “ఎంతసేపు మీరిలా నా ప్రాణాన్ని*
విసిగిస్తూ ఉంటారు,[c]
మాటలతో నన్ను నలగ్గొడతారు?[d]
3 ఈ పదిసార్లు మీరు నన్ను గద్దించారు;*
నాతో కఠినంగా వ్యవహరిస్తున్నందుకు

18:3 *లేదా “అపవిత్రుల్లా” అయ్యుంటుంది.

18:13 *అక్ష., “మరణపు మొదటి సంతానం.” 18:17 *అక్ష., “అతనికి పేరు ఉండదు.” 18:19 *లేదా “అతను పరదేశిగా నివసిస్తున్న.” 19:2 *పదకోశం చూడండి. 19:3 *లేదా “అవమానించారు.”

**18వ అధ్యా.**
a యోబు 2:11
యోబు 8:1
b కీర్త 73:22
c యోబు 8:13, 14
యోబు 11:20
d యోబు 5:13
e యోబు 5:5
యోబు 22:5, 10
f యోబు 15:21
యోబు 20:25
g యోబు 15:23

**2వ వరుస**
a యోబు 11:20
b ద్వితీ 29:22, 23

**19వ అధ్యా.**
c కీర్త 42:10
d కీర్త 55:21
సామె 12:18

మీకు కొంచెం కూడా సిగ్గు అనిపిం
చట్లేదా?[a]
4 ఒకవేళ నేను నిజంగానే తప్పు చేసినా,
ఆ తప్పు నా మీదే ఉంటుంది.
5 నన్ను నిందించడం సరైనదని అంటూ,
మిమ్మల్ని మీరు నామీద హెచ్చించుకోవ
డానికి ప్రయత్నిస్తే,
6 ఈ విషయం తెలుసుకోండి: దేవుడే నాతో
అన్యాయంగా ప్రవర్తించాడు,
తన వలలో నన్ను చిక్కించుకున్నాడు.
7 'దౌర్జన్యం! దౌర్జన్యం!' అని అరుస్తున్నా,
నాకు జవాబు రావట్లేదు;[b]
సహాయం కోసం మొరపెడుతున్నా,
న్యాయం జరగట్లేదు.[c]
8 ఆయన నా దారికి అడ్డంగా రాతిగోడ
పెట్టాడు, నేను దాన్ని దాటలేను;
ఆయన నా దారుల్ని చీకటితో
కప్పేశాడు.[d]
9 ఆయన నా ఘనతను తీసేశాడు,
నా తలమీద నుండి కిరీటాన్ని
తొలగించాడు.
10 నేను నశించిపోయే వరకు ఆయన అన్ని
వైపులా నన్ను విరగ్గొడుతున్నాడు;
నా ఆశను చెట్టులా పెల్లగిస్తున్నాడు.
11 ఆయన కోపం నా మీద రగులుకుం
టోంది,
ఆయన నన్ను తన శత్రువులా
చూస్తున్నాడు.[e]
12 ఆయన సైన్యాలు ఏకమై వచ్చి, నన్ను
ముట్టడించాయి,
అవి నా డేరా చుట్టూ దిగాయి.
13 ఆయన నా సహోదరుల్ని నా నుండి
దూరంగా తరిమేశాడు,
నేను తెలిసినవాళ్లు పక్కకు తప్పుకుని
వెళ్లిపోతున్నారు.[f]
14 నా సన్నిహిత సహచరులు* నన్ను వది
లేశారు,
నాకు బాగా తెలిసినవాళ్లు నన్ను మర్చి
పోయారు.[a]
15 నా ఇంట్లోని అతిథులు,[b] నా దాసురాళ్లు
నన్ను తెలియని వ్యక్తిలా చూస్తున్నారు;
వాళ్ల దృష్టిలో నేను పరదేశిలా ఉన్నాను.
16 నేను నా సేవకుణ్ణి పిలుస్తున్నా, అతను
పలకట్లేదు;
కనికరం చూపించమని నా నోటితో
అతన్ని వేడుకోవాల్సి వస్తోంది.
17 నా భార్య నా శ్వాసను కూడా అసహ్యిం
చుకుంటోంది,[c]
నేను నా సహోదరులకు* దుర్వాసనలా
ఉన్నాను.
18 చిన్నపిల్లలు కూడా నన్ను నీచంగా
చూస్తున్నారు;
నేను లేచినప్పుడు వాళ్లు నన్ను ఎగతాళి
చేస్తున్నారు.
19 నా ప్రాణ స్నేహితులంతా నన్ను అసహ్యిం
చుకుంటున్నారు,[d]
నేను ప్రేమించినవాళ్లు నాకు విరోధు
లయ్యారు.[e]
20 నా ఎముకలు నా చర్మానికి, మాంసానికి
అంటుకుపోయాయి,[f]
నేను తృటిలో చావును తప్పించుకుం
టున్నాను.
21 కరుణ చూపించండి, నా సహచరులారా,
కరుణ చూపించండి,
ఎందుకంటే, స్వయంగా దేవుని చెయ్యే
నన్ను కొట్టింది.[g]
22 మీరు ఎందుకు దేవునిలా నన్ను
హింసిస్తూ ఉన్నారు?[h]
ఎందుకు అదేపనిగా నామీద దాడి
చేస్తున్నారు?[i]
23 నా మాటలు రాయబడితే,
అవి పుస్తకంలో లిఖించబడితే ఎంత
బావుంటుంది!
24 ఎప్పటికీ నిలిచిపోయేలా వాటిని ఉలితో
రాతిమీద చెక్కి,
సీసం కరిగించిపోస్తే ఎంత బావుంటుంది!

19:14 * లేదా "నా బంధువులు."

19:17 * అంటే, నా తల్లి కడుపున పుట్టినవాళ్లకు.

**19వ అధ్యా.**
a సామె 18:24
b కీర్త 22:2 హబ 1:2
c లూకా 18:7
d యోబు 3:23 కీర్త 88:8
e యోబు 13:24
f కీర్త 31:11 కీర్త 69:8

**2వ వరుస**
a కీర్త 38:11
b యోబు 31:32
c యోబు 2:9
d యోబు 17:6 కీర్త 88:8
e కీర్త 109:5
f యోబు 30:30 కీర్త 102:5
g యోబు 1:10-12 కీర్త 38:2
h యోబు 2:9, 10
i కీర్త 69:26

25 ఎందుకంటే, నా విమోచకుడు*[a] సజీవు
డని నాకు బాగా తెలుసు;
ఆయన నా తర్వాత వచ్చి నేలమీద నిల
బడతాడు.
26 అలా నా చర్మం నశించిపోయాక,
ఇంకా బ్రతికుండగానే నేను దేవుణ్ణి
చూస్తాను.
27 నేను స్వయంగా ఆయన్ని చూస్తాను,
వేరేవాళ్లు కాదు, స్వయంగా నేనే నా
కళ్లతో ఆయన్ని చూస్తాను.[b]
కానీ లోలోపల నేను చాలా కలవరపడు
తున్నాను!*
28 ఎందుకంటే మీరు, 'మేము ఏవిధంగా
అతన్ని హింసిస్తున్నాం?' అని
అంటున్నారు.[c]
సమస్యకు నేనే కారణం అన్నట్టు మాట్లా
డుతున్నారు.
29 ఖడ్గానికి భయపడండి,[d]
ఎందుకంటే, అది తప్పుచేసిన వాళ్లను
శిక్షిస్తుంది;
తీర్పుతీర్చే వ్యక్తి ఒకడు ఉన్నాడని మీకు
తెలియాలి."[e]

**20** అప్పుడు నయమాతీయుడైన జోఫరు[f]
ఇలా అన్నాడు:
2 "నాలోని కలవరపెట్టే ఆలోచనలు నన్ను
బలవంతపెడుతున్నాయి,
అందుకే నేను జవాబు ఇస్తున్నాను.
నా లోపల ఆందోళనగా ఉంది.
3 నన్ను అవమానించే ఒక గద్దింపును నేను
విన్నాను;
అందుకే, జవాబిచ్చేలా నా అవగాహన
నన్ను బలవంతపెడుతోంది.
4 ఈ విషయం నీకు చాలాకాలంగా
తెలిసుంటుంది,
ఎందుకంటే, భూమ్మీద మనిషిని* ఉంచి
నప్పటి నుండి ఇలా జరుగుతోంది:[g]
5 దుష్టుడి ఆనంద ధ్వనులు కాసేపే
ఉంటాయి,
భక్తిహీనుడి* సంతోషం క్షణకాలమే
ఉంటుంది.[a]
6 అతని గొప్పతనం ఆకాశానికి ఎక్కినా,
అతని తల మేఘాల్ని తాకినా,
7 తన మలంలానే అతను శాశ్వతంగా
నాశనమైపోతాడు;
అతన్ని చూస్తూవచ్చిన వాళ్లు, 'అతను
ఎక్కడున్నాడు?' అని అడుగుతారు.
8 అతను కలలా ఎగిరిపోతాడు, వాళ్లకు
దొరకడు;
రాత్రి కలిగే దర్శనంలా మాయమై
పోతాడు.
9 ఒకప్పుడు అతన్ని చూసిన కళ్లు మళ్లీ
అతన్ని చూడవు,
అతని ఇంట్లో ఇక అతను కనిపించడు.[b]
10 అతని పిల్లలు పేదవాళ్ల దయను
వెదుకుతారు,
స్వయంగా అతని చేతులే అతని సంప
దను తిరిగిచ్చేస్తాయి.[c]
11 అతని ఎముకలు యౌవన బలంతో
నిండివున్నా,
అది* అతనితో పాటు నేలలో పడుకుం
టుంది.
12 చెడు అతని నోటికి తియ్యగా ఉంటే,
అతను తన నాలుక కింద దాన్ని
దాచిపెడితే,
13 దాన్ని ఇష్టపడుతూ, బయటికి
పోనివ్వకుండా
తన నోటిలో అలాగే ఉంచుకుంటే,
14 అతని కడుపులో అతని ఆహారం పులిసి
పోతుంది;
అది అతనిలో తాచుపాముల విషంలా*
మారుతుంది.
15 అతను సంపదను మింగేశాడు, కానీ
దాన్ని కక్కేస్తాడు;
దేవుడే దాన్ని బయటికి కక్కిస్తాడు.

**19వ అధ్యా.**
a యోబు 14:14
కీర్త 19:14
కీర్త 69:18
కీర్త 103:2, 4
మత్త 20:28
మార్కు 10:45
b కీర్త 17:15
c కీర్త 69:26
d ద్వితీ 32:41
e కీర్త 58:11
మత్త 7:1
రోమా 14:4
యాకో 4:12

**20వ అధ్యా.**
f యోబు 2:11
యోబు 11:1
g యోబు 8:8

**2వ వరుస**
a యోబు 8:13, 19
యోబు 21:28
b యోబు 8:13, 18
c యోబు 20:18

19:25 *లేదా "నన్ను తిరిగి కొనే వ్యక్తి." 19:27 *లేదా "నా లోపల మూత్రపిండాలు పాడైపోయాయి." 20:4 *లేదా "మానవజాతిని; ఆదామును."

20:5 *లేదా "మతభ్రష్టుడి." 20:11 *అంటే, అతని బలం. 20:14 *లేదా "పైత్యరసంలా."

16 అతను తాచుపాముల విషాన్ని
పీలుస్తాడు;
విషసర్పం కోరలు* అతన్ని చంపేస్తాయి.
17 నీటి వాగుల్ని గానీ, వెన్న-తేనెల ప్రవా
హాల్ని గానీ
అతను ఇంకెప్పుడూ చూడడు.
18 అతను తన వస్తువుల్ని ఉపయోగించకుం
డానే తిరిగిచ్చేస్తాడు;
తన వ్యాపారం వల్ల సంపాదించిన ఆస్తిని
అనుభవించడు.[a]
19 ఎందుకంటే అతను పేదవాళ్లను
నలగ్గొట్టాడు, వాళ్లను పట్టించుకోలేదు;
తాను కట్టని ఇంటిని ఆక్రమించు
కున్నాడు.
20 కానీ లోపల అతనికి మనశ్శాంతి
ఉండదు;
అతని ఆస్తి అతన్ని కాపాడదు.
21 మింగేయడానికి అతనికి ఇంకేమీ
మిగలదు;
అందుకే అతని సమృద్ధి నిలవదు.
22 అతని ఆస్తి బాగా పెరిగినప్పుడు, అతనికి
ఆందోళన పట్టుకుంటుంది;
చెడ్డవన్నీ అతని మీదికి వస్తాయి.
23 అతను తన కడుపు నింపుకుంటుండగా,
దేవుడు* తన కోపాగ్నిని అతని మీదికి
రప్పిస్తాడు,
వర్షంలా దాన్ని అతని మీద కుమ్మ
రిస్తాడు.
24 అతను ఇనుప ఆయుధాల నుండి పారి
పోతున్నప్పుడు,
రాగి విల్లుతో సంధించిన బాణాలు అత
నికి గుచ్చుకుంటాయి.
25 అతను తన వీపుకు గుచ్చుకున్న
బాణాన్ని,
తన పేగుల్లోకి దూసుకెళ్లిన మెరిసే ఆయు
ధాన్ని లాగేస్తాడు,
భయం అతన్ని ఆవరిస్తుంది.[b]
26 అతని సంపదలన్నీ చీకట్లో కలిసి
పోతాయి;
ఎవరూ రాజేయని అగ్ని అతన్ని దహిం
చేస్తుంది;
అతని డేరాల్లో మిగిలివున్నవాళ్లు విపత్తు
బారినపడతారు.
27 ఆకాశం అతని తప్పును బయటపెడు
తుంది;
భూమి అతని మీదికి లేస్తుంది.
28 వరద అతని ఇంటిని కొట్టుకుపోతుంది,
దేవుడు* తన కోపాన్ని చూపించే రోజున
అది చాలా ఉధృతంగా ప్రవహిస్తుంది.
29 దుష్టునికి దేవుడు ఇచ్చే వాటా ఇదే,
అతనికి ఇవ్వాలని దేవుడు ఆదేశించిన
స్వాస్థ్యం ఇదే.”

21 అప్పుడు యోబు ఇలా అన్నాడు:
2 “నేను చెప్పేది శ్రద్ధగా వినండి;
అదే మీరు నాకిచ్చే ఊరట.
3 నేను మాట్లాడతాను, ఓపిగ్గా ఉండండి;
తర్వాత మీరు నన్ను ఎగతాళి
చేయవచ్చు.[a]
4 నేను మనిషికి ఫిర్యాదు చేస్తున్నానా?
అలాగైతే ఎప్పుడో నా ఓపిక నశించేది.
5 నన్ను చూసి ఆశ్చర్యపోండి;
మీ నోటి మీద చెయ్యి పెట్టుకోండి.
6 దాని గురించి ఆలోచించినప్పుడు నాకు
ఆందోళనగా ఉంటుంది,
నా శరీరమంతా వణికిపోతుంది.
7 ఎందుకని దుష్టులు ఎక్కువకాలం బ్రతు
కుతారు?[b]
ఎందుకని వాళ్లు ముసలివాళ్లు అవుతారు,
ధనవంతులు* అవుతారు?[c]
8 వాళ్ల పిల్లలు ఎప్పుడూ వాళ్ల కళ్లముందే
ఉంటారు,
వాళ్లు తమ మనవళ్లను, మనవరాళ్లను
చూస్తారు.
9 వాళ్ల ఇళ్లు ఏ భయం లేకుండా సురక్షి
తంగా ఉంటాయి,[d]
దేవుడు తన దండంతో వాళ్లను శిక్షించడు.

20:16 *అక్ష., “నాలుక.” 20:23, 28 *అక్ష., “ఆయన.”

21:7 *లేదా “శక్తిమంతులు.”

**20వ అధ్యా.**
a యోబు 20:10
b యోబు 15:21 యోబు 18:5, 11

**2వ వరుస**

**21వ అధ్యా.**
a యోబు 16:10, 20 యోబు 17:2 హెబ్రీ 11:36
b హబ 1:3, 13
c యోబు 12:6 కీర్త 37:7 కీర్త 73:3 కీర్త 73:12 యిర్మీ 12:1
d కీర్త 73:3, 5

10 వాళ్ల ఎద్దులకు చాలా పిల్లలు ఉంటాయి;
వాళ్ల ఆవులకు గర్భపాతం కలగదు.
11 వాళ్ల మగపిల్లలు మందలా బయటికి
వస్తారు,
వాళ్ల పిల్లలు గంతులు వేస్తారు.
12 వాళ్లు కంజీర,* వీణ# పట్టుకుని పాటలు
పాడతారు,
పిల్లనగ్రోవి△ శబ్దం విని సంతోషిస్తారు.[a]
13 వాళ్లు తమ జీవితాన్ని సంతృప్తిగా గడిపి,
ప్రశాంతంగా* సమాధికి# చేరుకుంటారు.
14 దుష్టులు సత్యదేవునితో ఇలా అంటారు:
'మమ్మల్ని ఇలా వదిలేయి!
నీ మార్గాల్ని తెలుసుకోవాలని
మాకు లేదు.[b]
15 మేము ఆయన్ని సేవించడానికి సర్వశక్తి
మంతుడు ఎవరు?[c]
ఆయనకు ప్రార్థించడం వల్ల మాకేం
వస్తుంది?'[d]
16 అయితే, వాళ్ల సమృద్ధి వాళ్ల చేతుల్లో
ఉండదని నాకు తెలుసు.[e]
నేను దుష్టుల్లా అస్సలు ఆలోచించను.*[f]
17 దుష్టుల దీపం ఎన్నిసార్లు ఆరిపోయింది?[g]
ఎన్నిసార్లు వాళ్లమీదికి విపత్తు వచ్చింది?
ఎన్నిసార్లు దేవుడు కోపంతో వాళ్లను
నాశనం చేశాడు?
18 వాళ్లు ఎప్పుడైనా గాలికి ఎగిరిపోయే గడ్డి
పోచలా,
సుడిగాలికి కొట్టుకుపోయే పొట్టులా
ఉన్నారా?
19 దేవుడు ఒకవ్యక్తి శిక్షను అతని కుమా
రుల కోసం దాచిపెడతాడు.
దేవుడు అతన్ని కూడా శిక్షించాలి, అత
నికీ ఆ బాధ తెలియాలి.[h]

21:12 *అంటే, గిలకల తప్పెట. #ఇది ప్రాచీన కాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు. △లేదా "సన్నాయి." 21:13 *లేదా "ఒక్క క్షణంలో," అంటే, ఏ బాధా లేకుండా ఉన్నట్టుండి చనిపోతారు. #లేదా "షియోల్‌కి," అంటే మానవజాతి సాధారణ సమాధికి. పదకోశం చూడండి. 21:16 *లేదా "పన్నాగం పన్నను."

**21వ అధ్యా.**
a యెష 5:12; యెష 22:13; ఆమో 6:4, 5
b కీర్త 10:4, 11; కీర్త 73:3, 11
c నిర్గ 5:2; కీర్త 10:4; హోషే 13:6
d మలా 3:14
e లూకా 12:19, 20
f కీర్త 1:1
g సామె 13:9; సామె 20:20; సామె 24:20
h కీర్త 11:6; యెష 26:11

**2వ వరుస**
a కీర్త 75:8; యెష 51:17; యిర్మీ 25:15; ప్రక 14:10
b కీర్త 55:23
c యెష 40:13, 14; రోమా 11:34; 1కొ 2:16
d యెష 40:23
e కీర్త 49:17; కీర్త 73:12, 19; మత్త 24:38, 39; లూకా 12:19, 20
f యోబు 3:19; ప్రస 9:2
g యోబు 24:20
h కీర్త 59:3
i యోబు 20:5, 7

20 తన నాశనాన్ని అతను కళ్లారా చూడాలి,
సర్వశక్తిమంతుని ఉగ్రత గిన్నెలోనిది
అతను తాగాలి.[a]
21 అతని నెలలు తక్కువ చేయబడితే,[b]
తాను పోయిన తర్వాత తన ఇంటివాళ్లకు
ఏం జరుగుతుందో అతనెందుకు పట్టిం
చుకుంటాడు?
22 ఎవరైనా దేవునికి జ్ఞానాన్ని* బోధించ
గలరా?[c]
ఆయనే గొప్పగొప్పవాళ్లకు తీర్పు
తీరుస్తాడు కదా.[d]
23 ఒక వ్యక్తి నిశ్చింతగా, హాయిగా,
పూర్తిబలంతో ఉన్నప్పుడు చనిపోతాడు;[e]
24 అప్పటికి అతని తొడలు కొవ్వుపట్టి
ఉంటాయి,
అతని ఎముకలు బలంగా ఉంటాయి.
25 ఇంకో వ్యక్తి ఎన్నో కష్టాలు అనుభవించి,
ఏ మంచీ చూడకుండానే చనిపోతాడు.
26 వాళ్లిద్దరూ ఒకేలా మట్టిలో
పడుకుంటారు,[f]
వాళ్లిద్దర్నీ పురుగులు తినేస్తాయి.[g]
27 చూడండి! మీరు ఏం ఆలోచిస్తున్నారో,
నాకు కీడు చేయడానికి* ఏమేం కుట్రలు
పన్నుతున్నారో[h] నాకు బాగా తెలుసు.
28 ఎందుకంటే మీరు, 'ఆ ప్రముఖుని ఇల్లు
ఎక్కడ?
ఆ దుష్టుడు నివసించిన డేరా ఎక్కడ?'
అని అంటున్నారు.[i]
29 మీరు యాత్రికుల్ని అడగలేదా?
వాళ్లు గమనించిన వాటిని* మీరు
జాగ్రత్తగా పరిశీలించలేదా?
30 విపత్తు రోజున దుష్టుడు దాచబడతాడని,
ఉగ్రత రోజున అతను కాపాడబడతాడని
మీరు తెలుసుకోలేదా?
31 అతనికి ఎదురునిలిచి, అతని మార్గం
గురించి అతన్ని ప్రశ్నించేదెవరు?

21:22 *లేదా "ఏమైనా." 21:27 *లేదా "నామీద దౌర్జన్యం చేయడానికి" అయ్యుంటుంది. 21:29 *అక్ష., "సూచనల్ని."

అతను చేసిన దాన్నిబట్టి అతనికి ప్రతీ
కారం చేసేదెవరు?
32 అతన్ని పాతిపెట్టినప్పుడు,
అతని సమాధికి కాపలా పెడతారు.
33 లోయలోని* మట్టిపెల్లలు అతనికి
తియ్యగా ఉంటాయి,[a]
మనుషులంతా అతన్ని అనుసరిస్తారు,#[b]
అతని ముందు కూడా లెక్కలేనంతమంది
వెళ్లిపోయారు.
34 అలాంటప్పుడు, ఎందుకీ అర్థంపర్థంలేని
ఓదార్పులు?[c]
మీ మాటలన్నీ పచ్చి మోసం!"

**22** అప్పుడు తేమానీయుడైన ఎలీఫజు[d]
ఇలా అన్నాడు:
2 "మనిషి వల్ల దేవునికి వచ్చే లాభం
ఏంటి?
లోతైన అవగాహన ఉన్న వ్యక్తి వల్ల
ఆయనకు వచ్చే ప్రయోజనం ఏంటి?[e]
3 నువ్వు నీతిమంతునిగా ఉండడాన్ని బట్టి
సర్వశక్తిమంతుడు సంతోషిస్తాడా?*
నువ్వు యథార్థంగా నడుచుకోవడం వల్ల
ఆయనకు ఏమైనా వస్తుందా?[f]
4 నీ భక్తిని బట్టి ఆయన నిన్ను శిక్షిస్తాడా,
నిన్ను న్యాయస్థానానికి తీసుకెళ్తాడా?
5 నీ దుష్టత్వం మితిమీరిపోవడం వల్ల,
నీ తప్పులకు అంతు లేకపోవడం వల్లే
అలా చేస్తాడు.[g]
6 నువ్వు ఏ కారణం లేకుండానే నీ సహోద
రుల దగ్గర హామీ తీసుకుంటావు,
పేదవాళ్ల బట్టల్ని లాగేసుకుని వాళ్లను
దిగంబరుల్ని చేస్తావు.[h]
7 నువ్వు అలసిన వాళ్లకు నీళ్లు ఇవ్వవు,
ఆకలితో ఉన్న వాళ్లకు ఆహారం ఇవ్వవు.[i]
8 బలవంతునిదే భూమి,[j]
ఘనత పొందినవాడే దానిలో నివ
సిస్తాడు.
9 నువ్వు విధవరాళ్లను వట్టిచేతులతో
పంపేశావు,
తండ్రిలేని పిల్లల* చేతుల్ని నలగ్గొట్టావు.
10 అందుకే నీ చుట్టూ ఉరులు* ఉన్నాయి,[a]
ఆకస్మిక భయాలు నిన్ను పట్టుకుం
టున్నాయి;
11 అందుకే, నువ్వు చూడలేనంతగా చీకటి
అలుముకుంది,
వరద నిన్ను ముంచెత్తుతోంది.
12 దేవుడు ఆకాశమంత ఎత్తులో లేడా?
నక్షత్రాలు ఎంత ఎత్తులో
ఉన్నాయో చూడు.
13 నువ్వేమో ఇలా అంటున్నావు: 'దేవునికి
ఏం తెలుసు?
ఆయన కటిక చీకటిలో తీర్పు తీర్చ
గలడా?
14 ఆయన ఆకాశంలో* తిరుగుతున్నప్పుడు
ఆయనకు ఏమీ కనిపించకుండా
మేఘాలు అడ్డుగా ఉన్నాయి.'
15 దుష్టులు నడిచిన పురాతన మార్గంలో
నువ్వు నడుస్తావా?
16 తమ సమయం రాకముందే వాళ్లు తీసు
కెళ్లబడ్డారు,*
వాళ్ల పునాది వరదకు# కొట్టుకు
పోయింది.[b]
17 వాళ్లు సత్యదేవునితో, 'మమ్మల్ని ఇలా
వదిలేయి!' అన్నారు.
'సర్వశక్తిమంతుడు మమ్మల్ని ఏం
చేస్తాడు?' అని వాళ్లు అనుకున్నారు.
18 అయినా, వాళ్ల ఇళ్లను మంచివాటితో
నింపింది ఆయనే.
(అలాంటి చెడ్డ ఆలోచన నాకు చాలా
దూరం.)
19 నీతిమంతులు వాళ్ల పతనాన్ని చూసి
సంతోషిస్తారు,
నిర్దోషులు వాళ్లను ఎగతాళి చేస్తూ ఇలా
అంటారు:

**21వ అధ్యా.**
a యోబు 3:17
b రోమా 5:12
c యోబు 16:2, 3

**22వ అధ్యా.**
d యోబు 2:11; యోబు 4:1
e యోబు 15:14, 15
f యోబు 2:3; యోబు 32:3
g యోబు 1:8; యోబు 4:7
h యోబు 31:19, 22
i యోబు 31:17, 22
j యోబు 31:25, 28

**2వ వరుస**
a యోబు 18:5, 9
b యోబు 4:18, 19

21:33 *లేదా "వాగులోని." #అక్ష., "అతను మానవజాతి అంతటినీ తన వెనక ఈడ్చుకెళ్తాడు." 22:3 *లేదా "పట్టించుకుంటాడా?"

22:9 *లేదా "అనాథల." 22:10 *అక్ష., "పక్షి వలలు." 22:14 *అక్ష., "ఆకాశ మండలంపై." 22:16 *లేదా "వాళ్ల ఆయుష్షు తగ్గించబడింది." #అక్ష., "నదికి."

20 ‘మన విరోధులు నాశనమయ్యారు,
అగ్ని వాళ్ల జాడలన్నిటినీ దహించేస్తుంది.’
21 ఆయన్ని తెలుసుకో, అప్పుడు నువ్వు
నెమ్మదితో ఉంటావు;
నీకు మంచి జరుగుతుంది.
22 ఆయన నోటి ఉపదేశాన్ని* అంగీకరించు,
ఆయన మాటల్ని నీ హృదయంలో
ఉంచుకో.[a]
23 నువ్వు సర్వశక్తిమంతుని దగ్గరికి తిరిగొస్తే
మళ్లీ పూర్వస్థితికి వస్తావు;[b]
నువ్వు నీ డేరాలో నుండి చెడును తీసేస్తే,
24 నీ బంగారాన్ని మట్టిలోకి,
ఓఫీరు బంగారాన్ని[c] బండరాతి
లోయల్లోకి* విసిరేస్తే,
25 సర్వశక్తిమంతుడే నీకు బంగారం
అవుతాడు,
ఆయనే నీకు శ్రేష్ఠమైన వెండిగా
ఉంటాడు.
26 నువ్వు సర్వశక్తిమంతుణ్ణి బట్టి సంతో
షిస్తావు,
దేవుని వైపు నీ ముఖాన్ని ఎత్తుతావు.
27 నువ్వు ప్రార్థిస్తే ఆయన వింటాడు;
నీ మొక్కుబళ్లను నువ్వు చెల్లిస్తావు.
28 నువ్వు చేయాలనుకున్నదల్లా సఫల
మౌతుంది,
నీ దారి మీద వెలుగు ప్రకాశిస్తుంది.
29 నువ్వు గర్వంగా మాట్లాడితే అవమానాల
పాలు అవుతావు,
అయితే వినయస్థుల్ని ఆయన రక్షిస్తాడు.
30 ఆయన నిర్దోషుల్ని కాపాడతాడు;
కాబట్టి నీ చేతులు శుభ్రంగా ఉంటే,
నువ్వు ఖచ్చితంగా కాపాడబడతావు.”

**23** అప్పుడు యోబు ఇలా అన్నాడు:
2 “ఈ రోజు కూడా నేను మొండిగా
ఫిర్యాదు చేస్తాను;[d]
నా నిట్టూర్పుల వల్ల నా బలం క్షీణించింది.
3 దేవుడు ఎక్కడ ఉంటాడో నాకు తెలిస్తే
బావుండు![a]
అప్పుడు నేను ఆయన నివాస స్థలానికి
వెళ్తాను.[b]
4 నా వ్యాజ్యాన్ని ఆయన ముందు
పెడతాను,
నా నోటిని వాదనలతో నింపుకుంటాను.
5 ఆయన నాకు ఎలా జవాబిస్తాడో తెలుసు
కుంటాను,
నాకు ఏం చెప్తాడో చూస్తాను.
6 ఆయన తన గొప్ప శక్తిని ఉపయోగించి
నాతో పోరాడతాడా?
లేదు, నేను చెప్పేది తప్పకుండా
వింటాడు.[c]
7 ఆయన ముందు నిజాయితీపరుడి
వ్యాజ్యం పరిష్కరించబడుతుంది,
నా న్యాయమూర్తి నన్ను నిర్దోషిగా ప్రక
టించి, శాశ్వతంగా విడుదల
చేస్తాడు.
8 కానీ నేను తూర్పు వైపుకు వెళ్లినా,
ఆయన అక్కడ లేడు;
పడమటి వైపుకు వెళ్లినా, ఆయన కనిపిం
చలేదు.
9 ఆయన ఎడమవైపు పనిచేస్తున్నప్పుడు
నేను ఆయన్ని చూడలేను;
ఆయన కుడివైపు తిరిగినప్పుడు కూడా
ఆయన నాకు కనిపించడు.
10 కానీ నేను నడిచే దారి ఆయనకు
తెలుసు,[d]
ఆయన నన్ను పరీక్షించిన తర్వాత,
నేను స్వచ్ఛమైన బంగారంలా బయటి
కొస్తాను.[e]
11 నా పాదాలు ఆయన అడుగుజాడల్లోనే
నడిచాయి;
నేను పక్కకు తిరగకుండా ఆయన దారి
లోనే నడిచాను.[f]
12 ఆయన పెదవుల ఆజ్ఞను నేను
విడిచిపెట్టలేదు,
ఆయన నన్ను అడిగిన దానికన్నా
ఎక్కువే చేశాను.[g]

22:22 *లేదా “ధర్మశాస్త్రాన్ని.” 22:24 *లేదా “వాగుల్లోకి.”

22వ అధ్యా.
a యోబు 11:13
b యోబు 8:5, 6
c 1రా 9:28
యోబు 28:16
కీర్త 45:9
యెష 13:12

23వ అధ్యా.
d యోబు 10:1

2వ వరుస
a యోబు 13:3
యోబు 16:21
b యోబు 31:37
c కీర్త 22:24
యెష 57:16
d యోబు 1:8
కీర్త 1:6
కీర్త 139:1
e యోబు 31:6
కీర్త 17:3
f కీర్త 18:21
కీర్త 44:18
g కీర్త 119:11, 127
యిర్మీ 15:16

13 ఆయన నిశ్చయించుకుంటే ఎవరు
ఆయన్ని అడ్డుకోగలరు?[a]
ఆయన ఏదైనా చేయాలనుకుంటే తప్పకుండా చేస్తాడు.[b]
14 ఆయన నా విషయంలో చేయాలనుకున్నది పూర్తిగా చేస్తాడు,
ఆయన మనసులో ఇలాంటివి చాలా ఉన్నాయి.
15 అందుకే, ఆయన్ని బట్టి నాకు ఆందోళనగా ఉంది;
ఆయన గురించి ఆలోచించినప్పుడు,
నాలో భయం పెరిగిపోతోంది.
16 దేవుడు నన్ను పిరికివాణ్ణి చేశాడు,
సర్వశక్తిమంతుడు నన్ను భయపెట్టాడు.
17 గాఢాంధకారం నా ముఖాన్ని కప్పేసింది.
అయినా నేను మౌనంగా ఉండను.

24 "సర్వశక్తిమంతుడు ఎందుకు ఒక తీర్పు రోజును నియమించట్లేదు?[c]
ఆయన గురించి తెలిసినవాళ్లు ఆ రోజును ఎందుకు చూడలేకపోతున్నారు?
2 ప్రజలు సరిహద్దు రాళ్లను జరుపుతారు;[d]
వేరేవాళ్ల మందల్ని ఎత్తుకెళ్లి తమ పచ్చిక బయళ్లలో ఉంచుతారు.
3 తండ్రిలేని పిల్లల గాడిదను తోలుకెళ్తారు,
విధవరాలి ఎద్దును తాకట్టుగా* లాక్కుంటారు.[e]
4 పేదవాళ్లను దారిలో నుండి తోసేస్తారు;
భూమ్మీది నిస్సహాయులు వాళ్లకు కనిపించకుండా దాక్కోవాల్సి వస్తుంది.[f]
5 పేదవాళ్లు ఎడారిలో అడవి గాడిదల్లా[g] ఆహారం వెతుక్కుంటూ తిరుగుతారు;
తమ పిల్లల కోసం ఎడారిలో ఆహారం వెతుకుతారు.
6 వాళ్లు ఇతరుల పొలంలో కోత* కోయాల్సి వస్తుంది,
దుష్టుల ద్రాక్షతోటలో పరిగె ఏరుకోవాల్సి వస్తుంది.
7 బట్టలు లేక రాత్రంతా వాళ్లు దిగంబరంగా పడుకుంటారు;[a]
చలికి కప్పుకోవడానికి వాళ్ల దగ్గర ఏమీ ఉండదు.
8 పర్వతాల మీద కురిసే వర్షాలకు వాళ్లు తడిసిముద్దౌతారు;
నిలువ నీడ లేక బండల్ని కౌగిలించుకుంటారు.
9 దుష్టులు తండ్రిలేని పిల్లవాణ్ణి తల్లి రొమ్ము నుండి లాగేస్తారు;[b]
పేదవాడి బట్టల్ని తాకట్టుగా తీసుకుంటారు.[c]
10 దానివల్ల వాళ్లు బట్టల్లేకుండా దిగంబరంగా తిరగాల్సి వస్తుంది,
ఆకలితో అలమటిస్తూ ధాన్యపు పనల్ని* మోయాల్సి వస్తుంది.
11 వాళ్లు ఎండవేళ కొండ ప్రాంతంలో రాతి గోడల మధ్య కష్టపడతారు;*
వాళ్లు ద్రాక్షతొట్లు తొక్కుతారు, అయినా దాహంతోనే ఉంటారు.[d]
12 చనిపోతున్నవాళ్లు నగరంలో మూల్గుతూ ఉన్నారు;
తీవ్రంగా గాయపడినవాళ్లు సహాయం కోసం అర్థిస్తున్నారు,[e]
కానీ దేవునికి అది తప్పు అనిపించదు.*
13 వెలుగు మీద తిరుగుబాటు చేసేవాళ్లు ఉన్నారు;[f]
వాళ్లు దాని మార్గాల్ని గుర్తించరు,
దాని దారుల్లో నడవరు.
14 హంతకుడు ఉదయాన్నే లేస్తాడు;
అతను నిస్సహాయుల్ని, పేదవాళ్లను చంపుతాడు,[g]
అయితే రాత్రివేళ దొంగతనాలు చేస్తాడు.

24:3 *లేదా "జామీనుగా." 24:6 *లేదా "వాళ్లు పొలంలో గడ్డి" అయ్యుంటుంది.
24:10 *లేదా "ధాన్యపు వెన్నుల కట్టల్ని." 24:11 *లేదా "నూనె గానుగ ఆడిస్తారు" అయ్యుంటుంది. 24:12 *లేదా "దేవుడు ఎవర్నీ తప్పుపట్టడు" అయ్యుంటుంది.

**23వ అధ్యా.**
a రోమా 9:19
b సం 23:19, కీర్త 135:6, యెష 14:24, యెష 46:10

**24వ అధ్యా.**
c హబ 1:2
d ద్వితీ 19:14, ద్వితీ 27:17, సామె 23:10, హోషే 5:10
e ద్వితీ 24:17
f కీర్త 109:16, సామె 22:16, యెష 10:1, 2, యాకో 5:4
g యెష 32:14, యిర్మీ 14:6

**2వ వరుస**
a నిర్గ 22:26, 27, ద్వితీ 24:13
b 2రా 4:1
c నిర్గ 22:26, 27, ద్వితీ 24:13
d యిర్మీ 22:13, యాకో 5:4
e ప్రస 4:1
f యోహా 3:19
g కీర్త 10:4, 8

15 వ్యభిచారం చేసేవాడు సంధ్య వెలుగు
కోసం ఎదురుచూస్తూ,[a]
'ఎవరూ నన్ను చూడరు!'
అనుకుంటాడు;[b]
తన ముఖాన్ని కప్పుకుంటాడు.
16 వాళ్లు చీకట్లో ఇళ్లలోకి చొరబడతారు;
పగలు తలుపులు వేసుకుని ఇంట్లోనే
ఉండిపోతారు.
పగటి వెలుగు అంటే ఏంటో వాళ్లకు
తెలీదు.[c]
17 వాళ్లకు పగలు కూడా కారుచీకటిలానే
అనిపిస్తుంది.
కటిక చీకట్లోని భయాల గురించి వాళ్లకు
బాగా తెలుసు.
18 కానీ వాళ్లు ప్రవాహంలో వేగంగా కొట్టుకు
పోతారు.
వాళ్ల భూభాగం శపించబడుతుంది.[d]
వాళ్లు తమ ద్రాక్షతోటలకు తిరిగెళ్లరు.
19 వేడి, అనావృష్టి మంచు నీటిని తీసుకు
పోయినట్టే,
పాపం చేసినవాళ్లను సమాధి* తీసుకుపో
తుంది![e]
20 వాళ్ల తల్లులు వాళ్లను మర్చిపోతారు;
పురుగు వాళ్లను ఇష్టంగా తినేస్తుంది.
వాళ్లను ఎవ్వరూ గుర్తుచేసుకోరు.[f]
అవినీతిపరులు చెట్టులా పడగొట్ట
బడతారు.
21 వాళ్లు గొడ్రాళ్లను మింగేస్తారు,
విధవరాళ్లను బాధపెడతారు.
22 బలవంతుల్ని నిర్మూలించడానికి దేవుడు*
తన శక్తిని ఉపయోగిస్తాడు;
వాళ్లు పైకి ఎదిగినా, ప్రాణాలతో ఉంటా
మనే నమ్మకం వాళ్లకు ఉండదు.
23 దేవుడు* వాళ్లను ధైర్యంగా, సురక్షితంగా
ఉన్నట్టు భావించేలా చేస్తాడు,[g]
అయితే ఆయన కళ్లు వాళ్లు చేసే ప్రతీ
దాన్ని* చూస్తుంటాయి.[a]
24 వాళ్లు కొంతకాలం హెచ్చించబడతారు,
కానీ తర్వాత ఇక ఉండరు.[b]
వాళ్లు తగ్గించబడి,[c] అందరిలాగే సమ
కూర్చబడతారు;
ధాన్యపు వెన్నుల్లా కోయబడతారు.
25 ఇప్పుడు, నేను అబద్ధికుణ్ణని ఎవరు
నిరూపించగలరు?
నా మాటల్ని ఎవరు తప్పుపట్టగలరు?"

25 అప్పుడు షూహీయుడైన బిల్దదు[d] ఇలా అన్నాడు:
2 "రాజ్యాధికారం, భీకర శక్తి ఆయన
సొంతం;
పరలోకంలో* ఆయన శాంతిని
స్థాపిస్తాడు.
3 ఆయన సైన్యాల్ని లెక్కపెట్టడం సాధ్యమా?
ఆయన వెలుగు ఎవరి మీదైనా ప్రకాశిం
చకుండా ఉంటుందా?
4 అలాంటిది, మామూలు మనిషి దేవుని
ముందు నీతిమంతుడిగా ఎలా ఉండగ
లడు?[e]
స్త్రీకి పుట్టినవాడు నిర్దోషిగా* ఎలా
ఉండగలడు?[f]
5 ఆయన దృష్టికి చంద్రుడు ప్రకాశవం
తంగా లేడు,
నక్షత్రాలు పవిత్రంగా లేవు,
6 అలాంటప్పుడు, పురుగు లాంటి మనిషి,
కీటకం లాంటి మనిషి ఆయన దృష్టికి
ఎలా పవిత్రుడిగా ఉండగలడు?"

26 అప్పుడు యోబు ఇలా అన్నాడు:
2 "శక్తిలేని వాడికి నువ్వు ఎంత బాగా
సహాయం చేశావు!
బలంలేని చేతిని ఎంత చక్కగా బల
పర్చావు![g]
3 తెలివిలేని వాడికి ఎంత గొప్ప సలహా
ఇచ్చావు![h]

24:19 *లేదా "షియోల్," అంటే మానవజాతి సాధారణ సమాధి. పదకోశం చూడండి. 24:22, 23 *అక్ష., "ఆయన."

24:23 *అక్ష., "వాళ్ల మార్గాల్ని." 25:2 *అక్ష., "తన ఎత్తైన స్థలాల్లో." 25:4 *లేదా "స్వచ్ఛంగా."

24వ అధ్యా.
a సామె 7:8-10
b 2స 12:9, 12; కీర్త 94:3, 7; సామె 30:20
c యోహా 3:20
d ద్వితీ 28:15, 16; సామె 3:33
e కీర్త 49:13, 14; కీర్త 55:15; లూకా 12:20
f సామె 10:7; ప్రస 8:10; ప్రస 9:5
g ప్రస 8:11; యెష 56:12; లూకా 12:19

2వ వరుస
a కీర్త 11:4; సామె 5:21; సామె 15:3
b కీర్త 37:10; కీర్త 92:7; యాకో 1:11
c ప్రస 8:12, 13

25వ అధ్యా.
d యోబు 2:11; యోబు 8:1
e యోబు 4:17, 18; యోబు 22:3
f యోబు 15:14, 15

26వ అధ్యా.
g యోబు 16:2, 3
h యోబు 12:2; యోబు 17:10

నీ ఆచరణాత్మక తెలివిని* ఎంత ఉదా
రంగా వెల్లడిచేశావు!
4 నువ్వు ఎవరితో మాట్లాడుతున్నావు?
అలా మాట్లాడేలా ఎవరు నిన్ను
ప్రేరేపించారు?*
5 చనిపోయి శక్తిహీనంగా ఉన్నవాళ్లు వణికి
పోతున్నారు;
వాళ్లు జలాల కన్నా, వాటిలోని ప్రాణుల
కన్నా కింద ఉన్నారు.
6 సమాధి* కూడా దేవునికి# స్పష్టంగా కని
పిస్తుంది,[a]
నాశనస్థలంలోని△ ప్రతీదాన్ని ఆయన
చూడగలడు.
7 ఆయన ఉత్తరం వైపున్న ఆకాశాన్ని*
శూన్యం మీద పరుస్తున్నాడు,[b]
భూమిని ఏ ఆధారం లేకుండా వేలాడ
దీస్తున్నాడు.
8 మేఘాలు వాటి బరువు వల్ల పగిలిపో
కుండా ఉండేలా,
నీళ్లను తన మేఘాల్లో మూటకడు
తున్నాడు;[c]
9 తన సింహాసనం కనబడకుండా ఉండేలా,
తన మేఘంతో దాన్ని కప్పుతున్నాడు.[d]
10 ఆయన ఆకాశానికి, సముద్రానికి మధ్య
సరిహద్దు రేఖ* గీశాడు;[e]
వెలుగుకు, చీకటికి మధ్య సరిహద్దు
పెట్టాడు.
11 ఆయన గద్దించినప్పుడు ఆకాశ స్తంభాలు
కంపిస్తాయి, వణికిపోతాయి.
12 ఆయన తన శక్తితో సముద్రంలో అలజడి
రేపుతాడు,[f]
తన అవగాహనతో భారీ సముద్ర
ప్రాణిని* ముక్కలుముక్కలు చేస్తాడు.[g]
13 ఆయన ఊపిరి* ఆకాశాన్ని తేట
పరుస్తుంది;
ఆయన చెయ్యి పాకే సర్పాన్ని
పొడుస్తుంది.
14 ఇవి ఆయన మార్గాల అంచులు
మాత్రమే.[a]
ఆయన గురించి మనం విన్నది కేవలం
గుసగుస శబ్దమే!
అలాంటిది, ఆయన మహా గర్జనను
ఎవరు అర్థం చేసుకోగలరు?”[b]

27 యోబు కావ్యరూపంలో ఇంకా ఇలా
అన్నాడు:
2 “నాకు న్యాయం చేయని దేవుని[c]
జీవం తోడు,
నాకు ఎంతో దుఃఖం కలిగించిన సర్వశక్తి
మంతుని[d] జీవం తోడు,
3 నా ఊపిరి నాలో ఉన్నంతవరకు,
దేవుని జీవశక్తి* నా ముక్కు రంధ్రాల్లో
ఉన్నంతవరకు,[e]
4 నా పెదాలు చెడ్డమాటలు పలకవు;
నా నాలుక మోసపు మాటలు
మాట్లాడదు!
5 నేను మిమ్మల్ని నీతిమంతులుగా అస్సలు
ప్రకటించలేను!
చనిపోయేంతవరకు నా యథార్థతను
విడిచిపెట్టను!*[f]
6 నేను నా నీతిని కాపాడుకుంటాను, దాన్ని
ఎప్పటికీ విడిచిపెట్టను;[g]
నేను జీవించినంత కాలం నా హృదయం
నన్ను తప్పుపట్టదు.*
7 నా శత్రువు దుష్టునిలా,
నా మీద దాడిచేసేవాడు అవినీతిపరు
నిలా శిక్షించబడాలి.
8 భక్తిహీనుడు* నాశనం
చేయబడినప్పుడు,[h]

26వ అధ్యా.
a కీర్త 139:8
హెబ్రీ 4:13
b యోబు 9:8
కీర్త 104:2
యెష 42:5
c సామె 30:4
ప్రస 11:3
d కీర్త 97:2
e సామె 8:27
యిర్మీ 5:22
f కీర్త 74:13
యెష 51:15
g యోబు 9:13

2వ వరుస
a కీర్త 92:5
ప్రస 3:11
యెష 55:9
b యోబు 37:5

27వ అధ్యా.
c యోబు 34:5
d రూతు 1:20
2రా 4:27
e ఆది 2:7
యెష 42:5
అపొ 17:25
f యోబు 22:1, 5
సామె 27:11
g యోబు 2:3
h యోబు 13:15, 16
యోబు 36:13

26:3 *లేదా “ఇంగిత జ్ఞానాన్ని.” 26:4 *అక్ష., “ఎవరి ఊపిరి నీలో నుండి బయల్దేరింది?” 26:6 *లేదా “షియోల్,” అంటే మానవజాతి సాధారణ సమాధి. పదకోశం చూడండి. #అక్ష., “ఆయనకు.” △లేదా “అబద్దోనులోని.” 26:7 *అక్ష., “ఉత్తరాన్ని.” 26:10 *అక్ష., “వృత్తం.” 26:12 *అక్ష., “రాహాబును.”

26:13 *లేదా “గాలి.” 27:3 *పదకోశంలో “రూఆహ్; న్యూమా” చూడండి. 27:5 *లేదా “కాపాడుకుంటాను!” 27:6 *లేదా “నిందించదు.” 27:8 *లేదా “మతభ్రష్టుడు.”

దేవుడు అతని ప్రాణాన్ని తీసేసినప్పుడు
అతనికి ఏ ఆశ ఉంటుంది?
9 అతని మీదికి విపత్తు వచ్చినప్పుడు
అతను పెట్టే మొరను దేవుడు వింటాడా?[a]
10 అతను సర్వశక్తిమంతుణ్ణి బట్టి సంతో
షిస్తాడా?
అన్ని సందర్భాల్లో దేవునికి ప్రార్థిస్తాడా?
11 దేవుని శక్తి గురించి* నేను మీకు
బోధిస్తాను;
సర్వశక్తిమంతుని గురించి ఏదీ దాచను.
12 మీరంతా దర్శనాలు చూసివుంటే
ఇంత వ్యర్థమైన మాటలు ఎందుకు
మాట్లాడుతున్నారు?
13 దుష్టునికి దేవుడు ఇచ్చే వాటా,[b]
దౌర్జన్యం చేసేవాళ్లకు సర్వశక్తిమంతుడు
ఇచ్చే స్వాస్థ్యం ఇదే:
14 అతని కుమారుల సంఖ్య పెరిగితే, వాళ్లు
కత్తిచేత చంపబడతారు,[c]
అతని వంశస్థులకు సరిపడా ఆహారం
ఉండదు.
15 అతని తర్వాత మిగిలినవాళ్లు తెగులు
వల్ల పాతిపెట్టబడతారు,
వాళ్ల భార్యలు వాళ్ల కోసం ఏడ్వరు.
16 అతను ధూళి అంత విస్తారంగా వెండిని
పోగుచేసుకున్నా,
బంకమట్టి అంత విస్తారంగా శ్రేష్ఠమైన
వస్త్రాల్ని సమకూర్చుకున్నా,
17 సమకూర్చుకునేది అతనే గానీ,
నీతిమంతుడు వాటిని వేసుకుంటాడు,[d]
నిర్దోషులు అతని వెండిని పంచు
కుంటారు.
18 అతను కట్టే ఇల్లు చిమ్మెట గూడు అంత
బలహీనమైనది,
కావలివాడు వేసుకునే గుడిసె[e] లాంటిది.
19 అతను ధనవంతునిగా పడుకుంటాడు
కానీ అతని సంపద నిలవదు;
అతను కళ్లు తెరిచినప్పుడు ఏమీ
ఉండదు.
20 భయం వరదలా అతన్ని ముంచెత్తుతుంది;
రాత్రివేళ తుఫాను అతన్ని ఎత్తుకుపో
తుంది.[a]
21 తూర్పు గాలి అతన్ని తీసుకెళ్లిపోతుంది,
అతను ఇక ఉండడు;
అది అతని నివాసం నుండి అతన్ని తుడి
చిపెట్టేస్తుంది.[b]
22 దాని బారి నుండి తప్పించుకోవడానికి
అతను ఎంత ప్రయత్నించినా,[c]
అది ఏమాత్రం జాలి లేకుండా అతని
మీద విరుచుకుపడుతుంది.[d]
23 అది అతన్ని చూసి చప్పట్లు కొడుతుంది,
తన స్థానం నుండి ఈల వేస్తుంది.*[e]

**28** "వెండికి గని ఉంది,
బంగారాన్ని శుద్ధి చేసే
స్థలం ఉంది;[f]
2 ఇనుమును నేల నుండి తీస్తారు,
రాళ్లను కరిగించి రాగిని తీస్తారు.[g]
3 మనిషి చీకటిని జయిస్తాడు;
కటిక చీకటిని చీల్చుకుంటూ వెళ్లి
ముడి ఖనిజం* కోసం వెతుకుతాడు.
4 అతను ప్రజలు నివసించే స్థలానికి
దూరంగా,
ప్రజలు తిరిగే చోటికి దూరంగా,
మరవబడిన స్థలాల్లో సొరంగం
తవ్వుతాడు;
కొందరు తాళ్లతో కిందికి దిగి, వేలాడుతూ
పనిచేస్తారు.
5 నేల పైన ఆహారం పండుతుంది;
కానీ నేల కింద అగ్నితో కాల్చినట్టు
చిందరవందరగా ఉంటుంది.*
6 అక్కడి బండల్లో నీలం రాయి,
అక్కడి మట్టిలో బంగారం ఉంటాయి.
7 వేటాడే ఏ పక్షికీ అక్కడికి దారి తెలీదు;
నల్ల గద్ద కన్ను దాన్ని చూడలేదు.

**27వ అధ్యా.**
a యోబు 35:12 కీర్త 18:37, 41 సామె 28:9 యిర్మీ 11:11 యాకో 4:3
b కీర్త 11:6 ప్రస 8:13 మలా 3:5
c ఎస్తే 9:7-10 హోషే 9:13
d సామె 13:22 సామె 28:8 ప్రస 2:26
e యెష 1:8 విలా 2:6

**2వ వరుస**
a కీర్త 73:3, 19
b మత్త 7:26, 27
c యెష 10:3 ఆమో 2:14
d కీర్త 83:15
e విలా 2:15

**28వ అధ్యా.**
f సామె 17:3 మలా 3:3
g ద్వితీ 8:7, 9

27:11 *లేదా "దేవుని చేతితో" అయ్యుంటుంది.

27:23 *లేదా "అవి అతన్ని చూసి చప్పట్లు కొడతాయి, తమ స్థలంలో నుండి ఈల వేస్తాయి" అయ్యుంటుంది. 28:3 *అక్ష., "రాయి." 28:5 *గనుల తవ్వకాల్ని సూచిస్తుందని తెలుస్తోంది.

8 ధీవిగా నడిచే జంతువులేవీ దానిమీద
తిరగలేవు;
కొదమ సింహం అక్కడ నడవలేదు.
9 మనిషి తన చేతితో చెకుముకిరాయిని
పగలగొడతాడు;
పర్వతాల్ని నేలమట్టం చేస్తాడు.
10 అతను బండల్లో గుండా కాలువలు
తవ్వుతాడు;[a]
అతని కళ్లు విలువైన ప్రతీ దాన్ని
గుర్తిస్తాయి.
11 అతను నదిలోకి నీళ్లొచ్చే దారుల్ని
మూసేస్తాడు,
దాగివున్న వాటిని వెలుగులోకి తెస్తాడు.
12 అయితే తెలివి ఎక్కడ దొరుకుతుంది?[b]
అవగాహనకు మూలం ఏమిటి?[c]
13 మనిషికి దాని విలువ తెలీదు,[d]
సజీవుల దేశంలో అది దొరకదు.
14 అగాధ జలాలు, ‘అది నాలో లేదు!’
అంటాయి,
సముద్రం, ‘అది నా దగ్గర లేదు!’
అంటుంది.[e]
15 స్వచ్ఛమైన బంగారంతో దాన్ని కొనలేం;
వెండిని తూచి ఇచ్చి దాన్ని పొందలేం.[f]
16 ఓఫీరు బంగారంతో[g] గానీ,
అరుదైన సులిమాని రాళ్లతో గానీ, నీలం
రాళ్లతో గానీ దాన్ని కొనలేం.
17 బంగారం, గాజు దానికి సాటిరావు;
మేలిమి* బంగారు పాత్రను ఇచ్చి దాన్ని
పొందలేం.[h]
18 పగడం, స్ఫటికం దాని దరిదాపుల్లోకి
కూడా రావు,[i]
ముత్యాలతో నిండిన సంచి కన్నా తెలివి
విలువైనది.
19 కూషు దేశపు పుష్యరాగంతో[j] దాన్ని
పోల్చలేం;
చివరికి స్వచ్ఛమైన బంగారంతో కూడా
దాన్ని కొనలేం.
20 మరైతే తెలివి ఎక్కడి నుండి వస్తుంది?
అవగాహనకు మూలం ఎక్కడ?[k]

21 అది ప్రతీ ప్రాణి కంటి నుండి,
ఆకాశపక్షుల నుండి దాచబడింది.[a]
22 నాశనం, మరణం ఇలా అంటాయి:
‘మా చెవులు దాని గురించిన నివేదిక
మాత్రమే విన్నాయి.’
23 దాన్ని కనుగొనే మార్గం దేవునికే
అర్థమౌతుంది;
అది ఎక్కడ ఉంటుందో ఆయనకు
మాత్రమే తెలుసు.[b]
24 ఎందుకంటే, ఆయన భూమి అంచుల
వరకు చూస్తాడు,
ఆకాశం కింద ఉన్న ప్రతీదాన్ని గమ
నిస్తాడు.[c]
25 ఆయన గాలికి శక్తిని* నియమించి
నప్పుడు,[d]
జలాల కొలతను నిర్ణయించినప్పుడు,[e]
26 వర్షానికి నియమాలు పెట్టినప్పుడు,[f]
ఉరిమే మేఘాలకు దారి ఏర్పాటు
చేసినప్పుడు,[g]
27 ఆయన తెలివిని చూశాడు, దాన్ని
వివరించాడు;
ఆయన దాన్ని స్థాపించాడు, పరీక్షించాడు.
28 ఆయన మనిషితో ఇలా అన్నాడు:
‘యెహోవాకు భయపడడమే తెలివి,[h]
చెడుకు దూరంగా ఉండడమే
అవగాహన.’ ”[i]

**29** యోబు కావ్యరూపంలో ఇంకా ఇలా
అన్నాడు:
2 “నేను గడిచిన నెలల్లో ఉన్నట్టు,
దేవుడు నన్ను కాపాడుతున్న రోజుల్లో
ఉన్నట్టు ఉంటే ఎంత బావుండు!
3 అప్పట్లో ఆయన తన దీపాన్ని నా తల
మీద ప్రకాశింపజేసేవాడు,
ఆయన వెలుగు సహాయంతో నేను
చీకట్లో నడిచేవాణ్ణి,[j]
4 నేను మంచి వయసులో ఉండేవాణ్ణి,
నాకు దేవునితో మంచి స్నేహం ఉండేది,[k]

**28వ అధ్యా.**
a 2రా 20:20; 2ది 32:30
b సామె 2:6; యాకో 1:5
c యోబు 28:28
d సామె 3:15
e రోమా 11:34
f సామె 3:13, 14
g యెష 13:12
h సామె 16:16
i సామె 8:11; సామె 20:15
j నిర్గ 28:15, 17
k యోబు 28:12

**2వ వరుస**
a ప్రస 8:17; 1కొ 2:8, 11
b యాకో 1:5
c సామె 15:3; జెక 4:10; 1పే 3:12
d కీర్త 148:8; ప్రస 1:6
e యోబు 5:10; యోబు 26:8; యోబు 37:10; కీర్త 135:7; సామె 30:4; యెష 40:12
f జెక 10:1
g యోబు 38:25
h ద్వితీ 4:6; కీర్త 111:10; సామె 9:10; ప్రస 12:13; రోమా 1:20
i సామె 3:7

**29వ అధ్యా.**
j కీర్త 18:28; కీర్త 119:105
k కీర్త 25:14; సామె 3:32

28:17 *లేదా “శుద్ధి చేయబడిన.”

28:25 *అక్ష., “బరువును.”

5 సర్వశక్తిమంతుడు అప్పటికింకా నాతోనే
ఉన్నాడు,
నా పిల్లలు* నా చుట్టూ ఉండేవాళ్లు,
6 నా ప్రతీ అడుగు నేతిలోనే పడేది,
నా కోసం బండల్లో నుండి నూనె
ప్రవహించేది.[a]
7 నేను నగర ద్వారం దగ్గరికి వెళ్లి[b]
సంతవీధిలో నా స్థానంలో కూర్చు
న్నప్పుడు,[c]
8 యువకులు నన్ను చూసి పక్కకు తప్పు
కునేవాళ్లు,*
వృద్ధులు కూడా లేచి నిలబడి
ఉండేవాళ్లు.[d]
9 అధిపతులు మాట్లాడడం ఆపేసేవాళ్లు;
తమ నోటిమీద చెయ్యి పెట్టుకునేవాళ్లు.
10 ప్రముఖుల నోళ్లు మూతపడేవి;
వాళ్ల నాలుక అంగిలికి అంటుకుపోయేది.
11 నా మాటలు విన్నవాళ్లంతా నన్ను
పొగిడేవాళ్లు,
నన్ను చూసినవాళ్లు, నా గురించి
మంచిగా సాక్ష్యమిచ్చేవాళ్లు.
12 ఎందుకంటే, సహాయం కోసం మొరపెట్టే
పేదవాళ్లను,
తండ్రిలేని పిల్లల్ని, నిస్సహాయుల్ని నేను
రక్షించేవాణ్ణి.[e]
13 చావుకు దగ్గరైనవాళ్లు నన్ను
దీవించేవాళ్లు,[f]
విధవరాళ్ల హృదయాన్ని నేను సంతోష
పెట్టేవాణ్ణి.[g]
14 నేను నీతిని వస్త్రంలా ధరించేవాణ్ణి;
న్యాయం నాకు చొక్కాలా,* తలపాగాలా
ఉండేది.
15 నేను గుడ్డివాళ్లకు కళ్లలా,
కుంటివాళ్లకు కాళ్లలా ఉండేవాణ్ణి.
16 నేను పేదవాళ్లకు తండ్రిలా ఉండేవాణ్ణి;[h]
నాకు తెలియనివాళ్ల వ్యాజ్యాన్ని పరిశీలిం
చేవాణ్ణి.[i]
17 నేను తప్పుచేసినవాళ్ల దవడలు పగల
గొట్టేవాణ్ణి,[a]
వాళ్ల పళ్ల మధ్య నుండి బాధితుల్ని
లాగేసేవాణ్ణి.
18 నేను ఇలా అనుకునేవాణ్ణి: ‘నేను నా
ఇంట్లోనే* చనిపోతాను,[b]
నా రోజులు ఇసుక రేణువులంత ఎక్కు
వగా ఉంటాయి.
19 నా వేర్లు నీళ్లలోకి వ్యాపిస్తాయి,
నా కొమ్మల మీద రాత్రంతా మంచు
ఉంటుంది.
20 నా వైభవం అంతకంతకూ కొత్తదౌతుంది,
నా చేతిలోని విల్లు బాణాల్ని సంధిస్తూనే
ఉంటుంది.’
21 ప్రజలు నేను ఏం చెప్తానా అని ఎదురు
చూసేవాళ్లు,
నా సలహా కోసం మౌనంగా
వేచివుండేవాళ్లు.[c]
22 నేను మాట్లాడిన తర్వాత, వాళ్లు మాట్లాడ
డానికి ఇంకేమీ ఉండేది కాదు;
నా మాటలు వాళ్ల చెవులకు మృదువుగా
ఉండేవి.
23 వర్షం కోసం ఎదురుచూసినట్టు వాళ్లు
నాకోసం ఎదురుచూసేవాళ్లు;
కడవరి వాన* కోసం చూసినట్టు నా
మాటల కోసం ఆత్రంగా చూసేవాళ్లు.[d]
24 నేను వాళ్లను చూసి నవ్వినప్పుడు, వాళ్లు
నమ్మలేకపోయేవాళ్లు;
నా ముఖకాంతి వాళ్లకు అభ
యాన్నిచ్చేది.*
25 నేను వాళ్లకు ప్రధానుడిగా ఉండి నిర్దేశం
ఇచ్చేవాణ్ణి,
తన సైన్యాల మధ్య ఉన్న రాజులా
జీవిస్తూ,[e]
ఏడ్చేవాళ్లను ఓదార్చేవాణ్ణి.[f]

29:5 *లేదా “సేవకులు.” 29:8 *అక్ష., “దాక్కునేవాళ్లు.” 29:14 *లేదా “చేతుల్లేని నిలువుటంగీలా.”

29:18 *అక్ష., “గూటిలోనే.” 29:23 *కడవరి వానలు దాదాపు ఏప్రిల్ మధ్యలో మొదలయ్యేవి. అనుబంధం B15 చూడండి. 29:24 *లేదా “వాళ్లు నా ముఖకాంతిని పోగొట్టేవాళ్లు కాదు” అయ్యుంటుంది.

**29వ అధ్యా.**
a ద్వితీ 32:13
ద్వితీ 33:24
b రూతు 4:1
సామె 31:23
c నెహె 8:1
d లేవీ 19:32
e సామె 21:13
సామె 24:11
యాకో 1:27
f ద్వితీ 24:12, 13
g ద్వితీ 10:17, 18
h లూకా 14:13
యాకో 1:27
i సామె 29:7

**2వ వరుస**
a కీర్త 58:6
సామె 30:14
b ఆది 25:8
2రా 22:20
c యోబు 29:9
d కీర్త 72:6
సామె 16:15
e యోబు 1:3
f ప్రస 7:2

**30** “ఇప్పుడేమో నాకన్నా వయసులో
చిన్నవాళ్లు నన్ను చూసి
నవ్వుతున్నారు,[a]
నేను వాళ్ల తండ్రుల్ని నా మందను కాసే
కుక్కల దగ్గరికి కూడా రానిచ్చే
వాణ్ణి కాదు.
2 వాళ్ల చేతుల బలం వల్ల నాకేం లాభం?
వాళ్ల బలం నశించిపోయింది.
3 వాళ్లు పేదరికంతో, ఆకలితో క్షీణించి
పోయారు;
అప్పటికే పాడైపోయి నిర్జనంగా ఉన్న
స్థలంలో
ఇసుక నములుతున్నారు.
4 వాళ్లు పొదల్లో నుండి ఉప్పగా ఉండే
ఆకుల్ని పీక్కొని తింటారు;
తంగేడు చెట్ల వేర్లే వాళ్లకు ఆహారం.
5 వాళ్లు సమాజం మధ్య నుండి వెళ్లగొట్ట
బడుతున్నారు;[b]
ప్రజలు దొంగను చూసి అరిచినట్టు
వాళ్లను చూసి అరుస్తున్నారు.
6 వాళ్లు లోయల్లో,* నేల సందుల్లో,
బండ సందుల్లో నివసిస్తారు.
7 వాళ్లు పొదల మధ్య నుండి కేకలు
వేస్తారు,
ముళ్ల చెట్ల మధ్య పోగౌతారు.
8 బుద్ధిలేనివాళ్ల పిల్లల్లా, అనామ
కుల పిల్లల్లా
వాళ్లు దేశంలో నుండి తరిమేయబడ్డారు.
9 కానీ ఇప్పుడు వాళ్లు నన్ను ఎగతాళి
చేస్తూ పాటలు పాడుతున్నారు;[c]
నన్ను ఈసడించుకుంటున్నారు.*[d]
10 నన్ను అసహ్యించుకుంటూ నాకు
దూరంగా ఉంటున్నారు;[e]
నా ముఖం మీద ఉమ్మేయడానికి కూడా
వెనకాడట్లేదు.[f]
11 దేవుడు నా ఆయుధాల్ని తీసేసి* నన్ను
నిస్సహాయ స్థితిలో ఉంచాడు,
కాబట్టి నాతో వాళ్లు అడ్డూ అదుపూ
లేకుండా ప్రవర్తిస్తున్నారు.*
12 నా కుడివైపు వాళ్లు అల్లరిమూకలా
లేస్తున్నారు;
నన్ను పారిపోయేలా చేసి
నా దారిలో నాశనకరమైన అడ్డంకులు
పెడుతున్నారు.
13 వాళ్లు నా దారుల్ని పాడుచేసి,
నా ఆపదను పెద్దది చేస్తున్నారు,[a]
వాళ్లను ఆపేవాళ్లు ఎవరూ లేరు.*
14 గోడలోని పెద్ద పగులు గుండా వచ్చినట్టు
వాళ్లు వస్తున్నారు;
వినాశనం మధ్య కూడా నా మీదికి
దూసుకొస్తున్నారు.
15 భయం నన్ను ముంచెత్తుతోంది;
నా ఘనత గాలిలా కొట్టుకుపోతోంది,
నా రక్షణ మబ్బులా మాయమైపోతోంది.
16 ఇప్పుడు నా ప్రాణం వెళ్లిపోతోంది;[b]
నేను రోజూ బాధపడుతున్నాను.[c]
17 రాత్రివేళ నా ఎముకల్లో పొడిచినట్టు అని
పిస్తోంది;[d]
విపరీతమైన నొప్పి నన్ను
పట్టిపీడిస్తోంది.[e]
18 నా వస్త్రం గొప్పశక్తితో మెలితిప్ప
బడింది;*
అది మెడపట్టీలా నాకు ఊపిరాడకుండా
చేస్తోంది.
19 దేవుడు నన్ను బురద గుంటలోకి
తోసేశాడు;
నేను ధూళిలా, బూడిదలా
అయిపోయాను.
20 నేను సహాయం కోసం నీకు మొర
పెడుతున్నాను, కానీ నువ్వు జవా
బివ్వట్లేదు;[f]
నేను నిల్చున్నాను, కానీ నువ్వు కేవలం
చూస్తూ ఉన్నావు.

30:6 *లేదా “వాగుల దగ్గర.” 30:9 *లేదా “నా మీద సామెత చెప్పుకుంటున్నారు.” 30:11 *అక్ష., “నా వింటి తాడును వదులు చేసి.”

30:11 *లేదా “కళ్లెం వదిలించుకుంటున్నారు.” 30:13 *లేదా “ఎవరూ వాళ్లకు సహాయం చేయట్లేదు” అయ్యుంటుంది. 30:18 *లేదా “నా కష్టాల తీవ్రత వల్ల నేను వికారంగా తయారయ్యాను” అయ్యుంటుంది.

30వ అధ్యా.
a యోబు 12:4
b ఆది 4:12; కీర్త 109:10; దాని 4:25
c కీర్త 69:12; విలా 3:14
d యోబు 17:6
e యోబు 19:13
f సం 12:14; ద్వితీ 25:9; యెష 50:6; మత్త 27:30

2వ వరుస
a యోబు 16:2; కీర్త 69:26
b కీర్త 22:14
c యోబు 10:15
d కీర్త 6:2
e యోబు 2:8, 13; యోబు 7:4
f యోబు 19:7; కీర్త 22:2

21 నువ్వు మారిపోయి, నాతో క్రూరంగా
ప్రవర్తిస్తున్నావు;[a]
నీ చేతి బలమంతా ఉపయోగించి నా
మీద దాడిచేస్తున్నావు.
22 నువ్వు నన్ను పైకి లేపి, గాలికి కొట్టుకు
పోయేలా చేస్తున్నావు;
తర్వాత తుఫానుతో నన్ను అల్లాడిపో
యేలా* చేస్తున్నావు.
23 నువ్వు నన్ను మరణానికి అప్పగిస్తావని,
సజీవులందరూ కలుసుకునే ఇంటికి తీసు
కెళ్తావని నాకు తెలుసు.
24 అయితే విపత్తు సమయంలో సహాయం
కోసం మొరపెట్టే నిస్సహాయుణ్ణి
ఎవ్వరూ పూర్తిగా నాశనం చేయరు.[b]
25 కష్టాల్లో ఉన్నవాళ్ల కోసం నేను ఏడ్వలేదా?
పేదవాళ్ల కోసం దుఃఖపడలేదా?[c]
26 నేను మంచిని ఆశిస్తే చెడు జరిగింది;
వెలుగు కోసం ఎదురుచూస్తే చీకటి
వచ్చింది.
27 నాలో అలజడి తగ్గలేదు;
కష్టాలతో నిండిన రోజులు నాకు ఎదు
రయ్యాయి.
28 నేను చీకట్లో నడుస్తున్నాను;[d] సూర్యుని
వెలుగు లేదు.
నేను సమాజంలో లేచి, సహాయం కోసం
మొరపెడుతున్నాను.
29 నేను నక్కలకు సహోదరుణ్ణి అయ్యాను,
నిప్పుకోళ్లకు సహచరుణ్ణి అయ్యాను.[e]
30 నా చర్మం నల్లబడి రాలిపోయింది;[f]
వేడి* వల్ల నా ఎముకలు మండు
తున్నాయి.
31 నా వీణ* కేవలం శోక స్వరం వినిపించ
డానికి,
నా పిల్లనగ్రోవి# ఏడుపు శబ్దం చేయ
డానికి ఉపయోగపడుతున్నాయి.

30:22 *లేదా "కరిగిపోయేలా" అయ్యుంటుంది. 30:30 *లేదా "జ్వరం" అయ్యుంటుంది. 30:31 *ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు. #లేదా "సన్నాయి."

# 31

"నేను నా కళ్లతో ఒప్పందం* చేసు
కున్నాను.[a]
కన్యను నేనెలా తప్పుడు దృష్టితో చూడ
గలను?
2 అలా చూస్తే, పైనున్న దేవుని నుండి నేను
పొందే ప్రతిఫలం ఏంటి?
ఉన్నత స్థలంలో ఉన్న సర్వశక్తిమంతుడు
నాకిచ్చే స్వాస్థ్యం ఏంటి?
3 తప్పుచేసేవాడి మీదికి ఆపద,
హానిచేసేవాళ్ల మీదికి విపత్తు
వస్తుంది కదా.[b]
4 ఆయన నా దారుల్ని చూస్తున్నాడు,[c]
నా అడుగులన్నిటినీ లెక్కపెడుతున్నాడు.
5 నేనెప్పుడైనా అసత్య మార్గంలో*
నడిచానా?
నా పాదాలు మోసం చేయడానికి పరు
గెత్తాయా?[d]
6 దేవుడు నన్ను సరైన త్రాసులో
కొలవాలి;[e]
అప్పుడు ఆయన నా యథార్థతను
గుర్తిస్తాడు.[f]
7 నా అడుగులు సరైన దారి నుండి పక్కకు
మళ్లితే,[g]
నా హృదయం నా కళ్లను అనుసరించి
ఉంటే,[h]
నా చేతులు అపవిత్రమై ఉంటే,
8 నేను విత్తిన దాన్ని వేరేవాళ్లు తినాలి,[i]
నేను నాటే మొక్కలు* పెరికేయబడాలి.
9 నా హృదయం పర స్త్రీని కోరుకొని
ఉంటే,[j]
నేను నా పొరుగువాని తలుపు దగ్గర
కాచుకొని ఉంటే,[k]
10 నా భార్య వేరే అతని తిరుగలి విసరాలి,
వేరేవాళ్లు ఆమెతో లైంగిక సంబంధం
పెట్టుకోవాలి.[l]
11 ఎందుకంటే అది అవమానకరమైన
ప్రవర్తన,

31:1 *లేదా "నిబంధన." 31:5 *లేదా "నిజాయితీలేని వాళ్లతో" అయ్యుంటుంది. 31:8 *లేదా "నా వంశస్థులు."

30వ అధ్యా.
a యోబు 7:20 యోబు 19:6
b యోబు 13:25
c సామె 14:21 సామె 14:31 సామె 19:17
d కీర్త 38:6 కీర్త 42:9 కీర్త 43:2
e మీకా 1:8
f యోబు 7:5 విలా 4:8

2వ వరుస

31వ అధ్యా.
a సామె 6:25, 26 మత్త 5:28
b యోబు 20:26-29 కీర్త 73:3, 18 సామె 10:29
c ఆది 16:13 2ది 16:9 కీర్త 139:3 సామె 5:21 యిర్మీ 32:19
d సామె 6:16, 18
e 1స 2:3
f యోబు 2:3 యోబు 27:5 కీర్త 7:8
g యిర్మీ 10:23
h సం 15:39 ప్రస 11:9 యెహె 6:9 మత్త 5:29 1యో 2:16
i లేవీ 26:16
j యోబు 31:1 మత్త 5:28
k యోబు 24:15
l 2స 12:9, 11 యిర్మీ 8:10

న్యాయమూర్తుల చేత శిక్ష పొందాల్సిన
తప్పు.[a]
12 మింగేసి, నాశనం చేసే అగ్నిలా[b]
అది నా పంట అంతటినీ వేర్లతో సహా
దహించేస్తుంది.
13 నా సేవకులు, సేవకురాళ్లు నా మీద
ఫిర్యాదు చేసినప్పుడు
నేను వాళ్లకు న్యాయం చేయకపోయుంటే,
14 దేవుడు లేచినప్పుడు* నేను ఏం
చేయగలను?
ఆయన లెక్క అడిగినప్పుడు ఏం జవాబు
చెప్పగలను?[c]
15 తల్లి గర్భంలో నన్ను తయారుచేసిన
వ్యక్తే వాళ్లను కూడా తయారుచే
శాడు కదా?[d]
పుట్టకముందు* మమ్మల్ని రూపొందిం
చింది ఒక్కడే కదా?[e]
16 నేను పేదవాళ్లకు వాళ్లు కోరుకున్నది
ఇవ్వకపోయుంటే,[f]
విధవరాలి కళ్లను క్షీణింపజేసివుంటే;[g]
17 నా ఆహారాన్ని అనాథలతో
పంచుకోకుండా నేనొక్కడినే
తినివుంటే;[h]
18 (ఎందుకంటే, నా బాల్యం నుండి అనాథ*
నాతోపాటే పెరిగాడు, నేనే వాడికి
తండ్రిలా ఉన్నాను,
నేను నా చిన్నప్పటి# నుండి విధవరా
లికి△ సహాయం చేస్తూ వచ్చాను.)
19 ఎవరైనా బట్టలు లేక చలిలో నశించిపో
వడం గానీ,
పేదవాడికి కప్పుకోవడానికి ఏమీ లేక
పోవడం గానీ చూసి నేను సహాయం
చేయకపోయుంటే;[i]
20 అతను నా గొర్రెల ఉన్నితో వెచ్చదనం
పొంది నన్ను
దీవించకపోయుంటే;[j]

31:14 *లేదా “నాకు ఎదురైనప్పుడు.” 31:15 *అక్ష., “తల్లి గర్భంలో.” 31:18 *అక్ష., “అతను.” #అక్ష., “నా తల్లి గర్భంలో.” △అక్ష., “ఆమెకు.”

21 నగర ద్వారం[a] దగ్గర నా సహాయం
అవసరమైన* అనాథను
నేను బెదిరించివుంటే;[b]
22 నా భుజం పడిపోవాలి,
నా మోచేయి విరిగిపోవాలి.
23 ఎందుకంటే, నేను దేవుడు విపత్తు
తెస్తాడని భయపడ్డాను,
నేను ఆయన ఘనత ముందు నిలబడలే
కపోయాను.
24 నేను బంగారాన్ని నమ్ముకొనివుంటే,
‘నన్ను కాపాడేది నువ్వే!’ అని మేలిమి
బంగారంతో అనివుంటే;[c]
25 నా గొప్ప సంపదల్ని బట్టి,
నేను సంపాదించిన విస్తారమైన ఆస్తుల్ని
బట్టి గొప్పలు చెప్పుకొనివుంటే;[d]
26 సూర్యుడు* ప్రకాశించడం గానీ
చంద్రుడు తన వైభవంతో కదలడం
గానీ చూసి[e]
27 నా హృదయం లోలోపల ప్రలోభా
నికి గురై,
వాటిని పూజిస్తూ నేను నా చేతిని ముద్దు
పెట్టుకొని ఉంటే;[f]
28 అది న్యాయమూర్తుల చేత శిక్ష
పొందాల్సిన తప్పు,
ఎందుకంటే, నేను పైనున్న సత్యదేవుణ్ణి
తిరస్కరించినట్టే.
29 నా శత్రువు నాశనాన్ని చూసి నేనెప్పు
డైనా సంతోషించానా?[g]
అతనికి కీడు జరిగిందని సంబరపడ్డానా?
30 అతను చనిపోవాలని శపిస్తూ
నా నోటితో నేనెప్పుడూ
పాపం చేయలేదు.[h]
31 నా డేరాలోని వాళ్లు నా గురించి,
‘అతని ఆహారంతో* తృప్తి చెందని వాళ్లె
వరు’ అని అనలేదా?[i]
32 పరదేశులెవ్వరూ రాత్రి బయట గడ
పాల్సిన అవసరం రాలేదు;[j]

31:21 *లేదా “నాకున్న మద్దతును చూసుకుని” అయ్యుంటుంది. 31:26 *అక్ష., “వెలుగు.” 31:31 *అక్ష., “మాంసంతో.”

**31వ అధ్యా.**
a ఆది 38:24
లేవీ 20:10
b సామె 6:25-27
సామె 7:27
c సామె 22:22, 23
యెష 10:1-3
d యోబు 34:19
సామె 14:31
సామె 22:2
మలా 2:10
e కీర్త 139:16
f ద్వితీ 15:7, 8
g ద్వితీ 10:18
సామె 28:27
h యెహె 18:5, 7
యాకో 1:27
1యో 3:17
i యెష 58:7
లూకా 3:11
యాకో 2:15, 16
j ద్వితీ 24:13

**2వ వరుస**
a సామె 31:23
b సామె 14:21
c కీర్త 49:6, 7
1తి 6:17
d ద్వితీ 8:17, 18
ఎస్తే 5:11
కీర్త 62:10
సామె 11:28
e ద్వితీ 4:19
f ద్వితీ 11:16
g సామె 17:5
సామె 24:17, 18
h మత్త 5:44
రోమా 12:14
i ఆది 18:5
రోమా 12:13
j ఆది 19:1, 3
హెబ్రీ 13:2
1పే 4:9

నేను ప్రయాణికుల కోసం నా ఇంటి తలు
పులు తెరిచే ఉంచాను.
33 నా వస్త్రపు జేబులో నా తప్పును
దాచిపెట్టి,
వేరేవాళ్లలా నా అపరాధాల్ని కప్పిపుచ్చ
డానికి ఎప్పుడైనా ప్రయత్నించానా?[a]
34 పెద్ద గుంపుకు భయపడిపోయి,
లేక వేరే కుటుంబాలు నీచంగా చూస్తాయే
మోనని బెదిరిపోయి,
ఏమీ మాట్లాడకుండా ఇంట్లోనే ఉండి
పోయానా?
35 ఎవరైనా నా మాటలు వింటే బావుండు![b]
నేను అన్న మాటలన్నీ నిజమని సంతకం
పెడతాను.
సర్వశక్తిమంతుడు నాకు జవాబివ్వాలి![c]
నన్ను నిందించే వ్యక్తి నా మీది ఆరోప
ణల్ని దస్తావేజులో రాస్తే బావుండు!
36 నేను దాన్ని నా భుజం మీద మోస్తాను,
నా తల మీద కిరీటంలా పెట్టుకుంటాను.
37 నేను వేసిన ప్రతీ అడుగుకు ఆయనకు
లెక్క చెప్తాను;
అధిపతిలా ధైర్యంగా ఆయన ముందుకు
వెళ్తాను.
38 నా భూమే నాకు వ్యతిరేకంగా
మొరపెడితే,
దాని చాళ్లన్నీ కలిసి ఏడిస్తే;
39 నేను ఏమీ చెల్లించకుండానే దాని ఫలాన్ని
తినివుంటే,[d]
లేదా దాని యజమానుల్ని బాధపెట్టి
ఉంటే;[e]
40 గోధుమలకు బదులు ముళ్ల చెట్లు,
బార్లీకి బదులు దుర్వాసన వచ్చే కలుపు
మొక్కలు మొలవాలి.”
ఇక్కడితో యోబు మాటలు
పూర్తయ్యాయి.

32 యోబు తన దృష్టిలో తాను నీతిమం
తుణ్ణి అనుకోవడం చూసి[f] ఆ ముగ్గురు
అతనికి జవాబిచ్చే ప్రయత్నం మానుకున్నారు.
2 అయితే రాము వంశస్థుడూ, బూజీయుడూ[g]
అయిన బరకెయేలు కుమారుడు ఎలీహుకు
చాలా కోపం వచ్చింది. దేవుణ్ణి కాకుండా
తనను నీతిమంతునిగా నిరూపించుకోవడానికి
ప్రయత్నించినందుకు[a] యోబు మీద అతని
కోపం రగులుకుంది. 3 యోబు ముగ్గురు సహ
చరులు జవాబు ఇవ్వలేకపోయినందుకు, దేవుణ్ణి
చెడ్డవాడని ప్రకటించినందుకు వాళ్ల మీద కూడా
అతనికి చాలా కోపం వచ్చింది.[b] 4 వాళ్లు తన
కన్నా వయసులో పెద్దవాళ్లు కాబట్టి,[c] యోబు
మాట్లాడడం పూర్తయ్యేవరకు ఎలీహు వేచి
వున్నాడు. 5 ఆ ముగ్గురూ బదులు చెప్పలేక
పోవడం చూసి ఎలీహు కోపం మండుకుంది.
6 దాంతో బూజీయుడైన బరకెయేలు కుమా
రుడు ఎలీహు మాట్లాడడం మొదలుపెట్టి ఇలా
అన్నాడు:
“నేను వయసులో చిన్నవాణ్ణి,
మీరు పెద్దవాళ్లు.[d]
అందుకే మీ మీద గౌరవంతో మధ్యలో
మాట్లాడలేదు,[e]
నాకు తెలిసింది మీకు చెప్పే సాహసం
చేయలేదు.
7 ‘వృద్ధులు మాట్లాడాలి,
పెద్ద వయసువాళ్లు తెలివిని ప్రకటించాలి’
అని నేను అనుకున్నాను.
8 కానీ దేవుడిచ్చే పవిత్రశక్తి వల్లే,
సర్వశక్తిమంతుని ఊపిరి వల్లే
మనుషులకు అవగాహన వస్తుంది.[f]
9 కేవలం వయసు వల్లే ఒక వ్యక్తి తెలివి
గలవాడు అవ్వడు,
సరైనదేదో అర్థం చేసుకోగలిగేది వృద్ధులు
మాత్రమే కాదు.[g]
10 కాబట్టి నేను ఏమంటున్నానంటే,
‘నేను చెప్పేది వినండి,
నేను కూడా నాకు తెలిసింది చెప్తాను.’
11 ఇదిగో! నేను మీ మాటల కోసం ఎదురు
చూశాను;
మాట్లాడేందుకు మీకు మాటలు దొరికే
వరకు[h]
మీ తర్కాన్ని వింటూ వచ్చాను.[i]
12 నేను మీ మాటల్ని జాగ్రత్తగా
విన్నాను,

**31వ అధ్యా.**
a ఆది 3:8
సామె 28:13
అపొ 5:8
b యోబు 19:7
c యోబు 13:22
d యాకో 5:4
e 1రా 21:15

**32వ అధ్యా.**
f యోబు 6:29
యోబు 27:6
g ఆది 22:20, 21

**2వ వరుస**
a యోబు 10:2, 3
b నిర్గ 20:7
యోబు 4:18-20
యోబు 22:2, 3
యోబు 25:5, 6
యోబు 42:8
c లేవీ 19:32
d యోబు 15:10
e 1తి 5:1
1పే 5:5
f 1రా 3:12
1రా 4:29
యోబు 35:11
సామె 2:6
ప్రస 2:26
దాని 1:17
మత్త 11:25
యాకో 1:5
g కీర్త 119:100
ప్రస 4:13
h సామె 15:28
i యాకో 1:19

కానీ మీలో ఎవ్వరూ యోబును సరిదిద్ద
లేకపోయారు,*
అతని వాదనలకు జవాబు ఇవ్వలేక
పోయారు.
13 కాబట్టి, 'మేమే తెలివిగలవాళ్లం;
మనిషి కాదు దేవుడే అతన్ని గద్దిస్తాడు'
అని అనకండి.
14 అతను వాదించింది నాతో కాదు,
కాబట్టి మీ వాదనలతో నేను అతనికి
జవాబివ్వను.
15 వాళ్లు భయపడిపోయారు, వాళ్ల దగ్గర
ఇక జవాబులు లేవు;
చెప్పడానికి వాళ్ల దగ్గర ఏమీలేదు.
16 నేను ఎదురుచూశాను, కానీ వాళ్లు
మాట్లాడట్లేదు;
ఏ జవాబూ చెప్పలేక ఊరికే నిలబడ్డారు.
17 కాబట్టి నేనూ జవాబిస్తాను;
నాకు తెలిసింది చెప్తాను,
18 ఎందుకంటే నా నోరు మాటలతో నిండి
ఉంది;
పవిత్రశక్తి* నన్ను బలవంతపెడుతోంది.
19 నా అంతరంగం మూసేసిన తిత్తిలోని
ద్రాక్షారసంలా,
పిగిలిపోవడానికి సిద్ధంగా ఉన్న కొత్త
ద్రాక్షారస తిత్తుల్లా ఉంది.[a]
20 నన్ను మాట్లాడనివ్వండి, అప్పుడే నాకు
కాస్త నెమ్మదిగా ఉంటుంది!
నా పెదాలు తెరిచి నేను జవాబిస్తాను.
21 నేను ఎవరి మీదా పక్షపాతం
చూపించను;[b]
ఏ మనిషినీ పొగడ్తలతో ముంచెత్తను,
22 అలా పొగడడం నాకు రాదు;
ఒకవేళ నేనలా చేస్తే, నా సృష్టికర్త నన్ను
త్వరగా నాశనం చేస్తాడు.

33 "యోబూ, దయచేసి నా మాటలు
ఆలకించు;
నేను చెప్పే ప్రతీది విను.

32:12 *లేదా "తప్పని నిరూపించలేకపోయారు."
32:18; 33:4 *పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి.

32వ అధ్యా.
a మత్త 9:17
b లేవీ 19:15
సామె 24:23
యాకో 3:17

2వ వరుస

33వ అధ్యా.
a మత్త 12:34
లూకా 6:45
b కీర్త 119:73
c ఆది 2:7
ప్రస 12:7
అపొ 17:25
d ఆది 2:7
e యోబు 10:7
యోబు 16:16, 17
యోబు 23:11
f యోబు 29:14
g యోబు 13:24
యోబు 16:9
యోబు 19:11
h యోబు 13:27
యోబు 14:16
యోబు 31:4
i యోబు 12:13
కీర్త 8:4
యెష 40:25
యెష 55:9
j యెష 45:9
రోమా 9:20

2 దయచేసి చూడు! నేను నా నోరు
తెరవాలి;
నా నాలుక మాట్లాడాలి.
3 నా మాటలు నా హృదయంలోని
నిజాయితీని చూపిస్తాయి,[a]
నా పెదాలు నాకు తెలిసినదాన్ని ఉన్న
దున్నట్టు చెప్తాయి.
4 దేవుని పవిత్రశక్తే* నన్ను తయారు
చేసింది,[b]
సర్వశక్తిమంతుని ఊపిరే నాకు
జీవాన్నిచ్చింది.[c]
5 నువ్వు నాకు జవాబివ్వగలిగితే ఇవ్వు;
నీ వాదనల్ని నా ముందు వినిపించు,
సిద్ధంగా ఉండు.
6 చూడు! సత్యదేవుని ముందు నేను కూడా
నీలాంటివాణ్ణే;
నేను కూడా బంకమట్టి నుండే తయారు
చేయబడ్డాను.[d]
7 కాబట్టి నువ్వు ఏ విషయంలోనూ నాకు
భయపడాల్సిన అవసరం లేదు,
నా మాటలు నిన్ను నలగ్గొట్టవు.
8 అయితే నువ్వు ఈ మాటలు అనడం
నేను విన్నాను,
అవును, నువ్వు ఇలా అంటూ ఉన్నావు:
9 'నేను పవిత్రుణ్ణి, నాలో ఏ
అపరాధం లేదు;[e]
నేను శుద్ధుణ్ణి, నేను ఏ తప్పూ
చేయలేదు.[f]
10 అయినా ఎందుకో దేవుడు నన్ను వ్యతిరే
కిస్తున్నాడు;
నన్ను తన శత్రువులా చూస్తున్నాడు.[g]
11 నా పాదాల్ని బొండలో బిగిస్తున్నాడు;
నా మార్గాలన్నిటినీ క్షుణ్ణంగా పరిశీ
లిస్తున్నాడు.'[h]
12 కానీ నువ్వలా అనడం సరికాదు, కాబట్టి
నేను నీకు జవాబిస్తాను:
దేవుడు మనిషి కన్నా చాలాచాలా
గొప్పవాడు.[i]
13 నువ్వు ఎందుకు ఆయన మీద ఫిర్యాదు
చేస్తున్నావు?[j]

నువ్వు మాట్లాడిన మాటలన్నిటికీ
ఆయన జవాబు ఇవ్వలేదనా?[a]
14 దేవుడు ఒకసారి మాట్లాడతాడు, రెండు
సార్లు మాట్లాడతాడు,
కానీ ఎవ్వరూ పట్టించుకోరు;
15 కలలో, రాత్రి వచ్చే దర్శనంలో,[b]
ప్రజలు తమ పరుపు మీద పడుకొని
గాఢనిద్రలో ఉన్నప్పుడు ఆయన మాట్లా
డతాడు.
16 అప్పుడు ఆయన వాళ్ల చెవులు
తెరుస్తాడు,[c]
తాను వాళ్లకు ఇచ్చిన ఉపదేశాన్ని ధృవీక
రిస్తాడు.*
17 మనిషిని తప్పులు చేయకుండా ఆప
డానికి,[d]
గర్వం నుండి అతన్ని కాపాడడానికి ఆయ
నలా చేస్తాడు.[e]
18 దేవుడు అతన్ని* గోతిలోకి# పోకుండా
ఆపుతాడు,[f]
ఖడ్గం△ వల్ల నశించిపోకుండా అతని
ప్రాణాన్ని కాపాడతాడు.
19 ఒకవ్యక్తి నొప్పితో మంచం మీద పడుకు
న్నప్పుడు,
అనుక్షణం తన ఎముకల్లో బాధ అను
భవిస్తున్నప్పుడు కూడా ఏదోక పాఠం
నేర్చుకుంటాడు.
20 ఆ సమయంలో అతను రొట్టెను అసహ్యిం
చుకుంటాడు,
చివరికి శ్రేష్ఠమైన ఆహారాన్ని కూడా
తిరస్కరిస్తాడు.[g]
21 అతను పూర్తిగా బక్కచిక్కిపోతాడు,
అతని ఎముకలు బయటికి కనిపిస్తాయి.
22 అతను* గోతికి# దగ్గరౌతాడు;
అతని ప్రాణం హంతకుల్ని సమీపిస్తుంది.
23 అయితే అతనికి ఒక సందేశకుడు*
ఉంటే,
వెయ్యిమందిలో అతని పక్షాన వాదించే
వాడు ఒకడు ఉండి
ఏది సరైనదో అతనికి చెప్తే,
24 దేవుడు అతని మీద దయ చూపించి,
ఇలా అంటాడు:
'గోతిలోకి#[a] వెళ్లకుండా అతన్ని ఆపండి!
అతని కోసం నాకు విమోచన క్రయ
ధనం*[b] దొరికింది!
25 అతని శరీరం* పిల్లల శరీరం కన్నా
ఆరోగ్యంగా ఉంటుంది;[c]
అతనికి తన యౌవన బలం తిరి
గొస్తుంది.'[d]
26 అతను దేవునికి ప్రార్థిస్తాడు,[e] ఆయన
అతన్ని అంగీకరిస్తాడు,
అతను సంతోషంతో కేకలు వేస్తూ ఆయన
ముఖం చూస్తాడు,
అతను మళ్లీ తన దృష్టిలో నీతిమంతు
నిగా ఉండేలా చేస్తాడు.
27 అప్పుడు ఆ వ్యక్తి మనుషులకు ఇలా ప్రక
టిస్తాడు:*
'నేను పాపం చేశాను,[f] సరైనదాన్ని వక్రీక
రించాను,
కానీ నాకు తగిన శిక్ష పడలేదు.#
28 ఆయన నా ప్రాణాన్ని గోతిలోకి# వెళ్ల
కుండా కాపాడాడు,[g]
నేను* వెలుగును చూస్తాను.'
29 దేవుడు మనిషి విషయంలో రెండుసార్లు,
మూడుసార్లు ఇవన్నీ చేస్తాడు;
30 అలా అతన్ని గోతి* నుండి వెనక్కి తీసు
కొస్తాడు,
అప్పుడతను జీవపు వెలుగును ఆనం
దిస్తాడు.[h]
31 యోబూ, నా మాటల్ని విను! శ్రద్ధగా
ఆలకించు!

33వ అధ్యా.
a యోబు 13:24
b సం 12:6
దాని 4:5
c యోబు 36:10
d ఆది 20:6, 7
మత్త 27:19
e దాని 4:24, 25
f ఆది 31:24
g కీర్త 107:17, 18

2వ వరుస
a యోబు 14:13
b యోబు 19:25
మత్త 20:28
c 2రా 5:14
d ద్వితీ 34:7
యోబు 42:16
కీర్త 103:3-5
e కీర్త 30:8
f 2స 12:13
కీర్త 32:5
సామె 28:13
లూకా 15:21
1యో 1:9
g కీర్త 19:14
యెష 38:17
h కీర్త 56:13

33:16 *అక్ష., "ముద్ర వేస్తాడు." 33:18 *లేదా "అతని ప్రాణాన్ని." 33:18, 24, 28 #లేదా "సమాధిలోకి." 33:18 △లేదా "ఆయుధం (విసిరే ఆయుధం)." 33:22 *లేదా "అతని ప్రాణం." #లేదా "సమాధికి."

33:23 *లేదా "దేవదూత." 33:24 *పదకోశం చూడండి. 33:25 *అక్ష., "మాంసం." 33:27 *అక్ష., "పాడతాడు." #లేదా "దానివల్ల నాకు వచ్చిందేమీ లేదు" అయ్యుంటుంది. 33:28 *లేదా "నా ప్రాణం." 33:30 *లేదా "సమాధి."

మౌనంగా ఉండు, నేను ఇంకా మాట్లా
డతాను.
32 నువ్వు ఏమైనా చెప్పాలనుకుంటే,
నాతో చెప్పు.
మాట్లాడు, ఎందుకంటే నువ్వు నిర్దోషివని
నేను రుజువు చేయాలనుకుం
టున్నాను.
33 చెప్పడానికి ఏమీ లేకపోతే,
నేను చెప్పేది విను;
మౌనంగా ఉండు, నేను నీకు తెలివిని
బోధిస్తాను."

34 ఎలీహు ఇంకా ఇలా అన్నాడు:
2 "తెలివిగల వాళ్లారా, నా
మాటలు వినండి;
జ్ఞానంగల వాళ్లారా, నేను చెప్పేది
ఆలకించండి.
3 నాలుక* ఆహారాన్ని రుచి చూసినట్టే,
చెవి మాటల్ని పరీక్షిస్తుంది.
4 ఏది సరైనదో, ఏది మంచిదో
మనం పరిశీలించి తెలుసుకుందాం.
5 యోబు ఇలా అన్నాడు: 'నేను నిర్దోషిని,
అయినా దేవుడు నాకు న్యాయం
చేయలేదు.[a]
6 నాకు రాబోయే తీర్పు విషయంలో నేను
అబద్ధాలాడతానా?
ఏ తప్పూ చేయకపోయినా నాకు మానని
గాయం అయ్యింది.'[b]
7 యోబు లాంటి మనిషి ఎవరైనా
ఉన్నారా?
అతను అవమానాల్ని నీళ్లలా తాగు
తున్నాడు.
8 అతను తప్పుచేసే వాళ్లతో ఉంటున్నాడు,
దుష్టులతో సహవాసం చేస్తున్నాడు.
9 అతను ఇలా అన్నాడు: 'దేవుణ్ణి సంతోష
పెట్టడానికి ప్రయత్నించడం వల్ల
మనిషికి ప్రయోజనం ఉండదు.'[c]
10 కాబట్టి అవగాహన గలవాళ్లారా, నేను
చెప్పేది వినండి:
సత్యదేవుడు చెడుగా ప్రవర్తించడం,
సర్వశక్తిమంతుడు తప్పుచేయడం
అసాధ్యం![a]
11 ఆయన వాళ్లవాళ్ల పనుల్ని బట్టి మనుషు
లకు ప్రతిఫలం ఇస్తాడు,[b]
వాళ్ల మార్గాల పర్యవసానాల్ని వాళ్లు
అనుభవించేలా చేస్తాడు.
12 ఈ మాట వాస్తవం, దేవుడు చెడు
చేయడు;[c]
సర్వశక్తిమంతుడు న్యాయాన్ని వక్రీక
రించడు.[d]
13 ఆయనకు భూమ్మీద అధికారం ఇచ్చింది
ఎవరు?
లోకమంతటి మీద ఆయన్ని నియమిం
చింది ఎవరు?
14 ఒకవేళ ఆయన వాళ్ల మీద దృష్టిపెట్టి,
వాళ్ల జీవశక్తిని,* ఊపిరిని వెనక్కి తీసేసు
కుంటే,[e]
15 మనుషులంతా ఒక్కపెట్టున తుడిచిపెట్టు
కుపోతారు,
మానవజాతి తిరిగి మట్టికి చేరుకుం
టుంది.[f]
16 కాబట్టి నీకు అవగాహన ఉంటే, దీనిమీద
మనసుపెట్టు;
నేను చెప్పేది శ్రద్ధగా ఆలకించు.
17 న్యాయాన్ని ద్వేషించే వ్యక్తి పరిపాలన
చేయగలడా?
నీతిగా నడుచుకునే శక్తిమంతుని మీద
నువ్వు నేరం మోపుతావా?
18 రాజుతో, 'నువ్వు పనికిమాలిన
వాడివి' అని,
ప్రముఖులతో, 'మీరు దుష్టులు' అని
అంటావా?[g]
19 దేవుడు అధిపతుల పట్ల పక్షపాతం
చూపించడు,
పేదవాళ్ల కన్నా ధనవంతుల్ని ఎక్కువగా
చూడడు,[h]
ఎందుకంటే వాళ్లంతా ఆయన
చేతుల పనే.[i]

34:3 * అక్ష., "అంగిలి."

34:14 * పదకోశంలో "రూ-ఆఖ్; న్యూమా" చూడండి.

**34వ అధ్యా.**
a యోబు 27:2
b యోబు 9:17, 18
c యోబు 35:3

**2వ వరుస**
a ఆది 18:25; ద్వితీ 32:4; 2ది 19:7; కీర్త 92:15; రోమా 9:14; హెబ్రీ 6:10
b కీర్త 62:12; సామె 24:12; యిర్మీ 32:19; యెహె 33:20; రోమా 2:6; 2కొ 5:10; గల 6:7; 1పే 1:17; ప్రక 22:12
c యాకో 1:13
d కీర్త 89:14
e కీర్త 104:29; ప్రస 12:7; అపొ 17:25
f ఆది 3:19; కీర్త 146:4
g నిర్గ 22:28; ప్రస 10:20
h ద్వితీ 10:17; అపొ 10:34; రోమా 2:11; ఎఫె 6:9
i సామె 22:2

20 వాళ్లు అర్ధరాత్రి[a] హఠాత్తుగా
చనిపోతారు;[b]
భయంకరంగా వణికిపోతూ ప్రాణాలు
విడుస్తారు;
చివరికి శక్తిమంతులు కూడా నశించి
పోతారు, కానీ మనుషుల
చేతుల్లో కాదు.[c]
21 ఎందుకంటే, దేవుని కళ్లు మనుషుల
మార్గాల మీద ఉన్నాయి,[d]
వాళ్ల అడుగులన్నిటినీ ఆయన గమ
నిస్తున్నాడు.
22 తప్పుచేసేవాళ్లు దాక్కోవడానికి
అంధకారం గానీ, కారుచీకటి గానీ లేవు.[e]
23 తీర్పు కోసం తన ముందుకు రావడానికి
దేవుడు ఏ మనిషికీ ఒక నియమిత
సమయం పెట్టలేదు.
24 విచారణ చేయాల్సిన అవసరం లేకుం
డానే ఆయన శక్తిమంతుల్ని నాశనం
చేస్తాడు,
వాళ్ల స్థానంలో వేరేవాళ్లను
నియమిస్తాడు.[f]
25 ఎందుకంటే, వాళ్లు ఏం చేస్తున్నారో ఆయ
నకు తెలుసు;[g]
రాత్రివేళ ఆయన వాళ్లను పడగొడతాడు,
వాళ్లు నాశనమౌతారు.[h]
26 అందరూ చూస్తుండగా, వాళ్ల చెడు
తనాన్ని బట్టి ఆయన
వాళ్లను శిక్షిస్తాడు.[i]
27 ఎందుకంటే, వాళ్లు ఆయన్ని అనుసరిం
చడం మానేశారు,[j]
ఆయన మార్గాల్లో దేన్నీ వాళ్లు పట్టిం
చుకోరు;[k]
28 వాళ్ల వల్ల పేదవాళ్లు ఆయనకు మొర
పెడుతున్నారు,
ఆయన ఆ నిస్సహాయుల మొర
వింటాడు.[l]
29 దేవుడు మౌనంగా ఉన్నప్పుడు, ఎవరు
ఆయన్ని తప్పుపట్టగలరు?
ఆయన తన ముఖం దాచుకున్నప్పుడు,
ఎవరు ఆయన్ని చూడగలరు?
అది ఒక దేశమైనా, మనిషైనా
అంతే.
30 భక్తిహీనులు* పరిపాలించకుండా
ఉండాలని,[a]
వాళ్లు ప్రజల కోసం ఉచ్చులు పన్నకుండా
ఉండాలని ఆయన అలా చేస్తాడు.
31 దేవునితో ఎవరైనా ఇలా అంటారా:
'నేను ఏ తప్పూ చేయకపోయినా నాకు
శిక్షపడింది;[b]
32 నేను చూడలేకపోయిన దాని గురించి
నాకు బోధించు;
నేను ఏదైనా తప్పు చేసివుంటే, దాన్ని
మళ్లీ చేయను.'
33 నువ్వు ఆయన తీర్పును తిరస్కరించి
నప్పుడు, నీ ఇష్టాయిష్టాల ప్రకారం
ఆయన నీకు ప్రతిఫలం ఇవ్వాలా?
నువ్వే తేల్చుకో.
నీకు బాగా తెలిసిందే చెప్పు.
34 అవగాహన గలవాళ్లు, నా మాటలు
వింటున్న తెలివిగలవాళ్లు
ఎవరైనా నాతో ఇలా అంటారు:
35 'యోబు జ్ఞానం లేకుండా మాట్లాడు
తున్నాడు,[c]
అతని మాటల్లో లోతైన
అవగాహన లేదు.'
36 యోబు పూర్తిగా పరీక్షించబడాలి,*
ఎందుకంటే, అతను దుష్టుల్లో ఒకడిలా
జవాబిస్తున్నాడు!
37 అతను తన పాపానికి తిరుగుబాటును
జతచేస్తున్నాడు;[d]
మన ముందు ఎగతాళిగా చప్పట్లు కొడు
తున్నాడు,
సత్యదేవుణ్ణి ఎన్నో మాటలు
అంటున్నాడు!"[e]

# 35
ఎలీహు ఇంకా ఇలా అన్నాడు:
2 "నువ్వు నిర్దోషివని నీకు అంత
నమ్మకమా?
'నేను దేవుని కన్నా నీతిమంతుణ్ణి' అని
అంటావా?[f]

34వ అధ్యా.
a నిర్గ 12:29
b కీర్త 73:3, 19
అపొ 12:21-23
c 1స 25:38
d ఆది 6:5
2ది 16:9
సామె 5:21
సామె 15:3
యిర్మీ 16:17
యిర్మీ 32:19
1పే 3:12
e కీర్త 139:11, 12
యెష 29:15
యిర్మీ 23:24
ఆమో 9:3
హెబ్రీ 4:13
f యోహా 21:26, 27
దాని 2:21
దాని 4:25
g హోషే 7:2
h 1స 4:17
దాని 5:30
i సం 12:10
j 1స 15:11
k కీర్త 28:5
l నిర్గ 22:22, 23
యాకో 5:4

2వ వరుస
a యోబు 13:16
యోబు 27:8
b దాని 9:7
రోమా 3:23
c యోబు 35:16
యోబు 38:2
యోబు 42:3
d యోబు 10:1
యోబు 19:6
e యోబు 35:2

35వ అధ్యా.
f యోబు 10:7
యోబు 16:16, 17
యోబు 34:5

34:30 *లేదా "మతభ్రష్టులు." 34:36 *లేదా "నా తండ్రీ, యోబు పరీక్షించబడాలి" అయ్యుంటుంది.

3 ఎందుకంటే నువ్వు, 'నేను నీతిగా
ఉండడం వల్ల నీకేం* ఉపయోగం?
నేను పాపం చేయకుండా ఉండడం వల్ల
నాకేమైనా మేలు జరిగిందా?' అని
అంటున్నావు.[a]
4 నేను నీకూ, నీతో ఉన్న
నీ సహచరులకూ[b] జవాబిస్తాను.
5 ఆకాశం వైపు తల ఎత్తి చూడు,
ఎంతో ఎత్తులో ఉన్న మేఘాల్ని
గమనించు.
6 నువ్వు పాపం చేస్తే, ఆయనకేం నష్టం?[c]
నీ అపరాధాలు ఎక్కువైతే,
ఆయనకేం బాధ?[d]
7 నువ్వు నీతిగా ఉంటే, ఆయనకు వచ్చే
దేంటి?
నీ నుండి ఆయన తీసుకునేదేంటి?[e]
8 నీ చెడుతనం వల్ల నీలాంటి మనుషులకే
నష్టం,
నీ నీతి వల్ల మనుషులకే ప్రయోజనం.
9 తీవ్రంగా బాధించబడినప్పుడు ప్రజలు
మొరపెడతారు;
శక్తిమంతుల అణచివేత* నుండి కాపాడ
మని వేడుకుంటారు.[f]
10 కానీ, 'దేవుడు ఎక్కడ? నా మహాగొప్ప
రూపకర్త ఎక్కడ?[g]
రాత్రివేళ పాటలు పాడేలా చేసే దేవుడు[h]
ఎక్కడ?' అని ఎవ్వరూ అనరు.
11 ఆయన, జంతువుల కన్నా మనకే ఎక్కువ
బోధిస్తున్నాడు;[i]
ఆకాశపక్షుల కన్నా మనకే ఎక్కువ
తెలివిని ఇస్తున్నాడు.
12 ప్రజలు మొరపెడుతున్నారు,
కానీ దుష్టుల గర్వాన్ని బట్టి[j] ఆయన
జవాబివ్వట్లేదు.[k]
13 నిజంగా, దేవుడు వ్యర్థమైన మొరను*
వినడు;[l]
సర్వశక్తిమంతుడు దాన్ని పట్టించుకోడు.
14 అలాంటప్పుడు, ఆయన నన్ను పట్టిం
చుకోవట్లేదని అంటున్న[a] నీ మొరను
ఎలా వింటాడు?
నీ వ్యాజ్యం ఆయన ముందు ఉంది,
కాబట్టి నువ్వు ఆత్రంగా ఆయన కోసం
వేచివుండాలి.[b]
15 ఎందుకంటే, ఆయన కోపంతో నిన్ను
లెక్క అడగలేదు;
నువ్వు ఆలోచించకుండా మాట్లాడిన
మాటల్ని పట్టించుకోలేదు.[c]
16 యోబు వ్యర్థంగా తన నోరు పెద్దగా
తెరుస్తున్నాడు;
జ్ఞానం లేకుండా ఎన్నెన్నో మాటలు
మాట్లాడుతున్నాడు."[d]

## 36 ఎలీహు ఇంకా ఇలా అన్నాడు:

2 "ఇంకాసేపు నేను చెప్పేది
ఓపిగ్గా విను,
దేవుని తరఫున నేను మాట్లాడాల్సింది
ఇంకా ఉంది.
3 నాకు తెలిసింది నేను సవివరంగా
చెప్తాను,
నన్ను తయారుచేసిన వ్యక్తి నీతిమంతు
డని ప్రకటిస్తాను.[e]
4 నా మాటలు అబద్ధం కాదు;
నువ్వు పరిపూర్ణ జ్ఞానం కలిగిన దేవుని[f]
ముందు ఉన్నావు.
5 దేవుడు చాలా శక్తిమంతుడు,[g]
ఆయన ఎవ్వర్నీ
తిరస్కరించడు;
ఆయన అవగాహనా* శక్తి చాలా
గొప్పది.
6 దుష్టుల ప్రాణాల్ని ఆయన
కాపాడడు,[h]
అయితే కష్టాల్లో ఉన్నవాళ్లకు న్యాయం
చేస్తాడు.[i]
7 నీతిమంతుల నుండి ఆయన తన కళ్లు
పక్కకు తిప్పుకోడు;[j]

35:3 *బహుశా దేవుణ్ణి సూచిస్తుంది. 35:9 *అక్ష., "బాహువు." 35:13 *లేదా "అబద్ధాన్ని."

36:5 *అక్ష., "హృదయం."

**35వ అధ్యా.**
a యోబు 9:22-24; కీర్త 73:13
b యోబు 2:11
c సామె 8:36; సామె 9:12
d సామె 19:3
e రోమా 11:35
f సామె 29:2
g యెష 51:12, 13; 1పే 4:19
h కీర్త 42:8; కీర్త 149:5; అపొ 16:25
i కీర్త 94:12; యెష 48:17
j 1పే 5:5
k కీర్త 18:41
l సామె 15:29; యెష 1:15; యిర్మీ 11:11

**2వ వరుస**
a యోబు 9:11
b కీర్త 37:5
c కీర్త 103:10-12
d యోబు 34:35; యోబు 38:2

**36వ అధ్యా.**
e ద్వితీ 32:4; కీర్త 11:7; కీర్త 139:14; దాని 9:14; ప్రక 15:3
f 1స 2:3; యోబు 37:16
g కీర్త 24:8; కీర్త 99:4; యిర్మీ 32:18
h కీర్త 9:17; కీర్త 68:2; 2పే 2:9
i కీర్త 10:14; కీర్త 140:12; సామె 22:22, 23
j కీర్త 33:18; కీర్త 34:15

వాళ్లను రాజులతో పాటు* సింహాసనం
మీద కూర్చోబెడతాడు,[a] వాళ్లు శాశ్వ
తంగా హెచ్చించబడతారు.
8 కానీ వాళ్లు సంకెళ్లతో బంధించబడి ఉంటే,
కష్టాల తాళ్లలో చిక్కుకొని ఉంటే,
9 వాళ్లు చేసిన పనిని,
గర్వంతో వాళ్లు చేసిన అపరాధాల్ని
వాళ్లకు తెలియజేస్తాడు.
10 దిద్దుబాటును వినేలా వాళ్ల చెవులు
తెరుస్తాడు,
చెడ్డపనులు మానేయమని చెప్తాడు.[b]
11 వాళ్లు లోబడి ఆయన్ని సేవిస్తే,
తమ జీవితకాలమంతా వర్ధిల్లుతారు,
వాళ్ల సంవత్సరాలు ఆహ్లాదకరంగా సాగి
పోతాయి.[c]
12 కానీ వాళ్లు లోబడకపోతే, కత్తి* చేత
నశిస్తారు,[d]
జ్ఞానం లేకుండా చనిపోతారు.
13 భక్తిహీనులు* లోపల కోపం పెట్టు
కుంటారు.
దేవుడు వాళ్లను బంధించినప్పుడు కూడా
వాళ్లు సహాయం కోసం మొరపెట్టరు.
14 వాళ్లు ఆలయ వేశ్యల*[e] మధ్య జీవితం
గడుపుతూ,#
చిన్నవయసులోనే చనిపోతారు.[f]
15 కానీ దీనులు కష్టాల్లో ఉన్నప్పుడు
ఆయన* వాళ్లను కాపాడతాడు;
వాళ్లు అణచివేతకు గురౌతున్నప్పుడు
వాళ్ల చెవులు తెరుస్తాడు.
16 ఆయన నిన్ను విపత్తు అంచు నుండి
దూరంగా,[g]
విశాలమైన స్థలంలోకి, ఎలాంటి ఆంక్షలూ
లేని చోటికి తీసుకెళ్తాడు;[h]
నీ బల్ల మీద కొవ్విన ఆహారం పెట్టి నీకు
ఊరట దయచేస్తాడు.[i]

36:7 *లేదా "రాజుల్ని" అయ్యుంటుంది. 36:12 *లేదా "ఆయుధం (విసిరే ఆయుధం)." 36:13 *లేదా "భ్రష్ట హృదయంగల వాళ్లు." 36:14 *లేదా "మగవేశ్యల." #లేదా "ముగిస్తూ" అయ్యుంటుంది. 36:15 *లేదా "దేవుడు."

36వ అధ్యా.
a కీర్త 78:70, 71 కీర్త 113:7, 8 యెష 9:7
b యోబు 18:30
c యిర్మీ 26:13
d యోబు 33:16-18 యెష 1:19, 20 రోమా 2:8
e 1రా 14:24
f కీర్త 55:23
g యెష 30:21
h కీర్త 18:19
i యెష 55:2

2వ వరుస
a సామె 2:22 యిర్మీ 25:31
b సామె 19:19 సామె 29:22
c యోబు 34:20 కీర్త 33:16 సామె 11:4
d హెబ్రీ 11:24, 25
e యెష 40:14
f యోబు 34:10 రోమా 9:14
g కీర్త 92:5 కీర్త 104:24
h నిర్గ 15:1
i కీర్త 145:3 కీర్త 148:13 ప్రక 15:3
j కీర్త 90:2 కీర్త 102:25-27 1తి 1:17 హెబ్రీ 1:10-12
k ఆది 2:6 ఆమో 5:8
l సామె 3:20 యెష 55:10 యిర్మీ 14:22

17 తర్వాత తీర్పు తీర్చబడి న్యాయం స్థాపించ
బడినప్పుడు,[a]
దుష్టుల మీదికి వచ్చిన తీర్పును బట్టి
నువ్వు సంతృప్తి చెందుతావు.
18 అయితే జాగ్రత్త, కోపంతో నువ్వు ద్వేషం
పెంచుకుని చెడుగా ప్రవర్తించకు,*[b]
పెద్దపెద్ద లంచాల వల్ల తప్పుదారి పట్టకు.
19 సహాయం కోసం నువ్వు పెట్టే మొర గానీ,
నువ్వు చేసే తీవ్రమైన ప్రయత్నాలు గానీ
విపత్తు నుండి నిన్ను కాపాడతాయా?[c]
20 ప్రజలు తమ స్థలాల నుండి
కనుమరుగైపోయే
రాత్రి కోసం ఎదురుచూడకు.
21 చెడు మార్గంలోకి వెళ్లే బదులు,
కష్టాలు సహించడాన్నే ఎంచుకో.[d]
22 చూడు! దేవుడు తన శక్తిని బట్టి హెచ్చిం
చబడుతున్నాడు;
ఆయన లాంటి ఉపదేశకుడు ఎవరు?
23 ఆయన మార్గాన్ని నిర్దేశించింది*
ఎవరు?[e]
'నువ్వు చేసింది తప్పు' అని ఆయనతో
అన్నది ఎవరు?[f]
24 ఆయన పనుల్ని ఘనపర్చడం
మర్చిపోకు,[g]
ప్రజలు వాటి గురించి పాటలు పాడారు.[h]
25 మానవజాతి అంతా వాటిని చూసింది,
మనుషులు దూరం నుండి వాటిని గమ
నిస్తున్నారు.
26 అవును, మనం గ్రహించగలిగే దానికన్నా
దేవుడు చాలా గొప్పవాడు;[i]
ఆయన సంవత్సరాల్ని లెక్కపెట్టడం
అసాధ్యం.[j]
27 ఆయన నీటి బిందువుల్ని పైకి
చేదుతాడు;[k]
అవి ఘనీభవించి వర్షంలా మారతాయి;
28 మేఘాలు వాటిని కుమ్మరిస్తాయి;[l]
అవి మనుషుల మీద జల్లులా
కురుస్తాయి.

36:18 *లేదా "ఎగతాళిగా చప్పట్లు కొట్టకు." 36:23 *లేదా "విమర్శించింది; లెక్క అడిగింది" అయ్యుంటుంది.

29 మబ్బుల పొరల్ని, ఆయన డేరా*[a] నుండి
వచ్చే ఉరుముల్ని
ఎవరైనా అర్థం చేసుకోగలరా?
30 ఆయన తన మెరుపుల్ని*[b] దానిమీద
ఎలా పరుస్తున్నాడో,
సముద్రపు అడుగుభాగాన్ని ఎలా కప్పు
తున్నాడో చూడు.
31 వీటితో ఆయన దేశదేశాల ప్రజల
ప్రాణాలు కాపాడుతున్నాడు;*
వాళ్లకు సమృద్ధిగా ఆహారం ఇస్తున్నాడు.[c]
32 ఆయన తన చేతులతో మెరుపుల్ని
కప్పుతాడు,
వాటిని లక్ష్యం మీదికి పంపిస్తాడు.[d]
33 ఆయన ఉరుము ఆయన గురించి
చెప్తుంది,
పశువులు కూడా ఎవరు వస్తున్నారో*
చెప్తాయి.

37 "ఇప్పుడు నా గుండె దడదడ
లాడుతోంది,
అది వేగంగా కొట్టుకుంటోంది.
2 ఆయన స్వర గర్జనను,
ఆయన నోటి నుండి వచ్చే ఉరుము
శబ్దాన్ని శ్రద్ధగా వినండి.
3 ఆయన దాన్ని ఆకాశమంతటి కింద విని
పించేలా చేస్తాడు,
తన మెరుపుల్ని భూమి అంచుల వరకు
పంపిస్తాడు.[e]
4 తర్వాత గర్జించినట్టు శబ్దం వినిపిస్తుంది;
ఆయన గంభీరమైన స్వరంతో గర్జిస్తాడు,[f]
ఆయన స్వరం వినిపిస్తుండగా మెరుపులు
మెరుస్తూనే ఉంటాయి.
5 దేవుడు అద్భుతమైన రీతిలో తన
స్వరంతో గర్జిస్తాడు;[g]
మన అవగాహనకు అంతుచిక్కని గొప్ప
గొప్ప పనులు చేస్తాడు.[h]
6 ఆయన, 'నేలమీద పడు' అని
మంచుతో,[a]
'జోరుగా కురువు' అని కుండపోత
వర్షంతో అంటాడు.[b]
7 దేవుడు వాళ్ల పనులన్నీ ఆగిపోయేలా
చేస్తాడు.*
మనుషులందరూ తన పనిని తెలుసు
కోవాలని ఆయన అలా చేస్తాడు.
8 అడవి జంతువులు తమ గుహల్లోకి వెళ్లి
పోతాయి,
తమ విశ్రాంతి స్థలాల్లో ఉండిపోతాయి.
9 తుఫాను గాలి దానిచోటు నుండి బయల్దే
రుతుంది,[c]
ఉత్తర గాలులు[d] చలిని తీసుకొస్తాయి.
10 దేవుని శ్వాస వల్ల మంచు తయారౌ
తుంది,[e]
విస్తారమైన జలాలు గడ్డకడతాయి.[f]
11 ఆయన, తేమతో మేఘాలు బరువెక్కేలా
చేస్తాడు;
మేఘాల్లో తన మెరుపుల్ని వ్యాపింప
జేస్తాడు;[g]
12 ఆయన నిర్దేశించిన చోటికి అవి గిరగిరా
తిరుగుతూ వెళ్తాయి;
భూమంతటి పైన ఆయన ఆజ్ఞాపించిన
ప్రతీదాన్ని నెరవేరుస్తాయి.[h]
13 శిక్షించడానికి,[i] నేలను తడపడానికి లేదా
తన విశ్వసనీయ ప్రేమ చూపించడానికి
ఆయన వాటిని ఉపయోగిస్తాడు.[j]
14 యోబూ, ఇది విను;
మనసుపెట్టి దేవుని అద్భుతమైన పనుల
గురించి జాగ్రత్తగా ఆలోచించు.[k]
15 దేవుడు మేఘాల్ని ఎలా నియంత్రిస్తాడో,*
తన మేఘంలో నుండి మెరుపుల్ని ఎలా
పుట్టిస్తాడో నీకు తెలుసా?
16 మేఘాలు ఎలా తేలుతాయో నీకు
తెలుసా?[l]
ఇవి పరిపూర్ణ జ్ఞానంగల దేవుని అద్భుత
మైన పనులు.[m]

**36వ అధ్యా.**
a 2స 22:12
b యోబు 37:3
c అపో 14:17
d 2స 22:15
కీర్త 18:14
కీర్త 144:6

**37వ అధ్యా.**
e యోబు 37:11
కీర్త 97:4
f యోబు 40:9
కీర్త 29:3
కీర్త 68:33
g 2స 22:14
h ప్రస 3:11
ప్రక 15:3

**2వ వరుస**
a కీర్త 147:16
b ఆమో 9:6
c కీర్త 104:3
d సామె 25:23
e కీర్త 147:16
f యోబు 38:29, 30
g యోబు 37:3
h కీర్త 148:8
i నిర్గ 9:23
1స 12:17, 18
j 1రా 18:45
యోబు 36:29, 31
యోబు 38:25-27
యాకో 5:17, 18
k కీర్త 111:2
కీర్త 145:5
l యోబు 36:29
m యోబు 36:4
కీర్త 18:30
కీర్త 104:24

36:29 *అక్ష., "పర్ణశాల." 36:30 *అక్ష., "వెలుగును." 36:31 *లేదా "వ్యాజ్యాన్ని వాదిస్తున్నాడు" అయ్యుంటుంది. 36:33 *లేదా "ఏం వస్తుందో" అయ్యుంటుంది.

37:7 *అక్ష., "ప్రతీ మనిషి చేతిమీద ముద్రవేస్తాడు."
37:15 *లేదా "ఆజ్ఞాపిస్తాడో."

17 దక్షిణ గాలి[a] వల్ల భూమి ప్రశాంతంగా
ఉన్నప్పుడు,
నీ బట్టలు ఎందుకు వేడెక్కుతాయో నీకు
తెలుసా?
18 లోహపు అద్దమంత గట్టిగా ఉన్న
ఆకాశాన్ని
నువ్వు ఆయనతో కలిసి పరచగలవా?*[b]
19 మేము ఆయనకు ఏమని చెప్పాలో
మాకు చెప్పు;
మేము చీకట్లో ఉన్నాం, కాబట్టి జవాబు
ఇవ్వలేకపోతున్నాం.
20 నేను ఆయనతో మాట్లాడాలని అనుకుం
టున్నాను అని ఎవరైనా దేవునితో
చెప్పగలరా?
దేవుడు తెలుసుకోవాల్సినంత ముఖ్యమైన
విషయం ఎవరైనా చెప్పారా?[c]
21 ఆకాశం ప్రకాశవంతంగా ఉన్నాసరే
గాలి వీచి, మేఘాలు పక్కకు తొలగిపో
యేవరకు
వాళ్లు వెలుగును* కూడా చూడలేరు.
22 ఉత్తరం నుండి బంగారు కిరణాలు ప్రకా
శిస్తాయి;
దేవుని గొప్ప తేజస్సు[d] భక్తిపూర్వక
భయం పుట్టిస్తుంది.
23 సర్వశక్తిమంతుణ్ణి అర్థంచేసుకోవడం మన
శక్తికి మించింది;[e]
ఆయన ఎంతో శక్తిమంతుడు,[f]
ఆయన అపారమైన నీతిని,[g] న్యాయాన్ని
ఎన్నడూ మీరడు.[h]
24 కాబట్టి ప్రజలు ఆయనకు భయపడాలి.[i]
ఎందుకంటే, తాము తెలివిగలవాళ్లమని
అనుకునేవాళ్లను ఆయన
ఇష్టపడడు."[j]

38 అప్పుడు యెహోవా సుడిగాలిలో నుండి
యోబుకు ఇలా జవాబిచ్చాడు:[k]
2 "నా ఆలోచనను చీకట్లోకి నెట్టేస్తూ,
జ్ఞానం లేకుండా మాట్లాడుతున్న ఇతను
ఎవరు?
3 ఓ మనిషీ, దయచేసి నీ నడుం కట్టుకో;
నేను ప్రశ్నలు అడుగుతాను, నువ్వు
జవాబివ్వు.
4 నేను భూమికి పునాది వేసినప్పుడు[a]
నువ్వు ఎక్కడున్నావు?
నీకు అవగాహన ఉందనిపిస్తే చెప్పు.
5 దానికి కొలతలు నిర్ణయించింది ఎవరు?
కొలనూలుతో దాన్ని కొలిచింది ఎవరు?
నీకు తెలిస్తే చెప్పు.
6 దాని పునాదులు దేనిలో వేయబడ్డాయి?
దాని మూలరాయి వేసింది ఎవరు?[b]
7 ఉదయ నక్షత్రాలు[c] కలిసి ఆనందంతో
కేకలు వేసినప్పుడు,
దేవుని కుమారులందరూ*[d] సంతోషంతో
స్తుతిగీతాలు పాడినప్పుడు నువ్వు
ఎక్కడున్నావు?
8 సముద్రం దాని గర్భం నుండి పెల్లుబికి
నప్పుడు,
తలుపులతో దాన్ని మూసింది ఎవరు?[e]
9 నేను మేఘాల్ని దానికి వస్త్రంగా వేసి
నప్పుడు,
కటిక చీకటిని పొత్తిగుడ్డలా చుట్టి
నప్పుడు,
10 నేను దానికి హద్దును నియమించి
అడ్డగడియల్ని, తలుపుల్ని పెట్టి,[f]
11 'నువ్వు ఇక్కడి వరకు రావచ్చు, దీన్ని
దాటి రాకూడదు;
గర్వంతో ఉప్పొంగే నీ అలలు ఇక్కడే
ఆగిపోవాలి' అని నేను అన్నప్పుడు[g]
నువ్వు ఎక్కడున్నావు?
12 నువ్వు ఎప్పుడైనా ఉదయాన్ని ఆజ్ఞా
పించావా?
ఎక్కడ మొదలవ్వాలో వేకువకు
చెప్పావా?[h]
13 భూమి అంచుల వరకు వెళ్లి
దుష్టుల్ని తరిమేయమని దానికి చెప్పింది
నువ్వేనా?[i]

**37వ అధ్యా.**
a లూకా 12:55
b యెష 44:24
c రోమా 11:34
d 1ది 16:27; కీర్త 8:1
e కీర్త 145:3; ప్రస 3:11; రోమా 11:33
f 1ది 29:11; యోబు 36:22; యెష 40:26
g కీర్త 11:7; కీర్త 71:19
h ద్వితీ 32:4; కీర్త 33:5; కీర్త 37:28
i కీర్త 33:8; సామె 1:7; మత్త 10:28
j సామె 3:7; మత్త 11:25; రోమా 11:20; రోమా 12:16; 1కొ 1:26

**38వ అధ్యా.**
k నిర్గ 19:16, 19

**2వ వరుస**
a నెహె 9:6; సామె 8:29; హెబ్రీ 1:10
b కీర్త 104:5
c ప్రక 22:16
d ఆది 6:2; 1రా 22:19; యోబు 1:6; యోబు 2:1; కీర్త 89:6
e కీర్త 33:7; సామె 8:29
f ఆది 1:9; యిర్మీ 5:22
g సామె 8:29
h ఆది 1:5; కీర్త 74:16
i యోబు 24:15; 1థె 5:7

37:18 *లేదా "సాగగొట్టగలవా?" 37:21 *అంటే, సూర్యుని వెలుగు.
38:7 *లేదా "దేవదూతలందరూ."

14 వెలుగు పడినప్పుడు భూమి,
ముద్ర కింద ఉన్న బంకమట్టిలా మారుతుంది,
దానిమీద ఉన్నవన్నీ వస్త్రం మీది అలంకారంలా స్పష్టంగా కనిపిస్తాయి.
15 అయితే దుష్టుల వెలుగు తీసేయబడుతుంది,
వాళ్లు ఇక ప్రజల్ని బాధపెట్టలేరు.
16 నువ్వు సముద్రం ఊటల దగ్గరికి వెళ్లావా?
లోతైన మహా సముద్రాల్ని పరిశోధించావా?[a]
17 మరణ ద్వారాలు[b] నీకు వెల్లడి చేయబడ్డాయా?
కటిక చీకటి* ద్వారాల్ని[c] నువ్వు చూశావా?
18 భూమి వైశాల్యం ఎంతో నువ్వు అర్థం చేసుకున్నావా?[d]
ఇవన్నీ నీకు తెలిస్తే చెప్పు.
19 వెలుగు ఏ దిక్కున నివసిస్తుందో,[e]
చీకటి నివాసం ఎక్కడ ఉందో నీకు తెలుసా?
20 నువ్వు వాటి స్థలానికి వాటిని తీసుకెళ్లగలవా?
వాటి ఇళ్ల దారులు నీకు తెలుసా?
21 నువ్వు అప్పటికే పుట్టివుండడం వల్ల,
చాలా సంవత్సరాలు జీవించినందువల్ల నీకది తెలుసా?
22 మంచు గోదాముల్లోకి నువ్వు అడుగు పెట్టావా?[f]
వడగండ్ల గోదాముల్ని నువ్వు చూశావా?[g]
23 నేను వాటిని విపత్తు సమయం కోసం,
యుద్ధం, పోరాటం జరిగే రోజు కోసం నిల్వ ఉంచాను.[h]
24 వెలుగు* ఏ దిక్కు నుండి వెదజల్లబడుతుందో,
భూమ్మీద వీచే తూర్పు గాలి ఎక్కడ మొదలౌతుందో నీకు తెలుసా?[a]
25 వరద కోసం కాలువ తవ్వింది ఎవరు?
ఉరిమే మేఘాల కోసం దారి ఏర్పాటు చేసి[b]
26 ఏ మనిషీ నివసించని చోట,
మనుషులెవరూ లేని ఎడారిలో అవి వర్షించేలా చేస్తున్నది ఎవరు?[c]
27 పాడుబడిన బీడు భూముల్ని తృప్తి పరుస్తూ
గడ్డి మొలిచేలా చేస్తున్నది ఎవరు?[d]
28 వర్షానికి తండ్రి ఉన్నాడా?[e]
మంచు బిందువుల్ని కన్నది ఎవరు?[f]
29 మంచుకు తల్లి ఎవరు?
ఆకాశం నుండి కురిసే మంచు కణాల్ని కన్నది ఎవరు?[g]
30 అగాధ జలాల ఉపరితలాన్ని గడ్డకట్టేలా చేసి
నీటి ఉపరితలాన్ని రాయిలా గట్టిగా చేస్తున్నది ఎవరు?[h]
31 కిమా నక్షత్రరాశి* తాళ్లను నువ్వు ముడి వేయగలవా?
కెసిల్ నక్షత్రరాశి# ముడులు విప్పగలవా?[i]
32 ఒక నక్షత్రరాశిని* దాని కాలంలో బయటికి తీసుకురాగలవా?
యాష్ నక్షత్రరాశిని# నడిపించగలవా?
33 ఆకాశ నియమాలు నీకు తెలుసా?[j]
అవి* భూమ్మీద అమలయ్యేలా నువ్వు చేయగలవా?
34 నీటి ప్రవాహం నిన్ను ముంచెత్తేలా
గొంతెత్తి మేఘాల్ని ఆజ్ఞాపించగలవా?[k]
35 నువ్వు మెరుపుల్ని రప్పించగలవా?
అవి వచ్చి 'ఇదిగో, మేము ఉన్నాం!' అని నీతో అంటాయా?

38:17 *లేదా "మరణఛాయ." 38:24 *లేదా "మెరుపు" అయ్యుంటుంది.

38:31 *వృషభ నక్షత్రరాశిలోని సప్తఋషి నక్షత్రాలు కావచ్చు. #మృగశీర్ష నక్షత్రరాశి కావచ్చు. 38:32 *అక్ష., "మజ్జారోత్." #పెద్ద ఎలుగుబంటి (అర్స మేజర్) నక్షత్రరాశి కావచ్చు. 38:33 *లేదా "ఆయన అధికారం" అయ్యుంటుంది.

**38వ అధ్యా.**
a ఆది 1:2, కీర్త 77:19
b కీర్త 9:13, మత్త 16:18
c యోబు 10:21, 22
d కీర్త 74:17, కీర్త 89:11
e యెష 45:7
f యోబు 37:6
g యెహో 10:11, యెష 30:30
h నిర్గ 9:24, యోహె 13:13

**2వ వరుస**
a కీర్త 135:7
b యోబు 28:26
c కీర్త 104:13, కీర్త 107:35
d కీర్త 147:7, 8
e 1స 12:18, యెష 30:23, యిర్మీ 5:24
f ఆది 27:28
g కీర్త 147:16
h యోబు 37:10
i ఆమో 5:8
j సామె 3:19, యిర్మీ 31:35, యిర్మీ 33:25
k జెక 10:1

36 మేఘాల్లో* తెలివిని పెట్టింది ఎవరు?[a]
ఆకాశానికి# అవగాహనను ఇచ్చింది
ఎవరు?[b]
37 మేఘాల్ని లెక్కపెట్టేంత తెలివి ఎవరికి
ఉంది?
ఆకాశపు నీళ్ల కుండల్ని ఎవరు కుమ్మరిం
చగలరు?[c]
38 మట్టిని బురదలా పారేట్టు చేసేది ఎవరు?
మట్టిపెళ్లలు ఒకదానికొకటి అతుక్కునేట్టు
చేసేది ఎవరు?
39 నువ్వు సింహం కోసం ఆహారం వేటాడ
గలవా?
కొదమ సింహాల ఆకలి తీర్చగలవా?[d]
40 అవి తమ విశ్రాంతి స్థలాల్లో నక్కి
ఉన్నప్పుడు,
తమ గుహల్లో పొంచి ఉన్నప్పుడు వాటిని
పోషించగలవా?
41 కాకి పిల్లలు ఆహారం దొరకక తిరుగుతూ
దేవునికి మొరపెట్టినప్పుడు
కాకి కోసం ఆహారం సిద్ధం చేసేది
ఎవరు?[e]

39 "కొండమేకలు ఎప్పుడు ఈనతాయో
నీకు తెలుసా?[f]
జింకలు పిల్లల్ని కనేటప్పుడు నువ్వు
చూశావా?[g]
2 అవి ఎన్ని నెలలు మోస్తాయో నువ్వు
లెక్కపెట్టావా?
అవి ఎప్పుడు కంటాయో నీకు తెలుసా?
3 అవి పిల్లల్ని కనేటప్పుడు నేలకు
వంగుతాయి,
అప్పుడు వాటి పురిటినొప్పులు
పోతాయి.
4 వాటి పిల్లలు బలంగా ఎదుగుతాయి,
మైదానాల్లో పెరుగుతాయి;
అవి తల్లుల్ని విడిచి వెళ్లిపోతాయి,
మళ్లీ రావు.
5 అడవి గాడిదను స్వేచ్ఛగా తిరగనిచ్చింది
ఎవరు?[h]
దాని తాళ్లను విప్పింది
ఎవరు?
6 నేను ఎడారి మైదానాన్ని దానికి ఇల్లుగా
ఇచ్చాను,
ఉప్పు నేలను దానికి నివాసంగా చేశాను.
7 నగరంలోని కోలాహలాన్ని అది
పట్టించుకోదు;
దాన్ని తోలేవాడి కేకల్ని వినిపించుకోదు.
8 అది మేత కోసం వెతుక్కుంటూ కొండల్లో
తిరుగుతుంది,
పచ్చని మొక్కల కోసం చూస్తుంది.
9 అడవి ఎద్దు నీకు సేవచేస్తుందా?[a]
అది రాత్రిపూట నీ పశువుల కొట్టంలో
ఉంటుందా?
10 నువ్వు అడవి ఎద్దుకు తాడు కట్టి,
దానితో పొలం దున్నించగలవా?
లోయను చదును చేయడానికి అది నీ
వెంట వస్తుందా?
11 దాని బలం గొప్పదని దాన్ని నమ్ము
కుంటావా?
దానికి బరువైన పనులు
అప్పగిస్తావా?
12 నీ పంటను ఇంటికి తెచ్చుకోవడానికి
దానిమీద ఆధారపడతావా?
అది కళ్లం* దగ్గరికి నీ పంటను పోగు
చేస్తుందా?
13 నిప్పుకోడి ఆనందంతో రెక్కలు
ఆడిస్తుంది,
కానీ దాని రెక్కలు, ఈకలు సంకుబుడి
కొంగకు ఉన్న లాంటివా?[b]
14 అది దాని గుడ్లను నేల మీద వది
లేస్తుంది,
మట్టిలో వాటిని వెచ్చగా ఉంచుతుంది.
15 అవి దేని కాలి కిందైనా పడి చితికిపో
వచ్చని,
అడవి జంతువు వాటిని తొక్కేయవచ్చని
అది మర్చిపోతుంది.
16 దాని పిల్లలు దానివి కావన్నట్టుగా కఠి
నంగా ప్రవర్తిస్తుంది;[c]

38:36 *లేదా "మనిషిలో" అయ్యుంటుంది. #లేదా "మనసుకు" అయ్యుంటుంది.

39:12 *పదకోశం చూడండి.

38వ అధ్యా.
a యిర్మీ 10:12
b కీర్త 136:5
సామె 3:20
c యిర్మీ 10:13
d కీర్త 104:21
కీర్త 145:15, 16
నహూ 2:12
e కీర్త 147:9
మత్త 6:26
లూకా 12:24

39వ అధ్యా.
f కీర్త 104:18
g కీర్త 29:9
h యోబు 24:5
కీర్త 104:10, 11

2వ వరుస
a ద్వితీ 33:17
b కీర్త 104:17
జెక 5:9
c విలా 4:3

తన కష్టం వృథా అయిపోతుందనే భయం
దానికి ఉండదు.
17 ఎందుకంటే దేవుడు దానికి తెలివిని,
అవగాహనను ఇవ్వలేదు.
18 కానీ అది లేచి రెక్కలు ఆడించినప్పుడు
గుర్రాన్ని, దాని రౌతును చూసి
ఎగతాళిగా నవ్వుతుంది.
19 గుర్రానికి బలాన్ని ఇచ్చేది నువ్వేనా?[a]
జూలుతో దాని మెడను కప్పేది నువ్వేనా?
20 నువ్వు దాన్ని మిడతలా గంతులు వేసేట్టు
చేయగలవా?
దాని భీకరమైన సకిలింపు భయం
పుట్టిస్తుంది.[b]
21 అది లోయలో కాలు దువ్వుతూ, తన
బలాన్ని బట్టి సంతోషిస్తుంది;[c]
యుద్ధానికి కదం తొక్కుతుంది.[d]
22 అది భయాన్ని చూసి నవ్వుతుంది, దేనికీ
బెదరదు.[e]
ఖడ్గాన్ని చూసి వెనక్కి తిరగదు.
23 అంబులపొది దానికి తగిలి గలగల
మంటుంది,
ఈటె, బల్లెం తళతళ మెరుస్తాయి.
24 అది ఉత్సాహంతో ముందుకు దూకు
తుంది,*
బూర# శబ్దం విన్నప్పుడు దాని కాలు
నిలవదు.△
25 బూరను ఊదినప్పుడు, అది 'ఆహా!'
అంటుంది.
అది దూరం నుండే యుద్ధ వాసనను పసి
గడుతుంది,
సైన్యాధికారుల అరుపుల్ని, యుద్ధకేకల్ని
వింటుంది.[f]
26 నీ అవగాహనను బట్టే డేగ రెక్కలు చాచి
దక్షిణం వైపు ఎగురుతుందా?
27 నీ ఆజ్ఞను బట్టే గద్ద పైకి ఎగిరి[g]
ఎత్తైన చోట గూడు కట్టుకుంటుందా?[h]
28 నీ ఆజ్ఞను బట్టే అది కొండ అంచుల్లో
రాత్రి గడుపుతుందా?
గుట్ట మీద ఎవరూ రాలేని చోట నివ
సిస్తుందా?
29 అక్కడి నుండి అది ఆహారం కోసం వెతు
కుతుంది;[a]
దాని కళ్లు చాలా దూరం చూస్తాయి.
30 దాని పిల్లలు రక్తం పీలుస్తాయి;
కళేబరం ఎక్కడ ఉంటే, అది అక్కడ
ఉంటుంది."[b]

## 40

40 యెహోవా యోబుతో ఇంకా ఇలా
అన్నాడు:
2 "తప్పులు పట్టేవాడు సర్వశక్తిమంతునితో
పోరాడవచ్చా?[c]
దేవుణ్ణి సరిదిద్దాలని అనుకుంటున్నవాడు
ఇప్పుడు జవాబివ్వాలి."[d]
3 అప్పుడు యోబు యెహోవాతో ఇలా
అన్నాడు:
4 "ఇదిగో! నేను అల్పుణ్ణి.[e]
నేను నీకు ఏం జవాబు ఇవ్వగలను?
నా నోటి మీద చెయ్యి
పెట్టుకుంటున్నాను.[f]
5 నేను ఒక్కసారి మాట్లాడాను, ఇక
మాట్లాడను;
రెండుసార్లు మాట్లాడాను, మళ్లీ
నోరెత్తను."
6 అప్పుడు యెహోవా సుడిగాలిలో నుండి
యోబుతో ఇలా అన్నాడు:[g]
7 "ఓ మనిషీ, దయచేసి నీ నడుం కట్టుకో;
నేను ప్రశ్నలు అడుగుతాను, నువ్వు
జవాబివ్వు.[h]
8 నా న్యాయాన్ని నువ్వు ప్రశ్నిస్తావా?
నువ్వు నిర్దోషివని అనిపించుకోవడానికి
నామీద నేరం మోపుతావా?[i]
9 సత్యదేవునికి ఉన్నంత శక్తిమంతమైన
బాహువు నీకుందా?[j]
నీ స్వరం ఆయన స్వరంలా గర్జించ
గలదా?[k]
10 దయచేసి ఘనతా వైభవాలతో నిన్ను
నువ్వు అలంకరించుకో;

39:24 *అక్ష., "నేలను మింగేస్తుంది." #అక్ష., "కొమ్ము." △లేదా "అది బూర శబ్దాన్ని నమ్మదు" అయ్యుంటుంది.

**39వ అధ్యా.**
a కీర్త 147:10; యెష 31:1
b యిర్మీ 8:16
c న్యా 5:22; కీర్త 32:9
d సామె 21:31; యిర్మీ 46:9; యిర్మీ 47:3; హబ 1:8
e యెష 5:28; యిర్మీ 8:6
f యిర్మీ 46:4
g సామె 23:5; యెష 40:31
h యిర్మీ 49:16; ఓబ 4

**2వ వరుస**
a యోబు 9:26; యిర్మీ 49:22
b మత్త 24:28

**40వ అధ్యా.**
c యోబు 33:12, 13; యెష 45:9
d యోబు 13:3; యోబు 23:3-5; యోబు 31:35
e యోబు 42:5, 6
f కీర్త 39:9; సామె 30:32
g యోబు 38:1
h యోబు 38:3; యోబు 42:4
i కీర్త 51:4; రోమా 3:4
j నిర్గ 15:6; కీర్త 89:13; యెష 40:26; 1కొ 10:22
k యోబు 37:4; కీర్త 29:3

మహిమను, తేజస్సును వస్త్రంలా
ధరించుకో.
11 నీ ఉగ్రతను కుమ్మరించు;
ప్రతీ అహంకారిని గమనించి కిందికి
దించు.
12 గర్విష్ఠులందర్నీ గమనించి, వాళ్లను అణ
చివేయి,
దుష్టుల్ని వాళ్లు నిల్చున్న చోటే
తొక్కేసెయ్యి.
13 వాళ్లందర్నీ మట్టిలో పాతిపెట్టు;
చీకటి స్థలంలో వాళ్లను కట్టిపడెయ్యి,
14 అప్పుడు, నీ కుడిచెయ్యి నిన్ను కాపాడ
గలదని
నేను కూడా ఒప్పుకుంటాను.*
15 బహేమోత్‌ను* చూడు!
నిన్ను చేసినట్టే నేను దాన్నీ చేశాను.
ఎద్దులా అది గడ్డి తింటుంది.
16 దాని తుంట్లలో ఉన్న బలాన్ని,
దాని కడుపు కండరాల్లో ఉన్న
శక్తిని చూడు!
17 అది దేవదారు కొమ్మలా దాని తోకను
వంచుతుంది;
దాని తొడ నరాలు అల్లుకుపోయి
ఉంటాయి.
18 దాని ఎముకలు రాగి గొట్టాలు;
దాని కాళ్లు ఇనుప* కడ్డీలు.
19 దేవుడు చేసిన వాటిలో అది మొదటి
స్థానంలో ఉంది;*
దాని సృష్టికర్త మాత్రమే ఖడ్గంతో దాని
దగ్గరికి వెళ్లగలడు.
20 పర్వతాలు దానికోసం ఆహారం
పండిస్తాయి,
అక్కడ అడవి జంతువులన్నీ ఆడు
కుంటాయి.
21 అది తామర మొక్కల కింద పడు
కుంటుంది,
చిత్తడినేలలో జమ్ముగడ్డి మధ్య విశ్ర
మిస్తుంది.
22 తామర మొక్కలు దానికి నీడనిస్తాయి,
లోయలోని* నిరవంజి చెట్లు దాని
చుట్టూ ఉంటాయి.
23 నది ఉధృతంగా ప్రవహించినా అది
భయపడదు.
యొర్దాను నది[a] ఉప్పొంగి, దానిమీద
విరుచుకుపడినా అది బెదరదు.
24 అది చూస్తుండగా ఎవరైనా దాన్ని పట్టు
కోగలరా?
దాని ముక్కుకు కొక్కెం తగిలించగలరా?

**41** "చేపలు పట్టే గాలంతో నువ్వు లివ్యా
తన్‌ను*[b] పట్టుకోగలవా?
దాని నాలుకను తాడుతో కట్టేయగలవా?
2 దానికి ముక్కుతాడు వేయగలవా?
దాని దవడలకు కొక్కెం తగిలించగలవా?
3 అది నీకు పదేపదే మొరపెట్టుకుంటుందా?
నీతో మృదువుగా మాట్లాడుతుందా?
4 జీవితాంతం నీకు బానిసగా ఉండేలా
నీతో ఒప్పందం చేసుకుంటుందా?
5 నువ్వు పక్షితో ఆడుకున్నట్టు దానితో
ఆడుకోగలవా?
నీ కూతుళ్లు ఆడుకోవడం కోసం దాన్ని
కట్టేయగలవా?
6 జాలర్లు దానితో వ్యాపారం చేస్తారా?
దాన్ని ముక్కలుముక్కలు చేసి వ్యాపారు
లకు అమ్ముతారా?
7 నువ్వు దాని చర్మం నిండా ఈటెలు గుచ్చ
గలవా?[c]
దాని తలను బల్లెంతో పొడవగలవా?
8 దాని మీద చెయ్యి వేసి చూడు;
దానితో పోరాటం గుర్తొచ్చి, ఇంకోసారి
అలా చేయవు!
9 దాన్ని లొంగదీసుకోవచ్చని అనుకోవడం
వృథా.
దాన్ని చూస్తేనే నువ్వు కింద పడిపోతావు.

**2వ వరుస**

**40వ అధ్యా.**
a యెహో 3:15

**41వ అధ్యా.**
b కీర్త 104:25, 26
c యోబు 41:26

40:14 *లేదా "నిన్ను మెచ్చుకుంటాను." 40:15 *నీటిగుర్రం కావచ్చు. 40:18 *లేదా "చేత ఇనుప." 40:19 *అక్ష., "మొదటిది." 40:22 *లేదా "వాగు దగ్గరి." 41:1 *మొసలి కావచ్చు.

10 దాన్ని రెచ్చగొట్టే సాహసం ఎవరూ
చేయరు.
మరి, నా ముందు నిలబడే ధైర్యం ఎవరి
కుంది?[a]
11 నేను తిరిగి ఇవ్వడానికి, ముందుగా ఎవ
రైనా ఏదైనా నాకు ఇచ్చారా?[b]
ఆకాశం కింద ఉన్నదంతా నాదే.[c]
12 దాని కాళ్ల గురించి, దాని గొప్ప బలం
గురించి,
అద్భుతంగా రూపించబడిన దాని
శరీరం గురించి నేను మాట్లాడకుండా
ఉండలేను.
13 దాని కవచాన్ని ఎవరు ఊడదీయగలరు?
దాని దవడల మధ్యకు ఎవరు
వెళ్లగలరు?
14 దాని నోటి తలుపుల్ని ఎవరు తెరిచి
చూడగలరు?
నోటి నిండా ఉన్న దాని పళ్లు భయం
పుట్టిస్తాయి.
15 దాని వీపు మీద దగ్గరదగ్గరగా
పొలుసుల వరుసలు ఉంటాయి.*
16 అవి గాలి కూడా దూరలేనంత
దగ్గరదగ్గరగా ఉంటాయి.
17 అవి ఒకదానికొకటి అతుక్కొని
ఉంటాయి;
అవి గట్టిగా పట్టుకొని ఉంటాయి, వాటిని
విడదీయడం అసాధ్యం.
18 అది తుమ్మినప్పుడు వెలుగును వెదజల్లు
తుంది,
దాని కళ్లు వేకువ కిరణాల్లాంటివి.
19 దాని నోటి నుండి మంటలు వస్తాయి;
నిప్పురవ్వలు ఎగసిపడతాయి.
20 కొలిమిలో గడ్డిని వేస్తే వచ్చినట్టు
దాని ముక్కు రంధ్రాల నుండి పొగ
వస్తుంది.
21 దాని ఊపిరికి బొగ్గులు మండుతాయి,
దాని నోటి నుండి అగ్ని జ్వాల వస్తుంది.

41:15 *లేదా "పొలుసుల వరుసల్ని బట్టి అది గర్విస్తుంది" అయ్యుంటుంది.

41వ అధ్యా.
a 2ది 20:6 దాని 4:35 అపొ 11:17 రోమా 9:19
b రోమా 11:35
c ద్వితీ 10:14 కీర్త 24:1 కీర్త 50:12 1కొ 10:26

2వ వరుస
a యోబు 41:7
b యెష 41:15

22 దాని మెడ చాలా బలంగా ఉంటుంది,
దాని ముందు ఉన్న వాళ్లు భయంతో
హడలిపోతారు.
23 దాని చర్మం ముడతలు చాలా బిగుతుగా
ఉంటాయి;
అవి పోతపోసినట్టు కదలకుండా స్థిరంగా
ఉంటాయి.
24 దాని గుండె రాయి అంత గట్టిగా
ఉంటుంది,
అవును, తిరుగలి దిమ్మ అంత గట్టిగా
ఉంటుంది.
25 అది లేచినప్పుడు బలవంతులు కూడా
భయపడిపోతారు;
అది నీళ్లలో వేగంగా కదిలినప్పుడు
అయోమయంలో పడిపోతారు.
26 దాని దగ్గరికి వచ్చే ఖడ్గం గానీ, ఈటె
గానీ, బల్లెం గానీ, బాణం గానీ
దాన్ని ఏమీ చేయలేవు.[a]
27 అది ఇనుమును గడ్డిపోచలా,
రాగిని కుళ్లిన చెక్కలా చూస్తుంది.
28 బాణాన్ని చూసి అది పారిపోదు;
అది వడిసెల రాళ్లను గడ్డి దుబ్బులా
చూస్తుంది.
29 దుడ్డుకర్రను గడ్డిపరకలా ఎంచుతుంది,
ఈటె శబ్దాన్ని చూసి నవ్వుతుంది.
30 దాని కింది భాగం, గరుకైన కుండ
పెంకుల్లా ఉంటుంది;
అది నూర్చే పనిముట్టులా[b] బురదలో
చాచుకుని పడుకుంటుంది.
31 అది లోతైన నీళ్లను పాత్రలోని నీళ్లలా
మరిగిస్తుంది;
సముద్రాన్ని నూనె పాత్రలా నురగలు
కక్కేలా చేస్తుంది.
32 అది వెళ్లినప్పుడు ఆ దారంతా నురగల
మయం అవుతుంది.
చూసేవాళ్లకు లోతైన నీళ్లకు తెల్ల వెంట్రు
కలు ఉన్నట్టు కనిపిస్తుంది.
33 భూమ్మీద దాని లాంటిది ఏదీ లేదు,
అది భయంలేని ప్రాణిగా తయారుచేయ
బడింది.

34 పొగరుబోతు జంతువుల్ని అది లెక్క
చేయదు.
బలమైన అడవి జంతువులన్నిటికీ
అది రాజు.”

**42** అప్పుడు యోబు యెహోవాతో ఇలా
అన్నాడు:
2 “నువ్వు అన్నీ చేయగలవని,
నువ్వు చేయాలనుకున్నదేదీ నీకు
అసాధ్యం కాదని ఇప్పుడు నాకు
అర్థమైంది.[a]
3 నువ్వు, ‘నా ఆలోచనను చీకట్లోకి
నెట్టేస్తూ,
జ్ఞానం లేకుండా మాట్లాడుతున్న ఇతను
ఎవరు?’ అని అన్నావు.[b]
నిజమే నేను మాట్లాడాను, కానీ అవగా
హన లేకుండా మాట్లాడాను.
నా ఆలోచనకు మించినవాటి గురించి,
నాకు తెలియనివాటి గురించి
మాట్లాడాను.[c]
4 నువ్వు, ‘దయచేసి విను, నేను మాట్లా
డతాను.
నేను ప్రశ్నలు అడుగుతాను, నువ్వు
జవాబివ్వు’ అన్నావు.[d]
5 నా చెవులు నీ గురించి విన్నాయి,
అయితే ఇప్పుడు నేను నిన్ను కళ్లారా
చూస్తున్నాను.
6 అందుకే నా మాటల్ని వెనక్కి తీసుకుం
టున్నాను,[e]
ధూళిలో, బూడిదలో కూర్చుని
పశ్చాత్తాపపడుతున్నాను.”[f]

7 యెహోవా యోబుతో ఈ మాటలు మాట్లా
డిన తర్వాత, తేమానీయుడైన ఎలీఫజుతో
యెహోవా ఇలా అన్నాడు:

“నీ మీద, నీ ఇద్దరు సహచరుల[g] మీద నా
కోపం మండుతోంది. ఎందుకంటే, నా సేవకుడైన
యోబులా మీరు నా గురించి నిజాలు మాట్లాడ
లేదు.[h] 8 ఇప్పుడు మీరు ఏడు ఎద్దుల్ని, ఏడు
పొట్టేళ్లను తీసుకుని నా సేవకుడైన యోబు దగ్గ
రికి వెళ్లి మీ కోసం దహనబలి అర్పించండి. నా
సేవకుడైన యోబు మీ కోసం ప్రార్థిస్తాడు.[i] నేను
తప్పకుండా అతని విన్నపాన్ని అంగీకరిస్తాను,
మీ తెలివితక్కువతనాన్ని బట్టి మిమ్మల్ని శిక్షిం
చకుండా ఉంటాను. ఎందుకంటే, నా సేవకుడైన
యోబులా మీరు నా గురించి నిజాలు మాట్లాడ
లేదు.”

9 కాబట్టి తేమానీయుడైన ఎలీఫజు, షూహీ
యుడైన బిల్దదు, నయమాతీయుడైన జోఫరు
వెళ్లి యెహోవా తమకు చెప్పినట్టే చేశారు.
యెహోవా యోబు ప్రార్థనను అంగీకరించాడు.

10 యోబు తన సహచరుల కోసం ప్రార్థిం
చిన తర్వాత,[a] యెహోవా యోబు శ్రమను
తీసేసి[b] అతని వైభవాన్ని అతనికి తిరిగిచ్చాడు.
యెహోవా అతనికి ముందుకన్నా రెట్టింపు
ఇచ్చాడు.[c] 11 అతని బంధువులందరూ,
ఒకప్పటి స్నేహితులందరూ[d] అతని దగ్గరికి
వచ్చి, అతని ఇంట్లో అతనితో కలిసి భోజనం
చేశారు. వాళ్లు అతని మీద సానుభూతి చూపించి,
యెహోవా అతని మీదికి రానిచ్చిన విపత్తు
అంతటి గురించి అతన్ని ఓదార్చారు. వాళ్లలో
ప్రతీ ఒక్కరు అతనికి ఒక వెండి రూకను, ఒక
బంగారు ఉంగరాన్ని ఇచ్చారు.

12 యెహోవా యోబు జీవితంలోని తర్వాతి
సంవత్సరాల్ని ముందటి సంవత్సరాల కన్నా ఎక్కు
వగా దీవించాడు,[e] దాంతో యోబు దగ్గర మొత్తం
14,000 గొర్రెలు; 6,000 ఒంటెలు; 2,000*
పశువులు; 1,000 ఆడ గాడిదలు ఉన్నాయి.[f]
13 అంతేకాదు, అతనికి మళ్లీ ఏడుగురు
కుమారులు, ముగ్గురు కూతుళ్లు పుట్టారు.[g]
14 అతను మొదటి కూతురికి యెమీమా అని,
రెండో కూతురికి కెజీయా అని, మూడో కూతు
రికి కెరెంహప్పుకు అని పేర్లు పెట్టాడు. 15 ఆ
దేశమంతట్లో యోబు కూతుళ్లంత అందగత్తెలు
ఎవ్వరూ లేరు, వాళ్ల నాన్న వాళ్ల అన్న
దమ్ములతో పాటు వాళ్లకు కూడా ఆస్తి పంచి
ఇచ్చాడు.

16 ఆ తర్వాత యోబు 140 సంవత్సరాలు
జీవించి తన పిల్లల్ని, వాళ్ల పిల్లల్ని అలా మొత్తం
నాలుగు తరాల్ని చూశాడు. 17 యోబు
సుదీర్ఘమైన, సంతృప్తికరమైన జీవితం గడిపి
చనిపోయాడు.

42:12 *అక్ష., “1,000 జతల.”

**42వ అధ్యా.**

a ఆది 18:14; కీర్త 135:6; యెష 43:13; యెష 55:10, 11; యిర్మీ 32:17; మార్కు 10:27; లూకా 18:27
b యోబు 38:2
c కీర్త 40:5; కీర్త 139:6
d యోబు 38:3; యోబు 40:7
e యోబు 40:4
f ఎజ్రా 9:6; కీర్త 51:17
g యోబు 2:11
h యోబు 11:6; యోబు 15:14, 15; యోబు 22:2, 3
i ఆది 20:17; యాకో 5:15

**2వ వరుస**

a మత్త 6:14
b యోబు 2:6, 7; యాకో 5:11
c ఆది 32:10; 1స 2:7; 2ది 25:9; సామె 22:4; యెష 61:7
d యోబు 19:13
e సామె 3:33; సామె 10:22; హెబ్రీ 11:6; యాకో 5:11
f యోబు 1:3
g యోబు 1:1, 2

# కీర్తనలు

విషయసూచిక

1 రెండు భిన్నమైన మార్గాలు
దేవుని ధర్మశాస్త్రాన్ని చదవడం వల్ల సంతోషం (2)
నీతిమంతులు ఫలించే చెట్టులా ఉంటారు (3)
దుష్టులు గాలికి కొట్టుకుపోయే పొట్టులా ఉంటారు (4)
2 యెహోవా, ఆయన అభిషిక్తుడు
యెహోవా దేశాల్ని చూసి నవ్వుతాడు (4)
యెహోవా తన రాజును ఆసీనుణ్ణి చేశాడు (6)
కుమారుణ్ణి ఘనపర్చండి (12)
3 ప్రమాదంలో కూడా దేవునిపై నమ్మకం
'ఎందుకు ఇంతమంది శత్రువులు?' (1)
"యెహోవా, రక్షించేవాడివి నువ్వే" (8)
4 దేవుని మీద నమ్మకంతో చేసిన ప్రార్థన
"కోపం వచ్చినా పాపం మాత్రం చేయకండి" (4)
'నేను ప్రశాంతంగా నిద్రపోతాను' (8)
5 యెహోవా నీతిమంతుల ఆశ్రయం
దేవునికి దుష్టత్వం అంటే అసహ్యం (4, 5)
"నన్ను నీ నీతి మార్గంలో నడిపించు" (8)
6 అనుగ్రహం కోసం విన్నపం
చనిపోయినవాళ్లు దేవుణ్ణి స్తుతించరు (5)
అనుగ్రహం కోసం చేసే విన్నపాల్ని దేవుడు వింటాడు (9)
7 యెహోవా నీతిగల న్యాయాధిపతి
'యెహోవా, నాకు తీర్పు తీర్చు' (8)
8 దేవుని మహిమ, మనిషికి ఇచ్చిన ఘనత
"నీ పేరు ఎంత ఘనమైనది!" (1, 9)
"మనిషి ఎంతటివాడు?" (4)
మనిషికి వైభవాన్ని కిరీటంగా పెట్టాడు (5)
9 దేవుని అద్భుతమైన పనుల్ని ప్రకటించడం
యెహోవా సురక్షితమైన ఆశ్రయం (9)
దేవుని పేరు తెలుసుకోవడం అంటే ఆయన మీద నమ్మకముంచడం (10)
10 యెహోవా నిస్సహాయులకు సహాయకుడు
దుష్టుడు గర్వంతో, "దేవుడు లేడు" అంటాడు (4)
నిస్సహాయుడు యెహోవా వైపు తిరుగుతాడు (14)
"యెహోవా యుగయుగాలూ రాజు" (16)
11 యెహోవాను ఆశ్రయించడం
"యెహోవా తన పవిత్ర ఆలయంలో ఉన్నాడు" (4)
హింసను ప్రేమించేవాళ్లంటే దేవునికి అసహ్యం (5)
12 యెహోవా చర్య తీసుకోవడానికి లేస్తాడు
దేవుని మాటలు స్వచ్ఛమైనవి (6)
13 యెహోవా రక్షణ కోసం ఎదురుచూడడం
"యెహోవా, ఎంతకాలం?" (1, 2)
యెహోవా మెండుగా ఆశీర్వదిస్తాడు (6)
14 మూర్ఖుడి వర్ణన
"యెహోవా లేడు" (1)
"మంచి చేసేవాళ్లు ఎవ్వరూ లేరు" (3)
15 యెహోవా గుడారంలో ఎవరు అతిథిగా ఉండగలరు?
అతను తన హృదయంలో సత్యం మాట్లాడతాడు (2)
లేనిపోనివి కల్పించి చెప్పడు (3)
నష్టం కలిగినా వాగ్దానాన్ని నిలబెట్టుకుంటాడు (4)
16 యెహోవా, దీవెనలకు మూలం
"యెహోవా నా వంతు" (5)
రాత్రివేళ నా ఆలోచనలు నన్ను సరిచేస్తాయి (7)
'యెహోవా నా కుడిపక్కన ఉన్నాడు' (8)
"నువ్వు నన్ను సమాధిలో విడిచి పెట్టవు" (10)

17 సంరక్షణ కోసం ప్రార్థన
"నువ్వు నా హృదయాన్ని పరిశీలించావు" (3)
"నీ రెక్కల నీడలో" (8)

18 రక్షణను బట్టి దేవుణ్ణి స్తుతించడం
"యెహోవా నా శైలం" (2)
యెహోవా విశ్వసనీయులతో విశ్వసనీయంగా ఉంటాడు (25)
దేవుని మార్గం పరిపూర్ణమైనది (30)
"నీ వినయం నన్ను గొప్పవాణ్ణి చేస్తుంది" (35)

19 దేవుని సృష్టి, ధర్మశాస్త్రం సాక్ష్యమిస్తున్నాయి
"ఆకాశం దేవుని మహిమను చాటుతోంది" (1)
దేవుని పరిపూర్ణ ధర్మశాస్త్రం సేదదీర్పునిస్తుంది (7)
"తెలియక చేసిన పాపాలు" (12)

20 దేవుని అభిషిక్త రాజుకు రక్షణ
కొందరు రథాల మీద, గుర్రాల మీద ఆధారపడతారు, 'మనం మాత్రం యెహోవా పేరున మొరపెట్టుకుంటాం' (7)

21 యెహోవాపై నమ్మకముంచే రాజుకు దీవెనలు
రాజుకు దీర్ఘాయుష్షును ఇవ్వడం (4)
దేవుని శత్రువులు ఓడిపోతారు (8-12)

22 కృంగిపోయిన స్థితి నుండి స్తుతించే స్థితికి
"నా దేవా, నన్నెందుకు విడిచిపెట్టావు?" (1)
"నా లోపలి వస్త్రం కోసం చీట్లు వేసుకుంటున్నారు" (18)
సమాజంలో దేవుణ్ణి స్తుతించడం (22, 25)
భూమంతా దేవుణ్ణి ఆరాధిస్తుంది (27)

23 "యెహోవా నా కాపరి"
"నాకు ఏ లోటూ ఉండదు" (1)
"ఆయన నా ప్రాణాన్ని సేదదీరుస్తాడు" (3)
"నా గిన్నె పొంగిపొర్లుతుంది" (5)

24 మహిమగల రాజు ద్వారాల గుండా ప్రవేశిస్తాడు
'భూమి యెహోవా సొంతం' (1)

25 నిర్దేశం, క్షమాపణ కోసం ప్రార్థన
"నీ త్రోవలు నాకు బోధించు" (4)
'యెహోవాతో దగ్గరి స్నేహం' (14)
"నా పాపాలన్నీ క్షమించు" (18)

26 యథార్థంగా నడవడం
"యెహోవా, నన్ను పరిశీలించు" (2)
చెడు సహవాసానికి దూరంగా ఉండడం (4, 5)
'నేను దేవుని బలిపీఠం చుట్టూ తిరుగుతాను' (6)

27 యెహోవా నా ప్రాణ దుర్గం
దేవుని ఆలయం పట్ల కృతజ్ఞతా భావం (4)
తల్లిదండ్రులు పట్టించుకోకపోయినా యెహోవా పట్టించుకుంటాడు (10)
"యెహోవా కోసం కనిపెట్టుకొని ఉండండి" (14)

28 కీర్తనకర్త ప్రార్థనను దేవుడు విన్నాడు
"యెహోవా నా బలం, నా డాలు" (7)

29 యెహోవా శక్తివంతమైన స్వరం
పవిత్రమైన బట్టలు వేసుకుని ఆరాధించండి (2)
"మహిమగల దేవుడు ఉరుము తున్నాడు" (3)
యెహోవా తన ప్రజల్ని బలపరుస్తాడు (11)

30 దుఃఖం సంతోషంగా మారింది
దేవుని అనుగ్రహం జీవితకాలం ఉంటుంది (5)

31 యెహోవాను ఆశ్రయించడం
"నా ప్రాణాన్ని నీ చేతికి అప్పగిస్తున్నాను" (5)
"యెహోవా, సత్యవంతుడివైన దేవా" (5)
దేవుని మంచితనం విస్తారమైనది (19)

32 క్షమాపణ పొందినవాళ్లు సంతోషంగా ఉంటారు
"నా పాపాన్ని నీ దగ్గర ఒప్పుకున్నాను" (5)
దేవుడు నీకు లోతైన అవగాహనను ఇస్తాడు (8)

33 సృష్టికర్తను స్తుతించడం
"ఆయనకు ఒక కొత్త పాట పాడండి" (3)

యెహోవా తన మాటతో, ఊపిరితో సృష్టిని చేశాడు (6)

యెహోవా ప్రజలు సంతోషంగా ఉంటారు (12)

యెహోవా కళ్లు గమనిస్తూ ఉంటాయి (18)

34 యెహోవా తన సేవకుల్ని కాపాడతాడు

"మనం కలిసి ఆయన పేరును ఘనపరుద్దాం" (3)

యెహోవా దూత కాపాడతాడు (7)

"యెహోవా మంచివాడని రుచిచూసి తెలుసుకోండి" (8)

'అతని ఎముకల్లో ఒక్కటి కూడా విరగలేదు' (20)

35 శత్రువుల నుండి కాపాడమని ప్రార్థన

శత్రువులు తరమబడతారు (5)

జన సమూహాల మధ్య దేవుణ్ణి స్తుతించడం (18)

కారణం లేకుండా ద్వేషించబడడం (19)

36 దేవుని అమూల్యమైన విశ్వసనీయ ప్రేమ

దుష్టుడు దేవునికి భయపడడు (1)

దేవుడు జీవపు ఊట (9)

"నీ వెలుగు వల్లే మేము వెలుగు చూడగలుగుతున్నాం" (9)

37 యెహోవా మీద నమ్మకముంచేవాళ్లు వర్ధిల్లుతారు

చెడ్డవాళ్లను చూసి బాధపడకు (1)

"యెహోవాను బట్టి అధికంగా సంతోషించు" (4)

"నీ మార్గాన్ని యెహోవాకు అప్పగించు" (5)

"సాత్వికులు భూమిని స్వాధీనం చేసుకుంటారు" (11)

నీతిమంతులు భిక్షమెత్తరు (25)

నీతిమంతులు భూమ్మీద శాశ్వతంగా జీవిస్తారు (29)

38 పశ్చాత్తాపపడిన వ్యక్తి బాధతో చేసిన ప్రార్థన

"బాధలో ఉన్నాను, తీవ్రంగా కృంగిపోయాను" (6)

తన కోసం కనిపెట్టుకునే వాళ్ల ప్రార్థన యెహోవా వింటాడు (15)

"నా పాపం నన్ను బాధించింది" (18)

39 జీవితం చిన్నది

మనిషి కేవలం ఊపిరి లాంటివాడు (5, 11)

"నా కన్నీళ్లు నిర్లక్ష్యం చేయకు" (12)

40 సాటిలేని దేవునికి కృతజ్ఞతలు చెప్పడం

దేవుని పనులు లెక్కలేనన్ని (5)

దేవునికి కావల్సింది బలులు కాదు (6)

"నీ ఇష్టాన్ని నెరవేర్చడం నాకు సంతోషం" (8)

41 మంచం పట్టినప్పుడు చేసిన ప్రార్థన

అనారోగ్యంతో బాధపడుతున్నవాళ్లను దేవుడు ఆదుకుంటాడు (3)

దగ్గరి స్నేహితుడు నమ్మకద్రోహం చేశాడు (9)

42 మహాగొప్ప రక్షకుడైన దేవుణ్ణి స్తుతించడం

జింక నీళ్ల కోసం ఆశపడినట్టు దేవుని కోసం ఆశపడడం (1, 2)

"నా ప్రాణం ఎందుకు కృంగిపోయింది?" (5, 11)

"దేవుని కోసం వేచివుంటాను" (5, 11)

43 దేవుడు న్యాయమూర్తిగా రక్షిస్తాడు

'నీ వెలుగును, సత్యాన్ని పంపించు' (3)

"నా ప్రాణం ఎందుకు కృంగిపోయింది?" (5)

"దేవుని కోసం వేచివుంటాను" (5)

44 సహాయం కోసం ప్రార్థన

"మమ్మల్ని కాపాడింది నువ్వే" (7)

"వధించబోయే గొర్రెల్లా" (22)

"లేచి మాకు సహాయం చేయి!" (26)

45 అభిషేకించబడిన రాజు పెళ్లి

దయగల మాటలు (2)

"యుగయుగాలు దేవుడే నీ సింహాసనం" (6)

రాజు పెళ్లికూతురి అందాన్ని ఎంతో కోరుకుంటాడు (11)

కుమారులు భూమంతటా అధిపతులుగా ఉంటారు (16)

46 “దేవుడే మన ఆశ్రయం”
దేవుని అద్భుతమైన కార్యాలు (8)
దేవుడు భూవ్యాప్తంగా యుద్ధాలు జరగకుండా చేస్తాడు (9)

47 దేవుడు భూమంతటికీ రాజు
‘యెహోవా సంభ్రమాశ్చర్యాలు పుట్టిస్తాడు’ (2)
దేవుణ్ణి స్తుతిస్తూ పాటలు పాడండి (6, 7)

48 సీయోను, మహారాజు నగరం
భూమంతటికీ సంతోష కారణం (2)
నగరాన్ని, దాని బురుజుల్ని జాగ్రత్తగా పరిశీలించండి (11-13)

49 సంపదల్ని నమ్ముకోవడం తెలివితక్కువతనం
ఏ వ్యక్తీ ఇంకో వ్యక్తిని విడిపించలేడు (7, 8)
దేవుడు సమాధి నుండి విడిపిస్తాడు (15)
సంపదలు మరణం నుండి కాపాడలేవు (16, 17)

50 దేవుడు విశ్వసనీయుడికి, దుష్టుడికి మధ్య తీర్పుతీరుస్తాడు
బలి ఆధారంగా దేవుని ఒప్పందం (5)
“న్యాయమూర్తి దేవుడే” (6)
జంతువులన్నీ దేవునివే (10, 11)
దుష్టుల సంగతి దేవుడు బయటపెడతాడు (16-21)

51 పశ్చాత్తాపపడిన వ్యక్తి ప్రార్థన
పుట్టడమే దోషంతో పుట్టడం (5)
“నా పాపాన్ని శుద్ధి చేయి” (7)
“నాలో పవిత్ర హృదయాన్ని కలిగించు” (10)
నలిగిన హృదయం దేవునికి ఇష్టం (17)

52 దేవుని విశ్వసనీయ ప్రేమ మీద నమ్మకముంచడం
చెడ్డపనుల గురించి గొప్పలు చెప్పుకునే వాళ్లకు హెచ్చరిక (1-5)
భక్తిహీనులు సంపదల్ని నమ్ముకుంటారు (7)

53 మూర్ఖుల వర్ణన
“యెహోవా లేడు” (1)
“మంచి చేసేవాళ్లు ఎవ్వరూ లేరు” (3)

54 శత్రువుల మధ్య సహాయం కోసం ప్రార్థన
“దేవుడే నా సహాయకుడు” (4)

55 స్నేహితుడు నమ్మకద్రోహం చేసినప్పుడు ప్రార్థన
దగ్గరి స్నేహితుడు దూషించాడు (12-14)
“నీ భారం యెహోవా మీద వేయి” (22)

56 హింసించబడినప్పుడు ప్రార్థన
“నేను దేవుని మీద నమ్మకం పెట్టుకున్నాను” (4)
“నా కన్నీళ్లను నీ తోలుసంచిలో ఉంచు” (8)
“మనిషి నన్నేమి చేయగలడు?” (4, 11)

57 అనుగ్రహం కోసం విన్నపం
దేవుని రెక్కల కింద ఆశ్రయం (1)
శత్రువులు వాళ్ల వలలో వాళ్లే చిక్కుకున్నారు (6)

58 భూమికి తీర్పు తీర్చే దేవుడు ఉన్నాడు
చెడ్డవాళ్లను శిక్షించమని ప్రార్థన (6-8)

59 దేవుడు ఒక డాలు, ఆశ్రయం
‘ద్రోహం చేసేవాళ్ల మీద కరుణ చూపించకు’ (5)
“నీ శక్తి గురించి పాడతాను” (16)

60 దేవుడు శత్రువుల్ని ఓడిస్తాడు
రక్షణ కోసం మనుషుల మీద ఆశ పెట్టుకోవడం వృథా (11)
“దేవుణ్ణి బట్టి మేము బలం పొందుతాం” (12)

61 దేవుడు, శత్రువుల నుండి కాపాడే బలమైన బురుజు
‘నేను నీ గుడారంలో అతిథిగా ఉంటాను’ (4)

62 నిజమైన రక్షణ దేవుని నుండే వస్తుంది
“దేవుని కోసం నా ప్రాణం మౌనంగా ఎదురు చూస్తోంది” (1, 5)
‘దేవుని ముందు మీ హృదయాలు కుమ్మరించండి’ (8)
మనుషులు వట్టి ఊపిరి లాంటివాళ్లు (9)
సంపదను నమ్ముకోకండి (10)

63 దేవుని కోసం తపించడం
“నీ విశ్వసనీయ ప్రేమ జీవం కంటే ఉత్తమం” (3)

‘శ్రేష్ఠమైన వాటితో నా ప్రాణం తృప్తి పొందింది’ (5)
రాత్రివేళ దేవుని గురించి ధ్యానించడం (6)
‘నేను దేవుణ్ణి అంటిపెట్టుకొని ఉంటాను’ (8)

64 రహస్య పన్నాగాల నుండి కాపుదల
“దేవుడు వాళ్ల మీద బాణాలు వేస్తాడు” (7)

65 భూమి పట్ల దేవుని శ్రద్ధ
“ప్రార్థనలు వినే దేవా” (2)
‘నువ్వు ఎంచుకునే వ్యక్తి సంతోషంగా ఉంటాడు’ (4)
దేవుని అపారమైన మంచితనం (11)

66 సంభ్రమాశ్చర్యాలు పుట్టించే దేవుని కార్యాలు
“వచ్చి, దేవుని పనులు చూడండి” (5)
“నా మొక్కుబళ్లు నీకు చెల్లిస్తాను” (13)
దేవుడు ప్రార్థనలు వింటాడు (18-20)

67 భూమ్మీదున్న ప్రజలందరూ దేవునికి భయపడతారు
దేవుని మార్గం తెలుస్తుంది (2)
‘దేశదేశాల ప్రజలు దేవుణ్ణి స్తుతించాలి’ (3, 5)
“దేవుడు మమ్మల్ని దీవిస్తాడు” (6, 7)

68 ‘దేవుని శత్రువులు చెల్లాచెదురవ్వాలి’
“తండ్రిలేనివాళ్లకు తండ్రి” (5)
దేవుడు ఒంటరివాళ్లకు ఒక ఇల్లు ఇస్తాడు (6)
మంచివార్తను ప్రకటించే స్త్రీలు (11)
మనుషుల్ని కానుకలుగా తీసుకెళ్లావు (18)
‘యెహోవా ప్రతీరోజు మన భారాలు మోస్తున్నాడు’ (19)

69 రక్షించమని ప్రార్థన
“నీ మందిరం విషయంలో నాకున్న ఆసక్తి మండుతున్న అగ్నిలా ఉంది” (9)
“నాకు త్వరగా జవాబివ్వు” (17)
“పుల్లటి ద్రాక్షారసాన్ని ఇచ్చారు” (21)

70 త్వరగా సహాయం చేయమని విన్నపం
“నా తరఫున త్వరగా చర్య తీసుకో” (5)

71 వృద్ధుల నమ్మకం
చిన్నప్పటి నుండి దేవుణ్ణి నమ్ముకోవడం (5)
“నా బలం క్షీణించినప్పుడు” (9)
‘చిన్నప్పటి నుండి దేవుడు నాకు బోధించాడు’ (17)

72 దేవుని రాజు శాంతియుత పరిపాలన
“నీతిమంతులు వర్ధిల్లుతారు” (7)
సముద్రం నుండి సముద్రం వరకు ప్రజలు (8)
దౌర్జన్యం నుండి రక్షిస్తాడు (14)
భూమ్మీద సస్యసమృద్ధి (16)
దేవుని పేరు ఎప్పటికీ స్తుతించబడాలి (19)

73 దైవభక్తి ఉన్న ఒకతను మళ్లీ సరిగ్గా ఆలోచించడం మొదలుపెడతాడు
“నా పాదాలు దాదాపు దారితప్పాయి” (2)
“రోజంతా నేను శ్రమ అనుభవించాను” (14)
‘దేవుని పవిత్రమైన స్థలంలోకి అడుగుపెట్టే వరకు’ (17)
దుష్టులు జారుడు నేలమీదే ఉన్నారు (18)
దేవునికి దగ్గరవ్వడం మంచిది (28)

74 తన ప్రజల్ని గుర్తుచేసుకోమని దేవునికి ప్రార్థన
దేవుని రక్షణ కార్యాలు గుర్తుచేసుకోవడం (12-17)
“శత్రువుల దూషణల్ని గుర్తుచేసుకో” (18)

75 దేవుడు న్యాయంగా తీర్పుతీరుస్తాడు
దుష్టులు యెహోవా గిన్నెలోది తాగుతారు (8)

76 సీయోను శత్రువులపై దేవుని విజయం
దేవుడు సాత్వికుల్ని కాపాడతాడు (9)
శత్రువుల గర్వాన్ని అణచివేస్తాడు (12)

77 కష్టకాలంలో చేసిన ప్రార్థన
దేవుని కార్యాల్ని ధ్యానించడం (11, 12)
‘దేవా, నీ అంత గొప్పవాళ్లు ఎవరు?’ (13)

78 దేవుని శ్రద్ధ, ఇశ్రాయేలుకు విశ్వాసం లేకపోవడం
రాబోయే తరానికి చెప్పడం (2-8)
“వాళ్లు దేవుని మీద విశ్వాసం ఉంచలేదు” (22)
“ఆకాశ ధాన్యం” (24)
“ఇశ్రాయేలు పవిత్ర దేవుణ్ణి దుఃఖపెట్టారు” (41)

ఐగుప్తు నుండి వాగ్దాన దేశానికి (43-55)
'వాళ్లు దేవుణ్ణి పరీక్షిస్తూ వచ్చారు' (56)

79 దేశాలు దేవుని ప్రజల మీదికి వచ్చినప్పుడు చేసిన ప్రార్థన
"మమ్మల్ని ఎగతాళి చేస్తున్నారు" (4)
"నీ పేరును బట్టి మాకు సహాయం చేయి" (9)
'మా పొరుగువాళ్లకు ఏడురెట్లు ఎక్కువ శిక్ష విధించు' (12)

80 మళ్లీ దయ చూపించమని ఇశ్రాయేలు కాపరిని వేడుకోవడం
"దేవా, మళ్లీ మామీద దయ చూపించు" (3)
ఇశ్రాయేలు దేవుని ద్రాక్షతీగ (8-15)

81 లోబడమని ప్రోత్సహించడం
అన్య దేవుళ్లను పూజించకూడదు (9)
'మీరు నా మాట వింటే ఎంత బావుంటుంది' (13)

82 నీతితో తీర్పు తీర్చమని పిలుపు
"దేవుళ్ల మధ్య" దేవుడు తీర్పు తీరుస్తున్నాడు (1)
'దీనుల్ని కాపాడండి' (3)
"మీరు దేవుళ్లు" (6)

83 శత్రువుల్ని బట్టి ప్రార్థన
"దేవా, నిశ్శబ్దంగా ఉండకు" (1)
శత్రువులు గిరగిర తిరిగే ముళ్లకొమ్మలా ఉన్నారు (13)
దేవుని పేరు యెహోవా (18)

84 దేవుని గొప్ప గుడారం పట్ల ఇష్టం
ఒక లేవీయుడు పక్షిలా ఉండాలని కోరుకుంటాడు (3)
"నీ ప్రాంగణాల్లో ఒక్క రోజు" (10)
"దేవుడు సూర్యుడు, డాలు" (11)

85 పునరుద్ధరించమని ప్రార్థన
దేవుడు తన విశ్వసనీయులకు శాంతిని ప్రకటిస్తాడు (8)
విశ్వసనీయ ప్రేమ, నమ్మకత్వం కలుసుకుంటాయి (10)

86 యెహోవా లాంటి దేవుడు లేడు
యెహోవా క్షమించడానికి సిద్ధంగా ఉంటాడు (5)
దేశాలన్నీ యెహోవాకు వంగి నమస్కారం చేస్తాయి (9)
"నీ మార్గాన్ని నాకు బోధించు" (11)
"నాకు ఏక హృదయం దయచేయి" (11)

87 సీయోను సత్యదేవుని నగరం
సీయోనులో పుట్టినవాళ్లు (4-6)

88 మరణం నుండి కాపాడమని ప్రార్థన
"సమాధి అంచున ఉన్నాను" (3)
'ప్రతీ ఉదయం నీకు ప్రార్థిస్తాను' (13)

89 యెహోవా విశ్వసనీయ ప్రేమ గురించి పాడడం
దావీదుతో ఒప్పందం (3)
దావీదు సంతానం ఎప్పటికీ ఉంటుంది (4)
దేవుని అభిషిక్తుడు ఆయన్ని "తండ్రి" అని పిలుస్తాడు (26)
దావీదు ఒప్పందం ఖచ్చితమైనది (34-37)
మనిషి సమాధి నుండి తప్పించుకోలేడు (48)

90 దేవుడు నిత్యుడు, మనిషి కొద్దికాలమే జీవిస్తాడు
వెయ్యి సంవత్సరాలు నిన్నలా (4)
మనిషి 70-80 ఏళ్లు బ్రతుకుతాడు (10)
"మా రోజులు లెక్కపెట్టడం మాకు నేర్పించు" (12)

91 దేవుని రహస్య స్థలంలో కాపుదల
వేటగాడి ఉరిలో నుండి రక్షించబడ్డాడు (3)
దేవుని రెక్కల కింద ఆశ్రయం (4)
వేలమంది పడినా సురక్షితంగా ఉండడం (7)
కాపాడమని దూతలకు ఆజ్ఞ (11)

92 యెహోవా శాశ్వతంగా హెచ్చించబడ్డాడు
ఆయన గొప్ప పనులు, లోతైన ఆలోచనలు (5)
'నీతిమంతులు చెట్టులా వర్ధిల్లుతారు' (12)
వృద్ధులు ఫలిస్తూ ఉంటారు (14)

93 యెహోవా పరిపాలనా వైభవం
“యెహోవా రాజయ్యాడు!” (1)
‘నీ జ్ఞాపికలు నమ్మదగినవి’ (5)

94 ప్రతీకారం తీర్చుకోమని దేవునికి ప్రార్థన
‘దుష్టులు ఎంతకాలం ఉంటారు?’ (3)
యెహోవా సరిదిద్దితే సంతోషంగా ఉంటారు (12)
దేవుడు తన ప్రజల్ని విడిచిపెట్టడు (14)
“చట్టం పేరుతో సమస్యలు సృష్టించడం” (20)

95 విధేయతతో సత్యారాధన
“ఈ రోజు మీరు ఆయన స్వరాన్ని వింటే” (7)
“మీ హృదయాల్ని కఠినపర్చుకోకండి” (8)
“వీళ్లు నా విశ్రాంతిలోకి ప్రవేశించరు” (11)

96 “యెహోవాకు ఒక కొత్త పాట పాడండి”
యెహోవా అత్యంత స్తుతిపాత్రుడు (4)
దేశదేశాల ప్రజల దేవుళ్లు వ్యర్థమైన దేవుళ్లు (5)
పవిత్రమైన బట్టలు వేసుకుని ఆరాధించండి (9)

97 యెహోవా ఇతర దేవుళ్ల కన్నా హెచ్చించబడ్డాడు
“యెహోవా రాజయ్యాడు!” (1)
యెహోవాను ప్రేమించండి, చెడును అసహ్యించుకోండి (10)
నీతిమంతులకు వెలుగు (11)

98 యెహోవా రక్షకుడు, నీతిగల న్యాయమూర్తి
యెహోవా రక్షణ వెల్లడైంది (2, 3)

99 యెహోవా పవిత్రుడైన రాజు
కెరూబుల పైన సింహాసనంలో కూర్చొని ఉన్నాడు (1)
క్షమించే, శిక్షించే దేవుడు (8)

100 సృష్టికర్తకు కృతజ్ఞతలు చెప్పడం
“సంతోషంతో యెహోవాను సేవించండి” (2)
‘దేవుడే మనల్ని చేశాడు’ (3)

101 యథార్థంగా నడుచుకునే పరిపాలకుడు
‘గర్వపు చూపును నేను సహించను’ (5)
‘నమ్మకమైనవాళ్ల మీద దృష్టి నిలుపుతాను’ (6)

102 కష్టాల వల్ల కృంగిపోయిన వ్యక్తి ప్రార్థన
“ఒంటరి పక్షిలా ఉన్నాను” (7)
“నా రోజులు కనుమరుగౌతున్న నీడలా ఉన్నాయి” (11)
“యెహోవా సీయోనును మళ్లీ నిర్మిస్తాడు” (16)
యెహోవా ఎప్పటికీ ఉంటాడు (26, 27)

103 “నా ప్రాణమా, యెహోవాను స్తుతించు”
దేవుడు మన అపరాధాల్ని దూరంగా ఉంచుతాడు (12)
దేవుడు తండ్రిలా కరుణ చూపిస్తాడు (13)
మనం మట్టివాళ్లమని దేవుడు గుర్తుచేసుకుంటాడు (14)
యెహోవా సింహాసనం, రాజరికం (19)
దేవదూతలు దేవుని మాట నెరవేరుస్తారు (20)

104 సృష్టిలోని అద్భుతాల్ని బట్టి దేవుణ్ణి స్తుతించడం
భూమి ఎప్పటికీ ఉంటుంది (5)
మనిషి కోసం ద్రాక్షారసం, ఆహారం (15)
“నీ పనులు అసంఖ్యాకం!” (24)
‘ఊపిరి తీసేసినప్పుడు అవి చనిపోతాయి’ (29)

105 తన ప్రజల పట్ల యెహోవా నమ్మకమైన కార్యాలు
దేవుడు తన ఒప్పందాన్ని గుర్తుంచుకుంటాడు (8-10)
“నా అభిషిక్తుల్ని ముట్టకండి” (15)
బానిసగా ఉన్న యోసేపును దేవుడు ఉపయోగించుకున్నాడు (17-22)
ఐగుప్తులో దేవుని అద్భుతాలు (23-36)
ఐగుప్తు నుండి ఇశ్రాయేలు విడుదల (37-39)
అబ్రాహాముకు చేసిన వాగ్దానాన్ని దేవుడు గుర్తుచేసుకున్నాడు (42)

106 ఇశ్రాయేలీయులకు కృతజ్ఞత లేదు
వాళ్లు దేవుని పనుల్ని ఇట్టే మర్చిపోయారు (13)
దేవుని మహిమను ఎద్దు రూపానికి మార్చారు (19, 20)
దేవుని వాగ్దానం మీద వాళ్లకు విశ్వాసం లేదు (24)
బయలును పూజించడం మొదలుపెట్టారు (28)
పిల్లల్ని చెడ్డదూతలకు బలిగా అర్పించారు (37)

107 దేవుని అద్భుతమైన పనుల్ని బట్టి కృతజ్ఞతలు చెల్లించండి
ఆయన వాళ్లను సరైన దారిలో నడిపించాడు (7)
ఆకలితో, దాహంతో ఉన్నవాళ్లను తృప్తిపర్చాడు (9)
వాళ్లను చీకట్లో నుండి బయటికి తీసుకొచ్చాడు (14)
తన ఆజ్ఞతో వాళ్లను బాగుచేశాడు (20)
ఆయన పేదవాళ్లను అణచివేత నుండి కాపాడతాడు (41)

108 శత్రువులపై విజయం కోసం ప్రార్థన
రక్షణ కోసం మనుషుల మీద ఆశపెట్టుకోవడం వృథా (12)
“దేవుణ్ణి బట్టి మేము బలం పొందుతాం” (13)

109 కృంగిపోయిన వ్యక్తి ప్రార్థన
‘అతని స్థానం వేరే వ్యక్తి తీసుకోవాలి’ (8)
దేవుడు పేదవాడి కుడిపక్కన నిలబడతాడు (31)

110 మెల్కీసెదెకు లాంటి రాజు, యాజకుడు
‘నీ శత్రువుల మధ్య పరిపాలించు’ (2)
ఇష్టపూర్వకంగా వచ్చే యౌవనులు మంచు బిందువులు (3)

111 యెహోవా గొప్ప పనుల్ని బట్టి ఆయన్ని స్తుతించండి
దేవుని పేరు పవిత్రమైనది, సంభ్రమాశ్చర్యాలు పుట్టిస్తుంది (9)
యెహోవా మీదుండే భయమే తెలివి (10)

112 నీతిమంతుడు యెహోవాకు భయపడతాడు
ఉదారంగా అప్పిచ్చే వ్యక్తి వర్ధిల్లుతాడు (5)
“నీతిమంతులు ఎప్పటికీ గుర్తుచేసుకోబడతారు” (6)
ఉదార స్వభావులు పేదవాళ్లకు ఇస్తారు (9)

113 ఉన్నత స్థలంలో నివసించే దేవుడు దీనుల్ని పైకి లేపుతాడు
యెహోవా పేరు సదాకాలం స్తుతించబడాలి (2)
దేవుడు వంగి చూస్తాడు (6)

114 ఐగుప్తు నుండి ఇశ్రాయేలు విడుదల
సముద్రం పారిపోయింది (5)
పర్వతాలు పొట్టేళ్లలా గంతులు వేశాయి (6)
చెకుముకి రాయి నీటి ఊటగా మారింది (8)

115 దేవునికి మాత్రమే మహిమ చెల్లించాలి
ప్రాణంలేని విగ్రహాలు (4-8)
భూమిని మనుషులకు ఇచ్చాడు (16)
‘చనిపోయినవాళ్లు యెహోవాను స్తుతించరు’ (17)

116 కృతజ్ఞతా పాట
‘నేను యెహోవాకు ఏమి ఇవ్వను?’ (12)
‘రక్షణ పాత్ర పట్టుకుంటాను’ (13)
“యెహోవాకు నా మొక్కుబళ్లు చెల్లిస్తాను” (14, 18)
విశ్వసనీయుల మరణం అమూల్యమైనది (15)

117 యెహోవాను స్తుతించమని అన్ని దేశాలకు పిలుపు
దేవుని విశ్వసనీయ ప్రేమ గొప్పది (2)

118 విజయాన్ని ఇచ్చినందుకు యెహోవాకు కృతజ్ఞతలు చెప్పడం
‘నేను యెహోవాకు మొరపెట్టాను, ఆయన జవాబిచ్చాడు’ (5)
“యెహోవా నా పక్షాన ఉన్నాడు” (6, 7)
వద్దనుకున్న రాయి ముఖ్యమైన మూల రాయి అవుతుంది (22)
“యెహోవా పేరున వస్తున్న వ్యక్తి” (26)

119 దేవుని అమూల్య వాక్యం పట్ల కృతజ్ఞత
‘యౌవనులు తమ మార్గాన్ని ఎలా పవిత్రంగా ఉంచుకోగలరు?’ (9)
“నీ జ్ఞాపికలంటే నాకు చాలా ఇష్టం” (24)
“నీ మాట మీదే నేను ఆశపెట్టుకున్నాను” (74, 81, 114)
“నీ ధర్మశాస్త్రాన్ని నేను ఎంతో ప్రేమిస్తున్నాను!” (97)
“నా బోధకులందరి కన్నా నాకు ఎక్కువ అవగాహన ఉంది” (99)
“నీ వాక్యం నా పాదానికి దీపం” (105)
“నీ వాక్య సారం సత్యం” (160)
దేవుని ధర్మశాస్త్రాన్ని ప్రేమించేవాళ్లకు శాంతి (165)

120 శాంతి కోసం ఒక పరదేశి తపన
“మోసం చేసే నాలుక నుండి నన్ను కాపాడు” (2)
“నేను శాంతిని కోరుకుంటున్నాను” (7)

121 యెహోవా తన ప్రజల్ని సంరక్షిస్తాడు
“యెహోవా నుండే నాకు సహాయం వస్తుంది” (2)
యెహోవా అస్సలు నిద్రపోడు (3, 4)

122 యెరూషలేము శాంతి కోసం ప్రార్థన
యెహోవా మందిరానికి వెళ్లే సంతోషం (1)
ఒక్కటిగా జత చేయబడిన నగరం (3)

123 దయ కోసం యెహోవా వైపు చూడడం
‘దాసుల్లా యెహోవా వైపు చూస్తున్నాం’ (2)
‘మేం పడాల్సినన్ని అవమానాలు పడ్డాం’ (3)

124 “యెహోవా మనతో పాటు లేకపోయుంటే”
తెగిపోయిన ఉచ్చు నుండి పారిపోవడం (7)
‘యెహోవా పేరునే మనకు సహాయం దొరుకుతుంది’ (8)

125 యెహోవా తన ప్రజల్ని రక్షిస్తాడు
“యెరూషలేము చుట్టూ పర్వతాలు ఉన్నట్టు” (2)
“ఇశ్రాయేలు మీద శాంతి ఉండాలి” (5)

126 సీయోను ప్రజలు సంతోషంగా తిరిగిరావడం
‘యెహోవా గొప్ప పనులు చేశాడు’ (3)
ఏడ్పు పోయి సంతోషం (5, 6)

127 దేవుడు లేకపోతే అంతా వృథా
“యెహోవా ఇల్లు కట్టించకపోతే” (1)
పిల్లలు దేవుడిచ్చే బహుమానం (3)

128 యెహోవాకు భయపడితే సంతోషం
భార్య ఫలించే ద్రాక్షతీగ (3)
“యెరూషలేము వర్ధిల్లడం నువ్వు చూడాలి” (5)

129 దాడికి గురైనా ఓడిపోలేదు
సీయోనును ద్వేషించేవాళ్లు అవమానాల పాలు అవుతారు (5)

130 “తీవ్రమైన నిరాశలో ఉండి నీకు ప్రార్థిస్తున్నాను”
“నువ్వు తప్పుల్ని గమనిస్తూ ఉంటే” (3)
యెహోవా దగ్గర నిజమైన క్షమాపణ దొరుకుతుంది (4)
“ఆత్రంగా నా ప్రాణం యెహోవా కోసం ఎదురుచూస్తోంది” (6)

131 పాలు మానేసిన పిల్లాడిలా సంతృప్తిగా ఉండడం
గొప్పగొప్ప వాటి కోసం పాకులాడలేదు (1)

132 దావీదును, సీయోనును ఎంచుకోవడం
“నీ అభిషిక్తుణ్ణి తిరస్కరించకు” (10)
సీయోను యాజకులకు రక్షణను వస్త్రంలా తొడగడం (16)

133 ఐక్యంగా కలిసిమెలిసి జీవించడం
అహరోను తలమీద పోయబడిన తైలంలా (2)
హెర్మోను మంచులా (3)

134 రాత్రివేళ దేవుణ్ణి స్తుతించడం
“పవిత్రతతో మీ చేతులెత్తి” (2)

135 యెహోవా గొప్పతనాన్ని బట్టి ఆయన్ని స్తుతించండి
ఐగుప్తుకు వ్యతిరేకంగా సూచనలు, అద్భుతాలు (8, 9)
“నీ పేరు ఎప్పటికీ నిలిచివుంటుంది” (13)
ప్రాణంలేని విగ్రహాలు (15-18)

136 యెహోవా విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ ఉంటుంది
- ఆకాశాన్ని, భూమిని నైపుణ్యంతో చేశాడు (5, 6)
- ఫరో ఎర్రసముద్రంలో చనిపోయాడు (15)
- దీనస్థితిలో ఉన్నవాళ్లను దేవుడు గుర్తుచేసుకుంటాడు (23)
- ప్రతీ ప్రాణికి ఆహారం (25)

137 బబులోను నదుల పక్కన
- సీయోను పాటల్లో దేన్నీ పాడలేదు (3, 4)
- బబులోను నాశనమౌతుంది (8)

138 దేవుడు ఉన్నతుడైనా పట్టించుకుంటాడు
- 'నా ప్రార్థనకు జవాబిచ్చావు' (3)
- 'అపాయంలో ఉన్నా నన్ను కాపాడతావు' (7)

139 దేవునికి తన సేవకులు బాగా తెలుసు
- దేవుని పవిత్రశక్తి నుండి తప్పించుకోలేం (7)
- "నేను అద్భుతంగా చేయబడ్డాను" (14)
- 'నేను పిండంగా ఉన్నప్పుడే నన్ను చూశావు' (16)
- "శాశ్వత మార్గంలో నన్ను నడిపించు" (24)

140 యెహోవా బలమైన రక్షకుడు
- చెడ్డవాళ్లు పాముల్లాంటి వాళ్లు (3)
- దౌర్జన్యం చేసేవాళ్లు నాశనమౌతారు (11)

141 రక్షించమని ప్రార్థన
- 'నా ప్రార్థన ధూపంలా ఉండాలి' (2)
- నీతిమంతుడి గద్దింపు తైలం లాంటిది (5)
- దుష్టులు తమ వలల్లో తామే చిక్కుకుంటారు (10)

142 హింసించేవాళ్ల నుండి కాపాడమని ప్రార్థన
- "నేను ఎక్కడికీ పారిపోలేను" (4)
- 'నాకున్నదల్లా నువ్వే' (5)

143 ఎండిన భూమిలా దేవుని కోసం తపించడం
- 'నీ కార్యాల్ని ధ్యానిస్తున్నాను' (5)
- "నీ ఇష్టాన్ని చేయడం నాకు నేర్పించు" (10)
- 'నీ పవిత్రశక్తి మంచిది, అది నన్ను నడిపించాలి' (10)

144 విజయం కోసం ప్రార్థన
- 'మనిషి ఏపాటివాడు?' (3)
- 'శత్రువులు చెదరగొట్టబడాలి' (6)
- యెహోవా ప్రజలు ధన్యులు (15)

145 గొప్ప రాజైన దేవుణ్ణి స్తుతించడం
- 'దేవుని గొప్పతనాన్ని నేను చాటి చెప్తాను' (6)
- "యెహోవా అందరికీ మంచి చేస్తాడు" (9)
- "నీ విశ్వసనీయులు నిన్ను స్తుతిస్తారు" (10)
- దేవుని శాశ్వత రాజరికం (13)
- దేవుని చెయ్యి ప్రతీ జీవిని తృప్తిపరుస్తుంది (16)

146 దేవుణ్ణి నమ్ముకోండి, మనుషుల్ని కాదు
- మనిషి చనిపోయినప్పుడు ఆలోచనలు నశించిపోతాయి (4)
- కృంగిపోయిన వాళ్లను దేవుడు పైకి లేపుతాడు (8)

147 దేవుని ప్రేమగల, శక్తివంతమైన పనుల్ని స్తుతించడం
- విరిగిన హృదయంగల వాళ్లను ఆయన బాగుచేస్తాడు (3)
- నక్షత్రాలన్నిటినీ పేరు పెట్టి పిలుస్తున్నాడు (4)
- ఆయన మంచును ఉన్నిలా పంపుతున్నాడు (16)

148 సృష్టంతా యెహోవాను స్తుతించాలి
- "ఆయన దూతలారా, మీరంతా ఆయన్ని స్తుతించండి" (2)
- 'సూర్యచంద్రులారా, తారలారా, ఆయన్ని స్తుతించండి' (3)
- యౌవనులు, వృద్ధులు దేవుణ్ణి స్తుతించాలి (12, 13)

149 దేవుని విజయాన్ని స్తుతించే పాట
- దేవుడు తన ప్రజల్ని బట్టి సంతోషిస్తాడు (4)
- ఘనత దేవుని విశ్వసనీయులకు చెందుతుంది (9)

150 ఊపిరి తీసుకునే ప్రతీ ప్రాణి యెహోవాను స్తుతించాలి
- హల్లెలూయా! (1, 6)

## ఒకటో భాగం
(1-41 కీర్తనలు)

**1** దుష్టుల సలహా ప్రకారం నడుచుకోకుండా,
పాపుల మార్గంలో నిలబడకుండా,
ఎగతాళి చేసేవాళ్లతో కూర్చోకుండా ఉండే
వ్యక్తి సంతోషంగా ఉంటాడు.[a]
2 అతను యెహోవా ధర్మశాస్త్రాన్ని బట్టి ఆనందిస్తూ,[b]
పగలూ రాత్రీ దాన్ని ధ్యానిస్తాడు.[*][c]
3 అతను నీటి కాలువల పక్కనే నాటబడి,
దాని కాలంలో ఫలాలు ఇచ్చే
పచ్చని[*] చెట్టులా ఉంటాడు.
అతను చేసే ప్రతీది సఫలమౌతుంది.[d]
4 కానీ దుష్టులు అలా ఉండరు;
వాళ్లు గాలికి కొట్టుకుపోయే పొట్టులా ఉంటారు.
5 అందుకే తీర్పు తీర్చే సమయంలో దుష్టులు,
నీతిమంతుల సమాజంలో పాపులు నిలబడలేరు.[e]
6 నీతిమంతుల మార్గం యెహోవాకు తెలుసు,[f]
దుష్టుల మార్గం నాశనమౌతుంది.

**2** దేశాలు ఎందుకు అల్లకల్లోలంగా ఉన్నాయి?
దేశదేశాల ప్రజలు ఎందుకు వ్యర్థమైన పన్నాగాలు పన్నుతున్నారు?[*][g]
2 భూరాజులు యెహోవాకు, ఆయన అభిషిక్తునికి[*][h]
వ్యతిరేకంగా నిలబడ్డారు,
ఉన్నతాధికారులు వాళ్లకు వ్యతిరేకంగా పోగయ్యారు.[#][i]
3 వాళ్లు ఇలా అంటున్నారు: "వాళ్ల సంకెళ్లను తెంచేసుకుందాం,
వాళ్ల తాళ్లను తీసిపారేద్దాం!"
4 అయితే పరలోకంలో సింహాసనం మీదున్న దేవుడు నవ్వుతాడు;
యెహోవా వాళ్లను చూసి ఎగతాళి చేస్తాడు.
5 ఆ సమయంలో ఆయన కోపంగా వాళ్లతో మాట్లాడతాడు,
కోపాగ్నితో వాళ్లను భయకంపితుల్ని చేస్తాడు,
6 ఆయన ఇలా అన్నాడు: "నా పవిత్ర పర్వతమైన సీయోను[a] మీద
నేనే నా రాజును ఆసీనుణ్ణి చేశాను."[b]
7 నేను యెహోవా శాసనాన్ని చాటిస్తాను;
ఆయన నాతో ఇలా అన్నాడు: "నువ్వు నా కుమారుడివి;[c]
ఈ రోజు నేను నీకు తండ్రిని అయ్యాను.[d]
8 నన్ను అడుగు, దేశాల్ని నీకు ఆస్తిగా,
భూమంతటినీ నీకు సొత్తుగా ఇస్తాను.[e]
9 నువ్వు ఇనుప దండంతో వాటిని నలగ్గొడతావు,[f]
కుండను పగలగొట్టినట్టు ముక్కలు ముక్కలు చేస్తావు."[g]
10 కాబట్టి రాజులారా, లోతైన అవగాహన చూపించండి;
భూమ్మీది న్యాయమూర్తులారా, దిద్దుబాటును స్వీకరించండి.[*]
11 భయపడుతూ యెహోవాను సేవించండి,
వణుకుతూ సంతోషించండి.
12 కుమారుణ్ణి ఘనపర్చండి,[*][h] లేకపోతే దేవునికి[#] కోపం వస్తుంది,
అప్పుడు మీరు నాశనం చేయబడి నీతి మార్గం నుండి తొలగించబడతారు,[i]
ఎందుకంటే ఆయన కోపం త్వరగా రగులుకుంటుంది.
ఆయన్ని ఆశ్రయించే వాళ్లందరూ సంతోషంగా ఉంటారు.

---

**1:2** *లేదా "చిన్న స్వరంతో చదువుతాడు; జాగ్రత్తగా చదువుతాడు." **1:3** *లేదా "ఆకులు వాడని." **2:1** *లేదా "గొణుక్కుంటున్నారు?" **2:2** *లేదా "ఆయన క్రీస్తుకు." #లేదా "కలిసి ఆలోచన చేస్తున్నారు."

**2:10** *లేదా "హెచ్చరిక వినండి." **2:12** *అక్ష., "ముద్దుపెట్టుకోండి." #అక్ష., "ఆయనకు."

---

**1వ అధ్యా.**
a సామె 22:10
b కీర్త 19:7; కీర్త 40:8; మత్త 5:3; రోమా 7:22; యాకో 1:25
c యెహో 1:8; కీర్త 119:97; 1తి 4:15
d యిర్మీ 17:7, 8
e మలా 3:18; మత్త 13:49, 50; మత్త 25:41
f యిర్మీ 12:3; 1పే 3:12

**2వ అధ్యా.**
g అపో 4:25-28
h యెష 61:1
i మత్త 27:1, 2; లూకా 23:10, 11; ప్రక 19:19

**2వ వరుస**
a 2స 5:7; ప్రక 14:1
b యెహె 21:27; దాని 7:13, 14; ప్రక 19:16
c మత్త 3:16, 17; మార్కు 1:9-11; రోమా 1:4
d అపో 13:33; హెబ్రీ 1:5; హెబ్రీ 5:5
e కీర్త 72:8; హెబ్రీ 1:2; ప్రక 11:15
f ప్రక 12:5; ప్రక 19:15
g దాని 2:44; ప్రక 2:26, 27
h ఫిలి 2:9-11
i యోహా 3:36

తన కుమారుడైన అబ్షాలోము దగ్గర
నుండి పారిపోతున్నప్పుడు దావీదు రచించిన
శ్రావ్యగీతం.[a]

3 యెహోవా, నా శత్రువులు ఎందుకు
ఎక్కువయ్యారు?[b]
ఎందుకు ఇంతమంది నా మీదికి
లేస్తున్నారు?[c]
2 "దేవుడు అతన్ని రక్షించడు"
అని చాలామంది నా గురించి
అంటున్నారు.[d] (సెలా)*
3 కానీ యెహోవా, నువ్వు నా చుట్టూ
డాలులా ఉన్నావు,[e]
నువ్వే నా మహిమవు,[f] నా తల పైకెత్తే
దేవుడివి.[g]
4 నేను యెహోవాకు బిగ్గరగా మొరపెట్టు
కుంటాను,
ఆయన తన పవిత్ర పర్వతం[h] నుండి
నాకు జవాబిస్తాడు. (సెలా)
5 నేను పడుకుని నిద్రపోతాను,
సురక్షితంగా మేల్కొంటాను.
ఎందుకంటే, యెహోవా నాకు మద్దతిస్తూ
ఉన్నాడు.[i]
6 వేలమంది అన్నివైపులా నన్ను
చుట్టుముట్టినా నేను భయపడను.[j]
7 యెహోవా, లే! నా దేవా, నన్ను రక్షించు![k]
నువ్వు నా శత్రువులందర్నీ దవడ మీద
కొడతావు;
దుష్టుల పళ్లు విరగ్గొడతావు.[l]
8 యెహోవా, రక్షించేవాడివి నువ్వే.[m]
నీ ప్రజల మీద నీ దీవెన ఉంటుంది.
(సెలా)

సంగీత నిర్దేశకునికి సూచన; తంతివాద్యాలతో
పాడాలి. దావీదు శ్రావ్యగీతం.

4 నీతిగల నా దేవా,[n] నేను మొరపెట్టి
నప్పుడు నాకు జవాబివ్వు.
కష్టాల్లో ఉన్నప్పుడు తప్పించుకునే
మార్గాన్ని కలగజేయి.*
నా మీద అనుగ్రహం చూపించు,
నా ప్రార్థన విను.
2 ప్రజలారా, మీరు ఎంతకాలం నన్ను అవ
మానిస్తారు?
ఎంతకాలం వ్యర్థమైనవాటిని ప్రేమిస్తారు,
అబద్ధమైనవాటిని వెదుకుతారు?
(సెలా)
3 ఈ విషయం తెలుసుకోండి, యెహోవా
తన విశ్వసనీయుల్ని ప్రత్యేకంగా
చూసుకుంటాడు;*
నేను యెహోవాకు మొరపెట్టినప్పుడు
ఆయన వింటాడు.
4 మీకు కోపం వచ్చినా పాపం మాత్రం
చేయకండి.[a]
మీరు అనాలనుకున్నది మీ మంచం
మీద మీ హృదయంలోనే అనుకొని,
మౌనంగా ఉండండి. (సెలా)
5 నీతి* బలులు అర్పించి,
యెహోవా మీద నమ్మకం ఉంచండి.[b]
6 "మాకు మంచివాటిని ఎవరు ఇస్తారు?"
అని చాలామంది అంటున్నారు,
యెహోవా, నీ ముఖకాంతి మా మీద
ప్రకాశించనివ్వు.[c]
7 సమృద్ధిగా ధాన్యం, కొత్త ద్రాక్షారసం
లభించినవాళ్ల కన్నా
ఎక్కువ ఉల్లాసంతో నువ్వు
నా హృదయాన్ని నింపావు.
8 నేను పడుకుని ప్రశాంతంగా
నిద్రపోతాను,[d]
ఎందుకంటే యెహోవా, నువ్వు మాత్రమే
నన్ను సురక్షితంగా నివసింపజేస్తావు.[e]

నెహిలోతు* కోసం సంగీత నిర్దేశకునికి సూచన.
దావీదు శ్రావ్యగీతం.

5 యెహోవా, నా మాటలు ఆలకించు;[f]
నా నిట్టూర్పుల్ని పట్టించుకో.
2 నా రాజా, నా దేవా, సహాయం కోసం
నేను పెట్టే మొరను లక్ష్యపెట్టు;
ఎందుకంటే నీకే నేను ప్రార్థిస్తున్నాను.
3 యెహోవా, ఉదయం నువ్వు నా స్వరం
వింటావు;[g]

**3వ అధ్యా.**
a 2స 15:14
b 2స 15:12
2స 16:15
c 2స 12:11
d 2స 16:7, 8
e ఆది 15:1
f యెష 45:25
g కీర్త 27:6
h 2స 15:25
కీర్త 2:6
i కీర్త 4:8
సామె 3:24
j 2రా 6:15, 16
కీర్త 27:3
రోమా 8:31
k 1తి 4:10
l 2థె 1:6
m కీర్త 37:39
యెష 43:11
ప్రక 19:1

**4వ అధ్యా.**
n కీర్త 11:7

**2వ వరుస**
a ఎఫె 4:26
b కీర్త 37:3
కీర్త 62:8
సామె 3:5
1పే 4:19
c సం 6:26
కీర్త 80:7
సామె 16:15
1పే 3:12
d కీర్త 3:5
సామె 3:24, 26
e లేవీ 25:18

**5వ అధ్యా.**
f కీర్త 65:2
1పే 3:12
g కీర్త 55:16, 17

3:2; 5:పైవిలాసం *పదకోశం చూడండి. 4:1 *అక్ష., "స్థలాన్ని విశాలం చేయి."

4:3 *లేదా "గౌరవిస్తాడు; తన కోసం ప్రత్యేకపర్చు కుంటాడు." 4:5 *లేదా "మంచి హృదయంతో."

ఉదయం నా ఆందోళనను నీకు
చెప్పుకొని[a] వేచివుంటాను.
4 నువ్వు దుష్టత్వాన్ని చూసి సంతోషించే
దేవుడివి కాదు;[b]
చెడ్డవాళ్లెవ్వరికీ నీ దగ్గర చోటులేదు.[c]
5 అహంకారులెవ్వరూ నీ సమక్షంలో
నిలబడలేరు.
దుర్మార్గంగా ప్రవర్తించేవాళ్లందర్నీ నువ్వు
ద్వేషిస్తావు;[d]
6 అబద్ధాలాడేవాళ్లను నువ్వు నాశనం
చేస్తావు.[e]
దౌర్జన్యపరుల్ని, వంచకుల్ని* యెహోవా
అసహ్యించుకుంటాడు.[f]
7 అయితే నేను, నీ గొప్ప విశ్వసనీయ
ప్రేమను బట్టి[g] నీ ఆలయంలోకి[h]
వస్తాను;
నీ మీద భయభక్తులతో నీ పవిత్ర
ఆలయం* వైపు తిరిగి నమస్కరిస్తాను.[i]
8 యెహోవా, నా చుట్టూ ఉన్న శత్రువుల్ని
బట్టి నన్ను నీ నీతి మార్గంలో
నడిపించు;
నేను తడబడకుండా నడిచేలా దాన్ని
సరాళం చేయి.[j]
9 వాళ్లు చెప్పేదేదీ నమ్మలేం;
వాళ్ల హృదయాల్లో చెడు తప్ప
ఇంకేమీ లేదు;
వాళ్ల గొంతు తెరిచివున్న సమాధి;
వాళ్లు తమ నాలుకతో పొగుడుతారు.*[k]
10 అయితే దేవుడు వాళ్లను అపరాధులుగా
తీర్పు తీరుస్తాడు;
వాళ్ల పన్నాగాలే వాళ్ల పతనానికి
దారితీస్తాయి.[l]
వాళ్ల అనేక అపరాధాల కారణంగా వాళ్లు
వెళ్లగొట్టబడాలి,
ఎందుకంటే, వాళ్లు నీ మీద తిరుగుబాటు
చేశారు.
11 కానీ నిన్ను ఆశ్రయించేవాళ్లందరూ
ఉల్లసిస్తారు;[a]
వాళ్లు ఎప్పుడూ సంతోషంతో కేకలు
వేస్తారు.
నువ్వు వాళ్ల దగ్గరికి ఎవ్వర్నీ రానివ్వవు,
నీ పేరును ప్రేమించేవాళ్లు నిన్ను బట్టి
ఉల్లసిస్తారు.
12 ఎందుకంటే యెహోవా, నువ్వు నీతిమం
తుల్ని ఆశీర్వదిస్తావు;
వాళ్లమీద అనుగ్రహం చూపిస్తావు, పెద్ద
డాలులా వాళ్లను కాపాడతావు.[b]

సంగీత నిర్దేశకునికి సూచన; షెమినీతు*
స్వరంలో తంతివాద్యాలతో పాడాలి.
దావీదు శ్రావ్యగీతం.

6 యెహోవా, నీ కోపంతో నన్ను
గద్దించకు,
నీ ఆగ్రహంతో నన్ను సరిదిద్దకు.[c]
2 యెహోవా, నేను కృశించిపోతున్నాను,
నా మీద అనుగ్రహం* చూపించు.
యెహోవా, నా ఎముకలు వణుకు
తున్నాయి, నన్ను బాగుచేయి.[d]
3 నిజంగా, నా ప్రాణం ఎంతో కలవర
పడుతోంది,[e]
యెహోవా, నా బాధలు ఇంకెన్నాళ్లు
ఉంటాయని[f] నిన్ను అడుగుతున్నాను.
4 యెహోవా, వచ్చి నా ప్రాణాన్ని
కాపాడు;[g]
నీ విశ్వసనీయ ప్రేమను బట్టి నన్ను
రక్షించు.[h]
5 చనిపోయినవాళ్లు నీ గురించి
మాట్లాడరు;*
సమాధిలో# ఎవరు నిన్ను స్తుతిస్తారు?[i]
6 నా మూల్గులతో నేను నీరసించి
పోయాను;[j]
రాత్రంతా నా పరుపు కన్నీళ్లతో తడిచి
పోతోంది;
నా మంచం కన్నీళ్లలో మునిగిపోతోంది.[k]

**5వ అధ్యా.**
a మార్కు 1:35
b కీర్త 89:14; సామె 6:16-19; హబ 1:13
c కీర్త 15:1-5; సామె 12:19
d రోమా 12:9; హెబ్రీ 1:9
e సామె 20:19; యోహా 8:44; కొలొ 3:9; ప్రక 21:8
f ఆది 9:6; కీర్త 55:23; సామె 6:16, 17; 1పే 3:10
g కీర్త 69:13
h 1స 3:3; 1ది 16:1
i కీర్త 28:2; కీర్త 138:2
j కీర్త 25:4, 5; కీర్త 27:11
k సామె 29:5; రోమా 3:13
l 2స 15:31; 2స 17:23; కీర్త 7:14, 15

**2వ వరుస**
a కీర్త 40:16
b ఆది 15:1; కీర్త 3:3

**6వ అధ్యా.**
c కీర్త 38:1; యిర్మీ 10:24
d కీర్త 41:4; కీర్త 103:2, 3
e మత్త 26:38, 39
f కీర్త 13:1, 2
g కీర్త 50:15
h కీర్త 119:88; విలా 3:22
i కీర్త 30:9; కీర్త 115:17; ప్రస 9:5, 10
j కీర్త 69:3
k కీర్త 39:12

5:6 *లేదా "రక్తం చిందించే, మోసం చేసే వ్యక్తిని." 5:7 *లేదా "పవిత్రమైన స్థలం." 5:9 *లేదా "తియ్యగా మాట్లాడతారు."

6:పైవిలాసం *పదకోశం చూడండి. 6:2 *లేదా "కరుణ." 6:5 *లేదా "నిన్ను జ్ఞాపకం చేసుకోరు." #లేదా "షియోల్‌లో," అంటే మానవజాతి సాధారణ సమాధిలో. పదకోశం చూడండి.

7 దుఃఖంతో నా కళ్లు బలహీనమయ్యాయి;
నన్ను వేధించేవాళ్లందరి వల్ల నా చూపు
మందగించింది.
8 దుర్మార్గంగా ప్రవర్తించేవాళ్లారా, నా దగ్గర
నుండి వెళ్లిపోండి,
యెహోవా నా రోదనను వింటాడు.[a]
9 అనుగ్రహం కోసం నేను చేసే విన్నపాన్ని
యెహోవా వింటాడు;[b]
నా ప్రార్థనకు యెహోవా జవాబిస్తాడు.
10 నా శత్రువులంతా అవమానించబడతారు,
కలవరపడతారు;
వాళ్లు హఠాత్తుగా సిగ్గుతో వెనక్కి తిరిగి
పారిపోతారు.[c]

బెన్యామీనీయుడైన కూషు మాటల్ని బట్టి
దావీదు యెహోవాకు పాడిన శోకగీతం.

7 యెహోవా, నా దేవా, నిన్నే నేను
ఆశ్రయించాను.[d]
నన్ను హింసిస్తున్న వాళ్లందరి నుండి
నన్ను రక్షించు, నన్ను కాపాడు.[e]
2 లేకపోతే సింహంలా వాళ్లు నన్ను చీల్చి
ముక్కలుముక్కలు చేస్తారు,[f]
నన్ను ఎత్తుకెళ్తారు, నన్ను రక్షించే
వాళ్లెవ్వరూ ఉండరు.
3 యెహోవా, నా దేవా, ఈ విషయంలో
నా తప్పు ఉంటే,
నేను అన్యాయం చేసివుంటే,
4 నాకు మేలు చేసే వ్యక్తికి నేను కీడు
చేసివుంటే,[g]
ఏ కారణం లేకుండా నేను నా శత్రువును
దోచుకొనివుంటే,*
5 శత్రువు నన్ను తరిమి పట్టుకోవాలి;
నన్ను నేల మీద పడేసి తొక్కాలి,
నా ఘనతను మట్టిలో కలిపేయాలి.
(సెలా)
6 యెహోవా, కోపంగా లే;
నా శత్రువుల ఆగ్రహానికి వ్యతిరేకంగా
నిలబడు;[h]
నాకు సహాయం చేయడానికి లే, న్యాయం
జరిగేలా ఆదేశించు.[a]
7 దేశాల్ని నిన్ను చుట్టుముట్టనివ్వు;
అప్పుడు నువ్వు పైనుండి వాళ్లమీద
చర్య తీసుకుంటావు.
8 దేశాల ప్రజలకు యెహోవా
తీర్పు తీరుస్తాడు.[b]
యెహోవా, నా నీతిని బట్టి, నా
యథార్థతను బట్టి
నాకు తీర్పు తీర్చు.[c]
9 దుష్టుల చెడ్డపనుల్ని అంతం చేయి.
అయితే నీతిమంతుల్ని సురక్షితంగా
ఉంచు,[d]
ఎందుకంటే నువ్వు హృదయాల్ని,[e]
అంతరంగాన్ని* పరిశోధించే#[f] నీతిగల
దేవుడివి.[g]
10 దేవుడే నా డాలు,[h] హృదయంలో నిజా
యితీగల వాళ్లకు[i] ఆయనే రక్షకుడు.
11 దేవుడే నీతిగల న్యాయమూర్తి,[j]
ఆయన ప్రతీరోజు తన తీర్పుల్ని
ప్రకటిస్తాడు.*
12 పశ్చాత్తాపపడనివాళ్ల[k] విషయంలో తన
కత్తికి పదునుపెడతాడు;[l]
తన విల్లును ఎక్కుపెట్టి దాన్ని సిద్ధంగా
ఉంచుతాడు.[m]
13 ఆయన తన మారణాయుధాల్ని సిద్ధం
చేస్తాడు;
తన అగ్ని బాణాల్ని సిద్ధం చేస్తాడు.[n]
14 కడుపులో దుష్టత్వాన్ని మోస్తున్న వ్యక్తిని
చూడండి;
అతను కీడును గర్భం దాల్చి, అబద్ధాల్ని
కంటాడు.[o]
15 అతను ఒక గుంటను తవ్వి, దాన్ని
లోతుగా చేస్తాడు,
అతను తవ్విన గుంటలో అతనే
పడిపోతాడు.[p]

**6వ అధ్యా.**
a కీర్త 3:4; కీర్త 145:18, 19; హెబ్రీ 5:7
b కీర్త 31:22; కీర్త 40:1; యోనా 2:2
c కీర్త 40:14; యిర్మీ 20:11

**7వ అధ్యా.**
d కీర్త 18:2; సామె 18:10
e యిర్మీ 15:15; 2కొ 4:9; 2పే 2:9
f కీర్త 10:9
g సామె 17:13
h కీర్త 3:7; కీర్త 35:1

**2వ వరుస**
a కీర్త 103:6
b ఆది 18:25; కీర్త 9:7, 8
c కీర్త 18:20; కీర్త 41:12
d కీర్త 37:25
e 1స 16:7
f 1ది 28:9; యిర్మీ 17:10; ప్రక 2:23
g ద్వితీ 32:4; ప్రక 15:3
h ఆది 15:1; సామె 30:5
i సామె 2:21
j ఆది 18:25; కీర్త 9:4; కీర్త 98:9
k యెష 55:7
l ద్వితీ 32:41
m ద్వితీ 32:21, 23
n ద్వితీ 32:42
o యాకో 1:15
p ఎస్తే 7:10; కీర్త 10:2; కీర్త 35:7, 8; కీర్త 57:6; సామె 26:27

7:4 *లేదా "నన్ను వ్యతిరేకించే వ్యక్తిని ఏ కారణం లేకుండా వదిలేసివుంటే" అయ్యుంటుంది.

7:9 *లేదా "లోతైన భావోద్వేగాల్ని." అక్ష., "మూత్రపిండాల్ని." #లేదా "హృదయాల్ని, మూత్రపిండాల్ని పరీక్షించే." 7:11 *లేదా "కుమ్మరిస్తాడు."

16 అతను చేసే కీడు అతని తల మీదికే
వస్తుంది;[a]
అతని దౌర్జన్యం అతని నడినెత్తి మీదికే
వస్తుంది.
17 యెహోవా న్యాయాన్ని బట్టి నేను
ఆయన్ని స్తుతిస్తాను;[b]
సర్వోన్నతుడైన యెహోవా[c] పేరును
స్తుతిస్తూ పాటలు పాడతాను.*[d]

సంగీత నిర్దేశకునికి సూచన; గిత్తీత్* అనే రాగంలో పాడాలి. దావీదు శ్రావ్యగీతం.

8 యెహోవా, మా ప్రభువా, భూమంతటా
నీ పేరు ఎంత ఘనమైనది!
నువ్వు నీ మహిమను ఆకాశం కన్నా
ఎత్తుగా ఉంచావు!*[e]
2 శత్రువు నోటిని, పగతీర్చుకునేవాడి
నోటిని మూయించడానికి
నువ్వు పిల్లల, చంటిబిడ్డల నోటి నుండి
వచ్చే మాటల[f] ద్వారా
నీ శత్రువులకు నీ బలాన్ని చూపించావు.
3 నేను నీ చేతి* పని అయిన నీ
ఆకాశాన్ని,
నువ్వు చేసిన చంద్రుణ్ణి, నక్షత్రాల్ని[g]
చూసినప్పుడు నాకు ఇలా అని
పిస్తుంది:
4 నువ్వు గుర్తుంచుకోవడానికి మనిషి
ఎంతటివాడు?
నువ్వు శ్రద్ధ చూపించడానికి మనిషికి
పుట్టినవాడు ఎంతటివాడు?[h]
5 నువ్వు అతన్ని దేవదూతల* కన్నా కాస్త
తక్కువవాడిగా చేశావు,
మహిమ, వైభవాల్ని అతనికి కిరీటంలా
పెట్టావు.
6 నీ చేతులతో చేసినవాటి మీద అతనికి
అధికారం ఇచ్చావు;[i]
సమస్తాన్ని అతని పాదాల కింద
ఉంచావు:
7 మందల్ని, పశువుల్ని,
అడవి జంతువుల్ని,[a]
8 ఆకాశ పక్షుల్ని, సముద్రంలోని చేపల్ని,
సముద్రాల్లో తిరిగే ప్రతీదాన్ని అతని
పాదాల కింద ఉంచావు.
9 యెహోవా, మా ప్రభువా, భూమంతటా
నీ పేరు ఎంత ఘనమైనది!

సంగీత నిర్దేశకునికి సూచన; ముత్లబ్బేను* అనే రాగంలో పాడాలి. దావీదు శ్రావ్యగీతం.

א [ఆలెఫ్]

9 యెహోవా, నిండు హృదయంతో నిన్ను
స్తుతిస్తాను;
నీ అద్భుతమైన పనులన్నిటి గురించి
చెప్తాను.[b]
2 నేను నిన్ను బట్టి సంతోషిస్తాను,
ఉల్లసిస్తాను;
సర్వోన్నతుడా, నీ పేరును స్తుతిస్తూ
పాటలు పాడతాను.*[c]

ב [బేత్]

3 నా శత్రువులు వెనుదిరిగినప్పుడు,[d]
నీ ఎదుట తడబడి నాశనమౌతారు.
4 ఎందుకంటే, నువ్వు నా తరఫున వాదించి
న్యాయం చేస్తావు;
నీ సింహాసనం మీద కూర్చొని నీతిగా
తీర్పు తీరుస్తావు.[e]

ג [గీమెల్]

5 నువ్వు దేశాల్ని గద్దించావు,[f] దుష్టుల్ని
నాశనం చేశావు,
వాళ్ల పేర్లను శాశ్వతంగా తుడిచిపెట్టావు.
6 శత్రువు పూర్తిగా నాశనమయ్యాడు;
నువ్వు వాళ్ల నగరాల్ని పెకిలించి వేశావు,
వాళ్ల జ్ఞాపకాలన్నీ లేకుండా పోతాయి.[g]

ה [హే]

7 కానీ యెహోవా ఎప్పటికీ తన
సింహాసనం మీద కూర్చుంటాడు;[h]
న్యాయం తీర్చడానికి ఆయన తన
సింహాసనాన్ని స్థిరపర్చాడు.[i]
8 ఆయన నీతిని బట్టి భూనివాసులకు*
తీర్పు తీరుస్తాడు;[j]
దేశాలకు నీతిగల తీర్పుల్ని ఇస్తాడు.[k]

**7వ అధ్యా.**
a ఎస్తే 9:24, 25
b కీర్త 35:28
c దాని 4:17
d యెష 25:1; హెబ్రీ 13:15; ప్రక 15:4

**8వ అధ్యా.**
e 1రా 8:27; కీర్త 104:1; కీర్త 148:13
f మత్త 21:16; లూకా 10:21; 1కొ 1:27
g కీర్త 19:1; కీర్త 104:19; యెష 40:26; రోమా 1:20
h ఆది 1:29; ఆది 9:3; కీర్త 144:3; మత్త 6:25, 30; యోహా 3:16; అపొ 14:17; హెబ్రీ 2:6-8
i ఆది 1:26; ఆది 9:1, 2

**2వ వరుస**
a ఆది 1:28; ఆది 9:3

**9వ అధ్యా.**
b 1ది 16:12; 1ది 29:11; ప్రక 4:11
c కీర్త 28:7
d కీర్త 56:9
e కీర్త 89:14; 1పే 2:23
f ద్వితీ 9:4
g ద్వితీ 25:19
h కీర్త 90:2; 1తి 1:17
i రోమా 14:10; ప్రక 20:11
j ఆది 18:25; యెష 26:9
k కీర్త 96:13; అపొ 17:31

7:17; 9:2 *లేదా “సంగీతం వాయిస్తాను.” 8:పైవిలాసం; 9:పైవిలాసం *పదకోశం చూడండి. 8:1 *లేదా “నీ మహిమ గురించి ఆకాశం పైన చెప్పుకుంటారు” అయ్యుంటుంది. 8:3 *అక్ష., “చేతివేళ్ల.” 8:5 *లేదా “దేవునిలాంటి వాళ్ల.”

9:8 *లేదా “పండే భూమికి.”

ו [వావ్]

9 అణచివేయబడిన వాళ్లకు యెహోవా
సురక్షితమైన ఆశ్రయం* అవుతాడు,[a]
కష్ట కాలాల్లో సురక్షితమైన ఆశ్రయంగా
ఉంటాడు.[b]
10 నీ పేరు తెలిసినవాళ్లు నీ మీద నమ్మ
కముంచుతారు;[c]
యెహోవా, నిన్ను వెదికేవాళ్లను నువ్వు
ఎన్నడూ వదిలేయవు.[d]

ז [జాయిన్]

11 సీయోనులో నివసిస్తున్న యెహోవాను
స్తుతిస్తూ పాటలు పాడండి;
దేశదేశాల ప్రజల మధ్య ఆయన
కార్యాల్ని తెలియజేయండి.[e]
12 బాధితుల్ని గుర్తుచేసుకొని వాళ్ల రక్తం
విషయంలో పగతీర్చుకునే దేవుడు
వాళ్లను గుర్తుచేసుకుంటాడు;[f]
వాళ్ల మొరను ఆయన మర్చిపోడు.[g]

ח [హేత్]

13 మరణ ద్వారాల నుండి నన్ను పైకెత్తే
యెహోవా,[h] నా మీద అనుగ్రహం
చూపించు;
నన్ను ద్వేషించేవాళ్ల వల్ల నేను పడుతున్న
బాధను చూడు,
14 అప్పుడు నేను స్తుతిపాత్రమైన నీ
కార్యాల్ని సీయోను కూతురి ద్వారాల
దగ్గర ప్రకటిస్తాను,[i]
నీ రక్షణ కార్యాల్ని బట్టి ఉల్లసిస్తాను.[j]

ט [తేత్]

15 దేశాలు తాము తవ్విన గుంటలోనే
కూరుకుపోయాయి;
అవి పన్నిన వలలో వాటి పాదాలే
చిక్కుకుపోయాయి.[k]
16 యెహోవా ఎలాంటివాడో ఆయన విధించే
తీర్పుల్ని బట్టి తెలుస్తుంది.[l]
దుష్టుడు తన పనులవల్లే
చిక్కుకుపోతాడు.[m]
హిగ్గాయోన్.* (సెలా)

י [యోద్]

17 దుష్టులు సమాధిలోకి* వెళ్తారు,
దేవుణ్ణి మర్చిపోయిన దేశాలన్నీ అక్కడికే
వెళ్తాయి.
18 అయితే, పేదవాళ్లు ఎల్లకాలం
మరవబడరు;[a]
సాత్వికుల ఆశ ఎప్పటికీ నశించిపోదు.[b]

כ [కఫ్]

19 యెహోవా, లేచి దేశాలకు తీర్పు తీర్చు![c]
మనిషిని నీ మీద విజయం సాధించ
నివ్వకు.
20 యెహోవా, వాళ్లలో భయం పుట్టించు,[d]
తాము కేవలం మనుషులమని వాళ్లంతా
తెలుసుకోవాలి. (సెలా)

ל [లామెద్]

10 యెహోవా, ఎందుకు దూరంగా
నిలబడివున్నావు?
కష్ట కాలాల్లో ఎందుకు దాక్కొని
ఉన్నావు?[e]
2 దుష్టుడు గర్వంతో నిస్సహాయుణ్ణి
తరుముతున్నాడు,[f]
కానీ అతను పన్నిన పన్నాగాల్లో అతనే
చిక్కుకుపోతాడు.[g]
3 దుష్టుడు తన స్వార్థ కోరికల గురించి
గొప్పగా చెప్పుకుంటాడు,[h]
అతను అత్యాశపరుణ్ణి దీవిస్తాడు;*

נ [నూన్]

అతను యెహోవాను తిరస్కరిస్తాడు.
4 దుష్టుడు గర్వం వల్ల దేవుని కోసం
వెదకడు;
అతను "దేవుడు లేడు" అని ఎప్పుడూ
అనుకుంటాడు.[i]
5 అతను తన పనుల్లో విజయం
సాధిస్తాడు,[j]
కానీ నీ తీర్పులు అతని అవగాహనకు
అందవు;[k]

9:9 *లేదా "ఎత్తైన స్థలం." 9:16 *పదకోశం చూడండి.

9:17 *లేదా "షియోల్‌లోకి," అంటే మానవజాతి సాధారణ సమాధిలోకి. పదకోశం చూడండి. 10:3 *లేదా "అత్యాశపరుడు తనను తాను దీవించుకుంటాడు" అయ్యుంటుంది.

**9వ అధ్యా.**
a కీర్త 91:2
b కీర్త 54:7
c కీర్త 91:14 సామె 18:10 యిర్మీ 16:21
d 2ది 20:12 2కొ 1:10
e కీర్త 96:10 కీర్త 107:19, 22
f ఆది 4:9, 10 ఆది 9:5 2రా 9:24, 26 2రా 24:3, 4 లూకా 11:49-51
g నిర్గ 3:7 లూకా 18:7
h కీర్త 30:3 యెష 38:9, 10 ప్రక 1:17, 18
i యిర్మీ 17:19, 20
j కీర్త 20:5
k ద్వితీ 32:35
l నిర్గ 14:4 యెహె 2:10
m సామె 26:27

**2వ వరుస**
a కీర్త 12:5
b కీర్త 10:17 మత్త 5:5
c ఆది 18:25
d నిర్గ 23:27

**10వ అధ్యా.**
e కీర్త 22:1 యిర్మీ 14:8
f నిర్గ 14:17
g కీర్త 37:7 సామె 26:27
h నిర్గ 15:9 హోషే 12:8
i కీర్త 14:1, 2 జెఫ 1:12
j కీర్త 37:35
k యెష 26:11 హోషే 14:9

అతను తన శత్రువులందర్నీ హేళన
చేస్తాడు.
6 అతను తన హృదయంలో, “నేను
ఎప్పటికీ కదల్చబడను;*
తరతరాలు అసలు విపత్తునే
చూడను” అని అనుకుంటాడు.[a]

פ [పే]

7 అతని నోటి నిండా శాపాలు, అబద్ధాలు,
బెదిరింపులే ఉన్నాయి;[b]
అతని నాలుక కింద కీడు, హాని
ఉన్నాయి.[c]
8 అతను పల్లెల దగ్గర మాటువేసి
ఉంటాడు;
తాను దాక్కున్న స్థలం నుండి నిర్దోషిని
చంపుతాడు.[d]

ע [అయిన్]

అతని కళ్లు అమాయకుని కోసం వెదుకు
తున్నాయి.[e]
9 గుహలోని* సింహంలా అతను తాను
దాక్కున్న స్థలంలో వేచివుంటాడు,[f]
నిస్సహాయుణ్ణి పట్టుకోవడానికి
పొంచివుంటాడు.
అతను తన వలలో చిక్కుకున్నప్పుడు
అతన్ని పట్టుకుంటాడు.[g]
10 ఆ అమాయకుడు నలిగిపోయి,
కూలతాడు;
నిస్సహాయులు ఆ దుష్టుని చేతులకు*
చిక్కుతారు.
11 అతను తన హృదయంలో, “దేవుడు
మర్చిపోయాడు.
ఆయన తన ముఖాన్ని తిప్పేసుకున్నాడు.
ఆయన ఎప్పుడూ గమనించడు” అని
అనుకుంటాడు.[h]

ק [ఖొఫ్]

12 యెహోవా, లే.[i] దేవా, నీ చెయ్యి ఎత్తు.[j]
నిస్సహాయుల్ని మర్చిపోకు.[k]
13 దుష్టుడు ఎందుకు దేవుణ్ణి
తిరస్కరించాడు?

అతను, “దేవుడు నన్ను లెక్క
అడగడు” అని తన హృదయంలో
అనుకుంటున్నాడు.

ר [రేష్]

14 కానీ నువ్వు కష్టాన్ని, బాధను ఖచ్చితంగా
చూస్తావు.
నువ్వు గమనించి, విషయాల్ని
నీ చేతుల్లోకి తీసుకుంటావు.[a]
నిస్సహాయుడు నీ వైపుకు
తిరుగుతాడు;[b]
తండ్రిలేని పిల్లవాడికి* సహాయం
చేసేది నువ్వే.[c]

ש [షీన్]

15 దుష్టుని చెయ్యి విరగ్గొట్టు,[d]
అతని దుష్టత్వం నీకు కనిపించకుండా
పోయేవరకు
అతని దుష్టత్వాన్ని బట్టి అతన్ని శిక్షించు.
16 యెహోవా యుగయుగాలూ రాజు.[e]
దేశాలు భూమ్మీద లేకుండా పోయాయి.[f]

ת [తౌ]

17 అయితే యెహోవా, నువ్వు సాత్వికుల
ప్రార్థన వింటావు.[g]
వాళ్ల హృదయాల్ని బలపర్చి,[h] వాళ్ల
మొర శ్రద్ధగా ఆలకిస్తావు.[i]
18 తండ్రిలేనివాళ్లకు, నలిగినవాళ్లకు
న్యాయం తీరుస్తావు,[j]
అప్పుడు మనిషి వాళ్లను ఇక
భయపెట్టడు.[k]

సంగీత నిర్దేశకునికి సూచన. దావీదు కీర్తన.

**11** నేను యెహోవాను ఆశ్రయించాను.[l]
అలాంటప్పుడు మీరు నాతో
ఈ మాట ఎలా అనగలరు:
“పక్షిలా నీ పర్వతానికి ఎగిరిపో!
2 దుష్టులు ఎలా విల్లు ఎక్కు
పెడుతున్నారో చూడు;
వాళ్లు చీకట్లో నుండి
నిజాయితీగల హృదయం ఉన్నవాళ్ల మీద
బాణాలు వేస్తారు.

10:6 *లేదా “తడబడను.” 10:9 *లేదా “పొద
ల్లోని.” 10:10 *లేదా “బలమైన పంజాలకు.”

10:14 *లేదా “అనాథకు.”

**10వ అధ్యా.**
a సామె 14:16; ప్రస 8:11
b రోమా 3:14
c కీర్త 7:14; కీర్త 55:21
d సామె 1:10, 11
e కీర్త 17:9, 11
f యోబు 38:39, 40; కీర్త 17:12; కీర్త 59:3
g కీర్త 140:5; యిర్మీ 5:26
h కీర్త 73:3, 11; కీర్త 94:3, 7; యెహె 8:12; యెహె 9:9
i కీర్త 3:7
j మీకా 5:9
k కీర్త 9:12; కీర్త 35:10

**2వ వరుస**
a 2రా 9:26; 2ది 6:23
b 1పే 4:19
c ద్వితీ 10:17, 18; కీర్త 146:9; హెబ్రీ 13:6
d యోబు 38:15
e నిర్గ 15:18; కీర్త 145:13; యిర్మీ 10:10; దాని 4:34; 1తి 1:17
f కీర్త 9:5; కీర్త 44:2
g కీర్త 9:18
h 1ది 29:18, 19
i సామె 15:8; 1పే 3:12
j కీర్త 72:4
k యెష 51:12

**11వ అధ్యా.**
l 2ది 14:11; కీర్త 7:1; కీర్త 56:11

3 న్యాయ పునాదులు పడిపోయినప్పుడు,
నీతిమంతులు ఏమి చేయగలరు?"
4 యెహోవా తన పవిత్ర ఆలయంలో
ఉన్నాడు.[a]
యెహోవా సింహాసనం పరలోకంలో
ఉంది.[b]
ఆయన కళ్లు మనుషుల్ని చూస్తున్నాయి,
జాగ్రత్తగా గమనించే* ఆయన కళ్లు
వాళ్లను పరిశీలిస్తున్నాయి.[c]
5 యెహోవా నీతిమంతుణ్ణి, దుష్టుణ్ణి
పరిశీలిస్తున్నాడు;[d]
హింసను ప్రేమించేవాళ్లంటే ఆయనకు
అసహ్యం.[e]
6 దుష్టుల మీద ఆయన ఉరుల్ని*
కురిపిస్తాడు;
అగ్నిగంధకాలతో,[f] వడగాలితో వాళ్లను
శిక్షిస్తాడు.
7 ఎందుకంటే యెహోవా నీతిమంతుడు;[g]
ఆయన నీతికార్యాల్ని
ప్రేమిస్తాడు.[h]
నిజాయితీపరులు ఆయన ముఖాన్ని
చూస్తారు.*[i]

సంగీత నిర్దేశకునికి సూచన; షెమినీతు*
స్వరంలో పాడాలి. దావీదు శ్రావ్యగీతం.

**12** యెహోవా, నన్ను రక్షించు.
ఎందుకంటే విశ్వసనీయులు
లేకుండా పోయారు;
మనుషుల్లో నమ్మకమైనవాళ్లు కనుమరు
గయ్యారు.
2 వాళ్లు ఒకరితో ఒకరు అబద్ధాలాడతారు;
తమ పెదాలతో పొగుడుతూ ఇతరుల్ని
మోసం చేస్తారు.*[j]
3 పొగిడే పెదాలన్నిటినీ,
అతిగా గొప్పలు చెప్పుకునే నాలుకను
యెహోవా కోసేస్తాడు;[k]
4 వాళ్లు ఇలా అంటారు: "మా నాలుకలతో
మేము గెలుస్తాం.
మా పెదాలతో ఇష్టమొచ్చినట్టు
మాట్లాడతాం;
మాకు యజమానిగా ఉండేదెవరు?"[a]
5 యెహోవా ఇలా అంటున్నాడు:
"బాధితులు అణచివేయబడుతున్నారు,
పేదవాళ్లు నిట్టూర్పులు విడుస్తున్నారు.[b]
కాబట్టి, నేను చర్య తీసుకోవడానికి
లేస్తాను.
వాళ్లను నీచంగా చూసేవాళ్ల నుండి
వాళ్లను రక్షిస్తాను."
6 యెహోవా మాటలు స్వచ్ఛమైనవి;[c]
అవి మట్టి కొలిమిలో* శుద్ధిచేయబడి,
ఏడుసార్లు శుభ్రం చేయబడిన వెండి
లాంటివి.
7 యెహోవా, నువ్వు బాధితుల్ని,
నిస్సహాయుల్ని రక్షిస్తావు;[d]
వాళ్లలో ప్రతీ ఒక్కర్ని ఈ తరంవాళ్ల
నుండి శాశ్వతంగా కాపాడతావు.
8 మనుషులు నీచ ప్రవర్తనను
ప్రోత్సహించడం వల్ల
దుష్టులు అడ్డూ అదుపూ లేకుండా
తిరుగుతున్నారు.[e]

సంగీత నిర్దేశకునికి సూచన.
దావీదు శ్రావ్యగీతం.

**13** యెహోవా, ఎంతకాలం నన్ను
మర్చిపోతావు? ఎప్పటికీనా?
ఎన్నాళ్లు నీ ముఖాన్ని నాకు కనబడ
కుండా దాచుకుంటావు?[f]
2 ప్రతీరోజు హృదయ వేదన అనుభవిస్తూ
నేను ఎంతకాలం ఆందోళనపడాలి?
నా శత్రువు ఇంకా ఎంతకాలం
నా మీద విజయం సాధిస్తూ
ఉంటాడు?[g]
3 యెహోవా, నా దేవా, నామీద దృష్టి
ఉంచి నాకు జవాబివ్వు.

**11వ అధ్యా.**
a మీకా 1:2; హబ 2:20
b 2ది 20:6; కీర్త 103:19; ప్రక 4:2, 3
c 2ది 16:9; సామె 15:3; జెక 4:10; హెబ్రీ 4:13
d ఆది 6:5; ఆది 7:1
e సామె 3:31; సామె 6:16, 17
f ఆది 19:24; యెహె 38:22
g ద్వితీ 32:4
h కీర్త 146:8
i యోబు 36:7; కీర్త 34:15; 1పే 3:12

**12వ అధ్యా.**
j కీర్త 28:3
k నిర్గ 15:9, 10; 1స 2:3; యెహె 28:2

**2వ వరుస**
a కీర్త 10:5
b నిర్గ 3:7
c 2స 22:31; కీర్త 19:8
d 1స 2:9
e ప్రస 8:11

**13వ అధ్యా.**
f యోబు 13:24; కీర్త 6:3; కీర్త 22:2
g కీర్త 22:7, 8

11:4 *లేదా "ప్రకాశవంతమైన." 11:6 *లేదా "నిప్పుల్ని" అయ్యుంటుంది. 11:7 *లేదా "ఆయన అనుగ్రహాన్ని పొందుతారు." 12:షెమినీతు *పద కోశం చూడండి. 12:2 *లేదా "ద్వంద్వ హృదయంతో మాట్లాడతారు."

12:6 *లేదా "లోహాన్ని కరిగించడానికి నేలమీద కట్టిన కొలిమిలో" అయ్యుంటుంది.

నేను చనిపోకుండా* ఉండేలా నా కళ్లకు
వెలుగివ్వు,
4 అప్పుడు నా శత్రువు, "నేను అతన్ని
ఓడించాను" అని అనడు.
నా పతనాన్ని బట్టి నా విరోధుల్ని
ఉల్లసించనివ్వకు.[a]
5 నాకైతే, నీ విశ్వసనీయ ప్రేమ మీద
నమ్మకం ఉంది;[b]
నా హృదయం నీ రక్షణ కార్యాల్ని బట్టి
సంతోషిస్తుంది.[c]
6 నేను యెహోవాకు పాట పాడతాను,
ఎందుకంటే ఆయన నన్ను మెండుగా
ఆశీర్వదించాడు.*[d]

సంగీత నిర్దేశకునికి సూచన.
దావీదు కీర్తన.

**14** "యెహోవా లేదు" అని
మూర్ఖులు* తమ హృదయంలో
అనుకుంటారు.[e]
వాళ్ల పనులు చెడ్డవి, వాళ్ల వ్యవహారాలు
అసహ్యమైనవి;
మంచి చేసేవాళ్లు ఎవ్వరూ లేరు.[f]
2 అయితే, లోతైన అవగాహన
ఉన్నవాళ్లు, యెహోవాను
వెతుకుతున్నవాళ్లు ఎవరైనా
ఉన్నారేమోనని
యెహోవా పరలోకం నుండి మనుషుల్ని
చూస్తున్నాడు.[g]
3 వాళ్లంతా దారితప్పారు;[h]
అందరూ చెడిపోయారు.
మంచి చేసేవాళ్లు ఎవ్వరూ లేరు,
కనీసం ఒక్కడు కూడా లేడు.
4 తప్పుచేసే వాళ్లెవ్వరికీ
అర్థం కావడం లేదా?
రొట్టెలు తింటున్నట్టు వాళ్లు నా ప్రజల్ని
మింగేస్తున్నారు.
వాళ్లు యెహోవాకు ప్రార్థన చేయరు.

5 కానీ వాళ్లు తీవ్రంగా భయపడతారు,[a]
ఎందుకంటే, నీతిమంతుల తరానికి
యెహోవా తోడుగా ఉన్నాడు.
6 తప్పుచేసేవాళ్లారా, మీరు దీనుల
ప్రణాళికల్ని పాడుచేయడానికి
ప్రయత్నిస్తారు,
అయితే యెహోవా వాళ్లకు ఆశ్రయంగా
ఉన్నాడు.[b]
7 సీయోను నుండి ఇశ్రాయేలుకు రక్షణ
రావాలి![c]
బందీలుగా ఉన్న తన ప్రజల్ని యెహోవా
మళ్లీ సమకూర్చినప్పుడు,
యాకోబు సంతోషించాలి, ఇశ్రాయేలు
ఉల్లసించాలి.

దావీదు శ్రావ్యగీతం.

**15** యెహోవా, నీ గుడారంలో ఎవరు
అతిథిగా ఉండగలరు?
నీ పవిత్ర పర్వతం మీద ఎవరు
నివసించగలరు?[d]
2 మచ్చ లేకుండా జీవిస్తూ,*[e]
సరైనది చేస్తూ,[f]
తన హృదయంలో సత్యాన్ని మాట్లాడే
వ్యక్తే కదా.[g]
3 అతను తన నాలుకతో లేనిపోనివి
కల్పించి చెప్పడు,[h]
తన పొరుగువానికి ఏ కీడూ చేయడు,[i]
తన స్నేహితుల పేరు చెడగొట్టడు.*[j]
4 అతనికి నీచుడంటే అసహ్యం,[k]
యెహోవాకు భయపడేవాళ్లను అతను
ఘనపరుస్తాడు.
నష్టం కలిగినా, అతను తన వాగ్దానాన్ని*
నిలబెట్టుకుంటాడు.[l]
5 అతను తన డబ్బును వడ్డీకి ఇవ్వడు,[m]
నిర్దోషులకు వ్యతిరేకంగా సాక్ష్యం
చెప్పడానికి లంచం తీసుకోడు.[n]
అలాంటి వ్యక్తి ఎప్పటికీ కదిలించ
బడడు.*[o]

13:3 *అక్ష., "మరణంలో నిద్రించకుండా." 13:6 *లేదా "నాతో మంచిగా వ్యవహరించాడు." 14:1 *లేదా "తెలివితక్కువవాళ్లు."

15:2 *లేదా "యథార్థంగా నడుస్తూ." 15:3 *లేదా "స్నేహితుల్ని అవమానించడు." 15:4 *అక్ష., "ఒట్టును." 15:5 *లేదా "తడబడడు."

**13వ అధ్యా.**
a కీర్త 35:19
b కీర్త 52:8
కీర్త 147:11
1పే 5:6, 7
c 1స 2:1
d కీర్త 116:7
కీర్త 119:17

**14వ అధ్యా.**
e కీర్త 10:4
యెష 29:16
f కీర్త 53
రోమా 3:10-12
g 2ది 16:9
కీర్త 33:13-15
హెబ్రీ 11:6
h ప్రస 7:29

**2వ వరుస**
a నిర్గ 15:16
b కీర్త 9:9
కీర్త 142:5
c రోమా 11:26, 27

**15వ అధ్యా.**
d కీర్త 2:6
కీర్త 24:3, 4
e కీర్త 1:1
f యెష 33:15, 16
అపొ 10:34, 35
g సామె 3:32
ఎఫె 4:25
h లేవీ 19:16
కీర్త 101:5
సామె 20:19
i సామె 14:21
రోమా 12:17
j నిర్గ 23:1
k ఎస్తే 3:2
l యెహో 9:18-20
న్యా 11:34, 35
కీర్త 50:14
మత్త 5:33
m నిర్గ 22:25
n నిర్గ 23:8
o కీర్త 16:7, 8
సామె 12:3
2పే 1:10

దావీదు మిక్తాము.*

**16** దేవా, నన్ను కాపాడు, నిన్నే నేను
ఆశ్రయించాను.[a]
2 నేను యెహోవాతో ఇలా అన్నాను:
"యెహోవా, నా మంచితనానికి
మూలం నువ్వే.
3 భూమ్మీది పవిత్రులు, ప్రముఖులు
నాకు ఎంతో సంతోషం కలిగిస్తారు."[b]
4 వేరే దేవుళ్లను అనుసరించేవాళ్లు ఎన్నో
బాధలు అనుభవిస్తారు.[c]
నేను ఎన్నడూ వాటికి రక్తార్పణలు
అర్పించను,
నా పెదాలు వాటి పేర్లను పలకవు.[d]
5 యెహోవా నా వంతు, నాకు వచ్చిన
భాగం,[e] నా గిన్నె.[f]
నువ్వు నా స్వాస్థ్యాన్ని కాపాడతావు.
6 ఆహ్లాదకరమైన స్థలాలు నాకు కొలిచి
ఇవ్వబడ్డాయి.
అవును, నా స్వాస్థ్యంతో నేను సంతృప్తిగా
ఉన్నాను.[g]
7 నాకు సలహా ఇచ్చిన యెహోవాను[h] నేను
స్తుతిస్తాను.
రాత్రివేళ కూడా నా అంతరంగం* నన్ను
సరిదిద్దుతుంది.[i]
8 నేను ఎప్పుడూ యెహోవాను నా ముందు
ఉంచుకుంటాను.[j]
ఆయన నా కుడిపక్కన ఉన్నాడు కాబట్టి
నేను ఎప్పటికీ కదిలించబడను.*[k]
9 అందుకే నా హృదయం ఉల్లాసంగా ఉంది,
నా ప్రాణం* ఎంతో సంతోషిస్తుంది.
నేను# సురక్షితంగా నివసిస్తున్నాను.
10 ఎందుకంటే నువ్వు నన్ను* సమాధిలో#
విడిచిపెట్టవు.[l]
నీ విశ్వసనీయుణ్ణి గోతిని చూడ
నివ్వవు.*[a]
11 నువ్వు నాకు జీవ మార్గాన్ని తెలియ
జేస్తున్నావు.[b]
నీ సన్నిధిలో గొప్ప ఆనందం ఉంది;[c]
నీ కుడిచేతి దగ్గర ఎప్పటికీ సంతోషం*
ఉంటుంది.

దావీదు ప్రార్థన.

**17** యెహోవా, న్యాయం కోసం నేను చేసే
విన్నపం విను;
సహాయం కోసం నేను పెట్టే మొర
ఆలకించు;
నిజాయితీగా నేను చేసిన ప్రార్థన విను.[d]
2 నువ్వు నా తరఫున న్యాయమైన తీర్పు
ఇవ్వాలి;[e]
ఏది సరైనదో నీ కళ్లు చూడాలి.
3 నువ్వు నా హృదయాన్ని పరిశీలించావు,
రాత్రిపూట నన్ను పరిశోధించావు;[f]
నువ్వు నన్ను శుద్ధి చేశావు;[g]
నేను ఎలాంటి పన్నాగాలు పన్నలేదని
నీకు తెలుస్తుంది,
నా నోరు తప్పు చేయలేదు.
4 వేరేవాళ్లు ఏమి చేసినా,
నేను మాత్రం నీ మాటల్ని బట్టి దోపిడీ
దారుల మార్గాలకు దూరంగా
ఉంటున్నాను.[h]
5 నా పాదాలు తడబడకుండా ఉండేలా
నన్ను నీ మార్గాల్లో నడవనివ్వు.[i]
6 దేవా, నేను నీకు మొరపెడుతున్నాను,
ఎందుకంటే నువ్వు నాకు జవాబిస్తావు.[j]
చెవిపెట్టి* నా మాటలు ఆలకించు.[k]
7 నీ విశ్వసనీయ ప్రేమను అద్భుతమైన
విధంగా చూపించు,[l]
దేవా, నీ మీద తిరుగుబాటు చేసేవాళ్ల
నుండి పారిపోయి

---

**16:**పైవిలాసం *పదకోశం చూడండి. **16:7** *లేదా "లోతైన భావోద్వేగాలు." అక్ష., "మూత్రపిండాలు." **16:8** *లేదా "తడబడను." **16:9** *అక్ష., "నా మహిమ." #లేదా "నా శరీరం." **16:10** *లేదా "నా ప్రాణాన్ని." #లేదా "షియోల్‌లో," అంటే మానవజాతి సాధారణ సమాధిలో. పదకోశం చూడండి.

**16:10** *లేదా "కుళ్లిపోనివ్వవు" అయ్యుంటుంది. **16:11** *లేదా "ఆహ్లాదం." **17:6** *లేదా "కిందికి వంగి, విను."

**16వ అధ్యా.**
a కీర్త 25:20
b కీర్త 119:63
c ద్వితీ 8:19
కీర్త 97:7
యోనా 2:8
d నిర్గ 23:13
యెహో 23:6, 7
e కీర్త 73:26
f కీర్త 23:5
g కీర్త 78:55
h యెష 48:17
i కీర్త 17:3
కీర్త 26:2
j కీర్త 139:17, 18
k కీర్త 73:23
అపొ 2:25-28
l కీర్త 49:15
అపొ 2:31
అపొ 3:15
ప్రక 1:17, 18

**2వ వరుస**
a యోబు 14:13, 14
అపొ 13:34-37
b సామె 12:28
c కీర్త 21:6
మత్త 5:8

**17వ అధ్యా.**
d కీర్త 145:18
e కీర్త 37:5, 6
f కీర్త 11:5
కీర్త 16:7
1కొ 4:4
g కీర్త 26:2
మలా 3:3
1పే 1:6, 7
h కీర్త 119:9
i కీర్త 18:36
కీర్త 94:18
కీర్త 119:133
కీర్త 121:3
j కీర్త 55:16
k యెష 37:17
l కీర్త 31:21
విలా 3:22

నీ కుడిచేతిని ఆశ్రయించేవాళ్లను నువ్వు
రక్షిస్తావు.
8 నీ కనుపాపలా నన్ను కాపాడు;[a]
నీ రెక్కల నీడలో నన్ను దాచిపెట్టు.[b]
9 నామీద దాడిచేసే దుష్టుల నుండి నన్ను
కాపాడు,
నన్ను చుట్టుముట్టి చంపాలని చూసే నా
శత్రువుల నుండి నన్ను రక్షించు.[c]
10 వాళ్ల హృదయాలు మొద్దుబారి
పోయాయి;
వాళ్ల నోళ్లు అహంకారంగా మాట్లాడు
తున్నాయి;
11 ఇప్పుడు వాళ్లు మమ్మల్ని చుట్టు
ముట్టారు;[d]
మమ్మల్ని కూలదోసే అవకాశం కోసం
చూస్తున్నారు.
12 దుష్టుడు, జంతువును ముక్కలుముక్క
లుగా చీల్చేయడానికి ఆత్రంగా ఉన్న
సింహంలా,
పొంచివున్న కొదమ సింహంలా
ఉన్నాడు.
13 యెహోవా, అతనితో తలపడి అతన్ని
కూల్చడానికి లే;[e]
నీ కత్తితో దుష్టుని నుండి నా ప్రాణాన్ని
రక్షించు;
14 యెహోవా, ఈ లోకంలోని* ప్రజల
నుండి నీ చేతితో నన్ను రక్షించు,
వాళ్లు ఈ జీవితం గురించే
ఆలోచిస్తారు;[f]
నువ్వు వాళ్లను నీ మంచి పదార్థాలతో
నింపుతావు,[g]
వాళ్లు తమకున్న చాలామంది కుమారు
లకు ఆస్తిని విడిచి వెళ్తారు.
15 నేనైతే, నా నీతిని బట్టి నీ ముఖాన్ని
చూస్తాను;
నీ సన్నిధిలో మేల్కోవడం* నాకు
సంతృప్తినిస్తుంది.[h]

17:14 *లేదా "వ్యవస్థలోని." 17:15 *లేదా "నీ రూపాన్ని చూడడం."

17వ అధ్యా.
a ద్వితీ 32:9, 10 జెక 2:8
b రూతు 2:12 కీర్త 36:7 కీర్త 57:1
c 1స 24:11 కీర్త 35:4
d 1స 23:26
e కీర్త 7:6
f కీర్త 73:12
g మత్త 5:45
h కీర్త 65:4

2వ వరుస

18వ అధ్యా.
a 2స 22:1
b కీర్త 18:32 యెష 12:2
c కీర్త 3:3 కీర్త 37:39, 40 కీర్త 40:17
d ద్వితీ 32:4
e ఆది 15:1 2స 22:2-4
f కీర్త 50:15
g 1స 20:3 కీర్త 116:3
h 2స 20:1 2స 22:5, 6 కీర్త 22:16
i ప్రస 9:12
j కీర్త 11:4
k 2స 22:7 కీర్త 10:17 కీర్త 34:15 1పే 3:12
l న్యా 5:4
m 2స 22:8-16 కీర్త 77:18

సంగీత నిర్దేశకునికి సూచన. యెహోవా సేవకు
డైన దావీదు కీర్తన. యెహోవా దావీదును
అతని శత్రువులందరి చేతిలో నుండి, సౌలు
చేతిలో నుండి రక్షించిన రోజున దావీదు
యెహోవాకు పాడిన పాట.
అతను ఇలా పాడాడు:[a]

18 యెహోవా, నా బలమా,[b] నేను
నిన్ను ప్రేమిస్తున్నాను.
2 యెహోవా నా శైలం,* నా కోట, నన్ను
రక్షించే దేవుడు.[c]
నా దేవుడే నా ఆశ్రయదుర్గం,#[d] నేను
ఆయన్ని ఆశ్రయిస్తాను,
ఆయనే నా డాలు, నా రక్షణ కొమ్ము,△
నా సురక్షితమైన ఆశ్రయం.⊠[e]
3 స్తుతిపాత్రుడైన యెహోవాకు నేను
ప్రార్థిస్తాను,
నా శత్రువుల నుండి ఆయన నన్ను
రక్షిస్తాడు.[f]
4 మరణపు తాళ్లు నన్ను చుట్టుముట్టాయి;[g]
పనికిమాలినవాళ్లు ఆకస్మిక వరదల్లా
నన్ను భయపెట్టారు.[h]
5 సమాధి* తాళ్లు నన్ను చుట్టుకున్నాయి;
మరణపు ఉరులు నా ముందు
పెట్టబడ్డాయి.[i]
6 నా శ్రమలో నేను యెహోవాకు
ప్రార్థించాను,
సహాయం కోసం నా దేవునికి
మొరపెడుతూ వచ్చాను.
ఆయన తన ఆలయంలో నుండి నా మొర
విన్నాడు,[j]
సహాయం కోసం నేను పెట్టిన మొర
ఆయన దగ్గరికి చేరింది.[k]
7 అప్పుడు భూమి అదిరింది, కంపించింది;[l]
పర్వతాల పునాదులు వణికిపోయాయి,
అవి ముందుకీ వెనక్కీ కంపించాయి,
ఎందుకంటే ఆయనకు కోపం వచ్చింది.[m]

18:2 *లేదా "పెద్ద రాతిబండ." #అక్ష., "బండ రాయి." △లేదా "నా బలమైన రక్షకుడు." పదకోశంలో "కొమ్ము" చూడండి. ⊠లేదా "ఎత్తైన స్థలం."
18:5 *లేదా "షియోల్," అంటే మానవజాతి సాధారణ సమాధి. పదకోశం చూడండి.

8 ఆయన ముక్కు రంధ్రాల నుండి పొగ
లేచింది,
ఆయన నోటి నుండి దహించే అగ్ని
వచ్చింది;[a]
ఆయన నుండి మండుతున్న నిప్పులు
బయల్దేరాయి.
9 ఆయన ఆకాశాన్ని వంచుతూ కిందికి
దిగాడు,[b]
ఆయన పాదాల కింద కటిక చీకటి
ఉంది.
10 ఆయన కెరూబు మీద ఎగురుతూ
వచ్చాడు.[c]
దేవదూత* రెక్కల[d] మీద వేగంగా దిగి
వచ్చాడు.
11 అప్పుడు ఆయన నల్లని నీళ్లు, దట్టమైన
మేఘాలు[e] ఉన్న చీకటిని
డేరాలా తన చుట్టూ కప్పుకున్నాడు.
12 ఆయన ఎదుట ఉన్న కాంతి నుండి,
మబ్బుల గుండా వడగండ్లు, నిప్పులు
వచ్చాయి.
13 అప్పుడు యెహోవా ఆకాశంలో గర్జించ
సాగాడు;[f]
వడగండ్లతో, నిప్పులతో సర్వోన్నతుడు
తన స్వరం వినిపించాడు.[g]
14 ఆయన తన బాణాలతో వాళ్లను చెదర
గొట్టాడు;[h]
తన మెరుపుల్ని కురిపించి వాళ్లను
గందరగోళంలో పడేశాడు.[i]
15 యెహోవా, నీ గద్దింపుకు,
నీ ముక్కు రంధ్రాల నుండి వేగంగా
వచ్చిన ఊపిరికి
నది అడుగుభాగం కనిపించింది;*[j]
భూమి పునాదులు బయటపడ్డాయి.[k]
16 ఆయన పైనుండి తన చెయ్యి చాపి,
నన్ను పట్టుకొని లోతైన నీళ్లలో నుండి
పైకి లాగాడు.[l]
17 నా బలమైన శత్రువు నుండి, నాకన్నా
బలవంతులైన నా పగవాళ్ల నుండి
ఆయన నన్ను రక్షించాడు.[m]
18 నాకు విపత్తు వచ్చిన రోజున వాళ్లు
నన్ను ఎదిరించారు,[a]
అయితే యెహోవా నన్ను ఆదుకున్నాడు.
19 ఆయన నన్ను సురక్షితమైన* స్థలంలోకి
తీసుకొచ్చాడు;
ఆయన నా విషయంలో సంతోషించాడు
కాబట్టి నన్ను రక్షించాడు.[b]
20 నా నీతిని బట్టి యెహోవా నాకు ప్రతిఫల
మిస్తాడు;[c]
నా చేతుల నిర్దోషత్వాన్ని* బట్టి నాకు
ప్రతిఫలమిస్తాడు.[d]
21 ఎందుకంటే, యెహోవా మార్గాల్ని నేను
అనుసరించాను,
నా దేవుణ్ణి విడిచిపెట్టడమనే తప్పు నేను
చేయలేదు.
22 ఆయన తీర్పులన్నీ నా ముందు
ఉన్నాయి;
నేను ఆయన శాసనాల్ని నిర్లక్ష్యం
చేయను.
23 నేను ఆయన ఎదుట ఎప్పటికీ నిందలేని
వాడిగా ఉంటాను,[e]
చెడుకు దూరంగా ఉంటాను.[f]
24 నా నీతిని బట్టి, ఆయన ముందు నా
చేతుల నిర్దోషత్వాన్ని బట్టి
యెహోవా నాకు ప్రతిఫలమివ్వాలి.[g]
25 విశ్వసనీయంగా ఉండేవాళ్లతో నువ్వు
విశ్వసనీయంగా ఉంటావు;[h]
నిర్దోషులతో* నిర్దోషంగా ప్రవర్తిస్తావు;[i]
26 నిజాయితీపరులతో నువ్వు నిజాయితీగా
ఉంటావు,[j]
వంకరబుద్ధి గలవాళ్లతో యుక్తిగా
వ్యవహరిస్తావు.[k]
27 నువ్వు దీనుల్ని* రక్షిస్తావు,[l]
గర్విష్ఠుల్ని# కింద పడేస్తావు.[m]

18:10 *లేదా "గాలి." 18:15 *లేదా "నీటి కాలువలు కనిపించాయి."

18:19 *లేదా "విశాలమైన." 18:20 *అక్ష., "శుద్ధతను." 18:25 *లేదా "నిందలేని వాళ్లతో." 18:27 *లేదా "బాధితుల్ని." #అక్ష., "గర్వించే కళ్లను."

**18వ అధ్యా.**
a యెష 30:27
b కీర్త 144:5
c కీర్త 99:1
d కీర్త 104:3 హెబ్రీ 1:7
e యోబు 36:29
f 1స 2:10 1స 7:10
g కీర్త 29:3
h యెష 30:30
i యోబు 36:32 కీర్త 144:6
j కీర్త 74:15 కీర్త 106:9 కీర్త 114:1, 3
k నిర్గ 15:8 2స 22:16
l 2స 22:17-20 కీర్త 124:2-4
m కీర్త 3:7 కీర్త 35:10

**2వ వరుస**
a 1స 19:11 1స 23:26
b కీర్త 149:4
c 1స 26:23 1రా 8:32
d 1స 24:11 2స 22:21-25 కీర్త 24:3, 4
e కీర్త 84:11
f 2స 22:24 సామె 14:16
g 2స 22:25 సామె 5:21 యెష 3:10 హెబ్రీ 11:6
h కీర్త 97:10
i 2స 22:26-31 యోబు 34:11 యిర్మీ 32:19
j మత్త 5:8
k కీర్త 125:5
l యోబు 34:28
m సామె 6:16, 17 యెష 2:11 లూకా 18:14

28 యెహోవా, నా చీకటిని వెలుగుగా
మార్చే నా దేవా,
నువ్వే నా దీపాన్ని వెలిగిస్తావు.[a]
29 నీ సహాయంతో నేను దోపిడీ ముఠాతో
పోరాడగలను;[b]
దేవుని శక్తితో నేను ప్రాకారం మీదుగా
దూకగలను.[c]
30 సత్యదేవుని మార్గం పరిపూర్ణమైనది;[d]
యెహోవా మాట స్వచ్ఛమైనది.[e]
తనను ఆశ్రయించేవాళ్లందరికీ ఆయన
ఒక డాలు.[f]
31 యెహోవా తప్ప దేవుడు ఎవరు?[g]
మన దేవుడు తప్ప ఆశ్రయదుర్గం*
ఎవరు?[h]
32 సత్యదేవుడే నాకు బలాన్నిస్తాడు,[i]
ఆయనే నా మార్గాన్ని పరిపూర్ణం
చేస్తాడు.[j]
33 ఆయన నా కాళ్లను జింక కాళ్లలా
చేస్తాడు;
ఎత్తైన స్థలాల మీద నన్ను
నిలబెడతాడు.[k]
34 ఆయన, యుద్ధం కోసం నా చేతులకు
శిక్షణ ఇస్తాడు;
నా చేతులు రాగి విల్లును వంచగలవు.
35 నువ్వు నీ రక్షణ డాలును నాకు ఇస్తావు,[l]
నీ కుడిచెయ్యి నాకు సహాయం చేస్తుంది,*
నీ వినయం నన్ను గొప్పవాణ్ణి చేస్తుంది.[m]
36 నువ్వు నా అడుగుల కోసం దారిని
వెడల్పు చేస్తావు;
నా పాదాలు జారవు.[n]
37 నేను నా శత్రువుల్ని తరిమి
పట్టుకుంటాను;
వాళ్లు తుడిచిపెట్టుకుపోయేంత వరకు
నేను వెనక్కి రాను.
38 వాళ్లు మళ్లీ లేవకుండా నేను వాళ్లను
పూర్తిగా నలగ్గొడతాను;[o]
వాళ్లు నా పాదాల కింద కూలతారు.

39 యుద్ధం కోసం నువ్వు నాకు శక్తినిస్తావు;
నా విరోధులు నా ఎదుట కూలిపోయేలా
చేస్తావు.[a]
40 నా శత్రువులు నా దగ్గర నుండి
పారిపోయేలా చేస్తావు;
నన్ను ద్వేషించేవాళ్లను నేను అంతం
చేస్తాను.[b]
41 వాళ్లు సహాయం కోసం మొరపెడతారు,
కానీ రక్షించేవాళ్లెవ్వరూ ఉండరు;
వాళ్లు యెహోవాకు కూడా మొరపెడ
తారు, కానీ ఆయన వాళ్లకు
జవాబివ్వడు.
42 నేను వాళ్లను గాలిలో ధూళి అంత
మెత్తగా నలగ్గొడతాను;
వీధుల్లో మట్టిలా వాళ్లను బయట
పడేస్తాను.
43 తప్పులుపట్టే ప్రజల నుండి నువ్వు నన్ను
రక్షిస్తావు.[c]
దేశాల అధిపతిగా నన్ను నియమిస్తావు;[d]
నాకు తెలియని ప్రజలు నన్ను
సేవిస్తారు.[e]
44 కేవలం నా గురించి విన్నదాన్ని బట్టి
వాళ్లు నాకు లోబడతారు;
విదేశీయులు వచ్చి నాకు వంగి
నమస్కారం చేస్తారు.[f]
45 వాళ్లు ధైర్యం కోల్పోతారు;*
వాళ్లు వణుక్కుంటూ తమ కోటల్లో నుండి
బయటికి వస్తారు.
46 యెహోవా సజీవుడు! నా ఆశ్రయ
దుర్గం*[g] స్తుతించబడాలి!
నా రక్షకుడైన దేవుడు హెచ్చించబడాలి.[h]
47 సత్యదేవుడు నా తరఫున పగతీర్చు
కుంటాడు;[i]
దేశదేశాల ప్రజల్ని నాకు లోబరుస్తాడు.
48 కోపంగా ఉన్న నా శత్రువుల నుండి
నన్ను కాపాడతాడు;
నామీద దాడిచేసే వాళ్లకన్నా నన్ను
నువ్వు పైకి ఎత్తుతావు;[j]

18:31, 46 *అక్ష., "బండరాయి." 18:35 *లేదా "నన్ను ఆదుకుంటుంది."

18:45 *లేదా "వాడిపోతారు."

**18వ అధ్యా.**
a కీర్త 97:11 యెష 42:16
b 2స 5:19 హెబ్రీ 11:32-34
c 2స 22:30 ఫిలి 4:13
d ద్వితీ 32:4 దాని 4:37 ప్రక 15:3
e కీర్త 12:6 కీర్త 19:8
f కీర్త 18:2 కీర్త 84:11
g కీర్త 86:8 యెష 45:5
h ద్వితీ 32:31 1స 2:2 2స 22:32-43
i కీర్త 84:5, 7
j యెష 26:7
k హబ 3:19
l ఆది 15:1 ద్వితీ 33:29 కీర్త 28:7
m 2స 22:36 కీర్త 113:6-8
n కీర్త 17:5
o కీర్త 2:8, 9

**2వ వరుస**
a కీర్త 44:5
b 2స 22:41 కీర్త 34:21
c 1స 30:6
d 2స 8:3 కీర్త 2:8
e 2స 22:44-46
f ద్వితీ 33:29
g ద్వితీ 32:4
h నిర్గ 15:2 2స 22:47-49
i ద్వితీ 32:35 నహూ 1:2 రోమా 12:19
j 2స 7:9 కీర్త 59:1

దౌర్జన్యం చేసేవాడి నుండి నన్ను
కాపాడతావు.
49 అందుకే యెహోవా, అన్యజనుల మధ్య
నేను నిన్ను ఘనపరుస్తాను,[a]
నీ పేరును స్తుతిస్తూ పాటలు
పాడతాను.*[b]
50 ఆయన తన రాజు కోసం గొప్ప రక్షణ
కార్యాలు చేస్తాడు;*[c]
తాను అభిషేకించిన దావీదు మీద,
అతని సంతానం# మీద ఎప్పటికీ[d]
విశ్వసనీయ ప్రేమ చూపిస్తాడు.[e]

సంగీత నిర్దేశకునికి సూచన.
దావీదు శ్రావ్యగీతం.

19 ఆకాశం దేవుని మహిమను
చాటుతోంది;[f]
అంతరిక్షం* ఆయన చేతి పనిని
ప్రకటిస్తోంది.[g]
2 ప్రతీ రోజు వాటి మాటలు పెల్లుబుకు
తున్నాయి,
ప్రతీ రాత్రి అవి జ్ఞానాన్ని వెల్లడి
చేస్తున్నాయి.
3 వాటికి భాష లేదు, మాటలు లేవు;
వాటి స్వరం వినిపించదు.
4 అయినా వాటి సాక్ష్యం* భూమంతటికి,
వాటి సందేశం భూమి# నలుమూలలకు
చేరుకుంది.[h]
ఆయన ఆకాశంలో సూర్యుని కోసం ఒక
డేరా వేశాడు;
5 సూర్యుడు తన గదిలో నుండి బయటికి
వస్తున్న పెళ్లికుమారుడిలా ఉన్నాడు;
తన మార్గంలో పరుగెత్తడానికి
సంతోషించే బలవంతుడిలా ఉన్నాడు.
6 సూర్యుడు ఆకాశంలో ఒకవైపు నుండి
బయల్దేరి,
చుట్టూ తిరిగి మరో వైపుకు వెళ్తాడు;[a]
ఆ వేడికి మరుగైనది ఏదీ లేదు.
7 యెహోవా ధర్మశాస్త్రం పరిపూర్ణమైనది,[b]
అది సేదదీర్పునిస్తుంది.*[c]
యెహోవా జ్ఞాపిక నమ్మదగినది,[d] అది
అనుభవం లేనివాళ్లను తెలివిగల
వాళ్లుగా చేస్తుంది.[e]
8 యెహోవా ఆదేశాలు న్యాయమైనవి, అవి
హృదయాన్ని సంతోషపరుస్తాయి;[f]
యెహోవా ఆజ్ఞ స్వచ్ఛమైనది, అది
కంటికి వెలుగునిస్తుంది.[g]
9 యెహోవా గురించిన భయం[h]
పవిత్రమైనది, అది ఎప్పటికీ
నిలిచివుంటుంది.
యెహోవా తీర్పులు సత్యమైనవి, అవి
పూర్తిగా నీతిగలవి.[i]
10 అవి బంగారం కన్నా,
విస్తారమైన మేలిమి* బంగారం కన్నా
కోరదగినవి,[j]
తేనె కన్నా, జుంటి తేనె ధారల కన్నా
మధురమైనవి.[k]
11 వాటి ద్వారా నీ సేవకుడు హెచ్చరిక
పొందాడు;[l]
వాటిని పాటించడం వల్ల గొప్ప ప్రతిఫలం
కలుగుతుంది.[m]
12 తమ తప్పుల్ని గుర్తించగలిగేవాళ్లు
ఎవరు?[n]
నేను తెలియక చేసిన పాపాల విష
యంలో నన్ను నిర్దోషిగా ప్రకటించు.
13 అహంకారంతో పనులు చేయకుండా
నీ సేవకుణ్ణి ఆపు;[o]
అవి నా మీద పైచేయి సాధించనివ్వకు.
అప్పుడు నేను నిందలేకుండా ఉంటాను,[p]
ఘోరమైన పాపాల* విషయంలో
నిర్దోషిగా ఉంటాను.

**18వ అధ్యా.**
a కీర్త 117:1
యెష 11:10
b 1ది 16:9
రోమా 15:9
c కీర్త 2:6
కీర్త 144:10
d కీర్త 89:20, 36
యెష 9:7
లూకా 1:32, 33
ప్రక 5:5
e 2స 7:15-17
1రా 3:6

**19వ అధ్యా.**
f కీర్త 8:3, 4
యెష 40:22
రోమా 1:20
g కీర్త 150:1
ప్రక 4:11
h రోమా 10:18

**2వ వరుస**
a కీర్త 104:19
b కీర్త 119:72
c కీర్త 23:3
d కీర్త 119:111, 129
e సామె 1:5
2తి 3:15
f 2ది 24:9, 10
g సామె 6:23
మత్త 6:22
h ద్వితీ 10:12
సామె 1:7
మలా 3:16
i ప్రక 16:7
j కీర్త 119:127
సామె 8:10
k కీర్త 119:103
సామె 16:24
l కీర్త 119:11
m కీర్త 119:165
n 1కొ 4:4
o ఆది 20:6
ద్వితీ 17:12
1స 15:23
2స 6:7
2ది 26:16-18
p యెష 38:3

18:49 *లేదా "సంగీతం వాయిస్తాను." 18:50 *లేదా "గొప్ప విజయాలు ఇస్తాడు." #అక్ష., "విత్తనం." 19:1 *లేదా "విశాలం; పైనున్న ఆకాశం." 19:4 *లేదా "కొలనూలు" అయ్యుంటుంది. #లేదా "పండే భూమి."

19:7 *లేదా "తిరిగి బలాన్నిస్తుంది; ప్రాణం తిరి గొచ్చేలా చేస్తుంది." 19:10 *లేదా "శుద్ధి చేయబడిన." 19:13 *లేదా "ఎన్నో అపరాధాల."

14 యెహోవా, నా ఆశ్రయదుర్గమా,*[a]
నా విమోచకుడా,[b]
నా నోటి మాటలు, నా హృదయ ధ్యానం
నీకు సంతోషం కలిగించేలా ఉండాలి.[c]

సంగీత నిర్దేశకునికి సూచన.
దావీదు శ్రావ్యగీతం.

20 కష్టం వచ్చిన రోజున యెహోవా
నీకు జవాబివ్వాలి.
యాకోబు దేవుని పేరు నిన్ను
కాపాడాలి.[d]
2 పవిత్ర స్థలం నుండి ఆయన నీకు
సహాయం పంపించాలి,[e]
సీయోను[f] నుండి ఆయన నిన్ను
ఆదుకోవాలి.
3 నువ్వు అర్పించిన కానుకలన్నీ ఆయన
గుర్తుంచుకోవాలి;
నీ దహనబలి కొవ్వును ఆయన
స్వీకరించాలి. (సెలా)
4 ఆయన నీ హృదయ కోరికలు తీర్చాలి,[g]
నీ ప్రణాళికలన్నీ* సఫలం చేయాలి.
5 నీ రక్షణ కార్యాల్ని బట్టి మేము
ఆనందంగా కేకలు వేస్తాం;[h]
మా దేవుని పేరున మా పతాకాలు
ఎత్తుతాం.[i]
యెహోవా నీ విన్నపాలన్నిటినీ
అనుగ్రహించాలి.
6 యెహోవా తన అభిషిక్తుణ్ణి[j] కాపాడతా
డని ఇప్పుడు నాకు తెలుసు.
తన కుడిచేతితో గొప్ప రక్షణను*
ఇవ్వడం ద్వారా[k]
ఆయన తన పవిత్ర పరలోకం నుండి
అతనికి జవాబిస్తాడు.
7 కొంతమంది రథాల మీద, మరికొంత
మంది గుర్రాల మీద ఆధారపడతారు,[l]
మనం మాత్రం మన దేవుడైన యెహోవా
పేరున మొరపెట్టుకుంటాం.[m]
8 వాళ్లు కుప్పకూలి పడిపోయారు,
కానీ మనం లేచి బలం పుంజుకున్నాం.[n]
9 యెహోవా, రాజును కాపాడు![a]
సహాయం కోసం మేము మొరపెట్టే
రోజున మాకు జవాబివ్వు.[b]

సంగీత నిర్దేశకునికి సూచన.
దావీదు శ్రావ్యగీతం.

21 యెహోవా, నీ బలాన్ని బట్టి రాజు
ఉల్లసిస్తున్నాడు;[c]
నీ రక్షణ కార్యాల్ని బట్టి అతను ఎంతో
ఉల్లసిస్తున్నాడు![d]
2 నువ్వు అతని హృదయ కోరికను
తీర్చావు,[e]
అతని పెదాల విన్నపాన్ని కాదనలేదు.
(సెలా)
3 నువ్వు అతన్ని ఆశీర్వదించి, మంచివాటిని
అతనికి ఇచ్చావు;
అతని తల మీద మేలిమి* బంగారు
కిరీటాన్ని పెట్టావు.[f]
4 అతను నిన్ను ఆయుష్షు ఇవ్వమని
అడిగాడు,
నువ్వు అతనికి దీర్ఘాయుష్షును, శాశ్వత
జీవితాన్ని ఇచ్చావు.[g]
5 నీ రక్షణ కార్యాలు అతనికి ఎంతో
మహిమను తీసుకొస్తాయి.[h]
ఘనతను, వైభవాన్ని నువ్వు అతనికి
అనుగ్రహిస్తావు.
6 అతను ఎప్పటికీ దీవించబడేలా చేస్తావు;[i]
నీ సన్నిధిలో అతన్ని ఆనందింపజేస్తావు.[j]
7 ఎందుకంటే, రాజు యెహోవా మీద
నమ్మకముంచాడు;[k]
సర్వోన్నతుని విశ్వసనీయ ప్రేమను బట్టి,
అతను ఎన్నడూ కదల్చబడడు.*[l]
8 నీ చెయ్యి నీ శత్రువులందర్నీ
పట్టుకుంటుంది;
నీ కుడిచెయ్యి నిన్ను ద్వేషించేవాళ్లను
పట్టుకుంటుంది.
9 నువ్వు వాళ్లమీద దృష్టిపెట్టే సమయంలో
వాళ్లను అగ్నితో నాశనం చేస్తావు.

19వ అధ్యా.
a కీర్త 18:2
b యోబు 19:25, యెష 43:14
c కీర్త 49:3, కీర్త 51:15, కీర్త 143:5, ఫిలి 4:8

20వ అధ్యా.
d కీర్త 9:10, సామె 18:10
e 2ది 20:8, 9
f 2స 5:7, కీర్త 50:2, కీర్త 134:3
g కీర్త 21:1, 2
h కీర్త 59:16
i 1స 17:45
j కీర్త 2:2, 4
k కీర్త 17:7
l కీర్త 33:17, యెష 31:1
m 2ది 14:11, 2ది 20:12, 2ది 32:8
n న్యా 5:31, కీర్త 125:1

2వ వరుస
a కీర్త 18:50
b కీర్త 44:4

21వ అధ్యా.
c కీర్త 63:11
d కీర్త 28:7
e కీర్త 2:8, కీర్త 20:4
f 2స 12:30
g కీర్త 13:3, కీర్త 61:6
h 2స 7:8, 9
i కీర్త 72:17
j కీర్త 16:11, కీర్త 45:7
k 1స 30:6
l కీర్త 16:8

19:14 *అక్ష., "బండరాయీ." 20:4 *లేదా "ఆలోచనలన్నీ." 20:6 *లేదా "విజయాలు."

21:3 *లేదా "శుద్ధి చేయబడిన." 21:7 *లేదా "తడబడడు."

యెహోవా తన కోపంతో వాళ్లను
మింగేస్తాడు, అగ్ని వాళ్లను
దహించేస్తుంది.[a]
10 నువ్వు భూమ్మీద లేకుండా వాళ్ల
వంశస్థుల్ని నాశనం చేస్తావు,
మనుషుల్లో నుండి వాళ్ల సంతానాన్ని
నిర్మూలిస్తావు.
11 వాళ్లు నీకు కీడు చేయాలనుకున్నారు;[b]
వాళ్లు పన్నాగాలు పన్నారు, కానీ అవి
ఫలించవు.[c]
12 నువ్వు నీ విల్లును వాళ్ల* మీదికి
ఎక్కుపెట్టి,
వాళ్లు పారిపోయేలా చేస్తావు.[d]
13 యెహోవా, లేచి నీ బలాన్ని చూపించు.
నీ గొప్ప శక్తిని స్తుతిస్తూ మేము పాటలు
పాడతాం.*

సంగీత నిర్దేశకునికి సూచన;
"పగటి ఆడ జింక"* అనే రాగంలో పాడాలి.
దావీదు శ్రావ్యగీతం.

**22** నా దేవా, నా దేవా, నన్నెందుకు
విడిచిపెట్టావు?[e]
నన్ను రక్షించడానికి ఎందుకు
రావడం లేదు?
నా ఆర్తనాదాలు ఎందుకు పట్టించుకో
వట్లేదు?[f]
2 నా దేవా, పగటిపూట నేను నీకు
మొరపెడుతూ ఉన్నాను,
కానీ నువ్వు జవాబివ్వడం లేదు;[g]
రాత్రిపూట కూడా నేను మౌనంగా
ఉండలేకపోతున్నాను.
3 కానీ నువ్వు పవిత్రుడివి,[h]
ఇశ్రాయేలు స్తుతుల మధ్య సింహాసనాసీ
నుడివై ఉన్నావు.*
4 మా పూర్వీకులు నీ మీద
నమ్మకముంచారు;[i]
వాళ్లు నమ్మకముంచారు, నువ్వు వాళ్లను
రక్షిస్తూ వచ్చావు.[j]
5 వాళ్లు నీకు మొరపెట్టారు, నువ్వు వాళ్లను
కాపాడావు;
వాళ్లు నీ మీద నమ్మకముంచారు, వాళ్లకు
నిరాశ ఎదురుకాలేదు.*[a]
6 నా విషయానికొస్తే, మనుషులు నన్ను
హీనంగా* చూస్తూ చీదరించు
కుంటున్నారు.[b]
నేను మనిషిని కాదు పురుగును అన్నట్టు
చూస్తున్నారు;
7 నన్ను గమనించేవాళ్లందరూ హేళన
చేస్తున్నారు;[c]
గేలి చేస్తూ, హేళనగా తలలాడిస్తూ ఇలా
అంటున్నారు:[d]
8 "అతను యెహోవాకు తనను తాను
అప్పగించుకున్నాడు. ఆయనే అతన్ని
రక్షించనీ!
అతను ఆయనకు ఎంతో ఇష్టమైనవాడు
కాబట్టి ఆయనే అతన్ని కాపాడనీ!"[e]
9 నా తల్లి గర్భం నుండి నువ్వే నన్ను
బయటికి తెచ్చావు,[f]
నా తల్లి స్తనాల మీద నేను సురక్షితంగా
ఉన్నట్టు భావించేలా చేశావు.
10 పుట్టినప్పటి నుండి నేను నీ కాపుదలకు
అప్పగించబడ్డాను;*
నేను నా తల్లి గర్భంలో ఉన్నప్పటి నుండి
నువ్వే నా దేవుడివి.
11 నాకు దూరంగా ఉండకు, ఎందుకంటే
శ్రమ దగ్గర్లో ఉంది,[g]
నాకు సహాయం చేసేవాళ్లు
ఇంకెవ్వరూ లేరు.[h]
12 ఎన్నో బలమైన ఎద్దులు* నన్ను చుట్టు
ముట్టాయి;[i]
బలమైన బాషాను ఎద్దులు నా చుట్టూ
ఉన్నాయి.[j]
13 గర్జించే సింహం జంతువును ముక్కలు
ముక్కలుగా చీల్చేసినట్టు[k]
అవి నా మీద పెద్దగా నోళ్లు తెరిచాయి.[l]

21:12 *అక్ష., "వాళ్ల ముఖాల." 21:13 *అక్ష., "పాడతాం, సంగీతం వాయిస్తాం." 22:పైవిలాసం *ఒక రాగం లేదా సంగీత శైలి కావచ్చు. 22:3 *లేదా "ఇశ్రాయేలు స్తుతులు నీ చుట్టూ ఉన్నాయి."

22:5 *లేదా "వాళ్లు అవమానాలపాలు కాలేదు." 22:6 *లేదా "నిందగా." 22:10 *అక్ష., "నీ మీద విసిరేయబడ్డాను." 22:12 *లేదా "కోడెదూడలు."

**21వ అధ్యా.**
a ద్వితీ 32:22; కీర్త 110:5; మలా 4:1
b కీర్త 34:16
c కీర్త 2:1
d కీర్త 9:3; కీర్త 56:9

**22వ అధ్యా.**
e కీర్త 22:16; మత్త 27:46; మార్కు 15:34
f హెబ్రీ 5:7
g కీర్త 42:3
h యెష 6:3; 1పే 1:15
i ఆది 15:1, 6
j నిర్గ 14:13; హెబ్రీ 11:32-34

**2వ వరుస**
a కీర్త 25:2; కీర్త 99:6; రోమా 10:11
b కీర్త 31:11; యెష 53:3
c కీర్త 35:16
d కీర్త 109:25
e మత్త 27:41-43; లూకా 23:35, 36
f కీర్త 71:6; కీర్త 139:16
g కీర్త 10:1
h లూకా 23:46; హెబ్రీ 5:7
i కీర్త 68:30
j యెహె 39:18
k కీర్త 57:4; 1పే 5:8
l మత్త 26:4

14 నేను నీళ్లలా పారబోయబడ్డాను;
నా ఎముకలన్నీ వాటి స్థానం తప్పాయి.
నా హృదయం మైనంలా తయారైంది;[a]
అది నా లోలోపల కరిగిపోతోంది.[b]
15 నాలో ఇక శక్తి లేదు, నేను మట్టి
పెంకులా ఉన్నాను;[c]
నా నాలుక నా అంగిలికి అంటుకు
పోతోంది;[d]
నువ్వు నన్ను మరణ ధూళిలో
పడేస్తున్నావు.[e]
16 నా శత్రువులు కుక్కల్లా నన్ను
చుట్టుముట్టారు;[f]
కీడు చేసేవాళ్ల గుంపు నా మీదికి
వస్తోంది,[g]
వాళ్లు సింహంలా నా చేతులను, కాళ్లను
కొరుకుతున్నారు.[h]
17 నేను నా ఎముకలన్నీ లెక్కపెట్టగలను.[i]
వాళ్లు నన్ను అదేపనిగా తేరి
చూస్తున్నారు.
18 వాళ్లు నా వస్త్రాలు పంచుకుంటున్నారు,
నా లోపలి వస్త్రం కోసం చీట్లు*
వేసుకుంటున్నారు.[j]
19 కానీ యెహోవా, నాకు దూరంగా
ఉండకు.[k]
నువ్వే నా బలం; నాకు సహాయం
చేయడానికి త్వరగా రా.[l]
20 కత్తి నుండి నన్ను,
కుక్కల చేతి* నుండి నా అమూల్యమైన
ప్రాణాన్ని# కాపాడు;[m]
21 నాకు జవాబివ్వు,
సింహం నోటి నుండి, అడవి ఎద్దుల
కొమ్ముల నుండి నన్ను కాపాడు.[n]
22 నేను నీ పేరును నా సహోదరులకు
ప్రకటిస్తాను;[o]
సమాజం మధ్యలో నిన్ను స్తుతిస్తాను.[p]
23 యెహోవాకు భయపడేవాళ్లారా, ఆయన్ని
స్తుతించండి!
యాకోబు సంతానమా,* మీరంతా
ఆయన్ని మహిమపర్చండి![a]
ఇశ్రాయేలు సంతానమా,* మీరంతా
ఆయన మీద భయభక్తులతో లేచి
నిలబడండి.
24 ఆయన బాధితుని కష్టాల్ని అసహ్యించుకో
లేదు, వాటిని అలక్ష్యం చేయలేదు;[b]
అతని నుండి తన ముఖాన్ని
దాచుకోలేదు.[c]
అతను సహాయం కోసం మొరపెట్టి
నప్పుడు, ఆయన విన్నాడు.[d]
25 మహా సమాజంలో నేను నిన్ను
స్తుతిస్తాను;[e]
నీకు భయపడేవాళ్ల ముందు నా
మొక్కుబళ్లు చెల్లిస్తాను.
26 సాత్వికులు తిని తృప్తి పొందుతారు;[f]
యెహోవాను వెదికేవాళ్లు ఆయన్ని
స్తుతిస్తారు.[g]
మీరు శాశ్వతకాలం జీవించాలి.*
27 భూమంతా యెహోవాను గుర్తించి,
ఆయనవైపు తిరుగుతుంది.
దేశాల కుటుంబాలన్నీ నీ ముందు
సాష్టాంగపడతాయి.[h]
28 ఎందుకంటే రాజరికం యెహోవాది;[i]
ఆయన దేశాల మీద పరిపాలిస్తున్నాడు.
29 భూమ్మీది ధనవంతులందరూ భోజనం
చేసి, మొక్కుతారు;
మట్టికి చేరుకుంటున్న వాళ్లందరూ
ఆయన ముందు మోకాళ్లూనుతారు;
వాళ్లలో ఎవ్వరూ తమ ప్రాణాల్ని
కాపాడుకోలేరు.
30 వాళ్ల వంశస్థులు ఆయన్ని సేవిస్తారు;
రాబోయే తరం యెహోవా గురించి
వింటుంది.
31 వాళ్లు వచ్చి ఆయన నీతి గురించి
చెప్తారు.

**22:18** *పదకోశం చూడండి. **22:20** *లేదా "పంజా." #అక్ష., "నా ఒకేఒక్క దాన్ని," అతని ప్రాణాన్ని సూచిస్తుంది.

**22:23** *అక్ష., "విత్తనమా." **22:26** *లేదా "మీ గుండెలు శాశ్వతంగా కొట్టుకుంటూ ఉండాలి."

**22వ అధ్యా.**
a లూకా 22:44; యోహా 12:27
b మత్త 26:38; మార్కు 14:33
c సామె 17:22
d యోహా 19:28
e యెష 53:12; 1కొ 15:3, 4
f కీర్త 59:5, 6; లూకా 22:63
g కీర్త 86:14
h మత్త 27:35; యోహా 20:25
i కీర్త 34:20; యోహా 19:36
j మార్కు 15:24; లూకా 23:34; యోహా 19:23, 24
k కీర్త 10:1
l కీర్త 40:13
m కీర్త 22:16
n కీర్త 35:17
o యోహా 17:6
p కీర్త 40:9; హెబ్రీ 2:11, 12

**2వ వరుస**
a కీర్త 50:23
b కీర్త 34:6; కీర్త 69:33
c సం 6:25
d హెబ్రీ 5:7
e కీర్త 35:18; కీర్త 40:10; కీర్త 111:1
f కీర్త 37:11; యెష 65:13
g జెఫ 2:3
h ఆది 22:18; ప్రక 7:9; ప్రక 15:4
i 1ది 29:11; ప్రక 11:17

ఆయన ఏమి చేశాడో పుట్టబోయేవాళ్లకు
చెప్తారు.

దావీదు శ్రావ్యగీతం.

23 యెహోవా నా కాపరి.[a]
నాకు ఏ లోటూ ఉండదు.[b]
2 పచ్చికబయళ్లలో ఆయన నన్ను
పడుకోబెడతాడు;
నీళ్లున్న విశ్రాంతి స్థలాలకు* నన్ను
నడిపిస్తాడు.[c]
3 ఆయన నా ప్రాణాన్ని సేదదీరుస్తాడు.[d]
తన పేరు కోసం నీతి మార్గాల్లో నన్ను
నడిపిస్తాడు.
4 గాఢాంధకార లోయలో నడిచినా,[e]
హాని కలుగుతుందని నేను భయపడను,[f]
ఎందుకంటే నువ్వు నాకు తోడుగా
ఉన్నావు;[g]
నీ దుడ్డుకర్ర, నీ చేతికర్ర నాకు
ధైర్యాన్నిస్తాయి.*
5 నువ్వు నా శత్రువుల ముందు నాకు
భోజన బల్లను సిద్ధం చేస్తావు.[h]
నా తలకు నూనె రాస్తావు;*[i]
నా గిన్నె పొంగిపొర్లుతుంది.[j]
6 నీ మంచితనం, విశ్వసనీయ ప్రేమ
జీవితాంతం నాకు తోడుంటాయి,
నా జీవితమంతా నేను యెహోవా
మందిరంలో నివసిస్తాను.[k]

దావీదు కీర్తన. శ్రావ్యగీతం.

24 భూమి, దానిలో ఉన్న ప్రతీది,
లోకం, దాని నివాసులు యెహోవా
సొంతం.[l]
2 ఎందుకంటే, ఆయనే సముద్రాల మీద
దాన్ని స్థిరంగా నిలిపాడు,[m]
నదుల మీద దాన్ని స్థిరపర్చాడు.
3 యెహోవా పర్వతానికి ఎవరు
ఎక్కగలరు?[n]
ఆయన పవిత్ర స్థలంలో ఎవరు
నిలబడగలరు?

23:2 *లేదా "ప్రశాంతమైన నీళ్ల దగ్గరికి" అయ్యుంటుంది. 23:4 *లేదా "ఊరటనిస్తాయి." 23:5 *లేదా "నా తలను నూనెతో సేదదీరుస్తావు."

**23వ అధ్యా.**
a కీర్త 80:1
యెహె 34:12
1పే 2:25
b మత్త 6:33
ఫిలి 4:19
హెబ్రీ 13:5
c యెహె 34:13,
14
d కీర్త 19:7
e యోబు 38:17
f కీర్త 27:1
యెష 41:10
g యెష 43:2
రోమా 8:31
h కీర్త 22:26
i లూకా 7:46
యాకో 5:14
j కీర్త 16:5
k కీర్త 15:1-5
కీర్త 65:4
కీర్త 122:1

**24వ అధ్యా.**
l యోబు 41:11
1కొ 10:26
m ఆది 1:9
యోబు 38:11
యిర్మీ 5:22
n కీర్త 15:1-5

**2వ వరుస**
a కీర్త 34:12, 13
మలా 3:5
b 2స 22:21
యెష 33:15,
16
మత్త 5:8
c కీర్త 128:1-5
d 2స 6:15
కీర్త 48:1-3
e కీర్త 118:19
కీర్త 122:2
f కీర్త 93:1
g నిర్గ 15:3
1స 17:47
2ది 20:15
యెష 42:13
h 1ది 29:11

**25వ అధ్యా.**
i యెష 26:3
j రోమా 10:11
k కీర్త 41:11
l కీర్త 69:6

4 నా జీవం తోడని* అబద్ధ ప్రమాణం
చేయకుండా,
మోసపూరితంగా ఒట్టు వేయకుండా,[a]
నిర్దోషమైన చేతులు, స్వచ్ఛమైన
హృదయం కలిగినవాళ్లే కదా.[b]
5 వాళ్లు యెహోవా నుండి ఆశీర్వాదాలు,[c]
తమ రక్షకుడైన దేవుని నుండి నీతిని*
పొందుతారు.
6 ఆయన్ని వెదికే తరం ఇదే,
యాకోబు దేవా, నీ అనుగ్రహాన్ని
పొందడానికి ప్రయత్నించేవాళ్లు
వీళ్లే. (సెలా)
7 మహిమగల రాజు ప్రవేశించేలా[d]
ద్వారాల్లారా, మీ తలలు ఎత్తండి;[e]
ప్రాచీన గుమ్మాల్లారా, తెరుచుకోండి!
8 మహిమగల ఈ రాజు ఎవరు?
బలవంతుడూ యోధుడూ
అయిన యెహోవా,[f]
యుద్ధ శూరుడైన యెహోవా.[g]
9 మహిమగల రాజు ప్రవేశించేలా
ద్వారాల్లారా, మీ తలలు ఎత్తండి;
ప్రాచీన గుమ్మాల్లారా, తెరుచుకోండి!
10 మహిమగల ఈ రాజు ఎవరు?
సైన్యాలకు అధిపతైన యెహోవా.
ఆయనే మహిమగల ఈ రాజు.[h]
(సెలా)

దావీదు కీర్తన.

א [ఆలెఫ్]

25 యెహోవా, నేను నీ వైపే తిరుగు
తున్నాను.

ב [బేత్]

2 నా దేవా, నిన్నే నమ్ముకున్నాను;[i]
నన్ను సిగ్గుపడేలా చేయకు.[j]
నా శత్రువులు నా కష్టాల్ని చూసి
సంతోషించనివ్వకు.[k]

ג [గీమెల్]

3 నీ మీద ఆశపెట్టుకునే వాళ్లెవ్వరూ
అస్సలు అవమానాలపాలు కారు,[l]

24:4 *ఇది యెహోవా జీవాన్ని సూచిస్తుంది. 24:5 *లేదా "న్యాయాన్ని."

అయితే, కారణం లేకుండా ఇతరులకు
ద్రోహం చేసేవాళ్లు అవమానించ
బడతారు.[a]

ד [దాలెత్]

4 యెహోవా, నీ మార్గాలు నాకు
తెలియజేయి;[b]
నీ త్రోవలు నాకు బోధించు.[c]

ה [హే]

5 నన్ను నీ సత్యంలో నడిపించు, నాకు
బోధించు;[d]
ఎందుకంటే నువ్వే నా రక్షకుడివైన
దేవుడివి.

ו [వావ్]

రోజంతా నేను నీ కోసం కనిపెట్టుకొని
ఉన్నాను.

ז [జాయిన్]

6 యెహోవా, నీ కరుణను,
నువ్వు ఎప్పుడూ చూపిస్తూ వచ్చిన* నీ
విశ్వసనీయ ప్రేమను[e] గుర్తుచేసుకో.[f]

ח [హేత్]

7 యౌవనంలో నేను చేసిన పాపాల్ని,
నా అపరాధాల్ని గుర్తుచేసుకోకు.
యెహోవా, నీ విశ్వసనీయ
ప్రేమను బట్టి,[g]
నీ మంచితనాన్ని బట్టి నన్ను
గుర్తుచేసుకో.[h]

ט [తేత్]

8 యెహోవా మంచివాడు,
నిజాయితీగలవాడు.[i]
అందుకే ఆయన, పాపులకు వాళ్లు నడ
వాల్సిన మార్గాన్ని ఉపదేశిస్తాడు.[j]

י [యోద్]

9 ఆయన సాత్వికుల్ని సరైన మార్గంలో*
నడిపిస్తాడు,[k]
వాళ్లకు తన మార్గాన్ని బోధిస్తాడు.[l]

כ [కఫ్]

10 యెహోవా ఒప్పందాన్ని,*[m] ఆయన
జ్ఞాపికల్ని[n] పాటించేవాళ్లకు
ఆయన మార్గాలన్నీ విశ్వసనీయ
ప్రేమను, నమ్మకత్వాన్ని వెల్లడి
చేస్తాయి.

ל [లామెద్]

11 యెహోవా, నేను చేసిన తప్పు పెద్దదే
అయినా
నీ పేరు కోసం[a] దాన్ని క్షమించు.

מ [మేమ్]

12 యెహోవాకు భయపడే వ్యక్తి ఎవరు?[b]
అతను ఎంచుకోవాల్సిన మార్గాన్ని
ఆయన అతనికి ఉపదేశిస్తాడు.[c]

נ [నూన్]

13 అతని ప్రాణం దేవుని మంచితనాన్ని
చవిచూస్తుంది,[d]
అతని వంశస్థులు భూమిని స్వాధీనం
చేసుకుంటారు.[e]

ס [సామెఖ్]

14 యెహోవాకు భయపడేవాళ్లు ఆయనతో
దగ్గరి స్నేహాన్ని అనుభవిస్తారు,[f]
తన ఒప్పందాన్ని ఆయన వాళ్లకు తెలియ
జేస్తాడు.[g]

ע [అయిన్]

15 నా కళ్లు ఎప్పుడూ యెహోవా వైపే
చూస్తున్నాయి,[h]
ఆయన నా పాదాల్ని వలలో నుండి
విడిపిస్తాడు.[i]

פ [పే]

16 నీ ముఖం నావైపు తిప్పి, నామీద
అనుగ్రహం చూపించు,
ఎందుకంటే నేను ఒంటరిగా, నిస్సహా
యుడిగా ఉన్నాను.

צ [సాదె]

17 నా హృదయ వేదనలు ఎక్కువయ్యాయి;[j]
నా మనోవేదన నుండి నాకు విడుదల
దయచేయి.

ר [రేష్]

18 నా బాధను, నా కష్టాన్ని చూడు,[k]
నా పాపాలన్నీ క్షమించు.[l]

19 నా శత్రువులు ఎంత విస్తారంగా ఉన్నారో,
వాళ్లు నన్ను ఎంత క్రూరంగా
ద్వేషిస్తున్నారో చూడు.

25:6 *లేదా "ప్రాచీనకాలం నుండి ఉన్న." 25:9 *అక్ష., "తీర్పులో." 25:10 *లేదా "నిబంధనను."

**25వ అధ్యా.**
a కీర్త 31:17
b నిర్గ 33:13 కీర్త 86:11 కీర్త 143:8
c కీర్త 27:11
d కీర్త 43:3
e కీర్త 103:17 కీర్త 136:1
f నిర్గ 34:6 యెష 55:3
g కీర్త 6:4 కీర్త 51:1
h నిర్గ 33:19 కీర్త 27:13
i కీర్త 92:15 కీర్త 119:68 కీర్త 145:9 అపొ 14:17
j కీర్త 119:33 యెష 30:20 మీకా 4:2
k జెఫ 2:3
l కీర్త 32:8
m ద్వితీ 29:1
n కీర్త 19:7

**2వ వరుస**
a కీర్త 31:3 కీర్త 79:9 కీర్త 109:21 కీర్త 143:11 యెహె 36:22 దాని 9:19 మత్త 6:9
b కీర్త 111:10
c కీర్త 37:23
d కీర్త 31:19
e కీర్త 37:11
f సామె 3:32 యోహా 15:15
g ఆది 18:17 ఆది 22:17 ఆమో 3:7
h కీర్త 141:8
i కీర్త 91:3 కీర్త 124:6-8
j కీర్త 73:21
k 2స 16:12
l కీర్త 32:5 కీర్త 51:9

ש [షీన్]

20 నా ప్రాణాన్ని కాపాడి, నన్ను రక్షించు.[a]
నేను నిన్ను ఆశ్రయించాను, నన్ను
సిగ్గుపడేలా చేయకు.

ת [తౌ]

21 నా యథార్థత, నా నిజాయితీ నన్ను
కాపాడాలి,[b]
ఎందుకంటే నేను నీ మీద ఆశపెట్టు
కున్నాను.[c]
22 దేవా, ఇశ్రాయేలును అతని కష్టాలన్నిటి
నుండి కాపాడు.*

దావీదు కీర్తన.

26 యెహోవా, నేను యథార్థంగా నడు
చుకున్నాను, నాకు తీర్పు తీర్చు.[d]
నేను యెహోవా మీద నమ్మకముంచాను,
నేను ఊగిసలాడలేదు.[e]
2 యెహోవా, నన్ను పరిశీలించు, నన్ను
పరీక్షించు;
నా అంతరంగాన్ని,* హృదయాన్ని
శుద్ధి చేయి.[f]
3 ఎందుకంటే, నీ విశ్వసనీయ ప్రేమ
ఎప్పుడూ నా ఎదుట ఉంది,
నేను నీ సత్యంలో నడుస్తున్నాను.[g]
4 మోసగాళ్లతో నేను సహవసించను,*[h]
తమ నిజ స్వరూపాన్ని దాచిపెట్టేవాళ్లకు
నేను దూరంగా ఉంటాను.#
5 చెడ్డవాళ్ల గుంపు అంటే నాకు అసహ్యం,[i]
దుష్టులతో సహవసించడానికి* నేను
ఒప్పుకోను.[j]
6 యెహోవా, నేను నిర్దోషిగా నా చేతులు
కడుక్కుంటాను,
నేను నీ బలిపీఠం చుట్టూ తిరుగుతాను.
7 నీకు బిగ్గరగా కృతజ్ఞతలు తెలపడానికి,[k]
నీ అద్భుతమైన పనులన్నిటి గురించి
ప్రకటించడానికి అలా చేస్తాను.
8 యెహోవా, నువ్వు నివసించే
మందిరాన్ని,[a]
నీ మహిమ నివసించే స్థలాన్ని నేను
ప్రేమిస్తాను.[b]
9 పాపులతో పాటు నన్ను తుడిచేయకు,[c]
దౌర్జన్యం చేసేవాళ్లతో* పాటు నా ప్రాణం
తీసేయకు,
10 వాళ్లు* అవమానకరమైన పనులు
చేస్తున్నారు,
వాళ్ల కుడిచెయ్యి లంచాలతో
నిండిపోయింది.
11 నేనైతే, యథార్థంగా నడుచుకుంటాను.
నన్ను రక్షించి,* నా మీద అనుగ్రహం
చూపించు.
12 నా పాదాలు సమతలమైన నేల మీద
నిలబడి ఉన్నాయి;[d]
మహా సమాజంలో నేను యెహోవాను
స్తుతిస్తాను.[e]

దావీదు కీర్తన.

27 యెహోవా నా వెలుగు,[f] నా రక్షణ.
నేను ఎవరికైనా ఎందుకు
భయపడాలి?[g]
యెహోవాయే నా ప్రాణ దుర్గం.[h]
నేను ఎవరికైనా ఎందుకు బెదరాలి?
2 నా శరీరాన్ని నాశనం చేయడానికి చెడ్డ
వాళ్లు నా మీద దాడిచేసినప్పుడు,[i]
నా విరోధులూ శత్రువులే తొట్రిల్లి
పడిపోయారు.
3 సైన్యం నన్ను చుట్టుముట్టినా,
నా హృదయం భయపడదు.[j]
నా మీదికి యుద్ధమే వచ్చినా,
నేను ధైర్యంగానే ఉంటాను.
4 నేను యెహోవాను ఒకటి అడిగాను,
దాని కోసమే ఎదురుచూస్తాను,
అదేమిటంటే
యెహోవా మంచితనాన్ని* చూస్తూ
ఉండేలా

**25వ అధ్యా.**
a కీర్త 17:8; కీర్త 121:7
b కీర్త 41:12
c కీర్త 37:34

**26వ అధ్యా.**
d 2రా 20:3
e కీర్త 21:7
f కీర్త 17:3; కీర్త 66:10
g కీర్త 43:3; కీర్త 86:11
h యిర్మీ 15:17
i కీర్త 139:21
j కీర్త 1:1
k కీర్త 50:23; కీర్త 95:2

**2వ వరుస**
a 1స 3:3; 1ది 16:1; కీర్త 27:4
b కీర్త 63:2
c 1స 25:29
d 1స 2:9; సామె 10:9
e కీర్త 111:1

**27వ అధ్యా.**
f కీర్త 36:9; కీర్త 43:3; కీర్త 119:105
g కీర్త 23:4; రోమా 8:31; హెబ్రీ 13:6
h కీర్త 62:6; యెష 12:2
i కీర్త 22:16
j 2ది 20:15; 2ది 32:7; కీర్త 3:6

25:22 *అక్ష., "విడిపించు." 26:2 *లేదా "లోతైన భావోద్వేగాల్ని." అక్ష., "మూత్రపిండాల్ని." 26:4 *అక్ష., "కూర్చోను." #లేదా "నేను వేషధారులతో కలవను." 26:5 *అక్ష., "కూర్చోవడానికి."

26:9 *లేదా "రక్తం చిందించేవాళ్లతో." 26:10 *అక్ష., "వాళ్ల చేతులు." 26:11 *అక్ష., "విడిపించి." 27:4 *లేదా "సౌందర్యాన్ని."

ఆయన ఆలయాన్ని*
సంతోషంతో# చూసేలా[a]
నేను జీవించినంత కాలం యెహోవా
మందిరంలో నివసించాలి.[b]
5 ఎందుకంటే, విపత్తు రోజున ఆయన
నన్ను తన ఆశ్రయంలో దాస్తాడు;[c]
తన గుడారంలోని రహస్య స్థలంలో
నన్ను దాచిపెడతాడు;
నన్ను ఎత్తైన బండ మీద ఉంచుతాడు.[d]
6 నన్ను చుట్టుముట్టిన నా శత్రువుల కన్నా
నా తల ఎత్తుగా ఉంది;
నేను ఆనందంగా కేకలు వేస్తూ ఆయన
గుడారం దగ్గర బలులు అర్పిస్తాను;
నేను యెహోవాను స్తుతిస్తూ పాటలు
పాడతాను.*
7 యెహోవా, నేను మొరపెట్టినప్పుడు నా
మొర ఆలకించు;[e]
నా మీద అనుగ్రహం చూపించి నాకు
జవాబివ్వు.[f]
8 "నా కోసం వెదకండి" అని నువ్వు
ఆజ్ఞాపించావని
నా హృదయం చెప్పింది.
యెహోవా, నేను నీ కోసం వెదుకుతాను.[g]
9 నీ ముఖాన్ని నాకు దాచకు.[h]
కోపంతో నీ సేవకుణ్ణి పంపించేయకు.
నువ్వే నా సహాయకుడివి;[i]
నా రక్షకుడివైన దేవా, నన్ను విడిచి
పెట్టకు, వదిలేయకు.
10 నా తల్లిదండ్రులే నన్ను విడిచిపెట్టినా,[j]
యెహోవా నన్ను చేరదీస్తాడు.[k]
11 యెహోవా, నీ మార్గాన్ని నాకు
ఉపదేశించు,[l]
నా శత్రువుల్ని బట్టి నీతి మార్గంలో నన్ను
నడిపించు.
12 నా శత్రువులకు నన్ను అప్పగించకు,[m]
ఎందుకంటే అబద్ధ సాక్షులు నాకు
వ్యతిరేకంగా లేచారు,[n]
వాళ్లు నాకు హాని చేయాలనుకుం
టున్నారు.
13 సజీవుల దేశంలో యెహోవా మంచి
తనాన్ని చూస్తాననే నమ్మకం నాకు
లేకపోతే,
నేను ఎక్కడ ఉండేవాణ్ణి?*[a]
14 యెహోవా కోసం కనిపెట్టుకొని
ఉండండి;[b]
ధైర్యంగా, నిబ్బరంగా ఉండండి.[c]
అవును, యెహోవా కోసం కనిపెట్టుకొని
ఉండండి.

దావీదు కీర్తన.

**28** యెహోవా, నా ఆశ్రయదుర్గమా,*[d]
నేను నీకు మొరపెడుతూ
ఉన్నాను;
నన్ను నిర్లక్ష్యం చేయకు.
నువ్వు నా విషయంలో మౌనంగా ఉంటే,
నేను గోతిలోకి# దిగిపోయేవాళ్లలా
అవుతాను.[e]
2 నేను నీ పవిత్రమైన స్థలంలోని అత్యంత
లోపలి గది వైపు నా చేతులెత్తి
సహాయం కోసం నీకు మొరపెట్టినప్పుడు[f]
నా విన్నపాల్ని ఆలకించు.
3 దుష్టులతో, కీడు చేసేవాళ్లతో నన్ను
ఈడ్చేయకు.[g]
వాళ్లు తమ హృదయాల్లో చెడు
ఉంచుకొని తోటివాళ్లతో శాంతిగా
మాట్లాడతారు.[h]
4 వాళ్ల క్రియల్ని బట్టి,
వాళ్ల చెడు పనుల్ని బట్టి వాళ్లకు
ప్రతిఫలం ఇవ్వు.[i]
వాళ్ల చేతి పనిని బట్టి,
వాళ్లు చేసినదాన్ని బట్టి వాళ్లకు
ప్రతీకారం చేయి.[j]
5 ఎందుకంటే, వాళ్లు
యెహోవా కార్యాల్ని గానీ,
ఆయన చేతి పనిని గానీ పట్టించుకోరు.[k]

**27వ అధ్యా.**
a 1స 3:3; 1ది 16:1; కీర్త 26:8
b కీర్త 23:6; కీర్త 65:4
c కీర్త 32:7; కీర్త 57:1; జెఫ 2:3
d కీర్త 40:2
e కీర్త 130:2
f కీర్త 4:1; కీర్త 5:2
g కీర్త 63:1; జెఫ 2:3
h కీర్త 69:17; కీర్త 143:7
i కీర్త 46:1
j కీర్త 69:8
k యెష 49:15
l కీర్త 25:4; కీర్త 86:11; యెష 30:20; యెష 54:13
m కీర్త 31:8; కీర్త 41:2; కీర్త 41:11
n మత్త 26:59-61

**2వ వరుస**
a యోబు 33:28-30
b కీర్త 25:3; కీర్త 62:5
c యెష 40:31

**28వ అధ్యా.**
d ద్వితీ 32:4; యెష 26:4
e యోబు 33:28
f కీర్త 5:7
g సం 16:25, 26; కీర్త 26:9
h కీర్త 62:4
i కీర్త 59:12; యిర్మీ 18:22
j కీర్త 62:12; 2థె 1:6
k యోబు 34:26, 27; యెష 5:12

27:4 *లేదా "పవిత్రమైన స్థలాన్ని." #లేదా "కృతజ్ఞతతో." 27:6 *లేదా "సంగీతం వాయిస్తాను."

27:13 *లేదా "నమ్మకం నాకు ఖచ్చితంగా ఉంది" అయ్యుంటుంది. 28:1 *అక్ష., "బండరాయా." #లేదా "సమాధిలోకి."

ఆయన వాళ్లను కింద పడేస్తాడు, కానీ
లేపడు.
6 యెహోవా స్తుతించబడాలి,
సహాయం కోసం నేను చేసిన ప్రార్థనల్ని
ఆయన ఆలకించాడు.
7 యెహోవా నా బలం,[a] నా డాలు;[b]
నా హృదయం ఆయన మీద నమ్మకం
పెట్టుకుంది.[c]
నేను ఆయన సహాయాన్ని పొందాను,
నా హృదయం ఉల్లసిస్తోంది,
అందుకే నా పాటతో నేను ఆయన్ని
స్తుతిస్తాను.
8 యెహోవా తన ప్రజలకు బలం;
తన అభిషిక్తునికి గొప్ప రక్షణ
తీసుకొచ్చే కోట.[d]
9 నీ ప్రజల్ని కాపాడు, నీ స్వాస్థ్యాన్ని
దీవించు.[e]
వాళ్ల కాపరిగా ఉండి, వాళ్లను ఎప్పటికీ
నీ బాహువుల్లో మోయి.[f]

దావీదు శ్రావ్యగీతం.

**29** బలవంతుల కుమారులారా,
యెహోవాకు తగిన ఘనత
ఆయనకు ఇవ్వండి;
యెహోవా మహిమను బట్టి, బలాన్ని
బట్టి ఆయనకు తగిన ఘనత
ఇవ్వండి.[g]
2 యెహోవా పేరుకు తగిన మహిమ ఆయ
నకు చెల్లించండి.
పవిత్రమైన బట్టలు వేసుకుని*
యెహోవాకు వంగి నమస్కారం
చేయండి.#
3 యెహోవా స్వరం నీళ్ల మీద వినిపిస్తోంది;
మహిమగల దేవుడు ఉరుముతున్నాడు.[h]
యెహోవా అనేక జలాల మీద ఉన్నాడు.[i]
4 యెహోవా స్వరం శక్తివంతమైనది;[j]
యెహోవా స్వరం మహిమగలది.
5 యెహోవా స్వరం దేవదారు చెట్లను
విరగ్గొడుతుంది;
అవును, యెహోవా లెబానోను దేవదారు
చెట్లను[a] ముక్కలుముక్కలు చేస్తాడు.
6 ఆయన లెబానోనును* దూడలా,
షిర్యోనును[b] కోడెదూడలా గంతులు
వేసేట్టు చేస్తాడు.
7 యెహోవా స్వరం అగ్నిజ్వాలలతో విరు
చుకుపడుతుంది.[c]
8 యెహోవా స్వరం ఎడారిని* వణికిపో
యేలా చేస్తుంది;[d]
యెహోవా కాదేషు ఎడారిని[e] వణికిపో
యేలా చేస్తాడు.
9 యెహోవా స్వరం జింకను ఈనేలా
చేస్తుంది,
అడవిలోని చెట్లను మోడుగా చేస్తుంది.[f]
ఆయన ఆలయంలో ఉన్నవాళ్లందరూ,
“దేవుణ్ణి మహిమపర్చండి” అంటారు.
10 యెహోవా ప్రళయ జలాల* పైన
సింహాసనాసీనుడై ఉన్నాడు;[g]
యెహోవా నిరంతరం రాజుగా సింహాసనా
సీనుడై ఉన్నాడు.[h]
11 యెహోవా తన ప్రజలకు బలాన్నిస్తాడు.[i]
యెహోవా తన ప్రజల్ని శాంతితో
దీవిస్తాడు.[j]

శ్రావ్యగీతం. ఇంటి ప్రతిష్ఠాపన గీతం.
దావీదు కీర్తన.

**30** యెహోవా, నువ్వు నన్ను పైకి
ఎత్తావు* కాబట్టి నేను నిన్ను ఘన
పరుస్తాను;
నువ్వు నా శత్రువుల్ని నా విషయంలో
సంతోషించనివ్వలేదు.[k]
2 యెహోవా, నా దేవా, సహాయం కోసం
నేను నీకు మొరపెట్టుకున్నాను, నువ్వు
నన్ను బాగుచేశావు.[l]
3 యెహోవా, నువ్వు నన్ను సమాధిలో*
నుండి పైకి లేపావు.[m]

**28వ అధ్యా.**
a యెష 12:2
b ఆది 15:1; 2స 22:3; కీర్త 3:3
c కీర్త 56:4
d 1స 16:13; 2స 22:3; కీర్త 20:6
e ద్వితీ 9:29
f యెష 40:11

**29వ అధ్యా.**
g 1ది 16:28, 29
h 1స 7:10; కీర్త 18:13
i కీర్త 104:3
j యోబు 26:11; యోబు 40:9

**2వ వరుస**
a యెష 2:12, 13
b ద్వితీ 3:8, 9
c నిర్గ 19:18; కీర్త 77:18
d యెష 13:13; హెబ్రీ 12:26
e సం 13:26
f యెష 10:17, 18; యెహె 20:47
g యోబు 38:25
h 1తి 1:17
i యెష 40:29
j కీర్త 72:7

**30వ అధ్యా.**
k కీర్త 25:2; కీర్త 41:11
l 2రా 20:5; కీర్త 6:2; కీర్త 103:3
m కీర్త 86:13

29:2 *లేదా “ఆయన పవిత్రతకు ఉన్న వైభవాన్ని బట్టి” అయ్యుంటుంది. #లేదా “ఆరాధించండి.”

29:6 *లెబానోను పర్వతశ్రేణి అని స్పష్టమౌతోంది. 29:8 *పదకోశం చూడండి. 29:10 *లేదా “ఆకాశ మహాసముద్రం.” 30:1 *లేదా “లాగావు.” 30:3 *లేదా “షియోల్‌లో,” అంటే మానవజాతి సాధారణ సమాధిలో. పదకోశం చూడండి.

నన్ను సజీవంగా ఉంచావు; గోతిలోకి*
దిగిపోకుండా నన్ను కాపాడావు.[a]
4 యెహోవా విశ్వసనీయులారా, ఆయన్ని
స్తుతిస్తూ పాటలు పాడండి,*[b]
ఆయన పవిత్రమైన పేరుకు#[c]
కృతజ్ఞతలు చెల్లించండి;
5 ఎందుకంటే, ఆయన కోపం క్షణకాలమే
ఉంటుంది,[d]
కానీ ఆయన అనుగ్రహం జీవితకాలం
ఉంటుంది.[e]
సాయంత్రం ఏడ్పు రావచ్చు, కానీ
ఉదయాన్నే ఆనంద ధ్వనులు
వినిపిస్తాయి.[f]
6 నాకు కష్టాలు లేనప్పుడు,
“నేను ఎప్పటికీ కదల్చబడను”* అని
అనుకున్నాను.
7 యెహోవా, నీ అనుగ్రహం నా మీద
ఉన్నప్పుడు, నువ్వు నన్ను పర్వతంలా
బలంగా చేశావు.[g]
కానీ నువ్వు నీ ముఖాన్ని దాచుకు
న్నప్పుడు, నేను బెదిరిపోయాను.[h]
8 యెహోవా, నేను నీకు మొరపెడుతూ
వచ్చాను;[i]
అనుగ్రహం చూపించమని నేను
యెహోవాను వేడుకుంటూ వచ్చాను.
9 నేను చనిపోవడం వల్ల, గోతిలోకి*
దిగిపోవడం వల్ల ఏం లాభం?[j]
మట్టి నిన్ను స్తుతిస్తుందా?[k] అది నీ నమ్మ
కత్వం గురించి తెలియజేస్తుందా?[l]
10 యెహోవా, నా మొర విని నా మీద
అనుగ్రహం చూపించు.[m]
యెహోవా, నాకు సహాయకుడివి అవ్వు.[n]
11 నువ్వు నా ఏడ్పును నాట్యంగా మార్చావు;
నా గోనెపట్టను తీసేసి, నాకు ఉల్లాస
వస్త్రాన్ని ధరింపజేశావు,
12 నేను* మౌనంగా ఉండకుండా నీ స్తుతులు
పాడాలని అలా చేశావు.
యెహోవా, నా దేవా, నిరంతరం నేను
నిన్ను స్తుతిస్తాను.

సంగీత నిర్దేశకునికి సూచన.
దావీదు శ్రావ్యగీతం.

## 31

యెహోవా, నిన్నే నేను
ఆశ్రయించాను.[a]
నన్ను ఎన్నడూ సిగ్గుపడనివ్వకు.[b]
నీ నీతిని బట్టి నన్ను రక్షించు.[c]
2 నా మాటలు చెవిపెట్టి విను.*
నన్ను రక్షించడానికి త్వరగా రా.[d]
నా కోసం ఆశ్రయ పర్వతంగా,
నన్ను కాపాడడానికి ప్రాకారాలుగల
స్థలంగా అవ్వు.[e]
3 ఎందుకంటే నువ్వే నా శైలం,* నా కోట;[f]
నీ పేరు కోసం[g] నువ్వు నన్ను నడి
పిస్తావు, నాకు నిర్దేశమిస్తావు.[h]
4 నా కోసం వాళ్లు రహస్యంగా పెట్టిన
వలలో నుండి నువ్వు నన్ను
విడిపిస్తావు,[i]
ఎందుకంటే నువ్వే నా కోట.[j]
5 నా ప్రాణాన్ని నీ చేతికి అప్పగిస్తున్నాను.[k]
యెహోవా, సత్యవంతుడివైన దేవా,*[l]
నువ్వు నన్ను విడిపించావు.
6 పనికిరాని వ్యర్థమైన విగ్రహాల్ని పూజించే
వాళ్లంటే నాకు అసహ్యం,
నేనైతే యెహోవాను నమ్ముకున్నాను.
7 నీ విశ్వసనీయ ప్రేమను బట్టి నేను ఎంతో
ఉల్లసిస్తాను,
ఎందుకంటే నువ్వు నా బాధల్ని
చూశావు;[m]
నా తీవ్రమైన వేదన నీకు తెలుసు.
8 నువ్వు నన్ను శత్రువుకు అప్పగించలేదు,
బదులుగా సురక్షితమైన* స్థలంలో నన్ను
నిలబెడతావు.

30వ అధ్యా.
a కీర్త 16:10; కీర్త 28:1; యెష 38:17; యోనా 2:6
b కీర్త 32:11
c నిర్గ 3:15
d యెష 12:1
e యెష 54:8
f కీర్త 126:5
g 2స 5:12; కీర్త 89:17
h కీర్త 10:1; కీర్త 143:7
i కీర్త 34:6; కీర్త 77:1
j కీర్త 28:1
k కీర్త 6:5; కీర్త 115:17; ప్రస 9:10
l కీర్త 88:11; యెష 38:18
m కీర్త 143:1
n కీర్త 28:7

2వ వరుస

31వ అధ్యా.
a కీర్త 18:2
b కీర్త 22:4, 5; రోమా 10:11
c కీర్త 143:1
d కీర్త 40:17; కీర్త 70:1; కీర్త 71:2
e 2స 22:3; కీర్త 18:2
f 2స 22:2
g కీర్త 25:11; యిర్మీ 14:7
h కీర్త 23:3
i కీర్త 91:3; మత్త 6:13
j సామె 18:10
k లూకా 23:46; అపొ 7:59
l ద్వితీ 32:4
m కీర్త 9:13

30:3, 9 *లేదా “సమాధిలోకి.” 30:4 *లేదా “సంగీతం వాయించండి.” #అక్ష., “జ్ఞాపకార్థానికి.” 30:6 *లేదా “తడబడను.”

30:12 *లేదా “నా మహిమ.” 31:2 *లేదా “కిందికి వంగి, విను.” 31:3 *లేదా “పెద్ద రాతి బండ.” 31:5 *లేదా “నమ్మకమైన దేవా.” 31:8 *లేదా “విశాలమైన.”

9 యెహోవా, నేను కష్టాల్లో ఉన్నాను,
నా మీద అనుగ్రహం చూపించు.
వేదన వల్ల నా కళ్లు, నా శరీరమంతా
బలహీనమయ్యాయి.[a]
10 దుఃఖం వల్ల నా జీవితం,
మూల్గుల వల్ల నా సంవత్సరాలు
తరిగిపోయాయి.[b]
నా తప్పు కారణంగా నా శక్తి క్షీణిస్తోంది;
నా ఎముకలు బలహీనమయ్యాయి.[c]
11 నా విరోధులందరూ,
ముఖ్యంగా నా పొరుగువాళ్లు నన్ను
హీనంగా చూస్తున్నారు.[d]
తెలిసినవాళ్లు నన్ను చూసి భయపడు
తున్నారు;
వాళ్లు బయట నన్ను చూసినప్పుడు
నా దగ్గర నుండి పారిపోతున్నారు.[e]
12 నేను చనిపోయానన్నట్టు, తమ
మనసులో* నుండి నన్ను తీసేశారు,
నన్ను మర్చిపోయారు;
నేను పగిలిపోయిన కుండలా ఉన్నాను.
13 నేను ఎన్నో తప్పుడు పుకార్లు విన్నాను;
నాకు భయం పట్టుకుంది.[f]
వాళ్లంతా కలిసి నాకు వ్యతిరేకంగా
సమకూడినప్పుడు
నా ప్రాణాన్ని తీయడానికి కుట్ర పన్ను
తున్నారు.[g]
14 కానీ యెహోవా, నాకు నీ మీద నమ్మక
ముంది.[h]
"నువ్వే నా దేవుడివి" అని నేను
ప్రకటిస్తాను.[i]
15 నా ప్రాణం నీ చేతుల్లో ఉంది.
నా శత్రువుల చేతిలో నుండి, నన్ను
హింసిస్తున్నవాళ్ల చేతిలో నుండి నన్ను
రక్షించు.[j]
16 నీ సేవకుని మీద నీ ముఖం
ప్రకాశింపజేయి.[k]
నీ విశ్వసనీయ ప్రేమను బట్టి నన్ను
కాపాడు.
17 యెహోవా, నేను నీకు మొరపెట్టినప్పుడు
నన్ను సిగ్గుపడేలా చేయకు.[a]
దుష్టుల్ని సిగ్గుపడేలా చేయి;[b]
సమాధిలో* వాళ్ల నోళ్లు మూతపడాలి.[c]
18 అబద్ధాలాడే పెదాలు,
గర్వంతో, అహంకారంతో, తిరస్కారంతో
నీతిమంతులకు వ్యతిరేకంగా మాట్లాడే
పెదాలు నిశ్శబ్దమైపోవాలి.[d]
19 దేవా, నీ మంచితనం ఎంత
విస్తారమైనది![e]
నీకు భయపడేవాళ్ల కోసం నువ్వు దాన్ని
దాచివుంచావు,[f]
నిన్ను ఆశ్రయించేవాళ్ల తరఫున మను
షులందరి ముందు నువ్వు దాన్ని
చూపించావు.[g]
20 మనుషుల కుట్రల నుండి వాళ్లను
కాపాడడానికి
నీ సన్నిధిలోని రహస్య స్థలంలో నువ్వు
వాళ్లను దాస్తావు;[h]
హానికరమైన దాడుల* నుండి వాళ్లను
రక్షించడానికి
నీ ఆశ్రయంలో దాస్తావు.[i]
21 యెహోవా స్తుతించబడాలి,
ఎందుకంటే, ముట్టడించబడిన నగరంలో[j]
ఆయన అద్భుత రీతిలో నా మీద
విశ్వసనీయ ప్రేమ చూపించాడు.[k]
22 కానీ నేను కంగారుపడి,
"నీ ఎదుట ఉండకుండా నేను నాశన
మౌతాను" అన్నాను.[l]
కానీ నేను నీకు మొరపెట్టినప్పుడు,
సహాయం కోసం నేను చేసిన
విన్నపాల్ని నువ్వు విన్నావు.[m]
23 యెహోవాకు విశ్వసనీయంగా ఉన్న
వాళ్లారా, మీరందరూ ఆయన్ని
ప్రేమించండి![n]
యెహోవా నమ్మకమైనవాళ్లను
రక్షిస్తాడు,[o]

31:12 *అక్ష., "హృదయంలో."

31:17 *లేదా "షియోల్‌లో," అంటే మానవజాతి సాధారణ సమాధిలో. పదకోశం చూడండి. 31:20 *లేదా "మాటల దాడుల."

**31వ అధ్యా.**
a కీర్త 6:7
కీర్త 22:14
b కీర్త 71:9
సామె 15:13
c కీర్త 32:3
కీర్త 102:3, 5
d కీర్త 22:6
కీర్త 42:10
కీర్త 102:8
e కీర్త 38:11
f యిర్మీ 20:10
g కీర్త 57:4
h కీర్త 56:4
i కీర్త 43:5
j కీర్త 142:6
k సం 6:25

**2వ వరుస**
a కీర్త 25:2
యెష 50:7
b నెహె 6:16
యెష 41:11
యిర్మీ 20:11
c 1స 2:9
d కీర్త 12:3
కీర్త 63:11
e కీర్త 73:1
యెష 63:7
f యెష 64:4
1కొ 2:9
g కీర్త 126:2
యెష 26:12
h కీర్త 27:5
కీర్త 32:7
i కీర్త 64:2, 3
j 1స 23:7
k కీర్త 17:7
l యోనా 2:4
m 2ది 33:13
కీర్త 6:9
సామె 15:29
హెబ్రీ 5:7
n ద్వితీ 10:12
o 1స 2:9
కీర్త 145:20

అయితే, అహంకారం చూపించేవాళ్లను
తీవ్రంగా శిక్షిస్తాడు.[a]
24 యెహోవా కోసం వేచివున్నవాళ్లారా,[b]
మీరందరూ ధైర్యంగా ఉండండి, మీ
హృదయం నిబ్బరంగా ఉండాలి.[c]

దావీదు కీర్తన. మాస్కిల్.*

32 తన అపరాధం, పాపం క్షమించ
బడిన* వ్యక్తి సంతోషంగా
ఉంటాడు.[d]
2 యెహోవా అపరాధిగా ఎంచని వ్యక్తి,
మనసులో కపటంలేని వ్యక్తి సంతోషంగా
ఉంటాడు.[e]
3 నేను మౌనంగా ఉన్నప్పుడు, రోజంతా
నా మూల్గుల వల్ల నా ఎముకలు
క్షీణించాయి.[f]
4 ఎందుకంటే, రాత్రింబగళ్లు నీ చెయ్యి
నా మీద భారంగా ఉంది.[g]
వేసవికాలం వేడికి నీళ్లు ఆవిరైనట్టు
నా శక్తి ఆవిరైపోయింది.* (సెలా)
5 చివరికి నేను, నా పాపాన్ని నీ దగ్గర
ఒప్పుకున్నాను;
నా తప్పును దాచిపెట్టలేదు.[h]
"నా అపరాధాల్ని యెహోవా దగ్గర
ఒప్పుకుంటాను" అని అనుకున్నాను.[i]
నువ్వు నా తప్పును, నా పాపాల్ని
క్షమించావు.[j] (సెలా)
6 అందుకే నిన్ను సమీపించే అవకాశం
ఉన్నప్పుడే[k]
విశ్వసనీయులైన ప్రతీ ఒక్కరు నీకు
ప్రార్థిస్తారు.[l]
అప్పుడు వరద నీళ్లు కూడా వాళ్ల
దగ్గరికి రావు.
7 నేను దాక్కునే స్థలం నువ్వు;
నువ్వు నన్ను కష్టాల నుండి
కాపాడతావు.[m]
నా చుట్టూ విడుదల సంబరాలు ఉండేలా
చేస్తావు.[n] (సెలా)

32:శైవిలాసం *పదకోశం చూడండి. 32:1 *లేదా "కప్పబడిన." 32:4 *లేదా "నా సారం ఎండిపోయింది."

**31వ అధ్యా.**
a 2స 22:28
యెష 2:11
యాకో 4:6
b కీర్త 62:1
విలా 3:20, 21
మీకా 7:7
c యెష 35:4

**32వ అధ్యా.**
d యెష 1:18
అపొ 3:19
e రోమా 4:7, 8
f సామె 28:13
g కీర్త 38:2
h కీర్త 51:4
1యో 1:9
i లేవీ 5:5
కీర్త 41:4
j 2స 12:13
కీర్త 86:5
కీర్త 103:3
యెష 44:22
k కీర్త 69:13
యెష 55:6
l కీర్త 65:2, 3
m కీర్త 9:9
n నిర్గ 15:1
2స 22:1

**2వ వరుస**
a కీర్త 86:11
b సామె 3:6
c సామె 26:3
యిర్మీ 8:6
d కీర్త 34:8
సామె 16:20

**33వ అధ్యా.**
e ఫిలి 4:4
f కీర్త 40:3
కీర్త 98:1
కీర్త 149:1
యెష 42:10
ప్రక 5:9
g కీర్త 12:6
h యోబు 37:23
కీర్త 11:7
కీర్త 45:7
i కీర్త 145:16
అపొ 14:17

8 నువ్వు ఇలా అన్నావు: "నేను నీకు
లోతైన అవగాహనను ఇస్తాను,
నువ్వు నడవాల్సిన మార్గాన్ని నీకు
ఉపదేశిస్తాను.[a]
నీ మీద దృష్టి ఉంచి నీకు సలహా
చెప్తాను.[b]
9 అవగాహన లేని గుర్రంలా, కంచర
గాడిదలా అవ్వకు,[c]
అవి నీ దగ్గరికి రావాలంటే
ముందుగా వాటిని కళ్లెంతో గానీ తాడుతో
గానీ అదుపు చేయాలి."
10 దుష్టులకు ఎన్నో వేదనలు;
కానీ యెహోవా మీద నమ్మకముంచే
వాళ్లకు ఆయన విశ్వసనీయ ప్రేమ
తోడుంటుంది.[d]
11 నీతిమంతులారా, యెహోవాను బట్టి
ఉల్లసించండి, ఆనందించండి;
నిజాయితీగల హృదయం ఉన్నవాళ్లారా,
మీరందరూ ఆనందంతో కేకలు
వేయండి.

33 నీతిమంతులారా, యెహోవాను బట్టి
ఆనందంతో కేకలు వేయండి.[e]
నిజాయితీ గలవాళ్లు ఆయన్ని
స్తుతించడం సరైనది.
2 వీణతో* యెహోవాకు కృతజ్ఞతలు
చెల్లించండి;
పది తంతుల వాద్యంతో ఆయన్ని
స్తుతిస్తూ పాటలు పాడండి.#
3 ఆయనకు ఒక కొత్త పాట పాడండి;[f]
ఆనందంతో కేకలు వేస్తూ తంతుల్ని
నైపుణ్యంగా వాయించండి.
4 ఎందుకంటే, యెహోవా మాట
సత్యమైనది,[g]
ఆయన చేసేవన్నీ నమ్మదగినవి.
5 ఆయన నీతిన్యాయాల్ని ప్రేమిస్తాడు.[h]
భూమి యెహోవా విశ్వసనీయ ప్రేమతో
నిండివుంది.[i]

33:2 *ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణ లాంటిది కాదు. #లేదా "సంగీతం వాయించండి."

6 యెహోవా మాటతో ఆకాశం
చేయబడింది,[a]
ఆయన నోటి ఊపిరితో దానిలోని
ప్రతీది* చేయబడింది.
7 ఆయన సముద్రం నీళ్లను ఆనకట్టలా
పోగుచేస్తాడు;[b]
ఉప్పొంగే జలాల్ని గోదాముల్లో
ఉంచుతాడు.
8 భూమంతా యెహోవాకు భయపడాలి.[c]
భూనివాసులు ఆయన్ని బట్టి
సంభ్రమాశ్చర్యాలకు లోనవ్వాలి.
9 ఆయన మాట అన్నాడు, అవి ఉనికిలోకి
వచ్చాయి;[d]
ఆయన ఆజ్ఞాపించాడు, అవి స్థిరపర్చ
బడ్డాయి.[e]
10 యెహోవా దేశాల కుట్రల్ని* భగ్నం
చేశాడు;[f]
దేశదేశాల ప్రజల ప్రణాళికల్ని# పాడు
చేశాడు.[g]
11 కానీ యెహోవా నిర్ణయాలు* ఎప్పటికీ
నిలుస్తాయి;[h]
ఆయన హృదయాలోచనలు తరతరాలు
ఉంటాయి.
12 యెహోవా దేవునిగా ఉన్న దేశం,
తన సొత్తుగా ఆయన ఎంచుకున్న
ప్రజలు[i] సంతోషంగా ఉంటారు.[j]
13 యెహోవా పరలోకం నుండి కిందికి
చూస్తాడు;
ఆయన మనుషులందర్నీ
గమనిస్తాడు.[k]
14 ఆయన తన నివాస స్థలం నుండి
భూనివాసుల్ని జాగ్రత్తగా పరిశీ
లిస్తాడు.
15 అందరి హృదయాల్ని చేసేది ఆయనే;
ఆయన వాళ్ల పనులన్నిటినీ పరిశీ
లిస్తాడు.[l]
16 కేవలం పెద్ద సైన్యం వల్ల రాజు,
గొప్ప శక్తి వల్ల వీరుడు రక్షించబడడు.[a]
17 గుర్రంతో విజయం* లభిస్తుందని అను
కోకు, అది నిన్ను మోసం చేస్తుంది;[b]
దాని గొప్ప బలంతో అది రౌతును
తప్పించలేదు.
18 ఇదిగో! యెహోవా కళ్లు తన పట్ల
భయభక్తులుగల వాళ్లను,
తన విశ్వసనీయ ప్రేమ కోసం ఎదురు
చూస్తున్న వాళ్లను గమనిస్తాయి;[c]
19 మరణం నుండి వాళ్లను రక్షించడానికి,
కరువు సమయంలో వాళ్లను సజీవంగా
ఉంచడానికి[d] ఆయన అలా
గమనిస్తాడు.
20 మనం యెహోవా కోసం కనిపెట్టుకొని
ఉన్నాం.
ఆయనే మన సహాయకుడు,
మన డాలు.[e]
21 ఆయన్ని బట్టి మన హృదయాలు
ఉల్లసిస్తున్నాయి,
ఎందుకంటే, మనం ఆయన పవిత్రమైన
పేరు మీద నమ్మకం పెట్టుకున్నాం.[f]
22 యెహోవా, మేము నీ కోసం ఎదురు
చూస్తూ ఉన్నాం,[g]
అలాగే నీ విశ్వసనీయ ప్రేమ మా మీద
ఎప్పటికీ ఉండాలి.[h]

దావీదు కీర్తన. దావీదు అబీమెలెకు ముందు పిచ్చివాడిలా నటించినప్పుడు[i] అతను దావీదును వెళ్లగొట్టడంతో, దావీదు అక్కడి నుండి వెళ్లిపోయినప్పటిది.

א [ఆలెఫ్]

34 నేను ఎల్లప్పుడూ యెహోవాను
స్తుతిస్తాను;
ఆయన స్తుతి నా పెదాల మీద ఎప్పుడూ
ఉంటుంది.

ב [బేత్]

2 నేను యెహోవాను బట్టి గొప్పలు
చెప్పుకుంటాను;[j]
సాత్వికులు దాన్ని విని, ఉల్లసిస్తారు.

---

33:6 *లేదా “దాని సైన్యమంతా.” 33:10 *లేదా “సలహాను.” #లేదా “ఆలోచనల్ని.” 33:11 *లేదా “ఆలోచనలు.”

33:17 *లేదా “రక్షణ.”

---

**33వ అధ్యా.**
a హెబ్రీ 11:3
b ఆది 1:9; యోబు 38:8-11; సామె 8:29; యిర్మీ 5:22
c ప్రక 14:7
d కీర్త 148:4, 5
e కీర్త 119:90
f యెష 8:10; యెష 19:3
g కీర్త 21:8, 11
h సామె 19:21; యెష 46:10
i కీర్త 65:4; కీర్త 135:4; 1పే 2:9
j ద్వితీ 33:29
k కీర్త 11:4; కీర్త 14:2; సామె 15:3; హెబ్రీ 4:13
l 1ది 28:9; యోబు 34:21; సామె 24:12

**2వ వరుస**
a యెహో 11:6; 2ది 32:21; కీర్త 44:4, 5
b 2రా 7:6, 7; కీర్త 20:7; సామె 21:31; యెష 31:1
c యోబు 36:7; కీర్త 34:15
d యెష 33:15, 16
e ద్వితీ 33:29
f కీర్త 28:7; సామె 18:10
g మీకా 7:7
h కీర్త 32:10

**34వ అధ్యా.**
i 1స 21:12, 13
j యిర్మీ 9:24; 1కొ 1:31

ג [గీమెల్]

3 నాతో కలిసి యెహోవాను మహిమ
పర్చండి;[a]
మనం కలిసి ఆయన పేరును
ఘనపరుద్దాం.

ד [దాలెత్]

4 నేను యెహోవా దగ్గర విచారణ చేశాను,
ఆయన నాకు జవాబిచ్చాడు.[b]
నా భయాలన్నిటి నుండి ఆయన నన్ను
రక్షించాడు.[c]

ה [హే]

5 ఆయన వైపు చూసిన ముఖాలు
ప్రకాశించాయి;
వాళ్లు ఎప్పటికీ అవమానాలపాలు కారు.

ז [జాయిన్]

6 ఈ దీనుడు మొరపెట్టినప్పుడు యెహోవా
విన్నాడు.
అతని బాధలన్నిటి నుండి అతన్ని
కాపాడాడు.[d]

ח [హేత్]

7 యెహోవాకు భయపడేవాళ్లందరి చుట్టూ
ఆయన దూత కాపలా ఉండి[e] వాళ్లను
రక్షిస్తాడు.[f]

ט [తేత్]

8 యెహోవా మంచివాడని రుచిచూసి
తెలుసుకోండి;[g]
ఆయన్ని ఆశ్రయించేవాళ్లు సంతోషంగా
ఉంటారు.

י [యోద్]

9 యెహోవా పవిత్రులారా, మీరందరూ
ఆయనకు భయపడండి,
ఆయనకు భయపడేవాళ్లకు ఏ లోటూ
ఉండదు.[h]

כ [కఫ్]

10 బలమైన కొదమ సింహాలు కూడా
ఆకలితో ఉంటాయి,
కానీ యెహోవాను వెదికేవాళ్లకు
మంచిదేదీ కొదువ కాదు.[i]

ל [లామెద్]

11 నా కుమారులారా, రండి, నేను చెప్పేది
వినండి;
నేను మీకు యెహోవా పట్ల భయభక్తులు
నేర్పిస్తాను.[a]

מ [మేమ్]

12 సంతోషంగా జీవిస్తూ
ఎన్నో మంచి రోజులు చూడాలని మీలో
ఎవరైనా కోరుకుంటున్నారా?[b]

נ [నూన్]

13 అలాగైతే, చెడ్డ మాటలు మాట్లాడకుండా
మీరు మీ నాలుకను,[c]
కపటంతో మాట్లాడకుండా మీ పెదాల్ని
కాచుకోండి.[d]

ס [సామెఖ్]

14 చెడుకు దూరంగా ఉండండి, మంచి
చేయండి;[e]
శాంతిని వెదికి, దాన్ని వెంటాడండి.[f]

ע [అయిన్]

15 యెహోవా కళ్లు నీతిమంతుల్ని చూస్తూ
ఉంటాయి,[g]
ఆయన చెవులు వాళ్ల మొరలు
వింటాయి.[h]

פ [పే]

16 కానీ యెహోవా ముఖం చెడు చేసేవాళ్లకు
వ్యతిరేకంగా ఉంది,
ఆయన వాళ్ల జ్ఞాపకాలన్నిటినీ భూమ్మీద
నుండి తుడిచేస్తాడు.[i]

צ [సాదె]

17 నీతిమంతులు మొరపెట్టినప్పుడు
యెహోవా విన్నాడు;[j]
వాళ్ల కష్టాలన్నిటి నుండి ఆయన వాళ్లను
కాపాడాడు.[k]

ק [ఖొఫ్]

18 విరిగిన హృదయంగలవాళ్లకు యెహోవా
దగ్గరగా ఉంటాడు;[l]
నలిగిన మనస్సుగలవాళ్లను* ఆయన
కాపాడతాడు.[m]

ר [రేష్]

19 నీతిమంతునికి ఎన్నో కష్టాలు* వస్తాయి,[n]
అయితే వాటన్నిటి నుండి యెహోవా
అతన్ని కాపాడతాడు.[o]

---

34:18 *లేదా "నిరుత్సాహపడినవాళ్లను." 34:19 *లేదా "విపత్తులు."

**34వ అధ్యా.**
a కీర్త 35:27
b హెబ్రీ 5:7
c కీర్త 18:48
d 2స 22:1
e 2రా 6:17; కీర్త 91:11; మత్త 18:10; హెబ్రీ 1:7, 14
f 2రా 19:35; దాని 6:22; అపో 5:18, 19; అపో 12:11
g 1పే 2:3
h కీర్త 23:1; ఫిలి 4:19
i కీర్త 23:6; కీర్త 84:11

**2వ వరుస**
a యోబు 28:28; సామె 8:13
b ద్వితీ 30:19, 20; 1పే 3:10-12
c యాకో 1:26; యాకో 3:8
d సామె 12:19; సామె 15:4; 1పే 2:1
e కీర్త 37:27; కీర్త 97:10; ఆమో 5:15; రోమా 12:9
f మత్త 5:9; హెబ్రీ 12:14
g యోబు 36:7; కీర్త 33:18
h కీర్త 18:6; యెష 59:1
i కీర్త 37:10; సామె 10:7
j కీర్త 145:18, 19
k 2ది 32:22; అపో 12:11
l కీర్త 147:3; యెష 61:1
m కీర్త 51:17; యెష 57:15; యెష 66:2
n సామె 24:16; 2తి 3:12
o దాని 6:21, 22; 1కొ 10:13

ש [షీన్]

20 ఆయన అతని ఎముకలన్నిటినీ కాపాడు
తున్నాడు;
వాటిలో ఒక్కటి కూడా విరగలేదు.[a]

ת [తౌ]

21 విపత్తు దుష్టుల్ని చంపుతుంది;
నీతిమంతుల్ని ద్వేషించేవాళ్లు అపరాధు
లుగా ఎంచబడతారు.
22 తన సేవకుల ప్రాణాల్ని యెహోవా
విడిపిస్తున్నాడు;
ఆయన్ని ఆశ్రయించే వాళ్లెవ్వరూ
అపరాధులుగా ఎంచబడరు.[b]

దావీదు కీర్తన.

35 యెహోవా, నా వ్యతిరేకులతో నా
తరఫున వాదించు;[c]
నాతో పోరాడుతున్న వాళ్లతో పోరాడు.[d]
2 నీ చిన్న డాలును,* పెద్ద డాలును
తీసుకొని[e]
నా దగ్గరికి వచ్చి, నాకు
సహాయం చేయి.[f]
3 నన్ను తరుముతున్నవాళ్లను[g] ఎదుర్కోవ
డానికి నీ ఈటెను, గొడ్డలిని పైకెత్తు.
"నేను నీ రక్షణను" అని నాతో చెప్పు.[h]
4 నా ప్రాణం తీయాలని చూస్తున్నవాళ్లు
సిగ్గుపడాలి, అవమానం పొందాలి.[i]
నన్ను నాశనం చేయాలని కుట్ర
పన్నుతున్నవాళ్లు అవమానంతో
పారిపోవాలి.
5 వాళ్లు గాలికి ఎగిరే పొట్టులా అవ్వాలి;
యెహోవా దూత వాళ్లను తరమాలి.[j]
6 యెహోవా దూత వాళ్లను తరుము
తుండగా
వాళ్ల దారి చీకటిగా, జారుడుగా
తయారవ్వాలి.
7 ఎందుకంటే, ఏ కారణం లేకుండానే నా
కోసం రహస్యంగా వల పన్నారు;
కారణం లేకుండానే నా కోసం గొయ్యి
తవ్వారు.
8 వాళ్ల మీదికి హఠాత్తుగా విపత్తు రావాలి;
వాళ్లు రహస్యంగా ఉంచిన వలలో వాళ్లే
చిక్కుకోవాలి;
వాళ్లు అందులో పడి నాశనమవ్వాలి.[a]
9 కానీ నా ప్రాణం యెహోవాను బట్టి
ఉల్లసిస్తుంది;
ఆయన రక్షణ కార్యాల్ని బట్టి నేను
ఆనందిస్తాను.
10 నా ఎముకలన్నీ ఇలా అంటాయి:
"యెహోవా, నీలాంటివాళ్లు ఎవరు
ఉన్నారు?
నువ్వు బలవంతుల నుండి
నిస్సహాయుల్ని,[b]
తమను దోచుకునేవాళ్ల నుండి పేద
వాళ్లను, నిస్సహాయుల్ని రక్షిస్తావు."[c]
11 క్రూరులైన సాక్షులు ముందుకు వచ్చి,[d]
నాకు అస్సలు తెలియని విషయాల
గురించి నన్ను అడుగుతున్నారు.
12 నేను మంచి చేస్తే, నాకు చెడు
చేస్తున్నారు,[e]
నేను దిక్కులేనివాణ్ణని నాకు అనిపించేలా
చేస్తున్నారు.
13 కానీ నేను, వాళ్లు అనారోగ్యంగా
ఉన్నప్పుడు గోనెపట్ట కట్టుకున్నాను;
ఉపవాసముండి నన్ను నేను బాధపెట్టు
కున్నాను,
వాళ్ల కోసం నేను చేసిన ప్రార్థనకు
జవాబు రానప్పుడు,
14 నా స్నేహితుని కోసం, సహోదరుని
కోసం అన్నట్టు వాళ్ల కోసం దుఃఖిస్తూ
నడిచాను;
సొంత తల్లి కోసం శోకించేవానిలా
బాధతో వంగిపోయాను.
15 కానీ నేను తొట్రిల్లినప్పుడు వాళ్లు
ఉల్లసించి, సమకూడారు;
మాటు వేసి నన్ను చంపడానికి
పోగయ్యారు;
వాళ్లు నన్ను ముక్కలుముక్కలుగా
చీల్చారు, నిశ్శబ్దంగా ఉండలేదు.

35:2 *లేదా "కేడెమును." ఎక్కువగా విలుకాండ్రు దీన్ని తీసుకెళ్లేవాళ్లు.

34వ అధ్యా.
a యోహా 19:36
b కీర్త 84:11

35వ అధ్యా.
c 1స 24:15
d కీర్త 3:7
e నిర్గ 15:3
f యెష 42:13
g 1స 23:26
h యెష 12:2
i యిర్మీ 17:18
j నిర్గ 14:19, 20
యెష 37:36

2వ వరుస
a కీర్త 57:6
కీర్త 141:10
b కీర్త 18:17
c కీర్త 40:17
సామె 22:22, 23
d కీర్త 27:12
మత్త 26:59
e 1స 19:4, 5
1స 20:33
యిర్మీ 18:20

16 భక్తిహీనులు నన్ను* హేళన చేస్తున్నారు,
నా మీద పళ్లు కొరుకుతున్నారు.[a]
17 యెహోవా, నువ్వు ఎంతకాలం ఊరికే
చూస్తూ ఉంటావు?[b]
వాళ్ల దాడుల నుండి నన్ను,
కొదమ సింహాల నుండి నా అమూల్య
మైన ప్రాణాన్ని* రక్షించు.[c]
18 అప్పుడు నేను మహా సమాజంలో నీకు
కృతజ్ఞతలు చెల్లిస్తాను;[d]
జన సమూహాల మధ్య నిన్ను స్తుతిస్తాను.
19 ఏ కారణం లేకుండా నాకు శత్రువులైన
వాళ్లను, నన్ను చూసి ఉల్లసించ
నివ్వకు;
ఏ కారణం లేకుండా నన్ను ద్వేషిస్తున్న
వాళ్లను,[e] చెడు ఉద్దేశంతో తమ కళ్లను
గీటనివ్వకు.[f]
20 ఎందుకంటే, వాళ్లు శాంతికరమైన
మాటలు పలకరు,
బదులుగా దేశంలోని శాంతిపరుల మీద
మోసపూరితంగా కుట్ర పన్నుతారు.[g]
21 వాళ్లు నన్ను నిందించడానికి పెద్దగా నోళ్లు
తెరుస్తూ,
"ఆహా! ఆహా! మన కళ్లు దాన్ని
చూశాయి" అంటున్నారు.
22 యెహోవా, నువ్వు దాన్ని చూశావు కదా,
ఊరుకోకు.[h]
యెహోవా, నాకు దూరంగా ఉండకు.[i]
23 యెహోవా, నా దేవా, మేలుకో.
లేచి నాకు సహాయం చేయి,
నా వ్యాజ్యంలో నా తరఫున వాదించు.
24 యెహోవా, నా దేవా, నీ నీతిని బట్టి
నాకు తీర్పు తీర్చు;[j]
వాళ్లను నన్ను చూసి ఉల్లసించనివ్వకు.
25 "ఆహా! మనం కోరుకున్నట్టే జరిగింది"
అని వాళ్లు ఎప్పుడూ అనుకోకూడదు.

35:16 *లేదా "ఒక రొట్టె కోసం" అయ్యుంటుంది. 35:17 *అక్ష., "నా ఒకేఒక్క దాన్ని," అతని ప్రాణాన్ని సూచిస్తుంది.

**35వ అధ్యా.**
a కీర్త 37:12
b హబ 1:13
c కీర్త 22:20; కీర్త 57:4; కీర్త 142:6
d కీర్త 22:22
e కీర్త 69:4; యోహా 15:24, 25
f సామె 6:12, 13
g కీర్త 31:13; యిర్మీ 11:19; మత్త 26:4
h కీర్త 28:1
i కీర్త 10:1; కీర్త 71:12
j కీర్త 26:1; కీర్త 96:13

**2వ వరుస**
a కీర్త 41:1, 2
b కీర్త 84:11; కీర్త 149:4
c కీర్త 51:14
d కీర్త 71:24

**36వ అధ్యా.**
e రోమా 3:18
f ద్వితీ 29:19, 20
g కీర్త 103:11

"మేము అతన్ని మింగేశాం" అని వాళ్లు
ఎప్పుడూ అనకూడదు.[a]
26 నా విపత్తును చూసి ఉల్లసించే
వాళ్లందరూ
సిగ్గుపడి, అవమానాలపాలు అవ్వాలి.
నా మీద తమను తాము హెచ్చించుకునే
వాళ్లు సిగ్గుపడాలి, అవమానం
పొందాలి.
27 అయితే, నా నీతిని బట్టి సంతోషించేవాళ్లు
ఆనందంగా కేకలు వేయాలి;
"తన సేవకుడు ప్రశాంతంగా ఉండడం
చూసి సంతోషించే యెహోవా[b]
ఘనపర్చబడాలి" అని వాళ్లు ఎప్పుడూ
అనాలి.
28 అప్పుడు నా నాలుక నీ నీతి గురించి
మాట్లాడుతుంది,*[c]
రోజంతా నిన్ను స్తుతిస్తుంది.[d]

సంగీత నిర్దేశకునికి సూచన.
యెహోవా సేవకుడైన దావీదు కీర్తన.

36 దుష్టుని హృదయం లోలోపల,
అపరాధం అతనితో మాట్లాడు
తుంది;
అతనికి దేవుడంటే భయమే లేదు.[e]
2 అతను తన గురించి ఎంతగా గొప్పలు
చెప్పుకుంటాడంటే
తన తప్పును చూడలేడు, దాన్ని
ద్వేషించలేడు.[f]
3 అతని నోటి మాటలు హానికరమైనవి,
మోసకరమైనవి;
మంచి చేయడానికి కావాల్సిన లోతైన
అవగాహన అతనికి లేదు.
4 అతను తన మంచం మీద ఉన్నప్పుడు
కూడా పన్నాగాలు పన్నుతాడు.
అతను వెళ్లే మార్గం మంచిదికాదు;
అతను చెడును తిరస్కరించడు.
5 యెహోవా, నీ విశ్వసనీయ ప్రేమ ఆకాశం
వరకు,
నీ నమ్మకత్వం మబ్బుల వరకు చేరుకుం
టున్నాయి.[g]

35:28 *లేదా "ధ్యానిస్తుంది."

6 నీ నీతి గొప్ప పర్వతాల్లా,*[a]
నీ తీర్పులు విస్తారమైన, లోతైన జలాల్లా
ఉన్నాయి.[b]
యెహోవా, నువ్వు మనుషుల్ని,
జంతువుల్ని సంరక్షిస్తావు.#[c]
7 దేవా, నీ విశ్వసనీయ ప్రేమ ఎంత
అమూల్యమైనది![d]
నీ రెక్కల నీడలో మనుషులు ఆశ్రయం
పొందుతారు.[e]
8 నీ మందిరంలో ఉన్న శ్రేష్ఠమైన* వాటిని
వాళ్లు సంతృప్తిగా తాగుతారు,[f]
నువ్వు వాళ్లను నీ మంచితనమనే నది
నుండి తాగేలా చేస్తావు.
9 నీ దగ్గర జీవపు ఊట ఉంది;[g]
నీ వెలుగు వల్లే మేము వెలుగు చూడ
గలుగుతున్నాం.[h]
10 నిన్ను తెలుసుకున్నవాళ్లకు నీ విశ్వస
నీయ ప్రేమను,
హృదయంలో నిజాయితీగల వాళ్లకు[i]
నీ నీతిని చూపిస్తూ ఉండు.
11 అహంకారుల పాదం నన్ను తొక్కనివ్వకు,
దుష్టుల చెయ్యి నన్ను వెళ్లగొట్టనివ్వకు.
12 అక్కడ అపరాధులు పడిపోయారు;
వాళ్లను కింద పడేశారు, వాళ్లు ఇక
లేవరు.[j]

దావీదు కీర్తన.

א [ఆలెఫ్]

37 చెడ్డవాళ్లను చూసి బాధపడకు,*
తప్పుచేసేవాళ్లను చూసి
ఈర్ష్యపడకు.[k]
2 వాళ్లు గడ్డిలా త్వరగా ఎండిపోతారు,[l]
పచ్చగడ్డిలా వాడిపోతారు.

ב [బేత్]

3 యెహోవా మీద నమ్మకముంచి
మంచి చేయి;[m]
భూమ్మీద* నివసిస్తూ నమ్మకంగా
ప్రవర్తించు.[n]
4 యెహోవాను బట్టి అధికంగా
సంతోషించు,
అప్పుడు ఆయన నీ హృదయ కోరికల్ని
తీరుస్తాడు.

ג [గీమెల్]

5 నీ మార్గాన్ని యెహోవాకు అప్పగించు;[a]
ఆయన మీద ఆధారపడు, అప్పుడు
ఆయన నీ తరఫున చర్య
తీసుకుంటాడు.[b]
6 ఆయన నీ నీతిని ఉదయకాల
వెలుగులా,
నీ న్యాయాన్ని మిట్టమధ్యాహ్న
సూర్యునిలా ప్రకాశింపజేస్తాడు.

ד [దాలెత్]

7 యెహోవా ఎదుట మౌనంగా ఉండి,[c]
ఆయన కోసం ఓపిగ్గా* ఎదురుచూడు.
తన పన్నాగాల్ని అమలు చేయడంలో
సఫలమయ్యే మనిషిని చూసి
బాధపడకు.[d]

ה [హే]

8 కోపం మానుకో, ఆగ్రహం విడిచిపెట్టు;[e]
కోపం తెచ్చుకొని చెడు చేయాలనుకోకు.*
9 ఎందుకంటే, చెడ్డవాళ్లు నాశనమౌతారు,[f]
కానీ యెహోవా కోసం కనిపెట్టుకునేవాళ్లు
భూమిని స్వాధీనం చేసుకుంటారు.[g]

ו [వావ్]

10 కొంతకాలం తర్వాత దుష్టులు ఇక
ఉండరు;[h]
ఒకప్పుడు వాళ్లు ఉన్న స్థలాన్ని నువ్వు
వెదికినా
వాళ్లు కనిపించరు.[i]
11 అయితే సాత్వికులు భూమిని స్వాధీనం
చేసుకుంటారు,[j]
వాళ్లు ఎంతో శాంతిని అనుభవిస్తూ చాలా
సంతోషంగా ఉంటారు.[k]

ז [జాయిన్]

12 దుష్టుడు నీతిమంతుల మీద పన్నాగాలు
పన్నుతాడు;[l]
వాళ్లను చూసి పళ్లు కొరుకుతాడు.

36:6 *అక్ష., "దేవుని పర్వతాల్లా." #లేదా "కాపాడతావు." 36:8 *అక్ష., "కొవ్విన." 37:1 *లేదా "కోపగించుకోకు." 37:3 *లేదా "దేశంలో."

37:7 *లేదా "ఆశగా." 37:8 *లేదా "కోప్పడకు, ఎందుకంటే అది కీడుకే దారితీస్తుంది" అయ్యుంటుంది.

36వ అధ్యా.
a కీర్త 71:19
b రోమా 11:33
c కీర్త 145:9
1తి 4:10
d మీకా 7:18
e రూతు 2:12
కీర్త 91:4
f కీర్త 65:4
g యిర్మీ 2:13
అపొ 17:28
ప్రక 4:11
h కీర్త 43:3
యాకో 1:17
1పే 2:9
i కీర్త 97:11
j కీర్త 1:5

37వ అధ్యా.
k కీర్త 73:3
సామె 23:17
l కీర్త 73:12, 19
m యెష 1:17
హెబ్రీ 13:16
n సామె 28:20

2వ వరుస
a కీర్త 55:22
సామె 16:3
b మత్త 6:33
ఫిలి 4:6
1పే 5:6, 7
c కీర్త 62:1
విలా 3:26
d యోబు 21:7
కీర్త 73:3
యిర్మీ 12:1
e సామె 14:29
ఎఫె 4:26
f కీర్త 55:23
g కీర్త 25:12, 13
కీర్త 37:29
మత్త 5:5
2పే 2:9
h యోబు 24:24
i 1స 25:39
కీర్త 52:4, 5
j యెష 45:18
మత్త 5:5
ప్రక 21:3
k కీర్త 72:7
కీర్త 119:165
యెష 48:18
l 1స 18:21, 25

13 కానీ యెహోవా అతన్ని చూసి
నవ్వుతాడు,
ఎందుకంటే అతను నాశనమౌతాడని
ఆయనకు తెలుసు.[a]

ח [హేత్]

14 అణచివేయబడినవాళ్లను, పేదవాళ్లను
పడగొట్టడానికి,
నిజాయితీగా నడుచుకునేవాళ్లను
చంపడానికి
దుష్టులు తమ కత్తులు దూస్తారు, తమ
విల్లులు ఎక్కుపెడతారు.
15 కానీ వాళ్ల కత్తి వాళ్ల గుండెలోకే
దూసుకెళ్తుంది;[b]
వాళ్ల విల్లులు విరగ్గొట్టబడతాయి.

ט [తేత్]

16 చాలామంది దుష్టుల దగ్గరున్న
సమృద్ధి కన్నా
నీతిమంతుల దగ్గరున్న కొంచెమే
శ్రేష్ఠమైనది.[c]
17 ఎందుకంటే, దుష్టుల చేతులు విరగ్గొట్ట
బడతాయి,
అయితే నీతిమంతుల్ని యెహోవా
ఆదుకుంటాడు.

י [యోద్]

18 నిర్దోషులు* ఏమేం ఎదుర్కొంటున్నారో#
యెహోవాకు తెలుసు,
వాళ్ల స్వాస్థ్యం నిరంతరం ఉంటుంది.[d]
19 విపత్తు సమయంలో వాళ్లు అవమానించ
బడరు;
కరువు సమయంలో వాళ్ల దగ్గర ఆహారం
సమృద్ధిగా ఉంటుంది.

כ [కఫ్]

20 కానీ దుష్టులు నాశనమౌతారు;[e]
యెహోవా శత్రువులు పచ్చికబయళ్ల
సొగసులా కనుమరుగైపోతారు;
వాళ్లు పొగలా మాయమైపోతారు.

ל [లామెద్]

21 దుష్టుడు అప్పు తీసుకొని తిరిగి ఇవ్వడు,
కానీ నీతిమంతుడు ఉదారంగా ఇస్తాడు,*
కనికరం చూపిస్తాడు.[a]
22 దేవుడు ఆశీర్వదించినవాళ్లు భూమిని
స్వాధీనం చేసుకుంటారు,
ఆయన శపించినవాళ్లు నాశనమౌతారు.[b]

מ [మేమ్]

23 యెహోవా ఒక మనిషి మార్గాన్ని చూసి
సంతోషించినప్పుడు,[c]
ఆయన అతని అడుగుల్ని నిర్దేశిస్తాడు.*[d]
24 అతను తొట్రిల్లినా కింద పడిపోడు,[e]
ఎందుకంటే యెహోవా తన చేతితో
అతన్ని ఆదుకుంటాడు.[f]

נ [నూన్]

25 ఒకప్పుడు నేను చిన్నవాణ్ణి, ఇప్పుడు
ముసలివాణ్ణి,
అయితే ఒక్క నీతిమంతుడైనా విడిచిపెట్ట
బడడం[g] గానీ,
అతని పిల్లలు ఆహారం కోసం భిక్షమెత్తు
కోవడం గానీ నేను చూడలేదు.[h]
26 అతను ఎప్పుడూ ఉదారంగా అప్పు
ఇస్తాడు,[i]
అతని పిల్లలు దీవెనలు పొందుతారు.

ס [సామెఖ్]

27 చెడు చేయడం మానేసి, మంచి చేయి,[j]
అప్పుడు నువ్వు భూమ్మీద శాశ్వతంగా
జీవిస్తావు.
28 ఎందుకంటే, యెహోవా న్యాయాన్ని
ప్రేమిస్తాడు,
ఆయన తన విశ్వసనీయుల్ని విడిచి
పెట్టడు.[k]

ע [అయిన్]

వాళ్లు ఎప్పటికీ కాపాడబడతారు,[l]
కానీ దుష్టుల సంతానం
నాశనమౌతుంది.[m]
29 నీతిమంతులు భూమిని స్వాధీనం చేసు
కుంటారు,[n]
వాళ్లు దానిలో శాశ్వతంగా జీవిస్తారు.[o]

---

37:18 *లేదా "నిందలేని వాళ్లు." #అక్ష., "నిర్దోషుల రోజులు."

37:21 *లేదా "అనుగ్రహం చూపిస్తాడు." 37:23 *లేదా "స్థిరపరుస్తాడు."

**37వ అధ్యా.**
a 1స 26:9, 10
b 2స 17:23; ఎస్తే 7:10; కీర్త 7:15
c సామె 16:8; సామె 30:8, 9; 1తి 6:6
d కీర్త 16:11
e సామె 10:7

**2వ వరుస**
a ద్వితీ 15:11; యోబు 31:16, 22; కీర్త 112:9; సామె 19:17
b కీర్త 37:9
c సామె 11:20
d సామె 16:9
e కీర్త 34:19; సామె 24:16
f కీర్త 91:11, 12
g కీర్త 94:14; మత్త 6:33; హెబ్రీ 13:5
h ద్వితీ 24:19; కీర్త 145:15; సామె 10:3
i ద్వితీ 15:7, 8; కీర్త 112:5
j కీర్త 34:14; యెష 1:17
k 2స 22:26
l కీర్త 97:10; సామె 2:7, 8
m సామె 2:22
n ద్వితీ 30:20; కీర్త 37:9; సామె 2:21; మత్త 5:5
o మత్త 25:46; ప్రక 21:3, 4

פ [పే]

30 నీతిమంతుని నోరు తెలివిని బోధిస్తుంది,*
అతని నాలుక న్యాయం గురించి
మాట్లాడుతుంది.[a]
31 అతని దేవుని ధర్మశాస్త్రం అతని
హృదయంలో ఉంటుంది;[b]
అతని అడుగులు తడబడవు.[c]

צ [సాదె]

32 దుష్టుడు నీతిమంతుణ్ణి చంపాలని
అతన్ని గమనిస్తూ ఉంటాడు.
33 అయితే యెహోవా అతన్ని దుష్టుని చేతికి
అప్పగించడు,[d]
తీర్పు తీర్చేటప్పుడు అతన్ని అపరాధిగా
ఎంచడు.[e]

ק [ఖొఫ్]

34 యెహోవా కోసం కనిపెట్టుకొని ఉంటూ
ఆయన మార్గాన్ని అనుసరించు,
అప్పుడు ఆయన నిన్ను ఘనపరుస్తాడు,
నువ్వు భూమిని స్వాధీనం
చేసుకుంటావు,
దుష్టులు నాశనమైనప్పుడు[f] నువ్వు
చూస్తావు.[g]

ר [రేష్]

35 నేను క్రూరుడైన చెడ్డవాణ్ణి చూశాను,
తన నేలలో పెరిగే పచ్చని చెట్టులా
అతను పెరుగుతాడు.[h]
36 కానీ అతను ఉన్నట్టుండి చనిపోయి
లేకుండా పోయాడు;[i]
నేను అతని కోసం వెతికాను కానీ అతను
కనబడలేదు.[j]

ש [షీన్]

37 నిందలేనివాణ్ణి* గమనించు,
నిజాయితీపరుణ్ణి[k] చూస్తూ ఉండు,
ఎందుకంటే, అతని భవిష్యత్తు నెమ్మదిగా
ఉంటుంది.[l]
38 అయితే అపరాధులందరూ నాశనం
చేయబడతారు;
దుష్టులకు భవిష్యత్తే ఉండదు.[m]

ת [తౌ]

39 నీతిమంతుల రక్షణ యెహోవా నుండి
వస్తుంది;[a]
కష్ట సమయంలో ఆయనే వాళ్ల కోట.[b]
40 యెహోవాయే వాళ్లకు సహాయం చేసి,
వాళ్లను రక్షిస్తాడు.[c]
ఆయన దుష్టుల నుండి వాళ్లను రక్షించి,
కాపాడతాడు.
ఎందుకంటే, వాళ్లు ఆయన్ని
ఆశ్రయించారు.[d]

జ్ఞాపకార్థంగా ఉండేందుకు,*
దావీదు శ్రావ్యగీతం.

**38** యెహోవా, నీ కోపంతో నన్ను
గద్దించకు,
నీ ఆగ్రహంతో నన్ను సరిదిద్దకు.[e]
2 నీ బాణాలు నాకు లోతుగా గుచ్చు
కున్నాయి,
నీ చెయ్యి నా మీద భారంగా ఉంది.[f]
3 నీ కోపం కారణంగా నా శరీరమంతా
అనారోగ్యంగా ఉంది.
నా పాపం కారణంగా నా ఎముకల్లో
ప్రశాంతతే లేదు.[g]
4 నా తప్పులు నన్ను ముంచెత్తుతున్నాయి;[h]
అవి నేను మోయలేనంత భారంగా
తయారయ్యాయి.
5 నా మూర్ఖత కారణంగా
నా గాయాల నుండి వాసన వస్తోంది,
వాటికి చీము పట్టింది.
6 నేను బాధలో ఉన్నాను, తీవ్రంగా
కృంగిపోయాను;
రోజంతా బాధతో అటూఇటూ
తిరుగుతున్నాను.
7 నా లోపల ఒక మంట ఉంది;*
నా శరీరమంతా అనారోగ్యంగా ఉంది.[i]
8 నేను మొద్దుబారిపోయాను, పూర్తిగా
నలిగిపోయాను;

37:30 *లేదా “చిన్న స్వరంతో తెలివిని పలుకుతుంది.” 37:37 *లేదా “యథార్థవంతుణ్ణి.”

38:పైవిలాసం *లేదా “జ్ఞాపకం చేసేందుకు.” 38:7 *లేదా “నా నడుమంతా మంటతో నిండిపోయింది.”

37వ అధ్యా.
a మత్త 12:35, ఎఫె 4:29, కొలొ 4:6
b ద్వితీ 6:6, కీర్త 40:8
c కీర్త 121:3
d 2పే 2:9
e కీర్త 109:31
f కీర్త 37:22
g కీర్త 52:5, 6
h ఎస్తే 5:11, యోబు 21:7
i నిర్గ 15:9, 10
j కీర్త 37:10
k యోబు 1:1
l యోబు 42:12, 16
m కీర్త 1:4, సామె 10:7, 2పే 2:9

2వ వరుస
a యెష 12:2
b కీర్త 9:9, యెష 33:2
c యెష 46:4, 1కొ 10:13
d కీర్త 22:4, దాని 3:17, దాని 6:23

38వ అధ్యా.
e యిర్మీ 10:24
f కీర్త 32:4
g కీర్త 6:2, కీర్త 41:4, కీర్త 51:8
h ఎజ్రా 9:6, కీర్త 40:12
i కీర్త 38:3

నా హృదయ వేదనవల్ల గట్టిగా మూల్గు
తున్నాను.*
9 యెహోవా, నా కోరికలన్నీ నీ ముందు
ఉన్నాయి,
నా నిట్టూర్పులు కూడా నీకు
మరుగుగా లేవు.
10 నా గుండె వేగంగా కొట్టుకుంటోంది,
నా బలం క్షీణించింది,
నా కళ్లలో వెలుగు లేకుండా పోయింది.[a]
11 నా అనారోగ్యం కారణంగా నా స్నేహి
తులు, నా సహవాసులు నన్ను దూరం
పెడుతున్నారు,
బాగా పరిచయం ఉన్నవాళ్లు నాకు
దూరంగా నిలబడుతున్నారు.
12 నా ప్రాణం తీయాలని చూసేవాళ్లు
ఉచ్చులు పెడుతున్నారు;
నాకు హాని చేయాలని ప్రయత్నించేవాళ్లు
నా నాశనం గురించి మాట్లాడుకుం
టున్నారు;[b]
వాళ్లు రోజంతా కుట్రలు పన్నుతున్నారు.
13 కానీ నేను చెవిటివాడిలా వినకుండా,[c]
మూగవాడిలా నోరు తెరవకుండా
ఉన్నాను.[d]
14 నేను వినలేని వాడిలా,
ఎదురుచెప్పలేని వాడిలా అయ్యాను.
15 ఎందుకంటే, యెహోవా, నేను నీ కోసం
కనిపెట్టుకున్నాను,[e]
యెహోవా, నా దేవా, నువ్వు నాకు
జవాబిచ్చావు.[f]
16 నేను ఇలా అన్నాను: "నా పాదాలు
జారితే, వాళ్లు నన్ను చూసి సంతోషించ
కూడదు,
నా మీద తమను తాము హెచ్చించుకో
కూడదు."
17 కాస్తయితే నేను కుప్పకూలిపోయేవాణ్ణి,
నా బాధ ఎప్పుడూ నాతోనే ఉండేది.[g]
18 నా తప్పు ఒప్పుకున్నాను;[h]
నా పాపం నన్ను బాధించింది.[i]
19 కానీ నా శత్రువులు చురుగ్గా,* బలంగా
ఉన్నారు,#
ఏ కారణం లేకుండా నన్ను ద్వేషించేవాళ్లు
ఎక్కువయ్యారు.
20 నేను మంచి చేస్తే, నాకు చెడు చేశారు;
నేను మంచిని అనుసరిస్తున్నందుకు వాళ్లు
నన్ను ఎదిరిస్తూ వచ్చారు.
21 యెహోవా, నన్ను విడిచిపెట్టకు.
దేవా, నాకు దూరంగా ఉండకు.[a]
22 నా రక్షకుడివైన యెహోవా,[b]
నాకు సహాయం చేయడానికి
త్వరగా రా.

సంగీత నిర్దేశకునికి సూచన;
యెదూతూనుది.*[c] దావీదు శ్రావ్యగీతం.

39 "నా నాలుకతో పాపం చేయకుండా[d]
నేను జాగ్రత్తగా ఉంటాను.
దుష్టుడు నా దగ్గర ఉన్నంతసేపు
నా నోటికి చిక్కం పెట్టుకుంటాను"[e] అని
నేను అనుకున్నాను.
2 నేను ఏమీ మాట్లాడకుండా మౌనంగా
ఉన్నాను;[f]
కనీసం మంచివాటి గురించి కూడా
మాట్లాడలేదు,
కానీ నా వేదన చాలా తీవ్రంగా ఉంది.
3 నా గుండెలో మంట రగులుకుంది.
నేను ఆలోచించే* కొద్దీ ఆ మంట ఎక్కు
వౌతూ ఉంది.
అప్పుడు నేను ఇలా అన్నాను:
4 "యెహోవా, నా అంతం ఎప్పుడు
వస్తుందో,
నేను ఎన్ని రోజులు బ్రతుకుతానో నాకు
తెలియజేయి;[g]
అప్పుడు, నా జీవితం ఎంత చిన్నదో*
నేను తెలుసుకుంటాను.

38:8 *లేదా "ఘోషిస్తున్నాను."

38:19 *అక్ష., "సజీవంగా." #లేదా "కారణం లేకుండా నాకు శత్రువులైనవాళ్లు ఎంతోమంది ఉన్నారు" అయ్యుంటుంది. 39:పైవిలాసం *పద కోశం చూడండి. 39:3 *లేదా "నిట్టూర్చే." 39:4 *లేదా "క్షణికమైనదో."

**38వ అధ్యా.**
a కీర్త 6:7
b 2స 16:7; కీర్త 62:4
c 2స 16:11
d కీర్త 39:2, 9
e 2స 16:12; కీర్త 123:2
f కీర్త 138:3
g కీర్త 77:2
h కీర్త 32:5
i కీర్త 51:3

**2వ వరుస**
a కీర్త 22:11; కీర్త 35:22
b కీర్త 27:1; కీర్త 62:2; యెష 12:2

**39వ అధ్యా.**
c 1ది 16:41; 1ది 25:1
d సామె 18:21
e కీర్త 141:3
f కీర్త 38:13; మత్త 27:12; 1పే 2:23
g కీర్త 90:12

5 నిజంగా, నువ్వు నాకు ఇచ్చిన ఆయుష్షు
చాలా తక్కువ;*[a]
నీ దృష్టికి అది లెక్కకే రాదు.[b]
ప్రతీ మనిషి క్షేమంగా ఉన్నట్టు
కనిపించినా, అతను కేవలం ఊపిరి
లాంటివాడే.[c] (సెలా)
6 ప్రతీ మనిషి నీడలా తిరుగుతుంటాడు.
అనవసరంగా ప్రయాసపడతాడు.
అతను ఆస్తిని కూడబెట్టుకుంటాడు,
దాన్ని ఎవరు అనుభవిస్తారో అతనికి
తెలీదు.[d]
7 అలాంటప్పుడు, యెహోవా, నేను దేని
కోసం ఆశపెట్టుకోవాలి?
నేను నీ మీదే ఆశపెట్టుకున్నాను.
8 నా అపరాధాలన్నిటి నుండి నన్ను
కాపాడు.[e]
మూర్ఖుడు నన్ను అవమానించే పరిస్థితి
రానివ్వకు.
9 నేను మౌనంగా ఉండిపోయాను;
నా నోరు తెరవలేకపోయాను,[f]
ఎందుకంటే నువ్వే ఇలా జరిగేట్టు
చేశావు.[g]
10 నువ్వు పంపించిన తెగులును నా నుండి
తీసేయి.
నీ చేతి దెబ్బల వల్ల నేను క్షీణించి
పోయాను.
11 మనిషి చేసిన తప్పునుబట్టి నువ్వు
అతన్ని శిక్షించి సరిదిద్దుతావు;[h]
అతను ఎంతో ఇష్టపడేవాటిని చిమ్మెటలా
నాశనం చేస్తావు.
నిజంగా ప్రతీ మనిషి కేవలం ఊపిరి
లాంటివాడు.[i] (సెలా)
12 యెహోవా, నా ప్రార్థన విను,
సహాయం కోసం నేను పెట్టే మొర
ఆలకించు.[j]
నా కన్నీళ్లు నిర్లక్ష్యం చేయకు.
ఎందుకంటే, నా పూర్వీకులందరిలా నేను
నీ దృష్టికి పరదేశిని,[k]
తాత్కాలిక నివాసిని మాత్రమే.[l]
13 నేను చనిపోయి కనుమరుగయ్యే లోపే
కోపంతో నిండిన నీ చూపును నా మీద
నుండి తీసేయి,
అప్పుడు నేను సంతోషిస్తాను."

సంగీత నిర్దేశకునికి సూచన. దావీదు కీర్తన.
శ్రావ్యగీతం.

**40** యెహోవా కోసం నేను ఓపిగ్గా
ఎదురుచూశాను,*
సహాయం కోసం నేను పెట్టిన మొరను
ఆయన చెవిపెట్టి# ఆలకించాడు.[a]
2 ఘోషించే నీళ్ల గోతిలో నుండి,
లోతైన ఊబిలో నుండి ఆయన నన్ను
పైకి లాగాడు.
నా పాదాల్ని బండ మీద నిలిపాడు;
నా అడుగుల్ని స్థిరపర్చాడు.
3 తర్వాత నా నోట ఒక కొత్త పాటను,[b]
మన దేవుని స్తుతి పాటను పెట్టాడు.
అది చూసి చాలామంది సంభ్రమాశ్చర్యా
లకు లోనై
యెహోవా మీద నమ్మకం ఉంచుతారు.
4 యెహోవా మీద నమ్మకముంచే వ్యక్తి,
తిరుగుబాటు చేసేవాళ్లను, అబద్ధాలాడే
వాళ్లను అనుసరించని వ్యక్తి
సంతోషంగా ఉంటాడు.
5 యెహోవా, నా దేవా,
నువ్వు మా కోసం ఎన్నో అద్భుతమైన
పనులు చేశావు,
మా విషయంలో నీకున్న ఆలోచనలు
ఎన్నెన్నో;[c]
నీకు సాటి ఎవరూ లేరు;[d]
నేను వాటి గురించి వివరించి చెప్పాలని
ప్రయత్నిస్తే,
అవి నేను లెక్కించలేనన్ని ఉంటాయి![e]
6 బలిని, అర్పణను నువ్వు కోరుకోలేదు,*[f]
కానీ నేను వినేలా నువ్వు నా చెవులు
తెరిచావు.[g]

39:5 *అక్ష., "బెత్తెడే."

40:1 *లేదా "ఎంతగానో ఆశపెట్టుకున్నాను." #లేదా "వినడానికి కిందికి వంగి." 40:6 *లేదా "ఇష్టపడలేదు."

**39వ అధ్యా.**
a కీర్త 90:9; యాకో 4:14
b కీర్త 90:4
c కీర్త 62:9; కీర్త 144:4
d కీర్త 49:10; ప్రస 2:18, 19; ప్రస 4:8; లూకా 12:19, 20
e కీర్త 25:11; మీకా 7:19
f యోబు 40:4; కీర్త 38:13
g 2స 16:10
h కీర్త 90:8
i కీర్త 39:5; కీర్త 102:11
j కీర్త 28:1
k లేవీ 25:23; 1ది 29:15
l హెబ్రీ 11:13

**2వ వరుస**

**40వ అధ్యా.**
a కీర్త 34:15
b కీర్త 33:3; కీర్త 98:1
c ప్రక 15:3
d నిర్గ 15:11
e కీర్త 139:17, 18
f 1స 15:22; కీర్త 51:16, 17; హోషే 6:6
g యెష 50:5

నువ్వు దహనబలుల్ని, పాపపరిహారార్థ
బలుల్ని అడగలేదు.[a]
7 అప్పుడు నేను ఇలా అన్నాను: “ఇదిగో,
నేను వచ్చాను.
గ్రంథపు చుట్టలో నా గురించి రాయ
బడింది.[b]
8 నా దేవా, నీ ఇష్టాన్ని నెరవేర్చడం నాకు
సంతోషం,*[c]
నీ ధర్మశాస్త్రం నా అంతరంగంలో ఉంది.[d]
9 మహా సమాజంలో నేను నీతి సువార్త
ప్రకటిస్తాను.[e]
నా పెదాల్ని మూసుకోను,[f]
యెహోవా, అది నీకు బాగా తెలుసు.
10 నేను నీ నీతిని నా హృదయంలో
దాచేయను.
నీ నమ్మకత్వాన్ని, రక్షణను ప్రకటిస్తాను.
నీ విశ్వసనీయ ప్రేమను, నీ సత్యాన్ని
దాచకుండా మహా సమాజంలో తెలియ
జేస్తాను.”[g]
11 యెహోవా, నా మీద కరుణ చూపించ
కుండా ఉండకు.
నీ విశ్వసనీయ ప్రేమ, నీ సత్యం
ఎప్పుడూ నన్ను కాపాడాలి.[h]
12 లెక్కలేనన్ని విపత్తులు నన్ను చుట్టుము
డుతున్నాయి.[i]
నేను ఎన్నో తప్పులు చేశాను, ఎటు
వెళ్లాలో నాకు తెలియట్లేదు;[j]
అవి నా తలవెంట్రుకల కన్నా ఎక్కువగా
ఉన్నాయి,
నా గుండె జారిపోయింది.
13 యెహోవా, దయచేసి నన్ను కాపాడు.[k]
యెహోవా, నాకు సహాయం చేయడానికి
త్వరగా రా.[l]
14 నా ప్రాణం తీయాలని చూసేవాళ్లంతా
సిగ్గుపడాలి, అవమానాలపాలు అవ్వాలి.
నా ఆపద చూసి సంతోషించేవాళ్లు
అవమానంతో పారిపోవాలి.

40:8 *లేదా “నా కోరిక.”

40వ అధ్యా.
a హెబ్రీ 10:5-9
b లూకా 24:44
c యోహా 4:34
d కీర్త 37:31
రోమా 7:22
e కీర్త 22:22
f హెబ్రీ 13:15
g హెబ్రీ 2:12
h కీర్త 61:6, 7
i కీర్త 71:20
j కీర్త 38:4
k కీర్త 25:17
l కీర్త 38:22
కీర్త 70:1-5

2వ వరుస
a ద్వితీ 4:29
b కీర్త 13:5
c కీర్త 35:27
d కీర్త 54:4
యెష 50:7
హెబ్రీ 13:6
e కీర్త 143:7

41వ అధ్యా.
f ద్వితీ 15:7, 8
కీర్త 112:9
సామె 14:21
సామె 22:9
g మత్త 5:7
h 2పే 2:9
i 2రా 20:5
కీర్త 103:3
j కీర్త 51:1
k కీర్త 6:2
కీర్త 147:3
l కీర్త 32:5
కీర్త 38:3
సామె 28:13

15 “ఆహా! ఆహా!” అని నాతో
అంటున్నవాళ్లు
తమకు జరిగిన అవమానాన్ని బట్టి
నివ్వెరపోవాలి.
16 కానీ నిన్ను వెదికేవాళ్లు[a]
నిన్ను బట్టి సంతోషించి, ఉల్లసించాలి.[b]
నీ రక్షణ కార్యాల్ని ప్రేమించేవాళ్లు
“యెహోవా ఘనపర్చబడాలి” అని
ఎప్పుడూ చెప్పాలి.[c]
17 అయితే నేను నిస్సహాయుణ్ణి, దీనస్థితిలో
ఉన్నాను;
యెహోవా, నన్ను పట్టించుకో.
నా సహాయకుడివి, రక్షకుడివి నువ్వే;[d]
నా దేవా, ఆలస్యం చేయకు.[e]

సంగీత నిర్దేశకునికి సూచన.
దావీదు శ్రావ్యగీతం.

41 దీనులకు సహాయం చేసే వ్యక్తి సంతో
షంగా ఉంటాడు;[f]
విపత్తు రోజున యెహోవా అతన్ని
రక్షిస్తాడు.
2 యెహోవా అతన్ని సంరక్షించి సజీవంగా
ఉంచుతాడు.
అతను భూమ్మీద సంతోషంగల వ్యక్తిగా
ఎంచబడతాడు;[g]
నువ్వు ఎన్నడూ అతని శత్రువుల
ఇష్టానికి* అతన్ని అప్పగించవు.[h]
3 అతను అనారోగ్యంతో మంచం పట్టి
నప్పుడు యెహోవా అతన్ని
ఆదుకుంటాడు;[i]
అతను అనారోగ్యంగా ఉన్నప్పుడు నువ్వు
అతని పడకను పూర్తిగా మార్చేస్తావు.
4 “యెహోవా, నా మీద అనుగ్రహం
చూపించు.[j]
నన్ను బాగుచేయి,[k] నేను నీకు వ్యతి
రేకంగా పాపం చేశాను”[l] అని నేను
అన్నాను.

41:2 *లేదా “కోరికకు; ప్రాణానికి.” పదకోశంలో “ప్రాణం” చూడండి.

5 కానీ నా శత్రువులు, “అతను ఎప్పుడు
చస్తాడో,
అతని పేరు ఎప్పుడు తుడిచిపెట్టుకు
పోతుందో” అంటూ నా గురించి
చెడుగా మాట్లాడుతున్నారు.
6 వాళ్లలో ఎవరైనా నన్ను చూడడానికి
వస్తే, అతను* కపటంగా మాట్లా
డతాడు.
నా గురించి చెడుగా మాట్లాడడానికి
అతను సమాచారం సేకరిస్తాడు;
తర్వాత బయటికి వెళ్లి, దాని గురించి
అంతటా చెప్తాడు.
7 నన్ను ద్వేషించేవాళ్లంతా గుసగుసలాడు
కుంటున్నారు;
నాకు కీడు చేయాలని కుట్ర పన్ను
తున్నారు:
8 “అతని మీదికి ఒక పెద్ద విపత్తు
వచ్చింది;
అతను పడిపోయాడు, మళ్లీ లేవడు”
అని వాళ్లు అనుకుంటున్నారు.[a]

41:6 *అక్ష., “అతని హృదయం.”

41వ అధ్యా.
a కీర్త 71:10, 11

2వ వరుస
a 2స 15:12
కీర్త 55:12, 13
b మార్కు 14:18
యోహా 13:18
యోహా 13:26
c కీర్త 31:8
d కీర్త 25:21
సామె 2:7
e కీర్త 34:15
f 1ది 16:36
1ది 29:10

9 నేను నమ్మిన నా దగ్గరి స్నేహితుడు,[a]
నాతోపాటు భోజనం చేస్తూ వచ్చిన
వ్యక్తి నాకు శత్రువు అయ్యాడు.*[b]
10 కానీ యెహోవా, నేను వాళ్లకు
ప్రతీకారం చేసేలా
నా మీద అనుగ్రహం చూపించి, నన్ను
పైకి లేపు.
11 నా శత్రువులు నా మీద గెలవలేకపోయి
నప్పుడు,
నువ్వు నన్ను చూసి సంతోషిస్తున్నావని
నాకు తెలుస్తుంది.[c]
12 నా యథార్థతను బట్టి నువ్వు నన్ను
ఆదుకుంటున్నావు;[d]
నన్ను శాశ్వతంగా నీ సన్నిధిలో ఉంచు
కుంటావు.[e]
13 ఇశ్రాయేలు దేవుడైన యెహోవా
శాశ్వతకాలం* స్తుతించబడాలి.[f]
ఆమేన్. ఆమేన్.

41:9 *అక్ష., “నా మీదికి తన మడిమె ఎత్తాడు.”
41:13 *లేదా “శాశ్వతకాలం నుండి శాశ్వతకాలం వరకు.”

# రెండో భాగం
## (42-72 కీర్తనలు)

సంగీత నిర్దేశకునికి సూచన.
కోరహు కుమారుల[a] మాస్కిల్.*

42 జింక నీళ్ల కోసం ఆశపడినట్టు,
దేవా, నా ప్రాణం నీ కోసం
ఆశపడుతోంది.
2 దేవుని కోసం, జీవంగల
దేవుని కోసం నేను దప్పికతో
ఉన్నాను.[b]
నేనెప్పుడు నా దేవుని సన్నిధిలోకి వచ్చి
కనబడతానో?[c]
3 రాత్రింబగళ్లు నా కన్నీళ్లే నాకు ఆహారంగా
ఉన్నాయి;
“నీ దేవుడు ఎక్కడ?” అంటూ
ప్రజలు రోజంతా నన్ను దెప్పిపొడు
స్తున్నారు.[d]

42:పైవిలాసం *పదకోశం చూడండి.

42వ అధ్యా.
a 2ది 20:19
b కీర్త 63:1
c కీర్త 27:4
కీర్త 84:2
d కీర్త 3:2
కీర్త 42:10
కీర్త 79:10

2వ వరుస
a ద్వితీ 16:14, 16
2ది 30:23, 24
b కీర్త 55:4
మార్కు 14:34

4 ఈ విషయాలు గుర్తుచేసుకుంటూ
నేను నా హృదయాన్ని*
కుమ్మరిస్తున్నాను,
ఒకప్పుడు నేను జనసమూహంతో పాటు
నడిచాను;
సంతోష ధ్వనులతో, కృతజ్ఞతలతో
జనసమూహం పండుగ
చేసుకుంటుండగా,
నేను వాళ్ల ముందు నెమ్మదిగా#
నడుస్తూ దేవుని మందిరానికి
వెళ్లేవాణ్ణి.[a]
5 నా ప్రాణం ఎందుకు కృంగిపోయింది?[b]
నా లోపల ఎందుకు ఈ అలజడి?

42:4 *లేదా “ప్రాణాన్ని.” పదకోశం చూడండి.
#లేదా “గంభీరంగా.”

నేను దేవుని కోసం వేచివుంటాను,[a]
ఇప్పటికీ ఆయన్ని నా మహాగొప్ప
రక్షకునిగా స్తుతిస్తాను.[b]
6 నా దేవా, నేను కృంగిపోయాను.[c]
అందుకే యొర్దాను ప్రాంతం నుండి,
హెర్మోను శిఖరాల నుండి,
మిసారు కొండ* దగ్గర నుండి
నిన్ను జ్ఞాపకం చేసుకుంటున్నాను.[d]
7 నీ జలపాతాల శబ్దం విని,
కెరటాలు కెరటాల్ని పిలిచాయి.
ఉప్పొంగే నీ అలలన్నీ నా మీదుగా
పొంగిపొర్లాయి.
8 పగలు యెహోవా తన విశ్వసనీయ
ప్రేమను నా దగ్గరికి పంపిస్తాడు,
రాత్రివేళ ఆయన కీర్తన, అంటే నా
జీవదాత అయిన దేవుని[e] ప్రార్థన
నాకు తోడుగా ఉంటుంది.
9 నా శైలమైన* దేవునితో నేను,
"నన్ను ఎందుకు మర్చిపోయావు?[f]
నా శత్రువు అణచివేయడం వల్ల నేను
ఎందుకు బాధతో తిరగాలి?" అని
అంటాను.[g]
10 నా శత్రువులు క్రూరంగా* నన్ను దెప్పిపొ
డుస్తున్నారు;
"నీ దేవుడు ఎక్కడ?" అంటూ రోజంతా
నన్ను దెప్పిపొడుస్తున్నారు.[h]
11 నా ప్రాణం ఎందుకు కృంగిపోయింది?
నా లోపల ఎందుకు ఈ అలజడి?
నేను దేవుని కోసం వేచివుంటాను,[i]
ఇప్పటికీ ఆయన్ని నా మహాగొప్ప రక్షకు
నిగా, నా దేవునిగా స్తుతిస్తాను.[j]

43 దేవా, నాకు న్యాయం తీర్చు,[k]
నమ్మకద్రోహులైన* జనంతో
నా తరఫున వాదించు.[l]
మోసంచేసే అనీతిమంతుల నుండి నన్ను
రక్షించు.
2 ఎందుకంటే, నువ్వే నా దేవుడివి,
నా కోటవి,[a]
నన్ను ఎందుకు త్రోసివేశావు?
నా శత్రువు అణచివేయడం వల్ల నేను
ఎందుకు బాధగా తిరగాలి?
3 నీ వెలుగును, నీ సత్యాన్ని పంపించు,[b]
అవి నన్ను నడిపించాలి;[c]
నీ పవిత్ర పర్వతానికి, నీ గొప్ప గుడారా
నికి[d] అవి నన్ను తీసుకెళ్లాలి.
4 అప్పుడు నేను దేవుని బలిపీఠం దగ్గరికి,
నాకెంతో సంతోషాన్నిచ్చే నా దేవుని
దగ్గరికి వస్తాను.[e]
దేవా, నా దేవా, వీణతో*[f] నేను నిన్ను
స్తుతిస్తాను.
5 నా ప్రాణం ఎందుకు కృంగిపోయింది?
నా లోపల ఎందుకు ఈ అలజడి?
నేను దేవుని కోసం వేచివుంటాను,[g]
ఇప్పటికీ ఆయన్ని నా మహాగొప్ప రక్షకు
నిగా, నా దేవునిగా స్తుతిస్తాను.

సంగీత నిర్దేశకునికి సూచన.
కోరహు కుమారుల కీర్తన.[h] మాస్కిల్.*

44 దేవా, మా పూర్వీకుల రోజుల్లో,
చాలాకాలం క్రితం
నువ్వు చేసిన కార్యాల్ని మేము చెవులారా
విన్నాం,
మా పూర్వీకులు వాటిని మాకు
చెప్పారు.[i]
2 నువ్వు నీ చేతితో దేశాల ప్రజల్ని
వెళ్లగొట్టి,[j]
మా పూర్వీకుల్ని అక్కడ స్థిరపడేలా
చేశావు.[k]
దేశాల ప్రజల్ని నలగ్గొట్టి తరిమేశావు.[l]
3 వాళ్లు తమ కత్తితో దేశాన్ని స్వాధీనం
చేసుకోలేదు,[m]
వాళ్ల బాహువు వాళ్లకు విజయం
చేకూర్చలేదు.[n]
బదులుగా నీ కుడిచెయ్యి, నీ బాహువు,[o]
నీ ముఖకాంతి విజయాన్ని ఇచ్చాయి,

42వ అధ్యా.
a కీర్త 37:7 విలా 3:24 మీకా 7:7
b కీర్త 43:5
c కీర్త 22:1 యోహా 12:27
d యోనా 2:7
e కీర్త 27:1
f కీర్త 13:1
g కీర్త 38:6
h కీర్త 3:2 కీర్త 79:10
i కీర్త 37:7
j కీర్త 42:5

43వ అధ్యా.
k కీర్త 35:24
l సామె 22:22, 23

2వ వరుస
a కీర్త 28:7 కీర్త 140:7
b సామె 6:23
c కీర్త 27:11 కీర్త 143:10
d 1ది 16:1 కీర్త 78:68, 69
e కీర్త 84:3
f 2స 6:5
g కీర్త 37:7

44వ అధ్యా.
h 2ది 20:19
i నిర్గ 13:14 సం 21:14 న్యా 6:13
j ద్వితీ 7:1
k నిర్గ 15:17 కీర్త 78:55 కీర్త 80:8, 9
l యెహో 10:5, 11
m ద్వితీ 4:38 యెహో 24:12
n 1స 12:22
o యెష 63:11-13

42:6 *లేదా "చిన్న పర్వతం." 42:9 *లేదా "పెద్ద రాతిబండైన." 42:10 *లేదా "నా ఎముకల్ని నలగ్గొడుతున్నట్టుగా" అయ్యుంటుంది. 43:1 *లేదా "విశ్వసనీయంగా లేని."

43:4 *ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణ లాంటిది కాదు. 44:పైవిలాసం *పదకోశం చూడండి.

ఎందుకంటే, నువ్వు వాళ్లను చూసి
సంతోషించావు.[a]
4 దేవా, నువ్వే నా రాజువి,[b]
యాకోబుకు సంపూర్ణ విజయం*
దయచేయి.#
5 నీ శక్తితో మేము మా శత్రువుల్ని వెనక్కి
తరుముతాం,[c]
మా మీదికి లేచేవాళ్లను నీ పేరున
అణగదొక్కుతాం.[d]
6 నేను నా విల్లు మీద నమ్మకం పెట్టుకోను,
నా కత్తి నన్ను కాపాడలేదు.[e]
7 మా శత్రువుల నుండి మమ్మల్ని
కాపాడింది నువ్వే,[f]
మమ్మల్ని ద్వేషించేవాళ్లను అవమానిం
చింది నువ్వే.
8 రోజంతా మేము దేవునికి స్తుతులు
చెల్లిస్తాం,
నీ పేరుకు ఎప్పుడూ కృతజ్ఞతలు చెప్తాం.
(సెలా)
9 కానీ ఇప్పుడు నువ్వు మమ్మల్ని త్రోసి
వేసి, అవమానాలపాలు చేశావు,
నువ్వు మా సైన్యాలతో పాటు
బయల్దేరడం లేదు.
10 మేము మా శత్రువుల నుండి
పారిపోయేలా చేస్తున్నావు;[g]
మమ్మల్ని ద్వేషించేవాళ్లు ఏది కావాలను
కుంటే అది తీసుకెళ్తున్నారు.
11 గొర్రెల్లా మింగేయబడాలని మమ్మల్ని
వాళ్లకు అప్పగించావు;
మమ్మల్ని దేశాల మధ్యకు
చెదరగొట్టావు.[h]
12 నీ ప్రజల్ని అతి తక్కువ ధరకు
అమ్మేశావు;[i]
అలా అమ్మడంవల్ల నీకు లాభమేమీ
రాలేదు.
13 మా పొరుగువాళ్ల మధ్య నువ్వు
మమ్మల్ని నిందలపాలు చేశావు,
మా చుట్టూ ఉన్నవాళ్లు మమ్మల్ని
ఎగతాళి చేసేలా, వెక్కిరించేలా చేశావు.

44:4 *లేదా "గొప్ప రక్షణ." #లేదా "ఆజ్ఞాపించు."

**44వ అధ్యా.**
a ద్వితీ 7:7, 8
b కీర్త 74:12
యెష 33:22
c కీర్త 18:39
ఫిలి 4:13
d కీర్త 60:12
e 1స 17:45
కీర్త 20:7
కీర్త 33:16
f యెహో 24:8
g ద్వితీ 28:15, 25
h ద్వితీ 28:64
i ద్వితీ 32:30

**2వ వరుస**
a ద్వితీ 28:37
2ది 7:20
b నిర్గ 34:10
c కీర్త 139:1
ప్రస 12:14
యిర్మీ 17:10
d రోమా 8:36
e కీర్త 7:6
కీర్త 78:65, 66
f యోబు 13:24
కీర్త 13:1
కీర్త 88:14

14 దేశాల మధ్య మమ్మల్ని ఒక సామెతగా*
చేశావు,
వాళ్లు తలలు ఆడిస్తూ, మమ్మల్ని హేళన
చేస్తున్నారు.[a]
15 రోజంతా నాకు అవమానంగా అని
పిస్తోంది,
సిగ్గుతో నేను తల ఎత్తుకోలేక
పోతున్నాను,
16 నన్ను హేళన చేసే, దూషించే వాళ్ల
స్వరం వల్ల,
పగ తీర్చుకుంటున్న మా శత్రువు వల్ల
నాకు అలా అనిపిస్తుంది.
17 ఇవన్నీ మా మీదికి వచ్చాయి, అయినా
మేము నిన్ను మర్చిపోలేదు,
నీ ఒప్పందాన్ని మీరలేదు.[b]
18 మా హృదయం పక్కకు మళ్లలేదు;
మా పాదాలు నీ మార్గం నుండి
తొలగలేదు.
19 కానీ నక్కలు నివసించే చోట నువ్వు
మమ్మల్ని నలగ్గొట్టావు;
గాఢాంధకారంతో మమ్మల్ని కప్పేశావు.
20 మేము మా దేవుని పేరును మర్చిపోయి
ఉంటే,
పరాయి దేవునికి ప్రార్థించడానికి మా
చేతులు చాపివుంటే,
21 దేవుడు దాన్ని పసిగట్టలేడా?
ఆయనకు హృదయ రహస్యాలు
తెలుసు.[c]
22 నీ కోసం మేము రోజంతా మరణాన్ని
ఎదుర్కొంటున్నాం;
వధించబోయే గొర్రెల్లా ఎంచబడ్డాం.[d]
23 యెహోవా, లే. ఎందుకు నిద్రపోతూ
ఉన్నావు?[e]
మేలుకో! మమ్మల్ని ఎప్పటికీ త్రోసివేస్తూ
ఉండకు.[f]
24 ఎందుకు నీ ముఖాన్ని దాచుకున్నావు?
మా కష్టాల్ని, అణచివేతను ఎందుకు
మర్చిపోయావు?

44:14 *లేదా "మమ్మల్ని ఈసడించుకునేలా."

25 మా ప్రాణం నేలకు కృంగిపోయింది;
మా శరీరాలు నేలకు అంటుకున్నాయి.[a]
26 లేచి మాకు సహాయం చేయి![b]
నీ విశ్వసనీయ ప్రేమను బట్టి మమ్మల్ని రక్షించు.*[c]

సంగీత నిర్దేశకునికి సూచన; "లిల్లీ పువ్వులు" అనే రాగంలో పాడాలి. కోరహు కుమారుల కీర్తన.[d] మాస్కిల్.* ప్రేమ గీతం.

**45** ఒక మంచి విషయంతో నా హృదయం ఉప్పొంగుతోంది.
నా పాట* ఒక రాజు[e] గురించినది.
నా నాలుక నైపుణ్యంగల లేఖికుడి[f] కలంలా[g] అవ్వాలి.
2 నువ్వు మనుషులందరిలో అతి సుందరుడివి.
నీ పెదాల నుండి దయగల మాటలు జాలువారుతున్నాయి.[h]
అందుకే దేవుడు శాశ్వతంగా నిన్ను ఆశీర్వదించాడు.[i]
3 శూరుడా,[j] ఘనతను, వైభవాన్ని ధరించి[k]
నీ నడుముకు కత్తి కట్టుకో.[l]
4 నీ వైభవంతో విజయం వైపు సాగిపో;[m]
సత్యం కోసం, వినయం కోసం, నీతి కోసం స్వారీ చేయి,[n]
నీ కుడిచెయ్యి భీకర కార్యాలు చేస్తుంది.*
5 పదునైన నీ బాణాల వల్ల ప్రజలు నీ ముందు కూలతారు;[o]
అవి రాజు శత్రువుల గుండెల్లోకి దూసుకెళ్తాయి.[p]
6 యుగయుగాలు దేవుడే నీ సింహాసనం;[q]
నీ రాజదండం న్యాయమైనది.[r]
7 నువ్వు నీతిని ప్రేమించావు,[s] దుష్టత్వాన్ని ద్వేషించావు.[t]
అందుకే దేవుడు, నీ దేవుడు నీ తోటివాళ్ల కన్నా ఎక్కువగా నిన్ను ఆనందతైలంతో[u] అభిషేకించాడు.[v]
8 నీ వస్త్రాలన్నీ బోళం, అగరు, లవంగిపట్ట సువాసనతో గుబాళిస్తున్నాయి;
వైభవంగల దంతపు రాజభవనం నుండి వచ్చే తంతివాద్యాల సంగీతం నిన్ను ఉల్లాసపరుస్తోంది.
9 ఘనత వహించిన నీ స్త్రీలలో రాజుల కూతుళ్లు ఉన్నారు.
రాణి ఓఫీరు బంగారంతో[a] అలంకరించబడి నీ కుడివైపున నిలబడింది.
10 నా కుమారీ విను, చెవిపెట్టి శ్రద్ధగా ఆలకించు;
నీ ప్రజల్ని, నీ తండ్రి ఇంటిని మర్చిపో.
11 రాజు నీ అందాన్ని ఎంతో కోరుకుంటాడు,
ఆయన నీ ప్రభువు,
ఆయనకు వంగి నమస్కారం చేయి.
12 తూరు కూతురు కానుక తీసుకొని వస్తుంది;
మనుషుల్లో అత్యంత ధనవంతులు నీ అనుగ్రహం కోరుకుంటారు.
13 రాజభవనంలో* రాకుమారి ఎంతో వైభవంగా ఉంది;
ఆమె వస్త్రాలు బంగారంతో# అలంకరించబడ్డాయి.
14 నేర్పుగా అల్లిన* వస్త్రాల్లో ఆమె రాజు దగ్గరికి తీసుకురాబడుతుంది.
ఆమె వెనక నడుస్తున్న కన్యలైన చెలికత్తెలు ఆయన# ముందుకు తీసుకురాబడుతున్నారు.
15 వాళ్లు సంతోషంగా, ఆనందంగా తీసుకురాబడతారు;
వాళ్లు రాజభవనంలోకి ప్రవేశిస్తారు.
16 నీ కుమారులు నీ పూర్వీకుల స్థానంలోకి వస్తారు.
నువ్వు వాళ్లను భూమంతటా అధిపతులుగా నియమిస్తావు.[b]
17 నేను రాబోయే తరాలన్నిటికీ నీ పేరు తెలియజేస్తాను.[c]

**44వ అధ్యా.**
a కీర్త 119:25
b కీర్త 33:20
c కీర్త 130:7

**45వ అధ్యా.**
d 2ది 20:19
e కీర్త 2:6
f 2స 23:2; ఎజ్రా 7:6
g యెష 8:1
h యోహా 7:46
i కీర్త 72:17
j యెష 9:6
k హెబ్రీ 1:3
l ప్రక 1:16; ప్రక 19:15
m ప్రక 6:2
n ప్రక 19:11
o కీర్త 2:9; 2థె 1:7, 8
p ప్రక 17:14; ప్రక 19:19
q కీర్త 89:29, 36
r యెష 11:4; యిర్మీ 33:15; హెబ్రీ 1:8, 9
s హెబ్రీ 7:26
t మత్త 7:23
u కీర్త 21:6
v యెష 61:1; అపొ 10:38

**2వ వరుస**
a యెష 13:12
b యెష 32:1
c కీర్త 72:17

44:26 *అక్ష., "విడిపించు." 45:పైవిలాసం *పదకోశం చూడండి. 45:1 *అక్ష., "నా పనులు." 45:4 *అక్ష., "నీకు నేర్పిస్తుంది."

45:13 *అక్ష., "లోపల." #అక్ష., "బంగారు జవలతో." 45:14 *లేదా "బుట్టాపని చేసిన" అయ్యుంటుంది. #అక్ష., "నీ."

అందుకే దేశదేశాల ప్రజలు ఎప్పటికీ
నిన్ను స్తుతిస్తారు.

సంగీత నిర్దేశకునికి సూచన.
కోరహు కుమారుల కీర్తన.[a] అలమోతు*
స్వరంలో పాడాలి.

46 దేవుడే మన ఆశ్రయం, మన బలం,[b]
కష్టకాలాల్లో ఆయన ఎప్పుడూ
సహాయం చేస్తాడు.[c]
2 అందుకే మనం భయపడం;
భూమి మార్పు చెందినా, పర్వతాలు
కంపించి సముద్ర లోతుల్లోకి
దిగిపోయినా,[d]
3 దాని జలాలు ఘోషించి నురగలు
కక్కినా,[e]
దాని అలజడికి పర్వతాలు కంపించినా
మనం భయపడం. (సెలా)
4 ఒక నది ఉంది; దాని కాలువలు దేవుని
నగరానికి,[f]
సర్వోన్నతుని గొప్ప పవిత్ర గుడారానికి
ఉల్లాసాన్ని ఇస్తున్నాయి.
5 దేవుడు ఆ నగరంలో ఉన్నాడు;[g] ఎవరూ
దాన్ని కదల్చలేరు.
తెల్లవారగానే దేవుడు దానికి సహాయం
చేస్తాడు.[h]
6 దేశాలు అల్లకల్లోలంగా ఉన్నాయి,
రాజ్యాలు కూలిపోయాయి;
ఆయన తన స్వరం వినిపించినప్పుడు
భూమి కరిగిపోయింది.[i]
7 సైన్యాలకు అధిపతైన యెహోవా మనకు
తోడుగా ఉన్నాడు;[j]
యాకోబు దేవుడే మనకు సురక్షితమైన
ఆశ్రయం.* (సెలా)
8 వచ్చి, యెహోవా పనుల్ని చూడండి,
ఆయన భూమ్మీద ఎలాంటి అద్భుతమైన
కార్యాలు చేశాడో చూడండి.
9 ఆయన భూవ్యాప్తంగా యుద్ధాలు
జరగకుండా చేస్తాడు.[k]
విల్లును విరగ్గొడతాడు, ఈటెను
ముక్కలుముక్కలు చేస్తాడు,
యుద్ధ రథాల్ని* అగ్నిలో కాల్చేస్తాడు.
10 ఆయన ఇలా అన్నాడు: "లొంగిపోండి,
నేనే దేవుణ్ణని తెలుసుకోండి.
నేను దేశాల మధ్య హెచ్చించబడతాను;[a]
నేను భూమ్మీద హెచ్చించబడతాను."[b]
11 సైన్యాలకు అధిపతైన యెహోవా మనకు
తోడుగా ఉన్నాడు;[c]
యాకోబు దేవుడే మనకు సురక్షితమైన
ఆశ్రయం.[d] (సెలా)

సంగీత నిర్దేశకునికి సూచన.
కోరహు కుమారుల కీర్తన.[e] శ్రావ్యగీతం.

47 సమస్త దేశాల ప్రజలారా, చప్పట్లు
కొట్టండి.
విజయోత్సాహంతో దేవుణ్ణి స్తుతిస్తూ
ఆనందంగా కేకలు వేయండి.
2 సర్వోన్నతుడైన యెహోవా సంభ్ర
మాశ్చర్యాలు పుట్టించే దేవుడు;[f]
ఆయన భూమంతటికీ మహారాజు.[g]
3 దేశాల ప్రజల్ని ఆయన మన వశం
చేస్తాడు;
దేశాల్ని మన పాదాల కింద
ఉంచుతాడు.[h]
4 ఆయన మన స్వాస్థ్యాన్ని, అంటే తాను
ప్రేమించిన యాకోబుకు గర్వకారణంగా
ఉన్నదాన్ని
మనకోసం ఎంచుకుంటాడు.[i] (సెలా)
5 ఆనంద కేకల మధ్య దేవుడు పైకి
ఎక్కాడు;
బూర* ధ్వనుల మధ్య యెహోవా పైకి
ఎక్కాడు.
6 దేవుణ్ణి స్తుతిస్తూ పాటలు పాడండి,*
ఆయన్ని స్తుతిస్తూ పాటలు పాడండి.
మన రాజును స్తుతిస్తూ పాటలు పాడండి,
ఆయన్ని స్తుతిస్తూ పాటలు పాడండి.

46:పైవిలాసం *పదకోశం చూడండి. 46:7 *లేదా "ఎత్తైన స్థలం."

46:9 *లేదా "డాళ్లను" అయ్యుంటుంది. 47:5 *లేదా "పొట్టేలు కొమ్ము; బాకా." 47:6 *లేదా "సంగీతం వాయించండి."

**46వ అధ్యా.**
a 2ది 20:19
b సామె 14:26 యెష 25:4
c ద్వితీ 4:7 కీర్త 145:18, 19 నహూ 1:7
d యెష 54:10
e కీర్త 93:4 యిర్మీ 5:22
f 2ది 6:6
g ద్వితీ 23:14 కీర్త 132:13 యెష 12:6
h నిర్గ 14:24
i యెహో 2:24
j యెహో 1:9 యిర్మీ 1:19 రోమా 8:31
k యెష 11:9 మీకా 4:3

**2వ వరుస**
a యెష 2:11
b 1ది 29:11
c 2ది 20:17
d కీర్త 48:3 కీర్త 125:2

**47వ అధ్యా.**
e 2ది 20:19
f కీర్త 76:12
g కీర్త 22:28
h ద్వితీ 33:29
i ద్వితీ 7:6 ద్వితీ 9:5 మలా 1:2

7 ఎందుకంటే దేవుడు భూమంత
టికీ రాజు;[a]
ఆయన్ని స్తుతిస్తూ పాటలు పాడండి,
లోతైన అవగాహన చూపించండి.
8 దేశాల మీద దేవుడు రాజయ్యాడు.[b]
దేవుడు తన పవిత్ర సింహాసనం మీద
కూర్చున్నాడు.
9 దేశాల పాలకులు
అబ్రాహాము దేవుని ప్రజలతోపాటు
సమకూడారు.
భూ పాలకులు* దేవునికి చెందుతారు.
ఆయన ఎంతో ఉన్నత స్థానంలో
ఉన్నాడు.[c]

గీతం. కోరహు కుమారుల శ్రావ్యగీతం.[d]

48 మన దేవుని నగరంలో, ఆయన
పవిత్ర పర్వతం మీద
యెహోవా గొప్పవాడు, అత్యంత స్తుతి
పాత్రుడు.
2 ఉత్తర దిక్కున సుదూరంలో ఉన్న
సీయోను పర్వతం
అందంగా, ఎత్తులో ఉంది,
అది భూమంతటికీ సంతోష కారణంగా
ఉంది.[e]
అది మహారాజు నగరం.[f]
3 దాని పటిష్ఠమైన బురుజుల్లో
తాను సురక్షితమైన ఆశ్రయమని*
దేవుడు తెలియజేశాడు.[g]
4 ఇదిగో! రాజులు సమకూడారు;*
వాళ్లంతా కలిసి ముందుకు సాగారు.
5 దాన్ని చూసినప్పుడు వాళ్లు ఆశ్చర్య
పోయారు.
కంగారుపడి భయంతో పారిపోయారు.
6 అక్కడ వాళ్లు గజగజ వణికిపోయారు,
ప్రసవించే స్త్రీలా వేదన పడ్డారు.
7 తూర్పు గాలితో నువ్వు తర్షీషు ఓడల్ని
బద్దలు చేస్తున్నావు.

47:9 *అక్ష., "డాళ్లు." 48:3 *లేదా "ఎత్తైన స్థలమని." 48:4 *లేదా "ముందే అనుకొని కలుసుకున్నారు."

**47వ అధ్యా.**
a యిర్మీ 10:7
జెక 14:9
b 1ది 16:31
కీర్త 96:10
కీర్త 97:1
ప్రక 19:6
c కీర్త 97:9

**48వ అధ్యా.**
d 2ది 20:19
e విలా 2:15
f కీర్త 47:8
కీర్త 135:21
మత్త 5:34, 35
g కీర్త 125:1

**2వ వరుస**
a కీర్త 87:5
యెష 2:2
మీకా 4:1
b కీర్త 26:3
కీర్త 40:10
కీర్త 63:3
c కీర్త 113:3
d కీర్త 17:7
కీర్త 60:5
కీర్త 98:2
e కీర్త 78:68
f కీర్త 97:8
g నెహె 12:38, 39
h యెష 26:1
i కీర్త 31:14
j యెష 58:11

**49వ అధ్యా.**
k 2ది 20:19

8 మేము దేని గురించైతే విన్నామో దాన్ని
ఇప్పుడు స్వయంగా చూశాం,
సైన్యాలకు అధిపతైన యెహోవా
నగరంలో, మన దేవుని నగరంలో
దాన్ని చూశాం.
దేవుడు ఆ నగరాన్ని శాశ్వతంగా
స్థిరపరుస్తాడు.[a] (సెలా)
9 దేవా, నీ ఆలయంలో
మేము నీ విశ్వసనీయ ప్రేమ గురించి
ధ్యానిస్తాం.[b]
10 దేవా, నీ పేరులాగే నీ స్తుతి కూడా
భూమి నలుమూలలకు వ్యాపిస్తోంది.[c]
నీ కుడిచెయ్యి నీతితో నిండిపోయింది.[d]
11 నీ తీర్పుల్ని బట్టి సీయోను పర్వతం[e]
ఉల్లసించాలి,
యూదా పట్టణాలు* సంతోషించాలి.[f]
12 సీయోను చుట్టూ తిరగండి; దాని మూల
మూలలకు వెళ్లి చూడండి;
దాని బురుజులు లెక్కపెట్టండి.[g]
13 రాబోయే తరాలకు దాని గురించి చెప్ప
గలిగేలా
దాని ప్రాకారాల్ని*[h] శ్రద్ధగా గమనించండి.
దాని పటిష్ఠమైన బురుజుల్ని జాగ్రత్తగా
పరిశీలించండి.
14 ఈ దేవుడు యుగయుగాలూ మనకు
దేవుడు.[i]
ఆయన ఎప్పటికీ* మనల్ని నడిపిస్తాడు.[j]

సంగీత నిర్దేశకునికి సూచన. కోరహు
కుమారుల కీర్తన.[k] శ్రావ్యగీతం.

49 సమస్త దేశాల ప్రజలారా,
ఆలకించండి.
లోకంలోని* ప్రజలారా, మీరంతా శ్రద్ధగా
వినండి.
2 సామాన్యులు, గొప్పవాళ్లు,
ధనవంతులు, పేదవాళ్లు అందరూ
వినండి.
3 నా నోరు తెలివిగల మాటల్ని
మాట్లాడుతుంది,

48:11 *అక్ష., "కూతుళ్లు." 48:13 *లేదా "కోటగోడల్ని." 48:14 *లేదా "మనం చనిపోయే దాకా" అయ్యుంటుంది. 49:1 *లేదా "వ్యవస్థలోని."

నా హృదయ ధ్యానంలో[a] అవగాహన
కనిపిస్తుంది.
4 నేను ఒక సామెత మీద మనసు
పెడతాను;
వీణతో* నా పొడుపు కథను విప్పుతాను.
5 కష్టకాలాల్లో, నన్ను పడగొట్టాలని
ప్రయత్నిస్తున్నవాళ్ల చెడ్డపనులు నన్ను
చుట్టుముట్టినప్పుడు
నేను ఎందుకు భయపడాలి?[b]
6 తమ ఆస్తిని నమ్ముకునేవాళ్లలో,[c]
తమ అపార సంపదల గురించి గొప్పలు
చెప్పుకునేవాళ్లలో[d]
7 ఏ వ్యక్తీ ఎప్పటికీ ఇంకో వ్యక్తిని
విడిపించలేడు,
అతని కోసం దేవునికి విమోచన
క్రయధనం* చెల్లించలేడు,[e]
8 (వాళ్ల ప్రాణ విమోచనా* మూల్యం ఎంత
ఎక్కువంటే
దాన్ని వాళ్లు ఎప్పటికీ చెల్లించలేరు);
9 అతను గోతిని* చూడకుండా శాశ్వత
కాలం జీవించేలా చేయలేరు.[f]
10 మూర్ఖులతో, తెలివిలేని వాళ్లతో పాటు
తెలివిగల వాళ్లు కూడా చనిపోవడం,[g]
వాళ్లు తమ ఆస్తిని వేరేవాళ్లకు వది
లిపెట్టాల్సి రావడం ప్రతీ ఒక్కరు
చూస్తుంటారు.[h]
11 తమ ఇళ్లు ఎప్పటికీ ఉండాలని,
తమ డేరాలు తరతరాలపాటు ఉండాలని
వాళ్లు లోలోపల కోరుకుంటారు.
వాళ్లు తమ భూములకు తమ పేర్లు
పెట్టుకున్నారు.
12 అయితే ఎంత ఘనత పొందినాసరే
మనిషి ఎల్లకాలం జీవించడు;[i]
అతను నశించిపోయే జంతువుల
లాంటివాడే.[j]
13 మూర్ఖులకూ, వాళ్ల వ్యర్థమైన మాటల్ని
బట్టి సంతోషిస్తూ
వాళ్లను అనుసరించే వాళ్లకూ చివరికి
జరిగేది ఇదే.[a] (సెలా)
14 వాళ్లు గొర్రెల్లా చంపబడి, సమాధిలోకి*
వెళ్తారు.
మరణం వాళ్లకు కాపరిగా ఉంటుంది;
ఉదయం నిజాయితీపరులు వాళ్లను
పరిపాలిస్తారు.[b]
వాళ్ల ఆనవాళ్లే లేకుండా పోతాయి;[c]
రాజభవనానికి బదులు సమాధి#[d]
వాళ్లకు ఇల్లుగా ఉంటుంది.[e]
15 అయితే దేవుడు నన్ను సమాధి#
గుప్పిట్లో* నుండి విడిపిస్తాడు,[f]
తన సంరక్షణలోకి తీసుకుంటాడు.
(సెలా)
16 ఒక వ్యక్తి ధనవంతుడు అయ్యాడనీ,
అతని ఇంటి వైభవం పెరిగిపోతుందనీ
భయపడకు,
17 ఎందుకంటే, చనిపోయినప్పుడు అతను
తనతోపాటు ఏమీ తీసుకెళ్లలేడు;[g]
అతని వైభవం అతనితోపాటు వెళ్లదు.[h]
18 అతను బ్రతికున్నప్పుడు తనను తాను
పొగుడుకున్నాడు.[i]
(ఎవరైనా వర్ధిల్లినప్పుడు ప్రజలు
పొగుడుతారు.)[j]
19 కానీ చివరికి అతను తన పూర్వీకుల
తరంలో చేరిపోతాడు.
వాళ్లు ఇంకెప్పుడూ వెలుగు చూడరు.
20 ఈ విషయాన్ని అర్థం చేసుకోని మనిషి
ఎంత ఘనత పొందినా[k]
అతను నశించిపోయే జంతువుల
లాంటివాడే.

ఆసాపు[l] శ్రావ్యగీతం.

**50** దేవాది దేవుడైన యెహోవా[m]
మాట్లాడాడు;
తూర్పు నుండి పడమటి వరకు*
ఆయన భూమిని పిలుస్తున్నాడు.

49:4 *ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణ లాంటిది కాదు. 49:7 *పదకోశం చూడండి. 49:8 *లేదా "విడుదల." 49:9 *లేదా "సమాధిని."

49:14 *లేదా "షియోల్‌లోకి," అంటే మానవజాతి సాధారణ సమాధిలోకి. పదకోశం చూడండి. 49:14, 15 #లేదా "షియోల్," అంటే మానవజాతి సాధారణ సమాధి. పదకోశం చూడండి. 49:15 *లేదా "బలం." 50:1 *లేదా "సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు."

**49వ అధ్యా.**
a కీర్త 143:5
b కీర్త 27:1
c ద్వితీ 8:17, 18 సామె 18:11
d యిర్మీ 9:23 1తి 6:17
e సామె 11:4 మత్త 16:26
f కీర్త 89:48
g ప్రస 2:16 రోమా 5:12
h కీర్త 39:6 సామె 11:4 సామె 23:4 ప్రస 2:18 లూకా 12:19, 20
i కీర్త 39:5 యాకో 1:11
j కీర్త 49:20

**2వ వరుస**
a లూకా 12:19, 20
b మలా 4:3
c కీర్త 39:11
d యోబు 24:19
e 1స 2:6 యోబు 7:9
f యోబు 33:28 కీర్త 16:10 కీర్త 30:3 కీర్త 86:13
g యోబు 1:21 ప్రస 5:15 1తి 6:17
h యెష 10:3
i లూకా 12:19
j సామె 14:20
k కీర్త 49:12

**50వ అధ్యా.**
l 1ది 25:1
m కీర్త 95:3

2 పరిపూర్ణ సౌందర్యంగల సీయోనులో[a]
నుండి దేవుడు ప్రకాశిస్తున్నాడు.
3 మన దేవుడు వస్తాడు, ఆయన మౌనంగా
ఉండలేడు.[b]
ఆయన ముందు దహించే అగ్ని ఉంది,[c]
ఆయన చుట్టూ గొప్ప తుఫాను
రేగుతోంది.
4 తన ప్రజలకు తీర్పు తీర్చడానికి,[d]
ఆయన పైనున్న ఆకాశాన్ని, భూమిని
సాక్షులుగా పిలుస్తున్నాడు;[e] ఆయన
ఇలా అంటున్నాడు:
5 "నా విశ్వసనీయుల్ని, అంటే
బలి ద్వారా నాతో ఒప్పందం చేసుకుం
టున్నవాళ్లను[f]
నా దగ్గరికి సమకూర్చండి."
6 ఆకాశం ఆయన నీతిని ప్రకటిస్తోంది,
ఎందుకంటే న్యాయమూర్తి దేవుడే. (సెలా)
7 "నా ప్రజలారా వినండి, నేను మాట్లాడ
బోతున్నాను;
ఇశ్రాయేలూ, నేను నీ మీద సాక్ష్యం
చెప్తాను.[g]
నేను దేవుణ్ణి, నీ దేవుణ్ణి.
8 నీ బలుల్ని బట్టో, ఎప్పుడూ నా
ఎదుట ఉండే నీ సంపూర్ణ దహన
బలుల్ని బట్టో[h]
నేను నిన్ను గద్దించడం లేదు.
9 నీ ఇంటి నుండి ఎద్దును గానీ,
నీ దొడ్ల నుండి మేకల్ని* గానీ తీసు
కోవాల్సిన అవసరం నాకు లేదు.[i]
10 ఎందుకంటే, అడవిలోని ప్రతీ జంతువు,
వేలాది పర్వతాల మీదున్న
పశువులు నావే.[j]
11 పర్వతాల్లోని ప్రతీ పక్షి నాకు తెలుసు;[k]
మైదానంలో ఉన్న లెక్కలేనన్ని
జంతువులు నావే.
12 ఒకవేళ నాకు ఆకలేస్తే, నేను నీతో
చెప్పను,
ఎందుకంటే భూమి, దాని మీదున్న
ప్రతీది నాదే.[l]
13 నేను ఎద్దుల మాంసం తింటానా?
మేకల రక్తం తాగుతానా?[a]
14 దేవునికి బలిగా కృతజ్ఞతలు అర్పించు,[b]
సర్వోన్నతునికి నీ మొక్కుబళ్లు చెల్లించు;[c]
15 కష్టకాలంలో నాకు మొరపెట్టు.[d]
నేను నిన్ను రక్షిస్తాను, నువ్వు నన్ను
మహిమపరుస్తావు."[e]
16 కానీ దుష్టుడితో దేవుడు ఇలా అంటాడు:
"నా నియమాల్ని తెలియజేయడానికి,[f]
నా ఒప్పందం గురించి మాట్లాడడానికి
నీకేం హక్కు ఉంది?[g]
17 ఎందుకంటే, క్రమశిక్షణ* నీకు అసహ్యం,
నువ్వు నా మాటల్ని నిర్లక్ష్యం చేస్తూ
ఉంటావు.#[h]
18 దొంగ కనబడినప్పుడు నువ్వు అతన్ని
ఆమోదిస్తావు,*[i]
వ్యభిచారులతో సహవాసం చేస్తావు.
19 నీ నోటితో చెడ్డవాటిని వ్యాప్తి చేస్తావు,
నీ నాలుకతో మోసం చేస్తూ ఉంటావు.[j]
20 నువ్వు కూర్చుని నీ సహోదరునికి
వ్యతిరేకంగా మాట్లాడతావు;[k]
నీ సొంత సహోదరుని తప్పులు బయట
పెడతావు.*
21 నువ్వు వీటిని చేసినప్పుడు నేను
మౌనంగా ఉన్నాను,
కాబట్టి నేనూ నీలాంటివాణ్ణే అని నువ్వు
అనుకున్నావు.
కానీ ఇప్పుడు నేను నిన్ను గద్దిస్తాను,
నీ మీద నాకున్న వ్యాజ్యాన్ని చెప్తాను.[l]
22 దేవుణ్ణి మర్చిపోయేవాళ్లారా,[m] దయచేసి
దీని గురించి ఆలోచించండి,
లేకపోతే నేను మిమ్మల్ని ముక్కలుముక్క
లుగా చీల్చేస్తాను, మిమ్మల్ని రక్షించే
వాళ్లెవ్వరూ ఉండరు.
23 కృతజ్ఞతల్ని బలిగా అర్పించేవాళ్లు నన్ను
మహిమపరుస్తున్నారు,[n]

50:9 *అక్ష., "మేకపోతుల్ని."

50:17 *లేదా "ఉపదేశం." #అక్ష., "నీ వెనక్కి తోసేస్తూ ఉంటావు." 50:18 *లేదా "అతనితో చేర తావు" అయ్యుంటుంది. 50:20 *లేదా "పేరు పాడు చేస్తావు."

**50వ అధ్యా.**
a కీర్త 48:2; విలా 2:15
b యెష 65:6
c దాని 7:9, 10; హెబ్రీ 12:29
d మీకా 6:2
e ద్వితీ 30:19; యెష 1:2
f నిర్గ 24:8
g నెహె 9:30
h 1స 15:22; యెష 1:11; హోషే 6:6
i మీకా 6:7
j 1ది 29:14; అపొ 17:24
k యోబు 38:41
l ద్వితీ 10:14; 1కొ 10:26

**2వ వరుస**
a మీకా 6:6-8
b కీర్త 69:30, 31; సామె 21:3; హెబ్రీ 13:15
c ద్వితీ 23:21; కీర్త 76:11; ప్రస 5:4
d 2ది 33:12, 13; కీర్త 91:15
e కీర్త 22:21-23; కీర్త 50:23
f యిర్మీ 7:4; మత్త 7:22, 23; రోమా 2:21
g ద్వితీ 31:20; హెబ్రీ 8:9
h నెహె 9:26; యెష 5:24
i యెష 5:22, 23
j యిర్మీ 9:5
k లేవీ 19:16
l కీర్త 50:4; ప్రస 12:14
m కీర్త 9:17; యిర్మీ 2:32; హోషే 4:6
n 1థె 5:18; హెబ్రీ 13:15

సరైన మార్గంలో స్థిరంగా నడిచేవాళ్లు,
దేవుని రక్షణను చూస్తారు.”[a]

సంగీత నిర్దేశకునికి సూచన. దావీదు శ్రావ్యగీతం. దావీదు బత్షెబతో[b] వ్యభిచారం చేసిన తర్వాత నాతాను ప్రవక్త అతని దగ్గరికి వచ్చినప్పటిది.

## 51

దేవా, నీ విశ్వసనీయ ప్రేమను బట్టి
నా మీద దయ చూపించు.[c]
నీ గొప్ప కరుణను బట్టి నా అపరాధాల్ని
తుడిచేయి.[d]
2 నా తప్పును పూర్తిగా కడిగేయి,[e]
నా పాపం పోయేలా నన్ను
శుభ్రం చేయి.[f]
3 నా అపరాధాలు నాకు బాగా
తెలుసు,
నా పాపం ఎప్పుడూ నా ఎదుటే* ఉంది.[g]
4 నీకు వ్యతిరేకంగా, ముఖ్యంగా నీకు
వ్యతిరేకంగా నేను పాపం చేశాను;[h]
నీ దృష్టికి చెడ్డపని చేశాను.[i]
కాబట్టి నువ్వు మాట్లాడేటప్పుడు
నీతిమంతునిగా ఉంటావు,
తీర్పు తీర్చేటప్పుడు న్యాయవంతునిగా
ఉంటావు.[j]
5 నేను పుట్టడమే దోషంతో పుట్టాను,
పాపంలోనే నా తల్లి నన్ను గర్భం
ధరించింది.*[k]
6 నువ్వు అంతరంగంలోని సత్యాన్ని చూసి
సంతోషిస్తావు;[l]
నా హృదయానికి నిజమైన తెలివిని
నేర్పించు.
7 నేను పవిత్రుణ్ణి అయ్యేలా హిస్సోపుతో
నా పాపాన్ని శుద్ధి చేయి,[m]
మంచుకన్నా తెల్లగా అయ్యేలా నన్ను
కడుగు.
8 నువ్వు నలగ్గొట్టిన ఎముకలు
సంతోషించేలా,[n]
ఆనంద ధ్వనుల్ని, ఉల్లాస ధ్వనుల్ని నాకు
వినిపించు.
9 నా పాపాల నుండి నీ ముఖాన్ని పక్కకు
తిప్పుకో,[a]
నా తప్పులన్నిటినీ తుడిచేయి.[b]
10 దేవా, నాలో పవిత్ర హృదయాన్ని
కలిగించు,
స్థిరంగా ఉండే కొత్త మనోవైఖరిని
నాకు ఇవ్వు.[c]
11 నీ సన్నిధి నుండి నన్ను త్రోసివేయకు;
నీ పవిత్రశక్తిని నా నుండి తీసేయకు.
12 నీ రక్షణవల్ల వచ్చే ఆనందాన్ని మళ్లీ
నాలో కలగజేయి;
నీకు లోబడాలనే కోరికను నాలో రేపు.
13 అప్పుడు, పాపులు నీ దగ్గరికి
తిరిగొచ్చేలా,
అపరాధాలు చేసేవాళ్లకు నీ మార్గాల్ని
బోధిస్తాను.[d]
14 దేవా, నా రక్షకుడివైన దేవా,[e]
నా నాలుక సంతోషంగా నీ నీతిని
ప్రకటించేలా,[f]
రక్తాపరాధం నుండి నన్ను కాపాడు.
15 యెహోవా, నా నోరు నిన్ను స్తుతించేలా[g]
నా పెదాలు తెరువు.
16 నువ్వు బలిని కోరుకోవు, లేదంటే నేను
ఇచ్చేవాణ్ణే;[h]
సంపూర్ణ దహనబలి నిన్ను
సంతోషపెట్టదు.[i]
17 విరిగిన మనస్సే దేవునికి ఇష్టమైన బలి;
దేవా, విరిగి నలిగిన హృదయాన్ని
నువ్వు తిరస్కరించవు.*[j]
18 నీ దయతో సీయోనుకు మేలు చేయి;
యెరూషలేము ప్రాకారాల్ని
పటిష్ఠం చేయి.
19 అప్పుడు నీతిమంతులు అర్పించే బలుల్ని,
దహనబలుల్ని, సంపూర్ణ బలుల్ని చూసి
నువ్వు సంతోషిస్తావు;
నీ బలిపీఠం మీద ఎద్దులు అర్పించ
బడతాయి.

---

51:3 *లేదా “నా మనసులోనే.” 51:5 *లేదా “నా తల్లి నన్ను గర్భం ధరించిన క్షణం నుండే నేను పాపిని.”

51:17 *లేదా “చిదరించుకోవు.”

---

**50వ అధ్యా.**
a మీకా 6:8

**51వ అధ్యా.**
b 2స 11:3
c సం 14:18
d సామె 28:13 యెష 43:25
e యెష 1:18 1కొ 6:11
f హెబ్రీ 9:13, 14 1యో 1:7
g కీర్త 32:5
h ఆది 39:9
i 2స 12:9
j రోమా 3:4
k రోమా 5:12
l 1స 16:7 1ది 29:17
m లేవీ 14:3, 4 హెబ్రీ 9:13, 14
n కీర్త 38:3 యెష 57:15

**2వ వరుస**
a కీర్త 103:12 యెష 38:17
b మీకా 7:19
c ఎఫె 4:23
d అపొ 2:38
e ప్రక 7:10
f కీర్త 59:16 దాని 9:7
g కీర్త 34:1 హెబ్రీ 13:15
h సామె 21:3
i 1స 15:22 కీర్త 40:6
j 2రా 22:18, 19 2ది 33:13 యెష 57:15 లూకా 15:22-24 లూకా 18:13, 14

సంగీత నిర్దేశకునికి సూచన. మాస్కిల్.*
దావీదు కీర్తన. దావీదు అహీమెలెకు ఇంటికి
వచ్చాడని ఎదోమీయుడైన దోయేగు సౌలు
దగ్గరికి వచ్చి చెప్పినప్పటిది.[a]

52 బలవంతుడా, నీ చెడ్డపనుల
గురించి నువ్వెందుకు గొప్పలు
చెప్పుకుంటున్నావు?[b]
దేవుని విశ్వసనీయ ప్రేమ శాశ్వతంగా
ఉంటుంది.[c]
2 మంగలికత్తి లాంటి పదునైన నీ నాలుక,[d]
కీడు చేయాలని పన్నాగాలు పన్నుతూ,
మోసకరంగా పనిచేస్తోంది.[e]
3 మంచి కన్నా చెడు అంటేనే నీకు ఇష్టం,
నిజం చెప్పడం కన్నా అబద్ధం చెప్పడమే
నీకు ఇష్టం. (సెలా)
4 మోసకరమైన నాలుకా!
గాయపర్చే ప్రతీ మాటను నువ్వు
ప్రేమిస్తావు.
5 అందుకే దేవుడు నిన్ను శాశ్వతంగా
కూలగొడతాడు;[f]
నిన్ను పట్టుకొని నీ గుడారంలో నుండి
లాగేస్తాడు;[g]
సజీవుల దేశం నుండి వేళ్లతోసహా నిన్ను
పెకిలించేస్తాడు.[h] (సెలా)
6 నీతిమంతులు దాన్ని చూసి, సంభ్ర
మాశ్చర్యాల్లో మునిగిపోతారు,[i]
అతన్ని చూసి నవ్వుతారు.[j] వాళ్లిలా
అంటారు:
7 “ఇదిగో! ఈ మనిషి దేవుణ్ణి ఆశ్రయంగా*
చేసుకోకుండా,[k]
తన గొప్ప సంపదల్ని నమ్ముకున్నాడు,[l]
తన పన్నాగాల# మీద ఆధారపడ్డాడు.”△
8 కానీ నేను దేవుని మందిరంలో పచ్చని
ఒలీవ చెట్టులా ఉంటాను;
దేవుని విశ్వసనీయ ప్రేమ మీదే ఎప్పటికీ
నమ్మకం పెట్టుకుంటాను.[m]
9 నువ్వు చర్య తీసుకున్నావు కాబట్టి, నిన్ను
ఎప్పటికీ స్తుతిస్తాను;[a]
నీ విశ్వసనీయుల ముందు
నీ పేరుమీద ఆశపెట్టుకుంటాను,[b]
ఎందుకంటే అది మంచిది.

సంగీత నిర్దేశకునికి సూచన; మాహలతు* అనే
శైలిలో పాడాలి. మాస్కిల్.* దావీదు కీర్తన.

53 “యెహోవా లేడు” అని
మూర్ఖులు* తమ హృదయంలో
అనుకుంటారు.[c]
వాళ్ల అవినీతి పనులు చెడ్డగా,
అసహ్యంగా ఉంటాయి;
మంచి చేసేవాళ్లు ఎవ్వరూ లేరు.[d]
2 అయితే లోతైన అవగాహన ఉన్నవాళ్లు,
యెహోవాను వెతుకుతున్నవాళ్లు[e]
ఎవరైనా ఉన్నారేమోనని
దేవుడు పరలోకం నుండి మనుషుల్ని
చూస్తున్నాడు.[f]
3 వాళ్లంతా దారితప్పారు;
అందరూ చెడిపోయారు.
మంచి చేసేవాళ్లు ఎవ్వరూ లేరు,
కనీసం ఒక్కడు కూడా లేడు.[g]
4 తప్పుచేసే వాళ్లెవ్వరికీ
అర్థం కావడం లేదా?
రొట్టెను తింటున్నట్టు వాళ్లు నా ప్రజల్ని
మింగేస్తున్నారు.
వాళ్లు యెహోవాకు ప్రార్థన చేయరు.[h]
5 కానీ వాళ్లు తీవ్రంగా భయపడతారు,
ముందెన్నడూ లేనంతగా
భయపడతారు,#
ఎందుకంటే, నీ మీద దాడి చేసేవాళ్ల#
ఎముకల్ని దేవుడు చెదరగొడతాడు.
నువ్వు వాళ్లను సిగ్గుపడేలా చేస్తావు,
ఎందుకంటే యెహోవా వాళ్లను తిరస్క
రించాడు.
6 సీయోను[i] నుండి ఇశ్రాయేలుకు రక్షణ
రావాలి!

52:పైవిలాసం; 53:పైవిలాసం *పదకోశం చూడండి. 52:7 *లేదా “కోటగా.” #అక్ష., “తాను కలగజేసే కష్టాల.” △లేదా “ఆశ్రయించాడు.”

53:1 *లేదా “తెలివితక్కువవాళ్లు.” 53:5 #లేదా “భయపడాల్సిందేమీ లేని చోట భయపడతారు” అయ్యుంటుంది. *అక్ష., “నిన్ను ముట్టడించేవాళ్ల.”

52వ అధ్యా.
a 1స 22:9
b 1స 21:7
కీర్త 94:3, 4
c కీర్త 103:17
d కీర్త 57:4
కీర్త 59:7
e 1స 22:9, 18
కీర్త 109:2
f సామె 12:19
సామె 19:9
g కీర్త 37:9
h సామె 2:22
i కీర్త 37:34
j కీర్త 58:10
k యిర్మీ 17:5
l కీర్త 49:6, 7
సామె 11:28
m కీర్త 13:5
కీర్త 147:11

2వ వరుస
a కీర్త 50:15
b కీర్త 27:14
కీర్త 123:2
సామె 18:10

53వ అధ్యా.
c కీర్త 10:4
రోమా 1:21
d కీర్త 14:1-7
రోమా 3:10
e 1ది 28:9
2ది 15:2
2ది 19:1, 3
యెష 55:6
1పే 3:12
f కీర్త 11:4
కీర్త 33:13-15
యిర్మీ 16:17
యిర్మీ 23:24
g ప్రస 7:20
రోమా 3:12
h యోబు 21:7, 14
i యెష 12:6

బందీలుగా ఉన్న తన ప్రజల్ని యెహోవా
మళ్లీ సమకూర్చినప్పుడు,
యాకోబు సంతోషించాలి, ఇశ్రాయేలు
ఉల్లసించాలి.

సంగీత నిర్దేశకునికి సూచన; తంతివాద్యాలతో పాడాలి. మాస్కిల్.* దావీదు కీర్తన. జీఫువాళ్లు సౌలు దగ్గరికి వచ్చి, "దావీదు మా మధ్య దాక్కున్నాడు" అని చెప్పినప్పటిది.[a]

**54** దేవా, నీ పేరును బట్టి నన్ను
రక్షించు,[b]
నీ శక్తితో నన్ను సమర్థించు.*[c]
2 దేవా, నా ప్రార్థన విను;[d]
నా నోటి మాటలు ఆలకించు.
3 పరాయివాళ్లు నా మీదికి లేస్తున్నారు,
క్రూరులు నా ప్రాణం తీయాలని
చూస్తున్నారు.[e]
వాళ్లకు దేవుడంటే లెక్కలేదు.*[f] (సెలా)
4 ఇదిగో! దేవుడే నా సహాయకుడు;[g]
నాకు సహాయం చేసేవాళ్లకు యెహోవా
తోడుగా ఉంటాడు.
5 నా శత్రువులు చేసే కీడును ఆయన వాళ్ల
మీదికే రప్పిస్తాడు;[h]
నువ్వు నమ్మకమైనవాడివి కాబట్టి
వాళ్లను నాశనం చేయి.[i]
6 నేను ఇష్టంగా నీకు బలులు అర్పిస్తాను.[j]
యెహోవా, నేను నీ పేరును స్తుతిస్తాను.
ఎందుకంటే, అది మంచిది.[k]
7 ప్రతీ కష్టం నుండి నువ్వు నన్ను రక్షిస్తావు,[l]
నా శత్రువుల పతనాన్ని నేను కళ్లారా
చూస్తాను.[m]

సంగీత నిర్దేశకునికి సూచన; తంతివాద్యాలతో పాడాలి. మాస్కిల్.* దావీదు కీర్తన.

**55** దేవా, నా ప్రార్థన విను,[n]
కరుణ చూపించమని నేను చేస్తున్న
విన్నపాన్ని నిర్లక్ష్యం చేయకు.*[o]
2 నా ప్రార్థన విని నాకు జవాబివ్వు.[a]
ఆందోళన వల్ల నాకు మనశ్శాంతి
కరువైంది,[b]
నేను ఎంతో కలవరపడుతున్నాను,
3 శత్రువు మాటల వల్ల,
దుష్టుని ఒత్తిడి వల్ల నేను వేదన
పడుతున్నాను.
వాళ్లు నా మీద కష్టాల్ని కుమ్మరి
స్తున్నారు,
కోపంతో నా మీద పగ పెంచుకుం
టున్నారు.[c]
4 నా హృదయం ఆందోళనగా ఉంది,[d]
మరణ భయం నన్ను ఉక్కిరిబిక్కిరి
చేస్తోంది.[e]
5 నేను భయంతో కంపిస్తున్నాను,
తీవ్రమైన భయంతో వణికిపోతున్నాను.
6 నేను ఇలా అంటూ ఉన్నాను: "నాకు
పావురంలా రెక్కలుంటే,
ఎగిరిపోయి సురక్షితమైన చోట
నివసించేవాణ్ణి.
7 దూరంగా ఎగిరిపోయి,[f]
ఎడారిలో నివాసం ఉండేవాణ్ణి.[g] (సెలా)
8 పెనుగాలి నుండి, తుఫాను నుండి తప్పిం
చుకుని,
సురక్షితమైన స్థలానికి పారిపోయేవాణ్ణి."
9 యెహోవా, వాళ్లను గందరగోళంలో
పడేసి వాళ్ల ఆలోచనల్ని*
తారుమారు చేయి,[h]
ఎందుకంటే నగరంలో దౌర్జన్యం,
గొడవలు నాకు కనిపించాయి.
10 అవి పగలూరాత్రీ దాని ప్రాకారాల మీద
తిరుగుతున్నాయి;
నగరం ద్వేషంతో, కష్టాలతో నిండిపో
యింది.[i]
11 దాని మధ్యలో నాశనం ఉంది;
అణచివేత, మోసం దాని సంతవీధిని
ఎప్పుడూ విడిచివెళ్లవు.[j]

---

**54:పైవిలాసం; 55:పైవిలాసం** *పదకోశం చూడండి. **54:1** *లేదా "నా వ్యాజ్యం వాదించు." **54:3** *లేదా "వాళ్లు దేవుణ్ణి తమ ముందు ఉంచుకోరు." **55:1** *లేదా "సహాయం కోసం నేను మొర పెట్టినప్పుడు నీ ముఖం చాటేయకు."

**55:9** *లేదా "భాషను."

**54వ అధ్యా.**
a 1స 23:19; 1స 26:1
b కీర్త 20:1; కీర్త 79:9; సామె 18:10
c కీర్త 43:1
d కీర్త 13:3; కీర్త 65:2
e కీర్త 22:16; కీర్త 59:3
f కీర్త 36:1
g 1ది 12:18; హెబ్రీ 13:6
h రోమా 12:19
i కీర్త 143:12
j కీర్త 50:14; హెబ్రీ 13:15
k కీర్త 7:17; కీర్త 52:9
l 2స 4:9; కీర్త 34:19; కీర్త 37:39
m కీర్త 37:34; కీర్త 59:10

**55వ అధ్యా.**
n 1పే 3:12
o కీర్త 28:2; కీర్త 143:7

**2వ వరుస**
a కీర్త 17:1
b యెష 38:14
c 2స 16:5-7
d కీర్త 69:29
e కీర్త 18:4; కీర్త 116:3; యెష 38:10
f 2స 15:14
g 1స 23:14
h 2స 15:31; 2స 17:7
i 2స 17:1
j కీర్త 109:2

12 నన్ను దూషిస్తున్నవాడు నా శత్రువు
అయ్యుంటే,[a]
నేను దాన్ని భరించేవాణ్ణి.
నా మీదికి లేచినవాడు నా విరోధి
అయ్యుంటే,
నేను అతనికి కనిపించకుండా
దాక్కునేవాణ్ణి.
13 కానీ నాలాంటి వాడివీ*[b] నా దగ్గరి
స్నేహితుడివీ
నాకు బాగా తెలిసినవాడివీ అయిన
నువ్వే ఆ పని చేశావు.[c]
14 మనం మధురమైన స్నేహాన్ని ఆస్వాదించే
వాళ్లం;
జనసమూహంతో పాటు దేవుని మందిరం
లోకి నడిచి వెళ్లేవాళ్లం.
15 నాశనం నా శత్రువుల్ని తరిమి
పట్టుకోవాలి![d]
వాళ్లు ప్రాణాలతోనే సమాధిలోకి*
దిగిపోవాలి;
ఎందుకంటే వాళ్ల నివాసాల్లో, వాళ్ల
హృదయాల్లో చెడు ఉంది.
16 నేనైతే దేవునికి మొరపెట్టుకుంటాను,
యెహోవా నన్ను కాపాడతాడు.[e]
17 సాయంకాలం, ఉదయం, మధ్యాహ్నం
నేను బాధతో మూల్గుతున్నాను,[f]
ఆయన నా స్వరం వింటాడు.[g]
18 నాతో పోరాడుతున్న వాళ్ల నుండి నన్ను
రక్షించి,* నాకు ప్రశాంతతను దయ
చేస్తాడు,
ఎందుకంటే చాలామంది నా మీదికి
వస్తున్నారు.[h]
19 పూర్వకాలం నుండి సింహాసనం మీద
కూర్చున్న దేవుడు[i]
నా మొర విని, వాళ్ల మీద చర్య
తీసుకుంటాడు.[j] (సెలా)
వాళ్లు మారడానికి ఇష్టపడరు,
వాళ్లకు దేవుడంటే భయం లేదు.[a]
20 అతను* తన స్నేహితుల మీద దాడి
చేశాడు;[b]
తన ఒప్పందాన్ని మీరాడు.[c]
21 అతని మాటలు వెన్న కన్నా మెత్తగా
ఉంటాయి,[d]
కానీ అతని హృదయం కలహంతో
నిండిపోయింది.
అతని మాటలు నూనె కన్నా నునుపుగా
ఉంటాయి,
కానీ అవి పదునైన కత్తులు.[e]
22 నీ భారం యెహోవా మీద వేయి,[f]
ఆయనే నిన్ను ఆదుకుంటాడు.[g]
నీతిమంతుల్ని ఆయన ఎన్నడూ పడిపో
నివ్వడు.*[h]
23 కానీ దేవా, నువ్వు దుష్టుల్ని లోతైన
గోతిలో పడేస్తావు.[i]
రక్తపాతం సృష్టించినవాళ్లు, మోసగాళ్లు
సగం కాలం కూడా బ్రతకరు.[j]
నేనైతే నీ మీదే నమ్మకం పెట్టుకుంటాను.

సంగీత నిర్దేశకునికి సూచన; "దూరంలో మౌనంగా ఉన్న పావురం" అనే రాగంలో పాడాలి. దావీదు కీర్తన. మిక్తాము.* ఫిలిష్తీయులు గాతులో దావీదును పట్టుకున్నప్పటిది.[k]

**56** దేవా, నా మీద దయ చూపించు,
మనుషులు నా మీద దాడి
చేస్తున్నారు.
వాళ్లు రోజంతా నాతో పోరాడుతూ,
నన్ను అణచివేస్తున్నారు.
2 రోజంతా నా శత్రువులు నా మీద
దాడిచేస్తూ ఉన్నారు;
అహంకారంతో చాలామంది నాతో
పోరాడుతున్నారు.
3 నాకు భయం వేసినప్పుడు,[l] నేను నీ మీద
నమ్మకం పెట్టుకుంటాను.[m]

**55వ అధ్యా.**
a కీర్త 41:9; మత్త 26:21; యోహా 13:18
b 2స 15:12; 2స 16:23
c లూకా 22:21; లూకా 22:48
d 2స 17:23; 2స 18:14; కీర్త 109:15; మత్త 27:3, 5; అపొ 1:16, 18
e కీర్త 91:15
f కీర్త 119:147; దాని 6:10
g కీర్త 5:3
h 2ది 32:7; కీర్త 3:6
i ద్వితీ 33:27; కీర్త 90:2
j కీర్త 143:12

**2వ వరుస**
a కీర్త 36:1
b 2స 15:12
c 2స 5:3; ప్రస 8:2
d 2స 16:23
e కీర్త 28:3; కీర్త 62:4
f కీర్త 43:5; 1పే 5:6, 7
g కీర్త 37:5; కీర్త 68:19; ఫిలి 4:6, 7
h కీర్త 37:23, 24; కీర్త 62:2; కీర్త 121:3
i కీర్త 55:15
j కీర్త 5:6; సామె 10:27

**56వ అధ్యా.**
k 1స 21:10
l 1స 21:12
m కీర్త 18:2

**55:13** *లేదా "నాతో సమానుడివీ." **55:15** *లేదా "షియోల్‌లోకి," అంటే మానవజాతి సాధారణ సమాధిలోకి. పదకోశం చూడండి. **55:18** *అక్ష., "విడిపించి."

**55:20** *అంటే, 13, 14 వచనాల్లోని ఒకప్పటి స్నేహితుడు. **55:22** *లేదా "తడబడనివ్వడు." **56:పైవిలాసం** *పదకోశం చూడండి.

4 నేను దేవుణ్ణి నమ్ముకున్నాను, ఆయన
వాక్యాన్ని స్తుతిస్తాను;
నేను దేవుని మీద నమ్మకం పెట్టుకు
న్నాను, నేను భయపడను.
మనిషి నన్నేమి చేయగలడు?[a]
5 రోజంతా వాళ్లు నాకు సమస్యలు
సృష్టిస్తున్నారు;
నాకు హాని చేయాలని మాత్రమే
ఆలోచిస్తున్నారు.[b]
6 నా మీద దాడిచేయడానికి పొంచి
ఉన్నారు;
నా ప్రాణం తీయాలని[c]
నా ప్రతీ అడుగును గమనిస్తున్నారు.[d]
7 వాళ్ల దుష్టత్వాన్ని బట్టి వాళ్లను
తిరస్కరించు.
దేవా, నీ కోపంతో దేశాల్ని శిక్షించు.[e]
8 నేను పారిపోయి ఎక్కడెక్కడ తిరుగు
తున్నానో నువ్వు చూస్తున్నావు.[f]
దయచేసి నా కన్నీళ్లను నీ తోలుసంచిలో
ఉంచు.[g]
అవి నీ పుస్తకంలో రాసివున్నాయి.[h]
9 సహాయం కోసం నేను మొరపెట్టే రోజున
నా శత్రువులు పారిపోతారు.
దేవుడు నా వైపు ఉన్నాడని నేను బలంగా
నమ్ముతున్నాను.[i]
10 నేను దేవుణ్ణి నమ్ముకున్నాను, ఆయన
వాక్యాన్ని స్తుతిస్తాను;
నేను యెహోవాను నమ్ముకున్నాను,
ఆయన వాక్యాన్ని స్తుతిస్తాను.
11 నేను దేవుని మీద నమ్మకం పెట్టు
కున్నాను, నేను భయపడను.[j]
మనిషి నన్నేమి చేయగలడు?[k]
12 దేవా, నేను నీకు చేసుకున్న మొక్కుబడు
లకు కట్టుబడివున్నాను;[l]
నీకు కృతజ్ఞతార్పణలు అర్పిస్తాను.[m]
13 ఎందుకంటే, నేను బ్రతికుండి దేవుణ్ణి
సేవించేలా,*[n]
మరణం నుండి నువ్వు నన్ను రక్షించావు,[o]
నా పాదాలు తడబడకుండా కాపాడావు.[p]

56:13 * అక్ష., “దేవుని ముందు నడిచేలా.”

**56వ అధ్యా.**
a కీర్త 27:1 కీర్త 56:10, 11 రోమా 8:31 హెబ్రీ 13:6
b యిర్మీ 18:18
c కీర్త 71:10
d లూకా 20:20
e యిర్మీ 18:23
f 1స 27:1
g కీర్త 39:12
h మలా 3:16
i రోమా 8:31
j కీర్త 27:1
k యెష 51:7, 12
l సం 30:2 ప్రస 5:4
m కీర్త 50:23
n యోబు 33:29, 30
o 2కొ 1:10
p కీర్త 94:18 కీర్త 116:8

**2వ వరుస**

**57వ అధ్యా.**
a 1స 22:1 1స 24:3 కీర్త 142: పైవిలాసం
b కీర్త 18:2
c రూతు 2:12 కీర్త 17:8
d కీర్త 144:7 అపొ 12:11
e కీర్త 40:11
f కీర్త 22:13 కీర్త 35:17
g కీర్త 52:2 కీర్త 64:3 సామె 25:18
h కీర్త 57:11 కీర్త 108:5
i కీర్త 35:7
j కీర్త 42:6
k 1స 24:4 సామె 26:27
l కీర్త 112:7

సంగీత నిర్దేశకునికి సూచన; “నాశనం చేయకు” అనే రాగంలో పాడాలి. దావీదు కీర్తన. మిక్తాము.* దావీదు సౌలు నుండి పారిపోయి గుహలో దాక్కున్నప్పటిది.[a]

57 దేవా, నా మీద దయ చూపించు,
నా మీద అనుగ్రహం చూపించు,
నిన్నే నేను ఆశ్రయంగా చేసుకుం
టున్నాను,[b]
కష్టాలు తీరిపోయేవరకు నీ రెక్కల
చాటున దాక్కుంటాను.[c]
2 సర్వోన్నతుడైన దేవునికి,
నా కష్టాలు తీర్చే సత్యదేవునికి నేను
మొరపెట్టుకుంటున్నాను.
3 పరలోకం నుండి ఆయన నాకు
సహాయం చేస్తాడు, నన్ను
కాపాడతాడు.[d]
నా మీద దాడిచేసేవాళ్లను అయోమ
యంలో పడేస్తాడు. (సెలా)
దేవుడు తన విశ్వసనీయ ప్రేమను,
నమ్మకత్వాన్ని చూపిస్తాడు.[e]
4 సింహాలు నన్ను చుట్టుముట్టాయి;[f]
నన్ను మింగేయాలని చూస్తున్నవాళ్ల
మధ్య నేను పడుకోవాల్సి వస్తోంది,
వాళ్ల పళ్లు ఈటెలు, బాణాలు;
వాళ్ల నాలుక పదునైన కత్తి.[g]
5 దేవా, నువ్వు ఆకాశానికి పైగా హెచ్చించ
బడాలి;
నీ మహిమ భూమంతా నిండిపోవాలి.[h]
6 నా పాదాలు చిక్కుకునేలా వాళ్లు వల
పన్నారు;[i]
వేదనతో నా ప్రాణం కృంగిపోయింది.[j]
వాళ్లు నా దారిలో గుంట తవ్వారు,
అందులో వాళ్లే పడిపోయారు.[k] (సెలా)
7 దేవా, నా హృదయం స్థిరంగా ఉంది,[l]
నా హృదయం స్థిరంగా ఉంది.
నేను పాట పాడతాను, సంగీతం
వాయిస్తాను.

57:పైవిలాసం * పదకోశం చూడండి.

8 నా అంతరంగమా,* మేలుకో.
తంతివాద్యమా, మేలుకో; వీణా,#
నువ్వు కూడా మేలుకో.
నేను వేకువను నిద్ర లేపుతాను.[a]
9 యెహోవా, దేశదేశాల ప్రజల మధ్య
నిన్ను స్తుతిస్తాను;[b]
దేశాల మధ్య నిన్ను స్తుతిస్తూ పాటలు
పాడతాను.*[c]
10 ఎందుకంటే నీ విశ్వసనీయ ప్రేమ
గొప్పది, అది ఆకాశమంత
ఉన్నతమైనది,[d]
నీ నమ్మకత్వం మేఘాల్ని తాకుతుంది.
11 దేవా, నువ్వు ఆకాశానికి పైగా హెచ్చించ
బడాలి;
నీ మహిమ భూమంతా నిండిపోవాలి.[e]

సంగీత నిర్దేశకునికి సూచన; "నాశనం చేయకు" అనే రాగంలో పాడాలి. దావీదు కీర్తన. మిక్తాము.*

**58** మనుషులారా, మీరు మౌనంగా
ఉంటూ నీతి గురించి ఎలా
మాట్లాడగలరు?[f]
నిజాయితీగా ఎలా తీర్పు తీర్చగలరు?[g]
2 మీరు మీ హృదయంలో అవినీతిని పెంచి
పోషిస్తున్నారు,[h]
మీ చేతులు దేశాన్ని దౌర్జన్యంతో
నింపేశాయి.[i]
3 దుష్టులు పుట్టినప్పటి* నుండే దారి
తప్పుతారు;#
వాళ్లు పుట్టుకతోనే తప్పుదారిలో వెళ్తారు,
అబద్ధాలాడతారు.
4 వాళ్ల మాటలు పాము విషం లాంటివి;[j]
చెవులు మూసుకున్న తాచుపాములా
వాళ్లు చెవిటివాళ్లు.
5 పాములోడు ఎంత నేర్పుగా మంత్రం
వేసినా,
అది అతని స్వరం వినదు.

57:8 *అక్ష., "మహిమా." #ఇది ప్రాచీనకాల తంతి వాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు. 57:9 *లేదా "సంగీతం వాయిస్తాను." 58:సైవిలాసం; 59:సైవిలాసం *పదకోశం చూడండి. 58:3 *అక్ష., "గర్భంలో ఉన్నప్పటి." #లేదా "అవినీతిపరులుగా ఉంటారు."

57వ అధ్యా.
a కీర్త 108:2-5
b కీర్త 9:11; కీర్త 145:11, 12
c రోమా 15:9
d కీర్త 36:5; కీర్త 103:11
e కీర్త 8:1; కీర్త 57:5; కీర్త 108:5

58వ అధ్యా.
f 2ది 19:6
g కీర్త 82:2
h ప్రస 3:16; మీకా 3:9
i ప్రస 5:8; యెష 10:1, 2
j కీర్త 140:3; యాకో 3:8

2వ వరుస
a సామె 10:25; యిర్మీ 23:19
b కీర్త 52:5, 6; కీర్త 64:10; యెహె 25:17; ప్రక 18:20
c సామె 21:18
d యెష 3:10
e కీర్త 9:16; కీర్త 98:9

59వ అధ్యా.
f 1స 19:11
g 1స 19:12; కీర్త 18:48; కీర్త 71:4
h కీర్త 12:5; కీర్త 91:14
i 1స 19:1; కీర్త 10:9; కీర్త 71:10
j 1స 24:11; 1స 26:18; కీర్త 69:4

6 దేవా, వాళ్ల పళ్లు రాలగొట్టు!
యెహోవా, ఈ కొదమ సింహాల దవడలు
విరగ్గొట్టు!
7 పారే నీళ్లలా వాళ్లు కనబడకుండా
పోవాలి.
ఆయన తన విల్లును వంచి, తన
బాణాలతో వాళ్లను పడగొట్టాలి.
8 వాళ్లు, వెళ్తూవెళ్తూ కరిగిపోయే నత్తలా
ఉండాలి;
గర్భంలోనే చనిపోయి ఎప్పుడూ
సూర్యుణ్ణి చూడని బిడ్డలా ఉండాలి.
9 ముళ్లకంపల సెగ మీ వంటపాత్రలకు
తగలకముందే,
ఆయన పచ్చి కట్టెల్ని, మండే కట్టెల్ని
పెనుగాలి ఊడ్చేసినట్టు ఊడ్చేస్తాడు.[a]
10 దేవుడు దుష్టుల మీద పగ తీర్చుకోవడం
చూసి నీతిమంతులు సంతోషిస్తారు;[b]
నీతిమంతుల పాదాలు వాళ్ల రక్తంతో
తడుస్తాయి.[c]
11 అప్పుడు ప్రజలు ఇలా అంటారు:
"నీతిమంతులు ఖచ్చితంగా ప్రతిఫలం
పొందుతారు.[d]
నిజంగా లోకానికి తీర్పు తీర్చే దేవుడు
ఉన్నాడు."[e]

సంగీత నిర్దేశకునికి సూచన; "నాశనం చేయకు" అనే రాగంలో పాడాలి. దావీదు కీర్తన. మిక్తాము.* దావీదును చంపడం కోసం అతని ఇంటిని గమనిస్తూ ఉండమని సౌలు మనుషుల్ని పంపినప్పటిది.[f]

**59** నా దేవా, నా శత్రువుల నుండి
నన్ను కాపాడు;[g]
నా మీదికి లేస్తున్న వాళ్ల నుండి నన్ను
రక్షించు.[h]
2 చెడ్డపనులు చేసేవాళ్ల నుండి నన్ను
కాపాడు,
దౌర్జన్యం చేసే* వాళ్ల నుండి నన్ను
రక్షించు.
3 ఇదిగో! వాళ్లు నా కోసం పొంచి ఉన్నారు;[i]
యెహోవా, నేను తిరుగుబాటు గానీ
పాపం గానీ చేయకపోయినా[j]

59:2 *లేదా "రక్తదాహం గల."

బలవంతులు నా మీద దాడి
చేస్తున్నారు.
4 నేను ఏ తప్పూ చేయకపోయినా,
వాళ్లు పరుగెత్తుతూ నా మీద దాడి
చేయడానికి సిద్ధమౌతున్నారు.
నేను మొరపెట్టినప్పుడు లేచి చూడు.
5 సైన్యాలకు దేవుడివైన యెహోవా, నువ్వు
ఇశ్రాయేలు దేవుడివి.[a]
దేశాలన్నిటినీ పరిశీలించడానికి మేలుకో.
ద్రోహం చేసే దుష్టులెవ్వరి మీద కరుణ
చూపించకు.[b] (సెలా)
6 ప్రతీ సాయంత్రం వాళ్లు తిరిగొస్తారు;[c]
కుక్కల్లా[d] మొరుగుతూ,* నగరమంతా
తిరుగుతారు.[e]
7 వాళ్ల నోరు చెడ్డమాటలు వెళ్లగక్కుతుంది;
వాళ్ల పెదాలు కత్తుల్లాంటివి,[f]
"వినేవాళ్లు ఎవరు?" అని వాళ్లు
అంటారు.[g]
8 కానీ యెహోవా, నువ్వు వాళ్లను చూసి
నవ్వుతావు;[h]
దేశాలన్నిటినీ ఎగతాళి చేస్తావు.[i]
9 నా బలమా, నేను నీ కోసం కనిపెట్టుకొని
ఉంటాను;[j]
దేవుడే నా సురక్షితమైన ఆశ్రయం.*[k]
10 నా మీద విశ్వసనీయ ప్రేమ చూపించే
దేవుడే నన్ను ఆదుకుంటాడు;[l]
నా శత్రువుల పతనాన్ని ఆయన నాకు
చూపిస్తాడు.[m]
11 వాళ్లను చంపకు, అలాచేస్తే నా ప్రజలు
మర్చిపోతారు,
నీ శక్తితో వాళ్లను చెల్లాచెదురు చేయి;
మా డాలువైన యెహోవా,[n] వాళ్లను
పడగొట్టు.
12 తమ నోటి పాపం వల్ల, తమ పెదాల
మాటలవల్ల,
శపించడం వల్ల, అబద్ధాలాడడం వల్ల
వాళ్లు తమ గర్వంలో చిక్కుకుపోవాలి.[o]

13 నీ కోపంతో వాళ్లను నాశనం చేయి;[a]
వాళ్లను పూర్తిగా తుడిచిపెట్టేయి;
దేవుడు యాకోబు మీద, అలాగే
భూమంతటా పరిపాలిస్తున్నాడని వాళ్లు
తెలుసుకునేలా చేయి.[b] (సెలా)
14 సాయంత్రం వాళ్లను తిరిగిరానివ్వు;
కుక్కల్లా మొరుగుతూ,* నగరమంతా
తిరగనివ్వు.[c]
15 ఆహారం కోసం వాళ్లను అటూఇటూ
తిరగనివ్వు;[d]
వాళ్లను తృప్తి పొందనివ్వకు, వాళ్లకు
విశ్రాంతి స్థలం దొరకనివ్వకు.
16 నేనైతే నీ శక్తి గురించి పాడతాను;[e]
ఉదయాన్నే నీ విశ్వసనీయ ప్రేమ
గురించి సంతోషంగా చెప్తాను.
నా సురక్షితమైన ఆశ్రయం,[f]
కష్టకాలంలో నేను పారిపోయే స్థలం
నువ్వే.[g]
17 నా బలమా, నిన్ను స్తుతిస్తూ నేను
పాటలు పాడతాను,*[h]
ఎందుకంటే నామీద విశ్వసనీయ ప్రేమ
చూపించే దేవుడే నా సురక్షితమైన
ఆశ్రయం.[i]

సంగీత నిర్దేశకునికి సూచన; "జ్ఞాపకార్థ
లిల్లీ పువ్వు" అనే రాగంలో పాడాలి.
మిక్తాము.* దావీదు కీర్తన. బోధించడం కోసం.
దావీదు అరామ్నహరాయిము, అరమోజబా
సైన్యాలతో పోరాడినప్పుడు, యోవాబు తిరి
గొచ్చి ఉప్పులోయలో 12,000 మంది
ఎదోమీయుల్ని చంపినప్పటిది.[j]

**60** దేవా, నువ్వు మమ్మల్ని తిరస్కరిం
చావు; మమ్మల్ని చెదరగొట్టావు.[k]
మామీద కోపగించుకున్నావు;
ఇప్పుడు మళ్లీ మమ్మల్ని అంగీకరించు!
2 నువ్వు భూమిని కంపింపజేశావు; దాన్ని
బద్దలు చేశావు.
అది పడిపోయేలా ఉంది, దాని పగుళ్లను
బాగుచేయి.

**59వ అధ్యా.**
a ద్వితీ 33:29
b సామె 2:22
c 1స 19:11
d కీర్త 22:16
e కీర్త 59:14
f కీర్త 57:4
కీర్త 64:3
g కీర్త 10:4, 11
కీర్త 73:3, 11
h కీర్త 37:12, 13
i కీర్త 33:10
j కీర్త 27:1
కీర్త 46:1
k కీర్త 9:9
కీర్త 62:2
l కీర్త 6:4
m కీర్త 54:7
n ఆది 15:1
ద్వితీ 33:29
కీర్త 3:3
o కీర్త 64:8
సామె 12:13
సామె 16:18

**2వ వరుస**
a కీర్త 7:9
b 1స 17:46
కీర్త 9:16
కీర్త 83:17, 18
c కీర్త 59:6
d కీర్త 109:2, 10
e యోబు 37:23
కీర్త 21:13
కీర్త 145:10-12
f 1స 17:37
కీర్త 61:3
g సామె 18:10
h యెష 12:2
i కీర్త 59:10

**60వ అధ్యా.**
j 2స 8:13
1ది 18:3
k కీర్త 60:10

59:6, 14 *లేదా "గుర్రుమంటూ." 59:9 *లేదా "ఎత్తైన స్థలం."

59:17 *లేదా "సంగీతం వాయిస్తాను." 60:పైవిలాసం *పదకోశం చూడండి.

3 నువ్వు నీ ప్రజల్ని కష్టాలపాలు చేశావు.
తూలేలా చేసే ద్రాక్షారసాన్ని మాతో
తాగించావు.[a]
4 నీకు భయపడేవాళ్లు పారిపోయి
బాణాన్ని తప్పించుకునేలా
ఒక సంకేతం ఇవ్వు.* (సెలా)
5 నువ్వు ప్రేమించేవాళ్లు రక్షించబడేలా,
నీ కుడిచేతితో మమ్మల్ని కాపాడి, మాకు
జవాబివ్వు.[b]
6 దేవుడు తన పవిత్రతను బట్టి* ఇలా
అన్నాడు:
“నేను ఉల్లసించి షెకెమును ఆస్తిగా
ఇస్తాను,[c]
సుక్కోతు లోయను కొలిచి ఇస్తాను.[d]
7 గిలాదు నాదే, మనష్షే నాదే,
ఎఫ్రాయిము నా శిరస్త్రాణం;*
యూదా నా అధికార దండం.[e]
8 మోయాబు నేను కాళ్లు కడుక్కునే పాత్ర.[f]
ఎదోము మీదికి నా చెప్పు
విసిరేస్తాను.[g]
ఫిలిష్తియను జయించి విజయోత్సా
హంతో కేకలు వేస్తాను.”[h]
9 ముట్టడి వేయబడిన* నగరానికి నన్ను
ఎవరు తీసుకెళ్తారు?
ఎదోము వరకు నన్ను ఎవరు
నడిపిస్తారు?[i]
10 దేవా, నువ్వే మమ్మల్ని నడిపిస్తావు;
కానీ నువ్వు మమ్మల్ని తిరస్కరించావు,
ఇప్పుడు నువ్వు మా సైన్యాలతో పాటు
బయల్దేరడం లేదు.[j]
11 కష్టాల్లో మాకు సహాయం చేయి,
రక్షణ కోసం మనుషుల మీద ఆశపెట్టు
కోవడం వృథా.[k]
12 దేవుణ్ణి బట్టి మేము బలం పొందుతాం,
ఆయన మా శత్రువుల్ని
అణగదొక్కుతాడు.[l]

సంగీత నిర్దేశకునికి సూచన; తంతివాద్యాలతో పాడాలి. దావీదు కీర్తన.

**61** దేవా, సహాయం కోసం నేను పెట్టే
మొర విను.
నా ప్రార్థన ఆలకించు.[a]
2 నా హృదయం కృంగిపోయినప్పుడు,*
భూమి అంచుల నుండి నేను నీకు
మొరపెడతాను.[b]
నా కన్నా ఎత్తుగా ఉన్న బండ మీదికి
నన్ను తీసుకెళ్లు.[c]
3 ఎందుకంటే నువ్వే నా ఆశ్రయం,
శత్రువు నుండి నన్ను కాపాడే బలమైన
బురుజు నువ్వే.[d]
4 నేను ఎప్పటికీ నీ గుడారంలో అతిథిగా
ఉంటాను;[e]
నీ రెక్కల చాటున ఆశ్రయం పొందు
తాను.[f] (సెలా)
5 దేవా, నువ్వు నా మొక్కుబళ్లను విన్నావు.
నీ పేరుకు భయపడేవాళ్లకు[g] వచ్చే
స్వాస్థ్యాన్ని నాకు ఇచ్చావు.
6 నువ్వు రాజు ఆయుష్షును పొడిగిస్తావు,[h]
అతను తరతరాలపాటు జీవిస్తాడు.
7 అతను దేవుని ముందు ఎప్పటికీ సింహా
సనం మీద కూర్చొనివుంటాడు;*[i]
నీ విశ్వసనీయ ప్రేమను, నమ్మకత్వాన్ని
అతనికి దయచేయి,# అవి అతన్ని
కాపాడతాయి.[j]
8 అప్పుడు నేను ప్రతీరోజు నా మొక్కుబళ్లు
చెల్లిస్తూ,[k]
నిరంతరం నీ పేరును స్తుతిస్తూ పాటలు
పాడతాను.*[l]

సంగీత నిర్దేశకునికి సూచన; యెదూతూనుది.* దావీదు శ్రావ్యగీతం.

**62** దేవుని కోసం నా ప్రాణం మౌనంగా
ఎదురుచూస్తోంది.
ఆయన నుండే నాకు రక్షణ
వస్తుంది.[m]

**60వ అధ్యా.**
a యెష 51:17
b కీర్త 21:8; యెష 41:10
c ఆది 12:6, 7
d యెహో 13:27, 28
e ఆది 49:10
f సం 24:17; 2స 8:2
g సం 24:18; 2స 8:14
h 2స 8:1
i కీర్త 108:10-13
j ద్వితీ 20:4; యెహో 7:12
k కీర్త 62:9; కీర్త 146:3
l 2స 10:12

**2వ వరుస**

**61వ అధ్యా.**
a కీర్త 5:2; కీర్త 17:1; కీర్త 28:2; కీర్త 55:1
b యోనా 2:2
c కీర్త 27:5; కీర్త 40:2
d 1స 17:45; కీర్త 18:2; సామె 18:10
e కీర్త 23:6; కీర్త 27:4
f కీర్త 63:7
g కీర్త 115:13
h కీర్త 18:50; కీర్త 21:1, 4
i 2స 7:16, 17; కీర్త 41:12
j కీర్త 40:11; కీర్త 143:12; సామె 20:28
k కీర్త 65:1; కీర్త 66:13; ప్రస 5:4
l కీర్త 146:2

**62వ అధ్యా.**
m కీర్త 37:39; యెష 12:2

60:4 *లేదా “ఇచ్చావు” అయ్యుంటుంది. 60:6 *లేదా “తన పవిత్ర స్థలంలో” అయ్యుంటుంది. 60:7 *అక్ష., “దుర్గం.” 60:9 *లేదా “ప్రాకారంగల” అయ్యుంటుంది.

61:2 *లేదా “బలహీనపడినప్పుడు.” 61:7 *లేదా “ఎప్పటికీ నివసిస్తాడు.” #లేదా “నియమించు.” 61:8 *లేదా “సంగీతం వాయిస్తాను.” 62:పైవిలాసం *పదకోశం చూడండి.

2 ఆయనే నా ఆశ్రయదుర్గం,* నా రక్షణ,
నా సురక్షితమైన ఆశ్రయం;#
నేను ఎప్పటికీ అతిగా కదల్చబడను.[a]
3 ఒక మనిషిని చంపడానికి మీరు
ఎంతకాలం అతని మీద దాడి చేస్తూ
ఉంటారు?
మీరందరూ ఒరిగిపోయిన గోడలా,
కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న
రాతిగోడలా ప్రమాదకరమైన వాళ్లు.*
4 ఉన్నత స్థానం నుండి అతన్ని పడేయాలని
వాళ్లంతా కలిసి మాట్లాడుకుంటారు;
అబద్ధాలాడడం వాళ్లకు చాలా ఇష్టం.
వాళ్లు నోటితో దీవిస్తారు, లోపలేమో
శపిస్తూ ఉంటారు.[b] (సెలా)
5 దేవుని కోసం నా ప్రాణం మౌనంగా
ఎదురుచూస్తోంది.[c]
ఆయనే నా నిరీక్షణకు ఆధారం.[d]
6 ఆయనే నా ఆశ్రయదుర్గం,* నా రక్షణ,
నా సురక్షితమైన ఆశ్రయం;
నేను ఎప్పటికీ కదల్చబడను.[e]
7 నా రక్షణకు, నా మహిమకు దేవుడే
ఆధారం.
నా బలమైన ఆశ్రయదుర్గం,*
నా ఆశ్రయం దేవుడే.[f]
8 ప్రజలారా, అన్ని సమయాల్లో ఆయన్ని
నమ్ముకోండి.
ఆయన ముందు మీ హృదయాలు
కుమ్మరించండి.[g]
దేవుడే మనకు ఆశ్రయం. (సెలా)
9 మనుషులు వట్టి ఊపిరి లాంటివాళ్లు,
వాళ్లంతా కేవలం మాయ.
వాళ్లందర్నీ త్రాసులో ఉంచితే, వట్టి
ఊపిరికన్నా తేలికగా ఉంటారు.[h]
10 వంచనను నమ్ముకోకండి,
దోచుకోవడం మీద లేనిపోని ఆశలు
పెట్టుకోకండి.
మీ సంపద విస్తరించినప్పుడు, దానిమీద
మనసు పెట్టకండి.[a]
11 దేవుడు ఒకసారి మాట్లాడాడు, నేను
రెండుసార్లు ఈ మాట విన్నాను:
బలం దేవునికే చెందుతుంది.[b]
12 యెహోవా, విశ్వసనీయ ప్రేమ
కూడా నీదే,[c]
నువ్వు ప్రతీ ఒక్కరికి వాళ్లవాళ్ల పనుల్ని
బట్టి ప్రతిఫలం ఇస్తావు.[d]

దావీదు శ్రావ్యగీతం. దావీదు యూదా ఎడారిలో ఉన్నప్పటిది.[e]

63 దేవా, నువ్వే నా దేవుడివి, నేను
నీ కోసం చూస్తూ ఉంటాను.[f]
నా ప్రాణం నీ కోసం దప్పికతో ఉంది.[g]
ఎండిపోయి నిర్జీవంగా ఉన్న నీళ్లులేని
దేశంలో
నీ కోసం తపిస్తూ నేను
మూర్ఛపోయాను.[h]
2 అప్పుడు నేను పవిత్ర స్థలంలో నిన్ను
చూశాను;
నీ బలాన్ని, నీ మహిమను చూశాను.[i]
3 నీ విశ్వసనీయ ప్రేమ జీవం కంటే
ఉత్తమం,[j]
అందుకే నా పెదాలు నిన్ను స్తుతిస్తాయి.
4 నా జీవిత కాలమంతా నేను నిన్ను
స్తుతిస్తాను;
చేతులెత్తి నీ పేరున ప్రార్థిస్తాను.
5 శ్రేష్ఠమైన వాటితో, కొవ్విన వాటితో
నా ప్రాణం తృప్తి పొందింది,
అందుకే సంతోష స్వరంతో నిన్ను
స్తుతిస్తాను.[k]
6 పడక మీద ఉన్నప్పుడు నేను నిన్ను
గుర్తుచేసుకుంటాను;
రాత్రి జాముల్లో నీ గురించి ధ్యానిస్తాను.
7 ఎందుకంటే, నువ్వే నాకు సహాయకుడివి,[l]
నీ రెక్కల చాటున నేను సంతోషంతో
కేకలు వేస్తాను.[m]
8 నేను నిన్ను అంటిపెట్టుకొని ఉంటాను;
నీ కుడిచెయ్యి నన్ను గట్టిగా పట్టుకుని
ఉంటుంది.[n]

---

62:2, 6, 7 *అక్ష., "బండరాయి." 62:2 #లేదా "ఎత్తైన స్థలం." 62:3 *లేదా "అతను ఒరిగిపోయిన గోడ, కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న రాతిగోడ అన్నట్టు మీరందరూ" అయ్యుంటుంది.

**62వ అధ్యా.**
a కీర్త 37:23, 24; 2కొ 4:8, 9
b కీర్త 5:9; కీర్త 55:21
c కీర్త 43:5
d కీర్త 71:5
e కీర్త 16:8
f యెష 26:4
g 1స 1:15
h యెష 40:15

**2వ వరుస**
a ద్వితీ 6:10-12; యోబు 31:24, 28; సామె 11:4, 28; మత్త 6:19, 24; మార్కు 8:36; లూకా 12:15; 1తి 6:17; 1యో 2:16
b నహూ 1:3; ప్రక 19:1
c కీర్త 36:7; కీర్త 86:15; మీకా 7:18
d యోబు 34:11; సామె 24:12; రోమా 2:6; 2కొ 5:10; గల 6:7; 2తి 4:14; ప్రక 20:12, 13; ప్రక 22:12

**63వ అధ్యా.**
e 1స 23:14
f యెష 26:9
g కీర్త 42:2
h కీర్త 63: పైవిలాసం; కీర్త 143:6
i 1ది 16:28
j కీర్త 30:5; కీర్త 100:5
k కీర్త 71:23; కీర్త 135:3
l 1స 17:37
m కీర్త 5:11; కీర్త 57:1; కీర్త 61:4
n యెష 41:10

9 అయితే నా ప్రాణం తీయాలని
చూసేవాళ్లు
భూమి లోతుల్లోకి దిగిపోతారు.
10 వాళ్లు కత్తి చేత చంపబడతారు;
నక్కలకు ఆహారమౌతారు.
11 అయితే రాజు దేవుణ్ణి బట్టి సంతోషిస్తాడు.
ఆయన తోడని ప్రమాణం చేసే ప్రతీ వ్యక్తి
ఉల్లసిస్తాడు,*
ఎందుకంటే అబద్ధాలాడేవాళ్ల నోళ్లు
మూతపడతాయి.

సంగీత నిర్దేశకునికి సూచన.
దావీదు శ్రావ్యగీతం.

64 దేవా, నేను మొరపెట్టినప్పుడు
నా ప్రార్థన విను.[a]
శత్రుభయం నుండి నా ప్రాణాన్ని
కాపాడు.
2 దుష్టుల రహస్య పన్నాగాల[b] నుండి,
తప్పు చేసేవాళ్ల గుంపు నుండి నన్ను
కాపాడు.
3 కత్తికి పదును పెట్టినట్టు వాళ్లు తమ
నాలుకకు పదును పెడతారు;
కఠినమైన మాటల్ని బాణాల్లా ఎక్కుపెట్టి,
4 తాము దాక్కున్న చోట్ల నుండి అమాయ
కుడి మీదికి వాటిని సంధిస్తారు;
ఏమాత్రం భయపడకుండా హఠాత్తుగా
వాటిని అతని మీదికి వదులుతారు.
5 వాళ్లు చెడు చేయడానికి ఒకరినొకరు
ప్రోత్సహించుకుంటారు;*
రహస్యంగా ఎలా ఉచ్చులు పెట్టాలో
మాట్లాడుకుంటారు.
"వాటిని ఎవరు చూస్తారులే?" అని
వాళ్లంటారు.[c]
6 తప్పు చేయడానికి వాళ్లు కొత్తకొత్త
దారులు వెదుకుతారు;
దొంగచాటుగా యుక్తితో పన్నాగాలు
పన్నుతారు;[d]
వాళ్లలో ప్రతీ ఒక్కరి హృదయాలోచన
చాలా లోతుగా ఉంది.
7 కానీ దేవుడు వాళ్ల మీద బాణాలు
వేస్తాడు;[a]
వాళ్లు హఠాత్తుగా బాణం వల్ల గాయ
పడతారు.
8 వాళ్ల నాలుకే వాళ్ల పతనానికి కారణం;[b]
దాన్ని చూసేవాళ్లంతా తలలు ఆడిస్తారు.
9 అప్పుడు మనుషులంతా భయపడి,
దేవుడు చేసినదాన్ని ప్రకటిస్తారు,
ఆయన పనుల్ని లోతుగా అర్థం
చేసుకుంటారు.[c]
10 నీతిమంతులు యెహోవాను బట్టి సంతో
షించి, ఆయన్ని ఆశ్రయిస్తారు;[d]
హృదయంలో నిజాయితీ ఉన్న
వాళ్లందరూ ఉల్లసిస్తారు.*

సంగీత నిర్దేశకునికి సూచన.
దావీదు శ్రావ్యగీతం. గీతం.

65 దేవా, సీయోనులో[e] నీ కోసం
స్తుతి వేచివుంది;
మేము మా మొక్కుబళ్లను నీకు
చెల్లిస్తాం.[f]
2 ప్రార్థనలు వినే దేవా, అన్నిరకాల ప్రజలు
నీ దగ్గరికి వస్తారు.[g]
3 నా తప్పులు నన్ను ముంచెత్తుతున్నాయి,[h]
అయితే నువ్వు మా అపరాధాల్ని
క్షమిస్తావు.*[i]
4 నీ ప్రాంగణాల్లో నివసించడం కోసం,
నువ్వు ఎంచుకుని, నీ దగ్గరికి తెచ్చుకునే
వ్యక్తి సంతోషంగా ఉంటాడు.[j]
నీ మందిరంలోని, నీ పవిత్ర ఆలయం
లోని*[k] మంచివాటితో
మేము తృప్తి పొందుతాం.[l]
5 మా రక్షకుడివైన దేవా,
సంభ్రమాశ్చర్యాలు పుట్టించే నీతికార్యా
లతో[m] నువ్వు మాకు జవాబిస్తావు;

63:11 *లేదా "ఆయన్ని బట్టి గొప్పలు చెప్పుకుంటాడు." 64:5 *లేదా "తమ దురాలోచనను అంటిపెట్టుకునే ఉంటారు."

64:10 *లేదా "ఆయన్ని బట్టి గొప్పలు చెప్పుకుంటారు." 65:3 *అక్ష., "కప్పేస్తావు." 65:4 *లేదా "పవిత్రమైన స్థలంలోని."

64వ అధ్యా.
a కీర్త 55:1
b కీర్త 56:6; కీర్త 109:2
c కీర్త 10:4, 11; కీర్త 59:7
d కీర్త 140:5

2వ వరుస
a కీర్త 7:11, 12
b సామె 12:13; సామె 18:7
c కీర్త 107:40, 43
d కీర్త 58:10; కీర్త 68:2, 3

65వ అధ్యా.
e కీర్త 76:2
f కీర్త 116:18; ప్రస 5:4
g కీర్త 145:18; అపొ 10:31; 1యో 5:14
h కీర్త 40:12; రోమా 7:23, 24; గల 5:17
i కీర్త 51:2; యెష 1:18; 1యో 1:7
j కీర్త 15:1-5; కీర్త 27:4; కీర్త 84:1-4; కీర్త 84:10
k 1స 3:3; 1ది 16:1
l కీర్త 36:7, 8
m ద్వితీ 10:21; ప్రక 15:3

భూమి నలుమూలల్లో, సముద్రం అవతల
సుదూరంలో
ఉన్న ప్రజల నమ్మకానివి నువ్వే.[a]
6 నువ్వు* నీ శక్తితో పర్వతాల్ని సుస్థిరం
చేశావు;
నువ్వు* బలాన్ని వస్త్రంలా ధరించావు.[b]
7 నువ్వు* సముద్రాల హోరును,
వాటి అలల ఘోషను, దేశాల
అలజడిని[c] అణచివేస్తావు.[d]
8 సంభ్రమాశ్చర్యాలు పుట్టించే నీ కార్యాల్ని
చూసి మారుమూల ప్రాంతాల ప్రజలు
భయపడతారు;[e]
సూర్యోదయ దిక్కు నుండి సూర్యాస్తమయ
దిక్కు వరకు ఉన్న ప్రజల్ని నువ్వు
సంతోషంతో కేకలు వేసేలా చేస్తావు.
9 నువ్వు భూమి విషయంలో శ్రద్ధ
తీసుకుంటూ,
అది విస్తారంగా పండేలా* చేస్తూ దాన్ని
సుసంపన్నం చేస్తున్నావు.[f]
దేవుని నుండి ప్రవహించే వాగు నీళ్లతో
నిండివుంది,
నువ్వు ప్రజలకు ధాన్యాన్ని ఇస్తావు,[g]
నువ్వు భూమిని ఈ విధంగా సిద్ధం
చేశావు.
10 నువ్వు దాని చాళ్లను తడిపి, దున్నిన
నేలను చదును చేస్తావు;
వర్షం చినుకులతో దాన్ని మెత్తపరుస్తావు;
దాని మొలకల్ని దీవిస్తావు.[h]
11 నీ మంచితనంతో సంవత్సరాన్ని అలంక
రిస్తావు;
నీ దారులు సమృద్ధితో పొంగిపొర్లు
తున్నాయి.[i]
12 ఎడారిలోని పచ్చికబయళ్లు తేమతో
నిండిపోయాయి,[j]
కొండలు ఆనందాన్ని వస్త్రంలా
కప్పుకున్నాయి.[k]
13 పచ్చికబయళ్లలో ఎక్కడ చూసినా
మందలే ఉన్నాయి,
లోయల్లో పంట చేలు తివాచీలా
పరుచుకున్నాయి.[a]
అవి సంతోషంతో కేకలు వేస్తున్నాయి,
అవును పాటలు పాడుతున్నాయి.[b]

సంగీత నిర్దేశకునికి సూచన. గీతం. శ్రావ్యగీతం.

**66** భూమ్మీదున్న సమస్త ప్రజలారా,
సంతోషంతో కేకలు వేస్తూ దేవుణ్ణి
స్తుతించండి.[c]
2 ఆయన మహిమగల పేరును స్తుతిస్తూ
పాటలు పాడండి.*
స్తుతిస్తూ ఆయన్ని మహిమపర్చండి.[d]
3 ఆయనతో ఇలా అనండి: “నీ పనులు
ఎంత సంభ్రమాశ్చర్యాలు పుట్టిస్తాయి![e]
నీ గొప్ప శక్తిని బట్టి,
నీ శత్రువులు వణుకుతూ నీ ముందుకు
వస్తారు.[f]
4 భూమ్మీదున్న వాళ్లందరూ నీకు వంగి
నమస్కారం చేస్తారు;[g]
వాళ్లు నిన్ను స్తుతిస్తూ పాటలు
పాడతారు;
నీ పేరును స్తుతిస్తూ పాటలు
పాడతారు.”[h] (సెలా)
5 వచ్చి, దేవుని పనులు చూడండి.
మనుషుల విషయంలో ఆయన
చేసిన కార్యాలు సంభ్రమాశ్చర్యాలు
పుట్టిస్తాయి.[i]
6 ఆయన సముద్రాన్ని ఆరిన నేలగా
మార్చాడు;[j]
వాళ్లు కాలినడకన నదిని దాటారు.[k]
అక్కడ మనం ఆయన్ని బట్టి
సంతోషించాం.[l]
7 ఆయన తన గొప్ప శక్తితో ఎప్పటికీ
పరిపాలిస్తాడు.[m]
ఆయన కళ్లు దేశాల్ని గమనిస్తూ
ఉంటాయి.[n]
మొండివాళ్లు తమను తాము హెచ్చించుకో
కూడదు.[o] (సెలా)

65:6, 7 *అక్ష., “ఆయన.” 65:9 *అక్ష., “పొంగి పొర్లేలా.”

66:2 *లేదా “సంగీతం వాయించండి.”

**65వ అధ్యా.**
a కీర్త 22:27
b కీర్త 93:1
c యెష 17:12, 13
యెష 57:20
d కీర్త 89:9
కీర్త 107:29
e కీర్త 66:3
f ద్వితీ 11:11, 12
అపొ 14:17
g కీర్త 104:14, 15
h కీర్త 147:7, 8
i ఆది 27:28
ద్వితీ 33:16
మలా 3:10
j యెష 35:1
k యెష 55:12

**2వ వరుస**
a యెష 30:23
b అపొ 14:17

**66వ అధ్యా.**
c కీర్త 98:4
d కీర్త 72:19
ప్రక 4:11
e నిర్గ 15:16
కీర్త 76:12
యెష 2:19
యిర్మీ 10:10
f కీర్త 81:15
g కీర్త 22:27
మలా 1:11
h యెష 42:10
ప్రక 15:4
i కీర్త 46:8
జెఫ 2:11
j నిర్గ 14:21, 22
k యెహో 3:15, 16
l నిర్గ 15:1
m దాని 4:34
1తి 1:17
n కీర్త 11:4
సామె 15:3
హెబ్రీ 4:13
o యెష 37:29

8 దేశదేశాల ప్రజలారా, మా దేవుణ్ణి
స్తుతించండి,[a]
ఆయన బిగ్గరగా స్తుతించబడాలి.
9 ఆయన మమ్మల్ని కాపాడి సజీవంగా
ఉంచుతాడు;[b]
మా పాదాలు తడబడనివ్వడు.[c]
10 దేవా, నువ్వు మమ్మల్ని పరిశీలించావు;[d]
వెండిని శుద్ధిచేసినట్టు మమ్మల్ని శుద్ధి
చేశావు.
11 మేము వేటగాడి వలలో చిక్కుకునేలా
చేశావు;
అణచివేసే భారాన్ని మా* మీద పెట్టావు.
12 మనుషుల్ని మా* మీద స్వారీ చేయ
నిచ్చావు;
మేము అగ్ని గుండా, నీళ్ల గుండా వచ్చాం;
తర్వాత, సేదదీర్పునిచ్చే చోటుకు
మమ్మల్ని రప్పించావు.
13 నేను సంపూర్ణ దహనబలులు తీసుకొని
నీ మందిరంలోకి వస్తాను;
నా మొక్కుబళ్లు నీకు చెల్లిస్తాను;[e]
14 కష్టాల్లో ఉన్నప్పుడు నా పెదాలు
మాటిచ్చిన,[f]
నా నోటితో నేను మొక్కుకున్న
మొక్కుబళ్లు నీకు చెల్లిస్తాను.
15 కొవ్విన జంతువుల్ని నీకు దహనబలు
లుగా అర్పిస్తాను,
పొట్టేళ్ల బలి పొగ పైకిలేచేలా చేస్తాను.
మేకపోతులతో పాటు ఎద్దుల్ని
అర్పిస్తాను. (సెలా)
16 దేవునికి భయపడే ప్రజలారా, మీరంతా
వచ్చి వినండి,
ఆయన నా కోసం ఏమేం చేశాడో మీకు
చెప్తాను.
17 నా నోటితో నేను ఆయనకు
మొరపెట్టాను,
నా నాలుకతో ఆయన్ని మహిమపర్చాను.
18 నేను నా హృదయంలో ఏదైనా చెడ్డదాని
గురించి ఆలోచించివుంటే,
యెహోవా నా ప్రార్థన వినేవాడు కాదు.[a]
19 కానీ దేవుడు విన్నాడు;[b]
ఆయన నా ప్రార్థన ఆలకించాడు.[c]
20 నా ప్రార్థనను తిరస్కరించని,
తన విశ్వసనీయ ప్రేమను నా మీద
చూపించడం మానని దేవునికి స్తుతి
కలగాలి.

సంగీత నిర్దేశకునికి సూచన; తంతివాద్యాలతో
పాడాలి. శ్రావ్యగీతం. గీతం.

67 దేవుడు మా మీద దయ చూపించి
మమ్మల్ని దీవిస్తాడు;
తన ముఖకాంతిని మా మీద ప్రకాశింప
జేస్తాడు,[d] (సెలా)
2 అప్పుడు నీ మార్గం గురించి భూమంతటా
తెలుస్తుంది;[e]
అన్ని దేశాలవాళ్లు నీ రక్షణ కార్యాల
గురించి తెలుసుకుంటారు.[f]
3 దేవా, దేశదేశాల ప్రజలు నిన్ను
స్తుతించాలి;
ప్రజలందరూ నిన్ను స్తుతించాలి.
4 దేశాలు ఉల్లసించి, సంతోషంతో కేకలు
వేయాలి,[g]
ఎందుకంటే నువ్వు వాటికి న్యాయంగా
తీర్పు తీరుస్తావు.[h]
భూమ్మీదున్న దేశాల్ని నువ్వు
నడిపిస్తావు. (సెలా)
5 దేవా, దేశదేశాల ప్రజలు నిన్ను
స్తుతించాలి;
ప్రజలందరూ నిన్ను స్తుతించాలి.
6 భూమి దాని పంటను ఇస్తుంది;[i]
దేవుడు, మా దేవుడు మమ్మల్ని
దీవిస్తాడు.[j]
7 దేవుడు మమ్మల్ని దీవిస్తాడు,
భూమ్మీదున్న ప్రజలందరూ ఆయనకు
భయపడతారు.*[k]

66:11 *అక్ష., "మా తుంట్ల." 66:12 *అక్ష., "మా తల."

67:7 *లేదా "ఆయన్ని ఘనపరుస్తారు."

**66వ అధ్యా.**
a ద్వితీ 32:43 రోమా 15:10
b 1స 25:29
c 1స 2:9
d ద్వితీ 8:2
e కీర్త 56:12 ప్రస 5:4, 5
f సం 30:2 న్యా 11:35

**2వ వరుస**
a యోబు 27:8, 9 సామె 15:29 సామె 28:9 యెష 1:15 యోహా 9:31
b కీర్త 34:6 కీర్త 65:2 1యో 3:22
c హెబ్రీ 5:7

**67వ అధ్యా.**
d సం 6:25 సామె 16:15
e రోమా 10:18 కొలొ 1:23
f కీర్త 98:2 యెష 49:6 లూకా 2:30, 31 అపొ 28:28 తీతు 2:11
g యెష 42:10
h కీర్త 9:8 కీర్త 96:10 కీర్త 98:9 రోమా 2:5
i లేవీ 26:4 కీర్త 85:12 యెష 30:23 యెహె 34:27
j ఆది 17:7
k కీర్త 22:27 ప్రక 15:4

సంగీత నిర్దేశకునికి సూచన. దావీదు కీర్తన.
శ్రావ్యగీతం. గీతం.

**68** దేవుడు లేవాలి, ఆయన శత్రువులు
చెల్లాచెదురవ్వాలి,
ఆయన్ని ద్వేషించేవాళ్లు ఆయన ఎదుట
నుండి పారిపోవాలి.[a]
2 గాలి పొగను చెదరగొట్టినట్టు నువ్వు
వాళ్లను చెదరగొట్టాలి;
అగ్నికి మైనం కరిగినట్టు, దుష్టులు
దేవుని ఎదుట నాశనమవ్వాలి.[b]
3 కానీ నీతిమంతులు ఉల్లసించాలి,[c]
వాళ్లు దేవుని ముందు ఎక్కువగా
సంతోషించాలి;
వాళ్లు సంతోషిస్తూ ఉల్లసించాలి.
4 దేవునికి పాటలు పాడండి; ఆయన
పేరును స్తుతిస్తూ పాటలు పాడండి.*[d]
ఎడారి మైదానాల గుండా# స్వారీ
చేస్తున్న దేవునికి పాట పాడండి.
యెహోవా△ ఆయన పేరు![e] ఆయన
ముందు సంతోషించండి!
5 తన పవిత్ర నివాస స్థలంలో
ఉన్న దేవుడు[f]
తండ్రిలేనివాళ్లకు తండ్రి, విధవరాళ్లకు
రక్షకుడు.*[g]
6 ఒంటరివాళ్లు నివసించడానికి దేవుడు ఒక
ఇంటిని ఇస్తాడు;[h]
బందీలను విడిపించి, వాళ్లు వర్ధిల్లేలా
చేస్తాడు.[i]
కానీ మొండివాళ్లు* ఎండిన దేశంలో
జీవించాలి.[j]
7 దేవా, నువ్వు నీ ప్రజల్ని నడిపించి
నప్పుడు,*[k]
నువ్వు ఎడారి గుండా నడిచినప్పుడు,
(సెలా)

8 భూమి కంపించింది;[a]
దేవుని ఎదుట ఆకాశం వర్షాన్ని
కురిపించింది;
దేవుని ఎదుట, ఇశ్రాయేలు దేవుని
ఎదుట ఈ సీనాయి పర్వతం
కంపించింది.[b]
9 దేవా, నువ్వు విస్తారంగా వర్షం
కురిపించావు;
అలసిపోయిన నీ ప్రజలకు* నూతనోత్తే
జాన్ని ఇచ్చావు.
10 వాళ్లు దేరాలున్న నీ పాలెంలో
నివసించారు;[c]
దేవా, నీ మంచితనంతో పేదవాళ్ల అవస
రాలు తీర్చావు.
11 యెహోవా ఆజ్ఞ ఇస్తున్నాడు;
మంచివార్తను ప్రకటించే స్త్రీలు గొప్ప
సైన్యంగా ఉన్నారు.[d]
12 సైన్యాలున్న రాజులు పారిపోతారు,[e]
వాళ్లు పారిపోతారు!
ఇంటిపట్టున ఉండే స్త్రీ దోపుడుసొమ్ము
పంచుకుంటుంది.[f]
13 మీరు చలిమంటల* మధ్య
పడుకొనివున్నా,
వెండి రెక్కలు, మేలిమి# బంగారు ఈకలు
ఉన్న పావురాలు
అక్కడ మీకు దొరుకుతాయి.
14 సర్వశక్తిమంతుడు ఆ దేశంలో* రాజుల్ని
చెదరగొట్టినప్పుడు,[g]
సల్మోనులో మంచు కురిసింది.#
15 బాషాను[h] పర్వతం దేవుని పర్వతం;*
బాషాను పర్వతం శిఖరాలున్న పర్వతం.
16 శిఖరాలున్న పర్వతాల్లారా,
దేవుడు తన నివాసంగా ఎంచుకున్న*
పర్వతాన్ని[i] చూసి మీరెందుకు ఈర్ష్య
పడుతున్నారు?

**68వ అధ్యా.**
a సం 10:35; కీర్త 21:8
b నహూ 1:6
c కీర్త 32:11
d యెష 12:4
e నిర్గ 6:3
f యెష 57:15
g నిర్గ 22:22-24; ద్వితీ 10:17, 18; కీర్త 10:14; కీర్త 146:9
h కీర్త 113:9
i యెష 61:1
j ద్వితీ 28:15, 23; కీర్త 107:33, 34
k నిర్గ 13:21

**2వ వరుస**
a కీర్త 114:1, 4; హెబ్రీ 12:26
b నిర్గ 19:18; న్యా 5:4, 5
c సం 10:34
d నిర్గ 15:20; న్యా 5:1; న్యా 11:34; 1స 18:6
e సం 31:25-27; యెహో 10:12, 16; యెహో 12:7; న్యా 5:19
f సం 31:27; 1స 30:23-25
g సం 21:3; యెహో 10:5, 10
h సం 21:33; ద్వితీ 3:8, 10
i 1ది 11:5; కీర్త 48:2, 3; కీర్త 132:13

**68:4** *లేదా "సంగీతం వాయించండి." #లేదా "మేఘాల మీద" అయ్యుంటుంది. △అక్ష., "యా." ఇది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం. **68:5** *అక్ష., "న్యాయమూర్తి." **68:6** *లేదా "తిరుగుబాటుదారులు." **68:7** *అక్ష., "నీ ప్రజల ముందు బయల్దేరినప్పుడు."

**68:9** *అక్ష., "నీ స్వాస్థ్యానికి." **68:13** *లేదా "గొర్రెల దొడ్ల" అయ్యుంటుంది. #లేదా "పసుపు-ఆకుపచ్చ." **68:14** *అక్ష., "దానిలో." #లేదా "కురిసినట్టు అనిపించింది." **68:15** *లేదా "గొప్ప పర్వతం." **68:16** *లేదా "కోరుకుంటున్న."

నిజంగా, యెహోవా ఎప్పటికీ అక్కడ
నివసిస్తాడు.[a]
17 దేవుని యుద్ధ రథాలు వేలల్లో, లక్షల్లో
ఉన్నాయి.[b]
యెహోవా సీనాయి పర్వతం నుండి
పవిత్ర స్థలంలోకి వచ్చాడు.[c]
18 నువ్వు పైకి వెళ్లావు;[d]
బందీల్ని తీసుకెళ్లావు;
మనుషుల్ని కానుకలుగా తీసుకెళ్లావు,[e]
అవును, యెహోవా* దేవా, నువ్వు వాళ్ల
మధ్య నివసించడానికి మొండివాళ్లను
కూడా తీసుకెళ్లావు.[f]
19 ప్రతీరోజు మన భారాలు మోస్తున్న[g]
మన రక్షకుడూ సత్యదేవుడూ అయిన
యెహోవా స్తుతించబడాలి. (సెలా)
20 సత్యదేవుడు మనల్ని రక్షించే దేవుడు;[h]
సర్వోన్నత ప్రభువైన యెహోవా మరణం
నుండి తప్పిస్తాడు.[i]
21 దేవుడు తన శత్రువుల తలల్ని,
అంటే తప్పు చేస్తూ ఉండేవాళ్ల తలల్ని
చితగ్గొడతాడు.[j]
22 యెహోవా ఇలా అన్నాడు: "నేను వాళ్లను
బాషాను[k] నుండి వెనక్కి రప్పిస్తాను;
సముద్ర లోతుల్లో నుండి వాళ్లను తిరిగి
రప్పిస్తాను,
23 అప్పుడు మీ పాదాలు మీ శత్రువుల
రక్తంతో తడుస్తాయి,[l]
మీ కుక్కలు వాళ్ల రక్తాన్ని నాకుతాయి."
24 దేవా, ప్రజలు నీ ఊరేగింపుల్ని,
పవిత్ర స్థలంలోకి వెళ్తున్న నా రాజైన
దేవుని ఊరేగింపుల్ని చూస్తారు.[m]
25 గాయకులు ముందు నడుస్తారు,
సంగీతకారులు తంతివాద్యాలు
వాయిస్తూ వాళ్ల వెనక నడుస్తారు;[n]
యువతులు కంజీరలు* వాయిస్తూ వాళ్ల
మధ్య నడుస్తారు.[o]
26 సమూహాల* మధ్య దేవుణ్ణి
స్తుతించండి;
ఇశ్రాయేలు ఊట నుండి వచ్చిన
వాళ్లారా,[a] యెహోవాను స్తుతించండి.
27 అక్కడ అందరికన్నా చిన్నవాడైన
బెన్యామీను[b] వాళ్లను జయిస్తున్నాడు,
యూదా అధిపతులు కేకలు వేస్తున్న
తమ గుంపుతో జయిస్తున్నారు,
జెబూలూను అధిపతులు, నఫ్తాలి అధిప
తులు కూడా జయిస్తున్నారు.
28 నువ్వు బలవంతుడిగా ఉంటావని
నీ దేవుడు ఆదేశించాడు.
మా తరఫున చర్య తీసుకున్న దేవా,[c]
నీ బలాన్ని చూపించు.
29 యెరూషలేములో ఉన్న
నీ ఆలయం కోసం[d]
రాజులు నీ దగ్గరికి కానుకలు తీసు
కొస్తారు.[e]
30 ప్రజలు వెండి రూకలు తీసుకొస్తూ వంగి
నమస్కారం చేసేవరకు
జమ్ముగడ్డి మధ్య ఉండే అడవి మృగాల్ని
గద్దించు,
ఎద్దుల,[f] దూడల గుంపును గద్దించు.
అయితే యుద్ధాన్ని ఇష్టపడే ప్రజల్ని
ఆయన చెదరగొడతాడు.
31 ఐగుప్తు* నుండి కంచు పాత్రలు తీసుకు
రాబడతాయి;#[g]
దేవునికి కానుకలు అర్పించడానికి కూషు
తొందరపడుతుంది.
32 భూమ్మీదున్న రాజ్యాల్లారా, దేవునికి
పాటలు పాడండి,[h]
యెహోవాను స్తుతిస్తూ పాటలు
పాడండి,* (సెలా)
33 ప్రాచీనకాలం నుండి ఆకాశ మహాకాశాల
మీద స్వారీ చేస్తున్న దేవునికి[i] పాట
పాడండి.
ఆయన తన స్వరంతో, బలమైన
స్వరంతో గర్జిస్తున్నాడు.

68:18 *అక్ష., "యా." ఇది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం. 68:25 *అంటే, గిలకల తప్పెట. 68:26 *అక్ష., "సమావేశాల."

68:31 *లేదా "ఈజిప్టు." #లేదా "రాయబారులు వస్తారు" అయ్యుంటుంది. 68:32 *లేదా "సంగీతం వాయించండి."

**68వ అధ్యా.**
a ద్వితీ 12:5, 6; 1రా 9:3; హెబ్రీ 12:22
b 2రా 6:16, 17; మత్త 26:53
c నిర్గ 19:23; ద్వితీ 33:2
d 2స 5:7
e ఎఫె 4:8, 11
f ద్వితీ 2:36; ద్వితీ 7:22
g కీర్త 55:22; 1పే 5:6, 7
h యెష 12:2; యెష 45:17
i ద్వితీ 32:39
j కీర్త 55:23; యోహా 18:26
k సం 21:33
l కీర్త 58:10
m 1ది 15:25, 28; కీర్త 24:7
n 1ది 15:16; కీర్త 87:7; కీర్త 150:3
o న్యా 11:34; 1స 18:6

**2వ వరుస**
a కీర్త 95:6; యెష 44:2
b ఆది 49:27; 1స 9:21
c కీర్త 138:8
d 1రా 6:1; 1ది 16:1; ఎజ్రా 5:14
e 1రా 10:10; 2ది 32:23; కీర్త 72:10
f యోహా 39:18
g యెష 45:14; యెష 60:5
h ద్వితీ 32:43
i కీర్త 104:3

34 దేవుని శక్తిని గుర్తించండి.[a]
ఆయన వైభవం ఇశ్రాయేలు మీద,
ఆయన శక్తి ఆకాశంలో* ఉన్నాయి.
35 తన* మహిమాన్విత పవిత్రమైన స్థలం
నుండి దేవుడు సంభ్రమాశ్చర్యాలు
పుట్టిస్తాడు.[b]
ఆయనే ఇశ్రాయేలు దేవుడు,
ఆయన తన ప్రజలకు బలాన్ని, శక్తిని
ఇస్తాడు.[c]
దేవుణ్ణి స్తుతించండి.

సంగీత నిర్దేశకునికి సూచన; "లిల్లీ పువ్వులు"
అనే రాగంలో పాడాలి. దావీదు కీర్తన.

69 దేవా, నీళ్లు నన్ను ముంచెత్తు
తున్నాయి, నన్ను రక్షించు.[d]
2 కాలు నిలపడానికి గట్టినేల లేని లోతైన
ఊబిలో నేను కూరుకుపోయాను,[e]
నేను లోతైన నీళ్లలో మునిగిపోయాను,
వరద ప్రవాహానికి కొట్టుకుపోయాను.[f]
3 మొరపెట్టీ పెట్టీ నేను అలసిపోయాను;[g]
నా గొంతు బొంగురుపోయింది.
నా దేవుని కోసం ఎదురుచూసీ చూసీ
నా కళ్లు క్షీణించాయి.[h]
4 ఏ కారణం లేకుండా నన్ను
ద్వేషించేవాళ్లు[i]
నా తలవెంట్రుకల కన్నా ఎక్కువమంది
ఉన్నారు.
నన్ను చంపాలని చూసే
మోసగాళ్లయిన శత్రువులు* ఎక్కు
వయ్యారు.
నేను దొంగిలించనిదాన్ని బలవంతంగా
ఇవ్వాల్సి వచ్చింది.
5 దేవా, నా తెలివితక్కువతనం నీకు
తెలుసు,
నా అపరాధం నీకు కనిపిస్తూనే ఉంది.
6 సర్వోన్నత ప్రభువా, సైన్యాలకు అధిపతి
వైన యెహోవా,
నీ మీద ఆశపెట్టుకునేవాళ్లు నా కారణంగా
సిగ్గుపడే పరిస్థితి రాకూడదు.
ఇశ్రాయేలు దేవా,
నిన్ను వెదికేవాళ్లు నా కారణంగా అవమా
నాలపాలు కాకూడదు.
7 నీ కారణంగా నేను నిందల
పాలయ్యాను;[a]
అవమానం నా ముఖాన్ని కప్పేసింది.[b]
8 నేను నా సహోదరులకు పరాయివాణ్ణి
అయ్యాను,
నా తోడబుట్టిన వాళ్లకు పరదేశిని
అయ్యాను.[c]
9 నీ మందిరం* విషయంలో నాకున్న ఆసక్తి
మండుతున్న అగ్నిలా ఉంది,[d]
నిన్ను నిందించేవాళ్ల నిందలు నా మీద
పడ్డాయి.[e]
10 ఉపవాసం ఉండి నన్ను నేను తగ్గించుకు
న్నప్పుడు,*
దాని గురించి నన్ను నిందించారు.
11 నేను గోనెపట్ట కట్టుకున్నప్పుడు,
వాళ్లు నన్ను ఈసడించుకున్నారు.*
12 నగర ద్వారం దగ్గర కూర్చున్నవాళ్లు నా
గురించి మాట్లాడుకుంటున్నారు,
తాగుబోతులు నా మీద పాటలు పాడు
తున్నారు.
13 అయితే యెహోవా,
అనుకూలమైన సమయంలో నా ప్రార్థన
నీ దగ్గరికి చేరాలి.[f]
దేవా, నీ అపారమైన విశ్వసనీయ
ప్రేమను బట్టి నాకు జవాబిచ్చి,
నువ్వే నిజమైన రక్షకుడివని చూపించు.[g]
14 ఊబిలో నుండి నన్ను రక్షించు;
నన్ను లోపలికి కూరుకుపోనివ్వకు.
నన్ను ద్వేషించేవాళ్ల నుండి,
లోతైన నీళ్ల నుండి నన్ను కాపాడు.[h]
15 నన్ను వరద ప్రవాహానికి కొట్టుకుపో
నివ్వకు,[i]

68:34 *అక్ష., "మేఘాల్లో." 68:35 *అక్ష., "నీ." 69:4 *లేదా "కారణం లేకుండా నాకు శత్రువులైన వాళ్లు."

69:9 *అక్ష., "ఇంటి." 69:10 *లేదా "నేను ఏడుస్తూ ఉపవాసం ఉన్నప్పుడు" అయ్యుంటుంది. 69:11 *లేదా "నామీద సామెత చెప్పుకున్నారు."

**68వ అధ్యా.**
a కీర్త 96:7
b కీర్త 47:2 కీర్త 66:5
c కీర్త 29:11 యెష 40:29-31

**69వ అధ్యా.**
d కీర్త 144:7 విలా 3:54 యోనా 2:5
e కీర్త 40:2
f కీర్త 32:6 యోనా 2:3
g కీర్త 22:2
h కీర్త 119:82 కీర్త 119:123 యెష 38:14
i లూకా 23:22 యోహా 15:24, 25

**2వ వరుస**
a కీర్త 22:6 యిర్మీ 15:15
b యెష 50:6 మత్త 26:67 మత్త 27:29
c యోబు 19:13 కీర్త 31:11 యోహా 1:11 యోహా 7:5
d 1రా 19:10 కీర్త 119:139 మత్త 21:12, 13 మార్కు 11:15-17 యోహా 2:13-17
e రోమా 15:3
f యెష 49:8 హెబ్రీ 5:7
g కీర్త 68:20
h కీర్త 144:7
i కీర్త 69:2

లోతైన నీళ్లు నన్ను మింగేయనివ్వకు,
గొయ్యి* నన్ను లోపలికి లాక్కోనివ్వకు.[a]
16 యెహోవా, నీ విశ్వసనీయ ప్రేమ
మంచిది, నాకు జవాబివ్వు.[b]
నీ అపారమైన కరుణను బట్టి నా వైపు
తిరుగు,[c]
17 నీ సేవకుడి నుండి నీ ముఖం
దాచుకోకు.[d]
నేను కష్టాల్లో ఉన్నాను, నాకు త్వరగా
జవాబివ్వు.[e]
18 నా దగ్గరికి వచ్చి, నన్ను రక్షించు;
నా శత్రువుల నుండి నన్ను విడిపించు.
19 నాకు కలిగిన నింద, సిగ్గు, అవమానం
నీకు తెలుసు.[f]
నా శత్రువులందర్నీ నువ్వు చూస్తున్నావు.
20 నిందలవల్ల నా గుండె బద్దలైంది, నా
గాయం నయంకానిది.
ఎవరైనా సానుభూతి చూపిస్తారని
ఎదురుచూశాను, కానీ ఎవ్వరూ
చూపించలేదు,[g]
ఓదార్చేవాళ్ల కోసం చూశాను, కానీ
ఒక్కరూ కనిపించలేదు.[h]
21 ఆహారానికి బదులు నాకు విషాన్ని*
ఇచ్చారు,[i]
దాహం వేసినప్పుడు పుల్లటి ద్రాక్షా
రసాన్ని ఇచ్చారు.[j]
22 వాళ్ల భోజనం బల్ల వాళ్లకు ఉచ్చుగా
తయారవ్వాలి,
వాళ్ల సమృద్ధి వాళ్లకు ఉరిగా మారాలి.[k]
23 వాళ్ల కళ్లకు చీకటి కమ్మాలి, వాళ్లకు ఏమీ
కనబడకూడదు,
వాళ్ల కాళ్లు* ఎప్పుడూ గజగజ వణకాలి.
24 వాళ్ల మీద నీ ఉగ్రతను* కుమ్మరించు,
నీ కోపాగ్ని వాళ్లను తరిమి పట్టుకోవాలి.[l]
25 వాళ్ల పాలెం* నిర్మానుష్యమైపోవాలి;
వాళ్ల డేరాల్లో ఒక్క నివాసి కూడా
ఉండకూడదు.[m]

69వ అధ్యా.
a కీర్త 16:10
b కీర్త 63:3
కీర్త 109:21
c కీర్త 25:16
d కీర్త 27:9
కీర్త 102:2
e కీర్త 31:9
కీర్త 40:13
f కీర్త 22:6
g కీర్త 142:4
h యోబు 19:14
i మత్త 27:34
మార్కు 15:23
j మత్త 27:48
మార్కు 15:36
లూకా 23:36
యోహా 19:29
k రోమా 11:9, 10
l కీర్త 21:9
m అపొ 1:20

2వ వరుస
a నిర్గ 32:33
b ఫిలి 4:3
ప్రక 3:5
ప్రక 13:8
c కీర్త 109:22
d కీర్త 50:13-15
హోషే 14:2
e కీర్త 10:17
కీర్త 102:17
యెష 66:2
f కీర్త 146:7
యెష 61:1
లూకా 4:18
g కీర్త 96:11
యెష 49:13
h కీర్త 51:18

26 ఎందుకంటే, నువ్వు కొట్టినవాణ్ణి వాళ్లు
తరుముతున్నారు,
నువ్వు గాయపర్చినవాళ్ల బాధల గురించి
మాట్లాడుకుంటున్నారు.
27 వాళ్ల అపరాధానికి వాళ్లకు పూర్తి శిక్ష
పడాలి,
వాళ్లు నీ దృష్టిలో నీతిమంతులుగా
ఎంచబడకూడదు.
28 జీవగ్రంథంలో* నుండి వాళ్ల పేర్లు తుడి
చేయబడాలి,[a]
నీతిమంతులతో పాటు వాళ్ల పేర్లు
రాయబడకూడదు.[b]
29 నేను కష్టాల్లో ఉన్నాను, బాధపడు
తున్నాను.[c]
దేవా, నీ రక్షణ శక్తితో నన్ను కాపాడు.
30 నేను దేవుని పేరును స్తుతిస్తూ పాటలు
పాడతాను,
కృతజ్ఞతలు చెల్లిస్తూ ఆయన్ని ఘనప
రుస్తాను.
31 అది ఎద్దు కన్నా, కొమ్ములు-డెక్కలు*
ఉన్న కోడెదూడ కన్నా
యెహోవాను ఎక్కువ
సంతోషపెడుతుంది.[d]
32 సాత్వికులు దాన్ని చూసి సంతోషిస్తారు.
దేవుణ్ణి సేవించే ప్రజలారా, మీ
హృదయాలు తెప్పరిల్లాలి.
33 ఎందుకంటే, యెహోవా పేదవాళ్ల మొరను
వింటున్నాడు,[e]
బందీలైన తన ప్రజల్ని ఆయన నీచంగా
చూడడు.[f]
34 భూమ్యాకాశాలు ఆయన్ని స్తుతించాలి,[g]
సముద్రాలు, వాటిలో కదిలేవన్నీ
ఆయన్ని స్తుతించాలి.
35 ఎందుకంటే, దేవుడు సీయోనును
రక్షిస్తాడు,[h]
యూదా నగరాల్ని మళ్లీ కడతాడు,
ఆయన ప్రజలు అక్కడ నివసిస్తారు,
దాన్ని* స్వాధీనం చేసుకుంటారు.

69:15 *లేదా "బావి." 69:21 *లేదా "విషపు మొక్కను." 69:23 *అక్ష., "తుంట్లు." 69:24 *లేదా "ఆగ్రహాన్ని." 69:25 *లేదా "ప్రాకారాలు గల పాలెం."

69:28 *అక్ష., "సజీవుల గ్రంథంలో." 69:31 *లేదా "కొమ్ములు-గిట్టలు." 69:35 *అంటే, దేశాన్ని.

36 ఆయన సేవకుల వంశస్థులు దాన్ని
వారసత్వంగా పొందుతారు,[a]
ఆయన పేరును ప్రేమించేవాళ్లు[b] దానిలో
నివసిస్తారు.

సంగీత నిర్దేశకునికి సూచన.
జ్ఞాపకార్థంగా ఉండేందుకు* దావీదు కీర్తన.

70 దేవా, నన్ను కాపాడు;
యెహోవా, నాకు సహాయం
చేయడానికి త్వరగా రా.[c]
2 నా ప్రాణం తీయాలని చూసేవాళ్లు
సిగ్గుపడాలి, అవమానాలపాలు అవ్వాలి.
నా ఆపద చూసి సంతోషించేవాళ్లు
అవమానంతో పారిపోవాలి.
3 "ఆహా! ఆహా!" అనేవాళ్లు
సిగ్గుతో వెనక్కి వెళ్లిపోవాలి.
4 కానీ నిన్ను వెదికేవాళ్లు
నిన్ను బట్టి సంతోషించి, ఉల్లసించాలి.[d]
నీ రక్షణ కార్యాల్ని ప్రేమించేవాళ్లు
"దేవుడు ఘనపర్చబడాలి!" అని
ఎప్పుడూ చెప్పాలి.
5 అయితే నేను నిస్సహాయుణ్ణి, దీనస్థితిలో
ఉన్నాను;[e]
దేవా, నా తరఫున త్వరగా చర్య తీసుకో.[f]
నా సహాయకుడివి, రక్షకుడివి నువ్వే;[g]
యెహోవా, ఆలస్యం చేయకు.[h]

71 యెహోవా, నిన్నే నేను
ఆశ్రయించాను.
నేను సిగ్గుపడే పరిస్థితి ఎప్పుడూ
రానివ్వకు.[i]
2 నీ నీతిని బట్టి నన్ను కాపాడు, నన్ను
రక్షించు.
చెవిపెట్టి నా మొర విను,* నన్ను
కాపాడు.[j]
3 నేను ఎప్పుడూ ప్రవేశించేలా
నా కోసం రాతి కోటవి అవ్వు.
నన్ను రక్షించమని ఆజ్ఞ ఇవ్వు,
నువ్వే నా శైలం,* నా బలమైన దుర్గం.[k]
4 నా దేవా, దుష్టుడి చేతి నుండి,
అన్యాయంగా అణచివేసేవాడి పట్టు
నుండి నన్ను విడిపించు.[a]
5 సర్వోన్నత ప్రభువైన యెహోవా, నేను
నీ మీదే ఆశపెట్టుకున్నాను;
చిన్నప్పటి నుండి నిన్నే నమ్ము
కున్నాను.*[b]
6 పుట్టినప్పటి నుండి నీ మీదే ఆధార
పడ్డాను;
నా తల్లి గర్భంలో నుండి నువ్వే నన్ను
బయటికి తెచ్చావు.[c]
ఎల్లప్పుడూ నేను నిన్ను స్తుతిస్తాను.
7 చాలామందికి నేనొక అద్భుతంలా
కనిపిస్తున్నాను,
అయితే నువ్వే నా బలమైన ఆశ్రయం.
8 నా నోరు నీ స్తుతితో నిండిపోయింది;[d]
నేను రోజంతా నీ వైభవం గురించి
చెప్తాను.
9 నేను ముసలివాడిని అయినప్పుడు నన్ను
త్రోసివేయకు;[e]
నా బలం క్షీణించినప్పుడు[f] నన్ను
వదిలేయకు.
10 నా శత్రువులు నాకు వ్యతిరేకంగా
మాట్లాడుకుంటున్నారు,
నా ప్రాణం తీయాలని చూసేవాళ్లు కలిసి
కుట్ర పన్నుతున్నారు,[g]
11 "దేవుడు అతన్ని విడిచిపెట్టేశాడు.
అతన్ని రక్షించేవాళ్లు ఎవ్వరూ లేరు,
అతన్ని వెంటాడి పట్టుకుందాం రండి"
అంటున్నారు.[h]
12 దేవా, నాకు దూరంగా ఉండకు.
నా దేవా, నాకు సహాయం చేయడానికి
త్వరగా రా.[i]
13 నన్ను ఎదిరించేవాళ్లు
సిగ్గుపడాలి, నాశనమవ్వాలి.[j]
నాకు హాని చేయాలని చూసేవాళ్లు
నిందల పాలవ్వాలి, అవమానానికి
గురవ్వాలి.[k]

70:శైవిలాసం *లేదా "జ్ఞాపకం చేసేందుకు." 71:2 *లేదా "కిందికి వంగి, విను." 71:3 *లేదా "పెద్ద రాతిబండ."

71:5 *లేదా "నువ్వే నా నమ్మకానివి."

69వ అధ్యా.
a యెష 61:9
యెష 66:22
b కీర్త 91:14
యాకో 1:12

70వ అధ్యా.
c కీర్త 40:13-17
d కీర్త 5:11
విలా 3:25
e కీర్త 109:22
f కీర్త 141:1
g కీర్త 18:2
h కీర్త 13:3

71వ అధ్యా.
i కీర్త 25:2
కీర్త 31:1-3
యెష 45:17
యిర్మీ 17:18
j కీర్త 34:15
k 2స 22:2, 3
కీర్త 18:2
కీర్త 144:2

2వ వరుస
a కీర్త 17:8, 9
కీర్త 59:1
కీర్త 140:4
మత్త 6:13
b 1స 17:45
యిర్మీ 17:7
c కీర్త 22:9, 10
కీర్త 139:16
యెష 46:3
d కీర్త 51:15
హెబ్రీ 13:15
e కీర్త 92:14
f కీర్త 73:26
ప్రస 12:3
g 2స 17:1, 2
h కీర్త 3:2
కీర్త 42:10
మత్త 27:42, 43
i కీర్త 22:11
కీర్త 35:22
కీర్త 38:21, 22
j 2స 17:23
k కీర్త 109:29

14 కానీ నేనైతే నీ కోసం కనిపెట్టుకునే
ఉంటాను;
ఇంకా ఎక్కువగా నిన్ను స్తుతిస్తాను.
15 నా నోరు రోజంతా నీ నీతి గురించి,
నీ రక్షణ కార్యాల గురించి చెప్తుంది,[a]
అవి నేను లెక్కపెట్టలేనన్ని ఉన్నాయి.
16 సర్వోన్నత ప్రభువైన యెహోవా,
నేను వెళ్లి నీ శక్తివంతమైన పనుల
గురించి చెప్తాను,
నీ నీతి గురించి, కేవలం నీ నీతి గురించే
నేను చెప్తాను.
17 దేవా, చిన్నప్పటి నుండి నువ్వు నాకు
బోధించావు,
ఇప్పటివరకు నేను నీ అద్భుతమైన
పనుల గురించి చెప్తూనే ఉన్నాను.[b]
18 దేవా, నేను ముసలివాడినై తల నెరసి
నప్పుడు కూడా నన్ను విడిచిపెట్టకు.[c]
నీ బలం* గురించి తర్వాతి తరానికి,
నీ గొప్ప శక్తి గురించి పుట్టబోయే
వాళ్లందరికీ నన్ను చెప్పనివ్వు.[d]
19 దేవా, నీ నీతి ఆకాశాన్ని అంటుతుంది;
నువ్వు గొప్పగొప్ప పనులు చేశావు;
దేవా, నీలాంటి వాళ్లెవరు?[e]
20 నువ్వు నా మీదికి ఎన్నో కష్టాలు,
విపత్తులు రానిచ్చావు,[f]
అయితే నాలో మళ్లీ నూతనోత్తేజం నింపు;
భూమి లోతుల్లో* నుండి నన్ను
పైకి లేపు.[g]
21 నా గొప్పతనాన్ని పెంచు,
నా చుట్టూ ఉండి నన్ను ఓదార్చు.
22 అప్పుడు నా దేవా, నీ
నమ్మకత్వాన్ని బట్టి[h]
తంతివాద్యంతో నేను నిన్ను స్తుతిస్తాను.
ఇశ్రాయేలు పవిత్ర దేవా,
వీణతో* నిన్ను స్తుతిస్తూ పాటలు
పాడతాను.#

71:18 *అక్ష., "బాహువు." 71:20 *లేదా "అగాధ జలాల్లో." 71:22 *ఇది ప్రాచీనకాల తంతి వాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు. #లేదా "సంగీతం వాయిస్తాను."

**71వ అధ్యా.**
a కీర్త 40:9
b 2స 22:1
1ది 16:4
c కీర్త 37:25
d నిర్గ 13:8
కీర్త 78:2-4
e నిర్గ 15:11
కీర్త 89:6
యిర్మీ 10:7
f 2స 12:10, 11
g కీర్త 40:2
కీర్త 86:13
h కీర్త 108:4
కీర్త 146:6

**2వ వరుస**
a 2స 4:9
కీర్త 103:4
b కీర్త 104:33
c కీర్త 71:8
d కీర్త 71:13

**72వ అధ్యా.**
e 1ది 22:11, 12
1ది 29:19
యిర్మీ 23:5
f 1రా 3:9, 28
g యెష 11:4
h కీర్త 89:36, 37
లూకా 1:32, 33
ప్రక 11:15
i 2స 23:3, 4
సామె 16:15
సామె 19:12
j యెష 61:11
k 1రా 4:25
1ది 22:9
యెష 2:4
యెష 9:6
l నిర్గ 23:31
1రా 4:21
కీర్త 2:8
కీర్త 22:27, 28
దాని 2:35
జెక 9:10

23 నువ్వు నా ప్రాణాన్ని కాపాడావు*
కాబట్టి[a]
నిన్ను స్తుతిస్తూ పాటలు పాడేటప్పుడు
నా పెదాలు సంతోషంతో కేకలు
వేస్తాయి.[b]
24 నా నాలుక రోజంతా నీ నీతి గురించి
మాట్లాడుతుంది,*[c]
ఎందుకంటే నన్ను నాశనం చేయాలని
అనుకుంటున్నవాళ్లు సిగ్గుపడతారు,
అవమానాలపాలు అవుతారు.[d]

సొలొమోను గురించి.

**72** దేవా, రాజుకు నీ న్యాయనిర్ణయాల్ని,
రాకుమారుడికి నీ నీతిని
ఉపదేశించు.[e]
2 ఆయన నీతితో నీ ప్రజల తరఫున,
న్యాయంతో దీనుల తరఫున
వాదించాలి.[f]
3 ప్రజల కోసం పర్వతాలు శాంతిని,
కొండలు నీతిని తీసుకురావాలి.
4 ప్రజల్లో దీనులకు ఆయన న్యాయం
చేయాలి,
పేదవాళ్ల పిల్లల్ని కాపాడాలి,
మోసం చేసేవాణ్ణి అణచివేయాలి.[g]
5 సూర్యుడు ఉన్నంతకాలం,
చంద్రుడు నిలిచి ఉన్నంతకాలం,
తరతరాలూ[h] వాళ్లు నీకు భయపడతారు.
6 ఆయన, గడ్డి కోసిన మైదానం మీద పడే
వర్షంలా,
భూమిని తడిపే వాన జల్లుల్లా
ఉంటాడు.[i]
7 ఆయన రోజుల్లో నీతిమంతులు
వర్ధిల్లుతారు,*[j]
చంద్రుడు లేకుండా పోయేవరకు శాంతి
విస్తరిస్తుంది.[k]
8 సముద్రం నుండి సముద్రం వరకు,
నది* నుండి భూమి అంచుల వరకు
ఆయన పరిపాలిస్తాడు.[l]

71:23 *లేదా "విడిపించావు." 71:24 *లేదా "ధ్యానిస్తుంది." 72:7 *అక్ష., "చిగురిస్తారు." 72:8 *అంటే, యూఫ్రటీసు.

9 ఎడారి నివాసులు ఆయనకు వంగి
నమస్కారం చేస్తారు,
ఆయన శత్రువులు మట్టి నాకుతారు.[a]
10 తర్షీషు రాజులు, ద్వీపాల రాజులు కప్పం
కడతారు.[b]
షేబ రాజులు, సెబా రాజులు కానుకలు
సమర్పిస్తారు.[c]
11 రాజులందరూ ఆయనకు వంగి
నమస్కారం చేస్తారు,
అన్ని దేశాలవాళ్లు ఆయన్ని సేవిస్తారు.
12 సహాయం కోసం మొరపెట్టే పేదవాళ్లను,
దీనుల్ని, నిస్సహాయుల్ని ఆయన
రక్షిస్తాడు.
13 దీనుల మీద, పేదవాళ్ల మీద ఆయన
జాలి చూపిస్తాడు,
పేదవాళ్ల ప్రాణాల్ని కాపాడతాడు.
14 అణచివేత నుండి, దౌర్జన్యం నుండి
ఆయన వాళ్లను రక్షిస్తాడు,*
వాళ్ల రక్తం ఆయన దృష్టికి చాలా
విలువైనదిగా ఉంటుంది.
15 ఆయన చాలాకాలం జీవించాలి, షేబ
బంగారం ఆయనకు ఇవ్వబడాలి.[d]
ఆయన కోసం ప్రజలు ఎప్పుడూ
ప్రార్థనలు చేయాలి,
రోజంతా ఆయన్ని దీవించాలి.
16 భూమ్మీద సస్యసమృద్ధి ఉంటుంది;[a]
పర్వత శిఖరాల మీద ధాన్యం పొంగి
పొర్లుతుంది.
ఆయన పొలాలు లెబానోను చెట్లలా
వర్ధిల్లుతాయి,[b]
నగరాల్లో ప్రజలు భూమ్మీది మొక్కల్లా
వికసిస్తారు.[c]
17 ఆయన పేరు ఎప్పటికీ నిలిచివుండాలి,[d]
సూర్యుడు ఉన్నంతకాలం ఆయన పేరు
ప్రతిష్ఠలు వర్ధిల్లాలి.
ప్రజలు ఆయన ద్వారా దీవెనలు
సంపాదించుకోవాలి;[e]
అన్ని దేశాలవాళ్లు ఆయన్ని ధన్యుడు*
అనాలి.
18 ఇశ్రాయేలు దేవుడైన యెహోవా స్తుతించ
బడాలి,[f]
ఆయన మాత్రమే అద్భుత కార్యాలు
చేస్తాడు.[g]
19 మహిమగల ఆయన పేరు ఎప్పటికీ
స్తుతించబడాలి,[h]
భూమంతా ఆయన మహిమతో
నిండిపోవాలి.[i]
ఆమేన్, ఆమేన్.
20 ఇక్కడితో యెష్షయి కుమారుడైన
దావీదు[j] ప్రార్థనలు ముగిశాయి.

72:14 *అక్ష., “విడిపిస్తాడు.”

72:17 *లేదా “సంతోషంగా ఉంటాడు.”

**72వ అధ్యా.**
a కీర్త 2:9 కీర్త 110:1
b 1రా 4:21
c 1రా 10:1, 2
d 1రా 10:10

**2వ వరుస**
a యెష 30:23
b యెష 35:1, 2
c 1రా 4:20
d కీర్త 45:17 కీర్త 89:35, 36
e ఆది 22:18 గల 3:14
f 1ది 29:10
g నిర్గ 15:11
h ప్రక 5:13
i సం 14:21 హబ 2:14
j 1స 17:58

# మూడో భాగం
(73-89 కీర్తనలు)

ఆసాపు[a] శ్రావ్యగీతం.

73 ఇశ్రాయేలు ప్రజలకు, స్వచ్ఛమైన
హృదయం గలవాళ్లకు దేవుడు
నిజంగా మంచి చేస్తున్నాడు.[b]
2 నా విషయానికొస్తే, నా పాదాలు దాదాపు
దారితప్పాయి;
నా అడుగులు జారినంత పనైంది.
3 దుష్టులు వర్ధిల్లడం చూసినప్పుడు,
ఆ అహంకారుల్ని* బట్టి నేను
ఈర్ష్యపడ్డాను.[c]
4 చనిపోయేటప్పుడు వాళ్లకు ఎలాంటి
వేదనలూ ఉండవు;
వాళ్లు పుష్టిగా, ఆరోగ్యంగా
ఉంటారు.*[a]
5 మిగతావాళ్లకు వచ్చే కష్టాలు
వాళ్లకు రావు,[b]
అందరూ పడే బాధలు వాళ్లు పడరు.[c]
6 అందుకే వాళ్లు అహంకారాన్ని
హారంలా,[d]
దౌర్జన్యాన్ని వస్త్రంలా ధరిస్తున్నారు.

73:3 *లేదా “గొప్పలు చెప్పుకునేవాళ్లను.”

73:4 *లేదా “వాళ్ల పొట్టలు పెద్దగా ఉన్నాయి.”

**73వ అధ్యా.**
a 2ది 35:15
b కీర్త 84:11 మత్త 5:8
c యోబు 21:7 యిర్మీ 12:1

**2వ వరుస**
a ప్రస 7:15
b యోబు 12:6
c యిర్మీ 12:1
d యోబు 21:14, 15

7 తమ సమృద్ధి* వల్ల వాళ్ల కళ్లు
ఉబ్బిపోయాయి;
వాళ్లు తాము ఊహించినదానికన్నా
ఎక్కువే సంపాదించారు.
8 వాళ్లు ఎగతాళి చేస్తూ చెడ్డమాటలు
మాట్లాడతారు.[a]
అణచివేస్తామంటూ పొగరుతో
బెదిరిస్తారు.[b]
9 వాళ్ల మాటలు ఆకాశాన్ని
అంటుతున్నాయి,
వాళ్లు తమ నాలుకతో ఇష్టమొచ్చినట్టు
మాట్లాడుతూ భూమంతా తిరుగుతారు.
10 కాబట్టి దేవుని* ప్రజలు వాళ్ల వైపు
తిరుగుతారు,
పొంగిపొర్లుతున్న వాళ్ల నీళ్లను
తాగుతారు.
11 "దేవునికి ఇదంతా ఎలా తెలుస్తుంది?[c]
సర్వోన్నతునికి ఈ విషయాలు తెలుసా?"
అని వాళ్లు అంటారు.
12 అవును వాళ్లు దుష్టులు, వాళ్లు ఎప్పుడూ
నిశ్చింతగా ఉంటారు.[d]
వాళ్లు తమ ఆస్తులు పెంచుకుంటూ
ఉంటారు.[e]
13 నిజంగా, నేను నా హృదయాన్ని
స్వచ్ఛంగా ఉంచుకోవడం,
నిర్దోషినని నా చేతులు కడుక్కోవడం
వృథా.[f]
14 రోజంతా నేను శ్రమ అనుభవించాను;[g]
ప్రతీ ఉదయం శిక్షించబడ్డాను.[h]
15 కానీ నేను ఇలా మాట్లాడివుంటే,
నీ ప్రజలకు* ద్రోహం చేసినట్టు
అయ్యేది.
16 నేను దాన్ని అర్థం చేసుకోవడానికి
ప్రయత్నించినప్పుడు,
అది నా మనసును తొలిచేసేది.
17 దేవుని మహిమాన్విత పవిత్రమైన
స్థలంలోకి అడుగుపెట్టి,
వాళ్ల భవిష్యత్తు ఏమిటో గ్రహించే వరకు
నా పరిస్థితి అలానే ఉంది.
18 ఖచ్చితంగా నువ్వు వాళ్లను జారుడు
నేలమీదే ఉంచావు.[a]
వాళ్లు పడిపోయి, నాశనమవ్వాలని
అలా చేశావు.[b]
19 ఎంత హఠాత్తుగా వాళ్లు
నాశనమైపోయారు![c]
ఉన్నట్టుండి విపత్తు రావడంతో వాళ్లు
ఘోరంగా అంతమయ్యారు!
20 ఒకవ్యక్తి నిద్ర లేవగానే తన కలను
మర్చిపోయినట్టు,
యెహోవా, నువ్వు లేచినప్పుడు వాళ్లను
తిరస్కరిస్తావు.
21 కానీ నా హృదయం దుఃఖంతో నిండిపో
యింది,[d]
నా అంతరంగంలో* తీవ్రమైన నొప్పి
కలిగింది.
22 నాకు బుద్ధి, అవగాహన లేకుండా
పోయాయి;
నేను నీ ముందు తెలివిలేని పశువులా
ఉన్నాను.
23 ఇప్పుడు మాత్రం నేను నీతోనే
ఉంటున్నాను;
నువ్వు నా కుడిచేతిని పట్టుకున్నావు.[e]
24 నీ సలహాతో నువ్వు నాకు
నిర్దేశమిస్తావు,[f]
తర్వాత మహిమ వైపు నన్ను
నడిపిస్తావు.[g]
25 పరలోకంలో నువ్వు తప్ప నాకు
ఎవరున్నారు?
భూమ్మీద నేను నిన్ను తప్ప దేన్నీ
కోరుకోను.[h]
26 నా శరీరం, మనసు బలహీనపడవచ్చు,
కానీ దేవుడే నా హృదయానికి ఆశ్రయ
దుర్గం,* ఆయనే ఎప్పటికీ నా భాగం.[i]
27 నీకు దూరంగా ఉండేవాళ్లు ఖచ్చితంగా
నశించిపోతారు.

73వ అధ్యా.
a కీర్త 53:1
b 1రా 21:7
c కీర్త 10:4, 11 కీర్త 94:3, 7 యెహె 8:12 జెఫ 1:12
d కీర్త 37:35
e కీర్త 17:14
f యోబు 34:7, 9 యోబు 35:3
g కీర్త 34:19
h యోబు 7:17, 18

2వ వరుస
a కీర్త 35:6, 7 యిర్మీ 23:11, 12
b కీర్త 37:10, 20 కీర్త 55:23 సామె 3:33
c యోబు 21:23 కీర్త 37:1, 2 యెష 30:13
d కీర్త 73:3
e కీర్త 16:8 కీర్త 63:8 యెష 41:10
f కీర్త 25:9 కీర్త 32:8 కీర్త 37:23 కీర్త 143:10 సామె 3:6
g కీర్త 37:34
h కీర్త 42:2 కీర్త 84:2 యెష 26:9
i కీర్త 16:5 విలా 3:24

73:7 *అక్ష., "కొవ్వు." 73:10 *అక్ష., "ఆయన." 73:15 *అక్ష., "నీ కుమారుల తరానికి." 73:21 *అక్ష., "నా మూత్రపిండాల్లో." 73:26 *అక్ష., "బండరాయి."

నమ్మకద్రోహులై నిన్ను విడిచివెళ్లే
వాళ్లందర్నీ నువ్వు అంతం చేస్తావు.[a]
28 నా విషయానికొస్తే, దేవునికి దగ్గరవ్వడం
నాకు మంచిది.[b]
ఆయన పనులన్నిటి గురించి
ప్రకటించేలా,[c]
నేను సర్వోన్నత ప్రభువైన యెహోవాను
నా ఆశ్రయంగా చేసుకున్నాను.

మాస్కిల్.* ఆసాపు[d] కీర్తన.

74 దేవా, మమ్మల్ని ఎందుకు శాశ్వతంగా
విడిచిపెట్టేశావు?[e]
నువ్వు మేపే మంద మీద నీ కోపం
ఎందుకు రగులుకుంది?*[f]
2 చాలాకాలం క్రితం నువ్వు సంపాదించు
కున్న ప్రజల్ని*[g] గుర్తుచేసుకో,
నీ స్వాస్థ్యంగా నువ్వు విడిపించిన
గోత్రాన్ని[h] గుర్తుచేసుకో.
నువ్వు నివసించిన సీయోను పర్వతాన్ని[i]
గుర్తుచేసుకో.
3 దీర్ఘకాల శిథిలాల వైపు
అడుగులు వేయి.[j]
పవిత్ర స్థలంలోని ప్రతీదాన్ని శత్రువులు
నాశనం చేశారు.[k]
4 నీ ఆలయం* లోపల నీ శత్రువులు
గర్జించారు.[l]
అక్కడ వాళ్లు తమ ధ్వజాలు నిలబెట్టారు.
5 వాళ్లు దట్టమైన అడవి మీదికి గొడ్డలి ఎత్తే
మనుషుల్లా ఉన్నారు.
6 వాళ్లు గొడ్డళ్లతో, ఇనుప కడ్డీలతో ఆలయ
చెక్కడాలన్నిటినీ[m] పగలగొట్టారు.
7 వాళ్లు నీ పవిత్రమైన స్థలానికి
నిప్పంటించారు.[n]
నీ పేరు పెట్టబడిన గుడారాన్ని కూల్చేసి,
దాన్ని అపవిత్రపర్చారు.
8 "దేశంలోని దేవుని సమావేశ స్థలాలన్ని
టినీ* తగలబెట్టాలి"
అని వాళ్లు, వాళ్ల పిల్లలు తమ
హృదయాల్లో అనుకున్నారు.
9 మా కోసం అక్కడ ఒక్క సూచన కూడా
కనిపించట్లేదు;
ఒక్క ప్రవక్త కూడా మిగల్లేదు,
ఇలా ఎంతకాలం ఉంటుందో మాలో ఎవ
రికీ తెలీదు.
10 దేవా, ఎంతకాలం విరోధులు నిన్ను
దూషిస్తూ ఉంటారు?[a]
శత్రువులు నీ పేరును ఎప్పటికీ అవమా
నిస్తూనే ఉంటారా?[b]
11 నీ చేతిని, నీ కుడిచేతిని ఎందుకు వెనక్కి
తీసుకున్నావు?[c]
నీ వస్త్రం మడతల్లో నుండి దాన్ని
బయటికి తీసి, వాళ్లను అంతం చేయి.
12 చాలాకాలం నుండి దేవుడే నా రాజు,
భూమ్మీద రక్షణ కార్యాలు చేసేది
ఆయనే.[d]
13 నువ్వు నీ బలంతో సముద్రంలో అలజడి
రేపావు;[e]
నీళ్లలోని భారీ సముద్రప్రాణుల తలలు
చితగ్గొట్టావు.
14 నువ్వు లివ్యాతన్* తలను# చితగ్గొట్టావు;
ఎడారుల్లో నివసించే ప్రజలకు దాన్ని
ఆహారంగా ఇచ్చావు.
15 నువ్వు ఊటల్ని, వాగుల్ని తెరిచావు;[f]
జీవనదుల్ని ఎండిపోజేశావు.[g]
16 పగలు నీదే, రాత్రి నీదే.
వెలుగును, సూర్యుణ్ణి నువ్వే చేశావు.[h]
17 నువ్వే భూమి సరిహద్దులన్నిటినీ
నియమించావు;[i]
వేసవికాలాన్ని, చలికాలాన్ని నువ్వే
చేశావు.[j]
18 యెహోవా, శత్రువుల దూషణల్ని
గుర్తుచేసుకో,

74:పైవిలాసం; 74:14 *పదకోశం చూడండి. 74:1 *అక్ష., "పొగ రాజుకుంది?" 74:2 *అక్ష., "నీ సమాజాన్ని." 74:4 *లేదా "నీ సమావేశ స్థలం."
74:8 *లేదా "దేవుణ్ణి ఆరాధించే స్థలాలన్నిటినీ." 74:14 #అక్ష., "తలల్ని."

**73వ అధ్యా.**
a సం 15:39; యాకో 4:4
b కీర్త 65:4; యాకో 4:8
c కీర్త 118:17

**74వ అధ్యా.**
d 1ది 25:1; 2ది 35:15
e విలా 5:20
f ద్వితీ 29:19, 20; కీర్త 100:3
g ద్వితీ 9:29
h ద్వితీ 4:20; ద్వితీ 32:9
i కీర్త 48:2; కీర్త 132:13
j దాని 9:17
k కీర్త 79:1
l విలా 2:7
m 1రా 6:18, 35
n 2రా 25:9; యెష 64:11

**2వ వరుస**
a కీర్త 13:2; కీర్త 79:4
b యోబు 36:23
c కీర్త 44:23; యెష 64:12; విలా 2:3
d నిర్గ 15:2; యెష 33:22
e నిర్గ 14:21; నెహె 9:10, 11
f యెష 48:21
g యెహో 3:13
h ఆది 1:3, 5; కీర్త 136:7, 8
i అపొ 17:26
j ఆది 8:22

మూర్ఖులైన ప్రజలు నీ పేరును ఎలా
అవమానిస్తున్నారో గుర్తుచేసుకో.[a]
19 నీ గువ్వ ప్రాణాన్ని అడవి మృగాలకు
అప్పగించకు.
కష్టాల్లో ఉన్న నీ ప్రజల్ని శాశ్వతంగా
మర్చిపోకు.
20 మాతో చేసిన ఒప్పందాన్ని గుర్తుచేసుకో,
భూమ్మీది చీకటి స్థలాలు దౌర్జన్యం
చేసేవాళ్ల నివాసాలతో నిండి
పోయాయి.
21 నలిగిపోయిన వ్యక్తిని నిరాశతో వెనక్కి
వెళ్లనివ్వకు;[b]
దీనులు, పేదవాళ్లు నీ పేరును
స్తుతించాలి.[c]
22 దేవా, లేచి నీ వ్యాజ్యాన్ని వాదించు.
మూర్ఖులు రోజంతా నిన్ను ఎలా
దూషిస్తున్నారో గుర్తుచేసుకో.[d]
23 నీ శత్రువులు అంటున్న మాటల్ని
మర్చిపోకు.
నిన్ను ఎదిరిస్తున్నవాళ్ల కేకలు ఆకాశాన్ని
అంటుతున్నాయి.

సంగీత నిర్దేశకునికి సూచన. “నాశనం చేయకు” అనే రాగంలో పాడాలి. ఆసాపు[e] కీర్తన. గీతం.

## 75

దేవా, మేము నీకు కృతజ్ఞతలు
చెల్లిస్తున్నాం, నీకు కృతజ్ఞతలు
చెల్లిస్తున్నాం;
నువ్వు* మాకు దగ్గరగా ఉన్నావు.[f]
ప్రజలు నీ అద్భుతమైన పనుల్ని
ప్రకటిస్తారు.
2 నువ్వు ఇలా అంటున్నావు: “నేనొక
సమయం నిర్ణయించిన తర్వాత,
న్యాయంగా తీర్పు తీరుస్తాను.
3 భూమి, దాని నివాసులందరూ భయంతో
కంపించినప్పుడు,
దాని స్తంభాల్ని స్థిరంగా ఉంచింది నేనే.”
(సెలా)
4 నేను గొప్పలు చెప్పుకునేవాళ్లతో,
“గొప్పలు చెప్పుకోకండి” అంటాను.
దుష్టులతో ఇలా అంటాను:
“మీ కొమ్మును* పైకి లేపకండి.
5 మీ కొమ్మును* అతిగా పైకి లేపకండి,
అహంకారంతో మాట్లాడకండి.
6 ఎందుకంటే ఘనత
తూర్పు నుండో, పడమర నుండో, దక్షిణం
నుండో రాదు.
7 న్యాయమూర్తి దేవుడే.[a]
ఆయన ఒకర్ని తగ్గిస్తాడు, ఒకర్ని
హెచ్చిస్తాడు.[b]
8 యెహోవా చేతిలో ఒక గిన్నె ఉంది;[c]
మసాలాలు కలిపిన ద్రాక్షారసం నురగలు
కక్కుతోంది.
ఆయన ఖచ్చితంగా దాన్ని కుమ్మరిస్తాడు,
భూమ్మీది దుష్టులందరూ చివరిబొట్టు*
వరకు దాన్ని తాగుతారు.”[d]
9 నేనైతే, దాని గురించి ఎప్పటికీ
ప్రకటిస్తాను;
యాకోబు దేవుణ్ణి స్తుతిస్తూ పాటలు
పాడతాను.*
10 ఎందుకంటే ఆయన ఇలా అంటున్నాడు:
“నేను దుష్టుల కొమ్ములన్నిటినీ*
విరగ్గొడతాను,
కానీ నీతిమంతుల కొమ్ములు# హెచ్చించ
బడతాయి.”

సంగీత నిర్దేశకునికి సూచన; తంతివాద్యాలతో పాడాలి. ఆసాపు[e] శ్రావ్యగీతం. గీతం.

## 76

యూదాలో ఉన్నవాళ్లకు దేవుడు
తెలుసు;[f]
ఇశ్రాయేలులో ఆయన పేరు గొప్పది.[g]
2 షాలేములో[h] ఆయన గుడారం,
సీయోనులో ఆయన నివాసం
ఉన్నాయి.[i]
3 అక్కడ ఆయన అగ్ని బాణాల్ని,
డాలును, ఖడ్గాన్ని, యుద్ధ ఆయుధాల్ని
విరగ్గొట్టాడు.[j] (సెలా)

**74వ అధ్యా.**
a యెష 52:5
b కీర్త 12:5
c ఎజ్రా 3:11
d కీర్త 89:50, 51
యెష 52:5

**75వ అధ్యా.**
e 2ది 35:15
f యెష 30:27

**2వ వరుస**
a కీర్త 50:6
కీర్త 58:11
b 1స 2:7
దాని 2:21
దాని 4:17
లూకా 1:52
c కీర్త 11:5, 6
d యోబు 21:19, 20
యిర్మీ 25:15, 28
యిర్మీ 49:12
ప్రక 14:9, 10
ప్రక 16:19
ప్రక 18:6

**76వ అధ్యా.**
e 2ది 35:15
f కీర్త 48:1, 3
g 2ది 2:5
h ఆది 14:18
i కీర్త 74:2
కీర్త 132:13
కీర్త 135:21
j 2ది 32:21
కీర్త 46:9

75:1 *అక్ష., “నీ పేరు.”

75:4, 5 *లేదా “బలాన్ని.” 75:8 *అక్ష., “మడ్డి.” 75:9 *లేదా “సంగీతం వాయిస్తాను.” 75:10 *లేదా “బలమంతటినీ.” #లేదా “బలం.”

4 నువ్వు తేజోవంతంగా ప్రకాశిస్తున్నావు;*
నీ మహిమ అడవి జంతువులు తిరిగే
పర్వతాల కన్నా గొప్పది.
5 గుండె ధైర్యం గలవాళ్లు దోచుకోబడ్డారు.[a]
వాళ్లు మరణనిద్రలోకి జారుకున్నారు;
యోధులందరూ చేతకానివాళ్లయ్యారు.[b]
6 యాకోబు దేవా, నువ్వు గద్దించినప్పుడు
గుర్రంతో పాటు రథసారథి గాఢనిద్రలోకి
జారుకున్నాడు.[c]
7 నువ్వు మాత్రమే సంభ్రమాశ్చర్యాలు
పుట్టించే దేవుడివి.[d]
నీ తీవ్రమైన కోపాన్ని ఎవరు తట్టుకో
గలరు?[e]
8 పరలోకం నుండి నువ్వు తీర్పును
ప్రకటించావు;[f]
భూమి భయపడి మౌనంగా ఉండిపో
యింది.[g]
9 అప్పుడు దేవుడు భూమ్మీది సాత్వికులం
దర్నీ కాపాడడానికి[h]
తీర్పు అమలుచేయాలని లేచాడు. (సెలా)
10 ఎందుకంటే, మనిషి కోపం నీకు స్తుతిని
తీసుకొస్తుంది;[i]
వాళ్ల మిగిలిన కోపంతో నిన్ను నువ్వు
అలంకరించుకుంటావు.
11 మీ దేవుడైన యెహోవాకు మొక్కుబళ్లు
చేసుకొని, వాటిని చెల్లించండి,[j]
ఆయన చుట్టు ఉన్నవాళ్లంతా భయభక్తు
లతో కానుకలు తీసుకురావాలి.[k]
12 నాయకుల గర్వాన్ని ఆయన అణచి
వేస్తాడు;
భూరాజుల్లో భయం పుట్టిస్తాడు.

సంగీత నిర్దేశకునికి సూచన; యెదూతూను*
అనే రాగంలో పాడాలి. ఆసాపు[l] కీర్తన.
శ్రావ్యగీతం.

**77** నేను బిగ్గరగా దేవునికి
మొరపెడతాను;
నేను దేవునికి మొరపెడతాను, ఆయన
నా మొర వింటాడు.[m]
2 కష్టకాలంలో నేను యెహోవాను
వెదుకుతాను.[a]
రాత్రంతా నా చేతులు ఆయన వైపే చాపి
ఉంచుతాను.
నా ప్రాణం ఓదార్పు పొందలేకపోతోంది.
3 దేవుణ్ణి గుర్తుచేసుకున్నప్పుడు నేను
నిట్టూర్పు విడుస్తున్నాను;[b]
నా మనసు బాధగా ఉంది, నా బలం
క్షీణిస్తోంది.[c] (సెలా)
4 నువ్వు నా కళ్లను మూతపడనివ్వట్లేదు;
నేను కలవరపడుతున్నాను, మాట్లాడలేక
పోతున్నాను.
5 నా ఆలోచనలు వెనకటి రోజుల వైపు,
పాత సంవత్సరాల వైపు
మళ్లుతున్నాయి.[d]
6 రాత్రివేళ నేను నా పాటను* గుర్తుచేసు
కుంటాను;[e]
నా హృదయంలో ధ్యానిస్తాను;[f]
శ్రద్ధగా పరిశోధిస్తాను.
7 యెహోవా మమ్మల్ని శాశ్వతంగా
వదిలేస్తాడా?[g]
ఇంకెప్పుడూ మామీద తన అనుగ్రహం
చూపించడా?[h]
8 ఆయన విశ్వసనీయ ప్రేమ చూపించడం
శాశ్వతంగా ఆపేశాడా?
ఆయన వాగ్దాన నెరవేర్పును ఏ ఒక్క
తరమూ చూడదా?
9 దేవుడు దయ చూపించడం
మర్చిపోయాడా?[i]
కోపంతో కరుణ చూపించడం ఆపేశాడా?
(సెలా)
10 "సర్వోన్నతుడు మాకు సహాయం
చేయడం మానేశాడన్న
ఆలోచనే నన్ను తొలిచేస్తుంది" అని నేను
అంటూ ఉండాలా?[j]
11 నేను యెహోవా* పనుల్ని గుర్తుచేసు
కుంటాను;

**76వ అధ్యా.**
a లూకా 1:51
b యెష 31:8 యెష 37:36
c నహూ 2:13
d కీర్త 89:7
e యిర్మీ 10:10 నహూ 1:6
f 1రా 8:49
g 2ది 20:29 కీర్త 2:4, 5
h కీర్త 147:6 సామె 3:34 జెఫ 2:3
i సామె 16:4 దాని 3:19, 28
j సం 30:2
k 2ది 32:23 కీర్త 89:7

**77వ అధ్యా.**
l 2ది 35:15
m కీర్త 34:6 సామె 15:29

**2వ వరుస**
a కీర్త 18:6 కీర్త 50:15
b కీర్త 42:5
c కీర్త 143:4
d కీర్త 143:5 యెష 51:9
e కీర్త 42:8
f కీర్త 77:12
g కీర్త 74:1
h కీర్త 79:5
i యెష 49:14 యెష 63:15
j కీర్త 31:22

76:4 *లేదా "నీ చుట్టూ వెలుగు ఆవరించి ఉంది."
77:పైవిలాసం *పదకోశం చూడండి.
77:6 *లేదా "తంతివాద్య సంగీతాన్ని." 77:11 *అక్ష., "యా." ఇది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం.

చాలాకాలం క్రితం నువ్వు చేసిన ఆశ్చర్య
కార్యాల్ని గుర్తుచేసుకుంటాను.
12 నీ పనులన్నిటినీ ధ్యానిస్తాను,
నీ కార్యాల గురించి లోతుగా
ఆలోచిస్తాను.[a]
13 దేవా, నీ మార్గాలు పవిత్రమైనవి.
దేవా, నీ అంత గొప్ప దేవుడు ఎవరు?[b]
14 నువ్వు సత్యదేవుడివి, ఆశ్చర్యకార్యాలు
చేస్తావు.[c]
దేశదేశాల ప్రజల మధ్య నువ్వు
నీ బలాన్ని చూపించావు.[d]
15 నీ శక్తితో* నీ ప్రజలైన
యాకోబు కుమారుల్ని, యోసేపు
కుమారుల్ని రక్షించావు.#[e] (సెలా)
16 దేవా, జలాలు నిన్ను చూశాయి;
నీళ్లు నిన్ను చూసి వణికిపోయాయి.[f]
అగాధ జలాలు అల్లకల్లోలంగా
తయారయ్యాయి.
17 మేఘాలు వర్షించాయి.
మేఘాలతో నిండిన ఆకాశం ఉరిమింది,
బాణాల్లాంటి నీ మెరుపులు అంతటా
మెరిశాయి.[g]
18 నీ ఉరుముల శబ్దం[h] రథ చక్రాల శబ్దంలా
ఉంది;
నీ మెరుపులు లోకానికి వెలుగిచ్చాయి;
భూమి వణికింది, కంపించింది.[i]
19 నీ దారి సముద్రంలో నుండి వెళ్లింది,[j]
నీ మార్గం అనేక జలాల్లో నుండి వెళ్లింది;
కానీ నీ అడుగుల జాడలు ఎక్కడా
కనిపించలేదు.
20 మోషే, అహరోనుల
సంరక్షణలో*[k] నువ్వు
నీ ప్రజల్ని ఒక మందలా నడిపించావు.[l]

మాస్కిల్.* ఆసాపు[m] కీర్తన.

**78** నా ప్రజలారా, నా ఉపదేశం*
వినండి;
నా నోటి మాటలు ఆలకించండి.
2 నేను నోరు తెరిచి సామెత చెప్తాను.
చాలాకాలం కిందటి పొడుపు కథలు
చెప్తాను.[a]
3 మేము విన్న, మాకు తెలిసిన,
మా తండ్రులు మాకు చెప్పిన
సంగతుల్ని[b]
4 మేము వాళ్ల సంతానానికి చెప్పకుండా
ఉండం;
యెహోవా స్తుతిపాత్రమైన కార్యాల్ని,
ఆయన బలాన్ని,
ఆయన చేసిన అద్భుతమైన కార్యాల్ని[c]
రాబోయే తరానికి చెప్తాం.[d]
5 ఆయన యాకోబులో ఒక జ్ఞాపికను
పెట్టాడు,
ఇశ్రాయేలులో ధర్మశాస్త్రాన్ని
నియమించాడు;
ఈ విషయాల్ని తమ పిల్లలకు తెలియ
జేయమని
మన పూర్వీకులకు ఆజ్ఞాపించాడు.[e]
6 అప్పుడు తర్వాతి తరంవాళ్లు,
పుట్టబోయేవాళ్లు వాటిని
తెలుసుకుంటారు.[f]
వాళ్లు వాళ్ల పిల్లలకు వాటిని
చెప్తారు.[g]
7 దానివల్ల వాళ్లు దేవుని మీద నమ్మకం
ఉంచుతారు.
దేవుని కార్యాల్ని మర్చిపోకుండా
ఉంటారు,[h]
ఆయన ఆజ్ఞల్ని పాటిస్తారు.[i]
8 అప్పుడు వాళ్లు తమ పూర్వీకుల్లా
తయారవ్వకుండా ఉంటారు.
వాళ్ల పూర్వీకులు మొండివాళ్లు, తిరుగు
బాటుదారులు,[j]
వాళ్ల హృదయానికి నిలకడలేదు,*[k]
వాళ్లు దేవునికి నమ్మకంగా లేరు.
9 ఎఫ్రాయిమీయులు విల్లును ధరించారు,
కానీ వాళ్లు యుద్ధ భూమి నుండి
పారిపోయారు.

77:15 *అక్ష., "బాహువుతో." #అక్ష., "విడిపించావు." 77:20 *అక్ష., "చేత." 78:పైవిలాసం *పదకోశం చూడండి. 78:1 *లేదా "ధర్మశాస్త్రం."

78:8 *అక్ష., "హృదయం సిద్ధంగా లేదు."

**77వ అధ్యా.**
a 1ది 16:9
b నిర్గ 15:11 కీర్త 89:8
c ప్రక 15:3
d నిర్గ 9:16 దాని 3:29 దాని 6:26, 27
e ద్వితీ 9:29
f నిర్గ 14:21 యెహో 3:16
g 2స 22:15
h కీర్త 29:3
i నిర్గ 19:18 2స 22:8
j నెహె 9:10, 11
k యెష 63:11 అపొ 7:35, 36
l నిర్గ 13:21 కీర్త 78:52

**78వ అధ్యా.**
m 1ది 25:1

**2వ వరుస**
a సామె 1:5, 6 మత్త 13:34, 35
b నిర్గ 13:8 కీర్త 44:1
c కీర్త 98:1
d ద్వితీ 6:6, 7 ద్వితీ 6:21 యెహో 4:6, 7
e ఆది 18:19 ద్వితీ 6:6, 7
f కీర్త 71:17, 18
g ద్వితీ 4:10
h ద్వితీ 4:9
i ద్వితీ 5:29
j నిర్గ 32:9 ద్వితీ 1:43 ద్వితీ 31:27 2రా 17:13, 14 యెహె 20:18 అపొ 7:51
k కీర్త 81:11, 12 యిర్మీ 7:24-26

10 వాళ్లు దేవుని ఒప్పందానికి కట్టుబడి
ఉండలేదు,[a]
ఆయన ధర్మశాస్త్రానికి లోబడలేదు.[b]
11 అంతేకాదు వాళ్లు దేవుని కార్యాల్ని,
ఆయన వాళ్లకు చూపించిన ఆశ్చర్య
కార్యాల్ని* మర్చిపోయారు.[c]
12 ఆయన ఐగుప్తు దేశంలో, సోయను[d]
ప్రాంతంలో
వాళ్ల పూర్వీకుల కళ్లముందు ఆశ్చర్య
కార్యాలు చేశాడు.[e]
13 వాళ్లు నడిచివెళ్లేలా సముద్రాన్ని పాయలు
చేశాడు,
నీళ్లను ఆనకట్టలా* నిలబెట్టాడు.[f]
14 పగలు మేఘంతో,
రాత్రంతా అగ్ని వెలుగుతో వాళ్లను
నడిపించాడు.[g]
15 ఎడారిలో బండల్ని చీల్చి
వాళ్లు తృప్తిగా తాగేలా సముద్రమంత
సమృద్ధిగా నీళ్లు ఇచ్చాడు.[h]
16 బండ నుండి ప్రవాహాల్ని రప్పించి
నీళ్లు నదుల్లా పారేటట్టు చేశాడు.[i]
17 కానీ వాళ్లు ఎడారిలో సర్వోన్నతుని మీద
తిరుగుబాటుచేసి[j]
ఆయనకు వ్యతిరేకంగా పాపం చేస్తూ
వచ్చారు;
18 తాము ఎంతగానో కోరుకున్న ఆహారం
కోసం పట్టుబడుతూ,
తమ హృదయాల్లో దేవుణ్ణి
పరీక్షించారు.*[k]
19 "దేవుడు మాకోసం ఈ ఎడారిలో
భోజనం పెట్టగలడా?"*
అంటూ దేవునికి వ్యతిరేకంగా
మాట్లాడారు.[l]
20 ఇదిగో! నీళ్లు పారేలా, వాగులు
ప్రవహించేలా
బండను కొట్టింది ఆయనే.[m]
అయినా వాళ్లు, "ఆయన మనకు రొట్టెను
ఇవ్వగలడా?
తన ప్రజల కోసం మాంసాన్ని ఇవ్వగ
లడా?" అన్నారు.[a]
21 వాళ్ల మాటలు విన్నప్పుడు యెహోవాకు
చాలా కోపం వచ్చింది;[b]
యాకోబు మీద అగ్ని[c] రగులుకుంది,
ఇశ్రాయేలు మీద ఆయన కోపం
మండింది.[d]
22 ఎందుకంటే వాళ్లు దేవుని మీద విశ్వాసం
ఉంచలేదు;[e]
ఆయన రక్షణ సామర్థ్యం మీద నమ్మకం
ఉంచలేదు.
23 కాబట్టి ఆయన, పైనున్న ఆకాశ
మేఘాలకు ఆజ్ఞ ఇచ్చి,
ఆకాశ తలుపులు తెరిచాడు.
24 వాళ్లు తినడానికి మన్నా కురిపిస్తూ
వచ్చాడు;
ఆకాశ ధాన్యం వాళ్లకు ఇచ్చాడు.[f]
25 మనుషులు బలశాలుల*[g] ఆహారం
తిన్నారు;
వాళ్లు తృప్తిగా తినేంత ఇచ్చాడు.[h]
26 ఆయన ఆకాశంలో తూర్పు
గాలిని రేపాడు
తన శక్తితో దక్షిణ గాలి వీచేలా
చేశాడు.[i]
27 ఆయన ధూళి అంత విస్తారంగా
మాంసాన్ని,
సముద్ర తీరంలోని ఇసుక రేణువులంత
విస్తారంగా పక్షుల్ని వాళ్లమీద
కురిపించాడు.
28 అవి తన పాలెం మధ్యలో,
తన డేరాల చుట్టూ పడేలా చేశాడు.
29 వాళ్లు పీకల దాకా తిన్నారు.
వాళ్లు కోరుకున్నది ఆయన
వాళ్లకిచ్చాడు.[j]
30 అయితే వాళ్ల కక్కుర్తి తీరకముందే,
ఆహారం ఇంకా వాళ్ల నోట్లో ఉండగానే,

78:11 *లేదా "అద్భుతమైన పనుల్ని." 78:13 *లేదా "గోడలా." 78:18 *లేదా "సవాలు చేశారు." 78:19 *అక్ష., "భోజనం బల్ల సిద్ధం చేయగలడా?"

78:25 *లేదా "దేవదూతల."

**78వ అధ్యా.**
a ద్వితీ 31:16
b 2ది 13:8, 9; నెహె 9:26
c ద్వితీ 32:18; 2ది 13:12; కీర్త 106:21, 22; యిర్మీ 2:32
d సం 13:22
e ద్వితీ 4:34; నెహె 9:10
f నిర్గ 14:21, 22; నిర్గ 15:8
g నిర్గ 13:21; నిర్గ 14:20, 24
h నిర్గ 17:6; సం 20:11; కీర్త 105:41; యెష 48:21; 1కొ 10:4
i ద్వితీ 8:14, 15
j ద్వితీ 9:21, 22; కీర్త 95:8; హెబ్రీ 3:16
k కీర్త 106:14
l నిర్గ 16:8
m నిర్గ 17:6

**2వ వరుస**
a నిర్గ 16:3
b సం 11:10
c హెబ్రీ 12:29
d సం 11:1
e కీర్త 106:24; హెబ్రీ 3:10; యూదా 5
f నిర్గ 16:14, 35; నిర్గ 16:31, 32; సం 11:7; ద్వితీ 8:3; యోహా 6:31; 1కొ 10:2, 3
g కీర్త 103:20
h నిర్గ 16:12
i సం 11:31-34
j సం 11:19, 20

31 దేవుని కోపం వాళ్ల మీద రగులుకుంది.[a]
వాళ్లలోని అత్యంత బలిష్ఠుల్ని ఆయన
చంపేశాడు;[b]
ఇశ్రాయేలులోని యువకులు నేలకొరి
గేలా చేశాడు.
32 ఇంత జరిగినా, వాళ్లు ఇంకా ఎక్కువగా
పాపం చేస్తూ వచ్చారు,[c]
ఆయన ఆశ్చర్యకార్యాల*[d] మీద
విశ్వాసం ఉంచలేదు.
33 దాంతో ఆయన, ఊపిరిలా వాళ్ల రోజుల్ని,
ఆకస్మిక విపత్తులతో వాళ్ల సంవత్సరాల్ని
ముగించాడు.[e]
34 కానీ ఆయన వాళ్లను చంపినప్పుడల్లా
వాళ్లు ఆయన్ని వెదికేవాళ్లు;[f]
వాళ్లు తిరిగొచ్చి దేవుని కోసం
చూసేవాళ్లు.
35 దేవుడే తమ ఆశ్రయదుర్గం*[g] అని,
సర్వోన్నతుడైన దేవుడే తమ విమోచ
కుడు#[h] అని గుర్తుచేసుకునేవాళ్లు.
36 కానీ వాళ్లు తమ నోటితో ఆయన్ని
మోసం చేయడానికి ప్రయత్నించారు,
తమ నాలుకతో ఆయన ముందు
అబద్ధాలాడారు.
37 వాళ్ల హృదయాలు ఆయన పట్ల
నిలకడగా లేవు;[i]
ఆయన ఒప్పందానికి వాళ్లు
నమ్మకంగా లేరు.[j]
38 కానీ ఆయన కరుణ గలవాడు;[k]
వాళ్ల తప్పుల్ని క్షమించేవాడు,* వాళ్లను
నాశనం చేసేవాడు కాదు.[l]
తన ఉగ్రత అంతటినీ రేపుకునే బదులు
చాలాసార్లు తన కోపాన్ని అణుచు
కున్నాడు.[m]
39 ఎందుకంటే, వాళ్లు కేవలం మనుషులని,
వీచిన తర్వాత తిరిగిరాని గాలిలాంటి
వాళ్లని* ఆయన గుర్తుచేసుకున్నాడు.[n]
40 ఎడారిలో వాళ్లు ఎన్నోసార్లు ఆయన మీద
తిరుగుబాటు చేశారు![a]
ఎడారిలో ఎన్నోసార్లు ఆయన్ని
బాధపెట్టారు![b]
41 పదేపదే దేవుణ్ణి పరీక్షించారు,[c]
ఇశ్రాయేలు పవిత్ర దేవుణ్ణి
దుఃఖపెట్టారు.*
42 వాళ్లు ఆయన శక్తిని* గానీ,
శత్రువు నుండి ఆయన తమను
కాపాడిన# రోజును[d] గానీ గుర్తు
చేసుకోలేదు.
43 ఐగుప్తులో ఆయన ఎలాంటి సూచనలు
చూపించాడో,[e]
సోయను ప్రాంతంలో ఎలాంటి అద్భు
తాలు చేశాడో,
44 వాళ్లు నైలు కాలువల నీళ్లను
తాగలేకపోయేలా
వాటిని ఎలా రక్తంగా మార్చాడో[f] వాళ్లు
గుర్తుచేసుకోలేదు.
45 వాళ్లను మింగేయడానికి జోరీగల
గుంపుల్ని,[g]
వాళ్లను నాశనం చేయడానికి కప్పల్ని
ఆయన పంపించాడు.[h]
46 వాళ్ల పంటల్ని తిండిబోతు మిడతలకు,
వాళ్ల కష్టఫలాన్ని మిడతల దండుకు
అప్పగించాడు.[i]
47 వడగండ్ల వానతో వాళ్ల ద్రాక్షతీగల్ని,
వడగండ్లతో వాళ్ల అత్తి చెట్లను నాశనం
చేశాడు.[j]
48 వాళ్ల పశువుల మీద వడగండ్ల
వానను,
వాళ్ల మందల మీద పిడుగుల్ని
కురిపించాడు.*[k]
49 మండుతున్న తన కోపాన్ని,
ఆగ్రహాన్ని, ఉగ్రతను, కష్టాల్ని,

**78వ అధ్యా.**
a సం 11:10
b సం 11:34
c సం 14:2-4 సం 25:3 1కొ 10:8-10
d నిర్గ 16:15 ద్వితీ 8:14, 15
e సం 14:29, 35 ద్వితీ 2:14
f సం 21:7 న్యా 4:3
g ద్వితీ 32:4
h నిర్గ 6:6
i కీర్త 95:10 హెబ్రీ 3:10
j ద్వితీ 31:20 యిర్మీ 31:32
k నిర్గ 34:6 సం 14:18 నెహె 9:31
l సం 14:19, 20 యిర్మీ 30:11 విలా 3:22
m నెహె 9:27 యెష 48:9 యెహె 20:9
n కీర్త 103:14

**2వ వరుస**
a సం 14:11
b యెష 63:10 ఎఫె 4:30 హెబ్రీ 3:16
c సం 14:22 ద్వితీ 6:16 కీర్త 95:8, 9
d నిర్గ 14:30
e ద్వితీ 4:34 నెహె 9:10 కీర్త 105:27-36
f నిర్గ 7:19
g నిర్గ 8:24
h నిర్గ 8:6
i నిర్గ 10:14, 15
j నిర్గ 9:23
k నిర్గ 9:25

---

**78:32** *లేదా "అద్భుతమైన పనుల." **78:35** *అక్ష., "బండరాయి." #లేదా "తమ తరఫున పగ తీర్చుకునేవాడు." **78:38** *అక్ష., "కప్పేసేవాడు." **78:39** *లేదా "జీవశక్తి వెళ్లిపోతుంది, తిరిగి రాదని" అయ్యుంటుంది.

**78:41** *లేదా "నొప్పించారు." **78:42** *అక్ష., "చేతిని." #అక్ష., "విడిపించిన." **78:48** *లేదా "వాళ్ల మందల్ని ఒళ్లు కాలిపోయే జ్వరానికి అప్పగించాడు" అయ్యుంటుంది.

విపత్తు తీసుకురావడానికి దేవదూతల
సమూహాల్ని వాళ్ల మీదికి పంపుతూ
వచ్చాడు.
50 ఆయన తన కోపానికి దారిని సిద్ధం
చేశాడు.
మరణం నుండి వాళ్లను తప్పించలేదు;
వాళ్లను తెగులుకు అప్పగించాడు.
51 చివరిగా, ఆయన ఐగుప్తీయుల మొదటి
సంతానమంతటినీ,
హాము డేరాల్లోని వాళ్ల తొలిచూలును
చంపేశాడు.[a]
52 తర్వాత గొర్రెల మందలా తన ప్రజల్ని
బయటికి తీసుకొచ్చాడు,[b]
ఎడారిలో వాళ్లను ఒక మందలా
నడిపించాడు.
53 ఆయన వాళ్లను సురక్షితంగా
నడిపించాడు,
వాళ్లు దేనికీ భయపడలేదు;[c]
సముద్రం వాళ్ల శత్రువుల్ని కప్పేసింది.[d]
54 ఆయన వాళ్లను తన పవిత్ర దేశానికి,
తన కుడిచెయ్యి సంపాదించుకున్న ఈ
పర్వత ప్రాంతానికి[e] తీసుకొచ్చాడు.[f]
55 వాళ్ల ముందు నుండి దేశాల్ని
తరిమేశాడు;[g]
కొలనూలుతో వాళ్లకు స్వాస్థ్యాన్ని పంచి
ఇచ్చాడు;[h]
ఇశ్రాయేలు గోత్రాలవాళ్లు తమ ఇళ్లలో
స్థిరపడేలా చేశాడు.[i]
56 కానీ వాళ్లు సర్వోన్నతుడైన దేవుణ్ణి
పరీక్షిస్తూ,* ఆయన మీద తిరుగుబాటు
చేస్తూ వచ్చారు;[j]
ఆయన జ్ఞాపికల మీద మనసు
పెట్టలేదు.[k]
57 వాళ్లు ఆయన్ని విడిచిపెట్టి
తమ పూర్వీకులంత మోసపూరితంగా
ప్రవర్తించారు.[l]
వదులుగా ఉన్న విల్లులా వాళ్లు
నమ్మదగినవాళ్లు కాదు.[m]
58 వాళ్లు తమ ఉన్నత స్థలాలతో ఆయనకు
కోపం తెప్పిస్తూ వచ్చారు,[a]
తమ చెక్కుడు విగ్రహాలతో ఆయనకు
రోషం పుట్టించారు.[b]
59 అదంతా చూసి దేవునికి చాలా కోపం
వచ్చింది,[c]
ఆయన ఇశ్రాయేలును పూర్తిగా
తిరస్కరించాడు.
60 చివరికి ఆయన షిలోహులోని
గుడారాన్ని,[d]
మనుషుల మధ్య తాను నివసించిన
గుడారాన్ని వదిలేశాడు.[e]
61 తన బలానికి చిహ్నంగా ఉన్నదాన్ని
చెరలోకి వెళ్లనిచ్చాడు;
తన వైభవాన్ని శత్రువుల చేతుల్లోకి
వెళ్లనిచ్చాడు.[f]
62 ఆయన తన ప్రజల్ని ఖడ్గానికి
అప్పగించాడు,[g]
తన స్వాస్థ్యం మీద ఆయనకు చాలా
కోపం వచ్చింది.
63 అగ్ని ఆయన యువకుల్ని
దహించేసింది,
ఆయన కన్యలకు పెళ్లిపాటలు లేకుండా
పోయాయి.*
64 ఆయన యాజకులు కత్తి పాలయ్యారు,[h]
వాళ్ల విధవరాళ్లు ఏడ్వలేదు.[i]
65 అప్పుడు యెహోవా, నిద్ర నుండి
లేచినట్టు లేచాడు,[j]
బలవంతుడు[k] ద్రాక్షారసం మత్తు నుండి
లేచినట్టు లేచాడు.
66 ఆయన తన శత్రువుల్ని వెనక్కి
తరిమేశాడు;[l]
వాళ్లను శాశ్వత అవమానానికి
గురిచేశాడు.
67 ఆయన యోసేపు డేరాను తిరస్క
రించాడు;
ఎఫ్రాయిము గోత్రాన్ని ఆయన
ఎంచుకోలేదు.

78:56 *లేదా "సవాలు చేస్తూ."

78:63 *అక్ష., "ఆయన కన్యలు స్తుతించబడలేదు."

**78వ అధ్యా.**
a నిర్గ 12:29 కీర్త 105:36
b కీర్త 77:20 కీర్త 105:37
c నిర్గ 14:20 హెబ్రీ 11:29
d నిర్గ 14:27 నిర్గ 15:10
e కీర్త 44:3
f నిర్గ 15:17
g యెహో 24:12 కీర్త 44:2
h యెహో 13:7
i నెహె 9:24, 25
j ద్వితీ 31:16 ద్వితీ 32:15 న్యా 2:11 2స 20:1 నెహె 9:26
k 2రా 17:15 యిర్మీ 44:23
l ద్వితీ 9:7 న్యా 3:6
m హోషే 7:16

**2వ వరుస**
a ద్వితీ 12:2 న్యా 2:2 యెహె 20:28
b న్యా 2:12 1స 7:3
c న్యా 2:20
d యెహో 18:1 1స 4:11
e యిర్మీ 7:12
f 1స 4:21 1స 5:1
g 1స 4:2, 10
h 1స 2:33, 34 1స 4:11
i 1స 4:19
j కీర్త 44:23
k యెష 42:13
l 1స 5:6

68 బదులుగా యూదా గోత్రాన్ని,[a]
తాను ప్రేమించే సీయోను పర్వతాన్ని
ఎంచుకున్నాడు.[b]
69 ఆయన తన పవిత్రమైన స్థలాన్ని
ఎప్పటికీ ఉండే ఆకాశంలా,[c]
తాను శాశ్వతంగా స్థిరపర్చిన భూమిలా
చేశాడు.[d]
70 ఆయన తన సేవకుడైన దావీదును
ఎంచుకుని,[e]
గొర్రెల దొడ్ల నుండి అతన్ని తీసుకుని,
71 పాలిచ్చే గొర్రెల్ని మేపుతున్న అతన్ని
యాకోబు మీద అంటే తన ప్రజల మీద,
తన స్వాస్థ్యమైన ఇశ్రాయేలు మీద
కాపరిగా నియమించాడు.
72 అతను యథార్థ హృదయంతో వాళ్లను
కాశాడు,[f]
నేర్పుతో వాళ్లను నడిపించాడు.

ఆసాపు[g] శ్రావ్యగీతం.

79 దేవా, దేశాలు నీ స్వాస్థ్యంలోకి[h]
చొరబడ్డాయి;
వాళ్లు నీ పవిత్ర ఆలయాన్ని అపవిత్ర
పర్చారు;[i]
యెరూషలేమును శిథిలాల కుప్పగా
మార్చారు.[j]
2 వాళ్లు నీ సేవకుల శవాల్ని ఆకాశ
పక్షులకు,
నీ విశ్వసనీయుల శరీరాల్ని భూమ్మీది
అడవి జంతువులకు ఆహారంగా
వేశారు.[k]
3 వాళ్ల రక్తాన్ని యెరూషలేము చుట్టూ
నీళ్లలా పారబోశారు,
వాళ్లను పాతిపెట్టడానికి ఎవరూ
మిగల్లేదు.[l]
4 మేము మా పొరుగువాళ్ల దృష్టికి నీచంగా
ఉన్నాం;[m]
మా చుట్టూ ఉన్నవాళ్లు మమ్మల్ని
ఎగతాళి చేస్తున్నారు, హేళన
చేస్తున్నారు.
5 యెహోవా, ఎంతకాలం నువ్వు కోపంగా
ఉంటావు? ఎప్పటికీనా?[n]
ఎంతకాలం నీ ఉగ్రత అగ్నిలా
మండుతుంది?[a]
6 నువ్వు ఎవరో తెలియని దేశాల మీద,
నీ పేరున ప్రార్థించని రాజ్యాల మీద
నీ ఉగ్రతను కుమ్మరించు.
7 ఎందుకంటే వాళ్లు యాకోబును
మింగేశారు,
అతని స్వదేశాన్ని నిర్మానుష్యం చేశారు.[b]
8 మా పూర్వీకుల తప్పుల్ని[c] బట్టి
మమ్మల్ని శిక్షించకు.
త్వరగా మామీద కరుణ చూపించు,[d]
మేము చాలా దయనీయ స్థితిలో ఉన్నాం.
9 మా రక్షకుడివైన దేవా,
మహిమగల నీ పేరును బట్టి మాకు
సహాయం చేయి;
నీ పేరును బట్టి మమ్మల్ని రక్షించు,
మా పాపాల్ని క్షమించు.*[e]
10 "వాళ్ల దేవుడు ఎక్కడ?" అని దేశాలు
ఎందుకు అనాలి?
చిందించబడిన నీ సేవకుల రక్తం
విషయంలో
ప్రతీకారం తీర్చుకోబడిందని దేశాలు
తెలుసుకోవాలి, అది మేము కళ్లారా
చూడాలి.[f]
11 చెరలో ఉన్న వాళ్ల నిట్టూర్పులు నువ్వు
వినాలి.[g]
మరణశిక్ష విధించబడిన వాళ్లను* నువ్వు
నీ గొప్ప శక్తితో# కాపాడు.△
12 యెహోవా, మా పొరుగువాళ్లు నీ మీద
వేసిన నిందలకు[h]
వాళ్లకు ఏడురెట్లు ఎక్కువ శిక్ష
విధించు.[i]
13 అప్పుడు, నీ ప్రజలమూ నువ్వు మేపే
గొర్రెలమూ అయిన మేము[j]
ఎప్పటికీ నీకు కృతజ్ఞతలు చెల్లిస్తాం;
తరతరాలు నిన్ను స్తుతిస్తాం.[k]

---

79:9 *అక్ష., "కప్పేయి." 79:11 *అక్ష., "మరణ పుత్రుల్ని." #అక్ష., "బాహువుతో." △లేదా "విడుదల చేయి" అయ్యుంటుంది.

**78వ అధ్యా.**
a ఆది 49:10
b కీర్త 87:2; కీర్త 132:13; కీర్త 135:21
c కీర్త 76:2
d కీర్త 104:5; ప్రస 1:4
e 1స 16:12, 13
f 2స 8:15; 1రా 3:6; 1రా 15:5

**79వ అధ్యా.**
g 1ది 25:1
h నిర్గ 15:17
i 2రా 24:12, 13; కీర్త 74:3, 7; విలా 1:10
j 2రా 25:9, 10; 2ది 36:17-19
k యిర్మీ 15:3; యిర్మీ 34:20
l యిర్మీ 16:4
m ద్వితీ 28:37
n కీర్త 74:1; యెష 64:9

**2వ వరుస**
a జెఫ 1:18
b 2ది 36:20, 21
c నెహె 9:34
d విలా 3:22
e యెహో 7:9; 2ది 14:11; కీర్త 115:1, 2; యెష 48:9; యిర్మీ 14:7
f యిర్మీ 51:35; యెహె 36:23
g నిర్గ 2:23; యెష 42:6, 7
h కీర్త 74:18
i యిర్మీ 12:14
j కీర్త 74:1; కీర్త 95:7; కీర్త 100:3
k కీర్త 145:4; యెష 43:21

సంగీత నిర్దేశకునికి సూచన; "లిల్లీ పువ్వులు" అనే రాగంలో పాడాలి. జ్ఞాపకం చేయడానికి. ఆసాపు[a] కీర్తన. శ్రావ్యగీతం.

80 యోసేపును మందలా నడిపిస్తున్న[b]
ఇశ్రాయేలు కాపరీ, విను.
కెరూబుల పైన* సింహాసనంలో
కూర్చున్న దేవా,[c]
ప్రకాశించు.#
2 ఎఫ్రాయిము, బెన్యామీను,
మనష్షేల ముందు
నీ బలాన్ని చూపించు;[d]
వచ్చి మమ్మల్ని కాపాడు.[e]
3 దేవా, మళ్లీ మామీద దయ చూపించు;[f]
మేము రక్షణ పొందేలా నీ ముఖకాంతిని
మామీద ప్రకాశింపజేయి.[g]
4 సైన్యాలకు దేవుడివైన యెహోవా,
ఎంతకాలం నీ ప్రజల ప్రార్థనలకు
వ్యతిరేకంగా ఉంటావు?*[h]
5 నువ్వు వాళ్లకు కన్నీళ్లను ఆహారంగా
ఇస్తున్నావు,
విస్తారమైన కన్నీళ్లను వాళ్లతో
తాగిస్తున్నావు.
6 నువ్వు మా పొరుగువాళ్లు మా
విషయంలో గొడవపడేలా చేశావు,
మా శత్రువులు ఇష్టమొచ్చినట్టు
మమ్మల్ని ఎగతాళి చేస్తూ ఉన్నారు.[i]
7 సైన్యాల దేవా, మళ్లీ మామీద దయ
చూపించు;
మేము రక్షణ పొందేలా నీ ముఖకాంతిని
మామీద ప్రకాశింపజేయి.[j]
8 నువ్వు ఐగుప్తు నుండి ఒక ద్రాక్షతీగను[k]
బయల్దేరజేశావు.
జనాల్ని వెళ్లగొట్టి వాళ్ల దేశంలో దాన్ని
నాటావు.[l]
9 నువ్వు దాని కోసం ఒక స్థలం సిద్ధం
చేశావు,
అది బలంగా నాటుకొని, దేశమంతా
విస్తరించింది.[a]
10 దాని నీడ పర్వతాల్ని కప్పేసింది,
దాని తీగలు దేవుని దేవదారు చెట్ల
మీదికి ఎగబాకాయి.
11 దాని తీగలు సముద్రం వరకు,
దాని రెమ్మలు నది* వరకు
వ్యాపించాయి.[b]
12 మరి, దారినపోయే వాళ్లంతా దాని
పండ్లను తెంచుకునేలా[c]
ద్రాక్షతోట చుట్టూ ఉన్న రాతిగోడల్ని
నువ్వెందుకు పడగొట్టావు?[d]
13 అడవి పందులు దాన్ని
పాడుచేస్తున్నాయి,
అడవి జంతువులు దాన్ని
తినేస్తున్నాయి.[e]
14 సైన్యాల దేవా, దయచేసి తిరిగి రా.
పరలోకం నుండి కిందికి చూడు!
ఈ ద్రాక్షతీగ బాగోగులు చూసుకో.[f]
15 నీ కుడిచెయ్యి నాటిన తీగను,*[g]
నీ కోసం నువ్వు బలపర్చిన కొమ్మను#
పట్టించుకో.[h]
16 దాన్ని నరికేసి, కాల్చేశారు.[i]
నువ్వు గద్దించినప్పుడు ప్రజలు
నశించిపోతారు.
17 నీ కుడివైపున ఉన్న మనిషిని,
నీ కోసం నువ్వు బలపర్చిన మనిషిని
నీ చెయ్యి ఆదుకోవాలి.[j]
18 అప్పుడు మేము నిన్ను విడిచివెళ్లం.
మేము నీ పేరున ప్రార్థించేలా మమ్మల్ని
ప్రాణాలతో ఉంచు.
19 సైన్యాలకు దేవుడివైన యెహోవా, మళ్లీ
మామీద దయ చూపించు;
మేము రక్షణ పొందేలా నీ ముఖకాంతిని
మామీద ప్రకాశింపజేయి.[k]

**80వ అధ్యా.**
a 1ది 25:1
b కీర్త 77:20; యెష 40:11; యెహె 34:12; 1పే 2:25
c నిర్గ 25:20, 22
d యెష 42:13
e యెష 25:9
f విలా 5:21
g కీర్త 67:1, 2
h కీర్త 74:1; కీర్త 85:5; విలా 3:44
i కీర్త 44:13; కీర్త 79:4
j కీర్త 80:3, 19
k యెష 5:7
l కీర్త 44:2; కీర్త 78:55; యిర్మీ 2:21

**2వ వరుస**
a నిర్గ 23:28, 30; యెహో 24:12, 13; 1రా 4:25
b ఆది 15:18; నిర్గ 23:31; 1రా 4:21; కీర్త 72:8
c నహూ 2:2
d యెష 5:5
e 2రా 18:9; 2రా 24:1; 2రా 25:1; 2ది 32:1; యిర్మీ 39:1
f యెష 63:15
g యెష 5:7; యిర్మీ 2:21
h నిర్గ 4:22; యెష 49:5
i కీర్త 79:5; యిర్మీ 52:12, 13
j కీర్త 89:20, 21
k కీర్త 80:7

80:1 *లేదా "మధ్య" అయ్యుంటుంది. #లేదా "నీ తేజస్సును వెల్లడిచేయి." 80:4 *అక్ష., "ప్రార్థనల మీద పొగలు కక్కుతావు?"

80:11 *అంటే, యూఫ్రటీసు. 80:15 *లేదా "ద్రాక్షతీగ ప్రధాన కాండాన్ని." #అక్ష., "కుమారుణ్ణి."

సంగీత నిర్దేశకునికి సూచన; గిత్తీత్* అనే రాగంలో పాడాలి. ఆసాపు[a] కీర్తన.

**81** దేవుడే మన బలం,[b] సంతోషంతో
ఆయన ముందు కేకలు వేయండి.
ఆనందంతో కేకలు వేస్తూ యాకోబు
దేవుణ్ణి స్తుతించండి.
2 సంగీతం మొదలుపెట్టండి,
కంజీరను,* శ్రావ్యంగా పలికే వీణను,#
తంతివాద్యాన్ని తీసుకోండి.
3 అమావాస్య రోజున,
పౌర్ణమి రోజున, మన పండుగ రోజున
బూర* ఊదండి.[c]
4 ఎందుకంటే, అది ఇశ్రాయేలుకు
ఇచ్చిన ఆజ్ఞ,
యాకోబు దేవుని శాసనం.[d]
5 ఆయన ఐగుప్తు దేశం మీదికి వెళ్లినప్పుడు,[e]
యోసేపు కోసం దాన్ని ఒక జ్ఞాపికగా
పెట్టాడు.[f]
నేను గుర్తుపట్టని ఒక స్వరం* ఇలా
చెప్పడం విన్నాను:
6 "నేను అతని భుజం మీదున్న బరువును
దించేశాను;[g]
అతని చేతులు గంపను ఎత్తాల్సిన
అవసరం లేదు.
7 కష్టాల్లో ఉన్నప్పుడు నువ్వు నాకు
మొరపెట్టావు, నేను నిన్ను
కాపాడాను;[h]
ఉరుముతున్న మేఘాల్లో నుండి* నీకు
జవాబిచ్చాను.[i]
మెరీబా# నీళ్ల దగ్గర నిన్ను పరీక్షించాను.[j]
(సెలా)
8 నా ప్రజలారా వినండి, నేను మీకు
వ్యతిరేకంగా సాక్ష్యం చెప్తాను.
ఇశ్రాయేలూ, నువ్వు నా మాట వింటే
ఎంత బావుంటుంది.[k]
9 అప్పుడు నీ మధ్య ఏ అన్య దేవుడూ
ఉండడు,
వేరే దేశాల దేవునికి నువ్వు వంగి
నమస్కారం చేయవు.[a]
10 ఐగుప్తు దేశం నుండి నిన్ను బయటికి
తీసుకొచ్చిన
నీ దేవుడైన యెహోవాను నేనే.[b]
నీ నోటిని పెద్దగా తెరువు, నేను దాన్ని
నింపుతాను.[c]
11 కానీ నా ప్రజలు నా మాట వినలేదు;
ఇశ్రాయేలు నాకు లోబడడానికి
ఇష్టపడలేదు.[d]
12 కాబట్టి నేను వాళ్లను తమ మొండి
హృదయాల ప్రకారం నడుచుకో
నిచ్చాను;
వాళ్లు తమకు ఏది సరైనదనిపిస్తే అది
చేశారు.*[e]
13 నా ప్రజలు నా మాట వింటే ఎంత
బావుంటుంది,[f]
ఇశ్రాయేలు నా మార్గాల్లో నడిస్తే ఎంత
బావుంటుంది![g]
14 అప్పుడు నేను వాళ్ల శత్రువుల్ని త్వరగా
అణచివేస్తాను;
వాళ్ల విరోధుల్ని ఓడిస్తాను.[h]
15 యెహోవాను ద్వేషించేవాళ్లు వణుకుతూ
ఆయన దగ్గరికి వస్తారు,
వాళ్లు ఎప్పటికీ శిక్ష అనుభవిస్తూ
ఉంటారు.
16 కానీ ఆయన నిన్ను* శ్రేష్ఠమైన గోధుమ
లతో పోషిస్తాడు,[i]
కొండ తేనెతో నిన్ను తృప్తిపరుస్తాడు."[j]

ఆసాపు[k] శ్రావ్యగీతం.

**82** దేవుని సమాజంలో దేవుడు
నిలిచివున్నాడు;[l]
దేవుళ్ల* మధ్య ఆయన తీర్పు
తీరుస్తున్నాడు,[m] ఆయన ఇలా
అంటున్నాడు:

---

**81:**పైవిలాసం *పదకోశం చూడండి. **81:2** *అంటే, గిలకల తప్పెట. #ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు. **81:3** *అక్ష., "కొమ్ము." **81:5** *లేదా "భాష." **81:7** *అక్ష., "ఉరుము దాగివున్న స్థలంలో." #"గొడవపడడం" అని అర్థం.

**81:12** *అక్ష., "తమ ఆలోచనల ప్రకారం నడిచారు." **81:16** *అక్ష., "అతన్ని." అంటే, దేవుని ప్రజల్ని. **82:1** *లేదా "దేవునిలాంటి వాళ్ల."

---

**81వ అధ్యా.**
a 1ది 25:1
b కీర్త 28:8
c నిర్గ 23:16
సం 10:10
సం 29:1
d లేవీ 23:23, 24
e నిర్గ 12:12
f నిర్గ 12:14
g నిర్గ 1:13, 14
నిర్గ 6:6
h నిర్గ 14:10, 13
కీర్త 91:15
i నిర్గ 19:16, 19
j నిర్గ 17:6, 7
k నిర్గ 15:26

**2వ వరుస**
a నిర్గ 20:2-5
ద్వితీ 6:13, 14
b ద్వితీ 5:6
c ద్వితీ 32:13, 14
d నిర్గ 32:1
ద్వితీ 32:15
e యిర్మీ 7:23, 24
యిర్మీ 11:7, 8
మీకా 6:16
f ద్వితీ 32:29
g ద్వితీ 5:29
యెష 48:17, 18
h సం 14:9
i కీర్త 147:14
j ద్వితీ 32:13, 14

**82వ అధ్యా.**
k 1ది 25:1
l 2ది 19:6
m నిర్గ 18:21, 22
కీర్త 82:6
యోహా 10:34, 35

2 “ఎంతకాలం మీరు అన్యాయంగా తీర్పు
తీరుస్తారు,[a]
దుష్టుల పట్ల పక్షపాతం చూపిస్తారు?[b]
(సెలా)
3 దీనుల్ని, తండ్రిలేని వాళ్లను కాపాడండి.*[c]
నిస్సహాయులకు, దిక్కులేనివాళ్లకు
న్యాయం చేయండి.[d]
4 దీనుల్ని, పేదవాళ్లను రక్షించండి;
దుష్టుల చేతుల్లో నుండి వాళ్లను
కాపాడండి.”
5 వాళ్లకు తెలీదు, వాళ్లకు అర్థంకాదు;[e]
వాళ్లు చీకట్లో తిరుగులాడుతున్నారు;
భూమి పునాదులన్నీ కుదిపేయబడు
తున్నాయి.[f]
6 “నేను* ఇలా అన్నాను: ‘మీరు దేవుళ్లు,#[g]
మీరంతా సర్వోన్నతుని కుమారులు.
7 అయితే మనుషుల్లాగే మీరు కూడా
చనిపోతారు;[h]
ఇతర అధిపతుల్లాగే మీరూ
పడిపోతారు!’ ”[i]
8 దేవా, లేచి భూమికి తీర్పు తీర్చు,[j]
ఎందుకంటే దేశాలన్నీ నీవే.

గీతం. ఆసాపు[k] శ్రావ్యగీతం.

83 దేవా, నిశ్శబ్దంగా ఉండకు;[l]
దేవా, మౌనంగా ఉండిపోకు,
ఊరుకోకు.
2 ఇదిగో! నీ శత్రువులు అల్లకల్లోలం
సృష్టిస్తున్నారు;[m]
నిన్ను ద్వేషించేవాళ్లు అహంకారంగా
ప్రవర్తిస్తున్నారు.*
3 కుయుక్తితో వాళ్లు నీ ప్రజల మీద
రహస్య పన్నాగాలు పన్నుతున్నారు;
నీ అమూల్యమైన* ప్రజల మీద కుట్ర
పన్నుతున్నారు.

82:3 *లేదా “న్యాయం తీర్చండి.” 82:6 *అంటే, దేవుడు. #లేదా “దేవునిలాంటి వాళ్లు.” 83:2 *లేదా “తలలు ఎత్తుతున్నారు.” 83:3 *అక్ష., “దాచబడిన.”

**82వ అధ్యా.**
a లేవీ 19:15
ప్రస 5:8
b ద్వితీ 1:16, 17
2ది 19:7
సామె 18:5
c ద్వితీ 24:17
d యిర్మీ 22:3
e మీకా 3:1
f కీర్త 11:3
సామె 29:4
g యోహా 10:34, 35
1కొ 8:5
h కీర్త 49:12
i కీర్త 146:3, 4
j కీర్త 96:13

**83వ అధ్యా.**
k 2ది 20:14
l కీర్త 28:1
m కీర్త 2:1, 2

**2వ వరుస**
a నిర్గ 1:8-10
2ది 20:1
ఎస్తే 3:6
b 2స 10:6
యెహ 7:2, 5
c 2ది 20:1, 10
d 1ది 5:10
e యిర్మీ 49:2
f ఆమో 1:9
g నిర్గ 15:14
కీర్త 60:8
h 2రా 17:5
i ఆది 19:36-38
ద్వితీ 2:9
j న్యా 8:10, 12
k న్యా 4:2, 7, 15
l యెహో 17:11
m న్యా 7:25
n న్యా 8:21
o యెష 17:13
p కీర్త 144:5
నహూ 1:6

4 వాళ్లు, “రండి, ఇశ్రాయేలు జనాన్ని
సమూలంగా నాశనం చేసి,[a]
వాళ్ల పేరు శాశ్వతంగా మరవబడేలా
చేద్దాం” అని అంటున్నారు.
5 వాళ్లు కలిసికట్టుగా వ్యూహం పన్ను
తున్నారు;
నీకు వ్యతిరేకంగా సంధి* చేసుకున్నారు.[b]
6 డేరాల్లో నివసించే ఎదోమీయులు,
ఇష్మాయేలీయులు; మోయాబీయులు,[c]
హగ్రీయులు;[d]
7 గెబలీయులు, అమ్మోనీయులు,[e] అమాలే
కీయులు;
తూరు[f] నివాసులతోపాటు
ఫిలిష్తీయులు[g] సంధి చేసుకున్నారు.
8 అష్షూరీయులు[h] కూడా వాళ్లతో చేతులు
కలిపారు;
వాళ్లు లోతు కుమారులకు[i] మద్దతి
స్తున్నారు.* (సెలా)
9 నువ్వు మిద్యానుకు చేసినట్టు,[j]
కీషోను వాగు దగ్గర సీసెరాకు,
యాబీనుకు చేసినట్టు
వాళ్లకు చేయి.[k]
10 ఏన్దోరు[l] దగ్గర వాళ్లు సమూలంగా
నాశనమయ్యారు;
భూమికి ఎరువు అయ్యారు.
11 వాళ్ల ప్రముఖుల్ని ఓరేబులా,
జెయేబులా,[m]
వాళ్ల అధిపతుల్ని* జెబహులా,
సల్మున్నాలా చేయి.[n]
12 ఎందుకంటే వాళ్లు, “దేవుడు నివసించే
దేశాన్ని స్వాధీనం చేసుకుందాం” అని
చెప్పుకున్నారు.
13 నా దేవా, వాళ్లను గిరగిర తిరిగే
ముళ్లకొమ్మలా,[o]
గాలికి ఎగిరిపోయే పొట్టులా చేయి.
14 నిప్పు అడవిని కాల్చేసినట్టు,
కార్చిచ్చు పర్వతాల్ని తగలబెట్టినట్టు,[p]

83:5 *లేదా “ఒప్పందం.” 83:8 *అక్ష., “బాహువు అయ్యారు.” 83:11 *లేదా “నాయకుల్ని.”

15 నీ తుఫానుతో[a] వాళ్లను తరుము,
నీ సుడిగాలితో వాళ్లను భయపెట్టు.[b]
16 యెహోవా, వాళ్లు నీ పేరును వెదికేలా
వాళ్ల ముఖాల్ని అవమానంతో కప్పేయి.*
17 వాళ్లు శాశ్వతంగా సిగ్గుపడాలి, భయపడి
పోవాలి;
అవమానాలపాలై నాశనమవ్వాలి;
18 యెహోవా అనే పేరున్న[c] నువ్వు
మాత్రమే
భూమంతటి పైన మహోన్నతుడివని*
ప్రజలు తెలుసుకోవాలి.[d]

సంగీత నిర్దేశకునికి సూచన; గిత్తీత్* అనే రాగంలో పాడాలి. కోరహు కుమారుల కీర్తన.[e] శ్రావ్యగీతం.

**84** సైన్యాలకు అధిపతివైన యెహోవా,
నీ గొప్ప గుడారం ఎంతో
ప్రియమైనది.*[f]
2 యెహోవా ప్రాంగణాల దగ్గరికి
వెళ్లాలని
నా ప్రాణం ఎంతో తపిస్తోంది,
అవును, తపించీ తపించీ నేను సొమ్మసిల్లి
పోయాను.[g]
నా హృదయం, నా శరీరం సంతోషంతో
కేకలు వేస్తూ జీవంగల దేవుణ్ణి
స్తుతిస్తున్నాయి.
3 సైన్యాలకు అధిపతివైన యెహోవా,
నా రాజా, నా దేవా, నీ గొప్ప
బలిపీఠం దగ్గర
పక్షికి కూడా నివాసం దొరుకుతుంది,
వానకోకిలకు సైతం గూడు
దొరుకుతుంది,
అక్కడ అది తన పిల్లల్ని పెంచుతుంది.
4 నీ మందిరంలో నివసించేవాళ్లు
ధన్యులు! *[h]
వాళ్లు నిన్ను స్తుతిస్తూ ఉంటారు.[i] (సెలా)

5 నిన్ను బట్టి బలం పొందేవాళ్లు,
నీ మందిరానికి వెళ్లే రహదారుల
మీద మనసు నిలిపినవాళ్లు
ధన్యులు.[a]
6 వాళ్లు బాకా లోయ* గుండా
వెళ్లేటప్పుడు,
దాన్ని ఊటల స్థలంగా మారుస్తారు.
తొలకరి వాన# దాన్ని దీవెనలతో
కప్పేస్తుంది.△
7 వాళ్లు నడుస్తూ అంతకంతకూ బలం
పొందుతారు;[b]
ప్రతీ ఒక్కరు సీయోనులో దేవుని ముందు
కనబడతారు.
8 సైన్యాలకు దేవుడివైన యెహోవా,
నా ప్రార్థన విను;
యాకోబు దేవా, ఆలకించు. (సెలా)
9 మా డాలువైన దేవా,[c] చూడు,*
నీ అభిషిక్తుని[d] ముఖాన్ని చూడు.
10 నీ ప్రాంగణాల్లో ఒక్క రోజు గడపడం,
వేరేచోట వెయ్యి రోజులు గడపడం
కన్నా మేలు![e]
దుష్టుల డేరాల్లో నివసించడం కన్నా,
నా దేవుని మందిర ద్వారం దగ్గర నిలబడ
డమే నాకు ఇష్టం.
11 ఎందుకంటే, యెహోవా దేవుడు
సూర్యుడు,[f] డాలు;[g]
ఆయన అనుగ్రహాన్ని, ఘనతను
దయచేస్తాడు.
యథార్థంగా నడుచుకునేవాళ్లకు
యెహోవా ఏ మేలూ చేయకుండా
ఉండడు.[h]
12 సైన్యాలకు అధిపతివైన యెహోవా,
నిన్ను నమ్ముకునే వ్యక్తి ధన్యుడు.[i]

**83వ అధ్యా.**
a యెష 30:30
b కీర్త 11:6
c నిర్గ 6:3
కీర్త 68:4
యెష 42:8
యెష 54:5
d కీర్త 59:13
కీర్త 92:8
దాని 4:17

**84వ అధ్యా.**
e 2ది 20:19
f కీర్త 27:4
కీర్త 43:3
కీర్త 46:4
g కీర్త 42:1, 2
కీర్త 63:1, 2
h కీర్త 23:6
కీర్త 65:4
i 1ది 25:7
కీర్త 150:1

**2వ వరుస**
a కీర్త 28:7
b కీర్త 18:32
యెష 40:29-31
హబ 3:19
c ఆది 15:1
d 1స 2:10
e కీర్త 26:8
కీర్త 27:4
కీర్త 43:3, 4
f కీర్త 27:1
యెష 60:19, 20
g ద్వితీ 33:29
2స 22:3
కీర్త 144:2
h కీర్త 34:9
కీర్త 37:18
i కీర్త 146:5
యిర్మీ 17:7

**83:16** *అక్ష., "నింపేయి." **83:18** *లేదా "సర్వోన్నతుడివని." **84:పైవిలాసం** *పదకోశం చూడండి. **84:1** *లేదా "రమ్యమైనది." **84:4** *లేదా "సంతోషంగా ఉంటారు."

**84:6** *లేదా "కంబళి చెట్ల లోయ." #తొలకరి వానలు దాదాపు అక్టోబరు మధ్యలో మొదలయ్యేవి. అనుబంధం B15 చూడండి. △లేదా "ఉపదేశకుడు దీవెనల్ని చుట్టుకుంటాడు" అయ్యుంటుంది. **84:9** *లేదా "దేవా, మా డాలు వైపు చూడు" అయ్యుంటుంది.

సంగీత నిర్దేశకునికి సూచన.
కోరహు కుమారుల కీర్తన.[a] శ్రావ్యగీతం.

85 యెహోవా, నీ దేశం మీద నువ్వు
అనుగ్రహం చూపించావు;[b]
చెరలోకి వెళ్లిన యాకోబు పిల్లల్ని వెనక్కి
తీసుకొచ్చావు.[c]
2 నీ ప్రజల తప్పుల్ని మన్నించావు;
వాళ్ల పాపాలన్నీ క్షమించావు.*[d] (సెలా)
3 నీ ఆగ్రహమంతా అణుచుకున్నావు;
నీ కోపాగ్నిని చల్లార్చుకున్నావు.[e]
4 మా రక్షకుడివైన దేవా, మమ్మల్ని మళ్లీ
సమకూర్చు,*
మా మీద నీకున్న కోపాన్ని
పక్కనపెట్టు.
5 ఎప్పటికీ మా మీద మండిపడుతూ
ఉంటావా?[f]
తరతరాలు నీ కోపాన్ని చూపిస్తూనే
ఉంటావా?
6 నీ ప్రజలు నిన్ను బట్టి సంతోషించేలా
మళ్లీ మాలో కొత్త బలాన్ని నింపవా?[g]
7 యెహోవా, మా మీద నీ విశ్వసనీయ
ప్రేమ చూపించు,[h]
నీ రక్షణను మాకు దయచేయి.
8 సత్యదేవుడైన యెహోవా చెప్పేది నేను
వింటాను.
ఎందుకంటే ఆయన తన ప్రజలకు,
తన విశ్వసనీయులకు శాంతిని
ప్రకటిస్తాడు.[i]
అయితే వాళ్లు మళ్లీ మితిమీరిన
ఆత్మవిశ్వాసం చూపించకూడదు.[j]
9 ఆయన మహిమ మన దేశంలో
నివసించేలా,
ఆయనకు భయపడేవాళ్లకు ఆయన
రక్షణ దగ్గర్లో ఉంది.[k]
10 విశ్వసనీయ ప్రేమ, నమ్మకత్వం
కలుసుకుంటాయి;
నీతి, శాంతి ఒకదానినొకటి ముద్దుపెట్టు
కుంటాయి.[l]
11 నమ్మకత్వం నేలలో నుండి మొలకెత్తు
తుంది,
నీతి ఆకాశం నుండి కిందికి చూస్తుంది.[a]
12 అవును, యెహోవా మంచివాటిని
ఇస్తాడు,[b]
మన భూమి దాని పంటను ఇస్తుంది.[c]
13 నీతి ఆయన ముందు నడుస్తుంది,[d]
ఆయన అడుగుల కోసం దారిని సిద్ధం
చేస్తుంది.

దావీదు ప్రార్థన.

86 యెహోవా, నేను కష్టాల్లో ఉన్నాను,
దీనస్థితిలో ఉన్నాను,
నా ప్రార్థన విను,* నాకు జవాబివ్వు.[e]
2 నేను విశ్వసనీయంగా ఉన్నాను,
నా ప్రాణం కాపాడు,
నిన్ను నమ్ముకున్న నీ సేవకుణ్ణి రక్షించు,
నువ్వే నా దేవుడివి.[f]
3 యెహోవా, నా మీద దయ చూపించు,
రోజంతా నీకే నేను మొరపెట్టు
కుంటున్నాను.
4 నీ సేవకుణ్ణి సంతోషపెట్టు,
ఎందుకంటే యెహోవా, నీ వైపే నేను
తిరుగుతున్నాను.
5 యెహోవా, నువ్వు మంచివాడివి,[g]
క్షమించడానికి సిద్ధంగా ఉంటావు;[h]
నీకు మొరపెట్టే వాళ్లందరి మీద అపార
మైన విశ్వసనీయ ప్రేమ చూపిస్తావు.
6 యెహోవా, నా ప్రార్థన విను;
సహాయం కోసం నేను చేస్తున్న విన్నపాలు
ఆలకించు.
7 కష్టకాలంలో నేను నీకు ప్రార్థిస్తాను,[i]
నువ్వు నాకు జవాబిస్తావు.
8 యెహోవా, దేవుళ్లలో నీలాంటి దేవుడు
ఎవ్వరూ లేరు,[j]
నీ పనులు సాటిలేనివి.[k]
9 యెహోవా, నువ్వు చేసిన దేశాలన్నీ వచ్చి
నీ ముందు వంగి నమస్కారం
చేస్తాయి,[l]
నీ పేరును మహిమపరుస్తాయి.[m]

85:2 *అక్ష., “కప్పేశావు.” 85:4 *లేదా “ఒక ప్పటి స్థితికి తీసుకురా.”

86:1 *లేదా “కిందికి వంగి, విను.”

85వ అధ్యా.
a 2ది 20:19
b లేవీ 26:42 యోవే 2:18
c ఎజ్రా 2:1 యిర్మీ 30:18 యెహె 39:25
d యిర్మీ 50:20 మీకా 7:18
e కీర్త 103:9 యెష 12:1
f కీర్త 74:1 కీర్త 79:5
g ఎజ్రా 3:11 యిర్మీ 33:10, 11
h విలా 3:22
i యెష 57:19
j ద్వితీ 8:17, 18
k యెష 46:13
l కీర్త 72:3 యెష 32:17

2వ వరుస
a యెష 45:8
b కీర్త 84:11 యాకో 1:17
c లేవీ 26:4 యెష 25:6 యెష 30:23
d కీర్త 89:14

86వ అధ్యా.
e కీర్త 34:6
f 2ది 16:9
g కీర్త 25:8 లూకా 18:19
h యెష 55:7 మీకా 7:18
i కీర్త 18:6
j నిర్గ 15:11 కీర్త 96:5 1కొ 8:5, 6
k ద్వితీ 3:24 కీర్త 104:24
l యెష 2:2, 3 జెక 14:9 ప్రక 7:9, 10
m ప్రక 15:4

10 ఎందుకంటే నువ్వు గొప్పవాడివి,
అద్భుతమైన పనులు చేస్తావు;[a]
నువ్వు మాత్రమే దేవుడివి.[b]
11 యెహోవా, నీ మార్గాన్ని నాకు బోధించు.[c]
నేను నీ సత్యంలో నడుస్తాను.[d]
నీ పేరుకు భయపడేలా నాకు ఏక
హృదయం* దయచేయి.[e]
12 యెహోవా, నా దేవా, నా నిండు
హృదయంతో నిన్ను స్తుతిస్తున్నాను,[f]
నీ పేరును నిరంతరం మహిమపరుస్తాను.
13 ఎందుకంటే, నా మీద నీకున్న విశ్వస
నీయ ప్రేమ గొప్పది,
సమాధి* లోతుల్లో నుండి నువ్వు
నా ప్రాణాన్ని కాపాడావు.[g]
14 దేవా, అహంకారులు నా మీదికి
లేస్తున్నారు;[h]
క్రూరుల గుంపు నా ప్రాణం తీయాలని
చూస్తోంది,
నువ్వంటే వాళ్లకు లెక్కేలేదు.*[i]
15 కానీ యెహోవా, నువ్వు కరుణ,
కనికరం* గల దేవుడివి,
ఓర్పు,# అపారమైన విశ్వసనీయ ప్రేమ,
నమ్మకత్వం గల△ దేవుడివి.[j]
16 నా వైపు తిరిగి, నా మీద దయ
చూపించు.[k]
నీ సేవకునికి నీ బలాన్ని ఇవ్వు,[l]
నీ దాసురాలి కుమారుణ్ణి కాపాడు.
17 నీ మంచితనానికి సూచన* నాకు
చూపించు.
అప్పుడు, నన్ను ద్వేషించేవాళ్లు దాన్ని
చూసి సిగ్గుపడతారు.
యెహోవా, నాకు సహాయం చేసేది,
నన్ను ఓదార్చేది నువ్వే.

86:11 *లేదా "అవిభాగిత హృదయం." 86:13 *లేదా "షియోల్," అంటే మానవజాతి సాధారణ సమాధి. పదకోశం చూడండి. 86:14 *లేదా "వాళ్లు నిన్ను తమ ముందు ఉంచుకోలేదు." 86:15 *లేదా "దయ." #లేదా "కోప్పడే విషయంలో నిదానించేవాడివి." △లేదా "సత్యవంతుడివైన." 86:17 *లేదా "రుజువు."

**86వ అధ్యా.**
a దాని 6:27
b ద్వితీ 6:4; కీర్త 83:18; యెష 44:6; 1కొ 8:4
c కీర్త 27:11; కీర్త 119:33; కీర్త 143:8; యెష 54:13
d కీర్త 43:3
e ప్రస 12:13; యిర్మీ 32:39
f మత్త 22:37
g యోబు 33:28; కీర్త 56:13; కీర్త 116:8
h 2స 15:12
i కీర్త 10:4; కీర్త 54:3
j నిర్గ 34:6; నెహె 9:17; యోనా 4:2
k కీర్త 25:16
l కీర్త 28:7

**2వ వరుస**

**87వ అధ్యా.**
a 2ది 20:19
b కీర్త 48:1
c కీర్త 78:68; కీర్త 132:13
d కీర్త 48:2; యెష 60:14
e కీర్త 89:10; యెష 30:7
f 1ది 15:16
g కీర్త 150:4
h కీర్త 46:4

**88వ అధ్యా.**
i 2ది 20:19
j 1రా 4:30, 31; 1ది 2:6
k కీర్త 27:9; యెష 12:2
l కీర్త 22:2
m 1రా 8:30
n కీర్త 141:1

కోరహు కుమారుల కీర్తన.[a] శ్రావ్యగీతం. గీతం.

**87** ఆయన నగర పునాది పవిత్ర
పర్వతాల్లో ఉంది.[b]
2 యాకోబు డేరాలన్నిటి కన్నా
సీయోను ద్వారాలంటే యెహోవాకు
చాలా ఇష్టం.[c]
3 సత్యదేవుని నగరమా, నీ గురించి
గొప్పగొప్ప సంగతులు చెప్పుకుం
టున్నారు.[d] (సెలా)
4 రాహాబును,*[e] బబులోనును నన్ను
తెలుసుకున్న# వాటిగా పరిగణిస్తాను;
ఫిలిష్తియ, తూరు, కూషులను చూడండి.
వాటి ప్రజల్లో ప్రతీ ఒక్కరి గురించి
నేను, "ఇతను అక్కడ పుట్టాడు" అని
అంటాను.
5 సీయోను గురించి ప్రజలు,
"ప్రతీ ఒక్కరు ఆ నగరంలో పుట్టారు"
అని చెప్పుకుంటారు.
సర్వోన్నతుడు ఆ నగరాన్ని బలంగా
స్థాపిస్తాడు.
6 ప్రజల పేర్లు నమోదు చేస్తున్నప్పుడు,
"ఇతను అక్కడ పుట్టాడు" అని
యెహోవా ప్రకటిస్తాడు. (సెలా)
7 గాయకులు,[f] నాట్యం* చేసేవాళ్లు,[g]
"నా ఊటలన్నీ నీలోనే ఉన్నాయి"#[h] అని
అంటారు.

గీతం. కోరహు కుమారుల శ్రావ్యగీతం.[i]
సంగీత నిర్దేశకునికి సూచన; మాహలతు* అనే
శైలిలో వంతులవారీగా పాడాలి. ఎజ్రాహీయు
డైన హేమాను[j] మాస్కిల్.*

**88** యెహోవా, నా రక్షకుడివైన దేవా,[k]
పగలు నేను నీకు మొరపెడతాను,
రాత్రిపూట నీ ముందుకు వస్తాను.[l]
2 నా ప్రార్థన నిన్ను చేరనివ్వు,[m]
సహాయం కోసం నేను పెట్టే మొర
ఆలకించు.*[n]

87:4 *ఐగుప్తును సూచిస్తుండవచ్చు. #లేదా "గుర్తించిన." 87:7 *లేదా "గుండ్రంగా తిరుగుతూ నాట్యం." #లేదా "నాకైతే, అన్నిటికీ మూలం నువ్వే." 88:పైవిలాసం *పదకోశం చూడండి. 88:2 *లేదా "కిందికి వంగి, విను."

3 నేను కష్టాల్లో మునిగిపోయాను,[a]
సమాధి* అంచున ఉన్నాను.[b]
4 ఇప్పటికే నేను గోతిలోకి* దిగిపోయే
వాళ్లలో ఒకడిగా ఎంచబడుతున్నాను;[c]
నిస్సహాయుడిగా# ఉన్నాను.[d]
5 చనిపోయినవాళ్ల మధ్య విడవబడ్డాను.
సమాధిలో పడివున్న హతునిలా,
నువ్వు ఇక గుర్తుచేసుకోని వ్యక్తిలా,
నీ సంరక్షణ* నుండి దూరమైన వాడిలా
ఉన్నాను.
6 నువ్వు నన్ను లోతైన గోతిలో,
చీకటిగా ఉన్న స్థలాల్లో, పెద్ద అగాధంలో
ఉంచావు.
7 నీ ఉగ్రత నా మీద భారంగా ఉంది,[e]
ఢీకొట్టే నీ అలలతో నువ్వు నన్ను
ముంచెత్తుతున్నావు. (సెలా)
8 నువ్వు నా పరిచయస్థుల్ని నాకు దూరం
చేశావు;[f]
వాళ్ల దృష్టిలో నన్ను నీచుడిగా చేశావు.
నేను ఇరుక్కుపోయాను, బయటపడలేక
పోతున్నాను.
9 బాధ వల్ల నా కళ్లు క్షీణించిపోయాయి.[g]
యెహోవా, రోజంతా నేను నీకు
మొరపెడుతూ ఉన్నాను;[h]
నీ వైపే నా చేతులు చాపుతున్నాను.
10 నువ్వు చనిపోయినవాళ్ల కోసం
అద్భుతాలు చేస్తావా?
చనిపోయినవాళ్లు లేచి నిన్ను
స్తుతిస్తారా?[i] (సెలా)
11 సమాధిలో నీ విశ్వసనీయ ప్రేమ,
నాశనస్థలంలో* నీ నమ్మకత్వం
ప్రకటించబడతాయా?
12 చీకట్లో నీ అద్భుతాలు,
అజ్ఞాత స్థలంలో నీ నీతి చాటించ
బడతాయా?[j]

13 యెహోవా, ఇంకా నేను నీ సహాయం
కోసం మొరపెడుతూనే ఉన్నాను,[a]
ప్రతీ ఉదయం నా ప్రార్థన నీ సన్నిధికి
చేరుతుంది.[b]
14 యెహోవా, నన్నెందుకు తిరస్క
రిస్తున్నావు?[c]
ఎందుకు నీ ముఖం నా నుండి పక్కకు
తిప్పుకున్నావు?[d]
15 చిన్నప్పటి నుండి నేను కష్టాలు అనుభ
వించాను,
ఎప్పుడూ చావుకు దగ్గర్లో ఉన్నాను;[e]
నువ్వు నాకు రానిచ్చిన ఘోరమైన కష్టాల
వల్ల నేను మొద్దుబారిపోయాను.
16 నీ కోపాగ్ని నన్ను ఉక్కిరిబిక్కిరి
చేస్తోంది;[f]
నీ భయాలు నన్ను నాశనం చేస్తున్నాయి.
17 అవి రోజంతా నీళ్లలా నన్ను చుట్టుముడు
తున్నాయి;
అన్నివైపుల నుండి* నా మీదికి
వస్తున్నాయి.
18 నువ్వు నా స్నేహితుల్ని, నా సహవా
సుల్ని నాకు దూరం చేశావు;[g]
ఇప్పుడు చీకటి మాత్రమే నా సహవాసి.

మాస్కిల్.* ఎజ్రాహీయుడైన ఏతాను[h] కీర్తన.

89 యెహోవా విశ్వసనీయ ప్రేమతో
చేసిన మేలుల్ని నేను ఎప్పటికీ
కీర్తిస్తాను.
నీ నమ్మకత్వాన్ని అన్ని తరాలకు తెలియ
జేస్తాను.
2 ఎందుకంటే నేనిలా అన్నాను: "విశ్వస
నీయ ప్రేమ ఎప్పటికీ నిలుస్తుంది,[i]
నువ్వు నీ నమ్మకత్వాన్ని ఆకాశంలో
బలంగా స్థాపించావు."
3 నువ్విలా అన్నావు: "నేను ఎంచుకున్న
వ్యక్తితో ఒక ఒప్పందం చేశాను;[j]
నా సేవకుడైన దావీదుకు ఇలా ప్రమాణం
చేశాను:[k]

88:3 *లేదా "షియోల్," అంటే మానవజాతి సాధారణ సమాధి. పదకోశం చూడండి. 88:4 *లేదా "సమాధిలోకి." #లేదా "శక్తిలేనివాడిలా." 88:5 *అక్ష., "చేతి." 88:11 *లేదా "అబద్దోనులో."

88:17 *లేదా "ఒక్కసారిగా" అయ్యుంటుంది.
89:పైవిలాసం *పదకోశం చూడండి.

88వ అధ్యా.
a కీర్త 71:20
b యెష 38:10
c కీర్త 143:7
d కీర్త 31:12
e కీర్త 90:7
కీర్త 102:10
f యోబు 19:13, 19
కీర్త 31:11
కీర్త 142:4
g యోబు 17:7
కీర్త 42:3
విలా 3:49
h కీర్త 55:17
i యోబు 14:14
కీర్త 115:17
యెష 38:18
j ప్రస 2:16
ప్రస 8:10
ప్రస 9:5

2వ వరుస
a కీర్త 46:1
b కీర్త 55:17
కీర్త 119:147
c కీర్త 43:2
d యోబు 13:24
కీర్త 13:1
e యోబు 17:1
f కీర్త 102:10
g యోబు 19:13
కీర్త 31:11
కీర్త 38:11
కీర్త 142:4

89వ అధ్యా.
h 1రా 4:30, 31
1ది 2:6
i 1ది 16:41
యెష 54:10
j 2స 7:8
1రా 8:16
లూకా 1:32, 33
k కీర్త 132:11
యెహె 34:23
హోషే 3:5
యోహా 7:42

4 'నేను నీ సంతానాన్ని*[a] శాశ్వతంగా
స్థిరపరుస్తాను,
నీ సింహాసనం తరతరాలు నిలిచివుండేలా
చేస్తాను.' "[b] (సెలా)
5 యెహోవా, ఆకాశం నీ ఆశ్చర్యకార్యాల్ని
స్తుతిస్తుంది,
అవును, పవిత్రుల సమాజం నీ
నమ్మకత్వాన్ని స్తుతిస్తుంది.
6 ఆకాశంలో యెహోవాకు సాటి ఎవరు?[c]
దేవుని కుమారుల్లో[d] యెహోవా
లాంటివాళ్లు ఎవరు?
7 పవిత్రుల సభలో* దేవుణ్ణి చూస్తే
సంభ్రమాశ్చర్యాలు కలుగుతాయి;[e]
తన చుట్టూ ఉన్న వాళ్లందరికీ ఆయన
మహిమాన్వితుడు, భీకరుడు.[f]
8 యెహోవా, సైన్యాల దేవా,
యెహోవా,* నీలాంటి శక్తిమంతుడు
ఎవరు?[g]
నీ నమ్మకత్వం నీ చుట్టూ ఉంది.[h]
9 పోటెత్తే సముద్రాన్ని నువ్వు అదుపు
చేస్తావు;[i]
దాని అలలు ఎగసినప్పుడు నువ్వు
వాటిని అణచివేస్తావు.[j]
10 నువ్వు రాహాబును*[k] పూర్తిగా ఓడించి,
చంపేశావు.[l]
నీ బలమైన బాహువుతో నీ శత్రువుల్ని
చెదరగొట్టావు.[m]
11 ఆకాశం నీదే, భూమి నీదే;[n]
పండే భూమిని, దానిలోని ప్రతీదాన్ని[o]
నువ్వే చేశావు.
12 ఉత్తర, దక్షిణ దిక్కుల్ని నువ్వే
సృష్టించావు;
తాబోరు,[p] హెర్మోను పర్వతాలు[q]
ఆనందంతో నీ పేరును స్తుతిస్తున్నాయి.
13 నీ బాహువు శక్తివంతమైనది;[r]
నీ చెయ్యి బలమైనది;[s]
నీ కుడిచెయ్యి హెచ్చించబడింది.[t]

89:4 *అక్ష., "విత్తనాన్ని." 89:7 *లేదా "సమాజంలో." 89:8 *అక్ష., "యా." ఇది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం. 89:10 *ఐగుప్తును లేదా దాని ఫరోను సూచిస్తుండవచ్చు.

**89వ అధ్యా.**
a 1ది 17:11 ప్రక 22:16
b 2స 7:12, 13 హెబ్రీ 1:8
c కీర్త 40:5
d యోబు 38:7
e యెష 6:2, 3
f దాని 7:9, 10
g కీర్త 84:12
h ద్వితీ 32:4
i యిర్మీ 31:35
j కీర్త 65:7
k యెష 30:7
l నిర్గ 14:26 నిర్గ 15:4
m నిర్గ 3:20 ద్వితీ 4:34 లూకా 1:51
n 1కొ 10:26
o 1ది 29:11 కీర్త 50:12
p యెహో 19:22, 23
q యెహో 12:1
r నిర్గ 6:6
s నిర్గ 13:3
t కీర్త 44:3

**2వ వరుస**
a ద్వితీ 32:4 ప్రక 15:3
b నిర్గ 34:6 యిర్మీ 9:24
c సం 10:10 కీర్త 98:6
d కీర్త 28:7
e 1స 2:10
f కీర్త 2:6
g 1స 18:14
h 2స 7:8
i అపొ 13:22
j 1స 16:12, 13 అపొ 10:38
k కీర్త 80:17 యెష 42:1
l 1ది 17:9
m 2స 3:1 2స 7:9
n కీర్త 110:1

14 నీతిన్యాయాలు నీ సింహాసనానికి
పునాదులు;[a]
విశ్వసనీయ ప్రేమ, నమ్మకత్వం
నీ ముందు నిలబడివున్నాయి.[b]
15 సంతోష స్వరంతో నిన్ను స్తుతించే ప్రజలు
ధన్యులు.*[c]
యెహోవా, నీ ముఖకాంతిలో వాళ్లు
నడుస్తారు.
16 నీ పేరును బట్టి వాళ్లు రోజంతా
ఆనందిస్తారు,
నీ నీతి వల్ల హెచ్చించబడతారు.
17 నువ్వే వాళ్ల మహిమవు, బలానివి,[d]
నీ ఆమోదం వల్లే మా బలం* హెచ్చించ
బడుతోంది.[e]
18 ఎందుకంటే, మా డాలు యెహోవాకు
చెందినది,
మా రాజు ఇశ్రాయేలు పవిత్ర దేవునికి
చెందినవాడు.[f]
19 అప్పుడు నువ్వు ఒక దర్శనంలో నీ విశ్వ
సనీయులతో ఇలా అన్నావు:
"నేను ఒక శక్తిమంతునికి బలాన్ని
ఇచ్చాను;[g]
ప్రజల్లో నుండి ఎంచుకున్న ఒక వ్యక్తిని
హెచ్చించాను.[h]
20 నా సేవకుడైన దావీదును నేను
కనుగొన్నాను;[i]
నా పవిత్ర తైలంతో అతన్ని
అభిషేకించాను.[j]
21 నా చెయ్యి అతనికి అండగా ఉంటుంది,[k]
నా బాహువు అతన్ని బలపరుస్తుంది.
22 ఏ శత్రువూ అతని నుండి కప్పం వసూలు
చేయడు,
ఏ దుష్టుడూ అతన్ని అణచివేయడు.[l]
23 అతని శత్రువుల్ని అతని ముందు
నలగ్గొట్టి ముక్కలుముక్కలు
చేస్తాను,[m]
అతన్ని ద్వేషించేవాళ్లను చంపేస్తాను.[n]

89:15 *లేదా "సంతోషంగా ఉంటారు." 89:17 *అక్ష., "కొమ్ము."

24 నా నమ్మకత్వం, విశ్వసనీయ ప్రేమ
అతనికి తోడుగా ఉన్నాయి,[a]
నా పేరును బట్టి అతని బలం* హెచ్చించ
బడుతుంది.
25 నేను సముద్రం మీద అతని చేతిని,*
నదుల మీద అతని కుడిచేతిని
ఉంచుతాను.[b]
26 అతను, 'నువ్వే నా తండ్రివి,
నా దేవుడివి, నన్ను రక్షించే ఆశ్రయదుర్గా
నివి'*[c] అంటూ నాకు ప్రార్థిస్తాడు.
27 నేను అతన్ని పెద్ద కుమారునిగా,[d]
భూరాజులందరిలో అత్యున్నతునిగా
చేస్తాను.[e]
28 నేను నిరంతరం అతని మీద నా విశ్వస
నీయ ప్రేమ చూపిస్తాను,[f]
నేను అతనితో చేసిన ఒప్పందం ఎప్పటికీ
రద్దు కాదు.[g]
29 నేను అతని సంతానాన్ని* శాశ్వతంగా
స్థిరపరుస్తాను,
అతని సింహాసనం ఆకాశంలా ఎప్పటికీ
ఉండేలా చేస్తాను.[h]
30 ఒకవేళ అతని కుమారులు నా
ధర్మశాస్త్రాన్ని విడిచిపెట్టి,
నా ఆదేశాల* ప్రకారం నడుచుకోకపోతే,
31 నా శాసనాలు మీరి,
నా ఆజ్ఞలు పాటించకపోతే,
32 దండంతో వాళ్ల అవిధేయతను,*
కొరడాతో వాళ్ల తప్పును శిక్షిస్తాను.[i]
33 కానీ అతని మీద నాకున్న విశ్వసనీయ
ప్రేమను ఎప్పటికీ విడిచిపెట్టను,[j]
ఇచ్చిన మాట తప్పను.*
34 నా ఒప్పందాన్ని మీరను,[k]
నా పెదాలు పలికిన మాటను
మార్చను.[l]

89:24 *అక్ష., "కొమ్ము." 89:25 *లేదా "అధికా
రాన్ని." 89:26 *అక్ష., "బండరాయివి." 89:29
*అక్ష., "విత్తనాన్ని." 89:30 *లేదా "న్యాయనిర్ణ
యాల." 89:32 *లేదా "తిరుగుబాటును."
89:33 *అక్ష., "నా నమ్మకత్వాన్ని వమ్ము చేయను."

35 నా పవిత్రత తోడని నేను దావీదుతో
ఒక్కసారి ప్రమాణం చేశాను;
నేను అతనితో అబద్ధమాడను.[a]
36 అతని సంతానం* శాశ్వతంగా
నిలిచివుంటుంది;[b]
అతని సింహాసనం సూర్యునిలా ఎప్పటికీ
నా ముందు నిలిచివుంటుంది.[c]
37 ఆకాశంలో నమ్మకమైన సాక్షిగా ఉన్న
చంద్రునిలా,
అతని సింహాసనం శాశ్వతంగా స్థిరపర్చ
బడుతుంది." (సెలా)
38 కానీ నువ్వే అతన్ని విడిచిపెట్టావు,
అతన్ని తిరస్కరించావు;[d]
నీ అభిషిక్తుని మీద చాలా కోపగించు
కున్నావు.
39 నువ్వు నీ సేవకునితో చేసిన ఒప్పందాన్ని
అసహ్యించుకున్నావు;
అతని కిరీటాన్ని నేల మీద పారేసి దాన్ని
అపవిత్రపర్చావు.
40 అతని రాతి గోడలన్నిటినీ*
కూలగొట్టావు;
అతని ప్రాకారాల్ని శిథిలాలుగా
మార్చావు.
41 దారినపోయే వాళ్లందరూ అతన్ని
దోచుకున్నారు;
అతని పొరుగువాళ్లు అతన్ని
నిందిస్తున్నారు.[e]
42 నువ్వు అతని విరోధులకు విజయాన్ని
ఇచ్చావు;*[f]
అతని శత్రువులందరూ సంతోషించేలా
చేశావు.
43 నువ్వు అతని ఖడ్గానికి విరోధివయ్యావు,
అతను యుద్ధంలో గెలవకుండా చేశావు.
44 అతని వైభవాన్ని ముగింపుకు తెచ్చావు,
అతని సింహాసనాన్ని నేలమీద
పడేశావు.

89:36 *అక్ష., "విత్తనం." 89:40 *లేదా "రాతి
ఆశ్రయాలన్నిటినీ." 89:42 *అక్ష., "విరోధుల కుడి
చేతిని పైకెత్తావు."

**89వ అధ్యా.**
a 2స 7:15
1ది 17:13
అపొ 13:34
b 1రా 4:21
కీర్త 72:8
c 2స 22:47
కీర్త 18:2
d కీర్త 2:7
హెబ్రీ 1:5
e 1తి 6:15
ప్రక 1:5
ప్రక 19:16
f అపొ 13:34
g 2స 23:5
కీర్త 89:34
h యెష 9:7
యిర్మీ 33:17
హెబ్రీ 1:8
i 2స 7:14
1రా 11:14, 31
j 2స 7:15
1రా 11:32, 36
k యిర్మీ 33:20,
21
l యాకో 1:17

**2వ వరుస**
a సం 23:19
కీర్త 132:11
b 2స 7:16, 17
కీర్త 72:17
యెష 11:1
యిర్మీ 23:5
యోహా 12:34
ప్రక 22:16
c దాని 7:14
లూకా 1:32,
33
d 1ది 28:9
e ద్వితీ 28:37
f ద్వితీ 28:25

45 అతని యౌవన రోజుల్ని తగ్గించావు;
అవమానాన్ని అతనికి బట్టల్లా ధరింపజే
శావు. (సెలా)
46 యెహోవా, ఎంతకాలం ఇలా కనబడ
కుండా ఉంటావు? ఎప్పటికీనా?[a]
నీ కోపం అగ్నిలా మండుతూనే
ఉంటుందా?
47 నా జీవితం ఎంత చిన్నదో గుర్తుచేసుకో![b]
నువ్వు ఏ సంకల్పం లేకుండా మనుషుల్ని
సృష్టించావా?
48 మరణాన్ని చూడకుండా ఎప్పుడూ బ్రతి
కుండే మనిషి ఎవరైనా ఉన్నారా?[c]
సమాధి* శక్తి# నుండి అతను తన
ప్రాణాన్ని కాపాడుకోగలడా? (సెలా)

89:48 *లేదా "షియోల్," అంటే మానవజాతి సాధా
రణ సమాధి. పదకోశం చూడండి. #లేదా "చేతి."

89వ అధ్యా.
a కీర్త 13:1
b యోబు 7:7
కీర్త 39:5
c యోబు 30:23
కీర్త 49:7, 9

2వ వరుస
a 2స 7:12-15
కీర్త 132:11
యెష 55:3
b కీర్త 41:13
కీర్త 72:18

49 యెహోవా, నువ్వు ఒకప్పుడు
విశ్వసనీయ ప్రేమతో చేసిన
పనులు ఎక్కడ?
నీ నమ్మకత్వం తోడని దావీదుకు
ప్రమాణం చేసిన పనులు ఎక్కడ?[a]
50 యెహోవా, నీ సేవకుల మీద పడ్డ
నిందల్ని గుర్తుచేసుకో;
దేశదేశాల ప్రజలందరి నిందల్ని
నేనెలా మోయాల్సి వస్తోందో
గుర్తుచేసుకో;
51 యెహోవా, నీ శత్రువులు ఎలా అవమా
నించారో,
నీ అభిషిక్తుడు వేసిన ప్రతీ అడుగును
వాళ్లెలా అవమానించారో గుర్తుచేసుకో.
52 యెహోవా సదాకాలం స్తుతించబడాలి.
ఆమేన్, ఆమేన్.[b]

## నాలుగో భాగం
(90-106 కీర్తనలు)

సత్యదేవుని సేవకుడైన మోషే ప్రార్థన.[a]

90 యెహోవా, తరతరాలుగా నువ్వే
మా నివాస స్థలానివి.*[b]
2 పర్వతాలు పుట్టకముందు,
భూమిని, పండే నేలను నువ్వు
ఉనికిలోకి* తేకముందు,[c]
యుగయుగాలు# నువ్వే దేవుడివి.[d]
3 నువ్వు మనుషుల్ని తిరిగి మట్టికి చేరేలా
చేస్తున్నావు;
"మనుషులారా, తిరిగిరండి" అని
అంటున్నావు.[e]
4 నీ దృష్టికి వెయ్యి సంవత్సరాలు
గడిచిపోయిన నిన్నటిలా,[f]
రాత్రిపూట ఒక జాములా ఉన్నాయి.
5 నువ్వు వాళ్లను తుడిచిపెట్టేస్తావు;[g] వాళ్లు
కేవలం ఒక కలలా మాయమైపోతారు;
ఉదయం వాళ్లు చిగురించే పచ్చగడ్డిలా
ఉంటారు.[h]

90:1 *లేదా "మా ఆశ్రయానివి" అయ్యుంటుంది.
90:2 *లేదా "పురిటినొప్పులతో కన్నట్టు ఉనికిలోకి."
#లేదా "శాశ్వతకాలం నుండి శాశ్వతకాలం వరకు."

90వ అధ్యా.
a ద్వితీ 33:1
b ద్వితీ 33:27
కీర్త 91:1
c యిర్మీ 10:12
d కీర్త 93:2
హబ 1:12
1తి 1:17
ప్రక 1:8
ప్రక 15:3
e ఆది 3:19
కీర్త 104:29
కీర్త 146:3, 4
ప్రస 12:7
f 2పే 3:8
g యోబు 9:25
h కీర్త 103:15
1పే 1:24

2వ వరుస
a యోబు 14:2
b సం 17:12, 13
c యిర్మీ 16:17
d సామె 24:12
హెబ్రీ 4:13
e 2స 19:34, 35

6 పొద్దున అది వికసించి కొత్తగా
చిగురిస్తుంది,
కానీ సాయంత్రంకల్లా వాడిపోయి
ఎండిపోతుంది.[a]
7 ఎందుకంటే, నీ కోపం మమ్మల్ని
దహించేస్తోంది,[b]
నీ ఆగ్రహం వల్ల మేము హడలి
పోతున్నాం.
8 నువ్వు మా తప్పుల్ని నీ ఎదుట
ఉంచుకున్నావు;*[c]
మేము రహస్యంగా చేసిన పనులు
నీ ముఖకాంతిలో వెల్లడౌతున్నాయి.[d]
9 నీ కోపం వల్ల మా రోజులు* తగ్గిపో
తున్నాయి;
మా సంవత్సరాలు నిట్టూర్పులా ముగిసి
పోతున్నాయి.
10 మా ఆయుష్షు 70 సంవత్సరాలు,
మరీ ఎక్కువ బలం ఉంటే
80 సంవత్సరాలు.[e]

90:8 *లేదా "మా తప్పులు నీకు తెలుసు." 90:9
*లేదా "జీవితం."

కానీ అవి కష్టాలతో, కన్నీళ్లతో
నిండివుంటాయి;
అవి ఇట్టే గడిచిపోతాయి, మేము
లేకుండాపోతాం.*[a]
11 నీ కోపం తీవ్రతను ఎవరు అర్థం
చేసుకోగలరు?
నీ ఆగ్రహం నీకు చెందాల్సిన భక్తి అంత
గొప్పది.[b]
12 మేము తెలివిగల హృదయం సంపాదిం
చుకునేలా
మా రోజులు లెక్కపెట్టడం మాకు
నేర్పించు.[c]
13 యెహోవా, తిరిగి రా!
ఇంకా ఎంతకాలం ఇలా?[d]
నీ సేవకుల మీద జాలి చూపించు.[e]
14 ఉదయం నీ విశ్వసనీయ ప్రేమతో
మమ్మల్ని తృప్తిపర్చు,[f]
అప్పుడు మా రోజులన్నిట్లో మేము
సంతోషంతో కేకలు వేస్తూ ఉల్లసిస్తాం.
15 నువ్వు మమ్మల్ని కష్టాలపాలు చేసిన
రోజులకు తగ్గట్టు,
మేము విపత్తు అనుభవించిన
సంవత్సరాలకు తగ్గట్టు[g] మమ్మల్ని
సంతోషపెట్టు.[h]
16 నీ సేవకులు నీ కార్యాన్ని చూడాలి,
వాళ్ల కుమారులు నీ వైభవాన్ని
చూడాలి.[i]
17 మా దేవుడైన యెహోవా చల్లనిచూపు
మామీద ఉండాలి;
మా చేతుల పనిని నువ్వు వర్ధిల్ల
జేయాలి.*
అవును, మా చేతుల పనిని
వర్ధిల్లజేయి.#[j]

# 91

సర్వోన్నతుని చాటున*
నివసించేవాళ్లు[k]
సర్వశక్తిమంతుని నీడలో విశ్రమిస్తారు.
2 "నువ్వే నా ఆశ్రయం, నా కోట,[a]
నేను నమ్ముకున్న నా దేవుడు"[b]
అని నేను యెహోవాతో అంటాను.
3 ఆయన వేటగాడి ఉరిలో నుండి,
నాశనకరమైన తెగులు నుండి నిన్ను
రక్షిస్తాడు.
4 తన రెక్కలతో* నిన్ను కప్పుతాడు,
ఆయన రెక్కల కింద నువ్వు ఆశ్రయం
పొందుతావు.[c]
ఆయన నమ్మకత్వం[d] పెద్ద డాలులా,[e]
రక్షణ గోడలా# ఉంటుంది.
5 రాత్రి కలిగే భయాలకు గానీ,
పగలు ఎగిరే బాణానికి[f] గానీ నువ్వు
భయపడవు;[g]
6 చీకట్లో తిరిగే తెగులుకు గానీ,
మధ్యాహ్నం కలిగే నాశనానికి గానీ
నువ్వు భయపడవు.
7 నీ పక్కన వెయ్యి మంది,
నీ కుడిపక్కన పదివేల మంది
పడిపోతారు,
కానీ నీకు ఏ హానీ జరగదు.[h]
8 నువ్వు కేవలం నీ కళ్లతో దాన్ని చూస్తావు,
దుష్టులు శిక్షించబడడం నువ్వు
చూస్తావు.
9 "యెహోవాయే నా ఆశ్రయం"
అని అంటూ
నువ్వు సర్వోన్నతుణ్ణి నీ నివాస స్థలంగా*
చేసుకున్నావు;[i]
10 అందుకే ఏ విపత్తూ నీ మీదికి రాదు,
ఏ తెగులూ నీ డేరా దగ్గరికి రాదు.
11 నీ మార్గాలన్నిట్లో నిన్ను కాపాడమని
ఆయన నీ గురించి తన దూతలకు[j]
ఆజ్ఞాపిస్తాడు.[k]
12 నీ పాదానికి రాయి తగలకుండా
వాళ్లు తమ చేతులమీద నిన్ను
మోస్తారు.[l]

**90వ అధ్యా.**

a యోబు 14:10 కీర్త 78:39 లూకా 12:20 యాకో 4:13, 14
b యెష 33:14 లూకా 12:5
c కీర్త 39:4
d కీర్త 89:46
e ద్వితీ 32:36
f కీర్త 36:7 కీర్త 63:3 కీర్త 85:7
g ద్వితీ 2:14
h కీర్త 30:5
i సం 14:31 యెహో 23:14
j కీర్త 127:1 1కొ 3:7

**91వ అధ్యా.**

k కీర్త 31:20

**2వ వరుస**

a సామె 18:10
b సామె 3:5
c ద్వితీ 32:11 రూతు 2:12
d కీర్త 57:3
e ఆది 15:1 కీర్త 84:11
f కీర్త 64:2, 3 యెష 54:17
g యెష 60:2
h నిర్గ 12:13
i కీర్త 71:3
j 2రా 6:17 కీర్త 34:7 మత్త 18:10
k నిర్గ 23:20 హెబ్రీ 1:7, 14
l కీర్త 37:24 యెష 63:9 మత్త 4:6 లూకా 4:10, 11

90:10 *లేదా "ఎగిరిపోతాం." 90:17 *లేదా "స్థిరపర్చాలి." #లేదా "స్థిరపర్చు." 91:1 *లేదా "రహస్య స్థలంలో."

91:4 *లేదా "ఈకలతో." #లేదా "అడ్డు గోడలా."
91:9 *లేదా "కోటగా; ఆశ్రయంగా" అయ్యుంటుంది.

13 నువ్వు కొదమ సింహాన్ని, తాచుపామును
తొక్కుతావు;
జూలు ఉన్న సింహాన్ని, పెద్ద పామును
కాళ్లకింద తొక్కుతావు.[a]
14 దేవుడు ఇలా అన్నాడు: "అతనికి
నేనంటే ప్రేమ* కాబట్టి నేను అతన్ని
రక్షిస్తాను.[b]
అతనికి నా పేరు తెలుసు# కాబట్టి నేను
అతన్ని కాపాడతాను.[c]
15 అతను నాకు మొరపెడతాడు, నేను
అతనికి జవాబిస్తాను.[d]
కష్టాల్లో అతనికి తోడుంటాను.[e]
అతన్ని రక్షిస్తాను, మహిమపరుస్తాను.
16 దీర్ఘాయుష్షుతో అతన్ని తృప్తిపరుస్తాను,[f]
అతను నా రక్షణ కార్యాల్ని* చూసేలా
చేస్తాను."[g]

శ్రావ్యగీతం.
విశ్రాంతి రోజు* కోసం గీతం.

**92** యెహోవాకు కృతజ్ఞతలు తెలపడం
మంచిది;[h]
సర్వోన్నతుడా, నీ పేరును స్తుతిస్తూ
పాటలు పాడడం* మంచిది;
2 ఉదయం నీ విశ్వసనీయ ప్రేమను,
రాత్రుళ్లు నీ నమ్మకత్వాన్ని చాటించడం[i]
మంచిది;
3 పది తంతుల వాద్యంతో,
శ్రావ్యంగా పలికే వీణతో* నిన్ను
స్తుతించడం మంచిది.[j]
4 ఎందుకంటే యెహోవా, నీ కార్యాల్ని బట్టి
నేను సంతోషించేలా చేశావు;
నీ చేతి పనుల్ని బట్టి నేను సంతోషంతో
కేకలు వేస్తున్నాను.
5 యెహోవా, నీ పనులు ఎంత గొప్పవి![k]
నీ ఆలోచనలు ఎంత లోతైనవి![l]
6 బుద్ధిలేని వాళ్లెవ్వరూ వాటిని
తెలుసుకోలేరు;
మూర్ఖులెవ్వరికీ ఈ విషయం
అర్థంకాదు:[a]
7 శాశ్వతంగా తుడిచిపెట్టుకుపోవడానికే
దుష్టులు కలుపు మొక్కల్లా*
చిగురిస్తారు,
తప్పుచేసే వాళ్లంతా వర్ధిల్లుతారు.[b]
8 అయితే యెహోవా, నువ్వు శాశ్వతంగా
హెచ్చించబడ్డావు.
9 యెహోవా, నీ శత్రువుల
ఓటమిని చూడు,
నీ విరోధులు ఎలా
నాశనమౌతారో చూడు;
తప్పుచేసే వాళ్లంతా చెల్లాచెదురౌతారు.[c]
10 అయితే నువ్వు నా బలాన్ని* అడవి
ఎద్దు కొమ్ములా హెచ్చిస్తావు;
నేను నా ఒంటికి తాజా నూనె
రాసుకుంటాను.[d]
11 నా శత్రువుల ఓటమిని నేను కళ్లారా
చూస్తాను;[e]
నా మీద దాడిచేసే దుష్టుల పతనం
గురించి చెవులారా వింటాను.
12 అయితే నీతిమంతులు ఖర్జూర చెట్టులా
వర్ధిల్లుతారు,
లెబానోనులోని దేవదారు చెట్టులా
ఎదుగుతారు.[f]
13 వాళ్లు యెహోవా మందిరంలో
నాటబడ్డారు;
మన దేవుని ప్రాంగణాల్లో వాళ్లు
వర్ధిల్లుతారు.[g]
14 వాళ్లు ముసలితనంలో*
కూడా ఫలిస్తూ[h]
ఉత్సాహంగా ఉంటారు, పచ్చగా కళకళ
లాడతారు;[i]
15 యెహోవా నిజాయితీపరుడని ప్రకటిస్తూ
ఉంటారు.

91:14 *అక్ష., "అతను నన్ను అంటిపెట్టుకున్నాడు." #లేదా "అతను నా పేరును గుర్తిస్తున్నాడు." 91:16 *లేదా "నేను అనుగ్రహించే రక్షణను." 92:పైవిలాసం *లేదా "సబ్బాతు." 92:1 *లేదా "సంగీతం వాయించడం." 92:3 *ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు.

92:7 *లేదా "పచ్చగడ్డిలా." 92:10 *అక్ష., "కొమ్మును." 92:14 *లేదా "తల నెరిసినప్పుడు."

**91వ అధ్యా.**
a లూకా 10:19
b కీర్త 18:2
c కీర్త 9:10
సామె 18:10
d రోమా 10:13
హెబ్రీ 5:7
e కీర్త 138:7
యెష 43:2
f కీర్త 21:1, 4
సామె 3:1, 2
g యెష 45:17

**92వ అధ్యా.**
h కీర్త 50:23
i యెష 63:7
j 1ది 15:16
1ది 25:6
2ది 29:25
k కీర్త 40:5
కీర్త 145:4
ప్రస 3:11
ప్రక 15:3
l యోబు 26:14
రోమా 11:33

**2వ వరుస**
a కీర్త 14:1
1కొ 2:14
b కీర్త 37:35, 38
యిర్మీ 12:1-3
c ద్వితీ 28:7
కీర్త 68:1
d కీర్త 23:5
e కీర్త 37:34
f కీర్త 52:8
యెష 61:3
యెష 65:22
g కీర్త 100:4
h కీర్త 71:18
సామె 16:31
యెష 40:31
యెష 46:4
i యిర్మీ 17:7, 8

ఆయనే నా ఆశ్రయదుర్గం,*[a] ఆయనలో
ఏమాత్రం అవినీతి లేదు.

93 యెహోవా రాజయ్యాడు![b]
ఆయన వైభవాన్ని వస్త్రంలా
వేసుకున్నాడు;
యెహోవా బలాన్ని ధరించాడు.
ఆయన దాన్ని దట్టీలా కట్టుకున్నాడు.
భూమి* స్థిరంగా స్థాపించబడింది;
దాన్ని కదిలించలేరు.#
2 చాలాకాలం క్రితమే నీ సింహాసనం
స్థిరపర్చబడింది;[c]
ఎప్పటినుండో నువ్వు ఉనికిలో ఉన్నావు.[d]
3 యెహోవా, నదులు ఉప్పొంగాయి,
నదులు ఉప్పొంగి ఘోషించాయి;
నదులు ఉప్పొంగుతూ హోరెత్తుతూ
ఉన్నాయి.
4 అనేక జలాల శబ్దం కన్నా,
పోటెత్తే సముద్ర తరంగాల శక్తి కన్నా[e]
పరలోకంలో యెహోవా మహిమా
న్వితుడు.[f]
5 నీ జ్ఞాపికలు ఎంతో నమ్మదగినవి.[g]
యెహోవా, పవిత్రత ఎల్లకాలం నీ మంది
రాన్ని అలంకరిస్తుంది.*[h]

94 ప్రతీకారం తీర్చుకునే దేవా,
యెహోవా,[i]
ప్రతీకారం తీర్చుకునే దేవా,
ప్రకాశించు!
2 భూలోక న్యాయాధిపతీ,[j] లే.
గర్విష్ఠులకు తగిన శాస్తి చేయి.[k]
3 ఎంతకాలం యెహోవా,
ఎంతకాలం దుష్టులు ఉల్లసిస్తూ
ఉంటారు?[l]
4 వాళ్లు పిచ్చి వాగుడు వాగుతారు,
అహంకారంగా మాట్లాడతారు;
తప్పుచేసే వాళ్లంతా తమ గురించి
గొప్పలు చెప్పుకుంటారు.
5 యెహోవా, వాళ్లు నీ ప్రజల్ని నలగ్గొడు
తున్నారు,[a]
నీ స్వాస్థ్యాన్ని బాధిస్తున్నారు.
6 వాళ్లు విధవరాలిని, పరదేశిని
చంపుతారు,
తండ్రిలేని పిల్లల్ని హత్య చేస్తారు.
7 "యెహోవా* చూడట్లేదు;[b]
యాకోబు దేవుడు దీన్ని పట్టించు
కోవట్లేదు" అని వాళ్లు
అనుకుంటున్నారు.[c]
8 బుద్ధిలేని ప్రజలారా, ఈ విషయం
అర్థంచేసుకోండి;
మూర్ఖులారా, మీరు ఎప్పటికైనా లోతైన
అవగాహన చూపిస్తారా?[d]
9 చెవిని తయారుచేసిన దేవుడు
వినలేడా?
కంటిని తయారుచేసిన దేవుడు
చూడలేడా?[e]
10 దేశాల్ని సరిదిద్దే దేవుడు క్రమశిక్షణ
ఇవ్వలేడా?[f]
ప్రజలకు జ్ఞానాన్ని బోధించేది ఆయనే![g]
11 మనుషుల ఆలోచనలు యెహోవాకు
తెలుసు,
అవి వ్యర్థమైనవని ఆయనకు
తెలుసు.[h]
12 యెహోవా,* నువ్వు సరిదిద్దే మనిషి,
నీ ధర్మశాస్త్రంతో నువ్వు బోధించే వ్యక్తి
ధన్యుడు;#[i]
13 దుష్టుల కోసం గుంట తవ్వబడే వరకు,[j]
కష్టకాలంలో నువ్వు అతనికి మనశ్శాంతి
దయచేస్తావు.
14 ఎందుకంటే యెహోవా తన ప్రజల్ని
విడిచిపెట్టడు,[k]
తన స్వాస్థ్యాన్ని[l] వదిలేయడు.
15 ఎందుకంటే తీర్పు మళ్లీ న్యాయంగా
ఉంటుంది,

92:15 *అక్ష., "బండరాయి." 93:1 *లేదా "పండే భూమి." #లేదా "అది ఊగిసలాడదు." 93:5 *లేదా "మందిరానికి తగినది."

94:7, 12 *అక్ష., "యా." ఇది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం. 94:12 #లేదా "సంతోషంగా ఉంటాడు."

**92వ అధ్యా.**
a ద్వితీ 32:4

**93వ అధ్యా.**
b యెష 52:7; ప్రక 11:17; ప్రక 19:6
c కీర్త 145:13
d కీర్త 90:2
e కీర్త 65:7
f కీర్త 8:1
g కీర్త 19:7; కీర్త 119:111
h యోహా 43:12; 1పే 1:16

**94వ అధ్యా.**
i ద్వితీ 32:35; నహూ 1:2; రోమా 12:19
j ఆది 18:25; అపొ 17:31
k కీర్త 31:23
l కీర్త 73:3; కీర్త 74:10

**2వ వరుస**
a కీర్త 14:4
b కీర్త 59:2, 7; యెహె 8:12
c కీర్త 10:4, 11; కీర్త 73:3, 11; యెష 29:15
d సామె 1:22
e కీర్త 34:15
f కీర్త 9:5; యెష 10:12
g కీర్త 25:8; యెష 28:26; యోహా 6:45
h 1కొ 3:20
i కీర్త 19:8; కీర్త 119:71; సామె 3:11; 1కొ 11:32; హెబ్రీ 12:5, 6
j కీర్త 55:23; 2పే 2:9
k 1స 12:22; కీర్త 37:28; హెబ్రీ 13:5
l ద్వితీ 32:9

హృదయంలో నిజాయితీ ఉన్నవాళ్లంతా
దాన్ని పాటిస్తారు.
16 దుష్టులకు వ్యతిరేకంగా నా కోసం
ఎవరు లేస్తారు?
తప్పుచేసే వాళ్లకు వ్యతిరేకంగా
ఎవరు నా తరఫున
నిలబడతారు?
17 యెహోవా నాకు సహాయం చేసుండ
కపోతే,
నేను త్వరగా నశించిపోయేవాణ్ణి.[a]
18 "నా పాదం జారుతోంది" అని నేను
అనుకున్నప్పుడు,
యెహోవా, నీ విశ్వసనీయ ప్రేమ నన్ను
ఆదుకుంటూ వచ్చింది.[b]
19 ఆందోళనలు* నన్ను ఉక్కిరిబిక్కిరి
చేసినప్పుడు#
నువ్వే నన్ను ఓదార్చావు,
ఊరడించావు.[c]
20 చట్టం* పేరుతో సమస్యలు సృష్టించ
డానికి ప్రయత్నిస్తూ[d]
దుష్ట పరిపాలకులు# నీతో సంధి
చేసుకోగలరా?
21 వాళ్లు నీతిమంతుల మీద క్రూరమైన
దాడులు చేస్తూ[e]
అమాయకులకు మరణశిక్ష
విధిస్తారు.[f]
22 అయితే యెహోవాయే నాకు సురక్షిత
మైన ఆశ్రయంగా* ఉంటాడు,
నా దేవుడే నా ఆశ్రయదుర్గం.#[g]
23 ఆయన, వాళ్ల దుష్ట పనులు వాళ్లమీదికే
వచ్చేలా చేస్తాడు.[h]
వాళ్ల చెడుతనంతోనే వాళ్లను నాశనం
చేస్తాడు.
మన దేవుడైన యెహోవా వాళ్లను
నాశనం చేస్తాడు.[i]

**95** రండి, సంతోషంతో కేకలు వేస్తూ
యెహోవాను స్తుతిద్దాం!
విజయోత్సాహంతో కేకలు వేస్తూ,
మనల్ని రక్షించే ఆశ్రయదుర్గాన్ని*
స్తుతిద్దాం.[a]
2 కృతజ్ఞతలతో ఆయన సన్నిధికి వద్దాం;[b]
పాటలు పాడుతూ, విజయోత్సాహంతో
కేకలు వేస్తూ ఆయన్ని స్తుతిద్దాం.
3 ఎందుకంటే యెహోవా మహాదేవుడు,
దేవుళ్లందరి మీద మహారాజు.[c]
4 భూమి అగాధ స్థలాలు ఆయన చేతిలో
ఉన్నాయి;
పర్వత శిఖరాలు ఆయనవే.[d]
5 ఆయన చేసిన సముద్రం ఆయనదే,[e]
ఆరిన నేలను ఆయన చేతులే
తయారుచేశాయి.[f]
6 రండి, దేవుణ్ణి ఆరాధిద్దాం, ఆయనకు
వంగి నమస్కారం చేద్దాం;
మనల్ని తయారుచేసిన యెహోవా
ముందు మోకరిద్దాం.[g]
7 ఎందుకంటే ఆయన మన దేవుడు,
మనం ఆయన ప్రజలం.
మందలోని గొర్రెల్లా ఆయన మనల్ని
చూసుకుంటాడు.[h]
ఈ రోజు మీరు ఆయన స్వరాన్ని వింటే,[i]
8 మెరీబా* దగ్గర చేసినట్టు,
ఎడారిలో మస్సా# రోజున చేసినట్టు[j]
మీ హృదయాల్ని కఠినపర్చుకోకండి.[k]
9 అప్పుడు మీ పూర్వీకులు నన్ను
పరీక్షించారు;[l]
నేను చేసిన పనుల్ని చూసి కూడా నన్ను
సవాలుచేశారు.[m]
10 నేను 40 సంవత్సరాలు ఆ తరాన్ని
అసహ్యించుకున్నాను,
"ఈ ప్రజల హృదయాలు ఎప్పుడూ
పక్కదారి పడుతూ ఉంటాయి;

94వ అధ్యా.
a కీర్త 124:2, 3; 2కొ 1:10
b 1స 2:9; కీర్త 37:24; కీర్త 121:3; విలా 3:22
c కీర్త 86:17; ఫిలి 4:6, 7
d యెష 10:1; దాని 6:7; అపొ 5:27, 28
e కీర్త 59:3
f 1రా 21:13
g కీర్త 18:2
h సామె 5:22; 2థె 1:6
i 1స 26:9, 10

2వ వరుస

95వ అధ్యా.
a 2స 22:47
b కీర్త 50:23; కీర్త 100:4
c నిర్గ 18:11; యిర్మీ 10:10; 1కొ 8:5, 6
d ఆమో 4:13; ఆమో 9:3
e యిర్మీ 5:22
f ఆది 1:9, 10
g కీర్త 100:3; మత్త 4:10; ప్రక 14:7
h కీర్త 23:1; యెష 40:11
i హెబ్రీ 3:7-11; హెబ్రీ 4:7
j నిర్గ 17:7
k హెబ్రీ 3:15
l కీర్త 78:18; 1కొ 10:9
m సం 14:22, 23

94:19 *లేదా "కలవర పెట్టే ఆలోచనలు." #లేదా "నాలో ఎక్కువైనప్పుడు." 94:20 *లేదా "శాసనం." #లేదా "సింహాసనం." 94:22 *లేదా "ఎత్తైన స్థలంగా." #అక్ష., "నేను ఆశ్రయించే నా బండరాయి."

95:1 *అక్ష., "బండరాయిని." 95:8 *"గొడవ పడడం" అని అర్థం. #"పరీక్షించడం; పరీక్ష" అని అర్థం.

వీళ్లు నా మార్గాల్ని తెలుసుకోలేదు” అని
నేను అన్నాను.
11 కాబట్టి నేను కోపంతో ఇలా ప్రమాణం
చేశాను:
“వీళ్లు నా విశ్రాంతిలోకి
ప్రవేశించరు.”[a]

96 యెహోవాకు ఒక కొత్త పాట
పాడండి.[b]
భూమ్మీదున్న సమస్త ప్రజలారా,
యెహోవాకు పాట పాడండి![c]
2 యెహోవాకు పాట పాడండి; ఆయన
పేరును స్తుతించండి.
ప్రతీరోజు ఆయన రక్షణ సువార్తను
ప్రకటించండి.[d]
3 దేశాల మధ్య ఆయన మహిమను,
దేశదేశాల ప్రజలందరి మధ్య
ఆయన అద్భుతమైన పనుల్ని
చాటించండి.[e]
4 యెహోవా గొప్పవాడు, అత్యంత
స్తుతిపాత్రుడు.
దేవుళ్లందరి కంటే పూజనీయుడు.*
5 దేశదేశాల ప్రజలు పూజించే దేవుళ్లం
దరూ వ్యర్థమైన దేవుళ్లు,[f]
కానీ యెహోవా ఆకాశాన్ని తయారు
చేసిన దేవుడు.[g]
6 ఘనతా వైభవాలు ఆయన సన్నిధిలో
ఉన్నాయి;[h]
బల సౌందర్యాలు ఆయన పవిత్రమైన
స్థలంలో ఉన్నాయి.[i]
7 దేశదేశాల కుటుంబాల్లారా,
యెహోవాకు తగిన ఘనత ఆయనకు
ఇవ్వండి;
యెహోవా మహిమను బట్టి, బలాన్ని
బట్టి ఆయనకు తగిన ఘనత
ఇవ్వండి.[j]
8 యెహోవా పేరుకు తగిన మహిమ
ఆయనకు చెల్లించండి;[k]
కానుక తీసుకొని ఆయన ప్రాంగణాల్లోకి
రండి.
9 పవిత్రమైన బట్టలు వేసుకుని*
యెహోవాకు వంగి నమస్కారం
చేయండి;#
భూమ్మీదున్న సమస్త ప్రజలారా, ఆయన
ముందు వణకండి!
10 దేశాల మధ్య ఇలా చాటించండి:
“యెహోవా రాజయ్యాడు![a]
భూమి* స్థిరంగా స్థాపించబడింది, దాన్ని
కదిలించలేరు.#
దేశదేశాల ప్రజలకు ఆయన న్యాయంగా
తీర్పు తీరుస్తాడు.”△[b]
11 ఆకాశం సంతోషించాలి, భూమి
ఆనందించాలి;
సముద్రం, దానిలో ఉన్నవన్నీ
సంతోషంతో ఘోషించాలి;
12 పొలాలు, వాటిలో ఉన్నవన్నీ
ఉల్లసించాలి.[c]
అడవిలో ఉన్న చెట్లన్నీ సంతోషంతో
కేకలు వేయాలి,[d]
13 అవి యెహోవా ముందు సంతోషంతో
కేకలు వేయాలి, ఎందుకంటే ఆయన
వస్తున్నాడు;*
భూమికి తీర్పు తీర్చడానికి ఆయన
వస్తున్నాడు.
ఆయన నీతితో భూలోకానికి,#
తన నమ్మకత్వంతో[e] దేశదేశాల ప్రజలకు
తీర్పు తీరుస్తాడు.[f]

97 యెహోవా రాజయ్యాడు![g]
భూమి సంతోషించాలి.[h]
ద్వీపాలన్నీ ఆనందించాలి.[i]
2 మేఘాలు, కటిక చీకటి ఆయన చుట్టూ
ఉన్నాయి;[j]
నీతిన్యాయాలు ఆయన సింహాసనానికి
పునాదులు.[k]

---

96:4 *లేదా “సంభ్రమాశ్చర్యాలు పుట్టించేవాడు.”

96:9 *లేదా “ఆయన పవిత్రతకు ఉన్న వైభవాన్ని బట్టి” అయ్యుంటుంది. #లేదా “ఆరాధించండి.”
96:10 *లేదా “పండే భూమి.” #లేదా “అది ఊగి సలాడదు.” △లేదా “పక్షాన న్యాయంగా వాదిస్తాడు.”
96:13 *లేదా “వచ్చేశాడు.” #లేదా “పండే భూమికి.”

---

**95వ అధ్యా.**
a ఆది 2:3
సం 14:22, 23
హెబ్రీ 4:3

**96వ అధ్యా.**
b కీర్త 40:3
కీర్త 98:1
కీర్త 149:1
యెష 42:10
c 1ది 16:23-25
d కీర్త 40:10
కీర్త 71:15
యెష 52:7
e మత్త 28:19
1పే 2:9
ప్రక 14:6
f కీర్త 97:7
g 1కొ 8:4
h నిర్గ 24:9, 10
యెష 6:1-3
యోహా 1:27, 28
ప్రక 4:2, 3
i 1ది 29:11
j 1ది 16:28-33
k కీర్త 29:2

**2వ వరుస**
a కీర్త 93:1
ప్రక 11:15
ప్రక 19:6
b కీర్త 67:4
c కీర్త 65:13
d 1ది 16:33
e ద్వితీ 32:4
f ఆది 18:25
కీర్త 9:8
కీర్త 98:9
అపొ 17:31
2పే 3:7

**97వ అధ్యా.**
g కీర్త 96:10
ప్రక 11:16, 17
ప్రక 19:6
h యెష 49:13
i యెష 60:9
j నిర్గ 20:21
k కీర్త 99:4

3 అగ్ని ఆయన ముందు వెళ్తూ[a]
అన్నివైపులా ఉన్న ఆయన శత్రువుల్ని
దహించేస్తుంది.[b]
4 ఆయన మెరుపులు లోకానికి
వెలుగిస్తాయి;
అది చూసి భూమి వణుకుతుంది.[c]
5 యెహోవా ముందు, సర్వలోక
ప్రభువు ముందు
పర్వతాలు మైనంలా కరిగిపోతాయి.[d]
6 ఆకాశం ఆయన నీతిని ప్రకటిస్తుంది,
దేశదేశాల ప్రజలు ఆయన మహిమను
చూస్తారు.[e]
7 చెక్కుడు విగ్రహాన్ని సేవించే వాళ్లంతా,
తమ వ్యర్థమైన దేవుళ్ల[f] గురించి గొప్పలు
చెప్పుకునే వాళ్లంతా సిగ్గుపర్చబడాలి.[g]
దేవుళ్లారా, మీరంతా ఆయనకు వంగి
నమస్కారం చేయండి.*[h]
8 సీయోను విని సంతోషిస్తుంది;[i]
యెహోవా, నీ తీర్పుల్ని బట్టి
యూదా పట్టణాలు* ఆనందిస్తున్నాయి.
9 ఎందుకంటే యెహోవా, నువ్వు
భూమంతటి పైన మహోన్నతుడివి;*
దేవుళ్లందరి కంటే నువ్వు ఎంతో హెచ్చించ
బడ్డావు.[j]
10 యెహోవాను ప్రేమించే వాళ్లారా, చెడును
అసహ్యించుకోండి.[k]
తన విశ్వసనీయుల ప్రాణాల్ని ఆయన
కాపాడుతున్నాడు;[l]
దుష్టుల చేతి* నుండి ఆయన వాళ్లను
రక్షిస్తాడు.[m]
11 నీతిమంతుల కోసం వెలుగు,
హృదయంలో నిజాయితీ ఉన్నవాళ్ల కోసం
సంతోషం ప్రకాశించాయి.[n]
12 నీతిమంతులారా, యెహోవాను బట్టి
సంతోషించండి,
ఆయన పవిత్రమైన పేరుకు* కృతజ్ఞతలు
తెలపండి.

శ్రావ్యగీతం.

98 యెహోవాకు ఒక కొత్త పాట
పాడండి,[a]
ఎందుకంటే ఆయన అద్భుతమైన
పనులు చేశాడు.[b]
ఆయన కుడిచెయ్యి, అంటే పవిత్రమైన
ఆయన బాహువు రక్షణ
తీసుకొచ్చింది.*[c]
2 యెహోవా తన రక్షణను
వెల్లడిచేశాడు;[d]
దేశాల ముందు తన నీతిని
బయల్పర్చాడు.[e]
3 ఆయన ఇశ్రాయేలు ఇంటివాళ్ల పట్ల తన
విశ్వసనీయ ప్రేమను, నమ్మకత్వాన్ని
గుర్తుచేసుకున్నాడు.[f]
మన దేవుని రక్షణను* భూమంతా
చూసింది.[g]
4 భూమ్మీది సమస్త ప్రజలారా,
విజయోత్సాహంతో కేకలు వేస్తూ
యెహోవాను స్తుతించండి.
ఆనందిస్తూ, సంతోషంతో కేకలు వేస్తూ
స్తుతిగీతాలు పాడండి.*[h]
5 వీణతో# యెహోవాను స్తుతిస్తూ పాటలు
పాడండి,*
వీణతో, శ్రావ్యమైన గీతంతో ఆయన్ని
స్తుతించండి.
6 బాకాలతో, బూర* ధ్వనితో[i]
రాజైన యెహోవా ముందు విజయోత్సా
హంతో కేకలు వేయండి.
7 సముద్రం, దానిలో ఉన్నవన్నీ,
భూమి,* దాని నివాసులు సంతోషంతో
కేకలు వేయాలి.

97:7 *లేదా "ఆరాధించండి." 97:8 *అక్ష., "కూతుళ్లు." 97:9 *లేదా "సర్వోన్నతుడివి." 97:10 *లేదా "శక్తి."

97:12 *అక్ష., "జ్ఞాపకార్థానికి." 98:1 *లేదా "ఆయనకు విజయాన్ని చేకూర్చింది." 98:3 *లేదా "విజయాన్ని." 98:4, 5 *లేదా "సంగీతం వాయించండి." 98:5 #ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు. 98:6 *అక్ష., "కొమ్ము." 98:7 *లేదా "పండే భూమి."

**97వ అధ్యా.**
a దాని 7:9, 10
b నహూ 1:2, 6; మలా 4:1
c నిర్గ 19:16, 18; కీర్త 104:32
d నహూ 1:5; హబ 3:6
e హబ 2:14
f యెష 37:19
g యిర్మీ 10:14
h నిర్గ 12:12; నిర్గ 18:11
i యెష 51:3
j యెష 44:8
k కీర్త 34:14; కీర్త 101:3; రోమా 12:9; హెబ్రీ 1:9
l కీర్త 37:28
m దాని 3:28; మత్త 6:13
n కీర్త 112:4; సామె 4:18; యెష 30:26; మీకా 7:9

**2వ వరుస**

**98వ అధ్యా.**
a కీర్త 33:3; కీర్త 96:1; కీర్త 149:1; యెష 42:10
b నిర్గ 15:11; కీర్త 111:2
c నిర్గ 15:6; యెష 52:10; యెష 59:16; యెష 63:5
d లూకా 2:30, 31
e యెష 5:16
f లేవీ 26:42; లూకా 1:54, 55
g యెష 49:6; అపొ 28:28; రోమా 10:18
h కీర్త 47:1; కీర్త 67:4
i సం 10:10; 1ది 15:28; 2ది 29:27

8 నదులు చప్పట్లు కొట్టాలి;
పర్వతాలు కలిసి సంతోషంతో కేకలు
వేయాలి,[a]
9 అవి యెహోవా ముందు సంతోషంతో
కేకలు వేయాలి, ఎందుకంటే ఆయన
భూమికి తీర్పు తీర్చడానికి
వస్తున్నాడు.*
ఆయన నీతితో భూలోకానికి,#
న్యాయంతో దేశదేశాల ప్రజలకు
తీర్పు తీరుస్తాడు.[b]

99 యెహోవా రాజయ్యాడు.[c] దేశదేశాల
ప్రజలు వణకాలి.
ఆయన కెరూబుల పైన* సింహాసనంలో
కూర్చొని ఉన్నాడు.[d] భూమి
కంపించాలి.
2 సీయోనులో యెహోవా గొప్పవాడు,
దేశదేశాల ప్రజలందరి మీద ఆయన
ఉన్నతంగా ఉన్నాడు.[e]
3 వాళ్లు నీ గొప్ప పేరును స్తుతించాలి,[f]
ఎందుకంటే అది సంభ్రమాశ్చర్యాలు
పుట్టిస్తుంది, పవిత్రమైనది.
4 ఆయన గొప్పశక్తి గల రాజు, ఆయన
న్యాయాన్ని ప్రేమిస్తాడు.
నువ్వు సరైనదాన్ని సుస్థిరం
చేశావు.
యాకోబులో నీతిన్యాయాలు
జరిగించావు.[g]
5 మన దేవుడైన యెహోవాను ఘన
పర్చండి,[h] ఆయన పాదపీఠం దగ్గర
వంగి నమస్కారం చేయండి;*[i]
ఆయన పవిత్రుడు.[j]
6 ఆయన యాజకుల్లో మోషే అహరోనులు
ఉన్నారు,[k]
ఆయన పేరున ప్రార్థించే వాళ్లలో
సమూయేలు ఉన్నాడు.[l]
వాళ్లు యెహోవాకు ప్రార్థించేవాళ్లు,
ఆయన వాళ్లకు జవాబిచ్చేవాడు.[m]
7 ఆయన మేఘస్తంభం నుండి వాళ్లతో
మాట్లాడేవాడు.[a]
ఆయన జ్ఞాపికల్ని, ఆయన తమకిచ్చిన
ఆదేశాన్ని వాళ్లు పాటించారు.[b]
8 యెహోవా, మా దేవా, నువ్వు వాళ్లకు
జవాబిచ్చావు.[c]
నువ్వు వాళ్ల తప్పుల్ని క్షమించావు,[d]
కానీ వాళ్లు చేసిన పాపపు పనుల్ని బట్టి
వాళ్లను శిక్షించావు.*[e]
9 మన దేవుడైన యెహోవాను ఘన
పర్చండి,
ఆయన పవిత్ర పర్వతం[f] ముందు వంగి
నమస్కారం చేయండి,*
ఎందుకంటే మన దేవుడైన యెహోవా
పవిత్రుడు.[g]

కృతజ్ఞతా శ్రావ్యగీతం.

100 భూమ్మీది సమస్త ప్రజలారా,
విజయోత్సాహంతో
కేకలు వేస్తూ యెహోవాను
స్తుతించండి.[h]
2 సంతోషంతో యెహోవాను సేవించండి.[i]
ఆనందంతో కేకలు వేస్తూ ఆయన
సన్నిధిలోకి రండి.
3 యెహోవాయే దేవుడని తెలుసుకోండి.*[j]
ఆయనే మనల్ని చేశాడు, మనం ఆయన
వాళ్లం.#[k]
మనం ఆయన ప్రజలం, ఆయన మేపే
గొర్రెలం.[l]
4 కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన ఆలయ
ద్వారాల్లోకి రండి,[m]
స్తుతులు చెల్లిస్తూ ఆయన ప్రాంగణాల్లోకి
రండి.[n]
ఆయనకు కృతజ్ఞతలు తెలపండి; ఆయన
పేరును స్తుతించండి.[o]
5 ఎందుకంటే యెహోవా మంచివాడు;[p]
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది,

98:9 *లేదా "వచ్చేశాడు." #లేదా "పండే భూమికి." 99:1 *లేదా "మధ్య" అయ్యుంటుంది. 99:5, 9 *లేదా "ఆరాధించండి."

99:8 *అక్ష., "వాళ్లమీద ప్రతీకారం తీర్చుకున్నావు." 100:3 *లేదా "గుర్తించండి." #లేదా "మనల్ని మనమే చేసుకోలేదు" అయ్యుంటుంది.

**98వ అధ్యా.**
a యెష 44:23
b కీర్త 9:8; కీర్త 67:4; అపొ 17:31; రోమా 2:6

**99వ అధ్యా.**
c కీర్త 93:1; ప్రక 11:17
d నిర్గ 25:22
e కీర్త 83:18
f కీర్త 8:1; ప్రక 15:4
g ద్వితీ 10:17, 18
h నిర్గ 15:2
i 1ది 28:2; కీర్త 132:7
j లేవీ 19:2
k నిర్గ 24:6; సం 14:19, 20
l 1స 7:9
m నిర్గ 15:24, 25

**2వ వరుస**
a నిర్గ 19:9
b నిర్గ 40:16; 1స 12:3
c ద్వితీ 9:19
d మీకా 7:18
e నిర్గ 34:6, 7
f కీర్త 2:6
g యెష 6:3

**100వ అధ్యా.**
h కీర్త 95:1, 2
i నెహె 8:10
j ద్వితీ 6:4
k కీర్త 149:2
l కీర్త 95:6, 7; 1పే 2:25
m కీర్త 50:23; కీర్త 122:1, 2
n కీర్త 65:4
o కీర్త 96:2; హెబ్రీ 13:15
p లూకా 18:19

ఆయన నమ్మకత్వం తరతరాలు
ఉంటుంది.[a]

దావీదు కీర్తన.
శ్రావ్యగీతం.

101 నేను విశ్వసనీయ ప్రేమ
గురించి, న్యాయం గురించి
పాడతాను.
యెహోవా, నిన్ను స్తుతిస్తూ నేను పాటలు
పాడతాను.*
2 నేను వివేచన* చూపిస్తూ నిందలేకుండా#
నడుచుకుంటాను.
నువ్వు నా దగ్గరికి ఎప్పుడు వస్తావు?
నేను నా ఇంట్లో ఉన్నప్పుడు యథార్థ
హృదయంతో△ నడుచుకుంటాను.[b]
3 వ్యర్థమైనదేదీ* నా కళ్లముందు
ఉంచుకోను.
సరైన మార్గం నుండి తొలగిపోయేవాళ్ల
పనులంటే నాకు అసహ్యం.[c]
వాళ్లతో నేను ఎలాంటి పొత్తూ
పెట్టుకోను.#
4 దుష్ట హృదయం నాకు చాలా దూరం;
చెడును నేను అంగీకరించను.*
5 చాటుగా తమ పొరుగువాళ్ల మీద
అబద్ధాలు చెప్పేవాళ్లను[d]
నేను సంహరిస్తాను.
గర్వపు చూపు, అహంకార హృదయం
గలవాళ్లను
నేను సహించను.
6 భూమ్మీది నమ్మకమైనవాళ్లు నాతోపాటు
నివసించేలా
నేను వాళ్లమీద నా దృష్టి నిలుపుతాను.
నిందలేకుండా# నడుచుకునేవాళ్లు నాకు
పరిచారం చేస్తారు.
7 మోసంచేసే వాళ్లెవ్వరూ నా ఇంట్లో
నివసించరు,
అబద్ధాలాడే వాళ్లెవ్వరూ నా కళ్లముందు
నిలబడరు.
8 ప్రతీ ఉదయం భూమ్మీది దుష్టులందర్నీ
నేను సంహరిస్తాను;
అలా, తప్పుచేసే వాళ్లందర్నీ యెహోవా
నగరం నుండి తొలగిస్తాను.[a]

కష్టాల వల్ల కృంగిపోయిన* వ్యక్తి యెహోవా
ముందు తన బాధను చెప్పుకుంటూ చేసిన
ప్రార్థన.[b]

102 యెహోవా, నా ప్రార్థన
ఆలకించు;[c]
సహాయం కోసం నేను పెట్టే మొర
నీ దగ్గరికి చేరనివ్వు.[d]
2 నేను కష్టాల్లో ఉన్నప్పుడు నీ ముఖం
పక్కకు తిప్పుకోకు.[e]
నా ప్రార్థన ఆలకించు;*
నేను మొరపెట్టినప్పుడు త్వరగా
జవాబివ్వు.[f]
3 ఎందుకంటే, నా రోజులు పొగలా
మాయమైపోతున్నాయి,
నా ఎముకలు కొలిమిలా కాలిపో
తున్నాయి.[g]
4 నా హృదయం, సూర్యుడి వేడికి
వాడిపోయిన గడ్డిలా తయారైంది,[h]
నేను భోజనం చేయడం కూడా
మర్చిపోతున్నాను.
5 పెద్దగా మూల్గడం వల్ల[i]
నా ఎముకలు చర్మానికి అంటుకు
పోయాయి.[j]
6 నేను ఎడారిలోని గూడబాతులా*
ఉన్నాను;
శిథిలాల మధ్య నివసించే చిన్న గుడ్లగూ
బలా ఉన్నాను.
7 పడుకున్నా నాకు నిద్రపట్టట్లేదు;*
నేను ఇంటి పైకప్పు మీదున్న ఒంటరి
పక్షిలా ఉన్నాను.[k]

**100వ అధ్యా.**
a నిర్గ 34:6, 7
ద్వితీ 7:9

**101వ అధ్యా.**
b 1రా 9:4
కీర్త 78:70, 72
c కీర్త 97:10
d సామె 20:19

**2వ వరుస**
a సామె 20:8

**102వ అధ్యా.**
b కీర్త 61:2
కీర్త 142:2
c కీర్త 55:1
దాని 9:17
d నిర్గ 2:23
e కీర్త 27:9
విలా 1:20
f కీర్త 143:7
యెష 65:24
g విలా 1:13
h కీర్త 143:4
i కీర్త 6:6
కీర్త 38:8
j యోబు 19:20
సామె 17:22
k కీర్త 38:11

---

**101:1** *లేదా "సంగీతం వాయిస్తాను." **101:2** *లేదా "బుద్ధి." **101:2, 6** #లేదా "యథార్థంగా." **101:2** △లేదా "సరిగ్గా." **101:3** *లేదా "పనికి మాలినదేదీ." #లేదా "వాళ్ల పనులు నన్ను అంటి పెట్టుకోనివ్వను." **101:4** *అక్ష., "తెలుసుకోను."

**102:పైవిలాసం** *లేదా "బలహీనపడిన." **102:2** *లేదా "కిందికి వంగి, విను." **102:6** *అంటే, పెలికన్. **102:7** *లేదా "నేను కృశించిపోయాను" అయ్యుంటుంది.

8 రోజంతా నా శత్రువులు నన్ను నిందిస్తూ
ఉన్నారు.[a]
నన్ను ఎగతాళి* చేసేవాళ్లు నా పేరును
శాపంగా ఉపయోగిస్తున్నారు.
9 నేను బూడిదను ఆహారంలా
తింటున్నాను,[b]
నేను తాగేవాటిలో కన్నీళ్లు కలిశాయి;[c]
10 నీ కోపం వల్లే, నీ ఆగ్రహం వల్లే నాకీ
పరిస్థితి వచ్చింది,
నన్ను అవతల పారేయడానికే నువ్వు
నన్ను పైకెత్తావు.
11 నా రోజులు కనుమరుగౌతున్న* నీడలా
ఉన్నాయి,[d]
నేను గడ్డిలా వాడిపోతున్నాను.[e]
12 కానీ యెహోవా, నువ్వు ఎప్పటికీ
ఉంటావు,[f]
నీ కీర్తి* తరతరాలు నిలిచివుంటుంది.[g]
13 నువ్వు ఖచ్చితంగా లేచి సీయోను మీద
కరుణ చూపిస్తావు,[h]
దాని మీద అనుగ్రహం[i] చూపించే
సమయం ఇదే;
నియమిత సమయం వచ్చేసింది.[j]
14 దాని రాళ్లంటే నీ సేవకులకు చాలా
ఇష్టం,[k]
దాని మట్టి కూడా వాళ్లకు ఎంతో
ప్రియం.[l]
15 దేశాలు యెహోవా పేరుకు భయప
డతాయి,
భూరాజులందరూ నీ మహిమను
గుర్తిస్తారు.[m]
16 ఎందుకంటే యెహోవా సీయోనును మళ్లీ
నిర్మిస్తాడు;[n]
ఆయన తన మహిమతో కనిపిస్తాడు.[o]
17 దిక్కులేనివాళ్ల ప్రార్థనను ఆయన
ఆలకిస్తాడు;[p]
వాళ్ల ప్రార్థనను ఆయన చిన్నచూపు
చూడడు.[q]

102:8 *లేదా “వెర్రివాణ్ణి.” 102:11 *లేదా “సాగుతున్న.” 102:12 *లేదా “పేరు.” అక్ష., “జ్ఞాపకార్థం.”

**102వ అధ్యా.**
a కీర్త 31:11
కీర్త 74:10
b విలా 3:15
c కీర్త 80:5
d కీర్త 39:5
e యోబు 14:1, 2
f కీర్త 90:2
g నిర్గ 3:15
h యెష 49:15
i యెష 60:10
j ఎజ్రా 1:1, 2
యెష 40:2
దాని 9:2
k నెహె 2:3
కీర్త 137:5
l కీర్త 79:1
m యెష 60:3
జెక 8:22
n కీర్త 147:2
యిర్మీ 33:7
o యెష 60:1
p దాని 9:20, 21
q కీర్త 22:24

**2వ వరుస**
a కీర్త 78:4
రోమా 15:4
b 2ది 16:9
c నిర్గ 3:7
యెష 61:1
d 2ది 33:12, 13
కీర్త 79:11
e కీర్త 9:13, 14
కీర్త 22:22
యెష 51:11
f యెష 11:10
యెష 49:22
యెష 60:3
g కీర్త 90:2
హబ 1:12
ప్రక 1:8
h కీర్త 8:3
యెష 48:13
హెబ్రీ 1:10-12
i యోబు 36:26
మలా 3:6
యాకో 1:17
j యెష 66:22

18 పుట్టబోయే ప్రజలు యెహోవాను*
స్తుతించేలా
భావి తరం కోసం ఇది రాయబడింది.[a]
19 ఆయన పవిత్రమైన తన ఉన్నత స్థలం
నుండి కిందికి చూస్తున్నాడు,[b]
యెహోవా పరలోకం నుండి భూమిని
చూస్తున్నాడు;
20 చెరసాలలో ఉన్నవాళ్ల నిట్టూర్పులు
వినడానికి,[c]
మరణశిక్ష విధించబడిన వాళ్లను విడిపిం
చడానికి ఆయన అలా చూస్తున్నాడు.[d]
21 దానివల్ల సీయోనులో యెహోవా పేరు,
యెరూషలేములో ఆయన స్తుతి ప్రకటిం
చబడతాయి.[e]
22 అప్పుడు యెహోవాను సేవించడానికి
ఆయా దేశాల, రాజ్యాల ప్రజలు
సమకూడతారు.[f]
23 సమయం రాకముందే ఆయన నా
బలాన్ని తీసేశాడు;
నా రోజుల్ని తగ్గించాడు.
24 నేనిలా అన్నాను: “తరతరాలు
జీవించే దేవా,[g]
అర్ధాయుష్షులోనే నన్ను చనిపోనివ్వకు.
25 చాలాకాలం క్రితం నువ్వు భూమికి
పునాదులు వేశావు,
ఆకాశం నీ చేతి పనే.[h]
26 అవి నశించిపోతాయి, కానీ నువ్వు
ఎప్పటికీ ఉంటావు;
వస్త్రంలా అవన్నీ చీకిపోతాయి.
బట్టల్లా నువ్వు వాటిని మార్చేస్తావు, అవి
లేకుండాపోతాయి.
27 కానీ నువ్వు ఎప్పుడూ ఒకేలా ఉంటావు,
నీ సంవత్సరాలకు ముగింపు లేదు.[i]
28 నీ సేవకుల పిల్లలు సురక్షితంగా
నివసిస్తారు,
వాళ్ల సంతానం నీ ముందు
స్థిరపర్చబడుతుంది.”[j]

102:18 *అక్ష., “యా.” ఇది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం.

దావీదు కీర్తన.

103 నా ప్రాణమా, యెహోవాను స్తుతించు;
నాలో ఉన్న సమస్తమా, ఆయన పవిత్ర మైన పేరును స్తుతించు.
2 నా ప్రాణమా, యెహోవాను స్తుతించు;
ఆయన చేసిన వాటన్నిటినీ ఎప్పటికీ మర్చిపోకు.[a]
3 ఆయన నా తప్పులన్నిటినీ క్షమిస్తాడు,[b]
నా రోగాలన్నిటినీ బాగుచేస్తాడు;[c]
4 గోతిలో* నుండి ఆయన నా ప్రాణాన్ని కాపాడతాడు,[d]
విశ్వసనీయ ప్రేమను, కరుణను నాకు కిరీటంలా పెడతాడు.
5 నేను గద్దలా నవ యవ్వనంగా ఉండేలా[e]
నా జీవితమంతా మంచివాటితో నన్ను తృప్తిపరుస్తాడు.[f]
6 బాధించబడుతున్న వాళ్లందరి కోసం[g]
యెహోవా నీతిన్యాయాలతో చర్య తీసుకుంటాడు.[h]
7 ఆయన మోషేకు తన మార్గాల్ని,[i]
ఇశ్రాయేలీయులకు తన కార్యాల్ని తెలియజేశాడు.
8 యెహోవా కరుణ, కనికరం* గల దేవుడు,[j]
ఆయన ఓర్పును,# అపారమైన విశ్వస నీయ ప్రేమను△ చూపిస్తాడు.[k]
9 ఆయన ఎప్పుడూ తప్పులు వెతుకుతూ ఉండడు,[l]
ఎల్లకాలం కోపం పెట్టుకోడు.[m]
10 ఆయన మన పాపాలకు తగ్గట్టు మనతో వ్యవహరించలేదు,[n]
మన తప్పులకు తగినట్టు మనల్ని శిక్షించలేదు.[o]
11 ఆకాశం భూమి కన్నా ఎంత ఎత్తుగా ఉందో,
తనకు భయపడేవాళ్ల పట్ల ఆయన విశ్వసనీయ ప్రేమ అంత గొప్పది.[a]
12 పడమటికి తూర్పు* ఎంత దూరంలో ఉంటుందో,
ఆయన మన అపరాధాల్ని మనకు అంత దూరంలో ఉంచాడు.[b]
13 తండ్రి తన కుమారుల మీద కరుణ చూపించినట్టు,
యెహోవా తనకు భయపడేవాళ్ల మీద కరుణ చూపించాడు.[c]
14 ఎందుకంటే, మనం ఎలా తయారు చేయబడ్డామో ఆయనకు బాగా తెలుసు,[d]
మనం మట్టివాళ్లమని[e] ఆయన గుర్తుచే సుకుంటాడు.
15 మనిషి ఆయుష్షు గడ్డి ఆయుష్షు లాంటిదే;[f]
గడ్డిపువ్వు వికసించినట్టు అతను వికసిస్తాడు.[g]
16 కానీ గాలి వీచగానే అది లేకుండా పోతుంది,
అది అసలు ఎప్పుడూ అక్కడ లేనట్టే ఉంటుంది.*
17 కానీ యెహోవాకు భయపడేవాళ్ల పట్ల
ఆయన విశ్వసనీయ ప్రేమ శాశ్వత కాలం* ఉంటుంది,[h]
ఆయన నీతి వాళ్ల పిల్లల పిల్లల కాలం వరకు ఉంటుంది.
18 ఆయన ఒప్పందానికి కట్టుబడి ఉండేవాళ్ల విషయంలో,[i]
ఆయన ఆదేశాల్ని జాగ్రత్తగా పాటించే వాళ్ల విషయంలో అలా జరుగుతుంది.
19 పరలోకంలో యెహోవా తన సింహాస నాన్ని బలంగా స్థాపించాడు;[j]
ఆయన రాజరికం అన్నిటిమీద ఉంది.[k]

103:4 *లేదా "సమాధిలో." 103:8 *లేదా "దయ." #లేదా "కోప్పడే విషయంలో నిదాని స్తాడు." △లేదా "ప్రేమపూర్వక దయను."

103:12 *లేదా "సూర్యాస్తమయానికి సూర్యోదయం." 103:16 *అక్ష., "దాని చోటుకు ఇక అది తెలీదు." 103:17 *లేదా "శాశ్వతకాలం నుండి శాశ్వతకాలం వరకు."

103వ అధ్యా.
a కీర్త 105:5
b 2స 12:13; యెష 43:25
c కీర్త 41:3; కీర్త 147:3; యెష 33:24; యాకో 5:15; ప్రక 21:4
d కీర్త 56:13
e యెష 40:31
f కీర్త 23:5
g కీర్త 12:5; సామె 22:22, 23; యాకో 5:4
h కీర్త 9:8
i నిర్గ 24:4
j యెష 55:7; యాకో 5:11
k నిర్గ 34:6; యోనా 4:2
l కీర్త 30:5
m యెష 57:16
n నెహె 9:31
o ఎజ్రా 9:13; కీర్త 130:3; యెష 55:7

2వ వరుస
a యెష 55:9
b లేవీ 16:21, 22; యెష 43:25
c కీర్త 78:38; యెష 49:15; మలా 3:17; యాకో 5:15
d కీర్త 78:39
e ఆది 2:7
f కీర్త 90:5, 6; 1పే 1:24
g యోబు 14:1, 2
h లూకా 1:50
i నిర్గ 19:5; ద్వితీ 7:9
j యెష 66:1
k కీర్త 47:2; దాని 4:25

20 ఆయన స్వరానికి లోబడుతూ, ఆయన
మాటను నెరవేర్చే*[a]
శక్తిమంతులైన దూతలారా,[b] మీరంతా
యెహోవాను స్తుతించండి.
21 ఆయన సర్వ సైన్యాల్లారా,[c]
ఆయన ఇష్టాన్ని నెరవేర్చే ఆయన పరిచా
రకులారా,[d] యెహోవాను స్తుతించండి.
22 ఆయన పరిపాలించే స్థలాలన్ని
టిలో ఉన్న
ఆయన సమస్త కార్యాల్లారా,
యెహోవాను స్తుతించండి.
నా ప్రాణమా, యెహోవాను స్తుతించు.

**104** నా ప్రాణమా, యెహోవాను
స్తుతించు.[e]
యెహోవా, నా దేవా, నువ్వు ఎంతో
గొప్పవాడివి.[f]
నువ్వు ఘనతను, వైభవాన్ని ధరించావు.[g]
2 వెలుగును వస్త్రంలా చుట్టుకున్నావు;[h]
డేరా తెరను పరచినట్టు నువ్వు
ఆకాశాన్ని పరుస్తావు.[i]
3 పైనున్న జలాల్లో* ఆయన తన ఇంటి
పైగదుల దూలాలు వేస్తాడు,[j]
మేఘాల్ని తన రథంగా చేసుకొని[k]
గాలి రెక్కల మీద ప్రయాణిస్తాడు.[l]
4 ఆయన తన దూతల్ని వాయువులుగా,*
తన పరిచారకుల్ని దహించే అగ్నిగా
చేస్తాడు.[m]
5 ఆయన భూమిని దాని పునాదుల మీద
స్థిరపర్చాడు;[n]
అది దాని చోటు నుండి ఎప్పటికీ కదిలిం
చబడదు.*[o]
6 నువ్వు అగాధ జలాల్ని దానికి వస్త్రంలా
కప్పావు.[p]
నీళ్లు పర్వతాల పైన నిలిచాయి.
7 నువ్వు గద్దించినప్పుడు అవి
పారిపోయాయి;[q]
నీ ఉరుము శబ్దానికి అవి కంగారుకంగా
రుగా పారిపోయాయి.
8 పర్వతాలు ఎత్తు అయ్యాయి,[a] లోయలు
కిందికి దిగాయి,
నువ్వు వాటికోసం నిర్ణయించిన చోటుకు
అవి వెళ్లాయి.
9 అవి మళ్లీ ఎప్పుడూ భూమిని ముంచేయ
కుండా,
అవి దాటకూడని ఒక హద్దును వాటికి
నియమించావు.[b]
10 ఆయన లోయల్లోకి* ఊటల్ని
పంపిస్తాడు;
అవి పర్వతాల మధ్య ప్రవహిస్తాయి.
11 అడవి జంతువులన్నిటికీ అక్కడ నీళ్లు
దొరుకుతాయి;
అడవి గాడిదలు తమ దాహం తీర్చు
కుంటాయి.
12 వాటికి పైన ఆకాశపక్షులు
నివసిస్తాయి;
గుబురుగా ఉన్న కొమ్మల్లో నుండి అవి
పాటలు పాడతాయి.
13 ఆయన తన పైగదుల్లో నుండి పర్వతా
లకు నీళ్లు పెడుతున్నాడు.[c]
నువ్వు చేసినవాటి వల్ల భూమి తృప్తి
పొందుతుంది.[d]
14 ఆయన పశువుల కోసం గడ్డిని,
మనుషుల కోసం మొక్కల్ని మొలి
పిస్తున్నాడు;[e]
అలా ఆయన నేల నుండి ఆహారం,
15 మనిషి హృదయాన్ని సంతోషపెట్టే
ద్రాక్షారసం,[f]
వాళ్ల ముఖాలకు మెరుపునిచ్చే తైలం,
మనిషి హృదయాన్ని బలపర్చే ఆహారం
వచ్చేలా చేస్తున్నాడు.[g]
16 యెహోవా చెట్లు, ఆయన నాటిన
లెబానోను దేవదారు చెట్లు
తృప్తి పొందుతున్నాయి.
17 అక్కడ పక్షులు తమ గూళ్లు
కట్టుకుంటాయి.

103:20 *లేదా "ఆయన మాట స్వరం (శబ్దం) వింటున్న." 104:3 *అక్ష., "ఆ జలాల్లో." 104:4 *లేదా "పరలోక ప్రాణులుగా." పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి. 104:5 *లేదా "ఊగిస లాడదు."

104:10 *లేదా "వాగుల్లోకి."

**103వ అధ్యా.**
a 2రా 19:35 లూకా 1:19
b దాని 7:10
c 1రా 22:19 కీర్త 148:2 లూకా 2:13, 14
d మత్త 13:41 హెబ్రీ 1:7

**104వ అధ్యా.**
e కీర్త 103:1
f కీర్త 86:10
g 1ది 16:27 యోహా 1:27, 28 దాని 7:9
h యాకో 1:17 1యో 1:5
i యెష 40:22
j కీర్త 18:11 ఆమో 9:6
k ద్వితీ 33:26 యెష 19:1
l 2స 22:11 యోబు 38:1
m యోహా 1:13 హెబ్రీ 1:7, 14
n యోబు 38:4, 6 కీర్త 24:1, 2
o ప్రస 1:4
p ఆది 1:2
q ఆది 1:9

**2వ వరుస**
a సామె 8:25
b యోబు 38:8-10 కీర్త 33:7 సామె 8:29 యిర్మీ 5:22
c యోబు 38:37 కీర్త 147:8 యిర్మీ 10:13 ఆమో 9:6 మత్త 5:45
d కీర్త 65:9 అపొ 14:17
e ఆది 1:29, 30 ఆది 9:3
f ప్రస 9:7
g ప్రస 10:19

సంకుబుడి కొంగ[a] సరళవృక్షాల్లో*
నివసిస్తుంది.
18 కొండమేకలు ఎత్తైన పర్వతాల్లో
నివసిస్తాయి;[b]
పొట్టి కుందేళ్లు* బండ సందుల్లో ఆశ్రయం
పొందుతాయి.[c]
19 ఆయా సమయాల్ని సూచించడానికి
ఆయన చంద్రుణ్ణి చేశాడు;
సూర్యుడికి తాను ఎప్పుడు అస్తమించాలో
తెలుసు.[d]
20 నువ్వు చీకటి రప్పించినప్పుడు రాత్రి
అవుతుంది,[e]
అప్పుడు అడవి జంతువులు అంతటా
సంచరిస్తాయి.
21 కొదమ సింహాలు తమ ఆహారం కోసం
గర్జిస్తాయి,[f]
దేవుడిచ్చే ఆహారం కోసం అవి
వెతుకుతాయి.[g]
22 సూర్యుడు ఉదయించినప్పుడు,
అవి తిరిగెళ్లి తమ గుహల్లో
పడుకుంటాయి.
23 అప్పుడు మనుషులు తమ పనులకు
వెళ్తారు,
సాయంత్రం వరకు కష్టపడి పనిచేస్తారు.
24 యెహోవా, నీ పనులు అసంఖ్యాకం![h]
తెలివితో నువ్వు వాటన్నిటినీ చేశావు.[i]
నువ్వు చేసినవాటితో భూమి
నిండిపోయింది.
25 అదిగో, ఎంతో పెద్దగా, విశాలంగా ఉన్న
సముద్రం!
అందులో లెక్కలేనన్ని చిన్నా పెద్దా
ప్రాణులు తిరుగుతున్నాయి.[j]
26 దాని మీద ఓడలు ప్రయాణం చేస్తాయి,
సముద్రంలో ఆడుకోవడానికి నువ్వు
చేసిన లివ్యాతన్*[k] అందులో
తిరుగుతుంది.
27 నువ్వు సమయానికి ఆహారం ఇస్తావని
అవన్నీ నీ కోసం వేచి చూస్తున్నాయి.[a]
28 నువ్వు ఇచ్చినదాన్ని అవి తింటాయి.[b]
నువ్వు నీ గుప్పిలి విప్పినప్పుడు, అవి
మంచివాటితో తృప్తి పొందుతాయి.[c]
29 నువ్వు నీ ముఖాన్ని దాచుకున్నప్పుడు,
అవి కలత చెందుతాయి.
నువ్వు వాటి ఊపిరి* తీసేసినప్పుడు,
అవి చనిపోయి తిరిగి మట్టికి
చేరతాయి.[d]
30 నువ్వు నీ ఊపిరిని* పంపినప్పుడు అవి
పుడతాయి,[e]
అలా నువ్వు భూమిని కొత్తదనంతో
నింపుతున్నావు.
31 యెహోవా మహిమ ఎప్పటికీ నిలిచి
ఉంటుంది.
యెహోవా తన పనుల్ని బట్టి
సంతోషిస్తాడు.[f]
32 ఆయన భూమి వైపు చూస్తే అది
వణుకుతుంది;
ఆయన పర్వతాల్ని ముట్టుకుంటే అవి
పొగలు గక్కుతాయి.[g]
33 నా జీవితమంతా నేను యెహోవాకు
పాటలు పాడతాను;[h]
నేను బ్రతికున్నంతకాలం నా దేవుణ్ణి
స్తుతిస్తూ పాటలు పాడతాను.*[i]
34 నా ఆలోచనలు ఆయనకు నచ్చేలా
ఉండాలి.*
నేను యెహోవాను బట్టి సంతోషిస్తాను.
35 పాపులు భూమ్మీద నుండి
కనుమరుగౌతారు,
దుష్టులు ఇక మీదట ఉండరు.[j]
నా ప్రాణమా, యెహోవాను స్తుతించు.
యెహోవాను* స్తుతించండి!#

104:17 *అంటే, జూనిపర్ చెట్లు. 104:18 *అంటే, రాక్ బ్యాడ్జర్‌లు. 104:26 *పదకోశం చూడండి.

104:29, 30 *పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి. 104:33 *లేదా "సంగీతం వాయిస్తాను." 104:34 *లేదా "ఆయన గురించి నేను చేసే ధ్యానం ఆహ్లాదకరంగా ఉండాలి" అయ్యుంటుంది. 104:35 *అక్ష., "యా." ఇది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం. #లేదా "హల్లెలూయా!"

104వ అధ్యా.
a యిర్మీ 8:7
b యోబు 39:1
c సామె 30:26
d ఆది 1:16; కీర్త 19:6; యిర్మీ 31:35
e ఆది 1:5; కీర్త 74:16; యెష 45:7
f ఆమో 3:4
g కీర్త 147:9
h నెహె 9:6
i సామె 3:19; యిర్మీ 10:12
j ఆది 1:21
k యోబు 41:1

2వ వరుస
a కీర్త 136:25; కీర్త 145:15; కీర్త 147:9; మత్త 6:26
b లూకా 12:24
c కీర్త 107:9; కీర్త 145:16
d ఆది 3:19; యోబు 34:14, 15; కీర్త 146:3, 4; ప్రస 3:19, 20; ప్రస 12:7
e యోబు 33:4; అపో 17:28
f ఆది 1:31
g నిర్గ 19:18
h కీర్త 13:6
i కీర్త 146:2
j కీర్త 37:10, 38; సామె 2:22

**105** యెహోవాకు కృతజ్ఞతలు
చెల్లించండి,[a] ఆయన పేరున
ప్రార్థించండి,
దేశదేశాల ప్రజల మధ్య ఆయన
కార్యాలు తెలియజేయండి![b]
2 ఆయనకు పాటలు పాడండి, ఆయన్ని
స్తుతిస్తూ పాటలు పాడండి,*
ఆయన చేసిన అద్భుతమైన పనులన్నిటి
గురించి ధ్యానించండి.#[c]
3 ఆయన పవిత్రమైన పేరు గురించి
గొప్పలు చెప్పుకోండి.[d]
యెహోవాను వెతికేవాళ్ల హృదయాలు
ఉల్లసించాలి.
4 యెహోవాను, ఆయన బలాన్ని
వెతకండి.[e]
ఎప్పుడూ ఆయన దయను* వెతకండి.
5 ఆయన చేసిన ఆశ్చర్యకార్యాల్ని,*
అద్భుతాల్ని,
ఆయన ప్రకటించిన తీర్పుల్ని గుర్తు
చేసుకోండి.[f]
6 ఆయన సేవకుడైన అబ్రాహాము
సంతానమా,*
ఆయన ఎంచుకున్న యాకోబు
వంశస్థులారా,[g] గుర్తుచేసుకోండి.
7 ఆయనే మన దేవుడైన యెహోవా.[h]
ఆయన తీర్పులు లోకమంతటా
అమలులో ఉన్నాయి.[i]
8 ఆయన తన ఒప్పందాన్ని ఎప్పటికీ
గుర్తుంచుకుంటాడు,
తాను చేసిన వాగ్దానాన్ని* వెయ్యి తరాల
వరకు గుర్తుంచుకుంటాడు;[j]
9 అది ఆయన అబ్రాహాముతో చేసిన
ఒప్పందం,[k]
ఇస్సాకుకు ఒట్టేసి చేసిన ప్రమాణం;[l]
10 ఆయన దాన్ని యాకోబుకు ఒక
ఆదేశంలా,
ఇశ్రాయేలుకు శాశ్వత ఒప్పందంలా
స్థిరపరుస్తూ
11 ఇలా అన్నాడు: "నేను కనాను దేశాన్ని
నీకు ఇస్తాను,[a]
వారసత్వ ఆస్తిగా దాన్ని మీకు పంచి
ఇస్తాను."
12 ఆయన ఈ మాట అన్నప్పుడు వాళ్లు
కొద్దిమందే ఉన్నారు,[b]
అవును, చాలా తక్కువమంది ఉన్నారు,
ఆ దేశంలో పరదేశులుగా ఉన్నారు.[c]
13 వాళ్లు ఒక దేశం నుండి ఇంకో దేశానికి,
ఒక రాజ్యం నుండి ఇంకో రాజ్యానికి
తిరుగుతూ ఉన్నారు.[d]
14 ఆయన ఏ మనిషినీ వాళ్లకు హాని
చేయనివ్వలేదు,[e]
బదులుగా వాళ్ల కోసం రాజుల్ని
గద్దించాడు;[f]
15 "నా అభిషిక్తుల్ని ముట్టకండి,
నా ప్రవక్తలకు ఏ హానీ చేయకండి" అని
వాళ్లతో అన్నాడు.[g]
16 ఆయన ఆ దేశం మీదికి కరువు
రప్పించాడు;[h]
వాళ్లకు ఆహారం దొరకకుండా చేశాడు.*
17 వాళ్ల కన్నా ముందు ఒక మనిషిని
పంపాడు,
వాళ్లు అతన్ని దాసునిగా అమ్మేశారు,
అతనే యోసేపు.[i]
18 వాళ్లు అతని కాళ్లను సంకెళ్లతో
బంధించారు;*[j]
అతని మెడకు ఇనుప గొలుసులు
వేశారు.
19 ఆయన* మాట నిజమయ్యే వరకు
అలా జరిగింది,[k]
యెహోవా మాటే అతన్ని శుద్ధీకరించింది.

105:2 *లేదా "సంగీతం వాయించండి." #లేదా "మాట్లాడండి" అయ్యుంటుంది. 105:4 *అక్ష., "ముఖాన్ని." 105:5 *లేదా "అద్భుతమైన పనుల్ని." 105:6 *లేదా "వంశస్థులారా." అక్ష., "విత్తనమా." 105:8 *అక్ష., "తాను ఆజ్ఞాపించిన మాటను."

105:16 *అక్ష., "ప్రతీ రొట్టెల కర్రను విరగ్గొట్టాడు." ఇది రొట్టెల్ని నిల్వచేయడానికి ఉపయోగించే కర్రను సూచిస్తుండవచ్చు. 105:18 *అక్ష., "బాధించారు." 105:19 *లేదా "అతని."

105వ అధ్యా.
a కీర్త 136:1
b 1ది 16:8-13, కీర్త 96:3, కీర్త 145:11, 12, యెష 12:4
c కీర్త 119:27
d యిర్మీ 9:24
e ఆమో 5:4, జెఫ 2:3
f ద్వితీ 7:18, 19
g నిర్గ 19:5, 6, యెష 41:8
h నిర్గ 20:2, కీర్త 100:3
i 1ది 16:14-18, యెష 26:9, ప్రక 15:4
j ద్వితీ 7:9, లూకా 1:72, 73
k ఆది 17:1, 2, ఆది 22:15-18
l ఆది 26:3

2వ వరుస
a ఆది 12:7, ఆది 13:14, 15, ఆది 15:18, ఆది 26:3, ఆది 28:13
b ఆది 34:30
c ఆది 17:8, ఆది 23:4, అపొ 7:4, 5
d ఆది 20:1, ఆది 46:6
e ఆది 31:7, 42
f ఆది 12:17, ఆది 20:2, 3
g ఆది 26:9, 11
h ఆది 41:30, 54, అపొ 7:11
i ఆది 37:28, 36, ఆది 45:4, 5
j ఆది 39:20
k అపొ 7:10

20 అతన్ని విడిపించడానికి రాజు
మనుషుల్ని పంపాడు,[a]
దేశదేశాల ప్రజల పరిపాలకుడు అతన్ని
విడుదల చేశాడు.
21 అతను యోసేపును తన ఇంటికి
యజమానిగా,
తన ఆస్తి అంతటి మీద అధికారిగా
నియమించాడు.[b]
22 తన అధిపతుల మీద నచ్చినట్టు
అధికారం చెలాయించేలా,
తన పెద్దలకు తెలివిని నేర్పించేలా
అతను యోసేపును
నియమించాడు.[c]
23 అప్పుడు ఇశ్రాయేలు ఐగుప్తుకు
వచ్చాడు,[d]
హాము దేశంలో యాకోబు పరదేశిగా
నివసించాడు.
24 దేవుడు తన ప్రజల సంఖ్య ఎక్కు
వయ్యేలా చేశాడు;[e]
వాళ్ల శత్రువుల కన్నా వాళ్లు బలంగా
తయారయ్యేలా చేశాడు.[f]
25 వాళ్ల మనసు మారిపోనిచ్చాడు, వాళ్లు
ఆయన ప్రజల్ని ద్వేషించారు,
ఆయన సేవకుల మీద కుట్రపన్నారు.[g]
26 ఆయన తన సేవకుడైన మోషేను,
తాను ఎంచుకున్న అహరోనును[h]
పంపించాడు.[i]
27 వాళ్లు ఐగుప్తీయుల మధ్య ఆయన
సూచనల్ని,
హాము దేశంలో ఆయన అద్భుతాల్ని
చూపించారు.[j]
28 ఆయన చీకటిని పంపినప్పుడు దేశ
మంతా చీకటి కమ్ముకుంది;[k]
వాళ్లు ఆయన మాటలకు ఎదురు
తిరగలేదు.
29 ఆయన వాళ్ల నీళ్లను రక్తంగా మార్చి,
వాళ్ల చేపల్ని చంపేశాడు.[l]
30 వాళ్ల దేశం కప్పలతో నిండిపోయింది,[m]
చివరికి రాజభవనంలోకి కూడా కప్పలు
వచ్చేశాయి.

105వ అధ్యా.
a ఆది 41:14
b ఆది 41:39-41
ఆది 41:48
ఆది 45:8
c ఆది 41:33, 38
d ఆది 46:4, 6
e నిర్గ 1:7
అపొ 7:17
f నిర్గ 1:8, 9
g నిర్గ 1:10
అపొ 7:18, 19
h నిర్గ 4:14
నిర్గ 7:1
i నిర్గ 3:10
నిర్గ 4:12
నిర్గ 6:11
j నెహె 9:10
కీర్త 78:43-51
k నిర్గ 10:22, 23
l నిర్గ 7:20, 21
m నిర్గ 8:6

2వ వరుస
a నిర్గ 8:17, 24
b నిర్గ 9:23-26
c నిర్గ 10:13-15
d నిర్గ 12:29
e ఆది 15:13, 14
నిర్గ 3:22
నిర్గ 12:35, 36
f నిర్గ 12:33
g నిర్గ 14:19, 20
h నిర్గ 13:21
i కీర్త 78:27
j నిర్గ 16:12-15
కీర్త 78:24
k నిర్గ 17:6
1కొ 10:1, 4
l కీర్త 78:15, 16

31 దాడి చేయమని ఆయన జోరీగల్ని
ఆదేశించాడు,
వాళ్ల ప్రాంతాలన్నిట్లోకి దోమల్ని
పంపాడు.[a]
32 వడగండ్లను వర్షంలా కురిపించాడు,
వాళ్ల దేశం మీదికి మెరుపుల్ని*
పంపించాడు.[b]
33 వాళ్ల ద్రాక్ష చెట్లను, అంజూర చెట్లను
నాశనం చేశాడు,
వాళ్ల ప్రాంతంలోని చెట్లను నేలమట్టం
చేశాడు.
34 దాడి చేయమని మిడతలకు,
లెక్కలేనన్ని మిడత పిల్లలకు ఆజ్ఞ
ఇచ్చాడు.[c]
35 అవి దేశంలోని మొక్కలన్నిటినీ,
భూమి పంటను మింగేశాయి.
36 తర్వాత ఆయన వాళ్ల దేశంలోని మొదటి
సంతానమంతటినీ,
వాళ్ల శక్తికి* ప్రథమఫలాన్ని చంపేశాడు.[d]
37 ఆయన వెండిబంగారాలతో తన ప్రజల్ని
బయటికి తీసుకొచ్చాడు;[e]
ఆయన గోత్రాల్లో ఎవరూ తడబడలేదు.
38 వాళ్లు వెళ్లిపోయినప్పుడు ఐగుప్తు
సంతోషించింది,
ఎందుకంటే ఇశ్రాయేలీయులంటే* వాళ్లకు
భయం పట్టుకుంది.[f]
39 వాళ్లను సంరక్షించడానికి ఆయన
మేఘాన్ని పరిచాడు,[g]
రాత్రిపూట వెలుగివ్వడానికి అగ్నిని
ఇచ్చాడు.[h]
40 వాళ్లు మాంసం అడిగినప్పుడు ఆయన
పూరేడు పిట్టల్ని రప్పించాడు;[i]
ఆకాశం నుండి ఆహారం పంపించి వాళ్లను
తృప్తిపరుస్తూ వచ్చాడు.[j]
41 ఆయన బండరాయిని చీల్చినప్పుడు నీళ్లు
వచ్చాయి;[k]
అవి ఎడారిలో నదిలా ప్రవహించాయి.[l]

105:32 *లేదా "అగ్నిజ్వాలల్ని." 105:36 *లేదా "పిల్లల్ని కనే శక్తికి." 105:38 *అక్ష., "వాళ్లంటే."

42 ఆయన తన సేవకుడైన అబ్రాహాముతో
చేసిన పవిత్ర వాగ్దానాన్ని గుర్తుచేసు
కున్నాడు.[a]
43 అందుకే తన ప్రజలు ఉల్లసిస్తూ,
తాను ఎంచుకున్నవాళ్లు సంతోషంతో
కేకలు వేస్తూ బయటికి వచ్చేలా
చేశాడు.[b]
44 వేరే ప్రజల ప్రాంతాల్ని వాళ్లకిచ్చాడు;[c]
దేశదేశాల ప్రజల కష్టార్జితాన్ని వాళ్లు
సొంతం చేసుకున్నారు.[d]
45 వాళ్లు తన ఆదేశాలు పాటించాలని,
తన నియమాలు అనుసరించాలని
ఆయన అలా చేశాడు.
యెహోవాను* స్తుతించండి![#]

**106** యెహోవాను* స్తుతించండి![#]
యెహోవాకు కృతజ్ఞతలు
చెల్లించండి, ఆయన
మంచివాడు;[e]
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది.[f]
2 యెహోవా శక్తివంతమైన పనుల్ని ఎవరు
పూర్తిగా ప్రకటించగలరు?
స్తుతిపాత్రమైన ఆయన కార్యాలన్నిటినీ
ఎవరు చాటించగలరు?[g]
3 న్యాయంగా ప్రవర్తించేవాళ్లు,
ఎప్పుడూ సరైనది చేసేవాళ్లు ధన్యులు.*[h]
4 యెహోవా, నీ ప్రజల మీద దయ చూపిం
చేటప్పుడు నన్ను గుర్తుచేసుకో.[i]
నీ రక్షణ కార్యాలతో నన్ను ఆదుకో.
5 అప్పుడు, నువ్వు ఎంచుకున్నవాళ్ల[j] పట్ల
నువ్వు చూపించే మంచితనాన్ని నేను
ఆస్వాదిస్తాను,
నీ ప్రజలతో పాటు సంతోషిస్తాను,
నీ స్వాస్థ్యంతో పాటు గర్వంగా నిన్ను
స్తుతిస్తాను.*
6 మా పూర్వీకుల్లాగే మేము పాపం చేశాం;[a]
మేము తప్పు చేశాం; చాలా చెడ్డగా
ప్రవర్తించాం.[b]
7 మా పూర్వీకులు నీ అద్భుతమైన పనుల
పట్ల కృతజ్ఞత చూపించలేదు.*
నీ అపారమైన విశ్వసనీయ ప్రేమను
గుర్తుచేసుకోలేదు,
సముద్రం దగ్గర, ఎర్రసముద్రం దగ్గర
వాళ్లు తిరుగుబాటు చేశారు.
8 అయితే ఆయన తన గొప్ప శక్తిని చూపిం
చడానికి,[c]
తన పేరు కోసం వాళ్లను రక్షించాడు.[d]
9 ఆయన ఎర్రసముద్రాన్ని గద్దించినప్పుడు
అది ఎండిపోయింది;
ఎడారి గుండా నడిపించినట్టు ఆయన
దాని లోతైన స్థలాల గుండా వాళ్లను
నడిపించాడు.
10 వాళ్ల శత్రువు చేతిలో నుండి ఆయన
వాళ్లను రక్షించాడు,
విరోధి చేతిలో నుండి వాళ్లను
విడిపించాడు.[e]
11 నీళ్లు వాళ్ల శత్రువుల్ని ముంచేశాయి;
వాళ్లలో ఒక్కరు కూడా బ్రతికి బయట
పడలేదు.*[f]
12 అప్పుడు వాళ్లు ఆయన వాగ్దానం మీద
విశ్వాసముంచారు;[g]
ఆయనకు స్తుతులు పాడడం మొదలు
పెట్టారు.[h]
13 కానీ వాళ్లు ఆయన చేసినవాటిని త్వరగా
మర్చిపోయారు;[i]
ఆయన సలహా కోసం వేచి చూడలేదు.
14 ఎడారిలో వాళ్లు తమ స్వార్థ కోరికలకు
లొంగిపోయారు;[j]
ఎడారి ప్రదేశంలో దేవుణ్ణి పరీక్షించారు.[k]
15 వాళ్లు అడిగింది ఆయన వాళ్లకు
ఇచ్చాడు,
కానీ తర్వాత వ్యాధితో శిక్షించి వాళ్లను
నాశనం చేశాడు.[l]

**105:45; 106:1** *అక్ష., "యా." ఇది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం. **105:45; 106:1** #లేదా "హల్లెలూయా!" **106:3** *లేదా "సంతోషంగా ఉంటారు." **106:5** *లేదా "నీ గురించి గొప్పలు చెప్పుకుంటాను."

**106:7** *లేదా "అర్థాన్ని గ్రహించలేదు." **106:11** *లేదా "మిగల్లేదు."

**105వ అధ్యా.**
a ఆది 12:7; ఆది 15:13, 14; నిర్గ 2:24; ద్వితీ 9:5
b సం 33:3
c యెహో 11:23; నెహె 9:22; కీర్త 78:55; అపొ 13:19
d ద్వితీ 6:10, 11; యెహో 5:11, 12

**106వ అధ్యా.**
e లూకా 18:19
f ఎజ్రా 3:11; కీర్త 103:17
g కీర్త 40:5
h కీర్త 15:1, 2; యెష 64:5
i నెహె 5:19; కీర్త 119:132
j నిర్గ 19:5

**2వ వరుస**
a కీర్త 78:8
b ఎజ్రా 9:6; దాని 9:5
c నిర్గ 9:16; రోమా 9:17
d కీర్త 143:11; యెహె 20:14
e యెష 49:26
f నిర్గ 14:13, 28
g నిర్గ 14:31
h నిర్గ 15:1
i నిర్గ 16:2, 3; నిర్గ 17:7
j సం 11:4; ద్వితీ 9:22; 1కొ 10:6
k నిర్గ 17:2; 1కొ 10:9; హెబ్రీ 3:8, 9
l సం 11:31, 33; కీర్త 78:29-31

16 వాళ్లు పాలెంలో మోషే మీద,
యెహోవా పవిత్ర సేవకుడైన[a] అహరోను
మీద అసూయపడ్డారు.[b]
17 అప్పుడు భూమి నోరు తెరిచి దాతానును
మింగేసింది,
అబీరాము గుంపును కప్పేసింది.[c]
18 వాళ్ల గుంపులో అగ్ని రగులుకుంది;
అగ్నిజ్వాల దుష్టుల్ని దహించేసింది.[d]
19 హోరేబులో వాళ్లు దూడను చేసు
కున్నారు,
పోత* విగ్రహానికి వంగి నమస్కారం
చేశారు.[e]
20 వాళ్లు నా మహిమను
గడ్డి మేసే ఎద్దు రూపానికి మార్చారు.[f]
21 తమ రక్షకుడైన దేవుణ్ణి మర్చిపోయారు;
ఐగుప్తులో గొప్ప కార్యాలు,[g]
22 హాము దేశంలో అద్భుతమైన పనులు,[h]
ఎర్రసముద్రం దగ్గర సంభ్రమాశ్చర్యాలు
పుట్టించే పనులు[i] చేసిన దేవుణ్ణి
మర్చిపోయారు.
23 ఆయన వాళ్లను సమూలంగా నాశనం
చేయమని ఆజ్ఞాపించేవాడే,
కానీ ఆయన ఎంచుకున్న మోషే
ఆయన్ని వేడుకున్నాడు,
నాశనం చేసే ఆయన కోపాన్ని పక్కకు
మళ్లించాడు.[j]
24 వాళ్లు మనోహరమైన దేశాన్ని నీచంగా
చూశారు;[k]
ఆయన వాగ్దానం మీద వాళ్లకు
విశ్వాసం లేదు.
25 వాళ్లు తమ డేరాల్లో గొణుక్కుంటూ
ఉన్నారు;[l]
యెహోవా స్వరాన్ని వినిపించుకోలేదు.[m]
26 కాబట్టి ఆయన తన చెయ్యి ఎత్తి వాళ్ల
గురించి ఒట్టేశాడు;
వాళ్లు ఎడారిలో చనిపోయేలా చేస్తానని,[n]
27 వాళ్ల వంశస్థులు దేశాల మధ్య చనిపో
యేలా చేస్తానని,
వాళ్లను దేశదేశాలకు చెదరగొడతానని
అన్నాడు.[a]
28 తర్వాత వాళ్లు పెయోరులో ఉన్న
బయలును పూజించడం మొదలు
పెట్టారు,*[b]
చనిపోయినవాళ్లకు అర్పించిన బలుల్ని#
తిన్నారు.
29 తమ పనులతో ఆయనకు కోపం
తెప్పించారు,[c]
దాంతో వాళ్ల మధ్య తెగులు
మొదలైంది.[d]
30 అయితే ఫీనెహాసు లేచి, చర్య
తీసుకున్నప్పుడు
తెగులు ఆగిపోయింది.[e]
31 అతను చేసిన పని తరతరాలపాటు
ఎప్పటికీ
అతనికి నీతిగా ఎంచబడింది.*[f]
32 మెరీబా* నీళ్ల దగ్గర వాళ్లు ఆయనకు
కోపం తెప్పించారు,
దానివల్ల మోషేకు నష్టం జరిగింది.[g]
33 వాళ్లు అతని ప్రాణాన్ని విసిగించడంతో
అతను తన పెదాలతో కఠినంగా
మాట్లాడాడు.[h]
34 యెహోవా తమకు ముందే
ఆజ్ఞాపించినట్టు[i]
వాళ్లు ఇతర జనాల్ని సమూలంగా
నాశనం చేయలేదు.[j]
35 బదులుగా దేశాల ప్రజలతో
కలిసిపోయి[k]
వాళ్ల పద్ధతులు అనుసరించారు.*[l]
36 వాళ్ల విగ్రహాల్ని సేవించడం మొదలు
పెట్టారు,[m]
అవి వాళ్లకు ఉరిగా తయారయ్యాయి.[n]
37 వాళ్లు తమ కుమారుల్ని, కూతుళ్లను
చెడ్డదూతలకు* బలిగా అర్పించేవాళ్లు.[o]

---

106:19 *లేదా "లోహపు."

106:28 *లేదా "హత్తుకున్నారు." #అంటే, చనిపోయినవాళ్లకు గానీ ప్రాణంలేని విగ్రహాలకు గానీ అర్పించిన బలుల్ని. 106:31 *లేదా "లెక్కించబడింది." 106:32 *"గొడవపడడం" అని అర్థం. 106:35 *లేదా "నేర్చుకున్నారు." 106:37 *పదకోశం చూడండి.

**106వ అధ్యా.**
a లేవీ 21:8 సం 16:5-7
b సం 16:3
c సం 16:27, 32
d సం 16:35
e నిర్గ 32:4
f నిర్గ 20:4
g ద్వితీ 4:34
h కీర్త 78:51
i నిర్గ 14:25
j నిర్గ 32:10, 11
k సం 13:32 ద్వితీ 8:7-9
l సం 14:2 ద్వితీ 1:27
m సం 14:22, 23
n సం 14:28, 29 హెబ్రీ 3:11

**2వ వరుస**
a ద్వితీ 4:27
b సం 25:3 హోషే 9:10
c సం 25:6 ద్వితీ 32:16
d సం 25:9 1కొ 10:8
e సం 25:7, 8
f సం 25:11-13
g సం 20:2, 12
h సం 20:10
i సం 33:52 ద్వితీ 7:1, 2
j యెహో 16:10 యెహో 17:12 న్యా 1:21
k యెహో 15:63 న్యా 1:33
l యెష 2:6
m న్యా 2:11, 12 2రా 17:12
n నిర్గ 23:32, 33
o ద్వితీ 12:31 2రా 16:1, 3 2రా 17:17, 18 యిర్మీ 7:30, 31 1కొ 10:20

38 వాళ్లు అమాయకుల రక్తాన్ని,
తమ సొంత కుమారుల, కూతుళ్ల రక్తాన్ని
చిందిస్తూ వచ్చారు;[a]
వాళ్లను కనాను విగ్రహాలకు బలి
అర్పించారు.[b]
రక్తపాతం వల్ల దేశం కలుషితమై
పోయింది.
39 వాళ్లు తమ పనుల వల్ల అపవిత్రు
లయ్యారు;
తమ క్రియలతో ఆయనకు నమ్మక
ద్రోహం చేశారు.*[c]
40 కాబట్టి యెహోవా కోపం తన ప్రజల
మీద రగులుకుంది,
ఆయనకు తన స్వాస్థ్యం మీద అసహ్యం
వేసింది.
41 దాంతో ఆయన, వాళ్లను ద్వేషించే ప్రజలు
వాళ్లను పరిపాలించేలా[d]
పదేపదే వాళ్లను వేరే దేశాలకు
అప్పగించాడు.[e]
42 వాళ్ల శత్రువులు వాళ్లను కష్టాలు పెట్టారు,
వాళ్లు తమ శత్రువులకు దాసోహ
మయ్యారు.
43 చాలాసార్లు ఆయన వాళ్లను
విడిపించాడు,[f]
కానీ వాళ్లు ఎదురుతిరిగేవాళ్లు, మాట
వినేవాళ్లు కాదు,[g]
దాంతో వాళ్లు తమ తప్పుల కారణంగా
అవమానించబడేవాళ్లు.[a]
44 అయితే ఆయన వాళ్ల కష్టాల్ని
చూసేవాడు,[b]
వాళ్ల మొర ఆలకించేవాడు.[c]
45 వాళ్ల కోసం ఆయన తన ఒప్పందాన్ని
గుర్తుచేసుకునేవాడు,
తన గొప్ప* విశ్వసనీయ ప్రేమను బట్టి
జాలిపడేవాడు.#[d]
46 వాళ్లు ఎవరి దగ్గర బందీలుగా ఉన్నారో
ఆ ప్రజలందరికీ వాళ్ల మీద జాలి
పుట్టించేవాడు.[e]
47 యెహోవా, మా దేవా, మమ్మల్ని
కాపాడు,[f]
దేశాల్లో నుండి మమ్మల్ని సమకూర్చు;[g]
అప్పుడు మేము నీ పవిత్రమైన పేరుకు
కృతజ్ఞతలు చెల్లిస్తాం,
నిన్ను సంతోషంగా స్తుతిస్తాం.*[h]
48 ఇశ్రాయేలు దేవుడైన యెహోవా
శాశ్వతకాలం* స్తుతించబడాలి.[i]
ప్రజలంతా "ఆమేన్!"# అనాలి.
యెహోవాను△ స్తుతించండి!⊠

106:39 *లేదా "ఆధ్యాత్మిక వ్యభిచారం చేశారు."

106:45 *లేదా "అపారమైన." #లేదా "విచారపడేవాడు." 106:47 *లేదా "నీ స్తుతిని బట్టి సంతోషిస్తాం." 106:48 *లేదా "శాశ్వతకాలం నుండి శాశ్వతకాలం వరకు." #లేదా "అలాగే జరగాలి!" △అక్ష., "యా." ఇది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం. ⊠లేదా "హల్లెలూయా!"

106వ అధ్యా.
a 2రా 21:16
b యెహె 16:20
c యిర్మీ 3:9
d న్యా 10:6-8
e ద్వితీ 32:30
న్యా 3:8
f న్యా 10:11, 12
1స 12:11
g న్యా 4:1

2వ వరుస
a న్యా 6:1-5
b న్యా 2:18
c న్యా 3:9
d నిర్గ 34:6
ద్వితీ 32:36
యెష 63:7
విలా 3:32
యోవే 2:13
e ఎజ్రా 9:9
f కీర్త 79:9
g యిర్మీ 32:37
h 1ది 16:35
i 1ది 29:10
కీర్త 41:13
లూకా 1:68

## ఐదో భాగం
(107-150 కీర్తనలు)

**107** యెహోవాకు కృతజ్ఞతలు
చెల్లించండి, ఆయన
మంచివాడు;[a]
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది.
2 యెహోవా విడిపించినవాళ్లు,*
శత్రువు చేతి# నుండి ఆయన
విడిపించినవాళ్లు[b] ఆ మాట
అనాలి.
3 తూర్పు నుండి, పడమటి నుండి,*
ఉత్తరం నుండి, దక్షిణం నుండి,[a]
దేశదేశాల నుండి ఆయన వాళ్లను
సమకూర్చాడు.[b]
4 ఎడారిలో, నిర్జన ప్రాంతంలో వాళ్లు
అటూఇటూ తిరిగారు;
కానీ వాళ్లు నివసించగలిగేలా, ఏ ఒక్క
నగరానికీ దారి కనిపించలేదు.

107:2 *లేదా "తిరిగి కొన్న వాళ్లు." #లేదా "శక్తి."

107:3 *లేదా "సూర్యోదయం నుండి, సూర్యాస్తమయం నుండి."

107వ అధ్యా.
a లూకా 18:19
b యెష 35:10
మీకా 4:10

2వ వరుస
a యెష 43:5, 6
b యిర్మీ 29:14

5 వాళ్లు ఆకలిదప్పులతో అలమటించారు;
అలసిపోయి సొమ్మసిల్లారు.
6 కష్టకాలంలో వాళ్లు యెహోవాకు
మొరపెడుతూ వచ్చారు;[a]
వాళ్ల బాధల్లో నుండి ఆయన వాళ్లను
విడిపించాడు.[b]
7 వాళ్లు నివసించగలిగే ఒక నగరానికి[c]
చేరుకునేలా
ఆయన వాళ్లను సరైన దారిలో
నడిపించాడు.[d]
8 యెహోవా విశ్వసనీయ ప్రేమను బట్టి,
మనుషుల కోసం ఆయన చేసిన అద్భుత
మైన పనుల్ని బట్టి[e]
ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు
చెల్లించాలి.[f]
9 ఎందుకంటే ఆయన, దాహంతో ఉన్న
ప్రాణాన్ని నీళ్లతో తృప్తిపర్చాడు,
ఆకలితో ఉన్నవాళ్లకు మంచివాటిని
సమృద్ధిగా ఇచ్చాడు.[g]
10 కొంతమంది కటిక చీకట్లో ఉన్నారు,
ఖైదీలు ఇనుప సంకెళ్లతో బంధించబడి
కష్టాలు పడ్డారు.
11 ఎందుకంటే వాళ్లు దేవుని మాటకు
ఎదురుతిరిగారు;
సర్వోన్నతుని సలహాను నిర్లక్ష్యం
చేశారు.[h]
12 కాబట్టి కష్టాలతో ఆయన వాళ్ల
హృదయాల్ని అణచాడు;[i]
వాళ్లు తడబడ్డారు, వాళ్లకు సహాయం
చేసేవాళ్లెవ్వరూ లేరు.
13 కష్టకాలంలో వాళ్లు యెహోవాకు
మొరపెట్టారు;
వాళ్ల బాధల్లో నుండి ఆయన వాళ్లను
విడిపించాడు.
14 కటిక చీకట్లో నుండి వాళ్లను బయటికి
తీసుకొచ్చాడు,
వాళ్ల సంకెళ్లను విరగ్గొట్టాడు.[j]
15 యెహోవా విశ్వసనీయ ప్రేమను బట్టి,[k]
మనుషుల కోసం ఆయన చేసిన అద్భుత
మైన పనుల్ని బట్టి

**107వ అధ్యా.**
a హోషే 5:14, 15
b యెష 41:17
c నెహె 11:3
d యెష 30:21
e కీర్త 40:5
f 1ది 16:8
g కీర్త 34:10 యెష 55:2 లూకా 1:53
h కీర్త 106:43 విలా 3:42
i లేవీ 26:21
j కీర్త 68:6 కీర్త 146:7 యెష 49:8, 9 యెష 61:1
k విలా 3:22

**2వ వరుస**
a యెష 45:1, 2
b విలా 3:39
c యిర్మీ 2:19
d కీర్త 147:3
e లేవీ 7:12 కీర్త 50:14
f 2ది 9:21 యెహె 27:9
g ఆది 1:21 కీర్త 104:25
h కీర్త 135:7 యిర్మీ 10:13 యోనా 1:4

ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు
చెల్లించాలి.
16 ఆయన రాగి తలుపుల్ని పగలగొట్టాడు,
ఇనుప గడియల్ని విరగ్గొట్టాడు.[a]
17 వాళ్లు మూర్ఖంగా ప్రవర్తించారు,
తమ అపరాధాల వల్ల, తప్పుల వల్ల[b]
కష్టాలు పడ్డారు.[c]
18 వాళ్ల ఆకలి చచ్చిపోయింది;
వాళ్లు చావుకు* దగ్గరయ్యారు.
19 కష్టకాలంలో వాళ్లు యెహోవాకు
మొరపెట్టేవాళ్లు;
వాళ్ల బాధల్లో నుండి ఆయన వాళ్లను
విడిపించేవాడు.
20 తన ఆజ్ఞతో* వాళ్లను బాగుచేసేవాడు,[d]
వాళ్లు ఇరుక్కుపోయిన గుంటల్లో నుండి
వాళ్లను కాపాడేవాడు.
21 యెహోవా విశ్వసనీయ ప్రేమను బట్టి,
మనుషుల కోసం ఆయన చేసిన అద్భుత
మైన పనుల్ని బట్టి
ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు
చెల్లించాలి.
22 వాళ్లు కృతజ్ఞతా బలులు
అర్పించాలి,[e]
సంతోషంతో కేకలు వేస్తూ ఆయన
పనుల్ని చాటిచెప్పాలి.
23 సముద్రం మీద ఓడల్లో
ప్రయాణించేవాళ్లు,
విస్తార జలాల మీద ప్రయాణించే
వ్యాపారస్థులు[f]
24 యెహోవా పనుల్ని చూశారు,
సముద్రంలో ఆయన అద్భుతమైన
పనుల్ని చూశారు;[g]
25 ఆయన ఆజ్ఞాపించినప్పుడు తుఫాను
చెలరేగి[h]
సముద్ర తరంగాల్ని ఎలా ఉప్పొంగ
జేస్తుందో వాళ్లు చూశారు.
26 వాళ్లు ఆకాశమంత ఎత్తుకు వెళ్తారు;
అగాధంలోకి పడిపోతారు.

107:18 *లేదా "మరణ ద్వారాలకు." 107:20 *అక్ష., "మాటను పంపి."

ముంచుకొస్తున్న విపత్తును చూసి వాళ్ల
ధైర్యం నీరుగారిపోతుంది.
27 తాగినవాడిలా వాళ్లు తూలుతూ,
తడబడుతూ ఉంటారు,
వాళ్ల నైపుణ్యం ఏమాత్రం పనికిరాదు.[a]
28 కష్టకాలంలో వాళ్లు యెహోవాకు
మొరపెడతారు;[b]
వాళ్ల బాధల్లో నుండి ఆయన వాళ్లను
విడిపిస్తాడు.
29 ఆయన తుఫానును నిమ్మళింపజేస్తాడు;
సముద్ర తరంగాలు నిశ్శబ్దమౌతాయి.[c]
30 అవి నిశ్శబ్దమైనప్పుడు వాళ్లు
సంతోషిస్తారు,
వాళ్లు వెళ్లాలనుకున్న ఓడరేవుకు ఆయన
వాళ్లను చేరుస్తాడు.
31 యెహోవా విశ్వసనీయ ప్రేమను బట్టి,
మనుషుల కోసం ఆయన చేసిన అద్భుత
మైన పనుల్ని బట్టి[d]
ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు
చెల్లించాలి.
32 ప్రజల సమాజంలో ఆయన్ని
ఘనపర్చాలి,[e]
పెద్దల సభలో* ఆయన్ని స్తుతించాలి.
33 ఆయన నదుల్ని ఎడారిగా,
నీటి ఊటల్ని ఎండిన ప్రదేశంగా
మారుస్తాడు;[f]
34 పండే నేలను పనికిరాని భూమిగా*
చేస్తాడు.[g]
దానిలో నివసించే దుష్టుల కారణంగా
ఆయన అలా చేస్తాడు.
35 ఆయన ఎడారిని జమ్ము మడుగులుగా,
ఎండిన భూమిని నీటి ఊటలుగా
మారుస్తాడు.[h]
36 ఆకలిగా ఉన్నవాళ్లను అక్కడ నివసిం
చేలా చేస్తాడు,[i]
అలా వాళ్లు తాము నివసించడానికి ఒక
నగరాన్ని స్థాపించుకుంటారు.[j]

107:32 *లేదా "పీఠంలో." 107:34 *లేదా "ఉప్పు నేలగా."

**107వ అధ్యా.**
a యోనా 1:4, 13
b యోనా 1:14
c కీర్త 65:7 కీర్త 89:9 యోనా 1:15
d కీర్త 105:5
e కీర్త 111:1
f 1రా 17:1, 7 యెష 42:15 ఆమో 4:7
g ఆది 13:10 ద్వితీ 29:22, 23
h 2రా 3:17 యెష 35:7 యెష 41:18
i కీర్త 146:7 లూకా 1:53
j కీర్త 107:7

**2వ వరుస**
a యెష 65:21
b అపొ 14:17
c ద్వితీ 7:13, 14
d యోబు 12:21, 24
e 1స 2:8
f కీర్త 58:10
g నిర్గ 11:7 కీర్త 63:11
h కీర్త 64:9 హోషే 14:9
i కీర్త 77:12 కీర్త 143:5 యిర్మీ 9:24

**108వ అధ్యా.**
j కీర్త 57:7-11 కీర్త 104:33
k కీర్త 81:2

37 వాళ్లు పొలాల్లో విత్తనాలు చల్లుతారు,
ద్రాక్షతోటలు నాటుతారు,[a]
అవి మంచి పంటనిస్తాయి.[b]
38 ఆయన వాళ్లను దీవిస్తాడు, వాళ్ల సంఖ్య
బాగా పెరుగుతుంది;
వాళ్ల పశుసంపదను ఆయన తగ్గిపో
నివ్వడు.[c]
39 కానీ అణచివేత, విపత్తు, దుఃఖం వల్ల
వాళ్ల సంఖ్య మళ్లీ తగ్గిపోతుంది, వాళ్లు
అవమానాలపాలు అవుతారు.
40 ప్రముఖుల్ని ఆయన అవమానాలపాలు
చేస్తాడు,
వాళ్లు దారులు లేని పనికిరాని ప్రదేశాల్లో
తిరిగేలా చేస్తాడు.[d]
41 అయితే పేదవాళ్లను ఆయన అణచివేత
నుండి కాపాడతాడు,*[e]
వాళ్ల కుటుంబాల్ని మందలా వృద్ధి
చేస్తాడు.
42 నిజాయితీపరులు అది చూసి
సంతోషిస్తారు;[f]
అనీతిమంతులంతా నోళ్లు మూసు
కుంటారు.[g]
43 తెలివిగల వాళ్లందరూ వీటిని
గమనిస్తారు,[h]
యెహోవా విశ్వసనీయ ప్రేమతో చేసిన
పనుల గురించి వాళ్లు జాగ్రత్తగా
ఆలోచిస్తారు.[i]

గీతం. దావీదు శ్రావ్యగీతం.

# 108
దేవా, నా హృదయం స్థిరంగా
ఉంది.
నా పూర్తి సామర్థ్యంతో* పాట పాడ
తాను, సంగీతం వాయిస్తాను.[j]
2 తంతివాద్యమా, మేలుకో; వీణా,* నువ్వు
కూడా మేలుకో.[k]
నేను వేకువను నిద్ర లేపుతాను.

107:41 *లేదా "ఎత్తులో ఉంచుతాడు," అంటే, అంద కుండా. 108:1 *అక్ష., "నా మహిమతో కూడా." 108:2 *ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణ లాంటిది కాదు.

3 యెహోవా, దేశదేశాల ప్రజల మధ్య
నిన్ను స్తుతిస్తాను,
దేశాల మధ్య నిన్ను స్తుతిస్తూ పాటలు
పాడతాను.*
4 ఎందుకంటే నీ విశ్వసనీయ ప్రేమ
గొప్పది, అది ఆకాశమంత ఉన్నత
మైనది,[a]
నీ నమ్మకత్వం మేఘాల్ని తాకుతుంది.
5 దేవా, నువ్వు ఆకాశానికి పైగా హెచ్చించ
బడాలి;
నీ మహిమ భూమంతా నిండిపోవాలి.[b]
6 నువ్వు ప్రేమించేవాళ్లు రక్షించబడేలా
నీ కుడిచేతితో మమ్మల్ని కాపాడి, నాకు
జవాబివ్వు.[c]
7 దేవుడు తన పవిత్రతను బట్టి* ఇలా
అన్నాడు:
"నేను ఉల్లసించి షెకెమును[d] ఆస్తిగా
ఇస్తాను,
సుక్కోతు లోయను కొలిచి ఇస్తాను.[e]
8 గిలాదు[f] నాదే, మనష్షే నాదే,
ఎఫ్రాయిము నా శిరస్త్రాణం;*[g]
యూదా నా అధికార దండం.[h]
9 మోయాబు నేను కాళ్లు కడుక్కునే పాత్ర.[i]
ఎదోము మీదికి నా చెప్పు విసిరేస్తాను.[j]
ఫిలిష్తియను జయించి విజయోత్సా
హంతో కేకలు వేస్తాను."[k]
10 ప్రాకారంగల నగరానికి నన్ను ఎవరు
తీసుకెళ్తారు?
ఎదోము వరకు నన్ను ఎవరు నడి
పిస్తారు?[l]
11 దేవా, నువ్వే మమ్మల్ని నడిపిస్తావు;
కానీ నువ్వు మమ్మల్ని తిరస్కరించావు,
ఇప్పుడు నువ్వు మా సైన్యాలతో పాటు
బయల్దేరడం లేదు.[m]
12 కష్టాల్లో మాకు సహాయం చేయి,[a]
రక్షణ కోసం మనుషుల మీద ఆశపెట్టు
కోవడం వృథా.[b]
13 దేవుణ్ణి బట్టి మేము బలం పొందుతాం,[c]
ఆయన మా శత్రువుల్ని
అణగదొక్కుతాడు.[d]

సంగీత నిర్దేశకునికి సూచన. దావీదు కీర్తన.
శ్రావ్యగీతం.

**109** నేను స్తుతించే దేవా,[e] మౌనంగా
ఉండిపోకు.
2 దుష్టులు, మోసగాళ్లు నాకు వ్యతిరేకంగా
నోరు తెరుస్తున్నారు.
తమ నాలుకలతో నా గురించి అబద్ధాలా
డుతున్నారు;[f]
3 ద్వేషపూరిత మాటలతో నన్ను చుట్టుము
డుతున్నారు,
కారణం లేకుండా నా మీద దాడి
చేస్తున్నారు.[g]
4 నేను చూపిన ప్రేమకు ప్రతిగా నన్ను
ఎదిరిస్తున్నారు;[h]
అయినా నేను ప్రార్థిస్తూనే ఉన్నాను.
5 నేను మంచి చేస్తే, నాకు చెడు
చేస్తున్నారు;[i]
నేను ప్రేమిస్తే, నన్ను ద్వేషిస్తున్నారు.[j]
6 అతని మీద ఒక చెడ్డవాడిని నియమించు;
అతని కుడిపక్కన ఎదిరించేవాడు*
నిలబడాలి.
7 తీర్పు తీర్చినప్పుడు అతను దోషి* అని
తేలాలి;
అతని ప్రార్థన కూడా పాపంగా
ఎంచబడాలి.[k]
8 అతని రోజులు తక్కువవ్వాలి;[l]
అతని స్థానాన్ని* వేరే వ్యక్తి
తీసుకోవాలి.[m]
9 అతని పిల్లలు* తండ్రిలేనివాళ్లు అవ్వాలి,
అతని భార్య విధవరాలు అవ్వాలి.

108:3 *లేదా "సంగీతం వాయిస్తాను." 108:7 *లేదా "తన పవిత్ర స్థలంలో" అయ్యుంటుంది. 108:8 *అక్ష., "దుర్గం."

109:6 *లేదా "నిందించేవాడు." 109:7 *లేదా "దుష్టుడు." 109:8 *అంటే, పర్యవేక్షకునిగా అతని స్థానాన్ని. 109:9 *అక్ష., "కుమారులు."

**108వ అధ్యా.**
a కీర్త 36:5; కీర్త 103:11
b కీర్త 8:1; కీర్త 57:5, 11
c కీర్త 20:6; కీర్త 60:5
d యెహో 17:7
e ఆది 33:17; కీర్త 60:6-8
f యెహో 13:8, 11
g ద్వితీ 33:17
h ఆది 49:10
i 2స 8:2
j సం 24:18; 2స 8:14
k 2స 8:1
l కీర్త 60:9-12
m ద్వితీ 23:14

**2వ వరుస**
a కీర్త 18:6
b కీర్త 118:8; కీర్త 146:3, 4
c 1స 2:4; 2స 22:40; యెష 40:29-31
d కీర్త 44:5

**109వ అధ్యా.**
e కీర్త 33:1
f 2స 15:2, 3; కీర్త 31:18
g 2స 15:12; 2స 16:5-7; కీర్త 69:4
h 2స 13:39
i కీర్త 35:11, 12; కీర్త 38:19, 20
j కీర్త 55:12-14
k యెష 1:15; మీకా 3:4
l కీర్త 55:23; మత్త 27:5
m అపొ 1:16-20

10 అతని పిల్లలు* పాడుబడ్డ తమ ఇళ్లలో నుండి బయల్దేరి
ఆహారం కోసం బిచ్చమెత్తుకుంటూ తిరగాలి.
11 అప్పులవాళ్లు* అతనికి ఉన్నదంతా లాక్కోవాలి,
అపరిచితులు అతని ఆస్తిపాస్తుల్ని దోచుకోవాలి.
12 ఎవ్వరూ అతని మీద దయ* చూపించకూడదు,
తండ్రిలేని అతని పిల్లల మీద ఎవ్వరూ కరుణ చూపించకూడదు.
13 అతని వంశం అంతరించిపోవాలి;[a]
అతని వంశస్థుల పేరు ఒక్క తరంలోనే తుడిచిపెట్టుకుపోవాలి.
14 అతని పూర్వీకుల తప్పును యెహోవా గుర్తుచేసుకోవాలి,[b]
అతని తల్లి పాపం తుడిచేయబడకూడదు.
15 వాళ్లు చేసినదాన్ని యెహోవా ఎప్పటికీ గుర్తుంచుకోవాలి;
వాళ్ల జ్ఞాపకాన్ని భూమ్మీద నుండి తుడిచేయాలి.[c]
16 ఎందుకంటే అతను దయ* చూపించడం మర్చిపోయాడు,[d]
అణచివేయబడిన వాళ్లను, పేదవాళ్లను, విరిగిన హృదయం గలవాళ్లను
చంపాలని[e] వాళ్లను తరుముతూ వచ్చాడు.[f]
17 శపించడమంటే అతనికి మహా ఇష్టం, అందుకే అతని మీదికి శాపం వచ్చింది;
అతనికి దీవించే మనసు లేదు, అందుకే అతను దీవెన పొందలేదు.
18 శాపాలు వస్త్రంలా అతన్ని కప్పేశాయి.
అవి నీళ్లలా అతని శరీరంలోకి,
నూనెలా అతని ఎముకల్లోకి పోయబడ్డాయి.
19 అవి అతను చుట్టుకునే బట్టల్లా,
అతను ఎప్పుడూ కట్టుకునే దట్టీలా ఉండాలి.[a]
20 నన్ను ఎదిరించేవాళ్లకు,
నా గురించి చెడుగా మాట్లాడేవాళ్లకు యెహోవా ఇచ్చే జీతం అదే.[b]
21 అయితే సర్వోన్నత ప్రభువైన యెహోవా,
నీ పేరు కోసం నా తరఫున చర్య తీసుకో.[c]
నన్ను రక్షించు, ఎందుకంటే నీ విశ్వసనీయ ప్రేమ మంచిది.[d]
22 నేను నిస్సహాయుణ్ణి, దీనస్థితిలో ఉన్నాను,[e]
నా హృదయం పొడవబడింది.[f]
23 నేను నీడలా మాయమైపోతున్నాను;
మిడతలా దులిపేయబడ్డాను.
24 ఉపవాసం వల్ల నా మోకాళ్లు బలహీనపడ్డాయి,
నా శరీరం చిక్కిపోయింది, నేను కృశించిపోతున్నాను.*
25 వాళ్లు నన్ను ఎగతాళి చేస్తున్నారు.[g]
నన్ను చూసి తలలు ఆడిస్తున్నారు.[h]
26 యెహోవా, నా దేవా, నాకు సహాయం చేయి;
నీ విశ్వసనీయ ప్రేమను బట్టి నన్ను రక్షించు.
27 ఇది నీ చేతి వల్లే జరిగిందని,
యెహోవా, నువ్వే ఇది చేశావని వాళ్లకు తెలియాలి.
28 వాళ్లను శపించనివ్వు, కానీ నువ్వు దీవించు.
వాళ్లు నా మీదికి లేచినప్పుడు వాళ్లు సిగ్గుపడాలి,
అయితే నీ సేవకుడు సంతోషించాలి.
29 నన్ను ఎదిరించేవాళ్లు అవమానంతో కప్పబడాలి;

109:10 *అక్ష., "కుమారులు." 109:11 *లేదా "అక్రమ వడ్డీ వసూలుచేసే వాళ్లు." 109:12, 16 *లేదా "విశ్వసనీయ ప్రేమ."

109:24 *అక్ష., "కొవ్వు (నూనె) లేక నా శరీరం బక్కచిక్కింది."

**109వ అధ్యా.**
a కీర్త 37:28
b 2స 3:28, 29; 2స 21:1
c కీర్త 34:16
d యాకో 2:13
e 2స 16:11; 2స 17:1, 2; కీర్త 37:32
f కీర్త 10:2

**2వ వరుస**
a కీర్త 109:29
b 2స 17:23
c కీర్త 25:11; కీర్త 31:3
d కీర్త 36:7; కీర్త 69:16; కీర్త 86:5
e కీర్త 40:17
f కీర్త 102:4
g కీర్త 31:11
h కీర్త 22:7; మత్త 27:39

వస్త్రంతో* చుట్టబడినట్టు సిగ్గుతో
చుట్టబడాలి.[a]
30 నా నోరు ఉత్సాహంగా యెహోవాను
స్తుతిస్తుంది;
చాలామంది ముందు నేను ఆయన్ని
స్తుతిస్తాను.[b]
31 ఎందుకంటే ఆయన పేదవాడి కుడిపక్కన
నిలబడి,
అతన్ని దోషిగా తీర్పుతీర్చేవాళ్ల నుండి
అతన్ని కాపాడతాడు.

దావీదు కీర్తన. శ్రావ్యగీతం.

110 యెహోవా నా ప్రభువుతో ఇలా
అన్నాడు:
“నేను నీ శత్రువుల్ని నీ పాదపీఠంగా
చేసేవరకు[c]
నా కుడిపక్కన కూర్చో.”[d]
2 యెహోవా సీయోనులో నుండి నీ శక్తివం
తమైన రాజదండాన్ని చాపి,
“నీ శత్రువుల మధ్య జయిస్తూ వెళ్లు”
అంటాడు.[e]
3 నువ్వు యుద్ధానికి సిద్ధపడే* రోజున
నీ ప్రజలు ఇష్టపూర్వకంగా ముందు
కొస్తారు.
నీ యౌవనులు అరుణోదయ గర్భం
నుండి, తేజోవంతమైన పవిత్రతతో
మంచు బిందువుల్లా నీ దగ్గరికి వస్తారు.
4 “నువ్వు మెల్కీసెదెకు లాంటి
యాజకుడివి, నువ్వు ఎప్పటికీ యాజ
కుడిగా ఉంటావు!”[f] అని
యెహోవా ఒట్టేసి ప్రమాణం చేశాడు,
ఆయన తన మనసు మార్చుకోడు.*[g]
5 యెహోవా నీ కుడిపక్కన ఉంటాడు;[h]
ఆయన కోపం చూపించే రోజున రాజుల్ని
నలగ్గొడతాడు.[i]
6 ఆయన దేశాల మీద* తీర్పు అమలు
చేస్తాడు;
దేశాన్ని శవాలతో నింపుతాడు.
విశాలమైన దేశ# నాయకుణ్ణి చితగ్గొ
డతాడు.
7 ఆయన* దారి పక్కనున్న వాగులో నీళ్లు
తాగుతాడు.
కాబట్టి ఆయన తన తలను పైకెత్తి
ఉంచుతాడు.

111 యెహోవాను* స్తుతించండి!#[a]

א [ఆలెఫ్]

నా నిండు హృదయంతో నేను
యెహోవాను స్తుతిస్తాను;

ב [బేత్]

నిజాయితీపరుల సమావేశంలో, వాళ్ల
సమాజంలో ఆయన్ని స్తుతిస్తాను.

ג [గీమెల్]

2 యెహోవా పనులు గొప్పవి;[b]

ד [దాలెత్]

వాటిని బట్టి సంతోషించే వాళ్లందరూ
వాటిని పరిశీలిస్తారు.[c]

ה [హే]

3 ఆయన పనులు మహిమగలవి,
ఘనమైనవి,

ו [వావ్]

ఆయన నీతి ఎప్పటికీ ఉంటుంది.

ז [జాయిన్]

4 ఆయన తన అద్భుతమైన పనులు గుర్తుం
డిపోయేలా చేస్తాడు.[d]

ח [హేత్]

యెహోవా కనికరం* గలవాడు, కరుణ
గలవాడు.[e]

ט [తేత్]

5 ఆయన తనకు భయపడేవాళ్లకు ఆహారం
ఇస్తాడు.[f]

**109వ అధ్యా.**
a కీర్త 35:26
b కీర్త 22:22

**110వ అధ్యా.**
c మత్త 22:43, 44
మార్కు 12:36
లూకా 20:42, 43
అపొ 2:34, 35
1కొ 15:25
హెబ్రీ 1:3, 13
హెబ్రీ 10:12, 13
d రోమా 8:34
ఎఫె 1:20
హెబ్రీ 8:1
హెబ్రీ 12:2
e కీర్త 2:8, 9
కీర్త 45:4, 5
మత్త 28:18
ప్రక 6:2
ప్రక 12:5
ప్రక 19:11, 15
f ఆది 14:18
హెబ్రీ 5:5, 6
హెబ్రీ 6:19, 20
హెబ్రీ 7:3, 11
g హెబ్రీ 7:21, 28
h కీర్త 16:8
i కీర్త 2:2
రోమా 2:5
ప్రక 11:18
ప్రక 19:19

**2వ వరుస**

**111వ అధ్యా.**
a కీర్త 68:4
ప్రక 19:1
b కీర్త 139:14
ప్రక 15:3
c కీర్త 77:12
d ద్వితీ 31:19
యెహో 4:5-7
e యాకో 5:11
f కీర్త 37:25
మత్త 6:33

---

**109:29** *లేదా “చేతుల్లేని నిలువుటంగీతో.” **110:3** *లేదా “సైన్యాన్ని నడిపించే.” **110:4** *లేదా “విచారపడడు.”

**110:6** *లేదా “మధ్య.” #లేదా “భూమంతటి.” **110:7** *1వ వచనంలోని “నా ప్రభువును” సూచిస్తుంది. **111:1** *అక్ష., “యా.” ఇది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం. #లేదా “హల్లెలూయా!” **111:4** *లేదా “దయ.”

י [యోద్]
తన ఒప్పందాన్ని ఎప్పటికీ గుర్తుంచు
కుంటాడు.[a]
כ [కఫ్]
6 ఆయన తన శక్తివంతమైన పనుల్ని తన
ప్రజలకు వెల్లడిచేశాడు,
ל [లామెద్]
దేశాల స్వాస్థ్యాన్ని వాళ్లకు ఇవ్వడం
ద్వారా అలా వెల్లడిచేశాడు.[b]
מ [మేమ్]
7 ఆయన చేతిపనులు సత్యమైనవి,
న్యాయమైనవి;[c]
נ [నూన్]
ఆయన ఆదేశాలన్నీ నమ్మదగినవి.[d]
ס [సామెఖ్]
8 ఇప్పుడూ, ఎప్పుడూ అవి ఆధారపడ
దగినవి;*
ע [అయిన్]
అవి సత్యంతో, నీతితో రూపొందించ
బడ్డాయి.
פ [పే]
9 ఆయన తన ప్రజలకు విడుదల దయ
చేశాడు.[e]
צ [సాదె]
తన ఒప్పందం ఎప్పటికీ నిలిచివుండాలని
ఆయన ఆజ్ఞాపించాడు.
ק [ఖొఫ్]
ఆయన పేరు పవిత్రమైనది, అది సంభ్ర
మాశ్చర్యాలు పుట్టిస్తుంది.[f]
ר [రేష్]
10 యెహోవా మీదుండే భయం తెలివికి
ఆరంభం.[g]
ש [సీన్]
ఆయన ఆదేశాల్ని* పాటించే వాళ్లందరికీ
లోతైన అవగాహన ఉంటుంది.[h]
ת [తౌ]
ఆయన స్తుతి ఎప్పటికీ నిలిచివుంటుంది.

111:8 *లేదా "స్థిరంగా స్థాపించబడ్డాయి."
111:10 *అక్ష., "వాటిని."

# 112

యెహోవాను* స్తుతించండి![#a]
א [ఆలెఫ్]
యెహోవాకు భయపడే వ్యక్తి ధన్యుడు,[△b]
ב [బేత్]
ఆయన ఆజ్ఞల్ని బట్టి అతను ఎంతో
సంతోషిస్తాడు.[c]
ג [గీమెల్]
2 అతని వంశస్థులు భూమ్మీద బలవంతు
లౌతారు,
ד [దాలెత్]
నిజాయితీపరుల తరం దీవించబడు
తుంది.[d]
ה [హే]
3 అతని ఇంట్లో సిరిసంపదలు ఉంటాయి,
ו [వావ్]
అతని నీతి ఎప్పటికీ ఉంటుంది.
ז [జాయిన్]
4 నిజాయితీపరులకు అతను చీకట్లో
వెలుగులా ప్రకాశిస్తాడు.[e]
ח [హేత్]
అతను కనికరం,* కరుణ,[f] నీతి
గలవాడు.
ט [తేత్]
5 ఉదారంగా* అప్పిచ్చే వ్యక్తికి అంతా
బావుంటుంది.[g]
י [యోద్]
అతను తన పనుల్ని న్యాయంగా చేస్తాడు.
כ [కఫ్]
6 అతను ఎప్పటికీ కదల్చబడడు.[h]
ל [లామెద్]
నీతిమంతులు ఎప్పటికీ గుర్తుచేసుకో
బడతారు.[i]
מ [మేమ్]
7 అతను చెడ్డవార్తకు భయపడడు.[j]
נ [నూన్]
అతని హృదయం యెహోవాను
నమ్ముకుని స్థిరంగా ఉంటుంది.[k]

112:1 *అక్ష., "యా." ఇది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం. #లేదా "హల్లెలూయా!" △లేదా "సంతోషంగా ఉంటాడు." 112:4 *లేదా "దయ." 112:5 *లేదా "దయగా."

**111వ అధ్యా.**
a కీర్త 89:34; కీర్త 105:8
b కీర్త 105:44
c ద్వితీ 32:4
d కీర్త 19:8; యెష 55:10, 11
e నిర్గ 15:13; లూకా 1:68; ప్రక 7:10
f యెష 6:2, 3; లూకా 1:49; ప్రక 4:8
g యోబు 28:28; సామె 1:7; ప్రస 12:13
h ద్వితీ 4:6; యెహో 1:7, 8; 1రా 2:3; కీర్త 119:100; 2తి 3:14, 15

**2వ వరుస**

**112వ అధ్యా.**
a నిర్గ 15:2; ప్రక 19:1
b కీర్త 111:10
c కీర్త 1:1, 2; కీర్త 40:8
d కీర్త 25:12, 13; కీర్త 37:25, 26
e కీర్త 97:11; 1పే 2:9
f లూకా 6:36; ఎఫె 4:32
g ద్వితీ 15:7, 8; కీర్త 41:1; సామె 19:17; లూకా 6:34, 35; అపొ 20:35; హెబ్రీ 13:16
h కీర్త 15:5; కీర్త 125:1
i నెహె 5:19; సామె 10:7
j కీర్త 27:1; సామె 3:25
k కీర్త 62:8; యెష 26:3

ס [సామెఖ్]

8 అతని హృదయం స్థిరంగా ఉంటుంది;*
అతను భయపడడు;[a]

ע [అయిన్]

చివరికి అతను తన శత్రువుల పతనాన్ని
చూస్తాడు.[b]

פ [పే]

9 అతను విస్తారంగా* పంచిపెట్టాడు;
పేదవాళ్లకు ఇచ్చాడు.[c]

צ [సాదె]

అతని నీతి ఎప్పటికీ ఉంటుంది.[d]

ק [ఖొఫ్]

అతని బలం# మహిమతో హెచ్చించ
బడుతుంది.

ר [రేష్]

10 దుష్టులు అది చూసి నిరాశ చెందుతారు.

ש [షీన్]

తమ పళ్లు కొరుక్కుంటూ మాయమై
పోతారు.

ת [తౌ]

దుష్టులు కోరుకునేవి జరగవు.[e]

## 113

యెహోవాను* స్తుతించండి!#
యెహోవా సేవకులారా,
స్తుతులు చెల్లించండి,
యెహోవా పేరును స్తుతించండి.
2 ఇప్పటినుండి సదాకాలం
యెహోవా పేరు స్తుతించబడాలి.[f]
3 సూర్యోదయం నుండి
సూర్యాస్తమయం వరకు
యెహోవా పేరు స్తుతించబడాలి.[g]
4 యెహోవా అన్ని దేశాలకు పైన ఎంతో
ఉన్నతుడిగా ఉన్నాడు;[h]
ఆయన మహిమ ఆకాశానికి పైగా
ఉంది.[i]
5 ఉన్నత స్థలంలో నివసించే*
మన దేవుడైన యెహోవా లాంటివాళ్లు
ఎవరు?[a]
6 ఆయన భూమ్యాకాశాల్ని వంగి
చూస్తాడు.[b]
7 దీనుల్ని మట్టిలో నుండి పైకి ఎత్తుతాడు.
పేదవాళ్లను బూడిద కుప్ప* నుండి
పైకి లేపి,[c]
8 ప్రముఖులతో పాటు,
తన ప్రజల్లోని ప్రముఖులతో పాటు
కూర్చోబెడతాడు.
9 ఆయన గొడ్రాలిని
ఇంట్లో పిల్లలున్న△ సంతోషంగల తల్లిగా
చేస్తాడు.[d]
యెహోవాను* స్తుతించండి!#

## 114

ఇశ్రాయేలు ఐగుప్తు నుండి
బయటికి వచ్చినప్పుడు,[e]
యాకోబు ఇంటివాళ్లు వేరే భాష మాట్లాడే
ప్రజల దగ్గర నుండి బయటికి
వచ్చినప్పుడు
2 యూదా ఆయన పవిత్రమైన స్థలం
అయింది,
ఇశ్రాయేలు ఆయన రాజ్యం అయింది.[f]
3 అది చూసి సముద్రం పారిపోయింది;[g]
యొర్దాను నది వెనక్కి మళ్లింది.[h]
4 పర్వతాలు పొట్టేళ్లలా,
కొండలు గొర్రెపిల్లల్లా గంతులు వేశాయి.[i]
5 సముద్రమా, నువ్వెందుకు
పారిపోయావు?[j]
యొర్దానూ, నువ్వెందుకు వెనక్కి
మళ్లావు?[k]
6 పర్వతాల్లారా, మీరెందుకు పొట్టేళ్లలా
గంతులు వేశారు?
కొండల్లారా, మీరెందుకు గొర్రెపిల్లల్లా
గంతులు వేశారు?
7 భూమీ, ప్రభువును బట్టి,
యాకోబు దేవుణ్ణి బట్టి వణుకు.[l]

**112వ అధ్యా.**
a సామె 28:1
b కీర్త 59:10
c ద్వితీ 15:11, సామె 11:24, సామె 19:17
d ద్వితీ 24:12, 13, 2కొ 9:9, హెబ్రీ 6:10
e సామె 11:7

**113వ అధ్యా.**
f 1ది 16:36, 1ది 29:10, కీర్త 106:48
g కీర్త 72:19, కీర్త 86:9, యెష 59:19, మలా 1:11
h కీర్త 97:9, కీర్త 99:2
i 1రా 8:27

**2వ వరుస**
a నిర్గ 15:11
b కీర్త 18:35, కీర్త 138:6, యెష 57:15, యెష 66:2
c 1స 2:7
d 1స 2:5, యెష 54:1

**114వ అధ్యా.**
e నిర్గ 12:41
f నిర్గ 6:7, నిర్గ 19:6, ద్వితీ 32:9
g నిర్గ 14:21
h యెహో 3:16
i నిర్గ 19:18, న్యా 5:4
j నిర్గ 15:8
k యెహో 4:23
l 1ది 16:29, 30

**112:8** *లేదా “చెక్కుచెదరదు.” **112:9** *లేదా “ఉదారంగా.” #అక్ష., “కొమ్ము.” **113:1, 9** *అక్ష., “యా.” ఇది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం. **113:1, 9** #లేదా “హల్లెలూయా!” **113:5** *లేదా “సింహాసనం మీద కూర్చున్న.”

**113:7** *లేదా “చెత్త కుప్ప” అయ్యుంటుంది. **113:9** △అక్ష., “కుమారులున్న.”

8 ఆయన బండరాయిని జమ్ము మడుగుగా,
చెకుముకి రాయిని నీటి ఊటలుగా
మారుస్తాడు.[a]

# 115

మాకు కాదు యెహోవా,
మాకు కాదు,*
నీ విశ్వసనీయ ప్రేమను బట్టి,
నీ నమ్మకత్వాన్ని బట్టి
నీ పేరుకే మహిమ కలగాలి.[b]
2 "వాళ్ల దేవుడు ఎక్కడ?" అని
దేశాలు ఎందుకు అనాలి?[c]
3 మన దేవుడు పరలోకంలో ఉన్నాడు;
ఆయన తనకు నచ్చిందంతా చేస్తాడు.
4 వాళ్ల విగ్రహాలు వెండిబంగారాలతో
చేసినవి,
అవి మనుషుల చేతిపనులు.[d]
5 వాటికి నోరు ఉంది, కానీ మాట్లాడలేవు;[e]
కళ్లు ఉన్నాయి, కానీ చూడలేవు;
6 చెవులు ఉన్నాయి, కానీ వినలేవు;
ముక్కు ఉంది, కానీ వాసన చూడలేవు;
7 చేతులు ఉన్నాయి, కానీ ముట్టుకోలేవు;
పాదాలు ఉన్నాయి, కానీ నడవలేవు;[f]
గొంతుతో శబ్దం చేయలేవు.[g]
8 వాటిని తయారుచేసేవాళ్లూ, వాటిని
నమ్ముకునే వాళ్లందరూ
అచ్చం వాటిలాగే తయారౌతారు.[h]
9 ఇశ్రాయేలూ, యెహోవాను నమ్ముకో,[i]
ఆయనే నీ సహాయకుడు, నీ డాలు.[j]
10 అహరోను ఇంటివాళ్లారా,[k] యెహోవాను
నమ్ముకోండి,
ఆయనే మీ సహాయకుడు, మీ డాలు.
11 యెహోవాకు భయపడేవాళ్లారా,
యెహోవాను నమ్ముకోండి,[l]
ఆయనే మీ సహాయకుడు, మీ డాలు.[m]
12 యెహోవా మనల్ని గుర్తుచేసుకుంటాడు,
మనల్ని దీవిస్తాడు;
ఆయన ఇశ్రాయేలు ఇంటివాళ్లను
దీవిస్తాడు;[a]
అహరోను ఇంటివాళ్లను దీవిస్తాడు;
13 సామాన్యులైనా, గొప్పవాళ్లయినా
తనకు భయపడేవాళ్లను యెహోవా
దీవిస్తాడు.
14 యెహోవా మిమ్మల్ని వృద్ధి చేస్తాడు,
మిమ్మల్ని, మీ పిల్లల్ని* వృద్ధి చేస్తాడు.[b]
15 భూమ్యాకాశాల్ని తయారుచేసిన
యెహోవా[c] మిమ్మల్ని దీవించాలి.[d]
16 ఆకాశం యెహోవాది,[e]
అయితే భూమిని ఆయన మనుషులకు
ఇచ్చాడు.[f]
17 చనిపోయినవాళ్లు,
మౌనస్థితిలోకి* దిగిపోయేవాళ్లు[g]
యెహోవాను# స్తుతించరు.[h]
18 మనం మాత్రం ఇప్పటినుండి సదాకాలం
యెహోవాను# స్తుతిస్తాం.
యెహోవాను# స్తుతించండి!*

# 116

నేను యెహోవాను
ప్రేమిస్తున్నాను,
ఎందుకంటే ఆయన* నా స్వరాన్ని,
నా మొరల్ని వింటాడు.[i]
2 ఆయన నా ప్రార్థన ఆలకిస్తాడు,*[j]
నేను బ్రతికినంతకాలం ఆయనకు
ప్రార్థిస్తాను.
3 మరణపు తాళ్లు నన్ను చుట్టుముట్టాయి;
నేను సమాధి గుప్పిట్లోకి
వెళ్లిపోయాను.#[k]
కష్టాలూ కన్నీళ్లూ నన్ను ముంచెత్తాయి.[l]
4 అయితే నేను, "యెహోవా, నన్ను
రక్షించు!"

115:1 *లేదా "మాకేం చెందదు, యెహోవా, మాకేం చెందదు."

115:14 *అక్ష., "కుమారుల్ని." 115:17 *లేదా "సమాధిలోకి." 115:17, 18 #అక్ష., "యా." ఇది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం. 115:18 *లేదా "హల్లెలూయా!" 116:1 *లేదా "నేను ప్రేమిస్తున్నాను, ఎందుకంటే యెహోవా" అయ్యుంటుంది. 116:2 *లేదా "వంగి, వింటాడు." 116:3 #అక్ష., "షియోల్ కష్టాలు నన్ను కనుగొన్నాయి."

**114వ అధ్యా.**
a నిర్గ 17:6; సం 20:11; ద్వితీ 8:14, 15; కీర్త 107:35

**115వ అధ్యా.**
b యెష 48:11; యోహా 12:28
c నిర్గ 32:12; సం 14:15, 16; ద్వితీ 32:26, 27
d కీర్త 135:15-18; యెష 46:6; యిర్మీ 10:3, 4; అపొ 19:26; 1కొ 10:19
e హబ 2:19
f 1స 5:3
g హబ 2:18
h యెష 44:9
i సామె 3:5
j ద్వితీ 33:29; కీర్త 33:20
k నిర్గ 28:1
l సామె 16:20
m కీర్త 84:11

**2వ వరుస**
a ఆది 12:2
b ఆది 13:16
c కీర్త 96:5
d కీర్త 3:8
e యెష 66:1
f ఆది 1:28; కీర్త 37:29; యెష 45:18; అపొ 17:26
g కీర్త 31:17
h కీర్త 6:5; ప్రస 9:5

**116వ అధ్యా.**
i కీర్త 18:6
j కీర్త 34:15
k యెష 38:10
l కీర్త 18:4; కీర్త 38:6

అంటూ యెహోవా పేరున
ప్రార్థించాను.[a]
5 యెహోవా కనికరం* గలవాడు,
నీతిమంతుడు;[b]
మన దేవుడు కరుణ గలవాడు.[c]
6 అనుభవంలేని వాళ్లను యెహోవా
కాపాడతాడు.[d]
నేను దీనస్థితికి చేరుకున్నప్పుడు ఆయన
నన్ను కాపాడాడు.
7 నా ప్రాణమా,* మళ్లీ విశ్రాంతి తీసుకో,
ఎందుకంటే యెహోవా నాతో దయగా
వ్యవహరించాడు.
8 నువ్వు మరణం నుండి నన్ను తప్పించావు,
నా కంటి నుండి కన్నీళ్లు రాకుండా,
నా పాదం తడబడకుండా చేశావు.[e]
9 సజీవుల దేశంలో నేను యెహోవా
ఎదుట నడుస్తాను.
10 నాకు విశ్వాసం ఉంది, కాబట్టే నేను
మాట్లాడాను;[f]
నేను చాలా కష్టాలుపడ్డాను.
11 నేను భయపడిపోయి,
"ప్రతీ మనిషి అబద్ధాలకోరు" అన్నాను.[g]
12 యెహోవా నాకు చేసిన మంచి అంతటికీ
నేను ఆయనకు ఏమి ఇవ్వను?
13 రక్షణ* పాత్ర పట్టుకొని
యెహోవా పేరున ప్రార్థిస్తాను.
14 ఆయన ప్రజలందరి సమక్షంలో
యెహోవాకు నా మొక్కుబళ్లు చెల్లిస్తాను.[h]
15 తన విశ్వసనీయుల మరణం
యెహోవా దృష్టికి చాలా అమూల్య
మైనది.*[i]
16 యెహోవా, నేను నిన్ను వేడుకుం
టున్నాను,
ఎందుకంటే నేను నీ సేవకుణ్ణి.
నేను నీ సేవకుణ్ణి, నీ దాసురాలి
కుమారుణ్ణి.

116:5 *లేదా "దయ." 116:7 *పదకోశం చూడండి. 116:13 *లేదా "గొప్ప రక్షణ." 116:15 *లేదా "గంభీరమైన విషయం."

116వ అధ్యా.
a కీర్త 34:6
రోమా 10:13
b ద్వితీ 32:4
c నిర్గ 34:6
నెహె 9:17
దాని 9:9
d కీర్త 19:7
e కీర్త 56:13
కీర్త 94:18
f 2కొ 4:13
g రోమా 3:4
h కీర్త 22:25
యోనా 2:9
i 1స 25:29
యోబు 1:12
కీర్త 91:14
జెక 2:8
2పే 2:9

2వ వరుస
a కీర్త 107:14
b లేవీ 7:12
కీర్త 50:23
c కీర్త 22:25
కీర్త 76:11
d కీర్త 116:14
e కీర్త 96:8
f ప్రక 19:1

117వ అధ్యా.
g ప్రక 7:9, 10
h రోమా 15:11
i విలా 3:22
j కీర్త 25:10
కీర్త 91:4
k కీర్త 100:5
l కీర్త 111:1

118వ అధ్యా.
m మత్త 19:17

నా బంధకాల్లో నుండి నువ్వు నన్ను
విడిపించావు.[a]
17 నేను నీకు కృతజ్ఞతా బలి అర్పిస్తాను;[b]
యెహోవా పేరున ప్రార్థిస్తాను.
18 యెహోవాకు నా మొక్కుబళ్లు చెల్లిస్తాను.[c]
ఆయన ప్రజలందరి సమక్షంలో,[d]
19 యెహోవా మందిర ప్రాంగణాల్లో,[e]
యెరూషలేము మధ్యలో నా మొక్కుబళ్లు
చెల్లిస్తాను.
యెహోవాను* స్తుతించండి![#f]

**117** సమస్త దేశాల్లారా, యెహోవాను
స్తుతించండి;[g]
దేశదేశాల ప్రజలారా, మీరంతా ఆయన్ని
మహిమపర్చండి.[h]
2 ఎందుకంటే, మనమీద ఆయనకున్న
విశ్వసనీయ ప్రేమ గొప్పది;[i]
యెహోవా నమ్మకత్వం[j] ఎప్పటికీ
ఉంటుంది.[k]
యెహోవాను* స్తుతించండి![#l]

**118** యెహోవాకు కృతజ్ఞతలు చెల్లిం
చండి, ఆయన మంచివాడు;[m]
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది.
2 ఇశ్రాయేలు ఇలా అనాలి:
"ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది."
3 అహరోను ఇంటివాళ్లు ఇలా అనాలి:
"ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది."
4 యెహోవాకు భయపడేవాళ్లు ఇలా
అనాలి:
"ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది."
5 కష్టకాలంలో నేను యెహోవాకు*
మొరపెట్టాను;

116:19; 117:2; 118:5 *అక్ష., "యా." ఇది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం. 116:19; 117:2 #లేదా "హల్లెలూయా!"

యెహోవా* నాకు జవాబిచ్చాడు,
సురక్షితమైన# స్థలంలోకి నన్ను
తీసుకొచ్చాడు.[a]
6 యెహోవా నా పక్షాన ఉన్నాడు; నేను
భయపడను.[b]
మనుషులు నన్నేమి చేయగలరు?[c]
7 నాకు సహాయకుడిగా* యెహోవా
నా పక్షాన ఉన్నాడు;[d]
నన్ను ద్వేషించేవాళ్ల పతనాన్ని నేను
కళ్లారా చూస్తాను.[e]
8 మనుషుల్ని నమ్ముకోవడం కన్నా
యెహోవాను ఆశ్రయించడం మంచిది.[f]
9 అధిపతుల్ని నమ్ముకోవడం కన్నా[g]
యెహోవాను ఆశ్రయించడం మంచిది.
10 దేశాలన్నీ నన్ను చుట్టుముట్టాయి,
అయితే యెహోవా పేరున
నేను వాటిని తరిమికొట్టాను.[h]
11 వాళ్లు నన్ను చుట్టుముట్టారు,
అవును, అన్నివైపులా నన్ను
చుట్టుముట్టారు,
అయితే నేను యెహోవా పేరున
వాళ్లను తరిమికొట్టాను.
12 వాళ్లు కందిరీగల్లా నన్ను చుట్టుముట్టారు,
కానీ ముళ్లకంపలకు అంటుకున్న
నిప్పులా వాళ్లు ఇట్టే ఆరిపోయారు.
యెహోవా పేరున
నేను వాళ్లను తరిమికొట్టాను.[i]
13 నేను పడిపోయేలా వాళ్లు* నన్ను గట్టిగా
నెట్టారు,
అయితే యెహోవా నాకు సహాయం
చేశాడు.
14 యెహోవాయే* నా ఆశ్రయం, నా బలం;
ఆయనే నాకు రక్షణ అయ్యాడు.[j]

---

**118:5, 14, 17-19** *అక్ష., "యా." ఇది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం. **118:5** #లేదా "విశాలమైన." **118:7** *లేదా "నాకు సహాయం చేసేవాళ్లతో పాటు" అయ్యుంటుంది. **118:13** *లేదా "నువ్వు" అయ్యుంటుంది.

**118వ అధ్యా.**
a కీర్త 18:19
b కీర్త 27:1
c యెష 51:12; రోమా 8:31; హెబ్రీ 13:6
d మత్త 26:52, 53
e కీర్త 54:7
f కీర్త 40:4; కీర్త 146:3, 4; యిర్మీ 17:5
g యోహా 29:6, 7
h 2ది 20:15, 17
i 2ది 14:11
j నిర్గ 15:2; కీర్త 18:2; యెష 12:2

**2వ వరుస**
a కీర్త 89:13; యెష 63:12
b నిర్గ 15:6; యెష 40:26
c కీర్త 6:5; కీర్త 71:17
d కీర్త 66:10; కీర్త 94:12
e కీర్త 16:10
f యెష 26:2; ప్రక 22:14
g కీర్త 24:3, 4
h కీర్త 116:1
i యెష 28:16; లూకా 20:17; అపొ 4:11; 1కొ 3:11; ఎఫె 2:19, 20; 1పే 2:4-7
j అపొ 5:31
k మార్కు 12:10, 11
l మత్త 21:7-9; మత్త 23:39; మార్కు 11:7-10; లూకా 19:37, 38

15 నీతిమంతుల డేరాల్లో
ఉత్సాహ ధ్వనులు, రక్షణ* ధ్వనులు
వినిపిస్తాయి.
యెహోవా కుడిచెయ్యి తన శక్తిని
ప్రదర్శిస్తోంది.[a]
16 యెహోవా కుడిచెయ్యి విజయంతో పైకెత్త
బడింది;
యెహోవా కుడిచెయ్యి తన శక్తిని
ప్రదర్శిస్తోంది.[b]
17 నేను చనిపోను,
యెహోవా* పనుల్ని ప్రకటించడానికి
నేను బ్రతికే ఉంటాను.[c]
18 యెహోవా* నన్ను కఠినంగా శిక్షించాడు,[d]
కానీ మరణానికి అప్పగించలేదు.[e]
19 నా కోసం నీతి ద్వారాలు తెరవండి;[f]
నేను వాటిలోకి ప్రవేశించి యెహోవాను*
స్తుతిస్తాను.
20 ఇది యెహోవా గుమ్మం.
నీతిమంతులు దీని గుండా ప్రవేశిస్తారు.[g]
21 నేను నిన్ను స్తుతిస్తాను, ఎందుకంటే
నువ్వు నాకు జవాబిచ్చావు,[h]
నాకు రక్షణ అయ్యావు.
22 కట్టేవాళ్లు వద్దనుకున్న రాయి
ముఖ్యమైన మూలరాయి* అయింది.[i]
23 ఇది యెహోవా వల్ల జరిగింది,[j]
ఇది మన కళ్లకు ఆశ్చర్యం.[k]
24 ఇది యెహోవా చేసిన రోజు;
ఈ రోజు మనం సంతోషించి, ఉల్లసిద్దాం.
25 యెహోవా, నిన్ను వేడుకుంటున్నాం,
దయచేసి మమ్మల్ని రక్షించు!
యెహోవా, దయచేసి మాకు విజయాన్ని
అనుగ్రహించు!
26 యెహోవా పేరున వస్తున్న వ్యక్తి
దీవించబడాలి;[l]
యెహోవా మందిరంలో నుండి మేము
మిమ్మల్ని దీవిస్తున్నాం.

---

**118:15** *లేదా "విజయ." **118:22** *అక్ష., "మూలకు తల."

27 యెహోవాయే దేవుడు;
ఆయనే మనకు వెలుగు ఇస్తున్నాడు.[a]
చేతిలో మట్టలు పట్టుకొని పండుగ
ఊరేగింపులో చేరండి,[b]
బలిపీఠపు కొమ్ముల[c] వరకూ వెళ్లండి.
28 నువ్వే నా దేవుడివి, నేను నిన్ను
స్తుతిస్తాను;
నా దేవా, నేను నిన్ను ఘనపరుస్తాను.[d]
29 యెహోవాకు కృతజ్ఞతలు చెల్లించండి,[e]
ఆయన మంచివాడు;
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది.[f]

א [ఆలెఫ్]

119 ఏ నిందా లేకుండా జీవిస్తూ,*
యెహోవా ధర్మశాస్త్రం ప్రకారం
నడుచుకునే వాళ్లు
ధన్యులు.#[g]
2 ఆయన జ్ఞాపికల్ని పాటించేవాళ్లు,[h]
నిండు హృదయంతో ఆయన్ని వెతికేవాళ్లు
ధన్యులు.[i]
3 వాళ్లు అలవాటుగా ఎలాంటి చెడ్డపనులు
చేయరు;
వాళ్లు ఆయన మార్గాల్లో నడుస్తారు.[j]
4 నీ ఆదేశాల్ని జాగ్రత్తగా పాటించాలని
నువ్వు ఆజ్ఞాపించావు.[k]
5 నీ నియమాల్ని పాటించేలా
నేను ఎప్పుడూ స్థిరంగా ఉంటే*[l] ఎంత
బావుంటుంది!
6 అలా ఉంటే, నీ ఆజ్ఞలన్నిటినీ పరిశీలిస్తు
న్నప్పుడు
నేను సిగ్గుపడను.[m]
7 నీతిగల నీ తీర్పుల్ని నేర్చుకున్నప్పుడు
నేను నిజాయితీగల హృదయంతో నిన్ను
స్తుతిస్తాను.
8 నేను నీ నియమాల్ని పాటిస్తాను.
నన్నెప్పుడూ పూర్తిగా విడిచిపెట్టకు.

ב [బేత్]

9 యౌవనులు తమ మార్గాన్ని పవిత్రంగా
ఎలా ఉంచుకోగలరు?
నీ వాక్యం ప్రకారం తమను తాము
కాపాడుకుంటూ ఉండడం వల్లే కదా.[a]
10 నా నిండు హృదయంతో నేను నిన్ను
వెతుకుతున్నాను.
నీ ఆజ్ఞల నుండి నన్ను పక్కకు
వెళ్లనివ్వకు.[b]
11 నేను నీకు వ్యతిరేకంగా పాపం
చేయకుండా ఉండేలా[c]
నీ మాటల్ని నా హృదయంలో భద్రం
చేసుకున్నాను.[d]
12 యెహోవా, నువ్వు స్తుతించబడాలి;
నీ నియమాల్ని నాకు బోధించు.
13 నువ్వు ప్రకటించిన తీర్పులన్నిటినీ
నేను నా పెదాలతో చాటిచెప్తాను.
14 విలువైన వాటన్నిటికన్నా[e]
నీ జ్ఞాపికల్ని బట్టి నేను ఎక్కువగా
సంతోషిస్తాను.[f]
15 నీ ఆదేశాల్ని నేను ధ్యానిస్తాను,*[g]
నీ మార్గాల మీద నా దృష్టి
నిలుపుతాను.[h]
16 నీ శాసనాలంటే నాకెంతో ఇష్టం.
నీ వాక్యాన్ని నేను మర్చిపోను.[i]

ג [గీమెల్]

17 నేను బ్రతికుండి నీ వాక్యాన్ని పాటించేలా[j]
నీ సేవకుడితో దయగా ప్రవర్తించు.
18 నీ ధర్మశాస్త్రంలోని అద్భుతమైన
విషయాల్ని
నేను స్పష్టంగా చూడగలిగేలా నా కళ్లు
తెరువు.
19 నేను దేశంలో కేవలం పరదేశిగా
ఉన్నాను.[k]
నీ ఆజ్ఞల్ని నా నుండి దాచకు.
20 నీ తీర్పుల పట్ల నాకున్న బలమైన కోరిక
ఎల్లప్పుడూ నన్ను దహించేస్తోంది.

119:1 *లేదా “యథార్థంగా ఉంటూ.” #లేదా “సంతోషంగా ఉంటారు.” 119:5 *అక్ష., “నా మార్గాలు గట్టిగా స్థిరపర్చబడివుంటే.”

119:15 *లేదా “పరిశీలిస్తాను.”

**118వ అధ్యా.**
a కీర్త 18:28; 1పే 2:9
b లేవీ 23:34; కీర్త 42:4
c నిర్గ 27:2
d నిర్గ 15:2; యెష 25:1
e కీర్త 50:23
f ఎజ్రా 3:11; కీర్త 118:1

**119వ అధ్యా.**
g 2రా 20:3; యాకో 1:25
h కీర్త 19:7
i 2ది 31:20, 21
j యెష 38:3
k ద్వితీ 5:33; యిర్మీ 7:23; యాకో 2:10
l కీర్త 51:10
m కీర్త 119:80

**2వ వరుస**
a సామె 6:20, 22
b కీర్త 25:5
c కీర్త 19:13; కీర్త 37:31
d కీర్త 112:1
e కీర్త 19:8, 10; కీర్త 119:72
f యిర్మీ 15:16
g కీర్త 119:93; కీర్త 119:100
h కీర్త 25:10
i యాకో 1:23-25
j యెష 38:20
k 1ది 29:15

21 అహంకారుల్ని, నీ ఆజ్ఞల నుండి పక్కకు
మళ్లే శాపగ్రస్తుల్ని
నువ్వు గద్దిస్తావు.[a]
22 ఎగతాళిని, అవమానాన్ని నా మీద
నుండి తీసేయి,*
ఎందుకంటే నీ జ్ఞాపికల్ని నేను
పాటించాను.
23 అధిపతులు ఒక చోట కూర్చొని, నాకు
వ్యతిరేకంగా మాట్లాడుకుంటున్న
ప్పుడు కూడా,
నీ సేవకుడు నీ నియమాల్నే
ధ్యానిస్తాడు.*
24 నీ జ్ఞాపికలంటే నాకు చాలా ఇష్టం;[b]
అవే నా సలహాదారులు.[c]

ד [దాలెత్]

25 నేను మట్టిలో పడి ఉన్నాను.[d]
నీ మాట ప్రకారం నన్ను సజీవంగా
ఉంచు.[e]
26 నా మార్గాల గురించి నేను నీకు
చెప్పాను, నువ్వు నాకు
జవాబిచ్చావు;
నీ నియమాలు నాకు బోధించు.[f]
27 నీ ఆదేశాల అర్థాన్ని* గ్రహించేలా నాకు
సహాయం చేయి.
అప్పుడు నీ అద్భుతమైన పనుల్ని నేను
ధ్యానిస్తాను.#[g]
28 దుఃఖం వల్ల నాకు నిద్రలేదు.
నీ మాట ప్రకారం నన్ను బలపర్చు.
29 మోసపు మార్గాన్ని నాకు దూరంగా
ఉంచు,[h]
నీ ధర్మశాస్త్రాన్ని బోధించి నా మీద దయ
చూపించు.
30 నేను నమ్మకంగా నడుచుకోవాలని
తీర్మానించుకున్నాను.[i]
నీ తీర్పులు సరైనవని నేను
గుర్తిస్తున్నాను.

119:22 *అక్ష., "దొర్లించు." 119:23 *లేదా "పరిశీలిస్తాడు." 119:27 *అక్ష., "మార్గాన్ని." #లేదా "పరిశీలిస్తాను."

**119వ అధ్యా.**
a ద్వితీ 28:15
b కీర్త 119:14
కీర్త 119:168
c ద్వితీ 17:18-20
కీర్త 119:105
2తి 3:16, 17
d కీర్త 22:15
e కీర్త 119:154
కీర్త 143:11
f కీర్త 86:11
g కీర్త 145:5
h కీర్త 141:4
సామె 30:8
i యెహో 24:15

**2వ వరుస**
a కీర్త 19:7
b కీర్త 25:20
కీర్త 119:80
c యెష 48:17
యోహా 6:45
యాకో 1:5
d కీర్త 119:112
e కీర్త 23:3
f లూకా 12:15
1తి 6:10
హెబ్రీ 13:5
g సం 15:39
సామె 4:25
సామె 23:4, 5
h కీర్త 19:9
కీర్త 119:75

31 నీ జ్ఞాపికల్ని[a] నేను అంటిపెట్టుకున్నాను.
యెహోవా, నన్ను సిగ్గుపడనివ్వకు.*[b]
32 నీ ఆజ్ఞల మార్గంలో నేను ఆత్రుతతో
పరుగెత్తుతాను,
ఎందుకంటే నువ్వు నా అవగాహనను
పెంచుతున్నావు.*

ה [హే]

33 యెహోవా, నీ నియమాల మార్గాన్ని
నాకు బోధించు,[c]
అప్పుడు చివరివరకు నేను దానిలో
నడుస్తాను.[d]
34 నీ ధర్మశాస్త్రాన్ని పాటించేలా,
నా నిండు హృదయంతో దాన్ని
అనుసరించేలా
నాకు అవగాహన దయచేయి.
35 నీ ఆజ్ఞల మార్గంలో నన్ను నడిపించు,*[e]
అందులో నాకు ఎంతో సంతోషం
ఉంది.
36 స్వార్థ లాభం వైపు కాకుండా[f]
నీ జ్ఞాపికల వైపు నా హృదయాన్ని
తిప్పు.
37 వ్యర్థమైనవాటిని చూడకుండా నా కళ్లను
పక్కకు తిప్పు;[g]
నీ మార్గంలో నన్ను సజీవంగా ఉంచు.
38 ప్రజలు నీకు భయపడేలా
నీ సేవకుడికి నువ్వు చేసిన*
వాగ్దానాన్ని# నెరవేర్చు.
39 నన్ను భయపెడుతున్న అవమానాన్ని
తీసేయి,
ఎందుకంటే నీ తీర్పులు మంచివి.[h]
40 నీ ఆదేశాల కోసం నేను ఎంతగా
తపిస్తున్నానో చూడు.
నీ నీతిని బట్టి నన్ను సజీవంగా ఉంచు.

119:31 *లేదా "అవమానాలపాలు కానివ్వకు." 119:32 *లేదా "నా హృదయాన్ని ధైర్యంగా ఉండేలా చేస్తావు" అయ్యుంటుంది. 119:35 *లేదా "నిర్దేశించు." 119:38 *లేదా "నీకు భయపడేవాళ్లకు నువ్వు చేసిన" అయ్యుంటుంది. #లేదా "ఇచ్చిన మాటను."

ו [వావ్]

41 యెహోవా, నీ విశ్వసనీయ ప్రేమను,
నీ వాగ్దానం* ప్రకారం నువ్వు కలగజేసే
రక్షణను నన్ను చూడనివ్వు;[a]
42 అప్పుడు, నన్ను నిందించేవాళ్లకు నేను
జవాబిస్తాను,
నీ మాట మీదే నేను నమ్మకం
పెట్టుకున్నాను.
43 సత్యమైన మాటల్ని నా నోటి నుండి
పూర్తిగా తీసేయకు,
నీ తీర్పు మీదే నేను ఆశపెట్టుకున్నాను.*
44 ఎల్లప్పుడూ, యుగయుగాలూ
నీ ధర్మశాస్త్రాన్ని నేను పాటిస్తాను.[b]
45 నేను నీ ఆదేశాల కోసం
వెతుకుతున్నాను కాబట్టి
సురక్షితమైన* స్థలంలో తిరుగుతాను.[c]
46 నీ జ్ఞాపికల గురించి రాజుల ముందు
మాట్లాడతాను,
నేను సిగ్గుపడను.[d]
47 నీ ఆజ్ఞలు నాకు ప్రియం,
అవంటే నాకు ఎంతో ఇష్టం.[e]
48 నేను ప్రేమించే నీ ఆజ్ఞల వైపు నా
చేతులు ఎత్తుతాను,[f]
నీ నియమాలు ధ్యానిస్తాను.*[g]

ז [జాయిన్]

49 నీ సేవకునికి నువ్వు ఇచ్చిన మాట*
గుర్తుచేసుకో,
దానితోనే నువ్వు నాలో ఆశ నింపు
తున్నావు.#
50 కష్టాల్లో అదే నాకు ఓదార్పు,[h]
నీ మాటే నన్ను సజీవంగా ఉంచింది.
51 అహంకారులు నన్ను చాలా ఎగతాళి
చేస్తున్నారు,
కానీ నీ ధర్మశాస్త్రం నుండి నేను పక్కకు
మళ్లడం లేదు.[a]
52 యెహోవా, పూర్వకాలం నుండి ఉన్న
నీ తీర్పుల్ని నేను గుర్తుచేసుకుం
టున్నాను,[b]
వాటివల్ల ఓదార్పు పొందుతున్నాను.[c]
53 నీ ధర్మశాస్త్రాన్ని విడిచిపెట్టే దుష్టుల వల్ల
నా కోపం మండిపోతోంది.[d]
54 నేను ఎక్కడ నివసించినా,*
నీ నియమాలే నాకు పాటలు.
55 యెహోవా, నేను నీ ధర్మశాస్త్రాన్ని
పాటించేలా
రాత్రిపూట నీ పేరును గుర్తుచేసుకుం
టున్నాను.[e]
56 అది నాకు అలవాటు,
ఎందుకంటే నేను నీ ఆదేశాల్ని పాటిస్తూ
వచ్చాను.

ח [హేత్]

57 యెహోవాయే నా భాగం;[f]
నీ మాటల్ని పాటిస్తానని నేను
మాటిచ్చాను.[g]
58 నా నిండు హృదయంతో నేను నిన్ను
వేడుకుంటున్నాను;[h]
నీ వాగ్దానం* ప్రకారం నా మీద దయ
చూపించు.[i]
59 నా పాదాల్ని మళ్లీ నీ జ్ఞాపికల వైపు
మళ్లించడానికి
నా మార్గాల్ని నేను పరిశీలించుకున్నాను.[j]
60 నీ ఆజ్ఞలు పాటించడానికి
నేను త్వరపడుతున్నాను, ఆలస్యం
చేయను.[k]
61 దుష్టుల తాళ్లు నన్ను చుట్టుముడు
తున్నాయి,
అయినా నీ ధర్మశాస్త్రాన్ని నేను మర్చిపో
వడం లేదు.[l]
62 నీ నీతియుక్త తీర్పుల్ని బట్టి
నీకు కృతజ్ఞతలు చెప్పాలని మధ్యరాత్రి
నిద్రలేస్తున్నాను.[m]

119:41, 58 *లేదా "మాట." 119:43 *లేదా "కోసం నేను ఎదురుచూస్తున్నాను." 119:45 *లేదా "విశాలమైన." 119:48 *లేదా "పరిశీలిస్తాను." 119:49 *లేదా "చేసిన వాగ్దానం." #లేదా "నన్ను ఎదురుచూసేలా చేశావు."

119:54 *లేదా "నేను పరదేశిగా నివసిస్తున్న ఇంట్లో."

**119వ అధ్యా.**
a కీర్త 51:1; కీర్త 90:14; కీర్త 119:76
b కీర్త 119:33
c కీర్త 118:5
d రోమా 1:16
e యోబు 23:12; కీర్త 119:174; రోమా 7:22
f కీర్త 119:127
g కీర్త 119:23; కీర్త 119:71
h కీర్త 94:19; రోమా 15:4

**2వ వరుస**
a కీర్త 119:157
b సం 16:5; ద్వితీ 1:35, 36; ద్వితీ 4:3
c రోమా 15:4
d కీర్త 119:158; కీర్త 139:21; సామె 28:4
e కీర్త 63:6; యెష 26:9
f కీర్త 16:5
g నిర్గ 19:8
h కీర్త 51:17
i కీర్త 57:1
j కీర్త 119:101; ఎఫె 5:15
k 2ది 29:1, 3
l 1స 26:8, 9; 2ది 29:1, 2
m కీర్త 42:8

63 నీకు భయపడే వాళ్లందరికీ,
నీ ఆదేశాలు పాటించేవాళ్లకు నేను
స్నేహితుణ్ణి.[a]
64 యెహోవా, నీ విశ్వసనీయ ప్రేమతో
భూమి నిండివుంది;[b]
నీ నియమాలు నాకు బోధించు.

ט [తేత్]

65 యెహోవా, నీ మాట ప్రకారం
నీ సేవకునికి మేలు చేశావు.
66 నీ ఆజ్ఞల మీదే నేను నమ్మకం
పెట్టుకున్నాను,
కాబట్టి మంచి వివేచనను, జ్ఞానాన్ని
నాకు బోధించు.[c]
67 కష్టాలుపడక ముందు నేను దారి
తప్పేవాణ్ణి,*
కానీ ఇప్పుడు నేను నీ మాటల్ని
పాటిస్తున్నాను.[d]
68 నువ్వు మంచివాడివి,[e] నీ పనులు
మంచివి.
నీ నియమాలు నాకు బోధించు.[f]
69 అహంకారులు నా గురించి ఎన్నో
అబద్ధాలు చెప్తున్నారు,
కానీ నేను నిండు హృదయంతో నీ
ఆదేశాల్ని పాటిస్తున్నాను.
70 వాళ్ల హృదయం మొద్దుబారిపోయింది,*[g]
కానీ నాకు నీ ధర్మశాస్త్రం అంటే ఎంతో
ఇష్టం.[h]
71 నీ నియమాలు నేర్చుకునేలా
నేను కష్టాలు పడడం మంచిదైంది.[i]
72 వేలాది వెండిబంగారు రూకల కన్నా,[j]
నువ్వు ప్రకటించిన ధర్మశాస్త్రం నాకు
మంచిది.[k]

י [యోద్]

73 నీ చేతులు నన్ను చేశాయి, నన్ను
మలిచాయి.
నీ ఆజ్ఞల్ని నేర్చుకునేలా
నాకు అవగాహన ఇవ్వు.[l]

119:67 *లేదా "పొరపాటున పాపాలు చేస్తూ వచ్చాను." 119:70 *అక్ష., "స్పర్శ కోల్పోయింది, కొవ్వులా."

**119వ అధ్యా.**
a సామె 13:20
b కీర్త 33:5; కీర్త 104:13
c 1రా 3:9; కీర్త 94:10; దాని 2:21; ఫిలి 1:9
d కీర్త 119:11
e కీర్త 86:5; మార్కు 10:18
f యెష 48:17
g యెష 6:10
h కీర్త 40:8; రోమా 7:22
i 1కొ 11:32; హెబ్రీ 12:9-11
j కీర్త 19:7, 10; సామె 3:13-15
k ద్వితీ 17:18, 19
l 1ది 22:12; యోబు 32:8

**2వ వరుస**
a కీర్త 119:147
b కీర్త 119:160
c ద్వితీ 32:4; హెబ్రీ 12:11
d నిర్గ 34:6; కీర్త 86:5
e కీర్త 51:1; కీర్త 103:13; కీర్త 119:116; దాని 9:18; లూకా 1:50
f రోమా 7:22
g కీర్త 119:45
h 1రా 8:58
i కీర్త 119:5, 6; 1యో 2:28
j మీకా 7:7
k కీర్త 69:3

74 నీకు భయపడేవాళ్లు నన్ను చూసి
సంతోషిస్తారు,
నీ మాట మీదే నేను ఆశపెట్టు
కున్నాను.*[a]
75 యెహోవా, నీ తీర్పులు నీతియుక్త
మైనవని,[b]
నీ నమ్మకత్వాన్ని బట్టే నన్ను కష్టాలపాలు
చేశావని నాకు తెలుసు.[c]
76 నీ సేవకునికి నువ్వు చేసిన వాగ్దానం*
ప్రకారం
దయచేసి నీ విశ్వసనీయ ప్రేమతో[d]
నన్ను ఓదార్చు.
77 నేను జీవిస్తూ ఉండేలా నా మీద కరుణ
చూపించు,[e]
నీ ధర్మశాస్త్రం నాకెంతో ప్రియం.[f]
78 అహంకారులు అవమానాలపాలు
అవ్వాలి,
కారణం లేకుండా* వాళ్లు నన్ను
బాధపెట్టారు.
అయితే నేను నీ ఆదేశాల్ని
ధ్యానిస్తాను.#[g]
79 నీకు భయపడేవాళ్లు,
నీ జ్ఞాపికలు తెలిసినవాళ్లు నా దగ్గరికి
తిరిగిరావాలి.
80 నీ నియమాల్ని పాటించే విషయంలో నా
హృదయం నిర్దోషంగా* ఉండాలి,[h]
అప్పుడు నేను సిగ్గుపడే పరిస్థితి రాదు.[i]

כ [కఫ్]

81 నువ్విచ్చే రక్షణ కోసం నేను
తపిస్తున్నాను,[j]
నీ మాట మీదే నేను ఆశపెట్టుకున్నాను.*
82 నా కళ్లు నీ మాట కోసం ఆశగా ఎదురు
చూస్తున్నాయి,[k]

119:74, 81 *లేదా "కోసం నేను ఎదురు చూస్తున్నాను." 119:76 *లేదా "ఇచ్చిన మాట." 119:78 *లేదా "అబద్ధాలతో" అయ్యుంటుంది. #లేదా "పరిశీలిస్తాను." 119:80 *లేదా "నింద లేకుండా."

"నన్నెప్పుడు ఓదారుస్తావు?" అని నేను
అడుగుతున్నాను.[a]
83 నేను పొగకు ఆరబెట్టిన తోలుసంచిలా
ఉన్నాను,
అయినా నీ నియమాల్ని
మర్చిపోవడం లేదు.[b]
84 నీ సేవకుడు ఎంతకాలం ఎదురు
చూడాలి?
నన్ను హింసిస్తున్న వాళ్లకు నువ్వెప్పుడు
తీర్పు తీరుస్తావు?[c]
85 నీ ధర్మశాస్త్రాన్ని ఎదిరించే
అహంకారులు
నా కోసం గోతులు తవ్వుతున్నారు.
86 నీ ఆజ్ఞలన్నీ నమ్మదగినవి,
మనుషులు ఏ కారణం లేకుండా
నన్ను హింసిస్తున్నారు; నాకు
సహాయం చేయి![d]
87 వాళ్లు నన్ను దాదాపు భూమ్మీద నుండి
తుడిచిపెట్టేశారు,
కానీ నేను నీ ఆదేశాల్ని విడిచిపెట్టలేదు.
88 నువ్వు ఇచ్చిన జ్ఞాపికల్ని నేను
పాటించేలా
నీ విశ్వసనీయ ప్రేమను బట్టి నన్ను
సజీవంగా ఉంచు.

ל [లామెద్]

89 యెహోవా, నీ మాట ఎప్పటికీ
ఆకాశంలో నిలిచివుంటుంది.[e]
90 నీ నమ్మకత్వం తరతరాలు ఉంటుంది.[f]
నువ్వు భూమిని స్థిరంగా స్థాపించావు,
కాబట్టి అది ఇప్పటికీ నిలిచివుంది.[g]
91 నీ తీర్పుల వల్ల అవి* నేటికీ నిలిచి
వున్నాయి,
ఎందుకంటే అవన్నీ నీ సేవకులు.
92 నీ ధర్మశాస్త్రాన్ని ప్రేమించి ఉండకపోతే
నేను కష్టాల్లో నశించిపోయేవాణ్ణే.[h]
93 నీ ఆదేశాల్ని నేను ఎప్పటికీ మర్చిపోను,
వాటితోనే నువ్వు నన్ను సజీవంగా
ఉంచావు.[i]
94 నేను నీ వాణ్ణి; నన్ను రక్షించు,[a]
ఎందుకంటే నీ ఆదేశాల కోసం నేను
వెతికాను.[b]
95 దుష్టులు నన్ను నాశనం చేయాలని
కాచుకొని ఉన్నారు,
కానీ నేను నీ జ్ఞాపికల మీదే శ్రద్ధ
పెడుతున్నాను.
96 సకల పరిపూర్ణతకు పరిమితి ఉందని
నేను గమనించాను,
కానీ నీ ఆజ్ఞకు పరిమితి లేదు.*

מ [మేమ్]

97 నీ ధర్మశాస్త్రాన్ని నేను ఎంతో
ప్రేమిస్తున్నాను![c]
రోజంతా దాన్ని ధ్యానిస్తున్నాను.*[d]
98 నీ ఆజ్ఞ ఎప్పుడూ నాతోనే ఉంది,
అది నా శత్రువుల కన్నా నాకు ఎక్కువ
తెలివిని ఇస్తుంది.[e]
99 నీ జ్ఞాపికల్ని నేను ధ్యానిస్తున్నాను,*
అందుకే నా బోధకులందరి కన్నా నాకు
ఎక్కువ అవగాహన# ఉంది,[f]
100 నీ ఆదేశాల్ని నేను పాటిస్తున్నాను,
కాబట్టి వృద్ధుల కన్నా ఎక్కువ అవగాహ
నతో ప్రవర్తిస్తున్నాను.
101 నీ మాటల్ని పాటించాలని
నేను ఎలాంటి చెడ్డ మార్గంలో
నడవడం లేదు.[g]
102 నీ తీర్పుల నుండి నేను పక్కకు
మళ్లడం లేదు,
ఎందుకంటే నువ్వే నాకు ఉపదేశ
మిచ్చావు.
103 నీ మాటలు నా నాలుకకు
తేనె కన్నా మధురంగా ఉన్నాయి![h]
104 నీ ఆదేశాల వల్ల నేను అవగాహనతో
ప్రవర్తిస్తున్నాను.[i]
అందుకే ప్రతీ తప్పుడు మార్గం నాకు
అసహ్యం.[j]

---

119:91 *అంటే, ఆయన సృష్టికార్యాలన్నీ.

119:96 *అక్ష., "చాలా విశాలమైనది." 119:97, 99 *లేదా "పరిశీలిస్తున్నాను." 119:99 #లేదా "లోతైన అవగాహన."

---

**119వ అధ్యా.**

a కీర్త 86:17 కీర్త 102:2
b కీర్త 119:61 కీర్త 119:176
c కీర్త 7:6 ప్రక 6:9, 10
d కీర్త 142:6
e కీర్త 89:2 కీర్త 119:152
f ద్వితీ 7:9
g కీర్త 104:5 ప్రస 1:4
h సామె 6:23 మత్త 4:4
i లేవీ 18:5 ద్వితీ 30:16 యెహె 6:63 రోమా 10:5

**2వ వరుస**

a కీర్త 86:2 యెష 41:10
b కీర్త 119:15
c కీర్త 40:8
d కీర్త 1:2
e కీర్త 19:7 సామె 2:6 సామె 10:8
f మత్త 11:25 లూకా 2:46, 47
g కీర్త 18:23 కీర్త 119:59
h కీర్త 19:7, 10 సామె 24:13, 14
i కీర్త 119:100
j కీర్త 97:10 కీర్త 101:3 సామె 8:13 సామె 13:5 రోమా 12:9

נ [నూన్]

105 నీ వాక్యం* నా పాదానికి దీపం,
నా త్రోవకు వెలుగు.[a]
106 నీతిగల నీ తీర్పుల్ని పాటిస్తానని
నేను ఒట్టేసి ప్రమాణం చేశాను, దానికి
కట్టుబడి ఉంటాను.
107 నేను ఎన్నో కష్టాలుపడ్డాను.[b]
యెహోవా, నీ మాట ప్రకారం నన్ను
సజీవంగా ఉంచు.[c]
108 యెహోవా, దయచేసి నా నోటి స్వేచ్ఛార్ప
ణల్ని బట్టి సంతోషించు,[d]
నీ తీర్పుల్ని నాకు బోధించు.[e]
109 నా జీవితం ఎప్పుడూ ప్రమాదంలో
ఉంది,*
అయినా నేను నీ ధర్మశాస్త్రాన్ని
మర్చిపోలేదు.
110 దుష్టులు నా కోసం వల పన్నారు,
అయినా నేను నీ ఆదేశాల నుండి పక్కకు
మళ్లలేదు.
111 నీ జ్ఞాపికల్ని నేను శాశ్వతమైన ఆస్తిగా*
ఎంచుతున్నాను,
అవే నా హృదయానికి సంతోషం.[f]
112 అన్ని సమయాల్లో, చివరివరకూ
నీ నియమాలకు లోబడాలని నేను నా
హృదయంలో తీర్మానించుకున్నాను.

ס [సామెఖ్]

113 అర్ధ* హృదయంగల వాళ్లంటే నాకు
అసహ్యం,[g]
కానీ నీ ధర్మశాస్త్రమంటే చాలా ఇష్టం.[h]
114 నువ్వే నా ఆశ్రయం, నా డాలు;[i]
నీ మాట మీదే నేను ఆశపెట్టుకున్నాను.*[j]
115 నేను నా దేవుని ఆజ్ఞల్ని పాటించగలిగేలా
దుష్టులారా, నాకు దూరంగా ఉండండి.[k]
116 నేను జీవిస్తూ ఉండేలా
నీ వాగ్దానం* ప్రకారం నన్ను ఆదుకో;[a]
నేను నీ మీద ఆశపెట్టుకున్నాను, నన్ను
సిగ్గుపడనివ్వకు.*[b]
117 నేను రక్షించబడేలా నాకు
సహాయం చేయి;[c]
అప్పుడు నేను నీ నియమాల
మీద ఎల్లప్పుడూ మనసు నిలపగ
లుగుతాను.[d]
118 నీ నియమాల నుండి పక్కకుమళ్లే వాళ్లం
దర్నీ నువ్వు తిరస్కరిస్తావు,[e]
ఎందుకంటే వాళ్లు అబద్ధాలకోరులు,
మోసగాళ్లు.
119 నువ్వు భూమ్మీదున్న దుష్టులందర్నీ
పనికిరాని చెత్తలా పారేస్తావు.[f]
అందుకే నీ జ్ఞాపికలంటే నాకు చాలా
ఇష్టం.
120 నీ మీదున్న భయం వల్ల నా శరీరం
వణుకుతుంది;
నీ తీర్పులకు నేను భయపడుతున్నాను.

ע [అయిన్]

121 నేను నీతిన్యాయాలు జరిగించాను.
నన్ను బాధించేవాళ్లకు నన్ను విడిచి
పెట్టకు!
122 నీ సేవకునికి సహాయం చేస్తానని
హామీ ఇవ్వు;
అహంకారులు నన్ను బాధించనివ్వకు.
123 నీ రక్షణ కోసం, నీతిగల
నీ వాగ్దానం* కోసం
ఎదురుచూసీ చూసీ[g] నా కళ్లు
క్షీణించిపోయాయి.[h]
124 నీ సేవకుని మీద నీ విశ్వసనీయ ప్రేమ
చూపించు,[i]
నీ నియమాలు నాకు బోధించు.[j]
125 నేను నీ సేవకుణ్ణి; నీ జ్ఞాపికల్ని
తెలుసుకునేలా
నాకు అవగాహన ఇవ్వు.[k]
126 యెహోవా చర్య తీసుకునే సమయం
వచ్చేసింది,[l]

119:105, 116, 123 *లేదా “మాట.” 119:109 *లేదా “నా ప్రాణం ఎప్పుడూ నా అరచేతిలో ఉంది.” 119:111 *లేదా “శాశ్వతమైన వారసత్వ ఆస్తిగా.” 119:113 *లేదా “విభాగిత.” 119:114 *లేదా “కోసం నేను ఎదురుచూస్తున్నాను.”

119:116 #లేదా “అవమానాలపాలు కానివ్వకు.”

119వ అధ్యా.
a కీర్త 43:3; సామె 6:23; రోమా 15:4; 2తి 3:16, 17; 2పే 1:19
b కీర్త 34:19
c కీర్త 119:88; కీర్త 143:11
d కీర్త 50:23; హోషే 14:2; హెబ్రీ 13:15
e యెష 48:17
f కీర్త 19:8; కీర్త 119:129; యిర్మీ 15:16
g 1రా 18:21; ప్రక 3:16
h కీర్త 40:8; కీర్త 119:97
i కీర్త 32:7; కీర్త 91:2
j కీర్త 130:5
k కీర్త 26:5

2వ వరుస
a యెష 41:10
b కీర్త 25:2; రోమా 10:11
c యెష 41:13
d యెహో 1:8; కీర్త 119:48
e 1ది 28:9; కీర్త 95:10
f సామె 2:22; సామె 25:4, 5; యెహె 22:18
g కీర్త 119:81
h కీర్త 69:3; కీర్త 143:7
i కీర్త 69:16
j కీర్త 143:10
k కీర్త 119:34; 2తి 2:7; యాకో 1:5
l కీర్త 9:19; యిర్మీ 18:23

ఎందుకంటే వాళ్లు నీ ధర్మశాస్త్రాన్ని
మీరారు.
127 అందుకే బంగారం కన్నా, మేలిమి*
బంగారం కన్నా
నీ ఆజ్ఞలంటే నాకు ఎక్కువ ఇష్టం.[a]
128 కాబట్టి నీ ప్రతీ ఉపదేశాన్ని* నేను సరైన
దని ఎంచుతాను;[b]
ప్రతీ తప్పుడు మార్గం నాకు అసహ్యం.[c]

פ [పే]

129 నీ జ్ఞాపికలు అద్భుతమైనవి.
అందుకే నేను* వాటిని పాటిస్తాను.
130 నీ మాటలు వెల్లడైనప్పుడు వెలుగు
వస్తుంది,[d]
అవి అనుభవంలేని వాళ్లకు అవగాహన
ఇస్తాయి.[e]
131 నీ ఆజ్ఞల కోసం తపిస్తూ
నేను పెద్దగా నోరు తెరిచి రొప్పు
తున్నాను.[f]
132 నీ పేరును ప్రేమించేవాళ్ల విషయంలో
నీ తీర్పును అనుసరిస్తూ[g]
నువ్వు నా వైపు తిరుగు, నా మీద దయ
చూపించు.[h]
133 నీ మాటతో నా అడుగుల్ని సురక్షితంగా
నడిపించు;*
చెడును నా మీద పైచేయి సాధించ
నివ్వకు.[i]
134 బాధించేవాళ్ల నుండి నన్ను కాపాడు,*
అప్పుడు నేను నీ ఆదేశాల్ని పాటిస్తాను.
135 నీ సేవకుని మీద నీ ముఖకాంతి ప్రకాశిం
పజేయి,[j]
నీ నియమాలు నాకు బోధించు.
136 ప్రజలు నీ ధర్మశాస్త్రాన్ని
పాటించనందువల్ల
నా కళ్లలో నుండి కన్నీళ్లు వరదలా
పారుతున్నాయి.[k]

צ [సాదె]

137 యెహోవా, నువ్వు నీతిమంతుడివి,[a]
నీ తీర్పులు న్యాయమైనవి.[b]
138 నీ జ్ఞాపికలు నీతిగలవి,
అవి పూర్తిగా నమ్మదగినవి.
139 నా ఆసక్తి నన్ను దహించేస్తోంది,[c]
ఎందుకంటే నా శత్రువులు నీ మాటల్ని
మర్చిపోయారు.
140 నీ మాటలు చాలా స్వచ్ఛమైనవి,[d]
నీ సేవకుడు వాటిని ప్రేమిస్తున్నాడు.[e]
141 నేను అల్పుణ్ణి, నన్ను నీచంగా
చూస్తున్నారు;[f]
అయినా నేను నీ ఆదేశాల్ని
మర్చిపోలేదు.
142 నీ నీతి ఎప్పటికీ ఉంటుంది,[g]
నీ ధర్మశాస్త్రం సత్యం.[h]
143 కష్టాలు, ఇబ్బందులు వచ్చినా
నేను నీ ఆజ్ఞల్ని ప్రేమిస్తూనే ఉంటాను.
144 నీ జ్ఞాపికలు ఎప్పటికీ నీతిగలవే.
నేను జీవిస్తూ ఉండేలా నాకు అవగాహన
ఇవ్వు.[i]

ק [ఖొఫ్]

145 నేను హృదయపూర్వకంగా
ప్రార్థిస్తున్నాను. యెహోవా, నాకు
జవాబివ్వు.
నీ నియమాల్ని నేను పాటిస్తాను.
146 నేను నీకు మొరపెడుతున్నాను; నన్ను
రక్షించు!
నీ జ్ఞాపికల్ని నేను పాటిస్తాను.
147 సహాయం కోసం మొరపెట్టడానికి నేను
వేకువ* కన్నా ముందే నిద్రలేచాను,[j]
నీ మాటల మీదే ఆశపెట్టుకున్నాను.#
148 నీ మాటల్ని ధ్యానించగలిగేలా*
రాత్రి జాముల కన్నా ముందే నా కళ్లు
తెరుచుకుంటాయి.[k]

---

**119:127** *లేదా "శుద్ధి చేయబడిన." **119:128** *లేదా "ఆదేశాన్ని." **119:129** *లేదా "నా ప్రాణం." **119:133** *లేదా "తడబడకుండా చేయి." **119:134** *అక్ష., "విడిపించు."

**119:147** *లేదా "వేకువ సంధ్య వెలుగు." #లేదా "కోసం నేను ఎదురుచూస్తున్నాను." **119:148** *లేదా "పరిశీలించగలిగేలా."

**119వ అధ్యా.**
a కీర్త 19:9, 10; కీర్త 119:72; సామె 3:13, 14
b కీర్త 19:8
c కీర్త 119:104
d కీర్త 119:105; సామె 6:23; 2కొ 4:6; 2పే 1:19
e కీర్త 19:7; సామె 1:1, 4; 2తి 3:15
f కీర్త 42:1; 1పే 2:2
g హెబ్రీ 6:10
h 1స 1:10, 11; 2స 16:11, 12; యెష 38:9, 20
i కీర్త 19:13; రోమా 6:12
j సం 6:25; కీర్త 4:6
k యెహె 9:4; 2పే 2:7, 8

**2వ వరుస**
a ద్వితీ 32:4
b ప్రక 16:5, 7
c 2రా 10:16; కీర్త 69:9; యోహా 2:17
d కీర్త 12:6; కీర్త 119:160
e కీర్త 119:97
f కీర్త 22:6, 7
g కీర్త 36:6
h నిర్గ 34:6; కీర్త 119:160; యోహా 17:17
i కీర్త 119:34
j కీర్త 5:3; కీర్త 88:13; మార్కు 1:35
k కీర్త 63:6; లూకా 6:12

149 నీ విశ్వసనీయ ప్రేమను బట్టి నా స్వరం ఆలకించు.[a]
యెహోవా, నీ న్యాయాన్ని బట్టి నన్ను సజీవంగా ఉంచు.
150 అవమానకరమైన* ప్రవర్తనకు పాల్పడే వాళ్లు దగ్గరికి వస్తున్నారు;
నీ ధర్మశాస్త్రానికి వాళ్లు చాలా దూరంలో ఉన్నారు.
151 యెహోవా, నువ్వు నాకు దగ్గరగా ఉన్నావు,[b]
నీ ఆజ్ఞలన్నీ సత్యం.[c]
152 ఎల్లకాలం ఉండేలా నువ్వు స్థాపించిన నీ జ్ఞాపికల్ని
చాలాకాలం క్రితమే నేను నేర్చుకున్నాను.[d]

ר [రేష్]

153 నా కష్టాలు చూసి నన్ను రక్షించు,
నీ ధర్మశాస్త్రాన్ని నేను మర్చిపోలేదు.
154 నా తరఫున వాదించి నన్ను రక్షించు;[e]
నీ వాగ్దానం* ప్రకారం నన్ను సజీవంగా ఉంచు.
155 దుష్టులకు రక్షణ చాలా దూరంలో ఉంటుంది,
ఎందుకంటే వాళ్లు నీ నియమాల్ని వెతకలేదు.[f]
156 యెహోవా, నీ కరుణ గొప్పది.[g]
నీ న్యాయం ప్రకారం నన్ను సజీవంగా ఉంచు.
157 నన్ను హింసించేవాళ్లు, నా శత్రువులు చాలామంది ఉన్నారు;[h]
అయితే నేను నీ జ్ఞాపికల నుండి పక్కకు మళ్లలేదు.
158 నమ్మకద్రోహులు అంటే నాకు అసహ్యం,
వాళ్లు నీ మాటల్ని పాటించరు.[i]
159 నీ ఆదేశాల్ని నేను ఎంతగా ప్రేమిస్తున్నానో చూడు!
యెహోవా, నీ విశ్వసనీయ ప్రేమను బట్టి నన్ను సజీవంగా ఉంచు.[a]
160 నీ వాక్య సారం* సత్యం,[b]
నీతిగల నీ తీర్పులన్నీ ఎప్పటికీ నిలిచి వుంటాయి.

ש [సీన్] లేదా [షీన్]

161 ఏ కారణం లేకుండానే అధిపతులు నన్ను హింసిస్తున్నారు,[c]
అయితే నీ మాటలంటే నాకెంతో గౌరవం.[d]
162 విస్తారమైన దోపుడుసొమ్ము దొరికినవాడిలా
నేను నీ మాటల్ని బట్టి సంతోషిస్తున్నాను.[e]
163 అబద్ధం అంటే నాకు ద్వేషం, చాలా అసహ్యం.[f]
నీ ధర్మశాస్త్రం అంటే నాకు చాలా ఇష్టం.[g]
164 నీతిగల నీ తీర్పుల్ని బట్టి
రోజుకు ఏడుసార్లు నేను నిన్ను స్తుతిస్తున్నాను.
165 నీ ధర్మశాస్త్రాన్ని ప్రేమించేవాళ్లకు అపారమైన శాంతి ఉంటుంది;[h]
వాళ్లను ఏదీ తడబడేలా చేయలేదు.
166 యెహోవా, నీ రక్షణ కార్యాల కోసం నేను ఆశగా ఎదురుచూస్తున్నాను,
నీ ఆజ్ఞల్ని అనుసరిస్తున్నాను.
167 నీ జ్ఞాపికల్ని పాటిస్తున్నాను,
వాటిని ఎంతో ప్రేమిస్తున్నాను.[i]
168 నేను నీ ఆదేశాల్ని, జ్ఞాపికల్ని అనుసరిస్తున్నాను,
నేను చేసేవన్నీ నీకు తెలుసు.[j]

ת [తౌ]

169 యెహోవా, నా మొర నీ దగ్గరికి చేరాలి.[k]
నీ మాట ద్వారా నాకు అవగాహన దయచేయి.[l]
170 అనుగ్రహం కోసం నేను పెట్టే మొర నీ సన్నిధికి చేరాలి.

119:150 *లేదా "అసభ్య." 119:154 *లేదా "మాట."

119:160 *లేదా "సారాంశం."

**119వ అధ్యా.**
a కీర్త 51:1; యెష 63:7
b ద్వితీ 4:7; కీర్త 46:1; కీర్త 145:18
c కీర్త 19:9; యోహా 17:17
d కీర్త 119:144; ప్రస 3:14
e 1స 24:15
f 2రా 17:15, 18; కీర్త 73:27; సామె 15:29
g 1ది 21:13; కీర్త 86:15; యెష 55:7; 2కొ 1:3; యాకో 5:11
h కీర్త 25:19
i కీర్త 139:21

**2వ వరుస**
a కీర్త 119:40, 88; విలా 3:22
b 2స 7:28; కీర్త 12:6; యోహా 17:17
c కీర్త 119:23
d 2రా 22:19
e యిర్మీ 15:16
f కీర్త 101:7; కీర్త 119:29, 104
g కీర్త 1:2
h కీర్త 1:2, 3; సామె 3:1, 2; యెష 32:17; యెష 48:18
i కీర్త 1:2; కీర్త 40:8; రోమా 7:22
j కీర్త 139:3; సామె 5:21; సామె 15:11; హెబ్రీ 4:13
k కీర్త 18:6
l 1ది 22:12; సామె 2:3, 5

నువ్వు వాగ్దానం చేసినట్టే* నన్ను
రక్షించు.
171 నా పెదాల నుండి స్తుతులు పొంగి
పొర్లాలి,[a]
ఎందుకంటే నువ్వు నీ నియమాల్ని నాకు
బోధిస్తున్నావు.
172 నా నాలుక నీ మాటల గురించి
పాడాలి,[b]
నీ ఆజ్ఞలన్నీ నీతిగలవి.
173 నీ చెయ్యి నాకు సహాయం చేయడానికి
సిద్ధంగా ఉండాలి,[c]
ఎందుకంటే నీ ఆదేశాలు పాటించాలని
నేను కోరుకున్నాను.[d]
174 యెహోవా, నీ రక్షణ కోసం నేను
తపిస్తున్నాను,
నీ ధర్మశాస్త్రం అంటే నాకు
చాలా ఇష్టం.[e]
175 నేను నిన్ను స్తుతించేలా నన్ను సజీవంగా
ఉంచు;[f]
నీ తీర్పులు నాకు సహాయం చేయాలి.
176 నేను తప్పిపోయిన గొర్రెలా దారితప్పి
తిరిగాను.[g] నీ సేవకుడి కోసం
వెతుకు,
ఎందుకంటే నేను నీ ఆజ్ఞల్ని
మర్చిపోలేదు.[h]

యాత్ర కీర్తన.*

# 120

కష్టాల్లో ఉన్నప్పుడు నేను
యెహోవాకు మొరపెట్టాను,
ఆయన నాకు జవాబిచ్చాడు.[i]
2 యెహోవా, అబద్ధాలాడే పెదాల నుండి,
మోసం చేసే నాలుక నుండి నన్ను
కాపాడు.
3 మోసం చేసే నాలుకా, ఆయన నిన్ను ఏం
చేస్తాడు?
నిన్ను ఎలా శిక్షిస్తాడు?[j]
4 యోధుని పదునైన బాణాలతో,[k]
తంగేడు నిప్పులతో[l] ఆయన నిన్ను
శిక్షిస్తాడు.

5 అయ్యో నాకు శ్రమ, ఎందుకంటే
నేను మెషెకులో[a] పరదేశిగా
జీవించాను!
కేదారు[b] డేరాల మధ్య నివసిస్తున్నాను.
6 శాంతిని ద్వేషించేవాళ్లతో
నేను చాలా ఎక్కువకాలంగా నివసి
స్తున్నాను.[c]
7 నేను శాంతిని కోరుకుంటున్నాను, కానీ
నేను ఏం మాట్లాడినా
వాళ్లు యుద్ధానికి సిద్ధమౌతున్నారు.

యాత్ర కీర్తన.

# 121

నేను పర్వతాల[d] వైపు తల ఎత్తి
చూస్తున్నాను.
నాకు ఎక్కడి నుండి సహాయం
వస్తుంది?
2 భూమ్యాకాశాల్ని చేసిన
యెహోవా నుండే నాకు సహాయం
వస్తుంది.[e]
3 ఆయన నీ పాదాన్ని ఎప్పుడూ
జారనివ్వడు.*[f]
నిన్ను కాపాడుతున్న దేవుడు అస్సలు
కునకడు.
4 ఇశ్రాయేలును కాపాడుతున్న దేవుడు
అస్సలు కునకడు, నిద్రపోడు.[g]
5 యెహోవాయే నిన్ను కాపాడుతున్నాడు.
యెహోవా నీ కుడిపక్కన[h] సంరక్షించే
నీడలా ఉన్నాడు.[i]
6 పగలు ఎండ* దెబ్బ గానీ,
రాత్రి వెన్నెల# దెబ్బ గానీ నీకు తగలదు.[j]
7 యెహోవా నీకు ఏ హానీ జరగకుండా
కాపాడతాడు.[k]
ఆయన నీ ప్రాణాన్ని కాపాడతాడు.[l]
8 ఇప్పటినుండి సదాకాలం
నీ రాకపోకలన్నిట్లో* యెహోవా నిన్ను
కాపాడతాడు.

119:170 *లేదా "మాటిచ్చినట్టే." 120:పైవిలాసం *పదకోశం చూడండి.

121:3 *లేదా "తడబడనివ్వడు." 121:6 *అక్ష., "సూర్యుడి." #అక్ష., "చంద్రుడి." 121:8 *లేదా "నువ్వు చేసే ప్రతీపనిలో."

**119వ అధ్యా.**
a కీర్త 71:17 కీర్త 145:7
b కీర్త 40:9
c కీర్త 60:5
d ద్వితీ 30:19 యెహో 24:15, 22
e కీర్త 1:2
f కీర్త 9:13, 14 యెష 38:19
g కీర్త 95:7 లూకా 15:4 1పే 2:25
h ప్రస 12:13

**120వ అధ్యా.**
i కీర్త 50:15 యోనా 2:1, 2
j సామె 12:22
k కీర్త 7:13
l కీర్త 140:10

**2వ వరుస**
a ఆది 10:2
b యిర్మీ 49:28
c కీర్త 57:4

**121వ అధ్యా.**
d కీర్త 125:2
e కీర్త 46:1 యెష 41:13 యిర్మీ 20:11 హెబ్రీ 13:6
f కీర్త 91:11, 12 సామె 3:26
g యెష 27:3 యెష 40:28
h కీర్త 16:8 కీర్త 109:31
i కీర్త 91:1 యెష 25:4
j కీర్త 91:5, 6 యెష 49:10 ప్రక 7:16
k కీర్త 91:10 సామె 12:21
l కీర్త 97:10 కీర్త 145:20

యాత్ర కీర్తన. దావీదుది.

**122** “యెహోవా మందిరానికి
వెళ్దాం” అని
ప్రజలు నాతో అన్నప్పుడు నేను
సంతోషించాను.[a]
2 యెరూషలేమా, ఇప్పుడు
మా పాదాలు నీ గుమ్మాల లోపల
ఉన్నాయి.[b]
3 యెరూషలేము ఒక్కటిగా జత
చేయబడిన
నగరంలా కట్టబడింది.[c]
4 ఇశ్రాయేలుకు ఇవ్వబడిన జ్ఞాపిక
ప్రకారం
యెహోవా పేరుకు కృతజ్ఞతలు
చెల్లించడానికి
ఇశ్రాయేలు గోత్రాలు,
యెహోవా* గోత్రాలు అక్కడికి ఎక్కి
వెళ్లాయి.[d]
5 ఎందుకంటే న్యాయపీఠాలు, దావీదు
వంశస్థుల సింహాసనాలు
అక్కడ స్థాపించబడ్డాయి.[e]
6 యెరూషలేము శాంతి కోసం ప్రార్థించండి.[f]
నగరమా, నిన్ను ప్రేమించేవాళ్లు
సురక్షితంగా ఉంటారు.
7 నీ కోట గోడల్లో శాంతి,
నీ పటిష్ఠమైన బురుజుల్లో భద్రత ఇలాగే
ఉండిపోవాలి.
8 నా సహోదరుల కోసం, నా సహవాసుల
కోసం,
“నీలో శాంతి ఉండాలి” అంటాను.
9 మా దేవుడైన యెహోవా
మందిరం కోసం[g]
నువ్వు వర్ధిల్లాలని ప్రార్థిస్తాను.

యాత్ర కీర్తన.

**123** పరలోకంలో సింహాసనం మీద
కూర్చున్న దేవా,
నేను నీ వైపే తల ఎత్తి చూస్తున్నాను.[h]
2 దాసుల కళ్లు యజమాని చేతి వైపు
చూసినట్టు,
దాసురాలి కళ్లు యజమానురాలి చేతి
వైపు చూసినట్టు
మా దేవుడైన యెహోవా మా మీద దయ
చూపించే వరకు
మా కళ్లు ఆయన వైపు చూస్తున్నాయి.[a]
3 యెహోవా, మా మీద దయ చూపించు,
మా మీద దయ చూపించు,
ఎందుకంటే మేము పడాల్సినన్ని అవమా
నాలు పడ్డాం.[b]
4 నిశ్చింతగా ఉన్నవాళ్లు* మమ్మల్ని ఎంతో
ఎగతాళి చేశారు,
అహంకారులు మమ్మల్ని చాలా నీచంగా
చూశారు.

యాత్ర కీర్తన. దావీదుది.

**124** “యెహోవా మనతో పాటు
లేకపోయుంటే,”[c]
అప్పుడు ఇశ్రాయేలు ఇలా అనాలి:
2 “యెహోవా మనతో పాటు లేకపో
యుంటే,[d]
మనుషులు మన మీద దాడి చేయడానికి
లేచినప్పుడు,[e]
3 వాళ్ల కోపాగ్ని మనమీద రగులుకు
న్నప్పుడు[f]
వాళ్లు మనల్ని ప్రాణాలతోనే
మింగేసేవాళ్లు.[g]
4 అప్పుడు నీళ్లు మనల్ని కొట్టుకొని
పోయేవి,
నీటిప్రవాహం మన మీద పొంగిపొర్లేది.[h]
5 ఉప్పొంగే నీళ్లు మనల్ని ముంచేసేవి.
6 యెహోవా స్తుతించబడాలి,
ఆయన మనల్ని వాళ్లకు ఎరగా అప్పగిం
చలేదు.
7 మనం వేటగాడి ఉచ్చు నుండి
తప్పించుకున్న పక్షిలా ఉన్నాం;[i]
ఉచ్చు తెగిపోయింది,
మనం పారిపోయాం.[j]

---

122:4 *అక్ష., “యా.” ఇది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం.

123:4 *లేదా “తమ మీద తమకు ఎక్కువ నమ్మకం ఉన్నవాళ్లు.”

---

**122వ అధ్యా.**

a 2స 6:15; కీర్త 27:4; కీర్త 42:4; కీర్త 84:10
b 2ది 6:6; కీర్త 84:7; కీర్త 100:4
c 2స 5:9
d నిర్గ 23:17; ద్వితీ 12:5, 6
e ద్వితీ 17:8, 9; 2స 7:16; 1రా 10:18; 1ది 29:23; 2ది 19:8
f కీర్త 51:18
g 1ది 29:3; కీర్త 26:8; కీర్త 69:9

**123వ అధ్యా.**

h కీర్త 25:15; కీర్త 121:1

**2వ వరుస**

a కీర్త 119:82; కీర్త 130:6; విలా 3:25; మీకా 7:7
b నెహె 4:4; కీర్త 44:13

**124వ అధ్యా.**

c కీర్త 46:7; రోమా 8:31; హెబ్రీ 13:6
d కీర్త 54:4; కీర్త 118:6
e కీర్త 3:1; కీర్త 22:16
f కీర్త 56:1
g కీర్త 27:2
h కీర్త 18:4
i 1స 23:26-28; 2స 17:21, 22
j కీర్త 25:15; కీర్త 91:3

8 భూమ్యాకాశాల్ని చేసిన, యెహోవా అనే
పేరున్న
దేవుని నుండే మనకు సహాయం దొరుకు
తుంది.”[a]

యాత్ర కీర్తన.

**125** యెహోవా మీద నమ్మకం
పెట్టుకునేవాళ్లు,
కదల్చబడకుండా ఎప్పటికీ నిలిచివుండే
సీయోను పర్వతంలా ఉన్నారు.[b]
2 యెరూషలేము చుట్టూ పర్వతాలు
ఉన్నట్టు,[c]
యెహోవా తన ప్రజల చుట్టూ
ఉంటాడు;[d]
ఇప్పటినుండి సదాకాలం అలా ఉంటాడు.
3 నీతిమంతులకు కేటాయించిన భూమిలో
దుష్టుల రాజదండం నిలవదు,
లేకపోతే, నీతిమంతులు తప్పు చేయడం
మొదలుపెడతారు.[e]
4 యెహోవా, మంచివాళ్లకు,
హృదయంలో నిజాయితీ ఉన్నవాళ్లకు
మంచి చేయి.[f]
5 వంకర మార్గాల్లోకి మళ్లే
వాళ్లను యెహోవా
తప్పుచేసే వాళ్లతో పాటు నాశనం
చేస్తాడు.[g]
ఇశ్రాయేలు మీద శాంతి ఉండాలి.

యాత్ర కీర్తన.

**126** చెరలో ఉన్న సీయోను ప్రజల్ని
యెహోవా తిరిగి సమకూర్చి
నప్పుడు,[h]
మనం కల కంటున్నామని అనుకున్నాం.
2 అప్పుడు మన నోటి నిండా నవ్వులు,
మన నాలుక మీద ఆనంద ధ్వనులు
ఉన్నాయి.[i]
అప్పుడు వేరే దేశాల ప్రజలు,
“యెహోవా వాళ్ల కోసం గొప్ప పనులు
చేశాడు” అని చెప్పుకున్నారు.[j]
3 యెహోవా మన కోసం గొప్ప పనులు
చేశాడు,[k]

**124వ అధ్యా.**
a సామె 18:10

**125వ అధ్యా.**
b 1రా 8:12, 13
కీర్త 48:2
కీర్త 132:13, 14
c 1రా 11:7
అపొ 1:12
d కీర్త 34:7
యెష 31:5
జెక 2:4, 5
e ప్రస 7:7
f కీర్త 36:10
కీర్త 51:18
g 1ది 10:13
కీర్త 53:5

**126వ అధ్యా.**
h ఎజ్రా 1:2, 3
కీర్త 85:1
i ఎజ్రా 3:11
కీర్త 106:47
యెష 49:13
యిర్మీ 31:12
j యెహో 2:9, 10
నెహె 6:15, 16
k ఎజ్రా 7:27, 28
యెష 11:11

**2వ వరుస**
a కీర్త 30:5
యెష 9:3
యెష 61:1-3

**127వ అధ్యా.**
b సామె 3:6
సామె 10:22
c యెష 27:3
d కీర్త 3:5
ప్రస 5:12
e ఆది 33:4, 5
ఆది 48:3, 4
1స 2:21
f ఆది 41:51, 52
యోబు 42:12, 13
కీర్త 128:3
g సామె 17:6
h ఆది 50:23

మనం చాలా సంతోషంగా
ఉన్నాం.
4 యెహోవా, నెగెబులోని* వాగుల్లా
బందీలుగా ఉన్న మమ్మల్ని తిరిగి
సమకూర్చు.#
5 ఏడుస్తూ విత్తనాలు చల్లేవాళ్లు
సంతోషంతో కేకలు వేస్తూ పంట కోస్తారు.
6 ఏడుస్తూ, విత్తనాల సంచితో
పొలంలోకి వెళ్లే వ్యక్తి
సంతోషంగా కేకలు వేస్తూ,
ధాన్యపు పనలతో* తిరిగొస్తాడు.[a]

యాత్ర కీర్తన. సొలొమోనుది.

**127** యెహోవా ఇల్లు కట్టించకపోతే,
దాన్ని కట్టేవాళ్ల ప్రయాస
వృథా.[b]
యెహోవా నగరాన్ని కాపాడకపోతే,[c]
దాని కాపలావాళ్లు మెలకువగా ఉండడం
వృథా.
2 మీరు పెందలకడ లేచి,
చాలా రాత్రి వరకు మెలకువగా ఉండి
ఆహారం కోసం కష్టపడడం వృథా;
ఎందుకంటే, ఆయన తాను ప్రేమించే
వాళ్లకు
కావాల్సిన వాటిని, అలాగే మంచి నిద్రను
కూడా ఇస్తున్నాడు.[d]
3 పిల్లలు* యెహోవా ఇచ్చే ఆస్తి;[e]
గర్భఫలం ఆయనిచ్చే బహుమతి.[f]
4 యౌవనకాలంలో పుట్టే కుమారులు
బలవంతుడి చేతిలో బాణాల
లాంటివాళ్లు.[g]
5 వాటితో తన అంబులపొదిని నింపుకునే
వాళ్లు ధన్యులు.*[h]
వాళ్లు సిగ్గుపడరు,
ఎందుకంటే, వాళ్ల కుమారులు
నగర ద్వారం దగ్గర శత్రువులకు
జవాబిస్తారు.

---

**126:4** *లేదా “దక్షిణంలోని.” #లేదా “పునరుద్ధరించు.” **126:6** *లేదా “ధాన్యపు వెన్నుల కట్టలతో.” **127:3** *అక్ష., “కుమారులు.” **127:5** *లేదా “సంతోషంగా ఉంటారు.”

యాత్ర కీర్తన.

**128** యెహోవాకు భయపడుతూ
ఆయన మార్గాల్లో నడిచే
వాళ్లంతా ధన్యులు.*[a]
2 నువ్వు నీ కష్టార్జితాన్ని తింటావు.
సంతోషంగా ఉంటూ వర్ధిల్లుతావు.[b]
3 నీ ఇంట్లో నీ భార్య ఫలించే ద్రాక్షతీగలా
ఉంటుంది;[c]
నీ భోజనం బల్ల చుట్టూ నీ పిల్లలు ఒలీవ
మొక్కల్లా ఉంటారు.
4 యెహోవాకు భయపడే వ్యక్తి
ఈ విధంగా దీవించబడతాడు.[d]
5 యెహోవా సీయోనులో నుండి నిన్ను
దీవిస్తాడు.
నువ్వు బ్రతికినన్ని రోజులు యెరూష
లేము వర్ధిల్లడం నువ్వు చూడాలి,[e]
6 నీ కుమారుల కుమారుల్ని నువ్వు
చూడాలి.
ఇశ్రాయేలు మీద శాంతి ఉండాలి.

యాత్ర కీర్తన.

**129** "చిన్నప్పటి నుండి వాళ్లు నా
మీద దాడి చేస్తూ వచ్చారు,"[f]
అప్పుడు ఇశ్రాయేలు ఇలా అనాలి:
2 "చిన్నప్పటి నుండి వాళ్లు నా మీద దాడి
చేస్తూ వచ్చారు,[g]
కానీ వాళ్లు నా మీద గెలవలేదు.[h]
3 పొలాన్ని దున్నినట్టు వాళ్లు నా వీపును
దున్నారు;[i]
ఆ చాళ్లు పొడుగ్గా ఉన్నాయి."
4 అయితే యెహోవా నీతిమంతుడు;[j]
దుష్టుల తాళ్లను ఆయన తెంపేశాడు.[k]
5 సీయోనును ద్వేషించేవాళ్లంతా
సిగ్గుపడి అవమానంతో వెనక్కి
వెళ్లిపోతారు.[l]
6 వాళ్లు, ఇంటి పైకప్పు మీదుండే గడ్డిలా
తయారౌతారు;
దాన్ని పెరికివేయక ముందే అది
వాడిపోతుంది,
7 కోసేవాడి గుప్పిలి గానీ
పనల్ని* కూర్చేవాడి ఒడి గానీ దానితో
నిండదు.
8 దారిన పోయేవాళ్లు,
"యెహోవా దీవెన నీ మీద ఉండాలి;
యెహోవా పేరున నిన్ను దీవిస్తున్నాం"
అని అనరు.

యాత్ర కీర్తన.

**130** యెహోవా, తీవ్రమైన నిరాశలో
ఉండి నీకు ప్రార్థిస్తున్నాను.[a]
2 యెహోవా, నా స్వరం విను.
సహాయం కోసం నేను పెట్టే మొరల్ని
నువ్వు ఆలకించాలి.
3 యెహోవా,* నువ్వు తప్పుల్ని గమనిస్తూ
ఉంటే,#
యెహోవా, ఎవరు నిలవగలరు?△[b]
4 అయితే, ప్రజలు నీ మీద భయభక్తులు
చూపించేలా,[c]
నీ దగ్గర నిజమైన క్షమాపణ దొరుకు
తుంది.[d]
5 నేను యెహోవా మీద ఆశపెట్టుకుం
టున్నాను, నా ప్రాణం ఆయన మీద
ఆశపెట్టుకుంటోంది;
ఆయన మాట కోసం నేను ఎదురు
చూస్తున్నాను.
6 ఉదయం కోసం ఎదురుచూసే కావలి
వాడి కన్నా,[e]
అవును, ఉదయం కోసం ఎదురుచూసే
కావలివాడి కన్నా ఆత్రంగా
నా ప్రాణం యెహోవా కోసం ఎదురు
చూస్తోంది.[f]
7 ఇశ్రాయేలు యెహోవా కోసం ఎదురు
చూస్తూ ఉండాలి,
ఎందుకంటే యెహోవా విశ్వసనీయ ప్రేమ
చూపిస్తాడు.[g]
ఆయనకున్న విడిపించే శక్తి గొప్పది.

128:1 *లేదా "సంతోషంగా ఉంటారు."

129:7 *లేదా "ధాన్యపు వెన్నుల కట్టల్ని." 130:3 *అక్ష., "యా." ఇది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం. #లేదా "లెక్క పెట్టుకుంటూ వెళ్తే." △లేదా "నిర్దోషిగా ఎంచబడతారు?"

**128వ అధ్యా.**
a కీర్త 112:1
కీర్త 119:1
మీకా 6:8
హెబ్రీ 5:7
b ప్రస 5:18
యెష 65:22
c నిర్గ 23:26
కీర్త 127:3
d కీర్త 127:4, 5
e కీర్త 122:6
యెష 33:20

**129వ అధ్యా.**
f నిర్గ 5:6, 9
g విలా 1:3
h కీర్త 118:13
కీర్త 125:3
i కీర్త 66:12
యెష 51:23
j ఎజ్రా 9:15
నెహె 9:33
k కీర్త 124:7
l నెహె 4:4
నెహె 6:15, 16
ఎస్తే 6:13
ఎస్తే 9:5
కీర్త 137:7
జెక 12:3

**2వ వరుస**

**130వ అధ్యా.**
a విలా 3:55
యోనా 2:1, 2
b కీర్త 38:4
కీర్త 103:14
కీర్త 143:1, 2
యెష 55:7
దాని 9:18
రోమా 3:20
తీతు 3:5
c యిర్మీ 33:8, 9
d నిర్గ 34:6, 7
కీర్త 25:11
e కీర్త 119:147
f మీకా 7:7
g కీర్త 86:5

8 ఆయన ఇశ్రాయేలు ప్రజల్ని వాళ్ల తప్పు
లన్నిటి నుండి విడిపిస్తాడు.

యాత్ర కీర్తన. దావీదుది.

**131** యెహోవా, నా హృదయానికి
పొగరెక్కలేదు,
నా కళ్లు నెత్తికెక్కలేదు;[a]
గొప్పగొప్ప వాటి కోసం,
నా శక్తికి మించిన వాటి కోసం నేను
పాకులాడలేదు.[b]
2 బదులుగా, పాలు మానేసిన బిడ్డ తల్లి
దగ్గర నిశ్చింతగా ఉన్నట్టు
నా ప్రాణాన్ని* నేను సముదాయించి
ఊరుకోబెట్టాను;[c]
పాలు మానేసిన పిల్లాడిలా నేను
సంతృప్తిగా ఉన్నాను.
3 ఇప్పటినుండి సదాకాలం
ఇశ్రాయేలు యెహోవా కోసం ఎదురు
చూడాలి.[d]

యాత్ర కీర్తన.

**132** యెహోవా, దావీదునూ
అతను పడిన బాధలన్నిటినీ[e]
గుర్తుచేసుకో;
2 అతను యెహోవాకు చేసిన ప్రమాణాన్ని,
యాకోబు శక్తిమంతునికి అతను చేసు
కున్న మొక్కుబడిని[f] గుర్తుచేసుకో.
అతనిలా అన్నాడు:
3 “నేను నా డేరాలోకి, నా ఇంట్లోకి[g]
వెళ్లను.
నా మంచం మీద, నా పరుపు మీద
పడుకోను;
4 నా కళ్లకు నిద్ర గానీ
నా కనురెప్పలకు కునుకు గానీ
రానివ్వను;
5 యెహోవా కోసం ఒక స్థలం,
యాకోబు శక్తిమంతుని కోసం శ్రేష్ఠమైన
నివాసం* దొరికేవరకు నేను
నిద్రపోను.”[h]

6 ఇదిగో! ఎఫ్రాతాలో[a] మేము దాని
గురించి విన్నాం;
అడవి ప్రాంతంలో దాన్ని కనుగొన్నాం.[b]
7 రండి, మనం ఆయన నివాసంలోకి*
వెళ్దాం;[c]
ఆయన పాదపీఠం దగ్గర వంగి
నమస్కారం చేద్దాం.[d]
8 యెహోవా, లేచి, నీ బలానికి సూచనగా
ఉన్న మందసంతో* పాటు
నీ విశ్రాంతి స్థలంలోకి ప్రవేశించు.[e]
9 నీ యాజకులు నీతిని వస్త్రంలా ధరించు
కోవాలి,
నీ విశ్వసనీయులు సంతోషంతో కేకలు
వేయాలి.
10 నీ సేవకుడైన దావీదు కోసం
నీ అభిషిక్తుణ్ణి[f] తిరస్కరించకు.
11 యెహోవా దావీదుతో ప్రమాణం చేశాడు;
ఆయన తన మాటను వెనక్కి తీసుకోడు,
ఆయనిలా అన్నాడు:
“నీ సంతానంలో* ఒకర్ని
నీ సింహాసనం మీద కూర్చోబెడతాను.[g]
12 నీ కుమారులు నా ఒప్పందానికి కట్టుబడి
ఉంటే,
నేను వాళ్లకు బోధించిన నా జ్ఞాపికల్ని
పాటిస్తే,[h]
వాళ్ల వంశస్థులు కూడా
ఎప్పటికీ నీ సింహాసనం మీద
కూర్చుంటారు.”[i]
13 ఎందుకంటే యెహోవా సీయోనును
ఎంచుకున్నాడు;[j]
ఆయన తన నివాస స్థలంగా దాన్ని
కోరుకున్నాడు,[k] ఆయనిలా అన్నాడు:
14 “ఎప్పటికీ ఇదే నా విశ్రాంతి స్థలం;
ఇక్కడే నేను నివసిస్తాను,[l] ఎందుకంటే
అది నా కోరిక.
15 నేను దాన్ని ఆహారంతో దీవిస్తాను;

---

**131:2** *పదకోశం చూడండి. **132:5** *లేదా “ఘన
మైన గుడారం.”

**132:7** *లేదా “ఆయన ఘనమైన గుడారంలోకి.”
**132:8** *లేదా “పెద్దపెట్టెతో.” **132:11** *లేదా
“గర్భఫలంలో.”

---

**131వ అధ్యా.**
a కీర్త 138:6
b 1స 18:23
c 1స 30:6
కీర్త 62:1
యెష 30:15
d కీర్త 130:7
మీకా 7:7

**132వ అధ్యా.**
e 1స 20:1
f 2స 7:2, 3
g 2స 5:11
h 2స 7:2
1రా 8:17
1ది 15:3, 12
అపొ 7:45, 46

**2వ వరుస**
a 1స 17:12
b 1స 7:1
1ది 13:6
c కీర్త 43:3
d 1ది 28:2
కీర్త 5:7
e సం 10:35
2స 6:17
2ది 6:41, 42
f 1రా 15:4
2రా 19:34
g 1రా 8:25
కీర్త 89:3, 4
కీర్త 89:20, 36
యెష 9:7
యిర్మీ 33:20,
21
మత్త 9:27
లూకా 1:69
అపొ 2:30, 31
అపొ 13:22,
23
h 1ది 29:19
i 2స 7:12, 16
1ది 17:11, 12
కీర్త 89:20, 29
j కీర్త 48:2, 3
కీర్త 78:68
హెబ్రీ 12:22
k కీర్త 87:2
l కీర్త 46:5
యెష 24:23

దానిలోని పేదవాళ్లను రొట్టెతో తృప్తి
పరుస్తాను.[a]
16 దాని యాజకులకు రక్షణను వస్త్రంలా
తొడుగుతాను,[b]
దానిలోని విశ్వసనీయులు సంతోషంతో
కేకలు వేస్తారు.
17 అక్కడ నేను దావీదు కొమ్మును*
హెచ్చిస్తాను.
నా అభిషిక్తుని కోసం నేనొక దీపాన్ని
సిద్ధం చేశాను.[c]
18 నేను అతని శత్రువుల్ని సిగ్గుతో
కప్పేస్తాను,
అయితే అతని తల మీదున్న కిరీటం
వర్ధిల్లుతుంది."[d]

యాత్ర కీర్తన. దావీదుది.

133 చూడండి! సహోదరులు
ఐక్యంగా కలిసిమెలిసి
జీవించడం
ఎంత మంచిది! ఎంత మనోహరమైనది![e]
2 అది, తలమీద పోయబడి[f]
గడ్డం మీదుగా,
అంటే అహరోను గడ్డం మీదుగా[g]
అతని వస్త్రాల మెడపట్టీ* మీదికి
కారే శ్రేష్ఠమైన తైలంలా ఉంటుంది.
3 అది సీయోను పర్వతాల[h] మీదికి
దిగివచ్చే
హెర్మోను[i] మంచులా ఉంటుంది.
అక్కడ తన దీవెన, అంటే శాశ్వత
జీవితం ఉండాలని
యెహోవా ఆజ్ఞాపించాడు.

యాత్ర కీర్తన.

134 యెహోవా సేవకులారా,
రాత్రివేళ యెహోవా మందిరంలో
నిలబడే ఆయన
సేవకులారా,[j]
మీరంతా యెహోవాను స్తుతించండి.[k]
2 పవిత్రతతో* మీ చేతులెత్తి[l]
యెహోవాను స్తుతించండి.
3 భూమ్యాకాశాల్ని చేసిన యెహోవా
సీయోనులో నుండి నిన్ను దీవించాలి.

135 యెహోవాను* స్తుతించండి![#]
యెహోవా పేరును స్తుతించండి;
యెహోవా సేవకులారా, ఆయనకు
స్తుతులు చెల్లించండి,[a]
2 యెహోవా మందిరంలో,
మన దేవుని మందిర ప్రాంగణాల్లో
నిలబడి ఉన్న మీరంతా, ఆయన్ని
స్తుతించండి.[b]
3 యెహోవాను* స్తుతించండి, యెహోవా
మంచివాడు.[c]
ఆయన పేరును స్తుతిస్తూ
పాటలు పాడండి,[#] అది మనోహర
మైంది.
4 యెహోవా* యాకోబును తన కోసం
ఎంచుకున్నాడు,
ఇశ్రాయేలును తన ప్రత్యేకమైన
సొత్తుగా[#] ఎంచుకున్నాడు.[d]
5 యెహోవా గొప్పవాడని నాకు బాగా
తెలుసు;
మన ప్రభువు దేవుళ్లందరి కన్నా
గొప్పవాడు.[e]
6 ఆకాశంలో, భూమ్మీద; సముద్రాల్లో, వాటి
లోతైన స్థలాలన్నిటిలో
యెహోవా తనకు చేయాలనిపించిన
ప్రతీది చేస్తాడు.[f]
7 ఆయన భూమి అంచుల నుండి
మేఘాలు* పైకిలేచేలా చేస్తాడు;
వర్షం కోసం మెరుపుల్ని[#] చేస్తాడు;
తన గోదాముల్లో నుండి గాలిని
రప్పిస్తాడు.[g]
8 ఆయన ఐగుప్తులోని మనుషుల,
పశువుల
మొదటి సంతానాన్ని చంపేశాడు.[h]

**132వ అధ్యా.**
a కీర్త 22:26, కీర్త 147:12, 14
b కీర్త 149:4
c 1రా 11:36, 1రా 15:4
d కీర్త 2:6, కీర్త 72:8, యెష 9:6, ప్రక 11:15

**133వ అధ్యా.**
e ఆది 13:8, యోహా 13:35, కొలొ 3:14, హెబ్రీ 13:1
f సామె 27:9
g నిర్గ 29:4, 7
h కీర్త 125:2
i ద్వితీ 3:8, 9, 1ది 5:23

**134వ అధ్యా.**
j 1ది 9:33, 1ది 23:27, 30, లూకా 2:37, ప్రక 7:15
k ప్రక 19:5
l కీర్త 28:2, కీర్త 141:2

**2వ వరుస**

**135వ అధ్యా.**
a ప్రక 19:5
b కీర్త 96:8, కీర్త 116:19
c కీర్త 119:68, మత్త 19:17
d నిర్గ 19:5, ద్వితీ 7:6
e ద్వితీ 10:17, కీర్త 97:9
f కీర్త 115:3, యెష 46:10
g నిర్గ 14:21, సం 11:31, యిర్మీ 10:13, యిర్మీ 51:16, యోనా 1:4
h నిర్గ 12:12, 29

**132:17** *లేదా "బలాన్ని." **133:2** *లేదా "గల్లా; కాలర్." **134:2** *లేదా "పవిత్రమైన స్థలంలో" అయ్యుంటుంది.

**135:1, 3, 4** *అక్ష., "యా." ఇది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం. **135:1** #లేదా "హల్లెలూయా!" **135:3** #లేదా "సంగీతం వాయించండి." **135:4** #లేదా "విలువైన సంపదగా." **135:7** *లేదా "ఆవిర్లు." #లేదా "ప్రవాహ ద్వారాల్ని" అయ్యుంటుంది.

9 ఐగుప్తూ, ఆయన నీ మధ్య ఫరోకు,
అతని సేవకులందరికీ వ్యతిరేకంగా[a]
సూచనలు, అద్భుతాలు చేశాడు.[b]
10 ఆయన చాలా దేశాల్ని నాశనం చేశాడు,
బలమైన రాజుల్ని చంపాడు.[c]
11 అమోరీయుల రాజైన సీహోనును,
బాషాను రాజైన ఓగును ఆయన
చంపాడు,[d]
కనాను రాజ్యాలన్నిటినీ నాశనం చేశాడు.
12 వాళ్ల దేశాన్ని స్వాస్థ్యంగా,
తన ప్రజలైన ఇశ్రాయేలీయులకు
వారసత్వ ఆస్తిగా ఇచ్చాడు.
13 యెహోవా, నీ పేరు ఎప్పటికీ నిలిచి
వుంటుంది.
యెహోవా, నీ కీర్తి* తరతరాలు నిలిచి
వుంటుంది.[e]
14 ఎందుకంటే యెహోవా తన ప్రజల
తరఫున వాదిస్తాడు,[f]
తన సేవకుల మీద ఆయనకు కనికరం
పుడుతుంది.*
15 దేశాల విగ్రహాలు వెండిబంగారాలతో
చేసినవి,
అవి మనుషుల చేతిపనులు.[g]
16 వాటికి నోరు ఉంది, కానీ మాట్లాడలేవు;[h]
కళ్లు ఉన్నాయి, కానీ చూడలేవు;
17 చెవులు ఉన్నాయి, కానీ వినలేవు;
వాటి నోటిలో ఊపిరి లేదు.[i]
18 వాటిని తయారుచేసేవాళ్లూ, వాటిని
నమ్ముకునే వాళ్లందరూ
అచ్చం వాటిలాగే తయారౌతారు.[j]
19 ఇశ్రాయేలు ఇంటివాళ్లారా, యెహోవాను
స్తుతించండి.
అహరోను ఇంటివాళ్లారా, యెహోవాను
స్తుతించండి.
20 లేవి ఇంటివాళ్లారా, యెహోవాను
స్తుతించండి.[k]
యెహోవాకు భయపడేవాళ్లారా,
యెహోవాను స్తుతించండి.
21 యెరూషలేములో నివసించే యెహోవా[a]
సీయోనులో నుండి స్తుతించబడాలి.[b]
యెహోవాను* స్తుతించండి![c]

136 యెహోవాకు కృతజ్ఞతలు
చెల్లించండి, ఆయన
మంచివాడు;[d]
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది.[e]
2 దేవాది దేవుడికి[f] కృతజ్ఞతలు చెప్పండి,
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది.
3 ప్రభువుల ప్రభువుకు కృతజ్ఞతలు
చెప్పండి,
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది.
4 ఆయన మాత్రమే గొప్పగొప్ప అద్భుతాలు
చేస్తాడు,[g]
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది.[h]
5 ఆయన నైపుణ్యంతో* ఆకాశాన్ని
చేశాడు,[i]
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది.
6 ఆయన జలాల పైన భూమిని పరిచాడు,[j]
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది.
7 ఆయన గొప్ప జ్యోతుల్ని చేశాడు,[k]
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది,
8 పగటిని ఏలడానికి సూర్యుణ్ణి చేశాడు,[l]
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది,
9 రాత్రిని ఏలడానికి చంద్రుణ్ణి, నక్షత్రాల్ని
చేశాడు,[m]
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది.
10 ఆయన ఐగుప్తులోని మొదటి సంతా
నాన్ని చంపేశాడు,[n]

135:13 *లేదా "పేరు." అక్ష., "జ్ఞాపకార్థం."
135:14 *లేదా "ఆయన విచారపడతాడు."
135:21 *అక్ష., "యా." ఇది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం. 136:5 *లేదా "అవగాహనతో."

**135వ అధ్యా.**
a కీర్త 136:15
b నిర్గ 7:20; నిర్గ 8:6, 17; నిర్గ 9:6, 10; నిర్గ 9:23; నిర్గ 10:12, 21
c యెహో 12:7, 8
d సం 21:33-35
e నిర్గ 3:15
f నిర్గ 14:31
g కీర్త 115:4-8; అపొ 17:29; 1కొ 10:19
h హబ 2:19
i యిర్మీ 10:14
j యెష 44:9
k ద్వితీ 10:8

**2వ వరుస**
a యిర్మీ 3:17
b కీర్త 48:1; కీర్త 132:13
c ప్రక 19:6

**136వ అధ్యా.**
d లూకా 18:19
e 2ది 7:3; 2ది 20:21; కీర్త 106:1
f కీర్త 97:9; దాని 2:47
g నిర్గ 15:11; ప్రక 15:3
h కీర్త 103:17
i యోబు 38:36; సామె 3:19, 20
j ఆది 1:9; కీర్త 24:1, 2
k ఆది 1:14
l ఆది 1:16; యిర్మీ 31:35
m కీర్త 8:3
n నిర్గ 12:29

ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది.
11 వాళ్ల మధ్య నుండి ఇశ్రాయేలీయుల్ని
బయటికి తీసుకొచ్చాడు,[a]
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది,
12 తన బలమైన చేతితో,[b] చాచిన
బాహువుతో వాళ్లను
తీసుకొచ్చాడు,
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది.
13 ఆయన ఎర్రసముద్రాన్ని రెండుగా*
చీల్చాడు,[c]
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది.
14 ఇశ్రాయేలీయుల్ని దాని మధ్య నుండి
వెళ్లేలా చేశాడు,[d]
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది.
15 ఫరోను, అతని సైన్యాన్ని ఎర్రసముద్రంలో
ముంచేశాడు,[e]
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది.
16 తన ప్రజల్ని ఎడారి గుండా
నడిపించాడు,[f]
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది.
17 ఆయన గొప్పగొప్ప రాజుల్ని నాశనం
చేశాడు,[g]
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది.
18 బలమైన రాజుల్ని చంపేశాడు,
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది,
19 అమోరీయుల రాజైన సీహోనును[h]
చంపాడు,
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది,
20 బాషాను రాజైన ఓగును[a] చంపాడు,
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది.
21 వాళ్ల దేశాన్ని స్వాస్థ్యంగా ఇచ్చాడు,[b]
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది,
22 తన సేవకుడైన ఇశ్రాయేలుకు దాన్ని
వారసత్వ ఆస్తిగా ఇచ్చాడు,
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది.
23 మనం దీనస్థితిలో ఉన్నప్పుడు ఆయన
మనల్ని గుర్తుచేసుకున్నాడు,[c]
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది.[d]
24 మన శత్రువుల నుండి మనల్ని
కాపాడుతూ వచ్చాడు,[e]
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది.
25 ఆయన ప్రతీ ప్రాణికి ఆహారం
ఇస్తున్నాడు,[f]
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది.
26 పరలోక దేవుడికి కృతజ్ఞతలు చెప్పండి,
ఆయన విశ్వసనీయ ప్రేమ ఎప్పటికీ
ఉంటుంది.

**137** మనం బబులోను నదుల
పక్కన[g] కూర్చుని ఉన్నప్పుడు,
సీయోనును గుర్తుచేసుకుంటూ ఏడ్చాం.[h]
2 దాని* మధ్య ఉన్న నిరవంజి చెట్లకు
మన వీణలు# తగిలించాం.[i]
3 మనల్ని చెరపట్టినవాళ్లు అక్కడ మనల్ని
ఒక పాట పాడమని అడిగారు,[j]
మనల్ని ఎగతాళి చేసేవాళ్లు వినోదం
కోరుకుంటూ,
“మాకోసం సీయోను పాటల్లో ఒక పాట
పాడండి” అన్నారు.

136:13 *లేదా “పాయలుగా.”

137:2 *బబులోనును సూచిస్తుంది. #ఇది ప్రాచీన కాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు.

**136వ అధ్యా.**
a నిర్గ 12:51
b నిర్గ 13:14
c నిర్గ 14:21
d నిర్గ 14:29
e నిర్గ 14:27, 28
f నిర్గ 13:18 నిర్గ 15:22
g యెహో 12:7, 8
h సం 21:21-24

**2వ వరుస**
a సం 21:33-35
b సం 32:33
c ద్వితీ 32:36
d నెహె 9:32
e న్యా 3:9 న్యా 6:9
f కీర్త 145:15 కీర్త 147:9

**137వ అధ్యా.**
g యిర్మీ 51:13 యెహె 3:15 దాని 10:4
h దాని 9:2, 3
i యెష 24:8
j కీర్త 123:4

4 పరాయి నేల మీద
మనం యెహోవా పాటను ఎలా
పాడగలం?
5 యెరూషలేమా, నేను నిన్ను మర్చిపోతే
నా కుడిచెయ్యి తన నైపుణ్యాన్ని
మర్చిపోవాలి.*[a]
6 నేను నిన్ను గుర్తుచేసుకోకపోతే,
నాకు అత్యంత సంతోషాన్నిచ్చే వాటన్ని
టికన్నా
యెరూషలేమును పైస్థానంలో
ఉంచకపోతే,[b]
నా నాలుక నా అంగిలికి అంటుకు
పోవాలి.
7 యెహోవా, యెరూషలేము
పడిపోయిన రోజున
ఎదోమీయులు అన్న మాటల్ని గుర్తు
చేసుకో.
వాళ్లు, "దాన్ని కూలగొట్టండి! పునాదుల
వరకు దాన్ని కూలగొట్టండి!"
అన్నారు.[c]
8 త్వరలోనే నాశనం కాబోతున్న బబులోను
కుమారీ,[d]
నువ్వు మాకు చేసినదాన్ని బట్టి
నీకు ప్రతీకారం చేసేవాళ్లు[e] ధన్యులు.*
9 నీ పిల్లల్ని పట్టుకొని
బండకేసి కొట్టేవాళ్లు[f] ధన్యులు.

దావీదు కీర్తన.

**138** నా నిండు హృదయంతో నేను
నిన్ను స్తుతిస్తాను.[g]
ఇతర దేవుళ్ల ముందు
నిన్ను స్తుతిస్తూ పాటలు పాడతాను.*
2 నీ పవిత్ర ఆలయం* వైపు వంగి
నమస్కారం చేస్తాను,[h]
నీ విశ్వసనీయ ప్రేమను బట్టి, నీ నమ్మక
త్వాన్ని బట్టి
నీ పేరును స్తుతిస్తాను.[a]
ఎందుకంటే నువ్వు నీ మాటను,
నీ పేరును మిగతా వాటన్నిటికి
పైగా హెచ్చించావు.*
3 నేను నీకు మొరపెట్టిన రోజున నువ్వు
నాకు జవాబిచ్చావు;[b]
నాలో ధైర్యాన్ని, బలాన్ని నింపావు.[c]
4 యెహోవా, భూరాజులందరూ నిన్ను
స్తుతిస్తారు,[d]
ఎందుకంటే నువ్వు చేసిన వాగ్దానాల్ని
వాళ్లు వినివుంటారు.
5 వాళ్లు యెహోవా మార్గాల గురించి
పాడతారు,
ఎందుకంటే యెహోవా మహిమ
గొప్పది.[e]
6 యెహోవా ఉన్నతుడైనా, వినయస్థుల్ని
గమనిస్తాడు,[f]
అయితే గర్విష్ఠులు ఆయనకు దూరం
నుండి మాత్రమే తెలుసు.[g]
7 నేను అపాయంలో ఉన్నా, నువ్వు నన్ను
సజీవంగా కాపాడతావు.[h]
నా శత్రువుల కోపానికి వ్యతిరేకంగా
నీ చెయ్యి చాపుతావు;
నీ కుడిచెయ్యి నన్ను రక్షిస్తుంది.
8 యెహోవా నా పక్షాన అన్ని పనులూ
పూర్తిచేస్తాడు.
యెహోవా, నీ విశ్వసనీయ ప్రేమ
ఎప్పటికీ ఉంటుంది;[i]
నీ చేతిపనుల్ని విడిచిపెట్టకు.[j]

సంగీత నిర్దేశకునికి సూచన. దావీదు కీర్తన.
శ్రావ్యగీతం.

**139** యెహోవా, నువ్వు నన్ను బాగా
పరిశోధించావు,
నేను నీకు తెలుసు.[k]
2 నేను కూర్చోవడం, లేవడం నీకు
తెలుసు.[l]
దూరం నుండే నువ్వు నా ఆలోచనల్ని
గ్రహిస్తావు.[m]

---

137:5 *లేదా "ఎండిపోవాలి" అయ్యుంటుంది. 137:8 *లేదా "సంతోషంగా ఉంటారు." 138:1 *లేదా "ఇతర దేవుళ్లకు వ్యతిరేకంగా నీకు సంగీతం వాయిస్తాను" అయ్యుంటుంది. 138:2 *లేదా "పవిత్రమైన స్థలం."

138:2 *లేదా "నీ పేరు అంతటికి పైగా నీ మాటను హెచ్చించావు" అయ్యుంటుంది.

**137వ అధ్యా.**
a నెహె 2:3; కీర్త 84:2; కీర్త 102:13, 14; యెష 62:1; యిర్మీ 51:50
b కీర్త 122:1
c యిర్మీ 49:7; విలా 4:22; యెహె 25:12; ఓబ 10-13
d యెష 47:1; యిర్మీ 25:12; యిర్మీ 50:2
e యిర్మీ 50:29; ప్రక 18:6
f యెష 13:1, 16

**138వ అధ్యా.**
g కీర్త 9:1
h 1స 3:3; 1ది 16:1; కీర్త 28:2

**2వ వరుస**
a యోహా 17:6
b కీర్త 18:6
c కీర్త 29:11; యెష 12:2; యెష 41:10
d కీర్త 102:15; యెష 60:3
e 1రా 8:10, 11
f 1స 2:8; కీర్త 113:6-8; యెష 57:15
g యాకో 4:6; 1పే 5:5
h కీర్త 71:20
i కీర్త 103:17
j యోబు 14:15; కీర్త 71:18

**139వ అధ్యా.**
k 1స 16:6, 7; 1ది 28:9; కీర్త 17:3; కీర్త 139:23; యిర్మీ 20:12
l ఆది 16:13
m కీర్త 94:11

3 నేను ప్రయాణిస్తున్నప్పుడు, పడుకు
న్నప్పుడు నువ్వు నన్ను గమనిస్తావు;
నా మార్గాలన్నీ నీకు బాగా తెలుసు.[a]
4 మాట ఇంకా నా నాలుక మీదికి
రాకముందే,
యెహోవా, అది ఏమిటో నీకు బాగా
తెలుసు.[b]
5 నువ్వు నా వెనక, నా ముందు, నా
చుట్టూ ఉన్నావు;
నా మీద నీ చెయ్యి ఉంచావు.
6 ఆ జ్ఞానం నా అవగాహనకు మించింది.*
అది నాకు అందనంత ఎత్తులో ఉంది.#[c]
7 నీ పవిత్రశక్తి నుండి తప్పించుకొని నేను
ఎక్కడికి వెళ్లగలను?
నీకు కనబడకుండా ఎక్కడికి
పారిపోగలను?[d]
8 నేను ఆకాశానికి ఎక్కిపోయినా, అక్కడ
నువ్వు ఉంటావు,
నేను సమాధిలో* నా పరుపు వేసు
కున్నా, ఇదిగో! అక్కడ కూడా నువ్వు
ఉంటావు.[e]
9 సుదూరంలో ఉన్న సముద్రం పక్కన
నివసించాలని
వేకువ రెక్కలతో నేను ఎగిరిపోయినా,
10 అక్కడ కూడా నీ చెయ్యి నన్ను
నడిపిస్తుంది,
నీ కుడిచెయ్యి నన్ను పట్టుకుంటుంది.[f]
11 "చీకటి ఖచ్చితంగా నన్ను దాచేస్తుంది!"
అని నేను అనుకుంటే,
నా చుట్టూ ఉన్న రాత్రి కూడా వెలుగుగా
మారుతుంది.
12 చీకటి కూడా నీకు మరీ చీకటిగా
ఉండదు,
రాత్రి కూడా పగటి వెలుగులా
ఉంటుంది;[g]
చీకటి కూడా నీకు వెలుగుతో సమానం.[h]
13 ఎందుకంటే నా మూత్రపిండాల్ని నువ్వే
రూపొందించావు;
నా తల్లి గర్భంలో నన్ను తెర చాటున
ఉంచావు.*[a]
14 నేను నిన్ను స్తుతిస్తున్నాను, ఎందుకంటే
సంభ్రమాశ్చర్యాలు పుట్టించే రీతిలో
నేను అద్భుతంగా చేయబడ్డాను.[b]
నీ పనులు అద్భుతమైనవి,[c]
ఈ విషయం నాకు చాలా బాగా
తెలుసు.
15 రహస్య స్థలంలో నేను రూపొందించబడి
నప్పుడు,
భూమి లోతైన స్థలాల్లో నేను మలచబడి
నప్పుడు
నా ఎముకలు కూడా నీకు
కనిపించాయి.[d]
16 నేను పిండంగా ఉన్నప్పుడే నీ కళ్లు నన్ను
చూశాయి;
దాని భాగాల్లో ఏ ఒక్కటీ తయారవ్వక
ముందే,
అవన్నీ రూపొందిన రోజుల గురించి
నీ గ్రంథంలో రాయబడింది.
17 కాబట్టి నీ ఆలోచనలు నాకెంతో
అమూల్యమైనవి![e]
దేవా, వాటి సంఖ్య చాలా పెద్దది![f]
18 నేను వాటిని లెక్కపెట్టడానికి ప్రయత్నిస్తే,
అవి ఇసుక రేణువుల కన్నా ఎక్కువగా
ఉన్నాయి.[g]
నేను నిద్ర లేచినప్పుడు, ఇంకా నీతోనే
ఉన్నాను.*[h]
19 దేవా, నువ్వు దుష్టుల్ని హతం చేస్తే ఎంత
బావుంటుంది![i]
అప్పుడు, దౌర్జన్యం చేసేవాళ్లు* నాకు
దూరంగా వెళ్తారు.
20 వాళ్లు తప్పుడు ఉద్దేశాలతో* నీ గురించి
చెడుగా మాట్లాడుతుంటారు;

139:6 *లేదా "చాలా అద్భుతం అనిపిస్తుంది." #లేదా "దాన్ని నేను అంచనా వేయలేను." 139:8 *లేదా "షియోల్‌లో," అంటే మానవజాతి సాధారణ సమాధిలో. పదకోశం చూడండి.

139:13 *లేదా "ఒకటిగా మలిచావు" అయ్యుంటుంది. 139:18 *లేదా "ఇంకా వాటిని లెక్క పెడుతూనే ఉంటాను" అయ్యుంటుంది. 139:19 *లేదా "రక్తాపరాధులు." 139:20 *లేదా "తమ ఆలోచన ప్రకారం."

139వ అధ్యా.
a ఆది 28:15; 2స 8:14; యోబు 31:4; కీర్త 121:8; సామె 5:21
b హెబ్రీ 4:12
c యోబు 26:14; యోబు 42:3; కీర్త 40:5; రోమా 11:33
d యోనా 1:3
e యోబు 26:6; సామె 15:11
f కీర్త 63:8; కీర్త 73:23; యెష 41:13
g దాని 2:22
h హెబ్రీ 4:13

2వ వరుస
a కీర్త 22:9; కీర్త 71:6; యిర్మీ 1:5
b ఆది 1:26
c కీర్త 19:1; కీర్త 104:24; కీర్త 111:2; ప్రక 15:3
d యోబు 10:10, 11
e యెష 55:9
f రోమా 11:33
g కీర్త 40:5
h కీర్త 63:6
i కీర్త 5:6

వాళ్లు నీ శత్రువులు, వాళ్లు నీ పేరును
వ్యర్థంగా ఉపయోగిస్తారు.[a]
21 యెహోవా, నిన్ను ద్వేషించేవాళ్లను నేను
ద్వేషిస్తున్నాను కదా?[b]
నీ మీద తిరుగుబాటు చేసేవాళ్లను
అసహ్యించుకుంటున్నాను కదా?[c]
22 వాళ్లంటే నాకు బొత్తిగా అసహ్యం;[d]
వాళ్లు నాకు బద్ధశత్రువులు.
23 దేవా, నన్ను పరిశోధించి నా
హృదయాన్ని తెలుసుకో.[e]
నన్ను పరిశీలించి, నన్ను కలవరపెడు
తున్న ఆలోచనల్ని తెలుసుకో.[f]
24 హానికరమైన మార్గంలోకి తీసుకెళ్లేది
ఏదైనా నాలో ఉందేమో చూడు,[g]
శాశ్వత మార్గంలో నన్ను నడిపించు.[h]

సంగీత నిర్దేశకునికి సూచన.
దావీదు శ్రావ్యగీతం.

**140** యెహోవా, చెడ్డవాళ్ల నుండి
నన్ను రక్షించు,
దౌర్జన్యం చేసేవాళ్ల నుండి నన్ను
కాపాడు;[i]
2 వాళ్లు తమ హృదయాల్లో దుష్ట
పన్నాగాలు పన్నుతారు,[j]
రోజంతా గొడవలు పుట్టిస్తారు.
3 వాళ్లు పాము నాలుకలా తమ నాలుకకు
పదును పెడతారు;[k]
వాళ్ల పెదాల వెనక పాము విషం ఉంది.[l]
(సెలా)
4 యెహోవా, దుష్టుల చేతుల్లో నుండి
నన్ను రక్షించు;[m]
దౌర్జన్యం చేసేవాళ్ల నుండి నన్ను
కాపాడు,
వాళ్లు నన్ను పడేయడానికి పన్నాగాలు
పన్నుతున్నారు.
5 అహంకారులు నా కోసం చాటుగా ఉచ్చు
పెట్టారు;
తాళ్లతో పేనిన వలను దారి పక్కన
పరిచారు.[n]
నా కోసం ఉరులు పెట్టారు.[o]
(సెలా)
6 నేను యెహోవాతో ఇలా అన్నాను:
"నువ్వే నా దేవుడివి.
యెహోవా, సహాయం కోసం నేను చేసే
విన్నపాలు ఆలకించు."[a]
7 సర్వోన్నత ప్రభువైన యెహోవా, బలమైన
నా రక్షకుడా,
యుద్ధం జరిగే రోజున నువ్వు నా తలను
కాపాడతావు.[b]
8 యెహోవా, దుష్టులు కోరుకునేవి వాళ్లకు
ఇవ్వకు.
వాళ్ల కుట్రల్ని సఫలం కానివ్వకు, లేదంటే
వాళ్లు రెచ్చిపోతారు.[c] (సెలా)
9 నన్ను చుట్టుముట్టినవాళ్ల పెదాలు
పలికిన కీడు
వాళ్ల తలల మీదికే రావాలి.[d]
10 వాళ్ల మీద నిప్పులు కురవాలి.[e]
వాళ్లు అగ్నిలోకి విసిరేయబడాలి,
మళ్లీ పైకి రాకుండా లోతైన గుంటల్లోకి*
పడేయబడాలి.[f]
11 ఇతరుల మీద లేనిపోనివి చెప్పేవాళ్లకు
భూమ్మీద* చోటే దొరకకూడదు.[g]
దౌర్జన్యం చేసేవాళ్లను కీడు తరిమి
నాశనం చేయాలి.
12 యెహోవా దీనుల తరఫున వాదిస్తాడని,
పేదవాళ్లకు న్యాయం జరిగేలా చూస్తాడని
నాకు తెలుసు.[h]
13 నీతిమంతులు తప్పకుండా నీ పేరుకు
కృతజ్ఞతలు చెప్తారు;
నిజాయితీపరులు నీ సన్నిధిలో
నివసిస్తారు.[i]

దావీదు శ్రావ్యగీతం.

**141** యెహోవా, నీకు ప్రార్థిస్తున్నాను.[j]
త్వరగా వచ్చి నాకు
సహాయం చేయి.[k]
నేను నీకు మొరపెట్టినప్పుడు శ్రద్ధగా
ఆలకించు.[l]

**139వ అధ్యా.**
a నిర్గ 20:7
b 2ది 19:2
2కొ 6:14
c కీర్త 119:158
d కీర్త 101:3
e యిర్మీ 20:12
f కీర్త 94:19
g కీర్త 17:3
h కీర్త 5:8
కీర్త 143:8
కీర్త 143:10

**140వ అధ్యా.**
i కీర్త 18:48
కీర్త 59:1
j కీర్త 64:2, 6
k కీర్త 52:1, 2
కీర్త 58:3, 4
l రోమా 3:13
యాకో 3:8
m కీర్త 17:8
కీర్త 36:11
కీర్త 71:4
n కీర్త 10:9
o యిర్మీ 18:22

**2వ వరుస**
a కీర్త 28:2
కీర్త 55:1
b 1స 17:37
c 2స 15:31
కీర్త 27:12
d కీర్త 7:16
సామె 12:13
e కీర్త 11:5, 6
f కీర్త 55:23
g కీర్త 12:3
h కీర్త 10:17, 18
కీర్త 22:24
i కీర్త 23:6

**141వ అధ్యా.**
j కీర్త 31:17
k కీర్త 40:13
కీర్త 70:5
l కీర్త 39:12

**140:10** *లేదా "నీటి గుంటల్లోకి." **140:11** *లేదా "దేశంలో."

2 నా ప్రార్థన, నీ ముందు బాగా సిద్ధం
చేసిన ధూపంలా[a] ఉండాలి;[b]
నేను చేతులు ఎత్తడం, సాయంకాల
ధాన్యార్పణలా ఉండాలి.[c]
3 యెహోవా, నా నోటికి కాపలా పెట్టు,
నా పెదాల ద్వారం దగ్గర కాపలావాణ్ణి
నియమించు.[d]
4 నా హృదయాన్ని చెడ్డవాటి వైపు మొగ్గు
చూపనివ్వకు,[e]
నన్ను చెడ్డవాళ్లతో పాటు నీచమైన
పనుల్లో పాల్గొననివ్వకు;
వాళ్ల రుచిగల ఆహారపదార్థాల్ని నేను
ఎప్పటికీ ఆస్వాదించకూడదు.
5 నీతిమంతుడు నన్ను కొడితే,
నా మీద విశ్వసనీయ ప్రేమ
చూపించినట్టే;[f]
అతను నన్ను గద్దిస్తే, నా తలమీద
సేదదీర్చే తైలం పోసినట్టే,[g]
నా తల ఎప్పటికీ దాన్ని వద్దనదు.[h]
వాళ్లకు విపత్తులు వచ్చినప్పుడు కూడా
నేను వాళ్ల కోసం ప్రార్థిస్తూ ఉంటాను.
6 వాళ్ల న్యాయమూర్తులు కొండ అంచు
నుండి కిందికి పడేయబడినా,
ప్రజలు నా మాటల మీద శ్రద్ధ పెడతారు,
ఎందుకంటే అవి ఆహ్లాదకరమైనవి.
7 ఒక వ్యక్తి నేలను దున్ని చీల్చినట్టు,
మా ఎముకలు సమాధి* దగ్గర చెల్లాచె
దురుగా పడివున్నాయి.
8 అయితే సర్వోన్నత ప్రభువైన యెహోవా,
నా కళ్లు నీ వైపే చూస్తున్నాయి.[i]
నేను నిన్నే ఆశ్రయంగా చేసుకున్నాను.
నా ప్రాణం తీసేయకు.
9 వాళ్లు నా కోసం పెట్టిన ఉచ్చు నుండి,
చెడ్డవాళ్ల ఉరుల్లో నుండి నన్ను కాపాడు.
10 దుష్టులంతా తమ వలల్లో తామే
చిక్కుకుంటారు,[j]
అయితే నేను సురక్షితంగా దాటివెళ్తాను.

141:7 *లేదా "షియోల్," అంటే మానవజాతి సాధారణ సమాధి. పదకోశం చూడండి.

**141వ అధ్యా.**
a నిర్గ 30:34-36
b లూకా 1:9, 10; ప్రక 5:8; ప్రక 8:3, 4
c నిర్గ 29:41
d సామె 13:3; సామె 21:23; యాకో 1:26
e 1రా 8:58; కీర్త 119:36
f 2స 12:7, 9; సామె 17:10; గల 6:1
g సామె 6:23; యాకో 5:14
h సామె 9:8; సామె 19:25; సామె 25:12
i 2ది 20:12; కీర్త 25:15
j ఎస్తే 7:10; కీర్త 7:14, 15; కీర్త 9:15; కీర్త 57:6

**2వ వరుస**

**142వ అధ్యా.**
a 1స 22:1; 1స 24:3; హెబ్రీ 11:32, 38
b కీర్త 28:2; కీర్త 141:1
c కీర్త 18:6; యోనా 2:7; మత్త 26:38, 39; మార్కు 15:34; హెబ్రీ 5:7
d కీర్త 139:3
e కీర్త 31:11; కీర్త 69:20
f 1స 23:11
g సామె 18:10
h 1స 20:33; 1స 23:26; 1స 25:29

మాస్కిల్.* దావీదు కీర్తన. దావీదు గుహలో
ఉన్నప్పటిది.[a] ప్రార్థన.

# 142

నేను సహాయం కోసం
యెహోవాకు మొరపెడు
తున్నాను;[b]
యెహోవా దయ కోసం వేడుకుం
టున్నాను.
2 ఆయన ముందు నా ఆలోచనలు
కుమ్మరిస్తున్నాను;
ఆయన ముందు నా కష్టాలు చెప్పుకుం
టున్నాను,[c]
3 నా బలం క్షీణించినప్పుడు నేను ఆయనకు
మొరపెడుతున్నాను.
అప్పుడు నువ్వు నా అడుగుల్ని
గమనిస్తావు.[d]
నేను నడిచే దారిలో
వాళ్లు నా కోసం చాటుగా ఉచ్చు
పెడుతున్నారు.
4 నా కుడిచేతి వైపు చూడు,
నా గురించి పట్టించుకునేవాళ్లు
ఎవ్వరూ లేరు.#[e]
నేను ఎక్కడికీ పారిపోలేను;[f]
నా గురించి ఆలోచించేవాళ్లు
ఎవ్వరూ లేరు.
5 యెహోవా, సహాయం కోసం నేను నీకు
మొరపెడుతున్నాను.
"నువ్వే నా ఆశ్రయం,[g]
సజీవుల దేశంలో నాకున్నది నువ్వొక్క
డివే"* అని అంటున్నాను.
6 సహాయం కోసం నేను పెట్టే మొర
ఆలకించు,
నేను చాలా దీనస్థితిలో ఉన్నాను.
నన్ను హింసించేవాళ్ల నుండి నన్ను
కాపాడు,[h]
వాళ్లు నాకంటే బలవంతులు.
7 నీ పేరును స్తుతించేలా
చెరసాలలో నుండి నన్ను బయటికి
తీసుకురా.

142:పైవిలాసం *పదకోశం చూడండి. 142:4 #అక్ష., "నన్ను ఎవ్వరూ గుర్తించట్లేదు." 142:5 *అక్ష., "నా వంతు నువ్వే."

నువ్వు నాతో దయగా వ్యవహరిస్తావు,
అది చూసి నీతిమంతులు నా చుట్టూ చేరి
సంతోషిస్తారు.

దావీదు శ్రావ్యగీతం.

143 యెహోవా, నా ప్రార్థన విను;[a]
సహాయం కోసం నేను చేసే
విన్నపాలు ఆలకించు.
నీ నమ్మకత్వాన్ని బట్టి, నీ నీతిని బట్టి
నాకు జవాబివ్వు.
2 నీ సేవకుణ్ణి నీ న్యాయపీఠం ముందుకు
తీసుకురాకు,
ఎందుకంటే, బ్రతికున్న వాళ్లెవ్వరూ
నీ ముందు నీతిమంతులుగా
ఉండలేరు.[b]
3 శత్రువు నన్ను తరుముతున్నాడు;
అతను నా ప్రాణాన్ని నేలలోకి
తొక్కేశాడు.
చాలాకాలం క్రితం చనిపోయినవాళ్లలా
నన్ను చీకట్లో నివసించేలా చేశాడు.
4 నా బలం క్షీణిస్తోంది;[c]
నా హృదయం మొద్దుబారిపోయింది.[d]
5 నేను పాత రోజుల్ని గుర్తుచేసుకుం
టున్నాను;
నీ కార్యాలన్నిటి గురించి
ధ్యానిస్తున్నాను.[e]
నీ చేతి పనిని ఆత్రుతతో పరిశీలి
స్తున్నాను.*
6 నీ వైపు నా చేతులు చాపుతున్నాను;
ఎండిన భూమి వర్షం కోసం తపించినట్టు
నేను నీ కోసం తపిస్తున్నాను.[f] (సెలా)
7 యెహోవా, నాకు త్వరగా జవాబివ్వు;[g]
నా బలం పూర్తిగా క్షీణించింది.[h]
నా నుండి నీ ముఖం పక్కకు
తిప్పుకోకు,[i]
లేదంటే నేను గోతిలోకి* దిగిపోతున్న
వాళ్లలా ఉంటాను.[j]
8 ఉదయం నీ విశ్వసనీయ ప్రేమను నన్ను
చూడనివ్వు,
నేను నీ మీదే నమ్మకం పెట్టుకున్నాను.
నేను నడవాల్సిన మార్గాన్ని నాకు
తెలియజేయి,[a]
నేను నీ వైపే తిరుగుతున్నాను.
9 యెహోవా, నా శత్రువుల నుండి నన్ను
కాపాడు.
నిన్నే నేను ఆశ్రయించాను.[b]
10 నీ ఇష్టాన్ని చేయడం నాకు నేర్పించు,[c]
ఎందుకంటే నువ్వే నా దేవుడివి.
నీ పవిత్రశక్తి మంచిది;
అది సమతలంగా ఉన్న నేలమీద* నన్ను
నడిపించాలి.
11 యెహోవా, నీ పేరు కోసం నన్ను
సజీవంగా ఉంచు.
నీ నీతిని బట్టి కష్టాల్లో నుండి నన్ను
కాపాడు.[d]
12 నీ విశ్వసనీయ ప్రేమను బట్టి నా
శత్రువుల్ని అంతం చేయి;[e]
నన్ను వేధిస్తున్న వాళ్లందర్నీ
నాశనం చేయి,[f]
ఎందుకంటే, నేను నీ సేవకుణ్ణి.[g]

దావీదు కీర్తన.

144 నా ఆశ్రయదుర్గమైన*
యెహోవా[h] స్తుతించబడాలి,
ఆయనే యుద్ధం కోసం నా చేతులకు,
పోరాడడానికి నా వేళ్లకు శిక్షణ ఇస్తాడు.[i]
2 నా విశ్వసనీయ ప్రేమ, నా కోట ఆయనే,
ఆయనే నా సురక్షితమైన ఆశ్రయం,*
నా రక్షకుడు, నా డాలు,
నేను ఆయన్నే ఆశ్రయించాను,[j]
ఆయనే దేశదేశాల ప్రజల్ని నాకు
లోబరుస్తాడు.[k]
3 యెహోవా, నువ్వు మనిషిని గమనించ
డానికి అతను ఏపాటివాడు?
మనుషుల్ని పట్టించుకోవడానికి వాళ్లు
ఎంతటివాళ్లు?[l]

143:5 *లేదా “ధ్యానిస్తున్నాను.” 143:7 *లేదా “సమాధిలోకి.”
143:10 *లేదా “నిజాయితీపరుల దేశంలో.” 144:1 *అక్ష., “బండరాయి అయిన.” 144:2 *లేదా “ఎత్తైన స్థలం.”

143వ అధ్యా.
a కీర్త 65:2
b యోబు 9:2
కీర్త 130:3
ప్రస 7:20
రోమా 3:20
గల 2:16
1యో 1:10
c కీర్త 142:3
d కీర్త 102:4
e కీర్త 77:5, 6
కీర్త 77:11, 12
కీర్త 111:2, 3
f కీర్త 63:1
g కీర్త 40:13
కీర్త 70:5
h కీర్త 142:3
i కీర్త 27:9
j కీర్త 28:1

2వ వరుస
a కీర్త 5:8
సామె 3:6
b కీర్త 59:1
కీర్త 61:3, 4
కీర్త 91:1
c కీర్త 25:4
d కీర్త 31:1
e 1స 25:29
1స 26:9, 10
f 1స 24:12
g కీర్త 89:20

144వ అధ్యా.
h ద్వితీ 32:4
i 2స 22:35
కీర్త 18:2, 34
j 2స 22:2, 3
k కీర్త 18:47
l కీర్త 8:4
హెబ్రీ 2:6

4 మనిషి కేవలం ఊపిరి లాంటివాడు;[a]
అతని రోజులు కనుమరుగైపోయే నీడ
లాంటివి.[b]
5 యెహోవా, నీ ఆకాశాన్ని వంచి
కిందికి దిగు;[c]
పర్వతాల్ని ముట్టుకొని, వాటి నుండి పొగ
లేచేలా చేయి.[d]
6 నీ మెరుపుల్ని మెరిపించి శత్రువుల్ని
చెదరగొట్టు;[e]
నీ బాణాలు సంధించి వాళ్లను అయోమ
యంలో పడేయి.[f]
7 పైనుండి నీ చేతులు చాపు;
ఉప్పొంగే జలాల నుండి, పరదేశుల
చేతి* నుండి
నన్ను కాపాడు, నన్ను రక్షించు.[g]
8 వాళ్ల నోళ్లు అబద్ధాలాడతాయి,
వాళ్లు తమ కుడిచెయ్యి పైకెత్తి అబద్ధ
ప్రమాణం చేస్తారు.
9 దేవా, నేను నీకు ఒక కొత్త పాట
పాడతాను.[h]
పది తంతుల వాద్యంతో నిన్ను స్తుతిస్తూ
పాటలు పాడతాను.*
10 నువ్వు రాజులకు విజయం* అనుగ్ర
హిస్తావు,[i]
నాశనకరమైన ఖడ్గం నుండి నీ సేవకుడైన
దావీదును కాపాడతావు.[j]
11 పరదేశుల చేతి నుండి నన్ను రక్షించు,
నన్ను కాపాడు,
వాళ్ల నోళ్లు అబద్ధాలాడతాయి,
వాళ్లు తమ కుడిచెయ్యి పైకెత్తి అబద్ధ
ప్రమాణం చేస్తారు.
12 అప్పుడు మా కుమారులు త్వరగా ఎదిగే
మొక్కల్లా,
మా కూతుళ్లు రాజభవనం కోసం చెక్కిన
మూల స్తంభాల్లా ఉంటారు.
13 మా గోదాములు అన్నిరకాల పంటలతో
పొంగిపొర్లుతాయి;
మా పొలాల్లో మా మందలు వేల రెట్లు,
లక్షల రెట్లు వృద్ధిచెందుతాయి.
14 మా చూడి ఆవులకు* ఏ హానీ జరగదు,
వాటికి గర్భస్రావం కలగదు;
మా సంతవీధుల్లో ఎలాంటి రోదనా
వినపడదు.
15 ఏ ప్రజలు ఇలాంటి స్థితిలో ఉంటారో
వాళ్లు ధన్యులు!*
యెహోవా తమకు దేవుడిగా ఉన్న
ప్రజలు ధన్యులు![a]

దావీదు స్తుతిగీతం.

א [ఆలెఫ్]

**145** నా దేవా, నా రాజా, నేను నిన్ను
ఘనపరుస్తాను,[b]
నిరంతరం నీ పేరును స్తుతిస్తాను.[c]

ב [బేత్]

2 రోజంతా నేను నిన్ను స్తుతిస్తాను.[d]
నిరంతరం నీ పేరును స్తుతిస్తాను.[e]

ג [గీమెల్]

3 యెహోవా గొప్పవాడు, అత్యంత
స్తుతిపాత్రుడు;[f]
ఆయన గొప్పతనాన్ని అర్థంచేసుకోవడం
అసాధ్యం.[g]

ד [దాలెత్]

4 తరతరాలు ప్రజలు నీ పనుల్ని
స్తుతిస్తారు;
నీ శక్తివంతమైన కార్యాల గురించి
చెప్తారు.[h]

ה [హే]

5 నీ ఘనత, మహిమ, వైభవం గురించి
వాళ్లు మాట్లాడతారు,[i]
నీ అద్భుతమైన పనుల గురించి నేను
ధ్యానిస్తాను.

ו [వావ్]

6 వాళ్లు సంభ్రమాశ్చర్యాలు పుట్టించే నీ
కార్యాల* గురించి మాట్లాడతారు,
నీ గొప్పతనాన్ని నేను చాటిచెప్తాను.

**144వ అధ్యా.**
a కీర్త 39:5
b 1ది 29:15 యోబు 14:1, 2
c కీర్త 18:9
d నిర్గ 19:18
e యోబు 36:32
f 2స 22:15
g 2స 22:17, 18 కీర్త 18:16, 17 కీర్త 54:3
h కీర్త 33:3 కీర్త 40:3 కీర్త 96:1 యెష 42:10 ప్రక 5:9 ప్రక 14:3
i 2స 5:19 కీర్త 18:50
j 1స 17:45, 46 2స 21:15, 17

**2వ వరుస**
a కీర్త 33:12 కీర్త 37:9 కీర్త 37:37 కీర్త 146:5

**145వ అధ్యా.**
b యెష 33:22 ప్రక 11:17
c 1ది 29:10
d కీర్త 119:164
e కీర్త 146:2
f కీర్త 150:2 రోమా 1:20 ప్రక 15:3
g యోబు 26:14 కీర్త 139:6 రోమా 11:33
h నిర్గ 12:26, 27
i కీర్త 8:1

144:7 *లేదా “పట్టు.” 144:9 *లేదా “సంగీతం వాయిస్తాను.” 144:10 *లేదా “రక్షణ.”
144:14 *లేదా “నెలలు నిండిన ఆవులకు.” 144:15 *లేదా “సంతోషంగా ఉంటారు.” 145:6 *లేదా “శక్తి.”

ז [జాయిన్]

7 నీ అపారమైన మంచితనాన్ని గుర్తుచే
సుకున్నప్పుడు వాళ్ల స్తుతులు పొంగి
పొర్లుతాయి,[a]
నీ నీతిని బట్టి వాళ్లు సంతోషంతో కేకలు
వేస్తారు.[b]

ח [హేత్]

8 యెహోవా కనికరం,* కరుణ గలవాడు,[c]
ఆయన ఓర్పును,# గొప్ప విశ్వసనీయ
ప్రేమను చూపిస్తాడు.[d]

ט [తేత్]

9 యెహోవా అందరికీ మంచి చేస్తాడు,[e]
ఆయన కరుణ ఆయన పనులన్నిట్లో
కనిపిస్తుంది.

י [యోద్]

10 యెహోవా, నీ పనులన్నీ నిన్ను మహిమ
పరుస్తాయి,[f]
నీ విశ్వసనీయులు నిన్ను స్తుతిస్తారు.[g]

כ [కఫ్]

11 నీ రాజరిక మహిమను వాళ్లు చాటి
చెప్తారు,[h]
నీ గొప్ప బలం గురించి మాట్లాడతారు;[i]

ל [లామెద్]

12 అలా వాళ్లు, నీ శక్తివంతమైన పనుల
గురించి,
మహిమాన్వితమైన నీ రాజరిక వైభవం[j]
గురించి ఇతరులకు తెలియజేస్తారు.

מ [మేమ్]

13 నీ రాజరికం నిరంతరం ఉంటుంది,
నీ పరిపాలన తరతరాలు నిలిచి
ఉంటుంది.[k]

ס [సామెఖ్]

14 పడిపోయే వాళ్లందర్నీ యెహోవా
ఆదుకుంటాడు,[l]
కృంగిపోయిన వాళ్లందర్నీ ఆయన పైకి
లేపుతాడు.

ע [అయిన్]

15 అన్ని ప్రాణుల కళ్లు ఆశతో నీవైపు
చూస్తున్నాయి;

**145వ అధ్యా.**

*a* 1రా 8:66
కీర్త 31:19
యెష 63:7
యిర్మీ 31:12
*b* కీర్త 51:14
ప్రక 15:3
*c* 2ది 30:9
ఎఫె 2:4
*d* నిర్గ 34:6
*e* కీర్త 25:8
మత్త 5:44, 45
అపొ 14:17
యాకో 1:17
*f* కీర్త 19:1
*g* కీర్త 30:4
హెబ్రీ 13:15
*h* లూకా 10:8, 9
*i* ద్వితీ 3:24
1ది 29:11
ప్రక 15:3
*j* కీర్త 103:19
*k* 1తి 1:17
*l* కీర్త 37:23, 24

**2వ వరుస**

*a* ఆది 1:30
*b* కీర్త 104:27, 28
కీర్త 132:14, 15
*c* ఆది 18:25
ద్వితీ 32:4
*d* కీర్త 18:25
ప్రక 15:3, 4
*e* కీర్త 34:18
యాకో 4:8
*f* కీర్త 34:9
*g* కీర్త 37:39, 40
కీర్త 50:15
*h* కీర్త 31:23
కీర్త 97:10
*i* సామె 2:22
*j* కీర్త 34:1
కీర్త 51:15
*k* కీర్త 117:1
కీర్త 150:6

**146వ అధ్యా.**

*l* ప్రక 19:6
*m* కీర్త 103:1

నువ్వు తగిన కాలంలో వాటికి ఆహారం
ఇస్తావు.[a]

פ [పే]

16 నువ్వు నీ గుప్పిలి విప్పి
ప్రతీ జీవి కోరికను తృప్తిపరుస్తున్నావు.[b]

צ [సాదె]

17 యెహోవా తన మార్గాలన్నిట్లో నీతి
గలవాడు,[c]
తన పనులన్నిట్లో విశ్వసనీయుడు.[d]

ק [ఖొఫ్]

18 తనకు మొరపెట్టే వాళ్లందరికీ,
నిజాయితీతో* తనకు మొరపెట్టే వాళ్లం
దరికీ యెహోవా దగ్గరగా ఉన్నాడు.[e]

ר [రేష్]

19 తనకు భయపడేవాళ్ల కోరికను ఆయన
తీరుస్తాడు;[f]
సహాయం కోసం వాళ్లు పెట్టే మొరలు విని
వాళ్లను రక్షిస్తాడు.[g]

ש [షీన్]

20 తనను ప్రేమించే వాళ్లందర్నీ యెహోవా
కాపాడతాడు,[h]
అయితే దుష్టులందర్నీ ఆయన పూర్తిగా
నాశనం చేస్తాడు.[i]

ת [తౌ]

21 నా నోరు యెహోవా స్తుతుల్ని ప్రక
టిస్తుంది;[j]
ప్రతీ ప్రాణి యుగయుగాలు ఆయన
పవిత్రమైన పేరును స్తుతించాలి.[k]

# 146

యెహోవాను* స్తుతించండి!#[l]
నా ప్రాణమా, యెహోవాను
స్తుతించు.[m]

2 నా జీవితమంతా నేను యెహోవాను
స్తుతిస్తాను.
నేను బ్రతికున్నంత కాలం నా దేవుణ్ణి
స్తుతిస్తూ పాటలు పాడతాను.*

3 రాజుల* మీద గానీ, మనుషుల మీద
గానీ నమ్మకం పెట్టుకోకండి,

**145:8** *లేదా "దయ." #లేదా "కోప్పడే విషయంలో నిదానిస్తాడు."

**145:18** *లేదా "సత్యంతో." **146:1** *అక్ష., "యా." ఇది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం. #లేదా "హల్లెలూయా!" **146:2** *లేదా "సంగీతం వాయిస్తాను." **146:3** *లేదా "అధిపతుల; ప్రముఖుల."

వాళ్లు రక్షణను తీసుకురాలేరు.[a]
4 వాళ్ల ఊపిరి* వెళ్లిపోతుంది, వాళ్లు తిరిగి
మట్టికి చేరుకుంటారు;[b]
ఆ రోజే వాళ్ల ఆలోచనలు కూడా నశించి
పోతాయి.[c]
5 సహాయం కోసం యాకోబు దేవునికి
మొరపెట్టే వాళ్లు,*[d]
తమ దేవుడైన యెహోవా మీద ఆశపెట్టు
కునే వాళ్లు ధన్యులు;#[e]
6 ఆయనే భూమ్యాకాశాల్ని,
సముద్రాన్ని, వాటిలో ఉన్న వాటన్నిటినీ
తయారుచేశాడు,[f]
ఆయన ఎప్పటికీ నమ్మకంగానే
ఉంటాడు;[g]
7 మోసగించబడిన వాళ్లకు న్యాయం
చేసేది,
ఆకలిగా ఉన్నవాళ్లకు ఆహారం ఇచ్చేది
ఆయనే.[h]
యెహోవా ఖైదీల్ని* విడుదల
చేస్తున్నాడు.[i]
8 యెహోవా గుడ్డివాళ్ల కళ్లు తెరుస్తున్నాడు;[j]
యెహోవా కృంగిపోయిన వాళ్లను పైకి
లేపుతున్నాడు;[k]
యెహోవా నీతిమంతుల్ని ప్రేమిస్తాడు.
9 యెహోవా పరదేశుల్ని కాపాడుతున్నాడు;
ఆయన తండ్రిలేని పిల్లల, విధవరాళ్ల
బాగోగులు చూసుకుంటున్నాడు,[l]
అయితే దుష్టుల పన్నాగాల్ని ఆయన
అడ్డుకుంటాడు.*[m]
10 యెహోవా ఎప్పటికీ రాజుగా
ఉంటాడు,[n]
సీయోనూ, నీ దేవుడు తరతరాలు
రాజుగా ఉంటాడు.
యెహోవాను* స్తుతించండి!#

146:4 *పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి. 146:5 *లేదా "యాకోబు దేవుడు తమకు సహాయకుడిగా ఉన్న వాళ్లు." #లేదా "సంతోషంగా ఉంటారు." 146:7 *అక్ష., "బంధించబడిన వాళ్లను." 146:9 *లేదా "దుష్టుల మార్గాన్ని ఆయన వంకర చేస్తాడు." 146:10; 147:1 *అక్ష., "యా." ఇది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం. 146:10; 147:1 #లేదా "హల్లెలూయా!"

**146వ అధ్యా.**
a కీర్త 62:9 కీర్త 118:8, 9 యెష 2:22 యిర్మీ 17:5
b ఆది 3:19 ప్రస 3:20 ప్రస 12:7
c ప్రస 9:5, 10 యెష 38:18
d కీర్త 46:7
e కీర్త 71:5
f అపొ 4:24 ప్రక 14:7
g ద్వితీ 7:9
h కీర్త 107:9 కీర్త 145:16
i కీర్త 107:14 కీర్త 142:7
j యెష 29:18 యెష 35:5
k కీర్త 145:14 2కొ 7:6
l ద్వితీ 10:18 కీర్త 68:5
m కీర్త 145:20
n నిర్గ 15:18 దాని 6:26 ప్రక 11:15

**2వ వరుస**

**147వ అధ్యా.**
a కీర్త 135:3
b కీర్త 102:16
c ద్వితీ 30:1-3 యెహె 36:24
d యెష 40:26
e నహూ 1:3
f యెష 40:28 రోమా 11:33
g కీర్త 37:11
h 1రా 18:45 యిర్మీ 14:22 మత్త 5:45
i యోబు 38:25-27 యెష 30:23
j యోబు 38:41 కీర్త 136:25 లూకా 12:24
k యెష 31:1 హోషే 1:7
l 1స 16:7

# 147

యెహోవాను* స్తుతించండి!#
మన దేవుణ్ణి స్తుతిస్తూ పాటలు
పాడడం△ మంచిది;
ఆయన్ని స్తుతించడం ఎంత మనోహరంగా
ఉంటుంది! అదెంత సరైనది![a]
2 యెహోవా యెరూషలేమును కడు
తున్నాడు;[b]
చెదిరిపోయిన ఇశ్రాయేలు ప్రజల్ని
సమకూరుస్తున్నాడు.[c]
3 విరిగిన హృదయంగల వాళ్లను ఆయన
బాగుచేస్తాడు;
వాళ్ల గాయాలకు కట్టుకడతాడు.
4 నక్షత్రాల సంఖ్యను ఆయన లెక్కపెడు
తున్నాడు;
వాటన్నిటినీ పేరు పెట్టి పిలుస్తున్నాడు.[d]
5 మన ప్రభువు గొప్పవాడు, ఆయన
చాలా శక్తిమంతుడు;[e]
ఆయన అవగాహనకు పరిమితి లేదు.[f]
6 యెహోవా సాత్వికుల్ని పైకి లేపుతాడు,[g]
అయితే దుష్టుల్ని నేల మీదికి
విసిరేస్తాడు.
7 యెహోవాకు కృతజ్ఞతలు చెప్తూ పాటలు
పాడండి;
వీణతో* మన దేవుణ్ణి స్తుతిస్తూ పాటలు
పాడండి.
8 ఆయన ఆకాశాన్ని మేఘాలతో
కప్పుతున్నాడు,
భూమికి వర్షాన్ని ఇస్తున్నాడు,[h]
పర్వతాల మీద పచ్చిక మొలిచేలా
చేస్తున్నాడు.[i]
9 జంతువులకు, ఆహారం కోసం మొరపెట్టే
కాకి పిల్లలకు
ఆయన ఆహారం ఇస్తున్నాడు.[j]
10 గుర్రాల శక్తిని చూసి ఆయన సంతో
షించడు;[k]
మనుషుల బలమైన కాళ్లు ఆయన్ని
ముగ్ధుణ్ణి చేయలేవు.[l]

147:1 △లేదా "సంగీతం వాయించడం." 147:7 *ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు.

**11** తనకు భయపడేవాళ్లను బట్టి,
తన విశ్వసనీయ ప్రేమ కోసం వేచి
వుండే వాళ్లను[a] బట్టి యెహోవా
సంతోషిస్తాడు.[b]
**12** యెరూషలేమా, యెహోవాను
మహిమపర్చు.
సీయోనూ, నీ దేవుణ్ణి స్తుతించు.
**13** ఆయన నీ నగర అడ్డగడియల్ని బల
పరుస్తున్నాడు;
నీలో ఉన్న నీ ప్రజల్ని దీవిస్తున్నాడు.
**14** ఆయన నీ ప్రాంతంలో శాంతిని
స్థాపిస్తాడు;[c]
శ్రేష్ఠమైన గోధుమలతో నిన్ను తృప్తిప
రుస్తాడు.[d]
**15** ఆయన భూమికి ఆజ్ఞ ఇస్తున్నాడు;
ఆయన మాట త్వరగా
పరుగెత్తుతోంది.
**16** ఆయన మంచును ఉన్నిలా పంపు
తున్నాడు;[e]
మంచు కణాల్ని బూడిదలా చల్లు
తున్నాడు.[f]
**17** వడగండ్లను రొట్టె ముక్కల్లా విసి
రేస్తున్నాడు.[g]
ఆయన పుట్టించే చలిని ఎవరు తట్టుకో
గలరు?[h]
**18** ఆయన ఆజ్ఞాపించినప్పుడు అవి కరిగి
పోతాయి.
ఆయన గాలిని వీచేలా చేసినప్పుడు[i]
నీళ్లు ప్రవహిస్తాయి.
**19** ఆయన యాకోబుకు తన మాటను,
ఇశ్రాయేలుకు తన నియమాల్ని,
తీర్పుల్ని ప్రకటిస్తున్నాడు.[j]
**20** వేరే ఏ దేశ ప్రజల విషయంలో ఆయన
అలా చేయలేదు;[k]
ఆయన తీర్పుల గురించి వాళ్లకు ఏమీ
తెలీదు.
యెహోవాను* స్తుతించండి![#][l]

**147:20; 148:1** *అక్ష., "యా." ఇది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం. **147:20; 148:1** #లేదా "హల్లెలూయా!"

**147వ అధ్యా.**
a కీర్త 33:18
b మలా 3:16
c లేవీ 26:6; యెష 60:17
d ద్వితీ 8:7, 8; కీర్త 132:14, 15
e యోబు 37:6
f యోబు 38:29
g యెహో 10:11
h యోబు 37:10
i కీర్త 148:8
j ద్వితీ 4:5
k నిర్గ 19:5; నిర్గ 31:16, 17; ద్వితీ 4:8; 1ది 17:21; రోమా 3:1, 2
l ప్రక 19:6

**2వ వరుస**

**148వ అధ్యా.**
a కీర్త 89:5
b కీర్త 103:20; లూకా 2:13
c యిర్మీ 32:18; యూదా 14
d కీర్త 19:1
e కీర్త 33:6
f కీర్త 89:37
g కీర్త 119:91; యిర్మీ 31:35, 36; యిర్మీ 33:25
h నిర్గ 9:23; కీర్త 107:25; యెష 30:30
i కీర్త 98:8
j 1ది 16:33; యెష 44:23
k యెష 43:20
l కీర్త 2:10, 11

**148** యెహోవాను* స్తుతించండి![#]
ఆకాశం నుండి యెహోవాను
స్తుతించండి;[a]
ఎత్తైన స్థలాల్లో ఆయన్ని స్తుతించండి.
**2** ఆయన దూతలారా, మీరంతా ఆయన్ని
స్తుతించండి.[b]
ఆయన సర్వ సైన్యమా,[c] ఆయన్ని
స్తుతించు.
**3** సూర్యచంద్రులారా, ఆయన్ని స్తుతించండి.
మెరిసే తారలారా, మీరంతా ఆయన్ని
స్తుతించండి.[d]
**4** ఆకాశ మహాకాశాల్లారా, ఆకాశం
పైనున్న జలాల్లారా,
ఆయన్ని స్తుతించండి.
**5** అవి యెహోవా పేరును స్తుతించాలి,
ఎందుకంటే ఆయన ఆజ్ఞాపించినప్పుడు
అవి సృష్టించబడ్డాయి.[e]
**6** ఆయన వాటిని యుగయుగాల పాటు
స్థాపించి ఉంచాడు;[f]
ఎప్పటికీ నిలిచివుండే ఆజ్ఞ జారీచేశాడు.[g]
**7** భూమ్మీద నుండి యెహోవాను
స్తుతించండి,
గొప్పగొప్ప సముద్రప్రాణులారా, సమస్త
అగాధ జలాల్లారా,
**8** మెరుపులారా, వడగండ్లారా; మంచూ,
దట్టమైన మేఘాల్లారా,
ఆయన మాటను పాటించే తుఫానూ,[h]
**9** పర్వతాల్లారా, సమస్తమైన కొండల్లారా,[i]
పండ్ల చెట్లారా, సమస్తమైన దేవదారు
వృక్షాల్లారా,[j]
**10** అడవి జంతువుల్లారా,[k] సమస్త సాధు
జంతువుల్లారా,
పాకే ప్రాణుల్లారా, ఎగిరే పక్షుల్లారా,
**11** భూరాజుల్లారా, సమస్త దేశాల్లారా,
అధిపతుల్లారా, భూమ్మీదున్న సమస్త
న్యాయమూర్తుల్లారా,[l]
**12** యువకులారా, యువతులారా,*
వృద్ధులారా, పిల్లలారా, మీరంతా
ఆయన్ని స్తుతించండి.

**148:12** *అక్ష., "కన్యలారా."

13 వాళ్లు యెహోవా పేరును స్తుతించాలి,
ఎందుకంటే ఆయన పేరు మాత్రమే
అత్యంత ఉన్నతమైనది.[a]
ఆయన వైభవం భూమ్యాకాశాలకు పైన
ఉంది.[b]
14 తన విశ్వసనీయులందరికీ,
అంటే తనకు సన్నిహితంగా ఉన్న
ఇశ్రాయేలు ప్రజలకు కీర్తి వచ్చేలా
ఆయన తన ప్రజల బలాన్ని*
హెచ్చిస్తాడు.
యెహోవాను# స్తుతించండి!△

149 యెహోవాను# స్తుతించండి!△
యెహోవాకు ఒక కొత్త పాట
పాడండి;[c]
విశ్వసనీయుల సమాజంలో ఆయన్ని
స్తుతించండి.[d]
2 ఇశ్రాయేలు తన మహాగొప్ప
రూపకర్తను[e] బట్టి సంతోషించాలి;
సీయోను ప్రజలు తమ రాజును బట్టి
ఆనందించాలి.
3 వాళ్లు నాట్యం చేస్తూ ఆయన పేరును
స్తుతించాలి,[f]
కంజీరతో,* వీణతో# ఆయన్ని స్తుతిస్తూ
పాటలు పాడాలి.△[g]
4 ఎందుకంటే యెహోవా తన ప్రజల్ని బట్టి
సంతోషిస్తాడు,[h]
సాత్వికుల్ని రక్షణతో అలంకరిస్తాడు.[i]
5 విశ్వసనీయులు తమ మహిమను బట్టి
సంతోషించాలి;
వాళ్లు తమ పరుపుల మీద సంతోషంతో
కేకలు వేయాలి.[j]
6 వాళ్ల పెదాల మీద దేవుని స్తుతి పాటలు
ఉండాలి,
వాళ్ల చేతిలో రెండంచుల ఖడ్గం
ఉండాలి;
7 దేశాల మీద ప్రతీకారం చేయడానికి,
దేశదేశాల ప్రజల మీద శిక్ష అమలు
చేయడానికి,
8 గొలుసులతో వాళ్ల రాజుల్ని,
ఇనుప సంకెళ్లతో వాళ్ల ప్రముఖుల్ని
బంధించడానికి,
9 వాళ్లకు వ్యతిరేకంగా రాయబడిన తీర్పు
అమలుచేయడానికి[a] అది వాళ్ల చేతిలో
ఉండాలి.
ఈ ఘనత ఆయన విశ్వసనీయులందరికీ
చెందుతుంది.
యెహోవాను# స్తుతించండి!△

150 యెహోవాను# స్తుతించండి!△[b]
తన పవిత్ర స్థలంలో దేవుణ్ణి
స్తుతించండి.[c]
ఆయన బలానికి నిదర్శనంగా ఉన్న*
ఆకాశంలో⊠ ఆయన్ని స్తుతించండి.[d]
2 ఆయన శక్తివంతమైన పనుల్ని బట్టి
ఆయన్ని స్తుతించండి.[e]
ఆయన సాటిలేని గొప్పతనాన్ని బట్టి
ఆయన్ని స్తుతించండి.[f]
3 బూర* ఊదుతూ[g] ఆయన్ని స్తుతించండి.
తంతివాద్యంతో, వీణతో#[h] ఆయన్ని
స్తుతించండి.
4 కంజీర* పట్టుకొని[i] నాట్యం# చేస్తూ
ఆయన్ని స్తుతించండి.
తంతివాద్యాలతో, పిల్లనగ్రోవితో△[j]
ఆయన్ని స్తుతించండి.[k]
5 మోగే తాళాలతో ఆయన్ని స్తుతించండి.
పెద్ద శబ్దం చేసే తాళాలతో[l] ఆయన్ని
స్తుతించండి.
6 ఊపిరి తీసుకునే ప్రతీ ప్రాణి
యెహోవాను# స్తుతించాలి.
యెహోవాను# స్తుతించండి!△[m]

---

148:14 *అక్ష., "కొమ్మును." 148:14; 149:1, 9; 150:1, 6 #అక్ష., "యా." ఇది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం. 148:14; 149:1, 9; 150:1, 6 △లేదా "హల్లెలూయా!" 149:3; 150:4 *అంటే, గిలకల తప్పెట. 149:3; 150:3 #ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు. 149:3 △లేదా "సంగీతం వాయించాలి."

150:1 *లేదా "బలం గురించి సాక్ష్యం చెప్పే." ⊠లేదా "విశాలంలో." 150:3 *అక్ష., "కొమ్ము." 150:4 #లేదా "గుండ్రంగా తిరుగుతూ నాట్యం." △లేదా "సన్నాయితో."

148వ అధ్యా.
a కీర్త 8:1
యెష 12:4
b 1రా 8:27
1ది 29:11

149వ అధ్యా.
c కీర్త 33:3
కీర్త 96:1
యెష 42:10
ప్రక 5:9
d కీర్త 22:22
e కీర్త 100:3
యెష 54:5
f న్యా 11:34
g నిర్గ 15:20
కీర్త 150:4
h కీర్త 84:11
i కీర్త 132:16
యెష 61:10
j కీర్త 63:6

2వ వరుస
a ద్వితీ 7:1

150వ అధ్యా.
b ప్రక 19:6
c కీర్త 116:19
d కీర్త 19:1
e కీర్త 107:15
ప్రక 15:3
f ద్వితీ 3:24
కీర్త 145:3
g కీర్త 81:3
h 1ది 15:28
i నిర్గ 15:20
j 1స 10:5
k కీర్త 92:1, 3
కీర్త 144:9
l 2స 6:5
1ది 15:19
1ది 16:5
m ప్రక 5:13

# సామెతలు

విషయసూచిక


1 సామెతల ఉద్దేశం (1-7)
చెడు సహవాసం వల్ల ప్రమాదాలు (8-19)
నిజమైన తెలివి బహిరంగంగా కేకలు వేస్తుంది (20-33)

2 తెలివి విలువ (1-22)
దాచబడిన సంపదల్లా తెలివిని వెదకడం (4)
ఆలోచనా సామర్థ్యం కాపాడుతుంది (11)
అనైతికత నాశనం చేస్తుంది (16-19)

3 తెలివి కలిగి యెహోవా మీద నమ్మకం ఉంచాలి (1-12)
విలువైనవాటితో యెహోవాను ఘనపర్చాలి (9)
తెలివి సంతోషాన్ని తెస్తుంది (13-18)
తెలివివల్ల సురక్షితంగా ఉంటారు (19-26)
ఇతరులతో సరిగ్గా నడుచుకోవడం (27-35)
వీలైనప్పుడు ఇతరులకు మేలు చేయాలి (27)

4 తండ్రి తెలివైన ఉపదేశం (1-27)
అన్నిటికన్నా ముఖ్యంగా తెలివి సంపాదించుకోవాలి (7)
దుష్టుల మార్గాలకు దూరంగా ఉండాలి (14, 15)
నీతిమంతుల దారి తేజరిల్లుతుంది (18)
"నీ హృదయాన్ని భద్రంగా కాపాడుకో" (23)

5 అనైతిక స్త్రీల గురించి హెచ్చరిక (1-14)
నీ భార్యతో సంతోషించు (15-23)

6 అప్పుకు హామీ ఉండే విషయంలో జాగ్రత్త (1-5)
"సోమరీ, చీమల దగ్గరికి వెళ్లు" (6-11)
పనికిమాలిన దుష్టుడు (12-15)
యెహోవా ద్వేషించే ఏడు విషయాలు (16-19)
చెడ్డ స్త్రీ విషయంలో జాగ్రత్త (20-35)

7 దేవుని ఆజ్ఞలు పాటించి బ్రతుకు (1-5)
అనుభవంలేని యువకుడు మోసపోయాడు (6-27)
"పశువు వధకు పోయినట్టు" (22)

8 తెలివి మాట్లాడుతోంది (1-36)
'దేవుని పనుల్లో నేను మొట్టమొదటి వాణ్ణి' (22)
'ప్రధానశిల్పిగా దేవుని పక్కన' (30)
'మనుషుల్ని బట్టి ఆనందించేవాణ్ణి' (31)

9 నిజమైన తెలివి పిలుస్తోంది (1-12)
"నా వల్ల నీ ఆయుష్షు పెరుగుతుంది" (11)
మూర్ఖురాలు పిలుస్తోంది (13-18)
"దొంగిలించిన నీళ్లు తీపి" (17)

10 సొలొమోను సామెతలు (10:1–24:34)
తెలివిగల కుమారుడు తండ్రిని సంతోషపెడతాడు (1)
కష్టపడి పనిచేసేవాళ్లు ధనవంతులౌతారు (4)
ఎక్కువ మాటల్లో దోషం ఉంటుంది (19)
యెహోవా ఆశీర్వాదం ధనవంతుణ్ణి చేస్తుంది (22)
యెహోవాకు భయపడితే ఎక్కువకాలం జీవిస్తారు (27)

11 అణకువ గలవాళ్ల దగ్గర తెలివి ఉంటుంది (2)
భక్తిహీనుడు ఇతరుల్ని నాశనం చేస్తాడు (9)
'ఎక్కువమంది సలహాదారుల వల్ల విజయం వస్తుంది' (14)
ఉదారంగా ఇచ్చేవాళ్లు వర్ధిల్లుతారు (25)
సంపదల్ని నమ్ముకునేవాడు నాశనమౌతాడు (28)

12 గద్దింపును అసహ్యించుకునేవాడు మూర్ఖుడు (1)
"ఆలోచించకుండా మాట్లాడే మాటలు కత్తిపోట్ల లాంటివి" (18)
శాంతి కోసం కృషి చేస్తే సంతోషం ఉంటుంది (20)
అబద్ధాలాడే పెదాలు యెహోవాకు అసహ్యం (22)
ఆందోళన హృదయాన్ని కృంగదీస్తుంది (25)

13 సలహా కోసం వెదికేవాళ్లు తెలివిగలవాళ్లు (10)
ఎదురుచూసింది ఆలస్యమైతే బాధ (12)

నమ్మకమైన రాయబారి మేలు చేస్తాడు (17)
తెలివిగలవాళ్లతో తిరిగేవాడు తెలివిగలవాడౌతాడు (20)
క్రమశిక్షణ ప్రేమకు గుర్తు (24)

14 హృదయంలో ఉన్న బాధ దానికే తెలుస్తుంది (10)
సరైనదిగా కనిపించే మార్గం మరణానికి తీసుకెళ్లవచ్చు (12)
అనుభవం లేనివాడు ప్రతీ మాట నమ్ముతాడు (15)
ధనవంతుడికి చాలామంది స్నేహితులు (20)
ప్రశాంతమైన హృదయం శరీరానికి ఆరోగ్యం (30)

15 సౌమ్యంగా ఇచ్చే జవాబు కోపాన్ని చల్లారుస్తుంది (1)
యెహోవా కళ్లు ప్రతీచోట ఉన్నాయి (3)
నిజాయితీపరుల ప్రార్థనలు దేవునికి ఇష్టం (8)
సంప్రదించుకోకపోతే ప్రణాళికలు విఫలమౌతాయి (22)
జవాబిచ్చే ముందు ధ్యానించాలి (28)

16 యెహోవా ఉద్దేశాల్ని పరిశీలిస్తాడు (2)
నీ పనులన్నీ యెహోవాకు అప్పగించు (3)
న్యాయమైన త్రాసు యెహోవాది (11)
నాశనానికి ముందు గర్వం ఉంటుంది (18)
తలనెరపు అందమైన కిరీటం (31)

17 మేలుకు ప్రతిగా కీడు చేయకు (13)
గొడవ మొదలవ్వకముందే వెళ్లిపో (14)
నిజమైన స్నేహితుడు ఎల్లప్పుడూ ప్రేమిస్తాడు (17)
"సంతోష హృదయం మంచి ఔషధం" (22)
వివేచన గలవాడు మాటల్ని అదుపులో ఉంచుకుంటాడు (27)

18 వేరుగా ఉండేవాడు స్వార్థపరుడు, తెలివితక్కువవాడు (1)
యెహోవా పేరు బలమైన బురుజు (10)
డబ్బు ఇచ్చే భద్రత భ్రమ (11)
ఇరు పక్షాల వాదన వినడం తెలివైన పని (17)
సహోదరుడి కన్నా ఎక్కువగా ప్రేమించే స్నేహితుడు (24)

19 లోతైన అవగాహన కోపాన్ని చల్లారుస్తుంది (11)
కయ్యాలమారి భార్య కురిసే పైకప్పు లాంటిది (13)
బుద్ధిగల భార్య యెహోవా ఇచ్చే బహుమతి (14)
చెయ్యి దాటిపోకముందే పిల్లవాణ్ణి క్రమశిక్షణలో పెట్టాలి (18)
సలహా వినడం తెలివైన పని (20)

20 ద్రాక్షారసం నవ్వులపాలు చేస్తుంది (1)
సోమరి చలికాలంలో పొలం దున్నడు (4)
మనిషి హృదయంలోని ఆలోచనలు లోతైన నీళ్లలాంటివి (5)
తొందరపడి ఒట్టేయడం గురించి హెచ్చరిక (25)
యౌవనుల బలమే వాళ్లకు సౌందర్యం (29)

21 రాజు హృదయాన్ని యెహోవా తిప్పుతాడు (1)
బలుల కన్నా న్యాయం మేలు (3)
శ్రద్ధ వల్ల విజయం (5)
దీనుల మొర విననివాళ్ల ప్రార్థనకు జవాబు రాదు (13)
యెహోవాకు వ్యతిరేకంగా నిలిచే తెలివి ఏదీ లేదు (30)

22 గొప్ప సంపదల కన్నా మంచిపేరు నయం (1)
చిన్నప్పటి శిక్షణ జీవితాంతం పనికొస్తుంది (6)
సోమరి బయట సింహం ఉందని భయపడతాడు (13)
క్రమశిక్షణ మూర్ఖత్వాన్ని తీసేస్తుంది (15)
నైపుణ్యం ఉన్న వ్యక్తి రాజుల దగ్గర సేవ చేస్తాడు (29)

23 ఆతిథ్యం తీసుకునేటప్పుడు జాగ్రత్త (2)
ఆస్తి కోసం ప్రయాసపడకు (4)
ఆస్తి నీ దగ్గర నుండి ఎగిరిపోవచ్చు (5)
తాగుబోతుల మధ్య ఉండకు (20)
మద్యం పాములా కాటేస్తుంది (32)

24 చెడ్డవాళ్లను చూసి ఈర్ష్యపడకు (1)
తెలివి వల్ల ఇల్లు కట్టబడుతుంది (3)

నీతిమంతుడు పడినా లేస్తాడు (16)
ప్రతీకారం తీర్చుకోకు (29)
కునికిపాట్ల వల్ల పేదరికం వస్తుంది (33, 34)

25 హిజ్కియా రాజు మనుషులు నకలు రాసిన సొలొమోను సామెతలు (25:1–29:27)
విషయాన్ని రహస్యంగా ఉంచడం (9)
సరిగ్గా ఎంచుకున్న మాటలు (11)
వేరేవాళ్ల ఇంటికి పదేపదే వెళ్లకు (17)
శత్రువు తలమీద నిప్పులు కుప్పగా పోయడం (21, 22)
మంచి కబురు చల్లటి నీళ్ల లాంటిది (25)

26 సోమరి వర్ణన (13-16)
వేరేవాళ్ల గొడవల్లో తలదూర్చకు (17)
ఆటపట్టించకూడదు (18, 19)
కట్టెలు లేకపోతే మంట ఆరిపోతుంది (20, 21)
లేనిపోనివి కల్పించి చెప్పేవాడి మాటలు రుచికరమైన ఆహారం ముద్దలు (22)

27 స్నేహితుడి గద్దింపులు ప్రయోజనకరం (5, 6)
నా కుమారుడా, నా హృదయాన్ని సంతోషపెట్టు (11)
ఇనుము ఇనుముకు పదునుపెడుతుంది (17)
నీ పశువుల స్థితి తెలుసుకో (23)
డబ్బు శాశ్వతం కాదు (24)

28 ధర్మశాస్త్రానికి స్పందించని వాళ్ల ప్రార్థన అసహ్యం (9)
దోషాన్ని ఒప్పుకునేవాడి మీద కరుణ (13)
ధనవంతుడు అవ్వడానికి తొందరపడేవాడు నిర్దోషిగా ఉండడు (20)
పొగడ్త కన్నా గద్దింపు మేలు (23)
ఉదారంగా ఇచ్చేవాడికి ఏ లోటూ ఉండదు (27)

29 అదుపులో పెట్టని పిల్లవాడు తల్లికి అవమానం తెస్తాడు (15)
దర్శనం లేనిచోట ప్రజలు అదుపులేకుండా ప్రవర్తిస్తారు (18)
కోపిష్ఠి గొడవలు రేపుతాడు (22)
వినయ స్వభావం గలవాడు ఘనత పొందుతాడు (23)
మనుషుల భయం ఉరి (25)

30 ఆగూరు మాటలు (1-33)
పేదరికాన్ని గానీ ఐశ్వర్యాన్ని గానీ ఇవ్వకు (8)
ఎప్పటికీ తృప్తి చెందనివి (15, 16)
జాడ కనుక్కోలేనివి (18, 19)
వ్యభిచార స్త్రీ (20)
స్వాభావికంగా తెలివైన ప్రాణులు (24)

31 లెమూయేలు రాజు మాటలు (1-31)
సమర్థురాలైన భార్య దొరకడం అరుదు (10)
కష్టపడుతుంది, ప్రయాసపడుతుంది (17)
దయగా మాట్లాడుతుంది (26)
పిల్లలు, భర్త పొగుడుతారు (28)
అందం, సౌందర్యం నశించిపోతాయి (30)

---

**1** దావీదు కుమారుడూ,[a] ఇశ్రాయేలు రాజూ[b]
అయిన సొలొమోను సామెతలు:[c]
2 తెలివిని, ఉపదేశాన్ని* నేర్చుకోవడానికి;#
తెలివిగల మాటల్ని అర్థం చేసుకోవడానికి;
3 లోతైన అవగాహనను, నీతిని, మంచి
వివేచనను,#[a] నిజాయితీని△
ఇచ్చే ఉపదేశాన్ని*[b] సంపాదించుకోవడానికి;
4 అనుభవంలేని వాళ్లకు వివేకాన్ని,*[c]
యౌవనులకు జ్ఞానాన్ని, ఆలోచనా

**1వ అధ్యా.**
a 2స 12:24
b 1రా 2:12
c 1రా 4:29, 32; ప్రస 12:9

**2వ వరుస**
a 1రా 3:28; హెబ్రీ 12:11
b సామె 3:11, 12
c సామె 15:5

1:2, 3 *లేదా "క్రమశిక్షణను." 1:2 #అక్ష., "తెలుసుకోవడానికి."
1:3 #లేదా "సరైనదాన్ని." △లేదా "నిష్పక్షపాతాన్ని." 1:4 *లేదా "యుక్తిని."

సామర్థ్యాన్ని[a] ఇవ్వడానికి రాసిన
సామెతలు.
5 తెలివిగలవాళ్లు విని, మరింత ఉపదేశం
పొందుతారు;[b]
అవగాహన ఉన్నవాళ్లు తెలివిగల*
నిర్దేశాన్ని తీసుకుంటారు,[c]
6 దానివల్ల వాళ్లు సామెతల్ని, చిక్కు
ప్రశ్నల్ని*
జ్ఞానుల మాటల్ని, పొడుపుకథల్ని[d]
అర్థంచేసుకోగలుగుతారు.
7 యెహోవా పట్ల భయమే* జ్ఞానానికి
ఆరంభం.[e]
మూర్ఖులే తెలివిని, క్రమశిక్షణను
నీచంగా చూస్తారు.[f]
8 నా కుమారుడా, మీ నాన్న క్రమశిక్షణను
స్వీకరించు,[g]
మీ అమ్మ ఉపదేశాన్ని విడిచిపెట్టకు.[h]
9 అవి నీ తలకు అందమైన పూలదండలా,[i]
నీ మెడకు సొగసైన హారంలా ఉంటాయి.[j]
10 నా కుమారుడా, పాపులు నిన్ను ప్రేరేపిస్తే
ఒప్పుకోకు.[k]
11 వాళ్లు ఇలా అంటారు: "మాతో రా.
రక్తం చిందించడానికి పొంచి ఉందాం.
దాక్కొని ఉండి, అమాయకుల మీద
దాడిచేద్దాం.
12 సమాధి* మింగేసినట్టు వాళ్లను ప్రాణాల
తోనే మింగేద్దాం,
గోతిలోకి దిగిపోయేవాళ్లలా వాళ్లను
నిలువునా మింగేద్దాం.
13 వాళ్ల విలువైన సంపదలన్నిటినీ
లాక్కుందాం;
దోపుడుసొమ్ముతో మన ఇళ్లను
నింపుకుందాం.
14 నువ్వు మాతో చేతులు కలుపు,
దోచుకున్న వాటిని అందరం సమానంగా
పంచుకుందాం."

15 నా కుమారుడా, నువ్వు వాళ్ల వెంట
వెళ్లకు.
వాళ్ల దారికి దూరంగా ఉండు,[a]
16 వాళ్ల పాదాలు కీడు చేయడానికి
పరుగెత్తుతాయి;
వాళ్లు రక్తం చిందించడానికి
త్వరపడతారు.[b]
17 పక్షి చూస్తుండగా వలను పరచడం వృథా.
18 అందుకే వాళ్లు రక్తం చిందించడానికి
పొంచి ఉంటారు;
ప్రాణాలు తీయడానికి దాక్కొనివుంటారు.
19 అక్రమ లాభం సంపాదించేవాళ్ల పద్ధతులు
ఇలా ఉంటాయి,
అది దాన్ని పొందేవాళ్ల ప్రాణాలు
తీస్తుంది.[c]
20 నిజమైన తెలివి[d] వీధుల్లో కేకలు
వేస్తోంది.[e]
సంతవీధుల్లో బిగ్గరగా మాట్లాడుతోంది.[f]
21 అది రద్దీగా ఉన్న వీధుల మూలల్లో
ప్రకటిస్తోంది.
నగర ప్రవేశ ద్వారాల్లో ఇలా అంటోంది:[g]
22 "అనుభవంలేని వాళ్లారా, మీరు ఎంత
కాలం అజ్ఞానాన్ని ప్రేమిస్తారు?
ఎగతాళి చేసేవాళ్లారా, మీరు ఎంతకాలం
ఎగతాళి చేస్తూ సంతోషిస్తారు?
మూర్ఖులారా, మీరు ఎంతకాలం జ్ఞానాన్ని
అసహ్యించుకుంటారు?[h]
23 నా గద్దింపును విని, మారండి.[i]
అప్పుడు నేను మీకు తెలివిని* ఇస్తాను;
నా మాటల్ని మీకు తెలియజేస్తాను.[j]
24 అయితే నేను పిలిచినప్పుడు మీరు
వినలేదు,
నేను చెయ్యి చాపినప్పుడు ఎవ్వరూ
పట్టించుకోలేదు,[k]
25 మీరు నా సలహాలన్నిటినీ
నిర్లక్ష్యం చేస్తూ,
నా గద్దింపుల్ని తిరస్కరిస్తూ వచ్చారు;

---

1:5 *లేదా "నేర్పుగల." 1:6 *లేదా "ఉపమానాల్ని." 1:7 *లేదా "భయభక్తులే." 1:12 *లేదా "షియోల్," అంటే మానవజాతి సాధారణ సమాధి. పదకోశం చూడండి.

1:23 *పదకోశంలో "రూ-ఆఖ్; న్యూమా" చూడండి. ఇది దేవుని పవిత్రశక్తి ఇచ్చే తెలివిని సూచిస్తుండవచ్చు.

**1వ అధ్యా.**
a సామె 2:11, సామె 3:21, సామె 8:12
b సామె 9:9
c 1స 25:32, 33, సామె 24:6
d ప్రస 12:11
e యోబు 28:28, సామె 9:10
f సామె 5:12, 13, సామె 18:2
g ద్వితీ 6:6, 7, ఎఫె 6:4, హెబ్రీ 12:9
h లేవీ 19:3, సామె 31:26, 2తి 1:5
i సామె 4:7, 9
j సామె 3:21, 22
k ఆది 39:7, 8, ద్వితీ 13:6-8

**2వ వరుస**
a సామె 4:14, సామె 13:20, 1కొ 15:33
b సామె 6:16-18, రోమా 3:15
c సామె 15:27
d రోమా 16:27, 1కొ 1:20, యాకో 3:17
e మత్త 10:27
f సామె 8:1-3, సామె 9:1, 3
g యోహా 18:20, అపొ 20:20
h సామె 5:12, 13, యోహా 3:20
i కీర్త 141:5, ప్రక 3:19
j యెష 54:13
k యెష 65:12

26 అందుకే, మీ మీదికి విపత్తు వచ్చినప్పుడు
నేను కూడా నవ్వుతాను;
మీరు భయపడేది మీ మీదికి వచ్చి
నప్పుడు ఎగతాళి చేస్తాను.[a]
27 మీరు భయపడేది తుఫానులా విరుచుకు
పడినప్పుడు,
విపత్తు సుడిగాలిలా మీ మీదికి వచ్చి
నప్పుడు,
మీకు దుఃఖం, కష్టం కలిగినప్పుడు నేను
నవ్వుతాను.
28 ఆ సమయంలో వాళ్లు నాకు మొర
పెడుతూ ఉంటారు, కానీ నేను
జవాబివ్వను;
నా కోసం ఆత్రుతతో వెదుకుతారు, కానీ
నేను దొరకను,[b]
29 ఎందుకంటే వాళ్లు జ్ఞానాన్ని అసహ్యించు
కున్నారు,[c]
యెహోవాకు భయపడాలని వాళ్లు అను
కోలేదు.[d]
30 వాళ్లు నా సలహాను వద్దనుకున్నారు;
నేను ఎన్నిసార్లు గద్దించినా అస్సలు
లెక్కచేయలేదు.
31 కాబట్టి వాళ్లు తమ పనుల పర్యవసా
నాల్ని అనుభవిస్తారు,[e]
వాళ్ల ఆలోచనల* వల్ల వాళ్లకే వెగటు
పుడుతుంది.
32 ఎందుకంటే, అనుభవం లేనివాళ్ల తిరుగు
బాటు స్వభావం వాళ్లను చంపుతుంది,
మూర్ఖుల నిశ్చింత వైఖరి వాళ్లను నాశనం
చేస్తుంది.
33 కానీ నా మాటలు వినేవాళ్లు, విపత్తు
వస్తుందనే భయం లేకుండా[f]
సురక్షితంగా నివసిస్తారు.”[g]

**2** నా కుమారుడా, నువ్వు నా మాటల్ని
అంగీకరిస్తే,
నా ఆజ్ఞల్ని సంపదలా దాచుకుంటే,[h]
2 తెలివిగల మాటల్ని చెవిపెట్టి వింటే,[i]
వివేచనను నేర్చుకోవడానికి
నీ హృదయాన్ని తెరిస్తే,[j]
3 అవగాహన కోసం మొరపెడితే,[a]
వివేచన కోసం వేడుకుంటే,[b]
4 వెండిని వెదికినట్టు వాటిని వెదుకుతూ
ఉంటే,[c]
దాచబడిన సంపదల కోసం తవ్వినట్టు
వాటికోసం తవ్వుతూ ఉంటే,[d]
5 అప్పుడు, యెహోవాకు భయపడడం
అంటే ఏంటో నువ్వు అర్థం
చేసుకుంటావు,[e]
దేవుని గురించిన జ్ఞానం నీకు దొరుకు
తుంది.[f]
6 ఎందుకంటే, తెలివిని ఇచ్చేది
యెహోవాయే;[g]
ఆయన నోటి నుండే జ్ఞానం, వివేచన
వస్తాయి.
7 ఆయన తన ఖజానాలో నుండి
నిజాయితీపరులకు తెలివిని* దయ
చేస్తాడు;
యథార్థంగా నడుచుకునేవాళ్లకు
ఆయనే డాలు.[h]
8 ఆయన న్యాయమార్గాల్ని కనిపెడుతూ
ఉంటాడు,
తన విశ్వసనీయుల త్రోవను
కాపాడతాడు.[i]
9 అప్పుడు నువ్వు నీతి, న్యాయం, నిష్ప
క్షపాతం అంటే ఏంటో అర్థం
చేసుకుంటావు,
ఏది మంచి మార్గమో[j] గ్రహిస్తావు.
10 తెలివి నీ హృదయంలోకి వెళ్లినప్పుడు,[k]
జ్ఞానం నీ ప్రాణానికి* మనోహరంగా అని
పించినప్పుడు,[l]
11 ఆలోచనా సామర్థ్యం నిన్ను కనిపెట్టుకుని
ఉంటుంది,[m]
వివేచన నీకు కాపుదలగా ఉంటుంది;
12 అవి చెడు మార్గం నుండి,
తప్పుడు మాటలు మాట్లాడేవాళ్ల[n] నుండి
నిన్ను కాపాడతాయి,

**1వ అధ్యా.**
a న్యా 10:13, 14
b విలా 3:44
c హోషే 4:6
d న్యా 5:8
e యిర్మీ 6:19 గల 6:7
f 2రా 6:15, 16 యెష 26:3 2పే 2:9
g యెష 48:18

**2వ అధ్యా.**
h ద్వితీ 6:6, 8
i సామె 1:5
j హెబ్రీ 5:14

**2వ వరుస**
a 1రా 3:11, 12 సామె 9:10 2తి 2:7
b ఫిలి 1:9
c కీర్త 19:9, 10
d యోబు 28:15-18
e యోబు 28:28 సామె 8:13 యిర్మీ 32:40
f యిర్మీ 9:24 1యో 5:20
g నిర్గ 31:2, 3 1రా 4:29 2తి 3:16, 17 యాకో 3:17
h కీర్త 41:12 సామె 28:18
i కీర్త 97:10
j ప్రస 12:13 మీకా 6:8 మత్త 22:37-40
k కీర్త 119:111
l అపొ 17:11
m ప్రస 7:12
n సామె 8:13

1:31 *లేదా “పథకాల, పన్నాగాల.”

2:7 *లేదా “ఆచరణాత్మక తెలివిని.” 2:10 *పద కోశం చూడండి.

13 వాళ్లు చీకటి దారుల్లో[a] నడవడానికి
నిజాయితీగల* దారుల్ని విడిచిపెడతారు,
14 చెడ్డపనులు చేయడం వాళ్లకు సరదా,
వాళ్లు దిగజారిపోయిన చెడ్డ విషయాల్లో
సంతోషిస్తారు,
15 వాళ్ల మార్గాలు వంకరవి
వాళ్ల పనులన్నీ మోసంతో నిండినవి.
16 తెలివి, దిగజారిన* స్త్రీ నుండి,
అనైతిక# స్త్రీ మాట్లాడే తియ్యని△
మాటల నుండి నిన్ను కాపాడుతుంది;[b]
17 ఆమె తన యౌవనకాల భర్తను*
వదిలేస్తుంది,[c]
తన దేవునితో చేసుకున్న ఒప్పందాన్ని#
మర్చిపోతుంది;
18 ఆమె ఇంటికి వెళ్లడం మరణం దగ్గరికి
వెళ్లడమే,
ఆమె దారులు సమాధిలోకి
తీసుకెళ్తాయి.[d]
19 ఆమెతో సంబంధం పెట్టుకునే వాళ్లెవ్వరూ
తిరిగి రారు,
వాళ్లు ఇంకెప్పుడూ జీవమార్గాల్లో
నడవలేరు.[e]
20 అందుకే, మంచివాళ్ల మార్గాన్ని అనుస
రించు,
నీతిమంతుల దారుల్లోనే నడువు.[f]
21 ఎందుకంటే, నిజాయితీపరులే భూమ్మీద
నివసిస్తారు,
ఏ నిందా లేనివాళ్లే* అందులో
ఉండిపోతారు.[g]
22 కానీ దుష్టులు భూమ్మీద ఉండకుండా
నాశనం చేయబడతారు,[h]
మోసగాళ్లు దానిమీద నుండి పెరికేయబ
డతారు.[i]

2:13 *లేదా "సరైన." 2:16 *అక్ష., "అపరిచిత." దేవుని నైతిక ప్రమాణాల్ని పాటించని స్త్రీ అని స్పష్టమౌతోంది. #అక్ష., "విదేశీ." దేవుని నైతిక ప్రమాణాలకు దూరంగా ఉన్న స్త్రీ అని స్పష్టమౌతోంది. △లేదా "ప్రలోభపెట్టే." 2:17 *అక్ష., "సన్నిహిత సహచరుణ్ణి." #లేదా "నిబంధనను." 2:21 *లేదా "యథార్థవంతులే."

**2వ అధ్యా.**
a యోహా 3:19
b ఆది 39:10-12; సామె 6:23, 24; సామె 7:4, 5
c ఆది 2:24; సామె 5:18
d సామె 5:3, 5; సామె 5:20, 23; సామె 9:16-18; ఎఫె 5:5
e ప్రస 7:26; ప్రక 22:15
f సామె 13:20
g కీర్త 37:11, 29
h కీర్త 104:35; సామె 10:7; మత్త 25:46
i ద్వితీ 28:45, 63

**2వ వరుస**

**3వ అధ్యా.**
a ద్వితీ 5:16
b హోషే 12:6
c ద్వితీ 6:6, 8
d 2కొ 8:21
e యెష 26:4; యిర్మీ 17:7
f సామె 28:26; యిర్మీ 10:23; 1కొ 3:18
g 1స 23:2, 4; నెహె 1:11; ఫిలి 4:6
h యెహో 1:7; కీర్త 25:9; యాకో 1:5
i సామె 26:12; రోమా 12:16
j నిర్గ 23:19
k సం 31:50; ద్వితీ 16:16; లూకా 16:9; 1తి 6:18
l 2ది 31:10; మలా 3:10
m సామె 15:32; హెబ్రీ 12:5, 6
n కీర్త 94:12

## 3

నా కుమారుడా, నా ఉపదేశాన్ని
మర్చిపోకు,
నా ఆజ్ఞల్ని హృదయపూర్వకంగా
పాటించు,
2 అప్పుడు నువ్వు ఎక్కువకాలం జీవిస్తావు,
నీకు మనశ్శాంతి ఉంటుంది.[a]
3 విశ్వసనీయ ప్రేమను, సత్యాన్ని* విడిచి
పెట్టకు.[b]
వాటిని నీ మెడ చుట్టూ కట్టుకో;
నీ హృదయమనే పలకమీద రాసుకో;[c]
4 అప్పుడు నువ్వు దేవుని దృష్టిలో, మను
షుల దృష్టిలో[d]
అనుగ్రహం పొందుతావు, లోతైన అవగా
హన గలవాడిగా ఉంటావు.
5 నీ నిండు హృదయంతో యెహోవా మీద
నమ్మకం ఉంచు,[e]
నీ సొంత అవగాహన మీద ఆధార
పడకు.[f]
6 నీ మార్గాలన్నిట్లో ఆయన్ని పరిగణనలోకి
తీసుకో,[g]
అప్పుడు ఆయన నీ జీవితాన్ని సఫలం
చేస్తాడు.*[h]
7 నీ సొంత తెలివిని నమ్ముకోకు.[i]
యెహోవాకు భయపడి, చెడు నుండి
పక్కకు తప్పుకో.
8 అప్పుడు నీ శరీరం ఆరోగ్యంగా,
నీ ఎముకలు పుష్టిగా ఉంటాయి.
9 నీకున్న విలువైన వాటితో,
నీ పంటలోని* ప్రథమఫలాలతో#[j]
యెహోవాను ఘనపర్చు.[k]
10 అప్పుడు నీ గోదాముల్లో ధాన్యం
సమృద్ధిగా ఉంటుంది,[l]
నీ ద్రాక్షతొట్లలో ద్రాక్షారసం పొంగిపొర్లు
తుంది.
11 నా కుమారుడా, యెహోవా ఇచ్చే క్రమశి
క్షణను తిరస్కరించకు,[m]
ఆయన గద్దింపును అసహ్యించుకోకు;[n]

3:3 *లేదా "నమ్మకత్వాన్ని." 3:6 *లేదా "నీ దారుల్ని తిన్నగా చేస్తాడు." 3:9 *లేదా "రాబడి అంతటిలోని." #లేదా "అత్యంత శ్రేష్ఠమైనవాటితో."

12 ఎందుకంటే, తండ్రి తాను ప్రేమించే
కుమారుణ్ణి గద్దించినట్టే,
యెహోవా తాను ప్రేమించేవాళ్లను
గద్దిస్తాడు.[a]
13 తెలివిని కనుగొన్నవాళ్లు,
వివేచనను సంపాదించినవాళ్లు
సంతోషంగా ఉంటారు;[b]
14 వెండిని సంపాదించడం కంటే తెలివిని
సంపాదించడం మేలు,
బంగారాన్ని లాభంగా పొందడం కంటే
తెలివిని పొందడం మేలు.[c]
15 అది పగడాల* కన్నా ఎంతో అమూల్య
మైనది;
నువ్వు కోరుకునేదేదీ దానికి సాటిరాదు.
16 దాని కుడిచేతిలో దీర్ఘాయుష్షు,
దాని ఎడమచేతిలో సంపదలు, ఘనత
ఉన్నాయి.
17 దాని మార్గాలు ఆహ్లాదకరం,
దాని దారులన్నీ శాంతిమయం.[d]
18 దాన్ని పట్టుకునేవాళ్లకు అది జీవవృక్షం,
దాన్ని గట్టిగా పట్టుకునేవాళ్లు ధన్యులు.*[e]
19 యెహోవా తెలివితో భూమికి పునాది
వేశాడు.[f]
వివేచనతో ఆకాశాన్ని స్థిరంగా
స్థాపించాడు.[g]
20 ఆయన జ్ఞానంవల్ల అగాధ జలాలు
తెరుచుకున్నాయి,
మేఘాలతో నిండిన ఆకాశం చిరుజల్లులు
కురిపిస్తుంది.[h]
21 నా కుమారుడా, వాటిని* నీ కళ్లముందు
నుండి వెళ్లిపోనివ్వకు.
తెలివిని,# ఆలోచనా సామర్థ్యాన్ని
భద్రంగా కాపాడుకో;
22 అవి నీకు జీవాన్నిస్తాయి,
నీ మెడకు అలంకారంగా ఉంటాయి;
23 అప్పుడు నువ్వు నీ దారిలో సురక్షితంగా
నడుస్తావు,
నీ పాదం ఎప్పుడూ తడబడదు.*[a]
24 నువ్వు పడుకున్నప్పుడు దేనికీ
భయపడవు,[b]
నువ్వు పడుకొని హాయిగా నిద్రపోతావు.[c]
25 హఠాత్తుగా వచ్చే అపాయానికి గానీ,
దుష్టుల మీదికి వచ్చే తుఫానుకు[d] గానీ
నువ్వు భయపడవు.[e]
26 ఎందుకంటే, నువ్వు యెహోవా మీద
పూర్తిగా నమ్మకం పెట్టుకుంటావు;[f]
ఆయన నీ పాదాన్ని ఉచ్చులో చిక్కుకో
కుండా కాపాడతాడు.[g]
27 మేలు చేయడం నీకు చేతనైనప్పుడు,
దాన్ని పొందాల్సిన వాళ్లకు ఆ మేలు
చేయకుండా ఉండకు.[h]
28 నీ సాటిమనిషికి ఇప్పుడే ఏదైనా ఇవ్వగ
లిగితే,
"వెళ్లి రేపు రా, ఇస్తాను" అని అతనితో
అనకు.
29 నీ పొరుగువాడు నిన్ను నమ్మి నీ దగ్గర
సురక్షితంగా నివసిస్తుంటే,
అతనికి హాని చేయడానికి కుట్ర
పన్నకు.[i]
30 నీకు ఏ హానీ చేయని వ్యక్తితో
కారణం లేకుండా గొడవపడకు.[j]
31 దౌర్జన్యం చేసేవాణ్ణి చూసి ఈర్ష్యపడకు,[k]
అతని మార్గాల్లో దేన్నీ ఎంచుకోకు;
32 ఎందుకంటే, కపట బుద్ధి గలవాళ్లు
యెహోవాకు అసహ్యం,[l]
నిజాయితీపరులకు ఆయన దగ్గరి
స్నేహితుడు.[m]
33 దుష్టుల ఇంటిమీద యెహోవా శాపం
ఉంటుంది,[n]
కానీ నీతిమంతుల ఇంటిని ఆయన
దీవిస్తాడు.[o]

**3వ అధ్యా.**
a ద్వితీ 8:5 హెబ్రీ 12:7, 9 ప్రక 3:19
b ప్రస 7:12
c యోబు 28:15, 18
d ఫిలి 4:9
e కీర్త 1:1, 2
f కీర్త 104:24
g సామె 8:27 యిర్మీ 10:12
h యోబు 36:27 యోబు 38:37 యిర్మీ 10:13

**2వ వరుస**
a యెష 26:7
b కీర్త 3:5 సామె 6:22
c ప్రస 5:12
d కీర్త 73:12, 19
e కీర్త 27:1
f సామె 10:29 సామె 28:1
g కీర్త 91:14
h ద్వితీ 15:7, 8 సామె 28:27 యాకో 2:15, 16
i సామె 6:16, 18
j సామె 18:6 సామె 20:3 రోమా 12:18
k కీర్త 37:1 సామె 23:17
l సామె 6:16, 17
m కీర్త 15:1, 2 కీర్త 24:3, 4 కీర్త 25:14
n ద్వితీ 28:15 యెహో 7:24, 25 ఎస్తే 9:24, 25
o యోబు 42:12, 13

3:15 *పదకోశం చూడండి. 3:18 *లేదా "సంతోషంగా ఉంటారు." 3:21 *ముందు వచనాల్లోని దేవుని లక్షణాల్ని సూచిస్తుందని స్పష్టమౌతోంది. #లేదా "ఆచరణాత్మక తెలివిని."

3:23 *లేదా "నీ పాదం దేనికీ కొట్టుకోదు."

34 ఎగతాళి చేసేవాళ్లను చూసి ఆయన
నవ్వుతాడు,[a]
సాత్వికుల మీద దయ చూపిస్తాడు.[b]
35 తెలివిగలవాళ్లు ఘనతను పొందుతారు,
అయితే మూర్ఖులు, అవమానం తెచ్చే
వాటిని గొప్పగా చూస్తారు.[c]

4 నా కుమారులారా, తండ్రి క్రమశిక్షణను
స్వీకరించండి;[d]
శ్రద్ధగా ఆలకించి అవగాహనను
సంపాదించుకోండి.
2 ఎందుకంటే, నేను మంచి ఉపదేశం
ఇస్తాను;
నేను బోధించేవాటిని విడిచిపెట్టకండి.[e]
3 నేను మా నాన్నకు మంచి* కుమారుణ్ణి,
మా అమ్మకు ఎంతో ఇష్టమైనవాణ్ణి.[f]
4 మా నాన్న నాకు బోధించి, ఇలా
అన్నాడు: "నీ హృదయం నా మాటల్ని
గట్టిగా పట్టుకోవాలి.[g]
నా ఆజ్ఞల్ని పాటిస్తే నువ్వు ఎక్కువకాలం
జీవిస్తావు.[h]
5 తెలివిని, అవగాహనను సంపాదించు.[i]
నా నోటి మాటల్ని మర్చిపోకు, వాటి
నుండి పక్కకు తిరగకు.
6 తెలివిని విడిచిపెట్టకు, అది నిన్ను
సంరక్షిస్తుంది.
దాన్ని ప్రేమించు, అది నిన్ను భద్రంగా
కాపాడుతుంది.
7 తెలివి అన్నిటికన్నా ముఖ్యమైనది,[j]
అందుకే తెలివిని సంపాదించు,
నువ్వు ఏం సంపాదించినా, వాటితోపాటు
అవగాహనను సంపాదించు.[k]
8 దాన్ని చాలా విలువైనదిగా ఎంచు,
అప్పుడది నిన్ను హెచ్చిస్తుంది.[l]
నువ్వు దాన్ని హత్తుకున్నావు కాబట్టి అది
నిన్ను ఘనపరుస్తుంది.
9 అది నీ తలమీద అందమైన పూల
దండను ఉంచుతుంది,
సొగసైన కిరీటంతో నిన్ను అలంక
రిస్తుంది."
10 నా కుమారుడా, నా మాటల్ని విను,
వాటిని అంగీకరించు,
అప్పుడు నువ్వు ఎక్కువకాలం
జీవిస్తావు.[a]
11 జ్ఞాన* మార్గంలో నడవడం నీకు
నేర్పిస్తాను,[b]
నిజాయితీగల దారుల్లో నిన్ను నడి
పిస్తాను.[c]
12 నువ్వు నడుస్తున్నప్పుడు నీ అడుగులకు
ఏదీ అడ్డు రాదు;
నువ్వు పరుగెత్తినప్పుడు తడబడి
పడిపోవు.
13 క్రమశిక్షణను గట్టిగా పట్టుకో, దాన్ని
విడిచిపెట్టకు.[d]
అది నీకు జీవం కాబట్టి దాన్ని భద్రంగా
కాపాడుకో.[e]
14 దుష్టుల మార్గంలో అడుగుపెట్టకు,
చెడ్డవాళ్ల దారిలో నడవకు.[f]
15 దానికి దూరంగా ఉండు, అందులో
నడవకు;[g]
పక్కకు తప్పుకుని, దాన్ని దాటి వెళ్లిపో.[h]
16 ఎందుకంటే, చెడు చేయనిదే వాళ్లకు
నిద్రపట్టదు.
ఎవరో ఒకర్ని నాశనం చేయనిదే వాళ్లకు
నిద్రరాదు.
17 వాళ్లకు దుష్టత్వం రొట్టె లాంటిది,
దౌర్జన్యం ద్రాక్షారసం లాంటిది.
18 అయితే, నీతిమంతుల దారి వేకువ
వెలుగు లాంటిది,
మిట్టమధ్యాహ్నం అయ్యేవరకు ఆ వెలుగు
అంతకంతకూ ఎక్కువౌతుంది.[i]
19 దుష్టుల మార్గం చీకటిలా ఉంటుంది;
వాళ్లు దేనికి తట్టుకుని పడిపోతున్నారో
వాళ్లకు తెలీదు.
20 నా కుమారుడా, నా మాటల్ని శ్రద్ధగా
ఆలకించు;
నేను చెప్పేది జాగ్రత్తగా విను.

4:3 * లేదా "నిజమైన."

4:11 * లేదా "తెలివి."

**3వ అధ్యా.**
a సామె 19:29
b కీర్త 37:11; యెష 57:15; యాకో 4:6
c ఎస్తే 6:11, 12; సామె 12:8

**4వ అధ్యా.**
d ద్వితీ 6:6, 7; ఎఫె 6:1
e 1ది 28:9
f 1రా 1:16-21; 1రా 2:12
g ద్వితీ 4:9
h లేవీ 18:5
i నెహె 8:3, 8; సామె 9:10
j ప్రస 7:12
k సామె 15:14; మత్త 13:23; హెబ్రీ 5:14
l దాని 1:17, 20

**2వ వరుస**
a ద్వితీ 5:16
b 1రా 4:29
c యెష 26:7
d సామె 8:10; హెబ్రీ 2:1; హెబ్రీ 12:5, 6
e ద్వితీ 32:45-47; హెబ్రీ 12:11
f కీర్త 1:1; 1కొ 15:33
g ఆమో 5:15; ఎఫె 5:11
h సామె 5:3, 8; 1థె 5:22
i 2స 23:3, 4; కీర్త 119:105; 1కొ 13:12; 2కొ 4:6; 2పే 1:19

21 వాటిని నీ కళ్లముందు నుండి తొలగిపో
నివ్వకు;
వాటిని నీ హృదయంలో ఉంచుకో,[a]
22 ఎందుకంటే, వాటిని కనుగొనేవాళ్లకు
అవి జీవాన్ని,
వాళ్ల శరీరమంతటికీ ఆరోగ్యాన్ని
ఇస్తాయి.[b]
23 అన్నిటికన్నా ముఖ్యంగా నీ హృదయాన్ని
భద్రంగా కాపాడుకో,[c]
ఎందుకంటే దానిలో నుండే జీవపు
ఊటలు బయల్దేరతాయి.
24 వంకర మాటల్ని నీకు దూరంగా
ఉంచు,[d]
కపటమైన మాటల్ని చాలా
దూరంగా ఉంచు.
25 నీ కళ్లు అటూఇటూ చూడకుండా
తిన్నగా ముందుకు చూడాలి.[e]
26 నీ దారిని చదును చేసుకో,*[f]
అప్పుడు నీ మార్గాలన్నీ సుస్థిరం
అవుతాయి.
27 కుడివైపుకు గానీ, ఎడమవైపుకు గానీ
తిరగకు.[g]
చెడు నుండి పక్కకు తప్పుకో.

5 నా కుమారుడా, నేను చెప్పే తెలివిగల
మాటల్ని శ్రద్ధగా ఆలకించు,
వివేచన గురించి నేను బోధించేవాటిని
జాగ్రత్తగా విను.[h]
2 అప్పుడు నువ్వు నీ ఆలోచనా
సామర్థ్యాల్ని కాపాడుకుంటావు,
నీ పెదాలు నిజమే* మాట్లాడతాయి.[i]
3 దిగజారిన* స్త్రీ మాటలు# తేనెలా
తియ్యగా,[j]
నూనె కన్నా మృదువుగా ఉంటాయి.[k]
4 కానీ చివరికి ఆమె మాచిపత్రి* అంత
చేదుగా,[l]
రెండంచుల కత్తి అంత పదునుగా
ఉంటుంది.[a]
5 ఆమె పాదాలు మరణానికి దారితీస్తాయి.
ఆమె అడుగులు నేరుగా సమాధిలోకి*
తీసుకెళ్తాయి.
6 జీవ మార్గం గురించి ఆమె ఏమాత్రం
ఆలోచించదు.
ఆమె అడుగులు అటూఇటూ వెళ్తుం
టాయి, కానీ ఆమె ఎక్కడికి వెళ్తుందో
ఆమెకు తెలీదు.
7 కాబట్టి నా కుమారులారా, నా మాటలు
వినండి,
నేను చెప్పేవాటి నుండి పక్కకు మళ్లకండి.
8 ఆమెకు చాలా దూరంగా ఉండు;
ఆమె ఇంటి వాకిలి దగ్గరికి కూడా
వెళ్లకు.[b]
9 అలా వెళ్తే, నీ పేరు పాడౌతుంది,[c]
మిగతా జీవితమంతా కష్టాలు పడాల్సి
వస్తుంది.[d]
10 నీ ఆస్తిపాస్తుల్ని* పరాయివాళ్లు
తినేస్తారు,[e]
నీ కష్టార్జితం వేరేవాళ్ల ఇంటికి చేరుతుంది.
11 చివరిదశలో నీ బలం, నీ శరీరం క్షీణించి
నప్పుడు
నువ్వు వేదన పడతావు,[f]
12 నువ్వు ఇలా అనుకుంటావు: “అయ్యో,
నేను క్రమశిక్షణను ఎందుకు అసహ్యిం
చుకున్నాను?
నా హృదయం గద్దింపును ఎందుకు
తిరస్కరించింది?
13 నా ఉపదేశకుల మాటల్ని నేను వినిపిం
చుకోలేదు,
నా బోధకులు చెప్పింది పట్టించుకోలేదు.
14 సమాజమంతటి కళ్లముందు
నేను సర్వనాశనం అంచున ఉన్నాను.”[g]
15 నీ సొంత తొట్టిలో నీళ్లను,
నీ సొంత బావిలో ఊరే* నీళ్లను తాగు.[h]

4:26 *లేదా “జాగ్రత్తగా పరిశీలించుకో” అయ్యుం టుంది. 5:2 *లేదా “సరైన జ్ఞానం ప్రకారమే.” 5:3 *అక్ష., “అపరిచిత.” సామెతలు 2:16 చూడండి. #అక్ష., “పెదాలు.” 5:4 *పదకోశం చూడండి.

5:5 *లేదా “షియోల్‌లోకి,” అంటే మానవజాతి సాధారణ సమాధిలోకి. పదకోశం చూడండి. 5:10 *లేదా “శక్తిని.” 5:15 *లేదా “ప్రవహించే.”

4వ అధ్యా.
a కీర్త 40:8
సామె 2:1
b 1తి 4:8
c యిర్మీ 17:9
మార్కు 7:21-23
ఎఫె 6:14
d 1పే 2:1
e మత్త 6:22
f ఎఫె 5:15
g ద్వితీ 12:32
యెహో 1:7

5వ అధ్యా.
h 1రా 4:29
యాకో 1:19
i సామె 15:7
j సామె 7:14-21
k సామె 9:16, 17
l ప్రస 7:26

2వ వరుస
a సామె 6:32, 33
b సామె 9:14, 15
c సామె 29:3
d సామె 6:33-35
సామె 7:23
e సామె 31:3
లూకా 15:30
f సామె 7:22, 23
g సామె 6:27-29
h 1కొ 7:3
హెబ్రీ 13:4

16 నీ ఊటలు బయటికి,
నీ నీటి ప్రవాహాలు సంతవీధుల్లోకి
ప్రవహించవచ్చా?[a]
17 అవి నీ కోసమే ఉండాలి,
పరాయివాళ్ల కోసం కాదు.[b]
18 నీ సొంత ఊట దీవెన పొందాలి,
నీ యౌవనకాల భార్యతో నువ్వు
సంతోషించాలి.[c]
19 ఆమె ప్రియమైన లేడి, అందమైన
కొండమేక.[d]
ఆమె రొమ్ములవల్ల నువ్వు ఎల్లప్పుడూ
తృప్తి పొందాలి.
నువ్వు ఎప్పుడూ ఆమె ప్రేమలో మునిగి
తేలాలి.[e]
20 నా కుమారుడా, నువ్వు దిగజారిన* స్త్రీ
వ్యామోహంలో పడడం దేనికి?
అనైతిక# స్త్రీని[f] కౌగిలించుకోవడం
దేనికి?
21 మనుషుల మార్గాలు యెహోవా కళ్లెదుట
ఉన్నాయి;
వాళ్ల దారులన్నిటినీ ఆయన పరిశీ
లిస్తాడు.[g]
22 దుష్టులు తమ తప్పుల్లోనే చిక్కుకుంటారు,
వాళ్ల పాపాలే తాళ్లలా వాళ్లను
బంధిస్తాయి.[h]
23 క్రమశిక్షణ లేకపోవడంవల్ల వాళ్లు
చనిపోతారు,
విపరీతమైన మూర్ఖత్వం వల్ల పక్కదారి
పడతారు.

6 నా కుమారుడా, నీ పొరుగువాడికి
నువ్వు హామీగా* ఉంటే,[i]
అపరిచితునితో ఒప్పందం చేసుకుని
ఉంటే,[j]
2 ఇచ్చిన మాటవల్ల నువ్వు చిక్కుకుపోతే,
నీ నోటి మాటలవల్ల ఇరుక్కుపోతే,[k]
3 నా కుమారుడా, ఇలా చేసి తప్పించుకో:
వెళ్లి, నిన్ను నువ్వు తగ్గించుకొని, నీ
పొరుగువాణ్ణి పదేపదే బ్రతిమాలు.
ఎందుకంటే నువ్వు నీ పొరుగువాడి చేతికి
చిక్కావు.[a]
4 నీ కంటికి నిద్ర గానీ,
నీ కనురెప్పలకు కునుకు గానీ
రానివ్వకు.
5 వేటగాడి చేతిలో నుండి కొండజింక,
బోయవాడి చేతిలో నుండి పక్షి తప్పించు
కున్నట్టు తప్పించుకో.
6 సోమరీ,[b] చీమల దగ్గరికి వెళ్లు;
అవి చేసే పనులు చూసి తెలివి తెచ్చుకో.
7 వాటికి సైన్యాధికారి గానీ, అధికారి గానీ,
పరిపాలకుడు గానీ లేకపోయినా,
8 అవి వేసవికాలంలో ఆహారం సిద్ధం
చేసుకుంటాయి,[c]
కోతకాలంలో ఆహారం సమకూర్చు
కుంటాయి.
9 సోమరీ, ఎంతసేపు నువ్వు పడుకొని
ఉంటావు?
ఎప్పుడు నిద్ర లేస్తావు?
10 కాసేపు నిద్రపోవడం, కాసేపు కునికి
పాట్లు పడడం,
కాసేపు చేతులు ముడుచుకొని
పడుకోవడం[d]
11 వాటివల్ల, దోపిడీ దొంగలా పేదరికం,
ఆయుధాలు ధరించిన మనిషిలా లేమి నీ
మీదికి వస్తాయి.[e]
12 పనికిమాలిన దుష్టుడు వంకర మాటలు
మాట్లాడుతూ తిరుగుతుంటాడు;[f]
13 అతను కన్ను గీటి,[g] కాళ్లతో, వేళ్లతో
సైగలు చేస్తాడు.
14 కపట హృదయంతో అతను ఎప్పుడూ
కుట్రలు పన్నుతూ,[h] గొడవలు పెడుతూ[i]
ఉంటాడు.
15 కాబట్టి అకస్మాత్తుగా అతని మీదికి
విపత్తు వస్తుంది;
అతను ఒక్క క్షణంలో కూలిపోతాడు,
మళ్లీ కోలుకోడు.[j]

5:20 *అక్ష., "అపరిచిత." సామెతలు 2:16 చూడండి. #అక్ష., "విదేశీ." సామెతలు 2:16 చూడండి. 6:1 *అక్ష., "జామీను."

**5వ అధ్యా.**
a సామె 5:20
b ఆది 2:24
c ద్వితీ 24:5 ప్రస 9:9
d పర 2:9
e ఆది 26:8 ఆది 29:20 పర 8:6
f సామె 22:14
g 2ది 16:9 కీర్త 11:4 కీర్త 17:3 యిర్మీ 17:10 హెబ్రీ 4:13
h కీర్త 7:14-16 గల 6:7

**6వ అధ్యా.**
i సామె 17:18
j సామె 11:15 సామె 20:16
k సామె 18:7

**2వ వరుస**
a మత్త 5:25
b సామె 10:26 సామె 26:13-15
c సామె 30:24, 25
d సామె 20:13 సామె 24:33, 34 ప్రస 4:5
e సామె 13:4 సామె 20:4 సామె 24:30-34
f సామె 16:27 యాకో 3:6
g సామె 10:10 సామె 16:30
h కీర్త 36:1, 4 యెష 32:7 మీకా 2:1
i సామె 16:28 రోమా 16:17
j కీర్త 73:12, 18

16 యెహోవా ద్వేషించేవి ఆరు ఉన్నాయి;
నిజానికి ఏడు విషయాల్ని ఆయన
అసహ్యించుకుంటాడు, అవేంటంటే:
17 అహంకారంతో నిండిన కళ్లు,[a] అబద్ధాలాడే
నాలుక,[b] అమాయకుల రక్తం చిందించే
చేతులు,[c]
18 కుట్రలు పన్నే హృదయం,[d] కీడు
చేయడానికి పరుగులు తీసే పాదాలు,
19 నోరు తెరిస్తే అబద్ధాలే చెప్పే దొంగ సాక్షి,[e]
సహోదరుల మధ్య గొడవలు పెట్టేవాడు.[f]
20 నా కుమారుడా, మీ నాన్న ఆజ్ఞను
పాటించు,
మీ అమ్మ ఉపదేశాన్ని విడిచిపెట్టకు.[g]
21 వాటిని ఎప్పుడూ నీ హృదయంలో
ఉంచుకో;
నీ మెడకు కట్టుకో.
22 నువ్వు నడుస్తున్నప్పుడు అవి నీకు దారి
చూపిస్తాయి;
నువ్వు పడుకున్నప్పుడు నీకు కాపలా
కాస్తాయి;
నువ్వు మేల్కొని ఉన్నప్పుడు నీతో
మాట్లాడతాయి.*
23 ఎందుకంటే ఆజ్ఞ దీపం,[h]
ఉపదేశం వెలుగు;
గద్దింపు, క్రమశిక్షణ జీవానికి నడి
పిస్తాయి.[i]
24 అవి నిన్ను చెడ్డ స్త్రీ నుండి,
అనైతిక* స్త్రీ మాట్లాడే మాయమాటల
నుండి కాపాడతాయి.[j]
25 ఆమె సౌందర్యాన్ని నీ హృదయంలో
ఆశించకు,[k]
తన అందమైన కళ్లతో నిన్ను కట్టిపడేయ
నివ్వకు;
26 ఎందుకంటే, వేశ్య వల్ల చివరికి రొట్టె
ముక్క మాత్రమే మిగులుతుంది,[l]
వ్యభిచార ప్రవృత్తి గల స్త్రీ అమూల్య
మైన ప్రాణాన్ని వేటాడుతుంది.
27 ఒడిలో నిప్పులు ఉంచుకుంటే బట్టలు
కాలిపోకుండా ఉంటాయా?[a]
28 నిప్పుల మీద నడిస్తే కాళ్లు కాలకుండా
ఉంటాయా?
29 తన పొరుగువాడి భార్యతో సంబంధాలు
పెట్టుకునే వ్యక్తి పరిస్థితి అలాగే
ఉంటుంది;
ఆమెను ముట్టుకునేవాడికి శిక్ష తప్పదు.[b]
30 ఆకలిగా ఉన్న దొంగ కడుపు నింపుకోవ
డానికి దొంగతనం చేస్తే,
ఎవరూ అతన్ని నీచంగా చూడరు.
31 కానీ, అతను దొరికితే ఏడంతలు తిరిగి
చెల్లించాల్సి ఉంటుంది;
తన ఇంట్లోని విలువైన వాటన్నిటినీ ఇచ్చే
యాల్సి వస్తుంది.[c]
32 వ్యభిచారం చేసేవాడు వివేచన లేనివాడు;
అతను తన మీదికి తానే నాశనం కొని
తెచ్చుకుంటాడు.[d]
33 అతనికి గాయాలు, తలవంపులే
మిగులుతాయి,[e]
అతని అవమానం తొలగిపోదు.[f]
34 ఎందుకంటే, రోషం వల్ల భర్తకు విపరీత
మైన కోపం వస్తుంది;
ప్రతీకారం తీర్చుకునేటప్పుడు అతను
ఏమాత్రం కనికరం చూపించడు.[g]
35 అతను ఎలాంటి పరిహారం*
అంగీకరించడు;
నువ్వు ఎంత పెద్ద బహుమతి ఇచ్చినా
అతను శాంతించడు.

7 నా కుమారుడా, నా మాటల్ని పాటించు,
నా ఆజ్ఞల్ని సంపదలా దాచుకో.
2 నా ఆజ్ఞల్ని పాటిస్తూ ఎక్కువకాలం
బ్రతుకు;[h]
నా ఉపదేశాన్ని నీ కనుపాపలా
కాపాడుకో.
3 వాటిని నీ వేళ్లకు కట్టుకో;
నీ హృదయమనే పలకమీద రాసుకో.[i]
4 తెలివితో, "నువ్వు నా సహోదరివి" అని,

6:22 *లేదా "నీకు ఉపదేశిస్తాయి." 6:24 *అక్ష., "విదేశీ." సామెతలు 2:16 చూడండి.

6:35 *లేదా "విమోచనా మూల్యం."

6వ అధ్యా.
a కీర్త 101:5 సామె 16:5
b సామె 12:22 ప్రక 21:8
c ఆది 4:8, 10 సం 35:31 ద్వితీ 27:25
d జెక 8:17 మలా 2:16
e నిర్గ 23:1
f లేవీ 19:16 గల 5:20, 21 యాకో 3:14, 15
g ద్వితీ 21:18, 21 ఎఫె 6:1
h కీర్త 119:105
i సామె 4:13 హెబ్రీ 12:11
j సామె 5:3 సామె 7:4, 5 ప్రస 7:26
k మత్త 5:28 యాకో 1:14, 15
l లూకా 15:16, 30

2వ వరుస
a గల 6:7
b 2స 11:4 2స 12:10, 11 హెబ్రీ 13:4
c నిర్గ 22:1, 4
d సామె 2:18, 19 మలా 3:5 1కొ 6:9, 10 హెబ్రీ 13:4
e సామె 5:8, 9
f 1రా 15:5 1ది 5:1 మత్త 1:6
g ఆది 39:19, 20

7వ అధ్యా.
h లేవీ 18:5 ద్వితీ 5:16 యెష 55:3 యోహా 12:50
i సామె 2:10, 11

అవగాహనతో, “నువ్వు నా బంధువువి”
అని చెప్పు.
5 అప్పుడవి దిగజారిన* స్త్రీ[a] నుండి,
అనైతిక# స్త్రీ మాట్లాడే తియ్యని△
మాటల నుండి నిన్ను కాపాడతాయి.[b]
6 ఒకసారి నేను నా ఇంటి కిటికీ
జాలీలో నుండి
కిందికి చూస్తున్నప్పుడు,
7 అనుభవంలేని కొంతమందిని
గమనించాను,
యువకుల మధ్య వివేచనలేని ఒక
యువకుడు నాకు కనిపించాడు.[c]
8 అతను ఆ స్త్రీ ఉన్న వీధి మలుపు దగ్గర
నడుస్తున్నాడు,
ఆమె ఇంటి వైపుగా అడుగులు వేశాడు,
9 అది సాయంత్రం, సంధ్యవేళ,[d]
రాత్రి చీకటిపడే సమయం.
10 అప్పుడు వేశ్యలా బట్టలు వేసుకున్న
ఒక స్త్రీ[e]
కపట హృదయంతో అతని దగ్గరికి
వచ్చింది.
11 ఆమె పెద్దగా మాట్లాడుతుంది, బరితెగిం
చింది.[f]
ఆమె కాలు ఇంట్లో నిలవదు.
12 ఆమె ఒక క్షణం బయట ఉంటే, ఇంకో
క్షణం సంతవీధుల్లో ఉంటుంది,
ఆమె ప్రతీ వీధి మూల దగ్గర మాటు
వేస్తుంది.[g]
13 ఆమె అతన్ని పట్టుకుని ముద్దు పెట్టు
కుంది;
సిగ్గుమాలిన ముఖంతో అతనితో ఇలా
అంది:
14 “నేను సమాధాన బలులు అర్పించాను.[h]
ఈ రోజే నా మొక్కుబళ్లు చెల్లించాను.
15 అందుకే నిన్ను కలుసుకోవాలని
వెతుక్కుంటూ వచ్చాను,
ఇదిగో, నువ్వు కనిపించావు!
16 నా మంచం మీద శ్రేష్ఠమైన దుప్పట్లు,
ఐగుప్తు* నుండి వచ్చిన రంగురంగుల
నార దుప్పట్లు[a] పరిచాను.
17 నా మంచం మీద బోళం, అగరు, దాల్చిన
చెక్క[b] చల్లాను.
18 రా, తెల్లారేవరకు వలపుతీర తృప్తి
పొందుదాం;
కలిసి సుఖం అనుభవిద్దాం.
19 మా ఆయన ఇంట్లో లేడు;
దూరప్రయాణం వెళ్లాడు.
20 తనతోపాటు డబ్బు సంచి తీసుకెళ్లాడు,
పౌర్ణమి రోజు దాకా తిరిగిరాడు.”
21 అలా ఆమె ఒప్పించే మాటలతో అతన్ని
మాయచేసింది.[c]
తియ్యని మాటలతో అతన్ని బుట్టలో
వేసుకుంది.
22 పశువు వధకు పోయినట్టు, మూర్ఖుడు
సంకెళ్లతో* శిక్షించబడడానికి వెళ్లినట్టు
ఉన్నట్టుండి అతను ఆమె వెంట
వెళ్లాడు.[d]
23 చివరికి అతని కాలేయంలోకి బాణం
దూసుకెళ్తుంది;
పక్షి ఉచ్చులోకి వేగంగా వెళ్లినట్టు అతను
వెళ్లాడు,
దానివల్ల తన ప్రాణం ప్రమాదంలో
పడుతుందని అతనికి తెలీదు.[e]
24 కాబట్టి నా కుమారులారా, నేను చెప్పేది
వినండి;
నా మాటలు శ్రద్ధగా ఆలకించండి.
25 నీ హృదయాన్ని ఆమె మార్గాల వైపు
తిరగనివ్వకు.
దారితప్పి ఆమె త్రోవల్లోకి వెళ్లకు,[f]
26 ఆమె కారణంగా చాలామంది గాయపడి
పడిపోయారు,[g]
ఆమె లెక్కలేనంత మందిని చంపింది.[h]
27 ఆమె ఇల్లు సమాధికి* తీసుకెళ్తుంది;
అది మరణశాలలకు దారితీస్తుంది.

7:5 *అక్ష., “అపరిచిత.” సామెతలు 2:16 చూడండి. #అక్ష., “విదేశీ.” సామెతలు 2:16 చూడండి. △లేదా “ప్రలోభపెట్టే.”

7:16 *లేదా “ఈజిప్టు.” 7:22 *లేదా “బొండలో.” 7:27 *లేదా “షియోల్‌కి,” అంటే మానవజాతి సాధారణ సమాధికి. పదకోశం చూడండి.

**7వ అధ్యా.**
a సామె 23:27, 28
b సామె 2:11, 16 సామె 5:3 సామె 6:23, 24
c సామె 6:32 సామె 9:16, 17
d యోబు 24:15
e యిర్మీ 4:30
f సామె 9:13-18
g సామె 23:27, 28
h లేవీ 19:5

**2వ వరుస**
a యెహె 27:7
b పర 3:6 పర 4:14
c సామె 5:3
d 1కొ 6:18
e సామె 5:8-11
f సామె 5:8
g ప్రస 7:26
h 1కొ 10:8

8 తెలివి గొంతెత్తి పిలుస్తోంది,
వివేచన బిగ్గరగా మాట్లాడుతోంది.[a]
2 అది దారి పక్కన ఎత్తైన స్థలాల్లో,[b]
కూడళ్ల దగ్గర నిలబడి ఉంది.
3 నగర ద్వారాల పక్కన, తలుపుల దగ్గర
అది బిగ్గరగా ఇలా అంటోంది:[c]
4 "ప్రజలారా, మీకే చెప్తున్నాను;
మీలో ప్రతీ ఒక్కరితో నేను మాట్లాడు
తున్నాను.
5 అనుభవంలేని వాళ్లారా, వివేకం*
సంపాదించండి;[d]
మూర్ఖులారా, అవగాహనగల హృదయం
సంపాదించుకోండి.
6 నేను చెప్పే విషయాలు వినండి, అవి
చాలా ముఖ్యమైనవి,
నా పెదాలు సరైన మాటలే
మాట్లాడతాయి;
7 నా నోరు సత్యమే చెప్తుంది,
నా పెదాలకు చెడు అసహ్యం.
8 నా నోటి మాటలన్నీ నీతిగలవి.
వాటిలో వంకర మాటలు గానీ, కుటిల
మాటలు గానీ లేవు.
9 నా మాటలన్నీ వివేచన గలవాళ్లకు
సూటిగా,
జ్ఞానం పొందినవాళ్లకు సరైనవిగా అని
పిస్తాయి.
10 వెండికి బదులు నేనిచ్చే క్రమశిక్షణను,
మేలిమి బంగారానికి బదులు జ్ఞానాన్ని
ఎంచుకోండి,[e]
11 ఎందుకంటే, పగడాల* కంటే తెలివి
విలువైనది;
అమూల్యమైనవేవీ దానికి
సాటిరావు.
12 తెలివి అనే నేను వివేకంతో* కలిసి
నివసిస్తాను;
జ్ఞానం, ఆలోచనా సామర్థ్యం[f] నా దగ్గర
ఉన్నాయి.

8:5 *లేదా "యుక్తి." 8:11 *పదకోశం చూడండి.
8:12 *లేదా "యుక్తితో."

13 యెహోవాకు భయపడడం అంటే చెడును
అసహ్యించుకోవడమే.[a]
తనను తాను హెచ్చించుకోవడం, గర్వం,[b]
చెడ్డ మార్గం, తప్పుడు మాటలు[c] నాకు
అసహ్యం.
14 మంచి సలహా, ఆచరణాత్మక తెలివి[d]
నా దగ్గర ఉన్నాయి;
అవగాహన,[e] బలం[f] నా సొంతం.
15 నా సహాయంతో రాజులు
పరిపాలిస్తారు,
ఉన్నతాధికారులు నీతిగల[g] చట్టాలు
చేస్తారు.
16 నా సహాయంతో అధిపతులు ఏలతారు,
ప్రముఖులు నీతిగా తీర్పు తీరుస్తారు.
17 నన్ను ప్రేమించేవాళ్లను నేను
ప్రేమిస్తాను,
నన్ను వెదికేవాళ్లకు దొరుకుతాను.[h]
18 ఐశ్వర్యం, ఘనత,
శాశ్వత సంపదలు,* నీతి నా దగ్గర
ఉన్నాయి.
19 నేను ఇచ్చేవి బంగారం కన్నా, స్వచ్ఛమైన
బంగారం కన్నా మేలైనవి,
నా బహుమతులు శ్రేష్ఠమైన వెండికన్నా
మెరుగైనవి.[i]
20 నీతి మార్గంలో,
న్యాయమార్గాల మధ్యలో నేను
నడుస్తాను;
21 నన్ను ప్రేమించేవాళ్లకు నేను నిజమైన
సంపదల్ని ఇస్తాను,
వాళ్ల గోదాముల్ని నింపుతాను.
22 యెహోవా తన సృష్టికార్యాల్లో మొదటి
దిగా నన్ను చేశాడు,[j]
పూర్వం తన పనుల్లో మొట్టమొదటిదిగా
నన్ను తయారుచేశాడు.[k]
23 ప్రాచీనకాలాల్లో,* మొదట్లో,
భూమిని చేయకముందే[l] నేను నియమిం
చబడ్డాను.[m]

8:18 *లేదా "వారసత్వ విలువలు." 8:23 *లేదా "అనాదికాలంలో."

8వ అధ్యా.
a సామె 1:20, 21
b మత్త 10:27
c అపొ 20:20
d కీర్త 19:7
e కీర్త 19:9, 10
కీర్త 119:72, 127
సామె 3:13-15
f సామె 2:11
సామె 5:1, 2

2వ వరుస
a కీర్త 97:10
కీర్త 101:3
సామె 16:6
రోమా 12:9
b కీర్త 101:5
1పే 5:5
c సామె 4:24
d సామె 2:7
e సామె 4:7
f సామె 24:5
g కీర్త 72:1
h సామె 2:4, 5
i సామె 3:13, 14
j యోహా 1:1-3, 14
k కొలొ 1:15-17
l యోహా 8:58
యోహా 17:5
m మీకా 5:2

24 అగాధ జలాలు[a] లేనప్పుడు,
నీళ్లతో నిండిన ఊటలు లేనప్పుడు
నేను పుట్టాను.*
25 పర్వతాల్ని వాటి స్థానంలో ఉంచకముందే,
కొండలు ఉనికిలోకి రాకముందే
నేను పుట్టాను,
26 అప్పటికి ఆయన ఇంకా భూమిని గానీ,
దాని మైదానాల్ని గానీ,
పిడికెడు నేల మట్టిని గానీ
చేయలేదు.
27 ఆయన ఆకాశాన్ని సిద్ధం చేసినప్పుడు[b]
నేను ఉన్నాను;
జలాల ఉపరితలం మీద ఆయన
సరిహద్దు రేఖను* గీసినప్పుడు,[c]
28 పైన మేఘాల్ని స్థిరపర్చినప్పుడు,
లోతైన సముద్రాల్ని నింపినప్పుడు,
29 సముద్రానికి సరిహద్దుల్ని పెట్టి
దాని నీళ్లు ఆ హద్దుల్ని దాటకూడదని
ఆయన ఆజ్ఞాపించినప్పుడు,[d]
భూమి పునాదుల్ని స్థాపించినప్పుడు,
30 నేను ప్రధానశిల్పిగా* ఆయన పక్కనే
ఉన్నాను.[e]
ఆయన ప్రతీరోజు నన్ను చూసి ఎంతో
సంతోషించేవాడు;[f]
నేను ఎప్పుడూ ఆయన ముందు
సంతోషిస్తూ ఉండేవాణ్ణి.[g]
31 మనుషులు నివసించగలిగేలా
ఆయన చేసిన భూమిని చూసి
నేను సంతోషించాను,
ముఖ్యంగా మనుషుల్ని* బట్టి
నేను ఎంతో ఆనందించేవాణ్ణి.
32 కాబట్టి నా కుమారులారా, ఇప్పుడు
నేను చెప్పేది వినండి;
నా మార్గాల్లో నడిచేవాళ్లు సంతోషంగా
ఉంటారు.

8:24 *లేదా "పురిటినొప్పులతో కన్నట్టు నేను కలగ జేయబడ్డాను." 8:27 *అక్ష., "వృత్తాన్ని." 8:30 *లేదా "నైపుణ్యంగల పనివానిగా." 8:31 *లేదా "మానవజాతిని."

8వ అధ్యా.
a ఆది 1:2
b కీర్త 33:6
యిర్మీ 10:12
c ఆది 1:6, 7
యోబు 26:10
d యోబు 38:8-11
కీర్త 33:7
కీర్త 104:6-9
యిర్మీ 5:22
e ఆది 1:26
యోహా 1:1, 3
యోహా 17:5
కొలొ 1:15, 16
f యెష 42:1
మత్త 3:17
g యోబు 38:7

2వ వరుస
a సామె 3:11
సామె 4:13
హెబ్రీ 12:7, 9
b సామె 13:14
c సామె 5:23

9వ అధ్యా.
d సామె 1:20-22
e కీర్త 119:130
f సామె 4:5
సామె 13:20
g సామె 15:12
h 1రా 21:20, 21
1రా 22:8
2ది 25:15, 16
మత్త 7:6
i కీర్త 141:5
సామె 27:6
సామె 28:23

33 క్రమశిక్షణను స్వీకరించి[a] తెలివిగలవాళ్లు
అవ్వండి,
దాన్ని ఎన్నడూ నిర్లక్ష్యం చేయకండి.
34 ప్రతీరోజు తెల్లవారుజామునే నా గడప
దగ్గరికి వస్తూ,
నా గుమ్మం దగ్గర కనిపెట్టుకొనివుంటూ,
నా మాటలు వినేవాళ్లు సంతోషంగా
ఉంటారు;
35 ఎందుకంటే, నన్ను కనుగొన్నవాళ్లు
జీవాన్ని కనుగొంటారు,[b]
యెహోవా ఆమోదం పొందుతారు.
36 నన్ను పట్టించుకోనివాళ్లు తమకు తామే
హాని చేసుకుంటారు,
నన్ను ద్వేషించేవాళ్లు మరణాన్ని
ప్రేమిస్తున్నారు."[c]

9 నిజమైన తెలివి తన ఇల్లు కట్టుకుంది;
ఏడు స్తంభాలు చెక్కుకుంది.
2 తన పశువును వధించింది;
ద్రాక్షారసాన్ని కలిపింది;
బల్లను కూడా సిద్ధం చేసింది.
3 అది, నగరం ఎత్తైన స్థలాల్లో నుండి
ఇలా చాటించమని[d]
తన సేవకురాళ్లను పంపింది:
4 "అనుభవంలేని వాళ్లంతా ఇక్కడికి
రావాలి."
వివేచన లేనివాళ్లతో ఆమె ఇలా చెప్పింది:
5 "రండి, నేను సిద్ధం చేసిన రొట్టె తినండి,
నేను కలిపిన ద్రాక్షారసం తాగండి.
6 జీవించాలనుకుంటే, అనుభవంలేని
వాళ్లుగా ఉండకండి;[e]
అవగాహనా మార్గంలో ముందుకు
సాగండి."[f]
7 ఎగతాళి చేసేవాణ్ణి సరిదిద్దేవాడు నవ్వుల
పాలు అవుతాడు,[g]
దుష్టుణ్ణి గద్దించేవాడు అవమానం కొని
తెచ్చుకుంటాడు.
8 ఎగతాళి చేసేవాణ్ణి సరిదిద్దకు, అలాచేస్తే
అతను నిన్ను ద్వేషిస్తాడు.[h]
తెలివిగలవాణ్ణి గద్దించు, అతను నిన్ను
ప్రేమిస్తాడు.[i]

9 తెలివిగలవాడికి ఉపదేశం ఇవ్వు, అతను
ఇంకా తెలివిగలవాడు అవుతాడు.[a]
నీతిమంతునికి బోధించు, అతను నేర్చు
కుంటూ జ్ఞానాన్ని పెంచుకుంటాడు.
10 యెహోవా మీదుండే భయమే తెలివికి
ఆరంభం,
అతి పవిత్రుడైన దేవుని గురించి తెలుసు
కోవడమే[b] అవగాహన.
11 నా వల్ల నీ ఆయుష్షు పెరుగుతుంది,[c]
నువ్వు ఎక్కువకాలం జీవిస్తావు.
12 నువ్వు తెలివిగల వాడివైతే, దానివల్ల నీకే
లాభం,
కానీ నువ్వు ఎగతాళిచేసే వాడివైతే, ఆ
పర్యవసానాలు నువ్వే అనుభవిస్తావు.
13 మూర్ఖురాలు గట్టిగా మాట్లాడుతుంది.
ఆమెకు తెలివి ఉండదు, అస్సలు ఏమీ
తెలీదు.
14 నగరంలోని ఎత్తైన స్థలాల్లో,
ఆమె తన ఇంటి గుమ్మం దగ్గర
కూర్చొని,[d]
15 అటుగా వెళ్లేవాళ్లతో,
తమ దారిలో తిన్నగా నడుచుకుంటూ
వెళ్లేవాళ్లతో ఇలా అంటుంది:
16 "అనుభవంలేని వాళ్లంతా ఇక్కడికి
రావాలి."
వివేచన లేనివాళ్లతో[e] ఆమె ఇలా
అంటుంది:
17 "దొంగిలించిన నీళ్లు తీపి,
చాటుగా తిన్న ఆహారం రుచి."[f]
18 అయితే ఆమె ఇల్లు చనిపోయినవాళ్లతో
నిండివుందని,
ఆమె అతిథులు సమాధి* లోతుల్లో
ఉన్నారని[g] వాళ్లకు తెలీదు.

10 సొలొమోను సామెతలు.
తెలివిగలవాడు తన తండ్రిని
సంతోషపెడతాడు,[h]
తెలివితక్కువవాడు తన తల్లికి దుఃఖం
కలిగిస్తాడు.
2 అక్రమ సంపాదన ఎందుకూ పనికిరాదు,
అయితే నీతి మరణం నుండి రక్షిస్తుంది.
3 యెహోవా నీతిమంతుల్ని ఆకలితో
ఉండనివ్వడు,[a]
కానీ దుష్టులు కోరుకునేది వాళ్లకు
దక్కనివ్వడు.
4 బద్ధకస్తులు పేదవాళ్లౌతారు,[b]
కానీ కష్టపడి పనిచేసేవాళ్లు ధనవంతు
లౌతారు.[c]
5 తెలివితో* నడుచుకునే కుమారుడు
వేసవికాలంలో పంట సమకూరుస్తాడు,
కానీ అవమానం తెచ్చే కుమారుడు కోత
కాలమప్పుడు గాఢనిద్రలో ఉంటాడు.
6 నీతిమంతుల తల మీద దీవెనలు
ఉంటాయి,[d]
దుష్టుల నోట దౌర్జన్యం దాగివుంటుంది.
7 నీతిమంతుల్ని గుర్తుచేసుకున్నప్పుడు*
దీవిస్తారు,[e]
కానీ దుష్టుల పేరు కనుమరుగౌతుంది.[f]
8 తెలివిగలవాడు నిర్దేశాల్ని* స్వీకరిస్తాడు,[g]
తెలివితక్కువగా మాట్లాడేవాడు నాశన
మౌతాడు.[h]
9 యథార్థంగా నడుచుకునేవాడు
సురక్షితంగా ఉంటాడు,[i]
వంకర మార్గాల్లో వెళ్లేవాడు పట్టు
బడతాడు.[j]
10 కపట బుద్ధితో కన్ను గీటేవాడు దుఃఖం
కలిగిస్తాడు,
తెలివితక్కువగా మాట్లాడేవాడు నాశన
మౌతాడు.[k]
11 నీతిమంతుల నోరు జీవపు ఊట,[l]
దుష్టుల నోట దౌర్జన్యం దాగివుంటుంది.[m]
12 ద్వేషం గొడవల్ని రేపుతుంది,
ప్రేమ తప్పులన్నిటినీ కప్పుతుంది.[n]
13 వివేచన గలవాడి పెదాల మీద తెలివి
ఉంటుంది,[o]

9:18 *లేదా "షియోల్," అంటే మానవజాతి సాధారణ సమాధి. పదకోశం చూడండి.

10:5 *లేదా "లోతైన అవగాహనతో." 10:7 *లేదా "వాళ్ల మంచిపేరును బట్టి." 10:8 *అక్ష., "ఆజ్ఞల్ని."

**9వ అధ్యా.**
a సామె 1:5, సామె 15:31, సామె 17:10
b 1ది 28:9, మత్త 11:27, యోహా 17:3
c ద్వితీ 6:1, 2, సామె 10:27
d సామె 23:27, 28
e సామె 6:32
f సామె 7:18, 19
g సామె 2:18, 19, సామె 7:23, 26

**10వ అధ్యా.**
h సామె 27:11

**2వ వరుస**
a కీర్త 33:18, 19, కీర్త 37:25, మత్త 6:33
b సామె 20:4, ప్రస 10:18
c సామె 12:24, సామె 13:4
d నిర్గ 23:25
e కీర్త 112:6, ప్రస 7:1
f కీర్త 9:5
g ద్వితీ 4:6, కీర్త 19:7, కీర్త 119:34, కీర్త 119:100
h సామె 18:6
i కీర్త 25:21
j 1తి 5:24
k సామె 18:21
l సామె 11:30
m మత్త 12:35, యాకో 3:5
n సామె 17:9, 1కొ 13:4, 7, 1పే 4:8
o యెష 50:4

వివేచన లేనివాడి వీపుకు బెత్తమే
తగినది.[a]
14 తెలివిగలవాళ్లు జ్ఞానాన్ని సంపదలా
దాచుకుంటారు,[b]
కానీ తెలివితక్కువవాళ్ల నోరు నాశనాన్ని
ఆహ్వానిస్తుంది.[c]
15 ధనవంతుడి ఆస్తి అతనికి ప్రాకారాలుగల
నగరం.
పేదవాడి పేదరికం అతనికి నాశనకరం.[d]
16 నీతిమంతుల పని జీవానికి
నడిపిస్తుంది;
దుష్టుల కష్టార్జితం పాపానికి
నడిపిస్తుంది.[e]
17 క్రమశిక్షణను స్వీకరించేవాడు జీవమార్గం
అవుతాడు,*
గద్దింపును నిర్లక్ష్యం చేసేవాడు తప్పుదారి
పట్టిస్తాడు.
18 ద్వేషాన్ని దాచుకునేవాడు
అబద్ధాలాడతాడు,[f]
తప్పుడు పుకార్లను వ్యాప్తి చేసేవాడు
మూర్ఖుడు.
19 ఎక్కువ మాటల్లో ఖచ్చితంగా దోషం
ఉంటుంది,[g]
తన పెదాల్ని అదుపు చేసుకునేవాడు
బుద్ధి గలవాడు.[h]
20 నీతిమంతుని నాలుక శ్రేష్ఠమైన వెండి
లాంటిది,[i]
కానీ దుష్టుని హృదయానికున్న విలువ
చాలా తక్కువ.
21 నీతిమంతుని పెదాలు చాలామందిని
నడిపిస్తాయి,*[j]
అయితే మూర్ఖుడు వివేచన లేకపోవడం
వల్ల చనిపోతాడు.[k]
22 యెహోవా ఆశీర్వాదమే ఒక వ్యక్తిని
ధనవంతుణ్ణి చేస్తుంది,[l]
ఆయన దానికి ఎలాంటి కష్టం* చేర్చడు.

10:17 *లేదా "జీవమార్గంలో ఉన్నాడు" అయ్యుంటుంది. 10:21 *లేదా "పోషిస్తాయి." 10:22 *లేదా "వేదన; బాధ."

**10వ అధ్యా.**
a సామె 26:3
b సామె 9:9
c సామె 13:3 సామె 18:7
d సామె 19:7 సామె 30:8, 9 ప్రస 7:12
e మత్త 7:17
f 1స 18:17, 21
g ప్రస 5:2
h కీర్త 39:1 సామె 17:27 సామె 21:23 యాకో 1:19
i సామె 12:18 సామె 16:13
j యిర్మీ 3:15
k హోషే 4:6
l ద్వితీ 8:17, 18 కీర్త 37:22 1తి 6:6

**2వ వరుస**
a సామె 2:10, 11 సామె 14:9 సామె 15:21
b కీర్త 37:4 1యో 5:14
c కీర్త 37:10
d మత్త 7:24, 25
e కీర్త 91:15, 16
f కీర్త 55:23
g కీర్త 16:9 రోమా 12:12
h సామె 11:7
i సామె 18:10 యెష 40:31
j రోమా 2:6-8
k కీర్త 16:8
l కీర్త 37:9

23 అవమానకరంగా ప్రవర్తించడం మూర్ఖు
నికి ఆటలా ఉంటుంది,
అయితే వివేచన గలవాళ్ల దగ్గర తెలివి
ఉంటుంది.[a]
24 దుష్టుడు భయపడేదే అతని మీదికి
వస్తుంది;
అయితే నీతిమంతుని కోరిక నెరవేరు
తుంది.[b]
25 సుడిగాలి వీచినప్పుడు దుష్టుడు లేకుండా
పోతాడు,[c]
కానీ నీతిమంతుడు ఎప్పటికీ నిలిచివుండే
పునాది లాంటివాడు.[d]
26 పళ్లకు పుల్లటి ద్రాక్షారసం, కళ్లకు పొగ
ఎలా ఉంటాయో
బద్ధకస్తుడు తన యజమానికి* అలా
ఉంటాడు.
27 యెహోవాకు భయపడితే ఎక్కువకాలం
జీవిస్తారు,[e]
అయితే దుష్టుల ఆయుష్షు తగ్గించబ
డుతుంది.[f]
28 నీతిమంతుల ఆశ సంతోషాన్ని
తీసుకొస్తుంది,[g]
దుష్టుల ఆశ భంగమైపోతుంది.[h]
29 నిందలేని వాళ్లకు యెహోవా మార్గం
బలమైన కోట,[i]
అయితే తప్పుచేసే వాళ్లకు అది
నాశనకరం.[j]
30 నీతిమంతులు ఎన్నడూ పడిపోరు,[k]
కానీ దుష్టులు ఇక భూమ్మీద ఉండరు.[l]
31 నీతిమంతుల నోటి నుండి తెలివిగల
మాటలు* వస్తాయి,
కానీ వంకరబుద్ధి గలవాళ్ల నాలుక
కోసేయబడుతుంది.
32 నీతిమంతుల పెదాలకు ఆహ్లాదకరమైన
మాటలు తెలుసు,
అయితే దుష్టుల నోరు తప్పుడు మాటలు
మాట్లాడుతుంది.

10:26 *లేదా "తనను పంపినవానికి." 10:31 *లేదా "ఫలాలు."

**11** దొంగ* త్రాసు యెహోవాకు
అసహ్యం,
సరైన తూకంరాళ్లను చూసి ఆయన
సంతోషిస్తాడు.[a]
2 అహంకారం వెనకే అవమానం వస్తుంది,[b]
అయితే అణకువ గలవాళ్ల దగ్గర తెలివి
ఉంటుంది.[c]
3 నిజాయితీపరుల యథార్థత వాళ్లను
నడిపిస్తుంది,[d]
మోసగాళ్ల కపటం వాళ్లను నాశనం
చేస్తుంది.[e]
4 ఉగ్రత రోజున ఆస్తి ఎందుకూ
పనికిరాదు,[f]
అయితే నీతి మరణం నుండి కాపాడు
తుంది.[g]
5 నిందలేనివాళ్ల నీతి వాళ్ల మార్గాన్ని
తిన్నగా చేస్తుంది,
కానీ దుష్టులు తమ దుష్టత్వం వల్ల
పడిపోతారు.[h]
6 నిజాయితీపరుల నీతి వాళ్లను కాపాడు
తుంది,[i]
మోసగాళ్లు తమ కోరికల్లో తామే
చిక్కుకుపోతారు.[j]
7 దుష్టుడు చనిపోయినప్పుడు అతని ఆశ
నశించిపోతుంది;
అతని శక్తిని నమ్ముకొని పెట్టుకున్న
ఆశలు కూడా నశించిపోతాయి.[k]
8 నీతిమంతుడు కష్టాల నుండి తప్పించ
బడతాడు,
దుష్టుడు అతని స్థానంలోకి వస్తాడు.[l]
9 భక్తిహీనుడు* తన నోటితో పొరుగువాణ్ణి
నాశనం చేస్తాడు,
కానీ నీతిమంతుడు జ్ఞానం వల్ల తప్పించు
కుంటాడు.[m]
10 నీతిమంతుల మంచితనం వల్ల నగరం
సంతోషిస్తుంది,
దుష్టులు నాశనమైనప్పుడు ప్రజలు
సంతోషంతో కేకలు వేస్తారు.[a]
11 నిజాయితీపరుల దీవెన వల్ల నగరం
గొప్పదౌతుంది,[b]
అయితే దుష్టుల నోరు దాన్ని కూలగొడు
తుంది.[c]
12 వివేచన లేనివాడు తన పొరుగువాణ్ణి
నీచంగా చూస్తాడు,
నిజమైన వివేచన ఉన్నవాడు మౌనంగా
ఉంటాడు.[d]
13 లేనిపోనివి కల్పించి చెప్పేవాడు
రహస్యాలు బయటపెడుతుంటాడు,[e]
కానీ నమ్మదగినవాడు రహస్యాలు*
దాచిపెడతాడు.
14 తెలివిగల* నిర్దేశం లేనప్పుడు ప్రజలు
నాశనమౌతారు,
సలహాదారులు ఎక్కువమంది ఉంటే
విజయం# లభిస్తుంది.[f]
15 పరిచయం లేనివాడి అప్పుకు హామీగా*
ఉండే వ్యక్తి ఖచ్చితంగా నష్టపోతాడు,[g]
అయితే ఒప్పందం చేసుకోని వ్యక్తి
సురక్షితంగా ఉంటాడు.
16 దయగల* స్త్రీ ఘనత పొందుతుంది;[h]
కానీ దయలేనివాళ్లు సంపదల్ని దోచు
కుంటారు.
17 దయగలవాడు* తన ప్రాణానికి మేలు
చేసుకుంటాడు,[i]
క్రూరుడు తన మీదికి తానే హాని#
తెచ్చుకుంటాడు.[j]
18 దుష్టుడి సంపాదన మోసకరమైనది,*[k]
కానీ నీతిని విత్తేవాడు నిజమైన
ప్రతిఫలం పొందుతాడు.[l]
19 నీతి పక్షాన స్థిరంగా నిలబడేవాడు జీవం
పొందుతాడు,[m]

11:1 *లేదా "మోసపు." 11:9 *లేదా "మత భ్రష్టుడు."

11:13 *లేదా "విషయాన్ని." 11:14 *లేదా "నేర్పుగల." #లేదా "రక్షణ." 11:15 *లేదా "జామీను." 11:16 *లేదా "అందమైన." 11:17 *లేదా "విశ్వసనీయ ప్రేమ గలవాడు." #లేదా "అవమానం." 11:18 *లేదా "వ్యర్థమైనది."

**11వ అధ్యా.**
a లేవీ 19:36
b సామె 16:18 లూకా 14:8, 9
c మీకా 6:8 1పే 5:5
d కీర్త 26:1 సామె 13:6
e సామె 28:18
f యెహె 7:19 మత్త 16:26
g ఆది 7:1
h 2స 17:23 ఎస్తే 7:10 సామె 5:22
i యిర్మీ 39:18
j సామె 1:32
k నిర్గ 15:9, 10 లూకా 12:18-20
l ఎస్తే 7:9 సామె 21:18 దాని 6:23, 24
m సామె 2:10-12

**2వ వరుస**
a నిర్గ 15:20, 21 ఎస్తే 9:19, 22
b సామె 14:34
c యాకో 3:6
d సామె 17:27 1పే 2:23
e లేవీ 19:16 సామె 20:19 సామె 26:22
f సామె 15:22 సామె 20:18 సామె 24:6
g సామె 6:1, 5 సామె 20:16
h 1స 25:39 1పే 3:3, 4
i లూకా 6:38
j యాకో 5:3, 4
k యోబు 27:13, 14
l గల 6:7, 8
m అపొ 10:34, 35 ప్రక 2:10

చెడు వెనక పరుగెత్తేవాడు మరణం
పొందుతాడు.
20 కపట హృదయం గలవాళ్లు యెహోవాకు
అసహ్యం,[a]
నిందలేకుండా నడుచుకునేవాళ్లను చూసి
ఆయన సంతోషిస్తాడు.[b]
21 ఈ మాట మీద నమ్మకం ఉంచు: చెడ్డ
వాళ్లకు తప్పకుండా శిక్షపడుతుంది,[c]
అయితే నీతిమంతుల పిల్లలు తప్పించు
కుంటారు.
22 వివేచన లేకుండా నడుచుకునే
అందమైన స్త్రీ
పంది ముక్కుకు ఉన్న బంగారు పోగు
లాంటిది.
23 నీతిమంతుల కోరిక మంచికి దారి
తీస్తుంది,[d]
కానీ దుష్టుల ఆశ ఉగ్రతకు నడిపిస్తుంది.
24 ఒక వ్యక్తి ఉదారంగా ఇస్తాడు,* అయినా
వృద్ధి పొందుతాడు;[e]
ఇంకో వ్యక్తి ఇవ్వాల్సింది కూడా ఇవ్వడు,
అయినా పేదవాడౌతాడు.[f]
25 ఉదారంగా ఇచ్చేవాళ్లు వర్ధిల్లుతారు,[g]
ఇతరుల్ని సేదదీర్చే* వాళ్లు తాము కూడా
సేదదీర్పు పొందుతారు.[h]
26 ధాన్యం బిగబట్టేవాణ్ణి ప్రజలు శపిస్తారు,
ధాన్యం అమ్మేవాణ్ణి వాళ్లు దీవిస్తారు.
27 మంచి చేయడానికి శ్రద్ధగా ప్రయత్నించే
వాడు దయ పొందడానికి
ప్రయత్నిస్తున్నాడు,
చెడు చేయాలని చూసేవాడికి ఖచ్చితంగా
చెడే జరుగుతుంది.[i]
28 సంపదల్ని నమ్ముకునేవాడు నాశన
మౌతాడు,[j]
నీతిమంతుడు చిగురాకులా
వర్ధిల్లుతాడు.[k]
29 ఇంట్లోవాళ్లకు సమస్యలు* తెచ్చేవాడు
గాలిని సంపాదించుకుంటాడు,[l]
తెలివిలేనివాడు తెలివిగలవాడికి సేవకు
డౌతాడు.
30 నీతిమంతుల ఫలం జీవవృక్షం,[a]
ఇతరుల్ని* గెలుచుకునేవాడు తెలివి
గలవాడు.[b]
31 భూమ్మీద నీతిమంతుడే ప్రతిఫలం
పొందితే,
దుష్టుడు, పాపి ఇంకెంతగా ప్రతిఫలం
పొందుతారో కదా![c]

**12** క్రమశిక్షణను ప్రేమించేవాడు
జ్ఞానాన్ని ప్రేమిస్తున్నాడు,[d]
గద్దింపును అసహ్యించుకునేవాడు
మూర్ఖుడు.*[e]
2 మంచివాడు యెహోవా ఆమోదం
సంపాదించుకుంటాడు,
కుట్రలు పన్నేవాడికి ఆయన తీర్పు
తీరుస్తాడు.[f]
3 దుష్టత్వం వల్ల ఎవరూ స్థిరపర్చబడరు,*[g]
నీతిమంతులు ఎప్పటికీ పెరికేయబడరు.
4 సమర్థురాలైన భార్య తన భర్తకు కిరీటం,[h]
అవమానం తెచ్చేలా ప్రవర్తించే భార్య
అతని ఎముకలకు కుళ్లు.[i]
5 నీతిమంతుల ఆలోచనల్లో న్యాయం
ఉంటుంది,
దుష్టుల నిర్దేశంలో మోసం ఉంటుంది.
6 దుష్టుల మాటలు రక్తం చిందించడానికి
పొంచివుండే శత్రువు లాంటివి,[j]
కానీ నిజాయితీపరుల నోరు వాళ్లను
కాపాడుతుంది.[k]
7 దుష్టులు పడిపోయినప్పుడు లేకుండా
పోతారు,
అయితే నీతిమంతుల ఇల్లు నిలిచివుం
టుంది.[l]
8 ఒక వ్యక్తి మాటల్లోని బుద్ధిని బట్టి
ప్రజలు అతన్ని పొగుడుతారు,[m]

11:24 *అక్ష., “వెదజల్లుతాడు.” 11:25 *అక్ష., “ఉదారంగా నీళ్లు పోసే.” 11:29 *లేదా “అవ మానం.”

11:30 *అక్ష., “ప్రాణాల్ని.” పదకోశం చూడండి. 12:1 *లేదా “బుద్ధిలేనివాడు.” 12:3 *లేదా “క్షేమంగా ఉండరు.”

**11వ అధ్యా.**
a కీర్త 18:26
b కీర్త 51:6; సామె 15:8
c ప్రస 8:13; యెహె 18:4
d యెష 26:9; మత్త 5:6
e ద్వితీ 15:10; సామె 19:17; ప్రస 11:1, 2
f హగ్గ 1:6
g అపొ 20:35; 2కొ 9:6
h లూకా 6:38
i ఎస్తే 7:10; కీర్త 10:2
j యోబు 31:24, 28; కీర్త 52:5, 7
k కీర్త 1:2, 3; కీర్త 52:8
l యెహో 7:15

**2వ వరుస**
a సామె 15:4
b 1కొ 9:20-22; యాకో 5:19, 20
c యెహె 18:24; 2థె 1:6; 1పే 4:18

**12వ అధ్యా.**
d సామె 4:13
e కీర్త 32:9
f ద్వితీ 25:1; 1రా 8:31, 32
g కీర్త 37:10, 38
h సామె 18:22; సామె 19:14
i 1రా 21:25
j 2స 17:1, 2
k ఎస్తే 7:3, 4; సామె 14:3
l సామె 24:3; మత్త 7:24, 25
m ఆది 41:39; 1స 16:18

అయితే వంకర హృదయం గలవాళ్లను
నీచంగా చూస్తారు.[a]
9 ఆహారం లేకపోయినా గొప్పలు చెప్పుకునే
వ్యక్తి కన్నా,
సేవకుడు ఉన్న మామూలు వ్యక్తి
మెరుగైన స్థితిలో ఉన్నాడు.[b]
10 నీతిమంతుడు తన పశువుల బాగోగులు
చూసుకుంటాడు,[c]
అయితే దుష్టుల కరుణ కూడా క్రూరంగా
ఉంటుంది.
11 తన భూమిని సాగుచేసేవాడికి
సమృద్ధిగా ఆహారం ఉంటుంది,[d]
పనికిమాలిన వాటిని వెంటాడేవాడు
వివేచన లేనివాడు.
12 చెడ్డవాళ్లు దోచుకున్నదాన్ని చూసి
దుష్టుడు ఈర్ష్యపడతాడు,
నీతిమంతుల వేరు ఫలిస్తుంది.
13 చెడ్డవాడు తన పాపపు మాటల వల్ల
ఉరిలో చిక్కుకుంటాడు,[e]
నీతిమంతుడు ఆపదను తప్పించు
కుంటాడు.
14 తన నోటి మాటల వల్ల ఒక వ్యక్తికి
మంచి జరుగుతుంది,[f]
తన చేతుల కష్టం వల్ల అతను ప్రతిఫలం
పొందుతాడు.
15 తెలివితక్కువవాడికి తన దారి సరైనదిగా
కనిపిస్తుంది,[g]
అయితే తెలివిగలవాడు సలహా*
స్వీకరిస్తాడు.[h]
16 తెలివితక్కువవాడు తన చిరాకును
వెంటనే* చూపిస్తాడు,[i]
అయితే వివేకం# గలవాడు అవమా
నాన్ని పట్టించుకోడు.△
17 నమ్మకమైన సాక్షి నిజమే* మాట్లా
డతాడు,
అబద్ధ సాక్షి మోసకరంగా మాట్లాడతాడు.
18 ఆలోచించకుండా మాట్లాడే మాటలు కత్తి
పోట్ల లాంటివి,
తెలివిగలవాళ్ల మాటలు గాయాల్ని
నయం చేస్తాయి.[a]
19 నిజం మాట్లాడే పెదాలు ఎప్పటికీ నిలిచి
ఉంటాయి,[b]
అబద్ధాలాడే నాలుక క్షణకాలమే
ఉంటుంది.[c]
20 కుట్రలు పన్నేవాళ్ల హృదయంలో మోసం
ఉంటుంది,
శాంతి కోసం కృషి చేసేవాళ్లు సంతోషంగా
ఉంటారు.[d]
21 నీతిమంతునికి ఏ హానీ కలగదు,[e]
దుష్టులకు అన్నీ కష్టాలే.[f]
22 అబద్ధాలాడే పెదాలు యెహోవాకు
అసహ్యం,[g]
నమ్మకంగా ప్రవర్తించేవాళ్లను చూసి
ఆయన సంతోషిస్తాడు.
23 వివేకం# గలవాడు తనకు తెలిసింది
బయటికి చెప్పడు,
కానీ తెలివితక్కువవాళ్ల హృదయం వాళ్ల
తెలివితక్కువతనాన్ని వెళ్లగక్కుతుంది.[h]
24 శ్రద్ధగా పనిచేసేవాళ్లు ఏలతారు,[i]
బద్ధకస్తులు వెట్టిచాకిరి చేయాల్సి
వస్తుంది.[j]
25 హృదయంలో ఉన్న ఆందోళన దాన్ని*
కృంగదీస్తుంది,[k]
మంచి మాట దాన్ని సంతోషపెడుతుంది.[l]
26 నీతిమంతులు పచ్చిక మైదానాల కోసం
వెదుకుతారు,
అయితే దుష్టుల ప్రవర్తన వాళ్లను
తప్పుదారి పట్టిస్తుంది.
27 బద్ధకస్తుడు వేట జంతువు వెనక పరు
గెత్తడు,[m]
కష్టపడే స్వభావమే మనిషి అమూల్య
మైన ఆస్తి.
28 నీతి మార్గం జీవానికి నడిపిస్తుంది,[n]
ఆ దారిలో మరణమే ఉండదు.

---

12:15 *లేదా "ఆలోచన." 12:16 *లేదా "అదే రోజు." 12:16, 23 #లేదా "యుక్తి." 12:16 △అక్ష., "కప్పేస్తాడు." 12:17 *అక్ష., "నీతిగల మాటలు."

12:25 *లేదా "మనిషిని."

**12వ అధ్యా.**
a 1స 25:14, 17; మత్త 27:3, 4
b సామె 13:7
c ఆది 33:12-14; నిర్గ 23:12; ద్వితీ 22:4, 10; ద్వితీ 25:4; యోనా 4:11
d సామె 28:19; ఎఫె 4:28
e 1రా 2:23, 24; కీర్త 5:6; ప్రస 5:6
f సామె 13:2; సామె 18:20
g సామె 3:7; సామె 26:12
h సామె 1:5
i సామె 29:11

**2వ వరుస**
a సామె 16:24
b 1పే 3:10
c సామె 19:9; అపో 5:3, 5
d మత్త 5:9
e కీర్త 91:9, 10
f సామె 1:30, 31; యెష 48:22
g కీర్త 5:6; సామె 6:16, 17; ప్రక 21:8
h సామె 10:19
i ఆది 39:4; 1రా 11:28
j సామె 19:15
k కీర్త 38:6; సామె 13:12; సామె 15:13
l సామె 16:24; యెష 50:4
m సామె 26:13-15
n కీర్త 37:27; సామె 10:7; హబ 2:4

**13** తెలివిగలవాడు తన తండ్రి క్రమశిక్ష
ణను స్వీకరిస్తాడు,[a]
ఎగతాళి చేసేవాడు గద్దింపును*
పట్టించుకోడు.[b]
**2** తన నోటి మాటల వల్ల ఒక వ్యక్తి మంచి
వాటిని అనుభవిస్తాడు,[c]
అయితే మోసగాళ్లు దౌర్జన్యం చేయాలని
ఎంతో కోరుకుంటారు.
**3** నోటిని కాచుకునేవాడు తన ప్రాణాన్ని
కాపాడుకుంటాడు,[d]
నోటిని అదుపులో పెట్టుకోనివాడు నాశన
మౌతాడు.[e]
**4** బద్ధకస్తునికి చాలా కోరికలు ఉంటాయి,
కానీ ఏమీ దొరకదు,[f]
కష్టపడి పనిచేసేవాడు పూర్తిగా తృప్తి
పొందుతాడు.[g]
**5** నీతిమంతునికి అబద్ధాలంటే అసహ్యం,[h]
దుష్టుల పనులు సిగ్గును, అవమానాన్ని
తీసుకొస్తాయి.
**6** నీతి నిర్దోషంగా నడుచుకునేవాళ్లను
కాపాడుతుంది,[i]
దుష్టత్వం పాపుల్ని నాశనం చేస్తుంది.
**7** ఏమీ లేకపోయినా ధనవంతుల్లా నటించే
వాళ్లు ఉన్నారు,[j]
ఎంతో ఆస్తి ఉన్నా పేదవాళ్లలా నటించే
వాళ్లు కూడా ఉన్నారు.
**8** ధనవంతుడు తన ప్రాణాన్ని కాపాడుకోవ
డానికి తన ఆస్తిని ఇస్తాడు,[k]
పేదవాడికి అసలు అలాంటి
పరిస్థితే రాదు.*[l]
**9** నీతిమంతుని వెలుగు తేజోవంతంగా
ప్రకాశిస్తుంది,*[m]
దుష్టుల దీపం ఆరిపోతుంది.[n]
**10** అహంకారం వల్ల గొడవలే వస్తాయి,[o]
సలహా కోసం వెదికేవాళ్ల* దగ్గర తెలివి
ఉంటుంది.[p]

**11** త్వరగా సంపాదించిన ఆస్తి తరిగి
పోతుంది,[a]
కొద్దికొద్దిగా* సమకూర్చుకున్న ఆస్తి
పెరుగుతుంది.
**12** ఎదురుచూసింది ఆలస్యమైనప్పుడు బాధ
కలుగుతుంది,[b]
నెరవేరిన కోరిక జీవవృక్షం.[c]
**13** ఉపదేశాన్ని చిన్నచూపు చూసేవాళ్లు
తగిన మూల్యం చెల్లిస్తారు,[d]
ఆజ్ఞను గౌరవించేవాళ్లు ప్రతిఫలం
పొందుతారు.[e]
**14** తెలివిగలవాళ్ల ఉపదేశం జీవపు ఊట,[f]
అది మరణపు ఉరుల నుండి
కాపాడుతుంది.
**15** లోతైన అవగాహన వల్ల దయ
లభిస్తుంది,
కానీ మోసగాళ్ల మార్గం కఠినంగా
ఉంటుంది.
**16** వివేకం* గలవాడు జ్ఞానంతో నడుచు
కుంటాడు,[g]
తెలివితక్కువవాడు తన తెలివితక్కువ
తనాన్ని బయటపెట్టుకుంటాడు.[h]
**17** చెడ్డ సందేశకుడు కష్టాల్లో పడతాడు,[i]
నమ్మకమైన రాయబారి మేలు చేస్తాడు.[j]
**18** క్రమశిక్షణను నిర్లక్ష్యం చేసేవాడికి
పేదరికం, అవమానం వస్తాయి;
దిద్దుబాటును* స్వీకరించేవాడు ఘనత
పొందుతాడు.[k]
**19** కోరిక నెరవేరినప్పుడు ప్రాణానికి
హాయిగా ఉంటుంది,[l]
చెడును విడిచిపెట్టడం మూర్ఖులకు
అస్సలు నచ్చదు.[m]
**20** తెలివిగలవాళ్లతో తిరిగేవాడు తెలివిగల
వాడు అవుతాడు,[n]
మూర్ఖులతో సహవాసం చేసేవాడు
చెడిపోతాడు.[o]

---

13:1 *లేదా “దిద్దుబాటును.” 13:8 *లేదా “బెదిరింపును వినడు.” 13:9 *అక్ష., “సంతోషిస్తుంది.” 13:10 *లేదా “ఒకరినొకరు సంప్రదించేవాళ్ల.”

13:11 *అక్ష., “చేత్తో.” 13:16 *లేదా “యుక్తి.” 13:18 *లేదా “గద్దింపును.”

---

**13వ అధ్యా.**

a హెబ్రీ 12:7, 9
b 1స 2:22-25; సామె 9:7
c సామె 18:20
d కీర్త 39:1; కీర్త 141:3
e సామె 10:19; మత్త 12:36
f సామె 26:13-15
g సామె 10:4; సామె 12:24
h కీర్త 119:163; సామె 8:13; ఎఫె 4:25
i కీర్త 25:21
j సామె 12:9
k యిర్మీ 41:8
l యిర్మీ 39:10
m కీర్త 97:11
n సామె 24:20
o న్యా 8:1
p సామె 11:2; సామె 24:6; అపొ 15:5, 6

**2వ వరుస**

a సామె 28:8; యిర్మీ 17:11
b కీర్త 143:7
c ఆది 21:5-7; లూకా 2:29, 30
d 2ది 36:15, 16
e కీర్త 19:8, 11; సామె 13:18
f సామె 24:14
g సామె 14:15
h 1స 25:25
i 2స 4:9, 10
j సామె 25:25
k కీర్త 141:5; సామె 15:32; హెబ్రీ 12:11
l 1రా 1:47, 48
m ఆమో 5:10
n అపొ 4:13
o ఆది 34:1, 2

21 విపత్తు పాపుల్ని వెంటాడుతుంది,[a]
నీతిమంతులు మంచిని ప్రతిఫలంగా
పొందుతారు.[b]
22 మంచివాడు తన పిల్లల పిల్లలకు ఆస్తిని
వదిలివెళ్తాడు,
పాపుల ఆస్తి నీతిమంతుల కోసం దాచ
బడుతుంది.[c]
23 పేదవాళ్ల భూమి సమృద్ధిగా పండుతుంది,
అయితే అన్యాయం వల్ల అది* తుడిచి
పెట్టుకుపోవచ్చు.
24 బెత్తం* వాడని తండ్రి తన కుమారుణ్ణి
ద్వేషిస్తున్నాడు,[d]
కుమారుణ్ణి ప్రేమించే వ్యక్తి అతనికి
శ్రద్ధగా# క్రమశిక్షణ ఇస్తాడు.[e]
25 నీతిమంతుడు కడుపునిండా భోజనం
చేస్తాడు,[f]
కానీ దుష్టుని కడుపు ఖాళీగా ఉంటుంది.[g]

14 నిజంగా తెలివిగల స్త్రీ తన ఇంటిని
కడుతుంది,*[h]
తెలివితక్కువ స్త్రీ చేతులారా దాన్ని
పడగొడుతుంది.
2 నిజాయితీగా నడుచుకునేవాడు
యెహోవాకు భయపడుతున్నాడు,
కపట మార్గాల్లో నడిచేవాడు ఆయన్ని
నీచంగా చూస్తున్నాడు.
3 మూర్ఖుల నోట అహంకారమనే బెత్తం
ఉంది;
అయితే తెలివిగలవాళ్ల పెదాలు వాళ్లను
కాపాడతాయి.
4 పశువులు లేకపోతే మేతతొట్టి శుభ్రంగా
ఉంటుంది,
అయితే ఎద్దుల బలంవల్ల సమృద్ధిగా
పంట పండుతుంది.
5 నమ్మకమైన సాక్షి అబద్ధం చెప్పడు,
దొంగ సాక్షి నోరు తెరిస్తే అబద్ధాలే.[i]
6 ఎగతాళి చేసేవాడు తెలివిని వెదుకుతాడు
కానీ అది దొరకదు,
అవగాహన ఉన్న వ్యక్తికి జ్ఞానం
సులభంగా దొరుకుతుంది.[a]
7 తెలివితక్కువవాళ్లకు దూరంగా ఉండు,
వాళ్ల నోటి నుండి జ్ఞానంగల
మాటలు రావు.[b]
8 వివేకం* గలవాళ్లు తాము ఏ మార్గంలో
వెళ్తున్నారో తెలివితో గ్రహిస్తారు,
కానీ మూర్ఖులు తమ తెలివితక్కువతనం
వల్ల మోసపోతారు.#[c]
9 తెలివితక్కువవాళ్లు తమ తప్పుల్ని చూసి
నవ్వుతారు,[d]
కానీ నిజాయితీపరులు రాజీపడడానికి
సిద్ధంగా ఉంటారు.
10 హృదయంలో ఉన్న బాధ హృదయానికే
తెలుస్తుంది,
వేరేవాళ్లెవ్వరూ దాని సంతోషాన్ని
పంచుకోలేరు.
11 దుష్టుల ఇల్లు నాశనమౌతుంది,[e]
నిజాయితీపరుల డేరా వర్ధిల్లుతుంది.
12 ఒక మార్గం మనిషికి సరైనదిగా
కనిపిస్తుంది,[f]
కానీ చివరికి అది మరణానికి దారి
తీస్తుంది.[g]
13 పైకి నవ్వుతున్నా లోపల బాధ
ఉండవచ్చు,
సంతోషం చివరికి దుఃఖంగా మారవచ్చు.
14 హృదయం స్థిరంగా లేనివాడు
తన పనుల పర్యవసానాలు అనుభ
విస్తాడు,[h]
కానీ మంచివాడు తన పనుల
వల్ల వచ్చిన మంచి ఫలితాలు ఆనం
దిస్తాడు.[i]
15 అనుభవం లేనివాడు ప్రతీ మాట
నమ్ముతాడు,
వివేకం* గలవాడు ఆచితూచి అడుగులు
వేస్తాడు.[j]

**13వ అధ్యా.**
a ద్వితీ 28:20
b రోమా 2:9, 10
c ద్వితీ 6:10, 11
d 1స 3:12, 13
1రా 1:5, 6
సామె 29:15
e ద్వితీ 6:6, 7
సామె 19:18
సామె 22:15
ఎఫె 6:4
హెబ్రీ 12:6
f కీర్త 34:10
కీర్త 37:25
g యెష 65:13

**14వ అధ్యా.**
h సామె 24:3
సామె 31:26
i సామె 6:16, 19
సామె 19:5

**2వ వరుస**
a సామె 18:15
b సామె 13:20
c సామె 14:12
d సామె 10:23
సామె 30:20
e సామె 21:12
f సామె 30:12
g సామె 16:25
h సామె 1:32
i గల 6:7, 8
j నెహె 6:2, 3
సామె 27:12

**13:23** *లేదా "వాళ్లు." **13:24** *లేదా "క్రమశిక్షణ; శిక్ష." #లేదా "వెంటనే" అయ్యుంటుంది. **14:1** *లేదా "బలపరుస్తుంది."

**14:8, 15** *లేదా "యుక్తి." **14:8** #లేదా "ఇతరుల్ని మోసం చేస్తారు" అయ్యుంటుంది.

16 తెలివిగలవాడు జాగ్రత్తగా ఉంటూ, చెడు
నుండి పక్కకు తప్పుకుంటాడు,
కానీ మూర్ఖుడు నిర్లక్ష్య స్వభావం*
చూపిస్తూ, మితిమీరిన ఆత్మవిశ్వా
సంతో ఉంటాడు.
17 త్వరగా కోప్పడేవాడు తెలివితక్కువగా
ప్రవర్తిస్తాడు,[a]
ఆలోచనా సామర్థ్యాలు ఉన్న వ్యక్తి
ద్వేషించబడతాడు.
18 అనుభవం లేనివాళ్లు తెలివితక్కువ
తనాన్నే చూపిస్తారు,
కానీ వివేకం* గలవాళ్లు జ్ఞానాన్ని
కిరీటంలా ధరిస్తారు.[b]
19 చెడ్డవాళ్లు మంచివాళ్ల ఎదుట వంగి
నమస్కారం చేయాల్సి వస్తుంది,
దుష్టులు నీతిమంతుల గుమ్మాల దగ్గర
వంగి నమస్కారం చేస్తారు.
20 పేదవాడిని ఇరుగుపొరుగువాళ్లు కూడా
అసహ్యించుకుంటారు,[c]
ధనవంతుడికి చాలామంది స్నేహితులు
ఉంటారు.[d]
21 తోటి మనిషిని నీచంగా చూసేవాడు
పాపం చేస్తున్నాడు,
పేదవాళ్ల మీద కనికరం చూపించేవాడు
సంతోషంగా ఉంటాడు.[e]
22 కుట్రపన్నేవాళ్లు దారి తప్పకుండా
ఉంటారా?
అయితే మంచి చేయాలని ప్రయత్నించే
వాళ్ల మీద ప్రజలు విశ్వసనీయ ప్రేమ
చూపిస్తారు, వాళ్లను నమ్ముతారు.[f]
23 ఏ కష్టం చేసినా ప్రయోజనం ఉంటుంది,
ఊరికే మాటలు చెప్పడం వల్ల లేమి
కలుగుతుంది.[g]
24 తెలివిగలవాళ్ల ధనం వాళ్లకు కిరీటం,
తెలివితక్కువవాళ్ల పనులు మరింత
తెలివితక్కువతనానికి దారితీస్తాయి.[h]

14:16 *లేదా "తీవ్రమైన కోపం." 14:18 *లేదా "యుక్తి."

**14వ అధ్యా.**
a సామె 12:16
సామె 16:32
b సామె 4:7-9
c సామె 19:7
d సామె 19:4
e కీర్త 41:1
సామె 19:17
యెష 58:7, 8
f యోబు 42:10
కీర్త 25:10
g సామె 28:19
h సామె 27:22

**2వ వరుస**
a కీర్త 34:9
రోమా 8:31
b సామె 18:10
యిర్మీ 15:11
c 1రా 4:21
d సామె 17:27
యాకో 1:19
e సామె 25:28
సామె 29:11
ప్రస 7:9
f ఆది 37:3, 4
1స 18:8, 9
g ద్వితీ 24:14, 15
కీర్త 12:5
h మత్త 19:21
i సామె 2:7
సామె 10:9
j సామె 15:28
k ద్వితీ 4:6
l 2స 15:32-34
సామె 22:29

25 నిజం చెప్పే సాక్షి ప్రాణాలు కాపాడతాడు,
దొంగ సాక్షి నోరు తెరిస్తే అబద్ధాలే.
26 యెహోవాకు భయపడే వ్యక్తి చాలా
ధైర్యంగా ఉంటాడు,[a]
ఆ భయమే అతని పిల్లలకు ఆశ్రయంగా
ఉంటుంది.[b]
27 యెహోవా మీదుండే భయం జీవపు ఊట,
అది మరణపు ఉరుల నుండి కాపాడు
తుంది.
28 ఎక్కువమంది ప్రజలు ఉండడం రాజుకు
ఘనత,[c]
పౌరులు లేని పాలకుడు నాశనమౌతాడు.
29 కోప్పడే విషయంలో నిదానించే వ్యక్తికి
గొప్ప వివేచన ఉంది,[d]
ముక్కోపి తన తెలివితక్కువతనాన్ని
ప్రదర్శిస్తాడు.[e]
30 ప్రశాంతమైన హృదయం శరీరానికి
ఆరోగ్యం,*
అసూయ ఎముకలకు కుళ్లు.[f]
31 దీనుల్ని మోసగించేవాడు వాళ్ల
సృష్టికర్తను అవమానిస్తున్నాడు,[g]
పేదవాళ్ల మీద కనికరం చూపించేవాడు
ఆయన్ని మహిమపరుస్తున్నాడు.[h]
32 దుష్టుడు తన చెడుతనం వల్లే పతన
మౌతాడు,
నీతిమంతుని యథార్థత అతన్ని
సంరక్షిస్తుంది.[i]
33 అవగాహన గలవాడి హృదయంలో
తెలివి ప్రశాంతంగా నివసిస్తుంది,[j]
అయితే మూర్ఖుల మధ్య అది తనను
తాను వెల్లడి చేసుకుంటుంది.
34 నీతి దేశానికి ఘనత తెస్తుంది,[k]
పాపం దేశ ప్రజలకు అవమానం
తెస్తుంది.
35 లోతైన అవగాహనతో ప్రవర్తించే
సేవకుణ్ణి చూసి రాజు సంతోషిస్తాడు,[l]

14:30 *లేదా "జీవం."

అవమానకరంగా నడుచుకునేవాడి మీద
అతని కోపం రగులుకుంటుంది.[a]

**15** సౌమ్యంగా ఇచ్చే* జవాబు కోపాన్ని
చల్లారుస్తుంది,[b]
నొప్పించే# మాట కోపాన్ని రేపుతుంది.[c]
**2** తెలివిగలవాళ్ల నాలుక జ్ఞానంతో మంచి
చేస్తుంది,[d]
మూర్ఖుల నోరు తెలివితక్కువతనాన్ని
వెళ్లగక్కుతుంది.
**3** యెహోవా కళ్లు ప్రతీ చోట ఉన్నాయి,
చెడ్డవాళ్లను, మంచివాళ్లను అవి
చూస్తున్నాయి.[e]
**4** ప్రశాంతమైన* నాలుక జీవవృక్షం,[f]
వంకర మాటలు కృంగదీస్తాయి.
**5** తెలివితక్కువవాడు తన తండ్రి ఇచ్చే
క్రమశిక్షణను హీనంగా
చూస్తాడు,[g]
వివేకం* గలవాడు దిద్దుబాటును#
స్వీకరిస్తాడు.[h]
**6** నీతిమంతుడి ఇంట్లో గొప్ప సంపద
ఉంటుంది,
అయితే దుష్టుని ఆదాయం అతనికి
సమస్యలు తీసుకొస్తుంది.[i]
**7** తెలివిగలవాళ్ల పెదాలు జ్ఞానాన్ని వ్యాప్తి
చేస్తాయి,[j]
కానీ మూర్ఖుల హృదయం అలా కాదు.[k]
**8** దుష్టులు అర్పించే బలి యెహోవాకు
అసహ్యం,[l]
నిజాయితీపరుల ప్రార్థనలు ఆయనకు
సంతోషాన్నిస్తాయి.[m]
**9** దుష్టుల మార్గం యెహోవాకు
అసహ్యం,
నీతిని అనుసరించే వాళ్లంటే ఆయనకు
చాలా ఇష్టం.[n]
**10** మంచి మార్గాన్ని వదిలేసేవాడికి క్రమ
శిక్షణ చెడ్డదిగా* కనిపిస్తుంది,[o]
గద్దింపును అసహ్యించుకునేవాడు
చనిపోతాడు.[a]
**11** సమాధి,* నాశనస్థలం# యెహోవాకు
పూర్తిగా కనిపిస్తున్నాయి.[b]
అలాంటిది మనుషుల హృదయాలు
ఇంకెంత బాగా కనిపిస్తాయో కదా![c]
**12** ఎగతాళి చేసేవాళ్లు తమను సరిదిద్దే*
వాళ్లను ఇష్టపడరు.
వాళ్లు తెలివిగలవాళ్లను
సంప్రదించరు.[d]
**13** హృదయం సంతోషంగా ఉంటే ముఖం
మీద చిరునవ్వు ఉంటుంది,
హృదయంలో ఉన్న బాధ మనిషిని
కృంగదీస్తుంది.[e]
**14** అవగాహనగల హృదయం జ్ఞానాన్ని
వెదుకుతుంది,[f]
మూర్ఖుల నోటికి తెలివితక్కువతనమే
ఆహారం.*[g]
**15** కష్టాల్లో ఉన్నవాడికి ప్రతీరోజు
చెడ్డదే,[h]
అయితే సంతోష* హృదయం గలవాడికి
ప్రతీరోజు విందే.[i]
**16** ఆందోళనపడుతూ* గొప్ప సంపద కలిగి
వుండడం కన్నా
యెహోవాకు భయపడుతూ కొంచెం
కలిగివుండడం మేలు.[j]
**17** ద్వేషం ఉన్న చోట కొవ్విన* ఎద్దు
మాంసం తినడం కన్నా[k]
ప్రేమ ఉన్న చోట కూరగాయల భోజనం
తినడం మంచిది.
**18** ముక్కోపి గొడవలు రేపుతాడు,[l]
కోప్పడే విషయంలో నిదానించేవాడు
గొడవ సద్దుమణిగేలా చేస్తాడు.[m]

**14వ అధ్యా.**
a 1రా 2:44, 46

**15వ అధ్యా.**
b న్యా 8:2, 3; 1స 25:32, 33
c 1రా 12:14, 16
d యెష 50:4
e 2ది 16:9; హెబ్రీ 4:13
f సామె 16:24
g 1స 2:22-25
h కీర్త 141:5; సామె 13:1; హెబ్రీ 12:11
i యాకో 5:3, 4
j మత్త 10:27
k మత్త 12:34, 35
l యెష 1:11
m యాకో 5:16; 1పే 3:12; 1యో 3:21, 22
n యెష 26:7
o 1రా 18:17, 18

**2వ వరుస**
a సామె 1:32
b కీర్త 139:8
c యిర్మీ 17:10; హెబ్రీ 4:13
d 2ది 18:6, 7; యోహా 3:20; యోహా 7:7
e సామె 17:22
f కీర్త 119:97; అపొ 17:11
g యెష 30:9, 10
h యోబు 3:11
i అపొ 16:23-25
j కీర్త 37:16
k సామె 17:1
l సామె 10:12
m ఆది 13:8, 9; 1స 25:23, 24; యాకో 1:19

**15:1** *లేదా "మృదువైన." #లేదా "కఠినమైన." **15:4** *లేదా "బాగుచేసే." **15:5** *లేదా "యుక్తి." #లేదా "గద్దింపును." **15:10** *లేదా "కఠినంగా."

**15:11** *లేదా "షియోల్," అంటే మానవజాతి సాధారణ సమాధి. పదకోశం చూడండి. #లేదా "అబద్దోను." **15:12** *లేదా "గద్దించే." **15:14** *లేదా "నోరు తెలివితక్కువతనాన్ని వెంబడిస్తుంది." **15:15** *లేదా "మంచి." **15:16** *లేదా "అయోమయంతో." **15:17** *అక్ష., "మేతతొట్టిలో మేసిన."

19 సోమరి దారి ముళ్లకంచె,[a]
నిజాయితీపరుల మార్గం చదునైన
రహదారి.[b]
20 తెలివిగలవాడు తన తండ్రిని సంతోష
పెడతాడు,
మూర్ఖుడు తన తల్లిని హీనంగా
చూస్తాడు.[c]
21 వివేచన లేనివాడికి తెలివితక్కువతనమే
సంతోషం,[d]
వివేచన ఉన్నవాడు సరైన మార్గంలో
వెళ్తూ ఉంటాడు.[e]
22 ఒకరితో ఒకరు సంప్రదించుకోకపోతే*
ప్రణాళికలు విఫలమౌతాయి,
సలహాదారులు ఎక్కువమంది ఉంటే
పనులు జరుగుతాయి.
23 సరైన జవాబు చెప్పేవాడు సంతోషంగా
ఉంటాడు,[f]
సరైన సమయంలో మాట్లాడిన మాట
ఎంత మంచిది![g]
24 లోతైన అవగాహన గలవాణ్ణి జీవమార్గం
పైకి తీసుకెళ్తుంది,
కిందున్న సమాధి* నుండి అది అతన్ని
కాపాడుతుంది.[h]
25 గర్విష్ఠుల ఇంటిని యెహోవా కూల
గొడతాడు,[i]
అయితే విధవరాలి సరిహద్దును ఆయన
కాపాడతాడు.[j]
26 దుష్టుల పన్నాగాలు యెహోవాకు
అసహ్యం,[k]
మనోహరమైన మాటలు ఆయనకు
ఇష్టం.*
27 అక్రమ లాభం సంపాదించేవాడు తన
ఇంట్లోవాళ్లకు సమస్యలు*
తెచ్చిపెడతాడు,[l]
లంచాన్ని అసహ్యించుకునేవాడు జీవిస్తూ
ఉంటాడు.[m]

15:22 *లేదా "నిర్మొహమాటంగా మాట్లాడుకోక పోతే." 15:24 *లేదా "షియోల్," అంటే మానవ జాతి సాధారణ సమాధి. పదకోశం చూడండి. 15:26 *లేదా "స్వచ్ఛమైనవి." 15:27 *లేదా "అవమానం."

**15వ అధ్యా.**
a సామె 26:13-15
b యెష 30:21
c సామె 30:17
d సామె 26:18, 19
ప్రస 7:4
e ఎఫె 5:15, 16
యాకో 3:13
f ఎఫె 4:29
g 1స 25:32, 33
h సామె 8:35, 36
మత్త 7:13, 14
i లూకా 18:14
j కీర్త 146:9
k సామె 6:16, 18
l ద్వితీ 16:19
1స 8:1, 3
m యెష 33:15, 16

**2వ వరుస**
a సామె 16:23
b కీర్త 34:15, 16
కీర్త 138:6
కీర్త 145:19
యోహా 9:31
c సామె 25:25
d సామె 9:8
సామె 19:20
e సామె 5:12, 14
హెబ్రీ 12:25
f సామె 13:18
మత్త 7:24, 25
g సామె 18:12
యాకో 4:10

**16వ అధ్యా.**
h యిర్మీ 1:9
లూకా 12:11, 12
i 1స 15:13, 14
కీర్త 36:1, 2
యిర్మీ 17:9
j 1స 16:6, 7
సామె 24:12
k కీర్త 37:5
ఫిలి 4:6, 7
l నిర్గ 14:4
రోమా 9:21

28 నీతిమంతుడి హృదయం జవాబిచ్చే
ముందు ధ్యానిస్తుంది,*[a]
దుష్టుల నోరు చెడ్డవాటిని కుమ్మరిస్తుంది.
29 దుష్టులకు యెహోవా దూరంగా
ఉంటాడు,
నీతిమంతుల ప్రార్థన ఆయన
వింటాడు.[b]
30 మెరిసే కళ్లు హృదయానికి
సంతోషాన్నిస్తాయి;
మంచి కబురు ఎముకలకు
బలాన్నిస్తుంది.[c]
31 జీవాన్నిచ్చే గద్దింపును పట్టించుకునేవాడు
తెలివిగలవాళ్ల మధ్య నివసిస్తాడు.[d]
32 క్రమశిక్షణను తిరస్కరించేవాడు
తన ప్రాణాన్ని నీచంగా చూస్తున్నాడు,[e]
గద్దింపును వినేవాడు అవగాహనను*
సంపాదించుకుంటున్నాడు.[f]
33 యెహోవా మీదుండే భయం తెలివిని
నేర్పిస్తుంది,
ఘనతకు ముందు వినయం ఉంటుంది.[g]

16 మనిషి తన హృదయంలోని
ఆలోచనల్ని సిద్ధం చేసుకుంటాడు,
అయితే అతనిచ్చే* జవాబు యెహోవా
నుండి వస్తుంది.[h]
2 మనిషికి తన మార్గాలన్నీ సరైనవిగా*
కనిపిస్తాయి,[i]
అయితే యెహోవా ఉద్దేశాల్ని# పరిశీ
లిస్తాడు.[j]
3 నీ పనులన్నీ యెహోవాకు అప్పగించు,[k]
అప్పుడు నీ ఆలోచనలు సఫలమౌతాయి.
4 యెహోవా ప్రతీది తన సంకల్పం కోసం
తయారుచేశాడు,
చివరికి దుష్టుణ్ణి కూడా విపత్తు రోజు
కోసం చేశాడు.[l]

15:28 *లేదా "ఎలా జవాబివ్వాలో జాగ్రత్తగా పరిశీలిస్తుంది; మాట్లాడే ముందు ఆలోచిస్తుంది." 15:32 *అక్ష., "హృదయాన్ని." 16:1 *లేదా "సరైన." అక్ష., "నాలుక ఇచ్చే." 16:2 *అక్ష., "స్వచ్ఛమైనవిగా." #పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి.

**5** గర్వహృదయులు యెహోవాకు
అసహ్యం.[a]
వాళ్లు తప్పకుండా శిక్షించబడతారనే
నమ్మకంతో ఉండు.
**6** విశ్వసనీయ ప్రేమ వల్ల, నమ్మకత్వం వల్ల
దోషం క్షమించబడుతుంది,*[b]
యెహోవాకు భయపడడం వల్ల
ఒక వ్యక్తి చెడు నుండి దూరంగా
వెళ్తాడు.[c]
**7** ఒక వ్యక్తి మార్గాలు యెహోవాకు
సంతోషం కలిగిస్తే,
అతని శత్రువులు కూడా అతనితో
శాంతిగా ఉండేలా చేస్తాడు.[d]
**8** అన్యాయంగా పెద్ద మొత్తంలో డబ్బు
సంపాదించడం కన్నా[e]
నీతిగా ఉంటూ కొంచెం సంపాదించడం
మంచిది.[f]
**9** మనిషి తాను వెళ్లాల్సిన దారి గురించి
హృదయంలో ఆలోచించుకుంటాడు,
అయితే యెహోవా అతని అడుగుల్ని
నిర్దేశిస్తాడు.[g]
**10** రాజు పెదాల మీద దేవుని* నిర్ణయం
ఉండాలి,[h]
అతను ఎన్నడూ న్యాయం తప్పకూడదు.[i]
**11** న్యాయమైన తక్కెడ, న్యాయమైన త్రాసు
యెహోవావే;
సంచిలోని తూకం రాళ్లన్నీ ఆయన
చేసినవే.[j]
**12** చెడ్డపనులు చేయడం రాజులకు
అసహ్యం,[k]
నీతి వల్ల సింహాసనం స్థిరపడుతుంది.[l]
**13** నీతిగల మాటలు రాజులకు సంతోషం
కలిగిస్తాయి.
నిజాయితీగా మాట్లాడేవాళ్లంటే వాళ్లకు
చాలా ఇష్టం.[m]
**14** రాజు కోపం మరణదూత లాంటిది,[n]
తెలివిగలవాడు ఆ కోపాన్ని చల్లా
రుస్తాడు.*[o]

**15** రాజు ముఖకాంతిలో జీవం ఉంటుంది;
అతని అనుగ్రహం వసంత కాలంలోని
వానమబ్బు లాంటిది.[a]
**16** బంగారం సంపాదించడం కన్నా
తెలివిని సంపాదించడం ఎంత
మంచిది![b]
వెండిని సంపాదించడం కన్నా అవగాహ
నను ఎంచుకోవడం మేలు.[c]
**17** నిజాయితీపరుల రహదారి చెడుకు
దూరంగా ఉంటుంది.
తన మార్గాన్ని జాగ్రత్తగా కాపాడుకునే
వాడు తన ప్రాణాన్ని కాపాడు
కుంటాడు.[d]
**18** నాశనానికి ముందు గర్వం ఉంటుంది,
పడిపోవడానికి ముందు అహంకార
స్వభావం ఉంటుంది.[e]
**19** అహంకారుల దోపుడుసొమ్ము పంచుకో
వడం కన్నా
సాత్వికుల మధ్య వినయంగా ఉండడం
మంచిది.[f]
**20** ఒక విషయం మీద లోతైన అవగాహన
ఉన్నవాడు విజయం సాధిస్తాడు,*
యెహోవాను నమ్ముకున్న వ్యక్తి
సంతోషంగా ఉంటాడు.
**21** తెలివిగల హృదయం ఉన్నవాళ్లు
అవగాహన గలవాళ్లని
పిలవబడతారు,[g]
దయగా* మాట్లాడేవాళ్ల దగ్గర ఒప్పించే
సామర్థ్యం ఉంటుంది.[h]
**22** లోతైన అవగాహన ఉన్నవాళ్లకు ఆ
అవగాహనే జీవపు ఊట,
అయితే తెలివితక్కువవాళ్లు తమ
తెలివితక్కువతనంతోనే క్రమశిక్షణ
పొందుతారు.
**23** తెలివిగలవాళ్ల హృదయం వాళ్ల నోటికి
లోతైన అవగాహనను,[i]
వాళ్ల మాటలకు ఒప్పించే సామర్థ్యాన్ని
ఇస్తుంది.

16:6 *లేదా "పరిహరించబడుతుంది." 16:10 *లేదా "ప్రేరేపిత." 16:14 *లేదా "ఆ కోపానికి దూరంగా ఉంటాడు."

16:20 *అక్ష., "మేలు పొందుతాడు." 16:21 *లేదా "ఆకట్టుకునేలా."

**16వ అధ్యా.**
a సామె 6:16, 17; సామె 8:13; సామె 21:4
b అపొ 3:19
c నెహె 5:8, 9; 2కొ 7:1
d ఆది 31:24; నిర్గ 34:24
e కీర్త 37:16; యిర్మీ 17:11
f 1తి 6:6
g సామె 16:1; యిర్మీ 10:23
h ద్వితీ 17:18, 19; 1రా 3:28
i కీర్త 72:1, 14
j లేవీ 19:36; సామె 11:1
k సామె 20:26
l సామె 29:14; ప్రక 19:11
m కీర్త 101:6
n 1స 22:17, 18; 1రా 2:29
o ప్రస 10:4

**2వ వరుస**
a కీర్త 72:1, 6
b ప్రస 7:12
c సామె 4:7
d సామె 10:9
e సామె 11:2; దాని 4:30-32
f యెష 57:15
g సామె 4:7
h లూకా 4:22; కొలొ 4:6
i సామె 22:17, 18; మత్త 12:35

24 మనోహరమైన మాటలు తేనెపట్టు
లాంటివి,
అవి ప్రాణానికి* తియ్యగా ఉంటాయి,
ఎముకలకు ఆరోగ్యాన్నిస్తాయి.[a]
25 ఒక మార్గం మనిషికి సరైనదిగా
కనిపిస్తుంది,
కానీ చివరికి అది మరణానికి దారి
తీస్తుంది.[b]
26 శ్రమించేవాడి ఆకలి అతను కష్టపడి
పనిచేసేలా చేస్తుంది,
అతని నోరు అతన్ని తొందరపెడుతూ
ఉంటుంది.[c]
27 పనికిమాలినవాడు చెడును తవ్వి
పైకితీస్తాడు;[d]
అతని మాటలు మండే అగ్ని లాంటివి.[e]
28 సమస్యలు సృష్టించేవాడు* విభేదాలు
పుట్టిస్తాడు,[f]
లేనిపోనివి కల్పించి చెప్పేవాడు ప్రాణ
స్నేహితుల్ని విడదీస్తాడు.[g]
29 దౌర్జన్యం చేసేవాడు తన పొరుగువాణ్ణి
ప్రలోభపెట్టి
అతన్ని తప్పుదారిలో నడిపిస్తాడు.
30 అతను కన్ను గీటుతూ హానిచేయడానికి
కుట్ర పన్నుతాడు.
తన పెదాలు బిగబట్టి కీడు చేస్తాడు.
31 నీతి మార్గంలో నడిచేవాళ్లకు వచ్చే
తలనెరపు[h]
వాళ్లకు అందమైన* కిరీటం.[i]
32 కోప్పడే విషయంలో నిదానించేవాడు[j]
బలశాలి కన్నా బలవంతుడు,
తన కోపాన్ని* అదుపు చేసుకునేవాడు
నగరాన్ని జయించేవాడి కన్నా
శక్తిమంతుడు.[k]
33 చీటి* ఒడిలో వేయబడుతుంది,[l]
అయితే దానితో తీసుకునే ప్రతీ నిర్ణయం
యెహోవా నుండే వస్తుంది.[m]

16:24 *లేదా "నోటికి." పదకోశంలో "ప్రాణం" చూడండి. 16:28 *లేదా "పన్నాగాలు పన్నేవాడు." 16:31 *లేదా "మహిమగల." 16:32 *లేదా "మనసును." 16:33 *పదకోశం చూడండి.

**16వ అధ్యా.**
a సామె 4:20-22; సామె 12:18
b సామె 14:12; మత్త 7:22, 23
c ప్రస 6:7
d సామె 6:12, 14
e యాకో 3:6
f యాకో 3:16
g ఆది 3:1; 1స 24:9; రోమా 16:17
h కీర్త 92:12-14
i లేవీ 19:32; యోబు 32:7; సామె 20:29
j సామె 14:29; యాకో 1:19
k సామె 25:28
l సం 26:55; సామె 18:18
m 1స 14:41, 42; అపొ 1:24, 26

**2వ వరుస**

**17వ అధ్యా.**
a సామె 15:16, 17; సామె 21:9, 19
b కీర్త 37:16
c సామె 27:21
d కీర్త 26:2; సామె 21:2; సామె 24:12
e యిర్మీ 5:31
f సామె 14:31
g సామె 24:17; ఓబ 12
h సామె 26:7
i సామె 16:10
j ఆది 32:20; 2స 16:1
k 1స 25:18, 35; సామె 18:16; సామె 19:6

# 17 విందులతో* నిండిన ఇంట్లో
గొడవల మధ్య భోజనం
చేయడం కన్నా[a]
ప్రశాంతంగా# ఉన్న చోట ఎండిన
రొట్టె ముక్క తినడం మంచిది.[b]
2 లోతైన అవగాహనగల సేవకుడు
అవమానకరంగా ప్రవర్తించే
కుమారుడి మీద పరిపాలిస్తాడు,
సహోదరుల్లో ఒకడిలా అతను
వారసత్వ ఆస్తిని పంచుకుంటాడు.
3 మూసతో వెండిని, కొలిమిలో బంగారాన్ని
పరీక్షిస్తారు,[c]
అయితే హృదయాల్ని పరిశీలించేది
యెహోవాయే.[d]
4 దుష్టుడు నొప్పించే మాటల మీద మనసు
పెడతాడు,
మోసగాడు హానికరమైన* మాటలు
వింటాడు.[e]
5 పేదవాళ్లను అవమానించేవాడు
వాళ్ల సృష్టికర్తను అవమానిస్తున్నాడు,[f]
ఎదుటివాడి కష్టాన్ని చూసి
సంతోషించేవాడు తప్పకుండా శిక్షించబ
డతాడు.[g]
6 మనవళ్లూ మనవరాళ్లే వృద్ధులకు
కిరీటం,
తల్లిదండ్రులే* పిల్లలకు# ఘనత.
7 తెలివితక్కువవాడు నిజాయితీగా*
మాట్లాడితే వింతగా ఉంటుంది.[h]
అలాంటిది పరిపాలకుడు# అబద్ధాలు
మాట్లాడితే ఇంకెంత విడ్డూరంగా
ఉంటుంది![i]
8 బహుమతి దాని యజమానికి అమూల్య
మైన* రాయి లాంటిది;[j]
అతను ఎక్కడికి వెళ్లినా అది అతనికి
విజయం చేకూరుస్తుంది.[k]

17:1 *అక్ష., "బలులతో." #లేదా "నెమ్మదిగా." 17:4 *లేదా "పేరు పాడుచేసే." 17:6 *అక్ష., "తండ్రులే." #అక్ష., "కుమారులకు." 17:7 *లేదా "చక్కగా." #లేదా "ప్రముఖుడు." 17:8 *లేదా "అనుగ్రహం తెచ్చిపెట్టే."

9 దోషాన్ని క్షమించేవాడు* ప్రేమను వెతుకు
తున్నాడు,[a]
జరిగినదాన్ని మళ్లీమళ్లీ ఎత్తేవాడు ప్రాణ
స్నేహితుల్ని విడదీస్తాడు.[b]
10 మూర్ఖుణ్ణి వంద దెబ్బలు కొట్టినా
ప్రయోజనం ఉండదు,[c]
అవగాహన ఉన్నవాణ్ణి ఒక్కసారి గద్దిం
చినా ఎంతో ప్రయోజనం ఉంటుంది.[d]
11 చెడ్డవాడు తిరుగుబాటునే
కోరుకుంటాడు,
అతన్ని శిక్షించడానికి క్రూరదూత
పంపించబడతాడు.[e]
12 తన తెలివితక్కువతనాన్ని నమ్ముకునే
మూర్ఖుణ్ణి ఎదుర్కోవడం కన్నా
పిల్లల్ని పోగొట్టుకున్న ఎలుగుబంటిని
ఎదుర్కోవడం మంచిది.[f]
13 మేలుకు ప్రతిగా కీడు చేసేవాడి
ఇంటినుండి కీడు తొలగిపోదు.[g]
14 గొడవ మొదలైతే ప్రవాహ* ద్వారాన్ని
తెరిచినట్టే;#
గొడవ మొదలవ్వకముందే అక్కడి నుండి
వెళ్లిపో.[h]
15 దుష్టుణ్ణి నిర్దోషి అని తీర్పుతీర్చేవాడు,
నీతిమంతుణ్ణి దోషి అని తీర్పు
తీర్చేవాడు[i]
ఇద్దరూ యెహోవాకు అసహ్యం.
16 మూర్ఖుడి దగ్గర తెలివిని సంపాదించ
డానికి కావల్సిన డబ్బు ఉండి
ఏంలాభం,
అతనికి వివేకం* లేదు కదా![j]
17 నిజమైన స్నేహితుడు ఎల్లప్పుడూ
ప్రేమిస్తాడు,[k]
కష్టకాలంలో అతను సహోదరుడిలా
ఉంటాడు.[l]
18 వివేకం లేనివాడు ఇతరుల అప్పుకు
హామీగా* ఉంటానని
తన పొరుగువాళ్ల ముందు చేతులు కలిపి
ఒప్పందం చేసుకుంటాడు.[a]
19 గొడవను ప్రేమించేవాడు అపరాధాన్ని
ప్రేమిస్తున్నాడు.[b]
తన గుమ్మాన్ని ఎత్తుగా చేసేవాడు
నాశనాన్ని ఆహ్వానిస్తున్నాడు.[c]
20 కపట హృదయం గలవాడు విజయం
సాధించడు,*[d]
మోసపూరితంగా మాట్లాడేవాడు కష్టాల్లో
పడతాడు.
21 మూర్ఖుణ్ణి కన్నవాడికి దుఃఖం కలుగు
తుంది;
వివేకం లేనివాడి తండ్రికి సంతోషం
ఉండదు.[e]
22 సంతోష హృదయం మంచి ఔషధం,[f]
నలిగిన మనస్సు ఒంట్లో శక్తినంతా
లాగేస్తుంది.*[g]
23 న్యాయాన్ని తప్పుదారి పట్టించడానికి
దుష్టుడు రహస్యంగా* లంచం
తీసుకుంటాడు.[h]
24 వివేచన గలవాడి కళ్లముందే తెలివి
ఉంటుంది,
అయితే మూర్ఖుల కళ్లు భూమి అంచుల
వరకు సంచరిస్తాయి.[i]
25 మూర్ఖుడు తన తండ్రిని దుఃఖపెడతాడు,
తనను కన్న తల్లికి వేదన
కలిగిస్తాడు.[j]
26 నీతిమంతులకు శిక్ష* విధించడం
మంచిదికాదు,
గౌరవనీయుల్ని కొట్టడం సరికాదు.
27 జ్ఞానం గలవాడు తన మాటల్ని
అదుపులో ఉంచుకుంటాడు,[k]
వివేచన గలవాడు ప్రశాంతంగా
ఉంటాడు.[l]
28 మౌనంగా ఉంటే తెలివితక్కువవాడు
కూడా తెలివిగలవాడిగా ఎంచ
బడతాడు,

17:9 *అక్ష., "కప్పేవాడు." 17:14 *లేదా "ఆనకట్ట." #అక్ష., "నీళ్లను బయటికి వదిలినట్టే." 17:16 *అక్ష., "హృదయం." 17:18 *లేదా "జామీను."

17:20 *అక్ష., "మేలు పొందడు." 17:22 *లేదా "ఎముకల్ని ఎండిపోజేస్తుంది." 17:23 *అక్ష., "ఒడిలో నుండి." 17:26 *లేదా "జరిమానా."

**17వ అధ్యా.**
a సామె 10:12; 1పే 4:8
b సామె 16:28
c సామె 27:22
d కీర్త 141:5; సామె 9:8
e 2స 18:15; 2స 20:1, 22; 1రా 2:22, 24
f సామె 27:3
g 2స 12:8-10
h ఆది 13:8, 9; సామె 25:8; మత్త 5:39; రోమా 12:18
i నిర్గ 23:7; 1రా 21:13; యెష 5:22, 23
j సామె 1:22; రోమా 1:20, 21
k సామె 18:24; యోహా 15:13
l రూతు 1:16, 17; 1స 19:2

**2వ వరుస**
a సామె 11:15; సామె 22:26, 27
b యాకో 3:16
c 2స 15:2-4
d కీర్త 18:26; సామె 6:14, 15
e 1స 2:22-25; 1స 8:1-3; 2స 15:14
f సామె 12:25; సామె 15:13
g సామె 18:14
h నిర్గ 23:8
i ప్రస 2:14
j సామె 15:20
k సామె 10:19; యాకో 1:19
l సామె 15:4; ప్రస 9:17; యాకో 3:13

తన పెదాలు మూసుకునేవాడు వివేచన
గలవాడిగా ఎంచబడతాడు.

18 తనను తాను వేరు చేసుకునేవాడు
తన స్వార్థ కోరికల్ని అనుస
రిస్తున్నాడు;
అతను తెలివి* అంతటినీ తిరస్క
రిస్తున్నాడు.#
2 మూర్ఖుడికి అవగాహన అంటే ఏమాత్రం
ఇష్టం ఉండదు;
తన హృదయంలో ఉన్నది బయటికి
చెప్పడమే అతనికి ఇష్టం.[a]
3 దుష్టుడు వచ్చినప్పుడు తిరస్కారం కూడా
వస్తుంది,
అవమానంతో పాటు తలవంపులు కూడా
వస్తాయి.[b]
4 మనిషి నోటి మాటలు లోతైన నీళ్ల
లాంటివి.[c]
తెలివి అనే ఊట ఉబుకుతూ వాగులా
ప్రవహిస్తుంది.
5 దుష్టుడి పట్ల పక్షపాతం చూపించడం,
నీతిమంతుడికి న్యాయం చేయకపోవడం[d]
మంచిదికాదు.[e]
6 మూర్ఖుడి మాటలు గొడవలకు దారి
తీస్తాయి,[f]
అతని నోరు దెబ్బల్ని ఆహ్వానిస్తుంది.[g]
7 మూర్ఖుడి నోరు అతన్ని నాశనం
చేస్తుంది,[h]
అతని పెదాలు అతని ప్రాణానికి ఉరి
లాంటివి.
8 లేనిపోనివి కల్పించి చెప్పేవాడి మాటలు
రుచికరమైన ఆహారం ముద్దల*
లాంటివి;[i]
అవి నేరుగా కడుపు లోపలికి
వెళ్లిపోతాయి.
9 బద్ధకంగా పనిచేసేవాడు
నాశనం చేసేవాడికి సహోదరుడు.[j]

10 యెహోవా పేరు బలమైన బురుజు.[a]
నీతిమంతుడు దానిలోకి పరుగెత్తి
సురక్షితంగా ఉంటాడు.*[b]
11 ధనవంతుడి ఆస్తి అతనికి ప్రాకారాలుగల
నగరం లాంటిది;
అతని ఊహలో అది సురక్షితమైన
ప్రాకారం లాంటిది.[c]
12 నాశనానికి ముందు మనిషి హృదయం
గర్విస్తుంది,[d]
ఘనతకు ముందు వినయం
ఉంటుంది.[e]
13 వాస్తవాలు వినకముందే ఒక విషయం
గురించి మాట్లాడడం తెలివితక్కువ
తనం,
దానివల్ల అవమానాలపాలు
అవుతారు.[f]
14 మనోబలంతో మనిషి తన అనారోగ్యాన్ని
సహించగలుగుతాడు,[g]
నలిగిన మనస్సును* భరించడం ఎవరికి
సాధ్యం?[h]
15 అవగాహన గలవాడి హృదయం
జ్ఞానాన్ని సంపాదిస్తుంది,[i]
తెలివిగలవాడి చెవి జ్ఞానం కోసం
వెతుకుతుంది.
16 మనిషి ఇచ్చే బహుమతి అతనికి మార్గం
తెరుస్తుంది;[j]
అది గొప్పవాళ్లను కలుసుకునే అవకా
శాన్ని అతనికి ఇస్తుంది.
17 వ్యాజ్యంలో మొదట మాట్లాడే వ్యక్తి
చెప్పేది సరైనదిగా కనిపిస్తుంది,[k]
అయితే రెండో వ్యక్తి వచ్చి అతన్ని
ప్రశ్నించినప్పుడు* నిజాలు బయటి
కొస్తాయి.[l]
18 చీట్లు వేయడం వల్ల గొడవలు
ఆగిపోతాయి,[m]
అలా, బలమైన ప్రత్యర్థుల మధ్య
ఉన్న వివాదాలు పరిష్కారమౌతాయి.

18:1 *లేదా "ఆచరణాత్మక తెలివి." #లేదా "హీనంగా చూస్తున్నాడు." 18:8 *లేదా "ఆత్రంగా మింగేసే ఆహారపదార్థాలు."

18:10 *అక్ష., "పైకి ఎత్తబడతాడు." అంటే అందకుండా, సురక్షితంగా ఉంటాడు. 18:14 *లేదా "పూర్తి నిరాశను." 18:17 *లేదా "లోతుగా పరిశోధించినప్పుడు."

**18వ అధ్యా.**
a సామె 10:19
b సామె 11:2
c సామె 10:11
d 1రా 21:9, 10
e ద్వితీ 1:16, 17
f సామె 13:10
g సామె 19:19
h సామె 13:3
i లేవీ 19:16
j సామె 10:4

**2వ వరుస**
a 1స 17:45, 46 కీర్త 20:1
b కీర్త 18:2 కీర్త 91:14
c కీర్త 49:6, 7 సామె 11:4 యిర్మీ 9:23 లూకా 12:19-21
d సామె 11:2 దాని 5:23, 30 అపొ 12:21-23
e సామె 22:4 1పే 5:5
f సామె 25:8
g యోబు 1:21 2కొ 4:16 2కొ 12:10
h సామె 17:22
i 1రా 3:7-9 సామె 9:9
j ఆది 43:11 సామె 17:8
k 2స 16:3, 4
l 2స 19:25-27 సామె 25:8
m యెహో 14:1, 2 నెహె 11:1 సామె 16:33

**19** ప్రాకారాలుగల నగరాన్ని జయించడం
కన్నా నొచ్చుకున్న సహోదరుణ్ణి
శాంతపర్చడం కష్టం,[a]
కోట ద్వారాల అడ్డగడియల లాంటి
తగాదాలు కూడా ఉన్నాయి.[b]
**20** మాటల* ఫలం వల్ల మనిషి కడుపు
నిండుతుంది;[c]
తన పెదాల పంట వల్ల అతను తృప్తి
పొందుతాడు.
**21** జీవమరణాలు నాలుక అధీనంలో
ఉన్నాయి;[d]
దాన్ని ఉపయోగించడానికి ఇష్టపడేవాళ్లు
దాని ఫలం తింటారు.[e]
**22** మంచి భార్యను పొందినవాడు అమూల్య
మైనదాన్ని పొందాడు,[f]
అతను యెహోవా అనుగ్రహం
పొందుతాడు.[g]
**23** పేదవాడు దీనంగా వేడుకుంటాడు,
ధనవంతుడు కఠినంగా జవాబిస్తాడు.
**24** ఒకరినొకరు నాశనం చేసుకోవాలని
చూసే సహవాసులు ఉన్నారు,[h]
సహోదరుడి కన్నా ఎక్కువగా ప్రేమించే
స్నేహితుడు కూడా ఉన్నాడు.[i]

**19** మూర్ఖుడిగా ఉండి అబద్ధా
లాడడం కన్నా
పేదవాడిగా ఉండి యథార్థంగా నడుచుకో
వడం మంచిది.[j]
**2** జ్ఞానం లేకుండా ఉండడం మంచిదికాదు,[k]
దురుసుగా ప్రవర్తించేవాడు పాపం
చేస్తున్నాడు.
**3** మనిషి తెలివితక్కువతనం అతన్ని
తప్పుదారి పట్టిస్తుంది,
అతని హృదయం యెహోవా మీద
కోపగించుకుంటుంది.
**4** ధనవంతులకు చాలామంది స్నేహితు
లుంటారు,
పేదవాడికి ఉన్న ఒకేఒక్క స్నేహితుడు
కూడా అతన్ని విడిచిపెట్టేస్తాడు.
**5** అబద్ధ సాక్షి తప్పకుండా
శిక్షించబడతాడు,[l]
నోరు తెరిస్తే అబద్ధాలే చెప్పేవాడు తప్పిం
చుకోలేడు.
**6** ప్రముఖుడి* అనుగ్రహం పొందడానికి
చాలామంది ప్రయత్నిస్తారు,
బహుమతులు ఇచ్చేవాడికి అందరూ
స్నేహితులే.
**7** పేదవాడి సహోదరులందరూ అతన్ని
ద్వేషిస్తారు;[a]
అలాంటిది అతని స్నేహితులు అతన్ని
ఇంకెంతగా దూరం పెడతారో కదా![b]
అతను వేడుకుంటూ వాళ్ల వెనకాల పడ
తాడు, కానీ ఎవ్వరూ పట్టించుకోరు.
**8** వివేకం సంపాదించేవాడు తన ప్రాణాన్ని
ప్రేమించుకుంటున్నాడు.[c]
ఎప్పుడూ వివేచన చూపించేవాడు
విజయం సాధిస్తాడు.*[d]
**9** అబద్ధ సాక్షి తప్పకుండా శిక్షించబడతాడు,
నోరు తెరిస్తే అబద్ధాలే చెప్పేవాడు నాశన
మౌతాడు.[e]
**10** తెలివితక్కువవాడు సుఖభోగాలు అనుభ
వించడం తగదు;
సేవకుడు అధిపతుల మీద పరిపాలిం
చడం కూడా ఏమాత్రం తగదు![f]
**11** మనిషి లోతైన అవగాహన అతని
కోపాన్ని చల్లారుస్తుంది,[g]
తప్పును* పట్టించుకోకుండా ఉండడం
అతనికి ఘనతను తెస్తుంది.[h]
**12** రాజు కోపం సింహగర్జన లాంటిది,[i]
అతని అనుగ్రహం పచ్చిక మీది మంచు
బిందువుల లాంటిది.
**13** మూర్ఖుడు తన తండ్రికి కష్టాలు
తీసుకొస్తాడు,[j]
గయ్యాళి* భార్య ఆగకుండా కురిసే#
పైకప్పు లాంటిది.[k]
**14** ఇల్లు, ఆస్తి తండ్రుల నుండి వారసత్వంగా
వస్తాయి,

**18వ అధ్యా.**
a ఆది 27:41; 2స 13:22
b 2స 14:28; అపో 15:37-39
c సామె 12:14; సామె 13:2
d మత్త 15:18; ఎఫె 4:29; యాకో 3:6, 9
e ప్రస 10:12
f సామె 31:10
g సామె 19:14; ప్రస 9:9
h 2స 15:31; మత్త 26:49
i 1స 19:2, 4; సామె 17:17

**19వ అధ్యా.**
j సామె 15:16; యాకో 2:5
k రోమా 10:2
l ద్వితీ 19:18, 19

**2వ వరుస**
a సామె 14:20
b ప్రస 9:14, 15; యాకో 2:2, 3
c సామె 15:32
d సామె 2:2, 5
e ప్రక 21:8
f 2స 3:24; 2స 3:38, 39; సామె 30:21, 22; ప్రస 10:7
g సామె 14:29; సామె 16:32; యాకో 1:19
h ఆది 50:19-21; మత్త 18:21, 22; ఎఫె 4:32
i సామె 16:14; దాని 2:12
j 2స 16:21, 22
k సామె 21:9, 19

18:20 *అక్ష., "నోటి."

19:6 *లేదా "ఉదారస్వభావం గలవాడి." 19:8 *అక్ష., "మేలు పొందుతాడు." 19:11 *లేదా "అపరాధాన్ని." 19:13 *లేదా "సతాయించే." #లేదా "కారే."

బుద్ధిగల భార్య యెహోవా ఇచ్చే
బహుమతి.[a]
15 సోమరి ఎప్పుడూ పడుకునే ఉంటాడు,
బద్ధకంగా పనిచేసేవాడు ఆకలితో అలమ
టిస్తాడు.[b]
16 ఆజ్ఞను పాటించేవాడు తన ప్రాణాన్ని
కాపాడుకుంటాడు;
తన మార్గాల విషయంలో నిర్లక్ష్యంగా
ఉండేవాడు చనిపోతాడు.
17 పేదవాళ్ల మీద దయ చూపించేవాడు
యెహోవాకు అప్పు ఇస్తున్నాడు,[c]
అతను చేసినదానికి ఆయన ప్రతిఫలం*
ఇస్తాడు.[d]
18 చెయ్యి దాటిపోకముందే నీ కుమారుణ్ణి
క్రమశిక్షణలో పెట్టు,[e]
అతని మరణానికి బాధ్యుడివి అవ్వకు.*[f]
19 ముక్కోపి తగిన మూల్యం చెల్లిస్తాడు;
నువ్వు అతన్ని తప్పించడానికి
ప్రయత్నిస్తే, మళ్లీమళ్లీ అలా చేయాల్సి
వస్తుంది.[g]
20 నువ్వు ముందుముందు తెలివిగలవాడివి
అవ్వాలంటే[h]
సలహాను విను, క్రమశిక్షణను
స్వీకరించు.
21 మనిషి హృదయంలో చాలా ప్రణాళికలు
ఉంటాయి,
అయితే యెహోవా ఆలోచనే* నిలబ
డుతుంది.[i]
22 మనిషి విశ్వసనీయ ప్రేమే అతనికి
అందం;[j]
అబద్ధాలకోరుగా ఉండడం కన్నా పేద
వాడిగా ఉండడం మేలు.
23 యెహోవా మీదుండే భయం జీవానికి
నడిపిస్తుంది;[k]
ఆ భయం ఉన్న వ్యక్తి హాయిగా విశ్ర
మిస్తాడు, అతనికి ఏ కీడూ రాదు.
24 సోమరి విందుపాత్రలో చెయ్యి
ఉంచుతాడు
కానీ దాన్ని నోటి దాకా తెచ్చుకోవాలని
కూడా అనుకోడు.[a]
25 ఎగతాళి చేసేవాణ్ణి కొడితే, అనుభవం
లేనివాడు వివేకాన్ని* సంపాదిస్తాడు,[b]
అవగాహన ఉన్నవాణ్ణి గద్దిస్తే, అతను
జ్ఞానాన్ని పెంచుకుంటాడు.
26 తండ్రితో దురుసుగా ప్రవర్తించి, తల్లిని
వెళ్లగొట్టే కుమారుడు
అవమానాన్ని, తలవంపుల్ని తీసు
కొస్తాడు.[c]
27 నా కుమారుడా, నువ్వు క్రమశిక్షణను
స్వీకరించడం ఆపేస్తే
జ్ఞానవంతమైన మాటల నుండి తప్పి
పోతావు.
28 పనికిమాలిన సాక్షి న్యాయాన్ని వెక్కి
రిస్తాడు,[d]
దుష్టులు కీడు చేయడంలో
సంతోషిస్తారు.[e]
29 ఎగతాళి చేసేవాళ్ల కోసం తీర్పు,[f]
మూర్ఖుల వీపు కోసం దెబ్బలు వేచి
ఉన్నాయి.[g]

**20** ద్రాక్షారసం నవ్వులపాలు చేస్తుంది,[h]
మద్యం అదుపుతప్పేలా చేస్తుంది;[i]
వాటివల్ల దారితప్పేవాళ్లు తెలివిగల
వాళ్లు కాదు.[j]
2 రాజు వల్ల కలిగే భయం సింహగర్జన
లాంటిది;[k]
రాజుకు కోపం తెప్పించేవాడు తన
ప్రాణానికి హాని తెచ్చుకుంటాడు.[l]
3 గొడవలకు దూరంగా ఉండడం మనిషికి
గౌరవం,[m]
అయితే తెలివితక్కువ వాళ్లంతా వాటిలో
తలదూరుస్తారు.[n]
4 సోమరి చలికాలంలో పొలం దున్నడు,
కాబట్టి కోతకాలంలో తన దగ్గర ఏమీ
లేకపోవడంతో అతను బిచ్చం
ఎత్తుకుంటాడు.*[o]

**19వ అధ్యా.**
a ఆది 24:14; సామె 18:22
b సామె 24:33, 34; 2థె 3:10
c ద్వితీ 15:7, 8; కీర్త 37:25, 26; హెబ్రీ 13:16
d మత్త 5:7; హెబ్రీ 6:10
e సామె 22:6, 15
f 1స 3:12, 13
g 1స 24:16-18; 1స 26:21
h హెబ్రీ 12:7, 11
i ఆది 11:6, 7; ఆది 50:19, 20; దాని 4:35; అపొ 5:38, 39
j మీకా 6:8
k మలా 3:16

**2వ వరుస**
a సామె 6:9-11; సామె 24:30, 31
b ద్వితీ 25:2; సామె 15:5
c నిర్గ 20:12; లేవీ 20:9; సామె 30:17
d 1రా 21:9, 10
e సామె 4:16, 17
f సామె 9:12
g సామె 10:13; సామె 26:3

**20వ అధ్యా.**
h ఆది 9:20, 21; సామె 23:29-35
i యెష 28:7
j 1కొ 6:10; గల 5:21; ఎఫె 5:18
k ప్రస 10:4
l 1రా 2:22-24
m సామె 14:29; 2తి 2:23
n ప్రస 7:9
o సామె 6:10, 11; 2థె 3:10

19:17 *లేదా "బహుమతి." 19:18 *లేదా "మరణాన్ని కోరుకోకు." 19:21 *లేదా "సంకల్పమే; ఉద్దేశమే."

19:25 *లేదా "యుక్తిని." 20:4 *లేదా "అతను కోతకాలంలో వెదుకుతాడు కానీ ఏమీ దొరకదు" అయ్యుంటుంది.

5 మనిషి హృదయంలోని ఆలోచనలు*
లోతైన నీళ్లలాంటివి,
వివేచన గలవాడు వాటిని పైకి
చేదుతాడు.
6 తాము విశ్వసనీయ ప్రేమ గలవాళ్లమని
చాలామంది చెప్పుకుంటారు,
అయితే నమ్మకమైన మనిషి ఎక్కడ
దొరుకుతాడు?
7 నీతిమంతుడు యథార్థంగా
నడుచుకుంటాడు.[a]
అతని తర్వాత వచ్చే అతని పిల్లలు*
సంతోషంగా ఉంటారు.[b]
8 రాజు న్యాయపీఠం మీద
కూర్చున్నప్పుడు,[c]
తన కళ్లతో చెడుతనమంతటినీ జల్లెడ
పడతాడు.[d]
9 "నా హృదయాన్ని శుద్ధి
చేసుకున్నాను;
నాలో ఇక ఏ పాపం లేదు" అని ఎవరైనా
అనగలరా?[e]
10 తప్పుడు తూకంరాళ్లు, తప్పుడు
కొలతలు*
ఈ రెండూ యెహోవాకు అసహ్యం.[f]
11 పిల్లవాడు కూడా తన ప్రవర్తన
పవిత్రంగా, సరిగ్గా ఉందో లేదో
తన పనుల ద్వారా తెలియజేస్తాడు.[g]
12 వినే చెవి, చూసే కన్ను
రెండిటినీ యెహోవాయే చేశాడు.[h]
13 నిద్రను ప్రేమించకు, లేదంటే నువ్వు
పేదవాడివౌతావు.
మేల్కొని ఉండు, అప్పుడే నువ్వు కడుపు
నిండా తింటావు.[i]
14 కొనేవాడు, "బాలేదు, బాలేదు!"
అంటాడు;
తర్వాత పక్కకు వెళ్లి తన గురించి
గొప్పలు చెప్పుకుంటాడు.[j]
15 బంగారం ఉంది, విస్తారంగా పగడాలు*
కూడా ఉన్నాయి;
అయితే జ్ఞానంగల పెదాలు వాటికన్నా
అమూల్యమైనవి.[a]
16 పరిచయంలేని వాడికి హామీగా ఉన్న
వ్యక్తి వస్త్రాన్ని తీసుకో,[b]
ఒకవేళ అతను హామీగా ఉన్నది
అనైతిక* స్త్రీకైతే, అతను హామీగా
పెట్టినదాన్ని లాక్కో.
17 మోసం చేసి సంపాదించిన ఆహారం
మనిషికి రుచిగా అనిపిస్తుంది,
కానీ తర్వాత అతని నోరు ఇసుకతో
నిండిపోతుంది.[c]
18 సంప్రదించుకోవడం* వల్ల ప్రణాళికలు
సఫలమౌతాయి,#[d]
తెలివిగల△ నిర్దేశంతో
యుద్ధం చేయి.[e]
19 లేనిపోనివి కల్పించి చెప్పేవాడు
రహస్యాలు బయటపెడుతుంటాడు;[f]
పుకార్లు చెప్పడాన్ని ఇష్టపడేవాళ్లతో*
సహవాసం చేయకు.
20 తండ్రిని గానీ తల్లిని గానీ
శపించేవాడి దీపం
చీకటి పడినప్పుడు ఆరిపోతుంది.[g]
21 మొదట్లో అత్యాశతో సంపాదించిన ఆస్తి
చివరికి దీవెనగా ఉండదు.[h]
22 "నాకు హాని చేసినందుకు ప్రతీకారం
తీర్చుకుంటాను!" అని అనకు,[i]
యెహోవా కోసం కనిపెట్టుకో,[j] ఆయనే
నిన్ను కాపాడతాడు.[k]
23 తప్పుడు* తూకంరాళ్లు యెహోవాకు
అసహ్యం,
దొంగ త్రాసు మంచిదికాదు.
24 మనిషి అడుగుల్ని యెహోవాయే
నిర్దేశిస్తాడు;[l]
తాను వెళ్లాల్సిన దారిని మనిషి ఎలా
తెలుసుకోగలడు?

20:5 *లేదా "ఉద్దేశాలు." 20:7 *అక్ష., "కుమారులు." 20:10 *లేదా "రెండు రకాల తూకంరాళ్లు, రెండు రకాల కొలపాత్రలు." 20:15 *పదకోశం చూడండి.

20:16 *లేదా "విదేశీ." 20:18 *లేదా "ఆలోచన." #లేదా "స్థిరపడతాయి." △లేదా "నేర్పుగల." 20:19 *లేదా "తమ పెదాలతో ఇతరుల్ని ప్రలోభపెట్టేవాళ్లతో." 20:23 *లేదా "రెండు రకాల."

20వ అధ్యా.
a యోబు 1:1; లూకా 1:5, 6
b కీర్త 37:25, 26
c 1రా 7:7
d 1రా 3:28; కీర్త 72:1, 4
e కీర్త 51:5; ప్రస 7:20; యాకో 3:2
f ఆమో 8:5; మీకా 6:11
g సామె 22:15
h నిర్గ 4:11
i సామె 12:11
j లేవీ 19:13; సామె 21:6

2వ వరుస
a సామె 3:13-15
b సామె 11:15
c సామె 6:30, 31
d సామె 15:22
e సామె 11:14; సామె 24:6; లూకా 14:31, 32
f లేవీ 19:16; సామె 11:13; సామె 25:9, 23
g నిర్గ 20:12; లేవీ 20:9; సామె 19:26
h సామె 28:8, 20; 1తి 6:9, 10
i ద్వితీ 32:35; సామె 24:29; మత్త 5:38, 39; రోమా 12:17, 19; 1థె 5:15
j కీర్త 37:34
k కీర్త 34:7; 1పే 4:19
l కీర్త 37:23; యిర్మీ 10:23

25 ఒక వ్యక్తి తొందరపడి, “ప్రతిష్ఠితం” అని చెప్పి,[a]
ఆ తర్వాత తన మొక్కుబడి గురించి మళ్లీ ఆలోచించడం అతనికి ఉరిలా ఉంటుంది.[b]
26 తెలివిగల రాజు దుష్టుల్ని జల్లెడ పడతాడు,[c]
నూర్చే చక్రాన్ని వాళ్ల మీద నుండి పోనిస్తాడు.[d]
27 మనిషి ఊపిరి యెహోవా దీపం,
అది అతని అంతరంగాన్ని పరిశోధిస్తుంది.
28 విశ్వసనీయ ప్రేమ, నమ్మకత్వం రాజును కాపాడతాయి;[e]
విశ్వసనీయ ప్రేమతో అతను తన సింహాసనాన్ని స్థిరపర్చుకుంటాడు.[f]
29 యౌవనుల బలమే వాళ్లకు అలంకారం,*[g]
నెరిసిన తలే వృద్ధులకు వైభవం.[h]
30 దెబ్బలు, గాయాలు చెడును తొలగిస్తాయి,*[i]
దెబ్బలు అంతరంగాన్ని శుద్ధి చేస్తాయి.

# 21

రాజు హృదయం యెహోవా చేతిలో నీటి కాలువ లాంటిది.[j]
ఆయన తనకు నచ్చినవైపు దాన్ని తిప్పుతాడు.[k]
2 మనిషికి తన మార్గాలన్నీ సరైనవిగా కనిపిస్తాయి,[l]
అయితే యెహోవా హృదయాల్ని* పరిశీలిస్తాడు.[m]
3 బలి అర్పించడం కన్నా
సరైనది, న్యాయమైనది చేయడమే యెహోవాకు ఇష్టం.[n]
4 గర్వంతో నిండిన కళ్లు, అహంకార హృదయం
దుష్టులకు దారి చూపే దీపం లాంటివి;
కానీ అవి పాపం.[o]
5 శ్రద్ధ గలవాళ్ల ప్రణాళికలు ఖచ్చితంగా విజయానికి నడిపిస్తాయి,*[p]
తొందరపాటుగా పనిచేసే వాళ్లంతా ఖచ్చితంగా పేదవాళ్లౌతారు.
6 అబద్ధాలాడి సంపదలు కూడబెట్టుకోవడం
ప్రాణాంతకమైన ఉరి లాంటిది,*
మాయమైపోయే మంచు లాంటిది.[a]
7 దుష్టుల దౌర్జన్యమే వాళ్లను నాశనం చేస్తుంది,[b]
న్యాయంగా ప్రవర్తించడం వాళ్లకు ఇష్టముండదు.
8 అపరాధి దారి వంకరగా ఉంటుంది,
నిర్దోషి పనులు నిజాయితీగా ఉంటాయి.[c]
9 గయ్యాళి* భార్యతో కలిసి ఒకే ఇంట్లో ఉండడం కన్నా
ఇంటి పైకప్పు మీద ఒక మూలన నివసించడం మంచిది.[d]
10 దుష్టుడు చెడు చేయాలని తపిస్తాడు;[e]
అతను తన పొరుగువాడి మీద ఏమాత్రం దయ చూపించడు.[f]
11 ఎగతాళి చేసేవాణ్ణి శిక్షించినప్పుడు, అనుభవం లేనివాడు తెలివి సంపాదిస్తాడు,
తెలివిగలవాడు లోతైన అవగాహనను పొందినప్పుడు, ఏంచేయాలో అతనికి తెలుస్తుంది.*[g]
12 నీతిమంతుడైన దేవుడు దుష్టుడి ఇంటిని గమనిస్తాడు;
ఆయన దుష్టుల్ని నాశనం చేస్తాడు.[h]
13 ఎవరైనా దీనుల మొర వినకుండా చెవులు మూసుకుంటే,
అతను మొరపెట్టినప్పుడు కూడా జవాబు రాదు.[i]
14 రహస్యంగా ఇచ్చిన బహుమతి కోపాన్ని చల్లారుస్తుంది,
చాటుగా ఇచ్చిన* లంచం తీవ్రమైన కోపాన్ని శాంతపరుస్తుంది.

20:29 *లేదా “అందం.” 20:30 *లేదా “శుభ్రం చేస్తాయి.” 21:2 *లేదా “ఉద్దేశాల్ని.” 21:5 *లేదా “ప్రయోజనకరం.”

21:6 *లేదా “మరణాన్ని వెతికేవాళ్లకు” అయ్యుంటుంది. 21:9 *లేదా “సతాయించే.” 21:11 *లేదా “జ్ఞానం సంపాదిస్తాడు.” 21:14 *అక్ష., “ఒడిలోని.”

20వ అధ్యా.
a లేవీ 27:9
b సం 30:2; ప్రస 5:4, 6; మత్త 5:33
c కీర్త 101:8
d యెష 28:27
e కీర్త 61:6, 7
f కీర్త 21:7
g ప్రస 11:9
h లేవీ 19:32
i కీర్త 119:71

21వ అధ్యా.
j నిర్గ 14:4; ఎజ్రా 7:27
k నెహె 2:7, 8; యెష 44:28; ప్రక 17:17
l కీర్త 36:1, 2
m 1స 16:6, 7; సామె 24:12; యిర్మీ 17:10
n 1స 15:22, 23; హోషే 6:6; మీకా 6:7, 8; మత్త 12:7
o కీర్త 10:4
p సామె 13:4

2వ వరుస
a సామె 1:19
b కీర్త 7:14-16
c కీర్త 37:37; సామె 16:17; 1పే 1:22
d సామె 17:1; సామె 25:24
e ఆది 6:5; కీర్త 36:1, 4
f 1స 25:10, 11
g సామె 9:9
h ఆది 19:29; కీర్త 37:10, 20; 2పే 2:4; 2పే 3:5, 6
i ద్వితీ 15:9; సామె 28:27; యాకో 5:4

15 నీతిమంతుడు న్యాయం చేయడంలో
సంతోషిస్తాడు,[a]
అయితే అలవాటుగా కీడు చేసేవాళ్లకు
అది భయంకరమైన విషయం.
16 లోతైన అవగాహనా మార్గం నుండి
పక్కకు తొలిగేవాడు
చనిపోయినవాళ్ల గుంపుతో పాటు
విశ్రమిస్తాడు.[b]
17 సుఖాల్ని ప్రేమించేవాళ్లు పేదవాళ్లౌతారు;[c]
ద్రాక్షారసాన్ని, నూనెను ప్రేమించేవాళ్లు
ధనవంతులు అవ్వరు.
18 దుష్టుడు నీతిమంతుడికి విమోచన క్రయ
ధనం* అవుతాడు,
నిజాయితీపరుడికి బదులుగా మోసగాడు
తీసుకోబడతాడు.[d]
19 విసిగించే గయ్యాళి# భార్యతో కలిసి
బ్రతకడం కన్నా
ఎడారిలో* నివసించడం మంచిది.[e]
20 తెలివిగలవాళ్ల ఇంట్లో అమూల్యమైన
సంపదలు, నూనె ఉంటాయి;
అయితే మూర్ఖుడు తన దగ్గర ఉన్నదంతా
దుబారా చేస్తాడు.*[f]
21 నీతిని, విశ్వసనీయ ప్రేమను
వెంబడించేవాళ్లు
జీవాన్ని, నీతిని, ఘనతను పొందుతారు.[g]
22 తెలివిగలవాడు బలవంతుల
నగరాన్ని ఎక్కి*
వాళ్లు నమ్ముకున్న బలమైన దుర్గాన్ని
పడగొట్టగలడు.[h]
23 తన నోటిని, నాలుకను అదుపులో
పెట్టుకునేవాడు
కష్టాల నుండి తనను తాను కాపాడు
కుంటాడు.[i]
24 కోపంతో అహంకారంగా ప్రవర్తించేవాడిని
గర్విష్ఠి, అహంకారి, గొప్పలు చెప్పుకునే
వాడు అంటారు.[j]
25 సోమరి కోరిక అతన్ని చంపుతుంది,
ఎందుకంటే అతని చేతులు పనిచేయ
డానికి ఇష్టపడవు.[a]
26 అతను రోజంతా అత్యాశతో అవీఇవీ
కోరుకుంటూ ఉంటాడు,
అయితే నీతిమంతుడు ఏదీ దాచుకో
కుండా అన్నీ ఇచ్చేస్తాడు.[b]
27 దుష్టుడు అర్పించే బలి అసహ్యమైనది.[c]
ఇక అతను దుర్బుద్ధితో* అర్పిస్తే అది
ఇంకెంత అసహ్యంగా ఉంటుందో కదా!
28 అబద్ధ సాక్షి నాశనమౌతాడు,[d]
జాగ్రత్తగా వినే వ్యక్తి సాక్ష్యం
నిలుస్తుంది.*
29 దుష్టుడు సిగ్గుమాలిన ముఖం పెట్టు
కుంటాడు,[e]
నిజాయితీపరుడు తన మార్గాన్ని సుస్థిరం
చేసుకుంటాడు.[f]
30 యెహోవాకు వ్యతిరేకంగా నిలిచే
తెలివి గానీ, వివేచన గానీ,
సలహా గానీ లేదు.[g]
31 యుద్ధం జరిగే రోజు కోసం గుర్రాల్ని
సిద్ధం చేస్తారు,[h]
అయితే రక్షణ యెహోవా నుండే
వస్తుంది.[i]

22 గొప్ప సంపదల కన్నా
మంచిపేరును,*
వెండిబంగారాల కన్నా దయను#
ఎంచుకోవడం మంచిది.[j]
2 ధనవంతుడికి, పేదవాడికి మధ్య ఈ
పోలిక ఉంది:
ఆ ఇద్దర్నీ యెహోవాయే చేశాడు.[k]
3 వివేకం* గలవాడు అపాయాన్ని చూసి
దాక్కుంటాడు,
అనుభవం లేనివాడు నేరుగా ముందుకెళ్లి
పర్యవసానాలు# అనుభవిస్తాడు.

21:18, 19 *పదకోశం చూడండి. 21:19 #లేదా "సతాయించే." 21:20 *అక్ష., "మింగేస్తాడు." 21:22 *లేదా "గెలిచి."

21:27 *లేదా "అవమానకరమైన ప్రవర్తనతో." 21:28 *లేదా "గెలుస్తుంది." 22:1 *అక్ష., "పేరును." #లేదా "గౌరవాన్ని." 22:3 *లేదా "యుక్తి." #లేదా "శిక్ష."

21వ అధ్యా.
a కీర్త 106:3
b యాకో 1:15; 2పే 2:21
c ప్రస 7:4; లూకా 15:13, 14
d ఎస్తే 7:10
e సామె 17:1
f సామె 15:6; ప్రస 5:19; లూకా 15:13, 14
g సామె 22:4; మత్త 5:6; రోమా 2:6, 7
h ప్రస 7:19; 2కొ 10:4
i సామె 10:19; ప్రస 10:20
j సం 14:44; ఎస్తే 6:4

2వ వరుస
a సామె 6:6-11; సామె 13:4
b కీర్త 37:25, 26; కీర్త 112:9; లూకా 6:30
c 1స 15:22, 23; సామె 15:8; యెష 1:11
d ద్వితీ 19:18, 19; సామె 19:5
e సామె 28:14; సామె 29:1
f సామె 11:5
g సం 23:7, 8; సామె 19:21; అపొ 5:38, 39
h కీర్త 20:7; కీర్త 33:17; యెష 31:1
i 2ది 20:15, 17; కీర్త 68:20; ప్రక 7:10

22వ అధ్యా.
j ప్రస 7:1
k అపొ 17:26

4 వినయం, యెహోవా పట్ల
భయభక్తులు ఉంటే
ఐశ్వర్యం, ఘనత, జీవం వస్తాయి.[a]
5 కపట స్వభావం ఉన్నవాడి దారిలో
ముళ్లు, ఉరులు ఉంటాయి;
తన ప్రాణాన్ని విలువైనదిగా ఎంచేవాడు
వాటికి దూరంగా ఉంటాడు.[b]
6 బాలుడు* నడవాల్సిన దారిని అతనికి
నేర్పించు;[c]
అతను ముసలివాడైనప్పుడు కూడా
దాన్నుండి తొలగిపోడు.[d]
7 ధనవంతుడు పేదవాణ్ణి ఏలతాడు,
అప్పు చేసినవాడు అప్పిచ్చినవాడికి
దాసుడు.[e]
8 అవినీతిని విత్తేవాడు నాశనాన్ని
కోస్తాడు,[f]
అతని ఆగ్రహ దండం విరిగిపోతుంది.[g]
9 ఉదారంగా ఇచ్చేవాడు దీవించబడతాడు,
ఎందుకంటే అతను పేదవాళ్లతో తన
ఆహారాన్ని పంచుకుంటాడు.[h]
10 ఎగతాళి చేసేవాణ్ణి వెళ్లగొట్టు,
అప్పుడు గొడవ సద్దుమణుగుతుంది;
వివాదాలు,* అవమానాలు ఆగి
పోతాయి.
11 హృదయ శుద్ధిని ప్రేమిస్తూ, దయగా
మాట్లాడే వ్యక్తికి
రాజు స్నేహితుడౌతాడు.[i]
12 యెహోవా కళ్లు జ్ఞానాన్ని కాపాడతాయి,
అయితే మోసగాళ్ల మాటల్ని ఆయన
వ్యర్థం చేస్తాడు.[j]
13 సోమరి, “బయట సింహం ఉంది!
అది సంతవీధి మధ్యలో నన్ను
చంపుతుంది!” అని అంటాడు.[k]
14 దిగజారిన* స్త్రీ నోరు లోతైన గొయ్యి.[l]
యెహోవా శిక్షను పొందిన వ్యక్తి దానిలో
పడతాడు.
15 బాలుడి* హృదయంలో సహజంగానే
మూర్ఖత్వం ఉంటుంది,[a]
క్రమశిక్షణ అనే బెత్తం దాన్ని అతని
నుండి దూరం చేస్తుంది.[b]
16 పేదవాళ్లను మోసగించి ఆస్తులు పెంచు
కునేవాడు,[c]
ధనవంతులకు బహుమతులు ఇచ్చేవాడు
ఇద్దరూ చివరికి పేదవాళ్లౌతారు.
17 తెలివిగలవాళ్ల మాటల్ని చెవిపెట్టి విను,[d]
నా జ్ఞానం గురించి నీ హృదయంలో
లోతుగా ఆలోచించు;[e]
18 అవన్నీ ఎల్లప్పుడూ నీ పెదాల మీద
ఉండేలా[f]
వాటిని నీ హృదయంలో ఉంచుకుంటే
నువ్వు సంతోషంగా ఉంటావు.[g]
19 నువ్వు యెహోవా మీద నమ్మకం
ఉంచేలా
ఈ రోజు నేను నీకు జ్ఞానాన్ని ఉపదే
శిస్తున్నాను.
20 సలహాను, జ్ఞానాన్ని అందిస్తూ
నేను ఇప్పటికే నీకు ఎన్నో విషయాలు
రాశాను;
21 నిన్ను పంపినవాడి దగ్గరికి నువ్వు ఖచ్చిత
మైన నివేదిక తీసుకొచ్చేలా
నిజమైన, నమ్మదగిన మాటలు నీకు
నేర్పించడానికి అలా రాశాను.
22 పేదవాడు కదా అని పేదవాణ్ణి
దోచుకోకు,[h]
నగర ద్వారం దగ్గర దీనుణ్ణి నలగ్గొట్టకు.[i]
23 ఎందుకంటే యెహోవాయే వాళ్ల తరఫున
వాదిస్తాడు,[j]
వాళ్లను మోసం చేసేవాళ్ల ప్రాణాలు
తీస్తాడు.
24 కోపిష్ఠితో సహవాసం చేయకు,
త్వరగా కోపగించుకునే వాడితో పొత్తు
పెట్టుకోకు;
25 లేదంటే నువ్వు అతని మార్గాల్ని
నేర్చుకొని
ఉరిలో చిక్కుకుంటావు.[k]

22:6 *లేదా “పిల్లవాడు; యౌవనుడు.” 22:10 *లేదా “వ్యాజ్యాలు.” 22:14 *అక్ష., “అపరిచిత.” సామెతలు 2:16 చూడండి.

22:15 *లేదా “పిల్లవాడి; యౌవనుడి.”

22వ అధ్యా.
a కీర్త 34:9, సామె 18:12
b సామె 4:14, 15
c ఆది 18:19, ద్వితీ 6:6, 7, ఎఫె 6:4
d 2తి 3:14, 15
e 2రా 4:1, మత్త 18:25
f గల 6:7, 8
g కీర్త 125:3
h ద్వితీ 15:7, 8, సామె 11:25, హెబ్రీ 6:10
i కీర్త 45:2, సామె 16:13, మత్త 5:8
j అపొ 13:8-10
k సామె 26:13-15
l సామె 5:3, ప్రస 7:26

2వ వరుస
a ఆది 8:21
b సామె 13:24, సామె 19:18
c కీర్త 12:5, సామె 14:31
d సామె 13:20
e సామె 15:14
f సామె 15:7
g సామె 2:10, సామె 24:14
h సామె 23:10
i నిర్గ 23:6, ఆమో 5:12
j 1స 24:12, కీర్త 12:5
k సామె 13:20

26 చేతిలో చెయ్యి వేసి ఒప్పందం చేసుకునే
వాళ్ల మధ్య,
ఇతరుల అప్పులకు హామీ* ఉండేవాళ్ల
మధ్య ఉండకు.[a]
27 ఇవ్వడానికి నీ దగ్గర ఏమీ
లేకపోతే,
నీ కిందున్న పరుపును కూడా తీసుకెళ్లి
పోతారు!
28 నీ పూర్వీకులు పెట్టిన
పురాతన సరిహద్దు రాయిని
జరపకు.[b]
29 తన పనిలో నైపుణ్యం ఉన్న వ్యక్తిని
చూశావా?
అతను సామాన్యుల ముందు కాదు
రాజుల ముందు నిలబడతాడు.[c]

23 రాజుతో కలిసి భోజనానికి
కూర్చున్నప్పుడు
నీ పరిస్థితి గురించి జాగ్రత్తగా
ఆలోచించుకో;
2 నువ్వు భోజనప్రియుడివైతే
నీ గొంతుకు కత్తి పెట్టుకో.*
3 అతని రుచిగల ఆహారపదార్థాల్ని
ఆశించకు,
వాటిని చూసి మోసపోకు.
4 ఆస్తిని సంపాదించడానికి అతిగా ప్రయాస
పడకు.[d]
కాస్త ఆగి, అవగాహన చూపించు.*
5 నీ చూపు దానిమీద పడగానే, అది
లేకుండా పోతుంది;[e]
అది గద్దలా రెక్కలు కట్టుకొని ఆకాశం
లోకి ఎగిరిపోతుంది.[f]
6 పిసినారి ఆహారం తినకు;
అతని రుచిగల ఆహారపదార్థాల్ని
ఆశించకు.
7 ఎందుకంటే అతను లెక్కలు
చూసుకుంటాడు.
“తిను, తాగు” అని అతను నీతో
అంటాడు, కానీ ఆ మాటలు
మనసులో నుండి రావు.
8 నువ్వు తిన్న ముద్దల్ని కూడా కక్కేస్తావు,
నీ ప్రశంసలు వృథా అయిపోతాయి.
9 మూర్ఖునితో మాట్లాడకు,[a]
నీ మాటల్లోని తెలివిని అతను నీచంగా
చూస్తాడు.[b]
10 పురాతన సరిహద్దు రాయిని జరపకు,[c]
తండ్రిలేని వాళ్ల పొలంలోకి చొరబడకు.
11 వాళ్ల రక్షకుడు* బలమైనవాడు;
వాళ్ల తరఫున ఆయన నీతో వాదిస్తాడు.[d]
12 క్రమశిక్షణ మీద మనసుపెట్టు,
జ్ఞాన వాక్కుల్ని చెవిపెట్టి విను.
13 బాలుడికి* క్రమశిక్షణ ఇవ్వకుండా
ఉండకు.[e]
బెత్తంతో# కొడితే అతనేమీ చనిపోడు.
14 సమాధిలోకి* వెళ్లకుండా అతన్ని
కాపాడాలంటే,
అతన్ని బెత్తంతో కొట్టాలి.
15 నా కుమారుడా, నీ హృదయం తెలివిని
సంపాదిస్తే
నా హృదయం కూడా సంతోషిస్తుంది.[f]
16 నీ పెదాలు సరైన మాటలు మాట్లాడితే
నా అంతరంగం* సంతోషిస్తుంది.
17 పాపుల్ని చూసి నీ హృదయాన్ని ఈర్ష్య
పడనివ్వకు,[g]
బదులుగా రోజంతా యెహోవా పట్ల
భయభక్తులు కలిగివుండు;[h]
18 అలాచేస్తే నీకు మంచి భవిష్యత్తు
ఉంటుంది,[i]
నీ ఆశ భంగం కాదు.
19 నా కుమారుడా, విని తెలివి సంపాదించు,
నీ హృదయాన్ని సరైన దారిలో
నడిపించు.

22:26 *లేదా “జామీను.” 23:2 *లేదా “నిన్ను నువ్వు అదుపులో పెట్టుకో.” 23:4 *లేదా “నీ సొంత అవగాహన మీద ఆధారపడడం మానేయి” అయ్యుంటుంది.

23:11 *అక్ష., “విమోచకుడు.” 23:13 *లేదా “పిల్లవాడికి; యౌవనుడికి.” #ఇది దిద్దుబాటును లేదా అధికారాన్ని సూచించవచ్చు. 23:14 *లేదా “షియోల్‌లోకి,” అంటే మానవజాతి సాధారణ సమాధిలోకి. పదకోశం చూడండి. 23:16 *అక్ష., “మూత్రపిండాలు.”

**22వ అధ్యా.**
a సామె 6:1-3
b ద్వితీ 19:14
సామె 23:10
హోషే 5:10
c 1స 16:18, 19
1రా 7:13, 14

**23వ అధ్యా.**
d సామె 28:20
యోహా 6:27
1తి 6:9, 10
e 1యో 2:16, 17
f సామె 27:24

**2వ వరుస**
a సామె 9:7
సామె 26:4
b మత్త 7:6
c ద్వితీ 19:14
సామె 22:28
d నిర్గ 22:22, 23
కీర్త 10:14
e సామె 13:24
సామె 19:18
ఎఫె 6:4
f సామె 27:11
3యో 4
g కీర్త 37:1
h కీర్త 111:10
2కొ 7:1
i కీర్త 37:37
సామె 24:14

20 ద్రాక్షారసం ఎక్కువగా తాగేవాళ్లతో,[a]
మాంసం అతిగా తినేవాళ్లతో సహవ
సించకు;[b]
21 ఎందుకంటే తాగుబోతులు, తిండిబోతులు
పేదవాళ్లౌతారు,[c]
నిద్రమత్తు వల్ల చింపిరిగుడ్డలు వేసుకునే
పరిస్థితి వస్తుంది.
22 నీకు జన్మనిచ్చిన నీ తండ్రి మాట విను,
కేవలం వయసైపోయిందనే కారణంతో
నీ తల్లిని నీచంగా చూడకు.[d]
23 సత్యాన్ని కొనుక్కో,* దాన్ని ఎన్నడూ
అమ్మకు,[e]
తెలివి, క్రమశిక్షణ, అవగాహన విష
యంలో కూడా అంతే.[f]
24 నీతిమంతుని తండ్రి ఖచ్చితంగా సంతో
షిస్తాడు;
తెలివిగలవాణ్ణి కన్న వ్యక్తి అతన్ని బట్టి
ఆనందిస్తాడు.
25 నీ తల్లిదండ్రులు సంతోషిస్తారు,
నిన్ను కన్న తల్లి ఆనందిస్తుంది.
26 నా కుమారుడా, నీ హృదయాన్ని నాకు
ఇవ్వు,
నా మార్గాలు నీ కళ్లకు ఆహ్లాదకరంగా
ఉండాలి.[g]
27 ఎందుకంటే వేశ్య లోతైన గొయ్యి,
అనైతిక* స్త్రీ ఇరుకైన బావి.[h]
28 ఆమె దోపిడీ దొంగలా కాపుకాస్తుంది;[i]
పురుషుల్లో నమ్మకద్రోహుల సంఖ్యను
పెంచుతుంది.
29 ఎవరికి శ్రమ? ఎవరికి ఆందోళన?
ఎవరికి గొడవలు? ఎవరికి ఫిర్యాదులు?
ఎవరికి కారణం లేకుండా గాయాలు?
ఎవరికి మసక చూపు?
30 అస్తమానం ద్రాక్షారసం తాగుతూ,[j]
కలిపిన* ద్రాక్షారసం కోసం వెతికే#
వాళ్లకే కదా.
31 గిన్నెలో తళతళలాడుతూ, తాగడానికి
రుచిగా ఉండే
ద్రాక్షారసపు ఎర్రని రంగును చూడకు.
32 చివరికి అది పాములా కాటేస్తుంది,
విషసర్పంలా విషాన్ని వెళ్లగక్కుతుంది.
33 నీ కళ్లకు ఏవేవో కనిపిస్తాయి,
నీ హృదయం తప్పుడు మాటలు మాట్లా
డుతుంది.[a]
34 నువ్వు నడి సముద్రంలో పడుకున్న
వాడిలా,
ఓడ కొయ్య అంచున పడుకున్న వాడిలా
ఉంటావు.
35 నువ్వు ఇలా అనుకుంటావు: “వాళ్లు
నన్ను కొట్టారు, కానీ నాకు తగల్లేదు.*
నా మీద దెబ్బలు పడ్డాయి కానీ
ఆ విషయం నాకు గుర్తులేదు.
నేను నిద్రలేచినప్పుడు[b]
మళ్లీ తాగడానికి వెళ్తాను.”#

24 చెడ్డవాళ్లను చూసి ఈర్ష్యపడకు,
వాళ్లతో సహవాసం చేయాలని
కోరుకోకు.[c]
2 వాళ్ల హృదయం దౌర్జన్యం చేయడం
గురించే ఆలోచిస్తుంది,
వాళ్ల పెదాలు సమస్యలు సృష్టించడం
గురించి మాట్లాడతాయి.
3 తెలివి వల్ల ఇల్లు* కట్టబడుతుంది,[d]
వివేచన వల్ల అది సుస్థిరం# చేయబ
డుతుంది.
4 జ్ఞానం వల్ల దాని గదులు
అన్నిరకాల విలువైన, ఆహ్లాదకరమైన
సంపదలతో నింపబడతాయి.[e]
5 తెలివిగలవాడు శక్తిమంతుడు,[f]
జ్ఞానంతో ఒక వ్యక్తి తన శక్తిని పెంచు
కుంటాడు.
6 తెలివిగల* నిర్దేశంతో యుద్ధం చేయి,[g]
సలహాదారులు ఎక్కువమంది ఉంటే
విజయం# లభిస్తుంది.[h]

23:23 *లేదా “సంపాదించు.” 23:27 *అక్ష., “విదేశీ.” సామెతలు 2:16 చూడండి. 23:30 *లేదా “ఘాటైన.” #లేదా “రుచి చూడడానికి సమకూడే.”

23:35 *లేదా “నొప్పి తెలియలేదు.” #లేదా “మళ్లీ దాన్ని వెతుకుతాను.” 24:3 *లేదా “కుటుంబం.” #లేదా “సురక్షితం.” 24:6 *లేదా “నేర్పుగల.” #లేదా “రక్షణ.”

23వ అధ్యా.
a సామె 20:1; యెష 5:11; రోమా 13:13; 1పే 4:3
b సామె 28:7; 1కొ 10:31
c ద్వితీ 21:20, 21; సామె 21:17
d నిర్గ 20:12; నిర్గ 21:17; మత్త 15:5, 6; ఎఫె 6:1
e ఫిలి 3:7, 8
f సామె 4:5; సామె 16:16
g కీర్త 107:43
h సామె 22:14
i సామె 7:10, 12; ప్రస 7:26
j సామె 20:1; ఎఫె 5:18

2వ వరుస
a హోషే 4:11
b ఆది 19:33

24వ అధ్యా.
c కీర్త 26:5; సామె 1:10
d సామె 9:1; సామె 14:1
e 1రా 10:23; సామె 15:6
f సామె 8:14; సామె 21:22
g సామె 20:18; లూకా 14:31, 32
h సామె 11:14; సామె 13:10; సామె 15:22; అపొ 15:5, 6

7 మూర్ఖుడికి నిజమైన తెలివి దొరకదు;[a]
నగర ద్వారం దగ్గర అతను ఏమీ
మాట్లాడలేడు.
8 దుష్ట పన్నాగాలు పన్నేవాణ్ణి
కుట్రలు పన్నడంలో ఆరితేరినవాడు అని
పిలుస్తారు.[b]
9 తెలివితక్కువ* పథకాలు పాపానికి
నడిపిస్తాయి,
ఎగతాళి చేసేవాణ్ణి ప్రజలు అసహ్యించు
కుంటారు.[c]
10 కష్టం వచ్చిన రోజున నిరుత్సాహపడితే
నీ శక్తి తగ్గిపోతుంది.
11 చంపడానికి తీసుకెళ్తున్న వాళ్లను రక్షించు,
వధకు వెళ్తున్న వాళ్లను కాపాడు.[d]
12 ఒకవేళ నువ్వు "ఆ విషయం మాకు
తెలీదే" అని అంటే,
హృదయాల్ని* పరిశీలించే దేవుడు దాన్ని
గ్రహించలేడా?[e]
అవును నిన్ను గమనించే ఆయనకు
తెలుస్తుంది,
ఆయన ప్రతీ మనిషికి అతని పనుల
ప్రకారం ప్రతిఫలం ఇస్తాడు.[f]
13 నా కుమారుడా, తేనెను తిను, అది
మంచిది;
తేనెపట్టు నుండి కారే తేనె తియ్యగా
ఉంటుంది.
14 అలాగే తెలివి నీకు మంచిదని*
తెలుసుకో.[g]
నువ్వు దాన్ని సంపాదిస్తే నీకు మంచి
భవిష్యత్తు ఉంటుంది,
నీ ఆశ భంగం కాదు.[h]
15 దుష్టుడిలా నీతిమంతుని ఇంటి దగ్గర
కాపుకాయకు;
అతని విశ్రాంతి స్థలాన్ని పాడుచేయకు.
16 ఎందుకంటే నీతిమంతుడు ఏడుసార్లు పడి
పోవచ్చు, కానీ అతను మళ్లీ లేస్తాడు,[i]
అయితే విపత్తు వచ్చినప్పుడు దుష్టుడు
పూర్తిగా పడిపోతాడు.[a]
17 నీ శత్రువు పడిపోయినప్పుడు ఆనంద
పడకు,
అతను తడబడినప్పుడు నీ హృదయాన్ని
సంతోషపడనివ్వకు;[b]
18 లేదంటే యెహోవా దాన్ని చూస్తాడు, అది
ఆయనకు నచ్చదు,
అప్పుడాయన అతని* మీద నుండి తన
కోపం పక్కకు తిప్పుకుంటాడు.[c]
19 చెడ్డవాళ్లను చూసి నిరాశపడకు;*
దుష్టుల్ని చూసి ఈర్ష్యపడకు.
20 చెడ్డవాళ్లెవ్వరికీ మంచి భవిష్యత్తు
ఉండదు;[d]
దుష్టుల దీపం ఆరిపోతుంది.[e]
21 నా కుమారుడా, యెహోవాకూ రాజుకూ
భయపడు.[f]
తిరుగుబాటు చేసేవాళ్లతో సహవ
సించకు;[g]
22 ఎందుకంటే అకస్మాత్తుగా వాళ్లమీదికి
విపత్తు వస్తుంది.[h]
ఆ ఇద్దరు* వాళ్లమీదికి ఏ నాశనం
తీసుకొస్తారో ఎవరికి తెలుసు?[i]
23 ఇవి కూడా జ్ఞానుల వాక్కులే:
తీర్పుతీర్చేటప్పుడు పక్షపాతం
చూపించడం మంచిదికాదు.[j]
24 దుష్టుడితో "నువ్వు నీతిమంతుడివి" అనే
వాణ్ణి[k] ప్రజలు శపిస్తారు,
దేశదేశాల వాళ్లు అతన్ని చెడ్డవాడు
అంటారు.
25 అయితే అతన్ని* గద్దించేవాళ్లకు మంచి
జరుగుతుంది;[l]
వాళ్ల మీదికి మంచిమంచి దీవెనలు
వస్తాయి.[m]
26 నిజాయితీగా జవాబిచ్చే వ్యక్తిని ప్రజలు
ముద్దుపెట్టుకుంటారు.*[n]

24:9 *లేదా "తెలివితక్కువవాడి." 24:12 *లేదా "ఉద్దేశాల్ని." 24:14 *లేదా "నీ ప్రాణానికి తియ్యగా ఉంటుందని."

24:18 *అంటే, శత్రువు. 24:19 *లేదా "కోపం తెచ్చుకోకు." 24:22 *అంటే, యెహోవా, రాజు. 24:25 *అంటే, దుష్టుణ్ణి. 24:26 *లేదా "సూటిగా జవాబివ్వడం ముద్దుపెట్టడం లాంటిది" అయ్యుంటుంది.

**24వ అధ్యా.**
a సామె 14:6; 1కొ 2:14
b సామె 6:12-14
c సామె 22:10
d కీర్త 82:4
e సామె 5:21; సామె 17:3; సామె 21:2
f కీర్త 62:12; మత్త 16:27; రోమా 2:5, 6
g కీర్త 19:9, 10; కీర్త 119:103
h సామె 23:18
i కీర్త 34:19; 2కొ 1:10

**2వ వరుస**
a 1స 26:9, 10; ఎస్తే 7:10
b యోబు 31:29; సామె 17:5; సామె 25:21, 22
c యెహె 26:2, 3; ఓబ 1:15
d కీర్త 73:18, 27; సామె 10:7
e సామె 13:9
f 1స 24:6, 7; 1పే 2:17
g 2స 15:12
h సం 16:2, 31
i సామె 20:2
j లేవీ 19:15; ద్వితీ 1:16, 17; ద్వితీ 16:19; 2ది 19:7; 1తి 5:21
k సామె 17:15
l లేవీ 19:17; 1తి 5:20
m సామె 28:23
n సామె 27:5

27 ముందుగా బయట పనులు చక్కబెట్టుకో,
పొలంలో పనులు సిద్ధం చేసుకో,
ఆ తర్వాత ఇల్లు కట్టుకో.*
28 ఆధారాలు లేకుండా నీ పొరుగువాడికి
వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పకు.[a]
నీ పెదాలతో ఇతరుల్ని మోసం చేయకు.[b]
29 “అతను నాకు చేసినట్టే అతనికి చేస్తాను;
అతను చేసినదానికి ప్రతీకారం తీర్చుకుంటాను” అని అనకు.[c]
30 సోమరి పొలం మీదుగా,[d]
వివేచన లేనివాడి ద్రాక్షతోట మీదుగా
నేను వెళ్లాను.
31 అందులో కలుపు మొక్కలు ఏపుగా
పెరిగాయి;
దురదగొండి మొక్కలు నేలనంతా
కప్పేశాయి,
దాని రాతిగోడ పడిపోయింది.[e]
32 నేనది గమనించాను, జాగ్రత్తగా
ఆలోచించాను;
దాన్ని చూసి ఈ పాఠం నేర్చుకున్నాను:*
33 కాసేపు నిద్రపోవడం, కాసేపు కునికి
పాట్లు పడడం,
కాసేపు చేతులు ముడుచుకొని
పడుకోవడం
34 వాటివల్ల, దోపిడీ దొంగలా పేదరికం,
ఆయుధాలు ధరించిన మనిషిలా లేమి
నీ మీదికి వస్తాయి.[f]

25 ఇవి కూడా సొలొమోను సామెతలే,[g] వీటిని యూదా రాజైన హిజ్కియా[h] మనుషులు నకలు రాసి సమకూర్చారు:
2 విషయాన్ని రహస్యంగా ఉంచడం దేవునికి
ఘనత,[i]
విషయాన్ని పరిశోధించడం రాజులకు
ఘనత.
3 ఆకాశం ఎత్తును, భూమి లోతును,
రాజుల హృదయాన్ని పరిశోధించడం
వీలుకాదు.
4 వెండి నుండి మలినాన్ని తొలగిస్తే
పూర్తిగా శుద్ధి అయిన వెండి బయటికి
వస్తుంది.[a]
5 రాజు సమక్షం నుండి దుష్టుణ్ణి తొలగిస్తే,
అతని సింహాసనం నీతితో సుస్థిర
మౌతుంది.[b]
6 రాజు ఎదుట నిన్ను నువ్వు ఘన
పర్చుకోకు,[c]
వెళ్లి ప్రముఖుల మధ్య నిలబడకు;[d]
7 అతను ప్రముఖుడి ముందు నిన్ను
అవమానించడం కన్నా,
“ఇక్కడికి పైకి రా” అని నీతో అనడం
బావుంటుంది.[e]
8 తొందరపడి వ్యాజ్యంలో తలదూర్చకు,
తర్వాత నీ పొరుగువాడు నిన్ను అవమానిస్తే అప్పుడు నువ్వేం చేస్తావు?[f]
9 నీ పొరుగువాడితో వాదిస్తే వాదించు,[g]
కానీ రహస్యంగా నీతో చెప్పినవాటిని*
బయటపెట్టకు;[h]
10 లేదంటే వినేవాడు నిన్ను అవమానించవచ్చు,
నువ్వు ప్రచారం చేసిన చెడ్డవార్తను*
వెనక్కి తీసుకోవడం వీలుకాదు.
11 సరైన సమయంలో మాట్లాడిన మాట
వెండి పళ్లెంలో ఉన్న బంగారు ఆపిల్
పండ్ల లాంటిది.[i]
12 తెలివితో గద్దించేవాడు వినేవాడి చెవికి
బంగారు చెవిపోగు లాంటివాడు,
మేలిమి బంగారు ఆభరణం లాంటివాడు.[j]
13 నమ్మకమైన సందేశకుడు తనను
పంపిన వ్యక్తికి
కోతకోసే రోజున కురిసే చల్లటి మంచు
లాంటివాడు,
అతను తన యజమాని ప్రాణాన్ని సేద
దీరుస్తాడు.[k]
14 అసలు ఎప్పుడూ ఇవ్వని బహుమతి
గురించి గొప్పలు చెప్పుకునేవాడు

24:27 *లేదా “కుటుంబాన్ని ఏర్పాటు చేసుకో.”
24:32 *లేదా “క్రమశిక్షణ పొందాను.”
25:9 *లేదా “ఇతరుల రహస్యాల్ని.”
25:10 *లేదా “పేరు పాడుచేసే పుకారును.”

**24వ అధ్యా.**
a నిర్గ 20:16
b ఎఫె 4:25
c సామె 20:22; రోమా 12:17, 19; 1థె 5:15
d సామె 6:10, 11
e సామె 20:4; సామె 22:13; ప్రస 10:18
f సామె 10:4; సామె 23:21

**25వ అధ్యా.**
g 1రా 4:29, 32; ప్రస 12:9
h 2ది 29:1
i ద్వితీ 29:29; రోమా 11:33

**2వ వరుస**
a సామె 17:3
b 1రా 2:44, 46; సామె 20:28; సామె 29:14
c సామె 27:2
d కీర్త 131:1
e లూకా 14:8-10; 1పే 5:5
f సామె 18:17; మత్త 5:25
g మత్త 18:15
h సామె 11:13
i సామె 15:23; యెష 50:4
j కీర్త 141:5; సామె 1:8, 9; సామె 9:8
k సామె 13:17

వర్షం కురిపించని గాలి, మబ్బుల
లాంటివాడు.[a]
15 ఓర్పుతో అధికారిని ఒప్పించవచ్చు,
మృదువైన* నాలుక ఎముకల్ని విరగ్గొడు
తుంది.[b]
16 నీకు తేనె దొరికితే,
అవసరమైనంతే తిను,
మరీ ఎక్కువ తింటే దాన్ని కక్కేస్తావు.[c]
17 నీ పొరుగువాడి ఇంట్లో ఎప్పుడో గానీ
అడుగుపెట్టకు,
లేకపోతే అతనికి నువ్వంటే విసుగొచ్చి
నిన్ను అసహ్యించుకుంటాడు.
18 తన పొరుగువాడి గురించి తప్పుడు
సాక్ష్యం చెప్పేవాడు
యుద్ధంలో వాడే కర్ర, ఖడ్గం, పదునైన
బాణం లాంటివాడు.[d]
19 కష్టకాలాల్లో నమ్మదగని వాడి* మీద
నమ్మకం పెట్టుకోవడం
విరిగిన పన్ను మీద, బెణికిన పాదం
మీద ఆధారపడడం లాంటిది.
20 విచార హృదయం గలవాడి ముందు
పాటలు పాడేవాడు
చల్లగా ఉన్న రోజున వస్త్రాన్ని తీసేసే
వ్యక్తి లాంటివాడు,
క్షారం* మీద పుల్లటి ద్రాక్షారసం పోసే
వ్యక్తి లాంటివాడు.[e]
21 నీ శత్రువు ఆకలితో ఉంటే ఆహారం పెట్టు,
అతను దాహంతో ఉంటే నీళ్లు ఇవ్వు;[f]
22 అలాచేస్తే అతని తలమీద నిప్పులు
కుప్పగా పోస్తావు,*[g]
యెహోవా నీకు ప్రతిఫలం ఇస్తాడు.
23 ఉత్తర గాలి వర్షాన్ని తెస్తుంది,
పుకార్లు వ్యాప్తి చేసే నాలుక కోపం
తెప్పిస్తుంది.[h]

24 గయ్యాళి* భార్యతో కలిసి ఒకే ఇంట్లో
ఉండడం కన్నా
ఇంటి పైకప్పు మీద ఒక మూలన నివసిం
చడం మంచిది.[a]
25 దూరదేశం నుండి వచ్చిన మంచి కబురు
అలసిన ప్రాణానికి* చల్లటి నీళ్ల
లాంటిది.[b]
26 దుష్టుడికి లొంగిపోయే* నీతిమంతుడు
బురద లేచిన ఊట లాంటివాడు, పాడైన
బావి లాంటివాడు.
27 అతిగా తేనె తినడం మంచిదికాదు,[c]
సొంత మహిమ కోసం పాకులాడడం
ఘనత కాదు.[d]
28 ఆవేశాన్ని* అదుపు చేసుకోలేనివాడు
ప్రాకారం లేక నాశనమైన నగరం
లాంటివాడు.[e]

**26** ఎండాకాలంలో మంచులా, కోత
కాలంలో వర్షంలా
మూర్ఖుడికి ఘనత తగదు.[f]
2 పక్షి పారిపోవడానికి, వానకోకిల ఎగర
డానికి కారణం ఉన్నట్టే,
ప్రతీ శాపానికి ఏదోక కారణం
ఉంటుంది.*
3 గుర్రం కోసం కొరడా, గాడిద కోసం
కళ్లెం,[g]
మూర్ఖుల వీపు కోసం బెత్తం ఉన్నాయి.[h]
4 మూర్ఖుడికి అతని తెలివితక్కువతనాన్ని
బట్టి జవాబు ఇవ్వకు,
లేకపోతే నువ్వు కూడా అతనితో
సమానం అవుతావు.*
5 మూర్ఖుడికి అతని తెలివితక్కువతనాన్ని
బట్టి జవాబు ఇవ్వు,
లేదంటే అతను తాను తెలివిగలవాణ్ణి
అనుకుంటాడు.[i]

25:15 *లేదా "సాత్వికమైన." 25:19 *లేదా "మోసగాడి" అయ్యుంటుంది. 25:20 *లేదా "చాకలి సోడా." 25:22 *అంటే, అతన్ని మెత్తబర్చి అతని కఠినత్వాన్ని కరిగించేస్తావు.

25:24 *లేదా "సతాయించే." 25:25 *పదకోశం చూడండి. 25:26 *లేదా "దుష్టుడితో రాజీపడే." అక్ష., "దుష్టుడి ముందు తడబడే." 25:28 *లేదా "మనసును." 26:2 *లేదా "కారణంలేని శాపం తగలదు" అయ్యుంటుంది. 26:4 *లేదా "అతని స్థాయికి వస్తావు."

**25వ అధ్యా.**
a మత్త 5:37
b ఆది 32:4, 5
సామె 15:1
c సామె 25:27
d నిర్గ 20:16
e కీర్త 137:3, 4
f నిర్గ 23:5
2రా 6:21, 22
సామె 24:17
మత్త 5:44
g రోమా 12:20
h కీర్త 101:5

**2వ వరుస**
a సామె 21:9, 19
సామె 27:15
b సామె 15:30
యెష 52:7
c సామె 25:16
d సామె 27:2
యోహా 5:44
ఫిలి 2:3
e 1స 20:33
సామె 16:32
సామె 22:24, 25
సామె 29:11

**26వ అధ్యా.**
f సామె 30:21, 22
ప్రస 10:7
g కీర్త 32:9
h సామె 27:22
i మత్త 21:23-25

6 మూర్ఖుడికి పనులు అప్పగించేవాడు
తన కాళ్లు తానే విరగ్గొట్టుకొని
తనకు తానే హాని చేసుకునేవాడితో*
సమానం.
7 మూర్ఖుల నోట సామెత,
కుంటివాడి కుంటి* కాళ్ల లాంటిది.[a]
8 మూర్ఖుడికి ఘనత ఇవ్వడం
వడిసెలకు రాయి కట్టడం లాంటిది.[b]
9 తాగుబోతు చేతిలో ముళ్లచెట్టు ఎలా
ఉంటుందో
మూర్ఖుల నోట సామెత అలా
ఉంటుంది.
10 మూర్ఖుల్ని, దారినపోయే వాళ్లను పనిలో
పెట్టుకునేవాడు
ఎటుపడితే అటు బాణాలు వేసి*
గాయపర్చే విలుకాడి లాంటివాడు.
11 కుక్క తన వాంతి దగ్గరికి తిరిగెళ్లినట్టు
మూర్ఖుడు మళ్లీమళ్లీ తన తెలివితక్కువ
తనాన్ని చూపిస్తాడు.[c]
12 తాను తెలివిగలవాణ్ణి అనుకునే మనిషిని
చూశావా?[d]
అతని కన్నా మూర్ఖుణ్ణి బాగుచేయడం
తేలిక.
13 సోమరి, "దారిలో కొదమ సింహం ఉంది,
సంతవీధిలో సింహం ఉంది!" అని
అంటాడు.[e]
14 బందుల మీద తలుపు తిరుగుతూ
ఉంటుంది,
అలాగే సోమరి తన పరుపు మీద
దొర్లుతూ ఉంటాడు.[f]
15 సోమరి విందుపాత్రలో చెయ్యి
ఉంచుతాడు
కానీ దాన్ని నోటి దాకా తెచ్చుకోవడం
అతనికి కష్టమనిపిస్తుంది.[g]
16 వివేచనతో జవాబిచ్చే ఏడుగురి కన్నా
సోమరి తానే తెలివిగలవాణ్ణి
అనుకుంటాడు.
17 దారిన వెళ్తూ తనకు సంబంధంలేని గొడ
వను బట్టి కోపం తెచ్చుకునేవాడు*
కుక్క చెవులు పట్టుకునే వాడితో
సమానం.[a]
18 అగ్ని బాణాల్ని, బాణాల్ని, ప్రాణాంతక
మైన బాణాల్ని* విసిరే పిచ్చోడు
19 తన పొరుగువాణ్ణి ఆటపట్టించి, "ఊరికే,
సరదాకి చేశాను!" అనేవాడితో
సమానం.[b]
20 కట్టెలు లేకపోతే నిప్పు ఆరిపోతుంది,
లేనిపోనివి కల్పించి చెప్పేవాడు లేకపోతే
గొడవ ఆగిపోతుంది.[c]
21 ఆరిపోయే కట్టెల్ని బొగ్గులు, అగ్నిని
కట్టెలు మండించినట్టే
కలహప్రియుడు గొడవను
రగిలిస్తాడు.[d]
22 లేనిపోనివి కల్పించి చెప్పేవాడి మాటలు
రుచికరమైన ఆహారం ముద్దల*
లాంటివి;
అవి నేరుగా కడుపు లోపలికి వెళ్లి
పోతాయి.[e]
23 దుష్ట హృదయం నుండి వచ్చే ఆప్యాయ
మైన మాటలు
మట్టి పెంకు మీది వెండి పూత లాంటివి.[f]
24 ఇతరుల్ని ద్వేషించేవాడు తన పెదాల
చాటున దాన్ని దాచేస్తాడు,
అయితే అతని హృదయంలో మోసం
ఉంటుంది.
25 అతను దయగా మాట్లాడినా అతన్ని
నమ్మొద్దు,
అతని హృదయంలో ఏడు అసహ్యమైన
విషయాలు ఉన్నాయి.*
26 అతను తన ద్వేషాన్ని మోసంతో
దాచిపెట్టినా
సమాజంలో అతని చెడుతనం బట్టబయ
లౌతుంది.

26:6 *అక్ష., "దౌర్జన్యాన్ని తాగేవాడితో." 26:7 *లేదా "ఊగిసలాడే." 26:10 *లేదా "అందర్నీ."
26:17 *లేదా "గొడవలో తలదూర్చేవాడు" అయ్యుంటుంది. 26:18 *అక్ష., "మరణాన్ని." 26:22 *లేదా "ఆత్రంగా మింగేసే ఆహారపదార్థాల." 26:25 *లేదా "అతని హృదయం పూర్తిగా అసహ్యంగా ఉంటుంది."

26వ అధ్యా.
a సామె 17:7
b సామె 19:10, సామె 26:1
c 2పే 2:22
d సామె 12:15, 1కొ 3:18, 1కొ 8:2
e సామె 22:13
f సామె 6:9, సామె 19:15, సామె 24:33, 34
g సామె 19:24

2వ వరుస
a 1థె 4:11, 1పే 4:15
b సామె 15:21
c సామె 22:10, యాకో 3:6
d సామె 3:30, సామె 16:28, సామె 17:14
e సామె 18:8
f 2స 20:9, 10

27 గుంట తవ్వేవాడు అందులో పడిపోతాడు,
ఎవరైనా రాయిని దొర్లిస్తే, అది వాళ్ల
మీదికే వచ్చి పడుతుంది.[a]
28 అబద్ధాలాడే నాలుక, అది నలగ్గొట్టిన
వాళ్లను ద్వేషిస్తుంది,
పొగిడే నోరు నాశనం చేస్తుంది.[b]

27 రేపటి గురించి గొప్పలు చెప్పుకోకు,
ఏ రోజు ఏం జరుగుతుందో నీకు
తెలీదు.[c]
2 నీ నోరు కాదు వేరేవాళ్లే* నిన్ను
పొగడాలి;
నీ పెదాలు కాదు ఇతరులే# నిన్ను
కీర్తించాలి.[d]
3 రాయి బరువు, ఇసుక భారం;
తెలివితక్కువవాడు పెట్టే చిరాకు
ఆ రెండిటి కంటే బరువు.[e]
4 ఆగ్రహం క్రూరమైనది, కోపం వరద
లాంటిది,
అయితే రోషం* ముందు ఎవరు నిలబడ
గలరు?[f]
5 లోలోపల ప్రేమించడం కన్నా బహి
రంగంగా గద్దించడం మేలు.[g]
6 స్నేహితుడు చేసే గాయాలు నమ్మక
మైనవి,[h]
అయితే శత్రువు బోలెడన్ని* ముద్దులు
పెడతాడు.
7 కడుపు నిండినవాడు తేనెపట్టును కూడా
తొక్కేస్తాడు,
ఆకలిగా ఉన్నవాడికి చేదు కూడా
తియ్యగా ఉంటుంది.
8 తన ఇల్లు విడిచి తిరిగేవాడు
గూడు విడిచి తిరిగే పక్షి లాంటివాడు.
9 నూనె, ధూపం హృదయాన్ని సంతోష
పెట్టినట్టే
నిజాయితీతో ఇచ్చిన సలహా నుండి
చిగురించే తియ్యని స్నేహం
హృదయాన్ని సంతోషపెడుతుంది.[a]
10 నీ స్నేహితుణ్ణి గానీ నీ తండ్రి స్నేహితుణ్ణి
గానీ విడిచిపెట్టకు,
కష్టం వచ్చిన రోజున నీ సహోదరుడి
ఇంటికి వెళ్లకు;
దూరంగా ఉన్న సహోదరుడి కన్నా
దగ్గర్లో ఉన్న పొరుగువాడు మేలు.[b]
11 నా కుమారుడా, తెలివిని సంపాదించి
నా హృదయాన్ని సంతోషపెట్టు,[c]
అప్పుడు నన్ను నిందించేవాడికి నేను
జవాబివ్వగలుగుతాను.[d]
12 వివేకం* గలవాడు అపాయాన్ని చూసి
దాక్కుంటాడు,[e]
అనుభవం లేనివాడు నేరుగా ముందుకెళ్లి
పర్యవసానాలు# అనుభవిస్తాడు.
13 పరిచయంలేని వాడికి హామీగా ఉన్న
వ్యక్తి వస్త్రాన్ని తీసుకో,
ఒకవేళ అతను హామీగా ఉన్నది
అనైతిక* స్త్రీకైతే, అతను హామీగా
పెట్టినదాన్ని లాక్కో.[f]
14 ఒక వ్యక్తి పొద్దుపొద్దున్నే బిగ్గరగా తన
తోటివాణ్ణి దీవిస్తే
అది అతనికి శాపంగా ఎంచబడుతుంది.
15 గయ్యాళి* భార్య, వర్షం కురిసే రోజున
అదేపనిగా కారే పైకప్పు లాంటిది.[g]
16 ఆమెను అదుపు చేసేవాళ్లు గాలిని
అదుపు చేయగలరు,
కుడిచేతితో నూనెను పట్టుకోగలరు.
17 ఇనుము ఇనుముకు పదునుపెట్టినట్టు
ఒక వ్యక్తి తన స్నేహితునికి పదును
పెడతాడు.[h]
18 అంజూర చెట్టును పెంచేవాడు దాని పండ్లు
తింటాడు,[i]
తన యజమాని బాగోగులు చూసుకునే
వాడు ఘనత పొందుతాడు.[j]

27:2 *అక్ష., "పరాయివాడే." #అక్ష., "పరదేశే." 27:4 *లేదా "అనుమానం." అంటే వివాహాజత విషయంలో కలిగే అనుమానం లాంటిది. 27:6 *లేదా "పైపైన; బలవంతంగా" అయ్యుంటుంది.

27:12 *లేదా "యుక్తి." #లేదా "శిక్ష." 27:13 *లేదా "విదేశీ." 27:15 *లేదా "సతాయించే."

**26వ అధ్యా.**
a ఎస్తే 7:10; కీర్త 9:15; సామె 28:10; ప్రస 10:8
b సామె 29:5

**27వ అధ్యా.**
c లూకా 12:19, 20; యాకో 4:13, 14
d సామె 25:27; యిర్మీ 9:23; 2కొ 10:18
e 1స 25:25
f ఆది 37:9-11; సామె 14:30; అపో 17:5
g లేవీ 19:17; మత్త 18:15
h 2స 12:7, 9; కీర్త 141:5; ప్రక 3:19

**2వ వరుస**
a 1స 23:16; సామె 15:23; సామె 16:24
b సామె 17:17; సామె 18:24
c సామె 10:1; సామె 23:15; 2యో 4
d యోబు 1:8, 9
e సామె 18:10; యెహ 26:20; హెబ్రీ 11:7
f సామె 20:16
g సామె 21:9, 19
h 1స 23:16; హెబ్రీ 10:24, 25
i సామె 13:4
j ఆది 39:2; సామె 17:2

19 ఒక వ్యక్తి నీళ్లలో ముఖం చూసుకున్నట్టు,
ఎదుటివాడి హృదయంతో తన
హృదయం చూసుకోవచ్చు.
20 సమాధికి, నాశనస్థలానికి* ఎప్పటికీ
తృప్తి ఉండదు,[a]
అలాగే మనిషి కళ్లు ఎప్పటికీ
తృప్తిపడవు.
21 మూసతో వెండిని, కొలిమిలో బంగారాన్ని
పరీక్షించినట్టు[b]
ఒక వ్యక్తికి వచ్చే పొగడ్తలతో అతన్ని
పరీక్షించవచ్చు.
22 రోట్లో నలగ్గొట్టిన ధాన్యంలా
తెలివితక్కువవాణ్ణి రోకలితో దంచినా
అతని తెలివితక్కువతనం పోదు.
23 నీ పశువులు ఎలా ఉన్నాయో నీకు బాగా
తెలిసుండాలి.
నీ గొర్రెల్ని బాగా చూసుకో.*[c]
24 ఎందుకంటే డబ్బు శాశ్వతం కాదు,[d]
కిరీటం తరతరాలు ఉండదు.
25 పచ్చగడ్డి మాయమైపోతుంది, కొత్త గడ్డి
మొలుస్తుంది,
పర్వతాల మీది పచ్చిక సమకూర్చ
బడుతుంది.
26 మగ గొర్రెపిల్లల వల్ల నీకు బట్టలు
వస్తాయి,
మేకపోతులతో పొలం కొనుక్కోవచ్చు.
27 నీకు, నీ ఇంటివాళ్లకు, నీ సేవకురాళ్ల
పోషణకు
సరిపడా మేక పాలు ఉంటాయి.

28 ఎవరూ తరమకుండానే దుష్టుడు
పారిపోతాడు,
నీతిమంతుడు సింహంలా ధైర్యంగా
ఉంటాడు.[e]
2 దేశ ప్రజలు అపరాధం* చేస్తుంటే,
అధిపతులు ఒకరి తర్వాత ఒకరు
మారిపోతుంటారు,[f]
వివేచన, జ్ఞానం ఉన్న వ్యక్తి సహాయంతో
అధిపతి* ఎక్కువకాలం పరిపా
లిస్తాడు.[a]
3 దీనుల్ని మోసం చేసే పేదవాడు[b]
పంట అంతా నాశనం చేసే వర్షం
లాంటివాడు.
4 ధర్మశాస్త్రాన్ని విడిచిపెట్టేవాళ్లు దుష్టుల్ని
పొగుడుతారు,
ధర్మశాస్త్రాన్ని పాటించేవాళ్లు వాళ్లతో
పోరాడతారు.[c]
5 చెడ్డవాళ్లు న్యాయాన్ని అర్థంచేసుకోలేరు,
యెహోవాను వెతికేవాళ్లు ప్రతీది అర్థం
చేసుకోగలరు.[d]
6 అవినీతి మార్గాల్ని అనుసరించే ధన
వంతుడి కన్నా
యథార్థంగా నడుచుకునే
పేదవాడు నయం.[e]
7 అవగాహన ఉన్న కుమారుడు ధర్మ
శాస్త్రాన్ని పాటిస్తాడు,
తిండిబోతులతో సహవాసం చేసేవాడు
తన తండ్రికి అవమానం తీసుకొస్తాడు.[f]
8 వడ్డీతో,[g] అక్రమ లాభంతో ఆస్తిని పెంచు
కునేవాడు
పేదవాళ్ల మీద దయ చూపించేవాడి
కోసం దాన్ని పోగుచేస్తున్నాడు.[h]
9 ధర్మశాస్త్రాన్ని వినడానికి ఇష్టపడనివాళ్ల
ప్రార్థన అసహ్యం.[i]
10 నిజాయితీపరుణ్ణి మోసం చేసి చెడ్డ
దారిలోకి లాగేవాడు
తాను తవ్విన గోతిలో తానే పడతాడు;[j]
ఏ నిందా లేనివాళ్లు మంచి ప్రతిఫలం
పొందుతారు.[k]
11 ధనవంతుడు తన దృష్టిలో తానే తెలివి
గలవాడు,[l]
కానీ వివేచనగల పేదవాడు అతన్ని
పరిశోధిస్తాడు.*[m]
12 నీతిమంతుడు గెలిచినప్పుడు గొప్ప
ఘనత కలుగుతుంది,

**27వ అధ్యా.**
a సామె 30:15, 16
b సామె 17:3
c కొలా 3:23
d సామె 23:4, 5; 1తి 6:17

**28వ అధ్యా.**
e దాని 3:16, 17; అపొ 4:13
f 1రా 16:8, 15; 1రా 16:22

**2వ వరుస**
a దాని 4:27
b సామె 14:31
c సం 25:6-8; 1స 15:22, 23; ఎఫె 5:11
d కీర్త 25:14; మార్కు 4:11, 12; యాకో 1:5
e సామె 16:8; సామె 19:1
f సామె 23:20; 1కొ 15:33
g ద్వితీ 23:19
h సామె 13:22; సామె 19:17
i కీర్త 66:18; సామె 15:29; యెష 1:15
j కీర్త 7:14-16
k ద్వితీ 7:12; కీర్త 37:11, 18; కీర్త 84:11
l సామె 18:11
m మార్కు 10:21

27:20 *లేదా "షియోల్‌కు, అబద్దోనుకు." 27:23 *లేదా "జాగ్రత్తగా గమనించు; శ్రద్ధపెట్టు." 28:2 *లేదా "తిరుగుబాటు."

28:2 *అక్ష., "అతను." 28:11 *లేదా "అతను ఎలాంటివాడో పసిగడతాడు."

దుష్టులు అధికారంలోకి వచ్చినప్పుడు
ప్రజలు దాక్కుంటారు.[a]
13 తన దోషాన్ని కప్పిపెట్టేవాడు వర్ధిల్లడు,*[b]
వాటిని ఒప్పుకొని విడిచిపెట్టేవాడి మీద
కరుణ చూపించబడుతుంది.[c]
14 ఎప్పుడూ జాగ్రత్తగా* ఉండేవాడు
సంతోషంగా ఉంటాడు,
తన హృదయాన్ని కఠినం చేసుకునేవాడు
ఆపదలో పడతాడు.[d]
15 నిస్సహాయుల మీద పరిపాలన
చేసే దుష్టుడు
గుర్రుమనే సింహం లాంటివాడు,
ముందుకు దూకే ఎలుగుబంటి
లాంటివాడు.[e]
16 వివేచనలేని నాయకుడు అధికారాన్ని
దుర్వినియోగం చేస్తాడు,
అక్రమ లాభాన్ని ద్వేషించేవాడు ఆయుష్షు
పెంచుకుంటాడు.[f]
17 ప్రాణం తీసి రక్తాపరాధం మూటగట్టు
కునేవాడు సమాధికి* చేరేవరకు
పారిపోతూనే ఉంటాడు,[g]
ఎవ్వరూ అతనికి మద్దతు ఇవ్వకూడదు.
18 తప్పు లేకుండా నడుచుకునేవాడు
రక్షించబడతాడు,[h]
వంకర మార్గాల్ని అనుసరించేవాడు
ఉన్నట్టుండి పడిపోతాడు.[i]
19 తన పొలాన్ని సాగుచేసే వాడికి ఆహారం
సమృద్ధిగా ఉంటుంది,
వ్యర్థమైన వాటిని వెంబడించేవాడు
కటిక పేదరికంలో పడతాడు.[j]
20 నమ్మకమైనవాడు ఎన్నో దీవెనలు
పొందుతాడు,[k]
ధనవంతుడు అవ్వడానికి తొందరపడే
వాడు నిర్దోషిగా ఉండడు.[l]
21 పక్షపాతం చూపించడం మంచిదికాదు;[m]
రొట్టె ముక్క కోసం ఒక వ్యక్తి తప్పు చేసే
అవకాశముంది.
22 ఈర్ష్యపరుడు* సంపదల కోసం ఆరాట
పడతాడు,
తనకు పేదరికం రాబోతుందని అతనికి
తెలీదు.
23 నాలుకతో పొగిడేవాడి కన్నా
గద్దించేవాడు[a]
చివరికి ఎక్కువ దయ
పొందుతాడు.[b]
24 అమ్మానాన్నల్ని దోచుకొని "అదేం
తప్పు కాదు" అనేవాడు,[c]
నాశనం చేసేవాడికి భాగస్వామి.
25 అత్యాశపరుడు* విభేదాలు సృష్టిస్తాడు,
యెహోవా మీద ఆధారపడేవాడు
వర్ధిల్లుతాడు.[d]
26 తన హృదయాన్ని నమ్ముకునేవాడు
మూర్ఖుడు,
కానీ తెలివితో నడుచుకునేవాడు
తప్పించుకుంటాడు.[e]
27 పేదవాళ్లకు ఇచ్చేవాడికి ఏ లోటూ
ఉండదు,[f]
వాళ్లను పట్టించుకోకుండా కళ్లు
మూసుకునే వాడికి చాలా శాపాలు
వస్తాయి.
28 దుష్టులు అధికారంలోకి వచ్చినప్పుడు
ప్రజలు దాక్కుంటారు,
వాళ్లు నశించిపోయినప్పుడు నీతిమం
తులు ఎక్కువౌతారు.[g]

**29** ఎన్నిసార్లు గద్దించినా తల
బిరుసుగా* ప్రవర్తించేవాడు[h]
అకస్మాత్తుగా కూలిపోతాడు, మళ్లీ
కోలుకోడు.[i]
2 నీతిమంతులు ఎక్కువైనప్పుడు ప్రజలు
సంతోషిస్తారు,
దుష్టుడు పరిపాలించినప్పుడు ప్రజలు
నిట్టూరుస్తారు.[j]
3 తెలివిని ప్రేమించేవాడు తన తండ్రిని
సంతోషపెడతాడు,

**28వ అధ్యా.**
a 1రా 17:1-3; సామె 29:2
b 1స 15:13-15
c 2స 12:13; 2ది 33:12, 13
d నిర్గ 7:22; నెహె 9:29
e జెఫ 3:3; మత్త 2:16
f నెహె 5:15; యెష 33:15, 16; ఆమో 4:1
g 1రా 21:19; మత్త 27:3-5
h కీర్త 25:21
i కీర్త 73:12, 18; 1థె 5:3; ప్రక 3:3
j లూకా 15:13, 14
k 1స 18:5; నెహె 7:2
l 2రా 5:20-22; యిర్మీ 17:11; 1తి 6:9
m లేవీ 19:15; యాకో 2:1

**2వ వరుస**
a 2స 12:7, 9; గల 2:11
b కీర్త 141:5
c మార్కు 7:10, 11
d 1రా 3:11-13
e యోబు 28:28; సామె 3:5; యిర్మీ 17:9
f ద్వితీ 15:7, 10; సామె 19:17; హెబ్రీ 13:16
g ఎస్తే 8:17

**29వ అధ్యా.**
h నిర్గ 11:10; 2ది 36:11-13
i 1స 2:22-25; 2ది 36:15, 16
j ఎస్తే 3:13, 15

28:13 *లేదా "విజయం సాధించడు." 28:14 *లేదా "దేవునికి భయపడుతూ." 28:17 *లేదా "గోతికి."

28:22 *లేదా "అత్యాశపరుడు." 28:25 *లేదా "అహంకారి" అయ్యుంటుంది. 29:1 *లేదా "మొండిగా."

వేశ్యలతో సహవాసం చేసేవాడు ఆస్తిని
దుబారా చేస్తాడు.
4 న్యాయంతో రాజు దేశాన్ని సుస్థిరం
చేస్తాడు,[a]
లంచాలు తీసుకునేవాడు దాన్ని నాశనం
చేస్తాడు.
5 తన పొరుగువాణ్ణి పొగడ్తలతో
ముంచెత్తేవాడు
అతని పాదాల కోసం వల
పరుస్తున్నాడు.[b]
6 చెడ్డవాడు తన అపరాధం వల్ల ఉరిలో
చిక్కుకుంటాడు,
నీతిమంతుడు సంతోషంతో కేకలు వేస్తూ
ఆనందిస్తాడు.[c]
7 నీతిమంతుడు పేదవాళ్ల హక్కుల గురించి
ఆలోచిస్తాడు,
దుష్టుడికి అలాంటి పట్టింపు ఉండదు.[d]
8 గొప్పలు చెప్పుకునేవాళ్లు ఊరిని రెచ్చ
గొడతారు,[e]
తెలివిగలవాళ్లు కోపాన్ని చల్లారుస్తారు.[f]
9 తెలివిగలవాడు తెలివితక్కువవాడితో
వాదన పెట్టుకుంటే
తిట్టుకోవడం, ఎగతాళి చేసుకోవడమే
ఉంటాయి తప్ప మనశ్శాంతి ఉండదు.
10 రక్తదాహం గలవాళ్లకు నిర్దోషులంటే*
అసహ్యం,[g]
వాళ్లు నిజాయితీపరుల ప్రాణాలు
తీయాలని చూస్తారు.#
11 మూర్ఖుడు తనకు అనిపించిందంతా*
బయటికి కక్కేస్తాడు,[h]
అయితే తెలివిగలవాడు ప్రశాంతంగా
ఉంటాడు.[i]
12 పరిపాలకుడు అబద్ధాల్ని పట్టించుకుంటే
అతని సేవకులంతా చెడ్డవాళ్లుగా
ఉంటారు.[j]
13 పేదవాడికి, అణచివేసేవాడికి మధ్య
ఈ పోలిక ఉంది:
ఆ ఇద్దరి కళ్లకూ యెహోవాయే వెలుగు
ఇస్తున్నాడు.*
14 రాజు పేదవాళ్లకు న్యాయంగా
తీర్పు తీరిస్తే[a]
అతని సింహాసనం ఎప్పటికీ స్థిరంగా
ఉంటుంది.[b]
15 బెత్తం,* గద్దింపు తెలివిని కలిగిస్తాయి,[c]
అదుపులో పెట్టని పిల్లవాడు తన తల్లికి
అవమానం తీసుకొస్తాడు.
16 చెడ్డవాళ్లు ఎక్కువైతే, అపరాధం ఎక్కువౌ
తుంది,
అయితే నీతిమంతులు వాళ్ల పతనాన్ని
చూస్తారు.[d]
17 నీ కుమారుణ్ణి క్రమశిక్షణలో పెడితే,
అతను నీకు విశ్రాంతినిస్తాడు;
నీ ప్రాణానికి ఎంతో సంతోషం తీసు
కొస్తాడు.[e]
18 దర్శనం* లేని చోట ప్రజలు అదుపు
లేకుండా ప్రవర్తిస్తారు,[f]
అయితే ధర్మశాస్త్రాన్ని పాటించేవాళ్లు
సంతోషంగా ఉంటారు.[g]
19 సేవకుడు మాటలకు లొంగడు,
అతనికి అర్థమైనాసరే లోబడడు.[h]
20 తొందరపడి మాట్లాడేవాణ్ణి చూశావా?[i]
అతనికన్నా తెలివితక్కువవాడు త్వరగా
బాగుపడతాడు.[j]
21 సేవకుణ్ణి చిన్నప్పటి నుండి గారాబం చేస్తే
చివరికి అతను కృతజ్ఞతలేని వాడిగా
తయారౌతాడు.
22 కోపిష్ఠి గొడవలు రేపుతాడు;
ముక్కోపి చాలా అపరాధాలు చేస్తాడు.[k]
23 మనిషి గర్వం అతన్ని అణచివేస్తుంది,[l]
వినయ స్వభావం గలవాడు ఘనతను
పొందుతాడు.[m]
24 దొంగతో చేరేవాడు తన ప్రాణాన్ని
ద్వేషిస్తున్నాడు.

---

29:10 *లేదా “నిందలేని వాళ్లంటే.” #లేదా “కానీ నిజాయితీపరులు తమ ప్రాణాలు కాపాడుకోవాలని చూస్తారు” అయ్యుంటుంది. 29:11 *లేదా “తన కోపమంతా.”

29:13 *అంటే, ఆయనే వాళ్లకు జీవాన్ని ఇస్తున్నాడు. 29:15 *లేదా “క్రమశిక్షణ; శిక్ష.” 29:18 *లేదా “ప్రవచనాత్మక సందేశం; దేవుని నిర్దేశం.”

---

**29వ అధ్యా.**
a 2స 8:15, కీర్త 89:14, యెష 9:7
b సామె 26:28, రోమా 16:18
c కీర్త 97:11
d కీర్త 41:1, యిర్మీ 5:28
e యాకో 3:6
f అపొ 19:29, 35
g ఆది 27:41, 1స 20:31, 1యో 3:11, 12
h సామె 12:16
i సామె 14:29
j 1రా 21:8-11, యిర్మీ 38:4, 5

**2వ వరుస**
a కీర్త 72:1, 2
b సామె 25:5, యెష 9:7
c సామె 22:6, సామె 22:15, ఎఫె 6:4
d కీర్త 37:34, ప్రక 18:20
e హెబ్రీ 12:11
f హోషే 4:6
g సామె 19:16, యోహా 13:17, యాకో 1:25
h సామె 26:3
i ప్రస 5:2, యాకో 1:19
j సామె 14:29, సామె 21:5
k 1స 18:8, 9, యాకో 3:16
l ఎస్తే 6:6, 10, యాకో 4:6
m సామె 18:12, మత్త 18:4, ఫిలి 2:8, 9

సాక్ష్యం చెప్పమనే పిలుపును* విన్నా
అతను నోరు తెరవడు.[a]
25 మనుషులకు భయపడడం ఉరి
లాంటిది,[b]
అయితే యెహోవా మీద నమ్మకం
పెట్టుకునేవాడు రక్షించబడతాడు.[c]
26 పరిపాలకుణ్ణి కలిసి మాట్లాడాలని*
ప్రయత్నించేవాళ్లు చాలామంది
ఉంటారు,
అయితే ఒక వ్యక్తికి న్యాయం చేసేది
యెహోవాయే.[d]
27 అన్యాయస్థుడంటే నీతిమంతుడికి
అసహ్యం,[e]
నిజాయితీగా నడుచుకునేవాడంటే
దుష్టుడికి అసహ్యం.[f]

30 ఇది యాకె కుమారుడైన ఆగూరు మాటల్లోని ముఖ్య సందేశం; ఈ మాటలు అతను ఈతీయేలుకు, ఉక్కాలుకు చెప్పాడు.

2 నేను అందరికన్నా అజ్ఞానిని,[g]
మనుషులకు ఉండాల్సిన అవగాహన
నాకు లేదు.
3 నేను తెలివిని నేర్చుకోలేదు,
అతి పవిత్రుడైన దేవుని జ్ఞానం
నాకు లేదు.
4 ఆకాశానికి ఎక్కి కిందికి దిగింది ఎవరు?[h]
అరచేతులతో గాలిని పోగుచేసింది
ఎవరు?
తన వస్త్రంలో నీళ్లను మూట కట్టింది
ఎవరు?[i]
భూమి అంచుల్ని స్థిరపర్చింది ఎవరు?[j]
అతని పేరేంటో, అతని కుమారుడి
పేరేంటో నీకు తెలిస్తే చెప్పు.
5 దేవుని ప్రతీ మాట స్వచ్ఛమైనది.*[k]
తనను ఆశ్రయించే వాళ్లకు
ఆయన డాలు.[l]
6 ఆయన మాటలకు ఏదీ కలపకు,[m]
లేదంటే ఆయన నిన్ను గద్దిస్తాడు,
అప్పుడు నువ్వు అబద్ధాలకోరువని
రుజువౌతుంది.
7 దేవా, నేను రెండు విషయాలు నిన్ను
కోరుకుంటున్నాను.
నేను బ్రతికున్నంత కాలం వాటిని నాకు
దయచేయి చాలు.
8 అసత్యాన్ని, అబద్ధాల్ని నాకు దూరంగా
ఉంచు.[a]
పేదరికాన్ని గానీ ఐశ్వర్యాన్ని గానీ నాకు
ఇవ్వకు.
నాకు అవసరమైనంత ఆహారం నాకు
దయచేయి చాలు.[b]
9 లేదంటే నేను తృప్తిచెంది, నిన్ను తిరస్క
రించి, "యెహోవా ఎవరు?" అని
అంటానేమో.[c]
అలాగే, నన్ను పేదవాణ్ణి కానివ్వకు;
లేదంటే దొంగతనం చేసి నా దేవుని
పేరుకు అపకీర్తి తెస్తానేమో.
10 సేవకుడి గురించి అతని యజమానికి
లేనిపోనివి కల్పించి చెప్పకు,*
అలా చెప్తే అతను నిన్ను శపిస్తాడు,
అప్పుడు నువ్వు దోషివి అవుతావు.[d]
11 తమ తండ్రిని శపిస్తూ, తల్లిని దీవించని
తరం ఉంది.[e]
12 తమ దృష్టికి తామే శుద్ధులమని
అనుకుంటూ,[f]
తమ మురికి* కడిగేయబడని తరం
ఉంది.
13 గర్వంతో నిండిన కళ్లు,
అహంకార చూపులు[g] కలిగిన
తరం ఉంది.
14 ఖడ్గాల లాంటి పళ్లు,
వధించే కత్తుల లాంటి దవడలు
గల తరం ఉంది;
వాళ్లు భూమ్మీది దీనుల్ని,
మనుషుల్లో పేదవాళ్లను మింగేస్తారు.[h]
15 జలగకు, "ఇవ్వు! ఇవ్వు!" అని అరిచే
ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

**29వ అధ్యా.**
a లేవీ 5:1
b మత్త 10:28; మత్త 26:75
c 2ది 14:11; సామె 18:10
d కీర్త 62:12; లూకా 18:6, 7
e కీర్త 119:115; కీర్త 139:21
f యోహా 7:7; 1యో 3:13

**30వ అధ్యా.**
g యోబు 42:3
h యోహా 3:13
i యెష 40:12
j యోబు 38:4
k కీర్త 12:6
l ఆది 15:1; 2స 22:31; కీర్త 84:11
m ద్వితీ 4:2; ప్రక 22:18

**2వ వరుస**
a సామె 12:22
b మత్త 6:11; 1తి 6:8
c ద్వితీ 6:10-12
d దాని 6:24
e లేవీ 20:9; సామె 19:26; మార్కు 7:10, 11
f కీర్త 36:1, 2; యెష 65:5; 1యో 1:8
g కీర్త 101:5; సామె 6:16, 17
h కీర్త 14:4; సామె 22:16; యెష 32:7

29:24 *లేదా "శాపంతో కూడిన ఒట్టును." 29:26 *లేదా "అనుగ్రహం పొందాలని" అయ్యుంటుంది. 30:5 *లేదా "అగ్నిలో పరీక్షించబడినది."

30:10 *ఇక్కడి నుండి ఆగూరు ఈతీయేలుతో, ఉక్కాలుతో మాట్లాడుతున్నాడు. 30:12 *అక్ష., "మలం."

తృప్తి చెందనివి మూడు ఉన్నాయి,
“చాలు!” అని ఎన్నడూ అననివి నాలుగు ఉన్నాయి. అవేంటంటే:
16 సమాధి,*[a] కనని గర్భం,
నీళ్లులేని భూమి,
“చాలు!” అని ఎన్నడూ అనని నిప్పు.
17 తండ్రిని వెక్కిరించి, తల్లికి లోబడనివాడి కళ్లను[b]
లోయ* కాకులు పీకుతాయి,
గద్ద పిల్లలు వాటిని తినేస్తాయి.[c]
18 నాకు అంతుపట్టని విషయాలు మూడు ఉన్నాయి,
నాకు అర్థంకానివి నాలుగు ఉన్నాయి. అవేంటంటే:
19 ఆకాశంలో గద్ద జాడ,
బండ మీద పాము జాడ,
నడి సముద్రంలో ఓడ జాడ,
యువతితో పురుషుడి జాడ.
20 వ్యభిచార స్త్రీ పద్ధతి ఇలా ఉంటుంది:
ఆమె తిని, నోరు తుడుచుకుని,
ఆ తర్వాత, “నేను ఏ తప్పూ చేయలేదు” అంటుంది.[d]
21 భూమిని వణికించే విషయాలు మూడు ఉన్నాయి,
అది భరించలేని విషయాలు నాలుగు ఉన్నాయి, అవేంటంటే:
22 దాసుడు రాజులా ఏలడం,[e]
మూర్ఖుడికి కడుపునిండా ఆహారం ఉండడం,
23 ద్వేషించబడే* స్త్రీ భార్య అవ్వడం,
సేవకురాలు తన యజమానురాలి స్థానంలోకి రావడం.#[f]
24 భూమ్మీది నాలుగు ప్రాణులు చాలా చిన్నవైనా
స్వాభావికంగా తెలివిగలవి.*
అవేంటంటే:[g]
25 చీమలు బలమైన ప్రాణులు* కాదు,
అయినా అవి ఎండాకాలంలో ఆహారం సిద్ధం చేసుకుంటాయి.[a]
26 పొట్టి కుందేళ్లు*[b] శక్తిగల ప్రాణులు# కాదు,
అయినా అవి బండల సందుల్లో నివాసాలు ఏర్పర్చుకుంటాయి.[c]
27 మిడతలకు[d] రాజు ఉండడు,
అయినా అవన్నీ బారులు తీరి* ముందుకు సాగుతాయి.[e]
28 గెకో బల్లి[f] పడిపోకుండా గోడల మీద పాకగలదు,
అది రాజభవనంలోకి కూడా వెళ్తుంది.
29 గంభీరంగా అడుగులు వేసేవి మూడు ఉన్నాయి,
ఠీవిగా నడిచేవి నాలుగు ఉన్నాయి. అవేంటంటే:
30 ఎవ్వరికీ భయపడి వెనక్కి వెళ్లని
అత్యంత శక్తిగల జంతువైన సింహం;[g]
31 వేటకుక్క;* మేకపోతు;
తన సైన్యంతో ఉన్న రాజు.
32 తెలివితక్కువగా నిన్ను నువ్వు హెచ్చించుకొని ఉంటే,[h]
లేదా అందుకోసం పథకం వేసుకొని ఉంటే,
నీ నోటి మీద చెయ్యి పెట్టుకో.[i]
33 ఎందుకంటే, పాలను చిలికితే వెన్న వచ్చినట్టు,
ముక్కును పిండితే రక్తం వచ్చినట్టు,
కోపాన్ని రెచ్చగొడితే గొడవలు వస్తాయి.[j]

**31** ఇవి లెమూయేలు రాజు మాటలు. ఇది వాళ్లమ్మ అతనికి ఉపదేశించిన ముఖ్య సందేశం:[k]
2 నా కుమారుడా, నేను నీకేం చెప్పాలి?
నా కడుపున పుట్టిన కుమారుడా,

30:16 *లేదా “షియోల్,” అంటే మానవజాతి సాధారణ సమాధి. పదకోశం చూడండి. 30:17 *లేదా “వాగు.” 30:23 *లేదా “ప్రేమించబడని.” #లేదా “స్థానాన్ని కాజేయడం.” 30:24 *లేదా “చాలాచాలా తెలివిగలవి.”

30:25 *అక్ష., “బలమైన జనం.” 30:26 *అంటే, రాక్ బ్యాడ్జర్‌లు. #అక్ష., “శక్తిగల జనం.” 30:27 *లేదా “గుంపులుగా విడిపోయి.” 30:31 *అంటే, గ్రేహౌండ్.

**30వ అధ్యా.**
a సామె 27:20
b సామె 23:22
c లేవీ 20:9 ద్వితీ 21:18, 21 సామె 20:20
d సామె 7:10, 11
e సామె 19:10 ప్రస 10:7 యెష 3:4
f ఆది 16:5
g యోబు 35:11

**2వ వరుస**
a సామె 6:6-8
b లేవీ 11:5
c కీర్త 104:18
d నిర్గ 10:14 యోవే 1:4
e యోవే 2:7
f లేవీ 11:29, 30
g సం 23:24 యెష 31:4
h సామె 26:12
i సామె 27:2
j సామె 26:21

**31వ అధ్యా.**
k సామె 1:8 2తి 1:5

నా మొక్కుబళ్ల ఫలితంగా పుట్టిన
కుమారుడా,[a] నీకేం చెప్పాలి?
3 నీ బలాన్ని స్త్రీలకు ఇవ్వకు,[b]
రాజుల్ని నాశనం చేసే మార్గాల్లో
నడవకు.[c]
4 లెమూయేలూ, ద్రాక్షారసం తాగడం
రాజులకు తగదు,
అవును, అది రాజులకు తగదు;
"నా మద్యం ఏది?" అని అనడం పాలకు
లకు తగదు.[d]
5 ఎందుకంటే వాళ్లు మద్యం తాగితే,
చట్టాల్ని మర్చిపోయి,
దీనుల హక్కులకు భంగం కలిగిస్తారు.
6 నశించిపోతున్న వాళ్లకు మద్యం
ఇవ్వండి,[e]
దుఃఖంలో మునిగిపోయిన వాళ్లకు
ద్రాక్షారసం ఇవ్వండి.[f]
7 వాళ్లు తాగి తమ పేదరికాన్ని మర్చి
పోతారు;
తమ కష్టాన్ని ఇక గుర్తుచేసుకోరు.
8 నోరులేని వాళ్ల తరఫున మాట్లాడు;
నశించిపోతున్న వాళ్లందరి హక్కులు
కాపాడు.[g]
9 అవును వాళ్ల తరఫున మాట్లాడు, నీతిగా
తీర్పు తీర్చు;
దీనుల, పేదవాళ్ల హక్కులు కాపాడు.*[h]

א [ఆలెఫ్]

10 సమర్థురాలైన* భార్య దొరకడం అరుదు.[i]
ఆమె పగడాల# కన్నా చాలాచాలా
విలువైనది.

ב [బేత్]

11 ఆమె భర్త ఆమెను హృదయపూర్వకంగా
నమ్ముతాడు,
విలువైనదేదీ అతనికి తక్కువ కాదు.

ג [గీమెల్]

12 ఆమె బ్రతికినన్ని రోజులు
అతనికి మంచే చేస్తుంది తప్ప చెడు
చేయదు.

31:9 *లేదా "తరఫున వాదించు." 31:10 *లేదా "గుణవతియైన." #పదకోశం చూడండి.

31వ అధ్యా.
a 1స 1:11, 28
b హోషే 4:11
c ద్వితీ 17:15, 17
1రా 11:1-3
నెహె 13:26
d ప్రస 10:17
యెష 28:7
e కీర్త 104:15
మత్త 27:34
f యిర్మీ 16:7
g కీర్త 82:4
h ద్వితీ 1:16, 17
2స 8:15
కీర్త 72:1, 2
యెష 11:4
i రూతు 3:10, 11
సామె 12:4
సామె 19:14

2వ వరుస
a 1స 2:18, 19
తీతు 2:3-5
b 2ది 9:21
c 1తి 5:9, 10
d ఆది 24:15, 20
e నిర్గ 35:25
f 1స 25:18
సామె 19:17
1తి 2:10
హెబ్రీ 13:16

ד [దాలెత్]

13 ఆమె ఉన్నిని, నారను పోగుచేస్తుంది;
తన చేతులతో కష్టపడడమంటే ఆమెకు
చాలా ఇష్టం.[a]

ה [హే]

14 వర్తకుని ఓడల్లా[b]
ఆమె చాలాదూరం నుండి ఆహారం
తెచ్చుకుంటుంది.

ו [వావ్]

15 చీకటితోనే నిద్రలేచి
తన ఇంటివాళ్ల కోసం ఆహారాన్ని,
సేవకురాళ్ల కోసం వంతుల్ని సిద్ధం
చేస్తుంది.[c]

ז [జాయిన్]

16 ఆమె ఒక పొలం గురించి ఆలోచించి
దాన్ని కొంటుంది;
తన కష్టార్జితంతో* ఒక ద్రాక్షతోట
నాటిస్తుంది.

ח [హేత్]

17 కష్టపడి పనిచేయడానికి ఆమె తన
నడుం కట్టుకుంటుంది,[d]
తన చేతులతో ప్రయాసపడుతుంది.

ט [తేత్]

18 తన వ్యాపారం లాభసాటిగా ఉందని
ఆమె గమనిస్తుంది;
రాత్రిపూట ఆమె దీపం ఆరిపోదు.

י [యోద్]

19 ఆమె పంటెను, కదురును* తీసుకొని
తన చేతులతో వడుకుతుంది.[e]

כ [కఫ్]

20 తన చెయ్యి చాపి
దీనులకు, పేదవాళ్లకు సహాయం
చేస్తుంది.[f]

ל [లామెద్]

21 మంచు కురుస్తున్నప్పుడు ఆమె
తన ఇంటివాళ్ల గురించి
ఆందోళనపడదు,

31:16 *లేదా "తాను సంపాదించిన డబ్బుతో." 31:19 *ఇవి వడకడానికి లేదా దారం తయారుచేయడానికి ఉపయోగించే కర్రలు.

ఎందుకంటే వాళ్లంతా వెచ్చని* దుస్తులు
వేసుకొని ఉంటారు.

מ [మేమ్]

22 ఆమె తన దుప్పట్లు తానే తయారుచేసు
కుంటుంది.
నారతో, ఊదారంగు ఉన్నితో నేసిన
వస్త్రాలు వేసుకుంటుంది.

נ [నూన్]

23 ఆమె భర్త నగర ద్వారాల దగ్గర
సుపరిచితుడు,[a]
అక్కడ అతను దేశ పెద్దలతో పాటు
కూర్చుంటాడు.

ס [సామెఖ్]

24 ఆమె నారవస్త్రాలు* తయారుచేసి
అమ్ముతుంది,
వర్తకులకు దట్టీలు సరఫరా చేస్తుంది.

ע [అయిన్]

25 ఆమె బలాన్ని, వైభవాన్ని వస్త్రంలా
ధరిస్తుంది,
భవిష్యత్తు గురించి ఆమె ఏమాత్రం
భయపడదు.

פ [పే]

26 ఆమె తెలివితో నోరు తెరుస్తుంది;[b]
ఉపదేశించేటప్పుడు దయగా మాట్లాడు
తుంది.*

צ [సాదె]

27 ఆమె తన ఇంటివాళ్ల నడతను బాగా
గమనిస్తుంది,
పని చేయకుండా ఆమె భోజనం
చేయదు.[a]

ק [ఖొఫ్]

28 ఆమె పిల్లలు లేచి ఆమెను ధన్యురాలు*
అంటారు;
ఆమె భర్త లేచి ఆమెను ఇలా
పొగుడుతాడు:

ר [రేష్]

29 "సమర్థవంతులైన* స్త్రీలు చాలామంది
ఉన్నారు,
అయితే నువ్వు వాళ్లందర్నీ మించిన
దానివి."

ש [షీన్]

30 అందం అబద్ధం కావచ్చు, సౌందర్యం
నశించిపోవచ్చు,*[b]
అయితే యెహోవాకు భయపడే స్త్రీ
ప్రశంసలు పొందుతుంది.[c]

ת [తౌ]

31 ఆమె చేసినదానికి ఆమెకు ప్రతిఫలం
ఇవ్వు,[d]
ఆమె చేసిన పనుల్ని బట్టి నగర ద్వారాల
దగ్గర ఆమెను పొగడాలి.[e]

31:21 *అక్ష., "రెండ్రెండు." 31:24 *లేదా "లోదుస్తులు." 31:26 *లేదా "ఆమె నాలుక మీద దయా (విశ్వసనీయ ప్రేమ) నియమం ఉంటుంది."

31:28 *లేదా "సంతోషవంతురాలు." 31:29 *లేదా "గుణవతులైన." 31:30 *లేదా "వ్యర్థం కావచ్చు."

31వ అధ్యా.
a రూతు 4:1
యోబు 29:7, 8
b న్యా 13:22, 23
1స 25:30, 31
ఎస్తే 5:8
తీతు 2:3

2వ వరుస
a సామె 14:1
1తి 5:9, 10
తీతు 2:3-5
b 2రా 9:30
ఎస్తే 1:10-12
సామె 6:25, 26
c ఆది 24:60
న్యా 5:7
1పే 3:3, 4
d రూతు 3:10, 11
e రోమా 16:1, 2

# ప్రసంగి

## విషయసూచిక


1 అంతా వ్యర్థం (1-11)
భూమి ఎప్పటికీ నిలిచివుంటుంది (4)
ప్రకృతి చక్రాలు కొనసాగుతాయి (5-7)
సూర్యుని కింద కొత్తదేదీ లేదు (9)
మనుషుల జ్ఞానం పరిమితం (12-18)
గాలి కోసం ప్రయాస (14)

2 సొలొమోను తాను చేసినవాటిని పరిశీలించుకున్నాడు (1-11)
మనుషుల తెలివి విలువ (12-16)
వృథా ప్రయాస (17-23)
తినడం, తాగడం, కష్టార్జితంతో సుఖపడడం (24-26)

3 ప్రతీదానికి సమయం ఉంది (1-8)
జీవితాన్ని ఆనందించడం దేవుని బహుమతి (9-15)
నిరంతరం జీవించడమనే ఆలోచన మనిషి హృదయంలో ఉంది (11)
దేవుడు అందరికీ న్యాయంగా తీర్పు తీరుస్తాడు (16, 17)
మనుషులకూ జంతువులకూ పట్టే గతి ఒక్కటే (18-22)
అన్నీ మట్టిలోకే తిరిగెళ్తాయి (20)

4 దౌర్జన్యం చావుకన్నా ఘోరం (1-3)
పని విషయంలో సరైన అభిప్రాయం (4-6)
స్నేహితుడి విలువ (7-12)
ఒక్కరి కన్నా ఇద్దరు మేలు (9)
పరిపాలకుడి జీవితం వ్యర్థం (13-16)

5 సరైన భయంతో దేవుని దగ్గరికి రావడం (1-7)
పైస్థానంలో ఉన్నవాళ్లు కింది స్థానంలో ఉన్నవాళ్లను గమనిస్తారు (8, 9)
ఆస్తి వ్యర్థం (10-20)
డబ్బును ప్రేమించేవాళ్లకు ఎప్పటికీ తృప్తి ఉండదు (10)
పని చేసేవాడు హాయిగా నిద్రపోతాడు (12)

6 అనుభవించని ఆస్తి (1-6)
ఇప్పుడున్న దానితో సంతోషించు (7-12)

7 మంచిపేరు, చనిపోయే రోజు (1-4)
తెలివిగలవాళ్ల గద్దింపు (5-7)
ఆరంభం కన్నా ముగింపే మేలు (8-10)
తెలివివల్ల ప్రయోజనం (11, 12)
సంతోషంగా ఉన్న రోజులు, కష్టం వచ్చిన రోజులు (13-15)
అతి మంచిది కాదు (16-22)
ప్రసంగి గమనించిన విషయాలు (23-29)

8 అపరిపూర్ణ మనిషి పరిపాలనలో (1-17)
రాజు ఆజ్ఞలకు లోబడు (2-4)
మనిషి అధికారం చెలాయించి హాని తెచ్చుకున్నాడు (9)
తప్పుకు వెంటనే శిక్ష పడకపోవడం (11)
తినడం, తాగడం, సంతోషించడం (15)

9 అందరికీ పట్టే గతి ఒక్కటే (1-3)
మరణం ఉన్నా సంతోషంగా జీవించడం (4-12)
చనిపోయినవాళ్లకు ఏమీ తెలీదు (5)
సమాధిలో ఏ పనీ ఉండదు (10)
అనుకోని సమయాల్లో, అనుకోని సంఘటనలు (11)
తెలివిని అన్నిసార్లూ గుర్తించరు (13-18)

10 కొంచెం తెలివితక్కువతనం తెలివిని పాడుచేస్తుంది (1)
అసమర్థత ప్రమాదకరం (2-11)
మూర్ఖుల కష్టాలు (12-15)
పరిపాలకుల తెలివితక్కువతనం (16-20)
పక్షి నీ మాటల్ని చెప్పవచ్చు (20)

11 అవకాశాన్ని అందిపుచ్చుకో (1-8)
నీ ఆహారం నీళ్ల మీద వేయి (1)
ఉదయం నుండి సాయంకాలం వరకు విత్తనాలు విత్తు (6)
యౌవనాన్ని బాధ్యతతో గడుపు (9, 10)

12 ముసలితనం రాకముందే సృష్టికర్తను గుర్తుచేసుకో (1-8)
ప్రసంగి ముగింపు మాటలు (9-14)
తెలివిగలవాళ్ల మాటలు ముల్లుకర్ర లాంటివి (11)
సత్యదేవునికి భయపడు (13)

# 1

యెరూషలేములో రాజుగా ఉన్న దావీదు కుమారుడైన ప్రసంగి*[a] మాటలు.

2 "వ్యర్థం! వ్యర్థం!
అంతా వ్యర్థం!"[b] అని ప్రసంగి
అంటున్నాడు.
3 సూర్యుని కింద మనిషి పడే ప్రయాస
అంతటివల్ల
అతనికి వచ్చే లాభం ఏంటి?[c]
4 ఒక తరం వెళ్లిపోతోంది, ఇంకో తరం
వస్తోంది,
కానీ భూమి ఎప్పటికీ
నిలిచివుంటుంది.[d]
5 సూర్యుడు ఉదయిస్తాడు,*
అస్తమిస్తాడు;
తాను ఉదయించే చోటికే పరుగెత్తు
కుంటూ# తిరిగెళ్తాడు.[e]
6 గాలి దక్షిణం వైపుకు వీచి, మళ్లీ
ఉత్తరానికి తిరిగెళ్తుంది;
అలా అది ఎప్పుడూ గుండ్రంగా
తిరుగుతూ ఉంటుంది.
7 నదులన్నీ* సముద్రంలోకి
ప్రవహిస్తున్నాయి, కానీ సముద్రం
నిండట్లేదు.[f]
అవి ఎక్కడ మొదలయ్యాయో అక్కడికే
తిరిగెళ్లి, మళ్లీ ప్రవహించడం మొదలు
పెడతాయి.[g]
8 అన్నీ అలసట పుట్టించేవే;
వాటన్నిటినీ ఎవ్వరూ వివరించలేరు.
చూసేవాటితో కన్ను తృప్తిపడదు;
వినేవాటితో చెవికి తృప్తి ఉండదు.
9 ఇప్పటివరకు ఉన్నదే ఇకముందు కూడా
ఉంటుంది,
ఇప్పటివరకు జరిగిందే ఇకముందు
కూడా జరుగుతుంది;
సూర్యుని కింద కొత్తదేదీ లేదు.[h]
10 "ఇదిగో, ఇది కొత్తది" అని చెప్పడానికి
ఏదైనా ఉందా?
అది ఎప్పటినుండో ఉన్నదే;
ముందు తరాల్లో ఉన్నదే.
11 ఒకప్పుడు ఉన్నవాళ్లను ఎవరూ గుర్తు
చేసుకోరు;
భవిష్యత్తులో వచ్చేవాళ్లను కూడా
ఎవరూ గుర్తుచేసుకోరు;
ఆ తర్వాత వచ్చేవాళ్లు వీళ్లను గుర్తు
చేసుకోరు.[a]

12 ప్రసంగినైన నేను యెరూషలేములో
ఇశ్రాయేలు మీద రాజుగా ఉన్నాను.[b]
13 ఆకాశం కింద జరిగిన ప్రతీదాన్ని అంటే
మనుషులు కష్టపడి చేయడానికి దేవుడు వాళ్లకు
ఇచ్చిన దుఃఖకరమైన పనిని పరిశీలించాలని,
తెలివితో[c] పరిశోధించాలని నేను దానిమీద
మనసు నిలిపాను.[d]

14 సూర్యుని కింద జరిగే పనులన్నిటినీ నేను
చూశాను,
ఇదిగో! అంతా వ్యర్థం, అది గాలి కోసం
ప్రయాసపడడం లాంటిదే.[e]
15 వంకరగా ఉన్నదాన్ని సరిచేయలేం,
లేనిదాన్ని లెక్కపెట్టలేం.

16 "ఇదిగో! యెరూషలేములో నాకు
ముందున్న వాళ్లందరికన్నా నేను గొప్ప తెలివిని
సంపాదించాను,[f] నా హృదయం ఎంతో తెలివిని,
జ్ఞానాన్ని సంపాదించింది"[g] అని నేను నా
మనసులో అనుకున్నాను. 17 తెలివిని, వెర్రి
తనాన్ని,* తెలివితక్కువతనాన్ని అర్థం చేసుకోవ
డానికి నేను తీవ్రంగా కృషిచేశాను,[h] అది కూడా
గాలి కోసం ప్రయాసపడడం లాంటిదే.

18 ఎందుకంటే, తెలివి ఎక్కువయ్యే కొద్దీ
చిరాకు ఎక్కువౌతుంది,
ఎక్కువ జ్ఞానం సంపాదించేవాళ్లకు ఎక్కువ
బాధ కలుగుతుంది.[i]

# 2

తర్వాత నేను, "సుఖసంతోషాలు అనుభ
వించి, అందులో ఏదైనా మంచి ఉందేమో
చూద్దాం" అని నా మనసులో అనుకున్నాను.
కానీ అది కూడా వ్యర్థమే అని తేలింది.

1:1 *లేదా "సమావేశపర్చేవాడి." 1:5 *లేదా "ప్రకాశిస్తాడు." #లేదా "రొప్పుతూ." 1:7 *లేదా "చలికాలంలో లేదా వేరేకాలంలో ప్రవహించే నదులన్నీ."

1:17 *లేదా "విపరీతమైన మూర్ఖత్వాన్ని."

1వ అధ్యా.
a 1రా 8:1, 22
b రోమా 8:20
c మత్త 16:26; యోహా 6:27
d కీర్త 104:5
e ఆది 8:22
f యోబు 38:8, 10
g యోబు 36:27, 28; యెష 55:10; ఆమో 5:8
h ఆది 8:22; ప్రస 1:4

2వ వరుస
a ప్రస 2:16; ప్రస 9:5; యెష 40:6
b 1రా 11:42; ప్రస 1:1
c 1రా 4:29, 30
d ప్రస 8:16
e కీర్త 39:5, 6; ప్రస 2:11, 18; ప్రస 2:26; లూకా 12:15
f ప్రస 2:9
g 1రా 3:28; 1రా 4:29-31; 2ది 1:10-12
h ప్రస 2:2, 3; ప్రస 2:12; ప్రస 7:25
i ప్రస 2:15; ప్రస 12:12

2 నవ్వు గురించి, “అది వెర్రిది!” అని
సుఖసంతోషాల గురించి, “వాటివల్ల
ప్రయోజనమేంటి?” అని నేను
అన్నాను.

3 నా తెలివిని కాపాడుకుంటూనే, నేను
ద్రాక్షారసంలో మునిగితేలుతూ[a] అందులో
ఏదైనా మంచి ఉందేమో తెలుసుకోవాలని
లోతుగా పరిశోధించాను; ఆకాశం కింద తాము
జీవించే కొన్ని రోజుల్లో మనుషులు చేయగల
శ్రేష్ఠమైన పని ఏమిటో తెలుసుకోవడానికి నేను
తెలివితక్కువతనాన్ని కూడా అనుసరించాను.
4 నేను గొప్పగొప్ప పనులు చేపట్టాను.[b] నా
కోసం ఇళ్లు కట్టించుకున్నాను,[c] ద్రాక్షతోటలు
నాటించుకున్నాను.[d] 5 తోటలు, ఉద్యానవ
నాలు నాటించుకున్నాను, వాటిలో అన్నిరకాల
పండ్ల చెట్లు వేశాను. 6 నా వనంలోని
చెట్లకు నీళ్లు పెట్టడానికి చెరువులు తవ్విం
చాను. 7 నేను చాలామంది సేవకుల్ని, సేవ
కురాళ్లను సంపాదించాను,[e] నా ఇంట్లో పుట్టిన
సేవకులు నాకు ఉండేవాళ్లు. యెరూషలేములో
నాకన్నా ముందున్న వాళ్లందరికన్నా చాలా
ఎక్కువ పశువుల్ని, మందల్ని సంపాదించు
కున్నాను.[f] 8 నా కోసం వెండిబంగారాల్ని,
ఆయా ప్రాంతాల రాజుల సంపదల్ని సమ
కూర్చుకున్నాను.[g] నా కోసం గాయనీ గాయ
కుల్ని, అలాగే మనిషికి ఎంతో సంతో
షాన్నిచ్చే స్త్రీని, అవును చాలామంది స్త్రీలను
సంపాదించుకున్నాను. 9 అలా నేను గొప్ప
వాణ్ణి అయ్యాను, యెరూషలేములో నాకన్నా
ముందున్న వాళ్లందర్నీ మించిపోయాను.[h] నా
తెలివి నన్ను ఎప్పుడూ విడిచివెళ్లలేదు.

10 నేను కోరుకున్న* ప్రతీది చేశాను.[i] నేను
నా హృదయానికి ఏ సంతోషాన్నీ దూరం చేయ
లేదు. ఎందుకంటే నేను కష్టపడి చేసిన పను
లన్నిటిని బట్టి నా హృదయానికి సంతోషం కలి
గింది; నా కష్టమంతటి వల్ల నాకు దొరికిన
ప్రతిఫలం# అదే. 11 కానీ నా చేతులతో నేను
చేసిన పనులన్నిటి గురించి, నేను పడ్డ ప్రయాస
అంతటి[j] గురించి ఆలోచించినప్పుడు, అదంతా

2:10 *అక్ష., “నా కళ్లు కోరిన.” #లేదా “భాగం.”

2వ అధ్యా.
a కీర్త 104:15; ప్రస 10:19
b 1రా 9:17-19; 2ది 9:15, 16
c 1రా 7:1, 8
d 1రా 4:25; పర 8:11
e 1స 8:10, 13; 1రా 9:22
f 1రా 4:22, 23
g 1రా 9:14, 28; 1రా 10:10; 2ది 9:13, 14
h 1రా 3:13
i ప్రస 11:9
j 1రా 7:1

2వ వరుస
a కీర్త 49:10; 1తి 6:7
b ప్రస 7:25
c సామె 4:7; ప్రస 7:11, 12
d సామె 4:25
e సామె 14:8; సామె 17:24; యోహా 3:19; 1యో 2:11
f ప్రస 3:19, 20; ప్రస 9:2, 3; ప్రస 9:11
g కీర్త 49:10
h నిర్గ 1:8
i ప్రస 6:8; రోమా 5:12
j 1రా 19:2, 4; యిర్మీ 20:17, 18
k యోబు 7:6; రోమా 8:20
l ప్రస 5:16
m ప్రస 2:4-8
n కీర్త 39:6; లూకా 12:20
o 1రా 12:6, 8; 2ది 12:1, 9

వ్యర్థమని, నేను గాలి కోసం ప్రయాసపడ్డా
నని నాకు అర్థమైంది;[a] సూర్యుని కింద నిజంగా
ప్రయోజనకరమైనది* ఏదీ లేదు.

12 తర్వాత నేను తెలివి మీద, వెర్రితనం
మీద, తెలివితక్కువతనం మీద మనసు
పెట్టాను.[b] (ఎందుకంటే రాజు తర్వాత వచ్చే
మనిషి ఏమి చేయగలడు? ప్రజలు అప్పటికే
చేసినవాటిని తప్ప.) 13 చీకటికన్నా వెలుగు
ఎలా ప్రయోజనకరమో, అలాగే తెలివితక్కువ
తనం కన్నా తెలివి ప్రయోజనకరమని నాకు
అర్థమైంది.[c]

14 తెలివిగలవాడు తన దారిని స్పష్టంగా
చూస్తాడు;*[d] కానీ మూర్ఖుడు చీకట్లో నడుస్తుం
టాడు.[e] అయినా వాళ్లందరికీ పట్టే గతి ఒక్కటే
నని[f] నాకు అర్థమైంది. 15 తర్వాత నేను నా
మనసులో ఇలా అనుకున్నాను: “మూర్ఖుడికి
ఏమి జరుగుతుందో అది నాకు కూడా జరు
గుతుంది.”[g] మరి, నేను ఇంత తెలివి సంపాదిం
చడం వల్ల నాకు వచ్చిన లాభం ఏంటి?
కాబట్టి, “ఇది కూడా వ్యర్థమే” అని నాలో
నేను అనుకున్నాను. 16 ప్రజలు తెలివిగల
వాళ్లనైనా, మూర్ఖులనైనా ఎల్లకాలం గుర్తుంచు
కోరు.[h] రాబోయే రోజుల్లో ఎవ్వరూ గుర్తుండరు.
తెలివిగలవాడు కూడా మూర్ఖుడు చనిపోయినట్టే
చనిపోతాడు.[i]

17 కాబట్టి జీవితమంటే నాకు అసహ్యం
వేసింది;[j] ఎందుకంటే సూర్యుని కింద జరుగు
తున్న ప్రతీది దుఃఖకరమని నాకు అనిపించింది.
అంతా వ్యర్థం,[k] అది గాలి కోసం ప్రయాసపడడం
లాంటిది.[l] 18 సూర్యుని కింద నేను ఎంతో
ప్రయాసపడి చేసిన వాటన్నిటి మీద[m] నాకు
అసహ్యం కలిగింది, ఎందుకంటే నా తర్వాత వచ్చే
వాడికి నేను వాటన్నిటినీ విడిచి వెళ్లాలి.[n]
19 ఆ వచ్చేవాడు తెలివిగలవాడో, మూర్ఖుడో
ఎవరికి తెలుసు?[o] అయినాసరే, సూర్యుని కింద
నేను ఎంతో కష్టపడి, తెలివితో సంపాదించు
కున్నవన్నీ అతని సొంతమౌతాయి. అది కూడా
వ్యర్థమే. 20 కాబట్టి సూర్యుని కింద నేను పడ్డ

2:11 *లేదా “విలువైనది.” 2:14 *అక్ష., “తెలివి గలవాడి కళ్లు అతని తలలో ఉంటాయి.”

కష్టమంతటిని బట్టి నా హృదయంలో ఎంతో
వేదనపడ్డాను. **21** ఎందుకంటే, ఒక మనిషి
తెలివితేటలతో, జ్ఞానంతో, నైపుణ్యంతో కష్టపడి
పనిచేస్తాడు; అయితే దానికోసం ఏమాత్రం కష్ట
పడని వ్యక్తికి అతను అదంతా అప్పగించాల్సి
వస్తుంది.[a] ఇది కూడా వ్యర్థం, పెద్ద విషాదం.*

**22** సూర్యుని కింద మనిషి పడే కష్టమం
తటి వల్ల, కష్టపడి పనిచేసేలా అతన్ని నడి
పించే కోరిక* వల్ల నిజానికి అతనికి వచ్చే
లాభం ఏంటి?[b] **23** బ్రతికినన్ని రోజులు
అతని పని వల్ల అతనికి బాధ, చిరాకే కలుగు
తాయి;[c] రాత్రిపూట కూడా అతని హృదయా
నికి నెమ్మది ఉండదు.[d] ఇది కూడా వ్యర్థమే.

**24** తింటూ తాగుతూ తన కష్టార్జితంతో సుఖ
పడడం కన్నా మనిషికి మేలైనది ఏదీ లేదు.[e]
ఇది కూడా సత్యదేవుడు ఇచ్చేదేనని నాకు అర్థ
మైంది;[f] **25** ఎంతైనా, నా కన్నా శ్రేష్ఠమైనవి
తినేవాళ్లు, తాగేవాళ్లు ఎవరున్నారు?[g]

**26** సత్యదేవుడు తనను సంతోషపెట్టేవాళ్లకు
తెలివిని, జ్ఞానాన్ని, సంతోషాన్ని ఇస్తున్నాడు;[h]
అయితే తనను సంతోషపెట్టేవాళ్లకు ఇవ్వడానికి
పోగుచేసే, సమకూర్చే పనిని మాత్రం ఆయన
పాపులకు ఇస్తున్నాడు.[i] ఇది కూడా వ్యర్థమే,
గాలి కోసం ప్రయాసపడడమే.

**3** ప్రతీదానికి ఒక సమయం ఉంది,
ఆకాశం కింద జరిగే ప్రతీ పనికి
ఒక సమయం ఉంది:

**2** పుట్టడానికి ఒక సమయం, చనిపోవ
డానికి ఒక సమయం;
నాటడానికి ఒక సమయం, నాటింది
పీకేయడానికి ఒక సమయం;
**3** చంపడానికి ఒక సమయం, బాగు
చేయడానికి ఒక సమయం;
కూలగొట్టడానికి ఒక సమయం,
కట్టడానికి ఒక సమయం;
**4** ఏడ్వడానికి ఒక సమయం, నవ్వడానికి
ఒక సమయం;
రోదించడానికి ఒక సమయం, నాట్యం
చేయడానికి* ఒక సమయం;
**5** రాళ్లను పారేయడానికి ఒక సమయం,
రాళ్లను సమకూర్చడానికి ఒక
సమయం;
కౌగిలించుకోవడానికి ఒక సమయం,
కౌగిలించుకోకుండా ఉండడానికి ఒక
సమయం;
**6** వెదకడానికి ఒక సమయం, పోయిందని
వదిలేసుకోవడానికి ఒక సమయం;
దాచిపెట్టుకోవడానికి ఒక సమయం,
పారేయడానికి ఒక సమయం;
**7** చింపడానికి ఒక సమయం,[a] కలిపి
కుట్టడానికి ఒక సమయం;
మౌనంగా ఉండడానికి ఒక సమయం,[b]
మాట్లాడడానికి ఒక సమయం;[c]
**8** ప్రేమించడానికి ఒక సమయం, ద్వేషించ
డానికి ఒక సమయం;[d]
యుద్ధం కోసం ఒక సమయం, శాంతి
కోసం ఒక సమయం ఉంది.

**9** పనిచేసే వ్యక్తికి అతని కష్టమంతటి వల్ల
వచ్చే ప్రయోజనం ఏంటి?[e] **10** మనుషులు
కష్టపడి చేసేలా దేవుడు వాళ్లకు ఇచ్చిన పనిని
నేను చూశాను. **11** ఆయన ప్రతీదాన్ని దాని
సమయంలో అందంగా* చేశాడు;[f] నిరంతరం
జీవించడమనే ఆలోచనను కూడా వాళ్ల హృద
యంలో పెట్టాడు; అయినా సత్యదేవుడు చేసిన
పనిని మనుషులు ఎప్పటికీ పూర్తిగా# అర్థం చేసు
కోలేరు.

**12** చివరికి నేను ఇది గ్రహించాను: సంతో
షంగా ఉండడం, తమ జీవితకాలంలో మంచి
చేయడం కన్నా మనుషులకు మేలైనది ఏదీ
లేదు,[g] **13** అంతేకాదు, ప్రతీ వ్యక్తి తింటూ
తాగుతూ తన కష్టమంతటిని బట్టి సుఖపడాలి.
ఇది దేవుడు ఇచ్చిన బహుమతి.[h]

**14** సత్యదేవుడు చేసే ప్రతీది ఎప్పటికీ నిలిచి
వుంటుందని నేను తెలుసుకున్నాను. దానికి ఏదీ

**2వ అధ్యా.**
a ప్రస 2:18; ప్రస 5:15, 16
b ప్రస 1:3; ప్రస 3:9
c యోబు 14:1, 2; లూకా 12:29
d ఆది 31:40, 41
e ద్వితీ 12:18; ప్రస 3:22; ప్రస 8:15; అపో 14:17
f ప్రస 3:12, 13; ప్రస 5:18, 19
g 1రా 4:7; 1రా 4:22, 23; 1రా 10:4, 5; 1రా 10:21
h 1స 18:14; సామె 3:32, 33; యెష 3:10
i ద్వితీ 6:10, 11; సామె 13:22; సామె 28:8

**2వ వరుస**

**3వ అధ్యా.**
a 2స 3:31
b కీర్త 39:1
c 1స 19:4; 1స 25:23, 24; ఎస్తే 4:13, 14; కీర్త 145:11; సామె 9:8
d కీర్త 139:21; రోమా 12:9
e ప్రస 1:3; ప్రస 5:15, 16
f ఆది 1:31; రోమా 1:20
g కీర్త 37:3; 1థె 5:15
h ప్రస 5:18, 19; యెష 65:21, 22

**2:21** *లేదా “విపత్తు.” **2:22** *అక్ష., “అతని హృదయ ప్రయాస.”

**3:4** *అక్ష., “ఎగరడానికి; గంతులు వేయడానికి.” **3:11** *లేదా “పద్ధతిగా; సరిగ్గా; తగినట్టుగా.” #అక్ష., “మొదటినుండి చివరివరకు.”

కలపలేం, దాని నుండి ఏదీ తీసేయలేం. ప్రజలు తనపట్ల భయభక్తులు చూపించాలని సత్యదేవుడే దాన్ని అలా చేశాడు.[a]

**15** జరిగే ప్రతీది ఇంతకుముందు జరిగిందే, రాబోయేది గతంలో ఉన్నదే;[b] అయితే తరమబడినదాన్ని* సత్యదేవుడు వెదుకుతాడు.

**16** సూర్యుని కింద నేను ఈ విషయం కూడా గమనించాను: న్యాయం స్థానంలో దుష్టత్వం, నీతి స్థానంలో చెడు ఉన్నాయి.[c] **17** కాబట్టి నేను నా మనసులో ఇలా అనుకున్నాను: "సత్యదేవుడు నీతిమంతులకు, దుష్టులకు ఇద్దరికీ తీర్పు తీరుస్తాడు;[d] ఎందుకంటే ప్రతీ పనికి, ప్రతీ చర్యకు ఒక సమయం ఉంది."

**18** నేను మనుషుల గురించి నా మనసులో ఇంకా ఇలా అనుకున్నాను: సత్యదేవుడు మనుషుల్ని పరీక్షించి, వాళ్లు కూడా జంతువుల లాంటి వాళ్లే అని వాళ్లకు చూపిస్తాడు; **19** మనుషులకూ జంతువులకూ పట్టే గతి ఒక్కటే.[e] జంతువులు చనిపోయినట్టే మనుషులు చనిపోతారు; వాటన్నిట్లో ఉన్న జీవశక్తి*[f] ఒక్కటే. జంతువులకన్నా మనుషుల గొప్పేమీ లేదు, అంతా వ్యర్థం. **20** అన్నీ ఒకే చోటికి వెళ్తున్నాయి. అన్నీ మట్టిలో నుండే వచ్చాయి, అన్నీ మట్టిలోకే తిరిగెళ్తున్నాయి.[g] **21** మనుషుల జీవశక్తి* పైకి ఎక్కిపోతుందో లేదో, జంతువుల జీవశక్తి* భూమిలోకి దిగిపోతుందో లేదో ఎవరికి తెలుసు?[h] **22** మనిషి తన పనిని బట్టి సుఖపడడం కన్నా మేలైనదేదీ లేదని నేను గమనించాను,[i] అదే అతని బహుమతి;* అతను చనిపోయిన తర్వాత ఏం జరుగుతుందో చూసేలా ఎవరు అతన్ని వెనక్కి తీసుకురాగలరు?[j]

**4** సూర్యుని కింద జరుగుతున్న దౌర్జన్యాలన్నిటి గురించి నేను ఇంకొకసారి ఆలోచించాను. దౌర్జన్యానికి గురౌతున్నవాళ్లు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు, అయితే వాళ్లను ఓదార్చే వాళ్లు ఎవ్వరూ లేరు.[k] వాళ్లను బాధపెడుతున్న వాళ్లు బలవంతులు కాబట్టి ఎవ్వరూ వాళ్లను ఓదార్చట్లేదు. **2** అందుకే, బ్రతికున్న వాళ్ల కన్నా చనిపోయినవాళ్లే ధన్యులని నాకు అనిపించింది.[a] **3** ఇంకా పుట్టనివాళ్లు వీళ్లిద్దరి కన్నా ధన్యులని నాకు అనిపించింది,[b] ఎందుకంటే వాళ్లు సూర్యుని కింద జరిగే చెడు విషయాల్ని చూడలేదు.

**4** పోటీతత్వం వల్ల మనుషులు ఎంతో శ్రమిస్తారని, ఎంతో నైపుణ్యంగా పనిచేస్తారని నేను గమనించాను;[c] ఇది కూడా వ్యర్థమే, గాలి కోసం ప్రయాసపడడమే.

**5** మూర్ఖుడు చేతులు ముడుచుకొని కూర్చుంటాడు, కాబట్టి అతని శరీరం క్షీణించిపోతుంది.*[d]

**6** రెండు చేతుల నిండా శ్రమ, గాలి కోసం ప్రయాస ఉండడం కన్నా ఒక చేతి నిండా విశ్రాంతి ఉండడం మేలు.[e]

**7** సూర్యుని కింద ఉన్న ఇంకో వ్యర్థమైన దాని మీద నేను మనసుపెట్టాను: **8** తోడు లేని ఒక ఒంటరివాడు ఉన్నాడు; అతనికి కుమారుడు గానీ సహోదరుడు గానీ లేడు, అయినా అతను పడే ప్రయాసకు అంతే లేదు. అతని కళ్లు సంపదలతో తృప్తిపడవు.[f] కానీ అతను, 'నేను నా సుఖాల్ని త్యాగం చేసి ఎవరి కోసం ఇంతగా కష్టపడుతున్నాను?' అని ఆలోచించడు.[g] ఇది కూడా వ్యర్థం, దుఃఖకరం.[h]

**9** ఒక్కరి కన్నా ఇద్దరు ఉండడం మంచిది,[i] ఎందుకంటే వాళ్ల కష్టం వల్ల వాళ్లకు మంచి ప్రతిఫలం* కలుగుతుంది. **10** వాళ్లలో ఒకరు పడిపోతే, తోటివ్యక్తి అతన్ని పైకి లేపుతాడు. కానీ ఒంటరిగా ఉన్నవాడు పడిపోతే, అతన్ని ఎవరు పైకి లేపుతారు?

**11** అంతేకాదు ఇద్దరు కలిసి పడుకుంటే వాళ్లకు వెచ్చగా ఉంటుంది, కానీ ఒంటరివాడికి ఎలా వెచ్చదనం కలుగుతుంది? **12** ఒంటరివాడి మీద ఎవరైనా పైచేయి సాధించగలరు; కానీ ఇద్దరుంటే, ఇద్దరు కలిసి వాణ్ణి ఎదిరించగలరు. మూడు పేటల తాడు త్వరగా* తెగిపోదు.

**13** హెచ్చరికల్ని ఇక ఏమాత్రం పట్టించుకోని మూర్ఖుడైన ముసలి రాజుకన్నా,[j] పేదవాడే

**3వ అధ్యా.**
a యిర్మీ 10:7; ప్రక 15:4
b ప్రస 1:9
c కీర్త 82:2; కీర్త 94:16, 21
d ప్రస 12:14; అపొ 17:31; రోమా 2:5, 6
e యోబు 14:10; కీర్త 39:5; కీర్త 89:48
f ఆది 7:22; కీర్త 104:29; ప్రస 12:7
g ఆది 2:7, 19; ఆది 3:19; యోబు 10:9
h కీర్త 146:3, 4; ప్రస 9:10
i ద్వితీ 12:7
j యోబు 14:21

**4వ అధ్యా.**
k కీర్త 69:20; కీర్త 142:4

**2వ వరుస**
a యోబు 3:17
b యిర్మీ 20:18
c గల 5:26
d సామె 6:10, 11; సామె 20:4
e కీర్త 37:16; సామె 15:16; సామె 16:8; సామె 17:1
f సామె 27:20
g కీర్త 39:6; లూకా 12:18-20
h ప్రస 2:22, 23
i ఆది 2:18
j 1రా 22:8; 2ది 25:15, 16

3:15 *లేదా "గతించిపోయిన దాన్ని" అయ్యుంటుంది. 3:19, 21 *పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి. 3:22 *లేదా "భాగం."

4:5 *అక్ష., "తన మాంసాన్ని తింటాడు." 4:9 *లేదా "ఎక్కువ ప్రయోజనం." 4:12 *లేదా "తేలిగ్గా."

అయినా తెలివిగల పిల్లవాడు నయం.[a]
14 ఎందుకంటే, ఆ రాజు పాలనలో అతను*
పేదవాడిగా పుట్టినా, చెరసాలలో నుండి బయ
టికి వచ్చి రాజౌతాడు.[b] 15 సూర్యుని కింద
తిరిగే సజీవులందరి విషయంలో, అలాగే రాజు
తర్వాత అతని స్థానంలోకి వచ్చే యువరాజు
విషయంలో ఏమి జరుగుతుందో నేను ఆలోచిం
చాను. 16 అతనికి మద్దతిచ్చేవాళ్లకు అంతు
ఉండదు, అయితే ఆ తర్వాత వచ్చేవాళ్లు అతన్ని
బట్టి సంతోషించరు.[c] అది కూడా వ్యర్థమే, గాలి
కోసం ప్రయాసపడడమే.

**5** నువ్వు సత్యదేవుని మందిరానికి వెళ్లే ప్రతీ
సారి జాగ్రత్తగా నడుచుకో;[d] మూర్ఖుల్లా
బలి అర్పించడానికి కాకుండా[e] వినడానికి వెళ్లు,[f]
ఎందుకంటే తాము చెడ్డపనులు చేస్తున్నామనే
సంగతి వాళ్లకు తెలీదు.

2 తొందరపడి మాట్లాడకు, సత్యదేవుని
సన్నిధిలో నీ హృదయాన్ని తొందరపడి మాట్లాడ
నివ్వకు;[g] ఎందుకంటే సత్యదేవుడు పరలోకంలో
ఉన్నాడు, నువ్వు భూమ్మీద ఉన్నావు. అందుకే నీ
మాటలు తక్కువగా ఉండాలి.[h] 3 విస్తారమైన
చింతల* వల్ల[i] కలలు వస్తాయి, అలాగే అనేక
మైన మాటల్లో మూర్ఖుడి స్వరం వినిపిస్తుంది.[j]
4 నువ్వు ఎప్పుడైనా దేవునికి మొక్కుబడి
చేసుకుంటే దాన్ని చెల్లించడానికి ఆలస్యం
చేయకు,[k] ఎందుకంటే మూర్ఖుల్ని చూసి ఆయన
సంతోషించడు. నువ్వు మొక్కుకున్నది చెల్లించు.[l]
5 నువ్వు మొక్కుబడి చేసుకొని చెల్లించ
కుండా ఉండడం కన్నా అసలు మొక్కుబడి చేసు
కోకపోవడమే మంచిది.[m] 6 నీ నోటిని నీతో
పాపం చేయించనివ్వకు,[n] పొరపాటు అయ్యిం
దని దూత* ముందు చెప్పకు.[o] సత్యదేవుడు నీ
చేతి పనిని నాశనం చేసేలా నీ మాటలతో ఆయ
నకు కోపం తెప్పించడం దేనికి?[p] 7 విస్తార
మైన చింతల వల్ల కలలు వస్తాయి, అలాగే అనేక
మైన మాటలు వ్యర్థం. బదులుగా సత్యదేవునికి
భయపడు.[q]

8 ఏ ప్రాంతంలోనైనా పేదవాళ్లు అణచివేయ
బడడం, నీతిన్యాయాలు జరగకపోవడం నువ్వు
గమనిస్తే ఆశ్చర్యపోకు.[a] ఎందుకంటే ఆ ఉన్నతా
ధికారి కన్నా పైస్థానంలో ఉన్న వ్యక్తి అతన్ని గమ
నిస్తున్నాడు, వాళ్లకన్నా పైస్థానంలో ఉన్నవాళ్లు
కూడా ఉన్నారు.

9 నేలనుండి వచ్చే రాబడిలో వాళ్లందరికీ
వాటా ఉంటుంది. చివరికి రాజు తినే ఆహారం
కూడా పొలం నుండే వస్తుంది.[b]

10 వెండిని ప్రేమించేవాళ్లు వెండితో, సిరి
సంపదల్ని ప్రేమించేవాళ్లు ఆదాయంతో ఎప్పటికీ
తృప్తిపడరు. ఇది కూడా వ్యర్థం.[c]

11 మంచి వస్తువులు ఎక్కువైనప్పుడు,
వాటిని అనుభవించేవాళ్లు కూడా ఎక్కువౌతారు.[d]
కళ్లతో చూసుకోవడం తప్ప ఆ ఆస్తి వల్ల యజమా
నికి ప్రయోజనం ఏంటి?[e]

12 పని చేసేవాడు కొంచెం తిన్నా, ఎక్కువ
తిన్నా హాయిగా నిద్రపోతాడు, కానీ ధనవంతుని
సమృద్ధి అతన్ని నిద్రపోనివ్వదు.

13 సూర్యుని కింద నేను ఒక గొప్ప విషా
దాన్ని చూశాను: ఒక వ్యక్తి కూడబెట్టుకున్న సంప
దలు అతనికే హాని చేస్తున్నాయి. 14 కీడు
సంభవించి అతని సంపదలు పోతాయి; అత
నికి ఒక కుమారుడు పుట్టినప్పుడు అతని దగ్గర
ఏమీ ఉండదు.[f]

15 ఒక వ్యక్తి తల్లి కడుపులో నుండి ఎలా
గైతే దిగంబరంగా వచ్చాడో అలాగే వెళ్లిపోతాడు.
తన కష్టార్జితంలో దేన్నీ తనతోపాటు తీసుకె
ళ్లలేడు.[g]

16 ఇది కూడా ఒక గొప్ప విషాదం: అతను
ఎలా వచ్చాడో సరిగ్గా అలాగే వెళ్లిపోతాడు;
గాలి కోసం ప్రయాసపడినట్టు కష్టపడడం
వల్ల ఒక వ్యక్తికి వచ్చే ప్రయోజనం ఏంటి?[h]
17 అంతేకాదు ప్రతీరోజు అతను ఎంతో చిరా
కుతో, అనారోగ్యంతో, కోపంతో చీకట్లో భోజనం
చేస్తాడు.[i]

18 ఇది మంచిదని, సరైనదని నేను గమ
నించాను: సత్యదేవుడు తనకు ఇచ్చిన కొన్ని
రోజుల జీవితంలో ఒక వ్యక్తి తింటూ తాగుతూ
సూర్యుని కింద తాను చేసే కష్టమంతటిని

**4వ అధ్యా.**
a సామె 28:6, 16
b ఆది 41:14, 40; 2స 7:8; యోబు 5:11
c 2స 20:1

**5వ అధ్యా.**
d కీర్త 15:1, 2
e 1స 13:12, 13; 1స 15:22; యెష 1:13; హోషే 6:6
f ద్వితీ 31:12; అపో 17:11
g సం 30:2; 1స 14:24
h సామె 10:19
i మత్త 6:25, 34; లూకా 12:18-20
j సామె 15:2
k ద్వితీ 23:21; మత్త 5:33
l సం 30:2; కీర్త 66:13
m ద్వితీ 23:22; సామె 20:25
n న్యా 11:35
o లేవీ 5:4
p కీర్త 127:1; హగ్గ 1:11
q ప్రస 12:13

**2వ వరుస**
a ప్రస 3:16
b 1స 8:11, 12; 1రా 4:7; 2ది 26:9, 10; పర 8:11
c మత్త 6:24; లూకా 12:15; 1తి 6:10
d 1రా 4:22, 23
e సామె 23:4, 5; 1యో 2:16
f మత్త 6:19
g యోబు 1:21; లూకా 12:20; 1తి 6:7
h మత్త 16:26; యోహా 6:27
i 1తి 6:10

4:14 *బహుశా తెలివిగల పిల్లవాణ్ణి సూచిస్తుండవచ్చు. 5:3 *లేదా “పనుల.” 5:6 *లేదా “సందేశకుని.”

బట్టి సుఖపడాలి,[a] అదే అతని బహుమతి.*[b]
**19** సత్యదేవుడు ఒక మనిషికి సిరిసంపదల్ని,
వస్తువుల్ని, వాటిని అనుభవించే సామర్థ్యాన్ని
ఇచ్చినప్పుడు,[c] అతను తన భాగాన్ని* తీసుకో
వాలి; తాను చేసిన కష్టాన్ని బట్టి సంతోషిం
చాలి. ఇది దేవుడు ఇచ్చే బహుమతి.[d]
**20** సత్యదేవుడు అతని హృదయాన్ని ఆనం
దంతో నింపుతున్నాడు[e] కాబట్టి తన రోజులు
ఎలా గడిచిపోతున్నాయో అతను అంతగా గమ
నించడు.*

**6** సూర్యుని కింద నేను విషాదకరమైన
ఇంకో సంగతి చూశాను, అది మనుషుల
మధ్య సాధారణంగా కనిపిస్తుంది: **2** సత్య
దేవుడు ఒక మనిషికి సిరిసంపదల్ని, ఘనతను
ఇస్తాడు, అతను కోరుకునేదేదీ అతనికి* తక్కువ
కాదు; కానీ సత్యదేవుడు అతన్ని వాటిని
అనుభవించనివ్వడు, బదులుగా పరాయి వ్యక్తి
వాటిని అనుభవిస్తాడు. ఇది కూడా వ్యర్థం, తీవ్ర
మైన బాధ. **3** ఒక వ్యక్తికి వందమంది పిల్లలు
ఉన్నా, అతను చాలా ఏళ్లు బ్రతికి ముసలివా
డైనా, సమాధికి చేరేలోపు అతను తనకున్న
మంచివాటిని అనుభవించకపోతే, అతని కన్నా
కడుపులో చనిపోయిన బిడ్డ పరిస్థితే మేలని
నాకు అనిపిస్తుంది. **4** ఎందుకంటే, ఆ బిడ్డ
వ్యర్థంగా లోకంలోకి వచ్చి, చీకట్లోనే వెళ్లిపో
యాడు; అతని పేరు చీకట్లో కలిసిపోతుంది.
**5** అతను ఎప్పుడూ సూర్యుణ్ణి చూడలేదు, అత
నికి ఏమీ తెలీదు; అయినా ఆ ముసలివాడి
కన్నా అతని పరిస్థితే మేలు.[f] **6** ఒక వ్యక్తి
రెండు వేల సంవత్సరాలు బ్రతికినా జీవితంలో
సంతోషాన్ని అనుభవించకపోతే ఏం ప్రయో
జనం? అందరూ వెళ్లేది ఒకే చోటికి కాదా?[g]

**7** మనిషి పడే కష్టమంతా అతని కడుపు
కోసమే;[h] అయినా అతని ప్రాణానికి ఎప్పుడూ
తృప్తి ఉండదు. **8** మూర్ఖునితో పోలిస్తే తెలివి
గలవాడికి వచ్చే ప్రయోజనం ఏంటి?[i] ఎలా
బ్రతకాలో* తెలుసుకోవడం వల్ల పేదవాడికి
వచ్చే లాభం ఏంటి? **9** కోరికల వెంట పరుగెత్తే
బదులు కళ్లముందు ఉన్నవాటిని ఆస్వాదించడం
మేలు. ఇది కూడా వ్యర్థమే, గాలి కోసం ప్రయా
సపడడమే.

**10** ఉనికిలో ఉన్న ప్రతీదానికి ఇప్పటికే
పేరు పెట్టబడింది, మనిషి అసలు స్వభావం వెల్ల
డైంది; మనిషి తనకన్నా బలవంతునితో వాదించ
లేడు.* **11** మాటలు* ఎంత ఎక్కువగా ఉంటే
అంత వ్యర్థం; వాటివల్ల మనిషికి వచ్చే ప్రయో
జనం ఏంటి? **12** నీడలా గడిచిపోయే తన
కొన్ని రోజుల వ్యర్థ జీవితంలో[a] మనిషి ఏం
చేయడం శ్రేష్ఠమో ఎవరికి తెలుసు? అతను వెళ్లి
పోయిన తర్వాత సూర్యుని కింద ఏం జరుగు
తుందో అతనికి ఎవరు చెప్పగలరు?

**7** శ్రేష్ఠమైన తైలం కంటే మంచిపేరు*
మేలు,[b] పుట్టిన రోజు కన్నా చనిపోయే
రోజు మేలు. **2** విందు జరిగే ఇంటికి వెళ్లడం
కన్నా దుఃఖించే ఇంటికి వెళ్లడం మంచిది.[c]
ఎందుకంటే ప్రతీ ఒక్కరు చనిపోతారు, బ్రతి
కున్నవాళ్లు ఆ విషయం గురించి శ్రద్ధగా ఆలో
చించాలి. **3** నవ్వు కన్నా దుఃఖం మంచిది,[d]
ఎందుకంటే ముఖం విచారంగా ఉండడంవల్ల
హృదయం మెరుగౌతుంది.[e] **4** తెలివిగలవాళ్ల
హృదయం దుఃఖించే ఇంట్లో ఉంటుంది, కానీ
మూర్ఖుల హృదయం విందు జరిగే* ఇంట్లో
ఉంటుంది.[f]

**5** తెలివితక్కువవాళ్ల పొగడ్తలు వినడం
కన్నా తెలివిగలవాళ్ల గద్దింపు వినడం మంచిది.[g]
**6** తెలివితక్కువవాళ్ల నవ్వు, పాత్ర కింద మండే
ముళ్లకంపల చిటపట శబ్దం లాంటిది; అది
కూడా వ్యర్థమే. **7** అణచివేత తెలివిగలవాణ్ణి
పిచ్చివాణ్ణి చేయగలదు, లంచం హృదయాన్ని
పాడుచేస్తుంది.[h]

**8** ఒక విషయం ఆరంభం కన్నా దాని
ముగింపే మేలు, అహంకార స్వభావం కలిగివుం
డడం కన్నా ఓపిగ్గా ఉండడం మేలు.[i]
**9** త్వరగా కోపం తెచ్చుకోకు,[j] ఎందుకంటే

5:18 *లేదా “భాగం.” 5:19 *లేదా “ప్రతిఫలాన్ని.” 5:20 *లేదా “అతనికి గుర్తుండదు.” 6:2 *లేదా “అతని ప్రాణానికి ఏదీ.” 6:8 *అక్ష., “సజీవుల ముందు ఎలా నడవాలో.”

6:10 *లేదా “తన వ్యాజ్యం వాదించలేడు.” 6:11 *లేదా “వస్తువులు” అయ్యుంటుంది. 7:1 *అక్ష., “పేరు.” 7:4 *లేదా “సంతోషించే.”

5వ అధ్యా.
a 1రా 4:20
b ప్రస 3:22
యెష 65:21, 22
c 1రా 3:12, 13
యోబు 42:12
d ద్వితీ 8:10
1తి 6:17
యాకో 1:17
e ద్వితీ 28:8

6వ అధ్యా.
f యోబు 3:11, 13
యోబు 14:1
g యోబు 30:23
రోమా 5:12
h ఆది 3:19
i కీర్త 49:10
ప్రస 2:15, 16

2వ వరుస
a 1ది 29:15
యోబు 8:9
యోబు 14:1, 2

7వ అధ్యా.
b సామె 10:7
సామె 22:1
యెష 56:5
లూకా 10:20
c యెష 5:11, 12
d కీర్త 119:71
లూకా 6:21
e 2కొ 7:10
హెబ్రీ 12:11
f 1స 25:36
సామె 21:17
g కీర్త 141:5
h నిర్గ 23:8
ద్వితీ 16:19
1స 8:1-3
సామె 17:23
i సామె 13:10
యాకో 5:10
1పే 5:5
j సామె 16:32
యాకో 1:19

తెలివితక్కువవాళ్ల ఒడిలో కోపం తిష్ఠ వేసుకుని
కూర్చుంటుంది.*[a]
**10** “ఇప్పటికన్నా పాత రోజులే బావు
న్నాయి” అని అనకు, అలా అనడం తెలివి అని
పించుకోదు.[b]
**11** తెలివితో పాటు వారసత్వ ఆస్తి కూడా
ఉండడం మంచిదే, బ్రతికున్నవాళ్లకు* అది
ప్రయోజనకరం. **12** ఎందుకంటే, డబ్బులాగే
తెలివి కూడా రక్షణగా ఉంటుంది;[c] కానీ జ్ఞానం
వల్ల, తెలివి వల్ల ప్రయోజనం ఏమిటంటే, అవి
తమ యజమాని ప్రాణాన్ని కాపాడతాయి.[d]
**13** సత్యదేవుని పని గురించి ఆలోచించు,
ఆయన వంకరగా చేసినదాన్ని ఎవరు తిన్నగా
చేయగలరు?[e] **14** సంతోషంగా ఉన్న రోజున
మంచి చేయి;[f] అయితే కష్టం వచ్చిన రోజున
ఈ విషయం గురించి ఆలోచించు: మనుషులు
భవిష్యత్తులో తమకు ఏం జరుగుతుందో తెలు
సుకోకూడదని[g] దేవుడే ఆ రోజునూ, ఈ
రోజునూ చేశాడు.[h]
**15** వ్యర్థమైన నా జీవితంలో[i] నేను ఇదంతా
చూశాను: నీతిని అనుసరిస్తున్నా నశించిపోయే
నీతిమంతుల్ని[j] చూశాను, చెడు చేస్తున్నా ఎక్కువ
కాలం జీవించే దుష్టుల్ని కూడా చూశాను.
**16** అతి నీతిమంతునిగా ఉండకు,[k] మరీ
తెలివిగలవాడిగా ఉండకు. నిన్ను నువ్వు
నాశనం చేసుకోవడం దేనికి?[l] **17** మరీ దుష్టు
నిగా గానీ, తెలివితక్కువవాడిగా గానీ ఉండకు.[m]
నువ్వు చిన్న వయసులోనే ఎందుకు చనిపో
వాలి?[n] **18** నువ్వు ఈ హెచ్చరికను పాటిం
చడం, అలాగే ముందటి హెచ్చరికను నిర్లక్ష్యం
చేయకుండా ఉండడం మంచిది;[o] దేవుని
మీద భయభక్తులు ఉన్నవాళ్లు ఈ రెండిటినీ
పాటిస్తారు.
**19** నగరాన్ని కాపలాకాసే పదిమంది శక్తి
గల పాలకుల కన్నా, తెలివిగలవాడి తెలివి
అతన్ని బలవంతుణ్ణి చేస్తుంది.[p] **20** అస్సలు
పాపం చేయకుండా ఎప్పుడూ మంచి చేసే నీతి
మంతుడు భూమ్మీద ఒక్కడూ లేడు.[q]
**21** ఇతరులు అనే ప్రతీ మాటను పట్టించు
కోకు,[a] లేకపోతే నీ సేవకుడు నిన్ను తిట్టడం*
నువ్వు వినాల్సి వస్తుంది. **22** నువ్వు కూడా
చాలాసార్లు వేరేవాళ్ల గురించి చెడుగా మాట్లాడా
వని నీకు బాగా తెలుసు.[b]
**23** ఇదంతా నేను తెలివితో పరీక్షించి
చూశాను; “నేను తెలివిగలవాణ్ణి అవుతాను”
అని అనుకున్నాను. కానీ అది నాకు చాలా
దూరంలో ఉంది. **24** జరిగిన ప్రతీది నాకు
అందనంత దూరంగా, ఎంతో లోతుగా ఉంది.
దాన్ని ఎవరు అర్థం చేసుకోగలరు?[c] **25** తెలి
విని, విషయాల వెనకున్న కారణాన్ని తెలుసు
కోవడం మీద, పరిశోధించడం మీద, వెదకడం
మీద నేను మనసుపెట్టాను; అలాగే మూర్ఖత్వం
వెనకున్న దుష్టత్వాన్ని, పిచ్చితనం వెనకున్న
తెలివితక్కువతనాన్ని అర్థం చేసుకోవడం మీద
దృష్టిపెట్టాను. **26** అప్పుడు నేను ఈ విషయం
కనుగొన్నాను: వేటగాడి వల లాంటి స్త్రీ, మర
ణంకన్నా ఘోరమైనది;* ఆమె హృదయం వల
లాంటిది, ఆమె చేతులు సంకెళ్ల లాంటివి. సత్య
దేవుణ్ణి సంతోషపెట్టే వ్యక్తి ఆమెకు చిక్కడు,[d] కానీ
పాపి ఆమెకు చిక్కుతాడు.[e]
**27** ప్రసంగి ఇలా చెప్తున్నాడు: “ఒకదాని
తర్వాత మరొకదాన్ని పరిశీలిస్తూ నేను ఒక
ముగింపుకు వచ్చాను, **28** అయితే నేను దేని
కోసం వెదుకుతూ ఉన్నానో అది నాకు దొరక
లేదు. వెయ్యిమంది పురుషుల్లో నాకు ఒక నీతి
మంతుడు* కనిపించాడు, కానీ అంతమంది
స్త్రీలలో ఒక్క నీతిమంతురాలు# కూడా కనిపిం
చలేదు. **29** ఈ ఒక్క విషయమే నేను కను
గొన్నాను: సత్యదేవుడు మనుషుల్ని నిజాయి
తీపరులుగా చేశాడు,[f] కానీ వాళ్లు తమ సొంత
మార్గాల్ని అనుసరించారు.”[g]

**8** తెలివిగల వ్యక్తి లాంటివాళ్లు ఎవరు?
సమస్యలకు పరిష్కారం తెలిసినవాళ్లు
ఎవరు? మనిషి తెలివి అతని ముఖానికి
తేజస్సును ఇస్తుంది, అతని ముఖంలోని కరుకు
దనాన్ని పోగొడుతుంది.

7:9 *లేదా “అది తెలివితక్కువవాళ్లకు గుర్తు” అయ్యుంటుంది. 7:11 *అక్ష., “వెలుగును చూసే వాళ్లకు.”

7:21 *అక్ష., “శపించడం.” 7:26 *అక్ష., “చేదైనది.” 7:28 *లేదా “నిజాయితీపరుడు.” #లేదా “నిజాయితీపరురాలు.”

7వ అధ్యా.
a ఆది 4:5; ఎస్తే 5:9; సామె 29:11
b లూకా 9:62
c సామె 4:5, 6; సామె 10:15
d సామె 3:13, 18; సామె 8:35; సామె 9:11
e యోబు 9:12; యెష 14:27
f యాకో 5:13
g సామె 27:1; యాకో 4:13, 14
h యోబు 2:10; యెష 45:7
i కీర్త 39:5
j ఆది 4:8; 1స 22:18
k యెష 65:5; మత్త 6:1; రోమా 10:3; రోమా 14:10
l సామె 3:7; సామె 16:18; రోమా 12:3
m కీర్త 14:1
n కీర్త 55:23; సామె 10:27
o ఫిలి 4:5
p సామె 21:22
q కీర్త 51:5; రోమా 3:23; 1యో 1:8

2వ వరుస
a 1స 24:9
b యాకో 3:2, 8, 9
c కీర్త 36:6; యెష 55:9; రోమా 11:33
d ఆది 39:7-9
e సామె 7:22, 23
f ఆది 1:26, 31
g ఆది 3:6; ఆది 6:12; ద్వితీ 32:5

**2** నేను చెప్పేదేమిటంటే: “రాజు ఆజ్ఞలకు
లోబడు,[a] ఎందుకంటే నువ్వు దేవుని ఎదుట
ఒట్టు పెట్టుకున్నావు.[b] **3** రాజు సమక్షంలో
నుండి తొందరపడి వెళ్లిపోకు. చెడ్డపనిలో పాలు
పంచుకోకు;[c] ఎందుకంటే రాజు ఏం చేయాల
నుకుంటే అది చేయగలడు, **4** రాజు మాటకు
తిరుగులేదు;[d] ‘నువ్వేం చేస్తున్నావు?’ అని అత
నితో ఎవరు అనగలరు?”

**5** ఆజ్ఞను పాటించేవాళ్లకు హాని జరగదు;[e]
ఏది సరైన సమయమో, ఏది సరైన పద్ధతో తెలివి
గలవాళ్ల హృదయానికి తెలుస్తుంది.[f] **6** ప్రతీ
దానికి ఒక సమయం, ఒక పద్ధతి ఉంటుంది;
ఎందుకంటే మనుషుల సమస్యలకు అంతే లేదు.
**7** ముందుముందు ఏం జరుగుతుందో ఎవ్వరికీ
తెలీదు, అలాంటప్పుడు అదెలా జరుగుతుందో
ఎవరు చెప్పగలరు?

**8** జీవశక్తిని* ఏ మనిషీ అదుపుచేయలేడు,
అలాగే చనిపోయే రోజు ఎవరి అధీనంలోనూ
ఉండదు.[g] యుద్ధం జరుగుతున్నప్పుడు ఏ సైని
కుడికీ తన సేవ నుండి విడుదల దొరకదు,
అలాగే దుష్టత్వం దాన్ని అనుసరించేవాళ్లను
తప్పించుకోనివ్వదు.#

**9** ఇదంతా నేను చూశాను; సూర్యుని కింద
జరిగే ప్రతీ పని గురించి జాగ్రత్తగా ఆలో
చించాను, ఆ సమయమంతట్లో మనిషి ఇంకో
మనిషి మీద అధికారం చెలాయించి తనకు
హాని చేసుకున్నాడు.[h] **10** పవిత్ర స్థలంలోకి
వస్తూ పోతూ ఉండే దుష్టులు పాతిపెట్టబడడం
కూడా నేను చూశాను; అయితే వాళ్లు ఏ నగ
రంలో చెడ్డపనులు చేశారో ఆ నగర ప్రజలు
వాళ్లను త్వరగా మర్చిపోయారు.[i] ఇది కూడా
వ్యర్థమే.

**11** చెడ్డపనికి త్వరగా శిక్ష పడకపోవడం
వల్ల,[j] మనుషులు* ఏమాత్రం భయం లేకుండా#
చెడ్డపనులు చేస్తారు.[k] **12** ఒక పాపి వంద
సార్లు తప్పుచేసి కూడా ఎక్కువకాలం జీవిస్తుండ
వచ్చు; అయినా సత్యదేవుని మీద భయభక్తులు
ఉన్నవాళ్లకు మంచి జరుగుతుందని నాకు
తెలుసు, ఎందుకంటే వాళ్లు దేవునికి భయపడ
తారు.[a] **13** అయితే దుష్టులు దేవునికి భయ
పడరు కాబట్టి వాళ్లకు మంచి జరగదు,[b]
నీడలా కనుమరుగయ్యే తమ రోజుల్ని వాళ్లు
పొడిగించుకోలేరు.[c]

**14** వ్యర్థమైనది* ఒకటి భూమ్మీద జరుగు
తోంది: ఒక్కోసారి నీతిమంతులనేమో చెడ్డ
పనులు చేసినవాళ్లలా చూస్తారు,[d] చెడ్డవాళ్లనేమో
నీతిగా నడుచుకున్నవాళ్లలా చూస్తారు.[e] ఇది
కూడా వ్యర్థమే అని నాకనిపిస్తుంది.

**15** అందుకే సంతోషిస్తూ ఉండమని నేను
చెప్తున్నాను;[f] ఎందుకంటే తింటూ, తాగుతూ,
సంతోషిస్తూ ఉండడం కన్నా సూర్యుని కింద మని
షికి మేలైనది ఏదీ లేదు; సత్యదేవుడు సూర్యుని
కింద అతనికి ఇచ్చిన జీవితకాలంలో అతను
కష్టపడి పని చేస్తుండగా సంతోషం అతనితో
పాటు ఉండాలి.[g]

**16** తెలివిని సంపాదించాలని, భూమ్మీద
ప్రజలు చేసే ప్రతీ పనిని చూడాలని నేను నిశ్చ
యించుకున్నాను,[h] దానికోసం నేను రాత్రిం
బగళ్లు నిద్ర కూడా పోలేదు.* **17** తర్వాత
నేను సత్యదేవుడు చేసిన పనంతటి గురించి
ఆలోచించాను, సూర్యుని కింద జరిగేదాన్ని మను
షులు అర్థం చేసుకోలేరని[i] నేను గ్రహించాను.
వాళ్లు ఎంత గట్టిగా ప్రయత్నించినా దాన్ని అర్థం
చేసుకోలేరు. దాన్ని తెలుసుకునే తెలివితేటలు
తమకు ఉన్నాయని వాళ్లు చెప్పుకున్నా, వాళ్లు
దాన్ని నిజంగా అర్థం చేసుకోలేరు.[j]

**9** కాబట్టి నేను ఇదంతా పరిశీలించి ఒక
ముగింపుకు వచ్చాను: నీతిమంతులు,
తెలివిగలవాళ్లు, తమ పనులతో సహా సత్యదే
వుని చేతిలో ఉన్నారు.[k] తాము పుట్టక
ముందు ఎంత ప్రేమ, ద్వేషం ఉన్నాయో మనుష
లకు తెలీదు. **2** నీతిమంతులకు, దుష్టులకు;[l]
మంచివాళ్లకు, పవిత్రులకు, అపవిత్రులకు; బలి
అర్పించేవాళ్లకు, బలి అర్పించనివాళ్లకు అందరికీ

**8:8** *లేదా “ఊపిరిని; గాలిని.” పదకోశంలో “రూ-ఆహ్; న్యూమా” చూడండి. #లేదా “దుష్టుల దుష్టత్వం వాళ్లను కాపాడలేదు” అయ్యుంటుంది. **8:11** *లేదా “మనుషుల హృదయాలు.” #లేదా “తెగించి.”

**8:14** *లేదా “చిరాకు పుట్టించేది.” **8:16** *లేదా “ప్రజలు అందుకోసం పగలు గానీ రాత్రి గానీ నిద్రపోకపోవడం చూశాను” అయ్యుంటుంది.

**8వ అధ్యా.**
a రోమా 13:1; తీతు 3:1; 1పే 2:13
b 2స 5:3
c 1రా 1:5, 7; సామె 20:2
d 1రా 2:24, 25
e రోమా 13:5; 1పే 3:13
f 1స 24:12, 13; 1స 26:8-10
g కీర్త 89:48
h నిర్గ 1:13, 14; మీకా 7:3
i సామె 10:7
j కీర్త 10:4, 6
k 1స 2:22, 23

**2వ వరుస**
a కీర్త 34:9; కీర్త 103:13; కీర్త 112:1; యెష 3:10; 2పే 2:9
b కీర్త 37:10; యెష 57:21
c యోబు 24:24
d ప్రస 7:15
e కీర్త 37:7; కీర్త 73:12
f కీర్త 100:2
g ప్రస 2:24; ప్రస 3:12, 13
h ప్రస 1:13; ప్రస 7:25
i ప్రస 3:11; రోమా 11:33
j యోబు 28:12; ప్రస 7:24; ప్రస 11:5

**9వ అధ్యా.**
k ద్వితీ 33:3; 1స 2:9; కీర్త 37:5
l ప్రస 8:10

పట్టే గతి ఒక్కటే.[a] మంచివాడికి, పాపం చేసే
వాడికి; ఆలోచించకుండా ఒట్టేసేవాడికి, ఒట్టేసే
విషయంలో జాగ్రత్తగా ఉండేవాడికి పట్టే గతి
ఒక్కటే. **3** సూర్యుని కింద జరిగే ఈ విషయం
దుఃఖకరమైనది: మనుషులందరికీ పట్టే గతి
ఒక్కటే[b] కాబట్టి, వాళ్ల హృదయాలు కూడా
చెడుతనంతో నిండిపోయాయి. బ్రతికినన్ని
రోజులు వాళ్ల హృదయాల్లో వెర్రితనం ఉంటుంది,
ఆ తర్వాత వాళ్లు చనిపోతారు!

**4** బ్రతికున్నవాళ్లకు ఆశ ఉంటుంది, ఎందు
కంటే చనిపోయిన సింహం కన్నా బ్రతి
కున్న కుక్కే మేలు.[c] **5** బ్రతికున్నవాళ్లకు
తాము చనిపోతామని తెలుసు,[d] కానీ చనిపో
యినవాళ్లకు ఏమీ తెలీదు,[e] వాళ్లకు ఇక ఏ
ప్రతిఫలమూ* ఉండదు; ప్రజలు వాళ్లను ఇక
గుర్తుచేసుకోరు.[f] **6** అంతేకాదు వాళ్ల ప్రేమ,
వాళ్ల ద్వేషం, వాళ్ల అసూయ నశించిపోయాయి;
సూర్యుని కింద జరిగేవాటిలో వాళ్లకు ఇక ఏ
వంతూ ఉండదు.

**7** వెళ్లి సంతోషంగా భోజనం చేయి, ఉల్లాస
హృదయంతో ద్రాక్షారసం తాగు,[g] ఎందుకంటే
సత్యదేవుడు ఇప్పటికే నీ పనుల్ని బట్టి సంతో
షించాడు.[h] **8** నీ బట్టలు ఎప్పుడూ తెల్లగా
ఉండాలి,* నీ తలకు నూనె రాసుకోవడం మర్చి
పోకు.[i] **9** నీ కొద్దిపాటి* జీవితంలో నువ్వు
బ్రతికినన్ని రోజులు నువ్వు ప్రేమించే నీ భార్యతో
సంతోషంగా గడుపు;[j] సూర్యుని కింద దేవుడు
నీకు ఇచ్చిన ఈ వ్యర్థమైన జీవితమంతా
అలాగే గడుపు. ఎందుకంటే జీవితంలో అదే నీ
వంతు, సూర్యుని కింద నువ్వు పడే ప్రయా
సకు అదే నీ బహుమతి. **10** నువ్వు చేయగలి
గిన ఏ పనైనా నీ పూర్తి శక్తితో చేయి, ఎందుకంటే
నువ్వు వెళ్లే సమాధిలో* పని గానీ, ఉపాయం
గానీ, జ్ఞానం గానీ, తెలివి గానీ ఉండదు.[k]

**11** నేను సూర్యుని కింద మరో విషయం
చూశాను: వేగం గలవాళ్లు అన్నిసార్లూ పందెంలో
గెలవరు, బలవంతులు అన్నిసార్లూ యుద్ధంలో
గెలవరు,[a] తెలివిగలవాళ్లకు అన్నిసార్లూ ఆహారం
దొరకదు, మేధావులకు అన్నివేళలా సంపదలు
ఉండవు,[b] జ్ఞానం గలవాళ్లు అన్నిసార్లూ విజయం
సాధించరు;[c] ఎందుకంటే అనుకోని సమయాల్లో,
అనుకోని సంఘటనలు వాళ్లందరికీ ఎదురౌ
తాయి. **12** తన సమయం ఎప్పుడు వస్తుందో
మనిషికి తెలీదు.[d] చేపలు వలలో చిక్కుకు
న్నట్టే, పక్షులు ఉచ్చులో చిక్కుకున్నట్టే, హఠా
త్తుగా తమ మీదికి విపత్తు వచ్చినప్పుడు మను
షులు దానిలో చిక్కుకుంటారు.

**13** సూర్యుని కింద నేను తెలివి గురించిన
ఈ విషయాన్ని కూడా గమనించాను, అది నన్ను
ముగ్ధుణ్ణి చేసింది: **14** కొద్దిమంది ప్రజలే ఉన్న
ఒక చిన్న నగరం ఉంది; శక్తిమంతుడైన ఒక
రాజు దానిమీదికి వచ్చి, దాన్ని చుట్టుముట్టి,
చుట్టూ పెద్దపెద్ద ముట్టడిదిబ్బలు కట్టాడు.
**15** ఆ నగరంలో, పేదవాడే అయినా తెలివి
గల ఒకతను ఉన్నాడు; అతను తన తెలివితో
ఆ నగరాన్ని కాపాడాడు. అయితే ఆ పేదవాణ్ణి
ఎవ్వరూ గుర్తుపెట్టుకోలేదు.[e] **16** అప్పుడు
నేను ఇలా అనుకున్నాను: 'బలం కన్నా తెలివి
మేలు;[f] అయితే పేదవాడి తెలివిని ప్రజలు
నీచంగా చూస్తారు, అతని మాటల్ని పట్టిం
చుకోరు.'[g]

**17** తెలివితక్కువవాళ్లను పరిపాలించేవాడి
కేకలు వినడం కన్నా తెలివిగలవాడు మెల్లగా
మాట్లాడే మాటలు వినడం మేలు.

**18** యుద్ధ ఆయుధాల కన్నా తెలివి మేలు,
అయితే ఒక్క పాపి ఎంతో మంచిని పాడుచేయ
గలడు.[h]

**10** చచ్చిన ఈగల వల్ల పరిమళ తైలం
పాడై కంపు కొడుతుంది, అలాగే
కొంచెం తెలివితక్కువతనం తెలివిని, ఘనతను
పాడుచేస్తుంది.[i]

**2** తెలివిగలవాళ్ల హృదయం వాళ్లను సరైన
దారిలో నడిపిస్తుంది,* కానీ మూర్ఖుల
హృదయం వాళ్లను తప్పుదారిలోకి తీసు
కెళ్తుంది.#[j] **3** తెలివితక్కువవాళ్లు ఏ దారిలో

---

**9:5** *లేదా "జీతమూ." **9:8** *అంటే, సంతోషాన్ని వ్యక్తం చేసే ప్రకాశవంతమైన బట్టలు; దుఃఖవస్త్రాలు కాదు. **9:9** *లేదా "వ్యర్థ." **9:10** *లేదా "షియోల్‌లో," అంటే మానవజాతి సాధారణ సమాధిలో. పదకోశం చూడండి.

**10:2** *అక్ష., "కుడిచేతి దగ్గర ఉంటుంది." #అక్ష., "ఎడమచేతి దగ్గర ఉంటుంది."

---

**9వ అధ్యా.**
a ప్రస 5:15
b యోబు 3:17-19; ప్రస 2:15
c యెష 38:19
d ఆది 3:19; రోమా 5:12
e కీర్త 115:17; కీర్త 146:4; యెష 38:18; యోహా 11:11
f యోబు 7:9, 10; ప్రస 2:16
g ద్వితీ 12:7; కీర్త 104:15; ప్రస 2:24
h ద్వితీ 16:15; అపొ 14:17
i దాని 10:2, 3
j సామె 5:18
k కీర్త 115:17; కీర్త 146:3, 4; యెష 38:18

**2వ వరుస**
a 1స 17:50; కీర్త 33:16
b ప్రస 2:15
c 2స 17:23
d యాకో 4:13, 14
e ప్రస 9:11
f సామె 24:5; ప్రస 7:12, 19; ప్రస 9:18
g మార్కు 6:3; 1కొ 2:8
h యెహో 22:20; 1కొ 5:6; హెబ్రీ 12:15

**10వ అధ్యా.**
i సం 20:10, 12; 2స 12:9-11
j సామె 14:8; సామె 17:16

వెళ్లినా, వాళ్లకు వివేచన ఉండదు;[a] వాళ్లు తమ
తెలివితక్కువతనాన్ని అందరిముందూ చూపించు
కుంటారు.[b]

**4** పరిపాలకుని కోపం* నీ మీద రగులు
కుంటే, నీ చోటు నుండి వెళ్లిపోకు;[c] ఎందుకంటే
ప్రశాంతత పెద్దపెద్ద పాపాల్ని ఆపుతుంది.[d]

**5** సూర్యుని కింద నేనొక దుఃఖకరమైన విష
యాన్ని చూశాను, అధికారంలో ఉన్నవాళ్లు
అలాంటి పొరపాటు చేస్తారు.[e] **6** అదేంటంటే,
తెలివితక్కువవాళ్లను పై స్థానాల్లో ఉంచుతారు,
సమర్థులు* మాత్రం కింది స్థానాల్లో ఉండి
పోతారు.

**7** సేవకులు గుర్రాలు ఎక్కి తిరగడం, అధిప
తులేమో సేవకుల్లా నడుచుకుంటూ వెళ్లడం నేను
చూశాను.[f]

**8** గుంటను తవ్వేవాడు అందులో పడిపో
వచ్చు; రాతిగోడను పడగొట్టేవాణ్ణి పాము కాటే
యవచ్చు.

**9** రాళ్లు పగలగొట్టేవాడు వాటివల్ల గాయప
డొచ్చు, మొద్దులు చీల్చేవాడు వాటివల్ల ప్రమా
దంలో పడొచ్చు.*

**10** ఇనుప పనిముట్టు మొద్దుబారినప్పుడు
దానికి పదును పెట్టకపోతే, పనివాడు ఎక్కువ
కష్టపడాల్సి వస్తుంది. అయితే తెలివితో విజయం
సాధించవచ్చు.

**11** పాముమంత్రం వేయకముందే పాము
కాటేస్తే, నైపుణ్యంగల పాములోడి వల్ల
లాభం లేదు.

**12** తెలివిగలవాళ్లు తమ మాటలతో
అనుగ్రహం సంపాదించుకుంటారు,[g] కానీ
మూర్ఖుల పెదాలు వాళ్లనే నాశనం చేస్తాయి.[h]
**13** మూర్ఖులు తెలివితక్కువ మాటలతో మొద
లుపెట్టి,[i] విపరీతమైన వెర్రి మాటలతో
ముగిస్తారు. **14** అయితే తెలివితక్కువవాళ్లు
మాట్లాడుతూనే ఉంటారు.[j]

ముందుముందు ఏం జరుగుతుందో మనిషికి
తెలీదు; అతను చనిపోయాక ఏం జరుగుతుందో
అతనికి ఎవరు చెప్పగలరు?[k]

**15** మూర్ఖుని ప్రయాస అతన్ని అలసిపో
యేలా చేస్తుంది, ఎందుకంటే నగరానికి వెళ్లే
దారి ఎలా కనుక్కోవాలో కూడా అతనికి తెలీదు.

**16** ఏ దేశంలోనైతే ఒక పిల్లవాడు రాజుగా
ఉంటాడో, అధిపతులు ఉదయాన్నే విందు చేసు
కుంటారో ఆ దేశ పరిస్థితి చాలా ఘోరంగా
ఉంటుంది![a] **17** ఏ దేశంలోనైతే గొప్ప వంశా
నికి చెందిన వ్యక్తి రాజుగా ఉంటాడో, అధిప
తులు మత్తుగా ఉండడానికి కాకుండా బలం కోసం
సరైన సమయానికి తిని తాగుతారో ఆ దేశం
చాలా సంతోషంగా ఉంటుంది![b]

**18** విపరీతమైన సోమరితనం వల్ల ఇంటి
దూలాలు కుంగిపోతాయి, బద్ధకం వల్ల ఇల్లు
కురుస్తుంది.*[c]

**19** నవ్వుల కోసం ఆహారం, జీవితాన్ని ఆనం
దించడం కోసం ద్రాక్షారసం ఉన్నాయి;[d] కానీ
డబ్బు అన్నిటికీ పనికొస్తుంది.

**20** నీ మనసులో* కూడా రాజును శపిం
చకు,[e] నీ పడకగదిలో ధనవంతుల్ని తిట్టుకోకు;
ఎందుకంటే ఆకాశంలో ఎగిరే పక్షి# ఆ సందే
శాన్ని చేరవేయవచ్చు, రెక్కలున్న ప్రాణి ఆ విష
యాన్ని తెలియజేయవచ్చు.

# 11

నీ ఆహారం నీళ్ల మీద వేయి,[f]
చాలా రోజుల తర్వాత అది మళ్లీ నీకు
దొరుకుతుంది.[g] **2** నీకున్న దానిలో కొంత
ఏడుగురికి, ఎనిమిదిమందికి ఇవ్వు;[h] ఎందు
కంటే భూమ్మీద ఏ విపత్తు వస్తుందో నీకు తెలీదు.

**3** మేఘాలు నీళ్లతో నిండితే అవి భూమ్మీద
వర్షం కురిపిస్తాయి; చెట్టు దక్షిణం వైపు పడినా,
ఉత్తరం వైపు పడినా, అది పడిన చోటే ఉంటుంది.

**4** గాలిని గమనించేవాడు విత్తడు, మేఘాల్ని
చూసేవాడు పంట కోయడు.[i]

**5** స్త్రీ గర్భంలోని శిశువు ఎముకల్లో
జీవశక్తి* ఎలా పనిచేస్తుందో[j] నీకు తెలీదు,

**10వ అధ్యా.**
a సామె 10:23
b సామె 13:16; సామె 18:7
c ప్రస 8:2, 3
d 1స 25:23, 24; సామె 25:15
e 1స 26:21; 1రా 12:13, 14
f సామె 30:21-23
g 1రా 10:6, 8; కీర్త 37:30; లూకా 4:22; ఎఫె 4:29
h కీర్త 64:2, 8; సామె 14:3
i 1స 25:10, 11
j సామె 10:19
k సామె 27:1; ప్రస 6:12; యాకో 4:13, 14

**2వ వరుస**
a 2ది 13:7; 2ది 36:9
b సామె 31:4, 5
c సామె 24:33, 34
d కీర్త 104:15; ప్రస 9:7
e నిర్గ 22:28

**11వ అధ్యా.**
f సామె 22:9
g ద్వితీ 15:10, 11; సామె 19:17; లూకా 14:13, 14; హెబ్రీ 6:10
h కీర్త 37:21; లూకా 6:38; 2కొ 9:7; 1తి 6:18
i సామె 20:4
j కీర్త 139:15

**10:4** *పదకోశంలో “రూ-ఆహ్; న్యూమా” చూడండి. **10:6** *అక్ష., “ధనవంతులు.” **10:9** *లేదా “వాటితో జాగ్రత్తగా ఉండాలి” అయ్యుంటుంది.

**10:18** *లేదా “కారుతుంది.” **10:20** *లేదా “నీ మంచం మీద” అయ్యుంటుంది. #లేదా “రెక్కలు గల ప్రాణి.” **11:5** *ఇది దేవుని పవిత్రశక్తిని కూడా సూచించవచ్చు. పదకోశంలో “రూ-ఆహ్; న్యూమా” చూడండి.

అలాగే అన్నిటినీ చేసే సత్యదేవుని పని నీకు తెలీదు.[a]

**6** ఉదయం విత్తనాలు విత్తు, సాయంత్రం వరకు నీ చేతికి విశ్రాంతినివ్వకు;[b] ఎందుకంటే అవి ఎదుగుతాయో, ఇవి ఎదుగుతాయో లేక రెండూ ఎదుగుతాయో నీకు తెలీదు.

**7** వెలుగు మనోహరమైనది, కళ్లు సూర్యుణ్ణి చూడడం మంచిది. **8** ఒక మనిషి చాలా ఏళ్లు బ్రతికితే, అతను ప్రతీరోజు సంతోషంగా గడపాలి.[c] అయితే దుఃఖకరమైన రోజులు చాలా ఉండొచ్చని అతను గుర్తుంచుకోవాలి; రాబోయేదంతా వ్యర్థం.[d]

**9** యౌవనుడా, నీ యౌవనంలో సంతోషించు; నీ యౌవనకాలంలో నీ హృదయాన్ని సంతోషంగా ఉండనివ్వు. నీ హృదయం నడిపించే మార్గాల్లో నడువు, నీ కళ్లు చూపించే వైపు వెళ్లు; అయితే వాటన్నిటిని బట్టి సత్యదేవుడు నిన్ను లెక్క అడుగుతాడని* తెలుసుకో.[e] **10** కాబట్టి నీ హృదయంలో నుండి ఇబ్బందిపెట్టే వాటిని, నీ శరీరంలో నుండి హానికరమైన వాటిని తీసేసుకో; ఎందుకంటే యౌవనం, యుక్తవయసు వ్యర్థం.[f]

**12** కాబట్టి, నీ యౌవనకాలంలోనే నీ మహాగొప్ప సృష్టికర్తను గుర్తుచేసుకో.[g] కష్టాలతో నిండిన రోజులు రాక ముందే,[h] "నాకు జీవితంలో సంతోషం లేదు" అని నువ్వు చెప్పే సంవత్సరాలు రాక ముందే; **2** వెలుగుకు, సూర్యచంద్ర నక్షత్రాలకు చీకటి కమ్మకముందే,[i] కుండపోత వర్షం తర్వాత* మళ్లీ మబ్బు పట్టకముందే ఆయన్ని గుర్తుచేసుకో; **3** ఆ రోజున ఇంటి కాపలావాళ్లు వణకడం మొదలుపెడతారు, బలవంతులు వంగిపోతారు, తమ సంఖ్య తగ్గిపోవడంతో స్త్రీలు నూర్చడం ఆపేస్తారు, కిటికీల్లో నుండి చూసే స్త్రీలకు అంతా మసగ్గా కనిపిస్తుంది;[j] **4** వీధి తలుపులు మూసేయబడతాయి, తిరుగలి రాళ్ల చప్పుడు తగ్గిపోతుంది, పక్షి కూతకు మెలకువ వస్తుంది, గాయకురాళ్లందరి స్వరం తగ్గిపోతుంది.[a] **5** ఎత్తైన స్థలాలంటే భయపడతారు, దారిలో ప్రమాదాల గురించి కంగారుపడతారు. బాదం చెట్టు వికసిస్తుంది,[b] మిడత* ఈడ్చుకుంటూ వెళ్తుంది, బుడ్డబుడుసర కాయ పగిలిపోతుంది; మనిషి తన శాశ్వత నివాసానికి వెళ్తున్నాడు,[c] ఏడ్చేవాళ్లు వీధుల్లో తిరుగుతుంటారు;[d] **6** వెండి తాడు తెగిపోకముందే, బంగారు పాత్ర నలిగిపోకముందే, ఊట దగ్గరున్న కుండ పగిలిపోకముందే, బావి గిలక నలిగిపోకముందే ఆయన్ని గుర్తుచేసుకో. **7** అప్పుడు నేల నుండి వచ్చిన మట్టి మళ్లీ నేలకు చేరుకుంటుంది,[e] జీవశక్తి* దాన్ని ఇచ్చిన సత్యదేవుని దగ్గరికి తిరిగెళ్తుంది.[f]

**8** "వ్యర్థం! వ్యర్థం! అంతా వ్యర్థం!" అని ప్రసంగి అంటున్నాడు.

**9** ప్రసంగి తెలివిని సంపాదించడంతో పాటు తాను తెలుసుకున్న వాటిని ప్రజలకు బోధిస్తూ వచ్చాడు;[g] అతను ఎంతో ఆలోచించి, అన్నిటినీ లోతుగా పరిశీలించి ఎన్నో సామెతలు కూర్చాడు.*[h] **10** ప్రసంగి మనోహరమైన పదాల్ని[i] ఎంచుకొని, సత్యమైన మాటల్ని ఉన్నదున్నట్టు రాయడానికి ప్రయత్నించాడు.

**11** తెలివిగలవాళ్ల మాటలు ముల్లుకర్ర* లాంటివి,[j] వాళ్లు సమకూర్చిన తెలివిగల వాక్యాలు చెక్కలో గట్టిగా దిగగొట్టిన మేకుల్లాంటివి; అవి ఒక్క కాపరి ఇచ్చినవి. **12** నా కుమారుడా, ఇవి కాకుండా వేరే మాటలు ఎవరైనా చెప్తే జాగ్రత్తగా ఉండు: ప్రజలు ఎన్నో పుస్తకాలు రాస్తూ ఉంటారు, వాటిని ఎక్కువగా చదవడం శరీరానికి ఆయాసకరం.[k]

**13** అంతా విన్న తర్వాత చివరికి చెప్పేది ఏమిటంటే: సత్యదేవునికి భయపడి,[l] ఆయన ఆజ్ఞల్ని పాటించాలి;[m] మనుషులు చేయాల్సిందల్లా ఇదే.[n] **14** ఎందుకంటే, మనుషులు రహస్యంగా చేసే పనులన్నిటితో సహా వాళ్లు చేసే ప్రతీ పనిని సత్యదేవుడు తీర్పు తీరుస్తాడు. ఆ పని మంచిదో, చెడ్డదో నిర్ణయిస్తాడు.[o]

**11వ అధ్యా.**

*a* యోబు 26:14; కీర్త 40:5; ప్రస 8:17; రోమా 11:33
*b* ప్రస 9:10; 2కొ 9:6; కొలొ 3:23
*c* ప్రస 8:15
*d* ప్రస 12:1
*e* రోమా 2:6
*f* కీర్త 25:7; 2తి 2:22

**12వ అధ్యా.**

*g* కీర్త 71:17; కీర్త 148:7, 12; లూకా 2:48, 49; 2తి 3:15
*h* కీర్త 90:10
*i* 1స 4:15
*j* ఆది 48:10

**2వ వరుస**

*a* 2స 19:34, 35
*b* సామె 16:31
*c* యోబు 30:23; ప్రస 9:10
*d* ఆది 50:7, 10
*e* ఆది 3:19
*f* ఆది 2:7; యోబు 34:14, 15; కీర్త 104:29; యెష 42:5
*g* 1రా 10:1, 3; 1రా 10:6, 8
*h* 1రా 4:29, 32
*i* సామె 16:24; సామె 25:11
*j* అపొ 2:37; హెబ్రీ 4:12
*k* ప్రస 1:18
*l* కీర్త 111:10
*m* 1యో 5:3
*n* ద్వితీ 10:12
*o* కీర్త 62:12; మత్త 12:36, 37; అపొ 17:31; 2కొ 5:10; 1తి 5:24

**11:9** *లేదా "తీర్పులోకి తెస్తాడని." **12:2** *లేదా "వర్షంతో పాటు" అయ్యుంటుంది.

**12:5** *లేదా "గొల్లభామ." **12:7** *పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి. **12:9** *లేదా "క్రమపర్చాడు." **12:11** *పదకోశం చూడండి.

# పరమగీతం

విషయసూచిక

సొలొమోను రాజు డేరాల మధ్య షూలమ్మీతీ (1:1–3:5)

1 పరమగీతం (1)

యువతి (2-7)

యెరూషలేము కూతుళ్లు (8)

రాజు (9-11)

‘మేము నీకు బంగారు ఆభరణాలు చేయిస్తాం’ (11)

యువతి (12-14)

‘నా ప్రియుడు సువాసనలు వెదజల్లే బోళం సంచి లాంటివాడు’ (13)

గొర్రెల కాపరి (15)

“నా ప్రియురాలా, నువ్వు ఎంత అందంగా ఉన్నావు”

యువతి (16, 17)

“నా ప్రియుడా, నువ్వు అందగాడివి” (16)

2 యువతి (1)

‘నేను అడవి పువ్వు లాంటిదాన్ని’

గొర్రెల కాపరి (2)

‘నా ప్రియురాలు లిల్లీ పువ్వులా ఉంది’

యువతి (3-14)

‘ప్రేమ దానంతటదే మేల్కొనే వరకు దాన్ని లేపకండి’ (7)

గొర్రెల కాపరి మాటలు (10బి-14)

“నా అందాలరాశీ, నాతో వచ్చేయి” (10బి, 13)

యువతి సహోదరులు (15)

“గుంటనక్కల్ని పట్టుకో”

యువతి (16, 17)

“నా ప్రియుడు నాకు సొంతం, నేను అతనికి సొంతం” (16)

3 యువతి (1-5)

‘రాత్రివేళ నా ప్రియుడి కోసం వెదికాను’ (1)

యెరూషలేములో షూలమ్మీతీ (3:6–8:4)

3 సీయోను కూతుళ్లు (6-11)

సొలొమోను ఊరేగింపు వర్ణన

4 గొర్రెల కాపరి (1-5)

“నా ప్రియురాలా, నువ్వు ఎంత అందంగా ఉన్నావు” (1)

యువతి (6)

గొర్రెల కాపరి (7-16ఎ)

“నా పెళ్లికూతురా, నువ్వు నా మనసు దోచుకున్నావు” (9)

యువతి (16బి)

5 గొర్రెల కాపరి (1ఎ)

యెరూషలేము స్త్రీలు (1బి)

“ప్రేమానురాగాల్లో మునిగితేలండి!”

యువతి (2-8)

తన కలను చెప్తుంది

యెరూషలేము కూతుళ్లు (9)

“మిగతావాళ్ల కన్నా నీ ప్రియుడి గొప్పేంటి?”

యువతి (10-16)

“పదివేల మందిలో ఉన్నా ప్రత్యేకంగా కనిపిస్తాడు” (10)

6 యెరూషలేము కూతుళ్లు (1)

యువతి (2, 3)

“నేను నా ప్రియుడికి సొంతం, నా ప్రియుడు నాకు సొంతం” (3)

రాజు (4-10)

“నువ్వు తిర్సా అంత అందమైనదానివి” (4)

స్త్రీల మాటలు (10)

యువతి (11, 12)

రాజు (అలాగే ఇతరులు) (13ఎ)

యువతి (13బి)

రాజు (అలాగే ఇతరులు) (13సి)

7 రాజు (1-9ఎ)

‘ప్రియసఖీ, నువ్వెంత ఆహ్లాదకరంగా ఉన్నావు!’ (6)

యువతి (9బి-13)

“నేను నా ప్రియుడికి సొంతం, అతను నా కోసం తపిస్తున్నాడు” (10)

8 యువతి (1-4)
‘నువ్వు నా సహోదరుడి లాంటి వాడివైతే ఎంత బాగుండు!’ (1)
షూలమ్మీతీ తిరిగొస్తుంది, ఆమె విశ్వసనీయత రుజువైంది (8:5-14)
8 యువతి సహోదరులు (5ఎ)
‘తన ప్రియుడి మీద వాలిపోయిన ఈమె ఎవరు?’
యువతి (5బి-7)
“ప్రేమ మరణం అంత బలమైనది” (6)
యువతి సహోదరులు (8, 9)
“ఆమె ఒక ప్రాకారం అయితే, . . . ఆమె ఒక తలుపు అయితే, . . . ” (9)
యువతి (10-12)
“నేను ఒక ప్రాకారాన్ని” (10)
గొర్రెల కాపరి (13)
‘నీ స్వరం విననివ్వు’
యువతి (14)
‘కొండజింకలా పరుగెత్తుకుంటూ రా’

1 సొలొమోను రాసిన
పరమగీతం:*[a]
2 “నీ పెదాలతో నన్ను ముద్దుపెట్టుకో,
నీ ప్రేమానురాగాలు ద్రాక్షారసం కన్నా
మధురం.[b]
3 నువ్వు రాసుకునే పరిమళ తైలం
సువాసన గలది.[c]
నీ పేరు తలమీద పోసిన పరిమళ తైలం
లాంటిది.[d]
అందుకే యువతులు నిన్ను
ప్రేమిస్తున్నారు.
4 రాజు తన అంతఃపురం గదుల్లోకి నన్ను
తీసుకొచ్చాడు!
నన్ను నీతో తీసుకెళ్లు; మనం పరుగెత్తు
కుంటూ వెళ్లిపోదాం.
ఇద్దరం కలిసి సంతోషిద్దాం, ఉల్లసిద్దాం.
ద్రాక్షారసం కన్నా మధురమైన
నీ ప్రేమానురాగాల గురించి
మాట్లాడుకుందాం.
అందుకే కదా వాళ్లు* నిన్ను ప్రేమించేది.
5 యెరూషలేము కూతుళ్లారా,
నేను కేదారు డేరాల్లా[e] నల్లగా ఉన్నా,
సొలొమోను డేరా తెరల్లా[f] అందంగా
ఉంటాను.
6 నేను నల్లగా ఉన్నానని గుచ్చిగుచ్చి
చూడకండి,
నేను ఎండవల్ల నల్లబడ్డాను.
నా సహోదరులకు నా మీద కోపం
వచ్చింది;
వాళ్లు నన్ను ద్రాక్షతోటలకు కాపలాగా
ఉంచారు,
దానివల్ల నా సొంత ద్రాక్షతోట బాగో
గులు నేను చూసుకోలేకపోయాను.
7 నా ప్రాణ ప్రియుడా,
నీ మందను ఎక్కడ మేపుతావో,[a]
మధ్యాహ్నం వాటిని ఎక్కడ పడుకోబెడ
తావో చెప్పు.
నీ సహచరుల మందల మధ్య ముసుగు*
వేసుకున్నదానిలా నేను ఎందుకు
ఉండాలి?”
8 “అత్యంత సౌందర్యవతీ,
నీకు తెలీకపోతే, మందల అడుగుజాడలు
చూసుకుంటూ వెళ్లు,
గొర్రెల కాపరుల డేరాల దగ్గర నీ
మేకపిల్లల్ని మేపు.”
9 “ప్రియసఖీ, నువ్వు ఫరో రథాల్ని లాగే
ఆడ గుర్రంలా* ఉన్నావు.[b]

1వ అధ్యా.
a 1రా 4:29, 32
b పర 4:10
c సామె 27:9
ప్రస 9:8
పర 5:5
d ప్రస 7:1
e కీర్త 120:5
యెహె 27:21
f నిర్గ 36:14

2వ వరుస
a పర 6:3
b 1రా 10:28
2ది 1:16, 17
పర 6:4

1:1 *లేదా “అత్యద్భుతమైన పాట.” 1:4 *అంటే, యువతులు.

1:7 *లేదా “దుఃఖ ముసుగు.” 1:9 *లేదా “నా ఆడ గుర్రంలా.”

10 ఆభరణాల* మధ్య నీ చెక్కిళ్లు,
హారాలతో నీ మెడ ఎంత అందంగా
ఉన్నాయి!
11 మేము నీకు బంగారు ఆభరణాలు,
వెండి ఆభరణాలు చేయిస్తాం."
12 "రాజు తన బల్ల దగ్గర కూర్చొని
ఉన్నప్పుడు
నా పరిమళ తైలం[a] గుబాళిస్తోంది.
13 నా ప్రియుడు, రాత్రంతా నా రొమ్ముల
మీద ఉండి
సువాసనలు వెదజల్లే బోళం[b] సంచి
లాంటివాడు.
14 నా ప్రియుడు ఏన్గెదీ[c] ద్రాక్షతోటల
మధ్య ఉన్న
గోరింట[d] పూలగుత్తి లాంటివాడు."
15 "నా ప్రియురాలా, నువ్వు ఎంత అందంగా
ఉన్నావు!
నువ్వు సౌందర్యవతివి! నీ కళ్లు పావురం
కళ్లలా ఉంటాయి."[e]
16 "నా ప్రియుడా, నువ్వు అందగాడివి,
మనోహరుడివి.[f]
పచ్చగడ్డే మన పాన్పు.
17 దేవదారు మ్రానులు మన ఇంటి*
దూలాలు,
సరళవృక్షం# కర్రలు దాని వాసాలు.

2 "నేను షారోనులో* పూసే అడవి
పువ్వు# లాంటిదాన్ని,
లోయల్లో పూసే లిల్లీ పువ్వు[g]
లాంటిదాన్ని."
2 "యువతుల మధ్య నా ప్రియురాలు
ముళ్ల మధ్య లిల్లీ పువ్వులా ఉంది."
3 "యువకుల మధ్య నా ప్రియుడు
అడవి చెట్ల మధ్య ఆపిల్ చెట్టులా
ఉన్నాడు.
అతని నీడలో కూర్చోవాలని నేను
తపిస్తున్నాను,
అతని పండ్లు నా నోటికి తియ్యగా
ఉన్నాయి.
4 అతను నన్ను విందు గృహానికి
తీసుకొచ్చాడు,
నా మీద ప్రేమ పతాకం ఎత్తాడు.
5 నేను విరహ వేదన పడుతున్నాను;
ఎండుద్రాక్ష రొట్టెలతో[a] నన్ను తెప్పరిల్ల
జేయండి,
ఆపిల్ పండ్లతో నన్ను బలపర్చండి.
6 అతని ఎడమచెయ్యి నా తల కింద ఉంది,
తన కుడిచేతితో అతను నన్ను హత్తు
కున్నాడు.[b]
7 యెరూషలేము కూతుళ్లారా,
కొండజింకల[c] మీద, మైదానంలోని లేళ్ల
మీద మీతో ఒట్టు వేయిస్తున్నాను:
ప్రేమ దానంతటదే నాలో మేల్కొనే వరకు
మీరు దాన్ని లేపడానికి ప్రయత్నిం
చకండి.[d]
8 నా ప్రియుడు వస్తున్న శబ్దం వినిపిస్తోంది!
ఇదిగో! పర్వతాల్ని ఎక్కుతూ, కొండల
మీద దూకుతూ అతను వస్తున్నాడు.
9 నా ప్రియుడు కొండజింక లాంటివాడు,
పడుచు దుప్పి లాంటివాడు.[e]
ఇదిగో, అతను మన గోడ వెనకే
ఉన్నాడు,
కిటికీల గుండా, జాలీల గుండా
చూస్తున్నాడు.
10 నా ప్రియుడు నాతో ఇలా అంటున్నాడు:
'నా ప్రియసఖీ, లే,
నా అందాలరాశీ, నాతో వచ్చేయి.
11 ఇదిగో! చలికాలం* అయిపోయింది.
వర్షాలు ఆగిపోయాయి, ఇక రావు.
12 దేశమంతటా పూలు పూశాయి,[f]
కొమ్మలు కత్తిరించే సమయం వచ్చింది,[g]
మన దేశంలో గువ్వ పిల్లల పాటలు
వినిపిస్తున్నాయి.[h]

**1వ అధ్యా.**
a పర 4:13, 14
b నిర్గ 30:23, 25; ఎస్తే 2:12; కీర్త 45:8; పర 4:6; పర 5:13
c యెహో 15:20, 62; 1స 23:29; 2దిన 20:2
d పర 4:13
e పర 4:1; పర 5:2
f పర 5:10

**2వ అధ్యా.**
g పర 2:16

**2వ వరుస**
a 1స 30:11, 12
b పర 8:3
c 2స 2:18
d పర 3:5; పర 8:4
e పర 2:17; పర 8:14
f పర 6:11
g యెష 18:5; యోహా 15:2
h యిర్మీ 8:7

1:10 *లేదా "కురుల" అయ్యుంటుంది. 1:17 *లేదా "భవనం." #అంటే, జూనిపర్ చెట్టు. 2:1 *అక్ష., "తీర మైదానంలో." #లేదా "కుంకుమ పువ్వు."

2:11 *లేదా "వర్షాకాలం."

13 అంజూర చెట్టుకు కాసిన తొలి అంజూర
పండ్లు పక్వానికి వచ్చాయి;[a]
ద్రాక్షతీగలు పూత వేసి గుబాళిస్తున్నాయి.
నా ప్రియసఖీ, లే,
నా అందాలరాశీ, నాతో వచ్చేయి.
14 బండ సందుల్లో, కొండచరియ చాటైన
స్థలాల్లో దాక్కునే నా పావురమా,[b]
వచ్చి నాకు కనిపించు, నీ స్వరం
వినిపించు,[c]
నీ స్వరం మధురమైనది, నీ రూపం
మనోహరమైనది.' "[d]
15 "మన ద్రాక్షతోటలు పూత వేశాయి,
కాబట్టి ద్రాక్షతోటల్ని పాడుచేసే నక్క
పిల్లల్ని, గుంటనక్కల్ని పట్టుకో."
16 "నా ప్రియుడు నాకు సొంతం, నేను
అతనికి సొంతం.[e]
అతను లిల్లీ పూల దగ్గర గొర్రెలు
కాస్తున్నాడు.[f]
17 పిల్లగాలులు వీచే లోపు, నీడలు
కనుమరుగయ్యే లోపు,
నా ప్రియుడా, త్వరగా రా,
కొండజింకలా,[g] పడుచు దుప్పిలా[h] మన
మధ్య ఉన్న పర్వతాల్ని* దాటుకుంటూ
వచ్చేయి.

3 "రాత్రివేళ నేను పడుకుని నా ప్రాణ
ప్రియుడి[i] గురించి ఆలోచించాను.
నేను అతని కోసం వెదికాను, కానీ
అతను కనిపించలేదు.[j]
2 నేను ఇలా అనుకున్నాను:
'నేను లేచి నగరమంతా తిరుగుతాను;
వీధుల్లో, సంతవీధుల్లో నా ప్రాణ
ప్రియుడి కోసం వెదుకుతాను.'
నేను అతని కోసం వెదికాను, కానీ
అతను కనిపించలేదు.
3 నగరంలో గస్తీ తిరుగుతున్న కావలివాళ్లు
నాకు ఎదురుపడ్డారు.[k]
'మీరు నా ప్రాణ ప్రియుణ్ణి చూశారా?'
అని వాళ్లను అడిగాను.
4 నేను వాళ్లను అలా దాటానో లేదో
నా ప్రాణ ప్రియుడు నాకు కనిపించాడు.
నేను అతన్ని వెళ్లనివ్వకుండా గట్టిగా
పట్టుకుని,
మా అమ్మ ఇంట్లోకి,
నన్ను కన్న తల్లి గదిలోకి తీసుకొచ్చాను.[a]
5 యెరూషలేము కూతుళ్లారా,
కొండజింకల మీద, మైదానంలోని లేళ్ల
మీద మీతో ఒట్టు వేయిస్తున్నాను:
ప్రేమ దానంతటదే నాలో మేల్కొనే వరకు
దాన్ని లేపడానికి ప్రయత్నించకండి."[b]
6 "పొగ స్తంభాల్లా ఎడారి* నుండి వస్తున్న
అది ఏమిటి?
బోళంతో, సాంబ్రాణితో, వ్యాపారస్థులు
అమ్మే పరిమళ చూర్ణాలన్నిటితో[c]
గుబాళిస్తూ వస్తున్న అది ఏమిటి?"
7 "అది సొలొమోను పల్లకి!
ఇశ్రాయేలు శూరుల్లో అరవై మంది
యోధులు[d] దాని చుట్టూ ఉన్నారు,
8 వాళ్లంతా ఖడ్గం ధరించివున్నారు,
వాళ్లు యుద్ధంలో రాటుదేలినవాళ్లు,
రాత్రివేళ కలిగే అపాయాల నుండి
కాపాడడానికి
వాళ్లలో ప్రతీ ఒక్కరు ఖడ్గం ధరించి
వున్నారు."
9 "అది సొలొమోను రాజు లెబానోను
చెట్ల మ్రానుతో[e]
తనకోసం చేయించుకున్న రాచపల్లకి.
10 దాని స్తంభాలు వెండివి,
దాని ఆధారాలు బంగారువి.
దాని ఆసనం ఊదారంగు ఉన్నితో
చేయబడింది;
దాని లోపలి భాగాన్ని యెరూషలేము
కూతుళ్లు ప్రేమతో అలంకరించారు."
11 "సీయోను కూతుళ్లారా, వెళ్లి,
కిరీటం ధరించిన సొలొమోను రాజును
చూడండి;
అది అతని పెళ్లి రోజున,

2:17 *లేదా "బెతెరు పర్వతాల్ని."

3:6 *పదకోశం చూడండి.

2వ అధ్యా.
a యెష 28:4 నహూ 3:12
b పర 5:2 యిర్మీ 48:28
c పర 8:13
d పర 1:5 పర 6:10
e పర 7:10
f పర 1:7 పర 2:1 పర 6:3
g 2స 2:18
h పర 2:9 పర 8:14

3వ అధ్యా.
i పర 1:7
j పర 5:6
k పర 5:7

2వ వరుస
a పర 8:2
b పర 2:7 పర 8:4
c నిర్గ 30:23, 24 నిర్గ 30:34
d 1రా 9:22
e 1రా 5:8, 9

అతని హృదయం సంతోషంగా
ఉన్న రోజున
వాళ్ల అమ్మ[a] పెట్టిన పెళ్లి కిరీటం."*

4 "నా ప్రియురాలా, నువ్వు ఎంత అందంగా
ఉన్నావు!
నువ్వు సౌందర్యవతివి!
మేలిముసుగు వెనక నీ కళ్లు పావురం
కళ్లలా ఉన్నాయి.
నీ కురులు గిలాదు కొండల మీదుగా
కిందికి దూకుతున్న మేకల మందలా
ఉన్నాయి.[b]
2 నీ పళ్లు, అప్పుడే బొచ్చు కత్తిరించబడి,
కడగబడి
పైకి వస్తున్న గొర్రెల మందలా ఉన్నాయి;
అవి ఒక్కటి కూడా తప్పిపోని కవల
పిల్లల్లా ఉన్నాయి.
3 నీ పెదాలు ముదురు ఎరుపు దారంలా
ఉన్నాయి,
నీ మాటలు మనోహరంగా ఉన్నాయి.
మేలిముసుగు వెనక నీ చెంపలు
దానిమ్మ ముక్కలా మెరిసిపో
తున్నాయి.
4 నీ మెడ,[c] రాళ్ల వరుసలతో కట్టిన
దావీదు గోపురంలా ఉంది,[d]
దానిమీద వెయ్యి డాళ్లు వేలాడు
తున్నాయి,
అవన్నీ యోధుల డాళ్లే.*[e]
5 నీ రెండు స్తనాలు రెండు జింకపిల్లల్లా,
లిల్లీ పువ్వుల మధ్య మేత మేస్తున్న
కొండజింక కవల పిల్లల్లా ఉన్నాయి."[f]
6 "పిల్లగాలులు వీచే లోపు, నీడలు కనుమ
రుగయ్యే లోపు
నేను బోళపు పర్వతం దగ్గరికి,
సాంబ్రాణి కొండ[g] దగ్గరికి వెళ్తాను."
7 "నా ప్రియసఖీ, నువ్వు పరిపూర్ణ
సౌందర్యవతివి,[h]
నీలో ఏ లోపం లేదు.
8 నా వధువా, లెబానోను నుండి నాతో
వచ్చేయి,
లెబానోను[a] నుండి నాతో వచ్చేయి.
అమాన* శిఖరం నుండి,
శెనీరు శిఖరం నుండి, హెర్మోను[b] శిఖరం
నుండి,
సింహాల విశ్రాంతి స్థలాల నుండి, చిరుత
పులుల పర్వతాల నుండి దిగిరా.
9 నా ప్రేయసీ, నా పెళ్లికూతురా, నువ్వు
నా మనసు దోచుకున్నావు.[c]
ఒకే చూపుతో, నీ హారంలోని ఒకే ఒక్క
పూసతో నా మనసు దోచుకున్నావు.
10 నా ప్రేయసీ, నా పెళ్లికూతురా, నీ ప్రేమా
నురాగాలు ఎంత మధురమైనవి![d]
అవి ద్రాక్షారసం కన్నా ఎంతో
శ్రేష్ఠమైనవి,[e]
నీ పరిమళ తైలం సువాసన సుగంధ
ద్రవ్యాల సువాసన[f] కన్నా ఎంతో
గొప్పది!
11 నా వధువా, నీ పెదాలు తేనెలొలుకు
తున్నాయి.[g]
నీ నాలుక కింద పాలుతేనెలు ఉన్నాయి,[h]
నీ వస్త్రాల పరిమళం లెబానోను పరిమ
ళంలా ఉంది.
12 నా ప్రేయసి, నా పెళ్లికూతురు చుట్టూ
కంచె వేయబడిన తోటలా ఉంది,
ఆమె కంచె వేసిన తోట,
మూయబడిన ఊట.
13 నీ కొమ్మలు* శ్రేష్ఠమైన పండ్లు గల
దానిమ్మ తోట;#
అందులో గోరింట చెట్లు,
జటామాంసి చెట్లు,
14 జటామాంసి,[i] కుంకుమ పువ్వు, వస,*[j]
దాల్చిన చెక్క,[k]
అన్నిరకాల సాంబ్రాణి చెట్లు, బోళం,
అగరు మొక్కలు,[l]

**3వ అధ్యా.**
a 2స 12:24
సామె 4:3

**4వ అధ్యా.**
b సం 32:1
ద్వితీ 3:12
పర 6:5-7
c పర 1:10
d నెహె 3:25
పర 7:4
e 2స 8:7
2రా 11:10
f పర 7:3
g ప్రస 2:5
h పర 4:1

**2వ వరుస**
a ద్వితీ 3:25
b ద్వితీ 3:8, 9
కీర్త 133:3
c సామె 5:18, 19
d పర 7:12
e పర 1:2, 4
f ఎస్తే 2:12
పర 1:12
g సామె 16:24
h పర 5:1
i యోహా 12:3
j యెష 43:24
k సామె 7:17
l కీర్త 45:8

3:11 *లేదా "పూల కిరీటం." 4:4 *లేదా "గుండ్రటి డాళ్లే."

4:8 *లేదా "లెబానోను పర్వతశ్రేణికి ఎదురుగా ఉన్న పర్వతాలు." 4:13 *లేదా "చర్మం" అయ్యుంటుంది. #లేదా "పరదైసు." 4:14 *ఒక సువాసన మొక్క.

అతి శ్రేష్ఠమైన పరిమళ మొక్కలు[a]
ఉన్నాయి.
15 నువ్వు తోటలోని ఊట లాంటి దానివి,
మంచినీటి బావి లాంటి దానివి,
లెబానోను నీటి ప్రవాహాల[b] లాంటి
దానివి.
16 ఉత్తర గాలీ, మేలుకో;
దక్షిణ గాలీ, రా.
వచ్చి నా తోట మీద మృదువుగా వీచు.
దాని పరిమళం అంతటా వ్యాపింప
జేయి."
"నా ప్రియుడు తన తోటలోకి వచ్చి,
దాని శ్రేష్ఠమైన పండ్లు తినాలి."

5 "నా ప్రేయసీ, నా పెళ్లికూతురా,
నేను నా తోటలోకి ప్రవేశించాను.[c]
నా బోళాన్ని, సుగంధ ద్రవ్యాన్ని[d]
సమకూర్చుకున్నాను.
నా తేనెపట్టును, తేనెను తిన్నాను;
నా ద్రాక్షారసాన్ని, పాలను తాగాను."[e]
"ప్రియ స్నేహితుల్లారా, తినండి! తాగండి!
ప్రేమానురాగాల్లో మునిగితేలండి!"[f]
2 "నేను నిద్రపోతున్నాను, కానీ నా
హృదయం మేల్కొనే ఉంది.[g]
నా ప్రియుడు తలుపు తడుతున్న శబ్దం
వినిపిస్తోంది!
'నా ప్రేయసీ, నా ప్రియురాలా,
నా పావురమా, మచ్చలేనిదానా,
తలుపు తీయి!
మంచు వల్ల నా తల,
రాత్రి తేమ వల్ల నా జుట్టు తడిసి
పోయాయి.'[h]
3 నేను నా పైవస్త్రం తీసేశాను.
దాన్ని మళ్లీ వేసుకోవాలా?
నా పాదాలు కడుక్కున్నాను.
వాటిని మళ్లీ మురికి చేసుకోవాలా?
4 నా ప్రియుడు తలుపు రంధ్రంలో నుండి
తన చెయ్యి తీసేశాడు,
నా హృదయం అతని కోసం తపించింది.
5 నా ప్రియుడి కోసం తలుపు తీద్దామని
నేను లేచాను;
నా చేతుల నుండి బోళం,
నా వేళ్ల నుండి బోళరసం కారి తలుపు
గడియల మీద పడ్డాయి.
6 నా ప్రియుడి కోసం నేను తలుపు తీశాను,
కానీ అతను అక్కడ లేడు, వెళ్లిపోయాడు.
అతను వెళ్లిపోయినప్పుడు నా ప్రాణం
సొమ్మసిల్లింది.*
నేను అతని కోసం వెదికాను, కానీ
అతను కనిపించలేదు.[a]
నేను అతన్ని పిలిచాను, కానీ అతను
పలకలేదు.
7 నగరంలో గస్తీ తిరుగుతున్న కావలివాళ్లు
నాకు ఎదురుపడ్డారు.
వాళ్లు నన్ను కొట్టి గాయపర్చారు.
ప్రాకారపు కావలివాళ్లు నా ముసుగును
లాగేసుకున్నారు.
8 యెరూషలేము కూతుళ్లారా, మీతో ఒట్టు
వేయిస్తున్నాను:
నా ప్రియుడు మీకు కనిపిస్తే,
నేను విరహ వేదన పడుతున్నానని
అతనితో చెప్పండి."
9 "అత్యంత సౌందర్యవతీ!
మిగతావాళ్ల కన్నా నీ ప్రియుడి గొప్పేంటి?
నువ్వు మాతో ఇలా ఒట్టు వేయించడానికి
మిగతావాళ్ల కన్నా అతను ఎందులో
గొప్ప?"
10 "నా ప్రియుడు అందగాడు, ఎర్రనివాడు;
పదివేల మందిలో ఉన్నా ప్రత్యేకంగా
కనిపిస్తాడు.
11 అతని తల బంగారం, మేలిమి బంగారం.
అతని తలవెంట్రుకలు ఊగుతున్న
ఖర్జూర మట్టల్లా,*
కాకి అంత నల్లగా ఉంటాయి.
12 అతని కళ్లు, నీటి ప్రవాహాల పక్కన ఉన్న
పావురాల్లా,

**4వ అధ్యా.**
a నిర్గ 30:23, 24 నిర్గ 30:34 యెహె 27:2, 22
b యిర్మీ 18:14

**5వ అధ్యా.**
c పర 4:16
d పర 4:13, 14
e పర 4:11
f పర 1:2
g పర 3:1
h లూకా 2:8

**2వ వరుస**
a పర 3:1, 3

5:6 *లేదా "అతను మాట్లాడినప్పుడు నా ప్రాణం నన్ను విడిచి వెళ్లింది" అయ్యుంటుంది. 5:11 *లేదా "ఖర్జూర పండ్ల గుత్తుల్లా" అయ్యుంటుంది.

పాలలో స్నానం చేసి, పొంగిపొర్లే
నీటి మడుగు* పక్కన కూర్చున్న
పావురాల్లా ఉన్నాయి.
13 అతని చెంపలు సుగంధ ద్రవ్యాల
పరుపులు,[a]
సువాసన మొక్కల గుట్టలు;
అతని పెదాలు బోళరసం[b] కారుతున్న
లిల్లీ పూలు.
14 అతని చేతులు, లేతపచ్చ రాళ్లు పొదిగిన
బంగారు కడ్డీలు.
అతని ఉదరం, నీలం రాళ్లు పొదిగిన
నున్నటి దంతపు పలక.
15 అతని కాళ్లు, మేలిమి బంగారు దిమ్మల్లో
నిలబెట్టిన చలువరాతి స్తంభాలు.
అతను లెబానోనులా అందంగా, దేవదారు
చెట్లలా ఎత్తుగా ఉంటాడు.[c]
16 అతని నోరు* అతి మధురం,
అతను అన్నివిధాలా కోరదగినవాడు.[d]
యెరూషలేము కూతుళ్లారా, అతనే
నా ప్రియుడు, అతనే నా చెలికాడు."

6 "అత్యంత సౌందర్యవతీ,
నీ ప్రియుడు ఎక్కడికి వెళ్లాడు?
నీ ప్రియుడు ఎటువైపు వెళ్లాడు?
పద, కలిసి వెదుకుదాం."
2 "నా ప్రియుడు తన తోట దగ్గరికి,
సుగంధ ద్రవ్యాల మొక్కల దగ్గరికి
వెళ్లాడు;
గొర్రెల్ని కాయడానికి,
లిల్లీ పూలను కోయడానికి అక్కడికి
వెళ్లాడు.[e]
3 నేను నా ప్రియుడికి సొంతం,
నా ప్రియుడు నాకు సొంతం.[f]
అతను లిల్లీ పూల దగ్గర గొర్రెలు
కాస్తున్నాడు."[g]
4 "నా ప్రియసఖీ,[h] నువ్వు తిర్సా*[i] అంత
అందమైనదానివి,
యెరూషలేము అంత మనోహరమైన
దానివి,[a]
పతాకాలు ఎత్తిన సైన్యాలంత గంభీరమైన
దానివి.[b]
5 నన్ను అలా చూడకు,[c]
నీ చూపులు నన్ను కట్టిపడేస్తున్నాయి.
నీ కురులు గిలాదు కొండల మీదుగా
కిందికి దూకుతున్న మేకల మందలా
ఉన్నాయి.[d]
6 నీ పళ్లు, కడగబడి పైకి వస్తున్న గొర్రెల
మందలా ఉన్నాయి;
అవి ఒక్కటి కూడా తప్పిపోని
కవల పిల్లల్లా ఉన్నాయి.
7 మేలిముసుగు వెనక నీ చెంపలు*
దానిమ్మ ముక్కలా మెరిసిపో
తున్నాయి.
8 60 మంది రాణులు,
80 మంది ఉపపత్నులు,
లెక్కలేనంతమంది యువతులు ఉన్నా,[e]
9 మచ్చలేని నా పావురం ఒక్కతే.[f]
ఆమె తల్లికి ఆమె ఒక్కతే కూతురు.
ఆమెను కన్న తల్లికి ఆమె ముద్దు బిడ్డ.
యువతులు ఆమెను చూసి ధన్యురాలు*
అంటారు;
రాణులు, ఉపపత్నులు ఆమెను
పొగుడుతారు.
10 'అరుణోదయంలా ప్రకాశిస్తున్న* ఈమె
ఎవరు?
నిండు చంద్రుడిలా అందంగా,
సూర్యకాంతిలా స్వచ్ఛంగా,
పతాకాలు ఎత్తిన సైన్యాల్లా గంభీరంగా
ఉన్న ఈమె ఎవరు?' "[g]
11 "లోయలోని* కొత్త మొగ్గల్ని
చూడడానికి,
ద్రాక్షతీగలు చిగురించాయో# లేదో,
దానిమ్మ చెట్లు మొగ్గ తొడిగాయో లేదో

5వ అధ్యా.
a పర 6:2
b పర 1:13
c కీర్త 92:12
d పర 2:3

6వ అధ్యా.
e పర 1:7 పర 2:16
f పర 7:10
g పర 2:16
h పర 1:9
i 1రా 14:17 1రా 15:33

2వ వరుస
a కీర్త 48:2
b పర 6:10
c పర 1:15 పర 4:9 పర 7:4
d పర 4:1-3
e 1రా 11:1
f పర 2:14
g పర 6:4

5:12 *లేదా "ఊట అంచుల" అయ్యుంటుంది. 5:16 *అక్ష., "అంగిలి." 6:4 *లేదా "ఆహ్లాదకరమైన నగరం."

6:7 *లేదా "కణతలు." 6:9 *లేదా "సంతోషవంతురాలు." 6:10 *అక్ష., "కిందికి చూస్తున్న." 6:11 *లేదా "వాగులోని." #లేదా "పూతకొచ్చాయో."

తెలుసుకోవడానికి నేను పండ్ల చెట్ల*
తోటకు[a] వెళ్లాను.
12 నాకు తెలియకుండానే
నా కోరిక నా ప్రముఖుల* రథాల
దగ్గరికి నన్ను తీసుకొచ్చింది.”
13 “షూలమ్మీతీ, తిరిగి రా, తిరిగి రా,
మేము మళ్లీ నిన్ను చూడగలిగేలా
తిరిగి రా, తిరిగి రా!”
“మీరు షూలమ్మీతీని ఎందుకు చూడాల
నుకుంటున్నారు?”[b]
“ఆమె మహనయీము* నాట్యంలా
ఉంది!”

7 “గొప్ప వ్యక్తిత్వం ఉన్న యువతీ,
పాదరక్షలు ధరించిన నీ పాదాలు
ఎంత అందంగా ఉన్నాయి!
నీ తొడల ఒంపులు కళాకారుడు
మలిచిన ఆభరణాల్లా ఉన్నాయి.
2 నీ నాభి గుండ్రటి గిన్నె.
దానిలో ద్రాక్షారసం* ఎప్పుడూ తక్కువ
కాకూడదు.
నీ ఉదరం, లిల్లీ పూల మధ్య ఉన్న
గోధుమ రాశిలా ఉంది.
3 నీ రెండు స్తనాలు రెండు జింకపిల్లల్లా,
కొండజింక కవల పిల్లల్లా ఉన్నాయి.[c]
4 నీ మెడ[d] దంతపు గోపురంలా ఉంది.[e]
నీ కళ్లు,[f] బాత్-రబ్బీము ద్వారం దగ్గరున్న
హెష్బోను[g] మడుగుల్లా ఉన్నాయి.
నీ ముక్కు, దమస్కు వైపు చూసే
లెబానోను బురుజులా ఉంది.
5 నీ తల కర్మెలు[h] పర్వతంలా,
నీ కురులు[i] ఊదారంగు ఉన్నిలా[j]
ఉన్నాయి.
పొడవుగా, అందంగా ఉన్న నీ శిరోజాలు
రాజును కట్టిపడేశాయి.
6 ప్రియసఖీ, నువ్వెంత అందంగా, ఆహ్లాద
కరంగా ఉన్నావు!
నువ్వు నాకు అన్నిటికన్నా ఎక్కువ
సంతోషం కలిగిస్తావు!
7 నువ్వు ఖర్జూర చెట్టులా సొగసైనదానివి,
నీ స్తనాలు ఖర్జూర పండ్ల గుత్తుల్లా
ఉన్నాయి.[a]
8 నేను, ‘ఖర్జూర చెట్టు ఎక్కి,
గుత్తులున్న కొమ్మల్ని పట్టుకుంటాను’
అని అనుకున్నాను.
నీ స్తనాలు ద్రాక్ష గుత్తుల్లా,
నీ శ్వాస ఆపిల్ పండ్ల సువాసనలా
ఉండాలి,
9 నీ నోరు* శ్రేష్ఠమైన ద్రాక్షారసంలా
ఉండాలి.”
“అది నా ప్రియుడి పెదాల మీదుగా
ప్రవహించి,
అతని గొంతులోకి మెల్లమెల్లగా
దిగిపోవాలి.
10 నేను నా ప్రియుడికి సొంతం,[b]
అతను నా కోసం తపిస్తున్నాడు.
11 ప్రియుడా, రా,
మనం పొలాల దగ్గరికి వెళ్దాం;
గోరింట[c] చెట్ల మధ్య విశ్రాంతి తీసు
కుందాం.
12 మనం ఉదయాన్నే లేచి ద్రాక్షతోటల
దగ్గరికి వెళ్లి,
ద్రాక్షతీగలు చిగురించాయో* లేదో,
మొగ్గలు విచ్చుకున్నాయో లేదో,[d]
దానిమ్మ చెట్లు పూతకొచ్చాయో లేదో
చూద్దాం.[e]
నీ మీద నాకున్న ప్రేమను అక్కడ తెలియ
జేస్తాను.[f]
13 పుత్రదాత చెట్లు[g] గుబాళిస్తున్నాయి;
మా గుమ్మం దగ్గర అన్నిరకాల శ్రేష్ఠమైన
పండ్లు ఉన్నాయి.[h]
నా ప్రియుడా, అప్పుడే కోసిన పండ్లను,
పాత పండ్లను
అన్నిటినీ నీ కోసం దాచి ఉంచాను.

**6వ అధ్యా.**
a ప్రస 2:5
b పర 1:6

**7వ అధ్యా.**
c పర 4:5
d పర 1:10
e పర 4:4
f పర 4:1
g సం 21:25; యెహో 21:8, 39
h యెష 35:2
i పర 6:5
j ఎస్తే 8:15

**2వ వరుస**
a పర 7:3; పర 8:10
b పర 2:16; పర 6:3
c పర 1:14
d పర 2:13
e పర 6:11
f పర 1:2; పర 4:10
g ఆది 30:14
h పర 4:16

6:11 *ఇశ్రాయేలులో జీడికాయల లాంటి కాయలు కాసే చెట్ల. 6:12 *లేదా “ఇష్టపూర్వకంగా సేవచేసే నా ప్రజల.” 6:13 *లేదా “రెండు గుంపుల.” 7:2 *లేదా “కలిపిన ద్రాక్షారసం.”

7:9 *అక్ష., “అంగిలి.” 7:12 *లేదా “పూతకొచ్చాయో.”

8 "నువ్వు నా తల్లి పాలు తాగిన
నా సహోదరుడి లాంటి వాడివైతే
ఎంత బాగుండు!
నువ్వు నాకు బయట కనిపించి
నప్పుడు, నేను నిన్ను ముద్దుపెట్టు
కుంటాను,[a]
ఎవరూ నన్ను తప్పుగా చూడరు.
2 నేనే స్వయంగా నిన్ను మా అమ్మ ఇంటికి,
నాకు ఉపదేశం ఇచ్చిన నా తల్లి ఇంటికి
తీసుకెళ్తాను,[b]
మసాలాలు కలిపిన ద్రాక్షారసాన్ని,
తాజా దానిమ్మ రసాన్ని నీకు ఇస్తాను.
3 అతని ఎడమచెయ్యి నా తల కింద
ఉంటుంది,
తన కుడిచేతితో అతను నన్ను హత్తు
కుంటాడు.[c]
4 యెరూషలేము కూతుళ్లారా, నేను మీతో
ఒట్టు వేయిస్తున్నాను:
ప్రేమ దానంతటదే నాలో మేల్కొనే వరకు
దాన్ని లేపడానికి ప్రయత్నించకండి."[d]
5 "తన ప్రియుడి మీద వాలిపోయి
ఎడారి నుండి వస్తున్న ఈమె ఎవరు?"
"ఆపిల్ చెట్టు కింద నేను నిన్ను నిద్ర
లేపాను.
అక్కడ మీ అమ్మ నిన్ను కనడానికి
ప్రసవవేదన పడింది.
నిన్ను కన్న తల్లి అక్కడ పురిటినొప్పులు
పడింది.
6 నన్ను నీ హృదయం మీద,
నీ బాహువు మీద ముద్రగా పెట్టుకో,
ఎందుకంటే ప్రేమ మరణం అంత
బలమైనది,[e]
అది సమాధి* అంత పట్టుదలగా
నమ్మకత్వాన్ని కోరుకుంటుంది.
దాని జ్వాలలు అగ్ని జ్వాలలు, అది
యెహోవా# పుట్టించే జ్వాల.[f]
7 ఉప్పొంగే జలాలు ప్రేమను ఆర్పలేవు,[a]
నదీ ప్రవాహాలు దాన్ని ముంచేయలేవు.[b]
ప్రేమ కోసం ఒక వ్యక్తి తన ఇంట్లోని
సంపదంతా ఇచ్చినా
అది తిరస్కరించబడుతుంది."*
8 "మాకొక చిట్టి చెల్లెలు[c] ఉంది,
ఆమెకు ఇంకా రొమ్ములు రాలేదు.
ఆమెకు పెళ్లి నిశ్చయమయ్యే రోజు
ఆమె కోసం మేము ఏం చేయాలి?"
9 "ఆమె ఒక ప్రాకారం అయితే,
దానిమీద మేము వెండితో పిట్టగోడ
కడతాం,
ఆమె ఒక తలుపు అయితే,
దేవదారు పలకతో దాన్ని మూసేస్తాం."
10 "నేను ఒక ప్రాకారాన్ని,
నా రొమ్ములు బురుజుల లాంటివి.
కాబట్టి, అతని దృష్టిలో నేను
నెమ్మది పొందిన దానిలా ఉన్నాను.
11 బయల్-హామోనులో సొలొమోనుకు ఒక
ద్రాక్షతోట ఉండేది.[d]
దాన్ని అతను కౌలుకిచ్చాడు.
దాని పంట కోసం వాళ్లలో ప్రతీ ఒక్కరు
వెయ్యి వెండి రూకలు ఇచ్చేవాళ్లు.
12 సొలొమోనూ, నాకూ ఒక ద్రాక్షతోట
ఉంది.
ఆ వెయ్యి వెండి రూకలు* నీ దగ్గరే
ఉంచుకో,
రెండు వందల వెండి రూకలు దాన్ని
సేద్యం చేసేవాళ్లకే ఉండనివ్వు."
13 "తోటల్లో నివసించేదానా,[e]
సహచరులు నీ స్వరం వినాలని ఎదురు
చూస్తున్నారు.
నన్ను కూడా విననివ్వు."[f]
14 "నా ప్రియుడా, త్వరగా రా,
సుగంధ ద్రవ్యాలు పండే
పర్వతాల మీదుగా
కొండజింకలా, పడుచు దుప్పిలా
పరుగెత్తుకుంటూ రా."[g]

8:6 *లేదా "షియోల్," అంటే మానవజాతి సాధారణ సమాధి. పదకోశం చూడండి. #అక్ష., "యా." ఇది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం.

8:7 *లేదా "అతను తిరస్కరించబడతాడు" అయ్యుంటుంది. 8:12 *అక్ష., "ఆ వెయ్యి."

8వ అధ్యా.
a పర 1:2
b పర 3:4
c పర 2:6
d పర 2:7
పర 3:5
e యోహా 15:13
ఎఫె 5:25
ప్రక 12:11
f ద్వితీ 4:24
1యో 4:8

2వ వరుస
a 1కొ 13:8, 13
b రోమా 8:38, 39
c పర 1:6
d ప్రస 2:4
e పర 1:6
పర 6:11
f పర 2:14
g పర 2:9, 17

# యెషయా

విషయసూచిక


1 ఒక తండ్రి, తిరుగుబాటు చేసే అతని కుమారులు (1-9)

మొక్కుబడిగా చేసే ఆరాధన యెహోవాకు అసహ్యం (10-17)

"రండి, మన మధ్య ఉన్న వివాదాన్ని పరిష్కరించుకుందాం" (18-20)

సీయోను మళ్లీ నమ్మకమైన నగరం అవుతుంది (21-31)

2 యెహోవా పర్వతం హెచ్చించబడుతుంది (1-5)

ఖడ్గాల్ని నాగటి నక్కులుగా చేస్తారు (4)

యెహోవా రోజు గర్విష్ఠుల్ని అవమానాలపాలు చేస్తుంది (6-22)

3 యూదా నాయకులు ప్రజల్ని తప్పుదోవ పట్టించడం (1-15)

కవ్వించే సీయోను కూతుళ్లకు తీర్పు తీర్చడం (16-26)

4 ఏడుగురు స్త్రీలకు ఒక్క పురుషుడు (1)

యెహోవా మొలిపించేవాటి మహిమ గొప్పగా ఉంటుంది (2-6)

5 యెహోవా ద్రాక్షతోట గురించిన పాట (1-7)

యెహోవా ద్రాక్షతోటకు శ్రమలు (8-24)

తన ప్రజల మీద దేవుని కోపం (25-30)

6 యెహోవా తన ఆలయంలో ఉన్న దర్శనం (1-4)

"యెహోవా పవిత్రుడు, పవిత్రుడు, పవిత్రుడు" (3)

యెషయా పెదాలు శుద్ధి అయ్యాయి (5-7)

యెషయాకు నియామకం (8-10)

"నేనున్నాను! నన్ను పంపు!" (8)

"యెహోవా, ఎంతకాలం పాటు?" (11-13)

7 ఆహాజు రాజుకు సందేశం (1-9)

షెయార్యాషూబు (3)

ఇమ్మానుయేలు గురించిన సూచన (10-17)

విశ్వాసఘాతుక ప్రవర్తన పర్యవసానాలు (18-25)

8 అష్షూరీయులు దాడి చేస్తారు (1-8)

మహేరు-షాలాల్-హాష్-బజ్ (1-4)

భయపడకండి—"దేవుడు మాతో ఉన్నాడు!" (9-17)

యెషయా, అతని పిల్లలు సూచనలుగా ఉన్నారు (18)

ధర్మశాస్త్రం వైపు తిరగండి, చెడ్డదూతల వైపు కాదు (19-22)

9 గలిలయ ప్రాంతానికి గొప్ప వెలుగు (1-7)

"శాంతికి అధిపతి" అయిన వ్యక్తి పుట్టుక (6, 7)

ఇశ్రాయేలుకు వ్యతిరేకంగా దేవుని చెయ్యి (8-21)

10 ఇశ్రాయేలుకు వ్యతిరేకంగా దేవుని చెయ్యి (1-4)

అష్షూరు—దేవుని కోపాన్ని చూపించే కర్ర (5-11)

అష్షూరుకు శిక్ష (12-19)

యాకోబు శేషం తిరిగొస్తుంది (20-27)

దేవుడు అష్షూరుకు తీర్పుతీరుస్తాడు (28-34)

11 యెష్షయి చిగురు నీతితో పరిపాలించడం (1-10)

తోడేలు, గొర్రెపిల్ల కలిసి నివసిస్తాయి (6)

యెహోవా గురించిన జ్ఞానంతో భూమి నిండిపోతుంది (9)

శేషాన్ని తిరిగి సమకూర్చడం (11-16)

12 కృతజ్ఞతా పాట (1-6)

"యెహోవా యెహోవాయే నా శక్తి" (2)

13 బబులోను గురించి తీర్పు సందేశం (1-22)

యెహోవా రోజు దగ్గర్లో ఉంది! (6)

మాదీయులు బబులోనును పడగొడతారు (17)

బబులోనులో ఎప్పటికీ ఎవరూ నివసించరు (20)

14 ఇశ్రాయేలీయులు తమ స్వదేశంలో నివసిస్తారు (1, 2)

బబులోను రాజును ఎగతాళి చేయడం (3-23)
మెరిసే నక్షత్రం ఆకాశం నుండి కిందపడుతుంది (12)
యెహోవా చెయ్యి అష్షూరును నలగ్గొడుతుంది (24-27)
ఫిలిష్తియ గురించి తీర్పు సందేశం (28-32)

15 మోయాబు గురించి తీర్పు సందేశం (1-9)

16 మోయాబు గురించిన సందేశం కొనసాగుతుంది (1-14)

17 దమస్కు గురించి తీర్పు సందేశం (1-11)
యెహోవా జనాల్ని గద్దిస్తాడు (12-14)

18 ఇతియోపియాకు వ్యతిరేకంగా సందేశం (1-7)

19 ఐగుప్తు గురించి తీర్పు సందేశం (1-15)
ఐగుప్తు యెహోవాను తెలుసుకుంటుంది (16-25)
ఐగుప్తులో యెహోవాకు ఒక బలిపీఠం (19)

20 ఐగుప్తుకు, ఇతియోపియాకు వ్యతిరేకంగా ఒక సూచన (1-6)

21 సముద్రతీరాన ఉన్న ఎడారి గురించి సందేశం (1-10)
కావలిబురుజు మీద నుండి కాపలా కాయడం (8)
"బబులోను కూలిపోయింది!" (9)
దూమా, ఎడారి మైదానం గురించి సందేశం (11-17)
"కావలివాడా, రాత్రి ఎంత సమయమైంది?" (11)

22 దర్శన లోయ గురించిన సందేశం (1-14)
గృహనిర్వాహకుడైన షెబ్నా స్థానంలోకి ఎల్యాకీము రావడం (15-25)
సూచనగా ఉన్న మేకు (23-25)

23 తూరుకు వ్యతిరేకంగా సందేశం (1-18)

24 యెహోవా దేశాన్ని ఖాళీ చేయిస్తాడు (1-23)
సీయోనులో యెహోవా రాజయ్యాడు (23)

25 దేవుని ప్రజల మీద సమృద్ధిగా దీవెనలు (1-12)
శ్రేష్ఠమైన ద్రాక్షారసంతో యెహోవా విందు (6)
మరణం ఇక ఉండదు (8)

26 నమ్మకం, రక్షణ గురించి పాట (1-21)
యెహోవా యెహోవాయే నిత్య ఆశ్రయదుర్గం (4)
భూమ్మీది ప్రజలు నీతిని నేర్చుకుంటారు (9)
"చనిపోయిన నీవాళ్లు బ్రతుకుతారు" (19)
లోపలి గదుల్లోకి ప్రవేశించి దాక్కోండి (20)

27 లివ్యాతన్‌ను యెహోవా చంపేస్తాడు (1)
ఇశ్రాయేలును ద్రాక్షతోటతో పోలుస్తూ పాట (2-13)

28 ఎఫ్రాయిము తాగుబోతులకు శ్రమ! (1-6)
యూదా యాజకులు, ప్రవక్తలు తూలడం (7-13)
"మరణంతో ఒప్పందం" (14-22)
సీయోనులో అమూల్యమైన మూలరాయి (16)
యెహోవా చేసే అసాధారణమైన పని (21)
యెహోవా తెలివైన క్రమశిక్షణ గురించి ఉదాహరణలు (23-29)

29 అరీయేలుకు శ్రమ! (1-16)
కేవలం పెదవులతో ఘనపర్చడం తప్పు (13)
చెవిటివాళ్లు వింటారు; గుడ్డివాళ్లు చూస్తారు (17-24)

30 ఐగుప్తు సహాయం పూర్తిగా వ్యర్థం (1-7)
ప్రవచన సందేశాన్ని ప్రజలు తిరస్కరిస్తారు (8-14)
నమ్మకం వల్ల బలం పొందడం (15-17)
యెహోవా తన ప్రజలమీద అనుగ్రహం చూపిస్తాడు (18-26)
యెహోవా మహాగొప్ప ఉపదేశకుడు (20)
"ఇదే దారి" (21)
యెహోవా అష్షూరు మీద తీర్పు అమలు చేస్తాడు (27-33)

31 అసలైన సహాయం దేవుడు చేస్తాడు, మనుషులు కాదు (1-9)
ఐగుప్తు గుర్రాలు మాములు జంతువులే (3)

32 రాజు, అధిపతులు అసలైన న్యాయం కోసం పరిపాలన చేస్తారు (1-8)
చీకూచింతా లేని స్త్రీలకు హెచ్చరిక (9-14)

పవిత్రశక్తి కుమ్మరించినప్పుడు దీవెనలు (15-20)

33 తీర్పు, నీతిమంతులకు నిరీక్షణ (1-24)
యెహోవాయే న్యాయమూర్తి, శాసనకర్త, రాజు (22)
ఎవ్వరూ “నాకు ఒంట్లో బాలేదు” అని అనరు (24)

34 జనాల మీద యెహోవా పగతీర్చుకోవడం (1-4)
ఎదోము నిర్మానుష్యమౌతుంది (5-17)

35 మళ్లీ పరదైసుగా మారుతుంది (1-7)
గుడ్డివాళ్లు చూస్తారు; చెవిటివాళ్లు వింటారు (5)
తిరిగి కొనబడినవాళ్ల కోసం పవిత్ర మార్గం (8-10)

36 సన్హెరీబు యూదా మీదికి రావడం (1-3)
రబ్షాకే యెహోవాను దూషిస్తాడు (4-22)

37 హిజ్కియా యెషయా ద్వారా దేవుని సహాయం కోరతాడు (1-7)
సన్హెరీబు యెరూషలేమును బెదిరించడం (8-13)
హిజ్కియా ప్రార్థన (14-20)
దేవుడిచ్చిన జవాబును యెషయా తెలియ జేస్తాడు (21-35)
ఒక దేవదూత 1,85,000 మంది అష్షూరీయుల్ని చంపేస్తాడు (36-38)

38 హిజ్కియా అనారోగ్యం, బాగవ్వడం (1-22)
కృతజ్ఞతా పాట (10-20)

39 బబులోను నుండి సందేశకులు (1-8)

40 దేవుని ప్రజలకు ఊరట (1-11)
ఎడారిలో ఒక స్వరం (3-5)
దేవుని గొప్పతనం (12-31)
దేశాలు చేద నుండి జారే నీటిబొట్టులా ఉన్నాయి (15)
దేవుడు “భూగోళానికి పైన” నివసిస్తున్నాడు (22)
నక్షత్రాలన్నిటినీ పేరు పెట్టి పిలవడం (26)
దేవుడు ఎప్పటికీ సొమ్మసిల్లడు (28)
యెహోవా మీద ఆశపెట్టుకునేవాళ్లు కొత్త బలం పొందుతారు (29-31)

41 జయించే వ్యక్తి సూర్యోదయం వైపు నుండి వస్తాడు (1-7)
ఇశ్రాయేలు, దేవుని సేవకుడిగా ఎంచుకోబడ్డాడు (8-20)
“నా స్నేహితుడైన అబ్రాహాము” (8)
ఇతర దేవుళ్లను సవాలు చేయడం (21-29)

42 దేవుని సేవకుడు, ఆయన నియామకం (1-9)
‘నా పేరు యెహోవా’ (8)
యెహోవాను స్తుతించడానికి కొత్త పాట (10-17)
ఇశ్రాయేలు గుడ్డివాడు, చెవిటివాడు (18-25)

43 యెహోవా తన ప్రజల్ని తిరిగి సమకూరుస్తాడు (1-7)
న్యాయ విచారణలో దేవుళ్లు (8-13)
“మీరే నా సాక్షులు” (10, 12)
బబులోను నుండి విడుదల (14-21)
“మన మధ్య ఉన్న వివాదం గురించి మాట్లాడు కుందాం” (22-28)

44 దేవుడు ఎంచుకున్న ప్రజల మీద దీవెనలు (1-5)
యెహోవా తప్ప ఏ దేవుడూ లేడు (6-8)
మనుషులు చెక్కిన విగ్రహాలు వ్యర్థమైనవి (9-20)
యెహోవా ఇశ్రాయేలు విమోచకుడు (21-23)
కోరెషు ద్వారా పునరుద్ధరించడం (24-28)

45 బబులోనును జయించడానికి కోరెషును అభిషేకించడం (1-8)
బంకమట్టి కుమ్మరివాడితో వాదించకూడదు (9-13)
ఇతర జనాలు ఇశ్రాయేలును గుర్తిస్తాయి (14-17)
సృష్టి విషయంలో, సంగతుల్ని తెలియజేయ డంలో దేవుడు నమ్మదగినవాడు (18-25)
భూమి నివాస స్థలంగా చేయబడింది (18)

46 బబులోనీయుల విగ్రహాలకు, ఇశ్రాయేలు దేవునికి తేడా (1-13)
యెహోవా భవిష్యత్తును చెప్తాడు (10)
తూర్పు నుండి వేటపక్షి (11)

47 బబులోను కూలిపోవడం (1-15)
జ్యోతిష్యుల సంగతి బయటపెట్టడం (13-15)

48 ఇశ్రాయేలును గద్దించి, శుద్ధిచేయడం (1-11)
బబులోను మీద యెహోవా చర్య తీసుకోవడం (12-16ఎ)
దేవుని ఉపదేశం ప్రయోజనకరం (16బి-19)
"బబులోను నుండి బయటికి వెళ్లండి!" (20-22)

49 యెహోవా సేవకుడి నియామకం (1-12)
దేశాలకు వెలుగు (6)
ఇశ్రాయేలుకు ఓదార్పు (13-26)

50 ఇశ్రాయేలు పాపాల వల్ల సమస్యలు (1-3)
విధేయుడైన యెహోవా సేవకుడు (4-11)
శిష్యునికి ఉండేలాంటి నోరు, చెవి (4)

51 సీయోను మళ్లీ ఏదెను తోటలా అవ్వడం (1-8)
సీయోనును చేసిన శక్తిమంతుడి నుండి ఓదార్పు (9-16)
యెహోవా ఉగ్రతపాత్ర (17-23)

52 సీయోనూ! లే! (1-12)
మంచివార్త తెచ్చేవాళ్ల అందమైన పాదాలు (7)
సీయోను కావలివాళ్లు ఏకస్వరంతో కేకలు వేస్తారు (8)
యెహోవా పాత్రల్ని మోసేవాళ్లు పవిత్రంగా ఉండాలి (11)
యెహోవా సేవకుడు హెచ్చించబడతాడు (13-15)
వికారంగా మారిన రూపం (14)

53 యెహోవా సేవకుడి వేదన, మరణం, సమాధి చేయడం (1-12)
చీదరించబడడం, దూరం పెట్టడం (3)
రోగాల్ని, నొప్పుల్ని భరిస్తాడు (4)
"వధించడానికి గొర్రెను తీసుకొచ్చినట్టు ఆయన్ని తీసుకొచ్చారు" (7)
ఆయన అనేకమంది పాపాల్ని మోశాడు (12)

54 గొడ్రాలైన సీయోనుకు చాలామంది కుమారులు (1-17)
యెహోవా, సీయోనుకు భర్త (5)
సీయోను కుమారులకు యెహోవా బోధిస్తాడు (13)
సీయోనుకు వ్యతిరేకంగా ఉన్న ఆయుధాలు విఫలమౌతాయి (17)

55 ఉచితంగా తిని, తాగమని పిలుపు (1-5)
యెహోవా కోసం, నమ్మదగిన ఆయన మాట కోసం వెదకండి (6-13)
దేవుని మార్గాలు మనుషుల మార్గాల కన్నా ఉన్నతమైనవి (8, 9)
దేవుని మాట ఖచ్చితంగా నెరవేరుతుంది (10, 11)

56 పరదేశులకు, నపుంసకులకు దీవెనలు (1-8)
అందరూ ప్రార్థించే మందిరం (7)
కావలివాళ్లు గుడ్డివాళ్లు, మూగ కుక్కలు (9-12)

57 నీతిమంతుడు, విశ్వసనీయులు నశించిపోవడం (1, 2)
ఇశ్రాయేలు ఆధ్యాత్మిక వ్యభిచారం బట్టబయలౌతుంది (3-13)
దీనులకు ఓదార్పు (14-21)
దుష్టులు అల్లకల్లోలంగా ఉన్న సముద్రం లాంటివాళ్లు (20)
దుష్టులకు మనశ్శాంతి ఉండదు (21)

58 అసలైన ఉపవాసం, తప్పుడు ఉపవాసం (1-12)
విశ్రాంతి రోజును ఆచరించడంలో సంతోషించడం (13, 14)

59 పాపాల వల్ల ఇశ్రాయేలు దేవునికి దూరం కావడం (1-8)
పాపాలు ఒప్పుకోవడం (9-15ఎ)
పశ్చాత్తాపపడిన వాళ్ల తరఫున యెహోవా జోక్యం చేసుకుంటాడు (15బి-21)

60 సీయోను మీద యెహోవా మహిమ ప్రకాశిస్తుంది (1-22)
గూళ్లకు చేరుకుంటున్న పావురాల్లా (8)
రాగికి బదులు బంగారం (17)
అల్పుడు వెయ్యిమంది అవుతాడు (22)

61 మంచివార్త ప్రకటించడానికి అభిషేకించడం (1-11)
"యెహోవా అనుగ్రహ సంవత్సరం" (2)
"నీతి వృక్షాలు" (3)
పరదేశులు సహాయం చేస్తారు (5)
"యెహోవా యాజకులు" (6)

62 సీయోనుకు కొత్త పేరు (1-12)

63 జనాల మీద యెహోవా పగతీర్చుకోవడం (1-6)
గతంలో యెహోవా చూపించిన విశ్వసనీయ ప్రేమ (7-14)
పశ్చాత్తాపంతో చేసిన ప్రార్థన (15-19)

64 పశ్చాత్తాపంతో చేసిన ప్రార్థన కొనసాగింపు (1-12)
యెహోవా 'మా కుమ్మరి' (8)

65 విగ్రహాల్ని పూజించేవాళ్లకు వ్యతిరేకంగా యెహోవా తీర్పు (1-16)
అదృష్ట దేవత, విధి దేవుడు (11)
"నా సేవకులు భోజనం చేస్తారు" (13)
కొత్త ఆకాశం, కొత్త భూమి (17-25)
ఇళ్లు కట్టుకుంటారు; ద్రాక్షతోటలు నాటుకుంటారు (21)
ఎవ్వరూ వృథాగా ప్రయాసపడరు (23)

66 నిజమైన ఆరాధన, అబద్ధ ఆరాధన (1-6)
సీయోను తల్లి, ఆమె కుమారులు (7-17)
యెరూషలేములో ఆరాధించడానికి ప్రజల్ని సమకూర్చడం (18-24)

---

**1** ఉజ్జియా,[a] యోతాము,[b] ఆహాజు,[c]
హిజ్కియా[d] రాజులు యూదాను పరిపా
లించిన రోజుల్లో[e] యూదా గురించి, యెరూష
లేము గురించి ఆమోజు కుమారుడైన
యెషయా* చూసిన దర్శనం:[f]

2 ఆకాశమా, విను! భూమీ, ఆలకించు![g]
యెహోవా ఇలా అంటున్నాడు:
"నేను కుమారుల్ని పెంచి పెద్ద చేశాను,[h]
కానీ వాళ్లు నాకు ఎదురుతిరిగారు.[i]
3 ఎద్దుకు తన యజమాని తెలుసు,
గాడిదకు తన యజమాని మేత పెట్టే
చోటు తెలుసు;
కానీ ఇశ్రాయేలుకు నేను* తెలీదు,[j]
నా సొంత ప్రజలు అవగాహన లేకుండా
ప్రవర్తిస్తున్నారు."
4 పాపిష్ఠి జనమా, మీకు శ్రమ,[k]
మీ దోషం చాలా బరువుగా ఉంది,
మీరు దుష్ట సంతానం, నాశనకరమైన
పిల్లలు!
మీరు యెహోవాను విడిచిపెట్టేశారు;[l]
ఇశ్రాయేలు పవిత్ర దేవుణ్ణి
అవమానించారు;
ఆయన్ని విడిచి వెళ్లిపోయారు.
5 మీరు ఇంకా తిరుగుబాటు చేస్తూ ఉంటే,
ఈసారి మిమ్మల్ని ఎక్కడ కొట్టాలి?[a]
మీ తల అంతా రోగంతో నిండిపోయింది,
గుండె అంతటికీ వ్యాధి సోకింది.[b]
6 అరికాలి నుండి నడినెత్తి వరకు ఏదీ
ఆరోగ్యంగా లేదు.
ఎక్కడ చూసినా గాయాలు, దెబ్బలు,
పచ్చిపుండ్లే.
ఎవరూ వాటికి చికిత్స చేయలేదు,*
కట్టు కట్టలేదు, నూనె రాయలేదు.[c]
7 మీ దేశం నిర్మానుష్యం అయింది.
మీ నగరాలు అగ్నితో కాల్చేయబడ్డాయి.
పరదేశులు మీ కళ్లముందే మీ దేశాన్ని
మింగేస్తున్నారు.[d]
అది పరదేశులు నాశనం చేసిన
పనికిరాని భూమిలా తయారైంది.[e]
8 సీయోను కూతురు ద్రాక్షతోటలోని
మంచెలా,*
దోసకాయ పొలంలోని గుడిసెలా,
ముట్టడి వేయబడిన నగరంలా వదిలేయ
బడింది.[f]
9 సైన్యాలకు అధిపతైన యెహోవా
మనలో కొంతమందిని మిగల్చకపోయి
ఉంటే,

**1వ అధ్యా.**
a 2ది 26:22; యెష 6:1
b 2ది 27:1, 2
c 2ది 28:1
d 2ది 29:1, 2; 2ది 32:20
e మత్త 1:9
f 2ది 32:32
g కీర్త 50:4
h ద్వితీ 1:31
i ద్వితీ 4:25, 26; యెహె 20:8
j హోషే 4:6
k దాని 9:11
l ద్వితీ 31:16; యిర్మీ 2:5

**2వ వరుస**
a యిర్మీ 5:3
b నెహె 9:34, 35; దాని 9:8
c లూకా 10:34
d ద్వితీ 28:33, 63
e 2రా 18:11
f 2రా 18:13, 14; యెష 8:7, 8

---

1:1 *"యెహోవా ఇచ్చే రక్షణ" అని అర్థం. 1:3 *లేదా "దాని యజమాని."

1:6 *అక్ష., "వాటిని పిండలేదు." 1:8 *లేదా "పర్ణశాలలా; పాకలా."

మనం అచ్చం సొదొమలా అవ్వాల్సిన
వాళ్లం,
గొమొర్రాలా ఉండేవాళ్లం.[a]
10 సొదొమ[b] నియంతలారా,* యెహోవా
చెప్పే మాట వినండి,
గొమొర్రా ప్రజలారా,[c] మన దేవుని
ధర్మశాస్త్రాన్ని# ఆలకించండి.
11 "మీరు అర్పించే బలులన్నీ
నాకెందుకు?"[d] అని యెహోవా
అంటున్నాడు.
"మీ దహనబలి పొట్టేళ్ల[e] మీద, బాగా
మేపిన జంతువుల కొవ్వు[f] మీద నాకు
విరక్తి కలిగింది;
కోడెదూడల[g] రక్తం,[h] గొర్రెపిల్లల రక్తం,
మేకల[i] రక్తం నన్ను సంతోషపెట్టవు.
12 నా సన్నిధిలో కనిపించడానికి[j] రమ్మని,
ఇలా నా ఆలయ ప్రాంగణాల్ని తొక్కమని
మిమ్మల్ని ఎవరు అడిగారు?[k]
13 పనికిరాని ధాన్యార్పణల్ని తేవడం
ఇక ఆపేయండి.
మీ ధూపం నాకు అసహ్యం.[l]
మీరు అమావాస్య రోజుల్ని,[m]
విశ్రాంతి రోజుల్ని*[n] ఆచరిస్తారు;
సమావేశాల కోసం చాటింపు[o]
వేస్తారు.
మీరు ఒకవైపు ప్రత్యేక సమావేశం
ఏర్పాటు చేస్తూనే మరోవైపు ఇంద్రజాల
శక్తిని ఉపయోగించడం నేను
సహించలేను.[p]
14 మీ అమావాస్య రోజులు, పండుగలు
అంటే నాకు అసహ్యం.
అవి నాకు భారంగా తయారయ్యాయి;
వాటిని మోసీ మోసీ నేను
అలసిపోయాను.
15 మీరు ప్రార్థించడానికి చేతులు
చాపినప్పుడు,
నేను నా కళ్లను పక్కకు తిప్పుకుంటాను.[q]
మీరు ఎన్నో ప్రార్థనలు చేస్తున్నా,[a]
నేను వినట్లేదు;[b]
మీ చేతుల నిండా రక్తమే.[c]
16 మిమ్మల్ని మీరు కడుక్కొని శుభ్రం
చేసుకోండి;
మీ దుష్ట పనుల్ని నా కళ్లముందు నుండి
తీసేయండి;
చెడు చేయడం మానండి.[d]
17 మంచి చేయడం నేర్చుకోండి, న్యాయం
జరిగించండి,[e]
అణచివేసే వాళ్లను సరిదిద్దండి,
తండ్రిలేని పిల్లల* హక్కుల్ని కాపాడండి,
విధవరాళ్ల పక్షాన వాదించండి."[f]
18 "రండి, మన మధ్య ఉన్న వివాదాన్ని
పరిష్కరించుకుందాం" అని యెహోవా
అంటున్నాడు.[g]
"మీ పాపాలు రక్తంలా ఎర్రగా ఉన్నా,
మంచు అంత తెల్లగా అవుతాయి;[h]
అవి ముదురు ఎరుపు రంగులో ఉన్నా,
ఉన్ని అంత తెల్లగా అవుతాయి.
19 మీరు వినడానికి సిద్ధంగా ఉంటే,
దేశంలోని మంచివాటిని తింటారు.[i]
20 కానీ మీరు ఒప్పుకోకుండా
తిరుగుబాటు చేస్తే,
ఖడ్గం మిమ్మల్ని హతం చేస్తుంది;[j]
ఎందుకంటే ఈ మాట యెహోవా
నోటి నుండి వచ్చింది."
21 నమ్మకమైన నగరం[k] ఎలా వేశ్య
అయిందో చూడండి!
ఒకప్పుడు ఆమె న్యాయంతో నిండి
ఉండేది;[l]
నీతి ఆమెలో నివసించేది;[m]
కానీ ఇప్పుడు హంతకులు
నివసిస్తున్నారు.[n]
22 నీ వెండి మష్టులా తయారైంది,[o]
నీ మద్యం* నీళ్లు కలిసి
పలుచబడింది.

1:10 *లేదా "పాలకులారా." #లేదా "ఉపదేశాన్ని." 1:13 *లేదా "సబ్బాతు రోజుల్ని."
1:17 *లేదా "అనాథల." 1:22 *లేదా "గోధుమలతో తయారైన మద్యం."

**1వ అధ్యా.**
a ఆది 19:24, 25; ద్వితీ 29:22, 23; రోమా 9:29
b ఆది 13:13; యెష 3:8, 9
c యూదా 7
d 1స 15:22; హోషే 6:6; మీకా 6:7
e నిర్గ 29:38
f లేవీ 3:14-16
g లేవీ 4:18, 21
h లేవీ 17:11
i లేవీ 16:5
j ద్వితీ 16:16
k ప్రస 5:1; మలా 1:8
l యెహె 8:11, 12
m సం 28:11
n నిర్గ 31:13
o లేవీ 23:2
p లేవీ 19:26
q సామె 15:29

**2వ వరుస**
a మత్త 6:7
b సామె 28:9; యెష 59:2
c మీకా 3:2-4
d యెష 55:7
e మీకా 6:8
f ద్వితీ 10:18
g యాకో 4:8
h యెష 44:22; మీకా 7:19
i ద్వితీ 28:1, 2
j లేవీ 26:33
k కీర్త 48:2
l 2స 8:15; 1రా 3:28
m 2ది 19:9, 10
n మీకా 3:1-3; లూకా 13:34
o యెహె 22:18

23 నీ అధిపతులు మొండివాళ్లు, దొంగలకు
జతగాళ్లు.[a]
లంచం అంటే వాళ్లకు మహా ఇష్టం,
వాళ్లు బహుమతుల వెనక పరుగులు
తీస్తారు.[b]
తండ్రిలేని పిల్లలకు* వాళ్లు న్యాయం
చేయరు,
విధవరాలి వ్యాజ్యం వాళ్లదాకా వెళ్లనే
వెళ్లదు.[c]
24 కాబట్టి నిజమైన ప్రభువూ సైన్యాలకు
అధిపతీ
ఇశ్రాయేలు శక్తిమంతుడూ అయిన
యెహోవా ఇలా చెప్తున్నాడు:
"ఇదిగో! నేను నా విరోధుల అడ్డు తొల
గించుకుంటాను,
నా శత్రువుల మీద ప్రతీకారం తీర్చు
కుంటాను.[d]
25 నా చేతిని నీకు వ్యతిరేకంగా
తిప్పుతాను,
సబ్బుతో కడిగినట్టు నీ మష్టును
కడిగేస్తాను,*
నీ మలినాలన్నీ తీసేస్తాను.[e]
26 మొదట్లోలాగే నీకు మళ్లీ న్యాయ
మూర్తుల్ని ఇస్తాను,
అప్పటిలాగే నీకు సలహాదారుల్ని
ఇస్తాను.[f]
ఆ తర్వాత నువ్వు నీతిగల నగరం అని,
నమ్మకమైన పట్టణం అని
పిలవబడతావు.[g]
27 సీయోను న్యాయం వల్ల విడిపించ
బడుతుంది,[h]
తిరిగొచ్చే ఆమె ప్రజలు నీతి వల్ల విడిపిం
చబడతారు.
28 తిరుగుబాటుదారులు, పాపులు కలిసి
నాశనమౌతారు,[i]
యెహోవాను విడిచిపెట్టే వాళ్లు అంత
మౌతారు.[j]

1:23 *లేదా "అనాథలకు." 1:25 *లేదా "కరిగిం
చేస్తాను."

**1వ అధ్యా.**
a మీకా 3:9-11
b నిర్గ 23:8
c నిర్గ 22:22
యిర్మీ 5:28
d యెహె 5:13
e యిర్మీ 6:29, 30
యిర్మీ 9:7
మలా 3:3
f సం 12:3
1స 12:1, 3
యెష 32:1
యెహె 34:23
g యెష 62:1
h యిర్మీ 31:11
i యెహె 20:38
j 1రా 9:6, 7

**2వ వరుస**
a యెహె 6:13
b యెష 65:3
యెష 66:17
c యిర్మీ 17:5, 6

**2వ అధ్యా.**
d యెష 1:1
e జెక 8:3
f కీర్త 72:1, 8
కీర్త 86:9
మీకా 4:1-3
హగ్గ 2:7
అపో 10:34, 35
g జెక 8:23
h యెష 54:13
i యెష 51:4

29 నువ్వు ఆశించిన మహావృక్షాల్ని[a] బట్టి
ప్రజలు సిగ్గుపడతారు,
నువ్వు ఎంచుకున్న తోటల్ని*[b] బట్టి
నువ్వు అవమానాలపాలు అవుతావు.
30 నువ్వు ఆకులు వాడిపోతున్న చెట్టులా,[c]
నీళ్లులేని తోటలా తయారౌతావు.
31 బలవంతుడు నారపీచు* అవుతాడు,
అతని పని నిప్పురవ్వ అవుతుంది.
అతనూ అతని పనీ మంటల్లో
కాలిపోతాయి,
ఆ మంటల్ని ఆర్పేవాళ్లు ఎవరూ
ఉండరు."

2 ఆమోజు కుమారుడైన యెషయా యూదా
గురించి, యెరూషలేము గురించి దర్శ
నంలో చూసిన విషయాలు:[d]
2 ఆ రోజుల చివర్లో*
యెహోవా మందిర పర్వతం
పర్వత శిఖరాల పైన దృఢంగా స్థాపించ
బడుతుంది,[e]
కొండల కన్నా ఎత్తుగా ఎత్తబడుతుంది,
అన్నిదేశాల వాళ్లు ప్రవాహంలా అక్కడికి
వస్తారు.[f]
3 దేశదేశాల ప్రజలు వచ్చి ఇలా
చెప్పుకుంటారు:
"రండి, మనం యెహోవా పర్వతం
మీదికి,
యాకోబు దేవుని మందిరానికి వెళ్దాం,[g]
ఆయన తన మార్గాల గురించి మనకు
నేర్పిస్తాడు,
మనం ఆయన త్రోవల్లో నడుద్దాం."[h]
ఎందుకంటే, సీయోను నుండి
ధర్మశాస్త్రం,*
యెరూషలేము నుండి యెహోవా వాక్యం
బయల్దేరతాయి.[i]
4 దేశాల మధ్య ఆయన న్యాయం
తీరుస్తాడు,

1:29 *విగ్రహపూజకు సంబంధించిన వృక్షాలు,
తోటలు అని తెలుస్తోంది. 1:31 *మండే గుణం ఉన్న
దారం లాంటి పోగు. 2:2 *లేదా "చివరి రోజుల్లో."
2:3 *లేదా "ఉపదేశం."

దేశదేశాల ప్రజలకు సంబంధించిన
విషయాల్ని చక్కదిద్దుతాడు.*
వాళ్లు తమ ఖడ్గాల్ని నాగటి నక్కులుగా,
తమ ఈటెల్ని మచ్చుకత్తులుగా# సాగ
గొడతారు.[a]
దేశం మీదికి దేశం ఖడ్గం ఎత్తదు,
వాళ్లిక యుద్ధం చేయడం నేర్చుకోరు.[b]
5 యాకోబు ఇంటివాళ్లారా, రండి,
మనం యెహోవా వెలుగులో నడుద్దాం.[c]
6 దేవా, నీ ప్రజలైన యాకోబు ఇంటి
వాళ్లను నువ్వు వదిలేశావు,[d]
ఎందుకంటే వాళ్ల దేశం తూర్పుకు సంబం
ధించిన ఆచారాలతో నిండిపోయింది;
ఫిలిష్తీయుల్లా వాళ్లు ఇంద్రజాలాన్ని
చేస్తున్నారు,[e]
వాళ్ల దేశం పరదేశుల పిల్లలతో
నిండిపోయింది.
7 వాళ్ల దేశం వెండిబంగారాలతో
నిండిపోయింది,
వాళ్ల సంపదలకు అంతు లేదు.
వాళ్ల దేశం గుర్రాలతో నిండిపోయింది,
వాళ్ల రథాల సంఖ్యకు పరిమితి లేదు.[f]
8 వాళ్ల దేశం వ్యర్థమైన దేవుళ్లతో
నిండిపోయింది.[g]
వాళ్లు తమ సొంత చేతులతో చేసిన
వాటికి,
తమ వేళ్లతో మలిచిన వాటికి వంగి
నమస్కారం చేస్తారు.
9 కాబట్టి మనిషి తగ్గించబడతాడు, అవమా
నాలపాలు అవుతాడు,
నువ్వు వాళ్లను మన్నించలేవు.
10 యెహోవా భీకర ప్రత్యక్షతను బట్టి,
ఆయన మహిమాన్విత వైభవాన్ని బట్టి
మీరంతా బండ సందుల్లోకి దూరండి,
మట్టిలో దాక్కోండి.[h]
11 గర్విష్ఠుల తలలు వంచబడతాయి,
మనుషుల అహంకారం అణచివేయ
బడుతుంది.

2:4 *లేదా "సరిదిద్దుతాడు." #అంటే, మొక్కల్ని కత్తిరించే కత్తెరలు.

**2వ అధ్యా.**
a కీర్త 46:9
b కీర్త 72:7 యెష 60:18 మత్త 26:52
c యెష 60:19, 20
d ద్వితీ 31:16, 17
e ద్వితీ 18:10
f ద్వితీ 17:15, 16
g 2ది 28:1, 2 2ది 33:1, 7
h నిర్గ 20:18

**2వ వరుస**
a జెఫ 1:4, 7
b యెష 66:16
c 1రా 10:22 యెహె 27:25
d యెష 27:9
e యెష 2:10 2థె 1:9
f ప్రక 6:15
g యెష 30:22 యెష 31:7

ఆ రోజు యెహోవా మాత్రమే హెచ్చించ
బడతాడు.
12 ఎందుకంటే అది సైన్యాలకు అధిపతైన
యెహోవాకు చెందిన రోజు.[a]
అది గర్విష్ఠులందరి మీదికి, అహంకారు
లందరి మీదికి,
గొప్పవాళ్లయినా సామాన్యులైనా ప్రతీ
ఒక్కరి మీదికి వస్తుంది.[b]
13 లెబానోనులో ఉన్న ఎత్తైన, గొప్పగొప్ప
దేవదారు చెట్లన్నిటి మీదికి,
బాషానులో ఉన్న సింధూర వృక్షాలన్నిటి
మీదికి,
14 గొప్పగొప్ప పర్వతాలన్నిటి మీదికి,
ఎత్తైన కొండలన్నిటి మీదికి,
15 ఎత్తైన ప్రతీ బురుజు మీదికి, బలమైన
ప్రతీ ప్రాకారం మీదికి,
16 తర్షీషు ఓడలన్నిటి[c] మీదికి,
అందమైన పడవలన్నిటి మీదికి
అది వస్తుంది.
17 మనిషి గర్వం అణచబడుతుంది,
మనుషుల అహంకారం తగ్గించ
బడుతుంది.
ఆ రోజు యెహోవా మాత్రమే హెచ్చించ
బడతాడు.
18 వ్యర్థమైన దేవుళ్లు ఇక ఎక్కడా
కనిపించరు.[d]
19 భూమిని భయంతో వణికిపోయేలా
చేయడానికి యెహోవా లేచినప్పుడు,
ఆయన భీకర ప్రత్యక్షతను బట్టి,
ఆయన మహిమాన్విత వైభవాన్ని బట్టి[e]
ప్రజలు బండ గుహల్లోకి,
నేల బొరియల్లోకి దూరతారు.[f]
20 ఆ రోజు మనుషులు వెండిబంగారాలతో
చేసిన తమ వ్యర్థమైన దేవుళ్లను,
తాము వంగి నమస్కరించడానికి
చేసుకున్న దేవుళ్లను తీసుకొని,
చుంచెలుకల* ముందు, గబ్బిలాల
ముందు పారేస్తారు.[g]

2:20 *తిండిబోతు చిన్న క్షీరదాలు.

21 భూమిని భయంతో వణికిపోయేలా
చేయడానికి యెహోవా లేచినప్పుడు,
ఆయన భీకర ప్రత్యక్షతను బట్టి,
ఆయన మహిమాన్విత వైభవాన్ని బట్టి
బండ సందుల్లోకి, కొండ గుహల్లోకి
దూరడం కోసం
వాళ్లు అలా పారేస్తారు.
22 మీ మంచి కోసం చెప్తున్నాను,
మనిషి మీద నమ్మకం పెట్టుకోవడం
మానేయండి,
అతను కేవలం తన ముక్కురంధ్రాల్లో
ఉన్న ఊపిరితో సమానం.*
అతన్ని ఎందుకు లెక్కలోకి తీసుకోవాలి?

3 ఇదిగో! నిజమైన ప్రభువూ సైన్యాలకు
అధిపతీ అయిన యెహోవా
యెరూషలేము నుండి, యూదా నుండి
ప్రతీ విధమైన ఆధారాన్ని, సరఫరాను
తీసేస్తున్నాడు;
అంటే ఆహారాన్ని, నీళ్లను,[a]
2 బలవంతుణ్ణి, యోధుణ్ణి,
న్యాయమూర్తిని, ప్రవక్తను;[b] సోదె చెప్పే
వాణ్ణి, పెద్దను,
3 50 మంది మీద ఉన్న ప్రధానుణ్ణి,[c]
ఉన్నతాధికారిని, సలహాదారుణ్ణి,
ఇంద్రజాలంలో ఆరితేరినవాణ్ణి, నైపుణ్యం
గల మాంత్రికుణ్ణి*[d] తీసేస్తున్నాడు.
4 నేను బాలల్ని వాళ్లకు అధికారులుగా
చేస్తాను,
నిలకడలేనివాడు వాళ్లను పరిపాలిస్తాడు.
5 ప్రజలు ఒకరినొకరు అణచివేసు
కుంటారు,
ప్రతీ వ్యక్తి తన తోటివాణ్ణి
అణచివేస్తాడు.[e]
బాలుడు వృద్ధుడి మీదికి లేస్తాడు,
నీచుడు గౌరవనీయుణ్ణి తిరస్కరిస్తాడు.[f]
6 ప్రతీ వ్యక్తి తన తండ్రి ఇంట్లో తన
సహోదరుణ్ణి పట్టుకొని,
“నీ దగ్గర అంగీ ఉంది కాబట్టి నువ్వు
మాకు అధిపతిగా ఉండు.
ఈ శిథిలాల కుప్ప మీద అధికారం
చెలాయించు” అంటాడు.
7 కానీ ఆ రోజున అతను ఒప్పుకోకుండా,
“నేను మీ గాయాలకు కట్టుకట్టేవాడిగా*
ఉండను;
నా ఇంట్లో ఆహారం గానీ, బట్టలు
గానీ లేవు.
నన్ను ప్రజలకు అధిపతిగా చేయొద్దు”
అంటాడు.
8 ఎందుకంటే యెరూషలేము తడబడింది,
యూదా పడిపోయింది,
వాళ్ల మాటలు, పనులు యెహోవాకు
వ్యతిరేకంగా ఉన్నందువల్ల అలా
జరిగింది;
ఆయన మహిమాన్విత సన్నిధి* ముందు
వాళ్లు తిరుగుబాటు చేస్తున్నారు.[a]
9 వాళ్ల ముఖకవళికలు వాళ్లమీద సాక్ష్యం
చెప్తున్నాయి,
వాళ్లు సొదొమలా తమ పాపాన్ని
చాటుకుంటున్నారు;[b]
దాన్ని దాచడానికి ప్రయత్నించడం లేదు.
వాళ్లకు శ్రమ! ఎందుకంటే వాళ్లు తమ
మీదికి తామే విపత్తును తెచ్చు
కుంటున్నారు.
10 నీతిమంతులకు మంచి జరుగుతుందని
చెప్పండి;
వాళ్లు తమ పనులకు ప్రతిఫలం
పొందుతారు.[c]
11 దుష్టుడికి శ్రమ!
అతని మీదికి విపత్తు వస్తుంది,
అతను ఇతరులకు చేసినట్టే వాళ్లు
అతనికి చేస్తారు!
12 నా ప్రజల విషయానికొస్తే,
వాళ్లతో పనులు చేయించేవాళ్లు కఠినులు,
స్త్రీలు వాళ్లను పరిపాలిస్తున్నారు.

3వ అధ్యా.
a లేవీ 26:26
ద్వితీ 28:49, 51
యిర్మీ 37:21
యెహె 4:16
b యెహె 13:9
c నిర్గ 18:21
d ద్వితీ 18:10, 12
యెష 8:19
e యిర్మీ 9:4, 5
మీకా 3:2, 3
f లేవీ 19:32

2వ వరుస
a 2ది 33:1, 6
యెహె 9:9
b ఆది 18:20
యెష 1:10
యూదా 7
c ప్రస 8:12
జెఫ 2:3

2:22 *లేదా “అతని ఊపిరి అతని ముక్కురంధ్రాల్లో ఉంటుంది.” 3:3 *లేదా “పాములోడిని.”

3:7 *లేదా “మిమ్మల్ని బాగుచేసేవాడిగా.” 3:8 *లేదా “కళ్ల.”

నా ప్రజలారా, మీ నాయకులు మిమ్మల్ని
దారితప్పి తిరిగేలా చేస్తున్నారు,
వాళ్లు మీ త్రోవల్ని తారుమారు
చేస్తున్నారు.[a]
13 తన వ్యాజ్యాన్ని వినిపించడానికి
యెహోవా నిలబడ్డాడు;
జనాల మీద తీర్పు ప్రకటించడానికి
ఆయన లేచి నిలబడుతున్నాడు.
14 తన ప్రజల పెద్దలకు, అధికారులకు
యెహోవా తీర్పు ప్రకటించ
బోతున్నాడు.
"మీరు ద్రాక్షతోటను కాల్చేశారు,
పేదవాళ్ల దగ్గర మీరు దొంగిలించింది
మీ ఇళ్లలోనే ఉంది.[b]
15 నా ప్రజల్ని నలగ్గొట్టడానికి,
పేదవాళ్ల ముఖాల్ని నేలకేసి రుద్దడానికి
మీకెంత ధైర్యం?"[c] అని సర్వోన్నత
ప్రభువూ సైన్యాలకు అధిపతీ అయిన
యెహోవా అంటున్నాడు.
16 యెహోవా ఇలా అంటున్నాడు: "సీయోను
కూతుళ్లు గర్విష్ఠులు,
వాళ్లు తమ తలలు పైకెత్తి,*
ఓర చూపులు చూస్తూ, తమ కాళ్ల
గజ్జెలు మోగిస్తూ
వయ్యారంగా నడుస్తూ ఉన్నారు కాబట్టి
17 యెహోవా సీయోను కూతుళ్ల తలల్ని
పక్కులతో మొత్తుతాడు,
యెహోవా వాళ్ల నుదుటిని బోడి
చేస్తాడు.[d]
18 ఆ రోజు యెహోవా వాళ్ల అలంకారాన్ని
తీసేస్తాడు;
వాళ్ల కడియాల్ని, బాసికాల్ని,
చంద్రవంకల్ని,[e]
19 చెవిపోగుల్ని,* గాజుల్ని, మేలి
ముసుగుల్ని,
20 అలంకార కిరీటాల్ని, పట్టీల్ని,
ఒడ్డాణాల్ని,*
అత్తరు బుడ్డీల్ని, తాయెత్తుల్ని,
21 ఉంగరాల్ని, ముక్కుపోగుల్ని,
22 ఉత్సవ వస్త్రాల్ని, ఉత్తరీయాల్ని,*
శాలువల్ని, డబ్బు సంచుల్ని,
23 చేతి అద్దాల్ని,[a] నారవస్త్రాల్ని,*
తలపాగాల్ని, మేలిముసుగుల్ని
తీసేస్తాడు.
24 వాళ్ల ఒంటి నుండి సాంబ్రాణి తైలం[b]
సువాసనకు బదులు దుర్వాసన
వస్తుంది;
వాళ్లు దట్టీకి బదులు తాడు
కట్టుకుంటారు;
అల్లిక జడలు పోయి బోడి తల
వస్తుంది;[c]
ఖరీదైన వస్త్రానికి బదులు గోనెపట్ట
వేసుకుంటారు;[d]
అందానికి బదులు వాత
ఉంటుంది.
25 నీ పురుషులు ఖడ్గానికి బలౌతారు,
నీ యోధులు యుద్ధంలో చనిపోతారు.[e]
26 సీయోను ప్రవేశ ద్వారాలు దుఃఖిస్తాయి,
విలపిస్తాయి;[f]
ఆమె అన్నీ పోగొట్టుకొని నేలమీద
కూర్చుంటుంది."[g]

4 ఆ రోజు ఏడుగురు స్త్రీలు ఒక్క పురుషుణ్ణి
పట్టుకొని,[h]
"మేము మా ఆహారమే తింటాం,
మా సొంత బట్టలే వేసుకుంటాం;
మా అవమానాన్ని* తీసేసుకోవడానికి[i]
మమ్మల్ని నీ పేరుతో పిలవబడనివ్వు
చాలు" అని అంటారు.
2 ఆ రోజు యెహోవా మొలిపించేవాటి
వైభవం, మహిమ గొప్పగా ఉంటుంది; దేశం
లోని పంట, ప్రాణాలతో తప్పించుకున్న
ఇశ్రాయేలు ప్రజలకు గర్వకారణంగా, అలం
కారంగా ఉంటుంది.[j] 3 సీయోనులో శేషించిన
వాళ్లు, యెరూషలేములో మిగిలినవాళ్లు, అంటే

3:16 *అక్ష., "మెడ (గొంతు) చాచి." 3:19 *లేదా "లోలాకుల్ని." 3:20 *లేదా "దట్టీల్ని."

3:22 *లేదా "పైవస్త్రాల్ని." 3:23 *లేదా "లోదుస్తుల్ని." 4:1 *అంటే, పెళ్లి కాలేదనే, పిల్లలు లేరనే అవమానం.

3వ అధ్యా.
a యిర్మీ 5:31 హబ 1:4
b యెష 1:23 యిర్మీ 5:26-28 మీకా 2:1, 2 మీకా 6:10
c మీకా 3:2, 3
d యెష 3:24
e న్యా 8:26

2వ వరుస
a నిర్గ 38:8
b ఎస్తే 2:12
c మీకా 1:16
d విలా 2:10
e విలా 2:21
f విలా 1:4
g విలా 2:10

4వ అధ్యా.
h యెష 3:25
i ఆది 30:22, 23 లూకా 1:24, 25
j యెష 30:23 యోవే 3:18 జెక 9:17

యెరూషలేములో జీవించేలా పేర్లు రాయబడిన
వాళ్లందరు[a] పవిత్రులని పిలవబడతారు.
4 యెహోవా యెరూషలేము మీద తన ఉగ్ర
తను చూపించి,[b] ఆమెకు తీర్పు తీర్చి, సీయోను
కూతుళ్ల మలినాన్ని* కడిగేసినప్పుడు,[c] యెరూ
షలేములో నుండి రక్తపాతాన్ని తీసేసినప్పుడు,
5 యెహోవా సీయోను పర్వతమంతటి మీద,
ఆమె సమావేశ ప్రాంతమంతటి మీద పగలు
మేఘాన్ని, పొగను, రాత్రి తేజోవంతంగా మండే
అగ్నిని కలగజేస్తాడు.[d] మహిమగల దేశమం
తటి మీద సంరక్షించే కప్పు ఉంటుంది.
6 పగలు ఎండకు నీడగా,[e] గాలివానలు వచ్చి
నప్పుడు ఆశ్రయంగా[f] ఒక పందిరి ఉంటుంది.

5 నా ప్రియుడి కోసం నేనొక పాట
పాడతాను,
నా ప్రియుడి గురించి, అతని
ద్రాక్షతోట[g] గురించి ఒక పాట
పాడతాను.
ఫలవంతమైన కొండ ప్రాంతంలో
నా ప్రియుడికి ఒక ద్రాక్షతోట ఉండేది.
2 అతను నేలను తవ్వి రాళ్లను తీసి
పారేశాడు.
శ్రేష్ఠమైన ఎర్ర ద్రాక్షతీగల్ని అందులో
నాటాడు,
దాని మధ్యలో ఒక బురుజు కట్టాడు,
ద్రాక్షతొట్టి తొలిచాడు.[h]
తర్వాత అతను ద్రాక్షకాయలు కాస్తాయని
ఎదురుచూస్తూ ఉన్నాడు,
కానీ అది పనికిరాని ద్రాక్షల్ని మాత్రమే
కాసింది.[i]
3 "యెరూషలేము నివాసులారా, యూదా
ప్రజలారా,
దయచేసి ఇప్పుడు నాకు,
నా ద్రాక్షతోటకు మధ్య న్యాయం
తీర్చండి.[j]
4 ఇప్పటివరకు నేను నా ద్రాక్షతోటకు
చేయనిది,
ఇంకా చేయాల్సింది ఏదైనా ఉందా?[k]
మరైతే, నేను ద్రాక్షల కోసం ఎదురుచూసి
నప్పుడు
అది అడవి ద్రాక్షల్ని మాత్రమే ఎందుకు
కాసింది?
5 ఇప్పుడు నేను నా ద్రాక్షతోటకు
ఏం చేస్తానో
దయచేసి మీకు చెప్పనివ్వండి:
నేను దాని కంచెను తీసేస్తాను,
అది కాల్చేయబడుతుంది.[a]
నేను దాని రాతిగోడను కూలగొడతాను,
అది తొక్కబడుతుంది.
6 నేను దాన్ని పాడుబడ్డ భూమిగా
చేస్తాను;[b]
దాని కొమ్మల్ని ఎవరూ కత్తిరించరు,
పారతో దాన్ని తవ్వరు.
ముళ్లపొదలు, కలుపు మొక్కలు
అందులో ఏపుగా పెరుగుతాయి.[c]
దానిమీద వర్షం కురిపించొద్దని నేను
మేఘాలకు ఆజ్ఞాపిస్తాను.[d]
7 ఇశ్రాయేలు ఇంటివాళ్లే సైన్యాలకు
అధిపతైన యెహోవా ద్రాక్షతోట;[e]
యూదా ప్రజలు ఆయనకు బాగా నచ్చిన
మొక్కలు.
ఆయన న్యాయం కోసం చూస్తూ
వచ్చాడు,[f]
కానీ అన్యాయమే కనిపించింది!
నీతి కోసం చూస్తూ వచ్చాడు,
కానీ రోదనే వినిపించింది!"[g]
8 దేశంలో మీరు మాత్రమే నివసించేలా,
స్థలం అనేదే మిగలకుండా పోయేవరకు
ఒక ఇంటి తర్వాత ఇంకో ఇంటిని
ఆక్రమిస్తూ
ఒక పొలానికి ఇంకో పొలాన్ని కలుపు
కుంటూ[h] పోతున్న మీకు శ్రమ![i]
9 సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా
ప్రమాణం చేయడం నేను విన్నాను:
గొప్పగా, అందంగా ఉన్న చాలా ఇళ్లు
పాడైపోతాయి;
వాటిని చూసి ప్రజలు జడుసుకుంటారు,
వాటిలో ఒక్కరు కూడా నివసించరు.[j]

4:4 *అక్ష., "మలాన్ని."

**4వ అధ్యా.**
a నిర్గ 32:32, 33
b యెహె 22:20-22
c యెహె 36:25
d నిర్గ 13:21
సం 9:15
జెక 2:4, 5
e కీర్త 121:5
f యెష 25:4

**5వ అధ్యా.**
g కీర్త 80:8
యెష 5:7
యిర్మీ 2:21
లూకా 20:9
h మత్త 21:33
మార్కు 12:1
i హోషే 10:1
j మీకా 6:2
k 2ది 36:15
యెహె 24:13

**2వ వరుస**
a లేవీ 26:31, 33
నెహె 2:3
కీర్త 79:1
b ద్వితీ 29:22, 23
యిర్మీ 25:11
యిర్మీ 45:4
c యెష 32:13
d ద్వితీ 11:16, 17
e కీర్త 80:8
యిర్మీ 12:10
f మీకా 6:8
g ద్వితీ 15:9
h 1రా 21:15, 16
i మీకా 2:1, 2
j 2ది 36:20, 21
యెష 27:10

10 పది ఎకరాల* ద్రాక్షతోట నుండి ఒక్క
బాత్ కొలత# ద్రాక్షారసమే వస్తుంది;
ఒక హోమర్ కొలత# విత్తనాలు నాటితే,
ఒక్క ఈఫా# ధాన్యమే పండుతుంది.[a]
11 మద్యం తాగాలని పొద్దున్నే లేచేవాళ్లకు
శ్రమ![b]
మత్తెక్కేలా చాలా రాత్రి వరకు మద్యం
తాగుతూ ఉండేవాళ్లకు శ్రమ!
12 వాళ్ల విందుల్లో వీణ,* తంతివాద్యం,
కంజీర,# పిల్లనగ్రోవి,△ ద్రాక్షారసం
ఉంటాయి;
కానీ వాళ్లు యెహోవా కార్యాల గురించి
ఆలోచించరు,
ఆయన చేతి పనుల్ని చూడరు.
13 కాబట్టి నా ప్రజలు చెరలోకి
వెళ్తారు,
ఎందుకంటే వాళ్లకు జ్ఞానం లేదు;[c]
వాళ్ల ఘనులు ఆకలితో బాధపడతారు,[d]
వాళ్ల ప్రజలందరు దాహంతో ఎండి
పోతారు.
14 కాబట్టి సమాధి* పెద్దదిగా తయారైంది
అది అపరిమితంగా నోరు తెరిచింది;[e]
దాని వైభవం,# దాని సమూహాలు, దాని
అల్లరి, అలాగే ఉత్సాహధ్వని
అందులోకి దిగిపోతాయి.
15 మనిషి అణచివేయబడతాడు,
అతను తగ్గించబడతాడు,
గర్విష్ఠుల తలలు వంచబడతాయి.
16 సైన్యాలకు అధిపతైన యెహోవా తన
తీర్పు* ద్వారా హెచ్చించబడతాడు;
సత్యదేవుడు, పవిత్రుడైన దేవుడు[f] నీతి[g]
ద్వారా తనను తాను పవిత్రపర్చు
కుంటాడు.

17 గొర్రెపిల్లలు తమ పచ్చికబయళ్లలో
మేసినట్టు అక్కడ మేస్తాయి;
బాగా మేపబడిన జంతువులు ఒకప్పుడు
మేసిన నిర్జన ప్రదేశాల్లో పరదేశులు
ఆహారం తింటారు.
18 మోసమనే తాళ్లతో తమ దోషాన్ని,
బండి తాళ్లతో తమ పాపాన్ని లాగేవాళ్లకు
శ్రమ;
19 వాళ్లు ఇలా అంటారు: "ఆయన్ని తన
పనిని వేగవంతం చేయనివ్వండి;
మనం చూడగలిగేలా అది త్వరగా
జరగాలి.
ఇశ్రాయేలు పవిత్ర దేవుని సంకల్పం*
నెరవేరాలి,
అప్పుడు మనం దాన్ని
తెలుసుకోవచ్చు!"[a]
20 మంచిని చెడు అని, చెడును మంచి అని
చెప్పేవాళ్లకు,[b]
వెలుగు స్థానంలో చీకటిని, చీకటి
స్థానంలో వెలుగును ఉంచేవాళ్లకు,
తీపి స్థానంలో చేదును, చేదు స్థానంలో
తీపిని పెట్టేవాళ్లకు శ్రమ!
21 తాము తెలివిగల వాళ్లమని,
బుద్ధిగల వాళ్లమని అనుకునేవాళ్లకు[c]
శ్రమ!
22 మద్యం తాగే విషయంలో వీరులుగా
ఉన్నవాళ్లకు,
మద్యపానీయాలు కలపడంలో నిపుణు
లైన వాళ్లకు[d] శ్రమ!
23 లంచం తీసుకొని దుష్టుణ్ణి విడిచిపెట్టే
వాళ్లకు,[e]
నీతిమంతులకు న్యాయం చేయని వాళ్లకు
శ్రమ![f]
24 అగ్ని కొయ్యకాలును* కాల్చేసినట్టు,
ఎండుగడ్డి మంటల్లో కాలిపోయినట్టు,
వాళ్ల వేరు కుళ్లిపోతుంది,
వాళ్ల పూలు ధూళిలా చెదిరిపోతాయి;

**5వ అధ్యా.**
a ద్వితీ 28:15, 17; యోవే 1:17
b లూకా 21:34; రోమా 13:13
c యెష 27:11; యిర్మీ 8:7; హోషే 4:6
d విలా 4:9
e ద్వితీ 28:63
f యెష 6:3; ప్రక 4:8
g ద్వితీ 32:4

**2వ వరుస**
a యిర్మీ 5:12; యిర్మీ 17:15; యెహె 12:22
b సామె 17:15; మలా 2:17
c సామె 3:7; రోమా 12:16
d సామె 23:20; సామె 31:4, 5
e ద్వితీ 16:19; యెష 1:23; మీకా 3:11
f 1రా 21:13; సామె 17:15

5:10 *అక్ష., "పది జతల." అంటే, పది జతల ఎద్దులు ఒక రోజులో దున్నేంత భూమి. #అనుబంధం B14 చూడండి. 5:12 *ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు. #అంటే, గిలకల తప్పెట. △అంటే, ఫ్లూటు. 5:14 *లేదా "షియోల్," అంటే మానవజాతి సాధారణ సమాధి. పదకోశం చూడండి. #లేదా "ప్రముఖులు." 5:16 *లేదా "న్యాయం."

5:19 *లేదా "నిర్ణయం; ఆలోచన." 5:24 *పంట కోసిన తర్వాత నేలమీద మిగిలే కాడల దుబ్బు.

ఎందుకంటే వాళ్లు సైన్యాలకు అధిపతైన
యెహోవా ధర్మశాస్త్రాన్ని* తిరస్క
రించారు,
ఇశ్రాయేలు పవిత్ర దేవుని మాటను
అగౌరవపర్చారు.[a]
25 అందుకే యెహోవా కోపం ఆయన
ప్రజల మీద రగులుకుంటుంది,
ఆయన తన చేతిని వాళ్లకు వ్యతిరేకంగా
చాపి వాళ్లను శిక్షిస్తాడు.[b]
పర్వతాలు కంపిస్తాయి,
వాళ్ల శవాలు వీధుల్లో పెంటలా పడి
ఉంటాయి.[c]
ఇంత జరిగినా ఆయన కోపం
చల్లారలేదు,
వాళ్లను శిక్షించడానికి ఆయన చెయ్యి
ఇంకా చాపబడే ఉంది.
26 దూర దేశాన్ని[d] పిలవడానికి ఆయన ఒక
ధ్వజాన్ని* నిలబెట్టాడు;
భూమి కొనల నుండి వాళ్లను
రప్పించడానికి ఆయన ఈల వేశాడు;[e]
ఇదిగో! వాళ్లు శరవేగంతో దూసు
కొస్తున్నారు.[f]
27 వాళ్లలో ఎవరూ అలసిపోలేదు, ఎవరూ
తడబడడం లేదు.
ఎవరూ మగతగా లేరు, ఎవరూ
నిద్రపోరు.
వాళ్ల నడుము చుట్టూ ఉన్న దట్టీ ఇంకా
బిగించే ఉంది,
వాళ్ల చెప్పుల తాళ్లు తెగిపోలేదు.
28 వాళ్ల బాణాలన్నీ వాడిగలవి,
వాళ్ల విల్లులన్నీ ఎక్కుపెట్టి ఉన్నాయి.
వాళ్ల గుర్రాల డెక్కలు చెకుముకి రాళ్లలా
ఉన్నాయి,
వాళ్ల చక్రాలు సుడిగాలిలా ఉన్నాయి.[g]
29 వాళ్ల గర్జన సింహగర్జనలా ఉంది;
వాళ్లు కొదమ సింహాల్లా గర్జిస్తారు.[h]
వాళ్లు గుర్రుమంటూ తమ వేటను
పట్టుకుంటారు,
దాన్ని లాక్కెళ్తున్నప్పుడు విడిపించేవాళ్లు
ఎవరూ ఉండరు.
30 ఆ రోజున సముద్రం ఘోషించినట్టు[a]
వాళ్లు దాన్ని చూసి గర్జిస్తారు.
ఎవరైనా దేశాన్ని చూసినప్పుడు దుఃఖం,
అంధకారం కనిపిస్తాయి;
మేఘాల వల్ల చివరికి వెలుగు కూడా
చీకటైపోయింది.[b]

6 ఉజ్జియా రాజు చనిపోయిన సంవత్స
రంలో,[c] యెహోవా ఒక ఉన్నతమైన గొప్ప
సింహాసనం మీద కూర్చొని ఉండడం నేను
చూశాను;[d] ఆయన చొక్కా అంచులతో ఆలయం
నిండిపోయింది. 2 ఆయనకు పైగా సెరాపులు
నిలబడి ఉన్నారు; వాళ్లలో ప్రతీ ఒక్కరికి ఆరు
రెక్కలు ఉన్నాయి. వాళ్లు రెండు రెక్కలతో తమ
ముఖాన్ని కప్పుకున్నారు, రెండు రెక్కలతో తమ
పాదాల్ని కప్పుకున్నారు, మిగతా రెండు రెక్క
లతో ఎగురుతారు.
3 వాళ్లు ఒకరితో ఒకరు, “సైన్యాలకు
అధిపతైన యెహోవా పవిత్రుడు,
పవిత్రుడు, పవిత్రుడు.[e]
భూమంతా ఆయన మహిమతో నిండి
పోయింది” అని బిగ్గరగా అంటూ
ఉన్నారు.
4 ఆ ధ్వనికి* గడపల కమ్ములు కదిలాయి,
మందిరం పొగతో నిండిపోయింది.[f]
5 అప్పుడు నేను ఇలా అన్నాను: “అయ్యో,
నాకు శ్రమ!
నేను చచ్చినవాడితో సమానం.
ఎందుకంటే, అపవిత్రమైన
పెదాలుగల నేను,
అపవిత్రమైన పెదాలుగల ప్రజల[g] మధ్య
నివసిస్తున్న నేను
రాజూ సైన్యాలకు అధిపతీ అయిన
యెహోవాను కళ్లారా చూశాను!”
6 అప్పుడు ఒక సెరాపు నా దగ్గరికి ఎగురు
కుంటూ వచ్చాడు, బలిపీఠం నుండి పట్టుకారుతో
తీసిన ఒక నిప్పుకణిక[h] అతని చేతిలో ఉంది.[i]

5:24 *లేదా “ఉపదేశాన్ని.” 5:26 *లేదా “ధ్వజ స్తంభాన్ని.”

6:4 *అక్ష., “పిలుస్తున్న వ్యక్తి స్వరానికి.”

5వ అధ్యా.
a ద్వితీ 31:20; 2రా 17:13, 14; నెహె 9:26; యెష 1:4
b ద్వితీ 31:16, 17; 2ది 36:15, 16; విలా 2:2
c యిర్మీ 16:4
d యిర్మీ 52:4
e ద్వితీ 28:49, 50; యిర్మీ 5:15
f యిర్మీ 4:13
g హబ 1:8
h యిర్మీ 50:17

2వ వరుస
a యిర్మీ 6:23
b యిర్మీ 4:23

6వ అధ్యా.
c 2ది 26:23
d 1రా 22:19; దాని 7:9
e నిర్గ 15:11; ప్రక 4:8
f ప్రక 15:8
g యెష 29:13
h యెహె 10:2
i ప్రక 8:5

7 అతను దానితో నా నోటిని ముట్టి ఇలా
అన్నాడు:
"ఇదిగో! ఇది నీ పెదాల్ని తాకింది.
కాబట్టి నీ దోషం పోయింది,
నీ పాపానికి ప్రాయశ్చిత్తం అయింది."
8 అప్పుడు యెహోవా స్వరం, "నేను ఎవర్ని
పంపాలి? మా కోసం[a] ఎవరు వెళ్తారు?" అని
అనడం నేను విన్నాను. దానికి నేను,
"నేనున్నాను! నన్ను పంపు!"[b] అన్నాను.
9 అప్పుడాయన ఇలా అన్నాడు: "వెళ్లి
ఈ ప్రజలతో ఇలా చెప్పు:
'మీరు మళ్లీమళ్లీ వింటారు,
కానీ మీకు అర్థంకాదు;
మీరు మళ్లీమళ్లీ చూస్తారు,
కానీ ఏమీ నేర్చుకోరు.'[c]
10 ఈ ప్రజలు తమ కళ్లతో చూసి,
చెవులతో విని,
హృదయంతో గ్రహించి,
మనసు మార్చుకొని స్వస్థత పొందకుండా
ఉండేలా[d]
వాళ్ల హృదయాల్ని మొద్దు
బారేలా చేయి,[e]
వాళ్ల చెవుల్ని మందంగా చేయి,[f]
వాళ్ల కళ్లను మూసేయి."*
11 అందుకు నేను, "యెహోవా, ఎంతకాలం
పాటు?" అని అడిగాను. దానికి ఆయన ఇలా
అన్నాడు:
"నివాసులు లేక నగరాలు పాడైపోయే
వరకు,
ఇళ్లలో ప్రజలు లేకుండాపోయే వరకు,
దేశం పాడై నిర్మానుష్యంగా తయారయ్యే
వరకు;[g]
12 యెహోవా మనుషుల్ని దూరంగా
తరిమేసే వరకు,[h]
దేశంలో చాలా ప్రాంతాలు నిర్మానుష్య
మయ్యే వరకు.
13 "అయితే దేశంలో పదోవంతు మంది
మిగిలివుంటారు, అది మళ్లీ కాల్చేయబడు
తుంది; వాళ్లు మహావృక్షంలా, సింధూర వృక్షంలా

6:10 *అక్ష., "అంటించు."

6వ అధ్యా.
a ఆది 1:26, యోహా 1:1, 2, యోహా 12:41
b కీర్త 110:3, మత్త 4:19, 20
c యిర్మీ 5:21, మత్త 13:14, లూకా 8:9, 10, అపొ 28:25, 26
d మత్త 13:15, అపొ 28:27
e యెహె 3:7
f యిర్మీ 6:10, యోహా 3:20
g 2ది 36:20, 21, యెష 3:26, యెష 24:1
h 2రా 25:11

2వ వరుస

7వ అధ్యా.
a 2రా 16:1, 2
b 2రా 15:37, 2ది 28:6
c 2రా 16:5
d యెష 8:18
e 2రా 18:17
f 2రా 15:30, యెష 8:6, 7
g 2రా 16:5

ఉంటారు; వాటిని నరికేసిన తర్వాత కూడా
మొద్దు మిగిలివుంటుంది; ఆ మొద్దుకు ఒక
పవిత్రమైన మొలక* వస్తుంది."#

7 ఉజ్జియా మనవడూ యోతాము కుమా
రుడూ అయిన ఆహాజు[a] యూదాను పరి
పాలిస్తున్న రోజుల్లో, సిరియా రాజైన రెజీను,
అలాగే ఇశ్రాయేలు రాజూ రెమల్యా కుమారుడూ
అయిన పెకహు[b] యెరూషలేము మీద యుద్ధా
నికి వచ్చారు. కానీ అతను* దాన్ని జయించలేక
పోయాడు.[c] 2 "సిరియా ఎఫ్రాయిముతో*
చేతులు కలిపింది" అని దావీదు ఇంటివాళ్లకు
కబురు అందింది.
దాంతో ఆహాజు, అతని ప్రజలు భయపడిపో
యారు. అడవిలోని చెట్లు గాలికి ఊగినట్టు వాళ్ల
గుండెలు వణికిపోయాయి.
3 అప్పుడు యెహోవా యెషయాకు ఇలా
చెప్పాడు: "దయచేసి నువ్వూ, నీ కుమారుడు
షెయార్యాషూబు*[d] వెళ్లి, చాకలివాడి పొలా
నికి వెళ్లే రహదారి పక్కనున్న పైకొలను
కాలువ[e] కొన దగ్గర ఆహాజును కలుసుకోండి.
4 నువ్వు అతనితో ఇలా చెప్పాలి: 'నువ్వు ప్రశాం
తంగా ఉండు. సిరియా రాజు రెజీను,
రెమల్యా కుమారుడు ఆరిపోవడానికి సిద్ధంగా
ఉన్న రెండు మండుతున్న మొద్దులు మాత్రమే.
వాళ్ల మండే కోపాన్ని చూసి భయపడకు,
నీ గుండె జారిపోనివ్వకు.[f] 5 సిరియా, ఎఫ్రా
యిము, రెమల్యా కుమారుడు కలిసి నీకు హాని
చేయడానికి కుట్రపన్నారు. వాళ్లు ఇలా అనుకు
న్నారు: 6 "మనం యూదా మీదికి వెళ్లి దాన్ని
చీల్చేసి,* దాన్ని స్వాధీనం చేసుకొని,# టాబె
యేలు కుమారుణ్ణి దానిమీద రాజుగా నియ
మిద్దాం."[g]
7 "'సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
చెప్తున్నాడు:

6:13 *లేదా "సంతానం." అక్ష., "విత్తనం." #అక్ష., "ఒక పవిత్రమైన విత్తనం దానికి మొద్దుగా ఉంటుంది." 7:1 *లేదా "వాళ్లు" అయ్యుంటుంది. 7:2 *అంటే, ఇశ్రాయేలుతో. 7:3 *"శేషం మాత్రమే తిరిగొస్తుంది" అని అర్థం. 7:6 *లేదా "భయపెడదాం" అయ్యుంటుంది. #లేదా "దాని గోడల్లో సందు చేసుకొని."

“వాళ్ల ఆలోచన సఫలం కాదు,
అలా జరగనే జరగదు.
8 సిరియా రాజధాని దమస్కు,
దమస్కు రాజు రెజీను.
కేవలం 65 ఏళ్లలో
ఎఫ్రాయిము పూర్తిగా పగలగొట్టబడు
తుంది, అది ఇక జనంగా ఉండదు.[a]
9 ఎఫ్రాయిము రాజధాని సమరయ,[b]
సమరయ రాజు రెమల్యా కుమారుడు.[c]
నీకు బలమైన విశ్వాసం లేకపోతే,
నువ్వు దృఢంగా స్థాపించబడవు.” ’ ”

10 యెహోవా ఆహాజుతో ఇంకా ఇలా
అన్నాడు: 11 “నీ దేవుడైన యెహోవా నుండి
ఒక సూచన అడుగు;[d] అది సమాధి* అంత లోతై
నదైనా సరే, ఆకాశం అంత ఎత్తైనదైనా సరే.”
12 కానీ ఆహాజు, “నేను అడగను, యెహోవాను
పరీక్షించను” అన్నాడు.

13 అప్పుడు యెషయా ఇలా అన్నాడు:
“దావీదు ఇంటివాళ్లారా, దయచేసి వినండి.
మీరు మనుషుల ఓపికను పరీక్షిస్తున్నారు, అది
చాలదా? దేవుని ఓపికను కూడా పరీక్షించాలా?[e]
14 కాబట్టి యెహోవాయే మీకొక సూచన
ఇస్తాడు: ఇదిగో! యువతి* గర్భవతి అయ్యి,
కుమారుణ్ణి కని,[f] ఆయనకు ఇమ్మానుయేలు#
అని పేరు పెడుతుంది.[g] 15 చెడును తిరస్క
రించి మంచిని ఎంచుకోవడం ఎలాగో ఆయనకు
తెలిసే సమయంకల్లా ఆయన వెన్నను, తేనెను
తినడం మొదలుపెడతాడు. 16 చెడును
తిరస్కరించి మంచిని ఎంచుకోవడం ఎలాగో ఆ
పిల్లవాడికి తెలిసేలోపే, నువ్వు భయపడుతున్న
ఆ ఇద్దరు రాజుల దేశం పూర్తిగా విడిచిపెట్టబడు
తుంది.[h] 17 యెహోవా నీ మీదికి, నీ ప్రజల
మీదికి, నీ తండ్రి ఇంటివాళ్ల మీదికి ఒక కష్ట
కాలాన్ని తీసుకొస్తాడు; అది ఎలాంటి కష్ట
కాలం అంటే, ఎఫ్రాయిము యూదా నుండి విడి
పోయిన రోజు[i] నుండి ఇప్పటివరకు అలాంటిది
రాలేదు. ఎందుకంటే ఆయన అష్షూరు రాజును
రప్పిస్తాడు.[a]

18 “ఆ రోజు యెహోవా సుదూరాన ఉన్న
ఐగుప్తు* నైలు కాలువల నుండి ఈగల్ని,
అష్షూరు దేశంలోని కందిరీగల్ని ఈల వేసి పిలు
స్తాడు. 19 అవన్నీ వచ్చి లోతైన లోయల్లో,*
బండల సందుల్లో, ముళ్లపొదలన్నిటి మీద, నీటి
మడుగులన్నిటి మీద వాలతాయి.

20 “యెహోవా ఆ రోజు నదీ* ప్రాంతం నుండి
కిరాయికి తెచ్చిన మంగలికత్తితో, అంటే అష్షూరు
రాజు[b] ద్వారా తలవెంట్రుకల్ని, కాళ్ల మీది వెంట్రు
కల్ని గొరిగేస్తాడు. అది గడ్డాన్ని కూడా గీసేస్తుంది.

21 “ఆ రోజు ఒక వ్యక్తి తన పశువుల్లో నుండి
చిన్న ఆవును,* రెండు గొర్రెల్ని సజీవంగా ఉంచు
తాడు. 22 పాలు సమృద్ధిగా ఉండడం వల్ల
అతను వెన్న తింటాడు; దేశంలో మిగిలివున్న
ప్రతీ ఒక్కరు వెన్నను, తేనెను తింటారు.

23 “ఒకప్పుడు 1,000 వెండి రూకల విలువ
చేసే 1,000 ద్రాక్షతీగలు ఉన్న ప్రతీచోట ఆ
రోజు ముళ్లపొదలు, కలుపు మొక్కలు మాత్రమే
ఉంటాయి. 24 దేశం ముళ్లపొదలతో, కలుపు
మొక్కలతో నిండి ఉండడం వల్ల మనుషులు
విల్లును, బాణాల్ని తీసుకొని అక్కడికి వెళ్తారు.
25 ఒకప్పుడు పారతో కలుపు మొక్కలు తీసే
సిన పర్వతాల దగ్గర ముళ్లపొదలు, కలుపు
మొక్కలు పెరుగుతాయి; వాటికి భయపడి మీరు
వాటి దగ్గరికి కూడా వెళ్లరు; అవి ఎద్దులకు, గొర్రె
లకు మేత స్థలంగా తయారౌతాయి.”

8 యెహోవా నాతో ఇలా అన్నాడు: “నువ్వు
ఒక పెద్ద పలక[c] తీసుకొని దానిమీద
మామూలు కలంతో ‘మహేరు-షాలాల్-హాష్-
బజ్’* అని రాయి. 2 నమ్మకమైన సాక్షు
లతో, అంటే యాజకుడైన ఊరియాతో,[d] యెబె
రెక్యా కుమారుడైన జెకర్యాతో నా కోసం దాన్ని
రాతపూర్వకంగా ఖరారు చేయించు.”*

7:11 *లేదా “షియోల్,” అంటే మానవజాతి సాధా
రణ సమాధి. పదకోశం చూడండి. 7:14 *సెప్టువజిం
టులో “కన్య.” #“దేవుడు మనతో ఉన్నాడు” అని
అర్థం.

7:18 *లేదా “ఈజిప్టు.” 7:19 *లేదా “వాగుల్లో.”
7:20 *అంటే, యూఫ్రటీసు. 7:21 *లేదా
“పెయ్యను.” 8:1 *బహుశా “కొల్లసొమ్ము కోసం
త్వరపడడం, దోపుడుసొమ్ము కోసం త్వరగా రావడం”
అనే అర్థం ఉండవచ్చు. 8:2 *లేదా “సాక్షి సంతకం
చేయించు; ధృవీకరణ చేయించు.”

7వ అధ్యా.
a 2రా 17:6
హోషే 1:6
b 1రా 16:23, 24
c 2రా 15:27
d న్యా 6:36, 37
యెష 37:30
యెష 38:7, 8
e 2ది 36:15, 16
f యెష 9:6
యోహా 1:14
1తి 3:16
g మత్త 1:23
లూకా 1:30-35
h 2రా 15:29
2రా 16:8, 9
యెష 8:3, 4
యెష 17:1
i 1రా 12:20

2వ వరుస
a 2రా 18:13, 14
2ది 28:19, 20
యెష 36:1
b 2రా 16:7

8వ అధ్యా.
c యెష 30:8
d 2రా 16:10

3 నేను ప్రవక్త్రితో* కలిసినప్పుడు# ఆమె
గర్భవతి అయ్యి కొంతకాలానికి ఒక కుమా
రుణ్ణి కన్నది.[a] అప్పుడు యెహోవా నాతో ఇలా
అన్నాడు: "అతనికి మహేరు-షాలాల్-హాష్-బజ్
అని పేరు పెట్టు; 4 ఎందుకంటే, ఆ అబ్బాయికి
'నాన్నా!' 'అమ్మా!' అని పిలవడం రాకముందే
దమస్కు వనరులు, సమరయ దోపుడుసొమ్ము
అష్షూరు రాజు ముందుకు తీసుకెళ్లబడతాయి."[b]
5 యెహోవా మళ్లీ నాతో మాట్లాడి ఇలా
అన్నాడు:

6 "ఈ ప్రజలు ప్రశాంతంగా పారే
షిలోయా* నీళ్లను తిరస్కరించి,[c]
రెజీను విషయంలో, రెమల్యా
కుమారుడి[d] విషయంలో
సంతోషిస్తున్నారు కాబట్టి,
7 ఇదిగో! యెహోవా వాళ్ల మీదికి
శక్తివంతమైన, విస్తారమైన నది* నీళ్లను,
అంటే అష్షూరు రాజును,[e] అతని
మహిమ అంతటినీ రప్పిస్తాడు.
అతను తన కాలువలన్నిటి
మీదుగా వచ్చి,
తీరాలన్నిటి మీదుగా పొంగిపొర్లి
8 యూదాను తుడిచిపెట్టేస్తాడు.
అతను ఉప్పొంగి, పీకల లోతు వరకు
ప్రవహిస్తాడు;[f]
ఇమ్మానుయేలూ,*[g]
చాపబడిన అతని రెక్కలు నీ దేశమంత
టినీ కప్పుతాయి!"
9 జనాల్లారా, హాని చేయండి; కానీ
మీరు ముక్కలుముక్కలుగా పగలగొట్ట
బడతారు.
భూమి సుదూర ప్రాంతాల నుండి వచ్చిన
మీరంతా వినండి!
యుద్ధానికి సిద్ధంకండి,* అయితే
మీరు ముక్కలుముక్కలుగా పగలగొట్ట
బడతారు![h]
యుద్ధానికి సిద్ధంకండి, అయితే మీరు
ముక్కలుముక్కలుగా పగలగొట్ట
బడతారు!
10 పన్నాగం పన్నండి, కానీ అది భగ్నం
చేయబడుతుంది!
ఏమంటారో అనండి, కానీ మీరన్నట్టు
జరగదు,
ఎందుకంటే దేవుడు మాతో ఉన్నాడు!*[a]

11 యెహోవా తన బలమైన చేతిని నా మీద
ఉంచి, ఈ ప్రజల మార్గాన్ని అనుసరించొద్దని
నన్ను హెచ్చరించడానికి ఇలా అన్నాడు:

12 "ఈ ప్రజలు కుట్ర అని పిలిచేదాన్ని
నువ్వు కుట్ర అని పిలవొద్దు!
వాళ్లు భయపడేదానికి నువ్వు భయ
పడొద్దు;
దాన్ని చూసి నువ్వు వణికిపోవద్దు.
13 సైన్యాలకు అధిపతైన యెహోవానే నువ్వు
పవిత్రుడిగా ఎంచాలి,[b]
ఆయనకే నువ్వు భయపడాలి,
ఆయన్ని చూసే నువ్వు వణకాలి."[c]
14 ఆయన ఒక పవిత్రమైన స్థలం
అవుతాడు,
కానీ ఇశ్రాయేలు రెండు ఇళ్ల వాళ్లకు
ఆయన ఒక తగిలే రాయిగా,
తడబడేలా చేసే బండరాయిగా
ఉంటాడు;[d]
యెరూషలేము నివాసులకు
ఒక ఉరిగా, ఉచ్చుగా ఉంటాడు.
15 చాలామంది తడబడి పడిపోతారు,
గాయాలపాలౌతారు;
ఉచ్చులో చిక్కుకొని
పట్టబడతారు.
16 రాతపూర్వకంగా ఖరారు చేసినదాన్ని*
చుట్టేయి;
నా శిష్యుల మధ్య ధర్మశాస్త్రానికి#
ముద్ర వేయి!

8:3 *అంటే, యెషయా భార్య. #అక్ష., "దగ్గరికి వెళ్లి
నప్పుడు." 8:6 *షిలోయా అనేది ఒక నీటి కాలువ.
8:7 *అంటే, యూఫ్రటీసు. 8:8 *యెషయా 7:14
చూడండి. 8:9 *లేదా "నడుం కట్టుకోండి."

8:10 *"దేవుడు మాతో ఉన్నాడు" అనే మాట కోసం
హీబ్రూలో ఇమ్మానుయేలు అనే పదాన్ని ఉపయోగిం
చారు. యెషయా 7:14; 8:8 చూడండి. 8:16 *లేదా
"ధృవీకరించినదాన్ని." #లేదా "ఉపదేశానికి."

**8వ అధ్యా.**
a యెష 8:18
b 2రా 15:29; 2రా 16:8, 9; 2రా 17:6; యెష 7:16; యెష 17:1
c 2రా 17:16; యిర్మీ 17:13
d యెష 7:1
e 2రా 17:5; 2రా 18:9
f 2ది 28:19, 20; యెష 7:17, 20; యెష 10:28-32
g యెష 7:14; మత్త 1:23
h 2ది 32:21

**2వ వరుస**
a ద్వితీ 20:1; కీర్త 44:3
b లేవీ 10:3; లేవీ 22:32
c ప్రస 12:13; మత్త 10:28
d మత్త 21:42, 44; లూకా 20:17, 18; రోమా 9:31-33; 1కొ 1:23; 1పే 2:7, 8

**17** యాకోబు ఇంటివాళ్ల నుండి తన
ముఖాన్ని తిప్పుకున్న యెహోవా[a] కోసం నేను
ఎదురుచూస్తూ* ఉంటాను,[b] ఆయన మీదే నేను
ఆశపెట్టుకుంటాను.

**18** ఇదిగో! నేనూ, యెహోవా నాకిచ్చిన
పిల్లలూ[c] సీయోను పర్వతం మీద నివసించే
సైన్యాలకు అధిపతైన యెహోవా నుండి వచ్చిన
సూచనలుగా,[d] అద్భుతాలుగా ఇశ్రాయేలు
మధ్య ఉన్నాం.

**19** ఒకవేళ వాళ్లు నిన్ను, "చనిపోయిన
వాళ్లను సంప్రదించేవాళ్ల దగ్గర, కిచకిచలాడే-
గొణిగే జ్యోతిష్యుల దగ్గర విచారణ చేయి" అని
అడిగారనుకో. ఒక జనం విచారణ చేయాల్సింది
తమ దేవుని దగ్గర కాదా? వాళ్లు బ్రతికున్న
వాళ్ల గురించి చనిపోయినవాళ్ల దగ్గర విచారణ
చేయడం సరైనదేనా?[e] **20** బదులుగా వాళ్లు
ధర్మశాస్త్రంలో, రాతపూర్వకంగా ఖరారు చేసిన
దానిలో* విచారణ చేయాలి!

వాళ్లు ఈ మాట ప్రకారం మాట్లాడనప్పుడు
వాళ్లకు వెలుగు# ఉండదు.[f] **21** ప్రతీ వ్యక్తి
వేదనతో, ఆకలితో దేశం గుండా సంచరిస్తాడు;[g]
అతను ఆకలిగా, కోపంగా ఉన్నందువల్ల తన
రాజును, పైకి చూసినప్పుడు తన దేవుణ్ణి
శపిస్తాడు. **22** తర్వాత అతను భూమి వైపు
చూసినప్పుడు విపత్తు, చీకటి, అంధకారం, కష్ట
కాలాలు, గాఢాంధకారం కనిపిస్తాయి, వెలుగు
ఉండదు.

**9** కానీ ఆ అంధకారం, దేశం మీదికి కష్టం
వచ్చినప్పటి అంధకారంలా ఉండదు; అంటే
జెబూలూను దేశం, నఫ్తాలి దేశం నీచంగా చూడ
బడినప్పటి[h] అంధకారంలా ఉండదు. అయితే
ఆ తర్వాతి కాలంలో ఆయన దానికి, అంటే
సముద్రం వైపున్న మార్గాన యొర్దాను ప్రాంతంలో
ఉన్న అన్యజనుల గలిలయకు ఘనతను కలగ
జేస్తాడు.

**2** చీకట్లో నడుస్తున్న ప్రజలు
గొప్ప వెలుగును చూశారు.
గాఢాంధకారంలో నివసించే ప్రజల మీద
వెలుగు ప్రకాశించింది.[a]

**3** నువ్వు ఆ దేశ జనాభాను ఎక్కువ
చేశావు,
దాని సంతోషాన్ని అధికం చేశావు.
ప్రజలు కోతకాలంలో సంతోషించినట్టు,
దోపుడుసొమ్మును పంచుకునేవాళ్లు
సంతోషించినట్టు
వాళ్లు నీ ముందు సంతోషిస్తారు.

**4** మిద్యాను ఓడిపోయిన రోజున[b]
చేసినట్టే,
వాళ్ల బరువైన కాడిని నువ్వు
విరగ్గొట్టావు,
అంటే వాళ్ల భుజాల మీదున్న
కర్రను, వాళ్ల యజమాని* దండాన్ని
విరగ్గొట్టావు.

**5** కవాతు చేస్తూ భూమిని అదిరేలా చేసిన
ప్రతీ కాలిజోడు,
రక్తంలో నానిన ప్రతీ వస్త్రం
అగ్నిచేత దహించబడుతుంది.

**6** ఎందుకంటే మనకు ఒక శిశువు
పుట్టాడు,[c]
మనకు ఒక కుమారుడు అనుగ్రహించ
బడ్డాడు;
ఆయన భుజం మీద రాజ్యాధికారం*
ఉంటుంది.[d]
అద్భుతమైన సలహాదారుడు,[e]
బలవంతుడైన దేవుడు,[f] నిత్యుడైన
తండ్రి, శాంతికి అధిపతి అని
ఆయనకు పేరు పెట్టబడుతుంది.

**7** ఆయన రాజ్యాధికారం* పెరుగుతూ
పోతుంది,
అంతులేని శాంతి ఉంటుంది.[g]
ఇప్పటినుండి సదాకాలం వరకు
నీతిన్యాయాలతో[h]
దాన్ని సుస్థిరం చేయడానికి,[i]
బలపర్చడానికి

**8వ అధ్యా.**
a ద్వితీ 31:16, 17; మీకా 3:4
b కీర్త 33:20
c హెబ్రీ 2:13
d యెష 7:14, 16; యెష 8:3, 4
e లేవీ 20:6; ద్వితీ 18:10, 11; కీర్త 146:4; ప్రస 9:5, 10
f సామె 4:19
g ద్వితీ 28:15, 48

**9వ అధ్యా.**
h 2రా 15:29

**2వ వరుస**
a మత్త 4:13-16; లూకా 1:78, 79; లూకా 2:30-32; యోహా 1:9; యోహా 8:12
b న్యా 8:12, 28; యెష 10:26, 27
c లూకా 1:35; లూకా 2:11
d ఆది 49:10; కీర్త 2:6; జెక 6:13; లూకా 22:29; ప్రక 19:16
e యెష 11:2; మత్త 7:28, 29; మత్త 12:42
f కీర్త 45:3; యోహా 1:18
g కీర్త 72:1, 7; దాని 2:44
h కీర్త 45:6; యెష 32:1; యెష 42:1; యిర్మీ 23:5; మత్త 12:18; హెబ్రీ 1:8
i 2స 7:16, 17; ప్రక 11:15

**8:17** *లేదా "ఆత్రంగా ఎదురుచూస్తూ." **8:20** *లేదా "ధృవీకరించినదానిలో." #అక్ష., "సూర్యోదయం."

**9:4** *లేదా "పనులు చేయించే వ్యక్తి." **9:6, 7** *లేదా "ప్రభుత్వం; రాచరికం."

దావీదు సింహాసనం[a] మీద, అతని
రాజ్యం మీద ఆయన పరిపాలన
చేస్తాడు.
సైన్యాలకు అధిపతైన యెహోవా
ఆసక్తితో దీన్ని జరిగిస్తాడు.
8 యెహోవా యాకోబుకు వ్యతిరేకంగా ఒక
ప్రకటన చేశాడు,
అది ఇశ్రాయేలు మీదికి వచ్చింది.[b]
9 దాని గురించి ప్రజలందరికీ,
అంటే ఎఫ్రాయిముకు, సమరయ నివాసు
లకు తెలుస్తుంది.
గర్వంతో, పొగరెక్కిన హృదయంతో వాళ్లు
ఇలా అనుకుంటున్నారు:
10 "ఇటుకలు కూలిపోయాయి,
అయితే ఏంటి? చెక్కిన రాళ్లతో కడదాం.[c]
అత్తి చెట్లు నరికేయబడ్డాయి,
అయితే ఏంటి? వాటి స్థానంలో దేవదారు
చెట్లు నాటుదాం."
11 యెహోవా రెజీను విరోధుల్ని అతనికి
వ్యతిరేకంగా నిలబెడతాడు,
అతని శత్రువుల్ని ఆయన రేపుతాడు.
12 తూర్పు నుండి సిరియా, పడమటి
నుండి* ఫిలిష్తీయులు[d]
నోరు తెరిచి ఇశ్రాయేలును మింగేస్తారు.[e]
ఇంత జరిగినా ఆయన కోపం
చల్లారలేదు,
వాళ్లను శిక్షించడానికి ఆయన చెయ్యి
ఇంకా చాపబడే ఉంది.[f]
13 ఎందుకంటే, ప్రజలు తమను శిక్షిస్తున్న
దేవుని దగ్గరికి తిరిగిరాలేదు,
వాళ్లు సైన్యాలకు అధిపతైన యెహోవాను
వెదకలేదు.[g]
14 యెహోవా ఇశ్రాయేలు నుండి ఒకేరోజున
తలను, తోకను; రెమ్మను, రెల్లును*
నరికేస్తాడు.[h]
15 బాగా గౌరవించబడే పెద్ద, తల
లాంటివాడు,
తప్పుడు ఉపదేశమిచ్చే ప్రవక్త, తోక
లాంటివాడు.[a]
16 ఈ ప్రజల్ని నడిపించేవాళ్లే వాళ్లను
దారితప్పి తిరిగేలా చేస్తున్నారు,
అలా నడుస్తున్నవాళ్లు అయోమయంలో
ఉన్నారు.
17 అందుకే వాళ్ల యువకుల్ని చూసి
యెహోవా సంతోషించడు,
వాళ్లలోని తండ్రిలేని పిల్లల* మీద,
విధవరాళ్ల మీద ఆయన కరుణ
చూపించడు,
ఎందుకంటే వాళ్లంతా మతభ్రష్టులు, చెడు
చేసే ప్రజలు;[b]
ప్రతీ నోరు అర్థంపర్థంలేని మాటలు
మాట్లాడుతోంది.
ఇంత జరిగినా ఆయన కోపం
చల్లారలేదు,
వాళ్లను శిక్షించడానికి ఆయన చెయ్యి
ఇంకా చాపబడే ఉంది.[c]
18 ఎందుకంటే దుష్టత్వం అగ్నిలా మండు
తుంది,
అది ముళ్లపొదల్ని, పిచ్చి చెట్లను
కాల్చేస్తుంది.
అది అడవిలోని దట్టమైన పొదల్ని తగల
బెడుతుంది,
వాటి పొగ మేఘాల్లా పైకి లేస్తుంది.
19 సైన్యాలకు అధిపతైన యెహోవా
కోపాగ్నితో
దేశం మండిపోతూ ఉంది,
ప్రజలు ఆ అగ్నిలో దహించుకుపోతారు.
ఏ వ్యక్తీ కనీసం తన సహోదరుని మీద
కూడా జాలి చూపించడు.
20 ఒక వ్యక్తి తన కుడిపక్కను నరికేసు
కుంటాడు
కానీ అతని ఆకలి తీరదు;
అతను తన ఎడమపక్క మాంసాన్ని
తింటాడు,
అప్పటికీ అతని కడుపు నిండదు.

9:12 *అక్ష., "వెనుక నుండి." 9:14 *లేదా "తాటి మట్టను, జమ్మును" అయ్యుంటుంది.

9:17 *లేదా "అనాథల."

9వ అధ్యా.
a లూకా 1:32, 33
b 2రా 17:6
c ఆమో 5:11
d 2ది 28:18
e ద్వితీ 31:17
f యెష 5:25 యెష 10:4
g 2రా 17:13, 14 హోషే 7:10 ఆమో 4:6 ఆమో 5:6
h 2రా 17:6 హోషే 10:15

2వ వరుస
a ద్వితీ 13:1-3
b ద్వితీ 4:25, 26
c యెష 5:25

ప్రతీ వ్యక్తి తన సొంత బాహువు
మాంసాన్ని మింగుతాడు.
21 మనష్షే ఎఫ్రాయిమును మింగుతాడు,
ఎఫ్రాయిము మనష్షేను మింగుతాడు.
వాళ్లిద్దరూ కలిసి యూదాకు వ్యతిరేకంగా
తిరుగుతారు.[a]
ఇంత జరిగినా ఆయన కోపం
చల్లారలేదు,
వాళ్లను శిక్షించడానికి ఆయన చెయ్యి
ఇంకా చాపబడే ఉంది.[b]

10 హానికరమైన నియమాల్ని రూపొం
దించే వాళ్లకు[c] శ్రమ,
అదేపనిగా అణచివేసే చట్టాల్ని
తయారుచేసే వాళ్లకు శ్రమ.
2 అలా వాళ్లు పేదవాళ్ల వ్యాజ్యాన్ని తృణీక
రిస్తారు,
నా ప్రజల్లో దీనులకు న్యాయం జరగ
కుండా చేస్తారు;[d]
వాళ్లు విధవరాళ్లను దోపుడుసొమ్ముగా,
తండ్రిలేని పిల్లల్ని* కొల్లసొమ్ముగా చేసు
కుంటారు![e]
3 మరైతే లెక్క అప్పజెప్పాల్సిన* రోజున,[f]
దూరం నుండి నాశనం వచ్చినప్పుడు[g]
మీరు ఏంచేస్తారు?
సహాయం కోసం ఎవరి దగ్గరికి
పారిపోతారు?[h]
మీ సంపదను# ఎక్కడ విడిచివెళ్తారు?
4 ఖైదీల మధ్య దాక్కోవడం,
హతులైనవాళ్ల మధ్య పడిపోవడం తప్ప
ఇంకేమీ చేయలేరు.
ఇంత జరిగినా ఆయన కోపం
చల్లారలేదు,
వాళ్లను శిక్షించడానికి ఆయన చెయ్యి
ఇంకా చాపబడే ఉంది.[i]
5 "అష్షూరును[j] చూడండి!
అది నా కోపాన్ని చూపించే కర్ర,[k]
వాళ్ల చేతిలో ఉన్న దండం నా ఉగ్రతను
వెళ్లగక్కుతుంది!
6 మతభ్రష్ట జనం మీదికి,
నాకు విపరీతమైన కోపం తెప్పించిన
జనం మీదికి నేను అతన్ని
పంపిస్తాను;[a]
విస్తారమైన కొల్లసొమ్మును, విస్తారమైన
దోపుడుసొమ్మును తీసుకోమని,
వీధుల్లో మట్టిని తొక్కినట్టు
వాళ్లను తొక్కమని నేను అతనికి
ఆజ్ఞాపిస్తాను.[b]
7 కానీ అతని ధ్యాస దీనిమీద ఉండదు,
అతని హృదయం ఈ విధంగా పన్నాగం
పన్నదు;
కొన్ని జనాల్ని కాదు అనేక జనాల్ని
సమూలంగా నాశనం చేయాలి,
వాటిని నిర్మూలించాలి అనే ఆలోచన
అతని హృదయంలో ఉంది.
8 అతను ఇలా అంటున్నాడు:
'నా అధిపతులందరూ రాజులు కాదా?[c]
9 కల్నో[d] కర్కెమీషు[e] లాంటిది కాదా?
హమాతు[f] అర్పాదు[g] లాంటిది కాదా?
సమరయ[h] దమస్కు[i] లాంటిది కాదా?
10 వ్యర్థమైన దేవుళ్లను పూజించే రాజ్యాలు
నా చేతికి చిక్కాయి;
యెరూషలేములో, సమరయలో కన్నా
ఎక్కువ విగ్రహాలు* వాళ్ల దగ్గర
ఉన్నాయి![j]
11 నేను సమరయకు, దాని వ్యర్థమైన
దేవుళ్లకు చేసినట్టే
యెరూషలేముకు, దాని విగ్రహాలకు
చేయలేనా?'[k]
12 "సీయోను పర్వతం మీద, యెరూషలే
ములో యెహోవా తన పనంతటినీ పూర్తిచేసి
నప్పుడు, ఆయన* అష్షూరు రాజును శిక్షిస్తాడు;
అతని హృదయ గర్వాన్ని బట్టి, అహంకారంతో
నిండిన అతని పొగరుబోతు చూపును బట్టి[l]

10:2 *లేదా "అనాథల్ని." 10:3 *లేదా "శిక్షించే." #లేదా "మహిమను."

10:10 *లేదా "చెక్కుడు విగ్రహాలు." 10:12 *అక్ష., "నేను."

9వ అధ్యా.
a 2ది 28:6
b యెష 5:25

10వ అధ్యా.
c లేవీ 19:15 ద్వితీ 1:16, 17
d ఆమో 2:7, 8
e ద్వితీ 27:19 యాకో 1:27
f హోషే 9:7
g ద్వితీ 28:49, 50
h హోషే 5:13
i యెష 5:25 యెష 9:12
j ఆది 10:9, 11
k 2రా 17:3 యెష 8:3, 4 యెష 10:24

2వ వరుస
a 2రా 17:6
b ద్వితీ 28:45, 63 2రా 17:22, 23
c 2రా 18:19, 24
d ఆమో 6:2
e 2ది 35:20
f 2రా 17:24
g 2రా 19:11, 13
h 2రా 17:5 2రా 18:9, 10
i 2రా 16:8, 9
j 2రా 19:17, 18
k 2రా 18:33, 34 2ది 32:16, 19
l 2రా 18:19 2రా 18:28, 35

అతన్ని శిక్షిస్తాడు. 13 ఎందుకంటే అతను
ఇలా అంటున్నాడు,
‘నేను నా చేతి బలంతో దీన్ని చేస్తాను,
నేను తెలివిగలవాణ్ణి కాబట్టి నా తెలివితో
దీన్ని చేస్తాను.
నేను జనాల సరిహద్దుల్ని చెరిపేస్తాను,[a]
వాళ్ల సంపదల్ని కొల్లగొడతాను,[b]
బలవంతుడిలా వాటి నివాసుల్ని లోబర్చు
కుంటాను.[c]
14 ఒక వ్యక్తి పక్షి గూటిలో చెయ్యి పెట్టినట్టు
నేను నా చేతితో జనాల వనరుల్ని పట్టు
కుంటాను;
వదిలేసిన గుడ్లను పోగుచేసినట్టు
భూమంతటినీ పోగుచేస్తాను!
ఎవరూ రెక్కలు ఆడించరు, నోరు
తెరవరు, కిచకిచలాడరు.’ ”
15 గొడ్డలి, తనతో నరికేవాడి కన్నా తానే
గొప్ప అనుకుంటుందా?
రంపం, తనతో కోసేవాడి కన్నా తానే
గొప్ప అనుకుంటుందా?
దండం,[d] తనను ఎత్తేవాణ్ణి పైకెత్తగలదా?
కర్ర, తనను ఉపయోగించేవాణ్ణి పైకి
లేపగలదా?
16 కాబట్టి నిజమైన ప్రభువూ సైన్యాలకు
అధిపతీ అయిన యెహోవా
అతని ప్రజల్లో కొవ్వుపట్టినవాళ్లను
కృశించిపోయేలా చేస్తాడు,[e]
అతని మహిమ కింద, మండుతూ ఉండే
అగ్నిని రగిలిస్తాడు.[f]
17 ఇశ్రాయేలు వెలుగు[g] అగ్ని అవుతుంది,[h]
పవిత్రుడైన అతని దేవుడు జ్వాల
అవుతాడు;
అది రగులుకొని, ఒక్కరోజులో అతని
పిచ్చిచెట్లను, ముళ్లపొదల్ని దహిం
చేస్తుంది.
18 అతని అడవి శోభను, పండ్లతోట శోభను
ఆయన పూర్తిగా తీసేస్తాడు;
రోగి క్షీణించిపోయినట్టు అది క్షీణించి
పోతుంది.[i]
19 అతని అడవిలో మిగిలే చెట్లు ఎంత
తక్కువగా ఉంటాయంటే,
ఒక పిల్లవాడు వాటి సంఖ్యను రాయగలు
గుతాడు.
20 ఆ రోజు ఇశ్రాయేలులో మిగిలినవాళ్లు,
యాకోబు ఇంటివాళ్లలో తప్పించు
కున్నవాళ్లు
ఇక తమమీద దాడి చేసినవాని మీద
ఆధారపడరు;[a]
కానీ వాళ్లు ఇశ్రాయేలు పవిత్ర దేవుడైన
యెహోవా మీద
నిజాయితీగా ఆధారపడతారు.
21 శేషం మాత్రమే, అంటే యాకోబు
వంశస్థుల్లో మిగిలినవాళ్లు మాత్రమే
శక్తిమంతుడైన దేవుని దగ్గరికి
తిరిగొస్తారు.[b]
22 ఇశ్రాయేలూ, నీ ప్రజలు
సముద్రపు ఇసుక రేణువులంత
మంది ఉన్నా,
వాళ్లలో కొంతమంది మాత్రమే
తిరిగొస్తారు.[c]
సమూలనాశనం జరగాలని నిర్ణయించ
బడింది,[d]
న్యాయం* వాళ్లను చుట్టుముడుతుంది.[e]
23 అవును, సర్వోన్నత ప్రభువూ సైన్యాలకు
అధిపతీ అయిన యెహోవా నిర్ణయిం
చిన సమూలనాశనం
దేశమంతటి మీదికి వస్తుంది.[f]
24 కాబట్టి సర్వోన్నత ప్రభువూ సైన్యాలకు
అధిపతీ అయిన యెహోవా ఇలా చెప్తున్నాడు:
“సీయోనులో నివసిస్తున్న నా ప్రజలారా,
మిమ్మల్ని కర్రతో శిక్షించి ఐగుప్తులా[g] మీ మీద
తన దండం ఎత్తిన అష్షూరును[h] చూసి భయప
డకండి. 25 ఎందుకంటే అతిత్వరలోనే ఉగ్రత
తీరిపోతుంది, వాళ్లను నాశనం చేయడానికి
నా కోపం వాళ్లమీదికి మళ్లుతుంది.[i] 26 సైన్యా
లకు అధిపతైన యెహోవా ఓరేబు బండరాయి
దగ్గర మిద్యానును ఓడించినప్పుడు[j] చేసినట్టే

10:22 *లేదా “శిక్ష.”

**10వ అధ్యా.**
a 2రా 15:29, 2రా 17:6, 2రా 18:11, 1ది 5:26
b 2రా 16:8, 2రా 18:16
c 2రా 18:19, 25
d యెష 10:5
e 2ది 32:21
f యెష 30:30, 31
g కీర్త 84:11
h యెష 9:5, యెష 30:27, యెష 31:8, 9, నహూ 1:6
i యెష 37:36

**2వ వరుస**
a 2ది 28:20, 21, హోషే 5:13, హోషే 14:3
b యెష 65:9, హోషే 1:10, 11
c యెష 1:9
d యెష 28:22
e రోమా 9:27, 28
f ద్వితీ 28:45, 63
g నిర్గ 14:3, 9
h 2రా 18:13, యెష 10:5
i 2రా 19:35
j న్యా 7:25, న్యా 8:21

అతని మీద కొరడా ఝుళిపిస్తాడు.[a] ఆయన
దండం సముద్రం మీద ఉంటుంది, ఆయన ఐగుప్తు
విషయంలో చేసినట్టు దాన్ని పైకెత్తుతాడు.[b]

**27** ఆ రోజు, నీ భుజం మీది నుండి అతని
బరువు,[c]
నీ మెడ మీది నుండి అతని కాడి
దిగిపోతాయి;
తైలం వల్ల కాడి విరగ్గొట్టబడుతుంది.”[d]

**28** అతను ఆయాతుకు[e] వచ్చాడు;
మిగ్రోను గుండా వెళ్లాడు;
మిక్మషు[f] దగ్గర తన సామాన్లు
పెడతాడు.

**29** వాళ్లు రేవును దాటారు;
గెబా[g] దగ్గర రాత్రి గడుపుతారు;
రామా వణికిపోతుంది, సౌలు నగరమైన
గిబియా[h] పారిపోయింది.

**30** గల్లీము కూతురా, అరువు, కేకలు వేయి!
లాయిషా, శ్రద్ధగా విను!
అయ్యో అనాతోతు![i]

**31** మద్మేనా పారిపోయింది.
గెబీము నివాసులు ఆశ్రయం కోసం
వెతికారు.

**32** ఈ రోజే అతను నోబులో[j] ఆగుతాడు.
సీయోను కూతురి పర్వతం దగ్గర,
యెరూషలేము కొండ దగ్గర
అతను తన పిడికిలి ఆడిస్తూ బెదిరిస్తాడు.

**33** ఇదిగో! నిజమైన ప్రభువూ సైన్యాలకు
అధిపతీ అయిన యెహోవా
కొమ్మల్ని భయంకరమైన శబ్దంతో
నరికేస్తున్నాడు;[k]
ఎత్తైన వృక్షాలు నరికేయబడుతున్నాయి,
గొప్పగొప్పవి నేలమట్టం చేయబడు
తున్నాయి.

**34** ఇనుప పనిముట్టుతో* ఆయన
అడవిలోని దట్టమైన పొదల్ని నరి
కేస్తాడు,
లెబానోను శక్తిమంతుడి చేతిలో
కూలుతుంది.

# 11

యెష్షయి[a] మొద్దు నుండి చిగురు[b]
వస్తుంది,
అతని వేర్ల నుండి వచ్చిన ఒక మొలక[c]
ఫలిస్తుంది.

**2** యెహోవా పవిత్రశక్తి ఆయన మీద
నిలిచివుంటుంది,[d]
అది ఆయనకు తెలివిని,[e] అవగాహనను
ఇస్తుంది,
ఆ పవిత్రశక్తి వల్ల ఆయన మంచి సలహా
ఇస్తాడు, బలవంతుడిగా ఉంటాడు,[f]
ఆ పవిత్రశక్తి వల్ల ఆయనకు చాలా
జ్ఞానం, యెహోవా పట్ల భయభక్తులు*
ఉంటాయి.

**3** యెహోవా పట్ల భయభక్తులు* కలిగివుం
డడం అంటే ఆయనకు ఇష్టం.[g]
ఆయన కంటికి కనిపించేదాన్ని బట్టి
తీర్పుతీర్చడు,
కేవలం చెవులతో విన్నదాన్ని బట్టి
గద్దింపు ఇవ్వడు.[h]

**4** ఆయన పక్షపాతం లేకుండా* దీనులకు
తీర్పుతీరుస్తాడు,
భూమ్మీదున్న సాత్వికుల తరఫున
న్యాయంగా గద్దింపు ఇస్తాడు.
తన నోటి నుండి వచ్చే కర్రతో భూమిని
కొడతాడు[i]
తన పెదాల ఊపిరితో# దుష్టుల్ని
చంపేస్తాడు.[j]

**5** నీతి ఆయనకు నడికట్టులా ఉంటుంది,
నమ్మకత్వం ఆయన తుంట్ల మీద దట్టీలా
ఉంటుంది.[k]

**6** తోడేలు గొర్రెపిల్లతో పాటు
నివసిస్తుంది,*[l]
చిరుతపులి మేకపిల్లతో పాటు
పడుకుంటుంది,
దూడ, సింహం, కొవ్విన జంతువు అన్నీ
ఒకే చోట ఉంటాయి;#[m]

---

10:34 *లేదా “గొడ్డలితో.”

11:2, 3 *లేదా “భయం.” 11:4 *లేదా “నీతితో.” #పదకోశంలో “రూ-ఆఖ్; న్యూమా” చూడండి. 11:6 *లేదా “కాసేపు నివసిస్తుంది.” #లేదా “దూడ, సింహం కలిసి మేస్తాయి” అయ్యుంటుంది.

**10వ అధ్యా.**
a 2దిన 32:21 యెష 30:32
b నిర్గ 14:21, 27
c యెష 9:4
d యెష 37:35, 36
e యెహో 7:2
f 1స 13:2 1స 14:31
g 2దిన 16:6
h న్యా 20:13
i యెహో 21:8, 18 యిర్మీ 1:1
j 1స 22:18, 19
k యెష 37:36

**2వ వరుస**

**11వ అధ్యా.**
a రూతు 4:17 మత్త 1:1, 6 లూకా 3:23, 32 అపొ 13:22, 23 రోమా 15:12
b కీర్త 132:11 యెష 53:2 ప్రక 5:5 ప్రక 22:16
c యిర్మీ 23:5 జెక 3:8 జెక 6:12
d యెష 42:1 యోహా 1:32 అపొ 10:38
e లూకా 2:52
f యెష 9:6
g హెబ్రీ 5:7
h యోహా 7:24 యోహా 8:16
i కీర్త 2:9 కీర్త 110:2 ప్రక 19:11, 15
j 2థె 2:8
k ప్రక 3:14
l యెష 65:25
m యెహె 34:25

చిన్న పిల్లవాడు వాటిని తోలుతాడు.
7 ఆవు, ఎలుగుబంటి కలిసి మేస్తాయి,
వాటి పిల్లలు కలిసి పడుకుంటాయి.
ఎద్దు మేసినట్టు సింహం గడ్డి మేస్తుంది.[a]
8 పాలు తాగే పసిపిల్ల నాగుపాము పుట్ట
మీద ఆడుకుంటుంది,
పాలు విడిచిన పిల్లవాడు విషసర్పం పుట్ట
మీద చెయ్యి పెడతాడు.
9 నా పవిత్ర పర్వతమంతటి మీద
అవి హాని గానీ నాశనం గానీ చేయవు,[b]
ఎందుకంటే సముద్రం నీళ్లతో
నిండివున్నట్టు
భూమి యెహోవా గురించిన జ్ఞానంతో
నిండిపోతుంది.[c]
10 ఆ రోజు యెష్షయి వేరు[d] జనాల కోసం
ధ్వజంలా* నిలబడతాడు.[e]
దేశాలు నిర్దేశం కోసం ఆయన వైపు
చూస్తాయి,#[f]
ఆయన విశ్రాంతి స్థలం మహిమతో నిండి
పోతుంది.

11 ఆ రోజు యెహోవా తన ప్రజల్లో మిగి
లినవాళ్లను అష్షూరు నుండి, ఐగుప్తు నుండి,[g]
పత్రోసు నుండి,[h] కూషు నుండి,[i] ఏలాము నుండి,[j]
షీనారు* నుండి, హమాతు నుండి, సముద్ర
ద్వీపాల నుండి[k] సమకూర్చడానికి రెండోసారి
తన చెయ్యి అందిస్తాడు. 12 ఆయన దేశాల
కోసం ఒక ధ్వజాన్ని* నిలబెట్టి చెదిరిపోయిన
ఇశ్రాయేలు ప్రజల్ని సమకూరుస్తాడు,[l] అలాగే
చెదిరిపోయిన యూదా ప్రజల్ని భూమి నలుమూ
లల నుండి సమకూరుస్తాడు.[m]

13 ఎఫ్రాయిము అసూయ మాయమై
పోతుంది,[n]
యూదా పట్ల శత్రుభావం చూపించిన
వాళ్లు లేకుండా పోతారు.
ఎఫ్రాయిము యూదా మీద అసూయ
పడదు,
యూదాకు ఎఫ్రాయిము పట్ల శత్రుభావం
ఉండదు.[a]
14 వాళ్లు పడమటి దిక్కున ఉన్న ఫిలిష్తీ
యుల ఏటవాలు ప్రాంతాల* మీదికి
అకస్మాత్తుగా ఎగురుకుంటూ వెళ్తారు;
వాళ్లిద్దరూ కలిసి తూర్పున ఉన్న ప్రజల్ని
కొల్లగొడతారు.
వాళ్లు ఎదోము[b] మీద, మోయాబు[c] మీద
తమ చెయ్యి చాపుతారు,#
అమ్మోనీయులు వాళ్లకు లొంగిపోతారు.[d]
15 యెహోవా ఐగుప్తు సముద్ర సింధు
శాఖను* విభజిస్తాడు#[e]
నది△[f] మీద తన చేతిని ఆడిస్తాడు.
తన ఊపిరి⊠ సెగతో దాని ఏడు
కాలువల్ని కొడతాడు,□
ప్రజలు చెప్పులతోనే దాన్ని దాటేలా
చేస్తాడు.
16 ఇశ్రాయేలు ఐగుప్తు దేశం నుండి
బయటికి వచ్చిన రోజున ఉన్నట్టే
ఆయన ప్రజల్లో మిగిలిన వాళ్లు అష్షూరు
నుండి బయటికి రావడానికి[g] ఒక
రాజమార్గం ఉంటుంది.[h]

# 12

ఆ రోజు నువ్వు ఖచ్చితంగా ఇలా
అంటావు:
"యెహోవా, నువ్వు నా మీద కోపగించు
కున్నా,
నీ కోపం మెల్లమెల్లగా తగ్గిపోయింది,
నువ్వు నన్ను ఓదార్చావు,[i]
నీకు కృతజ్ఞతలు.
2 ఇదిగో! దేవుడే నా రక్షణ.[j]
నేను ఆయన మీద నమ్మకముంచి
నిర్భయంగా జీవిస్తాను;[k]
ఎందుకంటే యెహోవా* యెహోవాయే
నా శక్తి, నా బలం;
ఆయనే నా రక్షణ అయ్యాడు."[l]

**11వ అధ్యా.**
a హోషే 2:18
b యెష 2:4 యెష 51:3 యెష 65:25 మీకా 4:4
c కీర్త 22:27
d రోమా 15:12 ప్రక 22:16
e ఆది 49:10 యెష 49:22 యెష 62:10
f అపొ 11:18 అపొ 28:28
g యెష 27:13 యిర్మీ 44:28
h యిర్మీ 44:15
i జెఫ 3:10
j దాని 8:2
k యెష 66:19
l ఎజ్రా 1:2, 3 యెష 49:22
m యెష 66:20
n 2ది 30:1, 10 యిర్మీ 31:6

**2వ వరుస**
a యిర్మీ 3:18 యెహె 37:16, 19 హోషే 1:11
b ఆమో 9:11, 12
c యెష 25:10
d యిర్మీ 49:2
e నిర్గ 14:22
f ఆది 15:18
g ఎజ్రా 1:2, 3
h యెష 19:23 యెష 35:8 యెష 40:3 యెష 57:14

**12వ అధ్యా.**
i ద్వితీ 30:3 కీర్త 30:5 కీర్త 85:1 కీర్త 126:1 యెష 40:2 యెష 66:13
j యెష 45:17
k యెష 26:4
l కీర్త 118:14 హోషే 1:7

**11:10** *లేదా "ధ్వజస్తంభంలా." #లేదా "దేశాలు ఆయన కోసం వెతుకుతాయి." **11:11** *అంటే, బాబిలోనియా. **11:12** *లేదా "ధ్వజస్తంభాన్ని."

**11:14** *అక్ష., "భుజం." #లేదా "అధికారాన్ని విస్తరించుకుంటారు." **11:15** *అక్ష., "నాలుకను." #లేదా "ఆరిపోజేస్తాడు" అయ్యుంటుంది. △అంటే, యూఫ్రటీసు. ⊠పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి. □లేదా "ఏడు కాలువలుగా విభజిస్తాడు" అయ్యుంటుంది. **12:2** *అక్ష., "యా." ఇది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం.

3 రక్షణ ఊటల నుండి
నువ్వు సంతోషంగా నీళ్లు చేదుకుంటావు.[a]
4 ఆ రోజు నువ్వు ఇలా అంటావు:
“యెహోవాకు కృతజ్ఞతలు చెల్లించండి,
ఆయన పేరున ప్రార్థించండి,
దేశదేశాల ప్రజల మధ్య ఆయన
కార్యాలు తెలియజేయండి![b]
ఆయన పేరు ఎంత ఘనమైనదో
ప్రకటించండి.[c]
5 యెహోవాను స్తుతిస్తూ పాటలు
పాడండి,*[d] ఆయన గొప్పగొప్ప
పనులు చేశాడు.[e]
ఈ విషయాన్ని భూమంతటా చాటండి.
6 సీయోను నివాసీ,* ఆనందంతో బిగ్గరగా
కేకలు వేయి,
ఎందుకంటే నీ మధ్య ఉన్న ఇశ్రాయేలు
పవిత్ర దేవుడు గొప్పవాడు.”

13 ఆమోజు కుమారుడైన యెషయాకు[f]
బబులోను గురించి దర్శనంలో వెల్ల
డైన ప్రకటన:[g]
2 “చెట్లులేని పర్వతం మీద ధ్వజాన్ని*
నిలబెట్టండి.[h]
ప్రముఖుల ప్రవేశ ద్వారాల్లోకి రమ్మని
వాళ్లను పిలవండి, చెయ్యి ఊపండి.
3 నేను నియమించిన* వాళ్లకు ఆజ్ఞ జారీ
చేశాను.[i]
నా కోపాన్ని వ్యక్తం చేసే యోధుల్ని పిలి
పించాను,
వాళ్లు గర్వంతో సంతోషిస్తున్నారు.
4 వినండి! పర్వతాల్లో సమూహ ధ్వని విని
పిస్తోంది;
అది ప్రజలు పెద్ద సంఖ్యలో వస్తున్న
శబ్దం!
రాజ్యాల కోలాహలం వినండి!
అది సమకూడిన దేశాల[j] శబ్దం!
సైన్యాలకు అధిపతైన యెహోవా యుద్ధం
కోసం సైన్యాన్ని సమకూరుస్తున్నాడు.[a]
5 భూమంతటినీ నాశనం చేయడానికి[b]
సుదూర దేశం నుండి, ఆకాశం
అంచు నుండి
యెహోవా తన కోపాన్ని వ్యక్తం చేసే
ఆయుధాలతో పాటు వస్తున్నాడు.[c]
6 బిగ్గరగా ఏడ్వండి, ఎందుకంటే యెహోవా
రోజు దగ్గరపడింది!
అది సర్వశక్తిమంతుడి దగ్గర నుండి
నాశనంలా వస్తుంది.[d]
7 అందుకే ప్రతీ చెయ్యి చచ్చుబడిపోతుంది,
ప్రతీ మనిషి హృదయం భయంతో నీరు
గారిపోతుంది.[e]
8 ప్రజలు భయాందోళనలకు
గురౌతారు.[f]
పురిటినొప్పులు పడుతున్న స్త్రీలా
వాళ్లు నొప్పితో అల్లాడిపోతారు.
వాళ్లు భయంతో హడలిపోయి ఒకరి
ముఖం ఒకరు చూసుకుంటారు,
వేదనతో వాళ్ల ముఖాలు
ఎర్రబడతాయి.
9 ఇదిగో! యెహోవా రోజు వస్తోంది,
దేశాన్ని చూసి ప్రజలు హడలిపోయేలా
చేయడానికి,[g]
దేశంలో ఉన్న పాపుల్ని సమూలంగా
నాశనం చేయడానికి
అది క్రూరమైన ఆగ్రహంతో, మండే
కోపంతో వస్తోంది.
10 ఆకాశ నక్షత్రాలు, నక్షత్రరాశులు*[h]
తమ వెలుగు ఇవ్వవు;
ఉదయించినప్పుడు సూర్యుణ్ణి చీకటి
కమ్ముకుంటుంది,
చంద్రుడు కూడా తన వెలుగు ఇవ్వడు.
11 భూలోకంలో ఉన్న చెడును బట్టి నేను
భూమిని లెక్క అడుగుతాను,[i]

**12:5** *లేదా “సంగీతం వాయించండి.” **12:6** *అక్ష., “నివాసురాలా.” ఇక్కడ, జనాభా మొత్తం ఒక స్త్రీగా సూచించబడింది. **13:2** *లేదా “ధ్వజ స్తంభాన్ని.” **13:3** *అక్ష., “ప్రతిష్ఠించబడిన నా.”

**13:10** *లేదా “కెసిల్ నక్షత్రరాశులు.” ఇవి బహుశా మృగశీర్ష నక్షత్రరాశిని, చుట్టుపక్కల నక్షత్రరాశుల్ని సూచిస్తుండవచ్చు.

**12వ అధ్యా.**
a యెష 49:10
b 1ది 16:8; కీర్త 105:1, 2
c నిర్గ 15:2
d కీర్త 149:3
e కీర్త 98:1

**13వ అధ్యా.**
f యెష 1:1
g యిర్మీ 25:12; యిర్మీ 50:1-3; ప్రక 18:2
h యిర్మీ 51:12; యిర్మీ 51:27, 28
i యెష 45:1
j దాని 5:28

**2వ వరుస**
a యిర్మీ 50:15
b యిర్మీ 51:11
c యిర్మీ 50:9; యిర్మీ 51:28
d యెష 13:18; యిర్మీ 50:13
e యిర్మీ 50:43
f దాని 5:6
g యిర్మీ 50:23, 29
h యోబు 9:9; యోబు 38:31; ఆమో 5:8
i కీర్త 137:8; యిర్మీ 51:37; ప్రక 18:2

తమ దోషాన్ని బట్టి దుష్టుల్ని లెక్క
అడుగుతాను.
అహంకారుల పొగరును నేను అంతం
చేస్తాను,
క్రూర పరిపాలకుల గర్వాన్ని అణచి
వేస్తాను.[a]
12 మేలిమి బంగారం కన్నా, ఓఫీరు
బంగారం[b] కన్నా
మనుషులు అరుదుగా కనిపించేలా
చేస్తాను.[c]
13 అందుకే సైన్యాలకు అధిపతైన యెహోవా
కోపాగ్ని మండే రోజున
ఆ ఆగ్రహానికి ఆకాశం వణికిపోయేలా,
భూమి కదిలి దాని స్థానం తప్పేలా
చేస్తాను.[d]
14 వేటాడబడిన కొండజింకలా, కాపరిలేని
మందలా
ప్రతీ వ్యక్తి తన సొంత ప్రజల దగ్గరికి
తిరిగెళ్తాడు;
ప్రతీ వ్యక్తి తన స్వదేశానికి
పారిపోతాడు.[e]
15 దొరికినవాళ్లు పొడవబడతారు,
పట్టుబడినవాళ్లు కత్తితో చంపబడతారు.[f]
16 వాళ్ల కళ్లముందే వాళ్ల పిల్లల్ని విసిరికొట్టి
ముక్కలుముక్కలు చేస్తారు,[g]
వాళ్ల ఇళ్లను దోచుకుంటారు,
వాళ్ల భార్యల్ని చెరుపుతారు.
17 ఇదిగో, నేను వాళ్ల మీదికి మాదీయుల్ని
రప్పిస్తున్నాను,[h]
వాళ్లు వెండిని అస్సలు లెక్కచేయరు,
బంగారాన్ని బట్టి సంతోషించరు.
18 వాళ్ల విల్లులు యువకుల్ని చెదర
గొడతాయి;[i]
గర్భఫలం మీద వాళ్లు జాలి చూపించరు,
పిల్లల మీద కరుణ చూపించరు.
19 అత్యంత మహిమగల రాజ్యమైన*
బబులోను,[j]
కల్దీయుల సొగసూ గర్వకారణమూ
అయిన బబులోను[a]
దేవుడు నాశనం చేసిన సొదొమ,
గొమొర్రాల్లా తయారౌతుంది.[b]
20 దానిలో ఎప్పటికీ ప్రజలు నివసించరు,
తరతరాలపాటు ఎప్పటికీ అది నివాస
స్థలంగా ఉండదు.[c]
అరబీయుల్లో ఎవరూ అక్కడ తమ డేరా
వేసుకోరు,
గొర్రెల కాపరులు ఎవరూ తమ
మందల్ని అక్కడ పడుకోనివ్వరు.
21 ఎడారి ప్రాణులు అక్కడ పడుకుంటాయి;
వాళ్ల ఇళ్లు గుడ్లగూబలతో నిండిపోతాయి.
నిప్పుకోళ్లు అక్కడ నివసిస్తాయి,[d]
కొండమేకలు* అక్కడ గంతులు వేస్తాయి.
22 దాని బురుజుల్లో జంతువులు అరుస్తాయి,
దాని విలాసవంతమైన భవనాల్లో నక్కలు
ఊలలు వేస్తాయి.
దాని సమయం దగ్గరపడింది, దాని
రోజులు పొడిగించబడవు."[e]

**14** యెహోవా యాకోబు మీద కరుణ
చూపిస్తాడు,[f] ఆయన ఇశ్రాయేలును
మళ్లీ ఎంచుకుంటాడు;[g] వాళ్లు తమ దేశంలో స్థిర
పడేలా చేస్తాడు,*[h] పరదేశులు వాళ్లతో చేరు
తారు, వాళ్లు యాకోబు ఇంటివాళ్లతో ఒక్కటౌ
తారు.[i] 2 జనాలు వాళ్లను వాళ్ల సొంత
దేశానికి తీసుకొస్తారు; యెహోవా దేశంలో ఇశ్రా
యేలు ఇంటివాళ్లకు వాళ్లు దాసులు-దాసురాళ్లు
అవుతారు;[j] ఇశ్రాయేలు ఇంటివాళ్లు తమను
బందీలుగా చేసుకున్నవాళ్లను బందీలుగా చేసు
కుంటారు, తమతో బలవంతంగా పని చేయించిన
వాళ్ల మీద అధికారం చెలాయిస్తారు.
3 నీ బాధ నుండి, కష్టం నుండి, కఠినమైన
బానిసత్వం నుండి యెహోవా నీకు విశ్రాంతి కల
గజేసిన రోజున,[k] 4 నువ్వు బబులోను రాజు
గురించి కావ్యరూపంలో ఇలా అంటావు:*

13:19 *లేదా "రాజ్యాలకు ఆభరణంలా ఉన్న."

13:21 *లేదా "మేకల్లాంటి చెడ్డదూతలు" అయ్యుంటుంది. పదకోశంలో "చెడ్డదూతలు" చూడండి. 14:1 *లేదా "వాళ్లకు విశ్రాంతినిస్తాడు." 14:4 *లేదా "ఇలా ఎగతాళి చేస్తావు."

**13వ అధ్యా.**
a యిర్మీ 50:29; దాని 5:22, 23
b 1రా 10:11
c యిర్మీ 50:30; యిర్మీ 51:3, 4
d యిర్మీ 51:29
e యిర్మీ 50:16
f యిర్మీ 51:3, 4
g కీర్త 137:8, 9
h యెష 21:2; యిర్మీ 50:9; యిర్మీ 51:11; దాని 5:30, 31
i యిర్మీ 50:14
j యెష 47:5; దాని 4:30

**2వ వరుస**
a యెష 47:1
b ఆది 19:24, 25; యిర్మీ 50:40
c యిర్మీ 50:3, 13; యిర్మీ 51:29, 37; ప్రక 18:21
d ప్రక 18:2
e యిర్మీ 51:33

**14వ అధ్యా.**
f లేవీ 26:42
g జెక 1:17
h ద్వితీ 30:1-3; యెష 66:20; యిర్మీ 24:6; యెహె 36:24
i యెష 56:6, 7; యెష 60:3; జెక 8:22, 23
j యెష 61:5; జెక 2:8, 9
k ఎజ్రా 3:1; ఎజ్రా 9:8; యిర్మీ 30:10

"ఇతరులతో బలవంతంగా పని
చేయించిన వ్యక్తి ఎలా నాశన
మయ్యాడో చూడండి!
అణచివేత ఎలా ముగిసిపోయిందో
చూడండి![a]
5 యెహోవా దుష్టుల కర్రను విరగ్గొట్టాడు,
పరిపాలకుల దండాన్ని విరగ్గొట్టాడు.[b]
6 వాళ్లు కోపంతో జనాల్ని కొడుతూ
వచ్చారు,[c]
ఆగ్రహంతో, ఆగని హింసతో దేశాల్ని
లోబర్చుకుంటూ వచ్చారు.[d]
7 భూమంతా నెమ్మదితో విశ్రమిస్తోంది.
ప్రజలు సంతోషంతో కేకలు వేస్తున్నారు.[e]
8 నీకు జరిగింది చూసి సరళవృక్షాలు*
కూడా సంతోషిస్తున్నాయి,
లెబానోనులోని దేవదారు చెట్లతో పాటు
అవి సంతోషిస్తున్నాయి.
అవి ఇలా అంటున్నాయి, 'నువ్వు పడిపో
యినప్పటి నుండి
కట్టెలు కొట్టేవాళ్లు ఎవ్వరూ మా మీదికి
రాలేదు.'
9 నువ్వు వచ్చినప్పుడు నిన్ను కలవాలని
కిందున్న సమాధిలో* కూడా కలకలం
రేగింది.
అది నిన్ను చూసి, మరణనిద్రలో ఉన్న
వాళ్లను,
అంటే ప్రజల్ని అణచివేసిన భూపాలకు
లందర్నీ# నిద్ర లేపుతుంది.
దేశాల రాజులందర్నీ తమ సింహాసనాల
మీది నుండి లేపుతుంది.
10 వాళ్లంతా మాట్లాడడం మొదలుపెట్టి నీతో
ఇలా అంటారు,
'నువ్వు కూడా మాలాగే బలహీనుడివి
అయ్యావా?
నువ్వూ మాలాగే తయారయ్యావా?
11 నీ గర్వం, నీ తంతివాద్యాల శబ్దం
సమాధిలోకి* తీసుకురాబడ్డాయి.[a]
పురుగులు నీ కింద పరుపులా పరుచు
కున్నాయి,
కీటకాలు దుప్పటిలా నిన్ను
కప్పేశాయి.'
12 మెరిసే నక్షత్రమా, వేకువ పుత్రుడా!
నువ్వు ఆకాశం నుండి ఎలా
కిందపడ్డావు!
దేశాల్ని పడగొట్టిన నువ్వు
ఎలా నేలమట్టం చేయబడ్డావు![b]
13 నీ హృదయంలో నువ్విలా
అనుకున్నావు, 'నేను ఆకాశానికి ఎక్కి
వెళ్తాను.[c]
దేవుని నక్షత్రాల కన్నా పైకి నా సింహాస
నాన్ని హెచ్చించుకుంటాను,[d]
ఉత్తర దిక్కున ఉన్న మారుమూల
ప్రాంతాల్లో
సమావేశ పర్వతం[e] మీద నేను
కూర్చుంటాను.
14 నేను మేఘాల కన్నా పైకి వెళ్తాను;
నన్ను నేను సర్వోన్నతుడైన దేవునిలా
చేసుకుంటాను.'
15 కానీ నువ్వు సమాధిలోకి,*
గోతిలోని మూలల్లోకి తోసేయబడతావు.
16 నిన్ను చూసేవాళ్లు నిన్ను తేరి చూస్తారు.
వాళ్లు నిన్ను పరిశీలనగా చూసి ఇలా
అంటారు:
'భూమిని కుదిపేస్తూ వచ్చిందీ,
రాజ్యాల్ని వణికించిందీ ఇతనేనా?[f]
17 భూలోకాన్ని ఎడారిలా* మార్చేసి,
దాని నగరాల్ని పడగొట్టి,[g]
ఖైదీలను స్వదేశానికి తిరిగెళ్లనివ్వని వ్యక్తి
ఇతనేనా?'[h]
18 దేశాల మిగతా రాజులందరూ
అవును, వాళ్లందరూ ఘనంగా
పడుకున్నారు,

14వ అధ్యా.
a యిర్మీ 50:23
b కీర్త 125:3
c 2ది 36:17 యిర్మీ 50:17
d హబ 1:6 జెక 1:15
e కీర్త 126:2 యెష 49:13 యిర్మీ 51:48 ప్రక 18:20

2వ వరుస
a ప్రక 18:22
b 2ది 36:17 యిర్మీ 51:7 యెహె 29:19 దాని 5:18, 19
c యెష 47:7 దాని 4:30
d దాని 5:22, 23
e కీర్త 48:1, 2
f యిర్మీ 51:25
g 2రా 25:21 యెష 64:10
h 2రా 24:12, 14 2రా 25:11

14:8 *అంటే, జూనిపర్ చెట్లు. 14:9 *లేదా "షియోల్‌లో," అంటే మానవజాతి సాధారణ సమాధిలో. పదకోశం చూడండి. #అక్ష., "మేకపోతులన్నిటినీ."

14:11, 15 *లేదా "షియోల్‌లోకి," అంటే మానవజాతి సాధారణ సమాధిలోకి. పదకోశం చూడండి. 14:17 *పదకోశం చూడండి.

ప్రతీ రాజు తన సమాధిలో*
పడుకున్నాడు.
19 కానీ నువ్వు మాత్రం సమాధి
చేయబడలేదు,
తిరస్కరించబడిన మొలకలా* నువ్వు
పారేయబడ్డావు;
ఖడ్గంతో చంపబడి,
గోతిలోని రాళ్ల దగ్గరికి దిగిపోయేవాళ్లతో
నువ్వు కప్పబడ్డావు;
నువ్వు కాళ్లతో తొక్కబడిన శవంలా
ఉన్నావు.
20 నువ్వు సమాధిలో వాళ్లను కలుసుకోవు,
ఎందుకంటే నువ్వు నీ సొంత దేశాన్ని
నాశనం చేశావు,
నీ సొంత ప్రజల్ని చంపావు.
దుష్టుల పిల్లల పేర్లను ప్రజలు
ఇంకెప్పుడూ జ్ఞాపకం చేసుకోరు.
21 అతని కుమారుల కోసం వధశాలను
సిద్ధం చేయండి
వాళ్ల పూర్వీకుల దోషాన్ని బట్టి అలా
చేయండి;
అప్పుడు వాళ్లు లేచి భూమిని స్వాధీనం
చేసుకోకుండా,
దేశాన్ని తమ నగరాలతో నింపకుండా
ఉంటారు.”

22 “నేను వాళ్ల మీదికి లేస్తాను”[a] అని సైన్యా
లకు అధిపతైన యెహోవా అంటున్నాడు.
“నేను బబులోను నుండి పేరును, శేషాన్ని;
వంశస్థుల్ని, వంశాన్ని తుడిచిపెట్టేస్తాను”[b] అని
యెహోవా అంటున్నాడు.
23 “నేను దాన్ని ముళ్లపందుల నివాస
స్థలంగా, చిత్తడినేలగా చేస్తాను; సమూలనాశనం
అనే చీపురుతో దాన్ని ఊడ్చేస్తాను”[c] అని సైన్యా
లకు అధిపతైన యెహోవా అంటున్నాడు.

24 సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా
ప్రమాణం చేశాడు:
“నేను అనుకున్నట్టు జరిగి తీరుతుంది,
నేను నిర్ణయించింది నిజమౌతుంది.
25 నేను అష్షూరును నా దేశంలో నలగ్గొ
డతాను,
నా పర్వతాల మీద అతన్ని తొక్కుతాను.[a]
అతని కాడి వాళ్ల మీద నుండి తీసేయ
బడుతుంది,
వాళ్ల భుజాల మీద నుండి అతని బరువు
తొలగించబడుతుంది.”[b]
26 భూమంతటి గురించి తీసుకున్న
నిర్ణయం ఇదే,
దేశాలన్నిటి మీద చాపబడిన*
చెయ్యి ఇదే.
27 సైన్యాలకు అధిపతైన యెహోవా
నిర్ణయించాడు,
దాన్ని ఎవరు అడ్డుకోగలరు?[c]
ఆయన చెయ్యి చాపబడి ఉంది,
దాన్ని ఎవరు వెనక్కి తిప్పగలరు?[d]

28 ఆహాజు చనిపోయిన సంవత్సరంలో[e]
ఈ సందేశం వచ్చింది:
29 “ఫిలిష్తియా, నిన్ను కొడుతున్నవాడి
దండం విరగ్గొట్టబడిందని
ఏమాత్రం సంతోషించకు.
ఎందుకంటే, సర్పం వేరు[f] నుండి
విషసర్పం[g] వస్తుంది,
దాని సంతానం, మంటపుట్టించే
విషమున్న ఎగిరే సర్పం.*
30 దీనుల మొదటి సంతానం భోంచేస్తు
న్నప్పుడు,
పేదవాళ్లు సురక్షితంగా పడుకున్నప్పుడు,
నేను నీ వేరును కరువుతో నాశనం
చేస్తాను,
నీలో మిగిలి ఉన్నది చంపబడుతుంది.[h]
31 నగర ద్వారమా, గగ్గోలు పెట్టు! నగ
రమా, కేకలు వేయి!
ఫిలిష్తియా, నీ ప్రజలందరి గుండెలు
జారిపోతాయి!
ఎందుకంటే ఉత్తరం వైపు నుండి ఒక పొగ
వస్తోంది,
అతని దండులో వెనకబడ్డవాళ్లు
ఎవరూ లేరు.”

14:18 *అక్ష., “ఇంట్లో.” 14:19 *లేదా “కొమ్మలా.”
14:26 *లేదా “కొట్టడానికి సిద్ధంగా ఉన్న.” 14:29 *లేదా “వేగంగా కదిలే విషసర్పం.”

**14వ అధ్యా.**
a యెష 43:14; యిర్మీ 50:25; యిర్మీ 51:56
b యిర్మీ 51:62
c యెష 13:1, 21; యిర్మీ 50:35, 39; ప్రక 18:2

**2వ వరుస**
a 2ది 32:21, 22; యెష 30:31; యెష 31:8; యెష 37:36, 37
b యెష 10:24
c కీర్త 33:11; సామె 19:21; సామె 21:30; యెష 46:11
d 2ది 20:5, 6; యెష 43:13
e 2రా 16:20; 2ది 28:27
f 2ది 26:3, 6
g 2రా 18:1, 8
h యిర్మీ 47:1; యెహె 25:16; యోవే 3:4; ఆమో 1:6-8; జెఫ 2:4; జెక 9:5

32 దేశాల సందేశకులకు వాళ్లు ఏమని
జవాబు చెప్పాలి?
యెహోవా సీయోనుకు పునాది
వేశాడని,[a]
ఆయన ప్రజల్లోని దీనులు దానిలో
ఆశ్రయం పొందుతారని చెప్పాలి.

15 మోయాబు గురించిన సందేశం:[b]
మోయాబులోని ఆరు[c] రాత్రికిరాత్రే
నాశనం చేయబడింది,
అందుకే అది నిశ్శబ్దంగా ఉంది.
మోయాబులోని కీరు[d] రాత్రికిరాత్రే
నాశనం చేయబడింది,
అందుకే అది నిశ్శబ్దంగా ఉంది.
2 అతను ఏడ్వడం కోసం గుడికి,
దీబోనుకు,[e]
ఉన్నత స్థలాలకు ఎక్కివెళ్లాడు.
మోయాబు నెబో[f] గురించి, మేదెబా[g]
గురించి బోరున ఏడుస్తోంది.
ప్రతీ తల బోడి చేయబడింది,[h] ప్రతీ గడ్డం
కత్తిరించబడింది.[i]
3 దాని వీధుల్లో వాళ్లు గోనెపట్ట కట్టు
కున్నారు.
తమ పైకప్పుల మీద, సంతవీధుల్లో
దుఃఖిస్తున్నారు;
వాళ్లు ఏడుస్తూ కిందికి దిగుతున్నారు.[j]
4 హెష్బోను, ఏలాలే[k] కేకలు
వేస్తున్నాయి;
వాటి స్వరం యాహజు[l] వరకు విని
పిస్తోంది.
అందుకే ఆయుధాలు ధరించిన
మోయాబు సైనికులు అరుస్తున్నారు.
అతను భయంతో వణికిపోతున్నాడు.
5 మోయాబు గురించి నా హృదయం
విలపిస్తోంది.
దాని శరణార్థులు సోయరు[m]
వరకు, ఎగ్లాత్-షలీషియా[n] వరకు
పారిపోయారు.
వాళ్లు లూహీతుకు ఎక్కివెళ్లే మార్గంలో
ఏడుస్తూ నడుస్తున్నారు;
హొరొనయీముకు వెళ్లే మార్గంలో
నడుస్తూ విపత్తును బట్టి కేకలు
వేస్తున్నారు.[a]
6 ఎందుకంటే నిమ్రీము నీళ్లు
ఎండిపోయాయి;
పచ్చగడ్డి ఎండిపోయింది,
గడ్డి లేకుండా పోయింది, పచ్చనిదేదీ
మిగల్లేదు.
7 అందుకే వాళ్లు తమ గోదాముల్లో,
తమ సంపదల్లో మిగిలినవాటిని
మోసుకెళ్తున్నారు;
నిరవంజి చెట్ల లోయను* దాటి
వెళ్తున్నారు.
8 వాళ్ల రోదన మోయాబు ప్రాంతమంతటా[b]
మారుమోగుతోంది.
ఆ ఏడ్పు ఎగ్లయీము వరకు,
బెయేరేలీము వరకు
వినిపిస్తోంది.
9 ఎందుకంటే దీమోను నీళ్లు రక్తంతో
నిండిపోయాయి,
నేను దీమోనుకు చేయాల్సింది
ఇంకా ఉంది:
మోయాబులో తప్పించుకున్న
వాళ్ల కోసం,
దేశంలో మిగిలివున్న వాళ్ల కోసం
నేను ఒక సింహాన్ని రప్పిస్తాను.[c]

16 దేశ పరిపాలకుడికి ఒక పొట్టేలును
పంపండి,
సెల నుండి ఎడారి గుండా
సీయోను కూతురి పర్వతానికి దాన్ని
పంపండి.
2 అర్నోను[d] రేవుల దగ్గర మోయాబు
కూతుళ్లు
తన గూడు నుండి వెళ్లగొట్టబడిన పక్షిలా
ఉంటారు.[e]
3 “సలహా ఇవ్వు, నిర్ణయాన్ని
అమలు చేయి.
నీ మిట్టమధ్యాహ్న నీడను
రాత్రిలా చేయి.

15:7 *లేదా “వాగును.”

14వ అధ్యా.
a కీర్త 48:1-3; కీర్త 87:1, 2; కీర్త 132:13, 14

15వ అధ్యా.
b యిర్మీ 9:25, 26; యెహె 25:11
c సం 21:28; ద్వితీ 2:9
d 2రా 3:24, 25; యిర్మీ 48:31
e యిర్మీ 48:18
f యిర్మీ 48:1
g సం 21:30; యెహో 13:15-17
h ద్వితీ 14:1
i యిర్మీ 48:36, 37
j యిర్మీ 48:38
k సం 32:37; యెష 16:9
l న్యా 11:20
m ఆది 13:10
n యిర్మీ 48:34

2వ వరుస
a యిర్మీ 48:3, 5
b యిర్మీ 48:20
c 2రా 17:25, 26

16వ అధ్యా.
d సం 21:13
e యిర్మీ 48:19

చెదిరిపోయిన వాళ్లను దాచిపెట్టు,
పారిపోతున్న వాళ్లను అప్పగించకు.
4 మోయాబూ, చెదిరిపోయిన నా వాళ్లను
నీలో నివసించనివ్వు.
నాశనం చేసేవాడి[a] నుండి తప్పించు
కునేలా వాళ్లకు దాక్కునే స్థలంగా
ఉండు.
అణచివేసే వ్యక్తి అంతమౌతాడు,
నాశనం ముగింపుకొస్తుంది,
ఇతరుల్ని తొక్కేసేవాళ్లు భూమ్మీద
లేకుండా నాశనమౌతారు.
5 అప్పుడు విశ్వసనీయ ప్రేమ వల్ల
సింహాసనం దృఢంగా స్థాపించ
బడుతుంది.
దావీదు ఇంట్లో* దానిమీద కూర్చునే
వ్యక్తి నమ్మకమైనవాడై ఉంటాడు;[b]
ఆయన నిష్పక్షపాతంగా న్యాయం
తీరుస్తాడు, వేగంగా నీతిని
జరిగిస్తాడు."[c]
6 మేము మోయాబు గర్వం గురించి
విన్నాం, అతను చాలా గర్విష్ఠి;[d]
అతని గర్వం, పొగరు, కోపం[e] గురించి
మేము విన్నాం;
కానీ అతని వ్యర్థమైన మాటలు ఎప్పటికీ
నిజమవ్వవు.
7 కాబట్టి మోయాబు తనమీదికి వచ్చిన
విపత్తును బట్టి ఏడుస్తుంది;
వాళ్లందరూ ఏడుస్తారు.[f]
కొట్టబడినవాళ్లు కీర్హరెశెతు[g] ఎండుద్రాక్ష
రొట్టెల కోసం మూల్గుతారు.
8 హెష్బోను[h] తోటలు ఎండిపోయాయి,
సిబ్మా[i] ద్రాక్షతీగ వాడిపోయింది,
దేశాల పరిపాలకులు దాని ఎర్రని
కొమ్మల్ని* తొక్కేశారు;
అవి యాజెరు[j] వరకు వ్యాపించాయి;
ఎడారిలోకి విస్తరించాయి.
దాని రెమ్మలు వ్యాపించి సముద్రం వరకు
చేరుకున్నాయి.

16:5 *లేదా "డేరాలో." 16:8 *లేదా "ఎర్రని ద్రాక్షలతో బరువెక్కిన దాని కొమ్మల్ని."

**16వ అధ్యా.**
a యిర్మీ 48:8, 42
b 2స 7:16, 17
c కీర్త 45:6 కీర్త 72:1, 2 యెష 9:6, 7 యెష 32:1 యిర్మీ 23:5
d యిర్మీ 48:26, 29 జెఫ 2:9, 10
e ఆమో 2:1
f యెష 15:2 యిర్మీ 48:20
g 2రా 3:24, 25
h యెహో 13:15, 17
i సం 32:37, 38 యెహో 13:15, 19
j యెహో 13:24, 25 యిర్మీ 48:32

**2వ వరుస**
a యెష 15:4 యిర్మీ 48:34
b యిర్మీ 48:33
c జెఫ 2:9
d యెష 15:5 యిర్మీ 48:36
e యెష 15:1
f యిర్మీ 48:7, 35
g యెష 25:10 యిర్మీ 48:46, 47 జెఫ 2:9

**17వ అధ్యా.**
h యిర్మీ 49:23 జెక 9:1
i 2రా 16:8, 9 యెష 8:4 ఆమో 1:5

9 అందుకే నేను యాజెరు గురించి ఏడ్చి
నట్టు సిబ్మా ద్రాక్షతీగ గురించి
ఏడుస్తాను.
హెష్బోనూ! ఏలాలే![a] నా కన్నీళ్లతో
మిమ్మల్ని తడుపుతాను,
ఎందుకంటే మీ వేసవికాల పంటను
బట్టి, కోతను బట్టి వేసే కేకలు
ఆగిపోయాయి.*
10 పండ్ల తోటలో నుండి సంతోషం, ఆనందం
తీసేయబడ్డాయి,
ద్రాక్షతోటల్లో సంతోష గానాలు, కేకలు
వినిపించడం లేదు.[b]
ద్రాక్షారసం కోసం ద్రాక్షతొట్లను తొక్కే
వ్యక్తి ఇక వాటిని తొక్కడం లేదు;
ఎందుకంటే నేను, సంతోషంగా వేసే
కేకల్ని ఆగిపోయేలా చేశాను.[c]
11 అందుకే వీణ* తంతుల్లా,
మోయాబు గురించి నేను లోలోపల
వణికిపోతున్నాను,[d]
కీర్హరెశెతు[e] గురించి నా అంతరంగం
వణికిపోతుంది.

12 మోయాబు ఉన్నత స్థలానికి వెళ్లి ఆయాస
పడినా, గుడికి వెళ్లి ప్రార్థించినా దానివల్ల
ఒరిగేదేమీ ఉండదు.[f]
13 మోయాబు గురించి యెహోవా అంతకు
ముందు చెప్పిన మాట అది. 14 ఇప్పుడు
యెహోవా ఇలా చెప్తున్నాడు: "కూలివాడి
సంవత్సరాల్లా,* మూడు సంవత్సరాల్లో#
మోయాబు మహిమ పోయి అవమానం, అన్ని
రకాల అల్లర్లు కనిపిస్తాయి; చాలా తక్కువమంది
అందులో మిగిలివుంటారు, అది కూడా బలహీ
నులు."[g]

17 దమస్కు గురించిన సందేశం:[h]
"ఇదిగో! దమస్కు నగరంగా
ఉండకుండా పోతుంది,
అది శిథిలాల కుప్ప అవుతుంది.[i]

16:9 *లేదా "మీ వేసవికాల పంట మీదికి, మీ కోత మీదికి యుద్ధకేక దిగివచ్చింది" అయ్యుంటుంది. 16:11 *ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణ లాంటిది కాదు. 16:14 *లేదా "కూలివాడు లెక్కించినంత జాగ్రత్తగా లెక్కిస్తే." #అంటే, సరిగ్గా మూడు సంవత్సరాల్లో.

2 అరోయేరు[a] నగరాలు విడిచిపెట్ట
బడతాయి;
అవి మందలు పడుకునే స్థలాలుగా మారి
పోతాయి,
వాటిని భయపెట్టేవాళ్లు ఎవ్వరూ ఉండరు.
3 ఎఫ్రాయిములో[b] ప్రాకారాలుగల
నగరాలు,
దమస్కులో[c] రాజ్యం లేకుండాపోతాయి;
సిరియాలో మిగిలినవాళ్లు
ఇశ్రాయేలీయుల* మహిమలా తయారౌ
తారు" అని సైన్యాలకు అధిపతైన
యెహోవా అంటున్నాడు.
4 "ఆ రోజు యాకోబు వైభవం తగ్గిపో
తుంది,
పుష్టిగా ఉన్న అతని శరీరం* బక్కచిక్కి
పోతుంది.
5 అప్పుడు పరిస్థితి, కోతకోసే వ్యక్తి
పొలంలో ధాన్యాన్ని సమకూ
రుస్తున్నప్పటిలా,
అతని బాహువు వెన్నుల్ని కోసినప్పటిలా
ఉంటుంది;
రెఫాయీము లోయలో[d] ఒక వ్యక్తి
పరిగెను ఏరుకుంటున్నప్పటిలా
ఉంటుంది.
6 పరిగె మాత్రమే మిగులుతుంది,
అది ఒలీవ చెట్టు నుండి పండ్లను రాల
గొట్టినప్పటిలా ఉంటుంది:
దాని చిటారుకొమ్మ మీద రెండుమూడు
ఒలీవ పండ్లు,
బాగా కాసే దాని కొమ్మల మీద
నాలుగైదు పండ్లు మాత్రమే మిగిలి
ఉంటాయి"[e] అని ఇశ్రాయేలు దేవుడైన
యెహోవా అంటున్నాడు.
7 ఆ రోజు మనిషి తన సృష్టికర్త వైపు
చూస్తాడు, అతని కళ్లు ఇశ్రాయేలు పవిత్ర దేవుని
వైపు చూస్తాయి. 8 తన చేతులతో చేసిన[f]
బలిపీఠాల[g] వైపు అతను చూడడు; అంతేకాదు,
తన వేళ్లతో చేసినవాటి వైపు అంటే పూజా
కర్రల* వైపు గానీ ధూపస్తంభాల వైపు గానీ
అతను చూడడు.
9 ఆ రోజు, కోటలుగల అతని నగరాలు
అడవిలో వదిలేయబడిన నివాస
స్థలంలా,[a]
ఇశ్రాయేలీయుల ముందు వదిలేయబడిన
కొమ్మలా తయారౌతాయి,
అది పనికిరాని భూమి అవుతుంది.
10 ఎందుకంటే రక్షకుడైన నీ దేవుణ్ణి నువ్వు
మర్చిపోయావు,[b]
ఆశ్రయదుర్గమైన*[c] నీ కోటను నువ్వు
గుర్తుచేసుకోలేదు.
అందుకే నువ్వు అందమైన#
తోటలు వేసి,
అందులో అపరిచితుడి△ కొమ్మను నాటు
తున్నావు.
11 ఆ రోజు నువ్వు దాని చుట్టూ జాగ్రత్తగా
కంచె వేశావు,
ఉదయం విత్తనాలు మొలకెత్తేలా
చేశావు,
కానీ వ్యాధి, తీరని వేదన ఉండే రోజున
పంట అంతా మాయమైపోతుంది.[d]
12 వినండి! చాలా జనాల కోలాహలం విని
పిస్తోంది,
వాటి ఘోష సముద్రాల ఘోషలా ఉంది!
దేశాల గర్జన వినండి,
అది గొప్ప ప్రవాహాల ధ్వనిలా ఉంది!
13 దేశాలు విస్తారమైన జలాల్లా గర్జిస్తాయి.
ఆయన వాళ్లను గద్దిస్తాడు, వాళ్లు
దూరంగా పారిపోతారు,
కొండ ప్రాంతంలోని పొట్టు
గాలికి కొట్టుకుపోయినట్టు వాళ్లు
కొట్టుకుపోతారు,
సుడిగాలికి ముళ్లకొమ్మ గిరగిర తిరిగి
నట్టు తిరుగుతారు.
14 సాయంకాలం భయం ఆవరిస్తుంది.
తెల్లారేసరికి వాళ్లు ఇక ఉండరు.

17వ అధ్యా.
a సం 32:34 యెహో 13:15, 16 2రా 10:32, 33
b 2రా 17:6 యెష 7:8 యెష 28:1, 2 హోషే 5:14
c 2రా 16:8, 9
d యెహో 15:8, 12 యెహో 18:11, 16
e ద్వితీ 4:27 ద్వితీ 24:20
f హోషే 8:6, 11
g 2ది 31:1

2వ వరుస
a హోషే 10:14 ఆమో 3:11
b కీర్త 50:22 హోషే 8:14
c ద్వితీ 32:4 2స 22:32
d ద్వితీ 28:30 హోషే 8:7

17:3 *అక్ష., "ఇశ్రాయేలు కుమారుల." 17:4 *అక్ష., "అతని శరీరంలోని కొవ్వు."

17:8 *పదకోశం చూడండి. 17:10 *అక్ష., "బండ రాయి అయిన." #లేదా "ఆహ్లాదకరమైన." △లేదా "అన్యదేవుడి."

మమ్మల్ని కొల్లగొట్టే వాళ్లకు దక్కే
భాగం ఇదే,
మమ్మల్ని దోచుకునే వాళ్లకు పట్టే
గతి ఇదే.

18 ఇతియోపియా నదుల ప్రాంతంలోని
తటతట కొట్టుకునే రెక్కలుగల
దేశానికి శ్రమ![a]
2 అది సముద్రం మీద ప్రతినిధుల్ని
పంపుతుంది,
నీళ్ల మీద జమ్ము* పడవల్లో వాళ్లను
పంపుతూ ఇలా చెప్తుంది:
"వేగంగా వెళ్లే సందేశకులారా,
నున్నని చర్మంగల ఎత్తైన మనుషులుండే
దేశానికి,
అన్ని ప్రాంతాల ప్రజలు భయపడే జనం
దగ్గరికి,[b]
జయిస్తూ వెళ్లే బలమైన దేశం
దగ్గరికి,
నదుల వల్ల నేల కొట్టుకుపోయిన దేశం
దగ్గరికి మీరు వెళ్లండి."
3 దేశ నివాసులారా, భూమ్మీద నివసించే
ప్రజలారా,
మీరు చూసేది, పర్వతాల మీద
నిలబెట్టిన ధ్వజంలా* ఉంటుంది,
బూర# శబ్దం లాంటి ధ్వని మీకు
వినిపిస్తుంది.
4 ఎందుకంటే యెహోవా నాతో ఇలా
చెప్పాడు:
"పగలు సూర్యకాంతిలో వెచ్చగా
ఉన్నట్టు,
వేడిగా ఉండే కోతకాలంలో మంచు
పడినట్టు,
నేను ప్రశాంతంగా ఉండి, స్థాపించబడిన
నా స్థలాన్ని* చూస్తాను.
5 ఎందుకంటే కోతకాలం రాకముందే,
పూత వాడిపోయి ద్రాక్షకాయలు పక్వం
అవుతుండగానే,
కత్తెరలతో కొమ్మల్ని కత్తిరించేస్తారు,
సులితీగల్ని తుంచేసి పారేస్తారు.
6 అవన్నీ పర్వతాల్లోని వేట పక్షుల
కోసం,
భూమ్మీది మృగాల కోసం వదిలేయ
బడతాయి.
వేట పక్షులు వాటితో వేసవికాలాన్ని
గడిపేస్తాయి,
భూమ్మీది మృగాలు వాటితో కోత
కాలాన్ని గడిపేస్తాయి.
7 ఆ సమయంలో సైన్యాలకు అధిపతైన
యెహోవాకు
నున్నని చర్మంగల ఎత్తైన మనుషులుండే
దేశం నుండి,
అన్ని ప్రాంతాల ప్రజలు భయపడే
జనం నుండి,
జయిస్తూ వెళ్లే బలమైన దేశం నుండి,
నదుల వల్ల నేల కొట్టుకుపోయిన
దేశం నుండి ఒక బహుమతి తీసుకు
రాబడుతుంది,
సైన్యాలకు అధిపతైన యెహోవా పేరు
పెట్టబడిన స్థలానికి, అంటే సీయోను
పర్వతం[a] దగ్గరికి అది తీసుకు
రాబడుతుంది."

19 ఐగుప్తు గురించిన సందేశం:[b]
ఇదిగో! వేగంగా కదిలే మేఘం
మీద యెహోవా ఐగుప్తులోకి
వస్తున్నాడు.
వ్యర్థమైన ఐగుప్తు దేవుళ్లు
ఆయన ముందు వణికిపోతారు,[c]
ఐగుప్తీయుల గుండెలు భయంతో
నీరుగారిపోతాయి.
2 "నేను ఐగుప్తీయుల మీదికి ఐగుప్తీ
యుల్ని రేపుతాను,
వాళ్లు ఒకరితో ఒకరు
పోరాడతారు,
ప్రతీ వ్యక్తి తన సహోదరునితో,
తన పొరుగువానితో పోరాడతాడు,
నగరం మీదికి నగరం, రాజ్యం మీదికి
రాజ్యం లేస్తాయి.

**18వ అధ్యా.**
*a* యెష 20:3, 4
యెహె 30:4
*b* 2ది 12:2, 3
2ది 14:9
2ది 16:8

**2వ వరుస**
*a* యెష 8:18
యెష 24:23

**19వ అధ్యా.**
*b* యిర్మీ 25:17, 19
యెహె 29:2
యోవే 3:19
*c* నిర్గ 12:12
యిర్మీ 43:12
యిర్మీ 46:25
యెహె 30:13

---
**18:2** *లేదా "పపైరస్." **18:3** *లేదా "ధ్వజ స్తంభంలా." #అక్ష., "కొమ్ము." **18:4** *లేదా "స్థలం నుండి" అయ్యుంటుంది.

3 ఐగుప్తు కంగారుపడుతుంది,
నేను దాని పన్నాగాల్ని తారుమారు
చేస్తాను.[a]
వాళ్లు వ్యర్థమైన దేవుళ్లను
ఆశ్రయిస్తారు,
మాంత్రికుల్ని,* చనిపోయినవాళ్లను
సంప్రదించేవాళ్లను, జ్యోతిష్యులను
ఆశ్రయిస్తారు.[b]
4 నేను ఐగుప్తును కఠినుడైన యజమాని
చేతికి అప్పగిస్తాను,
క్రూరుడైన రాజు వాళ్లను
పరిపాలిస్తాడు"[c] అని నిజమైన
ప్రభువూ సైన్యాలకు అధిపతీ అయిన
యెహోవా అంటున్నాడు.
5 సముద్రంలోని నీళ్లు ఇంకిపోతాయి,
నది ఎండిపోయి పొడినేల అవుతుంది.[d]
6 నదులు కంపుకొడతాయి;
ఐగుప్తులోని నైలు నది కాలువల
నీటిమట్టం తగ్గుతుంది, అవి
ఎండిపోతాయి.
రెల్లు, తుంగలు కుళ్లిపోతాయి.[e]
7 నైలు నది వెంబడి, అది సముద్రంలో
కలిసే చోట ఉన్న మొక్కలన్నీ
ఎండిపోతాయి,
నైలు నది ఒడ్డున ఉన్న సాగుభూమంతా[f]
ఎండిపోతుంది.[g]
అది గాలికి కొట్టుకుపోతుంది, ఇక
ఉండదు.
8 జాలర్లు దుఃఖిస్తారు,
నైలు నదిలో గాలం వేసేవాళ్లు
విలపిస్తారు,
నీళ్ల మీద తమ వలలు వేసేవాళ్లు
తగ్గిపోతారు.
9 దువ్వబడిన జనుపనారతో[h]
పనిచేసేవాళ్లు
మగ్గం మీద తెల్లని వస్త్రం నేసేవాళ్లు
అవమానించబడతారు.
10 దాని నేతగాళ్లు చితగ్గొట్టబడతారు;
కూలి పనివాళ్లంతా దుఃఖిస్తారు.
11 సోయను[a] అధిపతులు తెలివి
తక్కువవాళ్లు.
ఫరో అత్యంత తెలివిగల సలహాదారులు
పనికిరాని సలహా ఇస్తారు.[b]
"నేను జ్ఞానుల వంశానికి చెందినవాణ్ణి,
ప్రాచీనకాల రాజుల వంశస్థుణ్ణి" అని
నువ్వు ఫరోతో ఎలా చెప్పగలవు?
12 నీ జ్ఞానులు[c] ఎక్కడ?
వాళ్లకు తెలిస్తే, సైన్యాలకు అధిపతైన
యెహోవా ఐగుప్తు విషయంలో ఏం
నిర్ణయించాడో నీకు చెప్పమను.
13 సోయను అధిపతులు తెలివితక్కువగా
ప్రవర్తించారు;
నోఫు*[d] అధిపతులు మోసగించబడ్డారు;
ఐగుప్తు గోత్రాల ప్రధానులు ఐగుప్తును
తప్పుదారి పట్టించారు.
14 యెహోవా దాన్ని అయోమయంలో
పడేశాడు;[e]
ఐగుప్తు చేసిన ప్రతీ పనిలో వాళ్లు దాన్ని
పక్కదారి పట్టించారు,
బాగా తాగిన వ్యక్తి తన వాంతిలో తూలి
నట్టు దాన్ని తూలేలా చేశారు.
15 చేయడానికి ఐగుప్తుకు ఏ పనీ ఉండదు,
తలకే గానీ తోకకే గానీ, రెమ్మకే గానీ
రెల్లుకే గానీ* ఏ పనీ ఉండదు.
16 ఆ రోజు సైన్యాలకు అధిపతైన యెహోవా
ఐగుప్తు మీదికి తన చెయ్యి చాపడం వల్ల ఐగుప్తీ
యులు భయపడుతూ, వణికిపోతూ స్త్రీలలా
అవుతారు.[f] 17 వాళ్లు యూదా దేశాన్ని బట్టి
హడలిపోతారు. తమకు వ్యతిరేకంగా సైన్యాలకు
అధిపతైన యెహోవా తీసుకున్న నిర్ణయాన్ని
బట్టి, యూదా పేరు ఎత్తితే చాలు వాళ్లు భయప
డిపోతారు.[g]
18 ఆ రోజు కనాను భాష మాట్లాడే, సైన్యా
లకు అధిపతైన యెహోవాకు విశ్వసనీయంగా
ఉంటామని ప్రమాణం చేసే ఐదు నగరాలు
ఐగుప్తు దేశంలో ఉంటాయి.[h] ఒక నగరం నాశన
పురం అని పిలవబడుతుంది.

19:3 *లేదా "పాములోళ్లను."

19:13 *లేదా "మెంఫిస్." 19:15 *లేదా "తాటి మట్టకే గానీ జమ్ముకే గానీ" అయ్యుంటుంది.

19వ అధ్యా.
a యెష 19:11, 13
b యెష 8:19; అపొ 16:16; ప్రక 18:23
c యెష 20:3, 4; యిర్మీ 46:25, 26; యెహె 29:19
d యెహె 30:12; జెక 10:11
e నిర్గ 2:3
f ద్వితీ 11:10
g యెహె 29:10
h నిర్గ 9:25, 31; సామె 7:16

2వ వరుస
a కీర్త 78:12; యెహె 30:14
b యెష 44:25
c ఆది 41:8; 1రా 4:30; అపొ 7:22
d యిర్మీ 46:14; యెహె 30:13
e యోబు 12:20, 24; యెష 19:3
f యెష 11:15
g యెష 20:3, 4; యిర్మీ 25:17, 19; యిర్మీ 43:10, 11; యెహె 29:6
h యిర్మీ 43:4, 7; యిర్మీ 44:1

**19** ఆ రోజు ఐగుప్తు దేశం మధ్యలో
యెహోవాకు ఒక బలిపీఠం ఉంటుంది, దాని
సరిహద్దున యెహోవా గౌరవార్థం ఒక స్తంభం
ఉంటుంది. **20** అది ఐగుప్తు దేశంలో సైన్యా
లకు అధిపతైన యెహోవా గురించిన ఒక సూచ
నగా, సాక్ష్యంగా ఉంటుంది; ఎందుకంటే తమను
అణచివేసే వాళ్లను బట్టి వాళ్లు యెహోవాకు
మొరపెడతారు, ఆయన వాళ్లను రక్షించే ఒక
గొప్ప రక్షకుణ్ణి పంపిస్తాడు. **21** యెహోవా
ఐగుప్తీయులకు తనను తాను తెలియజేసుకుం
టాడు, ఆ రోజు ఐగుప్తీయులు యెహోవాను
తెలుసుకుంటారు, వాళ్లు బలుల్ని, కానుకల్ని
అర్పించి, యెహోవాకు మొక్కుబడి చేసుకొని
దాన్ని చెల్లిస్తారు. **22** యెహోవా ఐగుప్తును
కొడతాడు;[a] ఆయన దాన్ని కొడతాడు, బాగు
చేస్తాడు. వాళ్లు యెహోవా దగ్గరికి తిరిగొ
స్తారు, ఆయన వాళ్ల మొరల్ని విని వాళ్లను
బాగుచేస్తాడు.

**23** ఆ రోజు ఐగుప్తు నుండి అష్షూరు
వరకు ఒక రాజమార్గం[b] ఉంటుంది. అప్పుడు
అష్షూరు ఐగుప్తులోకి వస్తుంది, ఐగుప్తు అష్షూ
రులోకి వస్తుంది, ఐగుప్తు అష్షూరుతో కలిసి
దేవుణ్ణి సేవిస్తుంది. **24** ఆ రోజు ఇశ్రాయేలు
జనం ఐగుప్తు, అష్షూరులతో పాటు మూడో
జనం అయ్యి[c] భూమికి దీవెనగా ఉంటుంది.
**25** ఎందుకంటే సైన్యాలకు అధిపతైన యెహోవా,
“నా జనమైన ఐగుప్తూ, నా చేతిపనైన అష్షూరూ,
నా స్వాస్థ్యమైన ఇశ్రాయేలూ దీవెన పొందండి”[d]
అని అంటూ అప్పటికే దాన్ని దీవించేసి ఉంటాడు.

**20** అష్షూరు రాజైన సర్గోను తర్తానును*
అష్డోదుకు[e] పంపించిన సంవత్సరంలో
అతను అష్డోదు మీద యుద్ధం చేసి, దాన్ని
చెరపట్టాడు.[f] **2** ఆ సమయంలో, యెహోవా
ఆమోజు కుమారుడైన యెషయా[g] ద్వారా మాట్లా
డుతూ ఇలా చెప్పాడు: “నువ్వు వెళ్లి, నీ నడుం
మీదున్న గోనెపట్టను, నీ కాళ్లకున్న చెప్పుల్ని
తీసేయి.” కాబట్టి అతను వాటిని తీసేసి బట్టలు
లేకుండా,* వట్టికాళ్లతో తిరిగాడు.

**3** తర్వాత యెహోవా ఇలా అన్నాడు: “నా
సేవకుడైన యెషయా ఐగుప్తుకు,[h] ఇతియోపి
యాకు[a] సూచనగా,[b] హెచ్చరికగా మూడు
సంవత్సరాల పాటు బట్టలు లేకుండా, వట్టి
కాళ్లతో నడిచినట్టే, **4** అష్షూరు రాజు కూడా
చెరపట్టబడిన ఐగుప్తీయుల్ని,[c] ఇతియోపియా
ఖైదీలను, అంటే వాళ్లలోని అబ్బాయిల్ని, ముస
లివాళ్లను బట్టలు లేకుండా, వట్టికాళ్లతో, పిరు
దులు కనిపించేలా నడిపించుకుంటూ తీసు
కెళ్తాడు. అవును ఐగుప్తు అవమానాలపాలు
అవుతుంది. **5** వాళ్లు భయపడిపోతారు; తమ
నిరీక్షణయైన ఇతియోపియాను బట్టి, తమ గర్వ
కారణమైన ఐగుప్తును* బట్టి సిగ్గుపడతారు.
**6** ఆ రోజు ఈ సముద్రతీర ప్రాంతంలో నివసించే
ప్రజలు ఇలా అనుకుంటారు: ‘మనం ఆశపెట్టు
కున్న దానికి ఏమైందో చూడండి! సహాయం
కోసం, అష్షూరు రాజు నుండి రక్షణ కోసం
మనం దేని దగ్గరికైతే పారిపోయామో దానికి
ఏమైందో చూడండి! ఇప్పుడు మనం ఎలా తప్పిం
చుకుంటాం?’ ”

**21** సముద్రతీరాన ఉన్న ఎడారి* గురిం
చిన సందేశం:[d]

దక్షిణాన విసిరే సుడిగాలిలా అది
వస్తోంది,
ఎడారి నుండి, భీకర దేశం నుండి అది
వస్తోంది.[e]
**2** ఒక కఠినమైన దర్శనం నాకు
చూపబడింది:
మోసగాడు మోసపూరితంగా
ప్రవర్తిస్తున్నాడు,
నాశకుడు నాశనం చేస్తున్నాడు.
ఏలామూ, వెళ్లు! మాదీయా,
ముట్టడివేయి![f]
అది కలిగించిన వేదన అంతటినీ నేను
అంతం చేస్తాను.[g]
**3** అందుకే నేను తీవ్రంగా బాధపడు
తున్నాను,*[h]
ప్రసవించే స్త్రీకి వచ్చేలాంటి నొప్పులు
నాకు వచ్చాయి.

**19వ అధ్యా.**
a యెష 19:1
యిర్మీ 46:13
b యెష 11:16
యెష 35:8
యెష 40:3
c జెక 2:11
d ద్వితీ 32:9
కీర్త 115:12
యెష 61:9

**20వ అధ్యా.**
e యెహో 13:2, 3
f ఆమో 1:8
g యెష 1:1
h యెష 19:1

**2వ వరుస**
a యెష 18:1
b యెష 8:18
c యెష 19:4

**21వ అధ్యా.**
d యెష 13:1, 20
e యెష 13:4, 18
f యిర్మీ 51:11, 28
దాని 5:28, 30
g కీర్త 137:1
యెష 14:4, 7
యెష 35:10
h హబ 3:16

20:1 *లేదా “సైన్యాధికారిని.” 20:2 *లేదా “చాలీచాలని బట్టలతో.”

20:5 *లేదా “దేని సౌందర్యాన్ని చూసి ముగ్ధులయ్యారో ఆ ఐగుప్తును.” 21:1 *ప్రాచీన బాబిలోనియా ప్రాంతాన్ని సూచిస్తుందని తెలుస్తోంది. 21:3 *అక్ష., “నా తుంట్లలో చాలా నొప్పిగా ఉంది.”

వేదన వల్ల నేను ఏమీ వినలేక
పోతున్నాను;
దిగులు వల్ల ఏమీ చూడలేకపోతున్నాను.
4 నా హృదయం తడబడుతోంది, నేను
భయంతో వణికిపోతున్నాను.
నేను ఎంతగానో కోరుకున్న సంధ్య
వెలుగు నన్ను వణికిస్తోంది.
5 బల్లను సిద్ధం చేయండి, కూర్చోవడానికి
ఏర్పాట్లు చేయండి!
తినండి, తాగండి![a]
అధిపతులారా, లేచి డాలును అభిషే
కించండి!*
6 ఎందుకంటే, యెహోవా నాకు ఇలా
చెప్పాడు:
"వెళ్లి ఒక కావలివాణ్ణి నిలబెట్టు, అతనికి
ఏం కనిపిస్తుందో చెప్పమను."
7 ఒక జత గుర్రాలు లాగుతున్న
యుద్ధ రథం ఒకటి,
గాడిదలు లాగుతున్న యుద్ధ రథం
ఒకటి,
ఒంటెలు లాగుతున్న యుద్ధ రథం ఒకటి
అతనికి కనిపించాయి.
అతను జాగ్రత్తగా, చాలా తీక్షణంగా
చూశాడు.
8 తర్వాత అతను సింహంలా గట్టిగా ఇలా
అరిచాడు:
"యెహోవా, నేను రోజంతా కావలి
బురుజు మీద నిలబడుతున్నాను,
ప్రతీ రాత్రి నేను నా కావలి స్థలం దగ్గర
ఉండి కాపలా కాస్తున్నాను.[b]
9 చూడండి! గుర్రాల జత లాగుతున్న ఒక
యుద్ధ రథంలో
సైనికులు వస్తున్నారు."[c]
తర్వాత అతను ఇలా అన్నాడు:
"ఆమె కూలిపోయింది! బబులోను
కూలిపోయింది![d]
ఆమె దేవుళ్ల విగ్రహాలన్నిటినీ* ఆయన
పగలగొట్టి నేలమట్టం చేశాడు!"[e]

21:5 *లేదా "డాలుకు తైలం పూయండి." 21:9 *లేదా "చెక్కుడు విగ్రహాలన్నిటినీ."

21వ అధ్యా.
a దాని 5:1
b యెహె 3:17 హబ 2:1
c యిర్మీ 50:3, 9 యిర్మీ 51:27, 28
d యెష 13:19 యెష 14:4 యెష 45:1 యిర్మీ 51:8 దాని 5:28, 30 ప్రక 14:8 ప్రక 18:2
e యిర్మీ 50:2 యిర్మీ 51:44, 52

2వ వరుస
a 1రా 8:46
b ఆది 32:3 ద్వితీ 2:8 కీర్త 137:7
c యిర్మీ 25:17, 23
d యోబు 6:19 యిర్మీ 25:17, 23
e ఆది 25:13 కీర్త 120:5 పర 1:5 యెష 42:11 యిర్మీ 49:28 యెహె 27:21

10 నూర్చబడిన నా ప్రజలారా,
నా కళ్లంలో* నూర్చబడిన ధాన్యమా,[a]
సైన్యాలకు అధిపతీ ఇశ్రాయేలు దేవుడూ
అయిన యెహోవా నుండి నేను విన్నది
మీకు చెప్పాను.
11 దూమా* గురించిన సందేశం:
శేయీరు[b] నుండి ఎవరో నన్ను ఇలా
అడుగుతున్నారు:
"కావలివాడా, రాత్రి ఎంత సమయ
మైంది?
కావలివాడా, రాత్రి ఎంత సమయ
మైంది?"
12 కావలివాడు ఇలా చెప్పాడు:
"తెల్లవారుతోంది, అలాగే రాత్రి కూడా
వస్తోంది.
మీరు అడగాలనుకుంటే అడగండి.
మళ్లీ రండి!"
13 ఎడారి మైదానం గురించిన సందేశం:
దెదాను[c] ప్రయాణికులారా,
ఎడారి మైదానంలోని అడవిలో మీరు
రాత్రి గడుపుతారు.
14 తేమా[d] దేశ నివాసులారా,
దాహంగా ఉన్న వ్యక్తి కోసం నీళ్లు
తీసుకురండి,
పారిపోతున్న వ్యక్తి కోసం రొట్టె
తీసుకురండి.
15 ఎందుకంటే వాళ్లు ఖడ్గం నుండి, దూసిన
ఖడ్గం నుండి పారిపోయి వచ్చారు,
ఎక్కుపెట్టిన విల్లు నుండి, క్రూరమైన
యుద్ధం నుండి పారిపోయి వచ్చారు.
16 ఎందుకంటే యెహోవా నాతో ఇలా
అన్నాడు: "కూలివాడి సంవత్సరాల్లా,* ఒక్క
సంవత్సరంలో# కేదారు[e] ఘనత అంతా మాయ
మైపోతుంది. 17 కేదారు యోధుల్లో కొంత
మంది విలుకాండ్రే మిగులుతారు, ఇశ్రాయేలు
దేవుడైన యెహోవా ఈ మాట చెప్పాడు."

21:10 *పదకోశం చూడండి. 21:11 *"నిశ్శబ్దం" అని అర్థం. 21:16 *లేదా "కూలివాడు లెక్కించినంత జాగ్రత్తగా లెక్కిస్తే." #అంటే, సరిగ్గా ఒక్క సంవత్సరంలో.

**22** దర్శన లోయ* గురించిన సందేశం:[a]
మీకు ఏమైంది? మీరంతా ఇంటి
పైకప్పుల మీదికి ఎందుకు
వెళ్లారు?
2 నువ్వు అల్లరితో నిండివుండే దానివి,
కోలాహలం నిండిన నగరానివి, ఉల్లసించే
పట్టణానివి.
నీలో హతులైనవాళ్లు ఖడ్గం వల్ల హత
మవ్వలేదు,
వాళ్లు యుద్ధంలో చనిపోలేదు.[b]
3 నీ నియంతలంతా కలిసి పారిపోయారు.[c]
విల్లు అవసరం లేకుండానే వాళ్లను
ఖైదీలుగా తీసుకెళ్లారు.
దొరికిన వాళ్లందర్నీ ఖైదీలుగా తీసు
కెళ్లారు,[d]
చాలాదూరం పారిపోయినా పట్టుకొని
తీసుకెళ్లారు.
4 అందుకే నేనిలా అన్నాను: “మీ దృష్టి నా
మీద నుండి పక్కకు తిప్పండి,
నేను వెక్కివెక్కి ఏడుస్తాను.[e]
నా ప్రజల కూతురి* నాశనాన్ని బట్టి
నేను బాధపడుతున్నాను,
నన్ను ఓదార్చడానికి అదేపనిగా
ప్రయత్నించకండి.[f]
5 ఎందుకంటే అది దర్శన లోయలో
అయోమయం, ఓటమి, భయాందోళన[g]
ఉండే రోజు,
అది సర్వోన్నత ప్రభువూ సైన్యాలకు
అధిపతీ అయిన యెహోవా నుండి
వస్తుంది.
ప్రాకారం కూలగొట్టబడుతుంది,[h]
పర్వతం వరకు అరుపు
వినిపిస్తుంది.
6 ఏలాము[i] అంబులపొది తీసుకొని
సైనికులున్న రథాలతో, గుర్రాలతో*
వస్తోంది;
కీరు[a] డాలును బయటికి తీస్తుంది.*
7 నీ శ్రేష్ఠమైన లోయలు
యుద్ధ రథాలతో నిండిపోతాయి,
నగర ద్వారం దగ్గర గుర్రాలు* వాటివాటి
స్థానాల్లో నిలబడతాయి.
8 యూదా ముసుగు* తీసేయబడుతుంది.
“ఆ రోజు నువ్వు అడవి గృహంలోని[b] ఆయుధ
శాల వైపు చూస్తావు. 9 దావీదు నగర ప్రాకా
రంలో మీకు చాలా బీటలు కనిపిస్తాయి.[c]
దిగువ కోనేరులో[d] మీరు నీళ్లు నిల్వచేస్తారు.
10 మీరు యెరూషలేములోని ఇళ్లను లెక్క
పెడతారు, దాని ప్రాకారాన్ని దృఢపర్చడానికి
ఆ ఇళ్లను కూలగొడతారు. 11 పాత కోనేరు
లోని నీళ్ల కోసం ప్రాకారపు రెండు గోడల మధ్య
మీరు ఒక జలాశయాన్ని కడతారు, కానీ దాని
మహాగొప్ప నిర్మాణకుడి* వైపు మీరు చూడరు;
చాలాకాలం ముందు దాన్ని నిర్మించిన దేవుణ్ణి
మీరు చూడరు.
12 ఆ రోజు సర్వోన్నత ప్రభువూ సైన్యాలకు
అధిపతీ అయిన యెహోవా
ఏడ్వమని, దుఃఖించమని చెప్తాడు,[e]
గుండు గీయించుకోమని, గోనెపట్ట
కట్టుకోమని చెప్తాడు.
13 కానీ ప్రజలు సంబరాలు చేసుకుంటూ
సంతోషిస్తున్నారు,
పశువుల్ని, గొర్రెల్ని వధిస్తున్నారు,
మాంసం తింటూ ద్రాక్షారసం
తాగుతున్నారు.[f]
‘ఎలాగూ రేపు చచ్చిపోతాం కదా, రండి
తిందాం, తాగుదాం’[g] అని చెప్పుకుం
టున్నారు.”
14 అప్పుడు సైన్యాలకు అధిపతైన యెహోవా
నా చెవుల్లో ఈ విషయాన్ని వెల్లడిచేశాడు:
“‘మీరు చనిపోయేవరకు, మీరు చేసిన ఈ పాపా
నికి ప్రాయశ్చిత్తం జరగదు’[h] అని సర్వోన్నత
ప్రభువూ సైన్యాలకు అధిపతీ అయిన యెహోవా
అంటున్నాడు.”

**22:1** *యెరూషలేమును సూచిస్తుందని స్పష్టమౌ తోంది. **22:4** *బహుశా జాలిని లేదా సానుభూతిని కావ్యరూపంలో ఇలా వ్యక్తం చేసివుండవచ్చు. **22:6** *లేదా “గుర్రపురౌతులతో.”

**22:6** *లేదా “సిద్ధం చేస్తుంది.” **22:7** *లేదా “గుర్రపురౌతులు.” **22:8** *లేదా “రక్షణ.” **22:11** *లేదా “రూపకర్త.”

**22వ అధ్యా.**
*a* యిర్మీ 6:6
*b* యెష 3:1
యిర్మీ 38:2
విలా 4:9
*c* 2రా 25:4, 5
*d* 2రా 25:11
*e* యిర్మీ 4:19
యిర్మీ 8:18, 19
యిర్మీ 9:1
*f* మీకా 1:8, 9
*g* మీకా 7:4
*h* 2రా 25:10
నెహె 1:3
*i* ఆది 10:22

**2వ వరుస**
*a* 2రా 16:9
*b* 1రా 7:1, 2
*c* 2రా 25:9, 10
యిర్మీ 52:7
*d* నెహె 3:15
*e* యోవే 2:17
*f* యెష 5:12
యెష 56:12
ఆమో 6:1, 4
లూకా 17:27
యాకో 5:5
*g* 1కొ 15:32
*h* లేవీ 26:31
యెష 1:11
యిర్మీ 15:1
యెహె 24:13

**15** సర్వోన్నత ప్రభువూ సైన్యాలకు అధి
పతీ అయిన యెహోవా చెప్పేదేమిటంటే:
“గృహనిర్వాహకుడిగా, రాజభవనం మీద పర్య
వేక్షకుడిగా ఉన్న షెబ్నా[a] దగ్గరికి వెళ్లి నువ్విలా
చెప్పు: **16** ‘నీకు ఇక్కడ ఏం పనుంది? ఇక్కడ
నీకు ఎవరు ఉన్నారని నీ కోసం ఇక్కడ సమాధి
తొలిపించుకున్నావు?’ అతను ఎత్తైన స్థలంలో
తనకోసం ఒక సమాధి తొలిపించుకుంటున్నాడు;
ఒక బండలో తన కోసం విశ్రాంతి స్థలాన్ని* తొలి
పించుకుంటున్నాడు. **17** ‘ఓ మనిషీ, ఇదిగో!
యెహోవా నిన్ను బలంగా కిందికి విసిరేసి, బల
వంతంగా నిన్ను పట్టుకుంటాడు. **18** ఆయన
నిన్ను గట్టిగా చుట్టి, బంతిని విసిరేసినట్టు విశాల
మైన దేశంలోకి విసిరేస్తాడు. నువ్వు అక్కడే చని
పోతావు, ఘనమైన నీ రథాలు కూడా అక్కడే
ఉండిపోతాయి; అది నీ యజమాని ఇంటికి అవ
మానం. **19** నీ పదవి నుండి నిన్ను
దించేస్తాను, నీ ఉద్యోగంలో నుండి నిన్ను తీసిపా
రేస్తాను.

**20** “‘ఆ రోజు నేను హిల్కీయా కుమారుడూ
నా సేవకుడూ అయిన ఎల్యాకీమును[b] పిలు
స్తాను, **21** నీ నిలువుటంగీని అతనికి తొడుగు
తాను, నీ దట్టీని అతని నడుము చుట్టూ గట్టిగా
కడతాను,[c] నీ అధికారాన్ని* అతని చేతుల్లో
పెడతాను. యెరూషలేము నివాసులకు, యూదా
ఇంటివాళ్లకు అతను తండ్రిగా ఉంటాడు.
**22** దావీదు ఇంటి తాళంచెవిని[d] నేను అతని
భుజాల మీద పెడతాను. అతను తెరిస్తే ఎవ్వరూ
మూయలేరు; అతను మూస్తే ఎవ్వరూ తెరవ
లేరు. **23** కదలని చోట మేకును దిగగొట్టి
నట్టు నేను అతన్ని స్థిరపరుస్తాను; అతని తండ్రి
ఇంటికి అతను మహిమగల సింహాసనం అవు
తాడు. **24** అతని తండ్రి ఇంటి మహిమ* అంత
టినీ, అంటే అతని వంశస్థుల మహిమను,
సంతానపు# మహిమను, చిన్న పాత్రలన్నిటి
మహిమను, గుండ్రటి గిన్నెల మహిమను, పెద్ద
చెంబులన్నిటి మహిమను వాళ్లు అతని మీద
వేలాడదీస్తారు.

**25** “సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా
అంటున్నాడు: ‘ఆ రోజు, కదలని చోట దిగ
గొట్టబడిన మేకు తీసేయబడుతుంది,[a] అది
పడిపోయి నాశనమౌతుంది, దానికి తగిలించిన
బరువు పడిపోయి నాశనమౌతుంది; ఎందుకంటే
యెహోవాయే స్వయంగా ఈ మాట చెప్పాడు.’ ”

**23** తూరు గురించిన సందేశం:[b]
తర్షీషు ఓడలారా,[c] విలపించండి!
ఓడరేవు నాశనం చేయబడింది;
అందులోకి ప్రవేశించడం వీలుకాదు.
కిత్తీము[d] దేశం నుండి ఈ వార్త వాళ్లకు
అందింది.
**2** సముద్రతీర నివాసులారా, మౌనంగా
ఉండండి.
సముద్రాన్ని దాటే సీదోను వర్తకుల
సంపదలతో నువ్వు నిండిపోయావు.
**3** షీహోరు*[e] ధాన్యం, నైలు నది పంట
అంటే, తూరు ఆదాయమంతా
అనేక జలాల మీద వెళ్లి దేశాలకు
లాభాలు తీసుకొచ్చింది.[f]
**4** సముద్ర ఆశ్రయదుర్గమైన సీదోనూ,
సిగ్గుపడు.
ఎందుకంటే సముద్రం ఇలా అంది:
“నేను పురిటినొప్పులు పడలేదు, బిడ్డను
కనలేదు,
యువకుల్ని, యువతుల్ని* పెంచి పెద్ద
చేయలేదు.”[g]
**5** ఐగుప్తు గురించిన కబురు విన్నప్పుడు[h]
వేదనపడినట్టే,
తూరు గురించిన కబురు విన్నప్పుడు
ప్రజలు వేదనపడతారు.[i]
**6** సముద్రం మీద ప్రయాణించి తర్షీషుకు
వెళ్లండి!
సముద్రతీర నివాసులారా,
విలపించండి!
**7** పూర్వకాలం నుండి, దాని తొలినాళ్ల
నుండి ఎంతో ఉల్లాసంగా ఉన్న
మీ నగరం ఇదేనా?

**22వ అధ్యా.**
a 2రా 18:37; 2రా 19:2
b 2రా 18:26, 37
c ఆది 41:41, 42; ఎస్తే 8:15
d ప్రక 3:7

**2వ వరుస**
a యెష 22:15, 17

**23వ అధ్యా.**
b యిర్మీ 25:17, 22; యిర్మీ 47:4; యెహె 26:3; యెహె 27:2; యోవే 3:4; ఆమో 1:9, 10; జెక 9:3, 4
c 2ది 9:21; యెహె 27:25
d ఆది 10:2, 4; యిర్మీ 2:10; యెహె 27:6
e యిర్మీ 2:18
f యెహె 27:32, 33; యెహె 28:4
g యిర్మీ 47:4
h యెష 19:1, 16
i యెహె 27:35; యెహె 28:19

22:16 *అక్ష., “నివాసాన్ని.” 22:21 *లేదా “ఆధిపత్యాన్ని.” 22:24 *అక్ష., “బరువు.” #లేదా “చిగుర్ల.”

23:3 *అంటే, నైలు నది శాఖ. 23:4 *అక్ష., “కన్యల్ని.”

వేరే దేశాల్లో నివసించేలా దాని పాదాలు
దాన్ని దూర దేశాలకు నడిపించేవి.
8 తూరు కిరీటాలు ఇస్తూ ఉండేది;
దాని వ్యాపారులు అధిపతులు;
దాని వర్తకుల్ని లోకమంతా
గౌరవించేది.[a]
అలాంటి తూరుకు ఇలా జరగాలని
నిర్ణయించింది ఎవరు?
9 సైన్యాలకు అధిపతైన యెహోవాయే
అలా నిర్ణయించాడు;
దాని గర్వాన్ని, దాని సౌందర్యాన్ని
హీనపర్చడానికి,
లోకమంతటా గౌరవించబడిన వాళ్లను
అవమానపర్చడానికి అలా చేశాడు.[b]
10 తర్షీషు కూతురా, నైలు నదిలా
నీ దేశాన్ని దాటివెళ్లు.
ఇక దానిలో నౌకా కేంద్రం* అనేదే లేదు.[c]
11 ఆయన సముద్రం మీద తన చెయ్యి
చాపాడు;
రాజ్యాల్ని కుదిపేశాడు.
ఫేనీకే బలమైన దుర్గాల్ని సమూలంగా
నాశనం చేయమని యెహోవా
ఆదేశించాడు.[d]
12 ఆయన ఇలా అంటున్నాడు: “అణచి
వేయబడిన సీదోను కన్యా,
నువ్విక ఎంతమాత్రం సంతోషించవు.[e]
లే, సముద్రం మీద కిత్తీముకు[f] పారిపో.
కానీ అక్కడ కూడా నీకు నెమ్మది
ఉండదు.”
13 ఇదిగో! కల్దీయుల[g] దేశాన్ని చూడండి.
అష్షూరు[h] కాదు ఈ ప్రజలే
దాన్ని* ఎడారి ప్రాణులు తిరిగే స్థలంగా
చేశారు.
వాళ్లు ముట్టడి బురుజుల్ని కట్టి,
దాని పటిష్ఠమైన బురుజుల్ని కూలగొట్టి,[i]
దాన్ని శిథిలాల కుప్పగా
మార్చేశారు.

14 తర్షీషు ఓడలారా, విలపించండి,
ఎందుకంటే మీ బలమైన దుర్గం నాశనం
చేయబడింది.[a]
15 ఆ రోజు తూరు 70 సంవత్సరాల పాటు,
అంటే ఒక రాజు జీవితకాలమంత సమయం
మరవబడుతుంది.[b] ఆ 70 సంవత్సరాల ముగిం
పులో, ఈ వేశ్య పాటలో ఉన్నట్టు దానికి జరు
గుతుంది:
16 “మరవబడిన వేశ్యా, వీణ* తీసుకొని
నగరమంతా తిరుగు.
నైపుణ్యంతో నీ వీణను వాయించు;
వాళ్లు నిన్ను గుర్తుచేసుకునేలా
చాలా పాటలు పాడు.”
17 ఆ 70 సంవత్సరాల ముగింపులో
యెహోవా తూరు మీదికి తన దృష్టిని మళ్లిస్తాడు;
అది మళ్లీ పడుపుసొమ్ము సంపాదించడం
కోసం భూమ్మీదున్న రాజ్యాలన్నిటితో వ్యభిచారం
చేస్తుంది. 18 అయితే దాని లాభం, దాని
పడుపుసొమ్ము యెహోవాకు ప్రతిష్ఠితం అవు
తాయి. ఆ సొమ్మును కూడబెట్టడం గానీ, పక్క
నపెట్టడం గానీ జరగదు; ఎందుకంటే యెహోవా
సన్నిధిలో నివసించేవాళ్లు కడుపునిండా తినేలా,
ప్రశస్తమైన బట్టలు వేసుకునేలా ఆ సొమ్ము వాళ్ల
కోసం ఉపయోగించబడుతుంది.[c]

# 24

ఇదిగో! యెహోవా దేశాన్ని*
ఖాళీ చేయించి దాన్ని నిర్జనం
చేస్తున్నాడు.[d]
ఆయన దాన్ని తలకిందులు చేసి,[e]
దాని నివాసుల్ని చెదరగొడతాడు.[f]
2 అందరి పరిస్థితి ఒకేలా ఉంటుంది:
ప్రజలకు, యాజకుడికి,
దాసుడికి, యజమానికి,
దాసురాలికి, యజమానురాలికి,
అమ్మేవాడికి, కొనేవాడికి,
అప్పు ఇచ్చేవాడికి, అప్పు తీసుకునే
వాడికి,
వడ్డీ తీసుకునేవాడికి, వడ్డీ కట్టేవాడికి
అందరికీ ఒకేలా జరుగుతుంది.[g]

**23వ అధ్యా.**
a యెహె 28:2
b దాని 4:37 యాకో 4:6
c యెష 23:1 యెహె 26:14, 17
d యెహె 26:5, 15
e యెహె 26:13
f యెహె 27:6
g యెష 13:19 హబ 1:6
h యెష 10:12 నహూ 3:18 జెఫ 2:13
i యెహె 26:8, 9

**2వ వరుస**
a యెష 23:1
b యిర్మీ 25:8, 11 యిర్మీ 27:3, 6
c యెష 60:5

**24వ అధ్యా.**
d యెష 5:5 యిర్మీ 4:6 యెహె 6:6
e 2రా 21:13
f ద్వితీ 28:63, 64 నెహె 1:8 యిర్మీ 9:16
g యెహె 7:12, 13

23:10 *లేదా “ఓడరేవు” అయ్యుంటుంది. 23:13 *ఇది బహుశా తూరును సూచిస్తుండవచ్చు.

23:16 *ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణ లాంటిది కాదు. 24:1 *లేదా “భూమిని.”

3 దేశం పూర్తిగా ఖాళీ చేయబడుతుంది;
అది పూర్తిగా దోచుకోబడుతుంది,[a]
ఎందుకంటే యెహోవా ఈ మాట
చెప్పాడు.
4 దేశం శోకిస్తోంది;*[b] అది పాడైపోతోంది.
పండే భూమి బీడుబారిపోతోంది; అది
వాడిపోతోంది.
దేశంలోని ప్రముఖులు కృశించి
పోతున్నారు.
5 నివాసులు దేశాన్ని కలుషితం
చేశారు,[c]
వాళ్లు ఆజ్ఞలు మీరారు,[d]
నియమాలు మార్చారు,[e]
శాశ్వతమైన* ఒప్పందానికి#[f] కట్టుబడి
ఉండలేదు.
6 అందుకే శాపం దేశాన్ని మింగేస్తోంది,[g]
దాని నివాసులు దోషులుగా ఎంచ
బడుతున్నారు.
దానివల్లే దేశ నివాసుల సంఖ్య తగ్గి
పోయింది,
చాలా కొద్దిమందే మిగిలారు.[h]
7 కొత్త ద్రాక్షారసం దుఃఖిస్తోంది,* ద్రాక్షవల్లి
వాడిపోతోంది,[i]
హృదయం సంతోషంగా ఉన్నవాళ్లంతా
నిట్టూరుస్తున్నారు.[j]
8 కంజీరల* సంతోషనాదం ఆగిపోయింది;
ఉల్లసించేవాళ్ల శబ్దం ఇక
వినబడడం లేదు;
వీణల# సంతోషనాదం ఆగిపోయింది.[k]
9 వాళ్లు పాటలు లేకుండా ద్రాక్షారసం
తాగుతున్నారు,
మద్యం తాగేవాళ్లకు అది చేదుగా అని
పిస్తోంది.
10 నిర్జనమైన పట్టణం కూలగొట్టబడింది;[l]
ఎవరూ ప్రవేశించకుండా ప్రతీ ఇంటి
తలుపు మూసేయబడింది.

11 వాళ్లు ద్రాక్షారసం కోసం వీధుల్లో కేకలు
వేస్తున్నారు.
సంతోషమంతా కనుమరుగైపోయింది;
దేశంలోని ఆనందమంతా
ఆవిరైపోయింది.[a]
12 నగరం శిథిలమైపోయింది;
నగర ద్వారం రాళ్లకుప్పగా మారింది.[b]
13 జనాల మధ్య దేశం పరిస్థితి
ఒలీవ చెట్టునుండి పండ్లను రాలగొట్టి
నప్పటిలా,[c]
ద్రాక్షల కోత ముగిసి పరిగె ఏరుకునే
టప్పటిలా ఉంటుంది.[d]
14 వాళ్లు తమ గొంతెత్తి
సంతోషంతో కేకలు వేస్తారు.
పడమటి* నుండి వాళ్లు యెహోవా
గొప్పతనాన్ని చాటిస్తారు.[e]
15 అందుకే వాళ్లు తూర్పు* ప్రాంతంలో[f]
యెహోవాను మహిమపరుస్తారు;
సముద్ర ద్వీపాల్లో, ఇశ్రాయేలు
దేవుడైన యెహోవా పేరును మహిమ
పరుస్తారు.[g]
16 భూమి అంచుల నుండి ఇలా పాటలు
వినబడుతున్నాయి:
"నీతిమంతుడైన దేవునికి[h] మహిమ*
కలగాలి!"
కానీ నేనిలా అన్నాను: "నేను క్షీణించి
పోతున్నాను, క్షీణించిపోతున్నాను!
అయ్యో, నాకు శ్రమ! మోసగాళ్లు మోస
పూరితంగా ప్రవర్తించారు;
వాళ్లు మోసంతో మోసపూరితంగా
ప్రవర్తించారు."[i]
17 దేశ నివాసీ! నీ కోసం విపరీతమైన
భయం, గోతులు, ఉచ్చులు
వేచివున్నాయి.[j]
18 భయం పుట్టించే శబ్దం విని పారిపోతున్న
వ్యక్తి గోతిలో పడతాడు,
గోతిలో నుండి పైకి వచ్చే వ్యక్తి ఉచ్చులో
చిక్కుకుంటాడు.[k]

24:4, 7 *లేదా "ఎండిపోతోంది" అయ్యుంటుంది. 24:5 *లేదా "పురాతన." #లేదా "నిబంధనకు." 24:8 *అంటే, గిలకల తప్పెట. #ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు.

24:14 *అక్ష., "సముద్రం." 24:15 *అక్ష., "వెలుగు." 24:16 *లేదా "అలంకారం."

24వ అధ్యా.
a ద్వితీ 29:28
b విలా 1:4
c లేవీ 18:24 సం 35:33, 34 యిర్మీ 3:1 యిర్మీ 23:10, 11 విలా 4:13
d 2రా 22:13 దాని 9:5
e మీకా 3:11
f నిర్గ 19:3, 5 నిర్గ 24:7 యిర్మీ 31:32
g లేవీ 26:15, 16
h ద్వితీ 28:15, 62
i యిర్మీ 8:13 యోవే 1:10
j యెష 32:12
k యిర్మీ 7:34
l 2రా 25:8-10

2వ వరుస
a విలా 5:15
b యెష 32:14 యిర్మీ 9:11 విలా 1:4 విలా 2:8, 9
c ద్వితీ 24:20
d యిర్మీ 6:9 యెహె 6:8
e యెష 40:9 యిర్మీ 31:12 యిర్మీ 33:10, 11
f యెష 43:5
g యెష 11:11 యెష 60:9
h నిర్గ 15:11 ఎజ్రా 9:15 కీర్త 145:7 ప్రక 15:3
i యిర్మీ 9:2, 3
j యిర్మీ 8:3 యెహె 14:21
k యిర్మీ 48:44

ఆకాశ తూములు* తెరవబడతాయి,
నేల పునాదులు కంపిస్తాయి.
19 భూమి బద్దలైపోయింది;
అది కుదిపేయబడింది;
అది విపరీతంగా కంపిస్తోంది.[a]
20 బాగా తాగిన వ్యక్తిలా భూమి
తూలుతోంది,
గాలికి గుడిసె ఊగినట్టు అది
అటూఇటూ ఊగుతోంది.
దాని పాపం దాని మీద చాలా బరువుగా
ఉంది,[b]
అది మళ్లీ లేవడం వీలుకాని విధంగా
పడిపోతుంది.
21 ఆ రోజు యెహోవా, పైనున్న స్థలాల్లోని
సైన్యం మీదికి,
కిందున్న భూరాజుల మీదికి తన దృష్టిని
మళ్లిస్తాడు.
22 ఖైదీలను గుంటలోకి సమకూర్చినట్టు,
వాళ్లను సమకూర్చి,
చెరసాలలో వేసి, దాన్ని మూసేస్తారు;
చాలా రోజుల తర్వాత ఆయన వాళ్ల
మీదికి తన దృష్టిని మళ్లిస్తాడు.
23 నిండు చంద్రుడు చీకటి అవుతాడు,
ప్రకాశించే సూర్యుడు వెలవెలబోతాడు,[c]
ఎందుకంటే సైన్యాలకు అధిపతైన
యెహోవా సీయోను పర్వతం[d] మీద,
యెరూషలేములో రాజయ్యాడు;[e]
ఆయన తన ప్రజల పెద్దల* ముందు
మహిమతో పరిపాలిస్తాడు.[f]

25 యెహోవా, నువ్వే నా దేవుడివి.
నేను నిన్ను ఘనపరుస్తాను,
నీ పేరును స్తుతిస్తాను,
ఎందుకంటే నువ్వు అద్భుతమైన పనులు
చేశావు,[g]
పురాతన కాలంలో ఉద్దేశించిన* వాటిని[h]
విశ్వసనీయతతో,[i] నమ్మకత్వంతో
నెరవేర్చావు.
2 నువ్వు నగరాన్ని రాళ్లకుప్పగా
చేశావు,
ప్రాకారాలున్న పట్టణాన్ని శిథిలాలుగా
మార్చావు.
పరదేశుల బురుజు ఇక ఎంతమాత్రం
కోటలా లేదు;
అది ఎప్పటికీ తిరిగి కట్టబడదు.
3 అందుకే బలమైన జనం నిన్ను మహిమ
పరుస్తుంది;
నిరంకుశ జనాల నగరం నీకు భయప
డుతుంది.[a]
4 ఎందుకంటే నువ్వు దీనులకు
బలమైన కోటగా
కష్టాల్లో ఉన్న పేదవాడికి బలమైన
దుర్గంగా,[b]
తుఫాను వచ్చినప్పుడు ఆశ్రయంగా,
ఎండలో నీడగా ఉన్నావు.[c]
నిరంకుశ పాలకుల కోపం, గోడను
ఢీకొట్టే తుఫానులా,
5 ఎండిపోయిన దేశంలోని వేడిలా
ఉన్నప్పుడు,
అపరిచితుల అల్లకల్లోలాన్ని నువ్వు
అణచివేస్తావు.
మేఘం నీడ వల్ల వేడి అణచివేయ
బడినట్టు
నిరంకుశ పాలకుల పాట అణచివేయ
బడుతుంది.
6 సైన్యాలకు అధిపతైన యెహోవా
ఈ పర్వతం[d] మీద అన్ని జనాలకు
శ్రేష్ఠమైన వంటకాలతో విందు ఏర్పాటు
చేస్తాడు;[e]
శ్రేష్ఠమైన ద్రాక్షారసంతో,*
మూలుగతో నిండిన శ్రేష్ఠమైన వంట
కాలతో,
వడగట్టిన శ్రేష్ఠమైన ద్రాక్షారసంతో విందు
ఏర్పాటు చేస్తాడు.
7 ఈ పర్వతం మీద, ఆయన అన్ని జనాల
మీదున్న ముసుగును,

24:18 *లేదా “ప్రవాహ ద్వారాలు.” 24:23 *అక్ష., “తన పెద్దల.” 25:1 *లేదా “ఆలోచించిన.”

25:6 *లేదా “మడ్డి మీద పేరుకున్న చిక్కని ద్రాక్షారసంతో.”

**24వ అధ్యా.**
a యిర్మీ 4:24
b 2రా 21:16; 2ది 36:15, 16; యిర్మీ 14:20
c ప్రక 21:23
d కీర్త 132:13; యెష 12:6; యోవే 3:17; మీకా 4:7; జెక 2:10
e కీర్త 97:1; ప్రక 11:17
f 1రా 8:11

**25వ అధ్యా.**
g కీర్త 40:5; కీర్త 98:1; కీర్త 107:8; కీర్త 145:1, 4
h కీర్త 33:11
i ద్వితీ 32:4; నెహె 9:33

**2వ వరుస**
a కీర్త 46:10; కీర్త 66:3; యెహె 38:23
b కీర్త 46:1; నహూ 1:7; జెఫ 3:12
c కీర్త 91:1; కీర్త 121:5-7; యెష 49:10
d యెష 11:9; యెష 65:25
e కీర్త 72:16; కీర్త 85:11, 12; యిర్మీ 31:12

దేశాలన్నిటినీ కప్పుతున్న తెరను
తీసేస్తాడు.*
8 ఇక ఎప్పుడూ ఉండకుండా మరణాన్ని
ఆయన మింగేస్తాడు,[a]
సర్వోన్నత ప్రభువైన యెహోవా, ప్రజలం
దరి ముఖాల మీది కన్నీళ్లను తుడి
చేస్తాడు.[b]
భూమంతటా ఉన్న తన ప్రజల నిందను
ఆయన తీసేస్తాడు,
యెహోవాయే స్వయంగా ఈ మాట
చెప్పాడు.
9 ఆ రోజు వాళ్లు ఇలా చెప్పుకుంటారు:
"ఇదిగో! ఈయనే మన దేవుడు![c]
మనం ఈయన మీద ఆశపెట్టుకున్నాం,[d]
ఈయనే మనల్ని రక్షిస్తాడు.[e]
ఈయనే యెహోవా!
మనం ఈయన మీద ఆశపెట్టుకున్నాం.
ఆయన దయచేసే రక్షణను బట్టి మనం
సంతోషిద్దాం, ఆనందిద్దాం."[f]
10 ఎందుకంటే యెహోవా చెయ్యి ఈ
పర్వతం మీద ఉంటుంది,[g]
గడ్డిని తొక్కి ఎరువుకుప్పగా చేసినట్టు
మోయాబు దాని స్థలంలో తొక్క
బడుతుంది.[h]
11 ఈతగాడు ఈతకొట్టడానికి తన చేతులు
చాపినట్టు
ఆయన దానిలోకి తన చేతులు
చాపుతాడు,
తన చేతుల్ని నేర్పుగా తిప్పుతూ
దాని అహంకారాన్ని అణచివేస్తాడు.[i]
12 ప్రాకారాలుగల నగరాన్ని,
దాని ఎత్తైన రక్షణగోడలతో పాటు
కూలగొడతాడు;
ఆయన దాన్ని నేలమట్టం చేస్తాడు,
మట్టిలో కలిపేస్తాడు.

26 ఆ రోజు యూదా దేశంలో[j] ఈ పాట
పాడతారు:[k]
"మనకొక బలమైన నగరం[l] ఉంది.
ఆయన, రక్షణను దానికి ప్రాకారాలుగా,
కోట గోడలుగా చేస్తాడు.[a]
2 నీతిగల జనం, నమ్మకమైన
ప్రవర్తనగల జనం
ప్రవేశించేలా నగర ద్వారాలు తెరవండి.[b]
3 నీ మీద పూర్తిగా ఆధారపడేవాళ్లను*
నువ్వు కాపాడతావు;
నువ్వు వాళ్లకు ఎప్పుడూ శాంతిని దయ
చేస్తావు,[c]
ఎందుకంటే వాళ్లు నిన్నే నమ్ముకున్నారు.[d]
4 ఎల్లప్పుడూ యెహోవా మీద నమ్మకం
ఉంచండి,[e]
ఎందుకంటే యెహోవా* యెహోవాయే
నిత్య ఆశ్రయదుర్గం.#[f]
5 ఎత్తైన చోట, అంటే ఉన్నతమైన
నగరంలో నివసించేవాళ్లను ఆయన
కిందికి దించాడు.
ఆయన దాన్ని కిందికి దించుతాడు,
నేల మీదికి రప్పిస్తాడు;
ధూళిలోకి విసిరేస్తాడు.
6 పాదం దాన్ని తొక్కుతుంది,
కష్టాల్లో ఉన్నవాళ్ల పాదాలు, దీనుల
అడుగులు దాన్ని తొక్కుతాయి."
7 నీతిమంతుల దారి తిన్నగా* ఉంటుంది.
నువ్వు నిజాయితీపరుడివి కాబట్టి
నీతిమంతుల మార్గాన్ని చదును
చేస్తావు.
8 యెహోవా, నీ తీర్పుల మార్గాన్ని మేము
అనుసరిస్తున్నప్పుడు
మేము నీ మీదే ఆశపెట్టుకుంటున్నాం.
నీ కోసం, నీ పేరు కోసం* మా ప్రాణం
తపిస్తోంది.
9 రాత్రిపూట నా ప్రాణం నీ కోసం
తపిస్తోంది,

25:7 *అక్ష., "మింగేస్తాడు."

26:3 *లేదా "స్థిరమైన మనసున్నవాళ్లను" అయ్యుంటుంది. 26:4 *అక్ష., "యా." ఇది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం. #అక్ష., "బండరాయి." 26:7 *లేదా "సమతలంగా." 26:8 *అంటే, నువ్వూ నీ పేరూ జ్ఞాపకం చేసుకోబడాలని, తెలియజేయబడాలని.

**25వ అధ్యా.**
a హోషే 13:14; 1కొ 15:54; 2తి 1:10; ప్రక 20:14
b యెష 35:10; ప్రక 7:17; ప్రక 21:4
c యెష 25:1
d కీర్త 37:34; కీర్త 146:5
e మీకా 7:7
f కీర్త 20:5; జెఫ 3:14, 15
g కీర్త 132:13, 14; యెష 12:6
h యెష 15:1; జెఫ 2:9
i యిర్మీ 48:29; యాకో 4:6

**26వ అధ్యా.**
j యిర్మీ 33:10, 11
k నిర్గ 15:1; 2స 22:1; యెష 12:5
l కీర్త 48:2, 12

**2వ వరుస**
a యెష 60:18; జెక 2:4, 5
b యెష 60:11
c కీర్త 119:165; యెష 54:13; ఫిలి 4:6, 7
d కీర్త 9:10; యిర్మీ 17:7
e 2ది 20:20; కీర్త 62:8; సామె 3:5
f ద్వితీ 32:4, 31

అవును, లోలోపల నేను నీ కోసం
చూస్తూ ఉన్నాను;[a]
నువ్వు భూమికి తీర్పులు జారీ చేసి
నప్పుడు,
దేశ నివాసులు నీతి[b] గురించి నేర్చు
కుంటారు.
10 అయితే దుష్టుడి మీద దయ చూపించినా
అతను నీతిని నేర్చుకోడు.[c]
నిజాయితీపరుల దేశంలో కూడా
అతను చెడ్డగానే ప్రవర్తిస్తాడు,[d]
యెహోవా గొప్పతనాన్ని అతను
చూడడు.[e]
11 యెహోవా, నీ చెయ్యి ఎత్తబడి
ఉంది, అయినా వాళ్లు దాన్ని
చూడరు.[f]
నీ ప్రజల విషయంలో నీకున్న
ఆసక్తిని చూసి వాళ్లు సిగ్గుపడతారు.
అవును, నీ అగ్ని నీ విరోధుల్ని దహిం
చేస్తుంది.
12 యెహోవా, నువ్వు మాకు శాంతిని దయ
చేస్తావు,[g]
ఎందుకంటే, మేము చేసినవన్నీ
నువ్విచ్చిన బలంతోనే చేశాం.
13 యెహోవా, మా దేవా, నువ్వు కాకుండా
వేరే యజమానులు మమ్మల్ని
పరిపాలించారు,[h]
కానీ నీ పేరునే మేము స్మరించు
కుంటున్నాం.[i]
14 వాళ్లు చనిపోయారు; ఇక బ్రతకరు.
వాళ్లు చనిపోయి శక్తిహీనంగా ఉన్నారు,
ఇక లేవరు.[j]
ఎందుకంటే వాళ్లను సమూలంగా
నాశనం చేసి, వాళ్ల పేరును పూర్తిగా
తుడిచిపెట్టాలని
నువ్వు వాళ్ల మీదికి నీ దృష్టి
మళ్లించావు.
15 యెహోవా, నువ్వు దేశాన్ని విశాలం
చేశావు,
దేశాన్ని పెద్దదిగా చేశావు;
నిన్ను నువ్వు మహిమపర్చుకున్నావు.[k]

**26వ అధ్యా.**
a కీర్త 63:6
కీర్త 119:62
లూకా 6:12
b కీర్త 9:8
కీర్త 58:10, 11
కీర్త 85:11, 13
కీర్త 96:13
కీర్త 97:2
యెష 61:11
c కీర్త 106:43
d యిర్మీ 2:7
హోషే 11:7
e కీర్త 28:5
యెష 5:12
f యెష 6:9
g యెష 57:19
యిర్మీ 33:6, 7
h 2ది 12:7, 8
i 2తి 2:19
j యిర్మీ 51:39
k యెష 60:21

**2వ వరుస**
a 1రా 4:21
b కీర్త 78:34, 35
హోషే 5:15
c యెష 25:8
హోషే 13:14
మార్కు 12:26
యోహా 5:28, 29
యోహా 11:24, 25
అపొ 24:15
1కొ 15:21
1థె 4:14
ప్రక 20:12, 13
d ఆది 3:19
e ఆది 7:15, 16
నిర్గ 12:22, 23
సామె 18:10
f కీర్త 27:5
కీర్త 91:4

దేశ సరిహద్దులన్నిటినీ నువ్వు ఎంతగానో
విస్తరింపజేశావు.[a]
16 యెహోవా, కష్టం వచ్చినప్పుడు వాళ్లు
నీ వైపు తిరిగారు;
నువ్వు వాళ్లను సరిదిద్దినప్పుడు వాళ్లు
మౌనంగా, పట్టుదలతో ప్రార్థించారు.[b]
17 యెహోవా, నీ వల్ల మా పరిస్థితి
బిడ్డను కనబోతున్న గర్భిణీ స్త్రీ
పురిటినొప్పులు వచ్చినప్పుడు వేదనతో
కేకలు వేసినట్టు ఉంది.
18 మేము గర్భం ధరించాం, పురిటి
నొప్పులు పడ్డాం,
కానీ గాలిని కన్నట్టే ఉంది.
మేము దేశానికి రక్షణ తీసుకురాలేదు,
దేశంలో నివసించడానికి ఎవరూ
పుట్టలేదు.
19 "చనిపోయిన నీవాళ్లు బ్రతుకుతారు.
నావాళ్ల శవాలు లేస్తాయి.[c]
మట్టిలో నివసిస్తున్న వాళ్లారా,[d]
లేవండి, సంతోషంతో అరవండి!
ఎందుకంటే నీ మంచు తెల్లవారుజాము*
మంచులా ఉంది,
భూమి తనలో ఉన్న మృతుల్ని సజీవుల్ని
చేస్తుంది.
20 నా ప్రజలారా, వెళ్లండి, లోపలి గదుల్లోకి
ప్రవేశించి
తలుపులు వేసుకోండి.[e]
దేవుని కోపం దాటివెళ్లే వరకు
కాసేపు దాక్కోండి.[f]
21 ఎందుకంటే, ఇదిగో! దేశ నివాసుల
దోషాన్ని బట్టి వాళ్లను లెక్క
అడగడం కోసం
యెహోవా తన నివాస స్థలం నుండి
వస్తున్నాడు;
దేశం తనలో హతులైన వాళ్లను
కప్పిపెట్టకుండా
తనలో జరిగిన రక్తపాతాన్ని బయట
పెడుతుంది."

**26:19** *లేదా "ఔషధ మొక్కల మీది" అయ్యుంటుంది.

**27** ఆ రోజు యెహోవా కఠినమైన,
గొప్పదైన, బలమైన తన ఖడ్గంతో[a]
లివ్యాతన్* అనే పాకే సర్పం మీదికి,
వంకర సర్పమైన లివ్యాతన్ మీదికి తన
దృష్టిని మళ్లిస్తాడు.
సముద్రంలోని ఆ భారీ ప్రాణిని ఆయన
చంపేస్తాడు.
2 ప్రజలారా, ఆ రోజు ఆమె* మీద ఈ
పాట పాడండి:
“పులిసిన ద్రాక్షారసం ఉన్న
ద్రాక్షతోట![b]
3 యెహోవా అనే నేను దాన్ని కాపాడు
తున్నాను.[c]
ప్రతీక్షణం దానికి నీళ్లు పెడుతున్నాను.[d]
ఎవరూ దానికి హాని చేయకుండా
రాత్రింబగళ్లు దాన్ని సంరక్షిస్తున్నాను.[e]
4 నాకు ఏ కోపం లేదు.[f]
ముళ్లపొదలతో, పిచ్చి మొక్కలతో
ఎవరు నామీదికి యుద్ధానికి
వస్తారు?
నేను వాటిని తొక్కేస్తాను, అన్నిటికీ కలిపి
నిప్పంటిస్తాను.
5 కాబట్టి, అతను నా బలమైన దుర్గాన్ని
గట్టిగా పట్టుకోవాలి.
అతను నాతో సమాధానపడాలి;
నాతో శాంతి కుదుర్చుకోవాలి.”
6 రాబోయే రోజుల్లో యాకోబు
వేళ్లూనుకుంటాడు,
ఇశ్రాయేలు చిగిర్చి పూతపూస్తాడు,[g]
వాళ్లు దేశాన్ని పంటతో నింపుతారు.[h]
7 అతన్ని కొట్టే వ్యక్తి కొట్టినట్టుగా అతన్ని
కొట్టాలా?
అతని ప్రజలు వధించబడి హతులై
నట్టుగా అతన్ని చంపాలా?
8 ఆమెను పంపించేసేటప్పుడు నువ్వు
గట్టిగా అరిచి ఆమెతో
పోరాడతావు.
తూర్పు గాలి వీచే రోజున
ఆయన తీవ్రమైన కోపంతో ఆమెను
వెళ్లగొడతాడు.[a]
9 యాకోబు దోషానికి ఈ విధంగా
ప్రాయశ్చిత్తం జరుగుతుంది,[b]
అతని పాపం తీసేయబడినప్పుడు
అతనికి దక్కే పూర్తి ప్రతిఫలం ఇదే:
ఆయన, బలిపీఠం రాళ్లన్నిటినీ
నలగ్గొట్టిన సున్నపురాళ్లలా
చేస్తాడు,
పూజా కర్రలు,* ధూపస్తంభాలు ఏవీ
మిగలవు.
10 ఎందుకంటే, బలమైన ప్రాకారాలుగల
నగరం నిర్జనమైపోతుంది;
పచ్చికబయళ్లు ఎడారిలా వదిలేయబడ
తాయి, విడిచిపెట్టబడతాయి.[c]
అక్కడే దూడ మేత మేసి
పడుకుంటుంది,
దాని కొమ్మల్ని తినేస్తుంది.[d]
11 దాని చిగుర్లు ఎండిపోయినప్పుడు
స్త్రీలు వచ్చి వాటిని విరిచేసి,
వాటితో నిప్పు అంటిస్తారు.
ఎందుకంటే ఈ ప్రజలకు
అవగాహన లేదు.[e]
అందుకే వాళ్ల సృష్టికర్త వాళ్లమీద కరుణ
చూపించడు,
వాళ్లను రూపొందించిన దేవుడు వాళ్లమీద
అనుగ్రహం చూపించడు.[f]
12 ఇశ్రాయేలు ప్రజలారా, ఆ రోజు
యెహోవా, ప్రవహించే నదీ# కాలువ నుండి
ఐగుప్తు వాగు*[g] వరకు ఉన్న పండ్లను రాలగొ
డతాడు, ఒక్కో పండును ఏరి సమకూర్చినట్టు
మిమ్మల్ని సమకూరుస్తాడు.[h] 13 ఆ రోజు
గొప్ప బూర* ఊదబడుతుంది;[i] అష్షూరు దేశంలో
నశించిపోతున్నవాళ్లు,[j] ఐగుప్తు దేశంలో చెదిరి
పోయినవాళ్లు[k] యెరూషలేములోని పవిత్ర
పర్వతం దగ్గరికి వచ్చి యెహోవాకు వంగి నమ
స్కారం చేస్తారు.[l]

---

**27:1, 9, 12** *పదకోశం చూడండి. **27:2** *ఇశ్రాయేలును సూచిస్తుందని తెలుస్తోంది. అది ఇక్కడ ఒక స్త్రీగా, ద్రాక్షతోటగా వర్ణించబడింది.

**27:12** #అంటే, యూఫ్రటీసు. **27:13** *అక్ష., “కొమ్ము.”

---

**27వ అధ్యా.**
a ద్వితీ 32:41
b కీర్త 80:8; యిర్మీ 2:21
c ద్వితీ 33:29
d యెష 41:18; యెష 58:11
e కీర్త 121:4; యెష 46:3, 4
f కీర్త 85:2, 3; యెష 12:1
g యోహా 39:25; హోషే 14:5
h యెష 60:21, 22; యిర్మీ 30:18, 19

**2వ వరుస**
a యిర్మీ 4:11; యెహె 13:13
b యెష 4:4; యెష 48:10
c యెష 6:11, 12; యిర్మీ 26:18; విలా 2:5; యెహె 36:4
d యెష 32:14
e ద్వితీ 32:28; యెష 1:3; యిర్మీ 4:22; హోషే 4:6
f 2ది 36:15, 16; యెహె 9:9, 10
g సం 34:2, 5
h ద్వితీ 30:3; నెహె 1:9; యెష 11:11, 12; ఆమో 9:14
i యెష 49:22; యెష 62:10
j 2రా 17:6; యెష 11:16; హోషే 9:3
k యిర్మీ 43:4, 7; జెక 10:10
l యెష 2:3; యెష 25:6; యెష 52:1; యిర్మీ 3:17

**28** ఎఫ్రాయిము[a] తాగుబోతుల ఆడంబ
రమైన* కిరీటానికి# శ్రమ!
వాడిపోతున్న పువ్వు లాంటి దాని
మహిమాన్విత సౌందర్యానికి శ్రమ!
అది, ద్రాక్షారసం మత్తులో ఉన్నవాళ్లు
నివసించే సారవంతమైన లోయ
తలమీద ఉంది.
**2** ఇదిగో! శక్తిమంతుడూ బలవంతుడూ
అయిన ఒక వ్యక్తి యెహోవాకు
ఉన్నాడు.
ఉరిమే వడగండ్ల వానలా, నాశనకరమైన
గాలివానలా,
శక్తివంతమైన ప్రవాహాలతో కూడిన
ఉరుముల తుఫానులా
ఆయన దాన్ని బలంగా భూమ్మీదికి
విసిరేస్తాడు.
**3** ఎఫ్రాయిము తాగుబోతుల ఆడంబర
మైన* కిరీటాలు
కాళ్ల కింద తొక్కబడతాయి.[b]
**4** సారవంతమైన లోయ తలమీద ఉన్న
వాడిపోతున్న పువ్వు లాంటి దాని
మహిమాన్విత సౌందర్యం
వేసవికాలం రాకముందే కాసిన తొలి
అంజూర పండులా ఉంటుంది.
ఎవరైనా దాన్ని చూస్తే, వెంటనే దాన్ని
తెంపి మింగేస్తారు.
**5** ఆ రోజు సైన్యాలకు అధిపతైన
యెహోవా తన ప్రజల్లో మిగిలినవాళ్లకు[c]
మహిమాన్విత కిరీటం, అందమైన పూలదండ
అవుతాడు. **6** న్యాయం తీర్చడానికి కూర్చున్న
వాళ్లకు న్యాయం గురించిన అవగాహనను,
నగర ద్వారం దగ్గర దాడిని ఎదిరించేవాళ్లకు
బలాన్ని ఇస్తాడు.[d]
**7** వీళ్లు కూడా ద్రాక్షారసం వల్ల పక్కదారి
పడుతున్నారు;
వాళ్ల మత్తుపానీయాలు వాళ్లను తూలేలా
చేస్తున్నాయి.
మద్యం వల్ల యాజకుడు, ప్రవక్త
తప్పుదారి పడుతున్నారు;
ద్రాక్షారసం వాళ్లను అయోమయంలో
పడేస్తోంది,
మద్యం తాగి వాళ్లు తూలుతున్నారు;
వాళ్ల దర్శనం వాళ్లను పక్కదారి
పట్టిస్తోంది,
న్యాయం తీర్చే విషయంలో వాళ్లు
తడబడుతున్నారు.[a]
**8** వాళ్ల బల్లలు అసహ్యమైన వాంతితో
నిండిపోయాయి,
అది లేని చోటంటూ లేదు.
**9** ఎవరికి జ్ఞానం నేర్పిస్తారు?
ఎవరికి సందేశాన్ని వివరిస్తారు?
అప్పుడే పాలు మానేసిన వాళ్లకా?
అప్పుడే చన్ను విడిచిన వాళ్లకా?
**10** ఎందుకంటే అతని మాటలు వాళ్లకు,
"ఆజ్ఞ వెంట ఆజ్ఞ, ఆజ్ఞ వెంట ఆజ్ఞ,
నియమం వెంట నియమం, నియమం
వెంట నియమం,*[b]
కొంచెం ఇక్కడ, కొంచెం అక్కడ" అన్నట్టు
ఉన్నాయి.
**11** కాబట్టి ఆయన ఈ ప్రజలతో నత్తివాళ్ల
ద్వారా మాట్లాడతాడు, విదేశీ భాషలో మాట్లా
డతాడు.[c] **12** ఆయన ఒకసారి వాళ్లతో ఇలా
అన్నాడు: "ఇదే విశ్రాంతి స్థలం. అలసి
పోయిన వ్యక్తిని విశ్రాంతి తీసుకోనివ్వండి;
ఇదే సేదదీరే చోటు." కానీ వాళ్లు వినలేదు.[d]
**13** కాబట్టి వాళ్ల విషయంలో యెహోవా మాట
ఏమిటంటే:
"ఆజ్ఞ వెంట ఆజ్ఞ, ఆజ్ఞ వెంట ఆజ్ఞ,
నియమం వెంట నియమం, నియమం
వెంట నియమం,*[e]
కొంచెం ఇక్కడ, కొంచెం అక్కడ."
దానివల్ల, వాళ్లు నడుస్తున్నప్పుడు
తడబడి, వెనక్కి పడిపోయి,
గాయపడి, ఉచ్చులో చిక్కుకొని,
పట్టబడతారు.[f]

**28వ అధ్యా.**
a యెష 7:2
b 2రా 17:6; యెష 17:3
c యెష 11:16
d కీర్త 18:34; కీర్త 68:35

**2వ వరుస**
a 2రా 16:10, 11; యిర్మీ 5:31
b 2రా 21:13; యెష 28:17; విలా 2:8
c ద్వితీ 28:49, 50; యిర్మీ 5:15; 1కొ 14:21
d కీర్త 81:10, 11
e యెష 28:17
f 2ది 36:15, 16; యెష 8:14, 15

**28:1, 3** *లేదా "అహంకారంతో నిండిన; గర్వంతో నిండిన." **28:1** #రాజధాని సమరయను సూచిస్తుందని తెలుస్తోంది.

**28:10, 13** *లేదా "కొలనూలు వెంట కొలనూలు, కొలనూలు వెంట కొలనూలు."

14 కాబట్టి యెరూషలేములోని ఈ ప్రజల
పరిపాలకులారా,
గొప్పలు చెప్పుకుంటున్న మీరంతా
యెహోవా మాట వినండి.
15 మీరు ఇలా చెప్పుకుంటున్నారు:
“మేము మరణంతో ఒప్పందం
చేసుకున్నాం,[a]
సమాధితో* ఒడంబడిక చేసుకున్నాం.#
అకస్మాత్తుగా ప్రచండమైన ప్రవాహం
దాటివెళ్లేటప్పుడు
అది మా దాకా రాదు;
ఎందుకంటే మేము అబద్ధాన్ని
ఆశ్రయంగా చేసుకున్నాం,
మోసం కింద దాక్కున్నాం.”[b]
16 కాబట్టి సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా అంటున్నాడు:
“ఇదిగో, నేను పరీక్షించబడిన ఒక
రాయిని సీయోనులో పునాదిగా
వేస్తాను,[c]
సుస్థిరమైన పునాదికి[d] అది అమూల్య
మైన మూలరాయి.[e]
దానిమీద విశ్వాసం చూపించే వాళ్లెవరూ
కంగారుపడరు.[f]
17 నేను న్యాయాన్ని కొలనూలుగా,[g]
నీతిని లంబసూత్రంగా* చేస్తాను.[h]
వడగండ్లు అబద్ధాల ఆశ్రయాన్ని తుడిచి
పెట్టేస్తాయి,
దాక్కునే చోటు నీళ్ల ప్రవాహంలో కొట్టుకు
పోతుంది.
18 మరణంతో మీరు చేసుకున్న ఒప్పందం
రద్దౌతుంది,
సమాధితో* మీరు చేసుకున్న ఒడంబడిక
నిలవదు.[i]
అకస్మాత్తుగా ప్రచండమైన ప్రవాహం
దాటివెళ్లినప్పుడు
దానివల్ల మీరు చితికిపోతారు.
19 అది దాటివెళ్లిన ప్రతీసారి
మిమ్మల్ని ఊడ్చేస్తుంది;[a]
ఎందుకంటే, ప్రతీ ఉదయం అది దాటి
వెళ్తుంది,
పగలూ రాత్రీ ప్రవహిస్తుంది.
విపరీతమైన భయం వల్ల మాత్రమే వాళ్లు
తాము విన్నదాన్ని గ్రహిస్తారు.”*
20 చాచుకొని పడుకోవడానికి పరుపు
పొడవు సరిపోదు,
చుట్టుకొని పడుకోవడానికి దుప్పటి
వెడల్పు సరిపోదు.
21 ఎందుకంటే యెహోవా పెరాజీము కొండ
మీద లేచినట్టు లేస్తాడు;
గిబియోను దగ్గరున్న లోయలో
రేపుకున్నట్టు తనను తాను
రేపుకుంటాడు,[b]
తన కార్యాన్ని, అంటే తన వింతైన
కార్యాన్ని చేయడానికి
తన పనిని, అంటే అసాధారణమైన తన
పనిని నెరవేర్చడానికి[c] అలా లేస్తాడు.
22 కాబట్టి మీ కట్లు ఇంకా గట్టిగా బిగించ
బడకుండా ఉండేలా
అపహాస్యం చేయకండి,[d]
ఎందుకంటే దేశమంతా* సమూలంగా
నాశనమవ్వాలని నిర్ణయించబడినట్టు[e]
నేను సర్వోన్నత ప్రభువూ సైన్యాలకు
అధిపతీ అయిన యెహోవా దగ్గర
విన్నాను.
23 నేను చెప్పేది చెవిపెట్టి వినండి;
నా మాటలు శ్రద్ధగా ఆలకించండి.
24 దున్నేవాడు అసలు విత్తనాలే విత్తకుండా
రోజంతా దున్నుతూ ఉంటాడా?
అస్తమానం నేలను చీలుస్తూ, దాన్ని గుల్ల
చేస్తూ ఉంటాడా?[f]
25 అతను నేలను చదును చేయగానే
నల్ల జీలకర్రను, జీలకర్రను చల్లడా?
గోధుమల్ని, సజ్జల్ని, బార్లీ గింజల్ని
వాటివాటి స్థలాల్లో నాటడా?

**28వ అధ్యా.**
a యెష 28:18
b యెష 30:9, 10
c కీర్త 118:22
d ఎఫె 2:19, 20
e మత్త 21:42; మార్కు 12:10; లూకా 20:17; అపొ 4:11
f రోమా 9:33; రోమా 10:11; 1పే 2:4, 6
g 2రా 21:13
h యిర్మీ 11:20
i యెష 28:15

**2వ వరుస**
a యెష 24:1
b యెహో 10:8-14; 2స 5:20; 1ది 14:10-16
c విలా 2:15; హబ 1:5-7
d 2ది 36:15, 16; యిర్మీ 20:7
e యెష 10:23; యెష 24:1
f కీర్త 30:5; కీర్త 103:9; మీకా 7:18

**28:15, 18** *లేదా “షియోల్‌తో,” అంటే మానవజాతి సాధారణ సమాధితో. పదకోశం చూడండి. **28:15** #లేదా “సమాధితో పాటు దర్శనం చూశాం” అయ్యుంటుంది. **28:17** *లేదా “మట్టపుగుండుగా.”

**28:19** *లేదా “వాళ్లు గ్రహించినప్పుడు విపరీతంగా భయపడతారు” అయ్యుంటుంది. **28:22** *లేదా “భూమంతా.”

అంచుల చుట్టూ పొడుగు గోధుమల్ని*[a]
వేయడా?
26 ఎందుకంటే దేవుడే అతనికి సరైన మార్గం
బోధిస్తాడు;*
అతని దేవుడే అతనికి ఉపదేశమిస్తాడు.[b]
27 నూర్చే పనిముట్టుతో[c] నల్ల జీలకర్రను
నూర్చరు,
జీలకర్ర మీదికి బండి చక్రాన్ని
ఎక్కించరు.
బదులుగా నల్ల జీలకర్రను కట్టెతో,
జీలకర్రను చువ్వతో దుళ్లగొడతారు.
28 ఒక వ్యక్తి రొట్టె కోసం ధాన్యాన్ని నలగ్గొ
డతాడా?
లేదు, అతను అదేపనిగా దాన్ని
నూర్చడు.[d]
అతను తన గుర్రాలతో తన బండి
చక్రాన్ని దానిమీద నడిపినప్పుడు
అతను దాన్ని నలగ్గొట్టడు.[e]
29 ఇది కూడా సైన్యాలకు అధిపతైన
యెహోవా వల్లే కలుగుతుంది,
ఆయన ఆలోచన* అద్భుతంగా
ఉంటుంది,
ఆయన సాధించేవి గొప్పగా ఉంటాయి.#[f]

29 "అరీయేలుకు* శ్రమ, దావీదు
దేరాలు వేసుకున్న అరీయేలు
నగరానికి[g] శ్రమ!
సంవత్సరం తర్వాత సంవత్సరం గడవ
నివ్వండి;
వార్షిక పండుగల్ని[h] జరుపుకుంటూ
ఉండండి.
2 అయితే నేను అరీయేలు మీదికి కష్టాలు
తీసుకొస్తాను,[i]
దానిలో దుఃఖం, ప్రలాపం ఉంటాయి,[j]
అది నాకు దేవుని బలిపీఠపు కొలిమిలా
తయారౌతుంది.[a]
3 నేను అన్నివైపులా డేరాలు వేసి నిన్ను
చుట్టుముడతాను,
కర్రలతో నీ చుట్టూ కోట కట్టి
ముట్టడిగోడలు నిలబెడతాను.[b]
4 నువ్వు అణచివేయబడతావు;
నేల నుండి మాట్లాడతావు,
నీ మాటలు ధూళిలో నుండి మెల్లగా
వినిపిస్తాయి.
చనిపోయినవాళ్లను సంప్రదించేవాళ్ల
స్వరంలా
నీ స్వరం నేల నుండి వినిపిస్తుంది,[c]
నీ మాటలు ధూళిలో నుండి కిచకిచలాడి
నట్టు వినిపిస్తాయి.
5 నీ శత్రువుల* సమూహం సన్నని
ధూళిలా ఉంటుంది,[d]
ఆ నిరంకుశ పాలకుల సమూహం ఎగిరి
పోయే పొట్టులా ఉంటుంది.[e]
అదంతా ఒక్కసారిగా, అకస్మాత్తుగా
జరుగుతుంది.[f]
6 సైన్యాలకు అధిపతైన యెహోవా నీ మీద
దృష్టి పెడతాడు;
ఉరుముతో, భూకంపంతో, గొప్ప
శబ్దంతో,
సుడిగాలితో, తుఫానుతో, దహించే
అగ్ని జ్వాలలతో నీ మీద దృష్టి
పెడతాడు."[g]
7 అప్పుడు అరీయేలు మీద యుద్ధం చేసే
దేశాలన్నిటి సమూహం[h]
అంటే, దానితో యుద్ధం చేసేవాళ్లంతా,
దాని చుట్టూ ఉన్న ముట్టడి బురుజులు,
దానిమీదికి కష్టాలు తీసుకొచ్చే వాళ్లు
ఒక కలలా, రాత్రి కలిగే దర్శనంలా
అవుతారు.
8 అవును, అప్పుడు పరిస్థితి ఎలా
ఉంటుందంటే, ఆకలిగా ఉన్న వ్యక్తి
భోజనం చేస్తున్నట్టు కలగంటాడు,

28:25 *ఇవి ప్రాచీన ఐగుప్తులో పండే తక్కువ రకం గోధుమలు. 28:26 *లేదా "క్రమశిక్షణ ఇస్తాడు; శిక్షిస్తాడు." 28:29 *లేదా "సంకల్పం; ఉద్దేశం." #లేదా "ఆయన ఆచరణాత్మక తెలివి గొప్పగా ఉంటుంది." 29:1 *బహుశా "దేవుని బలిపీఠపు కొలిమి" అనే అర్థం ఉండవచ్చు; ఇది యెరూషలేమును సూచిస్తుందని తెలుస్తోంది.

29:5 *అక్ష., "అపరిచితుల."

28వ అధ్యా.
a నిర్గ 9:31, 32 యెహె 4:9
b కీర్త 119:71
c యెష 41:15 ఆమో 1:3
d కీర్త 103:9 యెష 21:10 మీకా 7:18
e లేవీ 26:44 యిర్మీ 10:24
f కీర్త 40:5 యిర్మీ 32:19 రోమా 11:33

29వ అధ్యా.
g 2స 5:7, 9
h ద్వితీ 16:16
i ద్వితీ 28:53-55
j యెష 51:19 విలా 1:4

2వ వరుస
a యిర్మీ 15:14 జెఫ 1:7
b 2రా 24:11 2రా 25:1
c యెష 51:23
d యెష 13:19 యెష 14:22 యెష 21:9
e యెష 13:11 యెష 17:13
f యెష 47:9 యెష 48:3
g 1స 2:10 యిర్మీ 50:25 నహూ 1:3
h యిర్మీ 25:12, 14

కానీ లేచినప్పుడు ఇంకా ఆకలిగానే
ఉంటాడు,
దాహంగా ఉన్న వ్యక్తి నీళ్లు తాగుతున్నట్టు
కలగంటాడు,
కానీ లేచినప్పుడు ఇంకా నీరసంగానే,
దాహంగానే ఉంటాడు.
సీయోను పర్వతంతో యుద్ధం చేసే
దేశాలన్నిటి సమూహం విషయంలో
కూడా అలాగే జరుగుతుంది.[a]

9 అవాక్కవ్వండి, ఆశ్చర్యపోండి;[b]
మిమ్మల్ని మీరు గుడ్డివాళ్లుగా చేసుకోండి,
అంధులవ్వండి.[c]
వాళ్లు మత్తుగా ఉన్నారు, కానీ ద్రాక్షారసం
వల్ల కాదు;
వాళ్లు తూలుతున్నారు, కానీ మద్యం
వల్ల కాదు.

10 ఎందుకంటే యెహోవా మీకు గాఢనిద్ర
కలగజేశాడు;[d]
మీ కళ్లకు, అంటే ప్రవక్తలకు గుడ్డితనం
కలగజేశాడు,[e]
మీ తలలకు, అంటే దర్శనాలు చూసే
వాళ్లకు ముసుగు వేశాడు.[f]

11 ప్రతీ దర్శనం మీకొక ముద్రవేసిన
గ్రంథంలా[g] తయారౌతుంది. ఎవరైనా దాన్ని ఒక
చదువువచ్చిన వ్యక్తికి ఇచ్చి, "దయచేసి దీన్ని
బయటికి చదువు" అని అంటే, అతను "ఇది
నేను చదవలేను, ఎందుకంటే దీనికి ముద్ర
వేసి ఉంది" అంటాడు. 12 వాళ్లు దాన్ని చదు
వురాని ఒక వ్యక్తికి ఇచ్చి, "దయచేసి దీన్ని
చదువు" అని అంటే, అతను "నాకసలు చదవ
డమే రాదు" అంటాడు.

13 యెహోవా ఇలా అంటున్నాడు: "ఈ
ప్రజలు నా దగ్గరికి వస్తామని నోటితో
చెప్తున్నారు,
పెదవులతో నన్ను ఘనపరుస్తున్నారు,[h]
కానీ వీళ్ల హృదయం నాకు చాలా
దూరంగా ఉంది;
వీళ్లు కేవలం తాము నేర్చుకున్న మను
షుల ఆజ్ఞల్ని బట్టి నాకు భయపడు
తున్నారు.[i]

14 కాబట్టి ఈ ప్రజల విషయంలో నేనే
మళ్లీ అద్భుతమైన పనులు
చేస్తాను,[a]
ఒకదాని తర్వాత ఒకటి అద్భుతమైన
పనులు చేస్తూనే ఉంటాను;
వీళ్ల జ్ఞానుల తెలివి నశించిపోతుంది,
వీళ్లలోని బుద్ధిగల వాళ్ల అవగాహన
కనుమరుగైపోతుంది."[b]

15 యెహోవా నుండి తమ పథకాలు*
దాచడానికి విశ్వప్రయత్నం
చేసేవాళ్లకు శ్రమ.[c]
వాళ్లు చీకటి స్థలంలో తమ
పనులు చేస్తూ,
"మమ్మల్ని ఎవరు చూస్తారు?
మా గురించి ఎవరికి తెలుసు?" అని
చెప్పుకుంటున్నారు.[d]

16 మీరెంత వంకరగా ఆలోచిస్తున్నారు!*
కుమ్మరిని, బంకమట్టిని ఒకేలా
చూడొచ్చా?[e]
చేయబడిన వస్తువు తనను చేసిన
వ్యక్తి గురించి
"ఇతను నన్ను చేయలేదు"
అనొచ్చా?[f]
రూపించబడిన వస్తువు తన రూపకర్త
గురించి
"ఇతనికి ఏమీ తెలీదు" అని
అంటుందా?[g]

17 కొద్ది సమయంలోనే లెబానోను ఒక పండ్ల
తోటలా తయారౌతుంది,[h]
ఆ పండ్ల తోట అడవిగా
ఎంచబడుతుంది.[i]

18 ఆ రోజు, చెవిటివాళ్లు ఆ గ్రంథంలోని
మాటలు వింటారు,
గుడ్డివాళ్ల కళ్లు చీకట్లో నుండి, అంధకా
రంలో నుండి చూస్తాయి.[j]

19 సాత్వికులు యెహోవాను బట్టి ఎంతో
సంతోషిస్తారు,

**29వ అధ్యా.**
a యెష 10:12 యిర్మీ 51:24
b హబ 1:5
c యెష 6:9
d యెష 6:10 రోమా 11:8
e యిర్మీ 14:14 యిర్మీ 27:15
f మీకా 3:7
g యెష 8:16
h యెష 48:1 యిర్మీ 5:2
i మత్త 15:7-9 మార్కు 7:6-8

**2వ వరుస**
a యెష 28:21 హబ 1:5
b యిర్మీ 8:9 1కొ 1:19
c యెష 30:1
d యెహె 8:12
e యెష 64:8
f యిర్మీ 18:6
g రోమా 9:20, 21
h యెష 35:1 యెష 41:19
i యెష 32:14, 15
j యెష 35:5 యెష 42:16

29:15 *లేదా "ఆలోచన." 29:16 *లేదా "మీరెంత భ్రష్టులు!"

పేదవాళ్లు ఇశ్రాయేలు పవిత్ర దేవుణ్ణి
బట్టి చాలా ఆనందిస్తారు.[a]
20 ఎందుకంటే నిరంకుశ పాలకుడు ఇక
ఉండడు,
గొప్పలు చెప్పుకున్న వ్యక్తి
అంతమైపోతాడు,
హానిచేయాలని కాచుకొని కూర్చున్న
వాళ్లంతా నాశనం చేయబడతారు,[b]
21 అబద్ధాలతో ఇతరుల్ని దోషులుగా
చేసేవాళ్లు,
నగర ద్వారం దగ్గర గద్దించే*
వ్యక్తి కోసం ఉచ్చు పన్నేవాళ్లు,[c]
అర్థంపర్థంలేని వాదనలతో నీతిమంతు
డికి న్యాయం జరగకుండా చేసేవాళ్లు[d]
లేకుండా పోతారు.

22 కాబట్టి, అబ్రాహామును[e] విడిపించిన
యెహోవా యాకోబు ఇంటివాళ్లతో ఇలా
అంటున్నాడు:

"ఇక మీదట యాకోబు సిగ్గుపడడు,
అతని ముఖం ఇక ఎంతమాత్రం
పాలిపోదు.*[f]
23 ఎందుకంటే, అతను నా చేతిపనైన
తన పిల్లల్ని
తన మధ్య చూసినప్పుడు,[g]
వాళ్లు నా పేరును పవిత్రపరుస్తారు;
అవును, యాకోబు పవిత్ర దేవుణ్ణి వాళ్లు
పవిత్రపరుస్తారు,
ఇశ్రాయేలు దేవుణ్ణి బట్టి సంభ్రమాశ్చర్యా
లకు లోనౌతారు.[h]
24 ఆలోచన పక్కదారి పట్టినవాళ్లు అవగా
హనను పొందుతారు,
ఫిర్యాదు చేసేవాళ్లు ఉపదేశాన్ని
స్వీకరిస్తారు."

**30** యెహోవా ఇలా అంటున్నాడు:
"లోబడని మొండి పిల్లలకు[i] శ్రమ,
వాళ్లు నావి కాని ఉద్దేశాల్ని నెరవే
రుస్తున్నారు,[j]
నా ఇష్టానికి విరుద్ధంగా దేశాలతో సంధి
చేసుకుంటున్నారు,*
అలా వాళ్లు పాపం మీద పాపం మూట
గట్టుకుంటున్నారు.
2 నన్ను సంప్రదించకుండా[a] వాళ్లు
ఐగుప్తుకు వెళ్తున్నారు,[b]
ఫరో సంరక్షణలో ఉండడానికి,
ఐగుప్తు నీడలో ఆశ్రయం పొందడానికి
వాళ్లు వెళ్తున్నారు!
3 అయితే ఫరో సంరక్షణలో ఉండడం వల్ల
మీరు సిగ్గుపడాల్సి వస్తుంది,
ఐగుప్తు నీడలో ఆశ్రయం పొందడం వల్ల
మీరు అవమానాలపాలు అవుతారు.[c]
4 అతని అధిపతులు సోయనులో[d]
ఉన్నారు,
అతని ప్రతినిధులు హానేసుకు చేరు
కున్నారు.
5 తమకు ఏమాత్రం ప్రయోజనం చేకూర్చ
లేని ప్రజల వల్ల,
సిగ్గు, అవమానం తీసుకురావడం తప్ప
సహాయం గానీ, మేలు గానీ చేయలేని
ప్రజల వల్ల
వాళ్లంతా సిగ్గుపడతారు."[e]

6 దక్షిణాన ఉన్న మృగాల గురించిన
సందేశం:

కష్టాలూ కన్నీళ్లతో నిండిన దేశం గుండా,
అంటే సింహం, గర్జించే సింహం నివసించే
దేశం గుండా,
విషసర్పం, మంటపుట్టించే విషమున్న
ఎగిరే సర్పం* నివసించే దేశం
గుండా వెళ్తూ
గాడిదల మీద వాళ్లు తమ
సంపదను,
ఒంటెల వీపుల మీద తమ సామాన్లను
మోసుకెళ్తున్నారు.
కానీ అవి ప్రజలకు ఉపయోగపడవు.

**29వ అధ్యా.**
a యెష 41:16
b మీకా 2:1
c ఆమో 5:10
d యెహె 13:19
e నెహె 9:7, మీకా 7:20
f యోవే 2:27
g యెష 45:11
h యెష 8:13, హోషే 3:5

**30వ అధ్యా.**
i యెష 1:2, యెష 63:10, యెష 65:2
j యెష 29:15

**2వ వరుస**
a సం 27:21, 1రా 22:7
b యెష 31:1, యెహె 29:6
c యిర్మీ 17:5
d యెష 19:11, యెహె 30:14
e యెష 31:3, యిర్మీ 2:36

29:21 *లేదా "వాదించే." 29:22 *అంటే, అవమానంతో, నిరాశతో.

30:1 *అక్ష., "పానీయాన్ని అర్పణగా పోస్తున్నారు." ఒప్పందం కుదుర్చుకోవడాన్ని సూచిస్తుందని స్పష్టమౌతోంది. 30:6 *లేదా "వేగంగా కదిలే విషసర్పం."

7 ఎందుకంటే ఐగుప్తు సహాయం దేనికీ
పనికిరాదు.[a]
అందుకే నేను దాన్ని “ఏమీ చేయకుండా
కూర్చున్న రాహాబు”*[b] అని పిలిచాను.
8 “ఇప్పుడు నువ్వు వెళ్లి, వాళ్ల సమక్షంలో
ఈ విషయాన్ని పలక మీద చెక్కు,
పుస్తకంలో దాన్ని రాయి,[c]
అలా అది భవిష్యత్తులో ఏదో ఒక రోజు
శాశ్వతమైన సాక్ష్యంగా పనిచేస్తుంది.[d]
9 ఎందుకంటే వాళ్లు తిరుగుబాటు చేసే
ప్రజలు,[e] మోసం చేసే పిల్లలు,[f]
వాళ్లు యెహోవా ధర్మశాస్త్రాన్ని*
వినడానికి ఇష్టపడరు.[g]
10 వాళ్లు దీర్ఘదర్శులతో ‘చూడొద్దు’ అని
అంటారు.
దర్శనాలు చూసేవాళ్లతో వాళ్లిలా
అంటారు: ‘నిజమైన దర్శనాల గురించి
మాకు చెప్పకండి.[h]
మాకు నచ్చేవాటినే మాకు చెప్పండి;
మోసపూరితమైన మాయా దర్శనాలు
చూడండి.[i]
11 దారిలో నుండి పక్కకు తప్పుకోండి; వేరే
దారిలో వెళ్లండి.
ఇశ్రాయేలు పవిత్ర దేవుని గురించి
మాతో మాట్లాడడం మానేయండి.’ ”[j]
12 అందుకే ఇశ్రాయేలు పవిత్ర దేవుడు ఇలా
అంటున్నాడు:
“మీరు ఈ మాటను తిరస్కరించి[k]
వంచనను, మోసాన్ని
నమ్ముకుంటున్నారు,
వాటి మీద ఆధారపడుతున్నారు;[l]
13 కాబట్టి ఈ తప్పు మీకు పగిలిన గోడలా,
ఉబ్బిపోయి పడిపోవడానికి
సిద్ధంగా ఉన్న ఎత్తైన గోడలా
తయారౌతుంది.
అది అకస్మాత్తుగా, ఒక్క క్షణంలో కుప్ప
కూలిపోతుంది.
14 కుమ్మరివాడి పెద్ద కుండ పగలగొట్టబడి
నట్టు అది పగలగొట్టబడుతుంది,
అది ఎంతగా నలగ్గొట్టబడుతుందంటే,
పొయ్యిలో నుండి నిప్పులు
లాగడానికి గానీ
గుంటలో* నుండి నీళ్లు తీసుకోవడానికి
గానీ ఒక్క పెంకు కూడా మిగలదు.”
15 ఎందుకంటే సర్వోన్నత ప్రభువూ
ఇశ్రాయేలు పవిత్ర దేవుడూ అయిన
యెహోవా ఇలా అంటున్నాడు:
“నా దగ్గరికి తిరిగొచ్చి విశ్రాంతి
తీసుకుంటే మీరు రక్షించబడతారు;
మీరు కంగారుపడకుండా, నమ్మకం
చూపిస్తే అదే మీకు బలం.”[a]
కానీ అది మీకు నచ్చలేదు.[b]
16 మీరు, “అలా కాదు, మేము గుర్రాల
మీద పారిపోతాం!” అన్నారు.
కాబట్టి నిజంగానే మీరు పారిపోతారు.
“వేగంగా పరుగెత్తే గుర్రాలమీద మేము
వెళ్లిపోతాం!” అని మీరు అన్నారు.[c]
కాబట్టి తరిమేవాళ్లు మిమ్మల్ని వేగంగా
తరుముతారు.[d]
17 ఒక్క వ్యక్తి బెదిరిస్తే మీలో వెయ్యిమంది
వణికిపోతారు;[e]
ఐదుగురు బెదిరిస్తే మీరంతా
పారిపోతారు.
మీలో మిగిలినవాళ్లు పర్వత శిఖరం మీద
ఉన్న స్తంభంలా,
కొండ మీదున్న ధ్వజస్తంభంలా అయ్యే
వరకు అలా జరుగుతుంది.[f]
18 అయితే మీ మీద అనుగ్రహం చూపిం
చాలని యెహోవా ఓపిగ్గా ఎదురు
చూస్తున్నాడు,*[g]
మీ మీద కరుణ చూపించడానికి ఆయన
లేస్తాడు.[h]
ఎందుకంటే యెహోవా న్యాయవంతుడైన
దేవుడు.[i]
ఆయన కోసం కనిపెట్టుకొని ఉన్న
వాళ్లంతా# సంతోషంగా ఉంటారు.[j]

**30వ అధ్యా.**
a యెష 31:1; యిర్మీ 37:7, 8
b కీర్త 87:4; కీర్త 89:10
c యెష 8:1; యిర్మీ 36:2
d రోమా 15:4
e ద్వితీ 31:27; యెష 1:4; యిర్మీ 44:3
f యెష 59:3; యిర్మీ 9:3
g 2ది 33:10; 2ది 36:15, 16; యిర్మీ 7:13
h 2ది 16:10; 2ది 18:7; యిర్మీ 11:21; యిర్మీ 26:11
i యిర్మీ 23:16, 17; యెహె 13:7; మీకా 2:11
j ఆమో 7:13, 16
k ఆమో 2:4, 5
l యిర్మీ 13:25; మీకా 3:11

**2వ వరుస**
a 1ది 5:20; 2ది 16:8; యెష 26:3
b మత్త 23:37; అపో 7:51
c యెష 31:1, 3
d ద్వితీ 28:49, 50; యిర్మీ 4:13; విలా 4:19; హబ 1:6, 8
e లేవీ 26:36; ద్వితీ 32:30
f యెహె 12:16
g నిర్గ 34:6; యెహె 36:9, 10
h కీర్త 102:13; రోమా 9:15
i కీర్త 99:4; యిర్మీ 10:24
j యిర్మీ 17:7

30:7 *పదకోశం చూడండి. 30:9 *లేదా “ఉపదేశాన్ని.”

30:14 *లేదా “బావిలో” అయ్యుంటుంది. 30:18 *లేదా “కనిపెట్టుకొని ఉన్నాడు.” #లేదా “ఆత్రంగా ఎదురుచూసే వాళ్లంతా.”

**19** ప్రజలు సీయోనులో, అంటే యెరూషలే
ములో నివసించినప్పుడు[a] నువ్వు అస్సలు
ఏడ్వవు.[b] సహాయం కోసం నువ్వు పెట్టే మొర
వినబడగానే ఆయన తప్పకుండా నీ మీద
అనుగ్రహం చూపిస్తాడు; నీ మొర విన్న వెంటనే
నీకు జవాబిస్తాడు.[c] **20** యెహోవా నీకు
కష్టాల రూపంలో రొట్టెను, అణచివేత రూపంలో
నీళ్లను ఇచ్చినా,[d] నీ మహాగొప్ప ఉపదేశకుడు
ఇకమీదట దాక్కోడు, నువ్వు కళ్లారా నీ మహా
గొప్ప ఉపదేశకుణ్ణి చూస్తావు.[e] **21** నువ్వు
కుడివైపు గానీ ఎడమవైపు గానీ తిరిగితే,[f] "ఇదే
దారి.[g] ఇందులో నడువు" అని నీ వెనక నుండి
ఒక శబ్దం రావడం నీ చెవులారా వింటావు.

**22** నీ చెక్కుడు విగ్రహాల మీది వెండి రేకును,
నీ పోత* విగ్రహాల మీది బంగారు పూతను
నువ్వు అపవిత్రపరుస్తావు.[h] వాటిని మైల
గుడ్డలా# పారేసి, "పోండి!" అని అంటావు.△[i]
**23** నువ్వు నేలలో విత్తే విత్తనాల కోసం ఆయన
వర్షం కురిపిస్తాడు,[j] అప్పుడు నేల నుండి శ్రేష్ఠమైన
ఆహారం సమృద్ధిగా పండుతుంది.[k] ఆ రోజు నీ
పశువులు, మందలు విశాలమైన పచ్చిక మైదా
నాల్లో మేత మేస్తాయి.[l] **24** నేలను దున్నే
పశువులు-గాడిదలు, పారతో పంగలకర్రతో
చెరిగి పుల్లటి ఆకుకూరలతో కలిపిన మేతను
మేస్తాయి. **25** గొప్ప వధ జరిగే రోజున బురు
జులు కూలిపోయినప్పుడు ఎత్తైన ప్రతీ పర్వతం
మీద, ఎత్తుగా ఉన్న ప్రతీ కొండ మీద వాగులు,
కాలువలు పారతాయి.[m] **26** యెహోవా తన
ప్రజల విరిగిన ఎముకలకు కట్టుకట్టి, తాను
కొట్టడం వల్ల ఏర్పడిన గాయాన్ని మాన్పే[n] రోజున
నిండు చంద్రుడి వెలుగు సూర్యుడి వెలుగులా
ఉంటుంది; సూర్యుడి వెలుగు ఏడంతలు పెరుగు
తుంది,[o] అది ఏడురోజుల వెలుగులా ఉంటుంది.

**27** ఇదిగో! దూరం నుండి యెహోవా
వస్తున్నాడు,*
మండే కోపంతో, దట్టమైన మేఘాలతో
ఆయన వస్తున్నాడు.
ఆయన పెదాలు ఉగ్రతతో
నిండిపోయాయి,
ఆయన నాలుక దహించే అగ్నిలా ఉంది.[a]

**28** ఆయన శ్వాస* మెడ లోతు వరకు
ప్రవహించే వాగులా ఉంది,
అది నాశనమనే జల్లెడలో# దేశాల్ని
జల్లెడపడుతుంది.
జనాల్ని తప్పుదారి పట్టించే ఒక కళ్లెం
వాళ్ల దవడలకు ఉంటుంది.[b]

**29** నీ పాట, పండుగ[c] కోసం సిద్ధపడు
తున్నప్పుడు*
రాత్రిపూట పాడే పాటలా
ఉంటుంది;
నీ హృదయం, పిల్లనగ్రోవి ఊదుతూ#
యెహోవా పర్వతానికి, అంటే ఇశ్రాయేలు
ఆశ్రయదుర్గం△[d] దగ్గరికి
వెళ్లే వ్యక్తి సంతోషించినట్టు
సంతోషిస్తుంది.

**30** యెహోవా గంభీరమైన తన స్వరాన్ని[e]
వినిపిస్తాడు,
దహించే అగ్ని జ్వాలతో,[f]
కుండపోత వర్షంతో,[g] ఉరుముల
తుఫానుతో, వడగండ్లతో[h]
కోపాగ్నితో దిగివస్తున్న తన బాహువును[i]
ఆయన వెల్లడిచేస్తాడు.

**31** యెహోవా స్వరం విని అష్షూరు భయంతో
హడలిపోతుంది;[j]
ఆయన కర్రతో దాన్ని కొడతాడు.[k]

**32** యెహోవా అష్షూరును శిక్షించడానికి
దానిమీదికి తన కర్రను ఎత్తిన ప్రతీసారి,
యుద్ధంలో ఆయన వాళ్ల మీద తన
బాహువును ఆడిస్తుండగా[l]
కంజీరల* నాదం, వీణల#[m] నాదం
వినిపిస్తాయి.

**30వ అధ్యా.**

a నెహె 11:1; యెష 62:1; యిర్మీ 31:6; జెక 1:17
b నెహె 12:27; యెష 61:3
c యిర్మీ 29:11, 12
d లేవీ 26:26; కీర్త 80:5
e యోబు 36:22; కీర్త 32:8; కీర్త 119:102
f ద్వితీ 5:32; యెహో 1:7, 8
g కీర్త 25:8, 9
h నిర్గ 32:4; న్యా 17:3, 4
i హోషే 14:8; జెక 13:2
j కీర్త 65:9; జెక 10:1
k హోషే 2:21, 22
l యెష 65:10
m యెష 41:18
n యిర్మీ 33:6
o యెష 60:20; ప్రక 21:23; ప్రక 22:5

**2వ వరుస**

a నహూ 1:6; జెఫ 3:8
b 2రా 19:28
c కీర్త 42:4; యిర్మీ 33:10, 11
d ద్వితీ 32:4
e కీర్త 29:3, 4
f కీర్త 18:13
g న్యా 5:4
h యెహో 10:11
i నిర్గ 15:16; కీర్త 98:1
j యెష 37:36
k యెష 10:12
l యెష 10:24, 26
m నిర్గ 15:20; న్యా 11:34

---

**30:22** *లేదా "లోహపు." #లేదా "రుతుస్రావపు గుడ్డలా." △లేదా "మురికి అని పిలుస్తావు" అయ్యుంటుంది. **30:27** *అక్ష., "యెహోవా పేరు వస్తోంది."

**30:28** *లేదా "పవిత్రశక్తి." పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి. #లేదా "వ్యర్థత అనే జల్లెడలో." **30:29** *లేదా "పవిత్రపర్చుకుంటున్నప్పుడు." #లేదా "శబ్దం విన్నప్పుడు." △అక్ష., "బండరాయి." **30:32** *అంటే, గిలకల తప్పెట. #ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు.

33 ఎందుకంటే అతని తోఫెతు*[a] ఇప్పటికే
సిద్ధంగా ఉంది;
అది రాజు కోసం కూడా సిద్ధం
చేయబడింది.[b]
ఆయన ఆ చోటును విశాలంగా, లోతుగా
చేశాడు;
దానిలో మంటలు, కట్టెలు సమృద్ధిగా
ఉన్నాయి.
గంధకపు వాగులా యెహోవా శ్వాస
దానికి నిప్పు అంటిస్తుంది.

31 సహాయం కోసం ఐగుప్తుకు
వెళ్లేవాళ్లకు[c] శ్రమ!
వాళ్లు గుర్రాల మీద ఆధారపడు
తున్నారు,[d]
చాలా ఉన్నాయని యుద్ధ రథాల్ని,
బలంగా ఉన్నాయని యుద్ధ అశ్వాల్ని*
నమ్ముకుంటున్నారు.
కానీ వాళ్లు ఇశ్రాయేలు పవిత్ర దేవుని
వైపు చూడట్లేదు,
యెహోవా కోసం వెదకట్లేదు.
2 అయితే, ఆయన కూడా
తెలివిగలవాడే,
ఆయన తప్పకుండా విపత్తు తీసు
కొస్తాడు, తన మాటల్ని వెనక్కి
తీసుకోడు.
దుష్టుల ఇంటి మీదికి,
తప్పుచేసేవాళ్లకు సహకరించే వాళ్ల
మీదికి ఆయన లేస్తాడు.[e]
3 అయినా ఐగుప్తీయులు మామూలు
మనుషులే, వాళ్లు దేవుడు కాదు;
వాళ్ల గుర్రాలు మామూలు జంతువులే,
అవి అదృశ్య శక్తులు కావు.[f]
యెహోవా తన చెయ్యి చాపినప్పుడు,
సహాయం చేసే వ్యక్తి తడబడతాడు,
సహాయం పొందిన వ్యక్తి పడిపోతాడు;
వాళ్లంతా ఒకేసారి నాశనమౌతారు.

4 ఎందుకంటే యెహోవా నాతో ఇలా
చెప్పాడు:
“జంతువు తనకు చిక్కినప్పుడు సింహం
గర్జించినట్టు, బలమైన కొదమ సింహం
గుర్రుమన్నట్టు,
దాన్ని వెళ్లగొట్టడానికి కాపరులందర్నీ
పిలిచినప్పుడు
వాళ్ల శబ్దానికి భయపడకుండా,
ఆ కోలాహలానికి బెదిరిపోకుండా అది
గుర్రుమన్నట్టు
సైన్యాలకు అధిపతైన యెహోవా యుద్ధం
చేయడానికి
సీయోను పర్వతం మీదికి, దాని కొండ
మీదికి దిగివస్తాడు.
5 అకస్మాత్తుగా దూసుకొచ్చే పక్షిలా
సైన్యాలకు అధిపతైన యెహోవా
వేగంగా వచ్చి యెరూషలేమును
కాపాడతాడు.[a]
ఆయన దాన్ని కాపాడతాడు, రక్షిస్తాడు.
దాన్ని దాటివెళ్తూ దాన్ని తప్పిస్తాడు.”
6 “ఇశ్రాయేలు ప్రజలారా, మీరు ఎవరి
మీదైతే ఘోరంగా తిరుగుబాటు చేశారో ఆయన
దగ్గరికి తిరిగిరండి.[b]
7 ఆ రోజు ప్రతీ వ్యక్తి
వెండితో చేయబడిన తన వ్యర్థమైన దేవుళ్లను,
బంగారంతో చేయబడిన తన విలువలేని
దేవుళ్లను తిరస్కరిస్తాడు; ఆ దేవుళ్లను మీరే
స్వయంగా మీ చేతులతో చేసుకొని పాపం మూట
గట్టుకున్నారు.
8 అష్షూరీయులు ఖడ్గంతో చంపబడతారు,
కానీ అది మనిషి ఖడ్గం కాదు;
మనుషులది కాని ఖడ్గం వాళ్లను
మింగేస్తుంది.[c]
ఖడ్గాన్ని చూసి వాళ్లు పారిపోతారు,
వాళ్ల యువకులు బానిసలౌతారు.
9 విపరీతమైన భయం వల్ల అతని
ఆశ్రయదుర్గం* నాశనమైపోతుంది,
ధ్వజస్తంభాన్ని చూసి అతని అధిపతులు
భయంతో వణికిపోతారు” అని
యెహోవా అంటున్నాడు.

**30వ అధ్యా.**
a 2రా 23:10; యిర్మీ 7:32
b యెష 37:37, 38; యెహె 32:22

**31వ అధ్యా.**
c యెష 30:2
d ద్వితీ 17:15, 16
e యెహె 29:6, 7
f కీర్త 33:17; సామె 21:31

**2వ వరుస**
a ద్వితీ 32:11, 12; కీర్త 91:4
b యెష 55:7; యోవే 2:12
c 2రా 19:35; 2ది 32:21; యెష 37:36

30:33 *ఇక్కడ “తోఫెతు” అనేది, మండే అలంకారిక స్థలంగా ఉపయోగించబడింది; అది నాశనాన్ని సూచిస్తుంది. 31:1 *లేదా “గుర్రపురౌతుల్ని.”

31:9 *అక్ష., “బండరాయి.”

ఆయన నిప్పు సీయోనులో, ఆయన
కొలిమి యెరూషలేములో
ఉన్నాయి.

**32** ఇదిగో! రాజు[a] నీతి కోసం* రాజ్య
పాలన చేస్తాడు,[b]
అధిపతులు న్యాయం కోసం# పరిపాలన
చేస్తారు.
2 ప్రతీ ఒక్కరు గాలికి చాటైన చోటులా,*
తుఫాను నుండి దాక్కునే చోటులా,*
నీళ్లులేని దేశంలో నీళ్ల కాలువలా,[c]
ఎండిపోయిన దేశంలో పెద్ద బండ నీడలా
ఉంటారు.
3 అప్పుడు, చూసేవాళ్ల కళ్లు మూయబడవు,
వినేవాళ్ల చెవులు శ్రద్ధగా ఆలకిస్తాయి.
4 తొందరపాటు పనులు చేసేవాళ్ల
హృదయం జ్ఞానయుక్తమైన విషయాల
గురించి ఆలోచిస్తుంది,
నత్తివాళ్ల నాలుక తడబడకుండా స్పష్టంగా
మాట్లాడుతుంది.[d]
5 తెలివిలేని వాణ్ణి ఇక ఎంతమాత్రం
ఉదారస్వభావి అని పిలవరు,
నీతినియమాల్లేని వాణ్ణి గొప్పవాడని
అనరు.
6 ఎందుకంటే తెలివిలేనివాడు అర్థంపర్థం
లేని మాటలు మాట్లాడతాడు,
అతని హృదయం హానిచేయాలని కుట్ర
పన్నుతుంది;[e]
భక్తిహీనంగా ప్రవర్తించడానికి,*
యెహోవా గురించి ఇష్టమొచ్చినట్టు
మాట్లాడడానికి,
ఆకలిగా ఉన్నవాళ్లకు ఆహారం దొరక
కుండా చేయడానికి,
దాహంగా ఉన్నవాళ్లకు నీళ్లు దొరకకుండా
చేయడానికి అతను పథకాలు వేస్తాడు.
7 నీతినియమాలు లేనివాడి విధానాలు
చెడ్డవి;[f]
పేదవాళ్లు చెప్పేది సరిగ్గా ఉన్నాసరే,
కష్టాల్లో ఉన్నవాళ్లను అబద్ధాలతో
నాశనం చేయడానికి[a]
అతను అవమానకరమైన ప్రవర్తనను
ప్రోత్సహిస్తాడు.
8 అయితే ఉదారస్వభావి ఉద్దేశాలు
ఉదారంగా ఉంటాయి,
అతను పట్టుదలతో ఉదారమైన* పనులు
చేస్తూ ఉంటాడు.
9 "చీకూచింతా లేని స్త్రీలారా,
లేచి నా స్వరం వినండి!
నిశ్చింతగా ఉన్న కూతుళ్లారా,[b] నేను
చెప్పేది శ్రద్ధగా ఆలకించండి!
10 నిశ్చింతగా ఉన్న మీరు ఒక్క సంవత్సరం
గడవగానే వణికిపోతారు,
ఎందుకంటే, ద్రాక్ష కోత ముగిసేసరికి
ఒక్క ద్రాక్షపండు కూడా సమకూర్చ
బడదు.[c]
11 చీకూచింతా లేని స్త్రీలారా, వణకండి!
నిశ్చింతగా ఉన్నవాళ్లారా, ఊగిపోండి!
మీ బట్టలు తీసేసి*
నడుము చుట్టూ గోనెపట్ట కట్టుకోండి.[d]
12 రమ్యమైన పొలాల్ని బట్టి, బాగా పండే
ద్రాక్షతీగల్ని బట్టి
దుఃఖంతో గుండెలు బాదుకోండి.
13 ఎందుకంటే నా ప్రజల నేల ముళ్లతో,
ముళ్లపొదలతో కప్పబడుతుంది;
ఉల్లసించే ఇళ్లన్నిటినీ,
అవును, సంతోషంగా ఉండే నగరమంత
టినీ[e] అవి కప్పేస్తాయి.
14 ఎందుకంటే పటిష్ఠమైన బురుజు వదిలే
యబడింది;
సందడిగా ఉండే నగరం విడిచిపెట్ట
బడింది.[f]
ఓపెలు,[g] కావలిబురుజు ఎప్పటికీ
పనికిరాని స్థలంగా తయారయ్యాయి,
అవి అడవి గాడిదలు సంతోషించే
స్థలంగా,

32:1 *లేదా "నీతి ప్రకారం." #లేదా "న్యాయం ప్రకారం." 32:2 *లేదా "ఆశ్రయంలా." 32:6 *లేదా "మతభ్రష్టత్వాన్ని పెంపొందించడానికి."

32:8 *లేదా "గొప్ప." 32:11 *అక్ష., "దిగంబరులై."

**32వ అధ్యా.**
a ఆది 49:10
కీర్త 2:6
లూకా 1:32, 33
యోహా 1:49
b కీర్త 45:6
కీర్త 72:1
యెష 9:7
యెష 11:4, 5
యిర్మీ 23:5
జెక 9:9
హెబ్రీ 1:9
ప్రక 19:11
c యెష 35:6
d యెష 35:6
e మీకా 2:1
f యిర్మీ 5:26
మీకా 7:3

**2వ వరుస**
a 1రా 21:9, 10
b యెష 3:16
c విలా 2:12
జెఫ 1:13
d యెష 3:24
e యెష 22:2
విలా 2:15
f 2రా 25:9, 10
g 2ది 27:1, 3
నెహె 3:26

మందలు మేత మేసే స్థలంగా మారి
పోయాయి.[a]
15 పైనుండి మన మీద పవిత్రశక్తి కుమ్మ
రించబడి[b]
ఎడారి పండ్ల తోటలా మారేవరకు,
పండ్ల తోట అడవిలా మారేవరకు[c]
పరిస్థితి అలాగే ఉంటుంది.
16 అప్పుడు ఎడారిలో న్యాయం
నివసిస్తుంది,
పండ్ల తోటలో నీతి నివసిస్తుంది.[d]
17 నిజమైన నీతి వల్ల శాంతి కలుగుతుంది,[e]
నిజమైన నీతికి ఫలం శాశ్వతమైన
నెమ్మది, భద్రత.[f]
18 నా ప్రజలు ప్రశాంతమైన నివాస
స్థలంలో,
సురక్షితమైన నివాసాల్లో, నెమ్మదిగల
విశ్రాంతి స్థలాల్లో నివసిస్తారు.[g]
19 అయితే వడగండ్లు అడవిని నేలమట్టం
చేస్తాయి,
నగరం పూర్తిగా చదును చేయబడుతుంది.
20 చాలా నీళ్లున్న చోట విత్తనాలు
విత్తే మీరు,
పొలంలో ఎద్దును, గాడిదను వదిలే[h]
మీరు సంతోషంగా ఉంటారు."

**33** నాశనం చేయబడని నాశకుడా,[i]
మోసగించబడని మోసగాడా,
నీకు శ్రమ!
నువ్వు నాశనం చేయడం పూర్తికాగానే,
నిన్ను నాశనం చేస్తారు.[j]
నువ్వు మోసం చేయడం పూర్తికాగానే,
నిన్ను మోసం చేస్తారు.
2 యెహోవా, మా మీద అనుగ్రహం
చూపించు.[k]
నీ మీదే మేము ఆశపెట్టుకున్నాం.
ప్రతీ ఉదయం నువ్వు మా బలానివి*
అవ్వు,[l]
అవును, కష్టకాలంలో మా రక్షణవి
అవ్వు.[m]
3 నీ గర్జన విని జనాలు పారిపోతాయి.
నువ్వు లేచినప్పుడు దేశాలు చెల్లాచెదురై
పోతాయి.[a]
4 తిండిబోతు మిడతలు పోగైనట్టుగా
మీ దోపుడుసొమ్ము
పోగుచేయబడుతుంది;
మిడతల దండ్లు వచ్చినట్టు ప్రజలు
వేగంగా దాని మీదికి వస్తారు.
5 యెహోవా హెచ్చించబడతాడు,
ఎందుకంటే ఆయన అత్యున్నత స్థలాల్లో
నివసిస్తాడు.
ఆయన సీయోనును న్యాయంతో, నీతితో
నింపుతాడు.
6 నీ కాలాలకు స్థిరత్వాన్ని ఇచ్చేది ఆయనే;
రక్షణను,[b] తెలివిని, జ్ఞానాన్ని, యెహోవా
పట్ల భయభక్తుల్ని[c] సమృద్ధిగా ఇచ్చేది
ఆయనే;
ఇదే అతని సంపద.*
7 ఇదిగో! వాళ్ల శూరులు వీధుల్లో కేకలు
వేస్తున్నారు;
శాంతి సందేశకులు బోరున
ఏడుస్తున్నారు.
8 రహదారులు నిర్మానుష్యం అయ్యాయి;
దారుల్లో ఎవరూ ప్రయాణించట్లేదు.
అతను* ఒప్పందాన్ని మీరాడు;
నగరాల్ని తృణీకరించాడు;
మనుషులంటే అతనికి లెక్కే లేదు.[d]
9 దేశం దుఃఖిస్తూ* వాడిపోతోంది.
లెబానోను అవమానాలపాలైంది;[e] అది
కుళ్లిపోయింది.
షారోను ఎడారిలా మారింది,
బాషాను, కర్మెలు ఊగుతూ ఆకులు
రాలుస్తున్నాయి.[f]
10 యెహోవా ఇలా అంటున్నాడు:
"ఇప్పుడు నేను లేస్తాను,
ఇప్పుడు నన్ను నేను
హెచ్చించుకుంటాను;[g]

**32వ అధ్యా.**
a యెష 27:10
b యెష 44:3
c యెష 29:17 యెష 35:1, 2
d యెష 42:1, 4 యెష 60:21
e కీర్త 119:165 యెష 55:12
f యెహె 37:26 మీకా 4:3, 4
g యెష 60:18 యెష 65:22 యిర్మీ 23:6 యెహె 34:25 హోషే 2:18
h యెష 30:23, 24

**33వ అధ్యా.**
i 2రా 18:13 యెష 10:5
j యెష 10:12 నహూ 3:7
k కీర్త 123:2
l కీర్త 44:3 యెష 52:10
m కీర్త 46:1 నహూ 1:7

**2వ వరుస**
a కీర్త 46:6 కీర్త 68:1 యెష 17:13
b కీర్త 27:1
c సామె 19:23
d 2రా 18:19, 20
e యెష 37:24
f నహూ 1:4
g కీర్త 46:10

33:2 *అక్ష., "బాహువువి."
33:6 *లేదా "దేవుడిచ్చే సంపద" అయ్యుంటుంది.
33:8 *ఇది శత్రువును సూచిస్తోంది. 33:9 *లేదా "ఎండిపోయి" అయ్యుంటుంది.

ఇప్పుడు నన్ను నేను ఘనపర్చు
కుంటాను.
11 మీరు ఎండుగడ్డిని గర్భం దాల్చి
కొయ్యకాలును* కంటారు.
మీ మనోవైఖరే# అగ్నిలా మిమ్మల్ని
దహించేస్తుంది.[a]
12 జనాలు కాలుతున్న సున్నంలా తయా
రౌతారు.
నరికేసిన ముళ్లలా వాళ్లు అగ్నితో
కాల్చేయబడతారు.[b]
13 దూరంగా ఉన్న ప్రజలారా, నేను ఏం
చేయబోతున్నానో వినండి!
దగ్గర్లో ఉన్న ప్రజలారా, నా బలాన్ని
గుర్తించండి!
14 సీయోనులోని పాపులు భయపడు
తున్నారు;[c]
మతభ్రష్టులు భయంతో వణికిపో
తున్నారు.
'దహించే అగ్ని ఉన్న చోట మనలో
ఎవరు నివసించగలరు?[d]
ఆర్పలేని మంటలున్న చోట మనలో
ఎవరు నివసించగలరు?' అని వాళ్లు
అనుకుంటున్నారు.
15 ఎప్పుడూ నీతిగా నడుచుకుంటూ,[e]
నిజాయితీగా మాట్లాడుతూ,[f]
అన్యాయం వల్ల, మోసం వల్ల వచ్చే
లాభాన్ని తిరస్కరిస్తూ,
లంచం తీసుకోవడానికి చేతులు
చాపకుండా ఉండే వ్యక్తి,[g]
రక్తపాతం గురించిన మాటలు వినకుండా
తన చెవిని,
చెడును చూడకుండా తన కళ్లను మూసు
కునే వ్యక్తి
16 ఎత్తైన స్థలాల్లో నివసిస్తాడు;
అతని సురక్షితమైన ఆశ్రయం* బలమైన
రాతి కోటల్లో ఉంటుంది;
అతనికి ఆహారం దొరుకుతుంది,
అతని నీటి సరఫరా ఎప్పటికీ ఆగదు."[a]
17 నీ కళ్లు మహిమాన్విత రాజును
చూస్తాయి;
అవి సుదూరాన ఉన్న దేశాన్ని
చూస్తాయి.
18 నీ హృదయం భయంకరమైన సంగతిని
గుర్తుచేసుకుంటుంది:*
"కార్యదర్శి ఎక్కడ?
కప్పం కట్టేవాడు ఎక్కడ?[b]
బురుజుల్ని లెక్కపెట్టేవాడు ఎక్కడ?"
19 అహంకారులైన* ప్రజల్ని నువ్విక
చూడవు,
వాళ్ల భాష గ్రహించలేనంత కష్టంగా#
ఉంటుంది,
వాళ్ల నత్తి మాటలు నీకు అర్థంకావు.[c]
20 సీయోనును చూడండి, మన పండుగలకు
నెలవైన నగరాన్ని[d] చూడండి!
యెరూషలేము ప్రశాంతమైన నివాస
స్థలంగా,
ఎప్పటికీ కదిలించబడని గుడారంలా[e]
ఉండడం నీ కళ్లు చూస్తాయి.
ఆ గుడారం మేకులు ఎప్పటికీ ఊడదీయ
బడవు,
దాని తాళ్లలో ఒక్కటి కూడా ఎప్పటికీ
తెంచేయబడదు.
21 మహిమాన్వితుడైన యెహోవా
అక్కడ మనకు నదులు, విశాలమైన
కాలువలు పారే ప్రాంతంగా ఉంటాడు;
తెడ్ల ఓడల సమూహమేదీ అక్కడికి
వెళ్లదు,
వైభవోపేతమైన ఓడలేవీ అటుగా
వెళ్లవు.
22 ఎందుకంటే యెహోవా మన
న్యాయమూర్తి,[f]
యెహోవా మన శాసనకర్త,[g]
యెహోవా మన రాజు;[h]
మనల్ని రక్షించేది ఆయనే.[i]

33:11 *పంట కోసిన తర్వాత నేలమీద మిగిలే కాడల దుబ్బు. #పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి. 33:16 *లేదా "ఎత్తైన స్థలం."

33:18 *లేదా "ధ్యానిస్తుంది." 33:19 *లేదా "అనాగరికులైన." #అక్ష., "లోతుగా."

**33వ అధ్యా.**
a యెష 5:24
b యెష 9:18
c ద్వితీ 28:66, 67
d ద్వితీ 32:22
నహూ 1:6
హెబ్రీ 12:29
e యెహె 18:17
f 1ది 29:17
g నిర్గ 23:8
ద్వితీ 16:19

**2వ వరుస**
a 1రా 19:5, 6
కీర్త 34:9, 10
యెష 65:13
b 2రా 15:19
c ద్వితీ 28:49, 50
యెష 28:11
యిర్మీ 5:15
d ద్వితీ 12:5, 6
e కీర్త 125:1
f ఆది 18:25
కీర్త 50:6
కీర్త 98:9
g లేవీ 26:3
యాకో 4:12
h కీర్త 44:4
కీర్త 97:1
ప్రక 11:15, 17
i యెష 12:2
జెఫ 3:17

23 నీ శత్రువుల ఓడల తాళ్లు వదులుగా
వేలాడతాయి;
అవి ఓడ కొయ్యను పట్టివుంచలేవు, దాని
తెరచాపను విప్పలేవు.
ఆ సమయంలో విస్తారమైన దోపుడు
సొమ్మును పంచుకుంటారు;
కుంటివాడు కూడా చాలా దోపుడు
సొమ్ము తీసుకుంటాడు.[a]
24 అందులో నివసించే వాళ్లెవ్వరూ,
"నాకు ఒంట్లో బాలేదు" అని అనరు.[b]
అందులో నివసించే ప్రజల దోషం
క్షమించబడుతుంది.[c]

34 దేశాల్లారా, దగ్గరికి వచ్చి వినండి,
జనాల్లారా, ఆలకించండి.
భూమి, అందులో ఉన్నవన్నీ,
అలాగే నేల, దానిలో పండేదంతా వినాలి.
2 ఎందుకంటే దేశాలన్నిటి మీద యెహోవా
కోపంగా ఉన్నాడు,[d]
వాటి సైన్యమంతటి మీద ఆయన చాలా
కోపంగా ఉన్నాడు.[e]
ఆయన వాటిని సమూలంగా నాశనం
చేస్తాడు;
ఆయన వాటిని వధకు అప్పగిస్తాడు.[f]
3 వాళ్లలో హతులైన వాళ్లను విసిరి
పారేస్తారు,
ఆ కళేబరాల కంపు పైకి లేస్తుంది;[g]
వాళ్ల రక్తంలో పర్వతాలు కరిగి
పోతాయి.*[h]
4 ఆకాశ సైన్యమంతా కుళ్లిపోతుంది,
గ్రంథపుచుట్ట చుట్టబడినట్టు ఆకాశం
చుట్టబడుతుంది.
వాడిపోయిన ఆకు ద్రాక్షతీగ నుండి
రాలినట్టు,
ముడుచుకుపోయిన అంజూర పండు
అంజూర చెట్టు నుండి రాలిపడినట్టు
వాటి సైన్యమంతా వాడిపోయి
రాలిపోతుంది.
5 "ఎందుకంటే, ఆకాశంలో నా ఖడ్గం
రక్తంతో తడిసిపోతుంది.[i]
అది న్యాయానికి అనుగుణంగా ఎదోము
మీదికి,[a]
అంటే నేను సమూలంగా నాశనం చేయా
లనుకున్న ప్రజల మీదికి దిగివస్తుంది.
6 యెహోవాకు ఒక ఖడ్గం ఉంది; అది
రక్తసిక్తమౌతుంది.
అది కొవ్వుతో కప్పబడుతుంది,[b]
మగ గొర్రెపిల్లల రక్తంతో, మేకల రక్తంతో
తడిసిపోతుంది,
పొట్టేళ్ల మూత్రపిండాల మీది కొవ్వుతో
అది కప్పబడుతుంది.
ఎందుకంటే బొస్రాలో యెహోవాకు ఒక
బలి ఉంది,
ఎదోము దేశంలో గొప్ప వధ జరగ
బోతుంది.[c]
7 వాటితో పాటు అడవి దున్నలు,
బలమైనవాటితో పాటు కోడెదూడలు
కిందికి దిగుతాయి.
దేశం రక్తంతో తడిసి ముద్దౌతుంది,
దాని ధూళి కొవ్వులో నానుతుంది."
8 ఎందుకంటే, పగ తీర్చుకునే ఒక రోజు
యెహోవాకు ఉంది,[d]
అది సీయోను తరఫున చట్టపరమైన
వివాదం విషయంలో ప్రతీకారం చేసే
సంవత్సరం.[e]
9 దాని* కాలువలు కీలులా,
దాని మట్టి గంధకంలా,
దాని నేల మండుతున్న కీలులా
తయారౌతుంది.
10 రాత్రైనా, పగలైనా అది ఆరిపోదు;
దాని పొగ ఎప్పటికీ పైకి లేస్తూనే
ఉంటుంది.
తరతరాలపాటు అది పాడైన స్థితిలోనే
ఉండిపోతుంది.
ఎవ్వరూ ఎన్నడూ దాని గుండా వెళ్లరు.[f]
11 గూడబాతు,* ముళ్లపంది దాన్ని ఆక్రమిం
చుకుంటాయి,

**33వ అధ్యా.**
a యెష 33:4
b ద్వితీ 7:15 ప్రక 21:4 ప్రక 22:1, 2
c యిర్మీ 50:20 మీకా 7:18, 19

**34వ అధ్యా.**
d యిర్మీ 25:15 యోవే 3:12 జెఫ 3:8 జెక 14:3
e యెష 30:27 నహూ 1:2
f ప్రక 19:11, 15
g యిర్మీ 25:33
h యెహె 39:4
i ద్వితీ 32:41

**2వ వరుస**
a కీర్త 137:7 యిర్మీ 49:7, 22
b లేవీ 3:16
c యెష 63:1-3 ఓబ 8, 9
d ద్వితీ 32:41 కీర్త 94:1
e యెష 35:4
f మలా 1:4

34:3 *లేదా "రక్తం పర్వతాల మీద ప్రవహిస్తుంది."

34:9 *ఎదోము రాజధాని బొస్రాను సూచిస్తుందని స్పష్టమౌతోంది. 34:11 *అంటే, పెలికన్.

పొడుగు చెవుల గుడ్లగూబలు, కాకులు
దానిలో నివసిస్తాయి.
శూన్యం అనే కొలనూలుతో,
వ్యర్థత అనే లంబసూత్రంతో* ఆయన
దాన్ని కొలుస్తాడు.
12 దాని ప్రముఖుల్లో ఎవ్వరూ రాజరికం
కోసం పిలవబడరు,
దాని అధిపతులంతా లేకుండాపోతారు.
13 దాని పటిష్ఠమైన బురుజుల్లో ముళ్లు
పెరుగుతాయి,
దాని కోటల్లో దురదగొండి మొక్కలు,
ముళ్ల మొక్కలు పెరుగుతాయి.
అది నక్కలు నివసించే చోటుగా,[a]
నిప్పుకోళ్లకు నివాసంగా తయారౌతుంది.
14 ఎడారి ప్రాణులు, ఊల వేసే జంతువులు
అక్కడ కలుసుకుంటాయి,
కొండమేక* తన జత కోసం అరుస్తుంది.
అవును, నిశాచర పక్షి అక్కడ
స్థిరపడుతుంది, విశ్రాంతి స్థలం
చూసుకుంటుంది.
15 ఎగిరే పాము అక్కడ గూడు కట్టి,
గుడ్లు పెడుతుంది,
వాటిని పొదిగి, తన నీడలో వాటిని
సమకూరుస్తుంది.
అవును, ప్రతీ గద్ద తన జతతో అక్కడికి
చేరుతుంది.
16 యెహోవా గ్రంథంలో వెతికి, దాన్ని
బిగ్గరగా బయటికి చదవండి.
వాటిలో ఒక్కటి కూడా లేకుండా పోదు;
వాటిలో ప్రతీ దానికి జత ఉంటుంది,
ఎందుకంటే యెహోవాయే స్వయంగా
తన నోటితో ఆదేశించాడు,
ఆయన పవిత్రశక్తే* వాటిని సమ
కూర్చింది.
17 వాటికోసం చీటి* వేసింది
ఆయనే,
వాటికి స్థలాన్ని కొలిచి నియమించింది*
ఆయన చెయ్యే.
అది ఎప్పటికీ వాటి సొంతమౌతుంది;
తరతరాలపాటు ఎప్పటికీ అవి
అందులోనే నివసిస్తాయి.

35 ఎడారి, ఎండిన భూమి
ఉల్లసిస్తాయి,[a]
ఎడారి మైదానం సంతోషించి కుంకుమ*
పువ్వులా వికసిస్తుంది.[b]
2 అది తప్పకుండా వికసిస్తుంది;[c]
సంతోషంతో ఆనందంగా కేకలు వేస్తుంది.
లెబానోను మహిమ దానికి ఇవ్వబడు
తుంది,[d]
కర్మెలు,[e] షారోనుల[f] వైభవం దానికి
ఉంటుంది.
యెహోవా మహిమను, మన దేవుని
వైభవాన్ని వాళ్లు చూస్తారు.
3 బలహీనంగా ఉన్న చేతుల్ని బలపర్చండి,
వణుకుతున్న మోకాళ్లను దృఢపర్చండి.[g]
4 హృదయంలో ఆందోళనపడుతున్న
వాళ్లతో ఇలా చెప్పండి:
"ధైర్యంగా ఉండండి. భయపడకండి.
ఇదిగో! స్వయంగా మీ దేవుడే పగ
తీర్చుకోవడానికి వస్తాడు.
ప్రతీకారం చేయడానికి దేవుడు
వస్తాడు.[h]
ఆయన వచ్చి మిమ్మల్ని రక్షిస్తాడు."[i]
5 అప్పుడు గుడ్డివాళ్ల కళ్లు తెరవబడతాయి,[j]
చెవిటివాళ్ల చెవులు విప్పబడతాయి.[k]
6 కుంటివాళ్లు జింకలా గంతులేస్తారు,[l]
మూగవాళ్ల నాలుక సంతోషంతో కేకలు
వేస్తుంది.[m]
ఎడారిలో నీళ్లు ఉబుకుతాయి,
ఎడారి మైదానంలో కాలువలు
పారతాయి.
7 ఎండిన నేల జమ్ము మడుగు అవుతుంది,
దాహంగా ఉన్న నేలలో నీటి ఊటలు
పుడతాయి.[n]

**34వ అధ్యా.**
a మలా 1:3

**2వ వరుస**

**35వ అధ్యా.**
a యెష 29:17; యెష 32:14, 15
b యెష 4:2; యెష 27:6; యెష 35:6; యెష 51:3; యెహె 36:35
c హోషే 14:5, 6
d యెష 60:13
e యిర్మీ 50:19
f యెష 65:10
g హెబ్రీ 12:12
h యిర్మీ 51:56
i యెష 25:9; జెఫ 3:16, 17
j కీర్త 146:8; యెష 42:16; మత్త 9:28-30
k యెష 29:18; యిర్మీ 6:10; మార్కు 7:32-35; లూకా 7:22
l మత్త 11:5; అపొ 8:7; అపొ 14:8-10
m మత్త 15:30
n యెష 44:3

34:11 *లేదా "మట్టపుగుండుతో." 34:14 *లేదా "మేకలాంటి చెడ్డదూత" అయ్యుంటుంది. పదకోశంలో "చెడ్డదూతలు" చూడండి. 34:16 *పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి. 34:17 *పదకోశం చూడండి.

34:17 *అక్ష., "కొలనూలుతో వాటికి పంచి ఇచ్చింది." 35:1 *లేదా "కస్తూరి."

నక్కలు విశ్రాంతి తీసుకున్న చోట[a]
పచ్చగడ్డి, రెల్లు, జమ్ము* పెరుగుతాయి.
8 ఒక రాజమార్గం ఉంటుంది,[b]
అవును, పవిత్ర మార్గం అనే దారి
ఉంటుంది.
అపవిత్రులు దానిలో ప్రయాణించరు.[c]
అర్హులైనవాళ్లు మాత్రమే అందులో
నడుస్తారు;
మూర్ఖులెవ్వరూ దారితప్పి ఆ మార్గంలోకి
వెళ్లరు.
9 సింహాలేవీ అక్కడ ఉండవు,
క్రూరమైన అడవి మృగాలేవీ
ఆ దారిలోకి రావు.
అవి అక్కడ కనిపించవు;[d]
తిరిగి కొనబడినవాళ్లు మాత్రమే అక్కడ
నడుస్తారు.[e]
10 యెహోవా విడిపించినవాళ్లు సంతోషంతో
కేకలు వేస్తూ సీయోనుకు
తిరిగొస్తారు.[f]
వాళ్ల తలల మీద శాశ్వత ఆనందం
అనే కిరీటం ఉంటుంది.[g]
ఉల్లాసం, సంతోషం వాళ్ల సొంత
మౌతాయి,
దుఃఖం, నిట్టూర్పు ఎగిరిపోతాయి.[h]

36 హిజ్కియా రాజు పరిపాలనలోని 14వ
సంవత్సరంలో, అష్షూరు[i] రాజైన సన్హె
రీబు ప్రాకారాలుగల యూదా నగరాలన్నిటి
మీదికి వచ్చి, వాటిని స్వాధీనం చేసుకున్నాడు.[j]
2 తర్వాత అష్షూరు రాజు ఒక పెద్ద సైన్యంతో
రబ్షాకేను*[k] లాకీషు[l] నుండి యెరూషలేములో
ఉన్న హిజ్కియా రాజు దగ్గరికి పంపాడు. వాళ్లు
వచ్చి, చాకలివాడి పొలానికి వెళ్లే రహదారి పక్క
నున్న పైకొలను కాలువ[m] దగ్గర నిలబడ్డారు.[n]
3 దాంతో హిల్కీయా కుమారుడూ రాజభ
వనం* మీద అధికారీ అయిన ఎల్యాకీము,[o]
కార్యదర్శి షెబ్నా,[p] ఆసాపు కుమారుడూ వివ
రాలు నమోదు చేసేవాడూ అయిన యోవాహు
అతన్ని కలుసుకోవడానికి వెళ్లారు.

4 అప్పుడు రబ్షాకే వాళ్లతో ఇలా అన్నాడు:
"దయచేసి హిజ్కియాతో ఈ మాట చెప్పండి,
'గొప్ప రాజైన అష్షూరు రాజు ఏమంటున్నా
డంటే: "ఏం చూసుకొని నువ్వు ఇంత ధైర్యంగా
ఉన్నావు?[a] 5 నువ్వు, 'యుద్ధం చేయడానికి
వ్యూహం, శక్తి నా దగ్గర ఉన్నాయి' అని
అంటున్నావు; అవన్నీ వట్టి మాటలు. ఎవర్ని
నమ్ముకొని నువ్వు నా మీద తిరుగుబాటు
చేస్తున్నావు?[b] 6 ఇదిగో! నలిగిన రెల్లు లాంటి
ఈ ఐగుప్తు ఆదుకుంటుందని నువ్వు నమ్ము
తున్నావు, ఎవరైనా దాన్ని ఆనుకుంటే అది వాళ్ల
అరచేతిలో గుచ్చుకుంటుంది. తనను నమ్ముకునే
వాళ్లందరికీ ఐగుప్తు రాజైన ఫరో అలాంటివాడే.[c]
7 ఒకవేళ నువ్వు, 'మేము మా దేవుడైన
యెహోవాను నమ్ముకున్నాం' అంటావేమో; 'మీరు
ఈ బలిపీఠం ముందు మాత్రమే వంగి నమస్క
రించాలి' అని యూదాతో, యెరూషలేముతో
చెప్తూ హిజ్కియా తొలగించింది ఆయన ఉన్నత
స్థలాల్ని, బలిపీఠాల్ని[d] కాదా?"'[e] 8 కాబట్టి
ఇప్పుడు దయచేసి నా ప్రభువైన అష్షూరు
రాజుతో[f] ఒక పందెం కాయి: నేను నీకు
2,000 గుర్రాల్ని ఇస్తాను, నీకు చేతనైతే
వాటికి సరిపోయేంత మంది రౌతుల్ని తీసుకురా.
9 అలాంటిది, రథాల కోసం, రౌతుల కోసం
ఐగుప్తు మీద నమ్మకం పెట్టుకున్న నువ్వు నా
ప్రభువు సేవకుల్లో అత్యల్పుడైన ఒక్క అధిపతి
నైనా ఎలా తరిమికొట్టగలవు? 10 యెహోవా
ఆదేశం లేకుండానే నేను ఈ దేశాన్ని నాశనం
చేయడానికి వచ్చానా? 'ఈ దేశం మీదికి
వెళ్లి దాన్ని నాశనం చేయి' అని యెహోవాయే
స్వయంగా నాతో చెప్పాడు."

11 అప్పుడు ఎల్యాకీము, షెబ్నా,[g] యోవాహు
రబ్షాకేతో[h] ఇలా అన్నారు: "దయచేసి నీ సేవ
కులమైన మాతో అరామిక్* భాషలో[i] మాట్లాడు,
మాకు ఆ భాష అర్థమౌతుంది; ప్రాకారం మీదున్న
ప్రజలకు వినిపించేలా యూదుల భాషలో మాతో
మాట్లాడకు."[j] 12 కానీ రబ్షాకే ఇలా అన్నాడు:
"కేవలం మీ ప్రభువుకు, మీకు మాత్రమే ఈ
మాటలు చెప్పమని నా ప్రభువు నన్ను పంపిం
చాడా? ఈ ప్రాకారం మీద కూర్చున్నవాళ్లతో

**35వ అధ్యా.**
a యిర్మీ 9:11
b ఎజ్రా 1:3; యెష 11:16; యెష 62:10; యిర్మీ 31:21
c యెష 52:1
d యెష 11:6, 7; యెష 65:25; హోషే 2:18
e కీర్త 107:2, 3
f ద్వితీ 30:4; యిర్మీ 31:11, 12
g యిర్మీ 33:10, 11
h యెష 30:19; యెష 65:19

**36వ అధ్యా.**
i యెష 10:5
j 2ది 32:1; యెష 8:7, 8; యెష 10:28-32; యెష 33:8
k 2ది 32:9
l 2రా 19:8
m యెష 7:3
n 2రా 18:17, 18
o యెష 22:20, 21
p 2రా 19:2

**2వ వరుస**
a 2రా 18:19-25
b 2రా 18:1, 7
c 2రా 17:4; యెష 30:2, 7; యిర్మీ 37:7
d 2రా 18:1, 4; 2ది 31:1
e ద్వితీ 12:11; 2ది 7:12; 2ది 32:12
f 2రా 18:13
g యెష 22:15
h 2రా 18:17
i ఎజ్రా 4:7; దాని 2:4
j 2రా 18:26, 27

35:7 *లేదా "పపైరస్." 36:2 *లేదా "ప్రధాన పానదాయకుణ్ణి." 36:3 *లేదా "రాజు ఇంటివాళ్ల." 36:11 *లేదా "సిరియా."

కూడా అతను ఈ మాటలు చెప్పమన్నాడు. మీతో
పాటు వాళ్లు కూడా తమ మలాన్ని తింటారు,
తమ మూత్రాన్ని తాగుతారు.”

**13** అప్పుడు రబ్షాకే నిలబడి యూదుల
భాషలో బిగ్గరగా ఇలా అన్నాడు:[a] “గొప్ప రాజైన
అష్షూరు రాజు చెప్పేది వినండి.[b] **14** రాజు
ఇలా చెప్తున్నాడు, ‘హిజ్కియా మాటలు విని
మోసపోకండి, అతను మిమ్మల్ని కాపాడలేడు.[c]
**15** “యెహోవా తప్పకుండా మనల్ని రక్షిస్తాడు,
ఈ నగరం అష్షూరు రాజు చేతికి అప్పగించబ
డదు” అని హిజ్కియా చెప్తున్న మాటల్ని
విని యెహోవా మీద నమ్మకం పెట్టుకోకండి.[d]
**16** హిజ్కియా చెప్పేది వినకండి, ఎందుకంటే
అష్షూరు రాజు ఇలా అంటున్నాడు: “నాతో సంధి
చేసుకొని లొంగిపోండి, అప్పుడు మీలో ప్రతీ
ఒక్కరు తమ సొంత ద్రాక్షచెట్టు పండ్లను,
సొంత అంజూర చెట్టు పండ్లను తింటారు, సొంత
బావిలోని నీళ్లు తాగుతారు. **17** తర్వాత నేను
వచ్చి, మిమ్మల్ని మీ దేశం లాంటి దేశానికి, అంటే
ధాన్యం, కొత్త ద్రాక్షారసం, ఆహారం, ద్రాక్షతోటలు
ఉండే దేశానికి తీసుకెళ్తాను.[e] **18** ‘యెహోవా
మనల్ని రక్షిస్తాడు’ అని అంటూ హిజ్కియా చెప్పే
మాటలు విని మోసపోకండి. దేశాలు పూజించే
దేవుళ్లలో ఏ దేవుడైనా అష్షూరు రాజు చేతిలో
నుండి తన దేశాన్ని రక్షించుకోగలిగాడా?[f]
**19** హమాతు, అర్పాదు దేవుళ్లు ఏమయ్యారు?[g]
సెపర్వయీము[h] దేవుళ్లు ఏమయ్యారు? వాళ్లు
నా చేతిలో నుండి సమరయను రక్షించారా?[i]
**20** యెహోవా యెరూషలేమును నా చేతిలో
నుండి కాపాడతాడని నమ్మడానికి, ఈ దేశాలు
పూజించిన దేవుళ్లలో ఎవరు తమ దేశాన్ని నా
చేతిలో నుండి రక్షించారు?” ’ ”[j]

**21** అయితే వాళ్లు ఒక్కమాట కూడా అత
నికి బదులివ్వకుండా మౌనంగా ఉండిపోయారు;
ఎందుకంటే, “మీరు అతనికి బదులివ్వకూడదు”
అని రాజు ఆదేశించాడు.[k] **22** హిల్కీయా
కుమారుడూ రాజభవనం* మీద అధికారీ
అయిన ఎల్యాకీము, కార్యదర్శి అయిన షెబ్నా,[l]
ఆసాపు కుమారుడూ వివరాలు నమోదు
చేసేవాడూ అయిన యోవాహు తమ బట్టలు
చింపుకొని హిజ్కియా దగ్గరికి వచ్చి రబ్షాకే
మాటల్ని అతనికి చెప్పారు.

**37** హిజ్కియా రాజు ఆ మాటలు వినగానే
తన బట్టలు చింపుకొని, గోనెపట్ట
కట్టుకొని యెహోవా మందిరంలోకి వెళ్లాడు.[a]
**2** తర్వాత అతను రాజభవనం* మీద అధికా
రైన ఎల్యాకీమును, కార్యదర్శి షెబ్నాను, యాజ
కుల్లో పెద్దల్ని ఆమోజు కుమారుడైన యెషయా[b]
ప్రవక్త దగ్గరికి పంపించాడు. వాళ్లు గోనెపట్ట
కట్టుకొని వెళ్లి, **3** అతనితో ఇలా అన్నారు:
“హిజ్కియా ఇలా చెప్తున్నాడు, ‘ఈ రోజు శ్రమ,
దూషణ,* అవమానం ఉన్న రోజు; ప్రస
వించే సమయం వచ్చింది, కానీ కనడానికి
శక్తి చాలట్లేదు.[c] **4** నీ దేవుడైన యెహోవా
బహుశా రబ్షాకే మాటల్ని విని, నీ దేవుడైన
యెహోవా తాను విన్న మాటల్ని బట్టి అతన్ని
శిక్షిస్తాడేమో. జీవంగల దేవుణ్ణి దూషించడానికి[d]
అతని ప్రభువైన అష్షూరు రాజే అతన్ని పంపిం
చాడు. కాబట్టి బ్రతికున్న మిగతా ప్రజల[e] కోసం
ప్రార్థన చేయి.’ ”[f]

**5** హిజ్కియా రాజు సేవకులు యెషయా దగ్గ
రికి వెళ్లినప్పుడు,[g] **6** యెషయా వాళ్లతో ఇలా
అన్నాడు: “మీరు మీ ప్రభువుతో ఇలా చెప్పాలి,
‘యెహోవా ఏమంటున్నాడంటే: “నువ్వు విన్న
మాటల్ని బట్టి, అంటే అష్షూరు రాజు సేవకులు[h]
నన్ను దూషిస్తూ అన్న మాటల్ని బట్టి భయప
డకు.[i] **7** నేను అతని మనసులో ఒక ఆలోచన
పెడుతున్నాను, ఒక వార్త విని అతను తన
దేశానికి తిరిగెళ్లిపోతాడు;[j] అతను తన స్వదేశం
లోనే కత్తితో చంపబడేలా నేను చేస్తాను.” ’ ”[k]

**8** అష్షూరు రాజు లాకీషు నుండి వెళ్లిపోయా
డని రబ్షాకే విన్నప్పుడు అతను రాజు దగ్గ
రికి తిరిగెళ్లాడు. అప్పుడు రాజు లిబ్నా
మీద యుద్ధం చేస్తున్నాడు.[l] **9** ఇతియోపియా
రాజైన తిర్హాకా తనతో యుద్ధం చేయడానికి
వచ్చాడని అష్షూరు రాజుకు కబురు అందింది.
అది విన్నప్పుడు అతను మళ్లీ హిజ్కియా దగ్గ
రికి సందేశకుల్ని పంపించి[m] ఇలా అన్నాడు:

**36:22; 37:2** *లేదా “రాజు ఇంటివాళ్ల.”

**37:3** *లేదా “నింద.”

**36వ అధ్యా.**
a 2ది 32:18
b 2రా 18:28-35
c 2ది 32:11, 15; దాని 3:15
d 2రా 19:22
e 2రా 17:6; 2రా 17:22, 23
f 2రా 19:11, 12; 2ది 32:14; యెష 37:11, 12
g యిర్మీ 49:23
h 2రా 17:24
i 2రా 17:6; 2రా 17:22, 23; యెష 10:11
j 2రా 19:17, 18; 2ది 32:15; యెష 37:23
k 2రా 18:36, 37; సామె 9:7
l యెష 22:15

**2వ వరుస**

**37వ అధ్యా.**
a 2రా 19:1-4
b 2ది 26:22; యెష 1:1
c యెష 26:17, 18
d 1స 17:45; 2రా 18:28, 35
e 2రా 17:18
f 2ది 32:20; కీర్త 50:15; యోవే 2:17
g 2రా 19:5-7
h 2రా 18:17
i ద్వితీ 20:1
j సామె 21:1
k 2ది 32:21; యెష 37:37, 38
l యెహో 10:29, 30; 2రా 8:22; 2రా 19:8-13
m 2రా 18:17

10 "యూదా రాజైన హిజ్కియాతో మీరు ఇలా
చెప్పాలి: ' "యెరూషలేము అష్షూరు రాజు
చేతికి అప్పగించబడదు" అని నువ్వు నమ్ము
కున్న నీ దేవుడు చెప్పే మాటలు విని మోస
పోవద్దు.[a] 11 ఇదిగో! అష్షూరు రాజులు దేశా
లన్నిటికీ ఏం చేశారో, వాటిని ఎలా సమూలంగా
నాశనం చేశారో నువ్వు విన్నావు కదా.[b] నువ్వు
మాత్రం తప్పించుకుంటావని అనుకుంటున్నావా?
12 నా పూర్వీకులు నాశనం చేసిన దేశాల
దేవుళ్లు వాటిని కాపాడగలిగారా?[c] గోజాను,
హారాను,[d] రెజెపు ఏమయ్యాయి? తెలశ్శా
రులో నివసించిన ఏదెను ప్రజలు ఏమయ్యారు?
13 హమాతు రాజు ఎక్కడ? అర్పాదు రాజు
ఎక్కడ? సెపర్వయీము,[e] హేన, ఇవ్వా నగరాల
రాజులు ఎక్కడ?' "

14 హిజ్కియా ఆ సందేశకుల చేతిలో
నుండి ఉత్తరాల్ని తీసుకొని చదివాడు. తర్వాత
హిజ్కియా యెహోవా మందిరానికి వెళ్లి వాటిని*
యెహోవా ముందు పరిచాడు.[f] 15 తర్వాత
హిజ్కియా యెహోవాకు ఇలా ప్రార్థించాడు:[g]
16 "సైన్యాలకు అధిపతివైన యెహోవా,[h] ఇశ్రా
యేలు దేవా, కెరూబుల పైన* సింహాసనంలో
కూర్చున్న దేవా, భూమ్మీదున్న రాజ్యాలన్నిట్లో
నువ్వు మాత్రమే సత్యదేవుడివి. భూమ్యాకా
శాల్ని నువ్వే చేశావు. 17 యెహోవా, దయ
చేసి చెవిపెట్టి విను![i] యెహోవా, దయచేసి
కళ్లు తెరిచి చూడు![j] జీవంగల దేవుణ్ణి దూషిం
చడానికి సన్హెరీబు పంపిన మాటలన్నిటినీ
విను.[k] 18 యెహోవా, అష్షూరు రాజులు
తమ స్వదేశంతో సహా దేశాలన్నిటినీ నాశనం
చేసిన మాట నిజమే.[l] 19 వాళ్లు ఆ దేశాల
దేవుళ్లను అగ్నిలో కాల్చేశారు.[m] ఎందుకంటే అవి
దేవుళ్లు కావు, కేవలం మనుషుల చేతిపనులు;[n]
చెక్కలు, రాళ్లు మాత్రమే. అందుకే వాళ్లు వాటిని
నాశనం చేయగలిగారు. 20 అయితే ఇప్పుడు
యెహోవా, మా దేవా, దయచేసి అతని చేతిలో
నుండి మమ్మల్ని రక్షించు. యెహోవా, అప్పుడు
భూమ్మీదున్న రాజ్యాలన్నీ నువ్వు మాత్రమే
దేవుడివని తెలుసుకుంటాయి."[o]

21 అప్పుడు ఆమోజు కుమారుడైన
యెషయా హిజ్కియాకు ఈ సందేశం పంపాడు:
"ఇశ్రాయేలు దేవుడైన యెహోవా చెప్పేదేమి
టంటే, 'అష్షూరు రాజైన సన్హెరీబు గురించి నువ్వు
ప్రార్థించావు కదా,[a] 22 యెహోవా అతని
గురించి ఈ మాట చెప్పాడు:

"సీయోను కన్య నిన్ను తిరస్కరిస్తుంది,
ఆమె నిన్ను హేళన చేస్తుంది.
యెరూషలేము కూతురు నిన్ను చూసి
తల ఆడిస్తుంది.
23 నువ్వు నిందించింది, దూషించింది
ఎవర్ని?[b]
నీ గొంతునూ, అహంకారంతో నిండిన
నీ కళ్లనూ పైకెత్తింది ఎవరి మీద?[c]
ఇశ్రాయేలు పవిత్ర దేవుని మీదే కదా![d]
24 నీ సేవకుల ద్వారా నువ్వు యెహోవాను
నిందించి[e] ఇలా అన్నావు:
'నా యుద్ధ రథాల సమూహంతో
నేను పర్వత శిఖరాల మీదికి
ఎక్కుతాను,[f]
లెబానోను మారుమూల ప్రాంతాల్ని
చేరుకుంటాను.
దాని ఎత్తైన దేవదారు చెట్లను,
దాని శ్రేష్ఠమైన సరళవృక్షాల్ని నరి
కేస్తాను.
దాని అత్యంత ఎత్తైన ప్రాంతాల్లోకి,
దాని దట్టమైన అడవుల్లోకి
ప్రవేశిస్తాను.
25 నేను బావులు తవ్వి నీళ్లు
తాగుతాను;
అరికాళ్లతో ఐగుప్తు వాగుల్ని*
ఎండిపోజేస్తాను.'
26 నువ్వు వినలేదా? నేను దీన్ని ఎప్పుడో
నిర్ణయించాను.*
చాలాకాలం క్రితమే దాన్ని సిద్ధం
చేశాను.#[g]
ఇప్పుడు అది జరిగేలా
చేస్తాను.[h]

37వ అధ్యా.

a 2ది 32:15
b 2రా 17:5, 6; 2ది 32:13; యెష 10:11
c యెష 36:19
d ఆది 11:31
e 2రా 17:24
f 2రా 19:14-19
g 1రా 8:30; 2ది 6:20; 2ది 20:9; దాని 9:3
h కీర్త 46:7; యెష 8:13
i 2ది 6:40; కీర్త 65:2
j 2ది 16:9; 1పే 3:12
k యెష 37:4
l 2రా 15:29; 2రా 16:8, 9; 1ది 5:26
m యెష 10:11
n యెష 40:19; యెష 41:7; యిర్మీ 10:3; హోషే 8:6; అపో 17:29
o ద్వితీ 32:31, 39; కీర్త 83:18; కీర్త 96:5

2వ వరుస

a 2రా 19:20, 21
b 2రా 19:4, 16
c 2రా 18:30, 35; యెష 10:12, 13
d నిర్గ 15:11; 2రా 19:22-24; యెష 10:20; యెహె 39:7
e 2ది 32:17
f యెష 10:10, 11
g కీర్త 33:11; యెష 46:10
h యెష 55:10, 11

37:14 *అక్ష., "దాన్ని." 37:16 *లేదా "మధ్య" అయ్యుంటుంది.

37:25 *లేదా "నైలు నది కాలువల్ని." 37:26 *అక్ష., "చేశాను." #లేదా "తయారు చేశాను."

ప్రాకారాలుగల నగరాల్ని నువ్వు
శిథిలాల కుప్పలుగా మారుస్తావు.[a]
27 వాటి నివాసులు నిస్సహాయులౌతారు;
వాళ్లు భయపడిపోతారు,
అవమానాలపాలు అవుతారు.
వాళ్లు పొలంలోని మొక్కల్లా, పచ్చగడ్డిలా
తయారౌతారు,
తూర్పు గాలికి వాడిపోయిన పైకప్పుల
మీది గడ్డిలా అవుతారు.
28 అయితే నువ్వు ఎప్పుడు కూర్చుంటావో,
ఎప్పుడు బయటికి వెళ్తావో, ఎప్పుడు
లోపలికి వస్తావో,
ఎప్పుడు నా మీద కోపంగా ఉంటావో
నాకు బాగా తెలుసు.[b]
29 ఎందుకంటే నా మీద నీకున్న కోపం
గురించి,[c] నీ రంకెల గురించి నాకు
వినబడింది.[d]
కాబట్టి నేను నా కొక్కెం నీ ముక్కుకు
తగిలించి, నీ నోటికి కళ్లెం[e] వేసి
నువ్వు వచ్చిన దారినే నిన్ను వెనక్కి
నడిపిస్తాను."

30 "'ఇది నీకు* సూచనగా ఉంటుంది: ఈ
సంవత్సరం మీరు దానంతటదే పండే పంటను#
తింటారు; రెండో సంవత్సరం, దాని నుండి మొలి
చిన ధాన్యాన్ని తింటారు; అయితే మూడో
సంవత్సరం మాత్రం మీరు విత్తనాలు విత్తి
పంట కోస్తారు, ద్రాక్షతోటలు నాటి వాటి పండ్లు
తింటారు. 31 యూదా ఇంటివాళ్లలో తప్పించు
కున్నవాళ్లు, అంటే మిగిలినవాళ్లు[f] కిందికి వేరు
తన్ని, పైకి ఎదిగి ఫలిస్తారు. 32 ఎందుకంటే
మిగిలినవాళ్లు యెరూషలేము నుండి, తప్పించు
కున్నవాళ్లు సీయోను పర్వతం నుండి బయ
ల్దేరతారు.[g] సైన్యాలకు అధిపతైన యెహోవా
ఆసక్తితో దీన్ని జరిగిస్తాడు.[h]

33 "'కాబట్టి అష్షూరు రాజు గురించి
యెహోవా ఇలా చెప్తున్నాడు:[i]

"అతను ఈ నగరంలోకి రావడం గానీ,[j]
ఒక బాణం వేయడం గానీ,
డాలుతో ఎదిరించడం గానీ,
ముట్టడిదిబ్బ కట్టడం గానీ జరగదు."'[a]
34 'అతను వచ్చిన దారినే వెళ్లిపోతాడు;
అతను ఈ నగరంలో అడుగుపెట్టడు'
అని యెహోవా ప్రకటిస్తున్నాడు.
35 'నేను నా కోసం, నా సేవకుడైన
దావీదు కోసం[b]
ఈ నగరాన్ని కాపాడి సంరక్షిస్తాను.'"[c]

36 తర్వాత యెహోవా దూత బయల్దేరి, అష్షూ
రీయుల శిబిరంలో 1,85,000 మంది పురు
షుల్ని చంపేశాడు. ప్రజలు పొద్దున్నే లేచి చూసిన
ప్పుడు అన్నీ శవాలే కనిపించాయి.[d] 37 కాబట్టి
అష్షూరు రాజైన సన్హెరీబు అక్కడి నుండి బయ
ల్దేరి, నీనెవెకు[e] తిరిగెళ్లి అక్కడే ఉండిపోయాడు.[f]
38 అతను తన దేవుడైన నిస్రోకు గుడిలో వంగి
నమస్కారం చేస్తున్నప్పుడు, అతని సొంత కుమా
రులు అద్రమ్మెలెకు, షరెజెరు కత్తితో అతన్ని
చంపి,[g] అరారాతు[h] దేశానికి పారిపోయారు.
తర్వాత అతని కుమారుడు ఏసర్హద్దోను[i] అతని
స్థానంలో రాజయ్యాడు.

**38** ఆ రోజుల్లో హిజ్కియాకు జబ్బు చేసి
చనిపోయే స్థితిలో ఉన్నాడు.[j] అప్పుడు
ఆమోజు కుమారుడైన యెషయా[k] ప్రవక్త
వచ్చి అతనితో ఇలా అన్నాడు, "యెహోవా
ఇలా చెప్తున్నాడు: 'నువ్వు ఈ జబ్బు నుండి
కోలుకోవు, నువ్వు చనిపోతావు. కాబట్టి నీ
ఇంటివాళ్లకు అవసరమైన నిర్దేశాలివ్వు.'"[l]
2 దాంతో హిజ్కియా గోడవైపు ముఖం తిప్పు
కొని యెహోవాకు ఇలా ప్రార్థించడం మొదలు
పెట్టాడు: 3 "యెహోవా, నిన్ను బ్రతిమాలు
తున్నాను. నేను సంపూర్ణ హృదయంతో నీ
ముందు ఎలా నమ్మకంగా నడుచుకున్నానో[m]
దయచేసి గుర్తుచేసుకో;[n] నీ దృష్టిలో ఏది
మంచిదో అదే నేను చేశాను." తర్వాత హిజ్కియా
విపరీతంగా ఏడుస్తూ ఉన్నాడు.

4 అప్పుడు యెహోవా వాక్యం యెషయా దగ్గ
రికి వచ్చి ఇలా చెప్పింది: 5 "నువ్వు వెనక్కి
వెళ్లి హిజ్కియాతో ఇలా చెప్పు,[o] 'నీ పూర్వీ
కుడైన దావీదు దేవుడు యెహోవా ఏమంటున్నా
డంటే: "నేను నీ ప్రార్థన విన్నాను.[p] నీ కన్నీళ్లు

37:30 *అంటే, హిజ్కియాకు. #లేదా "కిందపడిన ధాన్యపు గింజల నుండి వచ్చే పంటను."

37వ అధ్యా.
a 2రా 19:25, 26
b సామె 5:21; హెబ్రీ 4:13
c యెష 10:15; యెష 37:23
d యెష 36:4, 20
e కీర్త 32:9
f యెష 1:9; యెష 10:20, 21
g 2రా 19:4
h యెష 59:17; యోవే 2:18; జెక 1:14, 15
i యెష 10:24
j 2ది 32:22; యెష 10:32

2వ వరుస
a 2రా 19:32-34
b 1రా 15:4
c ద్వితీ 32:27; 1స 12:22; 2రా 20:6; యెహె 36:22
d 2రా 19:35-37; 2ది 32:21
e ఆది 10:8, 11; యోనా 1:2
f 2రా 19:7, 28
g 2ది 32:21
h ఆది 8:4
i ఎజ్రా 4:1, 2

38వ అధ్యా.
j 2ది 32:24
k 2రా 19:20; యెష 1:1
l 2రా 20:1-3
m 2ది 31:20, 21
n నెహె 13:22; కీర్త 20:1-3; హెబ్రీ 6:10
o 2రా 20:4-6
p సామె 15:29; 1యో 5:14

చూశాను.[a] ఇదిగో, నేను నీ ఆయుష్షును ఇంకో
15 సంవత్సరాలు పొడిగిస్తున్నాను;[b] 6 అంతే
కాదు నిన్నూ, ఈ నగరాన్నీ అష్షూరు రాజు చేతి
నుండి రక్షిస్తాను, ఈ నగరాన్ని కాపాడతాను.[c]
7 యెహోవా తాను చెప్పిన మాట నెరవేరుస్తా
డని నీకు చూపించడానికి యెహోవా ఈ సూచన
ఇచ్చాడు:[d] 8 ఇదిగో, ఆహాజు మెట్ల* మీద
దిగిపోతున్న నీడను నేను పది మెట్లు వెనక్కి
వెళ్లేలా చేస్తాను." ' "[e] దాంతో, అప్పటికే కిందికి
దిగిన సూర్యుడి నీడ పది మెట్లు వెనక్కి వెళ్లింది.
9 యూదా రాజైన హిజ్కియా జబ్బుపడి కోలు
కున్న సమయంలో రాసిన* మాటలు.

10 నేను ఇలా అనుకున్నాను: "నా ఆయుష్షు
తీరకుండానే
నేను సమాధి* ద్వారాల్లోకి వెళ్లాల్సి
వస్తుంది.
నాకు మిగిలిన ఆయుష్షు నా నుండి
లాగివేయబడుతుంది."
11 నేను ఇలా అనుకున్నాను: "నేను
యెహోవాను* చూడలేను, సజీవుల
దేశంలో యెహోవాను* చూడలేను.[f]
జీవంలేని చోట# నివసించేవాళ్లతో నేను
ఉన్నప్పుడు
నేనిక మనుషుల్ని చూడలేను.
12 గొర్రెల కాపరి డేరా లాగివేయబడినట్టు
నా సొంత నివాసం నా దగ్గర నుండి
లాగివేయబడి తీసేయబడింది.[g]
మగ్గం పనివాడిలా నేను నా జీవితాన్ని
చుట్టేశాను;
వస్త్రపు నిలువు పోగుల్ని కత్తిరించినట్టు
ఆయన నన్ను కత్తిరించేస్తాడు.
ఉదయం నుండి రాత్రివరకు నువ్వు
నన్ను చావుకు దగ్గర చేస్తూ ఉన్నావు.[h]
13 తెల్లారేవరకు నన్ను నేను సముదాయిం
చుకుంటున్నాను.
సింహంలా ఆయన నా ఎముకలన్నీ
విరగ్గొడుతూ ఉన్నాడు;
ఉదయం నుండి రాత్రివరకు నువ్వు
నన్ను చావుకు దగ్గర చేస్తూ ఉన్నావు.[a]
14 మంగలకత్తి పిట్టలా, మైనా పిట్టలా* నేను
కిచకిచలాడుతూ ఉన్నాను;[b]
పావురంలా మూల్గుతూ ఉన్నాను.[c]
నా కళ్లు నీరసంగా పైకి చూస్తున్నాయి:[d]
'యెహోవా, నేను పెద్ద ఆపదలో
ఉన్నాను;
నన్ను ఆదుకో!'#[e]
15 నేను ఏమని చెప్పను?
ఆయన నాతో మాట్లాడాడు, చర్య తీసు
కున్నాడు.
నాకు వచ్చిన ఘోరమైన కష్టాన్ని బట్టి
నా జీవితకాలమంతా నేను వినయంగా*
నడుచుకుంటాను.
16 'యెహోవా, వీటి* వల్ల ప్రతీ మనిషి
బ్రతుకుతాడు,
వాటిలోనే నా జీవశక్తి# ఉంది.
నువ్వు మళ్లీ నన్ను ఆరోగ్యవంతుణ్ణి చేసి,
నన్ను ప్రాణాలతో ఉంచుతావు.[f]
17 ఇదిగో! నెమ్మదితో కాకుండా తీవ్రమైన
వేదనతో నేను నిండిపోయాను;
నా ప్రాణం మీద నీకున్న ఇష్టం వల్ల,
నాశనమనే గోతిలోకి వెళ్లకుండా నన్ను
కాపాడావు.[g]
నా పాపాలన్నిటినీ నీ వెనక
పారేశావు.*[h]
18 ఎందుకంటే సమాధి* నిన్ను మహిమ
పర్చలేదు,[i]
మరణం నిన్ను స్తుతించలేదు.[j]

---

**38:8** *బహుశా నీడ గడియారంలోలా ఈ మెట్లను సమయాన్ని కొలవడానికి ఉపయోగించి ఉండవచ్చు. **38:9** *లేదా "కూర్చిన." **38:10, 18** *లేదా "షియోల్," అంటే మానవజాతి సాధారణ సమాధి. పదకోశం చూడండి. **38:11** *అక్ష., "యా." ఇది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం. #లేదా "అంతా ఆగిపోయే చోట."

**38:14** *లేదా "కొంగలా" అయ్యుంటుంది. #అక్ష., "నాకు జామీనుగా ఉండు." **38:15** *లేదా "నిష్ఠగా." **38:16** *అంటే, దేవుని మాటలు, పనులు. #పదకోశంలో "రూ-అహ్; న్యూమా" చూడండి. **38:17** *లేదా "నా పాపాలన్నిటినీ నీ కళ్ల ముందు నుండి తొలగించేశావు."

**38వ అధ్యా.**
a కీర్త 39:12; కీర్త 56:8
b ద్వితీ 32:39; 1స 2:6
c 2ది 32:22
d 2రా 20:8-11
e యెహో 10:12, 13
f కీర్త 6:5; ప్రస 9:5
g కీర్త 146:4; ప్రస 8:8
h యోబు 17:1

**2వ వరుస**
a కీర్త 39:10
b కీర్త 102:7
c యెష 59:11
d కీర్త 39:7
e కీర్త 39:12; కీర్త 119:82, 123
f 1స 2:6; యోబు 33:28; కీర్త 71:20
g కీర్త 30:3; కీర్త 86:13; యోనా 2:6
h యెష 43:25; మీకా 7:18
i కీర్త 30:9
j కీర్త 6:5; కీర్త 115:17

గోతిలోకి దిగిపోయేవాళ్లు నీ నమ్మకత్వం
మీద ఆశపెట్టుకోలేరు.[a]
19 బ్రతికున్నవాళ్లు, అవును బ్రతికున్నవాళ్లే
ఈ రోజు నేను చేస్తున్నట్టుగా నిన్ను
స్తుతించగలరు.
నీ నమ్మకత్వం గురించి తండ్రులు తమ
కుమారులకు వివరించగలరు.[b]
20 యెహోవా, నన్ను రక్షించు;
అప్పుడు మేము జీవించినంత కాలం
యెహోవా మందిరంలో[c]
తంతివాద్యాలతో నా పాటల్ని
వాయిస్తాం.’ ”[d]

21 అప్పుడు యెషయా, “ఎండు అంజూర
పండ్ల ముద్ద తీసుకొచ్చి ఆ పుండు మీద
పెట్టండి, అప్పుడతను బాగౌతాడు” అని
చెప్పాడు.[e] 22 అంతకుముందు హిజ్కియా,
“నేను యెహోవా మందిరానికి వెళ్తాను అన
డానికి సూచన ఏంటి?” అని యెషయాను
అడిగాడు.[f]

39 ఆ సమయంలో బబులోను రాజూ బల
దాను కుమారుడూ అయిన మెరోదక్బ
లదాను హిజ్కియా జబ్బుపడి కోలుకున్నాడని
విని అతనికి ఉత్తరాల్ని, కానుకను పంపాడు.[g]
2 హిజ్కియా సంతోషంగా వాళ్లను ఆహ్వా
నించి* తన ధనాగారాన్ని[h] చూపించాడు. అతను
వాళ్లకు వెండిబంగారాల్ని, సాంబ్రాణి తైలాన్ని,
ప్రశస్తమైన వేరే తైలాన్ని, తన ఆయుధశాల
అంతటినీ, తన ఖజానాల్లో ఉన్నవన్నీ చూపిం
చాడు. తన రాజభవనంలో, తన రాజ్యమంత
టిలో హిజ్కియా వాళ్లకు చూపించనిదంటూ
ఏదీ లేదు.
3 తర్వాత యెషయా ప్రవక్త హిజ్కియా రాజు
దగ్గరికి వచ్చి, “ఆ మనుషులు నీతో ఏం మాట్లా
డారు? వాళ్లు ఎక్కడి నుండి వచ్చారు?” అని
అడిగాడు. దానికి హిజ్కియా, “వాళ్లు బబులోను
అనే దూరదేశం నుండి వచ్చారు” అని చెప్పాడు.[i]
4 యెషయా అతన్ని, “వాళ్లు నీ రాజభవనంలో
ఏమి చూశారు?” అని అడిగాడు. దానికి
హిజ్కియా, “వాళ్లు నా రాజభవనంలో ఉన్న
ప్రతీది చూశారు. నా ఖజానాల్లో నేను వాళ్లకు
చూపించనిదంటూ ఏదీ లేదు” అన్నాడు.
5 అప్పుడు యెషయా హిజ్కియాతో ఇలా
అన్నాడు: “సైన్యాలకు అధిపతైన యెహోవా
చెప్తున్న ఈ మాట విను. 6 ‘ఇదిగో! నీ రాజ
భవనంలో ఉన్నవన్నీ, ఈ రోజు వరకు నీ పూర్వీ
కులు కూడబెట్టినవన్నీ బబులోనుకు తీసుకెళ్ల
బడే రోజులు రాబోతున్నాయి. ఏదీ మిగలదు’[a]
అని యెహోవా అంటున్నాడు.[b] 7 ‘వాళ్లు నీ
సొంత కుమారుల్ని, అంటే నీకు పుట్టబోయే
కుమారుల్లో కొందర్ని తీసుకెళ్లిపోతారు; వాళ్లు
బబులోను రాజభవనంలో ఆస్థాన అధికారులు
అవుతారు.’ ”[c]
8 దానికి హిజ్కియా యెషయాతో, “నువ్వు
చెప్పిన యెహోవా మాట మంచిదే” అన్నాడు.
అతను ఇంకా ఇలా అన్నాడు: “ఎందుకంటే నేను
బ్రతికినంత కాలం* శాంతి, భద్రత# ఉంటాయి.”[d]

40 “ఓదార్చండి, నా ప్రజల్ని
ఓదార్చండి” అని మీ దేవుడు
అంటున్నాడు.[e]
2 “యెరూషలేముకు ఊరట కలిగేలా
మాట్లాడండి,
ఆమె సైనిక సేవ పూర్తైందని,
ఆమె దోషానికి పరిహారం దొరికిందని[f]
ఆమెకు ప్రకటించండి.
తన పాపాలన్నిటిని బట్టి ఆమె
యెహోవా చేతి నుండి పూర్తి శిక్ష*
పొందింది.”[g]
3 ఎడారిలో ఒక వ్యక్తి* ఇలా
అరుస్తున్నాడు:
“యెహోవా మార్గాన్ని సిద్ధం చేయండి![h]
మన దేవుని కోసం ఎడారి గుండా తిన్నని
రాజమార్గాన్ని[i] ఏర్పాటు చేయండి.[j]
4 ప్రతీ లోయ ఎత్తు చేయబడాలి,
ప్రతీ పర్వతం, ప్రతీ కొండ అణచబడాలి.
గరుకైన నేల చదును చేయబడాలి,
ఎత్తుపల్లాలు ఉన్న నేల లోయ మైదా
నంగా చేయబడాలి.[k]

39:2 *అక్ష., “వాళ్ల విషయంలో సంతోషించి.”

39:8 *అక్ష., “నా రోజుల్లో.” #అక్ష., “సత్యం.” 40:2 *లేదా “రెండంతలు.” 40:3 *అక్ష., “వ్యక్తి స్వరం.”

**38వ అధ్యా.**
a ప్రస 9:5, 10
b ఆది 18:19 ద్వితీ 4:9 యెహో 4:21-24
c 2రా 20:5 కీర్త 84:2
d కీర్త 30:11, 12
e 2రా 20:7
f 2రా 20:8

**39వ అధ్యా.**
g 2రా 20:5 2రా 20:12, 13 2ది 32:23
h 2ది 32:27
i 2రా 20:14, 15

**2వ వరుస**
a 2రా 24:11, 13 2రా 25:13 2ది 36:18 దాని 1:1, 2
b 2రా 20:16-18
c 2రా 24:12 దాని 2:49 దాని 5:29
d 2రా 20:19

**40వ అధ్యా.**
e యెష 49:13 యెష 51:3 2కొ 1:3, 4
f కీర్త 79:8, 9 యిర్మీ 31:34 యిర్మీ 33:8
g యిర్మీ 16:18 దాని 9:11, 12
h యెష 35:8 యెష 57:14 మలా 3:1
i యెష 11:16
j మత్త 3:1, 3 మార్కు 1:2-4 లూకా 3:3-6 యోహా 1:23
k యెష 42:16

**5** యెహోవా మహిమ వెల్లడి చేయబడు
తుంది,[a]
మనుషులంతా దాన్ని చూస్తారు,[b]
ఎందుకంటే, ఆ మాట
యెహోవా నోటి నుండి వచ్చింది.”
**6** వినండి! ఒకతను, “చాటించండి!”
అని అంటున్నాడు;
ఇంకొకతను, “ఏమని చాటించాలి?”
అని అడుగుతున్నాడు.
“మనుషులంతా పచ్చగడ్డి లాంటివాళ్లే.
వాళ్ల విశ్వసనీయ ప్రేమంతా గడ్డి పువ్వు
లాంటిదే.[c]
**7** యెహోవా తన ఊపిరిని* ఊదినప్పుడు
పచ్చగడ్డి ఎండిపోతుంది,
దాని పువ్వు వాడిపోతుంది.[d]
నిజంగా ప్రజలు కేవలం పచ్చగడ్డి
లాంటివాళ్లే.
**8** పచ్చగడ్డి ఎండిపోతుంది,
దాని పువ్వు వాడిపోతుంది,
కానీ మన దేవుని వాక్యం ఎప్పటికీ నిలిచి
వుంటుంది.”[e]
**9** సీయోనుకు శుభవార్త తెస్తున్న ఓ స్త్రీ,
ఎత్తైన పర్వతం మీదికి ఎక్కివెళ్లు,
యెరూషలేముకు శుభవార్త తెస్తున్న
ఓ స్త్రీ,[f]
నీ స్వరాన్ని బిగ్గరగా వినిపించు,
నీ స్వరాన్ని పెంచు, భయపడకు.
“ఇదిగో, నీ దేవుడు ఇక్కడ ఉన్నాడు”
అని యూదా నగరాలకు ప్రకటించు.[g]
**10** ఇదిగో! సర్వోన్నత ప్రభువైన యెహోవా
తన శక్తితో వస్తాడు,
ఆయన బాహువు ఆయన తరఫున
పరిపాలిస్తుంది.[h]
ఇదిగో! ఆయనిచ్చే ప్రతిఫలం ఆయన
దగ్గరే ఉంది,
ఆయనిచ్చే జీతం ఆయన ముందే ఉంది.[i]
**11** గొర్రెల కాపరిలా ఆయన తన మంద
బాగోగులు చూసుకుంటాడు.*[j]
గొర్రెపిల్లల్ని ఆయన తన బాహువుతో
సమకూరుస్తాడు,
వాటిని తన గుండెల మీద మోస్తాడు.
పాలిచ్చే వాటిని ఆయన నిదానంగా
నడిపిస్తాడు.[a]
**12** తన దోసిట్లో జలాల్ని కొలిచింది
ఎవరు?[b]
తన జేనతో* ఆకాశం కొలతలు
తీసుకుంది ఎవరు?
భూమ్మీది మట్టిని కొలపాత్రలోకి పోగు
చేసింది ఎవరు?[c]
త్రాసులో పర్వతాల్ని,
తూకంలో కొండల్ని తూచింది ఎవరు?
**13** యెహోవా చురుకైన శక్తిని* కొలిచింది#
ఎవరు?
ఆయనకు సలహాదారుడిగా ఉండి ఎవరు
ఆయనకు ఉపదేశించగలరు?[d]
**14** అవగాహన కోసం ఆయన ఎవర్ని
సంప్రదించాడు?
న్యాయ మార్గాన్ని ఎవరు ఆయనకు
బోధించగలరు?
జ్ఞానాన్ని ఆయనకు ఎవరు నేర్పగలరు?
నిజమైన అవగాహన మార్గాన్ని ఆయన
కెవరు చూపించగలరు?[e]
**15** ఇదిగో! దేశాలు చేద నుండి జారే
నీటిబొట్టులా ఉన్నాయి,
అవి త్రాసు మీది దుమ్ము పొరలా
ఉన్నాయి.[f]
ఇదిగో! సన్నని ధూళిని లేపినట్టు ఆయన
ద్వీపాల్ని లేపుతాడు.
**16** నిప్పు మండుతూ ఉండడానికి లెబానోను
కూడా సరిపోదు,*
దహనబలి కోసం దాని అడవి
జంతువులు సరిపోవు.

40:7 *పదకోశంలో “రూ-ఆఖ్; న్యూమా” చూడండి.
40:11 *లేదా “మందను కాస్తాడు.”

40:12 *అరచేతిని చాచినప్పుడు బొటన వేలి కొన నుండి చిటికెన వేలి కొన వరకు ఉండే దూరం. అనుబంధం B14 చూడండి. 40:13 *లేదా “మనసును.” #లేదా పదకోశంలో “రూ-ఆఖ్; న్యూమా” చూడండి. “అర్థం చేసుకుంది” అయ్యుంటుంది. 40:16 *లేదా “కావల్సినన్ని కట్టెలు సరఫరా చేయలేదు.”

**40వ అధ్యా.**
a యెష 24:15
b యెష 49:6; యెష 52:10
c యోబు 14:1, 2; కీర్త 90:5, 6
d కీర్త 103:15, 16; యాకో 1:11
e యెష 46:10; 1పే 1:24, 25
f యెష 52:7
g యెష 12:2; యెష 25:9
h యెష 53:1; యోహా 12:37, 38
i యెష 62:11; ప్రక 22:12
j యెష 49:10; యెహె 34:15, 16; 1పే 2:25

**2వ వరుస**
a ఆది 33:13; 1పే 5:2, 3
b సామె 30:4
c యోబు 38:4, 5
d యోబు 36:22, 23; రోమా 11:34; 1కొ 2:16
e కీర్త 147:5
f కీర్త 62:9

17 దేశాలన్నీ ఆయన ముందు ఉనికిలో
లేనట్టే ఉన్నాయి;[a]
ఆయన వాటిని శూన్యంగా, వ్యర్థమైన
విగా ఎంచుతాడు.[b]
18 మీరు దేవుణ్ణి ఎవరితో పోల్చగలరు?[c]
ఆయన దేనిలా ఉన్నాడని చెప్పగలరు?[d]
19 చేతిపనివాడు విగ్రహాన్ని పోతపోస్తాడు,
కంసాలి దానికి బంగారు రేకు
తొడుగుతాడు,[e]
తర్వాత వెండి గొలుసులు చేస్తాడు.
20 అతను కానుక కోసం ఒక చెట్టును
ఎంచుకుంటాడు,[f]
కుళ్లిపోని చెట్టును అతను ఎంచు
కుంటాడు.
ఒరిగిపోకుండా ఉండే చెక్కుడు విగ్రహం
తయారుచేయడానికి
అతను నైపుణ్యంగల చేతిపనివాడి కోసం
వెతుకుతాడు.[g]
21 నీకు తెలీదా?
నువ్వు వినలేదా?
మొదటినుండి ఎవరూ నీకు చెప్పలేదా?
భూమి పునాదులు వేయబడినప్పటి
నుండి నీకది అర్థంకాలేదా?[h]
22 దేవుడు భూగోళానికి* పైన నివ
సిస్తున్నాడు,[i]
దాని నివాసులు మిడతల్లా# ఉన్నారు.
పలుచని తెరను విప్పినట్టు ఆయన
ఆకాశాన్ని విప్పుతున్నాడు,
నివసించడం కోసం డేరాను చాపినట్టు
దాన్ని చాపుతాడు.[j]
23 ఉన్నతాధికారుల్ని ఆయన కిందికి
దించుతాడు,
భూమ్మీది న్యాయమూర్తుల్ని* వ్యర్థమైన
వాళ్లుగా చేస్తాడు.
24 వాళ్లు ఇంకా సరిగ్గా నాటబడలేదు,
ఇంకా సరిగ్గా విత్తబడలేదు,
వాళ్ల కాండం ఇంకా భూమిలో వేరు
తన్నలేదు,

40:22 *లేదా "గుండ్రటి భూమికి." #లేదా "గొల్ల భామల్లా." 40:23 *లేదా "పరిపాలకుల్ని."

40వ అధ్యా.
a దాని 4:35
b యెష 41:11, 12
c నిర్గ 8:10
కీర్త 86:8
యిర్మీ 10:6, 7
d ద్వితీ 4:15, 16
అపొ 17:29
e కీర్త 115:4-8
f యెష 44:14, 15
g యెష 41:7
యెష 46:6, 7
యిర్మీ 10:3, 4
h కీర్త 19:1
రోమా 1:20
i యెష 66:1
j యెష 44:24
యిర్మీ 10:12
జెక 12:1

2వ వరుస
a 1రా 21:20, 21
2రా 10:10, 11
యిర్మీ 22:24, 30
b కీర్త 102:25
c కీర్త 147:4
d కీర్త 89:13
e యెష 49:14
యెహె 37:11
f ఆది 21:33
కీర్త 90:2
యిర్మీ 10:10
1తి 1:17
g కీర్త 121:4
యెష 27:3
h కీర్త 139:4, 6
కీర్త 147:5
యెష 55:9
రోమా 11:33
1కొ 2:16
i కీర్త 29:11
యెష 40:26
ఫిలి 4:13
హెబ్రీ 11:33, 34

వాళ్లమీద ఊదగానే వాళ్లు ఎండిపోతారు,
కొయ్యకాలు* గాలికి ఎగిరిపోయినట్టు
వాళ్లు ఎగిరిపోతారు.[a]
25 "నన్ను ఎవరితో పోలుస్తారు, నేను
ఎవరితో సమానమని చెప్తారు?" అని
పవిత్రుడైన దేవుడు అడుగుతున్నాడు.
26 "మీ కళ్లు పైకెత్తి ఆకాశాన్ని చూడండి.
వీటిని ఎవరు సృష్టించారు?[b]
వాటిలో ఒక్కోదాన్ని లెక్కపెడుతూ వాటి
సైన్యాన్ని బయటికి తీసుకొస్తున్న
దేవుడే కదా;
ఆయన వాటన్నిటినీ పేరు పెట్టి
పిలుస్తాడు.[c]
ఆయనకు అపారమైన శక్తి,*
సంభ్రమాశ్చర్యాలు పుట్టించే బలం
ఉన్నాయి[d] కాబట్టి
వాటిలో ఒక్కటి కూడా తప్పిపోదు.
27 యాకోబూ, నువ్వెందుకు ఇలా
అంటున్నావు?
ఇశ్రాయేలూ, 'నా మార్గం యెహోవాకు
కనిపించదు,
దేవుని వల్ల నాకు న్యాయం జరగదు'
అని నువ్వెందుకు అంటున్నావు?[e]
28 నీకు తెలీదా? నువ్వు వినలేదా?
భూమి అంచుల్ని సృష్టించిన యెహోవా
ఎప్పటికీ దేవుడే.[f]
ఆయన ఎప్పుడూ సొమ్మసిల్లడు,
అలసిపోడు.[g]
ఆయన అవగాహనను శోధించడం
సాధ్యంకాదు.[h]
29 అలసిపోయిన వాళ్లకు ఆయన
శక్తినిస్తాడు,
బలం* లేనివాళ్లకు పూర్తి బలాన్ని
ఇస్తాడు.[i]
30 బాలురు సొమ్మసిల్లుతారు,
అలసిపోతారు,
యువకులు తొట్రిల్లి పడిపోతారు.

40:24 *పంట కోసిన తర్వాత నేలమీద మిగిలే కాడల దుబ్బు. 40:26, 29 *లేదా "చలనశక్తి."

31 అయితే యెహోవా మీద ఆశపెట్టుకున్న
వాళ్లు కొత్త బలం పొందుతారు.
గద్దలా రెక్కలు చాపి వాళ్లు పైకి
ఎగురుతారు.[a]
అలసిపోకుండా పరుగెత్తుతారు;
సొమ్మసిల్లకుండా నడుచుకుంటూ
వెళ్తారు.”[b]

41 “ద్వీపాల్లారా, మౌనంగా ఉండి నేను
చెప్పేది వినండి;
దేశాలు మళ్లీ బలం పుంజుకోవాలి.
అవి నా దగ్గరికి రావాలి; తర్వాత అవి
మాట్లాడాలి.[c]
తీర్పు కోసం మనం సమావేశమౌదాం
రండి.
2 దేశాల్ని అతని చేతికి అప్పగించాలని,
రాజుల్ని అతనికి లోబర్చాలని[d]
సూర్యోదయం* వైపు నుండి ఒక వ్యక్తిని
బయల్దేరజేసింది ఎవరు?[e]
న్యాయం జరిగించడానికి తన పాదాల
దగ్గరికి# అతన్ని పిలిచింది ఎవరు?
అతని ఖడ్గం ముందు వాళ్లను మట్టికరిపిం
చేది ఎవరు?
అతని విల్లు ముందు వాళ్లను గాలికి
ఎగిరే కొయ్యకాలుగా△ చేసేది ఎవరు?
3 తన పాదాలు ఎప్పుడూ నడవని త్రోవల్లో
అతను ఎలాంటి ఆటంకం లేకుండా
వాళ్లను తరుముతూ వెళ్తాడు.
4 మొదటి నుండి తరాల్ని రప్పిస్తూ
ఈ పనికి పూనుకొని దాన్ని చేసింది
ఎవరు?
నేనే, యెహోవాను, నేను మొదటివాణ్ణి;[f]
చివరివాళ్లతో కూడా నేను ఇలాగే
ఉంటాను.”[g]
5 అది చూసి ద్వీపాలు భయపడి
పోయాయి.
భూమి కొనలు వణకడం మొదలు
పెట్టాయి.
అవి కలుసుకొని ముందుకు
వస్తున్నాయి.
6 ప్రతీ వ్యక్తి తన తోటివాడికి సహాయం
చేస్తున్నాడు,
తన సహోదరునితో, “ధైర్యంగా ఉండు”
అని చెప్తున్నాడు.
7 చేతిపనివాడు కంసాలిని[a] బలపరు
స్తున్నాడు;
సుత్తితో సాగగొట్టేవాడు
దాగలి* మీద కొట్టేవాడిని బలప
రుస్తున్నాడు.
అతను టంకం పని# గురించి, “అది
బాగుంది” అంటున్నాడు.
తర్వాత అది ఒరిగి పడిపోకుండా మేకు
లతో దాన్ని బిగిస్తారు.
8 “అయితే ఇశ్రాయేలూ, నువ్వు నా
సేవకుడివి,[b]
యాకోబూ, నేను నిన్ను ఎంచుకున్నాను,[c]
నువ్వు నా స్నేహితుడైన అబ్రాహాము
సంతానం,*[d]
9 నేను భూమి అంచుల నుండి నిన్ను
చెయ్యి పట్టుకొని తీసుకొచ్చాను,[e]
భూమి సుదూర ప్రాంతాల నుండి నిన్ను
పిలిచాను.
నేను నీతో ఇలా అన్నాను:
‘నువ్వు నా సేవకుడివి;[f]
నేను నిన్ను ఎంచుకున్నాను; నేను నిన్ను
తిరస్కరించలేదు.[g]
10 భయపడకు, నేను నీకు తోడుగా
ఉన్నాను.[h]
ఆందోళనపడకు,* ఎందుకంటే నేను
నీ దేవుణ్ణి.[i]
నేను నిన్ను బలపరుస్తాను, అవును, నీకు
సహాయం చేస్తాను,[j]
నీతి అనే నా కుడిచేతితో నిన్ను గట్టిగా
పట్టుకొని ఉంటాను.’

**40వ అధ్యా.**
a కీర్త 103:5
b 1రా 18:46; కీర్త 84:7

**41వ అధ్యా.**
c యెష 41:21
d యెష 45:1
e యెష 44:28; యెష 46:11; ప్రక 16:12
f యెష 43:10; యెష 44:6; యెష 48:12; ప్రక 1:8
g యెష 46:4; మలా 3:6; యాకో 1:17

**2వ వరుస**
a యెష 44:12; యెష 46:6
b నిర్గ 19:5, 6; లేవీ 25:42
c ద్వితీ 7:6; కీర్త 33:12
d 2ది 20:7; యాకో 2:23
e కీర్త 107:2, 3
f యెష 43:10
g 1స 12:22; యిర్మీ 33:25, 26
h ద్వితీ 20:1; కీర్త 46:1; రోమా 8:31
i యెష 60:19, 20
j ద్వితీ 33:27; కీర్త 115:9

**41:2** *లేదా “తూర్పు.” #అంటే, తనను సేవించడానికి. △పంట కోసిన తర్వాత నేలమీద మిగిలే కాడల దుబ్బు.

**41:7** *ఇది, కంసాలివాళ్లు లోహపు వస్తువుల్ని కాల్చి సాగగొట్టే ఇనుప దిమ్మ. #అంటే, లోహాల్ని అతికించడం. **41:8** *అక్ష., “విత్తనం.” **41:10** *లేదా “దిగులుపడకు.”

11 ఇదిగో! నీ మీద కోపగించుకునే
వాళ్లంతా సిగ్గుపడతారు, అవమానాల
పాలు అవుతారు.[a]
నీతో పోరాడేవాళ్లు లేకుండా పోతారు,
నాశనమౌతారు.[b]
12 నీతో పోరాడేవాళ్ల కోసం నువ్వు వెతుకు
తావు, కానీ వాళ్లు నీకు కనిపించరు;
నీతో యుద్ధం చేసేవాళ్లు ఉనికిలో
లేకుండా పోతారు, ఎక్కడా ఉండరు.[c]
13 ఎందుకంటే నీ దేవుడైన యెహోవా అనే
నేను నీ కుడిచేతిని పట్టుకుంటున్నాను,
'భయపడకు. నేను నీకు సహాయం
చేస్తాను' అని నేనే నీతో చెప్తున్నాను.[d]
14 పురుగులాంటి* యాకోబూ,[e]
భయపడకు,
ఇశ్రాయేలు జనమా, నేను నీకు
సహాయం చేస్తాను" అని నీ విమోచ
కుడూ, ఇశ్రాయేలు పవిత్ర దేవుడూ
అయిన యెహోవా[f] అంటున్నాడు.
15 "ఇదిగో! నేను నిన్ను నూర్చే
పనిముట్టులా చేశాను,[g]
పదునైన కొత్త నూర్చే పరికరంలా
చేశాను.
నువ్వు పర్వతాల్ని తొక్కి పిండి చేస్తావు,
కొండల్ని పొట్టులా చేస్తావు.
16 నువ్వు వాటిని తూర్పారబడతావు,
అవి గాలికి కొట్టుకుపోతాయి;
సుడిగాలి వాటిని చెల్లాచెదురు
చేస్తుంది.
నువ్వు యెహోవాను బట్టి సంతోషిస్తావు,[h]
ఇశ్రాయేలు పవిత్ర దేవుణ్ణి బట్టి గొప్పలు
చెప్పుకుంటావు."[i]
17 "అవసరంలో ఉన్నవాళ్లు, పేదవాళ్లు నీళ్ల
కోసం వెతుకుతున్నారు, కానీ ఎక్కడా
నీళ్లు లేవు.
దాహంతో వాళ్ల నాలుక ఎండిపోతోంది.[j]
యెహోవా అనే నేను వాళ్లకు జవా
బిస్తాను.[k]
ఇశ్రాయేలు దేవుడినైన నేను వాళ్లను
విడిచిపెట్టను.[a]
18 నేను చెట్లులేని కొండల్లో నదులు
పారేలా,[b]
లోయ మైదానాల్లో ఊటలు
ప్రవహించేలా చేస్తాను.[c]
నేను ఎడారిని జమ్ము మడుగులా,
నీళ్లులేని దేశాన్ని నీటి ఊటలుగా
చేస్తాను.[d]
19 ఎడారిలో దేవదారు చెట్టును,
తుమ్మ చెట్టును, గొంజి చెట్టును, పైన్
చెట్టును నాటుతాను.[e]
ఎడారి మైదానంలో సరళవృక్షాన్ని,
యాష్ చెట్టును,* తమాల వృక్షాన్ని
నాటుతాను.[f]
20 దానివల్ల, యెహోవా చెయ్యి దాన్ని
చేసిందని,
ఇశ్రాయేలు పవిత్ర దేవుడే దాన్ని
కలగజేశాడని
ప్రజలందరూ చూసి తెలుసుకుంటారు,
శ్రద్ధగా విని అర్థం చేసుకుంటారు."[g]
21 "మీ వ్యాజ్యాన్ని నా ముందు పెట్టండి"
అని యెహోవా అంటున్నాడు.
"మీ వాదనలు వినిపించండి" అని
యాకోబుకు రాజైన దేవుడు
అంటున్నాడు.
22 "రుజువులు ప్రవేశపెట్టండి,
జరగబోయే వాటి గురించి మాకు తెలి
యజేయండి.
మునుపటి* విషయాల గురించి మాకు
చెప్పండి,
అప్పుడు మేము వాటి గురించి
ఆలోచించి,# వాటివల్ల చివరికి
ఏమౌతుందో తెలుసుకుంటాం.
లేదా ముందుముందు జరగబోతున్న
వాటి గురించి మాకు ప్రకటించండి.[h]

41:14 *అంటే, ఏమాత్రం సంరక్షణలేని, దీనమైన.

41:19 *15 మీటర్ల ఎత్తు దాకా పెరిగే ఒక పెద్ద చెట్టు. దానికి లేతపచ్చ ఆకులు, బూడిద రంగు రెమ్మలు ఉంటాయి. 41:22 *అక్ష., "మొదటి." #లేదా "వాటి మీద మనసుపెట్టి."

**41వ అధ్యా.**
a యెష 45:24
b యెష 40:17; యెష 60:12
c యెష 54:17
d ద్వితీ 33:29
e ద్వితీ 7:7
f యెష 43:14; యెష 47:4
g మీకా 4:13
h యెష 25:9
i యెష 12:6
j ద్వితీ 28:48; ఆమో 8:11
k యెష 30:19; యెష 55:1

**2వ వరుస**
a కీర్త 94:14; యెష 42:16; హెబ్రీ 13:5
b యెష 30:25
c యోవే 3:18
d కీర్త 107:35
e యెష 32:14, 15; యెష 60:21
f యెష 51:3; యెష 55:13
g యోబు 39:28
h యెష 42:9; యెష 46:9, 10; యెష 48:5

23 మీరు దేవుళ్లని మేము తెలుసుకునేలా
భవిష్యత్తులో జరగబోయే వాటి గురించి
మాకు చెప్పండి.[a]
అవును, మంచో చెడో ఏదో ఒకటి
చేయండి.
అప్పుడు మేము దాన్ని చూసి ఆశ్చర్య
పోతాం.[b]
24 ఇదిగో! అసలు మీరు ఉనికిలోనే లేరు,
మీరు సాధించింది అంటూ ఏమీ లేదు.[c]
మిమ్మల్ని ఎంచుకునేవాళ్లు అసహ్యులు.[d]
25 ఉత్తరం వైపు నుండి నేనొక వ్యక్తిని
బయల్దేరజేశాను, అతను వస్తాడు,[e]
సూర్యోదయం* వైపు నుండి వచ్చే వ్యక్తి[f]
నా పేరును మహిమపరుస్తాడు.
అతను బంకమట్టిని తొక్కినట్టు పరిపాల
కుల్ని# తొక్కుతాడు,
కుమ్మరి బంకమట్టిని తొక్కినట్టు అతను
వాళ్లను తొక్కుతాడు.
26 మేము తెలుసుకునేలా మొదటి నుండి
దాని గురించి చెప్పిందెవరు?
'అతను సరిగ్గా చెప్పాడు' అని మేము
అనేలా గడిచిన కాలాల నుండి వాటిని
ఎవరు చెప్పారు?[g]
నిజానికి, ఎవరూ దాని గురించి ప్రకటిం
చలేదు!
ఎవరూ దాని గురించి చెప్పలేదు!
మీ నుండి ఎవరూ ఏమీ వినలేదు!"[h]
27 "ఇదిగో! వాళ్లు ఇక్కడ ఉన్నారు!"
అని సీయోనుకు మొదట
చెప్పింది నేనే.[i]
మంచివార్త మోసుకొచ్చే వ్యక్తిని నేను
యెరూషలేముకు పంపుతాను.[j]
28 నేను చూస్తూ వచ్చాను, కానీ
ఎవరూ లేరు;
వాళ్లలో సలహా ఇచ్చేవాళ్లు ఒక్కరు
కూడా లేరు.
బదులు చెప్పమని నేను వాళ్లను
అడుగుతూ వచ్చాను.

41:25 *లేదా "తూర్పు." #లేదా "ఉప పాల కుల్ని."

**41వ అధ్యా.**
a యెష 44:6, 7
b యిర్మీ 10:5
c యిర్మీ 10:14, 15
d ద్వితీ 7:26 ద్వితీ 27:15
e యెష 44:28 యిర్మీ 51:28, 29
f యెష 46:11 ప్రక 16:12
g యెష 44:7 యెష 45:21
h హబ 2:18, 19
i యెష 43:10
j ఎజ్రా 1:1, 2

**2వ వరుస**
a యెష 44:9 1కొ 8:4

**42వ అధ్యా.**
b యెష 52:13
c యెష 49:7 లూకా 9:35
d మత్త 3:17 యోహా 6:27 2పే 1:17
e యెష 61:1 మత్త 3:16
f మత్త 12:15-18
g జెక 9:9 మత్త 12:16, 19
h మత్త 11:28, 29 హెబ్రీ 2:17
i యెష 11:3, 4 మత్త 12:20 యోహా 5:30 ప్రక 19:11
j యెష 9:7 యెష 49:8
k యెష 40:22, 26
l యిర్మీ 10:12
m ఆది 2:7 యోబు 12:10 అపొ 17:24, 25
n యెష 49:8
o యెష 49:6 లూకా 2:29-32 యోహా 8:12

29 ఇదిగో! వాళ్లంతా మాయ.*
వాళ్ల పనులన్నీ వట్టివి.
వాళ్ల పోత# విగ్రహాలు గాలి లాంటివి,
వ్యర్థమైనవి.[a]

**42** ఇదిగో! నేను ఆదుకునే
నా సేవకుడు![b]
నేను ఆయన్ని ఎంచుకున్నాను,[c] ఆయన్ని
చూసి సంతోషిస్తున్నాను!*[d]
నా పవిత్రశక్తిని ఆయనలో ఉంచాను;[e]
ఆయన దేశాలకు న్యాయం చేస్తాడు.[f]
2 ఆయన కేకలు వేయడు, అరవడు,
వీధుల్లో తన స్వరం వినబడనివ్వడు.[g]
3 ఆయన నలిగిన రెల్లును విరవడు,
ఆరిపోబోతున్న వత్తిని ఆర్పడు.[h]
ఆయన నమ్మకంగా న్యాయాన్ని
జరిగిస్తాడు.[i]
4 భూమ్మీద న్యాయాన్ని స్థాపించేవరకు
ఆయన అలసిపోడు, చితికిపోడు;[j]
ద్వీపాలు ఆయన ఉపదేశం* కోసం
వేచిచూస్తూ ఉంటాయి.
5 యెహోవాయే సత్యదేవుడు, ఆయనే
ఆకాశాన్ని సృష్టించాడు.
దాన్ని విస్తరింపజేసిన మహాగొప్ప
దేవుడు ఆయనే.[k]
ఆయనే భూమిని, దాని పంటను
పరిచాడు.[l]
దానిమీదున్న ప్రజలకు ఊపిరిని,
దానిలో నడిచేవాళ్లకు జీవశక్తిని*
ఇస్తున్నది ఆయనే.[m]
ఆయనిలా అంటున్నాడు:
6 "యెహోవా అనే నేను నీతితో నిన్ను
పిలిచాను;
నేను నీ చేతిని పట్టుకున్నాను.
నిన్ను కాపాడి, ప్రజలకు నిన్ను
ఒప్పందంగా,[n]
దేశాలకు వెలుగుగా చేస్తాను.[o]

41:29 *లేదా "అసలు ఉనికిలోనే లేరు." #లేదా "లోహపు." 42:1 *లేదా "ఆయన్ని ఆమోదించాను!" 42:4 *అక్ష., "ధర్మశాస్త్రం." 42:5 *పదకోశంలో "రూ-ఆఖ్; న్యూమా" చూడండి.

7 నువ్వు గుడ్డివాళ్ల కళ్లను తెరవాలని,[a]
బందీగృహంలో నుండి ఖైదీలను బయటికి
తేవాలని,
చీకట్లో కూర్చున్నవాళ్లను చెరసాల నుండి
విడిపించాలని అలా చేస్తాను.[b]
8 నేను యెహోవాను. ఇదే నా పేరు;
నా మహిమను నేను ఎవ్వరికీ ఇవ్వను,*
నాకు రావాల్సిన స్తుతిని చెక్కిన విగ్రహా
లకు చెందనివ్వను.[c]
9 చూడండి, ముందు చెప్పిన సంగతులు
జరిగిపోయాయి;
ఇప్పుడు కొత్త సంగతులు చెప్తున్నాను.
అవి పుట్టకముందే, వాటి గురించి నేను
మీకు చెప్తున్నాను."[d]
10 సముద్రంలో ప్రయాణించేవాళ్లారా,
సముద్రంలోని సమస్తమా,
ద్వీపాల్లారా, వాటి నివాసులారా,[e]
యెహోవాకు కొత్త పాట పాడండి,[f]
భూమి కొనల నుండి ఆయనకు స్తుతిగీ
తాలు పాడండి.[g]
11 ఎడారి, దాని నగరాలు,
కేదారు[h] నివాస ప్రాంతాలు తమ
స్వరాన్ని పెంచాలి.[i]
బండరాళ్ల మధ్య నివసించేవాళ్లు
సంతోషంతో కేకలు వేయాలి;
పర్వత శిఖరాల మీద నుండి వాళ్లు
బిగ్గరగా అరవాలి.
12 వాళ్లు యెహోవాకు మహిమ
ఆపాదించాలి,
ద్వీపాల్లో ఆయనకు స్తుతులు చెల్లించాలి.[j]
13 యెహోవా బలశాలిలా బయల్దేరతాడు.[k]
యోధుడిలా[l] ఆయన తన ఆసక్తిని పురి
కొల్పుకుంటాడు.
ఆయన బిగ్గరగా అరుస్తాడు, అవును,
యుద్ధకేక వినిపిస్తాడు;
తన శత్రువుల కన్నా తాను బలవం
తుణ్ణని నిరూపించుకుంటాడు.[m]
14 "చాలాకాలం నేను మౌనంగా ఉన్నాను.
నిశ్శబ్దంగా ఉండి ఓపిక పట్టాను.
ప్రసవిస్తున్న స్త్రీలా ఒక్కసారిగా నేను
మూల్గుతూ, ఒగరుస్తూ, రొప్పుతాను.
15 నేను పర్వతాల్ని, కొండల్ని నాశనం
చేస్తాను;
వాటిమీదున్న మొక్కలన్నిటినీ ఎండిపో
జేస్తాను.
నదుల్ని ద్వీపాలుగా* మారుస్తాను
జమ్ము మడుగుల్ని ఎండిపోజేస్తాను.[a]
16 గుడ్డివాళ్లను వాళ్లకు తెలియని దారిలో
నడిపిస్తాను,[b]
అంతగా పరిచయం లేని దారుల్లో వాళ్లు
నడిచేలా చేస్తాను.[c]
వాళ్ల ముందున్న చీకటిని వెలుగుగా
మారుస్తాను,[d]
ఎగుడుదిగుడు ప్రదేశాన్ని చదునైన
నేలగా చేస్తాను.[e]
నేను వాళ్లకు ఇవన్నీ చేస్తాను, వాళ్లను
విడిచిపెట్టను."
17 చెక్కిన విగ్రహాల మీద నమ్మకం పెట్టుకు
నేవాళ్లు,
పోత* విగ్రహాలతో, "మీరే మా దేవుళ్లు"
అని చెప్పేవాళ్లు
వెనక్కి తిరిగెళ్లిపోతారు, పూర్తిగా
అవమానాలపాలు అవుతారు.[f]
18 చెవిటివాళ్లారా, వినండి;
గుడ్డివాళ్లారా, కళ్లు తెరిచి చూడండి.[g]
19 నా సేవకుడు తప్ప గుడ్డివాళ్లు
ఎవరు?
నేను పంపే సందేశకుని అంత చెవిటివాళ్లు
ఎవరు?
నేను ప్రతిఫలం ఇచ్చిన వ్యక్తి అంత
గుడ్డివాళ్లు ఎవరు?
యెహోవా సేవకుని అంత గుడ్డివాళ్లు
ఎవరు?[h]
20 మీరు చాలా విషయాలు చూశారు,
కానీ వాటిని పట్టించుకోలేదు.
మీ చెవులు తెరుచుకునే ఉన్నాయి
కానీ మీరు వినలేదు.[i]

42:8 *లేదా "ఎవ్వరితోనూ పంచుకోను."

42:15 *లేదా "తీరప్రాంతాలుగా." 42:17 *లేదా "లోహపు."

**42వ అధ్యా.**
a యెష 35:5
b యెష 61:1; 1పే 2:9
c నిర్గ 34:14
d యెష 41:23; యెష 43:19; 2పే 1:21
e యెష 51:5
f కీర్త 96:1; కీర్త 98:1; ప్రక 14:3
g యెష 44:23
h ఆది 25:13; యెష 60:7
i యెష 35:1
j కీర్త 22:27; యెష 24:15; యెష 66:19
k యెష 59:17
l నిర్గ 15:3
m 1స 2:10

**2వ వరుస**
a కీర్త 107:33; యెష 44:27; యెష 50:2
b యెష 29:18; యెష 35:5; యిర్మీ 31:8
c యెష 30:21
d యెష 60:1, 20
e యెష 40:4
f యెష 44:10, 11; యెష 45:16
g యెష 6:9, 10; యెష 43:8
h యెష 56:10; యిర్మీ 4:22; యెహె 12:2
i యెహె 33:31

21 యెహోవా తన నీతి కోసం
తన ధర్మశాస్త్రాన్ని* ఘనపర్చడంలో,
దాన్ని మహిమపర్చడంలో
సంతోషించాడు.
22 కానీ ఈ ప్రజలు దోచుకోబడినవాళ్లు,
కొల్లగొట్టబడినవాళ్లు;[a]
వాళ్లంతా గుహల్లో ఇరుక్కుపోయారు,
చెరసాలల్లో దాచబడ్డారు.[b]
వాళ్లు దోచుకోబడ్డారు కానీ రక్షించేవాళ్లు
ఎవ్వరూ లేరు.[c]
వాళ్లు కొల్లగొట్టబడ్డారు కానీ "వాళ్లను
వెనక్కి తీసుకురండి!" అని చెప్పేవాళ్లు
ఎవ్వరూ లేరు.
23 ఎవరు దీన్ని వింటారు?
రాబోయే కాలం కోసం ఎవరు మనసు
పెట్టి ఆలకిస్తారు?
24 కొల్లగొట్టడానికి యాకోబును,
దోచుకునేవాళ్లకు ఇశ్రాయేలును
అప్పగించింది ఎవరు?
మనం ఎవరికి విరుద్ధంగా పాపం
చేశామో ఆ యెహోవా కాదా?
ఆయన మార్గాల్లో నడవడానికి వాళ్లు
ఇష్టపడలేదు,
ఆయన ధర్మశాస్త్రానికి* వాళ్లు
లోబడలేదు.[d]
25 కాబట్టి ఆయన తన ఆగ్రహాన్ని,
కోపాగ్నిని, యుద్ధ క్రోధాన్ని అతని మీద
కుమ్మరిస్తూ వచ్చాడు.[e]
అది అతని చుట్టూ ఉన్న వాటన్నిటిని
దహించేసింది, కానీ అతను పట్టించు
కోలేదు.[f]
అది అతని మీద రగులుకుంది, కానీ
అతను దానిమీద మనసు
పెట్టలేదు.[g]

43 యెహోవా ఇలా అంటున్నాడు,
యాకోబూ నీ సృష్టికర్త, ఇశ్రాయేలూ
నిన్ను తయారుచేసిన దేవుడు
ఇలా అంటున్నాడు:[h]
"భయపడకు, నేను నిన్ను తిరిగి
కొన్నాను.[a]
పేరు పెట్టి నిన్ను పిలిచాను.
నువ్వు నాకు చెందినవాడివి.
2 నువ్వు జలాల గుండా వెళ్లేటప్పుడు,
నేను నీకు తోడుగా ఉంటాను;[b]
నువ్వు నదుల గుండా వెళ్లినప్పుడు,
అవి నిన్ను ముంచెత్తవు.[c]
అగ్ని గుండా నడిచినప్పుడు నువ్వు
కాలిపోవు,
అగ్ని జ్వాల వల్ల కమిలిపోవు.
3 ఎందుకంటే నేను నీ దేవుడైన
యెహోవాను,
ఇశ్రాయేలు పవిత్ర దేవుణ్ణి,
నీ రక్షకుణ్ణి.
నిన్ను విడిపించడానికి ఐగుప్తును
మూల్యంగా చెల్లించాను,
నీ కోసం ఇతియోపియాను, సెబాను
చెల్లించాను.
4 ఎందుకంటే నువ్వు నా దృష్టిలో అమూల్య
మైనవాడివి,[d]
నేను నిన్ను ఘనపర్చాను, నేను నిన్ను
ప్రేమించాను.[e]
కాబట్టి నీకు బదులుగా ప్రజల్ని,
నీ ప్రాణానికి బదులుగా దేశాల్ని
ఇస్తాను.
5 భయపడకు, నేను నీకు తోడుగా
ఉన్నాను.[f]
నీ సంతానాన్ని* తూర్పు నుండి
తీసుకొస్తాను,
పడమటి నుండి నిన్ను
సమకూరుస్తాను.[g]
6 ఉత్తర దిక్కుతో, 'వాళ్లను ఇచ్చేయి!'
అని చెప్తాను.[h]
దక్షిణ దిక్కుతో నేనిలా అంటాను:
'వాళ్లను నీ దగ్గరే ఉంచుకోవద్దు.
దూరం నుండి నా కుమారుల్ని, భూమి
కొనల నుండి నా కూతుళ్లను
తీసుకురా;[i]

42:21 *లేదా "ఉపదేశాన్ని." 42:24 *లేదా "ఉపదేశానికి."

43:5 *అక్ష., "విత్తనాన్ని."

42వ అధ్యా.
a ద్వితీ 28:15, 33; యిర్మీ 50:17
b కీర్త 102:19, 20
c ద్వితీ 28:29, 52
d న్యా 2:12, 14; 2ది 15:3, 6; కీర్త 106:41
e ద్వితీ 32:22; నహూ 1:6
f యెష 9:13; యిర్మీ 5:3; హోషే 7:9
g యెష 57:11

43వ అధ్యా.
h కీర్త 100:3; యెష 43:15; యెష 44:2, 21

2వ వరుస
a యెష 44:23; యిర్మీ 50:34
b నిర్గ 14:29
c యెహో 3:15, 16; 2రా 2:8
d నిర్గ 19:5, 6
e ద్వితీ 7:8; యిర్మీ 31:3
f యెష 41:10; యెష 44:2; యిర్మీ 30:10
g ద్వితీ 30:1-3; కీర్త 106:47; యెష 66:20; యెహె 36:24; మీకా 2:12; జెక 8:7
h యిర్మీ 3:18
i యిర్మీ 31:8

7 నా పేరుతో పిలవబడే ప్రతీ ఒక్కర్ని,[a]
నా మహిమ కోసం నేను సృష్టించిన
వాళ్లను,
నేను తయారుచేసి రూపించినవాళ్లను[b]
తీసుకురా.'
8 కళ్లు ఉండి కూడా గుడ్డివాళ్లలా ఉన్న
వాళ్లను,
చెవులు ఉండి కూడా చెవిటివాళ్లలా
ఉన్నవాళ్లను[c] తీసుకురండి.
9 దేశాలన్నీ ఒకచోట సమావేశమవ్వాలి,
జనాలు సమకూడాలి.[d]
వాళ్లలో ఎవరు దీన్ని చెప్పగలరు?
లేదా మొదటి సంగతుల్ని* ఎవరు మాకు
వినిపించగలరు?[e]
తాము నిర్దోషులమని రుజువు చేసుకోవ
డానికి వాళ్లు తమ సాక్షుల్ని ప్రవేశ
పెట్టాలి,
లేదా విని, 'ఇదే సత్యం!' అని
ఒప్పుకోవాలి."[f]
10 "మీరే నా సాక్షులు"[g] అని యెహోవా
అంటున్నాడు,
"అవును, నేను ఎంచుకున్న నా సేవకు
డివి నువ్వు.[h]
నువ్వు తెలుసుకొని, నా మీద విశ్వాస
ముంచి,*
నేను ఎప్పుడూ ఒకేలా ఉన్నానని[i] అర్థం
చేసుకునేలా నేను నిన్ను ఎంచు
కున్నాను.
నాకన్నా ముందు ఏ దేవుడూ లేడు,
నా తర్వాత కూడా ఏ దేవుడూ లేడు.[j]
11 నేను నేనే యెహోవాను,[k] నేను తప్ప వేరే
రక్షకుడు లేడు."[l]
12 "మీ మధ్య ఏ అన్య దేవుడూ
లేనప్పుడు[m]
ప్రకటించింది నేనే, రక్షించింది నేనే,
తెలియజేసింది నేనే.
కాబట్టి మీరే నా సాక్షులు"
అని యెహోవా అంటున్నాడు, "నేనే
దేవుణ్ణి.[a]
13 అంతేకాదు, నేను ఎప్పుడూ ఒకేలా
ఉన్నాను;[b]
నా చేతిలో నుండి ఎవ్వరూ ఏదీ
లాక్కోలేరు.[c]
నేను చర్య తీసుకున్నప్పుడు ఎవరు
దాన్ని అడ్డుకోగలరు?"[d]
14 నీ విమోచకుడూ ఇశ్రాయేలు పవిత్ర
దేవుడూ[e] అయిన యెహోవా[f] ఇలా
అంటున్నాడు:
"మీ కోసం నేను వాళ్లను బబులోనుకు
పంపించి, దాని ద్వారాల అడ్డగడియ
లన్నిటినీ విరగ్గొడతాను,[g]
తమ ఓడల్లో ఉన్న కల్దీయులు ఆర్త
నాదాలు పెడతారు.[h]
15 నేను యెహోవాను, నీ పవిత్ర
దేవుణ్ణి,[i] ఇశ్రాయేలు సృష్టికర్తను,[j]
నీ రాజును."[k]
16 సముద్రం గుండా దారిని,
అల్లకల్లోల జలాల మధ్య త్రోవను
ఏర్పాటు చేసే[l]
యెహోవా ఇలా అంటున్నాడు;
17 అవును, యుద్ధ రథాల్ని, గుర్రాల్ని,
సైన్యాన్ని, బలమైన యోధుల్ని నడిపే
దేవుడు[m] ఇలా అంటున్నాడు:
"వాళ్లు పడుకొని తిరిగి లేవరు.[n]
వాళ్లు ఆర్పేయబడతారు, కాలుతున్న
వత్తిలా ఊదేయబడతారు."
18 "పాత సంగతుల్ని గుర్తుచేసుకోకండి,
గతం గురించి అదేపనిగా
ఆలోచించకండి.
19 ఇదిగో! నేనొక కొత్త పని చేయబో
తున్నాను;[o]
ఇప్పటికే అది మొదలైంది.
మీరు దాన్ని గుర్తించలేకపోతున్నారా?
నేను ఎడారి గుండా దారిని ఏర్పాటు
చేస్తాను,[p]
ఎడారి గుండా నదులు పారేలా
చేస్తాను.[q]

43:9 *భవిష్యత్తులో జరగబోయే మొదటి సంగతుల్ని సూచిస్తుండవచ్చు. 43:10 *లేదా "నమ్మకముంచి."

**43వ అధ్యా.**
a యిర్మీ 33:16
b కీర్త 100:3; యెష 29:23
c యెష 6:9, 10
d యెష 41:1
e యెష 41:21, 22; యెష 44:7
f 1రా 18:24, 25
g అపో 1:8; ప్రక 1:5
h ద్వితీ 4:37
i యెష 41:4
j యెష 44:8
k ద్వితీ 6:4
l యెష 12:2; హోషే 13:4; 1తి 2:3; యూదా 25
m ద్వితీ 32:12

**2వ వరుస**
a యెష 46:9, 10
b యెష 41:4; ప్రక 1:8
c ద్వితీ 32:39
d యెష 14:27; దాని 4:35
e యెష 54:5
f యెష 44:6; యెష 63:16
g యెష 45:1, 2
h యిర్మీ 50:10
i కీర్త 89:18
j యెష 43:1
k ద్వితీ 33:5; కీర్త 74:12; యెష 33:22; ప్రక 11:17
l నిర్గ 14:16; యెహో 3:13
m నిర్గ 15:4
n యిర్మీ 51:39
o యెష 42:9
p యెష 11:16; యెష 40:3
q యెష 41:18

20 అడవి జంతువులు నన్ను ఘనప
రుస్తాయి,
నక్కలు, నిప్పుకోళ్లు నన్ను గౌరవిస్తాయి;
ఎందుకంటే నేను ఎంచుకున్న
నా ప్రజలు[a] తాగడానికి
ఎడారిలో నీళ్లను,
ఎడారిలో నదుల్ని దయచేస్తాను.[b]
21 నా కీర్తిని చాటడానికి
నా కోసం నేను రూపొందించుకున్న
ప్రజలు వాళ్లు.[c]
22 అయితే యాకోబూ నువ్వు నాకు
ప్రార్థించలేదు,[d]
ఎందుకంటే, ఇశ్రాయేలూ నువ్వు
నా విషయంలో విసిగిపోయావు.[e]
23 నువ్వు సంపూర్ణ దహనబలులు
అర్పించడానికి నా దగ్గరికి గొర్రెల్ని
తేలేదు,
నీ బలులతో నన్ను మహిమపర్చలేదు.
నాకు కానుక తెమ్మని నేను నిన్ను బల
వంతం చేయలేదు,
సాంబ్రాణి తీసుకురావాల్సిందే అంటూ
నిన్ను విసిగించనూ లేదు.[f]
24 నీ డబ్బులతో నా కోసం సువాసన
వెదజల్లే మొక్కను కొనలేదు,
నీ బలుల కొవ్వుతో నన్ను
తృప్తిపర్చలేదు.[g]
బదులుగా నీ పాపాల భారాన్ని నా మీద
మోపావు,
నీ దోషాలతో నన్ను విసిగించావు.[h]
25 నేను, అవును నేనే నా పేరు కోసం[i]
నీ దోషాల్ని* తుడిచేస్తున్నాను,[j]
నీ పాపాల్ని నేను గుర్తుచేసుకోను.[k]
26 నువ్వు నాకు గుర్తుచేయి; మన మధ్య
ఉన్న వివాదం గురించి మాట్లాడు
కుందాం;
నువ్వు నిర్దోషివని నిరూపించడానికి
నీ వాదన వినిపించు.
27 నీ మొట్టమొదటి పూర్వీకుడు పాపం
చేశాడు,
నీ మధ్యవర్తులు* నా మీద తిరుగుబాటు
చేశారు.[a]
28 కాబట్టి పవిత్ర స్థల అధిపతుల్ని నేను
అపవిత్రపరుస్తాను,
యాకోబును నాశనానికి అప్పగిస్తాను,
ఇశ్రాయేలు గురించి ఎగతాళిగా మాట్లా
డుకునేలా చేస్తాను.[b]

44 “నా సేవకుడివైన యాకోబూ,
నేను ఎంచుకున్న
ఇశ్రాయేలూ,[c] విను.
2 నిన్ను రూపొందించి, తయారుచేసి,
గర్భంలో ఉన్నప్పటి* నుండి నీకు
సహాయం చేసిన[d]
యెహోవా ఇలా అంటున్నాడు:
‘నా సేవకుడివైన యాకోబూ,
నేను ఎంచుకున్న యెషూరూనూ#[e]
భయపడకు.[f]
3 ఎందుకంటే నేను దాహంగా ఉన్న వాళ్ల*
మీద నీళ్లను,
ఎండిన నేల మీద నీటి ప్రవాహాల్ని
కుమ్మరిస్తాను.[g]
నీ సంతానం# మీద నా పవిత్రశక్తిని,
నీ వంశస్థుల మీద నా దీవెనను
కుమ్మరిస్తాను.[h]
4 వాళ్లు పచ్చగడ్డి మధ్య నాటబడిన
మొక్కల్లా,
నీటి కాలువల పక్కన నాటబడిన నిర
వంజి చెట్లలా ఎదుగుతారు.[i]
5 ఒకతను, “నేను యెహోవాకు చెందిన
వాణ్ణి” అంటాడు.[j]
ఇంకొకతను యాకోబు పేరు పెట్టు
కుంటాడు,
మరొకతను “నేను యెహోవాకు చెందిన
వాణ్ణి” అని తన చేతిమీద రాసు
కుంటాడు.

**43వ అధ్యా.**
a కీర్త 33:12; యెష 41:8; 1పే 2:9
b యెష 41:17; యిర్మీ 31:9
c యెష 60:21
d యెష 64:7
e యిర్మీ 2:5; హోషే 7:10; మీకా 6:3
f యెష 66:3
g లేవీ 3:14-16
h యెష 1:14, 15
i కీర్త 25:7; కీర్త 79:8, 9; యెహె 20:9
j యెష 1:18; యిర్మీ 50:20
k యిర్మీ 31:34

**2వ వరుస**
a యెష 28:7; యిర్మీ 5:31
b కీర్త 79:4; కీర్త 137:3

**44వ అధ్యా.**
c ఆది 17:1, 7; ఆది 35:10, 11; యెష 41:8
d యెష 43:1; యెష 44:21
e ద్వితీ 32:15; ద్వితీ 33:5, 26
f యెష 41:10; యిర్మీ 30:10
g యెష 41:17
h యెష 32:14, 15
i యెష 61:11
j జెక 13:9

43:25 *లేదా “తిరుగుబాట్లను.”

43:27 *ధర్మశాస్త్ర బోధకుల్ని సూచిస్తుండవచ్చు. 44:2 *లేదా “పుట్టినప్పటి.” #“నిజాయితీపరుడు” అని అర్థం. ఇది ఇశ్రాయేలుకు ఉపయోగించిన గౌరవ పూర్వక బిరుదు. 44:3 *లేదా “దేశం.” #అక్ష., “విత్తనం.”

అతను ఇశ్రాయేలు అనే మారుపేరు
పెట్టుకుంటాడు.'
6 ఇశ్రాయేలు రాజైన యెహోవా,[a]
అతని విమోచకుడూ,[b] సైన్యాలకు
అధిపతీ అయిన యెహోవా ఇలా
అంటున్నాడు:
'నేనే మొదటివాణ్ణి, నేనే చివరివాణ్ణి.[c]
నేను తప్ప వేరే దేవుడు లేడు.[d]
7 నాలాంటి వాళ్లు ఎవరున్నారు?[e]
ఉంటే, అతను బిగ్గరగా మాట్లాడాలి,
దాన్ని నాకు నిరూపించాలి![f]
పురాతన కాలంలోని ప్రజల్ని
స్థాపించినప్పటి నుండి నేను
చేసినట్టు,
జరగబోతున్న సంగతుల్ని,
అలాగే ఇంకా జరగనివాటిని వాళ్లు
చెప్పాలి.
8 భయపడకండి,
భయంతో చచ్చుబడిపోకండి.[g]
మీలో ప్రతీ ఒక్కరికి నేను దాని
గురించి ముందే చెప్పలేదా, ముందే
ప్రకటించలేదా?
మీరే నా సాక్షులు.[h]
నేను తప్ప వేరే దేవుడు ఉన్నాడా?
లేడు, నేను తప్ప వేరే ఆశ్రయదుర్గం*
లేదు;[i] ఉన్నట్టు నాకు తెలీదు.' "
9 చెక్కిన విగ్రహాలు తయారుచేసేవాళ్లు
పనికిరానివాళ్లు,
వాళ్ల ప్రియమైన వస్తువుల వల్ల ఏ
ప్రయోజనం ఉండదు.[j]
అవి* సాక్ష్యం చెప్పలేవు, ఎందుకంటే
అవి ఏమీ చూడలేవు, వాటికి
ఏమీ తెలీదు,[k]
కాబట్టి వాటిని తయారుచేసిన వాళ్లు
అవమానాలపాలు అవుతారు.[l]
10 ఏ ప్రయోజనం చేకూర్చని
దేవుణ్ణి లేదా పోత* విగ్రహాన్ని[m] ఎవరు
తయారుచేస్తారు?
11 ఇదిగో! అతని సహవాసులంతా
అవమానాలపాలు అవుతారు![a]
చేతిపనివాళ్లు కేవలం మనుషులు.
వాళ్లందర్నీ వచ్చి నిలబడమనండి.
వాళ్లు భయపడతారు, అంతా కలిసి
అవమానాలపాలు అవుతారు.
12 కమ్మరి తన పనిముట్టుతో* నిప్పుల మీద
ఇనుప వస్తువును తయారుచేస్తాడు.
తన శక్తివంతమైన బాహువు
ఉపయోగించి
సుత్తితో దాన్ని మలుస్తాడు.[b]
తర్వాత అతనికి ఆకలేస్తుంది, అతని
బలం క్షీణిస్తుంది;
నీళ్లు తాగకపోవడం వల్ల అతను
నీరసించిపోతాడు.
13 వడ్రంగి కొలనూలు చాపి ఎర్రని సుద్ద
ముక్కతో ఆకారం గీస్తాడు.
ఉలితో దాన్ని చెక్కి, వృత్తలేఖినితో దాన్ని
సరిచూస్తూ ఉంటాడు.
దాన్ని గుడిలో కూర్చోబెట్టడానికి
మనిషి ఆకారంలో,[c]
మనిషి లాంటి సౌందర్యంతో దాన్ని
చేస్తాడు.[d]
14 ఒక వ్యక్తి ఉన్నాడు, అతని పని దేవదారు
చెట్లను నరకడం.
అతను ఒక రకమైన చెట్టును, అంటే
సింధూర చెట్టును ఎంచుకుంటాడు,
తర్వాత అడవిలోని చెట్ల[e] మధ్య దాన్ని
బలంగా ఎదగనిస్తాడు.
అతనొక తమాల వృక్షాన్ని నాటుతాడు,
వర్షం దాన్ని పెంచుతుంది.
15 తర్వాత అది పొయ్యిలో పెట్టే కట్టెలుగా
మారుతుంది.
కొన్ని కట్టెలతో అతను చలి
కాచుకుంటాడు;
మంట వెలిగించి, రొట్టె కాల్చుకుంటాడు.
అయితే అతను ఒక దేవుణ్ణి కూడా
తయారుచేసుకొని, దాన్ని
పూజిస్తాడు.

44:8 * అక్ష., "బండరాయి." 44:9 * అంటే, ఆ విగ్రహాలు. 44:10 * లేదా "లోహపు."

44:12 * అంటే, పెద్దవంపు కత్తి.

44వ అధ్యా.
a ద్వితీ 33:5 యెష 33:22
b నిర్గ 6:6 యిర్మీ 50:34
c యెష 41:4 యెష 48:12 ప్రక 22:13
d ద్వితీ 4:35, 39 యెష 43:10
e యెష 46:9
f యెష 43:9 యెష 45:21
g యెష 41:10
h యెష 43:10
i ద్వితీ 32:4 2స 22:32
j న్యా 10:14 1రా 18:26 1కొ 8:4
k కీర్త 115:4, 5
l యిర్మీ 51:17
m యిర్మీ 10:5 అపొ 19:26

2వ వరుస
a 1స 5:3, 7
b యెష 40:19 యెష 41:7 యెష 46:6
c నిర్గ 20:4 ద్వితీ 4:15, 16 అపొ 17:29
d ద్వితీ 27:15
e యెష 40:20 యిర్మీ 10:3

దానితో చెక్కుడు విగ్రహం తయారుచేసి,
దానికి వంగి నమస్కారం చేస్తాడు.[a]
16 వాటిలో సగం కట్టెల్ని అతను అగ్నిలో
కాలుస్తాడు;
ఆ సగం కట్టెలతో అతను మాంసాన్ని
కాల్చుకొని తిని తృప్తి చెందుతాడు.
అంతేకాదు అతను చలికాచుకొని,
"ఆహా! ఈ మంటను చూస్తే వెచ్చగా
ఉంది" అంటాడు.
17 మిగతావాటితో అతను ఒక దేవుణ్ణి,
అంటే తన చెక్కుడు విగ్రహాన్ని
తయారుచేసుకుంటాడు.
దానికి వంగి నమస్కారం చేసి, దాన్ని
పూజిస్తాడు.
దానికి ప్రార్థిస్తూ,
"నన్ను కాపాడు, ఎందుకంటే నువ్వే
నా దేవుడివి"[b] అంటాడు.
18 వాళ్లకు ఏమీ తెలీదు, ఏమీ
అర్థంకాదు,[c]
ఎందుకంటే వాళ్ల కళ్లు గట్టిగా
మూయబడ్డాయి, వాళ్లు చూడలేరు,
వాళ్ల హృదయానికి లోతైన
అవగాహన లేదు.
19 ఎవరూ తమ హృదయాల్లో
ఆలోచించట్లేదు;
"సగం కట్టెల్ని మంటల్లో కాల్చాను,
దాని నిప్పుల్లో రొట్టెను, మాంసాన్ని
కాల్చుకొని తిన్నాను.
అలాంటిది, మిగతా కట్టెలతో నేను
అసహ్యమైన దాన్ని చేయడం ఏంటి?[d]
చెట్టు నుండి తీయబడిన చెక్కముక్కకు*
మొక్కడం ఏంటి?"
అని ఆలోచించడానికి ఎవరికీ
జ్ఞానం గానీ అవగాహన
గానీ లేదు.
20 అతను బూడిద తింటాడు.
మోసపోయిన అతని హృదయమే
అతన్ని తప్పుదారి పట్టించింది.
అతను తనను తాను కాపాడుకోలేడు,

44:19 *లేదా "ఎండిన చెక్కముక్కకు."

**44వ అధ్యా.**
a నిర్గ 20:4, 5 లేవీ 26:1 హబ 2:18, 19
b యెష 37:37, 38 యెష 45:20 యెష 46:7
c యిర్మీ 10:8, 14 రోమా 1:21-23
d ద్వితీ 27:15

**2వ వరుస**
a యెష 43:1 యెష 44:1
b యెష 49:15
c కీర్త 51:1 కీర్త 103:12 యెష 1:18 యెష 43:25 యిర్మీ 33:8 అపొ 3:19
d యెష 1:27 యెష 48:20 యెష 59:20
e యెష 49:13 యెష 55:12
f యెష 60:21
g యెష 44:6
h యోబు 26:7 యెష 40:22
i యెష 42:5 యెష 48:13

"నా కుడిచేతిలో ఉన్నది అబద్ధం కదా?"
అని అనుకోడు.
21 "యాకోబూ, ఇశ్రాయేలూ,
ఈ సంగతులు గుర్తుంచుకో,
ఎందుకంటే నువ్వు నా సేవకుడివి.
నేనే నిన్ను తయారుచేశాను, నువ్వు
నా సేవకుడివి.[a]
ఇశ్రాయేలూ, నేను నిన్ను మర్చిపోను.[b]
22 మేఘంతో కప్పేసినట్టు నీ దోషాల్ని,
దట్టమైన మేఘంతో కప్పేసినట్టు
నీ పాపాల్ని నేను తుడిచేస్తాను.[c]
నా దగ్గరికి తిరిగి రా, ఎందుకంటే నేను
నిన్ను తిరిగి కొంటాను.[d]
23 ఆకాశమా, సంతోషంతో కేకలు వేయి,
ఎందుకంటే యెహోవా చర్య తీసు
కున్నాడు!
భూమి అగాధ స్థలాల్లారా, విజయోత్సా
హంతో కేకలు వేయండి!
పర్వతాల్లారా, సంతోషంతో కేకలు
వేయండి![e]
అడవీ! నువ్వూ, నీలోని వృక్షాలన్నీ
సంతోషంతో కేకలు వేయాలి!
ఎందుకంటే, యెహోవా యాకోబును
తిరిగి కొన్నాడు,
ఇశ్రాయేలు మీద తన వైభవాన్ని
కనబరుస్తున్నాడు."[f]
24 తల్లి గర్భంలో ఉన్నప్పటి నుండి నిన్ను
రూపొందించిన
నీ విమోచకుడైన యెహోవా[g]
ఇలా అంటున్నాడు:
"నేను యెహోవాను, సమస్తాన్ని
సృష్టించింది నేనే.
నేనే స్వయంగా ఆకాశాన్ని విస్తరింప
జేశాను,[h]
నేనే భూమిని పరిచాను.[i]
అప్పుడు నాతో ఎవరున్నారు?
25 వ్యర్థమైన మాటలు చెప్పేవాళ్ల*
సూచనల్ని నేను వమ్ము చేస్తున్నాను,

44:25 *లేదా "అబద్ధ ప్రవక్తల."

సోదె చెప్పేవాళ్లు మూర్ఖుల్లా ప్రవర్తించేట్టు
చేస్తున్నది నేనే;[a]
తెలివిగలవాళ్లను గందరగోళంలో పడేసి
వాళ్ల జ్ఞానాన్ని మూర్ఖత్వంగా
మారుస్తున్నది నేనే;[b]
26 తన సేవకుని మాటను నిజమయ్యేలా
చేస్తున్నది
తన సందేశకుల ప్రవచనాల్ని పూర్తిగా
నెరవేరుస్తున్నది నేనే;[c]
యెరూషలేము గురించి, 'అది
నివాస స్థలమౌతుంది' అని
చెప్తున్నది,[d]
యూదా నగరాల గురించి, 'అవి తిరిగి
కట్టబడతాయి,[e]
దాని శిథిలాల్ని నేను బాగుచేస్తాను'[f] అని
చెప్తున్నది నేనే;
27 అగాధ జలాలతో 'ఆవిరైపోండి,
నేను మీ నదులన్నిటినీ
ఎండిపోజేస్తాను'[g] అని చెప్తున్నది నేనే;
28 కోరెషు[h] గురించి, 'ఇతను నా మంద
కాపరి,
ఇతను నా ఇష్టాన్నంతా పూర్తిగా నెరవే
రుస్తాడు'[i] అని చెప్తున్నది నేనే;
యెరూషలేము గురించి, 'అది తిరిగి
కట్టబడుతుంది' అనీ,
దాని ఆలయం గురించి, 'నీ పునాది
వేయబడుతుంది' అనీ చెప్తున్నది
నేనే."[j]

45 కోరెషును అభిషేకించి,
దేశాల్ని అతనికి అప్పగించడానికి,[k]
రాజుల బలాన్ని తీసేయడానికి,*
ద్వారాలు మూయబడకుండా
అతని ఎదుట తలుపులు తెరవడానికి
అతని కుడిచేతిని పట్టుకొనివున్న[l]
యెహోవా అతనితో ఇలా
అంటున్నాడు:[m]
2 "నేను నీకు ముందుగా వెళ్తూ[n]
కొండల్ని చదును చేస్తాను.
రాగి తలుపుల్ని ముక్కలుముక్కలు
చేస్తాను,
ఇనుప అడ్డగడియల్ని విరగ్గొడతాను.[a]
3 నేను చీకట్లో ఉన్న సంపదల్ని,
రహస్య స్థలాల్లో ఉన్న గుప్తనిధుల్ని నీకు
ఇస్తాను;[b]
అప్పుడు, ఇశ్రాయేలు దేవుడైన
యెహోవాను నేనే అని,
నిన్ను పేరు పెట్టి పిలుస్తున్నది నేనే[c] అని
నువ్వు తెలుసుకుంటావు.
4 నా సేవకుడైన యాకోబు కోసం, నేను
ఎంచుకున్న ఇశ్రాయేలు కోసం
నేను నిన్ను పేరు పెట్టి పిలుస్తున్నాను.
నేనెవరో నీకు తెలియకపోయినా నేను
నీకు గొప్ప పేరును ఇస్తున్నాను.
5 నేను యెహోవాను, నేను కాకుండా
ఇంకెవ్వరూ లేరు.
నేను తప్ప వేరే ఏ దేవుడూ లేడు.[d]
నేనెవరో నీకు తెలియకపోయినా నేను
నిన్ను బలపరుస్తాను,*
6 నేను కాకుండా మరెవ్వరూ లేరని,
తూర్పు నుండి పడమర* వరకున్న
ప్రజలు తెలుసుకునేలా నేను నిన్ను బల
పరుస్తాను.[e]
నేను యెహోవాను, నేను కాకుండా
ఇంకెవ్వరూ లేరు.[f]
7 వెలుగును, చీకటిని సృష్టించేది నేనే.[g]
శాంతిని, విపత్తును కలగజేసేది నేనే;[h]
యెహోవానైన నేనే వీటన్నిటిని
చేస్తున్నాను.
8 ఆకాశమా, పైనుండి వర్షాన్ని కురిపించు;[i]
మేఘాలు నీతిని కుమ్మరించాలి.
భూమి నోరు తెరిచి రక్షణను
ఫలించాలి,
అదే సమయంలో అది నీతిని
మొలిపించాలి.[j]
యెహోవానైన నేనే దాన్ని సృష్టించాను."

**44వ అధ్యా.**
a హోషే 9:7
b 2స 15:31; యెష 29:14
c యెహో 23:14; యెష 55:10, 11; జెక 1:6
d కీర్త 147:2
e యెష 60:10
f యెష 61:4
g యెష 42:15; యిర్మీ 50:38; ప్రక 16:12
h ఎజ్రా 1:1, 2; యెష 41:25; యెష 45:1; యెష 46:11; దాని 10:1
i యెష 48:14
j 2ది 36:22, 23; ఎజ్రా 6:3; యెష 45:13

**45వ అధ్యా.**
k యెష 13:17; యెష 41:25
l యెష 45:4
m ఎజ్రా 1:1, 2; యెష 44:28
n యెష 13:4

**2వ వరుస**
a కీర్త 107:16
b యిర్మీ 50:35, 37
c ఎజ్రా 1:1, 2; యెష 44:28
d ద్వితీ 4:35, 39; ద్వితీ 32:39
e 1స 17:46; కీర్త 102:15, 16; యెష 37:20
f కీర్త 83:18
g ఆది 1:3; నిర్గ 10:21; కీర్త 104:20; యిర్మీ 31:35
h ప్రస 7:14; యెష 26:12; ఆమో 3:6
i యోబు 34:26
j యెష 61:11

45:1 *అక్ష., "రాజుల నడికట్లను విప్పడానికి."
45:5 *అక్ష., "నీ నడుమును బలంగా బిగిస్తాను."
45:6 *లేదా "సూర్యోదయం నుండి సూర్యాస్తమయం."

**9** తనను సృష్టించిన* దేవునితో వాదించే#
వాడికి శ్రమ!
ఎందుకంటే, అతను నేలమీద పడివున్న
కుండ పెంకుల్లో
ఒక పెంకు మాత్రమే!
బంకమట్టి కుమ్మరివాడితో,△ "నువ్వు ఏం
తయారు చేస్తున్నావు?" అని
అనొచ్చా?[a]
నువ్వు చేసిన వస్తువు, "ఇతనికి చేతులు
లేవు" అని అనొచ్చా?⊠
**10** ఒక తండ్రితో, "నువ్వు ఎవరికి
తండ్రివయ్యావు?" అని,
ఒక స్త్రీతో, "నువ్వు ఎవర్ని కన్నావు?"*
అని అనేవాడికి శ్రమ!
**11** ఇశ్రాయేలును రూపొందించిన అతని
పవిత్ర దేవుడైన యెహోవా ఇలా
అంటున్నాడు:
"జరగబోయేవాటి గురించి నువ్వు నన్ను
ప్రశ్నిస్తావా?
నా కుమారుల[b] గురించి,
నా చేతి పనుల గురించి నాకు
ఆజ్ఞాపిస్తావా?
**12** నేనే భూమిని తయారుచేశాను,[c]
దానిమీద మనిషిని సృష్టించాను.[d]
నేనే స్వయంగా నా చేతులతో ఆకాశాన్ని
విస్తరింపజేశాను,[e]
వాటి సైన్యమంతటికీ[f] నేనే ఆదేశా
లిస్తాను."
**13** "నేను నీతితో ఒక మనిషిని బయల్దేర
జేశాను,[g]
నేను అతని దారులన్నిటినీ చదును
చేస్తాను.
అతనే నా నగరాన్ని కడతాడు,[h]
మూల్యం గానీ లంచం గానీ తీసుకో
కుండానే[i] చెరలో ఉన్న నా వాళ్లను
విడిపిస్తాడు"[a] అని సైన్యాలకు
అధిపతైన యెహోవా అంటున్నాడు.
**14** యెహోవా ఇలా చెప్తున్నాడు:
"ఐగుప్తు లాభం,* ఇతియోపియా
వర్తకం# నీవి అవుతాయి;
ఎత్తుగా ఉండే సెబాయీయులు నీ దగ్గరికి
వచ్చి నీవాళ్లు అవుతారు.
వాళ్లు సంకెళ్లతో నీ వెనక నడుస్తారు.
వాళ్లు వచ్చి, నీకు వంగి నమస్కారం
చేస్తారు.[b]
వాళ్లు భక్తితో ఇలా అంటారు: 'నిజంగా
దేవుడు నీకు తోడుగా ఉన్నాడు,[c]
ఆయన కాకుండా ఇంకెవ్వరూ లేరు;
ఆయన తప్ప వేరే ఏ దేవుడూ లేడు.' "
**15** ఇశ్రాయేలు దేవా, రక్షకుడా,
నిజంగా నువ్వు నీ మార్గాల్ని దాచివుంచే
దేవుడివి.[d]
**16** వాళ్లంతా సిగ్గుపర్చబడతారు,
అవమానాలపాలు అవుతారు;
విగ్రహాల్ని చేసేవాళ్లంతా తలవంపుతో
వెళ్లిపోతారు.[e]
**17** కానీ యెహోవా ఇశ్రాయేలును
శాశ్వతంగా కాపాడతాడు.[f]
నువ్వు ఎప్పటికీ సిగ్గుపర్చబడవు,
అవమానాలపాలు కావు.[g]
**18** యెహోవా ఆకాశాన్ని సృష్టించాడు,[h]
ఆయనే సత్యదేవుడు;
ఆయన భూమిని నిర్మించి, దాన్ని రూపొం
దించి, బలంగా స్థిరపర్చాడు;[i]
ఆయన భూమిని ఊరికే△ చేయలేదు,
అది నివాస స్థలంగా ఉండేలా
చేశాడు;[j]
ఆయన ఇలా అంటున్నాడు:
"నేను యెహోవాను, నేను కాకుండా
ఇంకెవ్వరూ లేరు.
**19** నేను రహస్య స్థలంలో, చీకటిగల
దేశంలో మాట్లాడలేదు;[k]

45:9 *లేదా "రూపొందించిన." #లేదా "పోరాడే." △లేదా "తనను రూపొందించినవానితో." ⊠లేదా "బంకమట్టి, 'నువ్వు చేసిన వస్తువుకు చేతులు లేవు' అని అనొచ్చా?" అయ్యుంటుంది. 45:10 *లేదా "నువ్వు ఎందుకోసం పురిటినొప్పులు పడ్డావు?"

45:14 *లేదా "కూలీలు" అయ్యుంటుంది. #లేదా "వర్తకులు" అయ్యుంటుంది. 45:18 △లేదా "ఖాళీగా ఉండాలని" అయ్యుంటుంది.

**45వ అధ్యా.**
a యెష 29:16, యిర్మీ 18:6, రోమా 9:20
b హోషే 1:10
c ఆది 1:1, యెష 40:28
d ఆది 1:27
e యిర్మీ 32:17, జెక 12:1
f నెహె 9:6
g యెష 42:6
h ఎజ్రా 1:2, 3, యెష 44:28
i యెష 13:17

**2వ వరుస**
a యెష 14:16, 17, యెష 43:14, యెష 49:25
b ఎస్తే 8:17, యెష 14:1, 2, యెష 49:23, యెష 60:14, యెష 61:5
c జెక 8:23
d యెష 43:11, యెష 60:16, తీతు 1:3
e కీర్త 97:7, యెష 44:9
f యెష 26:4, యెష 51:6
g యెష 29:22, యెష 54:4, యోవే 2:26, జెఫ 3:11
h యెష 42:5, యిర్మీ 10:12
i కీర్త 78:69, కీర్త 104:5, కీర్త 119:90, సామె 3:19
j ఆది 1:28, ఆది 9:1, కీర్త 37:29, కీర్త 115:16
k యెష 48:16

‘ఊరికే* నన్ను వెదకండి’ అని
నేను యాకోబు సంతానంతో# అనలేదు.
నేను యెహోవాను, నేను నీతిగల
మాటలు మాట్లాడతాను, నిజాయితీ
గల విషయాలు ప్రకటిస్తాను.[a]
20 మీరంతా సమకూడి రండి.
దేశాల నుండి తప్పించుకున్నవాళ్లారా,[b]
అందరూ కలిసి రండి.
చెక్కిన విగ్రహాల్ని మోసుకెళ్తూ,
తమను కాపాడలేని దేవునికి ప్రార్థించే
వాళ్లకు[c] ఏమీ తెలీదు.
21 మీ నివేదికను తయారు చేయండి, మీ
వ్యాజ్యాన్ని వినిపించండి.
వాళ్లందర్నీ కలిసి చర్చించుకోనివ్వండి.
ఎవరు దీని గురించి పూర్వకాలంలోనే
ప్రవచించారు?
ఎవరు పురాతన కాలాల నుండే దీన్ని
ప్రకటిస్తూ వచ్చారు?
యెహోవానైన నేను కాదా?
నేను తప్ప వేరే ఏ దేవుడూ లేడు;
నేను నీతిగల దేవుణ్ణి, రక్షకుణ్ణి,[d] నేను
కాకుండా ఇంకెవ్వరూ లేరు.[e]
22 భూమి అంచుల్లో నివసిస్తున్న ప్రజలారా,
మీరంతా నా వైపు తిరిగి, రక్షణ
పొందండి,[f]
ఎందుకంటే నేనే దేవుణ్ణి, నేను కాకుండా
ఇంకెవ్వరూ లేరు.[g]
23 నా తోడు అని నేను ప్రమాణం చేశాను;
నీతిగల మాట నా నోటి నుండి
బయల్దేరింది,
అది ఖచ్చితంగా నెరవేరుతుంది:[h]
ప్రతీ మోకాలు నా ముందు వంగుతుంది,
ప్రతీ నాలుక విశ్వసనీయతను
ప్రమాణం చేస్తూ[i]
24 ఇలా అంటుంది, ‘అవును, నిజమైన నీతి,
బలం యెహోవా సొంతం.
ఆయన మీద కోపగించుకున్న
వాళ్లందరూ అవమానంతో ఆయన
ముందుకు వస్తారు.
25 యెహోవాను బట్టి, ఇశ్రాయేలు సంతాన
మంతా* చేసింది సరైనదని నిరూపించ
బడుతుంది,[a]
ఆయన్ని బట్టే వాళ్లు గొప్పలు చెప్పు
కుంటారు.’ ”

46 బేలు వంగుతోంది,[b] నెబో తొంగి
చూస్తోంది.
వాటి విగ్రహాలు జంతువుల మీద, బరు
వులు మోసే పశువుల మీద
పెట్టబడ్డాయి,[c]
అవి అలసిన జంతువుల మీద బరువైన
సామానులా ఉన్నాయి.
2 అవన్నీ కలిసి తొంగి చూస్తున్నాయి,
వంగుతున్నాయి;
అవి ఆ బరువుల్ని* విడిపించుకోలేవు,
స్వయంగా అవే చెరలోకి వెళ్తాయి.
3 “యాకోబు ఇంటివాళ్లారా, ఇశ్రాయేలు
ఇంటివాళ్లలో మిగిలినవాళ్లారా,[d]
మీరంతా నా మాట వినండి,
మీరు పుట్టినప్పటి నుండి నేను మిమ్మల్ని
కాపాడుతూ వచ్చాను, గర్భంలో
ఉన్నప్పటి నుండి మిమ్మల్ని మోస్తూ
వచ్చాను.[e]
4 మీరు ముసలివాళ్లు అయ్యేవరకు నేను
ఒకేలా ఉంటాను;[f]
మీ తల నెరిసే వరకు నేను మిమ్మల్ని
ఎత్తుకుంటాను.
ఇప్పటివరకు చేసినట్టే, నేను
మిమ్మల్ని మోస్తాను, ఎత్తుకుంటాను,
కాపాడతాను.[g]
5 మేము ఒకేలా ఉన్నామని మీరు నన్ను
ఎవరితో పోలుస్తారు?[h]
నన్ను ఎవరితో సమానం చేస్తారు? నేను
ఎవరిలా ఉన్నానని అంటారు?[i]
6 తమ సంచుల్లో నుండి విస్తారంగా బంగా
రాన్ని బయటికి తీసేవాళ్లు ఉన్నారు;
వాళ్లు త్రాసులో వెండిని తూకం
వేస్తారు.

45వ అధ్యా.
a కీర్త 111:7, 8 కీర్త 119:137
b యెష 66:20 యిర్మీ 50:28
c యెష 42:17 యిర్మీ 50:2
d యెష 43:3
e ద్వితీ 4:39 యెష 44:8 మార్కు 12:32
f మీకా 7:7
g ద్వితీ 4:35
h యెష 55:10, 11
i ద్వితీ 6:13 రోమా 14:11

2వ వరుస
a యెష 61:9

46వ అధ్యా.
b యిర్మీ 50:2 యిర్మీ 51:44
c యెష 45:20
d యెష 1:9
e నిర్గ 19:4 ద్వితీ 1:31 యెష 44:2
f యెష 41:4
g యెష 43:13
h నిర్గ 15:11
i అపొ 17:29

45:19 *లేదా “వ్యర్థంగా.” #అక్ష., “విత్తనంతో.”

45:25 *అక్ష., “విత్తనమంతా.” 46:2 *అంటే, జంతువుల మీద పెట్టబడిన విగ్రహాల్ని.

కంసాలిని కూలికి తెచ్చుకుంటారు,
అతను దానితో ఒక దేవుణ్ణి చేస్తాడు.[a]
తర్వాత వాళ్లు దానికి సాష్టాంగ
నమస్కారం చేస్తారు; అవును, దాన్ని
పూజిస్తారు.*[b]
7 వాళ్లు దాన్ని భుజాల మీదికి
ఎత్తుకుంటారు;[c]
దాన్ని మోసుకెళ్లి, దాని స్థలంలో
ఉంచుతారు, అది అక్కడే
ఉండిపోతుంది.
దాని చోటు నుండి అది కదలదు.[d]
వాళ్లు దానికి మొరపెట్టుకుంటారు,
కానీ అది జవాబివ్వదు;
అది ఎవ్వర్నీ కష్టాల్లో నుండి
తప్పించలేదు.[e]
8 దీన్ని గుర్తుంచుకోండి, ధైర్యం తెచ్చుకోండి.
దోషులారా, దీని గురించి ఆలోచించండి.
9 పూర్వకాలం నాటి పాత* సంగతుల్ని
గుర్తుచేసుకోండి,
నేనే దేవుణ్ణి, నేను కాకుండా ఇంకెవ్వరూ
లేరు అని జ్ఞాపకముంచుకోండి.
నేనే దేవుణ్ణి, నాలాంటి వాళ్లు
ఇంకెవ్వరూ లేరు.
10 మొదటి నుండి నేనే చివరికి ఏమౌతుందో
చెప్తున్నాను,
ఎప్పటినుండో నేనే ఇంకా జరగని సంగ
తుల్ని చెప్తున్నాను.[f]
'నా నిర్ణయం* నిలుస్తుంది,[g]
నాకు ఏది ఇష్టమో అదంతా చేస్తాను'
అని నేను చెప్తున్నాను.[h]
11 నేను తూర్పు* నుండి వేట పక్షిని
పిలుస్తున్నాను,[i]
సుదూర దేశం నుండి నా నిర్ణయాన్ని#
అమలు చేసే వ్యక్తిని పిలుస్తున్నాను.[j]
నేను చెప్పాను, దాన్ని జరిగిస్తాను.
నేను దాన్ని సంకల్పించాను, దాన్ని నెరవే
రుస్తాను కూడా.[a]
12 మొండి హృదయంగల ప్రజలారా,
నీతికి దూరంగా ఉన్న ప్రజలారా,
నా మాట వినండి.
13 నేను నా నీతిని దగ్గరికి తీసుకొచ్చాను;
అది దూరంలో లేదు,
నేను దయచేసే రక్షణ ఆలస్యం అవ్వదు.[b]
నేను సీయోనులో రక్షణను కలగ
జేస్తాను, ఇశ్రాయేలుకు నా వైభవాన్ని
ఇస్తాను."[c]

47 బబులోను కన్యా,[d]
కిందికి దిగివచ్చి ధూళిలో కూర్చో.
కల్దీయుల కుమారీ,
సింహాసనం లేని చోట నేలమీద కూర్చో.[e]
ఎందుకంటే, ప్రజలు ఇంకెప్పుడూ నిన్ను
సుకుమారి, గారాలపట్టి అని అనరు.
2 తిరుగలి తీసుకొని పిండి విసురు.
నీ ముసుగు తీసేయి.
నీ కాళ్ల మీద వేలాడుతున్న వస్త్రం పైకెత్తి
నదులు దాటు.
3 నువ్వు దిగంబరిగా చేయబడతావు.
నీకు కలిగే అవమానాన్ని అందరూ
చూస్తారు.
నేను పగ తీర్చుకుంటాను,[f] నా దారికి
ఎవరూ అడ్డురారు.*
4 "మమ్మల్ని తిరిగి కొంటున్నది
ఇశ్రాయేలు పవిత్ర దేవుడు;
ఆయన పేరు సైన్యాలకు అధిపతైన
యెహోవా."[g]
5 కల్దీయుల కూతురా,
నువ్వు అక్కడ మౌనంగా కూర్చొని,
చీకట్లోకి వెళ్లు;[h]
ప్రజలు ఇంకెప్పుడూ నిన్ను రాజ్యాలకు
దొరసాని* అని అనరు.[i]
6 నా ప్రజల మీద నాకు చాలా కోప
మొచ్చింది.[j]

46:6 *అక్ష., "దానికి వంగి నమస్కారం చేస్తారు." 46:9 *అక్ష., "మొదటి." 46:10 *లేదా "సంకల్పం; ఆలోచన." 46:11 *అక్ష., "సూర్యోదయం వైపు." #లేదా "సంకల్పాన్ని; ఆలోచనను."

47:3 *లేదా "నాకు ఎదురొచ్చే ఎవరి మీదా దయ చూపించను" అయ్యుంటుంది. 47:5 *లేదా "రాణి."

46వ అధ్యా.
a యెష 40:19, యిర్మీ 10:8, 9
b యెష 44:16, 17, దాని 3:1, 5
c యిర్మీ 10:5
d 1స 5:3
e 1రా 18:26, యెష 37:37, 38, యోనా 1:5
f యెష 42:9, యెష 45:21
g కీర్త 33:11
h కీర్త 135:6, యెష 55:10, 11
i యెష 41:2, యెష 45:1
j ఎజ్రా 1:1, 2, యెష 48:14

2వ వరుస
a సం 23:19, యోబు 23:13
b యెష 12:2, యెష 51:5, యెష 62:11
c యెష 44:23, యెష 60:21

47వ అధ్యా.
d కీర్త 137:8, యిర్మీ 50:41, 42
e దాని 5:30
f ద్వితీ 32:35, 41, కీర్త 94:1
g యెష 41:14, యెష 43:3, యెష 44:6
h యెష 47:1
i యెష 13:19, యెష 14:4, ప్రక 17:5
j 2ది 36:15, 16, యెష 42:24, 25, జెక 1:15

నేను నా స్వాస్థ్యాన్ని మలినపర్చాను,[a]
వాళ్లను నీ చేతికి అప్పగించాను.[b]
కానీ నువ్వు వాళ్ల మీద కరుణ
చూపించలేదు.[c]
ముసలివాళ్ల మీద కూడా నువ్వు బరువైన
కాడిని మోపావు.[d]
7 "నేను ఎప్పటికీ దొరసానిగానే*
ఉంటాను" అని నువ్వు అనుకున్నావు.[e]
నువ్వు ఈ విషయాల మీద మనసు
పెట్టలేదు;
చివరికి ఏమౌతుందో ఆలోచించలేదు.
8 సుఖాల్ని ప్రేమించేదానా,[f]
సురక్షితంగా కూర్చొని, "నాలాంటివాళ్లు
ఎవ్వరూ లేరు, నేను తప్ప
ఇంకెవ్వరూ లేరు.[g]
నేను విధవరాలిని అవ్వను.
నాకు ఎన్నడూ పుత్రశోకం కలగదు"
అని హృదయంలో అనుకుం
టున్నదానా,[h]
ఈ మాటలు విను.
9 వైధవ్యం, పుత్రశోకం రెండూ
అకస్మాత్తుగా, ఒకేరోజు నీకు
కలుగుతాయి.[i]
నువ్వు ఎన్నో మంత్రతంత్రాలు
చేస్తున్నావు, శక్తివంతమైన మంత్రాలు
పలుకుతున్నావు[j] కాబట్టి,*
అవి పూర్తిస్థాయిలో నీ మీదికి వస్తాయి.[k]
10 నువ్వు నీ దుష్టత్వాన్ని నమ్ముకున్నావు.
"ఎవరూ నన్ను చూడట్లేదు" అను
కున్నావు.
నీ తెలివి, జ్ఞానమే నిన్ను తప్పుదారి
పట్టించాయి,
"నాలాంటివాళ్లు ఎవ్వరూ లేరు, నేను
తప్ప ఇంకెవ్వరూ లేరు" అని నీ హృద
యంలో అనుకుంటున్నావు.
11 కానీ నీ మీదికి విపత్తు ముంచుకొస్తుంది,
నీ మంత్రాలేవీ దాన్ని ఆపలేవు.*

47:7 *లేదా "రాణిగానే." 47:9 *లేదా "అయినా" అయ్యుంటుంది. 47:11 *లేదా "ఏ మంత్రంతో దాన్ని ఆపాలో నీకు తెలీదు."

**47వ అధ్యా.**
a ద్వితీ 28:63 యెహో 24:21
b యిర్మీ 52:14
c 2రా 25:18-21 కీర్త 137:8
d ద్వితీ 28:49, 50
e దాని 4:30 ప్రక 18:7
f ప్రక 18:3
g దాని 5:22, 23
h ప్రక 18:7
i ప్రక 18:10
j యెహె 21:21 దాని 5:7 ప్రక 18:23
k యిర్మీ 51:29

**2వ వరుస**
a ప్రక 18:10
b దాని 2:2
c దాని 5:7
d యిర్మీ 51:6

నీకు పెద్ద కష్టం వస్తుంది; నువ్వు దాన్ని
తప్పించుకోలేవు.
నీకెన్నడూ తెలియని నాశనం హఠాత్తుగా
నీ మీదికి వస్తుంది.[a]
12 కాబట్టి, నువ్వు బాల్యం నుండి కష్టపడి
చేస్తూ ఉన్న
మంత్రాల్ని, ఎన్నో మంత్రవిద్యల్ని[b]
చేస్తూనే ఉండు.
అవి నీకు మేలు చేస్తాయేమో;
వాటితో నువ్వు ప్రజల్ని భయపెట్టగలుగు
తావేమో.
13 అనేకమంది సలహాదారుల వల్ల నువ్వు
అలసిపోయావు.
ఇప్పుడు వాళ్లను లేచి నిన్ను
కాపాడమను.
వాళ్లు ఆకాశాన్ని పూజిస్తారు,*
నక్షత్రాల్ని గమనిస్తారు,[c]
నీ మీదికి రాబోయేవాటి గురించిన
సంగతుల్ని
అమావాస్య రోజుల్లో నీకు తెలియ
జేస్తారు.
14 ఇదిగో! వాళ్లు కొయ్యకాలు* లాంటివాళ్లు.
అగ్ని వాళ్లను దహించేస్తుంది.
వాళ్లు అగ్నిజ్వాల శక్తి నుండి తమను
తాము కాపాడుకోలేరు.
అవి వెచ్చదనమిచ్చే బొగ్గులు కాదు,
అది చలి కాచుకునే మంట కాదు.
15 నీ బాల్యం నుండి నువ్వు ఎవరితోనైతే
శ్రమించావో
ఆ మంత్రగాళ్లు* నీ విషయంలో అలా
తయారౌతారు.
వాళ్లు దారితప్పి, చెదిరిపోయి ఒక్కొక్కరు
ఒక్కో వైపు# వెళ్లిపోతారు.
నిన్ను కాపాడేవాళ్లు ఎవ్వరూ
ఉండరు.[d]

47:13 *లేదా "ఆకాశాన్ని విభజించే మనుషులు; జ్యోతిష్యులు" అయ్యుంటుంది. 47:14 *పంట కోసిన తర్వాత నేలమీద మిగిలే కాడల దుబ్బు. 47:15 *లేదా "పాములోళ్లు." #అక్ష., "తమ సొంత ప్రాంతానికి."

48 యాకోబు ఇంటివాళ్లారా, ఈ మాట
వినండి.
మీరు ఇశ్రాయేలు పేరు పెట్టుకుంటారు,[a]
మీరు యూదా జలాల నుండి*
వచ్చినవాళ్లు;
మీరు యెహోవా పేరున ప్రమాణం
చేస్తారు,[b]
ఇశ్రాయేలు దేవునికి ప్రార్థిస్తారు,
కానీ సత్యంతో, నీతితో కాదు.[c]
2 ఈ ప్రజలు పవిత్ర నగరవాసులమని
చెప్పుకుంటారు,[d]
ఇశ్రాయేలు దేవుని సహాయాన్ని
కోరతారు,[e]
ఆయన పేరు సైన్యాలకు అధిపతైన
యెహోవా.
3 "నేను పాత* సంగతుల్ని చాలాకాలం
క్రితమే మీకు చెప్పాను.
అవి స్వయంగా నా నోటి నుండే
వచ్చాయి,
నేనే వాటిని తెలియజేశాను.[f]
నేను అకస్మాత్తుగా చర్య తీసుకున్నాను,
అవి జరిగిపోయాయి.[g]
4 మీరు చాలా మొండివాళ్లని,
మీ మెడ ఇనుప నరమని, మీ నొసలు
రాగిదని నాకు తెలుసు[h] కాబట్టి,
5 చాలాకాలం క్రితమే నేను మీకు
చెప్పాను.
అది జరగకముందే, నేను దాన్ని మీకు
వినిపించాను,
'మా విగ్రహం దీన్ని చేసింది; మా
చెక్కుడు విగ్రహం, మా పోత*
విగ్రహం దీన్ని ఆజ్ఞాపించాయి'
అని మీరు అనకుండా ఉండాలని అలా
చెప్పాను.
6 అదంతా మీరు విన్నారు, చూశారు.
మీరు దాన్ని ప్రకటించరా?[i]
ఇప్పటినుండి నేను మీకు కొత్త
సంగతుల్ని
అంటే మీకు తెలియని వాటిని,
భద్రంగా దాచివుంచిన వాటిని మీకు
ప్రకటిస్తున్నాను.[a]
7 చాలాకాలం క్రితం కాదు ఇప్పుడే అవి
సృష్టించబడుతున్నాయి,
ఈ రోజుకు ముందు మీరెప్పుడూ వాటి
గురించి వినలేదు,
కాబట్టి, 'ఇదిగో! అవి మాకు ముందే
తెలుసు' అని మీరు అనలేరు.
8 మీరు వాటి గురించి విననే వినలేదు,[b]
మీకు అవి తెలీదు,
గతంలో మీ చెవులు తెరవబడలేదు.
మీరు పట్టి నమ్మకద్రోహులని నాకు
తెలుసు,[c]
పుట్టినప్పటి నుండే మీకు దోషులనే
పేరుంది.[d]
9 కానీ నా పేరు కోసం, నేను నా కోపాన్ని
అదుపు చేసుకుంటాను,[e]
నా సొంత మహిమ కోసం నన్ను నేను
అణుచుకుంటాను,
నేను మిమ్మల్ని తుడిచిపెట్టను.[f]
10 ఇదిగో! నేను మిమ్మల్ని శుద్ధి చేశాను,
కానీ వెండిలా కాదు.[g]
కష్టాల కొలిమిలో నేను మిమ్మల్ని
పరీక్షించాను.*[h]
11 నా కోసం, అవును, నా కోసమే నేను
చర్య తీసుకుంటాను,[i]
ఎందుకంటే, నా పేరును నేనెలా
అపవిత్రం కానిస్తాను?[j]
నా మహిమను నేను ఎవ్వరికీ
ఇవ్వను.*
12 యాకోబూ, నేను పిలిచిన ఇశ్రాయేలూ,
నా మాట విను.
నేను ఎప్పుడూ ఒకేలా ఉన్నాను.[k] నేనే
మొదటివాణ్ణి; నేనే చివరివాణ్ణి కూడా.[l]
13 నా చెయ్యే భూమికి పునాది వేసింది,[m]
నా కుడిచెయ్యి ఆకాశాన్ని పరిచింది.[n]

48:1 *లేదా "వంశం నుండి" అయ్యుంటుంది. 48:3 *అక్ష., "మొదటి." 48:5 *లేదా "లోహపు."

48:10 *లేదా "పరిశీలించాను." లేదా "ఎంచుకున్నాను" అయ్యుంటుంది. 48:11 *లేదా "ఎవ్వరితోనూ పంచుకోను."

48వ అధ్యా.
a ఆది 32:28
b ద్వితీ 6:13
c లేవీ 19:12; జెఫ 1:4, 5
d యెష 52:1
e యిర్మీ 21:1, 2
f యెష 42:9
g యెహో 21:45; యెష 55:10, 11
h నిర్గ 32:9; 2రా 17:13, 14; 2ది 36:15, 16; కీర్త 78:8; యెహె 3:7
i యెష 43:10

2వ వరుస
a యెష 42:9; యెష 65:17
b యెష 29:10
c యిర్మీ 5:11; యిర్మీ 9:2
d ద్వితీ 9:7; కీర్త 95:10
e 1స 12:22; కీర్త 25:11; కీర్త 79:9; యిర్మీ 14:7
f నెహె 9:30, 31; కీర్త 78:38
g సామె 17:3
h యెష 1:25; యిర్మీ 9:7
i యెష 48:9
j యెహె 20:9
k యెష 43:13; యెష 46:4
l యెష 44:6; ప్రక 1:8; ప్రక 22:13
m యోబు 38:4
n యెష 40:22; యెష 42:5

నేను పిలిచినప్పుడు, అవన్నీ కలిసి
నిలబడతాయి.
14 మీరంతా కలిసి ఒక్కచోటికి చేరి
వినండి.
ఆ దేవుళ్లలో* ఎవరు వీటిని
ప్రకటించారు?
యెహోవా అతన్ని ప్రేమించాడు.[a]
అతను బబులోను విషయంలో ఆయన
ఇష్టాన్ని నెరవేరుస్తాడు,[b]
అతని బాహువు కల్దీయుల మీదికి
వస్తుంది.[c]
15 నేనే స్వయంగా అలా చెప్పాను, నేనే
అతన్ని పిలిచాను.[d]
నేనే అతన్ని తీసుకొచ్చాను, అతను
చేసేది సఫలమౌతుంది.[e]
16 నా దగ్గరికి వచ్చి, ఇది విను.
మొదటి నుండి నేను రహస్యంగా
మాట్లాడలేదు.[f]
అది జరిగినప్పటి నుండి నేను అక్కడ
ఉన్నాను."
ఇప్పుడు సర్వోన్నత ప్రభువైన యెహోవా
నన్ను పంపించాడు, తన పవిత్రశక్తిని
కూడా నాకు ఇచ్చాడు.
17 నీ విమోచకుడూ, ఇశ్రాయేలు పవిత్ర
దేవుడూ అయిన యెహోవా[g] ఇలా
అంటున్నాడు:
"యెహోవా అనే నేనే నీ దేవుణ్ణి.
నీకు ప్రయోజనం కలిగేలా* నేనే నీకు
బోధిస్తున్నాను,[h]
నువ్వు నడవాల్సిన దారిలో నేనే నిన్ను
నడిపిస్తున్నాను.[i]
18 నువ్వు నా ఆజ్ఞల్ని శ్రద్ధగా వింటే ఎంత
బావుంటుంది![j]
అప్పుడు నీ శాంతి నదిలా,[k]
నీ నీతి సముద్ర తరంగాల్లా[l] ఉంటుంది.
19 నీ సంతానం* ఇసుకంత విస్తారంగా
తయారౌతుంది,
నీ వంశస్థులు ఇసుక రేణువులంతమంది
అవుతారు.[m]
వాళ్ల పేరు నా ముందు నుండి ఎన్నడూ
కొట్టివేయబడదు, తుడిచిపెట్టబడదు."
20 బబులోను నుండి బయటికి వెళ్లండి![a]
కల్దీయుల నుండి పారిపోండి!
సంతోషంతో కేకలు వేస్తూ దాన్ని
చాటించండి! ప్రకటించండి![b]
భూమి అంచుల వరకు దాన్ని తెలియ
జేయండి.[c]
ఇలా చెప్పండి: "యెహోవా తన సేవకు
డైన యాకోబును తిరిగి కొన్నాడు.[d]
21 ఆయన వాళ్లను ఎడారి ప్రాంతాల గుండా
నడిపించినప్పుడు వాళ్లకు దాహం
వేయలేదు.[e]
ఆయన వాళ్ల కోసం బండ నుండి నీళ్లు
ప్రవహించేలా చేశాడు;
ఆయన బండను చీల్చి నీళ్లు పెల్లుబికేలా
చేశాడు."[f]
22 "దుష్టులకు మనశ్శాంతి ఉండదు" అని
యెహోవా చెప్తున్నాడు.[g]

49 ద్వీపాల్లారా, నా మాట వినండి,
సుదూర దేశాల్లారా,[h]
శ్రద్ధగా ఆలకించండి,
నేను పుట్టకముందే* యెహోవా నన్ను
పిలిచాడు.[i]
నేను తల్లి గర్భంలో ఉన్నప్పటి నుండే
నా పేరును ప్రస్తావించాడు.
2 ఆయన నా నోటిని పదునైన ఖడ్గంలా
చేశాడు;
తన చేతి నీడలో నన్ను దాచివుంచాడు.[j]
ఆయన నన్ను మెరుగుపెట్టిన బాణంలా
చేశాడు;
తన అంబులపొదిలో నన్ను
దాచాడు.
3 ఆయన నాతో, "ఇశ్రాయేలూ, నువ్వు
నా సేవకుడివి,[k]
నీ ద్వారా నేను నా వైభవాన్ని కనబ
రుస్తాను"[l] అన్నాడు.
4 కానీ నేనిలా అన్నాను: "నేను వృథాగా
ప్రయాసపడ్డాను.

48:14 *అక్ష., "వాళ్లలో." 48:17 *లేదా "నీ మంచి కోసమే." 48:19 *అక్ష., "విత్తనం."

49:1 *అక్ష., "గర్భంలో ఉన్నప్పుడే."

**48వ అధ్యా.**
a యెష 45:1
b యెష 44:28
c యెష 13:19 యిర్మీ 50:13
d యెష 41:2
e యెష 45:5
f యెష 45:19
g యెష 44:6 యెష 54:5
h 1రా 8:36 కీర్త 25:8 యెష 54:13 మీకా 4:2
i కీర్త 32:8 యెష 30:20, 21 యెష 49:10
j ద్వితీ 5:29 కీర్త 81:13, 14
k కీర్త 119:165 యెష 32:18 యెష 66:12
l ఆమో 5:23, 24
m ఆది 22:15, 17 యిర్మీ 33:22 హోషే 1:10

**2వ వరుస**
a యిర్మీ 50:8 ప్రక 18:4
b యెష 49:13
c యిర్మీ 50:2
d యిర్మీ 31:10, 11
e నిర్గ 15:24, 25 ద్వితీ 8:14, 15 యెష 43:19
f సం 20:11
g యెష 57:20, 21

**49వ అధ్యా.**
h యెష 55:4
i యెష 44:2 యెష 46:3
j యెష 51:16
k యెష 43:10
l యెష 44:23

బూటకమైన దాని కోసం నా బలాన్ని
వ్యర్థంగా ఉపయోగించాను.
అయితే ఖచ్చితంగా యెహోవా నాకు
న్యాయం తీరుస్తాడు,
నా దేవుడే నాకు జీతాన్ని* ఇస్తాడు."[a]
5 నేను తల్లి గర్భంలో ఉన్నప్పటి నుండే
నన్ను తన సేవకునిగా
నిర్మించిన యెహోవా
ఇశ్రాయేలు తన దగ్గరికి చేర్చబడేలా
యాకోబును తన దగ్గరికి తిరిగి
తీసుకురమ్మని ఇప్పుడు నాకు
చెప్పాడు.[b]
నేను యెహోవా దృష్టిలో మహిమపర్చ
బడతాను,
నా దేవుడే నా బలం అవుతాడు.
6 ఆయనిలా అన్నాడు: "యాకోబు
గోత్రాల్ని ఉద్ధరించి,
ఇశ్రాయేలులో కాపాడబడిన వాళ్లను
తిరిగి తీసుకొచ్చేలా
నేను నిన్ను నా సేవకునిగా మాత్రమే
నియమించలేదు.
నా రక్షణ భూమి అంచుల వరకు
చేరుకునేలా[c]
దేశాలకు వెలుగుగా కూడా నిన్ను
ఇచ్చాను."[d]
7 తృణీకరించబడిన,[e] దేశం అసహ్యించు
కున్న, పరిపాలకులకు సేవకునిగా ఉన్న
వానితో ఇశ్రాయేలు విమోచకుడూ అతని పవిత్ర
దేవుడూ అయిన యెహోవా ఇలా అంటున్నాడు:
"నిన్ను ఎంచుకున్న[f] నమ్మకమైన
దేవుడూ,[g]
ఇశ్రాయేలు పవిత్ర దేవుడూ అయిన
యెహోవాను బట్టి,
రాజులు చూసి, లేచి నిలబడతారు,
అధిపతులు వంగి నమస్కారం చేస్తారు."
8 యెహోవా ఇలా అంటున్నాడు:
"అనుకూల సమయంలో* నేను నీకు
జవాబిచ్చాను,[h]

**49వ అధ్యా.**
a యెష 40:10
b యెష 56:8
c కీర్త 98:2
యెష 11:10
యెష 52:10
అపొ 13:47
d యెష 42:6
మత్త 12:18
లూకా 2:30, 32
e యెష 53:3
f యెష 42:1
g ద్వితీ 7:9
h కీర్త 69:13

**2వ వరుస**
a లూకా 1:69
లూకా 22:43
2కొ 6:2
హెబ్రీ 5:7
b యెష 54:3
c యెష 42:6, 7
d కీర్త 102:19, 20
e కీర్త 112:4
యెష 9:2
లూకా 1:68, 79
f యెష 55:1
యెష 65:13
g యెష 32:2
h యోహా 34:23
i యిర్మీ 31:9
ప్రక 7:16, 17
j కీర్త 107:6, 7
యెష 11:16
యెష 40:3, 4
k ద్వితీ 30:4
l యెష 43:5, 6
m యెష 42:10
n యెష 55:12
o యెష 12:1
యెష 40:1
యెష 66:13

రక్షణ రోజున నేను నీకు సహాయం
చేశాను;[a]
నిన్ను ప్రజలకు ఒక ఒప్పందంగా
ఇవ్వడానికి,
దేశాన్ని తిరిగి నివాసయోగ్యంగా
మార్చడానికి,
నిర్మానుష్యమైన తమ స్వాస్థ్యాలను వాళ్లు
తిరిగి పొందేలా చేయడానికి[b]
నేను నిన్ను కాపాడుతూ వచ్చాను.[c]
9 నువ్వు, 'బయటికి రండి!' అని
ఖైదీలతో,[d]
'బయటికి వచ్చి కనబడండి!' అని
చీకట్లో ఉన్నవాళ్లతో[e] చెప్పడానికి అలా
కాపాడుతూ వచ్చాను.
వాళ్లు దారుల వెంబడి భోజనం చేస్తారు,
పాతబడిన దారులన్నిట్లో* వాళ్ల పచ్చిక
బయళ్లు ఉంటాయి.
10 వాళ్లు ఆకలిదప్పులతో అలమటించరు,[f]
మండుటెండ వాళ్లను బాధించదు, వాళ్లకు
వడదెబ్బ తగలదు.[g]
ఎందుకంటే, వాళ్లమీద కరుణ చూపించే
దేవుడు వాళ్లను నడిపిస్తాడు,[h]
నీటి ఊటల దగ్గర వాళ్లను
నడిపిస్తాడు.[i]
11 నేను నా పర్వతాలన్నిటినీ దారిగా
మారుస్తాను,
నా రహదారులు ఎత్తు చేయబడతాయి.[j]
12 చూడండి! వీళ్లు చాలా దూరం నుండి
వస్తున్నారు,[k]
ఇదిగో! వీళ్లు ఉత్తరం నుండి, పడమర
నుండి వస్తున్నారు,
వీళ్లు సీనీము దేశం నుండి వస్తున్నారు."[l]
13 ఆకాశమా, సంతోషంతో కేకలు వేయి;
భూమీ, ఆనందించు.[m]
పర్వతాలు ఆనందంతో కేకలు వేస్తూ
ఉల్లసించాలి.[n]
ఎందుకంటే యెహోవా తన ప్రజల్ని
ఓదార్చాడు,[o]

49:4 *లేదా "ప్రతిఫలాన్ని." 49:8 *లేదా "నేను అనుగ్రహం చూపించే సమయంలో."

49:9 *లేదా "చెట్లులేని కొండలన్నిట్లో" అయ్యుంటుంది.

బాధల్లో ఉన్న తన సొంత ప్రజల మీద
ఆయన కరుణ చూపిస్తాడు.[a]
14 కానీ సీయోను మాత్రం, "యెహోవా
నన్ను విడిచిపెట్టేశాడు,[b]
యెహోవా నన్ను మర్చిపోయాడు"[c]
అని అంటూ ఉంది.
15 స్త్రీ, పాలుతాగే తన చంటిబిడ్డను
మర్చిపోతుందా?
తన కడుపున పుట్టిన బిడ్డ మీద కనికరం
చూపించకుండా ఉంటుందా?
వాళ్లయినా మర్చిపోతారేమో కానీ నేను
మాత్రం నిన్ను ఎన్నడూ మర్చిపోను.[d]
16 ఇదిగో! నేను నా అరచేతుల మీద నిన్ను
చెక్కాను.
నీ ప్రాకారాలు ఎప్పుడూ నా ముందు
ఉన్నాయి.
17 నీ కుమారులు త్వరత్వరగా
తిరిగొస్తున్నారు.
నిన్ను పడగొట్టి, నాశనం చేసినవాళ్లు
నీ దగ్గర నుండి వెళ్లిపోతారు.
18 నీ తల ఎత్తి చుట్టూ చూడు.
వాళ్లంతా ఒక్కచోటికి చేరుతున్నారు.[e]
వాళ్లు నీ దగ్గరికి వస్తున్నారు.
యెహోవా ఇలా అంటున్నాడు:
"నా జీవం తోడు,
ఆభరణాల్ని ధరించుకున్నట్టు నువ్వు
వాళ్లందర్నీ ధరించుకుంటావు,
పెళ్లికూతురిలా వాళ్లందర్నీ ఒడ్డాణంగా
పెట్టుకుంటావు.
19 నీ స్థలాలు నాశనం చేయబడి నిర్మా
నుష్యంగా తయారైనా, నీ దేశం
శిథిలాలుగా మారినా,[f]
ఇప్పుడది దాని నివాసులకు చాలా
ఇరుకుగా తయారౌతుంది,[g]
నిన్ను మింగేసినవాళ్లు[h] చాలా దూరంలో
ఉంటారు.[i]
20 నీకు పుత్రశోకం కలిగిన తర్వాత
పుట్టిన కుమారులు నీకు వినిపించేలా
ఈ మాటలు అంటారు,
'ఈ చోటు మాకు చాలా ఇరుకుగా ఉంది.
మేము ఇక్కడ నివసించడానికి స్థలం
ఏర్పాటు చేయి.'[a]
21 నువ్వు నీ హృదయంలో ఇలా
అనుకుంటావు,
'నేను పుత్రశోకం కలిగిన స్త్రీని,
గొడ్రాలిని,
బందీగా చెరలోకి వెళ్లినదాన్ని,
నాకు ఇవ్వబడిన వీళ్లు ఎవరి పిల్లలు?
వీళ్ల తండ్రి ఎవరు?
వీళ్లను పెంచింది ఎవరు?[b]
ఇదిగో! నేను ఒంటరిగా వదిలేయ
బడినదాన్ని,[c]
మరి వీళ్లు ఎక్కడి నుండి వచ్చారు?'"[d]
22 సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు:
"ఇదిగో! దేశాలు చూసేలా నా చెయ్యి
ఎత్తుతాను,
జనాలకు కనిపించేలా నా ధ్వజాన్ని*
నిలబెడతాను.[e]
వాళ్లు తమ బాహువుల# మీద
నీ కుమారుల్ని,
తమ భుజాల మీద నీ కూతుళ్లను మోసు
కొని వస్తారు.[f]
23 రాజులు నీ సంరక్షకులుగా ఉంటారు,[g]
వాళ్ల రాణులు నీకు దాదీలు
అవుతారు.
వాళ్లు తమ తలలు నేలకు వంచి నీకు
నమస్కారం చేస్తారు,[h]
నీ పాదాల ధూళిని నాకుతారు,[i]
అప్పుడు నేను యెహోవానని నువ్వు
తెలుసుకుంటావు;
నా మీద ఆశపెట్టుకునేవాళ్లు సిగ్గుపర్చ
బడరు."[j]
24 బలవంతుని చేతిలో నుండి చెరపట్టబడిన
వాళ్లను విడిపించడం సాధ్యమేనా?
నిరంకుశ పాలకుని కింద ఉన్న
బందీలను తప్పించడం సాధ్యమేనా?

49:22 *లేదా "ధ్వజస్తంభాన్ని." #లేదా "గుండెల."

**49వ అధ్యా.**
a యెష 44:23, యెష 61:3, యిర్మీ 31:13
b యెష 54:7
c విలా 5:20
d యెష 44:21, యిర్మీ 31:20
e యెష 43:5, 6, యెష 60:4
f యెష 51:3
g యిర్మీ 30:18, 19
h యిర్మీ 51:34
i యిర్మీ 30:16

**2వ వరుస**
a యెష 54:1, 2
b యెష 43:5, యిర్మీ 31:17
c విలా 1:1
d యెష 62:4
e ఎజ్రా 1:3, యెష 11:10, 12, యెష 62:10
f యెష 60:4, యెష 66:20
g యెష 60:10, 16
h యెష 60:14
i మీకా 7:16, 17
j యెష 25:9

25 అయితే యెహోవా ఇలా అంటున్నాడు:
“బలవంతుని చేతిలో ఉన్న బందీలు
కూడా విడిపించబడతారు.[a]
నిరంకుశ పాలకుడు చెరపట్టినవాళ్లు
తప్పించబడతారు.[b]
నిన్ను ఎదిరించేవాళ్లను నేను
ఎదిరిస్తాను,[c]
నీ సొంత కుమారుల్ని నేను
కాపాడతాను.
26 నిన్ను బాధపెట్టినవాళ్లను తమ సొంత
శరీర మాంసం తినేలా చేస్తాను,
తియ్యని ద్రాక్షారసంతో మత్తిల్లినట్టు,
వాళ్లు తమ సొంత రక్తంతో
మత్తిల్లుతారు.
నీ రక్షకుడూ,[d] నీ విమోచకుడూ,[e]
యాకోబు శక్తిమంతుడూ[f] అయిన
యెహోవాను నేనే అని ప్రజలందరూ
తెలుసుకోవాలి.”[g]

50 యెహోవా ఇలా అంటున్నాడు:
“నేను పంపించేసిన మీ అమ్మ
విడాకుల పత్రం[h] ఏది?
నా అప్పుల వాళ్లలో ఎవరికి నేను
మిమ్మల్ని అమ్మేశాను?
ఇదిగో! మీ సొంత తప్పుల్ని బట్టే[i] మీరు
అమ్మేయబడ్డారు,
మీ అపరాధాల వల్లే మీ అమ్మ పంపించే
యబడింది.[j]
2 మరైతే, నేను వచ్చినప్పుడు ఇక్కడ
ఎందుకు ఎవరూ లేరు?
నేను పిలిచినప్పుడు ఎందుకు ఎవరూ
పలకలేదు?[k]
నా చెయ్యి విడిపించలేనంత చిన్నదా?
కాపాడే శక్తి నాకు లేదా?[l]
ఇదిగో! నేను గద్దిస్తే సముద్రం
ఎండిపోతుంది;[m]
నేను నదుల్ని ఎడారిగా చేస్తాను.[n]
దాహం వల్ల వాటి చేపలు చచ్చిపోతాయి,
నీళ్లు లేనందువల్ల అవి కుళ్లిపోతాయి.
3 నేను చీకటిని ఆకాశానికి వస్త్రంగా
చేస్తాను,[o]

**49వ అధ్యా.**
a యిర్మీ 29:14 యిర్మీ 46:27 హోషే 6:11 యోవే 3:1
b యెష 52:2 యిర్మీ 29:10 యిర్మీ 50:34 జెక 9:11
c యెష 54:17
d 1తి 1:1
e యెష 41:14 యెష 48:20
f యెష 60:16
g యెహె 39:28

**50వ అధ్యా.**
h ద్వితీ 24:1
i 2రా 17:16, 17
j యెష 59:2 యిర్మీ 3:1
k యిర్మీ 35:15
l యెష 40:28 యెష 59:1
m నిర్గ 14:21, 29 కీర్త 106:9 యెష 51:10
n కీర్త 107:33 కీర్త 114:1, 3 యెష 42:15 నహూ 1:4
o నిర్గ 10:21

**2వ వరుస**
a యోహా 7:15, 46
b నిర్గ 4:11 యిర్మీ 1:9
c మత్త 13:54
d కీర్త 40:6-8
e మత్త 26:39 ఫిలి 2:8
f మత్త 26:67 మార్కు 14:65 లూకా 22:63 యోహా 18:22
g యెష 49:8
h యెహె 3:8, 9
i రోమా 8:33

గోనెపట్టను దానికి బట్టలుగా
చేస్తాను.”
4 అలసిపోయిన వ్యక్తికి సరైన మాటలతో*
ఎలా జవాబివ్వాలో# నాకు తెలిసేలా[a]
సర్వోన్నత ప్రభువైన యెహోవా,
శిష్యునికి ఉండేలాంటి△ నోటిని⊠ నాకు
ఇచ్చాడు.[b]
ప్రతీ ఉదయం ఆయన నన్ను లేపుతాడు;
శిష్యునిలా నేర్చుకోవడానికి ఆయన
నా చెవిని మేల్కొల్పుతాడు.[c]
5 సర్వోన్నత ప్రభువైన యెహోవా నా
చెవిని తెరిచాడు,
నేను తిరుగుబాటు చేయలేదు,[d]
వ్యతిరేక దిశలో వెళ్లలేదు.[e]
6 నన్ను కొట్టేవాళ్లకు నా వీపును,
నా గడ్డం మీది వెంట్రుకలు పీకేసేవాళ్లకు
నా చెంపల్ని అప్పగించాను.
నన్ను అవమానిస్తున్నప్పుడు, నామీద
ఉమ్మేస్తున్నప్పుడు నా ముఖాన్ని
దాచుకోలేదు.[f]
7 అయితే సర్వోన్నత ప్రభువైన యెహోవా
నాకు సహాయం చేస్తాడు.[g]
అందుకే నేను అవమానించబడినట్టు
భావించను.
అందువల్లే నేను నా ముఖాన్ని చెకుముకి
రాయిలా చేసుకున్నాను,[h]
నేను సిగ్గుపర్చబడనని నాకు తెలుసు.
8 నన్ను నీతిమంతుడిగా ప్రకటించే దేవుడు
దగ్గరగా ఉన్నాడు.
ఎవరు నా మీద నేరం మోపగలరు?*[i]
రండి, మనం ముఖాముఖిగా
తలపడదాం.
నా మీద వ్యాజ్యం ఉన్నది ఎవరికి?
అతన్ని నా దగ్గరికి రమ్మనండి.
9 ఇదిగో! సర్వోన్నత ప్రభువైన యెహోవా
నాకు సహాయం చేస్తాడు.

**50:4** *అక్ష., “ఒక మాటతో.” #లేదా “బలపర్చాలో” అయ్యుంటుంది. △లేదా “చక్కగా శిక్షణ పొందిన.” ⊠అక్ష., “నాలుకను.” **50:8** *లేదా “నాతో పోరాడగలరు?”

నేను దోషినని తీర్పు తీర్చేది ఎవరు?
ఇదిగో! వాళ్లంతా వస్త్రంలా పాతబడి
పోతారు.
చిమ్మెట వాళ్లను తినేస్తుంది.
10 మీలో యెహోవాకు భయపడేది ఎవరు?
ఆయన సేవకుడి స్వరాన్ని వినేది
ఎవరు?[a]
ఏమాత్రం వెలుగు లేకుండా కటిక చీకట్లో
నడిచింది ఎవరు?
అతను యెహోవా పేరు మీద నమ్మకం
పెట్టుకోవాలి, తన దేవుని మీద
ఆధారపడాలి.*
11 "నిప్పు అంటిస్తున్న మీరంతా,
మంటల్ని రేపుతున్న మీరంతా చూడండి!
మీరు మీ నిప్పు వెలుగులో,
మీరు రాజేసిన మంటల మధ్య నడవండి.
నేను మీకు విధించే శిక్ష ఇదే:
మీరు విపరీతమైన నొప్పితో
పడుకుంటారు.

51 "నీతిని వెంటాడుతున్న ప్రజలారా,
యెహోవాను వెతుకుతున్న
ప్రజలారా, నేను చెప్పేది వినండి.
మీరు ఏ బండ నుండి చెక్కబడ్డారో
ఆ బండ వైపు,
ఏ గని నుండి తవ్వి తీయబడ్డారో
ఆ గని వైపు చూడండి.
2 మీ తండ్రైన అబ్రాహాము వైపు,
పురిటినొప్పులతో మిమ్మల్ని కన్న శారా[b]
వైపు చూడండి.
నేను అతన్ని పిలిచినప్పుడు అతను
ఒక్కడే,[c]
నేనే అతన్ని దీవించి, అతను చాలామంది
అయ్యేలా చేశాను.[d]
3 ఎందుకంటే, యెహోవా సీయోనుకు
ఊరటనిస్తాడు.[e]
దాని శిథిలాలన్నిటికీ ఆయన ఊరట
దయచేస్తాడు,[f]
ఆయన దాని ఎడారిని ఏదెనులా,[g]
దాని ఎడారి మైదానాన్ని యెహోవా
తోటలా చేస్తాడు.[a]
ఉల్లాసం, సంతోషం దానిలో
ఉంటాయి,
కృతజ్ఞతా స్తుతులు, శ్రావ్యమైన గీతాలు
అందులో వినిపిస్తాయి.[b]
4 నా ప్రజలారా, నేను చెప్పేది శ్రద్ధగా
వినండి,
నా జనమా,[c] చెవిపెట్టి వినండి.
ఎందుకంటే నా దగ్గర నుండి ఒక చట్టం
బయల్దేరుతుంది,[d]
నా న్యాయాన్ని జనాలకు వెలుగుగా
స్థాపిస్తాను.[e]
5 నా నీతి సమీపిస్తోంది.[f]
నా రక్షణ బయల్దేరుతుంది,[g]
నా బాహువులు జనాలకు తీర్పు
తీరుస్తాయి.[h]
ద్వీపాలు నా మీద ఆశపెట్టుకుంటాయి,[i]
నా బాహువు* కోసం అవి వేచి
ఉంటాయి.
6 ఆకాశం వైపు మీ తలలు ఎత్తి
చూడండి,
కిందున్న భూమిని చూడండి.
ఎందుకంటే ఆకాశం ముక్కలైపోయి
పొగలా చెదిరిపోతుంది;
భూమి వస్త్రంలా పాతబడుతుంది,
దానిలో నివసించేవాళ్లు దోమల్లా
చనిపోతారు.
కానీ నా రక్షణ ఎప్పటికీ ఉంటుంది,[j]
నా నీతికి అంతం అనేదే ఉండదు.*[k]
7 నీతి తెలిసిన ప్రజలారా,
హృదయంలో నా ధర్మశాస్త్రం* ఉన్న
ప్రజలారా,[l] నేను చెప్పేది వినండి.
నశించిపోయే మనుషుల బెదిరింపులకు
భయపడకండి,
వాళ్ల దూషణలకు హడలిపోకండి.
8 ఎందుకంటే వస్త్రాన్ని తినేసినట్టు చిమ్మెట
వాళ్లను తినేస్తుంది,

50:10 *లేదా "ఆనుకోవాలి."

51:5 *లేదా "శక్తి." 51:6 *లేదా "చెదిరిపోదు."
51:7 *లేదా "ఉపదేశం."

50వ అధ్యా.
a యెష 42:1
యెష 53:11

51వ అధ్యా.
b ఆది 21:2
c ఆది 12:1
ఆది 15:2
d 1రా 4:20
e కీర్త 102:13
యెష 66:13
యిర్మీ 31:12
f యెష 44:26
యెష 61:4
g ఆది 2:8

2వ వరుస
a యెష 35:1
యెష 41:18
b యిర్మీ 33:10, 11
c నిర్గ 19:6
ద్వితీ 7:6
d యెష 2:3
మీకా 4:2
e సామె 6:23
f యెష 46:13
g యెష 12:2
యెష 56:1
h 1స 2:10
యెష 2:4
i యెష 60:9
j యెష 45:17
k కీర్త 102:25-27
మత్త 24:35
l యిర్మీ 31:33

బట్టల చిమ్మెట* ఉన్నిని మింగేసినట్టు
వాళ్లను మింగేస్తుంది.[a]
కానీ నా నీతి ఎప్పటికీ ఉంటుంది,
నా రక్షణ తరతరాలపాటు ఉంటుంది."[b]
9 యెహోవా బాహువా,[c]
లే! లేచి బలాన్ని వస్త్రంలా తొడుక్కో!
ఒకప్పటి రోజుల్లో, ముందటి తరాల్లో
లేచినట్టు లే.
రాహాబును*[d] ముక్కలుముక్కలు
చేసింది,
భారీ సముద్రప్రాణిని చీల్చేసింది
నువ్వు కాదా?[e]
10 సముద్రాన్ని, అగాధ జలాల్ని ఎండిపోజే
సింది,[f]
తిరిగి కొనబడినవాళ్లు దాటివెళ్లేలా
సముద్ర గర్భంలో దారిని ఏర్పాటు
చేసింది[g] నువ్వు కాదా?
11 విడిపించబడిన యెహోవా ప్రజలు
తిరిగొస్తారు.[h]
వాళ్లు సంతోషంతో కేకలు వేస్తూ
సీయోనుకు వస్తారు,[i]
వాళ్ల తలల మీద శాశ్వత ఆనందం
అనే కిరీటం ఉంటుంది.[j]
ఉల్లాసం, సంతోషం వాళ్ల
సొంతమౌతాయి,
వేదన, నిట్టూర్పు ఎగిరిపోతాయి.[k]
12 "స్వయంగా నేనే నిన్ను ఓదారుస్తాను.[l]
చనిపోయి నశించిపోయే మనిషికి,
పచ్చగడ్డిలా వాడిపోయే మనిషికి నువ్వెం
దుకు భయపడాలి?[m]
13 నిన్ను తయారుచేసిన యెహోవాను,[n]
ఆకాశాన్ని విస్తరింపజేసి,[o] భూమికి
పునాది వేసిన దేవుణ్ణి నువ్వెందుకు
మర్చిపోతున్నావు?
అణచివేసే* వ్యక్తి కోపాన్ని బట్టి
నువ్వు రోజంతా అదేపనిగా భయపడు
తున్నావు,
అతనేదో నిన్ను నాశనం చేసే స్థానంలో
ఉన్నట్టు బెదిరిపోతున్నావు.
అణచివేసే వ్యక్తి కోపం ఇప్పుడు ఏమైంది?
14 సంకెళ్ల వల్ల వంగిపోయిన వాళ్లు త్వర
లోనే విడుదల చేయబడతారు;[a]
వాళ్లు చనిపోరు, గోతిలోకి వెళ్లరు,
వాళ్లకు ఆహారం ఉండకుండా పోదు.
15 అయితే నేను నీ దేవుడైన యెహోవాను,
నేను సముద్రంలో అలజడి రేపి, దాని
అలలు ఎగసిపడేలా చేస్తాను,[b]
సైన్యాలకు అధిపతైన యెహోవా
నా పేరు.[c]
16 ఆకాశాన్ని దాని స్థానంలో పెట్టడానికి,
భూమికి పునాది వేయడానికి,[d]
సీయోనుతో, 'నువ్వు నా జనం'[e] అని
చెప్పడానికి
నేను నా మాటల్ని నీ నోట ఉంచుతాను,
నా చేతి నీడతో నిన్ను కప్పుతాను.[f]
17 యెహోవా చేతిలోని ఉగ్రతపాత్రలో
ఉన్నదాన్ని తాగిన
యెరూషలేమా, లే! లేచి నిలబడు.[g]
నువ్వు ఆ గిన్నెలో ఉన్నదంతా తాగావు;
తూలేలా చేసే గిన్నెలోది నువ్వు పూర్తిగా
తాగేశావు.[h]
18 ఆమె కన్న కుమారులందరిలో ఆమెకు
దారి చూపించేవాళ్లు ఒక్కరూ లేరు,
ఆమె పెంచిన కుమారులందరిలో ఒక్కరు
కూడా ఆమె చేతిని పట్టుకోలేదు.
19 నాశనం-వినాశనం, ఆకలి-ఖడ్గం!
ఈ రెండూ నీ మీదికి వచ్చాయి.[i]
ఎవరు నీ మీద సానుభూతి చూపిస్తారు?
ఎవరు నిన్ను ఓదారుస్తారు?[j]
20 నీ కుమారులు స్పృహ తప్పి పడి
పోయారు.[k]
వలలో చిక్కుకున్న అడవి గొర్రెల్లా
వాళ్లు ప్రతీ వీధి మూల దగ్గర పడి
ఉన్నారు.
యెహోవా ఉగ్రత, నీ దేవుని గద్దింపు
వాళ్ల మీద పూర్తిగా విరుచుకు
పడ్డాయి."

---

51:8 *లేదా "ఆ పురుగు" అయ్యుంటుంది. 51:9 *పదకోశం చూడండి. 51:13 *లేదా "చుట్టు ముట్టే."

**51వ అధ్యా.**

a యెష 50:9
b యెష 45:17; లూకా 1:50
c లూకా 1:51
d కీర్త 87:4; కీర్త 89:10; యెష 30:7
e నిర్గ 15:4; నెహె 9:10, 11; కీర్త 106:22; యెహె 29:3
f నిర్గ 14:21, 22
g కీర్త 106:9
h యిర్మీ 31:11; జెక 10:10
i యెష 35:10
j యెష 61:7
k యెష 25:8; యెష 65:18, 19
l యెష 49:13; యెష 66:13
m కీర్త 118:6; దాని 3:16, 17; మత్త 10:28
n యెష 44:2
o యెష 40:22

**2వ వరుస**

a ఎజ్రా 1:2, 3; యెష 48:20; యెష 52:2
b యిర్మీ 31:35, 36; యోనా 1:4
c యెష 47:4
d యెష 65:17; యెష 66:8, 22
e యెష 60:14; యిర్మీ 31:33; జెక 8:8
f ద్వితీ 33:27; కీర్త 91:1
g యెష 52:1; యెష 60:1
h యిర్మీ 25:15
i యెహె 14:21
j విలా 1:17
k విలా 2:11

21 కాబట్టి కష్టాల్లో ఉన్న ఓ స్త్రీ, దయచేసి
ఈ మాట విను,
నువ్వు మత్తుగా ఉన్నావు, కానీ ద్రాక్షా
రసం వల్ల కాదు.
22 నీ ప్రభువూ, తన ప్రజల్ని రక్షించే
నీ దేవుడూ అయిన యెహోవా
ఇలా అంటున్నాడు:
"ఇదిగో! తూలేలా చేసే గిన్నెను,[a]
అంటే ఆ పాత్రను, నా ఉగ్రతపాత్రను
నేను నీ చేతిలో నుండి తీసేసు
కుంటాను.
దానిలో ఉన్నది నువ్వు మళ్లీ ఎప్పుడూ
తాగవు.[b]
23 నిన్ను హింసలు పెట్టినవాళ్ల చేతిలో నేను
దాన్ని పెడతాను,[c]
వాళ్లు నీతో, 'మేము నీ మీద నడిచి
వెళ్లేలా నేలకు వంగు!' అన్నారు.
కాబట్టి నువ్వు నీ వీపును నేలగా చేశావు,
వాళ్లు నడిచివెళ్లడానికి దాన్నొక వీధిలా
చేశావు."

52 సీయోనూ! లే![d] లేచి, బలాన్ని[e]
వస్త్రంలా తొడుక్కో!
పవిత్ర నగరమైన యెరూషలేమా,
నీ అందమైన వస్త్రాలు వేసుకో![f]
ఎందుకంటే, ఇక మీదట సున్నతిలేని
వాళ్లెవ్వరూ, అపవిత్రులెవ్వరూ నీలో
ప్రవేశించరు.[g]
2 యెరూషలేమా, నీ మీదున్న దుమ్ము
దులిపేసుకొని, లేచి పైన కూర్చో.
బందీగా ఉన్న సీయోను కూతురా,
నీ మెడకు ఉన్న కట్లు విప్పేసుకో.[h]
3 ఎందుకంటే యెహోవా ఇలా
అంటున్నాడు:
"నువ్వు డబ్బులకు కాకుండా ఊరికే
అమ్మబడ్డావు,[i]
డబ్బులు చెల్లించకుండానే నువ్వు తిరిగి
కొనబడతావు."[j]
4 సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు:
"మొదట్లో నా ప్రజలు పరదేశులుగా
నివసించడానికి ఐగుప్తుకు వెళ్లారు;[k]
తర్వాత అష్షూరు ఏ కారణం లేకుండానే
వాళ్లను అణచివేసింది."
5 "అలాంటప్పుడు నేనిక్కడ ఏంచేయాలి?"
అని యెహోవా అంటున్నాడు.
"ఎందుకంటే, నా ప్రజల్ని ఊరికే తీసుకెళ్లి
పోయారు.
వాళ్లమీద ఏలేవాళ్లు విజయగర్వంతో
కేకలు వేస్తూ ఉన్నారు"[a] అని
యెహోవా అంటున్నాడు.
"వాళ్లు రోజంతా అదేపనిగా నా పేరును
అవమానిస్తున్నారు.[b]
6 అందుకే నా ప్రజలు నా పేరు తెలుసు
కుంటారు;[c]
మాట్లాడుతున్నది నేనే అని ఆ రోజు
వాళ్లు తెలుసుకుంటారు.
ఇదిగో, అది నేనే!"
7 మంచివార్తను తెస్తూ,
శాంతిని ప్రకటిస్తూ,[d]
మేలైన విషయాల గురించిన మంచి
వార్తను తెస్తూ,
రక్షణను చాటిస్తూ,
"నీ దేవుడు రాజయ్యాడు!"[e] అని
సీయోనుతో చెప్పేవాళ్ల పాదాలు
పర్వతాల మీద ఎంత అందంగా
ఉన్నాయి![f]
8 విను! నీ కావలివాళ్లు గొంతెత్తి
అరుస్తున్నారు.
వాళ్లంతా ఏకస్వరంతో సంతోషంగా కేకలు
వేస్తున్నారు,
ఎందుకంటే యెహోవా సీయోనును
తిరిగి సమకూర్చినప్పుడు వాళ్లు దాన్ని
స్పష్టంగా* చూస్తారు.
9 యెరూషలేము శిథిలాల్లారా,[g]
సంతోషించండి, ఆనందంగా
ముక్తకంఠంతో కేకలు వేయండి,
ఎందుకంటే యెహోవా తన ప్రజల్ని
ఓదార్చాడు;[h] ఆయన యెరూషలే
మును తిరిగి కొన్నాడు.[i]

52:8 *లేదా "కళ్లారా."

**51వ అధ్యా.**
a యెష 51:17
b యెష 54:9
యెష 62:8
c యెష 49:25

**52వ అధ్యా.**
d యెష 51:17
e హగ్గ 2:4
f యెష 61:3
g యెష 35:8
యెష 60:21
ప్రక 21:27
h యెష 51:14
యెష 61:1
i యెష 50:1
j యెష 45:13
k ఆది 46:5-7

**2వ వరుస**
a కీర్త 137:3
యిర్మీ 50:17
b కీర్త 74:10
రోమా 2:24
c యోహా 20:44
d లూకా 2:14
అపొ 10:36
ఎఫె 2:17
e కీర్త 93:1
యెష 33:22
మీకా 4:7
మత్త 24:14
ప్రక 11:15, 17
f యెష 40:9
నహూ 1:15
అపొ 8:4
రోమా 10:15
ఎఫె 6:14, 15
g యెష 61:4
h యెష 66:13
i యెష 44:23

10 దేశాలన్నిటి కళ్లముందు యెహోవా
తన పవిత్రమైన బాహువును వెల్లడి
చేశాడు;[a]
భూమి కొనల్లో ఉన్నవాళ్లంతా మన
దేవుని రక్షణకార్యాల్ని* చూస్తారు.[b]
11 వెళ్లండి, వెళ్లండి, అక్కడి నుండి
వెళ్లిపోండి,[c] అపవిత్రమైన దేన్నీ ముట్టు
కోకండి![d]
యెహోవా మందిర పాత్రల్ని మోస్తున్న
వాళ్లారా,[e]
దాని మధ్య నుండి వెళ్లిపోండి,[f] మిమ్మల్ని
మీరు పవిత్రంగా ఉంచుకోండి.
12 మీరు కంగారుకంగారుగా బయల్దేరరు,
పారిపోవాల్సిన అవసరం కూడా
మీకు రాదు,
ఎందుకంటే యెహోవాయే మీ ముందు
నడుస్తాడు,
ఇశ్రాయేలు దేవుడే మీ వెనక కాపలాగా
ఉంటాడు.
13 ఇదిగో! నా సేవకుడు[g] లోతైన అవగాహ
నతో పనిచేస్తాడు.
ఆయన చాలా పైకి ఎత్తబడతాడు,
ఆయన ఉన్నతపర్చబడతాడు, గొప్పగా
హెచ్చించబడతాడు.[h]
14 ఆయన ఆకారం ఏ మనిషి ఆకారం కన్నా
వికృతంగా,
ఆయన రూపం ఏ మనిషి రూపం కన్నా
వికారంగా మారడం చూసి
ఎలాగైతే చాలామంది ఆశ్చర్యంతో
ఆయన్ని చూస్తూ ఉండిపోయారో,
15 అలాగే ఆయన చాలా దేశాల్ని నిర్ఘాంత
పోయేలా చేస్తాడు.
రాజులు ఆయన ముందు నోరు మూసు
కుంటారు;*[i]
ఎందుకంటే, వాళ్లు తమకు చెప్పబడని
వాటిని చూస్తారు,
తాము వినని వాటి గురించి ఆలో
చిస్తారు.[j]

52:10 *లేదా "విజయాన్ని." 52:15 *లేదా "మౌనంగా ఉండిపోతారు."

53 మేము మాట్లాడిన* దానిమీద
ఎవరు విశ్వాసం ఉంచారు?[a]
యెహోవా బాహువు ఎవరికి వెల్లడైంది?[b]
2 చిగురులా,[c] ఎండిన దేశంలో వేరులా
ఆయన అతని* ముందు పైకివస్తాడు.
ఆయనకు చూడచక్కని రూపం గానీ,
వైభవం గానీ లేవు;[d]
ఆయన్ని చూసినప్పుడు, ఆయన రూపం
మనల్ని ఆకట్టుకోదు.#
3 ప్రజలు ఆయన్ని చీదరించుకున్నారు,
దూరం పెట్టారు,[e]
నొప్పులు, రోగాలు అంటే ఏంటో ఆయ
నకు బాగా తెలుసు.
ఆయన ముఖం మనకు దాచబడినట్టే
ఉంది.*
ప్రజలు ఆయన్ని నీచంగా చూశారు,
మనం ఆయన్ని లెక్కచేయలేదు.[f]
4 నిజంగా, ఆయన మన రోగాల్ని
మోశాడు,[g]
మన నొప్పుల్ని భరించాడు,[h]
మనం మాత్రం ఆయన్ని అంటువ్యాధి
వచ్చినవాడిలా, దేవుడు శిక్షించి
బాధపెట్టిన వ్యక్తిలా చూశాం.
5 నిజానికి ఆయన మన దోషాల వల్ల[i]
పొడవబడ్డాడు;[j]
మన తప్పుల్ని బట్టి నలగ్గొట్టబడ్డాడు.[k]
మనం నెమ్మదితో ఉండాలని ఆయన
శిక్ష అనుభవించాడు,[l]
ఆయన గాయాల వల్ల మనం
బాగయ్యాం.[m]
6 మనందరం గొర్రెల్లా దారితప్పి తిరిగాం,[n]
ప్రతీ ఒక్కరం నచ్చిన దారిలో వెళ్లి
పోయాం,
అయితే యెహోవా మనందరి దోషాన్ని
ఆయన మీద మోపాడు.[o]

53:1 *లేదా "మేము విన్న" అయ్యుంటుంది. 53:2 *"అతను" అనే పదం, చూసే వ్యక్తిని గానీ దేవుణ్ణి గానీ సూచించవచ్చు. #లేదా "మనం ఇష్టపడేలా ఆయన రూపంలో ప్రత్యేకమైందేదీ లేదు." 53:3 *లేదా "ప్రజలు చూసి ముఖం పక్కకు తిప్పుకునే వ్యక్తిలా ఆయన ఉన్నాడు" అయ్యుంటుంది.

52వ అధ్యా.
a యెష 51:9
b కీర్త 22:27
యెష 49:6
c యిర్మీ 51:6
జెక 2:6
d యెహె 44:23
e సం 3:6, 8
ఎజ్రా 1:7
f 2కొ 6:17
ప్రక 18:4
g యెష 61:1
ఫిలి 2:5-7
h కీర్త 110:1
యెష 9:6
మత్త 28:18
i కీర్త 72:11
j రోమా 15:20, 21

2వ వరుస

53వ అధ్యా.
a రోమా 10:16
b యోహా 12:37, 38
c యెష 11:1
జెక 6:12
d యెష 52:14
యోహా 1:10
ఫిలి 2:7
e కీర్త 22:7
మత్త 26:67, 68
యోహా 6:66
1పే 2:4
f జెక 11:13
యోహా 18:39, 40
అపొ 3:13, 14
అపొ 4:11
g మత్త 8:14-17
h లేవీ 16:21, 22
1పే 2:24
1యో 2:1, 2
i దాని 9:24
రోమా 4:25
j జెక 12:10
యోహా 19:34
k మత్త 20:28
రోమా 5:6, 19
l కొలొ 1:19, 20
m 1పే 2:24
n 1పే 2:25
o 1పే 3:18

7 ఆయన అణచివేయబడ్డాడు,[a] కష్టాలన్నీ
భరించాడు,[b]
అయినా ఆయన నోరు తెరవలేదు.
వధించడానికి గొర్రెను తీసుకొచ్చినట్టు
ఆయన్ని తీసుకొచ్చారు,[c]
బొచ్చు కత్తిరించే వాళ్లముందు ఆడగొర్రె
మౌనంగా ఉన్నట్టు ఆయన మౌనంగా
ఉన్నాడు,
ఆయన నోరు తెరవలేదు.[d]
8 అన్యాయపు తీర్పు తీర్చి* ఆయన్ని తీసు
కెళ్లిపోయారు;
ఆయన తరానికి# సంబంధించిన
వివరాల గురించి ఎవరు
ఆలోచిస్తారు?
ఎందుకంటే సజీవుల దేశం నుండి ఆయన
కొట్టివేయబడ్డాడు;[e]
నా ప్రజల దోషం వల్ల ఆయన కొట్ట
బడ్డాడు.△[f]
9 ఆయన ఏ తప్పూ* చేయకపోయినా,
ఆయన నోట ఎలాంటి మోసం
లేకపోయినా,[g]
ఆయన చనిపోయినప్పుడు దుష్టులతో
పాటు ఆయన్ని సమాధి చేశారు,#[h]
ఆయన ధనవంతుల△ దగ్గర సమాధి
చేయబడ్డాడు.[i]
10 అయితే ఆయన నలగ్గొట్టబడడం,
బాధలుపడడం యెహోవాకు
ఇష్టమైంది.*
నువ్వు ఆయన ప్రాణాన్ని అపరాధ పరి
హారార్థ బలిగా అర్పిస్తే,[j]
ఆయన తన సంతానాన్ని# చూస్తాడు,
ఆయన ఆయుష్షు పెరుగుతుంది,[k]
ఆయన ద్వారా యెహోవా ఇష్టం△ నెరవే
రుతుంది.[l]

53:8 *అక్ష., "అణచివేత వల్ల, తీర్పు వల్ల." #లేదా "ఆయన జీవనశైలికి." △లేదా "చనిపోయేలా కొట్టబడ్డాడు." 53:9 *లేదా "దౌర్జన్యం." #లేదా "ఆయనకు సమాధి స్థలం కేటాయిస్తారు." △అక్ష., "ఒక ధనవంతుడి." 53:10 *లేదా "బట్టి యెహోవా సంతోషించాడు." #అక్ష., "విత్తనాన్ని." △లేదా "సంతోషం."

**53వ అధ్యా.**
a కీర్త 69:4
b 1పే 2:23
c యోహా 1:29; 1కొ 5:7
d మత్త 27:12-14; అపొ 8:32, 33
e దాని 9:26; మత్త 27:50
f జెక 13:7; యోహా 11:49, 50; రోమా 5:6; హెబ్రీ 9:26
g 1పే 2:22
h మత్త 27:38
i మత్త 27:57-60; మార్కు 15:46; యోహా 19:41
j 2కొ 5:21; హెబ్రీ 7:27
k యెష 9:7; 1తి 6:16
l కొలొ 1:19, 20

**2వ వరుస**
a రోమా 5:18, 19
b 1పే 2:24
c మత్త 26:27, 28; హెబ్రీ 2:14
d లూకా 22:37; లూకా 23:32, 33
e మత్త 20:28; 1తి 2:5, 6; తీతు 2:13, 14; హెబ్రీ 9:28
f రోమా 8:34; హెబ్రీ 7:25; హెబ్రీ 9:26; 1యో 2:1, 2

**54వ అధ్యా.**
g యెష 66:7, 8
h యెష 44:23
i గల 4:26, 27
j యెష 33:20
k యోబు 36:35

11 ఆయన తాను అనుభవించిన వేదన వల్ల,
తాను చూసినదాన్ని బట్టి సంతృప్తి
పొందుతాడు.
నీతిమంతుడు, అంటే నా సేవకుడు తన
జ్ఞానం వల్ల,
చాలామంది నీతిమంతులయ్యేలా
సహాయం చేస్తాడు,[a]
వాళ్ల తప్పుల్ని భరిస్తాడు.[b]
12 అందుకే, చాలామందితో పాటు నేను
ఆయనకు భాగం నియమిస్తాను,
బలశాలులతో పాటు ఆయన దోపుడు
సొమ్ము పంచుకుంటాడు;
ఎందుకంటే, ఆయన తన ప్రాణాన్ని
ధారపోసి, చివరికి చనిపోయాడు,[c]
దోషుల్లో ఒకడిగా లెక్కించబడ్డాడు;[d]
ఆయన అనేకమంది పాపాల్ని
మోశాడు,[e]
దోషుల తరఫున వేడుకున్నాడు.[f]

54 "గొడ్రాలా, పిల్లలు కననిదానా,
సంతోషంతో కేకలు వేయి!
ఎన్నడూ పురిటినొప్పులు పడనిదానా,[g]
సంతోషించు,
ఆనందంతో కేకలు వేయి;[h]
ఎందుకంటే, భర్త* ఉన్న
స్త్రీ పిల్లల# కన్నా
వదిలేయబడిన స్త్రీ పిల్లలే చాలా ఎక్కువ
మంది"[i] అని యెహోవా అంటున్నాడు.
2 "నీ డేరా స్థలాన్ని విశాలపర్చు.
నీ గొప్ప డేరా తెరల్ని పెద్దవి చేయి.
హద్దులు పెట్టుకోకు;
నీ డేరా తాళ్లను పొడుగ్గా, వాటి మేకుల్ని
బలంగా చేయి.[j]
3 ఎందుకంటే నువ్వు కుడివైపుకు, ఎడమ
వైపుకు విస్తరిస్తావు.
నీ సంతానం దేశాల్ని స్వాధీనం చేసుకుం
టుంది,
వాళ్లు నిర్మానుష్యంగా ఉన్న నగరాల్లో
నివసిస్తారు.[k]

54:1 *లేదా "యజమాని." #అక్ష., "కుమారుల."

4 భయపడకు,[a] ఎందుకంటే నువ్వు
సిగ్గుపర్చబడవు;[b]
అవమానించబడినట్టు భావించకు, ఎందు
కంటే నువ్వు నిరాశపర్చబడవు.
నీ యౌవనం నాటి అవమానాన్ని నువ్వు
మర్చిపోతావు,
నువ్వు విధవరాలిగా ఉన్నప్పటి తలవం
పుల్ని నువ్విక గుర్తుచేసుకోవు.”
5 “ఎందుకంటే నీ మహాగొప్ప రూపకర్త[c]
నీకు భర్త* లాంటివాడు,[d]
ఆయన పేరు సైన్యాలకు అధిపతైన
యెహోవా,
ఇశ్రాయేలు పవిత్ర దేవుడే నీ
విమోచకుడు.[e]
ఆయన భూమంతటికీ దేవుడు అని
పిలవబడతాడు.[f]
6 ఎందుకంటే వదిలేయబడి, పుట్టెడు
దుఃఖంలో ఉన్న భార్యను పిలిచినట్టు,[g]
యౌవనంలో పెళ్లయి, ఆ తర్వాత
తిరస్కరించబడిన భార్యను పిలిచినట్టు
యెహోవా నిన్ను పిలిచాడు” అని
నీ దేవుడు అంటున్నాడు.
7 “ఒక్క క్షణంపాటు నేను నిన్ను
వదిలేశాను,
కానీ గొప్ప కరుణతో నిన్ను వెనక్కి తెచ్చు
కుంటాను.[h]
8 విపరీతమైన కోపంలో క్షణకాలం నీ
నుండి నా ముఖాన్ని దాచుకున్నాను,[i]
కానీ శాశ్వతమైన విశ్వసనీయ
ప్రేమతో నీ మీద కరుణ చూపిస్తాను”[j]
అని నీ విమోచకుడైన[k] యెహోవా
అంటున్నాడు.
9 “ఇది నాకు నోవహు రోజుల లాంటిదే.[l]
నోవహు కాలంలోని జలాలు ఇకమీదట
భూమిని ముంచెత్తవని నేను ప్రమాణం
చేసినట్టే,[m]
ఇంకెప్పుడూ నీ మీద కోప్పడనని, నిన్ను
గద్దించనని ప్రమాణం చేస్తున్నాను.[n]

54:5 *లేదా “యజమాని.”

**54వ అధ్యా.**
a యెష 41:10
b యెష 61:7
c యెష 44:2
d యెహె 16:8; హోషే 2:16
e యెష 44:6
f జెక 14:9; రోమా 3:29
g యెష 49:14; యెష 62:4
h ద్వితీ 30:1, 3; కీర్త 30:5; కీర్త 106:47; యెష 27:12; యిర్మీ 29:10
i యెష 47:6; యెహె 39:23
j యెష 55:3
k యెష 48:17; యెష 49:26
l ఆది 7:23
m ఆది 8:21
n యిర్మీ 31:35, 36; యెహె 39:29

**2వ వరుస**
a యెష 51:6
b యెష 55:3
c యెష 14:1
d యెష 52:2
e విలా 1:2, 17
f ప్రక 21:19
g యిర్మీ 31:34; యోహా 6:45
h కీర్త 119:165; యెష 66:12; యిర్మీ 33:6
i యెష 1:26; యెష 60:21
j యెష 52:1
k యిర్మీ 23:4; జెఫ 3:13
l యెహె 38:16, 22; జెక 2:8; జెక 12:3
m యెష 10:5

10 పర్వతాలు తొలగిపోయినా,
కొండలు కదిలినా,
నీ మీద నాకున్న విశ్వసనీయ ప్రేమ
తొలగిపోదు,[a]
నా శాంతి ఒప్పందం చెక్కుచెదరదు”[b]
అని నీ మీద కరుణ ఉన్న యెహోవా[c]
అంటున్నాడు.
11 “కష్టాల్లో ఉన్నదానా,[d] తుఫాను
బారినపడినదానా, ఓదార్పు
దొరకనిదానా,[e]
నేను నీ రాళ్లను గట్టి సున్నంతో*
కడతాను,
నీలం రాళ్లతో నీ పునాదిని వేస్తాను.[f]
12 నేను నీ కోట బురుజుల్ని మాణిక్యాలతో,
నీ ద్వారాల్ని మెరిసే రాళ్లతో,*
నీ సరిహద్దులన్నిటినీ ప్రశస్తమైన రాళ్లతో
కడతాను.
13 నీ పిల్లలందరూ* యెహోవా చేత బోధిం
చబడతారు,[g]
నీ పిల్లలకు# ఎంతో శాంతి ఉంటుంది.[h]
14 నీతి వల్ల నువ్వు దృఢంగా స్థాపించ
బడతావు.[i]
అణచివేత నీకు చాలా దూరంలో
ఉంటుంది,[j]
నువ్వు దేనికీ భయపడవు, ఏదీ నిన్ను
భయపెట్టలేదు,
ఎందుకంటే అది నీ దగ్గరికి కూడా
రాదు.[k]
15 ఎవరైనా నీ మీద దాడిచేస్తే,
అది నా ఆదేశం వల్ల కాదు.
నీ మీద ఎవ్వరు దాడిచేసినా వాళ్లు
ఓడిపోతారు.”[l]
16 “ఇదిగో! నిప్పుల్ని ఊదుతూ
ఆయుధం తయారుచేసే
చేతిపనివాడిని నేనే సృష్టించాను.
నాశనం చేసే నాశకుణ్ణి కూడా నేనే
సృష్టించాను.[m]

54:11 *ఇది సున్నం, ఇసుక, నీళ్ల మిశ్రమం. 54:12 *లేదా “అగ్ని రాళ్లతో.” 54:13 *అక్ష., “కుమారులందరూ.” #అక్ష., “కుమారులకు.”

17 నీకు విరోధంగా రూపొందించబడిన ఏ
ఆయుధమైనా అస్సలు వర్ధిల్లదు,[a]
న్యాయం తీర్చే సమయంలో నీకు వ్యతిరే
కంగా మాట్లాడే ప్రతీ నాలుకను నువ్వు
ఖండిస్తావు.
ఇది యెహోవా సేవకుల వారసత్వ
సంపద,*
నేను వాళ్లను నీతిమంతులుగా
ఎంచుతున్నాను" అని యెహోవా
అంటున్నాడు.[b]

55 దాహంగా ఉన్నవాళ్లారా,[c] మీరంతా
నీళ్ల దగ్గరికి రండి![d]
డబ్బు లేనివాళ్లారా, వచ్చి కొనుక్కొని
తినండి!
అవును, వచ్చి డబ్బులు ఇవ్వకుండానే
ఉచితంగా[e] ద్రాక్షారసాన్ని, పాలను[f]
కొనుక్కోండి.
2 ఆహారంకాని దానికోసం మీరెందుకు
డబ్బు చెల్లిస్తూ ఉన్నారు?
సంతృప్తినివ్వని దానికోసం మీ సంపాద
నను* ఎందుకు ఖర్చు చేయాలి?
నేను చెప్పేది జాగ్రత్తగా వినండి, మంచి
ఆహారాన్ని తినండి,[g]
అప్పుడు మీరు నిజంగా పుష్టికరమైన
వాటిని తిని ఎంతో సంతోషిస్తారు.[h]
3 చెవిపెట్టి విని నా దగ్గరికి రండి.[i]
నేను చెప్పేది వినండి, అలాచేస్తే మీరు
జీవిస్తూనే ఉంటారు,
అప్పుడు నేను దావీదుకు వాగ్దానం చేసిన
విశ్వసనీయ ప్రేమకు అనుగుణంగా
మీతో తప్పకుండా శాశ్వత ఒప్పందం
చేస్తాను;[j] ఆ వాగ్దానం నమ్మదగినది.*[k]
4 ఇదిగో! నేను ఆయన్ని దేశాలకు సాక్షిగా,[l]
జనాలకు నాయకుడిగా,[m] అధిపతిగా[n]
చేశాను.
5 ఇదిగో! నీకు తెలియని జనాన్ని నువ్వు
పిలుస్తావు,
నీకు తెలియని దేశానికి చెందిన ప్రజలు
నీ దగ్గరికి పరుగెత్తుకుంటూ వస్తారు.
నీ దేవుడూ, ఇశ్రాయేలు పవిత్ర దేవుడూ
అయిన యెహోవాను బట్టి వాళ్లు అలా
వస్తారు,[a]
ఎందుకంటే ఆయన నిన్ను ఘన
పరుస్తాడు.[b]
6 యెహోవా దొరికే సమయంలోనే
ఆయన్ని వెదకండి.[c]
ఆయన దగ్గరగా ఉన్నప్పుడే ఆయన్ని
వేడుకోండి.[d]
7 దుష్టుడు తన మార్గాన్ని,
చెడ్డవాడు తన ఆలోచనల్ని
విడిచిపెట్టాలి;[e]
అతను యెహోవా దగ్గరికి తిరిగి
రావాలి, ఆయన అతని మీద కరుణ
చూపిస్తాడు,[f]
మన దేవుని దగ్గరికి తిరిగొస్తే, ఆయన
అధికంగా* క్షమిస్తాడు.[g]
8 "ఎందుకంటే నా ఆలోచనలు మీ
ఆలోచనల లాంటివి కావు,[h]
మీ మార్గాలు నా మార్గాల లాంటివి
కావు" అని యెహోవా
అంటున్నాడు.
9 "ఆకాశం భూమి కంటే ఎత్తుగా ఉన్నట్టు
నా మార్గాలు మీ మార్గాల కన్నా ఎత్తుగా
ఉన్నాయి,
నా ఆలోచనలు మీ ఆలోచనల కన్నా
ఉన్నతంగా ఉన్నాయి.[i]
10 వర్షం, మంచు ఆకాశం నుండి కురిసి,
భూమిని తడిపి, విత్తనాలు మొలిచి
ఫలించేలా చేసి,
విత్తేవాడికి విత్తనాలు, తినేవాడికి
ఆహారం ఇవ్వకుండా ఎలాగైతే
తిరిగెళ్లవో
11 నా నోటి నుండి వచ్చే మాట కూడా
అలాగే ఉంటుంది.[j]
అది ఫలితాలు సాధించకుండా నా
దగ్గరికి తిరిగి రాదు;[k]

54:17 *లేదా "స్వాస్థ్యం." 55:2 *లేదా "చాలా కష్టపడి సంపాదించిన డబ్బును." 55:3 *లేదా "నమ్మకమైనది; ఆధారపడదగినది."

55:7 *లేదా "ధారాళంగా."

**54వ అధ్యా.**
a కీర్త 2:2, 4; యెష 41:12
b యిర్మీ 23:6

**55వ అధ్యా.**
c కీర్త 42:2; కీర్త 63:1; ఆమో 8:11; మత్త 5:6
d యెష 41:17
e ప్రక 21:6; ప్రక 22:17
f యోవే 3:18
g యెష 25:6
h కీర్త 36:7, 8
i యాకో 4:8
j యెష 61:8
k 2స 7:8, 16; కీర్త 89:28, 29; యిర్మీ 33:25, 26; అపో 13:34
l ప్రక 1:5; ప్రక 3:14
m దాని 9:25; మత్త 23:10
n ఆది 49:10

**2వ వరుస**
a జెక 8:23
b యెష 49:3; యెష 60:9
c 1ది 28:9
d కీర్త 145:18; యాకో 4:8
e యోహా 18:21; అపో 3:19
f నిర్గ 34:6; 2ది 33:12, 13
g సం 14:18; కీర్త 103:12, 13; యెష 43:25
h కీర్త 40:5
i కీర్త 103:11
j సం 23:19; యెష 46:11
k యెహో 23:14; యెష 45:23

బదులుగా అది నాకు నచ్చిన
ప్రతీదాన్ని* ఖచ్చితంగా
నెరవేరుస్తుంది,[a]
నేను ఏ పని కోసం దాన్ని పంపించానో
ఆ పనిని చేసి తీరుతుంది.
12 ఎందుకంటే మీరు సంతోషంతో బయల్దే
రతారు,[b]
శాంతితో తిరిగి తీసుకురాబడతారు.[c]
మీ ముందు పర్వతాలు, కొండలు
సంతోషిస్తాయి; ఆనందంతో కేకలు
వేస్తాయి;[d]
పొలాల్లోని చెట్లన్నీ చప్పట్లు కొడతాయి.[e]
13 ముళ్లపొదలకు బదులు సరళవృక్షాలు,[f]
దురదగొండి చెట్లకు బదులు గొంజి చెట్లు
పెరుగుతాయి.
అది యెహోవాకు కీర్తిని* తెస్తుంది,[g]
ఎప్పటికీ నాశనంకాని శాశ్వతమైన
సూచనగా పనిచేస్తుంది.”

**56** యెహోవా ఇలా అంటున్నాడు:
“న్యాయాన్ని సమర్థించండి,[h] సరైనది
చేయండి,
ఎందుకంటే నా రక్షణ త్వరలోనే వస్తుంది,
నా నీతి వెల్లడి చేయబడుతుంది.[i]
2 వీటిని చేసే వ్యక్తి,
వీటిని గట్టిగా పట్టుకునే మనిషి,
విశ్రాంతి రోజును పాటిస్తూ దాన్ని
అపవిత్రపర్చకుండా ఉండే వ్యక్తి,[j]
ఎలాంటి చెడూ చేయకుండా తన
చేతిని బిగబట్టుకునే వ్యక్తి సంతోషంగా
ఉంటాడు.
3 యెహోవాను ఆరాధించే పరదేశి,[k]
‘యెహోవా ఖచ్చితంగా తన ప్రజల్లో
నుండి నన్ను వేరు చేస్తాడు’ అని
అనుకోకూడదు.
అలాగే నపుంసకుడు,* ‘ఇదిగో! నేను
ఎండిపోయిన చెట్టును’ అని అనుకో
కూడదు.”

4 ఎందుకంటే, యెహోవా ఇలా అంటున్నాడు:
“నా విశ్రాంతి రోజుల్ని పాటిస్తూ, నాకు
నచ్చేవాటిని ఎంచుకుంటూ, నా ఒప్పందానికి
ఎప్పుడూ కట్టుబడి ఉండే నపుంసకులకు
5 నా మందిరంలో, దాని గోడల లోపల
ఒక స్మారక చిహ్నాన్ని, ఒక పేరును
ఇస్తాను.
అది కుమారులు, కూతుళ్ల కంటే
శ్రేష్ఠమైనది.
ఎప్పటికీ నిలిచివుండే పేరును వాళ్లకు
ఇస్తాను,
అది తుడిచిపెట్టుకుపోదు.
6 యెహోవాను ఆరాధిస్తూ, ఆయనకు
పరిచారం చేయడానికి,
యెహోవా పేరును ప్రేమించడానికి,[a]
ఆయనకు సేవకులు అవ్వడానికి ముందు
కొచ్చే పరదేశుల్ని,
అంటే విశ్రాంతి రోజును పాటిస్తూ దాన్ని
అపవిత్రపర్చకుండా ఉండే,
నా ఒప్పందానికి ఎప్పుడూ కట్టుబడి
ఉండే పరదేశులందర్నీ
7 నేను నా పవిత్ర పర్వతం దగ్గరికి
తీసుకొస్తాను,[b]
నా ప్రార్థన మందిరంలో వాళ్లు సంతోషిం
చేలా చేస్తాను.
నా బలిపీఠం మీద వాళ్లు అర్పించే
సంపూర్ణ దహనబలుల్ని, బలుల్ని నేను
అంగీకరిస్తాను.
ఎందుకంటే నా మందిరం అన్నిదేశాల
ప్రజలకు ప్రార్థన మందిరమని పిలవ
బడుతుంది.”[c]
8 ఇశ్రాయేలు ప్రజల్లో చెదిరిపోయిన
వాళ్లను సమకూరుస్తున్న సర్వోన్నత ప్రభువైన
యెహోవా[d] ఇలా అంటున్నాడు:
“ఇప్పటికే సమకూర్చబడినవాళ్లు
కాకుండా వేరేవాళ్లను కూడా నేను
అతని దగ్గరికి సమకూరుస్తాను.”[e]
9 అడవి జంతువులారా,
అడవిలోని మృగాల్లారా, ఆరగించడానికి
మీరంతా రండి.[f]

55:11 *లేదా “నా ఇష్టాన్నంతా.” 55:13 *లేదా “పేరును.” 56:3 *పదకోశం చూడండి.

**55వ అధ్యా.**
a కీర్త 135:6
యెష 46:10
b యెష 35:10
c యెష 54:13
యెష 66:12
d యెష 42:11
e యెష 44:23
f యెష 41:19
యెష 60:13
g యిర్మీ 33:9

**56వ అధ్యా.**
h మీకా 6:8
i యెష 46:13
యెష 51:5
j యెష 58:13, 14
k యెష 60:10
జెక 8:23

**2వ వరుస**
a మలా 1:11
b యెష 2:3
మీకా 4:2
జెక 8:3
c 1రా 8:29, 43
మత్త 21:13
మార్కు 11:17
లూకా 19:46
d ద్వితీ 30:3
యెష 27:12
హోషే 1:11
e యెష 49:22
యెష 60:4
f యిర్మీ 12:9

10 అతని కావలివాళ్లు గుడ్డివాళ్లు,[a] వాళ్లలో
ఒక్కరు కూడా గమనించలేదు.[b]
వాళ్లంతా మూగ కుక్కలు, మొరగలేరు.[c]
వాళ్లు కూర్చొని రొప్పుతున్నారు; వాళ్లు
నిద్ర ప్రియులు.
11 వాళ్లు తిండి కోసం ఎగబడే కుక్కలు;
వాళ్లు ఎన్నడూ తృప్తిపడరు.
వాళ్లు అవగాహన లేని కాపరులు.[d]
వాళ్లంతా ఎవరి దారిలో వాళ్లు
వెళ్లిపోయారు;
వాళ్లలో ప్రతీ ఒక్కరు అక్రమ లాభం
కోసం పాకులాడుతూ ఇలా అంటారు:
12 "రండి, నేను కొంచెం ద్రాక్షారసం తెస్తాను,
మనం మత్తెక్కే వరకు మద్యం తాగుదాం.[e]
రేపు కూడా ఇవాల్టి లాగే ఉంటుంది,
చెప్పాలంటే ఇంకా చాలా బాగుం
టుంది!"

57 నీతిమంతుడు నశించిపోయాడు,
కానీ ఎవరూ దాని గురించి ఆలోచిం
చట్లేదు.
విశ్వసనీయులు తీసుకుపోబడు
తున్నారు,*[f]
అయితే విపత్తు కారణంగా#
నీతిమంతుడు తీసుకుపోబడుతున్నాడని
ఎవ్వరూ గ్రహించట్లేదు.
2 అతను నెమ్మది పొందుతాడు.
నిజాయితీగా నడుచుకునే వాళ్లందరూ
తమ పరుపుల మీద* విశ్రాంతి తీసు
కుంటారు.
3 "మంత్రగత్తె కుమారులారా,
వ్యభిచారికి, వేశ్యకు పుట్టిన పిల్లలారా,
దగ్గరికి రండి:
4 మీరు ఎవర్ని గేలి చేస్తున్నారు?
ఎవర్ని వెక్కిరించడానికి మీ నోళ్లు పెద్దగా
తెరుస్తున్నారు?
మీరు పాపులకు, అబద్ధాలాడే వాళ్లకు
పుట్టిన పిల్లలు[g] కాదా?
5 మహా వృక్షాల మధ్య,
పచ్చగా ఉండే ప్రతీ చెట్టు
కింద[a] కామంతో రగిలిపోతున్నది[b]
మీరు కాదా?
లోయల్లో,* బండల సందుల కింద
పిల్లల్ని వధించేది మీరు[c] కాదా?
6 నీ భాగం లోయల్లోని* నున్నని రాళ్లతో
పాటు ఉంది.[d]
అవును, అవే నీకు వంతు.
చివరికి వాటికి కూడా
నువ్వు పానీయార్పణలు, కానుకలు
అర్పిస్తావు.[e]
వీటిని బట్టి నేను సంతృప్తి చెందాలా?#
7 ఎత్తైన, ఉన్నతమైన పర్వతం మీద నువ్వు
పరుపు వేసుకున్నావు,[f]
బలులు అర్పించడానికి అక్కడికి ఎక్కి
వెళ్లావు.[g]
8 తలుపు వెనక, గుమ్మం వెనక నీ జ్ఞాప
కార్థ చిహ్నాన్ని నిలబెట్టావు.
నన్ను విడిచివెళ్లి నీ బట్టలు విప్పేశావు;
పైకి ఎక్కి నీ పరుపును వెడల్పు చేసు
కున్నావు.
వాళ్లతో ఒక ఒప్పందం చేసుకున్నావు.
వాళ్లతో కలిసి పడుకోవడమంటే నీకు
చాలా ఇష్టం,[h]
వాళ్ల పురుషాంగాన్ని నువ్వు చూశావు.*
9 నువ్వు తైలాన్ని, విస్తారమైన పరిమళ
ద్రవ్యాన్ని
తీసుకొని మెలెకు* దగ్గరికి దిగివెళ్లావు.
నీ ప్రతినిధుల్ని దూరంగా పంపి,
సమాధిలోకి# దిగిపోయావు.
10 అనేక ప్రయాణాలు చేస్తూ చాలా కష్ట
పడ్డావు,

56వ అధ్యా.
a యెష 6:10 యెష 29:10
b యిర్మీ 6:13, 14 యెహె 13:16
c యెహె 33:6
d మీకా 3:6
e యెష 5:22 యెష 28:7 హోషే 4:11

57వ అధ్యా.
f మీకా 7:2
g యెష 1:4 యెష 30:9

2వ వరుస
a ద్వితీ 12:2 1రా 14:22, 23
b యెష 1:29
c 2రా 16:1, 3 యిర్మీ 7:31
d యిర్మీ 3:9
e యిర్మీ 7:18
f యిర్మీ 2:20 యెహె 16:16 యెహె 23:17
g యెహె 20:28
h యెహె 16:25, 33 యెహె 23:18

57:1 *అంటే, చనిపోతున్నారు. #లేదా "నుండి" అయ్యుంటుంది. 57:2 *అంటే, సమాధిలో.

57:5 *లేదా "వాగుల్లో." 57:6 *లేదా "వాగుల్లోని." #లేదా "నన్ను నేను ఊరడించుకోవాలా?" 57:8 *అబద్ధ ఆరాధనలో పురుషాంగం ప్రతిమల్ని ఉపయోగించడాన్ని సూచిస్తుండవచ్చు. 57:9 *లేదా "రాజు" అయ్యుంటుంది. #లేదా "షియోల్లోకి," అంటే మానవజాతి సాధారణ సమాధిలోకి. పదకోశం చూడండి.

కానీ 'దీనివల్ల ఉపయోగం లేదు!' అని
నువ్వు అనుకోలేదు.
నువ్వు మళ్లీ కొత్త బలం పొందావు.
అందుకే నువ్వు పట్టువిడవట్లేదు.*
11 నువ్వు ఎవరికి భయపడి, ఎవరికి
బెదిరిపోయి
అబద్ధాలాడడం మొదలుపెట్టావు?[a]
నువ్వు నన్ను గుర్తుపెట్టుకోలేదు.[b]
దేని గురించీ ఆలోచించలేదు.[c]
నేను మౌనంగా ఉండి ఊరుకున్నాను.*[d]
అందుకే నువ్వు నాకు ఏమాత్రం భయ
పడలేదు.
12 నేను నీ బూటకపు నీతిని,[e] నీ పనుల్ని[f]
బయటపెడతాను,
వాటివల్ల నీకు ప్రయోజనమేమీ
ఉండదు.[g]
13 నువ్వు సహాయం కోసం మొరపెట్టి
నప్పుడు,
నువ్వు పోగేసుకున్న విగ్రహాలు నిన్ను
తప్పించలేవు.[h]
అవన్నీ గాలికి కొట్టుకుపోతాయి,
ఉఫ్ అని ఊదితే ఎగిరిపోతాయి;
అయితే నన్ను ఆశ్రయంగా చేసుకున్న
వాళ్లు దేశాన్ని స్వాస్థ్యంగా పొందుతారు,
నా పవిత్ర పర్వతాన్ని స్వాధీనం చేసు
కుంటారు.[i]
14 అప్పుడు ఇలా అంటారు: 'ఎత్తు చేయండి,
దారిని ఎత్తు చేయండి! మార్గాన్ని సిద్ధం
చేయండి![j]
నా ప్రజల దారిలో ఉన్న అడ్డంకులన్నీ
తీసేయండి.' "
15 ఎందుకంటే మహా ఘనుడు, ఉన్నతుడు,
నిరంతరం జీవిస్తూ ఉండే* దేవుడు,[k]
పవిత్రమైన పేరు ఉన్న దేవుడు[l] ఇలా
అంటున్నాడు:
"నేను ఎత్తైన, పవిత్ర స్థలంలో
నివసిస్తాను,[m]
అయితే నలిగిపోయిన వాళ్లతో, దీన
మనస్సు గలవాళ్లతో కూడా నివసిస్తూ
దీనుల ప్రాణాలు తెప్పరిల్లేలా చేస్తాను,
నలిగిపోయిన వాళ్ల హృదయాలకు
నూతనోత్తేజాన్ని ఇస్తాను.[a]
16 నేను నిరంతరం వాళ్లను వ్యతిరేకిస్తూ
ఉండను,
లేదా ఎల్లకాలం వాళ్లమీద కోపం
ఉంచుకోను;[b]
ఎందుకంటే నావల్ల మనిషి జీవశక్తి*
క్షీణిస్తుంది,[c]
నేను సృష్టించిన శ్వాసించే ప్రాణులు
బలహీనమౌతాయి.
17 అతను అక్రమ లాభం కోసం పరుగులు
తీస్తూ పాపం చేయడం[d] చూసి నాకు
చాలా కోపమొచ్చింది,
అందుకే నేనతన్ని కొట్టాను, నా
ముఖం దాచుకున్నాను, నాకు చాలా
కోపమొచ్చింది.
అయినాసరే అతను తన హృదయం
నడిపించిన దారిలోనే నడుస్తూ
భ్రష్టుడిలా ప్రవర్తిస్తూ వచ్చాడు.[e]
18 నేను అతని మార్గాల్ని చూశాను,
అయితే నేనతన్ని బాగుచేస్తాను,[f]
ముందుండి అతన్ని నడిపిస్తాను,[g]
అతనికీ, దుఃఖిస్తున్న అతని వాళ్లకూ[h]
మళ్లీ ఊరటనిస్తాను."*[i]
19 "నేనే పెదాల మీద స్తుతించే మాటలు
పెడుతున్నాను.
దూరంగా ఉన్నవాళ్లకు, దగ్గరగా ఉన్న
వాళ్లకు ఎప్పుడూ శాంతిని దయ
చేస్తాను,[j]
నేనే అతన్ని బాగుచేస్తాను" అని
యెహోవా అంటున్నాడు.
20 "అయితే దుష్టులు, అల్లకల్లోలంగా ఉండి
నిమ్మళించని సముద్రంలా ఉంటారు,

57:10 *అక్ష., "అలసిపోవట్లేదు." 57:11 *లేదా "విషయాల్ని దాచిపెట్టాను." 57:15 *లేదా "నిత్య నివాసియైన."

57:16 *పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి. 57:18 *లేదా "ఊరటనిచ్చి పరిహారం చెల్లిస్తాను."

**57వ అధ్యా.**
a యెష 30:9, 10
b యెష 1:3 యిర్మీ 2:32 యిర్మీ 9:3
c యెష 42:24, 25
d కీర్త 50:21
e యెష 58:2
f యెష 66:3
g యిర్మీ 7:4 మీకా 3:4
h యెష 42:17
i యెష 56:6, 7 యెష 66:20 యెహె 20:40 యోవే 3:17
j యెష 35:8 యెష 40:3 యెష 62:10
k ఆది 21:33 కీర్త 90:2 యెష 40:28 1తి 1:17
l నిర్గ 15:11 లూకా 1:46, 49
m 1రా 8:27

**2వ వరుస**
a కీర్త 34:18 కీర్త 147:3 యెష 61:1 యెష 66:2
b కీర్త 103:9 మీకా 7:18
c యోబు 34:14, 15
d యిర్మీ 6:13 యిర్మీ 8:10
e యిర్మీ 3:14
f యిర్మీ 33:6 హోషే 14:4
g యెష 49:10
h యెష 61:2 విలా 1:4
i యెష 12:1
j యెష 48:18 ఎఫె 2:17

దానిలోని నీళ్లు నాచును, బురదను పైకి
ఎగదోస్తూ ఉంటాయి.
21 దుష్టులకు మనశ్శాంతి ఉండదు”[a] అని
నా దేవుడు చెప్తున్నాడు.

58 “నీ గొంతెత్తి వీలైనంత బిగ్గరగా
చాటించు; మౌనంగా ఉండకు!
బూర* శబ్దంలా నీ స్వరాన్ని పెంచు.
నా ప్రజలకు వాళ్ల తిరుగుబాటు
గురించి,[b]
యాకోబు ఇంటివాళ్లకు వాళ్ల పాపాల
గురించి ప్రకటించు.
2 తామేదో నీతిగా నడుచుకునే
జనమైనట్టు,
తమ దేవుని న్యాయాన్ని విడిచిపెట్టని
జనమైనట్టు
వాళ్లు ప్రతీరోజు నన్ను వెతుకుతున్నారు,
నా మార్గాలు తెలుసుకోవడానికి ఇష్టం
చూపిస్తున్నారు.[c]
దేవునికి దగ్గరవడం తమకు ఇష్టం
అన్నట్టు
న్యాయంగా తీర్పు చెప్పమని నన్ను
అడుగుతున్నారు.[d]
3 ‘మేము ఉపవాసం ఉన్నప్పుడు
నువ్వెందుకు చూడవు?[e]
మమ్మల్ని మేము బాధించుకున్నప్పుడు
నువ్వెందుకు గమనించవు?’ అని
అంటున్నారు.[f]
నేను ఎందుకు చూడట్లేదంటే, మీరు
ఉపవాసం ఉన్న రోజు మీరు మీ సొంత
పనులు చేసుకుంటున్నారు,*
మీ పనివాళ్లను అణచివేస్తున్నారు.[g]
4 మీ ఉపవాసం గొడవలతో, కొట్లాటలతో
ముగుస్తుంది,
దుష్టత్వమనే పిడికిలితో మీరు గుద్దు
కుంటారు.
మీరు ఇలా ఉపవాసం ఉంటే,
పరలోకం నుండి నేను మీ స్వరం
వినను.

58:1 *అక్ష., “కొమ్ము.” 58:3 *లేదా “ఇష్టాన్ని నెరవేర్చుకుంటున్నారు.”

57వ అధ్యా.
a సామె 13:9
యెష 3:11

58వ అధ్యా.
b యెష 1:2
యెష 31:6
యెష 59:13
c యెష 29:13
యెహె 33:32
d యెష 1:14, 15
e మలా 3:14
f లేవీ 16:29
g యిర్మీ 34:15, 16
మీకా 3:2-4

2వ వరుస
a యిర్మీ 34:8, 9
b సామె 28:27
c కీర్త 41:1
కీర్త 112:9
సామె 19:17
సామె 22:9
d యెహె 18:7, 8
యాకో 2:15, 16
1యోహా 3:17
e సామె 4:18
f నిర్గ 14:19
యెష 52:12
g యెష 32:6
యెష 59:3

5 నేను చెప్పిన ఉపవాసం ఉండాల్సింది
ఇలాగేనా?
ఒక వ్యక్తి రెల్లులా తన తల వంచుకొని
గోనెపట్టను, బూడిదను తన పరుపుగా
చేసుకొని
తనను తాను బాధించుకునే రోజు
ఉండాల్సింది ఇలాగేనా?
దీన్నేనా మీరు ఉపవాసం అని,
యెహోవాను సంతోషపెట్టే రోజు అని
పిలిచేది?
6 అది కాదు, నేను చెప్పిన ఉపవాసం
ఏమిటంటే:
దుష్టత్వపు సంకెళ్లను తీసేయడం,
కాడి కట్లను విప్పడం,[a]
అణచివేయబడిన వాళ్లను విడుదల
చేయడం,[b]
ప్రతీ కాడిని విరగ్గొట్టడం;
7 ఆకలిగా ఉన్నవాళ్లతో నీ ఆహారం
పంచుకోవడం,[c]
పేదవాళ్లను, ఇల్లు లేనివాళ్లను
నీ ఇంట్లోకి తెచ్చుకోవడం,
బట్టలు లేని వాళ్లు కనిపించినప్పుడు
వాళ్లకు బట్టలు ఇవ్వడం,[d]
నీ సొంతవాళ్లకు ముఖం చాటేయకుండా
ఉండడం.
8 అప్పుడు, నీ వెలుగు ఉదయకాంతిలా
ప్రకాశిస్తుంది,[e]
నీకు త్వరగా స్వస్థత కలుగుతుంది.
నీ నీతి నీ ముందు నడుస్తుంది,
యెహోవా మహిమ నీ వెనక కాపలాగా
ఉంటుంది.[f]
9 అప్పుడు నువ్వు వేడుకుంటావు,
యెహోవా నీకు జవాబిస్తాడు;
సహాయం కోసం మొరపెడతావు, ఆయన
‘నేనున్నాను!’ అంటాడు.
నువ్వు నీ మధ్య నుండి కాడిని
తీసేస్తే,
వేలెత్తి చూపించడం, ఇతరుల పేరు
పాడుచేసేలా అబద్ధాలు చెప్పడం
మానేస్తే,[g]

**10** నీకు నచ్చినదాన్ని ఆకలిగా ఉన్నవాళ్లకు
కూడా ఇస్తే,[a]
కష్టాల్లో ఉన్నవాళ్ల బాగోగులన్నీ
చూసుకుంటే,
నీ వెలుగు చీకట్లో కూడా ప్రకాశిస్తుంది,
నీ అంధకారం కూడా మధ్యాహ్నం
వెలుగులా ఉంటుంది.[b]
**11** యెహోవా ఎల్లప్పుడూ నిన్ను
నడిపిస్తాడు,
ఎండిపోయిన దేశంలో కూడా ఆయన
నిన్ను తృప్తిపరుస్తాడు;[c]
నీ ఎముకలకు సత్తువ దయచేస్తాడు,
నువ్వు బాగా నీళ్లుపెట్టిన తోటలా
తయారౌతావు,[d]
ఎప్పటికీ ఎండిపోని ఊటలా
ఉంటావు.
**12** నీ కోసం పురాతన శిథిలాల్ని తిరిగి
కడతారు,[e]
పాత తరాల నాటి పునాదుల్ని నువ్వు
తిరిగి నిలబెడతావు.
బీటల్ని బాగుచేసేవాడివని,
నివసించడం కోసం దారుల్ని తిరిగి
నిర్మించేవాడివని నువ్వు పిలవ
బడతావు.[f]
**13** ఒకవేళ నువ్వు విశ్రాంతి రోజును బట్టి,
నా పవిత్రమైన రోజున నీ సొంత
పనులు చేయకుండా* ఉంటూ,[g]
విశ్రాంతి రోజు చాలా సంతోషకరమైన
దని, అది యెహోవాకు పవిత్రమైన
రోజని, ఘనపర్చాల్సిన రోజని
అంటూ,[h]
నీ సొంత పనులు చేసుకునే బదులు,
వట్టి మాటలు మాట్లాడే బదులు
ఆ రోజును మహిమపరిస్తే,
**14** నువ్వు యెహోవాను బట్టి చాలా
సంతోషిస్తావు,
నేను భూమ్మీది ఎత్తైన స్థలాల్ని నీ వశం
చేస్తాను.[i]
నీ పూర్వీకుడైన యాకోబు స్వాస్థ్యంలో
ఉన్నదాన్ని నువ్వు తినేలా*
చేస్తాను,[a]
ఈ మాట యెహోవా నోటి నుండి
వచ్చింది.”

**59** ఇదిగో! యెహోవా చెయ్యి రక్షించలే
నంత చిన్నగా లేదు,[b]
ఆయన చెవి వినలేనంత
మందంగా లేదు.[c]
**2** మీ సొంత తప్పులే మీ దేవుని నుండి
మిమ్మల్ని దూరం చేశాయి.
మీ పాపాల వల్లే ఆయన మీ నుండి తన
ముఖాన్ని దాచుకున్నాడు,
ఆయన మీ ప్రార్థనలు వినడానికి
ఇష్టపడట్లేదు.[d]
**3** ఎందుకంటే మీ అరచేతులు రక్తంతో,
మీ చేతి వేళ్లు దోషంతో మలినమై
పోయాయి.[e]
మీ పెదాలు అబద్ధాలాడతాయి,[f] మీ
నాలుక అవినీతిని జపిస్తుంది.
**4** ఎవ్వరూ నీతి పక్షాన మాట్లాడట్లేదు,[g]
న్యాయస్థానానికి వెళ్లిన వాళ్లలో ఎవ్వరూ
నిజం చెప్పట్లేదు.
వాళ్లు బూటకమైన దానిమీద నమ్మకం
పెట్టుకొని[h] పనికిరాని మాటలు
మాట్లాడతారు.
వాళ్లు సమస్యను గర్భం దాల్చి హానికర
మైనదాన్ని కంటారు.[i]
**5** వాళ్లు విషసర్పం గుడ్లను పొదుగుతారు,
సాలెగూడును అల్లుతారు.[j]
ఆ గుడ్లను తినేవాళ్లు చనిపోతారు,
ఎవరైనా ఒక గుడ్డును పగలగొడితే
అందులో నుండి విషసర్పం వస్తుంది.
**6** వాళ్లు అల్లిన సాలెగూడు వస్త్రంలా
ఉపయోగపడదు,
తాము తయారుచేసిన దాన్ని వాళ్లు
కప్పుకోరు కూడా.[k]
వాళ్ల పనులు హానికరమైనవి,
వాళ్ల చేతులు దౌర్జన్యంతో నిండి
పోయాయి.[l]

58:13 *లేదా “నీ ఇష్టాల్ని నెరవేర్చుకోకుండా.”

58:14 *లేదా “అనుభవించేలా.”

**58వ అధ్యా.**
a ద్వితీ 15:7, 8
b కీర్త 37:5, 6
c యెష 49:10
d యెష 61:11
యిర్మీ 31:12
e నెహె 2:5
యిర్మీ 31:38
f నెహె 6:1
ఆమో 9:11, 14
g నెహె 13:15
యెష 56:2
యిర్మీ 17:21
h ద్వితీ 5:12-14
i ద్వితీ 32:13

**2వ వరుస**
a యిర్మీ 3:18

**59వ అధ్యా.**
b సం 11:23
యెష 50:2
c కీర్త 116:1
d ద్వితీ 31:16, 17
ద్వితీ 32:20
యెష 57:17
యెహె 39:23
మీకా 3:4
e యెష 1:15
యిర్మీ 2:34
యెహె 7:23
f యిర్మీ 7:9, 10
యెహె 13:8
g యిర్మీ 5:1
యెహె 22:30
మీకా 7:2
h యెష 30:12, 13
i మీకా 2:1
j యోబు 8:13, 14
k యెష 57:12
l యిర్మీ 6:7
మీకా 6:12

7 వాళ్ల పాదాలు చెడు చేయడానికి
పరుగెత్తుతాయి,
నిర్దోషుల రక్తం చిందించడానికి వాళ్లు
ఆత్రంగా పరుగులు తీస్తారు.[a]
వాళ్ల ఆలోచనలు హానికరమైనవి;
వాళ్ల దారుల్లో నాశనం, దుఃఖం
ఉన్నాయి.[b]
8 శాంతి మార్గం వాళ్లకు తెలీదు,
వాళ్ల దారుల్లో న్యాయం అనేదే లేదు.[c]
వాళ్లు తమ త్రోవల్ని వంకరగా చేసు
కుంటారు;
వాటిలో నడిచే వాళ్లెవ్వరికీ శాంతి
ఉండదు.[d]
9 అందుకే న్యాయం మనకు చాలా
దూరంలో ఉంది,
నీతి మన దగ్గరికి రావట్లేదు.
మనం వెలుగు కోసం చూస్తూ ఉన్నాం,
కానీ ఇదిగో! చీకటే ఉంది;
కాంతి కోసం ఎదురుచూస్తూ ఉన్నాం,
కానీ అంధకారంలోనే నడుస్తున్నాం.[e]
10 మనం గుడ్డివాళ్లలా గోడను తడుము
కుంటూ వెళ్తున్నాం;
కళ్లులేని వాళ్లలా వెతుకులాడుతూ
ఉన్నాం.[f]
సాయంత్రం చీకట్లో తడబడినట్టు మిట్ట
మధ్యాహ్న వేళ తడబడుతున్నాం;
బలాఢ్యుల మధ్య మనం చచ్చినవాళ్లలా
ఉన్నాం.
11 మనమంతా ఎలుగుబంట్లలా గుర్రుమం
టున్నాం,
పావురాల్లా దుఃఖంతో మూల్గుతున్నాం.
మనం న్యాయం కోసం చూస్తున్నాం, కానీ
అది కనిపించట్లేదు;
రక్షణ కోసం ఎదురుచూస్తున్నాం, కానీ
అది మనకు చాలా దూరంలో ఉంది.
12 ఎందుకంటే నీ ముందు మా తిరుగుబాట్లు
అనేకం;[g]
మేము చేసిన ఒక్కో పాపం మా మీద
సాక్ష్యం చెప్తోంది.[h]
మా తిరుగుబాట్లు మా వెన్నంటే
ఉన్నాయి;
మా దోషాల గురించి మాకు బాగా
తెలుసు.[a]
13 మేము తప్పు చేశాం, యెహోవాను
కాదన్నాం;
మా దేవునికి దూరంగా వెళ్లాం.
అణచివేత గురించి, తిరుగుబాటు
గురించి మేము మాట్లాడుకున్నాం;[b]
మా హృదయాల్లో అబద్ధాలు పెట్టుకొని,
వాటి గురించి గుసగుసలాడుకున్నాం.[c]
14 న్యాయం వెనక్కి తరిమేయబడింది,[d]
నీతి దూరంగా నిలబడింది;[e]
ఎందుకంటే సంతవీధిలో సత్యం*
తడబడింది,
సరైనది అందులో అడుగు పెట్టలేక
పోతోంది.
15 సత్యం* కనుమరుగైపోయింది,[f]
చెడుకు దూరంగా ఉన్నవాళ్లు దోచుకో
బడుతున్నారు.
యెహోవా దాన్ని చూశాడు, అది
ఆయనకు నచ్చలేదు,#
ఎందుకంటే ఎక్కడా న్యాయం కనిపిం
చట్లేదు.[g]
16 సహాయం చేయడానికి ఒక్క మనిషి
కూడా లేకపోవడం,
వాళ్ల తరఫున మాట్లాడడానికి ఒక్కరు
కూడా లేకపోవడం చూసి ఆయన
ఆశ్చర్యపోయాడు,
అందుకే ఆయన బాహువే రక్షణను*
తీసుకొచ్చింది,
ఆయన నీతే ఆయనకు ఆధారమైంది.
17 తర్వాత ఆయన నీతిని కవచంగా
ధరించాడు,
రక్షణ* అనే శిరస్త్రాణాన్ని# తల మీద
పెట్టుకున్నాడు.[h]
ప్రతీకార వస్త్రాలు తొడుక్కొని[i]
ఆసక్తిని పైవస్త్రంలా చుట్టుకున్నాడు.△

59:14, 15 *లేదా "నిజాయితీ." 59:15 #అక్ష., "అది ఆయన కళ్లకు చెడ్డదిగా ఉంది." 59:16 *లేదా "ఆయనకు విజయాన్ని." 59:17 *లేదా "విజయం." #అంటే, హెల్మెట్. △లేదా "చేతుల్లేని నిలువుటంగీలా వేసుకున్నాడు."

59వ అధ్యా.
a యిర్మీ 22:17
యోహా 9:9
మత్త 23:35
b రోమా 3:15-17
c యెష 5:7
యెష 59:15
యిర్మీ 5:1
ఆమో 6:12
హబ 1:4
d యిర్మీ 8:15
e యెష 5:30
f ద్వితీ 28:15, 29
g యెష 1:5
యోహా 5:5, 6
h యిర్మీ 14:7
హోషే 5:5

2వ వరుస
a ఎజ్రా 9:13
నెహె 9:33
దాని 9:5
b యెష 31:6
యెష 32:6
యిర్మీ 17:13
c యిర్మీ 5:23
d కీర్త 82:2
హబ 1:4
e యెష 5:22, 23
f యెష 48:1
g మీకా 3:2
h ఎఫె 6:17
1థె 5:8
i ద్వితీ 32:35
కీర్త 94:1

18 వాళ్లు చేసినదాన్ని బట్టి ఆయన వాళ్లకు
ప్రతిదండన చేస్తాడు:[a]
తన విరోధుల మీద ఉగ్రత చూపిస్తాడు,
తన శత్రువుల మీద ప్రతీకారం
తీర్చుకుంటాడు.[b]
ద్వీపాలకు తగిన శాస్తి చేస్తాడు.
19 సూర్యాస్తమయం వైపు ఉన్నవాళ్లు
యెహోవా పేరుకు,
సూర్యోదయం వైపు ఉన్నవాళ్లు ఆయన
మహిమకు భయపడతారు,
ఎందుకంటే ఆయన వేగంగా ప్రవహించే
నదిలా దూసుకొస్తాడు,
యెహోవా పవిత్రశక్తే* దాన్ని ప్రవహింప
జేస్తుంది.
20 యెహోవా ఇలా అంటున్నాడు: "సీయోను
దగ్గరికి,
తప్పులు చేయడం మానేసిన యాకోబు
వంశస్థుల[c] దగ్గరికి విమోచకుడు[d]
వస్తాడు."[e]

21 "నా విషయానికొస్తే, వాళ్లతో నేను చేసే
ఒప్పందం ఇదే"[f] అని యెహోవా అంటున్నాడు.
"నీ మీద నేను ఉంచిన నా పవిత్రశక్తి, నీ నోట
నేను ఉంచిన మాటలు నీ నోటి నుండి
గానీ, నీ పిల్లల నోటి నుండి గానీ, నీ మనవళ్ల
నోటి నుండి గానీ ఎప్పటికీ తీసేయబడవు" అని
యెహోవా అంటున్నాడు.

60 "ఓ స్త్రీ, లే![g] లేచి వెలుగు
ప్రసరించు, ఎందుకంటే నీకు
వెలుగు వచ్చేసింది.
యెహోవా మహిమ నీ మీద
ప్రకాశిస్తోంది.[h]
2 ఇదిగో! చీకటి భూమిని కమ్ముకుంటుంది,
కటిక చీకటి దేశాల్ని కప్పేస్తుంది;
అయితే యెహోవా నీ మీద ప్రకాశిస్తాడు,
ఆయన మహిమ నీ మీద కనబడుతుంది.
3 దేశాలు నీ వెలుగు దగ్గరికి వస్తాయి,[i]
తేజోవంతమైన నీ వైభవం* దగ్గరికి
రాజులు[j] వస్తారు.[k]
4 తల ఎత్తి నీ చుట్టూ చూడు!
వాళ్లంతా సమకూర్చబడ్డారు; వాళ్లు
నీ దగ్గరికే వస్తున్నారు.
నీ కుమారుల్ని చాలా దూరం నుండి
తీసుకొస్తున్నారు,[a]
నీ కూతుళ్లను చంకనెత్తుకొని తీసు
కొస్తున్నారు.[b]
5 ఆ సమయంలో నువ్వు చూసినదాన్ని
బట్టి నీ ముఖం వెలిగిపోతుంది,[c]
నీ గుండె కొట్టుకుంటుంది, ఉప్పొంగు
తుంది,
ఎందుకంటే, సముద్ర సంపద నీ వైపు
తరలించబడుతుంది;
దేశాల వనరులు నీ దగ్గరికి వస్తాయి.[d]
6 ఒంటెల సమూహాలు,
మిద్యాను, ఏయిఫా[e] దేశాల లేత
మగ ఒంటెలు నీ దేశాన్ని* కప్పేస్తాయి.
షేబ దేశ వాసులంతా వస్తారు;
వాళ్లు బంగారాన్ని, సాంబ్రాణిని తీసు
కొస్తారు.
వాళ్లు బహిరంగంగా యెహోవాకు
స్తుతులు చెల్లిస్తారు.[f]
7 కేదారు[g] మందలన్నీ నీ దగ్గరికి సమ
కూర్చబడతాయి.
నెబాయోతు[h] పొట్టేళ్లు నీకు సేవలు
చేస్తాయి.
అవి నా బలిపీఠం మీదికి వస్తాయి,
ఆమోదించబడతాయి,[i]
నేను నా మహిమాన్విత* మందిరాన్ని
అందంగా చేస్తాను.[j]
8 మేఘాల్లా, గూళ్లకు* చేరుకుంటున్న
పావురాల్లా
ఎగురుకుంటూ వస్తున్న వీళ్లు
ఎవరు?
9 ద్వీపాలు నా మీద ఆశపెట్టుకుంటాయి;
తర్షీషు ఓడలు ముందు వరుసలో
ఉన్నాయి,*

59:19 *పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి. 60:3 *లేదా "నీ ఉదయకాంతి."

60:6 *అక్ష., "నిన్ను." 60:7 *లేదా "సుందర మైన." 60:8 *ఇవి పక్షుల కోసం మనుషులు చేసిన గూళ్లు. 60:9 *లేదా "మొదట్లో ఉన్నట్టే ఉన్నాయి."

59వ అధ్యా.
a యోబు 34:11; కీర్త 62:12; యిర్మీ 17:10
b యెష 1:24; విలా 4:11; యెహె 5:13
c ద్వితీ 30:1-3; రోమా 11:26
d యెష 48:17
e యెష 62:11
f రోమా 11:27

60వ అధ్యా.
g యెష 51:17; యెష 52:1
h యెష 60:19, 20
i యెష 11:10
j యెష 49:23
k ప్రక 21:23, 24

2వ వరుస
a యెష 49:17, 18; యెష 54:1
b యెష 49:21, 22
c యిర్మీ 33:9
d యెష 61:6; హగ్గ 2:7, 8
e 1ది 1:32, 33
f మలా 1:11
g యెష 42:11
h ఆది 25:13
i నిర్గ 29:39, 42; యెష 56:6, 7
j హగ్గ 2:9

వాళ్లు నీ దేవుడైన యెహోవా
పేరును, ఇశ్రాయేలు పవిత్ర దేవుణ్ణి
స్తుతించడానికి
తమ వెండిబంగారాలతో పాటు
దూరం నుండి నీ కుమారుల్ని
తీసుకొస్తున్నారు;[a]
ఎందుకంటే ఆయన నిన్ను మహిమ
పరుస్తాడు.*[b]
10 పరదేశులు నీ ప్రాకారాల్ని కడతారు,
వాళ్ల రాజులు నీకు పరిచారం చేస్తారు.[c]
ఎందుకంటే కోపంలో నేను నిన్ను
కొట్టాను,
కానీ దయతో నీ మీద కరుణ
చూపిస్తాను.[d]
11 నీ నగర ద్వారాలు ఎప్పుడూ తెరిచే
ఉంటాయి;[e]
దేశాల వనరుల్ని నీ దగ్గరికి తీసు
కొచ్చేలా
పగలు గానీ, రాత్రి గానీ అవి మూయ
బడవు,
వాళ్ల రాజులు ముందుండి వాటిని
తీసుకొస్తారు.[f]
12 నిన్ను సేవించని ఏ దేశమైనా, రాజ్య
మైనా నాశనమౌతుంది,
ఆ దేశాలు సర్వనాశనమౌతాయి.[g]
13 నా పవిత్రమైన స్థలాన్ని అందంగా
చేయడానికి
లెబానోను మహిమ నీ దగ్గరికి వస్తుంది,[h]
సరళవృక్షం, యాష్ చెట్టు, తమాల
వృక్షం కలిసి వస్తాయి;[i]
నేను నా పాదస్థలాన్ని మహిమ
పరుస్తాను.[j]
14 నిన్ను బాధించినవాళ్ల కుమారులు వచ్చి
నీ ముందు వంగి నమస్కారం చేస్తారు;
నీ మీద గౌరవం లేనట్టు ప్రవర్తించే
వాళ్లంతా నీ పాదాల మీద పడతారు,
వాళ్లు నిన్ను యెహోవా నగరం అని,
ఇశ్రాయేలు పవిత్ర దేవుని సీయోను అని
పిలుస్తారు.[k]

60:9 *లేదా “అందంగా చేస్తాడు.”

**60వ అధ్యా.**
a యెష 66:20
b కీర్త 149:4 యెష 52:1 యెష 55:5
c ఎజ్రా 7:27 నెహె 2:7, 8 యెష 49:23
d ద్వితీ 30:3 కీర్త 30:5 యెష 57:17, 18
e ప్రక 21:25, 26
f యెష 60:3, 5
g యెష 41:11
h యెష 35:1, 2
i యెష 41:19 యెష 55:13
j కీర్త 132:7
k యెష 62:12

**2వ వరుస**
a 2ది 36:20, 21 యెష 49:14 యిర్మీ 30:17 విలా 1:4
b యెష 35:10 యెష 61:7 యిర్మీ 33:10, 11
c యెష 61:6
d యెష 49:23
e యెష 49:26
f యెష 1:26 యెష 32:1
g యెష 2:4 యెష 11:9 యెష 54:14 జెక 9:8
h యెష 26:1
i కీర్త 36:9 యెష 60:1 ప్రక 21:23 ప్రక 22:5
j జెక 2:4, 5
k కీర్త 27:1 కీర్త 84:11
l యెష 25:8 యెష 30:19 యెష 35:10

15 నువ్వు విడిచిపెట్టబడ్డావు, ద్వేషించ
బడ్డావు, నీ గుండా ఎవరూ వెళ్లలేదు,[a]
అయితే నేను నిన్ను శాశ్వతమైన గర్వ
కారణంగా,
తరతరాలకు సంతోష కారణంగా
చేస్తాను.[b]
16 నువ్వు దేశాల పాలు తాగుతావు,[c]
రాజుల చనుపాలు తాగుతావు;[d]
యెహోవానైన నేనే నీ రక్షకుణ్ణని,
యాకోబు శక్తిమంతుడే నీ
విమోచకుడని[e] నువ్వు ఖచ్చితంగా
తెలుసుకుంటావు.
17 నేను రాగికి బదులు బంగారాన్ని,
ఇనుముకు బదులు వెండిని,
కలపకు బదులు రాగిని,
రాళ్లకు బదులు ఇనుమును తీసు
కొస్తాను;
శాంతిని నీకు పర్యవేక్షకులుగా,
నీతిని నీ మీద అధికారులుగా
నియమిస్తాను.[f]
18 నీ దేశంలో దౌర్జన్యం అనే మాట గానీ,
నీ సరిహద్దుల లోపల నాశనం,
వినాశనం అనే మాటలు గానీ ఇక
వినిపించవు.[g]
నువ్వు నీ ప్రాకారాల్ని రక్షణ అని,[h]
నీ నగర ద్వారాల్ని స్తుతి అని
పిలుస్తావు.
19 ఇక మీదట పగలు సూర్యుడు నీకు వెలు
గుగా ఉండడు,
చంద్రుడి కాంతి నీకు వెలుగు
ఇవ్వదు,
ఎందుకంటే, యెహోవాయే నీకు నిత్య
వెలుగుగా ఉంటాడు,[i]
నీ దేవుడే నీకు సొగసుగా ఉంటాడు.[j]
20 ఇక మీదట నీ సూర్యుడు అస్తమించడు,
నీ చంద్రుడు క్షీణించిపోడు,
ఎందుకంటే, యెహోవాయే నీకు నిత్య
వెలుగుగా ఉంటాడు,[k]
నువ్వు దుఃఖించే రోజులు ముగిసి
పోతాయి.[l]

21 నీ ప్రజలందరూ నీతిమంతులుగా
ఉంటారు;
వాళ్లు శాశ్వతంగా దేశాన్ని స్వాధీనం
చేసుకుంటారు.
నాకు మహిమ* తెచ్చుకోవడానికి[a]
వాళ్లు నేను నాటిన మొక్క,
నా చేతి పని.[b]
22 మీలో అల్పుడు వెయ్యిమంది అవుతాడు,
అందరికన్నా తక్కువవాడు బలమైన
జనం అవుతాడు.
యెహోవానైన నేనే తగిన సమయంలో
ఈ పనిని త్వరపెడతాను.”

61 సర్వోన్నత ప్రభువైన యెహోవా
పవిత్రశక్తి నా మీద ఉంది,[c]
సాత్వికులకు మంచివార్త ప్రకటించడానికి
యెహోవా నన్ను అభిషేకించాడు.[d]
నలిగిన హృదయం గలవాళ్లను బాగు
చేయడానికి,
బందీలకు విడుదలను ప్రకటించడానికి,
ఖైదీల కళ్లు పెద్దగా తెరవబడతాయని
ప్రకటించడానికి ఆయన నన్ను
పంపాడు.[e]
2 యెహోవా అనుగ్రహ సంవత్సరం
గురించి,
మన దేవుని ప్రతీకార రోజు[f] గురించి
ప్రకటించడానికి,
దుఃఖించే వాళ్లందర్నీ ఓదార్చడానికి[g]
ఆయన నన్ను పంపాడు.
3 సీయోను విషయంలో
దుఃఖిస్తున్న వాళ్లకు
బూడిదకు బదులు అలంకార కిరీటాన్ని,
ఏడ్పుకు బదులు సంతోష తైలాన్ని,
కృంగిపోయిన మనసుకు బదులు స్తుతి
వస్త్రాన్ని ఇవ్వడానికి ఆయన నన్ను
పంపాడు.
వాళ్లు నీతి వృక్షాలు అని,
తనకు మహిమ* తెచ్చుకోవడానికి
యెహోవా నాటిన చెట్లు అని పిలవబ
డతారు.[h]

4 వాళ్లు పురాతన శిథిలాల్ని తిరిగి
నిర్మిస్తారు;
ఒకప్పటి నిర్మానుష్య స్థలాల్ని మళ్లీ
నిలబెడతారు,[a]
నాశనమైన నగరాల్ని,
తరతరాలపాటు నిర్మానుష్యంగా
పడివున్న స్థలాల్ని[b] బాగుచేస్తారు.[c]
5 “అపరిచితులు వచ్చి మీ గొర్రెల
మందల్ని కాస్తారు,
పరదేశులు[d] మీ రైతులుగా, మీ ద్రాక్ష
తోటల కాపలావాళ్లుగా ఉంటారు.[e]
6 మీరేమో యెహోవా యాజకులని పిలవ
బడతారు;[f]
వాళ్లు మిమ్మల్ని మన దేవుని పరిచారకు
లని పిలుస్తారు.
మీరు దేశాల వనరుల్ని అనుభవిస్తారు,[g]
వాళ్ల మహిమగల సంపదల్ని బట్టి మీరు
గొప్పలు చెప్పుకుంటారు.
7 మీరు అవమానానికి బదులు రెట్టింపు
గౌరవం పొందుతారు,
అవమానం పాలయ్యే బదులు సంతో
షంతో కేకలు వేస్తారు.
అవును, వాళ్లు తమ దేశంలో రెండుపాళ్లు
పొందుతారు.[h]
నిత్య సంతోషం వాళ్ల సొంతమౌతుంది.[i]
8 ఎందుకంటే యెహోవానైన నేను
న్యాయాన్ని ప్రేమిస్తాను;[j]
దోపిడీ అన్నా, అవినీతి అన్నా నాకు
అసహ్యం.[k]
నేను నమ్మకంగా వాళ్ల జీతం వాళ్లకు
ఇస్తాను,
వాళ్లతో శాశ్వత ఒప్పందం చేస్తాను.[l]
9 దేశాల మధ్య వాళ్ల సంతానం,*
జనాల మధ్య వాళ్ల వంశస్థులు సుప్రసిద్ధు
లౌతారు.[m]
వాళ్లను చూసేవాళ్లందరూ
వాళ్లు యెహోవా దీవించినవాళ్ల సంతాన
మని[n] గుర్తుపడతారు.”

---

60:21; 61:3 *లేదా “సౌందర్యం.”

61:9 *అక్ష., “విత్తనం.”

---

**60వ అధ్యా.**
a యెష 44:23
b యెష 43:6, 7

**61వ అధ్యా.**
c యెష 42:1
మత్త 3:16
d మత్త 11:4, 5
అపొ 10:37, 38
e లూకా 4:17-21
లూకా 7:22
అపొ 26:17, 18
f యెష 34:8
g యెష 25:8
మత్త 5:4
లూకా 6:21
h యెష 60:21

**2వ వరుస**
a యెష 49:8
యెష 51:3
b యోహె 36:33, 34
c యెష 44:26
యెష 58:12
d యెష 60:10
e యెష 14:1, 2
f నిర్గ 19:6
g యెష 23:17, 18
యెష 60:5, 7
h జెక 9:12
i యెష 35:10
j ద్వితీ 32:4
కీర్త 33:5
కీర్త 37:28
k సామె 6:16-19
l యెష 55:3
యిర్మీ 32:40
m జెక 8:13
n యెష 65:23

10 నేను యెహోవాను బట్టి చాలా
సంతోషిస్తాను.
నా ప్రాణమంతా నా దేవుణ్ణి బట్టి
సంతోషిస్తుంది.[a]
ఎందుకంటే ఆయన నాకు రక్షణ
వస్త్రాలు తొడిగాడు;[b]
నీతి అనే చొక్కా* నాకు వేశాడు,
నేను, యాజకుడి లాంటి తలపాగాను
పెట్టుకున్న[c] పెళ్లికుమారుడిలా,
తన నగలతో అలంకరించుకున్న పెళ్లి
కూతురిలా ఉన్నాను.
11 ఎందుకంటే భూమి మొక్కల్ని
మొలిపించినట్టు,
తోట తనలో నాటబడిన విత్తనాల్ని మొల
కెత్తేలా చేసినట్టు,
సర్వోన్నత ప్రభువైన యెహోవా
దేశాలన్నిటి ముందు నీతి, స్తుతి మొల
కెత్తేలా[d] చేస్తాడు.[e]

62 సీయోను నీతి తేజోవంతమైన
వెలుగులా ప్రకాశించేవరకు,[f]
దాని రక్షణ కాగడాలా మండేవరకు[g]
దాని విషయంలో నేను మౌనంగా
ఉండను,[h]
యెరూషలేము విషయంలో నేను
ఊరుకోను.
2 "ఓ స్త్రీ, దేశాలు నీ నీతిని చూస్తాయి,[i]
రాజులందరూ నీ మహిమను
చూస్తారు.[j]
యెహోవా స్వయంగా తన నోటితో పెట్టిన
కొత్త పేరుతో నువ్వు పిలవబడతావు.[k]
3 నువ్వు యెహోవా చేతిలో సౌందర్య
కిరీటంలా,
నీ దేవుని అరచేతిలో రాచ తలపాగాలా
ఉంటావు.
4 ఇకమీదట నువ్వు వదిలేయబడిన స్త్రీ
అని పిలవబడవు,[l]
నీ దేశం నిర్జన ప్రదేశమని
పిలవబడదు.[m]

61:10 *లేదా "చేతుల్లేని నిలువుటంగీ."

61వ అధ్యా.
a యెష 65:13
b యెష 52:1
ప్రక 21:2
c నిర్గ 28:39, 41
d యెష 58:11
యెష 60:18
యెష 62:7
e యెష 45:8
యెష 62:1

62వ అధ్యా.
f యెష 1:26
g యెష 51:5
h కీర్త 102:13
జెక 2:12
i యెష 54:1
యెష 60:1
j యెష 49:23
యెష 60:11
k యిర్మీ 33:16
l యెష 49:14
యెష 54:6
m యెష 32:14

2వ వరుస
a కీర్త 149:4
జెఫ 3:17
b యెష 65:18, 19
యిర్మీ 32:41
c యెష 61:11
యిర్మీ 33:9
జెఫ 3:19, 20
d ద్వితీ 28:49-51
యిర్మీ 5:17
e ద్వితీ 14:23
యెష 65:21, 22
f యెష 40:3
యెష 48:20

నువ్వు, 'దానిలోనే నా సంతోషం ఉంది'
అనే పేరుతో పిలవబడతావు,[a]
నీ దేశం 'వివాహిత' అని పిలవ
బడుతుంది.
ఎందుకంటే యెహోవా నిన్ను బట్టి
సంతోషిస్తాడు,
నీ దేశం వివాహమైన స్త్రీలా ఉంటుంది.
5 యువకుడు కన్యను పెళ్లిచేసుకున్నట్టు
నీ నివాసులు నిన్ను పెళ్లిచేసుకుంటారు.
పెళ్లికుమారుడు పెళ్లికూతురి విషయంలో
సంతోషించినట్టు
నీ దేవుడు నీ విషయంలో
సంతోషిస్తాడు.[b]
6 యెరూషలేమా, నీ ప్రాకారాల మీద నేను
కావలివాళ్లను నిలబెట్టాను.
పగలైనా, రాత్రైనా ఒక్క నిమిషం కూడా
వాళ్లు మౌనంగా ఉండకూడదు.
యెహోవాను స్తుతించే ప్రజలారా,
విశ్రమించకండి,
7 ఆయన యెరూషలేమును స్థిరంగా
స్థాపించేవరకు,
అవును, దాన్ని భూమికి స్తుతిగా చేసే
వరకు[c] ఆయనకు ఏమాత్రం విశ్రాంతి
నివ్వకండి."
8 యెహోవా తన కుడిచేతితో, తన
బలమైన బాహువుతో ఒట్టేసి ఇలా
ప్రమాణం చేశాడు:
"ఇకమీదట నేను మీ ధాన్యాన్ని మీ
శత్రువులకు ఆహారంగా ఇవ్వను,
మీరు ఎంతో కష్టపడి తయారుచేసుకున్న
కొత్త ద్రాక్షారసాన్ని పరదేశులు
తాగరు.[d]
9 ఎవరైతే ధాన్యాన్ని సమకూర్చారో
వాళ్లే దాన్ని తిని యెహోవాను
స్తుతిస్తారు;
ద్రాక్షారసాన్ని సమకూర్చిన వాళ్లే
దాన్ని నా పవిత్ర ప్రాంగణాల్లో
తాగుతారు."[e]
10 రండి, నగర ద్వారాల గుండా రండి.
ప్రజల కోసం దారిని సిద్ధం చేయండి.[f]

ఎత్తు చేయండి, రహదారిని ఎత్తు
చేయండి.
దాని మీదున్న రాళ్లను తీసేయండి.[a]
జనాల కోసం ధ్వజాన్ని* నిలబెట్టండి.[b]
11 ఇదిగో! భూమి అంచుల్లో ఉన్న ప్రజలకు
యెహోవా ఇలా చాటించాడు:
“సీయోను కూతురుకు ఇలా చెప్పండి:
‘ఇదిగో! నీ రక్షణ వస్తోంది.[c]
ఇదిగో! ఆయనిచ్చే ప్రతిఫలం ఆయన
దగ్గరే ఉంది,
ఆయనిచ్చే జీతం ఆయన ముందే
ఉంది.’ ”[d]
12 వాళ్లు పవిత్రమైన ప్రజలు అని,
యెహోవా తిరిగి కొన్నవాళ్లు[e] అని
పిలవబడతారు,
నువ్వేమో ‘కోరదగినది’ అని, ‘వదిలేయ
బడని నగరం’[f] అని పిలవబడతావు.

63 ఎదోము[g] నుండి వస్తున్న ఈయన
ఎవరు?
రంగురంగుల* వస్త్రాలు వేసుకొని
బొస్రా[h] నుండి వస్తున్న ఈయన
ఎవరు?
వైభవోపేతమైన దుస్తులు ధరించి
మహాబలంతో నడిచి వస్తున్న ఈయన
ఎవరు?
“నీతిగల మాటలు మాట్లాడే నేనే,
రక్షించే గొప్పశక్తి గల నేనే.”
2 నీ బట్టలు ఎందుకు ఎర్రగా ఉన్నాయి?
నీ వస్త్రాలు ద్రాక్షతొట్టి తొక్కేవాళ్ల
వస్త్రాల్లా ఎందుకున్నాయి?[i]
3 “నేను ఒంటరిగా ద్రాక్షతొట్టి తొక్కాను.
జనాల్లో ఎవ్వరూ నాతోపాటు లేరు.
నేను కోపంతో వాళ్లను తొక్కుతూ
ఉన్నాను,
ఆగ్రహంతో వాళ్లను తొక్కేస్తూ ఉన్నాను.[j]
వాళ్ల రక్తం నా వస్త్రాల మీద చిమ్మింది,
దాంతో వాటన్నిటికీ మరకలు
అయ్యాయి.
4 ఎందుకంటే ప్రతీకారం తీర్చుకునే రోజును
నేను నిర్ణయించాను,[a]
వీళ్లను తిరిగి కొనే సంవత్సరం వచ్చేసింది.
5 నేను చూశాను, కానీ సహాయం
చేసేవాళ్లు ఎవరూ లేరు;
మద్దతు ఇవ్వడానికి ఎవ్వరూ ముందుకు
రాకపోవడం చూసి నేను ఆశ్చర్య
పోయాను.
కాబట్టి నా బాహువే రక్షణను*
తీసుకొచ్చింది,[b]
నా ఆగ్రహమే నాకు మద్దతు ఇచ్చింది.
6 నా కోపంలో జనాల్ని తొక్కాను,
నా ఆగ్రహంతో వాళ్లను మత్తిల్లజేశాను,[c]
వాళ్ల రక్తాన్ని నేలమీద ఒలికించాను.”
7 యెహోవా మా కోసం చేసిన
వాటన్నిటిని బట్టి,[d]
విశ్వసనీయ ప్రేమతో యెహోవా చేసిన
కార్యాల్ని నేను ప్రకటిస్తాను,
యెహోవాను స్తుతిస్తాను.
తన కరుణ వల్ల, తన గొప్ప విశ్వసనీయ
ప్రేమ వల్ల
ఆయన ఇశ్రాయేలు ఇంటివాళ్లకు ఎన్నో
మేలులు చేశాడు.
8 ఎందుకంటే ఆయన, “వాళ్లు నా ప్రజలు,
నా పిల్లలు, ఎప్పటికీ నమ్మకద్రోహం
చేయరు”[e] అనుకున్నాడు.
వాళ్లకు రక్షకుడు అయ్యాడు.[f]
9 వాళ్ల బాధలన్నిటిలో ఆయన బాధ
అనుభవించాడు.[g]
ఆయన సన్నిధి దూత* వాళ్లను
రక్షించాడు.[h]
తన ప్రేమను బట్టి, కనికరాన్ని బట్టి
ఆయన వాళ్లను తిరిగి కొన్నాడు,[i]
పాత రోజులన్నిట్లో వాళ్లను ఎత్తుకొని
మోస్తూ వచ్చాడు.[j]
10 కానీ వాళ్లు తిరుగుబాటు చేశారు,[k]
ఆయన పవిత్రశక్తిని దుఃఖపెట్టారు.[l]

**62వ అధ్యా.**
a యెష 57:14
b ఎజ్రా 1:1, 3; యెష 11:12; యెష 49:22
c జెక 9:9; మత్త 21:5; యోహా 12:15
d యెష 40:9, 10; ప్రక 22:12
e కీర్త 107:2, 3
f యెష 54:7

**63వ అధ్యా.**
g కీర్త 137:7; యెష 34:5, 6
h ఆమో 1:12
i యోవే 3:13; ప్రక 14:19, 20; ప్రక 19:15
j యెష 34:2

**2వ వరుస**
a యెష 34:8; యెష 35:4; యెష 61:1, 2
b యెష 51:9; యెష 52:10; యెష 59:16
c యిర్మీ 25:15, 16
d కీర్త 78:12; కీర్త 105:5
e నిర్గ 24:7
f నిర్గ 14:30
g నిర్గ 3:7
h నిర్గ 14:19; నిర్గ 23:20
i ద్వితీ 7:8
j నిర్గ 19:4; ద్వితీ 1:31
k ద్వితీ 9:7
l అపొ 7:51; ఎఫె 4:30

62:10 *లేదా “ధ్వజస్తంభాన్ని.” 63:1 *లేదా “ముదురు ఎరుపు” అయ్యుంటుంది.

63:5 *లేదా “విజయాన్ని.” 63:9 *లేదా “వ్యక్తిగత సందేశకుడు.”

దాంతో ఆయన వాళ్లకు శత్రువు
అయ్యాడు,[a]
వాళ్లతో పోరాడాడు.[b]
11 అప్పుడు వాళ్లు పాత రోజుల్ని,
అంటే ఆయన సేవకుడైన మోషే రోజుల్ని
గుర్తుచేసుకొని ఇలా అన్నారు:
"తన ప్రజల కాపరులతో పాటు[c] వాళ్లను
సముద్రం గుండా బయటికి తీసు
కొచ్చిన దేవుడు[d] ఎక్కడ?
అతనిలో తన పవిత్రశక్తిని ఉంచిన
దేవుడు[e] ఎక్కడ?
12 మోషే కుడిచేతితో పాటు మహిమగల
తన బాహువును పంపించిన దేవుడు[f]
ఎక్కడ?
తనకు శాశ్వతమైన పేరు కలిగేలా[g]
వాళ్ల ముందు నీళ్లను పాయలుగా చేసిన
దేవుడు[h] ఎక్కడ?
13 మైదానంలో గుర్రం నడిచినట్టు
వాళ్లు తొట్రుపడకుండా నడిచివెళ్లేలా
ఉప్పొంగే* జలాల గుండా వాళ్లను
నడిపించిన దేవుడు ఎక్కడ?
14 లోయ మైదానంలోకి వెళ్లినప్పుడు
పశువులు విశ్రాంతి తీసుకున్నట్టు
యెహోవా పవిత్రశక్తి వాళ్లకు విశ్రాంతి
నిచ్చింది."[i]
నీకు ఘనమైన* పేరు తెచ్చుకోవడానికి[j]
నీ ప్రజల్ని నువ్వు అలా నడిపించావు.
15 పరలోకం నుండి, అంటే పవిత్రమైన,
మహిమాన్వితమైన*
నీ ఉన్నత నివాసం నుండి చూడు.
నీ ఆసక్తి, నీ గొప్ప బలం ఏమయ్యాయి?
నీ కనికరం, నీ కరుణ[k] నిన్ను కదిలిం
చట్లేదా?[l]
నా మీద నువ్వు వాటిని చూపించట్లేదు.
16 ఎంతైనా నువ్వే మా తండ్రివి;[m]
అబ్రాహాముకు మేము తెలియక
పోయినా,
ఇశ్రాయేలు మమ్మల్ని గుర్తు
పట్టకపోయినా
యెహోవా, నువ్వే మా తండ్రివి.
ప్రాచీనకాలం నుండి మా విమోచకుడు
అనే పేరు నీకుంది.[a]
17 యెహోవా, నీ మార్గాల నుండి మమ్మల్ని
ఎందుకు తప్పిపోనిస్తున్నావు?*
నీకు భయపడకుండా ఉండేలా మా
హృదయాల్ని ఎందుకు కఠినం
కానిస్తున్నావు?#[b]
నీ సేవకుల కోసం,
నీ స్వాస్థ్యపు గోత్రాల కోసం తిరిగి రా.[c]
18 అది నీ పవిత్ర ప్రజల స్వాధీనంలో
కొంతకాలం పాటే ఉంది.
మా శత్రువులు నీ పవిత్రమైన స్థలాన్ని
తొక్కారు.[d]
19 మేము చాలా ఎక్కువకాలం పాటు,
నువ్వు ఎప్పుడూ పరిపాలించని ప్రజల్లా,
నీ పేరుతో పిలవబడని ప్రజల్లా
ఉన్నాం.

**64** నీ ముందు పర్వతాలు కంపించేలా
నువ్వు ఆకాశాన్ని చీల్చుకొని కిందికి
దిగివస్తే,
2 అగ్ని గచ్చపొదల్ని కాల్చేసి
నీళ్లను మరిగించినట్టు నువ్వు దిగివస్తే,
నీ శత్రువులకు నీ పేరు తెలుస్తుంది,
దేశాలు నీ ముందు భయంతో
వణుకుతాయి!
3 మేము ఊహించడానికి కూడా భయపడే
సంభ్రమాశ్చర్య కార్యాలు నువ్వు
చేసినప్పుడు[e]
నువ్వు దిగివచ్చావు, నీ ముందు
పర్వతాలు కంపించాయి.[f]
4 తన కోసం కనిపెట్టుకొని* ఉన్నవాళ్ల
తరఫున చర్య తీసుకునే
నీలాంటి దేవుడి గురించి ప్రాచీనకాలం

**63వ అధ్యా.**
a లేవీ 26:14, 17
ద్వితీ 28:63
b యిర్మీ 21:5
c కీర్త 77:20
d నిర్గ 14:30
యెష 51:10
e సం 11:16, 17
f నిర్గ 6:1, 6
నిర్గ 15:16
g నిర్గ 9:15, 16
నిర్గ 14:17
రోమా 9:17
h నిర్గ 14:21, 22
i యెహో 22:4
j 2స 7:23
నెహె 9:10
k ద్వితీ 4:31
నెహె 9:17
l యిర్మీ 31:20
m నిర్గ 4:22

**2వ వరుస**
a యెష 41:14
b యెష 6:10
c కీర్త 74:2
కీర్త 80:14, 15
d 2ది 36:19
యెష 64:11
విలా 1:10

**64వ అధ్యా.**
e నిర్గ 34:10
f హబ 3:6

63:13 *లేదా "అగాధ." 63:14, 15 *లేదా "సుందరమైన."

63:17 *లేదా "తప్పిపోయేలా చేస్తున్నావు?" #అక్ష., "చేస్తున్నావు?" 64:4 *లేదా "ఓపిగ్గా ఎదురుచూస్తూ."

నుండి ఎవ్వరూ వినలేదు,
గమనించలేదు,
ఏ కన్నూ అలాంటి దేవుణ్ణి చూడలేదు.[a]
5 నిన్ను గుర్తుపెట్టుకొని, నీ మార్గాల్ని
అనుసరిస్తూ
సంతోషంగా సరైనవాటిని చేసేవాళ్లను[b]
కలుసుకోవడానికి నువ్వు
వచ్చావు.
ఇదిగో! మేము పాపం చేస్తూ ఉన్నప్పుడు
నీకు కోపమొచ్చింది,[c]
మేము చాలాకాలం పాటు అలా పాపాలు
చేశాం.
రక్షణ పొందడానికి ఇప్పుడు మేము
అర్హులమేనా?
6 మేమంతా అపవిత్రుడైన వ్యక్తిలా
తయారయ్యాం,
మా నీతికార్యాలన్నీ మైలగుడ్డలా*
ఉన్నాయి.[d]
మేమంతా ఆకులా వాడిపోతాం,
మా తప్పులు గాలిలా మమ్మల్ని కొట్టుకొ
నిపోతాయి.
7 నీ పేరు ఎత్తి ప్రార్థించేవాళ్లు ఎవరూ లేరు,
నిన్ను గట్టిగా పట్టుకునేలా
తమను తాము పురికొల్పుకునేవాళ్లు
ఎవరూ లేరు;
ఎందుకంటే, నువ్వు మా నుండి
నీ ముఖాన్ని దాచుకున్నావు,[e]
మా తప్పుల వల్ల మేము కరిగిపోయేలా
చేస్తున్నావు.
8 కానీ యెహోవా, నువ్వే మా తండ్రివి.[f]
మేము బంకమట్టి, నువ్వు మా
కుమ్మరివి;*[g]
మేమంతా నీ చేతి పని.
9 యెహోవా, మా మీద మరీ అంత
కోప్పడకు,[h]
మా తప్పుల్ని ఎల్లకాలం గుర్తుంచుకోకు.
దయచేసి మా వైపు చూడు, మేమంతా
నీ ప్రజలమే కదా.
10 నీ పవిత్ర నగరాలు ఎడారిలా మారిపో
యాయి.
సీయోను ఎడారిగా మారింది,
యెరూషలేము పాడుబడ్డ భూమిలా
తయారైంది.[a]
11 పవిత్రమైన, మహిమాన్వితమైన* మా
మందిరం,
మా పూర్వీకులు నిన్ను స్తుతించిన
మందిరం,
అగ్నితో కాల్చేయబడింది,[b]
మాకు ప్రియమైనవన్నీ శిథిలాలుగా
మిగిలాయి.
12 యెహోవా, ఇంత జరిగినా నువ్వు
ఇంకా చర్య తీసుకోవా?
మౌనంగా ఉండి మమ్మల్ని ఇంతలా
బాధలు పడనిస్తావా?[c]

**65** “నా కోసం అడగని వాళ్లను నన్ను
వెతకనిచ్చాను;
నన్ను వెతకని వాళ్లకు నేను దొరికాను.[d]
నా పేరు ఎత్తని జనంతో ‘నేను ఇక్క
డున్నాను, నేను ఇక్కడున్నాను!’ అని
అన్నాను.[e]
2 మొండి ప్రజల[f] కోసం,
తమ సొంత ఆలోచనల ప్రకారం
ప్రవర్తిస్తూ[g]
చెడ్డ మార్గంలో నడుస్తున్న ప్రజల[h] కోసం
రోజంతా నేను నా చేతులు చాపాను;
3 తోటల్లో బలులు అర్పిస్తూ,[i] ఇటుకల
మీద ధూపం వేస్తూ
వాళ్లు అస్తమానం ముఖం మీదే నన్ను
అవమానించారు.[j]
4 వాళ్లు సమాధుల మధ్య కూర్చుంటారు,[k]
పందుల మాంసం తింటూ[l]
చాటుగా ఉన్న చోట్లలో* రాత్రి
గడుపుతారు,
కంపుకొట్టేవాటి# పులుసు వాళ్ల పాత్రల్లో
ఉంది.[m]

64:6 *లేదా “రుతుస్రావపు గుడ్డలా.” 64:8 *లేదా “రూపకర్తవు.”

64:11 *లేదా “సుందరమైన.” 65:4 *లేదా “కాపలా గుడిసెల్లో” అయ్యుంటుంది. #లేదా “అపవిత్రమైనవాటి.”

**64వ అధ్యా.**
a కీర్త 130:6-8; యెష 25:9; మీకా 7:7; 1కొ 2:9
b జెఫ 2:3; అపొ 10:34, 35
c యెష 1:21; యెష 63:10
d లేవీ 12:2; లేవీ 15:20
e ద్వితీ 31:17; యెష 57:17
f యెష 63:16
g యెష 29:16; యెష 45:9; యిర్మీ 18:6
h కీర్త 74:1; కీర్త 79:5

**2వ వరుస**
a కీర్త 79:1; విలా 1:4; విలా 5:18; మీకా 3:12
b 2ది 36:17, 19; యిర్మీ 52:12, 13
c కీర్త 74:10, 11; జెక 1:12

**65వ అధ్యా.**
d యెష 55:6, 7
e రోమా 10:20, 21
f ద్వితీ 31:27; నెహె 9:29; జెక 7:11
g యిర్మీ 5:23
h యెష 59:7, 8; యిర్మీ 35:15
i యెష 1:29; యెష 66:17
j 2రా 17:16, 17; యిర్మీ 32:29
k సం 19:16
l లేవీ 11:7, 8; యెష 66:17
m ద్వితీ 14:3

5 వాళ్లు, 'నువ్వు అక్కడే ఉండు, నా దగ్గరికి
రావద్దు,
ఎందుకంటే నేను నీకన్నా పవిత్రుణ్ణి'*
అంటారు.
వాళ్లు నా ముక్కురంధ్రాల్లో పొగలా,
రోజంతా మండుతున్న నిప్పులా
ఉన్నారు.
6 ఇదిగో! అది నా ముందు రాయబడింది;
నేను ఊరికే నిలబడను,
వాళ్లకు ప్రతీకారం చేస్తాను,[a]
నేను వాళ్ల మీద పూర్తిగా పగతీర్చు
కుంటాను.
7 వాళ్ల తప్పుల్ని బట్టి, వాళ్ల పూర్వీకుల
తప్పుల్ని బట్టి అలా చేస్తాను"[b] అని
యెహోవా అంటున్నాడు.
"వాళ్లు పర్వతాల మీద ధూపం వేసి
కొండల మీద నన్ను నిందించారు[c] కాబట్టి
నేను ముందుగా వాళ్ల కూలిని వాళ్లకు
పూర్తిగా లెక్క కట్టి ఇస్తాను."
8 యెహోవా ఇలా అంటున్నాడు:
"ద్రాక్షగుత్తిలో కొత్త ద్రాక్షారసం కనిపించి
నప్పుడు
'దాన్ని పాడు చేయొద్దు, అందులో కాస్త
మంచిది* ఉంది' అని అంటారు కదా?
నా సేవకుల విషయంలో నేను కూడా
అలాగే చేస్తాను;
నేను వాళ్లందర్నీ నాశనం చేయను.[d]
9 నేను యాకోబు నుండి ఒక సంతానాన్ని*
బయటికి తెస్తాను,
యూదా నుండి, నా పర్వతాల్ని
స్వాస్థ్యంగా పొందే వ్యక్తిని బయటికి
తెస్తాను;[e]
నేను ఎంచుకున్న వాళ్లు దాన్ని స్వాధీనం
చేసుకుంటారు,
నా సేవకులు అందులో నివసిస్తారు.[f]
10 షారోను[g] గొర్రెలకు మేత స్థలం అవు
తుంది,
ఆకోరు లోయ[a] పశువులకు విశ్రాంతి
స్థలం అవుతుంది,
నన్ను వెదికే నా ప్రజల కోసం అలా
జరుగుతుంది.
11 కానీ మీరు యెహోవాను మర్చిపోయే
ప్రజలు,[b]
మీరు నా పవిత్ర పర్వతాన్ని
మర్చిపోయి[c]
అదృష్ట దేవతకు బల్లను సిద్ధం చేస్తారు,
విధి దేవుడికి పానీయార్పణలు
అర్పిస్తారు.
12 కాబట్టి నేను మిమ్మల్ని ఖడ్గానికి
అప్పగిస్తాను,[d]
వధించబడడం కోసం మీరంతా
వంగుతారు,[e]
ఎందుకంటే నేను పిలిచాను, కానీ మీరు
పలకలేదు,
నేను మాట్లాడాను, కానీ మీరు
వినలేదు;[f]
మీరు నా దృష్టిలో చెడ్డవైనవి చేస్తూ
వచ్చారు,
నాకు నచ్చని వాటిని ఎంచుకున్నారు."[g]
13 కాబట్టి సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా అంటున్నాడు:
"ఇదిగో! నా సేవకులు భోజనం చేస్తారు,
కానీ మీరు ఆకలిగా ఉంటారు.[h]
నా సేవకులు నీళ్లు తాగుతారు,[i] కానీ
మీరు దాహంగా ఉంటారు.
నా సేవకులు సంతోషిస్తారు,[j] కానీ మీరు
అవమానాలపాలు అవుతారు.[k]
14 ఇదిగో! నా సేవకులు హృదయానందంతో
సంతోషంగా కేకలు వేస్తారు,
కానీ మీరు హృదయ వేదనతో
ఏడుస్తారు,
కృంగిన మనసుతో* విలపిస్తారు.
15 మీరు విడిచివెళ్లే పేరును, నేను
ఎంచుకున్న ప్రజలు శపించడానికి
ఉపయోగిస్తారు,

65:5 *లేదా "ఎందుకంటే నా పవిత్రతను నీకు బదిలీ చేస్తాను" అయ్యుంటుంది. 65:8 *అక్ష., "దీవెన." 65:9 *అక్ష., "విత్తనాన్ని."

65:14 *పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి.

65వ అధ్యా.
a కీర్త 50:3, 21; యిర్మీ 16:18; యెహె 11:21
b నిర్గ 20:4, 5; లేవీ 26:39
c 1రా 22:41, 43; 2రా 12:3
d యిర్మీ 30:11; ఆమో 9:8
e యెష 60:21; యెహె 37:21; ఓబ 17
f యెష 61:7; జెఫ 3:20
g యెష 33:9

2వ వరుస
a యెహో 7:24; హోషే 2:15
b యెష 1:4
c 2ది 28:24; 2ది 34:25
d లేవీ 26:25; యెహె 6:13
e యెహె 9:6
f 2ది 36:15, 16
g యెష 66:3
h కీర్త 37:19, 25; ఆమో 8:11
i యెష 49:10
j యెష 66:14
k యెష 66:5

సర్వోన్నత ప్రభువైన యెహోవా మీలో
ప్రతీ ఒక్కర్ని హతమారుస్తాడు,
కానీ తన సేవకుల్ని ఆయన వేరే పేరుతో
పిలుస్తాడు;[a]
16 దానివల్ల భూమ్మీద తమ కోసం దీవెనను
వెదికే వాళ్లు
సత్యవంతుడైన* దేవుని చేత దీవించ
బడతారు,
భూనివాసుల్లో ఒట్టేసి ప్రమాణం
చేసేవాళ్లు
సత్యవంతుడైన* దేవుని తోడని ప్రమాణం
చేస్తారు.[b]
ఎందుకంటే పాత కష్టాలన్నీ మరవ
బడతాయి;
అవి నా కళ్లకు కనిపించకుండా దాచబ
డతాయి.[c]
17 ఎందుకంటే ఇదిగో! నేను కొత్త
ఆకాశాన్ని, కొత్త భూమిని
సృష్టిస్తున్నాను;[d]
పాత సంగతులు గుర్తుకురావు,
అవి హృదయంలో కూడా ఉండవు.*[e]
18 నేను సృష్టించేవాటిని బట్టి
మీరు ఉల్లసించండి, ఎప్పటికీ సంతో
షించండి.
ఎందుకంటే, ఇదిగో! నేను సీయోనును
సంతోష కారణంగా చేయబోతున్నాను,
దాని ప్రజల్ని ఉల్లాస కారణంగా చేయబో
తున్నాను.[f]
19 నేను యెరూషలేమును బట్టి
ఆనందిస్తాను, నా ప్రజల్ని బట్టి
చాలా సంతోషిస్తాను;[g]
ఏడ్పులు గానీ, ఆర్తనాదాలు గానీ
ఇంకెప్పుడూ దానిలో వినిపించవు."[h]
20 "పుట్టిన కొన్ని రోజులకే చనిపోయే
పసిబిడ్డలు గానీ,
ఆయుష్షు నిండకుండానే చనిపోయే
ముసలివాళ్లు గానీ అక్కడ ఇక
ఉండరు.
ఎందుకంటే, నూరేళ్ల వయసులో
చనిపోయే వ్యక్తి కూడా బాలుడిగానే
ఎంచబడతాడు,
పాపం చేసిన వ్యక్తి వందేళ్లవాడైనా సరే
శపించబడతాడు.*
21 వాళ్లు ఇళ్లు కట్టుకొని వాటిలో
నివసిస్తారు,[a]
ద్రాక్షతోటలు నాటుకొని వాటి పండ్లు
తింటారు.[b]
22 వాళ్లు కట్టుకున్న ఇళ్లలో వేరేవాళ్లు
నివసించరు,
వాళ్లు నాటుకున్న వాటిని వేరేవాళ్లు
తినరు.
ఎందుకంటే నా ప్రజల ఆయుష్షు వృక్ష
ఆయుష్షు అంత ఉంటుంది,[c]
నేను ఎంచుకున్న ప్రజలు తమ చేతుల
కష్టాన్ని పూర్తిగా అనుభవిస్తారు.
23 వాళ్లు వృథాగా ప్రయాసపడరు,[d]
అకస్మాత్తుగా వచ్చే అపాయానికి
గురయ్యేలా పిల్లల్ని కనరు;
ఎందుకంటే వాళ్లు, వాళ్ల వంశస్థులు[e]
యెహోవా దీవించిన సంతానం.[f]
24 వాళ్లు వేడుకోకముందే నేను జవాబిస్తాను;
వాళ్లు మాట్లాడడం పూర్తికాక ముందే
నేను వింటాను.
25 తోడేలు, గొర్రెపిల్ల కలిసి మేస్తాయి,
సింహం ఎద్దులా గడ్డి తింటుంది,[g]
పాముకు మట్టి ఆహారమౌతుంది.
నా పవిత్ర పర్వతమంతటా అవి ఏ
హాని గానీ, నాశనం గానీ చేయవు"[h]
అని యెహోవా అంటున్నాడు.

# 66

యెహోవా ఇలా అంటున్నాడు:
"ఆకాశం నా సింహాసనం,
భూమి నా పాదపీఠం.[i]
మరి మీరు నా కోసం ఎలాంటి మందిరం
కట్టగలరు?[j]
నా విశ్రాంతి స్థలం ఎక్కడ?"[k]

65:16 *లేదా "నమ్మకమైన." అక్ష., "ఆమేన్."
65:17 *అక్ష., "హృదయంలోకి కూడా రావు."
65:20 *లేదా "వందేళ్లు నిండకుండానే చనిపోయే వ్యక్తి శాపగ్రస్తుడిగా ఎంచబడతాడు" అయ్యుంటుంది.

**65వ అధ్యా.**
a యెష 62:2, యిర్మీ 33:16
b ద్వితీ 6:13
c యెష 12:1, యిర్మీ 31:12, జెఫ 3:14, 15
d ఎజ్రా 5:2, యెష 51:16, యెష 66:22, 2పే 3:13
e ప్రక 21:1, 4
f యెష 51:11
g యెష 62:4, యిర్మీ 32:41
h యెష 25:8, యిర్మీ 31:12

**2వ వరుస**
a యిర్మీ 31:4
b యెష 62:8, ఆమో 9:14
c కీర్త 92:12-14
d లేవీ 26:3-5, ద్వితీ 28:4
e యెష 66:22
f యెష 61:9
g యెష 35:9, హోషే 2:18
h యెష 2:3, 4, యెష 11:6-9, మీకా 4:2

**66వ అధ్యా.**
i మత్త 5:34, 35
j 2ది 6:18, అపొ 17:24
k 1ది 28:2, అపొ 7:48-50

2 యెహోవా ఇలా అంటున్నాడు:
"స్వయంగా నా చేతులే వీటన్నిటినీ
చేశాయి,
అవన్నీ అలాగే వచ్చాయి.[a]
అయితే వీళ్లను, అంటే
విరిగిన మనసు కలిగి, నా
మాటకు భయపడే వినయస్థుల్ని నేను
చూస్తాను.[b]
3 ఎద్దును వధించేవాడు, మనిషిని
చంపేవాడిలా ఉన్నాడు.[c]
గొర్రెను బలి ఇచ్చేవాడు, కుక్క మెడను
విరగ్గొట్టేవాడిలా ఉన్నాడు.[d]
కానుక అర్పించేవాడు, పంది రక్తాన్ని
అర్పించేవాడిలా ఉన్నాడు![e]
సాంబ్రాణితో జ్ఞాపకార్థ అర్పణను
అర్పించేవాడు,[f] మంత్రాలతో దీవించే
వాడిలా* ఉన్నాడు.[g]
వాళ్లు తమకు నచ్చిన దారుల్ని
ఎంచుకున్నారు,
అసహ్యమైనవాటిని బట్టి
సంతోషిస్తున్నారు.
4 కాబట్టి నేను వాళ్లను శిక్షించడానికి
మార్గాల్ని ఎంచుకుంటాను,[h]
వాళ్లు భయపడేవాటినే వాళ్లమీదికి
రప్పిస్తాను.
ఎందుకంటే నేను పిలిచినప్పుడు ఎవ్వరూ
పలకలేదు;
నేను మాట్లాడినప్పుడు ఎవ్వరూ
వినలేదు.[i]
వాళ్లు నా దృష్టిలో చెడ్డవైనవి చేస్తూ
వచ్చారు,
నాకు నచ్చని వాటిని ఎంచుకున్నారు."[j]
5 యెహోవా మాటకు భయపడేవాళ్లారా,
ఆయన ఏం చెప్తున్నాడో వినండి:
"మిమ్మల్ని ద్వేషించి, నా పేరును బట్టి
మిమ్మల్ని దూరం పెట్టే మీ సహోద
రులు, 'యెహోవా మహిమపర్చ
బడాలి!' అని అంటున్నారు.[k]

66:3 * లేదా "విగ్రహాన్ని స్తుతించేవాడిలా" అయ్యుంటుంది.

**66వ అధ్యా.**
a యెష 40:26
b 2రా 22:18, 19 లూకా 18:14
c యెష 1:11
d లేవీ 11:27
e ద్వితీ 14:8
f లేవీ 2:1, 2
g యెష 1:13
h ద్వితీ 28:15
i యిర్మీ 7:13
j 2రా 21:9 యెష 65:3
k యెష 5:18, 19 యెష 29:13

**2వ వరుస**
a యెష 65:13, 14 యిర్మీ 17:13, 18
b యెష 54:1
c కీర్త 137:6
d యెష 44:23
e యెష 9:7

కానీ ఆయన ప్రత్యక్షమై మీకు సంతోషం
తెస్తాడు,
వాళ్లేమో అవమానాలపాలు
అవుతారు."[a]
6 నగరంలో కోలాహలం వినిపిస్తోంది,
ఆ శబ్దం ఆలయం నుండి వస్తోంది!
అది యెహోవా తన శత్రువులకు తగిన
శాస్తి చేస్తున్న శబ్దం.
7 పురిటినొప్పులు రాకముందే ఆమె బిడ్డను
కన్నది.[b]
ప్రసవవేదన మొదలవ్వకముందే
మగబిడ్డను కన్నది.
8 అలా జరిగిందని ఎవరైనా ఎప్పుడైనా
విన్నారా?
అలాంటివాటిని ఎవరైనా చూశారా?
ఒక్కరోజులో ఒక దేశానికి జన్మనివ్వడం
వీలౌతుందా?
ఒక్కసారిగా ఒక జనమంతా
పుడుతుందా?
అయితే, సీయోనుకు ప్రసవవేదన మొద
లవ్వగానే ఆమె కుమారుల్ని కన్నది.
9 "నేను పురిటినొప్పులు కలిగించి, బిడ్డ
పుట్టకుండా చేస్తానా?" అని యెహోవా
అడుగుతున్నాడు.
"ప్రసవవేదన కలిగించి, గర్భం మూసుకు
పోయేలా చేస్తానా?" అని నీ దేవుడు
అడుగుతున్నాడు.
10 యెరూషలేమును ప్రేమించేవాళ్లారా,[c]
మీరంతా ఆమెతోపాటు సంతోషించండి,
ఆనందించండి.[d]
ఆమె గురించి దుఃఖిస్తున్నవాళ్లారా,
మీరంతా ఆమెతో కలిసి అధికంగా
ఉల్లసించండి.
11 ఎందుకంటే ఓదార్పు అనే ఆమె చను
పాలు తాగి మీరు పూర్తిగా తృప్తి
పొందుతారు,
మీరు కడుపునిండా తాగి, ఆమె గొప్ప
వైభవాన్ని బట్టి సంతోషిస్తారు.
12 ఎందుకంటే యెహోవా ఇలా
అంటున్నాడు:
"ఇదిగో, నేను నదిలా శాంతిని,[e]

ఉప్పొంగే ప్రవాహంలా దేశాల వైభవాన్ని
ఆమెకు ఇస్తున్నాను.[a]
మీరు వాటి పాలు తాగుతారు, వాళ్లు
మిమ్మల్ని చంకనెత్తుకొని తీసుకొస్తారు,
తమ మోకాళ్ల మీద మిమ్మల్ని ఆడిస్తారు.
13 తల్లి తన కుమారుణ్ణి ఓదార్చినట్టు
నేను మిమ్మల్ని ఓదారుస్తూ ఉంటాను;[b]
యెరూషలేము విషయంలో మీరు ఊరట
పొందుతారు.[c]
14 మీరది చూస్తారు, మీ హృదయాలు
సంతోషిస్తాయి,
మీ ఎముకలు లేతగడ్డిలా వర్ధిల్లుతాయి.
యెహోవా చెయ్యి* తన సేవకులకు
వెల్లడౌతుంది,
కానీ తన శత్రువుల మీద ఆయన తన
కోపాన్ని వెళ్లగక్కుతాడు."[d]
15 "ఎందుకంటే మహాకోపంతో ప్రతీకారం
చేయడానికి,
అగ్నిజ్వాలలతో గద్దించడానికి[e]
యెహోవా అగ్నిలా దిగివస్తాడు,[f]
ఆయన రథాలు సుడిగాలిలా ఉన్నాయి.[g]
16 ఎందుకంటే యెహోవా అగ్నితో తీర్పును
అమలుచేస్తాడు,
అవును, ఖడ్గంతో మనుషులందర్నీ
శిక్షిస్తాడు;
యెహోవా చేతిలో హతులైన వాళ్లు
చాలామంది ఉంటారు.

17 "మధ్యలో ఉన్న వ్యక్తిని అనుస
రిస్తూ తోటల్లోకి*[h] ప్రవేశించడానికి తమను
తాము పవిత్రపర్చుకుంటూ, శుద్ధీకరించు
కుంటూ, పందుల మాంసాన్ని,[i] అసహ్యమైన
వాటిని, చుంచెలుకల్ని[j] తినే వాళ్లంతా ఒకేసారి
నాశనమౌతారు" అని యెహోవా అంటున్నాడు.
18 "వాళ్ల పనుల గురించి, వాళ్ల ఆలోచనల
గురించి నాకు తెలుసు కాబట్టి, అన్ని దేశాలకు,
భాషలకు చెందిన ప్రజల్ని సమకూర్చడానికి
నేను వస్తున్నాను; వాళ్లు వచ్చి నా మహిమను
చూస్తారు."

19 "నేను వాళ్ల మధ్య ఒక సూచనను పెడ
తాను. తప్పించుకున్న వాళ్లలో కొందర్ని ఇప్పటి
వరకు నా గురించిన వార్త విననని, నా మహి
మను చూడని దేశాలకు అంటే విలుకాండ్రు
ఉండే తర్షీషు,[a] పూలు, లూదు[b] దేశాలకు;
తుబాలుకు, యావానుకు,[c] సుదూర ద్వీపా
లకు పంపిస్తాను. వాళ్లు దేశాల మధ్య నా
మహిమను ప్రకటిస్తారు.[d] 20 ఇశ్రాయేలు
ప్రజలు శుభ్రమైన పాత్రలో యెహోవా మందిరం
లోకి కానుక తెచ్చినట్టు, వాళ్లు అన్నిదేశాల్లో
నుండి మీ సహోదరులందర్నీ గుర్రాల మీద,
రథాల మీద, కప్పు ఉన్న బండ్ల మీద, కంచర
గాడిదల మీద, వేగంగా నడిచే ఒంటెల మీద
ఎక్కించుకొని యెహోవాకు కానుకగా తీసు
కొస్తారు;[e] నా పవిత్ర పర్వతమైన యెరూషలే
ముకు వాళ్లను తీసుకొస్తారు" అని యెహోవా
అంటున్నాడు.

21 "వాళ్లలో కొంతమందిని నేను యాజకు
లుగా, లేవీయులుగా తీసుకుంటాను" అని
యెహోవా అంటున్నాడు.

22 "నేను చేయబోతున్న కొత్త ఆకాశం, కొత్త
భూమి[f] ఎలాగైతే నా ముందు ఎప్పటికీ నిలిచి
వుంటాయో, అలాగే నీ సంతానం,* నీ పేరు
కూడా ఎప్పటికీ నిలిచివుంటాయి"[g] అని
యెహోవా అంటున్నాడు.

23 "అమావాస్య నుండి అమావాస్య
వరకు, విశ్రాంతి రోజు నుండి
విశ్రాంతి రోజు వరకు
నా ముందు వంగి
నమస్కారం చేయడానికి* మనుష
లందరూ వస్తారు"[h] అని యెహోవా
అంటున్నాడు.
24 "వాళ్లు బయటికి వెళ్లి, నా మీద
తిరుగుబాటు చేసినవాళ్ల కళేబరాలు
చూస్తారు;
వాటిమీదున్న పురుగులు చావవు,
వాటి అగ్ని ఆరిపోదు,[i]
ప్రజలందరూ వాటిని అసహ్యించు
కుంటారు."

66వ అధ్యా.
a యెష 60:3 హగ్గ 2:7
b యెష 51:3
c యెష 44:28 యెష 65:18, 19
d యెష 59:18
e 2థె 1:7, 8
f ద్వితీ 4:24
g కీర్త 50:3 యిర్మీ 25:32, 33
h యెష 1:29 యెష 65:3
i లేవీ 11:7, 8 యెష 65:4
j లేవీ 11:29

2వ వరుస
a ఆది 10:4
b ఆది 10:6, 13
c ఆది 10:2 యెహె 27:12, 13
d యెష 60:3 మలా 1:11
e ద్వితీ 30:1-3 యెష 11:16 యెష 43:6 యెష 60:4, 9
f యెష 65:17, 18 2పే 3:13 ప్రక 21:1
g యెష 65:23 యిర్మీ 31:35, 36
h కీర్త 86:9 జెక 14:16 మలా 1:11
i యెష 34:10 మత్త 25:41 మార్కు 9:47, 48 2థె 1:9

66:14 *లేదా "శక్తి." 66:17 *అంటే, విగ్రహ పూజ కోసం ఉపయోగించే ప్రత్యేకమైన తోటలు.

66:22 *అక్ష., "విత్తనం." 66:23 *లేదా "నన్ను ఆరాధించడానికి."

# యిర్మీయా

విషయసూచిక


1 యిర్మీయా ప్రవక్తగా నియమించబడడం (1-10)
బాదం చెట్టు దర్శనం (11, 12)
వంటపాత్ర దర్శనం (13-16)
నియామకం కోసం యిర్మీయా బలపర్చబడడం (17-19)

2 వేరే దేవుళ్ల కోసం ఇశ్రాయేలు యెహోవాను విడిచిపెట్టడం (1-37)
ఇశ్రాయేలు అడవిద్రాక్ష తీగ లాంటిది (21)
ఆమె బట్టల మీద రక్తం మరకలు (34)

3 ఇశ్రాయేలు మతభ్రష్టత్వం తీవ్రత (1-5)
ఇశ్రాయేలు, యూదాల వ్యభిచారం (6-11)
పశ్చాత్తాపపడమని పిలుపు (12-25)

4 పశ్చాత్తాపపడితే దీవెనలు వస్తాయి (1-4)
ఉత్తరం నుండి విపత్తు వస్తుంది (5-18)
రాబోయే విపత్తును బట్టి యిర్మీయా ఆవేదన (19-31)

5 ప్రజలు యెహోవా క్రమశిక్షణను తిరస్కరించడం (1-13)
నాశనమే, కానీ సమూలనాశనం కాదు (14-19)
యెహోవా ప్రజల్ని లెక్క అడుగుతాడు (20-31)

6 యెరూషలేము ముట్టడి దగ్గరపడింది (1-9)
యెరూషలేము మీద యెహోవా ఉగ్రత (10-21)
శాంతి లేకపోయినా "శాంతి ఉంది!" అని చెప్పడం (14)
ఉత్తరం నుండి క్రూరమైన దాడి (22-26)
యిర్మీయా లోహాన్ని పరీక్షించేవాడిగా పనిచేస్తాడు (27-30)

7 యెహోవా ఆలయం మీద తప్పుడు నమ్మకం (1-11)
ఆలయం షిలోహులా తయారౌతుంది (12-15)
అబద్ధ ఆరాధనను ఖండించడం (16-34)
'ఆకాశరాణిని' పూజించడం (18)
బెన్‌హిన్నోములో పిల్లల్ని బలి ఇవ్వడం (31)

8 ప్రజలు అందరూ నడిచే దారిలో వెళ్లారు (1-7)
యెహోవా వాక్యం లేని తెలివి ఏపాటిది? (8-17)
యూదా పతనాన్ని బట్టి యిర్మీయా విలపించడం (18-22)
"గిలాదులో సాంబ్రాణి లేదా?" (22)

9 యిర్మీయా తీవ్ర ఆవేదన (1-3ఎ)
యెహోవా యూదాను లెక్క అడగడం (3బి-16)
యూదాను బట్టి విలపించడం (17-22)
యెహోవాను తెలుసుకోవడాన్ని బట్టి గొప్పలు చెప్పుకోవాలి (23-26)

10 దేశాల దేవుళ్లకు, జీవంగల దేవునికి తేడా (1-16)
ముంచుకొస్తున్న నాశనం, చెర (17, 18)
యిర్మీయా దుఃఖించడం (19-22)
ప్రవక్త ప్రార్థన (23-25)
మనిషి తన అడుగును నిర్దేశించుకోలేడు (23)

11 యూదా దేవుని ఒప్పందాన్ని మీరడం (1-17)
నగరాలు ఎన్ని ఉన్నాయో, అంతమంది దేవుళ్లు (13)
యిర్మీయాను వధకు తేబడుతున్న గొర్రెపిల్లతో పోల్చడం (18-20)
సొంతూరు వాళ్లే యిర్మీయాను వ్యతిరేకించారు (21-23)

12 యిర్మీయా ఫిర్యాదు (1-4)
యెహోవా జవాబు (5-17)

13 పాడైపోయిన నార దట్టీ (1-11)
ద్రాక్షారసం కూజాలు పగలగొట్టబడతాయి (12-14)
మారని యూదా చెరలోకి వెళ్తుంది (15-27)
"కూషీయుడు తన చర్మాన్ని మార్చుకోగలడా?" (23)

14 అనావృష్టి, కరువు, ఖడ్గం (1-12)
అబద్ధ ప్రవక్తల్ని ఖండించడం (13-18)
ప్రజల పాపాల్ని యిర్మీయా ఒప్పుకోవడం (19-22)

15 యెహోవా తన తీర్పును మార్చుకోడు (1-9)
యిర్మీయా ఫిర్యాదు (10)
యెహోవా జవాబు (11-14)
యిర్మీయా ప్రార్థన (15-18)
దేవుని మాటల్ని తినడం సంతోషం (16)
యెహోవా యిర్మీయాను బలపర్చడం (19-21)

16 యిర్మీయా పెళ్లి చేసుకోకూడదు, ఏడ్వకూడదు, విందుకు వెళ్లకూడదు (1-9)
శిక్ష, పునరుద్ధరణ (10-21)

17 యూదా పాపం చెక్కబడింది (1-4)
యెహోవా మీద నమ్మకం పెట్టుకుంటే దీవెనలు (5-8)
హృదయం మోసకరమైంది (9-11)
యెహోవాయే ఇశ్రాయేలు నిరీక్షణ (12, 13)
యిర్మీయా ప్రార్థన (14-18)
విశ్రాంతి రోజును పవిత్రంగా ఆచరించాలి (19-27)

18 కుమ్మరి చేతిలో బంకమట్టి (1-12)
యెహోవా ఇశ్రాయేలుకు వీపు చూపిస్తాడు (13-17)
యిర్మీయా మీద కుట్ర; అతని మొర (18-23)

19 మట్టి కూజాను పగలగొట్టమని యిర్మీయాకు చెప్పడం (1-15)
బయలుకు పిల్లల్ని బలి ఇవ్వడం (5)

20 పషూరు యిర్మీయాను కొట్టడం (1-6)
యిర్మీయా ప్రకటించకుండా ఉండలేకపోవడం (7-13)
దేవుని సందేశం మండే అగ్ని (9)
యెహోవా పరాక్రమంగల యోధుడు (11)
యిర్మీయా ఫిర్యాదు (14-18)

21 సిద్కియా విన్నపాన్ని యెహోవా తిరస్కరించడం (1-7)
ప్రజలు జీవాన్ని లేదా మరణాన్ని ఎంచుకోవాలి (8-14)

22 చెడ్డ రాజుల మీద తీర్పు సందేశాలు (1-30)
షల్లూము గురించి (10-12)
యెహోయాకీము గురించి (13-23)
కొన్యా గురించి (24-30)

23 మంచి కాపరులు, చెడ్డ కాపరులు (1-4)
"నీతి మొలక" పరిపాలనలో భద్రత (5-8)
అబద్ధ ప్రవక్తల్ని ఖండించడం (9-32)
యెహోవా "భారం" (33-40)

24 మంచి అంజూర పండ్లు, చెడ్డ అంజూర పండ్లు (1-10)

25 దేశాలతో యెహోవా వ్యాజ్యం (1-38)
దేశాలు 70 ఏళ్లు బబులోనుకు సేవచేస్తాయి (11)
దేవుని ఉగ్రత అనే ద్రాక్షారసం గిన్నె (15)
దేశం నుండి దేశానికి విపత్తు (32)
యెహోవా చేత హతులైనవాళ్లు (33)

26 చంపుతామని యిర్మీయాను బెదిరించడం (1-15)
యిర్మీయా తప్పించబడడం (16-19)
మీకా ప్రవచనాన్ని ఎత్తిచెప్పడం (18)
ఊరియా ప్రవక్త (20-24)

27 బబులోను కాడి (1-11)
బబులోనుకు లోబడమని సిద్కియాకు చెప్పడం (12-22)

28 యిర్మీయా, అబద్ధ ప్రవక్త హనన్యా (1-17)

29 బబులోనులోని బందీలకు యిర్మీయా ఉత్తరం (1-23)
70 ఏళ్ల తర్వాత ఇశ్రాయేలీయులు తిరిగొస్తారు (10)
షెమయాకు సందేశం (24-32)

30 పునరుద్ధరణ, స్వస్థత వాగ్దానాలు (1-24)

31 ఇశ్రాయేలులో మిగిలినవాళ్లు మళ్లీ దేశంలో నివసిస్తారు (1-30)
రాహేలు తన పిల్లల కోసం ఏడుస్తుంది (15)
కొత్త ఒప్పందం (31-40)

32 యిర్మీయా పొలం కొన్నాడు (1-15)
యిర్మీయా ప్రార్థన (16-25)
యెహోవా జవాబు (26-44)

33 పునరుద్ధరణ వాగ్దానం (1-13)
"నీతి మొలక" పరిపాలనలో భద్రత (14-16)
దావీదుతో, యాజకులతో ఒప్పందం (17-26)
పగలు, రాత్రి గురించిన ఒప్పందం (20)

34 సిద్కియాకు తీర్పు సందేశం (1-7)
బానిసలకు విడుదల దయచేసే ఒప్పందాన్ని మీరడం (8-22)

35 రేకాబీయుల ఆదర్శవంతమైన విధేయత (1-19)

36 యిర్మీయా చెప్తుంటే గ్రంథపు చుట్టలో రాయడం (1-7)
గ్రంథపు చుట్టను బారూకు బిగ్గరగా చదవడం (8-19)
యెహోయాకీము గ్రంథపు చుట్టను కాల్చేయడం (20-26)
సందేశాన్ని ఇంకో గ్రంథపు చుట్టలో రాయడం (27-32)

37 కల్దీయులు తిరిగొస్తారు (1-10)
యిర్మీయాను బంధించి ఉంచడం (11-16)
సిద్కియా యిర్మీయాతో మాట్లాడాడు (17-21)
యిర్మీయాకు రొట్టెలు ఇవ్వడం (21)

38 యిర్మీయాను గోతిలో పడేయడం (1-6)
ఎబెద్మెలెకు యిర్మీయాను కాపాడడం (7-13)
లొంగిపొమ్మని యిర్మీయా సిద్కియాను వేడుకోవడం (14-28)

39 యెరూషలేము నాశనం (1-10)
సిద్కియా పారిపోవడం, పట్టుబడడం (4-7)
యిర్మీయాను కాపాడడం (11-14)
ఎబెద్మెలెకు తప్పించుకోవడం (15-18)

40 నెబూజరదాను యిర్మీయాను విడిపించడం (1-6)
దేశం మీద గెదల్యాను నియమించడం (7-12)
గెదల్యా మీద కుట్ర (13-16)

41 ఇష్మాయేలు గెదల్యాను చంపడం (1-10)
యోహానాను వల్ల ఇష్మాయేలు పారిపోవడం (11-18)

42 నిర్దేశం కోసం ప్రార్థించమని ప్రజలు యిర్మీయాను అడగడం (1-6)
"ఐగుప్తుకు వెళ్లొద్దు" అని యెహోవా చెప్పడం (7-22)

43 ప్రజలు వినకుండా ఐగుప్తుకు వెళ్లడం (1-7)
ఐగుప్తులో యిర్మీయాకు యెహోవా వాక్యం (8-13)

44 ఐగుప్తులోని యూదులకు విపత్తు వస్తుందని చెప్పడం (1-14)
ప్రజలు దేవుని హెచ్చరికను పట్టించుకోకపోవడం (15-30)
'ఆకాశరాణిని' పూజించడం (17-19)

45 బారూకుకు యెహోవా సందేశం (1-5)

46 ఐగుప్తుకు వ్యతిరేకంగా ప్రవచనం (1-26)
ఐగుప్తును నెబుకద్నెజరు జయించడం (13, 26)
ఇశ్రాయేలుకు వాగ్దానాలు (27, 28)

47 ఫిలిష్తీయులకు వ్యతిరేకంగా ప్రవచనం (1-7)

48 మోయాబుకు వ్యతిరేకంగా ప్రవచనం (1-47)

49 అమ్మోనుకు వ్యతిరేకంగా ప్రవచనం (1-6)
ఎదోముకు వ్యతిరేకంగా ప్రవచనం (7-22)
ఎదోము ఇక దేశంగా ఉండదు (17, 18)
దమస్కుకు వ్యతిరేకంగా ప్రవచనం (23-27)
కేదారు, హాసోరులకు వ్యతిరేకంగా ప్రవచనం (28-33)
ఏలాముకు వ్యతిరేకంగా ప్రవచనం (34-39)

50 బబులోనుకు వ్యతిరేకంగా ప్రవచనం (1-46)
బబులోను నుండి పారిపోండి (8)
ఇశ్రాయేలీయులు తిరిగొస్తారు (17-19)
బబులోను జలాలు ఎండిపోతాయి (38)
బబులోను నిర్జనంగా తయారౌతుంది (39,40)

51 బబులోనుకు వ్యతిరేకంగా ప్రవచనం (1-64)
బబులోను అకస్మాత్తుగా మాదీయుల చేతిలో నాశనమౌతుంది (8-12)
పుస్తకాన్ని యూఫ్రటీసులోకి విసిరేయడం (59-64)

52 సిద్కియా బబులోను మీద తిరగబడడం (1-3)
నెబుకద్నెజరు యెరూషలేమును ముట్టడించడం (4-11)
నగరాన్ని, ఆలయాన్ని నాశనం చేయడం (12-23)
ప్రజల్ని బబులోనుకు బందీలుగా తీసుకెళ్లడం (24-30)
యెహోయాకీనును చెరసాల నుండి విడుదల చేయడం (31-34)

1 హిల్కీయా కుమారుడైన యిర్మీయా*
మాటలు. హిల్కీయా బెన్యామీనుకు
చెందిన అనాతోతులోని[a] యాజకుల్లో ఒకడు.
2 ఆమోను[b] కుమారుడూ యూదా రాజూ
అయిన యోషీయా[c] పరిపాలనలోని 13వ
సంవత్సరంలో యిర్మీయా దగ్గరికి వచ్చిన
యెహోవా వాక్యం. 3 యోషీయా కుమా
రుడూ యూదా రాజూ అయిన యెహోయా
కీము[d] రోజుల్లో కూడా వాక్యం యిర్మీయా దగ్గ
రికి వచ్చింది; యోషీయా కుమారుడూ యూదా
రాజూ అయిన సిద్కియా[e] పరిపాలనలోని 11వ
సంవత్సరం వరకు, అంటే ఐదో నెలలో యెరూష
లేము ప్రజలు చెరగా వెళ్లేంత వరకు[f] వాక్యం
అతని దగ్గరికి వచ్చింది.

4 యెహోవా వాక్యం నా దగ్గరికి వచ్చి
ఇలా అంది:

5 “గర్భంలో నేను నిన్ను రూపొందించక
ముందే నువ్వు నాకు తెలుసు,*[g]
నువ్వు పుట్టకముందే నేను నిన్ను ప్రత్యేక
పర్చాను.#[h]
నేను నిన్ను దేశాలకు ప్రవక్తగా చేశాను.”
6 అయితే నేను, “అయ్యో, సర్వోన్నత
ప్రభువైన యెహోవా!
నేను చిన్నవాణ్ణి,[i] ఎలా మాట్లాడాలో
నాకు తెలీదు”[j] అన్నాను.
7 అప్పుడు యెహోవా నాతో ఇలా అన్నాడు:
“ ‘నేను చిన్నవాణ్ణి’ అని అనొద్దు.
నేను పంపించే వాళ్లందరి దగ్గరికి నువ్వు
వెళ్లాలి,
నేను నీకు ఆజ్ఞాపించే ప్రతీది చెప్పాలి.[k]
8 వాళ్లను చూసి భయపడకు,[l]
ఎందుకంటే, ‘నిన్ను కాపాడడానికి నేను
నీతో ఉన్నాను’[m] అని యెహోవా
ప్రకటిస్తున్నాడు.”

9 అప్పుడు యెహోవా తన చెయ్యి చాపి నా
నోటిని ముట్టాడు.[n] తర్వాత యెహోవా నాతో
ఇలా అన్నాడు: “నేను నా మాటలు నీ నోట
ఉంచాను.[a] 10 ఇదిగో, ఈ రోజు నేను నిన్ను
దేశాల మీద, రాజ్యాల మీద నియమించాను.
పెల్లగించడానికి, కింద పడేయడానికి; నాశనం
చేయడానికి, పడగొట్టడానికి; కట్టడానికి, నాట
డానికి నేను నిన్ను నియమించాను.”[b]

11 యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గరికి వచ్చి,
“యిర్మీయా, నీకు ఏం కనిపిస్తోంది?” అని అడి
గింది. అందుకు నేను, “బాదం చెట్టు* కొమ్మ కని
పిస్తోంది” అన్నాను.

12 యెహోవా నాతో ఇలా అన్నాడు: “నువ్వు
సరిగ్గా చూశావు, ఎందుకంటే నా మాటను నెర
వేర్చడానికి నేను మెలకువగా ఉన్నాను.”

13 యెహోవా వాక్యం రెండోసారి నా దగ్గ
రికి వచ్చి, “నీకు ఏం కనిపిస్తోంది?” అని అడి
గింది. అందుకు నేను, “మరుగుతున్న పాత్ర*
కనిపిస్తోంది, దాని మూతి ఉత్తర దిక్కుకు వ్యతి
రేకంగా# వంగి ఉంది” అన్నాను. 14 అప్పుడు
యెహోవా నాతో ఇలా అన్నాడు:

“ఉత్తరం వైపు నుండి విపత్తు
ముంచుకొస్తుంది,
అది దేశ ప్రజలందరి మీదికి
వస్తుంది.[c]
15 ఎందుకంటే, ‘ఉత్తర రాజ్యాల కుటుంబా
లన్నిటినీ నేను రప్పిస్తున్నాను’ అని
యెహోవా ప్రకటిస్తున్నాడు,[d]
‘వాళ్లు వస్తారు; వాళ్లలో ప్రతీ ఒక్కరు
యెరూషలేము ప్రవేశ ద్వారాల దగ్గర,[e]
దాని చుట్టూ ఉన్న ప్రాకారాలన్నిటి
ఎదురుగా,
యూదా నగరాలన్నిటి ఎదురుగా తమ
సింహాసనాన్ని స్థాపిస్తారు.[f]
16 నా ప్రజల దుష్టత్వమంతటిని
బట్టి వాళ్ల మీద నా తీర్పులు
ప్రకటిస్తాను,
ఎందుకంటే వాళ్లు నన్ను విడిచిపెట్టారు,[g]
వేరే దేవుళ్లకు బలులు అర్పిస్తూ వాటి
పొగ పైకిలేచేలా చేస్తున్నారు,*[h]

**1వ అధ్యా.**
a యెహో 21:8, 18
b 2రా 21:19, 20
c 2రా 22:1, 2
d 2రా 24:1; 2ది 36:4
e 2రా 24:18, 19
f 2రా 25:8, 11; యిర్మీ 52:12, 15
g న్యా 13:5; కీర్త 139:15, 16
h లూకా 1:13, 15
i 1రా 3:5, 7
j నిర్గ 4:10
k నిర్గ 7:1, 2
l యెహె 2:6
m నిర్గ 3:11, 12; యిర్మీ 15:20; అపొ 18:9, 10
n యెష 6:7

**2వ వరుస**
a నిర్గ 4:12, 15; యెహె 33:7
b యిర్మీ 18:7-10; యిర్మీ 24:5, 6
c యిర్మీ 6:1; యిర్మీ 10:22
d యిర్మీ 5:15; యిర్మీ 6:22; యిర్మీ 25:9
e యిర్మీ 39:3
f ద్వితీ 28:52; యిర్మీ 34:22; యిర్మీ 44:6
g యెహో 24:20; 2రా 22:17; 2ది 7:19, 20
h యెహె 8:10, 11; హోషే 11:2

**1:1** *బహుశా “యెహోవా హెచ్చిస్తాడు” అనే అర్థం ఉండవచ్చు. **1:5** *లేదా “నిన్ను ఎంచుకున్నాను.” #లేదా “పవిత్రపర్చాను.”

**1:11** *అక్ష., “మెలకువగా ఉండేదాని.” **1:13** *లేదా “వెడల్పాటి మూతిగల వంటపాత్ర.” #అంటే, దక్షిణం వైపుకు. **1:16** *మూలభాష పదం ధూపం వేయడాన్ని కూడా సూచించవచ్చు.

తమ చేతులతో చేసిన వాటికి వంగి
నమస్కారం చేస్తున్నారు.’[a]
17 అయితే నువ్వు నడుం కట్టుకొని,
లేచి నిలబడి, నేను నీకు ఆజ్ఞాపించేదంతా
వాళ్లకు చెప్పాలి.
వాళ్లను చూసి భయపడకు,[b]
లేదంటే వాళ్ల ముందు నువ్వు
భయపడేలా చేస్తాను.
18 ఈ రోజు నేను నిన్ను ప్రాకారంగల
నగరంలా చేశాను;
దేశమంతటి ముందు,
యూదా రాజుల ముందు, దాని
అధిపతుల ముందు,
యాజకుల ముందు, దేశ ప్రజల
ముందు[c]
నిన్ను ఇనుప స్తంభంలా, రాగి గోడల్లా
చేశాను.[d]
19 వాళ్లు ఖచ్చితంగా నీతో పోరాడతారు,
కానీ వాళ్లు నీ మీద గెలవరు,
ఎందుకంటే, ‘నిన్ను కాపాడడానికి
నేను నీతో ఉన్నాను’[e] అని యెహోవా
ప్రకటిస్తున్నాడు.”

2 యెహోవా వాక్యం నా దగ్గరికి వచ్చి ఇలా
అంది: 2 “నువ్వు వెళ్లి, యెరూషలేము
ప్రజలు వింటుండగా ఇలా ప్రకటించు, ‘యెహోవా
ఇలా అంటున్నాడు:
“నీ యౌవనం నాటి భక్తి,*[f]
పెళ్లి నిశ్చయమైనప్పుడు నువ్వు
చూపించిన ప్రేమ,[g]
ఎడారిలో,# విత్తనాలు నాటని దేశంలో
నువ్వు నన్ను అనుసరించిన తీరు[h]
నాకు బాగా గుర్తుంది.
3 ఇశ్రాయేలు యెహోవాకు పవిత్రుడు,[i]
ఆయన పంటలోని ప్రథమఫలాలు.”’
‘అతన్ని మింగేసేవాళ్లు
అపరాధులౌతారు.
వాళ్లమీదికి పెద్ద విపత్తు వస్తుంది’ అని
యెహోవా ప్రకటిస్తున్నాడు.”[j]

2:2 *లేదా “విశ్వసనీయ ప్రేమ.” #పదకోశం చూడండి.

1వ అధ్యా.
a యెష 2:8
b యెహె 2:6
c యిర్మీ 26:12
d యిర్మీ 15:20
యిర్మీ 20:11
యెహె 3:8
మీకా 3:8
e ఆది 28:15
నిర్గ 3:12
యెహో 1:5

2వ అధ్యా.
f హోషే 2:15
g నిర్గ 24:3
h ద్వితీ 2:7
i నిర్గ 19:6
ద్వితీ 7:6
j నిర్గ 17:8, 13

2వ వరుస
a ద్వితీ 32:21
b కీర్త 115:4, 8
c యెష 5:4
మీకా 6:3
d నిర్గ 14:30
e ద్వితీ 1:1
ద్వితీ 32:9, 10
f ద్వితీ 8:14, 15
g సం 13:26, 27
ద్వితీ 6:10, 11
ద్వితీ 8:7-9
h లేవీ 18:24
సం 35:33
కీర్త 78:58
కీర్త 106:38
యిర్మీ 16:18
i 1స 2:12
విలా 4:13
j యెహె 34:7, 8
k 1రా 18:19
యిర్మీ 23:13
l యెహె 20:35
మీకా 6:2

4 యాకోబు ఇంటివాళ్లారా,
ఇశ్రాయేలు వంశంలోని కుటుంబాల్లారా,
మీరంతా యెహోవా వాక్యం వినండి.
5 యెహోవా ఇలా అంటున్నాడు:
“మీ తండ్రులు నన్ను విడిచిపెట్టి
అంత దూరం వెళ్లడానికి,
వ్యర్థమైన దేవుళ్లను అనుసరించి[a]
వ్యర్థులవ్వడానికి[b]
వాళ్లకు నాలో ఏ తప్పు కనిపించింది?[c]
6 వాళ్లు, ‘ఐగుప్తు* దేశం నుండి మమ్మల్ని
బయటికి తీసుకొచ్చిన యెహోవా[d]
ఎక్కడ?
ఎడారి గుండా,
ఎడారి ప్రాంతాలతో,[e] గోతులతో నిండిన
దేశం గుండా,
అనావృష్టి,[f] కటిక చీకటి ఉన్న
దేశం గుండా,
ఏ మనిషీ సంచరించని దేశం గుండా,
మనుషులెవ్వరూ నివసించని దేశం
గుండా మమ్మల్ని నడిపించిన దేవుడు
ఎక్కడ?’ అని అడగలేదు.
7 తర్వాత నేను, పండ్ల తోటలు ఉన్న
దేశానికి మిమ్మల్ని తీసుకొచ్చాను,
మీరు దాని పండ్లను, దానిలోని మంచి
వాటిని తినాలని అలా తీసుకొచ్చాను.[g]
కానీ మీరు వచ్చి నా దేశాన్ని అపవిత్రం
చేశారు;
నా స్వాస్థ్యాన్ని అసహ్యంగా తయారు
చేశారు.[h]
8 యాజకులు, ‘యెహోవా ఎక్కడ?’
అని అడగలేదు.[i]
ధర్మశాస్త్రాన్ని బోధించేవాళ్లకు నేను
తెలీదు,
కాపరులు నాకు ఎదురుతిరిగారు,[j]
ప్రవక్తలు బయలు పేరున
ప్రవచించారు,[k]
వ్యర్థమైన దేవుళ్లను అనుసరించారు.
9 ‘కాబట్టి నేను ఇంకా మీ మీద నేరం
మోపుతూనే ఉంటాను,[l]

2:6 *లేదా “ఈజిప్టు.”

మీ పిల్లల పిల్లలమీద కూడా
నేరం మోపుతాను' అని యెహోవా
ప్రకటిస్తున్నాడు.
10 'కిత్తీము[a] తీర ప్రాంతాలకు* వెళ్లి
చూడండి.
అవును, కేదారుకు[b] మనుషుల్ని పంపి
జాగ్రత్తగా ఆలోచించండి;
ఇలాంటిది ఎప్పుడైనా జరిగిందేమో
చూడండి.
11 దేవుళ్లుకాని వాటికోసం ఏ దేశమైనా
ఎప్పుడైనా తన దేవుళ్లను
మార్చుకుందా?
కానీ నా సొంత ప్రజలు పనికిరాని
దానికోసం నా మహిమను ఇచ్చేశారు.[c]
12 ఆకాశమా, దీన్ని చూసి ఆశ్చర్యపో;
విపరీతమైన భయంతో వణికిపో' అని
యెహోవా ప్రకటిస్తున్నాడు.
13 'నా ప్రజలు రెండు తప్పులు చేశారు:
జీవజలాల ఊట అయిన నన్ను
విడిచిపెట్టారు,[d]
నీళ్లు నిలవని పగిలిపోయిన తొట్లను
తొలిపించుకున్నారు.'*
14 'ఇశ్రాయేలు సేవకుడా? ఇంట్లో పుట్టిన
దాసుడా?
మరి అతను దోపుడుసొమ్ముగా ఎందుకు
ఇవ్వబడ్డాడు?
15 కొదమ సింహాలు అతన్ని చూసి
గర్జించాయి;[e]
అవి బిగ్గరగా గర్జించాయి.
అతని దేశాన్ని భయంకరంగా
మార్చేశాయి.
అతని నగరాల్ని తగలబెట్టి నిర్మానుష్యం
చేశాయి.
16 నోఫు,*[f] తహపనేసు[g] ప్రజలు నీ జుట్టు
పీకి నీ తలను బోడిచేస్తున్నారు.
17 నీ దేవుడైన యెహోవా నిన్ను ఆ దారిలో
నడిపిస్తుండగా
ఆయన్ని విడిచిపెట్టడం వల్ల
నువ్వే కదా దాన్ని నీ మీదికి
తెచ్చుకున్నావు?[a]
18 ఇప్పుడు నువ్వు షీహోరు* నీళ్లు
తాగడానికి ఐగుప్తుకు,[b]
ఆ నది# నీళ్లు తాగడానికి అష్షూరుకు[c]
వెళ్లాలని ఎందుకు అనుకుంటున్నావు?
19 నీ దుష్టత్వమే నిన్ను సరిదిద్దాలి,
నీ నమ్మకద్రోహమే నిన్ను గద్దించాలి.
నీ దేవుడైన యెహోవాను విడిచిపెట్టడం
ఎంత తప్పో, ఎంత దుఃఖకరమో
తెలుసుకో, అర్థం చేసుకో;[d]
నువ్వు నాకు ఏమాత్రం భయపడలేదు'[e]
అని సర్వోన్నత ప్రభువూ సైన్యాలకు
అధిపతీ అయిన యెహోవా
ప్రకటిస్తున్నాడు.
20 'చాలాకాలం క్రితం నేను నీ కాడిని
విరగ్గొట్టాను,[f]
నీ సంకెళ్లను తెంచేశాను.
కానీ నువ్వు, "నేను మాత్రం నిన్ను
సేవించను" అన్నావు.
నువ్వు ఎత్తైన ప్రతీ కొండ మీద, పచ్చని
ప్రతీ చెట్టు కింద[g]
పడుకొని వ్యభిచారం చేశావు.[h]
21 నేను నిన్ను శ్రేష్ఠమైన ఎర్రని ద్రాక్ష తీగగా
నాటాను,[i] నీ విత్తనాలన్నీ మేలు రకం
విత్తనాలు;
మరి నువ్వు నా ముందు చెడ్డ
కొమ్మలుగల అడవిద్రాక్ష తీగగా ఎలా
మారావు?'[j]
22 'నువ్వు క్షారముతో,* చాలా సబ్బుతో
కడుక్కున్నా,
నీ అపరాధం మరకలా నాకు కనిపిస్తూనే
ఉంటుంది'[k] అని సర్వోన్నత ప్రభువైన
యెహోవా ప్రకటిస్తున్నాడు.
23 'నన్ను నేను మలినపర్చుకోలేదు.
బయలు దేవుళ్లను అనుసరించలేదు' అని
నువ్వు ఎలా అంటున్నావు?

2:10 *లేదా "ద్వీపాలకు." 2:13 *బహుశా రాతిలో నుండి కావచ్చు. 2:16 *లేదా "మెంఫిస్."

2:18 *అంటే, నైలు నది శాఖ. #అంటే, యూఫ్రటీసు. 2:22 *లేదా "చాకలి సోడాతో."

**2వ అధ్యా.**
a ఆది 10:2, 4
b ఆది 25:13
కీర్త 120:5
యిర్మీ 49:28
c కీర్త 106:20
d కీర్త 36:9
యిర్మీ 17:13
ప్రక 22:1
e యెష 5:29
యిర్మీ 4:7
f యిర్మీ 46:19
g యిర్మీ 43:4, 7
యిర్మీ 46:14
యెహె 30:18

**2వ వరుస**
a 1ది 28:9
2ది 7:19, 20
b యెష 30:2
యెష 31:1
విలా 5:6
యెహె 16:26
యెహె 17:15
c 2రా 16:7
హోషే 5:13
d యిర్మీ 4:18
e యిర్మీ 5:22
f లేవీ 26:13
g 1రా 14:22, 23
యెహె 6:13
h నిర్గ 34:15
యెహె 16:15, 16
i నిర్గ 15:17
కీర్త 80:8
యెష 5:1
j యెష 5:4
k యిర్మీ 16:17

లోయలో నువ్వు ఎలా
ప్రవర్తించావో చూడు,
నువ్వు ఏమేం చేశావో పరిశీలించుకో.
నువ్వు ఇష్టమొచ్చినట్టు అటూఇటూ
వేగంగా పరుగెత్తే ఆడ ఒంటెలా
ఉన్నావు;
24 ఎడారికి అలవాటుపడి, కామోద్రేకంతో
మగ వాసన కోసం గాలిస్తున్న
అడవి గాడిదలా ఉన్నావు.
ఎదకు వచ్చినప్పుడు దాన్ని ఎవరు
అదుపు చేయగలరు?
మగదేదీ దాని కోసం వెతుకుతూ అలసి
పోవాల్సిన అవసరం ఉండదు.
దాని నెలలో అది వాటికి దొరుకుతుంది.
25 'ఇశ్రాయేలూ, వట్టికాళ్లతో వెళ్లకు,
నీ గొంతు ఎండిపోకుండా చూసుకో' అని
నేను చెప్పాను.
కానీ నువ్వు, 'అలా కాదు,[a]
నేను అపరిచితులతో* ప్రేమలో
పడ్డాను,[b]
వాళ్ల వెంట వెళ్తాను' అన్నావు.[c]
26 దొరికిపోయినప్పుడు దొంగ అవమానాల
పాలు అయినట్టు,
ఇశ్రాయేలు ఇంటివాళ్లు అవమానాల
పాలు అవుతారు.
వాళ్లు, వాళ్ల రాజులు, అధిపతులు,
యాజకులు, ప్రవక్తలు అవమానాల
పాలు అవుతారు.[d]
27 వాళ్లు చెట్టుతో, 'నువ్వే మా
నాన్నవు' అని,[e]
రాయితో, 'నువ్వే మా అమ్మవు' అని
అంటారు.
నాకు ముఖాన్ని కాకుండా వీపును
చూపిస్తారు,[f]
కానీ విపత్తు వచ్చినప్పుడు మాత్రం,
'లేచి మమ్మల్ని రక్షించు!' అని
అంటారు.[g]
28 నువ్వు చేసుకున్న నీ దేవుళ్లు ఇప్పుడు
ఏమయ్యారు?[h]
వాళ్లనే లేచి విపత్తు సమయంలో నీకు
సహాయం చేయనీ.
యూదా, నీ నగరాలు ఎన్నో నీ దేవుళ్లూ
అంతేమంది.[a]
29 'మీరు ఎందుకు నాతో వాదిస్తూ
ఉన్నారు?
మీరంతా ఎందుకు నా మీద తిరుగుబాటు
చేశారు?'[b] అని యెహోవా
అంటున్నాడు.
30 నేను మీ కుమారుల్ని శిక్షించాను, కానీ
దానివల్ల ఏ ప్రయోజనం లేదు.[c]
వాళ్లు క్రమశిక్షణను ఏమాత్రం
అంగీకరించరు;[d]
వేటాడే సింహంలా మీ కత్తే మీ ప్రవక్తల్ని
చంపేసింది.[e]
31 ఈ తరం ప్రజలారా, యెహోవా మాట
మీద మనసుపెట్టండి.
నేను ఇశ్రాయేలుకు ఎడారిలా,
అణచివేసే చీకటిగల దేశంలా ఉన్నానా?
కానీ నా ప్రజలు, 'మేము స్వేచ్ఛగా
తిరుగుతాం.
ఇక నీ దగ్గరికి రాము' అని ఎందుకు
అన్నారు?[f]
32 కన్య తన నగల్ని,
పెళ్లికూతురు తన ఒడ్డాణాన్ని
మర్చిపోతుందా?
అయితే నా సొంత ప్రజలు లెక్కలేనన్ని
రోజులు నన్ను మర్చిపోయారు.[g]
33 నువ్వు ప్రేమను వెదకడానికి ఎంత
నేర్పుగా దారిని ఎంచుకున్నావు!
నీ అంతట నువ్వే చెడ్డపనులు చేయడం
నేర్చుకున్నావు.[h]
34 చివరికి నీ బట్టల మీద కూడా అమా
యకులైన పేదవాళ్ల రక్తం మరకలు
కనబడుతున్నాయి,[i]
ఆ మరకలు, వాళ్లు కన్నం వేసినప్పుడు
వాళ్లను చంపడం వల్ల అయిన
మరకలు కాదు;
అయినా అవి నీ బట్టలన్నిటి మీదా కనిపి
స్తున్నాయి.[j]

2:25 *లేదా "వేరే దేవుళ్లతో."

**2వ అధ్యా.**
a యిర్మీ 18:12
b యెష 2:6 యిర్మీ 3:13
c యిర్మీ 44:17
d ఎజ్రా 9:7
e యెష 44:13
f 2ది 29:6 యిర్మీ 32:33
g న్యా 10:13-15 కీర్త 78:34 కీర్త 106:47 యెష 26:16 హోషే 5:15
h ద్వితీ 32:37, 38

**2వ వరుస**
a యిర్మీ 11:13
b యిర్మీ 5:1 యిర్మీ 9:2 దాని 9:11
c 2ది 28:20-22 యెష 9:13
d యెష 1:5 యిర్మీ 5:3 జెఫ 3:2
e 2ది 36:15, 16 నెహె 9:26 అపొ 7:52
f ద్వితీ 32:15
g కీర్త 106:21 యెష 17:10 యిర్మీ 18:15 హోషే 8:14
h 2ది 33:9
i 2రా 21:16 కీర్త 106:38 యెష 10:1, 2 మత్త 23:35
j నిర్గ 22:2

35 అప్పటికీ నువ్వు, ‘నేను నిర్దోషిని.
ఖచ్చితంగా ఆయన కోపం నా
మీద నుండి తొలగిపోయింది’ అని
అంటున్నావు.
ఇప్పుడు నేను నీకు తీర్పు తీర్చబో
తున్నాను.
ఎందుకంటే నువ్వు, ‘నేను పాపం
చేయలేదు’ అని అంటున్నావు.
36 నువ్వు నీ అస్థిరమైన ప్రవర్తనను ఎందు
కంత తేలిగ్గా తీసుకుంటున్నావు?
నువ్వు అష్షూరును బట్టి సిగ్గుపడినట్టే,[a]
ఐగుప్తును బట్టి కూడా సిగ్గుపడతావు.[b]
37 ఈ కారణాన్ని బట్టి కూడా నువ్వు
అవమానంతో నీ చేతుల్ని తలమీద
పెట్టుకుని వెళ్లిపోతావు,[c]
ఎందుకంటే, నువ్వు నమ్మకం పెట్టుకున్న
వాళ్లను యెహోవా తిరస్కరించాడు;
వాళ్లు నీకు విజయాన్ని ఇవ్వలేరు.”

**3** ప్రజలు ఇలా అంటారు: “ఒకతను తన
భార్యకు విడాకులిచ్చినప్పుడు, ఆమె వెళ్లి
పోయి ఇంకొకరి భార్య అయ్యాక అతను మళ్లీ
ఆమె దగ్గరికి వెళ్తాడా?”
అలాంటి దేశం పూర్తిగా కలుషితమైపో
యింది కదా.[d]
యెహోవా ఇలా అంటున్నాడు: “నువ్వు
చాలామంది సహచరులతో వ్యభిచారం
చేశావు,[e]
ఇప్పుడు మళ్లీ నా దగ్గరికి
తిరిగిరావచ్చా?”
2 “చెట్లులేని కొండల వైపు నీ తల
ఎత్తి చూడు.
నువ్వు చెరచబడని స్థలం ఏదైనా
ఉందా?
ఎడారిలో అరబీయుడిలా*
నువ్వు వాళ్లకోసం దారుల పక్కన
కాచుకొని కూర్చున్నావు.
నీ వ్యభిచారంతో, నీ దుష్టత్వంతో
దేశాన్ని కలుషితం చేస్తూ ఉన్నావు.[f]
3 అందుకే వర్షాలు పడట్లేదు,[a]
కడవరి వాన* కురవట్లేదు.
వ్యభిచారం చేసే భార్యలా నువ్వు సిగ్గు
లేకుండా ప్రవర్తిస్తున్నావు;#
నీకు కొంచెం కూడా సిగ్గు
అనిపించట్లేదు.[b]
4 ఇప్పుడేమో నాకు ఇలా మొరపెడు
తున్నావు:
‘నా తండ్రీ, చిన్నప్పటి నుండి నువ్వే
నా సహచరుడివి![c]
5 నువ్వు ఎప్పుడూ కోపంగా ఉంటావా?
ఎప్పటికీ పగ పెట్టుకుంటావా?’
నువ్వు ఇలా అంటావు కానీ,
నీ చేతనైనంత చెడు చేస్తూనే ఉంటావు.”[d]
6 రాజైన యోషీయా[e] రోజుల్లో యెహోవా
నాతో ఇలా అన్నాడు: “‘విశ్వాసఘాతకురాలైన
ఇశ్రాయేలు నాకు ఏం చేసిందో చూశావా? ఆమె
వ్యభిచారం చేయడానికి ఎత్తైన ప్రతీ పర్వతం
మీదికి, పచ్చని ప్రతీ చెట్టు కిందికి వెళ్లింది.[f]
7 ఆమె ఇవన్నీ చేసినా, నా దగ్గరికి తిరిగిరమ్మని
నేను ఆమెతో చెప్తూ వచ్చాను.[g] కానీ ఆమె
తిరిగిరాలేదు; యూదా, నమ్మకద్రోహియైన తన
సహోదరిని గమనిస్తూ ఉంది.[h] 8 నేను అది
చూసి, విశ్వాసఘాతకురాలైన ఇశ్రాయేలు వ్యభి
చారాన్ని బట్టి[i] ఆమెకు విడాకుల పత్రాన్ని ఇచ్చి
పంపించేశాను.[j] అయితే నమ్మకద్రోహియైన
ఆమె సహోదరి యూదా దాన్ని చూసి భయప
డలేదు; ఆమె కూడా వెళ్లి వ్యభిచారం చేసింది.[k]
9 ఆమె తన వ్యభిచారాన్ని తేలిగ్గా తీసుకుంది;
ఆమె దేశాన్ని కలుషితం చేస్తూ రాళ్లతో, చెట్లతో
వ్యభిచారం చేస్తూ వచ్చింది.[l] 10 ఇంత జరి
గినా, నమ్మకద్రోహియైన ఆమె సహోదరి
యూదా తన నిండు హృదయంతో నా దగ్గరికి
తిరిగిరాలేదు, కేవలం వచ్చినట్టు నటించిందంతే’
అని యెహోవా అంటున్నాడు.”
11 తర్వాత యెహోవా నాతో ఇలా అన్నాడు:
“నమ్మకద్రోహియైన యూదా కన్నా విశ్వాస

3:2 *లేదా “దేశదిమ్మరిలా.”

3:3 *కడవరి వానలు దాదాపు ఏప్రిల్ మధ్యలో మొదలయ్యేవి. అనుబంధం B15 చూడండి. #అక్ష., “భార్య నుదురు నీకు ఉంది.”

**2వ అధ్యా.**
a 2ది 28:20, 21
b యెష 30:3; యిర్మీ 37:7
c 2స 13:19

**3వ అధ్యా.**
d యెష 24:5; యిర్మీ 2:7
e యిర్మీ 2:20; యెహె 16:28, 29
f యెహె 16:16; యెహె 20:28

**2వ వరుస**
a లేవీ 26:19; యిర్మీ 14:4; ఆమో 4:7
b యిర్మీ 6:15
c యిర్మీ 2:2
d మీకా 2:1; మీకా 7:3
e 2రా 22:1
f యెహె 20:28; హోషే 4:13
g 2రా 17:13; 2ది 30:6; హోషే 14:1
h యెహె 16:46; యెహె 23:2, 4
i యెహె 23:4, 5, 9; హోషే 2:2; హోషే 9:15
j ద్వితీ 24:1
k 2రా 17:19; యెహె 23:4, 11
l యెష 57:5, 6; యిర్మీ 2:27

ఘాతకురాలైన ఇశ్రాయేలు ఎక్కువ నీతిమంతు
రాలు.[a] **12** నువ్వు ఉత్తర దిక్కుకు వెళ్లి ఈ
మాటలు ప్రకటించు:[b]
“ ‘ “భ్రష్టురాలైన ఇశ్రాయేలూ, తిరిగి రా,”
అని యెహోవా ప్రకటిస్తున్నాడు.’[c] ‘ “నేను విశ్వ
సనీయుణ్ణి కాబట్టి నీ మీద కోపం చూపిం
చను”[d] అని యెహోవా ప్రకటిస్తున్నాడు.’ ‘ “నేను
ఎల్లప్పుడూ కోపంగా ఉండను. **13** నువ్వు
మాత్రం నీ అపరాధాన్ని గుర్తించు, ఎందుకంటే
నువ్వు నీ దేవుడైన యెహోవాకు ఎదురుతిరి
గావు. నువ్వు పచ్చని ప్రతీ చెట్టు కింద అప
రిచితులతో* సంబంధం పెట్టుకుంటూ ఉన్నావు,
నా స్వరానికి లోబడట్లేదు” అని యెహోవా ప్రక
టిస్తున్నాడు.’ ”

**14** “భ్రష్టులైన పిల్లలారా,* తిరిగిరండి” అని
యెహోవా ప్రకటిస్తున్నాడు. “నేను మీ నిజమైన
యజమానిని# అయ్యాను; నేను ప్రతీ నగరం
నుండి ఒకర్ని, ప్రతీ కుటుంబం నుండి ఇద్దర్ని
తీసుకుంటాను. అలా మిమ్మల్ని సీయోనుకు తీసు
కొస్తాను.[e] **15** నా ఇష్టం* ప్రకారం నడుచు
కునే కాపరుల్ని మీకు ఇస్తాను;[f] వాళ్లు జ్ఞానంతో,
లోతైన అవగాహనతో మిమ్మల్ని పోషిస్తారు.
**16** ఆ రోజుల్లో మీరు దేశంలో వృద్ధి చెంది
చాలామంది అవుతారు” అని యెహోవా ప్రక
టిస్తున్నాడు.[g] “ ‘యెహోవా ఒప్పంద*
మందసం!’# అని మీరు ఇంకెప్పుడూ అనరు. దాని
గురించి ఎప్పుడూ ఆలోచించరు,△ దాన్ని గుర్తు
చేసుకోరు, అది లేదని బాధపడరు, అలాంటిది
ఇంకొకటి తయారుచేయరు. **17** అప్పుడు
యెరూషలేమును యెహోవా సింహాసనం అని
పిలుస్తారు;[h] దేశాలన్నీ యెహోవా పేరును
స్తుతించడానికి యెరూషలేములో సమకూర్చ
బడతాయి,[i] వాళ్లు ఇంకెప్పుడూ మొండిగా తమ
దుష్ట హృదయాన్ని అనుసరించరు.”

**18** “ఆ రోజుల్లో యూదా ఇంటివాళ్లు, ఇశ్రా
యేలు ఇంటివాళ్లు ఐక్యంగా నడుస్తారు;[j] వాళ్లు

3:13 *లేదా “వేరే దేవుళ్లతో.” 3:14, 22 *అక్ష., “కుమారులారా.” 3:14 #లేదా “భర్తను” అయ్యుంటుంది. 3:15 *అక్ష., “హృదయం.” 3:16 *లేదా “నిబంధన.” #లేదా “పెద్దపెట్టె.” △అక్ష., “అది హృదయంలోకి రాదు.”

**3వ అధ్యా.**

a యెహె 16:51; యెహె 23:4, 11
b 2రా 17:6; యిర్మీ 23:8
c యిర్మీ 4:1; యెహె 33:11; హోషే 14:1
d హోషే 11:8, 9
e యిర్మీ 23:3
f యిర్మీ 23:4; యెహె 34:23
g హోషే 1:10
h కీర్త 87:3; యెహె 43:7
i యెష 2:2, 3; యెష 56:6, 7; యెష 60:3; మీకా 4:1, 2; జెక 2:11; జెక 8:22, 23
j యిర్మీ 50:4; యెహె 37:19; హోషే 1:11

**2వ వరుస**

a 2ది 36:23; ఎజ్రా 1:3; ఆమో 9:15
b యెహె 20:6
c యెష 48:8; హోషే 3:1; హోషే 5:7
d యెష 17:10; హోషే 8:14; హోషే 13:6
e హోషే 14:1, 4
f యిర్మీ 31:18; హోషే 3:5
g యెష 65:7
h యెష 12:2
i హోషే 9:10

ఉత్తర దేశం నుండి కలిసి బయల్దేరి, నేను మీ
పూర్వీకులకు స్వాస్థ్యంగా ఇచ్చిన దేశానికి
వస్తారు.[a] **19** నేను, ‘నిన్ను నా కుమారుల్లో
ఒకడిగా ఎంచి నీకు రమ్యమైన దేశాన్ని, దేశాల
మధ్య ఎంతో అందమైన స్వాస్థ్యాన్ని ఇవ్వాలి’
అనుకున్నాను.[b] అంతేకాదు మీరు నన్ను,
‘తండ్రీ!’ అని పిలుస్తారని, నన్ను అనుసరిం
చడం మానేయరని అనుకున్నాను. **20** ‘కానీ,
భార్య తన భర్తకు నమ్మకద్రోహం చేసి అతన్ని
విడిచిపెట్టినట్టే, ఇశ్రాయేలు ఇంటివాళ్లారా, మీరు
కూడా నాకు నమ్మకద్రోహం చేశారు’[c] అని
యెహోవా ప్రకటిస్తున్నాడు.”

**21** చెట్లులేని కొండల మీద ఒక శబ్దం
వినిపిస్తోంది,
అది ఇశ్రాయేలు ప్రజలు ఏడుస్తూ,
వేడుకుంటున్న శబ్దం.
ఎందుకంటే, వాళ్లు తప్పు దారిలో
వెళ్లారు;
తమ దేవుడైన యెహోవాను
మర్చిపోయారు.[d]
**22** “భ్రష్టులైన పిల్లలారా,* తిరిగిరండి.
నేను మీ భ్రష్ట హృదయాన్ని
బాగుచేస్తాను.”[e]
“ఇదిగో మేము వచ్చాం! నీ దగ్గరికి
వచ్చాం!
ఎందుకంటే యెహోవా, నువ్వే మా
దేవుడివి.[f]
**23** కొండల మీద, పర్వతాల మీద చేసే
అల్లరి నిజంగా మోసకరమే.[g]
నిజంగా, మా దేవుడైన యెహోవా నుండే
ఇశ్రాయేలుకు రక్షణ వస్తుంది.[h]
**24** కానీ మా చిన్నప్పటి నుండి, ఆ
పనికిరాని* దేవుడు మా పూర్వీకుల
కష్టాన్ని,
వాళ్ల పశువుల్ని, మందల్ని,
కుమారుల్ని, కూతుళ్లను
మింగేశాడు.[i]
**25** రండి, మనం అవమానంతో
పడుకుందాం,

3:24 *లేదా “అవమానకరమైన.”

మన సిగ్గు మనల్ని కప్పేయాలి,
ఎందుకంటే మనమూ, మన తండ్రులూ
చిన్నప్పటి నుండి ఈ రోజు వరకు
మన దేవుడైన యెహోవాకు వ్యతిరేకంగా
పాపం చేశాం,[a]
మన దేవుడైన యెహోవా స్వరానికి
లోబడలేదు."

**4** యెహోవా ఇలా అంటున్నాడు: "ఇశ్రా
యేలూ, నువ్వు తిరిగొస్తే,
నా దగ్గరికి తిరిగొచ్చి నీ అసహ్యమైన
విగ్రహాల్ని నా ముందు నుండి తీసేస్తే,
నువ్వు దేశదిమ్మరిగా ఉండవు.[b]
**2** నువ్వు 'యెహోవా జీవం తోడు' అని
సత్యంతో, న్యాయంతో, నీతితో
ప్రమాణం చేస్తే,
అప్పుడు దేశాలు ఆయన* దీవెన
పొందుతాయి,
ఆయన్ని బట్టి గొప్పలు
చెప్పుకుంటాయి."[c]

**3** యూదా, యెరూషలేము ప్రజలతో
యెహోవా ఇలా అంటున్నాడు:
"సాగుచేయని భూమిని మీకోసం
దున్నండి,
ముళ్ల మధ్య విత్తనాలు విత్తకండి.[d]
**4** యూదా, యెరూషలేము ప్రజలారా,
యెహోవా కోసం సున్నతి చేసుకోండి,
మీ హృదయాలకు సున్నతి చేసుకోండి,[e]
లేకపోతే మీ చెడ్డపనుల వల్ల
నా కోపం అగ్నిలా రగులుకొని
కాల్చేస్తుంది,
దాన్ని ఎవరూ ఆర్పలేరు."[f]
**5** యూదాలో దాన్ని ప్రకటించండి,
యెరూషలేములో దాన్ని చాటించండి.
దేశమంతటా బూర* ఊదుతూ,
కేకలు వేస్తూ,[g]
బిగ్గరగా ఇలా చెప్పండి: "అందరూ
సమకూడండి,
మనం ప్రాకారాలుగల నగరాలకు
పారిపోదాం.[h]

4:2 *అంటే, యెహోవా. 4:5 *అక్ష., "కొమ్ము."

**6** సీయోను వైపు ధ్వజం* ఎత్తండి.
ఆశ్రయం కోసం వెదకండి, ఊరికే
నిలబడకండి."
ఎందుకంటే, నేను ఉత్తరం నుండి
విపత్తును, గొప్ప ముప్పును
రప్పిస్తున్నాను.[a]
**7** అతను సింహంలా పొదల్లో నుండి
బయటికి వచ్చాడు;[b]
దేశాల్ని నాశనం చేసేవాడు
బయల్దేరాడు.[c]
నీ దేశాన్ని భయంకరంగా మార్చేందుకు
అతను తన స్థలం నుండి
బయల్దేరాడు.
నీ నగరాలు శిథిలాలౌతాయి, వాటిలో
ఒక్కరు కూడా నివసించరు.[d]
**8** కాబట్టి గోనెపట్ట కట్టుకోండి,[e]
గుండెలు బాదుకుంటూ ఏడ్వండి.
ఎందుకంటే, యెహోవా కోపాగ్ని మన
మీది నుండి తొలగిపోలేదు.
**9** యెహోవా ఇలా ప్రకటిస్తున్నాడు: "ఆ
రోజున, రాజు గుండె జారిపోతుంది,[f]
అధిపతులు ధైర్యం కోల్పోతారు;
యాజకులు హడలిపోతారు, ప్రవక్తలు
ఆశ్చర్యపోతారు."[g]

**10** అప్పుడు నేను ఇలా అన్నాను: "అయ్యో,
సర్వోన్నత ప్రభువైన యెహోవా! 'మీకు శాంతి
ఉంటుంది'[h] అంటూ నువ్వు ఈ ప్రజల్ని, యెరూ
షలేమును పూర్తిగా మోసం చేశావు.[i] నిజానికి,
మా గొంతు మీద కత్తి ఉంది."

**11** ఆ సమయంలో ఈ ప్రజలతో, యెరూషలే
ముతో ఇలా చెప్పబడుతుంది:
"ఎడారిలోని చెట్లులేని కొండల నుండి
నా ప్రజల కూతురి* మీదికి వడగాలి
వీస్తుంది;
అది వచ్చేది తూర్పారబట్టడానికో, శుభ్రం
చేయడానికో కాదు.

4:6 *లేదా "ధ్వజస్తంభం." 4:11 *బహుశా జాలిని లేదా సానుభూతిని కావ్యరూపంలో ఇలా వ్యక్తం చేసివుండవచ్చు.

**3వ అధ్యా.**
a ఎజ్రా 9:7; కీర్త 106:7; యిర్మీ 2:19

**4వ అధ్యా.**
b యిర్మీ 3:22; యోవే 2:12, 13
c యెష 65:16
d హోషే 10:12
e యిర్మీ 9:25, 26
f విలా 4:11
g యిర్మీ 6:1
h యిర్మీ 35:11

**2వ వరుస**
a యిర్మీ 1:14; యిర్మీ 21:7; యిర్మీ 25:9
b 2రా 24:1; 2రా 25:1; యిర్మీ 5:6; యిర్మీ 50:17
c యెహె 26:7
d యెష 5:9; యెష 6:11; యిర్మీ 2:15; యిర్మీ 9:11
e యిర్మీ 6:26
f 2రా 25:5
g యెష 29:9, 10
h యిర్మీ 6:13, 14; యిర్మీ 14:13; యిర్మీ 23:16, 17
i యెహె 14:9

12 నా పిలుపు విని, ఆ చోట్ల నుండి అది
బలంగా వీస్తూ వస్తుంది.
ఇప్పుడు నేను వాళ్లమీద తీర్పులు
ప్రకటిస్తాను.
13 ఇదిగో! శత్రువు వానమబ్బుల్లా వస్తాడు,
అతని రథాలు సుడిగాలిలా వస్తాయి.[a]
అతని గుర్రాలు గద్దల కన్నా వేగంగా
పరుగెత్తుతాయి.[b]
అయ్యో, మనకు శ్రమ, మనం నాశనమై
పోయాం!
14 యెరూషలేమా, నీ హృదయంలో నుండి
దుష్టత్వాన్ని కడిగేయి,
అప్పుడే నువ్వు కాపాడబడతావు.[c]
ఎంతకాలం నీ హృదయంలో దుష్ట
ఆలోచనలకు చోటిస్తావు?
15 దాను నుండి ఒక స్వరం వినిపిస్తుంది,[d]
అది ఎఫ్రాయిము కొండల్లో నుండి
విపత్తును చాటిస్తుంది.
16 దాని గురించి దేశాలకు చెప్పండి;
యెరూషలేముకు వ్యతిరేకంగా దాన్ని
చాటించండి."
"దూరదేశం నుండి ముట్టడిదారులు
వస్తున్నారు,
వాళ్లు యూదా నగరాల మీద యుద్ధ
కేకలు వేస్తారు.
17 వాళ్లు మైదానాల కాపలాదారుల్లా అన్ని
వైపుల నుండి ఆమె మీదికి వస్తారు.[e]
ఎందుకంటే, ఆమె నా మీద తిరుగుబాటు
చేసింది"[f] అని యెహోవా ప్రక
టిస్తున్నాడు.
18 "నీ ప్రవర్తనకు, నీ పనులకు నువ్వు
మూల్యం చెల్లించాలి.[g]
నీ విపత్తు చాలా ఘోరంగా ఉంటుంది,
అది ఏకంగా నీ హృదయంలోకి చొచ్చుకు
పోతుంది!"
19 అయ్యో నా ఆవేదన,* నా ఆవేదన!
నా హృదయం ఎంతో వేదన పడుతుంది.
నా గుండె దడదడ కొట్టుకుంటోంది.
నేను మౌనంగా ఉండలేను,
ఎందుకంటే, నాకు బూర శబ్దం
వినిపించింది,
యుద్ధ ఘంటిక* వినిపించింది.[a]
20 ఆపద గురించిన వార్తలు ఒకదాని
తర్వాత ఒకటి వస్తూనే ఉన్నాయి,
ఎందుకంటే దేశమంతా నాశనమై
పోయింది.
ఉన్నట్టుండి నా డేరాలు,
ఒక్క క్షణంలో నా డేరా తెరలు నాశనమై
పోయాయి.[b]
21 ఎంతకాలం నేను ధ్వజాన్ని* చూస్తూ,
బూర శబ్దాన్ని వింటూ ఉండాలి?[c]
22 దేవుడు ఇలా అన్నాడు: "నా ప్రజలు
తెలివితక్కువవాళ్లు;[d]
వాళ్లు నన్ను ఏమాత్రం లెక్కచేయరు.
నా పిల్లలు మూర్ఖులు, వాళ్లకు కొంచెం
కూడా అవగాహన లేదు.
చెడు చేసే విషయంలో వాళ్లు చాలా
తెలివైనవాళ్లు,
కానీ మంచి చేయడం మాత్రం వాళ్లకు
తెలీదు."
23 నేను దేశాన్ని చూసినప్పుడు అది ఖాళీగా,
నిర్మానుష్యంగా ఉంది![e]
ఆకాశాన్ని చూసినప్పుడు అక్కడ
వెలుగు లేదు.[f]
24 పర్వతాల్ని చూసినప్పుడు అవి కంపిస్తూ
ఉన్నాయి,
కొండలు వణికిపోతూ ఉన్నాయి.[g]
25 నేను చూసినప్పుడు, ఒక్క మనిషి
కూడా లేడు,
ఆకాశపక్షులన్నీ ఎగిరిపోయాయి.[h]
26 నేను చూసినప్పుడు, పండ్ల తోట
ఎడారిలా తయారైంది,
దాని నగరాలన్నీ కూలిపోయాయి.[i]
యెహోవా వల్ల, ఆయన కోపాగ్ని వల్ల
ఇలా జరిగింది.
27 ఎందుకంటే యెహోవా ఇలా
అంటున్నాడు: "దేశమంతా నిర్జన
మౌతుంది,[j]

4:19 *అక్ష., "నా పేగులు."
4:19 *లేదా "యుద్ధకేక శబ్దం" అయ్యుంటుంది.
4:21 *లేదా "ధ్వజస్తంభాన్ని."

**4వ అధ్యా.**
a యెష 5:26, 28
b ద్వితీ 28:49, 50
విలా 4:19
హబ 1:8
c యెష 1:16
యెహె 18:31
d యిర్మీ 8:16
e 2రా 25:1, 2
f యెష 63:10
యెహె 2:3
g కీర్త 107:17

**2వ వరుస**
a జెఫ 1:15, 16
b యిర్మీ 10:20
c యిర్మీ 6:1
d ద్వితీ 32:6
యిర్మీ 5:21
e యిర్మీ 9:10
f యెష 5:30
యోవే 2:31
g యెష 5:25
h జెఫ 1:3
i ద్వితీ 29:22, 23
j లేవీ 26:32
2ది 36:20, 21
యెష 6:11
యిర్మీ 10:22
యెహె 33:28

అయితే నేను దాన్ని పూర్తిగా తుడిచి
పెట్టను.
28 ఈ కారణాన్ని బట్టి దేశం దుఃఖిస్తుంది,[a]
పైనున్న ఆకాశం చీకటౌతుంది.[b]
ఎందుకంటే నేను చెప్పాను,
నిర్ణయించాను,
నా మనసు మార్చుకోను,* చర్య తీసుకో
కుండా ఉండను.[c]
29 గుర్రపురౌతుల శబ్దం, విలుకాండ్ర
శబ్దం విని
నగర వాసులంతా పారిపోతారు.[d]
వాళ్లు పొదల్లోకి దూరతారు,
బండలు ఎక్కుతారు.[e]
ప్రతీ నగరం నిర్మానుష్యమౌతుంది,
వాటిలో ఎవ్వరూ నివసించరు."
30 నువ్వు నాశనమైపోయావు, ఇప్పుడు
ఏం చేస్తావు?
నువ్వు ముదురు ఎరుపు రంగు బట్టలు
వేసుకునేదానివి,
బంగారు నగలు పెట్టుకునేదానివి,
కాటుకతో నీ కళ్లు పెద్దవి చేసుకునే
దానివి.
అయితే అందంగా తయారవ్వడానికి
నువ్వు పడిన ప్రయాస అంతా వృథా,[f]
ఎందుకంటే, నీ మీద మోజుపడిన వాళ్లు
నిన్ను తిరస్కరించారు;
ఇప్పుడు వాళ్లు నీ ప్రాణం తీయాలని
చూస్తున్నారు.[g]
31 ఎందుకంటే, నొప్పులతో ఉన్న స్త్రీ అరుపు
లాంటి శబ్దం నాకు వినిపించింది,
అది తన మొదటి బిడ్డను కంటున్న
స్త్రీ వేదన లాంటి శబ్దం,
కష్టంగా ఊపిరి తీసుకుంటున్న సీయోను
కూతురి స్వరం.
ఆమె తన చేతులు చాపుతూ[h]
ఇలా అంది:
"అయ్యో, నాకు శ్రమ, హంతకుల వల్ల
నా ప్రాణం అలసిపోయింది!"

4:28 * లేదా "విచారపడను."

4వ అధ్యా.
a యెష 24:4 యోవే 1:10
b యెష 5:30 యోవే 2:30, 31
c 2రా 23:26 యెహె 24:14
d 2రా 25:4
e యెష 2:19
f యెహె 23:22, 26
g విలా 1:2
h విలా 1:17

2వ వరుస

5వ అధ్యా.
a యెహె 22:29 మీకా 7:2
b యెష 48:1
c 2ది 16:9
d 2ది 28:20-22 యిర్మీ 2:30
e జెక 7:11
f కీర్త 50:17 యెష 42:24, 25 యెహె 3:7 జెఫ 3:2
g మీకా 3:1

## 5

యెరూషలేము వీధుల్లో సంచరించండి.
చుట్టూ చూడండి, తెలుసుకోండి.
ఆమె సంతవీధుల్లో వెదకండి,
న్యాయంగా నడుచుకునే వ్యక్తి,
నమ్మకంగా ఉండడానికి ప్రయత్నించే
వ్యక్తి ఒక్కరైనా ఉన్నారేమో
చూడండి.[a]
ఉంటే, నేను ఆమెను క్షమిస్తాను.
2 వాళ్లు, "యెహోవా జీవం తోడు!"
అని అంటారు,
కానీ అబద్ధ ప్రమాణాలు చేస్తారు.[b]
3 యెహోవా, నీ కళ్లు నమ్మకమైనవాళ్ల
కోసం వెదుకుతాయి కదా?[c]
నువ్వు వాళ్లను శిక్షించావు, కానీ వాళ్లలో
ఏ మార్పూ రాలేదు.*
నువ్వు వాళ్లను తుడిచిపెట్టేశావు, కానీ
వాళ్లు క్రమశిక్షణను అంగీకరించలేదు.[d]
వాళ్లు తమ ముఖాల్ని బండరాయి కన్నా
గట్టిగా చేసుకున్నారు,[e]
నీ వైపు తిరగడానికి ఇష్టపడలేదు.[f]
4 అయితే నేను ఇలా అనుకున్నాను:
"ఖచ్చితంగా వీళ్లు సామాన్యులు
అయ్యుంటారు.
వీళ్లు తెలివితక్కువగానే ప్రవర్తిస్తారు,
ఎందుకంటే వీళ్లకు యెహోవా మార్గం,
తమ దేవుని తీర్పు తెలీదు.
5 నేను ప్రముఖుల దగ్గరికి వెళ్లి
మాట్లాడతాను,
ఎందుకంటే యెహోవా మార్గం, తమ
దేవుని తీర్పు
వాళ్లకు తెలిసే ఉంటుంది.[g]
అయితే వాళ్లంతా తమ కాడిని విరగ్గొట్టు
కున్నారు,
తమ కట్లు తెంచేసుకున్నారు."
6 అందుకే అడవిలో నుండి సింహం వచ్చి
వాళ్లమీద దాడిచేస్తుంది,
ఎడారి మైదానాల్లో నుండి తోడేలు వచ్చి
వాళ్లను చీల్చేస్తుంది,

5:3 * అక్ష., "వాళ్లు బలహీనపడలేదు."

చిరుతపులి వాళ్ల నగరాల దగ్గర పొంచి
ఉంటుంది.
వాటిలో నుండి బయటికి వచ్చే
వాళ్లంతా ముక్కలుముక్కలుగా
చీల్చేయబడతారు.
ఎందుకంటే, వాళ్ల అపరాధాలకు
లెక్కేలేదు;
వాళ్లు ఎన్నోసార్లు నమ్మకద్రోహం
చేశారు.[a]
7 ఇలా చేసినందుకు నేను నిన్ను ఎలా
క్షమించగలను?
నీ కుమారులు నన్ను విడిచిపెట్టారు,
వాళ్లు దేవుడుకాని వాటి తోడని
ప్రమాణం చేస్తున్నారు.[b]
నేను వాళ్ల అవసరాల్ని తీర్చాను,
కానీ వాళ్లు వ్యభిచారం చేస్తూ వచ్చారు,
గుంపులుగుంపులుగా వేశ్యాగృహాలకు
వెళ్లారు.
8 కామోద్రేకంతో ఉన్న గుర్రాల్లా,
వాళ్లలో ప్రతీ ఒక్కరు సకిలించుకుంటూ
వేరేవాళ్ల భార్య వెంట వెళ్తున్నారు.[c]
9 "ఇలాంటి పనులు చేసినందుకు నేను
వాళ్లను లెక్క అడగవద్దా?
ఇలాంటి దేశం మీద నేను పగతీర్చుకో
వద్దా?" అని యెహోవా అంటున్నాడు.[d]
10 "ఆమె ద్రాక్షతోటల్లోకి వెళ్లి నాశనం
చేయండి,
అయితే పూర్తిగా తుడిచిపెట్టేయకండి.[e]
విస్తరిస్తున్న కొమ్మల్ని తీసేయండి,
అవి యెహోవాకు చెందినవి కావు.
11 ఎందుకంటే, ఇశ్రాయేలు ఇంటివాళ్లు,
యూదా ఇంటివాళ్లు
నాకు చాలా నమ్మకద్రోహం చేశారు" అని
యెహోవా అంటున్నాడు.[f]
12 "వాళ్లు యెహోవాను తిరస్కరించి ఇలా
అంటూ ఉన్నారు:
'ఆయన ఏమీ చేయడు.*[g]
మన మీదికి ఏ విపత్తూ రాదు;
కత్తిని గానీ కరువును గానీ
మనం చూడం.'[a]
13 ప్రవక్తలు గాలి మాటలు మాట్లాడు
తున్నారు,
దేవుని వాక్యం వాళ్లలో లేదు.
వాళ్ల మాటల్లాగే వాళ్లు కూడా
వ్యర్థులవ్వాలి!"
14 కాబట్టి సైన్యాలకు దేవుడైన యెహోవా
ఇలా అంటున్నాడు:
"ఈ మనుషులు ఇలా అంటున్నారు
కాబట్టి,
నీ నోట నా మాటల్ని అగ్నిలా
చేస్తున్నాను,[b]
ఈ ప్రజలే కలప,
అది వాళ్లను దహించేస్తుంది."[c]
15 "ఇశ్రాయేలు ఇంటివాళ్లారా, నేను దూరం
నుండి మీ మీదికి ఒక దేశాన్ని
రప్పిస్తున్నాను"[d] అని యెహోవా
ప్రకటిస్తున్నాడు.
"అది చాలాకాలం నుండి ఉన్న దేశం,
పురాతన దేశం.
దాని భాష నీకు తెలీదు,
వాళ్లు మాట్లాడేది నీకు అర్థం కాదు.[e]
16 వాళ్ల అంబులపొది తెరచి ఉన్న సమాధి;
వాళ్లంతా యోధులు.
17 వాళ్లు నీ పంటను, రొట్టెను,
కుమారుల్ని, కూతుళ్లను,
మందల్ని, పశువుల్ని,
ద్రాక్షచెట్లను, అంజూర చెట్లను
మింగేస్తారు.[f]
నువ్వు నమ్ముకున్న ప్రాకారాలుగల
నీ నగరాల్ని కత్తితో నాశనం చేస్తారు."
18 యెహోవా ఇలా ప్రకటిస్తున్నాడు: "చివ
రికి ఆ రోజుల్లో కూడా నేను నిన్ను పూర్తిగా
తుడిచిపెట్టను.[g] 19 వాళ్లు, 'మన దేవుడైన
యెహోవా మనకు ఎందుకు ఇలా చేశాడు?' అని
అడిగినప్పుడు నువ్వు వాళ్లతో ఇలా చెప్పాలి:
'మీరు నన్ను విడిచిపెట్టి మీ దేశంలో వేరే దేవుణ్ణి
సేవించారు కదా. కాబట్టి మీది కాని దేశంలో
మీరు విదేశీయులకు సేవలు చేస్తారు.' "[h]

5:12 *లేదా "ఆయన ఉనికిలోనే లేడు" అయ్యుం
టుంది.

**5వ అధ్యా.**
a ఎజ్రా 9:6; యెష 59:12; యెహె 23:19
b యెహో 23:6, 7; యిర్మీ 2:11; యిర్మీ 12:16; జెఫ 1:4, 5
c యెహె 22:11
d లేవీ 26:25; యిర్మీ 9:9; యిర్మీ 44:22; నహూ 1:2
e లేవీ 26:44; యిర్మీ 46:28
f యెష 48:8; యిర్మీ 3:20; హోషే 5:7; హోషే 6:7
g 2ది 36:15, 16; యెష 28:15

**2వ వరుస**
a యిర్మీ 23:17
b యిర్మీ 1:9
c యిర్మీ 23:29
d యిర్మీ 1:15; యిర్మీ 4:16; యిర్మీ 25:9; యెహె 7:24; హబ 1:6
e ద్వితీ 28:49, 50
f లేవీ 26:16
g యిర్మీ 4:27
h ద్వితీ 4:27; ద్వితీ 28:48; ద్వితీ 29:24, 25; 2ది 7:21, 22

20 యాకోబు ఇంటివాళ్లకు,
యూదా ప్రజలకు ఇలా ప్రకటించండి:
21 “తెలివి, వివేచన* లేని ప్రజలారా,[a]
కళ్లు ఉండీ చూడలేని,[b] చెవులు ఉండీ
వినలేని ప్రజలారా,[c]
ఇది వినండి:
22 ‘మీరు నాకు భయపడరా?’ అని
యెహోవా అంటున్నాడు,
‘మీరు నా ముందు వణకవద్దా?
సముద్రానికి ఇసుకను సరిహద్దుగా,
అది దాటలేని నిత్య నియమంగా
పెట్టింది నేనే.
దాని అలలు పైకి ఎగసినా, అవి
జయించలేవు;
అవి ఘోషించినా సరే, దాన్ని దాటి
వెళ్లలేవు.[d]
23 కానీ ఈ ప్రజల హృదయం మొండిది,
ఎదురుతిరిగేది;
వాళ్లు పక్కకు తొలగి తమ సొంత
దారిలో వెళ్లిపోయారు.[e]
24 వాళ్లు, “మన దేవుడైన యెహోవాకు
భయపడదాం,
సకాలంలో వర్షాన్ని కురిపించేది,
తొలకరి వానను,* కడవరి వానను#
ఇచ్చేది ఆయనే.
మనకోసం కోతకాలపు వారాల్ని
నియమించింది ఆయనే”[f] అని తమ
హృదయంలో అనుకోరు.
25 ఇవి రాకపోవడానికి కారణం మీ
తప్పులే;
మీ పాపాలే మీకు మంచి జరగకుండా
చేశాయి.[g]
26 నా ప్రజల్లో దుష్టులు ఉన్నారు.
వేటగాడు పొంచివున్నట్టు వాళ్లు
పొంచివుంటారు.

5:21 *అక్ష., “హృదయం.” 5:24 *తొలకరి వానలు దాదాపు అక్టోబరు మధ్యలో మొదలయ్యేవి. అనుబంధం B15 చూడండి. #కడవరి వానలు దాదాపు ఏప్రిల్ మధ్యలో మొదలయ్యేవి. అనుబంధం B15 చూడండి.

**5వ అధ్యా.**
a యిర్మీ 4:22
b యెష 59:10
c యెష 6:9
యోహా 12:2
మత్త 13:13
d యోబు 38:8, 11
కీర్త 33:7
సామె 8:29
e కీర్త 95:10
యిర్మీ 11:8
f ద్వితీ 11:14
g ద్వితీ 28:23, 24
యిర్మీ 3:3

**2వ వరుస**
a ఆమో 8:5
మీకా 6:11, 12
b యెష 1:23
c కీర్త 82:2
d యిర్మీ 14:14
విలా 2:14
యెహె 13:6
e యెష 30:10
యోహా 3:19

**6వ అధ్యా.**
f 2దిన 11:5, 6
ఆమో 1:1
g యిర్మీ 4:5
h యిర్మీ 1:14
యిర్మీ 10:22
i యెష 3:16

వాళ్లు ప్రాణాంతకమైన ఉచ్చు పెడతారు.
దానితో మనుషుల్ని పట్టుకుంటారు.
27 పంజరం పక్షులతో నిండివున్నట్టు,
వాళ్ల ఇళ్లు మోసంతో నిండివుంటాయి.[a]
అందుకే వాళ్లు శక్తిమంతులు,
ధనవంతులు అయ్యారు.
28 వాళ్లు కొవ్వుపట్టి నున్నగా తయా
రయ్యారు;
వాళ్లలో దుష్టత్వం పొంగిపొర్లుతుంది.
తాము గెలవాలనే ఉద్దేశంతో
వాళ్లు తండ్రిలేని పిల్లల వ్యాజ్యాన్ని
వాదించరు;[b]
పేదవాళ్లకు న్యాయం జరగనివ్వరు.’ ”[c]
29 యెహోవా ఇలా అంటున్నాడు: “ఇలాంటి
పనులు చేసినందుకు నేను వాళ్లను
లెక్క అడగవద్దా?
ఇలాంటి దేశం మీద నేను పగతీర్చు
కోవద్దా?
30 దేశంలో ఘోరమైన, భయంకరమైన ఒక
విషయం జరిగింది, అదేంటంటే:
31 ప్రవక్తలు అబద్ధాల్ని ప్రవచిస్తున్నారు,[d]
యాజకులు తమ అధికారంతో ఇతరుల్ని
అణగదొక్కుతున్నారు.
అలా జరగడం నా ప్రజలకు ఇష్టం.[e]
అయితే అంతం వచ్చినప్పుడు మీరు
ఏంచేస్తారు?”

6 బెన్యామీను వంశస్థులారా,* యెరూష
లేము నుండి పారిపోయి ఆశ్రయం
పొందండి.
తెకోవలో[f] బూర# ఊదండి;[g]
బేత్-హక్కెరెములో సూచనగా మంట
వెలిగించండి!
ఎందుకంటే ఉత్తర దిక్కు నుండి విపత్తు,
గొప్ప విపత్తు ముంచుకొస్తోంది.[h]
2 సీయోను కూతురు అందంగా,
సుకుమారిలా ఉంది.[i]
3 గొర్రెల కాపరులు తమ మందలతో
వస్తారు.

6:1 *అక్ష., “కుమారులారా.” #అక్ష., “కొమ్ము.”

వాళ్లు ఆమె చుట్టూ డేరాలు
వేసుకుంటారు,[a]
ప్రతీ ఒక్కరు తమ స్థలంలో మందను
మేపుతారు.[b]
4 “ఆమెతో యుద్ధానికి సిద్ధమవ్వండి!
లెండి, మధ్యాహ్నం ఆమె మీద
దాడిచేద్దాం!”
“అయ్యో, మనకు శ్రమ! పొద్దు
గ్రుంకుతోంది,
సాయంకాల నీడలు పొడవౌతున్నాయి!”
5 “లెండి, రాత్రిపూట దాడిచేసి
ఆమె పటిష్ఠమైన బురుజుల్ని నాశనం
చేద్దాం.”[c]
6 ఎందుకంటే, సైన్యాలకు అధిపతైన
యెహోవా ఇలా అంటున్నాడు:
“చెట్లను నరికి యెరూషలేము ఎదురుగా
ముట్టడిదిబ్బ కట్టండి.[d]
అది శిక్షించబడాల్సిన నగరం;
ఆమెలో ఎక్కడ చూసినా అణచివేతే
కనిపిస్తుంది.[e]
7 బావిలో నుండి చల్లని నీళ్లు ఊరినట్టు,
ఆమెలో నుండి దుష్టత్వం ఊరుతుంది.
దౌర్జన్యం, వినాశనం జరుగుతున్న శబ్దం
ఆమెలో వినిపిస్తుంది;[f]
ఎప్పుడూ అనారోగ్యం, తెగులే కనిపి
స్తున్నాయి.
8 యెరూషలేమా, హెచ్చరికను విను.
లేదంటే నిన్ను అసహ్యించుకుని నీ దగ్గర
నుండి వెళ్లిపోతాను;[g]
నిన్ను ఎవ్వరూ నివసించని నిర్జన
ప్రదేశంగా మారుస్తాను.”[h]
9 సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా
అంటున్నాడు:
“వాళ్లు ఇశ్రాయేలులోని మిగిలినవాళ్లను
ద్రాక్షచెట్టు మీదున్న చివరి ద్రాక్షల్ని
ఏరినట్టు పూర్తిగా ఏరుతారు.
ద్రాక్షల్ని ఏరేవాడు ద్రాక్షతీగల మీద
చెయ్యి వేసినట్టు మళ్లీ దానిమీద
చెయ్యి వేయి.”

**6వ అధ్యా.**
a 2రా 25:1
b యిర్మీ 4:16, 17
c 2ది 36:17, 19 ఆమో 2:5
d యెహె 21:21, 22
e 2రా 21:16 యెహె 7:23
f యెహె 7:11 మీకా 2:2
g యెహె 23:18
h లేవీ 26:34 యిర్మీ 9:11

**2వ వరుస**
a యెష 6:10 అపో 7:51
b 2ది 36:15, 16 యిర్మీ 20:8
c యిర్మీ 20:9
d యిర్మీ 18:21
e యెహె 9:6
f ద్వితీ 28:30 యిర్మీ 8:10 విలా 5:11 జెఫ 1:13
g యెహె 22:12
h యిర్మీ 2:8 యిర్మీ 8:10-12 యిర్మీ 23:11 మీకా 3:5, 11 జెఫ 3:4
i యిర్మీ 14:13 యిర్మీ 23:16, 17 యెహె 13:10 1థె 5:3

10 “నేను ఎవరితో మాట్లాడాలి? ఎవర్ని
హెచ్చరించాలి?
నేను చెప్పేది ఎవరు వింటారు?
ఇదిగో! వాళ్ల చెవులు మూసుకుపో
యాయి,* అందుకే వాళ్లు శ్రద్ధ పెట్టలేక
పోతున్నారు,[a]
ఇదిగో! వాళ్లు యెహోవా వాక్యాన్ని
ఎగతాళి చేస్తున్నారు;[b]
వాళ్లు దాన్ని ఏమాత్రం ఇష్టపడట్లేదు.
11 నేను యెహోవా కోపంతో
నిండిపోయాను,
దాన్ని అణుచుకొనీ అణుచుకొనీ
అలసిపోయాను.”[c]
“వీధిలోని పిల్లల మీద,
యువకుల గుంపుల మీద దాన్ని
కుమ్మరించు.[d]
వాళ్లంతా చెరపట్టబడతారు,
భర్త, భార్య, ముసలివాళ్లు,
పండు ముసలివాళ్లు అంతా చెరపట్ట
బడతారు.[e]
12 వాళ్ల ఇళ్లు, వాళ్ల పొలాలు,
వాళ్ల భార్యలు వేరేవాళ్ల
సొంతమౌతాయి,[f]
ఎందుకంటే, నేను దేశ నివాసుల
మీద నా చెయ్యి చాపుతాను” అని
యెహోవా ప్రకటిస్తున్నాడు.
13 “సామాన్యుల నుండి గొప్పవాళ్ల
వరకు అందరూ అక్రమంగా
సంపాదిస్తున్నారు;[g]
ప్రవక్తల నుండి యాజకుల వరకు
అందరూ మోసం చేస్తున్నారు.[h]
14 శాంతి లేకపోయినా ‘శాంతి ఉంది!
శాంతి ఉంది!’ అని చెప్తూ
వాళ్లు నా ప్రజల గాయాన్ని పైపైనే
నయం చేస్తున్నారు.[i]
15 వాళ్లు తమ అసహ్యమైన పనుల్ని బట్టి
సిగ్గుపడుతున్నారా?
ఏమాత్రం సిగ్గుపడట్లేదు!

6:10 *లేదా “చెవులు సున్నతి పొందలేదు.”

సిగ్గుపడడం అంటే ఏమిటో కూడా
వాళ్లకు తెలీదు![a]
కాబట్టి కూలిపోయినవాళ్లతో పాటు
వాళ్లూ కూలిపోతారు.
నేను వాళ్లను శిక్షించినప్పుడు వాళ్లు
పడిపోతారు" అని యెహోవా
అంటున్నాడు.

16 యెహోవా ఇలా అంటున్నాడు:
"కూడలిలో నిలబడి చూడండి.
పురాతన దారుల గురించి అడగండి,
మంచి దారి ఏదో అడిగి తెలుసుకొని,
దానిలో నడవండి,[b]
అలా విశ్రాంతి పొందండి."
కానీ వాళ్లు, "మేము దానిలో నడవం"
అని అంటున్నారు.[c]

17 "నేను కావలివాళ్లను నియమించాను.[d]
వాళ్లు, 'బూర ధ్వనిని[e] శ్రద్ధగా వినండి!'
అని చెప్పారు."
కానీ ప్రజలు, "మేము వినం" అన్నారు.[f]

18 "కాబట్టి దేశాల్లారా, వినండి!
సమాజమా, వాళ్లకు ఏం జరుగుతుందో
తెలుసుకో.

19 భూమీ, విను!
ఈ ప్రజల కుట్రల్ని బట్టి
నేను వాళ్లమీదికి విపత్తు
రప్పిస్తున్నాను,[g]
ఎందుకంటే, వాళ్లు నా మాటల్ని
పట్టించుకోలేదు,
వాళ్లు నా ధర్మశాస్త్రాన్ని* తిరస్క
రించారు."

20 "నువ్వు షేబ నుండి సాంబ్రాణి తీసుకొస్తే
నాకేంటి?
దూరదేశం నుండి సువాసన మొక్క
తీసుకొస్తే నాకేంటి?
మీ సంపూర్ణ దహనబలుల్ని నేను అంగీక
రించట్లేదు,
మీ బలుల్ని చూసి నేను సంతోషిం
చట్లేదు."[h]

21 కాబట్టి యెహోవా ఇలా అంటున్నాడు:
"ఈ ప్రజల కోసం నేను అడ్డురాళ్లు
పెడుతున్నాను,
వాళ్లు వాటికి తట్టుకొని పడిపోతారు,
తండ్రులు, కుమారులు,
పొరుగువాడు, అతని సహచరుడు,
అందరూ నశించిపోతారు."[a]

22 యెహోవా ఇలా అంటున్నాడు:
"ఇదిగో! ఉత్తర దేశం నుండి ఒక జనం
వస్తుంది,
భూమ్మీది సుదూర ప్రాంతాల నుండి ఒక
గొప్ప జనం బయల్దేరుతుంది.[b]

23 వాళ్లు విల్లును, ఈటెను పట్టుకొని
వస్తారు.
వాళ్లు క్రూరులు, ఏమాత్రం
కరుణలేని వాళ్లు.
వాళ్ల స్వరం సముద్ర ఘోషలా ఉంటుంది,
వాళ్లు గుర్రాలమీద స్వారీ చేస్తారు.[c]
సీయోను కూతురా, వాళ్లు యోధుడిలా
యుద్ధ పంక్తులు తీరి నీమీదికి
వస్తారు."

24 మనం దాని గురించిన వార్త విన్నాం.
మన చేతులు పడిపోయాయి;[d]
విపత్తు మనమీదికి ముంచుకొచ్చింది,
ప్రసవించే స్త్రీ వేదన లాంటి వేదన
మనల్ని పట్టుకుంది.[e]

25 పొలంలోకి వెళ్లకు,
దారిలో నడవకు,
ఎందుకంటే, శత్రువు దగ్గర కత్తి ఉంది;
అంతటా భయం అలుముకుంది.

26 నా ప్రజల కూతురా,
గోనెపట్ట కట్టుకుని[f] బూడిదలో దొర్లు.
ఒక్కగానొక్క కుమారుడి కోసం ఏడ్చినట్టు
వెక్కివెక్కి ఏడ్వు,[g]
ఎందుకంటే, నాశనం చేసేవాడు
హఠాత్తుగా మనమీదికి వస్తాడు.[h]

27 "నేను నిన్ను* నా ప్రజల మధ్య లోహాన్ని
పరీక్షించేవాడిగా,

6:19 *లేదా "ఉపదేశాన్ని."

6:27 *అంటే, యిర్మీయా.

**6వ అధ్యా.**
a యిర్మీ 3:3
b యెష 30:21
c యిర్మీ 18:15
d యిర్మీ 25:4, యెహె 3:17, హబ 2:1
e యెష 58:1
f జెక 7:11
g ద్వితీ 4:25, 26, దాని 9:12
h యెష 1:11, యెష 66:3, యిర్మీ 7:21, ఆమో 5:21

**2వ వరుస**
a 2ది 36:17, విలా 2:21
b యిర్మీ 1:14, యిర్మీ 25:9
c హబ 1:8
d యెహె 21:7
e యిర్మీ 4:31
f యిర్మీ 4:8
g విలా 1:2, 16
h యిర్మీ 15:8

క్షుణ్ణంగా పరిశీలించేవాడిగా చేశాను;
నువ్వు వాళ్లమీద దృష్టిపెట్టి వాళ్లేం
చేస్తున్నారో జాగ్రత్తగా గమనించాలి.
28 వాళ్లంతా చాలాచాలా మొండివాళ్లు,[a]
వాళ్లు లేనిపోనివి కల్పించి చెప్పుకుంటూ
తిరుగుతారు.[b]
వాళ్లు రాగి లాంటివాళ్లు, ఇనుము
లాంటివాళ్లు;
వాళ్లంతా భ్రష్టులు.
29 కొలిమి తిత్తులు మాడిపోయాయి.
వాటి మంటల్లో నుండి సీసం వస్తోంది.
ఎంత కష్టపడి శుద్ధి చేసినా
ఫలితం లేదు,[c]
చెడ్డవాళ్లు వేరుచేయబడలేదు.[d]
30 ప్రజలు వాళ్లను, తిరస్కరించబడిన వెండి
అని అంటారు,
ఎందుకంటే యెహోవా వాళ్లను తిరస్క
రించాడు."[e]

**7** యెహోవా వాక్యం యిర్మీయా దగ్గరికి
వచ్చి ఇలా అంది: 2 "నువ్వు యెహోవా
మందిర ద్వారంలో నిలబడి, అక్కడ ఈ సందేశం
ప్రకటించు: 'యెహోవాకు వంగి నమస్కారం
చేయడానికి ఈ ద్వారాల గుండా ప్రవేశించే
యూదా ప్రజలారా, మీరంతా యెహోవా మాట
వినండి. 3 ఇశ్రాయేలు దేవుడూ సైన్యాలకు
అధిపతీ అయిన యెహోవా ఇలా చెప్తున్నాడు:
"మీ ప్రవర్తనను, మీ పనుల్ని సరిదిద్దుకోండి,
అప్పుడు నేను మిమ్మల్ని ఈ స్థలంలో ఉండ
నిస్తాను.[f] 4 మోసకరమైన మాటల మీద
నమ్మకం పెట్టుకుని, 'ఇది* యెహోవా మందిరం,
యెహోవా మందిరం, యెహోవా మందిరం!' అని
అనకండి.[g] 5 మీరు నిజంగా మీ ప్రవర్తననూ
మీ పనుల్నీ సరిదిద్దుకుంటే, ఒక మనిషికీ అతని
పొరుగువాడికీ మధ్య న్యాయం చేస్తే,[h] 6 పర
దేశుల్ని, అనాథల్ని,* విధవరాళ్లను అణచివేయ
కుండా ఉంటే,[i] ఈ స్థలంలో నిర్దోషుల రక్తాన్ని
చిందించకుండా ఉంటే, మీ స్వనాశనానికి దారి
తీసే వేరే దేవుళ్లను అనుసరించకుండా ఉంటే,[a]
7 ఈ స్థలంలో, అంటే మీ తండ్రులకు నేను
శాశ్వతంగా* ఇచ్చిన దేశంలో మిమ్మల్ని ఉండ
నిస్తాను." ' "

8 "కానీ మీరు మోసకరమైన మాటల మీద
నమ్మకం పెట్టుకుంటున్నారు,[b] దానివల్ల ఎలాంటి
ప్రయోజనమూ ఉండదు. 9 మీరు దొంగత
నాలు,[c] హత్యలు, వ్యభిచారం, అబద్ధ ప్రమా
ణాలు చేసి,[d] బయలుకు బలులు అర్పించి,[e]
మీకు తెలియని దేవుళ్లను అనుసరించి,
10 తర్వాత వచ్చి, నా పేరు పెట్టబడిన ఈ
మందిరంలో నా ముందు నిలబడి, అసహ్యమైన
ఈ పనులన్నీ చేసి కూడా, 'మేం కాపాడబ
డతాం' అని మీరు అనుకోవచ్చా? 11 నా
పేరు పెట్టబడిన ఈ మందిరం మీ కళ్లకు దోపిడీ
దొంగల గుహలా కనిపిస్తుందా?[f] మీరు చేసిం
దంతా నేను చూశాను" అని యెహోవా
అంటున్నాడు.

12 " 'అయితే ఇప్పుడు షిలోహులో నేను
ఎంచుకున్న చోటుకు,[g] అంటే నా పేరును
మహిమపర్చడానికి నేను మొదట్లో ఎంచుకున్న
చోటుకు[h] వెళ్లి, నా ప్రజలైన ఇశ్రాయేలీయుల
చెడుతనాన్ని బట్టి నేను దానికి ఏమి చేశానో
చూడండి.[i] 13 అయినాసరే మీరు ఇవన్నీ
చేస్తూ వచ్చారు' అని యెహోవా అంటున్నాడు.
'నేను పదేపదే* మీతో మాట్లాడాను, కానీ మీరు
వినలేదు.[j] నేను మిమ్మల్ని పిలుస్తూనే ఉన్నాను,
కానీ మీరు పలకలేదు.[k] 14 కాబట్టి నేను నా
పేరు పెట్టబడిన ఈ మందిరానికి, మీరు నమ్మకం
పెట్టుకుంటున్న ఈ మందిరానికి,[l] మీకూ మీ
పూర్వీకులకూ నేను ఇచ్చిన ఈ స్థలానికి షిలో
హుకు చేసినట్టే[m] చేస్తాను.[n] 15 మీ సహోద
రులైన ఎఫ్రాయిము వంశస్థులందర్నీ వెళ్లగొట్టి
నట్టే మిమ్మల్ని కూడా నా కళ్లముందు నుండి
వెళ్లగొడతాను.'[o]

16 "నువ్వైతే, ఈ ప్రజల కోసం ప్రార్థిం
చకు. వాళ్లకోసం మొరపెట్టకు, ప్రార్థన చేయకు,
నన్ను వేడుకోకు;[p] ఎందుకంటే నేను వినను.[q]
17 యూదా నగరాల్లో, యెరూషలేము వీధుల్లో

**6వ అధ్యా.**
a యెష 30:1
యిర్మీ 5:23
b యిర్మీ 9:4
c యెహె 22:20
d యెహె 24:13
e యిర్మీ 14:19
విలా 5:22

**7వ అధ్యా.**
f యిర్మీ 26:13
g మీకా 3:11
h యిర్మీ 21:12
యిర్మీ 22:3
i ద్వితీ 24:17
కీర్త 82:3
జెక 7:9, 10
యాకో 1:27

**2వ వరుస**
a ద్వితీ 8:19
b యెష 30:10
యిర్మీ 5:31
యిర్మీ 14:14
c యెష 3:14
మీకా 2:2
d యిర్మీ 5:2
e యిర్మీ 11:13
f మత్త 21:13
మార్కు 11:17
లూకా 19:45, 46
g యెహో 18:1
h ద్వితీ 12:5, 11
i 1స 4:11
కీర్త 78:60
యిర్మీ 26:6, 9
j 2ది 36:15, 16
యిర్మీ 25:3, 4
k యెష 65:12
l యిర్మీ 7:4
m 1స 4:10, 11
కీర్త 78:60
యిర్మీ 26:4, 6
విలా 2:7
n 2రా 25:8, 9
o 2రా 17:22, 23
p నిర్గ 32:9, 10
యిర్మీ 11:14
q యిర్మీ 15:1

7:4 *అక్ష., "అవి," ఈ పదం ఆలయ భవన సముదాయంలోని భవనాలన్నిటినీ సూచిస్తుంది. 7:6 *లేదా "తండ్రిలేని పిల్లల్ని."

7:7 *లేదా "శాశ్వతకాలం నుండి శాశ్వతకాలం వరకు." 7:13 *అక్ష., "పెందలకడే లేచి."

వాళ్లు ఏం చేస్తున్నారో నువ్వు చూస్తున్నావు
కదా? **18** కుమారులు కట్టెలు ఏరుతున్నారు,
తండ్రులు మంట వెలిగిస్తున్నారు, వాళ్ల భార్య
లేమో ఆకాశరాణికి* రొట్టెలు అర్పించడానికి
పిండి పిసుకుతున్నారు,[a] వేరే దేవుళ్లకు పానీ
యార్పణలు అర్పిస్తున్నారు; నాకు కోపం తెప్పించ
డానికే వాళ్లు ఇవన్నీ చేస్తున్నారు.[b] **19** 'వాళ్లు
నన్ను దుఃఖపెడుతున్నారా?'* అని యెహోవా
అంటున్నాడు. 'కాదు, తమను తామే దుఃఖ
పెట్టుకుంటున్నారు, తమకే అవమానం తెచ్చు
కుంటున్నారు.'[c] **20** కాబట్టి సర్వోన్నత ప్రభు
వైన యెహోవా ఇలా అంటున్నాడు: 'ఇదిగో!
నా కోపం, నా ఉగ్రత ఈ స్థలం మీద కుమ్మ
రించబడుతుంది; మనుషుల మీద, జంతువుల
మీద, పొలంలోని చెట్ల మీద, భూమి పంట
మీద కుమ్మరించబడుతుంది; అది ఆరిపోకుండా
మండుతూనే ఉంటుంది.'[d]

**21** "ఇశ్రాయేలు దేవుడూ సైన్యాలకు అధిపతీ
అయిన యెహోవా ఇలా అంటున్నాడు: 'ఇలాగే
చేయండి, వేరే బలులతో పాటు సంపూర్ణ దహన
బలులు కూడా అర్పించండి, ఆ మాంసం మీరే
తినండి.[e] **22** ఐగుప్తు దేశం నుండి నేను మీ
పూర్వీకుల్ని బయటికి తీసుకొచ్చిన రోజున
సంపూర్ణ దహనబలుల గురించి, బలుల గురించి
నేను వాళ్లకు చెప్పలేదు, వాటి గురించి ఆజ్ఞా
పించలేదు.[f] **23** కానీ నేను వాళ్లకు ఈ ఆజ్ఞ
ఇచ్చాను: "నా మాటకు లోబడండి, అప్పుడు
నేను మీకు దేవునిగా ఉంటాను, మీరు నాకు
ప్రజలుగా ఉంటారు.[g] నేను మీకు ఆజ్ఞాపించిన
మార్గాలన్నిట్లో మీరు నడవాలి, అప్పుడు మీకు
మంచి జరుగుతుంది." '[h] **24** కానీ వాళ్లు విన
లేదు, పట్టించుకోలేదు;[i] బదులుగా తమ దుష్ట
హృదయాన్ని మొండిగా అనుసరిస్తూ[j] సొంత
ఆలోచనల ప్రకారం నడుచుకున్నారు, ముందుకు
కాదు వెనక్కే వెళ్లారు, **25** మీ పూర్వీకులు
ఐగుప్తు దేశం నుండి బయటికి వచ్చిన రోజు
నుండి ఈ రోజు వరకు వాళ్లు అలాగే
చేశారు.[a] కాబట్టి నేను నా సేవకులైన ప్రవక్త
లందర్నీ రోజూ, పదేపదే* మీ దగ్గరికి పంపిస్తూ
వచ్చాను.[b] **26** కానీ వాళ్లు నా మాటలు విన
డానికి ఇష్టపడలేదు, పట్టించుకోలేదు.[c] బదు
లుగా, వాళ్లు మొండిగా ప్రవర్తించారు, తమ
పూర్వీకుల కన్నా ఘోరంగా నడుచుకున్నారు!

**27** "ఈ మాటలన్నీ నువ్వు వాళ్లకు చెప్తావు,[d]
కానీ వాళ్లు వినరు; నువ్వు వాళ్లను పిలుస్తావు,
కానీ వాళ్లు పలకరు. **28** నువ్వు వాళ్లతో ఇలా
అంటావు: 'తమ దేవుడైన యెహోవా స్వరానికి
లోబడని, క్రమశిక్షణను స్వీకరించడానికి ఇష్ట
పడని దేశం ఇదే. నమ్మకత్వం నశించిపోయింది,
దాని గురించి ఎవ్వరూ కనీసం మాట్లాడుకో
వట్లేదు కూడా.'[e]

**29** "పొడవైన నీ వెంట్రుకల్ని కత్తిరించి,
పారేయి; చెట్లులేని కొండల మీద శోకగీతం
పాడు. ఎందుకంటే, తనకు కోపం తెప్పిం
చిన ఈ తరాన్ని యెహోవా తిరస్కరించాడు,
ఆయన దాన్ని విడిచిపెట్టేస్తాడు. **30** 'ఎందు
కంటే, యూదా ప్రజలు నా దృష్టిలో చెడ్డవై
నవి చేశారు' అని యెహోవా ప్రకటిస్తున్నాడు.
'నా పేరు పెట్టబడిన మందిరంలో తమ అసహ్య
మైన విగ్రహాల్ని పెట్టి, దాన్ని అపవిత్రపర్చారు.[f]
**31** వాళ్లు బెన్‌హిన్నోము* లోయలో[g] తోఫెతు
దగ్గర ఉన్నత స్థలాలు నిర్మించి తమ కుమా
రుల్ని, కూతుళ్లను మంటల్లో కాల్చారు;[h] అలా
చేయమని నేను వాళ్లకు ఆజ్ఞాపించలేదు, కనీసం
ఆ ఆలోచన కూడా ఎప్పుడూ నా హృదయంలో
రాలేదు.'[i]

**32** " 'కాబట్టి ఇదిగో! అది ఇక తోఫెతు అని
గానీ, బెన్‌హిన్నోము* లోయ అని గానీ కాకుండా
వధ లోయ అని పిలవబడే రోజులు వస్తున్నాయి'
అని యెహోవా అంటున్నాడు. 'తోఫెతులో ఇక
స్థలం లేకుండా పోయేవరకు శవాల్ని పాతిపె
డుతూ ఉంటారు.[j] **33** ఈ ప్రజల శవాలు
ఆకాశపక్షులకు, భూమ్మీది జంతువులకు ఆహా
రమౌతాయి, వాటిని అదిలించి వెళ్లగొట్టేవాళ్లు
ఎవ్వరూ ఉండరు.[k] **34** యూదా నగరాల్లో,

**7:18** *మతభ్రష్టులైన ఇశ్రాయేలీయులు పూజించిన ఒక దేవత బిరుదు; సంతాన సాఫల్య దేవత కావచ్చు.
**7:19** *లేదా "కోపం తెప్పిస్తున్నారా; రెచ్చగొడుతున్నారా."
**7:25** *అక్ష., "పెందలకడే లేచి." **7:31, 32** *అక్ష., "హిన్నోము కుమారుడి." పదకోశంలో "గెహెన్నా" చూడండి.

**7వ అధ్యా.**
a యిర్మీ 44:17
b యెష 57:6; యిర్మీ 19:13; యెహె 20:28
c దాని 9:7
d యిర్మీ 17:27
e యెష 1:11; యిర్మీ 6:20; ఆమో 5:21
f 1స 15:22; హోషే 6:6
g నిర్గ 19:5
h ద్వితీ 5:29
i నిర్గ 32:8
j హోషే 4:16; జెక 7:12

**2వ వరుస**
a 1స 8:8
b 2రా 17:13; నెహె 9:17, 30; యిర్మీ 25:4
c 2ది 33:10; యిర్మీ 25:3
d యిర్మీ 26:2; యెహె 2:7
e యిర్మీ 5:1; మీకా 7:2
f 2ది 33:1, 4; యిర్మీ 23:11; యిర్మీ 32:34
g యెహో 15:8, 12
h ద్వితీ 12:29-31; 2ది 28:1, 3; 2ది 33:1, 6; యెహె 20:31
i లేవీ 18:21; లేవీ 20:3; యిర్మీ 19:5, 6; యిర్మీ 32:35
j యిర్మీ 19:11; యెహె 6:4, 5
k ద్వితీ 28:26; కీర్త 79:2; యిర్మీ 16:4

యెరూషలేము వీధుల్లో సంతోష ధ్వని, ఉల్లాస
ధ్వని, పెళ్లికుమారుడి స్వరం, పెళ్లికూతురి స్వరం
ఇక వినిపించకుండా చేస్తాను,[a] ఎందుకంటే
దేశం శిథిలాలుగా మారుతుంది.' "[b]

8 యెహోవా ఇలా ప్రకటిస్తున్నాడు: "ఆ సమ
యంలో యూదా రాజుల ఎముకలు, దాని
అధిపతుల ఎముకలు, యాజకుల ఎముకలు,
ప్రవక్తల ఎముకలు, యెరూషలేము నివాసుల
ఎముకలు వాళ్ల సమాధుల్లో నుండి బయటికి
తీయబడతాయి. 2 వాళ్లు ప్రేమిస్తూ, సేవిస్తూ,
అనుసరిస్తూ, సంప్రదిస్తూ, వంగి నమస్కారం
చేస్తూ వచ్చిన సూర్యచంద్ర నక్షత్రాల* ముందు
అవి పరచబడతాయి.[c] వాటిని ఎవ్వరూ పోగుచే
యరు, పాతిపెట్టరు. అవి నేలమీద ఎరువు అవు
తాయి."[d]

3 "నేను వాళ్లను చెదరగొట్టే స్థలాలన్నిటిలో,
ఈ దుష్ట కుటుంబంలో మిగిలినవాళ్లు తాము
బ్రతికుండడం కన్నా చనిపోవడమే నయం అను
కుంటారు" అని సైన్యాలకు అధిపతైన యెహోవా
అంటున్నాడు.

4 "నువ్వు వాళ్లతో ఏం చెప్పాలంటే,
'యెహోవా ఇలా అంటున్నాడు:

"ఎవరైనా పడిపోతే మళ్లీ లేవరా?
ఒక వ్యక్తి వెనక్కి తిరిగితే, ఇంకో వ్యక్తి
కూడా వెనక్కి తిరగడా?
5 మరి యెరూషలేము ప్రజలు ఎందుకని
మారకుండా నాకు నమ్మకద్రోహం
చేస్తున్నారు?
వాళ్లు మోసాన్ని అంటిపెట్టుకొని
ఉంటున్నారు;
వెనక్కి తిరగడానికి ఇష్టపడట్లేదు.[e]
6 నేను శ్రద్ధగా వింటూ ఉన్నాను, కానీ
వాళ్లు మాట్లాడిన పద్ధతి సరిగ్గా లేదు.
'నేను చేసిందేంటి?' అని అంటూ తన
దుష్టత్వాన్ని బట్టి పశ్చాత్తాపపడే వ్యక్తి
ఒక్కడు కూడా లేడు.[f]
గుర్రం యుద్ధానికి దౌడు తీసినట్టు,
ప్రతీ ఒక్కరు అందరూ నడిచే దారిలోకి
వెళ్తున్నారు.
7 ఆకాశంలో ఎగిరే సంకుబుడి కొంగకు
కూడా దాని నియమిత సమయాలు
తెలుసు;
గువ్వ, మంగలకత్తి పిట్ట, మైనా పిట్ట*
సరైన సమయంలో వలస వెళ్తాయి.
కానీ నా సొంత ప్రజలకు యెహోవా
తీర్పు అర్థం కావట్లేదు." '[a]
8 ' "మేము తెలివిగలవాళ్లం, మా దగ్గర
యెహోవా ధర్మశాస్త్రం* ఉంది" అని
మీరెలా అనగలరు?
నిజానికి, లేఖికుల# అబద్ధ కలం[b]
అబద్ధాలు రాయడానికే ఉపయోగించ
బడింది.
9 తెలివిగలవాళ్లు అవమానపర్చబడ్డారు.[c]
వాళ్లు బెదిరిపోతారు, పట్టబడతారు.
వాళ్లు యెహోవా వాక్యాన్ని
తిరస్కరించారు,
వాళ్ల తెలివి ఏపాటిది?
10 కాబట్టి నేను వాళ్ల భార్యల్ని వేరేవాళ్లకు
ఇచ్చేస్తాను,
వాళ్ల పొలాల్ని ఇతరులకు
అప్పగిస్తాను;[d]
ఎందుకంటే సామాన్యుల నుండి గొప్ప
వాళ్ల వరకు అందరూ అక్రమంగా
సంపాదిస్తున్నారు;[e]
ప్రవక్తల నుండి యాజకుల వరకు
అందరూ మోసం చేస్తున్నారు.[f]
11 శాంతి లేకపోయినా "శాంతి ఉంది!
శాంతి ఉంది!"[g] అని చెప్తూ
వాళ్లు నా ప్రజల కూతురి గాయాన్ని
పైపైనే నయం చేస్తున్నారు.
12 వాళ్లు తమ అసహ్యమైన పనుల్ని బట్టి
సిగ్గుపడుతున్నారా?
ఏమాత్రం సిగ్గుపడట్లేదు!
సిగ్గుపడడం అంటే ఏమిటో కూడా
వాళ్లకు తెలీదు![h]
కాబట్టి కూలిపోయినవాళ్లతో పాటు
వాళ్లూ కూలిపోతారు.

**7వ అధ్యా.**
a యెష 24:8
యిర్మీ 25:10
b లేవీ 26:33
యెష 1:7
యెష 6:11

**8వ అధ్యా.**
c ద్వితీ 4:19
2రా 17:16
2రా 21:1, 3
యిర్మీ 19:13
యెహె 8:16
జెఫ 1:4, 5
d యిర్మీ 16:4
e యిర్మీ 5:3
f యిర్మీ 5:1

**2వ వరుస**
a యెష 1:3
b యెష 8:1
c యెష 29:14
d ద్వితీ 28:30
జెఫ 1:13
e యెష 56:11
యెహె 33:31
మీకా 3:11
f యిర్మీ 5:31
యిర్మీ 6:12-15
యిర్మీ 27:9
విలా 2:14
యెహె 22:28
g యిర్మీ 23:16, 17
యెహె 13:10
h యిర్మీ 3:3

8:2 *అక్ష., "ఆకాశ సైన్యమంతటి."

8:7 *లేదా "కొంగ" అయ్యుంటుంది. 8:8 *లేదా "ఉపదేశం." #లేదా "కార్యదర్శుల."

నేను వాళ్లను శిక్షించినప్పుడు వాళ్లు
పడిపోతారు'[a] అని యెహోవా
అంటున్నాడు.
13 'నేను వాళ్లను సమకూర్చినప్పుడు,
వాళ్లను అంతం చేస్తాను' అని
యెహోవా అంటున్నాడు.
'ద్రాక్షచెట్టు మీద ఒక్క ద్రాక్ష కూడా
ఉండదు, అంజూర చెట్టు మీద
ఒక్క అంజూర పండు కూడా ఉండదు,
ఆకులు వాడిపోతాయి.
నేను వాళ్లకు ఇచ్చినవి వాళ్లవి కాకుండా
పోతాయి.'"
14 "మనం ఎందుకు ఇక్కడ కూర్చుని
ఉన్నాం?
పదండి, అందరం కలిసి ప్రాకారాలుగల
నగరాల్లోకి వెళ్లి[b] అక్కడ చచ్చిపోదాం.
ఎందుకంటే, మన దేవుడైన యెహోవా
మనల్ని చంపేస్తాడు,
ఆయన మనకు విషం కలిపిన నీళ్లు
ఇస్తాడు,[c]
ఎందుకంటే, మనం యెహోవాకు వ్యతి
రేకంగా పాపం చేశాం.
15 మనం శాంతి కోసం ఎదురుచూశాం, కానీ
ఏ మంచీ జరగలేదు,
బాగౌతుందని ఎదురుచూశాం, కానీ
భయం అలుముకుంది![d]
16 దాను నుండి శత్రువుల గుర్రాల సకిలింపు
వినిపిస్తోంది.
మగ గుర్రాల సకిలింపుకు దేశమంతా
కంపిస్తోంది.
వాళ్లు వచ్చి దేశాన్ని, దానిలో ఉన్న
సమస్తాన్ని,
నగరాన్ని, దాని నివాసుల్ని మింగేస్తారు."
17 "నేను మీ మధ్యకు పాముల్ని,
పాము మంత్రానికి లొంగని విషసర్పాల్ని
పంపిస్తున్నాను,
అవి ఖచ్చితంగా మిమ్మల్ని కాటేస్తాయి"
అని యెహోవా అంటున్నాడు.
18 నా దుఃఖానికి మందు లేదు;
నా గుండె బలహీనపడింది.

8వ అధ్యా.
a యిర్మీ 23:12
b యిర్మీ 4:5
c యిర్మీ 9:15
యిర్మీ 23:15
విలా 3:19
d యిర్మీ 4:10
యిర్మీ 14:19

2వ వరుస
a యిర్మీ 4:19, 20
యిర్మీ 14:17
b ఆది 37:25
c యిర్మీ 30:12, 13
d యిర్మీ 30:17
యిర్మీ 33:4, 6

9వ అధ్యా.
e యెష 22:4
యిర్మీ 13:17
f యిర్మీ 5:7
యిర్మీ 23:10
g యెష 59:3
h యిర్మీ 4:22

19 దూరదేశం నుండి నా ప్రజల కూతురు,
"సీయోనులో యెహోవా లేడా?
ఆమె రాజు అందులో లేడా?"
అంటూ మొరపెడుతోంది.
"వాళ్లు తమ చెక్కుడు విగ్రహాలతో,
వేరే దేశాల వ్యర్థమైన దేవుళ్లతో
ఎందుకు నాకు కోపం తెప్పించారు?"
20 "కోతకాలం ముగిసింది, వేసవికాలం
వెళ్లిపోయింది,
కానీ మనం మాత్రం కాపాడబడలేదు!"
21 నా ప్రజల కూతురి పతనాన్ని బట్టి నాకు
చాలా దుఃఖం కలుగుతోంది;[a]
నేను కృంగిపోయాను.
నాకు భయం పట్టుకుంది.
22 గిలాదులో సాంబ్రాణి* లేదా?[b]
అక్కడ వైద్యుడే లేడా?[c]
మరి నా ప్రజల కూతురి ఆరోగ్యం
ఎందుకు బాగవ్వలేదు?[d]

9 నా తల బావిలా,
నా కళ్లు కన్నీటి ఊటలా ఉంటే ఎంత
బావుండు![e]
అప్పుడు నా ప్రజల్లో హతులైనవాళ్ల
గురించి
నేను రాత్రింబగళ్లు ఏడుస్తాను.
2 బస చేయడానికి ఎడారిలో నాకో స్థలం
ఉంటే ఎంత బావుండు!
అప్పుడు నేను నా ప్రజల్ని విడిచి
దూరంగా వెళ్తాను;
ఎందుకంటే వాళ్లంతా వ్యభిచారులు,[f]
మోసగాళ్ల ముఠా.
3 వాళ్లు తమ నాలుకను విల్లులా
వంచుతారు;
దేశంలో నమ్మకత్వానికి బదులు
అబద్ధమే రాజ్యమేలుతోంది.[g]
"వాళ్లు అంతకంతకూ నీచంగా తయారౌ
తున్నారు,
నన్ను ఏమాత్రం లెక్కచేయట్లేదు"[h] అని
యెహోవా ప్రకటిస్తున్నాడు.

8:22 *లేదా "ఉపశమనాన్ని ఇచ్చే లేపనం."

4 "ప్రతీ ఒక్కరు తమ పొరుగువాడి
విషయంలో జాగ్రత్తగా ఉండండి,
సొంత సహోదరుణ్ణి కూడా నమ్మకండి.
ఎందుకంటే ప్రతీ సహోదరుడు
నమ్మకద్రోహి,[a]
ప్రతీ పొరుగువాడు లేనిపోనివి కల్పించి
చెప్పేవాడు.[b]
5 ప్రతీ వ్యక్తి తన పొరుగువాణ్ణి మోసం
చేస్తున్నాడు,
ఒక్కరూ నిజం మాట్లాడట్లేదు.
వాళ్లు తమ నాలుకకు అబద్ధాలాడడం
నేర్పించారు.[c]
తప్పులు చేసీచేసీ అలసిపోతున్నారు.
6 నువ్వు మోసం మధ్య జీవిస్తున్నావు.
వాళ్లు మోసం చేయడంలో
మునిగిపోయి నన్ను తెలుసు
కోవడానికి ఇష్టపడలేదు" అని
యెహోవా అంటున్నాడు.
7 కాబట్టి సైన్యాలకు అధిపతైన యెహోవా
ఇలా చెప్తున్నాడు:
"నేను వాళ్లను కొలిమిలో వేసి శుద్ధి
చేస్తాను,[d]
నా ప్రజల కూతురికి నేను ఇంతకన్నా
ఏం చేయగలను?
8 వాళ్ల నాలుక ప్రాణాలు తీసే బాణం, అది
మోసపు మాటలు మాట్లాడుతుంది.
ఒక వ్యక్తి తన పొరుగువానితో పైకి
శాంతిగా మాట్లాడతాడు,
కానీ లోపల అతని మీద కుట్ర
పన్నుతాడు."
9 యెహోవా ఇలా అంటున్నాడు: "ఇలాంటి
పనులు చేసినందుకు నేను వాళ్లను
లెక్క అడగవద్దా?
ఇలాంటి దేశం మీద నేను పగ
తీర్చుకోవద్దా?[e]
10 నేను పర్వతాల గురించి ఏడుస్తాను,
విలపిస్తాను,
ఎడారిలోని పచ్చిక మైదానాల గురించి
శోకగీతం పాడతాను,
ఎందుకంటే అవి కాల్చేయబడ్డాయి,

**9వ అధ్యా.**
a యిర్మీ 12:6
మీకా 7:2, 5
b యిర్మీ 6:28
యెహె 22:9
c కీర్త 50:19
మీకా 6:12
d యెష 1:25
యెష 48:10
e యిర్మీ 5:9, 29

**2వ వరుస**
a యిర్మీ 4:25
జెఫ 1:3
b కీర్త 79:1
యిర్మీ 26:18
c యిర్మీ 10:22
d యిర్మీ 4:27
యిర్మీ 25:11
యిర్మీ 32:43
e యిర్మీ 7:24
f న్యా 3:7
1స 12:10
హోషే 11:2
g యిర్మీ 8:14
యిర్మీ 23:15
విలా 3:15, 19
h లేవీ 26:33
ద్వితీ 28:64
కీర్త 106:27
జెక 7:14
i యిర్మీ 29:17
యెహె 5:2
j 2ది 35:25

ఏ మనిషీ వాటి మీదుగా వెళ్లట్లేదు,
పశువుల అరుపులు వినబడట్లేదు,
ఆకాశపక్షులు ఎగిరిపోయాయి,
జంతువులు పారిపోయాయి;
ఇక లేవు.[a]
11 నేను యెరూషలేమును రాళ్లకుప్పలా,[b]
నక్కలకు నివాస స్థలంగా చేస్తాను,[c]
యూదా నగరాల్ని ఒక్క నివాసి కూడా
లేని నిర్జన ప్రదేశాలుగా మారుస్తాను.[d]
12 దీన్ని అర్థం చేసుకునేంత తెలివి
ఎవరికుంది?
ఈ మాటల్ని ప్రకటించేలా యెహోవా
వాటిని ఎవరికి చెప్పాడు?
దేశం ఎందుకు నశించిపోయింది?
ఎవ్వరూ దాని గుండా వెళ్లకుండా
ఎడారిలా ఎందుకు ఎండిపోయింది?"

13 యెహోవా ఇలా జవాబిచ్చాడు: "ఎందు
కంటే నేను వాళ్లకు ఇచ్చిన నా ధర్మశాస్త్రాన్ని*
వాళ్లు తిరస్కరించారు, దాన్ని అనుసరించలేదు,
నా మాట వినలేదు. 14 బదులుగా వాళ్లు
మొండిగా తమకు నచ్చిందే చేశారు,[e] తమ
తండ్రులు నేర్పించినట్టు బయలు విగ్రహాల్ని అను
సరించారు.[f] 15 కాబట్టి ఇశ్రాయేలు దేవుడూ
సైన్యాలకు అధిపతీ అయిన యెహోవా ఇలా
అంటున్నాడు: 'నేను ఈ ప్రజలతో మాచిపత్రి*
తినిపిస్తాను, విషం కలిపిన నీళ్లు తాగిస్తాను.[g]
16 వాళ్లకు గానీ వాళ్ల తండ్రులకు గానీ తెలి
యని దేశాల మధ్యకు వాళ్లను చెదరగొడతాను,[h]
నేను వాళ్లను పూర్తిగా తుడిచిపెట్టేంతవరకు వాళ్ల
వెనక ఖడ్గాన్ని పంపిస్తాను.'[i]

17 సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా
అంటున్నాడు:
'అవగాహనతో ప్రవర్తించండి.
శోకగీతాలు పాడే స్త్రీలను,[j]
నైపుణ్యంగల స్త్రీలను పిలిపించండి.
18 వాళ్లు త్వరగా వచ్చి మన కోసం
విలాపగీతం పాడాలి.
అప్పుడు మన కళ్లలో నుండి కన్నీళ్లు
ధారలా ప్రవహిస్తాయి,

9:13 *లేదా "ఉపదేశాన్ని." 9:15 *పదకోశం చూడండి.

మన కనురెప్పల నుండి కన్నీటి చుక్కలు
రాలతాయి.[a]
19 ఎందుకంటే సీయోను నుండి విలాప శబ్దం
వినిపిస్తోంది:[b]
“అయ్యో, మనం నశించిపోయామే!
మనం ఇంత ఘోరంగా అవమానం
పొందామే!
మనం దేశాన్ని విడిచిపెట్టాల్సి
వచ్చిందే, శత్రువులు మన ఇళ్లను
కూలగొట్టారే.”[c]
20 స్త్రీలారా, యెహోవా మాట
వినండి.
మీ చెవి ఆయన నోటి మాటను
అంగీకరించాలి.
మీ కూతుళ్లకు ఈ విలాపగీతం
నేర్పించండి,
ఒకరికొకరు ఈ శోకగీతం నేర్పిం
చుకోండి.[d]
21 ఎందుకంటే వీధుల్లో నుండి పిల్లల్ని,
సంతవీధుల్లో నుండి యువకుల్ని తీసుకెళ్లి
పోవడానికి[e]
మన కిటికీల గుండా మరణం
వచ్చింది;
అది మన పటిష్ఠమైన బురుజుల్లోకి
ప్రవేశించింది.’
22 నువ్విలా చెప్పు, ‘యెహోవా ఇలా
ప్రకటిస్తున్నాడు:
“ప్రజల శవాలు పొలంలో పెంటలా పడి
ఉంటాయి,
కోతకోస్తున్న వాడి వెనక పనలు
వరుసగా పడివున్నట్టు అవి
పడివుంటాయి.
వాటిని పోగుచేసేవాళ్లు ఎవరూ
ఉండరు.” ’ ”[f]
23 యెహోవా ఇలా చెప్తున్నాడు:
“తెలివిగలవాడు తన తెలివి
గురించి,
బలవంతుడు తన బలం గురించి,
ధనవంతుడు తన ధనం గురించి గొప్పలు
చెప్పుకోకూడదు.”[g]
24 “గొప్పలు చెప్పుకునేవాడు,
నా గురించిన లోతైన అవగాహన, నా
గురించిన జ్ఞానం కలిగి
ఉండడాన్ని బట్టి,[a]
భూమ్మీద విశ్వసనీయ ప్రేమ
చూపిస్తూ నీతిన్యాయాలు జరిగిస్తున్న
యెహోవాను నేనే[b] అని తెలుసుకోవ
డాన్ని బట్టి గొప్పలు చెప్పుకోవాలి,
ఈ విషయాల్లో నేను సంతోషిస్తాను”[c]
అని యెహోవా అంటున్నాడు.
25 “ఇదిగో! నేను లెక్క అడిగే రోజులు
వస్తున్నాయి” అని యెహోవా ప్రకటిస్తున్నాడు;
“సున్నతి చేయించుకుని కూడా సున్నతిలేని
వాళ్లలా ఉన్నవాళ్లను నేను లెక్క అడుగుతాను;[d]
26 ఐగుప్తును,[e] యూదాను,[f] ఎదోమును,[g]
అమ్మోనీయుల్ని,[h] మోయాబును,[i] కణతల పక్క
వెంట్రుకల్ని గొరిగించుకున్న ఎడారి నివాసులం
దర్నీ[j] నేను లెక్క అడుగుతాను; ఎందుకంటే
దేశాల ప్రజలందరూ సున్నతి లేనివాళ్లు, ఇశ్రా
యేలు ఇంటివాళ్లంతా హృదయ సున్నతి లేని
వాళ్లు.”[k]

**10** ఇశ్రాయేలు ఇంటివాళ్లారా, మీకు
వ్యతిరేకంగా యెహోవా చెప్పిన మాట
వినండి. 2 యెహోవా ఇలా అంటున్నాడు:
“దేశాల పద్ధతుల్ని నేర్చుకోకండి,[l]
దేశాలు భయపడినట్టు ఆకాశ
సూచనలకు భయపడకండి.[m]
3 ఎందుకంటే, దేశదేశాల ప్రజల
ఆచారాలు వ్యర్థమైనవి.
అది కేవలం అడవిలో నరికిన ఒక చెట్టు,
చేతిపనివాడు తన పనిముట్టుతో* దాన్ని
చెక్కుతాడు.[n]
4 వెండిబంగారాలతో దాన్ని
అలంకరిస్తారు,[o]
కింద పడిపోకుండా సుత్తితో, మేకులతో
దాన్ని దిగగొడతారు.[p]
5 అవి దోస చేనులో పక్షులు
రాకుండా పెట్టిన బొమ్మలాంటివి, అవి
మాట్లాడలేవు;[q]

10:3 * అంటే, పెద్దవంపు కత్తి.

**9వ అధ్యా.**
a యిర్మీ 6:26 యిర్మీ 14:17
b యిర్మీ 4:31 యెహె 7:16 మీకా 1:8, 9
c విలా 4:15 మీకా 2:10
d యిర్మీ 7:29
e 2ది 36:17 యిర్మీ 6:11
f యెష 5:25 యిర్మీ 16:3, 4
g ద్వితీ 8:12-14 ద్వితీ 8:17, 18

**2వ వరుస**
a 1కొ 1:31 2కొ 10:17
b నిర్గ 34:6
c హోషే 6:6 మీకా 6:8 మీకా 7:18
d ఆమో 3:1, 2
e యెహె 29:2
f యెష 1:1
g యెహె 32:29 ఓబ 1
h యిర్మీ 49:1
i యెష 15:1
j యిర్మీ 25:17, 23 యిర్మీ 49:32
k లేవీ 26:41 యిర్మీ 4:4

**10వ అధ్యా.**
l లేవీ 18:3, 30 ద్వితీ 12:30
m యెష 47:13
n యెష 40:20 యెష 44:14, 15 యెష 45:20 హబ 2:18
o కీర్త 115:4 యెష 40:19
p యెష 41:7
q హబ 2:19

వాటిని ఎవరో ఒకరు మోసుకెళ్లాలి,
ఎందుకంటే అవి నడవలేవు.[a]
వాటికి భయపడకండి, అవి ఏ హానీ
చేయలేవు,
మంచి కూడా చేయలేవు."[b]
6 యెహోవా, నీలాంటివాళ్లు
ఎవ్వరూ లేరు.[c]
నువ్వు గొప్పవాడివి, నీ పేరు గొప్పది,
బలమైనది.
7 దేశాల ప్రభువా,[d] నీకు భయపడనివాళ్లు
ఎవరు? అందుకు నువ్వు అర్హుడివి;
దేశాల్లోని తెలివిగల వాళ్లందరిలో, వాళ్ల
రాజ్యాలన్నిట్లో
నీలాంటివాళ్లు ఎవ్వరూ లేరు.[e]
8 వాళ్లంతా బుద్ధిలేనివాళ్లు, మూర్ఖులు.[f]
చెట్టు ఇచ్చే ఉపదేశం వ్యర్థమైనది.[g]
9 తర్షీషు నుండి వెండి రేకులు,[h] ఉఫాజు
నుండి బంగారం తెస్తారు,
అవి చేతిపనివాడు చేసినవి, కంసాలి
మలిచినవి.
వాటి బట్టలు నీలంరంగు దారంతో,
ఊదారంగు ఉన్నితో చేసినవి.
అవన్నీ నైపుణ్యంగల పనివాళ్లు
చేసినవి.
10 కానీ యెహోవా నిజమైన దేవుడు.
ఆయన మాత్రమే జీవంగల దేవుడు,[i]
శాశ్వతకాల రాజు.[j]
ఆయన కోపానికి భూమి వణుకుతుంది,[k]
ఆయన ఉగ్రతను దేశాలు తట్టుకోలేవు.
11 * నువ్వు వాళ్లతో ఇలా చెప్పాలి:
"ఆకాశాన్ని, భూమిని చేయని దేవుళ్లు
భూమ్మీద, ఆకాశం కింద
లేకుండాపోతారు."[l]
12 ఆయన తన శక్తితో భూమిని చేశాడు,
తన తెలివితో పంటభూమిని
స్థిరపర్చాడు,[m]
తన అవగాహనతో ఆకాశాన్ని
పరిచాడు.[n]

13 ఆయన తన స్వరాన్ని వినిపించినప్పుడు,
ఆకాశ జలాల్లో అలజడి రేగుతుంది,[a]
ఆయన భూమి అంచుల నుండి
మేఘాలు* పైకిలేచేలా చేస్తాడు.[b]
వర్షం కోసం మెరుపుల్ని# చేస్తాడు,
తన గోదాముల్లో నుండి గాలిని
రప్పిస్తాడు.[c]
14 ప్రతీ మనిషి బుద్ధి లేకుండా,
జ్ఞానం లేకుండా ప్రవర్తిస్తున్నాడు.
తాను చెక్కిన విగ్రహాన్ని బట్టి
ప్రతీ కంసాలి అవమానాలపాలు
అవుతాడు;[d]
ఎందుకంటే, అతను పోతపోసిన విగ్రహం
అబద్ధం,
వాటిలో ఊపిరి* లేదు.[e]
15 అవి వ్యర్థమైనవి, ఎగతాళికి తగినవి.[f]
వాటిని లెక్క అడిగే రోజు వచ్చినప్పుడు
అవి నశించిపోతాయి.
16 యాకోబు దేవుడు* వీటి
లాంటివాడు కాదు,
ఆయన సమస్తాన్ని చేసిన దేవుడు,
ఇశ్రాయేలు ఆయన స్వాస్థ్యంలో అత్యంత
విలువైన భాగం.[g]
ఆయన పేరు సైన్యాలకు అధిపతైన
యెహోవా.[h]
17 ముట్టడి వేయబడిన స్థలంలో నివసిస్తున్న
ఓ స్త్రీ,
నేల మీద నుండి నీ మూట తీసుకో.
18 ఎందుకంటే యెహోవా ఇలా
అంటున్నాడు:
"ఈ సమయంలో నేను దేశ నివాసుల్ని
బయటికి విసిరేస్తున్నాను,[i]
నేను వాళ్లను కష్టాలపాలు చేస్తాను."
19 అయ్యో, నా పతనాన్ని బట్టి నాకు శ్రమ![j]
నా గాయం నయం కానిది.
నేను ఇలా అన్నాను: "ఇది నా జబ్బు,
నేను దీన్ని భరించక తప్పదు.

10:11 *11వ వచనం మొదట్లో అరామిక్‌లో రాయబడింది.

10:13 *లేదా "ఆవిర్లు." #లేదా "ప్రవాహ ద్వారాల్ని" అయ్యుంటుంది. 10:14 *పదకోశంలో "రూ-ఆఖ్; న్యూమా" చూడండి. 10:16 *అక్ష., "వంతు."

**10వ అధ్యా.**
a యెష 46:7
b యెష 41:23; యెష 44:9; 1కొ 8:4
c నిర్గ 15:11; 2స 7:22; కీర్త 86:8
d కీర్త 22:28
e కీర్త 89:6; దాని 4:35
f యిర్మీ 51:17; హబ 2:18
g యెష 44:19
h 1రా 10:22
i యెహో 3:10; దాని 6:26
j దాని 4:3; హబ 1:12; ప్రక 15:3
k నహూ 1:5
l యెష 2:18; యిర్మీ 51:17, 18; జెఫ 2:11
m సామె 3:19; యెష 45:18
n కీర్త 136:3, 5; యెష 40:22; యిర్మీ 51:15, 16

**2వ వరుస**
a యోబు 37:2; యోబు 38:34
b యోబు 36:27; కీర్త 135:7
c ఆది 8:1; నిర్గ 14:21; సం 11:31; యోనా 1:4
d యెష 42:17; యెష 44:11
e యిర్మీ 51:17; హబ 2:18, 19
f యెష 41:29
g ద్వితీ 32:9; కీర్త 135:4
h యెష 47:4
i ద్వితీ 28:63; యిర్మీ 16:13
j యిర్మీ 8:21

**20** నా డేరా పాడైపోయింది,
నా డేరా తాళ్లన్నీ తెగిపోయాయి.[a]
నా కుమారులు నన్ను విడిచి వెళ్లి
పోయారు, వాళ్లు ఇక లేరు.[b]
నా డేరాను పరచడానికి గానీ, నా డేరా
తెరల్ని లేపడానికి గానీ ఎవ్వరూ
మిగల్లేదు.
**21** ఎందుకంటే, కాపరులు అవివేకుల్లా
ప్రవర్తించారు,[c]
వాళ్లు యెహోవా దగ్గర విచారణ
చేయలేదు.[d]
అందుకే వాళ్లు లోతైన అవగాహనతో
ప్రవర్తించలేదు,
వాళ్ల మందలన్నీ చెల్లాచెదురయ్యాయి."[e]
**22** ఇప్పుడే అందిన వార్త వినండి!
ఉత్తర దేశం నుండి గొప్ప అలజడి
వినిపిస్తోంది,[f]
వాళ్లు యూదా నగరాల్ని నిర్మానుష్యంగా,
నక్కలకు నివాస స్థలంగా చేస్తారు.[g]
**23** యెహోవా, తాను వెళ్లాల్సిన దారిని
మనిషి సొంతగా కనుక్కోలేడని
నాకు బాగా తెలుసు.
తన అడుగును నిర్దేశించుకునే అధికారం
కూడా అతనికి లేదు.[h]
**24** యెహోవా, నీ కోపంతో కాదు న్యాయంగా
నన్ను సరిదిద్దు,[i]
లేదంటే నేను పూర్తిగా నశించిపోతాను.[j]
**25** నిన్ను నిర్లక్ష్యం చేసే దేశాల మీద,
నీ పేరున ప్రార్థించని కుటుంబాల మీద
నీ ఉగ్రతను కుమ్మరించు.[k]
ఎందుకంటే వాళ్లు యాకోబును
మింగేశారు,[l]
అవును, అతన్ని మింగేసి పూర్తిగా
నాశనం చేశారు,[m]
అతని స్వదేశాన్ని నిర్మానుష్యం చేశారు.[n]

**11** యెహోవా వాక్యం యిర్మీయా దగ్గరికి
వచ్చి ఇలా అంది: **2** "ప్రజలారా,
ఈ ఒప్పంద మాటలు వినండి!
"నువ్వు* యూదా ప్రజలతో, యెరూష
లేము నివాసులతో మాట్లాడి, **3** వాళ్లకు
ఇలా చెప్పు: 'ఇశ్రాయేలు దేవుడైన యెహోవా
ఇలా అంటున్నాడు: "ఈ ఒప్పంద మాటలకు
లోబడని వ్యక్తి శాపగ్రస్తుడు,[a] **4** ఐగుప్తు అనే
ఇనుప కొలిమి నుండి మీ పూర్వీకుల్ని బయటికి
రప్పించిన[b] రోజున నేను ఆ మాటల్ని వాళ్లకు
ఆజ్ఞాపించాను,[c] అప్పుడు నేను ఇలా అన్నాను:
'నా మాటకు లోబడండి, నేను ఆజ్ఞాపించేవన్నీ
చేయండి; అప్పుడు మీరు నాకు ప్రజలుగా
ఉంటారు, నేను మీకు దేవునిగా ఉంటాను,[d]
**5** పాలుతేనెలు ప్రవహించే దేశాన్ని ఇస్తానని
నేను మీ పూర్వీకులకు ఒట్టేసి చేసిన ప్రమా
ణాన్ని నిలబెట్టుకుంటాను.'[e] ఈ రోజు వరకు
మీరు అక్కడే నివసిస్తున్నారు." ' "
అప్పుడు నేను ఇలా అన్నాను: "ఆమేన్,*
యెహోవా."

**6** తర్వాత యెహోవా నాకు ఇలా చెప్పాడు:
"యూదా నగరాల్లో, యెరూషలేము వీధుల్లో ఈ
మాటలన్నీ ప్రకటించు: 'ఈ ఒప్పంద మాటలు
వినండి, వాటిని పాటించండి. **7** నేను మీ
పూర్వీకుల్ని ఐగుప్తు దేశం నుండి బయటికి తీసు
కొచ్చిన రోజు, "నా మాటకు లోబడండి"
అంటూ వాళ్లను హెచ్చరించాను. ఈ రోజు
వరకు వాళ్లను పదేపదే* హెచ్చరిస్తూ ఉన్నాను.[f]
**8** కానీ వాళ్లు వినలేదు, పట్టించుకోలేదు; బదు
లుగా ప్రతీ ఒక్కరు తమ దుష్ట హృదయాన్ని
మొండిగా అనుసరిస్తూ వచ్చారు.[g] కాబట్టి నేను
ఏ ఒప్పందాన్ని పాటించమని వాళ్లకు చెప్పానో,
ఏ ఒప్పందాన్ని వాళ్లు పాటించలేదో ఆ ఒప్పంద
మాటలన్నీ వాళ్లమీదికి రప్పించాను.' "

**9** తర్వాత యెహోవా నాతో ఇలా అన్నాడు:
"యూదా ప్రజలు, యెరూషలేము నివాసులు
కుట్ర పన్నుతున్నారు. **10** వాళ్లు, గతంలో
తమ పూర్వీకులు చేసిన తప్పుల వైపు తిరి
గారు. వాళ్ల పూర్వీకులు నా మాటలకు లోబడ
డానికి ఇష్టపడలేదు.[h] వాళ్లు కూడా వేరే దేవుళ్లను
అనుసరించారు, పూజించారు.[i] ఇశ్రాయేలు ఇంటి
వాళ్లు, యూదా ఇంటివాళ్లు తమ పూర్వీకులతో
నేను చేసిన ఒప్పందాన్ని మీరారు.[j] **11** కాబట్టి
యెహోవా ఇలా అంటున్నాడు: 'నేను వాళ్లమీదికి

**10వ అధ్యా.**
a యిర్మీ 4:20
b యిర్మీ 31:15
c యిర్మీ 5:31
d యిర్మీ 2:8
e యెహె 34:5, 6
f యిర్మీ 1:15; యిర్మీ 4:6; యిర్మీ 6:22; హబ 1:6
g యిర్మీ 9:11
h కీర్త 17:5; కీర్త 37:23; సామె 16:3; సామె 20:24
i కీర్త 6:1; కీర్త 38:1
j యిర్మీ 30:11
k యెష 34:2
l యిర్మీ 51:34
m యెష 10:22
n కీర్త 79:6, 7; యిర్మీ 8:16; విలా 2:22

**2వ వరుస**

**11వ అధ్యా.**
a ద్వితీ 27:26; ద్వితీ 28:15
b నిర్గ 13:3; ద్వితీ 4:20
c నిర్గ 24:3
d లేవీ 26:3, 12
e ఆది 15:18; నిర్గ 3:8; లేవీ 20:24; ద్వితీ 6:3
f యిర్మీ 7:13; యిర్మీ 25:4; యిర్మీ 35:15
g యెష 65:2; యిర్మీ 7:24, 26; యెహె 20:8; జెక 7:11, 12
h న్యా 2:11, 17; 1స 8:8; 2రా 22:17
i 2ది 28:22, 23
j ద్వితీ 31:16; 2రా 17:6, 7; హోషే 6:7

11:2 *యిర్మీయాతో అంటున్నాడని తెలుస్తోంది.

11:5 *లేదా "అలాగే జరగాలి." 11:7 *అక్ష., "పెందలకడే లేచి."

ఒక విపత్తును తీసుకొస్తున్నాను,[a] దాన్నుండి
వాళ్లు తప్పించుకోలేరు. వాళ్లు సహాయం
కోసం నాకు మొరపెట్టినప్పుడు, నేను విననుb.[b]
12 అప్పుడు యూదా నగరాలు, యెరూష
లేము నివాసులు తాము బలులు అర్పిస్తున్న
దేవుళ్ల దగ్గరికి వెళ్లి సహాయం కోసం మొరపెడ
తారు,[c] కానీ విపత్తు సమయంలో అవి ఏవిధం
గానూ వాళ్లను కాపాడలేవు. 13 ఎందుకంటే
యూదా, నీ నగరాలు ఎన్ని ఉన్నాయో నీకు
అంతమంది దేవుళ్లు ఉన్నారు; యెరూషలేములో
ఎన్ని వీధులు ఉన్నాయో అన్ని బలిపీఠాల్ని ఆ
పనికిరాని* దేవుని కోసం కట్టావు, వాటిమీద
బయలుకు బలులు అర్పించావు.’[d]

14 “నువ్వైతే,* ఈ ప్రజల కోసం ప్రార్థించకు.
వాళ్ల కోసం మొరపెట్టకు, ప్రార్థన చేయకు,[e]
ఎందుకంటే విపత్తును బట్టి వాళ్లు పెట్టే మొరను
నేను వినను.

15 వాళ్లలో ఇంతమంది దుష్ట పన్నాగాలు
పన్నాక,
ఇక నా మందిరంలో ఉండే హక్కు
నా ప్రియమైన ప్రజలకు ఎక్కడుంది?
విపత్తు వచ్చినప్పుడు పవిత్ర మాంసంతో*
నువ్వు దాన్ని తప్పించగలవా?
ఆ సమయంలో నువ్వు ఉల్లసిస్తావా?
16 యెహోవా ఒకప్పుడు నిన్ను శ్రేష్ఠమైన
పండ్లు ఉన్న
అందమైన, పచ్చని ఒలీవ చెట్టు అని
పిలిచాడు.
ఇప్పుడు మహా గర్జన శబ్దంతో ఆయన
దానికి నిప్పంటించాడు,
వాళ్లు దాని కొమ్మల్ని విరగ్గొట్టారు.

17 “నిన్ను నాటిన[f] సైన్యాలకు అధిపతైన
యెహోవా నీమీదికి విపత్తు వస్తుందని ప్రకటిం
చాడు. బయలుకు బలులు అర్పించి ఆయ
నకు కోపం తెప్పించిన ఇశ్రాయేలు ఇంటివాళ్లు,
యూదా ఇంటివాళ్లు చేసిన చెడును బట్టి ఆ
విపత్తు నీమీదికి వస్తుంది.”[g]

11:13 *లేదా “అవమానకరమైన.” 11:14 *అంటే, యిర్మీయా. 11:15 *అంటే, ఆలయంలో అర్పించే బలులతో.

**11వ అధ్యా.**
a 2రా 22:16; యిర్మీ 6:19; యెహె 7:5
b యెష 1:15; యిర్మీ 14:12; యెహె 8:18; మీకా 3:4
c ద్వితీ 32:37, 38; యిర్మీ 2:28
d యిర్మీ 7:9, 10
e యిర్మీ 7:16; యిర్మీ 14:11
f యెష 5:2; యిర్మీ 2:21
g యిర్మీ 19:5, 15

**2వ వరుస**
a యిర్మీ 18:18
b 1ది 28:9; యిర్మీ 17:10; యిర్మీ 20:12
c యెష 30:10; ఆమో 2:12; ఆమో 7:16
d యిర్మీ 1:1
e 2ది 36:17; విలా 2:21
f యిర్మీ 18:21
g యెహో 21:8, 18

**12వ అధ్యా.**
h ఆది 18:25
i యోబు 12:6; యోబు 21:7; కీర్త 73:3; యిర్మీ 5:28

18 యెహోవా చెప్పడం వల్ల అది నాకు
తెలిసింది;
ఆ సమయంలో, వాళ్లు ఏం చేస్తున్నారో
నువ్వు నాకు చూపించావు.
19 నేను వధకు తేబడుతున్న సాధువైన
గొర్రెపిల్లలా ఉన్నాను.
వాళ్లు నా మీద ఇలా కుట్ర పన్నుతున్నా
రని నాకు తెలీదు:[a]
“పండ్లతో సహా చెట్టును నాశనం చేద్దాం,
అతని పేరు ఇక వినిపించకుండా
సజీవుల దేశంలో నుండి అతన్ని
నిర్మూలిద్దాం.”
20 కానీ సైన్యాలకు అధిపతైన యెహోవా
నీతితో తీర్పు తీరుస్తాడు;
ఆయన అంతరంగాన్ని,* హృదయాన్ని
పరిశీలిస్తాడు.[b]
నువ్వు వాళ్లమీద పగ తీర్చుకోవడం
నన్ను చూడనివ్వు,
ఎందుకంటే, నీకే నా వ్యాజ్యాన్ని
అప్పగించాను.

21 కాబట్టి నీ ప్రాణం తీయాలని చూస్తూ,
“యెహోవా పేరున నువ్వు ప్రవచించకూడదు,[c]
లేదంటే నువ్వు మా చేతుల్లో చస్తావు” అని
అంటున్న అనాతోతు[d] మనుషుల గురించి
యెహోవా ఇలా అంటున్నాడు: 22 సైన్యాలకు
అధిపతైన యెహోవా ఏమంటున్నాడంటే, “నేను
వాళ్లను లెక్క అడగబోతున్నాను. వాళ్ల యువ
కులు కత్తి వల్ల చనిపోతారు,[e] వాళ్ల కుమా
రులూ కూతుళ్లూ కరువు వల్ల చనిపోతారు.[f]
23 వాళ్లలో ఎవ్వరూ మిగలరు, ఎందుకంటే
అనాతోతు[g] వాళ్లను నేను లెక్క అడిగే సంవత్స
రంలో వాళ్లమీదికి విపత్తు తీసుకొస్తాను.”

**12** యెహోవా, నువ్వు నీతిమంతుడివి.[h]
నేను నీకు ఫిర్యాదు చేసినప్పుడు,
న్యాయం గురించిన విషయాలు
నీతో మాట్లాడినప్పుడు
నువ్వు న్యాయంగా వ్యవహరిస్తావు.
కానీ దుష్టులు ఎందుకు
వర్ధిల్లుతున్నారు?[i]

11:20 *లేదా “లోతైన భావోద్వేగాల్ని.” అక్ష., “మూత్రపిండాల్ని.”

మోసగాళ్లు ఎందుకు చీకూచింతా
లేకుండా ఉంటున్నారు?
2 నువ్వు వాళ్లను నాటావు, వాళ్లు వేళ్లూను
కున్నారు.
ఎదిగి కాయలు కాస్తున్నారు.
వాళ్లు తరచూ నీ గురించి
మాట్లాడతారు,
కానీ వాళ్ల అంతరంగం* నీకు చాలా
దూరంగా ఉంది.[a]
3 కానీ యెహోవా, నేను నీకు బాగా
తెలుసు,[b] నువ్వు నన్ను
చూస్తున్నావు;
నా హృదయాన్ని పరిశీలించి, అది నీతో
ఐక్యంగా ఉందని తెలుసుకున్నావు.[c]
వధ కోసం గొర్రెల్ని వేరుచేసినట్టు వాళ్లను
వేరుచేయి,
వధించే రోజు కోసం వాళ్లను ప్రత్యేకంగా
ఉంచు.
4 ఇంకా ఎంతకాలం దేశం ఎండిపోవాలి,
మైదానాల్లోని పచ్చిక వాడిపోవాలి?[d]
దానిలోని నివాసుల చెడుతనాన్ని బట్టి
జంతువులు, పక్షులు తుడిచిపెట్టుకు
పోయాయి.
వాళ్లు ఇలా అన్నారు: "మనకు ఏం
జరగబోతుందో ఆయన చూడడు."
5 మనుషులతో పరుగెత్తినప్పుడే నువ్వు
అలసిపోతే,
గుర్రాలతో ఎలా పరుగెత్తగలవు?[e]
శాంతికరమైన దేశంలో సురక్షితంగా
ఉండడానికి అలవాటుపడ్డావు,
మరి యొర్దాను వెంబడి దట్టమైన
పొదల్లో ఉన్నప్పుడు నువ్వు ఏమి
చేస్తావు?
6 ఎందుకంటే నీ సొంత అన్నదమ్ములే,
నీ తండ్రి ఇంటివాళ్లే
నీతో మోసపూరితంగా
ప్రవర్తించారు.[f]
నీమీద గట్టిగా అరిచారు.

12:2 *లేదా "లోతైన భావోద్వేగాలు." అక్ష., "మూత్ర పిండాలు."

**12వ అధ్యా.**
a యెష 29:13
b కీర్త 139:1, 2
c 2రా 20:3 కీర్త 17:3 యిర్మీ 11:20
d యిర్మీ 14:6 యిర్మీ 23:10
e యిర్మీ 4:13
f యిర్మీ 9:4

**2వ వరుస**
a లూకా 13:35
b నిర్గ 19:5 యెష 47:6
c విలా 2:1
d 2రా 24:2 యెహె 16:37
e యెష 56:9 యిర్మీ 7:33
f కీర్త 80:8 యెష 5:1, 7 యిర్మీ 6:3
g యెష 63:18 యిర్మీ 3:19
h యిర్మీ 9:11 యిర్మీ 10:22
i యెష 42:24, 25
j లేవీ 26:33 యిర్మీ 15:2
k లేవీ 26:16 మీకా 6:15

వాళ్లు నీతో మంచిగా మాట్లాడినా వాళ్లను
నమ్మకు.
7 "నేను నా మందిరాన్ని విడిచిపెట్టేశాను;[a]
నా స్వాస్థ్యాన్ని వదిలేశాను.[b]
నాకెంతో ప్రియమైనదాన్ని ఆమె
శత్రువుల చేతికి అప్పగించాను.[c]
8 నా స్వాస్థ్యం నాకు అడవిలోని సింహంలా
తయారైంది.
ఆమె నామీద గర్జించింది.
అందుకే నేను ఆమెను అసహ్యించు
కోవడం మొదలుపెట్టాను.
9 నా స్వాస్థ్యం నాకు రంగురంగుల* వేటాడే
పక్షిలా ఉంది;
వేటాడే ఇతర పక్షులు దాన్ని
చుట్టుముట్టి, దానిమీద దాడి
చేస్తున్నాయి.[d]
జంతువులారా, తినడానికి మీరంతా
కలిసి రండి.[e]
10 చాలామంది కాపరులు నా ద్రాక్షతోటను
నాశనం చేశారు;[f]
నా భూభాగాన్ని తొక్కేశారు.[g]
నా ప్రియమైన భూభాగాన్ని పాడుబడ్డ
ఎడారిలా చేశారు.
11 అది పనికిరాని భూమిలా తయారైంది.
ఎండిపోయింది;*
నా ముందు నిర్మానుష్యంగా పడివుంది.[h]
దేశమంతా పాడైపోయింది,
కానీ ఎవ్వరూ దాని గురించి
ఆలోచించట్లేదు.[i]
12 నాశనం చేసేవాళ్లు ఎడారిలోని అన్ని
దారుల* గుండా వచ్చారు,
ఎందుకంటే, యెహోవా ఖడ్గం దేశ
ప్రజలందర్నీ మింగేస్తోంది.[j]
ఎవ్వరికీ శాంతి లేదు.
13 వాళ్లు గోధుమల్ని విత్తారు, కానీ ముళ్లను
కోశారు.[k]
చాలా కష్టపడ్డారు, కానీ ఫలితం లేదు.

12:9 *లేదా "మచ్చలు గల." 12:11 *లేదా "దుఃఖిస్తోంది" అయ్యుంటుంది. 12:12 *లేదా "అరిగిపోయిన దారుల."

తమ పంటను చూసి వాళ్లు
సిగ్గుపడతారు,
ఎందుకంటే యెహోవా కోపాగ్ని వాళ్లమీద
రగులుకుంది.”

14 యెహోవా ఇలా అంటున్నాడు: “దుష్టు
లైన నా పొరుగువాళ్ల విషయానికొస్తే, అంటే
నేను నా ప్రజలైన ఇశ్రాయేలీయుల్ని స్వాధీనం
చేసుకోనిచ్చిన స్వాస్థ్యాన్ని ముట్టుకుంటున్న
వాళ్ల విషయానికొస్తే,[a] నేను వాళ్ల దేశంలో నుండి
వాళ్లను పెల్లగిస్తాను,[b] వాళ్ల మధ్య నుండి యూదా
ఇంటివాళ్లను పెల్లగిస్తాను. 15 కానీ వాళ్లను
పెల్లగించిన తర్వాత, మళ్లీ వాళ్లమీద కరుణ
చూపిస్తాను, వాళ్లలో ప్రతీ ఒక్కర్ని తన స్వాస్థ్యా
నికి, తన దేశానికి తిరిగి తీసుకొస్తాను.”

16 “వాళ్లు నా ప్రజల మార్గాల్ని నేర్చుకుని,
గతంలో నా ప్రజలకు బయలును బట్టి ప్రమాణం
చేయడం నేర్పించినట్టే, ‘యెహోవా జీవం తోడు!’
అని నా పేరున ప్రమాణం చేయడం నేర్చుకుంటే,
వాళ్లు నా ప్రజల మధ్య వర్ధిల్లుతారు. 17 కానీ
వాళ్లు లోబడడానికి ఇష్టపడకపోతే, నేను ఆ
దేశాన్ని కూడా పెల్లగిస్తాను, నాశనం చేస్తాను”
అని యెహోవా అంటున్నాడు.[c]

**13** యెహోవా నాకు ఇలా చెప్పాడు:
“వెళ్లి, ఒక నార దట్టీ కొనుక్కొని,
దాన్ని నీ నడుముకు కట్టుకో, కానీ దాన్ని నీళ్లలో
తడపకు.” 2 దాంతో నేను యెహోవా మాట
ప్రకారం ఒక దట్టీ కొనుక్కొని నడుముకు కట్టు
కున్నాను. 3 రెండోసారి యెహోవా వాక్యం నా
దగ్గరికి వచ్చి ఇలా చెప్పింది: 4 “నువ్వు
కొనుక్కొని నడుముకు కట్టుకున్న దట్టీ తీసుకొని,
యూఫ్రటీసు దగ్గరికి వెళ్లి, అక్కడ ఒక బండ
సందులో దాన్ని దాచిపెట్టు.” 5 యెహోవా
నాకు ఆజ్ఞాపించినట్టే, నేను వెళ్లి యూఫ్రటీసు
దగ్గర దాన్ని దాచిపెట్టాను.

6 చాలా రోజుల తర్వాత యెహోవా నాతో,
“నువ్వు లేచి, యూఫ్రటీసు దగ్గరికి వెళ్లి, దాచి
పెట్టమని నేను నీకు ఆజ్ఞాపించిన దట్టీని
తీసుకో” అన్నాడు. 7 అప్పుడు నేను యూఫ్ర
టీసు దగ్గరికి వెళ్లి, ఆ దట్టీని దాచిపెట్టిన స్థలంలో
నుండి దాన్ని తవ్వి తీశాను, ఆ దట్టీ పాడైపోయి
ఎందుకూ పనికిరాకుండా తయారైంది.

8 తర్వాత యెహోవా వాక్యం నా దగ్గరికి
వచ్చి ఇలా చెప్పింది: 9 “యెహోవా ఇలా
అంటున్నాడు: ‘యూదా గర్వాన్ని, యెరూషలేము
మహా గర్వాన్ని నేను ఇలాగే నాశనం చేస్తాను.[a]
10 నా మాటలకు లోబడడానికి ఇష్టపడ
కుండా,[b] మొండిగా తమ హృదయాన్ని అను
సరిస్తూ,[c] వేరే దేవుళ్లను అనుసరిస్తూ, వాటిని
పూజిస్తూ, వాటికి వంగి నమస్కారం చేసే ఈ
దుష్ట ప్రజలు కూడా ఎందుకూ పనికిరాని ఈ
దట్టీలాగే తయారౌతారు.’ 11 ‘ఒక వ్యక్తి నడు
ముకు దట్టీ కట్టుకున్నట్టే, నేను ఇశ్రాయేలు ఇంటి
వాళ్లందర్నీ, యూదా ఇంటివాళ్లందర్నీ నా నడు
ముకు కట్టుకున్నాను. వాళ్లు నాకు ప్రజలుగా,[d]
నాకు కీర్తిని,[e] స్తుతిని, ఘనతను తీసుకొచ్చే
వాళ్లుగా ఉండాలని అలా చేశాను. కానీ వాళ్లు
లోబడలేదు’[f] అని యెహోవా అంటున్నాడు.

12 “నువ్వు వాళ్లకు ఈ సందేశాన్ని కూడా
చెప్పాలి: ‘ఇశ్రాయేలు దేవుడైన యెహోవా ఇలా
అంటున్నాడు: “ప్రతీ పెద్ద కూజా ద్రాక్షారసంతో
నింపబడాలి.”’ అప్పుడు వాళ్లు, ‘ప్రతీ పెద్ద
కూజా ద్రాక్షారసంతో నింపబడాలని మాకు
తెలీదా?’ అని నీతో అంటారు. 13 అప్పుడు
నువ్వు వాళ్లకిలా చెప్పు: ‘యెహోవా ఇలా
అంటున్నాడు: “నేను ఈ దేశ నివాసులందర్నీ,
దావీదు సింహాసనం మీద కూర్చున్న రాజుల్ని,
యాజకుల్ని, ప్రవక్తల్ని, యెరూషలేము నివా
సులందర్నీ మత్తులుగా చేయబోతున్నాను.[g]
14 నేను వాళ్లను ఒకరి మీద ఒకర్ని పడేస్తాను,
తండ్రుల్నీ కుమారుల్నీ ఒకేలా నాశనం చేస్తాను”
అని యెహోవా ప్రకటిస్తున్నాడు.[h] “నేను వాళ్ల
మీద కనికరం చూపించను, బాధపడను, కరుణ
చూపించను; వాళ్లను నాశనం చేయకుండా ఏదీ
నన్ను ఆపలేదు.”’[i]

15 వినండి, శ్రద్ధపెట్టండి.
అహంకారం చూపించకండి, ఎందుకంటే
యెహోవా మాట్లాడాడు.
16 ఆయన చీకటిని తీసుకురాకముందే,
చీకటిపడి పర్వతాల మీద మీ పాదాలు
తడబడకముందే,
మీ దేవుడైన యెహోవాను మహిమ
పర్చండి.

**12వ అధ్యా.**
a కీర్త 79:4; యిర్మీ 48:26; యెహె 25:3; జెక 1:15; జెక 2:8
b యిర్మీ 48:2; యిర్మీ 49:2
c యెష 60:12

**2వ వరుస**

**13వ అధ్యా.**
a లేవీ 26:19; జెఫ 3:11
b 2ది 36:15, 16
c యిర్మీ 6:28
d నిర్గ 19:5; ద్వితీ 26:18; కీర్త 135:4
e యిర్మీ 33:9
f యిర్మీ 6:17
g యెష 29:9; యెష 51:17; యిర్మీ 25:27
h యిర్మీ 6:21; యెహె 5:10
i యెహె 7:4; యెహె 24:14

మీరు వెలుగు వస్తుందనుకుంటారు,
కానీ ఆయన చీకటిని తెస్తాడు;
దాన్ని చిమ్మచీకటిగా మారుస్తాడు.[a]
17 మీరు వినడానికి ఇష్టపడకపోతే,
మీ గర్వాన్ని బట్టి నేను చాటుగా
ఏడుస్తాను.
కన్నీరుమున్నీరుగా విలపిస్తాను,[b]
ఎందుకంటే యెహోవా మంద[c] చెరగా
తీసుకెళ్లబడింది.
18 రాజుతో, రాజమాతతో[d] ఇలా చెప్పు:
‘అవమానంతో కింద కూర్చోండి,
ఎందుకంటే, అందమైన మీ కిరీటం
మీ తలమీద నుండి పడిపోతుంది.’
19 దక్షిణ దేశ నగరాలు మూయబడ్డాయి,*
వాటిని తెరిచేవాళ్లు ఎవ్వరూ లేరు.
యూదా ప్రజలంతా చెరగా
తీసుకెళ్లబడ్డారు.[e]
20 నీ* తల ఎత్తి, ఉత్తరం నుండి వస్తున్న
వాళ్లను చూడు.[f]
నీకు ఇచ్చిన మంద, నీ అందమైన
గొర్రెలు ఎక్కడ?[g]
21 నువ్వు మొదటి నుండి శిక్షణ ఇచ్చిన
నీ సన్నిహిత స్నేహితుల ద్వారానే
నీకు శిక్ష వస్తే[h] నువ్వు ఏమంటావు?
ప్రసవించే స్త్రీ లాంటి వేదన నీకు
కలగదా?[i]
22 ‘ఇవన్నీ ఎందుకు నా మీదికి వచ్చాయి?’
అని నీకు అనిపిస్తే,[j]
నీ గొప్ప దోషం వల్లే నీ బట్టలు తీసేయ
బడ్డాయని,[k]
నీ మడిమెలకు ఇంత నొప్పి కలిగిందని
తెలుసుకో.
23 కూషీయుడు* తన చర్మాన్ని మార్చుకో
గలడా? చిరుతపులి తన మచ్చల్ని
మార్చుకోగలదా?[l]
అది సాధ్యమైతే, చెడు చేయడానికి
అలవాటుపడిన నువ్వు
మంచి చేయడం కూడా సాధ్యమౌతుంది.
24 కాబట్టి ఎడారి గాలికి పొట్టు
ఎగిరిపోయినట్టు నేను మిమ్మల్ని
చెదరగొడతాను.[a]
25 నేను నీ కోసం కొలిచి ఉంచిన భాగం,
నీ వంతు ఇదే” అని యెహోవా
అంటున్నాడు.
“ఎందుకంటే నువ్వు నన్ను మర్చిపో
యావు,[b] అబద్ధాల మీద నమ్మకం
పెట్టుకుంటున్నావు.[c]
26 కాబట్టి, నేను నీ వస్త్రాన్ని ముఖం వరకు
పైకెత్తుతాను,
ప్రజలు నీ మానం చూస్తారు,[d]
27 నీ వ్యభిచార క్రియల్ని,[e] కామంతో
నువ్వు చేసే సకిలింపుల్ని,
నీచమైన* నీ వేశ్యా ప్రవర్తనను
చూస్తారు.
కొండల మీద, పొలంలో
నీ అసహ్యమైన ప్రవర్తనను నేను
చూశాను.[f]
యెరూషలేమా, నీకు శ్రమ!
ఇంకా ఎంతకాలం నువ్వు అపవిత్రంగా
ఉంటావు?”[g]

**14** అనావృష్టి గురించి యిర్మీయా దగ్గరికి
వచ్చిన యెహోవా వాక్యం:[h]
2 యూదా ఏడుస్తోంది,[i] దాని ద్వారాలు
పడిపోయాయి.
అవి విచారంతో నేలలోకి దిగిపో
తున్నాయి,
యెరూషలేము నుండి ఆర్తనాదాలు
వినిపిస్తున్నాయి.
3 యజమానులు నీళ్ల కోసం సేవకుల్ని
పంపిస్తున్నారు.
వాళ్లు బావుల* దగ్గరికి వెళ్లి, నీళ్లు
లేకపోవడంతో
ఖాళీ కూజాలతో తిరిగొస్తున్నారు.
వాళ్లు సిగ్గుతో, నిరాశతో తలలు
కప్పుకుంటున్నారు.

13:19 *లేదా “మూట్టడి వేయబడ్డాయి.” 13:20 *బహుశా యెరూషలేము కావచ్చు. 13:23 *లేదా “ఇతియోపీయుడు.”

13:27 *లేదా “అవమానకరమైన.” 14:3 *లేదా “నీటి మడుగుల.”

**13వ అధ్యా.**
a యెష 59:9
b యిర్మీ 9:1
c కీర్త 100:3
d 2రా 24:12 యిర్మీ 22:24, 26
e ద్వితీ 28:64
f యిర్మీ 6:22
g యెహె 34:8
h యెష 39:1, 2
i యిర్మీ 6:24 మీకా 4:9
j యిర్మీ 5:19 యిర్మీ 16:10, 11
k యెహె 16:37
l సామె 27:22

**2వ వరుస**
a లేవీ 26:33 ద్వితీ 28:64
b యిర్మీ 2:32
c ద్వితీ 32:37, 38 యెష 28:15 యిర్మీ 10:14
d విలా 1:8 యెహె 16:37 యెహె 23:29
e యిర్మీ 2:20 యెహె 16:15
f యెష 65:7 యెహె 6:13
g యెహె 24:13

**14వ అధ్యా.**
h ద్వితీ 28:24
i యోవే 1:10

4 దేశంలో వర్షం లేక నేల బీటలు వారింది,[a]
రైతులు దిగులుతో తలలు
కప్పుకుంటున్నారు.
5 చివరికి మైదానంలో పిల్లను ఈనిన
దుప్పి కూడా
గడ్డి లేనందువల్ల దాన్ని వదిలేస్తోంది.
6 అడవి గాడిదలు చెట్లులేని కొండలమీద
నిలబడుతున్నాయి.
అవి నక్కల్లా రొప్పుతున్నాయి;
పచ్చిక లేకపోవడం వల్ల వాటి కళ్లు క్షీణిం
చిపోతున్నాయి.[b]
7 యెహోవా, మా తప్పులే మామీద సాక్ష్యం
చెప్తున్నా,
నీ పేరు కోసం చర్య తీసుకో.[c]
ఎందుకంటే మా నమ్మకద్రోహ కార్యాలకు
లెక్కేలేదు,[d]
మేము నీకు వ్యతిరేకంగా పాపం చేశాం.
8 ఇశ్రాయేలుకు నిరీక్షణగా ఉన్న దేవా,
కష్టకాలంలో రక్షించే దేవా,[e]
నువ్వు దేశంలో అపరిచితుడిలా,
కేవలం ఒక రాత్రి బస చేయడానికి ఆగే
యాత్రికుడిలా ఎందుకు ఉన్నావు?
9 నువ్వు ఆశ్చర్యంలో మునిగిపోయిన
వ్యక్తిలా,
రక్షించలేని శూరుడిలా ఎందుకున్నావు?
యెహోవా, నువ్వు మా మధ్య
ఉన్నావు,[f]
మేము నీ పేరుతో పిలవబడుతున్నాం.[g]
మమ్మల్ని విడిచిపెట్టకు.

10 ఈ ప్రజల గురించి యెహోవా ఇలా
అంటున్నాడు: "వాళ్లకు అటూఇటూ తిరగడ
మంటే చాలా ఇష్టం;[h] వాళ్లు తమ పాదాల్ని
అదుపులో పెట్టుకోలేదు. కాబట్టి యెహోవా వాళ్ల
విషయంలో సంతోషించట్లేదు. ఇప్పుడు ఆయన
వాళ్ల తప్పును గుర్తు చేసుకుంటాడు, వాళ్ల
పాపాల్ని బట్టి లెక్క అడుగుతాడు."[i]

11 తర్వాత యెహోవా నాతో ఇలా అన్నాడు:
"ఈ ప్రజలకు మంచి జరగాలని ప్రార్థిం
చకు.[j] 12 వాళ్లు ఉపవాసం ఉన్నప్పుడు నేను
వాళ్ల మొరల్ని వినను;[k] వాళ్లు సంపూర్ణ దహన
బలులు, ధాన్యార్పణలు అర్పించినప్పుడు వాటిని
బట్టి సంతోషించను;[a] నేను వాళ్లను ఖడ్గంతో,
కరువుతో, తెగులుతో నిర్మూలిస్తాను."[b]

13 అప్పుడు నేను ఇలా అన్నాను: "అయ్యో,
సర్వోన్నత ప్రభువైన యెహోవా! ప్రవక్తలు
వాళ్లతో, 'మీరు ఖడ్గాన్ని చూడరు, కరువు మీ
మీదికి రాదు, దేవుడు ఈ స్థలంలో మీకు నిజ
మైన శాంతిని దయచేస్తాడు' అని చెప్తున్నారు."[c]

14 అప్పుడు యెహోవా నాతో ఇలా అన్నాడు:
"ఆ ప్రవక్తలు నా పేరున అబద్ధాలు ప్రవ
చిస్తున్నారు.[d] నేను వాళ్లను పంపలేదు, వాళ్లకు
ఆజ్ఞాపించలేదు, వాళ్లతో మాట్లాడనూ లేదు.[e]
వాళ్లు అబద్ధ దర్శనాన్ని, వ్యర్థమైన సోదెను,
తమ హృదయాల్లో ఉన్న మోసాన్ని మీకు ప్రవ
చిస్తున్నారు.[f] 15 నేను పంపకపోయినా నా
పేరున ప్రవచిస్తూ, ఈ దేశం మీదికి ఖడ్గం గానీ
కరువు గానీ రాదని చెప్తున్న ఆ ప్రవక్తల గురించి
యెహోవా ఇలా అంటున్నాడు: 'వాళ్లు ఖడ్గం
వల్ల, కరువు వల్ల నశించిపోతారు.[g] 16 వాళ్లు
ఎవరికైతే ప్రవచిస్తున్నారో ఆ ప్రజలు, అంటే
వాళ్లు, వాళ్ల భార్యలు, కుమారులు, కూతుళ్లు
కరువు వల్ల, ఖడ్గం వల్ల యెరూషలేము
వీధుల్లో పడేయబడతారు, వాళ్లను పాతిపెట్టే
వాళ్లు ఎవ్వరూ ఉండరు.[h] ఎందుకంటే, నేను వాళ్ల
మీదికి తగిన విపత్తును రప్పిస్తాను.'[i]

17 "నువ్వు వాళ్లతో ఈ మాట చెప్పాలి:
'రాత్రింబగళ్లు నా కళ్లలో నుండి
ఆగకుండా కన్నీళ్లు ప్రవహిస్తూ
ఉండాలి,[j]
ఎందుకంటే, నా ప్రజల కన్య పూర్తిగా
నలగ్గొట్టబడింది, విరగ్గొట్టబడింది,[k]
ఆమెకు చాలా తీవ్రమైన గాయమైంది.
18 నేను పొలంలోకి వెళ్లి చూస్తే,
ఖడ్గం వల్ల హతమైనవాళ్లు కని
పిస్తున్నారు![l]
నగరంలోకి వస్తే,
కరువు బాధితులు[m] కనిపిస్తున్నారు!
ప్రవక్తలూ యాజకులూ
తమకు తెలియని దేశంలో
సంచరిస్తున్నారు.'"[n]

**14వ అధ్యా.**
a లేవీ 26:20 ద్వితీ 28:23
b యిర్మీ 12:4
c యెహో 7:9 కీర్త 25:11
d ఎజ్రా 9:6 నెహె 9:33 దాని 9:5, 8
e కీర్త 106:21
f ద్వితీ 23:14
g దాని 9:19
h యిర్మీ 2:23
i హోషే 8:13
j యిర్మీ 11:14
k యెష 1:15 యెష 58:3 యెహె 8:18

**2వ వరుస**
a యెష 1:11
b యిర్మీ 9:16 యెహె 5:12
c యిర్మీ 4:10 యిర్మీ 6:13, 14 యిర్మీ 23:16, 17 యిర్మీ 27:8-10 యెహె 13:10 మీకా 3:11
d యిర్మీ 29:21
e యిర్మీ 23:21 యిర్మీ 27:15
f విలా 2:14
g యిర్మీ 5:12, 13 యిర్మీ 23:15 యెహె 13:9
h కీర్త 79:2, 3 యిర్మీ 9:22
i యిర్మీ 4:18
j యిర్మీ 8:18, 21 యిర్మీ 9:1
k విలా 1:15
l యెహె 7:15
m విలా 5:10
n ద్వితీ 28:36

19 నువ్వు యూదాను పూర్తిగా తిరస్క
రించావా? సీయోనును అసహ్యించు
కున్నావా?[a]
మేము బాగవ్వలేనంతగా ఎందుకు
మమ్మల్ని శిక్షించావు?[b]
మేము శాంతి కోసం ఎదురుచూశాం,
కానీ ఏ మంచీ జరగలేదు,
బాగౌతుందని ఎదురుచూశాం, కానీ
భయం అలుముకుంది![c]
20 యెహోవా, మా దుష్టత్వాన్ని,
మా పూర్వీకుల అపరాధాన్ని మేము
ఒప్పుకుంటున్నాం.
మేము నీకు వ్యతిరేకంగా
పాపం చేశాం.[d]
21 నీ పేరు కోసం, దయచేసి మమ్మల్ని
తిరస్కరించకు;[e]
మహిమగల నీ సింహాసనాన్ని నీచంగా
చూడకు.
నువ్వు మాతో చేసిన ఒప్పందాన్ని గుర్తుచే
సుకో, దాన్ని రద్దు చేయకు.[f]
22 దేశాలు పూజించే వ్యర్థమైన విగ్రహాల్లో
ఏవైనా వర్షాన్ని కురిపించగలవా?
కనీసం ఆకాశమైనా దానంతటదే వర్షాన్ని
కురిపించగలదా?
యెహోవా, మా దేవా, నువ్వు మాత్రమే
దాన్ని చేయగలవు.[g]
మేము నీ మీదే ఆశపెట్టుకున్నాం,
ఎందుకంటే నువ్వే ఇవన్నీ
చేస్తున్నావు.

15 తర్వాత యెహోవా నాతో ఇలా
అన్నాడు: "చివరికి మోషే, సమూ
యేలు నా ముందు నిలబడినా,[h] ఈ
ప్రజల మీద నేను దయ చూపించను. వాళ్లను
నా ముందు నుండి వెళ్లగొట్టు, వాళ్లు వెళ్లిపో
వాలి. 2 'మేము ఎక్కడికి వెళ్లాలి?' అని వాళ్లు
నిన్ను అడిగితే, నువ్వు వాళ్లకు ఇలా చెప్పాలి:
'యెహోవా ఏమంటున్నాడంటే,
"ప్రాణాంతకమైన తెగులు కోసం
నియమించబడినవాళ్లు ప్రాణాంతక
మైన తెగులుకు!
ఖడ్గం కోసం నియమించబడినవాళ్లు
ఖడ్గానికి![a]
కరువు కోసం నియమించబడినవాళ్లు
కరువుకు!
చెర కోసం నియమించబడినవాళ్లు చెరకు
వెళ్లాలి!" '[b]

3 "యెహోవా ఇలా అంటున్నాడు: 'నేను
వాళ్లమీద నాలుగు విపత్తుల్ని* నియమిస్తాను.[c]
చంపడానికి ఖడ్గాన్ని, శవాల్ని లాక్కెళ్లడానికి
కుక్కల్ని, మింగేసి నాశనం చేయడానికి ఆకాశ
పక్షుల్ని, భూమ్మీది జంతువుల్ని నియమిస్తాను.[d]
4 హిజ్కియా కుమారుడూ యూదా రాజూ
అయిన మనష్షే యెరూషలేములో చేసినదాన్ని
బట్టి[e] భూమ్మీది రాజ్యాలన్నీ వాళ్లను చూసి భయ
పడేలా చేస్తాను.[f]

5 యెరూషలేమా, నీమీద కనికరం చూపిం
చేది ఎవరు?
నీమీద సానుభూతి చూపించేది ఎవరు?
నువ్వు ఎలా ఉన్నావని అడగడానికి
ఆగేది ఎవరు?'
6 యెహోవా ఇలా అంటున్నాడు: 'నువ్వు
నన్ను వదిలేశావు.[g]
నువ్వు నన్ను విడిచివెళ్తూ* ఉన్నావు.[h]
కాబట్టి నీమీద నా చెయ్యి చాపి, నిన్ను
నాశనం చేస్తాను.[i]
నీమీద జాలి చూపించీ చూపించీ నేను
విసిగిపోయాను.#
7 నేను దేశ ద్వారాల దగ్గర ముళ్లపారతో
వాళ్లను తూర్పారబడతాను.
వాళ్ల పిల్లల్ని చంపేస్తాను.[j]
నా ప్రజల్ని నాశనం చేస్తాను,
ఎందుకంటే, వాళ్లు తమ మార్గాల్ని విడిచి
పెట్టడానికి ఇష్టపడట్లేదు.[k]
8 వాళ్ల విధవరాళ్ల సంఖ్య నా ముందు
సముద్రపు ఇసుక రేణువుల కన్నా
ఎక్కువగా ఉంటుంది.

**14వ అధ్యా.**
a యిర్మీ 12:8
విలా 5:22
b 2ది 36:15, 16
c యిర్మీ 8:15
d ఎజ్రా 9:7
దాని 9:5, 8
e యెహె 36:22
దాని 9:15
f నిర్గ 32:13
లేవీ 26:41, 42
కీర్త 106:43-45
g ద్వితీ 28:12
యెష 30:23
యోవే 2:23

**15వ అధ్యా.**
h నిర్గ 32:11
1స 7:9
కీర్త 99:6
కీర్త 106:23

**2వ వరుస**
a యెహె 5:2
b యెహె 12:11
c యెహె 14:21
d ద్వితీ 28:26
యిర్మీ 7:33
e 2రా 21:11
2రా 23:26
2రా 24:3, 4
f ద్వితీ 28:15, 25
యిర్మీ 24:9
యెహె 23:46
g యిర్మీ 2:13
h యెష 1:4
i జెఫ 1:4
j ద్వితీ 28:15, 18
యిర్మీ 9:21
యెహె 24:21
k యిర్మీ 5:3

15:3 *లేదా "నాలుగు రకాల తీర్పును" అయ్యుంటుంది. అక్ష., "నాలుగు జాతుల్ని." 15:6 *లేదా "వెనక్కి నడుస్తూ" అయ్యుంటుంది. #లేదా "విచారపడుతున్నాను."

మిట్టమధ్యాహ్నం నేను వాళ్ల మీదికి,
అంటే తల్లుల మీదికి, యువకుల
మీదికి నాశకుడిని రప్పిస్తాను.
నేను హఠాత్తుగా వాళ్లను భయాందోళన
లకు గురిచేస్తాను.
9 ఏడుగురు పిల్లల్ని కన్న స్త్రీ
మూర్ఛపోయింది;
ఆమెకు ఊపిరాడట్లేదు.
ఆమె సూర్యుడు పగటిపూటే
అస్తమించాడు,
దానివల్ల* సిగ్గు, అవమానం
కలిగాయి.’
‘వాళ్లలో మిగిలిన కొంతమందిని నేను
శత్రువుల ఖడ్గానికి అప్పగిస్తాను’ అని
యెహోవా అంటున్నాడు.”[a]
10 అయ్యో, నాకు శ్రమ! అమ్మా, నన్నెందుకు
కన్నావు?[b]
దేశంలోని వాళ్లందరూ నాతో గొడవపడు
తున్నారు, వాదిస్తున్నారు.
నేను ఎవరికీ అప్పు ఇవ్వలేదు,
తీసుకోలేదు;
అయినా వాళ్లంతా నన్ను శపిస్తున్నారు.
11 యెహోవా ఇలా అన్నాడు: “నేను
ఖచ్చితంగా నీకు మంచి చేస్తాను;
విపత్తు సమయంలో, కష్టకాలంలో
శత్రువు ముందు నీ తరఫున జోక్యం
చేసుకుంటాను.
12 ఎవరైనా ఇనుమును, ఉత్తరం నుండి
వచ్చిన ఇనుమును,
రాగిని విరగ్గొట్టగలరా?
13 నీ* వనరుల్ని, నీ సంపదల్ని నేను
దోపుడుసొమ్ముగా ఇచ్చేస్తాను,[c]
డబ్బులకు కాదు, నీ ప్రాంతాలన్నిట్లో
నువ్వు చేసిన పాపాల్ని బట్టి
ఇచ్చేస్తాను.
14 వాటిని నీ శత్రువులకు ఇస్తాను,
వాళ్లు నీకు తెలియని దేశానికి వాటిని
తీసుకెళ్తారు.[d]
ఎందుకంటే నా కోపం అగ్నిని రాజేసింది,
అది నీకు వ్యతిరేకంగా మండుతోంది.”[a]
15 యెహోవా, నీకు తెలుసు,
నన్ను గుర్తుచేసుకో, నా మీద దృష్టిపెట్టు.
నన్ను హింసించేవాళ్ల మీద నా తరఫున
పగతీర్చుకో.[b]
కోప్పడే విషయంలో నిదానిస్తూ నన్ను
నశించిపోనివ్వకు.
నీ కోసమే నేను ఈ నిందను భరిస్తున్నా
నని గుర్తుంచుకో.[c]
16 నీ మాటలు నాకు దొరికాయి, నేను
వాటిని తిన్నాను;[d]
నీ మాటలు నాకు సంతోషాన్ని,
నా హృదయానికి ఉల్లాసాన్ని
ఇచ్చాయి,
ఎందుకంటే సైన్యాలకు దేవుడివైన
యెహోవా, నేను నీ పేరుతో పిలవ
బడుతున్నాను.
17 నేను నవ్వేవాళ్ల మధ్య కూర్చుని
సంతోషించట్లేదు.[e]
నీ చెయ్యి నామీద ఉండడం వల్ల నేను
ఒంటరిగా కూర్చుంటున్నాను,
ఎందుకంటే, నువ్వు నన్ను కోపంతో*
నింపేశావు.[f]
18 నా నొప్పి ఎందుకు తగ్గట్లేదు? నా గాయం
ఎందుకు మానట్లేదు?
అది తగ్గనంటోంది.
నువ్వు నాకు నమ్మలేని, నీళ్లులేని
ఊటలా తయారౌతావా?
19 కాబట్టి యెహోవా ఇలా అంటున్నాడు:
“నువ్వు తిరిగొస్తే, నేను నిన్ను పునరుద్ధ
రిస్తాను,
అప్పుడు నువ్వు నా ముందు
నిలబడతావు.
నువ్వు వ్యర్థమైన వాటి నుండి అమూల్య
మైన వాటిని వేరుచేస్తే,
నాకు నోరువి* అవుతావు.

**15వ అధ్యా.**
*a* యిర్మీ 44:27
యోహా 5:12
*b* యిర్మీ 20:14
*c* యిర్మీ 20:5
*d* లేవీ 26:38
యిర్మీ 16:13

**2వ వరుస**
*a* ద్వితీ 32:22
యెష 42:24, 25
యిర్మీ 17:4
*b* యిర్మీ 11:20
యిర్మీ 12:3
యిర్మీ 17:18
యిర్మీ 37:15
*c* కీర్త 69:7
*d* యోహా 3:1-3
ప్రక 10:9, 10
*e* కీర్త 1:1
*f* యిర్మీ 20:8

15:9 *లేదా “దానికి” అయ్యుంటుంది. 15:13 *యూదాను సూచిస్తుందని తెలుస్తోంది.

15:17 *లేదా “తీర్పు సందేశంతో.” 15:19 *లేదా “ప్రతినిధివి.”

వాళ్లే నీ వైపు తిరుగుతారు, నువ్వు వాళ్ల
వైపు తిరగాల్సిన అవసరం లేదు.”
20 “నేను నిన్ను ఈ ప్రజలకు రాగి
ప్రాకారంగా చేస్తాను.[a]
వాళ్లు ఖచ్చితంగా నీతో
పోరాడతారు,
కానీ నీమీద గెలవరు,[b]
ఎందుకంటే నిన్ను కాపాడడానికి,
రక్షించడానికి నేను నీతో
ఉన్నాను” అని యెహోవా
ప్రకటిస్తున్నాడు.
21 “నేను దుష్టుల చేతి నుండి నిన్ను
కాపాడతాను,
క్రూరుల అరచేతి నుండి నిన్ను
విడిపిస్తాను.”

16 యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గరికి
వచ్చి ఇలా అంది: 2 “నువ్వు ఈ
స్థలంలో పెళ్లి చేసుకోకూడదు; కుమారుల్ని,
కూతుళ్లను కనకూడదు. 3 ఎందుకంటే, ఇక్కడ
పుట్టే కుమారుల గురించి, కూతుళ్ల గురించి, ఈ
దేశంలో వాళ్లను కనే తల్లిదండ్రుల గురించి
యెహోవా ఇలా అంటున్నాడు: 4 ‘వాళ్లు
ప్రాణాంతకమైన వ్యాధులతో చనిపోతారు,[c] వాళ్ల
కోసం ఎవరూ ఏడ్వరు, వాళ్లను పాతిపెట్టరు;
వాళ్లు నేలమీద ఎరువు అవుతారు.[d] వాళ్లు
ఖడ్గం వల్ల, కరువు వల్ల నశించిపోతారు;[e] వాళ్ల
శవాలు ఆకాశపక్షులకు, భూమ్మీది జంతువులకు
ఆహారమౌతాయి.’

5 యెహోవా ఇలా అంటున్నాడు:
‘నువ్వు ఏడ్చేవాళ్ల ఇంట్లో
అడుగుపెట్టకు,
ఏడ్వడానికి గానీ, ఓదార్చడానికి గానీ
వెళ్లకు.’[f]
యెహోవా ఇలా ప్రకటిస్తున్నాడు:
‘ఎందుకంటే, నేను ఈ ప్రజల మధ్య
నుండి నా శాంతిని,
నా విశ్వసనీయ ప్రేమను, కరుణను
తీసేశాను.[g]
6 గొప్పవాళ్లు, సామాన్యులు అందరూ
ఈ దేశంలో చనిపోతారు.
ఎవరూ వాళ్లను పాతిపెట్టరు,
వాళ్ల గురించి ఏడ్వరు,
వాళ్ల కోసం తమ శరీరాన్ని కోసుకోరు,
తల బోడి చేసుకోరు.*
7 చనిపోయినవాళ్ల కోసం ఏడుస్తున్నవాళ్లను
ఓదార్చడానికి
ఎవరూ ఆహారం పెట్టరు;
చనిపోయిన తమ తండ్రి లేదా తల్లి కోసం
ఏడుస్తున్నవాళ్లను ఊరడించడానికి
ఎవరూ ద్రాక్షారసం గిన్నెను ఇవ్వరు.
8 విందు జరిగే ఇంటికి వెళ్లకు,
వాళ్లతో కూర్చుని తినకు, తాగకు.’

9 “ఎందుకంటే ఇశ్రాయేలు దేవుడూ సైన్యా
లకు అధిపతీ అయిన యెహోవా ఇలా
అంటున్నాడు: ‘ఈ స్థలంలో, మీ రోజుల్లో, మీ
కళ్ల ముందే నేను సంతోష ధ్వని, ఉల్లాస
ధ్వని, పెళ్లికుమారుడి స్వరం, పెళ్లికూతురి స్వరం
వినిపించకుండా చేస్తాను.’[a]

10 “నువ్వు ఈ ప్రజలకు ఈ మాటలన్నీ
చెప్పినప్పుడు వాళ్లు నిన్ను ఇలా అడుగుతారు:
‘యెహోవా ఇంత గొప్ప విపత్తును మా మీదికి
తెస్తానని ఎందుకు చెప్పాడు? మా దేవుడైన
యెహోవాకు వ్యతిరేకంగా మేం చేసిన తప్పేంటి,
పాపమేంటి?’[b]
11 అప్పుడు నువ్వు ఇలా
జవాబివ్వాలి: ‘యెహోవా ఇలా అంటున్నాడు:
“ఎందుకంటే, మీ పూర్వీకులు నన్ను విడిచి
పెట్టారు,[c] వాళ్లు వేరే దేవుళ్లను అనుసరిస్తూ,
వాటిని పూజిస్తూ, వాటికి వంగి నమస్కారం
చేస్తూ వచ్చారు.[d] నన్ను మాత్రం వాళ్లు విడిచి
పెట్టేశారు, నా ధర్మశాస్త్రాన్ని పాటించలేదు.[e]
12 మీరు మీ పూర్వీకుల కన్నా చాలా ఘోరంగా
ప్రవర్తించారు,[f] నాకు లోబడకుండా ప్రతీ ఒక్కరు
మొండిగా మీ దుష్ట హృదయాన్ని అనుస
రిస్తున్నారు.[g]
13 కాబట్టి నేను మిమ్మల్ని ఈ
దేశంలో నుండి మీకు గానీ మీ పూర్వీకులకు
గానీ తెలియని దేశంలోకి విసిరేస్తాను,[h] అక్కడ
మీరు రాత్రింబగళ్లు వేరే దేవుళ్లను పూజిస్తారు.[i]
ఎందుకంటే, నేను మీ మీద ఏమాత్రం అను
గ్రహం చూపించను.”’

16:6 *ఇవి మతభ్రష్ట ఇశ్రాయేలులో దుఃఖిస్తున్న
ప్పుడు పాటించిన అన్యమత ఆచారాలని తెలుస్తోంది.

**15వ అధ్యా.**
a యిర్మీ 1:18
యెహె 3:9
b యిర్మీ 20:11

**16వ అధ్యా.**
c యిర్మీ 15:2
d కీర్త 79:2, 3
యెష 5:25
యిర్మీ 7:33
యిర్మీ 9:22
యిర్మీ 36:30
e యెహె 5:12
f యెహె 24:16, 17
g ద్వితీ 31:17
యెష 27:11
యెష 63:10

**2వ వరుస**
a యెష 24:7, 8
యిర్మీ 7:34
ప్రక 18:23
b యిర్మీ 5:19
c న్యా 2:12
d యిర్మీ 8:1, 2
e దాని 9:11
ఆమో 2:4
f యిర్మీ 7:26
g నెహె 9:29
యిర్మీ 6:28
h 2ది 7:20
యిర్మీ 15:14
యిర్మీ 17:4
i ద్వితీ 4:27, 28
ద్వితీ 28:36

**14** "యెహోవా ఇలా ప్రకటిస్తున్నాడు:
'అయితే ఒక కాలం రాబోతుంది. అప్పుడు
ప్రజలు, "ఐగుప్తు దేశం నుండి ఇశ్రాయేలీయుల్ని
బయటికి తీసుకొచ్చిన యెహోవా జీవం తోడు!"
అని ఇక అనరు;[a] **15** బదులుగా, "ఉత్తర
దేశం నుండి, తాను ఏయే దేశాలకు వాళ్లను
చెదరగొట్టాడో ఆ దేశాలన్నిటి నుండి ఇశ్రాయేలీ
యుల్ని తీసుకొచ్చిన యెహోవా జీవం తోడు!"
అని అంటారు. నేను వాళ్లను తమ దేశానికి,
అంటే వాళ్ల పూర్వీకులకు నేనిచ్చిన దేశానికి
తిరిగి తీసుకొస్తాను.'[b]

**16** 'నేను చాలామంది జాలరుల్ని
పిలిపిస్తున్నాను' అని యెహోవా
ప్రకటిస్తున్నాడు,
'వాళ్లు వాళ్లను వెదికి పట్టుకుంటారు.
ఆ తర్వాత నేను చాలామంది వేటగాళ్లను
పిలిపిస్తాను,
వాళ్లు ప్రతీ పర్వతం మీద, ప్రతీ కొండ
మీద, బండల సందుల్లో వాళ్లను
వేటాడతారు.

**17** ఎందుకంటే వాళ్లు చేసే ప్రతీదాన్ని
నా కళ్లు చూస్తున్నాయి.
వాటిని నాకు కనబడకుండా దాచలేరు,
వాళ్ల దోషం నా కళ్లకు కనిపిస్తూనే ఉంది.

**18** అయితే ముందుగా వాళ్ల అపరాధాన్ని
బట్టి, పాపాన్ని బట్టి వాళ్లను తగిన
విధంగా శిక్షిస్తాను,[c]
ఎందుకంటే వాళ్లు ప్రాణంలేని అసహ్య
మైన విగ్రహాలతో నా దేశాన్ని
అపవిత్రపర్చారు,
నా స్వాస్థ్యాన్ని హేయమైన వాటితో
నింపేశారు.' "[d]

**19** యెహోవా, నా బలమా, నా బలమైన
దుర్గమా,
కష్టకాలంలో నా ఆశ్రయమా,[e]
భూమి అంచుల నుండి దేశాలు
నీ దగ్గరికి వస్తాయి,
వాళ్లు ఇలా అంటారు: "మా
పూర్వీకులు విగ్రహాల్ని,* వ్యర్థతను,
ఎందుకూ పనికిరానివాటిని స్వాస్థ్యంగా
పొందారు."[f]

16:19 *అక్ష., "అబద్ధాన్ని."

**16వ అధ్యా.**
a నిర్గ 20:2
యిర్మీ 23:7, 8
b ద్వితీ 30:1-3
యిర్మీ 3:18
యిర్మీ 24:6
యిర్మీ 30:3
యిర్మీ 32:37
ఆమో 9:14
c యెష 40:2
d లేవీ 26:30
కీర్త 106:38
e యిర్మీ 17:17
f యిర్మీ 10:5, 14

**2వ వరుస**
a కీర్త 115:4
యిర్మీ 2:11
1కొ 8:4

**17వ అధ్యా.**
b న్యా 3:7
2ది 24:18
2ది 33:1, 3
c యెష 1:29
యోహె 6:13
d లేవీ 26:30
యెహె 6:3
e 2రా 24:11, 13
యిర్మీ 15:13
f విలా 5:2
g ద్వితీ 28:48
యిర్మీ 16:13
h యెష 5:25
యిర్మీ 15:14

**20** మనిషి దేవుళ్లను చేసుకోగలడా?
అవి దేవుళ్లే కాదు.[a]

**21** "కాబట్టి నేను వాళ్లకు తెలిసేలా
చేస్తాను,
నా శక్తిని, నా బలాన్ని ఈ సమయంలో
వాళ్లకు తెలిసేలా చేస్తాను,
నా పేరు యెహోవా అని వాళ్లు తెలుసు
కుంటారు."

## 17

"యూదా ప్రజల పాపం ఇనుప
కలంతో రాయబడింది,
అది వజ్రం మొనతో వాళ్ల హృదయమనే
పలక మీద,
వాళ్ల బలిపీఠాల కొమ్ముల మీద
చెక్కబడింది.

**2** వాళ్ల కుమారులేమో వాళ్ల బలిపీఠాల్ని,
పూజా కర్రల్ని* గుర్తుచేసుకుం
టున్నారు,[b]
అవి పచ్చని చెట్ల పక్కన, ఎత్తైన
కొండల మీద,[c]

**3** పల్లెల్లోని పర్వతాల మీద ఉన్నాయి.
నీ ప్రాంతాలన్నిట్లో నువ్వు చేసిన
పాపాల్ని బట్టి
నీ వనరుల్ని, నీ సంపదలన్నిటినీ
అవును, నీ ఉన్నత స్థలాల్ని[d] నేను దోపు
డుసొమ్ముగా
ఇస్తాను.[e]

**4** నేను నీకు ఇచ్చిన స్వాస్థ్యాన్ని నీ అంతట
నువ్వే వదులుకుంటావు.[f]
నీకు తెలియని దేశంలో నువ్వు
నీ శత్రువుల్ని సేవించేలా
చేస్తాను,[g]
ఎందుకంటే మీరు నా కోపాగ్నిని
రాజేశారు.*[h]
అది ఎప్పటికీ మండుతూ ఉంటుంది."

**5** యెహోవా ఇలా అంటున్నాడు:
"మనుషుల మీద నమ్మకం
పెట్టుకునేవాడు,

17:2 *పదకోశం చూడండి. 17:4 *లేదా "నా కోపంలో మీరు అగ్నిలా రాజేయబడ్డారు" అయ్యుంటుంది.

మనుషుల శక్తిమీద ఆధారపడేవాడు,[a]
తన హృదయం యెహోవా నుండి పక్కకు
మళ్లినవాడు శాపగ్రస్తుడు.[b]
6 అతను ఎడారిలో ఒంటరి చెట్టులా
ఉంటాడు.
మంచి జరగడాన్ని అతను
చూడడు.
అతను ఎడారిలోని ఎండిన ప్రదేశాల్లో,
ఎవరూ నివసించలేని చవిటి* నేలలో
నివసిస్తాడు.
7 యెహోవా మీద నమ్మకం
పెట్టుకునేవాడు,
యెహోవా మీద ఆశ పెట్టుకునేవాడు
ధన్యుడు.*[c]
8 అతను నీటి కాలువల పక్కన నాటబడి,
నీళ్లలోకి వేరుపారే చెట్టులా ఉంటాడు.
ఎండ వచ్చినా అతనికి తెలీదు,
అతని ఆకులు ఎప్పుడూ పచ్చగా
ఉంటాయి.[d]
అనావృష్టి సంవత్సరంలో అతను
ఆందోళనపడడు,
ఫలించడం మానడు.
9 హృదయం అన్నిటికన్నా మోసకరమైంది,
ప్రమాదకరమైంది.*[e]
దాన్ని ఎవరు తెలుసుకోగలరు?
10 యెహోవా అనే నేను, ప్రతీ ఒక్కరికి వాళ్ల
మార్గాల్ని బట్టి,
పనుల్ని బట్టి ప్రతిఫలం ఇవ్వడానికి[f]
హృదయాన్ని పరిశీలిస్తున్నాను,[g]
అంతరంగాన్ని* పరిశోధిస్తున్నాను.
11 మోసం చేసి* ఆస్తిని సంపాదించు
కునేవాడు,[h]
తాను పెట్టని గుడ్లను పొదిగే కౌజుపిట్ట
లాంటివాడు.
ఆ ఆస్తి మధ్యలోనే పోతుంది,

చివరికి అతను బుద్ధిలేని వాడని
తేలుతుంది."
12 మన పవిత్రమైన స్థలం, మొదటి నుండి
హెచ్చించబడిన
మహిమాన్విత సింహాసనం.[a]
13 ఇశ్రాయేలు నిరీక్షణవైన యెహోవా,
నిన్ను విడిచిపెట్టేవాళ్లంతా అవమానాల
పాలు అవుతారు.
నీకు* దూరంగా వెళ్లే వాళ్ల పేర్లు మట్టిలో
రాయబడతాయి,[b]
ఎందుకంటే, వాళ్లు జీవజలాల ఊట
అయిన యెహోవాను విడిచిపెట్టారు.[c]
14 యెహోవా, నన్ను బాగుచేయి, నేను
బాగౌతాను.
నన్ను కాపాడు, నేను కాపాడబడతాను,[d]
ఎందుకంటే నేను స్తుతించేది నిన్నే.
15 ఇదిగో! కొందరు నాతో ఇలా
అంటున్నారు:
"యెహోవా వాక్యం ఎక్కడ?[e]
అది ఇంకా ఎందుకు నెరవేరలేదు?"
16 కానీ నేనైతే, కాపరిలా నిన్ను అనుసరిం
చడం మానలేదు,
విపత్తు రోజు కోసం ఆత్రంగా ఎదురు
చూడలేదు.
నా పెదాలు మాట్లాడిందంతా నీకు బాగా
తెలుసు;
ఇదంతా నీ కళ్ల ముందే జరిగింది!
17 నన్ను విడిచిపెట్టి భయపెట్టకు.
విపత్తు రోజున నువ్వే నా ఆశ్రయం.
18 నన్ను హింసించేవాళ్లను అవమానాల
పాలు కానివ్వు,[f]
కానీ నన్ను అవమానాలపాలు
కానివ్వకు.
వాళ్లను భయపడనివ్వు,
కానీ నన్ను భయపడనివ్వకు.
వాళ్లమీదికి విపత్తు రోజును తీసుకొచ్చి[g]
వాళ్లను నలగ్గొట్టి, పూర్తిగా*
నాశనం చేయి.

17:6 *లేదా "ఉప్పు." 17:7 *లేదా "సంతోషంగా ఉంటాడు." 17:9 *లేదా "బాగు చేయలేనిది" అయ్యుంటుంది. 17:10 *లేదా "లోతైన భావోద్వేగాల్ని." అక్ష., "మూత్రపిండాల్ని." 17:11 *లేదా "అన్యాయంగా."

17:13 *అక్ష., "నాకు." యెహోవాను సూచిస్తుందని తెలుస్తోంది. 17:18 *లేదా "రెండుసార్లు."

17వ అధ్యా.
a 2రా 16:7
b యెష 30:1, 2
c కీర్త 34:8; కీర్త 146:5; యెష 26:3
d కీర్త 1:3; కీర్త 92:12, 13
e ఆది 6:5; ఆది 8:21; సామె 28:26
f రోమా 2:6; గల 6:7; ప్రక 2:23; ప్రక 22:12
g 1స 16:7; 1ది 28:9; సామె 17:3; సామె 21:2
h సామె 28:20; యెష 1:23; యాకో 5:4

2వ వరుస
a 2ది 2:5; యెష 6:1
b కీర్త 73:27; యెష 1:28
c యిర్మీ 2:13; ప్రక 22:1
d యిర్మీ 15:20
e యెష 5:19; 2పే 3:4
f యిర్మీ 15:15; యిర్మీ 20:11
g యిర్మీ 18:23

**19** యెహోవా నాకు ఇలా చెప్పాడు: “నువ్వు
వెళ్లి, యూదా రాజులు వస్తూపోతూ ఉండే
ప్రజల ద్వారం దగ్గర, యెరూషలేము ద్వారా
లన్నిటి దగ్గర నిలబడి[a] **20** వాళ్లకు ఇలా
చెప్పు: ‘ఈ ద్వారాల గుండా ప్రవేశించే యూదా
రాజులారా, యూదా ప్రజలారా, యెరూషలేము
నివాసులారా, మీరంతా యెహోవా చెప్పేది
వినండి. **21** యెహోవా ఇలా అంటున్నాడు:
“జాగ్రత్తపడండి, విశ్రాంతి రోజున* ఏ బరువూ
మోయకండి, దాన్ని యెరూషలేము ద్వారాల
గుండా తీసుకురాకండి.[b] **22** విశ్రాంతి రోజున
మీరు మీ ఇళ్లలో నుండి ఏ బరువునూ బయటికి
తీసుకురాకూడదు; మీరు ఏ పనీ చేయకూ
డదు.[c] నేను మీ పూర్వీకులకు ఆజ్ఞాపించి
నట్టే విశ్రాంతి రోజును పవిత్రంగా ఆచరించండి.[d]
**23** కానీ వాళ్లు వినలేదు, పట్టించుకోలేదు;
మొండిగా నాకు లోబడలేదు, క్రమశిక్షణను
స్వీకరించలేదు.” ’[e]

**24** “ ‘యెహోవా ఇలా అంటున్నాడు:
“అయితే మీరు నిష్ఠగా నాకు లోబడితే, విశ్రాంతి
రోజున ఈ నగర ద్వారాల గుండా ఏ బరువూ
తీసుకురాకుండా ఉంటే, విశ్రాంతి రోజున ఏ
పనీ చేయకుండా దాన్ని పవిత్రంగా ఆచ
రిస్తే,[f] **25** అప్పుడు దావీదు సింహాసనం[g] మీద
కూర్చునే రాజులు, అధిపతులు కూడా రథం
మీద, గుర్రాల మీద ఈ నగర ద్వారాల
గుండా ప్రవేశిస్తారు; రాజులు, వాళ్ల అధిపతులు,
యూదా ప్రజలు, యెరూషలేము నివాసులు ఈ
నగర ద్వారాల గుండా వస్తూపోతూ ఉంటారు;[h]
ఈ నగరంలో ఎప్పటికీ ప్రజలు నివసిస్తారు.
**26** యూదా నగరాల నుండి, యెరూష
లేము చుట్టుపక్కల ప్రాంతాల నుండి, బెన్యా
మీను ప్రాంతం నుండి,[i] మైదానం నుండి,[j] పర్వత
ప్రాంతం నుండి, నెగెబు* నుండి ప్రజలు వస్తారు;
వాళ్లు సంపూర్ణ దహనబలులు,[k] బలులు,[l]
ధాన్యార్పణలు,[m] సాంబ్రాణి, కృతజ్ఞతార్పణలు
తీసుకొని యెహోవా మందిరంలోకి వస్తారు.[n]

**27** “ ‘ “కానీ వాళ్లు నాకు లోబడకుండా,
విశ్రాంతి రోజును పవిత్రంగా ఆచరించకుండా, ఆ
రోజు బరువులు మోస్తూ వాటిని యెరూషలేము
ద్వారాల గుండా తీసుకొస్తూ ఉంటే నేను దాని
ద్వారాలకు నిప్పు అంటిస్తాను. అది యెరూష
లేము పటిష్ఠమైన బురుజుల్ని దహించేస్తుంది,[a]
ఎవరూ దాన్ని ఆర్పలేరు.” ’ ”[b]

**18** యెహోవా వాక్యం యిర్మీయా దగ్గరికి
వచ్చి ఇలా చెప్పింది: **2** “నువ్వు
లేచి, కుమ్మరి ఇంటికి వెళ్లు,[c] అక్కడ నీకు నా
మాటలు వినిపిస్తాను.”

**3** కాబట్టి నేను కుమ్మరి ఇంటికి వెళ్లాను,
అతను సారె* మీద పనిచేస్తున్నాడు. **4** అతను
బంకమట్టితో చేస్తున్న పాత్ర అతని చేతుల్లో
పాడైంది, అప్పుడు ఆ మట్టితో ఏ పాత్ర చేయడం
అతనికి మంచిదని* అనిపించిందో ఆ పాత్రను
చేశాడు.

**5** అప్పుడు యెహోవా వాక్యం నా దగ్గరికి
వచ్చి ఇలా అంది: **6** “ ‘ఇశ్రాయేలు ఇంటి
వాళ్లారా, ఈ కుమ్మరి చేసినట్టే నేను మీకు
చేయలేనా?’ అని యెహోవా అంటున్నాడు.
‘ఇదిగో! కుమ్మరి చేతిలో బంకమట్టి ఎలా
ఉందో, ఇశ్రాయేలు ఇంటివాళ్లారా, మీరూ నా
చేతిలో అలానే ఉన్నారు.[d] **7** నేను ఒక దేశం
గానీ రాజ్యం గానీ పెల్లగించబడుతుందని, కూల
గొట్టబడుతుందని, నాశనం చేయబడుతుందని
చెప్పినప్పుడు[e] **8** ఆ దేశం తన దుష్టత్వాన్ని
విడిచిపెడితే, నేను కూడా దాని మీదికి తీసుకు
రావాలనుకున్న విపత్తు విషయంలో నా మనసు
మార్చుకుంటాను.*[f] **9** అయితే ఒక దేశం
గానీ రాజ్యం గానీ కట్టబడుతుందని, నాటబ
డుతుందని నేను చెప్పినప్పుడు **10** అది నా
దృష్టిలో చెడ్డవైనవి చేస్తే, నా మాట వినకపోతే,
నేను దానికి చేయాలనుకున్న మంచి విషయంలో
నా మనసు మార్చుకుంటాను.’*

**11** “దయచేసి ఇప్పుడు నువ్వు యూదా ప్రజ
లకు, యెరూషలేము నివాసులకు ఇలా చెప్పు:
‘యెహోవా ఏమంటున్నాడంటే, “నేను మీకు
వ్యతిరేకంగా ఒక విపత్తును సిద్ధం చేస్తున్నాను,
ఒక పథకాన్ని రూపొందిస్తున్నాను. దయచేసి

**17వ అధ్యా.**
a యిర్మీ 7:2
b నెహె 13:19
c నిర్గ 20:9, 10; లేవీ 23:3
d నిర్గ 31:13
e యెష 48:4; యెహె 20:13
f ద్వితీ 5:12-14
g కీర్త 132:11
h యిర్మీ 22:4
i యిర్మీ 32:44
j యిర్మీ 33:13
k లేవీ 1:3
l ఎజ్రా 3:3
m లేవీ 2:1, 2
n కీర్త 107:22; కీర్త 116:17; యిర్మీ 33:10, 11

**2వ వరుస**
a 2రా 25:9, 10; యిర్మీ 39:8
b 2రా 22:16, 17; విలా 4:11

**18వ అధ్యా.**
c యిర్మీ 19:1
d రోమా 9:20, 21
e యిర్మీ 1:10; యిర్మీ 12:14; యిర్మీ 25:9; యిర్మీ 45:4
f 1రా 8:33, 34; కీర్త 106:45; యిర్మీ 7:3; యిర్మీ 26:3; యెహె 18:21; యోవే 2:13; యోనా 3:5, 10

**17:21** *లేదా “సబ్బాతు రోజున.” **17:26** *లేదా “దక్షిణం.”

**18:3** *లేదా “చక్రం.” **18:4** *లేదా “సరైనదని.” **18:8, 10** *లేదా “విచారపడతాను.”

మీ చెడు మార్గాల నుండి వెనక్కి తిరగండి; మీ
మార్గాల్ని, పనుల్ని సరిచేసుకోండి.” ’ ”[a]
12 కానీ వాళ్లు ఇలా అన్నారు: “అలా కాదు,[b]
మేము మా సొంత ఆలోచనల ప్రకారమే నడు
చుకుంటాం, మేమంతా మా దుష్ట హృదయాన్నే
మొండిగా అనుసరిస్తాం.”[c]
13 కాబట్టి యెహోవా ఇలా అంటున్నాడు:

“దయచేసి దేశాల్ని అడిగి
తెలుసుకోండి.
ఇలాంటిది ఎవరైనా విన్నారా?
ఇశ్రాయేలు కన్య చాలా ఘోరమైన పని
చేసింది.[d]
14 లెబానోను బండల మీద మంచు లేకుండా
పోతుందా?
దూరం నుండి ప్రవహించే చల్లని వాగులు
ఎండిపోతాయా?
15 కానీ నా ప్రజలు నన్ను మర్చిపోయారు.[e]
వాళ్లు వ్యర్థమైనవాటికి బలులు
అర్పిస్తున్నారు,[f]
వాళ్లు ఇతరుల్ని తడబడేలా చేస్తూ,
పురాతన దారుల్లో నడవకుండా
చేస్తున్నారు,[g]
సమతలంగా, చదునుగా లేని* పక్క
దారుల్లో నడిపిస్తున్నారు.
16 కాబట్టి వాళ్ల దేశం భయంకరంగా
తయారౌతుంది,[h]
దాన్ని చూసి ప్రజలు ఎప్పటికీ ఎగతాళి
చేస్తారు, ఈల వేస్తారు.[i]
ఆ దారిన వెళ్లే ప్రతీ వ్యక్తి దాన్ని చూసి
ఆశ్చర్యంతో తల ఊపుతాడు.[j]
17 తూర్పు గాలిలా, నేను వాళ్లను శత్రువు
ముందు చెదరగొడతాను.
విపత్తు రోజున నేను వాళ్లకు నా
ముఖాన్ని కాదు వీపునే చూపిస్తాను.”[k]

18 అప్పుడు వాళ్లు ఇలా అన్నారు: “రండి,
మనం యిర్మీయా మీద కుట్ర పన్నుదాం.[l] ఎందు
కంటే మన యాజకుల దగ్గర ధర్మశాస్త్రం,*
జ్ఞానుల దగ్గర సలహా, ప్రవక్తల దగ్గర వాక్యం
ఉండని పరిస్థితి ఎప్పటికీ రాదు. రండి అత
నికి వ్యతిరేకంగా మాట్లాడదాం,* అతను చెప్పేది
మనం అస్సలు పట్టించుకోవద్దు.”

19 యెహోవా, నామీద దృష్టిపెట్టు,
నా వ్యతిరేకులు ఏమంటున్నారో విను.
20 మంచి చేస్తే ప్రతిఫలంగా చెడు
చేయవచ్చా?
కానీ వాళ్లు నా ప్రాణం తీయడానికి
గొయ్యి తవ్వారు.[a]
నీ కోపాన్ని వాళ్లమీద నుండి
తీసేయడానికి
నేను నీ ముందు నిలబడి వాళ్ల
గురించి ఎలా మంచిగా మాట్లాడానో
గుర్తుచేసుకో.
21 కాబట్టి వాళ్ల కుమారుల్ని కరువుకు,
వాళ్లను ఖడ్గానికి అప్పగించు.[b]
వాళ్ల భార్యలు భర్తల్ని, పిల్లల్ని పోగొట్టు
కోవాలి.[c]
వాళ్ల పురుషులు ప్రాణాంతకమైన
తెగులుతో చనిపోవాలి.
వాళ్ల యువకులు యుద్ధంలో కత్తితో
చంపబడాలి.[d]
22 నువ్వు వాళ్లమీదికి హఠాత్తుగా
బందిపోటుల్ని రప్పించినప్పుడు
వాళ్ల ఇళ్లలో నుండి ఆర్తనాదాలు
వినిపించాలి.
ఎందుకంటే, వాళ్లు నన్ను పట్టుకోవడానికి
గొయ్యి తవ్వారు,
నా పాదాల కోసం ఉచ్చు పెట్టారు.[e]
23 కానీ యెహోవా,
నన్ను చంపడానికి వాళ్లు నామీద
పన్నే కుట్రలన్నీ నీకు
బాగా తెలుసు.[f]
వాళ్ల దోషాన్ని కప్పేయకు,
వాళ్ల పాపాన్ని నీ ముందు నుండి
తుడిచేయకు.
నువ్వు కోపంతో వాళ్లమీద చర్య
తీసుకున్నప్పుడు[g]
వాళ్లు నీ ముందు తడబడి పడిపోవాలి.[h]

18:15 *లేదా “కట్టబడని.” 18:18 *లేదా “ఉప
దేశం.”
18:18 *అక్ష., “నాలుకతో అతన్ని కొడదాం.”

**18వ అధ్యా.**
a యెష 1:16
యెహె 18:23
b యిర్మీ 2:25
c ద్వితీ 29:19, 20
యిర్మీ 7:24
d యిర్మీ 2:13
e యిర్మీ 2:19
యిర్మీ 3:21
f యిర్మీ 10:14, 15
g యిర్మీ 6:16
h లేవీ 26:33
యెహె 6:14
i 1రా 9:8
యిర్మీ 19:8
విలా 2:15
మీకా 6:16
j ద్వితీ 28:37
k ద్వితీ 31:17
l యిర్మీ 11:19

**2వ వరుస**
a కీర్త 35:7
b యిర్మీ 12:3
c విలా 5:3
d 2ది 36:17
e కీర్త 38:12
f యిర్మీ 11:19, 20
g యిర్మీ 15:15
h కీర్త 35:4

**19** యెహోవా ఇలా అన్నాడు: “నువ్వు
వెళ్లి, కుమ్మరి దగ్గర ఒక మట్టి కూజా
కొను.[a] ప్రజల పెద్దల్లో, యాజకుల పెద్దల్లో
కొందర్ని తీసుకొని **2** కుమ్మరి ద్వారం దగ్గ
రున్న బెన్‌హిన్నోము* లోయకు[b] వెళ్లు. అక్కడ
నేను నీకు చెప్పే మాటలు ప్రకటించు.
**3** నువ్విలా చెప్పాలి: ‘యూదా రాజులారా,
యెరూషలేము నివాసులారా, యెహోవా మాట
వినండి. ఇశ్రాయేలు దేవుడూ సైన్యాలకు అధి
పతీ అయిన యెహోవా ఇలా అంటున్నాడు:
“ ‘ “నేను ఈ స్థలం మీదికి ఒక విపత్తు
తీసుకురాబోతున్నాను, దాని గురించి వినేవాళ్ల
చెవులు గింగురుమంటాయి. **4** ఎందుకంటే,
వాళ్లు నన్ను విడిచిపెట్టారు,[c] ఈ స్థలాన్ని గుర్తు
పట్టకుండా చేశారు.[d] తమకు గానీ, తమ
పూర్వీకులకు గానీ, యూదా రాజులకు గానీ
తెలియని వేరే దేవుళ్లకు ఈ స్థలంలో బలులు
అర్పిస్తున్నారు. వాళ్లు ఈ స్థలాన్ని అమాయ
కుల రక్తంతో నింపేశారు.[e] **5** వాళ్లు ఉన్నత
స్థలాలు కట్టి తమ కుమారుల్ని అగ్నిలో కాల్చి
బయలుకు సంపూర్ణ దహనబలులుగా అర్పిం
చారు.[f] అలా చేయమని నేను ఆజ్ఞాపించలేదు,
చెప్పలేదు, కనీసం ఆ ఆలోచన కూడా ఎప్పుడూ
నా హృదయంలో రాలేదు.” ’[g]

**6** “ ‘ “కాబట్టి ఇదిగో! అది ఇక తోఫెతు
అని గానీ, బెన్‌హిన్నోము* లోయ అని గానీ
కాకుండా వధ లోయ అని పిలవబడే రోజులు
వస్తున్నాయి” అని యెహోవా అంటున్నాడు.[h]
**7** “నేను ఈ స్థలంలో యూదా, యెరూషలే
ముల ఆలోచనలు వ్యర్థమైపోయేలా చేస్తాను.
వాళ్లు తమ ప్రాణాల్ని తీయాలని చూస్తున్న శత్రు
వుల ఖడ్గానికి చిక్కి చనిపోయేలా చేస్తాను. వాళ్ల
శవాల్ని ఆకాశపక్షులకు, భూమ్మీది జంతువు
లకు ఆహారంగా ఇస్తాను.[i] **8** నేను ఈ నగ
రాన్ని భయంకరంగా మారుస్తాను, ప్రజలు దాన్ని
చూసి ఈల వేసేలా చేస్తాను. ఆ దారిన వెళ్లే
ప్రతీ వ్యక్తి ఆశ్చర్యంతో దాన్ని చూస్తూ ఉండిపో
తాడు, దాని తెగుళ్లన్నిటినీ చూసి ఈలవేస్తాడు.[j]
**9** వాళ్లు తమ కుమారుల, కూతుళ్ల మాంసాన్ని
తినేలా చేస్తాను; వాళ్ల శత్రువులు, వాళ్ల ప్రాణాలు
తీయాలని చూసేవాళ్లు చుట్టూ ముట్టడి వేసి
నప్పుడు ఆ ముట్టడిని బట్టి, దానివల్ల కలిగిన
ఇబ్బందిని బట్టి వాళ్లలో ప్రతీ ఒక్కరు తమ తోటి
వాడి మాంసం తింటారు.” ’[a]

**10** “తర్వాత నువ్వు, నీతోపాటు వచ్చిన
వాళ్ల కళ్లముందు ఆ కూజాను పగలగొట్టి
**11** వాళ్లకు ఇలా చెప్పు: ‘సైన్యాలకు అధిప
తైన యెహోవా ఏమంటున్నాడంటే: “ఒక వ్యక్తి,
తిరిగి బాగుచేయలేనంతగా మట్టి పాత్రను
పగలగొట్టినట్టే నేను ఈ ప్రజల్ని, ఈ
నగరాన్ని పగలగొడతాను; తోఫెతులో ఇక స్థలం
లేకుండా పోయేవరకు శవాల్ని పాతిపెడుతూ
ఉంటారు.” ’[b]

**12** “ ‘ఈ నగరాన్ని తోఫెతులా మార్చడానికి
నేను ఈ స్థలానికీ, దాని నివాసులకూ అలానే
చేస్తాను’ అని యెహోవా ప్రకటిస్తున్నాడు.
**13** ‘యెరూషలేములోని ఇళ్లు, యూదా రాజుల
ఇళ్లు, అవును ఏయే ఇళ్లమీద వాళ్లు ఆకాశ
సైన్యమంతటికీ బలులు అర్పించారో,[c] ఇతర
దేవుళ్లకు పానీయార్పణలు అర్పించారో[d] ఆ
ఇళ్లన్నీ ఈ తోఫెతులాగే అపవిత్రమౌతాయి.’ ”[e]
**14** యిర్మీయా తోఫెతు నుండి, అంటే ప్రవ
చించమని యెహోవా తనను పంపించిన స్థలం
నుండి తిరిగొచ్చిన తర్వాత, అతను యెహోవా
మందిర ప్రాంగణంలో నిలబడి ప్రజలందరికీ
ఇలా చెప్పాడు: **15** “ఇశ్రాయేలు దేవుడూ
సైన్యాలకు అధిపతీ అయిన యెహోవా ఇలా
అంటున్నాడు: ‘ఈ నగరం మీదికి, దాని పట్టణా
లన్నిటి మీదికి నేను చెప్పిన విపత్తు అంతటినీ
రప్పిస్తున్నాను. ఎందుకంటే, వాళ్లు మొండిగా నా
మాటలు వినడానికి ఇష్టపడలేదు.’ ”[f]

**20** యిర్మీయా ఈ మాటలు ప్రవచిస్తు
న్నప్పుడు ఇమ్మేరు కుమారుడూ
యాజకుడూ అయిన పషూరు విన్నాడు. అతను
యెహోవా మందిరంలో ముఖ్య అధికారి కూడా.
**2** పషూరు యిర్మీయా ప్రవక్తను కొట్టి, అతన్ని
యెహోవా మందిరంలో బెన్యామీను పైద్వారం
దగ్గరున్న బొండలో బిగించాడు.[g] **3** తర్వాతి
రోజు పషూరు యిర్మీయాను బొండలో నుండి
విడిపించినప్పుడు యిర్మీయా అతనితో ఇలా
అన్నాడు:

**19వ అధ్యా.**
a యిర్మీ 18:2
b యెహో 15:8, 12; 2ది 28:1, 3; యిర్మీ 7:31
c 2రా 22:16, 17; యెష 65:11
d 2ది 33:1, 4
e 2రా 21:16; యెష 59:7; యిర్మీ 2:34; విలా 4:13; మత్త 23:34, 35
f 2ది 28:1, 3; 2ది 33:1, 6; యెష 57:5
g లేవీ 18:21; యిర్మీ 7:31; యిర్మీ 32:35
h యిర్మీ 7:32
i ద్వితీ 28:25, 26; కీర్త 79:2; యిర్మీ 7:33; యిర్మీ 16:4
j 1రా 9:8; యిర్మీ 18:16; విలా 2:15

**2వ వరుస**
a లేవీ 26:29; ద్వితీ 28:53; విలా 2:20; విలా 4:10; యెహె 5:10
b యిర్మీ 7:32
c యిర్మీ 8:1, 2; జెఫ 1:4, 5
d యిర్మీ 7:18; యిర్మీ 32:29
e కీర్త 79:1
f నెహె 9:17, 29; జెక 7:12

**20వ అధ్యా.**
g 2ది 16:10

19:2, 6 *అక్ష., “హిన్నోము కుమారుడి.”

“యెహోవా నీకు పషూరు అని కాదు, మాగోర్
మిస్సాబీబ్*[a] అని పేరుపెట్టాడు. 4 ఎందు
కంటే యెహోవా ఇలా అంటున్నాడు: ‘నువ్వూ, నీ
స్నేహితులంతా నిన్ను చూసి భయపడిపోయేలా
చేస్తాను. నీ కళ్లముందే వాళ్లు తమ శత్రువుల
ఖడ్గానికి చిక్కి చనిపోతారు;[b] నేను యూదా
అంతటినీ బబులోను రాజు చేతికి అప్పగిస్తాను,
అతను వాళ్లను బబులోనుకు బందీలుగా తీసుకెళ్లి
ఖడ్గంతో చంపేస్తాడు.[c] 5 నేను ఈ నగరంలోని
సంపదంతటినీ, దాని వనరులన్నిటినీ, అమూల్య
మైన వాటన్నిటినీ, యూదా రాజుల సంపదలన్ని
టినీ వాళ్ల శత్రువుల చేతికి అప్పగిస్తాను.[d] వాళ్లు
వాటిని కొల్లగొట్టి, లాక్కుని బబులోనుకు తీసు
కెళ్తారు.[e] 6 అయితే పషూరూ, నువ్వూ, నీ
ఇంట్లో నివసించే వాళ్లంతా బందీలుగా వెళ్తారు.
నువ్వు బబులోనుకు వెళ్లి అక్కడే చనిపోతావు,
అక్కడే నీ స్నేహితులందరితో పాటు పాతిపెట్ట
బడతావు, ఎందుకంటే నువ్వు వాళ్లకు అబద్ధాలు
ప్రవచించావు.’ ”[f]

7 యెహోవా, నువ్వు నన్ను వెర్రివాణ్ణి
చేశావు, నేను వెర్రివాణ్ణి అయ్యాను.
నాకు వ్యతిరేకంగా నీ బలాన్ని ఉపయో
గించావు, గెలిచావు.[g]
ప్రజలు రోజంతా నన్ను చూసి
నవ్వుకుంటున్నారు;
ప్రతీ ఒక్కరు నన్ను ఎగతాళి
చేస్తున్నారు.[h]
8 ఎందుకంటే నేను మాట్లాడే ప్రతీసారి,
“దౌర్జన్యం, నాశనం!” అని అరుస్తూ
ప్రకటించాల్సి వస్తోంది.
యెహోవా వాక్యం వల్ల నేను రోజంతా
అవమానాలపాలు అవుతున్నాను,
ఎగతాళికి గురౌతున్నాను.[i]
9 కాబట్టి నేను, “ఇక ఆయన గురించి
మాట్లాడను,
ఆయన పేరున ప్రకటించను” అని
అనుకున్నాను.[j]
కానీ అది నా ఎముకల్లో మూయబడిన
అగ్నిలా
నా హృదయంలో మండుతోంది,
దాన్ని ఓర్చుకునీ ఓర్చుకునీ అలసి
పోయాను;
ఇక మౌనంగా ఉండలేకపోయాను.[a]
10 నేను చెడ్డ పుకార్లు చాలా
విన్నాను;
నా చుట్టూ భయం అలుముకుంది.[b]
“అతన్ని నిందించండి; రండి, అతన్ని
నిందిద్దాం!”
నేను క్షేమంగా ఉండాలని కోరుకునే
వాళ్లంతా నా పతనం కోసం చూస్తూ,[c]
“అతను మోసపోయి ఏదోక తప్పు
చేస్తాడేమో,
అప్పుడు మనం అతనిమీద గెలిచి,
పగ తీర్చుకోవచ్చు” అని అనుకుం
టున్నారు.
11 అయితే పరాక్రమంగల యోధునిలా
యెహోవా నాతో ఉన్నాడు.[d]
కాబట్టి నన్ను హింసిస్తున్నవాళ్లు తడబడ
తారు, గెలవలేరు.[e]
వాళ్లు ఘోరంగా అవమానించబడతారు,
ఎందుకంటే వాళ్లు విజయం
సాధించలేరు.
వాళ్లకు శాశ్వత అవమానం కలుగు
తుంది, అది ఎప్పటికీ
మరవబడదు.[f]
12 కానీ సైన్యాలకు అధిపతివైన యెహోవా,
నువ్వు నీతిమంతుణ్ణి పరిశీలిస్తావు;
అంతరంగాన్ని,* హృదయాన్ని
చూస్తావు.[g]
నువ్వు వాళ్లమీద పగతీర్చుకోవడం నన్ను
చూడనివ్వు,[h]
ఎందుకంటే, నీకే నా వ్యాజ్యాన్ని
అప్పగించాను.[i]
13 యెహోవాకు పాటలు పాడండి!
యెహోవాను స్తుతించండి!
ఎందుకంటే ఆయన, కీడు చేసేవాళ్ల
చేతిలో నుండి దీనుణ్ణి
కాపాడాడు.

20:3 *“అంతటా భయం” అని అర్థం.

20:12 *లేదా “లోతైన భావోద్వేగాల్ని.” అక్ష., “మూత్రపిండాల్ని.”

**20వ అధ్యా.**
a యిర్మీ 6:25
b ద్వితీ 28:32
c యిర్మీ 25:9; యిర్మీ 39:9
d 2రా 20:17; 2రా 24:11, 13; 2రా 25:13-15; విలా 1:10
e 2ది 36:10; యిర్మీ 15:13
f యిర్మీ 14:14; యిర్మీ 28:15; యిర్మీ 29:21
g యెహె 3:14; మీకా 3:8
h కీర్త 22:7; యిర్మీ 15:10, 15
i 2ది 36:16; యిర్మీ 6:10
j 1రా 19:2, 4; యోనా 1:3

**2వ వరుస**
a యిర్మీ 6:11; ఆమో 3:8; అపో 4:19, 20
b కీర్త 31:13
c కీర్త 38:16
d యిర్మీ 1:8; రోమా 8:31
e కీర్త 27:2; యిర్మీ 15:15, 20; యిర్మీ 17:18
f కీర్త 6:10
g యిర్మీ 17:10
h కీర్త 59:10; యిర్మీ 17:18
i యిర్మీ 11:20; 1పే 2:23

**14** నేను పుట్టిన రోజు శపించబడాలి!
మా అమ్మ నన్ను కన్న రోజును ఎవరూ
దీవించకూడదు![a]
**15** "నీకు కుమారుడు పుట్టాడు, మగబిడ్డ
పుట్టాడు!" అనే తీపి కబురు తెచ్చి
మా నాన్నకు ఎంతో సంతోషం కలిగించిన
వ్యక్తి శపించబడాలి!
**16** అతను, యెహోవా ఏమాత్రం విచార
పడకుండా నాశనం చేసిన నగరాల్లా
అవ్వాలి.
అతను పొద్దున ఆర్తనాదాలు,
మధ్యాహ్నం యుద్ధ ధ్వని వినాలి.
**17** నేను గర్భంలోనే ఎందుకు చనిపోలేదు?
అప్పుడు నా తల్లే నాకు సమాధి స్థలం
అయ్యేది,
నేను అసలు గర్భంలో నుండి బయటికి
వచ్చేవాణ్ణే కాదు.[b]
**18** కష్టాన్ని, దుఃఖాన్ని చూడడానికి,
అవమానంతో చనిపోవడానికి
నా తల్లి గర్భంలో నుండి అసలు ఎందుకు
బయటికి వచ్చాను?[c]

**21** సిద్కియా[d] రాజు మల్కీయా కుమారు
డైన పషూరును, మయశేయా కుమా
రుడూ యాజకుడూ అయిన జెఫన్యాను[e]
యిర్మీయా దగ్గరికి పంపించినప్పుడు యెహోవా
వాక్యం యిర్మీయా దగ్గరికి వచ్చింది; సిద్కియా
వాళ్లను ఇలా అడగమని పంపించాడు:
**2** "మా తరఫున యెహోవా దగ్గర విచా
రణ చేయి, ఎందుకంటే బబులోను రాజు నెబు
కద్నెజరు* మన మీద యుద్ధానికి వస్తున్నాడు.[f]
అతను మన దగ్గర నుండి వెళ్లిపోయేలా
యెహోవా మన తరఫున ఏదైనా ఆశ్చర్యకార్యం#
చేస్తాడేమో."[g]
**3** అప్పుడు యిర్మీయా వాళ్లతో ఇలా
అన్నాడు: "మీరు సిద్కియాతో ఇలా చెప్పాలి:
**4** 'ఇశ్రాయేలు దేవుడైన యెహోవా చెప్పేదేమి
టంటే, "మీరు బబులోను రాజుతో, ప్రాకారం
బయట ముట్టడి వేస్తున్న కల్దీయులతో ఏ ఆయు
ధాలతో పోరాడుతున్నారో,[h] మీ చేతుల్లో ఉన్న
ఆ యుద్ధాయుధాల్ని మీకు వ్యతిరేకంగా తిప్పు
తున్నాను. నేను వాటిని* ఈ నగరం మధ్య
పోగుచేస్తాను. **5** చాచిన చేతితో, శక్తివంత
మైన బాహువుతో, కోపంతో, ఆగ్రహంతో, గొప్ప
ఉగ్రతతో నేనే స్వయంగా మీతో పోరాడతాను.[a]
**6** మనుషులు, జంతువులతో సహా ఈ నగర
వాసులందర్నీ నేను చంపుతాను. గొప్ప తెగులు
వల్ల వాళ్లు చనిపోతారు." '[b]
**7** " 'యెహోవా ఇలా ప్రకటిస్తున్నాడు: "ఆ
తర్వాత నేను యూదా రాజైన సిద్కియాను,
అతని సేవకుల్ని, ఈ నగర ప్రజల్ని అంటే తెగు
లును, ఖడ్గాన్ని, కరువును తప్పించుకున్నవా
ళ్లను బబులోను రాజు నెబుకద్నెజరు* చేతికి,
వాళ్ల శత్రువుల చేతికి, వాళ్ల ప్రాణాలు తీయా
లని చూస్తున్నవాళ్ల చేతికి అప్పగిస్తాను.[c] అతను
వాళ్లను ఖడ్గంతో చంపేస్తాడు. అతను వాళ్లమీద
జాలిపడడు, కనికరం గానీ కరుణ గానీ చూపిం
చడు." '[d]
**8** "అయితే ఈ ప్రజలతో నువ్విలా చెప్పాలి:
'యెహోవా ఏమంటున్నాడంటే, "జీవ మార్గాన్ని,
మరణ మార్గాన్ని నేను మీ ముందు ఉంచు
తున్నాను. **9** ఎవరైతే ఈ నగరంలోనే ఉండి
పోతారో వాళ్లు ఖడ్గం వల్ల, కరువు వల్ల,
తెగులు వల్ల చనిపోతారు. కానీ ఎవరైతే
బయటికి వెళ్లి, మిమ్మల్ని ముట్టడిస్తున్న కల్దీయు
లకు లొంగిపోతారో వాళ్లు ప్రాణాలతో ఉంటారు,
దోపుడుసొమ్ముగా తమ ప్రాణాన్ని దక్కించుకుం
టారు." '*[e]
**10** " ' "ఎందుకంటే నేను ఈ నగరాన్ని తిరస్క
రించాను. మంచికి బదులు విపత్తే దానిమీదికి
వస్తుంది" అని యెహోవా ప్రకటిస్తున్నాడు. "అది
బబులోను రాజు చేతికి అప్పగించబడుతుంది,[f]
అతను అగ్నితో దాన్ని కాల్చేస్తాడు."[g]
**11** " 'యూదా రాజు ఇంటివాళ్లారా,
యెహోవా మాట వినండి. **12** దావీదు ఇంటి
వాళ్లారా, యెహోవా ఏమంటున్నాడంటే:
"ప్రతీ ఉదయం న్యాయాన్ని సమర్థించండి,
మోసం చేసేవాడి చేతి నుండి దోచుకో
బడుతున్నవాణ్ణి కాపాడండి,[h]

**20వ అధ్యా.**
a యోబు 3:3; యిర్మీ 15:10
b యోబు 10:18
c యోబు 3:20

**21వ అధ్యా.**
d 2రా 24:18; 2ది 36:9, 10
e యిర్మీ 29:25; యిర్మీ 52:24, 27
f 2రా 25:1; యిర్మీ 32:28
g 1స 7:10; 2ది 14:11; యెష 37:36, 37
h యిర్మీ 32:5

**2వ వరుస**
a యెష 63:10; విలా 2:5
b ద్వితీ 28:21, 22
c 2రా 25:6, 7; యిర్మీ 37:17; యిర్మీ 52:9-11; యెహె 17:20
d ద్వితీ 28:49, 50; 2ది 36:17
e యిర్మీ 27:12, 13; యిర్మీ 38:2, 17
f యిర్మీ 38:3
g 2ది 36:17, 19; యిర్మీ 17:27; యిర్మీ 34:2; యిర్మీ 37:10; యిర్మీ 39:8
h యెష 1:17; యిర్మీ 22:3; యెహె 22:29; మీకా 2:2

21:2, 7 *అక్ష., "నెబుకద్రెజరు." 21:2 #లేదా "అద్భుతమైన పని."

21:4 *లేదా "వాళ్లను" అయ్యుంటుంది. 21:9 *లేదా "ప్రాణాలతో తప్పించుకుంటారు."

లేకపోతే మీ చెడ్డపనుల్ని బట్టి
నా ఉగ్రత అగ్నిలా రగులుకుంటుంది,[a]
దాన్ని ఎవరూ ఆర్పలేరు." '[b]
13 'లోయలో నివసిస్తున్నదానా,
చదును నేలమీదున్న బండరాయీ,
నేను నీకు వ్యతిరేకంగా ఉన్నాను'
అని యెహోవా ప్రకటిస్తున్నాడు.
' "మన మీదికి ఎవరు వస్తారు?
మన నివాసాల్లోకి ఎవరు
చొరబడతారు" అని
అంటున్నవాళ్లారా,
14 మీ పనులకు తగినట్టు
నేను మిమ్మల్ని లెక్క అడుగుతాను.[c]
నేను ఆమె అడవికి నిప్పంటిస్తాను,
అది ఆమె చుట్టూ ఉన్న వాటన్నిటినీ
దహించేస్తుంది' అని యెహోవా
అంటున్నాడు."[d]

22 యెహోవా ఇలా అంటున్నాడు:
"నువ్వు యూదా రాజు రాజభవనా
నికి వెళ్లి, ఈ సందేశాన్ని ప్రకటించు.
2 నువ్వు ఇలా చెప్పాలి: 'దావీదు సింహాసనం
మీద కూర్చునే యూదా రాజా, నువ్వూ ఈ
ద్వారాల గుండా ప్రవేశించే నీ సేవకులూ నీ
ప్రజలూ యెహోవా చెప్తున్న మాట వినండి.
3 యెహోవా ఏమంటున్నాడంటే, "న్యాయాన్ని,
నీతిని సమర్థించండి. మోసం చేసేవాడి చేతి
నుండి దోచుకోబడుతున్న వాళ్లను కాపాడండి.
పరదేశితో చెడుగా వ్యవహరించకండి, అనా
థకు* గానీ, విధవరాలికి గానీ హాని చేయ
కండి.[e] ఈ స్థలంలో నిర్దోషి రక్తం చిందించకండి.[f]
4 మీరు ఈ మాటల్ని జాగ్రత్తగా పాటిస్తే, దావీదు
సింహాసనం మీద కూర్చునే రాజులు[g] రథాల
మీద, గుర్రాల మీద తమ సేవకులతో పాటు,
ప్రజలతో పాటు ఈ రాజభవన ద్వారాల గుండా
ప్రవేశిస్తారు." '[h]
5 " 'అయితే మీరు ఈ మాటలకు లోబడక
పోతే ఈ రాజభవనం నాశనమైపోతుంది,[i] నా
తోడని ప్రమాణం చేస్తున్నాను' అని యెహోవా
ప్రకటిస్తున్నాడు.

6 "యూదా రాజు రాజభవనం గురించి
యెహోవా ఇలా అంటున్నాడు:
'నువ్వు నాకు గిలాదులా,
లెబానోను శిఖరంలా ఉన్నావు.
కానీ నేను నిన్ను ఎడారిలా
చేస్తాను;
నీ నగరాల్లో ఎవ్వరూ నివసించరు.[a]
7 నేను నీమీద నాశకుల్ని
నియమిస్తాను.*
వాళ్లు ఆయుధాలతో వస్తారు.[b]
వాళ్లు నీ శ్రేష్ఠమైన దేవదారు చెట్లను
నరికేసి
వాటిని మంటల్లో పడేస్తారు.[c]
8 " 'చాలా దేశాల ప్రజలు ఈ నగరం పక్కగా
వెళ్తూ, "యెహోవా ఈ గొప్ప నగరానికి ఎందు
కిలా చేశాడు?" అని అడుగుతారు.[d] 9 వాళ్లు
ఇలా అంటారు: "ఎందుకంటే వాళ్లు తమ దేవు
డైన యెహోవా ఒప్పందాన్ని విడిచిపెట్టి వేరే
దేవుళ్లకు వంగి నమస్కారం చేశారు, వాటిని
పూజించారు." '[e]
10 చనిపోయిన వ్యక్తి కోసం
ఏడ్వకండి,
అతని కోసం దుఃఖించకండి.
బదులుగా, చెరలోకి వెళ్తున్న వ్యక్తి కోసం
వెక్కివెక్కి ఏడ్వండి;
ఎందుకంటే తాను పుట్టిన దేశాన్ని
చూడడానికి అతను ఇక తిరిగిరాడు.
11 "తన తండ్రైన యోషీయాకు బదులు
పరిపాలిస్తూ ఈ స్థలం నుండి వెళ్లిపోయిన
యూదా రాజూ, యోషీయా[f] కుమారుడూ
అయిన షల్లూము*[g] గురించి యెహోవా ఏమం
టున్నాడంటే: 'అతను ఇక్కడికి ఇక తిరిగి
రాడు. 12 వాళ్లు అతన్ని బందీగా తీసుకెళ్లిన
చోటే అతను చనిపోతాడు, మళ్లీ ఈ దేశాన్ని
చూడడు.'[h]
13 నీతి లేకుండా తన ఇంటిని,
న్యాయం లేకుండా తన పైగదుల్ని
కట్టించుకునే వాడికి శ్రమ!

22:3 *లేదా "తండ్రిలేని పిల్లవాడికి."

22:7 *అక్ష., "ప్రతిష్ఠిస్తాను." 22:11 *యెహో యాహాజు అని కూడా పిలవబడ్డాడు.

21వ అధ్యా.
a ద్వితీ 32:22
యెష 1:31
యిర్మీ 7:20
b యిర్మీ 7:5-7
c యిర్మీ 5:9
యిర్మీ 9:9
d 2ది 36:17, 19
యిర్మీ 52:12, 13

22వ అధ్యా.
e లేవీ 19:15
యెష 1:17
యెహె 22:7
మీకా 2:2
f 2రా 24:3, 4
యిర్మీ 7:6, 7
g 1రా 2:12
h యిర్మీ 17:24, 25
i యిర్మీ 39:8
మీకా 3:12

2వ వరుస
a యెష 6:11
యిర్మీ 7:34
b యెహె 9:1
c యిర్మీ 21:14
d ద్వితీ 29:24-26
1రా 9:8, 9
విలా 2:15
e 2రా 22:16, 17
f 2రా 23:29, 30
g 1ది 3:15
2ది 36:1
h 2రా 23:34
2ది 36:4

తన తోటివానితో ఊరికే సేవ
చేయించుకుంటూ
కూలి ఇవ్వడానికి నిరాకరించే
వాడికి శ్రమ![a]

14 ‘నేను విశాలమైన పైగదులతో పెద్ద ఇల్లు
కట్టించుకుంటాను,
దానికి కిటికీలు చేయిస్తాను,
దేవదారు పలకలు అమర్చి, ఎర్ర రంగు
వేయిస్తాను’ అని అనుకునే
వాడికి శ్రమ!

15 దేవదారు కలపను ఉపయోగించే
విషయంలో అందర్నీ మించిపోయావు
కాబట్టి నువ్వు పరిపాలిస్తూనే
ఉంటావా?
నీ తండ్రి కూడా తిన్నాడు, తాగాడు,
కానీ అతను నీతిని, న్యాయాన్ని
సమర్థించాడు,[b]
అతనికి మంచి జరిగింది.

16 అతను బాధించబడినవాళ్ల
తరఫున, పేదవాళ్ల తరఫున
వాదించాడు,
దానివల్ల అతనికి మంచి జరిగింది.
‘నన్ను తెలుసుకోవడం అంటే
అదే కదా?’ అని యెహోవా
అంటున్నాడు.

17 ‘కానీ నీ దృష్టి, ధ్యాస అంతా అక్రమ
సంపాదన మీద,
నిర్దోషుల రక్తం చిందించడం మీద,
మోసం చేయడం మీద, లాక్కోవడం
మీదే ఉంది.’

18 “కాబట్టి యోషీయా కుమారుడూ
యూదా రాజూ అయిన యెహోయాకీము[c]
గురించి యెహోవా ఇలా చెప్తున్నాడు:
‘వాళ్లు, “అయ్యో, నా సహోదరుడా!
అయ్యో, నా తోబుట్టువా!”* అంటూ
అతని కోసం ఏడ్వరు.
“అయ్యో, నా యజమానీ! అయ్యో,
అతని ఘనత!” అంటూ అతని కోసం
దుఃఖించరు.

19 అతన్ని యెరూషలేము ద్వారాల బయ
టికి ఈడ్చుకెళ్లి, పారేస్తారు.[a]
గాడిదను పాతిపెట్టినట్టు
పాతిపెడతారు.’[b]

20 లెబానోనుకు వెళ్లి కేకలు వేయి,
బాషానులో బిగ్గరగా అరువు,
అబారీము[c] నుండి కేకలు వేయి,
ఎందుకంటే నీ ప్రియులంతా నలగ్గొట్ట
బడ్డారు.[d]

21 నువ్వు సురక్షితంగా ఉన్నప్పుడు నేను
నీతో మాట్లాడాను.
కానీ నువ్వు, ‘నేను లోబడను’
అన్నావు.[e]
చిన్నప్పటి నుండి నువ్వు అలానే
ప్రవర్తించావు,
నువ్వు నా మాట వినలేదు.[f]

22 నీ కాపరులంతా గాలికి
కొట్టుకుపోతారు,[g]
నీ ప్రియులంతా బందీలుగా వెళ్తారు.
అప్పుడు నీ విపత్తు అంతటిని బట్టి
నువ్వు సిగ్గుపడతావు, అవమానాల
పాలు అవుతావు.

23 లెబానోనులో[h] దేవదారు చెట్ల మధ్య
సురక్షితంగా నివసించేవాడా,[i]
నీకు పురిటినొప్పులు వచ్చినప్పుడు,
ప్రసవించే స్త్రీ వేదనలాంటి వేదన
నీకు కలిగినప్పుడు నువ్వు ఎంతగా
మూలుగుతావో కదా!”[j]

24 “యెహోవా ఇలా అంటున్నాడు: ‘నా
జీవం తోడు, యెహోయాకీము[k] కుమారుడూ
యూదా రాజూ అయిన కొన్యా,*[l] నువ్వు నా కుడి
చేతికి ముద్ర ఉంగరంలా ఉన్నాసరే, నేను నిన్ను
అక్కడి నుండి తీసేస్తాను! 25 నీ ప్రాణాన్ని
తీయాలని చూస్తున్నవాళ్ల చేతికి, నువ్వు భయ
పడేవాళ్ల చేతికి, బబులోను రాజు నెబుకద్నె
జరు* చేతికి, కల్దీయుల చేతికి నిన్ను అప్ప
గిస్తాను.[m] 26 నిన్నూ, నిన్ను కన్న నీ తల్లినీ
మీరు పుట్టని వేరే దేశంలోకి విసిరేస్తాను, మీరు

**22వ అధ్యా.**
a లేవీ 19:13
మీకా 3:9, 10
b 2రా 22:1, 2
2రా 23:23, 25
c 2రా 23:34
2ది 36:4

**2వ వరుస**
a 2ది 36:5, 6
b యిర్మీ 36:30
c ద్వితీ 32:49
d 2రా 24:7
e యిర్మీ 2:31
యిర్మీ 6:16
f ద్వితీ 9:7
న్యా 2:11
g యిర్మీ 23:1
యెహె 34:2
h యిర్మీ 22:6
i యెష 2:12, 13
j యిర్మీ 4:31
యిర్మీ 6:24
k 2రా 23:34
l 2రా 24:6
యిర్మీ 22:28
యిర్మీ 37:1
మత్త 1:11
m 2రా 24:12, 15
2ది 36:9, 10
యిర్మీ 24:1
యిర్మీ 29:1, 2

22:18 *అక్ష., “నా సహోదరీ!”

22:24 *యెహోయాకీను, యెకొన్యా అని కూడా పిలవబడ్డాడు. 22:25 *అక్ష., “నెబుకద్రెజరు.”

అక్కడే చనిపోతారు. 27 వాళ్లు ఎంతో కోరు
కునే దేశానికి వాళ్లు ఇక తిరిగిరారు.[a]

28 కొన్యా అనే ఇతను పగిలిపోయి
తిరస్కరించబడిన కుండ
మాత్రమేనా?
ఎవరికీ అవసరం లేని పాత్రనా?
ఇతను, ఇతని వంశస్థులు ఎందుకు
విసిరేయబడ్డారు?
తమకు తెలియని దేశంలోకి ఎందుకు
పడేయబడ్డారు?’[b]
29 దేశమా,* దేశమా, దేశమా, యెహోవా
మాట విను.
30 యెహోవా ఇలా అంటున్నాడు:
‘ఇతను పిల్లలు లేనివాడు అని,
తన జీవితకాలంలో ఎలాంటి విజయమూ
సాధించలేనివాడు అని రాయండి,
ఎందుకంటే, ఇతని వంశస్థుల్లో
ఎవ్వరూ దావీదు సింహాసనం మీద
కూర్చుని మళ్లీ యూదాను పరిపాలిం
చరు.’ ”[c]

23 యెహోవా ఇలా ప్రకటిస్తున్నాడు: “నా
మందలోని గొర్రెల్ని నాశనం చేస్తూ,
వాటిని చెదరగొడుతున్న కాపరులకు శ్రమ!”[d]

2 కాబట్టి తన ప్రజల్ని కాస్తున్న కాపరుల
గురించి ఇశ్రాయేలు దేవుడైన యెహోవా ఇలా
అంటున్నాడు: “మీరు నా గొర్రెల్ని చెదరగొట్టారు;
వాటిని వెళ్లగొడుతూ వచ్చారు, వాటిని పట్టించు
కోలేదు.”[e]

“కాబట్టి మీ చెడ్డపనుల్ని బట్టి నేను మీ మీద
దృష్టిపెడతాను” అని యెహోవా అంటున్నాడు.

3 “తర్వాత నేను నా గొర్రెల్లో మిగిలిన
వాటిని సమకూరుస్తాను, నేను వాటిని చెదరగొ
ట్టిన దేశాలన్నిటి నుండి వాటిని సమకూర్చి[f]
తిరిగి వాటి పచ్చికబయళ్ల దగ్గరికి తీసు
కొస్తాను.[g] అవి పిల్లల్ని కని, వృద్ధి చెందుతాయి.[h]
4 వాటిని నిజంగా సంరక్షించే* కాపరుల్ని నేను
వాటిమీద నియమిస్తాను.[i] అవి ఇక భయప
డవు, బెదిరిపోవు, వాటిలో ఒక్కటి కూడా తప్పి
పోదు” అని యెహోవా ప్రకటిస్తున్నాడు.

5 “ఇదిగో! నేను దావీదుకు నీతి మొల
కను* పుట్టించే రోజులు రాబోతున్నాయి”[a] అని
యెహోవా అంటున్నాడు. “ఆయన రాజుగా
పరిపాలిస్తాడు,[b] లోతైన అవగాహన చూపి
స్తాడు, దేశంలో నీతిన్యాయాలు జరిగిస్తాడు.[c]
6 ఆయన రోజుల్లో యూదా రక్షించబడుతుంది,
ఇశ్రాయేలు సురక్షితంగా నివసిస్తుంది.[d] ఆయన,
‘యెహోవాయే మన నీతి’ అని పిలవబడ
తాడు.”[e]

7 యెహోవా ఇలా ప్రకటిస్తున్నాడు: “అయితే
ఒక కాలం రాబోతుంది. అప్పుడు ప్రజలు,
‘ఐగుప్తు దేశం నుండి ఇశ్రాయేలీయుల్ని బయటికి
తీసుకొచ్చిన యెహోవా జీవం తోడు!’ అని ఇక
అనరు; 8 బదులుగా, ‘ఉత్తర దేశం నుండి,
తాను ఏయే దేశాలకు వాళ్లను చెదరగొట్టాడో
ఆ దేశాలన్నిటి నుండి ఇశ్రాయేలు ఇంటివాళ్ల
వంశస్థుల్ని తిరిగి తీసుకొచ్చిన యెహోవా జీవం
తోడు!’ అని అంటారు. వాళ్లు తమ స్వదేశంలో
నివసిస్తారు.”[f]

9 ప్రవక్తల విషయానికొస్తే:
నా హృదయం విరిగిపోయింది.
నా ఎముకలన్నీ వణుకుతున్నాయి.
యెహోవా వల్ల, పవిత్రమైన ఆయన
మాటల వల్ల
నేను మత్తుగా తాగినవాడిలా,
ద్రాక్షారసం వశంలో ఉన్నవాడిలా
ఉన్నాను.
10 దేశం వ్యభిచారులతో నిండిపోయింది;[g]
శాపం వల్ల దేశం దుఃఖిస్తోంది,[h]
ఎడారిలోని పచ్చికబయళ్లు ఎండి
పోయాయి.
వాళ్ల మార్గం చెడ్డది, వాళ్లు అధికారాన్ని
దుర్వినియోగం చేస్తున్నారు.
11 “ప్రవక్తలూ, యాజకులూ అపవిత్రు
లయ్యారు.*[i]
చివరికి నా మందిరంలో కూడా
వాళ్ల దుష్టత్వం కనిపిస్తోంది”[j] అని
యెహోవా అంటున్నాడు.

---

22:29 *అక్ష., “భూమీ.” 23:4 *లేదా “కాసే.”

23:5 *లేదా “వారసుణ్ణి.” 23:11 *లేదా “మత భ్రష్టులయ్యారు.”

**22వ అధ్యా.**

a యిర్మీ 52:31-34
b 1ది 3:17, 18
c 2ది 36:9, 10 యిర్మీ 36:30 మత్త 1:12

**23వ అధ్యా.**

d యిర్మీ 10:21 యెహె 34:2
e యెహె 34:5
f యెష 11:11 యెష 35:10 యిర్మీ 31:8
g యెహె 34:14 మీకా 2:12
h ద్వితీ 30:3, 5 ఆమో 9:14
i యిర్మీ 3:15 యోహా 21:15 అపొ 20:28

**2వ వరుస**

a యెష 11:1 యెష 53:2 యిర్మీ 33:15, 16 జెక 3:8 మత్త 2:23
b లూకా 1:32, 33
c యెష 9:7 యెష 11:3, 4 యెష 32:1
d యిర్మీ 32:37 జెక 14:11
e యెష 54:17
f యెష 43:5 జెఫ 3:20
g యిర్మీ 3:8, 9 యిర్మీ 5:7 యిర్మీ 13:27 యెహె 22:11
h యోవే 1:10
i యెష 28:7 యిర్మీ 5:31 యెహె 22:25 జెఫ 3:4
j 2ది 33:1, 5 యిర్మీ 7:11 యెహె 8:10, 11 యెహె 23:39

12 “కాబట్టి వాళ్ల మార్గం జారుడు నేలలా
తయారౌతుంది, చీకటైపోతుంది;
వాళ్లు నెట్టేయబడి పడిపోతారు.
ఎందుకంటే, లెక్క అడిగే సంవత్సరంలో
నేను వాళ్లమీదికి విపత్తు తీసుకొస్తాను”
అని యెహోవా అంటున్నాడు.
13 “సమరయ[a] ప్రవక్తల్లో నేను అసహ్య
మైనది చూశాను.
వాళ్లు బయలు ప్రేరేపణతో ప్రవచనాలు
చెప్తున్నారు,
నా ప్రజలైన ఇశ్రాయేలీయుల్ని పక్కదారి
పట్టిస్తున్నారు.
14 యెరూషలేము ప్రవక్తల్లో నేను భయంకర
మైన విషయాలు చూశాను.
వాళ్లు వ్యభిచారం చేస్తున్నారు,[b] అబద్ధాలు
చెప్తున్నారు;[c]
చెడ్డవాళ్లను ప్రోత్సహిస్తున్నారు,*
వాళ్లు తమ దుష్టత్వం నుండి పక్కకు
తొలగట్లేదు.
వాళ్లంతా నాకు సొదొమలా
ఉన్నారు,[d]
ఆమె నివాసులు గొమొఱ్ఱాలా
ఉన్నారు.”[e]

15 కాబట్టి ఆ ప్రవక్తల గురించి సైన్యాలకు
అధిపతైన యెహోవా ఇలా చెప్తున్నాడు:
“ఇదిగో నేను వాళ్లకు తినడానికి
మాచిపత్రిని,
తాగడానికి విషం కలిపిన నీళ్లను
ఇస్తున్నాను.[f]
ఎందుకంటే యెరూషలేము ప్రవక్తల వల్ల
మతభ్రష్టత్వం దేశమంతటా వ్యాపిం
చింది.”

16 సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా
చెప్తున్నాడు:
“మీకు ప్రవచనాలు చెప్తున్న ప్రవక్తల
మాటలు వినకండి.[g]
వాళ్లు మిమ్మల్ని మోసం చేస్తున్నారు.*
వాళ్లు చెప్పే దర్శనాలు వాళ్ల హృద
యాల్లో నుండి వచ్చినవి,[a]
యెహోవా నోటి నుండి వచ్చినవి కావు.[b]
17 నేనంటే గౌరవం లేనట్టు ప్రవర్తించేవాళ్లతో
వాళ్లు పదేపదే ఇలా చెప్తున్నారు:
‘“మీరు శాంతిని అనుభవిస్తారు” అని
యెహోవా అన్నాడు.’[c]
తమ మొండి హృదయాన్ని అనుసరించే
ప్రతీ ఒక్కరితో,
‘మీ మీదికి ఏ విపత్తూ రాదు’ అని
చెప్తున్నారు.[d]
18 యెహోవా వాక్యాన్ని చూడడానికి,
వినడానికి
ఆయన సన్నిహిత ప్రజల మధ్య నిలబ
డింది ఎవరు?
ఆయన వాక్యం మీద మనసుపెట్టింది
ఎవరు? దాన్ని విన్నది ఎవరు?
19 ఇదిగో! యెహోవా ఆగ్రహం తుఫానులా
విరుచుకుపడబోతుంది;
భీకరమైన సుడిగాలిలా అది దుష్టుల
తలమీద విరుచుకుపడుతుంది.[e]
20 తన హృదయంలో అనుకున్నది నెరవేర్చే
వరకు, దాన్ని పూర్తిచేసే వరకు
యెహోవా కోపం వెనక్కి తిరగదు.
చివరి రోజుల్లో మీరు దీన్ని స్పష్టంగా
అర్థం చేసుకుంటారు.
21 ఆ ప్రవక్తలు నేను పంపకపోయినా
పరుగెత్తుకుంటూ వచ్చారు.
నేను వాళ్లతో మాట్లాడకపోయినా
ప్రవచించారు.[f]
22 ఒకవేళ వాళ్లు నా సన్నిహితుల మధ్య
నిలబడివుంటే,
నా ప్రజలకు నా మాటలు వినిపించి,
తమ చెడు మార్గాలు, చెడు పనులు
విడిచిపెట్టేలా చేసేవాళ్లు.”[g]
23 “నేను దగ్గర్లో మాత్రమే దేవుణ్ణా?
దూరంలో కాదా?” అని యెహోవా
అంటున్నాడు.
24 “నాకు కనబడకుండా రహస్య స్థలంలో
ఎవరైనా దాక్కోగలరా?”[h] అని
యెహోవా అంటున్నాడు.

23:14 *అక్ష., “చేతుల్ని బలపరుస్తున్నారు.”
23:16 *లేదా “వ్యర్థమైన ఆశలతో నింపుతున్నారు.”

**23వ అధ్యా.**
a యెహె 16:46
b యిర్మీ 29:21, 23
c యిర్మీ 23:26
d యెష 3:9
e ఆది 18:20 ద్వితీ 32:32 యెష 1:10 యూదా 7
f యిర్మీ 8:14 యిర్మీ 9:15
g యిర్మీ 27:9 యిర్మీ 29:8

**2వ వరుస**
a విలా 2:14
b యిర్మీ 14:14 యెహె 13:3 యెహె 22:28
c యిర్మీ 4:10 యిర్మీ 6:13, 14 యిర్మీ 8:11 యెహె 13:10
d మీకా 3:11
e యిర్మీ 25:32 యిర్మీ 30:23, 24
f యిర్మీ 14:14 యిర్మీ 27:15 యిర్మీ 29:8, 9
g యిర్మీ 25:4, 5
h ఆది 16:7, 13 సామె 15:3 ఆమో 9:2 హెబ్రీ 4:13

"ఆకాశంలో గానీ భూమ్మీద గానీ నేను
చూడలేనిదంటూ ఏదైనా ఉందా?"[a]
అని యెహోవా అంటున్నాడు.

25 "నా పేరున అబద్ధాలు ప్రవచిస్తున్న
ప్రవక్తలు 'నాకో కల వచ్చింది! నాకో కల
వచ్చింది!' అని అనడం నేను విన్నాను.[b]
26 అబద్ధాల్ని ప్రవచించాలనే ఆలోచన ఇంకా
ఎంతకాలం ఆ ప్రవక్తల హృదయాల్లో ఉంటుంది?
వాళ్లు తమ హృదయంలో ఉన్న మోసాన్ని ప్రవ
చించే ప్రవక్తలు.[c] 27 నా ప్రజలు నా పేరును
మర్చిపోయేలా చేయడానికి ఆ ప్రవక్తలు తమ
కలల్ని ఒకరికొకరు వివరించుకుంటున్నారు.
వాళ్ల తండ్రులు కూడా బయలు వల్ల నా పేరును
అలాగే మర్చిపోయారు.[d] 28 కల కన్న ప్రవక్త
ఆ కలను చెప్పవచ్చు, అయితే నా మాట కలిగి
ఉన్న వ్యక్తి నా మాటను ఉన్నదున్నట్టు చెప్పాలి."
"గడ్డికి, ధాన్యానికి ఏమి పోలిక?" అని
యెహోవా అంటున్నాడు.

29 "నా మాట అగ్ని లాంటిది కాదా?[e]
బండను పగలగొట్టే సుత్తి లాంటిది కాదా?"[f] అని
యెహోవా అంటున్నాడు.

30 "నా మాటల్ని ఒకరి దగ్గర నుండి
ఒకరు దొంగిలించే ప్రవక్తలకు నేను వ్యతిరేకంగా
ఉన్నాను" అని యెహోవా అంటున్నాడు.[g]

31 "తమ సొంత మాటలు చెప్పి, 'ఆయన
ఇలా అంటున్నాడు!' అనే ప్రవక్తలకు[h] నేను వ్యతి
రేకంగా ఉన్నాను" అని యెహోవా అంటున్నాడు.

32 "అబద్ధ కలలు కని, వాటిని వివరించి,
అబద్ధాలు చెప్తూ గొప్పలు చెప్పుకుంటూ నా
ప్రజల్ని తప్పుదారి పట్టించే ప్రవక్తలకు[i] నేను
వ్యతిరేకంగా ఉన్నాను" అని యెహోవా
అంటున్నాడు.
"నేను వాళ్లను పంపలేదు, వాళ్లకు ఆజ్ఞా
పించలేదు. కాబట్టి వాళ్ల వల్ల ఈ ప్రజలకు
ఎలాంటి ఉపయోగం ఉండదు"[j] అని యెహోవా
అంటున్నాడు.

33 "ఈ ప్రజలు గానీ ఒక ప్రవక్త గానీ యాజ
కుడు గానీ 'యెహోవా భారం* ఏమిటి?' అని
నిన్ను అడిగినప్పుడు, '"మీరే ఆ భారం! నేను
మిమ్మల్ని ఎత్తి పారేస్తాను"[a] అని యెహోవా
అంటున్నాడు' అని నువ్వు వాళ్లతో చెప్పాలి.
34 ఏ ప్రవక్తయినా, యాజకుడైనా, ప్రజల్లో
ఎవరైనా, 'ఇదే యెహోవా భారం!'* అని అంటే,
నేను ఆ వ్యక్తి మీదికి, అతని ఇంటివాళ్ల మీదికి
నా దృష్టి మళ్లిస్తాను. 35 మీలో ప్రతీ ఒక్కరు
మీ పొరుగువానితో, మీ సహోదరునితో,
'యెహోవా ఏమని జవాబిచ్చాడు? యెహోవా
ఏమన్నాడు?' అని అంటున్నారు. 36 అయితే
యెహోవా భారం* అనే మాట ఇంకెప్పుడూ
మీరు అనకూడదు, ఎందుకంటే ఒక వ్యక్తి మాటే
అతని భారం.* మీరు జీవంగల దేవుడూ సైన్యా
లకు అధిపతీ మన దేవుడూ అయిన యెహోవా
మాటల్ని మార్చారు.

37 "నువ్వు ఆ ప్రవక్తతో ఇలా అనాలి:
'యెహోవా నీకు ఏమని జవాబిచ్చాడు?
యెహోవా ఏమన్నాడు? 38 ఒకవేళ మీరు
"యెహోవా భారం!"* అని అంటూ ఉంటే,
యెహోవా ఇలా అంటున్నాడు: "'"యెహోవా
భారం!"* అని మీరు అనకూడదు' అని నేను
చెప్పిన తర్వాత కూడా మీరు 'ఈ మాటే
యెహోవా భారం!'* అని అంటున్నారు కాబట్టి
39 ఇదిగో! నేను మిమ్మల్ని, మీకూ మీ పూర్వీ
కులకూ నేను ఇచ్చిన ఈ నగరాన్ని నా ముందు
నుండి ఎత్తి పారేస్తాను. 40 మీ మీదికి శాశ్వ
తమైన తలవంపును, శాశ్వతమైన అవమానాన్ని
తీసుకొస్తాను, అది ఎప్పటికీ మరవబడదు."'"[b]

**24** బబులోను రాజు నెబుకద్నెజరు*
యెరూషలేము నుండి యెహోయా
కీము[c] కుమారుడూ యూదా రాజూ అయిన
యెకొన్యాను,#[d] అతనితో పాటు యూదా అధిప
తుల్ని, చేతిపనివాళ్లను, కమ్మరి వాళ్లను△ బబులో
నుకు బందీలుగా తీసుకెళ్లిన తర్వాత,[e] యెహోవా
మందిరం ముందున్న రెండు అంజూర పండ్ల
గంపల్ని యెహోవా నాకు చూపించాడు. 2 ఒక
గంపలో తొలి అంజూర పండ్ల లాంటి చాలా
మంచి అంజూర పండ్లు ఉన్నాయి, మరో గంపలో

**23వ అధ్యా.**
a కీర్త 139:7
b ద్వితీ 18:20; యిర్మీ 27:9; యిర్మీ 29:21, 23
c యిర్మీ 14:14
d న్యా 3:7; 2రా 21:1, 3
e యిర్మీ 5:14
f హెబ్రీ 4:12
g ద్వితీ 18:20; యిర్మీ 14:15; యెహె 13:2, 3
h యెహె 13:7
i జెఫ 3:4
j యిర్మీ 7:8; విలా 2:14

**2వ వరుస**
a యిర్మీ 12:7
b యిర్మీ 24:9; యిర్మీ 42:18; విలా 5:20; దాని 9:16

**24వ అధ్యా.**
c 2రా 24:6; 1ది 3:16
d యిర్మీ 22:24
e 2రా 24:15, 16; యిర్మీ 29:1, 2

**23:33** *లేదా "భారమైన సందేశం." మూలభాష పదానికి రెండు అర్థాలున్నాయి: "బరువైన దైవిక సందేశం" లేదా "ఏదైనా భారమైనది."

**23:34, 36, 38** *లేదా "భారమైన సందేశం." **24:1** *అక్ష., "నెబుకద్రెజరు." #యెహోయాకీను, కొన్యా అని కూడా పిలవబడ్డాడు. △లేదా "రక్షణ గోడలు కట్టేవాళ్లను" అయ్యుంటుంది.

తినడానికి వీలుకానంత చెడ్డ అంజూర పండ్లు
ఉన్నాయి.
3 అప్పుడు యెహోవా నన్ను, “యిర్మీయా,
నీకేం కనిపిస్తోంది?” అని అడిగాడు. అందుకు
నేను, “అంజూర పండ్లు కనిపిస్తున్నాయి; మంచి
అంజూర పండ్లు చాలా బాగున్నాయి, కానీ చెడ్డవి
తినలేనంత చెడ్డగా ఉన్నాయి” అన్నాను.
4 తర్వాత యెహోవా వాక్యం నా దగ్గరికి
వచ్చి ఇలా అంది: 5 “ఇశ్రాయేలు దేవుడైన
యెహోవా ఇలా అంటున్నాడు: ‘నేను ఈ స్థలం
నుండి కల్దీయుల దేశానికి బందీలుగా పంపిం
చిన యూదా వాళ్లను ఈ మంచి అంజూర
పండ్లలా ఎంచుతాను, వాళ్లకు మంచి చేస్తాను.
6 వాళ్లకు మంచి చేయడానికి నేను వాళ్ల
మీద దృష్టి నిలుపుతాను, వాళ్లను ఈ దేశా
నికి తిరిగి రప్పిస్తాను.[a] నేను వాళ్లను కడతాను
గానీ కూలగొట్టను; నాటుతాను గానీ పెల్లగిం
చను.[b] 7 నేను యెహోవానని తెలుసుకునే
హృదయాన్ని వాళ్లకు ఇస్తాను.[c] వాళ్లు నిండు
హృదయంతో నా దగ్గరికి తిరిగొస్తారు కాబట్టి,
వాళ్లు నా ప్రజలుగా ఉంటారు, నేను వాళ్లకు దేవు
నిగా ఉంటాను.[d]
8 “ ‘అయితే తినడానికి వీలుకానంత చెడ్డగా
ఉన్న చెడ్డ అంజూర పండ్ల గురించి[e] యెహోవా
ఇలా అంటున్నాడు: “నేను యూదా రాజైన సిద్కి
యాను,[f] అతని అధిపతుల్ని, ఈ దేశంలో గానీ
ఐగుప్తు దేశంలో గానీ నివసిస్తున్న మిగిలిన
యెరూషలేము ప్రజల్ని[g] ఈ అంజూర పండ్లలా
ఎంచుతాను. 9 నేను వాళ్లమీదికి తీసుకొచ్చే
విపత్తును చూసి భూమ్మీది రాజ్యాలన్నీ భయ
పడతాయి.[h] ప్రజలు వాళ్లను నిందిస్తారు; వాళ్ల
మీద సామెత చెప్పుకుంటారు; నేను వాళ్లను చెద
రగొట్టే స్థలాలన్నిటిలో[i] ప్రజలు వాళ్లను ఎగతాళి
చేస్తారు, శపిస్తారు.[j] 10 నేను వాళ్లకూ వాళ్ల
పూర్వీకులకూ ఇచ్చిన దేశం నుండి వాళ్లు తుడి
చిపెట్టుకుపోయేంత వరకు వాళ్లమీదికి ఖడ్గాన్ని,
కరువును, తెగులును[k] పంపిస్తాను.” ’ ”[l]

**25** యోషీయా కుమారుడూ యూదా
రాజూ అయిన యెహోయాకీము పరి
పాలన నాలుగో సంవత్సరంలో యూదా ప్రజ
లందరి గురించి దేవుని వాక్యం యిర్మీయా
దగ్గరికి వచ్చింది.[a] అది బబులోను రాజు నెబు
కద్నెజరు* పరిపాలనలో మొదటి సంవత్సరం.
2 యూదా ప్రజలందరి గురించి,* యెరూష
లేము నివాసులందరి గురించి యిర్మీయా ప్రవక్త
చెప్పిన మాటలు ఇవి:
3 “ఆమోను కుమారుడూ యూదా రాజూ
అయిన యోషీయా పరిపాలనలోని 13వ
సంవత్సరం నుండి ఈ రోజు వరకు, ఈ 23
సంవత్సరాలు యెహోవా వాక్యం నా దగ్గరికి
వచ్చింది, నేను పదేపదే* మీతో మాట్లా
డుతూ వచ్చాను, కానీ మీరు వినలేదు.[b]
4 యెహోవా తన సేవకులైన ప్రవక్తలందర్నీ మీ
దగ్గరికి పంపించాడు, వాళ్లను పదేపదే* పంపిం
చాడు, కానీ మీరు వినలేదు, పట్టించుకోలేదు.
5 వాళ్లు ఇలా చెప్పేవాళ్లు: ‘దయచేసి మీరంతా
మీ చెడ్డమార్గాల్ని, మీ చెడ్డపనుల్ని విడిచి
పెట్టండి;[c] అప్పుడు మీరు, చాలాకాలం క్రితం
మీకూ మీ పూర్వీకులకూ యెహోవా ఇచ్చిన ఈ
దేశంలో ఎక్కువకాలం పాటు నివసిస్తూ ఉంటారు.
6 వేరే దేవుళ్లను అనుసరించకండి, పూజించ
కండి, వాటికి వంగి నమస్కారం చేయకండి; మీ
చేతులతో చేసినవాటితో నాకు కోపం తెప్పించ
కండి; లేదంటే నేను మీ మీదికి విపత్తు
రప్పిస్తాను.’
7 “ ‘కానీ మీరు నా మాట వినలేదు. బదు
లుగా మీ చేతులతో చేసినవాటితో నాకు కోపం
తెప్పించి, మీ మీదికి విపత్తు తెచ్చుకున్నారు’[d]
అని యెహోవా అంటున్నాడు.
8 “అందుకే సైన్యాలకు అధిపతైన యెహోవా
ఇలా చెప్తున్నాడు: ‘ “మీరు నా మాటలకు లోబడ
లేదు కాబట్టి 9 నేను ఉత్తర దేశ కుటుంబా
లన్నిటినీ, నా సేవకుడైన బబులోను రాజు నెబు
కద్నెజరును*[e] రప్పిస్తున్నాను”[f] అని యెహోవా
అంటున్నాడు. “నేను వాళ్లను ఈ దేశం మీదికి,
దాని నివాసుల మీదికి, ఈ చుట్టుపక్కల
దేశాలన్నిటి మీదికి[g] రప్పిస్తాను.[h] నేను వాటిని
సమూలనాశనం చేస్తాను, ప్రజలు వాటిని చూసి
భయపడతారు, ఈలలు వేస్తారు. అవి ఎప్పటికీ

**25:1** *అక్ష., “నెబుకద్రెజరు.” **25:2** *లేదా “ప్రజలందరికి.” **25:3, 4** *అక్ష., “పెందలకడే లేచి.” **25:9** *అక్ష., “నెబుకద్రెజరును.”

**24వ అధ్యా.**
a ఎజ్రా 1:3; యిర్మీ 29:10; యెహె 36:24
b యిర్మీ 1:10; యిర్మీ 30:18
c ద్వితీ 30:6; యిర్మీ 31:33; యెహె 11:19
d యిర్మీ 30:22; జెక 8:8
e యిర్మీ 29:17
f 2రా 25:6, 7; యెహె 12:12, 13
g యిర్మీ 44:1
h యిర్మీ 34:17
i ద్వితీ 28:64
j యిర్మీ 26:4, 6; యిర్మీ 29:22
k ద్వితీ 28:59; యిర్మీ 15:2; యెహె 7:15
l లేవీ 26:33

**2వ వరుస**

**25వ అధ్యా.**
a 2రా 24:1; యిర్మీ 46:2; దాని 1:1
b యిర్మీ 7:13; యిర్మీ 13:10
c యెష 55:7; యిర్మీ 18:11; యిర్మీ 35:15; యెహె 18:30; యెహె 33:11
d ద్వితీ 32:21; నెహె 9:26
e యిర్మీ 27:6; యిర్మీ 43:10
f యెష 5:26; యిర్మీ 1:15
g యెహె 26:7; యెహె 29:19; హబ 1:6
h ద్వితీ 28:49, 50; యిర్మీ 5:15; యెహె 7:24

పాడుబడ్డ స్థితిలోనే ఉంటాయి. 10 సంతోష
ధ్వని, ఉల్లాస ధ్వని, పెళ్లికుమారుడి స్వరం, పెళ్లి
కూతురి స్వరం, తిరుగలి చప్పుడు ఇక వాటిలో
వినిపించకుండా చేస్తాను,[a] దీపం వెలుగు కని
పించకుండా చేస్తాను. 11 ఈ దేశమంతా శిథి
లాల కుప్పలా, భయంకరంగా తయారౌతుంది.
ఈ దేశాలు బబులోను రాజును 70 సంవత్స
రాలు సేవించాల్సి ఉంటుంది.”’[b]

12 “‘అయితే 70 సంవత్సరాలు పూర్తయిన
తర్వాత,[c] నేను బబులోను రాజును, ఆ దేశాన్ని
వాళ్ల దోషాన్ని బట్టి లెక్క అడుగుతాను’*[d]
అని యెహోవా అంటున్నాడు. ‘నేను కల్దీయుల
దేశాన్ని ఎప్పటికీ పాడుబడిన స్థలంగా ఉండేలా
చేస్తాను.[e] 13 నేను ఆ దేశానికి వ్యతిరేకంగా
పలికిన, దేశాలన్నిటి గురించి యిర్మీయా ప్రవ
చించిన, ఈ పుస్తకంలో రాయబడిన మాటలన్ని
టినీ ఆ దేశం మీదికి రప్పిస్తాను. 14 వాళ్లను
చాలా దేశాలవాళ్లు, గొప్పగొప్ప రాజులు[f] బాని
సలుగా చేసుకుంటారు;[g] వాళ్ల పనుల్ని బట్టి,
వాళ్లు తమ చేతులతో చేసినవాటిని బట్టి నేను
వాళ్లకు ప్రతీకారం చేస్తాను.’”[h]

15 ఎందుకంటే ఇశ్రాయేలు దేవుడైన
యెహోవా నాకు ఇలా చెప్పాడు: “నా చేతిలో
నుండి ఉగ్రత అనే ఈ ద్రాక్షారసం గిన్నెను
తీసుకొని, నేను నిన్ను పంపించే దేశాలన్ని
టితో దాన్ని తాగించు. 16 వాళ్లు తాగి, తూలు
తారు; నేను వాళ్ల మధ్యకు పంపిస్తున్న ఖడ్గాన్ని
బట్టి పిచ్చివాళ్లలా ప్రవర్తిస్తారు.”[i]

17 కాబట్టి నేను యెహోవా చేతిలో నుండి
ఆ గిన్నె తీసుకుని, యెహోవా నన్ను
పంపించిన దేశాలన్నిటితో దాన్ని తాగించాను.[j]
18 ముందుగా యెరూషలేముతో, యూదా నగ
రాలతో,[k] వాటి రాజులతో, వాటి అధిపతులతో
దాన్ని తాగించాను. వాటిని, వాళ్లను నాశనం
చేయాలని, భయంకరంగా మార్చాలని, ప్రజలు
ఈలలు వేసేలా చేయాలని, శాపంగా చేయా
లని అలా తాగించాను. ఇప్పుడు పరిస్థితి అలాగే
ఉంది; 19 తర్వాత ఐగుప్తు రాజు ఫరోతో,
అతని సేవకులతో, అధిపతులతో, అతని ప్రజ
లందరితో,[l] 20 వాళ్ల మధ్య నివసించే పర
దేశులందరితో; ఊజు దేశపు రాజులందరితో;
ఫిలిష్తీయుల[a] దేశపు రాజులందరితో, అంటే
అష్కెలోను[b] రాజుతో, గాజా రాజుతో, ఎక్రోను
రాజుతో, అష్డోదులో మిగిలినవాళ్ల రాజుతో;
21 ఎదోముతో,[c] మోయాబుతో,[d] అమ్మోనీయు
లతో;[e] 22 తూరు రాజులందరితో, సీదోను
రాజులందరితో,[f] సముద్రంలోని ద్వీపాల రాజు
లతో; 23 దెదానుతో,[g] తేమాతో, బూజుతో,
కణతల పక్క వెంట్రుకలు గొరిగించుకున్న వాళ్లం
దరితో;[h] 24 అరబీయుల[i] రాజులందరితో,
ఎడారిలో నివసించే రకరకాల ప్రజల రాజులం
దరితో; 25 జిమ్రీ రాజులందరితో, ఏలాము[j]
రాజులందరితో, మాదీయుల రాజులందరితో;[k]
26 దగ్గర్లో గానీ దూరంలో గానీ ఉన్న ఉత్తర
రాజులందరితో ఒకరి తర్వాత ఒకరితో, భూమ్మీ
దున్న ఇతర రాజ్యాలన్నిటితో దాన్ని తాగిం
చాను; వాళ్ల తర్వాత షేషకు*[l] రాజు దాన్ని
తాగుతాడు.

27 “నువ్వు వాళ్లకు ఇలా చెప్పాలి: ‘ఇశ్రా
యేలు దేవుడూ సైన్యాలకు అధిపతీ అయిన
యెహోవా ఏమంటున్నాడంటే, “తాగండి, మత్తెక్కే
దాకా తాగి కక్కుకోండి, పడిపోయి మళ్లీ
లేవకండి.[m] ఎందుకంటే, నేను మీ మధ్యకు
ఖడ్గాన్ని పంపిస్తున్నాను.”’ 28 ఒకవేళ వాళ్లు
నీ చేతిలో నుండి ఆ గిన్నెను తీసుకుని
తాగడానికి ఇష్టపడకపోతే నువ్వు వాళ్లతో ఇలా
అనాలి: ‘సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా
చెప్తున్నాడు: “మీరు ఖచ్చితంగా దీన్ని తాగాలి!
29 ఎందుకంటే, నేను నా పేరు పెట్టబడిన
నగరం మీదికే ముందుగా విపత్తు తీసుకొ
స్తుంటే,[n] మీరు శిక్షను తప్పించుకుంటారా?”’[o]

“‘మీరు శిక్షను తప్పించుకోరు, ఎందుకంటే
భూనివాసులందరి మీదికి నేను ఖడ్గాన్ని
రప్పిస్తున్నాను’ అని సైన్యాలకు అధిపతైన
యెహోవా అంటున్నాడు.

30 “నువ్వు వాళ్ల దగ్గర ఈ మాటలన్నీ ప్రవ
చించి, వాళ్లతో ఇలా అనాలి:

‘పైనుండి యెహోవా గర్జిస్తాడు,

**25వ అధ్యా.**
a యెష 24:7
b 2ది 36:20, 21; దాని 9:2; జెక 1:12
c ద్వితీ 30:3; ఎజ్రా 1:1, 2; యిర్మీ 29:10
d యెష 47:1; యిర్మీ 51:1; దాని 5:26, 30
e యెష 13:1, 19; యెష 14:4, 23
f యిర్మీ 50:9; యిర్మీ 51:27
g యెష 14:2; హబ 2:8
h కీర్త 137:8; యిర్మీ 50:29; యిర్మీ 51:6, 24; ప్రక 18:6
i యిర్మీ 51:7; విలా 4:21; యెహె 23:32-34
j యిర్మీ 1:10
k యెష 51:17
l యిర్మీ 46:2

**2వ వరుస**
a యిర్మీ 47:1
b యిర్మీ 47:5
c యిర్మీ 49:17
d యిర్మీ 48:1
e యిర్మీ 49:1
f యిర్మీ 27:2, 3; యిర్మీ 47:4
g యిర్మీ 49:8
h యిర్మీ 9:25, 26
i యిర్మీ 49:31, 32
j యిర్మీ 49:34
k యిర్మీ 51:11
l యిర్మీ 51:41
m హబ 2:16
n యిర్మీ 7:12, 14; దాని 9:18; హోషే 12:2
o యిర్మీ 49:12

25:12 *లేదా “శిక్షిస్తాను.”

25:26 *బాబెలుకు (బబులోనుకు) రహస్య పేరు అని అనిపిస్తుంది.

తన పవిత్ర నివాస స్థలం నుండి ఆయన
తన స్వరం వినిపిస్తాడు.
ఆయన తన నివాస స్థలం మీద బిగ్గరగా
గర్జిస్తాడు.
ద్రాక్షల్ని తొక్కేవాళ్లలా అరుస్తూ,
భూనివాసులందరికీ వ్యతిరేకంగా విజయ
గీతం పాడతాడు.'
31 యెహోవా ఇలా ప్రకటిస్తున్నాడు: 'భూమి
అంచుల వరకు ఒక శబ్దం మారుమో
గుతుంది,
ఎందుకంటే, దేశాలతో యెహోవాకు ఒక
వ్యాజ్యం ఉంది.
ఆయనే స్వయంగా మనుషులందరి మీద
తీర్పు ప్రకటిస్తాడు.[a]
దుష్టుల్ని ఖడ్గానికి అప్పగిస్తాడు.'
32 సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా
అంటున్నాడు:
'ఇదిగో! దేశం నుండి దేశానికి విపత్తు
వ్యాపిస్తుంది,[b]
భూమి సుదూర ప్రాంతాల నుండి
భయంకరమైన తుఫాను బయల్దేరు
తుంది.[c]

33 " 'ఆ రోజు యెహోవా చేత హతులైన
వాళ్లు భూమి ఈ చివరి నుండి ఆ చివరి వరకు
పడి ఉంటారు. ఎవరూ వాళ్ల గురించి ఏడ్వరు,
వాళ్లను పోగుచేయరు, పాతిపెట్టరు. వాళ్లు నేల
మీద ఎరువు అవుతారు.'

34 కాపరులారా, ఏడ్వండి, కేకలు వేయండి!
మందలోని ప్రధానులారా, బూడిదలో
పడి దొర్లండి,
ఎందుకంటే మిమ్మల్ని వధించే సమయం,
మీరు చెదిరిపోయే సమయం
వచ్చేసింది,
మీరు అమూల్యమైన పాత్రలా పగలగొట్ట
బడతారు!
35 కాపరులు పారిపోవడానికి స్థలం లేదు,
మందలోని ప్రధానులు తప్పించుకోలేరు.
36 ఇదిగో! కాపరుల ఆర్తనాదాలు,
మందలోని ప్రధానుల ఏడ్పులు
వినిపిస్తున్నాయి.

**25వ అధ్యా.**
a యోవే 3:2
b యెష 34:2, 3 యిర్మీ 25:17
c జెఫ 3:8

**2వ వరుస**
a హోషే 5:14

**26వ అధ్యా.**
b 2రా 23:34 2ది 36:4 యిర్మీ 25:1 యిర్మీ 35:1 యిర్మీ 36:1
c యెష 55:7 యిర్మీ 18:7, 8 యిర్మీ 36:3 యోహా 18:27
d 2రా 17:13, 14 యిర్మీ 7:12-14 యిర్మీ 25:3
e కీర్త 78:60
f యిర్మీ 24:9

ఎందుకంటే, యెహోవా వాళ్ల పచ్చిక
బయళ్లను నాశనం చేస్తున్నాడు.
37 యెహోవా కోపాగ్ని వల్ల
ప్రశాంతమైన నివాస స్థలాలు నిర్జీవంగా
తయారయ్యాయి.
38 ఆయన కొదమ సింహంలా తన
విశ్రాంతి స్థలం నుండి
బయల్దేరాడు,[a]
ఎందుకంటే క్రూరమైన ఖడ్గం వల్ల,
ఆయన కోపాగ్ని వల్ల
దేశం భయంకరంగా తయారైంది."

26 యోషీయా కుమారుడూ, యూదా
రాజూ అయిన యెహోయాకీము[b]
పరిపాలన ఆరంభంలో యెహోవా వాక్యం ఇలా
చెప్పింది: 2 "యెహోవా ఇలా అంటున్నాడు,
'నువ్వు యెహోవా మందిర ప్రాంగణంలో నిల
బడి, యెహోవా మందిరంలో ఆరాధించడానికి*
లోపలికి వస్తున్న యూదా నగరాల ప్రజలం
దరి గురించి# ప్రకటించు. నేను నీకు ఆజ్ఞాపించే
దంతా వాళ్లకు చెప్పు; ఒక్కమాట కూడా విడిచి
పెట్టకు. 3 బహుశా వాళ్లు విని, ప్రతీ
ఒక్కరు తమ చెడ్డ మార్గం నుండి పక్కకు
మళ్లుతారేమో. అప్పుడు నేను, వాళ్ల చెడ్డ
పనుల్ని బట్టి వాళ్లమీదికి తీసుకురావాలనుకున్న
విపత్తు విషయంలో నా మనసు మార్చుకుం
టాను.*[c] 4 వాళ్లకు ఇలా చెప్పు: "యెహోవా
ఇలా అంటున్నాడు, 'మీరు నా మాట వినక
పోతే, అంటే నేను మీ ముందు ఉంచిన
నా ధర్మశాస్త్రాన్ని* పాటించకుండా, 5 నేను
మీ దగ్గరికి పదేపదే* పంపిస్తున్న నా సేవకు
లైన ప్రవక్తల మాటల్ని ఇప్పటిలాగే వినకుండా
ఉంటే,[d] 6 నేను ఈ మందిరాన్ని షిలోహులా[e]
చేస్తాను, ఈ నగరాన్ని భూమ్మీదున్న దేశాలన్నీ
శపించేలా చేస్తాను.' " ' "[f]

7 యిర్మీయా యెహోవా మందిరంలో ఈ
మాటలు చెప్పడం యాజకులు, ప్రవక్తలు,

**26:2** *లేదా "వంగి నమస్కరించడానికి." #లేదా "ప్రజలందరికి." **26:3** *లేదా "విచారపడతాను." **26:4** *లేదా "ఉపదేశాన్ని." **26:5** *అక్ష., "పెంద లకడే లేచి."

ప్రజలందరు విన్నారు.[a] 8 యిర్మీయా
యెహోవా ఆజ్ఞాపించిన మాటలన్నిటినీ
ప్రజలకు చెప్పడం పూర్తయిన తర్వాత, యాజ
కులు, ప్రవక్తలు, ప్రజలందరు అతన్ని పట్టుకుని
ఇలా అన్నారు: "నువ్వు ఖచ్చితంగా చస్తావు.
9 నువ్వు, 'ఈ మందిరం షిలోహులా అవు
తుంది, ఈ నగరం నాశనమైపోతుంది, దీనిలో
ఎవ్వరూ నివసించరు' అంటూ యెహోవా పేరున
ఎందుకు ప్రవచించావు?" అప్పుడు ప్రజలందరూ
యెహోవా మందిరంలో యిర్మీయా చుట్టూ గుమి
కూడారు.

10 యూదా అధిపతులు ఈ విషయం
గురించి విన్నప్పుడు, వాళ్లు యూదా రాజు
రాజభవనం నుండి యెహోవా మందిరానికి
వచ్చి, యెహోవా మందిర కొత్త ద్వారం
ప్రవేశం దగ్గర[b] కూర్చున్నారు. 11 అప్పుడు
యాజకులు, ప్రవక్తలు అధిపతులతో, ప్రజలం
దరితో ఇలా అన్నారు: "ఈ మనిషి మరణ
శిక్షకు అర్హుడు.[c] ఎందుకంటే, ఇతను ఈ నగ
రానికి వ్యతిరేకంగా ప్రవచించాడు. ఆ మాటలు
మీరే చెవులారా విన్నారు."[d]

12 అప్పుడు యిర్మీయా అధిపతులందరితో,
ప్రజలందరితో ఇలా అన్నాడు: "మీరు విన్న
మాటల్ని, అంటే ఈ మందిరానికి, ఈ నగరా
నికి వ్యతిరేకంగా నేను మాట్లాడిన మాట
లన్నిటినీ ప్రవచించడానికి యెహోవాయే నన్ను
పంపాడు.[e] 13 కాబట్టి, ఇప్పుడు మీరు మీ
మార్గాల్ని, మీ ప్రవర్తనను మార్చుకుని మీ దేవు
డైన యెహోవా స్వరానికి లోబడండి. అప్పుడు
యెహోవా మీకు వ్యతిరేకంగా చెప్పిన విపత్తు
విషయంలో తన మనసు మార్చుకుంటాడు.*[f]
14 ఇక నా విషయానికొస్తే, నేను మీ చేతుల్లో
ఉన్నాను. మీకు ఏది మంచిదనిపిస్తే, ఏది సరై
నదనిపిస్తే అది నాకు చేయండి. 15 అయితే
ఒక్క విషయం తెలుసుకోండి: మీరు నన్ను
చంపితే, ఒక నిర్దోషి రక్తాపరాధం మీ మీదికి,
ఈ నగరం మీదికి, దాని నివాసుల మీదికి
వస్తుంది. ఎందుకంటే, మీరు వింటుండగా ఈ
మాటలన్నిటినీ చెప్పడానికి యెహోవాయే మీ
దగ్గరికి నన్ను పంపించాడు, ఇది వాస్తవం."

**26వ అధ్యా.**
a యిర్మీ 26:2
b యిర్మీ 36:10
c యిర్మీ 18:19, 20
d యిర్మీ 38:4
e యిర్మీ 1:17
f యిర్మీ 7:3; యిర్మీ 36:3; యెహె 18:32; యోనా 3:9

**2వ వరుస**
a 2ది 29:1
b మీకా 1:1
c కీర్త 79:1; యిర్మీ 9:11
d మీకా 3:12
e 2ది 32:26
f యెహో 15:20, 60; యెహో 18:11, 14; 1స 7:2
g 2రా 23:34; 2ది 36:5
h 2ది 16:10
i యిర్మీ 36:11, 12

16 అప్పుడు అధిపతులు, ప్రజలందరు
యాజకులతో, ప్రవక్తలతో ఇలా అన్నారు:
"ఇతను మరణశిక్షకు తగినవాడు కాదు, ఎందు
కంటే ఇతను మన దేవుడైన యెహోవా పేరున
మనతో మాట్లాడాడు."

17 అంతేకాదు, దేశంలోని పెద్దల్లో కొందరు
లేచి, ప్రజలందరితో ఇలా అన్నారు:
18 "యూదా రాజైన హిజ్కియా[a] రోజుల్లో
మోరష్తీకి చెందిన మీకా[b] ప్రవచించాడు, అతను
యూదా ప్రజలందరితో ఇలా అన్నాడు, 'సైన్యా
లకు అధిపతైన యెహోవా ఇలా అంటున్నాడు:

"సీయోను ఒక పొలంలా
దున్నబడుతుంది,
యెరూషలేము శిథిలాల కుప్పల్లా
మారుతుంది,[c]
మందిర* పర్వతం అడవిలోని ఎత్తైన
స్థలాల్లా అవుతుంది." '[d]

19 "అప్పుడు యూదా రాజైన హిజ్కియా,
యూదా ప్రజలందరూ అతన్ని చంపేశారా?
అతను యెహోవాకు భయపడి, యెహోవా
అనుగ్రహం కోసం వేడుకోలేదా? అప్పుడు
యెహోవా వాళ్లకు వ్యతిరేకంగా చెప్పిన విపత్తు
విషయంలో తన మనసు మార్చుకోలేదా?*[e]
కాబట్టి మనం మనమీదికి గొప్ప విపత్తును
తెచ్చుకోబోతున్నాం.

20 "ఇంకో వ్యక్తి కూడా యెహోవా పేరున
ప్రవచించాడు, అతను కిర్యత్యారీముకు[f] చెందిన
షెమయా కుమారుడైన ఊరియా. అతను కూడా
యిర్మీయా లాంటి మాటలే అంటూ ఈ నగరా
నికి, ఈ దేశానికి వ్యతిరేకంగా ప్రవచించాడు.
21 అతని మాటల్ని యెహోయాకీము[g] రాజు,
అతని శూరులందరూ, అధిపతులందరూ
విన్నారు; రాజు అతన్ని చంపాలని చూశాడు.[h]
ఊరియా దాని గురించి విన్నప్పుడు భయ
పడి ఐగుప్తుకు పారిపోయాడు. 22 అప్పుడు
యెహోయాకీము రాజు అక్బోరు కుమారు
డైన ఎల్నాతానును,[i] అతనితో పాటు ఇంకొంత
మందిని ఐగుప్తుకు పంపాడు. 23 వాళ్లు ఊరి

26:13 *లేదా "విచారపడతాడు."

26:18 *లేదా "ఆలయ." 26:19 *లేదా "విచార
పడలేదా?"

యాను ఐగుప్తు నుండి యెహోయాకీము రాజు
దగ్గరికి తీసుకొచ్చారు. అప్పుడతను ఊరియాను
కత్తితో చంపి,[a] అతని శవాన్ని సామాన్యుల
సమాధి స్థలంలో పడేశాడు.”

**24** అయితే షాఫాను[b] కుమారుడైన అహీ
కాము[c] యిర్మీయాకు సహాయం చేశాడు, కాబట్టి
వాళ్లు అతన్ని చంపడానికి ప్రజలకు అప్పగిం
చలేదు.[d]

**27** యోషీయా కుమారుడూ యూదా
రాజూ అయిన యెహోయాకీము పరి
పాలన ఆరంభంలో యెహోవా వాక్యం యిర్మీయా
దగ్గరికి వచ్చి ఇలా చెప్పింది: **2** “యెహోవా
నాకు ఇలా చెప్పాడు: ‘నీ కోసం కట్లను,
కాడి మానుల్ని చేసుకుని నీ మెడమీద పెట్టుకో.
**3** తర్వాత వాటిని యెరూషలేములోని యూదా
రాజైన సిద్కియా దగ్గరికి వచ్చిన సందేశకుల
ద్వారా ఎదోము[e] రాజు దగ్గరికి, మోయాబు[f]
రాజు దగ్గరికి, అమ్మోనీయుల[g] రాజు దగ్గరికి,
తూరు[h] రాజు దగ్గరికి, సీదోను[i] రాజు దగ్గ
రికి పంపించు. **4** వాళ్ల యజమానులకు ఈ
ఆజ్ఞను చెప్పమను:

“ ‘ “ఇశ్రాయేలు దేవుడూ సైన్యాలకు అధి
పతీ అయిన యెహోవా ఇలా అంటున్నాడు;
మీరు మీ యజమానులకు చెప్పాల్సింది ఇదే:
**5** ‘నా గొప్ప శక్తితో, చాచిన బాహువుతో
భూమిని, మనుషుల్ని, నేలమీదున్న జంతువుల్ని
చేసింది నేనే; నేను వీటన్నిటినీ నాకు నచ్చిన*
వాళ్ల చేతికి అప్పగించాను.[j] **6** ఇప్పుడు నేను
ఈ దేశాలన్నిటినీ నా సేవకుడైన బబులోను
రాజు నెబుకద్నెజరు చేతికి అప్పగించాను;[k]
అతన్ని సేవించేలా చివరికి జంతువుల్ని కూడా
నేను అతనికి అప్పగించాను. **7** అతని దేశం
వంతు వచ్చేవరకు దేశాలన్నీ అతనికి, అతని
కుమారుడికి, అతని మనవడికి సేవచేస్తాయి;[l]
అప్పుడు చాలా దేశాలు, గొప్పగొప్ప రాజులు
అతన్ని బానిసగా చేసుకుంటారు.’[m]

**8** “ ‘ “ ‘ఏ దేశమైనా, రాజ్యమైనా బబులోను
రాజు నెబుకద్నెజరుకు సేవచేయడానికి, బబు
లోను రాజు కాడి కింద మెడ వంచడానికి ఒప్పు
కోకపోతే నేను ఆ దేశాన్ని ఖడ్గంతో, కరువుతో,
తెగులుతో శిక్షిస్తాను;[a] అతని ద్వారా వాళ్లను
పూర్తిగా నాశనం చేసేవరకు అలా చేస్తాను’ అని
యెహోవా ప్రకటిస్తున్నాడు.

**9** “ ‘ “ ‘కాబట్టి, “మీరు బబులోను రాజుకు
సేవచేయరు” అని మీ ప్రవక్తలు, సోదెగాళ్లు,
కలలు కనేవాళ్లు, ఇంద్రజాలకులు, మాంత్రికులు
చెప్తున్న మాటలు వినకండి. **10** ఎందుకంటే
వాళ్లు మీకు అబద్ధ ప్రవచనాలు చెప్తున్నారు.
మీరు వాళ్ల మాట వింటే, మీరు మీ దేశం నుండి
దూరంగా తీసుకెళ్లబడతారు; నేను మిమ్మల్ని
చెదరగొడతాను, మీరు నశించిపోతారు.

**11** “ ‘ “ ‘అయితే బబులోను రాజు కాడి
కింద మెడను వంచి, అతనికి సేవచేసే జనాన్ని
తమ దేశంలోనే ఉండనిస్తాను, వాళ్లు దాన్ని
సేద్యం చేసుకుంటూ, అక్కడే నివసిస్తారు’ అని
యెహోవా ప్రకటిస్తున్నాడు.” ’ ”

**12** యూదా రాజైన సిద్కియాతో[b] కూడా
నేను అలాగే చెప్పాను: “మీరు ప్రాణాలతో ఉండా
లంటే, బబులోను రాజు కాడి కింద మెడలు
వంచి అతనికి, అతని ప్రజలకు సేవచే
యండి.[c] **13** బబులోను రాజుకు సేవచేయని
దేశాల గురించి యెహోవా చెప్పినట్టు, నువ్వూ
నీ ప్రజలూ ఖడ్గం వల్ల,[d] కరువు వల్ల,[e] తెగులు
వల్ల[f] ఎందుకు చనిపోవాలి? **14** ‘మీరు బబు
లోను రాజుకు సేవచేయరు’ అని మీతో చెప్తున్న
ప్రవక్తల మాటలు వినకండి.[g] ఎందుకంటే, వాళ్లు
మీకు అబద్ధ ప్రవచనాలు చెప్తున్నారు.[h]

**15** “ ‘నేను వాళ్లను పంపలేదు, అయినా
వాళ్లు నా పేరున అబద్ధాలు ప్రవచిస్తున్నారు.
మీరు వాళ్ల మాటలు వింటే, నేను మిమ్మల్ని
చెదరగొడతాను, మీరూ మీకు ప్రవచనాలు
చెప్తున్న ఆ ప్రవక్తలూ నశించిపోతారు’ అని
యెహోవా ప్రకటిస్తున్నాడు.”[i]

**16** యాజకులతో, ప్రజలందరితో నేను ఇలా
అన్నాను: “యెహోవా ఇలా అంటున్నాడు:
‘ “ఇదిగో! యెహోవా మందిరంలోని పాత్రలు
త్వరలోనే బబులోను నుండి తీసుకురాబడ
తాయి!” అని ప్రవచిస్తున్న ప్రవక్తల మాటలు
వినకండి.[j] ఎందుకంటే వాళ్లు మీకు అబద్ధ
ప్రవచనాలు చెప్తున్నారు.[k] **17** వాళ్ల మాటలు

27:5 *అక్ష., “నా దృష్టికి సరైనదని అనిపించిన.”

**26వ అధ్యా.**
a యిర్మీ 2:30
b 2రా 22:10
c 2రా 22:12, 13; యిర్మీ 39:13, 14; యిర్మీ 40:5
d 1రా 18:4

**27వ అధ్యా.**
e యెహె 25:12, 13
f యిర్మీ 48:1; యెహె 25:8, 9
g యిర్మీ 49:1, 2
h యెష 23:1; యిర్మీ 47:4
i యెష 23:4; యోవే 3:4
j దాని 4:17
k యిర్మీ 25:9; యిర్మీ 28:14; దాని 2:37, 38
l యిర్మీ 50:14, 27; దాని 5:26, 30
m యిర్మీ 25:12, 14; యిర్మీ 51:11

**2వ వరుస**
a యెహె 26:7, 8
b 2రా 24:17; యిర్మీ 37:1
c యిర్మీ 38:2, 20
d 2రా 25:7
e 2రా 25:3
f యెహె 14:21
g యిర్మీ 28:1, 2; యిర్మీ 28:11; యిర్మీ 37:19
h యిర్మీ 14:14; యిర్మీ 23:21; యిర్మీ 28:15; యిర్మీ 29:8, 9; యెహె 13:6
i యిర్మీ 20:6; యిర్మీ 29:21; యెహె 13:3
j 2రా 24:11, 13; 2ది 36:7; యిర్మీ 28:1-3; దాని 1:1, 2
k యిర్మీ 14:13

వినకండి. బబులోను రాజుకు సేవచేయండి,
అప్పుడు మీరు ప్రాణాలతో ఉంటారు.[a] ఈ నగరం
ఎందుకు పాడైపోవాలి? **18** వాళ్లు నిజంగా
ప్రవక్తలైతే, యెహోవా వాక్యం వాళ్ల దగ్గర ఉంటే,
యెహోవా మందిరంలో, యూదా రాజు రాజ
భవనంలో, యెరూషలేములో మిగిలిన పాత్రలు
బబులోనుకు తీసుకెళ్లబడకుండా ఉండేలా
వాళ్లు సైన్యాలకు అధిపతైన యెహోవాను వేడు
కోవాలి.’

**19** “ఎందుకంటే స్తంభాల[b] గురించి,
సముద్రం*[c] గురించి, బండ్ల[d] గురించి, ఈ నగ
రంలో మిగిలిన ఇతర పాత్రల గురించి
సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా అంటు
న్నాడు. **20** అవి బబులోను రాజు నెబు
కద్నెజరు యెరూషలేము నుండి యెహోయా
కీము కుమారుడూ యూదా రాజూ అయిన
యెకొన్యాను, యూదా, యెరూషలేముల ప్రము
ఖులందర్నీ బబులోనుకు బందీలుగా తీసుకెళ్లి
నప్పుడు పట్టుకెళ్లని పాత్రలు;[e] **21** అవును,
యెహోవా మందిరంలో, యూదా రాజు రాజ
భవనంలో, యెరూషలేములో మిగిలిన పాత్రల
గురించి, ఇశ్రాయేలు దేవుడూ సైన్యాలకు అధి
పతీ అయిన యెహోవా ఇలా అంటున్నాడు:
**22** ‘ “వాటిని బబులోనుకు తీసుకెళ్తారు,[f] నేను
వాటిమీద దృష్టిపెట్టే రోజు వరకు అవి అక్కడే
ఉంటాయి. తర్వాత నేను వాటిని వెనక్కి తీసు
కొచ్చి, ఈ స్థలంలో ఉంచుతాను” అని యెహోవా
ప్రకటిస్తున్నాడు.’ ”[g]

**28** అదే సంవత్సరం, అంటే యూదా
రాజైన సిద్కియా[h] పరిపాలన ఆరం
భంలోని నాలుగో సంవత్సరం, ఐదో నెలలో
గిబియోనుకు[i] చెందిన అజ్జూరు కుమారుడైన
హనన్యా ప్రవక్త యెహోవా మందిరంలో యాజ
కుల ముందు, ప్రజలందరి ముందు నాతో ఇలా
అన్నాడు: **2** “ఇశ్రాయేలు దేవుడూ సైన్యాలకు
అధిపతీ అయిన యెహోవా ఇలా అంటున్నాడు:
‘నేను బబులోను రాజు కాడిని విరగ్గొడతాను.[j]
**3** బబులోను రాజు నెబుకద్నెజరు ఈ స్థలం
నుండి బబులోనుకు తీసుకెళ్లిన యెహోవా
మందిరంలోని పాత్రలన్నిటినీ నేను రెండు

27:19 *అంటే, ఆలయానికి చెందిన రాగి సముద్రం.

**27వ అధ్యా.**

a యిర్మీ 27:11, యిర్మీ 38:17
b 1రా 7:15, 2రా 25:17, 2ది 4:11, 12, యిర్మీ 52:21
c 1రా 7:23
d 1రా 7:27, 2రా 25:16, 2ది 4:11, 14
e 2రా 24:14, 15, 2ది 36:10, యిర్మీ 24:1, దాని 1:2, 3
f 2రా 25:13, 14, 2ది 36:18, యిర్మీ 52:17, 18, దాని 5:3
g ఎజ్రా 1:7, ఎజ్రా 5:14

**28వ అధ్యా.**

h 2రా 24:17, 2ది 36:10
i యెహో 11:19, 2స 21:2
j యిర్మీ 27:4, 8

**2వ వరుస**

a 2రా 24:11, 13, యిర్మీ 27:16, దాని 1:2
b 2రా 23:36, 2రా 24:6
c 2రా 24:8, 2రా 25:27, యిర్మీ 37:1
d 2రా 24:12, 14, యిర్మీ 24:1
e యిర్మీ 27:2
f యిర్మీ 28:4
g యిర్మీ 27:2

సంవత్సరాల్లోనే వెనక్కి తీసుకొస్తున్నాను.’ ”[a]
**4** “ ‘యెహోయాకీము[b] కుమారుడూ యూదా
రాజూ అయిన యెకొన్యాను,[c] బబులోనుకు
బందీలుగా వెళ్లిన యూదా వాళ్లందర్నీ[d] నేను
వెనక్కి తీసుకొస్తాను. ఎందుకంటే, నేను బబు
లోను రాజు కాడిని విరగ్గొడతాను’ అని
యెహోవా ప్రకటిస్తున్నాడు.”

**5** అప్పుడు యిర్మీయా ప్రవక్త యెహోవా
మందిరంలో నిలబడివున్న యాజకుల ముందు,
ప్రజలందరి ముందు హనన్యా ప్రవక్తతో మాట్లా
డాడు. **6** యిర్మీయా ప్రవక్త ఇలా అన్నాడు:
“ఆమేన్!* యెహోవా అలాగే చేయాలి!
యెహోవా మందిరంలోని పాత్రల్ని, బందీలుగా
వెళ్లిన ప్రజలందర్నీ బబులోను నుండి ఈ స్థలా
నికి తీసుకురావడం ద్వారా నువ్వు చెప్పిన ప్రవ
చనాన్ని యెహోవా నెరవేర్చాలి! **7** అయితే,
దయచేసి నీ ముందు, ఈ ప్రజలందరి ముందు
నేను చెప్తున్న ఈ సందేశాన్ని విను. **8** చాలా
కాలం క్రితం, నాకన్నా, నీకన్నా ముందున్న
ప్రవక్తలు ఎన్నో దేశాల మీదికి, గొప్ప రాజ్యాల
మీదికి యుద్ధం, విపత్తు, తెగులు రావడం గురించి
ప్రవచించారు. **9** ఒక ప్రవక్త శాంతి గురించి
ప్రవచించినప్పుడు, ఆ ప్రవక్త మాట నెరవేరితే,
అప్పుడు యెహోవాయే నిజంగా ఆ ప్రవక్తను
పంపించాడని రుజువౌతుంది.”

**10** అప్పుడు హనన్యా ప్రవక్త యిర్మీయా
ప్రవక్త మెడ మీది నుండి కాడిని తీసేసి,
దాన్ని విరగ్గొట్టాడు.[e] **11** హనన్యా ప్రజలం
దరి ముందు ఇలా అన్నాడు: “యెహోవా ఏమం
టున్నాడంటే, ‘ఇదేవిధంగా నేను రెండు సంవత్స
రాల్లోనే బబులోను రాజు నెబుకద్నెజరు కాడిని
దేశాలన్నిటి మెడ మీది నుండి విరగ్గొడతాను.’ ”[f]
తర్వాత యిర్మీయా ప్రవక్త తన దారిన వెళ్లి
పోయాడు.

**12** హనన్యా ప్రవక్త యిర్మీయా ప్రవక్త మెడ
మీది నుండి కాడిని విరగ్గొట్టిన తర్వాత,
యెహోవా నుండి యిర్మీయా దగ్గరికి ఈ సందేశం
వచ్చింది: **13** “నువ్వు వెళ్లి హనన్యాతో ఇలా
చెప్పు, ‘యెహోవా ఇలా అంటున్నాడు: “నువ్వు
చెక్కతో చేసిన కాడిని విరగ్గొట్టావు,[g] అయితే

28:6 *లేదా “అలాగే జరగాలి!”

దాని స్థానంలో ఇనుప కాడి వస్తుంది.”
14 ఎందుకంటే, ఇశ్రాయేలు దేవుడూ సైన్యాలకు
అధిపతీ అయిన యెహోవా ఇలా అంటున్నాడు:
“బబులోను రాజు నెబుకద్నెజరుకు సేవచేయ
డానికి ఈ దేశాలన్నిటి మెడ మీద నేను ఇనుప
కాడిని పెడతాను, వాళ్లు ఖచ్చితంగా అతనికి
సేవచేయాలి.[a] చివరికి జంతువుల్ని కూడా అత
నికి అప్పగిస్తాను.” ’ ”[b]

15 తర్వాత యిర్మీయా ప్రవక్త హనన్యా[c]
ప్రవక్తతో ఇలా అన్నాడు: “హనన్యా, దయచేసి
విను! యెహోవా నిన్ను పంపలేదు, అయితే
నువ్వు ఈ ప్రజలు అబద్ధాన్ని నమ్మేలా
చేశావు.[d] 16 కాబట్టి యెహోవా ఏమంటున్నా
డంటే, ‘ఇదిగో! నేను నిన్ను భూమ్మీద లేకుండా
చేయబోతున్నాను. ఈ సంవత్సరం నువ్వు చని
పోతావు. ఎందుకంటే, నువ్వు యెహోవా మీదికి
తిరుగుబాటును రేపావు.’ ”[e]

17 కాబట్టి హనన్యా ప్రవక్త ఆ సంవత్సరం,
ఏడో నెలలో చనిపోయాడు.

29 బందీలుగా వెళ్లిన ప్రజల్లోని మిగతా
పెద్దలకు, యాజకులకు, ప్రవక్తలకు,
ప్రజలందరికీ యిర్మీయా ప్రవక్త యెరూషలేము
నుండి రాసిన ఉత్తరంలోని మాటలు ఇవి. నెబు
కద్నెజరు వాళ్లను యెరూషలేము నుండి బబులో
నుకు బందీలుగా తీసుకెళ్లాడు. 2 యెకొన్యా[f]
రాజు, రాజమాత,[g] ఆస్థాన అధికారులు, యూదా
యెరూషలేముల అధిపతులు, చేతిపనివాళ్లు,
కమ్మరి వాళ్లు* యెరూషలేము నుండి వెళ్లి
పోయిన తర్వాత[h] అతను ఈ ఉత్తరం రాశాడు.
3 యూదా రాజైన సిద్కియా[i] బబులోను రాజైన
నెబుకద్నెజరు దగ్గరికి షాఫాను[j] కుమారుడైన
ఎల్యాశాను, హిల్కీయా కుమారుడైన గెమర్యాను
పంపాడు. యిర్మీయా వాళ్ల ద్వారానే ఈ ఉత్త
రాన్ని బబులోనుకు పంపించాడు. అందులో
ఇలా ఉంది:

4 “ఇశ్రాయేలు దేవుడూ సైన్యాలకు అధిపతీ
అయిన యెహోవా, బందీలుగా ఉన్న ప్రజలంద
రితో, అంటే తాను యెరూషలేము నుండి బబు
లోనుకు బందీలుగా వెళ్లేలా చేసిన ప్రజలందరితో
ఇలా అంటున్నాడు: 5 ‘మీరు ఇళ్లు కట్టుకుని
వాటిలో నివసించండి. తోటలు నాటుకుని వాటి
పండ్లను తినండి. 6 పెళ్లి చేసుకుని కుమా
రుల్ని, కూతుళ్లను కనండి; వాళ్లు కూడా కుమా
రుల్ని, కూతుళ్లను కనేలా వాళ్లకు కూడా
పెళ్లిళ్లు చేయండి. అక్కడ మీ సంఖ్య పెరగాలి
కానీ తగ్గకూడదు. 7 నేను మిమ్మల్ని బందీ
లుగా పంపించిన నగర క్షేమాన్ని కోరుకోండి,
దాని కోసం యెహోవాకు ప్రార్థించండి. ఎందు
కంటే దాని క్షేమమే మీ క్షేమం.[a] 8 ఇశ్రాయేలు
దేవుడూ సైన్యాలకు అధిపతీ అయిన యెహోవా
ఇలా అంటున్నాడు: “మీ మధ్య ఉన్న మీ ప్రవ
క్తల్ని, మీ సోదెగాళ్లను నమ్మి మోసపోకండి,[b]
కలలు కనేవాళ్ల మాటలు వినకండి. 9 ఎందు
కంటే, ‘వాళ్లు నా పేరున మీకు అబద్ధ ప్రవచనాలు
చెప్తున్నారు. నేను వాళ్లను పంపలేదు’[c] అని
యెహోవా ప్రకటిస్తున్నాడు.” ’ ”

10 “యెహోవా ఇలా అంటున్నాడు: ‘బబులో
నులో 70 సంవత్సరాలు పూర్తయిన తర్వాత,
నేను మీ మీద దృష్టి పెడతాను,[d] మిమ్మల్ని ఈ
స్థలానికి తిరిగి తీసుకురావడం ద్వారా నా వాగ్దా
నాన్ని నెరవేరుస్తాను.’[e]

11 “ ‘ఎందుకంటే, నేను మీకు ఏంచేయాలని
అనుకుంటున్నానో నాకు తెలుసు. నేను మీకు
విపత్తును కాదు శాంతిని దయచేస్తాను.[f] మీకు
మంచి భవిష్యత్తు, నిరీక్షణ ఉండేలా చేస్తాను’[g]
అని యెహోవా అంటున్నాడు. 12 ‘మీరు
నాకు మొరపెడతారు, వచ్చి నాకు ప్రార్థిస్తారు,
నేను మీ ప్రార్థన వింటాను.’[h]

13 “ ‘మీరు నన్ను వెదుకుతారు, కనుగొం
టారు.[i] ఎందుకంటే, మీరు నిండు హృదయంతో
నన్ను వెదుకుతారు.[j] 14 నేను మీకు దొరు
కుతాను’[k] అని యెహోవా అంటున్నాడు. ‘నేను
చెరలో ఉన్న మిమ్మల్ని పోగుచేస్తాను, నేను
ఏయే దేశాలకు, ప్రాంతాలకు మిమ్మల్ని చెద
రగొట్టానో వాటన్నిట్లో నుండి మిమ్మల్ని సమ
కూరుస్తాను’[l] అని యెహోవా అంటున్నాడు.
‘మీరు ఏ స్థలం నుండి బందీలుగా వెళ్లేలా
చేశానో ఆ స్థలానికి తిరిగి మిమ్మల్ని తీసు
కొస్తాను.’[m]

29:2 *లేదా “రక్షణ గోడలు కట్టేవాళ్లు” అయ్యుంటుంది.

**28వ అధ్యా.**
a ద్వితీ 28:48; యిర్మీ 5:19
b దాని 2:37, 38
c యిర్మీ 28:1
d యిర్మీ 14:14; యిర్మీ 27:15; యెహె 13:3
e ద్వితీ 13:5; ద్వితీ 18:20; యిర్మీ 29:32

**29వ అధ్యా.**
f 2రా 24:8; యిర్మీ 22:24
g యిర్మీ 22:26
h 2రా 24:15, 16; యిర్మీ 24:1
i 2రా 24:18
j 2రా 22:8; యిర్మీ 26:24; యిర్మీ 39:13, 14; యెహె 8:11

**2వ వరుస**
a 1తి 2:1, 2
b యిర్మీ 14:14; యిర్మీ 27:14
c యిర్మీ 23:21; యిర్మీ 28:15
d 2ది 36:20, 21; ఎజ్రా 1:1-3; దాని 9:2; జెక 1:12
e ద్వితీ 30:3; ఎజ్రా 2:1; యిర్మీ 24:6
f జెఫ 3:15
g యిర్మీ 31:17
h దాని 9:3
i లేవీ 26:40
j ద్వితీ 4:29; ద్వితీ 30:1-4; 1రా 8:47, 48; యిర్మీ 24:7
k యెష 55:6
l యెష 49:25; యిర్మీ 30:3; యెహె 39:28
m కీర్త 126:1; హోషే 6:11; ఆమో 9:14; జెఫ 3:20

15 “కానీ మీరు, ‘యెహోవా మా కోసం
బబులోనులో ప్రవక్తల్ని నియమించాడు’ అని
అన్నారు.
16 “అయితే దావీదు సింహాసనం మీద
కూర్చున్న రాజుతో,[a] ఈ నగరంలో నివసి
స్తున్న ప్రజలందరితో, అంటే మీతోపాటు చెర
లోకి వెళ్లని మీ సహోదరులతో యెహోవా
ఇలా అంటున్నాడు: 17 ‘సైన్యాలకు అధిప
తైన యెహోవా ఏమంటున్నాడంటే, “నేను వాళ్ల
మీదికి ఖడ్గాన్ని, కరువును, తెగులును రప్పించి,[b]
తినలేనంతగా కుళ్లిపోయిన* చెడ్డ అంజూర
పండ్లలా చేస్తాను.” ’[c]
18 “ ‘నేను వాళ్లను ఖడ్గంతో, కరువుతో, తెగు
లుతో వెంటాడతాను.[d] భూమ్మీది రాజ్యాలన్నీ
వాళ్లను చూసి భయపడేలా చేస్తాను.[e] నేను
వాళ్లను దేశాల మధ్యకు చెదరగొడతాను, ఆ
దేశాలు వాళ్లను శపిస్తాయి, వాళ్లను చూసి
ఆశ్చర్యపోతాయి, ఈల వేస్తాయి,[f] నిందిస్తాయి.[g]
19 ఎందుకంటే నా సేవకులైన ప్రవక్తల్ని పదే
పదే* పంపిస్తూ నేను చెప్పిన మాటల్ని వాళ్లు
వినలేదు’ అని యెహోవా అంటున్నాడు.[h]
“ ‘మీరు కూడా నా మాట వినలేదు’[i] అని
యెహోవా అంటున్నాడు.
20 “కాబట్టి, నేను యెరూషలేము నుండి
బబులోనుకు బందీలుగా పంపించిన మీరంతా
యెహోవా చెప్పే మాట వినండి. 21 నా
పేరున మీకు అబద్ధ ప్రవచనాలు చెప్తున్న[j]
కోలాయా కుమారుడైన అహాబు గురించి, మయ
శేయా కుమారుడైన సిద్కియా గురించి ఇశ్రా
యేలు దేవుడూ సైన్యాలకు అధిపతీ అయిన
యెహోవా ఇలా అంటున్నాడు: ‘ఇదిగో నేను
వాళ్లను బబులోను రాజు నెబుకద్నెజరు*
చేతికి అప్పగిస్తున్నాను, అతను మీ కళ్లముందే
వాళ్లను చంపేస్తాడు. 22 వాళ్లకు జరిగేది బబు
లోనులో బందీలుగా ఉన్న యూదా ప్రజలం
దరి మధ్య ఒక శాపంగా మారుతుంది; వాళ్లు
ఇలా శపిస్తారు: “యెహోవా నిన్ను బబులోను
రాజు మంటల్లో కాల్చేసిన సిద్కియాలా, అహా
బులా చేయాలి!” 23 ఎందుకంటే వాళ్లు తమ
పొరుగువాళ్ల భార్యలతో వ్యభిచారం చేస్తూ, నేను
ఆజ్ఞాపించని అబద్ధపు మాటల్ని నా పేరున
చెప్తూ[a] ఇశ్రాయేలులో అవమానకరంగా నడు
చుకున్నారు.[b]
“ ‘ “అదంతా నాకు తెలుసు, నేనే దానికి
సాక్షిని”[c] అని యెహోవా ప్రకటిస్తున్నాడు.’ ”
24 “నెహెలాము వాడైన షెమయాతో[d]
నువ్వు ఇలా చెప్పాలి: 25 ‘ఇశ్రాయేలు
దేవుడూ సైన్యాలకు అధిపతీ అయిన యెహోవా
ఇలా అంటున్నాడు: “నువ్వు యెరూషలేములో
ఉన్న ప్రజలందరికీ, మయశేయా కుమారుడూ
యాజకుడూ అయిన జెఫన్యాకు,[e] యాజకులం
దరికీ నీ పేరున ఇలా ఉత్తరాలు రాశావు:
26 ‘యాజకుడైన యెహోయాదా స్థానంలో
యెహోవా నిన్ను యాజకునిగా చేసి, యెహోవా
మందిరం మీద పర్యవేక్షకునిగా నియమించాడు,
ప్రవక్తలా నటించే ప్రతీ పిచ్చివాణ్ణి బొండలో
వేసే అధికారం నీకు ఇచ్చాడు;[f] 27 మరి
మీకు ప్రవక్తలా నటిస్తున్న[g] అనాతోతు వాడైన
యిర్మీయాను[h] నువ్వు ఎందుకు గద్దించలేదు?
28 ఎందుకంటే చివరికి అతను బబులోనులో
ఉన్న మాకు కూడా ఇలా సందేశం పంపాడు:
“మీరు అక్కడ చాలాకాలం ఉంటారు! ఇళ్లు కట్టు
కుని వాటిలో నివసించండి. తోటలు నాటుకుని
వాటి పండ్లు తినండి,[i] —” ’ ” ’ ”
29 యాజకుడైన జెఫన్యా[j] యిర్మీయా
ప్రవక్త ముందు ఆ ఉత్తరం చదివినప్పుడు,
30 యెహోవా వాక్యం యిర్మీయా దగ్గరికి వచ్చి
ఇలా చెప్పింది: 31 “బందీలుగా ఉన్న వాళ్లంద
రికీ ఈ సందేశం పంపు: ‘నెహెలాము వాడైన
షెమయా గురించి యెహోవా ఇలా అంటు
న్నాడు: “నేను షెమయాను పంపకపోయినా
అతను మీకు ప్రవచించి, మీరు అబద్ధాల్ని
నమ్మేలా చేయడానికి ప్రయత్నించాడు.[k]
32 కాబట్టి యెహోవా ఇలా అంటున్నాడు: ‘నేను
నెహెలాము వాడైన షెమయా మీదికి, అతని
వంశస్థుల మీదికి నా దృష్టి మళ్లిస్తున్నాను. అతని
వంశస్థుల్లో ఎవ్వరూ ఈ ప్రజల మధ్య బ్రతికి
బయటపడరు, నా ప్రజలకు నేను చేసే మంచిని
అతను చూడడు. ఎందుకంటే, అతను యెహోవా

29:17 *లేదా “చితికిపోయిన” అయ్యుంటుంది. 29:19 *అక్ష., “పెందలకడే లేచి.” 29:21 *అక్ష., “నెబుకద్రెజరు.”

**29వ అధ్యా.**
a యిర్మీ 28:1
b యిర్మీ 24:10
c యిర్మీ 24:2, 8
d లేవీ 26:33
e ద్వితీ 28:25; యిర్మీ 34:17
f 1రా 9:8; 2ది 29:8; యిర్మీ 25:9; విలా 2:15
g యిర్మీ 24:9
h యిర్మీ 7:13
i యిర్మీ 6:19
j యిర్మీ 14:14; యిర్మీ 29:8; విలా 2:14

**2వ వరుస**
a యిర్మీ 7:9, 10; యిర్మీ 27:15
b యిర్మీ 23:14
c యిర్మీ 16:17; యిర్మీ 23:24
d యిర్మీ 29:31, 32
e 2రా 25:18, 21; యిర్మీ 21:1, 2; యిర్మీ 37:3; యిర్మీ 52:24, 27
f యిర్మీ 20:2
g యిర్మీ 43:2
h యిర్మీ 1:1
i యిర్మీ 29:5
j 2రా 25:18, 21
k యిర్మీ 14:14; యిర్మీ 28:15, 16; యెహె 13:8, 9

మీదికి తిరుగుబాటును రేపాడు’ అని యెహోవా
ప్రకటిస్తున్నాడు.” ’ ”

**30** యెహోవా వాక్యం యిర్మీయా దగ్గ
రికి వచ్చి ఇలా చెప్పింది: 2 “ఇశ్రా
యేలు దేవుడైన యెహోవా ఇలా అంటున్నాడు:
‘నేను నీకు చెప్పే మాటలన్నీ ఒక పుస్తకంలో
రాయి. 3 ఎందుకంటే, యెహోవా ఇలా ప్రక
టిస్తున్నాడు, “ఇదిగో! బందీలుగా వెళ్లిన నా
ప్రజల్ని, అంటే ఇశ్రాయేలు, యూదా ప్రజల్ని
నేను సమకూర్చే రోజులు రాబోతున్నాయి”[a]
అని యెహోవా అంటున్నాడు. “నేను వాళ్ల
పూర్వీకులకు ఇచ్చిన దేశానికి వాళ్లను తిరిగి
తీసుకొస్తాను, వాళ్లు మళ్లీ దాన్ని సొంతం చేసు
కుంటారు.” ’ ”[b]

4 ఇశ్రాయేలు, యూదాలతో యెహోవా
మాట్లాడిన మాటలు ఇవి.

5 యెహోవా ఇలా అంటున్నాడు:
“భయంతో అరిచే అరుపులు మాకు
వినిపించాయి;
భయమే గానీ శాంతి లేదు.
6 దయచేసి ఈ విషయం అడిగి
తెలుసుకోండి: పురుషుడు బిడ్డను
కనగలడా?
మరైతే ప్రతీ బలమైన పురుషుడు బిడ్డను
కనే స్త్రీలా[c]
తన కడుపు* మీద ఎందుకు చేతులు
పెట్టుకుని ఉన్నాడు?
ప్రతీ వ్యక్తి ముఖం ఎందుకు
పాలిపోయింది?
7 అయ్యో! అది చాలా భయంకర
మైన రోజు.[d]
అలాంటి రోజు ఇంకొకటి లేదు,
అది యాకోబుకు వేదన కలిగే రోజు.
అయితే అతను దాన్నుండి
రక్షించబడతాడు.”

8 సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా ప్రక
టిస్తున్నాడు: “ఆ రోజు, నేను నీ మెడ మీది నుండి
కాడిని విరగ్గొడతాను, నీ కట్లను తెంపేస్తాను;
ఇక పరదేశులు అతన్ని* బానిసగా చేసుకోరు.

30:6 *లేదా “నడుము.” 30:8 *లేదా “వాళ్లను.”

9 వాళ్లు తమ దేవుడైన యెహోవాను, నేను
వాళ్లమీద నియమించే తమ రాజైన దావీదును
సేవిస్తారు.”[a]

10 యెహోవా ఇలా ప్రకటిస్తున్నాడు: “నా
సేవకుడివైన యాకోబూ, భయపడకు;
ఇశ్రాయేలూ, బెదిరిపోకు.[b]
ఎందుకంటే నేను, దూరం నుండి నిన్ను,
తాము బందీలుగా ఉన్న దేశం నుండి
నీ సంతానాన్ని కాపాడతాను.[c]
యాకోబు తిరిగొస్తాడు, ఏ ఇబ్బందీ
లేకుండా ప్రశాంతంగా ఉంటాడు,
వాళ్లను భయపెట్టేవాళ్లు ఎవ్వరూ
ఉండరు.”[d]
11 “ఎందుకంటే, నిన్ను కాపాడడానికి
నేను నీతో ఉన్నాను” అని యెహోవా
ప్రకటిస్తున్నాడు.
“అయితే నేను నిన్ను ఏయే దేశాల
మధ్యకు చెదరగొట్టానో ఆ దేశాలన్ని
టినీ పూర్తిగా నాశనం చేస్తాను;[e]
నిన్ను మాత్రం పూర్తిగా నాశనం
చేయను.[f]
అయితే తగిన మోతాదులో నీకు
క్రమశిక్షణ ఇస్తాను,*
నిన్ను శిక్షించకుండా మాత్రం ఉండను.”[g]
12 ఎందుకంటే యెహోవా ఇలా
అంటున్నాడు:
“నీ దెబ్బకు మందు లేదు,[h]
నీ గాయం నయం కానిది.
13 నీ వ్యాజ్యాన్ని వాదించేవాళ్లు
ఎవరూ లేరు,
నీ పుండు ఏ విధంగానూ నయం కాదు.
నీకు చికిత్స లేదు.
14 నీ ప్రియులు నిన్ను మర్చిపోయారు.[i]
వాళ్లు ఇక నీ కోసం వెదకట్లేదు.
ఎందుకంటే నీ గొప్ప దోషాన్ని
బట్టి, నువ్వు చేసిన లెక్కలేనన్ని
పాపాల్ని బట్టి[j]
నేను, శత్రువు కొట్టినట్టు నిన్ను
కొట్టాను,[k]

30:11 *లేదా “నిన్ను సరిదిద్దుతాను.”

**30వ అధ్యా.**
a ద్వితీ 30:3 యెహె 39:25
b ఎజ్రా 2:1 యిర్మీ 29:14 యిర్మీ 32:44 యెహె 20:42 ఆమో 9:14
c యిర్మీ 4:31 మీకా 4:9
d యోవే 2:11 జెఫ 1:14

**2వ వరుస**
a యెహె 34:23 యెహె 37:24 హోషే 3:5
b యెష 41:13
c యెష 49:25 యిర్మీ 3:18
d యిర్మీ 33:16 యెహె 34:25 హోషే 2:18 మీకా 4:4
e యిర్మీ 50:29 యిర్మీ 51:24
f లేవీ 26:44 నెహె 9:31 విలా 3:22 ఆమో 9:8
g నిర్గ 34:6, 7 యిర్మీ 46:27, 28
h 2ది 36:15, 16 యెష 6:10 యిర్మీ 8:21, 22
i విలా 1:2, 19
j యిర్మీ 5:6
k విలా 2:5

క్రూరుడు శిక్షించినట్టు శిక్షించాను.
15 నీ గాయాన్ని బట్టి ఎందుకు
అరుస్తున్నావు?
నీ నొప్పి నయం కానిది!
నీ గొప్ప దోషాన్ని బట్టి, నువ్వు చేసిన
లెక్కలేనన్ని పాపాల్ని బట్టి [a]
నేను నీకు అలా చేశాను.
16 అయితే నిన్ను మింగేసేవాళ్లంతా మింగేయ
బడతారు,[b]
నీ శత్రువులు కూడా చెరలోకి
వెళ్తారు.[c]
నిన్ను కొల్లగొట్టేవాళ్లు కొల్లగొట్టబడతారు,
నిన్ను దోచుకునే వాళ్లంతా దోచుకోబడేలా
చేస్తాను."[d]
17 "'సీయోను కోసం వెదికేవాళ్లే లేరు' [e]
అని అంటూ
వాళ్లు నిన్ను తిరస్కరించినా,
నేను మళ్లీ నిన్ను ఆరోగ్యంగా ఉండేలా
చేస్తాను, నీ గాయాల్ని నయం
చేస్తాను" [f] అని యెహోవా ప్రక
టిస్తున్నాడు.
18 యెహోవా ఇలా అంటున్నాడు:
"ఇదిగో నేను యాకోబు డేరాల దగ్గరికి
వచ్చి, చెరలో ఉన్నవాళ్లను సమకూర్చ
బోతున్నాను,[g]
నేను అతని గుడారాల మీద జాలి
పడతాను.
ఆ నగరం దాని కొండ మీద మళ్లీ కట్టబ
డుతుంది,[h]
పటిష్ఠమైన బురుజు దాని స్థానంలో నిల
బడుతుంది.
19 వాళ్లు కృతజ్ఞతలు చెప్తారు, సంతోషంతో
కేకలు వేస్తారు.[i]
నేను వాళ్ల సంఖ్యను ఎక్కువ
చేస్తాను, వాళ్లు కొద్దిమందిగా
ఉండరు;[j]
నేను వాళ్లను చాలా ఎక్కువమందిని*
చేస్తాను,
వాళ్లు తక్కువవాళ్లుగా ఉండరు.[k]
20 అతని కుమారులు మళ్లీ ఒకప్పటిలా
తయారౌతారు,
అతని సమాజం నా ముందు స్థిరంగా
స్థాపించబడుతుంది.[a]
అతన్ని అణచివేసే వాళ్లందర్నీ
నేను శిక్షిస్తాను.[b]
21 అతని నాయకుడు అతని ప్రజల నుండే
వస్తాడు,
అతని పరిపాలకుడు అతని ప్రజల
నుండే వస్తాడు.
నేను అతన్ని నా దగ్గరికి రానిస్తాను,
అతను నా దగ్గరికి వస్తాడు."
"లేదంటే, నా దగ్గరికి వచ్చే సాహసం
ఎవరు చేస్తారు?" అని యెహోవా
అంటున్నాడు.
22 "మీరు నాకు ప్రజలుగా ఉంటారు,[c] నేను
మీకు దేవునిగా ఉంటాను."[d]
23 ఇదిగో! యెహోవా ఆగ్రహం తుఫానులా
విరుచుకుపడబోతుంది;[e]
భయంకరమైన సుడిగాలిలా అది గిరగిరా
తిరుగుతూ దుష్టుల తలమీద విరుచు
కుపడుతుంది.
24 తన హృదయంలో అనుకున్నది
నెరవేర్చే వరకు, దాన్ని
పూర్తిచేసే వరకు
యెహోవా కోపాగ్ని వెనక్కి తిరగదు.[f]
చివరి రోజుల్లో మీరు దీన్ని అర్థం చేసు
కుంటారు.[g]

31 యెహోవా ఇలా ప్రకటిస్తున్నాడు: "ఆ
సమయంలో, నేను ఇశ్రాయేలు కుటుం
బాలన్నిటికీ దేవునిగా ఉంటాను, వాళ్లు నా ప్రజ
లుగా ఉంటారు."[h]
2 యెహోవా ఇలా అంటున్నాడు:
"ఖడ్గాన్ని తప్పించుకున్న ప్రజలు
ఎడారిలో దేవుని అనుగ్రహం
పొందారు,
అప్పుడు ఇశ్రాయేలు తన విశ్రాంతి
స్థలానికి వెళ్తున్నాడు."
3 దూరం నుండి యెహోవా నాకు కనిపించి
ఇలా అన్నాడు:

30:19 *లేదా "గౌరవించబడేలా" అయ్యుంటుంది.

**30వ అధ్యా.**
a 2ది 36:14
b యెష 41:11 యిర్మీ 25:12
c యిర్మీ 51:29, 56 మీకా 5:9
d జెక 2:8, 9
e విలా 2:15
f కీర్త 102:13 యిర్మీ 33:6, 7
g కీర్త 85:1 యిర్మీ 24:6 యిర్మీ 29:10
h మీకా 4:8
i ఎజ్రా 3:12 నెహె 8:17 యెష 35:10
j ద్వితీ 30:5 యెష 27:6 జెక 10:8
k యెష 60:22 మీకా 4:7

**2వ వరుస**
a యెష 1:26
b యెష 49:26 యిర్మీ 50:18
c హోషే 2:23
d యిర్మీ 31:1 యెహె 11:20 యెహె 36:28
e యిర్మీ 25:32
f యిర్మీ 4:28
g యిర్మీ 23:20

**31వ అధ్యా.**
h లేవీ 26:12 యిర్మీ 30:22 యిర్మీ 31:33

“నేను శాశ్వతమైన ప్రేమతో నిన్ను
ప్రేమించాను.
అందుకే విశ్వసనీయ ప్రేమతో నిన్ను
దగ్గరికి తెచ్చుకున్నాను.[*][a]
4 నేను ఇంకొకసారి నిన్ను కడతాను,
నువ్వు తిరిగి కట్టబడతావు.[b]
ఇశ్రాయేలు కూతురా,[*] నువ్వు మళ్లీ
కంజీరలు[#] పట్టుకుని,
సంతోషంతో[△] నాట్యం చేస్తూ
బయల్దేరతావు.[c]
5 సమరయ పర్వతాల్లో నువ్వు మళ్లీ
ద్రాక్షతోటలు నాటుతావు;[d]
నాటే వాళ్లు నాటుతారు, పండ్లను
తింటారు.[e]
6 ఎందుకంటే, ఎఫ్రాయిము పర్వతాల్లోని
కావలివాళ్లు,
‘లెండి, మనం సీయోనుకు, మన దేవు
డైన యెహోవా దగ్గరికి వెళ్దాం పదండి’
అని చాటే రోజు రాబోతుంది.”[f]
7 ఎందుకంటే, యెహోవా ఇలా
అంటున్నాడు:
“సంతోషంతో యాకోబుకు పాటలు
పాడండి.[*]
ఆనందంతో కేకలు వేయండి, ఎందుకంటే
మీరు దేశాలకు తలగా ఉన్నారు.[g]
దాన్ని చాటించండి;
స్తుతులు చెల్లిస్తూ, ‘యెహోవా, నీ
ప్రజల్ని, ఇశ్రాయేలులో మిగిలిన
వాళ్లను కాపాడు’ అని అనండి.[h]
8 నేను ఉత్తర దేశం నుండి వాళ్లను వెనక్కి
తీసుకొస్తున్నాను.[i]
భూమి సుదూర ప్రాంతాల నుండి వాళ్లను
పోగుచేస్తాను.[j]
వాళ్లలో గుడ్డివాళ్లు, కుంటివాళ్లు,
గర్భిణీ స్త్రీలు, ప్రసవిస్తున్న స్త్రీలు
అందరూ ఉంటారు.[k]
వాళ్లంతా గొప్ప సమాజంగా ఇక్కడికి
తిరిగొస్తారు.[a]
9 వాళ్లు ఏడుస్తూ వస్తారు.[b]
వాళ్లు అనుగ్రహం కోసం వేడుకుంటుం
డగా, నేను వాళ్లను నడిపిస్తాను.
నేను వాళ్లను నీటి ప్రవాహాల[*] దగ్గరికి
నడిపిస్తాను,[c]
వాళ్లు తడబడకుండా చదునైన దారిలో
నడిపిస్తాను.
ఎందుకంటే నేను ఇశ్రాయేలుకు తండ్రిని,
ఎఫ్రాయిము నా మొదటి సంతానం.”[d]
10 దేశాల్లారా, యెహోవా చెప్పే ఈ మాట
వినండి,
సుదూర ద్వీపాల మధ్య దీన్ని
చాటించండి:[e]
“ఇశ్రాయేలును చెదరగొట్టిన దేవుడే
అతన్ని మళ్లీ పోగుచేస్తాడు.
కాపరి తన మందను సంరక్షించినట్టు,
అతన్ని సంరక్షిస్తాడు.[f]
11 ఎందుకంటే, యెహోవా యాకోబును
విడిపిస్తాడు,[g]
అతనికన్నా బలమైనవాడి చేతిలో నుండి
అతన్ని కాపాడతాడు.[*][h]
12 వాళ్లు వచ్చి, సీయోను పర్వతం మీద
సంతోషంతో కేకలు వేస్తారు,[i]
యెహోవా మంచితనాన్ని[*] బట్టి,
ధాన్యాన్ని బట్టి, కొత్త ద్రాక్షారసాన్ని బట్టి,[j]
నూనెను బట్టి,
మందల పిల్లల్ని బట్టి, పశువుల
పిల్లల్ని బట్టి[k] వాళ్ల ముఖాలు
ప్రకాశిస్తాయి.
వాళ్లు బాగా నీళ్లుపెట్టిన తోటలా
తయారౌతారు,[l]
ఇంకెప్పుడూ నీరసించిపోరు.”[m]
13 “ఆ సమయంలో కన్యలు, యువకులు,
వృద్ధులు అందరూ సంతోషంతో నాట్యం
చేస్తారు.[n]

---

31:3 *లేదా “నీ మీద విశ్వసనీయ ప్రేమ చూపిస్తూ ఉన్నాను.” 31:4 *లేదా “కన్యా.” #అంటే, గిలకల తప్పెట. △లేదా “నవ్వేవాళ్లతో కలిసి.” 31:7 *లేదా “కేకలు వేయండి.”

31:9 *లేదా “వాగుల.” 31:11 *లేదా “తిరిగి తెచ్చుకుంటాడు.” 31:12 *లేదా “ఇచ్చే మంచి వాటిని.”

**31వ అధ్యా.**
a ద్వితీ 7:8
b యిర్మీ 33:7 ఆమో 9:11
c యిర్మీ 30:18, 19
d ఆమో 9:14 మీకా 4:4
e ద్వితీ 30:9 యెష 65:21, 22
f యెష 2:3 యిర్మీ 50:4, 5
g ద్వితీ 32:43 యెష 44:23
h యెష 1:9 యిర్మీ 23:3 యోవే 2:32
i యెష 43:6 యిర్మీ 3:12
j ద్వితీ 30:4 యెహె 20:34 యెహె 34:12
k యెష 35:6 యెష 42:16

**2వ వరుస**
a ఎజ్రా 2:1, 64
b యిర్మీ 50:4
c యెష 35:7 యెష 49:10
d ఆది 48:14 నిర్గ 4:22
e యెష 11:11 యెష 42:10
f యెష 40:11 యెహె 34:11-13 మీకా 2:12
g యెష 44:23 యెష 48:20
h యెష 49:25
i ఎజ్రా 3:13 కీర్త 126:1 యెష 51:11
j యోవే 3:18
k యెష 65:10
l యెష 58:11
m యెష 35:10
n జెక 8:4

నేను వాళ్ల వేదనను సంతోషంగా
మారుస్తాను.[a]
వాళ్లను ఓదార్చి, దుఃఖానికి బదులు
సంతోషాన్ని ఇస్తాను.[b]
14 యాజకుల్ని సమృద్ధితో తృప్తిపరుస్తాను,
నా ప్రజలు నా మంచితనంతో
తృప్తి చెందుతారు"[c] అని యెహోవా
ప్రకటిస్తున్నాడు.
15 "యెహోవా ఇలా అంటున్నాడు:
'రామాలో[d] రోదన, ఎంతో ఏడ్పు
వినిపిస్తోంది:
రాహేలు తన కుమారుల* కోసం
ఏడుస్తోంది.[e]
వాళ్లు ఇక లేకపోవడంతో
ఆమెను ఎవరూ ఓదార్చలేకపో
తున్నారు.' "[f]
16 యెహోవా ఇలా అంటున్నాడు:
" 'ఇక ఏడ్వకు, కన్నీళ్లు
పెట్టుకోకు,
ఎందుకంటే, నువ్వు చేసిన దానికి
ప్రతిఫలం దక్కుతుంది' అని యెహోవా
ప్రకటిస్తున్నాడు.
'వాళ్లు శత్రుదేశం నుండి తిరిగొస్తారు.'[g]
17 'భవిష్యత్తులో నీకు మంచి
జరుగుతుంది'[h] అని యెహోవా
ప్రకటిస్తున్నాడు.
'నీ కుమారులు తమ ప్రాంతానికి
తిరిగొస్తారు.' "[i]
18 "ఎఫ్రాయిము రోదనను నేను ఖచ్చితంగా
విన్నాను,
'కాడి మోయని దూడను సరిదిద్దినట్టు
నువ్వు నన్ను సరిదిద్దావు, నేను
సరిదిద్దబడ్డాను.
నువ్వు నన్ను వెనక్కి తిప్పు, నేను వెంటనే
తిరుగుతాను,
ఎందుకంటే, నువ్వు నా దేవుడైన
యెహోవావు.
19 నేను వెనక్కి తిరిగిన తర్వాత పశ్చాత్తాప
పడ్డాను;[j]
నాకు అర్థమయ్యాక వేదనతో తొడ
చరుచుకున్నాను.
యౌవనంలో నేను చేసిన పనుల్ని బట్టి
సిగ్గుతో, అవమానంతో బాధపడ్డాను.' "[a]
20 "ఎఫ్రాయిము నాకు అమూల్యమైన
కుమారుడు, ముద్దుబిడ్డ కాదా?[b]
నేను ఎన్నిసార్లు అతనికి వ్యతిరేకంగా
మాట్లాడినా, ఇంకా అతన్ని గుర్తు
చేసుకుంటాను.
అందుకే, అతని విషయంలో నా కడుపు
తరుక్కుపోతోంది.[c]
నేను తప్పకుండా అతని మీద జాలిపడ
తాను" అని యెహోవా అంటున్నాడు.[d]
21 "నీకోసం దారిలో గుర్తులు పెట్టుకో,
దారి చూపించే స్తంభాలు పాతుకో.[e]
రహదారి మీద, అంటే నువ్వు వెళ్లాల్సిన
దారి మీద దృష్టిపెట్టు.[f]
ఇశ్రాయేలు కూతురా,* తిరిగి రా,
ఈ నీ నగరాలకు తిరిగి రా.
22 నమ్మకద్రోహివైన కూతురా, ఎంతకాలం
నువ్వు అటూఇటూ తిరుగుతావు?
యెహోవా భూమ్మీద కొత్తది ఒకటి
సృష్టించాడు:
ఒక స్త్రీ పురుషుని కోసం ఆత్రంగా
వెతుకుతుంది."
23 ఇశ్రాయేలు దేవుడూ సైన్యాలకు అధి
పతీ అయిన యెహోవా ఇలా అంటున్నాడు:
"నేను వాళ్ల బందీలను తిరిగి తీసుకొచ్చి
నప్పుడు యూదా దేశంలో, దాని నగరాల్లో వాళ్లు
మళ్లీ ఇలా అంటారు: 'నీతికి నివాసమా,[g]
పవిత్ర పర్వతమా,[h] యెహోవా నిన్ను దీవిం
చాలి.' 24 అక్కడ యూదా, దాని నగరాలన్నీ
నివసిస్తాయి; రైతులు, కాపరులు అందరూ కలిసి
నివసిస్తారు.[i] 25 ఎందుకంటే, నేను అలసిపో
యినవాణ్ణి సేదదీరుస్తాను, ఆకలితో అలమ
టిస్తున్న వాళ్లందరికీ కడుపునిండా ఆహారం
పెడతాను."[j]
26 అప్పుడు నాకు మెలకువ వచ్చి కళ్లు తెరి
చాను, ఆ నిద్ర నాకు హాయిగా అనిపించింది.

31:15 *లేదా "పిల్లల."

31:21 *లేదా "కన్యా."

**31వ అధ్యా.**
a ఎజ్రా 3:12
b యెష 51:3; యెష 65:19
c ద్వితీ 30:9; యెష 63:7
d యెహో 18:21, 25; యిర్మీ 40:1
e విలా 1:16
f మత్త 2:16-18
g ఎజ్రా 1:5; యిర్మీ 23:3; యెహె 11:17; హోషే 1:11
h యిర్మీ 29:11
i యిర్మీ 46:27
j ద్వితీ 30:1-3

**2వ వరుస**
a ఎజ్రా 9:6
b యిర్మీ 31:9; హోషే 14:4
c హోషే 11:8
d ద్వితీ 32:36; మీకా 7:18
e యెష 62:10
f యెష 35:8
g యెష 1:26
h జెక 8:3
i యిర్మీ 33:12; యెహె 36:10, 11
j కీర్త 107:9

**27** యెహోవా ఇలా ప్రకటిస్తున్నాడు: “ఇదిగో!
నేను ఇశ్రాయేలు ఇంటివాళ్లను, యూదా ఇంటి
వాళ్లను ఎక్కువమందిని చేసే రోజులు రాబో
తున్నాయి, అప్పుడు వాళ్ల పశువుల సంఖ్యను
కూడా ఎక్కువ చేస్తాను.”[a]

**28** “వాళ్లను పెకిలించడానికి, పడగొట్ట
డానికి, కూలగొట్టడానికి, నాశనం చేయడా
నికి, హాని చేయడానికి నేను ఎలాగైతే వాళ్ల
మీద దృష్టిపెట్టానో[b] అలాగే వాళ్లను కట్టడానికి,
నాటడానికి వాళ్లమీద దృష్టిపెడతాను”[c] అని
యెహోవా ప్రకటిస్తున్నాడు. **29** “ఆ రోజుల్లో
ప్రజలు, ‘తండ్రులు పుల్లని ద్రాక్షకాయలు తింటే
పిల్లల పళ్లు పులిశాయి’ అని ఇక అనరు.[d]
**30** ప్రతీ వ్యక్తి తన సొంత అపరాధం వల్లే
చనిపోతాడు. ఎవరు పుల్లని ద్రాక్షకాయలు తింటే
వాళ్ల పళ్లే పులుస్తాయి.”

**31** “ఇదిగో! నేను ఇశ్రాయేలు ఇంటివాళ్లతో,
యూదా ఇంటివాళ్లతో ఒక కొత్త ఒప్పందం చేసే
రోజులు రాబోతున్నాయి” అని యెహోవా ప్రక
టిస్తున్నాడు.[e] **32** “అది, నేను వాళ్ల పూర్వీ
కుల చెయ్యి పట్టుకొని ఐగుప్తు దేశం నుండి
బయటికి తీసుకొచ్చినప్పుడు వాళ్లతో చేసిన
ఒప్పందంలా ఉండదు.[f] ‘నేను వాళ్ల నిజమైన
యజమానిని* అయినా వాళ్లు నా ఒప్పందా
నికి కట్టుబడి ఉండలేదు’[g] అని యెహోవా ప్రక
టిస్తున్నాడు.”

**33** “ఆ రోజుల తర్వాత ఇశ్రాయేలు ఇంటి
వాళ్లతో నేను చేసే ఒప్పందం ఇదే: నేను
నా నియమాల్ని వాళ్ల మనసుల్లో పెడతాను,[h]
వాళ్ల హృదయాల మీద వాటిని రాస్తాను.[i] నేను
వాళ్లకు దేవుణ్ణి అవుతాను, వాళ్లు నాకు ప్రజలౌ
తారు”[j] అని యెహోవా ప్రకటిస్తున్నాడు.

**34** “ఇకమీదట వాళ్లలో ఎవ్వరూ, ‘యెహో
వాను తెలుసుకో!’ అంటూ తమ పొరుగువానికి
గానీ సహోదరునికి గానీ బోధించరు.[k] ఎందు
కంటే, సామాన్యుల నుండి గొప్పవాళ్ల వరకు
అందరూ నన్ను తెలుసుకుంటారు.[l] నేను వాళ్ల
అపరాధాన్ని క్షమిస్తాను, వాళ్ల పాపాన్ని ఇక
గుర్తుచేసుకోను” అని యెహోవా ప్రకటిస్తు
న్నాడు.[m]

**35** పగటి వెలుగు కోసం సూర్యుణ్ణి,
రాత్రి వెలుగు కోసం చంద్ర, నక్షత్రాల
నియమాల్ని* ఏర్పాటుచేసిన,
సముద్రంలో అలజడి రేపి, దాని అలలు
ఎగసిపడేలా చేస్తున్న,
సైన్యాలకు అధిపతైన యెహోవా అనే
పేరున్న[a]
యెహోవా ఇలా అంటున్నాడు:

**36** “‘ఈ నియమాలు ఎప్పటికైనా
తప్పిపోతే,
అప్పుడు మాత్రమే ఇశ్రాయేలు సంతానం
నా కళ్లముందు ఒక జనంగా ఉండ
కుండా పోతుంది’ అని యెహోవా
ప్రకటిస్తున్నాడు.”[b]

**37** యెహోవా ఇలా అంటున్నాడు: “‘పైనున్న
ఆకాశాన్ని కొలవడం, కిందున్న భూమి పునా
దుల్ని పరిశోధించడం ఎంత అసాధ్యమో, ఇశ్రా
యేలు సంతానం చేసిన దానంతటిని బట్టి
నేను వాళ్లందర్నీ తిరస్కరించడం కూడా అంతే
అసాధ్యం’ అని యెహోవా ప్రకటిస్తున్నాడు.”[c]

**38** యెహోవా ఇలా ప్రకటిస్తున్నాడు:
“ఇదిగో! హనన్యేలు గోపురం[d] నుండి మూల
ద్వారం[e] వరకు యెహోవా కోసం నగరం కట్ట
బడే రోజులు రాబోతున్నాయి.[f] **39** కొల
నూలు[g] నేరుగా గారేబు కొండ వరకు వెళ్లి,
గోయా వైపు తిరుగుతుంది. **40** శవాలను,
బూడిదను* వేసే లోయ అంతా, కిద్రోను లోయ[h]
వరకు, అంటే తూర్పున గుర్రపు ద్వారం[i] మూల
వరకు ఉన్న పొలాలన్నీ యెహోవాకు ప్రతిష్ఠితం
అవుతాయి.[j] అది ఇంకెప్పుడూ పెకిలించబడదు,
కూలగొట్టబడదు.”

# 32

**32** యూదా రాజు సిద్కియా పరి
పాలన 10వ సంవత్సరంలో, అంటే
నెబుకద్నెజరు* పరిపాలన 18వ సంవత్సరంలో
యెహోవా నుండి ఈ వాక్యం యిర్మీయా దగ్గ
రికి వచ్చింది.[k] **2** ఆ సమయంలో బబు

31:32 *లేదా “భర్తను” అయ్యుంటుంది.

31:35 *లేదా “శాసనాల్ని.” 31:40 *లేదా “కొవ్వు బూడిదను,” అంటే, బలి ఇచ్చే జంతువుల కొవ్వులో నానిన బూడిదను. 32:1 *అక్ష., “నెబుకద్రెజరు.”

**31వ అధ్యా.**
a ద్వితీ 30:9; హోషే 2:23
b యిర్మీ 44:27; యిర్మీ 45:4
c కీర్త 147:2; యిర్మీ 24:6
d యెహె 18:2-4
e మత్త 26:27, 28; లూకా 22:20; 1కొ 11:25; హెబ్రీ 8:8-12
f నిర్గ 19:5
g యెహె 16:59
h యెహె 11:19
i హెబ్రీ 10:16
j యిర్మీ 24:7; యిర్మీ 30:22
k యెష 54:13; యోహా 17:3
l యెష 11:9; హబ 2:14
m యిర్మీ 33:8; యిర్మీ 50:20; మత్త 26:27, 28; హెబ్రీ 8:10-12; హెబ్రీ 9:15; హెబ్రీ 10:17

**2వ వరుస**
a యెష 51:15
b యెష 54:10; యిర్మీ 33:20, 21
c యిర్మీ 30:11
d నెహె 3:1; జెక 14:10
e 2ది 26:9
f నెహె 12:27; యెష 44:28; యిర్మీ 30:18
g జెక 1:16
h 2స 15:23; 2రా 23:6; యోహా 18:1
i నెహె 3:28
j యోవే 3:17

**32వ అధ్యా.**
k యిర్మీ 25:1

లోను రాజు సైన్యాలు యెరూషలేమును ముట్ట
డిస్తున్నాయి, యిర్మీయా ప్రవక్త యూదా రాజు
రాజభవనంలోని కాపలాదారుల ప్రాంగణంలో[a]
బంధించబడి ఉన్నాడు. 3 యూదా రాజు
సిద్కియా ఇలా అంటూ అతన్ని బంధించాడు:[b]
"నువ్వు ఎందుకు ఇలా ప్రవచిస్తున్నావు?
ఎందుకు ఇలా అంటున్నావు, 'యెహోవా ఇలా
చెప్తున్నాడు: "నేను ఈ నగరాన్ని బబులోను
రాజు చేతికి అప్పగిస్తాను, అతను దాన్ని
జయిస్తాడు,[c] 4 యూదా రాజు సిద్కియా
కల్దీయుల నుండి తప్పించుకోడు, అతను
ఖచ్చితంగా బబులోను రాజు చేతికి అప్పగించ
బడతాడు, అతను బబులోను రాజును కళ్లారా
చూస్తాడు, అతనితో ముఖాముఖిగా మాట్లాడ
తాడు."'[d] 5 'అతను సిద్కియాను బబులో
నుకు తీసుకెళ్తాడు, నేను అతని మీద దృష్టిపెట్టే
వరకు అతను అక్కడే ఉంటాడు' అని యెహోవా
ప్రకటిస్తున్నాడు. 'నువ్వు కల్దీయులతో పోరాడు
తూనే ఉన్నా విజయం సాధించవు.'"[e]

6 యిర్మీయా ఇలా అన్నాడు: "యెహోవా
వాక్యం నా దగ్గరికి వచ్చి ఇలా చెప్పింది:
7 'ఇదిగో, నీ తండ్రి సహోదరుడైన షల్లూము
కుమారుడు హనమేలు నీ దగ్గరికి వచ్చి, "అనా
తోతులో[f] ఉన్న నా పొలాన్ని కొనుక్కో, ఎందు
కంటే దాన్ని తిరిగి కొనే హక్కు మొదట నీకే
ఉంది" అని అంటాడు.'"[g]

8 యెహోవా చెప్పినట్టే నా తండ్రి సహోదరుడి
కుమారుడైన హనమేలు, కాపలాదారుల ప్రాంగ
ణంలో ఉన్న నా దగ్గరికి వచ్చి నాతో ఇలా
అన్నాడు: "దయచేసి బెన్యామీను ప్రాంతంలోని
అనాతోతులో ఉన్న నా పొలాన్ని కొను, ఎందు
కంటే దాన్ని తిరిగి కొనుక్కుని సొంతం చేసు
కునే హక్కు నీకే ఉంది. నువ్వే దాన్ని కొనుక్కో."
దాంతో యెహోవాయే అలా జరగాలని అనుకుం
టున్నాడని నాకు అర్థమైంది.

9 కాబట్టి నేను నా తండ్రి సహోదరుని
కుమారుడైన హనమేలుకు ఏడు షెకెల్లు,*
పది వెండి రూకలు తూచి ఇచ్చి[h] అనాతోతు
లోని ఆ పొలం కొన్నాను. 10 తర్వాత నేను
ఒక దస్తావేజులో దాన్ని రాయించి,[a] ముద్రవేసి,
సాక్షుల్ని పిలిపించి,[b] డబ్బును త్రాసులో కొలి
చాను. 11 తర్వాత నేను ఆ క్రయపత్రాన్ని,
అంటే నిబంధనల ప్రకారం, చట్టప్రకారం ముద్ర
వేసిన దస్తావేజును, అలాగే ముద్రవేయని దస్తా
వేజును తీసుకుని, 12 నా తండ్రి సహోదరుని
కుమారుడైన హనమేలు సమక్షంలో, క్రయపత్రం
మీద సంతకం చేసిన సాక్షుల సమక్షంలో, కాప
లాదారుల ప్రాంగణం[c] దగ్గర కూర్చున్న యూదు
లందరి సమక్షంలో మహసేయా మనవడూ
నేరీయా[d] కుమారుడూ అయిన బారూకుకు[e] ఆ
క్రయపత్రాన్ని ఇచ్చాను.

13 తర్వాత నేను వాళ్ల సమక్షంలో బారూ
కుకు ఇలా ఆజ్ఞాపించాను: 14 "ఇశ్రాయేలు
దేవుడూ సైన్యాలకు అధిపతీ అయిన యెహోవా
ఇలా అంటున్నాడు: 'నువ్వు ఈ క్రయపత్రాన్ని,
అంటే ముద్రవేసిన దస్తావేజును, ముద్రవేయని
దస్తావేజును రెండిటినీ తీసుకొని, అవి చాలా
కాలం ఉండేలా వాటిని ఒక మట్టి కుండలో
పెట్టు.' 15 ఎందుకంటే, ఇశ్రాయేలు దేవుడూ
సైన్యాలకు అధిపతీ అయిన యెహోవా ఇలా
అంటున్నాడు: 'ఈ దేశంలో ప్రజలు మళ్లీ ఇళ్లు,
పొలాలు, ద్రాక్షతోటలు కొంటారు.'"[f]

16 నేను ఆ క్రయపత్రాన్ని నేరీయా కుమారు
డైన బారూకుకు ఇచ్చిన తర్వాత యెహోవాకు
ఇలా ప్రార్థించాను: 17 "అయ్యో, సర్వోన్నత
ప్రభువైన యెహోవా! ఇదిగో! నువ్వు నీ గొప్ప
శక్తితో, చాచిన బాహువుతో భూమ్యాకాశాల్ని
సృష్టించావు.[g] నీకు అసాధ్యమైనదేదీ లేదు;
18 నువ్వు వేలమంది పట్ల విశ్వసనీయ ప్రేమను
చూపిస్తావు; అయితే తండ్రుల దోషశిక్షను వాళ్ల
తర్వాత వాళ్ల పిల్లల మీదికి రప్పిస్తావు;[h]
నువ్వు సత్యదేవుడివి, గొప్ప దేవుడివి, శక్తిమం
తుడివి, సైన్యాలకు అధిపతైన యెహోవా నీ పేరు.
19 నీ ఆలోచన* గొప్పది, నువ్వు గొప్ప శక్తితో
పనిచేస్తావు;[i] ప్రతీ ఒక్కరికి వాళ్ల మార్గాల్ని
బట్టి, పనుల్ని బట్టి ప్రతిఫలం ఇవ్వడానికి[j]
నీ కనుదృష్టి మనుషుల మార్గాలన్నిటి మీద

32:9 *అప్పట్లో ఒక షెకెల్ 11.4 గ్రాములతో సమానం. అనుబంధం B14 చూడండి.

32:19 *లేదా "ఉద్దేశాలు."

**32వ అధ్యా.**
a నెహె 3:25; యిర్మీ 33:1; యిర్మీ 38:28
b యిర్మీ 37:18, 21
c యిర్మీ 34:2, 3; యిర్మీ 37:8, 17
d 2రా 25:6, 7; యిర్మీ 38:17, 18; యిర్మీ 39:5; యెహె 12:13
e యిర్మీ 21:4; యెహె 17:15
f యెహో 21:8, 18; యిర్మీ 1:1
g లేవీ 25:23, 24
h ఆది 23:16

**2వ వరుస**
a యిర్మీ 32:44
b రూతు 4:9
c యిర్మీ 33:1
d యిర్మీ 51:59
e యిర్మీ 36:4; యిర్మీ 36:26
f ఆమో 9:14; జెక 3:10
g యెష 40:26; ప్రక 4:11
h నిర్గ 34:6, 7; సం 14:18
i యెష 28:29
j ప్రస 12:14; యిర్మీ 17:10; రోమా 2:6

ఉంది.[a] **20** నువ్వు ఐగుప్తు దేశంలో సూచ
నలు, అద్భుతాలు చేశావు, ఇప్పటికీ ప్రజలకు
వాటి గురించి తెలుసు; అలా నువ్వు ఇశ్రాయే
లులో, మనుషులందరి మధ్య కీర్తిని* సంపాదిం
చుకున్నావు.[b] **21** నువ్వు సూచనలు, అద్భు
తాలు, భీకర కార్యాలు చేసి, బలమైన చేతితో,
చాచిన బాహువుతో నీ ప్రజలైన ఇశ్రాయేలీ
యుల్ని ఐగుప్తు దేశం నుండి బయటికి తీసు
కొచ్చావు.[c]

**22** "చివరికి, నువ్వు వాళ్ల పూర్వీకులకు
ఇస్తానని ప్రమాణం చేసిన పాలుతేనెలు ప్రవ
హించే ఈ దేశాన్ని[d] వాళ్లకు ఇచ్చావు.[e]
**23** వాళ్లు వచ్చి, దాన్ని స్వాధీనం చేసుకున్నారు;
కానీ నీ మాట వినలేదు, నీ ధర్మశాస్త్రాన్ని
పాటించలేదు. నువ్వు వాళ్లకు ఆజ్ఞాపించినదేదీ
వాళ్లు చేయలేదు, అందుకే నువ్వు ఈ విపత్తు
అంతా వాళ్లమీదికి రప్పించావు.[f] **24** ఇదిగో!
నగరాన్ని స్వాధీనం చేసుకోవడానికి మనుషులు
నగరం చుట్టూ ముట్టడిదిబ్బలు కట్టారు.[g] ఈ
నగరం ఖచ్చితంగా ఖడ్గం వల్ల,[h] కరువు వల్ల,
తెగులు వల్ల[i] దానితో పోరాడుతున్న కల్దీ
యుల చేతుల్లోకి వెళ్లిపోతుంది; నువ్వు చెప్పి
నదంతా జరిగింది. అది నువ్వు చూస్తూనే
ఉన్నావు. **25** అయితే సర్వోన్నత ప్రభువైన
యెహోవా, నగరం ఖచ్చితంగా కల్దీయుల చేతికి
అప్పగించబడుతున్నా నువ్వు నాతో, 'డబ్బు
లిచ్చి పొలం కొనుక్కో, సాక్షుల్ని పిలువు'
అన్నావు."

**26** అప్పుడు యెహోవా వాక్యం యిర్మీయా
దగ్గరికి వచ్చి ఇలా అంది: **27** "ఇదిగో నేను
యెహోవాను, మనుషులందరికీ దేవుణ్ణి. నాకు
అసాధ్యమైనది ఏదైనా ఉందా? **28** యెహోవా
అనే నేను ఇలా చెప్తున్నాను: 'ఇదిగో, నేను ఈ
నగరాన్ని కల్దీయుల చేతికి, బబులోను రాజు
నెబుకద్నెజరు* చేతికి అప్పగిస్తున్నాను, అతను
దాన్ని జయిస్తాడు.[j] **29** ఈ నగరంతో పోరా
డుతున్న కల్దీయులు వచ్చి, దానికి నిప్పంటించి,
కాల్చేస్తారు.[k] అలాగే ప్రజలు ఏయే ఇళ్ల
పైకప్పుల మీద బయలుకు బలులు, ఇతర
దేవుళ్లకు పానీయార్పణలు అర్పించి నాకు
కోపం తెప్పించారో[a] ఆ ఇళ్లన్నిటినీ వాళ్లు
కాల్చేస్తారు.'

**30** "'ఎందుకంటే, ఇశ్రాయేలు ప్రజలు,
యూదా ప్రజలు చిన్నప్పటి నుండి నా దృష్టిలో
చెడ్డవైనవి తప్ప ఇంకేమీ చేయలేదు;[b] ఇశ్రా
యేలు ప్రజలు తమ చేతుల పనులతో నాకు
కోపం తెప్పిస్తూ ఉన్నారు' అని యెహోవా ప్రక
టిస్తున్నాడు. **31** 'వాళ్లు ఈ నగరాన్ని కట్టిన
రోజు నుండి ఈ రోజు వరకు అది నాకు కోపం,
ఆగ్రహం తెప్పించడం తప్ప ఇంకేమీ చేయలేదు,[c]
కాబట్టి అది ఖచ్చితంగా నా ఎదుట నుండి తీసేయ
బడాలి;[d] **32** ఇశ్రాయేలు ప్రజలు, యూదా
ప్రజలు అంటే వాళ్లు, వాళ్ల రాజులు,[e] వాళ్ల అధి
పతులు,[f] వాళ్ల యాజకులు, వాళ్ల ప్రవక్తలు,[g]
యూదా ప్రజలు, యెరూషలేము నివాసులు
నాకు కోపం తెప్పించడానికి చేసిన చెడు అంత
టిని బట్టి అది తీసేయబడాలి. **33** వాళ్లు నాకు
ముఖం చూపించే బదులు వీపునే చూపించారు;[h]
నేను వాళ్లకు పదేపదే* బోధించడానికి ప్రయత్నిం
చినా ఎవ్వరూ వినలేదు, క్రమశిక్షణను స్వీక
రించలేదు.[i] **34** నా పేరు పెట్టబడిన మంది
రంలో వాళ్లు తమ అసహ్యమైన విగ్రహాల్ని పెట్టి
దాన్ని అపవిత్రం చేశారు.[j] **35** అంతేకాదు
బెన్‌హిన్నోము* లోయలో[k] బయలుకు ఉన్నత
స్థలాలు కట్టి, తమ కుమారుల్ని, కూతుళ్లను
మోలెకు కోసం అగ్నిలో వేసి కాల్చారు.#[l]
అలాంటి అసహ్యమైన పని చేయమని నేను
వాళ్లకు ఆజ్ఞాపించలేదు,[m] కనీసం ఆ ఆలోచన
కూడా ఎప్పుడూ నా హృదయంలో రాలేదు. అలా
యూదా ఘోరమైన పాపం చేసింది.'

**36** "ఖడ్గం వల్ల, కరువు వల్ల, తెగులు వల్ల
బబులోను రాజు చేతికి అప్పగించబడుతుందని
మీరు అంటున్న ఈ నగరం గురించి ఇశ్రా
యేలు దేవుడైన యెహోవా ఇలా చెప్తున్నాడు:
**37** 'కోపంతో, ఆగ్రహంతో, గొప్ప ఉగ్రతతో
నేను వాళ్లను ఏయే దేశాలకు చెదరగొట్టానో ఆ
దేశాలన్నిటి నుండి నేను వాళ్లను సమకూర్చి,[n]

**32వ అధ్యా.**
a కీర్త 15:3; హెబ్రీ 4:13
b నిర్గ 7:3, 5; నిర్గ 9:15, 16; ద్వితీ 4:34; 2స 7:23
c నిర్గ 6:1, 6; నిర్గ 15:16
d నిర్గ 3:8
e ఆది 13:14, 15; ఆది 26:3
f ద్వితీ 28:15; యెహో 23:16
g ద్వితీ 28:52; 2రా 25:1; యిర్మీ 33:4; యెహె 4:1, 2
h లేవీ 26:31, 33
i యిర్మీ 14:12; యిర్మీ 15:2
j 2రా 25:4; యిర్మీ 20:5
k 2రా 25:9, 10; 2ది 36:17, 19; విలా 4:11

**2వ వరుస**
a యిర్మీ 7:18; యిర్మీ 19:13; యిర్మీ 44:25
b ద్వితీ 9:7; 2రా 17:9
c 1రా 11:7; 2రా 21:1, 4
d 2రా 23:27; 2రా 24:3, 4
e 1రా 11:9, 10; 2రా 23:26; 1ది 10:13
f యెహె 22:6
g మీకా 3:5, 11
h 2ది 29:6; యిర్మీ 2:27
i యిర్మీ 25:3; యిర్మీ 35:15
j 2రా 21:1, 4; యిర్మీ 23:11; యెహె 8:5, 6
k యెహో 15:8, 12
l 2ది 28:1, 3; 2ది 33:1, 6; యిర్మీ 7:31
m లేవీ 18:21; ద్వితీ 18:10, 12
n ద్వితీ 30:3; యెహె 37:21

32:20 *అక్ష., "పేరును." 32:28 *అక్ష., "నెబుకద్రెజరు."

32:33 *అక్ష., "పెందలకడే లేచి." 32:35 *అక్ష., "హిన్నోము కుమారుడి." పదకోశంలో "గెహెన్నా" చూడండి. #అక్ష., "అగ్ని గుండా దాటించారు."

ఈ స్థలానికి తిరిగి తీసుకొచ్చి, ఇక్కడ సురక్షి
తంగా నివసించేలా చేస్తాను.[a] **38** వాళ్లు నాకు
ప్రజలుగా ఉంటారు, నేను వాళ్లకు దేవునిగా
ఉంటాను.[b] **39** వాళ్ల మంచి కోసం, వాళ్ల
తర్వాత వాళ్ల పిల్లల మంచి కోసం వాళ్లు నాకు
ఎప్పుడూ భయపడుతూ ఉండేలా నేను వాళ్లకు
ఒకే హృదయాన్ని ఇస్తాను,[c] ఒకే మార్గంలో నడి
చేలా చేస్తాను.[d] **40** వాళ్లకు మంచి చేయడం
మానను[e] అని వాళ్లతో ఒక శాశ్వత ఒప్పందం
చేస్తాను;[f] వాళ్లు నాకు దూరమవ్వకుండా వాళ్ల
హృదయాల్లో నా పట్ల భయాన్ని పెడతాను.
**41** నేను వాళ్లకు మంచి చేయడానికి సంతో
షిస్తాను,[g] నిండు హృదయంతో, నిండు
ప్రాణంతో* వాళ్లను ఈ దేశంలో స్థిరంగా నాట
తాను.’ ”[h]

**42** “ఎందుకంటే, యెహోవా ఇలా
అంటున్నాడు: ‘నేను ఈ ప్రజల మీదికి ఈ గొప్ప
విపత్తు అంతటినీ తీసుకొచ్చినట్టే, నేను వాళ్లకు
వాగ్దానం చేస్తున్న మంచివన్నీ వాళ్లకు ఇస్తాను.*[i]
**43** “ఇది మనుషులు గానీ జంతువులు గానీ
లేని పాడుబడ్డ భూమి, ఇది కల్దీయుల చేతికి
అప్పగించబడింది” అని మీరు అంటున్నా, ఈ
దేశంలో ప్రజలు మళ్లీ పొలాలు కొంటారు.’

**44** “ ‘బెన్యామీను ప్రాంతంలో, యెరూషలేము
చుట్టుపక్కల ప్రాంతాల్లో, యూదా నగరాల్లో,[j]
పర్వత ప్రాంతంలోని నగరాల్లో, మైదానంలోని
నగరాల్లో,[k] దక్షిణ ప్రాంతంలోని నగరాల్లో ప్రజలు
డబ్బులిచ్చి పొలాలు కొంటారు,[l] క్రయపత్రాల్ని
రాసి ముద్ర వేస్తారు, సాక్షుల్ని పిలిపిస్తారు.
ఎందుకంటే, బందీలుగా వెళ్లిన ఈ ప్రజల్ని
నేను తిరిగి తీసుకొస్తాను’[m] అని యెహోవా ప్రక
టిస్తున్నాడు.”

**33** యిర్మీయా ఇంకా కాపలాదారుల
ప్రాంగణంలో[n] బందీగా ఉన్నప్పుడే
యెహోవా వాక్యం రెండోసారి అతని దగ్గరికి
వచ్చి ఇలా అంది: **2** “భూమిని సృష్టించిన
యెహోవా, దాన్ని తయారుచేసి, స్థిరంగా స్థాపిం
చిన యెహోవా ఇలా అంటున్నాడు; ఆయన
పేరు యెహోవా, **3** ‘నాకు ప్రార్థించు, నేను
నీకు జవాబిస్తాను, నీకు తెలియని గొప్పగొప్ప
విషయాల్ని, అర్థం చేసుకోలేని విషయాల్ని నీకు
తెలియజేస్తాను.’ ”[a]

**4** “ముట్టడిదిబ్బల వల్ల, ఖడ్గం వల్ల పడగొట్ట
బడిన ఈ నగరంలోని ఇళ్ల గురించి, యూదా
రాజుల ఇళ్ల గురించి ఇశ్రాయేలు దేవుడైన
యెహోవా ఇలా అంటున్నాడు;[b] **5** కల్దీయు
లతో పోరాడడానికి వస్తున్న వాళ్ల గురించి,
కోపంతో ఆగ్రహంతో నేను చంపినవాళ్ల శవా
లతో నింపబడుతున్న ఈ స్థలాల గురించి, నేను
ఈ నగరాన్ని విడిచిపెట్టేంత చెడ్డగా ప్రవర్తించిన
వాళ్ల గురించి ఆయన ఇలా అంటున్నాడు:
**6** ‘ఇదిగో, నేను ఆమెను బాగుచేసి ఆరోగ్యవం
తురాలిగా చేస్తాను,[c] నేను వాళ్లను బాగుచేసి
సమృద్ధిగా శాంతిని, సత్యాన్ని దయచేస్తాను.[d]
**7** బందీలుగా వెళ్లిన యూదావాళ్లను, ఇశ్రాయే
లువాళ్లను నేను వెనక్కి తీసుకొచ్చి,[e] మొదట్లో
కట్టినట్టు కడతాను.[f] **8** వాళ్లు నాకు వ్యతిరే
కంగా చేసిన పాపాల వల్ల కలిగిన దోషమంత
టినీ కడిగేస్తాను,[g] వాళ్లు నాకు వ్యతిరేకంగా
చేసిన పాపాల వల్ల, అపరాధాల వల్ల కలిగిన
దోషమంతటినీ క్షమిస్తాను.[h] **9** నేను వాళ్లమీద
చూపించే మంచితనం అంతటి గురించి భూమ్మీది
ఏయే దేశాలు వింటాయో, వాటన్నిటి ముందు
ఆమె వల్ల నాకు కీర్తి, సంతోషం, స్తుతి, మహిమ
కలుగుతాయి.[i] నేను ఆమెమీద చూపించే మంచి
తనం అంతటిని బట్టి, ఆమెకు దయచేసే శాంతిని
బట్టి వాళ్లు భయపడతారు, వణికిపోతారు.’ ”[j]

**10** “యెహోవా ఇలా అంటున్నాడు: ‘మను
షులు గానీ పశువులు గానీ లేని పాడుబడ్డ
భూమి అని మీరు చెప్పే ఈ స్థలంలో, మనుషులు
గానీ నివాసులు గానీ పశువులు గానీ లేకుండా
నాశనమైపోయిన యూదా నగరాల్లో, యెరూష
లేము వీధుల్లో మళ్లీ ఈ శబ్దాలు వినిపిస్తాయి:
**11** సంతోష ధ్వని, ఉల్లాస ధ్వని,[k] పెళ్లికుమా
రుడి స్వరం, పెళ్లికూతురి స్వరం; “సైన్యాలకు
అధిపతైన యెహోవాకు కృతజ్ఞతలు చెల్లించండి,
యెహోవా మంచివాడు;[l] ఆయన విశ్వసనీయ
ప్రేమ ఎప్పటికీ ఉంటుంది!” అని చెప్పేవాళ్ల
స్వరం వినిపిస్తాయి.’[m]

“ ‘వాళ్లు యెహోవా మందిరంలోకి కృతజ్ఞ
తార్పణలు తీసుకొస్తారు,[n] ఎందుకంటే దేశం

**32వ అధ్యా.**
a యిర్మీ 23:3, 6; యెహె 34:25
b యిర్మీ 31:33; మీకా 4:5
c యెహె 11:19
d ద్వితీ 5:29
e యెహె 39:29
f యెష 55:3; యెష 61:8
g యెష 65:19; జెఫ 3:17
h యెష 58:11; యిర్మీ 24:6
i జెక 8:14, 15
j యిర్మీ 31:23
k యిర్మీ 17:26
l యిర్మీ 32:10, 25
m కీర్త 126:1

**33వ అధ్యా.**
n నెహె 3:25; యిర్మీ 37:21; యిర్మీ 38:28

**2వ వరుస**
a యెష 48:6
b ద్వితీ 28:52
c యెష 30:26; యిర్మీ 30:17
d యెష 54:13
e ద్వితీ 30:3; యిర్మీ 30:3
f యిర్మీ 24:6
g యెష 40:2; జెక 13:1
h కీర్త 85:2; యెష 43:25; యిర్మీ 31:34; మీకా 7:18
i యెష 62:3, 7
j నెహె 6:15, 16; మీకా 7:17
k యిర్మీ 31:12
l జెక 9:17
m 2ది 5:13; ఎజ్రా 3:11; కీర్త 106:1; యెష 12:4; మీకా 7:18
n లేవీ 7:12

**32:41** *పదకోశం చూడండి. **32:42** *లేదా “మంచితనమంతా వాళ్లమీద చూపిస్తాను.”

నుండి బందీలుగా వెళ్లిన వాళ్లను నేను వెనక్కి
తీసుకొస్తాను, వాళ్లు మళ్లీ మొదట్లో ఉన్నట్టే
ఉంటారు’ అని యెహోవా అంటున్నాడు.”
**12** “సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా
అంటున్నాడు: ‘మనుషులు గానీ పశువులు గానీ
లేని ఈ పాడుబడ్డ భూమిలో, దాని నగరా
లన్నిట్లో మళ్లీ పచ్చికబయళ్లు ఉంటాయి, కాప
రులు తమ మందల్ని అక్కడ పడుకోబెడతారు.’[a]
**13** “‘పర్వత ప్రాంతంలోని నగరాల్లో, మైదా
నంలోని నగరాల్లో, దక్షిణ ప్రాంతంలోని నగ
రాల్లో, బెన్యామీను ప్రాంతంలో, యెరూషలేము
చుట్టుపక్కల ప్రాంతాల్లో,[b] యూదా నగరాల్లో
మందలు మళ్లీ వాటిని లెక్కపెట్టే వాళ్ల చేతుల
కింది నుండి వెళ్తాయి’ అని యెహోవా
అంటున్నాడు.”
**14** “‘ఇదిగో, నేను ఇశ్రాయేలు ఇంటివాళ్ల
గురించి, యూదా ఇంటివాళ్ల గురించి చేసిన
వాగ్దానాన్ని నెరవేర్చే రోజులు వస్తున్నాయి’ అని
యెహోవా ప్రకటిస్తున్నాడు.[c] **15** ‘ఆ రోజుల్లో,
ఆ సమయంలో నేను దావీదుకు ఒక నీతి మొల
కను* పుట్టిస్తాను,[d] అతను దేశంలో నీతిన్యా
యాలు జరిగిస్తాడు.[e] **16** ఆ రోజుల్లో యూదా
రక్షించబడుతుంది,[f] యెరూషలేము సురక్షితంగా
నివసిస్తుంది.[g] ఆమె, “యెహోవాయే మన నీతి”
అని పిలవబడుతుంది.’ ”[h]
**17** “యెహోవా ఇలా అంటున్నాడు: ‘ఇశ్రా
యేలు ఇంటివాళ్ల సింహాసనం మీద కూర్చునే
వ్యక్తి దావీదు వంశంలో ఎప్పుడూ ఉంటాడు,[i]
**18** అలాగే నా ముందు నిలబడి సంపూర్ణ దహన
బలులు అర్పించడానికి, ధాన్యార్పణలు కాల్చ
డానికి, బలులు అర్పించడానికి లేవీయులైన
యాజకులు ఎప్పటికీ ఉంటారు.’ ”
**19** యెహోవా వాక్యం మళ్లీ యిర్మీయా దగ్గ
రికి వచ్చి ఇలా అంది: **20** “యెహోవా ఇలా
అంటున్నాడు, ‘పగలు, రాత్రి వాటివాటి సమ
యాల్లో రాకుండా నువ్వు పగటి గురించిన నా
ఒప్పందాన్ని, రాత్రి గురించిన నా ఒప్పందాన్ని
భంగం చేయగలిగితే,[j] **21** అప్పుడు మాత్రమే
నా సేవకుడైన దావీదుతో నేను చేసిన ఒప్పందం

33:15 *లేదా “వారసుణ్ణి.”

**33వ అధ్యా.**
a యెష 65:10; యిర్మీ 32:43
b యిర్మీ 17:26
c యిర్మీ 29:10
d యెష 53:2; జెక 6:12; ప్రక 22:16
e యెష 11:1, 4; యిర్మీ 23:5; హెబ్రీ 1:9
f యెష 45:17
g యెహె 28:26
h యిర్మీ 23:6
i 2స 7:16, 17; 1రా 2:4; కీర్త 89:20, 29; యెష 9:7; లూకా 1:32, 33
j ఆది 1:16; యెష 54:10; యిర్మీ 31:35-37

**2వ వరుస**
a 2స 7:16, 17; 2స 23:5; కీర్త 89:34, 35; కీర్త 132:11; యెష 55:3
b యెష 9:6; లూకా 1:32, 33
c ద్వితీ 21:5
d ఆది 1:16
e కీర్త 104:19; యిర్మీ 31:35, 36
f ఎజ్రా 2:1, 70
g యెష 14:1; యిర్మీ 31:20

**34వ అధ్యా.**
h 2రా 25:1; యిర్మీ 32:2; యిర్మీ 39:1; యిర్మీ 52:4
i 2ది 36:11; యిర్మీ 37:1

భంగమై,[a] అతని సింహాసనం మీద కూర్చుని
రాజుగా పరిపాలించడానికి అతనికి ఒక కుమా
రుడు లేకుండా పోతాడు;[b] అప్పుడు మాత్రమే
నా పరిచారకులైన లేవి యాజకుల గురించిన నా
ఒప్పందం కూడా భంగమౌతుంది.[c] **22** ఆకా
శంలో నక్షత్రాల్ని లెక్కపెట్టడం, సముద్రంలోని
ఇసుకను కొలవడం అసాధ్యం అనే మాట ఎంత
ఖచ్చితమో, నేను నా సేవకుడైన దావీదు సంతా
నాన్ని,* నాకు పరిచారం చేస్తున్న లేవీయుల్ని
వృద్ధి చేయడం కూడా అంతే ఖచ్చితం.’ ”
**23** యెహోవా వాక్యం మళ్లీ యిర్మీయా
దగ్గరికి వచ్చి ఇలా అంది: **24** “ఈ ప్రజలు,
‘యెహోవా తాను ఎంచుకున్న రెండు కుటుం
బాల్ని తిరస్కరిస్తాడు’ అని అంటున్న మాటను
నువ్వు గమనించలేదా? వాళ్లు నా ప్రజలతో
గౌరవం లేనట్టు ప్రవర్తిస్తున్నారు, వాళ్లను ఇక
ఏమాత్రం ఒక జనంగా చూడట్లేదు.
**25** “యెహోవా ఇలా అంటున్నాడు: ‘పగలు,
రాత్రి గురించిన నా ఒప్పందాన్ని,[d] భూమ్యా
కాశాల నియమాల్ని*[e] నేను స్థిరపర్చాను
అనే మాట ఎంత ఖచ్చితమో, **26** యాకోబు
సంతానాన్ని,* నా సేవకుడైన దావీదు సంతా
నాన్ని* ఎప్పటికీ తిరస్కరించను అనే మాట
కూడా అంతే ఖచ్చితం; అబ్రాహాము, ఇస్సాకు,
యాకోబుల వంశస్థుల్ని* పరిపాలించడానికి
అతని సంతానం# నుండి నేను పరిపాలకుల్ని
తీసుకోకుండా ఉండను. ఎందుకంటే వాళ్లలో
బందీలుగా వెళ్లిన వాళ్లను నేను సమకూ
రుస్తాను,[f] వాళ్లమీద జాలిపడతాను.’ ”[g]
**34** బబులోను రాజు నెబుకద్నెజరు,*
అతని సైన్యమంతా, భూమ్మీద అతని
ఆధిపత్యం కింద ఉన్న రాజ్యాలన్నీ, జనాలన్నీ
యెరూషలేముతో, దాని నగరాలన్నిటితో పోరా
డుతున్నప్పుడు[h] యెహోవా వాక్యం యిర్మీయా
దగ్గరికి వచ్చి ఇలా అంది:
**2** “ఇశ్రాయేలు దేవుడైన యెహోవా ఇలా
అంటున్నాడు: ‘నువ్వు వెళ్లి, యూదా రాజు
సిద్కియాతో[i] ఇలా చెప్పు: “యెహోవా

33:22, 26 *అక్ష., “విత్తనాన్ని.” 33:25 *లేదా “శాసనాల్ని.” 33:26 #అక్ష., “విత్తనం.” 34:1 *అక్ష., “నెబుకద్రెజరు.”

ఏమంటున్నాడంటే, 'ఇదిగో, నేను ఈ నగరాన్ని
బబులోను రాజు చేతికి అప్పగిస్తున్నాను, అతను
దాన్ని అగ్నితో కాల్చేస్తాడు.[a] 3 నువ్వు అతని
చేతిలో నుండి తప్పించుకోవు, ఖచ్చితంగా నిన్ను
పట్టుకొని అతనికి అప్పగిస్తారు.[b] నువ్వు బబు
లోను రాజును కళ్లారా చూస్తావు, ముఖాముఖిగా
అతనితో మాట్లాడతావు, నువ్వు బబులో
నుకు వెళ్తావు.'[c] 4 అయితే యూదా రాజైన
సిద్కియా, యెహోవా చెప్పే మాట విను, 'నీ
గురించి యెహోవా ఇలా అంటున్నాడు: "నువ్వు
ఖడ్గం వల్ల చనిపోవు. 5 నువ్వు ప్రశాంతంగా
చనిపోతావు,[d] వాళ్లు నీ తండ్రుల కోసం, అంటే
నీకు ముందున్న రాజుల కోసం కాల్చినట్టే నీ
కోసం పరిమళ ద్రవ్యాల్ని కాలుస్తారు, 'అయ్యో,
మా యజమానీ!' అంటూ నీ కోసం ఏడుస్తారు.
ఎందుకంటే 'నేనే ఈ మాట చెప్తున్నాను' అని
యెహోవా ప్రకటిస్తున్నాడు." ' " ' "

6 తర్వాత యిర్మీయా ప్రవక్త యెరూష
లేములో ఈ మాటలన్నిటిని యూదా రాజైన
సిద్కియాతో చెప్పాడు. 7 అప్పుడు బబులోను
రాజు సైన్యాలు యెరూషలేముతో, మిగిలిన
యూదా నగరాలన్నిటితో అంటే లాకీషుతో,[e]
అజేకాతో[f] పోరాడుతున్నాయి;[g] ఎందుకంటే
ప్రాకారాలుగల యూదా నగరాల్లో మిగిలి
నవి అవే.

8 విడుదలను ప్రకటించమని[h] చెప్తూ
సిద్కియా రాజు యెరూషలేములో ఉన్న ప్రజ
లందరితో ఒప్పందం చేసిన తర్వాత యెహోవా
వాక్యం యిర్మీయా దగ్గరికి వచ్చింది. 9 ఆ
ఒప్పందం ప్రకారం ప్రతీ వ్యక్తి హెబ్రీయులైన తన
దాసుల్ని, దాసురాళ్లను విడుదల చేయాలి,
ఎవరూ తోటి యూదుణ్ణి దాసునిగా ఉంచుకో
కూడదు. 10 దానికి అధిపతులందరూ, ప్రజ
లందరూ లోబడ్డారు. ప్రతీ వ్యక్తి తన దాసుల్ని,
దాసురాళ్లను విడుదల చేయాలి, వాళ్లను ఇక
నుండి దాసులుగా ఉంచుకోకూడదు అనే ఒప్పం
దంలో వాళ్లు చేరారు. వాళ్లు దానికి లోబడి
వాళ్లను విడిచిపెట్టారు. 11 కానీ ఆ తర్వాత,
తాము విడిచిపెట్టిన దాసుల్ని, దాసురాళ్లను
వెనక్కి తెచ్చుకొని, వాళ్లను మళ్లీ బానిసల్ని
చేసుకున్నారు. 12 కాబట్టి యెహోవా నుండి
యెహోవా వాక్యం యిర్మీయా దగ్గరికి వచ్చి ఇలా
చెప్పింది:

13 "ఇశ్రాయేలు దేవుడైన యెహోవా ఇలా
అంటున్నాడు: 'నేను మీ పూర్వీకుల్ని దాస్య గృహ
మైన ఐగుప్తు దేశం నుండి బయటికి తీసుకొ
చ్చిన రోజున[a] వాళ్లతో ఇలా ఒప్పందం చేశాను:[b]
14 "మీలో ప్రతీ ఒక్కరు మీకు అమ్మబడి, ఆరు
సంవత్సరాలు మీకు సేవచేసిన హెబ్రీయుడైన మీ
సహోదరుణ్ణి ఏడు సంవత్సరాల చివర్లో విడిచి
పెట్టాలి. మీరు ఖచ్చితంగా అతన్ని విడుదల
చేయాలి."[c] అయితే మీ పూర్వీకులు నా మాట
వినలేదు, పట్టించుకోలేదు. 15 ఈ మధ్యే
మీరు మనసు మార్చుకుని మీ తోటివాళ్లకు విడు
దల ప్రకటించి నా దృష్టిలో సరైనది చేశారు, నా
పేరు పెట్టబడిన మందిరంలో నా ముందు ఒక
ఒప్పందం చేశారు. 16 అయితే మీరు మళ్లీ
మనసు మార్చుకున్నారు; మీ దాసుల్ని, దాసు
రాళ్లను వాళ్ల ఇష్టప్రకారం వెళ్లనిచ్చిన తర్వాత
మళ్లీ వాళ్లను వెనక్కి తెచ్చుకుని బానిసల్ని చేసు
కున్నారు; అలా నా పేరును అపవిత్రపర్చారు.'[d]

17 "కాబట్టి యెహోవా ఇలా అంటున్నాడు:
'తన సహోదరునికి, తోటివానికి విడుదల ప్రక
టించే విషయంలో మీరు నాకు లోబడలేదు.[e]
కాబట్టి ఇప్పుడు నేను మీకు విడుదల ప్రక
టిస్తాను' అని యెహోవా చెప్తున్నాడు; 'నేను
మిమ్మల్ని ఖడ్గానికి, తెగులుకు, కరువుకు అప్ప
గిస్తాను;[f] భూమ్మీదున్న రాజ్యాలన్నీ మిమ్మల్ని
చూసి భయపడేలా చేస్తాను.[g] 18 దూడను
రెండు ముక్కలు చేసి వాటి మధ్య నడిచి
నప్పుడు నా ముందు చేసిన ఒప్పంద మాటల్ని[h]
పాటించకుండా ఎవరైతే నా ఒప్పందాన్ని మీరారో
వాళ్లకు ఇలా జరుగుతుంది, 19 అంటే దూడ
రెండు ముక్కల మధ్య నడిచిన యూదా అధిప
తులకు, యెరూషలేము అధిపతులకు, ఆస్థాన
అధికారులకు, యాజకులకు, దేశ ప్రజలంద
రికీ ఇలా జరుగుతుంది: 20 నేను వాళ్లను
వాళ్ల శత్రువుల చేతికి, వాళ్ల ప్రాణాలు తీయా
లని చూస్తున్నవాళ్ల చేతికి అప్పగిస్తాను, వాళ్ల
శవాలు ఆకాశపక్షులకు, భూమ్మీది జంతువు
లకు ఆహారమౌతాయి.[i] 21 యూదా రాజు
సిద్కియాను, అతని అధిపతుల్ని వాళ్ల శత్రువుల
చేతికి, వాళ్ల ప్రాణాలు తీయాలని చూస్తున్నవాళ్ల

**34వ అధ్యా.**
a యిర్మీ 21:10
యిర్మీ 32:28, 29
యిర్మీ 39:8
b యిర్మీ 37:17
యిర్మీ 39:5
c 2రా 25:6, 7
యెహె 12:13
d యెహె 17:16
e మీకా 1:13
f యెహో 15:20, 35
g యిర్మీ 4:5
h నిర్గ 21:2

**2వ వరుస**
a నిర్గ 13:3
b నిర్గ 24:7
c నిర్గ 21:2
లేవీ 25:10
లేవీ 25:39-42
ద్వితీ 15:12
d లేవీ 19:12
e నిర్గ 21:2
లేవీ 25:10
f 2రా 25:3
యిర్మీ 21:7
g యిర్మీ 15:2, 4
యిర్మీ 29:18
h ఆది 15:10, 17
i ద్వితీ 28:26
కీర్త 79:2
యిర్మీ 16:4

చేతికి, మీతో పోరాడడం ఆపి వెనక్కి వెళ్లిపో
తున్న[a] బబులోను రాజు సైన్యాల చేతికి అప్ప
గిస్తాను.’[b]
22 “యెహోవా ఇలా అంటున్నాడు: ‘నేను
ఆజ్ఞ ఇచ్చి వాళ్లను మళ్లీ ఈ నగరానికి రప్పి
స్తాను, వాళ్లు దీనితో పోరాడతారు, దీన్ని ఆక్ర
మించి, అగ్నితో కాల్చేస్తారు;[c] నేను యూదా
నగరాల్ని నివాసులు లేని పాడుబడ్డ భూమిలా
చేస్తాను.’ ”[d]

**35** యోషీయా కుమారుడూ యూదా
రాజూ అయిన యెహోయాకీము[e]
రోజుల్లో యెహోవా వాక్యం యిర్మీయా దగ్గరికి
వచ్చి ఇలా చెప్పింది: **2** “నువ్వు రేకాబీయుల
ఇంటివాళ్ల[f] దగ్గరికి వెళ్లి, వాళ్లతో మాట్లాడి,
వాళ్లను యెహోవా మందిరంలోని ఒక భోజనాల
గదిలోకి తీసుకురా; తర్వాత, తాగడానికి వాళ్లకు
ద్రాక్షారసం ఇవ్వు.”
**3** కాబట్టి నేను హబజ్జిన్యా మనవడూ
యిర్మీయా కుమారుడూ అయిన యజన్యాను,
అతని సహోదరుల్ని, అతని కుమారులందర్నీ,
రేకాబీయుల ఇంటివాళ్లందర్నీ **4** యెహోవా
మందిరంలోకి తీసుకొచ్చాను. నేను వాళ్లను
యిగ్దల్యా కుమారుడూ సత్యదేవుని సేవకుడూ
అయిన హానాను కుమారుల భోజనాల గదిలోకి
తీసుకొచ్చాను. ఆ గది అధిపతుల భోజనాల
గదికి పక్కన, ద్వారపాలకుడైన షల్లూము కుమా
రుడు మయశేయా భోజనాల గదికి పైన ఉంది.
**5** అప్పుడు నేను ద్రాక్షారసంతో నిండిన గిన్నెల్ని,
పాత్రల్ని ఆ రేకాబీయుల ఇంటివాళ్ల ముందు
పెట్టి, “ద్రాక్షారసం తాగండి” అన్నాను.
**6** కానీ వాళ్లు ఇలా అన్నారు: “మేము
ద్రాక్షారసం తాగం, ఎందుకంటే మా పూర్వీకుడైన
రేకాబు కుమారుడు యెహోనాదాబు*[g] మాకు
ఈ ఆజ్ఞ ఇచ్చాడు: ‘మీరు గానీ మీ కుమా
రులు గానీ ఎప్పటికీ ద్రాక్షారసం తాగకూడదు.
**7** మీరు ఇల్లు కట్టుకోకూడదు; విత్తనాలు విత్త
కూడదు; ద్రాక్షతోట నాటకూడదు, అది మీకు
ఉండకూడదు. మీరు ఎప్పుడూ డేరాల్లోనే నివ
సించాలి. అలాగైతేనే మీరు పరదేశులుగా నివ
సిస్తున్న దేశంలో ఎక్కువకాలం జీవిస్తారు.’
**8** కాబట్టి మేము మా పూర్వీకుడైన రేకాబు
కుమారుడు యెహోనాదాబు మాటకు లోబడి,
అతను మాకు ఆజ్ఞాపించిన వాటన్నిటినీ
పాటిస్తూ మేము గానీ మా భార్యలు గానీ మా
కుమారులు గానీ మా కూతుళ్లు గానీ ఎప్ప
టికీ ద్రాక్షారసం తాగం. **9** మేము నివసించ
డానికి ఇళ్లు కట్టుకోం, మా దగ్గర ద్రాక్ష
తోటలు గానీ పొలాలు గానీ విత్తనాలు గానీ
లేవు. **10** మేము డేరాల్లోనే నివసిస్తూ, మా
పూర్వీకుడైన యెహోనాదాబు* మాకు ఆజ్ఞాపిం
చినవన్నీ పాటిస్తూ ఉన్నాం. **11** అయితే బబు
లోను రాజు నెబుకద్నెజరు* ఈ దేశం మీదికి
వచ్చినప్పుడు[a] మేము, ‘రండి, కల్దీయుల సైన్యం
నుండి, సిరియన్ల సైన్యం నుండి తప్పించుకోవ
డానికి యెరూషలేముకు పారిపోదాం’ అని
అనుకున్నాం. ఇప్పుడు మేము యెరూషలేములో
ఉంటున్నాం.”
**12** యెహోవా వాక్యం యిర్మీయా దగ్గరికి
వచ్చి ఇలా అంది: **13** “ఇశ్రాయేలు దేవుడూ
సైన్యాలకు అధిపతీ అయిన యెహోవా ఏమం
టున్నాడంటే, ‘నువ్వు వెళ్లి, యూదా ప్రజలతో,
యెరూషలేము నివాసులతో ఇలా చెప్పు: “నా
మాటలకు లోబడమని నేను మిమ్మల్ని పదే
పదే ప్రోత్సహించలేదా?”[b] అని యెహోవా
అంటున్నాడు. **14** “రేకాబు కుమారుడైన
యెహోనాదాబు తన వంశస్థులకు ద్రాక్షారసం
తాగకూడదని ఆజ్ఞాపించాడు, వాళ్లు అతని
మాటను పాటిస్తూ ఈ రోజు వరకు ద్రాక్షారసం
తాగట్లేదు, అలా తమ పూర్వీకుడి ఆదేశానికి
లోబడుతున్నారు.[c] కానీ మీరు మాత్రం, నేను
మీతో పదేపదే* మాట్లాడినా నాకు లోబడలేదు.[d]
**15** నేను నా సేవకులైన ప్రవక్తలందర్నీ పదేపదే*
మీ దగ్గరికి పంపిస్తూ,[e] ‘దయచేసి, మీరంతా మీ
చెడ్డ మార్గాలు విడిచిపెట్టి సరైనది చేయండి![f]
వేరే దేవుళ్లను అనుసరించకండి, వాటిని పూజిం
చకండి. అప్పుడు మీకూ మీ పూర్వీకులకూ నేను
ఇచ్చిన దేశంలో మీరు నివసిస్తూ ఉంటారు’ అని
చెప్తూ వచ్చాను.[g] కానీ మీరు నా మాట

**35:6, 10** *అక్ష., “యోనాదాబు.” ఇది యెహోనాదాబుకు సంక్షిప్త రూపం.

**35:11** *అక్ష., “నెబుకద్రెజరు.” **35:14, 15** *అక్ష., “పెందలకడే లేచి.”

**34వ అధ్యా.**
*a* యిర్మీ 37:5
*b* 2రా 25:6, 7; విలా 4:20
*c* 2రా 25:9, 10; యిర్మీ 32:29; యిర్మీ 39:8
*d* లేవీ 26:33; యిర్మీ 44:2

**35వ అధ్యా.**
*e* 2రా 23:34; 2ది 36:5; దాని 1:1
*f* 2రా 10:15; 1ది 2:55
*g* 2రా 10:15

**2వ వరుస**
*a* 2ది 36:5, 6; దాని 1:1
*b* యిర్మీ 32:33
*c* యిర్మీ 35:8
*d* 2ది 36:15, 16; నెహె 9:26, 30; యిర్మీ 25:3
*e* యిర్మీ 7:24, 25
*f* యెష 1:16; యిర్మీ 25:5; యెహె 18:30; హోషే 14:1
*g* యిర్మీ 7:5-7

వినలేదు, పట్టించుకోలేదు. **16** రేకాబు కుమా
రుడైన యెహోనాదాబు వంశస్థులు తమ పూర్వీ
కుడు ఇచ్చిన ఆదేశాన్ని పాటించారు,[a] కానీ ఈ
ప్రజలు నా మాట వినలేదు." ' "

**17** "కాబట్టి ఇశ్రాయేలు దేవుడూ సైన్యాల
దేవుడూ అయిన యెహోవా ఇలా అంటున్నాడు:
'ఇదిగో, నేను యూదా మీదికి, యెరూషలేము
నివాసులందరి మీదికి తెస్తానని హెచ్చరించిన
విపత్తు అంతటినీ వాళ్లమీదికి రప్పిస్తున్నాను.[b]
ఎందుకంటే నేను వాళ్లతో మాట్లాడాను, కానీ
వాళ్లు వినలేదు; నేను వాళ్లను పిలుస్తూ వచ్చాను,
కానీ వాళ్లు పలకలేదు.' "[c]

**18** యిర్మీయా ఆ రేకాబీయులతో ఇలా
అన్నాడు: "ఇశ్రాయేలు దేవుడూ సైన్యాలకు అధి
పతీ అయిన యెహోవా ఏమంటున్నాడంటే,
'మీరు మీ పూర్వీకుడైన యెహోనాదాబు ఆదే
శానికి లోబడుతూ వచ్చారు, అతని ఆదేశా
లన్నిటినీ పాటిస్తూ సరిగ్గా అతను ఆజ్ఞాపించి
నట్టే చేస్తున్నారు కాబట్టి **19** ఇశ్రాయేలు
దేవుడూ సైన్యాలకు అధిపతీ అయిన యెహోవా
ఇలా చెప్తున్నాడు: "నా సన్నిధిలో సేవచేయ
డానికి రేకాబు కుమారుడైన యెహోనాదాబు*
వంశస్థుల్లో ఒకడు ఎప్పటికీ ఉంటాడు." ' "

**36** యోషీయా కుమారుడూ యూదా
రాజూ అయిన యెహోయాకీము[d]
పరిపాలన నాలుగో సంవత్సరంలో యెహోవా
వాక్యం యిర్మీయా దగ్గరికి వచ్చి ఇలా అంది:
**2** "ఒక గ్రంథపు చుట్టను తీసుకుని, యోషీయా
రోజుల్లో నేను నీతో మాట్లాడిన మొదటి రోజు
నుండి[e] ఈ రోజు వరకు ఇశ్రాయేలుకు,
యూదాకు,[f] దేశాలన్నిటికీ వ్యతిరేకంగా నేను
నీతో చెప్పిన మాటలన్నీ రాయి.[g] **3** నేను
వాళ్లమీదికి తీసుకురావాలని అనుకుంటున్న
విపత్తు అంతటి గురించి విన్నప్పుడు, యూదా
ఇంటివాళ్లు బహుశా తమ చెడ్డ మార్గాల్ని విడి
చిపెడతారేమో; అప్పుడు నేను వాళ్ల దోషాన్ని,
పాపాన్ని క్షమిస్తాను."[h]

**4** అప్పుడు యిర్మీయా, నేరీయా కుమారుడైన
బారూకును[i] పిలిపించి యెహోవా తనకు చెప్పిన
మాటలన్నీ అతనికి చెప్పాడు, బారూకు వాటిని ఆ
గ్రంథపు చుట్టలో రాశాడు.[a] **5** తర్వాత
యిర్మీయా బారూకుకు ఇలా ఆజ్ఞాపించాడు:
"నేను బంధించబడి ఉన్నాను, యెహోవా మంది
రంలోకి వెళ్లలేను. **6** కాబట్టి నువ్వు మందిరం
లోకి వెళ్లి, నేను చెప్తుండగా నువ్వు గ్రంథపు
చుట్టలో రాసిన యెహోవా మాటల్ని చదివి విని
పించు. ఉపవాస రోజున యెహోవా మంది
రంలో ప్రజలు వింటుండగా వాటిని చదువు;
అలా నువ్వు తమ నగరాల నుండి అక్కడికి
వచ్చే యూదా ప్రజలందరికీ వాటిని చదివి విని
పిస్తావు. **7** అనుగ్రహం కోసం వాళ్లు చేసే
విన్నపం యెహోవాను చేరుకుంటుందేమో, ప్రతీ
ఒక్కరు తమ చెడ్డ మార్గాల్ని విడిచిపెడతారేమో;
ఎందుకంటే యెహోవా ఈ ప్రజలకు వ్యతిరేకంగా
చాలా భయంకరమైన కోపాన్ని, ఉగ్రతను ప్రక
టించాడు."

**8** కాబట్టి నేరీయా కుమారుడైన బారూకు
యిర్మీయా ప్రవక్త తనకు ఆజ్ఞాపించినదంతా
చేశాడు; అతను యెహోవా మందిరంలో గ్రంథపు
చుట్ట నుండి యెహోవా మాటల్ని బిగ్గరగా
చదివాడు.[b]

**9** యోషీయా కుమారుడూ యూదా రాజూ
అయిన యెహోయాకీము[c] పరిపాలన ఐదో
సంవత్సరం తొమ్మిదో నెలలో యెరూషలేము
ప్రజలందరూ, యూదా నగరాల నుండి యెరూ
షలేముకు వచ్చిన ప్రజలందరూ యెహోవా
ముందు ఉపవాసం ఉండడం మొదలుపెట్టారు.[d]
**10** అప్పుడు బారూకు యెహోవా మందిరంలోని
గెమర్యా గదిలో* ప్రజలందరూ వింటుండగా
గ్రంథపు చుట్ట నుండి యిర్మీయా మాటల్ని బిగ్గ
రగా చదివాడు. ఈ గెమర్యా,[e] శాస్త్రి# అయిన
షాఫాను[f] కుమారుడు; ఆ గది యెహోవా మంది
రంలోని కొత్త ద్వారం ప్రవేశం దగ్గర[g] ఉన్న
పై ప్రాంగణంలో ఉంది.

**11** షాఫాను మనవడూ గెమర్యా కుమా
రుడూ అయిన మీకాయా గ్రంథపు చుట్ట
లోని యెహోవా మాటలన్నిటినీ విన్నప్పుడు
**12** అతను యూదా రాజు రాజభవనంలోని
కార్యదర్శి గదిలోకి వెళ్లాడు. అధిపతులు*

---

**35:19** *అక్ష., "యోనాదాబు." ఇది యెహోనాదా
బుకు సంక్షిప్త రూపం.

**36:10** *లేదా "భోజనాల గదిలో." #లేదా "నకలు
రాసే వ్యక్తి." **36:12** *లేదా "ఆస్థాన అధికారులు."

---

**35వ అధ్యా.**
a యిర్మీ 35:8
b ద్వితీ 28:15
ద్వితీ 29:26, 27
యెహో 23:15, 16
2రా 23:27
c యెష 65:12
యెష 66:4
యిర్మీ 7:13, 14

**36వ అధ్యా.**
d 2రా 23:36
యిర్మీ 25:1
e యిర్మీ 1:1, 2
యిర్మీ 25:3
f యిర్మీ 4:16
యిర్మీ 32:30
g యిర్మీ 1:5
యిర్మీ 25:9
h యెష 55:7
యెహె 33:11
మీకా 7:18
i యిర్మీ 32:12
యిర్మీ 45:2-5

**2వ వరుస**
a యిర్మీ 45:1
b యిర్మీ 7:1, 2
c 2రా 23:36
d 2ది 20:2, 3
ఎస్తే 4:15, 16
e యిర్మీ 36:25
f 2రా 22:8
2ది 34:20, 21
యిర్మీ 26:24
యిర్మీ 39:13, 14
యెహె 8:11
g యిర్మీ 26:10

అందరూ, అంటే కార్యదర్శి అయిన ఎలీషామా,[a]
షెమయా కుమారుడు దెలాయ్యా, అక్బోరు[b]
కుమారుడు ఎల్నాతాను,[c] షాఫాను కుమా
రుడు గెమర్యా, హనన్యా కుమారుడు సిద్కియా,
మిగతా అధిపతులందరూ అక్కడ కూర్చొని
ఉన్నారు. **13** బారూకు ప్రజల ముందు
గ్రంథపు చుట్టలో నుండి చదువుతుండగా
తాను విన్న మాటలన్నిటినీ మీకాయా వాళ్లకు
చెప్పాడు.

**14** అప్పుడు అధిపతులందరూ కూషీ ముని
మనవడూ షెలెమ్యా మనవడూ నెతన్యా కుమా
రుడూ అయిన యెహూదిని బారూకు దగ్గరికి
పంపించి, “నువ్వు ప్రజలకు చదివి వినిపించిన
గ్రంథపు చుట్టను తీసుకుని రా” అని చెప్పమ
న్నారు. అప్పుడు నేరీయా కుమారుడైన బారూకు
గ్రంథపు చుట్టను చేతితో పట్టుకుని వాళ్ల
దగ్గరికి వెళ్లాడు. **15** వాళ్లు అతనితో, “దయ
చేసి కూర్చో, దాన్ని మాకు చదివి వినిపించు”
అన్నారు. బారూకు వాళ్లకు చదివి వినిపించాడు.

**16** వాళ్లు ఈ మాటలన్నీ విన్న వెంటనే,
భయంతో ఒకరి ముఖం ఒకరు చూసు
కుని, “మేము ఈ మాటలన్నీ ఖచ్చితంగా
రాజుకు చెప్పాలి” అని బారూకుతో అన్నారు.
**17** తర్వాత వాళ్లు, “దయచేసి, నువ్వు ఈ
మాటలన్నీ ఎలా రాశావో చెప్పు. యిర్మీయా
చెప్తుంటే రాశావా?” అని బారూకును అడిగారు.
**18** దానికి బారూకు, “అవును, అతనే ఈ మాట
లన్నీ నాకు చెప్పాడు, నేను వాటిని సిరాతో
ఈ గ్రంథపు చుట్టలో రాశాను” అని చెప్పాడు.
**19** అప్పుడు అధిపతులు బారూకుతో ఇలా
అన్నారు: “వెళ్లి నువ్వూ యిర్మీయా దాక్కోండి;
మీరు ఎక్కడున్నారో ఎవరికీ తెలియనివ్వ
కండి.”[d]

**20** తర్వాత ఆ అధిపతులు ప్రాంగణంలో
ఉన్న రాజు దగ్గరికి వెళ్లి, గ్రంథపు చుట్టను కార్య
దర్శి అయిన ఎలీషామా గదిలో పెట్టి, తాము
విన్నదంతా రాజుకు చెప్పారు.

**21** కాబట్టి రాజు గ్రంథపు చుట్టను తీసుకురా
వడానికి యెహూదిని పంపించాడు,[e] అతను
కార్యదర్శి అయిన ఎలీషామా గదిలో నుండి
దాన్ని తీసుకొచ్చాడు. రాజూ, రాజు దగ్గర
నిల్చున్న అధిపతులందరూ వింటుండగా
యెహూది దాన్ని చదవడం మొదలుపెట్టాడు.
**22** తొమ్మిదో నెలలో* రాజు, చలికాలపు
ఇంటిలో కూర్చొని ఉన్నాడు, అతని ముందు
కుంపటిలో అగ్ని మండుతోంది. **23** యెహూది
మూడునాలుగు వరుసలు చదవగానే, కార్య
దర్శి కత్తితో రాజు గ్రంథపు చుట్టలోని ఆ
భాగాన్ని కోసేసి, కుంపటిలో మండుతున్న
అగ్నిలో వేశాడు. ఆ గ్రంథపు చుట్ట అంతా కుంప
టిలో కాలిపోయే వరకు అతను అలా చేశాడు.
**24** వాళ్లు ఏమాత్రం భయపడలేదు; రాజు గానీ,
ఆ మాటలన్నీ విన్న అతని సేవకులు గానీ తమ
బట్టలు చింపుకోలేదు. **25** గ్రంథపు చుట్టను
కాల్చేయవద్దని ఎల్నాతాను,[a] దెలాయ్యా,[b]
గెమర్యా[c] వేడుకున్నా రాజు వాళ్ల మాట
వినలేదు. **26** అంతేకాదు అతను కార్యదర్శి
అయిన బారూకును, యిర్మీయా ప్రవక్తను పట్టు
కోమని రాజు కుమారుడైన యెరహ్మెయేలుకు,
అజ్రీయేలు కుమారుడైన శెరాయాకు, అబ్దెయేలు
కుమారుడైన షెలెమ్యాకు ఆజ్ఞాపించాడు, కానీ
యెహోవా వాళ్లను దాచివుంచాడు.[d]

**27** యిర్మీయా చెప్తుండగా బారూకు రాసిన
గ్రంథపు చుట్టను రాజు కాల్చేసిన తర్వాత,
యెహోవా వాక్యం మళ్లీ యిర్మీయా దగ్గరికి వచ్చి[e]
ఇలా అంది: **28** “ఇంకొక గ్రంథపు చుట్ట తీసు
కుని, యూదా రాజైన యెహోయాకీము కాల్చే
సిన మొదటి గ్రంథపు చుట్టలో[f] ఉన్న మాట
లన్నిటినీ మళ్లీ దానిలో రాయి. **29** యూదా
రాజైన యెహోయాకీముకు ఇలా చెప్పు:
‘యెహోవా ఇలా అంటున్నాడు: “ ‘ “బబులోను
రాజు తప్పకుండా వస్తాడు, మనుషులు గానీ
జంతువులు గానీ లేకుండా ఈ దేశాన్ని
నాశనం చేస్తాడు”[g] అని నువ్వు దీనిలో
ఎందుకు రాశావు?’ అంటూ ఈ గ్రంథపు
చుట్టను కాల్చేశావు కదా, **30** కాబట్టి యూదా
రాజైన యెహోయాకీము గురించి యెహోవా
ఇలా అంటున్నాడు: ‘దావీదు సింహాసనం మీద
కూర్చోవడానికి అతని వంశస్థుల్లో ఎవ్వరూ మిగ
లరు,[h] అతని శవం పగలు ఎండకు ఎండు
తుంది, రాత్రి మంచుకు తడుస్తుంది.[i] **31** నేను

**36:22** *నవంబరు మధ్య నుండి డిసెంబరు మధ్య వరకు. అనుబంధం B15 చూడండి.

**36వ అధ్యా.**
a యిర్మీ 36:20
b 2రా 22:14; యిర్మీ 26:22
c యిర్మీ 36:25
d యిర్మీ 36:26
e యిర్మీ 36:14

**2వ వరుస**
a 2రా 24:8
b యిర్మీ 36:12
c యిర్మీ 36:10
d యిర్మీ 1:19
e యిర్మీ 36:2
f యిర్మీ 36:23
g యిర్మీ 25:8, 9
h 2రా 24:6, 8; 2రా 24:15; 2ది 36:9, 10; యిర్మీ 22:24, 30
i యిర్మీ 22:18, 19

అతన్ని, అతని వంశస్థుల్ని, అతని సేవకుల్ని వాళ్ల దోషాన్ని బట్టి లెక్క అడుగుతాను; వాళ్ల మీదికి, యెరూషలేము నివాసుల మీదికి, యూదా ప్రజల మీదికి నేను తీసుకొస్తానన్న విపత్తు అంతటినీ తీసుకొస్తాను,[a] ఎందుకంటే వాళ్లు నా మాట వినలేదు.' " ' "[b]

32 అప్పుడు యిర్మీయా ఇంకో గ్రంథపు చుట్టను తీసుకుని నేరీయా కుమారుడూ కార్యదర్శి అయిన బారూకుకు ఇచ్చాడు.[c] యూదా రాజైన యెహోయాకీము అగ్నిలో కాల్చేసిన గ్రంథపు చుట్టలో[d] ఉన్న మాటలన్నీ యిర్మీయా చెప్తుండగా అతను అందులో రాశాడు. అలాంటి ఇంకా చాలా మాటలు అందులో చేర్చబడ్డాయి.

37 యెహోయాకీము కుమారుడైన
కొన్యా*[e] స్థానంలో యోషీయా కుమా
రుడైన సిద్కియా[f] పరిపాలించడం మొదలు
పెట్టాడు. ఎందుకంటే, బబులోను రాజు నెబు
కద్నెజరు# అతన్ని యూదా దేశంలో రాజుగా
చేశాడు.[g] 2 అయితే అతను గానీ అతని సేవ
కులు గానీ దేశ ప్రజలు గానీ యిర్మీయా ప్రవక్త
ద్వారా యెహోవా చెప్పిన మాటల్ని వినలేదు.
3 సిద్కియా రాజు, షెలెమ్యా కుమారుడైన
యెహూకలునూ[h] యాజకుడైన మయశేయా
కుమారుడు జెఫన్యానూ[i] యిర్మీయా ప్రవక్త దగ్గ
రికి పంపించి ఇలా చెప్పాడు: "దయచేసి మా
తరఫున మన దేవుడైన యెహోవాకు ప్రార్థించు."
4 అప్పటికింకా యిర్మీయాను చెరసాలలో
వేయలేదు,[j] కాబట్టి అతను ప్రజల మధ్య
స్వేచ్ఛగా తిరుగుతున్నాడు. 5 ఫరో సైన్యం
ఐగుప్తు నుండి బయల్దేరింది.[k] యెరూషలేమును
ముట్టడి వేస్తున్న కల్దీయులు ఆ సంగతి విని,
యెరూషలేము నుండి వెనక్కి వెళ్లిపోయారు.[l]
6 అప్పుడు యెహోవా వాక్యం యిర్మీయా
ప్రవక్త దగ్గరికి వచ్చి ఇలా అంది: 7 "ఇశ్రా
యేలు దేవుడైన యెహోవా ఏమంటున్నాడంటే,
'నా దగ్గర విచారణ చేయమని మిమ్మల్ని పంపిం
చిన యూదా రాజుకు మీరిలా చెప్పాలి:
"ఇదిగో! మీకు సహాయం చేయడానికి వస్తున్న
ఫరో సైన్యం తమ దేశానికి, అంటే ఐగుప్తుకు
తిరిగెళ్లిపోతుంది.[a] 8 కల్దీయులు తిరిగొచ్చి,
ఈ నగరంతో పోరాడి, దాన్ని జయించి,
అగ్నితో కాల్చేస్తారు."[b] 9 యెహోవా ఇలా
అంటున్నాడు: " 'కల్దీయులు ఖచ్చితంగా మన
దగ్గర నుండి వెళ్లిపోతారు' అని అనుకుంటూ
మిమ్మల్ని మీరు మోసం చేసుకోకండి. ఎందు
కంటే, వాళ్లు వెళ్లిపోరు. 10 మీరు మీతో పోరా
డుతున్న కల్దీయుల సైన్యమంతటినీ చంపేసి,
కేవలం వాళ్లలో గాయపడ్డవాళ్లు మాత్రమే మిగి
లినా, అప్పటికీ వాళ్లు తమ డేరాల్లో నుండి వచ్చి
ఈ నగరాన్ని అగ్నితో కాల్చేస్తారు." ' "[c]
11 ఫరో సైన్యం వల్ల కల్దీయుల సైన్యం
యెరూషలేము నుండి వెనక్కి వెళ్లినప్పుడు[d]
12 యిర్మీయా తన ప్రజల మధ్య తన భాగాన్ని
తీసుకోవడానికి యెరూషలేము నుండి బెన్యా
మీను ప్రాంతానికి[e] బయల్దేరాడు. 13 కానీ
అతను బెన్యామీను ద్వారం దగ్గరికి చేరుకు
న్నప్పుడు, కాపలాదారుల అధికారీ హనన్యా
మనవడూ షెలెమ్యా కుమారుడూ అయిన
ఇరీయా యిర్మీయా ప్రవక్తను పట్టుకుని, "నువ్వు
కల్దీయుల దగ్గరికి పారిపోతున్నావు!" అన్నాడు.
14 అందుకు యిర్మీయా, "అది నిజం కాదు!
నేను కల్దీయుల దగ్గరికి పారిపోవట్లేదు"
అన్నాడు. కానీ ఇరీయా యిర్మీయా మాట విన
కుండా అతన్ని బంధించి అధిపతుల దగ్గరికి
తీసుకొచ్చాడు. 15 అధిపతులకు యిర్మీయా
మీద చాలా కోపం వచ్చింది.[f] అప్పుడు వాళ్లు
అతన్ని కొట్టి, చెరసాలగా మార్చబడిన కార్య
దర్శి యెహోనాతాను ఇంట్లో బంధించి ఉంచారు.[g]
16 యిర్మీయాను నేలకింద ఉన్న చెరసాల
గదుల్లో ఒకదానిలో ఉంచారు, అతను అక్కడ
చాలా రోజులు ఉన్నాడు.
17 అప్పుడు సిద్కియా రాజు అతన్ని పిలిపిం
చుకొని తన రాజభవనంలో రహస్యంగా ప్రశ్నిం
చాడు.[h] అతను, "యెహోవా నుండి ఏమైనా
సందేశం ఉందా?" అని అడిగాడు. అందుకు
యిర్మీయా, "ఉంది! నువ్వు బబులోను రాజు
చేతికి అప్పగించబడతావు!" అన్నాడు.[i]
18 యిర్మీయా సిద్కియా రాజుతో ఇంకా ఇలా
అన్నాడు: "మీరు నన్ను చెరసాలలో వేయడానికి
నేను నీకు, నీ సేవకులకు, నీ ప్రజలకు వ్యతి
రేకంగా ఏం పాపం చేశాను? 19 'బబులోను

37:1 *యెహోయాకీను, యెకొన్యా అని కూడా పిలవబడ్డాడు. #అక్ష., "నెబుకద్రెజరు."

**36వ అధ్యా.**
a ద్వితీ 28:15 యిర్మీ 19:15
b 2ది 36:15, 16
c యిర్మీ 36:2, 4
d యిర్మీ 36:23

**37వ అధ్యా.**
e 2రా 24:12 యిర్మీ 22:24
f 2రా 24:17-19 1ది 3:15
g 2ది 36:10-12
h యిర్మీ 38:1, 4
i 2రా 25:18, 21 యిర్మీ 21:1, 2 యిర్మీ 29:25
j యిర్మీ 37:15
k యెహె 17:15
l యిర్మీ 34:21

**2వ వరుస**
a యిర్మీ 17:5 విలా 4:17 యెహె 17:17
b యిర్మీ 32:29 యిర్మీ 34:22 యిర్మీ 39:8
c యిర్మీ 21:4
d యిర్మీ 34:21
e యిర్మీ 1:1
f యిర్మీ 26:11 యిర్మీ 38:4
g యిర్మీ 20:2 హెబ్రీ 11:32, 36
h యిర్మీ 38:14
i యిర్మీ 21:7 యిర్మీ 24:8 యిర్మీ 34:21 యెహె 12:12, 13

రాజు మీ మీదికి, ఈ దేశం మీదికి రాడు’
అని ప్రవచించిన మీ ప్రవక్తలు ఏమయ్యారు?[a]
20 నా ప్రభువా, రాజా, దయచేసి నా
విన్నపం విను. దయచేసి నా మనవి అంగీక
రించు. నన్ను తిరిగి కార్యదర్శి యెహోనాతాను[b]
ఇంటికి పంపించకు, పంపిస్తే నేను అక్కడే చనిపో
తాను.”[c] 21 కాబట్టి సిద్కియా రాజు యిర్మీ
యాను కాపలాదారుల ప్రాంగణంలో బందీగా
ఉంచమని ఆజ్ఞాపించాడు.[d] నగరంలో రొట్టెలు
లేకుండా పోయేవరకు,[e] రొట్టెలు కాల్చేవాళ్ల
వీధి నుండి ప్రతీరోజు అతనికి ఒక గుండ్రటి
రొట్టెను ఇచ్చారు.[f] యిర్మీయా కాపలాదారుల
ప్రాంగణంలోనే ఉండిపోయాడు.

**38** యిర్మీయా ప్రజలందరితో ఇలా
అనడం మత్తాను కుమారుడు షెఫట్య,
పషూరు[g] కుమారుడు గెదల్యా, షెలెమ్యా
కుమారుడు యూకలు,[h] మల్కీయా కుమా
రుడు పషూరు విన్నారు: 2 “యెహోవా ఇలా
చెప్తున్నాడు: ‘ఈ నగరంలోనే ఉండిపోయే వాళ్లు
ఖడ్గం వల్ల, కరువు వల్ల, తెగులు వల్ల చని
పోతారు.[i] అయితే కల్దీయులకు లొంగిపోయే*
వాళ్లు ప్రాణాలతో ఉంటారు, తమ ప్రాణాల్ని
దోపుడుసొమ్ముగా దక్కించుకుంటారు,# జీవి
స్తారు.’[j] 3 యెహోవా ఏమంటున్నాడంటే, ‘ఈ
నగరం ఖచ్చితంగా బబులోను రాజు సైన్యా
నికి అప్పగించబడుతుంది, అతను దీన్ని జయి
స్తాడు.’ ”[k]

4 ఆ అధిపతులు రాజుతో ఇలా అన్నారు:
“దయచేసి అతన్ని చంపించేయి,[l] ఎందుకంటే
అతను ఇలాంటి మాటలు చెప్తూ నగరంలో
మిగిలిన సైనికుల మనోధైర్యాన్ని, ప్రజలందరి
మనోధైర్యాన్ని దెబ్బతీస్తున్నాడు. అతను ఈ
ప్రజల క్షేమాన్ని కాదుగానీ నాశనాన్నే కోరు
కుంటున్నాడు.” 5 అందుకు సిద్కియా ఇలా
అన్నాడు: “ఇదిగో! అతను మీ చేతుల్లో ఉన్నాడు,
రాజు మిమ్మల్ని ఏ విధంగానూ ఆపలేడు.”

6 కాబట్టి వాళ్లు యిర్మీయాను పట్టుకుని కాప
లాదారుల ప్రాంగణంలో ఉన్న, రాజు కుమారు
డైన మల్కీయాకు చెందిన గోతిలో పడేశారు.[m]
వాళ్లు తాళ్లతో యిర్మీయాను ఆ గోతిలోకి
దించారు. అప్పుడు ఆ గోతిలో నీళ్లు లేవు, బురద
మాత్రమే ఉంది, యిర్మీయా ఆ బురదలో కూరు
కుపోసాగాడు.

7 వాళ్లు యిర్మీయాను గోతిలో వేశారన్న
సంగతి ఇతియోపీయుడూ రాజభవనంలో
ఆస్థాన అధికారీ* అయిన ఎబెద్మెలెకు[a] విన్నాడు.
అప్పుడు రాజు బెన్యామీను ద్వారం[b] దగ్గర
కూర్చొని ఉన్నాడు, 8 ఎబెద్మెలెకు రాజభవ
నంలో నుండి బయటికి వెళ్లి, రాజుతో ఇలా
అన్నాడు: 9 “నా ప్రభువా, రాజా, వాళ్లు
యిర్మీయా ప్రవక్త విషయంలో చేసిన పని చాలా
చెడ్డది! వాళ్లు అతన్ని గోతిలో పడేశారు, కరువు
వల్ల అతను అక్కడే చనిపోతాడు, ఎందుకంటే
నగరంలో ఇక రొట్టెలు మిగల్లేదు.”[c]

10 అప్పుడు రాజు ఇతియోపీయుడైన ఎబెద్మె
లెకుకు ఇలా ఆజ్ఞాపించాడు: “ఇక్కడి నుండి
30 మందిని నీతోపాటు తీసుకెళ్లి, యిర్మీయా
ప్రవక్త చనిపోకముందే అతన్ని గోతిలో నుండి
పైకి లాగు.” 11 కాబట్టి ఎబెద్మెలెకు వాళ్లను
తీసుకుని రాజభవనంలో ఖజానా[d] కింద ఉన్న
స్థలానికి వెళ్లాడు, వాళ్లు అక్కడి నుండి చీకి
పోయిన కొన్ని గుడ్డ పీలికల్ని, గుడ్డ ముక్కల్ని
తీసుకుని వాటిని గోతిలో ఉన్న యిర్మీయా దగ్గ
రికి తాళ్లతో దింపారు. 12 అప్పుడు ఇతియో
పీయుడైన ఎబెద్మెలెకు యిర్మీయాతో, “దయ
చేసి ఈ గుడ్డ పీలికల్ని, గుడ్డ ముక్కల్ని నీ
చంకలకు తాళ్లకు మధ్య పెట్టుకో” అన్నాడు.
యిర్మీయా అలాగే పెట్టుకున్నాడు, 13 వాళ్లు
ఆ తాళ్లతో యిర్మీయాను గోతిలో నుండి బయ
టికి లాగారు. అప్పటినుండి యిర్మీయా కాపలా
దారుల ప్రాంగణంలోనే ఉండిపోయాడు.[e]

14 తర్వాత సిద్కియా రాజు యెహోవా
మందిరంలోని మూడో ప్రవేశ ద్వారం దగ్గరికి
రమ్మని యిర్మీయాకు కబురు పంపాడు. రాజు
యిర్మీయాతో, “నేను నిన్ను ఒకటి అడగాలి. నా
దగ్గర ఏదీ దాచకు” అన్నాడు. 15 అప్పుడు
యిర్మీయా సిద్కియాతో, “ఒకవేళ నేను నీకు
చెప్తే, నువ్వు నన్ను ఖచ్చితంగా చంపేస్తావు. నేను

38:2 *అక్ష., “దగ్గరికి వెళ్లే.” #లేదా “ప్రాణాలతో తప్పించుకుంటారు.”

38:7 *అక్ష., “నపుంసకుడూ.” పదకోశం చూడండి.

**37వ అధ్యా.**
a యిర్మీ 14:13; యిర్మీ 23:16, 17; యిర్మీ 27:14; యిర్మీ 28:1, 2; విలా 2:14
b యిర్మీ 37:15
c యిర్మీ 26:15; యిర్మీ 38:8, 9
d నెహె 3:25; యిర్మీ 32:2; యిర్మీ 33:1; యిర్మీ 38:13, 28
e 2రా 25:3; యిర్మీ 38:9
f 1రా 17:6

**38వ అధ్యా.**
g యిర్మీ 21:1, 2
h యిర్మీ 37:3
i యిర్మీ 27:13; యిర్మీ 29:18; యెహె 7:15
j యిర్మీ 21:8-10
k 2రా 25:1, 2; 2ది 36:17
l యిర్మీ 26:11
m యిర్మీ 33:1; యిర్మీ 37:21; యిర్మీ 38:28

**2వ వరుస**
a యిర్మీ 39:16
b యిర్మీ 37:13
c యిర్మీ 52:6
d 2రా 20:13
e యిర్మీ 37:21

నీకు సలహా ఇచ్చినా, నువ్వు వినవు” అన్నాడు.
**16** అప్పుడు సిద్కియా రాజు యిర్మీయాతో
రహస్యంగా ఇలా ప్రమాణం చేశాడు: “మనకు
ఈ జీవాన్ని ఇచ్చిన యెహోవా జీవం తోడు, నేను
నిన్ను చంపను, నీ ప్రాణం తీయాలని చూస్తున్న
వీళ్లకు నిన్ను అప్పగించను.”

**17** అప్పుడు యిర్మీయా సిద్కియాతో ఇలా
అన్నాడు: “ఇశ్రాయేలు దేవుడూ సైన్యాల
దేవుడూ అయిన యెహోవా ఇలా అంటున్నాడు:
‘నువ్వు బబులోను రాజు అధిపతులకు లొంగి
పోతే,* నీ ప్రాణాలు కాపాడుకుంటావు, ఈ
నగరం అగ్నితో కాల్చేయబడదు, నువ్వూ నీ
ఇంటివాళ్లూ బ్రతుకుతారు.[a] **18** కానీ నువ్వు
బబులోను రాజు అధిపతులకు లొంగిపోక
పోతే,* ఈ నగరం కల్దీయులకు అప్పగించబడు
తుంది, వాళ్లు దీన్ని అగ్నితో కాల్చేస్తారు,[b] నువ్వు
వాళ్ల చేతి నుండి తప్పించుకోలేవు.’ ”[c]

**19** అప్పుడు సిద్కియా రాజు యిర్మీయాతో
ఇలా అన్నాడు: “కల్దీయుల దగ్గరికి వెళ్లిపో
యిన యూదులకు నేను భయపడుతున్నాను,
నేను వాళ్ల చేతికి అప్పగించబడితే, వాళ్లు
నాతో క్రూరంగా ప్రవర్తిస్తారేమో.” **20** అయితే
యిర్మీయా ఇలా అన్నాడు: “నువ్వు వాళ్లకు అప్ప
గించబడవు. దయచేసి నేను నీకు చెప్తున్న
యెహోవా మాటకు* లోబడు, అప్పుడు నీకు
మంచి జరుగుతుంది, నువ్వు ప్రాణాలతో
ఉంటావు. **21** అయితే నువ్వు లొంగిపోవడా
నికి* ఒప్పుకోకపోతే ఏం జరుగుతుందో
యెహోవా నాకు తెలియజేశాడు: **22** ఇదిగో!
యూదా రాజు రాజభవనంలో మిగిలిన స్త్రీలంతా
బబులోను రాజు అధిపతుల[d] దగ్గరికి తీసుకురా
బడుతున్నారు, వాళ్లు ఇలా అంటున్నారు:

‘నువ్వు నమ్మిన మనుషులు మోసం చేసి
నిన్ను గెలిచారు.[e]
నీ పాదం బురదలో కూరుకుపోయేలా
చేశారు.
ఇప్పుడు వాళ్లు వెనక్కి వెళ్లిపోయారు.’

**23** నీ భార్యలందర్నీ, నీ కుమారులందర్నీ
వాళ్లు కల్దీయుల దగ్గరికి తీసుకొస్తున్నారు,
నువ్వు కూడా వాళ్ల చేతిలో నుండి తప్పించు
కోలేవు, బబులోను రాజు నిన్ను పట్టుకుంటాడు,[a]
నీ కారణంగా ఈ నగరం అగ్నితో కాల్చబడు
తుంది.”[b]

**24** అప్పుడు సిద్కియా యిర్మీయాతో ఇలా
అన్నాడు: “నువ్వు చావకుండా ఉండాలంటే ఈ
విషయాల గురించి ఎవ్వరికీ తెలియనివ్వకు.
**25** నేను నీతో మాట్లాడానని తెలుసుకుని అధి
పతులు నీ దగ్గరికి వచ్చి, ‘దయచేసి, నువ్వు
రాజుకు ఏం చెప్పావో చెప్పు. ఏదీ దాచకు, మేము
నిన్ను చంపము.[c] రాజు నీతో ఏమన్నాడు?’
అని అంటే, **26** నువ్వు వాళ్లతో, ‘నేను చావ
కుండా ఉండేలా నన్ను మళ్లీ యెహోనాతాను
ఇంటికి పంపొద్దని రాజుకు మనవి చేసు
కున్నాను’ అని చెప్పాలి.”[d]

**27** తర్వాత అధిపతులందరూ యిర్మీయా
దగ్గరికి వచ్చి అతన్ని ప్రశ్నించారు. రాజు తనకు
ఆజ్ఞాపించిన మాటలే అతను వాళ్లకు చెప్పాడు.
కాబట్టి వాళ్లు అతనితో ఇంకేమీ అనలేదు.
ఎందుకంటే రాజు, యిర్మీయా ఏం మాట్లాడుకు
న్నారో ఎవరూ వినలేదు. **28** యెరూషలేము
పట్టబడిన రోజు వరకు యిర్మీయా కాపలాదా
రుల ప్రాంగణంలోనే ఉన్నాడు;[e] యెరూష
లేము పట్టబడినప్పుడు[f] అతను ఇంకా అక్కడే
ఉన్నాడు.

**39** యూదా రాజైన సిద్కియా పరిపాల
నలోని తొమ్మిదో సంవత్సరం పదో
నెలలో, బబులోను రాజైన నెబుకద్నెజరు* తన
సైన్యమంతటితో యెరూషలేము మీదికి వచ్చి
దాన్ని ముట్టడించాడు.[g]

**2** సిద్కియా పరిపాలనలోని 11వ సంవత్సరం
నాలుగో నెల తొమ్మిదో రోజున వాళ్లు నగర
ప్రాకారాన్ని కూలగొట్టారు.[h] **3** బబులోను
రాజు అధిపతులందరూ లోపలికి ప్రవేశించి
మధ్య ద్వారం దగ్గర కూర్చున్నారు.[i] వాళ్లెవ
రంటే: నేర్గల్‌-షరేజరు అనే సమ్గరు, నెబో-శర్సె
కీము అనే రబ్సారీసు,* నేర్గల్‌-షరేజరు అనే

38వ అధ్యా.
a యిర్మీ 21:9
యిర్మీ 27:12
b 2రా 25:8, 9
c 2రా 25:6
యిర్మీ 39:5
d యిర్మీ 39:3
e విలా 1:2

2వ వరుస
a 2రా 25:7
b యిర్మీ 52:8, 13
c యిర్మీ 38:4
d యిర్మీ 37:15
e యిర్మీ 15:20
యిర్మీ 32:2
యిర్మీ 37:21
యిర్మీ 39:13, 14
f 2రా 25:8, 9
2ది 36:17

39వ అధ్యా.
g 2రా 25:1, 2
యెహె 24:1, 2
h 2రా 25:3, 4
యెహె 33:21
i యిర్మీ 1:15

38:17 *అక్ష., “దగ్గరికి వెళ్తే.” 38:18 *అక్ష., “దగ్గరికి వెళ్లకపోతే.” 38:20 *అక్ష., “స్వరానికి.” 38:21 *అక్ష., “దగ్గరికి వెళ్లడానికి.”

39:1 *అక్ష., “నెబుకద్రెజరు.” 39:3 *లేదా హీబ్రూ ప్రతుల్లో పదాల్ని ఇంకో విధంగా విడగొడితే, “నేర్గల్‌-షరేజరు, సమ్గర్‌-నెబో, శర్సెకీము, రబ్సారీసు.”

రబ్మగు,* బబులోను రాజు మిగతా అధిపతు
లందరూ.

4 వాళ్లను చూసినప్పుడు యూదా రాజైన
సిద్కియా, సైనికులందరూ పారిపోయారు.[a]
వాళ్లు రాత్రిపూట రాజు తోట మీదుగా, రెండు
గోడల మధ్య ఉన్న ద్వారం గుండా నగరం
నుండి పారిపోయారు. వాళ్లు అరాబా మార్గంలో
ముందుకు సాగారు.[b] 5 అయితే కల్దీయుల
సైన్యం వాళ్లను తరుముకుంటూ వెళ్లి, యెరికో
ఎడారి మైదానాల్లో సిద్కియాను పట్టుకున్నారు.[c]
వాళ్లు అతన్ని బంధించి, హమాతు[d] దేశంలో
రిబ్లా[e] దగ్గరున్న బబులోను రాజు నెబుకద్నె
జరు* దగ్గరికి తీసుకొచ్చారు. బబులోను రాజు
అక్కడ అతనికి శిక్ష విధించాడు. 6 బబులోను
రాజు అక్కడే రిబ్లా దగ్గర సిద్కియా కళ్లముందు
అతని కుమారుల్ని చంపించాడు; అంతేకాదు
అతను యూదా ప్రముఖులందర్నీ చంపించాడు.[f]
7 తర్వాత అతను సిద్కియాను గుడ్డివాణ్ణి
చేశాడు, బబులోనుకు తీసుకెళ్లడానికి అతన్ని
రాగి సంకెళ్లతో బంధించాడు.[g]

8 కల్దీయులు ఆ తర్వాత రాజభవనాన్ని,
ప్రజల ఇళ్లను కాల్చేశారు,[h] వాళ్లు యెరూషలేము
ప్రాకారాల్ని కూలగొట్టారు.[i] 9 రాజ సంరక్ష
కుల అధిపతైన నెబూజరదాను[j] ఆ నగరంలో
మిగిలిన ప్రజల్ని, తన దగ్గరికి చేరినవాళ్లను,
మిగతా వాళ్లందర్నీ బబులోనుకు బందీలుగా
తీసుకెళ్లాడు.

10 అయితే రాజ సంరక్షకుల అధిపతైన
నెబూజరదాను అసలేమీ లేని కొంతమంది నిరు
పేదల్ని యూదా దేశంలో ఉండనిచ్చాడు. ఆ రోజు
అతను వాళ్లకు ద్రాక్షతోటలు, పొలాలు ఇచ్చి,
వాళ్లను పనిలో* పెట్టాడు.[k]

11 అప్పుడు బబులోను రాజు నెబుకద్నె
జరు* యిర్మీయా గురించి రాజ సంరక్షకుల
అధిపతైన నెబూజరదానుకు ఈ ఆదేశాలు
ఇచ్చాడు: 12 "వెళ్లి, అతను ఎక్కడున్నాడో
కనుక్కుని, అతని బాగోగులు చూసుకో; అతనికి
ఏ హానీ చేయకు, అతను నిన్ను ఏమి అడిగినా
ఇవ్వు."[a]

13 దాంతో రాజ సంరక్షకుల అధిపతైన నెబూ
జరదాను, నెబూషజ్బాను అనే రబ్సారీసు,#
నేర్గల్-షరేజరు అనే రబ్మగు,* బబులోను రాజు
ప్రధానులందరూ మనుషుల్ని పంపి 14 కావ
లాదారుల ప్రాంగణం నుండి యిర్మీయాను
బయటికి తెప్పించి,[b] షాఫాను[c] మనవడూ అహీ
కాము[d] కుమారుడూ అయిన గెదల్యాకు[e]
అప్పగించి, వాళ్ల ఇంటికి తీసుకెళ్లమని చెప్పారు.
కాబట్టి అతను తన ప్రజల మధ్య జీవించాడు.

15 యిర్మీయా కావలాదారుల ప్రాంగణంలో
బందీగా ఉన్నప్పుడు,[f] యెహోవా వాక్యం అతని
దగ్గరికి వచ్చి ఇలా అంది: 16 "నువ్వు వెళ్లి,
ఇతియోపీయుడైన ఎబెద్మెలెకుతో[g] ఇలా చెప్పు,
'ఇశ్రాయేలు దేవుడూ సైన్యాలకు అధిపతీ
అయిన యెహోవా ఇలా అంటున్నాడు: "ఇదిగో
నేను ఈ నగరం విషయంలో నా మాటల్ని నెర
వేరుస్తున్నాను, మంచి చేయడానికి కాదు విపత్తు
తీసుకురావడానికే. అది జరిగిన రోజున నువ్వు
దాన్ని చూస్తావు."'

17 "'అయితే ఆ రోజున నేను నిన్ను కాపాడ
తాను, నువ్వు భయపడేవాళ్ల చేతికి నువ్వు అప్ప
గించబడవు' అని యెహోవా ప్రకటిస్తున్నాడు.

18 "'నువ్వు ఖచ్చితంగా తప్పించుకునేలా
చేస్తాను, నువ్వు ఖడ్గం వల్ల చనిపోవు. నీ
ప్రాణాన్ని దోపుడుసొమ్ముగా పొందుతావు,*[h]
ఎందుకంటే నువ్వు నామీద నమ్మకం పెట్టు
కున్నావు'[i] అని యెహోవా ప్రకటిస్తున్నాడు."

40 రాజ సంరక్షకుల అధిపతైన నెబూజ
రదాను[j] యిర్మీయాను రామా[k] నుండి
విడుదల చేసిన తర్వాత, యెహోవా వాక్యం
యిర్మీయా దగ్గరికి వచ్చింది. అంతకుముందు
అతను యిర్మీయాను సంకెళ్లతో బంధించి అక్క
డికి తీసుకొచ్చాడు. అప్పుడు యిర్మీయా
యెరూషలేము నుండి, యూదా నుండి బబు
లోనుకు బందీలుగా తీసుకెళ్లబడుతున్న వాళ్లంద
రితో పాటు ఉన్నాడు. 2 అప్పుడు రాజ

39:3, 13 *లేదా "ముఖ్య ఇంద్రజాలకుడు (జ్యోతిష్యుడు)." 39:5, 11 *అక్ష., "నెబుకద్రెజరు." 39:10 *లేదా "వెట్టిచాకిరిలో" అయ్యుంటుంది.

39:13 #లేదా "ముఖ్య ఆస్థాన అధికారి." 39:18 *లేదా "ప్రాణాలతో తప్పించుకుంటావు."

**39వ అధ్యా.**
a ద్వితీ 28:25
b యిర్మీ 52:7-11
c యిర్మీ 32:4 యిర్మీ 38:18
d 2రా 17:24
e 2రా 23:31, 33
f యిర్మీ 21:7 యిర్మీ 34:18-20
g యెహె 12:13
h యెష 5:9
i 2రా 25:9-11 2ది 36:17, 19 నెహె 1:3
j 2రా 25:20 యిర్మీ 40:1 యిర్మీ 52:12
k 2రా 25:12 యిర్మీ 52:16

**2వ వరుస**
a యిర్మీ 40:2, 4
b యిర్మీ 38:28
c 2రా 22:8
d 2ది 34:20, 21 యిర్మీ 26:24
e 2రా 25:22 యిర్మీ 40:5 యిర్మీ 41:2
f యిర్మీ 32:2 యిర్మీ 37:21
g యిర్మీ 38:7
h యిర్మీ 45:2, 5
i కీర్త 37:39, 40 యిర్మీ 17:7

**40వ అధ్యా.**
j యిర్మీ 39:9 యిర్మీ 52:12, 13
k యెహో 18:21, 25

సంరక్షకుల అధిపతి యిర్మీయాను పక్కకు తీసు
కెళ్లి అతనితో ఇలా అన్నాడు: “నీ దేవుడైన
యెహోవా ఈ స్థలం మీదికి ఈ విపత్తు వస్తుందని
ముందే చెప్పాడు, **3** యెహోవా తాను చెప్పి
నట్టే ఆ విపత్తును తీసుకొచ్చాడు, ఎందుకంటే
మీరు యెహోవాకు వ్యతిరేకంగా పాపం చేశారు,
ఆయన మాట వినలేదు. అందుకే మీకిలా
జరిగింది.[a] **4** ఇదిగో, ఈ రోజు నేను నీ చేతు
లకు ఉన్న సంకెళ్లను తీసేసి నిన్ను విడుదల
చేస్తున్నాను. నాతోపాటు బబులోనుకు రావడం
నీకు మంచిదనిపిస్తే నాతో రా, నేను నీ బాగో
గులు చూసుకుంటాను. కానీ నీకు బబులోనుకు
రావడం ఇష్టం లేకపోతే, రాకు. ఇదిగో! దేశ
మంతా నీ ముందు ఉంది. నీకు ఎక్కడికి వెళ్లాలని
పిస్తే అక్కడికి వెళ్లు.”[b]

**5** యిర్మీయా ఇంకా తిరిగెళ్లాలని నిర్ణయిం
చుకోకముందే నెబూజరదాను ఇలా అన్నాడు:
“షాఫాను[c] మనవడూ అహీకాము[d] కుమా
రుడూ అయిన గెదల్యా[e] దగ్గరికి వెళ్లు. బబు
లోను రాజు అతన్ని యూదా నగరాల మీద
నియమించాడు. నువ్వు అతని దగ్గరికి వెళ్లి, అత
నితోపాటు ప్రజల మధ్య నివసించు; లేదా నీకు
ఎక్కడికి వెళ్లాలనిపిస్తే అక్కడికి వెళ్లు.”

తర్వాత రాజ సంరక్షకుల అధిపతి అతనికి
కొంత ఆహారాన్ని, ఒక కానుకను ఇచ్చి పంపించే
శాడు. **6** కాబట్టి యిర్మీయా మిస్పాలో[f] ఉన్న
అహీకాము కుమారుడైన గెదల్యా దగ్గరికి వెళ్లి,
దేశంలో మిగిలిన ప్రజల మధ్య నివసిస్తూ అతని
తోపాటే ఉండిపోయాడు.

**7** బబులోను రాజు యూదా దేశం మీద,
అంటే బబులోనుకు బందీలుగా తీసుకెళ్లబడని
ఆ దేశంలోని నిరుపేద పురుషుల మీద,
స్త్రీల మీద, పిల్లల మీద అహీకాము
కుమారుడైన గెదల్యాను అధికారిగా నియమిం
చాడని[g] కొంతకాలానికి పల్లెటూళ్లలో ఉన్న సైన్యా
ధిపతులందరికీ, వాళ్లతో పాటు ఉన్న మనుషు
లకు తెలిసింది. **8** దాంతో వాళ్లు మిస్పాలో[h]
ఉన్న గెదల్యా దగ్గరికి వచ్చారు. వాళ్లు ఎవ
రంటే: నెతన్యా కుమారుడైన ఇష్మాయేలు;[i]
కారేహ కుమారులైన యోహానాను,[j] యోనా
తాను; తన్హుమెతు కుమారుడైన శెరాయా;
నెటోపాతీయుడైన ఏపయి కుమారులు; మాయ
కాతీయుడి కుమారుడైన యెజన్యా;[a] వాళ్ల మను
షులు. **9** షాఫాను మనవడూ అహీకాము
కుమారుడూ అయిన గెదల్యా వాళ్లతో, వాళ్ల
మనుషులతో ప్రమాణం చేసి ఇలా అన్నాడు:
“కల్దీయులకు సేవ చేయడానికి భయపడకండి.
ఈ దేశంలో నివసిస్తూ బబులోను రాజుకు సేవ
చేయండి, అప్పుడు మీకు మంచి జరుగుతుంది.[b]
**10** నేనైతే, మన దగ్గరికి వచ్చే కల్దీయుల ముందు
మీకు ప్రాతినిధ్యం వహించడానికి మిస్పాలోనే
ఉంటాను. అయితే మీరు ద్రాక్షారసాన్ని, వేస
వికాల పండ్లను, నూనెను సమకూర్చుకుంటూ,
వాటిని పాత్రల్లో నిల్వ చేసుకుంటూ మీరు
స్వాధీనం చేసుకున్న నగరాల్లో స్థిరపడండి.”[c]

**11** బబులోను రాజు యూదా దేశంలో
కొంతమందిని ఉండనిచ్చాడని, వాళ్లమీద
షాఫాను మనవడూ అహీకాము కుమారుడూ
అయిన గెదల్యాను అధికారిగా నియమించాడని
మోయాబు, అమ్మోను, ఎదోము దేశాల్లో, అలాగే
మిగతా దేశాలన్నిటిలో ఉన్న యూదులందరు
విన్నారు. **12** కాబట్టి యూదులందరూ తాము
చెదిరిపోయిన ప్రాంతాలన్నిటి నుండి యూదా
దేశానికి తిరిగిరావడం మొదలుపెట్టారు, వాళ్లు
మిస్పాలో ఉన్న గెదల్యా దగ్గరికి వచ్చారు. వాళ్లు
ద్రాక్షారసాన్ని, వేసవికాల పండ్లను చాలా పెద్ద
మొత్తంలో సమకూర్చారు.

**13** కారేహ కుమారుడైన యోహానాను, పల్లె
టూళ్లలో ఉన్న సైన్యాధిపతులందరూ మిస్పాలో
ఉన్న గెదల్యా దగ్గరికి వచ్చారు. **14** వాళ్లు
అతనితో, “అమ్మోనీయుల[d] రాజైన బయలీసు
నిన్ను చంపడానికి నెతన్యా కుమారుడైన ఇష్మా
యేలును పంపాడని నీకు తెలీదా?”[e] అన్నారు.
అయితే అహీకాము కుమారుడైన గెదల్యా వాళ్ల
మాట నమ్మలేదు.

**15** అప్పుడు కారేహ కుమారుడైన యోహా
నాను మిస్పాలో ఉన్న గెదల్యాతో రహస్యంగా
ఇలా అన్నాడు: “నేను వెళ్లి నెతన్యా కుమా
రుడైన ఇష్మాయేలును చంపాలనుకుంటున్నాను,
ఆ విషయం ఎవ్వరూ కనిపెట్టలేరు. లేదంటే
అతను నిన్ను చంపేస్తాడు, నీ దగ్గరికి సమకూడిన
యూదా ప్రజలందరు చెదిరిపోతారు, మిగిలిన

**40వ అధ్యా.**

a యిర్మీ 50:7
b యిర్మీ 39:11, 12
c 2రా 22:8
d 2రా 22:12, 13 యిర్మీ 26:24
e 2రా 25:22 యిర్మీ 39:13, 14 యిర్మీ 41:2
f న్యా 20:1 1రా 15:22
g 2రా 25:22 యిర్మీ 39:10
h 2రా 25:23
i 2రా 25:25
j యిర్మీ 41:11, 16 యిర్మీ 43:2

**2వ వరుస**

a యిర్మీ 42:1, 2
b 2రా 25:24 యిర్మీ 27:11
c యిర్మీ 39:10
d యిర్మీ 41:10
e యిర్మీ 41:2

యూదా ప్రజలు నశించిపోతారు.” **16** కానీ
అహీకాము కుమారుడైన గెదల్యా[a] కారేహ
కుమారుడైన యోహానానుతో ఇలా అన్నాడు:
“అలా చేయొద్దు, ఇష్మాయేలు గురించి నువ్వు
చెప్పేది అబద్ధం.”

**41** ఏడో నెలలో, ఎలీషామా మనవడూ
నెతన్యా కుమారుడూ అయిన ఇష్మా
యేలు[b] పదిమందిని తీసుకుని మిస్పాలో
ఉన్న అహీకాము కుమారుడైన గెదల్యా దగ్గ
రికి వచ్చాడు. ఈ ఇష్మాయేలు రాజవంశానికి*
చెందినవాడు, రాజు ఆస్థానంలో ఉన్నతాధికారి.
వాళ్లంతా కలిసి మిస్పాలో[c] భోంచేస్తున్నప్పుడు
**2** నెతన్యా కుమారుడైన ఇష్మాయేలు, అతనితో
పాటు ఉన్న పదిమంది లేచి షాఫాను మనవడూ
అహీకాము కుమారుడూ అయిన గెదల్యాను
కత్తితో చంపారు. అలా అతను, బబులోను రాజు
ఆ దేశం మీద అధికారిగా నియమించిన వ్యక్తిని
చంపేశాడు. **3** ఇష్మాయేలు గెదల్యాతో పాటు
మిస్పాలో ఉన్న యూదులందర్నీ, అక్కడున్న
కల్దీయ సైనికుల్ని కూడా చంపేశాడు.

**4** గెదల్యా చంపబడిన తర్వాతి రోజు, ఆ
విషయం ఇంకా ఎవరికీ తెలియకముందు
**5** గడ్డం గొరిగించుకొని, బట్టలు చింపుకొని, శరీ
రాన్ని కోసుకున్న[d] 80 మంది షెకెము[e] నుండి,
షిలోహు[f] నుండి, సమరయ[g] నుండి వచ్చారు.
యెహోవా మందిరంలోకి తీసుకురావడానికి
వాళ్ల చేతుల్లో ధాన్యార్పణలు, సాంబ్రాణి[h]
ఉన్నాయి. **6** అప్పుడు నెతన్యా కుమారుడైన
ఇష్మాయేలు వాళ్లను కలుసుకోవడానికి
ఏడుస్తూ, నడుచుకుంటూ మిస్పా నుండి బయల్దే
రాడు. అతను వాళ్లను కలుసుకున్నప్పుడు,
“అహీకాము కుమారుడైన గెదల్యా దగ్గరికి
రండి” అన్నాడు. **7** అయితే వాళ్లు నగరం
లోకి వచ్చినప్పుడు నెతన్యా కుమారుడైన ఇష్మా
యేలు, అతని మనుషులు వాళ్లను చంపి గోతిలో
పడేశారు.

**8** అయితే వాళ్లలో పదిమంది ఇష్మాయేలుతో
ఇలా అన్నారు: “మమ్మల్ని చంపొద్దు, ఎందు
కంటే మా దగ్గర గోధుమలు, బార్లీ, నూనె,
తేనె ఉన్నాయి, మేము వాటిని పొలంలో దాచి
పెట్టాం.” కాబట్టి అతను వాళ్ల సహోదరులతో
పాటు వాళ్లను చంపలేదు. **9** ఇష్మాయేలు
తాను చంపినవాళ్ల శవాలన్నిటినీ పెద్ద గోతిలో
పడేశాడు. అది ఇశ్రాయేలు రాజైన బయెషా[a]
కారణంగా ఆసా రాజు తవ్వించిన గోతి.
ఆ గోతినే నెతన్యా కుమారుడైన ఇష్మాయేలు
శవాలతో నింపేశాడు.

**10** ఇష్మాయేలు మిస్పాలో[b] మిగిలిన ప్రజ
లందర్నీ, అంటే రాజ సంరక్షకుల అధిప
తైన నెబూజరదాను అహీకాము కుమారుడైన
గెదల్యా కింద ఉంచిన మిస్పాలోని మిగతా ప్రజ
లందర్నీ,[c] అలాగే రాజు కూతుళ్లను బందీలుగా
తీసుకెళ్లాడు. నెతన్యా కుమారుడైన ఇష్మాయేలు
వాళ్లను బందీలుగా తీసుకొని అమ్మోనీయుల
దగ్గరికి బయల్దేరాడు.[d]

**11** నెతన్యా కుమారుడైన ఇష్మాయేలు చేసిన
చెడు అంతటి గురించి కారేహ కుమారుడైన
యోహానాను,[e] అతనితోపాటు ఉన్న సైన్యాధి
పతులందరూ విన్నప్పుడు **12** వాళ్లు తమ
మనుషులందర్నీ తీసుకుని నెతన్యా కుమారు
డైన ఇష్మాయేలుతో పోరాడడానికి బయల్దేరారు;
అతను గిబియోనులో ఉన్న మహా జలాల* దగ్గర
వాళ్లకు కనిపించాడు.

**13** ఇష్మాయేలుతో ఉన్న ప్రజలందరూ
కారేహ కుమారుడైన యోహానానును, అత
నితోపాటు ఉన్న సైన్యాధిపతులందర్నీ చూసిన
ప్పుడు చాలా సంతోషించారు. **14** ఇష్మాయేలు
మిస్పా నుండి బందీలుగా తీసుకొచ్చిన ప్రజలం
దరూ[f] తిరిగి కారేహ కుమారుడైన యోహానాను
దగ్గరికి వెళ్లిపోయారు. **15** అయితే నెతన్యా
కుమారుడైన ఇష్మాయేలు, అతని మనుషుల్లో
ఎనిమిదిమంది యోహానాను నుండి తప్పించు
కుని అమ్మోనీయుల దగ్గరికి వెళ్లిపోయారు.

**16** కారేహ కుమారుడైన యోహానాను, అత
నితోపాటు ఉన్న సైన్యాధిపతులందరూ మిస్పాకు
చెందిన మిగతా ప్రజలందర్నీ, అంటే నెతన్యా
కుమారుడైన ఇష్మాయేలు అహీకాము కుమా
రుడైన గెదల్యాను చంపిన తర్వాత,[g] తాము
అతని దగ్గర నుండి రక్షించిన వాళ్లందర్నీ తమ
తోపాటు తీసుకెళ్లారు. వాళ్లు పురుషుల్ని,

**41:1** *అక్ష., “రాజ్య విత్తనానికి.”

**41:12** *లేదా “పెద్ద చెరువు” అయ్యుంటుంది.

**40వ అధ్యా.**
*a* 2రా 25:22

**41వ అధ్యా.**
*b* 2రా 25:23; యిర్మీ 40:14
*c* 2రా 25:25
*d* లేవీ 19:27, 28; ద్వితీ 14:1
*e* 1రా 12:1
*f* యెహో 18:1
*g* 1రా 16:23, 24
*h* లేవీ 2:1

**2వ వరుస**
*a* 1రా 15:22; 2ది 16:6
*b* యిర్మీ 40:12
*c* యిర్మీ 40:7
*d* యిర్మీ 40:14
*e* యిర్మీ 40:13; యిర్మీ 43:2
*f* యిర్మీ 40:6
*g* యిర్మీ 41:2

సైనికుల్ని, స్త్రీలను, పిల్లల్ని, ఆస్థాన అధికా
రుల్ని గిబియోను నుండి వెనక్కి తీసుకొచ్చారు.
17 వాళ్లు బయల్దేరి ఐగుప్తుకు వెళ్లాలనే ఉద్దే
శంతో[a] బేత్లెహేము[b] పక్కనున్న కింహాము
విడిది స్థలంలో ఆగారు. 18 బబులోను రాజు
యూదా దేశం మీద అధికారిగా నియమించిన
అహీకాము కుమారుడైన గెదల్యాను నెతన్యా
కుమారుడైన ఇష్మాయేలు చంపేశాడు[c] కాబట్టి
కల్దీయులకు భయపడి వాళ్లు అలా వెళ్లాలను
కున్నారు.

**42** అప్పుడు సైన్యాధిపతులందరూ,
అలాగే కారేహ కుమారుడైన యోహా
నాను,[d] హోషయా కుమారుడైన యెజన్యా,
సామాన్యుల నుండి గొప్పవాళ్ల వరకు ప్రజలం
దరూ వచ్చి 2 యిర్మీయా ప్రవక్తతో ఇలా
అన్నారు: "దయచేసి, మా మనవి అంగీకరించి,
మా తరఫున, మిగిలిన ఈ ప్రజలందరి తరఫున
నీ దేవుడైన యెహోవాకు ప్రార్థించు. ఎందుకంటే,
ఒకప్పుడు మేము ఎంతమందిమి ఉండేవాళ్లమో,
ఇప్పుడు ఎంత తక్కువమందిమి మిగిలామో[e]
నువ్వు చూస్తున్నావు కదా. 3 మేము ఏ
మార్గంలో నడవాలో, ఏంచేయాలో నీ దేవుడైన
యెహోవా మాకు చెప్పాలి."

4 అప్పుడు యిర్మీయా ప్రవక్త వాళ్లతో ఇలా
అన్నాడు: "సరే, మీరు చెప్పినట్టే చేస్తాను, మీరు
కోరినట్టే మీ దేవుడైన యెహోవాకు ప్రార్థిస్తాను;
యెహోవా మీకు చెప్పమన్న ప్రతీమాట మీకు
చెప్తాను. ఒక్కమాట కూడా దాచను."

5 దానికి వాళ్లు యిర్మీయాతో ఇలా అన్నారు:
"నీ ద్వారా నీ దేవుడైన యెహోవా మాకు నిర్దే
శించిందంతా మేము చేయకపోతే, యెహోవా
మాకు వ్యతిరేకంగా నిజమైన, నమ్మకమైన
సాక్షిగా ఉండాలి. 6 మాకు నచ్చినా నచ్చక
పోయినా, మేము నిన్ను పంపిస్తున్న మా దేవు
డైన యెహోవా స్వరానికి లోబడతాం; ఎందుకంటే
మా దేవుడైన యెహోవా స్వరానికి లోబ
డితే మాకు మంచి జరుగుతుంది."

7 పది రోజుల తర్వాత యెహోవా వాక్యం
యిర్మీయా దగ్గరికి వచ్చింది. 8 కాబట్టి
అతను కారేహ కుమారుడైన యోహానానును,
అతనితో ఉన్న సైన్యాధిపతులందర్నీ, సామా
న్యుల నుండి గొప్పవాళ్ల వరకు ప్రజలం
దర్నీ పిలిపించాడు.[a] 9 అతను వాళ్లతో ఇలా
అన్నాడు: "మీ తరఫున వేడుకోమని మీరు
నన్ను ఎవరి దగ్గరికైతే పంపించారో, ఆ ఇశ్రా
యేలు దేవుడైన యెహోవా ఇలా అంటున్నాడు:
10 'మీరు ఈ దేశంలోనే ఉండిపోతే, నేను
మిమ్మల్ని కడతాను గానీ పడగొట్టను, నాటు
తాను గానీ పెల్లగించను. ఎందుకంటే మీ మీదికి
రప్పించిన విపత్తు విషయంలో నేను విచారపడ
తాను.*[b] 11 మీరు బబులోను రాజుకు భయ
పడుతున్నారు, అలా భయపడకండి.'[c]

"యెహోవా ఇలా అంటున్నాడు: 'అతనికి
భయపడకండి, ఎందుకంటే అతని చేతిలో
నుండి మిమ్మల్ని కాపాడడానికి, మిమ్మల్ని
తప్పించడానికి నేను మీకు తోడుగా ఉన్నాను.
12 నేను మీ మీద కరుణ చూపిస్తాను,[d]
అతను మీ మీద కరుణ చూపించి, మీ దేశానికి
మిమ్మల్ని తిరిగి పంపిస్తాడు.

13 "'అయితే మీరు, "లేదు, మేము ఈ
దేశంలో ఉండము!" అని అంటే, మీ దేవుడైన
యెహోవా స్వరానికి లోబడకుండా,
14 "లేదు, మేము ఐగుప్తు దేశానికి వెళ్తాం,[e]
అక్కడ మాకు యుద్ధం చూడాల్సిన, బూర* శబ్దం
వినాల్సిన, ఆహారం కోసం అలమటించాల్సిన
పరిస్థితి రాదు; మేము అక్కడే నివసిస్తాం"
అని అంటే, 15 యూదాలో మిగిలినవాళ్లారా,
యెహోవా చెప్పే మాట వినండి. ఇశ్రాయేలు
దేవుడూ సైన్యాలకు అధిపతీ అయిన యెహోవా
ఇలా అంటున్నాడు: "మీరు ఐగుప్తుకు వెళ్లా
లని బలంగా తీర్మానించుకొని ఉంటే, అక్కడ
నివసించడానికి* వెళ్తే, 16 మీరు ఏ ఖడ్గాని
కైతే భయపడుతున్నారో ఆ ఖడ్గం అక్కడ ఐగుప్తు
దేశంలో మిమ్మల్ని పట్టుకుంటుంది, మీరు ఏ కరు
వుకైతే భయపడుతున్నారో ఆ కరువు మీ వెనకే
ఐగుప్తుకు వస్తుంది, అక్కడే మీరు చనిపోతారు.[f]
17 ఐగుప్తుకు వెళ్లి అక్కడ నివసించాలని తీర్మా
నించుకున్న వాళ్లంతా ఖడ్గం వల్ల, కరువు వల్ల,
తెగులు వల్ల చనిపోతారు. నేను వాళ్లమీదికి తీసు

42:10 *లేదా "దుఃఖపడతాను." 42:14 *అక్ష., "కొమ్ము." 42:15 *లేదా "కొంతకాలం నివసించడానికి."

**41వ అధ్యా.**
a 2రా 25:26; యిర్మీ 42:14; యిర్మీ 43:7
b ఆది 35:19
c యిర్మీ 41:2

**42వ అధ్యా.**
d యిర్మీ 40:13, 14
e ద్వితీ 28:62

**2వ వరుస**
a యిర్మీ 41:16
b ద్వితీ 32:36; యిర్మీ 18:7, 8; మీకా 7:18
c యిర్మీ 41:17, 18
d నిర్గ 34:6
e యిర్మీ 43:4, 7
f ద్వితీ 28:45; యిర్మీ 44:12-14; యిర్మీ 44:27, 28

కొచ్చే విపత్తును వాళ్లలో ఏ ఒక్కరూ తప్పించు
కోరు.” ’
18 “ఎందుకంటే, ఇశ్రాయేలు దేవుడూ సైన్యా
లకు అధిపతీ అయిన యెహోవా ఇలా
అంటున్నాడు: ‘ఒకవేళ మీరు ఐగుప్తుకు వెళ్తే,
యెరూషలేము నివాసుల మీద నా కోపం,
నా ఆగ్రహం ఎలా కుమ్మరించబడ్డాయో[a] అలాగే
మీ మీద కూడా నా ఆగ్రహం కుమ్మరించబ
డుతుంది; మీరు శాపానికి గురౌతారు, ప్రజలు
మిమ్మల్ని చూసి భయపడతారు, మీరు అవమా
నానికి, నిందకు గురౌతారు.[b] ఈ స్థలాన్ని మీరు
ఇంకెప్పుడూ చూడరు.’
19 “యూదాలో మిగిలినవాళ్లారా, యెహోవా
మిమ్మల్ని ఐగుప్తుకు వెళ్లొద్దని అన్నాడు. దాని
గురించి ఈ రోజు నేను మిమ్మల్ని హెచ్చరించా
నని మర్చిపోకండి. 20 మీరు అక్కడికి వెళ్తే,
మీ దోషాన్ని బట్టి మీ ప్రాణాలు కోల్పోతారు.
ఎందుకంటే మీరు మీ దేవుడైన యెహోవా దగ్గ
రికి నన్ను పంపిస్తూ, ‘మా తరఫున మా దేవుడైన
యెహోవాకు ప్రార్థించు, మా దేవుడైన యెహోవా
చెప్పే ప్రతీమాట మాకు చెప్పు, మేము దాన్ని
పాటిస్తాం’ అన్నారు.[c] 21 ఇదిగో ఈ రోజు
నేను మీకు చెప్పాను, కానీ మీరు మీ దేవు
డైన యెహోవా స్వరానికి లోబడరు, నా ద్వారా
ఆయన మీకు చెప్పినదేదీ మీరు చేయరు.[d]
22 కాబట్టి ఈ విషయం తెలుసుకోండి, మీరు
ఎక్కడికైతే వెళ్లి నివసించాలని అనుకుంటున్నారో
అక్కడ మీరు ఖడ్గం వల్ల, కరువు వల్ల, తెగులు
వల్ల చనిపోతారు, ఇది ఖచ్చితం.”[e]

43 యిర్మీయా ఆ ప్రజలందరితో వాళ్ల దేవు
డైన యెహోవా నుండి వచ్చిన ఈ
మాటలన్నీ, అంటే వాళ్లతో ఏ మాటలైతే చెప్ప
మని వాళ్ల దేవుడైన యెహోవా తనను
పంపించాడో ఆ మాటలన్నీ చెప్పిన తర్వాత,
2 హోషయా కుమారుడైన అజర్యా, కారేహ
కుమారుడైన యోహానాను,[f] అహంకారులైన
మనుషులంతా యిర్మీయాతో ఇలా అన్నారు:
“నువ్వు చెప్పేది అబద్ధం! మా దేవుడైన యెహోవా,
‘ఐగుప్తులో నివసించడానికి అక్కడికి వెళ్లకండి’
అని చెప్పమని నిన్ను పంపలేదు. 3 మమ్మల్ని
కల్దీయుల చేతికి అప్పగించి చంపించాలనో,
బబులోనుకు బందీలుగా పంపించాలనో నేరీయా
కుమారుడైన బారూకు[a] నిన్ను మాకు వ్యతిరే
కంగా ప్రేరేపిస్తున్నాడు.”[b]
4 కాబట్టి కారేహ కుమారుడైన యోహానాను,
సైన్యాధిపతులందరూ, ప్రజలందరూ యూదా
దేశంలో ఉండిపొమ్మని చెప్పిన యెహోవా
స్వరానికి లోబడలేదు. 5 బదులుగా కారేహ
కుమారుడైన యోహానాను, సైన్యాధిపతులం
దరూ యూదా ప్రజల్లో మిగిలినవాళ్లందర్నీ,
అంటే తాము చెదిరిపోయిన దేశాలన్నిటి నుండి
యూదా దేశంలో నివసించడానికి తిరిగొచ్చిన
వాళ్లందర్నీ తమ వెంట తీసుకెళ్లారు.[c] 6 వాళ్లు
పురుషుల్ని, స్త్రీలను, పిల్లల్ని, రాజు కూతుళ్లను,
ప్రతీ ఒక్కర్ని, అంటే రాజ సంరక్షకుల అధి
పతైన నెబూజరదాను[d] ఎవరినైతే షాఫాను[e]
మనవడూ అహీకాము[f] కుమారుడూ అయిన
గెదల్యా[g] కింద ఉంచాడో వాళ్లందర్నీ, అలాగే
యిర్మీయా ప్రవక్తను, నేరీయా కుమారుడైన
బారూకును తీసుకెళ్లారు. 7 వాళ్లు యెహోవా
స్వరానికి లోబడకుండా ఐగుప్తు దేశంలోకి
ప్రవేశించి, తహపనేసు[h] వరకు వెళ్లారు.
8 అప్పుడు తహపనేసులో యెహోవా
వాక్యం యిర్మీయా దగ్గరికి వచ్చి ఇలా అంది:
9 “నువ్వు ఆ యూదులు చూస్తుండగా నీ
చేతిలో పెద్దరాళ్లు తీసుకుని, తహపనేసులో ఫరో
ఇంటి ప్రవేశం దగ్గర ఇటుకలతో కట్టిన బాటలో
పాతిపెట్టి, సున్నంతో కప్పేయి. 10 తర్వాత
వాళ్లకు ఇలా చెప్పు: ‘ఇశ్రాయేలు దేవుడూ
సైన్యాలకు అధిపతీ అయిన యెహోవా ఇలా
అంటున్నాడు, “ఇదిగో నేను నా సేవకుడైన బబు
లోను రాజు నెబుకద్నెజరును* పిలిపిస్తున్నాను,[i]
నేను పాతిపెట్టిన ఈ రాళ్లమీద అతని సింహా
సనాన్ని ఉంచుతాను, అతను తన రాచ తివా
చీని వాటిమీద పరుస్తాడు.[j] 11 అతను వచ్చి,
ఐగుప్తు దేశం మీద దాడిచేస్తాడు.[k] ప్రాణాంతక
మైన తెగులుకు నిర్ణయించబడినవాళ్లు ప్రాణాం
తకమైన తెగులు వల్ల చనిపోతారు, బందీలుగా
ఉండడానికి నిర్ణయించబడినవాళ్లు బందీలుగా
వెళ్తారు, ఖడ్గానికి నిర్ణయించబడినవాళ్లు ఖడ్గం
వల్ల చనిపోతారు.[l] 12 నేను ఐగుప్తు దేవుళ్ల

**42వ అధ్యా.**
a 2రా 25:8-10; 2ది 34:24, 25; 2ది 36:16, 17; విలా 2:4
b యిర్మీ 29:18
c యిర్మీ 42:1, 2
d 2ది 24:19; నెహె 9:26; జెక 7:11
e యిర్మీ 43:10, 11

**43వ అధ్యా.**
f యిర్మీ 41:16; యిర్మీ 42:1-3

**2వ వరుస**
a యిర్మీ 36:4; యిర్మీ 45:1
b యిర్మీ 38:4, 6
c యిర్మీ 40:11, 12
d యిర్మీ 39:10
e 2రా 22:8
f 2ది 34:20, 21; యిర్మీ 26:24
g 2రా 25:22
h యిర్మీ 2:14, 16; యిర్మీ 44:1; యెహె 30:4, 18
i యిర్మీ 25:9; యెహె 29:19, 20
j దాని 2:21; దాని 5:18
k యిర్మీ 25:17, 19; యెహె 29:19; యెహె 30:4, 18
l యెహె 5:12

43:10 *అక్ష., “నెబుకద్రెజరును.”

గుళ్లకు నిప్పు అంటిస్తాను,[a] అతను వాటిని
కాల్చేసి, వాళ్లను బందీలుగా తీసుకెళ్తాడు. కాపరి
తన వస్త్రాన్ని చుట్టుకున్నట్టు, అతను ఐగుప్తు
దేశాన్ని చుట్టుకుని ప్రశాంతంగా* వెళ్లిపోతాడు.
**13** అతను ఐగుప్తు దేశంలోని బేత్షెమెషు*
స్తంభాల్ని# ముక్కలుముక్కలు చేస్తాడు, ఐగుప్తు
దేవుళ్ల గుళ్లను అగ్నితో కాల్చేస్తాడు.” ’ ”

**44** ఐగుప్తు దేశంలో నివసిస్తున్న యూదు
లందరి కోసం,[b] అంటే మిగ్దోలులో,[c]
తహపనేసులో,[d] నోఫులో,*[e] అలాగే పత్రోసు
ప్రాంతంలో[f] నివసిస్తున్న యూదులందరి కోసం
యిర్మీయా దగ్గరికి వచ్చిన వాక్యం: **2** “ఇశ్రా
యేలు దేవుడూ సైన్యాలకు అధిపతీ అయిన
యెహోవా ఏమంటున్నాడంటే, ‘యెరూషలేము
మీదికి, యూదా నగరాలన్నిటి మీదికి నేను
తీసుకొచ్చిన విపత్తును మీరు చూశారు,[g]
ఈ రోజు అవి నివాసులు లేకుండా శిథిలా
లుగా ఉన్నాయి.[h] **3** వాళ్లు తమకు తెలియని
వేరే దేవుళ్ల దగ్గరికి, అంటే మీకు గానీ మీ
పూర్వీకులకు గానీ తెలియని వేరే దేవుళ్ల దగ్గ
రికి వెళ్లి, బలులు అర్పించి, వాటిని పూజించి[i]
నాకు కోపం తెప్పించేలా చెడ్డపనులు చేసినందు
వల్లే అలా జరిగింది.[j] **4** నేను నా సేవకులైన
ప్రవక్తలందర్నీ పదేపదే* మీ దగ్గరికి పంపిస్తూ,
“దయచేసి, నేను అసహ్యించుకునే ఈ నీచ
మైన పని చేయకండి” అని చెప్తూ వచ్చాను.[k]
**5** కానీ వాళ్లు వినలేదు, పట్టించుకోలేదు, మార
కుండా వేరే దేవుళ్లకు బలులు అర్పిస్తూ చెడ్డగా
ప్రవర్తించారు.[l] **6** కాబట్టి నా ఆగ్రహం, కోపం
కుమ్మరించబడి యూదా నగరాల్లో, యెరూష
లేము వీధుల్లో రగులుకున్నాయి. దాంతో అవి ఈ
రోజు ఉన్నట్టు శిథిలాలుగా, పాడుబడ్డ భూమిగా
తయారయ్యాయి.’[m]

**7** “ఇశ్రాయేలు దేవుడూ సైన్యాల దేవుడూ
అయిన యెహోవా ఏమంటున్నాడంటే, ‘మీలో
ఇంకెవ్వరూ మిగలకుండా పురుషులు, స్త్రీలు,
పిల్లలు, పసికందులు అందరూ యూదా నుండి
తుడిచిపెట్టుకుపోయేలా మీరు మీ మీదికి
ఎందుకు గొప్ప విపత్తును తెచ్చుకుంటున్నారు?
**8** మీరు నివసించడానికి వెళ్లిన ఐగుప్తు దేశంలో
వేరే దేవుళ్లకు బలులు అర్పిస్తూ మీ చేతుల పను
లతో నాకు కోపం తెప్పించడం ఎందుకు? మీరు
నశించిపోతారు, భూమ్మీది దేశాలన్నిటి మధ్య
శాపానికి, నిందకు గురౌతారు.[a] **9** యూదా
దేశంలో, యెరూషలేము వీధుల్లో మీ పూర్వీ
కులు, యూదా రాజులు,[b] వాళ్ల భార్యలు
చేసిన చెడ్డపనుల్ని,[c] మీరు చేసిన చెడ్డపనుల్ని,
మీ భార్యలు చేసిన చెడ్డపనుల్ని[d] మీరు మర్చి
పోయారా? **10** ఈ రోజు వరకు వాళ్లు తమను
తాము తగ్గించుకోలేదు, నాకు భయపడలేదు,[e]
మీకూ మీ పూర్వీకులకూ నేనిచ్చిన ధర్మశాస్త్రం
ప్రకారం, శాసనాల ప్రకారం నడుచుకోలేదు.’[f]

**11** “కాబట్టి ఇశ్రాయేలు దేవుడూ సైన్యాలకు
అధిపతీ అయిన యెహోవా ఇలా అంటున్నాడు:
‘ఇదిగో యూదా అంతటినీ నాశనం చేయ
డానికి నేను మీ మీదికి విపత్తును తీసుకురావా
లని నిశ్చయించుకున్నాను. **12** ఐగుప్తు దేశా
నికి వెళ్లి అక్కడ నివసించాలని తీర్మానించుకున్న
మిగిలిన యూదా ప్రజల్ని నేను పట్టుకుంటాను,
వాళ్లంతా ఐగుప్తు దేశంలో నశించిపోతారు. వాళ్లు
ఖడ్గం వల్ల చనిపోతారు, కరువు వల్ల నశించిపో
తారు;[g] సామాన్యుల నుండి గొప్పవాళ్ల వరకు
వాళ్లు ఖడ్గం వల్ల, కరువు వల్ల చనిపోతారు.
వాళ్లు శాపానికి గురౌతారు, ప్రజలు వాళ్లను
చూసి భయపడతారు, వాళ్లు అవమానానికి,
నిందకు గురౌతారు.[h] **13** నేను యెరూషలే
మును శిక్షించినట్టే ఖడ్గంతో, కరువుతో, తెగు
లుతో ఐగుప్తు దేశంలో నివసిస్తున్న వాళ్లను
శిక్షిస్తాను.[i] **14** ఐగుప్తు దేశంలో నివసించ
డానికి అక్కడికి వెళ్లిన మిగిలిన యూదా ప్రజలు
యూదా దేశానికి తిరిగిరావడానికి తప్పించుకో
లేరు, ప్రాణాలతో బయటపడరు. వాళ్లు యూదా
దేశానికి తిరిగిరావాలని, అక్కడ నివసించాలని
ఎంతో కోరుకుంటారు కానీ వాళ్లు తిరిగిరారు.
చాలా కొద్దిమంది మాత్రమే తప్పించుకుని తిరి
గొస్తారు.’ ”

**15** తమ భార్యలు వేరే దేవుళ్లకు బలులు
అర్పిస్తున్నారని తెలిసిన పురుషులందరూ,

---

**43:12** *లేదా “సురక్షితంగా.” **43:13** *లేదా “సూర్య దేవాలయం,” అంటే హీలియోపొలిస్. #లేదా “స్తూపాల్ని.” **44:1** *లేదా “మెంఫిస్‌లో.” **44:4** *అక్ష., “పెందలకడే లేచి.”

---

**43వ అధ్యా.**
a యిర్మీ 46:25

**44వ అధ్యా.**
b యిర్మీ 43:4, 7
c యెహె 30:6
d యెహె 30:18
e యిర్మీ 46:14; యెహె 30:16
f యెహె 29:14; యెహె 30:14
g 2రా 25:9, 10
h విలా 1:1
i ద్వితీ 13:6-9; ద్వితీ 32:17
j యిర్మీ 11:17
k 2ది 36:15, 16; యెష 65:2; యిర్మీ 7:24-26; యిర్మీ 35:15
l యిర్మీ 19:13
m యెష 6:11; యిర్మీ 39:8

**2వ వరుస**
a 1రా 9:7; యిర్మీ 24:9; యిర్మీ 42:18
b 2రా 21:19, 20; 2రా 24:8, 9
c 1రా 11:1-3
d యిర్మీ 44:19
e యిర్మీ 36:22-24
f ద్వితీ 6:1, 2
g యెహె 30:13
h యిర్మీ 42:17, 18
i యిర్మీ 21:9; యిర్మీ 42:22; యిర్మీ 43:11

అక్కడ నిలబడిన వాళ్ల భార్యలందరూ ఒక పెద్ద
గుంపుగా ఏర్పడ్డారు. వాళ్లూ, ఐగుప్తు దేశంలో,[a]
పత్రోసులో నివసిస్తున్న ప్రజలందరూ[b] యిర్మీ
యాతో ఇలా అన్నారు: **16** “యెహోవా పేరున
నువ్వు మాతో మాట్లాడిన మాటను మేము వినం.
**17** బదులుగా ఆకాశరాణికి* బలులు, పానీ
యార్పణలు అర్పిస్తామని[c] మా నోటితో చెప్పిన
ప్రతీమాటను మేము నెరవేరుస్తాం; మేము, మా
పూర్వీకులు, మా రాజులు, మా అధిపతులు
యూదా నగరాల్లో, యెరూషలేము వీధుల్లో చేసి
నట్టే చేస్తాం; అప్పుడు మాకు కడుపునిండా
ఆహారం ఉండేది, మాకు ఏదీ తక్కువ కాలేదు,
మేము ఏ విపత్తునూ చూడలేదు. **18** మేము
ఆకాశరాణికి* బలులు, పానీయార్పణలు అర్పిం
చడం మానేసినప్పటి నుండి మాకు ప్రతీది తక్కు
వైంది; ఖడ్గం వల్ల, కరువు వల్ల మేము నశించి
పోయాం.”

**19** అప్పుడు స్త్రీలు ఇలా అన్నారు: “మేము
ఆకాశరాణికి* బలులు, పానీయార్పణలు అర్పిం
చినప్పుడు మా భర్తల అనుమతి లేకుండానే
ఆమె రూపంలో రొట్టెలు చేసి ఆమెకు బలులు
అర్పించామా? వాళ్ల అనుమతి లేకుండానే
ఆమెకు పానీయార్పణలు అర్పించామా?”

**20** అప్పుడు యిర్మీయా ప్రజలందరితో, అంటే
ఆ పురుషులతో, వాళ్ల భార్యలతో, తనతో
మాట్లాడుతున్న ప్రజలందరితో ఇలా అన్నాడు:
**21** “మీరు, మీ పూర్వీకులు, మీ రాజులు, మీ
అధిపతులు, దేశ ప్రజలు యూదా నగరాల్లో,
యెరూషలేము వీధుల్లో అర్పించిన బలుల్ని[d]
యెహోవా జ్ఞాపకం చేసుకున్నాడు, అవి ఆయ
నకు గుర్తుకొచ్చాయి! **22** మీ చెడ్డపనుల్ని, మీ
అసహ్యమైన కార్యాల్ని యెహోవా ఇక సహించ
లేకపోయాడు, దాంతో ఈ రోజు ఉన్నట్టుగా మీ
దేశం ఎవరూ నివసించని పాడుబడ్డ భూమిగా,
భయంకరమైన, శపించబడిన నేలగా తయా
రైంది.[e] **23** మీరు ఈ బలుల్ని అర్పించినందు
వల్లే, యెహోవా స్వరానికి లోబడకుండా ఆయన
ధర్మశాస్త్రాన్ని, శాసనాల్ని, జ్ఞాపికల్ని పాటించ
కుండా యెహోవాకు వ్యతిరేకంగా పాపం చేసి
నందువల్లే ఈ రోజు ఉన్నట్టుగా ఈ విపత్తు మీ
మీదికి వచ్చింది.”[a]

**24** ఆ ప్రజలందరితో, స్త్రీలందరితో
యిర్మీయా ఇంకా ఇలా అన్నాడు: “ఐగుప్తు
దేశంలో ఉన్న యూదా ప్రజలారా, మీరంతా
యెహోవా చెప్పే మాట వినండి. **25** ఇశ్రా
యేలు దేవుడూ సైన్యాలకు అధిపతీ అయిన
యెహోవా ఇలా అంటున్నాడు: ‘మీరూ మీ
భార్యలూ, “మేము ఆకాశరాణికి* బలులు, పానీ
యార్పణలు అర్పిస్తామని చేసుకున్న మొక్కు
బళ్లను తప్పకుండా చెల్లిస్తాం” అని అన్నారు.
మీ నోటితో అన్న మాటల్ని చేతులతో నెర
వేర్చారు.[b] స్త్రీలారా, మీరు ఖచ్చితంగా మీ
మొక్కుబళ్లను చెల్లిస్తారు, మీరు మొక్కుకున్నట్టే
చేస్తారు.’

**26** “కాబట్టి ఐగుప్తు దేశంలో నివసిస్తున్న
యూదా ప్రజలారా, మీరంతా యెహోవా చెప్పే
మాట వినండి: ‘యెహోవా ఇలా అంటున్నాడు:
“నేను నా గొప్ప పేరును బట్టి ప్రమాణం
చేస్తున్నాను, ఐగుప్తు దేశమంతట్లో ఉన్న
యూదుల్లో ఏ ఒక్కరూ ఇక ‘సర్వోన్నత ప్రభు
వైన యెహోవా జీవం తోడు!’[c] అంటూ నా పేరున
ఒట్టేయరు.[d] **27** నేను ఇప్పుడు వాళ్లను కని
పెట్టుకొని ఉన్నాను అయితే మంచి చేయడానికి
కాదు, వాళ్లమీదికి విపత్తు తీసుకురావడానికే;[e]
ఐగుప్తు దేశంలో ఉన్న యూదా ప్రజలందరూ
పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే వరకు ఖడ్గం వల్ల,
కరువు వల్ల నశించిపోతారు.[f] **28** చాలా కొద్ది
మంది మాత్రమే ఖడ్గాన్ని తప్పించుకుని
ఐగుప్తు దేశం నుండి యూదా దేశానికి తిరి
గెళ్తారు.[g] అప్పుడు ఐగుప్తు దేశంలో నివసించ
డానికి వచ్చిన మిగిలిన యూదా ప్రజలందరికీ
నా మాట నెరవేరిందో, వాళ్ల మాట నెరవేరిందో
తెలుస్తుంది!”’”

**29** “యెహోవా ఇలా ప్రకటిస్తున్నాడు: ‘మీ
మీదికి విపత్తు వస్తుందని నేను చెప్పిన మాట
తప్పకుండా నెరవేరుతుందని మీరు తెలుసు
కునేలా, నేను ఈ స్థలంలో మిమ్మల్ని శిక్షిస్తాను
అనడానికి ఇదే మీకు సూచన: **30** యెహోవా
ఇలా అంటున్నాడు, “ఇదిగో నేను యూదా రాజైన

**44వ అధ్యా.**
a యిర్మీ 43:4, 7
b యిర్మీ 44:1
c యిర్మీ 7:18
d యిర్మీ 11:13 యెహె 16:24, 25
e 1రా 9:8, 9 విలా 2:15 యెహె 33:29

**2వ వరుస**
a 2ది 36:15, 16 దాని 9:11
b యిర్మీ 7:18 యిర్మీ 44:15, 17
c యెష 48:1, 2 యిర్మీ 5:2
d యెహె 20:39
e యిర్మీ 1:10
f యిర్మీ 44:12
g లేవీ 26:44 యెష 27:13 యిర్మీ 44:14

**44:17-19, 25** *మతభ్రష్టులైన ఇశ్రాయేలీయులు పూజించిన ఒక దేవత బిరుదు; సంతాన సాఫల్య దేవత కావచ్చు.

సిద్కియాను అతని ప్రాణం తీయాలని చూసిన
అతని శత్రువైన బబులోను రాజు నెబుకద్నె
జరు* చేతికి అప్పగించినట్టే, ఐగుప్తు రాజైన
ఫరో హొఫ్రను అతని శత్రువుల చేతికి, అతని
ప్రాణం తీయాలని చూస్తున్నవాళ్ల చేతికి అప్ప
గిస్తున్నాను.” ’ ”[a]

**45** యోషీయా కుమారుడూ యూదా
రాజూ అయిన యెహోయాకీము పరి
పాలన నాలుగో సంవత్సరంలో[b] నేరీయా కుమా
రుడైన బారూకు[c] యిర్మీయా చెప్పిన మాటల్ని
ఒక పుస్తకంలో రాసినప్పుడు, యిర్మీయా ప్రవక్త
బారూకుతో చెప్పిన మాట ఇది:[d]
**2** “బారూకూ, ఇశ్రాయేలు దేవుడైన
యెహోవా నీ గురించి ఇలా అంటున్నాడు:
**3** ‘నువ్వు, “అయ్యో నాకు శ్రమ! ఎందుకంటే
యెహోవా నా నొప్పికి దుఃఖాన్ని చేర్చాడు!
నేను మూలిగీ మూలిగీ అలసిపోయాను, నాకు
విశ్రాంతి స్థలమే దొరకలేదు” అని అన్నావు.’
**4** “నువ్వు అతనికి ఇలా చెప్పాలి, ‘యెహోవా
ఇలా అంటున్నాడు: “ఇదిగో! నేను కట్టిన
దాన్ని పడగొడుతున్నాను, నేను నాటినదాన్ని
పెల్లగిస్తున్నాను, దేశమంతటికీ ఇలాగే చేస్తాను.[e]
**5** కానీ నువ్వు నీకోసం గొప్పవాటిని వెతుకు
తున్నావు.* అలాంటివి వెతకడం ఆపేయి.” ’
“ ‘ఎందుకంటే నేను మనుషులందరి మీదికి
విపత్తు తీసుకురాబోతున్నాను,[f] అయితే నువ్వు
వెళ్లే ప్రతీచోట నీ ప్రాణాన్ని నీకు దోపుడు
సొమ్ముగా ఇస్తాను’# అని యెహోవా
అంటున్నాడు.”[g]

**46** దేశాల గురించి యిర్మీయా ప్రవక్త దగ్గ
రికి వచ్చిన యెహోవా వాక్యం.[h]
**2** ఇది ఐగుప్తు[i] గురించి, ఐగుప్తు రాజైన ఫరో[j]
నెకో సైన్యం గురించి వచ్చిన వాక్యం;
యోషీయా కుమారుడూ యూదా రాజూ
అయిన యెహోయాకీము[k] పరిపాలన నాలుగో
సంవత్సరంలో యూఫ్రటీసు నది పక్కన కర్కె
మీషు దగ్గర బబులోను రాజైన నెబుకద్నెజరు*
ఫరోను ఓడించాడు:

**3** “చిన్న డాళ్లను,* పెద్ద డాళ్లను సిద్ధం
చేసుకోండి,
యుద్ధం కోసం ముందుకు సాగండి.
**4** రౌతులారా, గుర్రాలకు జీను* కట్టి ఎక్కి
కూర్చోండి.
శిరస్త్రాణం# పెట్టుకుని, మీ మీ స్థానాల్లో
ఉండండి.
ఈటెలకు పదును పెట్టండి, కవచాలు
ధరించుకోండి.
**5** ‘వాళ్లు ఎందుకు హడలిపోయినట్టు
కనిపిస్తున్నారు?
వాళ్లు వెనుతిరుగుతున్నారు, వాళ్ల
యోధులు నలగ్గొట్టబడ్డారు.
వాళ్లు భయంతో పారిపోయారు,
వాళ్ల యోధులు వెనక్కి తిరిగి
చూడలేదు.
అంతటా భయం అలుముకుంది’ అని
యెహోవా ప్రకటిస్తున్నాడు.
**6** ‘వేగంగా పరుగెత్తేవాళ్లు పారిపోలేరు,
యోధులు తప్పించుకోలేరు.
ఉత్తరం వైపు, యూఫ్రటీసు నది ఒడ్డున
వాళ్లు తడబడి పడిపోయారు.’[a]
**7** నైలు నదిలా, ఉప్పొంగే నదీ ప్రవాహాల్లా
పైకి వస్తున్న ఇతను ఎవరు?
**8** నైలు నదిలా,[b] ఉప్పొంగే నదీ ప్రవాహాల్లా
ఐగుప్తు పైకి వస్తోంది,
అది ఇలా అంటోంది: ‘నేను పొంగిపొర్లి
భూమిని కప్పేస్తాను.
ఆ నగరాన్ని, దాని నివాసుల్ని నాశనం
చేస్తాను.’
**9** గుర్రాల్లారా, ముందుకు సాగండి!
రథాల్లారా, పిచ్చిగా పరుగులు తీయండి!
యోధులు ముందుకు సాగాలి;
డాలును పట్టుకునే కూషు,
పూతు వాళ్లు,[c]
విల్లును వంచే లూదీయులు[d] ముందుకు
సాగాలి.[e]

**44వ అధ్యా.**
a 2రా 25:7; యిర్మీ 34:21; యిర్మీ 39:5

**45వ అధ్యా.**
b యిర్మీ 25:1; యిర్మీ 36:1
c యిర్మీ 32:12; యిర్మీ 43:3
d యిర్మీ 36:4, 32
e యెష 5:5; యిర్మీ 1:1, 10
f యెష 66:16; యిర్మీ 25:17, 26; జెఫ 3:8
g యిర్మీ 21:9; యిర్మీ 39:18; యిర్మీ 43:6

**46వ అధ్యా.**
h యిర్మీ 1:10
i యిర్మీ 25:15, 19; యెహె 29:2; యెహె 32:2
j 2ది 35:20
k 2రా 23:36; యిర్మీ 25:1; యిర్మీ 36:1

**2వ వరుస**
a 2రా 24:7
b యెహె 29:3; యెహె 32:2
c యెహె 27:2, 10
d ఆది 10:6, 13; యెహె 30:4, 5
e యెష 66:19

44:30; 46:2 *అక్ష., “నెబుకద్రెజరు.” 45:5 *లేదా “గొప్పవాటి కోసం ఎదురుచూస్తున్నావు.” #లేదా “నిన్ను ప్రాణాలతో తప్పించుకోనిస్తాను.”

46:3 *లేదా “కేడెములను.” ఎక్కువగా విలుకాండ్రు వీటిని తీసుకెళ్లేవాళ్లు. 46:4 *ఇది జంతువు మీద కూర్చోవడానికి దాని వీపు మీద వేసేది. #అంటే, హెల్మెట్.

**10** “అది సర్వోన్నత ప్రభువూ సైన్యాలకు
అధిపతీ అయిన యెహోవాకు చెందిన రోజు,
ఆయన తన శత్రువుల మీద పగ తీర్చుకునే
ప్రతీకార రోజు. ఖడ్గం కడుపునిండా తింటుంది,
వాళ్ల రక్తంతో దాహం తీర్చుకుంటుంది. ఎందు
కంటే ఉత్తర దేశంలో, యూఫ్రటీసు నది[a] ఒడ్డున
సర్వోన్నత ప్రభువూ సైన్యాలకు అధిపతీ అయిన
యెహోవాకు ఒక బలి* ఉంది.

**11** ఐగుప్తు కన్యా,
సాంబ్రాణి తెచ్చుకోవడానికి
గిలాదుకు వెళ్లు.[b]
నువ్వు అనవసరంగా చాలా ఔషధాలు
వాడావు,
కానీ నీకు చికిత్స లేదు.[c]

**12** దేశాలు నీ అవమానం గురించి
విన్నాయి,[d]
దేశం నీ ఆర్తనాదాలతో నిండిపోయింది.
ఎందుకంటే, యోధులు ఒకరికొకరు
తగిలి పడిపోతున్నారు.”

**13** ఐగుప్తు దేశాన్ని ఓడించడానికి బబు
లోను రాజు నెబుకద్నెజరు* రావడం గురించి
యిర్మీయా ప్రవక్తకు యెహోవా చెప్పిన వాక్యం:[e]

**14** “ఐగుప్తులో చాటించండి, మిగ్దోలులో[f]
ప్రకటించండి.
నోఫులో,* తహపనేసులో[g] చాటిచెప్పండి.
ఇలా చెప్పండి: ‘మీ మీ స్థానాల్లో నిలబడి,
సిద్ధంగా ఉండండి,
ఎందుకంటే, ఖడ్గం మీ చుట్టూరా నాశనం
చేస్తుంది.

**15** నీ బలాఢ్యులు ఎందుకు తుడిచిపెట్ట
బడ్డారు?
వాళ్లు నిలబడలేకపోయారు
ఎందుకంటే, యెహోవా వాళ్లను కిందికి
తోసేశాడు.

**16** వాళ్లు పెద్ద సంఖ్యలో తడబడి
పడిపోతున్నారు.
వాళ్లు ఒకరితో ఒకరు ఇలా
అంటున్నారు:
“లెండి! క్రూరమైన ఖడ్గాన్ని తప్పించుకుని
మన ప్రజల దగ్గరికి, మన స్వదేశానికి
తిరిగెళ్దాం.” ’

**17** వాళ్లు అక్కడ ఇలా ప్రకటించారు,
‘ఐగుప్తు రాజు ఫరో ఊరికే గొప్పలు
చెప్పుకుంటాడు,
అతను అవకాశాన్ని*
చేజార్చుకున్నాడు.’[a]

**18** సైన్యాలకు అధిపతైన యెహోవా అనే
పేరున్న రాజు ఇలా ప్రకటిస్తున్నాడు:
‘నా జీవం తోడు,
అతను* పర్వతాల మధ్య ఉన్న
తాబోరులా,[b]
సముద్రం పక్కన ఉన్న కర్మెలులా[c]
వస్తాడు.

**19** ఐగుప్తులో నివసిస్తున్న కూతురా,
చెరలోకి వెళ్లడానికి నీ సంచి సిద్ధం
చేసుకో,
ఎందుకంటే, నోఫు* భయంకరంగా
తయారౌతుంది;
అది అగ్నితో కాల్చేయబడుతుంది,#
దానిలో ఎవ్వరూ నివసించరు.[d]

**20** ఐగుప్తు అందమైన ఆవుదూడ లాంటిది,
అయితే ఉత్తర దిక్కు నుండి కందిరీగలు
దానిమీదికి వస్తాయి.

**21** దాని కిరాయి సైనికులు సైతం కొవ్విన
దూడల్లా ఉన్నారు,
అయితే వాళ్లు కూడా వెన్నుచూపి
పారిపోయారు.
వాళ్లు నిలబడలేకపోయారు,[e]
ఎందుకంటే వాళ్లమీదికి ఆపద
వచ్చే రోజు,
వాళ్లను లెక్క అడిగే సమయం
వచ్చేసింది.’

**22** ‘దాని శబ్దం బుసలు కొడుతూ
పారిపోతున్న పాము శబ్దంలా ఉంది,
ఎందుకంటే శత్రువులు చెట్లను
నరికేవాళ్లలా

**46వ అధ్యా.**
a 2రా 24:7
b ఆది 37:25 యిర్మీ 8:22
c యెహె 30:21
d యెహె 32:9
e యిర్మీ 43:10 యెహె 29:19 యెహె 30:10
f యిర్మీ 44:1 యెహె 29:10 యెహె 30:6
g యిర్మీ 43:4, 7 యెహె 30:18

**2వ వరుస**
a యెహె 29:3
b యెహో 19:17, 22 న్యా 4:6 కీర్త 89:12
c 1రా 18:42
d యెహె 32:15
e యిర్మీ 46:5, 15

46:10 *లేదా “వధ.” 46:13 *అక్ష., “నెబుకద్రెజరు.” 46:14 *లేదా “మెంఫిస్‌లో.”

46:17 *అక్ష., “నియమిత సమయం.” 46:18 *అంటే, ఐగుప్తును జయించేవాడు. 46:19 *లేదా “మెంఫిస్.” #లేదా “పాడుబడ్డ భూమి అవుతుంది” అయ్యుంటుంది.

గొడ్డళ్లతో దానిమీదికి వస్తున్నారు.’
23 యెహోవా ఇలా అంటున్నాడు: ‘దాని
అడవి చొరబడలేని విధంగా ఉన్నా,
వాళ్లు దాన్ని నరికేస్తారు.
ఎందుకంటే వాళ్లు మిడతల కన్నా ఎక్కువ
సంఖ్యలో, లెక్కపెట్టలేనంత మంది
ఉన్నారు.
24 ఐగుప్తు కూతురు అవమానాలపాలు
అవుతుంది.
ఆమె ఉత్తర దేశ ప్రజలకు అప్పగించబ
డుతుంది.’ [a]

25 “ఇశ్రాయేలు దేవుడూ సైన్యాలకు అధిపతీ
అయిన యెహోవా ఇలా అంటున్నాడు: ‘ఇప్పుడు
నేను నా దృష్టిని నోలో*[b] ఉన్న ఆమోను[c]
మీదికి, ఫరో మీదికి, ఐగుప్తు మీదికి, దాని
దేవుళ్ల మీదికి,[d] దాని రాజుల మీదికి, అవును
ఫరో మీదికి, అతని మీద నమ్మకం పెట్టుకున్న
వాళ్లందరి మీదికి మళ్లిస్తున్నాను.’ [e]
26 “ ‘నేను వాళ్లను వాళ్ల ప్రాణం తీయాలని
చూస్తున్నవాళ్ల చేతికి, అంటే బబులోను రాజు
నెబుకద్నెజరు* చేతికి, అతని సేవకుల చేతికి
అప్పగిస్తాను.[f] అయితే కొంతకాలానికి అది మళ్లీ
ఒకప్పటిలా నివాస స్థలం అవుతుంది’ అని
యెహోవా ప్రకటిస్తున్నాడు.[g]
27 ‘నా సేవకుడివైన యాకోబూ, నువ్వైతే
భయపడకు,
ఇశ్రాయేలూ, బెదిరిపోకు.[h]
ఎందుకంటే నేను దూరం నుండి నిన్ను,
తాము బందీలుగా ఉన్న దేశం నుండి
నీ సంతానాన్ని* కాపాడతాను.[i]
యాకోబు తిరిగొస్తాడు, ఏ ఇబ్బందీ
లేకుండా ప్రశాంతంగా ఉంటాడు,
వాళ్లను భయపెట్టేవాళ్లు ఎవ్వరూ
ఉండరు.[j]
28 కాబట్టి నా సేవకుడివైన యాకోబూ,
భయపడకు. ఎందుకంటే నేను నీతో
ఉన్నాను’ అని యెహోవా
ప్రకటిస్తున్నాడు.
‘నిన్ను ఏయే దేశాల మధ్యకు
చెదరగొట్టానో ఆ దేశాలన్నిటినీ నేను
పూర్తిగా నాశనం చేస్తాను;[a]
కానీ నిన్ను పూర్తిగా నాశనం చేయను.[b]
అయితే తగిన మోతాదులో నీకు
క్రమశిక్షణ ఇస్తాను,*[c]
నిన్ను శిక్షించకుండా మాత్రం
ఉండను.’ ”

47 ఫిలిష్తీయుల గురించి యిర్మీయా ప్రవక్త
దగ్గరికి వచ్చిన యెహోవా వాక్యం.[d]
ఫరో గాజాను ఓడించక ముందు అది వచ్చింది.
2 యెహోవా ఇలా అంటున్నాడు:
“ఇదిగో! ఉత్తర దిక్కు నుండి జలాలు
వస్తున్నాయి.
అవి వరదలై పారతాయి.
దేశం మీద, దానిలో ఉన్న
వాటన్నిటి మీద,
నగరం మీద, దాని నివాసుల మీద
ప్రవహిస్తాయి.
మనుషులు ఆర్తనాదాలు పెడతారు,
దేశంలో నివసిస్తున్న వాళ్లంతా
విలపిస్తారు.
3 అతని మగ గుర్రాల డెక్కల
చప్పుడు,
అతని యుద్ధ రథాల ధ్వని,
అతని చక్రాల శబ్దం వినబడినప్పుడు
తండ్రులు తమ కుమారుల కోసం కూడా
వెనక్కి తిరిగి చూడరు,
వాళ్ల చేతులు చచ్చుబడిపోతాయి,
4 ఎందుకంటే వస్తున్న ఆ రోజు ఫిలిష్తీయు
లందర్నీ నాశనం చేస్తుంది;[e]
తూరు,[f] సీదోనులతో[g] సంధి చేసుకున్న
మిగతా దేశాలన్నిటినీ తుడిచి
పెట్టేస్తుంది.
ఎందుకంటే యెహోవా ఫిలిష్తీయుల్ని,
కఫ్తోరు*[h] ద్వీపం నుండి వచ్చిన వాళ్లలో
మిగిలినవాళ్లను నాశనం
చేస్తాడు.

**46వ అధ్యా.**
a యెహె 30:10
b యెహె 30:14
c నహూ 3:8
d నిర్గ 12:12
యెష 19:1
యిర్మీ 43:12, 13
e యిర్మీ 17:5
యిర్మీ 42:14
f యిర్మీ 43:10, 11
యెహె 32:11
g యెహె 29:13, 14
h యెష 41:13
యెష 43:1, 2
యెష 44:2
i యెష 11:11
యిర్మీ 50:19
యెహె 39:27
ఆమో 9:14
జెఫ 3:20
j యిర్మీ 23:3, 6
యిర్మీ 30:10, 11

**2వ వరుస**
a యిర్మీ 25:9
b యిర్మీ 5:10
ఆమో 9:8
c యిర్మీ 10:24

**47వ అధ్యా.**
d యిర్మీ 25:17, 20
యెహె 25:15, 16
ఆమో 1:6
జెఫ 2:4
జెక 9:5, 6
e యిర్మీ 25:17, 20
ఆమో 1:8
జెఫ 2:5
f యెహె 26:2
ఆమో 1:9, 10
g యెష 23:1, 4
యిర్మీ 25:17, 22
యిర్మీ 27:2, 3
యెహె 28:21
యోవే 3:4
h ఆది 10:13, 14
ద్వితీ 2:23

46:25 *అంటే, థీబ్స్. 46:26 *అక్ష., “నెబుకద్రెజరు.” 46:27 *అక్ష., “విత్తనాన్ని.” 46:28 *లేదా “నిన్ను సరిదిద్దుతాను.” 47:4 *అంటే, క్రేతు.

5 గాజా తల బోడి అవుతుంది.*
అష్కెలోను నిశ్శబ్దమైంది.[a]
వాటి లోయ మైదానంలో మిగిలిన
వాళ్లారా,
ఎంతకాలం మీరు మీ శరీరాల్ని
కోసుకుంటూ ఉంటారు?[b]
6 యెహోవా ఖడ్గమా![c]
ఎంతకాలం నువ్వు నిమ్మళించవు?
తిరిగి నీ ఒరలోకి వెళ్లు.
విశ్రాంతి తీసుకో, మౌనంగా ఉండు.
7 యెహోవా దానికి ఆజ్ఞ ఇచ్చాడు,
అది ఎలా మౌనంగా ఉంటుంది?
అష్కెలోను మీద, సముద్ర
తీర ప్రాంతం మీద[d]
ఆయన దాన్ని నియమించాడు."

48 ఇది మోయాబు[e] గురించిన సందేశం.
ఇశ్రాయేలు దేవుడూ సైన్యాలకు అధి
పతీ అయిన యెహోవా ఇలా అంటున్నాడు:
"నెబోకు[f] శ్రమ, అది నాశనం
చేయబడింది!
కిర్యతాయిము[g] అవమానాలపాలైంది,
పట్టబడింది.
సురక్షిత స్థలం* అవమానాలపాలైంది,
పడగొట్టబడింది.[h]
2 వాళ్లు ఇక మోయాబును పొగడరు.
'రండి, దాన్ని ఒక దేశంగా ఉండకుండా
చేద్దాం'
అంటూ దాన్ని పడగొట్టడానికి వాళ్లు
హెష్బోనులో[i] కుట్రపన్నారు.
మద్మేనా, నువ్వు కూడా మౌనంగా
ఉండాలి,
ఎందుకంటే ఖడ్గం నిన్ను వెంటాడుతోంది.
3 కొల్లగొట్టడం వల్ల, గొప్ప నాశనం వల్ల
హొరొనయీములో ఆర్తనాదాలు
వినిపిస్తున్నాయి.[j]
4 మోయాబు ధ్వంసం చేయబడింది.
దాని చిన్నపిల్లలు ఏడుస్తున్నారు.
5 లూహీతుకు ఎక్కివెళ్లే మార్గంలో వాళ్లు
ఏడుస్తూ నడుస్తున్నారు.
హొరొనయీము నుండి దిగివెళ్లే
మార్గంలో విపత్తును బట్టి వాళ్లకు
ఆర్తనాదాలు వినిపిస్తున్నాయి.[a]
6 పారిపోండి, మీ ప్రాణాలు కాపాడుకోండి!
మీరు ఎడారిలోని సరళవృక్షంలా*
తయారవ్వాలి.
7 నువ్వు నీ పనుల్ని, సంపదల్ని
నమ్ముకున్నావు కాబట్టి,
నువ్వు కూడా పట్టబడతావు.
అలాగే కెమోషు[b] తన యాజకులతో
పాటు, అధిపతులతో పాటు చెరలోకి
వెళ్తాడు.
8 నాశనం చేసేవాడు ప్రతీ నగరం మీదికి
వస్తాడు,
ఏ నగరమూ తప్పించుకోదు.[c]
యెహోవా చెప్పినట్టే లోయ
నశించిపోతుంది,
చదునైన నేల* సమూలంగా
నాశనమౌతుంది.
9 మోయాబు కోసం దారిలో గుర్తులు
పెట్టండి,
ఎందుకంటే దాని నగరాలు పాడై శిథి
లాలుగా మారినప్పుడు, దాని ప్రజలు
పారిపోతారు,
దాని నగరాలు భయంకరంగా
తయారౌతాయి,
వాటిలో ఎవ్వరూ నివసించరు.[d]
10 యెహోవా ఇచ్చిన పనిని నిర్లక్ష్యంగా
చేసేవాడు శాపగ్రస్తుడు!
రక్తం చిందించకుండా తన ఖడ్గాన్ని వెనక్కి
తీసుకునేవాడు శాపగ్రస్తుడు!
11 మడ్డి మీద కదలకుండా ఉన్న
ద్రాక్షారసంలా
మోయాబీయులు చిన్నప్పటి నుండి
ప్రశాంతంగా ఉన్నారు.

47:5 *అంటే, వాళ్లు దుఃఖంతో, అవమానంతో గుండు చేసుకుంటారు. 48:1 *లేదా "ఎత్తైన స్థలం."

48:6 *అంటే, జూనిపర్ చెట్టు. 48:8 *లేదా "పీఠ భూమి."

**47వ అధ్యా.**
a జెఫ 2:4
b ద్వితీ 14:1 యిర్మీ 16:6
c ద్వితీ 32:41
d యెహె 25:16

**48వ అధ్యా.**
e ఆది 19:36, 37 యెష 15:1
f సం 32:37, 38
g యెహో 13:15, 19 యెహె 25:9
h యెష 15:2
i సం 32:37 యెష 16:8
j యెష 15:5 యిర్మీ 48:34

**2వ వరుస**
a యెష 15:5
b సం 21:29 1రా 11:7
c యెహె 25:9
d జెఫ 2:9

వాళ్లు ఒక పాత్రలో నుండి మరో
పాత్రలోకి పోయబడలేదు,
ఎప్పుడూ చెరలోకి వెళ్లలేదు.
అందుకే వాళ్ల రుచి మారలేదు,
వాళ్ల వాసన అలాగే ఉంది.

12 “ ‘కాబట్టి ఇదిగో! నేను వాళ్లను బోర్లించ
డానికి మనుషుల్ని పంపే రోజులు రాబో
తున్నాయి’ అని యెహోవా ప్రకటిస్తున్నాడు. ‘ఆ
మనుషులు వాళ్లను బోర్లించి, వాళ్ల పాత్రల్ని
ఖాళీ చేస్తారు, వాళ్ల పెద్దపెద్ద జాడీల్ని ముక్కలు
ముక్కలుగా పగలగొడతారు. 13 ఇశ్రాయేలు
ఇంటివాళ్లు తాము నమ్ముకున్న బేతేలును
బట్టి అవమానాలపాలు అయినట్టే,[a] మోయాబీ
యులు కెమోషును బట్టి అవమానాలపాలు
అవుతారు.

14 “మేము యోధులం, యుద్ధానికి సిద్ధంగా
ఉన్నాం” అని అనడానికి మీకెంత
ధైర్యం?’[b]

15 ‘మోయాబు నాశనం చేయబడింది,
దాని నగరాల మీద శత్రువులు
దాడిచేశారు,[c]
దాని యువకుల్లో శ్రేష్ఠులు వధించ
బడ్డారు’[d]
అని సైన్యాలకు అధిపతైన యెహోవా
అనే పేరున్న రాజు[e] ప్రకటిస్తున్నాడు.

16 మోయాబీయుల మీదికి త్వరలోనే
విపత్తు రాబోతోంది,
వాళ్ల పతనం వేగంగా ముంచుకొస్తోంది.[f]

17 వాళ్ల చుట్టూ ఉన్నవాళ్లంతా,
వాళ్ల పేరు తెలిసినవాళ్లంతా వాళ్లమీద
సానుభూతి చూపించాల్సి వస్తుంది,
వాళ్లతో ఇలా అనండి: ‘అయ్యో, బలమైన
దండం, అందమైన కర్ర విరిగి
పోయాయే!’

18 దీబోనులో[g] నివసిస్తున్న కూతురా,
నీ ఘనతను విడిచి కిందికి రా, దాహంతో
కింద* కూర్చో,
ఎందుకంటే, మోయాబును నాశనం
చేసేవాడు నీ మీదికి వచ్చాడు,
అతను ప్రాకారాలుగల నీ స్థలాల్ని
శిథిలాలుగా మారుస్తాడు.[a]

19 అరోయేరు[b] నివాసీ, దారిపక్కన నిలబడి
చూస్తూ ఉండు.
‘ఏం జరిగింది?’ అని పారిపోతున్న
మనిషిని, తప్పించుకుంటున్న స్త్రీని
అడుగు.

20 మోయాబు అవమానాలపాలైంది,
బెదిరిపోయింది.
ఏడ్వండి, కేకలు వేయండి.
మోయాబు నాశనమైందని అర్నోనులో[c]
ప్రకటించండి.

21 “చదునైన నేల* మీదికి తీర్పు వచ్చింది:[d]
హోలోను మీదికి, యాహాజు[e] మీదికి,
మేఫాతు[f] మీదికి, 22 దీబోను[g] మీదికి, నెబో[h]
మీదికి, బేత్-దిబ్లాతయీము మీదికి, 23 కిర్య
తాయిము[i] మీదికి, బేత్-గామూలు మీదికి, బేత్-
మెయోను[j] మీదికి, 24 కెరీయోతు[k] మీదికి,
బొస్రా మీదికి, దగ్గర్లో గానీ దూరంలో గానీ
ఉన్న మోయాబు దేశ నగరాలన్నిటి మీదికి
తీర్పు వచ్చింది.

25 ‘మోయాబు కొమ్ము* నరికేయబడింది;
అతని బాహువు విరగ్గొట్టబడింది’ అని
యెహోవా ప్రకటిస్తున్నాడు.

26 ‘అతనికి మత్తెక్కేదాకా తాగించండి,[l]
ఎందుకంటే అతను యెహోవాకు వ్యతి
రేకంగా తనను తాను హెచ్చించు
కున్నాడు.[m]
మోయాబు తన వాంతిలో దొర్లు
తున్నాడు,
ప్రజలు అతన్ని చూసి ఎగతాళి
చేస్తున్నారు.

27 నువ్వు ఇశ్రాయేలును చూసి ఎగతాళి
చేయలేదా?[n]
నువ్వు అతన్ని చూసి తల ఆడించడానికి,
అతనికి వ్యతిరేకంగా మాట్లాడడానికి
అతను ఏమైనా దొంగా?

28 మోయాబు నివాసులారా, నగరాల్ని
విడిచిపెట్టి కొండల్లో నివసించండి.

48:18 *లేదా “ఎండిన నేలమీద” అయ్యుంటుంది.

48:21 *లేదా “పీఠభూమి.” 48:25 *లేదా “బలం.”

48వ అధ్యా.
a 1రా 12:28, 29; హోషే 10:15; ఆమో 5:5
b యెహ 16:6
c యిర్మీ 48:8
d యెష 34:2
e కీర్త 24:8
f యెహె 25:11
g సం 21:30; యెహో 13:15, 17; యెష 15:2

2వ వరుస
a యిర్మీ 48:8
b సం 32:34; ద్వితీ 2:36
c సం 21:13; యెహో 13:8, 9
d జెఫ 2:9
e సం 21:23; యెష 15:4
f యెహో 13:15, 18
g సం 32:34
h సం 32:3, 4
i సం 32:37; యిర్మీ 48:1
j సం 32:37, 38; యెహో 13:15, 17; యెహె 25:9
k ఆమో 2:2
l యిర్మీ 25:15, 16
m యిర్మీ 48:42
n విలా 2:15; జెఫ 2:8

కొండ సందుల్లో గూడు కట్టుకునే
పావురాల్లా తయారవ్వండి.' "
29 "మోయాబు గర్వం గురించి మేము
విన్నాం, అతను చాలా అహంకారి;
అతని పొగరు గురించి, గర్వం గురించి,
అహంకారం గురించి, అతని పొగరు
బోతు హృదయం గురించి మేము
విన్నాం."[a]
30 " 'అతని కోపం గురించి నాకు తెలుసు'
అని యెహోవా ప్రకటిస్తున్నాడు,
'కానీ అతని పనికిరాని మాటలు
వ్యర్థమౌతాయి.
వాళ్లు ఏమీ చేయలేరు.
31 అందుకే నేను మోయాబు గురించి
విలపిస్తాను,
మోయాబు అంతటి గురించి నేను
ఏడుస్తాను,
కీర్హరెశు మనుషుల కోసం దుఃఖిస్తాను.[b]
32 సిబ్మా[c] ద్రాక్షతీగా, యాజెరు[d] కోసం
ఏడ్చినదాని కన్నా
ఎక్కువగా నీ కోసం ఏడుస్తాను.
విస్తరిస్తున్న నీ కొమ్మలు సముద్రాన్ని
దాటాయి.
అవి సముద్రాన్ని, యాజెరును
చేరుకున్నాయి.
నాశనం చేసేవాడు నీ వేసవికాల పండ్ల
మీదికి, నీ ద్రాక్ష కోత మీదికి
వచ్చాడు.[e]
33 పండ్ల తోట నుండి, మోయాబు
దేశం నుండి
సంతోషం, ఆనందం తీసేయబడ్డాయి.[f]
నేను ద్రాక్షతొట్టి నుండి ద్రాక్షారసం
ప్రవహించకుండా చేశాను.
సంతోషంతో కేకలు వేస్తూ ఎవరూ
ద్రాక్షల్ని తొక్కరు.
వేరే రకమైన కేకలు వినిపిస్తాయి.' "[g]
34 " 'హెష్బోనులో[h] పెట్టే ఆర్తనాదాలు
ఏలాలే[i] వరకు వినిపిస్తున్నాయి.
వాళ్ల స్వరం యాహజు[j] వరకు విని
పిస్తోంది,

**48వ అధ్యా.**
a యెష 16:6
యెష 25:10, 11
జెఫ 2:9, 10
b 2రా 3:24, 25
యెష 16:7
c సం 32:37, 38
యెహో 13:15, 19
d సం 21:32
సం 32:34, 35
యెహో 21:8, 39
e యెష 16:8, 9
యిర్మీ 48:8
f యిర్మీ 25:10
g యెష 16:10
h సం 21:25
యెహో 13:15, 17
i సం 32:37
యెష 16:9
j సం 21:23

**2వ వరుస**
a యిర్మీ 48:2, 3
b యెష 15:4-6
c యెష 16:11
d యిర్మీ 16:6
e లేవీ 19:28
f ఆది 37:34
యెష 15:2, 3
g విలా 4:19
హబ 1:8

సోయరులో పెట్టే కేకలు
హొరొనయీము[a] వరకు, ఎగ్లాత్-షలీ
షియా వరకు వినిపిస్తున్నాయి.
చివరికి నిమ్రీము జలాలు కూడా ఎండి
పోతాయి.'[b]
35 యెహోవా ఇలా అంటున్నాడు:
'ఉన్నత స్థలం మీదికి అర్పణలు
తీసుకొచ్చేవాళ్లు,
తమ దేవునికి బలులు అర్పించేవాళ్లు
ఇక మోయాబులో లేకుండా చేస్తాను.
36 అందుకే మోయాబు కోసం నా హృదయం
పిల్లనగ్రోవిలా* విలపిస్తుంది,#[c]
అలాగే కీర్హరెశు మనుషుల కోసం
నా హృదయం పిల్లనగ్రోవిలా*
విలపిస్తుంది.#
ఎందుకంటే అతను సంపాదించినదంతా
నశించిపోతుంది.
37 ప్రతీ తల బోడి అయింది,[d]
ప్రతీ గడ్డం కత్తిరించబడింది.
ప్రతీ చేతి మీద గాట్లు ఉన్నాయి,[e]
వాళ్ల నడుముల మీద గోనెపట్ట ఉంది!' "[f]
38 " 'మోయాబు పైకప్పులన్నిటి మీద,
దాని సంతవీధులన్నిట్లో
ఏడ్పు తప్ప ఇంకేమీ లేదు.
ఎందుకంటే నేను మోయాబును
పనికిరాని కుండలా పగలగొట్టాను'
అని యెహోవా ప్రకటిస్తున్నాడు.
39 'అది ఎంతగా భయపడిపోయింది!
ప్రజలారా, ఏడ్వండి!
మోయాబు అవమానంతో ఎలా
వెనుతిరిగాడు!
మోయాబును చూసి అతని చుట్టూ
ఉన్నవాళ్లంతా ఎగతాళి చేస్తున్నారు,
భయపడుతున్నారు.' "
40 "ఎందుకంటే యెహోవా ఇలా
అంటున్నాడు:
'ఇదిగో! వేగంగా దూసుకొచ్చే
గద్దలా,[g]

48:36 *అంటే, అంత్యక్రియల సమయంలో ఏడుస్తూ ఊదే ఫ్లూటు. #లేదా "అల్లకల్లోలంగా ఉంది."

అతను మోయాబు మీద తన రెక్కలు
చాపుతాడు.[a]
41 దాని పట్టణాలు ఆక్రమించబడతాయి,
దాని బలమైన దుర్గాలు పట్టబడతాయి.
ఆ రోజు మోయాబు యోధుల గుండెలు
ప్రసవిస్తున్న స్త్రీ గుండెలా ఉంటాయి.' "
42 " 'మోయాబు ఒక జనంగా ఉండకుండా
పూర్తిగా తుడిచిపెట్టుకుపోతాడు,[b]
ఎందుకంటే అతను యెహోవాకు వ్యతి
రేకంగా తనను తాను హెచ్చించు
కున్నాడు.[c]
43 మోయాబు నివాసీ,
నీ ముందు భయం, గొయ్యి,
ఉచ్చు ఉన్నాయి' అని యెహోవా
ప్రకటిస్తున్నాడు.
44 'భయాన్ని తప్పించుకునే వ్యక్తి గోతిలో
పడతాడు,
గోతిలో నుండి పైకి వచ్చే వ్యక్తి ఉచ్చులో
చిక్కుకుంటాడు.'
'ఎందుకంటే, నేను మోయాబు మీదికి
వాళ్ల శిక్షా సంవత్సరాన్ని తీసుకొస్తాను'
అని యెహోవా ప్రకటిస్తున్నాడు.
45 'పారిపోయేవాళ్లు హెష్బోను నీడలో శక్తి
లేకుండా నిలబడి ఉంటారు.
ఎందుకంటే, హెష్బోనులో నుండి
ఒక అగ్ని,
సీహోనులో నుండి ఒక మంట వస్తుంది.[d]
అది మోయాబు నుదుటిని,
అల్లరిమూక పుర్రెల్ని దహించేస్తుంది.'[e]
46 'మోయాబూ, నీకు శ్రమ!
కెమోషు[f] ప్రజలు నశించిపోయారు.
నీ కుమారులు బందీలుగా తీసుకెళ్ల
బడ్డారు,
నీ కూతుళ్లు చెరలోకి వెళ్లారు.[g]
47 అయితే చివరి రోజుల్లో నేను చెరలోకి
వెళ్లిన మోయాబు ప్రజల్ని సమకూ
రుస్తాను' అని యెహోవా ప్రక
టిస్తున్నాడు.
'ఇక్కడితో మోయాబు గురించిన
తీర్పు సందేశం ముగిసింది.' "[h]

**48వ అధ్యా.**
a యిర్మీ 49:22
b యిర్మీ 30:11
c యిర్మీ 48:29
d సం 21:26, 28
e సం 24:17 ఆమో 2:2
f సం 21:29 1రా 11:7
g యిర్మీ 48:7
h యెహె 25:11

**2వ వరుస**

**49వ అధ్యా.**
a ఆది 19:36, 38 ద్వితీ 2:19 2ది 20:1
b 1రా 11:5 జెఫ 1:4, 5
c ఆమో 1:13
d ద్వితీ 3:11 యెహో 13:24, 25 యెహె 25:5 ఆమో 1:14
e యెహె 21:19, 20
f యెష 14:2 యిర్మీ 50:19 జెఫ 2:9
g ఆమో 1:13, 15

# 49

అమ్మోనీయుల[a] గురించిన సందేశం.
యెహోవా ఇలా అంటున్నాడు:
"ఇశ్రాయేలుకు కుమారులు లేరా?
అతనికి వారసుడు లేడా?
మరి మల్కాము[b] గాదును ఎందుకు
స్వాధీనం చేసుకున్నాడు?[c]
అతని ప్రజలు ఇశ్రాయేలు నగరాల్లో
ఎందుకు నివసిస్తున్నారు?"
2 " 'కాబట్టి ఇదిగో! నేను అమ్మోనీయుల
రబ్బాకు[d] వ్యతిరేకంగా యుద్ధ ఘంటి
కను* వినిపించే రోజులు రాబో
తున్నాయి'[e] అని యెహోవా
ప్రకటిస్తున్నాడు.
'అది మట్టిదిబ్బ అవుతుంది,
దాని చుట్టుపక్కల పట్టణాలు అగ్నితో
కాల్చేయబడతాయి.'
'ఇశ్రాయేలు, తన దేశాన్ని స్వాధీనం
చేసుకున్నవాళ్ల దేశాన్ని స్వాధీనం
చేసుకుంటాడు'[f] అని యెహోవా
అంటున్నాడు.
3 'హెష్బోనూ, ఏడ్వు, హాయి నాశనం
చేయబడింది!
రబ్బా చుట్టుపక్కల పట్టణాల్లారా, కేకలు
వేయండి.
గోనెపట్ట కట్టుకోండి.
ఏడుస్తూ, రాతి దొడ్ల* మధ్య అటూఇటూ
తిరగండి,
మల్కాము తన యాజకులతో పాటు,
అధిపతులతో పాటు చెరలోకి
వెళ్తాడు.[g]
4 నీ సంపదల్ని నమ్ముకుంటూ,
"నా మీదికి ఎవరొస్తారు?" అని అనుకుం
టున్న నమ్మకద్రోహివైన కూతురా,
నీ లోయల గురించి, నీ సారవంతమైన
మైదానాల గురించి
ఎందుకు గొప్పలు చెప్పుకుంటున్నావు?' "
5 "సర్వోన్నత ప్రభువూ సైన్యాలకు అధిపతీ
అయిన యెహోవా ఇలా ప్రక
టిస్తున్నాడు:

49:2 *లేదా "యుద్ధకేక" అయ్యుంటుంది. 49:3 *లేదా "గొర్రెల దొడ్ల."

‘ఇదిగో, నేను నలుమూలల నుండి
నీ మీదికి భయాన్ని రప్పిస్తున్నాను,
నువ్వు అన్నివైపులా చెదరగొట్టబడతావు,
పారిపోయినవాళ్లను ఎవ్వరూ
సమకూర్చరు.’ ”
6 “ ‘కానీ ఆ తర్వాత నేను చెరలోకి వెళ్లిన
అమ్మోనీయుల్ని సమకూరుస్తాను’ అని
యెహోవా ప్రకటిస్తున్నాడు.”

7 ఎదోము గురించిన సందేశం. సైన్యాలకు
అధిపతైన యెహోవా ఇలా అంటున్నాడు:
“తేమానులో ఇక తెలివి లేదా?[a]
అవగాహన గలవాళ్ల దగ్గర మంచి
సలహానే లేదా?
వాళ్ల తెలివి వ్యర్థమైపోయిందా?
8 దెదాను[b] నివాసులారా, వెనక్కి తిరిగి
పారిపోండి!
వెళ్లి, లోతైన స్థలాల్లో దాక్కోండి!
ఎందుకంటే ఏశావు మీదికి దృష్టి మళ్లించే
సమయం వచ్చినప్పుడు
నేను అతని మీదికి ఆపద
తీసుకొస్తాను.
9 ద్రాక్షలు సమకూర్చేవాళ్లు నీ దగ్గరికి వస్తే,
వాళ్లు కొంత పరిగె విడిచిపెడతారు కదా?
రాత్రివేళ దొంగలు వస్తే,
వాళ్లు తమకు కావాల్సినంత మాత్రమే
దోచుకుంటారు.[c]
10 కానీ నేను ఏశావును పూర్తిగా
దోచుకుంటాను.
దాక్కునే వీలు లేకుండా అతని చాటైన
స్థలాల్ని బట్టబయలు చేస్తాను.
అతని పిల్లలు, సహోదరులు, పొరుగు
వాళ్లు అందరూ నాశనమౌతారు,[d]
అతను ఇక ఉండడు.[e]
11 తండ్రిలేని నీ పిల్లల్ని నాకు విడిచిపెట్టు,
నేను వాళ్లను కాపాడతాను,
నీ విధవరాళ్లు నామీద నమ్మకం
పెట్టుకుంటారు.”

12 ఎందుకంటే యెహోవా ఇలా అంటు
న్నాడు: “ఇదిగో! గిన్నెలోది తాగడానికి నిర్ణ
యించబడనివాళ్లే దాన్ని తాగాల్సి వస్తే, నువ్వు
పూర్తిగా శిక్ష తప్పించుకుంటావా? నువ్వు శిక్ష
తప్పించుకోలేవు, నువ్వు తప్పకుండా దాన్ని
తాగాలి.”[a]
13 “నా తోడు, బొస్రా భయంకరంగా,
నిందగా, నిర్జనంగా, శాపంగా తయారౌతుంది;[b]
దాని నగరాలన్నీ ఎప్పటికీ శిథిలాలుగా ఉండి
పోతాయి”[c] అని యెహోవా ప్రకటిస్తున్నాడు.

14 నేను యెహోవా నుండి ఒక వార్త
విన్నాను,
“మీరంతా సమకూడి, దానిమీదికి రండి;
యుద్ధానికి సిద్ధంకండి” అని చెప్పడానికి
దేశాల మధ్యకు ఒక రాయబారి పంప
బడ్డాడు.[d]
15 “ఎందుకంటే ఇదిగో! నేను దేశాల మధ్య
నిన్ను తక్కువవాడిగా చేశాను,
మనుషుల మధ్య నీచుడిగా చేశాను.[e]
16 బండ సందుల్లో,
కొండ శిఖరాల మీద నివసించేవాడా,
నువ్వు పుట్టించిన భయం,
నీ అహంకార హృదయం నిన్ను మోసం
చేశాయి.
నువ్వు గద్దలా ఎత్తైన స్థలంలో గూడు
కట్టుకున్నా
అక్కడి నుండి నేను నిన్ను
కిందికి పడేస్తాను” అని యెహోవా
ప్రకటిస్తున్నాడు.

17 “ఎదోము భయంకరంగా తయారవ్వాలి.[f]
ఆ దారిన వెళ్లే ప్రతీ ఒక్కరు దాన్ని ఆశ్చర్యంతో
చూస్తూ ఉండిపోతారు, దాని తెగుళ్లన్నిటినీ
చూసి ఈల వేస్తారు. 18 సొదొమ గొమొ
ర్రాలు, వాటి చుట్టుపక్కల పట్టణాలు నాశన
మైనప్పుడు జరిగినట్టే,[g] అక్కడ ఎవ్వరూ నివ
సించరు, ఎవ్వరూ స్థిరపడరు”[h] అని యెహోవా
అంటున్నాడు.

19 “ఇదిగో! యొర్దాను పక్కనున్న దట్టమైన
పొదల్లో నుండి సింహం వచ్చినట్టు,[i] సురక్షిత
మైన పచ్చికబయళ్ల మీదికి ఒకవ్యక్తి వస్తాడు,
అయితే నేను ఒక్క క్షణంలో అతన్ని దాని
దగ్గర నుండి వెళ్లగొడతాను. ఎంచుకోబడిన
వ్యక్తిని దానిమీద నియమిస్తాను. ఎందుకంటే,

**49వ అధ్యా.**
a ఆది 36:10, 11 యోహె 25:13 ఆమో 1:12 ఓబ 8
b యెష 21:13 యిర్మీ 25:17, 23
c ఓబ 5
d ఓబ 6, 9
e మలా 1:3, 4

**2వ వరుస**
a యిర్మీ 25:27, 28 విలా 4:21 ఓబ 16
b యెష 34:6 యెష 63:1 యిర్మీ 49:22 ఆమో 1:12
c ఓబ 18 మలా 1:3
d ఓబ 1
e ఓబ 2-4
f యిర్మీ 49:13
g ఆది 19:24, 25
h యెష 34:6, 10
i యిర్మీ 4:7

నాలాంటివాళ్లు ఎవరున్నారు? నన్ను సవాలు
చేసేదెవరు? నా ముందు ఏ కాపరి నిలబడ
గలడు?[a] 20 కాబట్టి మనుషులారా, ఎదో
ముకు వ్యతిరేకంగా యెహోవా తీసుకున్న నిర్ణ
యాన్ని,* తేమాను నివాసులకు వ్యతిరేకంగా
ఆయన చేసిన ఆలోచనను వినండి:[b]

ఖచ్చితంగా మందలోని గొర్రెపిల్లలు
ఈడ్చుకెళ్లబడతాయి.
వాళ్లను బట్టి వాటి నివాస స్థలం
నిర్జనంగా మారుతుంది.[c]
21 వాళ్లు పడిపోయినప్పుడు ఆ శబ్దానికి
భూమి కంపించింది.
ఆర్తనాదాలు వినిపించాయి!
ఆ శబ్దం ఎర్రసముద్రం[d] దాకా
వినిపించింది.
22 ఇదిగో! అతను గద్దలా లేచి
దూసుకొస్తాడు,[e]
బొస్రా మీద తన రెక్కలు
చాపుతాడు.[f]
ఆ రోజు ఎదోము యోధుల గుండెలు
ప్రసవించే స్త్రీ గుండెలా ఉంటాయి.”
23 దమస్కు గురించిన సందేశం:[g]
“హమాతు,[h] అర్పాదు అవమానాలపాలు
అయ్యాయి,
ఎందుకంటే అవి చెడ్డ వార్త విన్నాయి.
అవి భయంతో నీరుగారిపోయాయి.
సముద్రం అల్లకల్లోలంగా ఉంది, అది
నిమ్మళించట్లేదు.
24 దమస్కు ధైర్యం కోల్పోయింది.
అది పారిపోవడానికి వెనక్కి తిరిగింది,
కానీ దానికి భయం పట్టుకుంది.
ప్రసవిస్తున్న స్త్రీలా
వేదన, నొప్పి దాన్ని పట్టుకున్నాయి.
25 మహిమాన్విత నగరం,
సంతోషం కలిగించే పట్టణం
విడవబడలేదేంటి?
26 దాని యువకులు దాని సంతవీధుల్లో
పడిపోతారు,
ఆ రోజు సైనికులందరూ నశించిపోతారు”
అని సైన్యాలకు అధిపతైన యెహోవా
ప్రకటిస్తున్నాడు.
27 “నేను దమస్కు ప్రాకారాల్ని అగ్నితో
కాల్చేస్తాను,
అది బెన్హదదు పటిష్ఠమైన బురుజుల్ని
దహించేస్తుంది.”[a]

28 బబులోను రాజు నెబుకద్నెజరు* పడ
గొట్టిన కేదారు,[b] హాసోరు రాజ్యాల గురించిన
సందేశం. యెహోవా ఇలా అంటున్నాడు:

“లెండి, కేదారు మీదికి వెళ్లండి,
తూర్పు దేశ ప్రజల్ని నాశనం చేయండి.
29 శత్రువులు వాళ్ల డేరాల్ని, మందల్ని,
డేరా తెరల్ని, వాళ్ల సామానంతటినీ
తీసుకెళ్తారు.
వాళ్ల ఒంటెల్ని ఎత్తుకెళ్తారు,
ప్రజలు, ‘చుట్టూ భయం అలుముకుంది!’
అని కేకలు వేస్తారు.”
30 “హాసోరు నివాసులారా, పారిపోండి,
దూరంగా వెళ్లండి!
వెళ్లి లోతైన స్థలాల్లో దాక్కోండి” అని
యెహోవా ప్రకటిస్తున్నాడు.
“ఎందుకంటే బబులోను రాజు నెబు
కద్నెజరు* మీకు వ్యతిరేకంగా ఒక
వ్యూహం రచించాడు, పథకం
పన్నాడు.”
31 “లెండి, ప్రశాంతంగా, సురక్షితంగా ఉన్న
దేశం మీదికి వెళ్లండి!” అని యెహోవా
ప్రకటిస్తున్నాడు.
“దానికి తలుపులు గానీ అడ్డగడియలు
గానీ లేవు; వాళ్లు ఒంటరిగా
నివసిస్తున్నారు.
32 వాళ్ల ఒంటెలు దోచుకోబడతాయి,
విస్తారమైన వాళ్ల పశుసంపద కొల్లగొట్ట
బడుతుంది.
తమ కణతల పక్క వెంట్రుకల్ని గొరిగిం
చుకునే వాళ్లను[c]
నేను అన్నివైపులకు* చెదరగొడతాను,

**49వ అధ్యా.**
a కీర్త 76:7; యిర్మీ 50:44-46; నహూ 1:6
b ఓబ 9
c మలా 1:4
d 1రా 9:26
e యిర్మీ 4:13
f యిర్మీ 48:40; యిర్మీ 49:13
g యెష 17:1; ఆమో 1:3
h సం 13:21; 2రా 17:24; జెక 9:1, 2

**2వ వరుస**
a ఆమో 1:4
b ఆది 25:13; యెష 42:11; యెష 60:7; యెహె 27:21
c యిర్మీ 9:25, 26; యిర్మీ 25:17, 23

49:20 *లేదా “ఆలోచనను.”

49:28, 30 *అక్ష., “నెబుకద్రెజరు.” 49:32 *అక్ష., “ప్రతీ గాలికి.”

అన్నివైపుల నుండి వాళ్లమీదికి ఆపద
తీసుకొస్తాను" అని యెహోవా
ప్రకటిస్తున్నాడు.

33 "హాసోరు నక్కలకు విశ్రాంతి స్థలం
అవుతుంది,
అది ఎప్పటికీ నిర్జనంగా ఉండిపోతుంది.
అక్కడ ఎవ్వరూ నివసించరు, ఎవ్వరూ
స్థిరపడరు."

34 యూదా రాజైన సిద్కియా[a] పరిపాలన
ఆరంభంలో, ఏలాము గురించి[b] యిర్మీయా
ప్రవక్త దగ్గరికి వచ్చిన యెహోవా వాక్యం:
35 "సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా
అంటున్నాడు, 'ఇదిగో నేను ఏలాము విల్లును,[c]
వాళ్ల బలానికి మూలమైన దాన్ని* విరగ్గొడు
తున్నాను. 36 నేను ఏలాము మీదికి ఆకాశం
నలుమూలల నుండి నాలుగు గాలుల్ని రప్పించి,
ఆ నాలుగు దిక్కులకు వాళ్లను చెదరగొడతాను.
చెదిరిపోయిన ఏలాము ప్రజలు వెళ్లని దేశ
మంటూ ఏదీ ఉండదు.'"

37 "నేను ఏలామీయుల్ని వాళ్ల శత్రువుల
ముందు, వాళ్ల ప్రాణం తీయాలని చూస్తున్నవాళ్ల
ముందు బెదిరిపోయేలా చేస్తాను; నేను వాళ్ల
మీదికి విపత్తును, నా కోపాగ్నిని రప్పిస్తాను;
వాళ్లను పూర్తిగా తుడిచిపెట్టే వరకు వాళ్ల
వెనక ఖడ్గాన్ని పంపిస్తాను" అని యెహోవా ప్రక
టిస్తున్నాడు.

38 "నేను ఏలాములో[d] నా సింహాసనం వేసు
కుని వాళ్ల రాజును, అధిపతుల్ని నాశనం
చేస్తాను" అని యెహోవా ప్రకటిస్తున్నాడు.

39 "అయితే నేను చివరి రోజుల్లో చెరలోకి
వెళ్లిన ఏలాము ప్రజల్ని సమకూరుస్తాను" అని
యెహోవా ప్రకటిస్తున్నాడు.

**50** బబులోను గురించి, కల్దీయుల దేశం
గురించి యిర్మీయా ప్రవక్త ద్వారా
యెహోవా చెప్పిన వాక్యం:[e]

2 "దేశాల మధ్య చాటించండి, ప్రకటించండి.
ధ్వజం* ఎత్తి చాటించండి.
ఏదీ దాచకండి!
ఇలా చెప్పండి: 'బబులోను పట్టబడింది.[f]
బేలు అవమానాలపాలు అయ్యాడు.[g]
మెరోదకు బెదిరిపోయాడు.
ఆమె ప్రతిమలు అవమానాలపాలు
అయ్యాయి.
ఆమె అసహ్యమైన విగ్రహాలు*
బెదిరిపోయాయి.'

3 ఎందుకంటే ఉత్తర దిక్కు నుండి ఒక దేశం
ఆమె మీదికి వచ్చింది.[a]
అది ఆమె దేశాన్ని భయంకరంగా
మారుస్తోంది;
అందులో ఎవరూ నివసించట్లేదు.
మనుషులు పారిపోయారు, జంతువులు
పారిపోయాయి;
వాళ్లు ఇక లేరు."

4 "ఆ రోజుల్లో, ఆ సమయంలో ఇశ్రాయేలు
ప్రజలు, యూదా ప్రజలు కలిసి వస్తారు.[b]
వాళ్లు ఏడుస్తూ నడుస్తారు,[c] అందరూ కలిసి తమ
దేవుడైన యెహోవా నిర్దేశాన్ని వెదుకుతారు"[d]
అని యెహోవా ప్రకటిస్తున్నాడు. 5 "వాళ్లు
సీయోను వైపు తిరిగి సీయోనుకు దారి అడు
గుతూ,[e] 'రండి, ఎప్పటికీ మరవబడని శాశ్వత
ఒప్పందం ద్వారా యెహోవాకు కట్టుబడి ఉందాం'[f]
అని అంటారు. 6 నా ప్రజలు తప్పిపోయిన
గొర్రెల మంద అయ్యారు.[g] వాటి కాపరులే వాటిని
తప్పుదారి పట్టించారు.[h] వాళ్లు పర్వతాల మీదికి
వాటిని తీసుకొచ్చారు. అవి పర్వతాల మీద,
కొండల మీద తిరుగుతూ తమ విశ్రాంతి స్థలాన్ని
మర్చిపోయాయి. 7 వాటిని చూసిన వాళ్లంతా
వాటిని మింగేశారు.[i] వాళ్ల శత్రువులు, 'మేము
నిర్దోషులం. వాళ్లు యెహోవాకు వ్యతిరేకంగా
పాపం చేశారు; నీతి నివసించే స్థలం, తమ పూర్వీ
కుల నిరీక్షణ అయిన యెహోవాకు వ్యతిరేకంగా
పాపం చేశారు' అని అన్నారు."

8 "బబులోను నుండి పారిపోండి,
కల్దీయుల దేశం నుండి
వెళ్లిపోండి,[j]
మంద ముందు నడిచే మేకపోతుల్లా,
పొట్టేళ్లలా ఉండండి.

**49వ అధ్యా.**
a 2రా 24:18
b ఆది 10:22; యెష 21:2; యిర్మీ 25:17, 25; యెహె 32:24; దాని 8:2; అపొ 2:8, 9
c యెష 22:6
d యిర్మీ 25:17, 25

**50వ అధ్యా.**
e యెష 13:1
f యిర్మీ 51:8; ప్రక 14:8
g యెష 46:1; యిర్మీ 51:44

**2వ వరుస**
a యెష 13:17; యిర్మీ 51:11, 48
b యెష 11:12; యిర్మీ 3:18; హోషే 1:11
c యిర్మీ 31:8, 9
d హోషే 3:5
e యెష 35:10
f యిర్మీ 31:31
g యెష 53:6
h యిర్మీ 10:21; యిర్మీ 23:2; యెహె 34:2, 6
i కీర్త 79:6, 7
j యెష 48:20; యిర్మీ 51:6, 45; జెక 2:7; 2కొ 6:17; ప్రక 18:2, 4

49:35 *అక్ష., "ఆరంభాన్ని." 50:2 *లేదా "ధ్వజస్తంభం."

50:2 *ఇక్కడ ఉపయోగించిన హీబ్రూ పదం పేడకు సంబంధించినది. తిరస్కార భావాన్ని వ్యక్తం చేసేందుకు దాన్ని వాడతారు.

9 ఎందుకంటే ఇదిగో నేను ఉత్తర
దేశం నుండి గొప్పగొప్ప జనాల
సమూహాన్ని రేపి,
వాటిని బబులోను మీదికి
రప్పిస్తున్నాను.[a]
వాళ్లు యుద్ధ పంక్తులు తీరి ఆమె మీదికి
వస్తారు;
ఆమె పట్టబడుతుంది.
వాళ్ల బాణాలు యోధుల బాణాల్లాంటివి,
అవి కరుణ లేకుండా పిల్లల్ని తల్లిదండ్రు
లకు దూరం చేస్తాయి;[b]
అవి గురి తప్పవు.
10 కల్దీయ దేశం దోపుడుసొమ్ము
అవుతుంది.[c]
దాన్ని కొల్లగొట్టే వాళ్లంతా పూర్తిగా తృప్తి
చెందుతారు"[d] అని యెహోవా ప్రక
టిస్తున్నాడు.
11 "ఎందుకంటే నా స్వాస్థ్యాన్ని దోచుకుంటు
న్నప్పుడు[e]
మీరు సంతోషిస్తూ, ఉల్లసిస్తూ ఉన్నారు.[f]
పచ్చగడ్డి మీద ఆవుదూడలా గంతులు
వేస్తూ ఉన్నారు,
మగ గుర్రాల్లా సకిలిస్తూ ఉన్నారు.
12 మీ అమ్మ అవమానాలపాలైంది.[g]
మిమ్మల్ని కన్న తల్లి నిరాశకు గురైంది.
ఇదిగో! దేశాల్లో ఆమె అల్పమైనది,
అది నీళ్లులేని నిర్జన ప్రాంతం, ఎడారి.[h]
13 యెహోవా ఉగ్రత వల్ల దానిలో ఎవ్వరూ
నివసించరు;[i]
అది పూర్తిగా నిర్మానుష్యమౌతుంది.
బబులోను పక్కగా వెళ్లే వాళ్లంతా
ఆశ్చర్యంతో చూస్తూ ఉండిపోతారు, ఆమె
తెగుళ్లన్నిటినీ చూసి ఈల వేస్తారు.[j]
14 విల్లు వంచే వాళ్లారా, మీరంతా యుద్ధ
పంక్తులు తీరి
అన్నివైపుల నుండి బబులోను
మీదికి రండి.
ఒక్కటి కూడా విడిచిపెట్టకుండా మీ
బాణాలన్నీ ఆమె మీదికి వేయండి,[k]
ఎందుకంటే, ఆమె యెహోవాకు
వ్యతిరేకంగా పాపం చేసింది.[l]

15 అన్నివైపుల నుండి ఆమె మీద యుద్ధ
కేకలు వేయండి.
ఆమె లొంగిపోయింది.
ఆమె స్తంభాలు పడిపోయాయి, ఆమె
ప్రాకారాలు కూలిపోయాయి,[a]
అది యెహోవా చేసే ప్రతీకారం.[b]
ఆమె మీద పగతీర్చుకోండి.
ఆమె చేసినట్టే ఆమెకూ
చేయండి.[c]
16 బబులోనులో విత్తేవాళ్లు,
కోతకాలంలో కొడవలి పట్టుకునేవాళ్లు
లేకుండా చేయండి.[d]
క్రూరమైన ఖడ్గంవల్ల ప్రతీ వ్యక్తి తన
సొంత ప్రజల దగ్గరికి తిరిగెళ్లిపోతాడు,
ప్రతీ వ్యక్తి తన స్వదేశానికి
పారిపోతాడు.[e]

17 "ఇశ్రాయేలు ప్రజలు చెదిరిపోయిన
గొర్రెలు.[f] సింహాలు వాటిని చెదరగొట్టాయి.
ముందు అష్షూరు రాజు వాళ్లను మింగేశాడు;[g]
తర్వాత బబులోను రాజు నెబుకద్నెజరు* వాళ్ల
ఎముకల్ని నలగ్గొట్టాడు.[h] 18 కాబట్టి ఇశ్రా
యేలు దేవుడూ సైన్యాలకు అధిపతీ అయిన
యెహోవా ఇలా అంటున్నాడు: 'ఇదిగో నేను
అష్షూరు రాజును శిక్షించినట్టే బబులోను
రాజును, అతని దేశాన్ని శిక్షిస్తాను.[i] 19 నేను
ఇశ్రాయేలును అతని పచ్చిక మైదానానికి తిరిగి
తీసుకొస్తాను;[j] అతను కర్మెలు మీద, బాషాను
మీద మేస్తాడు;[k] ఎఫ్రాయిము[l] పర్వతాల మీద,
గిలాదు[m] పర్వతాల మీద తృప్తిగా తింటాడు.'"

20 "ఆ రోజుల్లో, ఆ సమయంలో
ఇశ్రాయేలులో దోషం కోసం వెతికినా
కనబడదు,
యూదాలో ఏ పాపాలు
కనబడవు,
ఎందుకంటే, నేను మిగిలిపోనిచ్చిన
వాళ్లను క్షమిస్తాను" అని యెహోవా
అంటున్నాడు.[n]
21 "మెరాతయీము దేశం మీదికి, పెకోదు
నివాసుల మీదికి వెళ్లు.[o]

**50వ అధ్యా.**
a యెష 21:2 యిర్మీ 51:11, 27, 28, 48 దాని 5:28, 30
b యెష 13:17, 18
c యిర్మీ 25:12 యిర్మీ 27:6, 7
d ప్రక 17:16
e యెష 14:4-6 యెష 47:6 యిర్మీ 30:16
f విలా 1:21
g యెష 47:8
h యెష 13:20, 21
i జెక 1:15
j యిర్మీ 51:37
k యెష 13:18 యిర్మీ 51:11
l యిర్మీ 51:35, 36

**2వ వరుస**
a యిర్మీ 51:58
b యిర్మీ 51:6, 11
c కీర్త 137:8 ప్రక 18:6
d యిర్మీ 51:23
e యిర్మీ 51:9
f యిర్మీ 50:6
g 2రా 17:6 యెష 8:7
h 2రా 25:1 2ది 36:17 యిర్మీ 4:7
i 2రా 19:35 యెష 14:25 జెఫ 2:13
j యెష 11:16 యెష 65:10 యిర్మీ 33:7 యెహె 34:14 మీకా 2:12
k మీకా 7:14
l యిర్మీ 31:6
m ఓబ 19
n యెష 44:22 యిర్మీ 31:34 మీకా 7:19
o యెహె 23:22, 23

50:17 * అక్ష., "నెబుకద్రెజరు."

వాళ్లు హతమవ్వాలి, సమూలంగా
నాశనమవ్వాలి” అని యెహోవా
ప్రకటిస్తున్నాడు.
“నేను నీకు ఆజ్ఞాపించినదంతా చేయి.
22 దేశంలో యుద్ధ ధ్వని,
గొప్ప నాశన ధ్వని వినిపిస్తోంది.
23 భూమ్మీది దేశాలన్నిటినీ చితగ్గొట్టిన సుత్తి
ఎలా విరగ్గొట్టబడి, ముక్కలైంది![a]
దేశాల మధ్య బబులోను ఎలా భయంక
రంగా తయారైంది![b]
24 బబులోనూ, నేను నీ కోసం ఒక ఉచ్చు
పన్నాను, నువ్వు చిక్కుకున్నావు,
నీకు ఆ విషయం తెలీదు.
నువ్వు దొరికిపోయావు, పట్టబడ్డావు,[c]
ఎందుకంటే, నువ్వు యెహోవాను
ఎదిరించావు.
25 యెహోవా తన ఆయుధశాలను తెరిచి,
తన ఉగ్రతను వెళ్లగక్కే ఆయుధాల్ని
బయటికి తెస్తున్నాడు.[d]
ఎందుకంటే, కల్దీయుల దేశంలో
సర్వోన్నత ప్రభువూ సైన్యాలకు
అధిపతీ అయిన యెహోవాకు
ఒక పని ఉంది.
26 దూర ప్రాంతాల నుండి ఆమె
మీదికి రండి.[e]
ఆమె ధాన్యపు గోదాముల్ని తెరవండి.[f]
ఆమె దోపుడుసొమ్మును ధాన్యపు
కుప్పల్లా పోగుచేయండి.
ఆమెను పూర్తిగా నాశనం చేయండి.[g]
ఆమెకు ఎవ్వరూ మిగలకూడదు.
27 ఆమె ఎద్దులన్నిటినీ* వధించండి;[h]
అవి వధకు వెళ్లాలి.
వాళ్లకు శ్రమ, ఎందుకంటే వాళ్ల రోజు,
వాళ్లను లెక్క అడిగే సమయం
వచ్చేసింది!
28 బబులోను దేశం నుండి తప్పించుకుని
పారిపోతున్న వాళ్ల శబ్దం వినిపిస్తోంది.
వాళ్లు సీయోనులో మన దేవుడైన
యెహోవా ప్రతీకారాన్ని,
ఆయన ఆలయం గురించిన ప్రతీకారాన్ని
ప్రకటించడానికి వెళ్తున్నారు.[a]
29 బబులోను మీదికి విలుకాండ్రను,
విల్లు వంచే వాళ్లందర్నీ
పిలిపించండి.[b]
ఆమె చుట్టూ ముట్టడి వేయండి; ఎవ్వర్నీ
తప్పించుకోనివ్వకండి.
ఆమె చేసిన పనుల్ని బట్టి ఆమెకు
ప్రతీకారం చేయండి.[c]
ఆమె చేసినట్టే ఆమెకూ చేయండి.[d]
ఎందుకంటే ఆమె యెహోవాకు
వ్యతిరేకంగా,
ఇశ్రాయేలు పవిత్ర దేవునికి వ్యతిరేకంగా
అహంకారంతో ప్రవర్తించింది.[e]
30 కాబట్టి ఆమె యువకులు ఆమె సంత
వీధుల్లో పడిపోతారు,[f]
ఆ రోజు ఆమె సైనికులందరూ నశించి
పోతారు” అని యెహోవా
ప్రకటిస్తున్నాడు.
31 “ఎదిరించేవాడా,[g] ఇదిగో! నేను నీకు
వ్యతిరేకంగా ఉన్నాను”[h] అని
సర్వోన్నత ప్రభువూ సైన్యాలకు
అధిపతీ అయిన యెహోవా
ప్రకటిస్తున్నాడు,
“నీ రోజు, నేను నిన్ను లెక్క
అడిగే సమయం తప్పకుండా
వస్తుంది.
32 ఎదిరించేవాడా, నువ్వు తడబడి
పడిపోతావు,
నిన్ను లేపేవాళ్లు ఎవ్వరూ ఉండరు.[i]
నేను నీ నగరాలకు నిప్పంటిస్తాను,
అది నీ చుట్టూ ఉన్నవాటన్నిటినీ
దహించేస్తుంది.”
33 సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా
అంటున్నాడు:
“ఇశ్రాయేలు ప్రజలు, యూదా ప్రజలు
అణచివేయబడుతున్నారు,
వాళ్లను బందీలుగా తీసుకెళ్లినవాళ్లంతా
వాళ్లను గట్టిగా పట్టుకున్నారు.[j]
వాళ్లను విడిచిపెట్టట్లేదు.[k]

**50వ అధ్యా.**
a యెష 14:5, 6 యిర్మీ 51:20
b యిర్మీ 51:41 ప్రక 18:15, 16
c యిర్మీ 51:31 దాని 5:30 ప్రక 18:8
d యెష 13:5 యిర్మీ 51:11
e యిర్మీ 51:27
f యిర్మీ 50:10
g యెష 14:22, 23
h యెష 34:6, 7 యెహె 39:18

**2వ వరుస**
a కీర్త 94:1 యిర్మీ 51:11
b యిర్మీ 50:14
c కీర్త 137:8 యిర్మీ 51:56
d విలా 3:64 ప్రక 18:6
e యెష 14:13
f యెష 13:17, 18
g యెష 14:13 దాని 4:30
h యిర్మీ 51:25
i యిర్మీ 51:26
j యెష 47:6
k యెష 14:17

50:27 *లేదా “కోడెదూడలన్నిటినీ.”

34 అయితే వాళ్ల విమోచకుడు
బలవంతుడు.[a]
ఆయన పేరు సైన్యాలకు అధిపతైన
యెహోవా.[b]
వాళ్ల దేశానికి విశ్రాంతిని ఇవ్వడానికి,[c]
బబులోను నివాసుల్ని
కలవరపెట్టడానికి[d]
ఆయన తప్పకుండా వాళ్ల వ్యాజ్యాన్ని
వాదిస్తాడు."[e]
35 యెహోవా ఇలా ప్రకటిస్తున్నాడు:
"కల్దీయులకు వ్యతిరేకంగా,
బబులోను నివాసులకు, ఆమె
అధిపతులకు, జ్ఞానులకు వ్యతిరేకంగా
ఒక ఖడ్గం ఉంది.[f]
36 పనికిరాని మాటలు మాట్లాడేవాళ్లకు*
వ్యతిరేకంగా ఒక ఖడ్గం ఉంది, వాళ్లు
తెలివితక్కువగా ప్రవర్తిస్తారు.
ఆమె యోధులకు వ్యతిరేకంగా ఒక
ఖడ్గం ఉంది, వాళ్లు బెదిరిపోతారు.[g]
37 వాళ్ల గుర్రాలకు, యుద్ధ రథాలకు,
ఆమె మధ్య ఉన్న రకరకాల ప్రజలకు
వ్యతిరేకంగా ఒక ఖడ్గం ఉంది.
వాళ్లు స్త్రీలలా అవుతారు.[h]
ఆమె సంపదలకు వ్యతిరేకంగా ఒక ఖడ్గం
ఉంది, అవి దోచుకోబడతాయి.[i]
38 ఆమె జలాల మీద ఒక నాశనం ఉంది,
అవి ఎండిపోతాయి.[j]
ఎందుకంటే, అది చెక్కిన
విగ్రహాలున్న దేశం,[k]
భయపెట్టే తమ దర్శనాల వల్ల వాళ్లు
పిచ్చిగా ప్రవర్తిస్తూ ఉంటారు.
39 కాబట్టి, ఎడారి ప్రాణులు ఊల వేసే
జంతువులతో పాటు నివసిస్తాయి,
నిప్పుకోళ్లు దానిలో నివసిస్తాయి.[l]
అయితే ఇంకెప్పుడూ ప్రజలు దానిలో
నివసించరు,
తరతరాలపాటు అది ఎప్పటికీ నివాస
స్థలంగా ఉండదు."[m]
40 "దేవుడు సొదొమ గొమొర్రాల్ని, వాటి
చుట్టుపక్కల పట్టణాల్ని[n] నాశనం చేసిన
ప్పుడు జరిగినట్టే,[a] అక్కడ ఎవ్వరూ నివసిం
చరు, ఎవ్వరూ స్థిరపడరు"[b] అని యెహోవా
అంటున్నాడు.
41 "ఇదిగో! ఉత్తర దిక్కు నుండి ఒక
జనం వస్తోంది;
భూమి సుదూర ప్రాంతాల నుండి[c]
ఒక గొప్ప దేశం, మహిమగల రాజులు[d]
లేస్తారు.
42 వాళ్ల దగ్గర విల్లు, ఈటె ఉన్నాయి.[e]
వాళ్లు క్రూరులు, కరుణ చూపించరు.[f]
వాళ్లు గుర్రాలమీద స్వారీ చేస్తున్నప్పుడు
ఆ శబ్దం సముద్ర ఘోషలా ఉంది.[g]
బబులోను కూతురా, వాళ్లంతా కలిసి
యుద్ధ పంక్తులు తీరి నీమీదికి
వస్తున్నారు.[h]
43 బబులోను రాజు వాళ్ల గురించిన వార్త
విన్నాడు,[i]
అతని చేతులు చచ్చుబడిపోయాయి.[j]
ఆందోళన, ప్రసవిస్తున్న స్త్రీలాంటి వేదన
అతన్ని పట్టుకున్నాయి.
44 "ఇదిగో! యొర్దాను పక్కనున్న దట్టమైన
పొదల్లో నుండి సింహం వచ్చినట్టు, సురక్షిత
మైన పచ్చికబయళ్ల మీదికి ఒకవ్యక్తి వస్తాడు,
అయితే నేను ఒక్క క్షణంలో వాళ్లను ఆమె
దగ్గర నుండి వెళ్లగొడతాను. ఎంచుకోబడిన
వ్యక్తిని ఆమె మీద నియమిస్తాను.[k] ఎందుకంటే,
నాలాంటివాళ్లు ఎవరున్నారు? నన్ను సవాలు
చేసేదెవరు? నా ముందు ఏ కాపరి నిలబడ
గలడు?[l] 45 కాబట్టి మనుషులారా, బబులో
నుకు వ్యతిరేకంగా యెహోవా తీసుకున్న నిర్ణ
యాన్ని,*[m] కల్దీయుల దేశానికి వ్యతిరేకంగా
ఆయన చేసిన ఆలోచనను వినండి:
ఖచ్చితంగా మందలోని గొర్రెపిల్లలు
ఈడ్చుకెళ్లబడతాయి.
వాళ్లను బట్టి వాటి నివాస స్థలం
నిర్జనంగా మారుతుంది.[n]
46 బబులోను పట్టబడినప్పుడు, ఆ శబ్దానికి
భూమి కంపిస్తుంది,
దేశాల మధ్య ఆర్తనాదాలు
వినిపిస్తాయి."[o]

50:36 *లేదా "అబద్ధ ప్రవక్తలకు."

50:45 *లేదా "ఆలోచనను."

**50వ అధ్యా.**
a యెష 41:14 ప్రక 18:8
b యెష 47:4
c యెష 14:3, 4
d యిర్మీ 51:24
e విలా 3:59
f యెష 47:13 యిర్మీ 51:57 దాని 5:7
g యిర్మీ 51:30
h యెష 13:8
i యెష 45:3
j యెష 44:27 యిర్మీ 51:36, 37 ప్రక 16:12
k యెష 46:1 యిర్మీ 51:44, 52 దాని 5:1, 4
l యెష 13:20, 21 యిర్మీ 51:37 ప్రక 18:2
m యిర్మీ 25:12 యిర్మీ 51:43, 64
n ఆది 19:24, 25 యూదా 7

**2వ వరుస**
a యెష 13:19
b యిర్మీ 51:26
c యెష 13:5, 17
d యెష 45:1 యిర్మీ 51:11 యిర్మీ 51:27, 28
e యిర్మీ 50:9
f కీర్త 137:8 యెష 13:17, 18
g యిర్మీ 51:42
h యిర్మీ 51:27
i యిర్మీ 51:31
j దాని 5:6
k యెష 41:25
l యిర్మీ 49:19-21
m యిర్మీ 51:11
n యెష 13:1, 20 యిర్మీ 51:43
o ప్రక 18:9

51 యెహోవా ఇలా అంటున్నాడు:
"ఇదిగో నేను బబులోను మీదికి,[a]
లెబ్-కమై* నివాసుల మీదికి
నాశనకరమైన గాలిని రేపుతున్నాను.
2 నేను బబులోను మీదికి తూర్పారబట్టే
వాళ్లను పంపుతాను,
వాళ్లు ఆమెను తూర్పారబట్టి, ఆమె
దేశాన్ని ఖాళీచేస్తారు;
విపత్తు రోజున వాళ్లు అన్నివైపుల నుండి
ఆమె మీదికి వస్తారు.[b]
3 బబులోను విలుకాండ్రు తమ విల్లును
వంచరు.
ఆమె సైనికులు కవచాలు వేసుకుని
నిలబడరు.
ఆమె యువకుల మీద మీరు కనికరం
చూపించకూడదు.[c]
ఆమె సైన్యమంతటినీ నాశనం చేయండి.
4 వాళ్లు కల్దీయుల దేశంలో హతులై
పడివుంటారు,
ఆమె వీధుల్లో పొడవబడతారు.[d]
5 ఎందుకంటే ఇశ్రాయేలును, యూదాను
వాళ్ల దేవుడు, అంటే సైన్యాలకు అధిప
తైన యెహోవా విడిచిపెట్టలేదు.[e] వాళ్లు
విధవరాళ్లు అవ్వలేదు.
అయితే ఇశ్రాయేలు పవిత్ర దేవుని
దృష్టిలో వాళ్ల దేశం* దోషంతో నిండి
పోయింది.
6 బబులోను నుండి పారిపోండి,
తప్పించుకుని మీ ప్రాణాలు
కాపాడుకోండి.[f]
ఆమె దోషం వల్ల నశించిపోకండి.
ఎందుకంటే ఇది యెహోవా ప్రతీకారం
తీర్చుకునే సమయం.
ఆమె చేసినదాన్ని బట్టి ఆయన ఆమెకు
ప్రతిఫలం ఇస్తున్నాడు.[g]
7 బబులోను యెహోవా చేతిలో బంగారు
పాత్రగా ఉండేది;
ఆమె భూమంతటికీ మత్తెక్కేదాకా
తాగించింది.
దేశాలు మత్తెక్కేదాకా ఆమె ద్రాక్షారసాన్ని
తాగాయి;[a]
అందుకే వాటికి పిచ్చి పట్టింది.[b]
8 ఉన్నట్టుండి బబులోను కూలిపోయింది,
ముక్కలైపోయింది.[c]
ఆమె కోసం ఏడ్వండి![d]
ఆమె నొప్పి కోసం సాంబ్రాణి తీసుకు
రండి; బహుశా ఆమె బాగౌతుందేమో."
9 "మనం బబులోనును బాగుచేయడానికి
ప్రయత్నించాం, కానీ ఆమె
బాగవ్వలేదు.
పదండి ఆమెను వదిలేసి, మనం మన
స్వదేశాలకు వెళ్లిపోదాం.[e]
ఎందుకంటే, ఆమె తీర్పు ఆకాశం వరకు
చేరుకుంది;
అది మేఘాలంత ఎత్తులో ఉంది.[f]
10 యెహోవా మనకు న్యాయం చేశాడు.[g]
రండి, మన దేవుడైన యెహోవా చేసిన
దాన్ని సీయోనులో ప్రకటిద్దాం."[h]
11 "బాణాలకు పదునుపెట్టండి,[i] గుండ్రటి
డాళ్లు తీసుకోండి.*
బబులోనును శిథిలాలుగా మార్చడానికి
యెహోవా మాదీయుల రాజుల
హృదయాన్ని రేపాడు.[j]
ఇది యెహోవా చేసే ప్రతీకారం,
తన ఆలయం కోసం ఆయన చేసే
ప్రతీకారం.
12 బబులోను ప్రాకారాలకు వ్యతిరేకంగా
ధ్వజం* ఎత్తండి.[k]
కాపలాను పటిష్ఠం చేయండి, కావలి
వాళ్లను నిలబెట్టండి.
మాటువేసేవాళ్లను సిద్ధం చేయండి.
ఎందుకంటే యెహోవా ఒక వ్యూహం
రచించాడు,
బబులోను నివాసులకు వ్యతిరేకంగా
తాను చేసిన వాగ్దానాన్ని ఆయన
నెరవేరుస్తాడు."[l]

51:1 *కల్దీయకు రహస్య పేరు అని అనిపిస్తుంది.
51:5 *అంటే, కల్దీయుల దేశం.
51:11 *లేదా "అంబులపొదుల్ని నింపుకోండి" అయ్యుంటుంది. 51:12 *లేదా "ధ్వజస్తంభం."

**51వ అధ్యా.**
a యిర్మీ 50:9
b యిర్మీ 50:14, 29
c యెష 13:17, 18; యిర్మీ 50:30
d యెష 13:15
e కీర్త 94:14; యెష 44:21; యిర్మీ 46:28; జెక 2:12
f యిర్మీ 50:8; జెక 2:7; ప్రక 18:4
g యిర్మీ 25:12, 14; యిర్మీ 50:15

**2వ వరుస**
a ప్రక 17:1, 2; ప్రక 18:3
b యిర్మీ 25:15, 16
c యెష 21:9; యెష 47:9; ప్రక 14:8
d ప్రక 18:2, 9
e యెష 13:14
f ప్రక 18:4, 5
g మీకా 7:9
h యిర్మీ 50:28
i యిర్మీ 50:14
j యెష 13:17; యెష 45:1
k యెష 13:2
l ప్రక 17:17

13 “విస్తారమైన సంపదలు కలిగి[a]
అనేక జలాల మీద నివసించే ఓ స్త్రీ,[b]
నీ అంతం వచ్చేసింది, నీ అక్రమ
సంపాదన హద్దును చేరుకుంది.[c]
14 తన జీవం తోడని సైన్యాలకు అధిపతైన
యెహోవా ప్రమాణం చేశాడు,
‘నేను మిడతలంత విస్తారంగా ఉన్న
మనుషులతో నిన్ను నింపేస్తాను,
వాళ్లు నిన్ను ఓడించి విజయోత్సాహంతో
కేకలు వేస్తారు.’[d]
15 ఆయన తన శక్తితో భూమిని చేశాడు,
తన తెలివితో పంటభూమిని స్థిర
పర్చాడు,[e]
తన అవగాహనతో ఆకాశాన్ని
పరిచాడు.[f]
16 ఆయన తన స్వరాన్ని వినిపించినప్పుడు,
ఆకాశ జలాల్లో అలజడి రేగుతుంది,
ఆయన భూమి అంచుల నుండి
మేఘాలు* పైకిలేచేలా చేస్తాడు.
వర్షం కోసం మెరుపుల్ని# చేస్తాడు,
తన గోదాముల్లో నుండి గాలిని
రప్పిస్తాడు.[g]
17 ప్రతీ మనిషి బుద్ధి లేకుండా, జ్ఞానం
లేకుండా ప్రవర్తిస్తున్నాడు.
తాను చెక్కిన విగ్రహాన్ని బట్టి
ప్రతీ కంసాలి అవమానాలపాలు
అవుతాడు;[h]
ఎందుకంటే, అతను పోతపోసిన విగ్రహం
అబద్ధం,
వాటిలో ఊపిరే* లేదు.[i]
18 అవి వ్యర్థమైనవి,[j] ఎగతాళికి తగినవి.
వాటిని లెక్క అడిగే రోజు వచ్చినప్పుడు
అవి నశించిపోతాయి.
19 యాకోబు దేవుడు* వీటి
లాంటివాడు కాదు,
ఆయన సమస్తాన్ని చేసిన దేవుడు,
ఆయన తన స్వాస్థ్యంలో అత్యంత
విలువైన భాగం.[a]
ఆయన పేరు సైన్యాలకు అధిపతైన
యెహోవా.”[b]
20 “నువ్వు నాకు యుద్ధ ఆయుధానివి,
దుడ్డుకర్రవి,
నేను నీతో దేశాల్ని చితగ్గొడతాను.
నీతో రాజ్యాల్ని నాశనం చేస్తాను.
21 నేను నీతో గుర్రాన్ని, దాని రౌతును
చితగ్గొడతాను.
నీతో యుద్ధ రథాన్ని, దాన్ని నడిపేవాణ్ణి
చితగ్గొడతాను.
22 నేను నీతో పురుషుణ్ణి, స్త్రీని,
ముసలివాణ్ణి, పిల్లవాణ్ణి,
యువకుణ్ణి, యువతిని చితగ్గొడతాను.
23 నేను నీతో కాపరిని, అతని మందను
చితగ్గొడతాను.
నీతో రైతును, అతని పొలం దున్నే
పశువుల్ని చితగ్గొడతాను.
నీతో పాలకుల్ని, ఉప పాలకుల్ని
చితగ్గొడతాను.
24 బబులోను, కల్దీయ నివాసులు
సీయోనులో మీ కళ్లముందు చేసిన
చెడు అంతటిని బట్టి
నేను వాళ్లకు ప్రతీకారం చేస్తాను”[c] అని
యెహోవా ప్రకటిస్తున్నాడు.
25 “నాశన పర్వతమా, భూమంతటినీ
నాశనం చేసేదానా,[d]
నేను నీకు వ్యతిరేకంగా ఉన్నాను”[e] అని
యెహోవా ప్రకటిస్తున్నాడు,
“నేను నీకు వ్యతిరేకంగా నా చెయ్యి
చాపి, బండల మీద నుండి నిన్ను
కిందికి దొర్లిస్తాను,
నిన్ను కాలిపోయిన పర్వతంగా
చేస్తాను.”
26 “ప్రజలు నీ నుండి మూలరాయిని గానీ
పునాదిరాయిని గానీ తీసుకోరు,
ఎందుకంటే నువ్వు ఎప్పటికీ నిర్జనంగా
ఉంటావు”[f] అని యెహోవా
ప్రకటిస్తున్నాడు.

---

**51:16** *లేదా “ఆవిర్లు.” #లేదా “ప్రవాహ ద్వారాల్ని” అయ్యుంటుంది. **51:17** *పదకోశంలో “రూ-ఆహ్; న్యూమా” చూడండి. **51:19** *అక్ష., “వంతు.”

**51వ అధ్యా.**
a యెష 45:3 యిర్మీ 50:37
b ప్రక 17:1, 15
c హబ 2:9 ప్రక 18:11, 12 ప్రక 18:19
d యిర్మీ 50:15
e కీర్త 93:1 కీర్త 104:24
f కీర్త 136:5 సామె 3:19 యెష 40:22 యిర్మీ 10:12-16
g కీర్త 135:7
h యెష 44:11
i హబ 2:19
j యెష 41:29 యిర్మీ 14:22

**2వ వరుస**
a ద్వితీ 32:9
b యెష 47:4
c కీర్త 137:8
d యిర్మీ 25:9
e యిర్మీ 50:31
f యిర్మీ 50:13, 40 ప్రక 18:21

27 "దేశంలో ధ్వజం* ఎత్తండి.[a]
దేశాల మధ్య బూర# ఊదండి.
ఆమెకు వ్యతిరేకంగా దేశాల్ని
నియమించండి.△
ఆమె మీదికి అరారాతు,[b] మిన్నీ,
అష్కనజు[c] రాజ్యాల్ని పిలవండి.
ఆమె మీద ఒక సైనికాధికారిని
నియమించండి.
మిడతపిల్లల దండులా గుర్రాల్ని
రప్పించండి.
28 ఆమెకు వ్యతిరేకంగా దేశాల్ని,
మాదీయ రాజుల్ని,[d] దాని పాలకుల్ని,
ఉప పాలకులందర్నీ,
వాళ్లు పరిపాలించే దేశాలన్నిటినీ
నియమించండి.△
29 భూమి కంపిస్తుంది, వణికిపోతుంది,
ఎందుకంటే బబులోను దేశాన్ని
నివాసులు లేకుండా భయంకరంగా
మార్చాలని[e]
బబులోనుకు వ్యతిరేకంగా యెహోవా
చేసిన ఆలోచన నెరవేరుతుంది.
30 బబులోను యోధులు పోరాడడం
ఆపేశారు.
వాళ్లు తమ కోటల్లో కూర్చున్నారు.
వాళ్ల బలం క్షీణించింది.[f]
వాళ్లు స్త్రీలలా అయ్యారు.[g]
ఆమె ఇళ్లు తగలబెట్టబడ్డాయి.
ఆమె అడ్డగడియలు విరగ్గొట్టబడ్డాయి.[h]
31 తన నగరం అన్నివైపుల పట్టబడిందని
బబులోను రాజుకు చెప్పడానికి
వార్తాహరుడి వెంట వార్తాహరుడు,
సందేశకుడి వెంట సందేశకుడు పరుగెత్తు
కుంటూ వస్తున్నారు;[i]
32 రేవులు పట్టబడ్డాయని,[j]
జమ్ము* పడవలు అగ్నితో
కాల్చేయబడ్డాయని,
సైనికులు హడలిపోయారని చెప్పడానికి
వాళ్లు వస్తున్నారు."
33 ఎందుకంటే ఇశ్రాయేలు దేవుడూ సైన్యా
లకు అధిపతీ అయిన యెహోవా ఇలా
అంటున్నాడు:
"బబులోను కూతురు కళ్లం* లాంటిది.
ఆమెను తొక్కి చదును చేయాల్సిన
సమయం వచ్చింది.
అతి త్వరలోనే ఆమెకు కోతకాలం
వస్తుంది."
34 "బబులోను రాజు నెబుకద్నెజరు* నన్ను
మింగేశాడు;[a]
అతను నన్ను అయోమయంలో
పడేశాడు.
నన్ను ఖాళీ పాత్రగా చేశాడు.
పెద్ద పాములా నన్ను మింగేశాడు;[b]
నా ప్రశస్తమైన వాటితో తన కడుపు
నింపుకున్నాడు.
నన్ను అవతల పారేశాడు.
35 'నాకు, నా శరీరానికి చేసిన హాని
బబులోను మీదికి రావాలి!' అని
సీయోను నివాసి అంటున్నాడు.[c]
'నా రక్తం కల్దీయ నివాసుల
మీదికి రావాలి!' అని యెరూషలేము
అంటుంది."
36 కాబట్టి యెహోవా ఇలా అంటున్నాడు:
"ఇదిగో నేను నీ వ్యాజ్యాన్ని
వాదిస్తున్నాను,[d]
నీ తరఫున ప్రతీకారం చేస్తాను.[e]
ఆమె సముద్రాన్ని, బావుల్ని ఎండిపో
జేస్తాను.[f]
37 బబులోను రాళ్లకుప్పగా,[g]
నక్కలకు విశ్రాంతి స్థలంగా,[h]
ఎవ్వరూ నివసించని భయంకర స్థలంగా
తయారౌతుంది,
ప్రజలు దాన్ని చూసి ఈల వేస్తారు.[i]
38 వాళ్లంతా కొదమ సింహాల్లా
గర్జిస్తారు.

51:27 *లేదా "ధ్వజస్తంభం." #అక్ష., "కొమ్ము." 51:27, 28 △అక్ష., "ప్రతిష్ఠించండి." 51:32 *లేదా "పపైరస్."

51:33 *పదకోశం చూడండి. 51:34 *అక్ష., "నెబుకద్రెజరు."

**51వ అధ్యా.**
a యెష 13:2; యిర్మీ 51:12
b ఆది 8:4
c ఆది 10:2, 3; యిర్మీ 50:41
d యెష 13:17; దాని 5:30, 31
e యెష 13:13, 19; యిర్మీ 50:13; యిర్మీ 50:39, 40
f యెష 13:7
g యిర్మీ 50:37
h కీర్త 107:16; యెష 45:2
i యెష 47:11; యిర్మీ 50:24, 43
j యెష 44:27; యిర్మీ 50:38; ప్రక 16:12

**2వ వరుస**
a 2ది 36:17, 18; యిర్మీ 50:17
b యిర్మీ 51:44
c కీర్త 137:8; యిర్మీ 50:29
d యిర్మీ 50:34
e ద్వితీ 32:35
f యెష 44:27; యిర్మీ 50:38
g యిర్మీ 25:12; యిర్మీ 50:15
h యెష 13:19, 22; యిర్మీ 50:13, 39

సింహం పిల్లల్లా గుర్రుమంటారు.”
39 “వాళ్ల కోరికలు బలంగా ఉన్నప్పుడు,
నేను వాళ్లకు విందు సిద్ధం చేస్తాను,
వాళ్లకు మత్తెక్కేలా తాగించి వాళ్లు
ఉల్లసించేలా చేస్తాను,[a]
అప్పుడు వాళ్లు శాశ్వత నిద్రలోకి
జారుకుంటారు,
తిరిగి లేవరు”[b] అని యెహోవా
ప్రకటిస్తున్నాడు.
40 “గొర్రెపిల్లల్ని, పొట్టేళ్లను, మేకపోతుల్ని
వధకు తీసుకెళ్లినట్టు
నేను వాళ్లను తీసుకెళ్తాను.”
41 “షేషకు* ఎలా పట్టబడింది![c]
ప్రజలందరి పొగడ్తలు అందుకున్న
నగరం ఎలా పట్టబడింది![d]
దేశాల మధ్య బబులోను ఎలా భయంక
రంగా తయారైంది!
42 సముద్రం బబులోను మీదికి ఉప్పొంగింది.
విస్తారమైన అలలతో దాన్ని కప్పేసింది.
43 ఆమె నగరాలు భయంకరంగా, నీళ్లులేని
ప్రదేశంలా, ఎడారిలా తయా
రయ్యాయి.
అక్కడ ఎవ్వరూ నివసించరు, దాని
గుండా ఎవ్వరూ ప్రయాణించరు.[e]
44 నేను బబులోనులోని బేలు[f] మీదికి
నా దృష్టి మళ్లిస్తాను,
అతను మింగేసినదాన్ని అతని నోటిలో
నుండి బయటికి తీస్తాను.[g]
ఇక జనాలు ప్రవాహంలా అతని దగ్గరికి
వెళ్లవు,
బబులోను ప్రాకారం పడిపోతుంది.[h]
45 నా ప్రజలారా, దానిలో నుండి
బయటికి రండి![i]
యెహోవా కోపాగ్ని రగులుకుంటోంది,[j]
మీ ప్రాణాలు కాపాడుకోవడానికి
పారిపోండి![k]
46 దేశంలో వినబడబోయే వార్తను బట్టి
ధైర్యం కోల్పోకండి, భయపడకండి.

51:41 *బాబెలుకు (బబులోనుకు) రహస్య పేరు అని అనిపిస్తుంది.

**51వ అధ్యా.**
a దాని 5:1, 4
b యిర్మీ 25:17, 27
యిర్మీ 51:57
c యిర్మీ 25:17, 26
d యెష 13:19
యిర్మీ 49:25
దాని 4:30
e యెష 13:1, 20
యిర్మీ 50:39
f యెష 46:1
యిర్మీ 50:2
g 2ది 36:7
ఎజ్రా 1:7
యిర్మీ 51:34
దాని 1:1, 2
h యిర్మీ 51:58
i యెష 48:20
ప్రక 18:4
j యెష 13:13
k యిర్మీ 51:6
జెక 2:7

**2వ వరుస**
a యెష 13:15
దాని 5:30
b యెష 44:23
యెష 48:20
యెష 49:13
ప్రక 18:20
c యిర్మీ 50:3
యిర్మీ 50:41
d యిర్మీ 50:17
యిర్మీ 51:24
e యిర్మీ 50:8
ప్రక 18:4
f ఎజ్రా 1:3
కీర్త 137:5
g కీర్త 79:1
విలా 1:10
h యెష 13:15

ఒక సంవత్సరం ఒక వార్త వస్తుంది,
తర్వాతి సంవత్సరం ఇంకో వార్త వస్తుంది,
దేశంలో దౌర్జన్యం జరుగుతుంది, ఒక
పరిపాలకుని మీదికి ఇంకో పరిపాల
కుడు లేస్తాడు.
47 కాబట్టి ఇదిగో! బబులోను చెక్కుడు
విగ్రహాల మీదికి నా దృష్టిని మళ్లించే
రోజులు రాబోతున్నాయి.
ఆమె దేశమంతా అవమానాలపాలు
అవుతుంది,
దాని ప్రజలు హతులై దానిమధ్య
పడివుంటారు.[a]
48 భూమ్యాకాశాలు, వాటిలో ఉన్నవన్నీ
బబులోను కూలిపోవడాన్ని బట్టి
సంతోషంతో కేకలు వేస్తాయి,[b]
ఎందుకంటే నాశనం చేసేవాళ్లు ఉత్తర
దిక్కు నుండి ఆమె దగ్గరికి వస్తారు”[c]
అని యెహోవా ప్రకటిస్తున్నాడు.
49 “బబులోను వల్ల ఇశ్రాయేలు ప్రజలు
హతులై పడివున్నారు,[d]
అంతేకాదు, భూమ్మీది ప్రజలందరూ
బబులోనులో హతులై పడివున్నారు.
50 ఖడ్గాన్ని తప్పించుకున్న వాళ్లారా,
నిలబడకండి, పారిపోండి![e]
దూరం నుండి యెహోవాను జ్ఞాపకం
చేసుకోండి,
మీ హృదయాల్లో యెరూషలేమును
తలచుకోండి.”[f]
51 “మేము నిందల్ని విన్నాం, అందుకే
సిగ్గుపడుతున్నాం.
అవమానం మా ముఖాల్ని కప్పేసింది.
ఎందుకంటే, పరదేశులు* యెహోవా
మందిర పవిత్ర స్థలాల మీదికి
వచ్చారు.”[g]
52 “కాబట్టి ఇదిగో! నేను ఆమె చెక్కుడు
విగ్రహాల మీదికి దృష్టి మళ్లించే
రోజులు రాబోతున్నాయి” అని
యెహోవా ప్రకటిస్తున్నాడు.
“ఆమె దేశమంతటా గాయపడినవాళ్లు
మూల్గుతారు.”[h]

51:51 *లేదా “అపరిచితులు.”

53 “బబులోను ఆకాశానికి ఎక్కిపోయినా,[a]
తన ఎత్తైన కోటల్ని పటిష్ఠం చేసుకున్నా,
నేను ఆమెను నాశనం చేసేవాళ్లను
పంపిస్తాను”[b] అని యెహోవా
ప్రకటిస్తున్నాడు.
54 “ఇదిగో! బబులోను నుండి ఆర్తనాదాలు,[c]
కల్దీయుల దేశం నుండి గొప్ప నాశన
ధ్వని వినిపిస్తున్నాయి.[d]
55 ఎందుకంటే యెహోవా బబులోనును
నాశనం చేస్తున్నాడు,
ఆయన ఆమె గొప్ప స్వరాన్ని
అణచివేస్తాడు,
ఆమె శత్రువులు చేసే శబ్దం సముద్ర
తరంగాల ఘోషలా ఉంటుంది.
వాళ్ల స్వరం వినిపిస్తుంది.
56 ఎందుకంటే నాశనం చేసేవాడు
బబులోను మీదికి వస్తాడు;[e]
ఆమె యోధులు పట్టబడతారు,[f]
వాళ్ల బాణాలు విరగ్గొట్టబడతాయి,
ఎందుకంటే యెహోవా ప్రతీకారం చేసే
దేవుడు.[g]
ఆయన తప్పకుండా తిరిగి
చెల్లిస్తాడు.[h]
57 నేను ఆమె అధిపతులకు, జ్ఞానులకు,
ఆమె పాలకులకు, ఉప పాలకులకు,
యోధులకు మత్తెక్కేదాకా తాగిస్తాను,[i]
వాళ్లు శాశ్వత నిద్రలోకి జారుకుంటారు,
మళ్లీ లేవరు”[j] అని సైన్యాలకు అధిపతైన
యెహోవా అనే పేరున్న రాజు
ప్రకటిస్తున్నాడు.
58 సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా
అంటున్నాడు:
“బబులోను ప్రాకారం వెడల్పుగానే
ఉన్నా అది పూర్తిగా నేలమట్టం
అవుతుంది,[k]
దాని ద్వారాలు ఎత్తైనవే అయినా అవి
కాల్చేయబడతాయి.
దేశదేశాల ప్రజలు వ్యర్థంగా
కష్టపడతారు;
దేశాల ప్రయాస అంతా మంటలపాలు
అవుతుంది.”[l]

59 ఇది యిర్మీయా ప్రవక్త మహసేయా మన
వడూ నేరీయా[a] కుమారుడూ అయిన శెరా
యాకు ఆజ్ఞాపించిన సందేశం. యూదా
రాజైన సిద్కియా పరిపాలన నాలుగో సంవత్స
రంలో అతను సిద్కియాతోపాటు బబులోనుకు
వెళ్లినప్పుడు అలా ఆజ్ఞాపించాడు; ఈ శెరాయా
రాజుకు సంబంధించిన వాటిమీద అధికారిగా
ఉండేవాడు. 60 బబులోను మీదికి రాబోయే
విపత్తు అంతటి గురించి, బబులోనుకు వ్యతిరే
కంగా రాయబడిన ఈ మాటలన్నిటినీ యిర్మీయా
ఒక పుస్తకంలో రాశాడు. 61 అంతేకాదు,
యిర్మీయా శెరాయాకు ఇలా చెప్పాడు: “నువ్వు
బబులోనుకు వెళ్లి ఆ నగరాన్ని చూసిన
ప్పుడు, ఈ మాటలన్నిటినీ బిగ్గరగా చదవాలి.
62 తర్వాత ఇలా అనాలి, ‘యెహోవా, ఈ స్థలం
నాశనమౌతుందని, మనుషులు గానీ జంతువులు
గానీ నివసించని నిర్జన ప్రదేశంగా తయారై
ఎప్పటికీ అలాగే ఉంటుందని నువ్వు చెప్పావు.’[b]
63 నువ్వు ఈ పుస్తకాన్ని చదవడం పూర్తైన
తర్వాత, దానికి ఒక రాయి కట్టి యూఫ్రటీసు నది
మధ్యలోకి విసిరేయి. 64 తర్వాత ఇలా అను:
‘నేను బబులోను మీదికి తీసుకొచ్చే విపత్తును
బట్టి అది ఇలాగే మునిగిపోతుంది, ఇంకెప్పుడూ
లేవదు;[c] దాని నివాసులు అలసిపోతారు.’ ”[d]

ఇక్కడి వరకు యిర్మీయా మాటలు.

**52** సిద్కియా[e] రాజైనప్పుడు అతని
వయసు 21 ఏళ్లు, అతను యెరూష
లేములో 11 సంవత్సరాలు పరిపాలించాడు.
అతని తల్లి పేరు హమూటలు,[f] ఆమె లిబ్నాకు
చెందిన యిర్మీయా కూతురు. 2 అతను
యెహోయాకీములాగే యెహోవా దృష్టిలో చెడ్డ
పనులు చేస్తూ వచ్చాడు.[g] 3 యెహోవా కోపం
వల్లే యెరూషలేములో, యూదాలో ఇవన్నీ జరి
గాయి. చివరికి ఆయన వాటిని తన ఎదుట
నుండి వెళ్లగొట్టాడు.[h] సిద్కియా బబులోను
రాజుకు ఎదురుతిరిగాడు.[i] 4 సిద్కియా పరి
పాలనలోని తొమ్మిదో సంవత్సరం పదో నెల
పదో రోజున, బబులోను రాజు నెబుకద్నెజరు*
తన సైన్యమంతటితో యెరూషలేము మీదికి
వచ్చాడు. వాళ్లు దానికి ఎదురుగా మకాం వేసి,

52:4 * అక్ష., “నెబుకద్రెజరు.”

**51వ అధ్యా.**
a యెష 14:13 దాని 4:30
b యిర్మీ 50:10
c యెష 13:6
d యిర్మీ 50:22, 23
e యెష 21:2
f యిర్మీ 50:36
g ద్వితీ 32:35 కీర్త 94:1 యెష 34:8 యిర్మీ 50:29 ప్రక 18:5
h కీర్త 137:8
i యిర్మీ 25:27
j యిర్మీ 51:39
k యిర్మీ 50:15 యిర్మీ 51:44
l హబ 2:13

**2వ వరుస**
a యిర్మీ 32:12 యిర్మీ 36:4 యిర్మీ 45:1
b యెష 13:1, 20 యెష 14:23 యిర్మీ 50:3, 39 యిర్మీ 51:29, 37
c ప్రక 18:21
d యిర్మీ 51:58

**52వ అధ్యా.**
e 2రా 24:17-20 2ది 36:11, 12
f 2రా 23:31
g 2రా 24:1 2ది 36:5
h లేవీ 26:33 ద్వితీ 31:16, 17
i 2ది 36:11, 13 యెహె 17:15

దాని చుట్టూ ముట్టడిదిబ్బ కట్టారు.[a] **5** రాజైన
సిద్కియా పరిపాలనలోని 11వ సంవత్సరం
వరకు నగరం ముట్టడి కింద ఉంది.
**6** నాలుగో నెల తొమ్మిదో రోజున[b] నగ
రంలో కరువు తీవ్రమైంది. దేశ ప్రజలకు
ఆహారం లేకుండా పోయింది.[c] **7** చివరికి
నగర ప్రాకారం పడగొట్టబడింది; కల్దీయులు నగ
రాన్ని చుట్టుముడుతుండగా, రాత్రిపూట సైని
కులందరూ రాజు తోట దగ్గర రెండు గోడల
మధ్య ఉన్న ద్వారం గుండా పారిపోయారు;
వాళ్లు అరాబా మార్గంలో ముందుకు సాగారు.[d]
**8** కానీ కల్దీయుల సైన్యం సిద్కియా రాజును
తరిమి యెరికో ఎడారి మైదానాల్లో అతన్ని పట్టు
కుంది,[e] దాంతో అతని సైన్యాలన్నీ అతని దగ్గర
నుండి చెదిరిపోయాయి. **9** వాళ్లు సిద్కియా
రాజును పట్టుకుని హమాతు దేశంలో రిబ్లా దగ్గ
రున్న బబులోను రాజు దగ్గరికి తీసుకొచ్చారు.
బబులోను రాజు అతనికి శిక్ష విధించాడు.
**10** బబులోను రాజు అక్కడే రిబ్లా దగ్గర
సిద్కియా కళ్లముందు అతని కుమారుల్ని చంపిం
చాడు; అలాగే యూదా అధిపతులందర్నీ చంపిం
చాడు. **11** తర్వాత బబులోను రాజు సిద్కి
యాను గుడ్డివాణ్ణి చేసి,[f] అతన్ని రాగి సంకెళ్లతో
బంధించి బబులోనుకు తీసుకొచ్చాడు; సిద్కియా
చనిపోయే రోజు వరకు అతన్ని చెరసాలలోనే
ఉంచాడు.

**12** ఐదో నెల పదో రోజున, అంటే బబు
లోను రాజైన నెబుకద్నెజరు* పరిపాలన 19వ
సంవత్సరంలో, రాజ సంరక్షకుల అధిపతీ బబు
లోను రాజు సేవకుడూ అయిన నెబూజరదాను
యెరూషలేములోకి వచ్చాడు.[g] **13** అతను
యెహోవా మందిరాన్ని, రాజభవనాన్ని, యెరూ
షలేములోని ఇళ్లన్నిటినీ తగలబెట్టాడు;[h] అంతే
కాదు అతను పెద్దపెద్ద ఇళ్లన్నిటినీ తగలబెట్టాడు.
**14** రాజ సంరక్షకుల అధిపతితో ఉన్న కల్దీ
యుల సైన్యమంతా యెరూషలేము చుట్టూ ఉన్న
ప్రాకారాల్ని పడగొట్టింది.[i]

**15** రాజ సంరక్షకుల అధిపతైన నెబూజ
రదాను కొంతమంది పేదవాళ్లను, ఆ నగరంలో
మిగిలిన ప్రజల్ని బందీలుగా తీసుకెళ్లాడు.
అలాగే అతను బబులోను రాజు దగ్గరికి చేరిన
వాళ్లను, నైపుణ్యంగల మిగతా చేతిపనివాళ్లను
కూడా తీసుకెళ్లాడు.[a] **16** అయితే రాజ సంర
క్షకుల అధిపతైన నెబూజరదాను కొంతమంది
నిరుపేదల్ని దేశంలో ఉండనిచ్చి, వాళ్లను ద్రాక్ష
తోటల్లో పనికి పెట్టాడు, వాళ్లతో వెట్టిచాకిరి
చేయించాడు.[b]

**17** కల్దీయులు యెహోవా మందిరంలో ఉన్న
రాగి స్తంభాల్ని, యెహోవా మందిరంలో ఉన్న
బండ్లను,[c] రాగి సముద్రాన్ని[d] ముక్కలుముక్కలు
చేసి[e] ఆ రాగినంతా బబులోనుకు తీసు
కెళ్లారు.[f] **18** అంతేకాదు, ఆలయ సేవ కోసం
ఉపయోగించే బాల్చీల్ని, పారల్ని, ఒత్తులు కత్తి
రించే కత్తెరల్ని, పాత్రల్ని,[g] గిన్నెల్ని,[h] రాగి
పాత్రలన్నిటినీ తీసుకెళ్లారు. **19** రాజ సంర
క్షకుల అధిపతి మేలిమి బంగారంతో, వెండితో
చేయబడిన పళ్లేల్ని,[i] నిప్పు పాత్రల్ని, పాత్రల్ని,
బాల్చీల్ని, దీపస్తంభాల్ని,[j] గిన్నెల్ని, అర్పణల
కోసం ఉపయోగించే పాత్రల్ని తీసుకెళ్లాడు.[k]
**20** యెహోవా మందిరం కోసం సొలొమోను
రాజు చేయించిన రెండు స్తంభాలు, సముద్రం,
సముద్రం కింద ఉన్న 12 రాగి ఎద్దులు,[l] బండ్ల
విషయానికొస్తే, వాటన్నిటి రాగి బరువు ఎంతో
తూచడం సాధ్యం కాదు.

**21** స్తంభాల విషయానికొస్తే, ఒక్కో స్తంభం
ఎత్తు 18 మూరలు.* దాని చుట్టుకొలత 12
మూరలు;[m] దాని మందం బెత్తెడు;# అది లోపల
ఖాళీగా ఉండేది. **22** దాని మీద ఉండే స్తంభ
శీర్షం రాగిది; శీర్షం ఎత్తు ఐదు మూరలు.[n] శీర్షం
చుట్టూ ఉన్న అల్లిక, దానిమ్మ పండ్లు రాగితో చేసి
నవి. రెండో స్తంభం, దాని దానిమ్మ పండ్లు అచ్చం
మొదటిదానిలాగే ఉండేవి. **23** దాని పక్కలకు
96 దానిమ్మ పండ్లు ఉండేవి; మొత్తం, అల్లిక
చుట్టూ 100 దానిమ్మ పండ్లు ఉండేవి.[o]

**24** రాజ సంరక్షకుల అధిపతి ముఖ్య యాజ
కుడైన శెరాయాను,[p] రెండో యాజకుడైన

**52వ అధ్యా.**
a ద్వితీ 28:52; 2రా 25:1, 2; యెష 29:3; యిర్మీ 39:1; యెహె 4:1, 2; యెహె 21:21, 22
b యిర్మీ 39:2
c ద్వితీ 28:53-57; 2రా 25:3-7; యెహె 4:16
d యిర్మీ 39:4-7
e యిర్మీ 24:8; యిర్మీ 34:21; యిర్మీ 37:17; యిర్మీ 38:18
f యెహె 12:13
g 2రా 25:8-10
h 1రా 9:8; 2ది 36:17, 19; కీర్త 79:1; యిర్మీ 26:18; విలా 2:7; యెహె 24:21
i యిర్మీ 39:8

**2వ వరుస**
a 2రా 25:11, 12; యిర్మీ 39:9, 10
b 2రా 25:22
c 1రా 7:27
d 1రా 7:23; 2ది 4:11-15
e 1రా 7:15, 21
f 2రా 25:13-16; యిర్మీ 27:19, 22
g 1రా 7:45
h 2ది 4:19, 22
i 1రా 7:50
j 1రా 7:48, 49
k 2ది 24:14; 2ది 36:18
l 1రా 7:23, 25
m 1రా 7:15-20
n 2ది 3:15
o 2ది 3:16; 2ది 4:13
p 1ది 6:14; ఎజ్రా 7:1

**52:12** *అక్ష., "నెబుకద్రెజరు."

**52:21** *అప్పట్లో ఒక మూర 44.5 సెంటీమీటర్లతో (17.5 అంగుళాలతో) సమానం. అనుబంధం B14 చూడండి. #దాదాపు 7.4 సెంటీమీటర్లు (2.9 అంగుళాలు). అక్ష., "4 వేలి వెడల్పులు." అనుబంధం B14 చూడండి.

జెఫన్యాను,[a] ముగ్గురు ద్వారపాలకుల్ని కూడా
తీసుకెళ్లాడు.[b] **25** అతను సైనికుల మీద అధి
కారిగా ఉన్న ఆస్థాన అధికారిని, నగరంలో
ఉన్న ఏడుగురు రాజు సలహాదారుల్నీ, ప్రజల్ని
సైన్యంలో చేర్చే సైన్యాధిపతి కార్యదర్శినీ, నగ
రంలో కనిపించిన 60 మంది సామాన్య ప్రజల్నీ
తీసుకెళ్లాడు. **26** రాజ సంరక్షకుల అధిపతైన
నెబూజరదాను వాళ్లను రిబ్లాలో ఉన్న బబులోను
రాజు దగ్గరికి తీసుకొచ్చాడు. **27** బబులోను
రాజు, హమాతు దేశంలో ఉన్న రిబ్లాలో వాళ్లను
చంపించాడు.[c] అలా యూదావాళ్లు తమ దేశంలో
నుండి చెరలోకి వెళ్లారు.[d]

**28** నెబుకద్నెజరు* బందీలుగా తీసుకెళ్లిన
ప్రజలు వీళ్లు: అతని పరిపాలన ఏడో సంవత్స
రంలో 3,023 మంది యూదులు తీసుకెళ్ల
బడ్డారు.[e]

**29** నెబుకద్నెజరు* పరిపాలన 18వ సంవ
త్సరంలో,[f] యెరూషలేము నుండి 832 మంది
తీసుకెళ్లబడ్డారు.

**30** నెబుకద్నెజరు* పరిపాలన 23వ సంవ
త్సరంలో, రాజ సంరక్షకుల అధిపతైన నెబూజర
దాను 745 మంది యూదుల్ని బందీలుగా తీసు
కెళ్లాడు.[a]

మొత్తం 4,600 మంది బందీలుగా తీసుకెళ్ల
బడ్డారు.

**31** యూదా రాజైన యెహోయాకీను[b]
బందీగా వెళ్లిన 37వ సంవత్సరం, 12వ నెల,
25వ రోజున, అంటే బబులోను రాజు ఎవీల్మెరో
దకు తాను రాజైన సంవత్సరంలో, యూదా రాజైన
యెహోయాకీనును విడుదల చేసి చెరసాల
నుండి బయటికి తీసుకొచ్చాడు.[c] **32** అతను
యెహోయాకీనుతో దయగా మాట్లాడి, బబులో
నులో తన దగ్గరున్న ఇతర రాజుల సింహాస
నాల కన్నా అతనికి ఉన్నతమైన సింహాసనాన్ని
ఇచ్చాడు. **33** కాబట్టి యెహోయాకీను తన
ఖైదీ వస్త్రాల్ని తీసేసి, తాను బ్రతికున్నంత కాలం
రాజు బల్ల దగ్గర భోజనం చేస్తూ వచ్చాడు.
**34** యెహోయాకీను చనిపోయే రోజు వరకు,
అతను బ్రతికున్నంత కాలం ప్రతీరోజు బబు
లోను రాజు అతనికి ఆహారం ఇస్తూ వచ్చాడు.

52:28-30 *అక్ష., "నెబుకద్రెజరు."

**52వ అధ్యా.**
a యిర్మీ 21:1, 2; యిర్మీ 29:25
b 2రా 25:18-21
c 2రా 25:6; యిర్మీ 52:10
d లేవీ 18:25; లేవీ 26:33; ద్వితీ 28:36; యెష 24:3; యిర్మీ 25:9
e 2రా 24:12, 14
f యిర్మీ 32:1

**2వ వరుస**
a యిర్మీ 6:9
b 2రా 24:8; యిర్మీ 24:1; యిర్మీ 37:1; మత్త 1:11
c 2రా 25:27-30

# విలాపవాక్యాలు

## విషయసూచిక

1 యెరూషలేము విధవరాలితో పోల్చబడింది
- ఆమె ఒంటరిగా ఉంది, వదిలేయబడింది (1)
- సీయోను ఘోరమైన పాపాలు (8, 9)
- దేవుడు సీయోనును తిరస్కరించడం (12-15)
- సీయోనును ఓదార్చేవాళ్లు ఎవ్వరూ లేరు (17)

2 యెరూషలేము మీద యెహోవా కోపం
- ఏమాత్రం కనికరం చూపించలేదు (2)
- యెహోవా ఆమెకు శత్రువులా ఉన్నాడు (5)
- సీయోను గురించి కన్నీళ్లు (11-13)
- ఒకప్పటి అందమైన నగరాన్ని దారిన వెళ్లే వాళ్లు ఎగతాళి చేయడం (15)
- సీయోను పతనాన్ని చూసి శత్రువులు సంతోషించడం (17)

3 యిర్మీయా తన భావాల్ని, ఆశను వ్యక్తం చేయడం
- "నీ కోసం ఓపిగ్గా ఎదురుచూస్తాను" (21)
- దేవుడు ప్రతీ ఉదయం సరికొత్తగా కరుణ చూపిస్తాడు (22, 23)
- తన మీద ఆశపెట్టుకునే వాళ్లకు దేవుడు మంచి చేస్తాడు (25)
- యౌవనంలో కాడి మోయడం మంచిది (27)
- దేవుడు మేఘాన్ని అడ్డుపెట్టడం (43, 44)

4 యెరూషలేము ముట్టడి వల్ల ఘోరమైన ఫలితాలు

ఆహార కొరత (4, 5, 9)
స్త్రీలు తమ పిల్లల్ని ఉడకబెట్టుకోవడం (10)
యెహోవా తన కోపాన్ని కుమ్మరించడం (11)

5 పునరుద్ధరించమని ప్రజల ప్రార్థన
“మా మీదికి వచ్చిన కష్టాన్ని గుర్తుచేసుకో” (1)
“అయ్యో, మాకు శ్రమ! మేము పాపం చేశాం!” (16)
“యెహోవా, మమ్మల్ని మళ్లీ నీ దగ్గరికి తెచ్చుకో” (21)
“మళ్లీ మాకు పాత రోజుల్ని తీసుకురా” (21)

א [ఆలెఫ్]*

1 అయ్యో, ఒకప్పుడు ప్రజలతో నిండివున్న
నగరం[a] ఇప్పుడు ఒంటరిగా
కూర్చుందే!
దేశాల మధ్య ప్రసిద్ధికెక్కిన#[b] ఆమె
ఇప్పుడు విధవరాలు అయ్యిందే!
ఆయా సంస్థానాల మధ్య రాకుమారిగా
ఉన్న ఆమె ఇప్పుడు వెట్టిచాకిరి
చేస్తోందే![c]

ב [బేత్]

2 రాత్రిపూట ఆమె వెక్కివెక్కి ఏడుస్తోంది,
ఆమె చెంపల మీద కన్నీళ్లు
కారుతున్నాయి.
ఆమె ప్రియులందర్లో ఆమెను ఓదార్చే
వాళ్లు ఒక్కరూ లేరు.[d]
ఆమె సహవాసులంతా ఆమెకు ద్రోహం
చేశారు; వాళ్లు ఆమెకు విరోధు
లయ్యారు.

ג [గీమెల్]

3 యూదా చెరలోకి వెళ్లింది;[e] కష్టాల్లోకి,
కఠిన బానిసత్వంలోకి వెళ్లింది.[f]
ఆమె దేశాల మధ్య నివసించాలి;[g]
ఆమెకు విశ్రాంతి లేదు.
ఆమెను హింసించేవాళ్లు కష్టకాలంలో
ఆమెను తరిమి పట్టుకున్నారు.

ד [దాలెత్]

4 పండుగకు ఎవ్వరూ రాకపోవడం
వల్ల సీయోనుకు వెళ్లే దారులు
విలపిస్తున్నాయి.[h]
ఆమె ద్వారాలన్నీ పాడైపోయాయి;[a]
ఆమె యాజకులు నిట్టూరుస్తున్నారు.
ఆమె కన్యలు* రోదిస్తున్నారు,
ఆమె తీవ్రంగా వేదన పడుతోంది.

ה [హే]

5 ఆమె విరోధులు ఇప్పుడు ఆమెకు
యజమానులు అయ్యారు;
ఆమె శత్రువులు నిశ్చింతగా ఉన్నారు.[b]
ఆమె చేసిన ఎన్నో అపరాధాల్ని
బట్టి యెహోవా ఆమెకు దుఃఖం
కలిగించాడు.[c]
శత్రువు ఆమె పిల్లల్ని చెరలోకి
తీసుకెళ్లాడు.[d]

ו [వావ్]

6 సీయోను కూతురి వైభవమంతా
పోయింది.[e]
ఆమె అధిపతులు పచ్చిక దొరకని
దుప్పిలా ఉన్నారు,
వెంటాడేవాడి ముందు వాళ్లు నీరసంగా
పారిపోతున్నారు.

ז [జాయిన్]

7 ఇల్లు లేకుండా కష్టాలు
పడుతున్న రోజుల్లో
యెరూషలేము ఒకప్పుడు తనకున్న
అమూల్యమైన వాటన్నిటినీ[f] గుర్తు
చేసుకుంటోంది.
ఆమె ప్రజలు శత్రువు చేతికి
చిక్కినప్పుడు, ఆమెకు సహాయం
చేసేవాళ్లెవ్వరూ లేనప్పుడు[g]

1:1 *1-4 అధ్యాయాలు హీబ్రూ అక్షరక్రమంలో ఉన్న శోకగీతాలు. #లేదా “అధిక జనాభాగల.”

1:4 *లేదా “యువతులు.”

1వ అధ్యా.
a కీర్త 122:3, 4
b 1రా 4:20
c ద్వితీ 28:15, 48; 2రా 25:11, 12
d యిర్మీ 4:30; యెహె 16:37
e లేవీ 26:33; 2రా 24:14, 15; 2రా 25:21; యిర్మీ 39:9; యిర్మీ 52:27
f యిర్మీ 17:4
g ద్వితీ 28:64
h ఆమో 8:10

2వ వరుస
a యెష 3:26
b జెక 1:15
c 2దిన 36:15, 16; నెహె 9:33; దాని 9:7, 16
d యిర్మీ 39:9; యిర్మీ 52:30
e యెహె 24:21
f 1రా 10:27
g యిర్మీ 52:4

శత్రువులు ఆమెను చూసి ఆమె
పతనాన్ని బట్టి నవ్వారు.[a]

ח [హేత్]

8 యెరూషలేము ఘోరంగా పాపం
చేసింది.[b]
అందుకే ఆమె హీన స్థితికి చేరుకుంది.
ఒకప్పుడు ఆమెను గౌరవించిన వాళ్లంతా
ఇప్పుడు నీచంగా చూస్తున్నారు;
ఎందుకంటే వాళ్లు ఆమె మానం
చూశారు.[c]
ఆమె మూలుగుతూ[d] సిగ్గుతో ముఖం
పక్కకు తిప్పుకుంటోంది.

ט [తేత్]

9 ఆమె అపవిత్రత ఆమె బట్టలకు
అంటుకుంది.
ఆమె తన భవిష్యత్తు గురించి ఏమాత్రం
ఆలోచించలేదు.[e]
ఆమె పతనం ఆశ్చర్యం కలిగించేలా ఉంది;
ఆమెను ఓదార్చేవాళ్లు ఎవ్వరూ లేరు.
యెహోవా, నా కష్టాన్ని చూడు; శత్రువు
తనను తాను హెచ్చించుకున్నాడు.[f]

י [యోద్]

10 శత్రువు ఆమె సంపదలన్నిటి మీద చెయ్యి
వేశాడు.[g]
నీ సమాజంలోకి ప్రవేశించకూడదని
నువ్వు ఆజ్ఞాపించిన దేశాలు
తన పవిత్రమైన స్థలంలో అడుగుపెట్టడం
ఆమె చూసింది.[h]

כ [కఫ్]

11 ఆమె ప్రజలంతా నిట్టూరుస్తున్నారు;
వాళ్లు ఆహారం కోసం చూస్తున్నారు.[i]
కేవలం బ్రతికుండడం కోసం ఆహారం
కొనుక్కోవడానికి తమ విలువైనవాటిని
ఇచ్చేశారు.
యెహోవా, ఇదిగో చూడు, నేను
పనికిరాని స్త్రీని* అయ్యాను.

ל [లామెద్]

12 దారిన పోతున్న మీకందరికీ ఇదేమీ
పట్టదా?
ఇదిగో చూడండి!
నాకు కలిగిన బాధలాంటి బాధ ఏదైనా
ఉందా?
తన కోపాగ్ని కుమ్మరించిన రోజున,
యెహోవా నాకు కలిగించిన
బాధలాంటి బాధ ఏదైనా ఉందా?[a]

מ [మేమ్]

13 ఆయన పైనుండి నా ఎముకల్లోకి అగ్నిని
పంపించాడు,[b] వాటిలో ప్రతీదాన్ని
లోబర్చుకుంటున్నాడు.
ఆయన నా పాదాల కోసం ఒక వల
పరిచాడు; నేను బలవంతంగా వెనక్కి
వెళ్లిపోయేలా చేశాడు.
ఆయన నన్ను వదిలేయబడిన స్త్రీలా
చేశాడు.
నేను రోజంతా జబ్బుతో బాధ
పడుతున్నాను.

נ [నూన్]

14 నా అపరాధాలు కాడిలా కట్టబడ్డాయి,
ఆయన తన చేతితో వాటిని గట్టిగా
కట్టాడు.
ఆయన వాటిని నా మెడ మీద పెట్టాడు,
నా బలం క్షీణించింది.
నేను ఎదిరించలేనివాళ్ల చేతికి యెహోవా
నన్ను అప్పగించాడు.[c]

ס [సామెఖ్]

15 నాలోని బలాఢ్యులందర్నీ యెహోవా
పక్కకు విసిరేశాడు.[d]
నా యువకుల్ని నలగ్గొట్టడానికి
నా మీదికి ఒక సమూహాన్ని
రప్పించాడు.[e]
యూదా కన్యను యెహోవా ద్రాక్షతొట్టిలో
వేసి తొక్కాడు.[f]

ע [అయిన్]

16 వీటన్నిటి వల్ల నేను ఏడుస్తున్నాను;[g]
నా కళ్లలో నుండి కన్నీళ్లు వరదలా
పారుతున్నాయి.
నాకు ఓదార్పును, సేదదీర్పును
ఇవ్వగలిగేవాళ్లు దూరంగా ఉన్నారు.
శత్రువు పైచేయి సాధించడంతో
నా పిల్లలు దిక్కులేనివాళ్లు అయ్యారు.

1వ అధ్యా.
a కీర్త 137:7 విలా 2:16
b యెష 1:4 యెష 59:2 యెహె 22:4
c యిర్మీ 13:22 యెహె 23:29
d యిర్మీ 4:31
e యిర్మీ 8:7
f యిర్మీ 50:29
g యిర్మీ 52:17, 19 దాని 1:1, 2
h 2ది 36:17, 18 కీర్త 74:7 యిర్మీ 52:13
i యిర్మీ 38:9 యిర్మీ 52:6 విలా 2:12 విలా 4:4

2వ వరుస
a యిర్మీ 21:7
b కీర్త 102:3
c లేవీ 26:37 యెహె 11:9
d 2రా 24:14, 15
e 2ది 36:17
f ప్రక 14:19 ప్రక 19:15
g యిర్మీ 31:15

1:11 *ఇక్కడ యెరూషలేమును ఒక స్త్రీలా వర్ణించారు.

פ [పే]

17 సీయోను చేతులు చాపింది;[a] ఆమెను
ఓదార్చేవాళ్లు ఎవ్వరూ లేరు.
యాకోబు చుట్టూ ఉన్నవాళ్లంతా అతని
శత్రువుల్లా ప్రవర్తించాలని యెహోవా
ఆదేశించాడు.[b]
యెరూషలేము వాళ్లకు అసహ్యమైనదిగా
తయారైంది.[c]

צ [సాదె]

18 నన్ను శిక్షించినా యెహోవా
నీతిమంతుడే,[d] ఎందుకంటే నేనే
ఆయన ఆజ్ఞలకు* ఎదురుతిరిగాను.[e]
దేశదేశాల ప్రజలారా, మీరంతా వినండి,
నా బాధను చూడండి.
నా కన్యలు,# యువకులు చెరలోకి
వెళ్లారు.[f]

ק [ఖోఫ్]

19 నేను నా ప్రియుల్ని పిలిచాను, కానీ
వాళ్లు నన్ను మోసం చేశారు.[g]
బ్రతికుండడానికి ఆహారం కోసం
వెతుకుతూ వెతుకుతూ
నా యాజకులు, పెద్దలు నగరంలో
నశించిపోయారు.[h]

ר [రేష్]

20 యెహోవా, చూడు, నేను పెద్ద కష్టంలో
ఉన్నాను.
నా అంతరంగం* అల్లకల్లోలంగా ఉంది.
నా హృదయం వేదన పడుతోంది, నేను
ఘోరంగా తిరుగుబాటు చేశాను.[i]
బయట ఖడ్గం చంపుతోంది;[j] ఇంట్లో
కూడా మరణం ఉంది.

ש [షీన్]

21 ప్రజలు నా నిట్టూర్పులు విన్నారు; నన్ను
ఓదార్చేవాళ్లు ఎవ్వరూ లేరు.
శత్రువులంతా నా విపత్తు గురించి
విన్నారు.
నువ్వే దాన్ని రప్పించావని వాళ్లు
సంతోషిస్తున్నారు.[k]
అయితే నువ్వు ప్రకటించిన రోజును
తీసుకొస్తావు,[a] అప్పుడు వాళ్లు కూడా
నాలా అవుతారు.[b]

ת [తౌ]

22 వాళ్ల చెడుతనమంతా నీ ముందు
వెల్లడవ్వాలి,
నా అపరాధాలన్నిటిని బట్టి నువ్వు నాతో
కఠినంగా వ్యవహరించినట్టే వాళ్లతో
కూడా కఠినంగా వ్యవహరించాలి.[c]
నేను ఎంతగానో నిట్టూరుస్తున్నాను,
నా హృదయం బలహీనపడింది.

א [ఆలెఫ్]

2 యెహోవా తన కోపం అనే మేఘంతో
సీయోను కూతురిని కప్పేశాడు!
ఆయన ఇశ్రాయేలు సౌందర్యాన్ని
ఆకాశం నుండి భూమ్మీదికి పడేశాడు.[d]
ఆయన తన ఉగ్రత రోజున తన
పాదపీఠాన్ని[e] గుర్తుచేసుకోలేదు.

ב [బేత్]

2 యెహోవా ఏమాత్రం కనికరం
లేకుండా యాకోబు నివాసాలన్నిటినీ
మింగేశాడు.
తన కోపాన్ని బట్టి యూదా
కూతురి ప్రాకారాలుగల స్థలాలన్నిటినీ
పడగొట్టాడు.[f]
రాజ్యాన్ని, ఆమె అధిపతుల్ని నేలకూల్చి,
అపవిత్రం చేశాడు.[g]

ג [గీమెల్]

3 ఆయన కోపావేశంలో ఇశ్రాయేలు ప్రతీ
కొమ్మును* నరికేశాడు.
శత్రువు సమీపించినప్పుడు ఆయన తన
కుడిచేతిని వెనక్కి తీసుకున్నాడు,[h]
చుట్టూ ఉన్న ప్రతీదాన్ని దహించేసే
అగ్నిలా ఆయన కోపం యాకోబులో
మండుతూ వచ్చింది.[i]

ד [దాలెత్]

4 శత్రువులా ఆయన తన విల్లును
వంచాడు;* విరోధిలా దాడి చేయ
డానికి తన కుడిచేతిని సిద్ధం చేశాడు;[j]

1:18 *అక్ష., “నోటికి.” #లేదా “యువతులు.”
1:20 *అక్ష., “పేగులు.”

2:3 *లేదా “బలాన్నంతటినీ.” 2:4 *అక్ష., “తొక్కాడు.”

**1వ అధ్యా.**
a యిర్మీ 4:31
b ద్వితీ 28:49; 2రా 24:1, 2; 2రా 25:1
c విలా 1:8
d నెహె 9:33; దాని 9:7
e 1స 12:14, 15
f ద్వితీ 28:32
g యిర్మీ 30:14
h 2రా 25:3; యిర్మీ 38:9
i కీర్త 107:11; యెష 1:2; యెష 63:10
j ద్వితీ 32:25; యిర్మీ 15:2
k యెహె 25:6, 7; ఓబ 12

**2వ వరుస**
a యెష 13:19; యిర్మీ 25:12-14; యోవే 3:19
b కీర్త 137:8, 9; యెష 51:22, 23
c యిర్మీ 51:35

**2వ అధ్యా.**
d విలా 2:15
e 1ది 28:2; కీర్త 132:7; యెష 60:13
f ద్వితీ 28:52; మీకా 5:11
g యెష 39:7; యెష 43:28; యెహె 21:26, 27
h కీర్త 74:10, 11
i ద్వితీ 32:22; యెష 42:25; యిర్మీ 7:20
j ద్వితీ 28:63; యెష 63:10; యిర్మీ 21:5

మా కళ్లకు ప్రియంగా ఉన్నవాళ్లందర్నీ
చంపుతూ వచ్చాడు.[a]
సీయోను కూతురి డేరాలో[b] తన
కోపాన్ని అగ్నిలా కుమ్మరించాడు.[c]

ה [హే]

5 యెహోవా మాకు శత్రువులా
తయారయ్యాడు;[d]
ఆయన ఇశ్రాయేలును మింగేశాడు.
ఆమె బురుజులన్నిటినీ మింగేశాడు;
ప్రాకారాలుగల ఆమె స్థలాలన్నిటినీ
నాశనం చేశాడు.
యూదా కూతురిలో ఏడుపు, ప్రలాపం
ఎక్కువయ్యేలా చేశాడు.

ו [వావ్]

6 తోటలోని గుడిసెను పడగొట్టినట్టు
ఆయన తన పర్ణశాలను పడగొట్టాడు.[e]
తన పండుగను ఆపేశాడు.*[f]
యెహోవా సీయోనులో పండుగను,
విశ్రాంతి రోజును# మర్చిపోయేలా
చేశాడు,
తన విపరీతమైన కోపాన్ని బట్టి రాజును,
యాజకుణ్ణి కూడా ఆయన లెక్క
చేయట్లేదు.[g]

ז [జాయిన్]

7 యెహోవా తన బలిపీఠాన్ని
తిరస్కరించాడు;
తన పవిత్రమైన స్థలాన్ని
నిరాకరించాడు.[h]
సీయోను పటిష్ఠమైన బురుజుల గోడల్ని
శత్రువు చేతికి అప్పగించాడు.[i]
పండుగ రోజున కేకలు వేసినట్టు
వాళ్లు యెహోవా మందిరంలో కేకలు
వేశారు.[j]

ח [హేత్]

8 యెహోవా సీయోను కూతురి
ప్రాకారాల్ని నాశనం చేయాలని తీర్మా
నించుకున్నాడు.[k]
ఆయన కొలనూలుతో వాటిని
కొలిచాడు.[l]
నాశనం రప్పించకుండా ఆయన తన
చేతిని వెనక్కి తీసుకోలేదు.
ప్రాకారం, ప్రహరీగోడ విలపించేలా
చేస్తున్నాడు.
అవి రెండూ పడిపోయాయి.

ט [తేత్]

9 ఆమె ద్వారాలు భూమిలోకి
కుంగిపోయాయి.[a]
ఆమె అడ్డగడియల్ని ఆయన నాశనం
చేశాడు, విరగ్గొట్టాడు.
ఆమె రాజు, ఆమె అధిపతులు వేరే
దేశాల్లో ఉన్నారు.[b]
ధర్మశాస్త్రం* లేదు; చివరికి ఆమె
ప్రవక్తలకు కూడా యెహోవా నుండి
ఎలాంటి దర్శనమూ రావట్లేదు.[c]

י [యోద్]

10 సీయోను కూతురి పెద్దలు మౌనంగా నేల
మీద కూర్చున్నారు.[d]
వాళ్లు తలల మీద దుమ్ము పోసుకుం
టున్నారు, గోనెపట్ట కట్టుకున్నారు.[e]
యెరూషలేము కన్యలు నేల వరకు తమ
తలలు వంచారు.

כ [కఫ్]

11 ఏడ్చీ ఏడ్చీ నా కళ్లు క్షీణించిపోయాయి.[f]
నా అంతరంగం* అల్లకల్లోలంగా ఉంది.
నా ప్రజల కూతురి# పతనాన్ని బట్టి
నా గుండె పగిలిపోయింది,△[g]
ఎందుకంటే చిన్నపిల్లలు, పసివాళ్లు
పట్టణ సంతవీధుల్లో సొమ్మసిల్లి
పడిపోతున్నారు.[h]

ל [లామెద్]

12 వాళ్లు గాయపడిన వ్యక్తిలా నగర
సంతవీధుల్లో సొమ్మసిల్లి పడిపోతూ,
తమ తల్లుల ఒడిలో ప్రాణాలు విడుస్తూ,
"అమ్మా, ఆకలేస్తోంది, దాహమేస్తోంది!"*
అని అంటున్నారు.[i]

---

2:6 *లేదా "నాశనం చేశాడు." #లేదా "సబ్బాతును."

2:9 *లేదా "ఉపదేశం." 2:11 *అక్ష., "పేగులు." #బహుశా జాలిని లేదా సానుభూతిని కావ్యరూపంలో ఇలా వ్యక్తం చేసివుండవచ్చు. △అక్ష., "నా కాలేయం భూమి మీదికి ఒలికింది." 2:12 *అక్ష., "ధాన్యం, ద్రాక్షారసం ఎక్కడ?"

**2వ అధ్యా.**
a 2రా 25:21
b యిర్మీ 10:20
c యిర్మీ 4:4
d యిర్మీ 30:14
e 2రా 25:8, 9; 2ది 36:19; యెష 63:18; యెష 64:11
f విలా 1:4
g యిర్మీ 52:24, 27
h లేవీ 26:31; యిర్మీ 26:6; యిర్మీ 52:12, 13; యెహె 24:21; మీకా 3:12
i 2ది 36:19
j కీర్త 74:4
k 2రా 25:10; యిర్మీ 39:8
l 2రా 21:13; యెష 28:17

**2వ వరుస**
a నెహె 1:3; యిర్మీ 14:2
b ద్వితీ 28:15, 36; 2రా 24:15; 2రా 25:7; విలా 4:20; యెహె 12:13; దాని 1:3, 6
c కీర్త 74:9; యిర్మీ 23:16; యెహె 7:26
d యెష 3:26
e యిర్మీ 6:26; యెహె 7:18
f విలా 3:48
g యిర్మీ 14:17
h యిర్మీ 11:22; విలా 2:19; విలా 4:4
i ద్వితీ 28:49, 51; 2రా 25:3; యెష 3:1; యిర్మీ 18:21

מ [మేమ్]

13 యెరూషలేము కూతురా, నేను దేన్ని
సాక్ష్యంగా పెట్టను?
నువ్వు దేనిలా ఉన్నావని చెప్పను?
సీయోను కన్యా, నిన్ను ఓదార్చడానికి
దేనితో నిన్ను పోల్చను?
నీ నాశనం సముద్రమంత గొప్పది.[a]
నిన్ను ఎవరు బాగుచేయగలరు?[b]

נ [నూన్]

14 నీ ప్రవక్తలు నీ గురించి చూసిన
దర్శనాలు తప్పుడువి, వ్యర్థమైనవి,[c]
నువ్వు చెరలోకి వెళ్లకుండా ఉండేలా
వాళ్లు నీ తప్పుల్ని బయటపెట్టలేదు,[d]
బదులుగా వాళ్లు నీకు తప్పుడు
దర్శనాల్ని, మోసపూరిత దర్శనాల్ని
చెప్తూ వచ్చారు.[e]

ס [సామెఖ్]

15 దారిన వెళ్లేవాళ్లందరూ నిన్ను ఎగతాళి
చేస్తూ చప్పట్లు కొడుతున్నారు.[f]
ఆశ్చర్యంతో ఈల వేస్తూ,[g] యెరూషలేము
కూతుర్ని చూసి తలలు ఆడిస్తూ ఇలా
అంటున్నారు:
" 'అది పరిపూర్ణ సౌందర్యం గలది,
భూమంతటికీ సంతోష కారణం' అని
ప్రజలు చెప్పుకున్న నగరం ఇదేనా?"[h]

פ [పే]

16 నీ శత్రువులంతా నీ వైపు నోళ్లు తెరిచారు.
వాళ్లు ఈల వేస్తూ, పళ్లు కొరుకుతూ
ఇలా అంటున్నారు: "మనం దాన్ని
మింగేశాం.[i]
ఈ రోజు కోసమే మనం ఎదురుచూశాం![j]
అది వచ్చేసింది, మనం దాన్ని
చూశాం!"[k]

ע [అయిన్]

17 యెహోవా తాను అనుకున్నది చేశాడు;[l]
తన మాటను,
చాలాకాలం క్రితం తాను ఆజ్ఞాపించిన
దాన్ని[m] నెరవేర్చాడు.[n]
ఆయన కనికరం చూపించకుండా నాశనం
చేశాడు.[o]
శత్రువు నీ పతనాన్ని చూసి సంతోషిం
చేలా ఆయన చేశాడు; ఆయన నీ
విరోధుల బలాన్ని* హెచ్చించాడు.

צ [సాదె]

18 సీయోను కూతురి ప్రాకారమా, వాళ్ల
హృదయం యెహోవాకు మొరపెడు
తోంది.
రాత్రింబగళ్లు కన్నీళ్లు వరదలా
ప్రవహించనీ.
ఏమాత్రం విరామం తీసుకోకు,
నీ కంటికి* విశ్రాంతినివ్వకు.

ק [ఖోఫ్]

19 లే! రాత్రంతా* ఏడుస్తూ ఉండు.
నీ హృదయాన్ని యెహోవా ముఖం
ఎదుట నీళ్లలా కుమ్మరించు.
కరువువల్ల ప్రతీ వీధి మూల దగ్గర
సొమ్మసిల్లి పడిపోతున్న
నీ పిల్లల ప్రాణాల కోసం[a] చేతులెత్తి
ఆయన్ని వేడుకో.

ר [రేష్]

20 యెహోవా, ఇదిగో, నువ్వు ఎంతో
కఠినంగా వ్యవహరించిన నీ ప్రజల
వైపు చూడు.
స్త్రీలు తమ కన్న బిడ్డల్ని,* ఆరోగ్యంగా
పుట్టిన తమ పిల్లల్ని తింటూనే
ఉండాలా?[b]
యాజకులు, ప్రవక్తలు యెహోవా పవిత్ర
మైన స్థలంలో చంపబడాలా?[c]

ש [షీన్]

21 పిల్లలు, వృద్ధులు చనిపోయి వీధుల్లో
నేలమీద పడివున్నారు.[d]
నా కన్యలు,* యువకులు కత్తి
పాలయ్యారు.[e]
నీ ఉగ్రత రోజున నువ్వు
వాళ్లను చంపావు; కనికరం లేకుండా
వధించావు.[f]

2:17 *అక్ష., "కొమ్మును." 2:18 *అక్ష., "నీ కను పాపకు." 2:19 *అక్ష., "రాత్రివేళ, జాముల ఆరంభంలో." 2:20 *లేదా "ఫలాన్ని." 2:21 *లేదా "యువతులు."

**2వ అధ్యా.**

a యిర్మీ 14:17
దాని 9:12
b యిర్మీ 30:12
c యిర్మీ 2:8
యిర్మీ 27:14
యెహె 13:2, 3
d యిర్మీ 23:14
e యిర్మీ 23:32
యిర్మీ 27:9
మీకా 3:5
జెఫ 3:4
f యెహె 25:2, 6
g 1రా 9:8
యిర్మీ 25:9
h కీర్త 48:2
యెహె 16:14
i యిర్మీ 51:34
j మీకా 4:11
k ఓబ 13
l యిర్మీ 18:11
మీకా 2:3
m లేవీ 26:14, 17
ద్వితీ 28:15
n 2రా 23:27
o యెహె 5:11

**2వ వరుస**

a యెష 51:20
విలా 4:9
యెహె 5:16
b లేవీ 26:29
ద్వితీ 28:53
యిర్మీ 19:9
విలా 4:10
యెహె 5:10
c యెహె 9:6, 7
d ద్వితీ 28:49, 50
2ది 36:17
e యిర్మీ 9:21
యిర్మీ 18:21
f యిర్మీ 13:14
యిర్మీ 21:7
విలా 3:43
యెహె 5:11
యెహె 9:6

ת [తౌ]

22 పండుగ రోజు కోసం అన్నట్టు,[a]
నువ్వు అన్నివైపుల నుండి భయాల్ని
పిలిపిస్తున్నావు.
యెహోవా ఉగ్రత రోజున ఎవ్వరూ
తప్పించుకోలేదు, బ్రతికి బయట
పడలేదు;[b]
నేను కని,* పెంచిన వాళ్లను నా శత్రువు
సమూలనాశనం చేశాడు.[c]

א [ఆలెఫ్]

3 ఆయన ఉగ్రత దండం వల్ల
ప్రజలు కష్టాలు పడడం చూసిన
వాణ్ణి నేనే.
2 ఆయన నన్ను వెళ్లగొట్టి, వెలుగులో
కాకుండా చీకట్లో నడిచేలా
చేస్తున్నాడు.[d]
3 నిజానికి, రోజంతా ఆయన చెయ్యి
నాకు వ్యతిరేకంగా ఉంది.[e]

ב [బేత్]

4 ఆయన నా మాంసాన్ని, చర్మాన్ని
కృశించిపోయేలా చేశాడు;
నా ఎముకల్ని విరగ్గొట్టాడు.
5 ఆయన నన్ను ముట్టడించాడు;
నా చుట్టూ విషపు మొక్కల్ని,*[f]
కష్టాల్ని ఉంచాడు.
6 చాలాకాలం క్రితం చనిపోయినవాళ్లలా
నన్ను చీకటి స్థలాల్లో కూర్చోబెట్టాడు.

ג [గీమెల్]

7 నేను పారిపోకుండా నా చుట్టూ
గోడ కట్టాడు;
బరువైన రాగి సంకెళ్లతో నన్ను
బంధించాడు.[g]
8 సహాయం కోసం నేను దీనంగా
మొరపెట్టినప్పుడు, ఆయన నా
ప్రార్థనను తిరస్కరిస్తున్నాడు.*[h]
9 చెక్కుడు రాళ్లను నా దారికి అడ్డంగా
పెట్టాడు;
నా త్రోవల్ని వంకరగా చేశాడు.[i]

2:22 *లేదా "ఆరోగ్యంగా కని." 3:5 *లేదా "చేదు విషాన్ని." 3:8 *లేదా "అడ్డుకుంటున్నాడు."

2వ అధ్యా.
a ద్వితీ 16:16
b జెఫ 1:18
c ద్వితీ 28:18

3వ అధ్యా.
d ద్వితీ 28:15, 29
యిర్మీ 13:16
e యెష 63:10
f యిర్మీ 8:14
యిర్మీ 9:15
విలా 3:19
g యిర్మీ 39:7
h కీర్త 80:4
కీర్త 102:2
యెష 1:15
మీకా 3:4
i యెష 63:17

2వ వరుస
a యోబు 38:39, 40
హోషే 5:14
ఆమో 5:18, 19
b యిర్మీ 6:8
యిర్మీ 32:43
c యిర్మీ 9:15
యిర్మీ 23:15
d యిర్మీ 6:26
e నెహె 9:32
కీర్త 137:1
f యిర్మీ 9:15
g కీర్త 113:5-7
h మీకా 7:7

ד [దాలెత్]

10 ఎలుగుబంటిలా, దాక్కొని ఉన్న
సింహంలా ఆయన నామీద దాడిచేయ
డానికి పొంచివున్నాడు.[a]
11 ఆయన నన్ను దారిలో నుండి
పక్కకు లాగి, ముక్కలుముక్కలుగా
చీల్చేశాడు;*
నన్ను దిక్కులేనివాణ్ణి చేశాడు.[b]
12 తన విల్లును వంచి,* బాణాన్ని నా మీదికి
గురి పెట్టాడు.

ה [హే]

13 తన అంబులపొదిలోని బాణాలతో*
నా మూత్రపిండాల్ని చీల్చేశాడు.
14 అన్నిదేశాల ప్రజలు నన్ను చూసి నవ్వు
కుంటున్నారు, రోజంతా నా మీద
పాటలు పాడుకుంటున్నారు.
15 ఆయన నాతో చేదైన వాటిని తినిపిం
చాడు, మాచిపత్రిని* తాగించాడు.[c]

ו [వావ్]

16 కంకర రాళ్లతో నా పళ్లు రాలగొట్టాడు;
నన్ను బూడిదలో వేసి తొక్కాడు.[d]
17 నువ్వు నాకు మనశ్శాంతి లేకుండా
చేశావు; మంచిది అంటే ఏంటో నేను
మర్చిపోయాను.
18 కాబట్టి నేనిలా అనుకున్నాను: "నా
వైభవం, యెహోవా మీద నేను
పెట్టుకున్న ఆశ నశించిపోయాయి."

ז [జాయిన్]

19 నేను కష్టాల్లో ఉన్నానని, ఇల్లు లేకుండా
ఉన్నానని,[e] మాచిపత్రిని, విషపు
మొక్కల్ని తింటున్నానని[f] గుర్తుచేసుకో.
20 నువ్వు తప్పకుండా నన్ను గుర్తుచేసుకుం
టావు, నా దగ్గరికి వచ్చి* సహాయం
చేస్తావు.[g]
21 నా మనసులో ఈ విషయాన్ని గుర్తుచే
సుకుంటున్నాను; అందుకే నీ కోసం
ఓపిగ్గా ఎదురుచూస్తాను.[h]

3:11 *లేదా "కదల్లేని స్థితిలో వదిలేశాడు" అయ్యుంటుంది. 3:12 *అక్ష., "తొక్కి." 3:13 *అక్ష., "కుమారులతో." 3:15 *పదకోశం చూడండి. 3:20 *లేదా "కిందికి వంగి."

ח [హేత్]

22 యెహోవా విశ్వసనీయ ప్రేమ వల్లే మనం
ఇంకా నాశనం కాలేదు,[a]
ఆయన ఎప్పటికీ కరుణ చూపిస్తూనే
ఉంటాడు.[b]
23 ప్రతీ ఉదయం ఆయన సరికొత్తగా కరుణ
చూపిస్తాడు;[c] ఆయన ఎప్పుడూ నమ్మ
దగినవాడు.[d]
24 నేనిలా అన్నాను: "యెహోవాయే నా
వంతు,[e] అందుకే నేను ఆయన కోసం
ఓపిగ్గా ఎదురుచూస్తాను."[f]

ט [తేత్]

25 తన మీద ఆశపెట్టుకునే వాళ్లకు, తనను
వెతుకుతూ ఉండేవాళ్లకు[g] యెహోవా
మంచి చేస్తాడు.[h]
26 యెహోవా దయచేసే రక్షణ[i] కోసం
మౌనంగా* ఎదురుచూడడం మంచిది.
27 యౌవనంలో ఉన్నప్పుడే కాడి మోయడం
మంచిది.[j]

י [యోద్]

28 దేవుడు దాన్ని అతని మీద పెట్టినప్పుడు
అతను ఒంటరిగా కూర్చొని మౌనంగా
ఉండాలి.[k]
29 అతను తన ముఖాన్ని మట్టిలో పెట్టాలి;*[l]
బహుశా అప్పటికీ ఏదైనా ఆశ ఉంటుం
దేమో.[m]
30 తనను కొట్టేవాడికి అతను తన చెంపను
చూపించాలి; అతను పూర్తిగా అవమా
నాలపాలు అవ్వాలి.

כ [కఫ్]

31 ఎందుకంటే యెహోవా తన ప్రజల్ని
శాశ్వతంగా విడిచిపెట్టడు.[n]
32 ఆయన దుఃఖం కలిగించినా, తన అపార
మైన విశ్వసనీయ ప్రేమను బట్టి కరుణ
కూడా చూపిస్తాడు.[o]
33 ఆయన మనుషుల్ని బాధపెట్టాలని,
దుఃఖపెట్టాలని అనుకోడు.[p]

ל [లామెద్]

34 భూమ్మీది ఖైదీలందర్నీ[q] కాళ్ల కింద చితక
తొక్కడం,
35 సర్వోన్నతుని సన్నిధిలో న్యాయం
చేయకపోవడం,[a]
36 వ్యాజ్యంలో మోసం చేయడం లాంటి
వాటిని యెహోవా సహించడు.

מ [మేమ్]

37 యెహోవా ఆజ్ఞాపిస్తే తప్ప, ఒక మాట
చెప్పి అది జరిగేలా చేయడం ఎవరివల్ల
అవుతుంది?
38 సర్వోన్నతుని నోటి నుండి
మంచి విషయాలు, చెడు విషయాలు
కలిసి రావు.
39 తాము చేసిన పాపాల పర్యవసానాల
గురించి బ్రతికున్నవాళ్లు ఎందుకు
ఫిర్యాదు చేయాలి?[b]

נ [నూన్]

40 మన మార్గాల్ని పరిశీలించుకొని,
జాగ్రత్తగా పరీక్షించుకొని యెహోవా
దగ్గరికి తిరిగెళ్దాం.[c]
41 పరలోకంలో ఉన్న దేవుని వైపు మన
చేతులతో పాటు మన హృదయాల్ని
కూడా ఎత్తి ఇలా వేడుకుందాం:[d]
42 "మేము తప్పుచేశాం, తిరుగుబాటు
చేశాం; నువ్వు మమ్మల్ని
క్షమించలేదు.[e]

ס [సామెఖ్]

43 కోపంతో మమ్మల్ని నీ దగ్గరికి రాకుండా
అడ్డుకున్నావు;[f]
కనికరం లేకుండా మమ్మల్ని తరిమి
చంపేశావు.[g]
44 మా ప్రార్థనలు నిన్ను చేరకుండా, మేము
నీ దగ్గరికి రాకుండా మేఘాన్ని
అడ్డుపెట్టావు.[h]
45 దేశదేశాల ప్రజల మధ్య మమ్మల్ని మురి
కిలా, చెత్తలా చేశావు."

פ [పే]

46 మా శత్రువులంతా మాకు వ్యతిరేకంగా
మాట్లాడుతున్నారు.[i]
47 మేము ఎప్పుడూ భయపడుతూ ఉన్నాం,
ఉచ్చులో చిక్కుకున్నాం,[j] దిక్కులేని
స్థితిలో ఉన్నాం, నాశనమైపోయాం.[k]

3:26 *లేదా "ఓపిగ్గా." 3:29 *లేదా "పూర్తిగా లోబడాలి."

**3వ అధ్యా.**
a ఎజ్రా 9:8
b యిర్మీ 30:11; మీకా 7:18
c కీర్త 30:5
d కీర్త 36:5
e కీర్త 73:26
f కీర్త 130:6-8
g 1ది 28:9; జెఫ 2:3
h కీర్త 25:3; యెష 30:18; మీకా 7:7
i కీర్త 116:6
j కీర్త 119:71
k కీర్త 39:8, 9; విలా 3:39
l యెహె 16:63
m యోవే 2:12-14
n యిర్మీ 31:37; మీకా 7:18
o కీర్త 30:5; యిర్మీ 31:20
p యెష 55:7; యెహె 33:11; 2పే 3:9
q కీర్త 102:19, 20

**2వ వరుస**
a సామె 17:15
b కీర్త 103:10; మీకా 7:9
c ద్వితీ 4:30; యోవే 2:13
d ద్వితీ 4:29; 2ది 7:14; 2ది 34:27
e 2రా 24:3, 4; దాని 9:5, 12
f సామె 15:8
g విలా 2:2; యెహె 9:10
h కీర్త 80:4; సామె 15:29; సామె 28:9; యెష 1:15; మీకా 3:4; జెక 7:13
i విలా 2:16
j ద్వితీ 28:66, 67
k యెష 51:19; యిర్మీ 4:6

48 నా ప్రజల కూతురి పతనాన్ని చూసి నా
కళ్లలో నుండి కన్నీళ్లు వరదలా పారు
తున్నాయి.[a]

ע [అయిన్]

49 నేను ఆగకుండా ఏడుస్తూ ఉన్నాను,[b]
50 యెహోవా ఆకాశం నుండి కిందికి చూసే
వరకు[c] నేను ఏడుస్తూనే ఉంటాను.
51 నా నగర కూతుళ్లందరికీ* జరిగింది
చూసినప్పుడు[d] నాకు దుఃఖం కలుగు
తోంది.

צ [సాదె]

52 కారణం లేకుండానే నా శత్రువులు పక్షిని
వేటాడినట్టు నన్ను వేటాడారు.
53 వాళ్లు నన్ను గోతిలో పడేసి నాశనం
చేయాలని చూశారు; నా మీదికి రాళ్లు
విసురుతూ వచ్చారు.
54 నీళ్లు నా తలమీదుగా ప్రవహించాయి,
"నేను నాశనమైపోయాను!" అని
అనుకున్నాను.

ק [ఖొఫ్]

55 యెహోవా, నేను గోతి అట్టడుగు స్థలాల్లో
నుండి నీ పేరున మొరపెట్టాను.[e]
56 నా స్వరం విను; సహాయం కోసం, ఉప
శమనం కోసం నేను పెట్టే మొర విన
కుండా నీ చెవి మూసుకోకు.
57 నేను మొరపెట్టిన రోజున నువ్వు దగ్గరికి
వచ్చావు. "భయపడకు" అని నాతో
అన్నావు.

ר [రేష్]

58 యెహోవా, నువ్వు నా తరఫున వాదిం
చావు, నా ప్రాణాన్ని విడిపించావు.[f]
59 యెహోవా, నాకు జరిగిన అన్యాయం
నువ్వు చూశావు; దయచేసి నాకు
న్యాయం చేయి.[g]
60 వాళ్ల ప్రతీకారాన్ని, వాళ్లు నా మీద
పన్నిన పన్నాగాలన్నిటినీ నువ్వు
చూశావు.

ש [సీన్] లేదా [షీన్]

61 యెహోవా, వాళ్లు నా మీద వేసిన
నిందలు, పన్నిన పన్నాగాలు అన్నీ
నీకు తెలుసు;[h]
62 నా మీదికి లేచేవాళ్ల మాటల్ని, రోజంతా
వాళ్లు నా గురించి చెప్పుకునే గుసగు
సల్ని నువ్వు విన్నావు.
63 వాళ్లను చూడు; వాళ్లు కూర్చున్నా,
నిల్చున్నా నన్ను ఎగతాళి చేస్తూ
పాటలు పాడుతున్నారు!

ת [తౌ]

64 యెహోవా, వాళ్ల పనుల్ని బట్టి నువ్వు
వాళ్లకు తగిన శాస్తి చేస్తావు.
65 నువ్వు వాళ్ల హృదయాన్ని కఠినం
చేస్తావు, అదే నువ్వు వాళ్లకు
ఇచ్చే శాపం.
66 యెహోవా, నువ్వు కోపంతో వాళ్లను
తరుముతావు, నీ ఆకాశం కింద
లేకుండా వాళ్లను సర్వనాశనం చేస్తావు.

א [ఆలెఫ్]

4 అయ్యో! మెరిసే బంగారం, మేలిమి
బంగారం[a] వెలవెలబోయిందే!
పవిత్రమైన రాళ్లు[b] ప్రతీ వీధి మూలన
చెల్లాచెదురుగా పడివున్నాయే![c]

ב [బేత్]

2 మేలిమి బంగారమంత ప్రశస్తమైన*
సీయోను కుమారులు
మట్టి కుండల్లా, కుమ్మరివాడి చేతి పనిలా
ఎంచబడుతున్నారే!

ג [గీమెల్]

3 నక్కలు కూడా తమ పిల్లలకు
పాలిస్తాయి,
కానీ నా ప్రజల కూతురు ఎడారిలోని*
నిప్పుకోళ్లలా[d] క్రూరంగా తయారైంది.[e]

ד [దాలెత్]

4 పాలు తాగే పసిపిల్లల నాలుక దాహంతో
అంగిలికి అంటుకుపోతోంది.
పిల్లలు రొట్టె కోసం అడుక్కుంటున్నారు[f]
కానీ ఎవ్వరూ ఏమీ ఇవ్వట్లేదు.[g]

ה [హే]

5 రుచికరమైన భోజనం తినేవాళ్లు
ఇప్పుడు ఆకలితో* వీధుల్లో
పడివున్నారు.[h]

3:51 *లేదా "చుట్టుపక్కల పట్టణాలన్నిటికీ."

4:2 *లేదా "మేలిమి బంగారంతో తూచబడిన." 4:3 *పదకోశం చూడండి. 4:5 *అక్ష., "దిక్కు లేకుండా."

3వ అధ్యా.
a యిర్మీ 9:1
b యిర్మీ 14:17, విలా 1:16
c కీర్త 80:14, కీర్త 102:19-21, యెష 63:15
d యిర్మీ 11:22
e కీర్త 130:1, యోనా 2:1, 2
f యిర్మీ 50:34
g యిర్మీ 51:36, 37
h కీర్త 74:18

2వ వరుస

4వ అధ్యా.
a 1రా 6:22
b 1రా 5:17, 1రా 7:9-12
c యిర్మీ 52:12, 13
d యోబు 39:14-16
e లేవీ 26:29, ద్వితీ 28:53-57, యిర్మీ 19:9, విలా 4:10
f విలా 1:11, విలా 2:11, 12
g యిర్మీ 52:6
h ఆమో 6:4, 7

ఖరీదైన* వస్త్రాలు వేసుకుని పెరిగిన
వాళ్లు[a] బూడిద కుప్పల్లో పడివున్నారు.

ו [వావ్]

6 నా ప్రజల కూతురి శిక్ష* సొదొమ శిక్ష#
కన్నా గొప్పది,[b]
ఆ నగరం ఒక్క క్షణంలో నాశనమై
పోయింది, ఎవ్వరూ దానికి సహాయం
చేయలేదు.[c]

ז [జాయిన్]

7 ఆమె నాజీరులు[d] మంచుకన్నా
స్వచ్ఛంగా, పాలకన్నా తెల్లగా
ఉండేవాళ్లు.
వాళ్లు పగడం కన్నా ఎర్రగా ఉండేవాళ్లు,
వాళ్ల చర్మం నీలం రాయిలా
మెరిసిపోయేది.

ח [హేత్]

8 అయితే ఇప్పుడు వాళ్లు మసిబొగ్గు*
కన్నా నల్లగా తయారయ్యారు;
వీధుల్లో ఎవ్వరూ వాళ్లను గుర్తుపట్టట్లేదు.
వాళ్ల చర్మం ముడతలు పడి ఎముకలకు
అంటుకుపోయింది;[e] అది ఎండు
కర్రలా తయారైంది.

ט [తేత్]

9 కరువువల్ల చనిపోయినవాళ్ల కన్నా
ఖడ్గంవల్ల చనిపోయినవాళ్ల
పరిస్థితి నయం;[f]
పొలం పంట లేనందువల్ల కరువు
బారినపడి వాళ్లు నశించిపోతున్నారు.

י [యోద్]

10 కనికరంగల స్త్రీలు తమ సొంత చేతు
లతో తమ కన్న బిడ్డల్ని
ఉడకబెట్టారు.[g]
నా ప్రజల కూతురి మీదికి నాశనం
వచ్చినప్పుడు వాళ్లే ఆ స్త్రీలకు
ఆహారమయ్యారు.[h]

כ [కఫ్]

11 యెహోవా తన కోపాన్ని చూపించాడు;
తన కోపాగ్నిని కుమ్మరించాడు.[i]
ఆయన సీయోనులో అగ్ని రాజేశాడు,
అది ఆమె పునాదుల్ని దహించేస్తుంది.[j]

ל [లామెద్]

12 యెరూషలేము ద్వారాల్లోకి శత్రువు,
విరోధి ప్రవేశిస్తాడంటే
భూరాజులు, దాని నివాసులు ఎవ్వరూ
నమ్మలేదు.[a]

מ [మేమ్]

13 ఆమె ప్రవక్తల పాపాలవల్ల, ఆమె
యాజకుల తప్పులవల్ల అలా
జరిగింది.[b]
వాళ్లు ఆమె మధ్య నీతిమంతుల రక్తం
చిందించారు.[c]

נ [నూన్]

14 వాళ్లు వీధుల్లో గుడ్డివాళ్లలా తిరిగారు.[d]
రక్తం వల్ల అపవిత్రులయ్యారు,[e]
దానివల్ల ఎవ్వరూ వాళ్ల బట్టల్ని
ముట్టుకోలేకపోతున్నారు.

ס [సామెఖ్]

15 ప్రజలు వాళ్లతో "అపవిత్రులారా,
వెళ్లిపోండి! మమ్మల్ని ముట్టుకోకండి!
దూరంగా వెళ్లండి! వెళ్లిపోండి!" అని
అంటున్నారు.
ఎందుకంటే వాళ్లు ఇల్లు లేక అటూఇటూ
తిరుగుతున్నారు.
దేశాల ప్రజలు ఇలా చెప్పుకున్నారు:
"వాళ్లు మనతో పాటు ఇక్కడ
ఉండడానికి* వీల్లేదు.[f]

פ [పే]

16 యెహోవాయే* వాళ్లను చెదరగొట్టాడు;[g]
ఆయన ఇక వాళ్ల మీద దయ
చూపించడు.
ప్రజలు యాజకుల్ని ఏమాత్రం
గౌరవించరు,[h] పెద్దల మీద దయ
చూపించరు."[i]

ע [అయిన్]

17 రాని సహాయం కోసం చూసీచూసీ
మా కళ్లు క్షీణించాయి.[j]
మమ్మల్ని రక్షించలేని దేశం చేసే
సహాయం కోసం మేము ఎంతగానో
ఎదురుచూశాం.[k]

---

4:5 *అక్ష., "ముదురు ఎరుపు." 4:6 *అక్ష., "దోషం." #అక్ష., "పాపం." 4:8 *అక్ష., "నలుపు."

4:15 *లేదా "పరదేశుల్లా నివసించడానికి." 4:16 *అక్ష., "యెహోవా ముఖం."

---

**4వ అధ్యా.**
a యిర్మీ 6:2, 26
b యెహె 16:48
c ఆది 19:24, 25; దాని 9:12
d సం 6:2
e కీర్త 102:5
f యిర్మీ 29:17; యిర్మీ 38:2
g లేవీ 26:29; విలా 2:20; విలా 4:3
h ద్వితీ 28:54-57
i యిర్మీ 6:11; యిర్మీ 7:20; యెహె 22:31
j ద్వితీ 32:22; 2రా 25:9, 10

**2వ వరుస**
a ద్వితీ 29:24; 1రా 9:8
b యిర్మీ 5:31; యిర్మీ 14:14; మీకా 3:11; జెఫ 3:4
c యిర్మీ 26:8; మత్త 23:31; అపొ 7:52
d జెఫ 1:17
e యెష 1:15; యిర్మీ 2:34
f ద్వితీ 28:25, 65
g ద్వితీ 28:64; యిర్మీ 24:9
h 2రా 25:18, 21
i యెహె 9:6
j విలా 1:19
k యిర్మీ 37:7; యెహె 29:6

צ [సాదె]

18 మేము సంతవీధుల్లో నడవలేకుండా
వాళ్లు అడుగడుగునా మమ్మల్ని
వేటాడారు.[a]
మా అంతం దగ్గరపడింది; మా రోజులు
ముగిశాయి, మా అంతం వచ్చేసింది.

ק [ఖొఫ్]

19 మమ్మల్ని వేటాడేవాళ్లు ఆకాశంలో ఎగిరే
గద్దల కంటే వేగంగా వచ్చారు.[b]
వాళ్లు పర్వతాల మీద మమ్మల్ని
తరిమారు; ఎడారిలో మా కోసం
పొంచివున్నారు.

ר [రేష్]

20 మా ఊపిరి, యెహోవా అభిషేకిం
చిన వ్యక్తి,[c]
"దేశాల మధ్య మేము అతని
నీడలో బ్రతుకుతాం" అని మేము
చెప్పుకున్న వ్యక్తి
వాళ్లు తవ్విన పెద్ద గోతిలో చిక్కుకు
పోయాడు.[d]

ש [సీన్]

21 ఎదోము కూతురా, నువ్వు ఊజు
దేశంలో నివసిస్తున్నట్టే సంతోషించు,
ఉల్లసించు.[e]
అయితే ఆ గిన్నె నీ దగ్గరికి కూడా
వస్తుంది,[f] నువ్వు మత్తుగా తాగి
నీ మానాన్ని వెల్లడిచేసుకుంటావు.[g]

ת [తౌ]

22 సీయోను కూతురా, నీ దోషశిక్ష
పూర్తయింది.
ఆయన నిన్ను మళ్లీ చెరలోకి
తీసుకెళ్లడు.[h]
అయితే ఎదోము కూతురా, ఇప్పుడా
యన నీ తప్పు మీద దృష్టిపెడతాడు.
నీ పాపాల్ని బయటపెడతాడు.[i]

5 యెహోవా, మా మీదికి వచ్చిన కష్టాన్ని
గుర్తుచేసుకో.
మాకు కలిగిన అవమానాన్ని చూడు.[j]
2 మా వారసత్వ ఆస్తి పరాయివాళ్లకు,
మా ఇళ్లు పరదేశులకు అప్పగించ
బడ్డాయి.[k]
3 మేము తండ్రిలేనివాళ్లం అయ్యాం,
అనాథలం అయ్యాం; మా తల్లులు
విధవరాళ్లు అయ్యారు.*[a]
4 మా సొంత నీళ్లను, మా
సొంత కట్టెల్ని డబ్బిచ్చి కొనుక్కోవాల్సి
వచ్చింది.[b]
5 మమ్మల్ని వెంటాడుతున్న వాళ్లు
మా మెడ దగ్గర ఉన్నారు;
మేము అలసిపోయాం, కానీ మాకు
విశ్రాంతి దొరకట్లేదు.[c]
6 ఆహారం కోసం మేము ఐగుప్తు* మీద,
అష్షూరు మీద ఆధారపడ్డాం.[d]
7 పాపం చేసిన మా పూర్వీకులు ఇప్పుడు
లేరు, కానీ మేం మాత్రం వాళ్ల దోషాల్ని
భరిస్తున్నాం.
8 సేవకులు మమ్మల్ని ఏలుతున్నారు;
వాళ్ల చేతుల్లో నుండి మమ్మల్ని
విడిపించే వాళ్లెవ్వరూ లేరు.
9 ఎడారిలోని ఖడ్గం వల్ల మేము ప్రాణాలకు
తెగించి ఆహారం తెచ్చుకుంటున్నాం.[e]
10 తీవ్రమైన ఆకలి వల్ల మా చర్మం
కొలిమిలా కాలిపోతోంది.[f]
11 సీయోనులోని భార్యల్ని, యూదా
నగరాల్లోని కన్యల్ని వాళ్లు అవమా
నించారు.*[g]
12 తమ చేతితో అధిపతుల్ని
వేలాడదీశారు,[h] పెద్దల మీద ఏమాత్రం
గౌరవం చూపించలేదు.[i]
13 యువకులు తిరుగలి మోస్తున్నారు,
పిల్లలు కట్టెల మోపులు మోయలేక
తడబడుతున్నారు.
14 నగర ద్వారం దగ్గర పెద్దలు లేరు;[j]
యువకులు సంగీతం వాయించట్లేదు.
15 మా హృదయంలో ఇక సంతోషం లేదు;
మా నాట్యం దుఃఖంగా మారింది.[k]
16 మా తల మీద నుండి కిరీటం పడిపో
యింది. అయ్యో, మాకు శ్రమ! మేము
పాపం చేశాం!

5:3 *అక్ష., "విధవరాళ్లలా ఉన్నారు." 5:6 *లేదా "ఈజిప్టు." 5:11 *లేదా "చెరిచారు."

**4వ అధ్యా.**
a 2రా 25:5
b ద్వితీ 28:49, 50; యిర్మీ 4:13; హబ 1:8
c యిర్మీ 37:1
d 2రా 25:5, 6; యిర్మీ 39:5
e కీర్త 137:7; ఓబ 12
f యిర్మీ 25:17, 20; ఓబ 16
g యిర్మీ 49:10, 12
h లేవీ 26:44; యెష 52:1; యెష 60:18
i యెష 34:5; యెహె 25:13; యెహె 35:15; ఆమో 1:11; ఓబ 13

**5వ అధ్యా.**
j కీర్త 79:4; విలా 2:15
k ద్వితీ 28:30; యిర్మీ 6:12; జెఫ 1:13

**2వ వరుస**
a నిర్గ 22:24; యిర్మీ 18:21
b ద్వితీ 28:15, 48; యెష 3:1; యెహె 4:11, 16
c ద్వితీ 28:65
d 2ది 28:16; యెష 30:2; యిర్మీ 2:18, 36; యిర్మీ 44:12; యెహె 17:17, 18
e యెహె 4:10
f 2రా 25:3
g ద్వితీ 28:30
h యిర్మీ 39:6
i యెష 47:6; యిర్మీ 6:11
j యెహో 20:4
k ఆమో 8:10

17 అందువల్ల మా హృదయం బలహీన
పడింది,
ఈ విషయాల వల్ల మా కళ్లు మసక
బారాయి;[a]
18 ఎందుకంటే సీయోను పర్వతం నిర్జనంగా
మారింది;[b] ఇప్పుడు దానిమీద నక్కలు
సంచరిస్తున్నాయి.
19 యెహోవా, నువ్వు ఎప్పటికీ సింహాసనం
మీద కూర్చొని ఉంటావు.
నీ సింహాసనం తరతరాలు ఉంటుంది.[c]
20 నువ్వు మమ్మల్ని ఎందుకు శాశ్వతంగా
మర్చిపోయావు? ఇంతకాలం పాటు
మమ్మల్ని ఎందుకు వదిలేశావు?[a]
21 యెహోవా, మమ్మల్ని మళ్లీ నీ దగ్గరికి
తెచ్చుకో, మేము ఇష్టపూర్వకంగా
నీ దగ్గరికి తిరిగొస్తాం.[b]
మళ్లీ మాకు పాత రోజుల్ని తీసుకురా.[c]
22 అయితే నువ్వు మమ్మల్ని పూర్తిగా తిరస్క
రించావు.
మా మీద చాలా కోపంగా ఉన్నావు.[d]

**5వ అధ్యా.**
*a* ద్వితీ 28:65
*b* యిర్మీ 26:18
*c* కీర్త 102:12

**2వ వరుస**
*a* కీర్త 79:5
యిర్మీ 14:19
*b* ద్వితీ 4:30
కీర్త 85:4
యిర్మీ 31:18
*c* యిర్మీ 33:13
*d* ద్వితీ 28:15

# యెహెజ్కేలు

విషయసూచిక

1 యెహెజ్కేలు బబులోనులో దేవుని దర్శనాలు చూడడం (1-3)
యెహోవా పరలోక రథ దర్శనం (4-28)
భయంకరమైన గాలి, మేఘం, అగ్ని (4)
నాలుగు జీవులు (5-14)
నాలుగు చక్రాలు (15-21)
మంచులాంటి తళతళలాడే విశాలం (22-24)
యెహోవా సింహాసనం (25-28)

2 యెహెజ్కేలును ప్రవక్తగా నియమించడం (1-10)
“వాళ్లు విన్నా, వినకపోయినా” (5)
శోకగీతాలు ఉన్న గ్రంథపు చుట్టను చూపించడం (9, 10)

3 దేవుడు ఇచ్చిన గ్రంథపు చుట్టను యెహెజ్కేలు తినాలి (1-15)
యెహెజ్కేలు కావలివాడిగా పనిచేయాలి (16-27)
నిర్లక్ష్యం వల్ల రక్తాపరాధం (18-21)

4 యెరూషలేము ముట్టడి నమూనా (1-17)
దోషాన్ని 390 రోజులు, 40 రోజులు భరించాలి (4-7)

5 యెరూషలేము పతనం సూచన (1-17)
ప్రవక్త తలవెంట్రుకల్ని మూడు భాగాలు చేయడం (1-4)
యెరూషలేము ఇతర జనాల కన్నా ఘోరంగా తయారవ్వడం (7-9)
తిరుగుబాటుదారుల్ని మూడు రకాలుగా శిక్షించడం (12)

6 ఇశ్రాయేలు పర్వతాలకు వ్యతిరేకంగా (1-14)
అసహ్యమైన విగ్రహాలు అవమానాలపాలు అవుతాయి (4-6)
“నేను యెహోవానని మీరు తెలుసుకుంటారు” (7)

7 అంతం వచ్చింది (1-27)
ఒక అసాధారణ విపత్తు (5)
వెండిని వీధుల్లో పడేస్తారు (19)
ఆలయాన్ని అపవిత్రపరుస్తారు (22)

8 దర్శనంలో యెహెజ్కేలును యెరూషలేముకు తీసుకెళ్లడం (1-4)
ఆలయంలో అసహ్యమైన వాటిని చూడడం (5-18)
స్త్రీలు తమ్మూజు గురించి ఏడ్వడం (14)
పురుషులు సూర్యునికి నమస్కారం చేయడం (16)

9 ఆరుగురు హతం చేసేవాళ్లు, సిరాబుడ్డి ఉన్న వ్యక్తి (1-11)

తీర్పు పవిత్రమైన స్థలం దగ్గర మొదలౌతుంది (6)

10 చక్రాల మధ్య ఉన్న నిప్పును తీసుకోవడం (1-8)

కెరూబుల, చక్రాల వర్ణన (9-17)

దేవుని మహిమ ఆలయాన్ని విడిచి వెళ్లడం (18-22)

11 చెడ్డ అధిపతుల్ని ఖండించడం (1-13)

నగరాన్ని వంటపాత్రతో పోల్చడం (3-12)

పునరుద్ధరణ వాగ్దానం (14-21)

“కొత్త మనోవైఖరి” ఇవ్వబడుతుంది (19)

దేవుని మహిమ యెరూషలేము నుండి పైకి లేవడం (22, 23)

దర్శనంలో యెహెజ్కేలు కల్దీయ దేశానికి తిరిగిరావడం (24, 25)

12 చెరలోకి వెళ్తారని చూపించడం (1-20)

చెరలోకి వెళ్లడానికి సామాను (1-7)

ప్రధానుడు చీకట్లో బయల్దేరతాడు (8-16)

ఆందోళనతో రొట్టె తినాలి, భయంభయంగా నీళ్లు తాగాలి (17-20)

అబద్ధపు మాటలు తప్పని నిరూపించబడడం (21-28)

“నా మాటల్లో ఏదీ ఆలస్యం కాదు” (28)

13 అబద్ధ ప్రవక్తలకు వ్యతిరేకంగా (1-16)

సున్నం పూసిన గోడలు పడిపోతాయి (10-12)

అబద్ధాలు ప్రవచించే స్త్రీలకు వ్యతిరేకంగా (17-23)

14 విగ్రహపూజ చేసేవాళ్లు ఖండించబడడం (1-11)

యెరూషలేము తీర్పును తప్పించుకోలేదు (12-23)

నీతిమంతులైన నోవహు, దానియేలు, యోబు (14, 20)

15 యెరూషలేము పనికిరాని ద్రాక్షచెట్టు (1-8)

16 యెరూషలేము పట్ల దేవుని ప్రేమ (1-63)

విడువబడిన బిడ్డగా దొరకడం (1-7)

దేవుడు ఆమెను అలంకరించి, వివాహ ఒప్పందం చేసుకోవడం (8-14)

ఆమె నమ్మకద్రోహి అవ్వడం (15-34)

వ్యభిచారిగా శిక్ష అనుభవించడం (35-43)

సమరయతో, సొదొమతో పోల్చడం (44-58)

దేవుడు తన ఒప్పందాన్ని గుర్తుచేసుకోవడం (59-63)

17 రెండు గద్దలు, ద్రాక్షవల్లి పొడుపుకథ (1-21)

లేత రెమ్మ గొప్ప దేవదారు చెట్టు అవ్వడం (22-24)

18 ఎవరి పాపాలకు వాళ్లే బాధ్యులు (1-32)

ఏ వ్యక్తి పాపం చేస్తాడో ఆ వ్యక్తే చనిపోతాడు (4)

తండ్రి దోషాన్ని కుమారుడు భరించడు (19, 20)

దుష్టుడు చనిపోవడం వల్ల సంతోషం కలగదు (23)

పశ్చాత్తాపపడితే బ్రతికేవుంటారు (27, 28)

19 ఇశ్రాయేలు ప్రధానుల గురించి శోకగీతం (1-14)

20 ఇశ్రాయేలు తిరుగుబాటు చరిత్ర (1-32)

ఇశ్రాయేలు పునరుద్ధరణ వాగ్దానం (33-44)

దక్షిణ భాగానికి వ్యతిరేకంగా ప్రవచనం (45-49)

21 దేవుని తీర్పు ఖడ్గం ఒర నుండి తీయబడడం (1-17)

బబులోను రాజు యెరూషలేము మీద దాడిచేస్తాడు (18-24)

ఇశ్రాయేలు దుష్ట ప్రధానుణ్ణి తొలగించడం (25-27)

“కిరీటం తీసేయి” (26)

“హక్కుదారుడు వచ్చే వరకు” (27)

అమ్మోనీయులకు వ్యతిరేకంగా ఖడ్గం (28-32)

22 యెరూషలేము రక్తపాతంతో నిండిన నగరం (1-16)

ఇశ్రాయేలు పనికిరాని మష్టు (17-22)

ఇశ్రాయేలు నాయకుల్ని, ప్రజల్ని ఖండించడం (23-31)

23 నమ్మకద్రోహులైన అక్కాచెల్లెళ్లు (1-49)

ఒహొలా అష్షూరుతో (5-10)

ఒహొలీబా బబులోనుతో, ఐగుప్తుతో (11-35)

ఇద్దరు అక్కాచెల్లెళ్లకు శిక్ష (36-49)

24 యెరూషలేము తుప్పు పట్టిన వంటపాత్ర (1-14)
యెహెజ్కేలు భార్య మరణం
ఒక సూచన (15-27)

25 అమ్మోనుకు వ్యతిరేకంగా ప్రవచనం (1-7)
మోయాబుకు వ్యతిరేకంగా
ప్రవచనం (8-11)
ఎదోముకు వ్యతిరేకంగా ప్రవచనం (12-14)
ఫిలిష్తియకు వ్యతిరేకంగా ప్రవచనం (15-17)

26 తూరుకు వ్యతిరేకంగా ప్రవచనం (1-21)
"వలలు ఆరబెట్టుకునే చోటు" (5, 14)
రాళ్లను, మట్టిని సముద్రంలో పడేయడం (12)

27 మునిగిపోతున్న తూరు ఓడ గురించి
శోకగీతం (1-36)

28 తూరు రాజుకు వ్యతిరేకంగా ప్రవచనం (1-10)
"నేనొక దేవుణ్ణి" (2, 9)
తూరు రాజు గురించి శోకగీతం (11-19)
'నువ్వు ఏదెనులో ఉండేవాడివి' (13)
"నిన్ను అభిషేకించి, కాపాడే కెరూబుగా
నియమించాను" (14)
'నీలో చెడు కనిపించింది' (15)
సీదోనుకు వ్యతిరేకంగా ప్రవచనం (20-24)
ఇశ్రాయేలు పూర్వస్థితికి వస్తుంది (25, 26)

29 ఫరోకు వ్యతిరేకంగా ప్రవచనం (1-16)
బబులోనుకు జీతం ఐగుప్తు (17-21)

30 ఐగుప్తుకు వ్యతిరేకంగా ప్రవచనం (1-19)
నెబుకద్నెజరు దాడి చేస్తాడు (10)
ఫరో బలం విరగ్గొట్టబడుతుంది (20-26)

31 గొప్ప దేవదారు చెట్టు అయిన ఐగుప్తు
పతనం (1-18)

32 ఫరో, ఐగుప్తు గురించి శోకగీతం (1-16)
ఐగుప్తు సున్నతిలేని వాళ్లతోపాటు
పడివుంటుంది (17-32)

33 కావలివాడి బాధ్యతలు (1-20)
యెరూషలేము నాశనం గురించి వార్త (21, 22)
యెరూషలేము శిథిలాల్లో నివసించేవాళ్లకు
సందేశం (23-29)
ప్రజలు సందేశం ప్రకారం ప్రవర్తించరు (30-33)
"మధురమైన స్వరంతో ప్రణయగీతం పాడే
వ్యక్తిలా" యెహెజ్కేలు (32)
'వాళ్ల మధ్య ఒక ప్రవక్త ఉన్నాడు' (33)

34 ఇశ్రాయేలు కాపరులకు వ్యతిరేకంగా
ప్రవచనం (1-10)
తన గొర్రెల మీద యెహోవాకున్న శ్రద్ధ (11-31)
"నా సేవకుడైన దావీదు" వాటిని
కాస్తాడు (23)
"ఒక శాంతి ఒప్పందం" (25)

35 శేయీరు పర్వతాలకు వ్యతిరేకంగా
ప్రవచనం (1-15)

36 ఇశ్రాయేలు పర్వతాల గురించి ప్రవచనం (1-15)
ఇశ్రాయేలు పునరుద్ధరణ (16-38)
'నా గొప్ప పేరును నేను పవిత్రపర్చు
కుంటాను' (23)
"ఏదెను తోటలా" (35)

37 ఎండిపోయిన ఎముకల లోయ దర్శనం (1-14)
రెండు కర్రల్ని ఒక్కటి చేయడం (15-28)
ఒకే రాజు కింద ఒక్క రాజ్యంగా (22)
శాశ్వతమైన శాంతి ఒప్పందం (26)

38 ఇశ్రాయేలు మీద గోగు దాడి (1-16)
గోగు మీద యెహోవా కోపం (17-23)
'నేను యెహోవానని జనాలు
తెలుసుకుంటాయి' (23)

39 గోగును, అతని సైన్యాల్ని నాశనం
చేయడం (1-10)
హమోను-గోగు లోయలో పాతిపెట్టడం (11-20)
ఇశ్రాయేలు పునరుద్ధరణ (21-29)
ఇశ్రాయేలు మీద దేవుని పవిత్రశక్తి కుమ్మరిం
చబడుతుంది (29)

40 దర్శనంలో యెహెజ్కేలును ఇశ్రాయేలుకు
తీసుకురావడం (1, 2)
యెహెజ్కేలు ఆలయ దర్శనం
చూడడం (3, 4)
ప్రాంగణాలు, ద్వారాలు (5-47)
తూర్పు వైపున్న బయటి ద్వారం (6-16)
బయటి ప్రాంగణం; ఇతర
ద్వారాలు (17-26)

లోపలి ప్రాంగణం, ద్వారాలు (27-37)
ఆలయ సేవ చేసేవాళ్ల గదులు (38-46)
బలిపీఠం (47)
ఆలయం వసారా (48, 49)

41 ఆలయ పవిత్రమైన స్థలం (1-4)
గోడ, పక్కగదులు (5-11)
పడమటి వైపున్న భవనం (12)
భవనాల్ని కొలవడం (13-15ఎ)
పవిత్రమైన స్థలం లోపల (15బి-26)

42 భోజనశాలలు (1-14)
ఆలయం నాలుగు వైపుల్ని కొలవడం (15-20)

43 ఆలయం యెహోవా మహిమతో నిండిపోవడం (1-12)
బలిపీఠం (13-27)

44 తూర్పు ద్వారం మూయబడే ఉండాలి (1-3)
పరదేశుల కోసం నియమాలు (4-9)
లేవీయులకు, యాజకులకు నియమాలు (10-31)

45 పవిత్రమైన కానుక, నగరం (1-6)
ప్రధానుడి భూభాగం (7, 8)
ప్రధానులు నిజాయితీగా నడుచుకోవాలి (9-12)
ప్రజల కానుకలు, ప్రధానుడు (13-25)

46 ఆయా సందర్భాల్లో అర్పణలు (1-15)
ప్రధానుడి ఆస్తి వారసత్వం (16-18)
బలుల మాంసం ఉడకబెట్టే చోట్లు (19-24)

47 ఆలయం నుండి వచ్చే ప్రవాహం (1-12)
నీళ్ల లోతు క్రమక్రమంగా పెరగడం (2-5)
మృత సముద్రంలోని నీళ్లు బాగవ్వడం (8-10)
చిత్తడినేలలు బాగవ్వవు (11)
ఆహారం, స్వస్థత కోసం చెట్లు (12)
దేశ సరిహద్దులు (13-23)

48 దేశాన్ని విభాగించడం (1-29)
నగరం 12 ద్వారాలు (30-35)
నగరం పేరు "యెహోవా అక్కడ ఉన్నాడు" (35)

---

**1** 30వ సంవత్సరం నాలుగో నెల ఐదో
రోజున, నేను చెరలో ఉన్న ప్రజల[a] మధ్య
కెబారు నది పక్కన[b] ఉన్నప్పుడు ఆకాశం తెరు
చుకుంది, నేను దేవుని దర్శనాలు చూశాను.
**2** ఆ నెల ఐదో రోజున (అంటే, యెహోయా
కీను రాజు[c] చెరలోకి వెళ్లిన ఐదో సంవత్సరంలో)
**3** యెహోవా వాక్యం యాజకుడైన బూజీ కుమా
రుడు యెహెజ్కేలు* దగ్గరికి వచ్చింది. ఆ సమ
యంలో అతను కల్దీయుల[d] దేశంలోని కెబారు
నది పక్కన ఉన్నాడు. అక్కడ యెహోవా చెయ్యి
అతని మీదికి వచ్చింది.[e]

**4** నేను చూస్తుండగా, ఉత్తరం వైపు నుండి
భయంకరమైన గాలి[f] వీచింది; ఒక పెద్ద మేఘం,
అగ్నిమయమైన మెరుపులు[g] కనిపించాయి, ఆ
మేఘం చుట్టూ ప్రకాశవంతమైన కాంతి ఆవరించి
ఉంది. ఆ అగ్ని మధ్యలో మెరుస్తున్న లోహం*
లాంటిది ఒకటి కనిపించింది.[a] **5** దానిలో
నాలుగు జీవుల లాంటివి కనిపించాయి,[b]
వాటిలో ప్రతీదాని రూపం మనిషి రూపంలా
ఉంది. **6** ప్రతీదానికి నాలుగు ముఖాలు,
నాలుగు రెక్కలు ఉన్నాయి.[c] **7** వాటి పాదాలు
నిలువుగా ఉన్నాయి, వాటి అరికాళ్లు దూడ అరి
కాళ్లలా ఉన్నాయి, అవి మెరుగుపెట్టిన రాగిలా
మెరుస్తున్నాయి.[d] **8** వాటి నాలుగు పక్కల్లో,
రెక్కల కింద మనిషి చేతులు ఉన్నాయి; ఆ నాలు
గిటికి ముఖాలు, రెక్కలు ఉన్నాయి. **9** వాటి
రెక్కలు ఒకదానికొకటి తాకుతున్నాయి. ప్రతీది
పక్కకు తిరగకుండా తిన్నగా ముందుకు సాగు
తోంది.[e]

1:3 *"దేవుడు బలపరుస్తాడు" అని అర్థం.

1:4 *వెండిబంగారాల మిశ్రమ లోహం.

**1వ అధ్యా.**
a 2రా 24:12, 14
b యెహె 3:15
c 2ది 36:9, 10
d యిర్మీ 22:25
e యెహె 3:14
f 1రా 19:11
g నిర్గ 19:18; కీర్త 97:2, 3

**2వ వరుస**
a యెహె 8:2
b యెహె 10:9, 15; ప్రక 4:6
c యెష 6:2; యెహె 10:20, 21; ప్రక 4:8
d దాని 10:5, 6
e యెహె 10:11, 15

**10** వాటి ముఖాలు ఇలా ఉన్నాయి: ఆ నాలు
గిటిలో ప్రతీదానికి మనిషి ముఖం, దాని కుడి
వైపున సింహం[a] ముఖం, ఎడమవైపున ఎద్దు[b]
ముఖం ఉన్నాయి; ఆ నాలుగిటిలో ప్రతీ
దానికి గద్ద[c] ముఖం కూడా ఉంది.[d] **11** వాటి
ముఖాలు అలా ఉన్నాయి. వాటి రెక్కలు వాటికి
పైగా చాపివున్నాయి. ప్రతీదాని రెక్కల్లో రెండు
ఒకదానికొకటి తాకుతున్నాయి; మరో రెండు
రెక్కలు వాటి శరీరాల్ని కప్పుతున్నాయి.[e]

**12** వాటిలో ప్రతీది తిన్నగా ముందుకు సాగు
తోంది, పవిత్రశక్తి* ఎటు నడిపిస్తే అవి అటు
వెళ్తున్నాయి.[f] వెళ్లేటప్పుడు అవి పక్కకు తిరగవు.
**13** ఆ జీవుల రూపం మండుతున్న నిప్పుల్లా
ఉంది, ఆ జీవుల మధ్య దివిటీల లాంటివి అటూ
ఇటూ కదులుతూ ఉన్నాయి, ఆ దివిటీల అగ్ని
ప్రకాశవంతంగా ఉంది, ఆ అగ్నిలో నుండి మెరు
పులు వస్తున్నాయి.[g] **14** ఆ జీవులు అటూ
ఇటూ వెళ్తున్నప్పుడు వాటి కదలికలు మెరుపు
తీగల్లా ఉన్నాయి.

**15** నేను ఆ జీవుల్ని చూస్తుండగా, నాలుగు
ముఖాలున్న ఆ జీవుల్లో ప్రతీదాని పక్కన
భూమ్మీద ఒక చక్రం కనిపించింది.[h] **16** ఆ
చక్రాలు, వాటి ఆకారం లేతపచ్చ రాయిలా
మెరుస్తున్నట్టు కనిపించింది, చూడడానికి ఆ
నాలుగూ ఒకేలా ఉన్నాయి. వాటి ఆకారం,
నిర్మాణం ఒక చక్రంలో ఇంకో చక్రం ఉన్నట్టు
కనిపించింది.* **17** అవి కదిలేటప్పుడు, పక్కకు
తిరగకుండానే నాలుగు దిక్కుల్లో ఏ దిక్కు
కైనా వెళ్లగలవు. **18** ఆ చక్రాలు సంభ్రమాశ్చ
ర్యాలు పుట్టించేంత ఎత్తుగా ఉన్నాయి, ఆ నాలుగు
చక్రాల బయటి అంచుల చుట్టూ అంతటా కళ్లు
ఉన్నాయి.[i] **19** ఆ జీవులు కదిలినప్పుడల్లా
వాటితోపాటు ఆ చక్రాలు కూడా కదిలేవి, ఆ
జీవులు భూమ్మీద నుండి పైకి లేచినప్పుడు
చక్రాలు కూడా పైకి లేచేవి.[j] **20** పవిత్రశక్తి
వాటిని ఎక్కడికి నడిపిస్తుందో, అది ఎక్కడెక్కడికి
వెళ్తుందో అవి అక్కడికి వెళ్తాయి. ఆ జీవులు
పైకి లేచిన ప్రతీసారి, వాటితోపాటు ఆ చక్రాలు
కూడా పైకి లేచేవి, ఎందుకంటే వాటిమీద పనిచేసే
పవిత్రశక్తే ఆ చక్రాల్లో కూడా ఉంది. **21** అవి
కదిలినప్పుడు ఇవి కూడా కదిలేవి; అవి కదల
కుండా ఉన్నప్పుడు ఇవి కూడా కదలకుండా
ఉండేవి; అవి భూమ్మీద నుండి పైకి లేచినప్పుడు,
వాటితోపాటు ఆ చక్రాలు కూడా పైకి లేచేవి,
ఎందుకంటే ఆ జీవుల మీద పనిచేసే పవిత్రశక్తే
ఆ చక్రాల్లో కూడా ఉంది.

**22** ఆ జీవుల తలల పైన, సంభ్రమాశ్చర్యాలు
పుట్టించే మంచులాంటి తళతళలాడే విశాలం
ఒకటి కనిపించింది, అది వాటి తలలకు పైగా
వ్యాపించివుంది.[a] **23** ఆ విశాలం కింద వాటి
రెక్కలు ఒకదానికొకటి నిటారుగా ఉన్నాయి.*
ప్రతీ జీవి రెండు రెక్కలతో తన శరీరం ఒక
వైపును, రెండు రెక్కలతో మరో వైపును కప్పు
కునివుంది. **24** నేను వాటి రెక్కల చప్పుడు
విన్నాను, అది జలప్రవాహాల శబ్దంలా, సర్వశక్తి
మంతుని స్వరంలా ఉంది.[b] అవి కదిలినప్పుడు
ఆ శబ్దం సైన్యం శబ్దంలా ఉంది. అవి కదలకుండా
ఉన్నప్పుడు, తమ రెక్కల్ని దించుతాయి.

**25** వాటి తలల పైన ఉన్న విశాలం
మీద ఒక స్వరం వినిపించింది. (అవి కదల
కుండా ఉన్నప్పుడు, తమ రెక్కల్ని దించుతాయి.)
**26** వాటి తలల పైన ఉన్న విశాలం మీద నీలం
రాయి లాంటిది ఒకటి కనిపించింది,[c] అది సింహా
సనంలా ఉంది.[d] ఆ సింహాసనం మీద ఒకా
యన కూర్చుని ఉన్నాడు, ఆయన రూపం మనిషి
రూపంలా ఉంది.[e] **27** ఆయన నడుము నుండి
పైవరకు, చుట్టూ అగ్ని ఉన్న మెరిసే లోహంలా*
నాకు కనిపించాడు;[f] నడుము నుండి కింది
వరకు ఆయన అగ్నిలా కనిపించాడు.[g]
ఆయన చుట్టూ ప్రకాశవంతమైన కాంతి ఉంది,
**28** అది వర్షం పడే రోజున మేఘంలో కనిపించే
ఇంద్రధనుస్సు కాంతిలా ఉంది.[h] ఆయన చుట్టూ
ఉన్న ప్రకాశవంతమైన కాంతి అలా కనిపించింది.
అది యెహోవా మహిమలా కనిపించింది.[i] అది
చూసినప్పుడు నేను సాష్టాంగపడ్డాను, మాట్లాడు
తున్న ఒక వ్యక్తి స్వరం నాకు వినిపించింది.

**1వ అధ్యా.**
a 2స 17:10 సామె 28:1
b సామె 14:4
c యోబు 39:27, 29
d యెహె 10:14, 15 ప్రక 4:7
e యెష 6:2
f కీర్త 103:20 హెబ్రీ 1:7, 14
g దాని 7:9, 10
h యెహె 10:9-13 ప్రక 4:7
i సామె 15:3 జెక 4:10
j యెహె 10:15-17

**2వ వరుస**
a యెహె 10:1
b యెహె 43:2 ప్రక 14:2
c నిర్గ 24:10 కీర్త 96:6 యెహె 10:1
d 1రా 22:19 కీర్త 99:1 యెష 6:1 ప్రక 4:2
e దాని 7:9
f యెహె 8:2
g ద్వితీ 4:24 కీర్త 104:1, 2
h ప్రక 4:3
i నిర్గ 24:16, 17

**1:12** *పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి. **1:16** *ఒకే అక్షం మీద 90 డిగ్రీల కోణంలో ఒకదాని కొకటి జతచేయబడి ఉండవచ్చు.

**1:23** *లేదా "నిటారుగా చాపబడివున్నాయి" అయ్యుంటుంది. **1:27** *వెండిబంగారాల మిశ్రమ లోహం.

**2** అప్పుడు ఆయన నాతో ఇలా అన్నాడు:
“మానవ కుమారుడా,* లేచి నిలబడు,
నేను నీతో మాట్లాడాలి.”[a] **2** ఆయన నాతో
మాట్లాడినప్పుడు, పవిత్రశక్తి* నాలోకి వచ్చి
నన్ను నిలబెట్టింది. అప్పుడు నేను ఆయన నాతో
మాట్లాడుతున్న మాటలు విన్నాను.

**3** ఆయన నాతో ఇలా అన్నాడు: “మానవ
కుమారుడా, నేను నిన్ను ఇశ్రాయేలు ప్రజల దగ్గ
రికి, నా మీద తిరుగుబాటు చేసిన తిరుగుబా
టుదారులైన జనాల[b] దగ్గరికి పంపిస్తున్నాను.[c]
వాళ్లూ, వాళ్ల పూర్వీకులూ ఈ రోజు వరకు
నాకు వ్యతిరేకంగా పాపం చేస్తూ వచ్చారు.[d]
**4** మొండివాళ్లూ, కఠిన హృదయులూ అయిన
ప్రజల[e] దగ్గరికి నేను నిన్ను పంపిస్తున్నాను;
నువ్వు వాళ్లతో, ‘సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా అంటున్నాడు’ అని చెప్పాలి. **5** వాళ్ల
విషయానికొస్తే, వాళ్లు తిరుగుబాటు చేసే
ప్రజలు[f] కాబట్టి వాళ్లు విన్నా, వినకపోయినా
తమ మధ్య ఒక ప్రవక్త ఉన్నాడని మాత్రం ఖచ్చి
తంగా తెలుసుకుంటారు.[g]

**6** “అయితే మానవ కుమారుడా, నీ చుట్టూ
ముళ్లపొదలు, ముళ్లు ఉన్నా,*[h] నువ్వు తేళ్ల
మధ్య నివసిస్తున్నా వాళ్లకు గానీ వాళ్ల మాట
లకు గానీ భయపడకు.[i] వాళ్లు తిరుగుబాటు చేసే
ప్రజలు, అయినా వాళ్ల మాటలకు భయపడకు,[j]
వాళ్ల ముఖాల్ని చూసి బెదిరిపోకు.[k] **7** వాళ్లు
విన్నా, వినకపోయినా నువ్వు నా మాటల్ని
వాళ్లకు చెప్పాలి, ఎంతైనా వాళ్లు తిరుగుబాటు
చేసే ప్రజలు.[l]

**8** “కానీ మానవ కుమారుడా, నేను నీకు
చెప్పేది విను. నువ్వు తిరుగుబాటు చేసే ఈ
ప్రజల్లా తయారవ్వకు. నీ నోరు తెరిచి, నేను నీకు
ఇచ్చేది తిను.”[m]

**9** నేను చూసినప్పుడు, ఒక చెయ్యి నా దగ్గ
రికి చాపబడింది,[n] రాయబడిన ఒక గ్రంథపు
చుట్ట[o] ఆ చేతిలో ఉంది. **10** ఆయన దాన్ని నా
ముందు విప్పాడు, అది రెండు వైపులా రాయబడి
ఉంది.[a] అందులో శోకగీతాలు, దుఃఖంతో-రోద
నతో నిండిన మాటలు రాసివున్నాయి.[b]

**3** తర్వాత ఆయన నాతో ఇలా అన్నాడు:
“మానవ కుమారుడా, నీ ముందు ఉన్న
దాన్ని* తిను. నువ్వు ఈ గ్రంథపు చుట్టను తిని,
వెళ్లి ఇశ్రాయేలు ఇంటివాళ్లతో మాట్లాడు.”[c]

**2** కాబట్టి నేను నోరు తెరిచాను, ఆయన నాతో
ఆ గ్రంథపు చుట్టను తినిపించాడు. **3** తర్వాత
ఆయన నాతో, “మానవ కుమారుడా, నేను నీకు
ఇస్తున్న ఈ గ్రంథపు చుట్టను తిని దానితో నీ
కడుపు నింపుకో” అన్నాడు. నేను దాన్ని తిన్నాను,
అది నా నోటికి తేనెలా తియ్యగా ఉంది.[d]

**4** ఆయన నాతో ఇలా అన్నాడు: “మానవ
కుమారుడా, నువ్వు ఇశ్రాయేలు ఇంటివాళ్ల
మధ్యకు వెళ్లి నా మాటలు వాళ్లకు చెప్పు.
**5** నేను నిన్ను కష్టమైన భాష, తెలియని భాష
మాట్లాడే ప్రజల దగ్గరికి కాదుగానీ ఇశ్రాయేలు
ఇంటివాళ్ల దగ్గరికి పంపిస్తున్నాను. **6** నీకు
అర్థంకాని కష్టమైన భాష, తెలియని భాష
మాట్లాడే అనేక జనాల దగ్గరికి నిన్ను పంపట్లేదు.
ఒకవేళ వాళ్ల దగ్గరికి నేను నిన్ను పంపిస్తే, వాళ్లు
నువ్వు చెప్పేది వింటారు.[e] **7** అయితే ఇశ్రా
యేలు ఇంటివాళ్లు నువ్వు చెప్పేది వినరు, ఎందు
కంటే నేను చెప్పేది వినడం వాళ్లకు ఇష్టం లేదు.[f]
ఇశ్రాయేలు ఇంటివాళ్లందరూ మొండివాళ్లు, కఠిన
హృదయులు.[g] **8** ఇదిగో! నేను నీ ముఖాన్ని
వాళ్ల ముఖమంత కఠినంగా చేశాను, నీ నుదు
రును వాళ్ల నుదురంత కఠినంగా చేశాను.[h]
**9** నేను నీ నుదురును చెకుముకి రాయి కంటే
గట్టిగా, వజ్రంలా చేశాను.[i] వాళ్లకు భయపడకు,
వాళ్ల ముఖాలు చూసి బెదిరిపోకు,[j] ఎందుకంటే
వాళ్లు తిరుగుబాటు చేసే ప్రజలు.”

**10** ఆయన నాతో ఇంకా ఇలా అన్నాడు:
“మానవ కుమారుడా, నేను నీకు చెప్పే మాట
లన్నిటినీ మనసుపెట్టి విను. **11** చెరలో ఉన్న
నీ ప్రజల మధ్యకు వెళ్లి వాళ్లతో మాట్లాడు.[k] వాళ్లు
విన్నా, వినకపోయినా,[l] ‘సర్వోన్నత ప్రభువైన
యెహోవా ఇలా అంటున్నాడు’ అని చెప్పు.”

---

**2:1** *“మానవ కుమారుడు”; ఈ మాట యెహెజ్కేలు పుస్తకంలో 93 సార్లు కనిపిస్తుంది, ఇది మొదటిసారి. **2:2** *పదకోశంలో “రూ-ఆహ్; న్యూమా” చూడండి. **2:6** *లేదా “ఈ ప్రజలు మొండిగా, గుచ్చుకునే వాటిలా ఉన్నా” అయ్యుంటుంది.

**3:1** *అక్ష., “నీకు దొరికినదాన్ని.”

**2వ అధ్యా.**
a దాని 10:11
b యెష 1:4
c 2ది 36:15
d ద్వితీ 9:24, యిర్మీ 3:25, అపో 7:51
e యెహె 3:7
f యెహె 12:2
g యెహె 3:11, యెహె 33:4, 15, యెహె 33:33, యోహా 15:22, అపో 20:26
h మీకా 7:4
i 2రా 1:15, లూకా 12:4
j యెష 51:7
k యిర్మీ 1:8, యెహె 3:9
l యిర్మీ 1:17
m యిర్మీ 15:16, ప్రక 10:9, 10
n యిర్మీ 1:9
o యెహె 3:1

**2వ వరుస**
a ప్రక 5:1
b యెహె 19:1

**3వ అధ్యా.**
c ప్రక 10:9, 10
d కీర్త 119:103, యిర్మీ 15:16, ప్రక 10:9, 10
e యోనా 3:4, 5, మత్త 11:21
f లూకా 10:16
g నిర్గ 34:9, యిర్మీ 3:3, యిర్మీ 5:3
h యిర్మీ 1:18, 19, యిర్మీ 15:20, మీకా 3:8
i యెష 50:7
j యిర్మీ 17:18
k 2రా 24:12, 14
l యెహె 2:5

**12** అప్పుడు ఒక శక్తి* నన్ను తీసుకెళ్లింది;[a]
నా వెనక ఒక గొప్ప స్వరం వినిపించింది, అది
"యెహోవా మహిమకు ఆయన స్థలంలో స్తుతి
కలగాలి" అని అంది. **13** ఆ జీవుల రెక్కలు
ఒకదానికొకటి తాకుతున్న శబ్దం,[b] వాటి పక్క
నున్న చక్రాల శబ్దం,[c] ఒక గొప్ప స్వరం నాకు
వినిపించాయి. **14** ఆ శక్తి* నన్ను పట్టు
కుని తీసుకెళ్తుండగా నేను దుఃఖంతో, కోపంతో
వెళ్లాను; యెహోవా చెయ్యి నా మీద బలంగా
ఉండిపోయింది. **15** కాబట్టి నేను కెబారు
నది పక్కన[d] తేలాబీబులో నివసిస్తున్న బంది
లైన ప్రజల దగ్గరికి వెళ్లి, వాళ్లు నివసిస్తున్న
చోటే ఉండిపోయాను; నేను నిర్ఘాంతపోయిన
స్థితిలో[e] ఏడురోజులు వాళ్ల మధ్య ఉన్నాను.

**16** ఏడురోజుల తర్వాత యెహోవా వాక్యం
నా దగ్గరికి వచ్చి ఇలా అంది:

**17** "మానవ కుమారుడా, నేను నిన్ను ఇశ్రా
యేలు ఇంటివాళ్లకు కావలివాడిగా నియమిం
చాను;[f] నువ్వు నా నోటి నుండి ఏదైనా మాట
విన్నప్పుడు, నా హెచ్చరికను వాళ్లకు చెప్పాలి.[g]
**18** 'నువ్వు ఖచ్చితంగా చనిపోతావు' అని నేను
దుష్టుడితో అన్నప్పుడు, నువ్వు అతన్ని హెచ్చరిం
చకపోతే, అతను తన తప్పుడు మార్గం నుండి
పక్కకుమళ్లి బ్రతికుండేలా[h] అతనికి హెచ్చరిక
చేయకపోతే, అతను దుష్టుడు కాబట్టి తన
దోషాన్ని బట్టి చనిపోతాడు,[i] కానీ అతని
రక్తానికి నేను నిన్ను బాధ్యునిగా ఎంచుతాను.*[j]
**19** అయితే నువ్వు దుష్టుణ్ణి హెచ్చరించినా,
అతను తన దుష్టత్వం నుండి, చెడ్డ మార్గం
నుండి పక్కకు మళ్లకపోతే, అతను తన దోషాన్ని
బట్టి చనిపోతాడు; నువ్వు మాత్రం తప్పకుండా
నీ ప్రాణాన్ని కాపాడుకుంటావు.[k] **20** అయితే
నీతిమంతుడు తన నీతిని విడిచిపెట్టి తప్పు#
చేస్తే, నేను అతని మార్గంలో అడ్డంకుల్ని పెడ
తాను, అతను చనిపోతాడు.[l] నువ్వు అతన్ని
హెచ్చరించలేదు కాబట్టి అతను తన పాపాన్ని
బట్టి చనిపోతాడు, అతని నీతికార్యాల్ని నేను
గుర్తు చేసుకోను; అయితే అతని రక్తానికి నేను
నిన్ను బాధ్యునిగా ఎంచుతాను.*[a] **21** ఒక
వేళ, పాపం చేయొద్దని నువ్వు నీతిమంతుణ్ణి
హెచ్చరించినప్పుడు అతను పాపం చేయకుండా
ఉంటే, అతను హెచ్చరిక స్వీకరించాడు కాబట్టి
ఖచ్చితంగా బ్రతికుంటాడు;[b] నువ్వు కూడా నీ
ప్రాణాన్ని కాపాడుకుంటావు."

**22** అక్కడ యెహోవా చెయ్యి నా మీదికి
వచ్చింది. ఆయన నాతో, "లేచి, లోయ మైదా
నానికి వెళ్లు, అక్కడ నేను నీతో మాట్లాడతాను"
అన్నాడు. **23** కాబట్టి నేను లేచి లోయ మైదా
నానికి వెళ్లాను. ఇదిగో! యెహోవా మహిమ
అక్కడ ఉంది,[c] అది కెబారు నది పక్కన
నేను చూసిన మహిమలా ఉంది.[d] దాన్ని చూసి
నేను సాష్టాంగపడ్డాను. **24** అప్పుడు పవిత్ర
శక్తి నాలోకి ప్రవేశించి నన్ను నిలబెట్టింది;[e]
ఆయన నాతో ఇలా అన్నాడు:

"నువ్వు నీ ఇంట్లోకి వెళ్లి, తలుపులు
వేసుకో. **25** మానవ కుమారుడా, నువ్వు వాళ్ల
మధ్యకు వెళ్లకుండా వాళ్లు నిన్ను తాళ్లతో
కట్టేస్తారు. **26** నేను నీ నాలుకను నీ అంగి
లికి అంటుకుపోయేలా చేస్తాను; నువ్వు మూగవా
డివి అవుతావు, వాళ్లను సరిదిద్దలేవు, ఎందుకంటే
వాళ్లు తిరుగుబాటు చేసే ప్రజలు. **27** అయితే
నేను నీతో మాట్లాడినప్పుడు నీ నోరు
తెరుస్తాను, అప్పుడు నువ్వు వాళ్లతో, 'సర్వోన్నత
ప్రభువైన యెహోవా ఇలా అంటున్నాడు' అని
చెప్పాలి.[f] వినేవాళ్లను విననీ,[g] విననివాళ్లను
వినకపోనీ, ఎంతైనా వాళ్లు తిరుగుబాటు చేసే
ప్రజలు.[h]

**4** "మానవ కుమారుడా, నువ్వు ఒక ఇటుక
తీసుకుని నీ ముందు పెట్టుకో. దానిమీద
యెరూషలేము నగరాన్ని చెక్కు. **2** దానికి
ముట్టడి వేయి.[i] దానికి ఎదురుగా ముట్టడిగోడ
కట్టు,[j] ముట్టడిదిబ్బ నిలబెట్టు,[k] దాని ముందు
శిబిరాలు వేయి, దాని చుట్టూ యుద్ధ యంత్రాలు
ఉంచు.[l] **3** ఒక ఇనుప రేకు* తీసుకుని,
దాన్ని నీకూ నగరానికీ మధ్య ఇనుప గోడలా
నిలబెట్టు. దానివైపు నీ ముఖం తిప్పి ఉంచు, అది
ముట్టడి కింద ఉన్నట్టు అవుతుంది; నువ్వు దాన్ని

---

**3:12, 14** *ఇక్కడ ఉపయోగించిన హీబ్రూ పదం పవిత్రశక్తిని గానీ ఒక దేవదూతను గానీ సూచించవచ్చు. **3:18, 20** *లేదా "లెక్క అడుగుతాను." **3:20** #లేదా "అన్యాయం."

**4:3** *లేదా "ఇనుప పెనం."

---

**3వ అధ్యా.**
a యెహె 8:3
b యెహె 1:24
c యెహె 10:16
d యెహె 1:3
e యిర్మీ 23:9
f యెష 21:8 యెష 62:6 యిర్మీ 6:17
g యెష 58:1 యెహె 33:7
h అపొ 2:40 1తి 4:16
i యెహె 33:4
j యెహె 33:8
k యెహె 33:9 అపొ 18:6 అపొ 20:26
l యెహె 18:24, 26 యెహె 33:12, 18

**2వ వరుస**
a లేవీ 19:17 యెహె 33:6 హెబ్రీ 13:17
b సామె 17:10 యెహె 33:14, 15 యాకో 5:19, 20
c యెహె 1:27, 28
d యెహె 1:1
e యెహె 2:2 దాని 10:19
f యెహె 24:27 యెహె 33:22
g మత్త 11:15
h యెష 30:9

**4వ అధ్యా.**
i 2రా 24:11 యిర్మీ 39:1
j 2రా 25:1
k యిర్మీ 6:6 యిర్మీ 32:24
l యెహె 21:22

ముట్టడించాలి. ఇది ఇశ్రాయేలు ఇంటివాళ్లకు
సూచనగా ఉంటుంది.[a]
4 “తర్వాత, నువ్వు నీ ఎడమపక్కకు తిరిగి
పడుకుని ఇశ్రాయేలు ఇంటివాళ్ల దోషాన్ని
నీ మీద* వేసుకోవాలి.[b] నువ్వు ఎన్ని రోజులు
ఆ పక్కకు తిరిగి పడుకుంటావో అన్ని
రోజులు వాళ్ల దోషాన్ని భరిస్తావు. 5 వాళ్లు
దోషం చేస్తూ వచ్చిన సంవత్సరాల ప్రకారం[c]
నేను నీకు 390 రోజులు నియమిస్తాను, నువ్వు
ఇశ్రాయేలు ఇంటివాళ్ల దోషాన్ని భరిస్తావు.
6 నువ్వు ఆ రోజుల్ని పూర్తిచేయాలి.
“ఆ తర్వాత నువ్వు నీ కుడిపక్కకు తిరిగి
పడుకుని, సంవత్సరానికి ఒక రోజు చొప్పున
40 రోజులు యూదా ఇంటివాళ్ల దోషాన్ని[d]
భరిస్తావు. సంవత్సరానికి ఒక రోజు చొప్పున
నేను నీకు నియమించాను. 7 నువ్వు నీ
చెయ్యి మీద ఉన్న చొక్కాను పైకి మడిచి,
యెరూషలేము ముట్టడివైపు[e] నీ ముఖం తిప్పు
కుని దానికి వ్యతిరేకంగా ప్రవచించాలి.
8 “ఇదిగో! నీ ముట్టడి రోజులు పూర్తయ్యే
వరకు నువ్వు ఒక పక్క నుండి మరో పక్కకు
తిరగకుండా నేను నిన్ను తాళ్లతో కట్టేస్తాను.
9 “నువ్వు గోధుమలు, బార్లీ, పెద్ద చిక్కుళ్లు,
చిక్కుడు గింజలు, సజ్జలు, పొడుగు గోధు
మలు* తీసుకొని వాటిని ఒక గిన్నెలో వేసు
కుని, వాటితో నీ కోసం రొట్టెలు చేసుకోవాలి.
నువ్వు పక్కకు తిరిగి పడుకునే 390 రోజులూ
వాటిని తింటావు.[f] 10 నువ్వు కొలత ప్రకారం
రోజుకు 20 షెకెల్‌ల* ఆహారం తింటావు.
నువ్వు దాన్ని నిర్ణీత సమయాల్లో తింటావు.
11 “అలాగే నువ్వు కొలత ప్రకారం ఒక
హిన్‌లో ఆరో వంతు* నీళ్లు తాగుతావు. నువ్వు ఆ
నీళ్లను నిర్ణీత సమయాల్లో తాగుతావు.
12 “నువ్వు దాన్ని గుండ్రటి బార్లీ రొట్టెను
తిన్నట్టు తినాలి; నువ్వు మనుషుల మలాన్ని
వంటచెరకుగా ఉపయోగించి వాళ్లు చూస్తుండగా
ఆ రొట్టెను కాల్చాలి.” 13 యెహోవా ఇంకా
ఇలా అన్నాడు: “నేను వాళ్లను చెదరగొట్టే
దేశాల మధ్య ఇశ్రాయేలీయులు ఇలా అప
విత్రంగా తమ రొట్టెలు తింటారు.”[a]
14 అప్పుడు నేను ఇలా అన్నాను: “అయ్యో,
సర్వోన్నత ప్రభువైన యెహోవా, అలా కాదు!
నేను చిన్నప్పటి నుండి చనిపోయిన జంతువు
మాంసాన్ని గానీ, చీల్చబడిన జంతువు
మాంసాన్ని గానీ తినడం వల్ల అపవిత్రుణ్ణి
కాలేదు,[b] అపవిత్రమైన మాంసమే ఎప్పుడూ
నా నోట్లోకి వెళ్లలేదు.”[c]
15 అప్పుడు ఆయన నాతో, “సరే, మను
షుల మలానికి బదులుగా పశువుల పేడను ఉప
యోగించుకో, దానిమీద నీ రొట్టెలు కాల్చుకో”
అని అన్నాడు. 16 తర్వాత ఆయన నాతో
ఇలా అన్నాడు: “మానవ కుమారుడా, ఇదిగో
నేను యెరూషలేములో ఆహార సరఫరాను నిలి
పేస్తున్నాను,*[d] వాళ్లు ఎంతో ఆందోళనతో తమ
ఆహారాన్ని కొలత ప్రకారం తింటారు,[e] తమ
నీళ్లను భయంభయంగా కొలుచుకొని తాగు
తారు.[f] 17 రొట్టెలకు, నీళ్లకు కొరత ఏర్ప
డడం వల్ల వాళ్లు నిర్ఘాంతపోయి ఒకరినొకరు
చూసుకుంటారు, తమ దోషంవల్ల కృశించి
పోతారు.

**5** “మానవ కుమారుడా, నువ్వు మంగలి
కత్తిలా వాడడానికి ఒక పదునైన కత్తి
తీసుకో. దానితో నీ తలను, గడ్డాన్ని క్షౌరం
చేసుకో; తర్వాత ఒక త్రాసు తీసుకుని ఆ వెంట్రు
కల్ని తూచి వాటిని మూడు భాగాలు చేయి.
2 ముట్టడి రోజులు పూర్తయినప్పుడు[g] నువ్వు
ఒక భాగాన్ని తీసుకుని నగరం* లోపల అగ్నితో
కాల్చేయి. తర్వాత రెండో భాగాన్ని తీసుకొని
నగరం చుట్టూ కత్తితో వాటిని నరుకు,[h] ఆ
తర్వాత మూడో భాగాన్ని గాల్లోకి విసిరేయి,
నేను ఖడ్గం తీసి వాటిని తరుముతాను.[i]
3 “నువ్వు వాటిలో కొన్ని వెంట్రుకల్ని తీసు
కొని నీ వస్త్రం మడతల్లో* కట్టుకో.

4వ అధ్యా.
a యెహె 12:6 యెహె 24:24
b 2రా 17:21
c సం 14:34 1రా 12:19, 20
d 2రా 23:27
e యిర్మీ 52:4
f యెహె 4:5

2వ వరుస
a హోషే 9:3
b నిర్గ 22:31 లేవీ 11:40
c ద్వితీ 14:3 యెష 65:4 యెష 66:17
d లేవీ 26:26 యెహె 5:16
e 2రా 25:3 యిర్మీ 37:21 విలా 4:9 విలా 5:9, 10
f యెహె 12:18

5వ అధ్యా.
g యిర్మీ 9:21 యెహె 4:8
h యిర్మీ 15:2
i లేవీ 26:33 యెహె 5:12

4:4 *అక్ష., “దాని మీద,” అంటే యెహెజ్కేలు ఎడమ వైపు మీద. 4:9 *ఇవి ప్రాచీన ఐగుప్తులో పండే తక్కువ రకం గోధుమలు. 4:10 *దాదాపు 230 గ్రాములు. అనుబంధం B14 చూడండి. 4:11 *దాదాపు 600 మి.లీ. అనుబంధం B14 చూడండి.

4:16 *అక్ష., “రొట్టెల కర్రల్ని విరగ్గొడుతున్నాను.” ఇవి రొట్టెల్ని నిల్వచేయడానికి ఉపయోగించే కర్రల్ని సూచిస్తుండవచ్చు. 5:2 *అక్ష., “ఆమె.” 5:3 *లేదా “చెంగున.”

**4** ఇంకొన్ని వెంట్రుకలు తీసుకుని వాటిని
అగ్నిలో వేసి కాల్చేయి. దానినుండి అగ్ని బయ
ల్దేరి ఇశ్రాయేలు ఇంటివాళ్లందరికీ వ్యాపిస్తుంది.[a]

**5** "సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
చెప్తున్నాడు: 'ఇది యెరూషలేము. నేను దాన్ని
జనాల మధ్య ఉంచాను, దాని చుట్టూ దేశాలు
ఉన్నాయి. **6** కానీ అది నా న్యాయనిర్ణయా
లకు, శాసనాలకు ఎదురుతిరిగి తన చుట్టూ
ఉన్న జనాల కన్నా, దేశాల కన్నా చెడ్డగా
ప్రవర్తించింది.[b] ఎందుకంటే వాళ్లు నా న్యాయనిర్ణ
యాల్ని తిరస్కరించారు, నా శాసనాల ప్రకారం
నడుచుకోలేదు.'

**7** "అందుకే సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా చెప్తున్నాడు: 'మీరు నా శాసనాల ప్రకారం
నడుచుకోకుండా, నా న్యాయనిర్ణయాల్ని పాటిం
చకుండా మీ చుట్టూ ఉన్న జనాల న్యాయ
నిర్ణయాల్ని అనుసరించి వాటి కన్నా ఘోరంగా
తయారయ్యారు[c] కాబట్టి, **8** సర్వోన్నత ప్రభు
వైన యెహోవా ఇలా చెప్తున్నాడు: "నగరమా,
నేను నీకు విరోధిని అయ్యాను,[d] జనాలు
చూస్తుండగా నేను నీకు తీర్పు తీరుస్తాను.[e]
**9** నువ్వు చేసిన అసహ్యమైన పనులన్నిటిని
బట్టి నేను ఇంతకు ముందెప్పుడూ చేయనిది
నీకు చేస్తాను, అలాంటిది ఇంకెప్పుడూ
చేయను కూడా.[f]

**10** "'"కాబట్టి నీలో ఉన్న తండ్రులు తమ
కుమారుల్ని తింటారు,[g] కుమారులు తమ
తండ్రుల్ని తింటారు; నేను నీకు తీర్పుతీర్చి నీలో
మిగిలిన వాళ్లందర్నీ అన్నివైపులకు* చెదరగొడ
తాను."'[h]

**11** "సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
చెప్తున్నాడు: 'నువ్వు నీ హేయమైన విగ్రహా
లన్నిటితో, నీ అసహ్యమైన పనులన్నిటితో నా
పవిత్రమైన స్థలాన్ని అపవిత్రపర్చావు[i] కాబట్టి,
నా జీవం తోడు, నేను కూడా నిన్ను తిరస్క
రిస్తాను;* నా కన్ను జాలిపడదు, నేను కనికరం
చూపించను.[j] **12** నీలో మూడోవంతు మంది
నీ మధ్య తెగులు వల్ల చనిపోతారు లేదా కరువు
వల్ల నశించిపోతారు. ఇంకో మూడోవంతు మంది
నీ చుట్టూ ఖడ్గం వల్ల చనిపోతారు.[a] చివరి
మూడోవంతు మందిని నేను అన్నివైపులకు*
చెదరగొడతాను, ఖడ్గం తీసి వాళ్లను తరుము
తాను.[b] **13** అప్పుడు నా కోపం చల్లారుతుంది,
వాళ్లమీద నా ఆగ్రహం తగ్గిపోతుంది, నాకు ఉప
శమనం కలుగుతుంది.[c] నేను వాళ్ల మీద నా
ఆగ్రహం పూర్తిగా వెళ్లగక్కిన తర్వాత, సంపూర్ణ
భక్తిని కోరుకునే యెహోవానైన[d] నేను వాళ్లతో
మాట్లాడానని వాళ్లు తెలుసుకుంటారు.

**14** "'నేను నిన్ను పాడుబడ్డ స్థలంగా
మారుస్తాను, చుట్టుపక్కల దేశాల మధ్య, దారిలో
వెళ్లే వాళ్లందరి కళ్లకు నిందగా చేస్తాను.[e]
**15** నేను కోపంతో, ఆగ్రహంతో, కఠినమైన
శిక్షలతో నీకు తీర్పు తీర్చినప్పుడు నువ్వు చుట్టు
పక్కల దేశాలకు నిందగా, ఎగతాళిగా, హెచ్చరి
కగా, భయంకరంగా తయారౌతావు.[f] యెహోవా
నైన నేనే ఈ మాట చెప్పాను.

**16** "'నేను మిమ్మల్ని నాశనం చేయడానికి
కరువు అనే ప్రాణాంతకమైన బాణాల్ని మీ మీదికి
పంపిస్తాను. నేను పంపించే బాణాలు మిమ్మల్ని
నాశనం చేస్తాయి.[g] నేను మీ ఆహార సరఫరాను
నిలిపేసి* మీ కరువును తీవ్రతరం చేస్తాను.[h]
**17** నేను మీ మీదికి కరువును, క్రూరమృ
గాల్ని పంపిస్తాను,[i] అవి మీ పిల్లల్ని చంపేస్తాయి.
తెగులు, రక్తపాతం మిమ్మల్ని ఉక్కిరిబిక్కిరి
చేస్తాయి, నేను నీ మీదికి ఖడ్గాన్ని రప్పిస్తాను.[j]
యెహోవానైన నేనే ఈ మాట చెప్పాను.'"

**6** యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గరికి వచ్చి
ఇలా అంది: **2** "మానవ కుమారుడా,
ఇశ్రాయేలు పర్వతాల వైపు నీ ముఖం తిప్పి
వాటికి వ్యతిరేకంగా ప్రవచించు. **3** నువ్వు
ఇలా అనాలి, 'ఇశ్రాయేలు పర్వతాల్లారా,
సర్వోన్నత ప్రభువైన యెహోవా చెప్పేది
వినండి: పర్వతాలతో, కొండలతో, వాగులతో,
లోయలతో సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
చెప్తున్నాడు: "ఇదిగో! నేను మీ మీదికి
ఖడ్గాన్ని రప్పించి, మీ ఉన్నత స్థలాల్ని

**5:10, 12** *అక్ష., "ప్రతీ గాలికి." **5:11** *లేదా "నీ సంఖ్య తగ్గిస్తాను."

**5:16** *అక్ష., "మీ రొట్టెల కర్రల్ని విరగ్గొట్టి." ఇవి రొట్టెల్ని నిల్వచేయడానికి ఉపయోగించే కర్రల్ని సూచిస్తుండవచ్చు.

**5వ అధ్యా.**
a యిర్మీ 4:4
b యెహె 16:46, 47
c 2రా 21:9, 11 యిర్మీ 2:11
d యిర్మీ 21:5 యెహె 15:7
e ద్వితీ 29:22, 24 1రా 9:8 విలా 2:15
f విలా 4:6 దాని 9:12
g లేవీ 26:29 యిర్మీ 19:9 విలా 4:10
h లేవీ 26:33 ద్వితీ 28:64
i లేవీ 20:3 2రా 21:1, 7 2ది 36:14 యిర్మీ 32:34
j విలా 2:21 యెహె 7:4

**2వ వరుస**
a యిర్మీ 14:12 యిర్మీ 15:2 యిర్మీ 21:9
b లేవీ 26:33 యిర్మీ 9:16 యిర్మీ 42:16
c యెహె 16:42
d నిర్గ 20:3, 5 నిర్గ 34:14 ద్వితీ 6:15
e ద్వితీ 28:37 1రా 9:7 నెహె 2:17
f కీర్త 79:4 యిర్మీ 24:9 విలా 2:15 విలా 3:61, 62
g ద్వితీ 32:23
h లేవీ 26:26 యెహె 4:16
i లేవీ 26:22 ద్వితీ 32:24 యెహె 14:21 యెహె 33:27
j యెహె 21:3

నాశనం చేస్తాను. **4** మీ బలిపీఠాలు పడ
గొట్టబడతాయి, మీ ధూపస్తంభాలు విరగ్గొట్టబడ
తాయి,[a] మీలో చంపబడినవాళ్లను నేను మీ
అసహ్యమైన విగ్రహాల* ముందు పడేస్తాను.[b]
**5** నేను ఇశ్రాయేలు ప్రజల శవాల్ని వాళ్ల అసహ్య
మైన విగ్రహాల ముందు పడేస్తాను, మీ
ఎముకల్ని మీ బలిపీఠాల చుట్టూ విసి
రేస్తాను.[c] **6** మీరు నివసించే ప్రాంతాలన్నిట్లో
నగరాలు పాడైపోతాయి,[d] ఉన్నత స్థలాలు
పడగొట్టబడి పాడుబడిన స్థితిలో ఉంటాయి.[e]
మీ బలిపీఠాలు పడగొట్టబడి ముక్కలుముక్కలు
చేయబడతాయి, మీ అసహ్యమైన విగ్రహాలు
నశించిపోతాయి, మీ ధూపస్తంభాలు విరగ్గొట్టబ
డతాయి, మీ చేతుల పనులు తుడిచిపెట్టుకుపో
తాయి. **7** చంపబడినవాళ్లు మీ మధ్య పడివుం
టారు,[f] అప్పుడు నేను యెహోవానని మీరు
తెలుసుకుంటారు.[g]

**8** “‘“అయితే నేను మీలో కొంతమంది మిగి
లేలా చేస్తాను, మీరు ఆయా దేశాల్లోకి చెది
రిపోయినప్పుడు ఆ జనాల మధ్య మీలో కొంత
మంది ఖడ్గాన్ని తప్పించుకుంటారు.[h] **9** అలా
తప్పించుకున్నవాళ్లు తాము బందీలుగా వెళ్లిన
జనాల మధ్య నన్ను గుర్తుచేసుకుంటారు.[i] నన్ను
విడిచిపెట్టిన తమ వ్యభిచార హృదయాన్ని బట్టి,
తమ అసహ్యమైన విగ్రహాల్ని ఎంతో కోరుకున్న
తమ కళ్లను బట్టి[j] నా హృదయం ముక్కలైం
దని[k] వాళ్లు గ్రహిస్తారు. తాము చేసిన
అసహ్యమైన చెడ్డ పనులన్నిటిని బట్టి వాళ్లు
సిగ్గుపడతారు, వాటిని అసహ్యించుకుంటారు.[l]
**10** నేను యెహోవానని, వాళ్ల మీదికి ఈ విపత్తు
తీసుకొస్తానని నేను చెప్పిన మాట వట్టి మాట
కాదని వాళ్లు తెలుసుకుంటారు.”’[m]

**11** “సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
చెప్తున్నాడు: ‘ఇశ్రాయేలు ఇంటివాళ్లు చేసిన
అసహ్యమైన చెడ్డ పనులన్నిటిని బట్టి నీ
చేతులు చరుచుకొని, నీ పాదంతో నేలను
తన్ని, ఏడువు; ఎందుకంటే వాళ్లు ఖడ్గం
వల్ల, కరువు వల్ల, తెగులు వల్ల చనిపోతారు.[n]
**12** దూరంగా ఉన్నవాళ్లు తెగులు వల్ల చనిపో
తారు, దగ్గర్లో ఉన్నవాళ్లు ఖడ్గం వల్ల చనిపోతారు;
వీటిని తప్పించుకుని మిగిలినవాళ్లు కరువు వల్ల
చనిపోతారు. వాళ్ల మీద నాకున్న ఆగ్రహాన్ని
నేను పూర్తిగా వెళ్లగక్కుతాను.[a] **13** వాళ్లలో
చంపబడినవాళ్లు తమ అసహ్యమైన విగ్రహాల
మధ్య, తమ బలిపీఠాల చుట్టూ, ప్రతీ ఎత్తైన
కొండ మీద, పర్వత శిఖరాలన్నిటి మీద,
పచ్చని ప్రతీ చెట్టు కింద, పెద్దపెద్ద చెట్ల
కొమ్మల కింద పడినప్పుడు, అంటే తమ అసహ్య
మైన విగ్రహాలన్నిటినీ సంతోషపెట్టడానికి వాళ్లు
పరిమళ అర్పణలు[b] అర్పించిన ప్రతీచోట వాళ్ల
శవాలు పడినప్పుడు[c] నేను యెహోవానని వాళ్లు
తెలుసుకుంటారు.[d] **14** నేను వాళ్లకు వ్యతిరే
కంగా నా చెయ్యి చాపి, ఆ దేశాన్ని నిర్జనంగా
చేస్తాను; వాళ్ల నివాస స్థలాలన్నీ దిబ్లా దగ్గరున్న
ఎడారి* కన్నా నిర్మానుష్యంగా తయారౌతాయి.
అప్పుడు నేను యెహోవానని వాళ్లు తెలుసు
కుంటారు.’”

**7** యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గరికి
వచ్చి ఇలా అంది: **2** “మానవ కుమా
రుడా, సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇశ్రా
యేలు దేశం గురించి ఇలా అంటున్నాడు: ‘అంతం
వచ్చింది! దేశం నలుమూలల మీదికి అంతం
వచ్చేసింది. **3** అంతం ఇప్పుడు నీ మీదికి వచ్చే
సింది, నేను నీ మీద నా ఆగ్రహాన్ని పూర్తిగా
వెళ్లగక్కుతాను, నీ మార్గాల ప్రకారం నీకు తీర్పు
తీర్చి, నీ అసహ్యమైన పనులన్నిటిని బట్టి నిన్ను
లెక్క అడుగుతాను. **4** నా కన్ను నీ మీద జాలి
పడదు, నేను కనికరపడను.[e] నేను నీ మార్గాల
ఫలితాల్ని నీ మీదికి రప్పిస్తాను, నీ అసహ్యమైన
పనుల పర్యవసానాల్ని నువ్వు అనుభవిస్తావు.[f]
అప్పుడు నేను యెహోవానని నువ్వు తెలుసు
కుంటావు.’[g]

**5** “సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
చెప్తున్నాడు: ‘ఇదిగో! ఒక విపత్తు, ఒక అసా
ధారణ విపత్తు వస్తోంది.[h] **6** ఒక అంతం రాబో
తుంది; అది వస్తుంది; అది హఠాత్తుగా నీ
మీదికి వస్తుంది. ఇదిగో! అది వస్తోంది. **7** దేశ
నివాసీ, నీ వంతు* వచ్చేసింది. ఆ సమయం

**6:4** *ఇక్కడ ఉపయోగించిన హీబ్రూ పదం పేడకు సంబంధించినది. తిరస్కార భావాన్ని వ్యక్తం చేసేందుకు దాన్ని వాడతారు.

**6:14** *పదకోశం చూడండి. **7:7** *లేదా “పూల దండ” అయ్యుంటుంది.

**6వ అధ్యా.**
a యెష 27:9
b లేవీ 26:30
c యిర్మీ 8:1, 2
d యిర్మీ 2:15; యిర్మీ 32:29; మీకా 3:12
e యెహె 16:39
f యిర్మీ 14:18
g యెహె 7:4
h యిర్మీ 30:10; యిర్మీ 44:28; యెహె 14:22
i ద్వితీ 30:1, 2; కీర్త 137:1
j సం 15:39
k కీర్త 78:40, 41; యెష 63:10
l యెహె 20:43; యెహె 36:31
m యెహె 33:29; దాని 9:12; జెక 1:6
n యిర్మీ 15:2; యిర్మీ 16:4; యెహె 5:12

**2వ వరుస**
a యెహె 5:13
b యెహె 20:28
c యిర్మీ 8:2
d యెహె 12:15

**7వ అధ్యా.**
e యెహె 5:11
f యిర్మీ 16:18; యెహె 16:43
g యెహె 6:13
h 2రా 21:12; దాని 9:12

వస్తోంది, ఆ రోజు దగ్గరపడింది.[a] పర్వతాల
మీద సంతోష కేకలకు బదులు అల్లకల్లోలం
వినిపిస్తోంది.

8 “ ‘అతి త్వరలో నేను నీ మీద నా కోపాన్ని
కుమ్మరిస్తాను,[b] నీ మీద నా ఆగ్రహాన్ని పూర్తిగా
వెళ్లగక్కుతాను,[c] నీ మార్గాల ప్రకారం నీకు
తీర్పు తీర్చి, నీ అసహ్యమైన పనులన్నిటిని బట్టి
నిన్ను లెక్క అడుగుతాను. 9 నా కన్ను జాలి
పడదు, నేను కనికరపడను.[d] నేను నీ మార్గాల
ఫలితాల్ని నీ మీదికి రప్పిస్తాను, నీ అసహ్యమైన
పనుల పర్యవసానాల్ని నువ్వు అనుభవిస్తావు.
అప్పుడు యెహోవానైన నేను నిన్ను శిక్షిస్తున్నా
నని నువ్వు తెలుసుకుంటావు.[e]

10 “ ‘ఇదిగో, ఆ రోజు! ఇదిగో, అది వస్తోంది![f]
నీ వంతు* వచ్చేసింది; దండం మొగ్గ తొడిగింది,
అహంకారం మొలకెత్తింది. 11 దౌర్జన్యం దుష్ట
దండంగా మారింది.[g] వాళ్లు గానీ, వాళ్ల సంపద
గానీ, వాళ్ల సమూహాలు గానీ, వాళ్ల ఘనత గానీ
మిగలవు. 12 ఆ సమయం వస్తుంది, ఆ రోజు
వస్తుంది. కొనేవాడు సంతోషించకూడదు, అమ్మే
వాడు ఏడ్వకూడదు, ఎందుకంటే వాళ్ల సమూ
హమంతటి మీద నా ఆగ్రహం రగులుకుంది.*[h]
13 అమ్మినవాడు ప్రాణాలతో తప్పించుకున్నా
తాను అమ్మినదాని దగ్గరికి తిరిగిరాడు, ఎందు
కంటే ఈ దర్శనంలోని విషయాలు సమూహమం
తటి మీదికి వస్తాయి. ఎవ్వరూ తిరిగిరారు, తన
దోషం కారణంగా* ఎవ్వరూ ప్రాణాలు కాపాడు
కోలేరు.

14 “ ‘వాళ్లు బాకా ఊదారు,[i] ప్రతీ ఒక్కరు
సిద్ధంగా ఉన్నారు, కానీ ఎవ్వరూ యుద్ధానికి
వెళ్లడం లేదు; ఎందుకంటే నా ఆగ్రహం సమూ
హమంతటి మీద రగులుకుంది.[j] 15 బయట
ఖడ్గం ఉంది,[k] లోపలేమో తెగులు, కరువు
ఉన్నాయి. పొలంలో ఉన్నవాళ్లు ఖడ్గం వల్ల
చనిపోతారు, నగరంలో ఉన్నవాళ్లను కరువు,
తెగులు మింగేస్తాయి.[l] 16 ఏదోరకంగా తప్పిం
చుకున్నవాళ్లు పర్వతాలకు వెళ్తారు, లోయల్లో
నివసించే పావురాల్లా ప్రతీ వ్యక్తి తన దోషాన్ని
బట్టి మూల్గుతాడు.[a] 17 వాళ్లందరి చేతులు
చచ్చుబడిపోతాయి, వాళ్లందరి మోకాళ్ల మీదుగా
నీళ్లు కారతాయి.*[b] 18 వాళ్లు గోనెపట్ట కట్టు
కున్నారు,[c] వాళ్లకు భయం పట్టుకుంది. ప్రతీ
ఒక్కరు అవమానాలపాలు అవుతారు, ప్రతీ తల
బోడి అవుతుంది.*[d]

19 “ ‘వాళ్లు తమ వెండిని వీధుల్లో పడేస్తారు,
తమ బంగారాన్ని అసహ్యించుకుంటారు.
యెహోవా ఉగ్రత రోజున వాళ్ల వెండి గానీ,
బంగారం గానీ వాళ్లను రక్షించలేదు.[e] వాళ్లకు
తృప్తి ఉండదు, వాళ్ల కడుపు నిండదు, ఎందు
కంటే అది* వాళ్లకు అడ్డుగా తయారై వాళ్ల
దోషానికి కారణమైంది. 20 వాళ్లు తమ ఆభ
రణాల అందాన్ని చూసుకొని గర్వపడ్డారు,
వాటితో* తమ అసహ్యమైన ప్రతిమల్ని, హేయ
మైన విగ్రహాల్ని చేసుకున్నారు.[f] అందుకే వాళ్లు
దాన్ని అసహ్యించుకునేలా చేస్తాను. 21 నేను
దాన్ని* విదేశీయులకు దోపుడుసొమ్ముగా,
భూమ్మీది దుష్టులకు కొల్లసొమ్ముగా ఇస్తాను,
వాళ్లు దాన్ని అపవిత్రపరుస్తారు.

22 “ ‘నేను వాళ్ల నుండి నా ముఖాన్ని పక్కకు
తిప్పుకుంటాను,[g] వాళ్లు నా చాటైన చోటును*
అపవిత్రపరుస్తారు, దోపిడీదారులు దానిలోకి
ప్రవేశించి దాన్ని అపవిత్రపరుస్తారు.[h]

23 “ ‘సంకెళ్లు*[i] తయారుచేయండి; ఎందు
కంటే దేశం రక్తసిక్తమైన తీర్పులతో,[j] నగరం
దౌర్జన్యంతో నిండిపోయాయి.[k] 24 జనాల
న్నిట్లో అత్యంత ఘోరమైనవాళ్లను నేను రప్పి
స్తాను,[l] వాళ్లు దేశ నివాసుల ఇళ్లను స్వాధీనం చేసు
కుంటారు,[m] నేను బలాఢ్యుల గర్వాన్ని
పూర్తిగా అణచివేస్తాను, వాళ్ల పవిత్రమైన
స్థలాలు అపవిత్రపర్చబడతాయి.[n] 25 వేదన
వచ్చినప్పుడు వాళ్లు శాంతి కోసం వెదుకుతారు,

7:10 *లేదా “పూలదండ” అయ్యుంటుంది. 7:12 *అంటే, నాశనం అందరి మీదికి వస్తుంది కాబట్టి ఆస్తిని కొనేవాడు గానీ అమ్మేవాడు గానీ లాభం పొందడు. 7:13 *లేదా “తన దోషం ద్వారా” అయ్యుంటుంది.

7:17 *అంటే, భయంతో మూత్ర విసర్జన వల్ల. 7:18 *అంటే, దుఃఖంతో గుండు చేసుకుంటారు. 7:19 *అంటే, వాళ్ల వెండిబంగారాలు. 7:20 *అంటే, తమ వెండిబంగారు వస్తువులతో. 7:21 *అంటే, విగ్రహాలు చేయడానికి ఉపయోగించిన వాళ్ల వెండి బంగారాల్ని. 7:22 *యెహోవా పవిత్రమైన స్థలంలోని అత్యంత లోపలి భాగాన్ని సూచిస్తుందని తెలుస్తోంది. 7:23 *అంటే, చెరగా తీసుకెళ్లడానికి.

7వ అధ్యా.
a జెఫ 1:14
b 2ది 34:21
c యిర్మీ 7:20 యెహె 5:13
d యిర్మీ 13:14
e యెష 66:6 యెహె 33:29
f జెఫ 1:14
g యెష 59:6 యిర్మీ 6:7 మీకా 6:12
h జెఫ 1:18
i యిర్మీ 4:5
j యిర్మీ 7:20 యిర్మీ 12:12
k లేవీ 26:25
l యిర్మీ 14:18 యెహె 5:12

2వ వరుస
a యెష 59:11
b యెహె 21:7
c యెష 3:24
d యెష 22:12
e సామె 11:4 జెఫ 1:18
f 2రా 21:1, 7 యిర్మీ 7:30
g యిర్మీ 18:17
h 2ది 36:19 విలా 1:10
i యిర్మీ 39:6, 7 విలా 3:7
j 2రా 21:16 2రా 24:3, 4 యిర్మీ 2:34 యెహె 9:9
k యెష 59:6 మీకా 2:2
l ద్వితీ 28:48-51 యెహె 21:31 హబ 1:6
m యిర్మీ 6:12 విలా 5:2
n యెహె 21:2

కానీ అది దొరకదు.[a] **26** ఒక విపత్తు తర్వాత
మరో విపత్తు, ఒక నివేదిక తర్వాత మరో నివే
దిక వస్తుంటాయి, ప్రజలు ప్రవక్త దగ్గర దర్శనం
కోసం చూస్తారు,[b] అయితే యాజకుల దగ్గర
ఉపదేశం,* పెద్దల దగ్గర సలహా# లేకుండా
పోతాయి.[c] **27** రాజు ఏడుస్తుంటాడు,[d] ప్రధా
నుడు నిరాశలో మునిగిపోతాడు, దేశ ప్రజల
చేతులు భయంతో వణికిపోతాయి. నేను వాళ్ల
మార్గాల ప్రకారం వాళ్లతో వ్యవహరిస్తాను, వాళ్లు
తీర్పు తీర్చినట్టే వాళ్లకు తీర్పు తీరుస్తాను.
అప్పుడు నేను యెహోవానని వాళ్లు తెలుసు
కుంటారు.’ ”[e]

**8** ఆరో సంవత్సరం, ఆరో నెల, ఐదో
రోజున నేను నా ఇంట్లో కూర్చొని ఉన్నాను,
యూదా పెద్దలు నా ముందు కూర్చొని ఉన్నారు,
అప్పుడు సర్వోన్నత ప్రభువైన యెహోవా చెయ్యి
అక్కడ నన్ను పట్టుకుంది. **2** నేను చూస్తుం
డగా, అగ్ని లాంటి ఆకారం నాకు కనిపించింది;
ఆయన నడుము నుండి కింది వరకు అగ్నిలా
కనిపించింది,[f] నడుము నుండి పైవరకు
మెరుస్తున్న లోహంలా* ప్రకాశవంతంగా కనిపిం
చింది.[g] **3** తర్వాత ఆయన, చెయ్యిలా కనిపిం
చినదాన్ని చాపి, నా జుట్టు పట్టుకున్నాడు, అప్పుడు
ఒక శక్తి* నన్ను భూమ్యాకాశాల మధ్యకు ఎత్తి
దేవుని దర్శనాల ద్వారా యెరూషలేముకు తీసు
కొచ్చింది; ఆలయానికి ఉత్తరం వైపున్న లోపలి
ద్వార ప్రవేశం దగ్గరికి,[h] రోషం పుట్టించే
రోష విగ్రహం ఉన్న చోటికి[i] తీసుకొచ్చింది.
**4** ఇదిగో! ఇశ్రాయేలు దేవుని మహిమ అక్కడ
ఉంది,[j] అది నేను లోయ మైదానంలో చూసిన
మహిమలా ఉంది.[k]

**5** అప్పుడు ఆయన నాతో, “మానవ కుమా
రుడా, దయచేసి తల ఎత్తి ఉత్తరం వైపు చూడు”
అని అన్నాడు. నేను తల ఎత్తి ఉత్తరం వైపు
చూశాను; ఇదిగో అక్కడ, అంటే బలిపీఠం
ద్వారానికి ఉత్తరం వైపున ప్రవేశ మార్గంలో ఆ
రోష విగ్రహం ఉంది. **6** ఆయన నాతో ఇలా
అన్నాడు: “మానవ కుమారుడా, నేను నా పవిత్ర
మైన స్థలం నుండి దూరంగా వెళ్లేలా[a] ఇశ్రాయేలు
ఇంటివాళ్లు ఇక్కడ ఎలాంటి ఘోరమైన, అసహ్య
మైన పనులు చేస్తున్నారో[b] చూస్తున్నావు కదా?
అయితే ఇంతకన్నా ఘోరమైన, అసహ్యమైన
వాటిని నువ్వు చూస్తావు.”

**7** తర్వాత ఆయన నన్ను ప్రాంగణం ప్రవేశం
దగ్గరికి తీసుకొచ్చాడు, నేను చూసినప్పుడు
గోడలో ఒక రంధ్రం కనిపించింది. **8** ఆయన,
“మానవ కుమారుడా, దయచేసి ఆ రంధ్రాన్ని
పెద్దది చేయి” అని నాతో అన్నాడు. నేను ఆ
రంధ్రాన్ని పెద్దది చేశాను, అప్పుడు నాకు
ఒక ప్రవేశ మార్గం కనిపించింది. **9** ఆయన
నాతో ఇలా అన్నాడు: “నువ్వు లోపలికి
వెళ్లి, వాళ్లు ఇక్కడ చేస్తున్న అసహ్యమైన చెడ్డ
పనుల్ని చూడు.” **10** కాబట్టి నేను లోపలికి
వెళ్లి చూశాను, అప్పుడు నాకు పాకే జీవుల,
హేయమైన జంతువుల[c] అన్నిరకాల రూపాలు,
ఇశ్రాయేలు ఇంటివాళ్ల అసహ్యమైన విగ్రహా
లన్నీ*[d] కనిపించాయి; అవి చుట్టూ గోడ మీద
చెక్కి ఉన్నాయి. **11** ఇశ్రాయేలు ఇంటివాళ్ల 70
మంది పెద్దలు వాటి ముందు నిలబడి ఉన్నారు,
వాళ్లలో షాఫాను[e] కుమారుడైన యజన్యా కూడా
ఉన్నాడు. ప్రతీ ఒక్కరి చేతిలో ఒక ధూప
పాత్ర ఉంది, పరిమళ ధూపం పొగ పైకి
లేస్తూ ఉంది.[f] **12** అప్పుడు ఆయన నాతో ఇలా
అన్నాడు: “మానవ కుమారుడా, ఇశ్రాయేలు
ఇంటివాళ్ల పెద్దల్లో ప్రతీ ఒక్కరు చీకట్లో, తమ
విగ్రహాలు ఉన్న లోపలి గదుల్లో ఏంచేస్తున్నారో
చూస్తున్నావా? వాళ్లు, ‘యెహోవా మమ్మల్ని
చూడట్లేదు. యెహోవా దేశాన్ని విడిచిపెట్టేశాడు’
అని చెప్పుకుంటున్నారు.”[g]

**13** ఆయన నాతో ఇంకా ఇలా అన్నాడు:
“వాళ్లు చేస్తున్న ఇంతకన్నా ఘోరమైన,
అసహ్యమైన పనుల్ని నువ్వు చూస్తావు.”
**14** ఆయన నన్ను యెహోవా మందిర ఉత్తర
ద్వార ప్రవేశం దగ్గరికి తీసుకొచ్చాడు, అక్కడ
కొంతమంది స్త్రీలు కూర్చొని తమ్మూజు దేవుడి
గురించి ఏడ్వడం నేను చూశాను.

**7వ అధ్యా.**
a యెష 57:21; యిర్మీ 8:15
b యిర్మీ 21:1, 2; యిర్మీ 37:17
c కీర్త 74:9; విలా 2:9; యెహె 20:3
d యిర్మీ 52:10
e యెహె 6:13

**8వ అధ్యా.**
f దాని 7:9
g యెహె 1:4, 27
h యిర్మీ 20:2; యెహె 9:2
i ద్వితీ 32:16
j నిర్గ 40:34
k యెహె 1:27, 28

**2వ వరుస**
a యిర్మీ 26:4, 6
b 2ది 36:14
c లేవీ 11:10
d నిర్గ 20:4, 5
e 2రా 22:3, 4; 2రా 25:22; యిర్మీ 26:24
f యెహె 16:17, 18
g యెష 29:15; యెహె 9:9

**7:26** *లేదా “ధర్మశాస్త్రం.” #లేదా “ఆలోచన.” **8:2** *వెండిబంగారాల మిశ్రమ లోహం. **8:3** *ఇక్కడ ఉపయోగించిన హీబ్రూ పదం పవిత్రశక్తిని గానీ ఒక దేవదూతను గానీ సూచించవచ్చు.

**8:10** *ఇక్కడ ఉపయోగించిన హీబ్రూ పదం పేడకు సంబంధించినది. తిరస్కార భావాన్ని వ్యక్తం చేసేందుకు దాన్ని వాడతారు.

**15** ఆయన నాతో ఇంకా ఇలా అన్నాడు: “మానవ కుమారుడా, నువ్వు దీన్ని చూస్తున్నావు కదా? ఇంతకన్నా ఘోరమైన, అసహ్యమైన వాటిని నువ్వు చూస్తావు.”[a] **16** అప్పుడు ఆయన నన్ను యెహోవా మందిర లోపలి ప్రాంగణానికి[b] తీసుకొచ్చాడు. అక్కడ యెహోవా ఆలయ ప్రవేశం దగ్గర, వసారాకీ బలిపీఠానికీ మధ్య సుమారు 25 మంది పురుషులు ఉన్నారు; వాళ్ల వీపులు యెహోవా ఆలయం వైపుకు, వాళ్ల ముఖాలు తూర్పు వైపుకు తిరిగివున్నాయి; వాళ్లు తూర్పున ఉన్న సూర్యునికి వంగి నమస్కారం చేస్తున్నారు.[c]

**17** ఆయన నాతో ఇలా అన్నాడు: “మానవ కుమారుడా, నువ్వు ఇది చూస్తున్నావు కదా? యూదా ఇంటివాళ్లు ఈ అసహ్యమైన పనులు చేయడం, దేశాన్ని దౌర్జన్యంతో నింపేయడం,[d] నాకు కోపం తెప్పిస్తూ ఉండడం అంత చిన్న విషయమా? ఇదిగో, వాళ్లు నా ముక్కు దగ్గరికి కొమ్మను* తెస్తున్నారు. **18** కాబట్టి నేను తీవ్రమైన కోపంతో చర్య తీసుకుంటాను. నా కన్ను జాలిపడదు, నేను కనికరపడను.[e] వాళ్లు నా చెవుల్లో ఎంత గట్టిగా మొరపెట్టినా నేను వినను.”[f]

**9** తర్వాత ఆయన బిగ్గరగా ఇలా అన్నాడు: “నగరాన్ని శిక్షించేవాళ్లను పిలిపించండి, వాళ్లలో ప్రతీ ఒక్కరు తమ చేతిలో నాశనం చేసే ఆయుధం తీసుకొని రావాలి!”

**2** అప్పుడు ఆరుగురు మనుషులు ఉత్తర దిక్కున ఉన్న పైద్వారం[g] వైపు నుండి రావడం నేను చూశాను, ప్రతీ ఒక్కరి చేతిలో నలగ్గొట్టే ఆయుధం ఉంది; వాళ్ల మధ్య నారవస్త్రాలు ధరించిన ఒక వ్యక్తి ఉన్నాడు, అతని నడుముకు కార్యదర్శి* సిరాబుడ్డి# ఉంది; వాళ్లు లోపలికి వచ్చి, రాగి బలిపీఠం[h] దగ్గర నిలబడ్డారు.

**3** అప్పుడు ఇశ్రాయేలు దేవుని మహిమ[i] కెరూబుల పైనుండి లేచి, మందిర గడప దగ్గరికి వచ్చింది;[j] ఆయన, నారవస్త్రాలు ధరించి నడుముకు కార్యదర్శి సిరాబుడ్డి కట్టుకున్న వ్యక్తిని పిలిచాడు. **4** యెహోవా ఆ వ్యక్తికి ఇలా చెప్పాడు: “నువ్వు యెరూషలేము నగరమంతటా తిరిగి, నగరంలో జరుగుతున్న అసహ్యమైన పనులన్నిటిని బట్టి[a] ఎవరైతే నిట్టూరుస్తూ, మూల్గుతూ ఉన్నారో[b] వాళ్ల నొసళ్ల మీద గుర్తు వేయి.”

**5** మిగతావాళ్లకు ఆయన ఇలా చెప్పాడు: “మీరు అతని వెంట నగరంలోకి వెళ్లి ప్రజల్ని హతం చేయండి. మీ కన్ను జాలిపడకూడదు, మీరు కనికరపడకూడదు.[c] **6** వృద్ధుల్ని, యౌవనుల్ని, కన్యల్ని, చిన్నపిల్లల్ని, స్త్రీలను అందర్నీ చంపేయండి.[d] అయితే ఆ గుర్తు ఉన్న వాళ్ల జోలికి వెళ్లకండి.[e] మీరు నా పవిత్రమైన స్థలం నుండి మొదలుపెట్టాలి.”[f] దాంతో వాళ్లు మందిరం ఎదుట ఉన్న పెద్దలతో[g] మొదలుపెట్టారు. **7** అప్పుడు ఆయన వాళ్లతో, “మందిరాన్ని అపవిత్రపర్చండి, ప్రాంగణాల్ని చనిపోయినవాళ్లతో నింపండి.[h] వెళ్లండి!” అన్నాడు. కాబట్టి వాళ్లు వెళ్లి నగరంలోని ప్రజల్ని చంపేశారు.

**8** వాళ్లు ప్రజల్ని చంపుతున్నప్పుడు, నేనొక్కడినే మిగిలిపోయాను, అప్పుడు నేను సాష్టాంగపడి, “అయ్యో, సర్వోన్నత ప్రభువైన యెహోవా! నువ్వు యెరూషలేము మీద నీ కోపాన్ని కుమ్మరిస్తూ, ఇశ్రాయేలులో మిగిలిన వాళ్లందర్నీ నాశనం చేస్తావా?”[i] అని అరిచాను.

**9** అప్పుడు ఆయన నాతో ఇలా అన్నాడు: “ఇశ్రాయేలు, యూదా ఇంటివాళ్ల దోషం చాలాచాలా ఎక్కువగా ఉంది.[j] దేశం రక్తపాతంతో నిండిపోయింది,[k] నగరం అవినీతితో నిండిపోయింది. వాళ్లు, ‘యెహోవా దేశాన్ని విడిచిపెట్టేశాడు, యెహోవా చూడట్లేదు’ అని చెప్పుకుంటున్నారు.[l] **10** అయితే నా కన్ను జాలిపడదు, నేను కనికరం చూపించను.[m] వాళ్ల మార్గాల పర్యవసానాల్ని నేను వాళ్ల తలల మీదికి తీసుకొస్తాను.”

**11** అప్పుడు, నారవస్త్రాలు ధరించి నడుముకు సిరాబుడ్డి కట్టుకున్న వ్యక్తి తిరిగొచ్చి, “నువ్వు నాకు ఆజ్ఞాపించినట్టే చేశాను” అని చెప్పాడు.

**8వ అధ్యా.**
a 2ది 36:14
b 2ది 4:9
c ద్వితీ 4:19; 2రా 17:16; యిర్మీ 8:1, 2
d 2రా 21:16; యిర్మీ 19:4; యెహె 9:9
e యెహె 5:11; యెహె 7:9
f యెష 1:15; మీకా 3:4

**9వ అధ్యా.**
g యిర్మీ 20:2; యెహె 8:3
h 2ది 4:1
i యెహె 3:23; యెహె 8:3, 4; యెహె 11:22
j యెహె 10:4

**2వ వరుస**
a యెహె 5:11
b కీర్త 119:53; 2పే 2:7, 8
c నిర్గ 32:26, 27; యెహె 7:4
d 2ది 36:17
e నిర్గ 12:23; యెహో 2:17-19; ప్రక 9:4
f 2రా 25:18, 21; యిర్మీ 25:29
g యెహె 8:11
h విలా 2:21
i ఆది 18:23; యెహె 11:13
j యెష 1:4
k 2రా 21:16; యిర్మీ 2:34; మత్త 23:30
l యెష 29:15; యెహె 8:12
m యెహె 5:11

8:17 *విగ్రహారాధనలో ఉపయోగించే కొమ్మను సూచిస్తుందని తెలుస్తోంది. 9:2 *లేదా “లేఖికుడు.” #అక్ష., “సిరా కొమ్ము.”

**10** నేను చూస్తుండగా, కెరూబుల తలల పైనున్న విశాలం మీద నీలం రాయి లాంటిది ఒకటి కనిపించింది, అది సింహాసనంలా ఉంది.[a] **2** అప్పుడు ఆయన నారవస్త్రాలు ధరించిన వ్యక్తితో,[b] “కెరూబుల కిందున్న తిరిగే చక్రాల[c] మధ్యకు ప్రవేశించి, కెరూబుల మధ్య ఉన్న నిప్పుల్ని రెండు చేతుల నిండా తీసుకొని[d] నగరం మీద చల్లు”[e] అన్నాడు. కాబట్టి నేను చూస్తుండగా ఆ వ్యక్తి ప్రవేశించాడు.

**3** ఆ వ్యక్తి ప్రవేశించినప్పుడు కెరూబులు మందిరం కుడివైపున నిలబడ్డారు, అప్పుడు లోపలి ప్రాంగణమంతా మేఘం కమ్ముకుంది. **4** యెహోవా మహిమ[f] కెరూబుల నుండి లేచి మందిరం గడప దగ్గరికి వచ్చింది, దాంతో మెల్ల మెల్లగా మందిరమంతా మేఘం కమ్ముకుంది,[g] ప్రాంగణం యెహోవా మహిమ తేజస్సుతో నిండిపోయింది. **5** కెరూబుల రెక్కల చప్పుడు బయటి ప్రాంగణం వరకు వినిపించింది, ఆ శబ్దం సర్వశక్తిమంతుడైన దేవుడు మాట్లాడినట్టు ఉంది.[h]

**6** అప్పుడు ఆయన నారవస్త్రాలు ధరించిన వ్యక్తికి ఇలా ఆజ్ఞాపించాడు: “తిరిగే చక్రాల మధ్య నుండి, కెరూబుల మధ్య నుండి నిప్పు తీసుకో.” దాంతో ఆ వ్యక్తి ప్రవేశించి చక్రం పక్కన నిలబడ్డాడు. **7** అప్పుడు ఒక కెరూబు, ఆ కెరూబుల మధ్యవున్న నిప్పు వైపు చెయ్యి చాపి కొన్ని నిప్పుల్ని[i] తీసుకుని నారవస్త్రాలు ధరించిన వ్యక్తి[j] రెండు చేతుల్లో పెట్టాడు, ఆ వ్యక్తి వాటిని తీసుకొని బయటికి వెళ్లాడు. **8** కెరూబుల రెక్కల కింద మనిషి చేతుల లాంటివి ఉన్నాయి.[k]

**9** నేను చూస్తుండగా, కెరూబుల పక్కన నాలుగు చక్రాలు కనిపించాయి, ఒక్కో కెరూబు పక్కన ఒక్కో చక్రం ఉంది; ఆ చక్రాలు లేత పచ్చ రాయిలా మెరుస్తున్నట్టు కనిపించాయి.[l] **10** ఆ నాలుగు చక్రాలు చూడడానికి ఒకేలా ఉన్నాయి, అవి ఒక చక్రంలో ఇంకో చక్రం ఉన్నట్టు కనిపించాయి. **11** అవి కదిలినప్పుడు పక్కకు తిరగకుండానే నాలుగు దిక్కుల్లో ఏ దిక్కుకైనా వెళ్లగలవు. ఎందుకంటే అవి పక్కకు తిరగకుండానే, ముఖం ఏ వైపు ఉంటే ఆ వైపుకు వెళ్తాయి. **12** కెరూబుల శరీరాల నిండా, వీపుల నిండా, చేతుల నిండా, రెక్కల నిండా కళ్లు ఉన్నాయి, అలాగే ఆ నాలుగు కెరూబుల పక్కన ఉన్న చక్రాలు కూడా చుట్టూ కళ్లతో నిండి ఉన్నాయి.[a] **13** చక్రాల విషయానికొస్తే, ఒక స్వరం వాటిని, “తిరిగే చక్రాలు!” అని పిలవడం నేను విన్నాను.

**14** ప్రతీ కెరూబుకు నాలుగు ముఖాలు ఉన్నాయి. మొదటి ముఖం కెరూబు ముఖం, రెండో ముఖం మనిషి ముఖం, మూడో ముఖం సింహం ముఖం, నాలుగో ముఖం గద్ద ముఖం.[b]

**15** అప్పుడు కెరూబులు లేచారు, కెబారు నది[c] దగ్గర నేను చూసింది ఆ జీవుల్నే.* **16** కెరూబులు కదిలినప్పుడు వాళ్ల పక్కన చక్రాలు కూడా కదిలేవి; కెరూబులు భూమ్మీద నుండి పైకి లేవడానికి తమ రెక్కల్ని ఎత్తినప్పుడు, చక్రాలు పక్కకు తిరిగేవి కావు, వాళ్ల నుండి దూరంగా వెళ్లేవి కావు.[d] **17** వాళ్లు కదలకుండా ఉన్నప్పుడు చక్రాలు కూడా కదలకుండా ఉండేవి; వాళ్లు లేచినప్పుడు వాళ్లతోపాటు చక్రాలు కూడా లేచేవి; ఎందుకంటే ఆ జీవుల* మీద పనిచేస్తున్న పవిత్రశక్తే# ఆ చక్రాల్లో కూడా ఉంది.

**18** అప్పుడు యెహోవా మహిమ[e] మందిరం గడప దగ్గర నుండి బయల్దేరి కెరూబుల మీద నిలిచింది.[f] **19** నేను చూస్తుండగా ఆ కెరూబులు తమ రెక్కలు పైకెత్తి భూమ్మీద నుండి పైకి లేచారు. వాళ్లు బయల్దేరినప్పుడు వాళ్ల పక్కన చక్రాలు కూడా పైకి లేచాయి. వాళ్లు యెహోవా మందిర తూర్పు ద్వార ప్రవేశం దగ్గర ఆగారు, ఇశ్రాయేలు దేవుని మహిమ వాళ్ల పైన ఉంది.[g]

**20** కెబారు నది పక్కన, ఇశ్రాయేలు దేవుని కింద ఉన్నట్టు నేను చూసింది ఈ జీవుల్నే,*[h] కాబట్టి వాళ్లు కెరూబులు అని నాకు అర్థమైంది. **21** ఆ నాలుగు కెరూబుల్లో ప్రతీ కెరూబుకు నాలుగు ముఖాలు, నాలుగు రెక్కలు, అలాగే ఆ రెక్కల కింద మనిషి చేతుల లాంటివి ఉన్నాయి.[i] **22** వాళ్ల ముఖాలు నేను కెబారు నది పక్కన

**10:15** *అక్ష., “ఆ జీవినే.” **10:17** *అక్ష., “ఆ జీవి.” #పదకోశంలో “రూ-ఆహ్; న్యూమా” చూడండి. **10:20** *అక్ష., “ఈ జీవినే.”

**10వ అధ్యా.**
a యెష 6:1; యెహె 1:22, 26; ప్రక 4:2, 3
b యెహె 9:2
c యెహె 1:16
d యెహె 1:13
e 2రా 25:8, 9
f యెహె 1:27, 28; యెహె 9:3
g నిర్గ 40:35; 2ది 5:13; యెహె 43:5
h కీర్త 29:3, 4; యెహె 1:24; యోహా 12:28, 29
i యెహె 1:13
j యెహె 9:2
k యెహె 1:8
l యెహె 1:15-18

**2వ వరుస**
a ప్రక 4:6, 8
b యెహె 1:6, 10; ప్రక 4:7
c యెహె 1:3
d యెహె 1:19-21
e యెహె 1:27, 28
f యెహె 9:3; యెహె 10:4
g యెహె 11:22
h యెహె 1:1, 22
i యెహె 1:8

చూసిన ముఖాల్లా కనిపించాయి.[a] ప్రతీ కెరూబు
తిన్నగా ముందుకు వెళ్తున్నాడు.[b]

**11** తర్వాత ఒక శక్తి* నన్ను ఎత్తి,
యెహోవా మందిర తూర్పు ద్వారం
దగ్గరికి, అంటే తూర్పు వైపు ఉన్న ద్వారం[c] దగ్గ
రికి తీసుకొచ్చింది. అక్కడ ఆ ద్వార ప్రవేశం
దగ్గర 25 మంది పురుషులు నాకు కనిపిం
చారు, వాళ్లలో అజ్జూరు కుమారుడు యజన్యా,
బెనాయా కుమారుడు పెలట్యా ఉన్నారు; వాళ్లు
ప్రజల అధిపతులు.[d] **2** అప్పుడు ఆయన
నాతో ఇలా అన్నాడు: "మానవ కుమారుడా,
కుట్రలు పన్నుతూ, ఈ నగరంలో* చెడ్డ సలహా
ఇస్తున్నది వీళ్లే. **3** వీళ్లు, 'ఇది ఇళ్లు కట్టు
కునే సమయం కాదా?[e] ఈ నగరం* వంట
పాత్ర,#[f] మనం అందులోని మాంసం' అని చెప్పు
కుంటున్నారు.

**4** "కాబట్టి వీళ్లకు వ్యతిరేకంగా ప్రవచించు.
మానవ కుమారుడా, ప్రవచించు."[g]

**5** అప్పుడు యెహోవా పవిత్రశక్తి* నా మీదికి
వచ్చింది.[h] ఆయన నాతో ఇలా అన్నాడు:
"నువ్వు ఇలా చెప్పు, 'యెహోవా ఏమంటున్నా
డంటే: "ఇశ్రాయేలు ఇంటివాళ్లారా, మీరు
సరిగ్గానే చెప్పారు; మీరు ఏం ఆలోచిస్తున్నారో
నాకు తెలుసు. **6** మీరు ఈ నగరంలో చాలా
మంది చనిపోయేలా చేశారు, దీని వీధుల్ని శవా
లతో నింపేశారు."'"[i] **7** "అందుకే సర్వోన్నత
ప్రభువైన యెహోవా ఇలా చెప్తున్నాడు: 'ఈ నగ
రంలో మీరు పారేసిన శవాలే ఆ మాంసం,
ఈ నగరమే వంటపాత్ర.[j] కానీ మీరు అందులో
నుండి తీసేయబడతారు.'"

**8** "'మీరు ఖడ్గానికి భయపడ్డారు కదా,[k]
ఖడ్గాన్నే మీ మీదికి రప్పిస్తాను' అని సర్వోన్నత
ప్రభువైన యెహోవా అంటున్నాడు. **9** 'నేను
మిమ్మల్ని దానిలో నుండి బయటికి తీసు
కొచ్చి, పరదేశులకు అప్పగించి, మీకు తీర్పు
తీరుస్తాను.[a] **10** మీరు ఖడ్గం వల్ల చనిపో
తారు.[b] నేను ఇశ్రాయేలు సరిహద్దు దగ్గర మీకు
తీర్పు తీరుస్తాను,[c] అప్పుడు నేను యెహోవా
నని మీరు తెలుసుకుంటారు.[d] **11** ఈ నగరం
మీకు వంటపాత్రగా ఉండదు, మీరు అందులో
మాంసంగా ఉండరు; నేను ఇశ్రాయేలు సరిహద్దు
దగ్గర మీకు తీర్పు తీరుస్తాను, **12** అప్పుడు
నేను యెహోవానని మీరు తెలుసుకుంటారు.
ఎందుకంటే మీరు నా నియమాల ప్రకారం
నడుచుకోలేదు, నా న్యాయనిర్ణయాల్ని పాటించ
లేదు,[e] బదులుగా మీ చుట్టూ ఉన్న జనాల
న్యాయనిర్ణయాల ప్రకారం ప్రవర్తించారు.'"[f]

**13** నేను ప్రవచించగానే, బెనాయా కుమా
రుడు పెలట్యా చనిపోయాడు, అప్పుడు నేను
సాష్టాంగపడి బిగ్గరగా ఇలా అరిచాను: "అయ్యో,
సర్వోన్నత ప్రభువైన యెహోవా! నువ్వు ఇశ్రా
యేలులో మిగిలినవాళ్లను పూర్తిగా తుడిచి
పెట్టేస్తావా?"[g]

**14** యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గరికి వచ్చి
ఇలా చెప్పింది: **15** "మానవ కుమారుడా,
యెరూషలేము నివాసులు నీ సహోదరులతో,
తిరిగి కొనే హక్కు ఉన్న నీ సహోదరులతో,
ఇశ్రాయేలు ఇంటివాళ్లందరితో, 'యెహోవాకు
దూరంగా ఉండండి. ఈ దేశం మాది; ఇది
మాకు ఆస్తిగా ఇవ్వబడింది' అని అన్నారు.
**16** కాబట్టి నువ్వు ఇలా చెప్పు, 'సర్వోన్నత ప్రభు
వైన యెహోవా ఏమంటున్నాడంటే: "నేను
వాళ్లను దూరంగా జనాల మధ్యకు పంపించే
శాను, దేశాల మధ్యకు వాళ్లను చెదరగొట్టాను,[h]
అయినా వాళ్లు వెళ్లిన దేశాల్లో నేను కొంతకాలం
పాటు వాళ్లకు పవిత్రమైన స్థలంగా ఉంటాను."'[i]

**17** "కాబట్టి ఇలా చెప్పు, 'సర్వోన్నత ప్రభు
వైన యెహోవా ఏమంటున్నాడంటే: "నేను
మిమ్మల్ని ఆయా ప్రజల మధ్య నుండి సమ
కూరుస్తాను, మీరు చెదిరిపోయిన దేశాల నుండి
మిమ్మల్ని పోగుచేసి ఇశ్రాయేలు దేశాన్ని మీకు
ఇస్తాను.[j] **18** వాళ్లు అక్కడికి తిరిగొచ్చి, దాని
లోని అసహ్యమైన, హేయమైన వాటిని

**11:1** *ఇక్కడ ఉపయోగించిన హీబ్రూ పదం పవిత్ర శక్తిని గానీ ఒక దేవదూతను గానీ సూచించవచ్చు. **11:2** *లేదా "నగరానికి వ్యతిరేకంగా." **11:3** *అక్ష., "ఈమె," అంటే యూదులు తాము సురక్షితంగా ఉంటామని అనుకున్న యెరూషలేము నగరం. #లేదా "వెడల్పాటి మూతిగల వంటపాత్ర." **11:5** *పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి.

**10వ అధ్యా.**
a యెహె 1:10
b యెహె 1:12; యెహె 10:11

**11వ అధ్యా.**
c యెహె 10:19
d యెష 1:23; యెహె 22:27
e యెహె 12:27
f యెహె 24:3
g యెహె 3:17; యెహె 20:46; యెహె 21:2
h 2పే 1:21
i యెహె 7:23; యెహె 22:3, 4
j యెహె 24:6
k యిర్మీ 38:19

**2వ వరుస**
a యిర్మీ 39:6, 7; యిర్మీ 52:24-27
b 2రా 25:18-21; 2ది 36:17
c 2రా 14:25; యిర్మీ 52:27
d యెహె 6:13
e ఎజ్రా 9:7; నెహె 9:34
f ద్వితీ 12:29-31; 2ది 28:1, 3; కీర్త 106:34-36
g యెహె 9:8
h 2రా 24:14, 15; యిర్మీ 24:5
i లేవీ 26:44
j యెష 11:11, 12; యిర్మీ 30:10, 11; యెహె 34:13, 14; ఆమో 9:14, 15

తీసేస్తారు.[a] 19 నేను వాళ్లకు ఒకే* హృద
యాన్ని,[b] కొత్త మనోవైఖరిని ఇస్తాను;[c] వాళ్ల
శరీరాల్లో నుండి రాతి గుండె తీసేసి[d] వాళ్లకు
మాంసం గుండె# ఇస్తాను,[e] 20 అప్పుడు
వాళ్లు నా శాసనాల ప్రకారం నడుస్తూ, నా
న్యాయనిర్ణయాల్ని పాటిస్తూ వాటికి లోబడ
తారు. వాళ్లు నాకు ప్రజలుగా ఉంటారు, నేను
వాళ్లకు దేవునిగా ఉంటాను." '

21 " ' "అయితే తమ అసహ్యమైన వాటిని,
హేయమైన పనుల్ని అంటిపెట్టుకునేవాళ్ల విష
యానికొస్తే, నేను వాళ్ల మార్గాల పర్యవసానాల్ని
వాళ్ల తలల మీదికి రప్పిస్తాను" అని సర్వోన్నత
ప్రభువైన యెహోవా అంటున్నాడు.' "

22 అప్పుడు కెరూబులు తమ రెక్కల్ని పైకి
ఎత్తారు, చక్రాలు వాళ్లకు దగ్గరగా ఉన్నాయి,[f]
ఇశ్రాయేలు దేవుని మహిమ వాళ్ల పైన ఉంది.[g]
23 అప్పుడు యెహోవా మహిమ[h] నగరం నుండి
పైకి లేచి నగరానికి తూర్పున ఉన్న పర్వతం[i]
మీద నిలిచింది. 24 అప్పుడు ఒక శక్తి,*
దేవుని పవిత్రశక్తి దర్శనం ద్వారా నన్ను పైకి
ఎత్తి, కల్దీయ దేశంలో చెరగా ఉన్న ప్రజల దగ్గ
రికి తీసుకొచ్చింది. తర్వాత నేను చూసిన ఆ
దర్శనం నన్ను విడిచి వెళ్లింది. 25 అప్పుడు
నేను, యెహోవా నాకు చూపించిన వాటన్నిటినీ
చెరలో ఉన్న ప్రజలకు చెప్పడం మొదలుపెట్టాను.

**12** యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గ
రికి వచ్చి ఇలా అంది: 2 "మానవ
కుమారుడా, నువ్వు తిరుగుబాటు చేసే ప్రజల
మధ్య నివసిస్తున్నావు. వాళ్లు కళ్లు ఉన్నా
చూడరు, చెవులు ఉన్నా వినరు,[j] ఎందుకంటే
వాళ్లు తిరుగుబాటు చేసే ప్రజలు.[k] 3 మానవ
కుమారుడా, నువ్వు చెరలోకి వెళ్లడానికి నీ
సామాను సర్దుకో. పగలు వాళ్లు చూస్తుండగా
నువ్వు చెరలోకి వెళ్లాలి. వాళ్లు చూస్తుండగా నీ
ఇంటి నుండి ఇంకో చోటికి చెరగా వెళ్లు. వాళ్లు
తిరుగుబాటు చేసే ప్రజలే అయినా, బహుశా
దాని అర్థాన్ని గ్రహిస్తారేమో. 4 పగలు వాళ్లు
చూస్తుండగా, చెరలోకి వెళ్లడానికి సర్దుకున్న నీ
సామాను బయటికి తీసుకురా; సాయంత్రం
వాళ్లు చూస్తుండగా, చెరలోకి వెళ్తున్నవాడిలా
నువ్వు అక్కడి నుండి బయల్దేరాలి.[a]

5 "వాళ్లు చూస్తుండగా గోడకు కన్నం చేసి,
దాని గుండా నీ సామాను బయటికి తీయి.[b]
6 వాళ్లు చూస్తుండగా నీ సామాను భుజం మీద
వేసుకొని చీకట్లో దాన్ని మోసుకెళ్లు. నేల కనిపిం
చకుండా నీ ముఖాన్ని కప్పుకో, ఎందుకంటే నేను
నిన్ను ఇశ్రాయేలు ఇంటివాళ్లకు ఒక సూచనగా
చేస్తున్నాను."[c]

7 ఆయన నాకు ఆజ్ఞాపించినట్టే నేను చేశాను.
పగలు నేను చెరలోకి వెళ్తున్నవాడిలా నా
సామాను బయటికి తెచ్చాను, సాయంత్రం నా
చేతితో గోడకు ఒక కన్నం చేశాను. చీకటి పడి
నప్పుడు, వాళ్లు చూస్తుండగా నా సామాను తీసు
కొని, భుజం మీద పెట్టుకుని బయల్దేరాను.

8 ఉదయం యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గ
రికి వచ్చి ఇలా అంది: 9 "మానవ కుమా
రుడా, తిరుగుబాటుదారులైన ఇశ్రాయేలు ఇంటి
వాళ్లు, 'నువ్వు ఏం చేస్తున్నావు?' అని
నిన్ను అడిగారు కదా. 10 వాళ్లతో ఇలా
చెప్పు, 'సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: "ఈ సందేశం యెరూషలేములో
ఉన్న ప్రధానుడికి,[d] నగరంలో ఉన్న ఇశ్రాయేలు
ఇంటివాళ్లందరికీ సంబంధించినది." '

11 "ఇలా చెప్పు, 'నేను మీకు సూచనగా
ఉన్నాను.[e] నేను ఏం చేశానో అదే వాళ్లకు జరు
గుతుంది. వాళ్లు బందీలుగా చెరలోకి వెళ్తారు.[f]
12 వాళ్ల మధ్య ఉన్న ప్రధానుడు తన వస్తువుల్ని
భుజం మీద పెట్టుకుని చీకట్లో బయల్దేరతాడు.
అతను గోడకు ఒక కన్నం చేసి దాని గుండా తన
వస్తువుల్ని తీసుకెళ్తాడు.[g] నేల కనబడకుండా
తన ముఖాన్ని కప్పుకుంటాడు.' 13 నేను
అతని మీదికి నా వల విసురుతాను, అతను
దానిలో చిక్కుకుంటాడు.[h] తర్వాత నేను అతన్ని
బబులోనుకు అంటే కల్దీయుల దేశానికి తీసు
కెళ్తాను, కానీ అతను ఆ దేశాన్ని చూడడు; అక్కడే
అతను చనిపోతాడు.[i] 14 అతని చుట్టూ
ఉండేవాళ్లను అంటే అతని సహాయకుల్ని, అతని
సైన్యాల్ని అన్ని దిక్కులకు చెదరగొడతాను;[j]

11:19 *లేదా "ఐక్య." #అంటే, దేవుని నిర్దేశానికి స్పందించే హృదయం. 11:24 *ఇక్కడ ఉపయోగించిన హీబ్రూ పదం పవిత్రశక్తిని గానీ ఒక దేవదూతను గానీ సూచించవచ్చు.

**11వ అధ్యా.**
a యెహె 37:23
b యిర్మీ 24:7; యిర్మీ 31:33; యిర్మీ 32:39
c కీర్త 51:10; యెహె 36:31
d జెక 7:12
e యెహె 36:26
f యెహె 1:19
g యెహె 10:18, 19
h యెహె 9:3; యెహె 10:4
i జెక 14:4

**12వ అధ్యా.**
j యెష 6:9, 10; యిర్మీ 5:21; రోమా 11:8
k యెహె 2:3, 5

**2వ వరుస**
a 2ది 36:20; యిర్మీ 52:10, 11
b 2రా 25:4
c యెష 8:18; యెహె 4:3; యెహె 24:24
d యిర్మీ 21:7; యెహె 21:25
e యెహె 24:24
f యిర్మీ 52:15
g 2రా 25:4; యిర్మీ 39:4
h యిర్మీ 52:9; యెహె 17:20, 21
i 2రా 25:6, 7; యిర్మీ 34:3; యిర్మీ 52:11; యెహె 17:16
j 2రా 25:5

కత్తి తీసి వాళ్లను తరుముతాను.[a] 15 నేను
వాళ్లను జనాల మధ్యకు, దేశాల మధ్యకు చెదర
గొట్టినప్పుడు నేను యెహోవానని వాళ్లు తెలుసు
కుంటారు. 16 అయితే వాళ్లలో కొంతమంది
ఖడ్గాన్ని, కరువును, తెగులును తప్పించుకునేలా
చేస్తాను; వాళ్లు తమ అసహ్యమైన పనులన్నిటి
గురించి తాము వెళ్లే జనాలకు చెప్పడానికి అలా
చేస్తాను; అప్పుడు నేను యెహోవానని వాళ్లు
తెలుసుకుంటారు.”

17 తర్వాత యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గ
రికి వచ్చి ఇలా అంది: 18 “మానవ కుమా
రుడా, నువ్వు భయంతో వణికిపోతూ నీ రొట్టె
తినాలి; కంగారుతో, ఆందోళనతో నీ నీళ్లు
తాగాలి.[b] 19 దేశ ప్రజలతో ఇలా చెప్పు,
‘ఇశ్రాయేలు దేశంలోని యెరూషలేము నివాసు
లతో సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: “వాళ్లు ఆందోళనతో తమ రొట్టె
తింటారు, భయంభయంగా తమ నీళ్లు తాగు
తారు; ఎందుకంటే దేశంలో నివసిస్తున్న వాళ్లం
దరి దౌర్జన్యం కారణంగా[c] దేశం పూర్తిగా నిర్జన
మౌతుంది.[d] 20 ప్రజలు నివసించే నగరాలు
నాశనమౌతాయి, దేశం పాడుబడ్డ భూమిలా
తయారౌతుంది;[e] అప్పుడు నేను యెహోవానని
మీరు తెలుసుకుంటారు.”’”[f]

21 యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గరికి
వచ్చి ఇలా అంది: 22 “మానవ కుమారుడా,
‘రోజులు గడిచిపోతున్నాయి, కానీ ఏ దర్శనం
నెరవేరట్లేదు’ అని ఇశ్రాయేలులో సామెత చెప్పు
కుంటున్నారేంటి?[g] 23 కాబట్టి వాళ్లతో ఇలా
చెప్పు, ‘సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: “ఇక ఇశ్రాయేలులో ఎవరూ
ఈ సామెతను చెప్పుకోకుండా నేను దాన్ని
తీసేస్తాను.”’ అయితే వాళ్లతో ఇలా చెప్పు:
‘రోజులు దగ్గరపడ్డాయి,[h] ప్రతీ దర్శనం నెరవే
రుతుంది.’ 24 ఎందుకంటే ఇక నుండి ఇశ్రా
యేలు ప్రజల్లో అబద్ధ దర్శనాలు గానీ, సోదె
చెప్పేవాళ్ల మోసపు మాటలు గానీ ఉండవు.[i]
25 ‘“ఎందుకంటే, యెహోవానైన నేను మాట్లా
డతాను. నేను చెప్పే ప్రతీ మాట ఏమాత్రం
ఆలస్యం లేకుండా నెరవేరుతుంది.[j] తిరుగుబాటు
చేసే ప్రజలారా, మీ రోజుల్లో[k] నేను ఒక మాట
చెప్పి దాన్ని నెరవేరుస్తాను” అని సర్వోన్నత
ప్రభువైన యెహోవా చెప్తున్నాడు.’”

26 యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గరికి వచ్చి
ఇలా అంది: 27 “మానవ కుమారుడా, ఇశ్రా
యేలు ప్రజలు,* ‘అతను చూసే దర్శనం ఎప్ప
టికో నెరవేరుతుంది, అతను చాలాకాలం తర్వాత
జరిగే విషయాల గురించి ప్రవచిస్తున్నాడు’ అని
చెప్పుకుంటున్నారు.[a] 28 కాబట్టి వాళ్లతో ఇలా
చెప్పు, ‘సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: “‘నా మాటల్లో ఏదీ ఆలస్యం
కాదు; నేను చెప్పే ప్రతీది జరుగుతుంది’
అని సర్వోన్నత ప్రభువైన యెహోవా అంటు
న్నాడు.”’”

**13** యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గరికి
వచ్చి ఇలా అంది: 2 “మానవ
కుమారుడా, ఇశ్రాయేలు ప్రవక్తలకు వ్యతిరే
కంగా ప్రవచించు,[b] సొంత ఆలోచనల్ని ప్రవచనా
లుగా చెప్పేవాళ్లతో[c] ఇలా చెప్పు, ‘యెహోవా
చెప్పేది వినండి. 3 సర్వోన్నత ప్రభువైన
యెహోవా ఇలా అంటున్నాడు: “ఏ దర్శనం
చూడకపోయినా, సొంత ఆలోచనల ప్రకారం
ప్రవచించే మూర్ఖ ప్రవక్తలకు శ్రమ![d] 4 ఇశ్రా
యేలూ, నీ ప్రవక్తలు శిథిలాల మధ్య
ఉన్న నక్కల్లా తయారయ్యారు. 5 యెహోవా
రోజున జరిగే యుద్ధంలో[e] ఇశ్రాయేలు
స్థిరంగా నిలబడేలా, ఇశ్రాయేలు ఇంటివాళ్ల
కోసం మీరు రాతి గోడల్లోని పగుళ్ల దగ్గరికి
వెళ్లి వాటిని బాగుచేయరు.”[f] 6 “వాళ్లు వ్యర్థ
మైన దర్శనాలు చూసి, అబద్ధాన్ని ప్రవచించారు;
యెహోవా వాళ్లను పంపకపోయినా, ‘యెహోవా
ఇలా చెప్తున్నాడు’ అని వాళ్లు అంటున్నారు;
అంతేకాదు తమ మాటలు నెరవేరతాయని
ఎదురుచూశారు.[g] 7 నేను ఏమీ చెప్పకపో
యినా, మీరు ‘యెహోవా ఇలా చెప్తున్నాడు’ అని
అంటున్నప్పుడు మీరు చూసిన దర్శనాలు వ్యర్థ
మైన దర్శనాలు కావా? మీరు ప్రవచించింది
అబద్ధాన్ని కాదా?”’

8 “‘అందుకే సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా అంటున్నాడు: “‘మీ మాటలు, మీ
దర్శనాలు అబద్ధం కాబట్టి నేను మీకు వ్యతి

**12వ అధ్యా.**
a లేవీ 26:33; యిర్మీ 42:15, 16
b లేవీ 26:26
c కీర్త 107:33, 34; యిర్మీ 6:7
d యెష 6:11; జెక 7:14
e యెష 64:10; యిర్మీ 25:9
f యెహె 6:13
g యెష 5:19; ఆమో 6:3; 2పే 3:3, 4
h యోవే 2:1; జెఫ 1:14
i యిర్మీ 14:14; విలా 2:14; యెహె 13:23
j విలా 2:17; జెక 1:6
k యిర్మీ 16:9; హబ 1:5

**2వ వరుస**
a యెష 5:19; యెష 28:15; 2పే 3:3, 4

**13వ అధ్యా.**
b మీకా 3:5; జెఫ 3:4
c యిర్మీ 14:14; యిర్మీ 23:16
d యిర్మీ 23:32
e యెష 2:12; యోవే 1:15
f యెహె 22:30
g యిర్మీ 29:31, 32

12:27 * అక్ష., “ఇంటివాళ్లు.”

రేకంగా ఉన్నాను’ అని సర్వోన్నత ప్రభు
వైన యెహోవా అంటున్నాడు.”[a] 9 వ్యర్థ
మైన దర్శనాలు చూసే, అబద్ధాన్ని ప్రవచించే
ప్రవక్తలకు[b] వ్యతిరేకంగా నా చెయ్యి చాపు
తాను. నా సన్నిహిత ప్రజల గుంపులో వాళ్లు
ఉండరు; ఇశ్రాయేలు ఇంటివాళ్ల జాబితాలో
వాళ్ల పేర్లు ఉండవు; వాళ్లు ఇశ్రాయేలు దేశా
నికి తిరిగిరారు; అప్పుడు నేను సర్వోన్నత ప్రభు
వైన యెహోవానని మీరు తెలుసుకుంటారు.[c]
10 శాంతి లేకపోయినా, “శాంతి ఉంది!” అని
చెప్తూ[d] వాళ్లు నా ప్రజల్ని తప్పుదారి పట్టిం
చారు కాబట్టే ఇదంతా జరుగుతుంది. బలహీన
మైన మధ్యగోడ కట్టబడినప్పుడు, వాళ్లు దానికి
సున్నం పూస్తున్నారు.’*[e]

11 “అది పడిపోతుందని సున్నం పూసే
వాళ్లకు చెప్పు. కుండపోత వర్షం కురుస్తుంది, వడ
గండ్లు పడతాయి, బలమైన ఈదురు గాలులు
దానిని పడగొడతాయి.[f] 12 గోడ పడిపోయి
నప్పుడు, ‘మీరు పూసిన సున్నం పూత ఏమైంది?’
అని మిమ్మల్ని అడుగుతారు.[g]

13 “కాబట్టి సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా చెప్తున్నాడు: ‘నేను ఆగ్రహంతో బల
మైన ఈదురు గాలుల్ని, కోపంతో కుండపోత
వర్షాన్ని, ఉగ్రతతో నాశనం చేసే వడగండ్లను
రప్పిస్తాను. 14 మీరు సున్నం పూసిన గోడను
నేను పడగొట్టి నేలమట్టం చేస్తాను, దాని పునా
దులు బయటికి కనిపిస్తాయి. నగరం నాశన
మైనప్పుడు మీరు దానిలోనే నశించిపోతారు;
అప్పుడు నేను యెహోవానని మీరు తెలుసు
కుంటారు.’

15 “‘నేను గోడమీద, దానికి సున్నం పూసిన
వాళ్ల మీద నా కోపాన్ని పూర్తిగా వెళ్లగక్కిన
ప్పుడు, నేను మీతో ఇలా అంటాను: “గోడా
లేదు, దానికి సున్నం పూసినవాళ్లూ లేరు.[h]
16 యెరూషలేము గురించి ప్రవచించి, దానికి
శాంతి లేకపోయినా శాంతి ఉన్నట్టు దర్శ
నాలు చూసిన ఇశ్రాయేలు ప్రవక్తలు[i] ఇక
లేరు”’ అని సర్వోన్నత ప్రభువైన యెహోవా
అంటున్నాడు.

17 “మానవ కుమారుడా, సొంత ఆలోచ
నల్ని ప్రవచనాలుగా చెప్పే నీ ప్రజల్లోని
స్త్రీలకు వ్యతిరేకంగా ముఖం తిప్పుకొని, వాళ్లకు
వ్యతిరేకంగా ప్రవచించు. 18 వాళ్లతో ఇలా
చెప్పు, ‘సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
చెప్తున్నాడు: “ప్రజల ప్రాణాల్ని వేటాడడానికి,
ప్రతీ ఒక్కరి చేతికి తగ్గట్టుగా తాయెత్తులు, రక
రకాల తలలకు సరిపోయేలా ముసుగులు
తయారుచేసే స్త్రీలకు శ్రమ! మీరు నా ప్రజల
ప్రాణాల్ని వేటాడుతూ, మీ ప్రాణాలు కాపాడు
కోవాలని చూస్తున్నారా? 19 మీరు మీ అబ
ద్ధాల్ని వినే నా ప్రజలకు అబద్ధాలు చెప్పడం
ద్వారా బ్రతకాల్సినవాళ్లను చంపుతూ, బ్రతక
కూడనివాళ్లను సజీవంగా ఉంచుతూ గుప్పెడు
బార్లీ గింజల కోసం, రొట్టె ముక్కల కోసం[a] నా
ప్రజల మధ్య నన్ను అపవిత్రపరుస్తారా?”’[b]

20 “అందుకే సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా చెప్తున్నాడు: ‘స్త్రీలారా, పక్షుల్ని వేటాడి
నట్టు ప్రజల్ని వేటాడడానికి మీరు ఉప
యోగించే మీ తాయెత్తులకు నేను వ్యతిరే
కంగా ఉన్నాను; నేను వాటిని మీ చేతుల నుండి
తెంచేసి, మీరు పక్షుల్ని వేటాడినట్టు వేటాడు
తున్న వాళ్లను విడిపిస్తాను. 21 మీ ముసు
గుల్ని చించేసి, మీ చేతిలో నుండి నా ప్రజల్ని
రక్షిస్తాను; మీరిక వాళ్లను వేటాడి పట్టుకోలేరు,
అప్పుడు నేను యెహోవానని మీరు తెలుసుకుం
టారు.[c] 22 నీతిమంతునికి బాధ కలిగించా
లనే ఉద్దేశం నాకు లేకపోయినా మీరు అతనికి
అబద్ధాలు చెప్పి[d] అతని ధైర్యాన్ని పోగొట్టారు;
మీరు దుష్టుడి చేతుల్ని బలపర్చారు,[e] అలా
అతను తన చెడు మార్గం నుండి పక్కకుమళ్లి,
జీవించకుండా చేశారు.[f] 23 కాబట్టి స్త్రీలారా,
మీరు ఇక అబద్ధ దర్శనాలు చూడరు, సోదె
చెప్పరు;[g] నేను నా ప్రజల్ని మీ చేతుల్లో నుండి
రక్షిస్తాను. అప్పుడు నేను యెహోవానని మీరు
తెలుసుకుంటారు.’”

**14** తర్వాత ఇశ్రాయేలు పెద్దల్లో కొంత
మంది వచ్చి నా ముందు కూర్చు
న్నారు.[h] 2 అప్పుడు యెహోవా వాక్యం నా
దగ్గరికి వచ్చి ఇలా అంది: 3 “మానవ కుమా
రుడా, ఈ మనుషులు తమ అసహ్యమైన విగ్ర

---

13:10 *అంటే, ఒక బలహీనమైన లోపలి గోడను కట్టి, అది బలంగా కనిపించేలా చేయడానికి సున్నం వేస్తున్నారు.

**13వ అధ్యా.**
a యెహె 22:28
b యిర్మీ 14:14; యిర్మీ 28:15, 16; యిర్మీ 29:8, 9
c యెహె 6:13; యెహె 11:10
d యిర్మీ 6:13, 14
e యెష 30:10; యెహె 22:28
f యెష 27:8
g యిర్మీ 37:19
h యెష 30:12, 13
i యిర్మీ 6:13, 14; యిర్మీ 28:1-4

**2వ వరుస**
a మీకా 3:11
b యిర్మీ 23:14
c యెహె 6:13
d యిర్మీ 27:14
e యిర్మీ 23:14
f యిర్మీ 23:16, 17
g ద్వితీ 18:10, 14; యిర్మీ 27:9; మీకా 3:6

**14వ అధ్యా.**
h యెహె 33:30, 31

హాల్ని* అనుసరించాలని నిశ్చయించుకున్నారు,
ప్రజలు పాపం చేయడానికి కారణమయ్యే అడ్డు
రాయిని నిలబెట్టారు. నేను వాళ్లను నా దగ్గర
విచారణ చేయనివ్వాలా?[a] 4 కాబట్టి వాళ్లతో
ఇలా చెప్పు, ‘సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా చెప్తున్నాడు: “ఒక ఇశ్రాయేలీయుడు తన
అసహ్యమైన విగ్రహాల్ని అనుసరించాలని నిశ్చ
యించుకొని, ప్రజలు పాపం చేయడానికి కారణ
మయ్యే అడ్డురాయిని నిలబెట్టి, తర్వాత ప్రవక్త
దగ్గర విచారణ చేయడానికి వస్తే, యెహోవానైన
నేను అతని లెక్కలేనన్ని అసహ్యమైన విగ్రహా
లకు తగినట్టు అతనికి జవాబిస్తాను. 5 నేను
ఇశ్రాయేలు ఇంటివాళ్ల హృదయాల్లో భయం
పుట్టిస్తాను, ఎందుకంటే వాళ్లంతా నన్ను విడిచి
పెట్టి తమ అసహ్యమైన విగ్రహాల వెంట
వెళ్లారు.” ’[b]

6 “కాబట్టి ఇశ్రాయేలు ఇంటివాళ్లతో ఇలా
చెప్పు, ‘సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: “నా దగ్గరికి తిరిగిరండి, మీ అస
హ్యమైన విగ్రహాల్ని విడిచిపెట్టండి, మీ హేయ
మైన పనులన్నిటి నుండి మీ ముఖం పక్కకు
తిప్పుకోండి.[c] 7 ఒక ఇశ్రాయేలీయుడు గానీ,
ఇశ్రాయేలులో నివసించే పరదేశి గానీ నన్ను
విడిచిపెట్టి, తన అసహ్యమైన విగ్రహాల్ని అను
సరించాలని నిశ్చయించుకొని, ప్రజలు పాపం
చేయడానికి కారణమయ్యే అడ్డురాయిని నిల
బెట్టి, తర్వాత నా ప్రవక్త దగ్గర విచారణ చేయ
డానికి వస్తే,[d] యెహోవానైన నేనే స్వయంగా
అతనికి జవాబిస్తాను. 8 నేను నా ముఖాన్ని
అతనికి వ్యతిరేకంగా తిప్పుకుంటాను; అతన్ని
ఒక హెచ్చరికగా, సామెతగా చేస్తాను, నా
ప్రజల్లో నుండి అతన్ని కొట్టివేస్తాను;[e] అప్పుడు
నేను యెహోవానని మీరు తెలుసుకుంటారు.” ’

9 “ ‘అయితే ఆ ప్రవక్త మోసపోయి ఒక
జవాబు చెప్తే, యెహోవానైన నేనే అతన్ని వెర్రి
వాణ్ణి చేసినట్టు.[f] అప్పుడు నేను అతనికి వ్యతిరే
కంగా నా చెయ్యి చాపి నా ప్రజలైన ఇశ్రాయేలీ
యుల్లో నుండి అతన్ని పూర్తిగా నాశనం చేస్తాను.
10 వాళ్లు తమ దోషాన్ని భరించాలి; ప్రవక్త
దోషం ఎంతో, విచారణ చేసినవాడి దోషం కూడా
అంతే; 11 అప్పుడే ఇశ్రాయేలు ఇంటివాళ్లు
నన్ను విడిచి అటూఇటూ తిరగకుండా, తమ
అపరాధాలన్నిటితో తమను మలినం చేసుకో
కుండా ఉంటారు. వాళ్లు నా ప్రజలుగా ఉంటారు,
నేను వాళ్ల దేవునిగా ఉంటాను’[a] అని సర్వోన్నత
ప్రభువైన యెహోవా ప్రకటిస్తున్నాడు.”

12 తర్వాత యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గ
రికి వచ్చి ఇలా అంది: 13 “మానవ కుమా
రుడా, ఒక దేశం నమ్మకద్రోహంగా ప్రవర్తించి
నాకు వ్యతిరేకంగా పాపం చేస్తే, నేను దానికి
వ్యతిరేకంగా నా చెయ్యి చాపి దాని ఆహార సర
ఫరాను నాశనం చేస్తాను;*[b] దానిమీదికి కరువు
రప్పించి[c] అందులో మనిషి గానీ, జంతువు
గానీ లేకుండా చేస్తాను.”[d] 14 “ ‘నోవహు,[e]
దానియేలు,[f] యోబు[g] అనే ముగ్గురు మనుషులు
దానిలో ఉన్నా, వాళ్లు తమ నీతి వల్ల కేవలం
తమ ప్రాణాలు మాత్రమే కాపాడుకోగలుగు
తారు’[h] అని సర్వోన్నత ప్రభువైన యెహోవా
అంటున్నాడు.”

15 “ ‘ఒకవేళ నేను ఆ దేశం గుండా క్రూర
మృగాల్ని పంపించినప్పుడు, అవి దానిలోని
ప్రజల్ని* చంపి, దాన్ని పాడుబడ్డ భూమిగా
మారిస్తే, వాటివల్ల ఎవరూ దానిలో సంచరించక
పోతుంటే,[i] 16 నా జీవం తోడు, ఈ ముగ్గురు
మనుషులు ఆ దేశంలో ఉన్నా, వాళ్లు తమ కుమా
రుల్ని గానీ, కూతుళ్లను గానీ రక్షించుకోలేరు;
తమను మాత్రమే రక్షించుకోగలుగుతారు; దేశం
నిర్జనంగా మారుతుంది’ అని సర్వోన్నత ప్రభు
వైన యెహోవా చెప్తున్నాడు.”

17 “ ‘ఒకవేళ నేను, “ఈ దేశమంతటా ఖడ్గం
తిరగాలి” అని అంటూ దేశం మీదికి ఖడ్గం
రప్పించి,[j] అందులోని మనుషుల్ని, జంతువుల్ని
చంపేస్తే,[k] 18 ఈ ముగ్గురు మనుషులు ఆ
దేశంలో ఉన్నా, నా జీవం తోడు, వాళ్లు తమ
కుమారుల్ని గానీ, కూతుళ్లను గానీ రక్షించు
కోలేరు; తమను మాత్రమే రక్షించుకోగలుగు

**14వ అధ్యా.**
a 2రా 3:13; యెష 1:15; యిర్మీ 11:11
b యిర్మీ 2:5
c యెష 55:7
d యిర్మీ 21:1, 2; యెహె 33:31
e లేవీ 20:2, 3
f 1రా 22:21, 22; యిర్మీ 4:10; 2థె 2:10, 11

**2వ వరుస**
a యిర్మీ 24:7; యెహె 11:19, 20
b లేవీ 26:26
c యెష 3:1; యిర్మీ 15:2
d యిర్మీ 7:20
e ఆది 6:8, 9; హెబ్రీ 11:7
f దాని 10:11
g యోబు 1:8; యోబు 42:8
h సామె 11:4; యిర్మీ 15:1; 2పే 2:9
i లేవీ 26:22; యిర్మీ 15:3
j లేవీ 26:25; యిర్మీ 25:9; యెహె 21:3
k జెఫ 1:3

14:3 *ఇక్కడ ఉపయోగించిన హీబ్రూ పదం పేడకు సంబంధించినది. తిరస్కార భావాన్ని వ్యక్తం చేసేందుకు దాన్ని వాడతారు.

14:13 *అక్ష., “దాని రొట్టెల కర్రల్ని విరగ్గొడతాను.” ఇవి రొట్టెల్ని నిల్వచేయడానికి ఉపయోగించే కర్రల్ని సూచిస్తుండవచ్చు. 14:15 *లేదా “పిల్లల్ని.”

తారు’ అని సర్వోన్నత ప్రభువైన యెహోవా
చెప్తున్నాడు.”
**19** “ ‘ఒకవేళ నేను ఆ దేశంలోకి తెగులును
పంపి,[a] నా ఆగ్రహాన్ని దానిమీద కుమ్మరించి,
అందులోని మనుషుల్ని, జంతువుల్ని చంపి రక్త
పాతం సృష్టిస్తే, **20** నోవహు,[b] దానియేలు,[c]
యోబు[d] అందులో ఉన్నా, నా జీవం తోడు,
వాళ్లు తమ కుమారుల్ని గానీ, కూతుళ్లను
గానీ రక్షించుకోలేరు; వాళ్లు తమ నీతితో
తమ ప్రాణాలు మాత్రమే కాపాడుకోగలుగు
తారు’[e] అని సర్వోన్నత ప్రభువైన యెహోవా
చెప్తున్నాడు.”
**21** “ఎందుకంటే సర్వోన్నత ప్రభువైన
యెహోవా ఇలా అంటున్నాడు: ‘నేను యెరూ
షలేములోని మనుషుల్ని, జంతువుల్ని చంప
డానికి[f] దాని మీదికి నా నాలుగు శిక్షల్ని[g]
అంటే ఖడ్గాన్ని, కరువును, క్రూరమృగాన్ని, తెగు
లును[h] పంపించినప్పుడు ఇలా జరుగుతుంది.
**22** అయితే వాళ్లలో కొంతమంది కుమారులు,
కూతుళ్లు మిగులుతారు; వాళ్లు బయటికి తీసు
కురాబడతారు.[i] వాళ్లు మీ దగ్గరికి వస్తారు;
మీరు వాళ్ల మార్గాల్ని, పనుల్ని చూసినప్పుడు
నేను యెరూషలేము మీదికి రప్పించిన విప
త్తును బట్టి, నేను దానికి చేసిన దానంతటిని బట్టి
మీరు తప్పకుండా ఓదార్పు పొందుతారు.’ ”
**23** “ ‘మీరు వాళ్ల మార్గాల్ని, పనుల్ని చూసి
నప్పుడు మీకు ఊరట కలుగుతుంది; నేను
దానికి ఏదైతే చేయాల్సి వచ్చిందో, అది సరైన
కారణాన్ని బట్టే చేశానని అప్పుడు మీరు తెలుసు
కుంటారు’[j] అని సర్వోన్నత ప్రభువైన యెహోవా
అంటున్నాడు.”

**15** యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గ
రికి వచ్చి ఇలా అంది: **2** “మానవ
కుమారుడా, ద్రాక్షచెట్టు కర్ర వేరే చెట్ల కర్ర
కన్నా, అడవిలోని చెట్ల కొమ్మల కన్నా శ్రేష్ఠ
మైనదా? **3** దాని కర్ర ఏ పనికైనా ఉప
యోగపడుతుందా? దాంతో ఎవరైనా వస్తు
వుల్ని వేలాడదీసే మేకును తయారుచేస్తారా?
**4** ఇదిగో! దాన్ని వంటచెరకుగా అగ్నిలో వేస్తే,
దాని రెండు కొనలు నిప్పులో కాలిపోతాయి,
దాని మధ్యభాగం మాడిపోతుంది. అప్పుడది
దేనికైనా పనికొస్తుందా? **5** అగ్నిలో వేయక
ముందే అది ఎందుకూ పనికిరానిదిగా ఉంటే,
అగ్ని దాన్ని కాల్చేసి, మాడ్చేసిన తర్వాత అది
ఇక దేనికి పనికొస్తుంది?”
**6** “కాబట్టి సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా అంటున్నాడు: ‘అడవిలోని చెట్ల మధ్య
ద్రాక్షచెట్టు కర్రను నేను ఎలాగైతే వంటచెర
కుగా ఇచ్చానో, యెరూషలేము నివాసుల్ని
కూడా అలాగే ఇచ్చాను.[a] **7** నేను నా
ముఖాన్ని వాళ్లకు వ్యతిరేకంగా తిప్పుకున్నాను.
వాళ్లు అగ్ని నుండి తప్పించుకున్నారు, కానీ
అగ్ని వాళ్లను కాల్చేస్తుంది. నేను నా ముఖాన్ని
వాళ్లకు వ్యతిరేకంగా తిప్పుకున్నప్పుడు, నేను
యెహోవానని మీరు తెలుసుకుంటారు.’ ”[b]
**8** “ ‘వాళ్లు నమ్మకద్రోహం చేశారు[c] కాబట్టి
నేను దేశాన్ని నిర్జనంగా చేస్తాను’[d] అని
సర్వోన్నత ప్రభువైన యెహోవా చెప్తున్నాడు.”

**16** యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గ
రికి వచ్చి ఇలా అంది: **2** “మానవ
కుమారుడా, యెరూషలేముకు దాని అసహ్య
మైన పనుల గురించి తెలియజేయి.[e] **3** నువ్వు
ఇలా చెప్పాలి: ‘సర్వోన్నత ప్రభువైన యెహోవా
యెరూషలేముతో ఇలా అంటున్నాడు: “నువ్వు
కనానీయుల దేశంలో పుట్టావు, అక్కడే మొద
లయ్యావు. నీ తండ్రి అమోరీయుడు,[f] నీ తల్లి
హిత్తీయురాలు.[g] **4** నీ పుట్టుక విషయాని
కొస్తే, నువ్వు పుట్టిన రోజున ఎవరూ నీ
బొడ్డుతాడు కోయలేదు, నిన్ను నీళ్లతో శుభ్రంగా
కడగలేదు, నీకు ఉప్పు రాయలేదు, నిన్ను పొత్తి
గుడ్డల్లో చుట్టలేదు. **5** వీటిలో ఏ ఒక్కటైనా
నీకు చేసేంతగా ఎవరూ నీ మీద జాలి పడలేదు,
ఎవరికీ నీ మీద కనికరం కలగలేదు. నువ్వు
పుట్టిన రోజున నువ్వు ద్వేషించబడ్డావు కాబట్టి
నిన్ను బయట పొలంలో పారేశారు.
**6** “ ‘ “నేను ఆ దారిలో వెళ్తూ, రక్తంలో తన్ను
కుంటున్న నిన్ను చూశాను; రక్తంలో పడివున్న
నిన్ను చూసి, ‘బ్రతుకు!’ అని అన్నాను.
అవును, రక్తంలో పడివున్న నిన్ను చూసి,
‘బ్రతుకు!’ అన్నాను. **7** పొలంలో మొలకెత్తే
మొక్కల్లా నేను నిన్ను ఒక గొప్ప సమూహంగా
చేశాను; నువ్వు పెరిగి పెద్దదానివై, శ్రేష్ఠమైన

**14వ అధ్యా.**
a ద్వితీ 28:21, 22
b ఆది 7:1
c దాని 10:11
d యోబు 1:8; యోబు 42:8
e యెహె 18:20; జెఫ 2:3
f యిర్మీ 32:43
g యిర్మీ 15:2
h యెహె 5:17; యెహె 33:27
i ద్వితీ 4:31; 2ది 36:20; యెహె 6:8; మీకా 5:7
j నెహె 9:33; యిర్మీ 22:8, 9; యెహె 9:9; దాని 9:7

**2వ వరుస**

**15వ అధ్యా.**
a కీర్త 80:14-16; యెష 5:24; యిర్మీ 7:20; యెహె 20:47
b యెహె 6:7; యెహె 7:4
c 2ది 36:14
d యెష 6:11; యిర్మీ 25:11; యెహె 6:14

**16వ అధ్యా.**
e యెహె 8:10; యెహె 20:4
f యెహో 10:5; 1రా 21:25, 26; 2రా 21:11
g 1ది 1:13, 14

నగలు ధరించావు. నీ స్తనాలు దృఢంగా తయారయ్యాయి, నీ తలవెంట్రుకలు పెరిగాయి; కానీ అప్పటికీ నువ్వు బట్టలు లేకుండా, దిగంబరంగా ఉన్నావు.”’

**8** “‘నేను అటుగా వెళ్తూ నిన్ను చూసి, నీకు ప్రేమించే వయసు వచ్చిందని గమనించాను. కాబట్టి నేను నా వస్త్రాన్ని* నీ మీద పరిచి,[a] నీ మానాన్ని కప్పి, ప్రమాణపూర్వకంగా నీతో ఒక ఒప్పందం# చేసుకున్నాను, నువ్వు నా దానివి అయ్యావు’ అని సర్వోన్నత ప్రభువైన యెహోవా చెప్తున్నాడు. **9** ‘అంతేకాదు నేను నిన్ను నీళ్లతో కడిగి, నీ మీదున్న రక్తాన్ని శుభ్రం చేసి, నీకు నూనె రాశాను.[b] **10** తర్వాత నీకు బుట్టాపని* చేసిన వస్త్రాన్ని, నాణ్యమైన తోలు# చెప్పుల్ని తొడిగాను, నీకు సన్నని నారవస్త్రం చుట్టి, ఖరీదైన బట్టలు వేశాను. **11** నిన్ను నగలతో అలంకరించాను, నీ చేతులకు గాజులు తొడిగి, నీ మెడకు హారం పెట్టాను. **12** నీకు ముక్కుపోగును, చెవిపోగుల్ని, నీ తల మీద అందమైన కిరీటాన్ని పెట్టాను. **13** నువ్వు వెండిబంగారాలతో నిన్ను అలంకరించుకుంటూ, సన్నని నారవస్త్రాన్ని, ఖరీదైన బట్టల్ని, బుట్టాపని చేసిన బట్టల్ని వేసుకుంటూ వచ్చావు. మెత్తని పిండి, తేనె, నూనె నీకు ఆహారంగా ఉండేవి; నువ్వు ఎంతో సౌందర్యవతిగా,[c] రాజరికానికి తగినట్టుగా* తయారయ్యావు.’ ”

**14** “‘నేను నా వైభవాన్ని నీ మీద ఉంచడం వల్ల నువ్వు పరిపూర్ణ సౌందర్యవతివి అయ్యావు;[d] నీ సౌందర్యాన్ని బట్టి నీ ఖ్యాతి* దేశదేశాలకు వ్యాపిస్తూ వచ్చింది’[e] అని సర్వోన్నత ప్రభువైన యెహోవా అంటున్నాడు.”

**15** “‘కానీ నువ్వు నీ అందాన్ని నమ్ముకోవడం మొదలుపెట్టావు,[f] నీ ఖ్యాతి వల్ల వేశ్యవి అయ్యావు.[g] దారినపోయే ప్రతీ ఒక్కరితో విచ్చలవిడిగా వ్యభిచారం చేస్తూ,[h] నీ అందాన్ని వాళ్లకు సమర్పించుకున్నావు. **16** నువ్వు నీ రంగురంగుల బట్టల్లో కొన్ని తీసుకొని, వాటితో నీ ఉన్నత స్థలాల్ని అలంకరించి అక్కడ వ్యభిచారం చేశావు;[a] అలాంటివి జరగకూడదు, ఎప్పటికీ జరగకూడదు. **17** నేను నీకు ఇచ్చిన అందమైన వెండిబంగారు నగల్ని తీసుకొని, వాటితో పురుష రూప విగ్రహాలు* చేసుకొని వాటితో వ్యభిచారం చేశావు.[b] **18** బుట్టాపని చేసిన నీ బట్టలు తీసి వాటిమీద కప్పావు, నా తైలాన్ని, నా ధూపాన్ని వాటికి అర్పించావు.[c] **19** నువ్వు తినడానికి నేను నీకు ఇచ్చిన రొట్టెను, అంటే మెత్తని పిండితో, నూనెతో, తేనెతో చేసిన రొట్టెను ఇంపైన* సువాసనగా వాటికి అర్పించావు.[d] నువ్వు సరిగ్గా అలాగే చేశావు’ అని సర్వోన్నత ప్రభువైన యెహోవా అంటున్నాడు.”

**20** “‘నువ్వు నాకు కన్న నీ కుమారుల్ని, కూతుళ్లను[e] తీసుకుని విగ్రహాలకు బలి ఇచ్చావు.[f] నువ్వు చేసిన వ్యభిచార క్రియలు సరిపోలేదా? **21** నువ్వు నా పిల్లల్ని వధించి, వాళ్లను అగ్నిలో వేసి కాల్చావు.*[g] **22** నువ్వు నీ హేయమైన పనులన్నిటినీ, వ్యభిచార క్రియలన్నిటినీ చేస్తున్నప్పుడు, నువ్వు నీ చిన్ననాటి రోజుల్ని, అంటే నువ్వు బట్టలు లేకుండా, దిగంబరంగా ఉండి రక్తంలో తన్నుకుంటున్న రోజుల్ని గుర్తుచేసుకోలేదు. **23** నువ్వు ఈ చెడ్డపనులన్నీ చేశావు కాబట్టి నీకు శ్రమ, నీకు శ్రమ’[h] అని సర్వోన్నత ప్రభువైన యెహోవా అంటున్నాడు. **24** ‘నువ్వు పూజా స్థలాన్ని కట్టి, ప్రతీ సంతవీధిలో నీ కోసం ఒక ఉన్నత స్థలాన్ని నిర్మించుకున్నావు. **25** నువ్వు ప్రతీ వీధి మలుపు దగ్గర ఉన్నత స్థలాలు కట్టుకున్నావు, దారిన పోయే ప్రతి ఒక్కరికీ నిన్ను నువ్వు అర్పించుకుంటూ[i] నీ అందాన్ని అసహ్యించుకునేలా చేసుకున్నావు, నీ వ్యభిచార క్రియలు ఎక్కువౌతూ వచ్చాయి.[j] **26** కామంతో నిండిన నీ పొరుగువాళ్లతో అంటే ఐగుప్తీయులతో నువ్వు వ్యభిచారం చేశావు,[k] నీ లెక్కలేనన్ని వ్యభిచార క్రియలతో నాకు కోపం తెప్పించావు. **27** ఇప్పుడు నేను నీకు వ్యతిరేకంగా నా చెయ్యి చాపి నీకు ఆహారం

**16వ అధ్యా.**
a రూతు 3:9
b కీర్త 23:5
c కీర్త 48:2
d 1రా 10:1 కీర్త 50:2 విలా 2:15
e 1రా 4:21
f యిర్మీ 7:4 మీకా 3:11
g 1రా 11:5, 7 కీర్త 106:35, 36 యెష 57:7, 8 యిర్మీ 2:20 యాకో 4:4
h యిర్మీ 3:13

**2వ వరుస**
a 1రా 14:22, 23 2ది 21:5, 11
b యెష 57:7, 8
c యెహె 8:10, 11
d 2రా 22:16, 17
e నిర్గ 13:2
f కీర్త 106:37, 38
g లేవీ 18:21 లేవీ 20:2 2రా 16:1, 3 2ది 33:1, 6 యిర్మీ 7:31 యెహె 20:26
h యిర్మీ 13:27 జెఫ 3:1
i యిర్మీ 2:23, 24
j యిర్మీ 3:2
k యెష 30:2, 3 యిర్మీ 2:36

**16:8** *లేదా “చెంగును.” #లేదా “నిబంధన.” **16:10** *అంటే, ఎంబ్రాయిడరీ. #లేదా “సముద్ర వత్సల (సీల్) చర్మం.” **16:13** *లేదా “రాణిలా.” **16:14** *అక్ష., “పేరు.”

**16:17** *లేదా “పురుషాంగాల్ని” అయ్యుంటుంది. **16:19** *లేదా “శాంతపర్చే.” **16:21** *అక్ష., “అగ్ని గుండా దాటించావు.”

తక్కువయ్యేలా చేస్తాను;[a] నిన్ను ద్వేషించే స్త్రీల
ఇష్టానికి అంటే నీ అశ్లీల ప్రవర్తనను[b] బట్టి
సిగ్గుపడ్డ ఫిలిష్తియ స్త్రీల ఇష్టానికి నిన్ను
అప్పగిస్తాను.[c]
**28** “‘అప్పటికీ నువ్వు తృప్తి పడకుండా,
అష్షూరీయులతో వ్యభిచారం చేశావు;[d] వాళ్లతో
వ్యభిచారం చేసినా నీకు తృప్తి అనిపించ
లేదు. **29** కాబట్టి నువ్వు వర్తకుల* దేశంలో,
అలాగే కల్దీయులతో విపరీతంగా వ్యభిచారం
చేస్తూ వచ్చావు,[e] కానీ అప్పటికీ నీకు తృప్తి అని
పించలేదు. **30** నువ్వు సిగ్గుమాలిన వేశ్యలా
ప్రవర్తిస్తూ[f] ఈ పనులన్నీ చేసినప్పుడు నీ
హృదయం ఎంత బలహీనంగా ఉంది!’* అని
సర్వోన్నత ప్రభువైన యెహోవా అంటున్నాడు.
**31** ‘నువ్వు ప్రతీ వీధి మలుపు దగ్గర
పూజా స్థలాన్ని, ప్రతీ సంతవీధిలో ఉన్నత
స్థలాన్ని కట్టినప్పుడు నువ్వు వేశ్యలా ప్రవర్తిం
చలేదు, ఎందుకంటే నువ్వు డబ్బులు తీసుకో
లేదు. **32** నువ్వు భర్తతో కాకుండా వేరేవాళ్లతో
తిరిగే తిరుగుబోతు భార్యవి.[g] **33** సాధార
ణంగా ప్రజలు వేశ్యలకు కానుకలిస్తారు,[h] కానీ
నువ్వు అలా కాదు; కామంతో నీ వెంటపడ్డ
వాళ్లందరికీ నువ్వే కానుకలు ఇచ్చావు;[i] నలు
దిక్కుల నుండి వచ్చి నీతో వ్యభిచారం చేయడా
నికి నువ్వు వాళ్లకు డబ్బులిస్తావు.[j] **34** నువ్వు
మిగతా వేశ్యల్లాంటి దానివి కాదు, నీలా ఎవరూ
వ్యభిచారం చేయరు! ఎందుకంటే వాళ్లు నీకు
డబ్బులివ్వరు, నువ్వే వాళ్లకు డబ్బులిస్తావు. నీ
పద్ధతే వేరు.’
**35** “కాబట్టి, ఓ వేశ్యా,[k] యెహోవా చెప్పేది
విను. **36** సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా చెప్తున్నాడు: ‘నువ్వు విపరీతమైన వాంఛతో
ప్రవర్తించావు; నీ ప్రియులతో, నువ్వు నీ కుమా
రుల రక్తాన్ని కూడా అర్పించిన నీ హేయ
మైన, అసహ్యమైన విగ్రహాలన్నిటితో*[l] వ్యభి
చారం చేసి[m] నీ మానాన్ని వెల్లడిచేసుకున్నావు,
**37** కాబట్టి, నువ్వు సుఖం అందించిన నీ

16:29 *అక్ష., “కనాను.” 16:30 *లేదా “నేను నీమీద ఎంత ఆగ్రహంతో నిండిపోయానో” అయ్యుంటుంది. 16:36 *ఇక్కడ ఉపయోగించిన హీబ్రూ పదం పేడకు సంబంధించినది. తిరస్కార భావాన్ని వ్యక్తం చేసేందుకు దాన్ని వాడతారు.

ప్రియులందర్నీ, అంటే నువ్వు ప్రేమించిన వాళ్లం
దర్నీ నువ్వు ద్వేషించిన వాళ్లందర్నీ నేను పోగు
చేస్తాను. నేను వాళ్లందర్నీ అన్నివైపుల నుండి
నీకు వ్యతిరేకంగా పోగుచేసి నీ మానాన్ని వాళ్లకు
కనబరుస్తాను, వాళ్లు నిన్ను పూర్తిగా దిగంబ
రంగా చూస్తారు.[a]
**38** “‘వ్యభిచారులకు, రక్తం చిందించే స్త్రీలకు
విధించే శిక్ష[b] నీకు విధిస్తాను;[c] ఆగ్ర
హంతో, రోషంతో నీ రక్తం చిందించబడుతుంది.[d]
**39** నేను నిన్ను వాళ్ల చేతికి అప్పగిస్తాను, వాళ్లు
నీ పూజా స్థలాల్ని పడగొడతారు, నీ ఉన్నత
స్థలాల్ని కూలగొడతారు;[e] నీ బట్టల్ని తీసేసి,[f]
నీ అందమైన నగల్ని లాక్కొని,[g] నిన్ను బట్టలు
లేకుండా, దిగంబరంగా వదిలేస్తారు. **40** వాళ్లు
నీ మీదికి ఒక సమూహాన్ని తీసుకొస్తారు,[h]
వాళ్లు నిన్ను రాళ్లతో కొట్టి,[i] ఖడ్గాలతో వధిస్తారు.[j]
**41** నీ ఇళ్లను అగ్నితో కాల్చేస్తారు,[k] చాలా
మంది స్త్రీలు చూస్తుండగా నీకు తీర్పు విధిస్తారు;
నేను నీ వ్యభిచారాన్ని అంతం చేస్తాను, నువ్వు
ఇక డబ్బులు ఇవ్వవు. **42** అప్పుడు నీ మీద నా
కోపం చల్లారుతుంది, నా ఆగ్రహం నీ మీది నుండి
పక్కకు మళ్లుతుంది;[l] నేను ఇక కోపం లేకుండా
ప్రశాంతంగా ఉంటాను.’
**43** “‘నువ్వు నీ చిన్ననాటి రోజుల్ని గుర్తు
చేసుకోకుండా,[m] ఇవన్నీ చేస్తూ నాకు కోపం
పుట్టించావు కాబట్టి, ఇప్పుడు నేను నీ మార్గాల
పర్యవసానాల్ని నీ తల మీదికి రప్పిస్తాను;
నువ్వు నీ అశ్లీల ప్రవర్తనను, నీ హేయమైన
పనుల్ని మానేస్తావు’ అని సర్వోన్నత ప్రభువైన
యెహోవా అంటున్నాడు.
**44** “‘ఇదిగో సామెతల్ని చెప్పుకునే ప్రతీ
ఒక్కరు నీ గురించి, “తల్లిలాగే బిడ్డ!” అనే
సామెత చెప్పుకుంటారు.[n] **45** నువ్వు తన
భర్తను, పిల్లల్ని నీచంగా చూసిన మీ అమ్మలా;
తమ భర్తల్ని, పిల్లల్ని నీచంగా చూసిన నీ
అక్కాచెల్లెళ్లలా ఉన్నావు. మీ అమ్మ హిత్తీయు
రాలు, మీ నాన్న అమోరీయుడు.’ ”[o]
**46** “‘నీ అక్క, నీకు ఉత్తరాన* తన
కూతుళ్లతో# పాటు నివసిస్తున్న[p] సమరయ.[q]

16:46 *అక్ష., “నీ ఎడమపక్కన.” #బహుశా చుట్టుపక్కల పట్టణాల్ని సూచిస్తుంది.

**16వ అధ్యా.**
a ద్వితీ 28:48
b యిర్మీ 2:11, 12
c కీర్త 106:41
d 2రా 16:7
e యెహె 23:14, 16
f యిర్మీ 3:3
g యిర్మీ 3:1, 20
h ఆది 38:16
i యెష 57:9
j 2ది 16:2, 3
k యెష 1:21 యిర్మీ 3:6
l కీర్త 106:37, 38
m 2రా 21:11

**2వ వరుస**
a యిర్మీ 13:22
b ఆది 9:6
c ఆది 38:24 లేవీ 20:10
d కీర్త 79:2, 3 యెహె 23:25
e యెష 27:9
f యిర్మీ 4:30
g యెష 3:18-23
h హబ 1:6
i ద్వితీ 22:20, 21
j 2ది 36:17
k 2రా 25:8, 9
l యెష 40:2
m యిర్మీ 2:32
n 1రా 21:25, 26 2రా 21:2, 9
o ద్వితీ 20:17 యెహో 10:5 2రా 21:11
p యిర్మీ 3:8
q యెహె 23:33

నీ చెల్లి, నీకు దక్షిణాన* తన కూతుళ్లతో పాటు
నివసిస్తున్న[a] సొదొమ.[b] **47** నువ్వు వాళ్ల
మార్గాల్లో నడవడం, వాళ్ల హేయమైన పనుల్ని
అనుసరించడమే కాదు, కొద్దికాలంలోనే నీ
ప్రవర్తనంతట్లో వాళ్లకన్నా ఘోరంగా తయా
రయ్యావు.[c] **48** నా జీవం తోడు, నువ్వూ
నీ కూతుళ్లూ చేసినట్టు నీ చెల్లెలు సొదొమ,
ఆమె కూతుళ్లు చేయలేదు' అని సర్వోన్నత ప్రభు
వైన యెహోవా అంటున్నాడు. **49** 'నీ చెల్లెలు
సొదొమ చేసిన తప్పేమిటంటే: ఆమె, ఆమె
కూతుళ్లు[d] గర్విష్ఠులు;[e] వాళ్లకు సమృద్ధిగా
ఆహారం ఉండేది,[f] వాళ్లు నిశ్చింతగా ప్రశాంతంగా
ఉండేవాళ్లు;[g] అయినా వాళ్లు కష్టాల్లో ఉన్న
వాళ్లకు, పేదవాళ్లకు సహాయం చేయలేదు.[h]
**50** వాళ్ల అహంకారం[i] ఎప్పుడూ తగ్గలేదు, వాళ్లు
నా దృష్టిలో హేయమైన పనులు చేశారు,[j]
అందుకే వాళ్లను తొలగించడం అవసరమని
నాకు అనిపించింది.[k]

**51** "'సమరయ[l] కూడా నువ్వు చేసిన
పాపాల్లో సగమైనా చేయలేదు. నువ్వు వాళ్ల
కన్నా ఎంత ఎక్కువగా హేయమైన పనులు
చేస్తూ వచ్చావంటే, నీ హేయమైన పనులన్నిటి
వల్ల నీ అక్కాచెల్లెళ్లు నీతిమంతుల్లా కనిపించారు.[m]
**52** నువ్వు ఇప్పుడు నీ అవమానాన్ని భరించాలి,
ఎందుకంటే నువ్వు నీ అక్కాచెల్లెళ్ల ప్రవర్తనను
సమర్థించావు. నువ్వు వాళ్లకన్నా అసహ్యంగా
ప్రవర్తించి పాపం చేశావు కాబట్టి, వాళ్లు నీ
కన్నా నీతిమంతులుగా ఉన్నారు. నీ అక్కా
చెల్లెళ్లను నీతిమంతులుగా కనిపించేలా చేసినం
దుకు సిగ్గుపడు, అవమానం భరించు.'

**53** "'నేను వాళ్ల బందీలను అంటే సొదొమ
బందీలను, ఆమె కూతుళ్ల బందీలను, సమరయ
బందీలను, ఆమె కూతుళ్ల బందీలను సమకూ
రుస్తాను; వాళ్లతోపాటు నీ బందీలను కూడా
సమకూరుస్తాను.[n] **54** అలా నువ్వు నీ అవ
మానాన్ని భరిస్తావు; వాళ్లను ఓదార్చినందుకు
సిగ్గుపడతావు. **55** నీ అక్కాచెల్లెళ్లు అంటే
సొదొమ, సమరయ, వాళ్ల కూతుళ్లతో పాటు
తమ పూర్వస్థితికి వస్తారు. నువ్వు, నీ కూతుళ్లు
మీ పూర్వస్థితికి వస్తారు.[a] **56** నువ్వు పొగరు
బోతుగా తయారైన రోజున, నీ చెల్లెలు సొదొమ
పేరును ఎత్తడానికి కూడా నువ్వు ఇష్టపడలేదు.
**57** అప్పటికింకా నీ దుష్టత్వం వెల్లడి చేయబడ
లేదు.[b] ఇప్పుడు సిరియా కూతుళ్లు, ఆమె
పొరుగువాళ్లు, అలాగే ఫిలిష్తీయుల కూతుళ్లు[c]
నిన్ను నిందిస్తున్నారు; నీ చుట్టూ ఉన్న వాళ్లంతా
నిన్ను హేళన చేస్తున్నారు. **58** నువ్వు నీ
అశ్లీల ప్రవర్తన పర్యవసానాల్ని, నీ హేయ
మైన పనుల పర్యవసానాల్ని భరిస్తావు' అని
యెహోవా ప్రకటిస్తున్నాడు."

**59** "ఎందుకంటే సర్వోన్నత ప్రభువైన
యెహోవా ఇలా చెప్తున్నాడు: 'నేనిప్పుడు నువ్వు
చేసినట్టే నీకు చేస్తాను,[d] ఎందుకంటే నువ్వు
నా ఒప్పందాన్ని మీరి నా ప్రమాణాన్ని నీచంగా
చూశావు.[e] **60** అయితే నేను, నీ యౌవన
కాలంలో నీతో చేసిన ఒప్పందాన్ని గుర్తుచేసు
కుంటాను, నేను నీతో ఒక శాశ్వత ఒప్పందం
చేస్తాను.[f] **61** నువ్వు నీ అక్కాచెల్లెళ్లను ఆహ్వా
నించేటప్పుడు నీ ప్రవర్తనను గుర్తుచేసుకొని
సిగ్గుపడతావు;[g] నేను వాళ్లను నీకు కూతుళ్లుగా
ఇస్తాను, అయితే నీతో ఒప్పందం చేసినందు
వల్ల కాదు.'

**62** "'నేను నీతో నా ఒప్పందాన్ని స్థిర
పరుస్తాను; అప్పుడు నేను యెహోవానని నువ్వు
తెలుసుకుంటావు. **63** నువ్వు ఇంత చేసినా
నేను నీ కోసం ప్రాయశ్చిత్తం చేసినప్పుడు,[h]
నువ్వు చేసింది గుర్తుచేసుకొని, నీ అవమానం
వల్ల సిగ్గుతో నోరు కూడా తెరవవు'[i] అని
సర్వోన్నత ప్రభువైన యెహోవా చెప్తున్నాడు."

**17** యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గ
రికి వచ్చి ఇలా అంది: **2** "మానవ
కుమారుడా, ఇశ్రాయేలు ఇంటివాళ్ల గురించి
ఒక పొడుపు కథ, సామెత చెప్పు.[j]
**3** నువ్వు ఇలా అనాలి: 'సర్వోన్నత ప్రభు
వైన యెహోవా చెప్పేదేమిటంటే, "పొడవైన పెద్ద
పెద్ద రెక్కలు, రంగురంగుల దట్టమైన ఈకలు
ఉన్న ఒక గొప్ప గద్ద[k] లెబానోనుకు వచ్చి,[l] దేవ
దారు చెట్టు పైకొమ్మను పట్టుకుంది.[m] **4** దాని

**16వ అధ్యా.**
a ఆది 19:24, 25
b ఆది 18:20; యెష 3:9; యిర్మీ 23:14
c 2రా 21:2, 9; యెహె 5:5, 6
d యూదా 7
e సామె 16:5
f ఆది 13:10
g సామె 1:32
h సామె 21:13
i సామె 16:18
j ఆది 13:13; ఆది 18:20; ఆది 19:4, 5
k ఆది 19:24, 25; విలా 4:6; 2పే 2:6
l 2రా 21:13; యిర్మీ 23:13; యెహె 23:33
m యిర్మీ 3:11
n కీర్త 126:1

**2వ వరుస**
a యెహె 36:11
b యెహె 21:24
c 2ది 28:18
d యెష 3:11; గల 6:7
e ద్వితీ 29:12; యిర్మీ 22:8, 9
f యిర్మీ 32:40; యిర్మీ 50:4, 5
g యెహె 20:43
h కీర్త 103:12; మీకా 7:18, 19
i ఎజ్రా 9:6; యెహె 36:31

**17వ అధ్యా.**
j హోషే 12:10
k ద్వితీ 28:49, 50; యిర్మీ 4:13; విలా 4:19
l యిర్మీ 22:23
m 2రా 24:12; 2ది 36:9, 10; యిర్మీ 24:1

**16:46** *అక్ష., "నీ కుడిపక్కన."

చిటారుకొమ్మను తుంచి, వర్తకుల* దేశానికి
తీసుకొచ్చి, వర్తకుల నగరంలో దాన్ని నాటింది.[a]
5 తర్వాత అది ఆ దేశ విత్తనాల్లో కొన్ని తీసు
కెళ్లి[b] సారవంతమైన నేలలో నాటింది. విస్తార
మైన నీళ్ల పక్కన నిరవంజి చెట్టులా* దాన్ని
నాటింది. 6 అది చిగిర్చి, ద్రాక్షవల్లి అయ్యి
నేలమీద పాకింది;[c] దాని ఆకులు అక్కడక్కడే
వ్యాపించాయి, దాని వేళ్లు దానికింద పెరిగాయి.
అలా అది ఒక ద్రాక్షచెట్టు అయ్యి కొమ్మలు,
రెమ్మలు వేసింది.[d]

7 “ ‘ “తర్వాత పొడవైన పెద్దపెద్ద రెక్కలు[e]
ఉన్న మరో గొప్ప గద్ద[f] వచ్చింది. అప్పుడు
ఆ ద్రాక్షచెట్టు తాను నాటబడిన చోటు నుండి
దూరంగా ఆ పక్షి వైపు ఆత్రంగా తన వేళ్లను
చాపింది, ఆ పక్షి తనను సాగుచేసేలా దానివైపు
తన కొమ్మల్ని, ఆకుల్ని తిప్పింది.[g] 8 ఆ ద్రాక్ష
వల్లి కొమ్మలు వేసి, ఫలించి, పెద్ద ద్రాక్షచెట్టు
అయ్యేలా అది అప్పటికే నీళ్లు సమృద్ధిగా ఉన్న
మంచి పొలంలో నాటబడింది.” ’[h]

9 “నువ్వు ఇలా చెప్పు: ‘సర్వోన్నత ప్రభువైన
యెహోవా ఇలా అంటున్నాడు, “అది వర్ధిల్లు
తుందా? ఎవరో ఒకరు దాని వేళ్లను పెకి
లించరా?[i] అప్పుడు దాని పండ్లు కుళ్లిపోతాయి,
దాని కొమ్మలు వాడిపోతాయి.[j] అది ఎంతగా
ఎండిపోతుందంటే, దాన్ని పీకేయడానికి ఎక్కువ
బలం గానీ, ఎక్కువమంది మనుషులు గానీ
అవసరం లేదు. 10 దాన్ని వేరే చోట నాటినా
అది వర్ధిల్లుతుందా? తూర్పుగాలి వీచినప్పుడు
అది పూర్తిగా ఎండిపోదా? అది నాటబడిన చోటే
ఎండిపోతుంది.” ’ ”

11 యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గరికి వచ్చి
ఇలా అంది: 12 “తిరుగుబాటుదారులైన ఈ
ప్రజలతో దయచేసి ఇలా చెప్పు, ‘వీటి అర్థాన్ని
మీరు గ్రహించారా? ఇదిగో! బబులోను రాజు
యెరూషలేము మీదికి వచ్చి, దాని రాజును,
అధిపతుల్ని తనతోపాటు బబులోనుకు తీసు
కెళ్లాడు.[k] 13 అంతేకాదు, అతను రాజ
వంశంలో ఒకతన్ని తీసుకుని,[l] అతనితో
ఒప్పందం చేసి, అతనితో ప్రమాణం చేయిం
చాడు.[a] తర్వాత ఆ దేశంలోని ప్రముఖుల్ని తీసు
కెళ్లిపోయాడు.[b] 14 రాజ్యం దీనస్థితికి వచ్చి
మళ్లీ వృద్ధి అవ్వకుండా ఉండాలని, తన ఒప్పం
దానికి కట్టుబడివుండడం ద్వారా మాత్రమే
దాని ఉనికిని కాపాడుకోవాలని అలా చేశాడు.[c]
15 కానీ చివరికి ఆ రాజు బబులోను రాజు
మీద తిరుగుబాటు చేశాడు.[d] గుర్రాల కోసం,
పెద్ద సైన్యం కోసం[e] ఐగుప్తుకు* సందేశకుల్ని
పంపించాడు.[f] అతను వర్ధిల్లుతాడా? ఇలాంటి
పనులు చేసే వ్యక్తి శిక్షను తప్పించుకుంటాడా?
అతను ఒప్పందాన్ని మీరి కూడా తప్పించుకో
గలుగుతాడా?’[g]

16 “ ‘సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
చెప్తున్నాడు, “నా జీవం తోడు, అతను బబులో
నులోనే చనిపోతాడు; అంటే ఎవరైతే అతన్ని*
రాజుగా చేశారో, ఎవరి ప్రమాణాన్ని అతను
నీచంగా చూశాడో, ఎవరి ఒప్పందాన్ని మీరాడో
ఆ రాజు# నివసించే స్థలంలోనే అతను చని
పోతాడు.[h] 17 యుద్ధం జరిగేటప్పుడు, అంటే
చాలామందిని చంపడానికి ముట్టడిదిబ్బలు వేసి
నప్పుడు, ముట్టడిగోడలు కట్టినప్పుడు ఫరో
గొప్ప సైన్యం, అతని లెక్కలేనన్ని దండ్లు ఏమాత్రం
సహాయం చేయలేవు.[i] 18 అతను ప్రమా
ణాన్ని నీచంగా చూసి, ఒప్పందాన్ని మీరాడు.
అతను మాట ఇచ్చి కూడా ఇవన్నీ చేశాడు
కాబట్టి తప్పించుకోలేడు.” ’

19 “ ‘కాబట్టి సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా చెప్తున్నాడు: “అతను నా ప్రమాణాన్ని
నీచంగా చూసి, నా ఒప్పందాన్ని మీరాడు
కాబట్టి, నా జీవం తోడు, నేను ఆ పర్యవసా
నాల్ని అతని తల మీదికి రప్పిస్తాను.[j]
20 నేను అతని మీదికి నా వల విసురు
తాను, అతను దానిలో చిక్కుకుంటాడు.[k] నేను
అతన్ని బబులోనుకు తీసుకొచ్చి, అతను నాకు
చేసిన నమ్మకద్రోహాన్ని బట్టి అక్కడే అతనికి
తీర్పు తీరుస్తాను.[l] 21 అతని సైనికుల్లో పారి
పోతున్నవాళ్లు ఖడ్గం వల్ల చనిపోతారు, మిగిలిన
వాళ్లు అన్నివైపులకు* చెదిరిపోతారు.[m] అప్పుడు

**17:4** *అక్ష., “కనాను.” **17:5** *లేదా “విల్లో చెట్టులా.”

**17:15** *లేదా “ఈజిప్టుకు.” **17:16** *అంటే, సిద్కియా. #అంటే, నెబుకద్నెజరు. **17:21** *అక్ష., “ప్రతీ గాలికి.”

**17వ అధ్యా.**
a 2రా 24:15
b 2రా 24:17; యిర్మీ 37:1
c యెహె 17:13, 14
d 2ది 36:11
e యిర్మీ 37:5, 7
f యెహె 17:15
g 2రా 24:20; 2ది 36:11, 13
h యిర్మీ 37:1
i యిర్మీ 21:7
j 2రా 25:7
k 2రా 24:12, 14; యెష 39:7; యిర్మీ 22:24, 25; యిర్మీ 52:31, 32
l 2రా 24:17; యిర్మీ 37:1

**2వ వరుస**
a 2ది 36:11, 13
b 2రా 24:15; యిర్మీ 24:1
c యిర్మీ 27:12; యిర్మీ 38:17
d 2రా 24:20; 2ది 36:11, 13
e యిర్మీ 37:5
f ద్వితీ 17:16
g యిర్మీ 32:3, 4
h యిర్మీ 34:2, 3; యిర్మీ 52:11
i యిర్మీ 37:7, 8; విలా 4:17; యెహె 29:6
j ద్వితీ 5:11
k యెహె 12:13
l యెహె 20:36
m యెహె 12:14

యెహోవానైన నేనే ఈ మాట చెప్పానని మీరు తెలుసుకుంటారు.” ’[a]

**22** “ ‘సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా చెప్తున్నాడు: “నేను ఎత్తైన దేవదారు చెట్టు చిటారుకొమ్మను తీసి[b] దాన్ని నాటతాను; దాని పైకొమ్మల నుండి ఒక లేత రెమ్మను తుంచి,[c] నేనే దాన్ని ఒక ఎత్తైన గొప్ప పర్వతం మీద నాటతాను.[d] **23** నేను దాన్ని ఇశ్రాయేలు దేశంలోని ఒక గొప్ప పర్వతం మీద నాటతాను; అది కొమ్మలు వేసి, ఫలించి, గొప్ప దేవదారు చెట్టు అవుతుంది. అన్నిరకాల పక్షులు దానికింద నివసిస్తాయి, దాని కొమ్మల నీడలో గూళ్లు కట్టుకుంటాయి. **24** అప్పుడు, ఎత్తైన చెట్టును కింద పడేసింది, కింద ఉన్న చెట్టును హెచ్చించింది యెహోవానైన నేనే అని పొలంలోని చెట్లన్నీ తెలుసుకుంటాయి;[e] నేను పచ్చని చెట్టును ఎండిపోజేశాను, ఎండిన చెట్టును చిగురింపజేశాను.[f] యెహోవానైన నేను ఆ మాట చెప్పాను, దాన్ని నెరవేర్చాను.” ’ ”

**18** యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గరికి వచ్చి ఇలా అంది: **2** “ ‘తండ్రులు పుల్లని ద్రాక్షకాయలు తింటే పిల్లల పళ్లు పులిశాయి’ అని మీరు ఇశ్రాయేలు దేశంలో చెప్పుకుంటున్న సామెతకు[g] అర్థం ఏమిటి?

**3** “సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా అంటున్నాడు, ‘నా జీవం తోడు, ఇకమీదట మీరు ఇశ్రాయేలులో ఈ సామెత చెప్పుకోరు. **4** ఇదిగో! ప్రాణులందరూ* నా వశంలో ఉన్నారు. తండ్రులు, కుమారులు అందరూ నా వశంలో ఉన్నారు. ఏ వ్యక్తి# పాపం చేస్తాడో ఆ వ్యక్తే చనిపోతాడు.

**5** “ ‘ఒక వ్యక్తి నీతిమంతుడై ఉండి న్యాయంగా, సరిగ్గా నడుచుకుంటున్నాడని అనుకోండి. **6** అతను పర్వతాల మీద విగ్రహాలకు[h] అర్పించిన వాటిని తినడు; ఇశ్రాయేలు ఇంటివాళ్ల అసహ్యమైన విగ్రహాల* వైపు చూడడు; తన పొరుగువాడి భార్యను అపవిత్రపర్చడు,[i] రుతుస్రావంలో ఉన్న స్త్రీతో లైంగిక సంబంధం పెట్టుకోడు;[a] **7** ఎవరికీ కీడు చేయడు,[b] అతను అప్పు తీసుకున్నవాడు తాకట్టు పెట్టిన దాన్ని తిరిగిచ్చేస్తాడు;[c] అతను ఎవర్నీ దోచుకోడు,[d] బదులుగా ఆకలిగా ఉన్నవాళ్లకు ఆహారం,[e] బట్టలులేని వాళ్లకు బట్టలు ఇస్తాడు;[f] **8** అతను తన డబ్బును వడ్డీకి ఇవ్వడు, దానితో లాభం సంపాదించడు,[g] అతను అన్యాయం చేయడు;[h] నిష్పక్షపాతంగా న్యాయం చేస్తాడు;[i] **9** అతను నా శాసనాల ప్రకారం నడుచుకుంటూ, నా న్యాయనిర్ణయాల్ని పాటిస్తూ నమ్మకంగా ప్రవర్తిస్తాడు. అలాంటి వ్యక్తి నీతిమంతుడు, అతను ఖచ్చితంగా బ్రతికేవుంటాడు’[j] అని సర్వోన్నత ప్రభువైన యెహోవా ప్రకటిస్తున్నాడు.

**10** “ ‘ఒకవేళ అతనికి ఒక కుమారుడు పుట్టి, వాడు దోచుకునేవాడు గానీ,[k] హంతకుడు గానీ[l] ఈ పనులన్నిట్లో ఏదైనా చేసేవాడు గానీ అయితే, **11** (అతని తండ్రి వీటిలో ఏ ఒక్కటీ చేయకపోయినా) అతను పర్వతాల మీద విగ్రహాలకు అర్పించిన వాటిని తింటాడు, తన పొరుగువాడి భార్యను అపవిత్రపరుస్తాడు, **12** అవసరంలో ఉన్నవాళ్లను, పేదవాళ్లను బాధిస్తాడు,[m] దోచుకుంటాడు, తాకట్టు సొమ్మును తిరిగివ్వడు, అసహ్యమైన విగ్రహాల[n] వైపు చూస్తాడు, అసహ్యమైన పనులు చేస్తాడు,[o] **13** వడ్డీ వసూలు చేస్తూ లాభం సంపాదిస్తాడు;[p] అప్పుడు ఆ కుమారుడు బ్రతకడు. అతను చేసిన ఈ అసహ్యమైన పనులన్నిటిని బట్టి అతను మరణశిక్ష పొందుతాడు. అతని చావుకు* అతనే బాధ్యుడు.

**14** “ ‘ఒకవేళ ఒక వ్యక్తికి కుమారుడు ఉండి, అతను తన తండ్రి చేసిన పాపాలన్నీ చూసినా, అతను అలాంటి పనులు చేయట్లేదు అనుకోండి. **15** అతను పర్వతాల మీద విగ్రహాలకు అర్పించిన వాటిని తినడు; ఇశ్రాయేలు ఇంటివాళ్ల అసహ్యమైన విగ్రహాల వైపు చూడడు; తన పొరుగువాడి భార్యను అపవిత్రపర్చడు; **16** ఎవరికీ కీడు చేయడు, తాకట్టు పెట్టిన దాన్ని లాక్కోడు; ఏదీ దోచుకోడు; ఆకలిగా ఉన్న

**17వ అధ్యా.**

a యెహె 6:13
b యెష 11:1; యిర్మీ 23:5
c యెష 53:2
d కీర్త 2:6
e యెష 9:6; యెహె 21:26, 27; దాని 4:17; ఆమో 9:11
f 1స 2:7, 8; లూకా 1:52

**18వ అధ్యా.**

g యిర్మీ 31:29, 30
h ద్వితీ 12:2; యిర్మీ 3:6
i లేవీ 20:10

**2వ వరుస**

a లేవీ 18:19; లేవీ 20:18
b సామె 14:21
c ద్వితీ 24:12, 13
d లేవీ 6:2, 4
e ద్వితీ 15:11
f యెష 58:6, 7; యాకో 2:15, 16
g నిర్గ 22:25; లూకా 6:34, 35
h లేవీ 19:35
i లేవీ 19:15; లేవీ 25:14; ద్వితీ 1:16
j లేవీ 18:5
k లేవీ 19:13
l ఆది 9:6; నిర్గ 21:12
m ద్వితీ 15:7, 8
n లేవీ 26:30
o 2రా 21:11
p యెహె 22:12

**18:4** *పదకోశం చూడండి. #లేదా “ఏ ప్రాణి.” పదకోశం చూడండి. **18:6** *ఇక్కడ ఉపయోగించిన హీబ్రూ పదం పేడకు సంబంధించినది. తిరస్కార భావాన్ని వ్యక్తం చేసేందుకు దాన్ని వాడతారు.

**18:13** *అక్ష., “రక్తానికి.”

వాళ్లకు ఆహారం, బట్టలులేని వాళ్లకు బట్టలు
ఇస్తాడు; **17** పేదవాళ్లను అణచివేయడు; తన
డబ్బును వడ్డీకి ఇవ్వడు, దానితో లాభం
సంపాదించడు; అతను నా న్యాయనిర్ణయాల్ని
పాటిస్తూ, నా శాసనాల ప్రకారం నడుచుకుం
టాడు. అలాంటి వ్యక్తి తన తండ్రి దోషాన్ని బట్టి
చనిపోడు. అతను ఖచ్చితంగా బ్రతికేవుంటాడు.
**18** అయితే అతని తండ్రి మోసం చేస్తూ, తన
సహోదరుణ్ణి దోచుకుంటూ, తన ప్రజల మధ్య
చెడు చేశాడు కాబట్టి అతను తన దోషాన్ని బట్టి
చనిపోతాడు.

**19** “‘కానీ మీరు, “తండ్రి దోషాన్ని కుమా
రుడు ఎందుకు భరించడు?” అని అంటారు.
కుమారుడు న్యాయంగా, నీతిగా నడుచుకు
న్నాడు; నా శాసనాలన్నీ పాటిస్తూ వాటి ప్రకారం
జీవించాడు కాబట్టి అతను ఖచ్చితంగా బ్రతికే
వుంటాడు.[a] **20** ఏ వ్యక్తి* పాపం చేస్తాడో ఆ
వ్యక్తే చనిపోతాడు.[b] తండ్రి దోషాన్ని కుమారుడు
ఏమాత్రం భరించడు, కుమారుడి దోషాన్ని తండ్రి
ఏమాత్రం భరించడు. నీతిమంతుడి నీతి అతనికే
చెందుతుంది, దుష్టుని దుష్టత్వం అతనికే చెందు
తుంది.[c]

**21** “‘ఒకవేళ ఒక దుష్టుడు తాను చేసిన
పాపాలన్నీ విడిచిపెట్టి, నా శాసనాల్ని పాటిస్తూ
న్యాయంగా, నీతిగా నడుచుకుంటే అతను ఖచ్చి
తంగా బ్రతికేవుంటాడు. అతను చనిపోడు.[d]
**22** అతను చేసిన దోషాల్లో ఏదీ గుర్తుచేసుకో
బడదు.[e] అతను నీతిగా నడుచుకుంటున్నం
దుకు ఖచ్చితంగా బ్రతికేవుంటాడు.’

**23** “‘దుష్టుడు చనిపోవడం వల్ల నాకే
మైనా సంతోషమా?’[f] అని సర్వోన్నత ప్రభు
వైన యెహోవా అడుగుతున్నాడు. ‘అతను తన
మార్గాల నుండి పక్కకుమళ్లి, బ్రతకడమే నాకు
ఇష్టం.’[g]

**24** “‘అయితే ఒక నీతిమంతుడు తన నీతిని
విడిచిపెట్టి దుష్టులు చేసే అసహ్యమైన పను
లన్నీ చేస్తూ చెడుగా ప్రవర్తిస్తే,* అతను బ్రతు
కుతాడా? అతను చేసిన నీతికార్యాల్లో ఏదీ
గుర్తుచేసుకోబడదు.[h] తన అవిధేయతను బట్టి,
తాను చేసిన పాపాల్ని బట్టి అతను చని
పోతాడు.[a]

**25** “‘అయితే మీరు, “యెహోవా మార్గం
సరిగ్గా లేదు” అని అంటారు.[b] ఇశ్రాయేలు ఇంటి
వాళ్లారా, దయచేసి వినండి! నా మార్గం సరిగ్గా
లేదా?[c] మీ మార్గాలే కదా సరిగ్గా లేనిది?[d]

**26** “‘నీతిమంతుడు తన నీతిని విడిచిపెట్టి
తప్పులు చేసి వాటివల్ల చనిపోతే, అతను చని
పోవడానికి అతని తప్పులే కారణం.

**27** “‘అయితే దుష్టుడు తాను చేసిన
దుష్టత్వాన్ని విడిచిపెట్టి న్యాయంగా, నీతిగా
నడుచుకోవడం మొదలుపెడితే, అతను తన
ప్రాణాన్ని* కాపాడుకుంటాడు.[e] **28** అతను
తాను తప్పు చేస్తున్నానని గ్రహించి, తన అపరా
ధాలన్నిటినీ విడిచిపెడితే ఖచ్చితంగా బ్రతికేవుం
టాడు. అతను చనిపోడు.

**29** “‘అయితే ఇశ్రాయేలు ఇంటివాళ్లు,
“యెహోవా మార్గం సరిగ్గా లేదు” అని అంటారు.
ఇశ్రాయేలు ఇంటివాళ్లారా! నా మార్గాలు సరిగ్గా
లేవా?[f] మీ మార్గాలే కదా సరిగ్గా లేనిది?’

**30** “‘కాబట్టి ఇశ్రాయేలు ఇంటివాళ్లారా,
నేను మీలో ప్రతీ ఒక్కరికి మీ మీ మార్గాల్ని
బట్టి తీర్పు తీరుస్తాను’[g] అని సర్వోన్నత ప్రభువైన
యెహోవా అంటున్నాడు. ‘తిరిగిరండి, మీ అప
రాధాలన్నీ విడిచిపెట్టి తిరిగిరండి, అప్పుడు అవి
అడ్డురాయిగా తయారై, మీ మీదికి దోషం
తీసుకురాకుండా ఉంటాయి. **31** మీరు చేసిన
అపరాధాలన్నీ విడిచిపెట్టి,[h] కొత్త హృదయాన్ని,
కొత్త మనోవైఖరిని సంపాదించుకోండి;[i] ఇశ్రా
యేలు ఇంటివాళ్లారా, మీరు ఎందుకు చనిపో
వాలి?’[j]

**32** “‘ఏ ఒక్కరైనా చనిపోవడం నాకు అస్సలు
ఇష్టంలేదు,[k] కాబట్టి తిరిగొచ్చి బ్రతకండి’[l] అని
సర్వోన్నత ప్రభువైన యెహోవా అంటున్నాడు.”

**19** “ఇశ్రాయేలు ప్రధానుల గురించి
నువ్వు శోకగీతం పాడుతూ
**2** ఇలా అను:

‘మీ అమ్మ ఎలాంటిది? ఆమె సింహాల
మధ్య ఆడసింహం లాంటిది.

**18వ అధ్యా.**
a రోమా 10:5
b ద్వితీ 24:16; యిర్మీ 31:30
c యెష 3:10, 11; గల 6:7
d యెష 55:7; యెహె 33:12, 19; అపో 3:19
e 2ది 33:12, 13; యెష 43:25
f విలా 3:33; 1తి 2:3, 4; 2పే 3:9
g మీకా 7:18
h యెహె 33:12, 18; హెబ్రీ 10:38; 2యో 8

**2వ వరుస**
a సామె 21:16; యెహె 3:20
b యోబు 35:2; సామె 19:3
c ద్వితీ 32:4
d యెష 55:9; యిర్మీ 2:17
e యెష 55:7; 1తి 4:16
f ఆది 18:25; కీర్త 145:17; యెష 40:14
g యోబు 34:11; రోమా 2:6
h కీర్త 34:14; యెష 1:16
i కీర్త 51:10; యిర్మీ 32:39; యెహె 11:19; ఎఫె 4:23, 24
j ద్వితీ 30:15; సామె 8:36; అపో 13:46
k యిర్మీ 29:11; విలా 3:33; యెహె 33:11; లూకా 15:10; 2పే 3:9
l ద్వితీ 30:16

**18:20** *లేదా “ఏ ప్రాణి.” **18:24** *లేదా “అన్యాయం చేస్తే.”

**18:27** *పదకోశం చూడండి.

ఆమె బలమైన కొదమ సింహాల మధ్య
పడుకుంది, అక్కడే తన పిల్లల్ని
పెంచింది.
3 ఆమె పెంచిన పిల్లల్లో ఒకటి బలమైన
కొదమ సింహం అయింది.[a]
అది వేటాడడం నేర్చుకుని,
చివరికి మనుషుల్ని కూడా
మింగేసింది.
4 జనాలు దాని గురించి విని, దాన్ని తమ
గోతిలో చిక్కించుకున్నాయి,
దానికి కొక్కేలు తగిలించి ఐగుప్తు దేశానికి
తీసుకెళ్లాయి.[b]
5 దాని తల్లి దానికోసం ఎదురుచూసీ చూసీ,
అది ఇక రాదని గ్రహించి,
తన పిల్లల్లో ఇంకొకదాన్ని తీసుకొని,
దాన్ని బలమైన కొదమ సింహంలా
తయారుచేసింది.
6 అది కూడా సింహాల మధ్య తిరుగుతూ,
బలమైన కొదమ సింహం అయింది.
అది వేటాడడం నేర్చుకుని చివరికి
మనుషుల్ని కూడా మింగేసింది.[c]
7 అది వాళ్ల పటిష్ఠమైన బురుజుల మధ్య
తిరుగుతూ వాళ్ల నగరాల్ని నాశనం
చేసింది,
అలా నిర్జనమైన ఆ దేశమంతా దాని
గర్జనతో నిండిపోయింది.[d]
8 చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న జనాలు
దానిమీదికి వచ్చి తమ వలను
విసిరాయి,
అది వాళ్ల గోతిలో చిక్కింది.
9 వాళ్లు దానికి కొక్కేలు తగిలించి, బోనులో
పెట్టి, బబులోను రాజు దగ్గరికి
తీసుకెళ్లారు.
అక్కడ దాన్ని బంధించి, ఇశ్రాయేలు
పర్వతాల మీద ఇక దాని స్వరం
వినిపించకుండా చేశారు.
10 మీ అమ్మ, నీళ్ల పక్కన నాటబడిన
ద్రాక్షవల్లిలా* ఉండేది.[e]
నీళ్లు సమృద్ధిగా ఉండడంవల్ల అది
ఫలించింది, దాని నిండా తీగలు
వచ్చాయి.
11 దానికి బలమైన కొమ్మలు వచ్చాయి,
అవి పాలకుల రాజదండాలకు
తగినవి.
అది పెరిగి మిగతా చెట్లకన్నా ఎత్తుగా
ఎదిగింది,
అది ఎత్తుగా ఉండడం వల్ల, దానికి
విస్తారమైన ఆకులు, కొమ్మలు
ఉండడం వల్ల దూరం నుండి కూడా
కనిపించేది.
12 అయితే అది, కోపంతో పెకిలించబడి[a]
నేలమీదికి విసిరేయబడింది,
దాని పండ్లు తూర్పు గాలికి
వాడిపోయాయి.
దాని బలమైన కొమ్మలు తెగిపోయి,
ఎండిపోయాయి;[b] అగ్ని వాటిని
కాల్చేసింది.[c]
13 ఇప్పుడు అది ఎడారిలో
నీళ్లులేని, ఎండిపోయిన దేశంలో
నాటబడింది.[d]
14 దాని కొమ్మల నుండి అగ్ని వ్యాపించి,
దాని రెమ్మల్ని, పండ్లను
కాల్చేసింది;
ఒక్క బలమైన కొమ్మ గానీ,
పరిపాలించడం కోసం రాజదండం గానీ
మిగల్లేదు.[e]

"'ఇది శోకగీతం, ఇది శోకగీతంలా వాడుకలోకి వస్తుంది.'"

**20** ఏడో సంవత్సరం, ఐదో నెల, పదో
రోజున కొంతమంది ఇశ్రాయేలు
పెద్దలు యెహోవా దగ్గర విచారణ చేయడానికి
నా దగ్గరికి వచ్చి నా ముందు కూర్చున్నారు.
2 అప్పుడు యెహోవా వాక్యం నా దగ్గరికి వచ్చి
ఇలా అంది: 3 "మానవ కుమారుడా, నువ్వు
ఇశ్రాయేలు పెద్దలతో మాట్లాడి వాళ్లతో ఇలా
చెప్పు, 'సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: "మీరు నా దగ్గరికి విచారణ చేయ
డానికి వచ్చారా? 'నా జీవం తోడు, నేను మీకు
జవాబు ఇవ్వను'[f] అని సర్వోన్నత ప్రభువైన
యెహోవా అంటున్నాడు."'

**19వ అధ్యా.**
a 2ది 36:1
b 2రా 23:31-34 2ది 36:4 యిర్మీ 22:11, 12
c యిర్మీ 22:17
d సామె 28:15
e కీర్త 80:8 యెష 5:7

**2వ వరుస**
a యెష 5:5 యెహె 15:6
b 2రా 23:34 2రా 24:6 2రా 25:5-7
c ద్వితీ 32:22 యెహె 15:4
d ద్వితీ 28:48 యిర్మీ 17:5, 6 యిర్మీ 52:27
e యెహె 17:16, 18

**20వ అధ్యా.**
f యెష 1:12, 15 యెహె 14:3

19:10 *అక్ష., "నీ రక్తంలో ద్రాక్షవల్లిలా."

4 “వాళ్లకు తీర్పు తీర్చడానికి* నువ్వు
సిద్ధంగా ఉన్నావా? మానవ కుమారుడా, వాళ్లకు
తీర్పు తీర్చడానికి నువ్వు సిద్ధంగా ఉన్నావా?
వాళ్ల పూర్వీకులు చేసిన హేయమైన పనుల్ని
వాళ్లకు తెలియజేయి.[a] 5 వాళ్లతో ఇలా
చెప్పు, ‘సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: “నేను ఇశ్రాయేలును ఎంచుకున్న
రోజున,[b] యాకోబు ఇంటివాళ్ల సంతానంతో*
ఒక ప్రమాణం చేశాను; ఐగుప్తు దేశంలో నన్ను
నేను వాళ్లకు వెల్లడిచేసుకున్నాను.[c] అవును,
‘నేను మీ దేవుడైన యెహోవాను’ అంటూ వాళ్లతో
ప్రమాణం చేశాను. 6 వాళ్లను ఐగుప్తు దేశం
నుండి బయటికి తీసుకొచ్చి, నేను వాళ్లకోసం
వెదికిపెట్టిన* దేశానికి, అంటే పాలుతేనెలు ప్రవ
హించే దేశానికి వాళ్లను తీసుకొస్తానని ఆ రోజు
వాళ్లకు ప్రమాణం చేశాను.[d] అది దేశాలన్నిట్లో
అతి సుందరమైన దేశం.# 7 అప్పుడు నేను
వాళ్లకు ఇలా చెప్పాను, ‘మీలో ప్రతి ఒక్కరూ
మీ కళ్ల ముందున్న హేయమైనవాటిని తీసిపా
రేయండి; ఐగుప్తు అసహ్యమైన విగ్రహాలతో*
మిమ్మల్ని అపవిత్రపర్చుకోకండి.[e] నేను మీ దేవు
డైన యెహోవాను.’[f]

8 “ ‘ “కానీ వాళ్లు నాకు ఎదురుతిరిగారు,
నా మాట వినడానికి ఇష్టపడలేదు. తమ
కళ్ల ముందున్న అసహ్యమైనవాటిని తీసిపారే
యలేదు, ఐగుప్తు హేయమైన విగ్రహాల్ని విడి
చిపెట్టలేదు.[g] కాబట్టి ఐగుప్తు దేశంలో వాళ్లమీద
నా ఆగ్రహాన్ని కుమ్మరిస్తానని, నా కోపాన్ని
పూర్తిగా వెళ్లగక్కుతానని నేను చెప్పాను.
9 అయితే వాళ్లు ఎవరి మధ్య నివసిస్తున్నారో
ఆ జనాల ముందు నా పేరు అపవిత్రం కాకూడ
దని నా పేరు కోసం చర్య తీసుకున్నాను.[h]
ఎందుకంటే నేను వాళ్లను* ఐగుప్తు దేశం
నుండి బయటికి తీసుకొచ్చేటప్పుడు ఆ జనాల
ముందు నన్ను నేను వాళ్లకు# వెల్లడిచేసు
కున్నాను.[a] 10 కాబట్టి నేను వాళ్లను ఐగుప్తు
దేశంలో నుండి బయటికి తీసుకొచ్చి ఎడారి
లోకి నడిపించాను.[b]

11 “ ‘ “తర్వాత నేను వాళ్లకు నా శాసనాల్ని
ఇచ్చాను, నా న్యాయనిర్ణయాల్ని తెలియజే
శాను;[c] ఎందుకంటే వాటిని పాటించే వ్యక్తి వాటి
వల్ల బ్రతుకుతాడు.[d] 12 అంతేకాదు, యెహో
వానైన నేనే వాళ్లను పవిత్రపరుస్తున్నానని వాళ్లు
తెలుసుకునేలా నాకూ వాళ్లకూ మధ్య సూచ
నగా విశ్రాంతి రోజుల్ని*[e] కూడా వాళ్లకు
ఇచ్చాను.[f]

13 “ ‘ “అయితే ఇశ్రాయేలు ఇంటివాళ్లు ఎడా
రిలో నాకు ఎదురుతిరిగారు.[g] వాళ్లు నా శాస
నాల ప్రకారం నడుచుకోలేదు, నా న్యాయ
నిర్ణయాల్ని తిరస్కరించారు; నిజానికి వాటిని
పాటించే వ్యక్తి వాటివల్ల బ్రతుకుతాడు. వాళ్లు నా
విశ్రాంతి రోజుల్ని ఘోరంగా అపవిత్రపర్చారు.
కాబట్టి ఎడారిలో వాళ్లమీద నా ఉగ్రతను
కుమ్మరించి వాళ్లను పూర్తిగా తుడిచిపెట్టేస్తా
నని అన్నాను.[h] 14 నేను ఎవరి కళ్లముందు
వాళ్లను* బయటికి తీసుకొచ్చానో ఆ జనాల
ముందు నా పేరు అపవిత్రం కాకూడదని నా
పేరు కోసం చర్య తీసుకున్నాను.[i] 15 అంతే
కాదు, నేను వాళ్లకు ఇచ్చిన దేశానికి, అంటే
దేశాలన్నిట్లో అతి సుందరమైన* దేశానికి,
పాలుతేనెలు ప్రవహించే దేశానికి[j] వాళ్లను తీసు
కెళ్లనని ఎడారిలో వాళ్లతో ప్రమాణం చేశాను.[k]
16 ఎందుకంటే వాళ్లు నా న్యాయనిర్ణయాల్ని
తిరస్కరించారు, నా శాసనాల ప్రకారం నడుచు
కోలేదు, నా విశ్రాంతి రోజుల్ని అపవిత్రపర్చారు;
ఎందుకంటే వాళ్ల మనసు తమ అసహ్యమైన
విగ్రహాల పైనే ఉంది.[l]

17 “ ‘ “అయితే నేను* వాళ్లమీద జాలి
పడ్డాను, అందుకే వాళ్లను నాశనం చేయ
లేదు; ఎడారిలో వాళ్లను పూర్తిగా తుడిచిపెట్టేయ
లేదు. 18 ఎడారిలో నేను వాళ్ల పిల్లలతో[m]
ఇలా చెప్పాను, ‘మీ పూర్వీకుల కట్టుబాట్ల
ప్రకారం నడుచుకోకండి,[n] వాళ్ల న్యాయనిర్ణ

**20:4** *లేదా “వాళ్లమీద తీర్పు ప్రకటించడానికి.” **20:5** *అక్ష., “విత్తనంతో.” **20:6** *లేదా “వేగు చూసిన.” #లేదా “ఆభరణంలా ఉండేది.” **20:7** *ఇక్కడ ఉపయోగించిన హీబ్రూ పదం పేడకు సంబంధించినది. తిరస్కార భావాన్ని వ్యక్తం చేసేందుకు దాన్ని వాడతారు. **20:9, 14** *అంటే, ఇశ్రాయేలీయుల్ని. **20:9** #అంటే, ఇశ్రాయేలీయులకు.

**20:12** *లేదా “సబ్బాతు రోజుల్ని.” **20:15** *లేదా “ఆభరణం లాంటి.” **20:17** *అక్ష., “నా కన్ను.”

**20వ అధ్యా.**
a యెహె 16:51, యెహె 22:2, లూకా 11:47
b ద్వితీ 7:6
c నిర్గ 4:31, నిర్గ 6:7, 8
d నిర్గ 3:8
e లేవీ 18:3, ద్వితీ 29:16, 17, యెహో 24:14
f లేవీ 20:7
g నిర్గ 32:4
h సం 14:13-16, ద్వితీ 9:27, 28, 1స 12:22

**2వ వరుస**
a నిర్గ 32:11, 12, యెహో 2:9, 10, యెహో 9:3, 9, 1స 4:7, 8
b నిర్గ 13:17, 18, నిర్గ 15:22
c ద్వితీ 4:8
d ద్వితీ 8:3, ద్వితీ 30:16
e నిర్గ 31:13, నిర్గ 35:2
f నిర్గ 20:8-10, లేవీ 23:3, 24, లేవీ 25:4, 11
g నిర్గ 32:8, సం 14:22, 23
h సం 14:11, 12
i యెహో 7:9, యెహె 36:22
j సం 13:26, 27
k సం 14:30, కీర్త 95:11, కీర్త 106:26, 27
l నిర్గ 32:1, 4, సం 25:1, 2, అపొ 7:42
m సం 14:33
n కీర్త 78:8

యాల్ని పాటించకండి, వాళ్ల అసహ్యమైన విగ్ర
హాలతో మిమ్మల్ని మీరు అపవిత్రపర్చుకోకండి.
**19** నేను మీ దేవుడైన యెహోవాను. నా శాస
నాల్ని అనుసరించండి, నా న్యాయనిర్ణయాల్ని
పాటిస్తూ వాటి ప్రకారం జీవించండి.[a] **20** నా
విశ్రాంతి రోజుల్ని పవిత్రంగా ఎంచండి,[b] నేను
మీ దేవుడైన యెహోవానని మీరు తెలుసుకు
నేలా అవి నాకూ మీకూ మధ్య సూచనగా
ఉంటాయి.’[c]

**21** “‘“కానీ వాళ్ల పిల్లలు కూడా నాకు
ఎదురుతిరగడం మొదలుపెట్టారు.[d] వాళ్లు నా
శాసనాల ప్రకారం నడుచుకోలేదు, నా న్యాయ
నిర్ణయాల్ని పాటించలేదు, వాటి ప్రకారం జీవిం
చలేదు; నిజానికి వాటిని పాటించే వ్యక్తి వాటి
వల్ల బ్రతుకుతాడు. వాళ్లు నా విశ్రాంతి
రోజుల్ని అపవిత్రపర్చారు. కాబట్టి ఎడారిలో
వాళ్లమీద నా ఆగ్రహాన్ని కుమ్మరిస్తానని, నా
కోపాన్ని పూర్తిగా వెళ్లగక్కుతానని చెప్పాను.[e]
**22** కానీ నేను అలా చేయలేదు;[f] నేను ఎవరి
కళ్లముందు వాళ్లను* బయటికి తీసుకొచ్చానో
ఆ జనాల ముందు నా పేరు అపవిత్రం
కాకూడదని నా పేరు కోసం చర్య తీసుకున్నాను.[g]
**23** అంతేకాదు, నేను వాళ్లను జనాల మధ్యకు
చెదరగొడతానని, దేశాల మధ్యకు వెళ్లగొడతా
నని ఎడారిలో వాళ్లతో ప్రమాణం చేశాను.[h]
**24** ఎందుకంటే వాళ్లు నా న్యాయనిర్ణయాల్ని
పాటించలేదు, నా శాసనాల్ని తిరస్కరించారు,[i]
నా విశ్రాంతి రోజుల్ని అపవిత్రపర్చారు, తమ
పూర్వీకుల అసహ్యమైన విగ్రహాల్ని అనుసరిం
చారు.[j] **25** అంతేకాదు, నేను వాళ్లను మంచివి
కాని కట్టుబాట్లను, జీవాన్ని ఇవ్వలేని న్యాయ
నిర్ణయాల్ని అనుసరించనిచ్చాను.[k] **26** తమ
బలుల ద్వారా, అంటే తమ మొదటి సంతా
నాన్ని అగ్నిలో వేసి కాల్చడం* ద్వారా[l] వాళ్లను
అపవిత్రం కానిచ్చాను; నేను యెహోవానని
వాళ్లు తెలుసుకునేలా వాళ్లను నాశనం చేయడా
నికి అలా జరగనిచ్చాను.”’

**27** “కాబట్టి మానవ కుమారుడా, ఇశ్రా
యేలు ఇంటివాళ్లతో ఇలా చెప్పు, ‘సర్వోన్నత

20:22 *అంటే, ఇశ్రాయేలీయుల్ని. 20:26 *అక్ష., “అగ్ని గుండా దాటించడం.”

20వ అధ్యా.
a ద్వితీ 4:1
b యిర్మీ 17:22
c నిర్గ 31:13
d సం 25:1 ద్వితీ 9:23
e యెష 63:10
f కీర్త 78:38
g కీర్త 25:11 కీర్త 79:9 యిర్మీ 14:7 దాని 9:19
h లేవీ 26:33 కీర్త 106:26, 27
i లేవీ 26:15, 16
j యిర్మీ 2:7
k కీర్త 81:12
l లేవీ 18:21 యిర్మీ 7:31

2వ వరుస
a యెహో 23:5
b ద్వితీ 12:2
c యెహె 16:24, 25
d న్యా 2:19 2ది 21:13 యిర్మీ 13:26, 27
e ద్వితీ 18:10, 12 కీర్త 106:36-38 యిర్మీ 7:31
f యెష 1:15
g జెక 7:13
h యిర్మీ 44:17
i యిర్మీ 21:5 యెహె 8:18

ప్రభువైన యెహోవా ఇలా అంటున్నాడు: “మీ
పూర్వీకులు కూడా ఇదే విధంగా, నాపట్ల నమ్మ
కద్రోహంగా ప్రవర్తించడం ద్వారా నన్ను దూషిం
చారు. **28** నేను వాళ్లకు ఇస్తానని ప్రమాణం
చేసిన దేశంలోకి వాళ్లను తీసుకొచ్చాను.[a]
అయితే వాళ్లు ప్రతీ ఎత్తైన కొండను, ప్రతీ
పచ్చని చెట్టును[b] చూసి బలులు, అర్పణలు
అర్పించడం మొదలుపెట్టి నాకు కోపం తెప్పిం
చారు. వాళ్లు అక్కడ తమ బలుల ఇంపైన*
సువాసనల్ని, పానీయార్పణల్ని అర్పించారు.
**29** కాబట్టి నేను వాళ్లను ఇలా అడిగాను: ‘మీరు
ఈ ఉన్నత స్థలానికి ఎందుకు వెళ్తున్నారు? (అది
ఈ రోజు వరకు ఉన్నత స్థలం అని పిలవ
బడుతోంది.)’”’[c]

**30** “ఇప్పుడు ఇశ్రాయేలు ఇంటివాళ్లతో ఇలా
చెప్పు, ‘సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: “మీ పూర్వీకుల అసహ్యమైన
విగ్రహాల్ని పూజించడానికి* వాటి వెంట వెళ్తూ
వాళ్లలాగే[d] మిమ్మల్ని మీరు అపవిత్రపర్చుకుం
టున్నారా? **31** మీ అసహ్యమైన విగ్రహాలన్ని
టికీ బలులు అర్పిస్తూ, మీ పిల్లల్ని అగ్నిలో వేసి
కాలుస్తూ,*[e] మీరు ఈ రోజు వరకు మిమ్మల్ని
మీరు అపవిత్రపర్చుకుంటున్నారా? ఇశ్రాయేలు
ఇంటివాళ్లారా, మీరు ఇలా చేస్తున్నా, మీరు
విచారణ చేసినప్పుడు నేను జవాబివ్వాలా?”’[f]
“‘నా జీవం తోడు, నేను మీకు జవా
బివ్వను’ అని సర్వోన్నత ప్రభువైన యెహోవా
అంటున్నాడు.[g] **32** ‘మీరు మీ మనసుల్లో,
“మనం చెక్కలనూ రాళ్లనూ పూజించే జనాల్లా,
వేరే దేశాల ప్రజల్లా తయారౌదాం” అని అను
కుంటున్నారు కదా?[h] అది ఎప్పటికీ జరగదు.’”

**33** “‘నా జీవం తోడు, నేను బలమైన చేతితో,
చాచిన బాహువుతో, కోపాన్ని కుమ్మరిస్తూ[i] మీ
మీద రాజుగా పరిపాలిస్తాను’ అని సర్వోన్నత
ప్రభువైన యెహోవా అంటున్నాడు. **34** ‘నేను
మిమ్మల్ని ఆయా జనాల మధ్య నుండి బయ
టికి తీసుకొస్తాను, మీరు చెదిరిపోయిన దేశాల
మధ్య నుండి మిమ్మల్ని బలమైన చేతితో,

20:28 *లేదా “శాంతపర్చే.” 20:30 *లేదా “విగ్రహాలతో ఆధ్యాత్మిక వ్యభిచారం చేయడానికి.” 20:31 *అక్ష., “అగ్ని గుండా దాటిస్తూ.”

చాచిన బాహువుతో, కోపాన్ని కుమ్మరిస్తూ సమ
కూరుస్తాను.[a] **35** మిమ్మల్ని జనాల ఎడారి
లోకి తీసుకొచ్చి అక్కడ ముఖాముఖిగా మీతో
వాదిస్తాను.[b]

**36** “‘నేను ఐగుప్తు దేశ ఎడారిలో మీ
పూర్వీకులతో వాదించినట్టే మీతో కూడా
వాదిస్తాను’ అని సర్వోన్నత ప్రభువైన యెహోవా
అంటున్నాడు. **37** ‘మిమ్మల్ని కాపరి కర్ర
కింద నుండి వెళ్లేలా చేసి,[c] మిమ్మల్ని ఒప్పందం
కిందికి తెస్తాను. **38** అయితే మీలో నుండి
తిరుగుబాటుదారుల్ని, నాకు వ్యతిరేకంగా పాపం
చేసేవాళ్లను తీసేస్తాను.[d] తాము పరదేశులుగా
నివసిస్తున్న దేశం నుండి వాళ్లను బయటికి
రప్పిస్తాను, కానీ వాళ్లు ఇశ్రాయేలు దేశంలో అడు
గుపెట్టరు;[e] అప్పుడు నేను యెహోవానని మీరు
తెలుసుకుంటారు.’

**39** “ఇశ్రాయేలు ఇంటివాళ్లారా, సర్వోన్నత
ప్రభువైన యెహోవా ఇలా అంటున్నాడు: ‘మీలో
ప్రతి ఒక్కరూ వెళ్లి, మీ అసహ్యమైన విగ్రహాల్ని
పూజించుకోండి.[f] కానీ ఆ తర్వాత మీరు నా
మాట వినకపోతే, ఇకమీదట మీ బలుల ద్వారా,
మీ అసహ్యమైన విగ్రహాల ద్వారా మీరు నా
పవిత్రమైన పేరును అపవిత్రపర్చలేరు.’[g]

**40** “‘ఎందుకంటే, నా పవిత్ర పర్వతం మీద,
అంటే ఇశ్రాయేలులోని ఒక ఎత్తైన పర్వతం[h]
మీద ఇశ్రాయేలు ఇంటివాళ్లందరూ దేశంలో
నన్ను సేవిస్తారు’[i] అని సర్వోన్నత ప్రభువైన
యెహోవా చెప్తున్నాడు. ‘అక్కడ నేను వాళ్లను
బట్టి సంతోషిస్తాను; మీ కానుకల్ని, మీ అర్ప
ణల్లోని ప్రథమఫలాల్ని, మీ పవిత్రమైన వాటన్ని
టినీ స్వీకరిస్తాను.[j] **41** నేను మిమ్మల్ని ఆయా
జనాల మధ్య నుండి బయటికి తీసుకొచ్చి, మీరు
చెదిరిపోయిన దేశాల మధ్య నుండి మిమ్మల్ని
సమకూర్చినప్పుడు[k] మీ బలుల ఇంపైన* సువా
సనను బట్టి నేను మీ విషయంలో సంతోషిస్తాను;
జనాల కళ్లముందు, మీ మధ్య నన్ను నేను పవిత్ర
పర్చుకుంటాను.’[l]

**42** “‘నేను మిమ్మల్ని ఇశ్రాయేలు దేశంలోకి
అంటే మీ పూర్వీకులకు ఇస్తానని ప్రమాణం
చేసిన దేశంలోకి తీసుకొచ్చినప్పుడు[m] నేను
యెహోవానని మీరు తెలుసుకుంటారు.[a]
**43** అక్కడ మీరు మీ ప్రవర్తనను, మిమ్మల్ని
అపవిత్రపర్చిన మీ పనుల్ని గుర్తుచేసుకుం
టారు,[b] మీరు చేసిన చెడ్డ పనులన్నిటిని బట్టి
మీ మీద మీకే అసహ్యం వేస్తుంది.[c] **44** ఇశ్రా
యేలు ఇంటివాళ్లారా, మీ దుష్ట ప్రవర్తన బట్టో,
మీ తప్పుడు పనుల బట్టో కాకుండా, నా పేరు
కోసం నేను చర్య తీసుకున్నప్పుడు నేను యెహో
వానని మీరు తెలుసుకుంటారు’ అని సర్వోన్నత
ప్రభువైన యెహోవా చెప్తున్నాడు.”[d]

**45** తర్వాత యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గ
రికి వచ్చి ఇలా అంది: **46** “మానవ కుమా
రుడా, దక్షిణ భాగం వైపు తిరిగి, దక్షిణం
వైపు ప్రకటించు; దక్షిణం వైపున్న అడవి ప్రాంతా
నికి ప్రవచించు. **47** దక్షిణం వైపున్న అడవితో
ఇలా అను, ‘యెహోవా చెప్పేది విను. సర్వోన్నత
ప్రభువైన యెహోవా ఇలా చెప్తున్నాడు: “నేను
నీలో అగ్ని రాజేస్తున్నాను,[e] అది నీలో ఉన్న ప్రతీ
పచ్చని చెట్టును, ఎండిన చెట్టును దహించేస్తుంది.
ఆ మంటలు ఆరిపోవు,[f] దక్షిణం వైపు నుండి
ఉత్తరం వైపు వరకు ప్రతి ఒక్కరికీ ఆ సెగ
తగులుతుంది. **48** యెహోవానైన నేనే దానికి
ఆరిపోని నిప్పు అంటించానని మనుషులందరూ
తెలుసుకుంటారు.”’”[g]

**49** అప్పుడు నేను ఇలా అన్నాను: “అయ్యో,
సర్వోన్నత ప్రభువైన యెహోవా! వాళ్లు నా
గురించి, ‘ఇతను పొడుపు కథలు చెప్తున్నాడు’
అని మాట్లాడుకుంటున్నారు.”

**21** యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గ
రికి వచ్చి ఇలా అంది: **2** “మానవ
కుమారుడా, యెరూషలేము వైపు తిరిగి, పవిత్ర
స్థలాలకు వ్యతిరేకంగా ప్రకటించు, ఇశ్రాయేలు
దేశానికి వ్యతిరేకంగా ప్రవచించు. **3** ఇశ్రా
యేలు దేశంతో ఇలా చెప్పు: ‘యెహోవా ఇలా
అంటున్నాడు: “నేను నీకు వ్యతిరేకంగా ఉన్నాను,
నా ఖడ్గాన్ని ఒరలో నుండి తీసి,[h] నీలో ఉన్న
నీతిమంతుల్నీ దుష్టుల్నీ చంపేస్తాను. **4** నేను
నీలో ఉన్న నీతిమంతుల్నీ దుష్టుల్నీ చంపేస్తాను
కాబట్టి దక్షిణ దిక్కు నుండి ఉత్తర దిక్కు వరకు
మనుషులందర్నీ చంపడానికి నా ఖడ్గం ఒరలో
నుండి తీయబడుతుంది. **5** యెహోవానైన

20:41 *లేదా “శాంతపర్చే.”

**20వ అధ్యా.**
a యెష 27:13 యెహె 34:16
b యిర్మీ 2:9
c లేవీ 27:32 యెహె 34:17
d యెహె 34:20, 21
e యెహె 13:9
f న్యా 10:14 కీర్త 81:12
g యెష 1:13 యెహె 23:39
h యెష 2:2, 3 యెష 66:20
i యెష 56:7 జెక 8:22
j మలా 3:4
k యెష 11:11 యిర్మీ 23:3
l యెష 5:16 యెహె 38:23
m యెహె 11:17

**2వ వరుస**
a యెహె 36:23
b లేవీ 26:40 యెహె 6:9 యెహె 16:61
c యిర్మీ 31:18
d కీర్త 79:9 యెహె 36:22, 23
e ద్వితీ 32:22 యిర్మీ 21:14
f యెష 66:24
g 2ది 7:20 విలా 2:17

**21వ అధ్యా.**
h లేవీ 26:33

నేను నా ఖడ్గాన్ని ఒరలో నుండి తీశానని
ప్రజలందరూ తెలుసుకుంటారు. అది మళ్లీ ఒర
లోకి వెళ్లదు.” ’ [a]

6 “మానవ కుమారుడా, నువ్వు వణుకుతూ
నిట్టూర్చు; అవును, వాళ్ల ముందు విపరీ
తంగా నిట్టూర్చు.[b] 7 ‘నువ్వు ఎందుకు నిట్టూ
రుస్తున్నావు?’ అని వాళ్లు నిన్ను అడిగితే, ‘ఒక
వార్తను బట్టి నిట్టూరుస్తున్నాను’ అని చెప్పు.
ఎందుకంటే అది ఖచ్చితంగా జరుగుతుంది,
భయంతో ప్రతీ గుండె నీరుగారిపోతుంది, ప్రతీ
చెయ్యి చచ్చుబడిపోతుంది, ప్రతీ హృదయం
కృంగిపోతుంది, ప్రతీ మోకాలు మీదుగా నీళ్లు
కారతాయి.*[c] ‘ఇదిగో! అది తప్పకుండా వస్తుంది,
జరిగి తీరుతుంది’ అని సర్వోన్నత ప్రభువైన
యెహోవా చెప్తున్నాడు.”

8 యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గరికి
వచ్చి ఇలా అంది: 9 “మానవ కుమారుడా,
ఇలా ప్రవచించు, ‘యెహోవా ఏమంటున్నాడంటే:
“నువ్వు ఇలా చెప్పు, ‘ఇదిగో ఒక ఖడ్గం! ఒక
ఖడ్గం[d] పదునుచేయబడి, మెరుగుపెట్టబడింది.
10 అది ఘోరంగా హతం చేయడానికి పదును
పెట్టబడింది; మెరుపులా మెరవడానికి మెరుగు
పెట్టబడింది.’ ” ’ ”

“మనం సంతోషించాలి కదా?”

“ ‘ప్రతీ కర్రను* తిరస్కరించినట్టు, అది#
నా కుమారుడి రాజదండాన్ని[e] కూడా తిరస్క
రిస్తుందా?

11 “ ‘చేతితో పట్టుకునేలా దాన్ని మెరుగు
పెట్టడానికి ఇచ్చారు. హతం చేసే వ్యక్తి చేతిలో
పెట్టడం కోసం ఆ ఖడ్గానికి పదునుపెట్టారు,
మెరుగుపెట్టారు.[f]

12 “ ‘మానవ కుమారుడా, కేకలు వేస్తూ
ఏడువు,[g] ఎందుకంటే అది నా ప్రజల
మీదికి వచ్చింది; అది ఇశ్రాయేలు ప్రధానులం
దర్నీ చంపుతుంది.[h] నా ప్రజలతో పాటు వాళ్లు
కూడా ఖడ్గం బారినపడతారు. కాబట్టి దుఃఖంతో
తొడ చరుచుకో. 13 ఎందుకంటే ఖడ్గాన్ని పరీ
క్షించడం జరిగింది,[i] ఆ ఖడ్గం రాజదండాన్ని
తిరస్కరిస్తే ఏమౌతుంది? ఆ దండం లేకుండా
పోతుంది’[a] అని సర్వోన్నత ప్రభువైన యెహోవా
అంటున్నాడు.

14 “మానవ కుమారుడా, ప్రవచించు; నీ
చేతులు చరుచుకొని, ‘ఒక ఖడ్గం!’ అని మూడు
సార్లు అను. అది హతం చేసే ఖడ్గం, ఘోరంగా
హతం చేసే ఖడ్గం, అన్నివైపులా సంహరించే
ఖడ్గం.[b] 15 వాళ్ల గుండెలు భయంతో నీరు
గారిపోతాయి,[c] చాలామంది తమ నగర ద్వారాల
దగ్గర కూలతారు; నేను ఖడ్గంతో హతం చేస్తాను.
అవును, అది మెరుపులా మెరుస్తుంది, హతం
చేయడానికి మెరుగుపెట్టబడింది! 16 ఖడ్గమా,
కుడివైపు నరుకు! ఎడమవైపుకు తిరుగు! నీ
అంచు ఎటు ఉంటే అటు వెళ్లు! 17 నేను కూడా
నా చేతులు చరుచుకుంటాను, నా ఆగ్రహం చల్లా
రుతుంది.[d] యెహోవానైన నేనే ఈ మాట
చెప్పాను.”

18 యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గరికి వచ్చి
ఇలా అంది: 19 “మానవ కుమారుడా, బబు
లోను రాజు ఖడ్గం రావడానికి రెండు దారులు
గీయి. రెండు దారులూ ఒకే దేశం నుండి మొద
లవ్వాలి. అవి రెండూ రెండు నగరాలకు వెళ్తాయి,
అవి విడిపోయే చోట ఒక దారిగుర్తు పెట్టు.
20 ఖడ్గం కోసం నువ్వు అమ్మోనీయుల రబ్బాకు
ఒక దారి,[e] యూదాలోని ప్రాకారాలుగల యెరూ
షలేముకు[f] ఒక దారి గీయి. 21 ఎందుకంటే,
బబులోను రాజు ఆ రెండు దారులు విడిపోయే
చోట ఆగి శకునం చూస్తాడు. బాణాల్ని అటూ
ఇటూ ఆడిస్తాడు. తన విగ్రహాల* దగ్గర విచా
రణ చేస్తాడు; జంతు కాలేయాన్ని పరిశీలిస్తాడు.
22 అతని కుడిచేతిలోని శకునం యెరూషలేము
వైపు చూపిస్తుంది; యుద్ధ యంత్రాలు నిలబెట్ట
మని, హతం చేయమనే ఆజ్ఞ ఇవ్వమని, యుద్ధ
కేక వినిపించమని, ద్వారాల ఎదురుగా యుద్ధ
యంత్రాలు ఉంచమని, ముట్టడిదిబ్బ నిలబెట్ట
మని, ముట్టడిగోడ కట్టమని[g] అది సూచిస్తుంది.
23 అయితే వాళ్లతో ప్రమాణాలు చేసుకున్న
వాళ్లకు*[h] అది తప్పుడు శకునంలా కనిపిస్తుంది.
కానీ అతను వాళ్ల దోషాన్ని గుర్తుచేసుకుని,
వాళ్లను పట్టుకుంటాడు.[i]

21:7 *అంటే, భయంతో మూత్ర విసర్జన వల్ల. 21:10 *అక్ష., “చెట్టును.” #అంటే, యెహోవా ఖడ్గం.

21:21 *అక్ష., “గృహదేవతలు.” 21:23 *అంటే, యెరూషలేము నివాసులు.

**21వ అధ్యా.**
a యిర్మీ 23:20
b యెష 22:4; యిర్మీ 4:19; యెహె 9:8
c యెహె 7:15-17
d యెష 66:16; యిర్మీ 12:12; ఆమో 9:4
e ఆది 49:10; 2స 7:12, 14
f యిర్మీ 25:9; యిర్మీ 51:20
g యెహె 9:8; మీకా 1:8
h యెహె 19:1
i యిర్మీ 6:27

**2వ వరుస**
a 2రా 25:7; యెహె 19:14; యెహె 21:26
b 2రా 25:1, 2
c యెహె 21:7
d యెష 1:24; యెహె 16:42
e యిర్మీ 49:2; యెహె 25:5; ఆమో 1:14
f 2స 5:9; 2ది 26:9; 2ది 32:2, 5; 2ది 33:1, 14
g యిర్మీ 32:24; యిర్మీ 52:4
h 2ది 36:11, 13; యెహె 17:13
i 2రా 25:6, 7

**24** "కాబట్టి సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా చెప్తున్నాడు: 'మీరు మీ అపరాధాల్ని బట్టబయలు చేసుకున్నారు, మీ పనులన్నిట్లో మీ పాపాలు కనబడేలా చేశారు; అలా మీరు మీ దోషాన్ని గుర్తుచేసుకునేలా చేశారు. ఇప్పుడు మీరు గుర్తుచేసుకోబడ్డారు కాబట్టి మిమ్మల్ని బలవంతంగా తీసుకెళ్తారు.'

**25** "తీవ్రంగా గాయపడ్డ ఇశ్రాయేలు దుష్ట ప్రధానుడా,[a] నీ రోజు వచ్చేసింది, నీ చివరి శిక్షకు సమయం వచ్చేసింది. **26** సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా చెప్తున్నాడు: 'తలపాగా తీసి పక్కనపెట్టు, కిరీటం తీసేయి.[b] ఇప్పుడున్నట్టు ఇక ముందు ఉండదు.[c] కింద ఉన్నవాణ్ణి* హెచ్చించు,[d] పైన ఉన్నవాణ్ణి కిందికి దించు.[e] **27** నేను దాన్ని పడదోస్తాను, పడదోస్తాను, పడదోస్తాను. చట్టబద్ధమైన హక్కుదారుడు* వచ్చే వరకు అది ఎవరికీ చెందదు,[f] అప్పుడు నేను దాన్ని అతనికి ఇస్తాను.'[g]

**28** "మానవ కుమారుడా, నువ్వు ఇలా ప్రవచించు, 'అమ్మోనీయుల గురించి, వాళ్లు చేసిన అవమానాల గురించి సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా అంటున్నాడు. ఖడ్గం! హతం చేయడానికి ఒక ఖడ్గం దూయబడి ఉంది. అది మెరుపులా మెరవడానికి, చంపడానికి మెరుగు పెట్టబడింది. **29** నీ గురించి అబద్ధ దర్శనాలు చూశారు, తప్పుడు సోదె చెప్పారు; అయినాసరే నువ్వు చంపబడినవాళ్ల మీద, అంటే తమ రోజు, తమ చివరి శిక్షా సమయం వచ్చిన దుష్టులమీద కుప్పగా వేయబడతావు. **30** ఖడ్గం దాని ఒరలోకి తిరిగెళ్లాలి. నువ్వు సృష్టించబడిన స్థలంలోనే, నువ్వు పుట్టిన దేశంలోనే నేను నీకు తీర్పు తీరుస్తాను. **31** నా ఉగ్రత నీమీద కుమ్మరిస్తాను. నా కోపాగ్ని నీమీద వెళ్లగక్కుతాను, నాశనం చేయడంలో ఆరితేరిన కిరాతకుల చేతికి నిన్ను అప్పగిస్తాను.[h] **32** నువ్వు నిప్పుకు కట్టె అవుతావు;[i] దేశంలో నీ రక్తం చిందించబడుతుంది, ఇక నువ్వు జ్ఞాపకం చేసుకోబడవు; యెహోవానైన నేనే ఈ మాట చెప్పాను.' "

**21:26** *లేదా "ఉన్నదాన్ని." **21:27** *లేదా "స్వాస్థ్యకర్త."

**21వ అధ్యా.**

a 2ది 36:11, 13 యిర్మీ 24:8 యెహె 17:19
b 2రా 25:5-7 యెహె 12:12, 13
c యెహె 21:13
d కీర్త 75:7 దాని 4:17
e దాని 4:37 లూకా 21:24
f ఆది 49:10 కీర్త 110:1 యెష 9:6 యెష 11:10 లూకా 1:32, 33 ప్రక 5:5
g కీర్త 2:6, 8 దాని 7:13, 14 లూకా 22:29
h యెహె 25:5
i యిర్మీ 49:2, 3

**2వ వరుస**

**22వ అధ్యా.**

a 2రా 21:16 మత్త 23:37
b యెహె 16:51
c 2రా 21:11
d యెహె 12:25
e ఆది 9:6
f యెహె 23:37
g ద్వితీ 28:37 యెహె 23:32 దాని 9:16
h మీకా 3:1-3 జెఫ 3:3
i ద్వితీ 27:16
j నిర్గ 22:21, 22
k లేవీ 19:30
l నిర్గ 23:1
m యిర్మీ 13:27
n లేవీ 18:7 లేవీ 20:11
o లేవీ 18:19 లేవీ 20:18
p లేవీ 18:20 యిర్మీ 5:8

# 22

యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గరికి వచ్చి ఇలా అంది: **2** "మానవ కుమారుడా, రక్తపాతంతో నిండిన నగరానికి[a] తీర్పు ప్రకటించడానికి, దాని అసహ్యమైన పనులన్నిటినీ[b] దానికి తెలియజేయడానికి నువ్వు సిద్ధంగా ఉన్నావా? **3** నువ్వు ఇలా చెప్పాలి, 'సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా అంటున్నాడు: "రక్తపాతంతో నిండిన నగరమా, అసహ్యమైన విగ్రహాలతో* అపవిత్రమైన నగరమా,[c] నీ సమయం వస్తోంది.[d] **4** నీ రక్తపాతం వల్ల నువ్వు దోషివి అయ్యావు,[e] నీ అసహ్యమైన విగ్రహాల వల్ల అపవిత్రం అయ్యావు.[f] నువ్వు నీ ఆయుష్షును తగ్గించుకున్నావు, నీ అంతం వచ్చేసింది. అందుకే నిన్ను జనాలకు నిందగా, దేశాలన్నిటికీ ఎగతాళిగా చేస్తాను.[g] **5** అపవిత్రమైన పేరుగల నగరమా, అల్లరితో నిండిన నగరమా, దగ్గరగా ఉన్నవాళ్లు, దూరంగా ఉన్నవాళ్లు నిన్ను హేళన చేస్తారు. **6** ఇదిగో! నీలో ఉన్న ఇశ్రాయేలు ప్రధానుల్లో ప్రతీ ఒక్కరు తమ అధికారాన్ని రక్తం చిందించడానికి ఉపయోగిస్తున్నారు.[h] **7** నీలో ప్రజలు తమ తండ్రిని, తల్లిని నీచంగా చూస్తున్నారు.[i] పరదేశిని మోసం చేస్తున్నారు, తండ్రిలేని పిల్లవాణ్ణి,* విధవరాలిని బాధిస్తున్నారు." ' "[j]

**8** " 'నా పవిత్ర స్థలాన్ని నీచంగా చూస్తున్నారు, నా విశ్రాంతి రోజుల్ని అపవిత్రపరుస్తున్నారు.[k] **9** రక్తం చిందించడానికి లేనిపోనివి కల్పించి చెప్పేవాళ్లు[l] నీలో ఉన్నారు. పర్వతాల మీద బలి ఇచ్చిన వాటిని తినేవాళ్లు, అసభ్యమైన పనులు చేసేవాళ్లు[m] నీ మధ్య ఉన్నారు. **10** తమ తండ్రి భార్యతో పడుకునే వాళ్లు,*[n] రుతుస్రావం వల్ల అపవిత్రమైన స్త్రీతో పడుకునేవాళ్లు[o] నీ మధ్య ఉన్నారు. **11** నీలో, ఒకడు తన పొరుగువాడి భార్యతో అసహ్యమైన పనులు చేస్తాడు,[p] ఇంకొకడు తన కోడలితో అసభ్యంగా ప్రవర్తించి ఆమెను అపవిత్ర

**22:3** *ఇక్కడ ఉపయోగించిన హీబ్రూ పదం పేడకు సంబంధించినది. తిరస్కార భావాన్ని వ్యక్తం చేసేందుకు దాన్ని వాడతారు. **22:7** *లేదా "అనాథను." **22:10** *అక్ష., "తమ తండ్రి మానాన్ని వెల్లడిచేసేవాళ్లు."

పరుస్తాడు,[a] మరొకడు స్వయాన తన
తండ్రికి పుట్టిన తన సహోదరిని చెరుస్తాడు.[b]
12 రక్తం చిందించడానికి లంచం తీసుకునేవాళ్లు
నీలో ఉన్నారు.[c] నువ్వు వడ్డీ కోసం, లాభం*
కోసం అప్పిస్తావు,[d] నీ పొరుగువాళ్లను దోచుకుం
టావు.[e] అవును, నువ్వు నన్ను పూర్తిగా మర్చి
పోయావు' అని సర్వోన్నత ప్రభువైన యెహోవా
అంటున్నాడు.

13 "'ఇదిగో! నీ అక్రమ సంపాదనను
బట్టి, నీలో జరిగిన రక్తపాతాన్ని బట్టి నేను
అసహ్యంతో చేతులు చరుచుకుంటున్నాను.
14 నేను నీ మీద చర్య తీసుకున్నప్పుడు నీ
గుండె నిబ్బరంగా ఉంటుందా? నీ చేతులు
బలంగా ఉంటాయా?[f] యెహోవానైన నేనే ఈ
మాట చెప్పాను, నేను తప్పకుండా చర్య తీసు
కుంటాను. 15 నేను నిన్ను జనాల మధ్యకు,
దేశాల మధ్యకు చెదరగొడతాను,[g] నీ అపవిత్రత
అంతమయ్యేలా చేస్తాను.[h] 16 నువ్వు జనాల
ఎదుట అవమానాలపాలు అవుతావు, అప్పుడు
నేను యెహోవానని నువ్వు తెలుసుకుంటావు.'"[i]

17 యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గరికి
వచ్చి ఇలా అంది: 18 "మానవ కుమారుడా,
ఇశ్రాయేలు ఇంటివాళ్లు నా దృష్టికి పనికి
రాని మష్టులా తయారయ్యారు. వాళ్లందరూ
కొలిమిలో ఉన్న రాగి, తగరం, ఇనుము, సీసంలా
ఉన్నారు. వాళ్లు వెండి మష్టులా తయారయ్యారు.[j]

19 "అందుకే సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా చెప్తున్నాడు: 'మీరంతా పనికిరాని మష్టులా
తయారయ్యారు[k] కాబట్టి నేను మిమ్మల్ని
యెరూషలేము లోపల సమకూరుస్తున్నాను.
20 వెండిని, రాగిని, ఇనుమును, సీసాన్ని, తగ
రాన్ని కొలిమిలో పోగుచేసి, వాటిమీద నిప్పు రగి
లించి వాటిని కరిగించినట్టే, నేను కోపంతో, ఉగ్ర
తతో మిమ్మల్ని సమకూర్చి, మీ మీద అగ్ని ఊది
మిమ్మల్ని కరిగిస్తాను.[l] 21 మిమ్మల్ని పోగు
చేసి మీ మీద నా కోపాగ్నిని ఊదుతాను,[m] మీరు
మీ నగరం లోపల కరిగిపోతారు.[n] 22 వెండిని
కొలిమిలో వేసి కరిగించినట్టు, మీరు దాని
లోపల కరిగించబడతారు; అప్పుడు, యెహోవా
నైన నేను నా ఉగ్రతను మీ మీద కుమ్మరించానని
మీరు తెలుసుకుంటారు.'"

23 యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గరికి
వచ్చి ఇలా అంది: 24 "మానవ కుమారుడా,
దానితో ఇలా చెప్పు, 'నువ్వు శుభ్రంకాని దేశా
నివి, ఉగ్రత రోజున నీ మీద వర్షం కురవదు.
25 గర్జించే సింహం జంతువును చీల్చేసినట్టు[a]
దాని ప్రవక్తలు దాని మధ్య కుట్రలు పన్ను
తున్నారు.[b] వాళ్లు ప్రజల్ని మింగేస్తున్నారు. వాళ్లు
సంపదను, విలువైనవాటిని లాక్కుంటున్నారు.
వాళ్లు దానిలో చాలామందిని విధవరాళ్లుగా
చేశారు. 26 దాని యాజకులు నా ధర్మశా
స్త్రాన్ని మీరారు,[c] వాళ్లు నా పవిత్ర స్థలాల్ని అప
విత్రం చేస్తూ ఉన్నారు.[d] వాళ్లు పవిత్రమైన దానికీ
సాధారణమైన దానికీ మధ్య తేడా చూడరు;
ఏవి అశుద్ధమైనవో, ఏవి శుద్ధమైనవో ప్రజలకు
తెలియజేయరు;[e] నా విశ్రాంతి రోజుల్ని పాటిం
చడం వాళ్లకు ఇష్టంలేదు, వాళ్ల మధ్య నేను అప
విత్రపర్చబడుతున్నాను. 27 దానిలోని అధిప
తులు జంతువుల్ని చీల్చేసే తోడేళ్ల లాంటివాళ్లు;
వాళ్లు అక్రమ లాభం కోసం రక్తం చిందిస్తారు,
ప్రజల్ని చంపేస్తారు.[f] 28 దాని ప్రవక్తలేమో
వాళ్ల పనులమీద సున్నం పూసి కప్పేస్తారు.
వాళ్లు అబద్ధపు దర్శనాలు చూస్తారు, తప్పుడు
సోదె చెప్తారు;[g] యెహోవా ఏమీ చెప్పకపో
యినా, "సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
చెప్తున్నాడు" అని వాళ్లు అంటారు. 29 ప్రజలు
మోసం చేశారు, దోచుకున్నారు;[h] అవసరంలో
ఉన్నవాళ్లను, పేదవాళ్లను బాధపెట్టారు; పరదే
శుల్ని మోసం చేసి వాళ్లకు న్యాయం జరగకుండా
చేశారు.'

30 "'దేశం నాశనం కాకుండా రాతిగోడను
బాగుచేసేవాడు గానీ, దాని తరఫున నా ముందు
గోడబీటలో నిలబడేవాడు గానీ వాళ్లమధ్య
ఉన్నాడేమో అని నేను వెతుకుతూ వచ్చాను,[i]
కానీ అలాంటివాళ్లు ఒక్కరు కూడా కనిపించ
లేదు. 31 కాబట్టి నా ఉగ్రతను వాళ్లమీద
కుమ్మరించి, నా కోపాగ్నితో వాళ్లను పూర్తిగా
తుడిచిపెట్టేస్తాను. వాళ్ల మార్గాల పర్యవసానాల్ని
వాళ్ల తలల మీదికే రప్పిస్తాను' అని సర్వోన్నత
ప్రభువైన యెహోవా ప్రకటిస్తున్నాడు."

**22వ అధ్యా.**
a లేవీ 18:15
b లేవీ 20:17
c నిర్గ 23:8; ద్వితీ 27:25; యెష 1:23
d ద్వితీ 23:19
e నిర్గ 22:25; లేవీ 6:4, 5
f యెహె 21:7
g ద్వితీ 28:25
h యెష 1:25; యెహె 23:27
i యెహె 6:13
j సామె 17:3; యిర్మీ 6:28-30
k కీర్త 119:119; సామె 25:4
l యెహె 21:31
m ద్వితీ 4:24; కీర్త 21:9; యిర్మీ 21:12
n కీర్త 68:2

**2వ వరుస**
a మీకా 3:5
b యిర్మీ 6:13, 14
c యిర్మీ 2:8; మీకా 3:11
d లేవీ 20:3; లేవీ 22:2
e లేవీ 11:46, 47
f మీకా 3:1-3
g యెష 30:10; యిర్మీ 23:25; యెహె 13:9, 10
h యెష 1:23; యిర్మీ 21:12; మీకా 2:2
i నిర్గ 32:11; కీర్త 106:23

22:12 *లేదా "అక్రమ వడ్డీ కోసం."

23 యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గరికి
వచ్చి ఇలా అంది: 2 “మానవ
కుమారుడా, ఒకే తల్లికి పుట్టిన ఇద్దరు స్త్రీలు
ఉండేవాళ్లు.[a] 3 వాళ్లు ఐగుప్తులో వేశ్యలు
అయ్యారు;[b] తమ యౌవనకాలం నుండి వాళ్లు
వేశ్యల్లా ప్రవర్తిస్తూ వచ్చారు. అక్కడ వాళ్ల
రొమ్ముల్ని నొక్కారు, వాళ్ల కన్యాత్వపు
రొమ్ముల్ని నలిపారు. 4 వాళ్లలో పెద్దదాని
పేరు ఒహొలా,* ఆమె చెల్లి పేరు ఒహొ
లీబా.# ఇద్దరూ నాకు సొంతమై, కుమారులనూ
కూతుళ్లనూ కన్నారు. ఒహొలా సమరయ,[c]
ఒహొలీబా యెరూషలేము.

5 “ఒహొలా నాకు భార్యగా ఉంటూనే వ్యభి
చారం చేసింది.[d] ఆమె తన ప్రియుల్ని అంటే
తన పొరుగువాళ్లయిన అష్షూరీయుల్ని[e] మోహిం
చింది.[f] 6 వాళ్లు ఎవరంటే, నీలంరంగు బట్టలు
వేసుకున్న అధిపతులు, ఉప పాలకులు; వాళ్లం
దరూ తమ గుర్రాల మీద తిరిగే అందమైన
యువకులు. 7 ఆమె అష్షూరీయుల్లో శ్రేష్ఠు
లైన వాళ్లందరితో వ్యభిచారం చేస్తూ వచ్చింది,
తాను మోహించిన వాళ్ల అసహ్యమైన విగ్రహా
లతో* తనను తాను అపవిత్రపర్చుకుంది.[g]
8 తాను ఐగుప్తులో నేర్చుకున్న వేశ్యాతనాన్ని
ఆమె విడిచిపెట్టలేదు, ఎందుకంటే ఆమె యౌవ
నంలో వాళ్లు ఆమెతో పడుకున్నారు, వాళ్లు ఆమె
కన్యాత్వపు రొమ్ముల్ని నలిపి తమ కామోద్రే
కాన్ని ఆమె మీద కుమ్మరించారు.[h] 9 కాబట్టి
నేను ఆమెను ఆమె ప్రియుల చేతికి అంటే
ఆమె మోహించిన అష్షూరీయుల చేతికి అప్పగిం
చాను.[i] 10 వాళ్లు ఆమె మానాన్ని బట్ట
బయలు చేసి,[j] ఆమె కుమారులనూ కూతు
ళ్లనూ పట్టుకొని,[k] ఆమెను కత్తితో చంపేశారు.
అలా ఆమె స్త్రీలలో అపకీర్తి పాలైంది, వాళ్లు
ఆమెను శిక్షించారు.

11 “అది చూసి, ఆమె చెల్లి ఒహొలీబా
ఇంకా దిగజారిపోయింది; ఆమె తన అక్క కన్నా
ఘోరంగా వ్యభిచారం చేసింది.[l] 12 ఆమె తన
పొరుగువాళ్లయిన అష్షూరీయుల్ని అంటే వాళ్ల
లోని అధిపతుల్ని, ఉప పాలకుల్ని మోహిం
చింది.[a] వాళ్లందరూ శ్రేష్ఠమైన బట్టలు వేసుకుని,
గుర్రాల మీద తిరిగే అందమైన యువకులు.
13 ఆమె తనను తాను అపవిత్రపర్చుకు
న్నప్పుడు, వాళ్లిద్దరూ ఒకే దారిలో నడిచారని[b]
నేను గ్రహించాను. 14 అయితే ఆమె ఇంకా
ఎక్కువగా వ్యభిచార క్రియలు చేస్తూ వచ్చింది.
గోడమీద చెక్కబడిన పురుషుల బొమ్మల్ని, ఎర్ర
రంగు వేసిన కల్దీయుల చెక్కడాల్ని ఆమె
చూసింది. 15 వాళ్ల నడుము చుట్టూ దట్టీలు,
తలల మీద పొడవాటి తలపాగాలు ఉన్నాయి;
వాళ్లు యోధుల్లా కనిపిస్తున్నారు, వాళ్లంతా కల్దీ
యుల దేశంలో పుట్టిన బబులోనీయుల్లా
ఉన్నారు. 16 వాటిని చూడగానే ఆమె వాళ్లను
మోహించి, వాళ్ల కోసం కల్దీయ దేశా
నికి సందేశకుల్ని పంపించింది.[c] 17 దాంతో
బబులోనీయులు ఆమెతో పడుకోవడానికి
రావడం మొదలుపెట్టారు, తమ కామోద్రేకంతో
ఆమెను అపవిత్రపర్చారు. వాళ్లు తనను అప
విత్రపర్చాక ఆమె అసహ్యంతో అక్కడి నుండి వెళ్లి
పోయింది.

18 “ఆమె సిగ్గులేకుండా వ్యభిచారం చేస్తూ,
తన మానాన్ని వెల్లడి చేసుకుంటున్నప్పుడు[d]
నేను ఆమె అక్క దగ్గర నుండి అసహ్యంతో వెళ్లి
పోయినట్టే ఆమె దగ్గర నుండి కూడా అసహ్యంతో
వెళ్లిపోయాను.[e] 19 అయితే ఆమె ఐగుప్తు
దేశంలో వ్యభిచారం చేసిన తన యౌవన రోజుల్ని
గుర్తుచేసుకుంటూ,[f] ఇంకా ఎక్కువగా వ్యభిచార
క్రియలు చేస్తూ వచ్చింది. 20 గాడిదలకు,
గుర్రాలకు ఉన్నలాంటి జననేంద్రియాలు గల
పురుషుల ఉంపుడుగత్తెల్లా ఆమె వాళ్లను మోహిం
చింది. 21 నువ్వు యౌవనంలో ఉండగా
ఐగుప్తీయులు నీ యౌవనకాల రొమ్ముల్ని నలి
పినప్పటి[g] అసభ్య పనుల కోసం నువ్వు ఎంతో
తపించావు.[h]

22 “కాబట్టి ఒహొలీబా, సర్వోన్నత ప్రభు
వైన యెహోవా ఇలా చెప్తున్నాడు: ‘నువ్వు
ఎవరి దగ్గర నుండైతే అసహ్యంతో వెళ్లిపో
యావో ఆ ప్రియుల్ని నీ మీదికి రేపుతు
న్నాను,[i] వాళ్లను అన్నివైపుల నుండి నీ
మీదికి రప్పిస్తాను;[j] 23 బబులోనీయుల్ని,[k]

**23వ అధ్యా.**
a యిర్మీ 3:6, 7
b లేవీ 17:7; ద్వితీ 29:16, 17; యెహో 24:14; యెహె 20:8
c 1రా 16:23, 24
d 1రా 14:16; 1రా 21:25, 26
e 2రా 15:19; 2రా 17:3; హోషే 5:13; హోషే 7:11
f హోషే 2:5
g హోషే 5:3
h నిర్గ 32:1, 4; 1రా 12:28, 29; 2రా 10:29
i 2రా 15:29; 1ది 5:26
j హోషే 2:10
k 2రా 17:6; 2రా 18:11
l యిర్మీ 3:6-8; యెహె 16:46, 47

**2వ వరుస**
a 2రా 16:7
b 2రా 17:19
c యెహె 16:29
d యిర్మీ 3:2; యెహె 16:36, 37
e కీర్త 106:39, 40; యిర్మీ 6:8
f యెహె 20:7
g యెహె 23:3
h యెహో 24:14
i యెహె 16:37; హబ 1:6
j యిర్మీ 6:22; యిర్మీ 12:9
k యెహె 21:19

**23:4** *“ఆమె డేరా” అని అర్థం. #“నా డేరా ఆమెలో ఉంది” అని అర్థం. **23:7** *ఇక్కడ ఉపయోగించిన హీబ్రూ పదం పేడకు సంబంధించినది. తిరస్కార భావాన్ని వ్యక్తం చేసేందుకు దాన్ని వాడతారు.

కల్దీయులందర్నీ,[a] పెకోదు,[b] శోయ, కోయ
ప్రాంతాల వాళ్లను, అష్షూరీయులందర్నీ నీ మీదికి
రప్పిస్తాను; వాళ్లందరూ అందమైన యువకులు,
అధిపతులు, ఉప పాలకులు, యోధులు, ఎంపిక
చేయబడ్డవాళ్లు, గుర్రాల మీద తిరిగేవాళ్లు.
**24** వాళ్లు అనేక యుద్ధ రథాలతో, చక్రా
లతో, సైన్యాలతో, పెద్ద డాళ్లతో, చిన్న డాళ్లతో,*
శిరస్త్రాణాలతో# వచ్చి నీ మీద దాడి చేస్తారు.
వాళ్లు నిన్ను చుట్టుముడతారు; నేను వాళ్లకు
తీర్పు తీర్చే అధికారం ఇస్తాను, వాళ్లు తమ
పద్ధతిలో నీకు తీర్పు తీరుస్తారు. **25** నా ఉగ్ర
తను నీ మీద చూపిస్తాను, వాళ్లు విపరీతమైన
కోపంతో నీ మీదికి వస్తారు. వాళ్లు నీ
ముక్కును, చెవుల్ని కోసేస్తారు; నీలో మిగిలిన
వాళ్లు కత్తి వల్ల చనిపోతారు. వాళ్లు నీ
కుమారుల్ని, కూతుళ్లను తీసుకెళ్లిపోతారు,
నీలో మిగిలినవాళ్లను అగ్ని దహించేస్తుంది.[c]
**26** వాళ్లు నీ బట్టల్ని ఊడదీసి,[d] నీ అందమైన
నగల్ని లాక్కుంటారు.[e] **27** ఐగుప్తు దేశంలో
మొదలైన నీ అసభ్య ప్రవర్తనను, నీ వేశ్యాత
నాన్ని[f] నేను అంతం చేస్తాను.[g] నువ్వు వాళ్లవైపు
చూడడం మానేస్తావు, ఐగుప్తును ఇక గుర్తుచేసు
కోవు.'

**28** "ఎందుకంటే సర్వోన్నత ప్రభువైన
యెహోవా ఇలా అంటున్నాడు: 'నువ్వు ఎవ
రినైతే ద్వేషించావో, ఎవరి దగ్గర నుండి అస
హ్యంతో వెళ్లిపోయావో వాళ్ల చేతికి నిన్ను
అప్పగించబోతున్నాను.[h] **29** వాళ్లు ద్వేషంతో
నీ మీద చర్య తీసుకుంటారు, నీ కష్టార్జిత
మంతా లాగేసుకుని[i] నిన్ను బట్టలు లేకుండా
దిగంబరంగా వదిలేస్తారు. నీ అవమానకరమైన
దిగంబరత్వం, నీ అసభ్య ప్రవర్తన, నీ వ్యభిచారం
బట్టబయలౌతాయి.[j] **30** నువ్వు ఒక వేశ్యలా
జనాల వెంటపడి,[k] వాళ్ల అసహ్యమైన విగ్రహా
లతో నిన్ను అపవిత్రపర్చుకున్నావు[l] కాబట్టి
నీకు ఇలా జరుగుతుంది. **31** నువ్వు నీ సహో
దరి నడిచిన దారిలోనే నడిచావు[m] కాబట్టి,
నేను ఆమె గిన్నెను నీ చేతిలో పెడతాను.'[n]

**32** "సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు:

'లోతుగా, వెడల్పుగా ఉన్న నీ సహోదరి
గిన్నెలోనిది నువ్వు తాగుతావు,[a]
ప్రజలు నిన్ను చూసి నవ్వుతారు,
ఎగతాళి చేస్తారు;[b] ఆ గిన్నె నిండా
అవే ఉన్నాయి.
**33** నువ్వు నీ సహోదరి సమరయ
గిన్నెలోనిది తాగి,
మత్తులో, దుఃఖంలో మునిగిపోతావు,
నిన్ను చూసి ప్రజలు ఆశ్చర్యపోతారు,
నువ్వు నిర్జనంగా తయారౌతావు.
**34** నువ్వు దానిలోనిది పూర్తిగా తాగి,[c]
దాని మట్టి పెంకుల్ని
కొరుకుతావు,
తర్వాత దుఃఖంతో నీ రొమ్ముల్ని
కోసేసుకుంటావు.
"ఎందుకంటే నేనే ఈ మాట చెప్పాను"
అని సర్వోన్నత ప్రభువైన యెహోవా
అంటున్నాడు.'

**35** "కాబట్టి, సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా అంటున్నాడు: 'నువ్వు నన్ను మర్చి
పోయావు, నన్ను ఏమాత్రం పట్టించుకోలేదు[d]
కాబట్టి, నీ అసభ్య ప్రవర్తన పర్యవసానాల్ని,
నీ వ్యభిచార క్రియల పర్యవసానాల్ని అనుభ
విస్తావు.' "

**36** తర్వాత యెహోవా నాతో ఇలా అన్నాడు:
"మానవ కుమారుడా, నువ్వు ఒహొలా మీద,
ఒహొలీబా[e] మీద తీర్పు ప్రకటించి, వాళ్ల
హేయమైన పనుల్ని వాళ్లకు చెప్తావా?
**37** వాళ్లు వ్యభిచారం* చేశారు,[f] వాళ్ల చేతు
లకు రక్తం అంటుకుంది. వాళ్లు తమ అసహ్య
మైన విగ్రహాల్ని పూజించడమే# కాదు, వాళ్లు
నాకు కన్న కుమారుల్ని తమ విగ్రహాలకు ఆహా
రంగా అగ్నిలో వేసి కాల్చారు.△[g] **38** అంతే
కాదు, వాళ్లు నా విషయంలో ఇలా చేశారు: ఆ
రోజున వాళ్లు నా పవిత్రమైన స్థలాన్ని మలినం
చేసి, నా విశ్రాంతి రోజుల్ని అపవిత్రపర్చారు.
**39** వాళ్లు తమ కుమారుల్ని తమ అసహ్యమైన

**23:24** *లేదా "కేడెములతో." ఎక్కువగా విలుకాండ్రు వీటిని తీసుకెళ్లేవాళ్లు. #అంటే, హెల్మెట్.

**23:37** *అంటే, ఆధ్యాత్మిక వ్యభిచారం. #లేదా "విగ్రహాలతో ఆధ్యాత్మిక వ్యభిచారం చేయడమే." △అక్ష., "అగ్ని గుండా దాటించారు."

**23వ అధ్యా.**
a 2రా 24:2
b యిర్మీ 50:21
c యెహె 20:47
d యిర్మీ 13:22, ప్రక 17:16
e యెష 3:18-23, యిర్మీ 4:30, యెహె 16:39
f యెహె 23:3
g యెష 27:9, యెహె 16:41, యెహె 22:15
h యిర్మీ 21:7
i ద్వితీ 28:49, 51
j యెహె 16:36, 37, యెహె 16:39
k యిర్మీ 2:18
l కీర్త 106:35, 36, యెహె 6:9, యెహె 23:7
m యిర్మీ 3:8, యెహె 16:46, 47
n 2రా 21:13, యిర్మీ 25:15, దాని 9:12

**2వ వరుస**
a యెష 51:17
b ద్వితీ 28:37, 1రా 9:7, విలా 2:15
c కీర్త 75:8
d 1రా 14:9, నెహె 9:26, యెష 17:10, యిర్మీ 2:32, యిర్మీ 13:25
e యెహె 23:4
f హోషే 1:2, యాకో 4:4
g లేవీ 18:21, 2రా 17:17, 18, యెహె 16:36

విగ్రహాలకు బలి ఇచ్చాక,[a] అదే రోజున నా
పవిత్రమైన స్థలాన్ని అపవిత్రపర్చడానికి దాని
లోకి వచ్చారు.[b] నా మందిరంలో వాళ్లు అదే
చేశారు. **40** దూరం నుండి మనుషుల్ని రప్పిం
చడానికి వాళ్లు ఒక సందేశకుణ్ణి కూడా పంపిం
చారు.[c] వాళ్లు వస్తున్నప్పుడు, నువ్వు స్నానం
చేసి, కళ్లకు కాటుక పెట్టుకొని, నగలతో అలంక
రించుకున్నావు.[d] **41** ఒక అందమైన మంచం
మీద కూర్చున్నావు,[e] నీ ముందున్న బల్ల[f]
మీద నా ధూపద్రవ్యాన్ని,[g] నా తైలాన్ని పెట్టావు.[h]
**42** జల్సా చేసే పురుషుల గుంపు సందడి అక్కడ
వినిపించింది, వాళ్లలో ఎడారి నుండి తీసుకొచ్చిన
తాగుబోతులు ఉన్నారు. వాళ్లు ఈ స్త్రీల చేతు
లకు గాజులు తొడిగి, వాళ్ల తలల మీద అంద
మైన కిరీటాలు పెట్టారు.

**43** “అప్పుడు నేను, వ్యభిచారం వల్ల నీర
సించిపోయిన స్త్రీ గురించి ఇలా అన్నాను:
‘ఇప్పటికీ ఆమె వ్యభిచారం చేయడం మానదు.’
**44** వాళ్లు ఒక వేశ్య దగ్గరికి వెళ్తున్నట్టుగా ఆమె
దగ్గరికి వెళ్లడం మొదలుపెట్టారు. అసభ్యంగా
ప్రవర్తించే ఆ స్త్రీల దగ్గరికి అంటే ఒహొలా
దగ్గరికి, ఒహొలీబా దగ్గరికి వాళ్లు అలాగే
వెళ్లారు. **45** అయితే నీతిమంతులు వ్యభి
చారం చేసేవాళ్లకు,[i] రక్తం చిందించేవాళ్లకు[j]
విధించే శిక్షను ఆమెకు విధిస్తారు; ఎందుకంటే
వాళ్లు వ్యభిచారం చేసే స్త్రీలు, వాళ్ల చేతులకు
రక్తం అంటుకుంది.[k]

**46** “సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: ‘వాళ్ల మీదికి ఒక సైన్యం వస్తుంది;
ఆ సైనికులు వాళ్లను భయంకరంగా మారుస్తారు;
వాళ్ల వస్తువులు దోచుకోబడతాయి.[l] **47** ఆ
సైనికులు వాళ్ల మీదికి రాళ్లు రువ్వి,[m] వాళ్లను
కత్తులతో నరికేస్తారు. వాళ్ల కుమారుల్ని,
కూతుళ్లను చంపేసి[n] వాళ్ల ఇళ్లను అగ్నితో
కాల్చేస్తారు.[o] **48** నేను దేశంలోని అసభ్య
ప్రవర్తనను అంతం చేస్తాను, అప్పుడు స్త్రీలం
దరూ గుణపాఠం నేర్చుకొని, మీలా అసభ్యంగా
ప్రవర్తించకుండా ఉంటారు.[p] **49** మీ అసభ్య
ప్రవర్తన పర్యవసానాల్ని, మీ అసహ్యమైన విగ్ర
హాలతో మీరు చేసిన పాపాల పర్యవసానాల్ని
వాళ్లు మీ మీదికి రప్పిస్తారు; అప్పుడు, నేను

**23వ అధ్యా.**
a యిర్మీ 7:31
b లేవీ 20:3
c యెష 57:9
d యిర్మీ 4:30
e యెష 57:7
f యెష 65:11
g యెహె 8:10, 11
h యెహె 16:17, 18
i లేవీ 20:10
j ఆది 9:6; యెహె 16:38
k 2రా 24:3, 4; కీర్త 106:38; యెహె 23:37
l యిర్మీ 15:4; యిర్మీ 25:9; యెహె 16:40
m లేవీ 20:2
n 2ది 36:17
o 2రా 25:9, 10; యిర్మీ 39:8
p 2పే 2:6

**2వ వరుస**
a యెహె 6:13

**24వ అధ్యా.**
b 2రా 25:1; యిర్మీ 39:1; యిర్మీ 52:4
c యెహె 11:3
d యెహె 11:7
e యిర్మీ 39:6
f 2రా 21:16; మీకా 7:2; మత్త 23:35
g యెహె 11:7, 9
h యిర్మీ 2:34
i లేవీ 17:13; ద్వితీ 12:16

సర్వోన్నత ప్రభువైన యెహోవానని మీరు తెలు
సుకుంటారు.’ ”[a]

# 24

తొమ్మిదో సంవత్సరం పదో నెల పదో
రోజున యెహోవా వాక్యం మళ్లీ నా
దగ్గరికి వచ్చి ఇలా అంది: **2** “మానవ కుమా
రుడా, ఈ రోజు తేదీని రాసిపెట్టు. ఈ
రోజే బబులోను రాజు యెరూషలేము మీద తన
దాడిని మొదలుపెట్టాడు.[b] **3** తిరుగుబాటుదా
రులైన ఈ ప్రజల గురించి ఒక సామెత* చెప్పు,
వాళ్ల గురించి ఇలా అను:

“ ‘సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
చెప్తున్నాడు:

“ఒక వంటపాత్రను# పొయ్యి మీద పెట్టి,
దానిలో నీళ్లు పోయి.[c]
**4** దానిలో మంచిమంచి మాంసం ముక్కలు,
తొడ ముక్క, జబ్బ ముక్క వేయి;[d]
శ్రేష్ఠమైన ఎముకలతో దాన్ని నింపు.
**5** మందలోని శ్రేష్ఠమైన గొర్రెను తీసుకో,[e]
పాత్ర కింద చుట్టూ కట్టెలు పెట్టు.
దానిలోని ముక్కల్ని, ఎముకల్ని బాగా
ఉడికించు.” ’

**6** “సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
చెప్తున్నాడు:

‘రక్తపాతంతో నిండిన నగరానికి శ్రమ,[f]
అది తుప్పు పట్టిన వంటపాత్రలా ఉంది,
దాని తుప్పు పోవడం లేదు!
దానిలోని ముక్కలన్నీ ఒక్కొక్కటిగా
తీసేయి;[g] వాటికోసం చీట్లు* వేయకు.
**7** ఎందుకంటే, అది చిందించిన రక్తం దాని
లోనే ఉంది;[h] అది ఆ రక్తాన్ని చదునైన
బండమీద పోసింది.
మట్టితో కప్పబడేలా అది
ఆ రక్తాన్ని నేలమీద పోయలేదు.[i]
**8** దానిమీద ప్రతీకారం తీర్చుకునేలా కోపం
రగలాలని,
అది చిందించిన రక్తం కప్పబడకుండా
ఉండేలా

**24:3** *లేదా “ఉపమానం.” #లేదా “వెడల్పాటి మూతిగల వంటపాత్రను.” **24:6** *పదకోశం చూడండి.

దాన్ని మెరిసే, చదునైన బండమీద
ఉంచాను.’[a]
9 “కాబట్టి సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా చెప్తున్నాడు:
‘రక్తపాతంతో నిండిన నగరానికి శ్రమ![b]
నేను కట్టెల్ని ఎత్తుగా పోగుజేస్తాను.
10 చాలా కట్టెలు పెట్టి, నిప్పు రాజెయ్యి,
మాంసాన్ని బాగా ఉడికించు, పులుసును
పారబోసి, ఎముకల్ని బాగా
మాడనివ్వు.
11 ఖాళీ పాత్రను నిప్పుల మీద పెట్టి
దాని రాగి ఎర్రబడేలా బాగా
వేడి చేయి.
దాని అపవిత్రత దానిలో కరిగిపోతుంది,[c]
అగ్ని దాని తుప్పును దహించేస్తుంది.
12 ఈ పని ఎంతో చిరాకు, అలసట
తెప్పిస్తుంది,
ఎందుకంటే విస్తారమైన తుప్పు
పోవడం లేదు.[d]
తుప్పుతో పాటు పాత్రను అగ్నిలో
పారేయి!’

13 “ ‘నీ అపవిత్రత నీ అసభ్యమైన ప్రవర్తన
వల్లే కలిగింది.[e] నేను నిన్ను శుద్ధి చేయాలని
ప్రయత్నించాను, కానీ నీ అపవిత్రత పోలేదు. నీ
మీద నాకున్న ఆగ్రహం చల్లారే వరకు నువ్వు
శుద్ధి అవ్వవు.[f] 14 యెహోవానైన నేను ఈ
మాట చెప్పాను. ఇది ఖచ్చితంగా జరుగుతుంది.
నేను ఏమాత్రం సంకోచించకుండా, బాధపడ
కుండా, విచారపడకుండా చర్య తీసుకుంటాను.[g]
వాళ్లు నీ మార్గాల్ని బట్టి, నీ పనుల్ని బట్టి
నీకు తీర్పు తీరుస్తారు’ అని సర్వోన్నత ప్రభువైన
యెహోవా చెప్తున్నాడు.”

15 తర్వాత యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గ
రికి వచ్చి ఇలా అంది: 16 “మానవ కుమా
రుడా, నేను అకస్మాత్తుగా నీ ప్రియమైన
భార్యను నీకు దూరం చేస్తాను.[h] నువ్వు దుఃఖ
పడకూడదు,* ఏడ్వకూడదు, కన్నీళ్లు పెట్టుకో
కూడదు. 17 మౌనంగా మూలుగు, చనిపోయి
నవాళ్ల కోసం దుఃఖించేటప్పుడు చేసే ఎలాంటి
ఆచారాలు చేయకు.[a] నీ తలపాగా చుట్టుకొని,[b]
చెప్పులు వేసుకో.[c] నువ్వు నీ మీసాన్ని* కప్పు
కోవద్దు,[d] వేరేవాళ్లు నీ కోసం తెచ్చే రొట్టెను
తినకు.”[e]

18 నేను పొద్దున ప్రజలతో మాట్లాడాను,
సాయంత్రం నా భార్య చనిపోయింది. తర్వాతి
ఉదయం, నాకు ఆజ్ఞాపించబడినట్టే చేశాను.
19 అప్పుడు ప్రజలు నాతో, “నువ్వు చేస్తున్న
వాటికీ మాకూ సంబంధం ఏంటో మాకు
చెప్తావా?” అని అన్నారు. 20 నేను వాళ్లతో
ఇలా అన్నాను: “యెహోవా వాక్యం నా
దగ్గరికి వచ్చి ఇలా అంది, 21 ‘ఇశ్రాయేలు
ఇంటివాళ్లతో ఇలా చెప్పు: “సర్వోన్నత ప్రభువైన
యెహోవా ఇలా అంటున్నాడు, ‘మీకు గర్వకార
ణంగా, ఎంతో ప్రియంగా ఉన్న, మీ హృదయాలు
ఎంతో కోరుకున్న నా పవిత్రమైన స్థలాన్ని
నేను అపవిత్రపర్చబోతున్నాను.[f] మీరు వది
లేసి వచ్చిన మీ కుమారులు, కూతుళ్లు కత్తివల్ల
చనిపోతారు.[g] 22 అప్పుడు మీరు నేనిప్పుడు
చేసినట్టే చేస్తారు. మీరు మీ మీసాన్ని కప్పు
కోరు, వేరేవాళ్లు మీ కోసం తెచ్చిన రొట్టెను మీరు
తినరు.[h] 23 మీ తలల మీద తలపాగాలు,
మీ కాళ్లకు చెప్పులు ఉంటాయి. మీరు దుఃఖప
డరు, ఏడ్వరు. బదులుగా మీ దోషాల్లోనే మీరు
కుళ్లిపోతారు,[i] ఒకర్ని చూసి ఒకరు మూల్గు
తారు. 24 యెహెజ్కేలు మీకు ఒక సూచ
నగా ఉన్నాడు.[j] అతను చేసినట్టే మీరు చేస్తారు.
అది జరిగినప్పుడు నేను సర్వోన్నత ప్రభువైన
యెహోవానని మీరు తెలుసుకుంటారు.’ ” ’ ”

25 “మానవ కుమారుడా, నేను వాళ్ల కుమా
రులూ కూతుళ్లతో పాటు వాళ్ల కోటను, అంటే
వాళ్లకు సంతోషాన్నిచ్చిన అందమైనదాన్ని, ప్రియ
మైనదాన్ని, వాళ్ల హృదయం కోరుకున్నదాన్ని
వాళ్ల దగ్గర నుండి తీసేసినప్పుడు,[k] 26 పారి
పోయివచ్చిన ఒక వ్యక్తి ఆ విషయం గురించి
నీకు చెప్తాడు.[l] 27 ఆ రోజు నువ్వు నీ నోరు
తెరిచి, పారిపోయివచ్చిన ఆ వ్యక్తితో మాట్లాడ
తావు, ఇక మౌనంగా ఉండవు.[m] నువ్వు వాళ్లకు
ఒక సూచనగా ఉంటావు, అప్పుడు నేను యెహో
వానని వాళ్లు తెలుసుకుంటారు.”

**24వ అధ్యా.**
a 2రా 24:3, 4
b మత్త 23:37
c యిర్మీ 21:10; యిర్మీ 32:29; యెహె 22:15
d యిర్మీ 5:3; యిర్మీ 6:29
e 2ది 36:14; యెహె 22:9
f యెహె 5:12, 13; యెహె 8:18
g యిర్మీ 13:14; యెహె 5:11
h యెహె 24:18, 21

**2వ వరుస**
a యిర్మీ 16:5
b లేవీ 10:6
c 2స 15:30
d మీకా 3:7
e యిర్మీ 16:7
f కీర్త 74:7; కీర్త 79:1; యిర్మీ 7:14; విలా 1:10; విలా 2:7; యెహె 9:7
g 2ది 36:17; యిర్మీ 6:11
h యెహె 24:17
i లేవీ 26:39; యెహె 33:10
j యెష 8:18; యెష 20:3; యెహె 4:3
k ద్వితీ 28:32; యిర్మీ 11:22
l యెహె 33:21
m యెహె 3:26; యెహె 33:22

24:16 *లేదా “గుండెలు బాదుకోకూడదు.”

24:17 *లేదా “పై పెదవిని.”

25 యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గ
రికి వచ్చి ఇలా అంది: 2 “మానవ
కుమారుడా, అమ్మోనీయుల[a] వైపు ముఖం
తిప్పి, వాళ్లకు వ్యతిరేకంగా ప్రవచించు.[b]
3 అమ్మోనీయుల గురించి నువ్వు ఇలా చెప్పాలి,
‘సర్వోన్నత ప్రభువైన యెహోవా చెప్పేది
వినండి. సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: “నా పవిత్రమైన స్థలం అపవిత్ర
పర్చబడినప్పుడు, ఇశ్రాయేలు దేశం నిర్జనంగా
పడివున్నప్పుడు, యూదా ఇంటివాళ్లు చెరలోకి
వెళ్లినప్పుడు నువ్వు ఎగతాళిగా, ‘ఆహా!’ అని
అన్నావు, 4 కాబట్టి నేను నిన్ను తూర్పు ప్రజ
లకు సొత్తుగా ఇస్తున్నాను. వాళ్లు నీ మధ్య శిబి
రాలు* ఏర్పాటు చేసుకుని, డేరాలు వేసుకుని
నివసిస్తారు. వాళ్లు నీ పంట తింటారు, నీ పాలు
తాగుతారు. 5 నేను రబ్బాను[c] ఒంటెల మేత
స్థలంగా, అమ్మోనీయుల దేశాన్ని మందలు పడు
కునే చోటుగా చేస్తాను; అప్పుడు నేను యెహోవా
నని మీరు తెలుసుకుంటారు.”’”

6 “సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: ‘నువ్వు ఇశ్రాయేలు దేశ పరిస్థితి
చూసి చప్పట్లు కొట్టి,[d] పాదాలతో నేలను
తన్ని, ఎగతాళి చేస్తూ సంతోషించావు కాబట్టి,[e]
7 నేను నీకు వ్యతిరేకంగా నా చెయ్యి చాపి,
నిన్ను జనాలకు దోపుడుసొమ్ముగా ఇస్తాను.
నువ్వు జనాల్లో ఉండకుండా కొట్టేస్తాను, దేశాల్లో
నుండి నిన్ను నాశనం చేస్తాను.[f] నిన్ను పూర్తిగా
తుడిచిపెట్టేస్తాను, అప్పుడు నేను యెహోవానని
నువ్వు తెలుసుకుంటావు.’

8 “సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: ‘“యూదా ఇంటివాళ్లు ఇతర
జనాల్లాగే ఉన్నారు” అని మోయాబు,[g]
శేయీరు[h] అన్నాయి కాబట్టి, 9 నేను
మోయాబు సరిహద్దు నగరాలు అంటే దాని
శ్రేష్ఠమైన నగరాలైన* బేత్యేషిమోతు, బయల్మె
యోను, చివరికి కిర్యతాయిము[i] కూడా దాడికి
గురయ్యేలా చేస్తాను. 10 నేను అమ్మోనీయు
లతో పాటు మోయాబును తూర్పు ప్రజలకు
సొత్తుగా ఇస్తాను,[j] ఇక అమ్మోనీయుల్ని జనాల
మధ్య గుర్తుచేసుకోరు.[k] 11 నేను మోయా
బుకు శిక్ష విధిస్తాను,[a] అప్పుడు నేను యెహోవా
నని వాళ్లు తెలుసుకుంటారు.’

12 “సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
చెప్తున్నాడు: ‘ఎదోము యూదా ఇంటివాళ్ల మీద
పగతో చర్య తీసుకుంది, వాళ్లమీద ప్రతీకారం
తీర్చుకొని గొప్ప దోషం మూటగట్టుకుంది;[b]
13 అందుకే సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా అంటున్నాడు: “నేను కూడా ఎదోముకు
వ్యతిరేకంగా నా చెయ్యి చాపి, దానిలోని మను
షుల్నీ పశువుల్నీ చంపేసి దాన్ని నిర్మానుష్యం
చేస్తాను.[c] తేమాను నుండి దెదాను వరకు
ప్రజలు కత్తివల్ల కూలతారు.[d] 14 ‘నా ప్రజ
లైన ఇశ్రాయేలీయుల ద్వారా నేను ఎదోము
మీద ప్రతీకారం తీర్చుకుంటాను.[e] వాళ్లు
ఎదోము మీద నా కోపాన్ని, నా ఉగ్రతను చూపి
స్తారు; అలా ఎదోము నా ప్రతీకారాన్ని రుచిచూ
స్తుంది’[f] అని సర్వోన్నత ప్రభువైన యెహోవా
అంటున్నాడు.”’

15 “సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
చెప్తున్నాడు: ‘ఫిలిష్తీయులు తమ శాశ్వత శత్రు
త్వాన్ని బట్టి దుర్బుద్ధితో పగతీర్చుకోవాలని,
నాశనం చేయాలని చూశారు.[g] 16 కాబట్టి
సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా అంటు
న్నాడు: “ఇదిగో నేను ఫిలిష్తీయులకు వ్యతి
రేకంగా నా చెయ్యి చాపుతున్నాను;[h] నేను కెరే
తీయుల్ని నిర్మూలించి,[i] సముద్రతీర నివాసుల్లో
మిగిలినవాళ్లను నాశనం చేస్తాను.[j] 17 తీవ్ర
మైన కోపంతో వాళ్లను శిక్షించి వాళ్లమీద గొప్ప
ప్రతీకార చర్యలు తీసుకుంటాను, నేను వాళ్లమీద
ప్రతీకారం తీర్చుకునేటప్పుడు నేను యెహోవా
నని వాళ్లు తెలుసుకుంటారు.”’”

26 11వ సంవత్సరం, నెల మొదటి
రోజున యెహోవా వాక్యం నా దగ్గ
రికి వచ్చి ఇలా అంది: 2 “మానవ కుమా
రుడా, తూరు నగరం యెరూషలేము గురించి,[k]
‘ఆహా! జనాలకు ద్వారంలా ఉన్న నగరం
పడగొట్టబడింది![l] ఇప్పుడు అన్నీ నా దగ్గ
రికే వస్తాయి, నేను ధనవంతురాల్ని అవుతాను,
ఎందుకంటే అది పాడైపోయింది’ అని అనుకుంది;
3 కాబట్టి సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: ‘తూరూ, నేను నీకు వ్యతిరే
కంగా ఉన్నాను; సముద్రం అలల్ని ఉప్పొంగజే
సినట్టు నేను అనేక జనాల్ని నీ మీదికి రప్పిస్తాను.

**25వ అధ్యా.**
a ఆది 19:36, 38
b యిర్మీ 49:1; ఆమో 1:13; జెఫ 2:9
c 2స 12:26; యెహె 21:20
d విలా 2:15
e జెఫ 2:8
f యిర్మీ 49:2; ఆమో 1:14
g యెష 15:1; యిర్మీ 48:1; ఆమో 2:1
h ద్వితీ 2:4
i సం 32:37, 38; యెహో 13:15, 19
j యెహె 25:4
k యెహె 21:28, 32

**2వ వరుస**
a యిర్మీ 48:1
b 2ది 28:17; కీర్త 137:7; విలా 4:22; ఆమో 1:11; ఓబ 10
c మలా 1:4
d యిర్మీ 49:7, 8
e యెష 11:14; యెష 63:1
f నహూ 1:2
g 2ది 28:18; యెష 9:11, 12; యెష 14:29; యిర్మీ 47:1; యోవే 3:4-6; ఆమో 1:6
h యిర్మీ 25:17, 20; జెఫ 2:4
i జెఫ 2:5
j యిర్మీ 47:4

**26వ అధ్యా.**
k యోవే 3:4-6; ఆమో 1:9
l విలా 1:1

25:4 *లేదా “ప్రాకారాలుగల శిబిరాలు.” 25:9 *లేదా “దానికి ఆభరణంలా ఉన్న.”

**4** వాళ్లు తూరు ప్రాకారాల్ని నాశనం చేస్తారు,
దాని బురుజుల్ని పడగొడతారు,[a] నేను దాని
మట్టిని తుడిచేసి, దాన్ని మెరిసే బండగా చేస్తాను.
**5** అది సముద్రం మధ్యలో వలలు ఆరబెట్టుకునే
చోటుగా తయారౌతుంది.’[b]

“‘స్వయంగా నేనే ఈ మాట చెప్పాను’ అని
సర్వోన్నత ప్రభువైన యెహోవా అంటున్నాడు,
‘అది జనాలకు దోపుడుసొమ్ము అవుతుంది.
**6** దాని చుట్టుపక్కల పట్టణాలు* కత్తిపాలౌ
తాయి, అప్పుడు నేను యెహోవానని ప్రజలు
తెలుసుకుంటారు.’

**7** “ఎందుకంటే సర్వోన్నత ప్రభువైన
యెహోవా ఇలా చెప్తున్నాడు: ‘ఇదిగో నేను
తూరు మీదికి ఉత్తరం నుండి బబులోను రాజైన
నెబుకద్నెజరును* రప్పిస్తున్నాను;[c] అతను
గుర్రాలు,[d] యుద్ధ రథాలు,[e] గుర్రపురౌతులు,
ఎంతోమంది సైనికుల# సైన్యం ఉన్న రాజాధి
రాజు.[f] **8** అతను నీ చుట్టుపక్కల ఉన్న పట్ట
ణాల్ని కత్తితో నాశనం చేస్తాడు; నీ ఎదురుగా
ముట్టడిగోడ కడతాడు, ముట్టడిదిబ్బ వేస్తాడు,
డాళ్లతో ఒక పెద్ద కవచం ఏర్పాటుచేస్తాడు.
**9** తన యుద్ధ* యంత్రంతో నీ ప్రాకారాల్ని పడ
గొడతాడు, గొడ్డళ్లతో# నీ బురుజుల్ని కూలగొడ
తాడు. **10** అతని విస్తారమైన గుర్రాలు రేపిన
దుమ్ము నిన్ను కప్పేస్తుంది; ప్రాకారాలు బీటలు
వారిన నగరం మీద సైనికులు విరుచుకుపడి
నట్టు అతను నీ ద్వారాల్లో ప్రవేశించినప్పుడు
గుర్రపురౌతుల, చక్రాల, రథాల శబ్దానికి నీ
ప్రాకారాలు కంపిస్తాయి. **11** అతని గుర్రాల
డెక్కలు నీ వీధులన్నిటినీ తొక్కేస్తాయి;[g] అతను
నీ ప్రజల్ని కత్తితో చంపుతాడు, నీ బలమైన
స్తంభాలు నేలమట్టం అవుతాయి. **12** వాళ్లు
నీ సంపదల్ని దోచుకుంటారు, నీ వ్యాపారాన్ని
కొల్లగొడతారు,[h] నీ ప్రాకారాల్ని పడగొడతారు,
నీలోని శ్రేష్ఠమైన ఇళ్లను కూలగొడతారు; తర్వాత
నీ రాళ్లను, కలపను, మట్టిని సముద్రంలో
పడేస్తారు.’

**13** “‘నేను నీలో పాటలు వినబడకుండా
చేస్తాను, వీణల* శబ్దం ఇక నీలో వినిపించదు.[i]

**26వ అధ్యా.**
a యెష 23:11; ఆమో 1:10; జెక 9:4
b యెహె 27:32
c యిర్మీ 25:9; యెహె 29:18
d హబ 1:8
e యిర్మీ 4:13
f దాని 2:37
g యెష 5:28; హబ 1:8
h యెహె 27:32, 33; యెహె 28:5, 18; జెక 9:3
i యెష 23:16

**2వ వరుస**
a యెహె 26:4, 5
b యెహె 27:28
c యెహె 27:35; యెహె 32:10
d యెహె 27:32
e ఆమో 1:9, 10
f యెహె 28:2
g యెష 23:5
h యెహె 27:34

**14** నిన్ను మెరిసే బండగా చేస్తాను, నువ్వు
వలలు ఆరబెట్టుకునే చోటువి అవుతావు.[a]
నువ్వు మళ్లీ ఎప్పటికీ కట్టబడవు, యెహోవానైన
నేనే ఈ మాట చెప్పాను’ అని సర్వోన్నత ప్రభు
వైన యెహోవా అంటున్నాడు.

**15** “సర్వోన్నత ప్రభువైన యెహోవా
తూరుతో ఇలా అంటున్నాడు: ‘నువ్వు కూలి
పోతున్న శబ్దం వినిపించినప్పుడు, చనిపోతున్న
వాళ్లు మూలుగుతున్నప్పుడు, నీలో ప్రజలు
చంపబడుతున్నప్పుడు ద్వీపాలు భయంతో వణి
కిపోవా?[b] **16** సముద్ర అధిపతులందరూ*
తమ సింహాసనాల మీద నుండి దిగి, తమ
అంగీల్ని,# బుట్టాపని△ చేసిన వస్త్రాల్ని
తీసేసి భయంతో వణికిపోతారు. వాళ్లు నేల
మీద కూర్చొని, భయంతో వణికిపోతూ నీ వైపు
ఆశ్చర్యంగా చూస్తారు.[c] **17** వాళ్లు నీ గురించి
ఒక శోకగీతం పాడి,[d] నీతో ఇలా అంటారు:

“సముద్ర ప్రజలు నివసించే నగరమా,
ఖ్యాతిగల నగరమా, నువ్వు నాశనం
అయ్యావేంటి?[e]
నువ్వూ, నీ నివాసులూ సముద్రం మీద
బలవంతులు,[f]
మీరు భూమ్మీది ప్రజలందరికీ భయం
పుట్టించారు!
**18** నువ్వు కూలిపోయిన రోజున ద్వీపాలు
భయంతో వణుకుతాయి,
నువ్వు లేకుండా పోయినప్పుడు సముద్రం
లోని దీవులు కలవరపడతాయి.”’[g]

**19** “ఎందుకంటే సర్వోన్నత ప్రభువైన
యెహోవా ఇలా అంటున్నాడు: ‘నేను నిన్ను
పాడుచేసి, నివాసులు లేని నగరాల్లా చేసి
నప్పుడు, ఉప్పొంగే జలాలతో నిన్ను ముంచెత్తి,
విస్తార జలాలతో నిన్ను కప్పేసినప్పుడు,[h]
**20** నేను నిన్నూ నీతోపాటు గోతిలోకి* దిగి
పోతున్న వాళ్లనూ ప్రాచీనకాల ప్రజల దగ్గరికి
చేరుస్తాను; నాశనమైన ఇతర ప్రాచీన నగరాల్లా
నిన్ను అత్యంత అడుగున ఉన్న స్థలంలో నివ
సించేలా చేస్తాను, నువ్వు గోతిలోకి దిగిపోతున్న

**26:6** *అక్ష., “కూతుళ్లు.” **26:7** *అక్ష., “నెబుకద్రెజరును.” #లేదా “దేశదేశాల.” **26:9** *లేదా “దాడిచేసే.” #లేదా “ఖడ్గాలతో.” **26:13** *ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు.

**26:16** *లేదా “ప్రధానులందరూ.” #లేదా “చేతుల్లేని నిలువుటంగీల్ని.” △అంటే, ఎంబ్రాయిడరీ. **26:20** *లేదా “సమాధిలోకి.”

వాళ్లతో పాటు ఉంటావు;[a] దానివల్ల ఇక నీలో
ఎవరూ నివసించరు. తర్వాత నేను సజీవుల
దేశాన్ని మహిమపరుస్తాను.*
21 “‘నీ మీదికి అకస్మాత్తుగా భయం
రప్పిస్తాను, నువ్వు ఇక ఉండవు.[b] వాళ్లు
నీ కోసం వెదుకుతారు కానీ నువ్వు ఇంకెప్ప
టికీ కనిపించవు’ అని సర్వోన్నత ప్రభువైన
యెహోవా అంటున్నాడు.”

27 యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గ
రికి వచ్చి ఇలా అంది: 2 “మానవ
కుమారుడా, నువ్వు తూరు గురించి ఒక శోక
గీతం పాడు,[c] 3 తూరుతో ఇలా చెప్పు,

‘సముద్ర ద్వారాల దగ్గర
నివసించేదానా,
అనేక ద్వీపాల ప్రజలతో వ్యాపారం
చేసేదానా,
సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు:
“తూరూ, ‘నేను పరిపూర్ణ సౌందర్యవతిని’
అని నువ్వు చెప్పుకుంటున్నావు.[d]
4 నీ ప్రాంతాలు సముద్రం మధ్యలో
ఉన్నాయి,
నిన్ను కట్టినవాళ్లు నీ అందాన్ని పరిపూర్ణం
చేశారు.
5 వాళ్లు నీ పలకలన్నిటినీ శెనీరుకు[e] చెందిన
సరళవృక్షాలతో* చేశారు,
నీ ఓడ కొయ్యను లెబానోను దేవదారు
మ్రానుతో చేశారు.
6 నీ తెడ్లను బాషానుకు చెందిన సింధూర
వృక్షాలతో చేశారు,
నీ ముందు భాగాన్ని కిత్తీము[f] దీవులకు
చెందిన తమాల వృక్షంతో చేసి,
దంతంతో పొదిగారు.
7 నీ తెరచాపను ఐగుప్తుకు చెందిన
రంగురంగుల నారవస్త్రంతో
చేశారు,
నీ తెరల్ని ఎలీషా[g] ద్వీపాల నుండి వచ్చిన
నీలంరంగు దారంతో, ఊదారంగు
ఉన్నితో చేశారు.

8 సీదోను, అర్వదు నివాసులు[a] నీ తెడ్లు
వేసేవాళ్లు.
తూరూ, నీలోని నిపుణులే నీ నావికులు.[b]
9 అనుభవం, నైపుణ్యం ఉన్న గెబలు[c]
పురుషులు నీ ఓడల్ని బాగుచేసేవాళ్లు.[d]
సముద్రంలోని ఓడలన్నీ, వాటి నావికు
లందరూ వ్యాపారం కోసం నీ దగ్గరికి
వచ్చేవాళ్లు.
10 పారసీక,* లూదు, పూతు[e] ప్రాంతాలవాళ్లు
నీ సైన్యంలో ఉన్నారు, వాళ్లు నీ యుద్ధ
శూరులు.
వాళ్లు తమ డాళ్లను, శిరస్త్రాణాల్ని నీలో
తగిలించి, నీకు వైభవం తెచ్చారు.
11 నీ సైన్యంలోని అర్వదు మనుషులు నీ
ప్రాకారాల మీద చుట్టూ నిలబడేవాళ్లు,
ధైర్యవంతులు నీ బురుజుల్ని
కాపలాకాసేవాళ్లు.
వాళ్లు నీ ప్రాకారాల చుట్టూ గుండ్రటి
డాళ్లను వేలాడదీసి
నీ అందాన్ని పరిపూర్ణం చేశారు.
12 “‘“నీ విస్తారమైన సంపద వల్ల తర్షీషు[f]
నీతో వ్యాపారం చేసింది.[g] వాళ్లు వెండి,
ఇనుము, తగరం, సీసం ఇచ్చి నీ వస్తువులు
కొనుక్కున్నారు.[h] 13 యావాను, తుబాలు,[i]
మెషెకు[j] వాళ్లు నీతో వ్యాపారం చేశారు; వాళ్లు
బానిసల్ని, రాగి వస్తువుల్ని ఇచ్చి నీ సరు
కులు కొనుక్కున్నారు.[k] 14 తోగర్మా ఇంటి
వాళ్లు[l] గుర్రాల్ని, యుద్ధ గుర్రాల్ని, కంచర
గాడిదల్ని ఇచ్చి నీ వస్తువులు కొనుక్కున్నారు.
15 దెదాను[m] ప్రజలు నీతో వ్యాపారం చేశారు;
అనేక ద్వీపాల్లోని వర్తకులు నీ కోసం
పనిచేసేవాళ్లు; వాళ్లు ఏనుగు దంతాల్ని,[n] కోవి
దారు మ్రానుల్ని నీకు కప్పంగా ఇచ్చేవాళ్లు.
16 నీ విస్తారమైన సరుకుల వల్ల ఎదోము
నీతో వ్యాపారం చేసింది. వాళ్లు లేత నీలం రాళ్లు,
ఊదారంగు ఉన్ని, బుట్టాపని* చేసిన రంగు
రంగుల వస్త్రాలు, శ్రేష్ఠమైన వస్త్రాలు, పగ
డాలు, మాణిక్యాలు ఇచ్చి నీ సరుకులు
కొనుక్కున్నారు.

**26వ అధ్యా.**
a యెహె 28:8
b యెహె 27:36

**27వ అధ్యా.**
c యెహె 26:17
d యెష 23:9 యెహె 28:2, 12
e ద్వితీ 3:8, 9 1ది 5:23
f ఆది 10:2, 4
g ఆది 10:2, 4

**2వ వరుస**
a ఆది 10:15, 18
b 1రా 9:27
c యెహో 13:2, 5
d యెహె 27:27
e ఆది 10:6 యిర్మీ 46:9
f ఆది 10:2, 4 యోనా 1:3
g 2ది 9:21
h యిర్మీ 10:9
i యెష 66:19
j ఆది 10:2
k యోవే 3:6
l ఆది 10:2, 3 యెహె 38:6
m ఆది 10:7
n 1రా 10:22

26:20 *లేదా “అలంకరిస్తాను.” 27:5 *అంటే, జూనిపర్ చెట్లు.
27:10 *లేదా “పర్షియా.” 27:16 *అంటే, ఎంబ్రాయిడరీ.

17 “‘“యూదా, ఇశ్రాయేలు దేశం నీతో
వ్యాపారం చేశాయి. అవి మిన్నీతు[a] గోధు
మల్ని, శ్రేష్ఠమైన ఆహారపదార్థాల్ని, తేనెను,[b]
నూనెను, సాంబ్రాణిని[c] ఇచ్చి నీ వస్తువులు
కొనుక్కున్నాయి.[d]
18 “‘“నీ విస్తారమైన వస్తువుల వల్ల,
సంపద వల్ల దమస్కు[e] నీతో వ్యాపారం చేసింది.
అది హెల్బోను ద్రాక్షారసం, జాహరు ఉన్ని*
ఇచ్చి నీతో వ్యాపారం చేసింది. 19 ఊజా
లుకు చెందిన వదాను, యావాను ఇనుమును,*
లవంగిపట్టను,# వసను△ ఇచ్చి నీ వస్తు
వులు కొనుక్కున్నాయి. 20 దెదాను[f] జీను*
వస్త్రాల్ని# ఇచ్చి నీతో వ్యాపారం చేసింది.
21 అరబీయులు, కేదారు[g] ప్రధానులందరూ
నీతో వ్యాపారం చేశారు; వాళ్లు గొర్రెపిల్లల్ని,
పొట్టేళ్లను, మేకల్ని ఇచ్చి నీ వస్తువులు
కొనుక్కున్నారు.[h] 22 షేబ, రాయమా[i] వర్త
కులు నీతో వ్యాపారం చేశారు; వాళ్లు అన్నిరకాల
శ్రేష్ఠమైన అత్తరులు, రత్నాలు, బంగారం ఇచ్చి
నీ వస్తువులు కొనుక్కున్నారు.[j] 23 హారాను,[k]
కన్నే, ఏదెను[l] వాళ్లు; షేబ,[m] అస్సూరు,[n] కిల్మదు
వర్తకులు నీతో వ్యాపారం చేశారు. 24 వాళ్లు
నీ సంతలో అందమైన బట్టల్ని, నీలంరంగు వస్త్రం
మీద రంగురంగుల బుట్టాపని చేసిన బట్టల్ని,
రంగురంగుల తివాచీల్ని అమ్మేవాళ్లు. వాటన్ని
టినీ తాళ్లతో గట్టిగా కట్టి తీసుకొచ్చి వ్యాపారం
చేసేవాళ్లు.

25 తర్షీషు ఓడలు[o] నీ వస్తువుల్ని మోసేవి,
నువ్వు సముద్రం మధ్యలో సంపదతో నిండి
పోయి, బరువుగా* ఉండేదానివి.
26 నీ తెడ్లు వేసేవాళ్లు నిన్ను విస్తార జలాల్లోకి
తీసుకెళ్లారు;
సముద్రం మధ్యలో తూర్పు గాలి నిన్ను
బద్దలు చేసింది.
27 నువ్వు పతనమయ్యే రోజున
నీ సంపద, నీ వస్తువులు, నీ వ్యాపారం,
నీ ప్రయాణికులు, నీ నావికులు,
నీ ఓడల్ని బాగుచేసేవాళ్లు, నీతో వ్యాపారం
చేసేవాళ్లు,[a] యుద్ధ శూరులందరూ,[b]
నీ సమూహమంతా నడి సముద్రంలో
మునిగిపోతుంది.[c]
28 నీ నావికులు కేకలు వేసినప్పుడు,
తీరప్రాంతాలు వణికిపోతాయి.
29 తెడ్లు వేసేవాళ్లు, ప్రయాణికులు, నావికులు
అందరూ
తమ ఓడల నుండి దిగి ఒడ్డున
నిలబడతారు.
30 వాళ్లు నీ గురించి బిగ్గరగా ఏడుస్తారు,[d]
తలల మీద దుమ్ము పోసుకుంటూ,
బూడిదలో దొర్లుతారు.
31 తమ తలల్ని బోడి చేసుకొని గోనెపట్ట
కట్టుకుంటారు;
నీ గురించి తీవ్రంగా దుఃఖిస్తూ బోరున
ఏడుస్తారు.
32 ఏడుస్తూ నీ గురించి ఇలా శోకగీతం
పాడతారు:
‘ఇప్పుడు సముద్రం మధ్యలో నిశ్శబ్దంగా
ఉన్న తూరులాంటి నగరమేది?[e]
33 సముద్రం నుండి నీ సరుకులు వచ్చి
నప్పుడు, అనేక జనాల వాళ్లు వాటితో
తృప్తిపడ్డారు.[f]
నీ విస్తారమైన సంపద వల్ల, నీ వ్యాపారం
వల్ల భూరాజులు ధనవంతులయ్యారు.[g]
34 కానీ ఇప్పుడు నువ్వు నడి సముద్రంలో,
లోతైన జలాల్లో బద్దలయ్యావు,[h]
నీ వ్యాపారమంతా, నీ ప్రజలంతా నీతో
పాటే మునిగిపోయారు.[i]
35 ద్వీపాల నివాసులందరూ నీవైపు
ఆశ్చర్యంతో చూస్తారు,[j]
వాళ్ల రాజులు భయంతో వణికిపోతారు,[k]
వాళ్ల ముఖాలు దిగులుగా ఉంటాయి.
36 నీకు జరిగింది చూసి జనాల వ్యాపారులు
ఈల వేస్తారు.
నీ అంతం అకస్మాత్తుగా వస్తుంది, అది
భయంకరంగా ఉంటుంది,
నువ్వు ఎప్పటికీ లేకుండా పోతావు.’”’”[l]

---

27:18 *లేదా “ఎరుపు, బూడిదరంగు కలిసిన ఉన్ని.” 27:19 *లేదా “చేత ఇనుమును.” #దాల్చినచెక్క చెట్టు జాతికి చెందిన ఒక చెట్టు. △ఒక సువాసన మొక్క. 27:20 *ఇది జంతువు మీద కూర్చోవడానికి దాని వీపు మీద వేసేది. #లేదా “అల్లిన బట్టతో తయారుచేసిన వస్త్రాల్ని.” 27:25 *లేదా “మహిమతో” అయ్యుంటుంది.

27వ అధ్యా.
a న్యా 11:12, 33
b ఆది 43:11
c యిర్మీ 8:22
d 1రా 5:9 ఎజ్రా 3:7 అపో 12:20
e యెష 7:8
f ఆది 25:3
g ఆది 25:13
h 2ది 17:11 యెష 60:7
i ఆది 10:7
j 1రా 10:1, 2 యెష 60:6
k ఆది 11:31
l 2రా 19:12 ఆమో 1:5
m ఆది 25:3 యోబు 6:19
n ఆది 10:22
o 1రా 10:22 యెష 23:14

2వ వరుస
a యెహె 27:8, 9
b యెహె 27:10, 11
c యెహె 26:14
d యెష 23:1 యెహె 26:17
e యెహె 26:5
f యెహె 27:14, 16
g జెక 9:3
h యెహె 26:19
i యెహె 27:27
j యెహె 26:15
k యెహె 28:17
l కీర్త 37:10

**28** యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గ
రికి వచ్చి ఇలా అంది: **2** “మానవ
కుమారుడా, తూరు నాయకుడితో ఇలా
చెప్పు, ‘సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు:

“నీ హృదయానికి పొగరెక్కి,[a] ‘నేనొక
దేవుణ్ణి,
సముద్రం మధ్యలో దేవుని సింహాసనం
మీద కూర్చున్నాను’[b]
అని నువ్వు అనుకుంటూ ఉన్నావు.
నీ హృదయంలో నువ్వు దేవుడివి
అనుకుంటున్నావు,
కానీ నువ్వు కేవలం మనిషివి,
దేవుడివి కాదు.
**3** ఇదిగో! నువ్వు దానియేలు కన్నా
తెలివిగల వాడివని,[c]
నీకు తెలియని రహస్యం ఏదీ లేదని
అనుకుంటున్నావు.
**4** నువ్వు నీ తెలివితో, నీ వివేచనతో
ధనవంతుడివి అయ్యావు,
నీ ఖజానాల్లో వెండిబంగారాలు పోగుచేసు
కుంటూ ఉన్నావు.[d]
**5** నైపుణ్యంతో వ్యాపారం చేసి గొప్ప సంపద
పోగుచేసుకున్నావు,[e]
నీ సంపద వల్ల నీ హృదయానికి
పొగరెక్కింది.”’

**6** “‘అందుకే సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా అంటున్నాడు:

“నువ్వు నీ హృదయంలో ఒక దేవుడివని
అనుకుంటున్నావు కాబట్టి,
**7** నేను నీ మీదికి విదేశీయుల్ని,
జనాల్లో అత్యంత కిరాతకుల్ని
రప్పిస్తున్నాను,[f]
నీ తెలివితో నువ్వు సంపాదించిన అంద
మైన వాటన్నిటినీ వాళ్లు కత్తితో
నాశనం చేస్తారు,
నీ మహిమాన్విత వైభవాన్ని అపవిత్ర
పరుస్తారు.[g]
**8** వాళ్లు నిన్ను గోతిలోకి* పంపిస్తారు,
నువ్వు నడి సముద్రంలో ఘోరమైన చావు
చస్తావు.[a]
**9** నిన్ను చంపేవాడితో కూడా, ‘నేనొక
దేవుణ్ణి’ అని అంటావా?
నిన్ను అపవిత్రపర్చేవాళ్ల చేతుల్లో నువ్వు
కేవలం మనిషివే కానీ దేవుడివి కాదు.”’
**10** ‘విదేశీయుల చేతుల్లో నువ్వు సున్నతి
లేనివాళ్లలా చనిపోతావు,
నేనే స్వయంగా ఈ మాట చెప్పాను’
అని సర్వోన్నత ప్రభువైన యెహోవా
ప్రకటిస్తున్నాడు.”

**11** తర్వాత యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గ
రికి వచ్చి ఇలా అంది: **12** “మానవ కుమా
రుడా, నువ్వు తూరు రాజు గురించి ఇలా శోక
గీతం పాడు, ‘సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా అంటున్నాడు:

“నువ్వు సంపూర్ణమైన తెలివితో,[b]
పరిపూర్ణ సౌందర్యంతో[c]
పరిపూర్ణతకు నమూనాగా ఉండేవాడివి.
**13** నువ్వు దేవుని తోట అయిన ఏదెనులో
ఉండేవాడివి.
నువ్వు అన్నిరకాల విలువైన
రత్నాలతో, అంటే
మాణిక్యం, పుష్యరాగం, సూర్యకాంతపు
రాయి;
లేతపచ్చ రాయి, సులిమాని రాయి,
పచ్చరాయి;
నీలం రాయి, లేత నీలం రాయి,[d] మర
కతం రాళ్లతో అలంకరించబడ్డావు;
అవన్నీ బంగారు జవల్లో పొదగబడ్డాయి.
నువ్వు సృష్టించబడిన రోజున అవి
తయారుచేయబడ్డాయి.
**14** నేను నిన్ను అభిషేకించి, కాపాడే
కెరూబుగా నియమించాను.
నువ్వు దేవుని పవిత్ర పర్వతం మీద
ఉండేవాడివి,[e] మండుతున్న రాళ్ల మధ్య
తిరిగేవాడివి.
**15** నువ్వు సృష్టించబడిన రోజు నుండి
నీలో చెడు* కనిపించే వరకు[f]
నీ ప్రవర్తనంతటిలో ఏ దోషమూ లేదు.

**28వ అధ్యా.**
a యెహె 28:5
b యెహె 27:4
c దాని 2:48
d జెక 9:3
e యెష 23:1, 3 యెహె 27:12
f యెహె 30:10, 11
g యెష 23:9

**2వ వరుస**
a యెహె 27:26
b యెహె 28:3
c యెహె 27:3
d యెహె 27:16
e యెష 14:13
f యోవే 3:4 ఆమో 1:9

28:8 *లేదా “సమాధిలోకి.”

28:15 *లేదా “అవినీతి.”

16 నీ విస్తారమైన వ్యాపారం వల్ల[a]
నువ్వు దౌర్జన్యంతో నిండిపోయి, పాపం
చేయడం మొదలుపెట్టావు.[b]
కాబట్టి నేను నిన్ను ఒక అపవిత్రుడిగా
దేవుని పర్వతం మీద నుండి విసిరేసి,
నాశనం చేస్తాను;[c]
కాపాడే కెరూబూ, నిన్ను మండుతున్న
రాళ్ల మధ్య నుండి వెళ్లగొడతాను.
17 నీ సౌందర్యం వల్ల నీ హృదయానికి
పొగరెక్కింది.[d]
నీ మహిమాన్విత వైభవం వల్ల నువ్వు
నీ తెలివిని పాడుచేసుకున్నావు.[e]
నేను నిన్ను భూమ్మీదికి పడేస్తాను.[f]
రాజులు నిన్ను ఆశ్చర్యంగా చూసేలా
నిన్ను వాళ్ల ముందు ఉంచుతాను.
18 నీ గొప్ప దోషం వల్ల, అక్రమ వ్యాపారం
వల్ల నువ్వు నీ పవిత్రమైన స్థలాల్ని
అపవిత్రపర్చుకున్నావు.
నేను నీ మధ్య అగ్ని రగులుకునేలా
చేస్తాను, అది నిన్ను దహించేస్తుంది.[g]
నేను భూమ్మీద అందరి కళ్లముందు నిన్ను
బూడిద చేస్తాను.
19 జనాల్లో నువ్వు తెలిసినవాళ్లందరూ నిన్ను
ఆశ్చర్యంతో చూస్తారు.[h]
నీ అంతం అకస్మాత్తుగా వస్తుంది, అది
భయంకరంగా ఉంటుంది,
నువ్వు ఎప్పటికీ లేకుండా పోతావు.” ’ ”[i]

20 తర్వాత యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గ
రికి వచ్చి ఇలా అంది: 21 “మానవ కుమా
రుడా, నువ్వు సీదోను వైపుకు నీ ముఖం తిప్పి[j]
దానికి వ్యతిరేకంగా ప్రవచించు. 22 నువ్వు
ఇలా అనాలి, ‘సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా అంటున్నాడు:

“సీదోనూ, నేను నీకు వ్యతిరేకంగా
ఉన్నాను, నేను నీ మధ్య మహిమపర్చ
బడతాను;
నేను దానికి శిక్ష విధించినప్పుడు,
నేను దానిలో పవిత్రపర్చబడినప్పుడు
నేను యెహోవానని ప్రజలు
తెలుసుకుంటారు.
23 నేను దానిలోకి తెగులును పంపిస్తాను,
దాని వీధుల్లో రక్తం ప్రవహిస్తుంది.
అన్నివైపుల నుండి దాని మీదికి
ఖడ్గం వచ్చినప్పుడు, శవాలు దానిలో
పడివుంటాయి;
అప్పుడు నేను యెహోవానని వాళ్లు
తెలుసుకుంటారు.[a]

24 “ ‘ “ఇక ఇశ్రాయేలు ఇంటివాళ్ల చుట్టూ
హానిచేసే ముళ్లపొదలు, బాధించే ముళ్లు[b] అంటే
వాళ్లను ఎగతాళి చేసేవాళ్లు ఉండరు; అప్పుడు
ప్రజలు నేను సర్వోన్నత ప్రభువైన యెహోవానని
తెలుసుకుంటారు.” ’

25 “ ‘సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: “నేను ఇశ్రాయేలు ఇంటివాళ్లను
వాళ్లు చెదిరిపోయిన జనాల మధ్య నుండి
సమకూర్చినప్పుడు,[c] నేను జనాల కళ్లముందు
వాళ్ల మధ్య పవిత్రపర్చబడతాను.[d] వాళ్లు తమ
దేశంలో అంటే నేను నా సేవకుడైన యాకోబుకు
ఇచ్చిన దేశంలో[e] నివసిస్తారు.[f] 26 వాళ్లు
ఇళ్లు కట్టుకుని, ద్రాక్షతోటలు నాటుకుని[g]
ఆ దేశంలో సురక్షితంగా నివసిస్తారు;[h] నేను
వాళ్లను ఎగతాళిచేసే చుట్టుపక్కల ప్రజలందర్నీ
శిక్షించినప్పుడు వాళ్లు సురక్షితంగా ఉంటారు;[i]
అప్పుడు వాళ్లు, నేను తమ దేవుడైన యెహోవా
నని తెలుసుకుంటారు.” ’ ”

**29** పదో సంవత్సరం పదో నెల 12వ
రోజున యెహోవా వాక్యం నా దగ్గరికి
వచ్చి ఇలా అంది: 2 “మానవ కుమారుడా,
నువ్వు ఐగుప్తు రాజైన ఫరో వైపుకు నీ
ముఖం తిప్పి, అతనికీ ఐగుప్తు అంతటికీ వ్యతి
రేకంగా ప్రవచించు.[j] 3 నువ్వు ఇలా చెప్పు:
‘సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు:

“ఐగుప్తు రాజువైన ఫరో, నేను నీకు
వ్యతిరేకంగా ఉన్నాను,[k]
నువ్వు నీ నైలు* కాలువల్లో పడుకొని
ఉన్న భారీ సముద్రప్రాణివి.[l]
నువ్వు, ‘నైలు నది నాది.

29:3 * ఇక్కడ, ఇకముందు “నైలు” అనేది నైలు నదిని, దాని సాగునీటి కాలువల్ని సూచిస్తుంది.

**28వ అధ్యా.**
a 1రా 10:11; 2ది 9:21; యెహె 27:12
b యోవే 3:6
c యెష 23:9; యిర్మీ 25:17, 22; యిర్మీ 47:4; యోవే 3:8
d యెహె 27:3
e యెష 14:14
f యెష 14:15
g ఆమో 1:9, 10
h యెహె 27:35
i యెహె 27:36
j యెష 23:4; యిర్మీ 25:17, 22; యెహె 32:30

**2వ వరుస**
a యెహె 26:6
b సం 33:55; యెహో 23:12, 13
c ద్వితీ 30:3; యెష 11:12; యిర్మీ 30:18; హోషే 1:11
d యెష 5:16
e ఆది 28:13
f యిర్మీ 23:8
g యెష 65:21, 22; యిర్మీ 31:5; ఆమో 9:14
h యెష 32:18; యిర్మీ 23:6; హోషే 2:18
i యిర్మీ 30:16

**29వ అధ్యా.**
j యిర్మీ 25:17, 19; యిర్మీ 43:10, 11; యెహె 31:2
k యిర్మీ 46:25; యెహె 31:18
l యెహె 32:2

నేనే దాన్ని నా కోసం చేసుకున్నాను’ అని
చెప్పుకున్నావు.[a]
4 కానీ నేను నీ దవడలకు కొక్కేలు తగి
లించి, నీ నైలు నదిలోని చేపలు నీ
పొలుసులకు అంటుకునేలా చేస్తాను.
నీ పొలుసులకు అంటుకున్న నైలు నది
చేపలన్నిటితో పాటు నిన్ను నైలు
నదిలో నుండి బయటికి లాగుతాను.
5 నిన్నూ నీ నైలు నది చేపలన్నిటినీ నేను
ఎడారిలో విడిచిపెడతాను.
నువ్వు బయట నేలమీద చచ్చి
పడివుంటావు, ఎవరూ నిన్ను తీసి
పాతిపెట్టరు.[b]
నేను నిన్ను అడవి జంతువులకు, ఆకాశ
పక్షులకు ఆహారంగా ఇస్తాను.[c]
6 అప్పుడు ఐగుప్తు నివాసులందరూ నేను
యెహోవానని తెలుసుకుంటారు,
ఎందుకంటే వాళ్లు ఇశ్రాయేలు ఇంటివాళ్లకు
గడ్డిపోచ* కన్నా ఏమాత్రం అండగా
నిలవలేదు.[d]
7 వాళ్లు* నీ చెయ్యి పట్టుకున్నప్పుడు నువ్వు
నలిగిపోయావు,
నీ వల్ల వాళ్ల భుజం విరిగిపోయింది.
వాళ్లు నీమీద ఆనుకున్నప్పుడు నువ్వు
విరిగిపోయావు,
దాంతో వాళ్ల కాళ్లు తడబడ్డాయి.”[e]

8 “ ‘కాబట్టి సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా అంటున్నాడు: “ఇదిగో నేను నీ మీదికి
ఒక ఖడ్గాన్ని రప్పించి,[f] నీలో మనుషులు గానీ
జంతువులు గానీ లేకుండా చేస్తాను. 9 ఐగుప్తు
దేశం నిర్జనంగా, పాడైన స్థలంగా తయారౌ
తుంది;[g] అప్పుడు నేను యెహోవానని వాళ్లు
తెలుసుకుంటారు; ఎందుకంటే నువ్వు,* ‘నైలు
నది నాది. నేనే దాన్ని చేశాను’ అని చెప్పు
కున్నావు.[h] 10 కాబట్టి నేను నీకూ నీ నైలు
నదికీ వ్యతిరేకంగా ఉన్నాను; నేను మిగ్దోలు[i]
నుండి సెవేనే[j] వరకు, ఇతియోపియా సరిహద్దు
వరకు ఐగుప్తు దేశాన్ని ఎండిపోయిన పాడుబడ్డ
స్థలంగా, పనికిరాని నిర్జన ప్రాంతంగా చేస్తాను.[a]
11 మనుషులు గానీ పశువులు గానీ దానిలో
తిరగరు,[b] 40 సంవత్సరాలు దానిలో ఎవరూ
నివసించరు. 12 నేను 40 ఏళ్లపాటు ఐగుప్తు
దేశాన్ని దేశాలన్నిట్లో అత్యంత నిర్జన దేశంగా
చేస్తాను, దాని నగరాలు అత్యంత నిర్మానుష్య
నగరాలు అవుతాయి;[c] నేను ఐగుప్తీయుల్ని
జనాల మధ్యకు, దేశాల మధ్యకు చెదరగొడ
తాను.”[d]

13 “ ‘సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: “ఆ 40 సంవత్సరాల తర్వాత
నేను ఐగుప్తీయుల్ని వాళ్లు చెదిరిపోయిన
జనాల మధ్య నుండి తిరిగి సమకూరుస్తాను.[e]
14 బందీలుగా వెళ్లిన ఐగుప్తు ప్రజల్ని పత్రోసు[f]
దేశానికి, తమ స్వదేశానికి తిరిగి తీసు
కొస్తాను; అక్కడ వాళ్లు ఏమాత్రం ప్రాముఖ్యత
లేని రాజ్యంగా తయారౌతారు. 15 ఐగుప్తు
మిగతా రాజ్యాల కన్నా తక్కువగా ఉంటుంది,
అది ఇక వేరే జనాల మీద అధికారం చెలాయిం
చదు;[g] నేను వాళ్లను ఎంత తక్కువ స్థాయికి తెస్తా
నంటే వాళ్లు ఇక వేరే జనాల్ని లోబర్చుకోలేరు.[h]
16 అది ఇంకెప్పుడూ ఇశ్రాయేలు ఇంటివాళ్లు
దానిమీద నమ్మకం పెట్టుకునే స్థితిలో ఉండదు,[i]
బదులుగా అది కేవలం వాళ్ల తప్పును, అంటే
సహాయం కోసం ఐగుప్తీయుల వైపు చూడడం
అనే తప్పును వాళ్లకు గుర్తు చేస్తుంది. అప్పుడు
నేను సర్వోన్నత ప్రభువైన యెహోవానని వాళ్లు
తెలుసుకుంటారు.” ’ ”

17 27వ సంవత్సరం మొదటి నెల మొదటి
రోజున యెహోవా వాక్యం నా దగ్గరికి వచ్చి
ఇలా అంది: 18 “మానవ కుమారుడా, బబు
లోను రాజైన నెబుకద్నెజరు*[j] తూరు మీద దాడి
చేసేటప్పుడు తన సైన్యం చేత చాలా కష్టమైన
పని చేయించాడు.[k] ప్రతీ తల బోడి అయింది,
ప్రతీ భుజం ఒరుచుకుపోయింది. కానీ తూరు
విషయంలో పడ్డ కష్టానికి అతనికి గానీ, అతని
సైన్యానికి గానీ జీతం దొరకలేదు.

19 “అందుకే సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా అంటున్నాడు, ‘ఇదిగో, నేను ఐగుప్తు

29:6 *అక్ష., “రెల్లు.” 29:7 *అంటే, ఇశ్రాయేలు ప్రజలు. 29:9 *అక్ష., “అతను.”

29:18 *అక్ష., “నెబుకద్రెజరు.”

**29వ అధ్యా.**
a యెహె 29:9
b యిర్మీ 25:33
c యెహె 32:4
d యెష 36:6 యిర్మీ 37:5-7 యెహె 17:17
e యిర్మీ 17:5
f యిర్మీ 46:14 యెహె 30:4 యెహె 32:12
g యిర్మీ 43:11-13
h యెహె 29:3
i యిర్మీ 44:1
j యెహె 30:6, 7

**2వ వరుస**
a యెహె 30:12
b యెహె 31:12 యెహె 32:13
c యిర్మీ 46:19
d యెహె 30:23
e యిర్మీ 46:25, 26
f ఆది 10:13, 14 యెహె 30:14
g యెహె 30:13
h యెహె 32:2
i యెష 30:2 యెష 36:4, 6 యిర్మీ 2:18 యిర్మీ 37:5-7
j యిర్మీ 25:9 యిర్మీ 27:3, 6
k యెహె 26:7

దేశాన్ని బబులోను రాజైన నెబుకద్నెజరుకు*
ఇస్తున్నాను,[a] అతను దాని సంపదను పట్టుకెళ్లి
పోతాడు, దాని నుండి ఎంతో దోపుడుసొమ్మును,
కొల్లసొమ్మును తీసుకెళ్తాడు; అది అతని సైన్యా
నికి జీతం అవుతుంది.'

20 "'తూరును* నాశనం చేసే విషయంలో
వాళ్లు నా కోసమే పనిచేశారు కాబట్టి అతను
పడ్డ శ్రమకు జీతంగా నేను ఐగుప్తు దేశాన్ని
అతనికి ఇస్తాను'[b] అని సర్వోన్నత ప్రభువైన
యెహోవా ప్రకటిస్తున్నాడు.

21 "ఆ రోజున ఇశ్రాయేలు ఇంటివాళ్ల కోసం
ఒక కొమ్మును మొలిపిస్తాను,*[c] వాళ్ల మధ్య
మాట్లాడే అవకాశం నీకు ఇస్తాను; అప్పుడు నేను
యెహోవానని వాళ్లు తెలుసుకుంటారు."

**30** తర్వాత యెహోవా వాక్యం మళ్లీ
నా దగ్గరికి వచ్చి ఇలా అంది:
2 "మానవ కుమారుడా, ఇలా ప్రవచించు,
'సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా అంటు
న్నాడు:

"'అయ్యో, ఆ రోజు వచ్చేస్తోంది!' అని
ఏడ్వండి.
3 ఎందుకంటే ఆ రోజు దగ్గరపడింది,
అవును, యెహోవా రోజు
దగ్గరపడింది.[d]
అది కారుమబ్బులు కమ్ముకునే రోజు,[e]
జనాలకు తీర్పుతీర్చే రోజు.[f]
4 ఐగుప్తు మీదికి ఒక ఖడ్గం
వస్తుంది, ఐగుప్తులో శవాలు పడి
ఉన్నప్పుడు ఇతియోపియాకు భయం
పట్టుకుంటుంది;
ఐగుప్తు సంపద దోచుకోబడుతుంది, దాని
పునాదులు కూలిపోతాయి.[g]
5 ఇతియోపియా,[h] పూతు,[i] లూదు అలాగే
ఇతర జనాల ప్రజలందరూ,
కూబు, ఒప్పంద దేశ ప్రజలు*
అందరూ ఖడ్గం వల్ల చనిపోతారు."'

6 యెహోవా ఇలా అంటున్నాడు:
'ఐగుప్తు మద్దతుదారులు కూడా
చనిపోతారు,
గర్వానికి కారణమైన దాని బలం
అణచివేయబడుతుంది.'[a]

"'మిగ్దోలు[b] నుండి సెవేనే[c] వరకు వాళ్లు
దేశంలో ఖడ్గం వల్ల చనిపోతారు' అని సర్వో
న్నత ప్రభువైన యెహోవా ప్రకటిస్తున్నాడు.
7 'అది దేశాలన్నిట్లో అత్యంత నిర్జన దేశంగా
చేయబడుతుంది, దాని నగరాలు అత్యంత
నిర్మానుష్య నగరాలు అవుతాయి.[d] 8 నేను
ఐగుప్తులో అగ్ని రాజేసినప్పుడు, దానితో పొత్తు
పెట్టుకున్నవాళ్లంతా నలగ్గొట్టబడినప్పుడు నేను
యెహోవానని వాళ్లు తెలుసుకుంటారు. 9 ఆ
రోజు నేను ఓడల మీద సందేశకుల్ని పంపించి,
తనమీద తాను నమ్మకం పెట్టుకున్న ఇతి
యోపియా భయంతో వణికిపోయేలా చేస్తాను;
ఐగుప్తు మీదికి ఆ రోజు వచ్చినప్పుడు వాళ్లకు
భయం పట్టుకుంటుంది, ఎందుకంటే అది ఖచ్చి
తంగా వస్తుంది.'

10 "సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: 'నేను బబులోను రాజైన నెబు
కద్నెజరు* ద్వారా ఐగుప్తు సైన్యాల్ని అంతం
చేస్తాను.[e] 11 అతనూ, జనాల్లో అత్యంత కిరా
తకమైన అతని దండ్లూ[f] ఆ దేశంలోకి వచ్చి
దాన్ని నాశనం చేస్తారు. వాళ్లు ఐగుప్తు మీదికి
కత్తులు దూసి, దేశాన్ని శవాలతో నింపేస్తారు.[g]
12 నేను నైలు కాలువల్ని[h] ఎండిన నేలగా
చేస్తాను, ఆ దేశాన్ని దుష్టుల చేతికి అప్ప
గిస్తాను.* నేను విదేశీయుల చేత ఆ దేశాన్ని,
దానిలోని సమస్తాన్ని నిర్మానుష్యం చేస్తాను.[i]
యెహోవానైన నేనే ఈ మాట చెప్పాను.'

13 "సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: 'నేను అసహ్యమైన విగ్రహాల్ని*
కూడా నాశనం చేసి, నోఫులో# ఉన్న వ్యర్థమైన
దేవుళ్లను అంతం చేస్తాను.[j] ఇక ఐగుప్తు దేశంలో
ఒక్క అధిపతి△ కూడా ఉండదు, నేను ఐగుప్తు

**29వ అధ్యా.**
a యిర్మీ 43:10, 12
b యెహె 30:9, 10
c 1స 2:10 లూకా 1:69

**30వ అధ్యా.**
d ఓబ 15
e యెహె 32:7
f కీర్త 110:6
g యెహె 32:11, 12
h జెఫ 2:12
i నహూ 3:8, 9

**2వ వరుస**
a యెహె 30:18
b యిర్మీ 44:1
c యెహె 29:10
d యిర్మీ 46:19 యెహె 29:12 యెహె 32:18
e యెహె 29:19 యెహె 32:11
f హబ 1:6
g యెహె 29:5
h యెహె 29:3
i యెహె 31:12
j యిర్మీ 43:12 యిర్మీ 46:14

**29:19** *అక్ష., "నెబుకద్రెజరుకు." **29:20** *అక్ష., "దాన్ని." **29:21** *లేదా "ఇశ్రాయేలు ఇంటి వాళ్లకు బలాన్ని చేకూరుస్తాను." **30:5** *బహుశా, ఐగుప్తుతో పొత్తు పెట్టుకున్న ఇశ్రాయేలీయుల్ని సూచిస్తుండవచ్చు.

**30:10** *అక్ష., "నెబుకద్రెజరు." **30:12** *అక్ష., "అమ్మేస్తాను." **30:13** *ఇక్కడ ఉపయోగించిన హీబ్రూ పదం పేడకు సంబంధించినది. తిరస్కార భావాన్ని వ్యక్తం చేసేందుకు దాన్ని వాడతారు. #లేదా "మెంఫిస్‌లో." △లేదా "ప్రధానుడు."

దేశంలో భయం పుట్టిస్తాను.[a] 14 పత్రోసును[b]
నిర్మానుష్యం చేస్తాను, సోయనులో నిప్పు అంటి
స్తాను, నో* మీద శిక్ష విధిస్తాను.[c] 15 ఐగు
ప్తుకు బలమైన దుర్గంలా ఉన్న సీను మీద నా
ఉగ్రత కుమ్మరిస్తాను, నో జనాభాను నాశనం
చేస్తాను. 16 ఐగుప్తులో అగ్ని రాజేస్తాను;
సీనుకు భయం పట్టుకుంటుంది, నోలో శత్రు
వులు చొరబడతారు, నోఫు* పట్టపగలే దాడికి
గురౌతుంది! 17 ఓను,* పిబేసెతు యువ
కులు ఖడ్గం వల్ల చనిపోతారు, ఆ నగరాలు
చెరపట్టబడతాయి. 18 నేను తహపనేసులో
ఐగుప్తు కాడిని విరగ్గొట్టినప్పుడు పగలే చీకటి
అవుతుంది.[d] గర్వానికి కారణమైన దాని బలం
అంతమౌతుంది,[e] మేఘాలు దాన్ని కమ్ముకుం
టాయి, దాని పట్టణాలు చెరపట్టబడతాయి.[f]
19 నేను ఐగుప్తుకు శిక్ష విధిస్తాను, అప్పుడు
నేను యెహోవానని వాళ్లు తెలుసుకుంటారు.’ ”

20 11వ సంవత్సరం మొదటి నెల ఏడో
రోజున యెహోవా వాక్యం నా దగ్గరికి వచ్చి
ఇలా అంది: 21 “మానవ కుమారుడా, నేను
ఐగుప్తు రాజైన ఫరో చేతిని విరగ్గొట్టాను; అది
బాగయ్యేలా దానికి కట్టుకట్టరు, అది మళ్లీ ఖడ్గం
పట్టుకునేంత బలంగా తయారయ్యేలా దానికి
పట్టీలు చుట్టరు.”

22 “సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: ‘ఇదిగో నేను ఐగుప్తు రాజైన
ఫరోకు వ్యతిరేకంగా ఉన్నాను,[g] నేను అతని
రెండు చేతుల్నీ అంటే బలమైనదాన్ని, విరిగిన
దాన్ని విరగ్గొట్టి,[h] అతని చేతిలో నుండి ఖడ్గం పడి
పోయేలా చేస్తాను.[i] 23 తర్వాత నేను ఐగుప్తీ
యుల్ని జనాల మధ్యకు, దేశాల మధ్యకు
చెదరగొడతాను.[j] 24 నేను బబులోను రాజు
చేతుల్ని బలపర్చి,[k] నా ఖడ్గాన్ని అతని చేతిలో
ఉంచుతాను;[l] అయితే ఫరో చేతుల్ని నేను విరగ్గొ
డతాను, ఫరో అతని ముందు* చనిపోతున్న
వాడిలా గట్టిగా మూల్గుతాడు. 25 నేను బబు
లోను రాజు చేతుల్ని బలపరుస్తాను, అయితే
ఫరో చేతులు చచ్చుబడిపోతాయి; నేను బబు
లోను రాజు చేతిలో నా ఖడ్గాన్ని పెట్టిన
ప్పుడు, అతను ఐగుప్తు దేశం మీదికి దాన్ని
దూసినప్పుడు[a] నేను యెహోవానని వాళ్లు తెలు
సుకుంటారు. 26 నేను ఐగుప్తీయుల్ని జనాల
మధ్యకు, దేశాల మధ్యకు చెదరగొడతాను;[b]
అప్పుడు నేను యెహోవానని వాళ్లు తెలుసుకుం
టారు.’ ”

**31** 11వ సంవత్సరం మూడో నెల మొదటి
రోజున యెహోవా వాక్యం మళ్లీ నా
దగ్గరికి వచ్చి ఇలా అంది: 2 “మానవ కుమా
రుడా, ఐగుప్తు రాజైన ఫరోతో, అతని సైన్యాలతో
ఇలా చెప్పు,[c]

‘గొప్పతనం విషయంలో నువ్వు ఎవరిలా
ఉన్నావు?
3 నువ్వు ఒక అష్షూరీయుడిలా, లెబానోను
లోని దేవదారు చెట్టులా ఉన్నావు,
దానికి అందమైన కొమ్మలు ఉండేవి, అది
గుబురుగా ఉండి నీడనిచ్చేది, చాలా
ఎత్తుగా ఉండేది;
దాని కొన మేఘాల్లో ఉండేది.
4 నీళ్ల వల్ల అది పెద్దగా పెరిగింది,
లోతైన నీటి ఊటల వల్ల ఎత్తుగా
ఎదిగింది.
అది నాటబడిన చోట చుట్టూ వాగులు
ఉండేవి;
వాటి కాలువలు మైదానంలోని చెట్లన్నిటికీ
ప్రవహించేవి.
5 అందుకే అది మైదానంలోని చెట్లన్నిటి
కన్నా ఎత్తుగా పెరిగింది.
ఆ వాగుల్లో పుష్కలంగా నీళ్లు
ఉండడంవల్ల
దాని శాఖలు విస్తరించాయి, కొమ్మలు
పొడుగ్గా పెరిగాయి.
6 దాని శాఖల్లో ఆకాశపక్షులన్నీ గూళ్లు
కట్టుకున్నాయి,
దాని కొమ్మల కింద అడవి జంతువులన్నీ
పిల్లల్ని కన్నాయి,
ఎక్కువ జనాభా ఉన్న జనాలన్నీ దాని
నీడలో నివసించాయి.
7 దాని వేళ్లు విస్తార జలాల్లోకి
వ్యాపించడం వల్ల

30వ అధ్యా.
a యిర్మీ 46:5
b ఆది 10:13, 14 యిర్మీ 44:1
c యిర్మీ 46:25
d యెహె 30:8
e యిర్మీ 46:20 యెహె 31:18
f యిర్మీ 46:19
g యిర్మీ 46:25 యెహె 29:3
h 2రా 24:7 యిర్మీ 46:2
i యిర్మీ 46:21
j యెహె 29:12
k యిర్మీ 27:6
l యెహె 32:11, 12

2వ వరుస
a యెహె 29:19, 20
b యెహె 29:12

31వ అధ్యా.
c యిర్మీ 46:2 యెహె 29:2

30:14 *అంటే, థీబ్స్. 30:16 *లేదా “మెంఫిస్.” 30:17 *అంటే, హీలియోపొలిస్. 30:24 *అంటే, బబులోను రాజు ముందు.

అది ఎంతో అందంగా తయారైంది, దాని
కొమ్మలు పొడుగ్గా పెరిగాయి.
8 దేవుని తోటలోని[a] ఏ దేవదారు చెట్టూ
దానిలా లేదు.
దానిలాంటి శాఖలు ఏ
సరళవృక్షానికీ లేవు,
దానిలాంటి కొమ్మలు ఏ సాల
చెట్టుకూ లేవు.
దేవుని తోటలోని ఏ చెట్టూ దాని అందంతో
పోటీ పడలేదు.
9 నేను దానికి దట్టమైన ఆకులు, కొమ్మలు
ఇచ్చి దాన్ని అందంగా చేశాను,
ఏదెను తోటలో అంటే సత్యదేవుని తోటలో
ఉన్న చెట్లన్నీ దాన్ని చూసి ఈర్ష్య
పడ్డాయి.'

10 "అందుకే సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా అంటున్నాడు: 'అది* చాలా ఎత్తుగా
పెరిగి, తన కొనను మేఘాల్లోకి హెచ్చించు
కుంది, దాని ఎత్తు వల్ల దాని హృదయా
నికి పొగరెక్కింది కాబట్టి, 11 నేను దాన్ని
జనాల బలమైన పరిపాలకుడికి అప్పగిస్తాను.[b]
అతను ఖచ్చితంగా దాన్ని శిక్షిస్తాడు; నేను
దాని దుష్టత్వాన్ని బట్టి దాన్ని తిరస్కరిస్తాను.
12 జనాల్లో అత్యంత కిరాతకులైన విదేశీయులు
దాన్ని నరికేసి పర్వతాల మీద విడిచిపెడతారు,
దాని ఆకులు లోయలన్నిట్లో రాలిపడతాయి,
దాని కొమ్మలు దేశంలోని వాగులన్నిట్లో విరిగి
పడతాయి.[c] భూమ్మీది జనాలన్నీ దాని నీడ
నుండి బయటికొచ్చి, దాన్ని విడిచిపెడతాయి.
13 పడిపోయిన దాని మొద్దు మీద ఆకాశ
పక్షులు, దాని కొమ్మల మీద అడవి జంతువులు
నివసిస్తాయి.[d] 14 ఇలా ఎందుకు జరుగుతుం
దంటే, ఇకమీదట నీళ్ల దగ్గరున్న ఏ చెట్టూ అంత
ఎత్తు ఎదగకూడదు, దాని కొనను మేఘాల్లోకి
హెచ్చించకూడదు, పుష్కలంగా నీళ్లు అందే ఏ
చెట్టూ మేఘాల్ని తాకేంత ఎత్తు ఎదగకూడదు.
అవన్నీ గోతిలోకి* దిగిపోతున్న మనుషులతో
పాటు మరణానికి, కింద ఉన్న దేశానికి అప్పగిం
చబడతాయి.'

31:10 *అక్ష., "నువ్వు." 31:14, 16 *లేదా "సమాధిలోకి."

31వ అధ్యా.
a ఆది 2:8
యెహె 28:12, 13
b యెహె 30:10, 11
హబ 1:6
c యెహె 32:5, 6
d యెహె 29:5
యెహె 32:4

2వ వరుస
a యెహె 31:9
b యెహె 32:18, 20
c యెహె 30:6
యెహె 32:31
d యెహె 31:9
యెహె 32:19

15 "సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: 'అది సమాధిలోకి# దిగిపోయే
రోజున, నేను ప్రజలు దుఃఖించేలా చేస్తాను.
నేను లోతైన జలాల్ని ఆపి, వాగులకు అడ్డు
కట్ట వేసి, విస్తార జలాల్ని అడ్డుకుంటాను. నేను
ఆ చెట్టు కారణంగా లెబానోనును చీకటిమయం
చేస్తాను, దాంతో మైదానంలోని చెట్లన్నీ వాడి
పోతాయి. 16 గోతిలోకి* దిగిపోయే వాళ్లంద
రితో పాటు నేను దాన్ని సమాధిలోకి# పంపే
టప్పుడు, అది పతనమైన శబ్దానికి జనాలు
వణికిపోయేలా చేస్తాను; ఏదెనులోని చెట్లన్నీ,[a]
లెబానోనులోని శ్రేష్ఠమైన మంచిమంచి చెట్లన్నీ,
నీళ్లు పుష్కలంగా అందే చెట్లన్నీ, కింద ఉన్న
దేశంలో ఊరట పొందుతాయి. 17 అవి అత
నితో* పాటు, జనాల మధ్య అతని నీడలో
నివసించిన అతని మద్దతుదారులతో△ పాటు
సమాధిలోకి# అంటే ఖడ్గం వల్ల చనిపోయిన
వాళ్ల[b] దగ్గరికి వెళ్లాయి.'[c]

18 "'ఘనత విషయంలో, గొప్పతనం విష
యంలో ఏదెనులోని ఏ చెట్టు నీలా ఉంది?[d]
అయితే ఏదెనులోని చెట్లతోపాటు నువ్వు
ఖచ్చితంగా కింద ఉన్న దేశానికి తీసుకురా
బడతావు. నువ్వు ఖడ్గంతో చంపబడినవాళ్లతో
పాటు సున్నతిలేనివాళ్ల మధ్య పడుకుంటావు.
ఫరోకు, అతని సైన్యాలన్నిటికీ ఇలా జరుగు
తుంది' అని సర్వోన్నత ప్రభువైన యెహోవా
ప్రకటిస్తున్నాడు."

32 12వ సంవత్సరం 12వ నెల మొదటి
రోజున యెహోవా వాక్యం మళ్లీ నా
దగ్గరికి వచ్చి ఇలా అంది: 2 "మానవ కుమా
రుడా, ఐగుప్తు రాజైన ఫరో గురించి ఒక శోక
గీతం పాడి, అతనితో ఇలా చెప్పు,

'నువ్వు జనాల్లో బలమైన కొదమ
సింహంలా ఉండేవాడివి,
కానీ నీ నోరు మూతపడింది.
నువ్వు నీ నదుల్లో దొర్లుతూ, నీ కాళ్లతో
జలాల్ని బురద చేస్తూ,

31:15-17 #లేదా "షియోల్‌లోకి," అంటే మానవ జాతి సాధారణ సమాధిలోకి. పదకోశం చూడండి. 31:17 *అంటే, లెబానోనులోని దేవదారు చెట్టు. △అక్ష., "బాహువుతో."

నదుల్ని* మురికిచేస్తున్న భారీ సముద్ర ప్రాణిలా ఉండేవాడివి.’[a]
3 సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా అంటున్నాడు:
‘అనేక జనాల సమూహం ద్వారా నేను నా వలను నీమీద వేస్తాను,
వాళ్లు దానితో నిన్ను బయటికి లాగుతారు.
4 నేను నిన్ను నేలమీద వదిలేస్తాను;
బయటి మైదానంలో నిన్ను పారేస్తాను.
ఆకాశపక్షులన్నీ నీమీద వాలేలా చేస్తాను,
అడవి జంతువులన్నీ నీ మాంసంతో తృప్తిపడేలా చేస్తాను.[b]
5 నీ మాంసాన్ని పర్వతాల మీద విసిరేస్తాను,
నీ అవశేషాలతో లోయల్ని నింపేస్తాను.[c]
6 నీ రక్తంతో దేశం పర్వతాల వరకు తడిసి పోయేలా చేస్తాను,
వాగులు నీ రక్తంతో నిండిపోతాయి.’
7 ‘నేను నిన్ను ఆర్పేసినప్పుడు ఆకాశాన్ని కప్పేస్తాను, నక్షత్రాల్ని చీకటిమయం చేస్తాను.
సూర్యుణ్ణి మేఘాలతో కప్పేస్తాను,
చంద్రుడు తన వెలుగు ఇవ్వడు.[d]
8 నీ కారణంగా నేను ఆకాశంలో ప్రకాశించే జ్యోతులన్నిటినీ చీకటిమయం చేస్తాను,
నీ దేశాన్ని చీకటితో కప్పేస్తాను’
అని సర్వోన్నత ప్రభువైన యెహోవా చెప్తున్నాడు.
9 ‘నేను నీ ప్రజల్ని వేరే దేశాల్లోకి, నీకు తెలియని దేశాల్లోకి బందీలుగా తీసుకెళ్లినప్పుడు[e]
అనేక జనాల హృదయాల్లో భయం పుట్టేలా చేస్తాను.
10 నేను వాళ్ల రాజుల ఎదుట నా ఖడ్గాన్ని ఆడించినప్పుడు
అనేక జనాలు నిర్ఘాంతపోతాయి,
ఆ రాజులు భయంతో వణికిపోతారు.
నువ్వు పతనమైన రోజున
వాళ్లలో ప్రతీ ఒక్కరు ప్రాణ భయంతో గజగజలాడతారు.’

32:2 *అక్ష., “వాళ్ల నదుల్ని.”

**32వ అధ్యా.**
a యెష 51:9, 10; యెహె 29:3
b యెహె 29:5
c యెహె 31:12
d యెష 13:1, 10
e యెహె 29:12; యెహె 30:26

**2వ వరుస**
a యిర్మీ 43:10, 11; యిర్మీ 46:25, 26; యెహె 30:24
b యెహె 30:10, 11; హబ 1:6
c యెహె 29:19
d యెహె 30:12
e యెహె 29:8, 11
f కీర్త 107:33, 34; యెహె 29:12
g యెహె 30:26

11 ఎందుకంటే సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా అంటున్నాడు:
‘బబులోను రాజు ఖడ్గం నీ మీదికి వస్తుంది.[a]
12 నేను బలమైన యోధుల ఖడ్గాల వల్ల నీ సైన్యాలు కూలిపోయేలా చేస్తాను,
వాళ్లందరూ జనాల్లో అత్యంత కిరాతకులు.[b]
వాళ్లు ఐగుప్తు గర్వకారణాన్ని అణచి వేస్తారు, దాని సైన్యాలన్నీ తుడిచిపెట్టు కుపోతాయి.[c]
13 నేను దాని విస్తార జలాల పక్కన ఉన్న దాని పశువులన్నిటినీ నాశనం చేస్తాను,[d]
మనిషి కాలు గానీ, పశువు గిట్ట గానీ వాటిని మళ్లీ మురికి చేయదు.’[e]
14 ‘అప్పుడు నేను ఆ దేశ జలాల్ని తేటగా చేస్తాను,
వాళ్ల నదులు నూనెలా ప్రవహించేలా చేస్తాను’ అని సర్వోన్నత ప్రభువైన యెహోవా అంటున్నాడు.
15 ‘నేను ఐగుప్తును పనికిరాని నిర్జన స్థలంగా, సమస్తాన్ని కోల్పోయిన దేశంగా చేసినప్పుడు,[f]
దాని నివాసులందర్నీ నాశనం చేసినప్పుడు,
నేను యెహోవానని వాళ్లు తెలుసుకుంటారు.[g]
16 ఇది శోకగీతం; ప్రజలు తప్పకుండా దీన్ని పాడతారు;
జనాల కూతుళ్లు దీన్ని పాడతారు.
ఐగుప్తు గురించి, దాని సైన్యాలన్నిటి గురించి వాళ్లు దీన్ని పాడతారు’ అని సర్వోన్నత ప్రభువైన యెహోవా అంటున్నాడు.”

17 12వ సంవత్సరం, నెల 15వ రోజున
యెహోవా వాక్యం నా దగ్గరికి వచ్చి ఇలా
అంది: 18 “మానవ కుమారుడా, ఐగుప్తు
సైన్యాల గురించి దుఃఖించు; గోతిలోకి* దిగిపో
తున్న వాళ్లతోపాటు దాన్నీ, దానితోపాటు బల

32:18 *లేదా “సమాధిలోకి.”

మైన జనాల కూతుళ్లనూ కిందవున్న దేశానికి
పంపించు.

19 “ ‘అందంలో నువ్వు ఎవరికి సాటి? కిందికి
దిగిపోయి, సున్నతిలేని వాళ్లతోపాటు పడి
ముండు!’

20 “ ‘వాళ్లు ఖడ్గంతో చంపబడినవాళ్ల మధ్య
పడివుంటారు.[a] అది ఖడ్గానికి అప్పగించబడింది;
దాని సైన్యాలన్నిటితో పాటు దాన్ని ఈడ్చుకెళ్లండి.

21 “ ‘సమాధి* లోతుల్లో నుండి అత్యంత బల
మైన యోధులు అతనితో, అతని సహాయకు
లతో మాట్లాడతారు. వాళ్లు ఖచ్చితంగా కిందికి
దిగిపోయి, ఖడ్గంతో చంపబడిన సున్నతిలేని
వాళ్లలా పడివుంటారు. 22 అష్షూరు, దాని
సమూహమంతా అక్కడే ఉంది. వాళ్ల సమాధులు
అతని చుట్టూ ఉన్నాయి, వాళ్లంతా ఖడ్గం వల్ల చని
పోయారు.[b] 23 దాని సమాధులు గొయ్యి*
లోతుల్లో ఉన్నాయి, దాని సమూహం దాని
సమాధి చుట్టూ ఉంది; వాళ్లంతా ఖడ్గం వల్ల చని
పోయారు. ఎందుకంటే వాళ్లు సజీవుల దేశంలో
భయం పుట్టించారు.

24 “ ‘అక్కడే ఏలాము[c] ఉంది, దాని సైన్యా
లన్నీ దాని సమాధి చుట్టూ ఉన్నాయి;
వాళ్లంతా ఖడ్గం వల్ల చనిపోయారు. వాళ్లు సజీ
వుల దేశంలో భయం పుట్టించారు, వాళ్లు సున్నతి
లేకుండా కిందవున్న దేశానికి దిగిపోయారు.
గోతిలోకి* దిగిపోతున్న వాళ్లతో పాటు ఇప్పుడు
వాళ్లు తమ అవమానాన్ని భరిస్తారు. 25 చంప
బడినవాళ్ల మధ్య దానికోసం ఒక పరుపు
సిద్ధం చేయబడింది, దాని సైన్యాలన్నీ దాని సమా
ధుల చుట్టూ ఉన్నాయి. వాళ్లంతా సున్నతిలేని
వాళ్లు, సజీవుల దేశంలో భయం పుట్టించినం
దుకు ఖడ్గంతో చంపబడినవాళ్లు; గోతిలోకి* దిగి
పోతున్నవాళ్లతో పాటు వాళ్లు తమ అవమా
నాన్ని భరిస్తారు. అతను చంపబడినవాళ్ల మధ్య
ఉంచబడ్డాడు.

26 “ ‘అక్కడే మెషెకు, తుబాలు,[d] వాళ్ల*
సైన్యాలన్నీ ఉన్నాయి. అతని చుట్టూ వాళ్ల*
సమాధులు ఉన్నాయి. వాళ్లంతా సున్నతిలేని
వాళ్లు, సజీవుల దేశంలో భయం పుట్టించినం
దుకు ఖడ్గంతో పొడవబడినవాళ్లు. 27 చని
పోయి, తమ యుద్ధాయుధాలతో పాటు సమాధి
లోకి* దిగిపోయిన సున్నతిలేని బలమైన
యోధులతోపాటు వాళ్లు పడివుంటారు. వాళ్ల
తలల కింద వాళ్ల కత్తులు,# వాళ్ల ఎముకల
మీద వాళ్ల పాపాలు ఉంచబడతాయి; ఎందు
కంటే ఈ బలమైన యోధులు సజీవుల దేశంలో
భయం పుట్టించారు. 28 కానీ నువ్వు, సున్నతి
లేని వాళ్ల మధ్య నాశనమౌతావు, ఖడ్గంతో చంప
బడినవాళ్లతో పాటు పడివుంటావు.

29 “ ‘అక్కడే ఎదోము,[a] దాని రాజులు, దాని
ప్రధానులందరూ ఉన్నారు. వాళ్లంతా బలవం
తులే అయినా, ఖడ్గంతో చంపబడినవాళ్ల మధ్య
ఉంచబడ్డారు; వాళ్లు కూడా గోతిలోకి* దిగిపో
తున్న వాళ్లతోపాటు, సున్నతిలేని వాళ్లతోపాటు
పడివుంటారు.[b]

30 “ ‘అక్కడే ఉత్తర దిక్కు అధిపతులం
దరూ,# సీదోనీయులందరూ[c] ఉన్నారు. వాళ్లు
తమ బలంతో భయం పుట్టించినా, చంపబడిన
వాళ్లతో పాటు అవమానంతో కిందికి దిగిపో
యారు. వాళ్లు ఖడ్గంతో చంపబడినవాళ్లతో పాటు
సున్నతి లేకుండా పడివుంటారు, గోతిలోకి*
దిగిపోతున్న వాళ్లతోపాటు తమ అవమానాన్ని
భరిస్తారు.

31 “ ‘ఫరో వీళ్లందర్నీ చూసి, తన సైన్యాలకు
జరిగిన దానంతటి విషయంలో ఊరట పొందు
తాడు;[d] ఫరో, అతని సైన్యమంతా ఖడ్గం వల్ల చని
పోతారు’ అని సర్వోన్నత ప్రభువైన యెహోవా
చెప్తున్నాడు.

32 “ ‘ఫరో సజీవుల దేశంలో భయం పుట్టిం
చాడు కాబట్టి, అతనూ అతని సైన్యాలన్నీ సున్నతి
లేని వాళ్లతోపాటు, ఖడ్గంతో చంపబడినవాళ్లతో
పాటు పడుకుంటారు’ అని సర్వోన్నత ప్రభువైన
యెహోవా చెప్తున్నాడు.”

**32వ అధ్యా.**
a యెహె 29:8
b యెష 37:36; జెక 10:11
c ఆది 10:22; యిర్మీ 49:34, 35
d ఆది 10:2; యెహె 38:2

**2వ వరుస**
a ఆది 25:30; యెష 34:5; యెహె 25:12, 13; ఆమో 1:11; ఓబ 1; మలా 1:4
b యిర్మీ 9:25, 26
c ఆది 10:15; యెహె 28:21
d యెహె 31:16

32:21 *లేదా “షియోల్,” అంటే మానవజాతి సాధారణ సమాధి. పదకోశం చూడండి. 32:23 *లేదా “సమాధి.” 32:24, 25, 29, 30 *లేదా “సమాధిలోకి.” 32:26 *అక్ష., “దాని.”

32:27 *లేదా “షియోల్‌లోకి,” అంటే మానవజాతి సాధారణ సమాధిలోకి. పదకోశం చూడండి. #బహుశా తమ కత్తితోపాటు సైనిక లాంఛనాలతో సమాధి చేయబడిన యోధుల్ని సూచిస్తుండవచ్చు. 32:30 #లేదా “నాయకులందరూ.”

**33** తర్వాత యెహోవా వాక్యం నా దగ్గ
రికి వచ్చి ఇలా అంది: **2** “మానవ
కుమారుడా, నీ ప్రజలతో మాట్లాడి[a] వాళ్లతో
ఇలా అను,
“ ‘నేను ఒక దేశం మీదికి ఖడ్గం రప్పిస్తే,[b]
ఆ దేశ ప్రజలందరూ ఒక మనిషిని ఎంచు
కొని, అతన్ని తమ కావలివాడిగా నియమిం
చుకుంటే, **3** అతను ఆ దేశం మీదికి ఖడ్గం
రావడం చూసి, బూర* ఊది ప్రజల్ని హెచ్చ
రించినప్పుడు,[c] **4** ఎవరైనా బూర శబ్దం విని
కూడా హెచ్చరికను పట్టించుకోకపోతే,[d] ఖడ్గం
వచ్చి అతన్ని చంపేస్తే, అతని చావుకు* అతనే
బాధ్యుడు.[e] **5** అతను బూర శబ్దం విన్నాడు
కానీ హెచ్చరికను పట్టించుకోలేదు. అతని
చావుకు* అతనే బాధ్యుడు. అతను హెచ్చరి
కను పట్టించుకునివుంటే ప్రాణాన్ని కాపాడుకు
నేవాడు.

**6** “ ‘అయితే ఆ కావలివాడు ఖడ్గం రావడం
చూసి కూడా బూరను ఊదకుండా,[f] ప్రజల్ని
హెచ్చరించకుండా ఉంటే, ఖడ్గం వచ్చి వాళ్లలో
ఒకరి ప్రాణాలు తీసినప్పుడు, ఆ వ్యక్తి తన దోషం
వల్ల చనిపోతాడు, అయితే అతని రక్తానికి ఆ
కావలివాణ్ణి బాధ్యునిగా ఎంచుతాను.’*[g]

**7** “మానవ కుమారుడా, నేను నిన్ను ఇశ్రా
యేలు ఇంటివాళ్లకు కావలివాడిగా నియమిం
చాను; కాబట్టి నువ్వు నా నోటి నుండి ఏదైనా
మాట విన్నప్పుడు, నా హెచ్చరికను వాళ్లకు
చెప్పాలి.[h] **8** నేను దుష్టుడితో, ‘దుష్టుడా,
నువ్వు ఖచ్చితంగా చనిపోతావు!’[i] అని అన్న
ప్పుడు, ఆ దుష్టుడు తన ప్రవర్తన మార్చుకు
నేలా నువ్వు నోరు తెరిచి అతన్ని హెచ్చరించ
కపోతే, అతను తన దోషాన్ని బట్టి దుష్టుడిగానే
చనిపోతాడు,[j] కానీ అతని రక్తానికి నేను నిన్ను
బాధ్యునిగా ఎంచుతాను. **9** అయితే, తన
ప్రవర్తనను మార్చుకోమని నువ్వు దుష్టుణ్ణి హెచ్చ
రించినా అతను మారడానికి ఇష్టపడకపోతే,
అతను తన దోషాన్ని బట్టి చనిపోతాడు;[k] నువ్వు
మాత్రం తప్పకుండా నీ ప్రాణాన్ని కాపాడుకుం
టావు.[l]

**10** “మానవ కుమారుడా, నువ్వు ఇశ్రా
యేలు ఇంటివాళ్లతో ఇలా చెప్పు, ‘ “మేము చేసిన
తిరుగుబాట్లు, మా పాపాలు మామీద భారంగా
ఉన్నాయి, వాటివల్ల మేము నశించిపోతున్నాం;[a]
అలాంటప్పుడు మేము ఎలా జీవిస్తూ ఉంటాం?”[b]
అని మీరు అంటున్నారు.’ **11** వాళ్లతో ఇలా
చెప్పు, ‘ “నా జీవం తోడు, దుష్టుడు చనిపోవడం
వల్ల నాకు సంతోషం కలగదు,[c] కానీ అతను తన
ప్రవర్తన మార్చుకుని[d] జీవిస్తూ ఉంటేనే నాకు
సంతోషం”[e] అని సర్వోన్నత ప్రభువైన యెహోవా
అంటున్నాడు. “మీ చెడు మార్గాల్ని విడిచిపెట్టి
వెనక్కి తిరగండి;[f] ఇశ్రాయేలు ఇంటివాళ్లారా,
మీరు ఎందుకు చనిపోవాలి?” ’[g]

**12** “మానవ కుమారుడా, నీ ప్రజలతో ఇలా
అను, ‘నీతిమంతుడు తిరుగుబాటు చేసినప్పుడు,
అతని నీతి అతన్ని రక్షించదు;[h] అలాగే దుష్టుడు
తన దుష్టత్వాన్ని విడిచిపెట్టినప్పుడు, అతని
దుష్టత్వం అతన్ని తడబడేలా చేయదు;[i] అలాగే
నీతిమంతుడు పాపం చేసిన రోజున అతను
తన నీతిని బట్టి జీవిస్తూ ఉండలేడు.[j] **13** నేను
నీతిమంతునితో, “నువ్వు తప్పకుండా బ్రతికేవుం
టావు” అని చెప్పినప్పుడు, అతను తన నీతిని
నమ్ముకుని తప్పు* చేస్తే,[k] అతను చేసిన నీతి
కార్యాల్లో ఏదీ గుర్తుచేసుకోబడదు; తాను చేసిన
తప్పును బట్టి అతను చనిపోతాడు.[l]

**14** “ ‘నేను దుష్టునితో, “నువ్వు ఖచ్చితంగా
చనిపోతావు” అని అన్నప్పుడు, అతను తన
పాపాల్ని విడిచిపెట్టి, నీతిన్యాయాలతో నడుచు
కుంటే,[m] **15** తాకట్టు సొమ్మును తిరిగిచ్చేస్తే,
దోచుకున్నదాన్ని తిరిగి చెల్లిస్తే,[n] జీవాన్ని ఇచ్చే
శాసనాల ప్రకారం నడుచుకుంటూ ఏ తప్పూ
చేయకుండా ఉంటే, అతను తప్పకుండా బ్రతికే
వుంటాడు.[o] అతను చనిపోడు. **16** అతను
చేసిన పాపాల్లో ఏదీ గుర్తుచేసుకోబడదు,[p]
అతను నీతిన్యాయాలతో నడుచుకుంటున్నాడు
కాబట్టి తప్పకుండా బ్రతికేవుంటాడు.’[q]

**17** “కానీ నీ ప్రజలు, ‘యెహోవా మార్గం
సరిగ్గా లేదు’ అని అన్నారు, కానీ నిజానికి
సరిగ్గా లేనిది వాళ్ల మార్గమే.

---

**33:3** *అక్ష., “కొమ్ము.” **33:4, 5** *అక్ష., “రక్తానికి.” **33:6** *లేదా “లెక్క అడుగుతాను.”

**33:13** *లేదా “అన్యాయం.”

---

**33వ అధ్యా.**

a యెహె 3:11
b లేవీ 26:25, యెహె 6:3, యెహె 21:9
c యిర్మీ 4:5, హోషే 8:1
d యిర్మీ 6:17, జెక 1:4
e యెహె 3:19, అపొ 18:6
f యెష 56:10
g యెహె 3:18
h యెష 21:8, యిర్మీ 1:17, యెహె 3:17
i యెష 3:11, యెహె 18:4
j సామె 11:21
k సామె 15:10
l యెహె 3:19, అపొ 18:6

**2వ వరుస**

a లేవీ 26:39, యెష 64:6, యెహె 24:23
b యెహె 37:11
c యెహె 18:23, 1తి 2:3, 4
d లూకా 15:10
e కీర్త 130:7, 8
f యెష 55:7, యిర్మీ 3:22, అపొ 3:19
g యెహె 18:31, 2పే 3:9
h యెహె 3:20
i 1రా 8:48, 50, యెహె 18:21
j యెహె 18:26
k 2పే 2:20
l యెహె 18:4
m యెష 55:7, యెహె 18:21, మీకా 6:8
n లేవీ 6:2, 4, యెహె 22:29
o యెహె 18:27
p యెష 1:18
q యెహె 20:11

**18** “నీతిమంతుడు తన నీతిని విడిచిపెట్టి
తప్పు చేస్తే, అతను దాన్ని బట్టి చనిపో
వాలి.[a] **19** అలాగే దుష్టుడు తన దుష్టత్వాన్ని
విడిచిపెట్టి, న్యాయంగా నీతిగా నడుచుకుంటే,
అతను అలా నడుచుకుంటున్నందుకు బ్రతికే
ఉంటాడు.[b]

**20** “కానీ మీరు, ‘యెహోవా మార్గం సరిగ్గా
లేదు’ అని అన్నారు.[c] ఇశ్రాయేలు ఇంటివా
ళ్లారా, నేను మీలో ప్రతీ ఒక్కరికి మీ మీ మార్గాల
ప్రకారం తీర్పు తీరుస్తాను.”

**21** చివరికి, మేము చెరగా వెళ్లిన 12వ
సంవత్సరం పదో నెల ఐదో రోజున, యెరూష
లేము నుండి పారిపోయిన ఒక వ్యక్తి నా దగ్గ
రికి వచ్చి,[d] “నగరం ఆక్రమించబడింది!”[e] అని
చెప్పాడు.

**22** అతను రావడానికి ముందురోజు
సాయంత్రం యెహోవా చెయ్యి నా మీదికి
వచ్చింది; ఉదయం ఆ వ్యక్తి నా దగ్గరికి రావ
డానికి ముందు ఆయన నా నోరు తెరి
చాడు. కాబట్టి నేను మళ్లీ మాట్లాడగలిగాను, ఇక
మౌనంగా లేను.[f]

**23** తర్వాత యెహోవా వాక్యం నా దగ్గరికి
వచ్చి ఇలా అంది: **24** “మానవ కుమారుడా,
ఈ శిథిలాల మధ్య నివసిస్తున్నవాళ్లు[g] ఇశ్రా
యేలు దేశం గురించి ఇలా చెప్పుకుంటున్నారు,
‘అబ్రాహాము ఒక్కడే అయినా అతను దేశాన్ని
స్వాస్థ్యంగా పొందాడు.[h] కానీ మనం చాలామం
దిమి ఉన్నాం; దేశం ఖచ్చితంగా మనకు
స్వాస్థ్యంగా ఇవ్వబడింది.’

**25** “కాబట్టి వాళ్లతో ఇలా చెప్పు, ‘సర్వోన్నత
ప్రభువైన యెహోవా ఇలా అంటున్నాడు: “మీరు
రక్తం ఒలికించని మాంసం తింటున్నారు,[i] మీ
అసహ్యమైన విగ్రహాల* వైపు చూస్తున్నారు,
రక్తం చిందిస్తూ ఉన్నారు.[j] అలాంటప్పుడు ఈ
దేశం మీకు ఎలా ఇవ్వబడుతుంది? **26** మీరు
మీ ఖడ్గాన్ని నమ్ముకుంటున్నారు,[k] అసహ్యమైన
పనులు చేస్తున్నారు, మీలో ప్రతీ వ్యక్తి తన
పొరుగువాడి భార్యను అపవిత్రపర్చాడు.[l] అలాం
టప్పుడు ఈ దేశం మీకు ఎలా ఇవ్వబడు
తుంది?” ’[a]

**27** “నువ్వు వాళ్లకు ఇలా చెప్పాలి, ‘సర్వోన్నత
ప్రభువైన యెహోవా ఇలా అంటున్నాడు: “నా
జీవం తోడు, శిథిలాల మధ్య నివసిస్తున్నవాళ్లు
ఖడ్గం వల్ల చనిపోతారు; బయట పొలంలో ఉన్న
వాళ్లను నేను అడవి జంతువులకు ఆహా
రంగా ఇస్తాను; కోటల్లో, గుహల్లో నివసించేవాళ్లు
రోగాలతో చనిపోతారు.[b] **28** నేను దేశాన్ని
ఎందుకూ పనికిరాని నిర్జన ప్రదేశంగా మారు
స్తాను,[c] గర్వానికి కారణమైన దాని బలం అంత
మౌతుంది, ఇశ్రాయేలు పర్వతాలు ఎవ్వరూ సంచ
రించకుండా నిర్మానుష్యంగా తయారౌతాయి.[d]
**29** వాళ్లు చేసిన అసహ్యమైన పనులన్నిటిని
బట్టి[e] నేను దేశాన్ని ఎందుకూ పనికిరాని నిర్జన
ప్రదేశంగా మార్చినప్పుడు[f] నేను యెహోవానని
వాళ్లు తెలుసుకుంటారు.” ’

**30** “మానవ కుమారుడా, నీ ప్రజలు గోడల
పక్కన, ఇంటి గుమ్మాల దగ్గర నీ గురించి మాట్లా
డుకుంటున్నారు.[g] వాళ్లలో ప్రతీ ఒక్కరు తన
సహోదరుడితో, ‘రా, యెహోవా ఏం చెప్తాడో
విందాం’ అని అంటున్నారు. **31** వాళ్లు ఎప్ప
టిలా నీ దగ్గరికి వచ్చి, నా ప్రజల్లా నీ ముందు
కూర్చుంటారు; నువ్వు చెప్పే మాటలు వింటారు,
కానీ వాటిని పాటించరు.[h] తమ నోటితో
నిన్ను విపరీతంగా పొగుడుతారు, కానీ వాళ్ల
హృదయం అక్రమ లాభం కోసం తహతహలాడు
తుంది. **32** ఇదిగో! నువ్వు వాళ్లకు, నేర్పుగా
తంతివాద్యం వాయిస్తూ, మధురమైన స్వరంతో
ప్రణయగీతం పాడే వ్యక్తిలా ఉన్నావు. వాళ్లు నీ
మాటలు వింటారు, కానీ ఒక్కరు కూడా వాటిని
పాటించరు. **33** అయితే ఆ మాటలు ఖచ్చి
తంగా నెరవేరతాయి, అవి నెరవేరినప్పుడు, తమ
మధ్య ఒక ప్రవక్త ఉన్నాడని వాళ్లు తెలుసు
కుంటారు.”[i]

**34** యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గ
రికి వచ్చి ఇలా అంది: **2** “మానవ
కుమారుడా, ఇశ్రాయేలు కాపరులకు వ్యతిరే
కంగా ప్రవచించు. వాళ్లతో ఇలా చెప్పు,
‘సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా అంటు
న్నాడు: “తమ కడుపు నింపుకుంటున్న ఇశ్రా

33:25 *ఇక్కడ ఉపయోగించిన హీబ్రూ పదం పేడకు సంబంధించినది. తిరస్కార భావాన్ని వ్యక్తం చేసేందుకు దాన్ని వాడతారు.

**33వ అధ్యా.**
a హెబ్రీ 10:38; 2పే 2:20
b యెహె 18:27
c యెహె 18:25, 29
d యెహె 24:25-27
e 2రా 25:4; 2ది 36:17; యిర్మీ 39:2
f యెహె 3:26
g యిర్మీ 39:10; యెహె 36:4
h ఆది 12:7
i ఆది 9:4; లేవీ 17:12
j యెహె 22:6
k జెఫ 3:3
l యిర్మీ 5:8

**2వ వరుస**
a ద్వితీ 4:26; యెహో 23:15
b యిర్మీ 42:22; యెహె 5:12
c 2ది 36:20, 21; యెష 6:11; యిర్మీ 44:2
d యెహె 6:3
e 2రా 17:9; 2ది 36:14
f యిర్మీ 9:11; యిర్మీ 25:11
g యిర్మీ 18:18
h యెష 29:13; యిర్మీ 44:16, 17
i యెహె 2:5

యేలు కాపరులకు శ్రమ![a] కాపరులు మేపా
ల్సింది మందను కాదా?[b] 3 మీరు కొవ్వును
తింటారు, ఉన్నితో చేసిన వస్త్రాలు వేసుకుం
టారు, కొవ్విన జంతువుల్ని వధిస్తారు,[c] కానీ
మందను మాత్రం మేపరు.[d] 4 మీరు బలహీ
నంగా ఉన్నవాటిని బలపర్చలేదు, జబ్బుపడిన
వాటిని బాగుచేయలేదు, గాయపడిన వాటికి
కట్టుకట్టలేదు, దారితప్పిన వాటిని తిరిగి తీసు
కురాలేదు, తప్పిపోయిన వాటిని వెదకలేదు;[e]
బదులుగా కఠినంగా, క్రూరంగా వాటిమీద
పెత్తనం చెలాయించారు.[f] 5 కాబట్టి కాపరి
లేక అవి చెల్లాచెదురైపోయాయి;[g] అవి చెదిరి
పోయి అడవి జంతువులన్నిటికీ ఆహారమ
య్యాయి. 6 నా గొర్రెలు దారితప్పి ప్రతీ
పర్వతం మీద, ఎత్తైన ప్రతీ కొండ మీద తిరిగాయి;
నా గొర్రెలు భూమంతటా చెదిరిపోయాయి, వాటి
కోసం వెదికేవాళ్లు గానీ, వాటిని కనుగొనాలని
ప్రయత్నించేవాళ్లు గానీ ఎవరూ లేరు.

7 "'"కాబట్టి కాపరులారా, యెహోవా
చెప్పేది వినండి: 8 'సర్వోన్నత ప్రభువైన
యెహోవా ఇలా అంటున్నాడు: "కాపరి లేకపో
వడం వల్ల, నా కాపరులు నా గొర్రెల కోసం
వెదకనందువల్ల అవి అడవి జంతువులన్నిటికీ
ఆహారమయ్యాయి; ఆ కాపరులు నా గొర్రెల్ని
మేపకుండా తమ కడుపు నింపుకుంటూ
ఉన్నారు, కాబట్టి నా జీవం తోడు నేను తప్ప
కుండా చర్య తీసుకుంటాను."' 9 కాపరు
లారా, యెహోవా చెప్పేది వినండి. 10 సర్వో
న్నత ప్రభువైన యెహోవా ఇలా అంటున్నాడు:
'నేను ఆ కాపరులకు వ్యతిరేకంగా ఉన్నాను,
నా గొర్రెల గురించి నేను వాళ్లను లెక్క అడుగు
తాను, వాళ్లు ఇక నా గొర్రెల్ని కాయకుండా,
తమ కడుపు నింపుకోకుండా చేస్తాను.[h] నేను వాళ్ల
నోళ్ల నుండి నా గొర్రెల్ని రక్షిస్తాను, అవి ఇక
వాళ్లకు ఆహారం అవ్వవు.'"

11 "'ఎందుకంటే సర్వోన్నత ప్రభువైన
యెహోవా ఇలా అంటున్నాడు: "ఇదిగో, నేనే
స్వయంగా నా గొర్రెల కోసం వెదికి, వాటి బాగో
గులు చూసుకుంటాను.[i] 12 చెదిరిపోయిన
తన గొర్రెల్ని వెదికి, వాటికి మేత పెట్టే కాప
రిలా నేను నా గొర్రెల బాగోగులు చూసుకుం
టాను.[a] కారుమబ్బులు, కటిక చీకటి కమ్ముకునే
రోజున[b] అవి ఎక్కడెక్కడికి చెదిరిపోయాయో
ఆ స్థలాలన్నిటి నుండి నేను వాటిని రక్షిస్తాను.
13 నేను వాటిని జనాల నుండి తీసుకొచ్చి,
దేశాల నుండి వాటిని సమకూరుస్తాను; వాటి
స్వదేశానికి వాటిని తోలుకొచ్చి, ఇశ్రాయేలు
పర్వతాల మీద వాగుల పక్కన, దేశంలో
ప్రజలు నివసించే ప్రాంతాలన్నిటి దగ్గర వాటిని
మేపుతాను.[c] 14 మంచి మేత స్థలంలో నేను
వాటిని మేపుతాను, ఇశ్రాయేలు ఎత్తైన పర్వత
ప్రాంతాలు వాటికి మేత స్థలాలు అవుతాయి.[d]
అవి అక్కడ మంచి పచ్చిక మైదానంలో పడుకుం
టాయి,[e] ఇశ్రాయేలు పర్వతాల మీదున్న శ్రేష్ఠ
మైన మేత స్థలాల్లో మేస్తాయి."

15 "'"నేనే స్వయంగా నా గొర్రెల్ని మేపు
తాను,[f] నేనే వాటిని పడుకోబెడతాను"[g] అని
సర్వోన్నత ప్రభువైన యెహోవా అంటున్నాడు.
16 "నేను తప్పిపోయిన దాన్ని వెదుకుతాను,[h]
దారితప్పిన దాన్ని వెనక్కి తీసుకొస్తాను, గాయ
పడిన దానికి కట్టుకడతాను, బలహీనంగా ఉన్న
దాన్ని బలపరుస్తాను; అయితే కొవ్వినదాన్ని,
బలంగా ఉన్నదాన్ని నేను నాశనం చేస్తాను.
దానికి శిక్ష అనే మేత పెడతాను."

17 "'అయితే నా గొర్రెలారా, మీ గురించి
సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా అంటు
న్నాడు: "నేను గొర్రెకూ గొర్రెకూ మధ్య,
పొట్టేళ్లకూ మేకపోతులకూ మధ్య తీర్పు తీర్చ
బోతున్నాను.[i] 18 మీరు శ్రేష్ఠమైన మేత
స్థలాల్లో మేస్తున్నారు, అది చాలదా? మిగతా
మేత స్థలాల్ని కూడా కాళ్లతో తొక్కేస్తారా?
మీరు స్వచ్ఛమైన నీళ్లు తాగి, తర్వాత మీ
కాళ్లతో వాటిని మురికి చేస్తారా? 19 ఇప్పుడు
నా గొర్రెలు మీరు కాళ్లతో తొక్కేసిన మేత
స్థలాల్లో మేయాలా? మీరు మురికి చేసిన నీళ్లను
తాగాలా?"

20 "'కాబట్టి సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా అంటున్నాడు: "ఇదిగో, నేనే స్వయంగా
కొవ్విన గొర్రెకూ, బక్కచిక్కిన గొర్రెకూ మధ్య
తీర్పు తీరుస్తాను, 21 ఎందుకంటే జబ్బు
పడ్డ వాటన్నిటినీ మీరు మీ డొక్కతో,
భుజంతో నెట్టేస్తూ, మీ కొమ్ములతో పొడుస్తూ
వాటిని దూరంగా చెదరగొట్టారు. 22 నేను నా

**34వ అధ్యా.**

a యిర్మీ 23:1, మీకా 3:1, 11, జెఫ 3:3, జెక 11:17, మత్త 23:13
b యెష 40:11, యోహా 21:15
c 2రా 21:16, యిర్మీ 22:17, మీకా 3:3, జెక 11:4, 5
d యెష 56:11
e లూకా 15:4
f యిర్మీ 22:13
g యిర్మీ 23:2, యిర్మీ 50:6, మత్త 9:36
h యిర్మీ 52:24-27
i 1స 17:34, 35, యెష 56:8

**2వ వరుస**

a యెష 40:11
b యోవే 2:1, 2, జెఫ 1:14, 15
c యెహె 11:17, ఆమో 9:14, మీకా 7:14
d యెష 25:6, యిర్మీ 31:12
e యిర్మీ 33:12
f యిర్మీ 3:15
g జెఫ 3:13
h మీకా 4:6, మత్త 15:24, లూకా 15:4
i జెక 10:3

గొర్రెల్ని రక్షిస్తాను, అవి ఇక వేటికీ ఆహారం
అవ్వవు;[a] నేను గొర్రెకూ గొర్రెకూ మధ్య తీర్పు
తీరుస్తాను. **23** వాటిమీద ఒక్క కాపరిని,[b]
అంటే నా సేవకుడైన దావీదును నియమిస్తాను,[c]
అతను వాటిని మేపుతాడు. అతనే స్వయంగా
వాటిని మేపి, వాటికి కాపరిగా ఉంటాడు.[d]
**24** యెహోవానైన నేను వాళ్లకు దేవుడిగా
ఉంటాను,[e] నా సేవకుడైన దావీదు వాళ్ల మధ్య
ప్రధానుడిగా ఉంటాడు.[f] యెహోవానైన నేనే ఈ
మాట చెప్పాను.

**25** "'"అవి నిర్భయంగా ఎడారిలో నివసిం
చేలా, అడవుల్లో పడుకునేలా[g] నేను వాటితో ఒక
శాంతి ఒప్పందం చేసి, దేశంలో క్రూరమృగాలే
లేకుండా చేస్తాను.[h] **26** నేను వాటినీ, నా
కొండ చుట్టూ ఉన్న ప్రాంతాన్నీ దీవెనగా చేస్తాను,[i]
సకాలంలో వర్షాలు పడేలా చేస్తాను. దీవెనలు
వర్షంలా కురుస్తాయి.[j] **27** మైదానంలోని చెట్లు
పండ్లను ఇస్తాయి, నేల పంటను ఇస్తుంది,[k] నా
ప్రజలు దేశంలో సురక్షితంగా నివసిస్తారు. నేను
వాళ్ల కాడిని విరగ్గొట్టి,[l] తమను బానిసలుగా
చేసుకున్నవాళ్ల నుండి వాళ్లను విడిపించినప్పుడు
నేను యెహోవానని వాళ్లు తెలుసుకుంటారు.
**28** వాళ్లు ఇక జనాలకు దోపుడుసొమ్ముగా
ఉండరు, భూమ్మీది అడవి జంతువులు వాళ్లను
మింగేయవు, వాళ్లు ఎవరి భయం లేకుండా సుర
క్షితంగా నివసిస్తారు.[m]

**29** "'"నేను పేరుపొందిన ఒక తోటను
వాళ్లకు ఇస్తాను, వాళ్లు ఇక దేశంలో కరువు
వల్ల చనిపోరు,[n] జనాల చేతిలో అవమానాల
పాలు అవ్వరు. **30** 'అప్పుడు నేను అంటే వాళ్ల
దేవుడైన యెహోవాను వాళ్లతో ఉన్నాననీ, వాళ్లు
అంటే ఇశ్రాయేలు ఇంటివాళ్లు నా ప్రజలనీ[o]
వాళ్లు తెలుసుకుంటారు' అని సర్వోన్నత ప్రభు
వైన యెహోవా ప్రకటిస్తున్నాడు."'

**31** "'నేను కాసే నా గొర్రెలారా,[p] మీరు
కేవలం మనుషులు, నేను మీ దేవుణ్ణి' అని
సర్వోన్నత ప్రభువైన యెహోవా అంటున్నాడు."

**35** యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గ
రికి వచ్చి ఇలా అంది: **2** "మానవ
కుమారుడా, శేయీరు[q] పర్వత ప్రాంతం వైపు నీ
ముఖం తిప్పి దానికి వ్యతిరేకంగా ప్రవచించు.[r]
**3** దానితో ఇలా చెప్పు, 'సర్వోన్నత ప్రభువైన
యెహోవా ఇలా అంటున్నాడు: "శేయీరు పర్వత
ప్రాంతమా, నేను నీకు వ్యతిరేకంగా ఉన్నాను.
నేను నీ మీదికి నా చెయ్యి చాపి, నిన్ను పనికి
రాని నిర్జన ప్రదేశంగా మారుస్తాను.[a] **4** నేను
నీ నగరాల్ని శిథిలాలుగా మారుస్తాను, నువ్వు
పనికిరాని నిర్జన ప్రదేశంగా తయారౌతావు;[b]
అప్పుడు నేను యెహోవానని నువ్వు తెలుసు
కుంటావు. **5** ఎందుకంటే నువ్వు ఇశ్రాయేలీ
యుల మీద ఎడతెగని శత్రుత్వం చూపించావు;[c]
వాళ్ల మీదికి విపత్తు వచ్చినప్పుడు, వాళ్ల చివరి
శిక్షా సమయంలో నువ్వు వాళ్లను ఖడ్గానికి అప్ప
గించావు."'[d]

**6** "'కాబట్టి నా జీవం తోడు, నేను నిన్ను
రక్తపాతం కోసం సిద్ధం చేస్తాను, అది నిన్ను
వెంటాడుతుంది.[e] నువ్వు రక్తాన్ని ద్వేషించావు,
కాబట్టి రక్తపాతమే నిన్ను వెంటాడుతుంది'
అని సర్వోన్నత ప్రభువైన యెహోవా చెప్తున్నాడు.
**7** 'నేను శేయీరు పర్వత ప్రాంతాన్ని పనికి
రాని నిర్జన ప్రదేశంగా చేసి,[f] దానిలో ఎవరూ
తిరగకుండా, దానిలోకి ఎవరూ తిరిగిరాకుండా
చేస్తాను. **8** దాని పర్వతాల్ని శవాలతో నింపే
స్తాను; ఖడ్గంతో చంపబడినవాళ్లు నీ కొండలమీద,
నీ లోయల్లో, నీ వాగులన్నిట్లో పడివుంటారు.
**9** నువ్వు ఎప్పటికీ నిర్జనంగా పడివుండేలా
చేస్తాను, నీ నగరాల్లో ఎవరూ నివసించరు;[g]
అప్పుడు నేను యెహోవానని నువ్వు తెలుసు
కుంటావు.'

**10** "యెహోవాయే స్వయంగా అక్కడ ఉన్నా
కూడా నువ్వు, 'ఈ రెండు జనాలు, ఈ రెండు
దేశాలు నా సొంతమౌతాయి, మనం వాటిని
స్వాధీనం చేసుకుందాం'[h] అని అన్నావు కాబట్టి,
**11** సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు, 'నా జీవం తోడు, నువ్వు వాళ్లపట్ల
ద్వేషంతో వాళ్లమీద ఎంత కోపం, ఈర్ష్య చూపిం
చావో నేను కూడా నీతో అలాగే వ్యవహరిస్తాను;[i]
నేను నీకు తీర్పు తీర్చినప్పుడు వాళ్ల మధ్య
నన్ను నేను తెలియజేసుకుంటాను. **12** నువ్వు
ఇశ్రాయేలు పర్వతాల గురించి, "అవి నిర్జనంగా
పడివున్నాయి, వాటిని నాశనం చేసే అవకాశం
మనకు దొరికింది" అంటూ పలికిన అవమా

**34వ అధ్యా.**
a యెష 40:11 యిర్మీ 23:3
b యోహా 10:11 హెబ్రీ 13:20 1పే 5:4 ప్రక 7:17
c యెష 11:1
d యెహె 37:24
e యిర్మీ 31:1
f యెష 9:6 యిర్మీ 23:5 మీకా 5:2 లూకా 1:32 అపో 5:31
g యిర్మీ 23:6
h లేవీ 26:6 యెష 11:6-9 హోషే 2:18
i యెష 56:7 మీకా 4:1
j ఆది 12:2, 3 జెక 8:13
k లేవీ 26:4 యెష 35:2
l లేవీ 26:13
m యిర్మీ 30:10
n యెహె 36:29
o యెహె 37:27
p కీర్త 78:52 యెష 40:11

**35వ అధ్యా.**
q ఆది 32:3 ద్వితీ 2:5
r యిర్మీ 49:8 యెహె 25:8, 9 ఓబ 1

**2వ వరుస**
a యెహె 25:12, 13
b మలా 1:3
c ఆది 27:41 ఆమో 1:11
d కీర్త 137:7 ఓబ 10
e ఓబ 15
f యెహె 25:13
g యిర్మీ 49:17, 18 యెహె 25:13 మలా 1:4
h యెహె 36:5 ఓబ 13
i ఆమో 1:11

నకరమైన మాటలన్నిటినీ యెహోవానైన నేనే
స్వయంగా విన్నానని అప్పుడు నువ్వు తెలు
సుకుంటావు. **13** మీరు అహంకారంతో నాకు
వ్యతిరేకంగా ఎన్నో మాటలు మాట్లాడారు,[a]
అవన్నీ నేను విన్నాను.'

**14** "సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: 'నేను నిన్ను పనికిరాని నిర్జన
ప్రదేశంగా చేసినప్పుడు భూమంతా సంతో
షిస్తుంది. **15** ఇశ్రాయేలు ఇంటివాళ్ల స్వాస్థ్యం
నిర్జనంగా పడివున్నప్పుడు నువ్వు సంతోషిం
చావు కాబట్టి నేను కూడా నీతో అలాగే వ్యవహ
రిస్తాను.[b] శేయీరు పర్వత ప్రాంతమా, నువ్వు,
అవును ఎదోము అంతా శిథిలాలుగా తయా
రౌతుంది;[c] అప్పుడు నేను యెహోవానని వాళ్లు
తెలుసుకుంటారు.' "

**36** "మానవ కుమారుడా, నువ్వు ఇశ్రా
యేలు పర్వతాల గురించి ఇలా ప్రవ
చించు, 'ఇశ్రాయేలు పర్వతాల్లారా, యెహోవా
చెప్పేది వినండి. **2** సర్వోన్నత ప్రభువైన
యెహోవా ఇలా అంటున్నాడు: "శత్రువు మీ
గురించి, 'ఆహా! ప్రాచీన ఉన్నత స్థలాలు కూడా
మా సొంతమయ్యాయి!' అని అన్నాడు." '[d]

**3** "కాబట్టి నువ్వు ప్రవచించి ఇలా చెప్పు,
'సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: "వాళ్లు మిమ్మల్ని నిర్జనంగా చేసి,
అన్నివైపుల నుండి మీ మీద దాడిచేసి, జనాల్లో
మిగిలినవాళ్లు మిమ్మల్ని స్వాధీనం చేసుకు
నేలా, ప్రజలు మీ గురించి లేనిపోనివి చెప్పు
కునేలా చేశారు కాబట్టి,[e] **4** ఇశ్రాయేలు పర్వ
తాల్లారా, సర్వోన్నత ప్రభువైన యెహోవా చెప్పేది
వినండి! పర్వతాలతో, కొండలతో, వాగులతో,
లోయలతో, నిర్జనంగా పడివున్న శిథిలాలతో,[f]
దోచుకోబడి చుట్టుపక్కల జనాల్లో మిగిలిన
వాళ్ల చేత ఎగతాళి చేయబడిన పాడైన నగ
రాలతో[g] సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా అంటున్నాడు; **5** సర్వోన్నత ప్రభువైన
యెహోవా వాటితో ఏమంటున్నాడంటే: 'నేను
రోషాగ్నితో[h] జనాల్లో మిగిలినవాళ్లకు, ఎదోము
వాళ్లందరికి వ్యతిరేకంగా మాట్లాడతాను; నా
దేశంలోని పచ్చికబయళ్లు ఆక్రమించుకోవాలని,
దేశాన్ని దోచుకోవాలని వాళ్లు ఎంతో సంతో

**35వ అధ్యా.**
a ఓబ 3
b విలా 4:21; ఓబ 12, 15
c యెష 34:5; యెహె 25:12, 13; యెహె 36:5

**36వ అధ్యా.**
d యిర్మీ 49:1; యెహె 35:10
e ద్వితీ 28:37; 1రా 9:7; విలా 2:15; దాని 9:16
f యిర్మీ 25:9
g యెహె 34:28
h జెఫ 3:8

**2వ వరుస**
a ఓబ 12
b యెహె 35:10, 11; ఆమో 1:11
c కీర్త 74:10
d యిర్మీ 25:9; యిర్మీ 49:17
e యెష 44:23; యెష 51:3
f జెక 8:4
g యెష 51:3; యిర్మీ 30:18, 19; ఆమో 9:14
h యిర్మీ 31:27
i యెష 54:7; యిర్మీ 30:18
j హగ్గ 2:9
k హోషే 2:20; యోవే 3:17
l యిర్మీ 32:44; ఓబ 17
m యెష 65:23

షంతో, విపరీతమైన ద్వేషంతో[a] దాన్ని తమ
సొత్తు అని చెప్పుకున్నారు.' " '[b]

**6** "కాబట్టి ఇశ్రాయేలు దేశం గురించి ప్రవ
చిస్తూ పర్వతాలతో, కొండలతో, వాగులతో,
లోయలతో ఇలా చెప్పు, 'సర్వోన్నత ప్రభువైన
యెహోవా ఇలా అంటున్నాడు: "మీరు జనాల
అవమానాన్ని భరించారు కాబట్టి,[c] ఇదిగో! నేను
రోషంతో, కోపంతో మాట్లాడతాను." '

**7** "కాబట్టి సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా అంటున్నాడు: 'చుట్టుపక్కల జనాలు
కూడా తమ అవమానాన్ని భరిస్తాయని[d] నేను
చెయ్యి ఎత్తి ప్రమాణం చేస్తున్నాను. **8** అయితే
ఇశ్రాయేలు పర్వతాల్లారా, మీరు నా ప్రజలైన
ఇశ్రాయేలీయుల కోసం కొమ్మలు వేసి ఫలాలు
ఇస్తారు;[e] ఎందుకంటే వాళ్లు త్వరలోనే తిరి
గొస్తారు. **9** నేను మీకు తోడుగా ఉన్నాను,
నేను మీ వైపుకు తిరుగుతాను, మీరు సాగు
చేయబడతారు, మీలో విత్తనాలు విత్తుతారు.
**10** నేను మీ ప్రజల్ని అంటే ఇశ్రాయేలు ఇంటి
వాళ్లందర్నీ వృద్ధి చేస్తాను; నగరాల్లో మళ్లీ
ప్రజలు నివసిస్తారు,[f] శిథిలాలు మళ్లీ కట్టబ
డతాయి.[g] **11** అవును, నేను మీ ప్రజల్ని, పశు
వుల్ని వృద్ధి చేస్తాను;[h] వాళ్ల సంఖ్య, వాటి
సంఖ్య ఎక్కువయ్యేలా చేస్తాను. ముందులాగే
మళ్లీ మీలో ప్రజలు నివసించేలా,[i] మీరు గతంలో
కన్నా ఎక్కువగా వృద్ధి అయ్యేలా చేస్తాను;[j]
అప్పుడు నేను యెహోవానని మీరు తెలుసుకుం
టారు.[k] **12** మళ్లీ మీ మీద ప్రజలు అంటే నా
ప్రజలైన ఇశ్రాయేలీయులు నడిచేలా చేస్తాను,
వాళ్లు మిమ్మల్ని స్వాధీనం చేసుకుంటారు.[l]
మీరు వాళ్ల సొత్తు అవుతారు, మీరు ఇంకెప్పుడూ
వాళ్లను పిల్లలు లేనివాళ్లుగా చేయరు.' "[m]

**13** "సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: 'వాళ్లు మీతో, "నువ్వు ప్రజల్ని
మింగేసే, నీ జనాల్ని పిల్లలు లేకుండా
చేసే దేశానివి" అని అంటున్నారు కాబట్టి'
**14** సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు, 'నువ్వు ఇక ప్రజల్ని మింగేయవు,
నీ జనాల్ని పిల్లలు లేనివాళ్లుగా చేయవు.
**15** నేను నిన్ను ఇక జనాల చేతిలో అవమా
నాలపాలు చేయను, ప్రజల నిందల్ని భరించేలా

చేయను,[a] నువ్వు ఇక నీ జనాల్ని తడబడేలా
చేయవు' అని సర్వోన్నత ప్రభువైన యెహోవా
అంటున్నాడు."

16 తర్వాత యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గ
రికి వచ్చి ఇలా అంది: 17 "మానవ కుమా
రుడా, ఇశ్రాయేలు ఇంటివాళ్లు తమ దేశంలో
నివసించినప్పుడు వాళ్లు తమ మార్గాలతో, పను
లతో దాన్ని అపవిత్రం చేశారు.[b] వాళ్ల మార్గాలు
నా దృష్టిలో రుతుస్రావ అపవిత్రతలా ఉన్నాయి.[c]
18 వాళ్లు దేశంలో రక్తం చిందించారు, తమ
అసహ్యమైన విగ్రహాలతో* దేశాన్ని అపవిత్రం
చేశారు[d] కాబట్టి నేను వాళ్లమీద నా ఉగ్రతను
కుమ్మరించాను.[e] 19 వాళ్లను జనాల మధ్యకు,
దేశాల మధ్యకు చెదరగొట్టాను;[f] వాళ్ల మార్గాల్ని
బట్టి, పనుల్ని బట్టి వాళ్లకు తీర్పు తీర్చాను.
20 అయితే వాళ్లు ఆ జనాల్లోకి వెళ్లినప్పుడు,
ప్రజలు వాళ్ల గురించి, 'వీళ్లు యెహోవా
ప్రజలు, కానీ ఆయన తన దేశం నుండి వీళ్లను
చెదరగొట్టాడు' అని అంటూ నా పవిత్రమైన
పేరును అపవిత్రపర్చారు.[g] 21 కాబట్టి ఇశ్రా
యేలు ఇంటివాళ్లు తాము వెళ్లిన జనాల మధ్య
అపవిత్రపర్చిన నా పవిత్రమైన పేరు కోసం నేను
చర్య తీసుకుంటాను."[h]

22 "కాబట్టి ఇశ్రాయేలు ఇంటివాళ్లతో ఇలా
చెప్పు, 'సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: "ఇశ్రాయేలు ఇంటివాళ్లారా, మీ
కోసం కాదు, మీరు వెళ్లిన జనాల మధ్య
మీరు అపవిత్రపర్చిన నా పవిత్రమైన పేరు కోసం
నేను చర్య తీసుకుంటున్నాను."'[i] 23 'జనాల
మధ్య అపవిత్రపర్చబడిన, వాళ్ల మధ్య మీరు
అపవిత్రపర్చిన నా గొప్ప పేరును నేను ఖచ్చి
తంగా పవిత్రపర్చుకుంటాను;[j] నేను వాళ్ల కళ్ల
ముందు మీ మధ్య పవిత్రపర్చబడినప్పుడు,
నేను యెహోవానని ఆ జనాలు తెలుసుకుం
టాయి'[k] అని సర్వోన్నత ప్రభువైన యెహోవా
అంటున్నాడు. 24 'నేను ఆ జనాల్లో నుండి
మిమ్మల్ని బయటికి తీసుకొస్తాను, ఆ దేశా
లన్నిటి నుండి మిమ్మల్ని సమకూర్చి మీ దేశా

36:18 *ఇక్కడ ఉపయోగించిన హీబ్రూ పదం పేడకు సంబంధించినది. తిరస్కార భావాన్ని వ్యక్తం చేసేందుకు దాన్ని వాడతారు.

నికి తీసుకొస్తాను.[a] 25 నేను మీ మీద శుద్ధీక
రించే నీళ్లు చల్లుతాను, మీరు శుద్ధి అవుతారు;[b]
మీ అపవిత్రత అంతటి నుండి, మీ అసహ్య
మైన విగ్రహాలన్నిటి[c] నుండి నేను మిమ్మల్ని
పవిత్రపరుస్తాను.[d] 26 నేను మీకు ఒక కొత్త
హృదయాన్ని,[e] కొత్త మనోవైఖరిని ఇస్తాను.[f]
మీ శరీరాల్లో నుండి రాతి గుండె[g] తీసేసి మీకు
మాంసం గుండె* ఇస్తాను. 27 నా పవిత్ర
శక్తిని* మీలో ఉంచి, మీరు నా నియమాల
ప్రకారం నడుచుకునేలా చేస్తాను,[h] మీరు నా
న్యాయనిర్ణయాల్ని పాటిస్తూ, వాటి ప్రకారం
జీవిస్తారు. 28 నేను మీ పూర్వీకులకు ఇచ్చిన
దేశంలో మీరు నివసిస్తారు, మీరు నా ప్రజలుగా
ఉంటారు, నేను మీ దేవుడిగా ఉంటాను.'[i]

29 "'మీ అపవిత్రత అంతటి నుండి నేను
మిమ్మల్ని రక్షిస్తాను, సమృద్ధిగా పండమని మీ
ధాన్యానికి ఆజ్ఞాపిస్తాను, నేను మీ మీదికి కరు
వును రప్పించను.[j] 30 చెట్లు ఎక్కువ పండ్లను,
భూమి సమృద్ధిగా పంటను ఇచ్చేలా చేస్తాను,
మీరు ఇంకెప్పుడూ కరువువల్ల జనాల మధ్య అవ
మానాలపాలు అవ్వరు.[k] 31 అప్పుడు మీరు
మీ చెడ్డమార్గాల్ని, చెడ్డపనుల్ని గుర్తుచేసుకుం
టారు; మీ దోషాన్ని బట్టి, మీ హేయమైన పనుల్ని
బట్టి మీ మీద మీకే అసహ్యం వేస్తుంది.[l]
32 అయితే ఈ విషయం తెలుసుకోండి: నేను
ఇదంతా చేసేది మీ కోసం కాదు'[m] అని సర్వో
న్నత ప్రభువైన యెహోవా అంటున్నాడు. 'ఇశ్రా
యేలు ఇంటివాళ్లారా, మీ మార్గాల్ని బట్టి సిగ్గుప
డండి, అవమానంతో బాధపడండి.'

33 "సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: 'నేను మీ దోషమంతటి నుండి
మిమ్మల్ని శుద్ధి చేసే రోజున, మీ నగరాల్లో మళ్లీ
ప్రజలు నివసించేలా,[n] శిథిలాలు మళ్లీ కట్టబ
డేలా చేస్తాను.[o] 34 దారిన పోయే వాళ్లం
దరి కళ్లముందు నిర్జనంగా పడివున్న దేశం మళ్లీ
సాగుచేయబడుతుంది. 35 అప్పుడు ప్రజలు
ఇలా అంటారు: "నిర్జనంగా ఉన్న దేశం
ఏదెను తోటలా[p] తయారైంది; పడగొట్టబడి నిర్జ
నంగా, శిథిలాలుగా ఉన్న నగరాల్లో మళ్లీ

36:26 *అంటే, దేవుని నిర్దేశానికి స్పందించే హృదయం. 36:27 *పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి.

**36వ అధ్యా.**
a యెష 60:14 మీకా 7:8 జెఫ 2:8 జెఫ 3:19
b కీర్త 106:38 యెష 24:5 యిర్మీ 16:18
c లేవీ 12:2 యెష 64:6
d యెహె 23:37
e యెష 42:24, 25
f లేవీ 26:38
g యెష 52:5 రోమా 2:24
h కీర్త 74:18 యెష 48:9 యెహె 20:9
i కీర్త 106:7, 8
j యెహె 20:41
k కీర్త 102:13-15

**2వ వరుస**
a ద్వితీ 30:3 యెష 43:5 యిర్మీ 23:3 హోషే 1:11
b సం 19:13 కీర్త 51:7
c యెహె 6:4
d యెష 4:4 యిర్మీ 33:8
e యిర్మీ 32:39
f యెహె 11:19, 20
g జెక 7:12
h యిర్మీ 31:33
i యిర్మీ 30:22 యెహె 37:25, 27
j యెహె 34:29
k యెహె 34:27
l ఎజ్రా 9:6 నెహె 9:26 యిర్మీ 31:18 యెహె 6:9
m ద్వితీ 9:5 దాని 9:19
n జెక 8:8
o యెష 58:12 యిర్మీ 33:10, 11 ఆమో 9:14
p ఆది 2:8

ప్రజలు నివసిస్తున్నారు, వాటి చుట్టూ ప్రాకా
రాలు ఉన్నాయి.”[a] **36** అప్పుడు మీ చుట్టు
పక్కల మిగిలిన జనాలు, యెహోవానైన నేనే
పడగొట్టబడినదాన్ని తిరిగి కట్టానని, నిర్జనంగా
ఉన్నదానిలో చెట్లు నాటానని తెలుసుకుంటాయి.
యెహోవానైన నేనే ఈ మాట చెప్పాను, దాన్ని
నెరవేర్చాను.’[b]

**37** “సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: ‘అంతేకాదు ఇశ్రాయేలు ఇంటి
వాళ్లు, తమను గొర్రెల మందలా వృద్ధి చేయ
మని నన్ను వేడుకోనిస్తాను. **38** శిథిలాలుగా
మారిన నగరాలు పవిత్రుల సమూహంలా,
యెరూషలేము పండుగ సమయాల్లో[c] దాని
గొర్రెల మందలా* ప్రజలతో నిండిపోతాయి;[d]
అప్పుడు నేను యెహోవానని వాళ్లు తెలుసుకుం
టారు.’ ”

**37** తర్వాత, యెహోవా చెయ్యి నా మీదికి
వచ్చింది, యెహోవా తన పవిత్ర
శక్తి* ద్వారా నన్ను తీసుకుపోయి ఒక లోయ
మైదానం మధ్యలో దించాడు,[e] దాని నిండా ఎము
కలు ఉన్నాయి. **2** ఆయన వాటికి అన్నివై
పులా నన్ను నడిపించాడు, ఆ లోయ మైదా
నంలో లెక్కలేనన్ని ఎముకలు ఉన్నాయి. అవి
బాగా ఎండిపోయి ఉన్నాయి.[f] **3** ఆయన
నన్ను, “మానవ కుమారుడా, ఈ ఎముకలు
మళ్లీ బ్రతకగలవా?” అని అడిగాడు. అందుకు
నేను, “సర్వోన్నత ప్రభువైన యెహోవా, అది
నీకే తెలుసు” అన్నాను.[g] **4** అప్పుడు ఆయన
నాకు ఇలా చెప్పాడు: “ఈ ఎముకల గురించి
ప్రవచించు, వాటితో ఇలా అను, ‘ఎండిపోయిన
ఎముకల్లారా, యెహోవా చెప్పేది వినండి.

**5** “ ‘సర్వోన్నత ప్రభువైన యెహోవా ఈ
ఎముకలతో ఇలా అంటున్నాడు: “నేను మీలోకి
ఊపిరి వచ్చేలా చేస్తాను, మీరు బ్రతుకుతారు.[h]
**6** నేను మీకు నరాల్ని, మాంసాన్ని ఇచ్చి
చర్మంతో మిమ్మల్ని కప్పుతాను; మీలో ఊపిరి
ఊదుతాను, మీరు బ్రతుకుతారు; అప్పుడు నేను
యెహోవానని మీరు తెలుసుకుంటారు.” ’ ”

**36:38** *లేదా “దానిలో బలి ఇచ్చే గొర్రెల మందల్లా” అయ్యుంటుంది. **37:1, 10, 14** *పదకోశంలో “రూ-ఆఖ్; న్యూమా” చూడండి.

**36వ అధ్యా.**
a యెష 51:3
b యెహె 28:26; యెహె 37:14
c నిర్గ 23:17
d యిర్మీ 30:18, 19

**37వ అధ్యా.**
e ప్రక 21:10
f యెహె 37:11
g ద్వితీ 32:39; 1స 2:6
h ఆది 2:7; యెహె 37:14

**2వ వరుస**
a ప్రక 11:11
b యెహె 36:10
c యెష 49:14
d యెష 66:14
e యెహె 11:17; ఆమో 9:14
f కీర్త 126:2
g యెష 32:14, 15; యెహె 36:27

**7** ఆయన నాకు ఆజ్ఞాపించినట్టే నేను ప్రవ
చించాను. నేను ప్రవచిస్తుండగా, టపటప కొట్టు
కుంటున్న శబ్దం వినిపించింది, ఆ ఎముకలు ఒక
దాని దగ్గరికి ఒకటి రావడం మొదలుపెట్టాయి.
**8** నేను ఇంకా చూస్తుండగా వాటి మీదికి
నరాలు, మాంసం వచ్చాయి, చర్మం వాటిమీద
కప్పుకుంది. కానీ వాటిలో ఇంకా ఊపిరి లేదు.

**9** తర్వాత ఆయన నాతో ఇలా అన్నాడు:
“గాలితో ప్రవచించు. మానవ కుమారుడా,
గాలితో ఇలా ప్రవచించు, ‘సర్వోన్నత ప్రభువైన
యెహోవా ఇలా అంటున్నాడు: “గాలీ,* నలు
దిక్కుల నుండి వచ్చి, చంపబడిన ఈ ప్రజలు బ్రతి
కేలా వాళ్ల మీద వీచు.” ’ ”

**10** ఆయన నాకు ఆజ్ఞాపించినట్టే నేను ప్రవ
చించాను, అప్పుడు వాటిలోకి ఊపిరి* వచ్చింది;
వాళ్లు బ్రతికి తమ పాదాల మీద నిలబడ్డారు,[a]
వాళ్లంతా పెద్ద సైన్యంగా ఉన్నారు.

**11** అప్పుడు ఆయన నాతో ఇలా అన్నాడు:
“మానవ కుమారుడా, ఇశ్రాయేలు ఇంటివాళ్లం
దరూ[b] ఈ ఎముకల్లా ఉన్నారు. వాళ్లు ఇలా అను
కుంటున్నారు, ‘మన ఎముకలు ఎండిపోయాయి,
మన ఆశ నశించిపోయింది.[c] మనం పూర్తిగా
వేరుచేయబడ్డాం.’ **12** కాబట్టి వాళ్లతో ఇలా
ప్రవచించు, ‘సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా అంటున్నాడు: “నా ప్రజలారా, నేను
మీ సమాధులు తెరిచి,[d] మీ సమాధుల్లో నుండి
మిమ్మల్ని లేపి, ఇశ్రాయేలు దేశానికి
మిమ్మల్ని తీసుకొస్తాను.[e] **13** నా ప్రజలారా,
నేను మీ సమాధులు తెరిచి, మీ సమాధుల్లో
నుండి మిమ్మల్ని లేపినప్పుడు, నేను యెహో
వానని మీరు తెలుసుకుంటారు.” ’[f] **14** ‘నేను
నా పవిత్రశక్తిని* మీలో ఉంచుతాను, మీరు
బ్రతుకుతారు,[g] నేను మిమ్మల్ని మీ దేశంలో స్థిర
పడేలా చేస్తాను; అప్పుడు యెహోవానైన నేనే
ఈ మాట చెప్పానని, నేనే దాన్ని నెరవేర్చా
నని మీరు తెలుసుకుంటారు’ అని యెహోవా
ప్రకటిస్తున్నాడు.”

**15** యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గరికి వచ్చి
ఇలా అంది: **16** “మానవ కుమారుడా, ఒక

**37:9** *లేదా “ఊపిరి.” పదకోశంలో “రూ-ఆఖ్; న్యూమా” చూడండి.

కర్ర తీసుకుని దానిమీద, 'యూదాకు, అతనితో
ఉన్న ఇశ్రాయేలు ప్రజలకు చెందినది'[a] అని
రాయి. ఇంకో కర్ర తీసుకుని దానిమీద, 'ఎఫ్రా
యిము కర్ర, యోసేపుకు, అతనితో ఉన్న ఇశ్రా
యేలు ఇంటివాళ్లందరికీ చెందినది'[b] అని రాయి.
**17** తర్వాత, ఆ రెండు కర్రలు నీ చేతిలో ఒక్క
కర్ర అయ్యేలా వాటిని కలిపి పట్టుకో.[c] **18** నీ
ప్రజలు, 'వీటి అర్థం ఏంటో మాకు చెప్తావా?'
అని నిన్ను అడిగినప్పుడు, **19** వాళ్లతో ఇలా
చెప్పు, 'సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: "నేను ఎఫ్రాయిము చేతిలో ఉన్న
యోసేపు కర్రను, అతనితో ఉన్న ఇశ్రాయేలు
గోత్రాల్ని తీసుకుని వాళ్లను యూదా కర్రతో
కలుపుతాను; నేను వాటిని ఒకే కర్రగా చేస్తాను,[d]
అవి నా చేతిలో ఒకే కర్ర అవుతాయి."'
**20** నువ్వు రాసే కర్రలు వాళ్లు చూడగలిగేలా
అవి నీ చేతిలో ఉండాలి.

**21** "తర్వాత వాళ్లతో ఇలా చెప్పు, 'సర్వోన్నత
ప్రభువైన యెహోవా ఇలా అంటున్నాడు: "నేను
ఇశ్రాయేలీయుల్ని వాళ్లు వెళ్లిన జనాల్లో నుండి
తీసుకొస్తాను, అన్ని దిక్కుల నుండి వాళ్లను సమ
కూర్చి వాళ్ల దేశానికి వాళ్లను తీసుకొస్తాను.[e]
**22** దేశంలో, ఇశ్రాయేలు పర్వతాల మీద
వాళ్లను ఒకే జనాంగంగా చేస్తాను,[f] వాళ్లందరి
మీద ఒకే రాజు పరిపాలిస్తాడు,[g] వాళ్లు ఇక
రెండు జనాలుగా ఉండరు; రెండు రాజ్యాలుగా
విడిపోయి ఉండరు.[h] **23** ఇక తమ అసహ్యా
మైన విగ్రహాలతో,* హేయమైన పనులతో, తమ
తప్పులన్నిటితో తమను తాము అపవిత్రపర్చు
కోరు.[i] వాళ్లు పాపం చేయడానికి కారణమైన
వాళ్ల నమ్మకద్రోహం అంతటి నుండి నేను వాళ్లను
కాపాడతాను, వాళ్లను శుద్ధి చేస్తాను. వాళ్లు నా
ప్రజలుగా ఉంటారు, నేను వాళ్ల దేవుడిగా
ఉంటాను.[j]

**24** "'"నా సేవకుడైన దావీదు వాళ్లకు
రాజుగా ఉంటాడు,[k] వాళ్లందరికీ ఒకే కాపరి
ఉంటాడు.[l] వాళ్లు నా న్యాయనిర్ణయాల ప్రకారం
నడుచుకుంటారు, నా శాసనాల్ని జాగ్రత్తగా
పాటిస్తారు.[a] **25** నేను నా సేవకుడైన యాకో
బుకు ఇచ్చిన దేశంలో, అంటే మీ పూర్వీకులు
నివసించిన దేశంలో వాళ్లు నివసిస్తారు; వాళ్లూ,
వాళ్ల పిల్లలూ,* వాళ్ల పిల్లల పిల్లలూ ఎప్పటికీ
అందులో నివసిస్తారు;[b] నా సేవకుడైన దావీదు
ఎప్పటికీ వాళ్ల ప్రధానుడిగా# ఉంటాడు.[c]

**26** "'"నేను వాళ్లతో ఒక శాంతి ఒప్పందం
చేస్తాను; అది శాశ్వత ఒప్పందంగా ఉంటుంది.
నేను వాళ్లను స్థిరపర్చి, ఎక్కువమందిని చేస్తాను,[d]
నా పవిత్రమైన స్థలాన్ని ఎప్పటికీ వాళ్లమధ్య
ఉంచుతాను. **27** నా డేరా* వాళ్లతోపాటు#
ఉంటుంది, నేను వాళ్ల దేవుడిగా ఉంటాను, వాళ్లు
నా ప్రజలుగా ఉంటారు.[e] **28** నా పవిత్రమైన
స్థలం ఎప్పటికీ వాళ్ల మధ్య ఉన్నప్పుడు, యెహో
వానైన నేనే ఇశ్రాయేలును పవిత్రపరుస్తున్నా
నని జనాలు తెలుసుకుంటాయి."'"[f]

**38** యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గ
రికి వచ్చి ఇలా అంది: **2** "మానవ
కుమారుడా, మాగోగు దేశం వాడైన గోగుకు[g]
అంటే మెషెకు, తుబాలుల[h] ముఖ్య ప్రధానుడికి*
వ్యతిరేకంగా నీ ముఖం తిప్పి అతనికి వ్యతిరే
కంగా ప్రవచించు. **3** ఇలా చెప్పు, 'సర్వోన్నత
ప్రభువైన యెహోవా ఇలా అంటున్నాడు:
"మెషెకు, తుబాలుల ముఖ్య ప్రధానుడివైన*
గోగూ, నేను నీకు వ్యతిరేకంగా ఉన్నాను.
**4** నేను నిన్ను వెనక్కి తిప్పి, నీ దవడలకు
కొక్కేలు తగిలించి[i] నీ సైన్యమంతటితో పాటు,
గుర్రాలతో పాటు, ఘనమైన వస్త్రాలు ధరిం
చిన గుర్రపురౌతులతో పాటు, పెద్ద డాళ్లనూ చిన్న
డాళ్లనూ* ఖడ్గాల్నీ పట్టుకొనివున్న పెద్ద సమూ
హంతో పాటు నిన్ను బయటికి తీసుకొస్తాను;[j]
**5** వాళ్లలో పారసీక, ఇతియోపియా, పూతు[k]
సైనికులు ఉన్నారు, వాళ్లంతా చిన్న డాళ్లు,
శిరస్త్రాణాలు ధరించి ఉన్నారు; **6** అలాగే
గోమెరు, అతని సైన్యాలన్నీ, ఉత్తరాన సుదూర
ప్రాంతాల నుండి తోగర్మా[l] ఇంటివాళ్లు,

---

**37:23** *ఇక్కడ ఉపయోగించిన హీబ్రూ పదం పేడకు సంబంధించినది. తిరస్కార భావాన్ని వ్యక్తం చేసేందుకు దాన్ని వాడతారు.

**37:25** *అక్ష., "కుమారులూ." #లేదా "అధిపతిగా." **37:27** *లేదా "నివాస స్థలం; ఇల్లు." #లేదా "వాళ్లమీద." **38:2** *లేదా "ప్రధాన అధిపతికి." **38:3** *లేదా "ప్రధాన అధిపతివైన." **38:4** *లేదా "కేడెములనూ." ఎక్కువగా విలుకాండ్రు వీటిని తీసుకెళ్లేవాళ్లు.

---

**37వ అధ్యా.**

a 2ది 15:9; 2ది 30:11
b 1రా 11:31; 1రా 12:20
c యెష 11:13; యిర్మీ 3:18
d యిర్మీ 50:4; జెక 10:6
e యెష 11:12; యిర్మీ 16:14, 15; ఆమో 9:14
f యిర్మీ 3:18; హోషే 1:11
g ఆది 49:10; కీర్త 2:6; యెష 9:6; యిర్మీ 23:5; లూకా 1:32
h యెహె 37:19
i జెక 13:2
j యిర్మీ 31:33
k యిర్మీ 23:5; హోషే 3:5; లూకా 1:32
l యోహా 10:16; 1పే 5:4

**2వ వరుస**

a ద్వితీ 30:8-10; యిర్మీ 32:39; యెహె 36:27
b యెష 60:21; యోవే 3:20
c లూకా 1:32
d యిర్మీ 30:19; జెక 8:5
e యెహె 11:19, 20; యెహె 43:7; హోషే 2:23; ప్రక 21:3
f యెహె 36:23

**38వ అధ్యా.**

g యెహె 38:15
h యెష 66:19; యెహె 32:26
i 2రా 19:20, 28; యెహె 29:3, 4
j యెహె 38:15
k 1ది 1:8
l ఆది 10:2, 3

వాళ్ల సైన్యాలన్నీ ఉన్నాయి. చాలా జనాలు నీతో
ఉన్నాయి.[a]
7 "'"సిద్ధంగా ఉండు. నువ్వూ నీతో పాటు
సమకూడిన సైన్యాలన్నీ సిద్ధపడి ఉండండి.
నువ్వు వాళ్లకు సైన్యాధికారిగా* ఉంటావు.
8 "'"చాలా రోజుల తర్వాత నేను నీ మీద
దృష్టి పెడతాను.* సంవత్సరాల చివర్లో నువ్వు
ఖడ్గం నుండి విడిపించబడి తిరిగి తీసుకురా
బడిన ప్రజల దేశం మీద దాడి చేస్తావు; వాళ్లు
అనేక జనాల నుండి సమకూర్చబడి, ఎంతో
కాలంగా పాడుబడివున్న ఇశ్రాయేలు పర్వ
తాల మీదికి తీసుకురాబడ్డారు. ఈ దేశ ప్రజలు
జనాల నుండి తిరిగి తీసుకురాబడి, సురక్షితంగా
నివసిస్తున్నారు.[b] 9 నువ్వూ, నీ సైన్యాలన్నీ,
నీతో ఉన్న అనేక జనాలూ తుఫానులా వాళ్ల
మీదికి వస్తారు, మేఘాల్లా ఆ దేశాన్ని కమ్ముకుం
టారు."'
10 "సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: 'ఆ రోజున నీ హృదయంలో
కొన్ని ఆలోచనలు పుడతాయి, నువ్వు ఒక
దుష్ట పన్నాగం పన్నుతావు. 11 నువ్వు ఇలా
అనుకుంటావు: "నేను ప్రాకారాలులేని గ్రామా
లుగల దేశం మీద దాడి చేస్తాను.[c] ప్రాకారాలు
గానీ, అడ్డగడియలు గానీ, ద్వారాలు గానీ లేని
గ్రామాల్లో సురక్షితంగా, నిశ్చింతగా నివసిస్తున్న
వాళ్లందరి మీదికి వెళ్తాను." 12 నువ్వు విస్తార
మైన దోపుడుసొమ్మును, కొల్లసొమ్మును తీసు
కోవాలని; ఇంతకుముందు పాడైపోయి ఇప్పుడు
ప్రజలు నివసిస్తున్న ప్రాంతాల మీద దాడిచే
యాలని;[d] జనాల్లో నుండి తిరిగి సమకూర్చ
బడి,[e] సంపదనూ వస్తువుల్నీ పోగుచేసుకుంటూ[f]
భూమి మధ్యలో నివసిస్తున్న జనాంగం మీద
దాడిచేయాలని అనుకుంటావు.
13 "'షెబవాళ్లు,[g] దెదానువాళ్లు,[h] తర్షీషు[i]
వర్తకులు, దాని యోధులందరూ* నీతో ఇలా
అంటారు: "నువ్వు విస్తారమైన దోపుడుసొమ్ము,
కొల్లసొమ్ము కోసం దాడి చేస్తున్నావా? వెండి
బంగారాల్ని, సంపదను, వస్తువుల్ని తీసుకెళ్లడా
నికి, చాలా పెద్ద మొత్తంలో దోపుడుసొమ్మును
కొల్లగొట్టడానికి నీ సైన్యాల్ని సమకూర్చావా?"'
14 "కాబట్టి మానవ కుమారుడా, నువ్వు
గోగుతో ఇలా ప్రవచించు, 'సర్వోన్నత ప్రభువైన
యెహోవా ఇలా అంటున్నాడు: "నా ప్రజలైన
ఇశ్రాయేలీయులు సురక్షితంగా నివసించే రోజున
ఆ విషయం నీకు తెలియకుండా ఉంటుందా?[a]
15 అప్పుడు నువ్వూ, నీతో ఉన్న దేశదేశాల
ప్రజలంతా నీ స్థలం నుండి, అంటే ఉత్తరాన
సుదూర ప్రాంతాల నుండి[b] గుర్రాల మీద స్వారీ
చేస్తూ పెద్ద సమూహంలా, విస్తార సైన్యంలా
వస్తారు.[c] 16 మేఘాలు దేశాన్ని కప్పేసినట్టు,
నువ్వు నా ప్రజలైన ఇశ్రాయేలీయుల మీదికి
వస్తావు. గోగూ, చివరి రోజుల్లో నేను నిన్ను
నా దేశం మీదికి రప్పిస్తాను;[d] నేను జనాల కళ్ల
ముందు నీ ద్వారా నన్ను నేను పవిత్రపర్చుకు
న్నప్పుడు అవి నన్ను తెలుసుకుంటాయి."'[e]
17 "సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: 'నేను నా సేవకులైన ఇశ్రాయేలు
ప్రవక్తల ద్వారా గతంలో మాట్లాడింది నీ గురించి
కాదా? నువ్వు వాళ్ల మీదికి రప్పించబడతావని
వాళ్లు ఎన్నో సంవత్సరాల పాటు ప్రవచించారు.'
18 "సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: 'ఆ రోజున అంటే గోగు ఇశ్రా
యేలు దేశం మీద దాడి చేసే ఆ రోజున
నా గొప్ప ఉగ్రత రగులుకుంటుంది.[f] 19 నేను
రోషంతో, మండే కోపంతో మాట్లాడతాను; ఆ
రోజున ఇశ్రాయేలు దేశంలో గొప్ప భూకంపం
వస్తుంది. 20 నన్ను బట్టి సముద్రంలోని
చేపలు, ఆకాశపక్షులు, అడవి జంతువులు,
నేలమీద పాకే ప్రాణులన్నీ,* భూమ్మీదున్న
మనుషులంతా భయంతో వణుకుతారు, పర్వ
తాలు కూలిపోతాయి,[g] కొండ పేటులు పడిపో
తాయి, ప్రతీ గోడ నేలకూలుతుంది.'
21 "సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: 'నేను నా పర్వతాలన్నిటి మీద
అతనికి వ్యతిరేకంగా ఖడ్గాన్ని రప్పిస్తాను. ప్రతీ
వ్యక్తి ఖడ్గం అతని సహోదరుడి మీదికి వస్తుంది.[h]
22 నేను తెగులుతో,[i] రక్తపాతంతో అతనికి
తీర్పు తీరుస్తాను; అతని మీద, అతని సైన్యాల

38:7 *అక్ష., "కాపలావాడిగా." 38:8 *లేదా "నిన్ను రప్పిస్తాను." 38:13 *లేదా "కొదమ సింహాలన్నీ."

38:20 *లేదా "సరీసృపాలన్నీ."

**38వ అధ్యా.**
a యెహె 39:2
b యిర్మీ 23:5, 6; యెహె 28:25, 26
c నిర్గ 15:9
d యిర్మీ 33:12
e జెక 10:8
f యెష 60:5; యెష 61:6
g యెహె 27:22
h యెహె 27:15
i యెహె 27:25

**2వ వరుస**
a యెహె 38:8
b యెహె 39:2
c జెఫ 3:8
d యోవే 3:2
e నిర్గ 14:4; 2రా 19:17-19; కీర్త 83:17, 18; యెహె 39:21
f యోవే 3:16; నహూ 1:2; జెక 2:8
g నహూ 1:5
h 2ది 20:23; హగ్గ 2:22; జెక 14:13
i జెక 14:12

మీద, అతనితో ఉన్న అనేక జనాల మీద ప్రచండ
వర్షాన్ని, వడగండ్లను,[a] అగ్నిగంధకాల్ని[b] కురి
పిస్తాను.[c] 23 అప్పుడు నేను అనేక జనాల
కళ్లముందు ఖచ్చితంగా నన్ను నేను మహిమ
పర్చుకుంటాను, పవిత్రపర్చుకుంటాను, నన్ను
నేను తెలియజేసుకుంటాను; అప్పుడు నేను
యెహోవానని వాళ్లు తెలుసుకుంటారు.’

**39** “మానవ కుమారుడా, గోగుకు వ్యతి
రేకంగా ప్రవచించి[d] అతనితో ఇలా
అను, ‘సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: “మెషెకు, తుబాలుల[e] ముఖ్య
ప్రధానుడివైన* గోగూ, నేను నీకు వ్యతిరేకంగా
ఉన్నాను. 2 నేను నిన్ను వెనక్కి తిప్పి, నడి
పించి, ఉత్తరాన సుదూర ప్రాంతాల నుండి
ఇశ్రాయేలు పర్వతాల మీదికి తీసుకొస్తాను.[f]
3 నేను నీ ఎడమచేతిలో నుండి విల్లు, నీ కుడి
చేతిలో నుండి బాణాలు పడిపోయేలా చేస్తాను.
4 నువ్వు, నీ సైన్యాలు, నీతో ఉన్న జనాలు ఇశ్రా
యేలు పర్వత ప్రాంతాల మీద కూలిపోతారు.[g]
నేను నిన్ను అన్నిరకాల వేటపక్షులకు, అడవి
జంతువులకు ఆహారంగా ఇస్తాను.” ’[h]

5 “ ‘నువ్వు మైదానంలో కూలిపోతావు,[i]
ఎందుకంటే నేనే స్వయంగా ఈ మాట చెప్పాను’
అని సర్వోన్నత ప్రభువైన యెహోవా ప్రక
టిస్తున్నాడు.

6 “ ‘నేను మాగోగు మీదికి, ద్వీపాల్లో సురక్షి
తంగా నివసిస్తున్న వాళ్లమీదికి అగ్ని రప్పిస్తాను,[j]
అప్పుడు నేను యెహోవానని వాళ్లు తెలుసుకుం
టారు. 7 నేను నా ప్రజలైన ఇశ్రాయేలీయుల
మధ్య నా పవిత్రమైన పేరును తెలియజేసుకుం
టాను, ఇకమీదట నా పవిత్రమైన పేరును అప
విత్రం చేయనివ్వను; అప్పుడు నేను ఇశ్రాయేలు
లోని పవిత్ర దేవుడైన యెహోవానని[k] జనాలు
తెలుసుకుంటాయి.’[l]

8 “సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు, ‘అవును, అది వస్తోంది, అది నెర
వేరుతుంది. ఆ రోజు గురించే నేను మాట్లా
డాను. 9 ఇశ్రాయేలు నగరాల్లోని ప్రజలు
బయటికి వెళ్లి ఆ యుద్ధాయుధాలతో, అంటే
చిన్న డాళ్లతో,* డాళ్లతో, విల్లులతో, బాణా

39:1 *లేదా “ప్రధాన అధిపతివైన.” 39:9 *లేదా
“కేడెములతో.” ఎక్కువగా విలుకాండ్రు వీటిని తీసుకెళ్లే
వాళ్లు.

**38వ అధ్యా.**
a నిర్గ 9:22
యెహో 10:11
b ఆది 19:24
యెష 30:30
c యిర్మీ 25:31

**39వ అధ్యా.**
d యెహె 38:2
e యెహె 27:13
యెహె 32:26
f యెహె 38:4, 15
g యెహె 38:21
h ప్రక 19:17, 18
i యిర్మీ 25:33
j యెహె 38:22
k యెష 6:3
l యెహె 38:16

**2వ వరుస**
a కీర్త 46:9
b యెహె 38:2
c యెహె 39:15
d ద్వితీ 21:22, 23
e యెహె 38:16
f యెహె 39:11
g యెహె 39:12

లతో, యుద్ధంలో వాడే కర్రలతో,* ఈటెలతో
మంట వెలిగించుకుంటారు. వాళ్లు ఏడు సంవత్స
రాల పాటు వాటితో మంట వెలిగించుకుంటారు.[a]
10 వాళ్లు ఆ ఆయుధాలతో మంట వెలిగించు
కుంటారు కాబట్టి వాళ్లు పొలాల్లో నుండి గానీ,
అడవుల్లో నుండి గానీ కట్టెలు తెచ్చుకోవాల్సిన
అవసరం ఉండదు.’

“ ‘వాళ్లు తమను కొల్లగొట్టినవాళ్లను కొల్లగొ
డతారు, తమను దోచుకుంటూ వచ్చినవాళ్లను
దోచుకుంటారు’ అని సర్వోన్నత ప్రభువైన
యెహోవా చెప్తున్నాడు.

11 “ ‘ఆ రోజున, అక్కడే ఇశ్రాయేలు
దేశంలో, సముద్రానికి తూర్పున ప్రయాణించే
వాళ్ల లోయలో నేను గోగుకు[b] ఒక సమాధి
స్థలాన్ని ఇస్తాను; అది ప్రయాణికులు వెళ్లకుండా
ఆ దారిని మూసేస్తుంది. అక్కడే వాళ్లు గోగును,
అతని సైన్యాలన్నిటినీ పాతిపెడతారు, వాళ్లు
దాన్ని హమోను-గోగు లోయ*[c] అని పిలుస్తారు.
12 వాళ్లను పాతిపెట్టి, దేశాన్ని శుభ్రం చేయ
డానికి[d] ఇశ్రాయేలు ఇంటివాళ్లకు ఏడు
నెలలు పడుతుంది. 13 దేశంలోని ప్రజలం
దరూ వాళ్లను పాతిపెడతారు. దానివల్ల, నన్ను
నేను మహిమపర్చుకునే రోజున వాళ్లకు కీర్తి
వస్తుంది’[e] అని సర్వోన్నత ప్రభువైన యెహోవా
అంటున్నాడు.

14 “ ‘దేశాన్ని శుభ్రం చేయడం కోసం, దేశం
గుండా ఎప్పుడూ సంచరిస్తూ భూమ్మీద మిగి
లివున్న శవాల్ని పాతిపెట్టడానికి కొంతమంది
మనుషులు నియమించబడతారు. వాళ్లు ఏడు
నెలలపాటు అలా వెదుకుతూ ఉంటారు.
15 దేశం గుండా సంచరించేవాళ్లకు ఎప్పు
డైనా ఒక మనిషి ఎముక కనిపిస్తే, వాళ్లు దాని
పక్కన ఒక గుర్తును పెడతారు. పాతిపెట్టడానికి
నియమించబడినవాళ్లు దాన్ని హమోను-గోగు
లోయలో[f] పాతిపెడతారు. 16 అంతేకాదు,
అక్కడ హమోనా* అనే పేరుగల ఒక నగరం
కూడా ఉంటుంది. అలా వాళ్లు దేశాన్ని శుభ్రం
చేస్తారు.’[g]

39:9 *లేదా “దుడ్డుకర్రలతో” అయ్యుంటుంది. ఆయు
ధాలుగా ఉపయోగించే పదునైన మొన ఉన్న కర్రలు.
39:11 *లేదా “గోగు సైన్యాల లోయ.” 39:16
*“సైన్యాలు” అని అర్థం.

17 “మానవ కుమారుడా, సర్వోన్నత ప్రభు
వైన యెహోవా ఇలా అంటున్నాడు: ‘ప్రతీ రక
మైన పక్షితో, అడవి జంతువులన్నిటితో ఇలా
చెప్పు, “మీరంతా కలిసి రండి. నేను మీ
కోసం ఇశ్రాయేలు పర్వతాల మీద సిద్ధం చేస్తున్న
గొప్ప బలి[a] చుట్టూ పోగవ్వండి. మీరు మాంసం
తింటారు, రక్తం తాగుతారు.[b] **18** మీరు బల
వంతుల మాంసం తింటారు, భూమ్మీది ప్రధా
నుల రక్తం తాగుతారు. వాళ్లంతా బాషానులోని
కొవ్విన జంతువులు అంటే పొట్టేళ్లు, గొర్రెపిల్లలు,
మేకలు, ఎద్దులు. **19** నేను మీ కోసం సిద్ధం
చేసిన బలి కొవ్వును మీరు పీకలదాకా తింటారు,
మత్తెక్కే దాకా రక్తం తాగుతారు.”’
**20** “‘నా బల్ల దగ్గర మీరు గుర్రాల్ని, గుర్రపు
రౌతుల్ని, బలవంతుల్ని, అన్నిరకాల యోధుల్ని
కడుపునిండా తింటారు’[c] అని సర్వోన్నత ప్రభు
వైన యెహోవా అంటున్నాడు.
**21** “‘నేను జనాల మధ్య నా మహిమను
చూపిస్తాను, అప్పుడు జనాలన్నీ నేను తీర్చిన
తీర్పును, నేను వాళ్ల మధ్య ప్రదర్శించిన నా శక్తిని
చూస్తాయి.[d] **22** ఆ రోజు నుండి ఇశ్రాయేలు
ఇంటివాళ్లు నేను తమ దేవుడైన యెహోవా
నని తెలుసుకుంటారు. **23** ఇశ్రాయేలు ఇంటి
వాళ్లు తమ దోషం వల్లే, వాళ్లు నాకు చేసిన
నమ్మకద్రోహం వల్లే చెరలోకి వెళ్లారని జనాలు
తెలుసుకుంటాయి.[e] అందుకే, నేను నా ముఖాన్ని
వాళ్ల నుండి పక్కకు తిప్పుకొని,[f] వాళ్లను తమ
శత్రువుల చేతికి అప్పగించాను,[g] వాళ్లంతా ఖడ్గం
వల్ల చనిపోయారు. **24** వాళ్ల అపవిత్రతను
బట్టి, వాళ్ల అపరాధాల్ని బట్టి నేను వాళ్లను శిక్షిం
చాను, వాళ్ల నుండి నా ముఖం పక్కకు తిప్పు
కున్నాను.’
**25** “కాబట్టి సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా అంటున్నాడు: ‘నేను బందీలుగా వెళ్లిన
యాకోబు ప్రజల్ని వాళ్ల దేశానికి తిరిగి తీసు
కొస్తాను,[h] ఇశ్రాయేలు ఇంటివాళ్లందరి మీద
కరుణ చూపిస్తాను;[i] నా పవిత్రమైన పేరు విష
యంలో ఉత్సాహంతో స్థిరంగా చర్య తీసుకుం
టాను.[j] **26** నాకు చేసిన నమ్మకద్రోహం అంత
టిని బట్టి వాళ్లు అవమానాలపాలైన[k] తర్వాత,
వాళ్లు ఎవరి భయం లేకుండా తమ దేశంలో
సురక్షితంగా నివసిస్తారు.[a] **27** నేను వాళ్లను
జనాల మధ్య నుండి, వాళ్ల శత్రువుల దేశాల
నుండి సమకూర్చి తీసుకొచ్చినప్పుడు,[b] అనేక
జనాల కళ్లముందు వాళ్లమధ్య నన్ను నేను పవిత్ర
పర్చుకుంటాను.’[c]
**28** “‘నేను వాళ్లను జనాల మధ్యకు చెరగా
పంపించి, ఆ తర్వాత వాళ్లలో ఒక్కర్ని కూడా విడి
చిపెట్టకుండా అందర్నీ తమ దేశానికి తిరిగి తీసు
కొచ్చినప్పుడు,[d] నేను తమ దేవుడైన యెహోవా
నని వాళ్లు తెలుసుకుంటారు. **29** నేను ఇక
ఎంతమాత్రం ఇశ్రాయేలు ఇంటివాళ్ల నుండి నా
ముఖం పక్కకు తిప్పుకోను,[e] ఎందుకంటే నేను
వాళ్లమీద నా పవిత్రశక్తిని కుమ్మరిస్తాను’[f] అని
సర్వోన్నత ప్రభువైన యెహోవా చెప్తున్నాడు.”

**40** అది మేము చెరలోకి వెళ్లిన 25వ
సంవత్సరం.[g] ఆ సంవత్సరం ఆరం
భంలో, నెల పదో రోజున, అంటే నగరం కూలి
పోయిన 14వ సంవత్సరంలో,[h] అదే రోజున
యెహోవా చెయ్యి నా మీదికి వచ్చింది, ఆయన
నన్ను నగరానికి తీసుకెళ్లాడు.[i] **2** దేవుని
దర్శనాల ద్వారా ఆయన నన్ను ఇశ్రాయేలు
దేశంలోకి తీసుకొచ్చి, చాలా ఎత్తైన ఒక పర్వతం
మీద ఉంచాడు;[j] దానిమీద దక్షిణం వైపున నగరం
లాంటి ఒక నిర్మాణం కనిపించింది.
**3** ఆయన నన్ను అక్కడికి తీసుకొచ్చినప్పుడు,
రాగిలా మెరుస్తున్న ఒక మనిషి నాకు కని
పించాడు.[k] అతను చేతిలో కొలనూలు, కొల
కర్ర* పట్టుకొని[l] ద్వారంలో నిలబడివున్నాడు.
**4** అతను నాతో ఇలా అన్నాడు: “మానవ
కుమారుడా, జాగ్రత్తగా గమనించు, శ్రద్ధగా
విను, నేను చూపించే ప్రతీదాని మీద మన
సుపెట్టు; అందుకే నువ్వు ఇక్కడికి తీసుకురా
బడ్డావు. నువ్వు చూసే ప్రతీది ఇశ్రాయేలు ఇంటి
వాళ్లకు చెప్పాలి.”[m]
**5** నేను చూసినప్పుడు, ఆలయం* బయట
చుట్టూ ఒక గోడ కనిపించింది. ఆ మనిషి చేతిలో

**39వ అధ్యా.**
a యెష 34:6-8; యిర్మీ 46:10; జెఫ 1:7
b ప్రక 19:17, 18
c యెహె 38:4-6; హగ్గ 2:22; ప్రక 19:17, 18
d నిర్గ 14:4; యెహె 38:16; మలా 1:11
e 2ది 7:21, 22
f ద్వితీ 31:18; యెష 59:2
g లేవీ 26:24, 25; ద్వితీ 32:30
h యెహె 34:13
i హోషే 1:11; జెక 1:16
j యెహె 36:21
k దాని 9:16

**2వ వరుస**
a లేవీ 26:5, 6
b యిర్మీ 30:10; ఆమో 9:14; జెఫ 3:20
c యెష 5:16; యెహె 36:23
d ద్వితీ 30:4
e యెష 45:17; యెష 54:8; యిర్మీ 29:14
f యెష 32:14, 15; యోవే 2:28

**40వ అధ్యా.**
g 2రా 24:15, 16
h 2రా 25:8-10; యెహె 33:21
i యెహె 8:3
j యెష 2:2
k యెహె 1:5, 7; దాని 10:5, 6
l యెహె 47:3; జెక 2:1, 2; ప్రక 11:1; ప్రక 21:15
m యెహె 43:10

**40:3** *అనుబంధం B14 చూడండి. **40:5** *అక్ష., “మందిరం.” 40-48 అధ్యాయాల్లో “మందిరం” అనే మాట ఆలయ భవన సముదాయాన్ని గానీ, అసలు ఆలయ భవనాన్ని గానీ సూచించినప్పుడు అలా చెప్ప బడింది.

ఆరు మూరల (ప్రతీ మూరకు ఒక బెత్తెడు
జతచేయబడింది)* పొడవు ఉన్న ఒక కొలకర్ర
ఉంది. అతను ఆ గోడను కొలవడం మొదలు
పెట్టాడు, అది ఒక కొలకర్ర మందం, ఒక కొల
కర్ర ఎత్తు ఉంది.
**6** తర్వాత అతను తూర్పు వైపున్న ద్వారం
దగ్గరికి వచ్చి,[a] దాని మెట్లు ఎక్కాడు. అతను ఆ
ద్వారం గడపను కొలిచినప్పుడు అది ఒక
కొలకర్ర వెడల్పు ఉంది, మరో గడప కూడా
ఒక కొలకర్ర వెడల్పు ఉంది. **7** కాపలాదా
రుల గదుల్లో ఒక్కొక్కటి ఒక కొలకర్ర పొడవు,
ఒక కొలకర్ర వెడల్పు ఉంది; కాపలాదారుల
గదుల్లో[b] ఒకదానికీ ఇంకోదానికీ మధ్య ఐదు
మూరల దూరం ఉంది. ఆలయం వైపున్న ద్వారం
వసారా పక్కన ఉన్న ద్వారం గడప ఒక కొల
కర్ర ఉంది.
**8** అతను ఆలయం వైపున్న ద్వారం వసా
రాను కొలిచాడు, అది ఒక కొలకర్ర ఉంది.
**9** తర్వాత అతను ద్వారం వసారాను కొలిచాడు,
అది ఎనిమిది మూరలు ఉంది; అతను దాని
పక్కస్తంభాల్ని కొలిచాడు, అవి రెండు మూరలు
ఉన్నాయి; ద్వారం వసారా ఆలయం వైపు ఉంది.
**10** తూర్పు ద్వారానికి ఇటువైపు మూడు
కాపలాదారుల గదులు, అటువైపు మూడు కాప
లాదారుల గదులు ఉన్నాయి. ఆ మూడు గదుల
కొలత ఒక్కటే, రెండు వైపులా ఉన్న వాటి పక్క
స్తంభాల కొలత కూడా ఒక్కటే.
**11** తర్వాత అతను ద్వారప్రవేశం వెడల్పును
కొలిచాడు, అది 10 మూరలు ఉంది; ద్వారం
పొడవు 13 మూరలు.
**12** రెండువైపులా ఉన్న కాపలాదారుల
గదుల ముందు చుట్టుగోడ ఉన్న ప్రాంతం ఒక
మూర ఉంది. రెండువైపులా ఉన్న కాపలాదారుల
గదుల్లో ప్రతీది ఆరు మూరలు ఉంది.
**13** తర్వాత అతను, కాపలాదారుల గదుల్లో
ఒకదాని పైకప్పు* నుండి మరోదాని పైకప్పు
వరకు ద్వారం వెడల్పు కొలిచాడు, అది 25
మూరలు ఉంది; ఆ గదులు ఒకదాని
కొకటి ఎదురెదురుగా ఉన్నాయి.[a] **14** తర్వాత
అతను పక్కస్తంభాల్ని కొలిచాడు, వాటి ఎత్తు
60 మూరలు; తర్వాత అతను ప్రాంగణం
చుట్టూ ఉన్న ద్వారాల్లోని పక్కస్తంభాల్ని కొలి
చాడు. **15** ద్వారప్రవేశం ముందుభాగం నుండి
ఆలయం వైపున్న ద్వారం వసారా ముందుభాగం
వరకు 50 మూరలు ఉంది.
**16** ద్వారం లోపల రెండువైపులా ఉన్న
కాపలాదారుల గదులకు, వాటి స్తంభాలకు కిటి
కీలు*[b] ఉన్నాయి. వసారాల లోపల కూడా
అన్నివైపులా కిటికీలు ఉన్నాయి, పక్కస్తంభాల
మీద ఖర్జూర చెట్ల రూపాలు[c] ఉన్నాయి.
**17** తర్వాత అతను నన్ను బయటి ప్రాంగ
ణంలోకి తీసుకొచ్చాడు; నేను అక్కడ భోజనాల
గదుల్ని,[d] ప్రాంగణం చుట్టూ రాళ్లు పరిచిన
దారిని చూశాను. దానిమీద 30 భోజనాల
గదులు ఉన్నాయి. **18** ద్వారాల పక్కన ఉన్న
ఈ దారి వెడల్పు, ద్వారాల పొడవుతో సమానం.
ఇది దిగువ దారి.
**19** తర్వాత అతను, కింది ద్వారం ముందు
భాగం నుండి లోపలి ప్రాంగణానికి వెళ్లే ద్వారం
వరకు దూరం* కొలిచాడు. అది తూర్పు వైపు,
ఉత్తరం వైపు 100 మూరలు ఉంది.
**20** బయటి ప్రాంగణానికి ఉత్తరం వైపు
ఒక ద్వారం ఉంది; అతను దాని పొడ
వును, వెడల్పును కొలిచాడు. **21** దాని రెండు
వైపులా మూడుమూడు కాపలాదారుల గదులు
ఉన్నాయి. దాని పక్కస్తంభాల కొలత, వసారా
కొలత మొదటి ద్వారంలోని వాటి కొలతలతో
సమానం. ఈ ద్వారం పొడవు 50 మూరలు,
వెడల్పు 25 మూరలు. **22** దాని కిటికీల
కొలత, వసారా కొలత, ఖర్జూర చెట్ల[e] కొలత
తూర్పు ద్వారంలోని వాటి కొలతతో సమానం.
దాన్ని ఎక్కడానికి ఏడు మెట్లు ఉన్నాయి, దాని
వసారా వాటికి ఎదురుగా ఉంది.
**23** ఉత్తర ద్వారానికి ఎదురుగా లోపలి
ప్రాంగణంలో ఒక ద్వారం ఉంది, అలాగే తూర్పు
ద్వారానికి ఎదురుగా కూడా ఒక ద్వారం ఉంది.

**40వ అధ్యా.**
*a* యెహె 40:10 యెహె 43:1, 4 యెహె 46:1, 2
*b* 1ది 9:26, 27

**2వ వరుస**
*a* యెహె 40:20, 21
*b* 1రా 6:4 యెహె 41:26
*c* 1రా 6:35
*d* 1ది 28:12
*e* యెహె 41:20, 26

**40:5** *ఇవి పొడవైన మూరలు. అనుబంధం B14 చూడండి. **40:13** *కాపలాదారుల గది గోడ పైభాగాన్ని సూచిస్తుండవచ్చు. **40:16** *లేదా "బయటివైపు ఇరుకుగా, లోపలి వైపు వెడల్పుగా ఉండే కిటికీలు." **40:19** *అక్ష., "వెడల్పు."

అతను ద్వారానికీ ద్వారానికీ మధ్య దూరం కొలి
చాడు, అది 100 మూరలు ఉంది.

**24** తర్వాత అతను నన్ను దక్షిణం వైపుకు
తీసుకొచ్చాడు, నాకు దక్షిణం వైపు ఒక ద్వారం[a]
కనిపించింది. అతను దాని పక్కస్తంభాల్ని, వసా
రాను కొలిచాడు; వాటి కొలత మిగతావాటి
కొలతతో సమానం. **25** దానికి రెండువైపులా,
అలాగే దాని వసారాకు మిగతా వాటికున్న కిటి
కీల లాంటి కిటికీలు ఉన్నాయి. దాని పొడవు
50 మూరలు, వెడల్పు 25 మూరలు.
**26** దాన్ని ఎక్కడానికి ఏడు మెట్లు ఉన్నాయి,[b]
దాని వసారా వాటికి ఎదురుగా ఉంది. రెండువై
పులా పక్కస్తంభాల మీద ఖర్జూర చెట్ల రూపాలు
ఉన్నాయి.

**27** లోపలి ప్రాంగణంలో దక్షిణం వైపుకు ఒక
ద్వారం ఉంది; అతను దక్షిణం వైపు ద్వారానికీ
ద్వారానికీ మధ్య దూరం కొలిచాడు, అది
100 మూరలు ఉంది. **28** ఆ తర్వాత అతను
నన్ను దక్షిణ ద్వారం గుండా లోపలి ప్రాంగణం
లోకి తీసుకొచ్చాడు; అతను దక్షిణ ద్వారాన్ని
కొలిచాడు, దాని కొలత మిగతావాటి కొలతతో
సమానం. **29** దాని కాపలాదారుల గదుల,
పక్కస్తంభాల, వసారా కొలత మిగతావాటి కొల
తతో సమానం. దానికి రెండువైపులా, అలాగే
దాని వసారాకు కిటికీలు ఉన్నాయి. దాని
పొడవు 50 మూరలు, వెడల్పు 25 మూరలు.[c]
**30** చుట్టూ ఉన్న ద్వారాలన్నిటికీ వసారాలు
ఉన్నాయి; వాటి పొడవు 25 మూరలు, వెడల్పు
5 మూరలు. **31** దాని వసారా బయటి
ప్రాంగణం వైపుకు ఉంది, దాని పక్కస్తంభాల మీద
ఖర్జూర చెట్ల రూపాలు ఉన్నాయి;[d] దాన్ని ఎక్క
డానికి ఎనిమిది మెట్లు ఉన్నాయి.[e]

**32** అతను తూర్పు దిక్కు నుండి నన్ను లోపలి
ప్రాంగణంలోకి తెచ్చినప్పుడు ఆ ద్వారాన్ని
కొలిచాడు, దాని కొలత మిగతావాటి కొలతతో
సమానం. **33** దాని కాపలాదారుల గదుల,
పక్కస్తంభాల, వసారా కొలత మిగతావాటి కొల
తతో సమానం. దానికి రెండువైపులా, అలాగే
దాని వసారాకు కిటికీలు ఉన్నాయి. దాని
పొడవు 50 మూరలు, వెడల్పు 25 మూరలు.
**34** దాని వసారా బయటి ప్రాంగణం వైపుకు
ఉంది, దాని రెండు పక్కస్తంభాల మీద ఖర్జూర
చెట్ల రూపాలు ఉన్నాయి; దాన్ని ఎక్కడానికి ఎని
మిది మెట్లు ఉన్నాయి.

**35** తర్వాత అతను నన్ను ఉత్తర ద్వారంలోకి
తెచ్చి,[a] దాన్ని కొలిచాడు; దాని కొలత మిగతా
వాటి కొలతతో సమానం. **36** దాని కాపలా
దారుల గదుల, పక్కస్తంభాల, వసారా కొలత
మిగతావాటి కొలతతో సమానం. దానికి రెండు
వైపులా కిటికీలు ఉన్నాయి. దాని పొడవు
50 మూరలు, వెడల్పు 25 మూరలు. **37** దాని
పక్కస్తంభాలు బయటి ప్రాంగణం వైపుకు
ఉన్నాయి, దాని రెండు పక్కస్తంభాల మీద
ఖర్జూర చెట్ల రూపాలు ఉన్నాయి; దాన్ని ఎక్క
డానికి ఎనిమిది మెట్లు ఉన్నాయి.

**38** ద్వారాల పక్కస్తంభాలకు దగ్గర్లో ఒక భోజ
నాల గది ఉంది, దానికి ఒక గుమ్మం ఉంది;
అక్కడ సంపూర్ణ దహనబలి జంతువుల మాంసం
కడుగుతారు.[b]

**39** ద్వారం వసారాకు రెండువైపులా రెండు
రెండు బల్లలు ఉన్నాయి, వాటిమీద సంపూర్ణ
దహనబలి జంతువుల్ని,[c] పాపపరిహారార్థ బలి
జంతువుల్ని,[d] అపరాధ పరిహారార్థ బలి జంతు
వుల్ని[e] వధిస్తారు. **40** ఉత్తర ద్వారానికి వెళ్లే
దారిలో, ద్వారప్రవేశం బయట రెండురెండు
బల్లలు ఉన్నాయి. అంతేకాదు ద్వారం వసారా
అవతలి వైపు కూడా రెండురెండు బల్లలు
ఉన్నాయి. **41** ద్వారానికి ఒక్కోవైపు నాలుగు
బల్లల చొప్పున మొత్తం ఎనిమిది బల్లలు
ఉన్నాయి, వాటిమీద బలి జంతువుల్ని వధిస్తారు.
**42** సంపూర్ణ దహనబలుల కోసం ఉపయోగించే
నాలుగు బల్లలు రాతి బల్లలు. వాటి పొడవు
మూరన్నర, వెడల్పు మూరన్నర, ఎత్తు మూర.
దహనబలి జంతువుల్ని, బలుల్ని వధించే పని
ముట్లను వాటిమీద ఉంచుతారు. **43** లోపలి
గోడల నిండా బెత్తెడు వెడల్పు ఉన్న పిడులు
ఉన్నాయి; బల్లల మీద అర్పణల మాంసం
ఉంచుతారు.

**44** లోపలి ద్వారం బయట గాయకుల[f] భోజ
నాల గదులు ఉన్నాయి; అవి లోపలి ప్రాంగ
ణంలో ఉత్తర ద్వారం దగ్గర ఉన్నాయి, వాటి
గుమ్మాలు దక్షిణం వైపుకు ఉన్నాయి. తూర్పు

**40వ అధ్యా.**
a యెహె 46:9
b యెహె 40:20, 22
c యెహె 40:20, 21
d యెహె 40:16
e యెహె 40:32, 34 యెహె 40:35, 37

**2వ వరుస**
a యెహె 44:4
b లేవీ 8:21
c లేవీ 1:3, 6 లేవీ 8:20 యెహె 43:18
d లేవీ 4:3, 4
e లేవీ 5:6 లేవీ 7:1 యెహె 42:13 యెహె 44:29
f 1ది 6:31, 32

ద్వారం దగ్గర మరో భోజనాల గది ఉంది, దాని
గుమ్మం ఉత్తరం వైపుకు ఉంది.
**45** అతను నాతో ఇలా అన్నాడు: “దక్షిణం
వైపుకు గుమ్మం ఉన్న ఈ భోజనాల గది,
ఆలయ సేవల్ని చూసుకునే యాజకులది.[a]
**46** ఉత్తరం వైపుకు గుమ్మం ఉన్న భోజనాల
గది, బలిపీఠం దగ్గరి సేవల్ని చూసుకునే
యాజకులది.[b] వాళ్లు సాదోకు కుమారులు,[c]
యెహోవాను సమీపించి ఆయనకు పరిచారం
చేయడానికి నియమించబడిన లేవీయులు.”[d]
**47** తర్వాత అతను లోపలి ప్రాంగణాన్ని కొలి
చాడు. దాని పొడవు 100 మూరలు, వెడల్పు
100 మూరలు; అది చతురస్రాకారంలో ఉంది.
ఆలయం ముందు బలిపీఠం ఉంది.
**48** తర్వాత అతను నన్ను ఆలయ వసారా
లోకి[e] తీసుకొచ్చి, వసారా ప్రవేశం దగ్గరున్న
పక్కస్తంభాల్ని కొలిచాడు; ఒక్కో స్తంభం మందం
ఐదు మూరలు, వెడల్పు మూడు మూరలు. ఒక
స్తంభం కుడివైపున ఉంది, ఇంకో స్తంభం ఎడమ
వైపున ఉంది.
**49** వసారా పొడవు 20 మూరలు, వెడల్పు
11* మూరలు. ప్రజలు మెట్లు ఎక్కి దానిలోకి
వచ్చేవాళ్లు. రెండువైపులా ఉన్న ఆ పక్కస్తంభాల
పక్కన మరో రెండు స్తంభాలు ఉన్నాయి.[f]

**41** తర్వాత అతను నన్ను పవిత్రమైన
స్థలం బయటి గదిలోకి* తీసు
కొచ్చి, పక్కస్తంభాల్ని కొలిచాడు; ఒకటి కుడివై
పున ఉంది, ఇంకొకటి ఎడమవైపున ఉంది. ప్రతీ
స్తంభం మందం ఆరు మూరలు,# **2** వెడల్పు
ఐదు మూరలు. ప్రవేశం వెడల్పు పది మూరలు.
అతను ఆలయం పొడవును, వెడల్పును కొలి
చాడు; దాని పొడవు 40 మూరలు, వెడల్పు 20
మూరలు.
**3** తర్వాత అతను లోపలికి* వెళ్లి, ప్రవేశం
రెండు పక్కస్తంభాల్ని కొలిచాడు; వాటి మందం
రెండు మూరలు, వెడల్పు ఏడు మూరలు.
ప్రవేశం వెడల్పు ఆరు మూరలు. **4** తర్వాత
అతను పవిత్రమైన స్థలం బయటి గదికి ఎదు
రుగా ఉన్న గదిని కొలిచాడు; దాని పొడవు
20 మూరలు, వెడల్పు 20 మూరలు.[a] అప్పుడు
అతను నాతో ఇలా అన్నాడు: “ఇది అతి పవిత్ర
స్థలం.”[b]
**5** తర్వాత అతను ఆలయ గోడను కొలి
చాడు, దాని మందం ఆరు మూరలు. ఆలయం
చుట్టూ ఉన్న గదుల వెడల్పు నాలుగు మూరలు.[c]
**6** పక్కన ఉన్న ఆ గదులు మూడు అంతస్తుల్లో
ఉన్నాయి, ప్రతీ అంతస్తులో 30 గదులు
ఉన్నాయి. ఆ పక్కగదుల దూలాలు ఆలయ
గోడ లోపలికి చొచ్చుకెళ్లకుండా, అవి ఆలయ
గోడకు ఉన్న ఆధారాల మీద ఆనుకున్నాయి.[d]
**7** కింది అంతస్తు నుండి పై అంతస్తులకు వెళ్లే
కొద్దీ ఆ గదుల వెడల్పు పెరుగుతుంది.[e] కింది
అంతస్తు నుండి రెండో అంతస్తుకి, అక్కడి నుండి
మూడో అంతస్తుకి వెళ్లడానికి ఆలయానికి రెండు
వైపులా వలయాకారంలో మెట్లు ఉన్నాయి.
**8** ఆలయం కింద, చుట్టూ ఎత్తైన గచ్చు ఉంది,
దాని పక్కగదుల పునాదులు నేల నుండి పై
మూల వరకు ఆరు మూరల కొలకర్ర
అంత ఉన్నాయి. **9** పక్కగదుల బయటి గోడ
మందం ఐదు మూరలు. ఆ గచ్చు మీద పక్కగ
దుల పొడవునా ఒక ఖాళీ స్థలం ఉంది,* అది
కూడా ఆలయంలో భాగమే.
**10** ఆలయానికి, భోజనాల గదులకు[f] మధ్య
రెండువైపులా 20 మూరల స్థలం ఉంది.
**11** పక్కగదులకు, ఖాళీ స్థలానికి మధ్య ఉత్తరం
వైపు ఒక ప్రవేశం ఉంది, అలాగే దక్షిణం వైపు
ఇంకో ప్రవేశం ఉంది. చుట్టూ ఆ ఖాళీ స్థలం
వెడల్పు ఐదు మూరలు ఉంది.
**12** పడమటి వైపు ఖాళీ ప్రదేశానికి ఎదురుగా
ఉన్న భవనం వెడల్పు 70 మూరలు, పొడవు 90
మూరలు; చుట్టూ ఆ భవనం గోడ మందం ఐదు
మూరలు.
**13** అతను ఆలయాన్ని కొలిచాడు, దాని
పొడవు 100 మూరలు. ఖాళీ ప్రదేశం, ఆ

**40వ అధ్యా.**
a సం 3:6-8; 1ది 9:22, 23; కీర్త 134:1
b లేవీ 6:12, 13; సం 18:5; 2ది 13:10, 11
c 1రా 2:35; యెహె 43:19
d సం 16:39, 40; యెహె 44:15, 16
e 1రా 6:3; 2ది 3:4
f 1రా 7:21

**2వ వరుస**

**41వ అధ్యా.**
a 1రా 6:20; 2ది 3:8
b నిర్గ 26:33
c 1రా 6:5
d 1రా 6:6, 10
e 1రా 6:8
f 1ది 28:12

**40:49** *లేదా “12” అయ్యుంటుంది. **41:1** *అక్ష., “ఆలయం.” 41, 42 అధ్యాయాల్లో ఈ పదం పవిత్రమైన స్థలం బయటి గదిని (పవిత్ర స్థలాన్ని); లేదా పవిత్రమైన స్థలం మొత్తాన్ని (పవిత్ర స్థలం, అతి పవిత్ర స్థలంతో పాటు ఆలయాన్ని) సూచిస్తుంది. #ఇవి పొడవైన మూరలు. అనుబంధం B14 చూడండి. **41:3** *అంటే, పవిత్రమైన స్థలం లోపలి గదిలోకి, లేదా అతి పవిత్ర స్థలంలోకి.

**41:9** *ఆలయం చుట్టూ నడవడానికి సన్నని దారి అని తెలుస్తోంది.

భవనం,* దాని గోడలు కలిపి 100 మూరల
పొడవు ఉన్నాయి. 14 తూర్పు వైపు ఆలయ
ముందుభాగం, ఖాళీ ప్రదేశం మొత్తం వెడల్పు
100 మూరలు.

15 అతను వెనక ఖాళీ ప్రదేశం వైపు భవనం
పొడవును కొలిచాడు, రెండువైపులా ఉన్న దాని
వరండాలతో పాటు అది 100 మూరలు ఉంది.

అతను పవిత్రమైన స్థలం బయటి గదిని,
పవిత్రమైన స్థలం లోపలి గదిని,[a] ప్రాంగణ వసా
రాల్ని కూడా కొలిచాడు, 16 అలాగే గడ
పల్ని, కిటికీల్ని,*[b] ఆ మూడు స్థలాల్లో ఉన్న
వరండాల్ని కొలిచాడు. గడప దగ్గర నేల నుండి
కిటికీల వరకు చెక్క పలకలతో[c] కప్పబడి
వుంది, కిటికీలు కూడా కప్పబడివున్నాయి.
17 ప్రవేశం పైభాగం కొలతల్ని, ఆలయం
లోపలి కొలతల్ని, బయటి కొలతల్ని, చుట్టూ
ఉన్న గోడ కొలతల్ని తీసుకోవడం జరిగింది.
18 దాని మీద కెరూబులు,[d] ఖర్జూర చెట్లు[e]
చెక్కబడివున్నాయి; ప్రతీ రెండు కెరూబుల
మధ్య ఒక ఖర్జూర చెట్టు ఉంది, ప్రతీ కెరూ
బుకు రెండు ముఖాలు ఉన్నాయి. 19 ఒక
పక్క ఉన్న ఖర్జూర చెట్టు వైపు మనిషి ముఖం,
ఇంకోపక్క ఉన్న ఖర్జూర చెట్టు వైపు సింహం
ముఖం ఉన్నాయి.[f] ఆలయం అంతటా అవి
అలాగే చెక్కబడివున్నాయి. 20 అడుగుభాగం
నుండి ప్రవేశం పైభాగం వరకు పవిత్రమైన స్థలం
గోడ మీద కెరూబులు, ఖర్జూర చెట్లు చెక్కబడి
వున్నాయి.

21 పవిత్రమైన స్థల ద్వారబంధాలు* చతు
రస్రాకారంలో ఉన్నాయి.[g] పవిత్ర స్థలం# ముందు
భాగంలో, 22 చెక్క బలిపీఠం[h] లాంటిది ఒకటి
ఉంది; దాని ఎత్తు మూడు మూరలు, పొడవు
రెండు మూరలు. దానికి మూల కర్రలు
ఉన్నాయి; దాని అడుగుభాగం,* పక్క భాగాలు
చెక్కతో చేయబడ్డాయి. అప్పుడు అతను నాతో
ఇలా అన్నాడు: "ఇది యెహోవా ఎదుట
ఉన్న బల్ల."[a]

23 పవిత్రమైన స్థలం బయటి గదికీ, అతి
పవిత్ర స్థలానికీ రెండేసి తలుపులు ఉన్నాయి.[b]
24 ఆ తలుపులకు మడత రెక్కలు ఉన్నాయి,
ప్రతీ తలుపుకు రెండు రెక్కలు ఉన్నాయి.
25 గోడల మీద ఉన్నట్టే పవిత్రమైన స్థలం తలు
పుల మీద కూడా కెరూబుల, ఖర్జూర చెట్ల
రూపాలు చెక్కబడివున్నాయి.[c] అంతేకాదు, వసా
రాకు బయటివైపు చెక్కతో చేసిన చూరు ఉంది.
26 వసారాకు రెండువైపులా, ఆలయ పక్క
గదుల పొడవునా, చూరుల మీద కిటికీలు,*[d]
ఖర్జూర చెట్ల రూపాలు ఉన్నాయి.

**42** అతను నన్ను ఉత్తరం వైపుగా
బయటి ప్రాంగణంలోకి తీసుకొ
చ్చాడు.[e] తర్వాత అతను ఖాళీ ప్రదేశం పక్కన,
భవనానికి ఉత్తరం వైపున్న[f] భోజనశాల[g] దగ్గ
రికి నన్ను తీసుకొచ్చాడు. 2 ఉత్తర ప్రవేశం
దగ్గర దాని పొడవు 100 మూరలు,* వెడల్పు
50 మూరలు. 3 అది లోపలి ప్రాంగణా
నికీ, బయటి ప్రాంగణం దారికీ మధ్యలో ఉంది.
ఈ లోపలి ప్రాంగణం వెడల్పు 20 మూరలు.[h]
భోజనశాల వరండాలు ఒకదానికొకటి ఎదు
రెదురుగా, మూడు అంతస్తుల్లో ఉన్నాయి.
4 భోజనశాల గదుల ముందు నడవడానికి ఒక
దారి ఉంది;[i] దాని వెడల్పు 10 మూరలు,
పొడవు 100 మూరలు.* ఆ గదుల గుమ్మాలు
ఉత్తరం వైపుకు ఉన్నాయి. 5 వరండాల వల్ల
భవనం పై అంతస్తులో ఉన్న భోజనాల గదులు
కింది, మధ్య అంతస్తుల్లో ఉన్న భోజనాల గదుల
కన్నా కాస్త ఇరుకుగా ఉన్నాయి. 6 ఎందు
కంటే అవి మూడు అంతస్తుల్లో ఉన్నాయి,
కానీ ప్రాంగణాలకు ఉన్నలాంటి స్తంభాలు వాటికి
లేవు. అందుకే పై అంతస్తుల్లోని గదులు, కింది

**41:13** *అంటే, పవిత్రమైన స్థలానికి పడమటి వైపున్న భవనం. **41:16** *లేదా "బయటివైపు ఇరుకుగా, లోపలివైపు వెడల్పుగా ఉండే కిటికీల్ని." **41:21** *అక్ష., "ద్వారబంధం." ఇది పవిత్ర స్థలం గుమ్మాన్ని సూచిస్తుందని తెలుస్తోంది. #అతి పవిత్ర స్థలాన్ని సూచిస్తుందని తెలుస్తోంది. **41:22** *అక్ష., "పొడవు."

**41:26** *లేదా "బయటివైపు ఇరుకుగా, లోపలివైపు వెడల్పుగా ఉండే కిటికీలు." **42:2** *ఇవి పొడవైన మూరలు. అనుబంధం B14 చూడండి. **42:4** *గ్రీకు సెప్టువజింటు ప్రకారం, "100 మూరల పొడవు." హీబ్రూ మూలపాఠంలో, "ఒక మూర దారి" అని ఉంది. అనుబంధం B14 చూడండి.

**41వ అధ్యా.**
a 2ది 3:8; యెహె 41:4
b 1రా 6:4
c 1రా 6:15; 2ది 3:5
d 1రా 6:29; 1రా 7:36; 2ది 3:7
e యెహె 40:16
f యెహె 1:5, 10; ప్రక 4:7
g 1రా 6:33
h నిర్గ 30:1; 1రా 7:48; ప్రక 8:3

**2వ వరుస**
a యెహె 44:16; మలా 1:7
b 1రా 6:31-35
c యెహె 41:17, 18
d యెహె 40:16

**42వ అధ్యా.**
e యెహె 40:2
f యెహె 41:12, 15
g యెహె 42:13
h యెహె 41:10
i యెహె 42:10, 11

అంతస్తుల్లోని గదుల కన్నా తక్కువ స్థలంలో కట్ట
బడ్డాయి.

**7** బయటి ప్రాంగణం వైపున్న భోజనాల
గదుల పక్కన ఉన్న రాతిగోడ 50 మూరల
పొడవు ఉంది, ఆ గోడ ఇతర భోజనాల గదు
లకు ఎదురుగా ఉంది. **8** ఎందుకంటే, బయటి
ప్రాంగణం వైపున్న భోజనాల గదుల వరుస
50 మూరల పొడవు ఉంది, కానీ పవిత్రమైన
స్థలం వైపున్న భోజనాల గదుల వరుస 100
మూరల పొడవు ఉంది. **9** బయటి ప్రాంగ
ణంలో నుండి ఆ భోజనాల గదుల్లోకి రావడానికి
వాటికి తూర్పు వైపున ఒక ప్రవేశమార్గం ఉంది.

**10** ప్రాంగణం రాతిగోడ లోపలివైపు,*
తూర్పున ఖాళీ ప్రదేశానికీ భవనానికీ పక్కన
కూడా కొన్ని భోజనాల గదులు ఉన్నాయి.[a]
**11** ఉత్తరం వైపున్న భోజనాల గదులకు ఉన్నట్టే
వాటి ముందు కూడా నడవడానికి ఒక దారి
ఉంది.[b] వాటి పొడవు, వెడల్పు, బయటికి వెళ్లే
దారులు, నమూనాలు కూడా మిగతావాటిలాగే
ఉన్నాయి. వాటి ప్రవేశాలు **12** దక్షిణం వైపు
గుమ్మాలు ఉన్న భోజనాల గదుల ప్రవేశాల్లా
ఉన్నాయి. తూర్పు వైపున, రాతిగోడ ముందున్న
దారి ప్రారంభంలో ఒక ప్రవేశమార్గం ఉంది,
దానిగుండా లోపలికి వెళ్లవచ్చు.[c]

**13** తర్వాత అతను నాతో ఇలా అన్నాడు:
“ఖాళీ ప్రదేశం పక్కన ఉత్తరం వైపు, దక్షిణం వైపు
ఉన్న భోజనాల గదులు[d] పవిత్రమైన భోజనాల
గదులు. యెహోవాను సమీపించే యాజకులు
అక్కడ అతి పవిత్రమైన అర్పణలు తింటారు.[e]
అది పవిత్రమైన చోటు కాబట్టి వాళ్లు అక్కడ
అతి పవిత్రమైన అర్పణల్ని అంటే ధాన్యార్ప
ణల్ని, పాపపరిహారార్థ బలుల్ని, అపరాధ పరి
హారార్థ బలుల్ని పెడతారు.[f] **14** యాజకులు
లోపలికి ప్రవేశించాక, తాము పరిచారం చేస్తు
న్నప్పుడు వేసుకున్న బట్టలతో పవిత్ర స్థలంలో
నుండి బయటి ప్రాంగణంలోకి వెళ్లకూడదు,[g]
ఎందుకంటే అవి పవిత్రమైన బట్టలు. ప్రజలకు
అనుమతి ఉన్న స్థలాల్లోకి వెళ్లేటప్పుడు యాజ
కులు వేరే బట్టలు వేసుకుంటారు.”

**15** అతను లోపలి ఆలయ ప్రాంతాన్ని కొల
వడం ముగించాక, నన్ను తూర్పు ద్వారం గుండా
బయటికి తీసుకొచ్చాడు;[a] అతను ఆ ప్రాంత
మంతా కొలిచాడు.

**16** అతను తూర్పు వైపును కొలకర్రతో* కొలి
చాడు. అది ఒకవైపు నుండి ఇంకోవైపు వరకు
500 కొలకర్రల పొడవు ఉంది.

**17** అతను ఉత్తరం వైపును కొలకర్రతో కొలి
చాడు, అది 500 కొలకర్రల పొడవు ఉంది.

**18** అతను దక్షిణం వైపును కొలకర్రతో కొలి
చాడు, అది 500 కొలకర్రల పొడవు ఉంది.

**19** అతను పడమటి వైపును కొలకర్రతో
కొలిచాడు, అది 500 కొలకర్రల పొడవు ఉంది.

**20** అతను దాన్ని నాలుగు వైపులా కొలి
చాడు. పవిత్రమైన దాన్ని, సాధారణమైన దాన్ని
వేరు చేయడానికి[b] దాని చుట్టూ ఒక గోడ ఉంది;[c]
దాని పొడవు 500 కొలకర్రలు, వెడల్పు 500
కొలకర్రలు.[d]

**43** తర్వాత అతను నన్ను తూర్పు ద్వారం
దగ్గరికి తీసుకొచ్చాడు.[e] **2** అక్కడ
నేను ఇశ్రాయేలు దేవుని మహిమ తూర్పు వైపు
నుండి రావడం[f] చూశాను, ఆయన స్వరం ప్రవా
హాల శబ్దంలా ఉంది;[g] ఆయన మహిమ వల్ల
భూమి ప్రకాశించింది.[h] **3** నేను చూసింది,
నేను* నగరాన్ని నాశనం చేయడానికి వచ్చి
నప్పుడు చూసిన దర్శనంలా ఉంది. అది కెబారు
నది దగ్గర నేను చూసిన దానిలా కనిపించింది;[i]
దాంతో నేను నేల మీద సాష్టాంగపడ్డాను.

**4** అప్పుడు యెహోవా మహిమ తూర్పు
ద్వారం గుండా ఆలయంలోకి ప్రవేశించింది.[j]
**5** ఒక శక్తి* నన్ను లేపి లోపలి ప్రాంగణంలోకి
తీసుకొచ్చింది, ఆలయం యెహోవా మహిమతో
నిండివుండడం నేను చూశాను.[k] **6** అప్పుడు
ఆలయంలో నుండి ఒక వ్యక్తి నాతో మాట్లా
డడం నేను విన్నాను, ఆ మనిషి వచ్చి నా
పక్కన నిలబడ్డాడు.[l] **7** ఆయన నాతో ఇలా
అన్నాడు:

“మానవ కుమారుడా, ఇది నా సింహా
సనం ఉండే స్థలం,[m] నేను నా పాదాలు

**42వ అధ్యా.**
a యెహె 41:12, యెహె 42:1
b యెహె 42:4
c యెహె 42:9
d యెహె 42:1
e లేవీ 6:14, 16, లేవీ 7:1, 6, లేవీ 24:8, 9, సం 18:10, యెహె 40:46
f సం 18:9, నెహె 13:5
g నిర్గ 28:40, నిర్గ 29:8, 9, యెహె 44:19

**2వ వరుస**
a యెహె 40:6
b లేవీ 10:10, యెహె 44:23, 2కొ 6:17
c యెహె 40:5
d యెహె 45:1, 2

**43వ అధ్యా.**
e యెహె 40:6, యెహె 44:1
f యెహె 9:3, యెహె 11:23
g యెహె 1:24, యోహా 12:28, 29
h యెష 6:3, యెహె 10:4
i యెహె 1:3, 4
j యెహె 10:19, యెహె 44:1, 2
k నిర్గ 40:34, 1రా 8:10
l యెహె 40:3
m యెష 6:1, యిర్మీ 3:17, యెహె 1:26

42:10 *అక్ష., “వెడల్పులో.”

42:16 *అనుబంధం B14 చూడండి. 43:3 *లేదా “ఆయన” అయ్యుంటుంది. 43:5 *ఇక్కడ ఉపయోగించిన హీబ్రూ పదం పవిత్రశక్తిని గానీ ఒక దేవదూతను గానీ సూచించవచ్చు.

నిలిపే స్థలం.[a] ఇక్కడే నేను ఇశ్రాయేలీయుల
మధ్య ఎప్పటికీ నివసిస్తాను.[b] ఇశ్రాయేలు
ఇంటివాళ్లూ, వాళ్ల రాజులూ తమ ఆధ్యాత్మిక
వ్యభిచారంతో, వాళ్ల రాజులు చనిపోయిన
ప్పుడు వాళ్ల కళేబరాలతో నా పవిత్రమైన
పేరును ఇక అపవిత్రపర్చరు.[c] **8** వాళ్లు నా
గడప పక్కనే తమ గుళ్ల గడపల్ని, నా ద్వార
బంధాల పక్కనే వాళ్ల గుళ్ల ద్వారబంధాల్ని పెట్టి
తమ అసహ్యమైన పనులతో నా పవిత్రమైన
పేరును అపవిత్రపర్చారు; నాకూ వాటికీ మధ్య
కేవలం ఒక గోడే అడ్డుగా ఉంది.[d] వాళ్లు అలా
చేశారు కాబట్టి నేను కోపంతో వాళ్లను తుడిచి
పెట్టేశాను.[e] **9** ఇప్పుడు వాళ్లు తమ
ఆధ్యాత్మిక వ్యభిచారాన్ని, తమ రాజుల కళేబ
రాల్ని నాకు దూరంగా పెట్టాలి, అలాచేస్తే నేను
ఎప్పటికీ వాళ్ల మధ్య నివసిస్తాను.[f]

**10** "మానవ కుమారుడా, ఇశ్రాయేలు ఇంటి
వాళ్లు తమ తప్పుల్ని బట్టి సిగ్గుపడేలా[g] నువ్వు
ఆలయం గురించి వాళ్లకు వివరంగా చెప్పు,[h]
వాళ్లు దాని నమూనాను పరిశీలించాలి.*
**11** ఒకవేళ వాళ్లు తాము చేసిన దానంతటి
గురించి సిగ్గుపడితే, నువ్వు వాళ్లకు ఆలయ
రేఖాచిత్రాన్ని, దాని నమూనాను, బయటికీ లోప
లికీ వెళ్లే దారుల్ని తెలియజేయాలి.[i] వాళ్లకు దాని
రేఖాచిత్రాలు, శాసనాలు, నియమాలు అన్ని
టినీ చూపించు. వాళ్ల కళ్లముందు వాటిని
రాయి. అప్పుడు వాళ్లు దాని రేఖాచిత్రాన్ని గమ
నించి, దాని శాసనాల్ని పాటించగలుగుతారు.[j]
**12** ఇది ఆలయానికి సంబంధించిన నియమం.
పర్వతం మీద ఆలయం చుట్టూ ఉన్న ప్రాంత
మంతా అతి పవిత్రం.[k] ఇదిగో! ఇది ఆలయానికి
సంబంధించిన నియమం.

**13** "ఇవి మూర (ప్రతీ మూరకు ఒక
బెత్తెడు జతచేయబడింది)* కొలత ప్రకారం బలి
పీఠానికి సంబంధించిన కొలతలు.[l] దాని అడు
గుభాగం ఒక మూర ఎత్తు, ఒక మూర వెడల్పు
ఉంది. దానికి నాలుగువైపులా జేనడు# చూరు
ఉంది. ఇది బలిపీఠం అడుగుభాగం. **14** నేల
మీదున్న ఆ అడుగుభాగం మీద చుట్టూ ఒక
అంచు ఉంది, దాని ఎత్తు రెండు మూరలు,
వెడల్పు ఒక మూర. ఈ చిన్న అంచు మీద
చుట్టూ పెద్ద అంచు ఉంది, దాని ఎత్తు నాలుగు
మూరలు, వెడల్పు ఒక మూర. **15** బలిపీఠం
కొలిమి నాలుగు మూరల ఎత్తు ఉంది, బలి
పీఠం కొలిమి నుండి నాలుగు కొమ్ములు పైకి
ఉన్నాయి.[a] **16** బలిపీఠం కొలిమి చతురస్రా
కారంలో ఉంది, దాని పొడవు 12 మూరలు,
వెడల్పు 12 మూరలు.[b] **17** దాని చుట్టూ
ఉన్న అంచు 14 మూరల పొడవు, 14 మూరల
వెడల్పు ఉంది; దాని చుట్టూ ఉన్న చూరు అర
మూర ఉంది, దాని అడుగుభాగం అన్నివైపులా
ఒక మూర ఉంది.

"దాని మెట్లు తూర్పు వైపుకు ఉన్నాయి."

**18** తర్వాత అతను నాతో ఇలా అన్నాడు:
"మానవ కుమారుడా, సర్వోన్నత ప్రభువైన
యెహోవా ఇలా అంటున్నాడు: 'సంపూర్ణ దహన
బలులు అర్పించడానికి, రక్తాన్ని చిలకరించ
డానికి బలిపీఠాన్ని చేసేటప్పుడు ఈ నిర్దేశాలు
పాటించాలి.'[c]

**19** "'నాకు పరిచారం చేయడానికి నన్ను
సమీపించే సాదోకు వంశస్థులైన లేవి యాజకు
లకు[d] నువ్వు పాపపరిహారార్థ బలిగా మందలో
నుండి ఒక కోడెదూడను ఇవ్వాలి'[e] అని
సర్వోన్నత ప్రభువైన యెహోవా చెప్తున్నాడు.
**20** 'నువ్వు దాని రక్తంలో కొంచెం తీసుకొని,
బలిపీఠం నాలుగు కొమ్ముల మీద, దాని చుట్టూ
ఉన్న అంచు నాలుగు మూలల మీద, అలాగే
చుట్టూ ఉన్న చూరు మీద రాయాలి. అలా నువ్వు
బలిపీఠాన్ని పాపం నుండి శుద్ధి చేసి, దానికి
ప్రాయశ్చిత్తం చేస్తావు.[f] **21** తర్వాత పాపపరి
హారార్థ బలిని అంటే కోడెదూడను తీసుకుని,
ఆలయంలో నిర్ణయించబడిన చోట, పవిత్రమైన
స్థలం బయట దాన్ని కాల్చేయాలి.[g] **22** రెండో
రోజు నువ్వు ఏ లోపంలేని మేకపోతును పాప
పరిహారార్థ బలిగా అర్పించాలి; వాళ్లు కోడె
దూడతో శుద్ధి చేసినట్టే బలిపీఠాన్ని పాపం
నుండి శుద్ధి చేస్తారు.'

**23** "'నువ్వు దాన్ని పాపం నుండి శుద్ధి
చేశాక, మందలో నుండి ఏ లోపంలేని ఒక

---

**43:10** *అక్ష., "కొలవాలి." **43:13** *ఇవి పొడ
వైన మూరలు. అనుబంధం B14 చూడండి. #దాదాపు
22.2 సెంటీమీటర్లు (8.75 అంగుళాలు). అనుబంధం
B14 చూడండి.

**43వ అధ్యా.**
*a* 1ది 28:2
*b* నిర్గ 29:45; కీర్త 68:16; కీర్త 132:14; యోవే 3:17
*c* యెహె 39:7; జెక 13:2
*d* యెహె 8:3
*e* దాని 9:12
*f* యెహె 37:23; యెహె 37:26; 2కొ 6:16
*g* యెహె 16:63
*h* యెహె 40:4
*i* యెహె 44:5
*j* యెహె 11:19, 20; యెహె 36:27
*k* కీర్త 93:5; యెహె 40:2; యెహె 42:20
*l* నిర్గ 27:1; 2ది 4:1

**2వ వరుస**
*a* నిర్గ 27:2; ప్రక 9:13
*b* నిర్గ 38:1; 2ది 4:1
*c* నిర్గ 40:29; లేవీ 1:5; లేవీ 8:18-21; యెహె 45:19
*d* యెహె 40:46; యెహె 44:15; యెహె 48:11
*e* నిర్గ 29:10; లేవీ 8:14
*f* నిర్గ 29:36, 37; లేవీ 8:15; హెబ్రీ 9:23
*g* నిర్గ 29:14; లేవీ 8:17; హెబ్రీ 13:11

కోడెదూడను, ఏ లోపంలేని పొట్టేలును అర్పిం
చాలి. **24** నువ్వు వాటిని యెహోవా సన్ని
ధికి తేవాలి; అప్పుడు యాజకులు వాటి
మీద ఉప్పు చల్లి,[a] యెహోవాకు సంపూర్ణ దహన
బలిగా అర్పిస్తారు. **25** ఏడురోజుల పాటు
నువ్వు ప్రతీరోజు ఒక మేకపోతును పాపపరి
హారార్థ బలిగా అర్పించాలి,[b] అలాగే మందలో
నుండి ఒక కోడెదూడను, ఒక పొట్టేలును
అర్పించాలి; నువ్వు ఏ దోషంలేని* జంతువుల్ని
అర్పించాలి. **26** ఏడురోజుల పాటు వాళ్లు బలి
పీఠానికి ప్రాయశ్చిత్తం చేయాలి, వాళ్లు దాన్ని
శుద్ధి చేసి ప్రతిష్ఠించాలి. **27** ఆ రోజులు
పూర్తయ్యాక, ఎనిమిదో రోజున[c] అలాగే అప్పటి
నుండి యాజకులు మీ* సంపూర్ణ దహన
బలుల్ని, సమాధాన బలుల్ని బలిపీఠం మీద
అర్పిస్తారు; నేను మీ విషయంలో సంతో
షిస్తాను'[d] అని సర్వోన్నత ప్రభువైన యెహోవా
అంటున్నాడు."

**44** అతను నన్ను తూర్పు వైపున్న పవిత్ర
మైన స్థలం బయటి ద్వారం దగ్గరికి
తీసుకొచ్చాడు,[e] ఆ ద్వారం మూయబడివుంది.[f]
**2** అప్పుడు యెహోవా నాతో ఇలా అన్నాడు:
"ఈ ద్వారం మూయబడే ఉంటుంది. ఇది తెర
వబడదు, ఏ మనిషీ దీని గుండా ప్రవేశించడు;
ఎందుకంటే ఇశ్రాయేలు దేవుడైన యెహోవా దాని
గుండా ప్రవేశించాడు.[g] కాబట్టి అది మూయబడే
ఉండాలి. **3** అయితే ప్రధానుడు యెహోవా
సన్నిధిలో భోజనం చేయడానికి అందులో
కూర్చుంటాడు,[h] ఎందుకంటే అతను ప్రధానుడు.
అతను ద్వారం వసారా గుండా లోపలికి వస్తాడు,
దాని గుండా బయటికి వెళ్తాడు."[i]

**4** తర్వాత అతను ఉత్తర ద్వారం గుండా
నన్ను ఆలయం ముందు భాగంలోకి తీసు
కొచ్చాడు. నేను చూసినప్పుడు, యెహోవా
ఆలయం యెహోవా మహిమతో నిండివుండడం
కనిపించింది.[j] దాంతో నేను నేలమీద సాష్టాంగ
పడ్డాను.[k] **5** అప్పుడు యెహోవా నాతో
ఇలా అన్నాడు: "మానవ కుమారుడా,
మనసుపెట్టి గమనించు; యెహోవా ఆల
యానికి సంబంధించిన శాసనాలు, నియ
మాల గురించి నేను నీకు చెప్పబోయే ప్రతీది
జాగ్రత్తగా విను. ఆలయ ప్రవేశ ద్వారాన్ని,
పవిత్రమైన స్థలం నుండి బయటికి వెళ్లే దారు
లన్నిటినీ జాగ్రత్తగా గమనించు.[a] **6** నువ్వు
తిరుగుబాటుదారులైన ఇశ్రాయేలు ఇంటివాళ్లతో
ఇలా చెప్పాలి, 'సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా అంటున్నాడు: "ఇశ్రాయేలు ఇంటివాళ్లారా,
ఇప్పటివరకు మీరు చేసిన అసహ్యమైన పనులు
చాలు. **7** మీరు హృదయంలోనూ శరీరం
లోనూ సున్నతిలేని పరదేశుల్ని నా పవిత్రమైన
స్థలంలోకి తీసుకొచ్చినప్పుడు, వాళ్లు నా ఆల
యాన్ని అపవిత్రపరుస్తున్నారు. ఒకవైపు మీరు
మీ హేయమైన పనులన్నిటితో నా ఒప్పం
దాన్ని భంగపరుస్తూ మరోవైపు నాకు రొట్టెను,
కొవ్వును, రక్తాన్ని అర్పిస్తున్నారు. **8** మీరు
నా పవిత్రమైన వాటిని చూసుకోలేదు.[b] బదు
లుగా నా పవిత్రమైన స్థలంలోని బాధ్యతల్ని
నిర్వహించడానికి మీరు వేరేవాళ్లను నియమిస్తు
న్నారు."'

**9** "'సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: "హృదయంలోనూ శరీరంలోనూ
సున్నతిలేని, ఇశ్రాయేలులో నివసించే ఏ పరదేశీ
నా పవిత్రమైన స్థలంలోకి రాకూడదు."'

**10** "'తమ అసహ్యమైన విగ్రహాల్ని* అను
సరించడానికి ఇశ్రాయేలీయులు నన్ను విడిచి
పెట్టినప్పుడు నాకు దూరంగా వెళ్లిపోయిన లేవీ
యులు[c] తమ దోషశిక్షను భరిస్తారు.
**11** వాళ్లు నా పవిత్రమైన స్థలంలో పరిచార
కులుగా ఉంటూ, ఆలయ ద్వారాల్ని పర్యవే
క్షిస్తారు,[d] ఆలయం దగ్గర పరిచారం చేస్తారు.
వాళ్లు ప్రజల కోసం సంపూర్ణ దహనబలి
జంతువుల్ని, బలి జంతువుల్ని వధిస్తారు, ప్రజల
ముందు నిలబడి వాళ్లకు పరిచారం చేస్తారు.
**12** వాళ్లు ఇశ్రాయేలు ఇంటివాళ్ల అసహ్యమైన
విగ్రహాల ఎదుట నిలబడి వాళ్లకు పరిచారం
చేశారు, అలా వాళ్లు తడబడి పాపం చేసేందుకు
కారణమయ్యారు[e] కాబట్టి నేను వాళ్లకు వ్యతిరే
కంగా నా చెయ్యి ఎత్తి ప్రమాణం చేశాను, వాళ్లు

**43వ అధ్యా.**
a లేవీ 2:13
b నిర్గ 29:35
c లేవీ 9:1
d యెహె 20:40

**44వ అధ్యా.**
e యెహె 43:1
f యెహె 46:1
g యెహె 43:2
h ద్వితీ 12:5, 7
i యెహె 46:2
j యెష 6:1-3 యెహె 10:4
k యెహె 1:27, 28 యెహె 3:23

**2వ వరుస**
a యెహె 40:4
b లేవీ 22:2 సం 18:2, 3
c 2రా 23:8, 9 2ది 29:1, 5 నెహె 9:34 యిర్మీ 23:11 యెహె 8:5
d 1ది 26:1
e యెష 9:16 మలా 2:8

**43:25** *లేదా "పరిపూర్ణ." **43:27** *అంటే, ప్రజల.

**44:10** *ఇక్కడ ఉపయోగించిన హీబ్రూ పదం పేడకు సంబంధించినది. తిరస్కార భావాన్ని వ్యక్తం చేసేందుకు దాన్ని వాడతారు.

ఖచ్చితంగా తమ దోషశిక్షను భరిస్తారు' అని
సర్వోన్నత ప్రభువైన యెహోవా అంటున్నాడు.
**13** 'వాళ్లు నాకు యాజకులుగా సేవ చేయ
డానికి నన్ను సమీపించరు; నా పవిత్రమైన
వాటి దగ్గరికి గానీ, అతి పవిత్రమైన వాటి దగ్గ
రికి గానీ రారు. తాము చేసిన అసహ్య
మైన పనుల్ని బట్టి వాళ్లు అవమానం పొందు
తారు. **14** కానీ నేను వాళ్లను ఆలయ
బాధ్యతల్ని చూసుకునేవాళ్లుగా నియమిస్తాను;
వాళ్లు ఆలయ సేవల్ని, అందులో జరగాల్సిన
పనులన్నిటినీ చూసుకుంటారు.'[a]

**15** "'ఇశ్రాయేలీయులు నన్ను విడిచిపెట్టి
నప్పుడు, నా పవిత్రమైన స్థలంలోని బాధ్యతల్ని
చూసుకున్న సాదోకు వంశస్థులైన లేవి యాజ
కులు[b] నాకు పరిచారం చేయడానికి నన్ను
సమీపిస్తారు, వాళ్లు నాకు కొవ్వును,[c] రక్తాన్ని
అర్పించడానికి నా ముందు నిలబడతారు' అని
సర్వోన్నత ప్రభువైన యెహోవా చెప్తున్నాడు.
**16** 'వాళ్లే నా పవిత్రమైన స్థలంలోకి ప్రవే
శిస్తారు, నా బల్ల దగ్గరికి వచ్చి నాకు పరిచారం
చేస్తారు;[d] నా విషయంలో తమ బాధ్యతల్ని
నిర్వర్తిస్తారు.[e]

**17** "'వాళ్లు లోపలి ప్రాంగణం ద్వారాల్లోకి
ప్రవేశించేటప్పుడు నారవస్త్రాలు వేసుకోవాలి.[f]
వాళ్లు లోపలి ప్రాంగణం ద్వారాల్లో గానీ, దాని
లోపల గానీ పరిచారం చేసేటప్పుడు ఎలాంటి
ఉన్ని వస్త్రాలు వేసుకోకూడదు. **18** తమ
తలలకు నార తలపాగాలు పెట్టుకోవాలి, పొడ
వైన నార లాగులు వేసుకోవాలి.[g] చెమట
పుట్టించేదేదీ వాళ్లు వేసుకోకూడదు. **19** వాళ్లు
బయటి ప్రాంగణంలోకి, అంటే ప్రజలు ఉండే
బయటి ప్రాంగణంలోకి వెళ్లేముందు, తాము పరి
చారం చేస్తున్నప్పుడు వేసుకున్న బట్టల్ని తీసేసి,[h]
వాటిని పవిత్ర భోజనాల గదుల్లో పెట్టాలి.[i]
వాళ్లు తమ బట్టలతో ప్రజల్ని పవిత్రుల్ని చేయ
కుండా ఉండడం కోసం వేరే బట్టలు వేసుకో
వాలి. **20** వాళ్లు తమ తలల్ని బోడి చేసుకో
కూడదు,[j] లేదా తలవెంట్రుకల్ని పొడుగ్గా
పెరగనివ్వకూడదు, వాళ్లు తమ తలవెంట్రుకల్ని
కత్తిరించుకోవాలి. **21** యాజకులు లోపలి
ప్రాంగణంలోకి ప్రవేశించేటప్పుడు ద్రాక్షారసం
తాగకూడదు.[a] **22** వాళ్లు విధవరాలిని గానీ
విడాకులైన స్త్రీని గానీ పెళ్లి చేసుకోకూడదు;
అయితే ఇశ్రాయేలు సంతతికి చెందిన కన్యను
గానీ, చనిపోయిన ఒక యాజకుడి భార్యను
గానీ పెళ్లి చేసుకోవచ్చు.'[b]

**23** "'వాళ్లు పవిత్రమైన దానికీ, సాధారణ
మైన దానికీ ఉన్న తేడా నా ప్రజలకు నేర్పిం
చాలి; అశుద్ధమైన దానికీ, శుద్ధమైన దానికీ
మధ్య తేడా వాళ్లకు బోధించాలి.[c] **24** వాళ్లు
న్యాయమూర్తులుగా ఉంటూ వ్యాజ్యాల్ని పరిష్క
రించాలి;[d] నా న్యాయనిర్ణయాల ప్రకారం తీర్పు
తీర్చాలి.[e] నా పండుగలన్నిటికీ సంబంధించిన
నా నియమాల్ని, శాసనాల్ని పాటించాలి; నా
విశ్రాంతి రోజుల్ని పవిత్రపర్చాలి. **25** వాళ్లు
అపవిత్రులు కాకుండా ఉండేలా చనిపోయిన వ్యక్తి
దగ్గరికి వెళ్లకూడదు. అయితే తమ తండ్రి గానీ,
తల్లి గానీ, కుమారుడు గానీ, కూతురు గానీ,
సహోదరుడు గానీ, పెళ్లికాని సహోదరి గానీ
చనిపోతే వాళ్లకోసం తమను తాము అపవిత్ర
పర్చుకోవచ్చు. **26** ఒక యాజకుడు శుద్ధు
డైన తర్వాత, అతను మళ్లీ పరిచారం
చేయాలంటే ఏడురోజులు ఆగాలి. **27** అతను
పవిత్ర స్థలంలో సేవ చేయడానికి, పవిత్ర స్థలం
లోకి, లోపలి ప్రాంగణంలోకి ప్రవేశించే
రోజున అతను తన పాపపరిహారార్థ బలిని అర్పిం
చాలి'[f] అని సర్వోన్నత ప్రభువైన యెహోవా
అంటున్నాడు.

**28** "'వాళ్ల స్వాస్థ్యం ఇదే: నేనే వాళ్ల
స్వాస్థ్యం.[g] నువ్వు ఇశ్రాయేలులో వాళ్లకు ఏ
ఆస్తీ ఇవ్వకూడదు, ఎందుకంటే నేనే వాళ్ల
ఆస్తి. **29** వాళ్లు ధాన్యార్పణల్ని, పాపపరిహా
రార్థ బలుల్ని, అపరాధ పరిహారార్థ బలుల్ని
తింటారు;[h] ఇశ్రాయేలులో సమర్పించబడిన
ప్రతీది వాళ్లదే అవుతుంది.[i] **30** మీ మొదటి
పంటలో, మీరు ఇచ్చే ప్రతీ విధమైన కాను
కల్లో శ్రేష్ఠమైనవి యాజకులకు చెందుతాయి.[j]
మీ దంచిన ధాన్యంలో ప్రథమఫలాల్ని మీరు
యాజకుడికి ఇవ్వాలి.[k] దానివల్ల మీ ఇంటి
వాళ్లందరికీ దీవెన వస్తుంది.[l] **31** చనిపోయిన
లేదా చీల్చబడిన పక్షిని గానీ జంతువును గానీ
యాజకులు తినకూడదు.'[m]

**44వ అధ్యా.**
a సం 18:2, 4
b యెహె 40:46, యెహె 48:9, 11
c లేవీ 3:14-16
d యెహె 41:21, 22
e సం 18:7
f నిర్గ 28:39, 42, లేవీ 16:4
g నిర్గ 28:40, 42
h యెహె 42:14
i యెహె 42:13
j లేవీ 21:1, 5

**2వ వరుస**
a లేవీ 10:9
b లేవీ 21:10, 14
c మలా 2:7
d ద్వితీ 17:9
e 1ది 23:3, 4, 2ది 19:8
f లేవీ 4:3
g సం 18:20, ద్వితీ 18:1, యెహె 45:4
h లేవీ 6:17, 18, లేవీ 7:1, 6, 1కొ 9:13
i లేవీ 27:21, సం 18:14
j నిర్గ 23:19, సం 18:8, 12, సం 18:26, 27, ద్వితీ 18:4
k సం 15:20, నెహె 10:35-37
l సామె 3:9, 10, మలా 3:10
m నిర్గ 22:31, లేవీ 22:3, 8

45 “‘మీరు దేశాన్ని స్వాస్థ్యంగా పంచి
ఇచ్చేటప్పుడు,[a] దేశంలో ఒక పవిత్ర
మైన భాగాన్ని యెహోవాకు కానుకగా ఇవ్వాలి.[b]
దాని పొడవు 25,000 మూరలు,* వెడల్పు
10,000 మూరలు ఉండాలి.[c] ఆ# ప్రాంత
మంతా పవిత్రమైన భాగంగా ఉంటుంది.
2 అందులో చతురస్రాకారంలో ఒక పవిత్ర స్థలం
ఉంటుంది, దాని పొడవు 500 మూరలు,
వెడల్పు 500 మూరలు;[d] దానికి అన్నివైపులా
50 మూరల వెడల్పు గల ఒక పచ్చిక మైదానం
ఉంటుంది.[e] 3 ఈ ప్రాంతం నుండి నువ్వు
25,000 మూరల పొడవు, 10,000 మూరల
వెడల్పు ఉన్న స్థలాన్ని కొలవాలి; అందులో
ఆలయం* ఉంటుంది, అది అతి పవిత్రమైన స్థలం.
4 అది యాజకులకు, అంటే యెహోవాకు పరి
చారం చేయడానికి ఆయన్ని సమీపించే ఆలయ*
పరిచారకులకు[f] చెందిన పవిత్రమైన భాగంగా
ఉంటుంది.[g] ఈ స్థలం వాళ్లు ఇళ్లు కట్టుకునే
స్థలంగా, ఆలయం కోసం పవిత్ర స్థలంగా
ఉంటుంది.

5 “‘అలాగే ఆలయంలో పరిచారం చేసే లేవీ
యుల కోసం 25,000 మూరల పొడవు,
10,000 మూరల వెడల్పు గల ఒక స్థలం
ఉంటుంది;[h] వాళ్లు 20 భోజనాల గదుల్ని[i] తమ
స్వాస్థ్యంగా పొందుతారు.

6 “‘నువ్వు నగర స్వాస్థ్యంగా 25,000
మూరల పొడవు (పవిత్రమైన కానుకకు సమాం
తరంగా), అలాగే 5,000 మూరల వెడల్పు గల
ఒక ప్రాంతాన్ని ఇవ్వాలి.[j] అది ఇశ్రాయేలు ఇంటి
వాళ్లందరికీ చెందుతుంది.

7 “‘పవిత్రమైన కానుకకు, నగరానికి నియ
మించబడిన స్థలానికీ రెండువైపులా ప్రధానుడి
స్థలం ఉంటుంది. అది పవిత్రమైన కానుకకు,
నగర స్వాస్థ్యానికి పక్కన ఉంటుంది. అది పడ
మటి వైపు, తూర్పు వైపు ఉంటుంది. పడమటి
సరిహద్దు నుండి తూర్పు సరిహద్దు వరకు దాని
పొడవు ఒక గోత్రానికి చెందిన ప్రాంతమంత
ఉంటుంది.[k] 8 ఈ ప్రాంతం ఇశ్రాయేలులో
అతని స్వాస్థ్యంగా ఉంటుంది. నా ప్రధానులు
ఇక నా ప్రజల్ని బాధించరు;[a] వాళ్లవాళ్ల గోత్రాల
ప్రకారం ఇశ్రాయేలు ఇంటివాళ్లకు దేశాన్ని
ఇస్తారు.’[b]

9 “సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: ‘ఇశ్రాయేలు ప్రధానులారా, మీరు
చాలా దూరం వెళ్లారు!’

“‘దౌర్జన్యం చేయడం, అణచివేయడం ఆపి,
నీతిన్యాయాల్ని జరిగించండి.[c] నా ప్రజల ఆస్తిని
లాక్కోవడం మానేయండి’[d] అని సర్వోన్నత
ప్రభువైన యెహోవా చెప్తున్నాడు. 10 ‘మీరు
ఖచ్చితమైన త్రాసుల్ని, ఖచ్చితమైన ఈఫా కొల
తను,* ఖచ్చితమైన బాత్‌ కొలతను* ఉపయో
గించాలి.[e] 11 ఈఫా కొలతకు, బాత్‌ కొల
తకు ఖచ్చితమైన కొలమానం ఉండాలి. బాత్‌
కొలత హోమర్‌లో* పదోవంతు ఉండాలి,
ఈఫా కొలత హోమర్‌లో పదోవంతు ఉండాలి.
హోమర్‌ ప్రామాణిక కొలమానంగా ఉంటుంది.
12 ఒక షెకెల్*[f] 20 గీరాలు* ఉండాలి. 20
షెకెల్‌లు, 25 షెకెల్‌లు, 15 షెకెల్‌లు కలిపి
మీకు ఒక మనెగా# ఉండాలి.’

13 “‘మీరు అర్పించాల్సిన కానుక ఇది:
ప్రతీ హోమర్‌ గోధుమల్లో నుండి ఈఫాలో ఆరో
వంతు, ప్రతీ హోమర్‌ బార్లీలో నుండి
ఈఫాలో ఆరోవంతు ఇవ్వాలి. 14 నూనెను
బాత్‌ కొలత ప్రకారం ఇవ్వాలి. ఒక బాత్‌ ఒక
కొర్‌లో* పదోవంతుతో సమానం, పది బాత్‌లు
ఒక హోమర్‌ అవుతాయి, ఎందుకంటే పది
బాత్‌లు ఒక హోమర్‌తో సమానం. 15 ఇశ్రా
యేలు పశు సంపదలో, ప్రతీ 200 గొర్రెల్లో
నుండి ఒక గొర్రెను ఇవ్వాలి. ప్రజల కోసం
ప్రాయశ్చిత్తం చేయడానికి[g] ఇవి ధాన్యార్పణగా,[h]
సంపూర్ణ దహనబలిగా,[i] సమాధాన బలులుగా[j]
ఉపయోగించబడతాయి’ అని సర్వోన్నత ప్రభు
వైన యెహోవా అంటున్నాడు.

16 “‘దేశంలోని ప్రజలందరూ ఇశ్రాయేలు
లోని ప్రధానుడికి ఈ కానుక ఇవ్వాలి.[k]
17 పండుగ సమయాల్లో, అమావాస్య
రోజుల్లో, విశ్రాంతి రోజుల్లో,[l] ఇశ్రాయేలు
ఇంటివాళ్ల నియామక పండుగ రోజు
లన్నిట్లో[m] అర్పించే సంపూర్ణ దహనబలుల,[n]

**45:1** *ఇవి పొడవైన మూరలు. అనుబంధం B14 చూడండి. #లేదా “దాని సరిహద్దుల లోపల ఉన్న.” **45:3, 4** *లేదా “పవిత్రమైన స్థలం.”

**45:10-12, 14** *అనుబంధం B14 చూడండి. **45:12** #లేదా “మినా.” అనుబంధం B14 చూడండి.

**45వ అధ్యా.**
a యెహో 14:1, 2; యెహె 47:21, 22
b యెహె 48:20
c యెహె 48:8, 9
d యెహె 42:20
e యెహో 21:1, 2
f యెహె 40:46
g యెహె 48:10, 11
h యెహె 48:13
i యెహె 40:17
j యెహె 48:15
k యెహె 48:21

**2వ వరుస**
a యెష 32:1; యెష 60:17; యిర్మీ 22:17; యిర్మీ 23:5; యెహె 22:27; యెహె 46:18; మీకా 3:1-3
b యెహో 11:23
c యిర్మీ 22:3; మీకా 6:8; జెక 8:16
d మీకా 2:2
e లేవీ 19:36; సామె 11:1; ఆమో 8:5; మీకా 6:10, 11
f నిర్గ 30:13
g లేవీ 1:4; లేవీ 6:30; హెబ్రీ 9:22
h లేవీ 2:1
i లేవీ 1:10
j లేవీ 3:1
k నిర్గ 30:14
l యెష 66:23
m ద్వితీ 16:16; 2ది 8:12, 13; 2ది 31:3
n 1ది 16:2; 2ది 30:24

ధాన్యార్పణల,[a] పానీయార్పణల[b] బాధ్యత ఆ
ప్రధానుడిదే. ఇశ్రాయేలు ఇంటివాళ్ల తరఫున
ప్రాయశ్చిత్తం చేయడానికి పాపపరిహారార్థ బలి,
ధాన్యార్పణ, సంపూర్ణ దహనబలి, సమాధాన
బలులు ఏర్పాటు చేయాల్సింది అతనే.’

18 “సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: ‘మొదటి నెల, మొదటి రోజున,
నువ్వు మందలో నుండి ఏ లోపంలేని ఒక కోడె
దూడను తీసుకుని, పవిత్రమైన స్థలాన్ని పాపం
నుండి శుద్ధి చేయాలి.[c] 19 యాజకుడు పాప
పరిహారార్థ బలి రక్తంలో నుండి కొంచెం తీసు
కుని, దాన్ని ఆలయ ద్వారబంధాల[d] మీద, బలి
పీఠం చుట్టూ ఉన్న అంచు నాలుగు మూలల
మీద, లోపలి ప్రాంగణ ద్వారపు ద్వారబంధం
మీద పూస్తాడు. 20 పొరపాటున లేదా తెలి
యక పాపం చేసినవాళ్ల కోసం[e] నువ్వు ఆ నెల
ఏడో రోజున ఇలా చేయాలి; అలా నువ్వు ఆల
యాన్ని శుద్ధి చేయాలి.[f]

21 “‘మొదటి నెల, 14వ రోజున మీరు
పస్కా పండుగ ఆచరించాలి.[g] మీరు ఏడురోజుల
పాటు పులవని రొట్టెలు తినాలి.[h] 22 ఆ
రోజున ప్రధానుడు తన కోసం, దేశంలోని ప్రజ
లందరి కోసం పాపపరిహారార్థ బలిగా ఒక కోడె
దూడను ఇస్తాడు.[i] 23 పండుగ జరిగే ఏడు
రోజుల్లో ప్రతీరోజు అతను ఏ లోపంలేని ఏడు
కోడెదూడల్ని, ఏ లోపంలేని ఏడు పొట్టేళ్లను
యెహోవాకు సంపూర్ణ దహనబలిగా ఇస్తాడు;[j]
అలాగే పాపపరిహారార్థ బలిగా ప్రతీరోజు ఒక
మేకపోతును ఇస్తాడు. 24 అంతేకాదు అతను
ధాన్యార్పణగా ప్రతీ కోడెదూడతో పాటు ఒక
ఈఫా పిండిని, ప్రతీ పొట్టేలుతో పాటు ఒక
ఈఫా పిండిని ఇవ్వాలి; అలాగే ప్రతీ ఈఫాకు
ఒక హిన్* నూనెను ఇవ్వాలి.

25 “‘ఏడో నెల 15వ రోజు నుండి, పండుగ
జరిగే ఏడురోజుల పాటు[k] అతను ఇలాంటి
పాపపరిహారార్థ బలిని, సంపూర్ణ దహనబలిని,
ధాన్యార్పణను, నూనెను ఇవ్వాలి.’”

**46** “సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: ‘తూర్పు వైపున్న లోపలి
ప్రాంగణ ద్వారం[l] ఆరు పనిరోజులూ[m] మూయ
బడే ఉండాలి;[a] అయితే విశ్రాంతి రోజున, అమా
వాస్య రోజున అది తెరవబడాలి. 2 ప్రధా
నుడు బయటి ప్రాంగణం నుండి ద్వారం వసారా
గుండా లోపలికి వచ్చి,[b] ద్వారపు ద్వారబంధం
దగ్గర నిలబడతాడు. యాజకులు అతని సంపూర్ణ
దహనబలిని, సమాధాన బలుల్ని అర్పిస్తారు;
అతను ద్వారం గడప దగ్గర వంగి నమస్కారం
చేసి వెళ్లిపోతాడు. అయితే సాయంత్రం వరకు
ఆ ద్వారాన్ని మూయకూడదు. 3 దేశంలోని
ప్రజలు కూడా విశ్రాంతి రోజుల్లో, అమావాస్య
రోజుల్లో ఆ ద్వార ప్రవేశం దగ్గర యెహోవా
ముందు వంగి నమస్కారం చేస్తారు.[c]

4 “‘విశ్రాంతి రోజున ఆ ప్రధానుడు
యెహోవాకు అర్పించే సంపూర్ణ దహనబలిలో,
ఏ లోపంలేని ఏడు మగ గొర్రెపిల్లలు, ఏ లోపం
లేని ఒక పొట్టేలు ఉండాలి.[d] 5 ధాన్యార్పణగా
పొట్టేలుతో పాటు ఒక ఈఫా* పిండిని, మగ గొర్రె
పిల్లలతో పాటు అతను ఇవ్వగలిగింది ఇవ్వాలి;
అలాగే ప్రతీ ఈఫాకు ఒక హిన్* నూనెను
ఇవ్వాలి.[e] 6 అమావాస్య రోజున అర్పించే
అర్పణలో మంద నుండి ఏ లోపంలేని ఒక కోడె
దూడ, ఆరు మగ గొర్రెపిల్లలు, ఒక పొట్టేలు
ఉండాలి; వాటిలో ఏ లోపం ఉండకూడదు.[f]
7 అతను ధాన్యార్పణగా కోడెదూడతో పాటు
ఒక ఈఫా పిండిని, పొట్టేలుతో పాటు ఒక ఈఫా
పిండిని, మగ గొర్రెపిల్లలతో పాటేమో తాను
ఇవ్వగలిగింది ఇవ్వాలి. అలాగే ప్రతీ ఈఫాకు
ఒక హిన్ నూనెను ఇవ్వాలి.

8 “‘ప్రధానుడు లోపలికి ప్రవేశించేటప్పుడు,
ద్వారం వసారా గుండా రావాలి, అదే దారిలో
బయటికి వెళ్లాలి.[g] 9 అయితే దేశ ప్రజలు
పండుగలప్పుడు యెహోవాను ఆరాధించడానికి
ఆయన సన్నిధికి వచ్చినప్పుడు,[h] ఉత్తర ద్వారం[i]
గుండా వచ్చేవాళ్లు దక్షిణ ద్వారం[j] గుండా బయ
టికి వెళ్లాలి; దక్షిణ ద్వారం గుండా వచ్చేవాళ్లు
ఉత్తర ద్వారం గుండా బయటికి వెళ్లాలి; ఎవ్వరూ
తాము వచ్చిన ద్వారం గుండా బయటికి వెళ్ల
కూడదు, బదులుగా దానికి ఎదురుగా ఉన్న
ద్వారం గుండా బయటికి వెళ్లాలి. 10 అయితే
వాళ్ల మధ్య ఉన్న ప్రధానుడి విషయానికొస్తే,
ప్రజలు లోపలికి వచ్చినప్పుడు అతను లోప
లికి రావాలి, వాళ్లు బయటికి వెళ్లేటప్పుడు

**45వ అధ్యా.**
a 1రా 8:64
b 2ది 35:7
c లేవీ 16:16
d యెహె 41:21
e లేవీ 4:27, 28
f లేవీ 16:20
g లేవీ 23:5
h నిర్గ 12:18
i లేవీ 4:13, 14
j లేవీ 23:8
k లేవీ 23:34; ద్వితీ 16:13; 2ది 7:8; జెక 14:16

**46వ అధ్యా.**
l యెహె 40:32
m నిర్గ 20:9

**2వ వరుస**
a యెహె 44:1, 2
b యెహె 44:3
c కీర్త 81:3; యెష 66:23
d సం 28:9, 10; యెహె 45:17
e యెహె 46:11
f సం 28:11-15
g యెహె 46:2
h నిర్గ 23:14; ద్వితీ 16:16
i యెహె 40:20
j యెహె 40:24

45:24; 46:5 *అనుబంధం B14 చూడండి.

అతను బయటికి వెళ్లాలి. 11 పండుగ
లప్పుడు, పండుగ సమయాల్లో ధాన్యార్పణగా
కోడెదూడతో పాటు ఒక ఈఫా పిండిని, పొట్టే
లుతో పాటు ఒక ఈఫా పిండిని, మగ గొర్రెపిల్ల
లతో పాటేమో తాను ఇవ్వగలిగింది ఇవ్వాలి.
అలాగే ప్రతీ ఈఫాకు ఒక హిన్ నూనెను
ఇవ్వాలి.[a]

12 “‘ఒకవేళ ప్రధానుడు యెహోవాకు
స్వేచ్ఛార్పణగా సంపూర్ణ దహనబలిని[b] గానీ
సమాధాన బలుల్ని గానీ ఇస్తే, తూర్పు ద్వారాన్ని
అతని కోసం తెరవాలి; అతను విశ్రాంతి రోజున
ఇచ్చినట్టే తన సంపూర్ణ దహనబలిని, తన సమా
ధాన బలుల్ని ఇస్తాడు.[c] అతను బయటికి వెళ్లి
పోయిన తర్వాత, ఆ ద్వారాన్ని మూసేయాలి.[d]

13 “‘ప్రతీరోజు ఏ లోపంలేని ఒక ఏడాది
మగ గొర్రెపిల్లను యెహోవాకు సంపూర్ణ దహన
బలిగా ఇవ్వాలి.[e] ప్రతీ ఉదయం అలా చేయాలి.
14 దానితోపాటు, ప్రతీ ఉదయం ధాన్యార్పణగా
ఈఫాలో ఆరోవంతు పిండిని ఇవ్వాలి; అలాగే ఆ
మెత్తని పిండి మీద చల్లడానికి హిన్‌లో మూడో
వంతు నూనెను ఇవ్వాలి; ఇది యెహోవాకు
ఎప్పుడూ అర్పించే ధాన్యార్పణ. ఇది శాశ్వత
శాసనం. 15 ఎప్పుడూ అర్పించే సంపూర్ణ
దహనబలిగా ప్రతీ ఉదయం ఒక మగ గొర్రె
పిల్లను, ధాన్యార్పణను, నూనెను ఇవ్వాలి.’

16 “సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: ‘ఒకవేళ ప్రధానుడు తన కుమా
రుల్లో ప్రతీ ఒక్కరికి భూమిని స్వాస్థ్యంగా
బహుమతి ఇస్తే, అది అతని కుమారుల ఆస్తి
అవుతుంది. అది వాళ్లకు వారసత్వ ఆస్తి.
17 అయితే ఒకవేళ అతను తన సేవకుల్లో ఒక
రికి తన స్వాస్థ్యంలో నుండి బహుమతి ఇస్తే,
అది విడుదల సంవత్సరం[f] వరకే ఆ సేవకుడిది
అవుతుంది; ఆ తర్వాత అది ప్రధానుడికి తిరి
గొస్తుంది. అతని కుమారుల స్వాస్థ్యం మాత్రమే
శాశ్వతంగా వాళ్లకు ఉండిపోతుంది. 18 ప్రధా
నుడు ప్రజల్లో ఎవ్వర్నీ వాళ్ల స్వాస్థ్యం నుండి
బలవంతంగా వెళ్లగొట్టి దాన్ని సొంతం చేసుకో
కూడదు. అతను తన ఆస్తిలో నుండే తన కుమా
రులకు స్వాస్థ్యం ఇవ్వాలి. అలా నా ప్రజల్లో
ఏ ఒక్కరూ తమ స్వాస్థ్యం నుండి వెళ్లగొట్టబడ
కుండా ఉంటారు.’ ”

19 తర్వాత అతను నన్ను ఉత్తరం వైపు[a]
గుమ్మాలున్న యాజకుల పవిత్ర భోజనాల గదు
లకు వెళ్లే ద్వారం పక్కనున్న ప్రవేశ మార్గం[b]
గుండా లోపలికి తీసుకొచ్చాడు, అక్కడ పడ
మటి వైపు వెనక భాగంలో నాకు ఒక స్థలం కని
పించింది. 20 అతను నాతో ఇలా అన్నాడు:
“యాజకులు ఇక్కడే అపరాధ పరిహారార్థ బలి
మాంసాన్ని, పాపపరిహారార్థ బలి మాంసాన్ని
ఉడకబెడతారు,[c] ధాన్యార్పణను కాలుస్తారు.
దానివల్ల వాళ్లు దేన్నీ బయటి ప్రాంగణంలోకి
తీసుకెళ్లకుండా, అలా ప్రజల్ని పవిత్రుల్ని చేయ
కుండా ఉంటారు.”[d]

21 అతను నన్ను బయటి ప్రాంగణంలోకి
తీసుకొచ్చి, ప్రాంగణం నాలుగు మూలలకూ నడి
పించాడు. అప్పుడు నాకు బయటి ప్రాంగణం
నాలుగు మూలల్లో ప్రాంగణాలు కనిపించాయి.
22 ప్రాంగణం నాలుగు మూలల్లో నాలుగు
చిన్న ప్రాంగణాలు ఉన్నాయి; వాటి పొడవు 40
మూరలు,* వెడల్పు 30 మూరలు. నాలుగు
ప్రాంగణాల కొలతలు ఒక్కటే. 23 ఆ నాలుగు
ప్రాంగణాల్లో చుట్టూ అరుగులు ఉన్నాయి,
వాటి కింద అర్పణల మాంసాన్ని ఉడకబెట్టడానికి
పొయ్యిలు కట్టబడివున్నాయి. 24 అప్పుడు
అతను నాతో ఇలా అన్నాడు: “ఇవి ఆలయ పరి
చారకులు ప్రజల బలుల మాంసాన్ని ఉడకబెట్టే
స్థలాలు.”[e]

**47** తర్వాత అతను నన్ను మళ్లీ ఆలయ
ప్రవేశం[f] దగ్గరికి తీసుకొచ్చాడు;
ఆలయ గడప కింద నుండి తూర్పు వైపు నీళ్లు
ప్రవహించడం నాకు అక్కడ కనిపించింది,[g] ఎందు
కంటే ఆలయ ముందుభాగం తూర్పు వైపుకు
ఉంది. ఆ నీళ్లు ఆలయ కుడివైపు నుండి కిందికి,
బలిపీఠానికి దక్షిణం వైపుగా ప్రవహిస్తున్నాయి.

2 తర్వాత అతను నన్ను ఉత్తర ద్వారం[h]
గుండా బయటికి తీసుకెళ్లాడు; అతను నన్ను
బయటికి నడిపించి, చుట్టూ తిప్పి తూర్పు
వైపున్న బయటి ద్వారం[i] దగ్గరికి తీసుకొచ్చాడు;
అక్కడ నేను కుడివైపు నుండి నీళ్లు కారడం
చూశాను.

**46వ అధ్యా.**
a యెహె 45:21, 24; యెహె 46:6, 7
b లేవీ 1:3
c యెహె 45:17
d యెహె 46:1, 2
e నిర్గ 29:38; సం 28:3, 5
f లేవీ 25:10

**2వ వరుస**
a యెహె 42:1
b యెహె 42:9
c లేవీ 2:4, 5
d యెహె 44:19
e 2ది 35:13

**47వ అధ్యా.**
f యెహె 41:2
g జెక 13:1; జెక 14:8; ప్రక 22:1
h యెహె 40:20
i యెహె 40:6; యెహె 44:1, 2

46:22 *ఇవి పొడవైన మూరలు. అనుబంధం B14 చూడండి.

3 ఆ మనిషి కొలనూలు చేతపట్టుకొని[a]
తూర్పు వైపు నడుస్తూ 1,000 మూరలు* కొలి
చాడు; తర్వాత నన్ను ఆ నీళ్ల గుండా నడిపిం
చాడు; అవి చీలమండ లోతున్నాయి.

4 తర్వాత అతను ఇంకో 1,000 మూరలు
కొలిచి, నన్ను ఆ నీళ్ల గుండా నడిపించాడు; అవి
మోకాలు లోతున్నాయి.

తర్వాత అతను ఇంకో 1,000 మూరలు
కొలిచి, నన్ను ఆ నీళ్ల గుండా నడిపించాడు; అవి
నడుము లోతున్నాయి.

5 తర్వాత అతను ఇంకో 1,000 మూరలు
కొలిచాడు. అవి నేను నడవలేనంత పెద్ద ప్రవా
హంలా ఉన్నాయి; ఆ నీళ్లు ఎంత లోతుగా ఉన్నా
యంటే ఈత కొడితే తప్ప నడుస్తూ వాటిని
దాటలేం.

6 అతను నాతో ఇలా అన్నాడు: "మానవ
కుమారుడా, ఇది చూశావా?"

తర్వాత అతను నన్ను ఆ ప్రవాహంలో
నుండి ఒడ్డుకు నడిపించాడు. 7 నేను తిరి
గొచ్చినప్పుడు, ఆ ప్రవాహం ఒడ్డున రెండువై
పులా ఎన్నో చెట్లు కనిపించాయి.[b] 8 అప్పుడు
అతను నాతో ఇలా అన్నాడు: "ఈ నీళ్లు తూర్పు
ప్రాంతం వైపు అరాబా*[c] మీదుగా ప్రవహించి
సముద్రంలో# కలుస్తాయి. అవి సముద్రంలో కలి
సినప్పుడు[d] అక్కడి నీళ్లు మంచినీళ్లు అవుతాయి.
9 ఈ నీళ్లు వెళ్లిన ప్రతీచోట జలచరాలన్నీ బ్రతు
కుతాయి. ఈ నీళ్లు ప్రవహించడం వల్ల అక్కడ
విస్తారంగా చేపలు ఉంటాయి. సముద్రంలోని
నీళ్లు మంచినీళ్లు అవుతాయి, ఆ ప్రవాహం వెళ్లిన
ప్రతీచోట అన్నీ బ్రతుకుతాయి.

10 "ఏన్గెదీ[e] నుండి ఏనెగ్లాయీము వరకు
జాలరులు ఆ సముద్రం ఒడ్డున నిలబడి
వుంటారు, అక్కడ వలలు ఆరబెట్టుకోవడానికి
ఒక స్థలం ఉంటుంది. మహా సముద్రంలో*[f]
ఉన్నట్టు దానిలో రకరకాల చేపలు సమృద్ధిగా
ఉంటాయి.

11 "అయితే దాని దగ్గర చిత్తడినేలలు,
బురద స్థలాలు ఉంటాయి, అవి బాగవ్వవు. వాటి
లోని ఉప్పు అలాగే ఉండిపోతుంది.[a]

12 "ప్రవాహం ఒడ్డున రెండువైపులా ఆహారం
ఇచ్చే అన్నిరకాల పండ్ల చెట్లు పెరుగుతాయి.
వాటి ఆకులు వాడిపోవు; ఆ చెట్లు ఫలించకుండా
ఉండవు. అవి ప్రతీ నెల కాపు కాస్తాయి, ఎందు
కంటే పవిత్రమైన స్థలం నుండి ప్రవహించే నీళ్లు[b]
వాటికి అందుతున్నాయి. వాటి పండ్లు ఆహారం
కోసం, వాటి ఆకులు స్వస్థత కోసం ఉపయోగప
డతాయి."[c]

13 సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు: "నువ్వు ఇశ్రాయేలు 12 గోత్రా
లకు స్వాస్థ్యంగా పంచి ఇచ్చే ప్రాంతం ఇదే,
యోసేపుకు రెండు భాగాలు వస్తాయి.[d]
14 మీరు దాన్ని స్వాస్థ్యంగా పొందుతారు, అంద
రికీ సమాన వాటాలు వస్తాయి.* నేను ఈ
దేశాన్ని మీ పూర్వీకులకు ఇస్తానని ప్రమాణం
చేశాను,[e] ఇప్పుడది మీకు స్వాస్థ్యంగా పంచి
ఇవ్వబడింది.

15 "ఇది ఆ దేశం ఉత్తర సరిహద్దు: ఇది
మహా సముద్రం నుండి హెత్లోను[f] మార్గంలో,
సెదాదు[g] మీదుగా, 16 హమాతు,[h] బేరోతా,[i]
దమస్కు-హమాతు ప్రాంతాల మధ్య ఉన్న సిబ్ర
యీము మీదుగా, హవ్రాను[j] సరిహద్దు దగ్గర
ఉన్న హాజేర్-హత్తికోను వరకు వెళ్తుంది.
17 కాబట్టి ఆ సరిహద్దు సముద్రం నుండి ఉత్తరం
వైపు దమస్కు సరిహద్దు మీదుగా, హమాతు[k]
సరిహద్దు మీదుగా హసరేనాను[l] వరకు
ఉంటుంది. ఇది ఉత్తర సరిహద్దు.

18 "తూర్పు సరిహద్దు హవ్రాను, దమస్కుల
మధ్యగా, అలాగే గిలాదుకు,[m] ఇశ్రాయేలు దేశా
నికి మధ్య ఉన్న యొర్దాను మీదుగా సాగు
తుంది. నువ్వు ఉత్తర సరిహద్దు నుండి తూర్పు
సముద్రం# వరకు కొలవాలి. ఇది తూర్పు
సరిహద్దు.

19 "దక్షిణ సరిహద్దు తామారు నుండి మెరీ
బాతు-కాదేషు నీళ్ల[n] వరకు, అక్కడి నుండి
వాగు* వరకు, అక్కడి నుండి మహా సముద్రం
వరకు ఉంటుంది.[o] ఇది దక్షిణ సరిహద్దు.

47:3 *ఇవి పొడవైన మూరలు. అనుబంధం B14 చూడండి. 47:8 *లేదా "ఎడారి మైదానం." 47:8, 18 #అంటే, మృత సముద్రం. 47:10 *అంటే, మధ్యధరా సముద్రం.

47:14 *లేదా "ప్రతీ వ్యక్తి తన సహోదరుడిలాగే స్వాస్థ్యం పొందుతాడు." 47:19 *అంటే, ఐగుప్తు వాగు.

**47వ అధ్యా.**
a యెహె 40:3; ప్రక 21:15
b ప్రక 22:1, 2
c ద్వితీ 4:47, 49
d జెక 14:8
e యెహో 15:20, 62; 2ది 20:2
f సం 34:2, 6

**2వ వరుస**
a ద్వితీ 29:22, 23; కీర్త 107:33, 34; యిర్మీ 17:6
b యెహె 47:1
c ప్రక 22:1, 2
d ఆది 48:5; 1ది 5:1; యెహె 48:5
e ఆది 26:3; ఆది 28:13
f యెహె 48:1
g సం 34:2, 8
h సం 13:21
i 2స 8:8
j యెహె 47:18
k యెహె 48:1
l సం 34:2, 9
m సం 32:1
n ద్వితీ 32:51
o యెహె 48:28

**20** “పడమటి వైపు, దక్షిణ సరిహద్దు నుండి
లెబో-హమాతు*[a] ఎదురుగా ఉన్న చోటు వరకు
మహా సముద్రం సరిహద్దుగా ఉంటుంది. ఇది
పడమటి సరిహద్దు.”

**21** “మీరు ఈ దేశాన్ని మీ మధ్య
అంటే ఇశ్రాయేలు 12 గోత్రాల మధ్య పంచు
కోవాలి. **22** మీరు దీన్ని స్వాస్థ్యంగా పంచు
కోవాలి, అలాగే మీ మధ్య ఉంటూ పిల్లల్ని కన్న
పరదేశులకు స్వాస్థ్యంగా పంచి ఇవ్వాలి. మీరు
పరదేశుల్ని కూడా మీ మధ్య పుట్టిన ఇశ్రా
యేలీయుల్లాగే ఎంచాలి. వాళ్లు మీతోపాటు ఇశ్రా
యేలు గోత్రాల్లో స్వాస్థ్యం పొందుతారు.
**23** ఒక పరదేశి ఏ గోత్రంలో స్థిరపడ్డాడో ఆ
గోత్రానికి చెందిన ప్రాంతంలోనే అతనికి స్వాస్థ్యం
ఇవ్వాలి” అని సర్వోన్నత ప్రభువైన యెహోవా
అంటున్నాడు.

**48** “ఇవి, ఉత్తర కొనతో మొదలుపెట్టి
గోత్రాల పేర్లు: దాను భూభాగం[b]
హెత్లోను మార్గం మీదుగా లెబో-హమాతు*
వరకు,[c] హసరేనాను వరకు, హమాతు[d] పక్కన
ఉత్తరం వైపు దమస్కు సరిహద్దు వరకు
ఉంటుంది; అది తూర్పు సరిహద్దు నుండి పడ
మటి సరిహద్దు వరకు ఉంటుంది. **2** ఆషేరు
భూభాగం[e] దాను సరిహద్దును ఆనుకొని,
తూర్పు సరిహద్దు నుండి పడమటి సరి
హద్దు వరకు ఉంటుంది. **3** నఫ్తాలి భూభాగం[f]
ఆషేరు సరిహద్దును ఆనుకొని, తూర్పు సరిహద్దు
నుండి పడమటి సరిహద్దు వరకు ఉంటుంది.
**4** మనష్షే భూభాగం[g] నఫ్తాలి సరిహద్దును
ఆనుకొని, తూర్పు సరిహద్దు నుండి పడమటి
సరిహద్దు వరకు ఉంటుంది. **5** ఎఫ్రాయిము
భూభాగం మనష్షే సరిహద్దును ఆనుకొని,[h]
తూర్పు సరిహద్దు నుండి పడమటి సరిహద్దు
వరకు ఉంటుంది. **6** రూబేను భూభాగం ఎఫ్రా
యిము సరిహద్దును ఆనుకొని,[i] తూర్పు సరి
హద్దు నుండి పడమటి సరిహద్దు వరకు
ఉంటుంది. **7** యూదా భూభాగం రూబేను
సరిహద్దును ఆనుకొని,[j] తూర్పు సరిహద్దు
నుండి పడమటి సరిహద్దు వరకు ఉంటుంది.
**8** యూదా సరిహద్దును ఆనుకొని, తూర్పు సరి
హద్దు నుండి పడమటి సరిహద్దు వరకు మీరు
ఒక కానుకను ప్రత్యేకించాలి. దాని వెడల్పు
25,000 మూరలు* ఉండాలి.[a] తూర్పు సరి
హద్దు నుండి పడమటి సరిహద్దు వరకు ఈ
భూభాగం పొడవు, వేరే గోత్రాల భూభాగాల
పొడవుతో సమానంగా ఉంటుంది. దాని మధ్యలో
పవిత్రమైన స్థలం# ఉంటుంది.

**9** “మీరు యెహోవా కోసం ప్రత్యేకిం
చాల్సిన కానుక 25,000 మూరల పొడవు,
10,000 మూరల వెడల్పు ఉంటుంది.
**10** ఇది యాజకుల కోసం పవిత్రమైన కాను
కగా ఉంటుంది.[b] ఇది ఉత్తరం వైపు
25,000 మూరలు, దక్షిణం వైపు 25,000
మూరలు, తూర్పు వైపు 10,000 మూరలు,
పడమటి వైపు 10,000 మూరలు ఉంటుంది.
దాని మధ్యలో యెహోవా పవిత్రమైన స్థలం
ఉంటుంది. **11** ఈ భూభాగం సాదోకు కుమా
రులైన ప్రతిష్ఠిత యాజకులకు చెందుతుంది;[c]
ఇశ్రాయేలీయులు, లేవీయులు పక్కదారి పట్టి
నప్పుడు[d] వాళ్లు నన్ను విడిచిపెట్టకుండా నా విష
యంలో తమకున్న బాధ్యతల్ని నిర్వర్తించారు.
**12** కానుకగా ఇవ్వబడిన భూమిలో లేవీయుల
సరిహద్దును ఆనుకొని వాళ్లకు ఒక భూభాగం
ఉంటుంది, అది అతి పవిత్రమైనదిగా ప్రత్యేకించ
బడుతుంది.

**13** “యాజకుల ప్రాంతం పక్కనే లేవీయు
లకు ఒక భూభాగం ఉంటుంది, దాని పొడవు
25,000 మూరలు, వెడల్పు 10,000 మూరలు
ఉంటుంది. (దాని మొత్తం పొడవు 25,000
మూరలు, వెడల్పు 10,000 మూరలు.)
**14** వాళ్లు దేశంలోని ఈ శ్రేష్ఠమైన భూమిలో
కొంచెం కూడా ఎవరికీ అమ్మకూడదు, మార్పిడి
చేసుకోకూడదు, బదిలీ చేయకూడదు; ఎందు
కంటే అది యెహోవాకు పవిత్రమైనది.

**15** “25,000 మూరల సరిహద్దును ఆను
కొని 5,000 మూరల వెడల్పు ఉన్న మిగతా
భూమి నగర సాధారణ ఉపయోగం కోసం[e]
అంటే ఇళ్ల కోసం, మేతస్థలాల కోసం ఉంటుంది.
నగరం దాని మధ్యలో ఉంటుంది.[f] **16** ఇవి

**47వ అధ్యా.**
a సం 34:2, 8

**48వ అధ్యా.**
b యెహో 19:40
c సం 34:2, 8
d యెహె 47:15-17
e యెహో 19:24
f యెహో 19:32
g యెహో 13:29
h యెహో 17:17, 18
i యెహో 18:7
j యెహో 15:1; యెహో 19:9

**2వ వరుస**
a యెహె 45:1
b సం 35:2; యెహె 45:3, 4
c యెహె 40:46; యెహె 44:15
d యిర్మీ 23:11; యెహె 22:26
e యెహె 45:6
f యెహె 48:35

**47:20; 48:1** *లేదా “హమాతు ప్రవేశ ద్వారం.”

**48:8** *ఇవి పొడవైన మూరలు. అనుబంధం B14 చూడండి. #లేదా “ఆలయం.”

ఆ నగరం కొలతలు: ఉత్తర సరిహద్దు 4,500
మూరలు, దక్షిణ సరిహద్దు 4,500 మూరలు,
తూర్పు సరిహద్దు 4,500 మూరలు, పడ
మటి సరిహద్దు 4,500 మూరలు. **17** నగరం
పచ్చిక మైదానం ఉత్తరం వైపు 250 మూరలు,
దక్షిణం వైపు 250 మూరలు, తూర్పు వైపు
250 మూరలు, పడమటి వైపు 250 మూరలు
ఉంటుంది.

**18** “మిగిలిన భూభాగం పొడవు పవిత్రమైన
కానుకకు సమానంగా ఉంటుంది,[a] అంటే తూర్పు
వైపు 10,000 మూరలు, పడమటి వైపు
10,000 మూరలు ఉంటుంది. ఇది పవిత్ర
మైన కానుకకు సమానంగా ఉంటుంది, దానిలో
పండే పంట ఆ నగరానికి సేవ చేసేవాళ్లకు
ఆహారం అవుతుంది. **19** నగరానికి సేవ చేసే
ఇశ్రాయేలు గోత్రాల వాళ్లందరూ దీన్ని సాగు
చేస్తారు.[b]

**20** “మొత్తం కానుక 25,000 మూరల పొడ
వుతో, 25,000 మూరల వెడల్పుతో చతురస్రా
కారంలో ఉంటుంది. మీరు నగర స్వాస్థ్యంతో
పాటు దీన్ని పవిత్రమైన కానుకగా ప్రత్యేకించాలి.

**21** “పవిత్రమైన కానుకకు, నగర స్వాస్థ్యా
నికి రెండువైపులా మిగిలిన భూభాగం ప్రధాను
డికి చెందుతుంది.[c] కానుకకు తూర్పు వైపు, పడ
మటి వైపు ఉన్న 25,000 మూరల సరిహద్దుల్ని
ఆనుకొని అది ఉంటుంది. దాని సరిహద్దు, దాని
పక్కనున్న రెండు గోత్రాల సరిహద్దుతో సమానం,
అది ప్రధానుడిది అవుతుంది. ఆ భూభాగం
మధ్యలో పవిత్రమైన కానుక, మందిర పవిత్ర
మైన స్థలం ఉంటాయి.

**22** “లేవీయుల స్వాస్థ్యం, నగర స్వాస్థ్యం
ప్రధానుడికి చెందిన ఈ భూభాగం మధ్యలో
ఉంటాయి. ప్రధానుడి ప్రాంతం యూదా సరి
హద్దుకు,[d] బెన్యామీను సరిహద్దుకు మధ్యలో
ఉంటుంది.

**23** “మిగతా గోత్రాల విషయానికొస్తే,
బెన్యామీను భూభాగం తూర్పు సరిహద్దు
నుండి పడమటి సరిహద్దు వరకు ఉంటుంది.[e]
**24** షిమ్యోను భూభాగం బెన్యామీను సరి
హద్దును ఆనుకొని,[f] తూర్పు సరిహద్దు నుండి
పడమటి సరిహద్దు వరకు ఉంటుంది.
**25** ఇశ్శాఖారు భూభాగం[a] షిమ్యోను సరి
హద్దును ఆనుకొని, తూర్పు సరిహద్దు నుండి పడ
మటి సరిహద్దు వరకు ఉంటుంది. **26** జెబూ
లూను భూభాగం ఇశ్శాఖారు సరిహద్దును
ఆనుకొని,[b] తూర్పు సరిహద్దు నుండి పడమటి
సరిహద్దు వరకు ఉంటుంది.[c] **27** గాదు
భూభాగం జెబూలూను సరిహద్దును ఆనుకొని,[d]
తూర్పు సరిహద్దు నుండి పడమటి సరిహద్దు
వరకు ఉంటుంది. **28** దక్షిణ సరిహద్దు గాదు
సరిహద్దు మీదుగా తామారు నుండి[e] మెరీబాతు-
కాదేషు నీళ్ల[f] వరకు, అక్కడి నుండి వాగు*
వరకు,[g] అక్కడి నుండి మహా సముద్రం# వరకు
ఉంటుంది.

**29** “మీరు ఇశ్రాయేలు గోత్రాలకు స్వాస్థ్యంగా
పంచి ఇవ్వాల్సిన దేశం ఇదే,[h] ఇవి వాళ్ల
భూభాగాలుగా ఉంటాయి”[i] అని సర్వోన్నత
ప్రభువైన యెహోవా అంటున్నాడు.

**30** “నగరం నుండి బయటికి వెళ్లే దారులు
ఇవి: ఉత్తర సరిహద్దు 4,500 మూరలు
ఉంటుంది.[j]

**31** “నగర ద్వారాలకు ఇశ్రాయేలు గోత్రాల
పేర్లు పెట్టబడతాయి. ఉత్తరం వైపు మూడు
ద్వారాలు ఉంటాయి: ఒకటి రూబేను ద్వారం,
ఒకటి యూదా ద్వారం, ఒకటి లేవి ద్వారం.

**32** “తూర్పు సరిహద్దు 4,500 మూరల
పొడవు ఉంటుంది, దానికి మూడు ద్వారాలు
ఉంటాయి: ఒకటి యోసేపు ద్వారం, ఒకటి
బెన్యామీను ద్వారం, ఒకటి దాను ద్వారం.

**33** “దక్షిణ సరిహద్దు 4,500 మూరలు
ఉంటుంది, దానికి మూడు ద్వారాలు ఉంటాయి:
ఒకటి షిమ్యోను ద్వారం, ఒకటి ఇశ్శాఖారు
ద్వారం, ఒకటి జెబూలూను ద్వారం.

**34** “పడమటి సరిహద్దు 4,500 మూరల
పొడవు ఉంటుంది, దానికి మూడు ద్వారాలు
ఉంటాయి: ఒకటి గాదు ద్వారం, ఒకటి ఆషేరు
ద్వారం, ఒకటి నఫ్తాలి ద్వారం.

**35** “దాని చుట్టుకొలత 18,000 మూరలు
ఉంటుంది. ఆ రోజు నుండి, ‘యెహోవా అక్కడ
ఉన్నాడు’[k] అనేది ఆ నగరం పేరుగా ఉంటుంది.”

---

**48:28** *అంటే, ఐగుప్తు వాగు. #అంటే, మధ్యధరా సముద్రం.

**48వ అధ్యా.**
a యెహె 45:1
b యెహె 45:6
c యెహె 45:7
d యెహె 48:8
e యెహో 18:11
f యెహో 19:1

**2వ వరుస**
a యెహో 19:17
b యెహో 19:10
c ఆది 49:13
d యెహో 18:7
e యెహె 47:19
f సం 20:13
g ఆది 15:18
h సం 34:2
i యెహె 47:13
j యెహె 48:16
k యిర్మీ 3:17 యోవే 3:21 జెక 2:10

# దానియేలు

విషయసూచిక


1 బబులోనీయులు యెరూషలేమును ముట్టడించడం (1, 2)
బందీలుగా వచ్చిన రాజవంశం యువకులకు ప్రత్యేక శిక్షణ (3-5)
నలుగురు హెబ్రీయుల నమ్మకత్వం పరీక్షించబడడం (6-21)

2 నెబుకద్నెజరు రాజును కలవరపెట్టిన కల (1-4)
జ్ఞానులెవ్వరూ కలను చెప్పలేకపోయారు (5-13)
దానియేలు దేవుని సహాయం కోరడం (14-18)
రహస్యాన్ని తెలియజేసినందుకు దేవుణ్ణి స్తుతించడం (19-23)
దానియేలు రాజుకు కలను చెప్పడం (24-35)
కల భావం (36-45)
రాజ్యం అనే రాయి ప్రతిమను నలగ్గొట్టడం (44, 45)
రాజు దానియేలును ఘనపర్చడం (46-49)

3 నెబుకద్నెజరు రాజు బంగారు ప్రతిమ (1-7)
ప్రతిమకు మొక్కమనే ఆజ్ఞ (4-6)
మొక్కలేదని ముగ్గురు హెబ్రీయుల్ని నిందించడం (8-18)
'మేము నీ దేవుళ్లను సేవించం' (18)
మండే కొలిమిలో పడేయడం (19-23)
మంటల్లో నుండి అద్భుతంగా రక్షించడం (24-27)
రాజు హెబ్రీయుల దేవుణ్ణి ఘనపర్చడం (28-30)

4 నెబుకద్నెజరు రాజు దేవుని పరిపాలనను గుర్తించడం (1-3)
చెట్టు గురించి రాజుకు వచ్చిన కల (4-18)
చెట్టు నరకబడి ఏడు కాలాలు అలాగే ఉండాలి (16)
దేవుడు మనుషుల మీద పరిపాలకుడు (17)
దానియేలు కల భావాన్ని చెప్పడం (19-27)
రాజు విషయంలో మొదటి నెరవేర్పు (28-36)
రాజు ఏడు కాలాలు పిచ్చివాడిలా ఉండడం (32, 33)
రాజు పరలోక దేవుణ్ణి ఘనపర్చడం (37)

5 బెల్షస్సరు రాజు విందు (1-4)
గోడమీద చేతి రాత (5-12)
రాత భావాన్ని చెప్పమని దానియేలును అడగడం (13-25)
భావం: బబులోను కూలిపోతుంది (26-31)

6 దానియేలు మీద పారసీక అధికారుల కుట్ర (1-9)
దానియేలు ప్రార్థించడం మానలేదు (10-15)
దానియేలును సింహాల గుహలో పడేయడం (16-24)
దర్యావేషు రాజు దానియేలు దేవుణ్ణి ఘనపర్చడం (25-28)

7 నాలుగు మృగాల గురించిన దర్శనం (1-8)
అహంకారపు చిన్న కొమ్ము పైకి రావడం (8)
మహా వృద్ధుడు న్యాయసభ మొదలు పెట్టడం (9-14)
మానవ కుమారుడు రాజుగా చేయబడడం (13, 14)
భావాన్ని దానియేలుకు తెలియ జేయడం (15-28)
ఆ నాలుగు మృగాలు నలుగురు రాజులు (17)
పవిత్రులు రాజ్యాన్ని పొందుతారు (18)
పది కొమ్ములు లేదా పదిమంది రాజులు లేస్తారు (24)

8 పొట్టేలు, మేకపోతు దర్శనం (1-14)
చిన్న కొమ్ము హెచ్చించుకోవడం (9-12)
2,300 సాయంకాలాలు, పగళ్లు (14)
గబ్రియేలు దర్శన భావాన్ని చెప్పడం (15-27)
పొట్టేలు, మేకపోతు ఎవర్ని సూచిస్తున్నాయో వివరించడం (20, 21)
భీకరంగా కనిపించే రాజు లేస్తాడు (23-25)

9 పాపాల్ని ఒప్పుకుంటూ దానియేలు ప్రార్థన (1-19)
70 సంవత్సరాలు శిథిలాలుగా ఉంటుంది (2)
గబ్రియేలు దానియేలు దగ్గరికి రావడం (20-23)
70 వారాల ప్రవచనం (24-27)
69 వారాల తర్వాత మెస్సీయ వస్తాడు (25)
మెస్సీయ చంపబడతాడు (26)
నగరం, పవిత్ర స్థలం నాశనమౌతాయి (26)

10 దేవుని దూత దానియేలు దగ్గరికి రావడం (1-21)
మిఖాయేలు దేవదూతకు సహాయం చేయడం (13)

11 పారసీక, గ్రీసు రాజులు (1-4)
దక్షిణ రాజు, ఉత్తర రాజు (5-45)
పన్ను వసూలు చేసేవాడు లేస్తాడు (20)
ఒప్పంద నాయకుడు నాశనం చేయబడతాడు (22)
కోటల దేవుణ్ణి మహిమపరుస్తాడు (38)
దక్షిణ రాజుకు, ఉత్తర రాజుకు మధ్య పోరాటం (40)
తూర్పు నుండి, ఉత్తరం నుండి ఆందోళన కలిగించే నివేదికలు (44)

12 “అంత్యకాలం,” ఆ తర్వాత (1-13)
మిఖాయేలు నిలబడతాడు (1)
లోతైన అవగాహన ఉన్నవాళ్లు ప్రకాశవంతంగా మెరుస్తారు (3)
నిజమైన జ్ఞానం ఎక్కువౌతుంది (4)
దానియేలు తన వంతు కోసం నిలబడతాడు (13)

---

1 యూదా రాజైన యెహోయాకీము[a] పరి
పాలనలోని మూడో సంవత్సరంలో, బబు
లోను రాజైన నెబుకద్నెజరు యెరూషలేము
మీదికి వచ్చి దాన్ని ముట్టడించాడు.[b]
2 యెహోవా యూదా రాజైన యెహోయాకీ
మును, సత్యదేవుని మందిరానికి* చెందిన కొన్ని
పాత్రల్ని అతని చేతికి అప్పగించాడు;[c] నెబు
కద్నెజరు వాటిని షీనారు# దేశంలోని[d] తన
దేవుని గుడికి తీసుకెళ్లి, తన దేవుని ఖజానాలో
ఉంచాడు.[e]
3 రాజు ఆ తర్వాత, కొంతమంది ఇశ్రాయేలీ
యుల్ని, ముఖ్యంగా రాజవంశానికి, ప్రముఖుల
కుటుంబాలకు చెందినవాళ్లను తీసుకురమ్మని[f]
తన ముఖ్య ఆస్థాన అధికారైన అష్పెనజుకు
ఆజ్ఞాపించాడు. 4 వాళ్లు ఎలాంటి లోపంలేని
అందమైన యువకులై* ఉండాలనీ, వాళ్లకు
తెలివి, జ్ఞానం, వివేచన,[a] రాజభవనంలో సేవ
చేయగలిగే సామర్థ్యం ఉండాలనీ చెప్పాడు.
వాళ్లకు కల్దీయుల భాషను, జ్ఞానాన్ని# నేర్పించ
మని రాజు అష్పెనజుకు ఆజ్ఞాపించాడు.
5 అంతేకాదు, రాజు తాను తినే రుచికరమైన
ఆహారపదార్థాల్లో నుండి, తాను తాగే ద్రాక్షా
రసం నుండి ప్రతీరోజు వాళ్లకు ఒక భాగాన్ని
నియమించాడు. వాళ్లు మూడు సంవత్సరాలు
శిక్షణ పొంది,* ఆ తర్వాత రాజసేవ మొదలు
పెట్టాలి.

1:2 *లేదా “ఆలయానికి.” #అంటే, బాబిలోనియా.

1:4 *అక్ష., “పిల్లలై.” #అక్ష., “రాతను.” 1:5 *లేదా “పోషించబడి” అయ్యుంటుంది.

1వ అధ్యా.
a 2ది 36:4; యిర్మీ 22:18, 19; యిర్మీ 36:30
b ద్వితీ 28:49, 50; 2రా 24:1; 2ది 36:5, 6
c యెష 42:24
d ఆది 10:9, 10
e 2ది 36:7; ఎజ్రా 1:7
f 2రా 20:16, 18

2వ వరుస
a దాని 1:17, 20; దాని 5:11, 12

**6** అలా తీసుకొచ్చిన యువకుల్లో యూదా గోత్రానికి* చెందిన కొంతమంది ఉన్నారు. వాళ్లు ఎవరంటే: దానియేలు,#[a] హనన్యా,△ మిషాయేలు,⊠ అజర్యా.□[b] **7** ముఖ్య ఆస్థాన అధికారి వాళ్లకు వేరే పేర్లు* పెట్టాడు; దానియేలుకు బెల్తెషాజరు[c] అని, హనన్యాకు షద్రకు అని, మిషాయేలుకు మేషాకు అని, అజర్యాకు అబేద్నెగో[d] అని పేరు పెట్టాడు.

**8** అయితే, రాజు తినే రుచికరమైన ఆహార పదార్థాలతో గానీ, అతను తాగే ద్రాక్షారసంతో గానీ తనను తాను అపవిత్రపర్చుకోకూడదని దానియేలు తన హృదయంలో నిశ్చయించుకున్నాడు. కాబట్టి తనను అపవిత్రపర్చేవాటిని తినకుండా, తాగకుండా ఉండడానికి అనుమతి ఇవ్వమని దానియేలు ముఖ్య ఆస్థాన అధికారిని కోరాడు. **9** అతను దానియేలు మీద దయ, కరుణ చూపించేలా సత్యదేవుడు చేశాడు.[e] **10** అయితే అతను దానియేలుతో ఇలా అన్నాడు: "మీకు ఏ ఆహారం, పానీయం ఇవ్వాలో నిర్ణయించిన నా ప్రభువైన రాజుకు నేను భయపడుతున్నాను. మీ వయసు వాళ్లయిన తోటి యువకుల* కన్నా మీరు చిక్కిపోయి ఉండడం రాజు గమనిస్తే, మీ కారణంగా నా తల తీయిస్తాడు." **11** అప్పుడు, ముఖ్య ఆస్థాన అధికారి దానియేలు, హనన్యా, మిషాయేలు, అజర్యా మీద నియమించిన సంరక్షకునితో దానియేలు ఇలా అన్నాడు: **12** "దయచేసి నీ సేవకులమైన మమ్మల్ని పది రోజుల పాటు పరీక్షించి చూడు, మాకు తినడానికి శాకాహారం, తాగడానికి నీళ్లు ఇవ్వు; **13** ఆ తర్వాత, రాజు తినే రుచికరమైన ఆహారపదార్థాల్ని తింటున్న యువకుల* ముఖాలతో మా ముఖాల్ని పోల్చి చూడు; నువ్వు చూసినదాన్ని బట్టి నీ సేవకులమైన మా విషయంలో నిర్ణయం తీసుకో."

**14** అతను వాళ్లు చెప్పినదానికి ఒప్పుకొని, పది రోజుల పాటు వాళ్లను పరీక్షించాడు. **15** పది రోజులు అయ్యాక, వాళ్ల ముఖాలు రాజు తినే రుచికరమైన ఆహారపదార్థాల్ని తింటున్న యువకులందరి* ముఖాలకన్నా అందంగా, ఆరోగ్యంగా కనిపించాయి. **16** కాబట్టి ఆ సంరక్షకుడు, రాజు తినే రుచికరమైన ఆహారపదార్థాల్ని, ద్రాక్షారసాన్ని తీసేసి వాళ్లకు శాకాహారం ఇచ్చాడు. **17** సత్యదేవుడు ఈ నలుగురు యువకులకు* జ్ఞానాన్ని, ప్రతీ విధమైన రాత విషయంలో లోతైన అవగాహనను, తెలివిని దయచేశాడు; దానియేలుకు అన్నిరకాల దర్శనాలు, కలలు అర్థం చేసుకునే సామర్థ్యం ఇవ్వబడింది.[a]

**18** రాజు పెట్టిన గడువు పూర్తయినప్పుడు,[b] ముఖ్య ఆస్థాన అధికారి వాళ్లను నెబుకద్నెజరు ముందుకు తీసుకొచ్చాడు. **19** రాజు వాళ్లతో మాట్లాడినప్పుడు, ఆ యువకులందరిలో దానియేలు, హనన్యా, మిషాయేలు, అజర్యా[c] లాంటివాళ్లు ఎవరూ కనిపించలేదు; వాళ్లు రాజు సముఖంలో సేవ చేస్తూ ఉన్నారు. **20** తెలివి, అవగాహన అవసరమయ్యే ప్రతీ విషయం గురించి రాజు వాళ్లను ప్రశ్నించాడు. వాళ్లు తన రాజ్యమంతటా ఉన్న ఇంద్రజాలం చేసే పూజారులందరి కన్నా, సోదె చెప్పేవాళ్ల కన్నా పది రెట్లు మెరుగ్గా ఉన్నట్టు అతను గమనించాడు.[d] **21** కోరెషు రాజు పరిపాలన మొదటి సంవత్సరం వరకు దానియేలు అక్కడే ఉన్నాడు.[e]

**2** నెబుకద్నెజరు పరిపాలన రెండో సంవత్సరంలో అతనికి కొన్ని కలలు వచ్చాయి. అప్పుడు అతను చాలా కలవరపడ్డాడు,[f] దాంతో అతనికి నిద్ర పట్టలేదు. **2** కాబట్టి రాజు తాను కన్న కలల్ని తనకు తెలియజేయడానికి, ఇంద్రజాలం చేసే పూజారుల్ని, సోదె చెప్పేవాళ్లను, మంత్రగాళ్లను, కల్దీయుల్ని* పిలిపించమని ఆజ్ఞాపించాడు. వాళ్లు వచ్చి రాజు ముందు నిలబడ్డారు.[g] **3** రాజు వాళ్లతో, "నాకు ఒక కల వచ్చింది, ఆ కల ఏంటో తెలుసుకోవాలని నేను

**1వ అధ్యా.**
*a* దాని 2:48; దాని 5:13, 29
*b* దాని 2:17, 18
*c* దాని 4:8; దాని 5:12
*d* దాని 2:49; దాని 3:12, 28
*e* 1రా 8:49, 50; కీర్త 106:44, 46

**2వ వరుస**
*a* దాని 1:20; దాని 4:9; దాని 5:11, 12
*b* దాని 1:5
*c* దాని 1:3, 6
*d* దాని 2:2; దాని 4:7; దాని 5:8
*e* దాని 6:28; దాని 10:1

**2వ అధ్యా.**
*f* దాని 4:4, 5
*g* దాని 4:6, 7; దాని 5:7, 8

**1:6** *అక్ష., "కుమారులకు." #"దేవుడే నా న్యాయమూర్తి" అని అర్థం. △"యెహోవా అనుగ్రహం చూపించాడు" అని అర్థం. ⊠బహుశా "దేవుని వంటివాడు ఎవడు?" అనే అర్థం ఉండవచ్చు. □"యెహోవా సహాయం చేశాడు" అని అర్థం. **1:7** *అంటే, బబులోను పేర్లు. **1:10, 13** *అక్ష., "పిల్లల."

**1:15** *అక్ష., "పిల్లలందరి." **1:17** *అక్ష., "పిల్లలకు." **2:2** *అంటే, సోదె, జ్యోతిష్యం చెప్పడంలో నైపుణ్యం ఉన్న గుంపు.

ఆందోళనగా ఉన్నాను” అన్నాడు. **4** దానికి
ఆ కల్దీయులు అరామిక్ భాషలో*[a] ఇలా
అన్నారు: “రాజా, నువ్వు కలకాలం జీవించాలి.
నీ సేవకులమైన మాకు ఆ కల ఏంటో చెప్పు,
మేము దాని భావాన్ని తెలియజేస్తాం.”

**5** అప్పుడు రాజు ఆ కల్దీయులతో ఇలా
అన్నాడు: “ఇదే నా నిర్ణయం: మీరు కలను, దాని
భావాన్ని నాకు చెప్పకపోతే మిమ్మల్ని ముక్కలు
ముక్కలు చేస్తాను, మీ ఇళ్లు బహిరంగ మరుగు
దొడ్లుగా* మార్చబడతాయి. **6** అయితే మీరు
ఆ కలను, దాని భావాన్ని తెలియజేస్తే మీకు
కానుకల్ని, బహుమానాల్ని, గొప్ప ఘనతను
ఇస్తాను.[b] కాబట్టి కలను, దాని భావాన్ని నాకు
చెప్పండి.”

**7** వాళ్లు రెండోసారి, “రాజా, ఆ కలను తమ
సేవకులకు తెలియజేయి, మేము దాని భావం
చెప్తాం” అన్నారు.

**8** అప్పుడు రాజు ఇలా అన్నాడు:
“మీరు ఇంకొంచెం సమయం సంపాదించడానికి
ప్రయత్నిస్తున్నారని నాకు అర్థమైంది, కానీ నా
నిర్ణయం ఏంటో మీకు తెలుసు. **9** మీరు ఆ
కలను చెప్పకపోతే, మీ అందరికీ ఒకే శిక్ష
పడుతుంది. అయితే నా మనసు మారు
తుందనే ఆశతో మీరు కూడబలుక్కొని నాకు
అబద్ధాలు, మోసపు మాటలు చెప్పాలనుకుం
టున్నారు. కాబట్టి ఆ కల ఏంటో నాకు చెప్పండి,
అప్పుడు మీరు దాని భావాన్ని వివరించగలరని
నాకు తెలుస్తుంది.”

**10** దానికి ఆ కల్దీయులు రాజుతో ఇలా
అన్నారు: “రాజు అడిగినదాన్ని భూమ్మీద ఏ
మనిషీ చేయలేడు. ఏ గొప్ప రాజూ ఏ అధిపతీ
ఇలాంటి విషయాన్ని ఇంద్రజాలం చేసే పూజా
రిని గానీ, సోదె చెప్పేవాణ్ణి గానీ, కల్దీయుణ్ణి
గానీ అడగలేదు. **11** రాజు అడుగుతున్నది
చాలా కష్టమైనది, దేవుళ్లు తప్ప ఇంకెవ్వరూ
దీన్ని రాజుకు చెప్పలేరు, కానీ దేవుళ్లు
మనుషుల మధ్య జీవించరు కదా.”

**12** దాంతో రాజుకు విపరీతమైన కోపం
వచ్చి, బబులోనులో ఉన్న జ్ఞానులందర్నీ నాశనం
చేయమని ఆజ్ఞాపించాడు.[a] **13** ఆజ్ఞ జారీ
అయ్యి, జ్ఞానులు చంపబడబోతుండగా వాళ్లు
దానియేలును, అతని స్నేహితుల్ని కూడా చంపా
లని వాళ్ల కోసం వెదికారు.

**14** అప్పుడు దానియేలు, బబులోనులోని
జ్ఞానుల్ని చంపడానికి బయల్దేరిన అర్యోకుతో
నేర్పుగా, జాగ్రత్తగా మాట్లాడాడు. ఈ అర్యోకు
రాజు అంగరక్షకుల అధిపతి. **15** దానియేలు,
“రాజు ఇంత కఠినమైన ఆజ్ఞ ఎందుకు
ఇచ్చాడు?” అని రాజు ముఖ్య అధికారైన
అర్యోకును అడిగాడు. అప్పుడు అర్యోకు జరిగిన
విషయం దానియేలుకు చెప్పాడు.[b] **16** దాంతో
దానియేలు రాజు దగ్గరికి వెళ్లి, కల భావం చెప్ప
డానికి సమయం ఇవ్వమని కోరాడు.

**17** తర్వాత దానియేలు తన ఇంటికి వెళ్లి,
తన స్నేహితులైన హనన్యాకు, మిషాయే
లుకు, అజర్యాకు జరిగిన విషయం చెప్పాడు.
**18** తాను, తన స్నేహితులు బబులోనులోని
మిగతా జ్ఞానులతో పాటు నాశనం కాకుండా,
పరలోక దేవుడు తమను కరుణించి ఆ
రహస్యాన్ని తెలియజేసేలా ఆయన్ని వేడుకోమని
దానియేలు వాళ్లకు చెప్పాడు.

**19** అప్పుడు రాత్రిపూట ఒక దర్శనంలో
ఆ రహస్యం దానియేలుకు తెలియజేయబ
డింది.[c] కాబట్టి దానియేలు పరలోక దేవుణ్ణి
స్తుతించాడు. **20** దానియేలు ఇలా అన్నాడు:

“దేవుని పేరు శాశ్వతకాలం*
స్తుతించబడాలి,
ఎందుకంటే తెలివి, బలం ఆయనవే.[d]
**21** ఆయన సమయాల్ని, కాలాల్ని
మారుస్తాడు,[e]
రాజుల్ని దించేస్తాడు,
నియమిస్తాడు,[f]
తెలివిగల వాళ్లకు తెలివిని,
వివేచన గలవాళ్లకు జ్ఞానాన్ని
ఇస్తాడు.[g]
**22** ఆయన లోతైన విషయాల్ని, దాగివున్న
సంగతుల్ని తెలియజేస్తాడు,[h]

2:4 *దానియేలు 2:4బి నుండి 7:28 వరకు మొదట్లో అరామిక్‌లో రాయబడింది. 2:5 *లేదా “చెత్త కుప్పలుగా; పెంట కుప్పలుగా” అయ్యుంటుంది.

2:20 *లేదా “శాశ్వతకాలం నుండి శాశ్వతకాలం వరకు.”

**2వ అధ్యా.**
a 2రా 18:26; ఎజ్రా 4:7; యెష 36:11
b దాని 2:48; దాని 5:16, 29

**2వ వరుస**
a దాని 2:24
b దాని 2:9
c దాని 2:28
d 1ది 29:11; యోబు 12:13; కీర్త 147:5; యిర్మీ 32:17-19
e అపొ 1:7
f 1స 2:7, 8; కీర్త 75:7; యిర్మీ 27:5; దాని 4:17
g సామె 2:6; ప్రస 2:26; యాకో 1:5
h యిర్మీ 33:3; 1కొ 2:10

చీకట్లో ఏముందో ఆయనకు తెలుసు,[a]
వెలుగు ఆయన దగ్గర
నివసిస్తుంది.[b]
23 మా పూర్వీకుల దేవా, నువ్వు నాకు
తెలివిని, శక్తిని ఇచ్చావు కాబట్టి
నీకు కృతజ్ఞతలు, స్తుతులు
చెల్లిస్తున్నాను,
మేము నిన్ను అడిగినదాన్ని నువ్వు
నాకు తెలియజేశావు;
రాజును ఆందోళన పెడుతున్న విషయాన్ని
మాకు తెలియజేశావు."[c]
24 తర్వాత దానియేలు, బబులోనులోని
జ్ఞానుల్ని నాశనం చేయడానికి రాజు నియమిం
చిన అర్యోకు[d] దగ్గరికి వెళ్లి, "బబులోనులోని
జ్ఞానులెవర్నీ నాశనం చేయొద్దు. నన్ను రాజు
ముందుకు తీసుకెళ్లు. నేను ఆ కల భావాన్ని
రాజుకు తెలియజేస్తాను" అన్నాడు.
25 అర్యోకు వెంటనే దానియేలును రాజు
ముందుకు తీసుకెళ్లి రాజుతో, "యూదా నుండి
బందీలుగా వచ్చిన వాళ్లలో నేను ఒక మని
షిని కనుగొన్నాను,[e] అతను కల భావాన్ని
రాజుకు తెలియజేయగలడు" అని చెప్పాడు.
26 అప్పుడు రాజు, బెల్తెషాజరు అనే పేరు
గల దానియేలుతో,[f] "నేను చూసిన కలను,
దాని భావాన్ని నువ్వు నిజంగా నాకు తెలియ
జేయగలవా?" అని అడిగాడు.[g] 27 దానికి
దానియేలు రాజుతో ఇలా అన్నాడు: "రాజు
అడిగిన రహస్యాన్ని ఏ జ్ఞాని గానీ, సోదె
చెప్పేవాడు గానీ, ఇంద్రజాలం చేసే పూజారి
గానీ, జ్యోతిష్యుడు గానీ తెలియజేయలేడు.[h]
28 అయితే రహస్యాల్ని వెల్లడిచేసే దేవుడు[i]
పరలోకంలో ఉన్నాడు, చివరి రోజుల్లో ఏం
జరుగుతుందో ఆయన నెబుకద్నెజరు రాజుకు
తెలియజేశాడు. నీ పడక మీద పడుకుని
ఉన్నప్పుడు నీకు వచ్చిన కల, నువ్వు చూసిన
దర్శనాలు ఇవి:
29 "రాజా, నువ్వు నీ పడక మీద ఉండగా,
నీ ఆలోచనలు భవిష్యత్తులో జరగబోయే
వాటిమీదికి మళ్లాయి, రహస్యాల్ని వెల్లడిచేసే
దేవుడు జరగబోయే వాటిని నీకు తెలియజేశాడు.
30 మిగతా వాళ్లందరికన్నా నాకు గొప్ప తెలివి
ఉందని కాదు గానీ, నీ హృదయంలోని ఆలోచ
నలు నువ్వు తెలుసుకునేలా నీకు కల భావాన్ని
చెప్పడానికే ఈ రహస్యం నాకు వెల్లడి
చేయబడింది.[a]
31 "రాజా, నువ్వు చూస్తుండగా ఒక భారీ
ప్రతిమ* నీకు కనిపించింది; చాలా పెద్దగా, ఎంతో
ప్రకాశవంతంగా ఉన్న ఆ ప్రతిమ నీ ఎదుట నిల
బడివుంది; దాని రూపం భయంకరంగా ఉంది.
32 ఆ ప్రతిమ తల మేలిమి బంగారుది;[b] దాని
ఛాతి భాగం, చేతులు వెండివి;[c] దాని పొట్ట,
తొడలు రాగివి;[d] 33 దాని కాళ్లు ఇనుపవి;[e]
దాని పాదాలు కొంతభాగం ఇనుపవి, కొంత
భాగం బంకమట్టివి.[f] 34 నువ్వు చూస్తుండగా,
చేతి సహాయం లేకుండా పర్వతం నుండి తీయ
బడిన ఒక రాయి వచ్చి ఇనుము, బంకమట్టి
గల ఆ ప్రతిమ పాదాల్ని ఢీకొట్టి వాటిని
నలగ్గొట్టింది.[g] 35 అప్పుడు ఇనుము, బంక
మట్టి, రాగి, వెండి, బంగారం అన్నీ కలిపి నలగ్గొట్ట
బడి ఎండాకాలం కళ్లంలో* ఉండే పొట్టులా
అయ్యాయి. తర్వాత వాటి ఆనవాళ్లు కూడా
లేకుండా గాలి వాటిని కొట్టుకెళ్లిపోయింది.
అయితే ఆ ప్రతిమను ఢీకొట్టిన రాయి ఒక పెద్ద
పర్వతమై, భూమంతా నిండిపోయింది.
36 "కల ఇదే, ఇప్పుడు మేము దాని భావాన్ని
రాజుకు చెప్తాం. 37 రాజా, నువ్వు రాజాధి
రాజువు, పరలోక దేవుడు నీకు రాజ్యాన్ని,
బలాన్ని, శక్తిని, మహిమను ఇచ్చాడు,[h]
38 మనుషులు ఎక్కడ నివసిస్తున్నప్పటికీ
వాళ్లందర్నీ అలాగే మైదానంలోని జంతువుల్నీ,
ఆకాశంలోని పక్షుల్నీ నీకు అప్పగించాడు; ఆయన
వాళ్లందరి మీద, వాటన్నిటి మీద నిన్ను పరిపాల
కుణ్ణి చేశాడు;[i] నువ్వే ఆ బంగారు తల.[j]
39 "కానీ నీ తర్వాత, నీ కన్నా తక్కువైన
ఇంకో రాజ్యం లేస్తుంది;[k] దాని తర్వాత మరో
రాజ్యం అంటే మూడో రాజ్యం లేస్తుంది, అది
రాగిది. అది భూమంతటినీ పరిపాలిస్తుంది.[l]
40 "నాలుగో రాజ్యం విషయానికొస్తే, అది
ఇనుములా బలంగా ఉంటుంది.[m] ఇనుము ప్రతీ
దాన్ని నలగ్గొట్టి పొడి చేసినట్టే, ఈ రాజ్యం

2:31 *లేదా "విగ్రహం." 2:35 *పదకోశం చూడండి.

**2వ అధ్యా.**
a కీర్త 139:12 హెబ్రీ 4:13
b కీర్త 36:9 కీర్త 112:4
c దాని 1:17 దాని 2:28
d దాని 2:12, 14
e దాని 1:3, 6
f దాని 1:7
g ఆది 41:15
h దాని 2:10, 11
i ఆది 40:8 దాని 1:17

**2వ వరుస**
a దాని 2:47
b దాని 2:37, 38 దాని 7:4
c దాని 5:28 దాని 7:5 దాని 8:3, 20
d దాని 2:39 దాని 7:6 దాని 8:5, 21
e దాని 7:7, 19
f దాని 2:40-42
g దాని 2:44, 45
h యిర్మీ 28:14 దాని 5:18
i యిర్మీ 27:5-7
j దాని 2:32 దాని 4:20-22
k యెష 45:1 యిర్మీ 51:28, 29 దాని 5:28
l దాని 7:6 దాని 8:5, 21 దాని 11:3
m దాని 2:33 దాని 7:19, 23

ముందున్న ఆ రాజ్యాలన్నిటినీ నలగ్గొట్టి పూర్తిగా
నాశనం చేస్తుంది.[a]
41 “పాదాలు, వేళ్లు కొంతభాగం బంకమట్టి
విగా, కొంతభాగం ఇనుపవిగా ఉండడం నువ్వు
చూసినట్టే, ఆ రాజ్యం ఐక్యంగా ఉండదు; కానీ
ఇనుము మెత్తని బంకమట్టితో కలిసివుండడం
నువ్వు చూసినట్టే, దానిలో ఇనుములోని గట్టి
దనం కొంతవరకు ఉంటుంది. 42 పాదాల
వేళ్లు కొంతభాగం ఇనుపవిగా, కొంతభాగం బంక
మట్టివిగా ఉన్నట్టే, ఆ రాజ్యం ఒక విషయంలో
బలంగా మరో విషయంలో బలహీనంగా
ఉంటుంది. 43 ఇనుము మెత్తని బంకమట్టితో
కలిసివుండడం నువ్వు చూసినట్టే, ఆ రాజ్యం
లోని భాగాలు ప్రజలతో* కలిసిపోతాయి; కానీ
ఇనుము బంకమట్టితో అతకనట్టు అవి ఒకదా
నితో ఒకటి అతకవు.

44 “ఆ రాజుల కాలాల్లో పరలోకంలో ఉన్న
దేవుడు ఒక రాజ్యాన్ని స్థాపిస్తాడు,[b] అది ఎప్ప
టికీ నాశనం కాదు.[c] ఆ రాజ్యం వేరే ఏ
ప్రజల చేతుల్లోకి వెళ్లదు.[d] అది ఆ రాజ్యాలన్ని
టినీ నలగ్గొట్టి నాశనం చేస్తుంది,[e] అదొక్కటే
ఎప్పటికీ నిలుస్తుంది,[f] 45 చేతి సహాయం
లేకుండా పర్వతం నుండి రాయి తీయబడి,
ఇనుమును, రాగిని, బంకమట్టిని, వెండిని,
బంగారాన్ని నలగ్గొట్టడం నువ్వు చూసినట్టే
అది జరుగుతుంది.[g] భవిష్యత్తులో ఏమి జరుగు
తుందో గొప్ప దేవుడు రాజుకు తెలియజేశాడు.[h]
ఆ కల నిజం; దాని భావం నమ్మదగినది.”

46 అప్పుడు నెబుకద్నెజరు రాజు దానియేలు
ముందు సాష్టాంగపడి, అతన్ని ఘనపర్చాడు.
దానియేలుకు ఒక బహుమానాన్ని, ధూపాన్ని
అర్పించమని రాజు ఆజ్ఞాపించాడు. 47 రాజు
దానియేలుతో, “నువ్వు ఈ రహస్యాన్ని తెలియ
జేయగలిగావు కాబట్టి, నిజంగా నీ దేవుడు
దేవుళ్లకు దేవుడు, రాజులకు ప్రభువు, రహస్యాల్ని
వెల్లడిచేసేవాడు” అన్నాడు.[i] 48 తర్వాత
రాజు దానియేలును హెచ్చించి, శ్రేష్ఠమైన ఎన్నో
బహుమానాలు ఇచ్చాడు; అతన్ని బబులోను
సంస్థానం అంతటి మీద పరిపాలకునిగా,[j] బబు

2:43 *లేదా “మానవజాతి సంతానంతో,” అంటే సామాన్యులతో.

**2వ అధ్యా.**
a దాని 7:7
b ఆది 49:10; కీర్త 2:6; మత్త 6:10; లూకా 22:29; యోహా 18:36; ప్రక 11:15; ప్రక 20:6
c 2స 7:13; యెష 9:7; దాని 7:13, 14
d దాని 4:17; దాని 7:27
e కీర్త 2:7-9; కీర్త 110:5, 6; ప్రక 19:15
f దాని 4:34; లూకా 1:31-33
g దాని 2:34, 35
h ఆది 41:28; దాని 2:28
i ఆది 41:39; దాని 1:17; దాని 2:28; దాని 4:9
j దాని 2:6; దాని 5:16, 29

**2వ వరుస**
a దాని 1:7

**3వ అధ్యా.**
b యిర్మీ 29:22

లోనులోని జ్ఞానులందరి మీద ముఖ్య అధికా
రిగా నియమించాడు. 49 దానియేలు మనవి
చేయడంతో రాజు షద్రకును, మేషాకును, అబేద్నె
గోను[a] బబులోను సంస్థానం మీద అధికారు
లుగా నియమించాడు, కానీ దానియేలు మాత్రం
రాజు ఆస్థానంలోనే సేవచేశాడు.

3 నెబుకద్నెజరు రాజు 60 మూరల* ఎత్తు,
6 మూరల# వెడల్పు ఉన్న ఒక బంగారు
ప్రతిమను△ చేయించాడు. అతను దాన్ని బబు
లోను సంస్థానంలోని దూరా మైదానంలో నిల
బెట్టించాడు. 2 అప్పుడు నెబుకద్నెజరు రాజు,
తాను నిలబెట్టించిన ఆ ప్రతిమ ప్రతిష్ఠాపనకు
ప్రాంత పాలకుల్ని, ప్రభుత్వ అధికారుల్ని,* అధి
పతుల్ని, సలహాదారుల్ని, కోశాధికారుల్ని,
న్యాయమూర్తుల్ని, నగర అధికారుల్ని, సంస్థా
నాల అధిపతులందర్నీ సమకూర్చమని సందేశం
పంపాడు.

3 కాబట్టి నెబుకద్నెజరు రాజు నిలబెట్టిం
చిన ప్రతిమ ప్రతిష్ఠాపనకు ప్రాంత పాలకులు,
ప్రభుత్వ అధికారులు, అధిపతులు, సలహాదా
రులు, కోశాధికారులు, న్యాయమూర్తులు, నగర
అధికారులు, సంస్థానాల అధిపతులందరూ సమ
కూడారు. వాళ్లు నెబుకద్నెజరు నిలబెట్టించిన
ప్రతిమ ముందు నిలబడ్డారు. 4 చాటింపు
వేసే వ్యక్తి బిగ్గరగా ఇలా ప్రకటించాడు: “ఆయా
దేశాల, భాషల ప్రజలారా, మీకు ఆజ్ఞాపించేదే
మిటంటే: 5 మీరు బూర,* వేర్వేరు పిల్లనగ్రో
వులు, వీణ,# చిన్న వీణ, తంతివాద్యం, అన్ని
రకాల సంగీత వాద్యాల శబ్దం విన్నప్పుడు,
నెబుకద్నెజరు రాజు నిలబెట్టించిన బంగారు
ప్రతిమకు సాష్టాంగపడి మొక్కాలి. 6 ఎవరైతే
దానికి సాష్టాంగపడి మొక్కరో, వాళ్లు వెంటనే
మండే కొలిమిలో పడేయబడతారు.”[b]
7 కాబట్టి బూర, వేర్వేరు పిల్లనగ్రోవులు, వీణ,
చిన్న వీణ, తంతివాద్యం, అన్నిరకాల సంగీత

3:1 *దాదాపు 27 మీటర్లు (88 అడుగులు). అనుబంధం B14 చూడండి. #దాదాపు 2.7 మీటర్లు (8.8 అడుగులు). అనుబంధం B14 చూడండి. △లేదా “విగ్రహాన్ని.” 3:2 *వీళ్లు బబులోను ప్రభుత్వంలో ప్రాంత పాలకులకన్నా కిందిస్థాయిలో ఉంటారు. 3:5 *అక్ష., “కొమ్ము.” #ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు.

వాద్యాల శబ్దం విన్నప్పుడు, వేర్వేరు దేశాల,
భాషల ప్రజలందరూ నెబుకద్నెజరు రాజు నిల
బెట్టించిన బంగారు ప్రతిమకు సాష్టాంగపడి
మొక్కారు.

8 ఆ సమయంలో కొంతమంది కల్దీయులు
ముందుకొచ్చి యూదుల మీద నింద మోపారు.*
9 వాళ్లు నెబుకద్నెజరు రాజుతో ఇలా
చెప్పారు: "రాజా, నువ్వు కలకాలం జీవించాలి.
10 రాజా, బూర, వేర్వేరు పిల్లనగ్రోవుల, వీణ,
చిన్న వీణ, తంతివాద్యం, అన్నిరకాల సంగీత
వాద్యాల శబ్దం విన్నప్పుడు ప్రతీ ఒక్కరు
బంగారు ప్రతిమకు సాష్టాంగపడి మొక్కాలని
నువ్వు ఆజ్ఞాపించావు; 11 ఎవరైతే దానికి
సాష్టాంగపడి మొక్కరో, వాళ్లు మండే కొలిమిలో
పడేయబడాలని కూడా నువ్వు ఆజ్ఞాపిం
చావు.[a] 12 అయితే రాజా, బబులోను
సంస్థానం మీద నువ్వు అధికారులుగా నియ
మించిన కొంతమంది యూదులు, అంటే షద్రకు,
మేషాకు, అబేద్నెగో అనేవాళ్లు[b] నిన్ను లెక్కచే
యడం లేదు. వాళ్లు నీ దేవుళ్లను సేవించడం
లేదు, నువ్వు నిలబెట్టించిన బంగారు ప్రతిమకు
మొక్కడం లేదు."

13 అప్పుడు నెబుకద్నెజరుకు విపరీతమైన
కోపం వచ్చి షద్రకును, మేషాకును, అబేద్నెగోను
తీసుకురమ్మని ఆజ్ఞాపించాడు. దాంతో వాళ్లను
రాజు ముందుకు తీసుకొచ్చారు. 14 నెబు
కద్నెజరు వాళ్లతో ఇలా అన్నాడు: "షద్రకు,
మేషాకు, అబేద్నెగో, మీరు నా దేవుళ్లను సేవిం
చడం లేదంట,[c] నేను నిలబెట్టించిన బంగారు
ప్రతిమకు మొక్కడం లేదంట, నిజమేనా?
15 ఇప్పుడు మీరు బూర, వేర్వేరు పిల్లనగ్రో
వుల, వీణ, చిన్న వీణ, తంతివాద్యం, అన్నిరకాల
సంగీత వాద్యాల శబ్దం విన్నప్పుడు, మీరు నేను
చేయించిన ప్రతిమకు సాష్టాంగపడి మొక్కడానికి
సిద్ధంగా ఉంటే, సరే; ఒకవేళ మీరు మొక్కక
పోతే, వెంటనే మండే కొలిమిలో పడేయబడ
తారు. నా చేతుల్లో నుండి ఏ దేవుడు మిమ్మల్ని
రక్షించగలడు?"[d]

16 అప్పుడు షద్రకు, మేషాకు, అబేద్నెగో
రాజుతో ఇలా అన్నారు: "నెబుకద్నెజరూ, ఈ
విషయంలో మేము నీకు జవాబు ఇవ్వాల్సిన అవ
సరం లేదు. 17 రాజా, మేము ఒకవేళ కొలి
మిలో పడేయబడితే, మేము సేవిస్తున్న మా
దేవుడు దానిలో నుండి మమ్మల్ని రక్షించగలడు,
అంతేకాదు నీ చేతిలో నుండి మమ్మల్ని రక్షించగ
లడు.[a] 18 ఒకవేళ ఆయన మమ్మల్ని రక్షించ
కపోయినా, రాజా, మేము నీ దేవుళ్లను సేవించ
మనీ, నువ్వు నిలబెట్టించిన బంగారు ప్రతిమకు
మొక్కమనీ నువ్వు తెలుసుకోవాలి."[b]

19 అప్పుడు నెబుకద్నెజరుకు షద్రకు,
మేషాకు, అబేద్నెగో మీద విపరీతమైన కోపం
వచ్చింది, అతని ముఖ కవళికలు మారిపో
యాయి;* కొలిమిని మామూలుకన్నా ఏడు
రెట్లు ఎక్కువ వేడిగా చేయమని అతను ఆజ్ఞా
పించాడు. 20 షద్రకును, మేషాకును, అబేద్నె
గోను బంధించి, మండే కొలిమిలో పడేయమని
తన సైన్యంలో కొంతమంది బలాఢ్యులకు ఆజ్ఞా
పించాడు.

21 ఆ ముగ్గురు తమ పైవస్త్రాలు, బట్టలు,
టోపీలు, మిగతా బట్టలన్నీ వేసుకొని ఉండగానే
వాళ్లను బంధించి, మండే కొలిమిలో పడేశారు.
22 రాజాజ్ఞ చాలా కఠినంగా ఉండడంతో, కొలిమి
చాలా వేడిగా ఉండడంతో షద్రకును, మేషాకును,
అబేద్నెగోను తీసుకెళ్లిన మనుషులే ఆ మంటల
వల్ల చనిపోయారు. 23 షద్రకు, మేషాకు,
అబేద్నెగో అనే ఆ ముగ్గురు బంధించబడి, మండే
కొలిమిలో పడ్డారు.

24 అప్పుడు నెబుకద్నెజరు రాజు చాలా
భయపడి, వెంటనే లేచి తన ఉన్నతాధికారు
లతో, "మనం ముగ్గురు మనుషుల్ని బంధించి,
అగ్నిలో పడేశాం కదా?" అన్నాడు. దానికి వాళ్లు,
"అవును రాజా" అన్నారు. 25 అప్పుడు
రాజు ఇలా అన్నాడు: "ఇదిగో! మంటల్లో
నలుగురు మనుషులు స్వేచ్ఛగా నడవడం నాకు
కనిపిస్తోంది, వాళ్లకు ఎలాంటి హానీ జరగలేదు;
నాలుగో వ్యక్తి చూడడానికి దేవునిలా ఉన్నాడు."

26 నెబుకద్నెజరు మండే కొలిమి ద్వారం దగ్గ
రికి వచ్చి, "షద్రకు, మేషాకు, అబేద్నెగోలారా,
సర్వోన్నతుడైన దేవుని సేవకులారా,[c] బయటికి
రండి, నా దగ్గరికి రండి!" అన్నాడు.

**3వ అధ్యా.**
a దాని 3:4-6
b దాని 1:7; దాని 2:49
c యెష 46:1; యిర్మీ 50:2; దాని 2:47
d నిర్గ 5:2; 2ది 32:15; యెష 36:4, 20

**2వ వరుస**
a 1స 17:37; కీర్త 27:1; యెష 12:2; దాని 6:27
b నిర్గ 20:5; అపో 5:29
c దాని 2:47

3:8 *లేదా "లేనిపోనివి కల్పించి చెప్పారు."

3:19 *లేదా "అతని వైఖరి పూర్తిగా మారిపోయింది."

అప్పుడు షద్రకు, మేషాకు, అబేద్నెగో మంటల్లో
నుండి బయటికి వచ్చారు. **27** వాళ్ల శరీరా
లకు అగ్నివల్ల ఎలాంటి హాని కలగకపోవడం[a]
అక్కడ సమకూడిన ప్రాంత పాలకులు, ప్రభుత్వ
అధికారులు, అధిపతులు, రాజు ఉన్నతా
ధికారులు[b] గమనించారు; వాళ్ల తలవెంట్రుకల్లో
ఒక్కటి కూడా కాలిపోలేదు, వాళ్ల బట్టలు పాడ
వలేదు; కనీసం అగ్ని వాసన కూడా వాళ్లకు
అంటలేదు.

**28** అప్పుడు నెబుకద్నెజరు ఇలా ప్రకటిం
చాడు: "తన దూతను పంపించి, తన సేవకుల్ని
రక్షించిన షద్రకు, మేషాకు, అబేద్నెగోల దేవుడు
స్తుతించబడాలి.[c] వాళ్లు ఆయన మీద నమ్మకం
ఉంచి, రాజాజ్ఞను ధిక్కరించారు; వాళ్లు తమ
దేవుణ్ణి కాకుండా వేరే ఏ దేవుణ్ణి సేవించడం
కన్నా, పూజించడం కన్నా చనిపోవడానికే ఇష్ట
పడ్డారు.[d] **29** కాబట్టి ఏ దేశానికి, భాషకు
చెందిన ప్రజలైనా షద్రకు, మేషాకు, అబేద్నెగోల
దేవునికి వ్యతిరేకంగా ఏదైనా మాట్లాడితే
వాళ్లు ముక్కలుముక్కలు చేయబడాలని, వాళ్ల
ఇళ్లు బహిరంగ మరుగుదొడ్లుగా* మార్చబడా
లని నేను ఒక ఆజ్ఞ జారీ చేస్తున్నాను; ఎందు
కంటే ఆయనలా రక్షించగలిగే దేవుడు వేరే
ఎవ్వరూ లేరు."[e]

**30** అప్పుడు రాజు బబులోను సంస్థానంలో
షద్రకు, మేషాకు, అబేద్నెగోలకు ఉన్నత పద
వులు ఇచ్చాడు.*[f]

**4** "భూమంతటా నివసిస్తున్న అన్నిదేశాల,
భాషల ప్రజలకు నెబుకద్నెజరు రాజు
ఇలా చెప్తున్నాడు: మీకు ఎంతో క్షేమం కలగాలి!
**2** సర్వోన్నతుడైన దేవుడు నా విషయంలో
చేసిన సూచనల గురించి, అద్భుతాల గురించి
మీకు ప్రకటించడానికి నేను సంతోషిస్తున్నాను.
**3** ఆయన సూచనలు ఎంత గొప్పవి! ఆయన
అద్భుతాలు ఎంత అసాధారణమైనవి! ఆయన
రాజ్యం శాశ్వతమైనది, ఆయన పరిపాలన
తరతరాలు ఉంటుంది.[g]

**4** "నెబుకద్నెజరు అనే నేను నా ఇంట్లో ప్రశాం
తంగా ఉంటూ, నా రాజభవనంలో వర్ధిల్లుతూ
ఉన్నాను. **5** నాకు భయం కలిగించే ఒక కల
వచ్చింది. నా పడక మీద పడుకొని ఉన్నప్పుడు
నేను చూసిన రూపాలు, దర్శనాలు నాకు
భయం పుట్టించాయి.[a] **6** కాబట్టి ఆ కల
భావాన్ని చెప్పడానికి బబులోనులోని జ్ఞానులం
దర్నీ నా ముందుకు తీసుకురమ్మని ఆజ్ఞా
పించాను.[b]

**7** "అప్పుడు ఇంద్రజాలం చేసే పూజారులు,
సోదె చెప్పేవాళ్లు, కల్దీయులు,* జ్యోతిష్యులు[c]
నా దగ్గరికి వచ్చారు. నాకు వచ్చిన కలను
వాళ్లకు చెప్పినప్పుడు, వాళ్లు దాని భావం నాకు
చెప్పలేకపోయారు.[d] **8** చివరికి, నా దేవుని
పేరును బట్టి[e] బెల్తెషాజరు అనే పేరు పెట్ట
బడిన దానియేలు[f] నా ముందుకు వచ్చాడు; అత
నిలో పవిత్ర దేవుళ్ల శక్తి ఉంది,[g] నేను ఆ కలను
అతనికి ఇలా చెప్పాను:

**9** "'ఇంద్రజాలం చేసే పూజారుల పైన అధి
పతివైన బెల్తెషాజరూ,[h] నీలో పవిత్ర దేవుళ్ల
శక్తి ఉందనీ,[i] నువ్వు చెప్పలేని రహస్యమంటూ
ఏదీ లేదనీ[j] నాకు బాగా తెలుసు. కాబట్టి నేను
చూసిన కల భావం ఏమిటో నాకు వివరించు.

**10** "'నా పడక మీద పడుకొని ఉన్నప్పుడు
నేను చూసిన దర్శనాల్లో, భూమి మధ్యలో చాలా
ఎత్తుగా ఉన్న ఒక చెట్టు[k] నాకు కనిపించింది.[l]
**11** ఆ చెట్టు పెరిగి, బలంగా తయారైంది; దాని
పైభాగం ఆకాశం వరకు వ్యాపించింది, భూమి
నలుమూలల నుండి ఆ చెట్టు కనిపించింది.
**12** దాని ఆకులు అందంగా ఉన్నాయి, దాని
పండ్లు విస్తారంగా ఉన్నాయి, ఆ చెట్టు మీద
సమస్త ప్రాణులకు సరిపడా ఆహారం ఉంది.
మైదానంలోని జంతువులు నీడ కోసం ఆ చెట్టు
కిందికి వస్తున్నాయి, ఆకాశపక్షులు దాని కొమ్మల
మీద నివసిస్తున్నాయి, దాని పండ్లను సమస్త
ప్రాణులు తింటున్నాయి.

**13** "'నా పడక మీద పడుకొని ఉన్నప్పుడు
నేను చూసిన దర్శనాల్లో, ఒక కావలివాడు అంటే
ఒక పవిత్రుడు పరలోకం నుండి కిందికి దిగి
రావడం నేను చూశాను.[m] **14** అతను బిగ్గ
రగా ఇలా చెప్పాడు: "చెట్టును నరకండి,[n] దాని

**3:29** *లేదా "చెత్త కుప్పలుగా; పెంట కుప్పలుగా" అయ్యుంటుంది. **3:30** *అక్ష., "వర్ధిల్లేలా చేశాడు."

**4:7** *అంటే, సోదె, జ్యోతిష్యం చెప్పడంలో నైపుణ్యం ఉన్న గుంపు.

**3వ అధ్యా.**
a హెబ్రీ 11:33, 34
b దాని 3:2
c దాని 2:47; దాని 4:34
d దాని 3:15
e దాని 4:35; దాని 6:26, 27
f దాని 2:49

**4వ అధ్యా.**
g కీర్త 10:16; కీర్త 90:2; యిర్మీ 10:10

**2వ వరుస**
a దాని 2:1
b దాని 2:2
c యెష 47:13
d దాని 2:10, 11
e యెష 46:1; యిర్మీ 50:2
f దాని 1:7
g దాని 4:18; దాని 5:11, 12
h దాని 1:20; దాని 2:48
i ఆది 41:38; దాని 6:3
j దాని 1:17, 20
k దాని 4:20-22
l దాని 4:26
m దాని 4:23-26
n దాని 4:31; దాని 5:18, 20

కొమ్మల్ని నరికేయండి, దాని ఆకుల్ని తీసేయండి,
దాని పండ్లను చెల్లాచెదురు చేయండి! దానికింద
నుండి జంతువులు, దాని కొమ్మల మీద నుండి
పక్షులు పారిపోవాలి. **15** అయితే దాని
మొద్దును వేళ్లతో సహా పొలంలోని గడ్డి మధ్య
భూమిలో ఉండిపోనివ్వండి, ఆ మొద్దుకు ఇను
ముతో, రాగితో కట్టు కట్టండి. అది ఆకాశ
మంచుకు తడుస్తూ, భూమ్మీది పచ్చిక మధ్య
జంతువులతో పాటు ఉండాలి.[a] **16** దాని
హృదయం మనిషి హృదయంలా కాకుండా
జంతువు హృదయంలా మారిపోవాలి; అలా ఏడు
కాలాలు[b] గడవాలి.[c] **17** మనుషుల రాజ్యం
మీద సర్వోన్నతుడు పరిపాలకుడనీ,[d] ఆయన
దాన్ని ఎవరికి ఇవ్వాలనుకుంటే వాళ్లకు ఇస్తా
డనీ, మనుషుల్లో అతి తక్కువవాడికి కూడా
దాన్ని ఇస్తాడనీ జీవిస్తున్న ప్రజలు తెలుసుకు
నేలా కావలివాళ్లు[e] ఈ సందేశాన్ని ప్రకటించారు,
పవిత్రులు ఈ తీర్పును చాటించారు.”

**18** “‘నెబుకద్నెజరు రాజునైన నాకు వచ్చిన
కల ఇదే; బెల్తెషాజరూ, ఇప్పుడు దాని భావం
నాకు చెప్పు, నా రాజ్యంలోని మిగతా జ్ఞాను
లెవ్వరూ దాని భావం నాకు చెప్పలేకపోయారు.[f]
కానీ నీలో పవిత్ర దేవుళ్ల శక్తి ఉంది కాబట్టి
నువ్వు చెప్పగలవు.’

**19** “అప్పుడు బెల్తెషాజరు అనే పేరుగల
దానియేలుకు[g] ఒక్క క్షణం నోటి వెంట మాట
రాలేదు. అతని ఆలోచనలు అతన్ని భయపెట్టడం
మొదలుపెట్టాయి.

“అయితే రాజు, ‘బెల్తెషాజరూ, కల గురించి గానీ, దాని భావం గురించి గానీ భయపడకు’ అన్నాడు.

“అప్పుడు బెల్తెషాజరు ఇలా చెప్పాడు, ‘నా ప్రభూ, ఆ కల నిన్ను ద్వేషించేవాళ్లకు, దాని భావం నీ శత్రువులకు వర్తించాలి.

**20** “‘నువ్వు ఒక చెట్టును చూశావు, అది
పెద్దగా పెరిగి, బలంగా తయారైంది; దాని
పైభాగం ఆకాశం వరకు వ్యాపించి, భూమంతటికీ
కనిపించింది,[h] **21** దాని ఆకులు అందంగా
ఉన్నాయి, దాని పండ్లు విస్తారంగా ఉన్నాయి,
దాని మీద సమస్త ప్రాణులకు సరిపడా ఆహారం
ఉంది, మైదానంలోని జంతువులు దాని కింద నివ
సిస్తున్నాయి, దాని కొమ్మల మీద ఆకాశపక్షులు
నివసిస్తున్నాయి;[a] **22** రాజా, ఆ చెట్టు నువ్వే,
ఎందుకంటే నువ్వు గొప్పవాడివి అయ్యావు,
బలంగా తయారయ్యావు; నీ వైభవం వృద్ధి
చెంది ఆకాశం వరకు చేరుకుంది,[b] నీ పరిపాలన
భూమి నలుమూలలకు విస్తరించింది.[c]

**23** “‘ఒక కావలివాడు, అంటే ఒక పవి
త్రుడు[d] పరలోకం నుండి కిందికి దిగి రావడం,
అతను ఇలా చెప్పడం రాజువైన నువ్వు చూశావు:
“చెట్టును నరికి, దాన్ని నాశనం చేయండి, కానీ
దాని మొద్దును వేళ్లతో సహా పొలంలోని గడ్డి
మధ్య భూమిలో ఉండిపోనివ్వండి, ఆ మొద్దుకు
ఇనుముతో, రాగితో కట్టు కట్టండి. దాన్ని
ఆకాశ మంచుకు తడవనివ్వండి; ఏడు కాలాలు
గడిచేవరకు దాన్ని మైదానంలోని జంతువు
లతో పాటు ఉండనివ్వండి.”[e] **24** రాజా, దాని
భావం ఇదే; నా ప్రభువైన రాజు విషయంలో
జరగాలని సర్వోన్నతుడు చేసిన శాసనం ఇది.
**25** నువ్వు మనుషుల మధ్య నుండి దూరంగా
వెళ్లగొట్టబడతావు, నువ్వు మైదానంలోని జంతు
వులతో పాటు నివసిస్తూ, ఎద్దులా గడ్డి తింటావు;
నువ్వు ఆకాశ మంచులో తడుస్తావు;[f] మను
షుల రాజ్యం మీద సర్వోన్నతుడు పరిపాలకు
డనీ, ఆయన దాన్ని ఎవరికి ఇవ్వాలనుకుంటే
వాళ్లకు ఇస్తాడనీ[g] నువ్వు తెలుసుకునే వరకు
ఏడు కాలాలు[h] నీకు అలా జరుగుతుంది.[i]

**26** “‘కానీ చెట్టు మొద్దును వేళ్లతో సహా వది
లేయమని వాళ్లు చెప్పారు కాబట్టి,[j] పర
లోక దేవుడు పరిపాలిస్తున్నాడని నువ్వు తెలు
సుకున్న తర్వాత నీ రాజ్యం మళ్లీ నీకు వస్తుంది.
**27** కాబట్టి రాజా, దయచేసి నా సలహా
పాటించు. నీ పాపాల్ని విడిచిపెట్టి సరైనది చేయి,
నీ అపరాధాల్ని విడిచిపెట్టి పేదవాళ్ల మీద కరుణ
చూపించు. అలాచేస్తే నువ్వు ఇకమీదట కూడా
వర్ధిల్లుతూనే ఉంటావేమో.’ ”[k]

**28** ఇదంతా నెబుకద్నెజరు రాజుకు జరిగింది.

**29** పన్నెండు నెలల తర్వాత అతను బబులో
నులోని తన రాజభవనం మిద్దె మీద నడు
స్తున్నాడు. **30** అప్పుడు రాజు, “ఈ మహా
బబులోను నేను నా ఘనతావైభవాల్ని చూపిం
చడం కోసం నా సొంత శక్తితో, బలంతో

**4వ అధ్యా.**
a దాని 4:32, 33
b లూకా 21:24
c దాని 4:32
d దాని 4:34
e దాని 4:13
f యెష 47:13; దాని 2:27; దాని 5:8, 15
g దాని 1:7
h దాని 4:10, 11

**2వ వరుస**
a దాని 4:12
b యెష 14:13, 14
c దాని 2:37, 38
d దాని 4:13; దాని 8:13
e దాని 4:13-16; లూకా 21:24
f దాని 4:31-33
g 1స 2:7, 8; యోబు 34:24; యిర్మీ 27:5; యెహె 21:26, 27; దాని 2:21; దాని 7:13, 14; లూకా 1:32, 33
h లూకా 21:24; ప్రక 12:6, 14
i దాని 4:16
j దాని 4:15
k 1రా 21:29; యోవే 2:14; యోనా 3:8-10

రాజధానిగా కట్టించుకున్న నగరం కాదా?”
అన్నాడు.
31 ఆ మాటలు రాజు నోట ఉండగానే, పర
లోకం నుండి ఒక స్వరం వచ్చి ఇలా చెప్పింది:
“నెబుకద్నెజరు రాజా, నీకు చెప్పేదేమిటంటే,
‘రాజ్యం నీ దగ్గర నుండి తొలగిపోయింది,[a]
32 నువ్వు మనుషులకు దూరంగా వెళ్లగొట్ట
బడతావు. నువ్వు మైదానంలోని జంతువులతో
నివసిస్తూ, ఎద్దులా గడ్డి తింటావు; మను
షుల రాజ్యం మీద సర్వోన్నతుడు పరిపాలకు
డనీ, ఆయన దాన్ని ఎవరికి ఇవ్వాలనుకుంటే
వాళ్లకు ఇస్తాడనీ నువ్వు తెలుసుకునే వరకు
ఏడు కాలాలు నీకు ఇలా జరుగుతుంది.’ ”[b]
33 ఆ మాట ఆ క్షణంలోనే నెబుకద్నెజరు విష
యంలో నెరవేరింది. అతను మనుషుల మధ్య
నుండి వెళ్లగొట్టబడ్డాడు, అతను ఎద్దులా గడ్డి
తినడం మొదలుపెట్టాడు, అతని శరీరం ఆకాశ
మంచుకు తడిసింది, అతని వెంట్రుకలు గద్ద
ఈకల్లా పొడుగ్గా పెరిగాయి, అతని గోళ్లు పక్షి
గోళ్లలా అయ్యాయి.[c]
34 “ఆ కాలం ముగిసిన తర్వాత,[d] నెబు
కద్నెజరు అనే నేను ఆకాశం వైపు చూశాను,
నాకు మళ్లీ తెలివి వచ్చింది; అప్పుడు నేను
సర్వోన్నతుణ్ణి స్తుతించాను, శాశ్వతకాలం జీవించే
దేవుణ్ణి స్తుతించి మహిమపర్చాను; ఎందుకంటే
ఆయన పరిపాలన శాశ్వతంగా ఉంటుంది,
ఆయన రాజ్యం తరతరాలు ఉంటుంది.[e]
35 ఆయనతో పోలిస్తే భూనివాసులందరూ
అస్సలు లెక్కలోకి రారు; ఆకాశ సైన్యం విష
యంలో, భూనివాసుల విషయంలో ఆయన తన
ఇష్టప్రకారం చేస్తాడు. ఆయన్ని ఆపగలిగే వాళ్లు*
గానీ ‘నువ్వు ఏం చేస్తున్నావు?’ అని ఆయన్ని
అడగగలిగే వాళ్లు[f] గానీ ఎవ్వరూ లేరు.[g]
36 “అప్పుడు నాకు మళ్లీ తెలివి వచ్చింది;
నా రాజ్య మహిమ, నా ఘనత, నా వైభవం నాకు
తిరిగొచ్చాయి.[h] నా ఉన్నతాధికారులు, ప్రము
ఖులు నా దగ్గరికి రావడం మొదలుపెట్టారు;
నేను మళ్లీ నా రాజ్యాన్ని పొందాను, ఇంకా గొప్ప
వాణ్ణి అయ్యాను.
37 “నెబుకద్నెజరు అనే నేను ఇప్పుడు
పరలోక రాజును స్తుతిస్తూ, మహిమపరుస్తు
న్నాను;[a] ఎందుకంటే ఆయన పనులన్నీ సత్యమై
నవి, ఆయన మార్గాలు న్యాయమైనవి;[b] అంతే
కాదు, గర్వంగా ప్రవర్తించేవాళ్లను ఆయన
అవమానపర్చగలడు.”[c]

4:35 *లేదా “ఆయన చేతిని ఆపగలిగే వాళ్లు.”

5 బెల్షస్సరు రాజు[d] తన ప్రముఖుల్లో వెయ్యి
మందికి ఒక గొప్ప విందు ఏర్పాటు
చేశాడు, అతను వాళ్ల ముందు ద్రాక్షారసం
తాగుతున్నాడు.[e] 2 అతను తాగిన మత్తులో,
తన తండ్రైన నెబుకద్నెజరు యెరూషలేము
ఆలయంలో నుండి తీసుకొచ్చిన బంగారు, వెండి
పాత్రల్ని[f] తెమ్మని ఆజ్ఞాపించాడు. రాజు, అతని
ప్రముఖులు, అతని భార్యలు, అతని ఉపప
త్నులు ఆ పాత్రల్లో తాగడం కోసం వాటిని తెప్పిం
చాడు. 3 అప్పుడు వాళ్లు యెరూషలేములో
ఉన్న దేవుని మందిరంలోని పవిత్ర స్థలంలో
నుండి తెచ్చిన బంగారు పాత్రల్ని అక్కడికి తీసు
కొచ్చారు. రాజు, అతని ప్రముఖులు, అతని
భార్యలు, అతని ఉపపత్నులు వాటిలో తాగారు.
4 వాళ్లు ద్రాక్షారసం తాగి, బంగారంతో,
వెండితో, రాగితో, ఇనుముతో, చెక్కతో, రాయితో
చేయబడిన దేవుళ్లను స్తుతించారు.
5 ఆ క్షణంలోనే మనిషి చేతి వేళ్లు కనబడి,
దీపస్తంభానికి ఎదురుగా రాజభవనం గోడమీద
రాయడం మొదలుపెట్టాయి; ఆ చెయ్యి రాస్తుం
డగా రాజు దాన్ని చూస్తున్నాడు. 6 అప్పుడు
రాజు ముఖం పాలిపోయింది,* అతని ఆలోచ
నలు అతన్ని భయపెట్టాయి; అతని కాళ్లు
బలహీనమై,[g] అతని మోకాళ్లు ఒకదానితో
ఒకటి కొట్టుకోవడం మొదలుపెట్టాయి.
7 దాంతో రాజు సోదె చెప్పేవాళ్లను, కల్దీ
యుల్ని,* జ్యోతిష్కుల్ని పిలిపించమని బిగ్గ
రగా చెప్పాడు.[h] అప్పుడు రాజు బబులోనులోని
జ్ఞానులతో ఇలా అన్నాడు: “ఎవరైతే ఈ
రాతను చదివి, దాని భావం నాకు చెప్తారో అత
నికి ఊదారంగు వస్త్రం తొడిగించబడుతుంది,
అతని మెడలో బంగారు హారం వేయబడు
తుంది;[i] రాజ్యంలో అతను మూడో పాలకునిగా
పరిపాలిస్తాడు.”[j]

5:6 *లేదా “రాజు రూపం మారిపోయింది.” 5:7 *అంటే, సోదె, జ్యోతిష్యం చెప్పడంలో నైపుణ్యం ఉన్న గుంపు.

**4వ అధ్యా.**
a దాని 4:25; అపొ 12:22, 23
b దాని 4:17
c దాని 4:25
d దాని 4:16
e కీర్త 10:16; దాని 4:3
f యెష 45:9
g యోబు 34:24; యెష 43:13
h దాని 4:26

**2వ వరుస**
a దాని 4:2, 3
b ద్వితీ 32:4; కీర్త 33:5
c నిర్గ 18:10, 11; యాకో 4:6

**5వ అధ్యా.**
d దాని 7:1; దాని 8:1
e యెష 21:5; యిర్మీ 51:39
f 2రా 25:15; 2ది 36:18; ఎజ్రా 1:7; యిర్మీ 52:19; దాని 1:1, 2
g యెష 21:2, 3
h దాని 2:2; దాని 4:6
i ఆది 41:39, 42; ఎస్తే 8:15
j దాని 2:6, 48

**8** అప్పుడు రాజుకు చెందిన జ్ఞానులందరూ
రాజు దగ్గరికి వచ్చారు, కానీ వాళ్లు ఆ రాతను
చదవలేకపోయారు, దాని భావాన్ని చెప్ప
లేకపోయారు.[a] **9** దాంతో బెల్షస్సరు రాజు
చాలా భయపడ్డాడు, అతని ముఖం పాలిపో
యింది; అతని ప్రముఖులు కూడా కలవర
పడ్డారు.[b]

**10** రాజు, అతని ప్రముఖులు అన్న మాటల
గురించి విని రాణి విందుశాలలోకి వచ్చింది.
ఆమె ఇలా అంది: "రాజా, నువ్వు కలకాలం
జీవించాలి. నీ ముఖం ఎందుకు పాలిపోయింది?
నువ్వు భయపడాల్సిన అవసరం లేదు. **11** నీ
రాజ్యంలో ఒక మనిషి* ఉన్నాడు, అతనిలో
పవిత్ర దేవుళ్ల శక్తి ఉంది. నీ తండ్రి రోజుల్లో,
అతనికి జ్ఞానం, లోతైన అవగాహన, దేవుళ్లకు
ఉన్నలాంటి తెలివి ఉందని గమనించారు.[c] నీ
తండ్రైన నెబుకద్నెజరు రాజు అతన్ని ఇంద్ర
జాలం చేసే పూజారులకు, సోదె చెప్పేవాళ్లకు,
కల్దీయులకు,# జ్యోతిష్యులకు పైన అధిప
తిగా నియమించాడు;[d] అవును రాజా, నీ
తండ్రే ఆ పని చేశాడు. **12** రాజు బెల్తెషా
జరు అని పేరు పెట్టిన దానియేలుకు[e] కలల
భావం చెప్పే, పొడుపు కథల్ని వివరించి చెప్పే,
చిక్కు సమస్యల్ని పరిష్కరించే* అసాధారణ శక్తి,
జ్ఞానం, లోతైన అవగాహన ఉన్నాయి.[f] కాబట్టి
దానియేలును పిలిపించు, అతను నీకు దాని
భావం చెప్తాడు."

**13** కాబట్టి దానియేలును రాజు ముందుకు
తీసుకొచ్చారు. అప్పుడు రాజు దానియేలుతో
ఇలా అన్నాడు: "రాజైన నా తండ్రి యూదా
నుండి బందీగా తీసుకొచ్చిన[g] దానియేలు[h]
నువ్వేనా? **14** నీలో దేవుళ్ల శక్తి ఉందనీ నీకు
జ్ఞానం, లోతైన అవగాహన, అసాధారణ తెలి
వితేటలు ఉన్నాయనీ[i] నేను విన్నాను. **15** ఈ
రాతను చదివి, దాని భావం నాకు చెప్పడానికి
జ్ఞానులు, సోదె చెప్పేవాళ్లు నా ముందుకు తీసు
కురాబడ్డారు; కానీ వాళ్లు ఈ సందేశ భావాన్ని
నాకు చెప్పలేకపోయారు.[j] **16** అయితే నువ్వు
భావాల్ని చెప్పగలవని,[a] చిక్కు సమస్యల్ని
పరిష్కరించగలవని* నీ గురించి విన్నాను.
ఇప్పుడు నువ్వు ఈ రాతను చదివి, దాని భావం
నాకు చెప్పగలిగితే నీకు ఊదారంగు వస్త్రం
తొడిగించబడుతుంది, నీ మెడలో బంగారు హారం
వేయబడుతుంది, రాజ్యంలో నువ్వు మూడో
పాలకునిగా పరిపాలిస్తావు."[b]

**17** అప్పుడు దానియేలు రాజుతో ఇలా
చెప్పాడు: "నీ బహుమానాలు నీ దగ్గరే ఉంచుకో,
నీ కానుకల్ని వేరేవాళ్లకు ఇవ్వు. అయితే నేను
ఈ రాతను రాజుకు చదివి వినిపిస్తాను, దాని
భావం తెలియజేస్తాను. **18** రాజా, సర్వోన్న
తుడైన దేవుడు నీ తండ్రి నెబుకద్నెజరుకు
రాజ్యాన్ని, గొప్పతనాన్ని, ఘనతను, వైభ
వాన్ని ఇచ్చాడు.[c] **19** ఆయన నీ తండ్రికి
గొప్పతనం ఇచ్చాడు కాబట్టి అన్నిదేశాల,
భాషల ప్రజలు అతని ముందు భయంతో
వణికిపోయేవాళ్లు.[d] నీ తండ్రి ఎవర్ని కావాలను
కుంటే వాళ్లను చంపాడు, లేదా బ్రతకనిచ్చాడు;
ఎవర్ని కావాలనుకుంటే వాళ్లను గొప్పచేశాడు,
లేదా అవమానించాడు.[e] **20** కానీ అతను
ఎప్పుడైతే తన హృదయంలో గర్వించి, మొండి
వాడై అహంకారంగా ప్రవర్తించాడో,[f] అప్పుడు
అతను తన రాజ్య సింహాసనం మీద నుండి
తొలగించబడ్డాడు, అతని ఘనత అతని దగ్గర
నుండి తీసేయబడింది. **21** అతను మనుషుల
మధ్య నుండి వెళ్లగొట్టబడ్డాడు, అతని హృదయం
జంతువు హృదయంలా తయారైంది, అతను
అడవి గాడిదలతోపాటు నివసించాడు. అతను
ఎద్దులా గడ్డి తిన్నాడు, అతని శరీరం ఆకాశ
మంచుకు తడిసింది. మనుషుల రాజ్యం మీద
సర్వోన్నతుడైన దేవుడు పరిపాలకుడనీ, ఆయన
ఎవర్ని కావాలనుకుంటే వాళ్లను దానిమీద నియ
మిస్తాడనీ అతను తెలుసుకునే వరకు అలా
జరిగింది.[g]

**22** "కానీ బెల్షస్సరూ, అతని కుమారుడివైన
నువ్వు ఇదంతా తెలిసి కూడా నిన్ను
నువ్వు తగ్గించుకోలేదు. **23** బదులుగా, పర
లోక ప్రభువుకు వ్యతిరేకంగా నిన్ను నువ్వు
హెచ్చించుకున్నావు,[h] నువ్వు ఆయన మందిరం

5:11 *లేదా "సమర్థుడైన వ్యక్తి." #అంటే, సోదె, జ్యోతిష్యం చెప్పడంలో నైపుణ్యం ఉన్న గుంపు. 5:12 *అక్ష., "ముడుల్ని విప్పే."

5:16 *అక్ష., "ముడుల్ని విప్పగలవని."

**5వ అధ్యా.**

a దాని 2:27, దాని 4:7
b యెష 13:1, 7
c దాని 4:8, 9
d దాని 2:47, 48
e దాని 1:7, దాని 4:8
f దాని 1:17, 20, దాని 6:3
g 2రా 24:11, 14
h దాని 1:3, 6, దాని 2:25
i దాని 1:17, 20
j యెష 47:12, 13, దాని 2:10, 11

**2వ వరుస**

a దాని 2:28
b దాని 2:6
c దాని 2:37, 38
d యిర్మీ 25:9, దాని 3:4, 5, దాని 4:22
e దాని 2:12, దాని 3:6, 29
f యెష 14:13, 14, దాని 4:30
g దాని 4:31-35
h యిర్మీ 50:29

లోని పాత్రల్ని తెప్పించుకున్నావు.[a] నువ్వు, నీ
ప్రముఖులు, నీ భార్యలు, నీ ఉపపత్నులు
వాటిలో ద్రాక్షారసం తాగి వెండితో, బంగారంతో,
రాగితో, ఇనుముతో, చెక్కతో, రాయితో చేసిన
దేవుళ్లను, అంటే ఏమీ చూడలేని, ఏమీ విన
లేని, ఏమీ తెలియని దేవుళ్లను[b] స్తుతిం
చారు. కానీ నీ ఊపిరి, నీ మార్గాలన్నీ
ఎవరి చేతిలో ఉన్నాయో ఆ దేవుణ్ణి[c] నువ్వు
మహిమపర్చలేదు. **24** అందుకే దేవుడు ఒక
చేతిని పంపించి, ఈ రాతను రాయించాడు.[d]
**25** రాయబడిన రాత ఇదే: మెనే, మెనే,
టెకేల్, పార్సీన్.

**26** “ఆ మాటల భావం ఇది: మెనే, అంటే
దేవుడు నీ రాజ్య పరిపాలన రోజుల్ని లెక్కపెట్టి,
వాటిని ముగించాడు.[e]

**27** “టెకేల్, అంటే దేవుడు నిన్ను
త్రాసులో తూచి, నువ్వు తక్కువగా ఉన్నట్టు గమ
నించాడు.

**28** “పెరేస్, అంటే నీ రాజ్యం విభజించ
బడి మాదీయులకు, పారసీకులకు ఇవ్వబడు
తుంది.”[f]

**29** అప్పుడు బెల్షస్సరు ఆజ్ఞ ఇవ్వడంతో
దానియేలుకు ఊదారంగు వస్త్రాన్ని ధరింపజేసి,
అతని మెడలో బంగారు హారం వేశారు; అతను
రాజ్యంలో మూడో పాలకుడు అవుతాడని
చాటించారు.[g]
**30** ఆ రాత్రే కల్దీయుల రాజు బెల్షస్సరు చంప
బడ్డాడు.[h] **31** ఆ రాజ్యాన్ని మాదీయుడైన
దర్యావేషు[i] పొందాడు, అప్పుడు అతని వయసు
దాదాపు 62 సంవత్సరాలు.

**6** దర్యావేషుకు రాజ్యమంతటి మీద 120
మంది ప్రాంత పాలకుల్ని నియమిం
చడం మంచిదని అనిపించింది.[j] **2** వాళ్ల మీద
ముగ్గురు ఉన్నతాధికారులు ఉన్నారు, ఆ ముగ్గు
రిలో దానియేలు ఒకడు;[k] రాజుకు ఎలాంటి
నష్టం కలగకుండా ప్రాంత పాలకులు[l] అన్ని
విషయాల గురించి ఆ ముగ్గురికి నివేదిక
సమర్పించేవాళ్లు. **3** అయితే దానియేలుకు
అసాధారణమైన తెలివితేటలు ఉన్నాయి[m]
కాబట్టి అతను మిగతా ఉన్నతాధికారుల కన్నా,
ప్రాంత పాలకుల కన్నా సమర్థుడని నిరూ
పించుకున్నాడు. కాబట్టి రాజు దానియేలును
రాజ్యమంతటి మీద నియమించాలని అను
కున్నాడు.

**4** అప్పుడు ఉన్నతాధికారులు, ప్రాంత పాల
కులు రాజ్య పాలనకు సంబంధించిన విషయాల్లో
దానియేలు మీద నింద మోపడానికి కారణాలు
వెదుకుతున్నారు; అయితే వాళ్లు నింద మోప
డానికి ఎలాంటి కారణాలు గానీ, ఎలాంటి
అవినీతి గానీ కనుక్కోలేకపోయారు. ఎందు
కంటే దానియేలు నమ్మకస్థుడు, అతను పనిలో
అశ్రద్ధగా ఉండేవాడు కాదు, అవినీతికి పాల్ప
డేవాడు కాదు. **5** అప్పుడు ఆ మనుషులు
ఇలా చెప్పుకున్నారు: “అతని దేవుని ఆరాధ
నకు సంబంధించిన విషయంలో తప్ప[a] మరే
విషయంలోనూ మనం ఈ దానియేలు మీద
నింద మోపడానికి కారణాల్ని కనుక్కోలేం.”

**6** దాంతో ఆ ఉన్నతాధికారులు, ప్రాంత
పాలకులు గుంపుగా రాజు దగ్గరికి వచ్చి
అతనితో ఇలా అన్నారు: “దర్యావేషు రాజా,
నువ్వు కలకాలం జీవించాలి. **7** రాజ్యాధికా
రులు, ప్రభుత్వ అధికారులు,* ప్రాంత పాల
కులు, రాజు ముఖ్య అధికారులు, అధిపతులు
అందరూ కలిసి మాట్లాడుకుని, ఒక రాజ శాస
నాన్ని స్థాపించాలని, ఒక నిషేధాన్ని విధించాలని
అనుకున్నారు. అదేమిటంటే, రాజా, ఎవరైనా
30 రోజులపాటు నీ దగ్గర కాకుండా, ఏ దేవుని
దగ్గరైనా మనిషి దగ్గరైనా విన్నపం చేస్తే అతను
సింహాల గుహలో పడేయబడాలి.[b] **8** రాజా,
ఈ విధంగా నువ్వు ఒక శాసనాన్ని స్థాపించి,
మార్చడానికి వీల్లేకుండా దానిమీద సంతకం
చేయి.[c] ఎందుకంటే మాదీయుల, పారసీకుల
చట్టాన్ని ఎవ్వరూ రద్దు చేయలేరు.”[d]

**9** కాబట్టి దర్యావేషు రాజు ఆ నిషేధం ఉన్న
శాసనం మీద సంతకం చేశాడు.

**10** అయితే, రాజు ఆ శాసనం మీద
సంతకం చేశాడని తెలియగానే దానియేలు తన
ఇంటికి వెళ్లాడు, ఆ ఇంటి మేడగది కిటి
కీలు యెరూషలేము వైపుకు తెరిచివుంటాయి.[e]
అతను క్రమంగా ఎప్పుడూ చేస్తున్నట్టే, రోజుకు
మూడుసార్లు మోకాళ్లూని తన దేవునికి ప్రార్థించి

6:7 *వీళ్లు బబులోను ప్రభుత్వంలో, ప్రాంత పాలకుల కన్నా కిందిస్థాయిలో ఉంటారు.

**5వ అధ్యా.**
a దాని 5:2, 3
b కీర్త 115:4-7; యెష 46:6, 7
c కీర్త 104:29
d దాని 5:5
e యెష 13:11; యిర్మీ 25:12; యిర్మీ 27:6, 7; యిర్మీ 50:1, 2; యిర్మీ 51:11
f ఎజ్రా 1:1, 2; యెష 21:2; యెష 45:1; యిర్మీ 50:9; దాని 6:28; దాని 9:1
g దాని 5:7, 16
h యెష 21:9; యిర్మీ 51:8, 31; యిర్మీ 51:39, 57
i దాని 6:1; దాని 9:1

**6వ అధ్యా.**
j ఎస్తే 1:1; దాని 9:1
k దాని 2:48; దాని 5:29
l ఎజ్రా 8:36; ఎస్తే 8:9; దాని 3:2
m దాని 1:17, 20; దాని 5:12

**2వ వరుస**
a ఎస్తే 3:8
b దాని 3:6
c ఎస్తే 3:12; ఎస్తే 8:10
d ఎస్తే 1:19; ఎస్తే 8:8
e 1రా 8:44, 45

ఆయన్ని స్తుతించాడు. **11** అప్పుడు ఆ మను
షులు దానియేలు ఇంట్లోకి చొరబడి, అతను తన
దేవునికి విన్నపాలు చేయడం, అనుగ్రహం
కోసం వేడుకోవడం చూశారు.

**12** దాంతో వాళ్లు రాజు దగ్గరికి వచ్చి,
రాజు విధించిన నిషేధాన్ని అతనికి గుర్తు చేస్తూ,
"రాజా, ఎవరైనా 30 రోజులపాటు నీ దగ్గర
కాకుండా, ఏ దేవుని దగ్గరైనా మనిషి దగ్గరైనా
విన్నపం చేస్తే అతను సింహాల గుహలో పడే
యబడాలని నువ్వు ఒక నిషేధం మీద సంతకం
చేశావు కదా?" అన్నారు. దానికి రాజు, "మాదీ
యుల, పారసీకుల చట్ట ప్రకారం అది స్థిర
పర్చబడింది, దాన్ని ఎవ్వరూ రద్దు చేయలేరు"[a]
అన్నాడు. **13** వెంటనే వాళ్లు రాజుతో, "రాజా,
యూదా నుండి బందీలుగా వచ్చినవాళ్లలో ఒక
డైన దానియేలు[b] నిన్ను గానీ, నువ్వు సంతకం
చేసిన నిషేధాన్ని గానీ లెక్కచేయకుండా
రోజుకు మూడుసార్లు ప్రార్థన చేస్తున్నాడు"[c]
అని చెప్పారు. **14** ఆ మాట వినగానే రాజు
చాలా బాధపడ్డాడు, అతను దానియేలును ఎలా
రక్షించాలా అని ఆలోచించడం మొదలుపెట్టాడు;
సూర్యాస్తమయం వరకు రాజు దానియేలును
కాపాడడానికి అన్నివిధాలా ప్రయత్నించాడు.
**15** చివరికి వాళ్లు గుంపుగా రాజు దగ్గరికి
వచ్చి, "రాజా, గుర్తుంచుకో, ఇది మాదీయుల,
పారసీకుల చట్టం. రాజు స్థిరపర్చిన ఏ నిషే
ధాన్నీ, శాసనాన్నీ మార్చడం వీలుకాదు"[d]
అన్నారు.

**16** కాబట్టి రాజు ఆజ్ఞ ఇవ్వడంతో, వాళ్లు
దానియేలును తీసుకెళ్లి సింహాల గుహలో పడే
శారు.[e] అప్పుడు రాజు దానియేలుతో, "నువ్వు
ఎల్లప్పుడూ సేవిస్తున్న నీ దేవుడు నిన్ను
రక్షిస్తాడు" అన్నాడు. **17** తర్వాత ఒక రాయిని
తీసుకొచ్చి, దానితో ఆ గుహ ద్వారాన్ని మూసే
శారు; దానియేలు విషయంలో ఎలాంటి మార్పూ
జరగకుండా రాజు తన ఉంగరంతో, తన ప్రము
ఖుల ఉంగరంతో దానికి ముద్ర వేశాడు.

**18** తర్వాత రాజు తన రాజభవనానికి
వెళ్లాడు. ఆ రాత్రి అతను ఉపవాసం ఉన్నాడు,
వినోద కార్యక్రమాల్ని వద్దన్నాడు,* అతనికి నిద్ర
పట్టలేదు. **19** చివరికి, తెల్లవారుజామున
కాస్త వెలుతురు రాగానే, రాజు లేచి త్వరత్వరగా
సింహాల గుహ దగ్గరికి వెళ్లాడు. **20** అతను
గుహ దగ్గరికి వస్తుండగా, దుఃఖ స్వరంతో
దానియేలును పిలిచాడు. రాజు దానియేలును,
"జీవంగల దేవుని సేవకుడివైన దానియేలూ,
నువ్వు ఎల్లప్పుడూ సేవించే నీ దేవుడు నిన్ను
సింహాల నుండి రక్షించగలిగాడా?" అని అడి
గాడు. **21** వెంటనే దానియేలు రాజుతో ఇలా
అన్నాడు: "రాజా, నువ్వు కలకాలం జీవించాలి.
**22** నేను నా దేవుని ముందు నిర్దోషిగా కన
బడ్డాను కాబట్టి ఆయన తన దూతను పంపించి
సింహాల నోళ్లు మూయించాడు,[a] అవి నాకు హాని
చేయలేదు;[b] రాజా, నీ విషయంలో కూడా నేను
ఏ తప్పూ చేయలేదు."

**23** అప్పుడు రాజు ఎంతో సంతోషించి,
దానియేలును ఆ గుహలో నుండి పైకి తీయ
మని ఆజ్ఞాపించాడు. దానియేలును గుహలో
నుండి పైకి తీసి చూసినప్పుడు అతని శరీరం
మీద ఎలాంటి గాయం కనిపించలేదు, ఎందు
కంటే అతను తన దేవుని మీద నమ్మకం పెట్టు
కున్నాడు.[c]

**24** తర్వాత రాజు ఆజ్ఞాపించడంతో వాళ్లు
దానియేలు మీద నింద మోపిన* మనుషుల్ని
తీసుకొచ్చి, వాళ్లను వాళ్ల కుమారులతో, భార్య
లతో పాటు సింహాల గుహలో పడేశారు.
వాళ్లు గుహ అడుగుభాగానికి చేరుకోకముందే
సింహాలు వాళ్ల మీద దాడిచేసి, వాళ్ల ఎముకలన్ని
టినీ కొరికేశాయి.[d]

**25** అప్పుడు దర్యావేషు రాజు భూమం
తటా నివసిస్తున్న అన్నిదేశాల, భాషల ప్రజ
లకు ఇలా రాశాడు:[e] "మీకు ఎంతో క్షేమం కల
గాలి! **26** నా రాజ్యంలోని ప్రతీ ప్రాంతంలో
ప్రజలు దానియేలు సేవించే దేవునికి భయ
పడి, ఆయన్ని గౌరవించాలని నేను ఒక ఆజ్ఞ
జారీ చేస్తున్నాను.[f] ఎందుకంటే ఆయన జీవంగల
దేవుడు, ఆయన శాశ్వతకాలం ఉంటాడు. ఆయన
రాజ్యం ఎప్పటికీ నాశనం కాదు, ఆయన పరి
పాలన* నిరంతరం ఉంటుంది.[g] **27** ఆయన

6:18 *లేదా "సంగీతకారులు ఎవరూ అతని ముందుకు తీసుకురాబడలేదు" అయ్యుంటుంది.

6:24 *లేదా "లేనిపోనివి కల్పించి చెప్పిన." 6:26 *లేదా "సర్వాధిపత్యం."

**6వ అధ్యా.**
a ఎస్తే 8:8 దాని 6:7, 8
b దాని 1:3, 6 దాని 2:25 దాని 5:13
c ఎస్తే 3:8 దాని 6:10
d ఎస్తే 8:8 దాని 6:8
e దాని 6:7 హెబ్రీ 11:32, 33

**2వ వరుస**
a 1స 17:37 హెబ్రీ 11:32, 33
b కీర్త 34:7 కీర్త 118:5 దాని 3:28
c కీర్త 37:40 సామె 18:10 దాని 3:26, 27
d ఎస్తే 7:10
e ఎస్తే 8:9 దాని 4:1
f దాని 3:29
g దాని 4:34

తన ప్రజల్ని రక్షిస్తాడు,[a] కాపాడతాడు; ఆయన ఆకాశంలో, భూమ్మీదా సూచనలు, అద్భుతాలు చేస్తాడు,[b] ఆయన దానియేలును సింహాల పంజా నుండి కాపాడాడు.”

**28** అలా ఈ దానియేలు దర్యావేషు రాజ్యంలో,[c] అలాగే పారసీకుడైన కోరెషు రాజ్యంలో[d] వర్ధిల్లాడు.

**7** బబులోను రాజైన బెల్షస్సరు పరిపాలన మొదటి సంవత్సరంలో, దానియేలు తన పడక మీద పడుకొనివుండగా ఒక కలను, దర్శనాల్ని చూశాడు.[e] అతను ఆ కల గురించి, వాటిలో చూసినవాటి గురించి పూర్తిగా రాశాడు.[f]
**2** దానియేలు ఇలా వివరించాడు:

“రాత్రి వచ్చిన దర్శనాల్లో, నేను చూస్తుండగా ఇదిగో! ఆకాశం నుండి నాలుగు గాలులు పెద్ద సముద్రం మీద భీకరంగా వీస్తుండడం[g] నాకు కనిపించింది. **3** అప్పుడు నాలుగు పెద్ద మృగాలు సముద్రంలో నుండి బయటికి వచ్చాయి, అవి ఒక్కొక్కటి ఒక్కో విధంగా ఉన్నాయి.

**4** “మొదటి మృగం సింహంలా[h] ఉంది, దానికి గద్ద రెక్కల్లాంటి రెక్కలు[i] ఉన్నాయి. నేను చూస్తుండగా దాని రెక్కలు పీకేయబడ్డాయి; అది భూమ్మీద నుండి పైకి ఎత్తబడి, మనిషిలా రెండు పాదాల మీద నిలబెట్టబడింది; దానికి మనిషి హృదయం ఇవ్వబడింది.

**5** “తర్వాత ఇదిగో! ఎలుగుబంటిలా ఉన్న రెండో మృగాన్ని చూశాను.[j] అది ఒక కాలును లేపింది, దాని పళ్ల మధ్య మూడు పక్కటెముకలు ఉన్నాయి; ‘లే, ఎక్కువ మాంసం తిను’[k] అని దానికి చెప్పబడింది.

**6** “ఆ తర్వాత నేను చూస్తుండగా ఇదిగో! చిరుతపులి లాంటి మరో మృగం[l] కనిపించింది; కానీ దాని వీపుకు పక్షి రెక్కల లాంటి నాలుగు రెక్కలు ఉన్నాయి. ఆ మృగానికి నాలుగు తలలు ఉన్నాయి;[m] పరిపాలించే అధికారం దానికి ఇవ్వబడింది.

**7** “తర్వాత, రాత్రి వచ్చిన దర్శనాల్లో నేను చూస్తుండగా, నాలుగో మృగం కనిపించింది; అది ఘోరంగా, భయంకరంగా, ఎంతో బలంగా ఉంది; దానికి పెద్దపెద్ద ఇనుప పళ్లు ఉన్నాయి. అది అన్నిటినీ మింగేస్తూ, నలగ్గొడుతూ ఉంది, మిగిలినదాన్ని తన పాదాల కింద తొక్కేసింది.[a] అది ముందు కనిపించిన మృగాలన్నిటికన్నా వేరుగా ఉంది; దానికి పది కొమ్ములు ఉన్నాయి.
**8** నేను ఆ కొమ్ముల్ని గమనిస్తుండగా, ఇదిగో! మరో చిన్న కొమ్ము[b] వాటి మధ్యలో నుండి పైకి వచ్చింది, దాని ఎదుట నుండి ఆ మొదటి కొమ్ముల్లో మూడు కొమ్ములు పీకేయబడ్డాయి. ఆ కొమ్ముకు మనిషి కళ్లలాంటి కళ్లు, అహంకారంగా మాట్లాడే* నోరు ఉన్నాయి.[c]

**9** “నేను చూస్తుండగా సింహాసనాలు వేయబడ్డాయి, మహా వృద్ధుడు[d] కూర్చున్నాడు.[e] ఆయన వస్త్రాలు మంచులా తెల్లగా ఉన్నాయి, ఆయన తలవెంట్రుకలు స్వచ్ఛమైన ఉన్నిలా ఉన్నాయి. అగ్ని జ్వాలలే ఆయన సింహాసనం, మండే అగ్ని దాని చక్రాలు.[f] **10** ఆయన ఎదుట నుండి అగ్ని ప్రవాహం ప్రవహిస్తూ ఉంది.[g] వేవేలమంది ఆయనకు పరిచారం చేస్తూ ఉన్నారు, కోట్లమంది ఆయన ఎదుట నిలబడివున్నారు.[h] న్యాయసభ[i] మొదలైంది, గ్రంథాలు తెరవబడ్డాయి.

**11** “చిన్న కొమ్ము మాట్లాడే అహంకార మాటల* కారణంగా నేను చూస్తూ ఉన్నాను. ఆ మృగం చంపబడి, దాని శరీరం మండే అగ్నిలో పడేయబడి నాశనం చేయబడే వరకు నేను చూస్తూనే ఉన్నాను. **12** అయితే మిగతా మృగాల విషయానికొస్తే, పరిపాలించే అధికారం వాటి నుండి తీసేయబడింది; అవి ఒక సమయం, ఒక కాలం పాటు బ్రతికుండడానికి అనుమతించబడ్డాయి.

**13** “రాత్రి వచ్చిన దర్శనాల్లో, నేను చూస్తుండగా ఇదిగో! మానవ కుమారునిలా ఉన్న ఒకాయన[j] ఆకాశ మేఘాలతో వస్తున్నాడు; ఆయన మహా వృద్ధుని[k] దగ్గరికి వెళ్లడానికి అనుమతించబడి, ఆయన ముందుకు తీసుకురాబడ్డాడు. **14** వివిధ దేశాల, భాషల ప్రజలందరూ ఆయన్ని సేవించేలా[l]

**6వ అధ్యా.**
a దాని 3:28
b యిర్మీ 32:20; దాని 4:3
c దాని 5:31
d 2ది 36:22, 23; యెష 44:28

**7వ అధ్యా.**
e దాని 8:1
f యెష 30:8; హబ 2:2; ప్రక 1:11
g యెష 57:20; ప్రక 17:15
h దాని 2:37, 38
i ద్వితీ 28:49, 50; యిర్మీ 48:40; హబ 1:8
j దాని 2:39; దాని 5:28; దాని 8:3, 20
k యెష 13:17, 18; దాని 11:2
l దాని 2:39; దాని 8:5; దాని 11:3
m దాని 8:8; దాని 11:4

**2వ వరుస**
a దాని 2:40
b దాని 7:24
c ప్రక 13:5
d దాని 7:13, 22
e ప్రక 4:2, 3
f హెబ్రీ 12:29
g కీర్త 50:3
h ద్వితీ 33:2; 1రా 22:19; హెబ్రీ 12:22; ప్రక 5:11
i కీర్త 50:6
j మత్త 24:30; అపో 7:56; ప్రక 14:14
k దాని 7:9, 22; హబ 1:12
l ఆది 49:10

7:8 *లేదా “గొప్పలు చెప్పుకునే.” 7:11 *లేదా “గొప్పలు చెప్పుకోవడం.”

పరిపాలన,[a] ఘనత,[b] ఒక రాజ్యం ఆయనకు
ఇవ్వబడ్డాయి. ఆయన పరిపాలన శాశ్వతంగా
ఉంటుంది, అది ఎప్పటికీ అంతం కాదు; ఆయన
రాజ్యం ఎప్పటికీ నాశనం కాదు.[c]
**15** “దానియేలునైన నేను చూసిన దర్శనాలు
నన్ను భయపెట్టాయి కాబట్టి నేను కలవర
పడ్డాను. **16** నేను దాని అసలు భావం ఏంటో
అడగడానికి అక్కడ నిలబడివున్నవాళ్లలో ఒకరి
దగ్గరికి వెళ్లాను. అతను నాకు సమాధానం
చెప్పి, వాటి భావం తెలియజేశాడు.
**17** “‘పెద్దగా ఉన్న ఆ నాలుగు మృగాలు
భూమ్మీద నుండి లేచే నలుగురు రాజులు.[d]
**18** అయితే మహోన్నత దేవుని పవిత్రులు[e]
రాజ్యాన్ని పొందుతారు;[f] ఆ రాజ్యం నిరం
తరం, అవును యుగయుగాలు వాళ్ల సొంతమౌ
తుంది.’[g]
**19** “అప్పుడు, నేను నాలుగో మృగం గురించి
ఇంకా ఎక్కువ తెలుసుకోవాలనుకున్నాను; అది
ఇతర మృగాలన్నిటికన్నా వేరుగా ఉంది, అది
ఇనుప పళ్లతో, రాగి గోళ్లతో ఎంతో భయంక
రంగా ఉంది; అది అన్నిటినీ మింగేస్తూ, నలగ్గొ
డుతూ, మిగిలినదాన్ని తన పాదాల కింద
తొక్కుతూ ఉంది;[h] **20** అలాగే దాని తల
మీదున్న పది కొమ్ముల గురించి, పైకి వచ్చిన
ఏ కొమ్ము ఎదుట మూడు కొమ్ములు పడిపో
యాయో ఆ మరో కొమ్ము గురించి నేను
తెలుసుకోవాలనుకున్నాను. ఆ కొమ్ముకు కళ్లూ,
అహంకారంగా మాట్లాడే* నోరూ ఉన్నాయి, అది
మిగతా కొమ్ములకన్నా పెద్దగా ఉంది.
**21** “నేను చూస్తుండగా ఆ కొమ్ము పవిత్రు
లతో యుద్ధం చేసి, వాళ్ల మీద విజయం సాధిస్తూ
ఉంది.[i] **22** మహా వృద్ధుడు వచ్చి మహోన్నత
దేవుని పవిత్రులకు[j] అనుకూలంగా తీర్పు తీర్చే
వరకు అలా జరిగింది, పవిత్రులు రాజ్యాన్ని
పొందే[k] నియమిత సమయం వచ్చింది.
**23** “అతను నాకు ఇలా చెప్పాడు:
‘నాలుగో మృగం, భూమ్మీదికి రాబోయే
నాలుగో రాజ్యం. అది మిగతా రాజ్యాలన్నిటి
కన్నా వేరుగా ఉంటుంది. అది భూమంతటినీ
మింగేసి, దాన్ని కాళ్లతో తొక్కి నలగ్గొడుతుంది.[l]

7:20 *లేదా “గొప్పలు చెప్పుకునే.”

7వ అధ్యా.
a కీర్త 2:6
కీర్త 110:1, 2
మత్త 28:18
1కొ 15:25
ఎఫె 1:22
ప్రక 3:21
b ఫిలి 2:9-11
c యెష 9:6, 7
దాని 2:44
లూకా 1:32, 33
ప్రక 11:15
d దాని 2:39, 40
e దాని 7:25, 27
f మత్త 19:28
2తి 2:12
ప్రక 3:21
ప్రక 5:9, 10
g లూకా 22:29
h దాని 2:40
i దాని 8:23, 24
దాని 12:7
ప్రక 13:7
j దాని 7:18, 27
k మత్త 19:28
లూకా 22:29
ప్రక 1:6
ప్రక 3:21
ప్రక 5:9, 10
ప్రక 20:4
l దాని 2:40

2వ వరుస
a దాని 7:8
b దాని 12:7
ప్రక 13:5-7
c దాని 7:22
మత్త 19:28
లూకా 22:29
ప్రక 20:4
d ప్రక 11:15

8వ అధ్యా.
e దాని 5:1, 30
f ఆది 10:22
యెష 11:11
యెష 21:2
g నెహె 1:1
ఎస్తే 2:8
h యెష 13:17
దాని 7:5
i ఎస్తే 1:1, 3
j యెష 44:28

**24** పది కొమ్ములు, ఆ రాజ్యంలో నుండి లేచే
పదిమంది రాజులు; వాళ్ల తర్వాత ఇంకో రాజు
లేస్తాడు, అతను ముందున్న రాజులకన్నా వేరుగా
ఉంటాడు, అతను ముగ్గురు రాజుల్ని లోబర్చు
కుంటాడు. **25** అతను సర్వోన్నతునికి వ్యతిరే
కంగా మాట్లాడతాడు,[a] మహోన్నత దేవుని
పవిత్రుల్ని వేధిస్తూ ఉంటాడు. అతను సమ
యాల్ని, చట్టాన్ని మార్చాలని అనుకుంటాడు;
వాళ్లు ఒక కాలం, కాలాలు, అర్ధ కాలం* అతని
చేతికి అప్పగించబడతారు.[b] **26** అయితే
న్యాయసభ మొదలైంది; అతన్ని నిర్మూలించి
పూర్తిగా నాశనం చేయడానికి వాళ్లు అతని పరి
పాలనా అధికారాన్ని తీసేశారు.
**27** “‘రాజ్యం, పరిపాలన, ఆకాశమంతటి
కింద ఉన్న రాజ్యాల వైభవం మహోన్నత
దేవుని పవిత్రులకు ఇవ్వబడింది.[c] వాళ్ల రాజ్యం
శాశ్వతమైనది;[d] రాజ్యాలన్నీ వాళ్లను సేవిస్తాయి,
వాళ్లకు లోబడతాయి.’
**28** “విషయం ఇంతటితో సమాప్తమైంది.
దానియేలునైన నా విషయానికొస్తే, నా ఆలోచ
నలు నన్ను ఎంతో భయపెట్టాయి కాబట్టి నా
ముఖం పాలిపోయింది;* అయితే నేను ఆ విష
యాన్ని నా హృదయంలోనే ఉంచుకున్నాను.”

**8** బెల్షస్సరు రాజు[e] పరిపాలన మూడో
సంవత్సరంలో, దానియేలు అనే నేను
ఇంకో దర్శనం చూశాను. **2** దర్శనం చూస్తు
న్నప్పుడు, నేను ఏలాము[f] సంస్థానంలోని
షూషను*[g] కోటలో# ఉన్నాను; ఆ దర్శనంలో
నేను ఊలయి కాలువ పక్కన ఉండడం చూశాను.
**3** నేను తలెత్తి చూసినప్పుడు, ఇదిగో! ఒక
పొట్టేలు[h] ఆ కాలువ ఎదుట నిలబడివుంది,
దానికి రెండు కొమ్ములు ఉన్నాయి.[i] ఆ రెండు
కొమ్ములు పొడుగ్గా ఉన్నాయి కానీ ఒక కొమ్ము
మరో కొమ్ము కన్నా పొడుగ్గా ఉంది, పొడవైన
కొమ్ము ఆ తర్వాత వచ్చింది.[j] **4** ఆ పొట్టేలు
పడమటి వైపుకు, ఉత్తరం వైపుకు, దక్షిణం వైపుకు
పొడుస్తూ ఉండడం నేను చూశాను; దాని ముందు
ఏ క్రూరమృగం కూడా నిలబడలేకపోయింది,

7:25 *అంటే, మూడున్నర కాలాలు. 7:28 *లేదా “నా రూపం మారిపోయింది.” 8:2 *లేదా “సూస.” #లేదా “రాజభవనంలో; దుర్గంలో.”

దాని నుండి వాటిని రక్షించేవాళ్లెవ్వరూ లేరు.[a]
అది తనకు ఇష్టమొచ్చినట్టు చేస్తూ, తనను
తాను హెచ్చించుకుంది.
5 నేను చూస్తుండగా, ఇదిగో! ఒక మేకపోతు[b]
పడమటి వైపు* నుండి వస్తూ ఉంది, అది నేల
మీద కాలు మోపకుండా భూమంతా ప్రయా
ణిస్తూ ఉంది. ఆ మేకపోతు కళ్ల మధ్య స్పష్టంగా
కనిపించే ఒక కొమ్ము ఉంది.[c] 6 అది రెండు
కొమ్ములుగల పొట్టేలు వైపు, అంటే కాలువ
ఎదుట నిలబడివున్నట్టు నేను చూసిన పొట్టేలు
వైపు వస్తూ ఉంది. అది విపరీతమైన కోపంతో
దానివైపుకు పరుగెత్తుతూ ఉంది.
7 మేకపోతు పొట్టేలు దగ్గరికి రావడం నేను
చూశాను, అది చాలా కోపంతో పొట్టేలు మీద
దాడిచేసి దాని రెండు కొమ్ముల్ని విరగ్గొట్టింది;
పొట్టేలు దాన్ని ఎదిరించలేకపోయింది. ఆ మేక
పోతు పొట్టేలును నేలమీద పడేసి తొక్కే
సింది, దాని నుండి పొట్టేలును రక్షించే
వాళ్లెవ్వరూ లేరు.
8 అప్పుడు ఆ మేకపోతు తనను తాను
చాలా ఎక్కువగా హెచ్చించుకుంది, అయితే
దానికి ఎక్కువ బలం రాగానే దాని గొప్ప కొమ్ము
విరిగిపోయింది; దాని స్థానంలో నాలుగు పెద్ద
కొమ్ములు నాలుగు దిక్కులకు* పెరిగాయి.[d]
9 ఆ కొమ్ముల్లో ఒకదాని నుండి ఒక చిన్న
కొమ్ము వచ్చింది; అది దక్షిణం వైపు, తూర్పు
వైపు,* సుందరమైన దేశం#[e] వైపు చాలా ఎక్కు
వగా పెరిగింది. 10 ఎంతగా పెరిగిందంటే,
అది ఆకాశ సైన్యం వరకు చేరుకుంది; అది
ఆ సైన్యంలో కొన్నిటిని, నక్షత్రాల్లో కొన్నిటిని
భూమ్మీద పడిపోయేలా చేసి, వాటిని తొక్కే
సింది. 11 అది చివరికి సైన్యాధిపతికి వ్యతి
రేకంగా తనను తాను హెచ్చించుకుంది;
ఆయన దగ్గర నుండి రోజువారీ బలులు
తీసేయబడ్డాయి, అలాగే ఆయన స్థిరపర్చిన
పవిత్రమైన స్థలం పడగొట్టబడింది.[f] 12 అప
రాధం కారణంగా సైన్యం అలాగే రోజువారీ
బలులు ఆ కొమ్ముకు అప్పగించబడ్డాయి. ఆ
కొమ్ము సత్యాన్ని భూమ్మీదికి పడేస్తూ ఉంది,
అది తనకు ఇష్టమొచ్చినట్టు చేస్తూ విజయం
సాధించింది.
13 తర్వాత ఒక పవిత్రుడు మాట్లాడడం
నేను విన్నాను, అతన్ని మరో పవిత్రుడు ఇలా
అడిగాడు: "రోజువారీ బలులకు, నాశనం కలి
గించే అపరాధానికి సంబంధించిన ఆ దర్శనం
ఎంతకాలం పాటు కొనసాగుతుంది?[a] పవిత్ర
స్థలం, సైన్యం రెండూ ఎంతకాలం తొక్కబడ
తాయి?" 14 దానికి అతను నాతో ఇలా
చెప్పాడు: "2,300 సాయంకాలాలు, పగళ్ల
పాటు; ఆ తర్వాత పవిత్ర స్థలం ఖచ్చితంగా మళ్లీ
సరైన స్థితికి వస్తుంది."
15 దానియేలు అనే నేను ఆ దర్శనం
చూస్తూ, దాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయ
త్నిస్తుండగా, మనిషిలా ఉన్న ఒకతను ఉన్న
ట్టుండి నా ముందు నిలబడ్డాడు. 16 అప్పుడు
ఊలయి[b] మధ్యలో నేను ఒక మనిషి స్వరాన్ని
విన్నాను; అతను గట్టిగా ఇలా అన్నాడు: "గబ్రి
యేలూ,[c] అతను చూసిన వాటి అర్థం ఏంటో
అతనికి వివరించు."[d] 17 కాబట్టి అతను
నేను నిలబడివున్న చోటికి వచ్చాడు; అతను
వచ్చినప్పుడు నేను చాలా భయపడి, సాష్టాం
గపడ్డాను. అతను నాతో, "మానవ కుమారుడా,
ఈ దర్శనం అంత్యకాలంలో నెరవేరుతుందని
అర్థం చేసుకో" అన్నాడు.[e] 18 అయితే అతను
మాట్లాడుతుండగా, నేను నేలమీద ముఖం
పెట్టి గాఢనిద్రలోకి వెళ్లిపోయాను. అతను
నన్ను ముట్టుకుని, ఆ స్థలంలోనే నన్ను నిల
బెట్టాడు.[f] 19 తర్వాత అతను ఇలా అన్నాడు:
"దేవుని ఉగ్రత కాలంలోని చివరి భాగంలో ఏం
జరుగుతుందో నీకు తెలియజేస్తున్నాను, ఎందు
కంటే అది నియమిత అంత్యకాలంలో జరుగు
తుంది.[g]
20 "నువ్వు చూసిన రెండు కొమ్ములుగల
ఆ పొట్టేలు మాదీయ, పారసీక* రాజుల్ని
సూచిస్తుంది.[h] 21 బొచ్చుగల ఆ మేకపోతు
గ్రీసు రాజును సూచిస్తుంది;[i] దాని కళ్ల మధ్య
ఉన్న గొప్ప కొమ్ము గ్రీసు మొదటి రాజును
సూచిస్తుంది.[j] 22 ఆ కొమ్ము విరిగిపోయి,

**8వ అధ్యా.**
a యెష 45:1 యిర్మీ 51:12 దాని 5:30, 31
b దాని 2:39 దాని 7:6 దాని 8:21
c దాని 11:3
d దాని 8:22 దాని 11:4
e కీర్త 48:2 దాని 11:16, 45
f దాని 11:31 దాని 12:11

**2వ వరుస**
a దాని 12:11
b దాని 8:2
c లూకా 1:19, 26
d దాని 9:21, 22
e దాని 10:14 దాని 12:4, 9
f దాని 10:9, 10
g దాని 11:27
h దాని 7:5 దాని 8:3 దాని 11:2
i దాని 7:6
j దాని 8:5 దాని 11:3

8:5 *లేదా "సూర్యాస్తమయం వైపు." 8:8 *అక్ష., "ఆకాశపు నాలుగు గాలుల వైపుకు." 8:9 *లేదా "సూర్యోదయం వైపు." #లేదా "ఆభరణం."

8:20 *లేదా "పర్షియా."

దాని స్థానంలో నాలుగు కొమ్ములు వచ్చాయి
కదా;[a] అదేవిధంగా అతని దేశంలో నుండి
నాలుగు రాజ్యాలు లేస్తాయి, అయితే అతనికి
ఉన్నలాంటి శక్తి వాటికి ఉండదు.
**23** “వాళ్ల రాజ్యం చివరి రోజుల్లో, వాళ్ల అప
రాధాలు సంపూర్తి అయినప్పుడు* భీకరంగా కని
పించే ఒక రాజు లేస్తాడు, అతను చిక్కు ప్రశ్నల్ని
అర్థం చేసుకోగలడు.# **24** అతను ఎంతో శక్తి
మంతుడు అవుతాడు, కానీ తన సొంత శక్తితో
కాదు. అతను ఘోరంగా* నాశనం కలగజేస్తాడు,
అతను తాను చేసే దానిలో ఖచ్చితంగా
విజయం సాధిస్తాడు. అతను బలంగలవాళ్లను,
అలాగే పవిత్ర ప్రజల్ని నాశనం చేస్తాడు.[b]
**25** అతను చాలామందిని మోసం చేయడంలో
తప్పకుండా విజయం సాధిస్తాడు; అతను తన
హృదయంలో తనను తాను హెచ్చించుకుంటాడు;
సురక్షితంగా ఉన్న సమయంలో* అతను చాలా
మందిని నాశనం చేస్తాడు. చివరికి అతను అధి
పతుల అధిపతికి వ్యతిరేకంగా నిలబడతాడు,
కానీ మనిషి ప్రమేయం# లేకుండానే అతను
విరగ్గొట్టబడతాడు.

**26** “సాయంకాలాల గురించి, పగళ్ల గురించి
దర్శనంలో చెప్పబడిన మాటలు సత్యం;
కానీ నువ్వు ఆ దర్శనాన్ని రహస్యంగా
ఉంచాలి, ఎందుకంటే అది సుదూర భవిష్యత్తుకు
సంబంధించినది.”[c]

**27** దానియేలునైన నేను బాగా అలసి
పోయాను, చాలా రోజులపాటు అనారోగ్యంగా
ఉన్నాను.[d] తర్వాత నేను లేచి రాజు సేవలో
కొనసాగాను;[e] అయితే నేను చూసిన దాన్నిబట్టి
చాలా ఆశ్చర్యపోయాను, ఆ దర్శనాన్ని అర్థం
చేసుకునే వాళ్లెవ్వరూ లేరు.[f]

**9** అది అహష్వేరోషు కుమారుడూ మాదీ
యుడూ అయిన దర్యావేషు[g] పరిపాల
నలోని మొదటి సంవత్సరం, అతను కల్దీ
యుల రాజ్యం మీద రాజుగా చేయబడ్డాడు.[h]
**2** అతని పరిపాలనలోని మొదటి సంవత్స
రంలో, దానియేలు అనే నేను యెహోవా
యిర్మీయా ప్రవక్తకు చెప్పిన మాట ప్రకారం
యెరూషలేము 70 సంవత్సరాల పాటు[a] శిథిలా
లుగా ఉంటుందని గ్రంథాల* ద్వారా అర్థం చేసు
కున్నాను.[b] **3** కాబట్టి నేను నా ముఖాన్ని సత్య
దేవుడైన యెహోవా వైపు తిప్పి, ఉపవాసం[c] ఉండి,
గోనెపట్ట కట్టుకుని, నా మీద బూడిద చల్లుకుని,
ప్రార్థనలో ఆయన్ని వేడుకుంటూ ఉన్నాను.
**4** నేను నా దేవుడైన యెహోవాకు ప్రార్థించి,
మా పాపాలు ఒప్పుకుని ఇలా అన్నాను:
“సత్యదేవుడివైన యెహోవా, సంభ్రమాశ్చ
ర్యాలు పుట్టించే గొప్ప దేవా, నిన్ను
ప్రేమించి, నీ ఆజ్ఞల్ని పాటించేవాళ్ల విషయంలో[d]
నీ ఒప్పందాన్ని* నిలబెట్టుకుంటూ, వాళ్లమీద
విశ్వసనీయ ప్రేమ చూపించే దేవా,[e] **5** మేము
పాపం చేశాం, తప్పు చేశాం, చెడుగా ప్రవ
ర్తించాం, తిరుగుబాటు చేశాం;[f] నీ ఆజ్ఞల నుండి,
తీర్పుల నుండి పక్కకి మళ్లాం. **6** నీ సేవకులైన
ప్రవక్తలు మా రాజులతో, అధిపతులతో, పూర్వీ
కులతో, దేశ ప్రజలందరితో నీ పేరున మాట్లాడిన
మాటల్ని మేము వినలేదు.[g] **7** యెహోవా,
నువ్వు నీతిమంతుడివి; కానీ ఈ రోజు ఉన్నట్టుగా
మేము అవమానం కొనితెచ్చుకున్నాం; యూదా
వాళ్లు, యెరూషలేము నివాసులు, ఇశ్రాయేలు
ప్రజలందరూ అవమానం కొనితెచ్చుకున్నారు.
వాళ్లు నీకు నమ్మకద్రోహం చేశారు కాబట్టి నువ్వు
వాళ్లను దగ్గర్లో, దూరంలో ఉన్న అన్ని దేశాలకు
చెదరగొట్టావు.[h]

**8** “యెహోవా, మేము నీకు వ్యతిరేకంగా
పాపం చేశాం కాబట్టి మా మీదికి, మా
రాజుల మీదికి, మా అధిపతుల మీదికి,
మా పూర్వీకుల మీదికి అవమానం కొనితెచ్చు
కున్నాం. **9** మా దేవా, యెహోవా, నువ్వు
క్షమించే దేవుడివి, కరుణగల వాడివి;[i] కానీ
మేము నీ మీద తిరుగుబాటు చేశాం.[j] **10** నీ
సేవకులైన ప్రవక్తల ద్వారా నువ్వు మా ముందు
ఉంచిన నీ నియమాల్ని మేము పాటించలేదు,
అలా మేము మా దేవుడైన యెహోవా స్వరానికి

**8వ అధ్యా.**
a దాని 8:8; దాని 11:4
b దాని 7:25; దాని 8:10
c దాని 10:14
d దాని 7:28; దాని 10:16
e దాని 2:48, 49
f దాని 8:17

**9వ అధ్యా.**
g దాని 6:28; దాని 11:1
h దాని 5:30, 31

**2వ వరుస**
a 2ది 36:20, 21; యిర్మీ 25:11; యిర్మీ 29:10; జెక 1:12; జెక 7:5
b ఎజ్రా 1:1, 2; కీర్త 79:1; యెష 64:10; విలా 1:1
c ఎజ్రా 8:21
d ద్వితీ 5:9, 10; నెహె 1:5
e నిర్గ 34:6
f ఎజ్రా 9:6, 7; నెహె 9:26, 33; కీర్త 106:6; విలా 3:42
g 2ది 36:15, 16; యిర్మీ 7:13
h లేవీ 26:33; ద్వితీ 28:41; 2రా 17:6; యెష 11:11
i నిర్గ 34:6, 7; నెహె 9:17; కీర్త 86:5
j నెహె 9:26

---

**8:23** *లేదా “హద్దుకు చేరుకున్నప్పుడు.” #లేదా “పన్నాగాలు పన్నడంలో నైపుణ్యం గలవాడు.” **8:24** *లేదా “అసాధారణ రీతిలో.” **8:25** *లేదా “హెచ్చరిక చేయకుండా” అయ్యుంటుంది. #అక్ష., “చెయ్యి.”

**9:2** *అంటే, పవిత్ర గ్రంథాలు. **9:4** *లేదా “నిబంధనను.”

లోబడలేదు.[a] 11 ఇశ్రాయేలీయులందరూ నీ
ధర్మశాస్త్రాన్ని మీరారు, నీ మాటకు లోబడ
కుండా పక్కకు మళ్లారు; మేము నీకు వ్యతిరే
కంగా పాపం చేశాం కాబట్టి, సత్యదేవుని సేవకు
డైన మోషే ధర్మశాస్త్రంలో రాయబడిన శాపాన్ని
నువ్వు మా మీద కుమ్మరించావు.[b] 12 నువ్వు
మా మీదికి గొప్ప విపత్తును తీసుకొచ్చి
మాకు, మమ్మల్ని పరిపాలించిన మా పరిపా
లకులకు* వ్యతిరేకంగా నువ్వు చెప్పిన మాటల్ని
నెరవేర్చావు;[c] యెరూషలేము మీదికి వచ్చినంత
గొప్ప విపత్తు ఆకాశమంతటి కింద ముందెప్పుడూ
రాలేదు.[d] 13 మోషే ధర్మశాస్త్రంలో రాయబ
డినట్టే ఈ విపత్తు అంతా మా మీదికి వచ్చింది;[e]
అయినా మేము మా దేవుడైన యెహోవా
అనుగ్రహం కోసం వేడుకోలేదు, మా తప్పుల
నుండి పక్కకు మళ్లలేదు,[f] నువ్వు సత్యవంతుడి
వని* అర్థం చేసుకోలేదు.#

14 “అందుకే యెహోవా, నువ్వు గమనిస్తూ,
చివరికి మా మీదికి విపత్తు తీసుకొచ్చావు,
ఎందుకంటే యెహోవా మా దేవా, నువ్వు చేసిన
పనులన్నిట్లో నువ్వు నీతిమంతుడివి; అయినా
మేము నీ మాటకు లోబడలేదు.[g]

15 “మా దేవా, యెహోవా, బలమైన చేతితో
నీ ప్రజల్ని ఐగుప్తు* దేశం నుండి బయటికి తీసు
కొచ్చి,[h] ఈ రోజు వరకు నీ కోసం ఒక పేరు
సంపాదించుకున్న దేవా,[i] మేము పాపం చేసి
చెడుగా ప్రవర్తించాం. 16 యెహోవా, నీ నీతి
కార్యాలన్నిటిని బట్టి[j] నీ నగరమైన యెరూష
లేము మీద నుండి, నీ పవిత్ర పర్వతం
మీద నుండి దయచేసి నీ కోపం, నీ ఆగ్రహం
తొలగిపోనివ్వు; ఎందుకంటే, మా పాపాల
కారణంగా, మా పూర్వీకుల తప్పుల కార
ణంగా యెరూషలేముకు, అలాగే నీ ప్రజలకు
మా చుట్టూ ఉన్నవాళ్లందరిలో అవమానం ఎదు
రౌతూ ఉంది. 17 మా దేవా, నీ సేవకుడు
చేసే ప్రార్థనను, విన్నపాల్ని విను; యెహోవా,

9:12 *అక్ష., “మాకు న్యాయం తీర్చిన మా న్యాయమూర్తులకు.” 9:13 *లేదా “నీ సత్యాన్ని; నమ్మకత్వాన్ని.” #లేదా “నీ సత్యం విషయంలో లోతైన అవగాహన సంపాదించుకోలేదు.” 9:15 *లేదా “ఈజిప్టు.”

9వ అధ్యా.
a 2రా 17:13, 14
b ద్వితీ 28:15; ద్వితీ 31:17
c విలా 2:17
d యిర్మీ 39:8
e లేవీ 26:16, 17; ద్వితీ 28:15; విలా 1:1
f యెష 9:13; యిర్మీ 5:3
g నెహె 9:33
h నిర్గ 6:1
i నిర్గ 9:16; నెహె 9:10; కీర్త 106:7, 8
j కీర్త 89:14; యెష 26:9

2వ వరుస
a జెక 8:3
b దాని 8:1
c దాని 8:16; లూకా 1:19
d లూకా 1:76, 77; హెబ్రీ 9:26
e రోమా 3:25; 1యో 2:1, 2; 1యో 4:10
f యెష 53:11; రోమా 1:16, 17
g 2కొ 1:19, 20

నీకే మహిమ కలిగేలా, శిథిలమైపోయిన నీ
పవిత్రమైన స్థలం మీద నీ ముఖకాంతి ప్రకాశిం
చనివ్వు. 18 నా దేవా, శ్రద్ధగా ఆలకించు!
కళ్లు తెరిచి మా శ్రమల్ని, నీ పేరు పెట్టబడిన నీ
నగరాన్ని చూడు; మా నీతికార్యాల్ని బట్టి కాదు
గానీ నీ గొప్ప కరుణను బట్టే నిన్ను బ్రతిమాలు
తున్నాం. 19 యెహోవా, విను. యెహోవా,
మమ్మల్ని క్షమించు. యెహోవా, మా మొర విని
మమ్మల్ని రక్షించు! నా దేవా, నీకే మహిమ కలి
గేలా ఆలస్యం చేయకు, ఎందుకంటే నీ
నగరానికి, నీ ప్రజలకు నీ పేరే పెట్టబడింది.”

20 నేను ఇంకా ప్రార్థిస్తూ, నా పాపాల్ని, నా
ప్రజలైన ఇశ్రాయేలీయుల పాపాల్ని ఒప్పు
కుంటూ, నా దేవుని పవిత్ర పర్వతం[a] గురించి నా
దేవుడైన యెహోవా ముందు అనుగ్రహం కోసం
వేడుకుంటుండగా, 21 అవును, నేను ఇంకా
ప్రార్థిస్తూ ఉండగా, అంతకుముందు దర్శనంలో
చూసిన[b] గబ్రియేలు[c] అనే మనిషి దాదాపు
సాయంకాల అర్పణ సమయంలో, నేను బాగా
అలసిపోయి ఉన్నప్పుడు నా దగ్గరికి వచ్చాడు.
22 అతను నాకు లోతైన అవగాహన ఇచ్చాడు,
అతను ఇలా అన్నాడు:

“దానియేలూ, నేను ఇప్పుడు నీకు వివే
చనను, అవగాహనను ఇవ్వడానికి వచ్చాను.
23 నువ్వు ఎంతో అమూల్యమైనవాడివి,*
అందుకే నువ్వు వేడుకోవడం మొదలుపెట్టిన
ప్పుడు నాకు ఒక సందేశం అందింది, దాన్ని
నీకు చెప్పడానికి వచ్చాను. కాబట్టి నేను చెప్పే
విషయం గురించి ఆలోచించి, దర్శనాన్ని అర్థం
చేసుకో.

24 “అపరాధాన్ని తీసేయడానికి, పాపాన్ని
అంతం చేయడానికి,[d] దోషాన్ని ప్రాయశ్చిత్తం
చేయడానికి,[e] శాశ్వతమైన నీతిని తీసుకురావ
డానికి,[f] దర్శనాన్నీ ప్రవచనాన్నీ* ముద్రించ
డానికి,[g] అత్యంత పవిత్రమైన దాన్ని# అభిషే
కించడానికి నీ ప్రజల కోసం, నీ పవిత్ర నగరం
కోసం దేవుడు 70 వారాలు△ నిర్ణయించాడు.

9:23 *లేదా “ఎంతో ప్రియమైనవాడివి; చాలా విలువైనవాడివి.” 9:24 *అక్ష., “ప్రవక్తనూ.” #లేదా “అతి పవిత్ర స్థలాన్ని.” △అంటే, సంవత్సరాల వారాలు.

**25** యెరూషలేమును పునరుద్ధరించి, దాన్ని
మళ్లీ కట్టమనే ఆజ్ఞ జారీ అయిన సమయం
నుండి[a] నాయకుడైన[b] మెస్సీయ*[c] వచ్చేవరకు
7 వారాలు, అలాగే 62 వారాలు పడుతుం
దని[d] తెలుసుకో, అర్థం చేసుకో. అది నగర
వీధితో, కందకంతో పాటు పునరుద్ధరించబడు
తుంది, మళ్లీ కట్టబడుతుంది; అయితే ఆ పని
కష్టకాలంలో జరుగుతుంది.

**26** "ఆ 62 వారాల తర్వాత, తనకంటూ
ఏమీ లేకుండా[e] మెస్సీయ చంపబడతాడు.*[f]

"నగరాన్ని, పవిత్ర స్థలాన్ని రాబోయే
సైన్యాలు నాశనం చేస్తాయి.[g] వరదతో దాని
అంతం వస్తుంది. అంతం వరకు యుద్ధం జరు
గుతుంది; నాశనం జరగాలని దేవుడు నిర్ణ
యించాడు.[h]

**27** "ఆయన ఒక వారం పాటు చాలామంది
కోసం ఒప్పందాన్ని అమలులో ఉంచుతాడు; అర్ధ
వారమప్పుడు, ఆయన బలుల్ని, అర్పణల్ని ఆగి
పోయేలా చేస్తాడు.[i]

"నాశనం చేసేవాడు అసహ్యమైనవాటి రెక్క
మీద వస్తాడు;[j] నాశనమయ్యే వరకు, దేవుడు
నిర్ణయించింది శిథిలాలుగా ఉన్నదాని మీద
కుమ్మరించబడుతుంది."

**10** పారసీక రాజైన కోరెషు పరిపాలన
లోని[k] మూడో సంవత్సరంలో, బెల్తె
షాజరు[l] అని పిలవబడిన దానియేలుకు ఒక
సందేశం అందింది; ఆ సందేశం సత్యమైనది, అది
ఒక గొప్ప పోరాటానికి సంబంధించినది. అతను
ఆ సందేశాన్ని బాగా అర్థం చేసుకున్నాడు, తాను
చూసినదాన్ని గ్రహించాడు.

**2** ఆ రోజుల్లో దానియేలు అనే నేను మూడు
వారాలపాటు దుఃఖిస్తూ ఉన్నాను. **3** ఆ
మూడు వారాలపాటు నేను ఎలాంటి మంచి
ఆహారం తినలేదు; మాంసం గానీ, ద్రాక్షారసం
గానీ నా నోట్లోకి వెళ్లలేదు; నా ఒంటికి నూనె
రాసుకోలేదు. **4** మొదటి నెల, 24వ రోజున
నేను టైగ్రిస్* మహా నది[m] ఒడ్డున ఉండగా,
**5** తలెత్తి చూసినప్పుడు నార వస్త్రాలు వేసు
కున్న ఒక మనిషి కనిపించాడు,[n] అతని నడు
ముకు ఉపాజు మేలిమి బంగారంతో చేసిన దట్టీ
ఉంది. **6** అతని శరీరం లేతపచ్చ రాయిలా[a]
మెరుస్తూ ఉంది, అతని రూపం మెరుపులా ఉంది,
అతని కళ్లు మండుతున్న దీపాల్లా ఉన్నాయి;
అతని చేతులు, పాదాలు మెరుగుపెట్టిన రాగిలా[b]
ఉన్నాయి, అతని మాటల శబ్దం చాలామంది
ప్రజల శబ్దంలా ఉంది. **7** దానియేలు అనే
నేను ఒక్కడినే ఆ దర్శనం చూశాను; నాతో
ఉన్న మనుషులు దర్శనాన్ని చూడలేదు.[c]
వాళ్లు చాలా భయపడిపోయి, పరుగెత్తుకొని వెళ్లి
దాక్కున్నారు.

**8** అప్పుడు నేను ఒక్కడినే మిగిలిపోయాను;
నేను ఈ గొప్ప దర్శనం చూసినప్పుడు నాలో
శక్తి ఏమాత్రం మిగల్లేదు, నా ముఖం బాగా
పాలిపోయింది; నాకున్న బలమంతా పోయింది.[d]
**9** అప్పుడు అతను మాట్లాడుతున్న శబ్దం నాకు
వినబడింది; కానీ అతను మాట్లాడుతుండగా,
నేను నేలమీద ముఖం పెట్టి గాఢనిద్రలోకి వెళ్లి
పోయాను.[e] **10** అప్పుడు ఒక చెయ్యి నన్ను
ముట్టుకుని[f] కదపడంతో నేను నా చేతుల మీద,
మోకాళ్ల మీద నిలబడ్డాను. **11** అతను నాతో
ఇలా అన్నాడు:

"దానియేలూ, నువ్వు ఎంతో అమూల్యమైన
వాడివి,*[g] నేను నీకు చెప్పబోయే మాటల్ని
శ్రద్ధగా విను. నువ్వు లేచి నిలబడు, దేవుడు
నన్ను నీ దగ్గరికి పంపించాడు."

అతను ఆ మాట అన్నప్పుడు నేను లేచి వణు
కుతూ నిలబడ్డాను.

**12** అతను నాతో ఇలా అన్నాడు: "దాని
యేలూ, భయపడకు.[h] అవగాహన పొందాలని,
నీ దేవుని ముందు నిన్ను నువ్వు తగ్గించు
కోవాలని నువ్వు నిశ్చయించుకున్న మొదటి
రోజు నుండే ఆయన నీ ప్రార్థనలు వింటు
న్నాడు, అందుకే నేను నీ దగ్గరికి వచ్చాను.[i]
**13** అయితే పారసీక రాజ్యాధిపతి[j] 21 రోజుల
పాటు నన్ను వ్యతిరేకిస్తూ ఉన్నాడు. అప్పుడు
ప్రధాన అధిపతుల్లో ఒకడైన* మిఖాయేలు#[k]
నాకు సహాయం చేయడానికి వచ్చాడు. ఆ సమ

**9వ అధ్యా.**
*a* నెహె 2:5, 11; నెహె 6:15
*b* మత్త 23:10; యోహా 1:45, 49
*c* కీర్త 2:2; యోహా 1:41
*d* లూకా 3:1, 2
*e* మార్కు 9:12
*f* యెష 53:8, 12; మత్త 26:2; 1కొ 15:3
*g* మత్త 24:15; లూకా 19:43, 44; లూకా 21:20
*h* లూకా 21:22, 24
*i* హెబ్రీ 9:11, 12; హెబ్రీ 10:8-10
*j* మార్కు 13:14; లూకా 21:20

**10వ అధ్యా.**
*k* ఎజ్రా 1:1, 2; యెష 45:1; దాని 1:21; దాని 6:28
*l* దాని 1:7; దాని 4:8
*m* ఆది 2:14
*n* ప్రక 19:14

**2వ వరుస**
*a* యెహె 1:16
*b* యెహె 1:5, 7
*c* 2రా 6:17; అపొ 9:7
*d* దాని 7:28; దాని 8:27
*e* దాని 8:18
*f* యిర్మీ 1:9; ప్రక 1:17
*g* దాని 9:23; దాని 10:19
*h* ప్రక 1:17
*i* దాని 9:23
*j* ఎఫె 6:12
*k* దాని 10:21; దాని 12:1; యూదా 9; ప్రక 12:7, 8

**9:25** *లేదా "అభిషిక్తుడు." **9:26** *లేదా "కొట్టేయబడతాడు." **10:4** *అక్ష., "హిద్దెకెలు."

**10:11** *లేదా "ఎంతో ప్రియమైనవాడివి; చాలా విలువైనవాడివి." **10:13** *లేదా "మొదటి శ్రేణి అధిపతైన." #"దేవుని వంటి వాడు ఎవడు?" అని అర్థం.

యంలో నేను అక్కడే పారసీక రాజుల పక్కన
ఉన్నాను. 14 చివరి రోజుల్లో నీ ప్రజలకు ఏం
సంభవిస్తుందో[a] నువ్వు గ్రహించేలా సహాయం
చేయడానికి నేను వచ్చాను, ఎందుకంటే అది
భవిష్యత్తులో జరగబోయేదానికి సంబంధించిన
దర్శనం.”[b]

15 అతను నాకు ఈ మాటలు చెప్పిన
ప్పుడు, నేను నా ముఖాన్ని నేలవైపు
వంచాను, నేను ఏమీ మాట్లాడలేకపోయాను.
16 అప్పుడు మనిషిలా ఉన్న అతను నా పెదాల్ని
ముట్టుకున్నాడు;[c] అప్పుడు నేను నోరు తెరిచి నా
ముందు నిలబడివున్న అతనితో ఇలా అన్నాను:
“నా ప్రభూ, ఆ దర్శనాన్ని బట్టి నేను వణుకు
తున్నాను, నాలో శక్తి లేదు.[d] 17 మరి నీ సేవ
కుడినైన నేను నా ప్రభువుతో ఎలా మాట్లాడగ
లను?[e] ఇప్పుడు నాలో శక్తి లేదు, నాకు
ఊపిరాడడం లేదు.”[f]

18 మనిషిలా ఉన్న అతను మళ్లీ నన్ను ముట్టు
కుని, నన్ను బలపర్చాడు.[g] 19 అప్పుడు
అతను ఇలా అన్నాడు: “ఎంతో అమూల్యమై
నవాడా,*[h] భయపడకు,[i] కంగారుపడకు.[j] నిబ్బ
రంగా ఉండు, అవును నిబ్బరంగా ఉండు.”
అతను మాట్లాడుతుండగా నేను బలం పొంది
అతనితో ఇలా అన్నాను: “నువ్వు నన్ను బల
పర్చావు, ఇప్పుడు నా ప్రభువు నాతో మాట్లాడ
వచ్చు.”

20 అతను ఇలా అన్నాడు: “నేను నీ దగ్గ
రికి ఎందుకు వచ్చానో తెలుసా? ఇప్పుడు
నేను పారసీక అధిపతితో పోరాడడానికి తిరిగె
ళ్తాను.[k] నేను వెళ్లిపోయినప్పుడు గ్రీసు అధిపతి
వస్తాడు. 21 అయితే సత్య గ్రంథంలో రాయ
బడివున్న విషయాల్ని నీకు చెప్తాను.
నీ అధిపతైన[l] మిఖాయేలు తప్ప ఈ
విషయంలో నాకు బలంగా మద్దతిచ్చేవాళ్లు
ఇంకెవ్వరూ లేరు.[m]

11 తర్వాత అతను ఇలా అన్నాడు: “నా
విషయానికొస్తే, మాదీయుడైన దర్యా
వేషు పరిపాలనలోని మొదటి సంవత్సరంలో[n]
నేను ఆయన్ని* బలపర్చడానికి, ఆయనకు మద్ద
తివ్వడానికి నిలబడ్డాను. 2 నేను ఇప్పుడు
చెప్పేది సత్యం, అదేమిటంటే:
“ఇదిగో! పారసీక దేశంలో మరో ముగ్గురు
రాజులు లేస్తారు. నాలుగో రాజు మిగతా వాళ్లం
దరికన్నా ఎక్కువ సంపదల్ని కూడబెడతాడు.
అతను తన సంపదల వల్ల బలంగా తయారై
నప్పుడు, అందర్నీ గ్రీసు రాజ్యానికి[a] వ్యతిరేకంగా
పురికొల్పుతాడు.

3 “తర్వాత, బలవంతుడైన ఒక రాజు నిల
బడి, గొప్ప అధికారంతో* పరిపాలిస్తూ[b] ఇష్ట
మొచ్చినట్టు చేస్తాడు. 4 కానీ అతను ఎంతో
శక్తిమంతుడు అయినప్పుడు అతని రాజ్యం
ముక్కలై, నాలుగు దిక్కులకు విభజించబడు
తుంది;[c] అయితే అది అతని వంశస్థులకు వెళ్లదు,
అతనికి ఉన్నంత అధికారం వాళ్లకు ఉండదు.
ఎందుకంటే అతని రాజ్యం తీసేయబడి వేరే
వాళ్లకు ఇవ్వబడుతుంది.

5 “దక్షిణ రాజు, అంటే అతని అధిపతుల్లో
ఒకతను బలంగా తయారౌతాడు. అయితే మరో
వ్యక్తి* అతనికన్నా బలంగా తయారై, అతని
కన్నా గొప్ప అధికారంతో పరిపాలిస్తాడు.

6 “కొన్ని సంవత్సరాల తర్వాత వాళ్లు పొత్తు
కుదుర్చుకుంటారు; దక్షిణ రాజు కూతురు
ఒక ఒప్పందం చేయడానికి ఉత్తర రాజు దగ్గ
రికి వస్తుంది. కానీ ఆమె తన బాహు
బలాన్ని నిలుపుకోదు; రాజు కూడా తన అధి
కారాన్ని కోల్పోతాడు; దాంతో ఆమె, అలాగే
ఆమెను తెచ్చినవాళ్లు, ఆమెను కన్న వ్యక్తి, ఆ
సమయంలో ఆమెను శక్తిమంతురాలిని చేస్తున్న
వ్యక్తి అప్పగించబడతారు. 7 ఆమె కుటుంబ
సభ్యుల్లో ఒకతను అతని* స్థానంలో నిలబడ
తాడు; అతను సైన్యం మీదికి, ఉత్తర రాజు కోట
మీదికి వచ్చి వాళ్ల మీద పోరాడి వాళ్లను
జయిస్తాడు. 8 అతను వాళ్ల దేవుళ్లను, వాళ్ల
పోత* విగ్రహాల్ని, వాళ్ల అమూల్యమైన# వెండి
బంగారు వస్తువుల్ని, బందీలను తీసుకొని
ఐగుప్తుకు వస్తాడు. అతను కొన్ని సంవత్సరాల

**10వ అధ్యా.**
a దాని 2:28
b దాని 8:17, 26; దాని 12:4
c యెష 6:7; యిర్మీ 1:9
d దాని 10:8
e న్యా 6:22
f యెష 6:5
g దాని 10:10
h దాని 9:22, 23; దాని 10:11
i ప్రక 1:17
j న్యా 6:23
k దాని 10:13
l దాని 12:1
m దాని 10:13; యూదా 9; ప్రక 12:7, 8

**11వ అధ్యా.**
n దాని 5:30, 31; దాని 9:1

**2వ వరుస**
a దాని 8:21
b దాని 8:5, 21
c దాని 7:6; దాని 8:8, 22

**10:19** *లేదా “ఎంతో ప్రియమైనవాడా; చాలా విలువైనవాడా.” **11:1** *అంటే, మిఖాయేలును.
**11:3** *లేదా “విస్తారమైన ప్రాంతం మీద.” **11:5** *బహుశా ఉత్తర రాజును సూచిస్తుండవచ్చు. **11:7** *బహుశా దక్షిణ రాజును సూచిస్తుండవచ్చు. **11:8** *లేదా “లోహపు.” #లేదా “కోరదగిన.”

పాటు ఉత్తర రాజు మీదికి వెళ్లకుండా ఉంటాడు.
9 ఉత్తర రాజు దక్షిణ రాజు రాజ్యం మీదికి
వెళ్తాడు, కానీ తర్వాత తన సొంత దేశానికి తిరి
గెళ్లిపోతాడు.

10 "అతని* కుమారులు యుద్ధం కోసం
సిద్ధపడి, విస్తారమైన ఒక గొప్ప సైన్యాన్ని
సమకూరుస్తారు. వాళ్లలో ఒకతను# ఖచ్చితంగా
ముందుకొచ్చి, వరదలా దేశాన్ని ఊడ్చుకొని
వెళ్తాడు. అయితే అతను వెనక్కి వెళ్లిపోయి, తన
కోటను చేరుకునే వరకు యుద్ధం చేస్తాడు.

11 "అప్పుడు దక్షిణ రాజుకు కోపం వచ్చి, అత
నితో అంటే ఉత్తర రాజుతో యుద్ధం చేయడానికి
వెళ్తాడు; అతను చాలామంది ప్రజల్ని సమకూ
ర్చుకుంటాడు, కానీ వాళ్లు ఆ రాజు* చేతికి
అప్పగించబడతారు.
12 ఆ ప్రజలు తీసుకెళ్ల
బడతారు. అతను హృదయంలో తనను
తాను హెచ్చించుకుంటాడు, అతను వేలమందిని
నాశనం చేస్తాడు; కానీ అతను తన బలమైన
స్థానాన్ని సద్వినియోగం చేసుకోడు.

13 "అయితే ఉత్తర రాజు తిరిగొస్తాడు, అతను
అంతకుముందు కన్నా ఎక్కువమందిని సమ
కూర్చుకుంటాడు; కొంతకాలం గడిచాక, అంటే
కొన్ని సంవత్సరాల తర్వాత, అతను తప్పకుండా
ఒక పెద్ద సైన్యంతో, అవసరమైన చాలా సామ
గ్రితో తప్పకుండా వస్తాడు.
14 ఆ కాలాల్లో
చాలామంది దక్షిణ రాజుకు వ్యతిరేకంగా నిలబ
డతారు.

"నీ ప్రజల్లో దౌర్జన్యం చేసేవాళ్లు ఆ దర్శనం
నిజమయ్యేలా చేయడానికి ప్రయత్నిస్తారు; కానీ
వాళ్లు పడిపోతారు.

15 "ఉత్తర రాజు వచ్చి ముట్టడిదిబ్బ కట్టి,
ప్రాకారంగల ఒక నగరాన్ని స్వాధీనం చేసుకుం
టాడు. దక్షిణ రాజు సైన్యాలు గానీ, అతని
శ్రేష్ఠమైన సైనికులు గానీ ఎదురు నిలవలేరు;
వాళ్లకు ఎదిరించే శక్తి ఉండదు.
16 దక్షిణ
రాజు మీదికి వచ్చే వ్యక్తి తనకు ఇష్టమొచ్చి
నట్టు చేస్తాడు, ఎవ్వరూ అతని ముందు
నిలవరు. అతను సుందరమైన దేశంలో*[a] నిల
బడతాడు, నాశనం చేసే శక్తి అతనికి ఉంటుంది.
17 అతను తన రాజ్యపు పూర్తి శక్తితో రావాలని
నిశ్చయించుకుంటాడు, కానీ అతను ఆ రాజుతో
ఒక ఒప్పందం చేసుకుంటాడు; అతను చర్య
తీసుకుంటాడు. ఒక కూతురు విషయానికొస్తే,
ఆమెను నాశనం చేయడానికి అతను అనుమతిం
చబడతాడు. ఆమె అతనికి నమ్మకంగా ఉండదు
కాబట్టి ఆమె దాన్ని సాధించదు.
18 అతను
తీరప్రాంతాల వైపు తన ముఖం తిప్పి, చాలా
ప్రాంతాల్ని స్వాధీనం చేసుకుంటాడు. అయితే
ఒక సైన్యాధికారి అతని అహంకార స్వభా
వాన్ని అణచివేస్తాడు. ఆ సైన్యాధికారికి ఇక అవ
మానం ఎదురవ్వదు, అతను తనను అవమానిం
చిన వ్యక్తి మీదికే అవమానం వచ్చేలా చేస్తాడు.
19 తర్వాత అతను తన దేశంలో ఉన్న కోటల
వైపు తన ముఖం తిప్పుతాడు; అప్పుడు అతను
తడబడి పడిపోతాడు, అతను కనిపించడు.

20 "అప్పుడు అతని స్థానంలో ఒకతను నిల
బడతాడు, అతను పన్ను వసూలు చేసేవాణ్ణి*
వైభవంగల రాజ్యం గుండా పంపిస్తాడు; కానీ
కొన్ని రోజుల్లోనే అతను నాశనమౌతాడు,
అయితే అతను నాశనం అయ్యేది కోపం వల్లో,
యుద్ధం వల్లో కాదు.

21 "అతని స్థానంలో, ఒక నీచమైన వ్యక్తి
లేస్తాడు, వాళ్లు అతనికి రాజమర్యాదలు
చేయరు; సురక్షితంగా ఉన్న సమయంలో*
అతను వచ్చి, మోసంతో రాజ్యాన్ని చేజిక్కిం
చుకుంటాడు.
22 అతని కారణంగా వరద
లాంటి సైన్యాలు తుడిచిపెట్టుకుపోతాయి, వాళ్లు
నాశనం చేయబడతారు; అలాగే ఒప్పంద[b]
నాయకుడు[c] కూడా నాశనం చేయబడతాడు.
23 కొంతమంది ప్రజలు అతనితో పొత్తు
కుదుర్చుకుంటారు కాబట్టి, అతను మోసపూరి
తంగా ప్రవర్తిస్తూ, లేచి ఒక చిన్న జనం సహా
యంతో శక్తిమంతుడు అవుతాడు.
24 సుర
క్షితంగా ఉన్న సమయంలో* అతను

2వ వరుస

11వ అధ్యా.

a కీర్త 48:2 దాని 8:9 దాని 11:41, 45

b ఆది 15:18 అపొ 3:25

c దాని 9:25 యోహా 1:45, 49

11:10 *బహుశా ఉత్తర రాజును సూచిస్తుండవచ్చు. #అక్ష., "అతను." 11:11 *బహుశా, దక్షిణ రాజును సూచిస్తుండవచ్చు.

11:16 *లేదా "ఆభరణ దేశంలో." 11:20 *లేదా "పనులు చేయించేవాణ్ణి." 11:21, 24 *లేదా "హెచ్చరిక చేయకుండా" అయ్యుంటుంది.

సంస్థానంలోని శ్రేష్ఠమైన చోట్లకు వచ్చి, తన
తండ్రులు, తండ్రుల తండ్రులు ఎన్నడూ చేయని
పనిని చేస్తాడు. అతను కొల్లగొట్టిన సొమ్మును,
దోపుడుసొమ్మును, వస్తువుల్ని వాళ్లకు పంచిపె
డతాడు; అతను ప్రాకారాలుగల స్థలాల మీద
పన్నాగాలు పన్నుతాడు, కానీ కొంతకాలం
మాత్రమే అలా చేస్తాడు.

**25** “అతను దక్షిణ రాజు మీదికి ఒక పెద్ద
సైన్యంతో వెళ్లడానికి శక్తిని, ధైర్యాన్ని* కూడ
గట్టుకుంటాడు; దక్షిణ రాజు ఎంతో విస్తార
మైన, బలమైన సైన్యంతో యుద్ధం కోసం సిద్ధ
పడతాడు. అయితే వాళ్లు అతనికి వ్యతిరేకంగా
పన్నాగాలు పన్నుతారు కాబట్టి అతను నిల
వడు. **26** అతని రుచికరమైన ఆహార
పదార్థాలు తింటున్నవాళ్లు అతని పతనానికి
కారణమౌతారు.

“అతని సైన్యం తుడిచిపెట్టుకుపోతుంది;
చాలామంది చనిపోతారు.

**27** “ఈ ఇద్దరు రాజుల విషయానికొస్తే, వాళ్ల
హృదయాలు చెడు చేయడానికి మొగ్గుచూపు
తాయి; వాళ్లు ఒకే బల్ల దగ్గర కూర్చుని ఒకరితో
ఒకరు అబద్ధాలాడతారు. అయితే వాళ్లు కోరు
కున్నట్టు జరగదు, ఎందుకంటే అంతం నియమిత
సమయంలో వస్తుంది.[a]

**28** “అతను* విస్తారమైన వస్తువులతో తన
దేశానికి తిరిగెళ్తాడు, అతని హృదయం పవిత్ర
ఒప్పందానికి వ్యతిరేకంగా ఉంటుంది. అతను
చర్య తీసుకుని, తన దేశానికి తిరిగెళ్తాడు.

**29** “నియమిత సమయంలో అతను తిరి
గొచ్చి, దక్షిణ దేశం మీదికి వస్తాడు. కానీ ఈసారి
అంతకుముందులా ఉండదు, **30** ఎందుకంటే
కిత్తీము[b] ఓడలు అతని మీదికి వస్తాయి, అతను
తగ్గించబడతాడు.

“అతను తిరిగెళ్లి, పవిత్ర ఒప్పందానికి వ్యతి
రేకంగా ఆగ్రహం* వెళ్లగక్కి చర్య తీసుకుం
టాడు;[c] అతను తిరిగెళ్లి, పవిత్ర ఒప్పందాన్ని విడి
చిపెట్టే వాళ్లమీద దృష్టి పెడతాడు.
**31** అప్పుడు అతని సైన్యాలు నిలబడతాయి.
వాళ్లు కోటను అంటే పవిత్రమైన స్థలాన్ని అప
విత్రపర్చి,[a] రోజువారీ బలుల్ని నిలిపేస్తారు.[b]

“వాళ్లు నాశనాన్ని కలగజేసే అసహ్యమైన
వస్తువును నిలబెడతారు.[c]

**32** “చెడ్డగా ప్రవర్తిస్తూ, ఒప్పందాన్ని తిరస్క
రించే వాళ్లను అతను మోసపు మాటలతో
మతభ్రష్టత్వానికి నడిపిస్తాడు. కానీ తమ దేవుణ్ణి
తెలుసుకున్న ప్రజలు విజయం సాధిస్తారు, చర్య
తీసుకుంటారు. **33** ప్రజల్లో వివేచన* ఉన్న
వాళ్లు[d] చాలామందికి అవగాహన కల్పిస్తారు.
వాళ్లు కత్తి ద్వారా, అగ్ని ద్వారా, బంధించ
బడడం ద్వారా, దోచుకోబడడం ద్వారా కొన్ని
రోజులపాటు పడిపోతారు. **34** అయితే వాళ్లు
పడిపోయినప్పుడు, వాళ్లకు కొంచెం సహాయం
ఇవ్వబడుతుంది; చాలామంది మోసపు మాటలు
మాట్లాడుతూ వాళ్లతో కలుస్తారు. **35** వివే
చన* ఉన్నవాళ్లలో కొంతమంది పడిపోతారు.
వాళ్ల కారణంగా శుద్ధీకరించే పని, అలాగే
అంత్యకాలం వరకు ప్రజల్ని శుభ్రం చేసి
తెల్లగా చేసే పని జరగాలని[e] అలా జరుగు
తుంది; ఎందుకంటే అది నియమిత కాలంలో
జరుగుతుంది.

**36** “రాజు* తనకు ఇష్టమొచ్చినట్టు ప్రవ
ర్తిస్తాడు; అతను తనను తాను గొప్ప
చేసుకుంటూ, ప్రతీ దేవుని మీద తనను
తాను హెచ్చించుకుంటాడు; దేవాది దేవుణ్ణి[f]
దూషిస్తాడు. ఆగ్రహ కాలం ముగిసేవరకు
అతను విజయం సాధిస్తూ ఉంటాడు; ఎందు
కంటే ఏదైతే నిర్ణయించబడిందో అది తప్పకుండా
జరగాలి. **37** అతను తన తండ్రుల దేవుణ్ణి
గౌరవించడు; అతను స్త్రీల కోరిక మీద గానీ,
వేరే ఏ దేవుని మీద గానీ గౌరవం చూపిం
చడు. అతను ప్రతీ ఒక్కరి మీద తనను తాను
హెచ్చించుకుంటాడు. **38** బదులుగా* అతను
కోటల దేవుణ్ణి మహిమపరుస్తాడు; అతను
వెండిబంగారాలతో, రత్నాలతో, అమూల్యమైన#
వస్తువులతో తన తండ్రులకు తెలియని ఒక
దేవుణ్ణి మహిమపరుస్తాడు. **39** అతను ఒక
విదేశీ దేవుని సహాయంతో అత్యంత పటిష్ఠమైన

**11:25** *అక్ష., “తన హృదయాన్ని.” **11:28, 36** *బహుశా ఉత్తర రాజును సూచిస్తుండవచ్చు. **11:30** *లేదా “దూషణలు.”

**11:33, 35** *లేదా “లోతైన అవగాహన.” **11:38** *లేదా “అతని స్థానంలో.” #లేదా “కోరదగిన.”

**11వ అధ్యా.**
a దాని 12:9
b ఆది 10:4; సం 24:24; యెష 23:1; యిర్మీ 2:10; యెహె 27:6
c దాని 11:28

**2వ వరుస**
a దాని 8:11
b దాని 8:12
c దాని 12:11; మత్త 24:15; మార్కు 13:14; లూకా 21:20
d దాని 12:10
e దాని 12:10
f ద్వితీ 10:17; కీర్త 136:1, 2

దుర్గాల మీద చర్య తీసుకుంటాడు. తనకు గుర్తింపు
ఇచ్చిన* వాళ్లను అతను ఎంతో ఘనపర్చి, వాళ్లు
చాలామంది మీద పరిపాలించేలా చేస్తాడు; అతను
డబ్బుకు భూమిని పంచి ఇస్తాడు.

**40** "అంత్యకాలంలో దక్షిణ రాజు అతనితో
పోరాటం చేస్తాడు; ఉత్తర రాజు రథాలతో,
గుర్రపురౌతులతో, ఎన్నో ఓడలతో అతని మీదికి
దూసుకొస్తాడు; అతను దేశాల్లోకి ప్రవేశించి
వరదలా ఊడ్చుకొని వెళ్తాడు. **41** అతను
సుందరమైన దేశంలోకి*[a] కూడా ప్రవేశిస్తాడు,
చాలా దేశాలు పడిపోతాయి. అయితే అతని
చేతిలో నుండి ఎదోము, మోయాబు దేశాలు,
అమ్మోనీయుల్లో ప్రధాన భాగం తప్పించుకుం
టాయి. **42** అతను దేశాలకు వ్యతిరేకంగా
తన శక్తిని ఉపయోగిస్తూ ఉంటాడు; ఐగుప్తు దేశం
విషయానికొస్తే, అది తప్పించుకోదు. **43** దాచ
బడిన బంగారం, వెండి ఖజానాలు, ఐగుప్తు
అమూల్యమైన* వస్తువులన్నీ అతని అధీనంలో
ఉంటాయి. లిబియావాళ్లు, ఇతియోపీయులు
అతన్ని అనుసరిస్తారు.#

**44** "అయితే తూర్పు నుండి, ఉత్తరం నుండి
వచ్చిన నివేదికలు అతనికి ఆందోళన కలి
గిస్తాయి; అప్పుడు అతను చాలామందిని నిర్మూ
లించడానికి, నాశనం చేయడానికి విపరీతమైన
కోపంతో బయల్దేరతాడు. **45** అతను మహా
సముద్రానికి, సుందరమైన*[b] పవిత్ర పర్వతానికి
మధ్య తన రాజవైభవం గల డేరాల్ని వేసుకుం
టాడు; అయితే అతను నాశనం చేయబడతాడు,
అతన్ని రక్షించేవాళ్లెవ్వరూ ఉండరు.

**12** "నీ ప్రజల పక్షాన నిలబడుతూవున్న
గొప్ప అధిపతైన[c] మిఖాయేలు*[d] ఆ
కాలంలో నిలబడతాడు.# అప్పుడు, జనాలు
ఏర్పడినప్పటి నుండి అప్పటివరకు కలగని
శ్రమల కాలం వస్తుంది. ఆ సమయంలో,
నీ ప్రజల్లో ఎవరెవరి పేర్లు గ్రంథంలో రాయ
బడ్డాయో[a] వాళ్లు తప్పించుకుంటారు.[b] **2** చని
పోయిన* చాలామంది లేస్తారు; కొంతమంది
శాశ్వత జీవితం కోసం లేస్తారు, ఇతరులు నింద
లపాలు కావడం కోసం, శాశ్వత తిరస్కారానికి
గురవ్వడం కోసం లేస్తారు.

**3** "అయితే లోతైన అవగాహన ఉన్న
వాళ్లు ఆకాశ విశాలంలా ప్రకాశవంతంగా
మెరుస్తారు, నీతిమంతులయ్యేలా చాలామందికి
సహాయం చేసేవాళ్లు నక్షత్రాల్లా యుగయుగాలు
మెరుస్తారు.

**4** "దానియేలూ, నీ విషయానికొస్తే, ఈ
మాటల్ని రహస్యంగా ఉంచు; అంత్యకాలం వరకు
గ్రంథానికి ముద్ర వేయి.[c] అప్పుడు చాలామంది
అటూఇటూ తిరుగుతారు,* నిజమైన జ్ఞానం
ఎక్కువౌతుంది."[d]

**5** అప్పుడు దానియేలు అనే నేను చూస్తుం
డగా, మరో ఇద్దరు అక్కడ నిలబడివున్నారు;
ఒక వ్యక్తి కాలువకు ఈ ఒడ్డున, మరో వ్యక్తి
కాలువకు ఆ ఒడ్డున ఉన్నారు.[e] **6** వాళ్లలో
ఒకతను, నార వస్త్రాలు ధరించుకుని కాలువ
నీళ్ల పైన ఉన్న వ్యక్తిని[f] ఇలా అడిగాడు: "ఈ
అద్భుతమైన విషయాలు సమాప్తం అవ్వడానికి
ఎంతకాలం పడుతుంది?" **7** నార వస్త్రాలు
ధరించుకుని కాలువ నీళ్ల పైన ఉన్న ఆ వ్యక్తి
తన కుడిచేతిని, ఎడమచేతిని ఆకాశం వైపు
ఎత్తి, యుగయుగాలు జీవిస్తున్న దేవుని మీద
ఒట్టేసి[g] ఇలా చెప్పడం నేను విన్నాను: "అది
ఒక నియమిత కాలం, నియమిత కాలాలు, అర్ధ
కాలం* పడుతుంది. పవిత్ర ప్రజల శక్తిని
కొట్టివేయడం ముగియగానే,[h] ఈ విషయాలన్నీ
సమాప్తం అవుతాయి."

**8** నేను ఈ మాటల్ని విన్నాను కానీ
అర్థం చేసుకోలేకపోయాను;[i] కాబట్టి నేను,
"నా ప్రభూ, చివరికి ఏమౌతుంది?" అని
అడిగాను.

**9** అప్పుడు అతను నాతో ఇలా చెప్పాడు:
"దానియేలూ, నువ్వు వెళ్లు. ఎందుకంటే ఈ
మాటలు రహస్యంగా ఉంచబడాలి, అంత్యకాలం

**11:39** *లేదా "అతను ఎవరినైతే గుర్తిస్తాడో" అయ్యుంటుంది. **11:41** *లేదా "ఆభరణ దేశంలోకి." **11:43** *లేదా "కోరదగిన." #లేదా "అతని పాదాల దగ్గర ఉంటారు." **11:45** *లేదా "ఆభరణ." **12:1** *"దేవుని వంటి వాడు ఎవడు?" అని అర్థం. #లేదా "లేస్తాడు."

**12:2** *అక్ష., "మట్టిలో నిద్రిస్తున్న." **12:4** *లేదా "దాన్ని [అంటే గ్రంథాన్ని] సమగ్రంగా పరిశీలిస్తారు." **12:7** *అంటే, మూడున్నర కాలాలు.

**11వ అధ్యా.**
a కీర్త 48:2, దాని 8:9, దాని 11:16, 45
b కీర్త 48:2, దాని 8:9, దాని 11:16, 41

**12వ అధ్యా.**
c దాని 10:21
d దాని 10:13, యూదా 9, ప్రక 12:7, 8

**2వ వరుస**
a మలా 3:16, లూకా 10:20, ప్రక 3:5
b యెష 26:20, యోవే 2:31, 32, మత్త 24:21, 22, ప్రక 7:13, 14
c దాని 8:17, 26, దాని 12:9
d యెష 11:9
e దాని 10:4
f దాని 10:5, 6
g దాని 4:34, ప్రక 4:9, ప్రక 10:6
h దాని 8:24
i లూకా 18:34, అపొ 1:7, 1పే 1:10, 11

వరకు ముద్ర వేయబడి ఉండాలి.[a] 10 చాలా
మంది తమను తాము శుభ్రం చేసుకుని, తెల్లగా
అయ్యి, శుద్ధి అవుతారు.[b] చెడ్డవాళ్లు చెడ్డపనులు
చేస్తారు, చెడ్డవాళ్లలో ఎవ్వరూ ఈ మాటల్ని అర్థం
చేసుకోలేరు, కానీ లోతైన అవగాహన ఉన్న
వాళ్లు అర్థం చేసుకుంటారు.[c]
11 "రోజువారీ బలులు నిలిపివేయబడి, నాశ
నాన్ని కలగజేసే అసహ్యమైన వస్తువు నిలబెట్ట
బడినప్పటి[d] నుండి 1,290 రోజులు గడుస్తాయి.
12 "ఎవరైతే 1,335 రోజుల చివరి వరకూ
కనిపెట్టుకొని ఉంటారో* వాళ్లు సంతోషంగా
ఉంటారు!
13 "కానీ నీ విషయానికొస్తే, చివరి వరకూ
స్థిరంగా ఉండు. నువ్వు విశ్రాంతి తీసుకుంటావు,
అయితే రోజుల చివర్లో నీ వంతు కోసం* నిలబ
డతావు."[a]

**12వ అధ్యా.**
a దాని 8:17, 26; దాని 10:14
b దాని 11:35
c కీర్త 111:10; దాని 11:33; దాని 12:3
d దాని 11:31; మార్కు 13:14

**2వ వరుస**
a యోహా 11:24; అపొ 17:31; అపొ 24:15; ప్రక 20:12

12:12 *లేదా "ఆత్రంగా ఎదురుచూస్తూ ఉంటారో."
12:13 *లేదా "నీకు నియమించిన స్థలంలో."

# హోషేయ

## విషయసూచిక

1 హోషేయ భార్య, ఆమెకు పుట్టే పిల్లలు (1-9)
- యెజ్రెయేలు (4), లోరూహామా (6), లో-అమ్మీ (9)
- సమకూర్చబడి, ఐక్యమౌతారనే నిరీక్షణ (10, 11)

2 విశ్వాసఘాతకురాలైన ఇశ్రాయేలుకు శిక్ష (1-13)
- "నా భర్త" అంటూ యెహోవా దగ్గరికి తిరిగిరావడం (14-23)
  - "నువ్వు నన్ను 'నా భర్త' అని అంటావు" (16)

3 వ్యభిచారం చేసిన భార్యను హోషేయ తిరిగి కొనడం (1-3)
- ఇశ్రాయేలు తిరిగి యెహోవా దగ్గరికి వస్తుంది (4, 5)

4 ఇశ్రాయేలు మీద యెహోవా వ్యాజ్యం (1-8)
- దేశంలో దేవుని గురించిన జ్ఞానం లేదు (1)
- ఇశ్రాయేలు విగ్రహపూజ, విచ్చలవిడితనం (9-19)
  - వ్యభిచార మనసు వల్ల దారితప్పడం (12)

5 ఎఫ్రాయిము, యూదాల మీద తీర్పు (1-15)

6 యెహోవా దగ్గరికి తిరిగి రమ్మని పిలుపు (1-3)
- త్వరగా మాయమైపోయే విశ్వసనీయ ప్రేమ (4-6)
  - బలుల కన్నా విశ్వసనీయ ప్రేమ మేలు (6)
- ప్రజల అవమానకరమైన ప్రవర్తన (7-11)

7 ఎఫ్రాయిము దుష్టత్వం వర్ణన (1-16)
- దేవుని వల నుండి తప్పించుకోలేరు (12)

8 విగ్రహపూజకు పర్యవసానాలు అనుభవిస్తారు (1-14)
- గాలిని విత్తి, సుడిగాలిని కోస్తారు (7)
- ఇశ్రాయేలు తనను చేసిన వ్యక్తిని మర్చిపోయాడు (14)

9 ఎఫ్రాయిము పాపాల వల్ల దేవుడు అతన్ని తిరస్కరించాడు (1-17)
- అవమానకరమైన దేవునికి సమర్పించుకోవడం (10)

10 ఇశ్రాయేలు దిగజారిపోతున్న ద్రాక్షచెట్టు, అది నాశనమౌతుంది (1-15)
- విత్తడం, కోయడం (12, 13)

11 ఇశ్రాయేలు బాలుడిగా ఉన్నప్పటి నుండి దేవుడు చూపించిన ప్రేమ (1-12)
- "నా కుమారుణ్ణి ఐగుప్తులో నుండి పిలిచాను" (1)

12 ఎఫ్రాయిము యెహోవా దగ్గరికి తిరిగిరావాలి (1-14)

యాకోబు దేవునితో పోరాడాడు (3)

యాకోబు దేవుని అనుగ్రహం కోసం ఏడ్చాడు (4)

13 విగ్రహపూజ వల్ల ఎఫ్రాయిము యెహోవాను మర్చిపోయాడు (1-16)

"మరణమా, నీ విషపు కొండ్లు ఎక్కడ?" (14)

14 యెహోవా దగ్గరికి తిరిగిరమ్మని ఆహ్వానం (1-3)

పెదాల స్తుతిని అర్పించడం (2)

నమ్మకద్రోహం చేసిన ఇశ్రాయేలును బాగుచేయడం (4-9)

---

**1** ఉజ్జియా,[a] యోతాము,[b] ఆహాజు,[c]
హిజ్కియా[d] యూదాను పరిపాలించిన[e]
రోజుల్లో, యోవాషు[f] కుమారుడైన యరొ
బాము[g] ఇశ్రాయేలును పరిపాలించిన రోజుల్లో
బేయేరీ కుమారుడైన హోషేయ* దగ్గరికి
వచ్చిన యెహోవా వాక్యం. **2** హోషేయ ద్వారా
యెహోవా తన వాక్యాన్ని తెలియజేయడం
మొదలుపెట్టినప్పుడు, యెహోవా హోషేయతో
ఇలా అన్నాడు: "నువ్వు వెళ్లి ఒక స్త్రీని పెళ్లి
చేసుకో, ఆమె ఆ తర్వాత వ్యభిచారం* చేస్తుంది,
ఆమె వ్యభిచారం# వల్ల పుట్టిన పిల్లలు నీకు
ఉంటారు. ఎందుకంటే, వ్యభిచారం# వల్ల దేశ
మంతా యెహోవాను అనుసరించడం మానేసి
పూర్తిగా పక్కకు మళ్లింది."[h]

**3** దాంతో హోషేయ వెళ్లి దిబ్లయీము కూతు
రైన గోమెరును పెళ్లి చేసుకున్నాడు. ఆమె గర్భ
వతి అయ్యి అతనికి ఒక కుమారుణ్ణి కన్నది.

**4** అప్పుడు యెహోవా అతనితో ఇలా
అన్నాడు: "ఆ పిల్లవాడికి యెజ్రెయేలు* అని
పేరు పెట్టు. ఎందుకంటే యెజ్రెయేలులో
సృష్టించిన రక్తపాతాన్ని బట్టి త్వరలోనే నేను
యెహూ[a] ఇంటివాళ్లను లెక్క అడుగుతాను,
ఇశ్రాయేలు ఇంటివాళ్ల రాజరికానికి ముగింపు
పలుకుతాను.[b] **5** ఆ రోజు యెజ్రెయేలు
లోయలో నేను ఇశ్రాయేలు విల్లు విరుస్తాను."

**6** ఆమె మళ్లీ గర్భవతి అయ్యి ఒక కూతుర్ని
కన్నది. అప్పుడు దేవుడు అతనితో ఇలా
అన్నాడు: "ఆ పాపకు లోరూహామా* అని పేరు
పెట్టు. ఎందుకంటే నేను ఇశ్రాయేలు ఇంటి
వాళ్ల మీద ఇక ఏమాత్రం కరుణ చూపిం
చను,[c] నేను ఖచ్చితంగా వాళ్లను వెళ్లగొడతాను.[d]
**7** అయితే యూదా ఇంటివాళ్ల మీద నేను
కరుణ చూపిస్తాను.[e] నేను విల్లు ద్వారానో, ఖడ్గం
ద్వారానో, యుద్ధం ద్వారానో, గుర్రాల ద్వారానో,
గుర్రపురౌతుల ద్వారానో కాదుగానీ వాళ్ల దేవు
డైన యెహోవా శక్తితోనే వాళ్లను కాపాడతాను."[f]

**8** లోరూహామా పాలు విడిచిన తర్వాత
గోమెరు మళ్లీ గర్భవతి అయ్యి ఒక కుమారుణ్ణి
కన్నది. **9** అప్పుడు దేవుడు ఇలా అన్నాడు:
"ఆ పిల్లవాడికి లో-అమ్మీ* అని పేరు పెట్టు.
ఎందుకంటే మీరు నా ప్రజలు కాదు, నేను మీకు
దేవునిగా ఉండను.

**10** "ఇశ్రాయేలు ప్రజల* సంఖ్య సముద్రపు
ఇసుక రేణువులంత ఉంటుంది, దాన్ని ఎవరూ
కొలవలేరు, లెక్కపెట్టలేరు.[g] 'మీరు నా ప్రజలు
కాదు'[h] అని ఎక్కడైతే వాళ్లకు చెప్పబడిందో,

**1వ అధ్యా.**
a 2ది 26:1, 3, 4
b 2రా 15:32-34
c 2రా 16:1-3
d 2రా 18:1-3
e యెష 1:1; మీకా 1:1
f 2రా 13:10, 11
g 2రా 14:23, 24; ఆమో 1:1
h ద్వితీ 31:16; హోషే 3:1

**2వ వరుస**
a 2రా 10:29-31
b 2రా 15:8, 10
c హోషే 2:23
d 2రా 17:6; 2రా 17:22, 23
e హోషే 11:12
f 2రా 19:34, 35; యెష 37:36
g ఆది 13:16; ఆది 22:17
h 1పే 2:10

**1:1** *ఇది హోషాయాకు సంక్షిప్త రూపం. దీనికి, "'యా' చేత రక్షించబడినవాడు; 'యా' రక్షించాడు" అని అర్థం. "యా" అనేది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం. **1:2** *లేదా "అనైతికత; విచ్చలవిడి అక్రమ సంబంధాలు." #లేదా "అనైతికత; విచ్చలవిడి అక్రమ సంబంధాలు." **1:4** *"దేవుడు విత్తనం విత్తుతాడు" అని అర్థం. **1:6** *"కరుణించబడలేదు" అని అర్థం. **1:9** *"నా ప్రజలు కాదు" అని అర్థం. **1:10** *అక్ష., "కుమారులు."

అక్కడే వాళ్లు ‘జీవంగల దేవుని కుమారులు’ అని
పిలవబడతారు.[a] 11 యూదా ప్రజలు, ఇశ్రా
యేలు ప్రజలు సమకూర్చబడి ఐక్యమౌతారు,[b]
వాళ్లు తమ కోసం ఒక ప్రధానుణ్ణి ఎంచుకుని ఆ
దేశం నుండి బయటికి వస్తారు. అది యెజ్రెయే
లుకు[c] ఘనమైన రోజుగా ఉంటుంది.

**2** “మీ సహోదరులతో, ‘మీరు నా
ప్రజలు’* అని,[d]
మీ సహోదరీలతో, ‘మీరు కరుణించబడిన
స్త్రీలు’# అని అనండి.[e]
2 మీ తల్లిని నిందించండి; ఆమెను
నిందించండి,
ఎందుకంటే ఆమె నా భార్య కాదు![f]
నేను ఆమె భర్తను కాదు!
ఆమె తన వ్యభిచారాన్ని*
విడిచిపెట్టాలి,
తన రొమ్ముల మధ్య నుండి వ్యభిచారాన్ని
తొలగించాలి.
3 లేదంటే నేను ఆమె బట్టలు తీసేసి,
ఆమె పుట్టినప్పుడు ఎలా ఉందో
అలా చేస్తాను,
ఆమెను ఎడారిలా* చేస్తాను,
నీళ్లు లేని ప్రదేశంగా మారుస్తాను,
దాహంతో ఆమె చనిపోయేలా
చేస్తాను.
4 నేను ఆమె కుమారుల్ని కరుణించను,
ఎందుకంటే వాళ్లు వ్యభిచారం* వల్ల
పుట్టిన కుమారులు.
5 వాళ్ల అమ్మ వ్యభిచారం* చేసింది.[g]
వాళ్లను కడుపున మోసిన
ఆమె అవమానకరంగా ప్రవర్తించింది.[h]
ఆమె ఇలా అనుకుంది:
‘నేను నా ప్రియుల వెంట వెళ్తాను,[i]
వాళ్లు నాకు ఆహారాన్ని, నీళ్లను,
ఉన్నివస్త్రాన్ని, నారవస్త్రాన్ని, నూనెను,
ద్రాక్షారసాన్ని ఇస్తారు.’
6 కాబట్టి నేను నీ దారికి అడ్డంగా ముళ్లకంచె
వేస్తాను;
ఆమె తన దారుల్ని కనుక్కోకుండా
ఆమెకు అడ్డంగా ఒక రాతి గోడ
కడతాను.
7 ఆమె తన ప్రియుల వెనక పరుగులు
తీస్తుంది, కానీ వాళ్లను కలుసుకోలేదు;[a]
ఆమె వాళ్ల కోసం చూస్తుంది, కానీ వాళ్లను
కనుక్కోలేదు.
అప్పుడు ఆమె ఇలా అనుకుంటుంది,
‘నేను నా మొదటి భర్త దగ్గరికి
తిరిగెళ్తాను,[b]
ఇప్పటికన్నా అప్పుడే నా పరిస్థితి
బాగుండేది.’[c]
8 ఆమెకు ధాన్యాన్ని, కొత్త ద్రాక్షారసాన్ని,
నూనెను,
విస్తారమైన వెండిని, బంగారాన్ని ఇచ్చింది
నేనే అని ఆమె గుర్తించలేదు,[d]
వాటిని ఆమె* బయలు కోసం
ఉపయోగించింది.[e]
9 ‘కాబట్టి, ఇప్పుడు నేను తిరిగొచ్చి
కోత సమయంలో నా ధాన్యాన్ని,
సమకూర్చే కాలంలో నా
కొత్త ద్రాక్షారసాన్ని తీసేసుకుంటాను.[f]
అలాగే ఆమె మానాన్ని కప్పే
నా ఉన్నివస్త్రాన్ని, నా నారవస్త్రాన్ని
లాగేసుకుంటాను.
10 నేను ఆమె ప్రియుల కళ్లముందు ఆమెను
దిగంబరిని చేస్తాను,*
నా చేతిలో నుండి ఎవ్వరూ ఆమెను
కాపాడలేరు.[g]
11 నేను ఆమె సంతోషమంతటికీ,
ఆమె పండుగలకు,[h] ఆమె అమావాస్య
రోజులకు, ఆమె విశ్రాంతి రోజులకు,*
ఆమె ఉత్సవ కాలాలన్నిటికీ ముగింపు
పలుకుతాను.

---

**2:1** *హోషేయ 1:9 అధస్సూచి చూడండి. #హోషేయ 1:6 అధస్సూచి చూడండి. **2:2** *లేదా “అనైతికతను; విచ్చలవిడి అక్రమ సంబంధాల్ని.” **2:3** *పదకోశం చూడండి. **2:4** *లేదా “అనైతికత; విచ్చలవిడి అక్రమ సంబంధాల.” **2:5** *లేదా “అనైతికత; విచ్చలవిడి అక్రమ సంబంధాలు.”

**2:8** *అక్ష., “వాళ్లు.” **2:10** *అక్ష., “ఆమె మర్మాంగాలు కనబడేలా చేస్తాను.” **2:11** *లేదా “సబ్బాతు రోజులకు.”

---

**1వ అధ్యా.**
a రోమా 9:25, 26; 2కొ 6:18
b ఎజ్రా 3:1; యెష 11:12; యిర్మీ 3:18; యెహె 37:19; మీకా 2:12
c హోషే 2:22

**2వ అధ్యా.**
d యిర్మీ 31:33; యెహె 36:28; జెక 13:9
e హోషే 2:23
f యిర్మీ 3:8
g యెహె 23:4, 5; హోషే 3:1
h ఎజ్రా 9:6; దాని 9:7; హోషే 9:10
i యెహె 23:7, 8; హోషే 8:9

**2వ వరుస**
a యెష 31:1; హోషే 5:13
b యిర్మీ 31:18; యెహె 23:4; హోషే 5:15
c ద్వితీ 32:12-14; నెహె 9:25
d ద్వితీ 32:28; యెష 1:3
e హోషే 8:4
f యెష 17:11
g కీర్త 50:22; హోషే 5:14
h ఆమో 5:21; ఆమో 8:10

12 ఆమె ద్రాక్షచెట్లను, అంజూర చెట్లను
నాశనం చేస్తాను; వాటి గురించి ఆమె,
“ఇవి నా ప్రియులు నాకు ఇచ్చిన జీతం”
అని అనుకుంది;
నేను వాటిని అడవిగా మారుస్తాను,
అడవి జంతువులు వాటిని
మింగేస్తాయి.
13 ఆమె బయలు విగ్రహాలకు బలులు
అర్పించిన రోజుల్ని బట్టి,[a]
ఉంగరాల్ని, ఆభరణాల్ని పెట్టుకుని తన
ప్రియుల వెంట పరుగులు తీసిన
రోజుల్ని బట్టి నేను ఆమెను లెక్క
అడుగుతాను,
ఆమె నన్ను మర్చిపోయింది’[b] అని
యెహోవా అంటున్నాడు.
14 ‘కాబట్టి, నేను ఆమెను ఒప్పించి
ఎడారిలోకి నడిపిస్తాను,
ఆమె హృదయాన్ని గెల్చుకునేలా
మాట్లాడతాను.
15 అప్పటినుండి నేను ఆమె ద్రాక్షతోటల్ని
ఆమెకు తిరిగిస్తాను,[c]
ఆకోరు లోయను[d] నిరీక్షణకు ద్వారంగా
చేస్తాను;
ఆమె యువతిగా ఉన్నప్పటిలా
అక్కడ నాకు జవాబిస్తుంది,
ఐగుప్తు* నుండి వచ్చిన రోజున
మాట్లాడినట్టు మాట్లాడుతుంది.[e]
16 ఆ రోజు నువ్వు నన్ను “నా భర్త” అని
అంటావు,
ఇకమీదట నువ్వు నన్ను
“నా యజమాని”* అని అనవు’ అని
యెహోవా అంటున్నాడు.
17 ‘నేను ఆమె నోటి నుండి బయలు
విగ్రహాల పేర్లు రాకుండా చేస్తాను,[f]
వాటి పేర్లను ఇక ఎవ్వరూ గుర్తు
చేసుకోరు.[g]
18 ఆ రోజు నేను వాళ్ల కోసం అడవి
జంతువులతో,
ఆకాశపక్షులతో, నేలమీద పాకే
ప్రాణులతో[a] ఒక ఒప్పందం* చేస్తాను;[b]
విల్లు, ఖడ్గం, యుద్ధం అనేవి దేశంలో
లేకుండా చేస్తాను,[c]
వాళ్లు సురక్షితంగా పడుకునేలా#
చేస్తాను.[d]
19 నువ్వు ఎప్పటికీ నా దానివి అయ్యేలా
నేను నిన్ను ప్రధానం చేసుకుంటాను;
నీతితో, న్యాయంతో, విశ్వసనీయ
ప్రేమతో, కరుణతో[e]
నేను నిన్ను ప్రధానం చేసుకుంటాను.
20 నమ్మకత్వంతో నేను నిన్ను ప్రధానం
చేసుకుంటాను.
నువ్వు తప్పకుండా యెహోవాను
తెలుసుకుంటావు.’[f]
21 యెహోవా ఇలా అంటున్నాడు:
‘ఆ రోజు నేను జవాబిస్తాను;
నేను ఆకాశానికి జవాబిస్తాను,
అది భూమికి జవాబిస్తుంది,[g]
22 భూమి ధాన్యానికి, కొత్త ద్రాక్షారసానికి,
నూనెకు జవాబిస్తుంది;
అవి యెజ్రెయేలుకు* జవాబిస్తాయి.
23 నేను నా కోసం ఆమెను భూమిలో
విత్తనంలా విత్తుతాను,[h]
కరుణించబడని* ఆమెను కరుణిస్తాను;
నా ప్రజలుకాని# వాళ్లతో, “మీరు నా
ప్రజలు” అని అంటాను,[i]
వాళ్లేమో, “నువ్వు మా దేవుడివి” అని
అంటారు.’ ”[j]

3 తర్వాత యెహోవా నాతో ఇలా అన్నాడు:
“నువ్వు ఇంకొకసారి వెళ్లి పరాయి పురు
షుడు ప్రేమించిన ఆ స్త్రీని, వ్యభిచారం చేస్తున్న
ఆ స్త్రీని ప్రేమించు.[k] ఎందుకంటే, ఇశ్రాయేలు
ప్రజలు వేరే దేవుళ్ల వైపు తిరిగి,[l] ఎండుద్రాక్ష
రొట్టెల్ని* ప్రేమిస్తున్నా యెహోవా వాళ్లను
ప్రేమిస్తున్నాడు.”[m]

**2:15** *లేదా “ఈజిప్టు.” **2:16** *లేదా “నా బయలు.”

**2:18** *లేదా “నిబంధన.” #లేదా “జీవించేలా.” **2:22** *“దేవుడు విత్తనం విత్తుతాడు” అని అర్థం. **2:23** *హోషేయ 1:6 అధస్సూచి చూడండి. #హోషేయ 1:9 అధస్సూచి చూడండి. **3:1** *అంటే, అబద్ధ ఆరాధనలో వాడేవి.

**2వ అధ్యా.**
a న్యా 3:7; 1రా 16:30-32; 2రా 10:28; హోషే 11:2
b యెష 17:10
c ద్వితీ 30:5; యెష 65:21; యిర్మీ 32:15; యెహె 28:25, 26; ఆమో 9:14
d యెహో 7:24-26; యెష 65:10
e నిర్గ 15:1
f నిర్గ 23:13; యెహో 23:6, 7
g జెక 13:2

**2వ వరుస**
a యెష 11:6-8
b యెహె 34:25
c యెష 2:4; యెహె 39:9; జెక 9:10
d లేవీ 26:5, 6; యిర్మీ 23:6; మీకా 4:3, 4
e మీకా 7:18
f యెష 54:13; యిర్మీ 24:7; యిర్మీ 31:34
g ద్వితీ 28:12; జెక 8:12
h యిర్మీ 31:27
i రోమా 9:25, 26; 1పే 2:10
j హోషే 1:10

**3వ అధ్యా.**
k హోషే 1:2, 3
l న్యా 10:13; యిర్మీ 3:20
m ద్వితీ 7:6-8; 2రా 13:23; కీర్త 106:44, 45

2 దాంతో నేను 15 వెండి రూకలు, ఒకటిన్నర
హోమర్ కొలతల* బార్లీ గింజలు ఇచ్చి ఆమెను
కొనుక్కున్నాను. 3 తర్వాత నేను ఆమెతో
ఇలా అన్నాను: "నువ్వు చాలారోజుల పాటు నా
దానివిగా ఉంటావు. నువ్వు వ్యభిచారం* చేయ
కూడదు, పరాయి పురుషునితో సంబంధాలు
పెట్టుకోకూడదు, నేను కూడా నీ విషయంలో
అలానే ఉంటాను."#

4 ఎందుకంటే, ఇశ్రాయేలు ప్రజలు చాలా
కాలం* పాటు రాజు లేకుండా,[a] అధిపతి
లేకుండా, బలులు అర్పించకుండా, పూజా స్తంభం
లేకుండా, ఏఫోదు గానీ[b] గృహదేవతల విగ్ర
హాలు[c] గానీ లేకుండా ఉంటారు. 5 ఆ తర్వాత
ఇశ్రాయేలు ప్రజలు వెనక్కి తిరిగొచ్చి తమ దేవు
డైన యెహోవా కోసం, తమ రాజైన దావీదు[d]
కోసం చూస్తారు.[e] ఆ రోజుల చివర్లో వాళ్లు
యెహోవా మంచితనం రుచి చూడడానికి వణు
కుతూ ఆయన దగ్గరికి వస్తారు.[f]

4 ఇశ్రాయేలు ప్రజలారా, యెహోవా
ఏం చెప్తున్నాడో వినండి,
దేశ నివాసుల మీద యెహోవాకు
ఒక వ్యాజ్యం ఉంది,[g]
ఎందుకంటే దేశంలో సత్యం గానీ,
విశ్వసనీయ ప్రేమ గానీ, దేవుని
గురించిన జ్ఞానం గానీ లేవు.[h]
2 అబద్ధ ప్రమాణాలు, అబద్ధాలు,[i]
హత్యలు,[j]
దొంగతనాలు, వ్యభిచారం[k] దేశంలో
పెచ్చుపెరిగిపోయాయి,
రక్తపాతం వెంట రక్తపాతం జరుగుతోంది.[l]
3 అందుకే దేశం దుఃఖిస్తుంది,[m]
దానిలోని నివాసులందరూ
కృశించిపోతారు;
అడవి జంతువులు, ఆకాశపక్షులు,
సముద్రంలోని చేపలు కూడా
నశించిపోతాయి.

4 "అయినా ఏ వ్యక్తీ ఎదురు వాదించ
కూడదు, గద్దించకూడదు,[a]
ఎందుకంటే, నీ ప్రజలు యాజకునితో
వాదించే వాళ్లలా ఉన్నారు.[b]
5 కాబట్టి మీరు రాత్రివేళ తడబడినట్టు
పట్టపగలే తడబడతారు,
ప్రవక్త కూడా మీతోపాటు
తడబడతాడు.
నేను మీ తల్లిని నాశనం చేస్తాను.
6 జ్ఞానం ఏమాత్రం లేనందువల్ల నా ప్రజలు
నాశనమౌతారు.
మీరు జ్ఞానాన్ని తిరస్కరించారు
కాబట్టి,[c]
నాకు యాజకునిగా సేవ చేయకుండా
నేను కూడా మిమ్మల్ని
తిరస్కరిస్తాను;
మీ దేవుని ధర్మశాస్త్రాన్ని* మీరు
మర్చిపోయారు కాబట్టి,[d]
నేను కూడా మీ కుమారుల్ని
మర్చిపోతాను.
7 వాళ్ల సంఖ్య ఎక్కువైన కొద్దీ, నాకు
వ్యతిరేకంగా వాళ్లు చేసిన పాపాలు
కూడా ఎక్కువౌతూ వచ్చాయి.[e]
నేను వాళ్ల మహిమను అవమానంగా
మారుస్తాను.*
8 వాళ్లు* నా ప్రజల పాపాల్ని ఆహారంగా
చేసుకుంటున్నారు,
ప్రజలు ఇంకా ఇంకా తప్పులు చేయాలని
వాళ్లు కోరుకుంటున్నారు.
9 ప్రజల పరిస్థితి, యాజకుల పరిస్థితి
ఒకేలా ఉంటుంది;
నేను వాళ్ల మార్గాల విషయంలో వాళ్లను
లెక్క అడుగుతాను,
వాళ్ల పనుల పర్యవసానాల్ని వాళ్ల మీదికి
తెస్తాను.[f]
10 వాళ్లు తింటారు, కానీ తృప్తి
ఉండదు.[g]

3వ అధ్యా.
a 2రా 17:6
2రా 18:9, 10
b న్యా 8:27
c న్యా 17:5
1స 19:15, 16
d యిర్మీ 30:9
యెహె 34:23, 24
యెహె 37:24, 25
ఆమో 9:11
లూకా 1:31-33
e యిర్మీ 50:4
f ద్వితీ 4:30

4వ అధ్యా.
g మీకా 6:2
h మీకా 7:2
i హోషే 11:12
j 1రా 21:18, 19
k యెహె 23:37
l హోషే 1:4
హోషే 6:8, 9
m ఆమో 8:7, 8

2వ వరుస
a ఆమో 5:10, 13
b ద్వితీ 17:12
c యిర్మీ 2:8
d 2రా 17:15, 16
e ఎజ్రా 9:6, 7
f ఆమో 3:1, 2
g లేవీ 26:26
మీకా 6:14

3:2 *అప్పట్లో ఒక హోమర్ 220 లీటర్లతో (దాదాపు 130 కిలోలతో) సమానం. అనుబంధం B14 చూడండి. 3:3 *లేదా "అనైతికత; విచ్చలవిడి అక్రమ సంబంధాలు." #లేదా "నేను కూడా నీతో లైంగిక సంబంధం పెట్టుకోను." 3:4 *అక్ష., "చాలా రోజుల."

4:6 *లేదా "ఉపదేశాన్ని." 4:7 *లేదా "వాళ్లు నన్ను మహిమపర్చే బదులు అవమానిస్తున్నారు" అయ్యుంటుంది. 4:8 *అంటే, యాజకులు.

విచ్చలవిడిగా అక్రమ సంబంధాలు
పెట్టుకుంటారు,* కానీ వాళ్ల సంఖ్య
పెరగదు,[a]
ఎందుకంటే వాళ్లు యెహోవాను ఏమాత్రం
లెక్కచేయలేదు.
11 వ్యభిచారం,* ద్రాక్షారసం, కొత్త
ద్రాక్షారసం
సరైనది చేయాలనే ప్రేరణను# అణచి
వేస్తాయి.[b]
12 నా ప్రజలు తమ చెక్క విగ్రహాల్ని
సంప్రదిస్తారు,
తమ చేతి కర్ర* చెప్పింది చేస్తారు;
ఎందుకంటే, వ్యభిచార# మనసు
వాళ్లను దారితప్పేలా చేస్తుంది,
తమ వ్యభిచారం△ వల్ల వాళ్లు తమ
దేవునికి లోబడడం లేదు.
13 పర్వత శిఖరాల మీద వాళ్లు బలులు
అర్పిస్తారు,[c]
కొండల మీద తమ బలుల పొగ పైకి
లేచేలా చేస్తారు,
సింధూర వృక్షాల కింద, చినారు
వృక్షాల కింద, ప్రతీ మహా వృక్షం కింద
బలులు అర్పిస్తారు.[d]
వాటి నీడ మంచిదని అలా చేస్తారు.
అందుకే, మీ కూతుళ్లు వేశ్యల్లా
ప్రవర్తిస్తున్నారు,
మీ కోడళ్లు వ్యభిచారం
చేస్తున్నారు.
14 వేశ్యల్లా ప్రవర్తిస్తున్నందుకు మీ
కూతుళ్లను,
వ్యభిచారం చేస్తున్నందుకు మీ కోడళ్లను
నేను లెక్క అడగను.
ఎందుకంటే, మగవాళ్లు వేశ్యలతో
వెళ్తున్నారు,
ఆలయ వేశ్యలతో కలిసి బలులు
అర్పిస్తున్నారు;
అవగాహన లేని అలాంటివాళ్లు[a]
నాశనమౌతారు.
15 ఇశ్రాయేలూ, నువ్వు వ్యభిచారం*
చేస్తున్నా,[b]
యూదా మాత్రం నిర్దోషిగా ఉండాలి.[c]
గిల్గాలుకు[d] గానీ, బేతావెనుకు[e]
గానీ రాకు,
'యెహోవా జీవం తోడు!' అని ప్రమాణం
చేయకు.[f]
16 ఎందుకంటే, మొండి ఎద్దులా
ఇశ్రాయేలు ప్రజలు మొండిగా తయా
రయ్యారు.[g]
పచ్చిక మైదానంలో* మగ గొర్రెపిల్లను
మేపినట్టు యెహోవా వాళ్లను
మేపాలా?
17 ఎఫ్రాయిము విగ్రహాల్ని
హత్తుకున్నాడు.[h]
అతన్ని అలా వదిలేయండి!
18 తమ మద్యం# అయిపోయినప్పుడు
వాళ్లు విచ్చలవిడిగా అక్రమ సంబంధాలు
పెట్టుకుంటారు.*
దాని పరిపాలకులు అవమానాన్ని ఎంత
గానో ప్రేమిస్తారు.[i]
19 గాలి తన రెక్కలతో దాన్ని చుట్టేస్తుంది,*
వాళ్లు తమ బలుల్ని బట్టి సిగ్గుపడతారు."

# 5

"యాజకులారా,[j] ఈ మాటలు వినండి,
ఇశ్రాయేలు ఇంటివాళ్లారా,
ఆలకించండి,
రాజు ఇంటివాళ్లారా, వినండి,
ఎందుకంటే మీకు తీర్పు జరగబోతుంది;
మీరు మిస్పాకు ఉచ్చులా,
తాబోరు[k] మీద పరిచిన వలలా
ఉన్నారు.
2 తిరుగుబాటుదారులు* వధించడంలో
మునిగిపోయారు,

**4వ అధ్యా.**
a హోషే 9:11, 12
b సామె 20:1; సామె 23:31, 33; యెష 28:7
c యిర్మీ 3:6
d 2రా 17:10-12; యిర్మీ 2:20; యెహె 20:28

**2వ వరుస**
a యిర్మీ 4:22
b యెహె 23:4, 5
c 2రా 17:18
d హోషే 9:15; హోషే 12:11; ఆమో 4:4
e హోషే 5:8; హోషే 10:5
f యెష 48:1; యిర్మీ 5:2; యెహె 20:39
g కీర్త 78:8; కీర్త 81:11, 12; జెక 7:11, 12
h హోషే 11:2; హోషే 13:1, 2
i మీకా 7:3

**5వ అధ్యా.**
j హోషే 4:9
k న్యా 4:6; యిర్మీ 46:18

4:10, 18 *లేదా "ఘోరమైన అనైతికతకు పాల్పడతారు; వ్యభిచారం చేస్తారు." 4:11, 15 *లేదా "అనైతికత; విచ్చలవిడి అక్రమ సంబంధాలు." 4:11 #అక్ష., "హృదయాన్ని." 4:12 *లేదా "సోదె చెప్పేవాళ్ల కర్ర." #లేదా "అనైతిక; విచ్చలవిడి అక్రమ సంబంధాల." △లేదా "అనైతికత; విచ్చలవిడి అక్రమ సంబంధాల."

4:16 *అక్ష., "విశాలమైన చోట." 4:18 #లేదా "గోధుమలతో తయారైన మద్యం." 4:19 *లేదా "ఊడ్చేస్తుంది." 5:2 *అక్ష., "పడిపోతున్నవాళ్లు."

వాళ్లందర్నీ నేను హెచ్చరిస్తున్నాను.*
3 ఎఫ్రాయిము నాకు తెలుసు,
ఇశ్రాయేలు నాకు కనిపిస్తూనే
ఉంది.
ఎఫ్రాయిమూ, నువ్వు విచ్చలవిడిగా
అక్రమ సంబంధాలు పెట్టుకున్నావు;*
ఇశ్రాయేలు తనను తాను
మలినపర్చుకుంది.[a]
4 వాళ్ల పనులు వాళ్లను దేవుని దగ్గరికి
తిరిగి రానివ్వడం లేదు,
ఎందుకంటే వాళ్లది వ్యభిచార# మనసు;[b]
వాళ్లు యెహోవాను గుర్తించడం లేదు.
5 ఇశ్రాయేలు గర్వం అతని మీద సాక్ష్యం
చెప్పింది;[c]
ఇశ్రాయేలు, ఎఫ్రాయిము ఇద్దరూ
తమ తప్పుల వల్ల తడబడ్డారు,
వాళ్లతోపాటు యూదా కూడా
తడబడ్డాడు.[d]
6 వాళ్లు తమ మందను, పశువుల్ని
తీసుకొని యెహోవాను వెదకడానికి
వెళ్లారు,
కానీ ఆయన వాళ్లకు కనిపించలేదు.
ఆయన వాళ్లకు దూరంగా
వెళ్లిపోయాడు.[e]
7 వాళ్లు యెహోవాకు నమ్మకద్రోహం
చేశారు,[f]
వాళ్లు అక్రమ సంతానానికి
తండ్రులయ్యారు.
ఒక నెల వాళ్లను, వాళ్ల స్వాస్థ్యాన్ని*
మింగేస్తుంది.#
8 గిబియాలో బూర* ఊదండి,[g] రామాలో[h]
బాకా శబ్దం వినిపించండి!
బేతావెనులో[i] యుద్ధకేక వేయండి;
బెన్యామీనూ, ముందుండి నడిపించు!

9 ఎఫ్రాయిమూ, శిక్షించే రోజున[a]
నిన్ను చూసి ప్రజలు భయపడతారు.
ఇశ్రాయేలు గోత్రాల మధ్య ఖచ్చితంగా
ఏమి జరగబోతుందో నేను
తెలియజేశాను.
10 యూదా అధిపతులు సరిహద్దు రాళ్లను
జరిపే వాళ్లలా ఉన్నారు.[b]
నేను నీళ్లలా నా కోపాన్ని వాళ్ల మీద
కుమ్మరిస్తాను.
11 ఎఫ్రాయిము అణచివేయబడ్డాడు,
తీర్పు వల్ల నలగ్గొట్టబడ్డాడు,
ఎందుకంటే అతను తన శత్రువు వెంట
వెళ్లాలని తీర్మానించుకున్నాడు.[c]
12 కాబట్టి నేను ఎఫ్రాయిముకు చిమ్మెటలా,
యూదా ఇంటివాళ్లకు కుళ్లులా
ఉన్నాను.
13 ఎఫ్రాయిము తన జబ్బును, యూదా
తన పుండును చూసుకున్నప్పుడు,
ఎఫ్రాయిము అష్షూరుకు వెళ్లాడు,[d]
గొప్ప రాజు దగ్గరికి దూతల్ని పంపాడు.
కానీ అతను నిన్ను బాగుచేయ
లేకపోయాడు,
నీ పుండును నయం చేయలేకపోయాడు.
14 ఎందుకంటే, నేను ఎఫ్రాయిముకు
కొదమ సింహంలా,
యూదా ఇంటివాళ్లకు బలమైన సింహంలా
ఉంటాను.
స్వయంగా నేనే వాళ్లను ముక్కలుముక్క
లుగా చీల్చేసి వెళ్లిపోతాను;[e]
నేనే వాళ్లను తీసుకెళ్లిపోతాను, వాళ్లను
విడిపించేవాళ్లు ఎవ్వరూ ఉండరు.[f]
15 నేను నా చోటికి తిరిగెళ్లిపోతాను,
వాళ్లు తమ దోషశిక్షను అనుభవించే
వరకు అక్కడే ఉంటాను,
తర్వాత వాళ్లు నా అనుగ్రహం కోసం*
చూస్తారు.[g]
కష్టాల్లో ఉన్నప్పుడు నన్ను
వెదుకుతారు."[h]

**5వ అధ్యా.**
a యెహె 23:4, 5 హోషే 4:17, 18
b హోషే 4:12 ఆమో 2:7
c యెష 9:9, 10 హోషే 7:10
d 2రా 17:19, 20 యెహె 23:30, 31 ఆమో 2:4, 5
e యెష 1:15 మీకా 3:4
f యెష 48:8 యిర్మీ 3:20
g హోషే 8:1
h యెష 10:29
i హోషే 4:15 హోషే 10:5

**2వ వరుస**
a యెష 28:1-3 హోషే 9:13
b ద్వితీ 19:14
c 1రా 20:1
d హోషే 8:9 హోషే 12:1
e కీర్త 50:22
f ఆమో 2:14
g లేవీ 26:38, 40
h ద్వితీ 4:29, 30 ద్వితీ 30:10

5:2 *లేదా "క్రమశిక్షణ ఇస్తాను." 5:3 *లేదా "అనైతికతకు పాల్పడ్డావు; వ్యభిచారం చేశావు." 5:4 *లేదా "అనైతిక; విచ్చలవిడి అక్రమ సంబంధాల." 5:7 *లేదా "పొలాల్ని." #లేదా "ఒక నెలలో వాళ్లు, వాళ్ల స్వాస్థ్యం మింగేయబడుతుంది" అయ్యుంటుంది. 5:8 *అక్ష., "కొమ్ము."

5:15 *అక్ష., "ముఖాన్ని."

**6** “రండి, మనం యెహోవా దగ్గరికి
తిరిగెళ్దాం,
ఆయన మనల్ని ముక్కలుముక్కలుగా
చీల్చేశాడు,[a] ఆయనే మనల్ని
బాగుచేస్తాడు.
ఆయన మనల్ని కొట్టాడు, ఆయనే
మన గాయాలకు కట్టు కడతాడు.
**2** రెండు రోజుల తర్వాత ఆయన మనల్ని
బలపరుస్తాడు.
మూడో రోజున మనల్ని పైకి లేపుతాడు,
మనం ఆయన ముందు జీవిస్తాం.
**3** మనం యెహోవాను తెలుసుకుందాం,
ఆయన్ని తెలుసుకోవడానికి తీవ్రంగా
కృషిచేద్దాం.
సూర్యుడు ఉదయించడం ఎంత
ఖచ్చితమో, ఆయన రావడం కూడా
అంతే ఖచ్చితం;
కురిసే వర్షంలా, భూమిని తడిపే
కడవరి వానలా*
ఆయన మన దగ్గరికి వస్తాడు.”
**4** “ఎఫ్రాయిమూ, నేను నిన్ను ఏం చేయాలి?
యూదా, నిన్ను నేనేం చేయాలి?
నీ విశ్వసనీయ ప్రేమ ఉదయకాల
మేఘాల లాంటిది,
త్వరగా మాయమైపోయే మంచు
బిందువుల లాంటిది.
**5** అందుకే, ప్రవక్తల ద్వారా నేను వాళ్లను
నరికేస్తాను;[b]
నా నోటి మాటలతో వాళ్లను చంపేస్తాను.[c]
నీ మీదికి వచ్చే తీర్పులు వెలుగులా
ప్రకాశిస్తాయి.[d]
**6** ఎందుకంటే నేను విశ్వసనీయ ప్రేమను*
ఇష్టపడతాను, బలుల్ని కాదు;
దేవుని గురించిన జ్ఞానాన్ని ఇష్టపడతాను,
సంపూర్ణ దహనబలుల్ని కాదు.[e]
**7** కానీ వాళ్లు, కేవలం మనుషుల్లా నా
ఒప్పందాన్ని మీరారు.[f]
తమ దేశంలో నాకు నమ్మకద్రోహం
చేశారు.
**8** గిలాదు దుష్టుల పట్టణం,[a]
రక్తసిక్తమైన పాదముద్రలతో అది
నిండిపోయింది.[b]
**9** యాజకుల సమూహం, మనిషి
మీద దాడిచేయడానికి మాటువేసే
దోపిడీ ముఠాల్లా ఉంది.
షెకెము[c] దగ్గరున్న దారిలో వాళ్లు
హత్య చేస్తారు,
వాళ్లది అవమానకరమైన ప్రవర్తన.
**10** నేను ఇశ్రాయేలు ఇంటివాళ్లలో ఘోరమైన
దాన్ని చూశాను.
అక్కడ ఎఫ్రాయిము వ్యభిచారం
చేస్తోంది;[d]
ఇశ్రాయేలు తనను తాను
మలినపర్చుకుంది.[e]
**11** అయితే యూదా, నీ కోసం కోతకాలం
నిర్ణయించబడింది,
బందీలుగా ఉన్న నా ప్రజల్ని నేను
తిరిగి సమకూర్చినప్పుడు అది
జరుగుతుంది.”[f]

**7** “నేను ఇశ్రాయేలును బాగుచేసినప్పుడు,
ఎఫ్రాయిము దోషం,
సమరయ దుష్టత్వం[g] కూడా
వెల్లడౌతాయి.[h]
ఎందుకంటే, వాళ్లు మోసపూరితంగా
ప్రవర్తిస్తున్నారు;[i]
దొంగలు లోపలికి చొరబడుతున్నారు,
బయట దోపిడీ ముఠాలు
దోచుకుంటున్నాయి.[j]
**2** కానీ నేను వాళ్ల దుష్టత్వమంతటినీ
గుర్తు చేసుకుంటానని వాళ్లు తమ
హృదయాల్లో అనుకోవడం లేదు.[k]
వాళ్ల చెడ్డపనులు వాళ్లను
చుట్టుముట్టాయి;
అవి సరిగ్గా నా కళ్ల ముందే ఉన్నాయి.
**3** వాళ్లు తమ దుష్టత్వంతో రాజును,
మోసంతో అధిపతుల్ని సంతోష
పెడుతున్నారు.

**6వ అధ్యా.**
a హోషే 5:14
b యెష 58:1; యిర్మీ 1:9, 10; యెహె 3:8, 9
c యిర్మీ 23:29
d జెఫ 3:5
e 1స 15:22; సామె 21:3; యెష 1:11; మీకా 6:6-8; మత్త 9:13; మత్త 12:7
f 2రా 17:15; యెష 24:5; హోషే 8:1

**2వ వరుస**
a హోషే 12:11
b మీకా 7:2
c 1రా 12:25
d 2రా 17:6, 7; యిర్మీ 3:6
e యెహె 23:4, 5
f ద్వితీ 30:3; యిర్మీ 29:14; ఆమో 9:14

**7వ అధ్యా.**
g ఆమో 8:14; మీకా 1:5
h యెష 28:1
i మీకా 7:3
j హోషే 6:9
k ద్వితీ 32:29; యెష 1:3; ఆమో 8:7

6:3 *కడవరి వానలు దాదాపు ఏప్రిల్ మధ్యలో మొదలయ్యేవి. అనుబంధం B15 చూడండి. 6:6 *లేదా “కరుణను.”

4 వాళ్లంతా వ్యభిచారులు,
వంటవాడు అంటించిన పొయ్యిలా
మండుతున్నారు;
పిండి పిసికి, ముద్ద పులిసే వరకు అతను
ఆ మంటను రేపడు.
5 మన రాజు ఉత్సవ రోజున అధిపతులు
జబ్బుపడ్డారు,
ద్రాక్షారసం వల్ల వాళ్లు కోపంగా ఉన్నారు.[a]
రాజు అపహాసకులతో చేతులు
కలిపాడు.
6 పొయ్యిలా మండుతున్న హృదయాలతో
వాళ్లు దగ్గరికి వస్తారు.*
వంటవాడు రాత్రంతా నిద్రపోతాడు;
ఉదయం పెద్దపెద్ద మంటలతో పొయ్యి
మండుతుంది.
7 వాళ్లంతా పొయ్యిలా వేడిగా ఉన్నారు,
వాళ్లు తమ పరిపాలకుల్ని*
మింగేస్తారు.
వాళ్ల రాజులంతా పడిపోయారు;[b]
వాళ్లలో ఒక్కరు కూడా నాకు మొర
పెట్టడం లేదు.[c]
8 ఎఫ్రాయిము దేశాలతో కలిసిపోయాడు.[d]
ఎఫ్రాయిము ఒకవైపే కాలిన గుండ్రటి
రొట్టెలా ఉన్నాడు.
9 అపరిచితులు అతని శక్తిని దోచు
కున్నారు,[e] కానీ ఆ విషయం అతనికి
తెలియడం లేదు.
అతని వెంట్రుకలు తెల్లబడ్డాయి, కానీ
అతను దాన్ని గమనించుకోవడం లేదు.
10 ఇశ్రాయేలు గర్వం అతని మీద సాక్ష్యం
చెప్పింది,[f]
ఇంత జరిగినా, వాళ్లు తమ దేవుడైన
యెహోవా దగ్గరికి తిరిగి రాలేదు,[g]
ఆయన కోసం వెదకలేదు.
11 ఎఫ్రాయిము తెలివి గానీ, వివేచన* గానీ
లేని[h] పావురంలా ఉన్నాడు.
వాళ్లు ఐగుప్తును పిలిచారు;[a]
అష్షూరు దగ్గరికి వెళ్లారు.[b]
12 వాళ్లు ఎక్కడికి వెళ్లినా, నేను నా వలను
వాళ్లమీద పరుస్తాను.
ఆకాశపక్షుల్లా వాళ్లను కిందికి
పడేస్తాను.
వాళ్ల సమాజానికి ఇచ్చిన హెచ్చరిక
ప్రకారం వాళ్లకు క్రమశిక్షణ ఇస్తాను.[c]
13 వాళ్లకు శ్రమ! ఎందుకంటే, వాళ్లు
నా నుండి పారిపోయారు.
వాళ్లకు నాశనం తప్పదు! ఎందుకంటే,
వాళ్లు నాకు వ్యతిరేకంగా పాపం
చేశారు.
వాళ్లను విడిపించడానికి నేను సిద్ధంగా
ఉన్నాను, కానీ వాళ్లు నామీద
అబద్ధాలు చెప్పారు.[d]
14 వాళ్లు తమ పరుపుల మీద పడుకుని
ఏడుస్తూ ఉంటారు,
కానీ తమ హృదయాల్లో నాకు
మొరపెట్టరు.[e]
వాళ్లు ధాన్యం కోసం, కొత్త ద్రాక్షారసం
కోసం తమ శరీరాల్ని
కోసుకుంటారు;
వాళ్లు నా మీద తిరుగుబాటు
చేస్తున్నారు.
15 నేను వాళ్లకు క్రమశిక్షణ ఇచ్చినా,
వాళ్ల బాహువుల్ని బలపర్చినా,
వాళ్లు చెడు చేయడానికి కుట్ర పన్నుతూ
నాకు విరోధులుగా ఉన్నారు.
16 వాళ్లు తమ ప్రవర్తన మార్చుకున్నారు,
కానీ ఉన్నతమైనదాని* వైపు
తిరగలేదు;
వదులుగా ఉన్న విల్లులా వాళ్లు నమ్మదగి
నవాళ్లు కాదు.[f]
వాళ్ల అధిపతులు తమ తిరుగుబాటు
మాటల వల్ల ఖడ్గంతో
చంపబడతారు.
అందుకే వాళ్లు ఐగుప్తు దేశంలో ఎగతాళికి
గురౌతారు."[g]

**7వ అధ్యా.**
a యెష 5:11 యెష 28:1
b 2రా 15:8, 10 2రా 15:14
c యెష 9:13
d కీర్త 106:34-36 యెహె 23:4, 5
e 2రా 13:3 2రా 15:19
f హోషే 5:5
g నెహె 9:35 యెష 9:13 ఆమో 4:6 జెక 1:4
h యెష 1:3

**2వ వరుస**
a 2రా 17:4 యెష 31:1
b 2రా 15:19 యెహె 23:4, 5
c ద్వితీ 28:15 2రా 17:13
d యెష 59:13
e కీర్త 78:37 యెష 29:13
f కీర్త 78:57
g యెహె 36:19, 20

7:6 *లేదా "వాళ్లు తమ కుతంత్రాలతో దగ్గరికి వస్తున్నప్పుడు, వాళ్ల హృదయాలు పొయ్యిలా ఉన్నాయి" అయ్యుంటుంది. 7:7 *అక్ష., "న్యాయమూర్తుల్ని." 7:11 *అక్ష., "హృదయం."

7:16 *అంటే, ఉన్నతమైన ఆరాధన.

**8** “నీ నోటి దగ్గర బూర* పెట్టుకో![a]
శత్రువు గద్దలా యెహోవా మందిరం
మీదికి వస్తున్నాడు,[b]
ఎందుకంటే వాళ్లు నా ఒప్పందాన్ని
మీరారు,[c] నా ధర్మశాస్త్రానికి వ్యతిరే
కంగా పాపం చేశారు.[d]
2 వాళ్లు, ‘మా దేవా, ఇశ్రాయేలీయులమైన
మాకు నువ్వు తెలుసు!’ అంటూ నాకు
మొరపెడతారు.[e]
3 ఇశ్రాయేలు మంచిని తిరస్కరించాడు.[f]
శత్రువు అతన్ని వెంటాడాలి.
4 వాళ్లు రాజుల్ని నియమించుకున్నారు,
కానీ నా ద్వారా కాదు.
అధిపతుల్ని నియమించుకున్నారు,
కానీ నా అనుమతితో కాదు.
తమ వెండిబంగారాలతో విగ్రహాలు
చేసుకున్నారు,[g]
దానివల్ల వాళ్లు నాశనమౌతారు.[h]
5 సమరయా, నీ దూడ తిరస్కరించబడింది.
నా కోపం వాళ్ల మీద రగులుకుంటుంది.[i]
ఈ దోషం నుండి శుద్ధులవ్వడానికి
వాళ్లకు ఇంకా ఎంతకాలం
పడుతుంది?
6 అది ఇశ్రాయేలు నుండి వచ్చింది.
ఒక చేతిపనివాడు దాన్ని చేశాడు,
అది దేవుడు కాదు;
సమరయలోని దూడ ముక్కలుముక్కలు
చేయబడుతుంది.
7 ఎందుకంటే వాళ్లు గాలిని
విత్తుతున్నారు,
సుడిగాలిని కోస్తారు.[j]
ఏ దంటుకూ కంకులు రావు;[k]
మొలకెత్తినవి పిండిని ఇవ్వవు.
ఒకవేళ ఇచ్చినా, పరదేశులు* దాన్ని
మింగేస్తారు.[l]
8 ఇశ్రాయేలు మింగేయబడుతుంది.[m]
వాళ్లు ఎవరికీ ఇష్టంలేని పాత్రలా
దేశాల మధ్య ఉంటారు.[n]
9 ఒంటరిగా తిరిగే అడవి గాడిదలా వాళ్లు
అష్షూరు దగ్గరికి వెళ్లారు.[a]
ఎఫ్రాయిము డబ్బిచ్చి వేశ్యల్ని
పిలిపించుకున్నాడు.[b]
10 వాళ్లను దేశాల మధ్య నుండి
పిలిపించుకున్నా,
ఇప్పుడు నేను వాళ్లను సమకూరుస్తాను;
రాజు, అధిపతులు విధించిన భారాల వల్ల
వాళ్లకు కష్టాలు మొదలౌతాయి.[c]
11 ఎందుకంటే, ఎఫ్రాయిము ఎన్నో
బలిపీఠాల్ని కట్టి పాపం చేశాడు.[d]
ఆ బలిపీఠాల వల్ల అతని పాపం
ఎక్కువైంది.[e]
12 నేను అతని కోసం నా ధర్మశాస్త్రంలోని*
చాలా విషయాల్ని రాశాను,
కానీ అవి వాళ్లకు వింతగా
అనిపించాయి.[f]
13 వాళ్లు బలుల్ని నాకు కానుకగా
అర్పిస్తారు, వాటి మాంసం తింటారు,
కానీ యెహోవా వాటిని ఏమాత్రం
ఇష్టపడడు.[g]
ఇప్పుడు ఆయన వాళ్ల తప్పును గుర్తుచేసు
కుంటాడు, వాళ్ల పాపాల్ని బట్టి వాళ్లను
శిక్షిస్తాడు.[h]
వాళ్లు ఐగుప్తు వైపుకు తిరిగారు.*[i]
14 ఇశ్రాయేలు తనను చేసిన వ్యక్తిని
మర్చిపోయి,[j] గుళ్లను కట్టించాడు;[k]
యూదా, ప్రాకారాలుగల ఎన్నో నగరాల్ని
కట్టించాడు.[l]
కానీ నేను అతని నగరాల్లోకి అగ్నిని
పంపిస్తాను,
అది ప్రతీ బురుజును
దహించేస్తుంది.”[m]

**9** “ఇశ్రాయేలూ, సంతోషించకు,
జనాల్లా ఆనందించకు.
వ్యభిచారం* వల్ల నువ్వు నీ దేవునికి
దూరంగా వెళ్లావు.[n]

8:1 *అక్ష., “కొమ్ము.” 8:7 *లేదా “అపరిచితులు.”

8:12 *లేదా “ఉపదేశంలోని.” 8:13 *లేదా “తిరిగెళ్తారు” అయ్యుంటుంది. 9:1 *లేదా “అనైతికత; విచ్చలవిడి అక్రమ సంబంధాల.”

8వ అధ్యా.
a హోషే 5:8
b ద్వితీ 28:49, 50
c హోషే 6:7
d 2రా 17:15
e యెష 48:1; మీకా 3:11
f కీర్త 50:17
g 1రా 12:26, 28; హోషే 13:2
h 1రా 13:34
i ద్వితీ 32:21, 22; 2రా 17:18
j సామె 22:8
k యెష 17:11
l ద్వితీ 28:15, 33
m 2రా 15:29; యిర్మీ 50:17
n లేవీ 26:33

2వ వరుస
a 2రా 15:19; యెహె 23:4, 5; హోషే 5:13; హోషే 12:1
b యెహె 23:9
c 2రా 14:26; 1ది 5:26
d యెష 10:10, 11
e హోషే 12:11
f 2రా 17:15; నెహె 9:26
g యెష 1:11; ఆమో 5:22
h హోషే 9:9; ఆమో 8:7
i హోషే 7:16; హోషే 9:3
j ద్వితీ 32:18
k 1రా 12:25, 31
l 2ది 26:9, 10
m 2రా 18:13; 2ది 36:17, 19; యిర్మీ 17:27; యిర్మీ 34:7

9వ అధ్యా.
n యెహె 23:4, 5; హోషే 4:12

ప్రతీ ధాన్యపు కళ్లం* దగ్గర నువ్వు
పడుపుసొమ్మును ప్రేమించావు.[a]
2 కానీ కళ్లం, ద్రాక్షతొట్టి వాళ్లను
పోషించవు,
కొత్త ద్రాక్షారసం వాళ్లకు* ఉండదు.[b]
3 వాళ్లు ఇక యెహోవా దేశంలో
నివసించరు;[c]
బదులుగా ఎఫ్రాయిము ఐగుప్తుకు
తిరిగెళ్లిపోతాడు,
వాళ్లు అష్షూరులో అపవిత్రమైన వాటిని
తింటారు.[d]
4 వాళ్లు ఇక ద్రాక్షారసంతో యెహోవాకు
పానీయార్పణలు అర్పించరు;[e]
వాళ్ల బలుల్ని ఆయన ఇష్టపడడు.[f]
అవి దుఃఖపు రొట్టెల్లాంటివి.
వాటిని తినే వాళ్లందరూ
అపవిత్రులౌతారు.
వాళ్ల రొట్టె వాళ్ల కోసమే;
అది యెహోవా మందిరంలోకి రాదు.
5 సమావేశ* రోజున మీరేం
చేస్తారు?
యెహోవా పండుగ రోజున మీరేం
చేస్తారు?
6 ఎందుకంటే ఇదిగో! నాశనం వల్ల వాళ్లు
పారిపోవాల్సి వస్తుంది.
ఐగుప్తు వాళ్లను సమకూరుస్తుంది,[g]
మెంఫిస్ వాళ్లను పాతిపెడుతుంది.[h]
వాళ్ల ప్రశస్తమైన వెండి వస్తువుల్ని దురద
గొండి మొక్కలు ఆక్రమిస్తాయి,
వాళ్ల డేరాల్లో ముళ్లపొదలు
పెరుగుతాయి.
7 లెక్క అడిగే రోజులు వస్తాయి,[i]
ప్రతీకారం తీర్చుకునే రోజులు
వస్తాయి,
ఇశ్రాయేలు దాన్ని తెలుసుకుంటుంది.
వాళ్ల ప్రవక్త బుద్ధిలేని వాడని, దేవుని
సందేశం చెప్తున్నాను అనే వ్యక్తి
పిచ్చివాడని తేలిపోతుంది;
నీ తప్పులు విస్తారంగా ఉన్నాయి
కాబట్టి నీ పట్ల విరోధం కూడా
ఎక్కువగా ఉంది."
8 ఎఫ్రాయిము కావలివాడు[a] నా దేవునితో[b]
ఉండేవాడు.
కానీ ఇప్పుడు అతని ప్రవక్తల[c]
మార్గాలన్నీ వేటగాడి ఉచ్చులా
ఉన్నాయి;
అతని దేవుని మందిరంలో విరోధం ఉంది.
9 గిబియా రోజుల్లోలా,[d] వాళ్లు నాశనంలో
లోతుగా కూరుకుపోయారు.
ఆయన వాళ్ల తప్పుల్ని గుర్తు చేసుకుం
టాడు, వాళ్ల పాపాల్ని బట్టి వాళ్లను
శిక్షిస్తాడు.
10 "ఎడారిలో ద్రాక్షపండ్లు దొరికినట్టు
ఇశ్రాయేలు నాకు దొరికాడు.[e]
అంజూర చెట్టుకు కాసిన తొలి అంజూర
పండ్లలా నేను మీ పూర్వీకుల్ని
కనుగొన్నాను.
కానీ వాళ్లు పెయోరులోని బయలు
దగ్గరికి వెళ్లారు;[f]
అవమానకరమైన దానికి* తమను
తాము సమర్పించుకున్నారు,[g]
తాము ప్రేమించిన వస్తువులా అసహ్యంగా
తయారయ్యారు.
11 ఎఫ్రాయిము మహిమ పక్షిలా ఎగిరి
పోతుంది;
వాళ్లు గర్భం ధరించరు, పిల్లల్ని కనరు.[h]
12 ఒకవేళ వాళ్లు పిల్లల్ని పెంచినా,
వాళ్లలో ఒక్కరు కూడా మిగలకుండా
పోయేవరకు వాళ్లను
నిర్మూలిస్తాను;[i]
అవును, నేను వాళ్లకు దూరంగా
వెళ్లినప్పుడు వాళ్లకు శ్రమ![j]
13 పచ్చిక మైదానంలో నాటబడిన
ఎఫ్రాయిము, నాకు తూరులా
కనిపించాడు;[k]
ఇప్పుడు ఎఫ్రాయిము వధ కోసం తన
కుమారుల్ని బయటికి తీసుకురావాలి."

**9వ అధ్యా.**
a హోషే 2:12; మీకా 1:7
b హోషే 2:8, 9; ఆమో 5:11
c లేవీ 20:22; ద్వితీ 28:63, 64; యెహో 23:15, 16; 1రా 9:6, 7
d 2రా 17:6
e సం 15:5; సం 28:14; యోవే 1:13
f యెష 1:11
g హోషే 7:16; హోషే 8:13
h యిర్మీ 2:14, 16
i యెష 10:3

**2వ వరుస**
a యెష 21:6, 8; యిర్మీ 6:17; యెహె 33:7
b 1రా 17:1; 2రా 2:14
c 1రా 18:19
d న్యా 19:22; న్యా 20:4-6
e యిర్మీ 2:2
f సం 25:1-3; ద్వితీ 4:3; కీర్త 106:28
g 1రా 16:31; యిర్మీ 11:13
h ద్వితీ 28:15, 18
i ద్వితీ 28:32; ద్వితీ 32:25
j ద్వితీ 31:17; 2రా 17:18
k యెహె 28:12

9:1 *పదకోశం చూడండి. 9:2 *అక్ష., "ఆమెకు."
9:5 *లేదా "మీ నియామక విందు."
9:10 *లేదా "అవమానకరమైన దేవునికి."

14 యెహోవా, నువ్వు వాళ్లకు ఇవ్వాల్సింది
వాళ్లకు ఇవ్వు;
వాళ్ల స్త్రీలకు గర్భస్రావం కలిగించు,
వాళ్లను చనుపాలు లేనివాళ్లుగా చేయి.
15 “వాళ్ల దుష్టత్వమంతా గిల్గాలులో ఉంది;[a]
అందుకే, అక్కడ నేను వాళ్లను ద్వేషిం
చడం మొదలుపెట్టాను.
వాళ్ల చెడ్డపనుల్ని బట్టి నేను వాళ్లను నా
మందిరంలో నుండి వెళ్లగొడతాను.[b]
నేను ఇక వాళ్లను ప్రేమించను;[c]
వాళ్ల అధిపతులందరూ మొండివాళ్లు.
16 ఎఫ్రాయిము చెట్టులా నరికేయబడు
తుంది.[d]
వాళ్ల వేరు ఎండిపోతుంది, వాళ్లు
ఏమాత్రం ఫలించరు.
వాళ్లు ఒకవేళ పిల్లల్ని కన్నా, వాళ్లు
ఎంతో ప్రేమించే వాళ్ల సంతానాన్ని నేను
చంపేస్తాను.”
17 నా దేవుడు వాళ్లను తిరస్కరిస్తాడు,
ఎందుకంటే, వాళ్లు ఆయన మాట
వినలేదు,[e]
వాళ్లు దేశాల మధ్య దేశదిమ్మరులుగా
తిరుగుతారు.[f]

10 “ఇశ్రాయేలు దిగజారిపోతున్న*
ఫలించే ద్రాక్షచెట్టు.[g]
అతని పండ్లు ఎక్కువయ్యే కొద్దీ,
అతని బలిపీఠాలు కూడా ఎక్కువౌ
తున్నాయి;[h]
అతని నేల పంట ఎక్కువయ్యే కొద్దీ,
అతని పూజా స్తంభాల వైభవం కూడా
ఎక్కువౌతోంది.[i]
2 వాళ్ల హృదయం కపటమైనది;
ఇప్పుడు వాళ్లు అపరాధులుగా ఎంచ
బడతారు.
ఆయన వాళ్ల బలిపీఠాల్ని కూలగొట్టి,
వాళ్ల పూజా స్తంభాల్ని నాశనం చేస్తాడు.
3 ఇప్పుడు వాళ్లు, ‘మనకు రాజు లేడు,[j]
ఎందుకంటే మనం యెహోవాకు భయ
పడలేదు.
ఒకవేళ రాజు ఉన్నా అతను మనకేం
చేస్తాడు?’ అని చెప్పుకుంటారు.
4 వాళ్లు వ్యర్థమైన మాటలు
మాట్లాడతారు, అబద్ధ ప్రమాణాలు
చేస్తారు,[a] ఒప్పందాలు చేసుకుంటారు;
కాబట్టి వాళ్ల తీర్పులు, దున్నబడిన
చేనులో మొలిచే విషపు మొక్కల్లా
ఉన్నాయి.[b]
5 సమరయ నివాసులు బేతావెనులోని
దూడ విగ్రహం[c] విషయంలో
భయపడతారు.
దాని ప్రజలు దాని గురించి
దుఃఖిస్తారు,
దాన్ని, దాని వైభవాన్ని చూసి ఆనందిం
చిన అన్యదేవుళ్ల పూజారులు కూడా
వాళ్లతోపాటు దుఃఖిస్తారు,
ఎందుకంటే, అది వాళ్లకు దూరంగా చెర
లోకి వెళ్తుంది.
6 అది గొప్ప రాజుకు కానుకగా అష్షూరుకు
తీసుకెళ్లబడుతుంది.[d]
ఎఫ్రాయిము అవమానాలపాలు
అవుతుంది,
ఇశ్రాయేలు తాను పాటించిన సలహాను
బట్టి సిగ్గుపడాల్సి వస్తుంది.[e]
7 నీళ్ల మీద విరిగిపడి కొట్టుకుపోతున్న
రెమ్మలా
సమరయ, దాని రాజు మాయమౌతారు.[f]
8 ఇశ్రాయేలు పాపం చేయడానికి
కారణమైన[g] బేతావెను[h] ఉన్నత
స్థలాలు సమూలంగా నాశనమౌతాయి.[i]
వాళ్ల బలిపీఠాల మీద ముళ్లచెట్లు,
గచ్చపొదలు పెరుగుతాయి.[j]
అప్పుడు ప్రజలు, ‘మమ్మల్ని కప్పేయండి!’
అని పర్వతాలతో,
‘మా మీద పడండి!’ అని కొండలతో
అంటారు.[k]
9 ఇశ్రాయేలూ, గిబియా రోజుల నుండి
నువ్వు పాపం చేస్తూ వచ్చావు.[l]
వాళ్లు అక్కడ అదేపనిగా పాపం
చేశారు.

10:1 *లేదా “విస్తరిస్తున్న” అయ్యుంటుంది.

**9వ అధ్యా.**
a హోషే 4:15 హోషే 12:11 ఆమో 5:5
b లేవీ 26:27, 33 2రా 17:18 ఆమో 5:27
c ద్వితీ 29:19, 20
d యెష 7:8
e 2రా 17:14, 15 జెక 1:4
f ద్వితీ 28:64 ఆమో 9:9

**10వ అధ్యా.**
g యెష 5:3, 4
h హోషే 8:11 హోషే 12:11
i హోషే 8:4
j హోషే 3:4 హోషే 13:11

**2వ వరుస**
a 2రా 17:4
b ఆమో 5:7 ఆమో 6:12
c 1రా 12:28, 29 హోషే 4:15 హోషే 8:5 ఆమో 3:14
d 2రా 17:3 హోషే 5:13
e మీకా 6:16
f 2రా 17:4
g 1రా 12:28-30 మీకా 1:5
h హోషే 4:15
i ఆమో 7:9
j 2రా 23:15
k లూకా 23:30 ప్రక 6:16
l న్యా 20:4-6 హోషే 9:9

యుద్ధం గిబియాలో దుష్టుల్ని
సమూలంగా నాశనం చేయలేదు.
10 నాకు ఇష్టం వచ్చినప్పుడు నేను వాళ్లకు
క్రమశిక్షణ ఇస్తాను.
వాళ్ల రెండు తప్పుల్ని వాళ్ల మీద
మోపినప్పుడు*
జనాలు వాళ్లకు వ్యతిరేకంగా
సమకూడతారు.
11 ఎఫ్రాయిము శిక్షణ పొందిన పెయ్య,
దానికి నూర్చడం ఇష్టం,
అందుకే, నేను దాని అందమైన
మెడ మీద ఏ భారమూ
మోపలేదు.
అయితే ఇప్పుడు నేను ఎఫ్రాయిముతో
పొలం దున్నిస్తాను.[a]
యూదా దున్నుతాడు; యాకోబు అతని
కోసం చదును చేస్తాడు.
12 మీ కోసం నీతి అనే విత్తనాలు
విత్తండి, విశ్వసనీయ ప్రేమ అనే
పంట కోయండి.
యెహోవాను వెదకడానికి సమయం
ఉండగానే,[b]
సాగునేలను దున్నండి.[c]
అప్పుడు ఆయన వచ్చి మీకు నీతిని
నేర్పిస్తాడు.[d]
13 కానీ మీరు దుష్టత్వాన్ని విత్తారు,
అవినీతిని కోశారు,[e]
వంచన ఫలాలు తిన్నారు;
ఎందుకంటే మీరు మీ సొంత దారిని,
అధిక సంఖ్యలో ఉన్న మీ యోధుల్ని
నమ్ముకున్నారు.
14 నీ ప్రజల మీదికి అల్లరి చెలరేగుతుంది,
ప్రాకారాలుగల నీ నగరాలన్నీ
నాశనమౌతాయి,[f]
అది షల్మాను బేతర్బేలును నాశనం
చేసినప్పటిలా,
యుద్ధ రోజున తల్లుల్ని, పిల్లల్ని నేలకేసి
కొట్టినప్పటిలా ఉంటుంది.
15 బేతేలూ, నీ ఘోరమైన దుష్టత్వాన్ని బట్టి
నీకు ఇలా జరుగుతుంది.[a]
ఉదయం ఇశ్రాయేలు రాజు ఖచ్చితంగా
చంపబడతాడు."[b]

# 11

"ఇశ్రాయేలు బాలుడిగా ఉన్నప్పుడు
నేను అతన్ని ప్రేమించాను,[c]
నా కుమారుణ్ణి ఐగుప్తులో నుండి
పిలిచాను.[d]
2 వాళ్లను పిలిచినకొద్దీ,*
వాళ్లు ఇంకా దూరంగా వెళ్లారు.[e]
బయలు విగ్రహాలకు,[f] చెక్కిన
విగ్రహాలకు
బలులు అర్పిస్తూ వచ్చారు.[g]
3 ఎఫ్రాయిముకు నడక నేర్పింది నేనే;[h]
నేనే వాళ్లను నా చేతుల్లోకి
తీసుకున్నాను;[i]
కానీ వాళ్లను బాగుచేసింది నేనే అని
వాళ్లు గుర్తించలేదు.
4 నేను మనుషుల తాళ్లతో,* ప్రేమ అనే
తాళ్లతో వాళ్లను నడిపిస్తూ
వచ్చాను,[j]
వాళ్ల మెడల మీద నుండి కాడిని
తీసేశాను,
ఆప్యాయంగా ప్రతీ ఒక్కరికి భోజనం
పెట్టాను.
5 అతను ఐగుప్తు దేశానికి తిరిగెళ్లడు,
అయితే అష్షూరు అతనికి రాజుగా
ఉంటాడు,[k]
ఎందుకంటే, అతను నా దగ్గరికి తిరిగి
రావడానికి ఒప్పుకోలేదు.[l]
6 అతని నగరాల మీద ఖడ్గం
తిరుగుతుంది,[m]
అది అతని ద్వారాల అడ్డగడియల్ని
నాశనం చేస్తుంది, వాళ్ల కుట్రల్ని బట్టి
వాళ్లను మింగేస్తుంది.[n]

**10వ అధ్యా.**
a 2రా 17:6
b యెష 55:6; ఆమో 5:4
c యిర్మీ 4:3, 4
d ద్వితీ 32:2; యెష 45:8
e సామె 22:8; హోషే 8:7; గల 6:7
f 2రా 18:9, 10

**2వ వరుస**
a ఆమో 7:9
b 2రా 18:9, 10

**11వ అధ్యా.**
c ద్వితీ 7:8
d నిర్గ 4:22; మత్త 2:14, 15
e యెష 30:9-11
f న్యా 2:13; న్యా 3:7; 1రా 16:30-32; 1రా 18:19; 2రా 17:13, 16; హోషే 2:13
g 1రా 12:32, 33; హోషే 13:1, 2
h ద్వితీ 8:2
i ద్వితీ 1:31; ద్వితీ 33:27; యెష 46:3
j యెష 63:9
k 2రా 17:3
l 2రా 17:13, 14; ఆమో 4:6
m లేవీ 26:31
n యెష 31:1

**10:10** *అంటే, వాళ్లు తమ శిక్షను కాడిలా మోసినప్పుడు.

**11:2** *అంటే, ప్రవక్తలూ ఇశ్రాయేలు ప్రజలకు ఉపదేశించడానికి పంపబడిన ఇతరులూ వాళ్లను పిలిచినకొద్దీ.
**11:4** *లేదా "దయ అనే తాళ్లతో." ఇవి పిల్లలకు నడక నేర్పించడానికి తల్లిదండ్రులు ఉపయోగించే తాళ్లు అని తెలుస్తోంది.

7 నా ప్రజలు నా పట్ల నమ్మకద్రోహంగా
ప్రవర్తించాలని నిశ్చయించుకున్నారు.[a]
ఉన్నతమైనదాని* వైపు పిలిచినా,
ఎవ్వరూ లేవట్లేదు.
8 ఎఫ్రాయిమూ, నేను నిన్ను ఎలా
వదిలేయగలను?
ఇశ్రాయేలూ, నేను నిన్ను ఎలా
అప్పగించగలను?
నిన్ను అద్మాలా ఎలా చూడగలను?
నిన్ను సెబోయీములా ఎలా
చేయగలను?[b]
నీ విషయంలో నా మనసు మారింది;
నీ మీద నాకు కనికరం కలిగింది.[c]
9 నేను నా కోపాగ్నిని వెళ్లగక్కను.
నేను మళ్లీ ఎఫ్రాయిమును నాశనం
చేయను,[d]
ఎందుకంటే నేను మనిషిని కాదు దేవుణ్ణి,
మీ మధ్య ఉన్న పవిత్ర దేవుణ్ణి;
నేను కోపంతో మీ మీద
విరుచుకుపడను.
10 వాళ్లు యెహోవాను అనుసరిస్తారు,
ఆయన సింహంలా గర్జిస్తాడు;[e]
ఆయన గర్జించినప్పుడు, ఆయన పిల్లలు
పడమటి నుండి వణుకుతూ
వస్తారు.[f]
11 వాళ్లు పక్షిలా వణుకుతూ ఐగుప్తు నుండి
బయటికి వస్తారు,
పావురంలా అష్షూరు దేశం నుండి
బయటికి వస్తారు;[g]
నేను వాళ్లను తమ ఇళ్లలో
స్థిరపడేలా చేస్తాను" అని యెహోవా
అంటున్నాడు.[h]
12 "ఎఫ్రాయిము అబద్ధాలతో నన్ను
చుట్టుముట్టాడు,
ఎక్కడ చూసినా ఇశ్రాయేలు ఇంటివాళ్ల
మోసమే కనిపిస్తుంది.[i]
కానీ యూదా ఇంకా దేవునితోనే
నడుస్తున్నాడు,
అతి పవిత్రుడైన దేవునికి నమ్మకంగా
ఉన్నాడు."[a]

# 12

"ఎఫ్రాయిము గాలిని
తింటున్నాడు.
రోజంతా తూర్పు గాలి వెంట పరుగులు
తీస్తున్నాడు.
అతని అబద్ధాలు, దౌర్జన్యాలు
పెరిగిపోతున్నాయి.
వాళ్లు అష్షూరుతో ఒప్పందం
చేసుకున్నారు,[b] ఐగుప్తుకు తైలం
తీసుకెళ్లారు.[c]
2 యెహోవాకు యూదా మీద ఒక
వ్యాజ్యం ఉంది;[d]
యాకోబు మార్గాల్ని బట్టి ఆయన అతన్ని
లెక్క అడుగుతాడు,
అతని పనుల్ని బట్టి అతనికి ప్రతిఫలం
ఇస్తాడు.[e]
3 గర్భంలో అతను తన సహోదరుని
మడిమెను పట్టుకున్నాడు;[f]
తన బలమంతా ఉపయోగించి దేవునితో
పోరాడాడు.[g]
4 అతను దేవదూతతో పోరాడి, చివరికి
గెలిచాడు.
అనుగ్రహం కోసం అతను ఏడుస్తూ
బ్రతిమాలాడు."[h]
ఆయన అతన్ని బేతేలు దగ్గర
కనుగొన్నాడు, అక్కడ ఆయన
మన గురించి* మాట్లాడాడు,[i]
5 ఆయనే సైన్యాలకు దేవుడైన యెహోవా,[j]
యెహోవా అనేది ఆయన
జ్ఞాపకార్థ పేరు.*[k]
6 "కాబట్టి మీ దేవుని దగ్గరికి
తిరిగిరండి,[l]
విశ్వసనీయ ప్రేమ చూపిస్తూ
ఉండండి, న్యాయంగా ప్రవర్తిస్తూ
ఉండండి,[m]
ఎల్లప్పుడూ మీ దేవుని మీద
ఆశపెట్టుకోండి.

11:7 *అంటే, ఉన్నతమైన ఆరాధన.

12:4 *అక్ష., "మనతో." 12:5 *లేదా "అనే పేరుతో ఆయన గుర్తుచేసుకోబడతాడు."

**11వ అధ్యా.**
a కీర్త 78:57, 58; యిర్మీ 3:6
b ఆది 10:19; ద్వితీ 29:22, 23
c ద్వితీ 32:36; యిర్మీ 31:20
d యిర్మీ 30:11
e యోవే 3:16
f జెక 8:7
g యెష 11:11, 12; యెష 60:8, 9; జెక 10:10
h యిర్మీ 23:6; యెహె 28:25, 26; యెహె 37:21; ఆమో 9:14
i మీకా 6:12

**2వ వరుస**
a 2రా 18:1, 6; 2ది 29:1, 2

**12వ అధ్యా.**
b 2రా 15:19; హోషే 8:9
c 2రా 17:4
d 2రా 17:19; యిర్మీ 2:35; హోషే 4:1; మీకా 6:2
e యెష 3:11
f ఆది 25:26
g ఆది 32:28
h ఆది 32:24-26
i ఆది 28:13, 19
j ఆది 28:16; ఆది 32:30
k నిర్గ 3:15
l యెష 31:6; హోషే 14:1; యోవే 2:12, 13
m ద్వితీ 16:20; మీకా 6:8

7 కానీ వర్తకుని* చేతిలో దొంగత్రాసు ఉంది;
మోసం చేయడం అతనికి
చాలా ఇష్టం.[a]
8 ఎఫ్రాయిము ఇలా అంటూ ఉన్నాడు:
‘నిజంగా నేను ధనవంతుణ్ణి
అయ్యాను;[b]
నాకు చాలా ఆస్తిపాస్తులు
ఉన్నాయి.[c]
నా చేతుల కష్టమంతట్లో వాళ్లు ఏ
తప్పునూ, పాపాన్నీ కనుక్కోలేరు.’
9 కానీ నేను యెహోవాను, ఐగుప్తు దేశంలో
ఉన్నప్పటి నుండి* నీ దేవుణ్ణి.[d]
నియమిత కాలంలోని# రోజుల్లోలా
నిన్ను మళ్లీ డేరాల్లో నివసించేలా
చేస్తాను.
10 నేను ప్రవక్తలతో మాట్లాడాను,[e]
వాళ్లకు ఎన్నో దర్శనాలు ఇచ్చాను,
ప్రవక్తల ద్వారా ఉదాహరణలు*
చెప్పాను.
11 గిలాదులో మోసం,* అబద్ధం
ఉన్నాయి.
వాళ్లు గిల్గాలులో ఎద్దుల్ని బలి
అర్పించారు,[f]
వాళ్ల బలిపీఠాలు, పొలం చాళ్లల్లో
ఉన్న రాళ్లకుప్పల్లా ఉన్నాయి.[g]
12 యాకోబు అరాము* ప్రాంతానికి
పారిపోయాడు;[h]
భార్య కోసం ఇశ్రాయేలు[i] అక్కడ
సేవచేశాడు,[j]
భార్య కోసం గొర్రెలు కాశాడు.[k]
13 ఒక ప్రవక్త ద్వారా యెహోవా
ఇశ్రాయేలును ఐగుప్తు నుండి
తీసుకొచ్చాడు,[l]
ఒక ప్రవక్త ద్వారా అతన్ని
సంరక్షించాడు.[m]

14 ఎఫ్రాయిము ఘోరమైన తప్పు
చేశాడు;[a]
అతని రక్తాపరాధం అతని మీద
నిలిచివుంది;
అతను తన ప్రభువు మీదికి తెచ్చిన
అవమానాన్ని బట్టి ఆయన అతనికి
ప్రతీకారం చేస్తాడు.”[b]

13 “ఎఫ్రాయిము మాట్లాడినప్పుడు,
ప్రజలు భయంతో వణికి
పోయేవాళ్లు;
అతను ఇశ్రాయేలులో ప్రముఖుడు.[c]
కానీ అతను బయలును పూజించడం
ద్వారా పాపం చేసి,[d] చనిపోయాడు.
2 ఇప్పుడు వాళ్ల పాపాలు ఇంకా
పెరిగిపోతున్నాయి.
వాళ్లు తమ వెండితో పోత* విగ్రహాలు
చేసుకుంటున్నారు;[e]
చేతిపనివాళ్లు నైపుణ్యంగా విగ్రహాలు
తయారు చేస్తున్నారు.
‘బలులు అర్పించేవాళ్లు ఆ దూడల్ని
ముద్దు పెట్టుకోవాలి’ అని వాటి గురించి
అంటున్నారు.[f]
3 కాబట్టి వాళ్లు ఉదయకాల
మేఘాల్లా,
పొద్దున్నే త్వరగా మాయమైపోయే
మంచు బిందువుల్లా,
కళ్లం దగ్గర గాలికి ఎగిరిపోయే ధాన్యపు
పొట్టులా,
పొగ గొట్టం నుండి బయటికి
పోయే పొగలా ఉంటారు.
4 కానీ నేను యెహోవాను,
ఐగుప్తు దేశంలో ఉన్నప్పటి నుండి*
నీ దేవుణ్ణి;[g]
నేను తప్ప వేరే ఏ దేవుడూ
నీకు తెలీదు,
నేను తప్ప వేరే రక్షకుడు లేడు.[h]
5 ఎడారిలో, ఎండిపోయిన దేశంలో
నేను నిన్ను చూసుకున్నాను.[i]

12:7 *లేదా “వ్యాపారి.” 12:9; 13:4 *అక్ష., “దేశం నుండి.” 12:9 #లేదా “పండుగ” అయ్యుంటుంది. 12:10 *లేదా “ఉపమానాలు.” 12:11 *లేదా “దుష్టశక్తుల నుండి వచ్చినవి; అంతుచిక్కనివి.” 12:12 *లేదా “సిరియా.”

13:2 *లేదా “లోహపు.”

**12వ అధ్యా.**
a ఆమో 8:5, 6; మీకా 2:1, 2
b ప్రక 3:17
c ద్వితీ 8:17-19
d నిర్గ 20:2
e 1రా 17:1; 2రా 17:13; ఆమో 7:14, 15
f ఆమో 4:4
g 2రా 17:9, 10; హోషే 8:11
h ఆది 28:5; ద్వితీ 26:5
i ఆది 32:28
j ఆది 29:18
k ఆది 31:38
l నిర్గ 12:50, 51; కీర్త 77:20
m యెహో 24:17; 1స 12:8

**2వ వరుస**
a 2రా 17:9-11; యెహె 23:4, 5
b ద్వితీ 28:37

**13వ అధ్యా.**
c యెహో 17:17
d 2రా 17:16
e హోషే 2:8
f 1రా 12:26, 28; 1రా 19:18
g నిర్గ 20:2
h యెష 43:11; యెష 45:21, 22
i ద్వితీ 2:7; ద్వితీ 32:9, 10

6 వాళ్లు తమ పచ్చిక మైదానాలతో
తృప్తిచెందారు,[a]
తృప్తిచెందాక వాళ్లకు పొగరెక్కింది.
దాంతో వాళ్లు నన్ను మర్చిపోయారు.[b]
7 నేను వాళ్లకు కొదమ సింహంలా,[c]
దారిలో నక్కి ఉండే చిరుతపులిలా
అవుతాను.
8 పిల్లల్ని పోగొట్టుకున్న ఎలుగుబంటిలా
నేను వాళ్ల మీద పడి,
వాళ్ల ఛాతిని చీల్చేస్తాను.
సింహంలా నేను అక్కడ వాళ్లను
మింగేస్తాను;
అడవి మృగం వాళ్లను ముక్కలుముక్క
లుగా చీల్చేస్తుంది.
9 ఇశ్రాయేలూ, అది మిమ్మల్ని నాశనం
చేస్తుంది,
ఎందుకంటే, మీకు అండగా ఉన్న నా మీదే
మీరు తిరుగుబాటు చేశారు.
10 'మాకు రాజును, అధిపతుల్ని' ఇవ్వు
అని మీరు అడిగారు కదా.[d]
మీ నగరాలన్నిట్లో మిమ్మల్ని కాపాడే
మీ రాజు ఎక్కడ?[e]
మీ పరిపాలకులు* ఎక్కడ?
11 నేను కోపంతో మీకు రాజును
ఇచ్చాను,[f]
ఇప్పుడు మండే కోపంతో అతన్ని
తీసేస్తాను.[g]
12 ఎఫ్రాయిము దోషం చుట్టబడింది;*
అతని పాపం నిల్వచేయబడింది.
13 పురిటినొప్పుల లాంటి వేదనలు అతనికి
వస్తాయి.
కానీ అతను తెలివిలేని పిల్లవాడు;
పుట్టే సమయం వచ్చినప్పుడు అతను
బయటికి రావాలనుకోడు.
14 సమాధి* బలం నుండి నేను వాళ్లను
విడిపిస్తాను;
చావు నుండి వాళ్లను తప్పిస్తాను.[a]
మరణమా, నీ విషపు కొండ్లు*
ఎక్కడ?[b]
నాశనం చేసే సమాధీ,
నువ్వు ఎక్కడ?[c]
నేను కనికరం చూపించను.
15 ఒకవేళ అతను జమ్ముగడ్డి మధ్య
వర్ధిల్లినా,
తూర్పు గాలి, అంటే యెహోవా
గాలి వస్తుంది,
అది ఎడారి నుండి వచ్చి అతని బావిని
ఎండిపోజేస్తుంది, అతని ఊటను
ఇంకిపోజేస్తుంది.
అతని ప్రశస్తమైన వస్తువుల ఖజానా
అంతటినీ అది దోచుకెళ్తుంది.[d]
16 సమరయ అపరాధిగా ఎంచబడుతుంది,[e]
ఎందుకంటే అది తన దేవునికి ఎదురు
తిరిగింది.[f]
వాళ్లు ఖడ్గం వల్ల చనిపోతారు,[g]
వాళ్ల పిల్లల్ని ముక్కలుముక్కలు
చేస్తారు,
వాళ్ల గర్భిణీ స్త్రీల కడుపుల్ని
చీల్చేస్తారు."

14 "ఇశ్రాయేలూ, నీ దేవుడైన
యెహోవా దగ్గరికి తిరిగి రా,[h]
ఎందుకంటే, నీ తప్పుల వల్ల నువ్వు
తడబడ్డావు.
2 ఈ మాటలతో యెహోవా దగ్గరికి
తిరిగిరండి,
ఆయనతో ఇలా అనండి: 'దయచేసి
మా తప్పుల్ని మన్నించి,[i] మా నుండి
మంచిని స్వీకరించు,
అప్పుడు మేము కోడెదూడల్ని
అర్పించినట్టు, మా పెదాల స్తుతిని*
అర్పిస్తాం.[j]
3 అష్షూరు మమ్మల్ని రక్షించదు.[k]
మేము గుర్రాల మీద
స్వారీ చేయం,[l]

13:10 *అక్ష., "న్యాయమూర్తులు." 13:12 *లేదా "భద్రం చేయబడింది." 13:14 *లేదా "షియోల్," అంటే మానవజాతి సాధారణ సమాధి. పదకోశం చూడండి.

13:14 *లేదా "ముల్లు." 14:2 *అక్ష., "మా పెదవులు అనే కోడెదూడల్ని."

**13వ అధ్యా.**
a నెహె 9:25
b ద్వితీ 6:10-12 ద్వితీ 8:12-14 ద్వితీ 32:15, 18 యెష 17:10
c హోషే 5:14
d 1స 8:4, 5
e 1స 8:19, 20
f 1స 8:7 1స 12:13
g 1స 12:25 2రా 17:4 యిర్మీ 52:11

**2వ వరుస**
a యెష 25:8 యెష 26:19
b 1కొ 15:55
c ప్రక 20:13, 14
d 2రా 17:20
e 2రా 17:18 ఆమో 3:9, 10
f యోహె 20:21
g యెష 7:8

**14వ అధ్యా.**
h 2ది 30:6 యెష 55:6, 7 హోషే 12:6 యోవే 2:12, 13
i మీకా 7:18
j హెబ్రీ 13:15
k హోషే 5:13
l యెష 31:1

మా చేతులతో చేసినదానితో,
“మా దేవా!” అని ఇక అనం,
ఎందుకంటే, నీ వల్లే తండ్రిలేని పిల్లవాడికి
కరుణ చూపించబడుతుంది.’ [a]
4 నేను వాళ్లను బాగుచేస్తాను, ఇకమీదట
వాళ్లు నమ్మకద్రోహం చేయరు.[b]
నేను మనస్ఫూర్తిగా* వాళ్లను
ప్రేమిస్తాను,[c]
ఎందుకంటే, నా కోపం వాళ్ల మీద నుండి
పక్కకు మళ్లింది.[d]
5 నేను ఇశ్రాయేలుకు మంచులా
అవుతాను;
అతను లిల్లీ పువ్వులా
వికసిస్తాడు,
లెబానోను చెట్లలా వేళ్లూనుకుంటాడు.
6 అతని కొమ్మలు వ్యాపిస్తాయి,
అతని వైభవం ఒలీవ చెట్టు వైభవంలా
ఉంటుంది,
అతని సువాసన లెబానోను సువాసనలా
ఉంటుంది.
7 వాళ్లు మళ్లీ ఆయన నీడలో
నివసిస్తారు.
వాళ్లు ధాన్యం పండిస్తారు, ద్రాక్షతీగలా
వికసిస్తారు.[a]
ఆయన కీర్తి* లెబానోను ద్రాక్షారసంలా
ఉంటుంది.
8 ఎఫ్రాయిము, ‘నాకు ఇక ఈ విగ్రహాలతో
పనేంటి?’ అని అంటాడు.[b]
నేను అతనికి జవాబిస్తాను, అతన్ని కని
పెట్టుకొని ఉంటాను.[c]
నేను పచ్చని సరళవృక్షంలా*
ఉంటాను.
నా దగ్గర ఖచ్చితంగా నీకు పండ్లు
దొరుకుతాయి.”
9 తెలివిగల వాళ్లు ఎవరు? వాళ్లు
ఈ విషయాల్ని అర్థం చేసుకోవాలి.
బుద్ధిగల వాళ్లు ఎవరు? వాళ్లు వీటిని
తెలుసుకోవాలి.
ఎందుకంటే, యెహోవా మార్గాలు
సరైనవి,[d]
నీతిమంతులు వాటిలో నడుస్తారు;
దోషులేమో తడబడతారు.

14:4 *లేదా “నేనే నా ఇష్టానుసారంగా.”

14:7 *అక్ష., “జ్ఞాపకార్థం.” 14:8 *అంటే, జూనిపర్ చెట్టు.

**14వ అధ్యా.**
a ద్వితీ 10:17, 18
b కీర్త 103:3 యెష 57:18
c జెఫ 3:17
d యెష 12:1

**2వ వరుస**
a జెక 8:12
b హోషే 14:3
c యిర్మీ 31:18
d ద్వితీ 32:4

# యోవేలు

## విషయసూచిక

1 ఘోరమైన మిడతల తెగులు (1-14)
“యెహోవా రోజు దగ్గర్లో ఉంది” (15-20)
ప్రవక్త యెహోవాకు మొరపెట్టడం (19, 20)
2 యెహోవా రోజు, ఆయన గొప్ప సైన్యం (1-11)
యెహోవా దగ్గరికి తిరిగిరమ్మని పిలుపు (12-17)
‘మీ హృదయాల్ని చింపుకోండి’ (13)
తన ప్రజలకు యెహోవా జవాబు (18-32)
‘నా పవిత్రశక్తిని కుమ్మరిస్తాను’ (28)
ఆకాశంలో, భూమ్మీద అద్భుతాలు (30)
యెహోవా పేరు ఉపయోగించి ప్రార్థించే వాళ్లు రక్షించబడతారు (32)
3 యెహోవా సమస్త దేశాల ప్రజలకు తీర్పు తీరుస్తాడు (1-17)
యెహోషాపాతు లోయ (2, 12)
తీర్పు లోయ (14)
యెహోవా ఇశ్రాయేలుకు కోట (16)
యెహోవా తన ప్రజల్ని దీవిస్తాడు (18-21)

1 పెతూయేలు కుమారుడైన యోవేలు* దగ్గ
రికి వచ్చిన యెహోవా వాక్యం:
2 "పెద్దలారా, ఇది వినండి,
దేశ* నివాసులారా, మీరంతా శ్రద్ధగా
ఆలకించండి.
మీ రోజుల్లో గానీ, మీ పూర్వీకుల
రోజుల్లో గానీ
ఇలాంటిది ఏదైనా జరిగిందా?[a]
3 మీరు దీని గురించి మీ కుమారులకు
చెప్పండి,
వాళ్లు వాళ్ల కుమారులకు చెప్పాలి,
వాళ్లు ఆ తర్వాతి తరానికి చెప్పాలి.
4 నాశనకరమైన మిడతలు వదిలేసిన
దాన్ని మిడతల దండు తినేసింది;[b]
మిడతల దండు వదిలేసినదాన్ని రెక్కల్లేని
మిడతలు తినేశాయి;
రెక్కల్లేని మిడతలు వదిలేసినదాన్ని
తిండిబోతు మిడతలు తినేశాయి.[c]
5 తాగుబోతులారా,[d] మేల్కోండి! ఏడ్వండి!
ద్రాక్షారసం తాగేవాళ్లారా, మీరంతా
గట్టిగా ఏడ్వండి.
ఎందుకంటే మీ నోటి దగ్గర నుండి
తియ్యని ద్రాక్షారసం తీసేయబడింది.[e]
6 పెద్ద మిడతల దండు ఒక జనంలా
నా దేశం మీదికి వచ్చింది.[f]
వాటి పళ్లు సింహం పళ్లలా,[g] వాటి
దవడలు సింహం దవడల్లా
ఉన్నాయి.
7 అవి నా ద్రాక్షచెట్టును నాశనం చేశాయి,
నా అంజూర చెట్టును మోడుగా
మార్చాయి,
వాటి బెరడును ఒలిచి వాటిని
విసిరిపారేశాయి,
దాంతో చెట్ల రెమ్మలు తెల్లబారాయి.
8 గోనెపట్ట కట్టుకొని తన యౌవనకాల పెళ్లి
కుమారుడి* కోసం
ఏడుస్తున్న కన్యలా# గట్టిగా ఏడ్వండి.

1:1 *"యెహోవాయే దేవుడు" అని అర్థం. 1:2 *లేదా "భూమి." 1:8 *లేదా "భర్త." #లేదా "యువతిలా."

9 యెహోవా మందిరంలో ధాన్యార్పణ,[a]
పానీయార్పణ[b] ఆగిపోయాయి;
యెహోవాకు పరిచారం చేసే యాజకులు
దుఃఖిస్తున్నారు.
10 పొలం నాశనం చేయబడింది, నేల
విలపిస్తోంది;[c]
ఎందుకంటే ధాన్యం నాశనమైంది,
కొత్త ద్రాక్షారసం ఇక లేదు, నూనె
అయిపోయింది.[d]
11 రైతులు గోధుమల గురించి, బార్లీ గురించి
దిగులుపడుతున్నారు,
ద్రాక్షతోట రైతులు ఏడుస్తున్నారు;
ఎందుకంటే పొలంలోని పంట
నాశనమైంది.
12 ద్రాక్ష చెట్టు ఎండిపోయింది,
అంజూర చెట్టు వాడిపోయింది.
దానిమ్మ చెట్లు, ఖర్జూర చెట్లు,
ఆపిల్ చెట్లు,
పొలంలోని చెట్లన్నీ ఎండిపోయాయి;[e]
ప్రజల సంతోషం అవమానంగా
మారింది.
13 యాజకులారా, గోనెపట్ట కట్టుకుని
దుఃఖించండి;*
బలిపీఠం దగ్గర పనిచేసే
పరిచారకులారా,[f] ఏడ్వండి.
నా దేవుని పరిచారకులారా, రండి,
రాత్రంతా గోనెపట్ట కట్టుకొని
ఉండండి;
ఎందుకంటే, మీ దేవుని మందిరంలో
ధాన్యార్పణ,[g] పానీయార్పణ[h]
ఆగిపోయాయి.
14 ఉపవాసాన్ని ప్రకటించండి;
ప్రత్యేక సమావేశానికి
పిలుపునివ్వండి.[i]
దేశ నివాసులందరితో పాటు పెద్దల్ని
మీ దేవుడైన యెహోవా మందిరం
దగ్గర సమావేశపర్చండి,[j]
సహాయం కోసం యెహోవాకు
మొరపెట్టండి.

1:13 *లేదా "గుండెలు బాదుకోండి."

1వ అధ్యా.
a యోవే 2:2
b నిర్గ 10:14, 15
c యోవే 2:25
d యెష 28:1
ఆమో 6:6
e ద్వితీ 28:39
f యోవే 2:2
g ప్రక 9:7, 8

2వ వరుస
a లేవీ 2:1
b నిర్గ 29:40
c లేవీ 26:20
d ద్వితీ 28:39, 40
e లేవీ 26:20
f నిర్గ 30:19, 20
g లేవీ 2:1
h నిర్గ 29:40
i యోవే 2:15
j 2ది 20:3, 13

15 అయ్యో, ఆ రోజు వస్తోంది!
యెహోవా రోజు దగ్గర్లో ఉంది,[a]
అది సర్వశక్తుని దగ్గర నుండి నాశనంలా
వస్తుంది!
16 మన కళ్లముందు నుండి ఆహారం,
మన దేవుని మందిరం నుండి
ఆనందం, సంతోషం
తీసేయబడ్డాయి.
17 పారల కింద విత్తనాలు*
ముడుచుకుపోయాయి.
గోదాములు ఖాళీగా ఉన్నాయి.
ధాన్యం ఎండిపోవడంతో ధాన్యం కొట్లను
పడగొట్టారు.
18 చివరికి పశువులు కూడా
మూల్గుతున్నాయి!
పచ్చికబయళ్లు లేక పశువుల
మందలు అయోమయంగా
తిరుగుతున్నాయి!
గొర్రెల మందలు కూడా శిక్షను
భరిస్తున్నాయి.
19 యెహోవా, నీకే నేను మొరపెట్టుకుం
టున్నాను;[b]
ఎందుకంటే, ఎడారిలోని* పచ్చిక
బయళ్లను అగ్ని దహించేసింది.
మంట పొలంలోని చెట్లన్నిటినీ
కాల్చేసింది.
20 నీటి ప్రవాహాలు ఎండిపోవడం వల్ల,
ఎడారిలోని పచ్చికబయళ్లను అగ్ని
కాల్చేయడం వల్ల
అడవి జంతువులు కూడా నీ వైపు
చూస్తున్నాయి."

2 "సీయోనులో బూర* ఊదండి![c]
నా పవిత్ర పర్వతం మీద యుద్ధకేక
వేయండి.
దేశ# నివాసులందరూ వణకాలి,
ఎందుకంటే యెహోవా రోజు వస్తోంది![d]
అది దగ్గర్లో ఉంది!
2 అది చీకటి, అంధకారం
కమ్ముకునే రోజు,[a]
మేఘాలు, కటిక చీకటి
కమ్ముకునే రోజు.[b]
అది, ఉదయకాంతి కొండల మీద
వ్యాపిస్తున్నట్టు ఉంటుంది.
విస్తారమైన, బలమైన ఒక మిడతల*
దండు ఉంది;[c]
అలాంటిది ముందెప్పుడూ లేదు,
తరతరాలపాటు ఇంకెప్పుడూ అలాంటిది
ఉండదు.
3 వాటి ముందు అగ్ని దహించేస్తుంది,
వాటి వెనక మంట కాల్చేస్తుంది.[d]
వాటికి ముందున్న ప్రాంతం ఏదెను
తోటలా ఉంది,[e]
కానీ వాటి వెనక నిర్మానుష్యమైన
ఎడారి ఉంది,
ఏదీ తప్పించుకోలేదు.
4 అవి గుర్రాల్లా కనిపిస్తున్నాయి,
యుద్ధ గుర్రాల్లా పరుగులు
తీస్తున్నాయి.[f]
5 అవి కొండల శిఖరాల పైన గంతులు
వేస్తున్నప్పుడు ఆ ధ్వని[g]
రథాల ధ్వనిలా, కొయ్యకాలు* మంటలో
కాలుతున్నప్పుడు వచ్చే చిటపట
శబ్దంలా ఉంది.
అవి యుద్ధ పంక్తులు తీరిన బలమైన
జనంలా ఉన్నాయి.[h]
6 వాటి వల్ల ప్రజలు వేదన పడతారు.
ప్రతీ ఒక్కరి ముఖంలో భయం కని
పిస్తుంది.
7 అవి యోధుల్లా దాడి చేస్తాయి,
సైనికుల్లా ప్రాకారాలు ఎక్కుతాయి,
ప్రతీది తన దారిలోనే వెళ్తుంది,
అవి తమ దారి నుండి పక్కకు మళ్లవు.
8 అవి ఒకదాన్ని ఒకటి తోసుకోవు;
ప్రతీ ఒక్కటి తన దారిలో
సాగిపోతుంది.

**1వ అధ్యా.**
a యోవే 2:1; జెఫ 1:7, 14; జెఫ 2:2; 2పే 3:10; ప్రక 6:16, 17
b మీకా 7:7; హబ 3:18

**2వ అధ్యా.**
c యెహె 33:2, 3; ఆమో 3:6
d జెఫ 1:14, 16; మలా 4:1

**2వ వరుస**
a ఆమో 5:18, 20
b జెఫ 1:15
c యోవే 1:6
d యోవే 1:19
e ఆది 2:8
f ప్రక 9:7
g ప్రక 9:9
h సామె 30:27

1:17 *లేదా "ఎండు అంజూర పండ్లు" అయ్యుంటుంది. 1:19 *పదకోశం చూడండి. 2:1 *అక్ష., "కొమ్ము." #లేదా "భూమి."

2:2 *అక్ష., "ప్రజల." 2:5 *పంట కోసిన తర్వాత నేలమీద మిగిలే కాడల దుబ్బు.

ఆయుధాల* వల్ల కొన్ని పడిపోయినా,
మిగతావి తమ వరుస నుండి పక్కకి
వెళ్లవు.
9 అవి నగరంలోకి దూసుకొస్తాయి,
ప్రాకారాల మీద పరుగెత్తుతాయి.
ఇళ్ల మీదికి ఎక్కుతాయి, దొంగ దూరి
నట్టు కిటికీల గుండా దూరతాయి.
10 అవి సాగిపోతున్నప్పుడు దేశం వణుకు
తోంది, ఆకాశం కంపిస్తోంది.
సూర్యుడు, చంద్రుడు చీకటయ్యాయి,[a]
నక్షత్రాలు కాంతిని కోల్పోయాయి.
11 యెహోవా తన సైన్యం ముందు
పెద్ద స్వరంతో మాట్లాడతాడు,[b]
ఎందుకంటే ఆయన దండు ఎంతో
విస్తారమైనది.[c]
ఆయన మాట అమలు చేసే వ్యక్తి
బలమైనవాడు;
ఎందుకంటే యెహోవా రోజు గొప్పది,
అది సంభ్రమాశ్చర్యాలు పుట్టిస్తుంది.[d]
దాన్ని ఎవరు తట్టుకోగలరు?"[e]
12 యెహోవా ఇలా ప్రకటిస్తున్నాడు:
"ఇప్పుడైనా సరే,
మీరు ఉపవాసం ఉండి,[f] ఏడుస్తూ,
విలపిస్తూ హృదయపూర్వకంగా
నా దగ్గరికి తిరిగిరండి.[g]
13 మీ వస్త్రాల్ని కాదు[h] మీ హృదయాల్ని
చింపుకొని[i]
మీ దేవుడైన యెహోవా దగ్గరికి
తిరిగిరండి.
ఎందుకంటే ఆయన కనికరం,* కరుణ,
ఓర్పు,#[j] అపారమైన విశ్వసనీయ
ప్రేమ గలవాడు,[k]
విపత్తు గురించి ఆయన ఇంకోసారి
ఆలోచిస్తాడు.△
14 ఆయన తన నిర్ణయం గురించి ఇంకోసారి
ఆలోచిస్తాడేమో,*
తన నిర్ణయం మార్చుకుని,[a] మిమ్మల్ని
ఆశీర్వదిస్తాడేమో ఎవరికి తెలుసు?
అప్పుడు మీ దేవుడైన యెహోవాకు
మీరు ధాన్యార్పణను, పానీయార్పణను
అర్పించవచ్చు.
15 సీయోనులో బూర ఊదండి!
ఉపవాసం ప్రకటించండి;* ప్రత్యేక సమా
వేశం కోసం పిలుపునివ్వండి.[b]
16 ప్రజల్ని సమకూర్చండి; సమాజాన్ని
పవిత్రపర్చండి.[c]
ముసలివాళ్లను* పోగుచేయండి;
పిల్లల్ని, పాలుతాగే పసిబిడ్డల్ని
పోగుచేయండి.[d]
పెళ్లి కుమారుడు తన లోపలి గదిలో
నుండి, పెళ్లి కూతురు తన గదిలో
నుండి బయటికి రావాలి.
17 యెహోవాకు పరిచారం చేసే
యాజకులు
వసారాకు, బలిపీఠానికి మధ్య[e] నిలబడి
ఏడుస్తూ ఇలా అనాలి:
'యెహోవా, నీ ప్రజల విషయంలో
జాలిపడు;
నీ స్వాస్థ్యాన్ని అవమానాలపాలు
చేయకు,
వాళ్ల మీద ఇతర దేశాల్ని పరిపాలించ
నివ్వకు.
"వాళ్ల దేవుడు ఎక్కడ?" అని ఇతర
దేశాలవాళ్లు ఎందుకు అనాలి?'[f]
18 అప్పుడు యెహోవా తన దేశం కోసం
ఎంతో ఆసక్తితో ఉంటాడు,
తన ప్రజల మీద కనికరం
చూపిస్తాడు.[g]
19 యెహోవా తన ప్రజలకు
ఇలా జవాబిస్తాడు:
'ఇదిగో నేను మీకు ధాన్యాన్ని,
కొత్త ద్రాక్షారసాన్ని, నూనెను
ఇస్తున్నాను,
మీరు పూర్తిగా తృప్తి పొందుతారు;[h]

---

2:8 *లేదా "విసిరే ఆయుధాల." 2:13 *లేదా "దయ." #లేదా "కోప్పడే విషయంలో నిదానిస్తాడు." △లేదా "విచారపడతాడు." 2:14 *లేదా "విచారపడతాడేమో."

2:15 *అక్ష., "ప్రతిష్ఠించండి." 2:16 *లేదా "పెద్దల్ని."

---

**2వ అధ్యా.**
a యోవే 2:31 మత్త 24:29 లూకా 21:25 ప్రక 9:2
b యోవే 2:25
c యోవే 2:2
d యిర్మీ 30:7 ఆమో 5:18 జెఫ 1:15
e ప్రక 6:16, 17
f 1స 7:6 2ది 20:3
g యిర్మీ 4:1 హోషే 12:6 హోషే 14:1, 2
h 2స 1:11, 12
i 2రా 22:18, 19 కీర్త 51:17 యెష 57:15
j యెష 48:9
k నిర్గ 34:6 సం 14:18 నెహె 9:17 కీర్త 106:44, 45 మీకా 7:18, 19

**2వ వరుస**
a 2ది 30:8, 9 యిర్మీ 18:7, 8 జెఫ 2:2, 3
b యోవే 1:14
c నిర్గ 19:10
d ద్వితీ 31:12 2ది 20:3, 13
e 2ది 8:12
f ద్వితీ 32:26, 27 కీర్త 79:9, 10 మీకా 7:10
g ద్వితీ 32:36 యెష 60:10 విలా 3:22 హోషే 11:8
h యెష 62:8, 9 ఆమో 9:13 మలా 3:10

దేశాల మధ్య ఇక మిమ్మల్ని నిందల
పాలు చేయను.[a]
20 నేను ఉత్తరం నుండి వచ్చే అతన్ని మీకు
దూరంగా వెళ్లగొడతాను;
ఎండిపోయి, నిర్మానుష్యమైన
నిర్జన ప్రాంతానికి అతన్ని చెదర
గొడతాను.
అతని సైన్యం ముందు భాగాన్ని తూర్పు
సముద్రం* వైపుకు,
వెనక భాగాన్ని పడమటి సముద్రం#
వైపుకు చెదరగొడతాను.
అతని శవం కంపు కొడుతుంది,
ఆ దుర్వాసన పైకి లేస్తూ
ఉంటుంది;[b]
ఎందుకంటే దేవుడు△ గొప్ప కార్యాలు
చేస్తాడు.’
21 దేశమా, భయపడకు.
ఆనందించు, సంతోషించు,
ఎందుకంటే యెహోవా గొప్ప కార్యాలు
చేస్తాడు.
22 పొలంలోని పశువులారా,
భయపడకండి,
ఎడారిలోని పచ్చికబయళ్లు పచ్చగా
అవుతాయి.[c]
చెట్లకు పండ్లు కాస్తాయి;[d]
అంజూర చెట్టు, ద్రాక్ష చెట్టు పూర్తి
ఫలాన్ని ఇస్తాయి.[e]
23 సీయోను కుమారులారా,
మీ దేవుడైన యెహోవాను బట్టి
ఆనందించండి, సంతోషించండి;[f]
ఆయన మీకు తగినంత తొలకరి
వానను,* వర్షాల్ని కురిపిస్తాడు.
ముందులాగే తొలకరి వానను,
కడవరి వానను# పంపిస్తాడు.[g]

2:20 *అంటే, మృత సముద్రం. #అంటే, మధ్యధరా సముద్రం. △అక్ష., “ఆయన.” 2:23 *తొలకరి వానలు దాదాపు అక్టోబరు మధ్యలో మొదలయ్యేవి. అనుబంధం B15 చూడండి. #కడవరి వానలు దాదాపు ఏప్రిల్ మధ్యలో మొదలయ్యేవి. అనుబంధం B15 చూడండి.

**2వ అధ్యా.**
a యెహె 34:29, యెహె 36:15
b యెష 34:2, 3
c యెష 30:23, యెష 51:3
d యెహె 34:27
e ఆమో 9:14, జెక 8:12
f యెష 12:6, జెక 10:7
g లేవీ 26:4, ద్వితీ 11:14

**2వ వరుస**
a లేవీ 26:10, ఆమో 9:13, మలా 3:10
b యోవే 1:4
c లేవీ 26:5
d ద్వితీ 26:10, 11
e జెఫ 3:11
f కీర్త 46:5
g లేవీ 26:11, 12, యెహె 37:26, 27
h యెష 32:15, యెష 44:3, యెహె 39:29
i అపొ 2:16-18
j అపొ 2:19, 20
k జెఫ 1:14, 15, మలా 4:5

24 కళ్లాలు* ధాన్యంతో నిండిపోతాయి,
గానుగలు కొత్త ద్రాక్షారసంతో, నూనెతో
పొంగిపొర్లుతాయి.[a]
25 నేను మీ మీదికి పంపిన నా గొప్ప సైన్యం,
అంటే మిడతల దండు, రెక్కల్లేని మిడ
తలు, తిండిబోతు మిడతలు, నాశనక
రమైన మిడతలు
తినేసిన[b] సంవత్సరాల పంటను మీకు
మళ్లీ ఇస్తాను.
26 మీరు తప్పకుండా తృప్తిగా తింటారు,[c]
మీ తరఫున అద్భుత కార్యాలు చేసిన
మీ దేవుడైన యెహోవా పేరును
స్తుతిస్తారు;[d]
నా ప్రజలు ఇంకెప్పుడూ అవమానానికి
గురికారు.[e]
27 నేను ఇశ్రాయేలు మధ్య ఉన్నానని,[f]
నేను మీ దేవుడైన యెహోవానని,[g]
నేను తప్ప ఇంకే దేవుడూ లేడని మీరు
తెలుసుకుంటారు!
నా ప్రజలు ఇంకెప్పుడూ అవమానానికి
గురికారు.
28 ఆ తర్వాత, నేను నా
పవిత్రశక్తిని అన్నిరకాల ప్రజల మీద
కుమ్మరిస్తాను,[h]
మీ కుమారులు, కూతుళ్లు
ప్రవచిస్తారు,
మీ వృద్ధులు కలలు కంటారు,
మీ యౌవనులు దర్శనాలు
చూస్తారు.[i]
29 ఆ రోజుల్లో నేను నా దాసులు, దాసురాళ్ల
మీద కూడా
నా పవిత్రశక్తిని కుమ్మరిస్తాను.
30 నేను ఆకాశంలో, భూమ్మీద
అద్భుతాల్ని,*
అంటే రక్తాన్ని, అగ్నిని, పైకిలేచే దట్టమైన
పొగను కలగజేస్తాను.[j]
31 సంభ్రమాశ్చర్యాలు పుట్టించే యెహోవా
మహారోజు వచ్చేముందు[k]

2:24 *పదకోశం చూడండి. 2:30 *లేదా “సూచనల్ని.”

సూర్యుడు చీకటి అవుతాడు, చంద్రుడు
రక్తంలా మారతాడు.[a]
32 అప్పుడు యెహోవా పేరు
ఉపయోగించి ప్రార్థించే ప్రతీ ఒక్కరు
రక్షించబడతారు;[b]
ఎందుకంటే యెహోవా చెప్పినట్టు,
సీయోను పర్వతం మీద,
యెరూషలేములో తప్పించుకునేవాళ్లు
ఉంటారు,[c]
వాళ్లు యెహోవా పిలిచేవాళ్లు."

3 "ఇదిగో! ఆ రోజుల్లో, ఆ సమయంలో
నేను యూదా, యెరూషలేము
ప్రజల్ని చెరలో నుండి వెనక్కి
తీసుకొచ్చినప్పుడు,[d]
2 సమస్త దేశాల ప్రజల్ని కూడా
పోగుచేస్తాను,
వాళ్లను యెహోషాపాతు* లోయలోకి
తీసుకొస్తాను.
నా ప్రజల తరఫున, నా స్వాస్థ్యమైన
ఇశ్రాయేలీయుల తరఫున
వాళ్లకు అక్కడ తీర్పు తీరుస్తాను,[e]
ఎందుకంటే, వాళ్లు నా ప్రజల్ని
దేశదేశాలకు చెదరగొట్టారు,
నా దేశాన్ని పంచుకున్నారు.[f]
3 నా ప్రజల కోసం వాళ్లు చీట్లు*
వేసుకుంటారు;[g]
వేశ్యను తెచ్చుకోవడానికి పిల్లవాణ్ణి,
ద్రాక్షారసం కోసం అమ్మాయిని
అమ్మేస్తారు.
4 తూరూ, సీదోనూ, సమస్త ఫిలిష్తియ
ప్రాంతాల్లారా, నాతో మీకేంటి?
మీరు ఏ విషయంలోనైనా నా మీద
పగ తీర్చుకుంటున్నారా?
అలాగైతే, మీరు చేసినదాన్ని నేను
చాలా త్వరగా మీ తలల మీదికి
రప్పిస్తాను.[h]
5 ఎందుకంటే మీరు నా వెండిని,
బంగారాన్ని పట్టుకెళ్లారు,[i]
నా శ్రేష్ఠమైన సంపదల్ని మీ గుళ్లలో
పెట్టుకున్నారు;
6 యూదా, యెరూషలేము ప్రజల్ని
గ్రీకువాళ్లకు అమ్మేశారు,[a]
అలా మీరు వాళ్ల ప్రాంతం నుండి వాళ్లను
దూరంగా పంపించేశారు;
7 మీరు ఎక్కడైతే వాళ్లను అమ్మేశారో
అక్కడి నుండి నేను వాళ్లను
తీసుకొస్తాను,[b]
మీరు చేసినదాన్ని మీ తలల మీదికి
రప్పిస్తాను.
8 మీ కుమారుల్ని, కూతుళ్లను యూదా
ప్రజలకు అమ్మేస్తాను,[c]
వాళ్లు దూరంలో ఉన్న షెబావాళ్లకు
వాళ్లను అమ్మేస్తారు;
యెహోవాయే స్వయంగా ఈ మాట
చెప్పాడు.
9 ఇతర దేశాల ప్రజల మధ్య ఇలా
చాటించండి:[d]
'యుద్ధానికి సిద్ధంకండి! బలవంతుల్ని
పురికొల్పండి!
సైనికులంతా ముందుకుసాగి
దాడిచేయాలి![e]
10 మీ నాగటి నక్కుల్ని కత్తులుగా,
మచ్చుకత్తుల్ని* ఈటెలుగా#
సాగగొట్టండి.
బలహీనుడు, "నేను బలవంతుణ్ణి"
అని అనాలి.
11 చుట్టుపక్కల దేశాల్లారా, మీరంతా
ఒకరికొకరు సహాయం చేసుకోండి,
సమకూడండి!' "[f]
యెహోవా, ఆ స్థలానికి నీ
బలవంతుల్ని* తీసుకురా.
12 "దేశాలు లేచి యెహోషాపాతు
లోయలోకి రావాలి;
ఎందుకంటే, చుట్టుపక్కల దేశాలన్నిటికీ
తీర్పు తీర్చడానికి నేను అక్కడ
కూర్చుంటాను.[g]

3:2 * "యెహోవా న్యాయమూర్తి" అని అర్థం. 3:3 * పదకోశం చూడండి.

3:10 * అంటే, మొక్కల్ని కత్తిరించే కత్తెరలు. # లేదా "బల్లెములుగా." 3:11 * లేదా "నీ యోధుల్ని."

2వ అధ్యా.
a మత్త 24:29; మార్కు 13:24, 25; లూకా 21:25; ప్రక 6:12
b అపొ 2:21; రోమా 10:13
c ఓబ 17

3వ అధ్యా.
d ద్వితీ 30:3; యిర్మీ 30:3; యెహె 39:28; ఆమో 9:14; జెఫ 3:20
e యెహె 38:22; యోవే 3:12; జెఫ 3:8; జెక 14:3; ప్రక 16:14, 16
f యెహె 35:10, 11; జెఫ 2:8, 9
g ఓబ 11
h యెష 23:12; యిర్మీ 47:4; యెహె 25:15-17; ఆమో 1:9, 10; జెక 9:1, 2
i 2ది 21:16, 17

2వ వరుస
a ద్వితీ 28:32; యెహె 27:8, 13
b యెష 11:11, 12; యెష 43:5, 6; యెష 49:12; యిర్మీ 23:7, 8; యెహె 34:12
c ఓబ 19, 20
d యెష 34:1, 2
e యెహె 38:7
f యెహె 38:9; జెఫ 3:8; ప్రక 16:14
g కీర్త 76:8, 9; యోవే 3:2

13 పైరు పండింది, కొడవలితో కోయండి.
ద్రాక్షతొట్టి నిండిపోయింది,
వచ్చి తొక్కండి.[a]
ద్రాక్షతొట్లు పొంగిపొర్లుతున్నాయి,
ఎందుకంటే దేశాల చెడుతనం
చాలా ఎక్కువగా ఉంది.
14 తీర్పు లోయలో ప్రజలు
గుంపులుగుంపులుగా ఉన్నారు,
ఎందుకంటే తీర్పు లోయలో యెహోవా
రోజు దగ్గరపడింది.[b]
15 సూర్యుడు, చంద్రుడు చీకటైపోతాయి,
నక్షత్రాలు కాంతిని కోల్పోతాయి.
16 యెహోవా సీయోనులో నుండి
గర్జిస్తాడు,
యెరూషలేములో నుండి పెద్ద స్వరంతో
మాట్లాడతాడు.
ఆకాశం, భూమి దద్దరిల్లుతాయి;
కానీ యెహోవా తన ప్రజలకు
ఆశ్రయంగా ఉంటాడు,[c]
ఇశ్రాయేలు ప్రజలకు కోటగా
ఉంటాడు.
17 నేను నా పవిత్ర పర్వతమైన
సీయోనులో నివసిస్తున్న మీ దేవుడైన
యెహోవానని అప్పుడు మీరు
తెలుసుకుంటారు.
యెరూషలేము పవిత్ర స్థలమౌతుంది,[d]
అపరిచితులు* ఇంకెప్పుడూ దాని
గుండా వెళ్లరు.[a]
18 ఆ రోజు పర్వతాల మీద నుండి తియ్యని
ద్రాక్షారసం కారుతుంది,[b]
కొండల నుండి పాలు ప్రవహిస్తాయి,
యూదా వాగులన్నిట్లో నీళ్లు పారతాయి.
యెహోవా మందిరం నుండి ఒక ఊట
ఉబికి పారుతుంది,[c]
అది తుమ్మచెట్ల లోయకు* నీళ్లిస్తుంది.
19 అయితే ఐగుప్తు* నిర్మానుష్యమౌతుంది,
ఎదోము నిర్జనమైన ఎడారిగా
మారుతుంది,[d]
ఎందుకంటే వాళ్లు యూదా ప్రజలపై
దౌర్జన్యం చేశారు,
ఆ దేశంలో అమాయకుల రక్తం
చిందించారు.[e]
20 యూదాలో మాత్రం ఎప్పటికీ నివాసులు
ఉంటారు,
యెరూషలేములో తరతరాలపాటు
ప్రజలు నివసిస్తారు.[f]
21 వాళ్ల మీద అంతకుముందు ఉన్న
రక్తాపరాధాన్ని నేను
తీసేస్తాను;[g]
సీయోనులో యెహోవా నివసిస్తాడు."[h]

3:17 *లేదా "పరదేశులు." 3:18 *లేదా "వాగుకు." 3:19 *లేదా "ఈజిప్టు."

3వ అధ్యా.
a యెష 63:3 ప్రక 14:18-20
b యెష 34:2 జెఫ 1:14
c కీర్త 50:15
d యెష 4:3

2వ వరుస
a యెష 60:18 నహూ 1:15 జెక 14:21
b ఆమో 9:13 జెక 9:17
c యెహె 47:1 ప్రక 22:1
d యెష 19:1 యిర్మీ 49:17
e ఆమో 1:11 ఓబ 10
f కీర్త 48:8 యెష 33:20 ఆమో 9:15
g యెష 4:4 యెహె 36:25 మీకా 7:18, 19
h యెష 24:23 మీకా 4:7

# ఆమోసు

## విషయసూచిక

1 ఆమోసుకు యెహోవా నుండి సందేశం (1, 2)
పదేపదే చేసిన తిరుగుబాట్లను బట్టి తీర్పులు (3-15)
సిరియా (3-5), ఫిలిష్తియ (6-8), తూరు (9, 10), ఎదోము (11, 12), అమ్మోను (13-15)

2 పదేపదే చేసిన తిరుగుబాట్లను బట్టి తీర్పులు (1-16)
మోయాబు (1-3), యూదా (4, 5), ఇశ్రాయేలు (6-16)

3 దేవుని తీర్పును ప్రకటించడం (1-8)
దేవుడు తన రహస్యాన్ని తెలియజేస్తాడు (7)

సమరయకు వ్యతిరేకంగా సందేశం (9-15)

4 బాషాను ఆవులకు వ్యతిరేకంగా సందేశం (1-3)

ఇశ్రాయేలీయుల అబద్ధ ఆరాధనను యెహోవా ఎగతాళి చేయడం (4, 5)

ఇశ్రాయేలు క్రమశిక్షణను తిరస్కరించడం (6-13)

"నీ దేవుణ్ణి ఎదుర్కోవడానికి సిద్ధపడు" (12)

'దేవుడు తన ఆలోచనల్ని మనుషులకు తెలియజేస్తాడు' (13)

5 ఇశ్రాయేలును పడిపోయిన కన్యగా పోల్చడం (1-3)

దేవుణ్ణి వెదకండి, ప్రాణాలతో ఉండండి (4-17)

చెడును ద్వేషించండి, మంచిని ప్రేమించండి (15)

యెహోవా రోజు చీకటి రోజు (18-27)

ఇశ్రాయేలు బలులు తిరస్కరించబడ్డాయి (22)

6 నిశ్చింతగా ఉన్న ప్రజలకు శ్రమ! (1-14)

దంతపు మంచాలు; ద్రాక్షారసంతో నిండిన గిన్నెలు (4, 6)

7 ఇశ్రాయేలు అంతం దగ్గరపడిందని చూపించే దర్శనాలు (1-9)

మిడతలు (1-3), అగ్ని (4-6), లంబసూత్రం (7-9)

ప్రవచించడం ఆపమని ఆమోసుకు చెప్పడం (10-17)

8 వేసవికాల పండ్ల గంప దర్శనం (1-3)

అణగదొక్కే వాళ్లను ఖండించడం (4-14)

ఒక ఆధ్యాత్మిక కరువు (11)

9 దేవుని తీర్పుల్ని తప్పించుకోలేరు (1-10)

దావీదు ఇల్లు నిలబెట్టబడుతుంది (11-15)

1 తెకోవలోని[a] గొర్రెల కాపరుల్లో ఒకడైన
ఆమోసుకు* ఇశ్రాయేలు గురించి వచ్చిన
దర్శనంలోని మాటలు. ఉజ్జియా రాజు[b]
యూదాను పరిపాలిస్తున్న కాలంలో, యోవాషు[c]
కుమారుడైన యరొబాము[d] ఇశ్రాయేలును పరి
పాలిస్తున్న కాలంలో, భూకంపం[e] రావడానికి
రెండు సంవత్సరాల ముందు అతనికి ఈ దర్శనం
వచ్చింది. 2 అతను ఇలా చెప్పాడు:

"యెహోవా సీయోనులో నుండి
గర్జిస్తాడు,
యెరూషలేములో నుండి తన స్వరం
వినిపిస్తాడు.
కాపరుల పచ్చిక మైదానాలు
విలపిస్తాయి,
కర్మెలు పర్వత శిఖరం ఎండిపోతుంది."[f]

3 "యెహోవా ఇలా అంటున్నాడు:
' "దమస్కు మూడుసార్లు, నాలుగుసార్లు
చేసిన తిరుగుబాటును* బట్టి
నేను దాన్ని శిక్షిస్తాను, నా నిర్ణయం
మార్చుకోను.
ఎందుకంటే, వాళ్లు పంట నూర్చే ఇనుప
పనిముట్లతో గిలాదును నూర్చారు.[a]
4 కాబట్టి నేను హజాయేలు[b] ఇంటి మీదికి
అగ్నిని పంపిస్తాను,
అది బెన్హదదు పటిష్ఠమైన బురుజుల్ని
దహించేస్తుంది.[c]
5 నేను దమస్కు అడ్డ గడియలు
విరగ్గొడతాను;[d]
బికత్తావెను నివాసుల్ని నాశనం
చేస్తాను,

1:1 *"బరువుగా ఉండడం" లేదా "బరువు మోయడం" అని అర్థం.

1:3 *లేదా "నేరాన్ని."

**1వ అధ్యా.**
a 2ది 11:5, 6
b 2ది 26:1, 3, 4; యెష 1:1
c 2రా 13:10, 11
d 2రా 14:23, 24; హోషే 1:1; ఆమో 7:10
e జెక 14:5
f యెష 33:9; నహూ 1:4

**2వ వరుస**
a 2రా 8:12; 2రా 10:32, 33; 2రా 13:7
b 1రా 19:15
c యిర్మీ 49:27
d యెష 7:8; యెష 8:4; యెష 17:1

బెతేదేను నుండి పరిపాలిస్తున్న రాజును*
నాశనం చేస్తాను;
సిరియా ప్రజలు కీరుకు బందీలుగా
తీసుకెళ్లబడతారు"[a] అని యెహోవా
చెప్తున్నాడు.'
6 యెహోవా ఇలా అంటున్నాడు:
' "గాజా మూడుసార్లు, నాలుగుసార్లు
చేసిన తిరుగుబాటును బట్టి[b]
నేను దాన్ని శిక్షిస్తాను, నా నిర్ణయం
మార్చుకోను.
ఎందుకంటే, వాళ్లు బందీల గుంపంతటినీ[c]
ఎదోముకు అప్పగించారు.
7 కాబట్టి నేను గాజా ప్రాకారం మీదికి
అగ్నిని పంపిస్తాను,[d]
అది దాని పటిష్ఠమైన బురుజుల్ని
దహించేస్తుంది.
8 నేను అష్డోదు నివాసుల్ని నాశనం
చేస్తాను,[e]
అష్కెలోను నుండి పరిపాలిస్తున్న
రాజును* నాశనం చేస్తాను;[f]
ఎక్రోనుకు వ్యతిరేకంగా నా చెయ్యి
తిప్పుతాను,[g]
మిగిలిన ఫిలిష్తీయులు తుడిచిపెట్టుకు
పోతారు"[h] అని సర్వోన్నత ప్రభువైన
యెహోవా చెప్తున్నాడు.'
9 యెహోవా ఇలా అంటున్నాడు:
'తూరు మూడుసార్లు, నాలుగుసార్లు
చేసిన తిరుగుబాటును బట్టి[i]
నేను దాన్ని శిక్షిస్తాను, నా నిర్ణయం
మార్చుకోను.
ఎందుకంటే, వాళ్లు బందీల గుంపంతటినీ
ఎదోముకు అప్పగించారు,
అంతేకాదు, వాళ్లు సహోదర
ఒప్పందాన్ని* గుర్తుచేసుకోలేదు.[j]
10 కాబట్టి నేను తూరు ప్రాకారం మీదికి
అగ్నిని పంపిస్తాను,
అది దాని పటిష్ఠమైన బురుజుల్ని
దహించేస్తుంది.'[a]
11 యెహోవా ఇలా అంటున్నాడు:
'ఎదోము మూడుసార్లు, నాలుగుసార్లు
చేసిన తిరుగుబాటును బట్టి[b]
నేను దాన్ని శిక్షిస్తాను, నా నిర్ణయం
మార్చుకోను.
ఎందుకంటే, అతను కత్తి పట్టుకుని
సొంత తమ్ముణ్ణి వెంటాడాడు,[c]
ఏమాత్రం కరుణ చూపించలేదు;
కోపంతో అతను వాళ్లను క్రూరంగా
చీల్చేస్తూ ఉన్నాడు,
వాళ్ల మీద అతని కోపం
చల్లారడం లేదు.[d]
12 కాబట్టి నేను తేమాను మీదికి అగ్నిని
పంపిస్తాను,[e]
అది బొస్రా పటిష్ఠమైన బురుజుల్ని
దహించేస్తుంది.'[f]
13 యెహోవా ఇలా అంటున్నాడు:
' "అమ్మోనీయులు మూడుసార్లు,
నాలుగుసార్లు చేసిన తిరుగుబాటును
బట్టి[g] నేను వాళ్లను శిక్షిస్తాను,
నా నిర్ణయం మార్చుకోను.
ఎందుకంటే, వాళ్లు తమ సరిహద్దులు
విశాలపర్చుకోవడానికి
గిలాదులోని గర్భిణుల కడుపుల్ని
చీల్చారు.[h]
14 కాబట్టి నేను రబ్బా ప్రాకారానికి
నిప్పు అంటిస్తాను;[i]
అది, యుద్ధం జరిగే రోజున
యుద్ధకేకతో,
తుఫాను గాలి వీచే రోజున
అల్లకల్లోలంతో
దాని పటిష్ఠమైన బురుజుల్ని
దహించేస్తుంది.
15 వాళ్ల రాజు తన రాకుమారులతో పాటు
బందీగా తీసుకెళ్లబడతాడు"[j] అని
యెహోవా చెప్తున్నాడు.'

1:5, 8 *అక్ష., "రాజదండం పట్టుకొనివున్న వ్యక్తిని."
1:9 *లేదా "నిబంధనను."

**1వ అధ్యా.**
a 2రా 16:9
b యెహె 25:15
c 2ది 21:16, 17; 2ది 28:18; యోవే 3:4, 6
d యిర్మీ 25:17, 20; యిర్మీ 47:1; జెక 9:5
e యెష 20:1
f యిర్మీ 47:5
g జెఫ 2:4
h యెష 14:29; యిర్మీ 47:4; యెహె 25:16, 17; జెఫ 2:5; జెక 9:6
i యెహె 26:2
j యోవే 3:4, 6

**2వ వరుస**
a యెహె 26:12
b యోవే 3:19
c యెహె 25:12
d 2ది 28:17; ఓబ 10
e ఆది 36:10, 11; ఓబ 9
f యెష 34:5, 6; యిర్మీ 49:13
g యెహె 25:3; జెఫ 2:8
h న్యా 11:12, 13; యిర్మీ 49:1
i యిర్మీ 49:2; యెహె 25:5
j యిర్మీ 27:2, 3; యిర్మీ 49:3

2 “యెహోవా ఇలా అంటున్నాడు:
‘“మోయాబు మూడుసార్లు,
నాలుగుసార్లు చేసిన తిరుగుబాటును*
బట్టి[a] నేను దాన్ని శిక్షిస్తాను,
నా నిర్ణయం మార్చుకోను.
ఎందుకంటే, సున్నం కోసం అతను
ఎదోము రాజు ఎముకల్ని
కాల్చాడు.
2 కాబట్టి నేను మోయాబు మీదికి
అగ్నిని పంపిస్తాను,
అది కెరీయోతు పటిష్ఠమైన బురుజుల్ని
దహించేస్తుంది;[b]
యుద్ధకేకతో, బూర* శబ్దంతో,
హాహాకారాల మధ్య మోయాబు
చనిపోతుంది.[c]
3 నేను దాని మధ్య నుండి పరిపాలకుణ్ణి*
తొలగిస్తాను,
రాజుతోపాటు దాని రాకుమారులందర్నీ
చంపేస్తాను”[d] అని యెహోవా
చెప్తున్నాడు.’
4 యెహోవా ఇలా అంటున్నాడు:
‘యూదా మూడుసార్లు,
నాలుగుసార్లు చేసిన తిరుగుబాటును
బట్టి[e] నేను దాన్ని శిక్షిస్తాను,
నా నిర్ణయం మార్చుకోను.
ఎందుకంటే, వాళ్లు యెహోవా
ధర్మశాస్త్రాన్ని* తిరస్కరించారు,
ఆయన నియమాల్ని పాటించలేదు;[f]
వాళ్ల పూర్వీకులు అనుసరించిన
అబద్ధాలే వాళ్లను తప్పుదారి
పట్టించాయి.
5 కాబట్టి నేను యూదా మీదికి అగ్నిని
పంపిస్తాను,
అది యెరూషలేము పటిష్ఠమైన
బురుజుల్ని దహించేస్తుంది.’[g]
6 యెహోవా ఇలా అంటున్నాడు:
‘ఇశ్రాయేలు మూడుసార్లు, నాలుగుసార్లు
చేసిన తిరుగుబాటును బట్టి[h] నేను
దాన్ని శిక్షిస్తాను, నా నిర్ణయం
మార్చుకోను.
ఎందుకంటే, వాళ్లు వెండి కోసం
నీతిమంతుల్ని,
ఒక జత చెప్పుల కోసం పేదవాళ్లను
అమ్మేస్తారు.
7 వాళ్లు దీనుల తలల్ని నేలమట్టిలోకి
తొక్కేస్తారు,
సాత్వికుల మార్గాన్ని అడ్డుకుంటారు.[a]
తండ్రీ కుమారుడూ ఒకే అమ్మాయితో
లైంగిక సంబంధం పెట్టుకుంటూ,
పవిత్రమైన నా పేరును అపవిత్ర
పరుస్తున్నారు.
8 తాకట్టుగా* తీసుకున్న బట్టలు
పర్చుకొని[b] ప్రతీ బలిపీఠం పక్కన
కాళ్లు చాచుకొని పడుకుంటారు,[c]
తమ దేవుళ్ల గుడి దగ్గర వాళ్లు తాగే
ద్రాక్షారసం, వాళ్లు వసూలు చేసిన
జరిమానా డబ్బుతో కొన్నది.’
9 ‘నిజానికి, వాళ్ల ముందు అమోరీయుల్ని
పూర్తిగా నాశనం చేసింది నేనే,[d]
వాళ్లు దేవదారు చెట్లంత పొడవైనవాళ్లు,
సింధూర చెట్లంత బలమైనవాళ్లు;
పైన వాళ్ల పండ్లను, కింద వాళ్ల వేర్లను
నేను నాశనం చేశాను.[e]
10 మీరు అమోరీయుల దేశాన్ని స్వాధీనం
చేసుకునేలా,
నేను మిమ్మల్ని ఐగుప్తు* నుండి బయటికి
తీసుకొచ్చాను,[f]
40 ఏళ్లు ఎడారి# గుండా
నడిపించాను.[g]
11 మీ కుమారుల్లో కొందర్ని ప్రవక్తలుగా,[h]
మీ యువకుల్లో కొందర్ని నాజీరులుగా
చేశాను.[i]
ఇశ్రాయేలు ప్రజలారా,
అది నిజం కాదా?’ అని యెహోవా
అంటున్నాడు.

2:1 *లేదా, “నేరాన్ని.” 2:2 *అక్ష., “కొమ్ము.” 2:3 *అక్ష., “న్యాయమూర్తిని.” 2:4 *లేదా “ఉప దేశాన్ని.”

2:8 *లేదా “జామీనుగా.” 2:10 *లేదా “ఈజిప్టు.” #పదకోశం చూడండి.

2వ అధ్యా.
a యిర్మీ 48:29, 30 యెహె 25:8, 9 జెఫ 2:8
b యిర్మీ 48:21, 24
c యెహ 15:1
d యెష 16:14 యిర్మీ 48:7
e 2రా 17:19 యిర్మీ 2:13
f లేవీ 26:14-16 2ది 36:14
g 1స 12:15 1ది 28:9 2ది 36:17, 19 యిర్మీ 17:27 యిర్మీ 37:8 యిర్మీ 52:12-14 హోషే 8:14
h ద్వితీ 28:45 2రా 17:6, 7 యెహె 23:4, 5 హోషే 4:1, 2

2వ వరుస
a యెష 10:1, 2
b నిర్గ 22:26 ద్వితీ 24:12
c హోషే 10:1
d సం 21:23-25 యెహో 24:8 కీర్త 135:10, 11
e ద్వితీ 2:31-33
f నిర్గ 12:51
g సం 14:34 ద్వితీ 2:7
h 1స 3:20 1రా 17:1 1రా 19:19
i సం 6:2 న్యా 13:5

12 ‘కానీ మీరు నాజీరులకు ద్రాక్షారసం
ఇస్తూ వచ్చారు,[a]
ప్రవక్తలకు, “మీరు ప్రవచించకూడదు”
అని ఆజ్ఞాపించారు.[b]
13 కాబట్టి, అప్పుడే కోసిన ధాన్యంతో
నిండిన బండి దానికింద ఉన్నవాటిని
నలగ్గొట్టినట్టు,
మీరు ఉన్న చోటనే నేను మిమ్మల్ని
నలగ్గొడతాను.
14 వేగంగా పరుగెత్తేవాడికి పారిపోవడానికి
చోటే ఉండదు,[c]
బలవంతుడు తన శక్తిని కోల్పోతాడు,
యోధులెవ్వరూ ప్రాణాలతో
బయటపడరు.
15 విలుకాడు తానున్న చోట నిలబడలేడు,
వేగంగా పరుగెత్తేవాడు తప్పించుకోలేడు,
గుర్రపురౌతులు ప్రాణాలతో
బయటపడలేరు.
16 యోధుల్లో అత్యంత
ధైర్యవంతుడు* కూడా
ఆ రోజున బట్టల్లేకుండా పారిపోతాడు’[d]
అని యెహోవా చెప్తున్నాడు.”

3 “ఇశ్రాయేలు ప్రజలారా, యెహోవా మీ
గురించి చెప్పిన మాట వినండి;
ఐగుప్తు దేశం నుండి ఆయన బయటికి
తీసుకొచ్చిన ఇశ్రాయేలు కుటుంబమం
తటి గురించి ఆయన చెప్పిన
ఈ మాట వినండి:
2 ‘భూమ్మీదున్న కుటుంబాలన్నిట్లో మీరు
మాత్రమే నాకు తెలుసు,[e]
అందుకే, మీ తప్పులన్నిటి విషయంలో
మిమ్మల్ని లెక్క అడుగుతాను.[f]
3 ముందే అనుకుని కలుసుకుంటే
తప్ప, ఇద్దరు వ్యక్తులు కలిసి
నడుస్తారా?
4 జంతువు కనబడకుండానే అడవిలో
సింహం గర్జిస్తుందా?
ఏమీ పట్టుకోకుండానే గుహలో ఉన్న
కొదమ సింహం గుర్రుమంటుందా?

2:16 *లేదా “గుండెబలం గలవాడు.”

5 నేలమీద ఉచ్చు* లేకుండానే పక్షి
ఉచ్చులో చిక్కుకుంటుందా?
ఏమీ చిక్కుకోకుండానే ఉచ్చు నేలమీద
నుండి పైకి లేస్తుందా?
6 నగరంలో బూర* ఊదినప్పుడు,
ప్రజలు భయంతో వణికిపోకుండా
ఉంటారా?
నగరంలో విపత్తు వచ్చిందంటే, అది
యెహోవా రప్పించింది కాదా?
7 తన సేవకులైన ప్రవక్తలకు తన
రహస్యాన్ని తెలియజేయకుండా
సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఏమీ చేయడు.[a]
8 సింహం గర్జించింది![b] భయపడని
వాళ్లెవరు?
సర్వోన్నత ప్రభువైన యెహోవా
మాట్లాడాడు! ప్రవచించని
వాళ్లెవరు?’[c]
9 ‘అష్డోదు పటిష్ఠమైన
బురుజుల మీద,
ఐగుప్తు దేశపు పటిష్ఠమైన బురుజుల
మీద దీన్ని చాటించండి:
“సమరయ పర్వతాలకు వ్యతిరేకంగా
సమకూడండి,[d]
దాని మధ్య చెలరేగిన అల్లకల్లోలాన్ని,
దానిలో జరుగుతున్న మోసాల్ని
చూడండి.[e]
10 సరైనది ఎలా చేయాలో వాళ్లకు తెలీదు”
అని యెహోవా అంటున్నాడు,
“వాళ్లు తమ పటిష్ఠమైన బురుజుల్లో
హింసను, నాశనాన్ని పోగుచేసుకుం
టున్నారు.”’
11 కాబట్టి, సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా అంటున్నాడు:
‘దేశాన్ని శత్రువు చుట్టుముడతాడు,[f]
అతను నీ బలాన్ని లాగేసుకుంటాడు,
నీ పటిష్ఠమైన బురుజుల్ని
కొల్లగొడతాడు.’[g]

3:5 *లేదా “ఎర” అయ్యుంటుంది. 3:6 *అక్ష., “కొమ్ము.”

**2వ అధ్యా.**
a సం 6:3, 4
b యెష 30:10, 11; ఆమో 7:12, 13
c ఆమో 9:1
d ద్వితీ 28:25

**3వ అధ్యా.**
e నిర్గ 19:5; ద్వితీ 7:6; కీర్త 147:19, 20
f దాని 9:11, 12; హోషే 12:2; ఆమో 4:12

**2వ వరుస**
a ఆది 6:13; ఆది 18:17; కీర్త 25:14; యెష 42:9; దాని 9:22; ప్రక 1:1
b ఆమో 1:2
c యిర్మీ 20:9; ఆమో 7:14, 15; అపొ 4:19, 20
d 2రా 17:22, 23
e హోషే 7:1; ఆమో 4:1
f 2రా 17:6
g హోషే 11:6; ఆమో 6:8

12 యెహోవా ఇలా అంటున్నాడు:
‘కాపరి, సింహం నోటి నుండి గొర్రె
రెండు కాళ్లనో, చెవి ముక్కనో
లాగేసినట్టు,
ఇశ్రాయేలు ప్రజలు లాగేయబడతారు,
ఇప్పుడు సమరయలో అందమైన
మంచాల మీద, శ్రేష్ఠమైన* ఆసనాల#
మీద కూర్చున్నవాళ్లు
లాగేయబడతారు.’[a]
13 ‘నేను చెప్పేది విని, యాకోబు ఇంటి
వాళ్లను హెచ్చరించు’* అని సర్వోన్నత
ప్రభువూ సైన్యాలకు దేవుడూ అయిన
యెహోవా అంటున్నాడు.
14 ‘ఇశ్రాయేలు చేసిన తిరుగుబాట్లన్నిటిని*
బట్టి నేను దాన్ని లెక్క అడిగే రోజున,[b]
బేతేలులో ఉన్న బలిపీఠాల్ని కూడా
లెక్క అడుగుతాను;[c]
బలిపీఠపు కొమ్ములు నరికేయబడి,
నేలమీద పడతాయి.[d]
15 చలికాలపు ఇళ్లను, వేసవికాలపు ఇళ్లను
నేను పడగొడతాను.’
‘దంతపు ఇళ్లు నాశనమౌతాయి,[e]
గొప్పగొప్ప* ఇళ్లు అంతమౌతాయి’[f]
అని యెహోవా అంటున్నాడు.”

**4** “సమరయ పర్వతం మీద ఉన్న[g]
బాషాను ఆవులారా,
దీనుల్ని దగా చేస్తూ[h] పేదవాళ్లను అణగ
దొక్కుతున్న స్త్రీలారా,
‘తాగడానికి మా కోసం ఏమైనా
తీసుకురండి!’ అని మీ భర్తలతో*
చెప్తున్న స్త్రీలారా, ఈ మాట వినండి.
2 సర్వోన్నత ప్రభువైన యెహోవా తన
పవిత్రత మీద ప్రమాణం చేస్తూ ఇలా
అంటున్నాడు:
‘“ఇదిగో! కసాయివాడి కొక్కేలతో
ఆయన మిమ్మల్ని పైకెత్తే రోజులు,
మీలో మిగిలినవాళ్లను చేపలుపట్టే
కొక్కేలతో పైకెత్తే రోజులు మీ మీదికి
రాబోతున్నాయి.
3 మీలో ప్రతీ ఒక్కరు ప్రాకారాల పగుళ్ల
గుండా తిన్నగా బయటికి వెళ్తారు;
మీరు హర్మోనులోకి విసిరేయబడతారు”
అని యెహోవా చెప్తున్నాడు.’
4 ‘బేతేలుకు వచ్చి పాపం* చేయండి,[a]
గిల్గాలుకు వచ్చి మరిన్ని పాపాలు
చేయండి![b]
ఉదయం మీ బలుల్ని,[c]
మూడో రోజు మీ పదోవంతుల్ని#[d]
తీసుకురండి.
5 కృతజ్ఞతార్పణలుగా పులిసిన రొట్టెల్ని[e]
కాల్చండి;
మీ స్వేచ్ఛార్పణల గురించి బిగ్గరగా
చాటించండి!
ఇశ్రాయేలు ప్రజలారా,
అలా చేయడమే కదా మీకు ఇష్టం’
అని సర్వోన్నత ప్రభువైన యెహోవా
అంటున్నాడు.
6 ‘నేనైతే, మీ నగరాలన్నిట్లో మీ పళ్లను
శుభ్రంగా ఉంచాను,*
మీ ఇళ్లన్నిట్లో రొట్టె లేకుండా
చేశాను;[f]
అయినా మీరు నా దగ్గరికి
తిరిగి రాలేదు’[g] అని యెహోవా
అంటున్నాడు.
7 ‘కోతకాలానికి మూడు నెలల ముందే
వర్షం పడకుండా చేశాను;[h]
ఒక నగరం మీద వర్షం కురిపించాను,
ఇంకో నగరం మీద
కురిపించలేదు.
పొలంలో కొంత భాగం మీద వర్షం
కురిసింది,
వర్షం కురవని భాగమేమో
ఎండిపోయింది.

3:12 *లేదా “దమస్కుకు చెందిన.” #లేదా “విశాలమైన కుర్చీల.” 3:13 *లేదా “యాకోబు ఇంటి వాళ్లకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పు.” 3:14 *లేదా “నేరాలన్నిటిని.” 3:15 *లేదా “చాలా” అయ్యుంటుంది. 4:1 *లేదా “యజమానులతో.”

4:4 *లేదా “తిరుగుబాటు.” #లేదా “దశమ భాగాల్ని.” 4:6 *లేదా “తినడానికి మీకు ఆహారమేమీ ఇవ్వలేదు.”

**3వ అధ్యా.**
a యెష 8:4; ఆమో 6:4
b హోషే 4:9
c 1రా 12:32, 33; హోషే 13:2
d 2రా 23:15, 16; 2ది 31:1; 2ది 34:1, 7; హోషే 10:2; మీకా 1:6
e 1రా 22:39
f ఆమో 6:11

**4వ అధ్యా.**
g ఆమో 6:1
h హోషే 4:1, 2; మీకా 2:2

**2వ వరుస**
a 1రా 12:28, 29; హోషే 4:13; ఆమో 3:14
b హోషే 4:15; హోషే 9:15; ఆమో 5:5
c హోషే 8:11, 13
d ద్వితీ 14:28
e లేవీ 7:12
f లేవీ 26:26; ద్వితీ 28:38; ద్వితీ 32:24; 1రా 18:2; 2రా 4:38
g యిర్మీ 3:6, 7
h ద్వితీ 28:23, 24

8 రెండు మూడు నగరాలకు చెందిన
ప్రజలు ఆయాసంగా నడుస్తూ నీళ్లు
తాగడానికి ఒకే నగరానికి వెళ్లారు,[a]
కానీ వాళ్ల దాహం తీరలేదు;
అయినా మీరు నా దగ్గరికి
తిరిగి రాలేదు'[b] అని యెహోవా
అంటున్నాడు.
9 'మంట పుట్టించే వేడితో, మొక్కల
తెగులుతో* నేను మిమ్మల్ని
మొత్తాను.[c]
మీరు మీ తోటల్ని, ద్రాక్షతోటల్ని విస్తరిం
పజేసుకున్నారు,
అయితే మిడతలు వచ్చి మీ అంజూర
చెట్లను, ఒలీవ చెట్లను మింగేశాయి;[d]
అప్పటికీ మీరు నా దగ్గరికి
తిరిగి రాలేదు'[e] అని యెహోవా
అంటున్నాడు.
10 'ఐగుప్తు తెగులు లాంటి తెగులును
నేను మీ మధ్యకు పంపించాను.[f]
ఖడ్గంతో మీ యువకుల్ని చంపేశాను,[g]
మీ గుర్రాల్ని తీసుకెళ్లిపోయాను.[h]
మీ డేరాల కంపు మీ ముక్కు రంధ్రాల్లోకి
ఎక్కేలా చేశాను;[i]
అయినా మీరు నా దగ్గరికి తిరిగి
రాలేదు' అని యెహోవా అంటున్నాడు.
11 'నేను సొదొమ గొమొర్రాల్ని
పడద్రోసినట్టు[j]
మిమ్మల్ని పడద్రోశాను.
మీరు మంటల్లో నుండి లాగేయబడిన
కొయ్యలా అయ్యారు;
అయినా మీరు నా దగ్గరికి
తిరిగి రాలేదు'[k] అని యెహోవా
అంటున్నాడు.
12 ఇశ్రాయేలూ, నేను నీకు అదే
చేస్తాను.
నేను నీకు అలా చేస్తాను కాబట్టి,
ఇశ్రాయేలూ, నీ దేవుణ్ణి ఎదుర్కోవడానికి
సిద్ధపడు.

4:9 *అక్ష., "బూజుతో."

13 ఇదిగో! పర్వతాల్ని రూపొందించింది,[a]
గాలిని సృష్టించింది ఆయనే;[b]
ఆయన తన ఆలోచనల్ని మనుషులకు
తెలియజేస్తాడు,
ఆయన సూర్యోదయాన్ని చీకటిగా
మారుస్తాడు,[c]
ఆయన భూమ్మీది ఎత్తైన స్థలాలపై
సంచరిస్తాడు;[d]
ఆయన పేరు సైన్యాలకు దేవుడైన
యెహోవా."

5 "ఇశ్రాయేలు ఇంటివాళ్లారా, నేను మీ మీద
పాడుతున్న ఈ శోకగీతం వినండి:
2 'కన్యయైన ఇశ్రాయేలు పడిపోయింది;
ఆమె ఇక మళ్లీ లేవలేదు.
తానున్న చోటే ఆమె వదిలేయబడింది;
ఆమెను పైకి లేపేవాళ్లు ఎవరూ లేరు.'
3 "సర్వోన్నత ప్రభువైన యెహోవా ఇలా
అంటున్నాడు:
'ఒక నగరం నుండి వెయ్యిమంది
యుద్ధానికి వెళ్తే వందమందే
మిగులుతారు;
వందమంది వెళ్తే పదిమందే
మిగులుతారు, ఇశ్రాయేలు ఇంటి
వాళ్లకు ఇలాగే జరుగుతుంది.'[e]
4 "ఇశ్రాయేలు ఇంటివాళ్లకు యెహోవా
ఇలా చెప్తున్నాడు:
'నన్ను వెదకండి, ప్రాణాలతో ఉండండి.[f]
5 బేతేలును వెదకకండి,[g]
గిల్గాలుకు గానీ బెయేర్షెబాకు[h] గానీ
వెళ్లకండి,[i]
ఎందుకంటే, గిల్గాలు ఖచ్చితంగా చెరలోకి
వెళ్తుంది,[j]
బేతేలు నిర్మానుష్యం అవుతుంది.*
6 యెహోవాను వెదకండి, ప్రాణాలతో
ఉండండి,[k]
లేదంటే, ఆయన యోసేపు ఇంటివాళ్ల
మీద అగ్నిలా విరుచుకుపడతాడు,

5:5 *లేదా "దుష్టశక్తులకు నివాసమౌతుంది" అయ్యుంటుంది.

4వ అధ్యా.
a 1రా 18:5
b హోషే 7:10
c ద్వితీ 28:22
d ద్వితీ 28:40, 42
e యెష 42:24
f నిర్గ 9:3; ద్వితీ 28:27, 60
g లేవీ 26:23, 25; 2రా 8:12
h 2రా 13:7
i ద్వితీ 28:26
j ఆది 19:24, 25
k హోషే 7:10

2వ వరుస
a యెష 40:12
b యిర్మీ 10:13
c నిర్గ 10:22; యెష 5:30; ఆమో 8:9
d మీకా 1:3

5వ అధ్యా.
e ద్వితీ 4:27; ద్వితీ 28:62
f 2దిన 15:2; యెష 55:3, 6
g 1రా 12:28, 29; ఆమో 3:14
h ఆమో 8:14
i హోషే 4:15; ఆమో 4:4
j 2రా 17:6; హోషే 9:15
k యెహె 33:11

బేతేలును దహించేస్తాడు, ఆ మంటల్ని
ఆర్పడానికి ఎవరూ ఉండరు.
7 మీరు న్యాయాన్ని మాచిపత్రిగా*
మారుస్తున్నారు,
నీతిని నేలపాలు చేస్తున్నారు.[a]
8 కిమా నక్షత్రరాశిని,* కెసిల్ నక్షత్ర
రాశిని# సృష్టించిన దేవుడు[b]
కారుచీకటిని ఉదయకాంతిలా
మార్చే దేవుడు,
పగటిని రాత్రంత చీకటిగా చేసే దేవుడు,[c]
భూమ్మీద కుమ్మరించడానికి
సముద్ర జలాల్ని పిలిచే దేవుడు,[d]
—ఆయన పేరు యెహోవా.
9 ఆయన బలవంతుల మీదికి నాశనం
ముంచుకొచ్చేలా,
బలమైన ప్రాకారాలుగల ప్రాంతాలు
నాశనమయ్యేలా చేస్తాడు.
10 నగర ద్వారం దగ్గర గద్దింపు ఇచ్చేవాళ్లను
వాళ్లు ద్వేషిస్తారు,
నిజం చెప్పేవాళ్లను
అసహ్యించుకుంటారు.[e]
11 మీరు పేదవాళ్ల దగ్గర పొలం అద్దె*
వసూలు చేస్తున్నారు,
వాళ్ల ధాన్యాన్ని కప్పంగా తీసుకుం
టున్నారు[f] కాబట్టి,
మీరిక చెక్కిన రాళ్లతో కట్టుకున్న ఇళ్లలో
నివసించరు,[g]
మీరు నాటుకున్న శ్రేష్ఠమైన ద్రాక్షతోటల
ద్రాక్షారసాన్ని తాగరు.[h]
12 మీరు ఎన్నిసార్లు తిరుగుబాటు* చేశారో,
మీ పాపాలు ఎంత ఘోరమైనవో నాకు
తెలుసు.
మీరు నీతిమంతుల్ని వేధిస్తారు,
లంచాలు# తీసుకుంటారు,
నగర ద్వారం దగ్గర పేదవాళ్ల హక్కుల్ని
కాలరాస్తారు.[i]

13 కాబట్టి లోతైన అవగాహన ఉన్నవాళ్లు
ఆ సమయంలో మౌనంగా ఉంటారు,
ఎందుకంటే అది విపత్తు సమయం.[a]
14 మీరు ప్రాణాలతో ఉండేలా[b]
మంచిని వెదకండి, చెడును కాదు.[c]
అప్పుడు ఆయన మీకు తోడుగా ఉన్నా
డని మీరు అంటున్నట్టే
సైన్యాలకు దేవుడైన యెహోవా మీకు
తోడుగా ఉంటాడు.[d]
15 చెడును ద్వేషించండి, మంచిని
ప్రేమించండి;[e]
నగర ద్వారం దగ్గర న్యాయాన్ని
ఏలనివ్వండి.[f]
అప్పుడు యోసేపు ఇంటివాళ్లలో మిగిలిన
వాళ్ల మీద
సైన్యాలకు దేవుడైన యెహోవా
అనుగ్రహం చూపిస్తాడేమో.'[g]
16 "యెహోవా, సైన్యాలకు దేవుడైన
యెహోవా ఇలా అంటున్నాడు:
'సంతవీధులన్నిట్లో ఏడ్పులు
వినిపిస్తాయి,
వీధులన్నిట్లో వాళ్లు "అయ్యో! అయ్యో!"
అంటారు.
ఏడ్వడానికి రైతుల్ని,
డబ్బు తీసుకుని ఏడ్చేవాళ్లను పిలుస్తారు.'
17 'ప్రతీ ద్రాక్షతోటలో ఏడ్పులు
వినిపిస్తాయి;[h]
ఎందుకంటే, నేను మీ మధ్య నుండి దాటి
వెళ్తాను' అని యెహోవా అంటున్నాడు.
18 'యెహోవా రోజు కోసం తపించే
వాళ్లకు శ్రమ![i]
యెహోవా రోజున ఏమి జరుగుతుందని
మీరనుకుంటున్నారు?[j]
అది చీకటే కానీ వెలుగు కాదు.[k]
19 ఆ రోజు ఇలా ఉంటుంది: సింహం నుండి
పారిపోయిన వ్యక్తికి ఎలుగుబంటి
ఎదురౌతుంది,
అతను ఇంట్లోకి వెళ్లి గోడ మీద
చెయ్యి చాపినప్పుడు పాము అతన్ని
కాటేస్తుంది.

5:7 *లేదా "చేదుగా." పదకోశం చూడండి. 5:8 *వృషభ నక్షత్రరాశిలోని సప్తఋషి నక్షత్రాలు కావచ్చు. #మృగశీర్ష నక్షత్రరాశి కావచ్చు. 5:11 *లేదా "భూమి పన్ను." 5:12 *లేదా "ఎన్ని నేరాలు." #లేదా "నోరు నొక్కేయడానికి లంచాలు."

5వ అధ్యా.
a ఆమో 6:12
b యోబు 9:9; యోబు 38:31-33
c నిర్గ 10:21, 22
d యోబు 36:27, 28; ప్రస 1:7
e 1రా 18:17; 1రా 22:8
f మీకా 2:2
g యెష 9:9, 10
h ద్వితీ 28:30
i యెష 10:1, 2; ఆమో 2:6, 7

2వ వరుస
a మీకా 2:3
b లేవీ 18:5; ద్వితీ 30:19, 20
c యెష 1:16, 17; మీకా 6:8
d 2ది 15:2; మీకా 3:11
e కీర్త 34:14; కీర్త 97:10; రోమా 12:9
f 2ది 19:6; ఆమో 5:24
g యిర్మీ 31:7; జెక 10:6
h హోషే 9:2
i యెష 5:18, 19
j ఆమో 4:12
k జెఫ 1:14, 15

20 యెహోవా రోజు వెలుగు కాదు, చీకటే;
అది తేజస్సు కాదు, అంధకారమే.
21 నేను మీ పండుగల్ని ద్వేషిస్తున్నాను,
అసహ్యించుకుంటున్నాను;[a]
మీ ప్రత్యేక సమావేశాల సువాసన నాకు
అస్సలు ఇష్టం లేదు.
22 మీరు నాకు సంపూర్ణ దహనబలులు,
కానుకలు అర్పించినా,
నేను వాటిని ఏమాత్రం ఇష్టపడను;[b]
కొవ్విన జంతువులతో మీరు
అర్పించే సమాధాన బలుల్ని నేను
ఆమోదించను.[c]
23 చికాకు పుట్టించే మీ పాటల ధ్వనిని నాకు
వినిపించకండి;
మీ తంతివాద్యాల శ్రావ్యమైన సంగీతాన్ని
నాకు వినిపించకండి.[d]
24 న్యాయాన్ని నీళ్లలా పారనివ్వండి,[e]
నీతిని నిరంతరం పారే సెలయేరులా
ప్రవహించనివ్వండి.
25 ఇశ్రాయేలు ఇంటివాళ్లారా, ఎడారిలో
సంచరించిన ఆ 40 ఏళ్లు
మీరు నాకు బలులు, కానుకలు
తీసుకొచ్చారా?[f]
26 ఇప్పుడు మీరు మీ రాజైన సక్కూతును,
కైవానును,*
మీ విగ్రహాల్ని, మీరు చేసుకున్న
మీ దేవుని నక్షత్రాన్ని మీరు మోసు
కెళ్లాల్సిందే.
27 నేను మిమ్మల్ని దమస్కు అవతల ఉన్న
దేశానికి బందీలుగా పంపిస్తాను'[g] అని
ఆయన అంటున్నాడు, ఆయన పేరు
సైన్యాలకు దేవుడైన యెహోవా."[h]

6 "సీయోనులో నిశ్చింతగా ఉన్న
ప్రజలారా, మీకు శ్రమ!
సమరయ పర్వతం మీద సురక్షితంగా
ఉన్నాం అనుకుంటున్న ప్రజలారా,
మీకు శ్రమ![i]
అత్యంత ప్రాముఖ్యమైన జనంలోని
ప్రముఖులకు,
ఇశ్రాయేలు ఇంటివాళ్లు ఎవరి దగ్గరికైతే
వెళ్తున్నారో ఆ ప్రముఖులకు శ్రమ!
2 కల్నేకు వెళ్లి చూడండి.
అక్కడి నుండి హమాతు[a] మహా నగరా
నికి వెళ్లండి,
ఫిలిష్తీయుల నగరమైన గాతుకు
వెళ్లండి.
అవి వీటి* కన్నా గొప్ప
రాజ్యాలా?
వాళ్ల ప్రాంతం మీకన్నా పెద్దదా?
3 మీరు విపత్తు వచ్చే రోజును
మర్చిపోతూ[b]
దౌర్జన్యం నిండిన పరిపాలనను*
స్థాపిస్తున్నారా?[c]
4 వాళ్లు మందలోని పొట్టేళ్లను, కొవ్విన
దూడల్ని* తింటూ[d]
దంతపు[e] మంచాల మీద పడు
కుంటున్నారు, పాన్పుల# మీద
వాలిపోతున్నారు;[f]
5 వీణ* శబ్దానికి తగ్గట్టు పాటలు
కడుతున్నారు,[g]
దావీదులా సంగీత వాద్యాల్ని
కనిపెడుతున్నారు;[h]
6 వాళ్లు గిన్నె నిండా ద్రాక్షారసం
తాగుతున్నారు,[i]
అతి శ్రేష్ఠమైన తైలాలు ఒంటికి
రాసుకుంటున్నారు.
కానీ వాళ్లు యోసేపు వినాశనాన్ని
పట్టించుకోవడం లేదు.*[j]
7 కాబట్టి మొదట వాళ్లే బందీలుగా
తీసుకెళ్లబడతారు,[k]
వాళ్ల అల్లరి విందులు ఆగిపోతాయి.

5:26 *ఈ రెండూ, దేవునిగా పూజించబడిన శని గ్రహాన్ని సూచించవచ్చు.

6:2 *యూదా, ఇశ్రాయేలు రాజ్యాల్ని సూచిస్తున్నాయని స్పష్టమౌతోంది. 6:3 *అక్ష., "పీఠాన్ని." 6:4 *లేదా "కోడెదూడల్ని." #లేదా "సోఫాల." 6:5 *ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు. 6:6 *లేదా "విషయంలో బెంగ పెట్టుకోలేదు."

5వ అధ్యా.
a సామె 15:8
b కీర్త 50:8; యెష 66:3; హోషే 6:6
c యెష 1:11
d ఆమో 6:5; ఆమో 8:10
e మీకా 6:8
f అపొ 7:42, 43
g 2రా 15:29; 2రా 17:6
h ఆమో 4:13

6వ అధ్యా.
i ఆమో 3:13, 15

2వ వరుస
a సం 34:2, 8; 2రా 14:28
b యెష 56:12
c ఆమో 5:12
d యెష 22:13
e 1రా 22:39
f ఆమో 3:12
g యెష 5:12
h 2ది 7:6; 2ది 29:25, 26
i యెష 5:11
j 2రా 15:29; 2రా 17:6
k ద్వితీ 28:41; ఆమో 5:5

**8** ‘సర్వోన్నత ప్రభువైన యెహోవా తన
జీవం తోడని ప్రమాణం చేశాడు’ [a] అని
సైన్యాలకు దేవుడైన యెహోవా
ప్రకటిస్తున్నాడు,
‘ “యాకోబు గర్వాన్ని నేను అసహ్యించు
కుంటున్నాను,[b]
అతని పటిష్ఠమైన బురుజుల్ని నేను
ద్వేషిస్తున్నాను,[c]
నగరాన్ని, దానిలో ఉన్న వాటన్నిటినీ
నేను శత్రువుల చేతికి
అప్పగిస్తాను.[d]

**9** “ ‘ “ఒక ఇంట్లో పదిమంది మిగిలి
వుంటే వాళ్లు కూడా చనిపోతారు. **10** వాళ్ల
బంధువు* వచ్చి, ఆ శవాల్ని బయటికి తీసుకొచ్చి
ఒకదాని తర్వాత ఒకటి కాలుస్తాడు. అతను
ఇంట్లో నుండి వాళ్ల ఎముకల్ని బయటికి తెస్తాడు;
తర్వాత ఆ ఇంటి లోపలి గదుల్లో ఎవరైనా ఉంటే
అతను, ‘నీతోపాటు ఇంకెవరైనా ఉన్నారా?’ అని
అడుగుతాడు. లోపలున్న వ్యక్తి, ‘ఇంకెవ్వరూ
లేరు!’ అని జవాబిస్తాడు. అప్పుడతను, ‘సరే,
నిశ్శబ్దంగా ఉండు! ఇది యెహోవా పేరు ఎత్తే
సమయం కాదు’ అని అంటాడు.”

**11** ఎందుకంటే, ఆజ్ఞ ఇస్తున్నది
యెహోవాయే,[e]
ఆయన గొప్ప ఇంటిని కూలగొట్టి
ముక్కలుముక్కలు చేస్తాడు,
చిన్న ఇంటిని చెత్తకుప్పగా
మార్చేస్తాడు.[f]

**12** గుర్రాలు బండ మీద
పరుగెత్తుతాయా?
లేదా ఎవరైనా పశువులతో అక్కడ
దున్నుతారా?
మీరు న్యాయాన్ని విషపు మొక్కగా
మార్చేశారు,
నీతి ఫలాన్ని మాచిపత్రిగా*
మార్చేశారు.[g]

**13** మీరు వ్యర్థమైన దాని విషయంలో
సంతోషిస్తున్నారు,
“మనం బలవంతులమైంది మన
సొంత శక్తితో కాదా?” అని
అంటున్నారు.[a]

**14** కాబట్టి ఇశ్రాయేలు ఇంటివాళ్లారా, నేను
మీ మీదికి ఒక దేశాన్ని రప్పిస్తాను’[b]
అని సైన్యాలకు దేవుడైన యెహోవా
అంటున్నాడు.
‘వాళ్లు మిమ్మల్ని లెబో-హమాతు*[c]
నుండి అరాబా వాగు# వరకు అణగ
దొక్కుతారు.’ ”

**7** సర్వోన్నత ప్రభువైన యెహోవా దర్శనంలో
నాకు ఇది చూపించాడు: ఇదిగో! చివరి
పంట మొలకెత్తే సమయంలో* ఆయన ఒక
మిడతల దండును పుట్టించాడు. రాజుకు చెందిన
ఎండుగడ్డిని కోసిన తర్వాత వేసే పంట అది.
**2** మిడతల దండు నేలమీది పంటంతటినీ తినే
సిన తర్వాత నేనిలా అన్నాను: “సర్వోన్నత
ప్రభువైన యెహోవా, దయచేసి క్షమించు![d]
యాకోబు ఎలా లేస్తాడు? అతను బలహీనంగా
ఉన్నాడు!”[e]

**3** దాంతో యెహోవా దాని గురించి ఇంకో
సారి ఆలోచించాడు.*[f] యెహోవా, “అది జర
గదు” అన్నాడు.

**4** సర్వోన్నత ప్రభువైన యెహోవా దర్శ
నంలో నాకు ఇది చూపించాడు: ఇదిగో!
సర్వోన్నత ప్రభువైన యెహోవా అగ్నిని ఉప
యోగించి శిక్షించాడు. అది విస్తారమైన అగాధ
జలాల్ని, దేశంలోని ఒక భాగాన్ని దహించి
వేసింది. **5** అప్పుడు నేను, “సర్వోన్నత ప్రభు
వైన యెహోవా, దయచేసి అలా చేయకు.[g]
యాకోబు ఎలా లేస్తాడు? అతను బలహీనంగా
ఉన్నాడు!” అన్నాను.[h]

**6** దాంతో యెహోవా దాని గురించి ఇంకో
సారి ఆలోచించాడు.*[i] సర్వోన్నత ప్రభువైన
యెహోవా, “అది కూడా జరగదు” అన్నాడు.

**7** ఆయన దర్శనంలో నాకు ఇది చూపిం
చాడు: ఇదిగో! లంబసూత్రం* ఉపయోగించి

**6వ అధ్యా.**
a ఆమో 4:2
b యెహె 33:28; హోషే 5:5
c విలా 2:5
d మీకా 1:6
e యెష 10:5, 6
f ఆమో 3:15
g 1రా 21:13; యెష 59:13; హోషే 10:4; ఆమో 5:7

**2వ వరుస**
a ద్వితీ 8:17, 18; కీర్త 75:5
b ద్వితీ 28:49, 50; 2రా 15:29; 2రా 17:6; యెష 7:20; యెష 8:4; యెష 10:5, 6; హోషే 10:6
c సం 34:2, 8

**7వ అధ్యా.**
d యిర్మీ 14:7; దాని 9:19
e యెష 37:4
f ద్వితీ 32:36; కీర్త 106:44, 45; హోషే 11:8
g నిర్గ 32:11
h యెష 1:9; ఆమో 7:2
i నిర్గ 32:14

6:10 *అక్ష., “తండ్రి సహోదరుడు.” 6:12 *లేదా “చేదుగా.” పదకోశం చూడండి.
6:14 *లేదా “హమాతు ప్రవేశ ద్వారం.” #పదకోశం చూడండి. 7:1 *అంటే జనవరి, ఫిబ్రవరి నెలల్లో. 7:3, 6 *లేదా “విచారపడ్డాడు.” 7:7 *లేదా “మట్టపుగుండు.”

కట్టిన గోడపై యెహోవా నిల్చొని ఉన్నాడు, ఆయన చేతిలో ఒక లంబసూత్రం ఉంది.
8 అప్పుడు యెహోవా నన్ను, "ఆమోసూ, నీకేం కనిపిస్తోంది?" అని అడిగాడు. దానికి నేను, "ఒక లంబసూత్రం" అన్నాను. తర్వాత యెహోవా ఇలా అన్నాడు: "ఇదిగో, నా ప్రజలైన ఇశ్రాయేలీయుల మధ్య నేను ఒక లంబసూత్రాన్ని పెడుతున్నాను. నేనిక వాళ్లను క్షమించను.[a]
9 ఇస్సాకు ఉన్నత స్థలాలు[b] పాడైపోతాయి, ఇశ్రాయేలు పవిత్రమైన స్థలాలు నాశనమైపోతాయి;[c] నేను యరొబాము ఇంటివాళ్ల మీదికి ఖడ్గంతో వస్తాను."[d]

10 బేతేలు యాజకుడైన[e] అమజ్యా ఇశ్రాయేలు రాజైన యరొబాముకు[f] ఈ సందేశం పంపించాడు: "ఆమోసు ఏకంగా ఇశ్రాయేలు ఇంటివాళ్ల మధ్యే నీ మీద కుట్ర పన్నుతున్నాడు.[g] దేశంలోని ప్రజలు అతను చెప్పే మాటలన్నీ భరించలేరు.[h]
11 'యరొబాము ఖడ్గం చేత చంపబడతాడు, ఇశ్రాయేలీయులు ఖచ్చితంగా తమ దేశం నుండి బందీలుగా తీసుకెళ్లబడతారు' అని ఆమోసు చెప్తున్నాడు."[i]

12 తర్వాత అమజ్యా ఆమోసుతో ఇలా అన్నాడు: "దర్శనాలు చూసేవాడా, యూదా దేశానికి పారిపో, అక్కడే నీ రొట్టె సంపాదించుకో,* అక్కడే ప్రవచించు.[j]
13 కానీ ఇక మీదట నువ్వు బేతేలులో ప్రవచించకూడదు,[k] ఎందుకంటే ఇది ఒక రాజు పవిత్రమైన స్థలం,[l] ఒక రాజ్యానికి రాజధాని."

14 అప్పుడు ఆమోసు అమజ్యాతో ఇలా చెప్పాడు: "నేను ప్రవక్తను కాదు, ప్రవక్త కుమారుణ్ణి కాదు; నేనొక పశువుల కాపరిని,[m] అత్తి చెట్లను చూసుకునేవాణ్ణి.*
15 అయితే పశువులు కాస్తున్న నన్ను యెహోవా పిలిచాడు. యెహోవా నాతో ఇలా అన్నాడు, 'వెళ్లు, ఇశ్రాయేలీయులైన నా ప్రజలకు ప్రవచించు.'[n]
16 కాబట్టి ఇప్పుడు యెహోవా చెప్తున్న ఈ మాట విను: ' "ఇశ్రాయేలుకు వ్యతిరేకంగా ప్రవచించకు,[o] ఇస్సాకు ఇంటివాళ్లకు వ్యతిరేకంగా ప్రకటించకు"[p] అని నువ్వు అంటున్నావు.
17 కాబట్టి యెహోవా ఇలా అంటున్నాడు: "నగరంలో నీ భార్య వేశ్య అవుతుంది; నీ కుమారుల్ని, కూతుళ్లను ఖడ్గంతో చంపుతారు. నీ భూమిని కొలనూలుతో కొలిచి పంచుకుంటారు, నువ్వేమో అపవిత్రమైన దేశంలో చనిపోతావు; ఇశ్రాయేలీయులు ఖచ్చితంగా తమ దేశం నుండి బందీలుగా తీసుకెళ్లబడతారు." ' "[a]

8 సర్వోన్నత ప్రభువైన యెహోవా నాకు దర్శనంలో వేసవికాల పండ్ల గంప ఒకటి చూపించాడు.
2 తర్వాత ఆయన నన్ను, "ఆమోసూ, నీకేం కనిపిస్తోంది?" అని అడిగాడు. అందుకు నేను, "వేసవికాల పండ్ల గంప కనిపిస్తోంది" అని చెప్పాను. అప్పుడు యెహోవా నాతో ఇలా అన్నాడు: "నా ప్రజలైన ఇశ్రాయేలీయుల అంతం వచ్చేసింది. నేనిక వాళ్లను క్షమించను.[b]
3 'ఆ రోజు, ఆలయంలో పాడే పాటలు ఏడ్పులుగా మారతాయి,[c] ప్రతీచోట శవాలు కుప్పలుగా పడివుంటాయి,[d] అంతటా నిశ్శబ్దం ఆవరిస్తుంది!' అని సర్వోన్నత ప్రభువైన యెహోవా అంటున్నాడు.

4 పేదల్ని అణగదొక్కుతున్న వాళ్లారా,
దేశంలోని సాత్వికుల్ని అంతం చేస్తున్న
వాళ్లారా,[e] ఈ మాట వినండి.
5 మీరు ఇలా అంటున్నారు: 'మనం ధాన్యం
అమ్ముకునేలా అమావాస్య పండుగ
ఎప్పుడు అయిపోతుందో?[f]
ధాన్యాన్ని అమ్మకానికి పెట్టేలా
విశ్రాంతి రోజు*[g] ఎప్పుడు
ముగుస్తుందో?
అప్పుడు మనం ఈఫా# కొలతను
చిన్నది చేసి,
షెకెల్# బరువును పెంచి,
దొంగత్రాసుతో మోసం
చేయవచ్చు;[h]
6 అవసరంలో ఉన్నవాళ్లను వెండితో,
పేదవాళ్లను ఒక జత చెప్పులతో
కొనవచ్చు.[i]
పనికిరాని ధాన్యాన్ని అమ్ముకోవచ్చు.'

7:12 *అక్ష., "తిను." 7:14 *లేదా "అత్తి పండ్లకు గాట్లు పెట్టేవాణ్ణి."

8:5 *లేదా "సబ్బాతు." #అనుబంధం B14 చూడండి.

7వ అధ్యా.
a ఆమో 8:2
b 1రా 12:25, 31; 1రా 13:33
c హోషే 10:8; ఆమో 5:5; ఆమో 8:14
d 2రా 15:8, 10; హోషే 13:16
e 1రా 12:32
f 2రా 14:23
g యిర్మీ 26:8, 9; ఆమో 1:1
h యిర్మీ 18:18
i ఆమో 5:5; ఆమో 6:7
j యెష 30:10
k ఆమో 2:12
l 1రా 12:29, 32; 1రా 13:1
m ఆమో 1:1
n యిర్మీ 1:7; యెహె 2:3; 2పే 1:21
o యిర్మీ 11:21; ఆమో 7:13
p మీకా 2:6

2వ వరుస
a లేవీ 26:33; 2రా 17:6

8వ అధ్యా.
b ఆమో 4:12; ఆమో 7:8
c హోషే 10:5; ఆమో 5:23
d ఆమో 6:9, 10
e ఆమో 2:6, 7
f సం 10:10
g నిర్గ 20:8
h లేవీ 19:35, 36; హోషే 12:7; మీకా 6:10, 11
i లేవీ 25:39; ఆమో 2:6

7 యాకోబు వైభవమైన యెహోవా
తన తోడని ప్రమాణం చేసి[a]
ఇలా అంటున్నాడు:
‘వాళ్లు చేసిన ఏ పనినీ నేను ఎప్పటికీ
మర్చిపోను.[b]
8 వాళ్ల పనుల్ని బట్టి దేశం* కంపిస్తుంది,
దానిలోని ప్రతీ వ్యక్తి విలపిస్తాడు.[c]
దేశమంతా నైలు నదిలా ఉప్పొంగుతుంది,
పోటెత్తే ఐగుప్తు దేశపు నైలు నదిలా
అల్లకల్లోలంగా మారుతుంది.’[d]
9 సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా అంటున్నాడు:
‘ఆ రోజు నేను మిట్టమధ్యాహ్నమే
సూర్యుడు అస్తమించేలా చేస్తాను,
పట్టపగలే దేశాన్ని చీకటిమయం
చేస్తాను.[e]
10 మీ పండుగల్ని దుఃఖించే రోజులుగా,[f]
మీ పాటలన్నిటినీ శోకగీతాలుగా
మారుస్తాను.
నేను వాళ్లందరి నడుముకు గోనెపట్ట
కడతాను, ప్రతీ తలను బోడి చేస్తాను;
ఆ దుఃఖం, ఒక్కగానొక్క కుమారుడు
చనిపోయినప్పుడు కలిగే దుఃఖంలా
ఉంటుంది,
అది చాలా బాధాకరమైన రోజుగా
ముగుస్తుంది.’
11 సర్వోన్నత ప్రభువైన యెహోవా
ఇలా అంటున్నాడు:
‘ఇదిగో! నేను దేశం మీదికి కరువు
రప్పించే రోజులు వస్తున్నాయి,
అది ఆహారం కోసమో, నీళ్ల కోసమో
తపించే కరువు కాదు,
యెహోవా మాటలు వినడం కోసం
తపించే కరువు.[g]
12 వాళ్లు సముద్రం నుండి సముద్రం వరకు,
ఉత్తరం నుండి తూర్పు* వరకు ఆయాస
పడుతూ తిరుగుతారు.
వాళ్లు యెహోవా మాటల కోసం
వెదుకుతూ అటూఇటూ తిరుగుతారు,
కానీ అవి వాళ్లకు దొరకవు.
13 ఆ రోజు అందమైన కన్యలు, అలాగే
యువకులు
దాహంతో మూర్ఛపోతారు;
14 సమరయ అపరాధం[a] మీద
ప్రమాణం చేసి,
“దానూ! నీ దేవుని జీవం తోడు,”[b]
“బెయేర్షెబా మార్గం[c] తోడు!”
అని చెప్పేవాళ్లు పడిపోతారు, వాళ్లు
మళ్లీ లేవరు.’ ”[d]

9 బలిపీఠానికి పైన యెహోవా ఉండడం
నేను చూశాను,[e] ఆయన ఇలా అన్నాడు:
“స్తంభాల పైభాగాల్ని కొట్టు, పునాదులు కదిలి
పోతాయి. వాటి పైభాగాల్ని నరికేయి, నేను
వాళ్లలో చివరి వ్యక్తిని ఖడ్గంతో చంపేస్తాను.
ఒక్కరు కూడా తప్పించుకోలేరు, పారిపోలేరు.[f]
2 వాళ్లు నేలను తవ్వి సమాధిలోకి*
వెళ్లినా,
అక్కడి నుండి నా చెయ్యి వాళ్లను
బయటికి తెస్తుంది;
వాళ్లు ఆకాశానికి
ఎక్కిపోయినా,
అక్కడి నుండి నేను వాళ్లను కిందికి
లాక్కొస్తాను.
3 వాళ్లు కర్మెలు పర్వత శిఖరం పైన
దాక్కున్నా,
అక్కడ కూడా నేను వాళ్లను వెదికి
పట్టుకుంటాను.[g]
వాళ్లు నా కంటికి కనబడకుండా
సముద్రం అడుగున దాక్కున్నా,
అక్కడ వాళ్లను కాటేయమని నేను
సర్పానికి ఆజ్ఞాపిస్తాను.
4 వాళ్లు తమ శత్రువుల చేతికి చిక్కి
బందీలుగా వెళ్లినా,
అక్కడ నేను ఖడ్గానికి ఆజ్ఞాపిస్తాను,
అది వాళ్లను చంపేస్తుంది;[h]

8:8 *లేదా “భూమి.” 8:12 *లేదా “సూర్యోదయం వైపు.”

9:2 *లేదా “షియోల్‌లోకి,” అంటే మానవజాతి సాధారణ సమాధిలోకి. పదకోశం చూడండి.

8వ అధ్యా.
a ద్వితీ 33:26 కీర్త 68:34
b హోషే 8:13
c హోషే 4:3
d ఆమో 9:5
e మీకా 3:6
f హోషే 2:11
g కీర్త 74:9 యెహె 7:26 మత్త 4:4

2వ వరుస
a హోషే 8:5 హోషే 10:5
b 1రా 12:28-30
c ఆమో 5:5
d 2రా 18:11 హోషే 13:16

9వ అధ్యా.
e యెష 6:1 యెహె 1:27, 28
f ఆమో 2:14
g యిర్మీ 23:24
h లేవీ 26:33

మేలు చేయడానికి కాదు కీడు
చేయడానికే వాళ్ల మీద నా దృష్టి
నిలుపుతాను.[a]
5 సర్వోన్నత ప్రభువూ సైన్యాలకు అధిపతీ
అయిన యెహోవా దేశాన్ని*
తాకుతాడు,
అది కరిగిపోతుంది,[b] దాని నివాసులం
దరూ విలపిస్తారు;[c]
దేశమంతా నైలు నదిలా ఉప్పొంగుతుంది,
పోటెత్తే ఐగుప్తు దేశపు నైలు నదిలా
అల్లకల్లోలంగా మారుతుంది.[d]
6 'ఆకాశంలో తన మెట్లను
నిర్మించే దేవుడు,
భూమికి పైన తన భవనాన్ని*
కట్టే దేవుడు;
భూమ్మీద కుమ్మరించడానికి
సముద్ర జలాల్ని పిలిచే దేవుడు,[e]
–ఆయన పేరు యెహోవా.'[f]
7 'ఇశ్రాయేలు ప్రజలారా, మీరు నా
దృష్టిలో కూషీయుల లాంటివాళ్లు
కాదా?' అని యెహోవా అంటున్నాడు.
'నేను ఇశ్రాయేలీయుల్ని ఐగుప్తు దేశం
నుండి బయటికి తీసుకురాలేదా?[g]
క్రేతు నుండి ఫిలిష్తీయుల్ని,[h] కీరు
నుండి సిరియన్లను[i] బయటికి
తీసుకురాలేదా?'
8 'ఇదిగో! సర్వోన్నత ప్రభువైన యెహోవా
దృష్టి పాపిష్ఠి రాజ్యం మీద ఉంది,
ఆయన దాన్ని భూమ్మీద నుండి పూర్తిగా
తుడిచిపెట్టేస్తాడు.[j]
అయితే నేను యాకోబు ఇంటివాళ్లను
సమూలంగా నాశనం చేయను'[k]
అని యెహోవా అంటున్నాడు.
9 'ఇదిగో! నేను ఆజ్ఞాపిస్తున్నాను,
ఒకడు జల్లెడ పట్టినట్టు,
దేశాలన్నిటి మధ్య నేను ఇశ్రాయేలు
ఇంటివాళ్లను జల్లెడ పడతాను,[l]
ఒక్క రాయి కూడా నేలమీద పడదు.
10 నా ప్రజల్లో పాపం చేసిన వాళ్లందరూ,
"విపత్తు మా దగ్గరికి రాదు, మమ్మల్ని
అందుకోలేదు" అని అంటున్న వాళ్లం
దరూ ఖడ్గం చేత చనిపోతారు.'
11 'ఆ రోజు నేను, పడిపోయిన దావీదు
ఇంటిని* నిలబెడతాను,[a]
దాని# పగుళ్లకు మరమ్మతు చేస్తాను,
దాని శిథిలాల్ని బాగుచేస్తాను;
అది ఒకప్పుడు ఎలా ఉండేదో, మళ్లీ అలా
ఉండేలా దాన్ని తిరిగి కడతాను,[b]
12 అప్పుడు వాళ్లు ఎదోములో
మిగిలిపోయిన దాన్ని స్వాధీనం
చేసుకుంటారు,[c]
నా పేరుతో పిలవబడే దేశాలన్నిటినీ
స్వాధీనం చేసుకుంటారు' అని ఇదంతా
చేస్తున్న యెహోవా అంటున్నాడు.
13 'ఇదిగో! ఆ రోజులు వస్తున్నాయి'
అని యెహోవా అంటున్నాడు,
'అప్పుడు, కోత కోసేవాళ్ల పని పూర్తికాక
ముందే దున్నేవాళ్లు వస్తారు,
ద్రాక్షల్ని తొక్కేవాళ్ల పని పూర్తికాక ముందే
విత్తనాలు విత్తేవాళ్లు వస్తారు;[d]
పర్వతాల మీద నుండి తియ్యని
ద్రాక్షారసం కారుతుంది,
అది కొండలన్నిటి మీద పారుతుంది.*
14 బందీలుగా ఉన్న నా ప్రజలైన ఇశ్రాయేలీ
యుల్ని నేను మళ్లీ సమకూరుస్తాను,[e]
వాళ్లు నిర్మానుష్యం అయిపోయిన నగ
రాల్ని మళ్లీ కట్టి, వాటిలో నివసిస్తారు,[f]
ద్రాక్షతోటలు నాటుకొని, వాటి
ద్రాక్షారసం తాగుతారు,
తోటలు వేసి, వాటి పండ్లు తింటారు.'[g]
15 'నేను వాళ్లను వాళ్ల దేశంలో
నాటుతాను,
నేను వాళ్లకు ఇచ్చిన దేశం నుండి
వాళ్లు మళ్లీ ఇంకెప్పుడూ
పెకిలించబడరు'[h] అని మీ దేవుడైన
యెహోవా అంటున్నాడు."

9:5 *లేదా "భూమిని." 9:6 *లేదా "గుమ్మటాన్ని; గోపురాన్ని."

9:11 *లేదా "డేరాను; గుడిసెను." #లేదా "వాళ్ల."
9:13 *అక్ష., "కొండలన్నీ కరిగిపోతాయి."

9వ అధ్యా.
a ద్వితీ 28:63, 65
b మీకా 1:4
c హోషే 4:3
d ఆమో 8:8
e యోబు 36:27, 28; కీర్త 135:7
f నిర్గ 3:15; ఆమో 4:13; ఆమో 5:8
g నిర్గ 12:51
h యిర్మీ 47:4
i 2రా 16:9
j 1రా 13:34; 2రా 18:11
k యిర్మీ 30:11
l లేవీ 26:33; ద్వితీ 28:64

2వ వరుస
a యెష 9:6, 7; యెష 16:5; యిర్మీ 23:5; యెహె 37:24, 25; జెక 12:8; లూకా 1:31-33
b 2స 7:11; అపో 15:16-18
c సం 24:18; యెష 11:14
d లేవీ 26:5
e ఎజ్రా 3:1; యిర్మీ 30:3
f యెష 61:4
g యెష 65:21, 22; యెహె 28:25, 26
h యెహె 34:27, 28; యెహె 37:25

# ఓబద్యా

## విషయసూచిక


పొగరుబోతు ఎదోము తగ్గించబడతాడు (1-9)
యాకోబు మీద ఎదోము దౌర్జన్యం (10-14)
అన్నిదేశాల మీదికి యెహోవా రోజు (15, 16)
యాకోబు ఇంటివాళ్లు పునరుద్ధరించబడతారు (17-21)
యాకోబు ఎదోమును దహించేస్తాడు (18)
రాజ్యాధికారం యెహోవాది అవుతుంది (21)


**1** ఓబద్యాకు* వచ్చిన దర్శనం.
ఎదోము గురించి సర్వోన్నత ప్రభువైన
యెహోవా చెప్పేదేమిటంటే:[a]
"మేము యెహోవా నుండి ఒక
వార్త విన్నాం.
'లెండి, ఆమెతో యుద్ధం చేయడానికి
సిద్ధమౌదాం'
అని చెప్పడానికి దేశాల మధ్యకు ఒక
రాయబారి పంపబడ్డాడు."[b]
**2** "ఇదిగో! దేశాల మధ్య నిన్ను
తక్కువవాడిగా చేశాను;
నువ్వు పూర్తిగా తిరస్కరించబడ్డావు.[c]
**3** నీ అహంకార హృదయం నిన్ను
మోసం చేసింది,[d]
బండ సందుల్లో నివసించేవాడా,
ఎత్తులో ఉండేవాడా,
'నన్నెవరు కింద పడేస్తారు?' అని నీ
హృదయంలో అనుకుంటున్నావు.
**4** నువ్వు గద్దలా ఎత్తులో నివాసం
ఏర్పర్చుకున్నా,*
నక్షత్రాల మధ్య గూడు కట్టుకున్నా,
అక్కడి నుండి నేను నిన్ను
కింద పడేస్తాను" అని యెహోవా
ప్రకటిస్తున్నాడు.
**5** "దొంగలు గానీ, రాత్రివేళ దోచుకునేవాళ్లు
గానీ నీ దగ్గరికి వస్తే,
(నువ్వు ఎంత ఘోరంగా నాశనం
చేయబడతావో!)*
వాళ్లు తమకు కావాల్సినంత మాత్రమే
దోచుకుంటారు కదా?
ద్రాక్షలు సమకూర్చేవాళ్లు
నీ దగ్గరికి వస్తే,
కొంత పరిగె విడిచిపెడతారు కదా?[a]
**6** ఏశావు పూర్తిగా సోదా
చేయబడ్డాడు!
అతను దాచుకున్న సంపదలన్నీ
కొల్లగొట్టబడ్డాయి!
**7** వాళ్లు నిన్ను సరిహద్దు వరకు తరిమారు.
నీతో సంధి* చేసుకున్నవాళ్లంతా
నిన్ను మోసం చేశారు.
నీతో శాంతిగా ఉన్నవాళ్లు నీకు
ఎదురుతిరిగారు.
నీతో కలిసి భోజనం చేస్తున్నవాళ్లు
నీ కింద వల పరుస్తారు,
కానీ నువ్వు దాన్ని గ్రహించలేవు."
**8** యెహోవా ఇలా అంటున్నాడు:
"ఆ రోజున ఎదోములోని తెలివిగల
వాళ్లను,
ఏశావు పర్వత ప్రాంతంలోని
వివేచనాపరుల్ని
నేను నాశనం చేయకుండా ఉంటానా?[b]
**9** తేమానూ,[c] నీ యోధులు భయంతో
వణికిపోతారు,[d]
ఎందుకంటే, ఏశావు పర్వత ప్రాంతంలోని
ప్రతీ ఒక్కరు వధించబడతారు.[e]
**10** నీ తమ్ముడైన యాకోబును
హింసించినందుకు,[f]

[a] యెష 21:11 యెహె 25:12-14 యోవే 3:19 ఆమో 1:11, 12
[b] యిర్మీ 49:14-16
[c] యిర్మీ 49:8
[d] మలా 1:4

**2వ వరుస**
[a] ద్వితీ 24:21 యిర్మీ 49:9, 10
[b] యిర్మీ 49:7
[c] ఆది 36:10, 11 యెహె 25:13 ఆమో 1:12
[d] యిర్మీ 49:22
[e] యెష 34:5, 6
[f] ఆది 27:41, 42 సం 20:20, 21 కీర్త 83:4-6 కీర్త 137:7 యోవే 3:19 ఆమో 1:11

1 *"యెహోవా సేవకుడు" అని అర్థం. 4 *లేదా "ఎత్తులో ఎగిరినా" అయ్యుంటుంది. 5 *లేదా "వాళ్లు ఎంత నాశనం చేస్తారు?" అయ్యుంటుంది.

7 *లేదా "ఒప్పందం."

నువ్వు అవమానాలపాలు అవుతావు,[a]
శాశ్వతంగా నాశనమౌతావు.[b]
11 పరాయివాళ్లు అతని సైన్యాన్ని చెరపట్టుకు
పోయిన రోజున,[c]
విదేశీయులు అతని ద్వారం లోపలికి
ప్రవేశించి, యెరూషలేము మీద
చీట్లు* వేసిన రోజున,[d]
నువ్వు పక్కకు నిలబడి చూస్తూ
ఉండిపోయావు, వాళ్లలో ఒకడిలా
ప్రవర్తించావు.
12 నీ సహోదరుడికి కష్టం వచ్చిన రోజున
అతన్ని చూసి సంతోషించావు,[e]
యూదా ప్రజలు నాశనమౌతున్న రోజున
వాళ్లను చూసి ఆనందించావు,[f]
వాళ్లకు కష్టం ఎదురైన రోజున చాలా
పొగరుగా మాట్లాడావు, అది తప్పు.
13 నా ప్రజల మీదికి విపత్తు వచ్చిన రోజున
వాళ్ల ద్వారం లోపలికి ప్రవేశించావు,[g]
అతనికి కష్టం వచ్చిన రోజున అతని
ఆపదను చూసి సంతోషించావు,
అతని మీదికి విపత్తు వచ్చిన రోజున
అతని సంపదను ముట్టావు, నువ్వలా
చేసి ఉండకూడదు.[h]
14 పారిపోతున్న అతని మనుషుల్ని వధించ
డానికి అడ్డదారుల్లో నిలబడ్డావు,[i]
ఆపద రోజున తప్పించుకున్న అతని
మనుషుల్ని అప్పగించావు, అలా
చేయడం తప్పు.[j]
15 యెహోవా రోజు దగ్గర్లో ఉంది, అది అన్ని
దేశాల మీదికి వస్తుంది.[k]
నువ్వు చేసినట్టే నీకు జరుగుతుంది.[l]
నువ్వు ఇతరులకు చేసింది నీ తల మీదికే
వస్తుంది.
16 మీరు నా పవిత్ర పర్వతం మీద ఎలా
తాగారో,
అలాగే దేశాలన్నీ అదేపనిగా తాగుతూ
ఉంటాయి.[m]
వాళ్లు ఒక్క చుక్క కూడా మిగల్చకుండా
తాగేస్తారు,
వాళ్లు అసలెన్నడూ ఉనికిలో లేనట్టుగా
అయిపోతారు.
17 కానీ తప్పించుకున్నవాళ్లు సీయోను
పర్వతం మీద ఉంటారు,[a]
అది పవిత్రంగా ఉంటుంది;[b]
యాకోబు ఇంటివాళ్లు తమకు చెందిన
వాటిని స్వాధీనం చేసుకుంటారు.[c]
18 యాకోబు ఇంటివాళ్లు అగ్నిలా అవుతారు,
యోసేపు ఇంటివాళ్లు మంటలా
అవుతారు,
ఏశావు ఇంటివాళ్లు కొయ్యకాలులా*
అవుతారు;
వాళ్లు వాళ్లను కాల్చి బూడిద చేస్తారు,
ఏశావు ఇంటివాళ్లలో తప్పించుకునేవాళ్లు
ఎవ్వరూ ఉండరు,[d]
ఎందుకంటే, యెహోవాయే స్వయంగా
చెప్పాడు.
19 వాళ్లు నెగెబును, ఏశావు పర్వత
ప్రాంతాన్ని,
షెఫేలాను, ఫిలిష్తీయుల దేశాన్ని
స్వాధీనం చేసుకుంటారు.[e]
వాళ్లు ఎఫ్రాయిము భూముల్ని, సమరయ
భూముల్ని స్వాధీనం చేసుకుంటారు,[f]
బెన్యామీను గిలాదును స్వాధీనం
చేసుకుంటాడు.
20 ఈ ప్రాకారం[g] నుండి చెరగా
తీసుకెళ్లబడినవాళ్లకు,
అంటే ఇశ్రాయేలు ప్రజలకు సారెపతు[h]
వరకున్న కనానీయుల దేశం
ఇవ్వబడుతుంది.
యెరూషలేము నుండి చెరగా తీసుకెళ్లబడి
సెఫారాదులో ఉంటున్న ప్రజలు
నెగెబు నగరాల్ని స్వాధీనం
చేసుకుంటారు.[i]
21 ఏశావు పర్వత ప్రాంతానికి
తీర్పుతీర్చడానికి[j]
రక్షకులు సీయోను పర్వతం మీదికి
వెళ్తారు,
రాజ్యాధికారం యెహోవాది అవుతుంది.”[k]

11 *పదకోశం చూడండి.

18 *పంట కోసిన తర్వాత నేలమీద మిగిలే కాడల దుబ్బు.

a యిర్మీ 49:13
b మలా 1:3, 4
c 2రా 24:10, 16 యిర్మీ 52:28
d యోవే 3:3
e మీకా 4:11
f విలా 4:21
g జెక 1:15
h కీర్త 137:7 యెహె 25:12
i ఆమో 1:11
j యిర్మీ 30:7
k యిర్మీ 9:25, 26 యిర్మీ 25:32 యోవే 3:12, 14 మీకా 5:15
l యెహె 35:15
m యిర్మీ 25:17 యిర్మీ 49:12

2వ వరుస
a యోవే 2:32
b యెష 4:3 జెక 8:3
c యెష 14:2 ఆమో 9:11, 12
d యిర్మీ 49:17, 18 యెహె 35:15
e యెష 11:14 ఆమో 1:8 ఆమో 9:11, 12
f 2రా 17:24 యిర్మీ 31:5, 6
g కీర్త 122:6, 7
h 1రా 17:9
i యిర్మీ 13:19 యిర్మీ 33:13
j కీర్త 149:6, 7 యెహె 35:11
k కీర్త 22:28 జెక 14:9

# యోనా

విషయసూచిక


1 యోనా యెహోవా నుండి పారిపోవడానికి ప్రయత్నించడం (1-3)
యెహోవా భయంకరమైన తుఫానును రప్పించడం (4-6)
యోనానే విపత్తుకు కారణం (7-13)
యోనాను తుఫాను రేగిన సముద్రంలో పడేయడం (14-16)
పెద్ద చేప యోనాను మింగేయడం (17)

2 చేప కడుపులో నుండి యోనా ప్రార్థించడం (1-9)
చేప యోనాను నేలమీద కక్కివేయడం (10)

3 దేవునికి లోబడి యోనా నీనెవెకు వెళ్లడం (1-4)
యోనా సందేశం విని నీనెవెవాళ్లు పశ్చాత్తాపపడడం (5-9)
నీనెవెను నాశనం చేయకూడదని దేవుడు అనుకోవడం (10)

4 యోనాకు కోపం వచ్చి, చనిపోవాలని కోరుకోవడం (1-3)
యెహోవా యోనాకు కరుణను నేర్పించడం (4-11)
"నువ్వు అంతగా కోప్పడడం న్యాయమేనా?" (4)
సొర చెట్టుతో వస్తు పాఠం (6-10)


1 యెహోవా వాక్యం అమిత్తయి కుమారుడైన
యోనా*[a] దగ్గరికి వచ్చి ఇలా చెప్పింది:
2 "లేచి, మహా నగరమైన నీనెవెకు[b] వెళ్లి దానికి
వ్యతిరేకంగా తీర్పును ప్రకటించు. ఎందుకంటే
వాళ్ల చెడుతనం నా దృష్టికి వచ్చింది."
3 కానీ యోనా యెహోవా నుండి దూరంగా
తర్షీషుకు పారిపోవాలనుకున్నాడు; అతను
యొప్పేకు వెళ్లాడు, అక్కడ అతనికి తర్షీషుకు
వెళ్లే ఒక ఓడ కనిపించింది. అతను ప్రయాణం
కోసం డబ్బులిచ్చి, తర్షీషుకు వెళ్లే ఓడ ఎక్కాడు.
యెహోవాకు దూరంగా వెళ్లాలని అలా చేశాడు.
4 అప్పుడు యెహోవా సముద్రంలో పెద్ద
గాలి వీచేలా చేశాడు. దాంతో సముద్రంలో
ఎంత భయంకరమైన తుఫాను వచ్చిందంటే,
ఓడ దాదాపు బద్దలయ్యే పరిస్థితి వచ్చింది.
5 నావికులు చాలా భయపడిపోయి, వాళ్లలో
ప్రతీ ఒక్కరు సహాయం కోసం వాళ్లవాళ్ల దేవు
ళ్లను వేడుకోవడం మొదలుపెట్టారు. అంతేకాదు,
ఓడను తేలిక చేయడానికి అందులోని సరు
కుల్ని సముద్రంలోకి పడేయడం మొదలు
పెట్టారు.[c] అయితే యోనా ఓడ* అడుగుభా
గానికి వెళ్లి, అక్కడ పడుకొని గాఢనిద్రలోకి
జారుకున్నాడు. 6 ఓడ అధికారి యోనా దగ్గ
రికి వచ్చి, "నువ్వు నిద్రపోతున్నావేంటి? లే, నీ
దేవుణ్ణి వేడుకో! బహుశా సత్యదేవుడు మన
మీద కనికరం చూపిస్తాడేమో, అప్పుడు మనం
చావకుండా ఉంటాం" అని అన్నాడు.[a]
7 తర్వాత వాళ్లు ఒకరితోఒకరు ఇలా అను
కున్నారు: "రండి, ఈ విపత్తు ఎవరి వల్ల
వచ్చిందో తెలుసుకోవడానికి చీట్లు* వేద్దాం."[b]
వాళ్లు చీట్లు వేసినప్పుడు యోనా పేరున చీటి
పడింది.[c] 8 అప్పుడు వాళ్లు అతనితో ఇలా
అన్నారు: "ఎవరి వల్ల ఈ విపత్తు మా మీదికి
వచ్చిందో దయచేసి చెప్పు. నువ్వు ఏ పని
చేస్తావు? ఎక్కడి నుండి వచ్చావు? నీది ఏ దేశం?
నీ ప్రజలు ఎవరు?"
9 యోనా ఇలా చెప్పాడు: "నేను ఒక
హెబ్రీయుణ్ణి. పరలోక దేవుడైన యెహోవా పట్ల
భయభక్తులు గలవాణ్ణి.* సముద్రాన్ని, భూమిని
సృష్టించింది ఆయనే."
10 తర్వాత యోనా తాను యెహోవా నుండి
పారిపోతున్నానని చెప్పాడు. అది విన్నప్పుడు
వాళ్లు ఇంకా భయపడి, "నువ్వు ఎందుకలా
చేశావు?" అన్నారు. 11 అంతేకాదు, సము
ద్రంలో తుఫాను అంతకంతకు తీవ్రమౌతుండ

**1వ అధ్యా.**
a 2రా 14:25
లూకా 11:29, 30
b మత్త 12:41
c అపొ 27:18, 38

**2వ వరుస**
a యోనా 3:9
b సామె 16:33
సామె 18:18
c యెహో 7:14, 18
1స 14:42, 43

**1:1** *"పావురం" అని అర్థం. **1:5** *లేదా "అంతస్తులున్న ఓడ."
**1:7** *పదకోశం చూడండి. **1:9** *లేదా "ఆరాధించే వ్యక్తిని."

డంతో, “సముద్రం శాంతించాలంటే మేము
నీకేం చేయాలి?” అని అతన్ని అడిగారు.
**12** అప్పుడు యోనా ఇలా అన్నాడు: “నన్ను
ఎత్తి సముద్రంలో పడేయండి. అప్పుడు సముద్రం
శాంతిస్తుంది; నా వల్లే ఈ భయంకరమైన
తుఫాను మీ మీదికి వచ్చిందని నాకు తెలుసు.”
**13** అయితే, నావికులు చాలా కష్టపడి తెడ్లు
వేస్తూ ఓడను ఒడ్డుకు తీసుకురావడానికి
ప్రయత్నించారు. కానీ వాళ్ల వల్ల కాలేదు. ఎందు
కంటే, తుఫాను అంతకంతకు ఎక్కువౌతోంది.

**14** అప్పుడు వాళ్లు యెహోవాను ఇలా
వేడుకున్నారు: “యెహోవా, దయచేసి ఈ
మనిషి వల్ల మేము నశించిపోకుండా చూడు!
యెహోవా, నిర్దోషిని చంపామనే నేరం* మా
మీద మోపవద్దు, ఎందుకంటే ఇది నీ ఇష్టాను
సారంగా జరుగుతోంది.” **15** తర్వాత వాళ్లు
యోనాను ఎత్తి సముద్రంలో పడేశారు; దాంతో
సముద్రం నిమ్మళించింది. **16** అది చూసి
వాళ్లు యెహోవాకు ఎంతో భయపడ్డారు.[a] వాళ్లు
యెహోవాకు ఒక బలి అర్పించి, మొక్కుబడులు
చేసుకున్నారు.

**17** అప్పుడు యెహోవా యోనాను మింగ
డానికి ఒక పెద్ద చేపను పంపించాడు. యోనా ఆ
చేప కడుపులో మూడు పగళ్లు, మూడు రాత్రులు
ఉన్నాడు.[b]

**2** అప్పుడు యోనా చేప కడుపులో నుండి
తన దేవుడైన యెహోవాకు ప్రార్థిం
చాడు.[c] **2** అతను ఇలా ప్రార్థించాడు:

“నేను బాధలో ఉండగా యెహోవాను
వేడుకున్నాను, ఆయన నాకు
జవాబిచ్చాడు.[d]
సహాయం కోసం నేను సమాధి*
గర్భంలో# నుండి మొరపెట్టాను.[e]
నువ్వు నా స్వరం విన్నావు.
**3** నువ్వు నన్ను అగాధంలోకి, సముద్రగర్భం
లోకి విసిరేసినప్పుడు
ప్రవాహాలు నన్ను చుట్టుముట్టాయి.[f]
నీ తరంగాలన్నీ, అలలన్నీ నన్ను
ముంచెత్తాయి.[g]
**4** ‘నీ కళ్లముందు నుండి నేను
వెలివేయబడ్డానే!
మళ్లీ నీ పవిత్ర ఆలయాన్ని చూసేదెలా?’
అని నేను అనుకున్నాను.
**5** నా ప్రాణం పోయేంతగా నీళ్లు నన్ను
చుట్టుముట్టాయి;[a]
అగాధ జలాలు నన్ను కప్పేశాయి.
సముద్రపు నాచు నా తలకు చుట్టుకుంది.
**6** పర్వతాల పునాదుల వరకు నేను
మునిగిపోయాను.
భూమి శాశ్వతంగా నా మీద తలుపులు
మూసేసింది.
అయితే యెహోవా, నా దేవా,
సమాధిలో* నుండి నువ్వు నన్ను
సజీవుడిగా పైకి తెచ్చావు.[b]
**7** నా ప్రాణం పోతుండగా నేను యెహోవాను
గుర్తుచేసుకున్నాను.[c]
అప్పుడు నా ప్రార్థన నీ దగ్గరికి, నీ పవిత్ర
ఆలయంలోకి చేరింది.[d]
**8** వ్యర్థమైన విగ్రహాల్ని పూజించేవాళ్లు తమ
మీద విశ్వసనీయ ప్రేమ చూపిస్తున్న
వ్యక్తిని విడిచిపెడతారు.*
**9** కానీ నేను మాత్రం నీకు కృతజ్ఞతలు
చెల్లిస్తాను, నీకు బలి అర్పిస్తాను.
నేను ఏమి మొక్కుకున్నానో అది
తీరుస్తాను.[e]
రక్షణ యెహోవా నుండే వస్తుంది.”[f]

**10** అంతలో యెహోవా ఆ చేపకు ఆజ్ఞ ఇవ్వ
డంతో అది యోనాను ఒడ్డు మీద కక్కేసింది.

**3** అప్పుడు యెహోవా వాక్యం రెండోసారి
యోనా దగ్గరికి వచ్చి ఇలా చెప్పింది:[g]
**2** “లేచి మహా నగరమైన నీనెవెకు[h] వెళ్లి, నేను
నీకు చెప్పే సందేశాన్ని దానికి ప్రకటించు.”

**3** కాబట్టి యోనా లేచి యెహోవా మాటకు
లోబడి నీనెవెకు[i] వెళ్లాడు.[j] నీనెవె చాలా పెద్ద
నగరం,* కాలినడకన మూడురోజులు నడిచేంత
పెద్దది. **4** యోనా నగరంలోకి ప్రవేశించి, ఒక

**1:14** *అక్ష., “నిర్దోషి రక్తాన్ని.” **2:2** *లేదా “షియోల్,” అంటే మానవజాతి సాధారణ సమాధి. పదకోశం చూడండి. #లేదా “లోతుల్లో.”

**2:6** *అక్ష., “గోతిలో.” **2:8** *లేదా “తమ విశ్వసనీయతను విడిచిపెడతారు” అయ్యుంటుంది. **3:3** *అక్ష., “దేవుని దృష్టికి గొప్ప నగరం.”

**1వ అధ్యా.**
a దాని 6:26, 27
b మత్త 12:39, 40
మత్త 16:4
లూకా 11:29, 30

**2వ అధ్యా.**
c కీర్త 91:14, 15
మత్త 12:40
d కీర్త 120:1
e కీర్త 130:1, 2
f కీర్త 69:1
g కీర్త 42:7

**2వ వరుస**
a కీర్త 69:1
b కీర్త 16:10
కీర్త 30:3
యెష 38:17
అపొ 2:31
c కీర్త 142:2, 3
కీర్త 143:4, 5
d కీర్త 18:6
e కీర్త 50:14
f కీర్త 3:8
యెష 12:2

**3వ అధ్యా.**
g యోనా 1:1, 2
h ఆది 10:8, 11
నహూ 1:1
జెఫ 2:13
i ఆది 10:8, 11
j యోనా 2:9

రోజు నడిచేంత దూరం వెళ్లి, “ఇంకో 40 రోజుల్లో
నీనెవె నాశనం చేయబడుతుంది” అని ప్రకటిం
చడం మొదలుపెట్టాడు.
5 అప్పుడు నీనెవె ప్రజలు దేవుని మీద
విశ్వాసం ఉంచారు.[a] వాళ్లు ఉపవాసాన్ని ప్రక
టించి, సామాన్యుల నుండి గొప్పవాళ్ల వరకు
అందరూ గోనెపట్ట కట్టుకున్నారు. 6 నీనెవె
రాజుకు ఆ సందేశం చేరినప్పుడు అతను తన
సింహాసనం మీద నుండి లేచి, రాజవస్త్రాన్ని
తీసేసి గోనెపట్ట కట్టుకుని బూడిదలో కూర్చు
న్నాడు. 7 అంతేకాదు అతను నీనెవె అంతటా
ఈ ప్రకటన జారీచేశాడు:

“రాజు, అతని అధికారులు ఆజ్ఞాపించేది ఏమి
టంటే, ఏ మనిషి గానీ, జంతువు గానీ, పశు
వులు గానీ, గొర్రెలు-మేకలు గానీ అస్సలు
ఏమీ తినకూడదు. ఎవ్వరూ ఆహారం తిన
కూడదు, నీళ్లు కూడా తాగకూడదు. 8 మను
షులు, జంతువులు అందరూ గోనెపట్ట కట్టుకో
వాలి; వాళ్లు దేవుణ్ణి మనస్ఫూర్తిగా వేడుకోవాలి.
తమ చెడు మార్గాల్ని విడిచిపెట్టాలి, హానికరమైన
ప్రవర్తన మానేయాలి. 9 ఒకవేళ సత్యదేవుడు
తాను చేయాలనుకుంటున్న దానిగురించి ఇంకో
సారి ఆలోచించుకుని* తన కోపాగ్నిని చల్లార్చు
కుంటాడేమో, అప్పుడు మనం నాశనమవకుండా
ఉంటాం.”

10 వాళ్లు ఏమి చేశారో, వాళ్లు ఎలా తమ
చెడు మార్గాల్ని విడిచిపెట్టారో[b] సత్యదేవుడు
చూసినప్పుడు ఆయన వాళ్ల మీదికి తీసుకొస్తా
నని చెప్పిన విపత్తు గురించి ఇంకోసారి ఆలోచిం
చాడు.* ఆయన వాళ్ల మీదికి ఆ విపత్తును తీసు
కురాలేదు.[c]

4 కానీ అది యోనాకు అస్సలు నచ్చ
లేదు, అతనికి విపరీతమైన కోపం వచ్చింది.
2 కాబట్టి అతను యెహోవాకు ఇలా ప్రార్థిం
చాడు: “యెహోవా, ఇలా జరుగుతుందని నా
దేశంలో ఉన్నప్పుడే నాకు తెలుసు కదా.
అందుకే నేను ముందే తర్షీషుకు పారిపోవాలని
చూశాను;[d] ఎందుకంటే నువ్వు కనికరం,*
కరుణ గల దేవుడివని, ఓర్పును,# ఎంతో విశ్వ
సనీయ ప్రేమను చూపిస్తావని,[a] మనసు మార్చు
కుని విపత్తును తీసుకురావని నాకు తెలుసు.
3 యెహోవా, దయచేసి నా ప్రాణం తీసేయి.
నేను బ్రతకడం కన్నా చావడం మేలు.”[b]

4 అప్పుడు యెహోవా ఇలా అడిగాడు:
“నువ్వు అంతగా కోప్పడడం న్యాయమేనా?”

5 తర్వాత యోనా నగరం బయటికి వెళ్లి, నగ
రానికి తూర్పు వైపున కూర్చున్నాడు. అక్కడ తన
కోసం ఒక పందిరి వేసుకుని, ఆ నగరానికి ఏమి
జరుగుతుందో చూద్దామని ఆ పందిరి నీడలో
కూర్చున్నాడు.[c]

6 అప్పుడు యెహోవా దేవుడు ఒక సొర
చెట్టును* యోనాకు పైగా పెరిగేలా చేశాడు.
అతని తలకు నీడనిచ్చి, అతని చికాకును తగ్గించ
డానికి అలా చేశాడు. యోనా ఆ సొర చెట్టును
చూసి ఎంతో సంతోషించాడు.

7 అయితే మర్నాడు ఉదయం సత్యదేవుడు
ఒక పురుగును పంపించాడు, అది సొర చెట్టును
తొలచడంతో ఆ చెట్టు వాడిపోయింది. 8 ఎండ
మొదలైనప్పుడు, దేవుడు తూర్పు నుండి వడగాలి
కూడా వీచేలా చేశాడు. యోనా తలకు ఎండ
బాగా తగిలి సొమ్మసిల్లిపోయాడు. చనిపోవాలని
అతను అదేపనిగా కోరుకున్నాడు, “నేను బ్రత
కడం కన్నా చావడం మేలు” అని అతను అను
కుంటూ ఉన్నాడు.[d]

9 దేవుడు యోనాను ఇలా అడిగాడు: “సొర
చెట్టు విషయంలో నువ్వు అంతగా కోప్పడడం
న్యాయమేనా?”[e]

దానికి అతను, “నేను కోప్పడడం న్యాయమే.
నాకు చచ్చిపోవాలన్నంత కోపం వస్తోంది”
అన్నాడు. 10 అయితే యెహోవా ఇలా
అన్నాడు: “నువ్వు కష్టపడకుండా, పెంచకుండా,
ఒక్క రాత్రిలో పెరిగి ఒక్క రాత్రిలో చచ్చి
పోయిన సొర చెట్టు విషయంలోనే నువ్వు
ఇంత బాధపడుతున్నావే. 11 మరి కనీసం
మంచిచెడులు తెలియని* 1,20,000 కన్నా
ఎక్కువమంది ప్రజలు, అలాగే వాళ్ల విస్తారమైన
పశువులు ఉన్న నీనెవె మహా నగరం[f] విష
యంలో నేను బాధపడవద్దా?”[g]

3:9 *లేదా “మనసు మార్చుకుని.” 3:10 *లేదా “మనసు మార్చుకున్నాడు.” 4:2 *లేదా “దయ.” #లేదా “కోప్పడే విషయంలో నిదానిస్తావని.”

4:6 *లేదా “ఆముదం చెట్టు” అయ్యుంటుంది. 4:11 *లేదా “తమ కుడిచేతికి, ఎడమచేతికి తేడా తెలియని.”

**3వ అధ్యా.**
a నిర్గ 9:20, మత్త 12:41, లూకా 11:32
b లూకా 11:32
c యిర్మీ 18:7, 8, యెహె 18:21-23, యోనా 4:2

**4వ అధ్యా.**
d యోనా 1:3

**2వ వరుస**
a నిర్గ 34:6, కీర్త 78:38, కీర్త 86:5, కీర్త 145:8
b సం 11:11, 15, 1రా 19:2, 4, యోబు 6:8, 9
c యోనా 3:4
d యోనా 4:3
e యోనా 4:4
f యోనా 3:3
g కీర్త 36:6, కీర్త 145:9

# మీకా

విషయసూచిక

1 సమరయ, యూదా మీద తీర్పు (1-16)
పాపాలు, తిరుగుబాటు వల్ల సమస్యలు (5)
2 అణచివేసే వాళ్లకు శ్రమ! (1-11)
ఇశ్రాయేలును మళ్లీ ఐక్యంగా సమకూర్చడం (12, 13)
దేశం ప్రజలతో సందడిసందడిగా ఉంటుంది (12)
3 నాయకుల్ని, ప్రవక్తల్ని ఖండించడం (1-12)
యెహోవా పవిత్రశక్తివల్ల మీకా బలం పొందడం (8)
యాజకులు డబ్బు కోసం బోధిస్తున్నారు (11)
యెరూషలేము శిథిలాల కుప్పలుగా అవుతుంది (12)
4 యెహోవా పర్వతం ఎత్తుగా ఎత్తబడుతుంది (1-5)
ఖడ్గాల్ని నాగటి నక్కులుగా (3)
'మనం యెహోవాను అనుసరిస్తాం' (5)
పూర్వస్థితికి వచ్చిన సీయోను బలంగా తయారౌతుంది (6-13)
5 ఒక పరిపాలకుని గొప్పతనం భూమంతటా వ్యాపిస్తుంది (1-6)
ఆ పరిపాలకుడు బేత్లెహేము నుండి వస్తాడు (2)
మిగిలినవాళ్లు మంచులా, సింహంలా ఉంటారు (7-9)
దేశం శుభ్రం చేయబడుతుంది (10-15)
6 ఇశ్రాయేలు మీద దేవుని వ్యాజ్యం (1-5)
యెహోవా ఏమి అడుగుతున్నాడు? (6-8)
న్యాయం, విశ్వసనీయత, అణకువ (8)
ఇశ్రాయేలు అపరాధం, శిక్ష (9-16)
7 ఇశ్రాయేలీయుల దిగజారిన స్థితి (1-6)
సొంత ఇంటివాళ్లే శత్రువులౌతారు (6)
"దేవుని కోసం ఓపిగ్గా వేచివుంటాను" (7)
దేవుని ప్రజల నింద తొలగిపోవడం (8-13)
మీకా ప్రార్థన, దేవుణ్ణి స్తుతించడం (14-20)
యెహోవా జవాబు (15-17)
'యెహోవా లాంటి దేవుడు ఎవరు?' (18)

1 యోతాము,[a] ఆహాజు,[b] హిజ్కియా[c] అనే
యూదా రాజుల కాలంలో[d] మోరష్తీకి
చెందిన మీకా* దగ్గరికి వచ్చిన యెహోవా
వాక్యం;[e] అతను సమరయ గురించి, యెరూష
లేము గురించి ఈ దర్శనం చూశాడు:
2 "సమస్త దేశాల ప్రజలారా, వినండి!
భూమీ, అందులోని సమస్తమా,
జాగ్రత్తగా ఆలకించండి,
సర్వోన్నత ప్రభువైన యెహోవా,
తన పవిత్ర ఆలయంలో ఉన్న యెహోవా
మీ మీద సాక్షిగా ఉండాలి.[a]
3 ఇదిగో! యెహోవా తన నివాస
స్థలం నుండి బయల్దేరుతున్నాడు;
ఆయన కిందికి దిగివచ్చి భూమి
ఎత్తైన స్థలాల మీద నడుస్తాడు.
4 అగ్నికి మైనం కరిగినట్టు,
ఏటవాలు చోటు నుండి నీళ్లు కిందికి
జారినట్టు,
ఆయన కాళ్ల కింద పర్వతాలు
కరిగిపోతాయి,[b]
లోయలు చీలిపోతాయి.

1:1 *ఇది మిఖాయేలుకు లేదా మీకాయాకు సంక్షిప్త రూపం. దీనికి "యెహోవా వంటి వాడు ఎవడు?" అని అర్థం.

1వ అధ్యా.
a 2రా 15:32-34 2ది 27:1, 2
b 2రా 16:1, 2
c 2రా 18:1-3 2ది 29:1, 2
d యెష 1:1 హోషే 1:1
e యిర్మీ 26:18

2వ వరుస
a కీర్త 50:7
b న్యా 5:5 కీర్త 97:5

5 ఇదంతా యాకోబు తిరుగుబాటు వల్లే,
ఇశ్రాయేలు ఇంటివాళ్ల పాపాల వల్లే.[a]
యాకోబు తిరుగుబాటుకు కారణం
ఎవరు?
సమరయ కాదా?[b]
యూదా ఉన్నత స్థలాలకు బాధ్యులు
ఎవరు?[c]
యెరూషలేము కాదా?
6 నేను సమరయను మైదానంలోని
శిథిలాల కుప్పగా,
ద్రాక్షతోటలు నాటే స్థలంగా చేస్తాను;
దాని రాళ్లను లోయలో పారేస్తాను,*
దాని పునాదులు బయటికి కనిపించేలా
చేస్తాను.
7 దాని చెక్కుడు విగ్రహాలన్నీ ముక్కలు
ముక్కలుగా పగలగొట్టబడతాయి,[d]
వేశ్యగా ఆమె సంపాదించిన కానుకలన్నీ
అగ్నిలో కాల్చేయబడతాయి.[e]
ఆమె విగ్రహాలన్నిటినీ నేను నాశనం
చేస్తాను.
వ్యభిచారం చేసి సంపాదించిన డబ్బుతో
ఆమె వాటిని పోగుచేసుకుంది,
అవి మళ్లీ వేశ్యలకు జీతం అవుతాయి."
8 అందుకే నేను ఏడుస్తాను, రోదిస్తాను;[f]
వట్టి కాళ్లతో, దిగంబరంగా నడుస్తాను.[g]
నా ఏడ్పు నక్కల ఊలలా ఉంటుంది,
నా మూలుగు నిప్పుకోళ్ల మూలుగులా
ఉంటుంది.
9 ఆమె గాయం మాననిది;[h]
అది యూదాకు కూడా తగిలింది.[i]
ఆ తెగులు నా ప్రజల నగర ద్వారమైన
యెరూషలేము వరకు వ్యాపించింది.[j]
10 "దాని గురించి గాతులో ప్రకటించకండి;
అస్సలు ఏడ్వకండి.
బేత్-అఫ్రలో* మట్టిలో పడి దొర్లండి.
11 షాఫీరు నివాసులారా,* దిగంబరులై
సిగ్గుపడుతూ వెళ్లిపోండి.
జయనాను నివాసులు* బయల్దేరలేదు.
బేతేజెలులో ఏడ్పు వినిపిస్తుంది, అది ఇక
మీకు మద్దతు ఇవ్వదు.
12 మారోతు నివాసులు* మంచి జరుగుతుం
దని ఎదురుచూశారు,
కానీ యెహోవా నుండి యెరూషలేము
ద్వారం దగ్గరికి ఆపద వచ్చింది.
13 లాకీషు[a] నివాసులారా,* రథానికి
గుర్రాలు కట్టండి.
సీయోను కూతురి పాపానికి
కారణం మీరే,
ఎందుకంటే, ఇశ్రాయేలు తిరుగుబాట్లు
మీలో కనిపించాయి.[b]
14 మీరు మోరెషెత్-గాతుకు వీడ్కోలు
కానుకలు ఇస్తారు.
అక్జీబు[c] ఇళ్లు ఇశ్రాయేలు రాజుల్ని
మోసం చేశాయి.
15 మారేషా[d] నివాసులారా,* విజేతను#
నేను మీ దగ్గరికి తీసుకొస్తాను.[e]
ఇశ్రాయేలు మహిమ అదుల్లాము[f] వరకు
వ్యాపిస్తుంది.
16 మీ ప్రియమైన పిల్లల కోసం మీ
వెంట్రుకల్ని గొరిగించుకొని తలల్ని
బోడి చేసుకోండి.
మీ తలల్ని గద్దలా బోడి చేసుకోండి.
ఎందుకంటే వాళ్లను మీ దగ్గర నుండి
బందీలుగా తీసుకెళ్లారు."[g]

**2** "హానికరమైన పన్నాగాలు
పన్నేవాళ్లకు శ్రమ,
మంచాల మీద పడుకుని కుట్రలు
పన్నేవాళ్లకు శ్రమ!
తెల్లవారగానే వాళ్లు వాటిని అమలు
చేస్తారు,
ఎందుకంటే, అలా చేసే శక్తి
వాళ్లకు ఉంది.[h]
2 వాళ్లు భూముల్ని ఆశించి వాటిని
ఆక్రమించుకుంటారు;[i]
ఇళ్లను లాక్కుంటారు;

1:6 *అక్ష., "కుమ్మరిస్తాను." 1:10 *లేదా "అఫ్ర ఇంటిలో." 1:11, 13, 15 *అక్ష., "నివాసురాలా."

1:11, 12 *అక్ష., "నివాసురాలు." 1:15 #లేదా "ఆక్రమించేవాణ్ణి."

**1వ అధ్యా.**
a 2రా 17:7, 8
b హోషే 7:1
c 2రా 16:2, 4
d లేవీ 26:30 హోషే 8:6
e హోషే 2:5 హోషే 9:1
f యిర్మీ 4:19
g యెష 20:2
h యెష 1:5, 6 యిర్మీ 15:18
i 2రా 18:13 యెష 8:7, 8
j 2ది 32:2 మీకా 1:12

**2వ వరుస**
a యెహో 15:20, 39 2రా 18:14
b 1రా 14:16 2రా 16:2, 3 యిర్మీ 3:8
c యెహో 15:20, 44
d 2ది 11:5, 8
e యెష 7:17
f నెహె 11:25, 30
g ద్వితీ 28:41 2రా 17:6 యెష 39:7

**2వ అధ్యా.**
h 1రా 21:7
i నిర్గ 20:17 1రా 21:2 యెష 5:8

మోసంతో ఒక మనిషి ఇంటిని,
అతని వారసత్వ ఆస్తిని కాజేస్తారు.[a]
3 కాబట్టి యెహోవా ఇలా చెప్తున్నాడు:
‘మీ మీదికి ఒక విపత్తు రప్పించాలని
అనుకుంటున్నాను,[b] దాని నుండి
మీరు తప్పించుకోలేరు.[c]
ఇక మీదట మీరు గర్వంగా నడవరు,[d]
ఎందుకంటే అది విపత్తు వచ్చే
సమయం.[e]
4 ఆ రోజున ప్రజలు మీ గురించి ఒక
సామెత చెప్పుకుంటారు,
వాళ్లు మీ గురించి బోరున విలపిస్తారు.[f]
వాళ్లు ఇలా అంటారు: “మనం పూర్తిగా
నాశనమైపోయాం![g]
ఆయన మన ప్రజల భూమిని చేతులు
మారేలా చేశాడు—దాన్ని మన దగ్గర
నుండి తీసేసుకున్నాడు![h]
మన పొలాల్ని అవిశ్వాసికి ఇచ్చేశాడు.”
5 కాబట్టి, యెహోవా సమాజంలో భూమిని
పంచడానికి,
కొలనూలుతో కొలిచేవాళ్లు మీలో
ఎవ్వరూ ఉండరు.
6 “ప్రకటించడం ఆపండి!” అని వాళ్లు
చాటిస్తారు.
“వాళ్లు ఈ విషయాలు
ప్రకటించకూడదు;
మనకు అవమానం ఎదురవ్వదు!”
7 యాకోబు ఇంటివాళ్లారా,
ప్రజలు, “యెహోవా పవిత్రశక్తికి
ఓపిక నశించిందా?
ఇవి ఆయన పనులా?” అని
అంటున్నారు.
నిజాయితీగా నడుచుకునేవాళ్లకు
నా మాటలు మేలు చేయవా?
8 కానీ ఈ మధ్య నా ప్రజలే శత్రువుల్లా
నా మీదికి లేచారు.
యుద్ధం నుండి తిరిగొస్తున్నవాళ్లలా
ధైర్యంగా వెళ్తున్నవాళ్ల ఒంటి
మీది నుండి
వస్త్రంతోపాటు* విలువైన ఆభరణాన్ని
మీరు బాహాటంగా లాక్కుంటున్నారు.
9 మీరు నా ప్రజల్లోని స్త్రీలను ఆహ్లాద
కరమైన తమ ఇళ్లల్లో నుండి
గెంటేస్తున్నారు;
వాళ్ల పిల్లల నుండి మీరు నా వైభవాన్ని
శాశ్వతంగా తీసేస్తున్నారు.
10 లేచి వెళ్లండి, ఇది విశ్రాంతి తీసుకునే
చోటు కాదు.
అపవిత్రత వల్ల[a] నాశనం, దుఃఖకరమైన
నాశనం కలగబోతుంది.[b]
11 ఒక వ్యక్తి వ్యర్థంగా, మోసపూరితంగా
నడుచుకుంటూ,
“నేను మీకు ద్రాక్షారసం గురించి, మద్యం
గురించి ప్రకటిస్తాను” అని అబద్ధం
చెప్తుంటే,
అతను కేవలం ఈ ప్రజల్ని మెప్పించాలని
చూసే ప్రచారకుడు మాత్రమే![c]
12 యాకోబూ, మిమ్మల్నందర్నీ నేను
తప్పకుండా సమకూరుస్తాను;
ఇశ్రాయేలీయుల్లో మిగిలినవాళ్లను నేను
ఖచ్చితంగా పోగుచేస్తాను.[d]
దొడ్డిలోని గొర్రెల్లా, పచ్చికబయళ్లలో
ఉన్న మందలా,[e]
వాళ్లను ఐక్యం చేస్తాను;
అప్పుడు ఆ స్థలం ప్రజలతో సందడి
సందడిగా ఉంటుంది.’[f]
13 ప్రాకారాన్ని పగలగొట్టే వ్యక్తి వాళ్లకు
ముందుగా వెళ్తాడు;
వాళ్లు నగర ద్వారాన్ని పగలగొట్టి
దానిలో నుండి బయటికి వెళ్తారు.[g]
వాళ్ల రాజు వాళ్ల ముందు నడుస్తాడు,
యెహోవాయే వాళ్లను నడిపిస్తాడు.”[h]

## 3

నేను ఇలా అన్నాను: “యాకోబు
పెద్దలారా,
ఇశ్రాయేలు ఇంటి అధిపతులారా,
దయచేసి వినండి.[i]
మీకు న్యాయం తెలిసుండాలి కదా?

2:8 *లేదా “వస్త్రం నుండి” అయ్యుంటుంది.

**2వ అధ్యా.**
a యిర్మీ 22:17 యెహె 22:12, 29
b యిర్మీ 18:11
c ఆమో 2:14
d యెష 2:11
e ఆమో 5:13
f యిర్మీ 9:10 విలా 1:1
g యెష 6:11 యిర్మీ 25:9 జెఫ 1:2
h 2రా 17:23

**2వ వరుస**
a కీర్త 106:38, 39
b యిర్మీ 9:19 యిర్మీ 10:18
c 1రా 22:6, 8 యెష 9:15, 16 యిర్మీ 6:13, 14 యెహె 13:2, 3
d యెష 11:11 యిర్మీ 23:3 యిర్మీ 31:7, 8 మీకా 4:6
e యెహె 34:11
f యెహె 36:38 జెక 8:22
g యెష 62:10
h యెష 49:10 యెష 52:12

**3వ అధ్యా.**
i మీకా 3:9

2 కానీ మీరు మంచిని
అసహ్యించుకుంటూ,[a] చెడును
ప్రేమిస్తున్నారు;[b]
నా ప్రజల చర్మాన్ని ఒలిచేసి,
వాళ్ల ఎముకల మీది మాంసాన్ని
చీల్చేస్తున్నారు.[c]
3 అంతేకాదు, మీరు నా ప్రజల మాంసాన్ని
తింటున్నారు;[d]
వాళ్ల చర్మాన్ని ఒలిచేస్తున్నారు,
వాళ్ల ఎముకల్ని నలగ్గొట్టి,
వంటపాత్రలో* వండిన మాంసంలా
వాటిని ముక్కలుముక్కలు చేస్తున్నారు.[e]
4 ఆ సమయంలో వాళ్లు సహాయం కోసం
యెహోవాకు ప్రార్థిస్తారు,
కానీ ఆయన వాళ్లకు జవాబివ్వడు.
వాళ్ల చెడ్డపనుల్ని బట్టి,[f]
ఆ సమయంలో ఆయన వాళ్లకు
కనిపించకుండా తన ముఖాన్ని
తిప్పుకుంటాడు.[g]
5 నా ప్రజల్ని తప్పుదారి పట్టిస్తూ,
తినడానికి ఏమైనా ఇచ్చినప్పుడు,*[h]
'శాంతి!' అని అంటూ,[i]
తమ నోట్లో ఏమీ పెట్టనివాళ్ల మీద
యుద్ధం ప్రకటించే
ప్రవక్తలకు వ్యతిరేకంగా[j] యెహోవా ఇలా
చెప్తున్నాడు:
6 'మీకు రాత్రి ఉంటుంది;[k] దర్శనం
కలగదు;[l]
మీకు చీకటి మాత్రమే ఉంటుంది,
మీరు సోదె చెప్పరు.
ప్రవక్తల మీద సూర్యుడు అస్తమిస్తాడు,
వాళ్లకు పగలు చీకటిగా మారుతుంది.[m]
7 దర్శనాలు చూసేవాళ్లు
అవమానించబడతారు,[n]
సోదె చెప్పేవాళ్లు నిరాశపడతారు.
దేవుని నుండి ఏ జవాబూ రాదు కాబట్టి
వాళ్లంతా తమ నోటిని* కప్పుకోవాల్సి
వస్తుంది.' "
8 నా విషయానికొస్తే, యాకోబుకు తన
తిరుగుబాటు గురించి, ఇశ్రాయేలుకు
తన పాపం గురించి చెప్పడానికి,
యెహోవా పవిత్రశక్తి నాలో బలాన్ని,
న్యాయాన్ని, ధైర్యాన్ని నింపింది.
9 యాకోబు ఇంటి పెద్దలారా,
ఇశ్రాయేలు ఇంటి అధిపతులారా,
దయచేసి ఇది వినండి.[a]
మీరు న్యాయాన్ని అసహ్యించుకుం
టున్నారు, తిన్నగా ఉన్నవాటన్నిటినీ
వంకరగా మారుస్తున్నారు,[b]
10 మీరు సీయోనును రక్తపాతంతో,
యెరూషలేమును అవినీతితో
కడుతున్నారు.[c]
11 దాని నాయకులు లంచం తీసుకుని
తీర్పుతీరుస్తున్నారు,[d]
యాజకులు డబ్బుల కోసం
బోధిస్తున్నారు,[e]
ప్రవక్తలు వెండి* కోసం సోదె
చెప్తున్నారు.[f]
అయినా వాళ్లు యెహోవా మీద
ఆధారపడుతున్నామని చెప్పుకుంటూ,
"యెహోవా మనకు తోడుగా లేడా?[g]
మన మీదికి ఏ విపత్తూ రాదు" అని
అంటున్నారు.[h]
12 కాబట్టి మీ వల్లే,
సీయోను ఒక పొలంలా
దున్నబడుతుంది,
యెరూషలేము శిథిలాల కుప్పల్లా
మారుతుంది,[i]
మందిర* పర్వతం అడవిలోని
ఎత్తైన స్థలాల్లా అవుతుంది.[j]

4 ఆ రోజుల చివర్లో,*
యెహోవా మందిర పర్వతం[k]
పర్వత శిఖరాల పైన దృఢంగా
స్థాపించబడుతుంది,

3:3 *లేదా "వెడల్పాటి మూతిగల వంటపాత్రలో." 3:5 *లేదా "నమలడానికి ఏదైనా ఉన్నప్పుడు" అయ్యుంటుంది. 3:7 *లేదా "మీసాన్ని."

3:11 *లేదా "డబ్బు." 3:12 *లేదా "ఆలయ." 4:1 *లేదా "చివరి రోజుల్లో."

**3వ అధ్యా.**
a 1రా 22:8; ఆమో 5:10
b 2ది 19:2
c యెహె 22:27; ఆమో 8:4; జెఫ 3:3
d యెహె 34:2, 3
e యెష 3:15
f ద్వితీ 31:17, 18; యెష 1:15; యెష 3:11
g విలా 3:44
h యెహె 13:19; యెహె 34:2
i యిర్మీ 23:16, 17; యెహె 13:10
j యెష 9:15, 16; యెష 56:10
k యిర్మీ 13:16
l కీర్త 74:9; యెహె 13:23
m యెష 59:9, 10; ఆమో 8:9
n యెష 29:10

**2వ వరుస**
a మీకా 3:1
b ద్వితీ 27:19; యిర్మీ 5:28
c యిర్మీ 22:13
d యెష 1:23; యెష 5:20, 23; యెహె 22:12
e యిర్మీ 6:13
f యెష 56:10, 11
g యెష 48:1, 2; యిర్మీ 7:4
h ఆమో 9:10
i కీర్త 79:1
j యిర్మీ 26:18

**4వ అధ్యా.**
k యెష 11:9; జెక 8:3

కొండల కన్నా ఎత్తుగా ఎత్తబడుతుంది,
దేశదేశాల ప్రజలు ప్రవాహంలా అక్కడికి వస్తారు.[a]
2 ఎన్నో దేశాల ప్రజలు వచ్చి ఇలా చెప్పుకుంటారు:
“రండి, మనం యెహోవా పర్వతం మీదికి,
యాకోబు దేవుని మందిరానికి వెళ్దాం.[b]
ఆయన తన మార్గాల గురించి మనకు బోధిస్తాడు,
మనం ఆయన త్రోవల్లో నడుద్దాం.”
ఎందుకంటే, సీయోనులో నుండి ధర్మశాస్త్రం,*
యెరూషలేములో నుండి యెహోవా వాక్యం బయల్దేరతాయి.
3 ఆయన అనేక దేశాల ప్రజల మధ్య న్యాయం తీరుస్తాడు,[c]
దూరాన ఉన్న బలమైన దేశాలకు సంబంధించిన విషయాల్ని చక్కదిద్దుతాడు.*
వాళ్లు తమ ఖడ్గాల్ని నాగటి నక్కులుగా
తమ ఈటెల్ని మచ్చుకత్తులుగా# సాగగొడతారు.[d]
దేశం మీదికి దేశం ఖడ్గం ఎత్తదు,
వాళ్లిక యుద్ధం చేయడం నేర్చుకోరు.[e]
4 వాళ్లలో ప్రతీ ఒక్కరు తమ ద్రాక్షచెట్టు కింద, తమ అంజూర చెట్టు కింద కూర్చుంటారు,*[f]
ఎవ్వరూ వాళ్లను భయపెట్టరు,[g]
ఎందుకంటే సైన్యాలకు అధిపతైన యెహోవాయే ఈ మాట చెప్పాడు.
5 ప్రజలందరూ తమతమ దేవుళ్లను అనుసరిస్తారు,*
మనమైతే శాశ్వతకాలం మన దేవుడైన యెహోవాను అనుసరిస్తాం.#[h]

4:2 *లేదా “ఉపదేశం.” 4:3 *లేదా “సరిదిద్దుతాడు.” #అంటే, మొక్కల్ని కత్తిరించే కత్తెరలు. 4:4 *లేదా “నివసిస్తారు.” 4:5 *అక్ష., “దేవుళ్ల పేరున నడుస్తారు.” #అక్ష., “యెహోవా పేరున నడుస్తాం.”

**4వ అధ్యా.**
a కీర్త 86:9 యెష 2:2-4 యెష 60:3 ప్రక 15:4
b యిర్మీ 31:6 జెక 8:20, 21
c 1స 2:10 కీర్త 96:13 యెష 51:4, 5
d హోషే 2:18 జెక 9:10
e కీర్త 72:7 యెష 9:7 యెష 60:18
f జెక 3:10
g యెష 54:14 యెహె 34:25 యెహె 39:25, 26
h జెక 10:12

**2వ వరుస**
a కీర్త 147:2 యెష 56:8 యెహె 34:12, 16 యెహె 37:21 జెఫ 3:19
b యెష 10:21 మీకా 2:12 మీకా 7:18
c యెష 60:22
d 2స 5:7
e ఓబ 21
f జెక 9:9
g యిర్మీ 30:6
h 2రా 20:18 2ది 36:17, 20
i యెష 45:13 జెక 2:7
j కీర్త 107:2, 3 యెష 48:20 యిర్మీ 15:21

6 యెహోవా ఇలా ప్రకటిస్తున్నాడు:
“ఆ రోజున,
నేను గాయపర్చిన ప్రజలతో సహా
కుంటుతున్న వాళ్లను* సమకూరుస్తాను,[a]
చెదిరిపోయిన వాళ్లను* పోగుచేస్తాను.
7 కుంటుతున్న వాళ్లను ఒక శేషంగా చేస్తాను,[b]
దూరంగా వెళ్లగొట్టబడిన వాళ్లను బలమైన జనంగా చేస్తాను;[c]
అప్పుడు యెహోవా సీయోను పర్వతం నుండి
యుగయుగాలు వాళ్ల మీద రాజుగా పరిపాలిస్తాడు.
8 మందల గోపురమా,
సీయోను[d] కూతురి పర్వతమా,
అది, అంటే మొదటి* పరిపాలన,[e]
యెరూషలేము ప్రజలకు చెందిన రాజ్యం నీ దగ్గరికి వస్తుంది.[f]
9 ఇప్పుడు నువ్వు ఎందుకు గట్టిగా అరుస్తున్నావు?
నీకు రాజు లేడా?
నీ సలహాదారుడు నాశనం అయ్యాడా?
అందుకే నువ్వు ప్రసవించే స్త్రీలా వేదనపడుతున్నావా?[g]
10 సీయోను కూతురా,
ప్రసవించే స్త్రీలా నొప్పితో మూల్గుతూ మెలికలు తిరుగు;
ఎందుకంటే, ఇప్పుడు నువ్వు నగరం నుండి బయటికి వెళ్లి అక్కడ నివసిస్తావు.
నువ్వు బబులోను దాకా వెళ్తావు,[h]
అక్కడ నువ్వు రక్షించబడతావు;[i]
అక్కడ యెహోవా నిన్ను నీ శత్రువుల చేతుల్లో నుండి తిరిగి కొంటాడు.[j]
11 చాలా దేశాలు నీకు వ్యతిరేకంగా పోగుచేయబడతాయి;
వాళ్లు, ‘సీయోను అపవిత్రం కావాలి,
అది మనం కళ్లారా చూడాలి’
అని అంటారు.

4:6 *అక్ష., “దాన్ని.” 4:8 *లేదా “మునుపటి.”

12 కానీ వాళ్లకు యెహోవా ఆలోచనలు
తెలియవు,
ఆయన సంకల్పాన్ని* వాళ్లు అర్థం
చేసుకోరు;
ఎందుకంటే, కొత్త ధాన్యపు పనల్ని
కళ్లంలో# పోగుచేసినట్టు ఆయన
వాళ్లను పోగుచేస్తాడు.
13 సీయోను కూతురా, లేచి నూర్చు;[a]
నేను నీ కొమ్ముల్ని ఇనుపవిగా,
నీ డెక్కల్ని* రాగివిగా చేస్తాను,
నువ్వు దేశదేశాల ప్రజల్ని
నలగ్గొడతావు.[b]
వాళ్ల అక్రమ లాభాన్ని యెహోవాకు
సమర్పిస్తావు,
వాళ్ల వనరుల్ని సమస్త భూమికి
నిజమైన ప్రభువు అయిన దేవునికి
అర్పిస్తావు."[c]

5 "ముట్టడించబడిన కూతురా,
నిన్ను నువ్వే కోసుకుంటున్నావు;
శత్రువులు మనల్ని ముట్టడించారు.[d]
వాళ్లు ఇశ్రాయేలు న్యాయమూర్తిని కర్రతో
చెంపమీద కొడుతున్నారు.[e]
2 బేత్లెహేము ఎఫ్రాతా,[f]
యూదా పట్టణాల్లో అతి చిన్న
పట్టణమా,
నా కోసం ఇశ్రాయేలును పరిపాలించే
వ్యక్తి నీలో నుండి వస్తాడు,[g]
ఆయన ఆరంభం ప్రాచీనకాలాల నుండి,
పురాతన కాలాల నుండి ఉంది.
3 కాబట్టి, ప్రసవించే స్త్రీ బిడ్డను
కనేంతవరకు
దేవుడు తన ప్రజల్ని వదిలేస్తాడు.
ఆయన సహోదరుల్లో మిగిలినవాళ్లు
ఇశ్రాయేలీయుల దగ్గరికి తిరిగొస్తారు.
4 ఆయన లేచి యెహోవా బలాన్ని బట్టి,
తన దేవుడైన యెహోవా పేరుకున్న
గొప్పతనాన్ని బట్టి కాస్తాడు,[h]
వాళ్లు సురక్షితంగా నివసిస్తారు,[a]
ఎందుకంటే, ఆయన గొప్పతనం భూమి
అంచుల దాకా చేరుతుంది.[b]
5 ఆయన శాంతి కలగజేస్తాడు.[c]
అష్షూరు మన మీద దండెత్తి, మన
పటిష్ఠమైన బురుజుల్ని తొక్కితే,[d]
దానితో పోరాడడానికి మనుషుల్లో
నుండి ఏడుగురు కాపరుల్ని, అవును,
ఎనిమిదిమంది అధిపతుల్ని*
నియమిస్తాం.
6 వాళ్లు అష్షూరును ఖడ్గంతో కాస్తారు,[e]
నిమ్రోదు[f] దేశాన్ని దాని ప్రవేశ ద్వారాల
దగ్గర కాస్తారు.
అష్షూరు మన మీద దండెత్తి, మన
ప్రాంతాల్ని తొక్కినప్పుడు,
ఆయన మనల్ని అష్షూరు చేతిలో నుండి
రక్షిస్తాడు.[g]
7 యాకోబు వంశస్థుల్లో మిగిలినవాళ్లు
అనేక దేశాల ప్రజల మధ్య
యెహోవా కురిపించే మంచులా ఉంటారు,
మనుషుల మీద ఆశ పెట్టుకోకుండా,
మనుషుల కోసం ఎదురుచూడకుండా,
మొక్కల మీద పడే వానజల్లులా
ఉంటారు.
8 యాకోబు వంశస్థుల్లో మిగిలినవాళ్లు
దేశాల మధ్య,
అనేక దేశాల ప్రజల మధ్య,
అడవిలో మృగాల మధ్యవుండే
సింహంలా ఉంటారు,
గొర్రెల మందల్లోకి దూసుకెళ్లి, అమాంతం
వాటి మీద పడి,
వాటిని ముక్కలుముక్కలుగా చీల్చేసే
కొదమ సింహంలా ఉంటారు;
ఆ ప్రజల్ని రక్షించేవాళ్లంటూ ఎవ్వరూ
ఉండరు.
9 మీరు మీ శత్రువుల మీద విజయం
సాధిస్తారు,
మీ శత్రువులందరూ నాశనం
చేయబడతారు."

4:12 *లేదా "ఆలోచనను." #పదకోశం చూడండి.
4:13 *లేదా "గిట్టల్ని."
5:5 *లేదా "నాయకుల్ని."

**4వ అధ్యా.**
a యెష 41:15
b జెక 9:13
c యెహో 6:18, 19
యెష 23:17, 18

**5వ అధ్యా.**
d ద్వితీ 28:52
e మత్త 26:67
యోహా 18:22
యోహా 19:3
f ఆది 35:19
లూకా 2:4
g ఆది 49:10
1ది 5:2
యెష 9:6
మత్త 2:4-6
లూకా 1:32, 33
లూకా 2:11
యోహా 7:42
h యెహె 34:23
యెహె 37:24

**2వ వరుస**
a యిర్మీ 23:5, 6
b జెక 9:9, 10
c యెష 9:6
d యెష 8:7
e యెష 33:1
f ఆది 10:9-11
g యెష 14:25

10 యెహోవా ఇలా చెప్తున్నాడు:
“ఆ రోజున నేను నీ గుర్రాల్ని నాశనం
చేస్తాను, నీ రథాల్ని ధ్వంసం చేస్తాను.
11 నీ దేశంలోని నగరాల్ని నాశనం చేస్తాను,
ప్రాకారాలుగల నీ స్థలాలన్నిటినీ
కూల్చేస్తాను.
12 నువ్వు అభ్యసించే క్షుద్రవిద్యను
ఆపుతాను,
ఇంద్రజాలం చేసేవాళ్లెవ్వరూ నీ మధ్య
మిగలరు.[a]
13 నేను నీ మధ్య నుండి నీ చెక్కుడు
విగ్రహాల్ని, నీ పూజా స్తంభాల్ని
నిర్మూలిస్తాను,
నువ్వింక నీ చేతులతో తయారుచేసుకున్న
వాటికి వంగి నమస్కరించవు.[b]
14 నీ పూజా కర్రల్ని* నీ మధ్యలో నుండి
ఊడబెరుకుతాను,[c]
నీ నగరాల్ని సమూలంగా నాశనం
చేస్తాను.
15 నాకు విధేయత చూపించని దేశాల మీద
కోపంతో, ఆగ్రహంతో పగ
తీర్చుకుంటాను.”

6 దయచేసి యెహోవా చెప్పేది వినండి,
లేచి, మీ వ్యాజ్యాన్ని పర్వతాల ముందుకు
తీసుకురండి,
కొండలకు మీ స్వరం
వినబడనివ్వండి.[d]
2 పర్వతాల్లారా, భూమి స్థిరమైన
పునాదుల్లారా,
యెహోవా వ్యాజ్యాన్ని వినండి,[e]
యెహోవాకు తన ప్రజల మీద ఒక
వ్యాజ్యం ఉంది;
ఇశ్రాయేలుకు వ్యతిరేకంగా ఆయన
చేసే వాదన[f] వినండి:
3 “నా ప్రజలారా, నేను మీకేం చేశాను?
మిమ్మల్ని ఎలా విసిగించాను?[g]
నామీద సాక్ష్యం చెప్పండి.
4 నేను మిమ్మల్ని ఐగుప్తు* దేశం నుండి
బయటికి తీసుకొచ్చాను,[h]
దాస్య గృహం నుండి విడిపించాను;[a]
మోషేను, అహరోనును, మిర్యామును[b]
మీ ముందు పంపించాను.
5 నా ప్రజలారా, మోయాబు రాజైన
బాలాకు ఏమి కుట్ర పన్నాడో,[c]
బెయోరు కుమారుడైన బిలాము అతనికి
ఏమని జవాబిచ్చాడో,[d]
షిత్తీము నుండి గిల్గాలు[e] వరకు ఏమి
జరిగిందో[f] దయచేసి గుర్తుతెచ్చుకోండి.
అప్పుడు మీరు యెహోవా నీతికార్యాల్ని
తెలుసుకుంటారు.”
6 ఏమి తీసుకొని నేను యెహోవా
ముందుకు రాను?
ఏమి తీసుకొచ్చి, ఉన్నత స్థానంలో
ఉన్న దేవుని ముందు వంగి నమస్కారం
చేయను?
సంపూర్ణ దహనబలులు, ఏడాది దూడలు
తీసుకొని
ఆయన ముందుకు రానా?[g]
7 వేలాది పొట్టేళ్లు, విస్తారమైన నూనె
యెహోవాను సంతోషపెడతాయా?[h]
నా తిరుగుబాటు కోసం నా మొదటి
కుమారుణ్ణి,
నా పాపాల కోసం నా కడుపున పుట్టిన
వాణ్ణి అర్పించనా?[i]
8 ఓ మనిషీ, ఏది మంచిదో ఆయన నీకు
తెలియజేశాడు.
బదులుగా యెహోవా నిన్నేమి అడుగు
తున్నాడు?
న్యాయంగా నడుచుకోవడం,*[j] విశ్వసనీ
యతను ప్రేమించడం,#[k]
అణకువ కలిగి నీ దేవునితో నడవడం,[l]
ఇంతే కదా![m]
9 యెహోవా స్వరం నగరాన్ని పిలుస్తోంది;
తెలివి* ఉన్నవాళ్లు నీ పేరుకు
భయపడతారు.

**5వ అధ్యా.**
a యెష 2:6
యెష 8:19
b యెష 2:8
యెహె 36:25
హోషే 14:3
జెక 13:2
c యెష 27:9

**6వ అధ్యా.**
d యెష 5:3
e కీర్త 50:1, 4
యెష 1:2
f యెష 43:26
యిర్మీ 2:35
హోషే 4:1
g యిర్మీ 2:5
h నిర్గ 12:51
ద్వితీ 4:20

**2వ వరుస**
a ద్వితీ 7:8
b నిర్గ 15:20
c సం 22:5, 6
d సం 23:7, 8
సం 24:10
ప్రక 2:14
e యెహో 4:19
f సం 25:1
సం 33:48, 49
g 1స 15:22
కీర్త 51:16, 17
యెష 1:11
h కీర్త 50:8-15
i 2రా 3:26, 27
యెహె 16:20
j సామె 21:3
యెష 1:17
యిర్మీ 22:3
యెహె 45:9
హోషే 12:6
k సామె 3:3
హోషే 6:6
జెక 7:9
l సామె 8:13
m ద్వితీ 10:12, 13

5:14 *పదకోశం చూడండి. 6:4 *లేదా “ఈజిప్టు.”

6:8 *లేదా “న్యాయంగా ఉండడం; నిష్పక్షపాతంగా ఉండడం.” #లేదా “నీ ప్రేమలో దయగా, విశ్వసనీయంగా ఉండడం.” అక్ష., “విశ్వసనీయ ప్రేమను ప్రేమించడం.” 6:9 *లేదా “ఆచరణాత్మక తెలివి.”

శిక్షాదండం మీద, దాన్ని నియమించిన
వ్యక్తి మీద మనసుపెట్టండి.[a]
10 దుష్టుని ఇంట్లో దుష్ట పనుల ద్వారా
సంపాదించిన సంపదలు,
అసహ్యకరమైన తప్పుడు* ఈఫా
కొలత# ఇంకా ఉన్నాయా?
11 దొంగత్రాసు, సంచిలో తప్పుడు తూకం
రాళ్లు పెట్టుకుని[b]
నేను నైతికంగా పవిత్రంగా* ఉండగలనా?
12 దానిలోని ధనవంతులు దౌర్జన్యంలో
మునిగిపోయారు,
దాని నివాసులు అబద్ధాలాడతారు;[c]
వాళ్ల నోరు, నాలుక మోసకరమైనవి.[d]
13 "అందుకే, నేను నిన్ను కొట్టి గాయ
పరుస్తాను,[e]
నీ పాపాల్ని బట్టి నిన్ను నిర్మానుష్యం
చేస్తాను.
14 నువ్వు తింటావు, కానీ తృప్తి పొందవు;
లోపల నీకు ఆకలిగానే ఉంటుంది.[f]
నువ్వు వస్తువుల్ని తీస్తావు, కానీ వాటిని
భద్రంగా తీసుకెళ్లలేవు,
నువ్వు తీసుకెళ్లినా, నేను వాటిని కత్తికి
అప్పగిస్తాను.
15 నువ్వు విత్తనాలు విత్తుతావు, కానీ పంట
కోయవు.
ఒలీవ పండ్లు తొక్కుతావు, కానీ వాటి
నూనె ఉపయోగించవు;
కొత్త ద్రాక్షారసం తయారుచేస్తావు, కానీ
దాన్ని తాగవు.[g]
16 ఎందుకంటే మీరు ఒమ్రీ శాసనాల్ని,
అహాబు ఇంటివాళ్ల ఆచారాలన్నిటినీ
పాటిస్తున్నారు,[h]
వాళ్ల సలహాల ప్రకారం
నడుస్తున్నారు.
అందుకే, ప్రజలు మిమ్మల్ని చూసి
భయపడేలా,
దాని నివాసుల్ని చూసి ఈల వేసేలా
చేస్తాను;[i]
దేశాల ప్రజలు చేసే ఎగతాళిని మీరు
భరిస్తారు."[a]

7 అయ్యో నాకు శ్రమ!
ఎందుకంటే, వేసవికాల పండ్లను సమ
కూర్చాక,
ద్రాక్షల కోత ముగిసి మిగిలిన పండ్లను
ఏరుకున్నాక,
తినడానికి ఒక్క ద్రాక్షగుత్తి గానీ,
నాకెంతో ఇష్టమైన మొదటి అంజూర
పండ్లు గానీ
దొరకని వ్యక్తిలా నేనున్నాను.
2 భూమ్మీద విశ్వసనీయుడు అనేవాడే
లేకుండా పోయాడు;
మనుషుల్లో నిజాయితీపరుడు
ఒక్కడూ లేడు.[b]
వాళ్లందరూ రక్తం చిందించడానికి మాటు
వేస్తున్నారు.[c]
ప్రతీ ఒక్కడు వలతో తన సహోదరుణ్ణి
వేటాడుతున్నాడు.
3 చెడు చేయడంలో వాళ్ల చేతులు
ఆరితేరాయి;[d]
అధిపతి బహుమానం కోరుతున్నాడు,
న్యాయమూర్తి లంచం అడుగుతున్నాడు,[e]
ప్రముఖుడు తన కోరికల్ని తెలియ
జేస్తున్నాడు,[f]
వాళ్లంతా కలిసి కుట్ర పన్నుతున్నారు.
4 వాళ్లలో శ్రేష్ఠుడు ముళ్లలా ఉన్నాడు,
వాళ్లలో అత్యంత నిజాయితీపరుడు ముళ్ల
కంచె కన్నా ఘోరంగా ఉన్నాడు.
నీ కావలివాళ్లు చెప్పిన రోజు, నిన్ను
లెక్క అడిగే రోజు వస్తుంది.[g]
అప్పుడు వాళ్లు కలవరపడతారు.[h]
5 సహచరుడి మీద నమ్మకం పెట్టుకోకండి,
సన్నిహిత స్నేహితుణ్ణి నమ్మకండి.[i]
కౌగిట్లో పడుకున్న స్త్రీతో మాట్లాడే
టప్పుడు జాగ్రత్తగా ఉండండి.
6 ఎందుకంటే, కుమారుడు తన తండ్రిని
నీచంగా చూస్తాడు,
కూతురు తన తల్లి మీదికి,[j]
కోడలు అత్త మీదికి లేస్తుంది;[k]

6:10 *లేదా "అసంపూర్ణ." #అనుబంధం B14 చూడండి. 6:11 *లేదా "నిర్దోషిగా."

**6వ అధ్యా.**
a యెష 9:13
b ద్వితీ 25:13 సామె 11:1 హోషే 12:7
c యెష 59:3 మీకా 7:2
d యిర్మీ 9:3
e యెష 1:5
f లేవీ 26:26 యెహె 4:16 హోషే 4:10
g ద్వితీ 28:38 యిర్మీ 12:13 యోవే 1:10 ఆమో 5:11
h 1రా 16:25, 30 2రా 16:2, 3 2రా 21:1, 3
i యిర్మీ 19:8

**2వ వరుస**
a కీర్త 44:13 యిర్మీ 51:51 విలా 5:1 దాని 9:16

**7వ అధ్యా.**
b యెష 57:1
c యెష 59:7
d యిర్మీ 3:5 యిర్మీ 4:22 యెహె 22:6
e యెష 1:23 మీకా 3:11
f 1రా 21:5, 6
g యెష 10:3 యెహె 12:23 హోషే 9:7
h యెష 22:5
i యిర్మీ 9:4
j యెహె 22:7
k లూకా 12:53

ఒక మనిషి ఇంటివాళ్లే అతని
శత్రువులుగా ఉంటారు.[a]
7 కానీ నేనైతే యెహోవా కోసం కనిపెట్టు
కొనివుంటాను.[b]
నా రక్షకుడైన దేవుని కోసం ఓపిగ్గా
వేచివుంటాను.[c]
నా దేవుడు నా మొర వింటాడు.[d]
8 నా శత్రువా,* నన్ను చూసి ఉల్లసించకు.
నేను పడిపోయాను, కానీ పైకి లేస్తాను;
నేను చీకట్లో నివసిస్తున్నాను, అయితే
యెహోవా నాకు వెలుగుగా ఉంటాడు.
9 నేను యెహోవాకు వ్యతిరేకంగా
పాపం చేశాను,[e]
కాబట్టి, ఆయన నా వ్యాజ్యాన్ని వాదించి,
నాకు న్యాయం తీర్చే వరకు,
నేను ఆయన కోపాన్ని భరిస్తాను.
ఆయన నన్ను వెలుగులోకి తెస్తాడు;
నేను ఆయన నీతిని చూస్తాను.
10 నా శత్రువు కూడా చూస్తుంది,
"నీ దేవుడైన యెహోవా ఎక్కడ?"[f]
అని నాతో అన్న ఆమె సిగ్గుపాలౌతుంది,
నా కళ్లు ఆమెను చూస్తాయి.
అప్పుడామె వీధుల్లో బురదలా తొక్కబడు
తుంది.
11 ఆ రోజు నీ రాతి గోడలు కట్టబడతాయి;
ఆ రోజు నీ సరిహద్దు విస్తరిస్తుంది.*
12 ఆ రోజు వాళ్లు అష్షూరు నుండి, ఐగుప్తు
నగరాల నుండి,
ఐగుప్తు నుండి నది* వరకు, సముద్రం
నుండి సముద్రం వరకు, పర్వతం
నుండి పర్వతం వరకు
ఉన్న ప్రాంతాలన్నిటి నుండి నీ దగ్గరికి
వస్తారు.[g]
13 దేశం దాని నివాసుల వల్ల,
వాళ్లు చేసిన పనుల వల్ల నిర్మానుష్యం
అవుతుంది.

14 నీ కర్రతో నీ ప్రజల్ని, నీ సొత్తైన
మందను కాయి,[a]
అది ఒకప్పుడు అడవిలో పండ్ల తోట
మధ్య ఒంటరిగా బ్రతికేది.
పూర్వకాలంలో మేసినట్టు వాటిని
బాషానులో, గిలాదులో మేయనివ్వు.[b]
15 "నువ్వు ఐగుప్తు దేశం నుండి బయటికి
వచ్చిన రోజుల్లో నేను చేసినట్టే
మీకు అద్భుతమైన విషయాల్ని
చూపిస్తాను.[c]
16 తమకు ఎంతో బలం ఉన్నప్పటికీ దేశాలు
వాటిని చూసి సిగ్గుపడతాయి.[d]
వాళ్లు నోటిమీద చెయ్యి పెట్టుకుంటారు;
వాళ్ల చెవులకు ఏమీ వినిపించదు.
17 వాళ్లు పాముల్లా మట్టి నాకుతారు;[e]
భూమ్మీదున్న పాకే ప్రాణుల్లా* తమ
కోటల్లో నుండి వణుకుతూ బయటికి
వస్తారు.
వాళ్లు భయంతో మన దేవుడైన
యెహోవా దగ్గరికి వస్తారు,
నీకు భయపడతారు."[f]
18 తన ప్రజల్లో* మిగిలినవాళ్ల[g] తప్పుల్ని,
అపరాధాల్ని క్షమించే
నీలాంటి దేవుడు ఎవరు?[h]
ఆయన ఎల్లకాలం కోపం పెట్టుకోడు,
ఎందుకంటే, ఆయన విశ్వసనీయ ప్రేమ
చూపించడంలో సంతోషిస్తాడు.[i]
19 ఆయన మళ్లీ మనమీద కరుణ
చూపిస్తాడు;[j] ఆయన మన తప్పుల్ని
జయిస్తాడు.*
నువ్వు మా పాపాలన్నిటినీ సముద్ర
లోతుల్లోకి పడేస్తావు.[k]
20 నువ్వు పూర్వకాలం నుండి మా పూర్వీకు
లకు ప్రమాణం చేసినట్టుగానే,
యాకోబుకు నమ్మకత్వం చూపిస్తావు,
అబ్రాహాముకు విశ్వసనీయ ప్రేమ
చూపిస్తావు.[l]

7:8 *ఇక్కడ "శత్రువు" అనే మాట కోసం హీబ్రూలో ఉపయోగించిన పదం స్త్రీలింగంలో ఉంది. 7:11 *లేదా "శాసనం చాలా దూరంలో ఉంటుంది" అయ్యుంటుంది. 7:12 *అంటే, యూఫ్రటీసు.

7:17 *లేదా "సరీసృపాల్లా." 7:18 *అక్ష., "స్వాస్థ్యంలో." 7:19 *లేదా "తొక్కుతాడు; లోబర్చుకుంటాడు."

7వ అధ్యా.
a యిర్మీ 12:6; మత్త 10:35, 36
b కీర్త 123:2; యెష 8:17
c కీర్త 25:5; కీర్త 62:1; విలా 3:26
d కీర్త 40:1; యెష 12:2; యెష 25:9
e విలా 1:18
f కీర్త 79:10; కీర్త 115:2; యోవే 2:17
g యెష 11:16; యెష 27:13; హోషే 11:11

2వ వరుస
a యెష 40:11
b యిర్మీ 50:19; యెహె 34:23
c కీర్త 78:12; యెష 63:11; యిర్మీ 23:7, 8
d కీర్త 126:2; యెష 26:11; యెష 66:18
e యెష 49:23
f యిర్మీ 33:9
g యిర్మీ 23:3; యోవే 2:32
h నిర్గ 34:6, 7; యెష 1:18; యెష 44:22; యిర్మీ 50:20; దాని 9:9
i కీర్త 103:9; యెష 57:16; విలా 3:22
j ద్వితీ 30:3; కీర్త 103:8, 13; హోషే 2:19
k కీర్త 103:12; యెష 55:7; యిర్మీ 31:34
l ఆది 22:17; కీర్త 105:8-11; లూకా 1:72, 73; అపొ 3:25, 26

# నహూము

## విషయసూచిక


1 శత్రువుల మీద దేవుని ప్రతీకారం (1-7)
- దేవుడు సంపూర్ణ భక్తిని కోరుకుంటాడు (2)
- యెహోవాకు తనను ఆశ్రయించేవాళ్లు తెలుసు (7)

నీనెవె తుడిచిపెట్టుకుపోతుంది (8-14)
- ఆపద రెండోసారి రాదు (9)

యూదా కోసం మంచివార్త ప్రకటించబడడం (15)

2 నీనెవె నాశనమౌతుంది (1-13)
- "నదుల ద్వారాలు తెరవబడతాయి" (6)

3 "రక్తసిక్తమైన నగరానికి శ్రమ!" (1-19)
- నీనెవె తీర్పుకు కారణాలు (1-7)
- నీనెవె నో-ఆమోనులా పడిపోతుంది (8-12)
- నీనెవె ఖచ్చితంగా నాశనమౌతుంది (13-19)


**1** నీనెవె గురించిన సందేశం.[a] ఇది ఎల్కోషు
వాడైన నహూముకు* వచ్చిన దర్శనాన్ని
వివరించే పుస్తకం:

2 యెహోవా సంపూర్ణ భక్తిని కోరుకునే
దేవుడు,[b] ప్రతీకారం తీర్చుకునే
దేవుడు;
యెహోవా పగ తీర్చుకుంటాడు, ఆయన
తన కోపాన్ని చూపించడానికి
సిద్ధంగా ఉన్నాడు.[c]
యెహోవా తన శత్రువుల మీద
ప్రతీకారం తీర్చుకుంటాడు,
ఆయన తన విరోధుల కోసం కోపాన్ని
నిల్వచేస్తాడు.

3 యెహోవా ఓర్పు గలవాడు,*[d]
మహాబలం గలవాడు,
అయినాసరే, యెహోవా తగిన శిక్ష
విధించకుండా ఉండడు.[e]
ఆయన దారి నాశనకరమైన గాలిలో,
సుడిగాలిలో ఉంది.
మేఘాలు ఆయన పాదధూళి.

4 ఆయన సముద్రాన్ని గద్దించి[f]
ఆరిపోజేస్తాడు;
నదులన్నిటినీ ఎండిపోజేస్తాడు.[g]
బాషాను, కర్మెలు వాడిపోతాయి,[a]
లెబానోను పూలు వడలిపోతాయి.

5 ఆయన వల్ల పర్వతాలు కంపిస్తాయి,
కొండలు కరిగిపోతాయి.[b]
ఆయన ముందు భూమి కంపిస్తుంది,
లోకం, దానిలో నివసించే వాళ్లందరూ
వణుకుతారు.[c]

6 ఆయన కోపం ముందు ఎవరు
నిలవగలరు?
ఆయన కోపాగ్నిని ఎవరు
తట్టుకోగలరు?[d]
ఆయన ఉగ్రత అగ్నిలా
కుమ్మరించబడుతుంది,
ఆయన వల్ల బండలు బద్దలౌతాయి.

7 యెహోవా మంచివాడు,[e] శ్రమ రోజున
ఆయన బలమైన దుర్గం.[f]
తనను ఆశ్రయించే వాళ్లు ఆయనకు
తెలుసు.*[g]

8 వరద ప్రవాహంతో ఆయన దాని*
స్థలాన్ని పూర్తిగా తుడిచిపెట్టేస్తాడు,
చీకటి ఆయన శత్రువుల్ని తరుముతుంది.

9 యెహోవాకు వ్యతిరేకంగా నువ్వు
ఏం కుట్ర పన్నుతావు?

**1వ అధ్యా.**
a యెష 10:12; జెఫ 2:13
b నిర్గ 20:5
c ద్వితీ 32:35, 41; యెష 59:18
d సం 14:18
e నిర్గ 34:6, 7
f యోబు 38:11; కీర్త 104:6, 7; కీర్త 107:29
g యెహో 3:16

**2వ వరుస**
a యెష 33:9; ఆమో 1:2
b 2స 22:8
c కీర్త 97:4, 5; యెష 24:1
d ద్వితీ 32:22
e కీర్త 136:1; మత్త 19:17
f కీర్త 46:1; కీర్త 91:2; సామె 18:10; యెష 25:4
g కీర్త 1:6

**1:1** *"ఓదార్చేవాడు" అని అర్థం. **1:3** *లేదా "కోప్పడే విషయంలో నిదానిస్తాడు."
**1:7** *లేదా "వాళ్ల బాగోగులు చూసుకుంటాడు."
**1:8** *అంటే, నీనెవె.

ఆయన సమూలనాశనం
చేయబోతున్నాడు.
ఆపద రెండోసారి రాదు.[a]
10 వాళ్లు ముళ్లకంపల్లా అల్లుకుపోయారు,
మద్యం* తాగిన వాళ్లలా మత్తుగా
ఉన్నారు;
అయితే వాళ్లు కొయ్యకాలులా#
దహించేయబడతారు.
11 యెహోవాకు వ్యతిరేకంగా పన్నాగం
పన్నే వ్యక్తి నీ నుండి వస్తాడు,
పనికిమాలిన సలహా ఇస్తాడు.
12 యెహోవా ఇలా అంటున్నాడు:
"వాళ్లు చాలా బలంగా,
అసంఖ్యాకంగా ఉన్నా
నరికేయబడతారు, అంతమైపోతారు.*
నేను నిన్ను# కష్టపెట్టాను, కానీ ఇక
మీదట అలా కష్టపెట్టను.
13 ఇప్పుడు నేను నీ మీదున్న అతని కాడిని
విరగ్గొడతాను,[b]
నీ కట్లను తెంపేస్తాను.
14 యెహోవా నీ* గురించి ఆజ్ఞ ఇచ్చాడు,
'నీ పేరు పెట్టుకునే వాళ్లు ఇక పుట్టరు.
నీ దేవుళ్ల గుడిలోని చెక్కిన విగ్రహాల్ని,
పోత# విగ్రహాల్ని నాశనం చేస్తాను.
నేను నీకు సమాధి సిద్ధం చేస్తాను,
ఎందుకంటే నువ్వు నీచుడివి.'
15 ఇదిగో! మంచివార్త ప్రకటించే,
శాంతిని చాటించే వ్యక్తి పాదాలు
పర్వతాల మీద ఉన్నాయి.[c]
యూదా, నీ పండుగలు ఆచరించు,[d]
నీ మొక్కుబళ్లు చెల్లించు,
ఎందుకంటే, పనికిమాలినవాడు
ఇంకెప్పుడూ నీ మధ్య
నుండి వెళ్లడు.
అతను పూర్తిగా నాశనమౌతాడు."

1:10 *లేదా "గోధుమలతో తయారైన మద్యం." #పంట కోసిన తర్వాత నేలమీద మిగిలే కాడల దుబ్బు. 1:12 *లేదా "నేను వాళ్ల మధ్య నుండి దాటివెళ్తాను" అయ్యుంటుంది. #అంటే, యూదా. 1:14 *అంటే, అష్షూరు. #లేదా "లోహపు."

1వ అధ్యా.
a యెష 10:24, 25
b యెష 14:25
c యెష 52:7 రోమా 10:15
d ద్వితీ 16:16

2వ వరుస

2వ అధ్యా.
a యిర్మీ 25:9
b 2రా 17:6

2 చెదరగొట్టే వ్యక్తి నీ* మీదికి వస్తున్నాడు.[a]
ప్రాకారాల్ని కాపాడుకో.
దారిని కనిపెట్టుకో.
నడుం కట్టుకొని బలమంతా
కూడదీసుకో.
2 యెహోవా యాకోబు వైభవాన్ని,
ఇశ్రాయేలు వైభవమంత చేస్తాడు.
ఎందుకంటే, నాశకులు వాళ్లను
నాశనం చేశారు;[b]
వాళ్ల కొమ్మల్ని పాడుచేశారు.
3 అతని శూరుల డాళ్లు ఎర్రగా ఉన్నాయి,
అతని యోధులు ముదురు ఎరుపు
బట్టలు వేసుకున్నారు.
అతను యుద్ధానికి సన్నద్ధమైన రోజున
అతని యుద్ధ రథాల ఇనుప భాగాలు
అగ్నిలా మెరుస్తున్నాయి,
సరళవృక్షాల* చెక్కతో చేసిన ఈటెలు
ఆడుతున్నాయి.
4 యుద్ధ రథాలు వీధుల్లో వెర్రిగా
పరుగులు తీస్తున్నాయి.
అవి సంతవీధుల్లో అటూఇటూ
పరుగులు పెడుతున్నాయి.
అవి మండుతున్న కాగడాల్లా
వెలుగుతున్నాయి, మెరుపుల్లా
ప్రకాశిస్తున్నాయి.
5 అతను తన అధికారుల్ని పిలిపిస్తాడు.
వాళ్లు తడబడుతూ నడుస్తారు.
వాళ్లు ఆమె ప్రాకారాల వైపు
దూసుకొస్తారు;
అడ్డుగోడలు నిలబెడతారు.
6 నదుల ద్వారాలు తెరవబడతాయి,
రాజభవనం కూలిపోతుంది.*
7 ఈ సంగతి నిర్ణయించబడింది:
ఆమె సంగతి బట్టబయలౌతుంది,
ఆమెను మోసుకెళ్తారు,
ఆమె సేవకురాళ్లు బాధతో
గుండెలు బాదుకుంటూ పావురాల్లా
మూల్గుతారు.

2:1 *అంటే, నీనెవె. 2:3 *అంటే, జూనిపర్ చెట్లు. 2:6 *లేదా "కరిగిపోతుంది."

8 తన రోజులన్నిట్లో నీనెవె[a] నీటి
మడుగులా ఉంది,
కానీ ఇప్పుడు వాళ్లు పారిపోతున్నారు.
“ఆగండి! ఆగండి!” అని పిలుస్తున్నా
ఎవ్వరూ వెనక్కి తిరగట్లేదు.[b]
9 వెండిని, బంగారాన్ని కొల్లగొట్టండి!
సంపదలకు అంతే లేదు.
అక్కడ అన్నిరకాల ప్రశస్త వస్తువులు
ఉన్నాయి.
10 నగరం ఖాళీగా, నిర్మానుష్యంగా ఉంది;
అది పాడైపోయింది![c]
భయంతో వాళ్ల గుండెలు కరిగి
పోయాయి, వాళ్ల మోకాళ్లు అదురు
తున్నాయి, వాళ్ల తుంట్లు వణుకు
తున్నాయి;
వాళ్ల ముఖాలన్నీ పాలిపోయాయి.
11 సింహాలు[d] విశ్రమించే చోటు ఎక్కడ?
కొదమ సింహాలు తినే చోటు ఎక్కడ?
సింహం ఎవరికీ భయపడకుండా
తన పిల్లల్ని తీసుకెళ్లే
చోటు ఎక్కడ?
12 సింహం తన పిల్లల కోసం చాలినంత
ఎరను చీల్చింది,
తన ఆడ సింహాల కోసం జంతువుల
గొంతును నొక్కిపట్టింది.
అది వేటాడిన జంతువులతో తన
గుహను,
చీల్చేసిన జంతువులతో తన విశ్రాంతి
స్థలాల్ని నింపేసింది.
13 సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా
అంటున్నాడు: “ఇదిగో! నేను నీకు
వ్యతిరేకంగా ఉన్నాను,[e]
నేను ఆమె యుద్ధ రథాల్ని కాల్చేస్తాను,
వాటి పొగ పైకి లేస్తుంది,[f]
ఖడ్గం నీ కొదమ సింహాల్ని
మింగేస్తుంది.
నేను నీ ఎరను భూమ్మీద లేకుండా
చేస్తాను,
నీ సందేశకుల శబ్దం ఎప్పటికీ
వినిపించదు.”[g]

**2వ అధ్యా.**
a ఆది 10:8, 11
b జెఫ 2:13
c జెఫ 2:15
d యిర్మీ 2:14, 15
యిర్మీ 50:17
e యెష 10:12
f కీర్త 46:9
యెష 37:24
g 2రా 18:17

**2వ వరుస**

**3వ అధ్యా.**
a నహూ 2:13
b జెఫ 2:15
c నహూ 2:8

3 రక్తసిక్తమైన నగరానికి శ్రమ!
అది పూర్తిగా మోసంతో, దోపిడీతో
నిండిపోయింది.
దానికి ఎర దొరకని రోజంటూ లేదు!
2 కొరడా చప్పుడు, చక్రాల ధ్వని,
పరుగెత్తుతున్న గుర్రాల చప్పుడు,
రథాల శబ్దం వినిపిస్తోంది.
3 రౌతులు దౌడు తీస్తున్నారు,
ఖడ్గాలు మెరుస్తున్నాయి, ఈటెలు
తళతళలాడుతున్నాయి.
ఎంతోమంది చనిపోతున్నారు,
కళేబరాలు కుప్పలుకుప్పలుగా
పడివున్నాయి.
శవాల సంఖ్యకు లెక్కే లేదు.
శవాల మధ్య నడుస్తూ వాళ్లు
తడబడుతున్నారు.
4 ఆ వేశ్య చేసిన ఎన్నో వ్యభిచార క్రియల
వల్లే ఇదంతా జరిగింది,
ఆమె అందగత్తె, సొగసైనది,
మంత్రతంత్రాల్లో ఆరితేరినది,
ఆమె తన వ్యభిచారంతో దేశాల్ని,
తన మంత్రతంత్రాలతో కుటుంబాల్ని
వలలో వేసుకుంటుంది.
5 సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా
అంటున్నాడు: “ఇదిగో! నేను నీకు*
వ్యతిరేకంగా ఉన్నాను,[a]
నేను నీ వస్త్రాన్ని ముఖం వరకు
పైకెత్తుతాను;
దేశాలు నీ మానాన్ని,
రాజ్యాలు నీ అవమానాన్ని చూసేలా
చేస్తాను.
6 నీ మీద మురికి చల్లుతాను,
నిన్ను నీచమైనదానిగా చేస్తాను;
అందరూ నిన్ను చూసి భయపడేలా
చేస్తాను.[b]
7 నిన్ను చూసే ప్రతీ ఒక్కరు
నీ దగ్గర నుండి పారిపోయి,[c]
ఇలా అంటారు:
‘నీనెవె పాడైపోయింది!

3:5 * అంటే, నీనెవె.

ఆమె మీద ఎవరు సానుభూతి
చూపిస్తారు?’
నిన్ను ఓదార్చేవాళ్లను నేను ఎక్కడి
నుండి తేవాలి?
8 నైలు కాలువల[a] పక్కన కూర్చున్న
నో-ఆమోను*[b] కంటే నువ్వు
గొప్పదానివా?
ఆమె చుట్టూ నీళ్లు ఉండేవి;
సముద్రమే ఆమె సంపద, సముద్రమే
ఆమె ప్రాకారం.
9 ఆమె అంతులేని శక్తికి ఇతియోపియా,
ఐగుప్తులే* మూలం.
పూతు,[c] లిబియా ప్రజలు
నీ సహాయకులు.[d]
10 కానీ ఆమె కూడా బందీగా
వెళ్లింది;
ఆమె కూడా చెరపట్టబడింది.[e]
ఆమె పిల్లలు కూడా ప్రతి వీధి మూల
దగ్గర ముక్కలుముక్కలు
చేయబడ్డారు.
ఆమె ప్రముఖుల మీద వాళ్లు
చీట్లు* వేశారు,
ఆమె ఘనులందర్నీ సంకెళ్లతో
బంధించారు.
11 నువ్వు కూడా తాగినదానిలా
తూలతావు;[f]
నువ్వు దాక్కుంటావు.
శత్రువు నుండి తప్పించుకోవడానికి
ఆశ్రయాన్ని వెతుకుతావు.
12 నీ ప్రాకారాలన్నీ, తొలి అంజూర
పండ్లు కాసిన అంజూర చెట్లలా
ఉన్నాయి;
వాటిని ఊపితే, ఆ పండ్లు తినేవాళ్ల
నోట్లో పడతాయి.
13 ఇదిగో! నీ సైన్యాలు స్త్రీలలా
ఉన్నాయి.
నీ దేశ ద్వారాలు నీ శత్రువుల కోసం
పూర్తిగా తెరిచివుంటాయి.
నీ ద్వారాల అడ్డగడియల్ని అగ్ని
దహించేస్తుంది.
14 ముట్టడి కోసం నీళ్లు చేదుకో![a]
నీ ప్రాకారాలు బలపర్చుకో.
బురదలోకి దిగి బంకమట్టిని తొక్కు;
ఇటుకల మూసను సిద్ధం చేయి.
15 అయినాసరే అగ్ని నిన్ను దహించేస్తుంది.
ఖడ్గం నిన్ను నరికేస్తుంది.[b]
మిడత పిల్లలు మింగేసినట్టు అది నిన్ను
మింగేస్తుంది.[c]
నీ సంఖ్యను మిడత పిల్లలంత విస్తారంగా
పెంచుకో!
అవును, నీ సంఖ్యను మిడతలంత
విస్తారం చేసుకో!
16 నీ వర్తకులు ఆకాశ నక్షత్రాల కన్నా
ఎక్కువమంది ఉన్నారు.
మిడత పిల్ల దాని చర్మాన్ని వదిలేసి,
ఎగిరిపోతుంది.
17 నీ కాపలావాళ్లు మిడతల్లా ఉన్నారు,
నీ అధికారులు మిడతల దండులా
ఉన్నారు.
చల్లగా ఉన్న రోజున అవి బండ సందుల్లో
విశ్రమిస్తాయి,
కానీ సూర్యుడు ప్రకాశించగానే ఎగిరి
పోతాయి;
అవి ఎక్కడికి వెళ్లాయో ఎవరికీ
తెలీదు.
18 అష్షూరు రాజా, నీ కాపరులు మగతగా
ఉన్నారు.
నీ ప్రముఖులు తమ ఇళ్లలో ఉన్నారు.
నీ ప్రజలు పర్వతాల మీద
చెదిరిపోయారు,
ఎవరూ వాళ్లను సమకూర్చడం లేదు.[d]
19 నీ ఉపద్రవానికి ఉపశమనం లేదు.
నీ గాయం నయంకానిది.
నీ గురించిన వార్త వినే వాళ్లంతా
చప్పట్లు కొడతారు;[e]
ఎడతెగని నీ క్రూరత్వం వల్ల
బాధ అనుభవించనివాళ్లు
ఎవరు?”[f]

**3వ అధ్యా.**
a యెష 19:6
b యిర్మీ 46:25 యెహె 30:14
c ఆది 10:6
d 2ది 16:8 యిర్మీ 46:8, 9
e యెష 20:4
f కీర్త 75:8 యిర్మీ 25:15

**2వ వరుస**
a 2ది 32:3, 4
b జెఫ 2:13
c నిర్గ 10:14, 15
d నహూ 2:8
e జెఫ 2:15
f యెష 10:5, 6 యెష 37:18

3:8 *అంటే, థీబ్స్. 3:9 *లేదా “ఈజిప్టులే.” 3:10 *పదకోశం చూడండి.

# హబక్కూకు

## విషయసూచిక


1 సహాయం కోసం ప్రవక్త మొర (1-4)
‘యెహోవా, ఎంతకాలం?’ (2)
“అణచివేతను నువ్వెందుకు చూస్తూ ఊరుకుంటున్నావు?” (3)
దేవుడు కల్దీయుల్ని ఉపయోగించుకుని శిక్షించడం (5-11)
ప్రవక్త యెహోవాను వేడుకోవడం (12-17)
“నా దేవా, నువ్వు ఎప్పటికీ చనిపోవు” (12)
‘నువ్వు చెడును చూడలేనంత స్వచ్ఛమైనవాడివి’ (13)
2 ‘ఆయన ఏం చెప్తాడో చూడడానికి నేను కని పెట్టుకొని ఉంటాను’ (1)
ప్రవక్తకు యెహోవా ఇచ్చిన జవాబు (2-20)
‘దర్శన నెరవేర్పు కోసం కనిపెట్టుకొని ఉండు’ (3)
నీతిమంతుడు నమ్మకత్వం వల్ల జీవిస్తాడు (4)
కల్దీయుల మీదికి ఐదు శ్రమలు (6-20)
భూమి యెహోవా జ్ఞానంతో నిండిపోతుంది (14)
3 చర్య తీసుకోమని ప్రవక్త యెహోవాకు ప్రార్థించడం (1-19)
దేవుడు తన అభిషిక్త ప్రజల్ని రక్షిస్తాడు (13)
కష్టాల్లో ఉన్నా యెహోవాను బట్టి ఆనందించడం (17, 18)


1 హబక్కూకు* ప్రవక్త ఒక దర్శనంలో పొందిన సందేశం:
2 యెహోవా, ఎంతకాలం సహాయం కోసం
నేను నీకు మొరపెట్టాలి?
ఎప్పుడు నా మొర వింటావు?[a]
సహాయం కోసం ఎంతకాలం నేను
వేడుకోవాలి?
దౌర్జన్యం నుండి నన్ను ఎప్పుడు
కాపాడతావు?*[b]
3 నన్నెందుకు దుష్టత్వాన్ని చూడని
స్తున్నావు?
అణచివేతను నువ్వెందుకు చూస్తూ
ఊరుకుంటున్నావు?
నాశనం, దౌర్జన్యం ఎందుకు
నా కళ్లముందు ఉన్నాయి?
గొడవలు, కొట్లాటలు ఎందుకు
ఎక్కువౌతున్నాయి?
4 ధర్మశాస్త్రం బలహీనమైపోయింది,
న్యాయం అనేది ఎప్పుడూ జరగట్లేదు.
దుష్టులు నీతిమంతుల్ని చుట్టుముడు
తున్నారు;
అందుకే న్యాయం పక్కదారి పడుతోంది.[a]
5 “దేశాల వైపు చూడండి, మనసుపెట్టండి!
నోళ్లు వెళ్లబెట్టి ఆశ్చర్యంతో చూస్తూ
ఉండండి;
మీ రోజుల్లో ఒకటి జరగబోతుంది,
దాని గురించి మీకు చెప్పినా మీరు
నమ్మరు.[b]
6 ఇదిగో, నేను కల్దీయుల్ని రేపుతున్నాను,[c]
వాళ్లు క్రూరులు, ఉగ్రులు.
తమవికాని ఇళ్లను ఆక్రమించుకోవడానికి
వాళ్లు విశాలమైన భూభాగాల గుండా
సంచరిస్తారు.[d]

1:1 *బహుశా “భావోద్వేగంతో హత్తుకోవడం” అనే అర్థం ఉండవచ్చు. 1:2 *లేదా “ఎప్పుడు జోక్యం చేసుకుంటావు?”

**1వ అధ్యా.**
a కీర్త 13:1
b కీర్త 22:1
ప్రక 6:10

**2వ వరుస**
a యోబు 12:6
ప్రస 8:11
యెష 1:21
అపొ 7:52, 53
b యెష 29:14
విలా 4:11, 12
అపొ 13:40, 41
c యిర్మీ 46:2
d యిర్మీ 5:15-17
యిర్మీ 6:22, 23
యెహె 23:22, 23

7 వాళ్లు భయంకరులు, భీకరులు.
వాళ్లు తమ సొంత న్యాయాన్ని,
అధికారాన్ని* స్థాపిస్తారు.[a]
8 వాళ్ల గుర్రాలు చిరుతపులుల కన్నా
వేగంగా పరుగెత్తుతాయి.
అవి రాత్రిపూట తిరిగే తోడేళ్ల కన్నా
భయంకరమైనవి.[b]
వాళ్ల గుర్రాలు దౌడు తీస్తూ ముందుకు
సాగుతాయి;
అవి చాలా దూరం నుండి వస్తాయి.
ఎరను పట్టుకోవడానికి గద్ద
దూసుకొచ్చినట్టు వాళ్లు అకస్మాత్తుగా
దూసుకొస్తారు.[c]
9 వాళ్లంతా దౌర్జన్యం చేయడానికే వస్తారు.[d]
వాళ్లు సూటిగా చూస్తూ బలమైన తూర్పు
గాలిలా దూసుకొస్తారు,[e]
ఇసుక రేణువులంత మందిని
చెరపట్టుకుపోతారు.
10 వాళ్లు రాజుల్ని గేలి చేస్తారు.
ఉన్నతాధికారుల్ని అపహాస్యం చేస్తారు.[f]
ప్రాకారమున్న ప్రతీ చోటును చూసి
నవ్వుకుంటారు;[g]
మట్టిదిబ్బలు వేసి వాటిని ఆక్రమిస్తారు.
11 తర్వాత వాళ్లు వేగంగా వీచే గాలిలా దేశం
గుండా సాగిపోతారు.
అయితే వాళ్లు అపరాధులుగా
లెక్కించబడతారు.[h]
ఎందుకంటే, వాళ్లు తమ దేవుడే తమకు
శక్తినిచ్చాడని అంటారు."*[i]
12 యెహోవా, నువ్వు అనాది కాలం నుండి
ఉన్నావు కదా?[j]
నా దేవా, పవిత్రుడివైన నా దేవా, నువ్వు
ఎప్పటికీ చనిపోవు.*[k]
యెహోవా, తీర్పు అమలుచేయడానికే
నువ్వు వాళ్లను నియమించావు;
నా ఆశ్రయదుర్గమా,*[a] మమ్మల్ని శిక్షించ
డానికే# వాళ్లను నియమించావు.[b]
13 నీ కళ్లు చెడును చూడలేనంత
స్వచ్ఛమైనవి,
నువ్వు దుష్టత్వాన్ని సహించలేవు.[c]
అలాంటిది, మోసగాళ్లను నువ్వెందుకు
సహిస్తున్నావు?[d]
దుష్టుడు తనకన్నా నీతిమంతుణ్ణి
మింగేస్తుంటే ఎందుకు మౌనంగా
ఉంటున్నావు?[e]
14 నువ్వు ఎందుకు మనుషుల్ని
సముద్రంలోని చేపల్లా చేశావు?
ఎందుకు నాయకుడు లేని
సముద్రప్రాణుల్లా చేశావు?
15 అతను* వాళ్లందర్నీ గాలం వేసి
లాగుతాడు,
తన వల వేసి పట్టుకుంటాడు,
చేపలు పట్టే తన వలలో వాళ్లను
సమకూర్చి
సంతోషంతో గంతులేస్తాడు.[f]
16 అందుకే అతను తన వలకు బలులు
అర్పిస్తాడు.
చేపలు పట్టే తన వలకు బలులు
అర్పిస్తాడు;*
ఎందుకంటే వాటి వల్లే అతనికి
పుష్టికరమైన ఆహారం,
శ్రేష్ఠమైన ఆహారం దొరుకుతుంది.
17 అతను ఇలాగే తన వలను నింపుకుంటూ
ఖాళీ చేస్తూ ఉంటాడా?*
కనికరం లేకుండా దేశాల్ని వధిస్తూ
ఉంటాడా?[g]

2 నా కావలి స్థలం దగ్గర నేను ఇలాగే
నిలబడి ఉంటాను,[h]
ప్రాకారం మీద నిలబడి ఉంటాను.
ఆయన నా ద్వారా ఏం చెప్తాడో
చూడడానికి,

1వ అధ్యా.
a యిర్మీ 39:5-7, దాని 5:18, 19
b యిర్మీ 5:6
c యిర్మీ 4:13, విలా 4:19, యెహె 17:3
d యిర్మీ 25:9
e యెష 27:8, యెహె 17:10
f 2రా 24:12
g యిర్మీ 32:24, యిర్మీ 52:7
h యెష 47:5, 6, యిర్మీ 51:24, జెక 1:15
i దాని 5:1, 4
j కీర్త 90:2, కీర్త 93:2, ప్రక 1:8
k 1తి 1:17, ప్రక 15:3

2వ వరుస
a ద్వితీ 32:4
b యిర్మీ 30:11
c కీర్త 5:4, 5
d యిర్మీ 12:1
e కీర్త 35:21, 22
f యిర్మీ 50:11
g 2ది 36:17, నహూ 3:7

2వ అధ్యా.
h యెష 21:8, మీకా 7:7

1:7 *లేదా "ఘనతను." 1:11 *లేదా "వాళ్ల శక్తే వాళ్ల దేవుడు" అయ్యుంటుంది. 1:12 *లేదా "మేము చనిపోము" అయ్యుంటుంది. 1:12 *అక్ష., "బండరాయీ." #లేదా "గద్దించడానికే." 1:15 *అంటే, శత్రువైన కల్దీయుడు. 1:16 *లేదా "ధూపం వేస్తాడు." 1:17 *లేదా "తన కత్తిని దూస్తూ ఉంటాడా?" అయ్యుంటుంది.

నన్ను గద్దించినప్పుడు ఏం చెప్పాలో
తెలుసుకోవడానికి నేను కనిపెట్టుకొని
ఉంటాను.
2 అప్పుడు యెహోవా నాకు ఇలా చెప్పాడు:
“దర్శనంలోని విషయాల్ని రాయి,
పలకల మీద వాటిని
స్పష్టంగా చెక్కు,[a]
చదివి వినిపించే వ్యక్తి సులభంగా*
చదవగలిగేలా వాటిని
స్పష్టంగా రాయి.[b]
3 ఆ దర్శనం దాని నియమిత సమయం
కోసం ఎదురుచూస్తోంది,
అది నెరవేరడానికి* త్వరపడుతోంది,
అది అబద్ధం అవ్వదు.
ఒకవేళ ఆలస్యమైనా,# దానికోసం
కనిపెట్టుకొని ఉండు!△[c]
ఎందుకంటే, అది తప్పకుండా
నెరవేరుతుంది.
ఆలస్యం అవ్వదు!
4 ఇదిగో! గర్వంతో ఉప్పొంగిపోయిన
వాణ్ణి చూడు;
అతని హృదయంలో నిజాయితీ లేదు.
అయితే నీతిమంతుడు తన నమ్మకత్వం*
వల్ల జీవిస్తాడు.[d]
5 నిజమే, ద్రాక్షారసం మోసకరమైనది;
అందుకే, అహంకారి తన లక్ష్యాన్ని
చేరుకోలేడు.
అతను తన ఆకలిని,* సమాధి# అంత
పెద్దది చేసుకుంటాడు.
అతను మరణం లాంటివాడు, అతనికి
తృప్తి ఉండదు.
అతను దేశాలన్నిటినీ సమకూర్చు
కుంటూ ఉంటాడు,
తనకోసం ప్రజలందర్నీ పోగుచేసుకుంటూ
ఉంటాడు.[e]

2:2 *లేదా “అనర్గళంగా.” 2:3 *లేదా “ముగింపు కోసం.” #లేదా “ఆలస్యమౌతున్నట్టు అనిపించినా.” △లేదా “ఆత్రంగా ఎదురుచూడు!” 2:4 *లేదా “విశ్వాసం; నమ్మకం” అయ్యుంటుంది. 2:5 *పదకోశంలో “ప్రాణం” చూడండి. #లేదా “షియోల్,” అంటే మానవజాతి సాధారణ సమాధి. పదకోశం చూడండి.

2వ అధ్యా.
a నిర్గ 17:14
b ద్వితీ 31:9, 11
c మీకా 7:7
d యోహా 3:36 రోమా 1:17 గల 3:11 హెబ్రీ 10:38
e యెష 14:16, 17

2వ వరుస
a యెష 14:4
b యిర్మీ 51:11
c యెష 13:19 యిర్మీ 27:6, 7 జెక 2:7-9
d 2ది 36:17 కీర్త 137:8
e యెష 14:20

6 వాళ్లంతా అతన్ని ఎగతాళి చేస్తూ
సామెతల్ని, పొడుపు కథల్ని
చెప్పుకుంటారు.[a]
వాళ్లు ఇలా అంటారు:
‘తనదికాని దాన్ని పోగుచేసుకుంటున్న
వాడికి,
తన అప్పును మరింత ఎక్కువ చేసుకుం
టున్న వాడికి శ్రమ!
ఇలా ఇంకెంతకాలం?
7 నీకు అప్పిచ్చినవాళ్లు ఉన్నట్టుండి
నీ మీదికి లేవరా?
వాళ్లు నిద్రలేచి నిన్ను గట్టిగా
కుదిపేస్తారు.
వాళ్లు నిన్ను కొల్లగొడతారు.[b]
8 నువ్వు ఎన్నో దేశాల్ని
కొల్లగొట్టావు కాబట్టి
మిగిలిన ప్రజలంతా నిన్ను
కొల్లగొడతారు.[c]
ఎందుకంటే, నువ్వు మనుషుల రక్తాన్ని
చిందించావు,
భూమంతటికీ, నగరాలకు, వాటి
నివాసులందరికీ
దౌర్జన్యం చేశావు.[d]
9 విపత్తుకు చిక్కకుండా తన గూడును
ఎత్తైన చోట కట్టుకోవాలని
తన ఇంటివాళ్ల* కోసం అక్రమ లాభం
సంపాదించేవాడికి శ్రమ!
10 నీ కుతంత్రాల వల్ల నీ ఇంటివాళ్లకు
అవమానం తీసుకొచ్చావు.
ఎన్నో దేశాల ప్రజల్ని తుడిచిపెట్టి పాపం
మూటగట్టుకున్నావు.[e]
11 గోడలో నుండి రాయి కేకలు
వేస్తుంది,
పైకప్పులో నుండి దూలం దానికి
జవాబిస్తుంది.
12 రక్తపాతంతో నగరాన్ని కట్టేవాడికి శ్రమ!
దుష్టత్వంతో పట్టణాన్ని స్థాపించే
వాడికి శ్రమ!

2:9 *లేదా “జనం.”

13 ప్రజలు పడిన కష్టమంతా మంటలపాలు
అయ్యేది సైన్యాలకు అధిపతైన
యెహోవా వల్ల కాదా?
దేశాలు పడిన ప్రయాసంతా వ్యర్థ
మయ్యేది ఆయన వల్ల కాదా?[a]
14 సముద్రం నీళ్లతో నిండి ఉన్నట్టు,
భూమి యెహోవా మహిమను గురించిన
జ్ఞానంతో నిండి ఉంటుంది.[b]
15 తన పొరుగువాళ్ల మానం చూడాలని
మద్యంలో కోపాన్ని, ఆగ్రహాన్ని కలిపి,
మత్తెక్కేదాకా వాళ్లతో తాగించేవాడికి
శ్రమ!
16 నువ్వు ఘనతకు బదులు అవమానంతో
నిండిపోతావు.
నువ్వు కూడా తాగి, నీ సున్నతి లేని
స్థితిని బయటపెట్టుకుంటావు.*
యెహోవా కుడిచేతిలో ఉన్న గిన్నె నీ దగ్గ
రికి కూడా వస్తుంది,[c]
అవమానం నీ ఘనతను కప్పేస్తుంది.
17 లెబానోనుకు చేసిన దౌర్జన్యం నిన్ను
కప్పేస్తుంది,
మృగాల్ని వణికించిన నాశనం నీ మీదికి
వస్తుంది,
ఎందుకంటే, నువ్వు మనుషుల రక్తాన్ని
చిందించావు,
భూమంతటికీ, నగరాలకు, వాటి నివాసు
లందరికీ
దౌర్జన్యం చేశావు.[d]
18 చెక్కిన ప్రతిమ వల్ల ఏం ప్రయోజనం?
దాన్ని చెక్కేది శిల్పే కదా!
పోత* విగ్రహం వల్ల, అబద్ధాలు బోధించే
దాని వల్ల ఏం ప్రయోజనం?
ఆ వ్యర్థమైన దేవుళ్లను తయారుచేసే
వ్యక్తి వాటిమీద నమ్మకం ఉంచుతాడు,
కానీ అవి కనీసం మాట్లాడను కూడా
మాట్లాడలేవు.[e]
19 చెక్కతో, "మేలుకో!" అని చెప్పే
వ్యక్తికి శ్రమ.
మాట్లాడలేని రాయితో, "నిద్రలే!
మాకు ఉపదేశమివ్వు!" అని చెప్పే
వ్యక్తికి శ్రమ.
చూడండి! దానికి బంగారు రేకు, వెండి
రేకు తొడిగారు,[a]
దానిలో అసలు ఊపిరే లేదు.[b]
20 అయితే యెహోవా తన పవిత్ర ఆల
యంలో ఉన్నాడు.[c]
భూమంతా ఆయన ముందు మౌనంగా
ఉండాలి!' "[d]

3 హబక్కూకు ప్రవక్త చేసిన ప్రార్థన, శోక
గీతాలు:
2 యెహోవా, నీ గురించిన వార్త
విన్నాను.
యెహోవా, నీ పనుల్ని చూసి సంభ్ర
మాశ్చర్యంలో మునిగిపోయాను.
మా కాలంలో* మళ్లీ వాటిని చేయి!
మా కాలంలో* వాటిని తెలియజేయి.
కోప్పడుతూనే కరుణ చూపించడం
మర్చిపోకు.[e]
3 దేవుడు తేమాను నుండి వచ్చాడు,
పవిత్రుడైన దేవుడు పారాను కొండ నుండి
వచ్చాడు.[f] (సెలా)*
ఆయన మహిమ ఆకాశాన్ని
కప్పేసింది;[g]
భూమి ఆయన కీర్తితో నిండిపోయింది.
4 ఆయన తేజస్సు వెలుగు
లాంటిది.[h]
ఆయన చేతి నుండి రెండు కిరణాలు
ప్రసరించాయి,
అక్కడే ఆయన శక్తి దాగివుంది.
5 తెగులు ఆయన ముందు నడిచింది,[i]
విషజ్వరం ఆయన పాదాల వెంట
వెళ్లింది.
6 ఆయన స్థిరంగా నిలబడి భూమిని
కుదిపేశాడు.[j]
ఒక్క చూపుతో దేశాలు ఉలిక్కిపడి
లేచేలా చేశాడు.[k]

**2వ అధ్యా.**
a యిర్మీ 51:58
b కీర్త 72:19; యెష 11:9; హబ 14:9
c కీర్త 75:8; యెష 51:22, 23; యిర్మీ 25:28; యిర్మీ 51:57
d కీర్త 137:8; యిర్మీ 50:28; యిర్మీ 51:24
e యెష 42:17; యెష 44:19, 20; యెష 45:20

**2వ వరుస**
a యెష 40:19; యెష 46:6
b యిర్మీ 51:17
c యెష 6:1
d కీర్త 76:8; కీర్త 115:3; జెక 2:13

**3వ అధ్యా.**
e విలా 3:32
f ద్వితీ 33:2; న్యా 5:4; కీర్త 68:7, 8
g నిర్గ 19:16
h నిర్గ 13:21
i సం 14:11, 12; సం 16:46; సం 25:1, 9
j యెష 13:13; హగ్గ 2:21
k నిర్గ 14:25; నిర్గ 23:27

2:16 *లేదా "తూలతావు" అయ్యుంటుంది. 2:18 *లేదా "లోహపు."

3:2 *అక్ష., "సంవత్సరాల మధ్యలో." 3:3 *పద కోశం చూడండి.

అనాది నుండి ఉన్న పర్వతాలు
బద్దలయ్యాయి,
ప్రాచీనకాలం నుండి ఉన్న కొండలు
మోకరిల్లాయి.[a]
ఇవి ఆయన పురాతన మార్గాలు.
7 కూషీయుల డేరాల్లో విపత్తును చూశాను.
మిద్యానీయుల డేరాల తెరలు
వణికిపోయాయి.[b]
8 యెహోవా, నీకు కోపం వచ్చింది
నదుల మీదనా?
నీ కోపం మండుతున్నది నదుల మీదనా?
లేదా నీ ఆగ్రహం సముద్రం మీదనా?[c]
ఎందుకంటే, నువ్వు నీ గుర్రాల మీద
స్వారీ చేశావు;[d]
నీ రథాలు విజయాన్ని* తెచ్చేవి.[e]
9 నువ్వు నీ విల్లును తీసి ఎక్కుపెట్టావు.
కర్రలు* ప్రమాణపూర్వకంగా నియమించ
బడ్డాయి.# (సెలా)
నువ్వు నదులతో భూమిని
చీలుస్తున్నావు.
10 నిన్ను చూసి పర్వతాలు నొప్పితో మెలి
కలు తిరిగిపోయాయి.[f]
కుండపోతగా కురిసిన నీళ్లు దేశంలో
ప్రవహించాయి.
అగాధ జలాలు బిగ్గరగా గర్జించాయి.[g]
అవి ఉవ్వెత్తున ఎగసిపడ్డాయి.
11 సూర్యుడు, చంద్రుడు తమ ఉన్నత
నివాసాల్లో ఉండిపోయారు.[h]
నీ బాణాలు వెలుగులా దూసుకెళ్లాయి.[i]
నీ ఈటె తళతళ మెరిసింది.
12 విపరీతమైన కోపంతో నువ్వు భూమ్మీద
సంచరించావు.*
ఆగ్రహంతో దేశాల్ని అణగదొక్కావు.#
13 నీ ప్రజల్ని రక్షించడానికి, నీ అభిషిక్తుణ్ణి
కాపాడడానికి నువ్వు బయల్దేరావు.
దుష్టుల ఇంటి నాయకుణ్ణి చితగ్గొట్టావు.
పునాది నుండి పైకప్పు* వరకు అది
ధ్వంసమైంది. (సెలా)
14 నన్ను చెదరగొట్టడానికి వాళ్లు
తుఫానులా వచ్చినప్పుడు,
నువ్వు అతని యోధుల తలల్ని అతని
ఆయుధాలతోనే* నరికేశావు.
కష్టాల్లో ఉన్నవాణ్ణి రహస్యంగా
మింగేయడం వాళ్లకెంతో ఇష్టం.
15 నువ్వు నీ గుర్రాలతో
సముద్రం గుండా, ఉప్పొంగుతున్న విస్తార
జలాల గుండా వచ్చావు.
16 దాన్ని విని నేను లోలోపల* భయంతో
వణికిపోయాను;
ఆ శబ్దానికి నా పెదాలు అదిరాయి.
నా ఎముకలు కుళ్లిపోసాగాయి.[a]
నా కాళ్లు గజగజలాడాయి.
అయినా నేను, వేదన కలిగించే ఆ రోజు
కోసం మౌనంగా ఎదురుచూస్తాను,[b]
ఎందుకంటే, అది మా మీద దాడిచేసే
వాళ్లమీదికి వస్తోంది.
17 అంజూర చెట్టు పూత వేయకపోయినా,
ద్రాక్షతీగలు ఫలించకపోయినా;
ఒలీవ చెట్లు కాపు కాయకపోయినా,
పొలాల్లో పంట పండకపోయినా;
దొడ్డిలో గొర్రెలు లేకుండాపోయినా,
సాలల్లో పశువులు లేకపోయినా;
18 నేను మాత్రం యెహోవాను బట్టి
ఆనందిస్తాను;
నా రక్షకుడైన దేవుణ్ణి బట్టి
సంతోషిస్తాను.[c]
19 సర్వోన్నత ప్రభువైన యెహోవాయే
నా బలం;[d]
ఆయన నా కాళ్లను జింక కాళ్లలా
చేస్తాడు,
నన్ను ఎత్తైన స్థలాల్లో నడిచేలా
చేస్తాడు,[e]

సంగీత నిర్దేశకునికి;
నా తంతివాద్యాలతో.

**3వ అధ్యా.**
a కీర్త 114:1, 4 నహూ 1:5
b నిర్గ 15:14, 15 సం 22:3, 4
c కీర్త 114:1, 3 యెష 50:2 నహూ 1:4
d ద్వితీ 33:26
e కీర్త 68:17
f నిర్గ 19:18 కీర్త 114:1, 4
g కీర్త 77:16
h యెహో 10:12
i కీర్త 77:17, 18

**2వ వరుస**
a కీర్త 119:120 యిర్మీ 23:9 దాని 8:27
b కీర్త 42:5 యెష 26:20 విలా 3:26
c నిర్గ 15:2 1స 2:1 కీర్త 18:2 కీర్త 27:1 యెష 61:10
d యెష 12:2 ఫిలి 4:13
e 2స 22:34

3:8 *లేదా "రక్షణను." 3:9 *లేదా "బాణాలు" అయ్యుంటుంది. #లేదా "ఒట్టేసి చేసిన గోత్రాల ప్రమాణాలు చెప్పబడ్డాయి" అయ్యుంటుంది. 3:12 *లేదా "కవాతు చేశావు." #అక్ష., "నూర్చావు."

3:13 *అక్ష., "మెడ." 3:14 *అక్ష., "కర్రలతోనే." 3:16 *అక్ష., "నా కడుపు."

# జెఫన్యా

విషయసూచిక


1 యెహోవా తీర్పు రోజు దగ్గర్లో ఉంది (1-18)
యెహోవా రోజు వేగంగా దూసుకొస్తోంది (14)
వెండిబంగారాలు కాపాడలేవు (18)

2 యెహోవా ఉగ్రత రోజు రాకముందే ఆయన్ని వెదకండి (1-3)
నీతిని, సాత్వికాన్ని వెదకండి (3)
"బహుశా మీరు దాచబడతారు" (3)
చుట్టుపక్కల దేశాల మీదికి తీర్పు (4-15)

3 యెరూషలేము తిరుగుబాటుతో, భ్రష్టత్వంతో నిండిన నగరం (1-7)
తీర్పు, పునరుద్ధరణ (8-20)
స్వచ్ఛమైన భాష మాట్లాడతారు (9)
వినయస్థులు, దీనులు కాపాడబడతారు (12)
సీయోనును చూసి యెహోవా సంతోషిస్తాడు (17)


**1** ఆమోను[a] కుమారుడైన యోషీయా[b]
యూదాను పరిపాలిస్తున్న రోజుల్లో
యెహోవా వాక్యం జెఫన్యా* దగ్గరికి వచ్చింది.
జెఫన్యా కూషీ కుమారుడు, కూషీ గెదల్యా
కుమారుడు, గెదల్యా అమర్యా కుమారుడు,
అమర్యా హిజ్కియా కుమారుడు.

**2** యెహోవా ఇలా అంటున్నాడు:
"నేను భూమ్మీదున్న ప్రతీదాన్ని
పూర్తిగా తుడిచిపెట్టేస్తాను."[c]

**3** "నేను మనుషుల్ని, జంతువుల్ని
తుడిచిపెట్టేస్తాను.
ఆకాశపక్షుల్ని, సముద్ర చేపల్ని తుడిచి
పెట్టేస్తాను;[d]
దుష్టుల్ని, వాళ్లతోపాటు పాపపు
ఉచ్చుల్ని*[e] తుడిచిపెట్టేస్తాను;
మనుషులందర్నీ భూమ్మీద ఉండకుండా
తుడిచిపెట్టేస్తాను" అని యెహోవా
అంటున్నాడు.

**4** "నేను యూదాకు వ్యతిరేకంగా,
యెరూషలేము నివాసులందరికీ వ్యతిరే
కంగా నా చెయ్యి చాపుతాను.
ఈ స్థలంలో బయలు ఆనవాళ్లే లేకుండా
చేస్తాను.[a]
అన్య దేవుళ్ల పూజారుల పేరు
ప్రతిష్ఠల్ని, అలాగే యాజకుల్ని
తుడిచిపెట్టేస్తాను.[b]

**5** ఇళ్ల పైకప్పుల మీద ఆకాశ సైన్యానికి
మొక్కేవాళ్లను,[c]
ఒకవైపు యెహోవాకు మొక్కి, ఆయనకు
విశ్వసనీయంగా ఉంటామని
ప్రమాణం చేస్తూనే[d]
మరోవైపు మల్కాముకు విశ్వసనీయంగా
ఉంటామని ప్రమాణం చేసేవాళ్లను[e]
తుడిచిపెట్టేస్తాను.

**6** యెహోవాను అనుసరించడం మానేసిన
వాళ్లను,[f]
యెహోవాను వెదకనివాళ్లను,
ఆయన దగ్గర విచారణ
చేయనివాళ్లను[g] తుడిచిపెట్టేస్తాను."

**7** సర్వోన్నత ప్రభువైన యెహోవా ముందు
మౌనంగా ఉండండి, ఎందుకంటే
యెహోవా రోజు దగ్గర్లో ఉంది.[h]
యెహోవా ఒక బలిని సిద్ధం చేశాడు;
తాను ఆహ్వానించినవాళ్లను ఆయన
పవిత్రపర్చాడు.

---

1:1 *"యెహోవా భద్రం చేశాడు (దాచిపెట్టాడు)" అని అర్థం. 1:3 *లేదా "అడ్డురాళ్లను." విగ్రహ పూజకు సంబంధించిన వస్తువులు, పనులు అని స్పష్టమౌతోంది.

**1వ అధ్యా.**
a 2రా 21:18-20
b 2రా 22:1, 2; యిర్మీ 1:2
c 2రా 22:16; యెహె 6:11; యిర్మీ 6:8
d యిర్మీ 4:25
e యెహె 14:3

**2వ వరుస**
a సం 25:3; న్యా 2:11, 13; 2ది 28:1, 2; యిర్మీ 11:17
b 2రా 23:5
c 2ది 33:1, 3; యిర్మీ 19:13
d యెష 48:1
e యెహో 23:6, 7; 1రా 11:33; యిర్మీ 49:1
f యెష 1:4; యిర్మీ 2:13
g యెష 43:22
h యోవే 2:1; 2పే 3:10

8 “నేను సిద్ధం చేసిన బలిని అర్పించే
రోజున యెహోవానైన నేను
యువరాజుల్ని,
రాకుమారుల్ని, విదేశీ వస్త్రాలు
వేసుకునే వాళ్లందర్నీ లెక్క
అడుగుతాను.[a]
9 ఆ రోజున వేదిక* మీదికి ఎక్కే
ప్రతీ ఒక్కర్ని,
తమ యజమాని ఇంటిని హింసతో,
మోసంతో నింపేవాళ్లను నేను
లెక్క అడుగుతాను.”
10 యెహోవా ఇలా అంటున్నాడు:
“ఆ రోజున,
చేపల ద్వారం[b] దగ్గర నుండి కేకలు
వినిపిస్తాయి,
నగరపు రెండో భాగం[c] నుండి ఏడ్పులు,
కొండల నుండి పెళపెళ ధ్వని
వినిపిస్తాయి.
11 మక్తేషు* నివాసులారా, ప్రలాపించండి,
ఎందుకంటే, వర్తకులందరూ
నాశనమయ్యారు;
వెండిని తూచేవాళ్లంతా నాశనమయ్యారు.
12 ఆ సమయంలో నేను దీపాలు పట్టుకొని
యెరూషలేమును జాగ్రత్తగా సోదా
చేస్తాను,
‘యెహోవా మంచీ చేయడు,
చెడూ చేయడు’ అని తమ
హృదయంలో అనుకుంటూ[d]
ఉదాసీనంగా ఉన్నవాళ్లను* నేను
లెక్క అడుగుతాను.
13 వాళ్ల ఆస్తి కొల్లగొట్టబడుతుంది, వాళ్ల
ఇళ్లు ధ్వంసం అవుతాయి.[e]
వాళ్లు ఇళ్లు కట్టుకుంటారు కానీ వాటిలో
నివసించరు;
ద్రాక్షతోటలు నాటుకుంటారు కానీ వాటి
ద్రాక్షారసం తాగరు.[f]

1:9 *లేదా “గడప.” రాజు సింహాసనం ఉన్న వేదిక కావచ్చు. 1:11 *యెరూషలేములోని చేపల ద్వారం దగ్గర ఉన్న భాగం అని తెలుస్తోంది. 1:12 *లేదా “ద్రాక్షతొట్టిలో మడ్డి మీద పేరుకున్న చిక్కని ద్రాక్షారసంలా ఉన్నవాళ్లను.”

1వ అధ్యా.
a 2రా 25:7
b నెహె 3:3; నెహె 12:38, 39
c 2ది 34:22
d కీర్త 14:1
e యెష 6:11
f ద్వితీ 28:30

2వ వరుస
a హబ 2:3
b యెష 66:6
c యెష 33:7
d ప్రక 6:17
e యిర్మీ 30:7
f యోవే 2:2; ఆమో 2:20
g యెష 2:12, 15
h యిర్మీ 4:19
i ద్వితీ 28:28, 29; యెష 59:9, 10
j యెష 24:5; దాని 9:5, 8
k కీర్త 79:2, 3; యిర్మీ 9:22; యిర్మీ 16:4
l సామె 11:4; యెష 2:20; యెహె 7:19
m ద్వితీ 32:22; యిర్మీ 7:20
n యిర్మీ 4:27

2వ అధ్యా.
o యెష 1:4; యిర్మీ 6:15
p యోవే 1:14; యోవే 2:15, 16

14 యెహోవా మహారోజు దగ్గరపడింది!
అది సమీపంగా ఉంది, చాలా వేగంగా
దూసుకొస్తోంది!*[a]
యెహోవా రోజు శబ్దం భయంకరంగా#
ఉంటుంది.[b]
ఆ రోజున యోధులు కేకలు వేస్తారు.[c]
15 ఆ రోజు ఉగ్రత నిండిన రోజు,[d]
వేదన, దుఃఖం కలిగించే రోజు,[e]
ఉపద్రవం,* నాశనం తెచ్చే రోజు,
చీకటి, అంధకారం కమ్ముకునే రోజు,
మేఘాలు, గాఢాంధకారం
కమ్ముకునే రోజు,[f]
16 ప్రాకారాలుగల నగరాలకు, మూలల్లో
ఉండే ఎత్తైన బురుజులకు
వ్యతిరేకంగా[g]
బూర* ధ్వని, యుద్ధ ధ్వని
వినిపించే రోజు.[h]
17 నేను మనుషులకు వేదన కలిగిస్తాను,
వాళ్లు గుడ్డివాళ్లలా నడుస్తారు,[i]
ఎందుకంటే వాళ్లు యెహోవాకు
వ్యతిరేకంగా పాపం చేశారు.[j]
వాళ్ల రక్తం ధూళిలా,
వాళ్ల పేగులు పేడలా పారేయబడతాయి.[k]
18 యెహోవా ఉగ్రత రోజున వాళ్ల వెండి
గానీ, వాళ్ల బంగారం గానీ వాళ్లను
కాపాడలేవు;[l]
ఎందుకంటే ఆయన రోషాగ్ని భూమంత
టినీ కాల్చేస్తుంది,[m]
ఆయన భూమ్మీదున్న నివాసులందర్నీ
సమూలంగా నాశనం చేస్తాడు,
ఆ నాశనం భయంకరంగా ఉంటుంది.”[n]

2 సిగ్గులేని జనమా,[o]
మీరంతా సమకూడి ఒక్కచోటికి
రండి.[p]
2 దేవుని తీర్పు అమలు కాకముందే,
ధాన్యం పొట్టు గాలికి ఎగిరిపోయినట్టు
ఆ రోజు గడిచిపోకముందే,

1:14 *లేదా “త్వరపడుతోంది!” #అక్ష., “చేదుగా.” 1:15 *అక్ష., “తుఫాను.” 1:16 *అక్ష., “కొమ్ము.”

యెహోవా కోపాగ్ని మీ మీదికి
రాకముందే,[a]
యెహోవా ఉగ్రత రోజు మీ మీదికి
రాకముందే,
3 భూమ్మీదున్న సాత్వికులారా,* ఆయన
నీతియుక్తమైన శాసనాల్ని# పాటిస్తున్న
ప్రజలారా,
మీరంతా యెహోవాను వెదకండి.[b]
నీతిని వెదకండి, సాత్వికాన్ని△ వెదకండి.
అలాచేస్తే, యెహోవా ఉగ్రత రోజున
బహుశా⊠ మీరు దాచబడతారు.[c]
4 ఎందుకంటే, గాజా విడవబడిన నగరం
అవుతుంది,
అష్కెలోను నిర్మానుష్యం అవుతుంది,[d]
అష్డోదు పట్టపగలే* తరమబడుతుంది,
ఎక్రోను వేళ్లతో సహా పెకిలించ
బడుతుంది.[e]
5 "సముద్ర తీరాన నివసించే కెరేతీ
యులారా, మీకు శ్రమ![f]
యెహోవా తీర్పు మీకు వ్యతిరే
కంగా ఉంది.
ఫిలిష్తీయుల దేశమైన కనానూ,
నేను నిన్ను నాశనం చేస్తాను,
నీలో ఒక్క నివాసి కూడా మిగిలి
ఉండడు.
6 సముద్ర తీరం మేత స్థలం అవుతుంది,
అక్కడ కాపరుల కోసం బావులు,
గొర్రెల కోసం రాతిదొడ్లు ఉంటాయి.
7 ఆ ప్రదేశం యూదా ఇంటివాళ్లలో
మిగిలినవాళ్లది అవుతుంది;[g]
అక్కడ వాళ్లు పోషించబడతారు.
సాయంత్రం వాళ్లు అష్కెలోను ఇళ్లలో
పడుకుంటారు.
ఎందుకంటే వాళ్ల దేవుడైన యెహోవా
వాళ్లమీద దృష్టి పెడతాడు,*
వాళ్లలోని బందీలను ఆయన తిరిగి
సమకూరుస్తాడు."[h]

2:3 *లేదా "వినయస్థులారా." #అక్ష., "ఆయన తీర్పును." △లేదా "వినయాన్ని." ⊠లేదా "ఒక వేళ." 2:4 *లేదా "మిట్టమధ్యాహ్నం." 2:7 *లేదా "వాళ్లమీద శ్రద్ధ చూపిస్తాడు."

8 "మోయాబు వేసిన నిందల్ని,[a]
అమ్మోనీయులు అవమానిస్తూ
మాట్లాడిన మాటల్ని[b] నేను విన్నాను,
వాళ్లు నా ప్రజల్ని నిందించి, వాళ్ల
ప్రాంతానికి వ్యతిరేకంగా ప్రగల్భాలు
పలికారు.[c]
9 కాబట్టి నా జీవం తోడు" అని
ఒట్టేసి ఇశ్రాయేలు దేవుడు, సైన్యాలకు
అధిపతైన యెహోవా ఇలా
చెప్తున్నాడు:
"మోయాబు అచ్చం సొదొమలా
అవుతుంది,[d]
అమ్మోనీయులు గొమొర్రాలా అవుతారు,[e]
వాళ్ల ప్రదేశం దురదగొండి చెట్లతో, ఉప్పు
గోతులతో ఎప్పటికీ పాడుబడ్డ స్థలంగా
ఉంటుంది.[f]
నా ప్రజల్లో మిగిలినవాళ్లు వాళ్లను
కొల్లగొడతారు,
నా జనంలో మిగిలినవాళ్లు వాళ్లను
ఆక్రమించుకుంటారు.
10 వాళ్ల గర్వం[g] వల్ల వాళ్లు పొంద
బోయేది అదే,
ఎందుకంటే వాళ్లు సైన్యాలకు అధిపతైన
యెహోవా ప్రజల మీద నిందలు వేసి,
వాళ్లమీద తమను తాము
హెచ్చించుకున్నారు.
11 యెహోవా వాళ్లకు భయంకరుడిగా*
ఉంటాడు;
ఎందుకంటే, భూమ్మీదున్న దేవుళ్లందర్నీ
ఆయన నాశనం చేస్తాడు,#
జనాల దీవులన్నీ వాటివాటి
స్థానాల నుండి
ఆయనకు వంగి నమస్కారం చేస్తాయి.△[h]
12 ఇతియోపీయులారా, నా ఖడ్గం మిమ్మల్ని
కూడా హతం చేస్తుంది.[i]
13 ఆయన ఉత్తరం వైపు తన చెయ్యి చాపి
అష్షూరును నాశనం చేస్తాడు,

2:11 *లేదా "సంభ్రమాశ్చర్యాలు పుట్టించే వ్యక్తిగా." #లేదా "కృశించిపోయేలా చేస్తాడు." △లేదా "ఆయన్ని ఆరాధిస్తాయి."

2వ అధ్యా.
a 2రా 23:26; 2ది 36:16, 17; యిర్మీ 23:20; విలా 4:11
b యెష 55:6; ఆమో 5:6
c ఆది 7:13, 16; యెష 26:20; యోవే 2:12, 14; ఆమో 5:15
d యిర్మీ 47:5
e యిర్మీ 25:17, 20; ఆమో 1:6-8; జెక 9:5, 6
f యెహె 25:16, 17
g యెష 11:11; యిర్మీ 31:7; హగ్గ 1:12
h కీర్త 126:1; యిర్మీ 23:3; యెహె 39:25; ఆమో 9:14; మీకా 2:12; మీకా 4:10; జెఫ 3:20

2వ వరుస
a యిర్మీ 48:26, 27; యెహె 25:8, 9
b యిర్మీ 49:1; యెహె 25:3
c కీర్త 83:2, 4
d యెహె 25:11; ఆమో 2:1, 2
e ఆది 19:24, 25
f ఆమో 1:13-15; యూదా 7
g యెష 16:6; యిర్మీ 48:29
h కీర్త 22:27; మలా 1:11
i యెష 43:3; యెహె 30:4, 5

నీనెవెను నిర్మానుష్యం చేస్తాడు,[a]
ఎడారిలా ఎండిపోయేలా చేస్తాడు.
14 మందలు, అన్నిరకాల అడవి జంతువులు
దానిలో పడుకుంటాయి.
కూలిపోయిన దాని స్తంభాల మధ్య
గూడబాతు,* ముళ్లపంది రాత్రి
గడుపుతాయి.
కిటికీ దగ్గర పక్షుల# శబ్దం
వినిపిస్తుంది.
గడప దగ్గర శిథిలాలు కనిపిస్తాయి;
ఎందుకంటే దేవదారుతో చేసిన
దాని దూలాల్ని ఆయన బయటికి
కనిపించేలా చేస్తాడు.
15 'నాలాంటి నగరం ఇంకొకటి లేనేలేదు'
అని తన హృదయంలో అనుకుంటూ
నిశ్చింతగా కూర్చున్న గర్విష్ఠి
నగరం ఇదే.
ఇప్పుడు దాని పరిస్థితి భయంక
రంగా ఉంది,
అది అడవి జంతువులు పడుకునే
చోటుగా మారిపోయింది!
దాన్ని దాటి వెళ్లేవాళ్లు ఈలలు వేస్తూ,
చెయ్యి చూపిస్తూ దాన్ని ఎగతాళి
చేస్తారు."[b]

3 తిరుగుబాటు, భ్రష్టత్వం, అణచివేత
నిండిన నగరానికి శ్రమ![c]
2 అది ఎవ్వరి మాటా వినలేదు;[d]
ఏ క్రమశిక్షణనూ స్వీకరించలేదు.[e]
అది యెహోవాపై నమ్మకం ఉంచలేదు;[f]
తన దేవుని దగ్గరికి రాలేదు.[g]
3 దాని రాకుమారులు గర్జించే సింహాలు.[h]
దాని న్యాయమూర్తులు రాత్రిపూట
వేటాడే తోడేళ్లు;
అవి ఉదయం వరకు ఒక్క ఎముకను
కూడా మిగల్చవు.
4 దాని ప్రవక్తలు గర్విష్ఠులు, మోసగాళ్లు.[i]
దాని యాజకులు పవిత్రమైన వాటిని
కలుషితం చేస్తారు;[j]
వాళ్లు ధర్మశాస్త్రాన్ని మీరతారు.[a]
5 యెహోవా దాని మధ్య నీతిమంతుడిగా
ఉన్నాడు;[b] ఆయన ఏ తప్పూ చేయడు.
ప్రతీ ఉదయం ఆయన తన న్యాయనిర్ణ
యాల్ని తెలియజేస్తాడు,[c]
తెల్లవారడం ఎంత ఖచ్చితమో అదీ అంతే
ఖచ్చితం.
కానీ అనీతిమంతులకు సిగ్గు
రావట్లేదు.[d]
6 "నేను జనాల్ని నాశనం చేశాను;
మూలల్లో ఉండే బురుజులు నిర్జనమై
పోయాయి.
వాళ్ల వీధుల గుండా ఎవ్వరూ వెళ్లకుండా
నేను వాటిని ధ్వంసం చేశాను.
ఒక్క మనిషి కూడా లేకుండా వాళ్ల
నగరాలు శిథిలమైపోయాయి.[e]
7 'నువ్వు ఖచ్చితంగా నాకు భయపడతావు,
క్రమశిక్షణను* స్వీకరిస్తావు' అని నేను
అన్నాను.[f]
అలా దాని నివాస స్థలం నాశనం
కాకుండా ఉండాలన్నది నా ఉద్దేశం.[g]
ఎందుకంటే, వీటన్నిటిని బట్టి నేను దాన్ని
లెక్క అడగాలి.#
కానీ వాళ్లు ఇంకా ఆత్రంగా అవినీతి
పనులు చేస్తూ వచ్చారు.[h]
8 'కాబట్టి, నేను దోపుడుసొమ్ము తీసుకోవ
డానికి లేచే* రోజు వరకు,
నా కోసం కనిపెట్టుకొని# ఉండండి'[i] అని
యెహోవా అంటున్నాడు.
'నా ఆగ్రహాన్ని, నా కోపాగ్ని అంతటినీ
కుమ్మరించడానికి[j]
దేశాల్ని, రాజ్యాల్ని సమకూర్చాలన్నది
నా న్యాయనిర్ణయం.
ఎందుకంటే నా రోషాగ్ని భూమంతటినీ
కాల్చేస్తుంది.[k]
9 అప్పుడు నేను దేశదేశాల ప్రజలకు
స్వచ్ఛమైన భాష నేర్పిస్తాను.

**2వ అధ్యా.**
a నహూ 3:7
b నహూ 3:1, 19

**3వ అధ్యా.**
c యెష 5:7 యిర్మీ 6:6
d యిర్మీ 22:21 యిర్మీ 32:23
e కీర్త 50:17 యెష 1:5 యిర్మీ 5:3
f కీర్త 78:22 యిర్మీ 17:5
g యెష 29:13
h యెష 1:23 యెహె 22:27
i విలా 2:14
j యిర్మీ 23:11

**2వ వరుస**
a యెహె 22:25, 26 మీకా 3:9
b ద్వితీ 32:4
c యిర్మీ 21:12
d యిర్మీ 3:3 యిర్మీ 8:12 జెఫ 2:1
e లేవీ 18:28
f యెష 5:3, 4 యెష 63:8 2పే 3:9
g యిర్మీ 7:5-7 యిర్మీ 25:5, 6
h మీకా 2:1
i కీర్త 37:34 కీర్త 130:7 యెష 30:18
j యెష 34:2 యోవే 3:2 ప్రక 16:14 ప్రక 19:19
k యెహె 36:5

2:14 *అంటే, పెలికన్. #బహుశా అది గాలి శబ్దం లేదా అడవి జంతువుల శబ్దం కూడా కావచ్చు.

3:7 *లేదా "దిద్దుబాటును." #లేదా "శిక్షించాలి."
3:8 *లేదా "సాక్షిగా లేచే" అయ్యుంటుంది. #లేదా "ఓపిగ్గా ఎదురుచూస్తూ."

దానివల్ల వాళ్లందరూ యెహోవా పేరు
ఉపయోగించి ప్రార్థిస్తారు,
ఐక్యంగా నన్ను సేవిస్తారు.'*[a]
10 ఇతియోపియ నదుల ప్రదేశం నుండి
నన్ను వేడుకునే నా ప్రజలు, అంటే
చెదిరిపోయిన నా ప్రజల కూతురు
నాకు కానుక తీసుకొస్తుంది.[b]
11 నువ్వు నాకు ఎదురుతిరిగి చేసిన
పనుల వల్ల
ఆ రోజున నువ్వు సిగ్గుపర్చబడవు.
ఎందుకంటే గర్వంతో గొప్పలు
చెప్పుకుంటున్న వాళ్లను నేను నీ మధ్య
ఉండకుండా నిర్మూలిస్తాను;
నా పవిత్ర పర్వతం మీద నువ్వు మళ్లీ
ఎన్నడూ గర్వం చూపించవు.[c]
12 నేను వినయస్థులైన, దీనులైన జనాన్ని
నీ మధ్య ఉండనిస్తాను,[d]
వాళ్లు యెహోవా పేరును ఆశ్రయిస్తారు.
13 ఇశ్రాయేలీయుల్లో మిగిలినవాళ్లు[e]
ఎలాంటి అవినీతి పనులూ చేయరు;[f]
వాళ్లు అబద్ధం ఆడరు, తమ నాలుకతో
ఇతరుల్ని మోసం చేయరు;
వాళ్లు తిని,* పడుకుంటారు, ఎవ్వరూ
వాళ్లను భయపెట్టరు."[g]
14 సీయోను కూతురా, సంతోషంతో
కేకలు వేయి!
ఇశ్రాయేలూ, విజయోత్సాహంతో
కేకలు వేయి![h]
యెరూషలేము కూతురా,[i]
నిండు హృదయంతో సంతోషించు,
ఆనందించు!
15 నువ్వు అనుభవిస్తున్న శిక్షను యెహోవా
తీసేశాడు.[j]
ఆయన నీ శత్రువును వెళ్లగొట్టాడు.[k]
ఇశ్రాయేలు రాజైన యెహోవా నీ మధ్య
ఉన్నాడు.[l]
విపత్తు వస్తుందని ఇకమీదట నువ్వు
భయపడవు.[m]

3:9 *లేదా "ఆరాధిస్తారు." 3:13 *లేదా "మేత మేసి."

**3వ అధ్యా.**
a జెక 8:23
b యెష 60:4
c యెష 11:9
d యెష 61:1
e యెష 10:22 మీకా 4:7
f యెష 60:21
g యిర్మీ 30:10 యెహె 39:25, 26 హోషే 2:18 మీకా 4:4
h యెష 12:5, 6 జెక 2:10
i మీకా 4:8
j యెష 40:2 జెక 8:13
k మీకా 7:10 జెక 2:8, 9
l యెహె 48:35
m ఆమో 9:15 జెక 14:11

**2వ వరుస**
a యిర్మీ 46:28
b యెష 12:6
c ద్వితీ 30:9 కీర్త 147:11 యెష 62:3 యెష 65:19 యిర్మీ 32:41
d విలా 1:4 విలా 2:6
e విలా 5:1
f యెష 60:14 జెక 14:3
g మీకా 4:6, 7
h యెష 11:11, 12 యెష 27:12 యెహె 28:25 యెహె 34:15, 16 ఆమో 9:14
i యెష 60:15
j యెష 61:7 యిర్మీ 30:10 యిర్మీ 33:7, 9 యెహె 39:25, 27

16 ఆ రోజున యెరూషలేముతో ఇలా
అంటారు:
"సీయోనూ, భయపడకు.[a]
నీ చేతుల్ని బలహీనం
కానివ్వకు.
17 నీ దేవుడైన యెహోవా నీ మధ్య
ఉన్నాడు.[b]
శక్తిమంతుడైన యోధునిలా ఆయన
నిన్ను కాపాడతాడు.
ఆయన నిన్ను చూసి ఎంతో
సంతోషిస్తాడు.[c]
నీ మీద ప్రేమ చూపించడం వల్ల
సంతృప్తితో విశ్రాంతి తీసుకుంటాడు.
ఆయన నీ గురించి సంతోషించి,
ఆనందంతో కేకలు వేస్తాడు.
18 నీ పండుగలకు రాలేకపోయినందువల్ల
దుఃఖపడుతున్నవాళ్లను నేను
సమకూరుస్తాను;[d]
దాని నిందను భరిస్తున్నందువల్ల
వాళ్లు ఇంతకాలం నీ దగ్గరికి
రాలేకపోయారు.[e]
19 ఇదిగో! నిన్ను అణచివేస్తున్న వాళ్లందరి
మీద అప్పుడు నేను చర్య
తీసుకుంటాను.[f]
కుంటుతున్న వాళ్లను కాపాడతాను,[g]
చెదిరిపోయిన వాళ్లను ఒక్కచోటికి
తెస్తాను.[h]
వాళ్లు ఏ దేశాల్లో సిగ్గుపర్చబడ్డారో,
వాటన్నిట్లో వాళ్లకు కీర్తి ప్రతిష్ఠలు*
వచ్చేలా చేస్తాను.
20 ఆ సమయంలో నేను మిమ్మల్ని
స్వదేశానికి తీసుకొస్తాను,
అవును, అప్పుడు మిమ్మల్ని ఒక్కచోటికి
తెస్తాను.
చెరలోకి వెళ్లినవాళ్లను మీ
కళ్ల ముందే వెనక్కి తీసుకొచ్చినప్పుడు
భూమ్మీదున్న జనాలన్నిటి మధ్య మీకు
కీర్తి ప్రతిష్ఠలు* వచ్చేలా చేస్తాను"[i] అని
యెహోవా అంటున్నాడు.[j]

3:19, 20 *అక్ష., "పేరు."

# హగ్గయి

విషయసూచిక


1 మందిరాన్ని తిరిగి కట్టనందుకు గద్దింపు (1-11)

“అందమైన ఇళ్లలో నివసించడానికి ఇది సమయమా?” (4)

“మీ మార్గాల్ని జాగ్రత్తగా పరిశీలించుకోండి” (5)

ఎక్కువగా విత్తినా, కొంచెమే కోస్తారు (6)

ప్రజలు యెహోవా స్వరం విన్నారు (12-15)

2 రెండో మందిరం మహిమతో నింపబడడం (1-9)

అన్నిదేశాల్ని కంపింపజేయడం (7)

దేశాల విలువైన వస్తువులు మందిరంలోకి వస్తాయి (7)

ఆలయాన్ని తిరిగి కట్టడం దీవెనలు తెస్తుంది (10-19)

పవిత్రమైన వాటిని తాకితే పవిత్రమైపోవు (10-14)

జెరుబ్బాబెలుకు సందేశం (20-23)

‘నేను నిన్ను ముద్ర-ఉంగరంలా చేస్తాను’ (23)


**1** దర్యావేషు రాజు పరిపాలన రెండో సంవత్సరం ఆరో నెల మొదటి రోజున, యెహోవా వాక్యం హగ్గయి* ప్రవక్త[a] ద్వారా యూదా అధిపతీ షయల్తీయేలు కుమారుడూ అయిన జెరుబ్బాబెలుకు,[b] ప్రధానయాజకుడూ యెహోజాదాకు కుమారుడూ అయిన యెహోషువకు ఇలా చెప్పింది:

**2** “సైన్యాలకు అధిపతైన యెహోవా చెప్పేదేమిటంటే, ‘ఈ ప్రజలు “యెహోవా మందిరాన్ని* నిర్మించాల్సిన# సమయం ఇంకా రాలేదు” అని అంటున్నారు.’ ”[c]

**3** యెహోవా వాక్యం మళ్లీ హగ్గయి[d] ప్రవక్త ద్వారా ఇలా చెప్పింది: **4** “ఈ మందిరం పాడైన స్థితిలో ఉండగా,[e] మీరు అందమైన ఇళ్లలో నివసించడానికి ఇది సమయమా? **5** సైన్యాలకు అధిపతైన యెహోవా ఇప్పుడు ఇలా అంటున్నాడు: ‘మీ మార్గాల్ని జాగ్రత్తగా పరిశీలించుకోండి. **6** మీరు చాలా ఎక్కువగా విత్తారు, కానీ కొంచెం పంటనే కోస్తున్నారు.[f] మీరు తింటున్నారు, కానీ మీ కడుపు నిండట్లేదు. మీరు తాగుతున్నారు, కానీ మీకు తృప్తి కలగట్లేదు. మీరు బట్టలు వేసుకుంటున్నారు, కానీ ఎవ్వరికీ వెచ్చదనం కలగట్లేదు. పనివాడు తన జీతాన్ని చిల్లులు పడ్డ సంచిలో వేసుకుంటున్నాడు.’ ”

**7** “సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా అంటున్నాడు: ‘మీ మార్గాల్ని జాగ్రత్తగా పరిశీలించుకోండి.’

**8** “ ‘పర్వతాల మీదికి వెళ్లి కలపను తీసుకొచ్చి,[a] నా మందిరాన్ని కట్టండి.[b] అప్పుడు నేను దాని విషయంలో సంతోషిస్తాను, నేను మహిమపర్చబడతాను’[c] అని యెహోవా చెప్తున్నాడు.”

**9** “సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా అంటున్నాడు: ‘మీరు ఎక్కువ పంటను ఆశిస్తూ వచ్చారు, కానీ కొంచెమే పండింది; మీరు దాన్ని ఇంటికి తీసుకొచ్చినప్పుడు నేను నా ఊపిరితో దాన్ని చెదరగొట్టేశాను.[d] ఎందుకు? నా మందిరం పాడైన స్థితిలో ఉంటే, మీరేమో మీ మీ ఇళ్లను చూసుకోవడంలో మునిగిపోయారు.[e] **10** కాబట్టి మీ పైన ఉన్న ఆకాశం మంచును కురిపించలేదు, భూమి దాని పంటను ఇవ్వలేదు. **11** నేను భూమి మీదికి, పర్వతాల మీదికి, ధాన్యం మీదికి, ద్రాక్షారసం మీదికి, నూనె మీదికి, మొక్కల మీదికి, మనుషుల మీదికి, పశువుల మీదికి, మీ చేతుల కష్టమంతటి మీదికి కరువు రప్పిస్తూ వచ్చాను.’ ”

**1:1** *“పండుగ రోజు పుట్టిన” అని అర్థం. **1:2** *అక్ష., “ఇంటిని.” #లేదా “తిరిగి నిర్మించాల్సిన.”

**1వ అధ్యా.**
a ఎజ్రా 5:1
b ఎజ్రా 3:2; ఎజ్రా 5:2
c ఎజ్రా 4:4, 23
d ఎజ్రా 6:14
e యిర్మీ 52:12, 13
f ద్వితీ 28:22

**2వ వరుస**
a ఎజ్రా 3:7
b ఎజ్రా 5:2; ఎజ్రా 6:15; జెక 1:16
c యెష 60:13
d మలా 2:2
e హగ్గ 1:4

**12** షయల్తీయేలు[a] కుమారుడైన జెరుబ్బాబెలు,[b] అలాగే ప్రధానయాజకుడూ యెహోజాదాకు[c] కుమారుడూ అయిన యెహోషువ, మిగతా ప్రజలందరూ తమ దేవుడైన యెహోవా స్వరాన్ని, హగ్గయి ప్రవక్త మాటల్ని విన్నారు. ఎందుకంటే తమ దేవుడైన యెహోవాయే అతన్ని పంపించాడు; అంతేకాదు ప్రజలు యెహోవాకు భయపడడం మొదలుపెట్టారు.

**13** తర్వాత యెహోవా సందేశకుడైన హగ్గయి, యెహోవా తనకు ఇచ్చిన ఆజ్ఞ ప్రకారం, “‘నేను మీతో ఉన్నాను’[d] అని యెహోవా అంటున్నాడు” అనే సందేశాన్ని ప్రజలకు ప్రకటించాడు.

**14** కాబట్టి యూదా అధిపతీ షయల్తీయేలు కుమారుడూ అయిన జెరుబ్బాబెలు[e] హృదయాన్ని; ప్రధానయాజకుడూ యెహోజాదాకు కుమారుడూ అయిన యెహోషువ[f] హృదయాన్ని; మిగతా ప్రజలందరి హృదయాల్ని యెహోవా కదిలించాడు.[g] దాంతో వాళ్లు వచ్చి, సైన్యాలకు అధిపతీ తమ దేవుడూ అయిన యెహోవా మందిరపు పని చేయడం మొదలుపెట్టారు.[h] **15** దర్యావేషు రాజు పరిపాలన రెండో సంవత్సరం[i] ఆరో నెల 24వ రోజున ఇది జరిగింది.

**2** ఏడో నెల 21వ రోజున యెహోవా వాక్యం హగ్గయి[j] ప్రవక్త ద్వారా ఇలా చెప్పింది: **2** “యూదా అధిపతీ షయల్తీయేలు కుమారుడూ అయిన జెరుబ్బాబెలును,[k] ప్రధానయాజకుడూ యెహోజాదాకు[l] కుమారుడూ అయిన యెహోషువను,[m] మిగతా ప్రజలందర్నీ దయచేసి ఇలా అడుగు: **3** ‘ఈ మందిర* పూర్వ వైభవాన్ని చూసినవాళ్లు ఎవరైనా మీలో ఉన్నారా?[n] ఇప్పుడది మీకెలా కనిపిస్తుంది? దానికీ దీనికీ అసలు పోలికే లేదని మీకు అనిపించడం లేదా?’[o]

**4** “యెహోవా ఇలా అంటున్నాడు: ‘జెరుబ్బాబెలూ, నువ్వు ధైర్యంగా ఉండు! ప్రధానయాజకుడివి, యెహోజాదాకు కుమారుడివి అయిన యెహోషువా, నువ్వు ధైర్యంగా ఉండు!’

“‘దేశంలోని ప్రజలారా, మీరంతా ధైర్యంగా ఉండి, పని చేయండి!’[a] అని యెహోవా అంటున్నాడు.

“‘ఎందుకంటే, నేను మీకు తోడుగా ఉన్నాను’[b] అని సైన్యాలకు అధిపతైన యెహోవా అంటున్నాడు. **5** ‘మీరు ఐగుప్తు* నుండి బయటికి వచ్చినప్పుడు నేను మీకు ఏమని వాగ్దానం చేశానో గుర్తుచేసుకోండి.[c] ఇప్పటికీ నా పవిత్రశక్తితో నేను మిమ్మల్ని నడిపిస్తూనే ఉన్నాను.# భయపడకండి.’ ”[d]

**6** “ఎందుకంటే, సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా చెప్తున్నాడు: ‘త్వరలోనే నేను ఇంకొకసారి ఆకాశాన్ని, భూమిని, సముద్రాన్ని, ఆరిన నేలను కంపింపజేస్తాను.’[e]

**7** “‘నేను అన్నిదేశాల్ని కంపింపజేస్తాను, అప్పుడు అన్నిదేశాల విలువైన వస్తువులు* ఈ మందిరంలోకి వస్తాయి;[f] నేను ఈ మందిరాన్ని మహిమతో నింపుతాను’[g] అని సైన్యాలకు అధిపతైన యెహోవా చెప్తున్నాడు.

**8** “‘వెండి నాది, బంగారం నాది’ అని సైన్యాలకు అధిపతైన యెహోవా అంటున్నాడు.

**9** “‘ఈ మందిర భవిష్యత్ వైభవం, దాని పూర్వ వైభవాన్ని మించిపోతుంది’ అని సైన్యాలకు అధిపతైన యెహోవా చెప్తున్నాడు.

“‘ఈ చోట నేను శాంతిని అనుగ్రహిస్తాను’[h] అని సైన్యాలకు అధిపతైన యెహోవా అంటున్నాడు.”

**10** దర్యావేషు పరిపాలన రెండో సంవత్సరం తొమ్మిదో నెల 24వ రోజున యెహోవా వాక్యం హగ్గయి[i] ప్రవక్తకు ఇలా చెప్పింది: **11** “సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా చెప్తున్నాడు: ‘దయచేసి, ధర్మశాస్త్రం గురించి యాజకుల్ని ఇలా అడుగు:[j] **12** “ఒక వ్యక్తి తన వస్త్రపు మడతలో పవిత్రమైన మాంసాన్ని పెట్టుకుని వెళ్తున్నప్పుడు, ఆ వస్త్రం రొట్టెను గానీ, కూరను గానీ, ద్రాక్షారసాన్ని గానీ, నూనెను గానీ, వేరే ఆహారాన్ని గానీ తాకితే అవి పవిత్రమౌతాయా?” ’ ”

అందుకు యాజకులు, “అవ్వవు!” అన్నారు.

**1వ అధ్యా.**
a 1ది 3:17-19 లూకా 3:23, 27
b మత్త 1:12
c 1ది 6:15
d యెష 8:10 రోమా 8:31
e ఎజ్రా 1:8 ఎజ్రా 5:14
f జెక 6:11-13
g ఎజ్రా 1:1, 5
h ఎజ్రా 5:2 జెక 6:15
i ఎజ్రా 4:24 జెక 1:1

**2వ అధ్యా.**
j ఎజ్రా 6:14
k జెక 4:9
l 1ది 6:15
m జెక 3:8
n 1రా 6:1 ఎజ్రా 3:12
o జెక 4:10

**2వ వరుస**
a జెక 8:9
b నిర్గ 3:12 యెష 43:2 రోమా 8:31
c నిర్గ 29:45 నిర్గ 34:10
d యెష 41:10 జెక 4:6 జెక 8:13
e హెబ్రీ 12:26, 27
f యెష 2:2 యెష 60:5, 11
g నిర్గ 40:35 1రా 8:11 యెష 66:12
h యెష 2:4 యెష 60:17, 18 జెక 8:12
i హగ్గ 1:1
j మలా 2:7

**2:3** *అక్ష., “ఇంటి.”

**2:5** *లేదా “ఈజిప్టు.” #లేదా “అప్పుడు నా పవిత్రశక్తి మీ మధ్య నిలిచివుండేది” అయ్యుంటుంది. **2:7** *లేదా “ఇష్ట వస్తువులు.”

**13** తర్వాత హగ్గయి వాళ్లను, “శవాన్ని*
ముట్టుకోవడం వల్ల అపవిత్రుడైన వ్యక్తి వాటిలో
దేన్నైనా ముట్టుకుంటే, అది అపవిత్రమౌ
తుందా?” అని అడిగాడు.[a]
అందుకు యాజకులు, “అపవిత్రమౌతుంది!”
అన్నారు.
**14** అప్పుడు హగ్గయి ఇలా అన్నాడు: “‘ఈ
ప్రజలు కూడా అలానే ఉన్నారు, నా ముందు ఈ
జనం కూడా అలానే ఉంది, వాళ్ల చేతుల పనంతా
అలానే ఉంది; వాళ్లు అక్కడ అర్పించేవన్నీ అలానే
ఉన్నాయి’ అని యెహోవా అంటున్నాడు.
**15** “‘అయితే, ఈ రోజు నుండి దయచేసి
మీరు దీని గురించి జాగ్రత్తగా ఆలోచించండి:
యెహోవా ఆలయాన్ని మళ్లీ కట్టడం మొదలు
పెట్టకముందు[b] **16** పరిస్థితి ఎలా ఉండేది?
ఒక వ్యక్తి 20 కొలతల ధాన్యం ఉంటుందనుకొని
ధాన్యం కుప్ప దగ్గరికి వచ్చినప్పుడు, అక్కడ 10
కొలతల ధాన్యమే ఉండేది; అలాగే ఒక వ్యక్తి
50 కొలతల ద్రాక్షారసం ఉంటుందనుకొని ద్రాక్ష
తొట్టి దగ్గరికి వచ్చినప్పుడు అక్కడ 20 కొలతల
ద్రాక్షారసమే ఉండేది;[c] **17** నేను మీ చేతుల
పనంతటినీ ఘోరమైన తెగులుతో, బూజుతో,*
వడగండ్లతో నాశనం చేశాను.[d] అయినా మీలో
ఒక్కరు కూడా నావైపు తిరగలేదు’ అని
యెహోవా అంటున్నాడు.

2:13 *పదకోశంలో “ప్రాణం” చూడండి. 2:17 *లేదా “మొక్కల తెగులుతో.”

**2వ అధ్యా.**
a లేవీ 7:21 సం 5:2, 3 సం 9:6 సం 19:11 సం 31:19
b ఎజ్రా 3:10 జెక 4:9
c హగ్గ 1:6 జెక 8:10
d ద్వితీ 28:22

**2వ వరుస**
a ఎజ్రా 5:2 జెక 8:9
b హగ్గ 1:6
c సామె 3:9, 10 జెక 8:12
d హగ్గ 2:10
e హగ్గ 2:6 హెబ్రీ 12:26, 27
f యెష 60:12 దాని 2:44 జెఫ 3:8
g న్యా 7:22
h మత్త 1:12
i ఎజ్రా 3:8

**18** “‘ఈ రోజు నుండి అంటే తొమ్మిదో నెల
24వ రోజున యెహోవా మందిర పునాది వేసి
నప్పటి నుండి[a] మీరు దయచేసి దీని గురించి
జాగ్రత్తగా ఆలోచించండి, ఈ విషయం మీద
మనసుపెట్టండి: **19** గోదాములో ధాన్యం
ఉందా?[b] ద్రాక్ష చెట్లు, అంజూర చెట్లు, దానిమ్మ
చెట్లు, ఒలీవ చెట్లు ఇంకా ఫలించలేదు కదా?
ఈ రోజు నుండి నేను మిమ్మల్ని దీవిస్తాను.’”[c]
**20** ఆ నెల 24వ రోజున యెహోవా వాక్యం
హగ్గయి దగ్గరికి రెండోసారి వచ్చి[d] ఇలా
చెప్పింది: **21** “యూదా అధిపతైన జెరుబ్బాబె
లుకు ఇలా చెప్పు: ‘నేను ఆకాశాన్ని, భూమిని
కంపింపజేయబోతున్నాను.[e] **22** నేను రాజుల
సింహాసనాల్ని పడద్రోస్తాను, దేశాల్ని పరిపా
లించే రాజ్యాల బలాన్ని నాశనం చేస్తాను;[f]
నేను రథాల్ని, వాటి రౌతుల్ని పడద్రోస్తాను;
గుర్రాలు పడిపోతాయి, వాటి రౌతులు పడి
పోతారు; వాళ్లు కత్తితో ఒకరినొకరు చంపుకుం
టారు.’”[g]
**23** “సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా
అంటున్నాడు: ‘షయల్తీయేలు కుమారుడివి, నా
సేవకుడివి అయిన జెరుబ్బాబెలూ,[h] ఆ రోజున
నేను నీకు ఒక పని అప్పగిస్తాను.’[i] యెహోవా
ఇంకా ఇలా అంటున్నాడు: ‘నేను నిన్ను నా
ముద్ర-ఉంగరంలా చేస్తాను, ఎందుకంటే నువ్వు
నేను ఎంచుకున్న వ్యక్తివి.’ ఇది సైన్యాలకు అధిప
తైన యెహోవా చెప్పిన మాట.”

# జెకర్యా

## విషయసూచిక

1 యెహోవా దగ్గరికి తిరిగిరమ్మని పిలుపు (1-6)
‘నా దగ్గరికి తిరిగిరండి, నేను మీ దగ్గరికి తిరిగొస్తాను’ (3)
1వ దర్శనం: గొంజి చెట్ల మధ్య గుర్రపు రౌతులు (7-17)
“యెహోవా మళ్లీ సీయోనును ఓదారుస్తాడు” (17)
2వ దర్శనం: నాలుగు కొమ్ములు, నలుగురు చేతిపనివాళ్లు (18-21)
2 3వ దర్శనం: కొలనూలు పట్టుకున్న వ్యక్తి (1-13)
యెరూషలేము కొలవబడుతుంది (2)
యెహోవా “అగ్ని ప్రాకారంగా” ఉంటాడు (5)

దేవుని కనుగుడ్డును ముట్టుకున్నట్టే (8)
చాలా దేశాలు యెహోవా పక్షాన చేరుతాయి (11)

3 4వ దర్శనం: ప్రధానయాజకుని వస్త్రాల్ని మార్చడం (1-10)
ప్రధానయాజకుడైన యెహోషువను సాతాను ఎదిరించడం (1)
‘మొలక అనే నా సేవకుణ్ణి తీసుకొస్తాను!’ (8)

4 5వ దర్శనం: దీపస్తంభం, రెండు ఒలీవ చెట్లు (1-14)
‘మనుషుల శక్తి వల్ల కాదు, నా పవిత్రశక్తి వల్లే’ (6)
పనులు చిన్నగా మొదలైన రోజును చిన్నచూపు చూడకండి (10)

5 6వ దర్శనం: ఎగురుతున్న గ్రంథపుచుట్ట (1-4)
7వ దర్శనం: ఈఫా పాత్ర (5-11)
పాత్ర లోపల దుష్టత్వం అనే స్త్రీ (8)
పాత్ర షీనారుకు తీసుకెళ్లబడడం (9-11)

6 8వ దర్శనం: నాలుగు రథాలు (1-8)
మొలక అనే పేరున్న వ్యక్తి రాజు, యాజకుడు అవుతాడు (9-15)

7 బూటకపు ఉపవాసాల్ని యెహోవా ఖండించడం (1-14)
“మీరు నిజంగా నా కోసమే ఉపవాసం ఉన్నారా?” (5)
‘న్యాయంగా, విశ్వసనీయ ప్రేమతో, కరుణతో ప్రవర్తించండి’ (9)

8 యెహోవా సీయోనుకు శాంతిని, సత్యాన్ని దయచేస్తాడు (1-23)
యెరూషలేము, “నమ్మకమైన నగరం” (3)
“ఒకరితో ఒకరు నిజమే మాట్లాడాలి” (16)
ఉపవాసాలు పండుగలుగా మారతాయి (18, 19)
‘యెహోవాను త్వరగా వెదుకుదాం’ (21)
పదేసిమంది ఒక యూదుని చెంగు పట్టుకోవడం (23)

9 చుట్టుపక్కల దేశాల మీద దేవుని తీర్పు (1-8)
సీయోను రాజు వస్తున్నాడు (9, 10)
వినయంగల రాజు గాడిద మీద రావడం (9)
యెహోవా ప్రజలు విడుదలౌతారు (11-17)

10 వర్షం కోసం అబద్ధ దేవతల్ని కాదు యెహోవాను వేడుకోండి (1, 2)
యెహోవా తన ప్రజల్ని ఐక్యం చేస్తాడు (3-12)
యూదా నుండి ప్రధానుడు (3, 4)

11 నిజమైన కాపరిని తిరస్కరించడం వల్ల పర్యవసానాలు (1-17)
“వధకు గురికాబోతున్న మందను కాయి” (4)
రెండు కర్రలు: మనోహరం, ఐక్యత (7)
కాపరి జీతం: 30 వెండి రూకలు (12)
ఆ డబ్బును ఖజానాలోకి విసిరేయడం (13)

12 యూదాను, యెరూషలేమును యెహోవా సమర్థించడం (1-9)
యెరూషలేము, “బరువైన రాయి” (3)
పొడవబడిన వ్యక్తిని చూసి ఏడ్వడం (10-14)

13 విగ్రహాల్ని, అబద్ధ ప్రవక్తల్ని తొలగించడం (1-6)
అబద్ధ ప్రవక్తలు అవమానాల పాలౌతారు (4-6)
కాపరి కొట్టబడతాడు (7-9)
మూడింట ఒక వంతు మంది శుద్ధిచేయబడతారు (9)

14 సత్యారాధన సంపూర్ణ విజయం (1-21)
ఒలీవల కొండ మధ్యకు చీలిపోవడం (4)
యెహోవాను మాత్రమే ఆరాధిస్తారు, ఆయన పేరును మాత్రమే స్తుతిస్తారు (9)
యెరూషలేము శత్రువుల మీదికి తెగులు (12-15)
పర్ణశాలల పండుగను ఆచరించడం (16-19)
ప్రతీ వంటపాత్ర యెహోవాకు పవిత్రంగా ఉంటుంది (20, 21)

**1** దర్యావేషు పరిపాలనలోని రెండో సంవత్సరం,[a] ఎనిమిదో నెలలో యెహోవా వాక్యం ఇద్దో మనవడూ, బెరెక్యా కుమారుడూ అయిన జెకర్యా* ప్రవక్త[b] దగ్గరికి వచ్చి ఇలా చెప్పింది: **2** "మీ పూర్వీకుల మీద యెహోవాకు విపరీతమైన కోపం వచ్చింది.[c]

**3** "వాళ్లకు ఇలా చెప్పు: 'సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా అంటున్నాడు, " 'నా దగ్గరికి తిరిగిరండి' అని సైన్యాలకు అధిపతైన యెహోవా ప్రకటిస్తున్నాడు, 'అప్పుడు నేను మీ దగ్గరికి తిరిగొస్తాను'[d] అని సైన్యాలకు అధిపతైన యెహోవా అంటున్నాడు." '

**4** " 'మీరు మీ పూర్వీకుల్లా తయారవ్వకండి. అప్పటి ప్రవక్తలు వాళ్లకు, "సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా చెప్తున్నాడు: 'దయచేసి మీ చెడు మార్గాల్ని, మీ చెడు పనుల్ని విడిచిపెట్టండి' "*[e] అని ప్రకటించారు.'

" 'కానీ వాళ్లు నా మాట వినలేదు, నన్ను పట్టించుకోలేదు'[f] అని యెహోవా ప్రకటిస్తున్నాడు.

**5** " 'మీ పూర్వీకులు ఇప్పుడు ఎక్కడ ఉన్నారు? ఆ ప్రవక్తల సంగతేంటి, వాళ్లింకా బ్రతికే ఉన్నారా? **6** అయితే నా సేవకులైన ప్రవక్తల ద్వారా నేను ఆజ్ఞాపించిన నా మాటలు, నా శాసనాలు నెరవేరడం మీ పూర్వీకులు చూశారు, కాదంటారా?'[g] కాబట్టి వాళ్లు నా దగ్గరికి తిరిగొచ్చి ఇలా అన్నారు: 'సైన్యాలకు అధిపతైన యెహోవా మన మార్గాల్ని బట్టి, మన పనుల్ని బట్టి మన విషయంలో తాను అనుకున్నట్టే చేశాడు.' "[h]

**7** దర్యావేషు పరిపాలనలోని రెండో సంవత్సరం,[i] శెబాటు* అనే 11వ నెల, 24వ రోజున యెహోవా వాక్యం ఇద్దో మనవడూ, బెరెక్యా కుమారుడూ అయిన జెకర్యా ప్రవక్త దగ్గరికి వచ్చి ఇలా చెప్పింది: **8** "రాత్రిపూట నేను ఒక దర్శనం చూశాను. అందులో ఒకతను ఎర్రని గుర్రంపై స్వారీ చేస్తున్నాడు, అతను లోయలోని గొంజి చెట్ల మధ్యకు వచ్చి ఆగాడు; అతని వెనక ఎరుపు, గోధుమ, తెలుపు రంగు గుర్రాలు ఉన్నాయి."

**9** అప్పుడు నేను, "నా ప్రభువా, వీళ్లు ఎవరు?" అని అడిగాను.

అందుకు నాతో మాట్లాడుతున్న దేవదూత, "వీళ్లు ఎవరో నేను నీకు చూపిస్తాను" అన్నాడు.

**10** అప్పుడు గొంజి చెట్ల మధ్య ఆగిన అతను, "వీళ్లు భూమంతటా సంచరించడానికి యెహోవా పంపించినవాళ్లు" అని అన్నాడు. **11** వాళ్లు గొంజి చెట్ల మధ్య నిల్చున్న యెహోవా దూతతో, "మేము భూమంతటా సంచరించాం, ఇదిగో! భూమంతా ఏ గలిబిలీ లేకుండా ప్రశాంతంగా ఉంది" అని చెప్పారు.[a]

**12** అప్పుడు యెహోవా దూత, "సైన్యాలకు అధిపతివైన యెహోవా, 70 ఏళ్లపాటు నువ్వు యెరూషలేము మీద, యూదా నగరాల మీద విపరీతమైన కోపం చూపించావు,[b] ఇంకెంతకాలం వాటిమీద కరుణ చూపించకుండా ఉంటావు?"[c] అని అడిగాడు.

**13** నాతో మాట్లాడుతున్న దేవదూతకు యెహోవా దయగల, ఊరటనిచ్చే మాటలతో జవాబిచ్చాడు. **14** అప్పుడు నాతో మాట్లాడుతున్న దేవదూత నాకు ఇలా చెప్పాడు: "నువ్విలా చాటించు, 'సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా అంటున్నాడు: "యెరూషలేము విషయంలో, సీయోను విషయంలో నాకు ఎంతో ప్రేమ, శ్రద్ధ ఉన్నాయి.[d] **15** నిశ్చింతగా ఉన్న దేశాల[e] మీద నేను తీవ్రమైన కోపంతో ఉన్నాను. ఎందుకంటే, నా ప్రజల మీద నాకున్న కోపం కొంచెమే,[f] కానీ ఆ దేశాలు నేను అనుకున్న దానికన్నా ఎక్కువగా వాళ్లను బాధించాయి." '[g]

**16** "కాబట్టి యెహోవా ఇలా చెప్తున్నాడు: ' "నేను కరుణతో యెరూషలేముకు తిరిగొస్తాను.[h] అందులో నా మందిరం కట్టబడుతుంది."[i] సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా ప్రకటిస్తున్నాడు: "యెరూషలేము మీద కొలనూలు చాపబడుతుంది." '[j]

**17** "ఇంకొకసారి బిగ్గరగా ఇలా చాటించు: 'సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా అంటున్నాడు, "నా నగరాలు మళ్లీ నా మంచితనంతో పొంగిపొర్లుతాయి. యెహోవా మళ్లీ

**1వ అధ్యా.**

a ఎజ్రా 4:24; హగ్గ 1:1; హగ్గ 2:10
b ఎజ్రా 5:1
c 2రా 22:16, 17; యిర్మీ 44:5, 6
d యెహె 33:11; మీకా 7:18, 19; మలా 3:7
e ఎజ్రా 9:6, 7; యెష 1:16; యెష 55:7; హోషే 14:1
f 2ది 36:15, 16; యిర్మీ 11:7, 8
g 2ది 36:17; దాని 9:11, 12
h ద్వితీ 28:20, 45; యిర్మీ 23:20
i ఎజ్రా 4:24

**2వ వరుస**

a జెక 1:15
b 2ది 36:20, 21; యిర్మీ 25:11, 12; దాని 9:2; జెక 7:5
c కీర్త 74:10; కీర్త 102:13
d యోవే 2:18; జెక 8:2
e యిర్మీ 48:11; జెక 1:11
f యెష 54:8
g కీర్త 137:7; యెష 47:6; యిర్మీ 51:35
h యెష 12:1; యిర్మీ 33:14; జెక 8:3
i ఎజ్రా 6:14, 15; యెష 44:28; హగ్గ 1:14
j యిర్మీ 31:38, 39; యెహె 40:2, 3; జెక 2:1, 2

---

**1:1** *"యెహోవా గుర్తుచేసుకున్నాడు" అని అర్థం. **1:4** *లేదా "విడిచి తిరిగిరండి." **1:7** *అనుబంధం B15 చూడండి.

సీయోనును ఓదారుస్తాడు,[a] మళ్లీ యెరూషలే
మును ఎంచుకుంటాడు.” ’ ”[b]

**18** తర్వాత నేను తల ఎత్తి చూసి
నప్పుడు నాలుగు కొమ్ములు కనిపించాయి.
**19** అప్పుడు నేను నాతో మాట్లాడుతున్న దేవ
దూతను “ఇవేంటి?” అని అడిగాను. అందుక
తను, “ఇవి యూదా,[c] ఇశ్రాయేలు,[d] యెరూషలే
ములను[e] చెదరగొట్టిన కొమ్ములు” అని
చెప్పాడు.

**20** తర్వాత యెహోవా నాకు నలుగురు చేతి
పనివాళ్లను చూపించాడు. **21** అప్పుడు నేను,
“వీళ్లు ఏం చేయడానికి వస్తున్నారు?” అని
అడిగాను.

అందుకతను ఇలా చెప్పాడు: “ఆ కొమ్ములు,
ఎవ్వరూ తల ఎత్తుకోలేనంతగా యూదాను
చెదరగొట్టిన కొమ్ములు. ఈ చేతిపనివాళ్లు
వాళ్లను భయకంపితుల్ని చేయడానికీ, అలాగే
యూదాను చెదరగొట్టడం కోసం దానికి వ్యతిరే
కంగా తమ కొమ్ములు ఎత్తిన దేశాల కొమ్ముల్ని
పడగొట్టడానికీ వస్తారు.”

**2** ఆ తర్వాత నేను తల ఎత్తి చూసినప్పుడు,
చేతిలో కొలనూలు ఉన్న ఒకతను నాకు
కనిపించాడు. **2** అప్పుడు నేను, “నువ్వు ఎక్క
డికి వెళ్తున్నావు?” అని అడిగాను.

అందుకతను, “యెరూషలేము వెడల్పు,
పొడవు ఎంతో కొలవడానికి వెళ్తున్నాను”
అన్నాడు.

**3** నాతో మాట్లాడుతున్న దేవదూత అక్కడి
నుండి వెళ్లిపోయాడు, అతన్ని కలవడానికి
ఇంకొక దేవదూత వచ్చాడు. **4** ఆ దేవదూత
అతనితో ఇలా అన్నాడు: “నువ్వు అక్కడికి పరు
గెత్తుకొని వెళ్లి ఆ యువకునితో ఇలా చెప్పు:
‘ “యెరూషలేములోని మనుషుల సంఖ్య, పశు
వుల సంఖ్య[f] చాలా ఎక్కువౌతుంది.[g] దానివల్ల
అది ప్రాకారాలు లేని పల్లెటూరిలా తయారౌ
తుంది. **5** నేను దాని చుట్టూ అగ్ని ప్రాకా
రంగా ఉంటాను,[h] నేను యెరూషలేమును నా
మహిమతో నింపుతాను”[i] అని యెహోవా ప్రక
టిస్తున్నాడు.’ ”

**6** “రండి! రండి! ఉత్తర దేశం నుండి పారి
పోయి రండి”[j] అని యెహోవా ప్రకటిస్తున్నాడు.

1వ అధ్యా.
a యెష 51:3
b కీర్త 132:13; జెక 3:2
c 2రా 24:12, 14
d 2రా 15:29; 2రా 17:6; యిర్మీ 50:17
e 2రా 25:11; 2ది 36:17, 19

2వ అధ్యా.
f యెష 33:20; యిర్మీ 31:24; యిర్మీ 33:10, 11
g యెష 44:26; యిర్మీ 30:18; యెహె 36:10
h కీర్త 125:2; యెష 26:1
i యెష 12:6; హగ్గ 2:9
j యెష 11:12, 16

2వ వరుస
a ద్వితీ 28:64; యెహె 5:12
b యెష 48:20; యెష 52:2; మీకా 4:10
c 2రా 24:2
d ద్వితీ 32:9, 10; కీర్త 105:14, 15; 2థె 1:6
e యెష 14:2
f యెష 35:10; యెష 40:9, 10
g లేవీ 26:11, 12
h యెష 2:2, 3; జెక 8:22, 23
i 2ది 6:6

3వ అధ్యా.
j ఎజ్రా 5:2; హగ్గ 1:14
k యోబు 1:6
l యూదా 9

“ఎందుకంటే నేను మిమ్మల్ని నలుదిక్కు
లకు* చెదరగొట్టాను”[a] అని యెహోవా ప్రక
టిస్తున్నాడు.
**7** “సీయోనూ, రా! బబులోను కూతురితో
నివసిస్తున్నదానా, పారిపోయి రా![b] **8** తాను
మహిమపర్చబడిన తర్వాత, మిమ్మల్ని కొల్లగొ
డుతున్న దేశాల దగ్గరికి[c] నన్ను పంపిన సైన్యా
లకు అధిపతైన యెహోవా ఏమంటున్నాడంటే,
‘ఎవరైనా మిమ్మల్ని ముట్టుకుంటే, వాళ్లు నా కను
గుడ్డును* ముట్టుకున్నట్టే.[d] **9** ఇప్పుడు నేను
వాళ్ల మీదికి నా చెయ్యి ఎత్తుతాను, వాళ్ల బాని
సలే వాళ్లను కొల్లగొడతారు.’[e] అప్పుడు సైన్యా
లకు అధిపతైన యెహోవాయే నన్ను పంపాడని
మీరు ఖచ్చితంగా తెలుసుకుంటారు.
**10** “సీయోను కూతురా, సంతోషంతో కేకలు
వేయి; ఎందుకంటే నేను వస్తున్నాను,[f] నేను నీ
మధ్య నివసిస్తాను”[g] అని యెహోవా ప్రక
టిస్తున్నాడు. **11** “ఆ రోజున, చాలా దేశాలు
యెహోవా పక్షాన చేరుతాయి,[h] ఆ దేశాల వాళ్లు
నా ప్రజలౌతారు; నేను నీ మధ్య నివసిస్తాను.”
అప్పుడు సైన్యాలకు అధిపతైన యెహోవాయే
నన్ను నీ దగ్గరికి పంపాడని నువ్వు తెలుసు
కుంటావు. **12** యెహోవా యూదాను పవిత్ర
నేలలో తన వాటాగా తీసుకుంటాడు, ఆయన
మళ్లీ యెరూషలేమును ఎంచుకుంటాడు.[i]
**13** మనుషులారా, మీరంతా యెహోవా ముందు
మౌనంగా ఉండండి. ఎందుకంటే ఆయన
తన పవిత్ర నివాసం నుండి చర్య తీసుకుం
టున్నాడు.

**3** తర్వాత ఆయన నాకు యెహోవా
దూత ముందు నిలబడిన ప్రధానయాజకు
డైన యెహోషువను[j] చూపించాడు, అతన్ని
ఎదిరించడానికి సాతాను[k] అతని కుడిపక్కన
నిలబడి ఉన్నాడు. **2** అప్పుడు యెహోవా
దూత సాతానుతో ఇలా అన్నాడు: “సాతానూ,
యెహోవా నిన్ను గద్దించాలి![l] అవును, యెరూ
షలేమును ఎంచుకున్న యెహోవా నిన్ను
గద్దించాలి! ఇతను* మంటల్లో నుండి లాగబడిన
కొయ్యే కదా?”

**2:6** *అక్ష., “ఆకాశపు నాలుగు గాలుల వైపుకు.”
**2:8** *లేదా “కనుపాపను.” **3:2** *అంటే, యెహో
షువ.

3 అప్పుడు యెహోషువ మురికి వస్త్రాలతో
దేవదూత ముందు నిలబడి ఉన్నాడు. 4 దేవ
దూత అక్కడున్న వాళ్లతో, "అతని మురికి
వస్త్రాల్ని తీసేయండి" అని చెప్పాడు. తర్వాత
దేవదూత అతనితో "ఇదిగో, నేను నీ దోషాన్ని*
తీసేశాను, నీకు శ్రేష్ఠమైన వస్త్రాలు తొడగబడ
తాయి"[a] అన్నాడు.

5 కాబట్టి నేను, "అతని తలపై ఒక శుభ్రమైన
తలపాగా పెట్టండి"[b] అన్నాను. అప్పుడు వాళ్లు
అతని తలపై శుభ్రమైన తలపాగా పెట్టి, అతనికి
వస్త్రాలు తొడిగారు; యెహోవా దూత ఆ దగ్గర్లో
నిలబడి ఉన్నాడు. 6 తర్వాత యెహోవా దూత
యెహోషువకు ఇలా ప్రకటించాడు: 7 "సైన్యా
లకు అధిపతైన యెహోవా చెప్పేదేమిటంటే,
'నువ్వు నా మార్గాల్లో నడుస్తూ, నా ముందు నీ
బాధ్యతల్ని నెరవేరిస్తే, నువ్వు నా మందిరంలో
న్యాయమూర్తిగా సేవచేస్తావు,[c] నా ప్రాంగణాల్ని
చూసుకుంటావు;* ఇక్కడ నిల్చున్న వాళ్లలాగే
నీకు కూడా నా సన్నిధిలోకి వచ్చే అవ
కాశం ఇస్తాను.'

8 "'ప్రధానయాజకుడివైన యెహోషువా,
దయచేసి నువ్వూ, నీ ముందు కూర్చునే నీ సహ
చరులూ వినండి, ఎందుకంటే మీరు ఒక
సూచనగా ఉన్నారు; ఇదిగో! నేను నా సేవ
కుణ్ణి[d] తీసుకొస్తున్నాను, అతని పేరు మొలక![e]
9 యెహోషువ ముందు నేను ఉంచిన రాయిని
చూడు! ఆ రాయి మీద ఏడు కళ్లు ఉన్నాయి;
నేను ఆ రాయి మీద ఒక మాట చెక్కు
తున్నాను, నేను ఈ దేశపు అపరాధాన్ని ఒక్క
రోజులో తీసేస్తాను'[f] అని సైన్యాలకు అధిపతైన
యెహోవా ప్రకటిస్తున్నాడు.

10 "'ఆ రోజున, మీలో ప్రతీ ఒక్కరు
మీ ద్రాక్షచెట్టు కిందికి, అంజూర చెట్టు కిందికి
రమ్మని మీ పొరుగువాళ్లను ఆహ్వానిస్తారు'[g]
అని సైన్యాలకు అధిపతైన యెహోవా ప్రక
టిస్తున్నాడు."

**4** అంతకుముందు నాతో మాట్లాడిన దేవ
దూత తిరిగొచ్చి, నిద్రపోతున్న వ్యక్తిని
లేపినట్టు నన్ను లేపి, 2 "నీకేం కనిపిస్తోంది?"
అని అడిగాడు.

దానికి నేను ఇలా చెప్పాను: "ఇదిగో, పూర్తిగా
బంగారంతో చేసిన ఒక దీపస్తంభం[a] నాకు కని
పిస్తోంది, దానిపైన ఒక గిన్నె ఉంది. దానిమీద
ఏడు దీపాలు ఉన్నాయి,[b] అవును ఏడు దీపాలు
ఉన్నాయి. దీపస్తంభం మీదున్న ఆ దీపాలకు
ఏడు గొట్టాలు ఉన్నాయి. 3 దాని పక్కన రెండు
ఒలీవ చెట్లు ఉన్నాయి.[c] అవి ఆ గిన్నెకు కుడి
వైపు ఒకటి, ఎడమవైపు ఒకటి ఉన్నాయి."

4 అప్పుడు నేను, "నా ప్రభువా, ఇవి
దేన్ని సూచిస్తున్నాయి?" అని నాతో మాట్లా
డుతున్న దేవదూతను అడిగాను. 5 అందుకు
నాతో మాట్లాడుతున్న ఆ దేవదూత "ఇవి దేన్ని
సూచిస్తున్నాయో నీకు తెలీదా?" అని అడిగాడు.
దానికి నేను, "నా ప్రభువా, తెలీదు" అన్నాను.
6 అప్పుడతను నాతో ఇలా అన్నాడు:
"జెరుబ్బాబెలుకు యెహోవా చెప్పేదేమిటంటే,
'"సైన్యాల వల్లో, మనుషుల శక్తి వల్లో కాదు
గానీ[d] నా పవిత్రశక్తి వల్లే ఇదంతా జరుగు
తుంది"[e] అని సైన్యాలకు అధిపతైన యెహోవా
అంటున్నాడు. 7 గొప్ప పర్వతమా, జెరుబ్బా
బెలు[f] ముందు నువ్వు ఎంతటిదానివి? నువ్వు
చదును చేయబడతావు.*[g] అతను పైరాయిని
తీసుకొస్తున్నప్పుడు, ప్రజలు "ఎంత అద్భుతం!
ఎంత అద్భుతం!" అని కేకలు వేస్తారు.'"

8 యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గరికి వచ్చి
ఇలా అంది: 9 "జెరుబ్బాబెలు చేతులు ఈ
మందిరానికి పునాది వేశాయి,[h] అతని చేతులే
దాన్ని పూర్తి చేస్తాయి.[i] అప్పుడు సైన్యాలకు అధి
పతైన యెహోవాయే నన్ను మీ దగ్గరికి పంపిం
చాడని మీరు తెలుసుకుంటారు. 10 పనులు
చిన్నగా మొదలైన రోజును చిన్నచూపు చూడ
కండి.[j] ఎందుకంటే ప్రజలు సంతోషిస్తారు,
జెరుబ్బాబెలు చేతిలో లంబసూత్రం* చూస్తారు.
ఆ ఏడు కళ్లు, భూమంతటా సంచరిస్తున్న
యెహోవా కళ్లు."[k]

11 అప్పుడు నేను, "దీపస్తంభానికి కుడి
వైపు, ఎడమవైపు ఉన్న ఈ రెండు ఒలీవ
చెట్లు దేన్ని సూచిస్తున్నాయి?" అని అతన్ని అడి
గాను.[l] 12 రెండోసారి నేను అతన్ని, "రెండు

**3వ అధ్యా.**
a నిర్గ 28:2
b నిర్గ 29:6
c మలా 2:7
d యెష 42:1; యెష 52:13
e యెష 11:1; యెష 53:2, 11; యిర్మీ 23:5; యిర్మీ 33:15; జెక 6:12
f యిర్మీ 50:20
g 1రా 4:25; హోషే 2:18; మీకా 4:4

**2వ వరుస**

**4వ అధ్యా.**
a నిర్గ 25:31; 1రా 7:48, 49
b నిర్గ 25:37
c జెక 4:11, 14; ప్రక 11:3, 4
d 1స 17:45; హోషే 1:7
e న్యా 6:34; న్యా 15:14
f ఎజ్రా 3:2; హగ్గ 1:1
g యెష 40:4
h ఎజ్రా 3:8, 10; ఎజ్రా 5:14, 16
i ఎజ్రా 6:14; జెక 6:12
j ఎజ్రా 3:12; హగ్గ 2:3
k 2ది 16:9; సామె 15:3; యిర్మీ 16:17; ప్రక 5:6
l జెక 4:2, 3

3:4 *లేదా "అపరాధాన్ని." 3:7 *లేదా "అధికారిగా ఉంటావు; కాపలా కాస్తావు."

4:7 *లేదా "మైదానం అవుతావు." 4:10 *లేదా "మట్టపుగుండు."

బంగారు గొట్టాల ద్వారా బంగారు ద్రవాన్ని
పోస్తున్న ఆ రెండు ఒలీవ చెట్ల కొమ్మలు దేన్ని
సూచిస్తున్నాయి?” అని అడిగాను.
**13** అందుకతను, “ఇవి దేన్ని సూచి
స్తున్నాయో నీకు తెలీదా?” అని నన్ను అడిగాడు.
దానికి నేను, “నా ప్రభువా, తెలీదు” అన్నాను.
**14** అప్పుడతను “ఇవి, సర్వలోక ప్రభువు
పక్కన నిల్చున్న ఇద్దరు అభిషిక్తుల్ని సూచి
స్తున్నాయి” అని చెప్పాడు.[a]

**5** మళ్లీ నేను తల ఎత్తి చూశాను, ఎగురు
తున్న ఒక గ్రంథపుచుట్ట నాకు కనిపిం
చింది. **2** అతను నన్ను, “నీకేం కనిపిస్తోంది?”
అని అడిగాడు.
అందుకు నేను, “ఎగురుతున్న గ్రంథపుచుట్ట
ఒకటి కనిపిస్తోంది. అది 20 మూరల* పొడవు,
10 మూరల వెడల్పు ఉంది” అని చెప్పాను.
**3** అప్పుడతను నాకు ఇలా చెప్పాడు: “ఇది
భూమంతటి మీదికి వెళ్తున్న శాపం. ఎందుకంటే,
దానికి ఒకవైపు రాసి ఉన్న ప్రకారం, దొంగిలించే
వాళ్లందరికీ[b] శిక్ష పడలేదు; దానికి ఇంకోవైపు
రాసి ఉన్న ప్రకారం, అబద్ధ ప్రమాణం చేసే వాళ్లం
దరికీ[c] శిక్ష పడలేదు. **4** ‘నేనే దాన్ని పంపిం
చాను, అది దొంగ ఇంట్లోకి, నా పేరున అబద్ధ
ప్రమాణం చేసేవాడి ఇంట్లోకి ప్రవేశించి, అందు
లోనే ఉండి ఆ ఇంటిని, దాని కలపను, దాని
రాళ్లను నాశనం చేస్తుంది’ అని సైన్యాలకు అధిప
తైన యెహోవా ప్రకటిస్తున్నాడు.”
**5** తర్వాత నాతో మాట్లాడుతున్న దేవదూత
ముందుకొచ్చి, “దయచేసి నీ తల ఎత్తి, బయటికి
వెళ్తున్నది ఏమిటో చూడు” అని నాతో అన్నాడు.
**6** నేను, “అదేమిటి?” అని అడిగాను.
అందుకతను, “బయటికి వెళ్తున్నది ఈఫా
పాత్ర”* అన్నాడు. తర్వాత అతను, “ఇది భూమం
తటా ఉన్న చెడ్డ ప్రజల రూపం” అని
చెప్పాడు. **7** ఆ తర్వాత నేను, దాని గుండ్రటి
సీసపు మూత తీయబడడం, ఆ పాత్రలో ఒక
స్త్రీ కూర్చొని ఉండడం చూశాను. **8** అప్పుడ
తను, “ఇది దుష్టత్వం” అని అన్నాడు. తర్వాత
అతను ఆ స్త్రీని మళ్లీ ఆ ఈఫా పాత్రలోకి నెట్టేసి,
దానిమీద సీసపు మూత పెట్టాడు.
**9** తర్వాత నేను తల ఎత్తి చూసినప్పుడు,
ఇద్దరు స్త్రీలు ముందుకు రావడం కనిపించింది,
వాళ్లు గాలిలో ఎగురుతున్నారు. వాళ్లకు సంకు
బుడి కొంగ రెక్కల్లాంటి రెక్కలు ఉన్నాయి. వాళ్లు
ఆ పాత్రను భూమ్యాకాశాల మధ్యకు ఎత్తారు.
**10** అప్పుడు నేను, “వాళ్లు ఈఫా పాత్రను ఎక్క
డికి తీసుకెళ్తున్నారు?” అని నాతో మాట్లాడు
తున్న దేవదూతను అడిగాను.
**11** అందుకతను ఇలా చెప్పాడు: “ఆమె కోసం
ఒక ఇల్లును కట్టడానికి షీనారు దేశానికి*[a]
తీసుకెళ్తున్నారు; అది కట్టడం పూర్తయినప్పుడు
ఆమెను అక్కడ తగిన చోట పెడతారు.”

**6** తర్వాత నేను మళ్లీ తల ఎత్తి చూశాను,
అప్పుడు రెండు పర్వతాల మధ్య నుండి
నాలుగు రథాలు రావడం కనిపించింది, ఆ
పర్వతాలు రాగివి. **2** మొదటి రథానికి ఎర్రని
గుర్రాలు, రెండో రథానికి నల్లని గుర్రాలు[b]
ఉన్నాయి. **3** మూడో రథానికి తెల్లని గుర్రాలు
ఉన్నాయి; నాలుగో రథానికి మచ్చలు ఉన్న
గుర్రాలు, పొడలు ఉన్న గుర్రాలు[c] ఉన్నాయి.
**4** అప్పుడు నేను, “నా ప్రభువా, ఇవి ఏమిటి?”
అని నాతో మాట్లాడుతున్న దేవదూతను
అడిగాను.
**5** ఆ దేవదూత ఇలా చెప్పాడు: “ఇవి
నాలుగు పరలోక సైన్యాలు.[d] ఇవి సర్వలోక
ప్రభువు సన్నిధిలో కనబడి, ఆ తర్వాత అక్కడి
నుండి బయటికి వెళ్తున్నాయి.[e] **6** నల్లని గుర్రా
లున్న రథం ఉత్తర దేశానికి వెళ్తోంది;[f] తెల్లనివి
సముద్రాన్ని దాటి వెళ్తున్నాయి; మచ్చలు ఉన్నవి
దక్షిణ దేశానికి వెళ్తున్నాయి. **7** పొడలు
ఉన్నవి భూమంతటా సంచరించాలని ఉత్సా
హంగా ఉన్నాయి.” తర్వాత అతను, “వెళ్లండి,
భూమంతటా సంచరించండి” అన్నాడు. అప్పుడవి
భూమంతటా సంచరించడం మొదలుపెట్టాయి.

**4వ అధ్యా.**
a హగ్గ 2:4; ప్రక 11:3, 4

**5వ అధ్యా.**
b నిర్గ 20:15
c నిర్గ 20:7; లేవీ 19:12

**2వ వరుస**
a ఆది 10:8, 10; ఆది 11:1, 2; దాని 1:2

**6వ అధ్యా.**
b జెక 6:6
c జెక 6:7
d కీర్త 104:4
e 2ది 18:18; యోబు 1:6; దాని 7:10; లూకా 1:19; హెబ్రీ 1:7, 14
f జెక 2:6, 7

**5:2** * అప్పట్లో ఒక మూర 44.5 సెంటీమీటర్లతో (17.5 అంగుళాలతో) సమానం. అనుబంధం B14 చూడండి.
**5:6** * అక్ష., “ఈఫా.” ఇక్కడ ఒక ఈఫాను కొలిచే పాత్రను లేదా బుట్టను సూచిస్తోంది. అప్పట్లో ఒక ఈఫా 22 లీటర్లతో (13 కిలోలతో) సమానం. అనుబంధం B14 చూడండి.
**5:11** * అంటే, బాబిలోనియా.

**8** అప్పుడతను నన్ను పిలిచి, “చూడు, ఉత్తర
దేశానికి వెళ్తున్నవి, ఉత్తర దేశం పట్ల యెహోవా
కున్న కోపాన్ని తగ్గించాయి” అని చెప్పాడు.
**9** యెహోవా వాక్యం మళ్లీ నా దగ్గరికి వచ్చి
ఇలా చెప్పింది: **10** “చెరలో ఉన్న ప్రజల
దగ్గర నుండి హెల్దయి, టోబీయా, యెదాయా
తెచ్చినవి తీసుకో; నువ్వు ఆ రోజు, బబులోను
నుండి వచ్చిన ఈ ప్రజలతో కలిసి జెఫన్యా
కుమారుడైన యోషీయా ఇంటికి వెళ్లాలి.
**11** నువ్వు వెండిని, బంగారాన్ని తీసుకొని ఒక
కిరీటం* చేసి దాన్ని యెహోజాదాకు కుమా
రుడూ, ప్రధానయాజకుడూ అయిన యెహో
షువ[a] తలమీద పెట్టి, **12** అతనికి ఇలా
చెప్పు:

“ ‘సైన్యాలకు అధిపతైన యెహోవా చెప్పేదేమి
టంటే, “ఇదిగో, మొలక అనే పేరున్న వ్యక్తి
ఇతనే.[b] ఇతను తన సొంత స్థలం నుండి
మొలకెత్తుతాడు, ఇతను యెహోవా ఆలయాన్ని
కడతాడు.[c] **13** యెహోవా ఆలయాన్ని కట్టేది
ఇతనే, రాజ్యాధికారాన్ని పొందేది ఇతనే. ఇతను
తన సింహాసనంపై కూర్చుని పరిపాలిస్తాడు, అంతే
కాదు సింహాసనం మీద ఉంటూనే యాజకుడిగా
కూడా సేవచేస్తాడు,[d] ఆ రెండు బాధ్యతల* మధ్య
మంచి సమన్వయం ఉంటుంది. **14** ఆ కిరీటం*
యెహోవా ఆలయంలో హేలెముకు, టోబీయాకు,
యెదాయాకు,[e] జెఫన్యా కుమారుడైన హేనుకు
జ్ఞాపకార్థంగా# ఉంటుంది. **15** సుదూరాల్లో
ఉన్నవాళ్లు వచ్చి, యెహోవా ఆలయాన్ని కట్ట
డంలో పాల్గొంటారు.” అప్పుడు, సైన్యాలకు అధి
పతైన యెహోవాయే నన్ను పంపాడని మీరు
తెలుసుకుంటారు. మీరు మీ దేవుడైన యెహోవా
స్వరాన్ని వింటేనే అది జరుగుతుంది.’ ”

**7** దర్యావేషు రాజు పరిపాలన నాలుగో
సంవత్సరం, కిస్లేవు* అనే తొమ్మిదో నెల,
నాలుగో రోజు యెహోవా వాక్యం జెకర్యా
దగ్గరికి వచ్చింది.[f] **2** బేతేలులోని ప్రజలు
యెహోవా అనుగ్రహం పొందడానికి షెరెజెరును,
రెగెమ్మెలెకునూ అతని మనుషుల్నీ పంపించి,
**3** సైన్యాలకు అధిపతైన యెహోవా మందిరం
లోని యాజకుల్ని, అలాగే ప్రవక్తల్ని ఇలా అడి
గారు: “ఎన్నో సంవత్సరాలుగా చేస్తున్నట్టే, ఈ
సంవత్సరం కూడా ఐదో నెలలో[a] మేము* ఉప
వాసం ఉంటూ దుఃఖించాలా?”

**4** సైన్యాలకు అధిపతైన యెహోవా వాక్యం
మళ్లీ నా దగ్గరికి వచ్చి ఇలా చెప్పింది:
**5** “దేశంలోని ప్రజలందరితో, యాజకులతో
ఇలా చెప్పు: ‘మీరు 70 ఏళ్లు[b] ఐదో నెలలో,
ఏడో నెలలో[c] ఉపవాసం ఉండి, గట్టిగా ఏడ్చిన
ప్పుడు, మీరు నిజంగా నా కోసమే ఉపవాసం
ఉన్నారా? **6** మీరు తిన్నప్పుడు, తాగినప్పుడు
మీరు తిన్నది, తాగింది మీ కోసం కాదా?
**7** యెరూషలేము, దాని చుట్టుపక్కల నగరాల్లో
ప్రజలు నివసించినప్పుడు, వాళ్లు ప్రశాంతంగా
జీవించినప్పుడు; నెగెబులో, షెఫేలాలో ప్రజలు
నివసించినప్పుడు, యెహోవా అప్పటి ప్రవక్తల
ద్వారా ప్రకటించిన మాటలకు మీరు లోబడాలి
కదా?’ ”[d]

**8** యెహోవా వాక్యం మళ్లీ జెకర్యా దగ్గ
రికి వచ్చి ఇలా చెప్పింది: **9** “సైన్యాలకు అధి
పతైన యెహోవా ఇలా అంటున్నాడు: ‘మీరు
తీర్పు తీరుస్తున్నప్పుడు న్యాయంగా తీర్పు
తీర్చండి,[e] ఒకరితో ఒకరు విశ్వసనీయ
ప్రేమతో,[f] కరుణతో ప్రవర్తించండి. **10** విధవ
రాళ్లను, తండ్రిలేని పిల్లల్ని,*[g] పరదేశుల్ని,[h] పేద
వాళ్లను[i] దగా చేయకండి; హాని చేయడానికి
మీ హృదయాల్లో ఒకరి మీద ఒకరు కుట్ర
పన్నకండి.’[j] **11** అయితే వాళ్లు ఎప్పుడూ ఆ
మాటల్ని పట్టించుకోలేదు,[k] వాళ్లు మొండిగా
తయారయ్యారు,[l] వాటిని వినకూడదని తమ
చెవులు మూసుకున్నారు.[m] **12** వాళ్లు తమ
హృదయాల్ని వజ్రంలా* కఠినపర్చుకున్నారు,[n]
సైన్యాలకు అధిపతైన యెహోవా తన పవిత్రశక్తి
ద్వారా అప్పటి ప్రవక్తలతో చెప్పించిన ధర్మశా
స్త్రానికి,# మాటలకు లోబడలేదు.[o] కాబట్టి సైన్యా
లకు అధిపతైన యెహోవా నుండి గొప్ప ఉగ్రత
వాళ్ల మీదికి వచ్చింది.”[p]

**6వ అధ్యా.**
a హగ్గ 1:1 జెక 3:3, 5
b యెష 11:1 జెక 3:8
c జెక 8:9
d హెబ్రీ 3:1 హెబ్రీ 4:14 హెబ్రీ 8:1
e జెక 6:10

**7వ అధ్యా.**
f ఎజ్రా 6:14 జెక 1:1

**2వ వరుస**
a 2రా 25:8-10 యిర్మీ 52:12-14
b యిర్మీ 25:11 జెక 1:12
c యిర్మీ 41:1, 2
d 2ది 36:15
e సామె 21:3 యిర్మీ 21:12
f సామె 16:6 హోషే 10:12 మీకా 6:8
g నిర్గ 22:22 ద్వితీ 24:17 యెష 1:17
h నిర్గ 23:9 మలా 3:5
i సామె 22:22
j జెక 8:17
k 2ది 33:10 యిర్మీ 6:10
l నెహె 9:29
m 2రా 17:13, 14 యెష 6:10 యిర్మీ 25:7
n యెహె 3:7
o నెహె 9:30 అపొ 7:51
p 2ది 36:15, 16 యిర్మీ 21:5

**6:11, 14** *లేదా “గొప్ప కిరీటం.” **6:13** *లేదా “పాత్రల.” **6:14** #లేదా “జ్ఞాపికగా.” **7:1** *అనుబంధం B15 చూడండి.

**7:3** *అక్ష., “నేను.” **7:10** *లేదా “అనాథల్ని.” **7:12** *లేదా “ఏదైనా ఒక గట్టి రాయిలా” అయ్యుంటుంది. #లేదా “ఉపదేశానికి.”

**13** “ ‘నేను* పిలిచినప్పుడు వాళ్లు వినన‌ట్టే, వాళ్లు పిలిచినప్పుడు నేను కూడా వినను’ [a] అని సైన్యాలకు అధిపతైన యెహోవా చెప్తున్నాడు. **14** ‘నేను వాళ్లను తుఫాను గాలితో వాళ్లకు తెలియని దేశాలన్నిటికీ చెదరగొట్టాను; [b] ఆ దేశం గుండా రాకపోకలు లేనందువల్ల అది నిర్మానుష్యం అయిపోయింది; [c] ఎందుకంటే, వాళ్లు అందమైన దేశాన్ని భయంకరమైన దేశంగా మార్చారు.’ ”

**8** సైన్యాలకు అధిపతైన యెహోవా వాక్యం మళ్లీ వచ్చి, ఇలా చెప్పింది: **2** “సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా అంటున్నాడు, ‘నేను అత్యంత ఆసక్తితో సీయోను విషయంలో ఆసక్తి చూపిస్తాను, [d] గొప్ప కోపోద్రేకంతో నేను ఆమె విషయంలో ఆసక్తి చూపిస్తాను.’ ”

**3** “యెహోవా ఇలా అంటున్నాడు: ‘నేను సీయోనుకు తిరిగొచ్చి, యెరూషలేములో నివసిస్తాను. [e] అప్పుడు యెరూషలేము నమ్మకమైన* నగరం అని పిలవబడుతుంది, [f] సైన్యాలకు అధిపతైన యెహోవా పర్వతం పవిత్ర పర్వతం అని పిలవబడుతుంది.’ ” [g]

**4** “సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా అంటున్నాడు: ‘వృద్ధులు మళ్లీ యెరూషలేము వీధుల్లో ఆరుబయట కూర్చుంటారు, ప్రతీ ఒక్కరు తమ నిండు వృద్ధాప్యం వల్ల చేతికర్రలు పట్టుకొని కూర్చుంటారు. [h] **5** నగర వీధులు ఆటలాడే పిల్లలతో కళకళలాడతాయి.’ ” [i]

**6** “సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా అంటున్నాడు: ‘ఆ రోజుల్లో, ఈ ప్రజల్లో మిగిలిన వాళ్లకు అది అసాధ్యమని అనిపించవచ్చేమో గానీ, నాకు కూడా అది అసాధ్యమని అనిపిస్తుందా?’ అని సైన్యాలకు అధిపతైన యెహోవా ప్రకటిస్తున్నాడు.”

**7** “సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా అంటున్నాడు: ‘ఇదిగో తూర్పు దేశాల నుండి, పడమటి దేశాల నుండి* నేను నా ప్రజల్ని కాపాడతాను. [j] **8** నేను వాళ్లను తీసుకొస్తాను, వాళ్లు యెరూషలేములో నివసిస్తారు; [k] వాళ్లు నా ప్రజలౌతారు, నేను వాళ్లకు సత్యవంతుడైన,* నీతిమంతుడైన దేవుణ్ణి అవుతాను.’ ” [a]

**9** “సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా అంటున్నాడు: ‘ధైర్యం తెచ్చుకోండి, [b] మీరు ప్రవక్తల నోటి నుండి ఇప్పుడు వింటున్న ఇవే మాటలు, [c] సైన్యాలకు అధిపతైన యెహోవా ఆలయం కట్టడానికి పునాది వేసిన రోజున కూడా చెప్పబడ్డాయి. **10** అంతకుముందు మనుషులు గానీ జంతువులు గానీ పనిచేసినా కూలి దొరికేది కాదు; [d] శత్రువుల కారణంగా రాకపోకలు ప్రమాదకరంగా ఉండేవి, ఎందుకంటే నేను మనుషులందర్నీ ఒకరి మీదికి ఒకర్ని రేపాను.’

**11** “ ‘కానీ ఇప్పుడు నేను ఈ ప్రజల్లో మిగిలినవాళ్లతో ఒకప్పటిలా వ్యవహరించను’ అని సైన్యాలకు అధిపతైన యెహోవా ప్రకటిస్తున్నాడు. **12** ‘శాంతి విత్తనాలు విత్తబడతాయి; ద్రాక్షచెట్లు ఫలిస్తాయి, భూమి దాని పంటనిస్తుంది, [e] ఆకాశం మంచును కురిపిస్తుంది; ఈ ప్రజల్లో మిగిలినవాళ్లు వీటన్నిటిని స్వాస్థ్యంగా పొందేలా నేను చేస్తాను. [f] **13** యూదా ఇంటివాళ్లారా, ఇశ్రాయేలు ఇంటివాళ్లారా, మీరు దేశాల మధ్య శపించబడినవాళ్లు అయ్యారు. [g] అయితే నేను మిమ్మల్ని కాపాడతాను, మీరు ఒక దీవెనగా ఉంటారు. [h] భయపడకండి! ధైర్యం తెచ్చుకోండి.’ [i]

**14** “సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా అంటున్నాడు: ‘సైన్యాలకు అధిపతైన యెహోవా చెప్పేదేమిటంటే, “మీ పూర్వీకులు నాకు విపరీతమైన కోపం తెప్పించడం వల్ల మీ మీదికి విపత్తు తీసుకురావాలని నిశ్చయించుకున్నాను. ఆ విషయంలో నేను విచారపడలేదు, [j] **15** అదే విధంగా ఈసారి యెరూషలేముకు, యూదా ఇంటివాళ్లకు మంచి చేయాలని నేను నిశ్చయించుకున్నాను. [k] కాబట్టి భయపడకండి!” ’ [l]

**16** “ ‘మీరు ఈ పనులు చేయాలి: ఒకరితో ఒకరు నిజమే మాట్లాడాలి, [m] మీ నగర ద్వారాల్లో సత్యానికి అనుగుణంగా, శాంతిని పెంపొందించే విధంగా తీర్పుతీర్చాలి.

**7వ అధ్యా.**
a యెష 1:15; యెష 50:2; విలా 3:44
b ద్వితీ 28:64; యిర్మీ 5:15
c లేవీ 26:22, 33; 2దిన 36:20, 21

**8వ అధ్యా.**
d యోవే 2:18
e యెష 12:6; యోవే 3:17; జెక 2:11
f యెష 1:26; యెష 60:14; యిర్మీ 33:16
g యెష 2:2; యెష 11:9; యెష 66:20; యిర్మీ 31:23
h యెష 65:20; యిర్మీ 30:10
i యిర్మీ 31:4, 27
j కీర్త 107:2, 3
k యోవే 3:20; ఆమో 9:14

**2వ వరుస**
a లేవీ 26:12; యెహె 11:20
b యెష 35:4; హగ్గ 2:4
c ఎజ్రా 5:1
d హగ్గ 1:6
e లేవీ 26:4; యెష 30:23
f యెష 35:10; యెష 61:7
g ద్వితీ 28:37; యిర్మీ 42:18
h ఆది 22:18; యెష 19:24, 25
i యెష 35:4
j యిర్మీ 4:28; యెహె 24:14
k యిర్మీ 31:28; యిర్మీ 32:42
l యెష 43:1
m లేవీ 19:11; సామె 12:19; ఎఫె 4:25

7:13 *అక్ష., “ఆయన.” 8:3 *లేదా “సత్యమైన.” 8:7 *లేదా “సూర్యుడు ఉదయించే దేశం నుండి, సూర్యుడు అస్తమించే దేశం నుండి.”

8:8 *లేదా “నమ్మకమైన.”

17 ఎదుటివాణ్ణి నాశనం చేయాలని మీ హృద
యాల్లో కుట్ర పన్నకండి,[a] అబద్ధ ప్రమాణాలు
చేయడం ఆపేయండి;[b] ఎందుకంటే ఇవన్నీ నాకు
అసహ్యం’[c] అని యెహోవా ప్రకటిస్తున్నాడు.”
18 సైన్యాలకు అధిపతైన యెహోవా వాక్యం
మళ్లీ నా దగ్గరికి వచ్చి, ఇలా చెప్పింది:
19 “సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా
అంటున్నాడు: ‘నాలుగో నెలలో,[d] ఐదో నెలలో,[e]
ఏడో నెలలో,[f] పదో నెలలో[g] చేసే ఉపవాసాలు
యూదా ఇంటివాళ్లకు ఆనందోత్సాహాలతో జరు
పుకునే పండుగలుగా మారతాయి.[h] కాబట్టి
సత్యాన్ని, శాంతిని ప్రేమించండి.’
20 “సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా
అంటున్నాడు: ‘ఇప్పుడు ఆయా దేశాల ప్రజలు,
ఎన్నో నగరాల్లోని నివాసులు ఇక్కడికి వస్తారు;
21 ఒక నగరంలోని నివాసులు, మరో నగ
రంలోని నివాసుల దగ్గరికి వెళ్లి, “త్వరగా
వెళ్దాం పదండి! తన అనుగ్రహం చూపించమని
యెహోవాను బ్రతిమాలడానికి, సైన్యాలకు అధి
పతైన యెహోవాను వెదకడానికి వెళ్దాం
పదండి. మేమూ వస్తున్నాం” అని అంటారు.[i]
22 ఎన్నో జనాలు, బలమైన దేశాలు
యెహోవాను వెదకడానికి, అనుగ్రహం చూపిం
చమని యెహోవాను బ్రతిమాలడానికి యెరూష
లేముకు వస్తాయి.’[j]
23 “సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా
అంటున్నాడు: ‘ఆ రోజుల్లో, ఆయా దేశాలకు
చెందిన అన్ని భాషల ప్రజల్లో నుండి పదేసి
మంది[k] ఒక యూదుని చెంగు పట్టుకుని,
అవును ఒక యూదుని చెంగు గట్టిగా పట్టు
కుని, “దేవుడు మీకు తోడుగా ఉన్నాడని మేము
విన్నాం కాబట్టి మేము కూడా మీతో వస్తాం”[l]
అని అంటారు.’ ”[m]

9 దేవుని నుండి వచ్చిన ప్రకటన:
“యెహోవా వాక్యం హద్రాకుకు
వ్యతిరేకంగా ఉంది,
దమస్కు దాని లక్ష్యం.[n]
ఎందుకంటే, యెహోవా కళ్లు
మనుషులందర్నీ,
ఇశ్రాయేలు గోత్రాలన్నిటినీ
చూస్తున్నాయి;[o]

**8వ అధ్యా.**

a జెక 7:10
b జెక 5:4
c సామె 6:16-19
d యిర్మీ 52:6, 7
e యిర్మీ 52:12-14
f 2రా 25:25; జెక 7:5
g యిర్మీ 52:4
h యెష 35:10; యిర్మీ 31:12
i యిర్మీ 50:4, 5
j కీర్త 22:27; యెష 2:2, 3; యెష 11:10; యెష 60:3; హోషే 1:10; మీకా 4:2; హగ్గ 2:7
k జెక 2:11; ప్రక 7:9; ప్రక 14:6
l నిర్గ 12:37, 38
m యెష 45:14

**9వ అధ్యా.**

n యిర్మీ 49:27; ఆమో 1:3
o హెబ్రీ 4:13; 1పే 3:12

**2వ వరుస**

a యిర్మీ 49:23
b యెష 23:1; ఆమో 1:9, 10
c యెహె 28:21; యోవే 3:4
d యెహె 28:2, 3
e యెహె 27:32, 33
f యెహె 26:17; యెహె 27:26
g యెహె 28:18
h జెఫ 2:4
i ఆమో 1:8
j యెష 60:14
k 2స 5:6, 7; 1రా 9:20, 21

2 అంతేకాదు ఆయన వాక్యం పక్కనున్న
హమాతు[a] దేశానికి,
తూరు,[b] సీదోనులకు[c] వ్యతిరేకంగా ఉంది,
ఎందుకంటే ఇవి చాలా తెలివిగలవి.[d]
3 తూరు తన కోసం ఒక ప్రాకారం*
కట్టుకుంది,
అది దుమ్ము అంత విస్తారంగా వెండిని,
వీధుల్లోని చెత్త అంత విస్తారంగా
బంగారాన్ని పోగుచేసుకుంది.[e]
4 ఇదిగో! యెహోవా దాని ఆస్తుల్ని
తీసేసుకుంటాడు,
దాని సైన్యాల్ని సముద్రంలో పడేస్తాడు;*[f]
అది అగ్నిలో దహించివేయబడుతుంది.[g]
5 అష్కెలోను దాన్ని చూసి
భయపడుతుంది;
గాజా తీవ్రమైన దుఃఖంలో
మునిగిపోతుంది,
ఎక్రోను పరిస్థితి కూడా అలాగే ఉంటుంది,
ఎందుకంటే అది నమ్ముకున్న దేశం
అవమానాలపాలు అవుతుంది.
గాజాలో రాజు లేకుండాపోతాడు,
అష్కెలోను నిర్మానుష్యం
అయిపోతుంది.[h]
6 అష్డోదులో అక్రమ సంతానం
స్థిరపడుతుంది,
ఫిలిష్తీయుల పొగరును నేను
అణచివేస్తాను.[i]
7 నేను ఫిలిష్తీయుల నోళ్లలో నుండి రక్తపు
మరకలున్న వాటిని తీసేస్తాను,
వాళ్ల పళ్ల మధ్య నుండి అసహ్యకరమైన
వాటిని లాగేస్తాను,
వాళ్లలో మిగిలినవాళ్లు మన దేవునికి
చెందుతారు;
వాళ్లు యూదాలోని షేక్‌లలా*
అవుతారు,[j]
ఎక్రోనువాళ్లు యెబూసీయుల్లా
అవుతారు.[k]

9:3 *లేదా “కోట.” 9:4 *లేదా “సముద్రం మీద దాని సైన్యాన్ని నాశనం చేస్తాడు” అయ్యుంటుంది. 9:7 *షేక్ అంటే గోత్రపు పెద్ద.

8 నా ఇంటి మీదికి ఎవరూ రాకుండా,
నా ఇంటి బయట డేరా వేసుకొని నేను
కాపలా ఉంటాను,[a]
అణచివేసే వాళ్లెవ్వరూ మళ్లీ
నా ఇంట్లోకి రాలేరు,[b]
ఎందుకంటే, ఇప్పుడు నేను స్వయంగా
నా కళ్లతో దాన్ని* చూశాను.
9 సీయోను కూతురా, ఉల్లసించు.
యెరూషలేము కూతురా, విజయోత్సా
హంతో కేకలువేయి.
ఇదిగో! నీ రాజు నీ దగ్గరికి వస్తున్నాడు.[c]
ఆయన నీతిమంతుడు, రక్షణను
తీసుకొస్తున్నాడు,*
ఆయన వినయస్థుడు,[d] గాడిద మీద
వస్తున్నాడు,
అవును, గాడిదపిల్ల# మీద వస్తున్నాడు.[e]
10 నేను ఎఫ్రాయిములో నుండి యుద్ధ
రథాల్ని తీసేస్తాను,
యెరూషలేములో నుండి గుర్రాల్ని
తీసేస్తాను.
యుద్ధపు విల్లు తీసేయబడుతుంది.
ఆయన దేశాలకు శాంతిని ప్రకటిస్తాడు;[f]
ఆయన పరిపాలన సముద్రం నుండి
సముద్రం వరకు,
నది* నుండి భూమి అంచుల వరకు
ఉంటుంది.[g]
11 ఓ స్త్రీ,* నీ ఒప్పంద# రక్తం ద్వారా,
ఖైదీలుగా ఉన్న నీ వాళ్లను నీళ్లు లేని
గోతి నుండి నేను బయటికి
తీసుకొస్తాను.[h]
12 ఆశగా ఎదురుచూస్తున్న ఖైదీల్లారా,
బలమైన దుర్గానికి తిరిగిరండి.[i]
ఈ రోజు నేను చెప్తున్నాను,
'ఓ స్త్రీ, నేను నిన్ను రెండింతలు
దీవిస్తాను.[j]
13 నేను యూదాను నా విల్లులా
వంచుతాను.
ఎఫ్రాయిమూ, నిన్ను విల్లు మీది బాణంలా
ఎక్కుపెడతాను,
సీయోనూ, నేను నీ కుమారుల్ని
లేపుతాను,
గ్రీసు దేశమా, నీ కుమారుల మీదికి
వాళ్లను లేపుతాను,
సీయోనూ, నేను నిన్ను యోధుని ఖడ్గంలా
చేస్తాను.'
14 యెహోవా తన ప్రజలకు తోడుగా
ఉన్నానని స్పష్టంగా చూపిస్తాడు,
ఆయన బాణం మెరుపులా
దూసుకెళ్తుంది.
సర్వోన్నత ప్రభువైన యెహోవా బూర*
శబ్దం చేస్తాడు,[a]
ఆయన దక్షిణం నుండి వచ్చే సుడిగాలిలా
ముందుకు దూసుకుపోతాడు.
15 సైన్యాలకు అధిపతైన యెహోవా వాళ్లను
కాపాడతాడు,
వాళ్లు వడిసెల రాళ్లను నాశనం చేస్తారు,
లోబర్చుకుంటారు.[b]
వాళ్లు ద్రాక్షారసం తాగినవాళ్లలా
సంతోషంగా ఉంటారు, కేకలు వేస్తారు;
వాళ్లు ఆలయంలోని గిన్నెల్లా
నింపబడతారు,
బలిపీఠపు మూలలు[c] నింపబడినట్టు
నింపబడతారు.
16 కాపరి తన మందను కాపాడినట్టు
ఆ రోజున, వాళ్ల దేవుడైన యెహోవా
వాళ్లను కాపాడతాడు.[d]
కిరీటం మీదున్న రత్నాల్లా వాళ్లు ఆయన
నేలమీద మెరుస్తారు.[e]
17 ఆహా! ఆయన మంచితనం
ఎంత గొప్పది![f]
ఆయన అందం ఎంత గొప్పది!
ధాన్యం యువకుల్ని,
కొత్త ద్రాక్షారసం కన్యల్ని
వర్ధిల్లజేస్తుంది."[g]

9:8 *తన ప్రజల బాధను అని స్పష్టమౌతోంది. 9:9 *లేదా "విజేయుడు; రక్షించబడినవాడు." #లేదా "మగ గాడిదపిల్ల." 9:10 *అంటే, యూఫ్రటీసు. 9:11 *అంటే, సీయోను లేదా యెరూషలేము. #లేదా "నిబంధన."

9:14 *అక్ష., "కొమ్ము."

**9వ అధ్యా.**
a కీర్త 125:2
b యెష 54:14
c కీర్త 2:6 యెష 32:1 యిర్మీ 23:5 లూకా 19:37, 38 యోహా 1:49
d మత్త 11:29
e 1రా 1:33, 34 మత్త 21:5, 7 యోహా 12:14, 15
f యెష 9:7
g నిర్గ 23:31 కీర్త 2:8 కీర్త 72:8
h యెష 49:9
i యెష 61:1 యిర్మీ 31:17
j యెష 61:7

**2వ వరుస**
a యెహో 6:5
b మీకా 5:9 జెక 10:5 జెక 12:6
c నిర్గ 27:2 లేవీ 4:7
d యెహె 34:22
e యెష 62:3 జెఫ 3:20
f కీర్త 25:8 కీర్త 31:19 యెష 63:7
g యెష 62:8 యోవే 3:18 ఆమో 9:13

**10** "కడవరి వాన* కోసం యెహోవాను
వేడుకోండి.
కారుమబ్బులు కమ్ముకునేలా చేసేది
యెహోవాయే,
ప్రజల కోసం వర్షాలు కురిపించేది
ఆయనే,[a]
ప్రతీ ఒక్కరి కోసం పొలాల్లో పంట
పండేలా చేసేది ఆయనే.
**2** గృహదేవతలు మోసపూరితంగా*
మాట్లాడాయి;
సోదె చెప్పేవాళ్లు బూటకపు దర్శనాలు
చూశారు.
వాళ్లు వ్యర్థమైన కలల గురించి
మాట్లాడతారు,
ఓదార్చడానికి వాళ్లు చేసే ప్రయత్నాలన్నీ
వ్యర్థమే.
అందుకే ప్రజలు గొర్రెల్లా అటూఇటూ
తిరుగుతారు.
కాపరి లేకపోవడం వల్ల బాధపడతారు.
**3** కాపరుల మీద నా కోపం
రగులుకుంటుంది,
అణచివేసే నాయకుల్ని* నేను
లెక్క అడుగుతాను;
ఎందుకంటే, సైన్యాలకు అధిపతైన
యెహోవా తన మంద అయిన
యూదా ఇంటివాళ్ల మీద
దృష్టి పెట్టాడు,[b]
ఆయన వాళ్లను యుద్ధంలోని తన
రాచగుర్రంలా చేశాడు.
**4** అతని* నుండి ప్రధానుడు# వస్తాడు,
అతని నుండి మద్దతిచ్చే పరిపాలకుడు△
వస్తాడు,
అతని నుండి యుద్ధపు విల్లు వస్తుంది;
ప్రతీ పర్యవేక్షకుడు అతని నుండే వస్తాడు,
వాళ్లంతా కలిసి బయల్దేరతారు.
**5** వాళ్లు యోధుల్లా అవుతారు,
యుద్ధంలో వీధుల బురద తొక్కుకుంటూ
వెళ్తారు.
వాళ్లు యుద్ధం చేస్తారు, ఎందుకంటే
యెహోవా వాళ్లకు తోడున్నాడు;[a]
గుర్రపురౌతులు అవమానం పాలౌతారు.[b]
**6** నేను యూదా ఇంటివాళ్లను బలశాలుల్ని
చేస్తాను,
యోసేపు ఇంటివాళ్లను కాపాడతాను.[c]
వాళ్లను ఒకప్పటి స్థితికి తీసుకొస్తాను,
ఎందుకంటే నేను వాళ్లమీద కరుణ
చూపిస్తాను;[d]
వాళ్లు, నేను అసలెన్నడూ వెళ్లగొట్టని
ప్రజల్లా తయారౌతారు.[e]
నేను వాళ్ల దేవుడైన యెహోవాను,
నేను వాళ్ల ప్రార్థనలకు జవాబిస్తాను.
**7** ఎఫ్రాయిము వాళ్లు బలమైన యోధుల్లా
అవుతారు,
ద్రాక్షారసం తాగినట్టు వాళ్ల హృదయం
సంతోషిస్తుంది.[f]
వాళ్ల కుమారులు దీన్ని చూసి
సంతోషిస్తారు;
యెహోవాను బట్టి వాళ్ల హృదయాలు
సంతోషిస్తాయి.[g]
**8** 'నేను ఈల వేసి వాళ్లందర్నీ ఒక్కచోటికి
తెస్తాను;
నేను వాళ్లను విడిపిస్తాను,[h] వాళ్లు ఎక్కువ
మంది అవుతారు,
వాళ్ల సంఖ్య పెరుగుతూనే ఉంటుంది.
**9** నేను వాళ్లను ప్రజల మధ్య విత్తనాల్లా
వెదజల్లినా,
సుదూర దేశాల్లో వాళ్లు నన్ను గుర్తుచేసు
కుంటారు;
వాళ్లు, వాళ్ల కుమారులు బలం పుంజుకుని
తిరిగొస్తారు.
**10** నేను వాళ్లను ఐగుప్తు* దేశం నుండి
వెనక్కి తీసుకొస్తాను,

---

**10:1** *కడవరి వానలు దాదాపు ఏప్రిల్ మధ్యలో మొదలయ్యేవి. అనుబంధం B15 చూడండి. **10:2** *లేదా "దుష్టశక్తుల నుండి వచ్చిన మాటలు; అంతుచిక్కని మాటలు." **10:3** *అక్ష., "మేకపోతుల్ని." **10:4** *అంటే, యూదా. #అక్ష., "మూలలోని బురుజు." ఈ పదం ప్రముఖునికి (ప్రధానుడికి) చిత్రీకరణగా ఉంది. △లేదా "మేకు." ఈ పదం మద్దతిచ్చే వ్యక్తికి (పరిపాలకునికి) చిత్రీకరణగా ఉంది.

**10:10** *లేదా "ఈజిప్టు."

---

**10వ అధ్యా.**
*a* ద్వితీ 11:14
యిర్మీ 14:22
యిర్మీ 51:16
యోహె 34:26
యోవే 2:23
*b* యెహె 34:16, 17

**2వ వరుస**
*a* ద్వితీ 20:1
*b* హగ్గ 2:22
*c* యిర్మీ 3:18
యెహె 37:16, 19
హోషే 1:10, 11
*d* యిర్మీ 31:9, 20
*e* యిర్మీ 30:18
*f* జెక 9:15
*g* యెష 66:14
జెఫ 3:14
*h* యెష 44:22
యెష 51:11

అష్షూరు నుండి పోగుచేస్తాను;[a]
వాళ్లందరికీ సరిపడా స్థలం ఉండకపో
వడం వల్ల[b]
నేను వాళ్లను గిలాదు దేశానికి, లెబానోను
దేశానికి తీసుకొస్తాను.[c]
11 సముద్రం వాళ్ల దారిని అడ్డగించినప్పుడు,
నేను దాని గుండా వెళ్లి దాని అలల్ని
చెదరగొడతాను;[d]
నైలు నది వాళ్లకు అడ్డు వచ్చినప్పుడు,
నేను దాని నీళ్లన్నిటినీ ఆరిపోజేస్తాను.
అష్షూరు పొగరు అణచివేయబడుతుంది,
ఐగుప్తు రాజదండం తీసేయబడుతుంది.[e]
12 యెహోవానైన నేనే వాళ్లను బలశాలుల్ని
చేస్తాను,[f]
వాళ్లు నా పేరును ఘనపర్చే విధంగా
నడుచుకుంటారు'[g] అని యెహోవా
ప్రకటిస్తున్నాడు."

**11** "లెబానోనూ, నీ తలుపులు
తెరువు,
అప్పుడు అగ్ని వచ్చి నీ దేవదారు
వృక్షాల్ని కాల్చేస్తుంది.
2 సరళవృక్షాల్లారా,* ఏడ్వండి.
ఎందుకంటే, దేవదారు వృక్షాలు
పడిపోయాయి;
మహా వృక్షాలు పడగొట్టబడ్డాయి!
బాషానులోని సింధూర వృక్షాల్లారా,
ఏడ్వండి.
ఎందుకంటే, దట్టమైన అడవి నాశనం
చేయబడింది!
3 కాపరుల ఏడ్పులు వినండి!
ఎందుకంటే, వాళ్ల వైభవం
పడిపోయింది.
కొదమ సింహాల గర్జన వినండి!
ఎందుకంటే, యొర్దాను పొదవునా
ఉన్న దట్టమైన పొదలు నాశనం
చేయబడ్డాయి.
4 "నా దేవుడైన యెహోవా ఇలా చెప్తున్నాడు:
'వధకు గురికాబోతున్న మందను కాయి,[h]
5 కొనేవాళ్లు వాటిని చంపినా,[i] వాళ్లు అపరా
ధులుగా ఎంచబడట్లేదు. వాటిని అమ్మేవాళ్లు,[a]
"యెహోవా స్తుతించబడాలి, ఎందుకంటే నేను
ధనవంతుణ్ణి అవుతాను" అంటారు. వాటి
కాపరులకు వాటి మీద ఏమాత్రం కనికరం
లేదు.'[b]
6 "'దేశ నివాసుల మీద నేను ఇక ఏమాత్రం
కనికరం చూపించను. నేను ప్రతీ మనిషిని తన
పొరుగువాని చేతికి, తన రాజు చేతికి అప్ప
గిస్తాను; వాళ్లు దేశాన్ని అణచివేస్తారు, వాళ్ల
చేతి నుండి నేను ప్రజల్ని కాపాడను' అని
యెహోవా ప్రకటిస్తున్నాడు."
7 మందలో బాధించబడిన ప్రజలారా, వధ
కోసం ఉంచిన మిమ్మల్ని మీ మంచి కోసమే
నేను కాయడం మొదలుపెట్టాను.[c] కాబట్టి నేను
రెండు కర్రలు తీసుకొని ఒకదానికి మనోహరం
అని, ఇంకోదానికి ఐక్యత[d] అని పేరు పెట్టి,
మందను కాయడం మొదలుపెట్టాను. 8 నేను
ఒక్క నెలలోనే ముగ్గురు కాపరుల్ని తీసే
శాను. ఎందుకంటే వాళ్ల విషయంలో నా సహనం
నశించింది, వాళ్లు కూడా నన్ను అసహ్యించు
కున్నారు. 9 అప్పుడు నేను ఇలా అన్నాను:
"నేను మిమ్మల్ని ఇలాగే కాస్తూ ఉండను.
చనిపోతున్న వాళ్లను చనిపోనివ్వండి, నాశన
మౌతున్న వాళ్లను నాశనం కానివ్వండి. మిగిలి
నవాళ్లనేమో ఒకరి మాంసం ఒకరు తిన
నివ్వండి." 10 అప్పుడు నేను మనోహరం అనే
నా కర్రను[e] తీసుకుని, దాన్ని నరికి, ప్రజలంద
రితో నేను చేసిన నా ఒప్పందాన్ని రద్దు చేశాను.
11 కాబట్టి ఆ రోజు అది రద్దయింది, నన్ను
చూస్తున్న ఆ మందలోని బాధించబడినవాళ్లకు
ఆ సందేశం యెహోవా వాక్యం అని తెలుసు.
12 తర్వాత నేను, "మీకు మంచిదనిపిస్తే నా
జీతం నాకివ్వండి, లేకపోతే ఇవ్వకండి" అని
వాళ్లతో అన్నాను. అప్పుడు వాళ్లు నా జీతం
నాకు ఇచ్చారు,* అది 30 వెండి రూకలు.[f]
13 తర్వాత యెహోవా నాతో, "వాళ్లు నాకు
గొప్ప వెలే కట్టారు,[g] దాన్ని మందిర ఖజానా
లోకి విసిరేయి" అని చెప్పాడు. కాబట్టి నేను ఆ
30 వెండి రూకలు తీసుకుని, యెహోవా మందిర
ఖజానాలోకి విసిరేశాను.[h]

**11:2** * అంటే, జూనిపర్ చెట్లు.

**11:12** * అక్ష., "తూచి ఇచ్చారు."

**10వ అధ్యా.**
a యెష 11:11
b యెష 49:19, 20; యెష 54:1, 2
c యిర్మీ 50:19; మీకా 7:14
d యెష 11:15
e యెష 19:1; యెహె 30:13
f యెష 41:10; యెష 45:24
g మీకా 4:5

**11వ అధ్యా.**
h యెహె 34:8
i యెహె 22:25

**2వ వరుస**
a నెహె 5:8
b యెహె 34:2, 4
c జెక 11:4
d జెక 11:10, 14
e జెక 11:7
f మత్త 26:14, 15; మత్త 27:9; మార్కు 14:10, 11
g నిర్గ 21:32
h మత్త 27:5, 6; అపొ 1:18

14 తర్వాత నేను ఐక్యత అనే నా రెండో
కర్రను[a] నరికి యూదా, ఇశ్రాయేలుల మధ్య
ఉన్న సహోదరత్వాన్ని తెంచేశాను.[b]
15 అప్పుడు యెహోవా నాకు ఇలా చెప్పాడు:
“ఇప్పుడు, పనికిరాని ఒక కాపరి[c] పనిము
ట్లను తీసుకో. 16 ఎందుకంటే, నేను దేశంలో
ఒక కాపరిని రానిస్తున్నాను. అతను నశించి
పోతున్న గొర్రెల్ని పట్టించుకోడు;[d] అతను వాటి
పిల్లల కోసం వెదకడు, గాయపడిన వాటిని
బాగుచేయడు,[e] ఆరోగ్యంగా ఉన్నవాటికి మేత
పెట్టడు. బదులుగా, కొవ్వినవాటి మాంసాన్ని
మింగేస్తాడు,[f] గొర్రెల డెక్కల్ని* చీల్చేస్తాడు.[g]

17 మందను విడిచిపెడుతున్న[h] పనికిరాని
 కాపరికి శ్రమ![i]
ఒక ఖడ్గం వచ్చి అతని చేతిని, కుడి
 కంటిని కొడుతుంది.
అతని చెయ్యి పూర్తిగా ఎండిపోతుంది,
అతని కుడి కన్ను పూర్తిగా
 గుడ్డిదవుతుంది.”*

**12** ఒక సందేశం.
ఆకాశాన్ని పరిచిన,[j]
భూమికి పునాది వేసిన,[k]
మనిషికి ఊపిరిని* ఇచ్చిన యెహోవా
 ఇలా ప్రకటిస్తున్నాడు:
“ఇశ్రాయేలు గురించిన
 యెహోవా వాక్యం ఇదే.

2 “ఇదిగో నేను యెరూషలేమును ఒక
గిన్నెలా చేస్తున్నాను, అది చుట్టుపక్కలున్న
ప్రజల్ని మత్తెక్కి తూలేలా చేస్తుంది; అంతే
కాదు యూదా, యెరూషలేములు ముట్టడి వేయ
బడతాయి.[l] 3 ఆ రోజున, నేను యెరూషలే
మును దేశాల ప్రజలందరికీ బరువైన*
రాయిలా చేస్తాను. దాన్ని ఎత్తేవాళ్లందరూ
తప్పకుండా తీవ్రంగా గాయపడతారు;[m] భూమ్మీ
దున్న దేశాలన్నీ దానికి వ్యతిరేకంగా పోగు
చేయబడతాయి.”[n] 4 యెహోవా ఇలా ప్రక
టిస్తున్నాడు, “ఆ రోజున, నేను ప్రతీ గుర్రాన్ని
బెదరగొడతాను, వాటి రౌతుల్ని పిచ్చివాళ్లను
చేస్తాను. నేను నా దృష్టిని యూదా ఇంటివాళ్ల
మీద ఉంచుతాను, కానీ దేశాల గుర్రాలన్నిటినీ
గుడ్డితనంతో మొత్తుతాను. 5 యూదాలోని
షేక్‌లు* తమ హృదయాల్లో ఇలా అనుకుం
టారు: ‘యెరూషలేము నివాసులే మా బలం.
ఎందుకంటే, సైన్యాలకు అధిపతైన యెహోవా
వాళ్ల దేవుడు.’[a] 6 ఆ రోజున, యూదా షేక్
లను అడవిలోని కార్చిచ్చులా, కోత కోసిన పనల
మధ్య కాగడాలా చేస్తాను,[b] వాళ్లు తమ కుడి
వైపు, ఎడమవైపు చుట్టుపక్కల ఉన్న ప్రజలం
దర్నీ కాల్చేస్తారు;[c] యెరూషలేము నివాసులు
మళ్లీ తమ సొంత నగరమైన యెరూషలేములో
నివసిస్తారు.[d]

7 “దావీదు ఇంటివాళ్ల వైభవం,* యెరూష
లేము నివాసుల వైభవం* యూదాను మించిపో
కుండా ఉండేలా, యెహోవా ముందుగా యూదా
డేరాల్ని కాపాడతాడు. 8 ఆ రోజున, యెరూష
లేము నివాసుల చుట్టూ యెహోవా కవచంలా
ఉంటాడు;[e] ఆ రోజున, వాళ్ల మధ్య అత్యంత బల
హీనమైన* వ్యక్తి దావీదులా ఉంటాడు; దావీదు
ఇంటివాళ్లు ప్రజల్ని నడిపిస్తున్న యెహోవా
దూతలా ఉంటారు.[f] 9 ఆ రోజున, యెరూష
లేము మీదికి వచ్చే దేశాలన్నిటినీ నేను ఖచ్చి
తంగా తుడిచిపెట్టేస్తాను.[g]

10 “నేను దావీదు ఇంటివాళ్ల మీద, యెరూష
లేము నివాసుల మీద నా పవిత్రశక్తిని కుమ్మ
రిస్తాను, దానివల్ల వాళ్లు నా అనుగ్రహం పొందు
తారు, తమ ప్రార్థనలకు జవాబులు పొందుతారు;
వాళ్లు తాము పొడిచిన వ్యక్తి వైపు చూస్తారు,[h]
తమ ఒక్కగానొక్క కుమారుడు చనిపోతే ఏడ్చి
నట్టు ఆయన కోసం ఏడుస్తారు; పెద్ద కుమారుడు
చనిపోతే దుఃఖించినట్టు ఆయన కోసం తీవ్రంగా
దుఃఖిస్తారు. 11 ఆ రోజున, యెరూషలేము
రోదన ఎంత ఎక్కువగా ఉంటుందంటే మెగిద్దో
మైదానంలోని[i] హదద్రిమ్మోను దగ్గర రోద
నలా ఉంటుంది. 12 దేశమంతా ఏడుస్తుంది,
ప్రజలు గుంపుల వారీగా ఏడుస్తారు. దావీదు
వంశస్థులు, వాళ్ల స్త్రీలు; నాతాను వంశస్థులు,[j]

11:16 *లేదా “గిట్టల్ని.” 11:17 *అక్ష., “మంద గిస్తుంది.” 12:1 *పదకోశంలో “రూ-ఆహ్; న్యూమా” చూడండి. 12:3 *లేదా “భారమైన.”

12:5 *షేక్ అంటే గోత్రపు పెద్ద. 12:7 *లేదా “అందం.” 12:8 *లేదా “తడబడే.”

**11వ అధ్యా.**
a జెక 11:7
b 1రా 12:19, 20; యెహె 37:16
c యెహె 34:2, 4
d యిర్మీ 23:2; యెహె 34:6; మత్త 9:36
e యెహె 34:21
f ఆది 31:38
g యెహె 34:3, 10
h యోహా 10:12
i యిర్మీ 23:1; మత్త 23:13

**12వ అధ్యా.**
j యోబు 26:7; యెష 42:5
k కీర్త 102:25; యెష 45:18
l జెక 14:14
m జెఫ 3:19
n జెక 14:2, 3

**2వ వరుస**
a యెష 41:10; యోవే 3:16; జెక 12:8
b యెష 41:15
c మీకా 4:13; జెక 9:15
d జెక 2:4
e యిర్మీ 23:6; యోవే 3:16; జెక 2:5; జెక 9:15
f నిర్గ 14:19; నిర్గ 23:20
g యెష 54:17; హగ్గ 2:22
h యోహా 19:34, 37; యోహా 20:27; ప్రక 1:7
i 2రా 23:29; 2ది 35:22
j 2స 5:13, 14; లూకా 3:23, 31

వాళ్ల స్త్రీలు; **13** లేవి వంశస్థులు,[a] వాళ్ల
స్త్రీలు; షిమీయుల వంశస్థులు,[b] వాళ్ల స్త్రీలు;
**14** మిగిలిన వంశాల వాళ్లందరూ, వాళ్ల స్త్రీలు
గుంపుల వారీగా ఏడుస్తారు.

**13** “ఆ రోజున దావీదు ఇంటివాళ్లు,
యెరూషలేము నివాసులు తమ
పాపాన్ని, మలినాన్ని కడిగేసుకునేలా ఒక బావి
తవ్వబడుతుంది.”[c]

**2** సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా
ప్రకటిస్తున్నాడు: “ఆ రోజున, నేను దేశంలో
నుండి విగ్రహాల పేర్లను తుడిచేస్తాను,[d] ప్రజలు
వాటిని ఇంకెప్పుడూ గుర్తుచేసుకోరు; నేను
దేశంలో నుండి ప్రవక్తల్ని, చెడ్డదూతల* శక్తిని
తీసేస్తాను.[e] **3** ఒకవేళ ఎవరైనా మళ్లీ ప్రవ
చిస్తే, అతన్ని కన్న తల్లిదండ్రులు అతనితో ఇలా
అంటారు: ‘నువ్వు ప్రాణాలతో ఉండవు. ఎందు
కంటే, నువ్వు యెహోవా పేరున అబద్ధాలు
చెప్పావు.’ అతనలా ప్రవచించినందుకు అతన్ని
కన్న తల్లిదండ్రులే అతన్ని పొడుస్తారు.[f]

**4** “ఆ రోజున, ప్రవక్తల్లో ప్రతీ ఒక్కరు ప్రవచిం
చేటప్పుడు తాము చూసిన దర్శనాన్ని బట్టి అవ
మానం పాలౌతారు; ప్రజల్ని మోసం చేయడం
కోసం, వెంట్రుకలతో చేయబడిన అధికారిక
వస్త్రాన్ని[g] వాళ్లు ధరించరు. **5** వాళ్లలో ప్రతీ
ఒక్కరు, ‘నేను ప్రవక్తను కాదు, నేను వ్యవ
సాయం చేసే రైతును, చిన్నప్పుడే నన్ను
ఒక వ్యక్తి దాసునిగా కొనుక్కున్నాడు’ అంటారు.
**6** ఎవరైనా అతన్ని, ‘నీ భుజాల మధ్య* ఈ
గాయాలేంటి?’ అని అడిగితే, అతను ‘ఇవి నా
స్నేహితుల# ఇంట్లో అయిన గాయాలు’
అంటాడు.”

**7** “ఖడ్గమా, నా కాపరి[h] మీదికి లే!
నా సహవాసి మీదికి లే!
కాపరిని కొట్టు,[i] మందను*
చెదిరిపోనివ్వు;[j]
నేను నా చేతిని అల్పులైన వాళ్లమీదికి
లేపుతాను” అని సైన్యాలకు అధిపతైన
యెహోవా ప్రకటిస్తున్నాడు.

**8** సైన్యాలకు అధిపతైన యెహోవా ఇంకా
ఇలా ప్రకటిస్తున్నాడు: “దేశమంతట్లో
మూడింట రెండు వంతుల మంది నరికేయ
బడి, నాశనమౌతారు;*
ఒక వంతు మంది విడిచిపెట్టబడతారు.
**9** నేను ఆ ఒక్క వంతు మందిని అగ్ని
గుండా దాటించి
వెండిని శుద్ధి చేసినట్టు శుద్ధిచేస్తాను,
బంగారాన్ని పరీక్షించినట్టు పరీక్షిస్తాను.[a]
వాళ్లు నా పేరున ప్రార్థిస్తారు,
నేను వాళ్లకు జవాబిస్తాను.
‘వాళ్లు నా ప్రజలు’ అని నేను అంటాను,[b]
‘యెహోవా మా దేవుడు’ అని వాళ్లు
అంటారు.”

**14** “ఇదిగో! ఆ రోజు వస్తోంది, అది
యెహోవాకు చెందిన రోజు; అప్పుడు
నీ* దగ్గర కొల్లగొట్టబడిన సొమ్ము నీ ముందే
పంచిపెట్టబడుతుంది. **2** యెరూషలేము మీద
యుద్ధం చేయడానికి నేను అన్నిదేశాల్ని పోగు
చేస్తాను; వాళ్లు నగరాన్ని ఆక్రమిస్తారు, ఇళ్లను
దోచుకుంటారు, స్త్రీలను చెరుపుతారు. నగరం
లోని సగం మంది బందీలుగా తీసుకెళ్లబడ
తారు, మిగిలినవాళ్లు నగరంలోనే వదిలేయబ
డతారు.

**3** “యెహోవా బయల్దేరి వెళ్లి, యుద్ధం రోజున
పోరాడే విధంగా[c] ఆ దేశాలతో యుద్ధం చేస్తాడు.[d]
**4** ఆ రోజున, ఆయన పాదాలు యెరూష
లేముకు తూర్పున ఉన్న ఒలీవల కొండ మీద
ఉంటాయి;[e] అప్పుడు ఒలీవల కొండ తూర్పు*
నుండి పడమర# వరకు మధ్యలో చీలిపోయి,
చాలా పెద్ద లోయ ఏర్పడుతుంది; సగం కొండ
ఉత్తరం వైపుకు, సగం కొండ దక్షిణం వైపుకు జరు
గుతుంది. **5** మీరు నా కొండల మధ్య ఉన్న
లోయకు పారిపోతారు, ఎందుకంటే ఆ కొండల
మధ్య ఉన్న లోయ ఆజేలు వరకు విస్తరిస్తుంది.
యూదా రాజైన ఉజ్జియా కాలంలో భూకంపం
వచ్చినప్పుడు[f] పారిపోయినట్టు మీరు పారిపో

**12వ అధ్యా.**
a నిర్గ 6:16
b నిర్గ 6:17; 1ది 23:10

**13వ అధ్యా.**
c యెహె 36:25, 29
d నిర్గ 23:13
e ద్వితీ 13:5
f ద్వితీ 13:6-9; ద్వితీ 18:20
g 2రా 1:8; మత్త 3:4
h యెహె 34:23; మీకా 5:4; యోహా 10:11; హెబ్రీ 13:20
i యెష 53:8; దాని 9:26; అపొ 3:18
j మత్త 26:31; మత్త 26:55, 56; మార్కు 14:27, 50; యోహా 16:32

**2వ వరుస**
a మలా 3:2, 3
b యిర్మీ 30:22

**14వ అధ్యా.**
c నిర్గ 15:3; 2ది 20:15
d యెహె 38:23; యోవే 3:2, 14; ప్రక 16:14
e లూకా 19:29; అపొ 1:12
f ఆమో 1:1

13:2 *పదకోశం చూడండి. 13:6 *అంటే, ఛాతి మీద లేదా వీపుమీద. #లేదా “నన్ను ప్రేమించే వాళ్ల.” 13:7 *లేదా “గొర్రెల్ని.”

13:8 *లేదా “చనిపోతారు.” 14:1 *అంటే, 2వ వచనంలో ప్రస్తావించిన నగరం. 14:4 *లేదా “సూర్యోదయం వైపు.” #అక్ష., “సముద్రం.”

వాళ్ళి వస్తుంది. అప్పుడు నా దేవుడైన యెహోవా
వస్తాడు, పవిత్రులందరూ ఆయనతో ఉంటారు.[a]
6 “ఆ రోజు, ప్రకాశవంతమైన వెలుగు
కొంచెం కూడా ఉండదు,[b] వస్తువులు గడ్డకట్టుకు
పోతాయి. 7 ఆ రోజు ప్రత్యేకమైన రోజు అవు
తుంది, అది యెహోవాకు చెందిన రోజు అని
పిలవబడుతుంది.[c] అప్పుడు పగలూరాత్రీ అనే
తేడా ఉండదు; సాయంత్రం సమయంలో కూడా
వెలుగు ఉంటుంది. 8 ఆ రోజున, యెరూష
లేము నుండి జీవజలాలు[d] బయటికి ప్రవహి
స్తాయి,[e] సగం తూర్పు సముద్రం* వైపుకు,[f] సగం
పడమటి సముద్రం#[g] వైపుకు ప్రవహిస్తాయి.
ఎండాకాలంలో, చలికాలంలో కూడా ప్రవ
హిస్తాయి. 9 అప్పుడు యెహోవా భూమంత
టికీ రాజుగా ఉంటాడు.[h] ఆ రోజున, ప్రతీ ఒక్కరు
యెహోవాను మాత్రమే ఆరాధిస్తారు,[i] వాళ్లు
ఆయన పేరును మాత్రమే స్తుతిస్తారు.[j]

10 “గెబా[k] నుండి యెరూషలేముకు దక్షిణాన
రిమ్మోను[l] వరకు దేశమంతా అరాబాలా[m]
ఉంటుంది; ఆమె లేచి తన స్థలంలో, అంటే బెన్యా
మీను ద్వారం[n] నుండి మొదటి ద్వారం వరకూ,
మూల ద్వారం వరకూ, అలాగే హనన్యేలు
గోపురం[o] నుండి రాజు ద్రాక్ష తొట్ల* వరకూ ఉన్న
స్థలంలో నివసిస్తుంది.[p] 11 దానిలో ప్రజలు
నివసిస్తారు; మళ్లీ ఇక ఎప్పుడూ దాని మీదికి
నాశనం అనే శాపం రాదు,[q] యెరూషలేములోని
ప్రజలు సురక్షితంగా నివసిస్తారు.[r]

12 “యెరూషలేముతో యుద్ధం చేసే దేశా
లన్నిటినీ యెహోవా ఈ తెగులుతో మొత్తు
తాడు:[s] వాళ్లు తమ పాదాల మీద నిలబడి ఉండ
గానే వాళ్ల శరీరం కుళ్లిపోతుంది, వాళ్ల కళ్లు వాళ్ల
కనుగుంటల్లోనే కుళ్లిపోతాయి, వాళ్ల నాలుకలు
వాళ్ల నోళ్లలోనే కుళ్లిపోతాయి.

13 “ఆ రోజున యెహోవా వాళ్లను పూర్తిగా
అయోమయంలో పడేస్తాడు; ప్రతీ ఒక్కరు తమ
సహవాసి చెయ్యి పట్టుకుని ఈడ్చుకెళ్తారు, వాళ్ల
చెయ్యి వాళ్ల సహవాసి చెయ్యి మీదికి లేస్తుంది.*[t]
14 యెరూషలేములో జరిగే యుద్ధంలో యూదా
కూడా పాల్గొంటుంది; చుట్టుపక్కలున్న దేశా
లన్నిటి సంపద అంటే బంగారం, వెండి, వస్త్రాలు
భారీ ఎత్తున పోగుచేయబడతాయి.[a]

15 “అలాంటి తెగులు శత్రువుల శిబిరాల్లోని
గుర్రాల మీదికి, కంచర గాడిదల మీదికి, ఒంటెల
మీదికి, గాడిదల మీదికి, పశువులన్నిటి మీదికి
కూడా వస్తుంది.

16 “యెరూషలేము మీదికి వచ్చే దేశాల్లో
మిగిలినవాళ్లు ఏటేటా రాజుకు, అంటే సైన్యా
లకు అధిపతైన యెహోవాకు వంగి నమస్క
రించడానికి,*[b] పర్ణశాలల# పండుగను[c] జరుపు
కోవడానికి వస్తారు.[d] 17 అయితే భూమ్మీద
ఉన్న కుటుంబాల్లో ఏదైనా ఒకటి రాజుకు, అంటే
సైన్యాలకు అధిపతైన యెహోవాకు వంగి నమ
స్కరించడానికి యెరూషలేముకు రాకపోతే,
దాని మీద వర్షం అస్సలు కురవదు.[e] 18 ఒక
వేళ ఐగుప్తులోని ఒక కుటుంబం యెరూషలే
ముకు రాకపోతే, వాళ్ల మీద వర్షం కురవదు.
బదులుగా, పర్ణశాలల పండుగను జరుపుకోవ
డానికి రాని దేశాల మీదికి యెహోవా తెచ్చే
తెగులు వాళ్ల మీదికి వస్తుంది. 19 ఐగుప్తు దేశ
పాపానికి, పర్ణశాలల పండుగ జరుపుకునేందుకు
యెరూషలేముకు రాని దేశాల పాపానికి పడే
శిక్ష ఇదే.

20 “ఆ రోజున, ‘పవిత్రత యెహోవాకు చెందు
తుంది!’ అనే మాట గుర్రాల గంటల మీద
రాసి ఉంటుంది. యెహోవా మందిరంలోని వంట
పాత్రలు*[f] బలిపీఠం ముందు ఉండే గిన్నెల్లా[g]
ఉంటాయి. 21 యెరూషలేము, యూదాల్లోని
ప్రతీ వంటపాత్ర* పవిత్రంగా ఉంటుంది, సైన్యా
లకు అధిపతైన యెహోవాకు చెందుతుంది;
బలి ఇచ్చే వాళ్లందరూ లోపలికి వచ్చి, ఆ
పాత్రల్లో కొన్నిటిని ఉడకబెట్టుకోవడానికి ఉప
యోగిస్తారు. ఆ రోజున, సైన్యాలకు అధిప
తైన యెహోవా మందిరంలో ఏ కనానీయుడూ#
ఉండడు.”[h]

14:8 *అంటే, మృత సముద్రం. #అంటే, మధ్యధరా సముద్రం. 14:10 *లేదా “గానుగల.” 14:13 *లేదా “ఒకరు ఇంకొకరి మీద దాడిచేస్తారు.”

14:16 *లేదా “ఆరాధించడానికి.” #లేదా “తాత్కాలిక ఆశ్రయాల.” 14:20 *లేదా “వెడల్పాటి మూతి గల వంటపాత్రలు.” 14:21 *లేదా “వెడల్పాటి మూతిగల వంటపాత్ర.” #లేదా “వర్తకుడూ” అయ్యుంటుంది.

**14వ అధ్యా.**
a ద్వితీ 33:2; యోవే 3:11; యూదా 14
b యెష 13:9, 10; ఆమో 5:18
c యోవే 2:31; 1థె 5:2; 2పే 3:10
d ప్రక 21:6; ప్రక 22:17
e యిర్మీ 17:13; యెహె 47:1; యోవే 3:18; ప్రక 22:1
f ద్వితీ 3:17
g యెహో 1:4
h కీర్త 97:1; ప్రక 19:6
i ద్వితీ 6:4
j యెష 42:8; యెష 44:6
k 1రా 15:22
l 1ది 4:24, 32
m ద్వితీ 1:7
n యిర్మీ 37:13
o యిర్మీ 31:38
p యిర్మీ 30:18
q యెష 60:18; యిర్మీ 31:40
r యిర్మీ 23:6
s 2రా 19:34, 35; యోవే 3:2
t న్యా 7:22; యెహె 38:21

**2వ వరుస**
a 2ది 14:13; 2ది 20:25
b కీర్త 86:9
c లేవీ 23:34; నెహె 8:14, 15
d యెష 66:23
e యెష 60:12
f నిర్గ 28:36; నిర్గ 39:30; 1స 2:13, 14
g నిర్గ 25:29; సం 4:7
h యెహె 44:9

# మలాకీ

విషయసూచిక


1 తన ప్రజల పట్ల యెహోవాకున్న ప్రేమ (1-5)
యాజకులు లోపమున్నవాటిని అర్పించారు (6-14)
దేశాల మధ్య దేవుని పేరు గొప్పదిగా ఉంటుంది (11)

2 ప్రజలకు ఉపదేశమిచ్చే విషయంలో యాజకుల వైఫల్యం (1-9)
యాజకుని పెదాల మీద జ్ఞానం ఉండాలి (7)
ప్రజలు అన్యాయంగా విడాకులిచ్చి అపరాధులయ్యారు (10-17)
'"విడాకులు నాకు అసహ్యం" అని యెహోవా చెప్తున్నాడు' (16)

3 తన ఆలయాన్ని శుద్ధీకరించడానికి నిజమైన ప్రభువు వస్తాడు (1-5)
ఒప్పంద సందేశకుడు (1)
యెహోవా దగ్గరికి తిరిగి రమ్మనే ప్రోత్సాహం (6-12)
యెహోవా మార్పులేనివాడు (6)
'నా దగ్గరికి తిరిగి రండి, నేను మీ దగ్గరికి తిరిగొస్తాను' (7)
'పదోవంతులన్నీ తీసుకురండి, యెహోవా దీవెనలు కుమ్మరిస్తాడు' (10)
నీతిమంతుడు, దుష్టుడు (13-18)
దేవుని ముందు ఒక జ్ఞాపకార్థ గ్రంథం రాయబడింది (16)
నీతిమంతునికి, దుష్టునికి తేడా (18)

4 యెహోవా రోజు రావడానికి ముందు ఏలీయా రావడం (1-6)
"నీతి సూర్యుడు ప్రకాశిస్తాడు" (2)


**1** ఒక సందేశం:
మలాకీ* ద్వారా ఇశ్రాయేలీయులకు
వచ్చిన యెహోవా వాక్యం:
**2** "నేను మీ మీద ప్రేమ చూపించాను"[a] అని
యెహోవా అంటున్నాడు.
కానీ మీరు, "నువ్వు మా మీద ఎలా ప్రేమ
చూపించావు?" అని అడుగుతున్నారు.
యెహోవా ఇలా అంటున్నాడు: "ఏశావు
యాకోబుకు అన్న[b] కాదా? కానీ నేను యాకో
బును ప్రేమించాను, **3** ఏశావును ద్వేషిం
చాను;[c] అతని పర్వతాల్ని నిర్మానుష్యం
చేశాను,[d] అతని స్వాస్థ్యాన్ని ఎడారిలోని*
నక్కలకు విడిచిపెట్టాను."[e]
**4** "'మేము చెదరగొట్టబడ్డాం, కానీ మళ్లీ వచ్చి
నాశనమైపోయిన వాటిని తిరిగి కట్టుకుంటాం'
అని ఎదోము చెప్పినా, సైన్యాలకు అధిపతైన
యెహోవా ఇలా అంటున్నాడు: 'వాళ్లు కట్టుకుం
టారు, కానీ నేను కూలగొడతాను, వాళ్ల ప్రదేశం
"దుష్టత్వం నిండిన ప్రదేశం" అని పిలవబడు
తుంది. వాళ్లు "యెహోవా శాశ్వతంగా శిక్ష విధిం
చిన ప్రజలు" అని పిలవబడతారు.[a] **5** మీరు
దాన్ని కళ్లారా చూస్తారు, "ఇశ్రాయేలీయుల
ప్రాంతంలో యెహోవా ఘనత పొందాలి" అని
అంటారు.'"
**6** "'కుమారుడు తండ్రిని గౌరవిస్తాడు,[b] సేవ
కుడు యజమానిని గౌరవిస్తాడు. ఒకవేళ నేను
మీకు తండ్రినైతే,[c] నాకు దక్కాల్సిన గౌరవం
ఏది?[d] నేను మీకు యజమానినైతే* నాకు
దక్కాల్సిన గౌరవం ఏది?' అని సైన్యాలకు అధిప
తినైన యెహోవా అనే నేను నా పేరును నీచంగా
చూస్తున్న యాజకులైన[e] మిమ్మల్ని అడుగు
తున్నాను.
"'అయితే మీరు, "మేము నీ పేరును ఎలా
నీచంగా చూశాం?" అని అంటున్నారు.'
**7** "'మీరు నా బలిపీఠం మీద కలుషితమైన
ఆహారాన్ని అర్పించడం ద్వారా అలా చేశారు.'

**1:1** *"నా సందేశకుడు" అని అర్థం. **1:3** *పద కోశం చూడండి.

**1:6** *లేదా "మహాగొప్ప యజమానినైతే."

**1వ అధ్యా.**
*a* ద్వితీ 10:15
*b* ఆది 25:25, 26
*c* రోమా 9:13
*d* యిర్మీ 49:20; యోవే 3:19
*e* యెష 34:10, 13

**2వ వరుస**
*a* యెష 34:5; ఓబ 18
*b* నిర్గ 20:12
*c* నిర్గ 4:22
*d* యెష 1:2
*e* యెహె 22:26

“ ‘అయినా మీరు, “మేము నిన్ను ఎలా కలు
షితం చేశాం?” అని అడుగుతున్నారు.’
“ ‘ “యెహోవా బల్ల[a] నీచమైనది” అని
చెప్పడం ద్వారా మీరు అలా చేశారు. **8** గుడ్డి
జంతువును బలిగా అర్పించినప్పుడు, “ఇది
తప్పేమీ కాదు” అని మీరు అంటున్నారు. అలాగే
మీరు కుంటిదాన్ని గానీ జబ్బుగలదాన్ని గానీ
బలిగా అర్పించినప్పుడు, “ఇది తప్పేమీ కాదు”
అని అంటున్నారు.’ ”[b]
“దయచేసి, వాటిని మీ అధిపతికి ఇచ్చి
చూడండి. అతను మిమ్మల్ని చూసి సంతోషి
స్తాడా? మీపై అనుగ్రహం చూపిస్తాడా?” అని
సైన్యాలకు అధిపతైన యెహోవా అడుగు
తున్నాడు.
**9** “దేవుడు మనపై అనుగ్రహం చూపించేలా
దయచేసి ఇప్పుడు ఆయన్ని వేడుకోండి. మీరు
మీ చేతులతో అలాంటి బలుల్ని అర్పిస్తే, ఆయన
మీపై అనుగ్రహం చూపిస్తాడా?” అని సైన్యాలకు
అధిపతైన యెహోవా అడుగుతున్నాడు.
**10** “డబ్బులు తీసుకోకుండా మందిరం తలు
పులు మూయడానికి[c] గానీ, నా బలిపీఠం మీద
నిప్పు రాజేయడానికి గానీ మీలో ఎవరు సిద్ధంగా
ఉన్నారు?[d] మిమ్మల్ని చూసి నేను సంతోషిం
చట్లేదు. మీ చేతులతో అర్పిస్తున్న ఏ కానుకనూ
నేను ఇష్టపడట్లేదు” అని సైన్యాలకు అధిపతైన
యెహోవా అంటున్నాడు.[e]
**11** “తూర్పు నుండి పడమర* వరకు దేశాల
మధ్య నా పేరు గొప్పదిగా ఉంటుంది.[f] ప్రతీచోట
బలులు అర్పించి పొగ పైకిలేచేలా చేస్తారు, నా
పేరుకు అర్పణలు అర్పిస్తారు, స్వచ్ఛమైన కానుక
లుగా వాటిని అర్పిస్తారు; ఎందుకంటే దేశాల
మధ్య నా పేరు గొప్పదిగా ఉంటుంది”[g] అని
సైన్యాలకు అధిపతైన యెహోవా అంటున్నాడు.
**12** “అయితే మీరు, ‘యెహోవా బల్ల కలు
షితమైనది, దాని మీదున్న పండ్లు, ఆహారం
నీచమైనవి’ అని అంటూ దాన్ని* అపవిత్రం
చేస్తున్నారు.[h] **13** అంతేకాదు, ‘అబ్బ! ఎంత
ఆయాసం!’ అని అంటూ దాన్ని చూసి తిరస్కార
భావంతో నిట్టూరుస్తున్నారు” అని సైన్యాలకు
అధిపతైన యెహోవా అంటున్నాడు. “అంతేకాదు
మీరు దొంగిలించిన జంతువుల్ని, కుంటి వాటిని,
జబ్బుగల వాటిని తీసుకొస్తున్నారు. అవును,
అలాంటి వాటిని మీరు కానుకలుగా తీసు
కొస్తున్నారు! మీ చేతుల్లో నుండి నేను వాటిని
అంగీకరించాలా?”[a] అని యెహోవా అడుగు
తున్నాడు.
**14** “తన మందలో ఏ లోపంలేని మగ
జంతువు ఉండి కూడా, మొక్కుబడి చేసుకొని
లోపం ఉన్నదాన్ని యెహోవాకు బలిగా అర్పించే
మోసగాడు శపించబడతాడు. ఎందుకంటే, నేను
మహారాజును.[b] దేశాల మధ్య నా పేరు సంభ్ర
మాశ్చర్యాలు పుట్టించేదిగా ఉంటుంది”[c] అని
సైన్యాలకు అధిపతైన యెహోవా చెప్తున్నాడు.

**2** “యాజకులారా, ఇదిగో ఈ ఆజ్ఞ
మీ కోసమే.[d] **2** మీరు దాన్ని విన
కుండా, నా పేరును మహిమపర్చడం
గురించి జాగ్రత్తగా ఆలోచించకుండా ఉంటే, నేను
మీ మీదికి శాపం రప్పిస్తాను.[e] మీ దీవెనల్ని
శాపాలుగా మారుస్తాను.[f] అవును, మీరు
దాని గురించి జాగ్రత్తగా ఆలోచించడం లేదు
కాబట్టి నేను ఇప్పటికే మీ దీవెనల్ని శాపా
లుగా మార్చేశాను” అని సైన్యాలకు అధిపతైన
యెహోవా చెప్తున్నాడు.
**3** “ఇదిగో! నేను మిమ్మల్ని బట్టి మీరు
నాటిన విత్తనాల్ని నాశనం చేస్తాను,*[g] మీ పండు
గల్లో మీరు బలి ఇచ్చే పశువుల పేడను
మీ ముఖాల మీద కొడతాను; మీరు దానితో
పాటు అక్కడికి# తీసుకెళ్లబడతారు. **4** లేవితో
నేను చేసిన ఒప్పందం* కొనసాగేలా నేను మీకు
ఈ ఆజ్ఞ ఇచ్చానని అప్పుడు మీరు తెలుసుకుం
టారు”[h] అని సైన్యాలకు అధిపతైన యెహోవా
చెప్తున్నాడు.
**5** “నేను అతనితో చేసిన ఒప్పందం జీవాన్ని,
శాంతిని ఇచ్చే ఒప్పందం. నేను వాటిని అతనికి
ఇచ్చాను. ఆ దీవెనల వల్ల అతను నా పట్ల
భయభక్తులు చూపించాడు. అతను నాకు భయ
పడ్డాడు, అవును, నా పేరు విషయంలో గౌర
వాన్ని, భయభక్తుల్ని చూపించాడు. **6** అతని

**1వ అధ్యా.**
a యెహె 41:21, 22
1కొ 10:21
b లేవీ 22:20, 22
ద్వితీ 15:21
c 2ది 23:4
d యిర్మీ 6:13
మీకా 3:11
e యెష 1:11
యిర్మీ 6:20
f కీర్త 113:3
యెష 45:6
యెష 59:19
g కీర్త 22:27
జెఫ 3:9
మత్త 28:19
ప్రక 15:4
h యెహె 22:26
మలా 1:7

**2వ వరుస**
a లేవీ 22:20, 22
ద్వితీ 15:21
ద్వితీ 17:1
b కీర్త 47:2
యిర్మీ 10:10
c ప్రక 15:4

**2వ అధ్యా.**
d మలా 1:6
e లేవీ 26:14-17
ద్వితీ 28:15
f హగ్గ 1:11
g యోవే 1:17
h నిర్గ 40:12, 15
సం 3:6
సం 18:23
యెహె 44:15, 16

**1:11** *లేదా “సూర్యోదయం నుండి సూర్యాస్తమయం.” **1:12** *లేదా “నన్ను” అయ్యుంటుంది.

**2:3** *అక్ష., “గద్దిస్తాను.” #అంటే, బలి అర్పించే జంతువుల పేడను పడేసే చోటుకు. **2:4** *లేదా “నిబంధన.”

నోట సత్య ఉపదేశం* ఉంది.[a] అతని పెదాల
మీద ఎలాంటి చెడూ కనిపించలేదు. అతను నాతో
శాంతిగా ఉన్నాడు, నా ముందు నిజాయితీగా నడు
చుకున్నాడు;[b] చాలామందిని తప్పుడు మార్గం
నుండి పక్కకు తిప్పాడు. 7 యాజకుని పెదాల
మీద ఎప్పుడూ జ్ఞానం ఉండాలి, ప్రజలు అతని
నోటి నుండి వచ్చే ఉపదేశం* కోసం వెద
కాలి,[c] ఎందుకంటే అతను సైన్యాలకు అధిపతైన
యెహోవా సందేశకుడు.

8 “అలాంటిది మీరే దారితప్పారు, ధర్మ
శాస్త్రం విషయంలో* చాలామందిని తొట్రిల్లేలా
చేశారు.[d] నేను లేవితో చేసిన ఒప్పందాన్ని
మీరు నాశనం చేశారు”[e] అని సైన్యాలకు అధిప
తైన యెహోవా అంటున్నాడు. 9 “కాబట్టి నేను
ప్రజలందరూ మిమ్మల్ని నీచంగా, తక్కువగా
చూసేలా చేస్తాను. ఎందుకంటే మీరు నా మార్గాల్లో
నడవకుండా, ధర్మశాస్త్రాన్ని అన్వయించే విష
యంలో పక్షపాతం చూపించారు.”[f]

10 “మనందరికి తండ్రి ఒక్కడే కదా?[g] ఒక్క
దేవుడే మనందర్నీ సృష్టించాడు కదా? అలాంట
ప్పుడు మన పూర్వీకులతో దేవుడు చేసిన ఒప్పం
దాన్ని అగౌరవపరుస్తూ మనమెందుకు ఒకరితో
ఒకరం మోసపూరితంగా ప్రవర్తిస్తున్నాం?[h]
11 యూదా మోసపూరితంగా ప్రవర్తించాడు;
ఇశ్రాయేలులో, యెరూషలేములో హేయమైన
సంఘటన ఒకటి జరిగింది; యెహోవా ప్రేమించే
ఆయన పవిత్రతను*[i] యూదా అపవిత్రప
ర్చాడు, అన్యదేవుణ్ణి పూజించే స్త్రీని# అతను పెళ్లి
చేసుకున్నాడు.[j] 12 అలా చేసింది ఎవరైనా
సరే,* అతను సైన్యాలకు అధిపతైన యెహోవాకు
కానుక అర్పించినాసరే, యెహోవా అతన్ని
యాకోబు డేరాల్లో నుండి కొట్టివేస్తాడు.”[k]

13 “యెహోవా బలిపీఠాన్ని కన్నీళ్లతో,
ఏడ్పుతో, మూల్గులతో కప్పేస్తున్న ఇంకొక పని
కూడా మీరు చేస్తున్నారు. దానివల్ల మీరు
అర్పిస్తున్న కానుకల్ని ఆయన ఇక పట్టించుకో
వట్లేదు, మీ చేతులతో తెస్తున్న దేన్నీ ఆయన ఇష్ట
పడట్లేదు.[a] 14 ‘ఎందుకు?’ అని మీరు
అడుగుతున్నారు. ఎందుకంటే నీకూ, యౌవ
నంలో నువ్వు పెళ్లి చేసుకున్న నీ భార్యకూ మధ్య
యెహోవా సాక్షిగా ఉన్నాడు. ఆమె నీ భాగస్వామి,
నువ్వు ఒప్పందం చేసుకున్న* నీ భార్య;[b] అయినా
నువ్వు ఆమెతో మోసపూరితంగా ప్రవర్తించావు.
15 అయితే ఒకతను అలా ప్రవర్తించలేదు,
ఎందుకంటే దేవుని పవిత్రశక్తి కొంచెం అతని
మీద ఉంది. అతను దేని కోసం ప్రయత్నించాడు?
దేవుని సంతానం కోసం. కాబట్టి మీ మనోవైఖ
రిని కాపాడుకోండి. యౌవనంలో పెళ్లి చేసు
కున్న నీ భార్యతో మోసపూరితంగా ప్రవర్తించకు.
16 ఎందుకంటే విడాకులు నాకు* అసహ్యం”[c]
అని ఇశ్రాయేలు దేవుడైన యెహోవా చెప్తున్నాడు.
“అంతేకాదు, తన వస్త్రాన్ని హింసతో నింపుకునే#
వ్యక్తి కూడా నాకు అసహ్యం” అని సైన్యాలకు
అధిపతైన యెహోవా చెప్తున్నాడు. “కాబట్టి మీ
మనోవైఖరిని కాపాడుకోండి; మీరు మోసపూరి
తంగా ప్రవర్తించకూడదు.[d]

17 “మీరు మీ మాటలతో యెహోవాను విసి
గించారు.[e] అయితే, ‘మేము ఆయన్ని ఎలా విసి
గించాం?’ అని మీరు అడుగుతున్నారు. ‘చెడు
చేసే ప్రతీ వ్యక్తి యెహోవా దృష్టిలో మంచి
వాడు, అతన్ని చూసి ఆయన సంతోషిస్తాడు’[f]
అని చెప్పడం ద్వారా, ‘న్యాయవంతుడైన దేవుడు
ఎక్కడ ఉన్నాడు?’ అని అనడం ద్వారా మీరు
ఆయన్ని విసిగించారు.”

**3** “ఇదిగో! నేను నా సందేశకుణ్ణి పంపుతు
న్నాను, అతను నాకు ముందుగా మార్గాన్ని
సిద్ధం చేస్తాడు.[g] మీరు వెదుకుతున్న నిజ
మైన ప్రభువు అకస్మాత్తుగా తన ఆలయానికి
వస్తాడు;[h] అలాగే, మీరు ఎవరి కోసం సంతో
షంగా ఎదురుచూస్తున్నారో ఆ ఒప్పంద సందేశ
కుడు* వస్తాడు. ఇదిగో! ఆయన తప్పకుండా
వస్తాడు” అని సైన్యాలకు అధిపతైన యెహోవా
చెప్తున్నాడు.

2 “కానీ ఆయన వచ్చే రోజును ఎవరు
తట్టుకోగలరు? ఆయన కనిపించినప్పుడు ఎవరు

---

2:6, 7 *లేదా “ధర్మశాస్త్రం.” 2:8 *లేదా “మీ ఉపదేశంతో” అయ్యుంటుంది. 2:11 *లేదా “పవిత్రమైన స్థలాన్ని” అయ్యుంటుంది. #అక్ష., “అన్యదేవుని కూతుర్ని.” 2:12 *అక్ష., “మేల్కొని ఉన్నవాడైనా, జవాబిచ్చేవాడైనా.”

2:14 *లేదా “చట్టప్రకారం.” 2:16 *అక్ష., “ఆయనకు.” #లేదా “హింసకు పాల్పడే.” 3:1 *లేదా “నిబంధన దూత.”

**2వ అధ్యా.**
a 2ది 17:8, 9
b నిర్గ 32:26
c ద్వితీ 24:8; 2ది 15:3; నెహె 8:7, 8; యెహె 44:23, 24
d లూకా 11:52
e నెహె 13:29
f లేవీ 19:15; ద్వితీ 1:17; ద్వితీ 16:19
g మలా 1:6; 1కొ 8:6
h నెహె 5:8
i లేవీ 20:26
j ద్వితీ 7:1, 3; న్యా 3:5, 6; 1రా 11:1, 2; నెహె 13:23
k 1స 15:22

**2వ వరుస**
a సామె 21:27
b సామె 5:18-20; మత్త 19:4-6
c ఆది 2:24; మత్త 5:32; మత్త 19:8, 9; మార్కు 10:5-9
d మలా 2:10
e యెష 1:14, 15
f యెహె 18:29

**3వ అధ్యా.**
g మత్త 3:1-3; మత్త 11:7, 10; మార్కు 1:2-4; లూకా 1:76; యోహా 1:6, 23; యోహా 3:28
h కీర్త 11:4

నిలబడగలరు? ఆయన కంసాలివాని అగ్ని
లాంటి వాడు, చాకలివాని సబ్బులాంటి వాడు.[a]
3 ఆయన పుటం వేసి* వెండిని శుద్ధిచేసే
కంసాలిలా[b] కూర్చొని, లేవి కుమారుల్ని శుద్ధీ
కరిస్తాడు; బంగారాన్ని, వెండిని శుద్ధిచేసి
నట్టు ఆయన వాళ్లను శుద్ధీకరిస్తాడు. అప్పుడు
వాళ్లు యెహోవాకు నీతితో కానుకలు అర్పించే
ప్రజలౌతారు. 4 అంతేకాదు పూర్వకాలంలో
లాగే యూదా, యెరూషలేము అర్పించే కానుకలు
యెహోవాను నిజంగా సంతోషపెడతాయి.[c]
5 “తీర్పు తీర్చడానికి నేను మీ దగ్గరికి
వస్తాను. మంత్రగాళ్లకు,[d] వ్యభిచారులకు, తప్పుడు
ప్రమాణాలు చేసేవాళ్లకు,[e] జీతగాళ్లనూ[f] విధ
వరాళ్లనూ అనాథలనూ* మోసం చేసేవాళ్లకు,[g]
పరదేశులకు సహాయం చేయడానికి నిరాక
రించే# వాళ్లకు[h] వ్యతిరేకంగా నేను వెంటనే సాక్ష్యం
చెప్తాను. వీళ్లు నాకు భయపడలేదు” అని సైన్యా
లకు అధిపతైన యెహోవా చెప్తున్నాడు.
6 “నేను యెహోవాను; నేను మార్పులేని
వాణ్ణి.*[i] మీరు యాకోబు కుమారులు; అందుకే,
మీరు ఇంకా పూర్తిగా నాశనం కాలేదు. 7 మీ
పూర్వీకుల కాలం నుండి మీరు నా శాసనాల్ని
విడిచి పక్కకు తొలగిపోయారు, వాటిని పాటిం
చలేదు.[j] నా దగ్గరికి తిరిగిరండి, అప్పుడు నేను
మీ దగ్గరికి తిరిగొస్తాను”[k] అని సైన్యాలకు అధి
పతైన యెహోవా చెప్తున్నాడు.
కానీ మీరు, “మేము నీ దగ్గరికి ఎలా తిరిగి
రావాలి?” అని అంటున్నారు.
8 “మామూలు మనిషి దేవుణ్ణి దోచుకుం
టాడా? కానీ మీరు నన్ను దోచుకుంటున్నారు.”
“మేము నిన్ను ఎలా దోచుకున్నాం?” అని మీరు
అంటున్నారు.
“పదోవంతుల్ని,* కానుకల్ని ఇవ్వకుండా
ఉండడం ద్వారా మీరు నన్ను దోచుకున్నారు.
9 మీరు నిజంగా శాపగ్రస్తులు,* ఎందుకంటే
మీరు నన్ను దోచుకుంటున్నారు. అవును, దేశ

3:3 *లేదా “మలినాలు తీసేసి.” 3:5 *లేదా “తండ్రిలేని పిల్లలనూ.” #లేదా “పరదేశుల హక్కుల్ని కాలరాసే.” 3:6 *లేదా “నేను మారలేదు.” 3:8 *లేదా “దశమభాగాల్ని.” 3:9 *లేదా “మీరు ఒక శాపంతో నన్ను శపిస్తున్నారు” అయ్యుంటుంది.

**3వ అధ్యా.**
a యెష 1:25; యిర్మీ 2:22
b కీర్త 66:10; సామె 25:4; జెక 13:9
c 2ది 7:1
d ద్వితీ 18:10, 12
e నిర్గ 20:7
f సామె 14:31; యాకో 5:4
g ద్వితీ 24:17; యెష 1:17; యాకో 1:27
h నిర్గ 23:9; జెక 7:10
i యెష 43:10; యెష 46:4; యాకో 1:17
j ద్వితీ 9:7; అపొ 7:51
k యిర్మీ 3:12; జెక 1:3; యాకో 4:8

**2వ వరుస**
a 2ది 31:11; నెహె 12:44; నెహె 13:10
b లేవీ 27:30; ద్వితీ 14:28
c లేవీ 26:10; 2ది 31:10; సామె 3:9, 10
d ద్వితీ 28:12
e ద్వితీ 11:14; జెక 8:12
f యెష 61:9
g మలా 1:6
h యోబు 21:14, 15; కీర్త 73:13, 14; యెష 58:3; జెఫ 1:12
i యిర్మీ 12:1

మంతా నన్ను దోచుకుంటోంది. 10 నా మంది
రంలో ఆహారం ఉండేలా,[a] మీ పదోవంతు
లన్నీ ఆలయ గోదాములోకి తీసుకురండి.[b] దయ
చేసి ఈ విషయంలో నన్ను పరీక్షించండి; నేను
ఆకాశ ద్వారాలు* విప్పి, మీకు కొరత అనేదే
లేకుండాపోయే వరకు[c] మీపై దీవెనల్ని కుమ్మ
రిస్తానో# లేదో పరీక్షించి చూడండి”[d] అని సైన్యా
లకు అధిపతైన యెహోవా అంటున్నాడు.
11 “మీ పొలాన్ని మింగేసే చీడపురుగుల్ని
నేను గద్దిస్తాను, అవి మీ పంటను నాశనం
చేయవు. మీ ద్రాక్షతోట ఫలించకుండా
ఉండదు”[e] అని సైన్యాలకు అధిపతైన యెహోవా
చెప్తున్నాడు.
12 “దేశాలన్నీ మీరు సంతోషంగల ప్రజ
లని ప్రకటించాల్సిందే,[f] ఎందుకంటే మీరు ఆహ్లాద
కరమైన దేశం అవుతారు” అని సైన్యాలకు అధి
పతైన యెహోవా చెప్తున్నాడు.
13 “మీరు నాకు వ్యతిరేకంగా కఠినమైన
మాటలు మాట్లాడారు” అని యెహోవా
అంటున్నాడు.
అయినా, “మేము నీకు వ్యతిరేకంగా ఎలా
మాట్లాడుకున్నాం?” అని మీరు అడుగు
తున్నారు.[g]
14 “మీరు ఇలా అంటున్నారు: ‘దేవునికి సేవ
చేయడం వల్ల ప్రయోజనమేమీ లేదు.[h] ఆయన
చెప్పినవి చేయడం వల్ల, మన పాపాల్ని బట్టి
సైన్యాలకు అధిపతైన యెహోవా ముందు విచా
రపడడం వల్ల మనం ఏం ప్రయోజనం పొందాం?
15 గర్విష్ఠులే సంతోషంగా ఉన్నట్టు మనకు అని
పిస్తుంది, చెడుగా నడుచుకునేవాళ్లే వర్ధిల్లు
తున్నారు.[i] వాళ్లు దేవుణ్ణి పరీక్షించే సాహసం
చేసినా వాళ్లకు ఏ హానీ జరగట్లేదు.’ ”
16 ఆ సమయంలో యెహోవాకు భయ
పడేవాళ్లు ఒకరితో ఒకరు మాట్లాడుకున్నారు.
అవును, వాళ్లలో ప్రతీ వ్యక్తి తన తోటివాడితో
మాట్లాడాడు. అప్పుడు యెహోవా వాళ్ల
మాటల్ని శ్రద్ధగా వింటూ ఉన్నాడు. అంతేకాదు,
యెహోవాకు భయపడుతున్నవాళ్ల కోసం,

3:10 *లేదా “తూములు.” #అక్ష., “పూర్తిగా కుమ్మరిస్తానో.”

ఆయన పేరు గురించి ధ్యానిస్తున్నవాళ్ల* కోసం[a]
ఆయన ముందు ఒక జ్ఞాపకార్థ గ్రంథం రాయ
బడింది.[b]
**17** సైన్యాలకు అధిపతైన యెహోవా ఇలా
అంటున్నాడు: "నేను వాళ్లను నా ప్రత్యేకమైన
సొత్తుగా* చేసుకునే రోజున[c] వాళ్లు నావాళ్లు
అవుతారు.[d] తనకు సేవచేసే కుమారుని మీద
తండ్రి కనికరం చూపించినట్టే, నేను వాళ్ల మీద
కనికరం చూపిస్తాను.[e] **18** అప్పుడు మీరు
నీతిమంతునికి, దుష్టునికి; దేవుణ్ణి సేవిస్తున్న
వ్యక్తికి, సేవించని వ్యక్తికి మధ్య తేడాను మళ్లీ
చూస్తారు."[f]

**4** "ఎందుకంటే, ఇదిగో! ఆ రోజు కొలిమిలా
మండుతూ వస్తోంది.[g] అప్పుడు గర్విష్ఠు
లందరు, చెడుగా నడుచుకునే వాళ్లందరు
కొయ్యకాలులా* అవుతారు. రాబోయే ఆ రోజు
వాళ్లను తప్పకుండా మింగేస్తుంది" అని సైన్యా
లకు అధిపతైన యెహోవా అంటున్నాడు. "అది
వాళ్లకు వేరును గానీ, కొమ్మను గానీ మిగల్చదు.

**2** కానీ నా పేరును గౌరవించే* మీ మీద,
నీతి సూర్యుడు ప్రకాశిస్తాడు. అతని కిరణా
లకు# స్వస్థపర్చే గుణం ఉంటుంది. అప్పుడు
మీరు కొవ్విన దూడల్లా గంతులు వేస్తారు."
**3** "నేను చర్య తీసుకునే ఆ రోజున దుష్టులు
మీ పాదాల కింద ధూళిలా ఉంటారు. కాబట్టి
మీరు వాళ్లను మీ కాళ్ల కింద అణగదొక్కు
తారు" అని సైన్యాలకు అధిపతైన యెహోవా
అంటున్నాడు.

**4** "నా సేవకుడైన మోషే ద్వారా నేనిచ్చిన
ధర్మశాస్త్రాన్ని, అంటే ఇశ్రాయేలీయులందరు
లోబడాలని హోరేబు దగ్గర నేను ఆజ్ఞాపించిన
శాసనాల్ని, న్యాయనిర్ణయాల్ని గుర్తుచేసుకోండి.[a]
**5** "ఇదిగో! సంభ్రమాశ్చర్యాలు పుట్టించే
యెహోవా మహారోజు రావడానికి ముందు[b]
నేను మీ దగ్గరికి ఏలీయా ప్రవక్తను పంపి
స్తున్నాను.[c] **6** నేను వచ్చి భూమిని శిక్షించి,
దాన్ని పూర్తిగా నాశనం చేయకుండా ఉండేలా
అతను తండ్రుల హృదయాల్ని కుమారుల
వైపుకు,[d] కుమారుల హృదయాల్ని తండ్రుల
వైపుకు తిప్పుతాడు."

**3వ అధ్యా.**
a యెష 26:8
b కీర్త 56:8; కీర్త 69:28
c యెష 62:3; 1పే 2:9
d యిర్మీ 31:33
e కీర్త 103:13
f కీర్త 58:10, 11

**4వ అధ్యా.**
g జెఫ 2:2; 2పే 3:7

**2వ వరుస**
a ద్వితీ 4:5
b యోవే 2:31; అపొ 2:20; 2పే 3:10
c మత్త 11:13, 14; మార్కు 9:11, 12
d లూకా 1:17

**3:16** *లేదా "ఆలోచిస్తున్నవాళ్ల." లేదా "అమూల్యంగా ఎంచుతున్నవాళ్ల" అయ్యుంటుంది. **3:17** *లేదా "విలువైన సంపదగా." **4:1** *పంట కోసిన తర్వాత నేలమీద మిగిలే కాడల దుబ్బు.

**4:2** *అక్ష., "పేరుకు భయపడే." #అక్ష., "రెక్కలకు."

**(హీబ్రూ-అరామిక్ లేఖనాల అనువాదం ముగింపు,**
**తర్వాత క్రైస్తవ గ్రీకు లేఖనాల అనువాదం మొదలౌతుంది)**

# మత్తయి
## సువార్త

విషయసూచిక


1 యేసుక్రీస్తు వంశావళి (1-17)
యేసు పుట్టుక (18-25)

2 జ్యోతిష్యులు రావడం (1-12)
ఐగుప్తుకు పారిపోవడం (13-15)
హేరోదు మగపిల్లల్ని చంపిస్తాడు (16-18)
నజరేతుకు తిరిగిరావడం (19-23)

3 బాప్తిస్మమిచ్చే యోహాను ప్రకటించడం (1-12)
యేసు బాప్తిస్మం (13-17)

4 అపవాది యేసును ప్రలోభపెట్టడానికి ప్రయత్నించడం (1-11)
యేసు గలిలయలో ప్రకటనా పని మొదలు పెట్టడం (12-17)
మొదటి శిష్యుల్ని పిలవడం (18-22)
యేసు ప్రకటించడం, బోధించడం, రోగుల్ని బాగుచేయడం (23-25)

5 కొండమీది ప్రసంగం (1-48)
యేసు కొండమీద బోధించడం మొదలు పెట్టడం (1, 2)
తొమ్మిది సంతోషాలు (3-12)
ఉప్పు, వెలుగు (13-16)
ధర్మశాస్త్రాన్ని నెరవేర్చడానికి యేసు వచ్చాడు (17-20)
కోపం (21-26), వ్యభిచారం (27-30), విడాకులు (31, 32), ఒట్టు వేయడం (33-37), ప్రతీకారం (38-42), శత్రువుల్ని ప్రేమించడం (43-48) గురించి సలహా

6 కొండమీది ప్రసంగం (1-34)
వేరేవాళ్లకు కనిపించేలా నీతికార్యాలు చేయొద్దు (1-4)
ఎలా ప్రార్థించాలి (5-15)
మాదిరి ప్రార్థన (9-13)
ఉపవాసం (16-18)
భూమ్మీద, పరలోకంలో సంపదలు (19-24)
ఆందోళనపడడం మానేయండి (25-34)
రాజ్యానికి మొదటిస్థానం ఇస్తూ ఉండండి (33)

7 కొండమీది ప్రసంగం (1-27)
తీర్పు తీర్చడం ఆపేయండి (1-6)
అడుగుతూ, వెతుకుతూ, తడుతూ ఉండండి (7-11)
బంగారు సూత్రం (12)
ఇరుకు ద్వారం (13, 14)
ఫలాల్ని బట్టి గుర్తుపట్టవచ్చు (15-23)
బండ మీద ఇల్లు, ఇసుక మీద ఇల్లు (24-27)
ప్రజలు యేసు బోధకు చాలా ఆశ్చర్యపోవడం (28, 29)

8 ఒక కుష్ఠురోగి బాగవ్వడం (1-4)
ఒక సైనికాధికారి విశ్వాసం (5-13)
యేసు కపెర్నహూములో చాలామందిని బాగుచేయడం (14-17)
యేసును ఎలా అనుసరించాలి (18-22)
యేసు తుఫానును నిమ్మళింపజేయడం (23-27)
యేసు చెడ్డదూతల్ని పందుల్లోకి పంపించడం (28-34)

9 యేసు పక్షవాతం ఉన్న వ్యక్తిని బాగు చేయడం (1-8)
యేసు మత్తయిని పిలవడం (9-13)
ఉపవాసం గురించి ప్రశ్న (14-17)
యాయీరు కూతురు; యేసు పైవస్త్రాన్ని ఒక స్త్రీ ముట్టుకోవడం (18-26)
యేసు గుడ్డివాళ్లను, మూగవాళ్లను బాగుచేయడం (27-34)
పంట చాలా ఉంది కానీ పనివాళ్లు కొంతమందే ఉన్నారు (35-38)

10 12 మంది అపొస్తలులు (1-4)
పరిచర్య గురించి నిర్దేశాలు (5-15)
శిష్యులు హింసించబడతారు (16-25)

మనుషులకు కాదు దేవునికి భయపడండి (26-31)

శాంతిని కాదు, కత్తిని తీసుకురావడం (32-39)

యేసు శిష్యుల్ని చేర్చుకోవడం (40-42)

11 బాప్తిస్మమిచ్చే యోహానును మెచ్చుకోవడం (1-15)

స్పందించని తరాన్ని ఖండించడం (16-24)

వినయస్థుల మీద అనుగ్రహం చూపిస్తున్నందుకు యేసు తన తండ్రిని స్తుతించడం (25-27)

యేసు కాడి సేదదీర్పు ఇస్తుంది (28-30)

12 యేసు, “విశ్రాంతి రోజుకు ప్రభువు” (1-8)

చెయ్యి ఎండిపోయిన ఒకతను బాగవ్వడం (9-14)

దేవుని ప్రియమైన సేవకుడు (15-21)

పవిత్రశక్తితో చెడ్డదూతల్ని వెళ్లగొట్టడం (22-30)

క్షమాపణ లేని పాపం (31, 32)

చెట్టు ఎలాంటిదో పండ్లను బట్టి తెలుస్తుంది (33-37)

యోనాకు సంబంధించిన సూచన (38-42)

అపవిత్ర దూత తిరిగొచ్చినప్పుడు (43-45)

యేసు తల్లి, తమ్ముళ్లు (46-50)

13 రాజ్యం గురించి ఉదాహరణలు (1-52)

విత్తేవాడు (1-9)

యేసు ఉదాహరణలు ఉపయోగించడానికి కారణం (10-17)

విత్తేవాడి ఉదాహరణను వివరించడం (18-23)

గోధుమలు, గురుగులు (24-30)

ఆవగింజ, పులిసిన పిండి (31-33)

ఉదాహరణలు ఉపయోగించడం ద్వారా ప్రవచనాన్ని నెరవేర్చడం (34, 35)

గోధుమలు, గురుగుల ఉదాహరణను వివరించడం (36-43)

దాచబడిన నిధి, మంచి ముత్యం (44-46)

పెద్ద వల (47-50)

ఖజానాలో ఉన్న కొత్తవి, పాతవి (51, 52)

సొంత ఊరివాళ్లు యేసును తిరస్కరించడం (53-58)

14 బాప్తిస్మమిచ్చే యోహాను తలను నరికించడం (1-12)

యేసు 5,000 మందికి ఆహారం పెట్టడం (13-21)

యేసు నీళ్లమీద నడవడం (22-33)

గెన్నేసరెతులో రోగుల్ని బాగుచేయడం (34-36)

15 మనుషుల ఆచారాల్ని బట్టబయలు చేయడం (1-9)

అపవిత్రమైనవి హృదయంలో నుండి వస్తాయి (10-20)

ఫేనీకే స్త్రీ గొప్ప విశ్వాసం (21-28)

యేసు చాలా రోగాల్ని బాగుచేయడం (29-31)

యేసు 4,000 మందికి ఆహారం పెట్టడం (32-39)

16 ఒక సూచన చూపించమని అడగడం (1-4)

పరిసయ్యుల, సద్దూకయ్యుల పులిసిన పిండి (5-12)

రాజ్యపు తాళంచెవులు (13-20)

బండమీద సంఘం కట్టబడుతుంది (18)

యేసు తన మరణం గురించి ముందే చెప్పడం (21-23)

నిజమైన శిష్యులు (24-28)

17 యేసు రూపాంతరం (1-13)

ఆవగింజంత విశ్వాసం (14-21)

యేసు తన మరణం గురించి మళ్లీ చెప్పడం (22, 23)

చేప నోట్లో దొరికిన నాణెంతో పన్ను కట్టడం (24-27)

18 పరలోక రాజ్యంలో అందరికన్నా గొప్పవాడు (1-6)

పాపం చేయడానికి కారణమయ్యేవి (7-11)

తప్పిపోయిన గొర్రె ఉదాహరణ (12-14)

ఒక సహోదరుణ్ణి ఎలా సంపాదించుకోవాలి (15-20)

క్షమించని దాసుడి ఉదాహరణ (21-35)

19 పెళ్లి, విడాకులు (1-9)

పెళ్లిచేసుకోకుండా ఉండడమనే బహుమానం (10-12)

పిల్లల్ని యేసు దీవించడం (13-15)
ధనవంతుడైన ఒక యువకుడి ప్రశ్న (16-24)
రాజ్యం కోసం త్యాగాలు (25-30)

20 ద్రాక్షతోట పనివాళ్లు, సమానంగా జీతం (1-16)
యేసు తన మరణం గురించి మళ్లీ చెప్పడం (17-19)
రాజ్యంలో స్థానాల కోసం అడగడం (20-28)
ఎంతోమంది కోసం విమోచన క్రయధనంగా యేసు (28)
ఇద్దరు గుడ్డివాళ్లు బాగవ్వడం (29-34)

21 యేసు విజయోత్సాహంతో ప్రవేశించడం (1-11)
ఆలయాన్ని యేసు శుద్ధి చేయడం (12-17)
అంజూర చెట్టును శపించడం (18-22)
యేసుకున్న అధికారాన్ని ప్రశ్నించడం (23-27)
ఇద్దరు కుమారుల ఉదాహరణ (28-32)
హంతకులైన కౌలుదారుల ఉదాహరణ (33-46)
ముఖ్యమైన మూలరాయిని వద్దను కున్నారు (42)

22 పెళ్లి విందు ఉదాహరణ (1-14)
దేవుడు, కైసరు (15-22)
పునరుత్థానం గురించి ప్రశ్న (23-33)
అన్నిటికన్నా ముఖ్యమైన రెండు ఆజ్ఞలు (34-40)
క్రీస్తు దావీదు కుమారుడా? (41-46)

23 శాస్త్రుల్లా, పరిసయ్యుల్లా ఉండకండి (1-12)
శాస్త్రులకు, పరిసయ్యులకు శ్రమ (13-36)
యెరూషలేము గురించి యేసు దుఃఖించడం (37-39)

24 క్రీస్తు ప్రత్యక్షత సూచన (1-51)
యుద్ధాలు, ఆహారకొరతలు, భూకంపాలు (7)
మంచివార్త ప్రకటించబడుతుంది (14)
మహాశ్రమ (21, 22)
మానవ కుమారుడి సూచన (30)
అంజూర చెట్టు (32-34)
నోవహు రోజుల్లా (37-39)
అప్రమత్తంగా ఉండండి (42-44)
నమ్మకమైన దాసుడు, చెడ్డ దాసుడు (45-51)

25 క్రీస్తు ప్రత్యక్షత సూచన (1-46)
పదిమంది కన్యల ఉదాహరణ (1-13)
తలాంతుల ఉదాహరణ (14-30)
గొర్రెలు, మేకలు (31-46)

26 యేసును చంపడానికి యాజకులు కుట్రపన్నడం (1-5)
యేసుమీద పరిమళ తైలం పోయడం (6-13)
చివరి పస్కా, యేసు అప్పగింత (14-25)
ప్రభువు రాత్రి భోజనాన్ని స్థాపించడం (26-30)
యేసు తెలీదని పేతురు అంటాడని ముందే చెప్పడం (31-35)
యేసు గెత్సేమనే తోటలో ప్రార్థించడం (36-46)
యేసును బంధించడం (47-56)
మహాసభ ముందు విచారణ (57-68)
యేసు తెలీదని పేతురు చెప్పడం (69-75)

27 యేసును పిలాతుకు అప్పగించడం (1, 2)
యూదా ఉరి వేసుకోవడం (3-10)
పిలాతు ముందు యేసు (11-26)
అందరిముందు ఎగతాళి చేయడం (27-31)
గొల్గొతాలో కొయ్యకు దిగగొట్టడం (32-44)
యేసు చనిపోవడం (45-56)
యేసును సమాధి చేయడం (57-61)
సమాధికి కట్టుదిట్టంగా కాపలా పెట్టడం (62-66)

28 యేసు పునరుత్థానం అవ్వడం (1-10)
అబద్ధం చెప్పేలా సైనికులకు లంచం ఇవ్వడం (11-15)
శిష్యుల్ని చేయమనే ఆజ్ఞ (16-20)

**1** ఇది యేసుక్రీస్తు* జీవిత చరిత్ర# గురించిన
పుస్తకం. ఆయన దావీదు కుమారుడు,[a]
దావీదు అబ్రాహాము కుమారుడు.[b]

2 అబ్రాహాము ఇస్సాకును కన్నాడు;*[c]
ఇస్సాకు యాకోబును కన్నాడు;[d]
యాకోబు యూదాను,[e] అతని సహో
దరుల్ని కన్నాడు;
3 యూదా తామారు ద్వారా పెరెసును, జెర
హును కన్నాడు;[f]
పెరెసు ఎస్రోనును కన్నాడు;[g]
ఎస్రోను రామును కన్నాడు;[h]
4 రాము అమ్మీనాదాబును కన్నాడు;
అమ్మీనాదాబు నయస్సోనును కన్నాడు;[i]
నయస్సోను శల్మానును కన్నాడు;
5 శల్మాను రాహాబు[j] ద్వారా బోయజును
కన్నాడు;
బోయజు రూతు ద్వారా ఓబేదును
కన్నాడు;[k]
ఓబేదు యెష్షయిని కన్నాడు;[l]
6 యెష్షయి రాజైన దావీదును కన్నాడు.[m]
దావీదు ఊరియా భార్య ద్వారా సొలొ
మోనును కన్నాడు;[n]
7 సొలొమోను రెహబామును కన్నాడు;[o]
రెహబాము అబీయాను కన్నాడు;
అబీయా ఆసాను కన్నాడు;[p]
8 ఆసా యెహోషాపాతును కన్నాడు;[q]
యెహోషాపాతు యెహోరామును
కన్నాడు;[r]
యెహోరాము ఉజ్జియాను కన్నాడు;
9 ఉజ్జియా యోతామును కన్నాడు;[s]
యోతాము ఆహాజును కన్నాడు;[t]
ఆహాజు హిజ్కియాను కన్నాడు;[u]
10 హిజ్కియా మనష్షేను కన్నాడు;[v]
మనష్షే ఆమోనును కన్నాడు;[w]
ఆమోను యోషీయాను కన్నాడు;[x]
11 యూదులు బబులోనుకు బందీలుగా
తీసుకెళ్లబడిన కాలంలో[y] యోషీయా[z]
యెకొన్యాను,[a] అతని సహోదరుల్ని
కన్నాడు.
12 బబులోనుకు వెళ్లిన తర్వాత యెకొన్యా
షయల్తీయేలును కన్నాడు;
షయల్తీయేలు జెరుబ్బాబెలును
కన్నాడు;[b]
13 జెరుబ్బాబెలు అబీహూదును కన్నాడు;
అబీహూదు ఎల్యాకీమును కన్నాడు;
ఎల్యాకీము అజోరును కన్నాడు;
14 అజోరు సాదోకును కన్నాడు;
సాదోకు ఆకీమును కన్నాడు;
ఆకీము ఎలీహూదును కన్నాడు;
15 ఎలీహూదు ఎలియాజరును కన్నాడు;
ఎలియాజరు మత్తానును కన్నాడు;
మత్తాను యాకోబును కన్నాడు;
16 యాకోబు, మరియ భర్తయైన
యోసేపును కన్నాడు; మరియకు
యేసు పుట్టాడు.[c] ఈ యేసే క్రీస్తు
అయ్యాడు.[d]

**17** అబ్రాహాము నుండి దావీదు వరకు 14
తరాలు; దావీదు నుండి యూదులు బబులోనుకు
బందీలుగా తీసుకెళ్లబడిన సమయం వరకు 14
తరాలు; బబులోనుకు బందీలుగా తీసుకెళ్లబడిన
సమయం నుండి క్రీస్తు వరకు 14 తరాలు.
**18** యేసుక్రీస్తు పుట్టుక ఇలా జరిగింది:
ఆయన తల్లి మరియకు యోసేపుతో పెళ్లి నిశ్చ
యమైంది; కానీ వాళ్లకు ఇంకా పెళ్లి కాకముందే
మరియ పవిత్రశక్తి* ద్వారా గర్భవతి అయ్యింది.[e]
**19** అయితే ఆమె భర్త యోసేపు నీతిమం
తుడు కాబట్టి ఆమెను అందరిముందు అవమా
నించడం ఇష్టంలేక, ఆమెకు రహస్యంగా విడా
కులు ఇవ్వాలనుకున్నాడు.[f] **20** అతను ఈ
విషయాల గురించి ఆలోచించి నిద్రపోయాక,
ఇదిగో! యెహోవా* దూత కలలో అతనికి కని
పించి ఇలా అన్నాడు: “దావీదు కుమారుడివైన
యోసేపూ, నీ భార్య మరియను ఇంటికి తెచ్చుకో
వడానికి భయపడకు; ఎందుకంటే ఆమె పవిత్ర

**1వ అధ్యా.**
a 1ది 17:11 మత్త 9:27 లూకా 1:32, 33
b ఆది 22:18
c ఆది 21:3
d ఆది 25:26 1ది 1:34
e ఆది 29:35
f ఆది 38:29, 30
g రూతు 4:18-22
h 1ది 2:9
i 1ది 2:10, 11
j యెహో 2:1
k రూతు 4:13
l 1ది 2:12
m 1ది 2:13, 15
n 2స 12:24 1ది 3:5
o 1రా 11:43
p 1ది 3:10-19 2ది 14:1
q 1రా 15:24
r 2ది 21:1
s 2రా 15:32
t 2రా 15:38
u 2రా 18:1
v 2రా 20:21
w 2ది 33:20
x 2రా 21:24
y 2రా 24:12, 15 2ది 36:9, 10
z 2రా 23:34

**2వ వరుస**
a 1ది 3:15, 16
b ఎజ్రా 3:2 నెహె 12:1
c మత్త 13:55 మార్కు 6:3
d లూకా 3:23-38
e లూకా 1:35
f ద్వితీ 24:1

**1:1** *లేదా “మెస్సీయ.” “క్రీస్తు” అనేది ఒక బిరుదు, ఆ మాటకు “అభిషిక్తుడు” అని అర్థం. #లేదా “వంశావళి.” **1:2** *లేదా “ఇస్సాకుకు తండ్రి అయ్యాడు.”

**1:18** *లేదా “చురుకైన శక్తి.” **1:20** *ఈ అనువాదంలోని క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో, దేవుని పేరు అయిన “యెహోవా” 237 సార్లు కనిపిస్తుంది. వాటిలో ఇది మొదటిది. అనుబంధం A5 చూడండి.

శక్తి వల్లే గర్భవతి అయ్యింది.[a] 21 ఆమె
ఒక కుమారుణ్ణి కంటుంది. నువ్వు ఆయనకు
యేసు* అని పేరుపెట్టాలి,[b] ఎందుకంటే ఆయన
తన ప్రజల్ని వాళ్ల పాపాల నుండి రక్షిస్తాడు."[c]
22 నిజానికి, యెహోవా* తన ప్రవక్త ద్వారా
చెప్పిన ఈ మాటలు నెరవేరడానికే ఇదంతా
జరిగింది: 23 "ఇదిగో! కన్య గర్భవతి అయ్యి
కుమారుణ్ణి కంటుంది, ఆయనకు ఇమ్మానుయేలు
అని పేరు పెడతారు."[d] ఆ పేరును అనువదిస్తే,
"దేవుడు మనతో ఉన్నాడు" అని అర్థం.[e]
24 అప్పుడు యోసేపు నిద్రలేచి, యెహోవా*
దూత తనకు చెప్పినట్టే చేశాడు, తన భార్యను
ఇంటికి తెచ్చుకున్నాడు. 25 కానీ ఆమె కుమా
రుణ్ణి కనేంతవరకు[f] యోసేపు ఆమెతో శారీరక
సంబంధంపెట్టుకోలేదు. యోసేపు ఆ బిడ్డకు యేసు
అని పేరు పెట్టాడు.[g]

**2** హేరోదు*[h] రాజుగా పరిపాలిస్తున్న
రోజుల్లో, యూదయలోని బేత్లెహేములో[i]
యేసు పుట్టిన తర్వాత, ఇదిగో! తూర్పు
నుండి జ్యోతిష్యులు యెరూషలేముకు వచ్చి,
2 "యూదుల రాజుగా[j] పుట్టిన బాబు ఎక్క
డున్నాడు? మేము తూర్పున ఉన్నప్పుడు
ఆయన నక్షత్రాన్ని చూశాం; ఆయనకు వంగి
నమస్కారం చేయాలని వచ్చాం" అని అన్నారు.
3 ఆ మాట వినగానే హేరోదు రాజు ఆందో
ళనపడ్డాడు, యెరూషలేము అంతటా కలకలం
మొదలైంది. 4 అప్పుడు అతను ముఖ్య యాజ
కుల్ని, శాస్త్రుల్ని అందర్నీ ఒక దగ్గరికి పిలిపించి,
క్రీస్తు* ఎక్కడ పుడతాడని వాళ్లను అడిగాడు.
5 వాళ్లు అతనితో ఇలా అన్నారు: "యూదయ
లోని బేత్లెహేములో;[k] ఎందుకంటే ఒక ప్రవక్త
ఇలా రాశాడు: 6 'యూదా దేశంలోని బేత్లె
హేమా, యూదా అధిపతుల దృష్టిలో నువ్వు
ప్రాముఖ్యతలేని నగరానివి ఎంతమాత్రం కావు;
ఎందుకంటే నీలో నుండి ఒక పరిపాలకుడు
వస్తాడు, ఆయన నా ప్రజలైన ఇశ్రాయేలీయుల్ని
నడిపిస్తాడు.' "[l]

1:21 *హీబ్రూ భాషలో యేషూవ. ఆ పేరుకు, "యెహోవాయే రక్షణ" అని అర్థం. 1:22, 24; 2:13, 15 *అనుబంధం A5 చూడండి. 2:1 *పదకోశం చూడండి. 2:4 *లేదా "మెస్సీయ; అభిషిక్తుడు."

1వ అధ్యా.
a లూకా 1:35
b మత్త 1:25 లూకా 1:31
c లూకా 2:30 యోహా 1:29 అపొ 4:12 అపొ 5:31 ఎఫె 1:7 హెబ్రీ 7:25 1పే 2:24
d యెష 7:14
e యెష 8:8, 10
f లూకా 2:7
g లూకా 2:21

2వ అధ్యా.
h లూకా 1:5
i మీకా 5:2 లూకా 2:4
j మత్త 27:37
k యోహా 7:42
l 2స 5:2 మీకా 5:2

2వ వరుస
a మత్త 2:2
b మత్త 2:22
c మత్త 1:20 మత్త 2:19
d హోషే 11:1
e మత్త 2:7

7 అప్పుడు హేరోదు రహస్యంగా ఆ
జ్యోతిష్యుల్ని పిలిపించి, ఆ నక్షత్రం కనిపించిన
సమయం గురించి వాళ్లను జాగ్రత్తగా అడిగి
తెలుసుకున్నాడు. 8 వాళ్లను బేత్లెహేముకు
పంపిస్తూ, "మీరు వెళ్లి, ఆ బాబు కోసం జాగ్రత్తగా
వెదకండి. ఆయన కనబడినప్పుడు, వచ్చి నాకు
చెప్పండి. అప్పుడు నేను కూడా వెళ్లి ఆయనకు
వంగి నమస్కారం చేస్తాను" అన్నాడు. 9 వాళ్లు
రాజు చెప్పిన మాటలు విని, తమ దారిన తాము
వెళ్లిపోయారు. అప్పుడు ఇదిగో! వాళ్లు తూర్పున
ఉన్నప్పుడు చూసిన నక్షత్రం[a] వాళ్లకు ముందుగా
వెళ్తూ, ఆ పిల్లవాడు ఉన్న ఇంటి మీద ఆగింది.
10 ఆ నక్షత్రం ఆగడం చూసి వాళ్లు చాలా సంతో
షించారు. 11 వాళ్లు ఇంట్లోకి వెళ్లి, ఆ పిల్ల
వాడు తన తల్లి మరియ దగ్గర ఉండడం చూసి
ఆయనకు వంగి నమస్కారం చేశారు. తర్వాత
తమ పెట్టెలు తెరిచి బంగారం, సాంబ్రాణి, బోళం
ఆయనకు కానుకలుగా ఇచ్చారు. 12 అయితే
హేరోదు దగ్గరికి తిరిగెళ్లొద్దని దేవుడు కలలో
వాళ్లను హెచ్చరించడంతో,[b] వాళ్లు ఇంకో దారిలో
తమ దేశానికి బయల్దేరారు.
13 వాళ్లు వెళ్లిపోయిన తర్వాత, ఇదిగో!
యెహోవా* దూత యోసేపుకు కలలో కనిపించి[c]
ఇలా చెప్పాడు: "నువ్వు లేచి పిల్లవాణ్ణి, తల్లిని
తీసుకుని ఐగుప్తుకు# పారిపో. నేను చెప్పేంత
వరకు అక్కడే ఉండు. ఎందుకంటే పిల్లవాణ్ణి
చంపాలని హేరోదు ఆయన కోసం వెదకబో
తున్నాడు." 14 కాబట్టి యోసేపు లేచి రాత్రికి
రాత్రే పిల్లవాణ్ణి, మరియను తీసుకుని ఐగుప్తుకు
వెళ్లిపోయాడు. 15 హేరోదు చనిపోయేవరకు
అతను అక్కడే ఉండిపోయాడు. "నా కుమారుణ్ణి
ఐగుప్తులో నుండి పిలిచాను" అని యెహోవా*
తన ప్రవక్త ద్వారా చెప్పిన మాట నెరవేరడానికి
అలా జరిగింది.[d]
16 జ్యోతిష్యులు తనను మోసం చేశారని
హేరోదుకు అర్థమైనప్పుడు అతనికి విపరీత
మైన కోపం వచ్చింది. దాంతో జ్యోతిష్యుల నుండి
తాను జాగ్రత్తగా తెలుసుకున్న సమయాన్ని బట్టి[e]
అతను మనుషుల్ని పంపించి బేత్లెహేములో,
దాని చుట్టుపక్కల ప్రాంతాలన్నిట్లో రెండు సంవత్స

2:13 #లేదా "ఈజిప్టుకు."

రాలు, అంతకన్నా తక్కువ వయసున్న మగపిల్ల
లందర్నీ చంపించాడు. **17** దేవుడు యిర్మీయా
ప్రవక్త ద్వారా చెప్పిన ఈ మాటలు అప్పుడు నెర
వేరాయి: **18** “రామాలో ఏడ్పు, ఎంతో రోదన
వినిపించాయి. రాహేలు[a] తన పిల్లల కోసం
ఏడుస్తూ ఉంది, వాళ్లు ఇక లేకపోవడంతో ఆమెను
ఎవరూ ఓదార్చలేకపోతున్నారు.”[b]

**19** హేరోదు చనిపోయినప్పుడు, ఇదిగో!
యెహోవా* దూత ఐగుప్తులో ఉన్న యోసేపుకు
కలలో కనిపించి[c] **20** ఇలా చెప్పాడు: “నువ్వు
లేచి పిల్లవాణ్ణి, తల్లిని తీసుకుని ఇశ్రా
యేలు దేశానికి వెళ్లు. ఎందుకంటే పిల్లవాని
ప్రాణం తీయాలని చూసినవాళ్లు చనిపోయారు.”
**21** అప్పుడు అతను లేచి పిల్లవాణ్ణి, మరియను
తీసుకుని ఇశ్రాయేలు దేశంలోకి ప్రవేశించాడు.
**22** అయితే హేరోదు స్థానంలో అతని కుమా
రుడు అర్కెలాయు యూదయను పరిపాలిస్తున్నా
డని విన్నప్పుడు యోసేపు అక్కడికి* వెళ్లడానికి
భయపడ్డాడు. అంతేకాదు, దేవుడు కూడా కలలో
అతన్ని హెచ్చరించాడు.[d] దాంతో యోసేపు గలి
లయ ప్రాంతానికి వెళ్లి[e] **23** అక్కడ నజరేతు
అనే నగరంలో స్థిరపడ్డాడు.[f] “ఆయన ఒక నజ
రేయుడు* అని పిలవబడతాడు” అని ప్రవక్తలు
చెప్పిన మాట నెరవేరడానికి అలా జరిగింది.[g]

**3** ఆ రోజుల్లో, బాప్తిస్మమిచ్చే యోహాను[h]
యూదయ ఎడారిలో* ప్రకటించడం
మొదలుపెట్టాడు;[i] **2** అతను, “పరలోక రాజ్యం
దగ్గరపడింది కాబట్టి పశ్చాత్తాపపడండి” అని
చెప్తూ ఉన్నాడు.[j] **3** నిజానికి యెషయా ప్రవక్త,
“‘యెహోవా* మార్గాన్ని సిద్ధం చేయండి!
ఆయన దారుల్ని ఖాళీగా ఉంచండి’ అని ఎడా
రిలో ఒక వ్యక్తి# అరుస్తున్నాడు”[k] అని చెప్పింది
ఇతని గురించే.[l] **4** యోహాను ఒంటె వెంట్రుక
లతో నేసిన వస్త్రం వేసుకునేవాడు, నడు
ముకు తోలు దట్టీ కట్టుకునేవాడు;[m] మిడతల్ని,
అడవి తేనెను తినేవాడు.[n] **5** యెరూషలేము
నుండి, యూదయ అంతటి నుండి, అలాగే
యొర్దాను చుట్టుపక్కల ప్రాంతాలన్నిటి నుండి
ప్రజలు అతని దగ్గరికి వెళ్తూ ఉన్నారు.[a]
**6** వాళ్లు తమ పాపాల్ని అందరిముందు ఒప్పు
కుంటూ, యొర్దాను నదిలో అతని దగ్గర
బాప్తిస్మం తీసుకున్నారు.*[b]

**7** అతను బాప్తిస్మమిచ్చే స్థలం దగ్గరికి చాలా
మంది పరిసయ్యులు, సద్దూకయ్యులు[c] వస్తుం
డడం చూసి అతను వాళ్లతో ఇలా అన్నాడు:
“సర్పసంతానమా,[d] రాబోయే ఉగ్రతను తప్పిం
చుకోమని ఎవరు మిమ్మల్ని హెచ్చరించారు?[e]
**8** కాబట్టి పశ్చాత్తాపపడ్డారని చూపించే పనులు
చేయండి. **9** ‘అబ్రాహాము మా తండ్రి’ అని
అనుకోకండి.[f] ఎందుకంటే నేను మీతో
చెప్తున్నాను, దేవుడు ఈ రాళ్ల నుండి అబ్రా
హాముకు పిల్లల్ని పుట్టించగలడు. **10** చెట్లను
వేళ్ల దగ్గర నుండి నరకడానికి గొడ్డలి
సిద్ధంగా ఉంది. కాబట్టి మంచి ఫలాలు ఫలిం
చని ప్రతీ చెట్టు నరకబడి, అగ్నిలో వేయబ
డుతుంది.[g] **11** నేనైతే మీ పశ్చాత్తాపాన్ని బట్టి
నీళ్లతో మీకు బాప్తిస్మం ఇస్తున్నాను.[h] కానీ నా
తర్వాత వస్తున్న వ్యక్తి నాకన్నా బలవంతుడు;
ఆయన చెప్పులు విప్పే అర్హత కూడా నాకు లేదు.[i]
ఆయన మీకు పవిత్రశక్తితో,[j] అగ్నితో బాప్తిస్మం
ఇస్తాడు.[k] **12** ఆయన చేతిలో తూర్పారబట్టే
పార# ఉంది, ఆయన తన కళ్లాన్ని* పూర్తిగా
శుభ్రం చేసి, గోధుమల్ని గోదాములో సమకూ
రుస్తాడు; పొట్టును మాత్రం ఆరని మంటల్లో
కాల్చేస్తాడు.”[l]

**13** ఆ సమయంలో యేసు, యోహాను
దగ్గర బాప్తిస్మం తీసుకోవడానికి గలిలయ
నుండి యొర్దానుకు వచ్చాడు.[m] **14** అయితే
యోహాను యేసును ఆపడానికి ప్రయత్నిస్తూ,
“నేను నీ దగ్గర బాప్తిస్మం తీసుకోవాల్సిన
వాణ్ణి, అలాంటిది నువ్వు నా దగ్గర బాప్తిస్మం
తీసుకోవడానికి వచ్చావా?” అని అన్నాడు.
**15** అందుకు యేసు, “ఇప్పటికి ఇలా కానివ్వు,
మనం ఈ విధంగా దేవుడు కోరే వాటన్నిటినీ
చేయడం సరైనది” అన్నాడు. దాంతో యోహాను
ఇక ఆయనకు అడ్డు చెప్పలేదు. **16** యేసు

**2వ అధ్యా.**
a ఆది 35:19
b యిర్మీ 31:15
c మత్త 1:20
d మత్త 2:12
e మార్కు 1:9; లూకా 2:39
f యోహా 1:45
g యెష 11:1; యెష 53:2; యిర్మీ 23:5; జెక 3:8

**3వ అధ్యా.**
h యోహా 1:6
i మార్కు 1:3, 4; లూకా 3:3-6
j మత్త 4:17
k యెష 40:3
l మార్కు 1:2; యోహా 1:23
m 2రా 1:8
n మార్కు 1:6

**2వ వరుస**
a మార్కు 1:5
b మార్కు 1:9
c మార్కు 12:18; లూకా 7:30
d మత్త 12:34
e మత్త 23:33; లూకా 3:7-9; లూకా 21:23
f యోహా 8:33, 39
g మత్త 7:19; లూకా 13:6-9
h అపొ 19:4
i యోహా 1:15, 27
j మార్కు 1:7, 8; యోహా 1:33; అపొ 2:1, 4; 1కొ 12:13
k లూకా 3:16, 17
l మలా 4:1
m మార్కు 1:9

**2:19; 3:3** *అనుబంధం A5 చూడండి. **2:22** *అంటే, యూదయకు. **2:23** *“మొలక” అనే అర్థమున్న హీబ్రూ పదం నుండి వచ్చివుండవచ్చు. **3:1, 12** *పదకోశం చూడండి. **3:3** #అక్ష., “వ్యక్తి స్వరం.”

**3:6** *లేదా “అతని చేత ముంచబడ్డారు.” **3:12** #ధాన్యాన్ని, పొట్టును వేరుచేయడానికి ఉపయోగించే పనిముట్టు.

బాప్తిస్మం తీసుకున్న వెంటనే నీళ్లలో నుండి బయ
టికి వచ్చాడు; అప్పుడు ఇదిగో! ఆకాశం తెరు
చుకుంది, దేవుని పవిత్రశక్తి పావురం రూపంలో
ఆయన మీదికి దిగిరావడం[a] యోహాను
చూశాడు. **17** అంతేకాదు, ఇదిగో! ఆకాశం
నుండి ఒక స్వరం ఇలా చెప్పింది: "ఈయన నా
ప్రియ కుమారుడు,[b] ఈయన్ని చూసి నేను సంతో
షిస్తున్నాను."*[c]

**4** ఆ తర్వాత, దేవుని పవిత్రశక్తి యేసును
ఎడారిలోకి తీసుకెళ్లింది. అక్కడ అపవాది
ఆయన్ని ప్రలోభపెట్టడానికి[d] ప్రయత్నించాడు.
**2** యేసు 40 పగళ్లు, 40 రాత్రులు ఉపవాసం
ఉన్నాడు. తర్వాత ఆయనకు బాగా ఆకలేసింది.
**3** అప్పుడు అపవాది* ఆయన దగ్గరికి వచ్చి,
"నువ్వు దేవుని కుమారుడివైతే, ఈ రాళ్లను రొట్టె
లుగా మారమని ఆజ్ఞాపించు" అని అన్నాడు.
**4** కానీ యేసు ఇలా అన్నాడు: "'మనిషి రొట్టె
వల్ల మాత్రమే కాదుగానీ యెహోవా* నోటినుండి
వచ్చే ప్రతీ మాట వల్ల జీవించాలి' అని రాయబడి
ఉంది."[e]

**5** తర్వాత అపవాది ఆయన్ని పవిత్ర నగరం
లోకి[f] తీసుకెళ్లి, ఆలయం గోడ* మీద నిలబెట్టి,
**6** ఆయనతో ఇలా అన్నాడు: "నువ్వు దేవుని
కుమారుడివైతే కిందికి దూకు. ఎందుకంటే,
'ఆయన నీ గురించి తన దూతలకు ఆజ్ఞాపి
స్తాడు,' 'నీ పాదానికి రాయి తగలకుండా వాళ్లు
తమ చేతులమీద నిన్ను మోస్తారు' అని రాయ
బడివుంది."[g] **7** అప్పుడు యేసు అతనితో,
"'నువ్వు నీ దేవుడైన యెహోవాను* పరీ
క్షించకూడదు' అని కూడా రాయబడి
ఉంది" అన్నాడు.[h]

**8** మళ్లీ అపవాది ఆయన్ని చాలా ఎత్తైన ఒక
కొండ మీదికి తీసుకెళ్లి, లోక రాజ్యాలన్నిటినీ
వాటి మహిమనూ ఆయనకు చూపించి,
**9** ఆయనతో ఇలా అన్నాడు: "నువ్వు సాష్టాం
గపడి ఒక్కసారి నన్ను పూజిస్తే ఇవన్నీ నీకు
ఇచ్చేస్తాను." **10** అప్పుడు యేసు అతనితో
ఇలా అన్నాడు: "సాతానా, వెళ్లిపో! 'నీ దేవు
డైన యెహోవానే* నువ్వు ఆరాధించాలి,[a] ఆయ
నకు మాత్రమే పవిత్రసేవ చేయాలి' అని రాయ
బడివుంది."[b] **11** దాంతో అపవాది ఆయన్ని
విడిచి వెళ్లిపోయాడు,[c] అప్పుడు ఇదిగో! దేవ
దూతలు వచ్చి ఆయనకు సేవలు చేయడం
మొదలుపెట్టారు.[d]

**12** ఆ తర్వాత, యోహానును బంధించారని
విన్నప్పుడు యేసు గలిలయకు వెళ్లిపోయాడు.[e]
**13** అంతేకాదు, ఆయన నజరేతు నుండి వచ్చే
సిన తర్వాత జెబూలూను, నఫ్తాలి ప్రాంతాల్లో
సముద్ర తీరాన ఉన్న కపెర్నహూము నగరంలో
నివాసం ఉన్నాడు.[f] **14** అలా యెషయా ప్రవక్త
ద్వారా చెప్పబడిన ఈ మాటలు నెరవేరాయి:
**15** "జెబూలూను దేశమా, నఫ్తాలి దేశమా,
సముద్రానికి వెళ్లే దారిలో యొర్దానుకు అవతలి
వైపున ఉన్న అన్యజనుల గలిలయ ప్రాంతమా!
**16** చీకట్లో కూర్చున్న ప్రజలు గొప్ప వెలుగు
చూశారు, మరణ నీడలో కూర్చున్నవాళ్లపై
వెలుగు[g] ప్రకాశించింది."[h] **17** అప్పటినుండి
యేసు, "పరలోక రాజ్యం దగ్గరపడింది కాబట్టి
పశ్చాత్తాపపడండి" అని చెప్తూ ప్రకటించడం
మొదలుపెట్టాడు.[i]

**18** ఆయన గలిలయ సముద్ర తీరాన నడుస్తు
న్నప్పుడు, సముద్రంలో వల వేస్తున్న ఇద్దరు అన్న
దమ్ముల్ని చూశాడు. వాళ్లు ఎవరంటే: పేతురు
అని పిలవబడిన సీమోను,[j] అతని సహోదరుడు
అంద్రెయ. వాళ్లు జాలరులు. **19** ఆయన
వాళ్లతో, "నా వెంట రండి, నేను మిమ్మల్ని మను
షుల్ని పట్టే జాలరులుగా చేస్తాను" అన్నాడు.[k]
**20** వాళ్లు వెంటనే తమ వలలు వదిలేసి
ఆయన వెంట వెళ్లారు.[l] **21** యేసు అక్కడి
నుండి వెళ్తూవెళ్తూ ఇంకో ఇద్దరు అన్నదమ్ముల్ని
చూశాడు. వాళ్లు ఎవరంటే: జెబెదయి కుమా
రుడు యాకోబు, అతని సహోదరుడు
యోహాను.[m] వాళ్లు తమ తండ్రి జెబెదయితో
పాటు పడవలో ఉండి తమ వలలు బాగుచేసు
కుంటున్నారు. యేసు వాళ్లను కూడా పిలిచాడు.[n]
**22** వాళ్లు వెంటనే పడవను, తమ తండ్రిని విడిచి
పెట్టి ఆయన వెంట వెళ్లారు.

**23** తర్వాత ఆయన గలిలయ అంతటా
ప్రయాణిస్తూ[o] సమాజమందిరాల్లో బోధిస్తూ,[p]

---

**3:17** *అక్ష., "ఈయన్ని నేను ఆమోదించాను." **4:3** *లేదా "ప్రలోభపెట్టేవాడు." **4:4, 7, 10** *అనుబంధం A5 చూడండి. **4:5** *లేదా "అన్నిటి కన్నా ఎత్తైన చోటు."

---

**3వ అధ్యా.**
a యెష 11:2; లూకా 4:18
b కీర్త 2:7; లూకా 9:35
c యెష 42:1; మత్త 17:5

**4వ అధ్యా.**
d హెబ్రీ 4:15
e ద్వితీ 8:3
f యెష 52:1
g కీర్త 91:11, 12
h ద్వితీ 6:16; 1కొ 10:9

**2వ వరుస**
a ప్రక 22:9
b ద్వితీ 10:20
c యాకో 4:7
d లూకా 22:43; హెబ్రీ 1:7, 14
e లూకా 4:14
f లూకా 4:31
g యోహా 1:9
h యెష 9:1, 2
i మార్కు 1:14, 15
j యోహా 1:42
k లూకా 5:10, 11
l మార్కు 10:28; లూకా 18:28
m మత్త 10:2; మత్త 27:55, 56; మార్కు 3:17; మార్కు 10:35; యోహా 21:2
n మార్కు 1:19, 20
o మత్త 9:35; మార్కు 6:6
p లూకా 4:16; అపొ 13:13, 14

రాజ్యం గురించిన మంచివార్త ప్రకటిస్తూ, ప్రజ
లకున్న ప్రతీ జబ్బును, అనారోగ్యాన్ని నయం
చేస్తూ ఉన్నాడు.[a] **24** ఆయన గురించిన వార్త
సిరియా అంతటా వ్యాపించింది. ప్రజలు రక
రకాల జబ్బులతో, వేదనలతో బాధపడుతున్న
వాళ్లను, చెడ్డదూతలు* పట్టినవాళ్లను,[b] మూర్ఛ
రోగుల్ని,[c] పక్షవాతం వచ్చిన వాళ్లందర్నీ ఆయన
దగ్గరికి తీసుకొచ్చారు. ఆయన వాళ్లను బాగు
చేశాడు. **25** అందువల్ల గలిలయ నుండి, దెక
పొలి* నుండి, అలాగే యెరూషలేము నుండి,
యూదయ నుండి, యొర్దాను అవతలి వైపు
నుండి ప్రజలు గుంపులుగుంపులుగా ఆయన
వెంట వెళ్లారు.

**5** యేసు ఆ ప్రజల్ని చూసినప్పుడు ఒక కొండ
మీదికి వెళ్లి కూర్చున్నాడు; ఆయన శిష్యులు
ఆయన దగ్గరికి వచ్చారు. **2** అప్పుడు యేసు
వాళ్లకు ఇలా బోధించడం మొదలుపెట్టాడు:

**3** "దేవుని నిర్దేశం తమకు అవసరమని గుర్తిం
చేవాళ్లు* సంతోషంగా ఉంటారు,#[d] ఎందుకంటే
పరలోక రాజ్యం వాళ్లది.

**4** "దుఃఖించేవాళ్లు సంతోషంగా ఉంటారు,
ఎందుకంటే వాళ్లు ఓదార్చబడతారు.[e]

**5** "సౌమ్యులు*[f] సంతోషంగా ఉంటారు,
ఎందుకంటే వాళ్లు భూమికి వారసులౌతారు.[g]

**6** "నీతి కోసం ఆకలిదప్పులు గలవాళ్లు*[h]
సంతోషంగా ఉంటారు, ఎందుకంటే వాళ్లు తృప్తి
పర్చబడతారు.[i]

**7** "కరుణ చూపించేవాళ్లు[j] సంతోషంగా
ఉంటారు, ఎందుకంటే వాళ్లమీద ఇతరులు కరుణ
చూపిస్తారు.

**8** "స్వచ్ఛమైన హృదయం[k] గలవాళ్లు సంతో
షంగా ఉంటారు, ఎందుకంటే వాళ్లు దేవుణ్ణి
చూస్తారు.

**9** "శాంతిని నెలకొల్పేవాళ్లు*[l] సంతోషంగా
ఉంటారు, ఎందుకంటే వాళ్లు దేవుని పిల్లలు#
అనబడతారు.

**10** "నీతి కోసం హింసించబడేవాళ్లు సంతో
షంగా ఉంటారు,[a] ఎందుకంటే పరలోక
రాజ్యం వాళ్లది.

**11** "మీరు నా శిష్యులు అనే కారణంతో
ప్రజలు మిమ్మల్ని నిందించి,[b] హింసించి,[c] మీ
గురించి అబద్ధంగా అన్నిరకాల చెడ్డమాటలు
మాట్లాడినప్పుడు మీరు సంతోషంగా ఉంటారు.[d]
**12** పరలోకంలో మీకోసం గొప్ప బహు
మానం[e] వేచివుంది కాబట్టి సంతోషించండి, ఆనం
దంతో గంతులు వేయండి;[f] ఎందుకంటే వాళ్లు
అంతకుముందున్న ప్రవక్తల్ని కూడా ఇలాగే
హింసించారు.[g]

**13** "మీరు లోకానికి ఉప్పు లాంటివాళ్లు, కానీ
ఉప్పు దాని రుచి* కోల్పోతే, దానికి మళ్లీ ఉప్ప
దనం ఎలా వస్తుంది? అది మనుషులు తొక్కేలా
బయట పారేయడానికి తప్ప దేనికీ పనికిరాదు.

**14** "మీరు లోకానికి వెలుగు లాంటివాళ్లు.[h]
కొండమీద ఉన్న నగరం అందరికీ కనిపిస్తుంది.
**15** ప్రజలు దీపాన్ని వెలిగించి గంప కింద పెట్టరు
కానీ దీపస్తంభం మీద పెడతారు, అప్పుడది ఇంట్లో
ఉన్న వాళ్లందరికీ వెలుగిస్తుంది.[i] **16** అలాగే,
మీ వెలుగును మనుషుల ముందు ప్రకాశించ
నివ్వండి,[j] అప్పుడు వాళ్లు మీ మంచిపనులు[k]
చూసి పరలోకంలో ఉన్న మీ తండ్రిని మహిమప
రుస్తారు.[l]

**17** "నేను ధర్మశాస్త్రాన్ని గానీ, ప్రవక్తల
మాటల్ని గానీ రద్దు చేయడానికి వచ్చానని
అనుకోకండి. నేను వాటిని రద్దు చేయడానికి
కాదు, నెరవేర్చడానికే వచ్చాను.[m] **18** నేను
నిజంగా మీతో చెప్తున్నాను. ఆకాశం, భూమి
నాశనమైనా, ధర్మశాస్త్రమంతా పూర్తిగా నెరవే
రేవరకు దానిలోని చిన్న అక్షరంగానీ, పొల్లు
గానీ తప్పిపోదు.[n] **19** కాబట్టి ఎవరైనా దీని
లోని అతిచిన్న ఆజ్ఞల్లో ఒకదాన్ని మీరి, అలా
చేయమని ఇతరులకు బోధిస్తే ఆ వ్యక్తి పర
లోక రాజ్యంలో అందరికన్నా తక్కువవాడిగా
ఎంచబడతాడు. అయితే ఎవరైనా ఈ ఆజ్ఞలు
పాటిస్తూ, వాటిని ఇతరులకు బోధిస్తే ఆ వ్యక్తి
పరలోక రాజ్యంలో గొప్పవాడిగా ఎంచబడతాడు.
**20** మీరు శాస్త్రుల కన్నా, పరిసయ్యుల కన్నా

**4వ అధ్యా.**
a అపొ 10:37, 38
b అపొ 5:16
c మత్త 17:15

**5వ అధ్యా.**
d లూకా 6:20
e యెష 61:2, 3 మత్త 11:28
f 1తి 6:11 తీతు 3:2
g కీర్త 37:11
h యెష 55:1
i యోహా 6:35
j మత్త 6:14 మత్త 18:33 యాకో 2:13
k కీర్త 73:1
l రోమా 12:18 యాకో 3:18

**2వ వరుస**
a మార్కు 10:29, 30 1పే 3:14
b మత్త 10:22
c యోహా 15:20
d లూకా 6:22, 23 యాకో 1:2 1పే 4:14
e హెబ్రీ 11:6
f అపొ 5:41 రోమా 5:3
g అపొ 7:52 హెబ్రీ 11:32, 37
h యోహా 8:12 యోహా 12:36
i లూకా 11:33
j ఎఫె 5:8 ఫిలి 2:15
k ఎఫె 5:9
l యోహా 15:8 1పే 2:9, 12
m లూకా 4:21
n యెష 40:8

4:24 *పదకోశం చూడండి. 4:25 *లేదా "పది నగరాలున్న ప్రాంతం." 5:3 *లేదా "పవిత్రశక్తి కోసం యాచించేవాళ్లు." #లేదా "ధన్యులు." 5:5 *లేదా "సాత్వికులు." 5:6 *లేదా "నీతిని బలంగా కోరుకునేవాళ్లు." 5:9 *లేదా "శాంత స్వభావం గల వాళ్లు." #అక్ష., "కుమారులు."

5:13 *లేదా "సారం."

ఎక్కువ నీతిగా ఉండకపోతే,[a] మీరు పరలోక
రాజ్యంలోకి అస్సలు ప్రవేశించరని నేను మీతో
చెప్తున్నాను.[b]
21 “‘హత్య చేయకూడదు,[c] ఎవరైనా హత్య
చేస్తే అతను న్యాయస్థానం ముందు హాజరవ్వాల్సి
ఉంటుంది’ అని పూర్వీకులకు చెప్పబడిందని
మీరు విన్నారు కదా.[d] 22 అయితే నేను మీతో
చెప్తున్నాను, తన సహోదరుని మీద మనసులో
కోపం పెట్టుకునే ప్రతీ వ్యక్తి[e] న్యాయస్థానం
ముందు హాజరవ్వాల్సి ఉంటుంది; తన సహో
దరుణ్ణి ఘోరంగా అవమానిస్తూ మాట్లాడేవాడు
అత్యున్నత న్యాయస్థానం ముందు హాజరవ్వాల్సి
ఉంటుంది; తన సహోదరుణ్ణి ‘పనికిమాలిన
మూర్ఖుడా’ అని తిట్టేవాడు మండే గెహెన్నాలో*
పడేయబడతాడు.[f]

23 “కాబట్టి, నువ్వు బలిపీఠం దగ్గరికి నీ
అర్పణను తెస్తున్నప్పుడు,[g] నీ సహోదరుడు
నీ వల్ల నొచ్చుకున్నాడని అక్కడ నీకు గుర్తొస్తే,
24 బలిపీఠం ఎదుటే నీ అర్పణను విడిచి
పెట్టి వెళ్లి ముందు నీ సహోదరునితో సమా
ధానపడు;* తర్వాత తిరిగొచ్చి నీ అర్పణను
అర్పించు.[h]

25 “నువ్వు నీ ప్రతివాదితో న్యాయస్థా
నానికి వెళ్లే దారిలో ఉన్నప్పుడే, త్వరగా అత
నితో రాజీపడు. లేకపోతే అతను నిన్ను
న్యాయమూర్తికి అప్పగిస్తాడు, న్యాయమూర్తి
భటుడికి అప్పగిస్తాడు; నిన్ను చెరసాలలో
వేస్తారు. 26 నువ్వు చివరి నాణెం* చెల్లించేంత
వరకు అక్కడి నుండి బయటికి రానేరావని నేను
నిజంగా నీతో చెప్తున్నాను.

27 “‘వ్యభిచారం చేయకూడదు’ అని చెప్పబ
డిందని[i] మీరు విన్నారు కదా. 28 కానీ నేను
మీతో చెప్తున్నాను, ఒక స్త్రీ మీద కోరిక కలి
గేలా అదేపనిగా ఆమెను చూస్తూ ఉండేవాడు[j]
అప్పటికే తన హృదయంలో ఆమెతో వ్యభిచారం
చేశాడు.[k] 29 కాబట్టి నీ కుడి కన్ను నీతో
పాపం చేయిస్తుంటే,* దాన్ని పీకేసి దూరంగా
పడేయి.[a] నీ శరీరమంతా గెహెన్నాలో# పడేయబ
డడం కన్నా నీ అవయవాల్లో ఒకదాన్ని పోగొట్టు
కోవడం నీకు మేలు.[b] 30 అలాగే, నీ కుడి
చెయ్యి నీతో పాపం చేయిస్తుంటే,* దాన్ని నరికేసి
దూరంగా పడేయి.[c] నీ శరీరమంతా గెహెన్నాలో#
పడేయబడడం కన్నా నీ అవయవాల్లో ఒకదాన్ని
పోగొట్టుకోవడం నీకు మేలు.[d]

31 “అంతేకాదు, ‘తన భార్యకు విడాకులు
ఇచ్చే ప్రతీ వ్యక్తి, ఆమెకు విడాకుల పత్రం ఇవ్వాలి’
అని చెప్పబడింది కదా.[e] 32 అయితే నేను
మీతో చెప్తున్నాను, లైంగిక పాపం* అనే కార
ణాన్ని బట్టి కాకుండా వేరే కారణంతో తన భార్యకు
విడాకులు ఇచ్చే ప్రతీ వ్యక్తి, ఆమెను వ్యభిచారం
చేసే ప్రమాదంలోకి నెడుతున్నాడు. ఈ విధంగా
విడాకులు ఇవ్వబడిన స్త్రీని పెళ్లి చేసుకునే వ్యక్తి
వ్యభిచారం చేస్తున్నాడు.[f]

33 “అంతేకాదు, ‘నువ్వు ప్రమాణం చేస్తే
దాన్ని తప్పకూడదు,[g] నువ్వు యెహోవాకు*
చేసుకున్న మొక్కుబళ్లు చెల్లించాలి’ అని పూర్వీ
కులతో చెప్పబడిందని[h] మీరు విన్నారు కదా.
34 అయితే నేను మీతో చెప్తున్నాను, అసలు ఒట్టే
వేయొద్దు;[i] పరలోకం తోడు అని ఒట్టు వేయొద్దు,
అది దేవుని సింహాసనం; 35 భూమి తోడు
అని ఒట్టు వేయొద్దు, అది ఆయన పాదపీఠం;[j]
యెరూషలేము తోడు అని ఒట్టు వేయొద్దు, అది
మహారాజు నగరం.[k] 36 నీ ప్రాణం తోడు*
అని ఒట్టుపెట్టుకోవద్దు, నువ్వు ఒక్క వెంట్రు
కను కూడా తెల్లగానైనా నల్లగానైనా చేయలేవు.
37 మీ మాట “అవును” అంటే అవును, “కాదు”
అంటే కాదు అన్నట్టే ఉండాలి.[l] వీటికి మించింది
ఏదైనా, అది దుష్టుని నుండి వచ్చేదే.[m]

38 “‘కంటికి కన్ను, పంటికి పన్ను’ అని చెప్ప
బడిందని[n] మీరు విన్నారు కదా. 39 అయితే
నేను మీతో చెప్తున్నాను, చెడ్డవాణ్ణి ఎదిరించ
వద్దు, బదులుగా నిన్ను కుడి చెంప మీద కొట్టేవా
డికి ఎడమ చెంప కూడా చూపించు.[o] 40 ఎవ

**5:22** *యెరూషలేము బయట వ్యర్థ పదార్థాల్ని కాల్చేసే స్థలం. పదకోశం చూడండి. **5:24** *లేదా “సఖ్యత కుదుర్చుకో.” **5:26** *అక్ష., “చివరి క్వాడ్రన్స్.” అనుబంధం B14 చూడండి.

**5:29, 30** *అక్ష., “నిన్ను తడబడేలా చేస్తుంటే.” **5:29, 30** #పదకోశం చూడండి. **5:32** *గ్రీకులో పోర్నియా. పదకోశం చూడండి. **5:33** *అనుబంధం A5 చూడండి. **5:36** *అక్ష., “తల తోడు.”

**5వ అధ్యా.**
a మత్త 15:7-9; మత్త 23:23; లూకా 11:42
b మత్త 18:3; యోహా 3:5
c ఆది 9:6; ద్వితీ 5:17
d లేవీ 24:17; ద్వితీ 17:8, 9
e కొలొ 3:8
f మత్త 10:28; 1యో 3:15
g ద్వితీ 16:16
h 1యో 4:20
i నిర్గ 20:14; ద్వితీ 5:18; రోమా 13:9
j 2స 11:2; యోబు 31:1
k మార్కు 7:20-22

**2వ వరుస**
a లూకా 11:34
b మత్త 18:9; మార్కు 9:47
c కొలొ 3:5
d మత్త 18:8
e ద్వితీ 24:1; మత్త 19:3, 8; మార్కు 10:2, 4
f మత్త 19:9; మార్కు 10:11, 12; లూకా 16:18; రోమా 7:3
g లేవీ 19:12
h సం 30:2; ద్వితీ 23:21; ప్రస 5:4
i యాకో 5:12
j యెష 66:1
k కీర్త 48:2
l యాకో 5:12
m యోహా 8:44
n నిర్గ 21:24, 25; లేవీ 24:20; ద్వితీ 19:21
o సామె 24:29; యెష 50:6; లూకా 6:29; రోమా 12:17; 1పే 2:23

రైనా నిన్ను న్యాయస్థానానికి తీసుకెళ్లి నీ లోపలి
వస్త్రాన్ని తీసుకోవాలని అనుకుంటే, అతనికి
నీ పైవస్త్రాన్ని కూడా ఇచ్చేయి.[a] **41** అధికా
రంలో ఉన్న వ్యక్తి ఒక మైలు* దూరం
రమ్మని నిన్ను బలవంతం చేస్తే అతనితో పాటు
రెండు మైళ్లు వెళ్లు. **42** ఎవరైనా నిన్ను ఏదైనా
అడిగితే ఇవ్వు, నిన్ను అప్పు అడగాలనుకునే*
వాళ్లకు ముఖం చాటేయకు.[b]

**43** "'నీ సాటిమనిషిని* ప్రేమించాలి,[c] నీ శత్రు
వును ద్వేషించాలి' అని చెప్పబడిందని మీరు
విన్నారు కదా. **44** అయితే నేను మీతో
చెప్తున్నాను, మీ శత్రువుల్ని ప్రేమిస్తూ ఉండండి,[d]
మిమ్మల్ని హింసించేవాళ్ల కోసం ప్రార్థిస్తూ
ఉండండి,[e] **45** అప్పుడు మీరు పరలోకంలో
ఉన్న మీ తండ్రికి పిల్లలుగా* ఉంటారు. ఎందు
కంటే ఆయన దుష్టుల మీద, మంచివాళ్ల
మీద తన సూర్యుణ్ణి ఉదయింపజేస్తున్నాడు;
నీతిమంతుల మీద, అనీతిమంతుల మీద
వర్షం కురిపిస్తున్నాడు.[f] **46** మిమ్మల్ని ప్రేమిం
చేవాళ్లనే మీరు ప్రేమిస్తే మీకేం ప్రతిఫలం దొరు
కుతుంది? పన్ను వసూలుచేసే వాళ్లు కూడా
అలా చేస్తున్నారు కదా? **47** మీ సహోదరు
లకు మాత్రమే మీరు నమస్కారం చేస్తే, మీరేం
గొప్ప పని చేస్తున్నట్టు? అన్యజనులు కూడా
అలా చేస్తున్నారు కదా? **48** మీ పరలోక
తండ్రి పరిపూర్ణుడు కాబట్టి మీరు కూడా ఆయ
నలా పరిపూర్ణులుగా* ఉండాలి.[g]

**6** "మనుషులకు కనిపించాలని వాళ్ల ముందు
మీ నీతికార్యాలు చేయకుండా జాగ్రత్తప
డండి;[h] లేకపోతే పరలోకంలో ఉన్న మీ
తండ్రి నుండి మీకు ఏ ప్రతిఫలమూ దక్కదు.
**2** కాబట్టి నువ్వు దానధర్మాలు* చేస్తున్నప్పుడు
నీ ముందు బాకా ఊదించుకోవద్దు, వేషధా
రులు మనుషులచేత మహిమ పొందడం కోసం
సమాజమందిరాల్లో, వీధుల్లో అలా చేస్తుంటారు.
వాళ్లు తమ ప్రతిఫలాన్ని పూర్తిగా పొందా
రని నేను నిజంగా మీతో చెప్తున్నాను. **3** కానీ
నువ్వు దానధర్మాలు చేస్తున్నప్పుడు, నీ కుడి
చెయ్యి చేసేది నీ ఎడమచేతికి తెలియనివ్వకు.
**4** అలాచేస్తే నీ దానధర్మాలు రహస్యంగా
ఉంటాయి. అప్పుడు ప్రతీది* చూసే నీ తండ్రి నీకు
ప్రతిఫలం ఇస్తాడు.[a]

**5** "అంతేకాదు, మీరు ప్రార్థించేటప్పుడు వేష
ధారుల్లా ఉండకండి;[b] మనుషులకు కనిపించేలా
సమాజమందిరాల్లో, ముఖ్య వీధుల మూలల్లో
నిలబడి ప్రార్థించడం వాళ్లకు ఇష్టం.[c] వాళ్లు తమ
ప్రతిఫలాన్ని పూర్తిగా పొందారని నేను నిజంగా
మీతో చెప్తున్నాను. **6** నువ్వు ప్రార్థన చేయా
లనుకున్నప్పుడు, నీ గదిలోకి వెళ్లి, తలు
పులు వేసుకుని, ఎవరూ చూడలేని* నీ తండ్రికి
ప్రార్థించు.[d] అప్పుడు ప్రతీది చూసే నీ తండ్రి
నీకు ప్రతిఫలం ఇస్తాడు. **7** నువ్వు ప్రార్థిస్తు
న్నప్పుడు, అన్యజనుల్లా చెప్పిన మాటలే మళ్లీ
మళ్లీ చెప్పకు; ఎక్కువ మాటలు ఉపయోగిస్తే
దేవుడు తమ ప్రార్థన వింటాడని వాళ్లు అను
కుంటారు. **8** కానీ మీరు వాళ్లలా ఉండకండి;
ఎందుకంటే మీరు అడగకముందే మీకేమి అవస
రమో మీ తండ్రికి తెలుసు.[e]

**9** "కాబట్టి మీరు ఈ విధంగా ప్రార్థించాలి:[f]

"'పరలోకంలో ఉన్న మా తండ్రీ, నీ పేరు[g]
పవిత్రపర్చబడాలి.*[h] **10** నీ రాజ్యం[i] రావాలి.
నీ ఇష్టం[j] పరలోకంలోలాగే భూమ్మీద కూడా నెర
వేరాలి.[k] **11** మాకు ఈ రోజుకు అవసరమైన
ఆహారం ఇవ్వు;[l] **12** మాకు అప్పుపడిన*
వాళ్లను మేము క్షమించినట్టే, మా అప్పులు#
కూడా క్షమించు.[m] **13** మమ్మల్ని ప్రలోభానికి
లొంగిపోనివ్వకు,[n] దుష్టుని నుండి మమ్మల్ని
కాపాడు.'[o]

**14** "మనుషులు మీ విషయంలో చేసిన
పాపాల్ని మీరు క్షమిస్తే, మీ పరలోక తండ్రి కూడా
మిమ్మల్ని క్షమిస్తాడు;[p] **15** మనుషులు మీ
విషయంలో చేసిన పాపాల్ని మీరు క్షమించక
పోతే, మీ పరలోక తండ్రి కూడా మీ పాపాల్ని
క్షమించదు.[q]

**5వ అధ్యా.**
a 1కొ 6:7
b ద్వితీ 23:19
c లేవీ 19:18
d సామె 25:21, రోమా 12:20
e అపొ 7:60, రోమా 12:14
f లూకా 6:35, అపొ 14:17
g లేవీ 19:2, ద్వితీ 18:13, లూకా 6:36, 1పే 1:16

**6వ అధ్యా.**
h మత్త 23:5

**2వ వరుస**
a సామె 19:17, మత్త 10:42
b లూకా 18:11
c మత్త 6:16, మత్త 23:5
d లూకా 6:12
e లూకా 12:30
f లూకా 11:2-4
g నిర్గ 6:3, కీర్త 83:18
h యెహె 36:23
i దాని 2:44, మత్త 6:33, ప్రక 11:15
j మత్త 26:42, 1తి 2:4, ప్రక 4:11
k కీర్త 37:10, లూకా 23:43, అపొ 24:15
l కీర్త 37:25, మత్త 6:34, 1తి 6:8
m మత్త 18:21, మార్కు 11:25
n మత్త 26:41, 1కొ 10:13, ప్రక 3:10
o యోహా 17:15, 1యో 5:19
p కొలొ 3:13
q మత్త 18:35, యాకో 2:13

**5:41** *అనుబంధం B14 చూడండి. **5:42** *అంటే, వడ్డీ లేకుండా అప్పు అడిగే. **5:43** *లేదా "పొరుగు వాణ్ణి." **5:45** *అక్ష., "కుమారులుగా." **5:48** *లేదా "సంపూర్ణులుగా." **6:2** *లేదా "పేదవాళ్లకు దానధర్మాలు." పదకోశం చూడండి.

**6:4** *లేదా "రహస్యంగా." **6:6** *లేదా "రహస్యంలో ఉన్న." **6:9** *లేదా "పవిత్రంగా ఎంచబడాలి; పవిత్రంగా చూడబడాలి." **6:12** *లేదా "మా విషయంలో పాపం చేసిన." #లేదా "పాపాలు."

16 “మీరు ఉపవాసం ఉంటున్నప్పుడు,[a] వేష
ధారుల్లా బాధగా ముఖం పెట్టుకోకండి;* తాము
ఉపవాసం ఉంటున్నట్టు మనుషులకు కనబడా
లని వాళ్లు తమ ముఖాన్ని వికారంగా పెట్టు
కుంటారు.#[b] వాళ్లు తమ ప్రతిఫలాన్ని పూర్తిగా
పొందారని నేను నిజంగా మీతో చెప్తున్నాను.
17 అయితే నువ్వు ఉపవాసం ఉంటున్నప్పుడు
నీ తలకు నూనె రాసుకో, నీ ముఖం కడుక్కో.
18 అలాచేస్తే నువ్వు ఉపవాసం ఉంటున్నట్టు
మనుషులకు కాదుగానీ, ఎవరూ చూడలేని నీ
తండ్రికి మాత్రమే కనిపిస్తుంది. అప్పుడు ప్రతీది
చూసే నీ తండ్రి నీకు ప్రతిఫలం ఇస్తాడు.

19 “భూమ్మీద మీ కోసం సంపదలు కూడబె
ట్టుకోవడం ఆపండి;[c] ఇక్కడ చెదలు, తుప్పు
వాటిని తినేస్తాయి; దొంగలు కన్నం వేసి
దోచుకుంటారు. 20 బదులుగా, పరలోకంలో
మీ కోసం సంపదలు కూడబెట్టుకోండి;[d] అక్కడ
చెదలుగానీ, తుప్పుగానీ వాటిని తినవు;[e]
దొంగలు కన్నం వేసి దోచుకోరు. 21 నీ
సంపద ఎక్కడ ఉంటే నీ హృదయం కూడా అక్కడే
ఉంటుంది.

22 “శరీరానికి దీపం కన్నే[f] కాబట్టి, నీ కన్ను
ఒకేదానిపై దృష్టి నిలిపితే* నీ శరీరమంతా ప్రకా
శవంతంగా# ఉంటుంది. 23 అయితే నీ కన్ను
ఈర్ష్యతో నిండిపోతే*[g] నీ శరీరమంతా చీకటౌ
తుంది. నీలో ఉన్న వెలుగు చీకటిగా మారితే, ఆ
చీకటి ఎంత భయంకరంగా ఉంటుందో కదా!

24 “ఏ వ్యక్తీ ఇద్దరు యజమానులకు
దాసునిగా ఉండలేడు. అతను ఒక యజమా
నిని ద్వేషించి ఇంకో యజమానిని ప్రేమిస్తాడు,[h]
లేదా ఒక యజమానికి నమ్మకంగా ఉండి ఇంకో
యజమానిని చిన్నచూపు చూస్తాడు. మీరు ఒకే
సమయంలో దేవునికీ సంపదలకూ దాసులుగా
ఉండలేరు.[i]

25 “అందుకే నేను మీతో చెప్తున్నాను.
ఏమి తినాలా, ఏమి తాగాలా అని మీ
ప్రాణం గురించి గానీ, ఏమి వేసుకోవాలా అని
మీ శరీరం గురించి[a] గానీ ఆందోళన పడడం
మానేయండి.[b] ఆహారంకన్నా ప్రాణం, బట్టల
కన్నా శరీరం విలువైనవి కావా?[c] 26 ఆకా
శపక్షుల్ని బాగా గమనించండి;[d] అవి
విత్తవు, కోయవు, గోదాముల్లో పోగుచేసుకోవు,
అయినా మీ పరలోక తండ్రి వాటిని
పోషిస్తున్నాడు. మీరు వాటికన్నా విలువైనవాళ్లు
కారా? 27 మీలో ఎవరైనా ఆందోళన పడడం
వల్ల మీ ఆయుష్షును కాస్తయినా* పెంచుకో
గలరా?[e] 28 అలాగే, బట్టల గురించి మీరు
ఎందుకు ఆందోళన పడుతున్నారు? గడ్డి
పూలు ఎలా పెరుగుతాయో జాగ్రత్తగా గమనిం
చండి; అవి కష్టపడవు, వడకవు;* 29 కానీ
తన పూర్తి వైభవంతో ఉన్న సొలొమోను[f]
కూడా ఈ పూలలో ఒకదానంత అందంగా
అలంకరించబడలేదని నేను మీతో చెప్తున్నాను.
30 ఇవాళ ఉండి రేపు పొయ్యిలో వేయబడే గడ్డి
మొక్కలనే దేవుడు అలా అలంకరిస్తున్నాడంటే,
అల్పవిశ్వాసులారా, ఆయన మీకు తప్పకుండా
బట్టలు ఇస్తాడు కదా? 31 కాబట్టి ‘ఏమి
తినాలి?’ ‘ఏమి తాగాలి?’ ‘ఏమి వేసుకో
వాలి?’ అనుకుంటూ ఎన్నడూ ఆందోళన పడ
కండి.[g] 32 అన్యజనులు వీటి వెనకే ఆత్రంగా
పరుగెత్తుతున్నారు. అయితే మీకు ఇవన్నీ అవస
రమని మీ పరలోక తండ్రికి తెలుసు.

33 “కాబట్టి మీరు ఆయన రాజ్యానికి,
ఆయన నీతికి మొదటిస్థానం ఇస్తూ ఉండండి;
అప్పుడు ఆయన వీటన్నిటినీ మీకు ఇస్తాడు.[h]
34 అందుకే రేపటి గురించి ఎప్పుడూ ఆందోళన
పడకండి,[i] రేపుండే ఆందోళనలు రేపు ఉంటాయి,
ఏ రోజు సమస్యలు ఆ రోజుకు చాలు.

7 “తీర్పు తీర్చడం ఆపేయండి,[j] అప్పుడు
మీకు తీర్పు తీర్చబడదు; 2 మీరు ఎలా
తీర్పు తీరుస్తారో, మీకూ అలాగే తీర్పు తీర్చబడు
తుంది;[k] మీరు ఏ కొలతతో కొలుస్తారో, మీకూ
అదే కొలతతో కొలవబడుతుంది.[l] 3 అలాం
టిది, నీ కంట్లో ఉన్న దూలాన్ని గమనించు
కోకుండా నీ సహోదరుని కంట్లో ఉన్న నలు

---

6:16 *లేదా “ముఖం పెట్టడం మానేయండి.” #లేదా “తాము కనిపించే తీరును పట్టించుకోరు.” 6:22 *లేదా “నీ కన్ను తేటగా ఉంటే.” అక్ష., “సరళంగా ఉంటే.” #లేదా “వెలుగుమయంగా.” 6:23 *అక్ష., “చెడ్డదైతే; దుష్టమైనదైతే.” అంటే, చాలా విషయాల కోసం చూస్తుంటే.

6:27 *అక్ష., “ఒక మూరైనా.” అనుబంధం B14 చూడండి. 6:28 *లేదా “నేయవు.”

---

**6వ అధ్యా.**
a అపొ 13:2, 3; అపొ 14:23
b లూకా 18:11, 12
c మత్త 13:22; లూకా 12:20
d మత్త 19:21; మార్కు 10:21; లూకా 12:33, 34
e 1పే 1:3, 4
f సామె 4:25; ఎఫె 1:18
g మత్త 20:15
h యాకో 4:4
i మత్త 13:22

**2వ వరుస**
a 1తి 6:8; హెబ్రీ 13:5
b కీర్త 55:22; ఫిలి 4:6; 1పే 5:6, 7
c లూకా 12:22-28
d యోబు 38:41; మత్త 10:29
e కీర్త 39:5
f 1రా 10:4, 5
g లూకా 10:41
h కీర్త 37:25
i నిర్గ 16:4, 19

**7వ అధ్యా.**
j లూకా 6:37; రోమా 2:1; రోమా 14:13
k మత్త 18:33, 34; యాకో 2:13
l మార్కు 4:24; లూకా 6:38; గల 6:7

సును ఎందుకు చూస్తున్నావు? 4 నీ కంట్లోనే
దూలాన్ని పెట్టుకుని, నీ సహోదరునితో, 'నన్ను
నీ కంట్లో ఉన్న నలుసును తీసేయనివ్వు'
అని ఎలా అంటావు? 5 వేషధారీ! ముందు నీ
కంట్లో ఉన్న దూలాన్ని తీసేసుకో, అప్పుడు నీ
సహోదరుని కంట్లో ఉన్న నలుసును ఎలా తీసే
యాలో నీకు స్పష్టంగా కనిపిస్తుంది.

6 "పవిత్రమైన వాటిని కుక్కలకు పెట్టకండి,
మీ ముత్యాలు పందుల ముందు వేయకండి;[a]
అలాచేస్తే అవి వాటిని కాళ్లతో తొక్కేసి, మీ
వైపుకు తిరిగి మిమ్మల్ని చీల్చేస్తాయి.

7 "అడుగుతూ ఉండండి, మీకు ఇవ్వబడు
తుంది;[b] వెతుకుతూ ఉండండి, మీకు దొరుకు
తుంది; తడుతూ ఉండండి, మీ కోసం తెరవబ
డుతుంది; 8 అడిగే ప్రతీ వ్యక్తి పొందుతాడు,[c]
వెతికే ప్రతీ వ్యక్తికి దొరుకుతుంది, తట్టే ప్రతీ
వ్యక్తి కోసం తెరవబడుతుంది. 9 మీలో
ఎవరైనా, మీ కుమారుడు రొట్టెను అడిగితే
రాయిని ఇస్తారా? 10 చేపను అడిగితే
పామును ఇస్తారా? 11 మీరు చెడ్డవాళ్లయినా
మీ పిల్లలకు మంచి బహుమతులు ఇవ్వడం
మీకు తెలుసు, అలాంటిది పరలోకంలో ఉన్న మీ
తండ్రి తనను అడిగేవాళ్లకు ఇంకెంతగా మంచి
బహుమతులు ఇస్తాడో కదా![d]

12 "కాబట్టి ఇతరులు మీతో ఎలా వ్యవహ
రించాలని మీరు కోరుకుంటారో మీరూ వాళ్లతో
అలాగే వ్యవహరించండి.[e] నిజానికి ధర్మశాస్త్రం,
ప్రవక్తల పుస్తకాలు బోధించేది అదే.[f]

13 "ఇరుకు ద్వారం గుండా వెళ్లండి;[g] ఎందు
కంటే నాశనానికి నడిపించే ద్వారం వెడల్పుగా,
ఆ దారి విశాలంగా ఉంది; చాలామంది దాని
గుండా వెళ్తున్నారు. 14 అయితే జీవానికి నడి
పించే ద్వారం ఇరుకుగా, ఆ దారి కష్టంగా ఉంది;
కొంతమందే దాన్ని కనుక్కుంటున్నారు.[h]

15 "గొర్రె తోలు కప్పుకొని మీ దగ్గరికి
వచ్చే అబద్ధ ప్రవక్తల విషయంలో జాగ్రత్తగా
ఉండండి,[i] లోలోపల వాళ్లు క్రూరమైన*
తోడేళ్లు.[j] 16 వాళ్ల పనుల్ని* బట్టి మీరు
వాళ్లను గుర్తుపడతారు. ప్రజలు ముళ్లపొదల
నుండి ద్రాక్షపండ్లు గానీ అంజూర పండ్లు గానీ
ఏరుకుంటారా?[a] 17 ప్రతీ మంచి చెట్టు మంచి
ఫలాలు ఇస్తుంది, ప్రతీ చెడ్డ చెట్టు పనికిరాని
ఫలాలు ఇస్తుంది.[b] 18 మంచి చెట్టు పనికిరాని
ఫలాలు ఇవ్వలేదు, చెడ్డ చెట్టు మంచి ఫలాలు
ఇవ్వలేదు.[c] 19 మంచి ఫలాలు ఇవ్వని ప్రతీ
చెట్టు నరకబడి, అగ్నిలో పడేయబడుతుంది.[d]
20 కాబట్టి, మీరు వాళ్ల పనుల్ని* బట్టి వాళ్లను
గుర్తుపడతారు.[e]

21 "'ప్రభువా, ప్రభువా,' అని నన్ను పిలిచే
ప్రతీ ఒక్కరు పరలోక రాజ్యంలో ప్రవేశించరు,
కానీ పరలోకంలో ఉన్న నా తండ్రి కోరేవాటిని*
చేసేవాళ్లే ప్రవేశిస్తారు.[f] 22 ఆ రోజున చాలా
మంది నాతో, 'ప్రభువా, ప్రభువా,[g] మేము నీ
పేరున ప్రవచించలేదా? నీ పేరున చెడ్డదూతల్ని*
వెళ్లగొట్టలేదా? నీ పేరున చాలా అద్భుతాలు#
చేయలేదా?'[h] అని అంటారు. 23 అయితే
అప్పుడు నేను వాళ్లతో, 'అక్రమంగా నడుచుకునే
వాళ్లారా, మీరు ఎవరో నాకు అస్సలు తెలీదు, నా
దగ్గర నుండి వెళ్లిపోండి!' అని అంటాను.[i]

24 "కాబట్టి, నేను చెప్పే ఈ మాటలు విని
వాటిని పాటించే ప్రతీ వ్యక్తి, బండ మీద తన
ఇల్లు కట్టుకున్న బుద్ధిగల వ్యక్తి లాంటివాడు.[j]
25 పెద్ద వర్షం కురిసి, వరదలు వచ్చి, భయం
కరంగా గాలులు వీచినా ఆ ఇల్లు కూలిపో
లేదు, ఎందుకంటే దాని పునాది బండ మీద
వేయబడింది. 26 అయితే, నేను చెప్పే ఈ
మాటలు విని వాటిని పాటించని ప్రతీ వ్యక్తి,
ఇసుక మీద తన ఇల్లు కట్టుకున్న తెలివితక్కువ
వ్యక్తి లాంటివాడు.[k] 27 పెద్ద వర్షం కురిసి, వర
దలు వచ్చి, భయంకరంగా గాలులు వీచినప్పుడు[l]
ఆ ఇల్లు కూలిపోయింది, పూర్తిగా ధ్వంసమైపో
యింది."

28 యేసు ఈ మాటలు చెప్పడం పూర్తయి
నప్పుడు, ప్రజలు ఆయన బోధించిన తీరును
చూసి చాలా ఆశ్చర్యపోయారు,[m] 29 ఎందు
కంటే ఆయన వాళ్ల శాస్త్రుల్లా కాకుండా అధికారం
గల వ్యక్తిలా బోధించాడు.[n]

7:15 *లేదా "ఆకలిగా ఉన్న." 7:16, 20 *అక్ష., "ఫలాల్ని."

7:21 *లేదా "ఇష్టాన్ని." 7:22 *పదకోశం చూడండి. #లేదా "శక్తివంతమైన పనులు."

**7వ అధ్యా.**
a సామె 9:7 మత్త 10:14
b మార్కు 11:24 యాకో 1:5 1యో 5:14
c యోహా 14:13 1యో 3:22
d లూకా 11:13 యాకో 1:17
e లూకా 6:31
f రోమా 13:10 గల 5:14
g లూకా 13:24
h అపొ 14:22 1పే 4:18
i మత్త 24:11 లూకా 6:26 2పే 2:1 1యో 4:1
j అపొ 20:29, 30

**2వ వరుస**
a లూకా 6:44
b మత్త 12:33
c లూకా 6:43
d మత్త 3:10 లూకా 13:6, 9
e మత్త 12:33
f రోమా 2:13 యాకో 1:22 1యో 2:17 1యో 5:3
g లూకా 6:46
h యిర్మీ 14:14 యిర్మీ 27:15
i లూకా 13:25-27
j లూకా 6:47-49 యాకో 1:25
k యాకో 1:23, 24
l 1కొ 3:13
m మార్కు 1:22 లూకా 4:32
n యోహా 7:46

**8** యేసు ఆ కొండ దిగి వచ్చాక చాలా
మంది ప్రజలు ఆయన వెంట వెళ్లారు.
**2** అప్పుడు ఇదిగో! ఒక కుష్ఠురోగి వచ్చి
ఆయనకు వంగి నమస్కారం చేసి, “ప్రభువా,
నీకు ఇష్టమైతే, నన్ను శుద్ధుడిగా చేయగలవు”
అన్నాడు.[a] **3** యేసు తన చెయ్యి చాపి, అతన్ని
ముట్టుకుని, “నాకు ఇష్టమే! శుద్ధుడివి అవ్వు”
అన్నాడు.[b] వెంటనే అతని కుష్ఠురోగం పోయి,
అతను శుద్ధుడయ్యాడు.[c] **4** అప్పుడు యేసు
అతనితో ఇలా అన్నాడు: “జాగ్రత్త, ఈ విషయం
ఎవరికీ చెప్పకు.[d] అయితే వెళ్లి యాజకు
నికి కనిపించి,[e] మోషే ధర్మశాస్త్రం నియమిం
చిన కానుకను అర్పించు.[f] ఇది వాళ్లకు సాక్ష్యంగా
ఉంటుంది.”

**5** యేసు కపెర్నహూముకు వచ్చినప్పుడు, ఒక
సైనికాధికారి ఆయన దగ్గరికి వచ్చి ఆయన్ని
బ్రతిమాలుతూ,[g] **6** “అయ్యా, నా సేవకుడు
పక్షవాతంతో ఇంట్లో పడివున్నాడు, అతను ఎంతో
బాధపడుతున్నాడు” అని అన్నాడు. **7** యేసు
అతనితో, “నేను అక్కడికి వచ్చినప్పుడు అతన్ని
బాగుచేస్తాను” అన్నాడు. **8** అప్పుడు ఆ సైని
కాధికారి ఇలా అన్నాడు: “అయ్యా, నువ్వు నా
ఇంట్లోకి రావడానికి నేను అర్హుణ్ణి కాను. నువ్వు
ఒక్కమాట చెప్పు చాలు, నా సేవకుడు బాగైపో
తాడు. **9** నేను కూడా అధికారం కింద ఉన్న
వాణ్ణే; నా కింద సైనికులు ఉన్నారు, నేను ఒకతన్ని
‘వెళ్లు!’ అంటే వెళ్తాడు; ఇంకొకతన్ని ‘రా!’ అంటే
వస్తాడు; నా దాసునితో, ‘ఇది చేయి!’ అంటే
చేస్తాడు.” **10** ఆ మాటలు విన్నప్పుడు యేసు
చాలా ఆశ్చర్యపోయి, తన వెంట వస్తున్నవాళ్లతో
ఇలా అన్నాడు: “నేను మీతో నిజం చెప్తున్నాను,
ఇశ్రాయేలులో ఇంత గొప్ప విశ్వాసం ఉన్నవాళ్లు
ఎవ్వరూ నాకు కనిపించలేదు.[h] **11** నేను
మీతో చెప్తున్నాను, తూర్పు నుండి, పడమర నుండి
చాలామంది వచ్చి పరలోక రాజ్యంలో అబ్రా
హాము, ఇస్సాకు, యాకోబులతో పాటు బల్ల
దగ్గర కూర్చుంటారు;[i] **12** అయితే రాజ్యం
లోకి వెళ్లాల్సినవాళ్లు* మాత్రం బయట చీకట్లోకి
తోసేయబడతారు. అక్కడ వాళ్లు ఏడుస్తూ, పళ్లు
కొరుక్కుంటూ ఉంటారు.”[j] **13** తర్వాత యేసు
ఆ సైనికాధికారితో, “వెళ్లు, నువ్వు విశ్వాసం
చూపించావు కాబట్టి నువ్వు కోరుకున్నట్టే జర
గాలి” అన్నాడు.[a] ఆ క్షణంలోనే అతని సేవకుడు
బాగయ్యాడు.[b]

**14** యేసు పేతురు ఇంటికి వచ్చినప్పుడు,
పేతురు అత్త[c] జ్వరంతో పడుకొని ఉండడం
చూశాడు.[d] **15** కాబట్టి యేసు ఆమెను ముట్టు
కున్నాడు,[e] దాంతో ఆమె జ్వరం పోయింది.
ఆమె లేచి ఆయనకు సేవలు చేయడం మొదలు
పెట్టింది. **16** సాయంత్రం అయ్యాక, ప్రజలు
చెడ్డదూతలు* పట్టిన చాలామందిని యేసు దగ్గ
రికి తీసుకొచ్చారు; ఆయన ఒక్కమాటతో ఆ
చెడ్డదూతల్ని వెళ్లగొట్టాడు, అనారోగ్యంతో ఉన్న
వాళ్లందర్నీ బాగుచేశాడు. **17** “ఆయనే మన
రోగాల్ని, జబ్బుల్ని మోసుకెళ్లాడు” అని
యెషయా ప్రవక్త ద్వారా చెప్పబడిన మాటలు
అలా నెరవేరాయి.[f]

**18** యేసు తన చుట్టూ ప్రజలు ఉండడం
చూసి, పడవను అవతలి వైపుకు తీసుకెళ్లమని
శిష్యులకు ఆజ్ఞాపించాడు.[g] **19** అప్పుడు ఒక
శాస్త్రి వచ్చి యేసుతో, “బోధకుడా, నువ్వు ఎక్క
డికి వెళ్లినా నీ వెంట వస్తాను” అన్నాడు.[h]
**20** యేసు అతనితో, “నక్కలకు బొరియలు,
ఆకాశపక్షులకు గూళ్లు ఉన్నాయి. కానీ మానవ
కుమారుడు* తల వాల్చడానికి ఎక్కడా
స్థలం లేదు” అన్నాడు.[i] **21** తర్వాత ఆయన
శిష్యుల్లో ఒకతను, “ప్రభువా, ముందు వెళ్లి నా
తండ్రిని పాతిపెట్టడానికి నాకు అనుమతి ఇవ్వు”
అని ఆయనతో అన్నాడు.[j] **22** అందుకు
యేసు అతనితో, “నువ్వు నన్ను అనుసరిస్తూ
ఉండు, మృతులు తమ మృతుల్ని పాతిపెట్టుకో
నివ్వు” అన్నాడు.[k]
**23** తర్వాత యేసు, ఆయన శిష్యులు పడవ
ఎక్కి బయల్దేరారు.[l] **24** అప్పుడు ఇదిగో!
సముద్రంలో ఒక పెద్ద తుఫాను చెలరేగింది.
దాంతో అలల వల్ల పడవలోకి నీళ్లు వస్తూ
ఉన్నాయి; అయితే యేసు నిద్రపోతున్నాడు.[m]
**25** అప్పుడు శిష్యులు వచ్చి, “ప్రభువా, చని
పోయేలా ఉన్నాం! రక్షించు!” అంటూ ఆయన్ని

**8వ అధ్యా.**

*a* మార్కు 1:40-44; లూకా 5:12-14
*b* మార్కు 1:41; లూకా 5:13
*c* యెష 53:4
*d* మత్త 9:30; మత్త 12:15, 16; మార్కు 7:35, 36
*e* లేవీ 14:2; లూకా 17:14
*f* లేవీ 14:3, 4; లేవీ 14:19, 20
*g* లూకా 7:1-9
*h* మత్త 15:28; లూకా 7:9
*i* లూకా 13:29
*j* లూకా 13:28

**2వ వరుస**

*a* మత్త 9:29; మత్త 15:28; మార్కు 9:23
*b* లూకా 7:10
*c* 1కొ 9:5
*d* మార్కు 1:29-34; లూకా 4:38-41
*e* మార్కు 5:41; అపో 3:7
*f* యెష 53:4
*g* మార్కు 4:35; లూకా 8:22
*h* లూకా 9:57
*i* లూకా 9:58; 2కొ 8:9
*j* లూకా 9:59
*k* లూకా 9:60
*l* మార్కు 4:36
*m* మార్కు 4:37-41; లూకా 8:23-25

**8:12** *అక్ష., “రాజ్య కుమారులు.”

**8:16** *పదకోశం చూడండి. **8:20** *యేసు తన గురించి చెప్పడానికే ఈ పదం వాడాడు. పదకోశం చూడండి.

నిద్రలేపారు. **26** కానీ ఆయన వాళ్లతో,
“అల్పవిశ్వాసులారా, మీరెందుకు ఇంత భయ
పడుతున్నారు?”[a] అని చెప్పి, లేచి గాలుల్ని,
సముద్రాన్ని గద్దించాడు; దాంతో అంతా చాలా
ప్రశాంతంగా మారిపోయింది.[b] **27** కాబట్టి
శిష్యులు ఎంతో ఆశ్చర్యపోయి, “అసలు ఈయన
ఎవరు? చివరికి గాలులు, సముద్రం కూడా
ఈయనకు లోబడుతున్నాయి” అని చెప్పు
కున్నారు.

**28** ఆయన సముద్రానికి అవతలి వైపున్న
గదరేనువాళ్ల ప్రాంతానికి వచ్చినప్పుడు, చెడ్డ
దూతలు పట్టిన ఇద్దరు మనుషులు సమాధుల*
మధ్య నుండి ఆయనకు ఎదురొచ్చారు.[c]
వాళ్లు చాలా భయంకరంగా ఉండడం వల్ల ఆ
దారిలో వెళ్లే ధైర్యం ఎవరికీ లేకపోయింది.
**29** అప్పుడు వాళ్లు, “దేవుని కుమారుడా, మాతో
నీకేం పని?[d] సమయం రాకముందే మమ్మల్ని
హింసించాలని ఇక్కడికి వచ్చావా?”[e] అని కేకలు
వేశారు.[f] **30** వాళ్లకు దూరంలో ఒక పెద్ద
పందుల మంద మేత మేస్తూ ఉంది.[g]
**31** కాబట్టి ఆ చెడ్డదూతలు, “ఒకవేళ నువ్వు
మమ్మల్ని వెళ్లగొడితే, ఆ పందుల్లోకి పంపించు”
అని ఆయన్ని వేడుకోవడం మొదలుపెట్టారు.[h]
**32** ఆయన, “వెళ్లండి” అన్నాడు, దాంతో ఆ చెడ్డ
దూతలు బయటికి వచ్చి పందుల్లో దూరారు.
అప్పుడు ఆ పందులన్నీ కొండ అంచు*
వరకు పరుగెత్తుకుంటూ వెళ్లి సముద్రంలో పడి,
చచ్చిపోయాయి. **33** దాంతో వాటిని మేపే
వాళ్లు అక్కడి నుండి పారిపోయి, నగరం
లోకి వెళ్లి జరిగిందంతా చెప్పారు. చెడ్డదూతలు
పట్టిన మనుషుల గురించి కూడా చెప్పారు.
**34** అప్పుడు ఆ నగరంలోని వాళ్లంతా యేసును
కలవడానికి వచ్చారు. వాళ్లు ఆయన్ని చూసి
నప్పుడు, తమ ప్రాంతం నుండి వెళ్లిపొమ్మని
ఆయన్ని బ్రతిమాలారు.[i]

**9** యేసు పడవ ఎక్కి, సముద్రం అవ
తలి వైపున్న తన సొంత ఊరికి వచ్చాడు.[j]
**2** అప్పుడు ఇదిగో! పక్షవాతం ఉన్న ఒకతన్ని
కొంతమంది మంచం* మీద ఆయన దగ్గరికి
తీసుకొస్తున్నారు. యేసు వాళ్ల విశ్వాసం చూసి,
పక్షవాతం ఉన్న వ్యక్తితో, “బాబూ, ధైర్యంగా
ఉండు! నీ పాపాలు క్షమించబడ్డాయి” అన్నాడు.[a]
**3** అప్పుడు కొందరు శాస్త్రులు, “ఈయన దేవుణ్ణి
దూషిస్తున్నాడు” అని తమలో తాము అను
కున్నారు. **4** యేసు వాళ్ల ఆలోచనల్ని పసి
గట్టి ఇలా అన్నాడు: “మీరెందుకు ఇలా చెడుగా
ఆలోచిస్తున్నారు?[b] **5** ‘నీ పాపాలు క్షమించ
బడ్డాయి’ అని చెప్పడం తేలికా? ‘లేచి, నడువు’
అని చెప్పడం తేలికా?[c] **6** అయితే, భూమ్మీద
పాపాలు క్షమించే అధికారం మానవ కుమా
రునికి ఉందని మీరు తెలుసుకోవాలని ...”
తర్వాత, ఆయన పక్షవాతం ఉన్న వ్యక్తితో, “లేచి,
నీ మంచం తీసుకొని మీ ఇంటికి వెళ్లు” అన్నాడు.[d]
**7** అతను లేచి తన ఇంటికి వెళ్లాడు. **8** జరి
గింది చూసి ప్రజలు చాలా భయపడ్డారు;
అంతేకాదు మనుషులకు ఇంత గొప్ప అధికారం
ఇచ్చిన దేవుణ్ణి మహిమపర్చారు.

**9** ఆ తర్వాత యేసు అక్కడి నుండి వెళ్తూ,
పన్ను వసూలుచేసే కార్యాలయంలో కూర్చున్న
మత్తయిని చూసి, “వచ్చి, నన్ను అనుసరించు”
అన్నాడు. అప్పుడు అతను లేచి ఆయన్ని అనుస
రించాడు.[e] **10** తర్వాత యేసు అతని ఇంట్లో
భోంచేస్తున్నప్పుడు చాలామంది పన్ను వసూలు
చేసే వాళ్లు, పాపులు అక్కడికి వచ్చి యేసుతో,
ఆయన శిష్యులతో కలిసి భోంచేస్తున్నారు.[f]
**11** పరిసయ్యులు అది చూసి యేసు శిష్యులతో,
“మీ బోధకుడు పన్ను వసూలుచేసే వాళ్లతో,
పాపులతో కలిసి ఎందుకు భోంచేస్తున్నాడు?”
అని అన్నారు.[g] **12** యేసు వాళ్ల మాటలు
విని ఇలా అన్నాడు: “ఆరోగ్యంగా ఉన్న
వాళ్లకు వైద్యుడు అవసరంలేదు, రోగులకే అవ
సరం. **13** మీరు వెళ్లి, ‘నేను కరుణనే కోరు
కుంటున్నాను కానీ బలిని కాదు’ అనే మాటకు
అర్థం ఏంటో తెలుసుకోండి.[h] నేను నీతిమంతుల్ని
పిలవడానికి రాలేదు కానీ పాపుల్ని పిలవడానికే
వచ్చాను.”

**14** అప్పుడు యోహాను శిష్యులు యేసు దగ్గ
రికి వచ్చి, “మేము, పరిసయ్యులు ఉపవాసం
ఉంటాం, మరి నీ శిష్యులు ఎందుకు ఉపవాసం
ఉండరు?” అని అడిగారు.[i] **15** అందుకు
యేసు వాళ్లతో ఇలా అన్నాడు: “పెళ్లికుమారుడు[j]

**8వ అధ్యా.**

a మత్త 14:31, మార్కు 4:40
b కీర్త 89:9, కీర్త 107:29, లూకా 8:25
c మార్కు 5:1-3, లూకా 8:26, 27
d లూకా 4:34, 41
e మార్కు 1:24, యాకో 2:19
f మార్కు 5:7-10, లూకా 8:28
g మార్కు 5:11-17
h ద్వితీ 14:8, లూకా 8:31-34
i లూకా 8:35-37

**9వ అధ్యా.**

j మత్త 4:13, మార్కు 2:1

**2వ వరుస**

a మార్కు 2:3-12, లూకా 5:18-26
b యోహా 2:24, 25
c మార్కు 2:9
d మార్కు 2:10, 11, లూకా 5:24, యోహా 5:8
e మార్కు 2:14, లూకా 5:27, 28
f లూకా 5:29-32
g లూకా 7:39, లూకా 19:7
h సామె 21:3, హోషే 6:6, మత్త 12:7
i లూకా 5:33-35
j మత్త 22:2

**8:28** *లేదా “స్మారక సమాధుల.” **8:32** *లేదా “నిటారుగా ఉన్న అంచు.” **9:2** *రోగుల్ని మోసు కెళ్లే చిన్న పరుపు.

తమతో ఉన్నంతకాలం, అతని స్నేహితులు దుఃఖ
పడాల్సిన అవసరం ఉంటుందా? అయితే పెళ్లి
కుమారుణ్ణి వాళ్ల దగ్గర నుండి తీసుకెళ్లిపోయే
రోజులు వస్తాయి,[a] అప్పుడు వాళ్లు ఉపవాసం
ఉంటారు. **16** పాత వస్త్రానికి ఎవ్వరూ కొత్త
గుడ్డముక్కతో అతుకు వేయరు. అలా వేస్తే,
కొత్త గుడ్డముక్క ముడుచుకుపోయి చిరుగు
ఇంకా పెద్దదౌతుంది. **17** అలాగే, ప్రజలు కొత్త
ద్రాక్షారసాన్ని పాత ద్రాక్షతిత్తుల్లో పోయరు. ఒక
వేళ పోస్తే, ద్రాక్షతిత్తులు పిగిలిపోయి ద్రాక్షారసం
కారిపోతుంది; ద్రాక్షతిత్తులు కూడా పాడౌతాయి.
అందుకే కొత్త ద్రాక్షారసాన్ని కొత్త ద్రాక్షతిత్తుల్లోనే
పోస్తారు, అప్పుడు ఆ రెండూ పాడవకుండా
ఉంటాయి."

**18** ఆయన వాళ్లకు ఈ విషయాలు చెప్తుం
డగా, ఇదిగో! ఒక అధికారి వచ్చి ఆయనకు
వంగి నమస్కారం చేసి, "ఈపాటికి మా అమ్మాయి
చనిపోయి ఉంటుంది, అయినాసరే నువ్వు వచ్చి
ఆమె మీద చెయ్యి ఉంచు, ఆమె బ్రతుకుతుంది"
అన్నాడు.[b]

**19** దాంతో యేసు లేచి అతని వెంట వెళ్లాడు,
ఆయన శిష్యులు కూడా ఆయనతోపాటు వెళ్లారు.
**20** అప్పుడు ఇదిగో! 12 ఏళ్లుగా రక్తస్రా
వంతో బాధపడుతున్న ఒకామె,[c] వెనక నుండి
వచ్చి ఆయన పైవస్త్రం అంచును ముట్టుకుంది.[d]
**21** ఆమె, "నేను ఆయన పైవస్త్రాన్ని ముట్టు
కుంటే చాలు బాగౌతాను" అని అనుకుంటూ
ఉంది. **22** యేసు వెనక్కి తిరిగి ఆమెను చూసి,
"అమ్మా,* ధైర్యంగా ఉండు! నీ విశ్వాసం నిన్ను
బాగుచేసింది" అన్నాడు.[e] వెంటనే ఆమె బాగైంది.[f]

**23** యేసు ఆ అధికారి ఇంటికి వచ్చినప్పుడు,
పిల్లనగ్రోవి* ఊదేవాళ్లను, పెద్దగా ఏడుస్తున్న
ప్రజల్ని చూసి,[g] **24** "ఇక్కడి నుండి వెళ్లండి.
పాప చనిపోలేదు, నిద్రపోతోంది అంతే"
అన్నాడు.[h] ఆ మాట విన్నప్పుడు వాళ్లు వెట
కారంగా నవ్వడం మొదలుపెట్టారు. **25** వాళ్లు
వెళ్లిపోగానే యేసు లోపలికి వెళ్లి ఆ పాప చేతిని
పట్టుకున్నాడు,[i] దాంతో ఆమె లేచి కూర్చుంది.[j]
**26** ఈ విషయం గురించి ఆ ప్రాంతమంతా తెలిసి
పోయింది.

**27** యేసు అక్కడి నుండి వెళ్తుండగా ఇద్దరు
గుడ్డివాళ్లు[a] ఆయన వెనక వెళ్తూ, "దావీదు కుమా
రుడా, మమ్మల్ని కరుణించు" అని అరుస్తున్నారు.
**28** ఆయన ఒక ఇంట్లోకి వెళ్లినప్పుడు, ఆ గుడ్డి
వాళ్లు ఆయన దగ్గరికి వచ్చారు. అప్పుడు
యేసు, "నేను మీకు చూపు తెప్పించగలనని
మీకు విశ్వాసం ఉందా?"[b] అని వాళ్లను అడిగాడు.
వాళ్లు, "ఉంది ప్రభువా" అన్నారు. **29** తర్వాత
ఆయన వాళ్ల కళ్లను ముట్టుకొని,[c] "మీ
విశ్వాసం ప్రకారమే మీకు జరగాలి" అన్నాడు.
**30** అప్పుడు వాళ్లకు చూపు వచ్చింది. అయితే
యేసు వాళ్లను, "ఈ విషయం గురించి ఎవరికీ
తెలియనివ్వకండి" అని గట్టిగా హెచ్చరించాడు.[d]
**31** కానీ వాళ్లు బయటికి వెళ్లాక, దాని గురించి
ఆ ప్రాంతమంతా తెలియజేశారు.

**32** వాళ్లు వెళ్లిపోతున్నప్పుడు, ఇదిగో! చెడ్డ
దూత* పట్టిన ఒక మూగవాణ్ణి ప్రజలు యేసు
దగ్గరికి తీసుకొచ్చారు.[e] **33** యేసు ఆ చెడ్డ
దూతను వెళ్లగొట్టిన తర్వాత ఆ మూగవాడు
మాట్లాడాడు. అప్పుడు ప్రజలు ఎంతో ఆశ్చర్య
పోయి, "మనం ఇశ్రాయేలులో ఇలాంటిది
ఎప్పుడూ చూడలేదే" అని అనుకున్నారు.
**34** అయితే పరిసయ్యులు, "ఇతను చెడ్డ
దూతల నాయకుడి సహాయంతోనే చెడ్డదూతల్ని
వెళ్లగొడుతున్నాడు" అని అంటూ ఉన్నారు.[f]

**35** తర్వాత యేసు అన్ని నగరాల్లో, గ్రామాల్లో
ప్రయాణించడం మొదలుపెట్టాడు. ఆయన అలా
వెళ్తూ వాళ్ల సమాజమందిరాల్లో బోధిస్తూ, రాజ్యం
గురించిన మంచివార్త ప్రకటిస్తూ, అన్నిరకాల
జబ్బుల్ని, అనారోగ్యాల్ని బాగుచేస్తూ ఉన్నాడు.[g]
**36** ఆయన ప్రజల్ని చూసినప్పుడు వాళ్లమీద
జాలిపడ్డాడు,[h] ఎందుకంటే వాళ్లు కాపరిలేని
గొర్రెల్లా అణచివేయబడి, నిర్లక్ష్యం చేయబడ్డా
రని* ఆయన గమనించాడు.[i] **37** అప్పుడు
ఆయన తన శిష్యులతో ఇలా అన్నాడు: "అవును,
కోయాల్సిన పంట చాలా ఉంది, కానీ పని
వాళ్లు కొంతమందే ఉన్నారు.[j] **38** కాబట్టి
తన పంట కోయడానికి పనివాళ్లను పంపించమని
కోత యజమానిని వేడుకోండి."[k]

**9వ అధ్యా.**

a మత్త 26:2
b లూకా 8:41, 42; యోహా 11:25
c లేవీ 15:25
d మార్కు 5:25-34; మార్కు 6:56; లూకా 8:43-48
e మార్కు 10:52; లూకా 7:50; లూకా 17:19; లూకా 18:42
f యోహా 4:53
g మార్కు 5:38-43; లూకా 8:52-56
h యోహా 11:11
i మార్కు 9:27
j లూకా 8:55

**2వ వరుస**

a మత్త 20:30
b అపొ 14:9, 10
c మత్త 20:34
d యెష 42:2; మత్త 12:15, 16; మార్కు 1:44, 45; మార్కు 7:35, 36
e మత్త 12:22; లూకా 11:14
f మత్త 12:24; మార్కు 3:22
g మత్త 4:23
h మత్త 14:14; హెబ్రీ 4:15
i సం 27:16, 17; 1రా 22:17; మార్కు 6:34
j యోహా 4:35
k రోమా 10:14

**9:22** *అక్ష., "కూతురా." **9:23** *అంటే, ఫ్లూటు.

**9:32** *పదకోశం చూడండి. **9:36** *అక్ష., "చర్మం ఒలిచేయబడి, వదిలేయబడ్డారని."

**10** కాబట్టి యేసు తన 12 మంది శిష్యుల్ని
పిలిచి, వాళ్లకు అపవిత్ర దూతల్ని*
వెళ్లగొట్టే అధికారం ఇచ్చాడు.[a] అలాగే అన్నిరకాల
జబ్బుల్ని, అనారోగ్యాల్ని బాగుచేసే శక్తి కూడా
ఇచ్చాడు.

**2** ఆ 12 మంది అపొస్తలులు* ఎవరంటే:
పేతురు అని పిలవబడిన సీమోను,[b] అతని
సహోదరుడు అంద్రెయ;[c] జెబెదయి కుమారుడు
యాకోబు, అతని సహోదరుడు యోహాను;[d]
**3** ఫిలిప్పు, బర్తొలొమయి;[e] తోమా,[f] పన్ను
వసూలుచేసే మత్తయి;[g] అల్ఫయి కుమా
రుడు యాకోబు; తద్దయి; **4** కననేయుడైన*
సీమోను; ఇస్కరియోతు యూదా. ఆ తర్వాత
యేసుకు నమ్మకద్రోహం చేసింది ఈ యూదానే.[h]

**5** యేసు ఆ 12 మందిని పంపిస్తూ ఈ నిర్దేశాలు
ఇచ్చాడు:[i] "అన్యజనుల దగ్గరికి వెళ్లకండి, సమర
యులకు చెందిన ఏ నగరంలోకీ[j] ప్రవేశించకండి.
**6** అయితే ఇశ్రాయేలు ప్రజల్లో తప్పిపోయిన
గొర్రెల్లాంటి వాళ్ల దగ్గరికే వెళ్తూ ఉండండి.[k]
**7** మీరు వెళ్తూ, 'పరలోక రాజ్యం దగ్గరపడింది'
అని ప్రకటించండి. **8** రోగుల్ని బాగుచేయండి,
చనిపోయినవాళ్లను బ్రతికించండి, కుష్ఠురోగుల్ని
శుద్ధులుగా చేయండి, చెడ్డదూతల్ని* వెళ్లగొట్టండి.
మీరు ఉచితంగా పొందారు, ఉచితంగా ఇవ్వండి.
**9** మీ డబ్బు సంచుల్లో బంగారు, వెండి, లేదా
రాగి నాణేలు తీసుకెళ్లకండి.[l] **10** ప్రయాణం
కోసం ఆహారం మూటను తీసుకెళ్లకండి, ఎందు
కంటే పనివాడు భోజనానికి అర్హుడు.[m] అలాగే
రెండు వస్త్రాల్ని* గానీ, చెప్పుల్ని గానీ, చేతికర్రను
గానీ తీసుకెళ్లకండి.[n]

**11** "మీరు ఏదైనా నగరంలో గానీ గ్రామంలో
గానీ అడుగుపెట్టినప్పుడు, అందులో ఎవరు మీ
సందేశానికి అర్హులో వెదకండి. మీరు అక్కడి
నుండి వెళ్లిపోయేవరకు అతని దగ్గరే ఉండండి.[o]
**12** మీరు ఒక ఇంట్లోకి ప్రవేశించినప్పుడు ఆ
ఇంటివాళ్లను పలకరించి, వాళ్లకు శాంతి కలగా
లని చెప్పండి. **13** వాళ్లు మిమ్మల్ని లోపలికి
ఆహ్వానిస్తే, వాళ్లకు శాంతి కలుగుతుంది;[a] కానీ
వాళ్లు మిమ్మల్ని లోపలికి ఆహ్వానించకపోతే,
మీ శాంతి మీ దగ్గరే ఉంటుంది. **14** ఎక్కడైనా
ప్రజలు మిమ్మల్ని చేర్చుకోకపోతే లేదా మీరు
చెప్పేది వినకపోతే, మీరు ఆ ఇంటిని గానీ ఆ నగ
రాన్ని గానీ విడిచి వెళ్లేటప్పుడు మీ పాదాలకు
అంటుకున్న దుమ్ము దులిపేయండి.[b] **15** నేను
నిజంగా మీతో చెప్తున్నాను, తీర్పు రోజున ఆ
నగరం పరిస్థితి, సొదొమ గొమొర్రాల[c] పరిస్థితి
కన్నా ఘోరంగా ఉంటుంది.

**16** "ఇదిగో! తోడేళ్ల మధ్యకు గొర్రెల్ని
పంపిస్తున్నట్టు నేను మిమ్మల్ని పంపిస్తున్నాను.
కాబట్టి పాముల్లా అప్రమత్తంగా, పావురాల్లా
కపటం లేకుండా ఉండండి.[d] **17** జాగ్రత్తగా
ఉండండి, ఎందుకంటే ప్రజలు మిమ్మల్ని
న్యాయస్థానాలకు అప్పగిస్తారు,[e] తమ సమాజ
మందిరాల్లో కొరడాలతో మిమ్మల్ని కొట్టిస్తారు.[f]
**18** నా కారణంగా మిమ్మల్ని అధిపతుల
ముందుకు, రాజుల ముందుకు తీసుకెళ్తారు.[g]
అప్పుడు వాళ్లకు, అలాగే అన్యజనులకు నా
గురించి సాక్ష్యమిచ్చే అవకాశం మీకు దొరుకు
తుంది.[h] **19** అయితే వాళ్లు మిమ్మల్ని అప్పగిం
చినప్పుడు ఎలా మాట్లాడాలి, ఏమి మాట్లా
డాలి అని ఆందోళన పడకండి; మీరు ఏమి
మాట్లాడాలో ఆ సమయంలోనే మీకు తెలుస్తుంది.[i]
**20** ఎందుకంటే అప్పుడు మీ అంతట మీరే
మాట్లాడరు కానీ, మీ తండ్రి ఇచ్చే పవిత్ర
శక్తి సహాయంతో మాట్లాడతారు.[j] **21** అంతే
కాదు, సహోదరుడు సహోదరుణ్ణి, తండ్రి తన
బిడ్డను మరణానికి అప్పగిస్తారు. పిల్లలు తల్లి
దండ్రుల మీద తిరగబడి వాళ్లను చంపిస్తారు.[k]
**22** మీరు నా శిష్యులుగా ఉన్నందుకు ప్రజ
లందరూ మిమ్మల్ని ద్వేషిస్తారు,[l] కానీ అంతం
వరకు సహించినవాళ్లే* రక్షించబడతారు.[m]
**23** వాళ్లు మిమ్మల్ని ఒక నగరంలో హింసించి
నప్పుడు, ఇంకో నగరానికి పారిపోండి;[n] మీరు
ఇశ్రాయేలు నగరాల్లో, గ్రామాల్లో మీ పని పూర్తి
చేసేలోపే మానవ కుమారుడు వస్తాడని మీతో
నిజంగా చెప్తున్నాను.

**10వ అధ్యా.**
a లూకా 9:1, 2
b యోహా 1:42; అపొ 15:14
c మార్కు 1:16
d మత్త 4:21
e యోహా 1:45
f యోహా 11:16
g మార్కు 2:14
h యోహా 13:18
i మార్కు 6:7; లూకా 9:1, 2
j 2రా 17:24
k యెహె 34:6
l మార్కు 6:8, 9
m లూకా 10:7; 1కొ 9:7, 14
n లూకా 9:3
o లూకా 9:4

**2వ వరుస**
a లూకా 10:5
b లూకా 10:6, 11; అపొ 13:50, 51
c ఆది 19:4, 5; 2పే 2:6; యూదా 7
d ఫిలి 2:14, 15
e మత్త 24:9
f మత్త 23:34; లూకా 21:12, 13; అపొ 5:40; 2కొ 11:24
g అపొ 4:8; అపొ 24:10; అపొ 25:23; అపొ 26:25; అపొ 27:23, 24
h మత్త 24:14
i మార్కు 13:11; లూకా 21:14, 15
j యోహా 14:26
k మీకా 7:6
l మత్త 24:9; యోహా 15:21
m లూకా 21:19; ప్రక 2:10
n మత్త 23:34; అపొ 8:1

**10:1** *పదకోశంలో "చెడ్డదూతలు" చూడండి. **10:2, 8** *పదకోశం చూడండి. **10:4** *లేదా "ఉత్సాహవంతుడైన." **10:10** *లేదా "అదనపు వస్త్రాన్ని."

**10:22** *లేదా "సహించేవాళ్లే."

24 “విద్యార్థి తన బోధకుడి కన్నా గొప్పవాడు
కాదు, అలాగే దాసుడు తన యజమాని కన్నా
గొప్పవాడు కాదు. 25 విద్యార్థి తన బోధకు
డిలా, దాసుడు తన యజమానిలా తయారైతే
చాలు.[a] ప్రజలు యజమానినే బయెల్జెబూలు*
అని పిలిచారంటే,[b] అతని ఇంటివాళ్లను ఇంకెం
తగా అలా పిలుస్తారో కదా? 26 మీరు వాళ్లకు
భయపడకండి. ఎందుకంటే కప్పిపెట్టిన ప్రతీది
బయటపడుతుంది; రహస్యంగా ఉంచిన ప్రతీది
తెలిసిపోతుంది.[c] 27 నేను మీకు చీకట్లో చెప్పే
వాటిని వెలుగులో చెప్పండి, నేను మీకు చెవిలో
చెప్పేవాటిని ఇంటి పైకప్పుల మీద నుండి చాటి
చెప్పండి.[d] 28 శరీరాన్ని చంపినా ప్రాణాన్ని*
చంపలేనివాళ్లకు భయపడకండి.[e] కానీ ప్రాణాన్ని,
శరీరాన్ని గెహెన్నాలో# నాశనం చేయగలిగే
వ్యక్తికే భయపడండి.[f] 29 తక్కువ విలువగల
ఒక నాణేనికి* రెండు పిచ్చుకలు వస్తాయి కదా?
అయినా మీ తండ్రికి తెలియకుండా వాటిలో
ఒక్కటి కూడా నేలమీద పడదు.[g] 30 మీ తల
మీద ఎన్ని వెంట్రుకలు ఉన్నాయో కూడా ఆయ
నకు తెలుసు. 31 కాబట్టి భయపడకండి;
మీరు చాలా పిచ్చుకల కన్నా విలువైనవాళ్లు.[h]

32 “మనుషుల ముందు నన్ను ఒప్పుకునే
ప్రతీ ఒక్కర్ని[i] నేను కూడా పరలోకంలో ఉన్న నా
తండ్రి ముందు ఒప్పుకుంటాను.[j] 33 అయితే
మనుషుల ముందు ఎవరైనా నన్ను తిరస్కరిస్తే,
నేను కూడా పరలోకంలో ఉన్న నా తండ్రి ముందు
అతన్ని తిరస్కరిస్తాను.[k] 34 నేను భూమ్మీదికి
శాంతిని తీసుకురావడానికి వచ్చానని అనుకో
కండి; శాంతిని కాదు, కత్తిని తీసుకురావడా
నికే వచ్చాను.[l] 35 ఎందుకంటే కుమారుడికి
తండ్రికి, కూతురికి తల్లికి, కోడలికి అత్తకి మధ్య
విరోధంపెట్టడానికే నేను వచ్చాను.[m] 36 నిజా
నికి, ఒక మనిషి ఇంటివాళ్లే అతనికి శత్రువులు
అవుతారు. 37 తండ్రిని గానీ, తల్లిని గానీ
నాకన్నా ఎక్కువగా ప్రేమించే వ్యక్తికి నా శిష్యుడిగా
ఉండే అర్హత లేదు. కుమారుణ్ణి గానీ, కూతుర్ని
గానీ నాకన్నా ఎక్కువగా ప్రేమించే వ్యక్తికి నా
శిష్యుడిగా ఉండే అర్హత లేదు.[a] 38 అలాగే తన
హింసాకొయ్యను# మోసుకుంటూ నన్ను అను
సరించని వ్యక్తికి నా శిష్యుడిగా ఉండే అర్హత
లేదు.[b] 39 తన ప్రాణాన్ని కాపాడుకునే వ్యక్తి
దాన్ని పోగొట్టుకుంటాడు, అయితే నా కోసం తన
ప్రాణాన్ని పోగొట్టుకునే వ్యక్తి దాన్ని కాపాడు
కుంటాడు.[c]

40 “మిమ్మల్ని చేర్చుకునే వ్యక్తి నన్ను కూడా
చేర్చుకుంటున్నాడు, నన్ను చేర్చుకునే వ్యక్తి నన్ను
పంపించిన దేవుణ్ణి కూడా చేర్చుకుంటున్నాడు.[d]
41 ప్రవక్త అనే కారణంతో ప్రవక్తను చేర్చుకునే
వ్యక్తి ప్రవక్త పొందే ప్రతిఫలం* పొందుతాడు.[e]
అలాగే నీతిమంతుడు అనే కారణంతో నీతిమం
తుణ్ణి చేర్చుకునే వ్యక్తి నీతిమంతుడు పొందే ప్రతి
ఫలం పొందుతాడు. 42 నేను మీతో నిజంగా
చెప్తున్నాను, నా శిష్యుడనే కారణంతో వీళ్లలో*
ఒకరికి తాగడానికి కేవలం కొన్ని చన్నీళ్లు ఇచ్చే
వ్యక్తి కూడా ఖచ్చితంగా తన ప్రతిఫలం పొందు
తాడు.”[f]

## 11
యేసు తన 12 మంది శిష్యులకు నిర్దే
శాలు ఇచ్చాక, చుట్టుపక్కల నగరాల్లో
బోధించడానికి, ప్రకటించడానికి వెళ్లాడు.[g]
2 చెరసాలలో ఉన్న యోహాను[h] క్రీస్తు చేస్తున్న
పనుల గురించి విన్నప్పుడు, తన శిష్యుల్ని
పంపించి,[i] 3 “రాబోతున్న వ్యక్తివి నువ్వేనా?
లేక ఇంకో వ్యక్తి కోసం మేము ఎదురుచూడాలా?”
అని ఆయన్ని అడగమన్నాడు.[j] 4 అప్పుడు
యేసు వాళ్లతో ఇలా అన్నాడు: “మీరు వింటున్న
వాటి గురించి, చూస్తున్నవాటి గురించి వెళ్లి
యోహానుకు చెప్పండి: 5 గుడ్డివాళ్లు ఇప్పుడు
చూస్తున్నారు,[k] కుంటివాళ్లు నడుస్తున్నారు,
కుష్ఠురోగులు[l] శుద్ధులౌతున్నారు, చెవిటివాళ్లు
వింటున్నారు, చనిపోయినవాళ్లు బ్రతికించబ
డుతున్నారు, పేదవాళ్లకు మంచివార్త చెప్పబడు
తోంది.[m] 6 ఏ సందేహం లేకుండా నా మీద
నమ్మకం ఉంచే వ్యక్తి సంతోషంగా ఉంటాడు.”[n]

**10వ అధ్యా.**
a 1పే 2:21
b మార్కు 3:22; లూకా 11:15; యోహా 8:48
c లూకా 8:17
d లూకా 12:3
e సామె 29:25; ప్రక 2:10
f లూకా 12:4, 5; హెబ్రీ 10:31
g లూకా 12:6, 7
h మత్త 6:26
i రోమా 10:9
j లూకా 12:8, 9; ప్రక 3:5
k మార్కు 8:38; 2తి 2:12
l లూకా 12:51-53
m మీకా 7:6

**2వ వరుస**
a మత్త 19:29; లూకా 14:26
b మార్కు 8:34, 35; లూకా 9:23
c లూకా 17:33; యోహా 12:25
d మత్త 25:40; లూకా 10:16; యోహా 12:44
e 1రా 17:9, 10; 1రా 17:20-23; 2రా 4:8; 2రా 4:13-17
f మత్త 25:40; హెబ్రీ 6:10

**11వ అధ్యా.**
g మత్త 4:23; మత్త 19:1
h మత్త 14:3; మార్కు 6:17
i లూకా 7:18-23
j మత్త 3:11; యోహా 1:15
k యెష 35:5, 6; యెష 61:1
l మత్త 8:3
m మత్త 4:23
n మార్కు 6:3; 1కొ 1:23; 1పే 2:7, 8

**10:25** *లేదా “బయెల్జెబూబు.” చెడ్డదూతల రాజు లేదా నాయకుడు అయిన సాతానుకు ఉన్న ఒక బిరుదు. **10:28** *లేదా “జీవితాన్ని,” అంటే భవిష్యత్తులో మళ్లీ జీవించే అవకాశాన్ని. **10:28, 38** #పదకోశం చూడండి. **10:29** *అక్ష., “ఒక అస్సారియోన్‌కు.” అనుబంధం B14 చూడండి.

**10:41** *లేదా “ప్రవక్త బహుమతి.” **10:42** *లేదా “ఈ తక్కువ వాళ్లలో.”

**7** యోహాను శిష్యులు వెళ్లిపోతున్నప్పుడు,
యేసు అక్కడున్న ప్రజలతో యోహాను గురించి
ఇలా చెప్పడం మొదలుపెట్టాడు: “మీరు ఏం
చూడడానికి ఎడారిలోకి వెళ్లారు?[a] గాలికి
ఊగుతున్న రెల్లునా? కాదు.[b] **8** మరైతే ఏం
చూడడానికి వెళ్లారు? ఖరీదైన వస్త్రాలు వేసు
కున్న వ్యక్తినా? కాదు. ఖరీదైన వస్త్రాలు వేసు
కునేవాళ్లు రాజభవనాల్లో ఉంటారు. **9** మరైతే
మీరు ఏం చూడడానికి వెళ్లారు? ఒక ప్రవక్తనా?
అవును, నేను మీతో చెప్తున్నాను, అతను ప్రవక్త
కన్నా చాలాచాలా గొప్పవాడు.[c] **10** ‘ఇదిగో!
నా సందేశకుణ్ణి నీకు ముందుగా పంపిస్తు
న్నాను, అతను నీ ముందు నీ మార్గాన్ని సిద్ధం
చేస్తాడు’ అని రాయబడింది అతని గురించే.[d]
**11** నేను మీతో నిజంగా చెప్తున్నాను,
స్త్రీలకు పుట్టినవాళ్లలో బాప్తిస్మమిచ్చే యోహాను
కన్నా గొప్పవాడు లేడు. అయితే పరలోక
రాజ్యంలో తక్కువవాడు అతని కన్నా గొప్ప
వాడు.[e] **12** బాప్తిస్మమిచ్చే యోహాను రోజుల
నుండి ఇప్పటివరకు ప్రజలు పరలోక రాజ్యాన్ని
లక్ష్యంగా పెట్టుకుని, దాన్ని చేరుకోవడానికి పట్టు
దలగా ప్రయత్నిస్తున్నారు. అలా పట్టుదలగా
ప్రయత్నించేవాళ్లు దాన్ని చేరుకుంటున్నారు.[f]
**13** ఎందుకంటే, యోహాను కాలం వరకు ధర్మ
శాస్త్రం, ప్రవక్తల పుస్తకాలు అన్నీ ప్రవచిం
చాయి;[g] **14** మీకు ఒప్పుకునే మనసు ఉంటే,
‘రావాల్సిన ఏలీయా’ ఇతనే.[h] **15** చెవులు
ఉన్నవాడు వినాలి.

**16** “కాబట్టి, ఈ తరంవాళ్లను నేను ఎవ
రితో పోల్చాలి?[i] వాళ్లు సంతల్లో కూర్చొని
తోటిపిల్లలతో ఇలా అనే చిన్నపిల్లల్లా ఉన్నారు:
**17** ‘మేము మీ కోసం పిల్లనగ్రోవి ఊదాం, కానీ
మీరు నాట్యం చేయలేదు; మేము ఏడ్పుపాట
పాడాం, కానీ మీరు దుఃఖంతో గుండెలు బాదు
కోలేదు.’ **18** బాప్తిస్మమిచ్చే యోహాను అంద
రిలా తింటూ తాగుతూ జీవించలేదు, అయినా
ప్రజలు ‘అతనికి చెడ్డదూత* పట్టాడు’ అని
అంటున్నారు. **19** మానవ కుమారుడు అంద
రిలాగే తింటూ తాగుతూ ఉన్నాడు,[j] అయినా
ప్రజలు ‘ఇదిగో! ఈయన తిండిబోతు, తాగు
బోతు, పన్ను వసూలుచేసే వాళ్లకూ పాపులకూ
స్నేహితుడు!’[a] అని అంటున్నారు. అయితే ఒక
వ్యక్తి చేసే నీతి పనులే అతను తెలివిగలవాడని
చూపిస్తాయి.”[b]

**20** ఆయన ఏయే నగరాల్లో ఎక్కువ అద్భు
తాలు చేశాడో, ఆ నగరాల్లోని ప్రజలు పశ్చాత్తా
పపడలేదు. కాబట్టి ఆయన ఆ నగరాల్ని ఇలా
నిందించడం మొదలుపెట్టాడు: **21** “కొరా
జీనూ, నీకు శ్రమ! బేత్సయిదా, నీకు శ్రమ! ఎందు
కంటే, మీ మధ్య జరిగిన శక్తివంతమైన పనులు
తూరులో, సీదోనులో జరిగివుంటే వాటిలో ఉన్న
ప్రజలు ఎప్పుడో పశ్చాత్తాపపడి, గోనెపట్ట కట్టు
కుని, బూడిదలో కూర్చునేవాళ్లు.[c] **22** కాబట్టి
తీర్పు రోజున మీ పరిస్థితి తూరు, సీదోనుల
పరిస్థితి కన్నా ఘోరంగా ఉంటుందని నేను మీతో
చెప్తున్నాను.[d] **23** కపెర్నహూమూ,[e] నువ్వు
ఆకాశమంత ఎత్తుగా హెచ్చించబడతావని అను
కుంటున్నావా? నువ్వు సమాధిలోకి* దిగిపో
తావు.[f] ఎందుకంటే నీ మధ్య జరిగిన శక్తివంత
మైన పనులు సొదొమలో జరిగివుంటే అది ఈ
రోజు వరకు నిలిచివుండేదే. **24** తీర్పు రోజున
నీ పరిస్థితి సొదొమ పరిస్థితి కన్నా ఘోరంగా
ఉంటుందని మీతో చెప్తున్నాను.”[g]

**25** ఆ సమయంలో యేసు ఇలా అన్నాడు:
“తండ్రీ, ఆకాశానికీ భూమికీ ప్రభువా, అందరి
ముందు నేను నిన్ను స్తుతిస్తున్నాను. ఎందుకంటే,
నువ్వు తెలివిగలవాళ్లకు, మేధావులకు ఈ విష
యాలు తెలియకుండా దాచిపెట్టి చిన్నపిల్లలకు
వాటిని బయల్పర్చావు.[h] **26** అవును తండ్రీ,
అలా చేయడం నీకు నచ్చింది. **27** నా
తండ్రి అన్నిటినీ నాకు అప్పగించాడు.[i] కుమా
రుడు ఎవరో తండ్రికి తప్ప ఎవరికీ పూర్తిగా
తెలీదు.[j] అలాగే, తండ్రి ఎవరో కుమారుడికీ, ఆ
కుమారుడు తండ్రిని ఎవరికి బయల్పర్చడానికి
ఇష్టపడతాడో వాళ్లకూ తప్ప ఇంకెవరికీ పూర్తిగా
తెలీదు.[k] **28** భారం మోస్తూ అలసిపోయిన
మీరంతా నా దగ్గరికి రండి, నేను మీకు సేద
దీర్చును ఇస్తాను. **29** నేను సౌమ్యుడిని, విన

11:18 *పదకోశం చూడండి.

11:23 *లేదా “హేడిస్‌లోకి,” అంటే మానవజాతి సాధారణ సమాధిలోకి. పదకోశం చూడండి.

**11వ అధ్యా.**
a మత్త 3:1, 5
b లూకా 7:24-28
c లూకా 1:67, 76
d మలా 3:1; మత్త 3:3; మార్కు 1:2; లూకా 1:17; యోహా 3:28
e లూకా 7:28; యోహా 3:3
f లూకా 13:24
g లూకా 16:16
h మలా 4:5; మత్త 17:10-13
i లూకా 7:31-35
j మత్త 9:10; మార్కు 2:15; యోహా 2:2

**2వ వరుస**
a లూకా 5:30; లూకా 15:2; లూకా 19:7
b లూకా 7:34, 35
c యోనా 3:5, 6; లూకా 10:13
d లూకా 10:14
e లూకా 4:31
f లూకా 10:15
g మత్త 10:15; లూకా 10:12
h యెష 29:14; మత్త 13:15; లూకా 10:21; 1కొ 1:27
i యోహా 3:35
j యోహా 1:18
k లూకా 10:22; యోహా 10:14; 1యో 5:20

యస్థుడిని*[a] కాబట్టి నా కాడిని మీ మీద ఎత్తు
కుని, నా దగ్గర నేర్చుకోండి; అప్పుడు మీరు# సేద
దీర్పు పొందుతారు. **30** ఎందుకంటే నా కాడి
మోయడానికి సులభంగా ఉంటుంది, నేను ఇచ్చే
బరువు తేలిగ్గా ఉంటుంది."

**12** ఒకసారి విశ్రాంతి రోజున* యేసు
పంటచేలలో నుండి నడిచి వెళ్తున్నాడు.
ఆయన శిష్యులకు ఆకలి వేయడంతో, ధాన్యం
వెన్నులు తుంచి తినడం మొదలుపెట్టారు.[b]
**2** అది చూసి పరిసయ్యులు ఆయనతో, "ఇదిగో!
నీ శిష్యులు విశ్రాంతి రోజున చేయకూడని పని[c]
చేస్తున్నారు" అని అన్నారు. **3** దానికి యేసు
వాళ్లతో ఇలా అన్నాడు: "దావీదుకు, అతని మను
షులకు ఆకలేసినప్పుడు దావీదు ఏమి చేశాడో
మీరు చదవలేదా?[d] **4** అతను దేవుని మంది
రంలోకి వెళ్లాడని, ధర్మశాస్త్రం ప్రకారం యాజ
కులు తప్ప తాము తినకూడని[e] సముఖపు
రొట్టెల్ని*[f] అతనూ, అతని మనుషులూ తిన్నారని
మీరు చదవలేదా? **5** అంతేకాదు, విశ్రాంతి
రోజున యాజకులు ఆలయంలో పని చేస్తారని,
అయినా వాళ్లు తప్పు చేసినట్టు అవదని మీరు
ధర్మశాస్త్రంలో చదవలేదా?[g] **6** అయితే నేను
మీతో చెప్తున్నాను, ఆలయంకన్నా గొప్పవాడు
ఇక్కడ ఉన్నాడు.[h] **7** 'నేను కరుణనే కోరుకుం
టున్నాను[i] కానీ బలిని కాదు' అనే మాటకు
అర్థం ఏంటో మీకు తెలిసుంటే,[j] ఏ తప్పూ చేయని
వాళ్లను దోషులని అనేవాళ్లు కాదు. **8** ఎందు
కంటే, మానవ కుమారుడు విశ్రాంతి రోజుకు
ప్రభువు."[k]

**9** యేసు అక్కడి నుండి వచ్చేశాక వాళ్ల
సమాజమందిరంలోకి వెళ్లాడు. **10** ఇదిగో!
చెయ్యి ఎండిపోయిన* ఒకతను అక్కడ ఉన్నాడు.[l]
కాబట్టి యేసు మీద నింద వేయాలనే ఉద్దే
శంతో కొంతమంది ఆయన్ని, "విశ్రాంతి రోజున
బాగుచేయడం సరైనదేనా?" అని అడిగారు.[m]
**11** ఆయన వాళ్లకు ఇలా చెప్పాడు: "మీలో ఎవ
రికైనా ఒక గొర్రె ఉండి అది విశ్రాంతి రోజున
గుంటలో పడిపోతే, మీరు దాన్ని పట్టుకొని పైకి
తీయరా?[a] **12** గొర్రె కన్నా మనిషి ఇంకెంత
విలువైనవాడు! కాబట్టి విశ్రాంతి రోజున మంచి
పని చేయడం సరైనదే." **13** తర్వాత యేసు
అతనితో, "నీ చెయ్యి చాపు" అన్నాడు. అతను
చెయ్యి చాపాడు, అది బాగైంది. **14** కానీ పరి
సయ్యులు బయటికి వెళ్లి, యేసును చంపడానికి
ఆయన మీద కుట్రపన్నారు. **15** యేసు ఈ
విషయం తెలుసుకొని అక్కడి నుండి వెళ్లిపో
యాడు. చాలామంది ఆయన వెంట వెళ్లారు,[b]
ఆయన వాళ్లందర్నీ బాగుచేశాడు. **16** కానీ
తానెవరో ఇతరులకు చెప్పొద్దని ఆయన వాళ్లకు
గట్టిగా ఆజ్ఞాపించాడు.[c] **17** యెషయా ప్రవక్త
ద్వారా చెప్పబడిన ఈ మాటలు నెరవేరేలా
ఆయన అలా చేశాడు:

**18** "ఇదిగో! నేను ఎంచుకున్న నా ప్రియ
మైన సేవకుడు;[d] ఈయన్ని చూసి నేను సంతో
షిస్తున్నాను!*[e] ఈయన మీద నా పవిత్రశక్తిని
ఉంచుతాను,[f] ఈయన న్యాయమంటే ఏమిటో
దేశాలకు స్పష్టం చేస్తాడు. **19** ఈయన గొడ
వపడడు,[g] గట్టిగా అరవడు, ఈయన స్వరం
ముఖ్య వీధుల్లో వినిపించదు. **20** న్యాయాన్ని
గెలిపించేవరకు ఈయన నలిగిన రెల్లును
విరవడు, ఆరిపోబోతున్న వత్తిని ఆర్పడు.[h]
**21** నిజానికి దేశాలు ఈయన పేరుమీద
నమ్మకం పెట్టుకుంటాయి."[i]

**22** అప్పుడు వాళ్లు చెడ్డదూత* పట్టిన
ఒకతన్ని యేసు దగ్గరికి తీసుకొచ్చారు. అతను
చూడలేడు, మాట్లాడలేడు. యేసు అతన్ని
బాగుచేసినప్పుడు అతనికి మాట, చూపు రెండూ
వచ్చాయి. **23** అప్పుడు ప్రజలంతా చాలా
ఆశ్చర్యపోయి, "బహుశా ఈయనే దావీదు
కుమారుడు అయ్యుంటాడా?" అని చెప్పుకోవడం
మొదలుపెట్టారు. **24** పరిసయ్యులు అది విని,
"ఇతను చెడ్డదూతల నాయకుడైన బయెల్జె
బూలు* సహాయంతోనే చెడ్డదూతల్ని వెళ్లగొడు
తున్నాడు" అని అన్నారు.[j] **25** యేసు వాళ్ల
ఆలోచనల్ని పసిగట్టి ఇలా అన్నాడు: "ఒక రాజ్యం

**11:29** *లేదా "దీనమనస్సు గలవాడిని." #లేదా "మీ ప్రాణాలు." **12:1** *లేదా "సబ్బాతు రోజున." **12:4** *లేదా "సన్నిధి రొట్టెల్ని." **12:10** *లేదా "చచ్చుబడిన."

**12:18** *అక్ష., "ఈయన్ని నేను ఆమోదించాను!" **12:22** *పదకోశం చూడండి. **12:24** *లేదా "బయెల్జెబూబు." సాతానుకు ఉన్న ఒక బిరుదు.

**11వ అధ్యా.**
a జెక 9:9

**12వ అధ్యా.**
b నిర్గ 12:16; ద్వితీ 23:25; మార్కు 2:23-28; లూకా 6:1-5
c నిర్గ 20:10; నిర్గ 31:15; ద్వితీ 5:14
d 1స 21:1-6
e లేవీ 24:5-9
f నిర్గ 25:30; నిర్గ 40:22, 23
g సం 28:9; యోహా 7:22
h లూకా 11:31, 32
i మత్త 23:23
j హోషే 6:6; మీకా 6:6, 8; మత్త 9:13
k మార్కు 2:27, 28; లూకా 6:5
l మార్కు 3:1-6; లూకా 6:6-11
m లూకా 14:3; యోహా 9:16

**2వ వరుస**
a నిర్గ 23:4; ద్వితీ 22:4; లూకా 14:5
b మార్కు 3:7
c మత్త 8:3, 4; మార్కు 3:11, 12; మార్కు 7:35, 36
d అపొ 3:13
e మత్త 3:17; మత్త 17:5
f యెష 61:1; మార్కు 1:10
g 2తి 2:24
h మత్త 11:28
i యెష 11:10; యెష 42:1-4; అపొ 4:12
j మార్కు 3:22-27; లూకా 11:15-23

దానిమీద అదే తిరగబడి చీలిపోతే, అది నాశ
నమౌతుంది. అలాగే ఒక నగరంలోని లేదా ఒక
ఇంట్లోని వాళ్లే ఒకరిమీద ఒకరు తిరగబడి విడి
పోతే, అది నిలవదు. **26** అదేవిధంగా సాతానే
సాతానును వెళ్లగొడుతుంటే, అతను తన మీద
తానే తిరగబడి విడిపోతున్నాడు; అప్పుడు
అతని రాజ్యం ఎలా నిలుస్తుంది? **27** అంతే
కాదు, ఒకవేళ నేను బయెల్జెబూలు వల్ల చెడ్డ
దూతల్ని వెళ్లగొడుతుంటే, మరి మీవాళ్లు ఎవరి
వల్ల వెళ్లగొడుతున్నారు? అందుకే, వాళ్లే మీకు
న్యాయమూర్తులుగా ఉంటారు. **28** కానీ నేను
చెడ్డదూతల్ని వెళ్లగొడుతున్నది దేవుని పవిత్ర
శక్తితో అయితే, నిజంగా దేవుని రాజ్యం
మిమ్మల్ని దాటివెళ్లినట్టే.[a] **29** అలాగే, ఎవ
రైనా ఒక బలవంతుని ఇంట్లో దూరి అతని
వస్తువులు దోచుకోవాలంటే ముందు ఆ బల
వంతుణ్ణి కట్టేయాలి కదా? అప్పుడే అతను ఆ
ఇల్లంతా దోచుకోగలడు. **30** నావైపు ఉండని
వాడు నాకు వ్యతిరేకంగా ఉన్నాడు, నాతో కలిసి
సమకూర్చనివాడు చెదరగొడుతున్నాడు.[b]

**31** "అందుకే నేను మీతో చెప్తున్నాను, మను
షులు చేసే అన్నిరకాల పాపాలకు, దూషణ
లకు క్షమాపణ ఉంటుంది. అయితే పవిత్ర
శక్తిని దూషిస్తే మాత్రం క్షమాపణ ఉండదు.[c]
**32** ఉదాహరణకు, మానవ కుమారునికి వ్యతి
రేకంగా ఏదైనా మాట్లాడేవాళ్లకు క్షమాపణ
ఉంటుంది;[d] కానీ పవిత్రశక్తికి వ్యతిరేకంగా
మాట్లాడేవాళ్లకు ఈ వ్యవస్థలోనే* కాదు రాబోయే
వ్యవస్థలో కూడా క్షమాపణ ఉండదు.[e]

**33** "మీరు మంచి చెట్టయితే మీ పండ్లు కూడా
మంచిగానే ఉంటాయి, మీరు చెడ్డ చెట్టయితే మీ
పండ్లు కూడా చెడ్డగానే ఉంటాయి. చెట్టు ఎలాం
టిదో పండ్లను బట్టే తెలుస్తుంది.[f] **34** సర్ప
సంతానమా,[g] చెడ్డవాళ్లయిన మీరు మంచి
మాటలు ఎలా మాట్లాడగలరు? హృదయం
నిండా ఏముంటే నోరు అదే మాట్లాడుతుంది.[h]
**35** మంచి వ్యక్తి తన హృదయమనే మంచి ఖజా
నాలో నుండి మంచివాటిని బయటికి తెస్తాడు.
అయితే చెడ్డ వ్యక్తి తన చెడ్డ ఖజానాలో నుండి
చెడ్డవాటిని బయటికి తెస్తాడు.[i] **36** నేను
మీతో చెప్తున్నాను, మనుషులు తాము మాట్లాడే
ప్రతీ పనికిరాని మాట విషయంలో తీర్పు రోజున
లెక్క చెప్పాల్సి ఉంటుంది;[a] **37** నీ మాటల్ని
బట్టే నువ్వు నీతిమంతుడివని తీర్పు పొందు
తావు, నీ మాటల్ని బట్టే నువ్వు చెడ్డవాడివని
తీర్పు పొందుతావు."

**38** అప్పుడు కొంతమంది శాస్త్రులు, పరి
సయ్యులు ఆయనతో, "బోధకుడా, నువ్వు
ఒక సూచన చేస్తే చూడాలనుంది" అన్నారు.[b]
**39** దానికి యేసు వాళ్లతో ఇలా అన్నాడు:
"దుష్టులు, వ్యభిచారులు* అయిన ఈ తరంవాళ్లు
ఒక సూచన కోసం చూస్తూనే ఉంటారు.
కానీ యోనా ప్రవక్తకు సంబంధించిన సూచన
తప్ప మరే సూచనా వాళ్లకు ఇవ్వబడదు.[c]
**40** యోనా పెద్ద చేప కడుపులో మూడు పగళ్లు,
మూడు రాత్రులు ఉన్నట్టే,[d] మానవ కుమారుడు
కూడా భూగర్భంలో మూడు పగళ్లు, మూడు
రాత్రులు ఉంటాడు.[e] **41** తీర్పు సమయంలో
నీనెవె ప్రజలు ఈ తరంవాళ్లతో పాటు లేచి,
వీళ్లమీద నేరం మోపుతారు. ఎందుకంటే యోనా
ప్రకటించినప్పుడు నీనెవె ప్రజలు పశ్చాత్తాప
పడ్డారు.[f] అయితే ఇదిగో! యోనా కన్నా
గొప్పవాడు ఇక్కడ ఉన్నాడు.[g] **42** తీర్పు సమ
యంలో దక్షిణ దేశపు రాణి ఈ తరంవాళ్లతో
పాటు లేచి వీళ్లమీద నేరం మోపుతుంది. ఎందు
కంటే సొలొమోను తెలివిగల మాటల్ని వినడా
నికి ఆమె చాలాదూరం నుండి వచ్చింది.[h] అయితే
ఇదిగో! సొలొమోను కన్నా గొప్పవాడు ఇక్కడ
ఉన్నాడు.[i]

**43** "అపవిత్ర దూత* ఒక మనిషిలో నుండి
బయటికి వచ్చినప్పుడు, విశ్రాంతి స్థలం కోసం
నీళ్లులేని ప్రదేశాల గుండా తిరుగుతాడు; కానీ
ఒక్కటి కూడా దొరకదు.[j] **44** అప్పుడు ఆ అప
విత్ర దూత, 'నేను వదిలిపెట్టి వచ్చిన ఇంటికే
మళ్లీ వెళ్తాను' అనుకుంటాడు. తిరిగొచ్చినప్పుడు
ఆ ఇల్లు ఖాళీగా, శుభ్రంగా ఊడ్చబడి, అలంకరిం
చబడి ఉండడం చూసి, **45** వెళ్లి, తన కన్నా
చెడ్డవాళ్లయిన ఇంకో ఏడుగురు దూతల్ని తీసు
కొస్తాడు. వాళ్లు ఆ మనిషిలోకి వెళ్లి అక్కడే నివ

**12:32** *లేదా "యుగంలోనే." పదకోశం చూడండి.

**12:39** *లేదా "నమ్మకద్రోహులు." **12:43** *పదకోశంలో "చెడ్డదూతలు" చూడండి.

**12వ అధ్యా.**
a లూకా 11:20
b మార్కు 9:40; లూకా 9:50; లూకా 11:23
c మార్కు 3:28, 29; అపొ 7:51; హెబ్రీ 6:4, 6
d 1తి 1:13
e లూకా 12:10; హెబ్రీ 10:26
f మత్త 7:17; లూకా 6:43
g మత్త 3:7; మత్త 23:33
h మత్త 15:11
i లూకా 6:45; యాకో 3:6

**2వ వరుస**
a ప్రస 12:14; రోమా 14:12
b మత్త 16:1
c లూకా 11:29-32
d యోనా 1:17
e మత్త 16:21; మత్త 17:23; మత్త 27:63; లూకా 24:46
f యోనా 3:5
g లూకా 11:30
h 1రా 10:1; 2ది 9:1
i మత్త 12:6; లూకా 11:31
j లూకా 11:24-26

సిస్తారు; అప్పుడు ఆ మనిషి చివరి పరిస్థితి
మొదటి పరిస్థితి కన్నా ఘోరంగా తయారౌ
తుంది.[a] ఈ చెడ్డ తరంవాళ్ల పరిస్థితి కూడా
అలాగే ఉంటుంది.”
**46** యేసు ఇంకా ప్రజలతో మాట్లాడుతుండగా
ఆయన తల్లి, తమ్ముళ్లు[b] ఆయనతో మాట్లాడాలని
బయట నిలబడ్డారు. **47** కాబట్టి ఎవరో ఆయ
నతో, “ఇదిగో! మీ అమ్మ, తమ్ముళ్లు నీతో మాట్లా
డాలని బయట నిలబడ్డారు” అని చెప్పారు.
**48** ఆ మాట చెప్పిన అతనితో యేసు ఇలా
అన్నాడు: “మా అమ్మ ఎవరు? నా తమ్ముళ్లు
ఎవరు?” **49** ఆ తర్వాత ఆయన తన శిష్యుల
వైపు చెయ్యి చూపిస్తూ ఇలా అన్నాడు: “ఇదిగో!
మా అమ్మ, నా తమ్ముళ్లు![c] **50** పరలోకంలో
ఉన్న నా తండ్రి ఇష్టాన్ని నెరవేర్చే వ్యక్తే నా సహో
దరుడు, నా సహోదరి, నా తల్లి.”[d]

**13** యేసు ఆ రోజు ఆ ఇంటి నుండి వెళ్లి,
సముద్రం ఒడ్డున కూర్చొని ఉన్నాడు.
**2** అప్పుడు చాలామంది ప్రజలు ఆయన దగ్గరికి
రావడంతో ఆయన ఒక పడవ ఎక్కి అందులో
కూర్చున్నాడు. ప్రజలందరూ ఒడ్డున నిలబడి
ఉన్నారు. **3** అప్పుడు యేసు ఉదాహరణ
లతో* వాళ్లకు చాలా విషయాలు బోధించాడు.[e]
ఆయనిలా చెప్పాడు: “ఇదిగో! ఒకతను విత్త
నాలు చల్లడానికి బయల్దేరాడు.[f] **4** అతను
విత్తనాలు చల్లుతుండగా, కొన్ని విత్తనాలు దారి
పక్కన పడ్డాయి; పక్షులు వచ్చి వాటిని తినే
శాయి.[g] **5** ఇంకొన్ని విత్తనాలు అంతగా మట్టి
లేని రాతినేల మీద పడ్డాయి, మట్టి ఎక్కువ
లోతు లేనందువల్ల అవి వెంటనే మొలకెత్తాయి.[h]
**6** అయితే ఎండ వచ్చినప్పుడు అవి ఎండి
పోయాయి, వేరు లేనందువల్ల వాడిపోయాయి.
**7** మరికొన్ని విత్తనాలు ముళ్లపొదల్లో పడ్డాయి,
ముళ్లపొదలు పెరిగి వాటి ఎదుగుదలను అడ్డు
కున్నాయి.[i] **8** అయితే కొన్ని మాత్రం మంచి
నేల మీద పడ్డాయి. వాటిలో కొన్ని విత్తనాలు
100 రెట్లు, ఇంకొన్ని 60 రెట్లు, మరికొన్ని 30
రెట్లు ఎక్కువగా ఫలించడం మొదలుపెట్టాయి.[j]
**9** చెవులు ఉన్నవాడు వినాలి.”[k]
**10** తర్వాత శిష్యులు ఆయన దగ్గరికి
వచ్చి, “నువ్వు వాళ్లకు ఉదాహరణలతో
ఎందుకు బోధిస్తున్నావు?” అని అడిగారు.[a]
**11** అప్పుడు యేసు ఇలా చెప్పాడు: “పర
లోక రాజ్యం గురించిన పవిత్ర రహస్యాల్ని అర్థం
చేసుకునే అవకాశాన్ని దేవుడు మీకు ఇచ్చాడు[b]
కానీ వాళ్లకు ఇవ్వలేదు. **12** ఎందుకంటే ఎవరి
దగ్గర ఉందో, వాళ్లు ఇంకా ఎక్కువ పొందుతారు.
అలా వాళ్ల దగ్గర సమృద్ధిగా ఉంటుంది. అయితే
ఎవరి దగ్గరైతే లేదో, వాళ్ల దగ్గర ఉన్నది కూడా
వాళ్ల నుండి తీసేయబడుతుంది.[c] **13** అందుకే
నేను వాళ్లకు ఉదాహరణలతో బోధిస్తున్నాను;
ఎందుకంటే వాళ్లు చూస్తారు గానీ వాళ్లకేమీ కని
పించదు, వింటారు గానీ ఏమీ వినిపించదు, విన్న
విషయాన్ని అర్థం చేసుకోరు.[d] **14** యెషయా
చెప్పిన ఈ ప్రవచనం వాళ్ల విషయంలో నెరవే
రుతోంది: ‘మీరు వినడం వరకు వింటారు కానీ
మీకు ఏమాత్రం అర్థంకాదు, మీరు చూడడం
వరకు చూస్తారు కానీ మీకు ఏమీ కనిపించదు.[e]
**15** ఈ ప్రజల హృదయాలు మొద్దుబారిపో
యాయి. వాళ్లు చెవులతో వింటారు కానీ స్పందిం
చరు. వాళ్లు తమ కళ్లు మూసుకున్నారు. వాళ్లు
తమ కళ్లతో చూడడానికి, చెవులతో వినడానికి
ఇష్టపడట్లేదు; తమ హృదయాలతో అర్థంచేసు
కొని నా వైపుకు తిరగడానికి నిరాకరిస్తున్నారు.
నేను వాళ్లను బాగుచేయకుండా ఉండాలని అలా
చేస్తున్నారు.’[f]
**16** “అయితే మీరు ఈ విషయాల్ని చూస్తు
న్నారు, వింటున్నారు కాబట్టి మీరు ధన్యులు.*[g]
**17** ఎందుకంటే చాలామంది ప్రవక్తలు, నీతిమం
తులు మీరు చూస్తున్నవాటిని చూడాలని కోరు
కున్నారు కానీ చూడలేకపోయారు;[h] మీరు
వింటున్నవాటిని వినాలని కోరుకున్నారు కానీ
వినలేకపోయారు అని నేను నిజంగా మీతో
చెప్తున్నాను.
**18** “ఇప్పుడు విత్తేవాడి ఉదాహరణ అర్థ
మేంటో వినండి.[i] **19** ఎవరైనా రాజ్యం గురిం
చిన వాక్యం విని, దాన్ని అర్థం చేసుకోకపోతే
వాళ్ల హృదయంలో నాటబడినదాన్ని దుష్టుడు[j]
వచ్చి ఎత్తుకెళ్లిపోతాడు. దారిపక్కన నేల

**12వ అధ్యా.**
a హెబ్రీ 6:4, 6; 2పే 2:20
b మత్త 13:55; యోహా 2:12; అపొ 1:14; 1కొ 9:5; గల 1:19
c యోహా 20:17; హెబ్రీ 2:11
d మార్కు 3:35; లూకా 8:21

**13వ అధ్యా.**
e మత్త 13:34
f మార్కు 4:3-9; లూకా 8:4-8
g మత్త 13:19
h మత్త 13:20, 21
i మత్త 13:22; మార్కు 4:18, 19; లూకా 8:14
j మత్త 13:23; మార్కు 4:8; లూకా 8:8
k మత్త 11:15

**2వ వరుస**
a మార్కు 4:10, 11; లూకా 8:9, 10
b 1కొ 2:9, 10; ఎఫె 1:9-12; కొలొ 1:26, 27
c మత్త 25:29; మార్కు 4:25; లూకా 8:18
d యెష 6:10; మార్కు 4:12
e యోహా 12:40; రోమా 11:8; 2కొ 3:14
f యెష 6:9, 10; మార్కు 4:12; అపొ 28:26, 27
g లూకా 10:23, 24
h యోహా 8:56; ఎఫె 3:5; 1పే 1:10
i మార్కు 4:14; లూకా 8:11
j 1పే 5:8

13:3 *లేదా “ఉపమానాలతో.”

13:16 *లేదా “సంతోషంగా ఉంటారు.”

లాంటివాళ్లు వీళ్లే.[a] 20 రాతినేల లాంటివాళ్లు,
వాక్యాన్ని విని, వెంటనే సంతోషంగా దాన్ని అంగీ
కరిస్తారు.[b] 21 అయితే వాక్యం వాళ్లలో వేళ్లూ
నుకోదు, అయినా వాళ్లు కొంతకాలం కొనసాగు
తారు. తర్వాత వాక్యం కారణంగా శ్రమలు గానీ
హింసలు గానీ వస్తే వెంటనే విశ్వాసాన్ని వది
లేస్తారు. 22 ముళ్లపొదలు ఉన్న నేల లాంటి
వాళ్లు, వాక్యాన్ని వింటారు కానీ ఈ వ్యవస్థలో*
ఉన్న ఆందోళనలు,[c] సిరిసంపదలకున్న మోస
కరమైన శక్తి వాక్యాన్ని ఎదగనివ్వవు. దాంతో
వాక్యం ఫలించకుండా పోతుంది.[d] 23 మంచి
నేల లాంటివాళ్లు, వాక్యాన్ని విని దాన్ని అర్థం
చేసుకుంటారు. వాళ్లు నిజంగా ఫలిస్తారు, వాళ్లలో
కొంతమంది 100 రెట్లు, ఇంకొంతమంది 60
రెట్లు, మరికొంతమంది 30 రెట్లు ఎక్కువగా
ఫలిస్తారు.”[e]

24 యేసు ప్రజలకు ఇంకో ఉదాహరణ
చెప్పాడు: “పరలోక రాజ్యాన్ని, తన పొలంలో
మంచి విత్తనాలు విత్తిన మనిషితో పోల్చవచ్చు.
25 అందరూ నిద్రపోతున్నప్పుడు అతని శత్రువు
వచ్చి, గోధుమల మధ్య గురుగులు* నాటి
వెళ్లిపోయాడు. 26 మొక్కలు పెరిగి వాటికి
గింజలు వచ్చినప్పుడు గురుగులు కూడా కని
పించాయి. 27 కాబట్టి అతని దాసులు వచ్చి,
‘అయ్యా, నువ్వు నీ పొలంలో మంచి విత్త
నాలు విత్తావు కదా, మరి గురుగులు
ఎక్కడి నుండి వచ్చాయి?’ అని అతన్ని అడిగారు.
28 అతను, ‘ఇది శత్రువు చేసిన పని’ అన్నాడు.[f]
అప్పుడు ఆ దాసులు, ‘మరి మమ్మల్ని
వెళ్లి వాటిని పీకేయమంటావా?’ అని అడిగారు.
29 అందుకు అతను ఇలా చెప్పాడు: ‘వద్దు,
మీరు గురుగుల్ని పీకేసేటప్పుడు పొరపాటున
గోధుమల్ని కూడా పీకేస్తారేమో. 30 కోత
కాలం వరకు రెండిటినీ కలిసి పెరగనివ్వండి;
కోతకాలంలో కోత కోసేవాళ్లతో, “ముందు గురు
గుల్ని పీకేసి, వాటిని కాల్చడానికి కట్టగట్టండి,
తర్వాత గోధుమల్ని నా గోదాములోకి సమ
కూర్చండి” అని చెప్తాను.’ ”[g]

13:22 *లేదా “యుగంలో.” పదకోశం చూడండి.
13:25 *గోధుమ మొక్కలా కనిపించే ఒక రకమైన విషపు మొక్క.

31 ఆయన ప్రజలకు ఇంకో ఉదాహరణ
చెప్పాడు: “పరలోక రాజ్యం, ఒక మనిషి తన
పొలంలో విత్తిన ఆవగింజ లాంటిది.[a] 32 అది
విత్తనాలన్నిట్లో చాలా చిన్నదే, అయినా అది
పెరిగినప్పుడు కూరమొక్కలన్నిటి కన్నా పెద్దదై,
ఒక చెట్టు అవుతుంది. ఆకాశపక్షులు వచ్చి దాని
కొమ్మల్లో ఆశ్రయం పొందుతాయి.”

33 ఆయన ప్రజలకు ఇంకో ఉదాహరణ
చెప్పాడు: “పరలోక రాజ్యం, ఒక స్త్రీ పది కిలోల*
పిండిలో కలిపిన పులిసిన పిండి లాంటిది. దాని
వల్ల పిండి ముద్దంతా పులిసిపోయింది.”[b]

34 యేసు ఈ విషయాలన్నిటినీ ఉదాహరణ
లతో ప్రజలకు బోధించాడు. నిజానికి, ఉదాహర
ణలు ఉపయోగించకుండా ఆయన వాళ్లతో ఏమీ
మాట్లాడలేదు.[c] 35 అలా, దేవుడు ప్రవక్త
ద్వారా చెప్పిన ఈ మాటలు నెరవేరాయి: “నేను
నా నోరు తెరిచి ఉదాహరణలతో బోధిస్తాను;
ప్రారంభం* నుండి దాచబడిన విషయాల్ని ప్రక
టిస్తాను.”[d]

36 యేసు ప్రజల్ని పంపించేశాక ఇంట్లోకి
వెళ్లాడు. అప్పుడు శిష్యులు ఆయన దగ్గరికి
వచ్చి, “పొలంలోని గురుగుల ఉదాహరణ
గురించి మాకు వివరంగా చెప్పు” అని అడిగారు.
37 అప్పుడు యేసు ఇలా చెప్పాడు: “మంచి విత్త
నాలు విత్తిన వ్యక్తి మానవ కుమారుడు;
38 పొలం ఈ లోకం.[e] మంచి విత్తనాలు రాజ్య
కుమారులు; గురుగులు దుష్టుని కుమారులు.[f]
39 వాటిని విత్తిన శత్రువు అపవాది. కోత ఈ
వ్యవస్థ* ముగింపు; కోత కోసేవాళ్లు దేవదూతలు.
40 ఎలాగైతే గురుగుల్ని సమకూర్చి అగ్నిలో
కాల్చేస్తారో, అలాగే ఈ వ్యవస్థ* ముగింపులో
కూడా జరుగుతుంది.[g] 41 మానవ కుమా
రుడు తన దూతల్ని పంపిస్తాడు. ఆ దూతలు
ఇతరులు పాపం చేయడానికి కారణమయ్యే
వాళ్లను, చెడ్డపనులు చేసేవాళ్లను ఆయన
రాజ్యంలో నుండి తొలగించి, 42 మండే కొలి
మిలో పడేస్తారు.[h] అక్కడ వాళ్లు ఏడుస్తూ,
పళ్లు కొరుక్కుంటూ ఉంటారు. 43 ఆ కాలంలో

13:33 *అక్ష., “మూడు పెద్ద కొలతలు.” 13:35 *లేదా “ప్రపంచం పుట్టినప్పటి” అయ్యుంటుంది. 13:39, 40 *లేదా “యుగం.” పదకోశం చూడండి.

**13వ అధ్యా.**
a మార్కు 4:15; లూకా 8:12
b మార్కు 4:16, 17; లూకా 8:13
c లూకా 12:22
d మత్త 6:21; మార్కు 4:18, 19; మార్కు 10:23; లూకా 8:14; 1తి 6:9; 2తి 4:10
e మార్కు 4:20; లూకా 8:15
f మత్త 13:38, 39
g ప్రక 14:15

**2వ వరుస**
a మార్కు 4:30-32; లూకా 13:18, 19
b లూకా 13:21
c మార్కు 4:33, 34
d కీర్త 78:2
e మత్త 24:14; రోమా 10:18; కొలొ 1:6
f యోహా 8:44
g మత్త 13:30
h మత్త 13:30

నీతిమంతులు తమ తండ్రి రాజ్యంలో సూర్యు
నిలా తేజోవంతంగా ప్రకాశిస్తారు.[a] చెవులు ఉన్న
వాడు వినాలి.
**44** “పరలోక రాజ్యం, పొలంలో దాచబడిన
నిధి లాంటిది; ఒకతను దాన్ని కనుగొని,
మళ్లీ దాచిపెట్టి, సంతోషంగా వెళ్లి తనకున్నదంతా
అమ్మేసి ఆ పొలాన్ని కొన్నాడు.[b]
**45** “అంతేకాదు పరలోక రాజ్యం, మంచి
ముత్యాల కోసం వెదుకుతున్న ఒక వ్యాపారి*
లాంటిది. **46** అతను ఎంతో విలువైన ఒక
ముత్యాన్ని చూసినప్పుడు, వెళ్లి వెంటనే తన
దగ్గర ఉన్నవన్నీ అమ్మేసి దాన్ని కొన్నాడు.[c]
**47** “అంతేకాదు పరలోక రాజ్యం, సముద్రం
లోకి వేయబడి అన్నిరకాల చేపల్ని పట్టే పెద్ద
వల లాంటిది. **48** వల నిండినప్పుడు జాలర్లు
దాన్ని ఒడ్డుకు లాగి, కూర్చొని మంచి చేపల్ని[d]
గంపల్లో వేశారు, పనికిరాని చేపల్ని[e] పడేశారు.
**49** ఈ వ్యవస్థ* ముగింపులో కూడా అలాగే
జరుగుతుంది. దేవదూతలు వచ్చి, నీతిమంతుల
మధ్య నుండి దుష్టుల్ని వేరు చేసి **50** మండే
కొలిమిలో పడేస్తారు. అక్కడ వాళ్లు ఏడుస్తూ, పళ్లు
కొరుక్కుంటూ ఉంటారు.
**51** “ఇవన్నీ మీకు అర్థమయ్యాయా?” అని
ఆయన అడిగాడు. వాళ్లు, “అర్థమయ్యాయి”
అన్నారు. **52** అప్పుడు ఆయన వాళ్లతో ఇలా
అన్నాడు: “ఇవన్నీ మీకు అర్థమయ్యాయి కాబట్టి,
‘పరలోక రాజ్యం గురించి నేర్చుకునే* ప్రతీ ఉప
దేశకుడు, తన ఖజానాలో నుండి కొత్తవాటినీ,
పాతవాటినీ బయటికి తీసే ఇంటి యజమాని
లాంటివాడు’ అని తెలుసుకోండి.”
**53** ఈ ఉదాహరణలు చెప్పడం పూర్తయ్యాక
యేసు అక్కడి నుండి బయల్దేరాడు. **54** ఆయన
తన సొంత ఊరికి వచ్చిన తర్వాత,[f] అక్కడి
సమాజమందిరంలో బోధించడం మొదలుపె
ట్టాడు. విన్న వాళ్లు ఎంతో ఆశ్చర్యపోయి ఇలా
చెప్పుకున్నారు: “ఇతనికి ఈ తెలివి, శక్తివం
తమైన పనులు చేసే ఈ సామర్థ్యం ఎక్కడి
నుండి వచ్చాయి?[g] **55** ఇతను వడ్రంగి కుమా
రుడే కదా?[a] ఇతని తల్లి పేరు మరియే కదా?
యాకోబు, యోసేపు, సీమోను, యూదా ఇతని
తమ్ముళ్లే కదా?[b] **56** ఇతని చెల్లెళ్లంతా మన
తోనే ఉన్నారు కదా? మరి ఇతనికి ఈ సామర్థ్య
మంతా ఎక్కడి నుండి వచ్చింది?”[c] **57** అలా
వాళ్లు ఆయన మీద విశ్వాసం ఉంచలేదు.[d] కాబట్టి
యేసు వాళ్లతో ఇలా అన్నాడు: “ఒక ప్రవక్తను
సొంత ఊరివాళ్లు, ఇంటివాళ్లు తప్ప అందరూ
గౌరవిస్తారు.”[e] **58** వాళ్లకు విశ్వాసం లేకపో
వడంతో, యేసు అక్కడ ఎక్కువ అద్భుతాలు
చేయలేదు.

**14** ఆ కాలంలో గలిలయ ప్రాంత పరిపాల
కుడైన* హేరోదు యేసు గురించి
విని,[f] **2** తన సేవకులతో ఇలా అన్నాడు:
“అతను బాప్తిస్మమిచ్చే యోహానే. అతను
మృతుల్లో నుండి బ్రతికించబడ్డాడు, అందుకే
అతను ఈ శక్తివంతమైన పనుల్ని చేయగలుగు
తున్నాడు.”[g] **3** హేరోదు* తన అన్న ఫిలిప్పు
భార్యయైన హేరోదియ కారణంగా యోహా
నును బంధించి, చెరసాలలో వేయించాడు.[h]
**4** ఎందుకంటే యోహాను అతనితో, “నువ్వు
ఆమెను పెళ్లిచేసుకోవడం తప్పు”[i] అని అంటూ
ఉండేవాడు. **5** హేరోదు యోహానును చంపా
లనుకున్నాడు, కానీ ప్రజలు యోహానును
ప్రవక్తగా చూస్తున్నందువల్ల హేరోదు వాళ్లకు
భయపడ్డాడు.[j] **6** అయితే హేరోదు పుట్టిన
రోజు[k] వేడుక జరుగుతున్న సమయంలో, హేరో
దియ కూతురు నాట్యం చేసి హేరోదును
చాలా సంతోషపెట్టింది.[l] **7** కాబట్టి ఆమె ఏది
అడిగినా ఇస్తానని అతను ప్రమాణం చేశాడు.
**8** అప్పుడు ఆమె వాళ్లమ్మ చెప్పినట్టు, “బాప్తిస్మ
మిచ్చే యోహాను తలను పళ్లెంలో పెట్టి ఇవ్వు”
అని అడిగింది. **9** ఆ మాట విన్నప్పుడు
హేరోదు రాజుకు దుఃఖం వచ్చింది, అయినా
అతిథుల ముందు తాను చేసిన ప్రమాణాల్ని బట్టి
యోహాను తలను ఆమెకు ఇవ్వమని ఆజ్ఞాపిం
చాడు. **10** ఒక భటుణ్ణి పంపించి, చెరసాలలో
యోహాను తలను నరికించాడు. **11** వాళ్లు
అతని తలను పళ్లెంలో పెట్టి, ఆ అమ్మాయికి

**13వ అధ్యా.**
a న్యా 5:31
b ఫిలి 3:7
c ఫిలి 3:8
d లేవీ 11:9
e లేవీ 11:12
f మత్త 2:23
g మార్కు 6:1-6

**2వ వరుస**
a యోహా 6:42
b మత్త 12:46; యోహా 2:12; అపో 1:14; 1కొ 9:5; గల 1:19
c యోహా 7:15
d 1పే 2:7, 8
e లూకా 4:24; యోహా 4:44

**14వ అధ్యా.**
f మార్కు 6:14; లూకా 9:7-9; అపో 4:27
g మత్త 16:13, 14; మార్కు 6:16
h లూకా 3:19, 20
i లేవీ 18:16; లేవీ 20:21
j మార్కు 6:20; లూకా 1:67, 76
k ఆది 40:20-22
l మార్కు 6:21-29

**13:45** *అక్ష., “ప్రయాణించే వ్యాపారి.” **13:49** *లేదా “యుగం.” పదకోశం చూడండి. **13:52** *లేదా “బోధించబడే.”

**14:1** *అక్ష., “చతుర్థాధిపతైన.” **14:3** *అంటే, హేరోదు అంతిప. పదకోశం చూడండి.

ఇచ్చారు. ఆమె దాన్ని వాళ్లమ్మ దగ్గరికి తీసు
కొచ్చింది. **12** తర్వాత యోహాను శిష్యులు
వచ్చి, అతని శరీరాన్ని తీసుకెళ్లి పాతిపెట్టారు;
వాళ్లు యేసు దగ్గరికి వచ్చి ఆ విషయం చెప్పారు.
**13** యేసు ఆ మాట విన్నప్పుడు, ఒంటరిగా
ఉండడానికి అక్కడి నుండి పడవలో ఏకాంత
ప్రదేశానికి బయల్దేరాడు. అయితే ప్రజలకు ఆ
విషయం తెలిసినప్పుడు, వేర్వేరు నగరాల నుండి
కాలినడకన ఆయన్ని అనుసరించారు.[a]

**14** ఆయన ఒడ్డుకు చేరుకున్నప్పుడు, అక్కడ
చాలామంది ప్రజలు ఉండడం చూసి, వాళ్ల
మీద జాలిపడి,[b] వాళ్లలో రోగుల్ని బాగుచే
శాడు.[c] **15** అయితే సాయంత్రం కావస్తుండగా
శిష్యులు ఆయన దగ్గరికి వచ్చి, "ఇది మారు
మూల ప్రాంతం, పైగా సాయంత్రం కావస్తోంది;
ఈ ప్రజల్ని పంపించేస్తే, చుట్టుపక్కల ఊళ్ల
లోకి వెళ్లి ఆహారం కొనుక్కుంటారు" అన్నారు.[d]
**16** కానీ యేసు, "వాళ్లు వెళ్లాల్సిన అవసరం
లేదు, మీరే వాళ్లకు తినడానికి ఏమైనా పెట్టండి"
అని శిష్యులతో అన్నాడు. **17** అందుకు
వాళ్లు, "ఇక్కడ మా దగ్గర ఐదు రొట్టెలు, రెండు
చేపలు తప్ప ఇంకేమీ లేవు" అని అన్నారు.
**18** ఆయన, "వాటిని నా దగ్గరికి తీసుకురండి"
అన్నాడు. **19** తర్వాత ఆయన ప్రజల్ని గడ్డి
మీద కూర్చోమని చెప్పాడు. ఆయన ఆ ఐదు
రొట్టెల్ని, రెండు చేపల్ని తీసుకుని ఆకాశం వైపు
చూసి ప్రార్థన చేసి,*[e] ఆ రొట్టెల్ని విరిచి, తన
శిష్యులకు ఇచ్చాడు; శిష్యులు వాటిని ప్రజ
లకు అందించారు. **20** దాంతో వాళ్లంతా
తృప్తిగా తిన్నారు. మిగిలిన ముక్కల్ని శిష్యులు
పోగుచేసినప్పుడు 12 గంపలు నిండాయి.[f]
**21** స్త్రీలు, చిన్నపిల్లలు కాక దాదాపు 5,000
మంది పురుషులు ఆ ఆహారాన్ని తిన్నారు.[g]
**22** తర్వాత యేసు ఏమాత్రం ఆలస్యం చేయ
కుండా తన శిష్యుల్ని పడవ ఎక్కించి తన
కన్నా ముందుగా అవతలి ఒడ్డుకు వెళ్లమని
చెప్పాడు. వాళ్లు వెళ్తుండగా ఆయన ప్రజల్ని
పంపించేశాడు.[h]

**23** ప్రజల్ని పంపించేశాక యేసు ప్రార్థించ
డానికి ఒంటరిగా కొండ మీదికి వెళ్లాడు.[i] చీకటి
పడే సమయానికి ఆయన అక్కడ ఒంటరిగా
ఉన్నాడు. **24** అప్పటికల్లా శిష్యులు వెళ్తున్న
పడవ ఒడ్డుకు చాలా* దూరంలో ఉంది,
ఎదురుగాలి వీస్తున్నందువల్ల అలలు పడవను
బలంగా కొడుతున్నాయి. **25** అయితే రాత్రి
నాలుగో జామున* ఆయన నీళ్ల మీద నడు
చుకుంటూ వాళ్ల దగ్గరికి వచ్చాడు. **26** ఆయన
అలా సముద్రం మీద నడుచుకుంటూ రావడం
చూసినప్పుడు శిష్యులు కంగారుపడి, "అమ్మో,
అదేదో వస్తోంది!" అంటూ భయంతో కేకలు
వేశారు. **27** వెంటనే యేసు, "భయపడకండి,
నేనే!" అని వాళ్లతో అన్నాడు.[a] **28** అప్పుడు
పేతురు యేసుతో, "ప్రభువా, నువ్వే అయితే,
నన్ను నీళ్లమీద నడుచుకుంటూ నీ దగ్గరికి
రానివ్వు" అన్నాడు. **29** ఆయన, "రా!"
అన్నాడు. అప్పుడు పేతురు పడవ దిగి నీళ్ల
మీద నడుచుకుంటూ యేసు వైపుకు వెళ్లాడు.
**30** కానీ తుఫానును చూసినప్పుడు అతను
భయపడిపోయాడు. అతను నీళ్లలో మునిగిపో
తున్నప్పుడు, "ప్రభువా, రక్షించు!" అని కేకలు
వేశాడు. **31** యేసు వెంటనే చెయ్యి చాపి పేతు
రును పట్టుకొని, "అల్పవిశ్వాసీ, ఎందుకు సందే
హపడ్డావు?" అన్నాడు.[b] **32** వాళ్లిద్దరు పడవ
ఎక్కాక, తుఫాను ఆగిపోయింది. **33** అప్పుడు
పడవలో ఉన్నవాళ్లు, "నువ్వు నిజంగా దేవుని
కుమారుడివి" అంటూ ఆయనకు వంగి
నమస్కారం చేశారు. **34** వాళ్లు సముద్రం దాటి
గెన్నేసరెతుకు వచ్చారు.[c]

**35** ఆ ప్రాంతంలోని వాళ్లు ఆయన్ని గుర్తు
పట్టి, ఆ విషయం చుట్టుపక్కల ప్రాంతాల
ప్రజలకు తెలియజేశారు. అప్పుడు ప్రజలు అనా
రోగ్యంగా ఉన్న వాళ్లందర్నీ ఆయన దగ్గరికి తీసు
కొచ్చారు. **36** వాళ్లు యేసును, తన పైవస్త్రం
అంచును మాత్రం ముట్టుకోనివ్వమని బ్రతిమా
లారు.[d] అలా ముట్టుకున్న వాళ్లంతా పూర్తిగా
బాగయ్యారు.

**14:19** *అక్ష., "దీవించి."

**14:24** *లేదా "వందల మీటర్ల." అక్ష., "ఎన్నో స్టేడియా." అప్పట్లో ఒక స్టేడియం 185 మీటర్లతో (606.95 అడుగులతో) సమానం. **14:25** *అంటే, దాదాపు రాత్రి 3 గంటల నుండి దాదాపు ఉదయం 6 గంటల వరకు.

**14వ అధ్యా.**
a మార్కు 6:31-33; లూకా 9:10
b మత్త 9:36; మత్త 15:32; మార్కు 1:41; లూకా 7:13; హెబ్రీ 2:17; హెబ్రీ 5:2
c లూకా 9:11
d మార్కు 6:35-44; లూకా 9:12-17; యోహా 6:5-13
e మత్త 15:36; మార్కు 6:41
f 2రా 4:42-44; మార్కు 6:42, 43; మార్కు 8:8; యోహా 6:12, 13
g మార్కు 6:44; లూకా 9:14
h మార్కు 6:45-52; యోహా 6:16-21
i మార్కు 6:46; లూకా 6:12; లూకా 9:18

**2వ వరుస**
a మార్కు 6:50; యోహా 6:20
b మత్త 6:30; మత్త 8:26; మత్త 28:16, 17; యాకో 1:6
c మార్కు 6:53-56
d మత్త 9:20, 21; మార్కు 3:10; లూకా 6:19

**15** తర్వాత యెరూషలేము నుండి కొంత
మంది పరిసయ్యులు, శాస్త్రులు
యేసు దగ్గరికి వచ్చి[a] ఇలా అన్నారు: **2** "నీ
శిష్యులు పూర్వీకుల ఆచారాన్ని ఎందుకు
మీరుతున్నారు? ఉదాహరణకు, వాళ్లు భోంచేసే
ముందు చేతులు కడుక్కోవట్లేదు."*[b]

**3** అప్పుడు యేసు వాళ్లతో ఇలా అన్నాడు:
"మీరు మీ ఆచారం కోసం దేవుని ఆజ్ఞను
ఎందుకు మీరుతున్నారు?[c] **4** ఉదాహరణకు,
'మీ అమ్మానాన్నల్ని గౌరవించు' అని, 'అమ్మ
నైనా, నాన్ననైనా తిట్టేవాడికి* మరణశిక్ష విధిం
చాలి' అని దేవుడు చెప్పాడు.[d] **5** మీరేమో,
'ఒక వ్యక్తి వాళ్ల అమ్మతో గానీ, నాన్నతో
గానీ, "నా వల్ల మీరు పొందగలిగే సహాయాన్ని
నేను ఇప్పటికే దేవునికి అర్పించేశాను" అని
చెప్తే[e] **6** అతను వాళ్ల అమ్మానాన్నల్ని గౌర
వించాల్సిన అవసరమే లేదు' అని అంటారు.
అలా మీరు మీ ఆచారంతో దేవుని వాక్యాన్ని
నీరుగార్చారు.[f] **7** వేషధారులారా, మీ గురించి
యెషయా సరిగ్గానే ఇలా చెప్పాడు:[g] **8** 'ఈ
ప్రజలు పెదవులతో నన్ను ఘనపరుస్తారు కానీ
వీళ్ల హృదయాలు నాకు చాలా దూరంగా
ఉన్నాయి. **9** వీళ్లు మనుషుల ఆజ్ఞల్ని దేవుని
బోధలన్నట్టు బోధిస్తారు కాబట్టి వీళ్లు నన్ను
ఆరాధిస్తూ ఉండడం వృథా.'"[h] **10** యేసు ఆ
మాటలు చెప్పాక, ప్రజల్ని తన దగ్గరికి పిలిచి
ఇలా అన్నాడు: "నేను చెప్పేది వినండి, అర్థం
చేసుకోండి.[i] **11** నోట్లోకి వెళ్లేది మనిషిని అప
విత్రం చేయదు కానీ, నోటి నుండి వచ్చేదే మని
షిని అపవిత్రం చేస్తుంది."[j]

**12** అప్పుడు శిష్యులు ఆయన దగ్గరికి
వచ్చి, "నీ మాటలు పరిసయ్యులకు కోపం
తెప్పించాయని నీకు తెలుసా?" అన్నారు.[k]
**13** దానికి యేసు ఇలా అన్నాడు: "పరలో
కంలో ఉన్న నా తండ్రి నాటని ప్రతీ మొక్క
పెరికేయబడుతుంది. **14** వాళ్లను పట్టించుకో
కండి. వాళ్లే గుడ్డివాళ్లు, అలాంటిది వాళ్లు ఇత
రులకు దారి చూపిస్తారు. ఒక గుడ్డివాడు ఇంకో
గుడ్డివాడికి దారి చూపిస్తే, వాళ్లిద్దరూ గుంటలో
పడతారు."[a] **15** అప్పుడు పేతురు, "నువ్వు
ఇంతకుముందు చెప్పిన ఉదాహరణను* మాకు
వివరించు" అని అడిగాడు. **16** అందుకు
యేసు ఇలా అన్నాడు: "మీకు కూడా ఇంకా
అర్థంకాలేదా?[b] **17** మీకు తెలీదా, నోట్లోకి
వెళ్లే ప్రతీది కడుపులోకి వెళ్లి తర్వాత బయ
టికి వచ్చేస్తుంది. **18** అయితే నోటి నుండి
వచ్చే ప్రతీది హృదయంలో నుండి వస్తుంది, అదే
మనిషిని అపవిత్రం చేస్తుంది.[c] **19** ఉదాహర
ణకు దుష్ట ఆలోచనలు, అంటే హత్యలు, అక్రమ
సంబంధాలు, లైంగిక పాపాలు,* దొంగతనాలు,
అబద్ధ సాక్ష్యాలు, దైవదూషణలు హృదయంలో
నుండే వస్తాయి.[d] **20** ఇవే మనిషిని అపవిత్రం
చేస్తాయి, అంతేగానీ చేతులు కడుక్కోకుండా*
భోంచేయడం మనిషిని అపవిత్రం చేయదు."

**21** యేసు అక్కడి నుండి బయల్దేరి తూరు,
సీదోనుల ప్రాంతానికి వెళ్లాడు.[e] **22** అప్పుడు
ఇదిగో! ఆ ప్రాంతంలో ఉంటున్న ఒక ఫేనీకే
స్త్రీ వచ్చి, "ప్రభువా, దావీదు కుమారుడా,
నన్ను కరుణించు. చెడ్డదూత* పట్టడంవల్ల మా
అమ్మాయి విపరీతంగా బాధపడుతోంది" అని
కేకలు వేసింది.[f] **23** అయితే యేసు ఆమెతో
ఒక్కమాట కూడా మాట్లాడలేదు. ఆయన
శిష్యులు వచ్చి, "ఆమెను పంపించేయి, ఆమె
మన వెనకాలే వస్తూ కేకలు వేస్తోంది"
అని ఆయన్ని బ్రతిమాలడం మొదలుపెట్టారు.
**24** అందుకు యేసు, "ఇశ్రాయేలు ప్రజల్లో
తప్పిపోయిన గొర్రెల్లాంటి వాళ్ల దగ్గరికి మాత్రమే
దేవుడు నన్ను పంపించాడు" అని అన్నాడు.[g]
**25** అయితే ఆ స్త్రీ వచ్చి ఆయనకు వంగి
నమస్కారం చేసి, "ప్రభువా, నాకు సహాయం
చేయి!" అని అడిగింది. **26** అందుకు యేసు,
"పిల్లల రొట్టెలు తీసుకుని కుక్కపిల్లలకు
వేయడం సరికాదు" అన్నాడు. **27** దానికి ఆ
స్త్రీ, "నిజమే ప్రభువా, కానీ కుక్కపిల్లలు

**15:2** *అంటే, ఆచార ప్రకారం శుద్ధి చేసుకోవట్లేదు. **15:4** *లేదా "అమ్మ గురించైనా, నాన్న గురించైనా చెడుగా మాట్లాడేవాడికి."

**15:15** *లేదా "ఉపమానాన్ని." **15:19** *ఇక్కడ గ్రీకులో పోర్నియా అనే పదానికి బహువచనం ఉపయోగించారు. పదకోశం చూడండి. **15:20** *అంటే, ఆచార ప్రకారం శుద్ధి చేసుకోకుండా. **15:22** *పదకోశం చూడండి.

**15వ అధ్యా.**
a మార్కు 7:1, 2
b లూకా 11:38; యోహా 2:6
c మత్త 15:9; మార్కు 7:8-13; కొలొ 2:8
d నిర్గ 20:12; నిర్గ 21:17; లేవీ 20:9; ద్వితీ 5:16; ఎఫె 6:2
e మార్కు 7:11, 12
f మార్కు 7:13
g మార్కు 7:6
h యెష 29:13; మార్కు 7:7
i మార్కు 7:14
j మార్కు 7:15; ఎఫె 4:29; యాకో 3:6
k మార్కు 7:17

**2వ వరుస**
a మత్త 23:15, 16; లూకా 6:39
b మార్కు 7:18-23
c మార్కు 7:20
d ఆది 8:21; యిర్మీ 17:9
e మార్కు 7:24
f మార్కు 7:25-30
g యెష 53:6; మత్త 10:5, 6; అపొ 3:26; అపొ 13:46; రోమా 15:8

కూడా తమ యజమానుల బల్లమీద నుండి
కిందపడే ముక్కల్ని తింటాయి కదా” అంది.[a]
**28** అప్పుడు యేసు, “అమ్మా, నీ విశ్వాసం
గొప్పది; నువ్వు కోరుకున్నట్టే నీకు జరగాలి”
అన్నాడు. ఆ క్షణమే ఆమె కూతురు బాగైంది.
**29** తర్వాత యేసు అక్కడి నుండి బయల్దేరి
గలిలయ సముద్రం దగ్గరికి వచ్చాడు.[b] ఆయన
ఒక కొండ మీదికి వెళ్లి అక్కడ కూర్చున్నాడు.
**30** అప్పుడు చాలామంది ప్రజలు ఆయన దగ్గ
రికి వచ్చారు. వాళ్లు కుంటివాళ్లను, చేతుల్లేని
వాళ్లను, గుడ్డివాళ్లను, మూగవాళ్లను, ఇంకా
చాలామంది రోగుల్ని తీసుకొచ్చి ఆయన పాదాల
దగ్గర ఉంచారు, ఆయన వాళ్లను బాగుచేశాడు.[c]
**31** మూగవాళ్లు మాట్లాడడం, చేతుల్లేనివాళ్లు
బాగవ్వడం, కుంటివాళ్లు నడవడం, గుడ్డివాళ్లు
చూడడం చూసి ప్రజలు చాలా ఆశ్చర్యపోయి
ఇశ్రాయేలు దేవుణ్ణి మహిమపర్చారు.[d]
**32** అయితే యేసు శిష్యుల్ని దగ్గరికి పిలిచి,
“ఈ ప్రజల్ని చూస్తే నాకు జాలేస్తోంది.[e] గత
మూడు రోజులుగా వాళ్లు నాతోనే ఉన్నారు,
తినడానికి వాళ్ల దగ్గర ఏమీ లేదు. వాళ్లను ఆక
లితో పంపించేయడం నాకు ఇష్టంలేదు, అలా
పంపించేస్తే వాళ్లు దారిలోనే కళ్లు తిరిగి పడిపోతా
రేమో” అన్నాడు.[f] **33** కానీ శిష్యులు, “ఇంత
మందికి సరిపడా ఆహారం ఈ మారుమూల
ప్రాంతంలో మాకు ఎక్కడ దొరుకుతుంది?” అని
ఆయనతో అన్నారు.[g] **34** అందుకు యేసు,
“మీ దగ్గర ఎన్ని రొట్టెలు ఉన్నాయి?” అని
వాళ్లను అడిగాడు. వాళ్లు, “ఏడు రొట్టెలు, కొన్ని
చిన్న చేపలు ఉన్నాయి” అని చెప్పారు.
**35** అప్పుడు ఆయన ప్రజల్ని నేలమీద కూర్చో
మని చెప్పి, **36** ఆ ఏడు రొట్టెల్ని, చేపల్ని తీసు
కుని, దేవునికి కృతజ్ఞతలు చెప్పి, రొట్టెలు విరిచి
శిష్యులకు ఇవ్వడం మొదలుపెట్టాడు; శిష్యులు
వాటిని ప్రజలకు అందించారు.[h] **37** వాళ్లంతా
తృప్తిగా తిన్నారు, మిగిలిన ముక్కల్ని శిష్యులు
పోగుచేసినప్పుడు ఏడు పెద్ద గంపలు నిండాయి.[i]
**38** ఆ సమయంలో స్త్రీలు, చిన్నపిల్లలు కాక
దాదాపు 4,000 మంది పురుషులు ఆహారం
తిన్నారు. **39** చివరికి యేసు ఆ ప్రజల్ని
పంపించేసి, పడవ ఎక్కి మగదాను ప్రాంతంలోకి
వెళ్లాడు.[j]

**15వ అధ్యా.**
a మార్కు 7:28
b మార్కు 7:31
c యెష 35:5; మత్త 19:2; మార్కు 3:10
d మత్త 9:33
e మత్త 14:14; మార్కు 6:34
f మార్కు 8:1-9
g 2రా 4:42-44
h మత్త 14:19
i మార్కు 8:8, 9
j మార్కు 8:10

**2వ వరుస**

**16వ అధ్యా.**
a మత్త 12:38; మార్కు 8:11; లూకా 11:16
b యోనా 1:17; మత్త 12:39; మార్కు 8:12; లూకా 11:29
c మార్కు 8:13-21
d మార్కు 8:15; లూకా 12:1
e మత్త 14:17
f మత్త 15:34

# 16

అక్కడ పరిసయ్యులు, సద్దూకయ్యులు
యేసు దగ్గరికి వచ్చి, ఆయన్ని పరీక్షిం
చాలనే ఉద్దేశంతో ఆకాశం నుండి తమకు ఒక
సూచన చూపించమని అడిగారు.[a] **2** అప్పుడు
యేసు వాళ్లతో ఇలా అన్నాడు: “సాయంకాలం
అయినప్పుడు, ‘ఆకాశం ఎర్రగా ఉంది కాబట్టి వర్షం
పడదు’ అని మీరంటారు. **3** అలాగే ఉదయం
పూట, ‘ఆకాశం ఎర్రగా ఉన్నా, మబ్బుగా ఉంది
కాబట్టి ఈ రోజు చల్లగా ఉంటుంది, వర్షం పడు
తుంది’ అని అంటారు. మీరు ఆకాశాన్ని
చూసి వాతావరణం ఎలా ఉంటుందో అర్థంచేసు
కోగలరు కానీ కాలాల సూచనల్ని అర్థంచేసుకో
లేరు. **4** దుష్టులు, వ్యభిచారులు* అయిన ఈ
తరంవాళ్లు ఒక సూచన కోసం చూస్తూనే
ఉంటారు. కానీ యోనా ప్రవక్తకు సంబంధించిన
సూచన తప్ప మరే సూచనా వాళ్లకు ఇవ్వబ
డదు.”[b] ఆయన ఈ మాట చెప్పి వాళ్లను విడిచి
వెళ్లిపోయాడు.
**5** అప్పుడు శిష్యులు సముద్రం అవతలి
ఒడ్డుకు చేరుకున్నారు, కానీ వాళ్లు రొట్టెలు
తీసుకురావడం మర్చిపోయారు.[c] **6** యేసు
వాళ్లతో, “అప్రమత్తంగా ఉండండి; పరిసయ్యుల,
సద్దూకయ్యుల పులిసిన పిండి విషయంలో
జాగ్రత్తగా ఉండండి” అన్నాడు.[d] **7** అప్పుడు
వాళ్లు, “మనం రొట్టెలు తీసుకురావడం మర్చి
పోయాం కదా” అని ఒకరితో ఒకరు అనుకోవడం
మొదలుపెట్టారు. **8** అది తెలిసి యేసు ఇలా
అన్నాడు: “అల్పవిశ్వాసులారా, మీ దగ్గర రొట్టెలు
లేవని మీలో మీరు ఎందుకు మాట్లాడుకుం
టున్నారు? **9** మీకు ఇంకా విషయం అర్థంకా
లేదా? ఐదు రొట్టెలతో 5,000 మందికి* ఆహారం
పెట్టినప్పుడు మిగిలిన ముక్కల్ని ఎన్ని గంప
ల్లోకి ఎత్తారో మీకు గుర్తులేదా?[e] **10** ఏడు
రొట్టెలతో 4,000 మందికి* ఆహారం పెట్టిన
ప్పుడు మిగిలిన ముక్కల్ని ఎన్ని పెద్ద గంపల్లోకి
ఎత్తారో మీకు గుర్తులేదా?[f] **11** అలాంటిది,
నేను మీతో మాట్లాడింది రొట్టెల గురించి కాదని
మీకెందుకు అర్థం కావట్లేదు? నేను చెప్పేది ఏమి
టంటే పరిసయ్యుల, సద్దూకయ్యుల పులిసిన

**16:4** *లేదా “నమ్మకద్రోహులు.” **16:9, 10** *లేదా “పురుషులకు.”

పిండి విషయంలో జాగ్రత్తగా ఉండండి."[a]
**12** ఆయన జాగ్రత్తగా ఉండమని చెప్పింది,
రొట్టెలు చేయడానికి ఉపయోగించే పులిసిన
పిండి గురించి కాదుగానీ పరిసయ్యుల, సద్దూ
కయ్యుల బోధ గురించని అప్పుడు వాళ్లకు
అర్థమైంది.

**13** యేసు ఫిలిప్పీ కైసరయ ప్రాంతానికి వచ్చి
నప్పుడు తన శిష్యుల్ని, "మానవ కుమారుడు
ఎవరని ప్రజలు చెప్పుకుంటున్నారు?" అని అడి
గాడు.[b] **14** అందుకు వాళ్లు, "కొంతమంది
బాప్తిస్మమిచ్చే యోహాను అని,[c] ఇంకొంతమంది
ఏలీయా అని,[d] మరికొంతమంది యిర్మీయా
అని లేదా ప్రవక్తల్లో ఒకడని చెప్పుకుంటున్నారు"
అని అన్నారు. **15** అప్పుడు ఆయన, "మరి
మీరు నేనెవరినని అనుకుంటున్నారు?" అని
వాళ్లను అడిగాడు. **16** అందుకు సీమోను
పేతురు, "నువ్వు క్రీస్తువి,[e] జీవంగల దేవుని
కుమారుడివి"[f] అన్నాడు. **17** అప్పుడు యేసు
అతనితో ఇలా అన్నాడు: "యోనా కుమారుడి
వైన సీమోనూ, నువ్వు ధన్యుడివి.* ఈ
విషయాన్ని మనుషులు కాదుగానీ పరలో
కంలో ఉన్న నా తండ్రే నీకు తెలియ
జేశాడు.#[g] **18** నేను నీతో చెప్తున్నాను, నువ్వు
పేతురువి. ఈ బండమీద[h] నా సంఘాన్ని కడ
తాను; సమాధి* ద్వారాలు దాన్ని జయించలేవు.
**19** పరలోక రాజ్యం తాళంచెవుల్ని నేను నీకు
ఇస్తాను. నువ్వు భూమ్మీద దేన్నైనా బంధిస్తే అది
అప్పటికే పరలోకంలో బంధించబడి ఉంటుంది;
అలాగే నువ్వు భూమ్మీద దేన్నైనా విప్పితే
అది అప్పటికే పరలోకంలో విప్పబడి ఉంటుంది."
**20** తర్వాత ఆయన, తాను క్రీస్తుననే విషయం
ఎవరికీ చెప్పొద్దని శిష్యులకు గట్టిగా ఆజ్ఞా
పించాడు.[i]

**21** అప్పటినుండి యేసు, తాను యెరూషలే
ముకు వెళ్లాలని, తాను పెద్దల, ముఖ్య
యాజకుల, శాస్త్రుల చేతుల్లో ఎన్నో బాధలు
అనుభవించి చంపబడాలని, మూడో రోజున
బ్రతికించబడాలని తన శిష్యులకు చెప్పడం
మొదలుపెట్టాడు.[a] **22** అప్పుడు పేతురు
ఆయన్ని పక్కకు తీసుకెళ్లి, "ప్రభువా, అలా
మాట్లాడొద్దు. నీకు అలా జరగనే జరగదు"
అని అంటూ ఆయన్ని మందలించడం మొదలు
పెట్టాడు.[b] **23** కానీ యేసు వెనక్కి తిరిగి
పేతురుతో, "సాతానా! నా వెనక్కి వెళ్లు. నువ్వు
నా దారికి అడ్డుగా ఉన్నావు. నువ్వు దేవుని
ఆలోచనల మీద కాకుండా మనుషుల ఆలోచ
నల మీద మనసు పెడుతున్నావు" అన్నాడు.[c]

**24** అప్పుడు యేసు తన శిష్యులకు ఇలా
చెప్పాడు: "ఒక వ్యక్తి నా శిష్యుడు అవ్వాలను
కుంటే, అతను ఇక తన కోసం తాను జీవించ
కుండా, తన హింసాకొయ్యను* మోస్తూ నన్ను
అనుసరిస్తూ ఉండాలి.[d] **25** ఎందుకంటే తన
ప్రాణాన్ని కాపాడుకోవాలనుకునే వ్యక్తి దాన్ని
పోగొట్టుకుంటాడు. కానీ నా కోసం తన ప్రాణాన్ని
పోగొట్టుకునే వ్యక్తి దాన్ని కాపాడుకుంటాడు.[e]
**26** నిజానికి, ఒక వ్యక్తి లోకాన్నంతా సంపాదిం
చుకొని తన ప్రాణాన్ని పోగొట్టుకుంటే, అతనికి
ఏం లాభం?[f] ఒక వ్యక్తి తన ప్రాణాన్ని తిరిగి
పొందడానికి ఏం ఇవ్వగలడు?[g] **27** ఎందు
కంటే మానవ కుమారుడు తన తండ్రి మహి
మతో, తన దూతలతోపాటు వచ్చినప్పుడు ప్రతీ
ఒక్కరికి వాళ్లవాళ్ల ప్రవర్తనను బట్టి ప్రతి
ఫలం ఇస్తాడు.[h] **28** నేను నిజంగా మీతో చెప్తు
న్నాను, ఇక్కడ ఉన్నవాళ్లలో కొంతమంది మానవ
కుమారుడు తన రాజ్యంలో రావడం చూసేవరకు
చనిపోరు."[i]

# 17

ఆరు రోజుల తర్వాత యేసు పేతు
రును, యాకోబును, అతని సహోదరు
డైన యోహానును మాత్రమే తీసుకొని ఎత్తైన ఒక
కొండ మీదికి వెళ్లాడు.[j] **2** అక్కడ వాళ్ల
ముందు యేసు రూపం మారిపోయింది;* ఆయన
ముఖం సూర్యునిలా ప్రకాశించింది, ఆయన
పైవస్త్రాలు వెలుగులా తెల్లగా అయ్యాయి.[k]
**3** ఇదిగో! మోషే, ఏలీయా ఆయనతో మాట్లా
డడంవాళ్లకు కనిపించింది. **4** అప్పుడు పేతురు
యేసుతో, "ప్రభువా, మనం ఇక్కడ ఉంటే బాగుం

---

16:17 *లేదా "సంతోషంగా ఉంటావు." #లేదా "బయల్పర్చాడు." 16:18 *లేదా "హేడిస్," అంటే మానవజాతి సాధారణ సమాధి. పదకోశం చూడండి.

16:24 *పదకోశం చూడండి. 17:2 *లేదా "రూపాంతరం చెందాడు."

---

**16వ అధ్యా.**
a లూకా 12:1
b లూకా 9:18-20
c మత్త 14:1, 2
d యోహా 1:25, 26
e మార్కు 8:29
లూకా 9:20
యోహా 1:40, 41
యోహా 4:25
యోహా 11:27
f కీర్త 2:7
మత్త 14:33
అపొ 9:20, 22
1యో 4:15
g మత్త 11:27
h రోమా 9:33
1కొ 3:11
1కొ 10:4
ఎఫె 2:20
1పే 2:6-8
i మార్కు 8:29, 30
లూకా 9:20, 21

**2వ వరుస**
a కీర్త 16:10
యెష 53:12
మార్కు 8:31
లూకా 24:46
1కొ 15:3, 4
b మార్కు 8:32
c మార్కు 8:33
d మత్త 10:38
మార్కు 8:34
లూకా 14:27
e మార్కు 8:35
లూకా 17:33
యోహా 12:25
ప్రక 12:11
f లూకా 9:25
g కీర్త 49:8
h కీర్త 62:12
సామె 24:12
లూకా 9:26
రోమా 2:6
1పే 1:17
i మత్త 17:2
మార్కు 9:1
లూకా 9:27

**17వ అధ్యా.**
j లూకా 9:28-36
k ప్రక 1:13, 16

టుంది. నీకు ఇష్టమైతే ఇక్కడ మూడు డేరాలు
వేస్తాను. ఒకటి నీకు, ఒకటి మోషేకు,
ఒకటి ఏలీయాకు” అన్నాడు. **5** అతను ఇంకా
మాట్లాడుతుండగా, ఇదిగో! ఒక ప్రకాశవం
తమైన మేఘం వాళ్లను కమ్ముకుంది; అప్పుడు
ఇదిగో! ఆ మేఘంలో నుండి ఒక స్వరం,
“ఈయన నా ప్రియ కుమారుడు. ఈయన్ని
చూసి నేను సంతోషిస్తున్నాను.*[a] ఈయన మాట
వినండి”[b] అని చెప్పింది. **6** అది విన్నప్పుడు
శిష్యులు ఎంతో భయపడి నేలమీద సాష్టాంగ
పడ్డారు. **7** యేసు వాళ్ల దగ్గరికి వచ్చి వాళ్లను
ముట్టుకొని, “లేవండి, భయపడకండి” అన్నాడు.
**8** వాళ్లు తలెత్తి చూసినప్పుడు, అక్కడ యేసు
తప్ప ఇంకెవ్వరూ వాళ్లకు కనిపించలేదు.
**9** వాళ్లు కొండ దిగి వస్తుండగా యేసు, “మానవ
కుమారుడు మృతుల్లో నుండి బ్రతికించబడేంత
వరకు ఈ దర్శనం గురించి ఎవ్వరికీ చెప్పొద్దు”
అని వాళ్లకు ఆజ్ఞాపించాడు.[c]

**10** అయితే శిష్యులు, “అలాగైతే, ముందు
ఏలీయా రావాలని శాస్త్రులు ఎందుకు అంటు
న్నారు?” అని ఆయన్ని అడిగారు. **11** అందుకు
ఆయన వాళ్లతో ఇలా అన్నాడు: “నిజంగానే,
ఏలీయా ముందుగా వచ్చి అన్నిటినీ చక్కబెడ
తాడు.[d] **12** అయితే నేను మీతో చెప్తున్నాను,
ఏలీయా ఇదివరకే వచ్చాడు; కానీ వాళ్లు అతన్ని
గుర్తించకుండా తమకు ఇష్టమొచ్చినట్టు అతనితో
ప్రవర్తించారు. మానవ కుమారుడు కూడా అదేవి
ధంగా వాళ్ల చేతుల్లో బాధలు అనుభవిస్తాడు.”[e]
**13** యేసు తమతో మాట్లాడింది బాప్తిస్మమిచ్చే
యోహాను గురించని శిష్యులకు అప్పుడు అర్థ
మైంది.

**14** వాళ్లు ప్రజల దగ్గరికి వచ్చినప్పుడు,[f] ఒక
తను వచ్చి యేసు ముందు మోకరించి ఇలా
అన్నాడు: **15** “ప్రభువా, మా అబ్బాయి మీద
కరుణ చూపించు; అతని ఆరోగ్యం బాలేదు,
మూర్ఛరోగం ఉంది. అతను తరచూ మంటల్లో,
నీళ్లలో పడుతుంటాడు.[g] **16** అతన్ని నీ
శిష్యుల దగ్గరికి తీసుకొచ్చాను కానీ వాళ్లు బాగు
చేయలేకపోయారు.” **17** అప్పుడు యేసు,

17:5 *అక్ష., “ఈయన్ని నేను ఆమోదించాను.”

**17వ అధ్యా.**
a కీర్త 2:7; యెష 42:1; మత్త 3:17; 2పే 1:17, 18
b ద్వితీ 18:15; లూకా 9:35; అపొ 3:22, 23; హెబ్రీ 2:3
c మత్త 16:20
d యెష 40:3; మలా 4:5, 6; మత్త 11:13, 14; మార్కు 9:12; లూకా 1:17
e మత్త 16:21; లూకా 23:24, 25
f లూకా 9:37
g మార్కు 9:17-29; లూకా 9:38-42

**2వ వరుస**
a ద్వితీ 32:5, 20
b మత్త 8:13; మత్త 9:22; మత్త 15:28; యోహా 4:51, 52
c మత్త 21:21; మార్కు 11:23; లూకా 17:6
d మత్త 20:18; లూకా 9:44, 45
e మత్త 16:21; మార్కు 9:31
f నిర్గ 30:13, 14
g 1కొ 10:32; 2కొ 6:3

“విశ్వాసంలేని చెడ్డ* తరమా,[a] ఎంతకాలం నేను
మీతో ఉండాలి? ఎంతకాలం మిమ్మల్ని సహిం
చాలి? ఆ అబ్బాయిని నా దగ్గరికి తీసుకు
రండి” అన్నాడు. **18** అప్పుడు యేసు ఆ చెడ్డ
దూతను* గద్దించాడు, దాంతో ఆ చెడ్డదూత
అతనిలో నుండి బయటికి వచ్చాడు, అతను
వెంటనే బాగయ్యాడు.[b] **19** తర్వాత శిష్యులు
ఒంటరిగా యేసు దగ్గరికి వచ్చి, “ఆ చెడ్డదూతను
మేము ఎందుకు వెళ్లగొట్టలేకపోయాం?” అని
అడిగారు. **20** దానికి యేసు వాళ్లతో ఇలా
అన్నాడు: “మీ అల్పవిశ్వాసం వల్లే. నేను
మీతో నిజంగా చెప్తున్నాను, మీకు ఆవగింజంత
విశ్వాసం ఉండి, ఈ కొండతో, ‘ఇక్కడి నుండి
అక్కడికి వెళ్లు’ అని అంటే, అది వెళ్తుంది; మీకు
ఏదీ అసాధ్యంగా ఉండదు.”[c] **21** *——

**22** వాళ్లు గలిలయలో కలుసుకున్నప్పుడు
యేసు తన శిష్యులతో ఇలా చెప్పాడు: “మానవ
కుమారుడు శత్రువుల చేతికి అప్పగించబడబో
తున్నాడు,[d] **23** వాళ్లు ఆయన్ని చంపుతారు,
కానీ మూడో రోజున ఆయన బ్రతికించబడ
తాడు.”[e] అది విని వాళ్లు చాలా దుఃఖపడ్డారు.

**24** వాళ్లు కపెర్నహూముకు వచ్చాక, ఆలయ
పన్ను* వసూలుచేసే వాళ్లు వచ్చి, “మీ బోధ
కుడు ఆలయ పన్ను కట్టడా?” అని పేతు
రును అడిగారు.[f] **25** దానికి పేతురు, “కడ
తాడు” అని చెప్పాడు. పేతురు ఇంట్లోకి
వచ్చినప్పుడు యేసే ముందుగా మాట్లాడాడు,
ఆయన “సీమోనూ, నీకేమనిపిస్తుంది? భూరా
జులు సుంకాలు, పన్ను* ఎవరి దగ్గర వసూలు
చేస్తారు? తమ పిల్లల దగ్గరా? బయటివాళ్ల
దగ్గరా?” అని అతన్ని అడిగాడు. **26** పేతురు,
“బయటివాళ్ల దగ్గరే” అన్నాడు. అప్పుడు యేసు
అతనితో ఇలా అన్నాడు: “అలాగైతే పిల్లలు పన్ను
కట్టాల్సిన అవసరం లేదు. **27** కానీ మనం
వాళ్లకు అభ్యంతరం కలిగించకుండా ఉండేలా,[g]

**17:17** *లేదా “వక్ర.” **17:18** *పదకోశం చూడండి. **17:21** *అనుబంధం A3 చూడండి. **17:24** *గ్రీకులో ‘ద్విద్రాక్మా నాణెం’ అని ఉంది. అక్ష., “రెండు ద్రాక్మాల నాణెం.” అనుబంధం B14 చూడండి. **17:25** *ఇది ప్రతీ ఒక్కరి మీద విధించే పన్నును సూచిస్తుండవచ్చు.

నువ్వు సముద్రం దగ్గరికి వెళ్లి గాలం వేసి మొదట
చిక్కే చేపను తీసుకో, దాని నోరు తెరిస్తే
ఒక వెండి నాణెం* కనిపిస్తుంది, దాన్ని తీసుకెళ్లి
మనిద్దరి కోసం పన్ను కట్టు."

**18** ఆ సమయంలో శిష్యులు యేసు దగ్గ
రికి వచ్చి, "పరలోక రాజ్యంలో అంద
రికన్నా గొప్పవాడు ఎవరు?" అని అడి
గారు.[a] **2** అప్పుడు ఆయన ఒక చిన్న బాబును
తన దగ్గరికి పిలిచి, వాళ్ల మధ్యలో నిల
బెట్టి, **3** ఇలా అన్నాడు: "నేను మీతో నిజంగా
చెప్తున్నాను, మీరు పరలోక రాజ్యంలోకి వెళ్లా
లంటే మీ మనస్తత్వాన్ని పూర్తిగా మార్చు
కొని చిన్నపిల్లల్లా మారాలి.[b] **4** కాబట్టి ఈ
చిన్న బాబులా తనను తాను తగ్గించుకునేవాడే
పరలోక రాజ్యంలో అందరికన్నా గొప్పవాడు.[c]
**5** నా పేరున ఈ చిన్నపిల్లల్లో ఒకర్ని చేర్చు
కునే వ్యక్తి నన్ను కూడా చేర్చుకుంటున్నాడు.
**6** కానీ ఎవరైతే నామీద విశ్వాసంగల ఈ చిన్న
వాళ్లలో ఒకరు విశ్వాసం కోల్పోవడానికి* కారణ
మౌతారో, అతను మెడకు పెద్ద తిరుగలి రాయి#
కట్టబడి, సముద్రం మధ్యలో పడేయబడడమే
అతనికి మంచిది.[d]

**7** "ప్రజలు పాపం చేయడానికి ఈ లోకం కార
ణమౌతుంది కాబట్టి దానికి శ్రమ! నిజమే, ఇత
రులు పాపం చేయడానికి కారణమయ్యేవి తప్ప
కుండా వస్తాయి, అయితే అవి ఎవరి ద్వారా
వస్తాయో ఆ మనిషికి శ్రమ! **8** కాబట్టి నీ
చెయ్యి గానీ కాలు గానీ నీతో పాపం చేయిస్తుంటే,*
దాన్ని నరికేసి దూరంగా పడేయి.[e] రెండు చేతు
లతో, రెండు కాళ్లతో నిత్యాగ్నిలో# పడేయబ
డడం కన్నా ఒక చెయ్యి, ఒక కాలుతో జీవాన్ని
పొందడం నీకు మంచిది.[f] **9** అంతేకాదు, నీ
కన్ను నీతో పాపం చేయిస్తుంటే,* దాన్ని పీకేసి
దూరంగా పడేయి. రెండు కళ్లతో మండే
గెహెన్నాలో* పడేయబడడం కన్నా ఒక కన్నుతో
జీవాన్ని పొందడం నీకు మంచిది.[a] **10** ఈ
చిన్నవాళ్లలో ఏ ఒక్కర్నీ చిన్నచూపు చూడ
కుండా జాగ్రత్తపడండి. ఎందుకంటే నేను మీతో
చెప్తున్నాను, పరలోకంలోవున్న వీళ్ల దూతలు
పరలోకంలో ఉన్న నా తండ్రి ముఖాన్ని ఎప్పుడూ
చూస్తుంటారు.[b] **11** *——

**12** "మీకేమనిపిస్తుంది? ఒక మనిషికి 100
గొర్రెలు ఉండి వాటిలో ఒకటి తప్పిపోతే,[c] అతను
మిగతా 99 గొర్రెల్ని కొండల మీదే విడిచిపెట్టి
తప్పిపోయిన గొర్రెను వెదకడానికి వెళ్లడా?[d]
**13** అది దొరికినప్పుడు, తప్పిపోని మిగతా 99
గొర్రెల విషయంలో కన్నా ఆ గొర్రె విష
యంలో ఎక్కువ సంతోషిస్తాడని మీతో ఖచ్చి
తంగా చెప్తున్నాను. **14** అదేవిధంగా, ఈ
చిన్నవాళ్లలో ఒక్కరు కూడా నాశనమవ్వడం పర
లోకంలో ఉన్న నా* తండ్రికి ఇష్టంలేదు.[e]

**15** "నీ సహోదరుడు నీ విషయంలో ఏదైనా
పాపం చేస్తే, నువ్వు వెళ్లి, మీరిద్దరు మాత్రమే
ఉన్నప్పుడు అతని తప్పును అతనికి తెలియ
జేయి.*[f] అతను నీ మాట వింటే, నువ్వు నీ
సహోదరుణ్ణి సంపాదించుకున్నట్టే.[g] **16** కానీ
అతను నీ మాట వినకపోతే, నీతోపాటు ఒక
రిద్దర్ని తీసుకెళ్లు. అలా ఇద్దరి లేదా ముగ్గురి
సాక్ష్యం ఆధారంగా* ప్రతీ విషయం నిర్ధారించ
బడుతుంది.[h] **17** అతను వాళ్ల మాట వినక
పోతే, సంఘానికి ఆ విషయం తెలియజేయి.
అతను సంఘం మాట కూడా వినకపోతే, అతన్ని
నీకు అన్యజనుల్లో ఒకడిగా,[i] పన్ను వసూలుచేసే
వాడిగా ఉండనీ.[j]

**18** "నేను మీతో నిజంగా చెప్తున్నాను, మీరు
భూమ్మీద వేటినైనా బంధిస్తే అవి అప్పటికే పరలో
కంలో బంధించబడి ఉంటాయి; మీరు భూమ్మీద
వేటినైనా విప్పితే అవి అప్పటికే పరలోకంలో
విప్పబడి ఉంటాయి. **19** నేను మళ్లీ నిజంగా
మీతో చెప్తున్నాను. భూమ్మీద, మీలో ఇద్దరు
కలిసి ఒక ముఖ్యమైన విషయం గురించి ప్రార్థిం
చాలని అనుకుంటే, పరలోకంలో ఉన్న నా తండ్రి

**18వ అధ్యా.**
a మార్కు 9:33-37; లూకా 9:46-48; లూకా 22:24
b మత్త 19:14; లూకా 18:17; 1పే 2:2
c సామె 15:33; మత్త 20:26; మత్త 23:12; లూకా 9:48; లూకా 14:11; లూకా 22:26; యాకో 4:10; 1పే 5:5
d మార్కు 9:42; లూకా 17:1, 2
e కొలొ 3:5
f మత్త 25:41; మార్కు 9:43-48

**2వ వరుస**
a మత్త 5:22; మత్త 5:29; మార్కు 9:47; రోమా 8:13
b లూకా 1:19; హెబ్రీ 1:7, 14
c 1పే 2:25
d లూకా 15:3-7
e 2పే 3:9
f లేవీ 19:17; సామె 25:8, 9; లూకా 17:3
g యాకో 5:20
h ద్వితీ 19:15; 2కొ 13:1; 1తి 5:19
i యోహా 18:28; అపొ 10:28; అపొ 11:2, 3
j రోమా 16:17; 1కొ 5:11

**17:27** *అక్ష., "ఒక స్టేటర్ నాణెం." ఇది టెట్రాడ్రక్మా అని ఎంచబడుతోంది. అనుబంధం B14 చూడండి. **18:6** *అక్ష., "తడబడడానికి." #లేదా "గాడిదకు కట్టి తిప్పే తిరుగలి రాయి." **18:8, 9** *అక్ష., "నిన్ను తడబడేలా చేస్తుంటే." **18:8** #ఇది శాశ్వత నాశనాన్ని సూచిస్తోంది. పదకోశంలో "గెహెన్నా" చూడండి.

**18:9** *పదకోశం చూడండి. **18:11** *అనుబంధం A3 చూడండి. **18:14** *లేదా "మీ" అయ్యుంటుంది. **18:15** *అక్ష., "అతన్ని గద్దించు." **18:16** *అక్ష., "నోట."

దాన్ని మీకు* దయచేస్తాడు.[a] 20 ఎందుకంటే,
ఎక్కడైతే ఇద్దరు ముగ్గురు నా పేరున కలుసు
కుంటారో[b] అక్కడ నేను వాళ్ల మధ్య ఉంటాను."
21 అప్పుడు పేతురు యేసు దగ్గరికి వచ్చి,
"ప్రభువా, నా సహోదరుడు నా విషయంలో
పాపం చేస్తే నేను ఎన్నిసార్లు అతన్ని క్షమించాలి?
ఏడుసార్లా?" అని అడిగాడు. 22 అందుకు
యేసు అతనితో ఇలా అన్నాడు: "నేను నీతో
చెప్తున్నాను ఏడుసార్లు కాదు, 77 సార్లు.[c]

23 "అందుకే పరలోక రాజ్యాన్ని, తన
దాసుల్ని లెక్క చెప్పమని అడిగిన ఒక రాజుతో
పోల్చవచ్చు. 24 అతను లెక్క చూసుకోవడం
మొదలుపెట్టినప్పుడు, అతనికి 10,000 తలాం
తులు* అప్పు ఉన్న ఒక దాసుణ్ణి అతని దగ్గరికి
తీసుకొచ్చారు. 25 ఆ అప్పు తీర్చే స్తోమత ఆ
దాసుడికి లేకపోవడంతో అతన్ని, అతని భార్యా
పిల్లల్ని, అతనికి ఉన్నవన్నీ అమ్మి అప్పు తీర్చ
మని రాజు ఆజ్ఞాపించాడు.[d] 26 అప్పుడు ఆ
దాసుడు రాజు ఎదుట మోకాళ్లూని, 'నాకు కాస్త
సమయం ఇవ్వు, అప్పంతా తీర్చేస్తాను' అన్నాడు.
27 దాంతో రాజు జాలిపడి ఆ దాసుణ్ణి వదిలే
శాడు, అతని అప్పును రద్దు చేశాడు.[e]
28 అయితే ఆ దాసుడు బయటికి వెళ్లి తనకు
100 దేనారాలు* అప్పు ఉన్న తోటి దాసుణ్ణి
చూసి, గట్టిగా గొంతు పట్టుకొని, 'నా అప్పు
తీర్చేయి' అన్నాడు. 29 అప్పుడు ఆ తోటి
దాసుడు అతని ముందు మోకాళ్లూని, 'నాకు
కాస్త సమయం ఇవ్వు, నీ అప్పు తీర్చేస్తాను'
అని బ్రతిమాలడం మొదలుపెట్టాడు. 30 కానీ
అతను ఒప్పుకోకుండా, తన అప్పు తీర్చేంతవరకు
ఆ దాసుణ్ణి చెరసాలలో వేయించాడు. 31 జరి
గింది చూసినప్పుడు అతని తోటి దాసులు చాలా
బాధపడి, రాజు దగ్గరికి వెళ్లి దాని గురించి
చెప్పారు. 32 అప్పుడు రాజు అతన్ని పిలిపించి
ఇలా అన్నాడు: 'చెడ్డ దాసుడా, నువ్వు నన్ను బ్రతి
మాలినప్పుడు నేను నీ అప్పంతా రద్దు చేశాను.
33 నేను నీమీద కరుణ చూపించినట్టే, నువ్వు
కూడా నీ తోటి దాసుడి మీద కరుణ చూపిం
చాలి కదా?'[a] 34 రాజుకు విపరీతమైన కోపం
వచ్చి, అప్పంతా తీర్చేవరకు అతన్ని చెర
సాలలో ఉంచమని చెరసాల భటులకు అప్పగిం
చాడు. 35 మీలో ప్రతీ ఒక్కరు మీ సహోద
రుణ్ణి మనస్ఫూర్తిగా క్షమించకపోతే నా పరలోక
తండ్రి కూడా మీ విషయంలో అలాగే చేస్తాడు."[b]

**19** యేసు ఈ విషయాలు మాట్లాడడం
ముగించాక, గలిలయ నుండి బయల్దేరి
యొర్దాను నది దాటి యూదయ సరిహద్దులకు*
వచ్చాడు.[c] 2 చాలామంది ప్రజలు ఆయన
వెనక వెళ్లారు, అక్కడ ఆయన రోగుల్ని బాగు
చేశాడు.

3 అప్పుడు పరిసయ్యులు యేసును పరీక్షించ
డానికి ఆయన దగ్గరికి వచ్చి, "ఒక వ్యక్తి
ఏదైనా ఒక కారణాన్ని బట్టి తన భార్యకు విడా
కులు ఇవ్వడం సరైనదేనా?" అని అడిగారు.[d]
4 దానికి యేసు ఇలా చెప్పాడు: "మీరు ఇది
చదవలేదా? దేవుడు మొదట్లో వాళ్లను సృష్టించి
నప్పుడు పురుషునిగా, స్త్రీగా సృష్టించి[e]
5 ఇలా అన్నాడు: 'అందుకే, పురుషుడు తన
అమ్మానాన్నల్ని విడిచిపెట్టి తన భార్యను అంటి
పెట్టుకొని ఉంటాడు, వాళ్లిద్దరూ ఒక్క శరీరంగా
ఉంటారు.'[f] 6 కాబట్టి వాళ్లు ఇక ఇద్దరుగా
కాదుగానీ ఒకే శరీరంగా ఉంటారు. అందుకే
దేవుడు ఒకటి చేసినవాళ్లను* ఏ మనిషీ విడ
దీయకూడదు."[g] 7 అప్పుడు వాళ్లు, "మరైతే
విడాకుల పత్రం ఇచ్చి భార్యను పంపించేయ
మని మోషే ఎందుకు చెప్పాడు?" అని ఆయన్ని
అడిగారు.[h] 8 దానికి యేసు వాళ్లతో ఇలా
అన్నాడు: "మీ హృదయాలు మొద్దుబారిపో
వడం* వల్లే, మీ భార్యలకు విడాకులు ఇవ్వ
డానికి మోషే అనుమతించాడు.[i] అయితే మొదటి
నుండీ అలా లేదు.[j] 9 నేను మీతో చెప్తున్నాను,
లైంగిక పాపం* అనే కారణాన్ని బట్టి కాకుండా తన
భార్యకు విడాకులు ఇచ్చి ఇంకో స్త్రీని పెళ్లి చేసు
కునే ప్రతీ వ్యక్తి వ్యభిచారం చేస్తున్నాడు."[k]

**18వ అధ్యా.**
a మార్కు 11:24 యోహా 14:13 యోహా 16:23, 24 1యో 3:22 1యో 5:14
b 1కొ 5:4, 5
c మత్త 6:12 మార్కు 11:25 లూకా 17:4 ఎఫె 4:32 కొలొ 3:13
d నిర్గ 21:7 లేవీ 25:39 2రా 4:1 నెహె 5:8
e 1యో 1:9

**2వ వరుస**
a యెష 55:7 మత్త 6:12 మత్త 7:12 యాకో 2:13
b మార్కు 11:25 లూకా 17:3 రోమా 2:6 ఎఫె 4:32

**19వ అధ్యా.**
c మార్కు 10:1
d ద్వితీ 24:1 మార్కు 10:2-12
e ఆది 1:27
f ఆది 2:24 ఎఫె 5:31
g 1కొ 7:11
h ద్వితీ 24:1 మత్త 5:31
i మార్కు 10:5
j ఆది 2:24
k మలా 2:14 మత్త 5:32 మార్కు 10:11, 12 రోమా 7:3 1కొ 7:10 హెబ్రీ 13:4

**18:19** *అక్ష., "వాళ్లకు." **18:24** *అప్పట్లో 10,000 తలాంతులు, 6 కోట్ల దేనారాలతో సమానం. అనుబంధం B14 చూడండి. **18:28** *అనుబంధం B14 చూడండి.

**19:1** *లేదా "పొలిమేర్లకు." **19:6** *అక్ష., "దేవుడు ఒక కాడి కిందికి తెచ్చినవాళ్లను." **19:8** *లేదా "కఠినంగా ఉండడం." **19:9** *గ్రీకులో పోర్నియా. పదకోశం చూడండి.

**10** శిష్యులు ఆయనతో, "భార్యాభర్తల మధ్య
ఉండే సంబంధం ఇలాంటిదైతే, పెళ్లి చేసుకోక
పోవడమే మంచిది" అన్నారు. **11** అప్పుడు
యేసు వాళ్లతో ఇలా అన్నాడు: "నేను చెప్పే ఈ
మాటల్ని అందరూ పాటించలేరు, బహుమానం
ఉన్నవాళ్లే పాటిస్తారు.[a] **12** పుట్టడమే నపుంస
కులుగా* పుట్టినవాళ్లు ఉన్నారు, మనుషుల
చేత నపుంసకులుగా చేయబడినవాళ్లు ఉన్నారు,
పరలోక రాజ్యం కోసం తమను తాము నపుంస
కులుగా చేసుకున్నవాళ్లు కూడా ఉన్నారు.
ఈ మాటల్ని పాటించగలిగినవాళ్లను పాటించ
నివ్వండి."#[b]

**13** తర్వాత, యేసు చిన్నపిల్లల మీద చేతులు
ఉంచి ప్రార్థించాలని కొంతమంది వాళ్లను ఆయన
దగ్గరికి తీసుకొచ్చారు. కానీ శిష్యులు వాళ్లను
కోప్పడ్డారు. **14** అయితే యేసు, "చిన్న
పిల్లల్ని నా దగ్గరికి రానివ్వండి, వాళ్లను ఆప
కండి. ఎందుకంటే పరలోక రాజ్యం ఇలాంటి
వాళ్లదే" అని అన్నాడు.[c] **15** తర్వాత ఆయన
వాళ్లమీద చేతులు ఉంచి, అక్కడి నుండి వెళ్లి
పోయాడు.

**16** అప్పుడు ఇదిగో! ఒక యువకుడు యేసు
దగ్గరికి వచ్చి, "బోధకుడా, శాశ్వత జీవితం
పొందాలంటే నేను ఏ మంచిపనులు చేయాలి?"
అని అడిగాడు.[d] **17** అందుకు యేసు, "ఏది
మంచిదని నన్నెందుకు అడుగుతున్నావు? దేవుడు
తప్ప మంచివాళ్లు ఎవ్వరూ లేరు.[e] నువ్వు
శాశ్వత జీవితం పొందాలనుకుంటే దేవుని ఆజ్ఞలు
పాటిస్తూ ఉండు" అని అన్నాడు.[f] **18** అప్పుడు
అతను, "ఏ ఆజ్ఞలు?" అని అడిగాడు. యేసు ఇలా
చెప్పాడు: "హత్య చేయకూడదు,[g] వ్యభిచారం
చేయకూడదు,[h] దొంగతనం చేయకూడదు,[i]
తప్పుడు సాక్ష్యం చెప్పకూడదు,[j] **19** మీ
అమ్మానాన్నల్ని గౌరవించు,[k] నిన్ను నువ్వు ప్రేమిం
చుకున్నట్టు నీ సాటిమనిషిని* ప్రేమించాలి."[l]
**20** దానికి ఆ యువకుడు, "ఇవన్నీ నేను
పాటిస్తూనే ఉన్నాను, ఇంకా ఏమి చేయాలి?"
అని అడిగాడు. **21** అప్పుడు యేసు అతనితో,
"నువ్వు పరిపూర్ణుడివి* అవ్వాలనుకుంటే, వెళ్లి
నీకు ఉన్నవన్నీ అమ్మేసి, ఆ డబ్బును పేదవాళ్లకు
ఇవ్వు. అప్పుడు పరలోకంలో నీకు ఐశ్వర్యం
కలుగుతుంది;[a] నువ్వు వచ్చి నన్ను అనుస
రించు" అని అన్నాడు.[b] **22** ఆ మాటలు
విన్నప్పుడు ఆ యువకుడు దుఃఖపడుతూ
వెళ్లిపోయాడు, ఎందుకంటే అతనికి చాలా ఆస్తి
పాస్తులు ఉన్నాయి. **23** అప్పుడు యేసు తన
శిష్యులతో ఇలా అన్నాడు: "నేను నిజంగా మీతో
చెప్తున్నాను, ధనవంతుడు పరలోక రాజ్యంలోకి
ప్రవేశించడం చాలా కష్టం.[c] **24** నేను మళ్లీ
చెప్తున్నాను, ధనవంతుడు దేవుని రాజ్యంలోకి
ప్రవేశించడం కన్నా సూది రంధ్రం గుండా ఒంటె
దూరడం తేలిక."[d]

**25** ఆ మాట విన్నప్పుడు శిష్యులు చాలా
ఆశ్చర్యపోయి, "అలాగైతే, రక్షణ పొందడం
ఎవరికైనా సాధ్యమేనా?" అని అడిగారు.[e]
**26** అప్పుడు యేసు వాళ్ల కళ్లలోకి చూస్తూ,
"మనుషులకు ఇది అసాధ్యమే, కానీ దేవునికి
అన్నీ సాధ్యమే" అన్నాడు.[f]

**27** అప్పుడు పేతురు, "ఇదిగో! మేము
అన్నీ విడిచిపెట్టి నిన్ను అనుసరించాం. మరి
మాకు ఏం దొరుకుతుంది?" అని అడిగాడు.[g]
**28** అందుకు యేసు వాళ్లతో ఇలా అన్నాడు:
"నేను నిజంగా మీతో చెప్తున్నాను, అన్నీ కొత్తగా
చేయబడినప్పుడు,* మానవ కుమారుడు తన
మహిమగల సింహాసనం మీద కూర్చున్నప్పుడు,
నన్ను అనుసరించిన మీరు 12 సింహాసనాల
మీద కూర్చుని ఇశ్రాయేలు 12 గోత్రాలకు తీర్పు
తీరుస్తారు.[h] **29** నా* కోసం ఇళ్లను గానీ, అన్న
దమ్ముల్ని గానీ, అక్కచెల్లెళ్లను గానీ, అమ్మను
గానీ, నాన్నను గానీ, పిల్లల్ని గానీ, భూముల్ని
గానీ వదులుకున్న ప్రతీ ఒక్కరు వంద రెట్లు
ఎక్కువ పొందుతారు; అంతేకాదు శాశ్వత జీవి
తాన్ని పొందుతారు.#[i]

**30** "అయితే ముందున్న చాలామంది వెనక్కి
వెళ్తారు, వెనక ఉన్న చాలామంది ముందుకు
వస్తారు."[j]

---

**19:12** *పదకోశం చూడండి. #లేదా "పెళ్లి చేసుకోకుండా ఉండగలిగే వాళ్లను అలాగే ఉండనివ్వండి." **19:19** *లేదా "పొరుగువాణ్ణి."

**19:21** *లేదా "సంపూర్ణుడివి." **19:28** *అక్ష., "పునఃసృష్టిలో." **19:29** *అక్ష., "నా పేరు." #అక్ష., "స్వాస్థ్యంగా పొందుతారు."

**19వ అధ్యా.**

a 1కొ 7:7
b 1కొ 7:32, 38
c మత్త 18:3; లూకా 18:16
d మార్కు 10:17-22
e మార్కు 10:18
f లేవీ 18:5
g నిర్గ 20:13
h ద్వితీ 5:18
i నిర్గ 20:15
j నిర్గ 20:16; ద్వితీ 5:20
k నిర్గ 20:12; ద్వితీ 5:16
l లేవీ 19:18; మత్త 22:39; మార్కు 12:31; రోమా 13:9

**2వ వరుస**

a మత్త 6:20
b లూకా 12:33; లూకా 18:22; ఫిలి 3:7
c మార్కు 10:23; లూకా 18:24; 1తి 6:10
d మార్కు 10:25; లూకా 18:25
e మార్కు 10:26, 27; లూకా 18:26, 27
f యోబు 42:2
g మార్కు 10:28; లూకా 5:11; లూకా 18:28; ఫిలి 3:8
h దాని 7:14; మత్త 20:21; లూకా 22:28-30; 1కొ 6:2; ప్రక 20:4
i మార్కు 10:29, 30; లూకా 18:29, 30; హెబ్రీ 10:34
j మత్త 20:16; మార్కు 10:31; లూకా 13:30

**20** “ఎందుకంటే పరలోక రాజ్యం, తన
ద్రాక్షతోటలో పనివాళ్లను కూలికి
పెట్టుకోవడానికి తెల్లవారుజామునే బయల్దేరిన
ద్రాక్షతోట యజమానిలా ఉంది.[a] **2** అతను
రోజుకు ఒక దేనారం* ఇస్తానని చెప్పి పనివాళ్లను
తన ద్రాక్షతోటలోకి పంపించాడు. **3** ఉదయం
దాదాపు 9 గంటలకు* అతను మళ్లీ బయటికి
వెళ్లినప్పుడు, పని దొరకక సంతలో నిలబడివున్న
కొంతమందిని చూసి **4** వాళ్లతో, ‘మీరు కూడా
నా ద్రాక్షతోటలోకి వెళ్లండి, మీకు ఎంత ఇవ్వాలో
అంత ఇస్తాను’ అని చెప్పాడు. **5** దాంతో వాళ్లు
వెళ్లారు. అతను మధ్యాహ్నం దాదాపు 12 గంట
లకు* అలాగే దాదాపు 3 గంటలకు# మళ్లీ
బయటికి వెళ్లి అలాగే చేశాడు. **6** చివరికి
సాయంత్రం దాదాపు 5 గంటలకు* కూడా అతను
బయటికి వెళ్లి, అక్కడ ఖాళీగా నిలబడివున్న
కొంతమందిని చూసి, ‘మీరు పనిచేయకుండా
రోజంతా ఎందుకు ఇక్కడ నిలబడివున్నారు?’
అని అడిగాడు. **7** అందుకు వాళ్లు, ‘మమ్మల్ని
ఎవరూ పనిలో పెట్టుకోలేదు’ అని చెప్పారు;
అప్పుడు అతను, ‘మీరు కూడా నా ద్రాక్షతోటలోకి
వెళ్లండి’ అన్నాడు.

**8** “సాయంత్రం అయినప్పుడు ద్రాక్షతోట
యజమాని తన గృహనిర్వాహకుడితో, ‘పని
వాళ్లను పిలిచి, చివర్లో వచ్చినవాళ్లతో మొద
లుపెట్టి, మొదట వచ్చినవాళ్ల వరకు అంద
రికీ వాళ్లవాళ్ల కూలి ఇవ్వు’[b] అని చెప్పాడు.
**9** సాయంత్రం 5 గంటలకు పనికి కుదిరిన
వాళ్లు వచ్చినప్పుడు ఒక్కొక్కరికి ఒక్కో దేనారం*
ఇచ్చారు. **10** కాబట్టి రోజంతా పనిచేసిన
వాళ్లు తమకు ఎక్కువ కూలి వస్తుందని అను
కున్నారు. కానీ వాళ్లకు కూడా ఒక్క దేనారమే*
ఇచ్చారు. **11** వాళ్లు అది తీసుకుని ద్రాక్ష
తోట యజమాని మీద సణగడం మొదలుపెట్టి,
**12** ‘చివర్లో వచ్చిన వీళ్లు ఒక్క గంటే పనిచే
శారు; అయినా రోజంతా ఎండలో కష్టపడి పని
చేసిన మాకు, వాళ్లకు ఒకే కూలి ఇచ్చావు!’
అన్నారు. **13** కానీ ఆ యజమాని వాళ్లలో ఒక
రితో ఇలా అన్నాడు: ‘స్నేహితుడా, నేను
నీకు అన్యాయం చేయలేదే. నువ్వు నా దగ్గర
ఒక దేనారానికి* ఒప్పుకున్నావు కదా? **14** నీ
కూలి తీసుకుని వెళ్లు. చివర్లో వచ్చిన వీళ్లకు
కూడా, నీకు ఇచ్చినంతే ఇవ్వాలని నేను అను
కుంటున్నాను. **15** నా డబ్బుతో నాకు నచ్చి
నట్టు చేసే హక్కు నాకు లేదా? నేను మంచి
వాడిగా* ఉన్నందుకు నీకు ఈర్ష్యగా# ఉందా?’[a]
**16** అలా, ముందున్నవాళ్లు వెనక్కి వెళ్తారు, వెన
కున్నవాళ్లు ముందుకు వస్తారు.”[b]

**17** వాళ్లు యెరూషలేముకు వెళ్తుండగా,
దారిలో యేసు తన 12 మంది శిష్యుల్ని పక్కకు
తీసుకెళ్లి ఇలా చెప్పాడు:[c] **18** “ఇదిగో! మనం
యెరూషలేముకు వెళ్తున్నాం. అక్కడ మానవ
కుమారుడు ముఖ్య యాజకులకు, శాస్త్రులకు
అప్పగించబడతాడు. వాళ్లు ఆయనకు మరణశిక్ష
విధిస్తారు;[d] **19** ఆయన్ని ఎగతాళి చేసి, కొర
డాలతో కొట్టి, కొయ్య మీద వేలాడదీయడానికి
అన్యజనులకు అప్పగిస్తారు.[e] కానీ మూడో
రోజున ఆయన మళ్లీ బ్రతికించబడతాడు.”[f]

**20** అప్పుడు, జెబెదయి కుమారుల తల్లి[g]
యేసును ఒక విషయం అడగాలని, తన
ఇద్దరు కుమారులతో ఆయన దగ్గరికి వచ్చి వంగి
నమస్కారం చేసింది.[h] **21** యేసు ఆమెను,
“నీకు ఏం కావాలి?” అని అడిగాడు. ఆమె, “నీ
రాజ్యంలో నా ఇద్దరు కుమారుల్లో ఒకర్ని నీ కుడి
వైపు, ఒకర్ని నీ ఎడమవైపు కూర్చోబెట్టుకో” అని
అంది.[i] **22** అందుకు యేసు, “మీరేమి అడు
గుతున్నారో మీకు తెలియట్లేదు. నేను తాగబో
తున్న గిన్నెలోది మీరు తాగగలరా?” అని అడి
గాడు.[j] వాళ్లు, “మేము తాగగలం” అన్నారు.
**23** అప్పుడు యేసు, “నా గిన్నెలోది మీరు
ఖచ్చితంగా తాగుతారు,[k] కానీ నా కుడివైపు
గానీ, నా ఎడమవైపు గానీ కూర్చోబెట్టుకోవడం
నా చేతుల్లో లేదు, నా తండ్రి ఎవరి కోసం
వాటిని సిద్ధం చేశాడో వాళ్లే ఆ స్థానాల్లో కూర్చుం
టారు” అని వాళ్లతో అన్నాడు.

---

**20:2, 9, 10, 13** *అనుబంధం B14 చూడండి. **20:3** *అక్ష., “దాదాపు మూడో గంట అప్పుడు.” **20:5** *అక్ష., “దాదాపు ఆరో గంట అప్పుడు.” #అక్ష., “దాదాపు తొమ్మిదో గంట అప్పుడు.” **20:6** *అక్ష., “దాదాపు పదకొండో గంట అప్పుడు.”

**20:15** *లేదా “ఉదారంగా.” #అక్ష., “నీ కన్ను చెడ్డగా.”

---

**20వ అధ్యా.**
a మత్త 21:33
b లేవీ 19:13; ద్వితీ 24:14, 15

**2వ వరుస**
a మత్త 6:23
b మార్కు 10:31; లూకా 13:30
c మార్కు 10:32; లూకా 18:31
d మత్త 16:21; లూకా 9:22; లూకా 18:32, 33
e మత్త 27:31; యోహా 19:1
f మత్త 17:22, 23; మత్త 28:6; అపొ 10:40; 1కొ 15:4
g మత్త 4:21; మత్త 27:55, 56
h మార్కు 10:35-40
i మత్త 19:28
j మత్త 26:39; మార్కు 10:38; మార్కు 14:36; యోహా 18:11
k అపొ 12:2; రోమా 8:17; 2కొ 1:7; ప్రక 1:9

**24** మిగతా పదిమంది ఆ విషయం గురించి
విన్నప్పుడు, వాళ్లు ఆ ఇద్దరు అన్నదమ్ముల మీద
మండిపడ్డారు.[a] **25** కానీ యేసు వాళ్లను దగ్గ
రికి పిలిచి ఇలా అన్నాడు: “దేశాల పరిపాలకులు
ప్రజల మీద అధికారం చెలాయిస్తారనీ, వాళ్లలో
గొప్పవాళ్లు వాళ్లమీద పెత్తనం చేస్తారనీ మీకు
తెలుసు కదా. **26** కానీ మీలో అలా ఉండ
కూడదు;[b] మీలో గొప్పవాడిగా ఉండాలనుకునే
వాడు మీకు సేవకుడిగా ఉండాలి,[c] **27** మీలో
అందరికన్నా ముఖ్యమైన స్థానంలో ఉండాలనుకు
నేవాడు మీకు దాసుడిగా ఉండాలి. **28** అలాగే
మానవ కుమారుడు కూడా ఇతరులతో సేవ
చేయించుకోవడానికి రాలేదు కానీ ఇతరులకు
సేవచేయడానికి,[d] ఎంతోమంది కోసం విమోచన
క్రయధనంగా* తన ప్రాణాన్ని అర్పించడానికి
వచ్చాడు.”[e]

**29** వాళ్లు యెరికో నుండి వెళ్తుండగా చాలా
మంది ప్రజలు ఆయన వెనక వెళ్లారు.
**30** అప్పుడు ఇదిగో! దారి పక్కన కూర్చొనివున్న
ఇద్దరు గుడ్డివాళ్లు యేసు ఆ దారిలో వెళ్తున్నాడని
విని, “ప్రభువా, దావీదు కుమారుడా, మమ్మల్ని
కరుణించు!” అని కేకలు వేశారు.[f] **31** కానీ
ప్రజలు వాళ్లను నిశ్శబ్దంగా ఉండమని గద్దిం
చారు; అయినా వాళ్లు ఇంకా గట్టిగా, “ప్రభువా,
దావీదు కుమారుడా, మమ్మల్ని కరుణించు!” అని
అరిచారు. **32** అప్పుడు యేసు ఆగి, వాళ్లను
పిలిచి, “మీ కోసం నన్ను ఏం చేయమం
టారు?” అని అడిగాడు. **33** వాళ్లు, “ప్రభువా,
మాకు చూపు తెప్పించు” అన్నారు. **34** యేసు
జాలిపడి వాళ్ల కళ్లను ముట్టుకున్నాడు,[g] వెంటనే
వాళ్లకు చూపు తిరిగొచ్చింది; దాంతో వాళ్లు
ఆయన్ని అనుసరించారు.

**21** వాళ్లు యెరూషలేము దగ్గర్లోకి వచ్చి
నప్పుడు, ఒలీవల కొండ మీదున్న బేత్ఫ
గేలో ఆగారు. అప్పుడు యేసు ఇద్దరు శిష్యుల్ని
పంపిస్తూ,[h] **2** వాళ్లకు ఇలా చెప్పాడు: “కని
పించే ఆ గ్రామానికి వెళ్లండి. మీరు అక్కడికి
వెళ్లగానే కట్టేసివున్న ఒక గాడిద, దానితోపాటు
దాని పిల్ల మీకు కనిపిస్తాయి. వాటిని విప్పి నా
దగ్గరికి తీసుకురండి. **3** ఎవరైనా మిమ్మల్ని
అడిగితే, ‘ఇవి ప్రభువుకు కావాలి’ అని మీరు
చెప్పాలి, అప్పుడు అతను వెంటనే వాటిని పంపిం
చేస్తాడు.”

**4** ప్రవక్త ద్వారా చెప్పబడిన ఈ మాటలు
నెరవేరడానికే అలా జరిగింది: **5** “‘ఇదిగో!
నీ రాజు సౌమ్యుడిగా,[a] గాడిద మీద, అవును
గాడిద పిల్ల మీద కూర్చొని నీ దగ్గరికి వస్తు
న్నాడు’ అని సీయోను కూతురితో చెప్పండి.”[b]

**6** కాబట్టి శిష్యులు వెళ్లి యేసు చెప్పినట్టే
చేశారు.[c] **7** వాళ్లు గాడిదను, దాని పిల్లను
తీసుకొచ్చి వాటిమీద తమ పైవస్త్రాలు వేశారు;
యేసు వాటిమీద కూర్చున్నాడు.[d] **8** ప్రజల్లో
చాలామంది తమ పైవస్త్రాలు దారిలో పరి
చారు,[e] ఇంకొంతమంది చెట్ల కొమ్మల్ని నరికి
వాటిని దారిలో పరుస్తూ వచ్చారు. **9** అంతే
కాదు ఆయన ముందు, వెనక వెళ్తున్న
ప్రజలు, “దేవా, దావీదు కుమారుణ్ణి కాపాడు![f]
యెహోవా* పేరున వస్తున్న ఈయన దీవించ
బడాలి![g] అత్యున్నత స్థలాల్లో నివసించే దేవా,
ఈయన్ని కాపాడు!” అని అరుస్తూ ఉన్నారు.[h]

**10** ఆయన యెరూషలేములోకి వచ్చినప్పుడు
నగరమంతా అల్లరల్లరిగా ఉంది, అందరూ
“ఈయన ఎవరు?” అని అంటూ ఉన్నారు.
**11** ప్రజలు, “ఈయన ప్రవక్త అయిన యేసు,[i]
గలిలయలోని నజరేతుకు చెందినవాడు!” అని
చెప్తూ ఉన్నారు.

**12** యేసు ఆలయంలోకి ప్రవేశించి, ఆల
యంలో అమ్మేవాళ్లను, కొనేవాళ్లను అందర్నీ
బయటికి వెళ్లగొట్టాడు; డబ్బులు మార్చేవాళ్ల
బల్లల్ని, పావురాలు అమ్మేవాళ్ల బల్లల్ని తలకిం
దులుగా పడేశాడు.[j] **13** ఆయన వాళ్లతో ఇలా
అన్నాడు: “‘నా మందిరం ప్రార్థన మందిరమని
పిలవబడుతుంది’ అని లేఖనాలు చెప్తున్నాయి.[k]
కానీ మీరు దాన్ని దోపిడీదొంగల గుహగా
మారుస్తున్నారు.”[l] **14** ఆయన ఆలయంలో
ఉన్నప్పుడు గుడ్డివాళ్లు, కుంటివాళ్లు ఆయన దగ్గ
రికి వచ్చారు, ఆయన వాళ్లను బాగుచేశాడు.

**15** యేసు చేసిన అద్భుతాల్ని, “దేవా, దావీదు
కుమారుణ్ణి కాపాడు” అని ఆలయంలో పిల్లలు*

**20వ అధ్యా.**
a మార్కు 10:41-45; లూకా 22:24
b 2కొ 1:24; 1పే 5:3
c మత్త 18:4; మార్కు 10:43, 44; లూకా 22:26
d లూకా 22:27; యోహా 13:14; ఫిలి 2:7
e యెష 53:11; 1తి 2:5, 6; తీతు 2:13, 14; హెబ్రీ 9:28
f మార్కు 10:46-52; లూకా 18:35-43
g మత్త 9:29

**21వ అధ్యా.**
h మార్కు 11:1-3

**2వ వరుస**
a మత్త 11:29
b యెష 62:11; జెక 9:9
c లూకా 19:32-35
d 1రా 1:38, 40; యోహా 12:14, 15
e లూకా 19:36-38
f మత్త 9:27
g కీర్త 118:25, 26; యోహా 12:13
h మార్కు 11:9, 10
i మత్త 21:46; లూకా 7:16; లూకా 24:19
j మార్కు 11:15, 16; లూకా 19:45; యోహా 2:15
k యెష 56:7
l యిర్మీ 7:11; మార్కు 11:17; యోహా 2:16

20:28 *పదకోశం చూడండి.

21:9 *అనుబంధం A5 చూడండి. 21:15 *అక్ష., “బాలురు.”

అరవడాన్ని[a] చూసినప్పుడు ముఖ్య యాజకు
లకు, శాస్త్రులకు చాలా కోపం వచ్చింది;[b]
**16** వాళ్లు ఆయన్ని, "వీళ్లు ఏమంటున్నారో
వింటున్నావా?" అని అడిగారు. అందుకు
యేసు, "వింటున్నాను. 'పిల్లలు, చంటిబిడ్డలు
నిన్ను స్తుతించేలా చేశావు' అనే మాటల్ని మీరు
ఎప్పుడూ చదవలేదా?" అని వాళ్లతో అన్నాడు.[c]
**17** తర్వాత ఆయన ఆ నగరం నుండి బేతని
యకు వెళ్లి, ఆ రాత్రి అక్కడే ఉన్నాడు.[d]

**18** పొద్దున్నే నగరానికి తిరిగొస్తున్నప్పుడు
ఆయనకు ఆకలేసింది.[e] **19** దారిలో ఆయన
ఒక అంజూర చెట్టును చూసి దాని దగ్గరికి
వెళ్లాడు, అయితే దానికి ఆకులు తప్ప ఇంకేమీ
లేవు.[f] అప్పుడు ఆయన ఆ చెట్టుతో, "ఇంకె
ప్పుడూ నీకు పండ్లు రావు" అన్నాడు.[g] వెంటనే ఆ
అంజూర చెట్టు ఎండిపోయింది. **20** అది చూసి
నప్పుడు శిష్యులు చాలా ఆశ్చర్యపోయి, "ఆ
అంజూర చెట్టు ఇంత త్వరగా ఎలా ఎండిపో
యింది?" అని అడిగారు.[h] **21** అప్పుడు యేసు
వాళ్లతో ఇలా అన్నాడు: "నేను నిజంగా మీతో
చెప్తున్నాను, మీకు విశ్వాసం ఉంటే, మీరు సందే
హపడకపోతే ఆ అంజూర చెట్టుకు నేను చేసిన
దాన్ని మీరు కూడా చేయగలుగుతారు; అంతే
కాదు మీరు ఈ కొండతో, 'నువ్వు లేచి సముద్రంలో
పడిపో' అని చెప్పినా అది జరుగుతుంది.[i]
**22** విశ్వాసంతో మీరు వేటికోసం ప్రార్థిస్తారో
అవన్నీ పొందుతారు."[j]

**23** ఆ తర్వాత ఆయన ఆలయంలోకి వెళ్లి
బోధిస్తుండగా ముఖ్య యాజకులు, ప్రజల
పెద్దలు ఆయన దగ్గరికి వచ్చి, "నువ్వు ఏ అధి
కారంతో ఇవి చేస్తున్నావు? ఈ అధికారం నీకు
ఎవరిచ్చారు?" అని అడిగారు.[k] **24** అప్పుడు
యేసు వాళ్లతో ఇలా అన్నాడు: "నేను కూడా
మిమ్మల్ని ఒక విషయం అడుగుతాను. దానికి
మీరు జవాబు చెప్తే, నేను కూడా ఏ అధికారంతో
ఇవి చేస్తున్నానో మీకు చెప్తాను. **25** బాప్తిస్మ
మిచ్చే అధికారం యోహానుకు ఎవరు ఇచ్చారు?
దేవుడా,* మనుషులా?" అప్పుడు వాళ్లలో
వాళ్లు ఇలా మాట్లాడుకున్నారు: "మనం 'దేవుడు
ఇచ్చాడు' అని చెప్తే, 'మరి మీరు ఎందుకు
అతన్ని నమ్మలేదు?' అంటాడు.[l] **26** ఒకవేళ
మనం, 'మనుషులు ఇచ్చారు' అని చెప్తే, ప్రజలు
మనల్ని ఏం చేస్తారో? ఎందుకంటే యోహాను
ఒక ప్రవక్త అని వాళ్లందరూ నమ్ముతున్నారు."
**27** కాబట్టి వాళ్లు యేసుతో, "మాకు తెలీదు" అని
చెప్పారు. దానికి యేసు వాళ్లతో, "ఏ
అధికారంతో ఇవి చేస్తున్నానో నేను కూడా మీకు
చెప్పను" అన్నాడు.

**28** "మీకేమనిపిస్తుంది? ఒకతనికి ఇద్దరు
కుమారులు ఉన్నారు. అతను పెద్ద కుమారుడి
దగ్గరికి వెళ్లి, 'బాబూ, ఈ రోజు ద్రాక్షతోటలోకి
వెళ్లి పనిచేయి' అని చెప్పాడు. **29** అందుకు
ఆ పెద్ద కుమారుడు, 'నేను వెళ్లను' అన్నాడు,
కానీ తర్వాత మనసు మార్చుకుని* వెళ్లాడు.
**30** తండ్రి చిన్న కుమారుడి దగ్గరికి వెళ్లి
అదే మాట చెప్పాడు. అతను, 'వెళ్తాను
నాన్నా' అన్నాడు కానీ వెళ్లలేదు. **31** ఈ ఇద్ద
రిలో ఎవరు తండ్రి ఇష్టాన్ని చేశారు?" అప్పుడు
వాళ్లు, "పెద్ద కుమారుడు" అని చెప్పారు. యేసు
వాళ్లతో ఇలా అన్నాడు: "నేను నిజంగా మీతో
చెప్తున్నాను, పన్ను వసూలుచేసే వాళ్లు, వేశ్యలు
మీకంటే ముందు దేవుని రాజ్యంలోకి వెళ్తారు.
**32** ఎందుకంటే యోహాను, నీతి మార్గాన్ని
బోధిస్తూ మీ దగ్గరికి వచ్చాడు, కానీ మీరు
అతన్ని నమ్మలేదు. అయితే పన్ను వసూలు
చేసే వాళ్లు, వేశ్యలు అతన్ని నమ్మారు;[a] మీరు
అది చూసి కూడా పశ్చాత్తాపపడలేదు, అతన్ని
నమ్మలేదు.

**33** "ఇంకో ఉదాహరణ* వినండి: ఒక ద్రాక్ష
తోట యజమాని ద్రాక్షతోట నాటించి,[b] చుట్టూ
కంచె వేయించాడు; ఒక ద్రాక్షతొట్టి తొలిపిం
చాడు, కాపలా కోసం బురుజు కట్టించాడు;[c]
ఆ తర్వాత దాన్ని కౌలుకిచ్చి వేరే దేశానికి వెళ్లిపో
యాడు.[d] **34** కోతకాలం దగ్గర పడినప్పుడు,
పంటలో తనకు రావాల్సిన భాగాన్ని తీసుకు
రావడానికి అతను తన దాసుల్ని ఆ రైతుల
దగ్గరికి పంపించాడు. **35** అయితే, ఆ రైతులు
అతని దాసుల్ని పట్టుకుని ఒకర్ని కొట్టారు, ఇంకొ
కర్ని చంపారు, మరొకర్ని రాళ్లతో కొట్టారు.[e]
**36** అతను మళ్లీ వేరే దాసుల్ని, అంతకుముందు

**21వ అధ్యా.**
a మత్త 21:9
b మార్కు 11:18; లూకా 19:39, 40
c కీర్త 8:2
d మార్కు 11:11; లూకా 21:37; యోహా 11:1
e మార్కు 11:12
f లూకా 13:6
g మత్త 3:10; మార్కు 11:13, 14
h మార్కు 11:20, 21
i మత్త 17:20; లూకా 17:6
j మార్కు 11:24; లూకా 11:9; యోహా 14:13; యాకో 1:5; 1యో 3:22
k మార్కు 11:27-33; లూకా 20:1-8
l మత్త 21:32; మార్కు 11:30, 31; లూకా 7:29, 30

**2వ వరుస**
a లూకా 3:12; లూకా 7:29, 30
b యెష 5:7
c యెష 5:2
d మార్కు 12:1-9; లూకా 20:9-16
e నెహె 9:26

21:25 *అక్ష., "పరలోకమా."

21:29 *లేదా "బాధపడి." 21:33 *లేదా "ఉప మానం."

కన్నా ఎక్కువమందిని పంపించాడు. కానీ ఆ
రైతులు వాళ్ల విషయంలో కూడా అలాగే చేశారు.[a]
37 చివరికి తన కుమారుణ్ణి వాళ్ల దగ్గరికి
పంపించాడు; అతను, ‘వాళ్లు నా కుమారుణ్ణి
గౌరవిస్తారు’ అని అనుకున్నాడు. 38 అయితే
కుమారుణ్ణి చూసినప్పుడు ఆ రైతులు, ‘ఇతను
వారసుడు.[b] రండి, ఇతన్ని చంపేసి, ఇతని
ఆస్తిని సొంతం చేసుకుందాం!’ అని చెప్పుకున్నారు.
39 కాబట్టి వాళ్లు అతన్ని పట్టుకొని, ద్రాక్షతోట
బయటికి తోసేసి చంపేశారు.[c] 40 మరి ఆ
ద్రాక్షతోట యజమాని వచ్చినప్పుడు ఆ రైతుల్ని
ఏం చేస్తాడు?” 41 అప్పుడు వాళ్లు ఆయనతో,
“వాళ్లు చెడ్డవాళ్లు కాబట్టి అతను వాళ్లను దారు
ణంగా చంపేసి, కోతకాలం వచ్చినప్పుడు పంటలో
తనకు రావాల్సిన భాగాన్ని తనకు ఇచ్చే వేరే
రైతులకు ఆ ద్రాక్షతోటను కౌలుకిస్తాడు” అని
చెప్పారు.

42 యేసు వాళ్లతో ఇలా అన్నాడు: “ ‘కట్టేవాళ్లు
వద్దనుకున్న రాయి ముఖ్యమైన మూలరాయి*
అయింది.[d] ఇది యెహోవా# వల్ల జరిగింది, ఇది
మన కళ్లకు ఆశ్చర్యంగా ఉంది’ అనే మాటను
మీరు లేఖనాల్లో ఎప్పుడూ చదవలేదా?[e]
43 అందుకే నేను మీతో చెప్తున్నాను, దేవుడు
తన రాజ్యాన్ని మీ దగ్గర నుండి తీసేసి, రాజ్యా
నికి తగిన ఫలాలు ఫలించే జనానికి ఇస్తాడు.
44 అంతేకాదు, ఆ రాయి మీద పడే వ్యక్తి ముక్క
లుముక్కలు అయిపోతాడు.[f] ఆ రాయి ఎవరి
మీద పడుతుందో వాళ్లను అది నలగ్గొడుతుంది.”[g]

45 ముఖ్య యాజకులు, పరిసయ్యులు
ఆయన చెప్పిన ఉదాహరణలు విన్నప్పుడు,
ఆయన తమ గురించే మాట్లాడుతున్నాడని
వాళ్లకు అర్థమైంది.[h] 46 వాళ్లు ఆయన్ని పట్టు
కోవాలని* అనుకున్నారు, కానీ ప్రజలు ఆయన్ని
ప్రవక్తగా చూస్తున్నారు[i] కాబట్టి వాళ్లకు భయ
పడ్డారు.

**22** యేసు మళ్లీ ఉదాహరణలు* ఉపయో
గిస్తూ ఇలా అన్నాడు: 2 “పరలోక
రాజ్యాన్ని, తన కుమారుడి పెళ్లి విందు ఏర్పాటు
చేసిన రాజుతో[a] పోల్చవచ్చు. 3 పెళ్లి విందుకు
ఆహ్వానించబడిన వాళ్లను పిలవడానికి రాజు తన
దాసుల్ని పంపించాడు, కానీ వాళ్లు రావడానికి
ఇష్టపడలేదు.[b] 4 అతను మళ్లీ వేరే దాసుల్ని
పంపిస్తూ ఇలా అన్నాడు: ‘ “ఇదిగో! నేను విందు
సిద్ధం చేశాను. ఎద్దులు, కొవ్విన జంతువులు వధిం
చబడ్డాయి, అంతా సిద్ధంగా ఉంది. పెళ్లి విందుకు
రండి” అని వాళ్లకు చెప్పండి.’ 5 కానీ ఆహ్వా
నించబడిన వాళ్లు దాన్ని లెక్కచేయకుండా ఒక
తను తన పొలానికి, ఇంకొకతను తన వ్యాపారం
చూసుకోవడానికి వెళ్లిపోయారు;[c] 6 మిగతా
వాళ్లు ఆ దాసుల్ని పట్టుకొని కొట్టి, చంపేశారు.

7 “దాంతో రాజుకు చాలా కోపమొచ్చి, తన
సైన్యాల్ని పంపి ఆ హంతకుల్ని చంపించి,
వాళ్ల నగరాన్ని తగలబెట్టించాడు.[d] 8 తర్వాత
రాజు తన దాసులకు ఇలా చెప్పాడు: ‘పెళ్లి విందు
సిద్ధంగా ఉంది, కానీ ఆహ్వానించబడిన వాళ్లు
అందుకు అర్హులుకారు.[e] 9 కాబట్టి, మీరు
నగరం బయట దారుల్లోకి వెళ్లి, ఎవరు కని
పిస్తే వాళ్లను ఈ విందుకు పిలవండి.’[f] 10 ఆ
దాసులు రాజు చెప్పినట్టే వెళ్లి, మంచివాళ్లు చెడ్డ
వాళ్లు అనే తేడా లేకుండా కనిపించిన వాళ్లం
దర్నీ ఆహ్వానించారు; దాంతో పెళ్లి జరుగుతున్న
ఇల్లంతా భోజనం చేసేవాళ్లతో నిండిపోయింది.

11 “రాజు తన అతిథుల్ని చూడడానికి వచ్చి
నప్పుడు, పెళ్లి వస్త్రం వేసుకోకుండా వచ్చిన ఒక
వ్యక్తి కనిపించాడు. 12 రాజు అతన్ని, ‘నువ్వు
పెళ్లి వస్త్రం వేసుకోకుండా లోపలికి ఎలా
వచ్చావు?’ అని అడిగాడు. కానీ అతని దగ్గర
జవాబు లేదు. 13 అప్పుడు రాజు తన సేవ
కులకు ఇలా చెప్పాడు: ‘ఇతని కాళ్లూచేతులు
కట్టేసి బయట చీకట్లో పారేయండి. అక్కడే అతను
ఏడుస్తూ, పళ్లు కొరుక్కుంటూ ఉంటాడు.’

14 “ఆహ్వానించబడిన వాళ్లు చాలామంది,
కానీ ఎంచుకోబడినవాళ్లు కొందరే.”

15 తర్వాత పరిసయ్యులు వెళ్లి, ఆయన
మాటల్లో తప్పు పట్టుకోవడానికి కుట్రపన్నారు.[g]
16 కాబట్టి వాళ్లు తమ శిష్యుల్ని, అలాగే హేరోదు
అనుచరుల్ని*[h] ఆయన దగ్గరికి పంపించి, ఇలా
అడిగించారు: “బోధకుడా, నువ్వు ఎప్పుడూ

21:42 *అక్ష., “మూలకు తల.” #అనుబంధం A5 చూడండి. 21:46 *లేదా “బంధించాలని.” 22:1 *లేదా “ఉపమానాలు.”

22:16 *లేదా “మద్దతుదారుల్ని.”

**21వ అధ్యా.**
a 2ది 36:15; అపొ 7:52; హెబ్రీ 11:32, 37
b హెబ్రీ 1:2
c అపొ 2:23; అపొ 3:15
d యెష 28:16; లూకా 20:17; అపొ 4:11; రోమా 9:33; ఎఫె 2:20; 1పే 2:7
e కీర్త 118:22, 23; మార్కు 12:10, 11
f యెష 8:14; 1పే 2:7, 8
g లూకా 20:18
h మార్కు 12:12; లూకా 20:19
i మత్త 21:11; యోహా 7:40

**2వ వరుస**

**22వ అధ్యా.**
a లూకా 14:16; ప్రక 19:9
b లూకా 14:17, 18
c లూకా 14:18, 19
d దాని 9:26
e అపొ 13:45, 46
f మత్త 21:43; లూకా 14:23
g మార్కు 12:13-17; లూకా 20:20-26
h మార్కు 3:6

సత్యమే మాట్లాడతావనీ, దేవుని మార్గం గురిం
చిన సత్యాన్ని బోధిస్తావనీ మాకు తెలుసు. నువ్వు
ఎవరి మెప్పూ కోరవని కూడా మాకు తెలుసు,
ఎందుకంటే నువ్వు మనుషుల హోదా పట్టించు
కోవు. **17** అయితే మాకు ఒక విషయం చెప్పు,
కైసరుకు పన్ను* కట్టడం న్యాయమా, కాదా?"#
**18** యేసు వాళ్ల చెడ్డ ఆలోచనల్ని పసిగట్టి ఇలా
అన్నాడు: "వేషధారులారా, మీరు ఎందుకు నన్ను
పరీక్షిస్తున్నారు? **19** పన్ను కట్టే నాణేన్ని నాకు
చూపించండి." అప్పుడు వాళ్లు ఒక దేనారాన్ని*
తీసుకొచ్చి చూపించారు. **20** ఆయన, "దీని
మీదున్న బొమ్మ, పేరు ఎవరివి?" అని వాళ్లను
అడిగాడు. **21** వాళ్లు, "కైసరువి" అన్నారు.
అప్పుడు ఆయన వాళ్లతో, "అయితే కైసరువి కైస
రుకు చెల్లించండి, కానీ దేవునివి దేవునికి చెల్లిం
చండి" అని చెప్పాడు.[a] **22** అది విన్నప్పుడు
వాళ్లు ఎంతో ఆశ్చర్యపోయి, ఆయన్ని వదిలేసి
వెళ్లిపోయారు.

**23** తర్వాత అదే రోజున, పునరుత్థానం లేదని
చెప్పే* సద్దూకయ్యులు[b] ఆయన దగ్గరికి వచ్చి
ఇలా అడిగారు:[c] **24** "బోధకుడా, 'ఒక వ్యక్తి
పిల్లలు లేకుండా చనిపోతే, అతని సహోదరుడు
అతని భార్యను పెళ్లి చేసుకొని అతని కోసం
పిల్లల్ని కనాలి' అని మోషే చెప్పాడు.[d] **25** మా
మధ్య ఏడుగురు అన్నదమ్ములు ఉండేవాళ్లు.
వాళ్లలో మొదటివాడు ఒకామెను పెళ్లి చేసు
కొని, పిల్లలు లేకుండానే చనిపోయాడు. తర్వాత
అతని తమ్ముడు ఆమెను పెళ్లి చేసుకున్నాడు.
**26** రెండోవాడు, మూడోవాడు అలా ఏడో
వాడి వరకు అలాగే జరిగింది. **27** చివరికి
ఆమె కూడా చనిపోయింది. **28** ఆ ఏడుగురూ
ఆమెను పెళ్లి చేసుకున్నారు కదా, మరి చని
పోయినవాళ్లు మళ్లీ బ్రతికినప్పుడు ఆమె ఎవరికి
భార్యగా ఉంటుంది?"

**29** అప్పుడు యేసు వాళ్లతో ఇలా అన్నాడు:
"మీకు లేఖనాలూ తెలియవు, దేవుని శక్తీ తెలీదు.
అందుకే మీరు పొరబడుతున్నారు; **30** పున
రుత్థానమైనప్పుడు స్త్రీలు గానీ పురుషులు గానీ
పెళ్లి చేసుకోరు, వాళ్లు పరలోకంలోని దేవదూ
తల్లా ఉంటారు.[a] **31** మృతుల పునరుత్థానం
విషయానికొస్తే, దేవుడు మీతో అన్న ఈ మాటల్ని
మీరు చదవలేదా? **32** 'నేను అబ్రాహాముకు
దేవుణ్ణి, ఇస్సాకుకు దేవుణ్ణి, యాకోబుకు దేవుణ్ణి'
అని ఆయన అన్నాడు.[b] ఆయన చనిపోయిన
వాళ్లకు కాదు, బ్రతికున్నవాళ్లకే దేవుడు."[c]
**33** అది విన్నప్పుడు ప్రజలు ఆయన బోధకు
ఎంతో ఆశ్చర్యపోయారు.[d]

**34** ఆయన సద్దూకయ్యుల నోళ్లు మూయించా
డని తెలుసుకుని పరిసయ్యులంతా ఒక గుంపుగా
ఆయన దగ్గరికి వచ్చారు. **35** వాళ్లలో ధర్మ
శాస్త్రంలో ఆరితేరిన ఒకతను ఆయన్ని పరీ
క్షిస్తూ ఇలా అడిగాడు: **36** "బోధకుడా, ధర్మ
శాస్త్రంలో అన్నిటికన్నా ముఖ్యమైన ఆజ్ఞ ఏది?"[e]
**37** ఆయన అతనితో ఇలా అన్నాడు: " 'నువ్వు
నీ దేవుడైన యెహోవాను* నీ నిండు హృద
యంతో, నీ నిండు ప్రాణంతో,# నీ నిండు మన
సుతో ప్రేమించాలి.'[f] **38** ఇదే అన్నిటికన్నా
ముఖ్యమైన ఆజ్ఞ, మొదటిది కూడా. **39** రెండో
ఆజ్ఞ కూడా దాని లాంటిదే. అదేమిటంటే,
'నిన్ను నువ్వు ప్రేమించుకున్నట్టు నీ సాటిమని
షిని* ప్రేమించాలి.'[g] **40** ఈ రెండు ఆజ్ఞలే
మొత్తం ధర్మశాస్త్రానికి, ప్రవక్తల పుస్తకాలకు
ఆధారం."[h]

**41** పరిసయ్యులు ఇంకా అక్కడే ఉన్నప్పుడు
యేసు వాళ్లను ఇలా అడిగాడు:[i] **42** "క్రీస్తు
గురించి మీరు ఏమనుకుంటున్నారు? ఆయన
ఎవరి కుమారుడు?" అందుకు వాళ్లు, "దావీదు
కుమారుడు" అన్నారు.[j] **43** అప్పుడు ఆయన
వాళ్లను ఇలా అడిగాడు: "మరైతే పవిత్రశక్తి
ప్రేరణతో ఈ మాటలు రాస్తున్నప్పుడు దావీదు[k]
ఆయన్ని ప్రభువు అని ఎందుకు అన్నాడు:
**44** 'యెహోవా* నా ప్రభువుతో ఇలా చెప్పాడు:
"నేను నీ శత్రువుల్ని నీ పాదాల కింద ఉంచేవరకు
నువ్వు నా కుడిపక్కన కూర్చో." '[l] **45** దావీదు
క్రీస్తును ప్రభువు అని అంటున్నాడు కదా, అలాం

**22వ అధ్యా.**
a దాని 3:17, 18; మలా 3:8; మార్కు 12:17; లూకా 20:25; లూకా 23:2; రోమా 13:7
b అపొ 4:1, 2; అపొ 23:8
c మార్కు 12:18-23; లూకా 20:27-33
d ఆది 38:7, 8; ద్వితీ 25:5, 6; రూతు 1:11; రూతు 3:13

**2వ వరుస**
a లూకా 20:35, 36
b నిర్గ 3:6
c లూకా 20:37, 38; రోమా 4:17
d మార్కు 11:18
e మార్కు 12:28
f ద్వితీ 6:5; ద్వితీ 10:12; యెహో 22:5; మార్కు 12:30; లూకా 10:27
g లేవీ 19:18; మార్కు 12:31; లూకా 10:27; కొలొ 3:14; యాకో 2:8; 1పే 1:22
h రోమా 13:10; గల 5:14
i మార్కు 12:35-37; లూకా 20:41-44
j యోహా 7:42
k 2స 23:2
l కీర్త 110:1; అపొ 2:34, 35; 1కొ 15:25; హెబ్రీ 1:13; హెబ్రీ 10:12, 13

**22:17** *ఇది ప్రతీ ఒక్కరి మీద విధించే పన్నును సూచిస్తుండవచ్చు. #లేదా "సరైనదా, కాదా?" **22:19** *అనుబంధం B14 చూడండి. **22:23** *లేదా "చనిపోయినవాళ్లు మళ్లీ బ్రతుకుతారనే బోధను నమ్మని."

**22:37, 44** *అనుబంధం A5 చూడండి. **22:37** #పదకోశం చూడండి. **22:39** *లేదా "పొరుగు వాణ్ణి."

టప్పుడు క్రీస్తు దావీదుకు కుమారుడు ఎలా
అవుతాడు?”[a] **46** యేసు అడిగిన ప్రశ్నకు
ఒక్కరు కూడా జవాబు చెప్పలేకపోయారు. ఇక
ఆ రోజు నుండి ఎవ్వరూ ఆయన్ని ప్రశ్నించే
సాహసం చేయలేదు.

**23** తర్వాత యేసు ప్రజలతో, తన శిష్యు
లతో మాట్లాడుతూ ఇలా అన్నాడు:
**2** “శాస్త్రులు, పరిసయ్యులు మోషే పీఠం మీద
కూర్చున్నారు. **3** కాబట్టి వాళ్లు మీకు చెప్పే
వన్నీ చేయండి, కానీ వాళ్లు చేసినట్టు చేయ
కండి. ఎందుకంటే వాళ్లు చెప్తారు కానీ చెప్పేవా
టిని పాటించరు.[b] **4** వాళ్లు పెద్దపెద్ద బరువులు
కట్టి ప్రజల భుజాల మీద పెడతారు[c] కానీ
తమ వేలితో కూడా వాటిని లేపడానికి ఇష్టప
డరు.[d] **5** వాళ్లు చేసేవన్నీ మనుషులకు కని
పించాలనే చేస్తారు.[e] ఉదాహరణకు, వాళ్లు రక్ష
రేకుల్లా ధరించే లేఖనాల పెట్టెల్ని పెద్దవి
చేసుకుంటారు,[f] తమ వస్త్రాల అంచుల్ని
పొడుగ్గా చేస్తారు.[g] **6** వాళ్లకు విందుల్లో ప్రత్యేక
స్థానాలు, సమాజమందిరాల్లో ముందువరుస*
స్థానాలు కావాలి.[h] **7** సంతల్లో నమస్కారాలు
పెట్టించుకోవడం, బోధకుడా* అని పిలిపించు
కోవడం వాళ్లకు ఇష్టం. **8** మీరు మాత్రం
బోధకులు అని పిలిపించుకోకూడదు, ఎందుకంటే
ఒక్కడే మీ బోధకుడు,[i] మీరంతా సహోదరులు.
**9** అంతేకాదు భూమ్మీద ఎవర్నీ మీరు తండ్రీ
అని పిలవద్దు.* ఒక్కడే మీ తండ్రి,[j] ఆయన పర
లోకంలో ఉన్నాడు. **10** అలాగే, మీరు నాయ
కులు అని కూడా పిలిపించుకోవద్దు. ఎందుకంటే
క్రీస్తు ఒక్కడే మీ నాయకుడు. **11** మీలో గొప్ప
వాడు మీకు సేవకుడిగా ఉండాలి.[k] **12** తనను
తాను గొప్ప చేసుకునే వ్యక్తి తగ్గించబడతాడు.[l]
తనను తాను తగ్గించుకునే వ్యక్తి గొప్ప చేయబ
డతాడు.[m]

**13** “వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యు
లారా మీకు శ్రమ! ఎందుకంటే మనుషులు ప్రవే
శించకుండా మీరు పరలోక రాజ్యం తలుపులు
మూసేస్తారు; మీరు లోపలికి వెళ్లరు, వెళ్లేవాళ్లను
కూడా వెళ్లనివ్వరు.[a] **14** *——

**15** “వేషధారులైన[b] శాస్త్రులారా, పరి
సయ్యులారా మీకు శ్రమ! ఎందుకంటే ఒక
వ్యక్తిని మీ మతంలో కలుపుకోవడానికి మీరు
సముద్రాన్ని, భూమిని చుట్టి వస్తారు. అతను మీ
మతంలో చేరినప్పుడు, అతన్ని మీకన్నా రెండు
రెట్లు ఎక్కువగా గెహెన్నాకు* అర్హునిగా చేస్తారు.

**16** “గుడ్డి మార్గదర్శకులారా,[c] మీకు శ్రమ!
ఎందుకంటే మీరు, ‘ఎవరైనా ఆలయం మీద
ఒట్టు పెట్టుకుంటే ఫర్లేదు కానీ, ఆలయంలోని
బంగారం మీద ఒట్టు పెట్టుకుంటే మాత్రం దాన్ని
నిలబెట్టుకోవాలి’ అని చెప్తారు.[d] **17** తెలివి
తక్కువ మనుషులారా, గుడ్డివాళ్లారా! నిజానికి
ఏది గొప్పది? బంగారమా? లేక దాన్ని పవిత్ర
పర్చిన ఆలయమా? **18** అంతేకాదు మీరు,
‘ఎవరైనా బలిపీఠం మీద ఒట్టు పెట్టుకుంటే ఫర్లేదు
కానీ, ఆ బలిపీఠంపై ఉన్న అర్పణ మీద ఒట్టు
పెట్టుకుంటే మాత్రం దాన్ని నిలబెట్టుకోవాలి’ అని
చెప్తారు. **19** గుడ్డివాళ్లారా! నిజానికి ఏది
గొప్పది? అర్పణా? లేక ఆ అర్పణను పవిత్ర
పర్చే బలిపీఠమా? **20** కాబట్టి, ఎవరైనా బలి
పీఠం మీద ఒట్టు పెట్టుకుంటే అతను దానిమీద,
అలాగే దానిమీదున్న వాటన్నిటి మీద ఒట్టు
పెట్టుకున్నట్టే; **21** అలాగే, ఎవరైనా ఆలయం
మీద ఒట్టు పెట్టుకుంటే అతను దానిమీద,
దానిలో నివసించే దేవుని మీద ఒట్టు పెట్టు
కున్నట్టే;[e] **22** అంతేకాదు, ఎవరైనా పరలోకం
మీద ఒట్టు పెట్టుకుంటే అతను దేవుని సింహా
సనం మీద, దానిపైన కూర్చున్న దేవుని మీద ఒట్టు
పెట్టుకున్నట్టే.

**23** “వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యు
లారా మీకు శ్రమ! ఎందుకంటే మీరు పుదీనలో,
సోపులో, జీలకర్రలో పదోవంతు ఇస్తారు;[f] కానీ
ధర్మశాస్త్రంలోని మరింత ప్రాముఖ్యమైన విష
యాల్ని అంటే న్యాయాన్ని,[g] కరుణను,[h] నమ్మ
కత్వాన్ని పట్టించుకోరు. పదోవంతు ఇవ్వడం
అవసరమే కానీ, వేరే విషయాల్ని అశ్రద్ధ
చేయకూడదు.[i] **24** గుడ్డి మార్గదర్శకులారా![j]

**22వ అధ్యా.**
a మార్కు 12:37

**23వ అధ్యా.**
b మలా 2:7, 8
c మత్త 11:28
d లూకా 11:46
e మత్త 6:1, 2
f ద్వితీ 6:6, 8
g సం 15:38, 39
h మార్కు 12:38, 39; లూకా 11:43; లూకా 14:7, 10; లూకా 20:46
i యోహా 13:13
j మత్త 6:9
k మత్త 20:26; మార్కు 9:35; లూకా 22:26
l సామె 16:18
m సామె 29:23; మత్త 18:4; లూకా 14:11; రోమా 12:3; 1పే 5:5

**2వ వరుస**
a లూకా 11:52
b మత్త 6:2; లూకా 12:56
c మత్త 15:14
d మత్త 5:34, 35
e 1రా 8:13
f లేవీ 27:30
g మీకా 6:8; యోహా 7:24
h మత్త 9:13; మత్త 12:7
i లూకా 11:42
j మత్త 15:14

23:6 *లేదా “శ్రేష్ఠమైన.” 23:7 *అక్ష., “రబ్బీ.” 23:9 *ఇక్కడ “తండ్రి” అనే పదాన్ని ఒక మతపరమైన బిరుదుగా మనుషులకు ఉపయోగించడాన్ని యేసు ఖండించాడు.

23:14 *అనుబంధం A3 చూడండి. 23:15 *పద కోశం చూడండి.

మీరు దోమను[a] వడగడతారు, కానీ ఒంటెను[b]
మింగేస్తారు.
25 “వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యు
లారా మీకు శ్రమ! ఎందుకంటే మీరు బయ
టికి శుభ్రంగా కనిపించి లోపల మురికిగా ఉన్న
గిన్నెల్లాంటివాళ్లు.[c] లోపల మీరు అత్యాశతో*[d]
నిండివున్నారు, అదుపులేని కోరికలు తీర్చు
కోవడంలో మునిగిపోయారు.[e] 26 గుడ్డి పరి
సయ్యుడా, గిన్నెల్ని ముందు లోపల శుభ్రం చేయి,
అప్పుడు అవి బయట కూడా శుభ్రమౌతాయి.
27 “వేషధారులైన[f] శాస్త్రులారా, పరి
సయ్యులారా మీకు శ్రమ! ఎందుకంటే మీరు
సున్నం కొట్టిన సమాధుల లాంటివాళ్లు.[g] అవి
బయటికి అందంగా కనిపిస్తాయి కానీ లోపల
చనిపోయినవాళ్ల ఎముకలతో, అన్నిరకాల అప
విత్రతతో నిండివుంటాయి. 28 అలాగే మీరు
కూడా బయటికి నీతిమంతుల్లా కనిపిస్తారు
కానీ లోపల వేషధారణతో, అక్రమంతో నిండి
వున్నారు.[h]
29 “వేషధారులైన శాస్త్రులారా, పరి
సయ్యులారా మీకు శ్రమ! ఎందుకంటే మీరు
ప్రవక్తల సమాధులు కడుతూ, నీతిమంతుల
సమాధుల్ని* అలంకరిస్తూ, 30 ‘మేము మా
పూర్వీకుల కాలంలో జీవించివుంటే, ప్రవక్తల
రక్తం చిందించడంలో వాళ్లతో చెయ్యి కలిపే
వాళ్లం కాదు’ అని అంటారు. 31 అలా అనడం
ద్వారా, మీరు ప్రవక్తల్ని చంపినవాళ్ల పిల్ల
లని మీ మీద మీరే సాక్ష్యం చెప్పుకుంటున్నారు.[i]
32 సరే, మీ పూర్వీకులు మిగిల్చిన పాపాల్ని
మీరు పూర్తిచేయండి.
33 “సర్పాల్లారా, విషసర్పాల పిల్లలారా,[j]
గెహెన్నా* తీర్పును తప్పించుకొని మీరు ఎక్క
డికి పారిపోతారు?[k] 34 అందుకే నేను మీ
దగ్గరికి ప్రవక్తల్ని, జ్ఞానుల్ని, ఉపదేశకుల్ని[l]
పంపిస్తున్నాను.[m] మీరు వాళ్లలో కొంతమం
దిని చంపి,[n] కొయ్యలకు వేలాడదీస్తారు; ఇంకొం
తమందిని మీ సమాజమందిరాల్లో కొరడాలతో
కొడతారు,[o] ఒక ఊరి నుండి ఇంకో ఊరికి
తరుముతూ హింసిస్తారు.[a] 35 దానివల్ల, నీతి
మంతుడైన హేబెలు రక్తంతో[b] మొదలుపెట్టి, ఆల
యానికీ బలిపీఠానికీ మధ్య మీరు చంపిన బర
కీయ కుమారుడైన జెకర్యా రక్తం[c] వరకు,
భూమ్మీద చిందించబడిన నీతిమంతులందరి రక్తం
మీ మీదికి వస్తుంది. 36 నేను నిజంగా మీతో
చెప్తున్నాను, ఇవన్నీ ఈ తరంవాళ్ల మీదికి
వస్తాయి.
37 “యెరూషలేమా, యెరూషలేమా, నువ్వు
ప్రవక్తల్ని చంపుతూ, నీ దగ్గరికి పంపబడిన
వాళ్లను రాళ్లతో కొడుతూ ఉన్నావు.[d] కోడి తన
పిల్లల్ని రెక్కల చాటున చేర్చుకున్నట్టు, నేను
ఎన్నోసార్లు నీ పిల్లల్ని చేర్చుకోవాలని అనుకు
న్నాను! కానీ అది నీకు ఇష్టంలేదు.[e]
38 ఇదిగో! నీ ఇల్లు* నీకే వదిలేయబడింది.#[f]
39 నేను నీతో చెప్తున్నాను, ‘యెహోవా* పేరున
వస్తున్న ఈయన దీవించబడాలి!’[g] అని నువ్వు
చెప్పే వరకు ఇక నన్ను చూడవు.”

**24** యేసు ఆలయం నుండి వెళ్లిపోతుం
డగా, ఆయన శిష్యులు ఆలయ కట్ట
డాలు చూపించడానికి ఆయన దగ్గరికి వచ్చారు.
2 అప్పుడు యేసు వాళ్లతో ఇలా అన్నాడు: “మీరు
ఇవన్నీ చూస్తున్నారు కదా? నేను నిజంగా మీతో
చెప్తున్నాను, రాయి మీద రాయి అనేదే లేకుండా
ఇవి పడగొట్టబడతాయి.”[h]
3 ఆయన ఒలీవల కొండ మీద కూర్చొని
ఉన్నప్పుడు శిష్యులు ఏకాంతంగా ఆయన దగ్గ
రికి వచ్చి, “ఇవి ఎప్పుడు జరుగుతాయి? నీ
ప్రత్యక్షతకు,*[i] ఈ వ్యవస్థ# ముగింపుకు సూచన
ఏమిటి? మాతో చెప్పు” అని అడిగారు.[j]
4 అప్పుడు యేసు వాళ్లకు ఇలా చెప్పాడు:
“ఎవరూ మిమ్మల్ని తప్పుదారి పట్టించకుండా
చూసుకోండి.[k] 5 ఎందుకంటే చాలామంది నా
పేరుతో వచ్చి, ‘నేనే క్రీస్తును’ అని చెప్పుకుంటూ
ఎంతోమందిని తప్పుదారి పట్టిస్తారు. 6 మీరు
యుద్ధాల గురించి, యుద్ధ వార్తల గురించి
వింటారు. అప్పుడు మీరు కంగారుపడకుండా

23:25 *లేదా “దోపుడుసొమ్ముతో.” 23:29 *లేదా “స్మారక సమాధుల్ని.” 23:33; 24:3 *పద కోశం చూడండి.

23:38 *అంటే, ఆలయం. #లేదా “నిర్మానుష్యంగా వదిలేయబడింది” అయ్యుంటుంది. 23:39 *అనుబంధం A5 చూడండి. 24:3 #లేదా “యుగం.” పద కోశం చూడండి.

**23వ అధ్యా.**
a లేవీ 11:23
b లేవీ 11:4
c మార్కు 7:3, 4
d మార్కు 12:38, 40
e లూకా 11:39
f లూకా 12:56
g లూకా 11:44; అపొ 23:3
h లూకా 16:15
i అపొ 7:52; హెబ్రీ 11:32, 37
j మత్త 3:7; మత్త 12:34; లూకా 3:7
k లూకా 12:5
l మత్త 13:52
m లూకా 11:49-51
n అపొ 7:59
o అపొ 5:40; 2కొ 11:24

**2వ వరుస**
a లూకా 21:12
b ఆది 4:8, 10
c 2ది 24:20-22
d యోహా 8:59; హెబ్రీ 11:32, 37
e లూకా 19:41, 42
f 1రా 9:7, 8; యిర్మీ 22:5; మత్త 21:43; లూకా 21:20
g కీర్త 118:26

**24వ అధ్యా.**
h లూకా 19:44; లూకా 21:5, 6
i మత్త 24:27; మత్త 24:37-39
j మత్త 13:39; మత్త 28:20; మార్కు 13:3, 4
k లూకా 21:8

చూసుకోండి. ఎందుకంటే ఇవన్నీ జరగాలి, కానీ
అంతం అప్పుడే రాదు.[a]

**7** "ఒక దేశం మీద మరో దేశం, ఒక
రాజ్యం మీద మరో రాజ్యం దాడిచేస్తాయి.[b]
ఒక ప్రాంతం తర్వాత ఇంకో ప్రాంతంలో ఆహార
కొరతలు,[c] భూకంపాలు వస్తాయి.[d] **8** ఇవన్నీ
పురిటినొప్పుల లాంటి వేదనలకు ఆరంభం.

**9** "అప్పుడు ప్రజలు మిమ్మల్ని హింసించి,[e]
చంపుతారు.[f] మీరు నా శిష్యులుగా ఉన్నందుకు
అన్నిదేశాల ప్రజలు మిమ్మల్ని ద్వేషిస్తారు.[g]
**10** అంతేకాదు చాలామంది దేవుని మీద విశ్వా
సాన్ని కోల్పోతారు; ఒకరినొకరు అప్పగించుకుం
టారు, ద్వేషించుకుంటారు. **11** చాలామంది
అబద్ధ ప్రవక్తలు పుట్టుకొచ్చి, ఎంతోమందిని
తప్పుదారి పట్టిస్తారు;[h] **12** చెడుతనం పెరిగి
పోవడం వల్ల ఎక్కువమంది ప్రేమ చల్లారి
పోతుంది. **13** కానీ అంతం వరకు సహిం
చినవాళ్లే* రక్షించబడతారు.[i] **14** అన్నిదేశాల
ప్రజలకు సాక్ష్యంగా ఉండేలా,* ఈ రాజ్య సువార్త
భూమంతటా ప్రకటించబడుతుంది.[j] ఆ తర్వాత
అంతం వస్తుంది.

**15** "కాబట్టి దానియేలు ప్రవక్త చెప్పినట్టు,
నాశనాన్ని కలగజేసే అసహ్యమైన వస్తువు
పవిత్ర స్థలంలో ఉండడం మీరు చూసినప్పుడు[k]
(చదివే వ్యక్తి వివేచన ఉపయోగించాలి),
**16** యూదయలో ఉన్నవాళ్లు కొండలకు పారి
పోవడం మొదలుపెట్టాలి. **17** డాబా మీదున్న
వ్యక్తి ఇంట్లో నుండి వస్తువులు తెచ్చుకోవడానికి
కిందికి దిగకూడదు. **18** పొలంలో ఉన్న
వ్యక్తి తన పైవస్త్రం తెచ్చుకోవడానికి వెనక్కి
రాకూడదు. **19** ఆ రోజుల్లో గర్భిణులకు,
పాలిచ్చే స్త్రీలకు శ్రమ! **20** మీరు చలికాలం
లోనో, విశ్రాంతి రోజునో పారిపోవాల్సి రాకూడ
దని ప్రార్థిస్తూ ఉండండి; **21** ఎందుకంటే,
అప్పుడు మహాశ్రమ వస్తుంది.[l] లోకం పుట్టిన
దగ్గర నుండి ఇప్పటివరకు అలాంటి శ్రమ
రాలేదు, మళ్లీ రాదు కూడా.[m] **22** నిజానికి,
ఆ రోజులు తగ్గించబడకపోతే ఒక్కరు కూడా
తప్పించుకోలేరు; అయితే, ఎంచుకోబడినవాళ్ల
కోసం ఆ రోజులు తగ్గించబడతాయి.[n]

**24:13** *లేదా "సహించేవాళ్లే." **24:14** *లేదా "అన్నిదేశాల ప్రజలు వినేలా."

**23** "ఎవరైనా మీతో, 'ఇదిగో! క్రీస్తు ఇక్కడ
ఉన్నాడు,' 'అదిగో! అక్కడ ఉన్నాడు' అని అంటే
నమ్మకండి. **24** ఎందుకంటే అబద్ధ క్రీస్తులు,
అబద్ధ ప్రవక్తలు[a] పుట్టుకొచ్చి సాధ్యమైతే ఎంచు
కోబడినవాళ్లను కూడా మోసం చేయడానికి
గొప్పగొప్ప సూచనలు, అద్భుతాలు చేస్తారు.[b]
**25** ఇదిగో! నేను మిమ్మల్ని ముందే హెచ్చ
రిస్తున్నాను. **26** కాబట్టి ప్రజలు మీతో,
'ఇదిగో! ఆయన ఎడారిలో ఉన్నాడు' అని అంటే
అక్కడికి వెళ్లకండి; 'ఇదిగో! ఆయన రహస్య
స్థలంలో ఉన్నాడు' అంటే నమ్మకండి. **27** ఆకా
శంలో మెరుపు తూర్పు దిక్కున మొదలై పడ
మటి దిక్కు వరకు మెరిసినట్టే మానవ కుమా
రుడి ప్రత్యక్షత* కూడా ఉంటుంది. **28** శవం
ఎక్కడ ఉంటే గద్దలు అక్కడ పోగౌతాయి.[c]

**29** "ఆ రోజుల శ్రమ ముగిసిన వెంటనే
సూర్యుడు చీకటిమయమౌతాడు,[d] చంద్రుడు
తన వెలుగు ఇవ్వడు, నక్షత్రాలు ఆకాశం నుండి
రాలిపోతాయి, ఆకాశంలోని శక్తులు కదిలించ
బడతాయి.[e] **30** అప్పుడు మానవ కుమారుడి
సూచన ఆకాశంలో కనిపిస్తుంది. భూమ్మీదున్న
అన్నిదేశాల* ప్రజలు దుఃఖంతో గుండెలు బాదు
కుంటారు;[f] మానవ కుమారుడు శక్తితో, గొప్ప
మహిమతో ఆకాశ మేఘాల మీద రావడం వాళ్లు
చూస్తారు.[g] **31** ఆయన గొప్ప బాకా శబ్దంతో
తన దూతల్ని పంపిస్తాడు. ఆ దూతలు ఆయన
ఎంచుకున్న వాళ్లను* ఆకాశం ఈ చివర నుండి
ఆ చివర వరకు నాలుగు దిక్కుల నుండి సమకూ
రుస్తారు.[h]

**32** "అంజూర చెట్టు ఉదాహరణను* గమనిం
చండి. ఆ చెట్టు కొమ్మలు పచ్చగా, లేతగా తయారై
చిగురించగానే ఎండాకాలం దగ్గరపడిందని మీకు
తెలుస్తుంది.[i] **33** అదేవిధంగా, ఇవన్నీ జర
గడం మీరు చూసినప్పుడు ఆయన దగ్గర్లోనే
అంటే గుమ్మం దగ్గరే ఉన్నాడని తెలుసుకోండి.[j]
**34** నేను నిజంగా మీతో చెప్తున్నాను, ఇవన్నీ
జరిగే వరకు ఈ తరం అస్సలు గతించిపోదు.
**35** ఆకాశం, భూమి గతించిపోతాయి కానీ నా
మాటలు ఎప్పటికీ నిలిచివుంటాయి.[k]

**24:27** *పదకోశం చూడండి. **24:30** *అక్ష., "అన్ని గోత్రాల." **24:31** *లేదా "తనవాళ్లను." **24:32** *లేదా "ఉపమానాన్ని."

**24వ అధ్యా.**

a లూకా 21:9
b ప్రక 6:4
c అపొ 11:28 ప్రక 6:6
d మార్కు 13:8
e అపొ 11:19 ప్రక 2:10
f అపొ 7:59 అపొ 12:1, 2 ప్రక 6:11
g మత్త 10:17, 22 లూకా 21:12, 13 యోహా 15:21 2తి 3:12
h మత్త 7:15 1తి 4:1 2పే 2:1
i మార్కు 13:13 లూకా 21:19 హెబ్రీ 10:36
j మత్త 9:35 మత్త 28:19, 20 ప్రక 14:6
k దాని 9:27 దాని 11:31 దాని 12:11 మార్కు 13:14-18 లూకా 21:20
l లూకా 21:23 ప్రక 7:14
m దాని 12:1
n మార్కు 13:20

**2వ వరుస**

a మత్త 7:15 2పే 2:1
b మత్త 7:22, 23 2థె 2:9
c లూకా 17:37
d యోవే 2:31
e లూకా 21:25, 26
f ప్రక 1:7
g దాని 7:13 మత్త 26:64 మార్కు 13:26
h మార్కు 13:27
i మార్కు 13:28-31
j యాకో 5:8, 9
k లూకా 21:33

**36** “ఆ రోజు గురించి, ఆ గంట గురించి
ఎవ్వరికీ తెలీదు.[a] పరలోకంలోని దూతలకు
గానీ, కుమారుడికి గానీ తెలీదు; తండ్రికి
మాత్రమే తెలుసు.[b] **37** మానవ కుమారుడి
ప్రత్యక్షత* నోవహు రోజుల్లాగే ఉంటుంది.[c]
**38** జలప్రళయానికి ముందున్న కాలంలో
ప్రజలు తింటూ, తాగుతూ, పెళ్లిళ్లు చేసుకుంటూ
ఉన్నారు; నోవహు ఓడలోకి వెళ్లే రోజు వరకు
వాళ్లు అలాగే చేశారు.[d] **39** జలప్రళయం
వచ్చి వాళ్లందర్నీ కొట్టుకొనిపోయే వరకు[e] వాళ్లు
ఏమీ పట్టించుకోలేదు. మానవ కుమారుడి ప్రత్య
క్షత కూడా అలాగే ఉంటుంది. **40** అప్పుడు
ఇద్దరు మనుషులు పొలంలో ఉంటారు; ఒకరు
తీసుకెళ్లబడతారు, ఇంకొకరు వదిలేయబడ
తారు. **41** ఇద్దరు స్త్రీలు తిరుగలి విసురుతూ
ఉంటారు; ఒకామె తీసుకెళ్లబడుతుంది, ఇంకొ
కామె వదిలేయబడుతుంది.[f] **42** కాబట్టి అప్ర
మత్తంగా ఉండండి, ఎందుకంటే మీ ప్రభువు ఏ
రోజు వస్తున్నాడో మీకు తెలీదు.[g]

**43** “అయితే ఈ విషయం గుర్తుపెట్టుకోండి,
రాత్రి ఏ సమయంలో* దొంగ వస్తున్నాడో[h] ఇంటి
యజమానికి ముందే తెలిస్తే, అతను మెలకు
వగా ఉండి ఆ దొంగను ఇంట్లో చొరబడనివ్వడు.[i]
**44** కాబట్టి మీరు కూడా సిద్ధంగా ఉండండి.[j]
ఎందుకంటే, మీరు అనుకోని సమయంలో*
మానవ కుమారుడు వస్తున్నాడు.

**45** “తన ఇంట్లోని సేవకులకు తగిన సమ
యంలో ఆహారం పెట్టేలా యజమాని వాళ్లమీద
నియమించిన నమ్మకమైన, బుద్ధిగల* దాసుడు
నిజంగా ఎవరు?[k] **46** యజమాని వచ్చి ఆ
దాసుడు అలా చేస్తూ ఉండడం చూస్తే, ఆ దాసుడు
సంతోషంగా ఉంటాడు![l] **47** నేను నిజంగా
మీతో చెప్తున్నాను, ఆయన ఆ దాసుణ్ణి తన ఆస్తి
అంతటి మీద నియమిస్తాడు.

**48** “కానీ ఒకవేళ ఆ దాసుడు చెడ్డవాడై, ‘నా
యజమాని ఆలస్యం చేస్తున్నాడు’ అని తన హృద
యంలో అనుకొని[m] **49** తన తోటి దాసుల్ని
కొడుతూ, తాగుబోతులతో కలిసి తింటూ
తాగుతూ ఉంటే, **50** ఆ దాసుడు ఎదురుచూ
డని రోజున అతనికి తెలియని సమయంలో*
యజమాని వచ్చి[a] **51** అతన్ని అతి కఠినంగా
శిక్షిస్తాడు, వేషధారుల మధ్య అతన్ని ఉంచుతాడు.
అక్కడే అతను ఏడుస్తూ, పళ్లు కొరుక్కుంటూ
ఉంటాడు.[b]

**25** “అంతేకాదు పరలోక రాజ్యాన్ని,
దీపాలు పట్టుకొని[c] పెళ్లికుమారుణ్ణి
కలవడానికి వెళ్లిన పదిమంది కన్యలతో
పోల్చవచ్చు.[d] **2** వాళ్లలో ఐదుగురు బుద్ధిలేని
వాళ్లు, ఐదుగురు బుద్ధిగల* వాళ్లు.[e] **3** బుద్ధి
లేని కన్యలు దీపాలు తీసుకెళ్లారు కానీ అద
నంగా నూనె తీసుకెళ్లలేదు. **4** అయితే బుద్ధి
గల కన్యలు దీపాలతో పాటు బుడ్డీల్లో
నూనె కూడా తీసుకెళ్లారు. **5** పెళ్లికుమారుడు
ఆలస్యం చేసేసరికి ఆ కన్యలందరూ కునికి
పాట్లు పడి, నిద్రపోయారు. **6** సరిగ్గా మధ్య
రాత్రి, ‘పెళ్లికుమారుడు వచ్చేస్తున్నాడు! ఆయన్ని
కలవడానికి వెళ్లండి’ అనే కేక వినిపించింది.
**7** అప్పుడు కన్యలందరూ లేచి తమ దీపాలు
సిద్ధం చేసుకున్నారు.[f] **8** బుద్ధిలేని కన్యలు,
‘మా దీపాలు ఆరిపోయేలా ఉన్నాయి, మీ దగ్గ
రున్న నూనెలో కొంచెం మాకు ఇవ్వండి’ అని
బుద్ధిగల కన్యల్ని అడిగారు. **9** అప్పుడు బుద్ధి
గల కన్యలు, ‘ఈ నూనె మనందరికీ సరిపో
దేమో. మీరు నూనె అమ్మేవాళ్ల దగ్గరికి వెళ్లి
కొనుక్కోండి’ అన్నారు. **10** వాళ్లు కొనుక్కోవ
డానికి వెళ్తుండగా పెళ్లికుమారుడు వచ్చేశాడు.
సిద్ధంగా ఉన్న కన్యలు అతనితో కలిసి పెళ్లి
విందు కోసం లోపలికి వెళ్లారు,[g] తర్వాత
తలుపులు మూయబడ్డాయి. **11** ఆ తర్వాత
మిగతా ఐదుగురు కన్యలు కూడా వచ్చి,
‘అయ్యా, అయ్యా, మా కోసం తలుపు
తెరువు!’ అన్నారు.[h] **12** అప్పుడు పెళ్లికుమా
రుడు, ‘నిజం చెప్తున్నాను, మీరెవరో నాకు
తెలీదు’ అన్నాడు.

**13** “కాబట్టి అప్రమత్తంగా ఉండండి.[i] ఎందు
కంటే ఆ రోజు గానీ, ఆ గంట గానీ మీకు తెలీదు.[j]

**14** “అంతేకాదు పరలోక రాజ్యాన్ని, దూర
దేశానికి వెళ్లబోయే ముందు తన దాసుల్ని
పిలిచి తన ఆస్తిని అప్పగించిన వ్యక్తితో

**24:37** *పదకోశం చూడండి. **24:43** *అక్ష., “ఏ జామున.” **24:44, 50** *అక్ష., “గంటలో.” **24:45; 25:2** *లేదా “తెలివిగల.”

**24వ అధ్యా.**
a 1థె 5:1, 2
b మార్కు 13:32; అపో 1:7
c ఆది 6:11-13; లూకా 17:26, 27
d ఆది 7:7; హెబ్రీ 11:7; 1పే 3:19, 20; 2పే 2:5
e ఆది 7:23; 2పే 3:6
f లూకా 17:35
g మత్త 25:13; మార్కు 13:33; లూకా 21:36
h 1థె 5:2; 2పే 3:10
i లూకా 12:39, 40
j మార్కు 13:35
k లూకా 12:42-44
l ప్రక 16:15
m లూకా 12:45, 46

**2వ వరుస**
a మత్త 25:13
b మత్త 13:42

**25వ అధ్యా.**
c లూకా 12:35; ఫిలి 2:15
d యోహా 3:28, 29; ప్రక 19:7
e మత్త 7:24, 26
f లూకా 12:35
g ప్రక 19:9
h లూకా 13:25, 27
i 1థె 5:6; 1పే 5:8
j మత్త 24:42, 50; మార్కు 13:33

పోల్చవచ్చు.[a] **15** అతను వాళ్లవాళ్ల సామర్థ్యాలకు తగ్గట్టుగా ఒక దాసునికి ఐదు తలాంతులు,* ఇంకో దాసునికి రెండు తలాంతులు, మరో దాసునికి ఒక తలాంతు ఇచ్చి వెళ్లిపోయాడు. **16** వెంటనే, ఐదు తలాంతులు పొందిన దాసుడు వెళ్లి, వాటితో వ్యాపారం చేసి ఇంకో ఐదు తలాంతులు సంపాదించాడు. **17** అలాగే, రెండు తలాంతులు పొందిన దాసుడు ఇంకో రెండు తలాంతులు సంపాదించాడు. **18** అయితే ఒక్క తలాంతు మాత్రమే పొందిన దాసుడు వెళ్లి, గుంట తవ్వి, తన యజమాని డబ్బును* అందులో దాచిపెట్టాడు.

**19** "చాలాకాలం తర్వాత యజమాని వచ్చి, ఆ దాసులు తన డబ్బుతో ఏమి చేశారో పరిశీలించాడు.[b] **20** ఐదు తలాంతులు పొందిన దాసుడు ముందుకొచ్చి ఇంకో ఐదు తలాంతులు తెచ్చి, 'అయ్యా, నువ్వు నాకు ఐదు తలాంతులు ఇచ్చావు; ఇదిగో, నేను ఇంకో ఐదు తలాంతులు సంపాదించాను' అన్నాడు.[c] **21** అప్పుడు యజమాని అతనితో, 'శభాష్, నమ్మకమైన మంచి దాసుడా! నువ్వు కొన్నిటిలో నమ్మకంగా ఉన్నావు, నిన్ను చాలావాటి మీద నియమిస్తాను.[d] నీ యజమానితో కలిసి సంతోషించు' అన్నాడు.[e] **22** ఆ తర్వాత రెండు తలాంతులు పొందిన దాసుడు ముందుకొచ్చి, 'అయ్యా, నువ్వు నాకు రెండు తలాంతులు ఇచ్చావు; ఇదిగో, నేను ఇంకో రెండు తలాంతులు సంపాదించాను' అన్నాడు.[f] **23** అప్పుడు యజమాని అతనితో, 'శభాష్, నమ్మకమైన మంచి దాసుడా! నువ్వు కొన్నిటిలో నమ్మకంగా ఉన్నావు, నిన్ను చాలావాటి మీద నియమిస్తాను. నీ యజమానితో కలిసి సంతోషించు' అన్నాడు.

**24** "చివరికి, ఒక తలాంతు పొందిన దాసుడు ముందుకొచ్చి ఇలా అన్నాడు: 'అయ్యా, నువ్వు చాలా కఠినుడివని, విత్తనిదాన్ని కోస్తావని, తూర్పారబట్టని దాన్ని పోగుచేస్తావని నాకు తెలుసు.[g] **25** అందుకే నాకు భయమేసి, వెళ్లి నీ తలాంతును ఒక గుంటలో దాచిపెట్టాను. ఇదిగో, నీ తలాంతు నువ్వు తీసుకో.' **26** అప్పుడు యజమాని అతనితో, 'సోమరివైన చెడ్డదాసుడా, నేను విత్తని దాన్ని కోస్తానని, తూర్పారబట్టని దాన్ని పోగుచేస్తానని నీకు తెలుసు కదా? **27** అలాంటప్పుడు నువ్వు నా డబ్బును* షావుకారుల దగ్గర జమ చేసి ఉండాల్సింది. అలా చేసివుంటే, నేను వచ్చినప్పుడు వడ్డీతో సహా దాన్ని తీసుకునేవాడిని.

**28** "'కాబట్టి, ఆ తలాంతును అతని దగ్గర నుండి తీసేసి పది తలాంతులు ఉన్న అతనికి ఇవ్వండి.[a] **29** ఎవరి దగ్గరైతే ఉందో, వాళ్లకు ఇంకా ఎక్కువ ఇవ్వబడుతుంది, వాళ్ల దగ్గర సమృద్ధిగా ఉంటుంది. కానీ ఎవరి దగ్గరైతే లేదో, వాళ్ల దగ్గర ఉన్నది కూడా తీసేయబడుతుంది.[b] **30** ఆ పనికిరాని దాసుణ్ణి బయట చీకట్లో పారేయండి. అక్కడే అతను ఏడుస్తూ, పళ్లు కొరుక్కుంటూ ఉంటాడు.'

**31** "మానవ కుమారుడు[c] తన తేజస్సుతో దేవదూతలందరితో కలిసి[d] వచ్చినప్పుడు తన మహిమాన్విత సింహాసనం మీద కూర్చుంటాడు. **32** అప్పుడు అన్నిదేశాల వాళ్లు ఆయన ముందు సమకూర్చబడతారు. గొర్రెల కాపరి మేకల్లో నుండి గొర్రెల్ని వేరుచేసినట్టు ఆయన, ప్రజల్ని రెండు గుంపులుగా వేరుచేస్తాడు. **33** గొర్రెల్ని*[e] తన కుడివైపున, మేకల్ని# తన ఎడమవైపున ఉంచుతాడు.[f]

**34** "అప్పుడు రాజు తన కుడివైపున ఉన్న వాళ్లతో ఇలా అంటాడు: 'నా తండ్రి దీవించిన వాళ్లారా, రండి. ప్రపంచం పుట్టిన* దగ్గర నుండి మీకోసం సిద్ధం చేయబడిన రాజ్యానికి వారసులు అవ్వండి. **35** ఎందుకంటే, నాకు ఆకలేసినప్పుడు మీరు ఆహారం పెట్టారు; నాకు దాహమేసినప్పుడు నీళ్లు ఇచ్చారు. నేను పరాయివాడిగా ఉన్నప్పుడు నన్ను మీ ఇంట్లోకి ఆహ్వానించారు;[g] **36** బట్టలు లేనప్పుడు మీరు నాకు బట్టలు ఇచ్చారు.[h] నాకు ఆరోగ్యం బాలేనప్పుడు మీరు నా బాగోగులు చూసుకున్నారు. నేను చెరసాలలో ఉన్నప్పుడు నన్ను చూడడానికి

**25వ అధ్యా.**
a లూకా 19:12, 13
b లూకా 19:15
c లూకా 19:16, 17
d లూకా 16:10
e హెబ్రీ 12:2
f లూకా 19:18, 19
g లూకా 19:20-23

**2వ వరుస**
a లూకా 19:24-26
b మత్త 13:12 మార్కు 4:25 లూకా 8:18 యోహా 15:2
c దాని 7:13
d మత్త 16:27
e యోహా 10:15
f మత్త 25:41
g హెబ్రీ 13:2 3యో 5
h యాకో 2:15, 16

**25:15** *అప్పట్లో ఒక గ్రీకు తలాంతు 20.4 కిలోలతో సమానం. అనుబంధం B14 చూడండి. **25:18, 27** *అక్ష., "వెండిని."

**25:33** *లేదా "గొర్రెల్లాంటి వాళ్లను." #లేదా "మేకల్లాంటి వాళ్లను." **25:34** *అక్ష., "(విత్తనం) పడిన," అంటే ఆదాముహవ్వలకు పిల్లలు పుట్టిన.

వచ్చారు.’[a] 37 అప్పుడు నీతిమంతులు ఆయ
నతో ఇలా అంటారు: ‘ప్రభువా, నీకు ఆకలే
యడం చూసి మేము ఎప్పుడు ఆహారం
పెట్టాం? నీకు దాహమేయడం చూసి ఎప్పుడు
నీళ్లు ఇచ్చాం?[b] 38 నువ్వు పరాయివాడిగా
ఉండడం చూసి ఎప్పుడు నిన్ను ఇంట్లోకి ఆహ్వా
నించాం? బట్టలు లేకపోవడం చూసి ఎప్పుడు
బట్టలు ఇచ్చాం? 39 నీకు ఆరోగ్యం బాలేకపో
వడం, నువ్వు చెరసాలలో ఉండడం చూసి ఎప్పుడు
నిన్ను చూడడానికి వచ్చాం?’ 40 అప్పుడు
రాజు వాళ్లతో ఇలా అంటాడు: ‘నేను నిజంగా
మీతో చెప్తున్నాను, ఈ నా సహోదరుల్లో అంద
రికన్నా తక్కువవాడికి మీరు చేసిందేదైనా నాకు
చేసినట్టే.’[c]

41 “తర్వాత ఆయన తన ఎడమవైపున ఉన్న
వాళ్లతో ఇలా అంటాడు: ‘శపించబడినవాళ్లారా,
నా దగ్గర నుండి వెళ్లిపోండి.[d] అపవాదికి, అతని
చెడ్డదూతలకు* సిద్ధం చేయబడిన[e] నిత్యాగ్ని
లోకి#[f] వెళ్లండి. 42 ఎందుకంటే నాకు ఆక
లేసినప్పుడు మీరు ఆహారం పెట్టలేదు; నాకు
దాహమేసినప్పుడు నీళ్లు ఇవ్వలేదు. 43 నేను
పరాయివాడిగా ఉన్నప్పుడు మీరు నన్ను ఇంట్లోకి
ఆహ్వానించలేదు; నాకు బట్టలు లేనప్పుడు
బట్టలు ఇవ్వలేదు; నాకు ఆరోగ్యం బాలేనప్పుడు,
నేను చెరసాలలో ఉన్నప్పుడు మీరు నన్ను చూసు
కోలేదు.’ 44 అప్పుడు వాళ్లు కూడా ఇలా
అంటారు: ‘ప్రభువా, నువ్వు ఆకలిగా ఉండడం
గానీ, దాహంతో ఉండడం గానీ, పరాయి
వాడిగా ఉండడం గానీ, బట్టలు లేకుండా ఉండడం
గానీ, అనారోగ్యంగా ఉండడం గానీ, చెరసాలలో
ఉండడం గానీ చూసి మేము ఎప్పుడు నీకు
సహాయం చేయలేదు?’ 45 అందుకు ఆయన
వాళ్లతో ఇలా అంటాడు: ‘నేను నిజంగా మీతో
చెప్తున్నాను, ఈ నా సహోదరుల్లో అందరికన్నా
తక్కువవాడికి మీరు చేయలేదు కాబట్టి నాకూ
చేయనట్టే.’[g] 46 వీళ్లు శాశ్వతంగా నాశనమౌ
తారు,*[h] కానీ నీతిమంతులు శాశ్వత జీవితాన్ని
పొందుతారు.”[i]

25:41 *పదకోశం చూడండి. #ఇది శాశ్వత నాశనాన్ని సూచిస్తోంది. పదకోశంలో “గెహెన్నా” చూడండి.
25:46 *అక్ష., “శాశ్వతంగా నరికేయబడతారు.” అంటే చెట్టు నుండి కొమ్మ నరికేయబడినట్టుగా.

25వ అధ్యా.
a 2తి 1:16
b మత్త 10:42
c సామె 19:17 మత్త 10:40 మార్కు 9:41 హెబ్రీ 6:10
d మత్త 7:23
e ప్రక 12:9 ప్రక 20:10
f మత్త 18:8, 9
g జెక 2:8 అపొ 9:4, 5
h 2పే 2:9
i రోమా 2:6, 7

2వ వరుస

26వ అధ్యా.
a నిర్గ 12:14 మార్కు 14:1, 2 లూకా 22:1, 2 యోహా 13:1
b మత్త 16:21 మత్త 20:18, 19 మత్త 27:26 మార్కు 15:15 యోహా 19:16
c మత్త 26:57 లూకా 3:2 యోహా 11:49 యోహా 18:13, 24
d కీర్త 2:2
e మార్కు 14:3-9 యోహా 12:1-8
f ద్వితీ 15:11
g మార్కు 14:7
h మార్కు 14:8 యోహా 12:7
i మార్కు 14:9
j మత్త 10:2, 4 యోహా 13:2
k మార్కు 14:10, 11 లూకా 22:3-6
l యోహా 11:57
m నిర్గ 21:32 జెక 11:12 మత్త 27:3

26 ఇవన్నీ చెప్పడం అయిపోయాక యేసు
తన శిష్యులతో ఇలా అన్నాడు:
2 “ఇక రెండు రోజుల్లో పస్కా పండుగ వస్తుం
దని,[a] మానవ కుమారుణ్ణి కొయ్య మీద శిక్షించ
డానికి ఆయన్ని శత్రువుల చేతికి అప్పగిస్తారని
మీకు తెలుసు.”[b]

3 ఆ సమయంలో ముఖ్య యాజకులు,
ప్రజల పెద్దలు ప్రధానయాజకుడైన కయప[c]
ఇంటి ప్రాంగణంలో సమావేశమయ్యారు.
4 వాళ్లంతా కలిసి[d] యేసును కుయుక్తితో పట్టు
కుని* చంపడానికి కుట్రపన్నారు. 5 అయితే
వాళ్లు, “పండుగ సమయంలో వద్దు, లేదంటే
ప్రజల్లో అలజడి రేగుతుంది” అని అనుకున్నారు.
6 యేసు బేతనియలో సీమోను అనే కుష్ఠు
రోగి ఇంట్లో ఉన్నప్పుడు,[e] 7 ఒకామె ఖరీదైన
పరిమళ తైలం ఉన్న పాలరాతి* బుడ్డి పట్టు
కొని అక్కడికి వచ్చింది. యేసు భోంచేస్తున్నప్పుడు
ఆమె ఆ తైలాన్ని ఆయన తల మీద పోయడం
మొదలుపెట్టింది. 8 అది చూసినప్పుడు శిష్యు
లకు చాలా కోపమొచ్చి ఇలా అన్నారు: “ఈమె
ఎందుకు ఇలా వృథా చేస్తోంది? 9 ఈ తైలాన్ని
ఎక్కువ డబ్బులకు అమ్మి, ఆ డబ్బును పేద
వాళ్లకు ఇవ్వొచ్చు కదా.” 10 దాన్ని గమనించి
యేసు వాళ్లతో ఇలా అన్నాడు: “మీరెందుకు
ఈమెను ఇబ్బందిపెడుతున్నారు? ఈమె నా విష
యంలో మంచి పనే చేసింది. 11 పేదవాళ్లు
ఎప్పుడూ మీతోనే ఉంటారు,[f] కానీ నేను ఎప్పుడూ
మీతో ఉండను.[g] 12 ఈమె ఈ పరిమళ
తైలాన్ని నా మీద పోసి, నా శరీరాన్ని సమాధి
కోసం సిద్ధం చేసింది.[h] 13 నేను నిజంగా
మీతో చెప్తున్నాను, ప్రపంచంలో సువార్త ప్రక
టించే ప్రతీ చోట ఈమె చేసిన ఈ పని
గురించి కూడా చెప్పుకుంటూ ఈమెను గుర్తుచేసు
కుంటారు.”[i]

14 తర్వాత పన్నెండుమందిలో ఒకడైన ఇస్క
రియోతు యూదా[j] ముఖ్య యాజకుల దగ్గరికి
వెళ్లి,[k] 15 “ఆయన్ని మీకు అప్పగిస్తే మీరు
నాకు ఏమి ఇస్తారు?” అని అడిగాడు.[l]
అందుకు వాళ్లు అతనికి 30 వెండి
నాణేలు ఇస్తామన్నారు.[m] 16 అప్పటినుండి

26:4 *లేదా “బంధించి.” 26:7 *అక్ష., “అలబాస్టర్.” పదకోశం చూడండి.

అతను యేసును అప్పగించడానికి సరైన అవ
కాశం కోసం చూస్తూ ఉన్నాడు.

**17** పులవని రొట్టెల పండుగ మొదటి*
రోజున[a] శిష్యులు యేసు దగ్గరికి వచ్చి, “నువ్వు
పస్కా భోజనం తినడానికి మమ్మల్ని ఎక్కడ
ఏర్పాట్లు చేయమంటావు?” అని అడిగారు.[b]
**18** అప్పుడు యేసు ఇలా అన్నాడు: “మీరు నగ
రంలో ఫలానా వ్యక్తి దగ్గరికి వెళ్లి, ‘ “నా సమయం*
దగ్గరపడింది; నా శిష్యులతో కలిసి నీ ఇంట్లో
పస్కా పండుగ జరుపుకుంటాను” అని బోధ
కుడు చెప్తున్నాడు’ అని అనండి.” **19** అప్పుడు
శిష్యులు యేసు చెప్పినట్టే చేసి, పస్కా కోసం
ఏర్పాట్లు చేశారు.

**20** సాయంకాలం అయినప్పుడు,[c] ఆయన
12 మంది శిష్యులతో కలిసి భోజనం బల్ల దగ్గర
కూర్చున్నాడు.[d] **21** వాళ్లు భోజనం చేస్తుం
డగా ఆయన, “నేను నిజంగా మీతో
చెప్తున్నాను, మీలో ఒకతను నన్ను అప్ప
గిస్తాడు” అన్నాడు.[e] **22** ఆ మాటకు వాళ్లు
చాలా దుఃఖపడి ప్రతీ ఒక్కరు “ప్రభువా, నేను
కాదు కదా?” అని ఆయన్ని అడగడం మొదలు
పెట్టారు. **23** అప్పుడు యేసు ఇలా అన్నాడు:
“నాతోపాటు గిన్నెలో చెయ్యి ముంచేవాడే నన్ను
అప్పగిస్తాడు.[f] **24** నిజంగా, మానవ కుమా
రుడు తన గురించి లేఖనాల్లో రాసివున్నట్టు
గానే వెళ్లిపోతున్నాడు. కానీ ఎవరు మానవ
కుమారుణ్ణి అప్పగిస్తారో అతనికి శ్రమ![g]
అంతకన్నా అతను పుట్టకపోయుంటేనే అతని
పరిస్థితి బావుండేది.”[h] **25** యేసును అప్పగిం
చబోతున్న యూదా, “రబ్బీ, నేను కాదు కదా?”
అని అడిగాడు. అందుకు యేసు ఇలా అన్నాడు:
“స్వయంగా నువ్వే ఆ మాట అన్నావు.”

**26** వాళ్లు తింటూ ఉండగా యేసు ఒక రొట్టె
తీసుకొని, ప్రార్థించి, దాన్ని విరిచి[i] తన శిష్యులకు
ఇస్తూ ఇలా అన్నాడు: “దీన్ని తీసుకొని తినండి,
ఇది నా శరీరాన్ని సూచిస్తోంది.”[j] **27** తర్వాత
ఆయన ఒక గిన్నె తీసుకొని, కృతజ్ఞతలు
చెల్లించి, వాళ్లకు ఇస్తూ ఇలా అన్నాడు: “మీరంతా
దీనిలోది తాగండి.[a] **28** ఇది, పాపక్షమాపణ
కోసం[b] అనేకమంది తరఫున[c] నేను చిందించ
బోతున్న నా ‘ఒప్పంద రక్తాన్ని’*[d] సూచిస్తోంది.
**29** అయితే నేను మీతో చెప్తున్నాను: నా తండ్రి
రాజ్యంలో మీతో కలిసి కొత్త ద్రాక్షారసం
తాగేంతవరకు నేను మళ్లీ ద్రాక్షారసం తాగను.”[e]
**30** చివర్లో వాళ్లు స్తుతిగీతాలు* పాడి ఒలీవల
కొండకు వెళ్లారు.[f]

**31** తర్వాత యేసు వాళ్లతో ఇలా అన్నాడు:
“ఈ రాత్రి మీరంతా నన్ను వదిలేసి వెళ్లి
పోతారు. ఎందుకంటే ‘నేను కాపరిని కొడతాను,
మందలోని గొర్రెలు చెదిరిపోతాయి’ అని లేఖ
నాల్లో రాసివుంది.[g] **32** అయితే నేను బ్రతికిం
చబడిన తర్వాత, మీకన్నా ముందు గలిలయకు
వెళ్తాను.”[h] **33** అప్పుడు పేతురు ఆయనతో,
“అందరూ నిన్ను వదిలి వెళ్లిపోయినా నేను
మాత్రం నిన్ను ఎన్నడూ వదిలి వెళ్లను” అన్నాడు.[i]
**34** యేసు అతనితో ఇలా అన్నాడు: “నేను నీతో
నిజంగా చెప్తున్నాను, ఈ రాత్రి కోడి కూయక
ముందే నేనెవరో తెలీదని నువ్వు మూడుసార్లు
అంటావు.”[j] **35** అందుకు పేతురు యేసుతో,
“నేను నీతోపాటు చనిపోవాల్సి వచ్చినా సరే,
నువ్వెవరో తెలీదని అననే అనను” అన్నాడు.[k]
మిగతా శిష్యులందరూ అదే మాట అన్నారు.

**36** తర్వాత యేసు వాళ్లతో కలిసి గెత్సే
మనే అనే చోటుకు వచ్చాడు.[l] ఆయన శిష్యు
లతో ఇలా అన్నాడు: “నేను అక్కడికి వెళ్లి
ప్రార్థన చేసుకుంటాను, అప్పటిదాకా మీరు ఇక్కడే
కూర్చోండి.”[m] **37** ఆయన పేతురును, జెబె
దయి ఇద్దరు కుమారుల్ని తనతో తీసుకెళ్లాడు.
అప్పుడు ఆయనలో దుఃఖం, తీవ్రమైన కలవరం
మొదలయ్యాయి.[n] **38** వాళ్లతో ఆయన ఇలా
అన్నాడు: “నా ప్రాణం పోయేంత తీవ్రమైన దుఃఖం
కలుగుతోంది. మీరు ఇక్కడే ఉండి, నాతో పాటు
మెలకువగా ఉండండి.” **39** తర్వాత ఆయన
కాస్త ముందుకు వెళ్లి మోకాళ్లూని, తలవంచు
కొని, ఇలా ప్రార్థించాడు:[o] “నా తండ్రీ, సాధ్యమైతే
దయచేసి ఈ గిన్నె[p] నా దగ్గర నుండి తీసేయి.

---

**26:17** *లేదా “ముందటి.” యేసు కాలంలో పస్కా పండుగ రోజును పులవని రొట్టెల పండుగ మొదటి రోజుగా ఎంచేవాళ్లు. **26:18** *లేదా “నిర్ణయించబడిన సమయం.”

**26:28** *లేదా “నిబంధన రక్తాన్ని.” **26:30** *లేదా “కీర్తనలు.”

---

**26వ అధ్యా.**
a నిర్గ 12:18; నిర్గ 23:15
b మార్కు 14:12-16; లూకా 22:7-13
c ద్వితీ 16:6
d మార్కు 14:17-21
e లూకా 22:21-23; యోహా 6:70; యోహా 13:21, 22
f కీర్త 41:9; లూకా 22:21; యోహా 13:26
g ద్వితీ 27:25; యోహా 17:12
h మార్కు 14:21
i 1కొ 10:16
j లూకా 22:19; 1కొ 11:23-26

**2వ వరుస**
a మార్కు 14:23; లూకా 22:20
b ఎఫె 1:7; హెబ్రీ 9:20, 22
c మత్త 20:28; మార్కు 14:24
d నిర్గ 24:8; యిర్మీ 31:31; 1కొ 10:16; హెబ్రీ 7:22
e లూకా 22:18
f లూకా 22:39; యోహా 18:1
g జెక 13:7; యోహా 16:32
h మత్త 28:7; మత్త 28:16
i మార్కు 14:29-31
j మార్కు 14:30; యోహా 13:38
k లూకా 22:33
l యోహా 18:1
m లూకా 22:40
n యెష 53:3
o హెబ్రీ 5:7
p యోహా 18:11

అయినా, నా ఇష్టప్రకారం కాదు, నీ ఇష్టప్రకారమే
జరగాలి.”[a]
40 ఆయన తిరిగొచ్చేసరికి శిష్యులు నిద్ర
పోతూ ఉన్నారు. అప్పుడు ఆయన పేతురుతో
ఇలా అన్నాడు: “మీరు నాతో కలిసి ఒక్క
గంట కూడా మెలకువగా ఉండలేకపోయారా?[b]
41 మీరు ప్రలోభంలో పడిపోకుండా ఉండేలా[c]
మెలకువగా ఉంటూ,[d] ప్రార్థన చేస్తూ ఉండండి.[e]
అయినా, మనసు* సిద్ధమే# కానీ శరీరమే
బలహీనం.”[f] 42 మళ్లీ ఆయన రెండోసారి
వెళ్లి ఇలా ప్రార్థించాడు: “నా తండ్రీ, నేను ఈ
గిన్నెలోది తాగితేనే తప్ప దీన్ని తీసేయడం
సాధ్యం కాదంటే, నీ ఇష్టప్రకారమే కానివ్వు.”[g]
43 ఆయన తిరిగొచ్చేసరికి వాళ్లు నిద్రపో
తున్నారు, వాళ్ల కళ్లు నిద్రమత్తుతో బరువె
క్కాయి. 44 ఆయన మళ్లీ వాళ్ల దగ్గర నుండి
వెళ్లిపోయి, మూడోసారి అవే మాటలు ఉప
యోగిస్తూ ప్రార్థించాడు. 45 తర్వాత ఆయన
శిష్యుల దగ్గరికి వచ్చి వాళ్లతో ఇలా అన్నాడు:
“ఇలాంటి సమయంలో మీరు నిద్రపోతూ విశ్రాంతి
తీసుకుంటున్నారా! ఇదిగో! మానవ కుమారుడు
పాపుల చేతికి అప్పగించబడే సమయం వచ్చే
సింది. 46 లేవండి, వెళ్దాం. ఇదిగో! నన్ను అప్ప
గించేవాడు దగ్గరికి వచ్చేశాడు.” 47 ఆయన
ఇంకా మాట్లాడుతుండగానే, ఇదిగో! పన్నెండు
మందిలో ఒకడైన యూదా అక్కడికి వచ్చాడు.
అతనితోపాటు ఒక పెద్ద గుంపు కూడా వచ్చింది.
వాళ్ల చేతుల్లో కత్తులు, కర్రలు ఉన్నాయి. వాళ్లను
ముఖ్య యాజకులు, ప్రజల పెద్దలు పంపించారు.[h]
48 యేసును అప్పగించబోతున్న యూదా
ముందుగానే వాళ్లకు ఒక గుర్తు చెప్పాడు: “నేను
ఎవర్ని ముద్దు పెట్టుకుంటానో, ఆయనే యేసు.
మీరు ఆయన్ని బంధించండి.” 49 యూదా
నేరుగా యేసు దగ్గరికి వెళ్లి, “రబ్బీ, నమస్కారం!”
అంటూ ఆప్యాయంగా ఆయనకు ముద్దుపెట్టాడు.
50 కానీ యేసు అతనితో, “నువ్వు ఇక్కడికి
ఎందుకు వచ్చావు?” అన్నాడు.[i] అప్పుడు వాళ్లు
ముందుకొచ్చి ఆయన్ని పట్టుకొని, బంధించారు.
51 కానీ, ఇదిగో! యేసు శిష్యుల్లో ఒకతను
చెయ్యి చాపి, తన కత్తి దూసి ప్రధానయాజ
కుని దాసుడి చెవి తెగనరికాడు.[a] 52 అప్పుడు
యేసు ఆ శిష్యుడితో ఇలా అన్నాడు: “నీ కత్తిని
తిరిగి ఒరలో* పెట్టు.[b] కత్తి పట్టుకున్న వాళ్లందరూ
కత్తితోనే నాశనమౌతారు.[c] 53 ఈ క్షణంలో
నేను 12 సేనల* కన్నా ఎక్కువమంది దేవదూ
తల్ని పంపించమని[d] నా తండ్రిని వేడుకోలేనని
అనుకుంటున్నావా? 54 ఒకవేళ నేను అలా
చేస్తే, ఈ విధంగా జరగాలని చెప్తున్న లేఖనాలు
ఎలా నెరవేరతాయి?” 55 తర్వాత యేసు ఆ
ప్రజలతో ఇలా అన్నాడు: “మీరు బందిపోటు
దొంగను పట్టుకోవడానికి వచ్చినట్టు కత్తులతో,
కర్రలతో నన్ను పట్టుకోవడానికి వచ్చారా? నేను
రోజూ ఆలయంలోనే కూర్చొని బోధిస్తున్నా,[e] మీరు
నన్ను పట్టుకోలేదు.[f] 56 అయితే, ప్రవక్తలు
రాసిన లేఖనాలు నెరవేరడానికే ఇదంతా జరి
గింది.”[g] అప్పుడు శిష్యులందరూ ఆయన్ని వది
లేసి పారిపోయారు.[h]
57 యేసును బంధించిన వాళ్లు ఆయన్ని ప్రధా
నయాజకుడైన కయప[i] ఇంటికి తీసుకెళ్లారు.
అప్పటికే శాస్త్రులు, పెద్దలు అక్కడ సమావేశమై
ఉన్నారు.[j] 58 కానీ పేతురు కాస్త దూరంగా
ఆయన్ని వెంబడిస్తూ ప్రధానయాజకుడి ఇంటి
ప్రాంగణం వరకు వచ్చాడు; ఆ ప్రాంగణంలోకి
వెళ్లాక అక్కడ ఏమి జరుగుతుందో చూడడానికి
ఆ ఇంటి పనివాళ్లతో కలిసి కూర్చున్నాడు.[k]
59 అప్పుడు ముఖ్య యాజకులు, మహా
సభ వాళ్లందరూ యేసును చంపించడానికి అబద్ధ
సాక్ష్యాల కోసం చూస్తూ ఉన్నారు.[l] 60 చాలా
మంది అబద్ధ సాక్షులు వచ్చారు కానీ,
తగిన సాక్ష్యం ఒక్కటి కూడా వాళ్లకు దొరక
లేదు.[m] ఆ తర్వాత ఇద్దరు వ్యక్తులు ముందు
కొచ్చి, 61 “ఇతను, ‘నేను ఆలయాన్ని పడ
గొట్టి మూడు రోజుల్లో తిరిగి కడతాను’
అన్నాడు” అని చెప్పారు.[n] 62 దాంతో ప్రధాన
యాజకుడు లేచి నిలబడి, “నువ్వేమీ మాట్లా
డవా? నీకు వ్యతిరేకంగా వీళ్లు చెప్తున్న సాక్ష్యాల
గురించి నువ్వు ఏమంటావు?” అని యేసును

**26:41** *పదకోశంలో “రూ-ఆహ్; న్యూమా” చూడండి. #లేదా “ఉత్సాహంగానే ఉంది.”

**26:52** *అక్ష., “దాని స్థానంలో.” **26:53** *ప్రాచీన రోమా సైన్యంలోని ఒక సేనలో దాదాపు 4,000 నుండి 6,000 మంది సైనికులు ఉండేవాళ్లు.

**26వ అధ్యా.**
a మార్కు 14:36; లూకా 22:42; యోహా 5:30; యోహా 6:38; హెబ్రీ 10:9
b మార్కు 14:37-42; లూకా 22:45
c లూకా 22:46
d మార్కు 13:33; 1పే 5:8; ప్రక 16:15
e లూకా 18:1; రోమా 12:12; ఎఫె 6:18; 1పే 4:7
f రోమా 7:23
g మత్త 6:10; యోహా 12:27
h మార్కు 14:43-47; యోహా 18:3
i కీర్త 41:9

**2వ వరుస**
a లూకా 22:50; యోహా 18:10
b యోహా 18:11
c ఆది 9:6
d 2రా 6:17; దాని 7:10; మత్త 4:11
e యోహా 18:20
f లూకా 22:52, 53
g కీర్త 22:16-18; యెష 53; దాని 9:26
h జెక 13:7; యోహా 16:32
i యోహా 18:13
j మార్కు 14:53, 54; లూకా 22:54, 55
k యోహా 18:16
l మార్కు 14:55-59
m కీర్త 27:12; కీర్త 35:11
n మత్త 27:39, 40; యోహా 2:19; అపో 6:14

అడిగాడు.[a] 63 కానీ యేసు ఏమీ మాట్లాడ
లేదు.[b] కాబట్టి ప్రధానయాజకుడు యేసుతో ఇలా
అన్నాడు: "జీవంగల దేవుని ముందు ఒట్టేసి
చెప్పు, నువ్వు దేవుని కుమారుడివైన క్రీస్తువా?"[c]
64 అందుకు యేసు అతనితో ఇలా అన్నాడు:
"స్వయంగా నువ్వే ఆ మాట అన్నావు కదా.
అయితే నేను మీతో చెప్తున్నాను: ఇప్పటినుండి
మానవ కుమారుడు[d] శక్తిమంతుడైన దేవుని కుడి
చెయ్యి దగ్గర కూర్చొనివుండడం,[e] ఆకాశ మేఘాల
మీద రావడం మీరు చూస్తారు."[f] 65 దాంతో
ప్రధానయాజకుడు తన పైవస్త్రాలు చింపుకొని
ఇలా అన్నాడు: "ఇతను దైవదూషణ చేశాడు! ఇక
మనకు సాక్షులతో పనేంటి? ఆ దైవదూషణను
మీరే విన్నారు కదా. 66 మీరేమంటారు?"
అందుకు వాళ్లు, "ఇతను మరణశిక్షకు అర్హుడు"
అన్నారు.[g] 67 తర్వాత వాళ్లు ఆయన ముఖం
మీద ఉమ్మేసి,[h] తమ పిడికిళ్లతో ఆయన్ని
గుద్దారు.[i] కొందరు ఆయన చెంప మీద కొడుతూ,[j]
68 "క్రీస్తూ, నిన్ను ఎవరు కొట్టారో ప్రవచించు"
అన్నారు.

69 ఆ సమయంలో పేతురు బయట ప్రాంగ
ణంలో కూర్చొని ఉన్నాడు. అప్పుడు ఒక
పనమ్మాయి అతని దగ్గరికి వచ్చి, "నువ్వు కూడా
గలిలయవాడైన యేసుతో ఉండేవాడివి కదా!"
అంది.[k] 70 కానీ, అతను అందుకు ఒప్పుకో
కుండా అందరిముందూ ఇలా అన్నాడు:
"నువ్వేం మాట్లాడుతున్నావో నాకు అర్థంకా
వట్లేదు." 71 తర్వాత అతను బయటి గుమ్మం
వైపుకు వెళ్లినప్పుడు, అక్కడ ఇంకొక పనమ్మాయి
అతన్ని గమనించి, అక్కడున్న వాళ్లతో, "ఇతను
నజరేయుడైన యేసుతో ఉండేవాడు" అని
అంది.[l] 72 ఈసారి కూడా పేతురు ఒప్పుకో
కుండా, "ఆ మనిషి ఎవరో నాకు తెలీదు!"
అంటూ ఒట్టుపెట్టుకున్నాడు. 73 కాసేపటికి,
చుట్టుపక్కల నిలబడివున్న వాళ్లు వచ్చి, "ఖచ్చి
తంగా నువ్వు కూడా వాళ్లలో ఒకడివే, నీ మాట
తీరు* చూస్తేనే తెలిసిపోతుంది" అని పేతురుతో
అన్నారు. 74 అప్పుడు అతను తనను తాను
శపించుకుంటూ, ఒట్టుపెట్టుకుంటూ, "ఆ మనిషి
ఎవరో నాకు తెలీదు!" అనడం మొదలుపెట్టాడు.

26:73 *లేదా "యాస."

**26వ అధ్యా.**
a మార్కు 14:60-65
b యెష 53:7; అపొ 8:32
c లూకా 22:67-71
d దాని 7:13; యోహా 1:51
e కీర్త 110:1; లూకా 22:69
f మార్కు 14:62; ప్రక 1:7
g లేవీ 24:16; యోహా 19:7
h యెష 50:6
i లూకా 22:63, 64
j యెష 53:3
k మార్కు 14:66-72; లూకా 22:54-62; యోహా 18:15-17
l యోహా 18:25-27

**2వ వరుస**
a మత్త 26:34; మార్కు 14:30; యోహా 13:38

**27వ అధ్యా.**
b మార్కు 15:1; లూకా 22:66
c కీర్త 2:2; మత్త 20:18, 19; లూకా 23:1; యోహా 18:28; అపొ 3:13
d మత్త 26:14, 15; మార్కు 14:10, 11
e అపొ 1:16, 18
f అపొ 1:19
g జెక 11:12, 13
h మార్కు 15:2-5; లూకా 23:3; యోహా 18:33, 37

వెంటనే కోడి కూసింది. 75 అప్పుడు పేతు
రుకు, "కోడి కూయక ముందే నేనెవరో తెలీదని
నువ్వు మూడుసార్లు అంటావు" అని యేసు అన్న
మాటలు గుర్తుకొచ్చాయి.[a] దాంతో అతను బయ
టికి వెళ్లి, కుమిలికుమిలి ఏడ్చాడు.

**27** తెల్లవారినప్పుడు ముఖ్య యాజకులు,
ప్రజల పెద్దలు అందరూ కలుసుకొని
యేసును చంపడం గురించి చర్చించుకున్నారు.[b]
2 వాళ్లు ఆయన చేతులు కట్టేసి, తీసుకెళ్లి అధిప
తైన పిలాతుకు అప్పగించారు.[c]

3 యేసును అప్పగించిన యూదా, ఆయ
నకు మరణశిక్ష పడిందని తెలుసుకొని, తీవ్ర
మైన వేదనకు గురై, ఆ 30 వెండి నాణేలు
తీసుకొచ్చి ముఖ్య యాజకులకు, పెద్దలకు తిరిగి
ఇచ్చేస్తూ[d] 4 "నేను ఒక నిర్దోషిని* అప్ప
గించి పాపం చేశాను" అన్నాడు. అందుకు వాళ్లు,
"అయితే మాకేంటి? అది నీ సమస్య!" అన్నారు.
5 అప్పుడు అతను ఆ వెండి నాణేల్ని ఆలయం
లోకి విసిరేసి, అక్కడి నుండి వెళ్లిపోయి, ఉరి వేసు
కున్నాడు.[e] 6 కానీ ముఖ్య యాజకులు ఆ
వెండి నాణేలు తీసుకొని ఇలా అన్నారు: "వీటిని
ఆలయ ఖజానాలో వేయడం సరైనది కాదు.
ఎందుకంటే ఇది రక్తపు సొమ్ము." 7 వాళ్లు
మాట్లాడుకున్న తర్వాత, విదేశీయుల్ని పాతిపెట్ట
డానికి ఆ సొమ్ముతో కుమ్మరి పొలాన్ని
కొన్నారు. 8 అందుకే ఈ రోజు వరకు ఆ
పొలాన్ని రక్తపు పొలం[f] అని పిలుస్తున్నారు.
9 అప్పుడు యిర్మీయా ప్రవక్త ద్వారా చెప్పబడిన
ఈ మాటలు నెరవేరాయి: "ఆ మనిషి కోసం నిర్ణ
యించిన ఖరీదును, అంటే ఆయన కోసం కొందరు
ఇశ్రాయేలీయులు నిర్ణయించిన ఖరీదైన ఆ 30
వెండి నాణేల్ని తీసుకొని, 10 వాటితో వాళ్లు
యెహోవా* నాకు ఆజ్ఞాపించిన ప్రకారం కుమ్మరి
పొలాన్ని కొన్నారు."[g]

11 యేసు ఇప్పుడు పిలాతు ముందు నిల
బడ్డాడు. అతను యేసును, "నువ్వు యూదుల
రాజువా?" అని అడిగాడు. అందుకు యేసు,
"నువ్వే స్వయంగా ఆ మాట అంటున్నావు కదా"
అన్నాడు.[h] 12 అయితే ముఖ్య యాజకులు,

27:4 *అక్ష., "నిర్దోషి రక్తాన్ని." 27:10 *అనుబంధం A5 చూడండి.

పెద్దలు తన మీద నిందలు వేస్తున్నప్పుడు యేసు
ఏమీ మాట్లాడలేదు.[a] **13** అప్పుడు పిలాతు
యేసును, “నీ మీద వాళ్లు ఎన్నెన్ని నిందలు
వేస్తున్నారో నీకు వినబడట్లేదా?” అన్నాడు.
**14** అప్పుడు కూడా యేసు ఒక్కమాటైనా
మాట్లాడలేదు, దాంతో పిలాతు చాలా ఆశ్చర్య
పోయాడు.

**15** ప్రతీ సంవత్సరం ఆ పండుగ సమయంలో
ప్రజలు కోరిన ఒక ఖైదీని అధిపతి విడుదల
చేసేవాడు.*[b] **16** ఆ సమయంలో బరబ్బ అనే
పేరుమోసిన నేరస్తుడు చెరసాలలో ఉన్నాడు.
**17** వాళ్లు ఒకచోట గుమికూడినప్పుడు పిలాతు
వాళ్లను, “మీ కోసం ఎవర్ని విడుదల చేయ
మంటారు? బరబ్బనా? క్రీస్తు అని పిలవబడే
యేసునా?” అని అడిగాడు. **18** ఎందుకంటే,
వాళ్లు ఈర్ష్యతోనే యేసును తనకు అప్పగించా
రని పిలాతుకు తెలుసు. **19** పైగా పిలాతు
న్యాయపీఠం మీద కూర్చున్నప్పుడు అతని భార్య,
“ఆ నీతిమంతుని విషయంలో జోక్యం చేసుకోకు.
ఆయన వల్ల ఇవాళ కలలో నేను చాలా ఆందోళ
నపడ్డాను” అని కబురు పంపింది. **20** అయితే
బరబ్బను విడుదల చేసి యేసుకు మరణశిక్ష
విధించమని అడిగేలా ముఖ్య యాజకులు,
పెద్దలు ప్రజల్ని ఉసిగొల్పారు.[c] **21** పిలాతు
వాళ్లను, “ఈ ఇద్దరిలో ఎవర్ని విడుదల చేయమం
టారు?” అని అడిగాడు. వాళ్లు “బరబ్బను విడు
దల చేయి” అన్నారు. **22** అప్పుడు పిలాతు,
“మరి క్రీస్తు అని పిలవబడే ఈ యేసును ఏమి
చేయాలి?” అని అడిగాడు. వాళ్లందరూ,
“అతనికి కొయ్యపై శిక్ష వేయండి!”* అన్నారు.[d]
**23** అందుకు పిలాతు, “ఎందుకు? ఇతను ఏం
తప్పు చేశాడు?” అని అడిగాడు. అయినా
వాళ్లు మళ్లీ అదేపనిగా, “అతనికి కొయ్యపై శిక్ష
వేయండి!”* అని కేకలు వేశారు.[e]

**24** తన ప్రయత్నాల వల్ల ఏ మంచీ జరగక
పోగా, ప్రజలు ఇంకా పెద్దపెద్దగా కేకలు వేయ
డంతో పిలాతు నీళ్లు తీసుకొని వాళ్ల ముందు
చేతులు కడుక్కుంటూ, “ఇతని రక్తం విషయంలో
నేను నిర్దోషిని. దీనికి మీరే బాధ్యులు” అన్నాడు.
**25** దానికి ప్రజలందరూ, “అతని రక్తం మా
మీదికి, మా పిల్లల మీదికి రానివ్వు”* అన్నారు.[a]
**26** తర్వాత పిలాతు బరబ్బను విడుదల చేశాడు;
కానీ యేసును కొరడాలతో కొట్టించి,[b] కొయ్య
మీద మరణశిక్ష వేయడానికి వాళ్లకు అప్ప
గించాడు.[c]

**27** తర్వాత, అధిపతి కింద ఉన్న సైని
కులు యేసును ఆ అధిపతి భవనంలోకి తీసు
కొచ్చి, సైనికులందర్నీ యేసు చుట్టూ నిల
బెట్టారు.[d] **28** తర్వాత వాళ్లు యేసు బట్టలు
తీసేసి, ఎర్రని వస్త్రాన్ని ఆయనకు తొడిగారు.[e]
**29** వాళ్లు ఒక ముళ్ల కిరీటం అల్లి ఆయన తలకు
పెట్టారు. తర్వాత ఆయన కుడిచేతిలో ఒక రెల్లు
కర్రను ఉంచి, ఆయన ముందు మోకాళ్లూని,
“యూదుల రాజా, నమస్కారం!”* అంటూ ఎగ
తాళి చేశారు. **30** ఆయన మీద ఉమ్మి వేసి,[f]
ఆయన చేతిలో ఉన్న కర్ర తీసుకొని ఆయన
తలమీద కొట్టడం మొదలుపెట్టారు. **31** చివ
రికి ఆయన్ని ఎగతాళి చేశాక, ఆయన ఒంటి
మీదున్న ఎర్రని వస్త్రాన్ని తీసేసి, ఆయన పైవ
స్త్రాలు ఆయనకు వేసి, మేకులతో కొయ్యకు
దిగగొట్టడానికి ఆయన్ని తీసుకెళ్లారు.[g]

**32** వాళ్లు బయటికి వెళ్తుండగా, కురేనే
వాడైన సీమోను అనే ఒకతను వాళ్లకు కని
పించాడు. యేసు హింసాకొయ్యను* మోయమని
వాళ్లు అతన్ని బలవంతపెట్టారు.[h] **33** వాళ్లు
*గొల్గొతా* అనే చోటుకు వచ్చారు. *గొల్గొతా*
అంటే “కపాల స్థలం” అని అర్థం.[i] **34** అక్కడ
వాళ్లు ఆయనకు చేదు మొక్కలు కలిపిన
ద్రాక్షారసాన్ని ఇచ్చారు;[j] కానీ ఆయన దాన్ని
రుచి చూశాక, దాన్ని తాగడానికి నిరాకరించాడు.
**35** వాళ్లు ఆయన్ని మేకులతో కొయ్యకు దిగ
గొట్టి, చీట్లు* వేసి ఆయన పైవస్త్రాల్ని పంచు
కున్నారు.[k] **36** తర్వాత వాళ్లు ఆయనకు
కాపలా కాస్తూ అక్కడే కూర్చున్నారు.
**37** అంతేకాదు, ఆయన మీద మోపిన నేరాన్ని
అంటే “ఇతను యూదుల రాజైన యేసు” అనే

**27వ అధ్యా.**
*a* యెష 53:7; మత్త 26:63; యోహా 19:9
*b* మార్కు 15:6-10; యోహా 18:39
*c* మార్కు 15:11-14; లూకా 23:18; యోహా 18:40; అపొ 3:14
*d* లూకా 23:21
*e* లూకా 23:23; అపొ 3:13

**2వ వరుస**
*a* అపొ 5:27, 28; 1థె 2:14, 15
*b* లూకా 18:33; యోహా 19:1
*c* మార్కు 15:15; లూకా 23:25
*d* మార్కు 15:16-20
*e* యోహా 19:2, 3
*f* యెష 50:6; మత్త 26:67
*g* యెష 53:7; మత్త 20:18, 19
*h* మార్కు 15:21; లూకా 23:26
*i* మార్కు 15:22-24; లూకా 23:33; యోహా 19:17
*j* కీర్త 69:21
*k* కీర్త 22:18; మార్కు 15:24; లూకా 23:34; యోహా 19:23, 24

**27:15** *లేదా “విడుదల చేసే ఆచారం ఉండేది.” **27:22, 23** *లేదా “అతనికి కొయ్య శిక్ష వేసి చంపేయండి!”

**27:25** *లేదా “అతని చావుకు మేము, మా పిల్లలు బాధ్యులం.” **27:29** *లేదా “జయం!” **27:32, 35** *పదకోశం చూడండి.

మాటల్ని పలకమీద రాసి, దాన్ని ఆయన తలకు
పైన కొయ్య మీద పెట్టారు.[a]

**38** తర్వాత ఇద్దరు బందిపోటు దొంగల్ని
యేసు పక్కన కొయ్యలకు వేలాడదీశారు. ఒక
తన్ని యేసు కుడివైపున, ఇంకొకతన్ని యేసు
ఎడమవైపున వేలాడదీశారు.[b] **39** ఆ దారిలో
వెళ్తున్నవాళ్లు తలలాడిస్తూ,[c] ఆయన్ని దూషిస్తూ[d]
**40** "నువ్వు ఆలయాన్ని పడగొట్టి మూడు
రోజుల్లో కడతావా?[e] నిన్ను నువ్వు రక్షించుకో!
నువ్వు దేవుని కుమారుడివైతే హింసాకొయ్య*
మీద నుండి దిగిరా!" అన్నారు. **41** ముఖ్య
యాజకులు, శాస్త్రులు, పెద్దలు కూడా ఆయన్ని
ఎగతాళి చేస్తూ ఇలా అన్నారు:[f] **42** "ఇతను
వేరేవాళ్లను రక్షించాడు; కానీ తనను తాను
రక్షించుకోలేడు! ఇతను ఇశ్రాయేలు రాజైతే,[g]
ఇప్పుడు హింసాకొయ్య* మీద నుండి దిగి రమ్మ
నండి, అప్పుడు మేము నమ్ముతాం. **43** ఇతను
దేవుని మీద నమ్మకం పెట్టుకున్నాడు; 'నేను
దేవుని కుమారుణ్ణి' అని చెప్పుకున్నాడు కదా,[h]
ఇతను దేవునికి ఇష్టమైన వ్యక్తయితే దేవుణ్ణే
ఇతన్ని కాపాడనివ్వండి."[i] **44** యేసు పక్కన
కొయ్యల మీద వేలాడుతున్న బందిపోటు
దొంగలు కూడా ఆయన్ని నిందిస్తూ ఉన్నారు.[j]

**45** దాదాపు మధ్యాహ్నం 12 గంటల*
నుండి దాదాపు మధ్యాహ్నం మూడింటి#
వరకు ఆ దేశమంతటా చీకటి కమ్ముకుంది.[k]
**46** దాదాపు మూడింటికి యేసు బిగ్గరగా
"*ఏలీ, ఏలీ, లామా సబక్తానీ?*" అని అన్నాడు.
ఆ మాటలకు "నా దేవా, నా దేవా, నన్నెం
దుకు విడిచిపెట్టావు?" అని అర్థం.[l] **47** అక్కడ
నిలబడి ఉన్నవాళ్లలో కొందరు అది విని,
"ఇతను ఏలీయాను పిలుస్తున్నాడు" అన్నారు.[m]
**48** వెంటనే వాళ్లలో ఒకతను పరుగెత్తుకెళ్లి,
ఒక స్పాంజీని తీసుకొని పుల్లటి ద్రాక్షార
సంలో ముంచి, ఒక కర్రకు తగిలించి తాగడానికి
ఆయనకు ఇచ్చాడు.[n] **49** కానీ మిగతావాళ్లు
ఇలా అన్నారు: "ఉండండి! అతన్ని రక్షించడానికి
ఏలీయా వస్తాడేమో చూద్దాం." **50** యేసు
మళ్లీ బిగ్గరగా అరిచి, చనిపోయాడు.[o]

**51** అప్పుడు ఇదిగో! ఆలయంలోని తెర*[a]
పైనుండి కింది వరకు[b] రెండుగా చిరిగిపోయింది,[c]
భూమి కంపించింది, బండలు పగిలిపోయాయి.
**52** సమాధులు* తెరుచుకొని, మరణంలో నిద్ర
పోయిన చాలామంది పవిత్రుల శవాలు బయట
పడ్డాయి; **53** వాటిని ఎంతోమంది చూశారు.
(యేసు పునరుత్థానం చేయబడ్డాక, సమాధుల
దగ్గర నుండి వస్తున్నవాళ్లు పవిత్ర నగరంలోకి
ప్రవేశించారు.) **54** అయితే, అక్కడ ఉన్న
సైనికాధికారి, అలాగే యేసును కాపలా కాస్తున్న
వాళ్లు భూకంపాన్ని, జరుగుతున్న సంఘటనల్ని
చూసి, చాలా భయపడిపోయి ఇలా అన్నారు:
"ఖచ్చితంగా ఈయన దేవుని కుమారుడే."

**55** యేసుకు సేవలు చేస్తూ గలిలయ
నుండి ఆయనతో పాటు వచ్చిన చాలామంది
స్త్రీలు కాస్త దూరంలో నిలబడి చూస్తున్నారు.[d]
**56** వాళ్లలో మగ్దలేనే మరియ; యాకోబు, యోసే
అనేవాళ్ల అమ్మ మరియ; జెబెదయి కుమారుల
తల్లి[e] ఉన్నారు.

**57** సాయంకాలం కావస్తోంది కాబట్టి, అరిమ
తయియ నగరంవాడైన యోసేపు అనే ధనవం
తుడు అక్కడికి వచ్చాడు. అతను కూడా యేసు
శిష్యుడే.[f] **58** అతను పిలాతు దగ్గరికి వెళ్లి,
యేసు శరీరాన్ని ఇవ్వమని అడిగాడు.[g] అప్పుడు
పిలాతు దాన్ని అతనికి ఇవ్వమని ఆజ్ఞాపిం
చాడు.[h] **59** యోసేపు ఆయన శరీరాన్ని తీసు
కొని, శుభ్రమైన-నాణ్యమైన నారవస్త్రంలో చుట్టి,[i]
**60** తాను రాతిలో తొలిపించిన కొత్త సమా
ధిలో* పెట్టాడు.[j] తర్వాత ఆ సమాధి# ద్వారా
నికి అడ్డుగా పెద్ద రాయిని దొర్లించి, అక్కడి నుండి
వెళ్లిపోయాడు. **61** కానీ మగ్దలేనే మరియ,
ఇంకో మరియ అక్కడే సమాధి దగ్గర కూర్చుండి
పోయారు.[k]

**62** మరుసటి రోజున అంటే విశ్రాంతి రోజున*[l]
ముఖ్య యాజకులు, పరిసయ్యులు పిలాతు
ముందు సమావేశమై **63** ఇలా అన్నారు:
"అయ్యా, ఆ మోసగాడు బ్రతికున్నప్పుడు, 'నేను

---

**27:40, 42** *పదకోశం చూడండి. **27:45** *అక్ష., "ఆరో గంట." #అక్ష., "తొమ్మిదో గంట."

**27:51** *ఇది పవిత్ర స్థలాన్ని, అతి పవిత్ర స్థలాన్ని వేరుచేసే తెర. **27:52** *లేదా "స్మారక సమాధులు." **27:60** *లేదా "స్మారక సమాధిలో." #లేదా "స్మారక సమాధి." **27:62** *అక్ష., "సిద్ధపడే రోజు తర్వాతి రోజున."

**27వ అధ్యా.**
a మార్కు 15:26 యోహా 19:19
b యెష 53:12 లూకా 23:33
c కీర్త 22:7 కీర్త 109:25
d లూకా 18:32 హెబ్రీ 12:3
e మత్త 26:60, 61 యోహా 2:19
f లూకా 23:35
g యోహా 1:49 యోహా 12:13
h మార్కు 14:62 యోహా 5:18 యోహా 10:36
i కీర్త 22:8
j లూకా 23:39
k లూకా 23:44
l కీర్త 22:1 యెష 53:10
m మార్కు 15:35, 36
n కీర్త 69:21 లూకా 23:36 యోహా 19:29
o లూకా 23:46 యోహా 19:30

**2వ వరుస**
a నిర్గ 26:31-33 హెబ్రీ 9:3
b లూకా 23:45
c హెబ్రీ 10:19, 20
d మార్కు 15:40, 41 లూకా 8:2, 3
e యోహా 19:25
f మార్కు 15:42, 43 లూకా 23:50-53
g ద్వితీ 21:22, 23
h యోహా 19:38
i యోహా 19:40, 41
j యెష 53:9
k లూకా 23:55
l మార్కు 15:42 లూకా 23:54 యోహా 19:14

మూడు రోజుల తర్వాత మళ్లీ బ్రతికించబడ
తాను’ అని అన్నట్టు గుర్తు.[a] **64** కాబట్టి
మూడో రోజు వరకు సమాధికి కాపలా
ఉంచమని ఆజ్ఞాపించు. లేదంటే అతని శిష్యులు
వచ్చి దొంగతనంగా అతన్ని తీసుకెళ్లిపోయి,[b]
‘ఆయన మృతుల్లో నుండి బ్రతికించబడ్డాడు!’
అని ప్రజలకు చెప్తారు. అప్పుడు మొదటి మోసం
కన్నా చివరి మోసం ఘోరంగా ఉంటుంది.”
**65** అందుకు పిలాతు, “మీరు భటుల్ని తీసు
కెళ్లి, మీకు వీలైనంత కట్టుదిట్టంగా ఆ సమా
ధికి కాపలా పెట్టుకోండి” అని వాళ్లతో అన్నాడు.
**66** వాళ్లు వెళ్లి, సమాధికి ఉన్న రాయిని గట్టిగా
మూసేసి,* భటుల్ని కాపలా పెట్టారు.

**28** విశ్రాంతి రోజు గడిచిపోయి, వారం
మొదటి రోజు* తెల్లవారుతున్నప్పుడు
మగ్దలేనే మరియ, ఇంకో మరియ సమాధిని
చూడడానికి వచ్చారు.[c]

**2** అప్పటికే అక్కడ ఒక పెద్ద భూకంపం
వచ్చింది! ఎందుకంటే యెహోవా* దూత పర
లోకం నుండి వచ్చి సమాధికి అడ్డంగా ఉన్న
రాయిని దొర్లించి, దాని మీద కూర్చున్నాడు.[d]
**3** ఆ దూత మెరుపులా తళతళ మెరిసిపో
తున్నాడు, అతని వస్త్రాలు మంచు అంత తెల్లగా
ఉన్నాయి.[e] **4** కాపలా కాస్తున్న వాళ్లు అతనికి
భయపడి వణికిపోయారు, వాళ్లు చచ్చినవాళ్లలా
అయ్యారు.

**5** దేవదూత ఆ స్త్రీలకు ఇలా చెప్పాడు:
“భయపడకండి, కొయ్యపై మరణశిక్ష వేయ
బడిన యేసు కోసం మీరు చూస్తున్నారని నాకు
తెలుసు.[f] **6** ఆయన ఇక్కడ లేడు, తాను చెప్పి
నట్టే[g] ఆయన బ్రతికించబడ్డాడు. వచ్చి, ఆయన్ని
ఉంచిన చోటును చూడండి. **7** త్వరగా వెళ్లి,
ఆయన మృతుల్లో నుండి బ్రతికించబడ్డాడని
ఆయన శిష్యులకు చెప్పండి. అలాగే వాళ్లతో,
‘ఇదిగో! ఆయన మీకన్నా ముందు గలిలయకు
వెళ్తున్నాడు.[h] అక్కడ మీరు ఆయన్ని చూస్తారు’
అని చెప్పండి. మీకు ఈ విషయం చెప్పడానికే
నేను వచ్చాను.”[i]

**27వ అధ్యా.**
a మత్త 12:40; యోహా 2:19
b మత్త 28:12, 13

**28వ అధ్యా.**
c మార్కు 16:1; లూకా 24:1; లూకా 24:10; యోహా 20:1
d మార్కు 16:4, 5; లూకా 24:2, 4
e అపొ 1:10
f మార్కు 16:6
g మత్త 16:21; మత్త 17:22, 23; 1కొ 15:3, 4
h మత్త 26:32; మత్త 28:16; మార్కు 14:28
i మార్కు 16:7

**2వ వరుస**
a మార్కు 16:8; లూకా 24:9
b మత్త 27:65
c మత్త 27:64
d మత్త 26:32
e 1కొ 15:6
f ఎఫె 1:20, 21; ఫిలి 2:9
g అపొ 1:8; రోమా 10:18; రోమా 11:13; ప్రక 14:6
h అపొ 2:38; అపొ 8:12
i అపొ 20:20; 1కొ 11:23; 2పే 3:1, 2; 1యో 3:23
j మత్త 13:39; మత్త 13:49; మత్త 24:3

**8** కాబట్టి వాళ్లు వెంటనే ఆ విషయం శిష్యు
లకు చెప్పడానికి భయంతో, ఎంతో సంతో
షంతో పరుగెత్తుకుంటూ ఆ సమాధి* దగ్గర
నుండి వెళ్లారు.[a] **9** అప్పుడు ఇదిగో! యేసు
ఆ స్త్రీలను కలిసి పలకరించాడు. వాళ్లు ఆయన
దగ్గరికి వచ్చి ఆయన పాదాలు పట్టుకొని ఆయ
నకు వంగి నమస్కారం చేశారు. **10** యేసు
వాళ్లతో ఇలా అన్నాడు: “భయపడకండి! మీరు
వెళ్లి నా సహోదరుల్ని గలిలయకు రమ్మని
చెప్పండి, అక్కడ వాళ్లు నన్ను చూస్తారు.”

**11** ఆ స్త్రీలు వెళ్తుండగా, కాపలా ఉన్న
సైనికుల్లో కొందరు[b] నగరంలోకి వెళ్లి జరి
గిన వాటన్నిటి గురించి ముఖ్య యాజకు
లకు చెప్పారు. **12** వాళ్లు పెద్దలతో సమావే
శమై మాట్లాడుకున్న తర్వాత, ఆ సైనికులకు
పెద్ద మొత్తంలో వెండి నాణేలు ఇచ్చి, **13** ఇలా
అన్నారు: “‘రాత్రిపూట ఆయన శిష్యులు వచ్చి
మేము నిద్రపోతున్నప్పుడు ఆయన్ని ఎత్తుకెళ్లి
పోయారు’ అని చెప్పండి.[c] **14** ఇది అధిపతి
చెవిలో పడితే అతన్ని ఒప్పించే పూచీ మాది,
మీరు కంగారుపడాల్సిన అవసరం ఉండదు.”
**15** సైనికులు ఆ వెండి నాణేలు తీసుకొని
వాళ్లు చెప్పినట్టే చేశారు. వాళ్లు చెప్పిన కథ
యూదుల్లో బాగా వ్యాప్తిచెంది ఈ రోజు వరకు
ప్రాచుర్యంలో ఉంది.

**16** అయితే, ఆ 11 మంది శిష్యులు
మాత్రం గలిలయలో[d] యేసు తమను కలుస్తానని
చెప్పిన కొండ దగ్గరికి వెళ్లారు.[e] **17** ఆయన్ని
చూసినప్పుడు వాళ్లు వంగి నమస్కారం చేశారు,
కొందరు మాత్రం సందేహపడ్డారు. **18** యేసు
వాళ్ల దగ్గరికి వచ్చి ఇలా అన్నాడు: “పరలో
కంలో, భూమ్మీద నాకు పూర్తి అధికారం ఇవ్వ
బడింది.[f] **19** కాబట్టి, మీరు వెళ్లి అన్నిదే
శాల ప్రజల్ని శిష్యుల్ని చేయండి;[g] తండ్రి పేరున,
కుమారుడి పేరున, పవిత్రశక్తి పేరున వాళ్లకు
బాప్తిస్మం ఇవ్వండి;[h] **20** నేను మీకు ఆజ్ఞాపిం
చిన వాటన్నిటినీ పాటించడం వాళ్లకు నేర్పిం
చండి.*[i] ఇదిగో! ఈ వ్యవస్థ# ముగింపు[j] వరకు
నేను ఎప్పుడూ మీతో ఉంటాను.”

**27:66** *అక్ష., “రాయికి ముద్రవేసి.” **28:1** *అంటే, ఆదివారం. యూదులకు ఇది వారంలో మొదటి రోజు. **28:2** *అనుబంధం A5 చూడండి.

**28:8** *లేదా “స్మారక సమాధి.” **28:20** *లేదా “బోధించండి.” #లేదా “యుగం.” పదకోశం చూడండి.

# మార్కు

## సువార్త

విషయసూచిక


1 బాప్తిస్మమిచ్చే యోహాను ప్రకటించడం (1-8)
యేసు బాప్తిస్మం (9-11)
సాతాను యేసును ప్రలోభపెట్టడానికి ప్రయత్నించడం (12, 13)
యేసు గలిలయలో ప్రకటనా పని మొదలు పెట్టడం (14, 15)
మొట్టమొదటి శిష్యుల్ని పిలవడం (16-20)
అపవిత్ర దూతను వెళ్లగొట్టడం (21-28)
యేసు కపెర్నహూములో చాలామందిని బాగుచేయడం (29-34)
ఎవ్వరూ లేని ప్రదేశంలో ప్రార్థించడం (35-39)
కుష్ఠురోగిని బాగుచేయడం (40-45)

2 యేసు పక్షవాతం ఉన్న వ్యక్తిని బాగుచేయడం (1-12)
యేసు లేవిని పిలవడం (13-17)
ఉపవాసం గురించిన ప్రశ్న (18-22)
యేసు 'విశ్రాంతి రోజుకు ప్రభువు' (23-28)

3 చెయ్యి ఎండిపోయిన వ్యక్తి బాగవ్వడం (1-6)
చాలామంది సముద్రతీరం దగ్గరికి రావడం (7-12)
12 మంది అపొస్తలులు (13-19)
పవిత్రశక్తిని దూషిస్తే (20-30)
యేసు తల్లి, తమ్ముళ్లు (31-35)

4 రాజ్యం గురించి ఉదాహరణలు (1-34)
విత్తేవాడు (1-9)
యేసు ఉదాహరణలు ఉపయోగించడానికి కారణం (10-12)
విత్తేవాడి ఉదాహరణను వివరించడం (13-20)
దీపాన్ని గంప కింద పెట్టరు (21-23)
మీరు కొలిచే కొలత (24, 25)
నిద్రపోయిన విత్తేవాడు (26-29)
ఆవగింజ (30-32)
ఉదాహరణల్ని ఉపయోగించడం (33, 34)
యేసు తుఫానును నిమ్మళింపజేయడం (35-41)

5 యేసు అపవిత్ర దూతల్ని పందుల్లోకి పంపడం (1-20)
యాయీరు కూతురు; యేసు పైవస్త్రాన్ని ఒక స్త్రీ ముట్టుకోవడం (21-43)

6 సొంత ఊరివాళ్లు యేసును తిరస్కరించడం (1-6)
పరిచర్య కోసం పన్నెండుమందికి నిర్దేశాలు (7-13)
బాప్తిస్మమిచ్చే యోహాను మరణం (14-29)
యేసు 5,000 మందికి ఆహారం పెట్టడం (30-44)
యేసు నీళ్ల మీద నడవడం (45-52)
గెన్నేసరెతులో రోగుల్ని బాగుచేయడం (53-56)

7 మనుషుల ఆచారాల్ని బట్టబయలు చేయడం (1-13)
అపవిత్రమైనవి హృదయంలో నుండి వస్తాయి (14-23)
సిరియాలోని ఫేనీకేకు చెందిన స్త్రీ విశ్వాసం (24-30)
చెవిటి వ్యక్తి బాగవ్వడం (31-37)

8 యేసు 4,000 మందికి ఆహారం పెట్టడం (1-9)
ఒక సూచన చూపించమని అడగడం (10-13)
పరిసయ్యుల పులిసిన పిండి, హేరోదు పులిసిన పిండి (14-21)
బేత్సయిదాలో గుడ్డివాడు బాగవ్వడం (22-26)
పేతురు క్రీస్తును గుర్తించడం (27-30)
యేసు తన మరణం గురించి ముందే చెప్పడం (31-33)
నిజమైన శిష్యులు (34-38)

9 యేసు రూపాంతరం (1-13)
చెడ్డదూత పట్టిన అబ్బాయి బాగవ్వడం (14-29)
విశ్వాసం ఉన్న వ్యక్తికి అన్నీ సాధ్యమే (23)
యేసు తన మరణం గురించి మళ్లీ చెప్పడం (30-32)
శిష్యులు తమలో ఎవరు గొప్ప అని వాదించుకోవడం (33-37)
మనకు వ్యతిరేకంగా లేని వ్యక్తి మన వైపే ఉన్నాడు (38-41)

విశ్వాసం కోల్పోవడానికి కారణమయ్యే వాళ్లు (42-48)
"మీరు ఉప్పులా ఉండండి" (49, 50)

10 పెళ్లి, విడాకులు (1-12)
పిల్లల్ని యేసు దీవించడం (13-16)
ఒక ధనవంతుడు అడిగిన ప్రశ్న (17-25)
రాజ్యం కోసం త్యాగాలు (26-31)
యేసు తన మరణం గురించి మళ్లీ చెప్పడం (32-34)
యాకోబు, యోహానుల మనవి (35-45)
ఎంతోమంది కోసం విమోచన క్రయధనంగా యేసు (45)
కళ్లులేని బర్తిమయి బాగవ్వడం (46-52)

11 యేసు విజయోత్సాహంతో ప్రవేశించడం (1-11)
అంజూర చెట్టును శపించడం (12-14)
ఆలయాన్ని యేసు శుద్ధి చేయడం (15-18)
ఎండిపోయిన అంజూర చెట్టు నుండి పాఠం (19-26)
యేసుకున్న అధికారాన్ని ప్రశ్నించడం (27-33)

12 హంతకులైన కౌలుదారుల ఉదాహరణ (1-12)
దేవుడు, కైసరు (13-17)
పునరుత్థానం గురించిన ప్రశ్న (18-27)
అన్నిటికన్నా ముఖ్యమైన రెండు ఆజ్ఞలు (28-34)
క్రీస్తు దావీదు కుమారుడా? (35-37ఎ)
శాస్త్రుల విషయంలో హెచ్చరిక (37బి-40)
పేద విధవరాలి రెండు నాణేలు (41-44)

13 ఈ వ్యవస్థ ముగింపు (1-37)
యుద్ధాలు, భూకంపాలు, కరువులు (8)
మంచివార్త ప్రకటించబడాలి (10)
మహాశ్రమ (19)
మానవ కుమారుని రాకడ (26)
అంజూర చెట్టు ఉదాహరణ (28-31)
అప్రమత్తంగా ఉండండి (32-37)

14 యాజకులు యేసును చంపడానికి కుట్రపన్నడం (1, 2)
యేసు మీద పరిమళ తైలం పోయడం (3-9)
యూదా యేసును అప్పగిస్తానని చెప్పడం (10, 11)
చివరి పస్కా (12-21)
ప్రభువు రాత్రి భోజనాన్ని స్థాపించడం (22-26)
యేసు తెలీదని పేతురు అంటాడని ముందే చెప్పడం (27-31)
గెత్సేమనేలో యేసు ప్రార్థించడం (32-42)
యేసు బంధించబడడం (43-52)
మహాసభ ముందు విచారణ (53-65)
యేసు తెలీదని పేతురు చెప్పడం (66-72)

15 యేసును పిలాతుకు అప్పగించడం (1-15)
అందరిముందు ఎగతాళి చేయడం (16-20)
గొల్గొతాలో కొయ్యకు దిగగొట్టడం (21-32)
యేసు మరణం (33-41)
యేసును సమాధి చేయడం (42-47)

16 యేసు పునరుత్థానం అవ్వడం (1-8)

**1** దేవుని కుమారుడైన యేసుక్రీస్తు గురిం
చిన మంచివార్త* ఇలా మొదలౌతుంది.
**2** యెషయా ప్రవక్త ఇలా రాశాడు: "(ఇదిగో!
నా సందేశకుణ్ణి నీకు ముందుగా పంపి
స్తున్నాను. అతను నీ కోసం మార్గం సిద్ధం
చేస్తాడు.)[a] **3** 'యెహోవా* మార్గాన్ని సిద్ధం
చేయండి! ఆయన దారుల్ని ఖాళీగా ఉంచండి'
అని ఎడారిలో# ఒక వ్యక్తి△ అరుస్తున్నాడు."[b]
**4** ప్రవక్త రాసినట్టే, బాప్తిస్మమిచ్చే యోహాను
ఎడారిలో ఉంటూ, పాపక్షమాపణ కోసం పశ్చాత్తా
పానికి గుర్తుగా బాప్తిస్మం తీసుకోమని ప్రకటిస్తూ
వచ్చాడు.[a] **5** యూదయ, యెరూషలేము ప్రజ
లంతా అతని దగ్గరికి వెళ్తూ ఉన్నారు. వాళ్లు తమ
పాపాల్ని అందరిముందు ఒప్పుకుని యొర్దాను
నదిలో అతని దగ్గర బాప్తిస్మం తీసుకున్నారు.*[b]
**6** యోహాను ఒంటె వెంట్రుకలతో నేసిన వస్త్రం
వేసుకుని, నడుముకు తోలు దట్టీ కట్టుకునే

**1వ అధ్యా.**
a మలా 3:1; మత్త 3:1, 3; మత్త 11:10; లూకా 3:2-6; లూకా 7:27
b యెష 40:3; యోహా 1:23

**2వ వరుస**
a మత్త 3:1, 2; అపో 13:24; అపో 19:4
b మత్త 3:5, 6

**1:1** *లేదా "సువార్త." **1:3** *అనుబంధం A5 చూడండి. #పదకోశం చూడండి. △అక్ష., "వ్యక్తి స్వరం."

**1:5** *లేదా "అతని చేత ముంచబడ్డారు."

వాడు;[a] మిడతల్ని, అడవి తేనెను తినే
వాడు.[b] **7** అతను ఇలా ప్రకటించాడు: "నా
తర్వాత నాకన్నా బలవంతుడు రాబోతున్నాడు.
నేను వంగి ఆయన చెప్పుల తాడు విప్పడానికి
కూడా అర్హుణ్ణి కాదు.[c] **8** నేను మీకు నీళ్లతో
బాప్తిస్మం ఇచ్చాను, కానీ ఆయన పవిత్రశక్తితో
మీకు బాప్తిస్మం ఇస్తాడు."[d]

**9** ఆ రోజుల్లో యేసు గలిలయలోని నజరేతు
నుండి వచ్చి, యొర్దాను నదిలో యోహాను దగ్గర
బాప్తిస్మం తీసుకున్నాడు.[e] **10** ఆయన నీళ్లలో
నుండి బయటికి రాగానే ఆకాశం తెరుచుకో
వడం, పవిత్రశక్తి పావురం రూపంలో తన మీదికి
రావడం ఆయన చూశాడు.[f] **11** అప్పుడు
ఆకాశం నుండి ఒక స్వరం ఇలా వినిపించింది:
"నువ్వు నా ప్రియ కుమారుడివి; నిన్ను చూసి
నేను సంతోషిస్తున్నాను."*[g]

**12** వెంటనే ఆయన ఎడారిలోకి వెళ్లేలా పవిత్ర
శక్తి* ఆయన్ని ప్రేరేపించింది. **13** ఆయన ఎడా
రిలో 40 రోజులు ఉన్నాడు, అక్కడ సాతాను
ఆయన్ని ప్రలోభపెట్టడానికి ప్రయత్నించాడు.[h]
ఆయన అడవి జంతువుల మధ్య గడిపాడు, దేవ
దూతలు ఆయనకు సేవలు చేశారు.[i]

**14** యోహాను బంధించబడ్డాక, యేసు గలిల
యకు వెళ్లి[j] దేవుని గురించిన మంచివార్త ప్రక
టిస్తూ,[k] **15** "నిర్ణయించిన సమయం పూర్త
యింది, దేవుని రాజ్యం దగ్గరపడింది. కాబట్టి
పశ్చాత్తాపపడండి,[l] మంచివార్త మీద విశ్వాసం
ఉంచండి" అని చెప్తూ ఉన్నాడు.

**16** ఆయన గలిలయ సముద్ర తీరాన
నడుస్తుండగా సీమోను, అతని సహోదరుడు
అంద్రెయ[m] సముద్రంలో వలలు వేయడం[n]
చూశాడు, వాళ్లు జాలరులు.[o] **17** అప్పుడు
యేసు వాళ్లతో, "నా వెంట రండి, నేను మిమ్మల్ని
మనుషుల్ని పట్టే జాలరులుగా చేస్తాను"
అన్నాడు.[p] **18** వాళ్లు వెంటనే తమ వలలు
వదిలేసి ఆయన వెంట వెళ్లారు.[q] **19** ఆయన
కొంచెం దూరం వెళ్లాక జెబెదయి కుమారుడైన
యాకోబును, అతని సహోదరుడైన యోహా
నును చూశాడు. ఆ సమయంలో వాళ్లు
తమ పడవలో ఉండి వలలు బాగుచేసుకుం
టున్నారు.[a] **20** ఆయన వెంటనే వాళ్లను పిలి
చాడు. వాళ్లు తమ తండ్రి జెబెదయిని పడవలోనే
పనివాళ్ల దగ్గర వదిలేసి ఆయన్ని అనుసరిం
చారు. **21** వాళ్లు యేసుతోపాటు కపెర్నహూ
ముకు వెళ్లారు.

విశ్రాంతి రోజు* మొదలవ్వగానే, ఆయన
సమాజమందిరానికి వెళ్లి బోధించసాగాడు.[b]
**22** ఆయన బోధించే తీరు చూసి ప్రజలు ఎంతో
ఆశ్చర్యపోయారు, ఎందుకంటే ఆయన శాస్త్రుల్లా
కాకుండా అధికారం ఉన్నవాడిలా బోధించాడు.[c]
**23** ఆ సమయంలో, అపవిత్ర దూత* పట్టిన
ఒకతను ఆ సమాజమందిరంలో ఉన్నాడు,
అతను ఇలా అరిచాడు: **24** "నజరేయుడివైన
యేసూ, మాతో నీకేం పని?[d] మమ్మల్ని నాశనం
చేయడానికి వచ్చావా? నువ్వు ఎవరో నాకు
బాగా తెలుసు, నువ్వు దేవుని పవిత్రుడివి!"[e]
**25** అప్పుడు యేసు ఆ అపవిత్ర దూతను
గద్దిస్తూ, "మాట్లాడకుండా అతనిలో నుండి బయ
టికి రా!" అన్నాడు. **26** దాంతో ఆ అపవిత్ర
దూత, అతన్ని కిందపడి గిలగిల కొట్టుకునేలా
చేసి, పెద్దపెద్ద కేకలు వేస్తూ అతనిలో నుండి
బయటికి వచ్చాడు. **27** అప్పుడు ప్రజలంతా
చాలా ఆశ్చర్యపోయి, "ఇదేంటి? ఈ బోధ కొత్తగా
ఉందే! ఈయన అపవిత్ర దూతల్ని కూడా అధి
కారంతో ఆజ్ఞాపిస్తున్నాడు, వాళ్లు ఈయన మాట
వింటున్నారు" అని మాట్లాడుకోవడం మొదలు
పెట్టారు. **28** ఆ సంఘటనతో ఆయన గురిం
చిన వార్త గలిలయ ప్రాంతమంతా వేగంగా
వ్యాపించింది.

**29** తర్వాత వాళ్లు సమాజమందిరం నుండి
బయల్దేరి యాకోబు, యోహానులతోపాటు
సీమోను, అంద్రెయవాళ్ల ఇంటికి వెళ్లారు.[f]
**30** అక్కడ సీమోను అత్త[g] జ్వరంతో పడుకొ
నివుంది. వాళ్లు వెంటనే ఆమె గురించి యేసుకు
చెప్పారు. **31** ఆయన ఆమె దగ్గరికి వెళ్లి
ఆమె చెయ్యి పట్టుకొని లేపాడు. అప్పుడు ఆమె
జ్వరం పోయి, వాళ్లకు సేవలు చేయడం మొదలు
పెట్టింది.

**1వ అధ్యా.**
a 2రా 1:8
b మత్త 3:4
c లూకా 3:16; యోహా 1:26, 27; అపొ 13:25
d యోవే 2:28; అపొ 2:1, 4; అపొ 11:16; 1కొ 12:13
e మత్త 3:13; లూకా 3:21, 22
f యెష 42:1; మత్త 3:16; యోహా 1:32-34
g కీర్త 2:7; మత్త 3:17; లూకా 3:22; 2పే 1:17
h మత్త 4:1-10; లూకా 4:1-13
i మత్త 4:11
j మత్త 4:12
k లూకా 4:14, 15; లూకా 8:1
l మత్త 4:17
m మత్త 10:2
n లూకా 5:4
o మత్త 4:18
p మత్త 4:19, 20
q మత్త 19:27; లూకా 5:11

**2వ వరుస**
a మత్త 4:21, 22
b లూకా 4:31-37
c మత్త 7:28, 29
d మత్త 8:28, 29
e యాకో 2:19
f మత్త 8:14, 15; లూకా 4:38, 39
g 1కొ 9:5

**1:11** *అక్ష., "నేను నిన్ను ఆమోదించాను." **1:12** *పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి.

**1:21** *లేదా "సబ్బాతు." **1:23** *పదకోశంలో "చెడ్డదూతలు" చూడండి.

**32** సాయంకాలం సూర్యుడు అస్తమించాక
ప్రజలు రోగుల్ని, చెడ్డదూతలు* పట్టిన వాళ్లం
దర్నీ యేసు దగ్గరికి తీసుకురావడం మొదలు
పెట్టారు;[a] **33** నగర ప్రజలంతా ఆ ఇంటి
గుమ్మం ముందే ఉన్నారు. **34** ఆయన రక
రకాల రోగాలతో బాధపడుతున్న చాలామందిని
బాగుచేశాడు;[b] ఎంతోమంది చెడ్డదూతల్ని వెళ్ల
గొట్టాడు, అయితే ఆయనే క్రీస్తు అని* ఆ
చెడ్డదూతలకు తెలుసు కాబట్టి ఆయన వాళ్లను
మాట్లాడనివ్వలేదు.

**35** ఆయన తెల్లవారుజామున చీకటితోనే
లేచి, బయల్దేరి, ఎవ్వరూ లేని ప్రదేశానికి వెళ్లి
ప్రార్థించడం మొదలుపెట్టాడు.[c] **36** అయితే
సీమోను, అతనితో ఉన్నవాళ్లు ఆయన కోసం
వెతకడానికి వెళ్లి, **37** ఆయన కనబడగానే,
"అందరూ నీకోసం వెతుకుతున్నారు" అని
అన్నారు. **38** కానీ ఆయన వాళ్లతో, "రండి,
మనం దగ్గర్లోని పట్టణాలకు ఎక్కడికైనా వెళ్దాం.
అక్కడ కూడా నేను ప్రకటించాలి, అందుకే
కదా నేను వచ్చాను"[d] అన్నాడు. **39** తర్వాత
ఆయన గలిలయ అంతటా ప్రయాణిస్తూ సమాజ
మందిరాల్లో ప్రకటించాడు, చెడ్డదూతల్ని వెళ్ల
గొట్టాడు.[e]

**40** అక్కడ ఆయన దగ్గరికి ఒక కుష్ఠురోగి
కూడా వచ్చాడు. అతను మోకాళ్లూని, "నీకు
ఇష్టమైతే, నన్ను శుద్ధుడిగా చేయగలవు" అని
ఆయన్ని వేడుకున్నాడు.[f] **41** ఆయన జాలి
పడి చెయ్యి చాపి అతన్ని ముట్టుకుని,
"నాకు ఇష్టమే! శుద్ధుడివి అవ్వు" అన్నాడు.[g]
**42** వెంటనే అతని కుష్ఠురోగం పోయి, అతను
శుద్ధుడయ్యాడు. **43** యేసు అతన్ని వెంటనే
పంపించేస్తూ గట్టిగా ఇలా హెచ్చరించాడు:
**44** "జాగ్రత్త, ఎవరికీ ఏమీ చెప్పకు. అయితే
వెళ్లి యాజకునికి కనిపించి, శుద్ధుడివి అయినం
దుకు మోషే ధర్మశాస్త్రం చెప్పినవి అర్పించు.[h]
ఇది వాళ్లకు సాక్ష్యంగా ఉంటుంది."[i] **45** కానీ
అతను అక్కడి నుండి వెళ్లిన తర్వాత, ఆ విష
యాన్ని అంతటా చాటిస్తూ అందరికీ తెలిసేలా
చేశాడు. దానివల్ల యేసు ఏ నగరంలోకీ బహి
రంగంగా వెళ్లలేకపోయాడు. అందుకే ఆయన
ఎవరూలేని ప్రదేశాల్లో నివసించాడు. అయినా
సరే, ప్రజలు నలుమూలల నుండి ఆయన దగ్గరికి
వస్తూనే ఉన్నారు.[a]

**2** కొన్నిరోజుల తర్వాత యేసు మళ్లీ కపెర్న
హూముకు వచ్చాడు. ఆయన ఇంట్లో ఉన్నా
డనే[b] సంగతి చుట్టుపక్కల వాళ్లందరికీ తెలి
సిపోయింది. **2** దాంతో చాలామంది అక్కడికి
వచ్చారు; ఆ ఇల్లంతా జనంతో నిండిపోయింది,
కనీసం వాకిట్లో కూడా చోటు లేదు. యేసు
వాళ్లకు దేవుని వాక్యాన్ని ప్రకటించడం మొదలు
పెట్టాడు.[c] **3** అప్పుడు నలుగురు మనుషులు
పక్షవాతం ఉన్న ఒక వ్యక్తిని ఆయన దగ్గ
రికి మోసుకొచ్చారు.[d] **4** అయితే ఇల్లంతా
జనంతో కిటకిటలాడుతున్నందువల్ల వాళ్లు
అతన్ని యేసు ముందుకు తీసుకురాలేకపో
యారు. అందుకని వాళ్లు యేసు ఉన్న చోట
పైకప్పు తీసి, సందు చేసి, పక్షవాతం ఉన్న వ్యక్తిని
మంచంతో* పాటు కిందికి దించారు. **5** యేసు
వాళ్ల విశ్వాసాన్ని చూసి,[e] పక్షవాతం ఉన్న
వ్యక్తితో, "బాబూ, నీ పాపాలు క్షమించబడ్డాయి!"
అన్నాడు.[f] **6** అయితే, అక్కడ కూర్చున్న
శాస్త్రులు కొందరు మనసులో ఇలా అను
కున్నారు:[g] **7** "ఈ మనిషి ఎందుకిలా మాట్లా
డుతున్నాడు? ఇతను దేవుణ్ణి దూషిస్తున్నాడు.
పాపాల్ని క్షమించే అధికారం దేవునికి తప్ప ఇంకె
వరికి ఉంది?"[h] **8** అయితే యేసు వెంటనే వాళ్ల
హృదయాలోచనను పసిగట్టి ఇలా అన్నాడు:
"మీరు ఎందుకలా ఆలోచిస్తున్నారు?[i] **9** పక్ష
వాతం ఉన్న వ్యక్తితో 'నీ పాపాలు క్షమించబ
డ్డాయి' అని చెప్పడం తేలికా? 'లేచి నీ
మంచం తీసుకొని నడువు' అని చెప్పడం తేలికా?
**10** అయితే, భూమ్మీద పాపాలు క్షమించే అధి
కారం మానవ కుమారునికి*[j] ఉందని మీరు
తెలుసుకోవాలని ..."[k] తర్వాత ఆయన పక్ష
వాతం ఉన్న వ్యక్తితో ఇలా అన్నాడు: **11** "నేను
నీతో చెప్తున్నాను, లేచి, నీ మంచం తీసుకొని మీ
ఇంటికి వెళ్లు." **12** అతను లేచి వెంటనే తన

**1వ అధ్యా.**
a మత్త 8:16; లూకా 4:40, 41
b యెష 53:4
c మత్త 14:23; మార్కు 14:32; లూకా 4:42; హెబ్రీ 5:7
d యెష 61:1; లూకా 4:43; యోహా 17:4
e మత్త 4:23
f మత్త 8:1, 2; లూకా 5:12
g మత్త 8:3; లూకా 5:13
h లేవీ 14:3, 4; లేవీ 14:10, 11; ద్వితీ 24:8
i మత్త 8:4; లూకా 5:14

**2వ వరుస**
a లూకా 5:15

**2వ అధ్యా.**
b మత్త 4:13; మత్త 9:1
c యెష 61:1; ఎఫె 2:17; హెబ్రీ 2:3
d లూకా 5:18, 19
e అపొ 14:9, 10
f యెష 53:11; మత్త 9:2; లూకా 5:20; లూకా 7:47, 48
g మత్త 9:3-8; లూకా 5:21-26
h యెష 43:25
i మత్త 9:4; లూకా 6:8; ప్రక 2:23
j దాని 7:13
k యెష 53:11

**1:32** *పదకోశం చూడండి. **1:34** *లేదా "ఆయన ఎవరో" అయ్యుంటుంది.

**2:4** *రోగుల్ని మోసుకెళ్లే చిన్న పరుపు. **2:10** *యేసు తన గురించి చెప్పడానికే ఈ పదం వాడాడు. పదకోశం చూడండి.

మంచం తీసుకొని అందరూ చూస్తుండగా బయ
టికి వెళ్లిపోయాడు. దాంతో వాళ్లందరూ ఆశ్చర్య
పోయి, “ఇలాంటిది మనం ఎప్పుడూ చూడలేదే”
అంటూ దేవుణ్ణి మహిమపర్చారు.[a]

13 ఆయన మళ్లీ సముద్ర తీరానికి వెళ్లాడు,
ప్రజలంతా ఆయన దగ్గరికి వస్తూ ఉన్నారు,
ఆయన వాళ్లకు బోధించడం మొదలు
పెట్టాడు. 14 తర్వాత ఆయన అక్కడి నుండి
వెళ్తూ, పన్ను వసూలుచేసే కార్యాలయంలో
కూర్చున్న లేవిని* చూశాడు, అతను అల్ఫయి
కుమారుడు. యేసు లేవితో, “వచ్చి, నన్ను
అనుసరించు” అన్నాడు. అప్పుడు అతను
లేచి ఆయన్ని అనుసరించాడు.[b] 15 తర్వాత
యేసు లేవి ఇంట్లో భోంచేస్తున్నప్పుడు, చాలా
మంది పన్ను వసూలుచేసే వాళ్లు, పాపులు ఆయ
నతో, ఆయన శిష్యులతో కలిసి భోంచేస్తున్నారు.
ఎందుకంటే వాళ్లు కూడా ఆయన అనుచరు
లయ్యారు.[c] 16 ఆయన పాపులతో, పన్ను
వసూలుచేసే వాళ్లతో కలిసి భోజనం చేయడం
చూసి పరిసయ్యుల్లోని శాస్త్రులు ఆయన శిష్యు
లతో, “ఈయన పన్ను వసూలుచేసే వాళ్లతో,
పాపులతో కలిసి తింటున్నాడేంటి?” అని అంటూ
ఉన్నారు. 17 అది విని యేసు వాళ్లతో,
“ఆరోగ్యంగా ఉన్నవాళ్లకు వైద్యుడు అవసరం
లేదు, రోగులకే అవసరం. నేను నీతిమంతుల్ని
పిలవడానికి రాలేదు కానీ పాపుల్ని పిలవడానికే
వచ్చాను”[d] అని అన్నాడు.

18 యోహాను శిష్యులు, పరిసయ్యులు ఉప
వాసం ఉంటారు. కాబట్టి వాళ్లు వచ్చి,
“యోహాను శిష్యులు, పరిసయ్యుల శిష్యులు
ఉపవాసం ఉంటారు, మరి నీ శిష్యులు ఎందుకు
ఉపవాసం ఉండరు?” అని యేసును అడిగారు.[e]
19 అందుకు యేసు వాళ్లతో ఇలా అన్నాడు:
“పెళ్లికుమారుడు[f] తమతో ఉండగా, అతని
స్నేహితులు ఉపవాసం ఉండాల్సిన అవసరం
ఉంటుందా? పెళ్లికుమారుడు తమతో ఉన్నంత
కాలం వాళ్లు ఉపవాసం ఉండరు. 20 అయితే
పెళ్లికుమారుణ్ణి వాళ్ల దగ్గర నుండి తీసుకెళ్లిపోయే
రోజులు వస్తాయి,[g] అప్పుడు వాళ్లు ఉపవాసం
ఉంటారు. 21 ఎవ్వరూ పాత వస్త్రానికి కొత్త
గుడ్డముక్కతో అతుకు వేయరు. అలా వేస్తే, కొత్త
గుడ్డముక్క ముడుచుకుపోయి, చిరుగు ఇంకా
పెద్దదౌతుంది.[a] 22 అలాగే, ఎవ్వరూ కొత్త
ద్రాక్షారసాన్ని పాత ద్రాక్షతిత్తుల్లో పోయరు. ఒక
వేళ పోస్తే, ఆ ద్రాక్షారసం వల్ల ద్రాక్షతిత్తులు పిగి
లిపోతాయి. అప్పుడు ద్రాక్షారసం కారిపోతుంది,
ద్రాక్షతిత్తులు పాడౌతాయి. అందుకే, కొత్త ద్రాక్షా
రసాన్ని కొత్త ద్రాక్షతిత్తుల్లోనే పోస్తారు.”

23 విశ్రాంతి రోజున యేసు పంటచేలలో
నుండి వెళ్తుండగా ఆయన శిష్యులు ధాన్యం
వెన్నులు తుంచడం మొదలుపెట్టారు.[b]
24 అప్పుడు పరిసయ్యులు ఆయనతో, “ఇదిగో
చూడు! విశ్రాంతి రోజున చేయకూడని పనిని
వాళ్లెందుకు చేస్తున్నారు?” అని అన్నారు.
25 దానికి ఆయన వాళ్లతో ఇలా అన్నాడు:
“దావీదుకు, అతని మనుషులకు ఆకలేసి, తిన
డానికి వాళ్ల దగ్గర ఏమీ లేనప్పుడు దావీదు
ఏమి చేశాడో మీరు చదవలేదా?[c] 26 దావీదు
దేవుని మందిరంలోకి వెళ్లి, ధర్మశాస్త్రం ప్రకారం
యాజకులు తప్ప ఎవ్వరూ తినకూడని సము
ఖపు రొట్టెలు*[d] తిని, తన మనుషులకు
కూడా ఇచ్చాడు. ఈ విషయం ముఖ్య యాజ
కుడైన అబ్యాతారు[e] వృత్తాంతంలో మీరు చద
వలేదా?” 27 తర్వాత ఆయన వాళ్లతో ఇలా
అన్నాడు: “దేవుడు మనిషి కోసమే విశ్రాంతి
రోజును ఏర్పాటు చేశాడు[f] కానీ, విశ్రాంతి
రోజు కోసం మనిషిని చేయలేదు. 28 మానవ
కుమారుడు విశ్రాంతి రోజుకు కూడా ప్రభువే.”[g]

**3** యేసు మళ్లీ ఒక సమాజమందిరంలోకి
వెళ్లాడు. అక్కడ చెయ్యి ఎండిపోయిన* ఒక
వ్యక్తి ఉన్నాడు.[h] 2 విశ్రాంతి రోజున యేసు
అతన్ని బాగుచేస్తే ఆయన మీద నిందలు
వేయవచ్చనే ఉద్దేశంతో పరిసయ్యులు ఆయన్నే
జాగ్రత్తగా గమనిస్తూ ఉన్నారు. 3 యేసు
చెయ్యి ఎండిపోయిన* వ్యక్తితో, “లేచి మధ్యలోకి
వచ్చి నిలబడు” అన్నాడు. 4 తర్వాత ఆయన
వాళ్లను ఇలా అడిగాడు: “విశ్రాంతి రోజున ఏమి
చేయడం న్యాయం? మంచి చేయడమా, చెడు
చేయడమా? ఏది ధర్మం? ప్రాణం కాపాడడమా,
ప్రాణం తీయడమా?”[i] దానికి వాళ్లు ఏమీ మాట్లా

2:14 * ఇది మత్తయికి ఇంకో పేరు.

2:26 * లేదా “సన్నిధి రొట్టెలు.” 3:1, 3 * లేదా “చచ్చుబడిన.”

2వ అధ్యా.
a మత్త 9:33
యోహా 7:31
యోహా 9:32
b మత్త 9:9
లూకా 5:27, 28
c మత్త 9:10, 11
లూకా 5:29, 30
d యెష 61:1
మత్త 9:12, 13
లూకా 5:31, 32
లూకా 19:10
1తి 1:15
e మత్త 9:14, 15
లూకా 5:33-35
f మత్త 22:2
2కొ 11:2
ప్రక 19:7
g లూకా 17:22

2వ వరుస
a మత్త 9:16, 17
లూకా 5:36-38
b మత్త 12:1-8
లూకా 6:1-5
c 1స 21:1-6
d నిర్గ 25:30
లేవీ 24:5-9
e 1స 22:20
f నిర్గ 20:9, 10
g మత్త 12:8
లూకా 6:5

3వ అధ్యా.
h మత్త 12:9-14
లూకా 6:6-11
i లూకా 14:1-3

డలేదు. 5 వాళ్ల హృదయాలు ఎంత కఠినంగా
ఉన్నాయో[a] చూసి ఆయన చాలా బాధపడ్డాడు.
ఆయన వాళ్లందర్నీ ఒకసారి కోపంగా చూసి, ఆ
వ్యక్తితో “నీ చెయ్యి చాపు” అన్నాడు. అతను
చెయ్యి చాపాడు, అది బాగైంది. 6 దాంతో పరి
సయ్యులు బయటికి వెళ్లి, యేసును చంపడానికి
హేరోదు అనుచరులతో*[b] కలిసి వెంటనే చర్చలు
మొదలుపెట్టారు.

7 అయితే యేసు తన శిష్యులతో కలిసి
సముద్రం దగ్గరికి బయల్దేరాడు. గలిలయ,
యూదయ ప్రాంతాల నుండి చాలామంది ప్రజలు
ఆయన వెనక వెళ్లారు.[c] 8 ఆయన చేస్తున్న
ఎన్నో పనుల గురించి విని యెరూషలేము, ఇదూ
మయ ప్రాంతాల నుండి, యొర్దాను అవతలి
నుండి, తూరు, సీదోను పరిసర ప్రాంతాల నుండి
కూడా చాలామంది ఆయన దగ్గరికి వచ్చారు.
9 ప్రజలు తన మీద పడకుండా ఉండాలని
ఆయన తన కోసం ఒక చిన్న పడవ సిద్ధంగా
ఉంచమని శిష్యులకు చెప్పాడు. 10 ఆయన
చాలామందిని బాగుచేశాడు కాబట్టి, పెద్ద
పెద్ద జబ్బులు ఉన్నవాళ్లంతా ఆయన్ని
ముట్టుకోవడానికి[d] ఆయన చుట్టూ గుమిగూ
డారు. 11 ఆయన్ని చూసినప్పుడల్లా అపవిత్ర
దూతలు*[e] కూడా ఆయన ముందు సాష్టాంగ
పడి, “నువ్వు దేవుని కుమారుడివి” అని కేకలు
వేసేవాళ్లు.[f] 12 కానీ ఆయన, తానెవరో
చెప్పొద్దని వాళ్లకు చాలాసార్లు గట్టిగా ఆజ్ఞా
పించాడు.[g]

13 యేసు ఒక కొండ మీదికి వెళ్లి, తాను
ఎంచుకున్న వాళ్లను[h] తన దగ్గరికి పిలిచాడు,
వాళ్లు వచ్చారు.[i] 14 ఆయన 12 మందితో
ఒక గుంపును తయారుచేశాడు,* వాళ్లకు అపొస్త
లులు# అనే పేరు కూడా పెట్టాడు. ఆ 12 మంది
ఆయన వెంటే ఉండేవాళ్లు, ఆయన వాళ్లను ప్రక
టించడానికి పంపాడు; 15 చెడ్డదూతల్ని# వెళ్ల
గొట్టే అధికారం కూడా ఇచ్చాడు.[j]

16 ఆయన తయారుచేసిన* గుంపులో ఉన్న
12 మంది[k] ఎవరంటే: సీమోను (ఇతనికి ఆయన
పేతురు అని పేరు పెట్టాడు),[a] 17 జెబెదయి
కుమారుడు యాకోబు, అతని సహోదరుడు
యోహాను (వీళ్లకు ఆయన బోయనేర్గెసు అనే
పేరు పెట్టాడు. ఆ పేరుకు “ఉరుము పుత్రులు”[b]
అని అర్థం), 18 అంద్రెయ, ఫిలిప్పు, బర్తొలొ
మయి, మత్తయి, తోమా, అల్ఫయి కుమారుడు
యాకోబు, తద్దయి, కననేయుడైన* సీమోను,
19 ఇస్కరియోతు యూదా. ఆ తర్వాత యేసుకు
నమ్మకద్రోహం చేసింది ఇతనే.

తర్వాత యేసు ఒక ఇంట్లోకి వెళ్లాడు,
20 మళ్లీ ప్రజలు రావడంతో, వాళ్లకు కనీసం
భోజనం చేయడానికి కూడా వీలుకాలేదు.
21 జరుగుతున్న వాటి గురించి ఆయన బంధు
వులు విన్నప్పుడు, “అతనికి పిచ్చి పట్టింది”
అంటూ ఆయన్ని పట్టుకోవడానికి వెళ్లారు.[c]
22 యెరూషలేము నుండి వచ్చిన శాస్త్రులు
కూడా “ఇతనికి బయెల్జెబూలు* పట్టాడు, చెడ్డ
దూతల నాయకుడి సహాయంతోనే ఇతను చెడ్డ
దూతల్ని వెళ్లగొడుతున్నాడు” అని అన్నారు.[d]
23 అందుకు ఆయన వాళ్లను పిలిచి, ఉదాహ
రణలు* ఉపయోగిస్తూ వాళ్లతో ఇలా అన్నాడు:
“సాతాను సాతానును ఎలా వెళ్లగొట్టగలడు?
24 ఒక రాజ్యం దానిమీద అదే తిరగబడి చీలి
పోతే, ఆ రాజ్యం నిలవడం అసాధ్యం;[e] 25 ఒక
ఇంట్లోవాళ్లే ఒకరిమీద ఒకరు తిరగబడి విడి
పోతే, ఆ ఇల్లు నిలవడం కష్టం. 26 అలాగే,
సాతాను కూడా తన మీద తానే తిరగబడి విడి
పోతే, అతను నిలవలేడు, నాశనమైపోతాడు.
27 అంతెందుకు, ఎవరైనా ఒక బలవంతుని
ఇంట్లో దూరి, అతని వస్తువులు దోచుకోవాలంటే
ముందు ఆ బలవంతుణ్ణి కట్టేయాలి. అప్పుడే
అతను ఆ ఇల్లంతా దోచుకోగలడు. 28 నేను
నిజంగా మీతో చెప్తున్నాను, మనుషులు ఎలాంటి
పాపాలు చేసినా, ఎంత అవమానకరంగా మాట్లా
డినా అన్నిటికీ క్షమాపణ ఉంటుంది. 29 కానీ,
ఎవరైనా పవిత్రశక్తిని దూషిస్తే మాత్రం వాళ్లకు
ఎప్పటికీ క్షమాపణ ఉండదు,[f] వాళ్ల పాపం ఎప్ప
టికీ పోదు.”[g] 30 “ఇతనికి అపవిత్ర దూత

**3వ అధ్యా.**
a యోహా 12:39, 40
b మత్త 22:16; మార్కు 12:13
c మత్త 12:15
d మత్త 9:20, 21; మార్కు 5:27, 28; మార్కు 6:56
e మత్త 8:31
f మార్కు 1:23, 24; మార్కు 5:7; లూకా 4:41
g మత్త 12:15, 16; మార్కు 1:25
h యోహా 15:16
i లూకా 6:12, 13
j మత్త 10:1
k మత్త 10:2-4; లూకా 6:14-16; అపొ 1:13

**2వ వరుస**
a యోహా 1:42
b లూకా 9:54
c యోహా 7:5
d మత్త 9:34; మత్త 10:25; మత్త 12:24-29; లూకా 11:15; యోహా 8:48
e లూకా 11:17, 18
f మత్త 12:31, 32; లూకా 12:10
g హెబ్రీ 6:4, 6; హెబ్రీ 10:26

3:6 *లేదా “మద్దతుదారులతో.” 3:11 *పదకోశంలో “చెడ్డదూతలు” చూడండి. 3:14 *లేదా “నియమించాడు.” 3:14, 15 #పదకోశం చూడండి. 3:16 *లేదా “నియమించిన.”

3:18 *లేదా “ఉత్సాహవంతుడైన.” 3:22 *లేదా “బయెల్జెబూబు.” సాతానుకు ఉన్న ఒక బిరుదు. 3:23 *లేదా “ఉపమానాలు.”

పట్టాడు"[a] అని వాళ్లు అంటున్నారు కాబట్టి
ఆయన అలా అన్నాడు.
31 యేసువాళ్ల అమ్మ, తమ్ముళ్లు[b] వచ్చి
బయట నిలబడి, ఆయన్ని పిలవమని ఒకతన్ని
లోపలికి పంపారు. 32 ఆయన చుట్టూ
ప్రజలు కూర్చొని ఉండడం వల్ల వాళ్లు ఆయ
నతో, "ఇదిగో! మీ అమ్మ, తమ్ముళ్లు బయట
ఉన్నారు, వాళ్లు నీ గురించి అడుగుతున్నారు"
అని చెప్పారు. 33 కానీ ఆయన వాళ్లతో, "మా
అమ్మ ఎవరు? నా తమ్ముళ్లు ఎవరు?" అన్నాడు.
34 ఆ తర్వాత, ఆయన తన చుట్టూ కూర్చొని
ఉన్నవాళ్లను చూసి ఇలా అన్నాడు: "ఇదిగో మా
అమ్మ, నా తమ్ముళ్లు![c] 35 దేవుని ఇష్టాన్ని
నెరవేర్చే వ్యక్తే నా సహోదరుడు, నా సహోదరి,
నా తల్లి."[d]

**4** యేసు మళ్లీ సముద్ర తీరాన బోధిం
చడం మొదలుపెట్టాడు. అప్పుడు ప్రజలు
పెద్ద ఎత్తున ఆయన దగ్గరికి వచ్చారు. దాంతో
ఆయన ఒక పడవ ఎక్కి తీరానికి కాస్త దూరంలో
కూర్చున్నాడు, ప్రజలందరూ ఒడ్డున ఉన్నారు.[e]
2 ఆయన వాళ్లకు ఉదాహరణలతో* ఎన్నో విష
యాలు బోధించడం మొదలుపెట్టి ఇలా అన్నాడు:[f]
3 "వినండి, ఇదిగో! ఒకతను విత్తనాలు చల్ల
డానికి బయల్దేరాడు. 4 అతను విత్తనాలు
చల్లుతుండగా, కొన్ని విత్తనాలు దారి పక్కన
పడ్డాయి, పక్షులు వచ్చి వాటిని తినేశాయి.
5 ఇంకొన్ని విత్తనాలు అంతగా మట్టి లేని రాతి
నేల మీద పడ్డాయి, మట్టి ఎక్కువ లోతు లేనం
దువల్ల అవి వెంటనే మొలకెత్తాయి. 6 అయితే
ఎండ వచ్చినప్పుడు అవి ఎండిపోయాయి, వేరు
లేనందువల్ల వాడిపోయాయి. 7 మరికొన్ని
విత్తనాలు ముళ్లపొదల్లో పడ్డాయి, ముళ్లపొదలు
పెరిగి వాటి ఎదుగుదలను అడ్డుకోవడంతో అవి
ఫలించలేదు. 8 అయితే కొన్ని మాత్రం మంచి
నేల మీద పడ్డాయి. అవి మొలకెత్తి, పెరిగి పెద్దవై
30 రెట్లు, 60 రెట్లు, 100 రెట్లు ఎక్కువగా ఫలిం
చడం మొదలుపెట్టాయి."[g] 9 తర్వాత ఆయన
ఇలా అన్నాడు: "చెవులు ఉన్నవాడు వినాలి."[h]
10 ఆయన ఒంటరిగా ఉన్నప్పుడు పన్నెండు
మంది అపొస్తలులు, ఇంకొంతమంది శిష్యులు
ఆయన దగ్గరికి వచ్చి ఆ ఉదాహరణల గురించి
ఆయన్ని ప్రశ్నలు అడగడం మొదలుపెట్టారు.[a]
11 ఆయన వాళ్లతో ఇలా అన్నాడు: "దేవుని
రాజ్యం గురించిన పవిత్ర రహస్యం[b] మీకు ఇవ్వ
బడింది. కానీ వేరేవాళ్లకు అన్నీ ఉదాహరణలు
గానే ఉండిపోతాయి.[c] 12 వాళ్లు తమ కళ్లతో
చూసినా కనిపించకుండా, చెవులతో విన్నా
అర్థంకాకుండా ఉండేందుకే అవన్నీ ఉదాహరణల
రూపంలో ఉంటాయి; వాళ్లు ఎప్పటికీ మారరు,
వాళ్లకు క్షమాపణ ఉండదు."[d] 13 ఆయన
వాళ్లతో ఇంకా ఇలా అన్నాడు: "మీకు ఈ ఉదాహ
రణే అర్థంకాకపోతే, వేరే ఉదాహరణలన్నీ ఎలా
అర్థమౌతాయి?
14 "విత్తేవాడు చల్లేది వాక్యం.[e]
15 కొందరు, వాక్యం అనే విత్తనం పడిన
దారిపక్కన నేల లాంటివాళ్లు. వాళ్లు వాక్యాన్ని
వింటారు, కానీ వెంటనే సాతాను వచ్చి[f]
వాళ్లలో నుండి ఆ వాక్యాన్ని ఎత్తుకెళ్లిపోతాడు.[g]
16 ఇంకొందరు రాతినేల లాంటివాళ్లు. వాళ్లు
వాక్యం విన్న వెంటనే సంతోషంగా దాన్ని అంగీ
కరిస్తారు.[h] 17 కానీ వాక్యం వాళ్లలో వేళ్లూ
నుకోదు, అయినా కొంతకాలం కొనసాగుతారు.
తర్వాత వాక్యం కారణంగా శ్రమలు గానీ
హింసలు గానీ వస్తే, వెంటనే తమ విశ్వా
సాన్ని వదిలేస్తారు. 18 మరికొందరు ముళ్లపొ
దలు ఉన్న నేల లాంటివాళ్లు. వాళ్లు వాక్యం
వింటారు,[i] 19 కానీ ఈ వ్యవస్థలో* ఉన్న
ఆందోళనలు,[j] సిరిసంపదలకున్న మోసకర
మైన శక్తి,[k] రకరకాల కోరికలు[l] వాళ్ల
హృదయంలోకి చొచ్చుకెళ్లి వాక్యాన్ని అణచి
వేస్తాయి, దాంతో వాక్యం ఫలించకుండా పోతుంది.
20 చివరిగా, కొందరు మంచినేలలా ఉంటారు.
వాళ్లు వాక్యాన్ని వింటారు, సానుకూలంగా స్వీక
రిస్తారు, 30 రెట్లు, 60 రెట్లు, 100 రెట్లు ఎక్కు
వగా ఫలిస్తారు."[m]
21 ఆయన వాళ్లతో ఇంకా ఇలా అన్నాడు:
"ఎవ్వరూ దీపాన్ని తెచ్చి గంప కిందో మంచం
కిందో పెట్టరు కదా, దాన్ని దీపస్తంభం మీదే పెడ
తారు.[n] 22 రహస్యంగా ఉన్న ప్రతీది వెలుగు
లోకి వస్తుంది, జాగ్రత్తగా దాచివుంచిన ప్రతీది

3వ అధ్యా.
a యోహా 7:20
b మత్త 13:55; అపొ 1:14
c మత్త 12:49; హెబ్రీ 2:11
d మత్త 12:50; యోహా 15:14

4వ అధ్యా.
e లూకా 8:4
f మత్త 13:3-9; లూకా 8:5-8
g మార్కు 4:20
h సామె 1:5; మత్త 11:15; లూకా 8:8

2వ వరుస
a మత్త 13:10; లూకా 8:9
b ఎఫె 1:9, 10; కొలొ 1:26, 27
c మత్త 13:11; లూకా 8:10
d యెష 6:9, 10; మత్త 13:13, 14; యోహా 12:40; అపొ 28:26
e మత్త 13:18; లూకా 8:11; 1పే 1:25
f 1పే 5:8
g మత్త 13:19; లూకా 8:12
h లూకా 8:13
i మత్త 13:22; లూకా 8:14
j మత్త 6:25; మత్త 24:38, 39
k సామె 23:4, 5; మార్కు 10:23; లూకా 18:24; 1తి 6:9; 2తి 4:10
l 1యో 2:16
m మత్త 13:23; లూకా 8:15
n మత్త 5:15; లూకా 8:16, 17; లూకా 11:33

4:2 * లేదా "ఉపమానాలతో."

4:19 * లేదా "యుగంలో." పదకోశం చూడండి.

బయటికి వస్తుంది.[a] 23 చెవులు ఉన్నవాళ్లు
వినాలి.”[b]
24 ఆయన వాళ్లకు ఇంకా ఇలా చెప్పాడు:
“మీరు వింటున్న దాని మీద మనసుపెట్టండి.[c]
మీరు ఎంత శ్రద్ధ పెడితే అంత అవగాహన పొందు
తారు,* నిజానికి ఇంకా ఎక్కువే పొందుతారు.
25 ఎవరి దగ్గర ఉందో వాళ్లు ఇంకా ఎక్కువ
పొందుతారు,[d] కానీ ఎవరి దగ్గర లేదో వాళ్లు
తమ దగ్గర ఉన్నది కూడా పోగొట్టుకుంటారు.”[e]
26 ఆయన ఇంకా ఇలా చెప్పాడు: “దేవుని
రాజ్యాన్ని, ఒక వ్యక్తి నేల మీద విత్తనాలు చల్ల
డంతో పోల్చవచ్చు. 27 అతను రాత్రి నిద్ర
పోతూ, పొద్దున లేస్తూ ఉంటాడు. రోజులు
గడుస్తుండగా ఆ విత్తనాలు మొలకెత్తి, పొడుగ్గా
పెరుగుతాయి. అదంతా ఎలా జరుగుతుందో అత
నికి తెలీదు. 28 నేల దానంతటదే క్రమేణా
పంటనిస్తుంది. ముందు కాండం, తర్వాత వెన్నులు,
చివరికి ధాన్యం వస్తాయి. 29 అయితే పంట
పండగానే కోతకాలం వచ్చిందని అతను కొడ
వలి పెట్టి కోస్తాడు.”
30 ఆయన ఇంకా ఇలా అన్నాడు: “దేవుని
రాజ్యాన్ని మనం దేనితో పోల్చాలి? ఏ ఉదా
హరణతో దాన్ని వివరించాలి? 31 అది ఆవ
గింజ లాంటిది. నేలలో విత్తక ముందు అది
భూమ్మీది విత్తనాలన్నిట్లో చాలా చిన్నది.[f]
32 కానీ, విత్తిన తర్వాత అది పెరిగి ఇతర
కూరమొక్కలన్నిటి కన్నా పెద్దదౌతుంది, దాని
కొమ్మలు పొడుగ్గా పెరుగుతాయి, ఆకాశపక్షులు
దాని నీడలో ఆశ్రయం పొందుతాయి.”
33 వాళ్లు ఎంతవరకు అర్థం చేసుకోగలరు*
అనేదాన్ని బట్టి ఆయన అలాంటి ఎన్నో
ఉదాహరణలతో[g] వాళ్లకు వాక్యాన్ని బోధిం
చాడు. 34 నిజానికి ఉదాహరణలు ఉపయో
గించకుండా ఆయన వాళ్లకు ఏమీ బోధించేవాడు
కాదు, కానీ విడిగా తన శిష్యులకు అన్నీ వివరిం
చేవాడు.[h]
35 ఆ రోజు సాయంకాలం ఆయన వాళ్లతో,
“మనం అవతలి ఒడ్డుకు వెళ్దాం” అన్నాడు.[i]
36 కాబట్టి వాళ్లు ప్రజల్ని పంపించేశాక
ఆయన ఉన్న పడవలోనే ఆయన్ని తీసు
కెళ్లారు, ఆ పడవతోపాటు వేరే పడవలు
కూడా వెళ్లాయి.[a] 37 మధ్యలో ఒక పెనుతు
ఫాను చెలరేగింది, అలలు వచ్చి పడవను ఢీకొ
డుతూ అందులోకి నీళ్లను ఎగజిమ్ముతున్నాయి.
దాంతో పడవ మునిగిపోయే పరిస్థితి ఏర్పడింది.[b]
38 కానీ ఆయన, పడవ వెనక భాగంలో
దిండు మీద తలవాల్చి నిద్రపోతున్నాడు. అప్పుడు
వాళ్లు ఆయన్ని లేపి, “బోధకుడా, చనిపో
యేలా ఉన్నాం, నువ్వు పట్టించుకోవా?” అన్నారు.
39 అప్పుడు ఆయన లేచి గాలిని గద్దించి,
సముద్రాన్ని “ష్! నిశ్శబ్దంగా ఉండు!”[c] అన్నాడు.
అంతే, గాలి సద్దుమణిగింది, అంతా చాలా ప్రశాం
తంగా మారిపోయింది. 40 తర్వాత ఆయన
వాళ్లతో, “మీరెందుకు ఇంత భయపడుతున్నారు?
ఇప్పటికీ మీలో కొంచెం కూడా విశ్వాసం లేదా?”
అన్నాడు. 41 అయితే, తెలియని భయమేదో
వాళ్లను అలుముకుంది. వాళ్లు, “అసలు ఈయన
ఎవరు? చివరికి గాలి, సముద్రం కూడా ఈయ
నకు లోబడుతున్నాయి”[d] అని ఒకరితో ఒకరు
మాట్లాడుకున్నారు.

**5** తర్వాత వాళ్లు సముద్రానికి అవతలి
వైపున్న గెరసవాళ్ల ప్రాంతానికి వచ్చారు.[e]
2 యేసు పడవ దిగగానే, అపవిత్ర దూత*
పట్టిన ఒకతను సమాధుల# మధ్య నుండి
ఆయన దగ్గరికి వచ్చాడు. 3 అతను సమా
ధుల మధ్యే తిరుగుతూ ఉండేవాడు, ఆ క్షణం
వరకు అతన్ని ఎవ్వరూ గొలుసులతో కూడా
బంధించి ఉంచలేకపోయారు. 4 అతన్ని చాలా
సార్లు సంకెళ్లతో, గొలుసులతో బంధించారు కానీ
ప్రతీసారి అతను ఆ సంకెళ్లను తెంచేసుకొని, గొలు
సుల్ని ముక్కలుముక్కలు చేసేవాడు; అతన్ని
లొంగదీసేంత బలం ఎవ్వరికీ లేకపోయింది.
5 అతను రాత్రింబగళ్లు సమాధుల్లో, కొండల్లో
అరుస్తూ తిరిగేవాడు, రాళ్లతో గాయపర్చుకునే
వాడు. 6 అతను దూరం నుండి యేసును
చూడగానే పరుగెత్తుకుంటూ వచ్చి ఆయనకు
వంగి నమస్కారం చేసి,[f] 7 “సర్వోన్నత దేవుని
కుమారుడివైన యేసూ, నాతో నీకేం పని?
నన్ను హింసించనని దేవుని మీద ఒట్టేయి”

**4వ అధ్యా.**
a మత్త 10:26; లూకా 12:2
b సామె 1:5; మత్త 11:15; ప్రక 2:7
c లూకా 8:18; యాకో 1:25
d మత్త 25:23
e మత్త 13:12; లూకా 8:18; లూకా 19:26
f మత్త 13:31, 32; లూకా 13:18, 19
g కీర్త 78:2
h మత్త 13:11; మత్త 13:34, 35; మార్కు 4:11
i మత్త 8:18

**2వ వరుస**
a మత్త 8:23; లూకా 8:22
b మత్త 8:24-27; లూకా 8:23-25
c కీర్త 89:9
d యోహా 6:19

**5వ అధ్యా.**
e మత్త 8:28; లూకా 8:26, 27
f లూకా 8:28-30

4:24 *లేదా “మీరు ఏ కొలతతో కొలుస్తారో ఆ కొలతే పొందుతారు.” 4:33 *లేదా “వినగలరు.”

5:2 *పదకోశంలో “చెడ్డదూతలు” చూడండి. #లేదా “స్మారక సమాధుల.”

అని గట్టిగా అరిచాడు.[a] 8 ఎందుకంటే అంత
కుముందు యేసు అతనితో, “అపవిత్ర దూతా,
అతనిలో నుండి బయటికి రా” అన్నాడు.[b]
9 యేసు అతన్ని, “నీ పేరేంటి?” అని అడిగాడు.
అతను, “నా పేరు సేన,* ఎందుకంటే మేము చాలా
మందిమి” అన్నాడు. 10 తర్వాత అతను ఆ
దేశం నుండి తమను పంపించేయొద్దని పదేపదే
యేసును వేడుకున్నాడు.[c]

11 ఆ సమయంలో కొండ మీద ఒక
పెద్ద పందుల[d] మంద మేత మేస్తూ ఉంది.[e]
12 కాబట్టి ఆ అపవిత్ర దూతలు, “దయచేసి
మమ్మల్ని ఆ పందుల్లోకి వెళ్లనివ్వు” అని
ఆయన్ని వేడుకున్నారు. 13 అప్పుడు ఆయన
వాళ్లను వెళ్లనిచ్చాడు. ఆ అపవిత్ర దూతలు అత
నిలో నుండి బయటికి వచ్చి ఆ పందుల్లోకి
దూరారు. అప్పుడు 2,000 పందులు ఉన్న ఆ
మందంతా అంచు* వరకు పరుగెత్తుకుంటూ
వెళ్లి సముద్రంలో పడి మునిగిపోయింది.
14 దాంతో వాటిని మేపేవాళ్లు పారిపోయి నగ
రంలో, అలాగే చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న
వాళ్లకు ఆ సంగతి చెప్పారు. అది విన్న
ప్రజలు జరిగింది చూడడానికి అక్కడికి వచ్చారు.[f]
15 వాళ్లు యేసు దగ్గరికి వచ్చి, అంతకు
ముందు అపవిత్ర దూతల సేన పట్టిన వ్యక్తి
ఇప్పుడు బట్టలు వేసుకొని స్థిమితంగా కూర్చొని
ఉండడం చూశారు, దాంతో వాళ్లు భయ
పడ్డారు. 16 చెడ్డదూతలు* పట్టిన వ్యక్తి ఎలా
బాగయ్యాడో, పందులు ఎలా చచ్చిపోయాయో
చూసినవాళ్లు జరిగిందంతా వచ్చినవాళ్లకు
చెప్పారు. 17 అప్పుడు వాళ్లు యేసును తమ
ప్రాంతం నుండి వెళ్లిపొమ్మని బ్రతిమాలారు.[g]

18 యేసు పడవ ఎక్కుతుండగా, అపవిత్ర
దూతల బారినుండి బయటపడిన వ్యక్తి తాను
కూడా వస్తానని ఆయన్ని వేడుకున్నాడు.[h]
19 కానీ యేసు ఒప్పుకోకుండా, “మీ ఇంటికి
వెళ్లి, యెహోవా* నీ కోసం చేసినవాటన్నిటి
గురించి, ఆయన నీ మీద చూపించిన కరుణ
గురించి నీ బంధువులకు చెప్పు” అన్నాడు.
20 అతను వెళ్లి, యేసు అతనికి చేసినవాట
న్నిటి గురించి దెకపొలిలో* ప్రకటించడం
మొదలుపెట్టాడు, అది విన్న ప్రజలంతా ఆశ్చర్య
పోయారు.

21 యేసు మళ్లీ పడవలో అవతలి ఒడ్డుకు
వెళ్లాడు. ఆయన ఇంకా సముద్ర తీరాన ఉండ
గానే చాలామంది ఆయన దగ్గరికి వచ్చారు.[a]
22 ఇంతలో సమాజమందిర అధికారి ఒకతను
అక్కడికి వచ్చాడు. అతని పేరు యాయీరు.
యేసు కనబడగానే అతను ఆయన కాళ్ల
మీద పడి,[b] 23 “మా పాపకి బాగా జబ్బు
చేసింది.* దయచేసి నువ్వు వచ్చి ఆమె మీద
చేతులు ఉంచు,[c] ఆమె బాగౌతుంది, బ్రతుకు
తుంది” అంటూ ఆయన్ని ఎంతో బ్రతిమాలాడు.
24 అప్పుడు యేసు అతనితో వెళ్లాడు, చాలా
మంది ఆయన వెనకే వెళ్తూ ఉన్నారు, ప్రజలు
ఆయన మీద పడుతూ ఉన్నారు.

25 వాళ్లలో 12 ఏళ్లుగా రక్తస్రావంతో[d] బాధ
పడుతున్న ఒకామె ఉంది.[e] 26 ఆమె చాలా
మంది వైద్యుల దగ్గరికి వెళ్లి నానా బాధలు
పడింది, తనకున్నదంతా ఖర్చుపెట్టింది. కానీ
ఆమె రోగం నయం కాలేదు, ఇంకా ముది
రింది. 27 ఆమె యేసు గురించి విని, అందర్నీ
దాటుకుంటూ ఆయన దగ్గరికి వచ్చి, వెనకనుండి
ఆయన పైవస్త్రాన్ని ముట్టుకుంది.[f] 28 ఎందు
కంటే ఆమె, “నేను ఆయన పైవస్త్రాల్ని ముట్టు
కుంటే చాలు, నాకు బాగౌతుంది” అని అను
కుంటూ ఉంది.[g] 29 ఆమె అలా ముట్టుకోగానే
ఆమె రక్తస్రావం ఆగిపోయింది, తనను ఎంతో
బాధపెట్టిన ఆ రోగం నయమైపోయిందని ఆమెకు
అర్థమైంది.

30 వెంటనే యేసుకు తనలో నుండి శక్తి[h]
బయటికి వెళ్లినట్టు అర్థమైంది, ఆయన వెనక్కి
తిరిగి ప్రజల్ని చూస్తూ, “నా పైవస్త్రాల్ని ముట్టు
కుంది ఎవరు?” అని అడిగాడు.[i] 31 అయితే
శిష్యులు ఆయనతో, “అందరూ తోసుకుంటూ
నీ మీద పడుతుంటే, ‘నన్ను ముట్టుకున్నది
ఎవరు?’ అని అడుగుతున్నావేంటి?” అన్నారు.
32 అయినా యేసు తనను ముట్టుకున్నది
ఎవరో తెలుసుకోవడానికి చుట్టూ చూశాడు.
33 అప్పుడు, తాను బాగయ్యానని గ్రహించిన

**5వ అధ్యా.**
a మత్త 8:29; యాకో 2:19
b అపొ 16:17, 18
c లూకా 8:31
d లేవీ 11:7, 8; ద్వితీ 14:8
e మత్త 8:30-33; లూకా 8:32-34
f లూకా 8:35-37
g మత్త 8:34
h లూకా 8:38, 39

**2వ వరుస**
a లూకా 8:40
b మత్త 9:18; లూకా 8:41, 42
c లూకా 4:40
d లేవీ 15:25
e మత్త 9:20-22; లూకా 8:43, 44
f మత్త 14:36; మార్కు 6:56
g మత్త 9:21
h లూకా 5:17; లూకా 6:19
i లూకా 8:45-48

5:9 *మత్తయి 26:53 అధస్సూచి చూడండి. 5:13 *లేదా “నిటారుగా ఉన్న అంచు.” 5:16 *పదకోశం చూడండి. 5:19 *అనుబంధం A5 చూడండి.

5:20 *లేదా “పది నగరాలున్న ప్రాంతంలో.” 5:23 *లేదా “పాప కొన ఊపిరితో ఉంది.”

ఆ స్త్రీ భయంతో వణికిపోతూ ఆయన ముందుకు
వచ్చి, మోకరించి విషయమంతా ఆయనకు
చెప్పింది. **34** ఆయన ఆమెతో ఇలా అన్నాడు:
“అమ్మా,* నీ విశ్వాసం నిన్ను బాగుచేసింది.
మనశ్శాంతితో వెళ్లు,[a] ఇక ఈ రోగం నిన్ను
బాధపెట్టదు.”[b]

**35** ఆయన ఇంకా మాట్లాడుతుండగా,
సమాజమందిర అధికారి ఇంటినుండి కొంత
మంది వచ్చి, “మీ అమ్మాయి చనిపోయింది! ఇక
బోధకుణ్ణి ఇబ్బందిపెట్టడం ఎందుకు?” అన్నారు.[c]
**36** కానీ, యేసు వాళ్ల మాటలు విని ఆ అధి
కారితో, “భయపడకు, విశ్వాసం ఉంచు చాలు”
అన్నాడు.[d] **37** తర్వాత యేసు పేతురును,
యాకోబును, అతని సహోదరుడైన యోహానును
తప్ప ఇంకెవ్వర్నీ తన వెంట రానివ్వలేదు.[e]

**38** వాళ్లు సమాజమందిర అధికారి ఇంటికి
వచ్చినప్పుడు అక్కడ అంతా గోలగోలగా
ఉండడం, ప్రజలు దుఃఖిస్తూ బోరున ఏడుస్తుం
డడం ఆయన గమనించాడు.[f] **39** ఆయన
లోపలికి వెళ్లి వాళ్లతో, “మీరెందుకు ఏడు
స్తున్నారు? ఎందుకు గోల చేస్తున్నారు? పాప
చనిపోలేదు, నిద్రపోతోంది అంతే” అన్నాడు.[g]
**40** ఆ మాట వినగానే వాళ్లు ఆయన్ని చూసి
వెటకారంగా నవ్వడం మొదలుపెట్టారు. కానీ
ఆయన వాళ్లందర్నీ బయటికి పంపించేసి, పాప
తల్లిదండ్రుల్ని, తనతో ఉన్నవాళ్లను తీసుకొని
పాప ఉన్న గదిలోకి వెళ్లాడు. **41** తర్వాత
ఆయన పాప చెయ్యి పట్టుకొని, “*తలీతా కుమీ*”
అన్నాడు. ఆ మాటను అనువదిస్తే, “పాపా, నీతో
చెప్తున్నాను, లే!” అని అర్థం.[h] **42** వెంటనే
పాప లేచి నడిచింది. (ఆమెకు 12 ఏళ్లు.)
అది చూసి ఆమె తల్లిదండ్రులు ఆనందం పట్ట
లేకపోయారు. **43** కానీ ఈ విషయం ఎవ్వ
రికీ తెలియకూడదని ఆయన వాళ్లకు మరీమరీ
చెప్పాడు,*[i] తినడానికి పాపకు ఏమైనా పెట్టమని
కూడా చెప్పాడు.

**6** ఆయన అక్కడి నుండి బయల్దేరి తన
సొంత ఊరికి వచ్చాడు,[j] ఆయన శిష్యులు
కూడా ఆయనతో వచ్చారు. **2** విశ్రాంతి
రోజున ఆయన సమాజమందిరంలో బోధిం
చడం మొదలుపెట్టాడు. ఆయన మాటలు విన్న
చాలామంది ఎంతో ఆశ్చర్యపోయి ఇలా చెప్పు
కున్నారు: “ఇతను ఈ విషయాలన్నీ ఎక్కడ
నేర్చుకున్నాడు?[a] ఇతనికి ఈ తెలివి, శక్తివంత
మైన పనులు చేసే ఈ సామర్థ్యం ఎక్కడి
నుండి వచ్చాయి?[b] **3** ఇతను వడ్రంగే కదా?[c]
మరియ కుమారుడే కదా?[d] ఇతను యాకోబు,[e]
యోసేపు, యూదా, సీమోనువాళ్ల[f] అన్నయ్యే
కదా? ఇతని చెల్లెళ్లు మన మధ్యే ఉన్నారు
కదా?” ఆ విధంగా వాళ్లు ఆయన మీద విశ్వాసం
ఉంచలేదు. **4** కాబట్టి యేసు వాళ్లతో, “ఒక
ప్రవక్తను సొంత ఊరివాళ్లు, బంధువులు, ఇంటి
వాళ్లు తప్ప అందరూ గౌరవిస్తారు” అన్నాడు.[g]
**5** అందుకే అక్కడ ఆయన కొందరు రోగుల
మీద చేతులుంచి బాగుచేయడం తప్ప మరే శక్తి
వంతమైన పనీ చేయలేకపోయాడు. **6** నిజా
నికి, వాళ్లకు విశ్వాసం లేకపోవడం చూసి ఆయన
చాలా ఆశ్చర్యపోయాడు. తర్వాత ఆయన చుట్టు
పక్కల పల్లెటూళ్లకు వెళ్లి బోధించాడు.[h]

**7** ఆ తర్వాత ఆయన పన్నెండుమందిని పిలిచి
వాళ్లను ఇద్దరిద్దరిగా పంపించడం మొదలు
పెట్టాడు,[i] అపవిత్ర దూతల్ని* వెళ్లగొట్టే అధి
కారం వాళ్లకు ఇచ్చాడు.[j] **8** అంతేకాదు ప్రయా
ణానికి చేతికర్రను తప్ప రొట్టెలు గానీ, ఆహారం
మూట గానీ, డబ్బు* సంచి గానీ తీసు
కెళ్లొద్దని[k] ఆజ్ఞాపించాడు. **9** చెప్పులు వేసు
కొమ్మని, రెండు వస్త్రాలు* తీసుకెళ్లొద్దని#
చెప్పాడు. **10** ఆయన వాళ్లకు ఇంకా ఇలా
చెప్పాడు: “ఎక్కడైనా మీరొక ఇంట్లో అడుగుపె
డితే, ఆ ఊరు నుండి వెళ్లిపోయేవరకు ఆ ఇంట్లోనే
ఉండండి.[l] **11** ఎక్కడైనా ప్రజలు మిమ్మల్ని
చేర్చుకోకపోతే లేదా మీరు చెప్పేది వినక
పోతే, మీరు అక్కడి నుండి వెళ్లిపోయేటప్పుడు
వాళ్లకు సాక్ష్యంగా ఉండడానికి మీ పాదాలకున్న
దుమ్ము దులిపేయండి.”[m] **12** అప్పుడు వాళ్లు
బయల్దేరి, పశ్చాత్తాపపడమని ప్రజలకు ప్రకటిం
చారు,[n] **13** చాలామంది చెడ్డదూతల్ని* వెళ్ల

**5వ అధ్యా.**
a లూకా 7:50 లూకా 8:48
b మత్త 9:22
c లూకా 8:49
d లూకా 8:50 యోహా 11:39, 40
e మత్త 17:1 మత్త 26:36, 37
f మత్త 9:23-26 లూకా 8:51-56
g లూకా 8:52 యోహా 11:11
h మత్త 9:25 లూకా 7:14 లూకా 8:54 అపొ 9:40
i మార్కు 1:42-44 మార్కు 7:35, 36

**6వ అధ్యా.**
j లూకా 4:16

**2వ వరుస**
a యోహా 6:42 యోహా 7:15
b మత్త 13:54-58
c యెష 53:2
d యోహా 6:42
e గల 1:19
f మార్కు 3:31
g మత్త 13:57 లూకా 4:24 యోహా 4:44
h మత్త 9:35 లూకా 13:22
i లూకా 10:1
j మత్త 10:1 లూకా 9:1-6
k మత్త 10:9, 10
l మత్త 10:11
m మత్త 10:14 లూకా 10:10, 11 అపొ 13:50, 51
n అపొ 2:38 అపొ 3:19

**5:34** *అక్ష., “కూతురా.” **5:43** *లేదా “గట్టిగా ఆజ్ఞాపించాడు.”

**6:7** *పదకోశంలో “చెడ్డదూతలు” చూడండి. **6:8** *అక్ష., “రాగి.” **6:9** *లేదా “అదనపు వస్త్రం.” #అక్ష., “వేసుకోవద్దని.” **6:13** *పదకోశం చూడండి.

గొట్టారు,[a] ఎంతోమంది రోగులకు నూనె రాసి
బాగుచేశారు.
14 యేసు పేరుప్రఖ్యాతులు అంతటా వ్యాపిం
చడంతో, ఆ వార్త హేరోదు రాజు చెవిన కూడా
పడింది. ప్రజలు ఆయన గురించి, “బాప్తిస్మమిచ్చే
యోహాను మృతుల్లో నుండి బ్రతికించబడ్డాడు,
అందుకే ఆయన శక్తివంతమైన పనులు చేయ
గలుగుతున్నాడు” అని చెప్పుకుంటున్నారు.[b]
15 అయితే కొందరు “ఈయన ఏలీయా”
అనీ, ఇంకొందరు “ప్రాచీనకాల ప్రవక్తల్లాగే ఒక
ప్రవక్త” అనీ అన్నారు.[c] 16 కానీ హేరోదు
యేసు గురించి విన్నప్పుడు, “నేను తల నరికిం
చిన యోహానే మళ్లీ బ్రతికాడు” అని అన్నాడు.
17 అంతకుముందు హేరోదు తన అన్న ఫిలిప్పు
భార్య అయిన హేరోదియను పెళ్లి చేసు
కున్నాడు, ఆమె కోసం సైనికుల్ని పంపి
యోహానును బంధించి చెరసాలలో వేయిం
చాడు.[d] 18 ఎందుకంటే యోహాను హేరో
దుతో, “నువ్వు నీ అన్న భార్యను పెళ్లి చేసుకోవడం
తప్పు”[e] అని అంటూ ఉండేవాడు. 19 అందుకే
హేరోదియ పగబట్టి యోహానును చంపాలను
కుంది, కానీ చంపలేకపోయింది. 20 ఎందు
కంటే యోహాను నీతిమంతుడని, పవిత్రుడని
హేరోదుకు తెలుసు[f] కాబట్టి హేరోదు అతనికి
భయపడి, అతన్ని కాపాడుతూ వచ్చాడు. అతని
మాటలు విన్నప్పుడు హేరోదుకు అతన్ని ఏమి
చేయాలో అర్థమయ్యేది కాదు, అయినా అతను
చెప్పేది సంతోషంగా వినేవాడు.

21 చివరికి హేరోదియ ఎదురుచూసిన అవ
కాశం రానేవచ్చింది. అది హేరోదు పుట్టినరోజు.[g]
ఆ రోజు అతను రాజ్యంలోని ఉన్నతాధికారులకు,
సహస్రాధిపతులకు,* గలిలయలోని ప్రముఖు
లకు విందు ఏర్పాటు చేశాడు.[h] 22 అప్పుడు
హేరోదియ కూతురు వాళ్ల ముందుకొచ్చి నాట్యం
చేసి హేరోదును, అతనితో కలిసి భోంచేస్తున్న
వాళ్లను సంతోషపెట్టింది. అప్పుడు రాజు ఆ అమ్మా
యితో, “నీకేం కావాలన్నా అడుగు, ఇచ్చేస్తాను”
అన్నాడు. 23 అంతేకాదు, “నా రాజ్యంలో సగ
భాగం వరకు ఏది అడిగినా ఇచ్చేస్తాను” అని
ప్రమాణం చేశాడు. 24 అప్పుడు ఆమె అక్కడి
నుండి వాళ్లమ్మ దగ్గరికి వెళ్లి, “నేను ఏం
కోరుకోవాలి?” అని అడిగింది. దానికి వాళ్లమ్మ,
“బాప్తిస్మమిచ్చే యోహాను తల అడుగు” అని
చెప్పింది. 25 వెంటనే ఆమె త్వరత్వరగా రాజు
దగ్గరికి వచ్చి, “బాప్తిస్మమిచ్చే యోహాను
తలను ఒక పళ్లెంలో పెట్టి ఇప్పుడే నాకు ఇవ్వు”
అని అడిగింది.[a] 26 ఆ మాట విన్నప్పుడు
రాజుకు తీవ్ర దుఃఖం కలిగింది. కానీ రాజు
అప్పటికే ప్రమాణాలు చేసి ఉండడం వల్ల, అతి
థులు ఉండడం వల్ల ఆమె కోరికను కాదనలేకపో
యాడు. 27 కాబట్టి రాజు వెంటనే ఒక అంగ
రక్షకుణ్ణి పిలిచి యోహాను తల తీసుకురమ్మని
ఆజ్ఞాపించాడు. అతను చెరసాలకు వెళ్లి యోహాను
తల నరికి, 28 దాన్ని ఒక పళ్లెంలో పెట్టి తీసు
కొచ్చి ఆ అమ్మాయికి ఇచ్చాడు, ఆమె దాన్ని తీసు
కెళ్లి వాళ్లమ్మకు ఇచ్చింది. 29 యోహాను శిష్యు
లకు ఆ విషయం తెలిసినప్పుడు, వాళ్లు వచ్చి
అతని శరీరాన్ని తీసుకెళ్లి సమాధిలో* పెట్టారు.

30 అపొస్తలులు తిరిగొచ్చి యేసు చుట్టూ
చేరి, తాము ఏమేం చేశారో, ఏమేం బోధిం
చారో అన్నీ ఆయనకు తెలియజేశారు.[b]
31 అప్పుడు యేసు, “రండి, మనం ఏకాంత
ప్రదేశానికి వెళ్దాం, మీరు కాస్త విశ్రాంతి తీసు
కోవచ్చు”[c] అని వాళ్లతో అన్నాడు. ఎందు
కంటే చాలామంది వస్తూపోతూ ఉండడం వల్ల
వాళ్లకు తినడానికి కూడా తీరిక లేకపోయింది.
32 అందుకే వాళ్లు ఒక పడవలో ఏకాంత ప్రదే
శానికి బయల్దేరారు.[d] 33 కానీ ప్రజలు వాళ్లు
వెళ్లడం చూశారు, దాంతో ఆ విషయం చాలా
మందికి తెలిసిపోయింది. అప్పుడు అన్ని నగరాల
ప్రజలు పరుగెత్తుకుంటూ వెళ్లి వాళ్లకన్నా ముందే
అక్కడికి చేరుకున్నారు. 34 యేసు పడవ దిగి
నప్పుడు, అక్కడ చాలామంది ప్రజలు ఉండడం
చూశాడు, వాళ్లు కాపరిలేని గొర్రెల్లా[e] ఉండడంతో
వాళ్లమీద జాలిపడ్డాడు.[f] అప్పుడు ఆయన వాళ్లకు
చాలా విషయాలు బోధించడం మొదలుపెట్టాడు.[g]

35 సాయంత్రం కావస్తుండగా ఆయన
శిష్యులు ఆయన దగ్గరికి వచ్చి ఇలా అన్నారు:
“ఇది మారుమూల ప్రాంతం, పైగా సాయంత్రం
కావస్తోంది.[h] 36 వాళ్లను పంపించేస్తే, చుట్టు

6:21 *వీళ్ల కింద 1,000 మంది సైనికులు ఉండేవాళ్లు.

6:29 *లేదా “స్మారక సమాధిలో.”

**6వ అధ్యా.**
a లూకా 10:17
b మత్త 14:1-5; లూకా 9:7-9
c మత్త 16:14; మార్కు 8:28
d లూకా 3:19, 20
e లేవీ 18:16; లేవీ 20:21
f మత్త 11:11; మత్త 21:26
g ఆది 40:20-22
h మత్త 14:6-12

**2వ వరుస**
a మత్త 14:8
b లూకా 9:10
c మత్త 11:29; మత్త 14:13
d యోహా 6:1, 2
e 1రా 22:17; యెష 53:6; యెహె 34:5, 8; మత్త 9:36
f మత్త 14:14; హెబ్రీ 4:15
g యెష 61:1; లూకా 9:11
h మత్త 14:15-21; లూకా 9:12-17

పక్కల ఊళ్లలోకి, గ్రామాల్లోకి వెళ్లి తినడానికి
ఏమైనా కొనుక్కుంటారు.”[a] **37** దానికి యేసు
వాళ్లతో, “మీరే వాళ్లకు తినడానికి ఏమైనా
పెట్టండి” అన్నాడు. వాళ్లు, “ఇప్పుడు మమ్మల్ని
200 దేనారాల* రొట్టెలు కొనుక్కొచ్చి, వాళ్లకు
పెట్టమంటావా?” అన్నారు.[b] **38** అప్పుడు
యేసు వాళ్లతో, “మీ దగ్గర ఎన్ని రొట్టెలు
న్నాయో వెళ్లి చూడండి!” అన్నాడు. వాళ్లు చూసి
వచ్చి, “ఐదు రొట్టెలు, రెండు చేపలు ఉన్నాయి”
అని చెప్పారు.[c] **39** అప్పుడు ఆయన ప్రజ
లందర్నీ పచ్చిక మీద గుంపులవారీగా కూర్చో
మని చెప్పాడు.[d] **40** వాళ్లంతా 100 మంది
చొప్పున, 50 మంది చొప్పున కూర్చున్నారు.
**41** అప్పుడు ఆయన ఆ ఐదు రొట్టెల్ని, రెండు
చేపల్ని తీసుకొని ఆకాశం వైపు చూసి ప్రార్థిం
చాడు.*[e] తర్వాత ఆయన రొట్టెల్ని విరిచి, ప్రజ
లకు పంచిపెట్టడానికి శిష్యులకు ఇవ్వడం
మొదలుపెట్టాడు. అదేవిధంగా ఆయన రెండు
చేపల్ని కూడా అందరికీ పంచిపెట్టమని
చెప్పాడు. **42** దాంతో వాళ్లంతా తృప్తిగా
తిన్నారు. **43** మిగిలినవాటిని శిష్యులు పోగు
చేసినప్పుడు, చేపలు కాక రొట్టె ముక్కలే 12
గంపలు నిండాయి.[f] **44** రొట్టెలు తిన్న పురు
షులు 5,000 మంది.

**45** తర్వాత యేసు ఏమాత్రం ఆలస్యం చేయ
కుండా శిష్యుల్ని పడవ ఎక్కించి బేత్సయిదా
మీదుగా అవతలి ఒడ్డుకు వెళ్లమన్నాడు. వాళ్లు
వెళ్తుండగా ఆయన ప్రజల్ని పంపించేశాడు.[g]
**46** ప్రజలు వెళ్లిన తర్వాత ఆయన ప్రార్థన
చేసుకోవడానికి ఒక కొండ మీదికి వెళ్లాడు.[h]
**47** చీకటిపడే సమయానికి శిష్యుల పడవ
సముద్రం మధ్యలో ఉంది, కానీ యేసు ఇంకా
కొండ మీదే ఉన్నాడు.[i] **48** ఎదురుగాలి వీస్తు
న్నందువల్ల శిష్యులు పడవ నడపడానికి చాలా
కష్టపడడం యేసు చూశాడు. రాత్రి దాదాపు
నాలుగో జామున* ఆయన నీళ్ల మీద నడు
చుకుంటూ వాళ్లవైపు వెళ్లాడు; నిజానికి
ఆయన వాళ్లను దాటి వెళ్లిపోతున్నట్టు అని
పించింది.* **49** ఆయన అలా సముద్రం మీద
నడుచుకుంటూ రావడం శిష్యులు చూసినప్పుడు,
“అమ్మో, అదేదో వస్తోంది!” అంటూ కేకలు
వేశారు. **50** ఎందుకంటే వాళ్లంతా ఆయన్ని
చూశారు, భయపడిపోయారు. కానీ యేసు
వెంటనే వాళ్లతో, “భయపడకండి, నేనే!”
అన్నాడు.[a] **51** తర్వాత ఆయన వాళ్ల పడవ
ఎక్కాడు, గాలి ఆగిపోయింది. అది చూసి వాళ్లు
ఎంతో ఆశ్చర్యపోయారు. **52** ఆయన రొట్టె
లతో చేసిన అద్భుతం చూసి కూడా వాళ్లు ఏమీ
గ్రహించలేదు, వాళ్ల హృదయాలు ఇంకా అర్థంచే
సుకోలేని స్థితిలోనే ఉన్నాయి.

**53** వాళ్లు సముద్రం దాటి గెన్నేసరెతు తీరం
చేరుకొని అక్కడ పడవకు లంగరు వేశారు.[b]
**54** అయితే వాళ్లు పడవ దిగిన వెంటనే, ప్రజలు
ఆయన్ని గుర్తుపట్టారు. **55** వాళ్లు పరుగెత్తు
కుంటూ ఆ ప్రాంతమంతా తిరిగి రోగుల్ని
మంచాల* మీద యేసు దగ్గరికి మోసుకొచ్చారు.
**56** ఆయన ఏ గ్రామంలోకైనా, నగరంలోకైనా,
పల్లెలోకైనా వెళ్లినప్పుడల్లా ప్రజలు రోగుల్ని
సంతలకు తీసుకొచ్చి, వాళ్లను ఆయన పైవస్త్రం
అంచును మాత్రం ముట్టుకోనివ్వమని బ్రతిమా
లేవాళ్లు.[c] అలా ముట్టుకున్న వాళ్లంతా బాగ
య్యారు.

**7** యెరూషలేము నుండి వచ్చిన పరి
సయ్యులు, కొందరు శాస్త్రులు యేసు
చుట్టూ చేరారు.[d] **2** ఆయన శిష్యుల్లో కొందరు
అపవిత్రమైన చేతులతో, అంటే చేతులు కడుక్కో
కుండా* భోజనం చేయడం వాళ్లు చూశారు.
**3** (పరిసయ్యులతో సహా యూదులందరూ తమ
పూర్వీకుల ఆచారాన్ని పాటిస్తూ మోచేతుల
వరకు చేతులు కడుక్కున్నాకే భోజనం చేస్తారు.
**4** సంత నుండి వచ్చినప్పుడైతే తమను తాము
శుభ్రపర్చుకోకుండా భోజనం చేయరు. అంతే
కాదు పారంపర్యంగా వచ్చిన ఎన్నో ఇతర ఆచా
రాల్ని, అంటే గిన్నెల్ని, కూజాల్ని, రాగి పాత్రల్ని
నీళ్లలో ముంచడం వంటివాటిని వాళ్లు నిష్ఠగా
పాటిస్తారు.)[e] **5** అందుకే ఆ పరిసయ్యులు,

6వ అధ్యా.
a యోహా 6:5
b 2రా 4:42-44; మత్త 15:33; యోహా 6:7
c యోహా 6:9
d యోహా 6:10-13
e మార్కు 8:6; లూకా 24:30; అపో 27:35
f మత్త 14:20; లూకా 9:17; యోహా 6:13
g మత్త 14:22
h మత్త 6:6; మత్త 14:23; మార్కు 1:35; లూకా 6:12
i మత్త 14:24-33; యోహా 6:16-21

2వ వరుస
a మత్త 14:27; యోహా 6:20
b మత్త 14:34-36
c మత్త 9:20; మార్కు 5:25-28; లూకా 8:43, 44; అపో 19:11, 12

7వ అధ్యా.
d మత్త 15:1
e మత్త 23:25; లూకా 11:38, 39

6:37 *అనుబంధం B14 చూడండి. 6:41 *అక్ష., “దీవించాడు.” 6:48 *అంటే, దాదాపు రాత్రి 3 గంటల నుండి దాదాపు ఉదయం 6 గంటల వరకు. 6:48 *లేదా “వెళ్లిపోబోయాడు.” 6:55 *రోగుల్ని మోసుకెళ్లే చిన్న పరుపులు. 7:2 *అంటే, ఆచార ప్రకారం శుద్ధి చేసుకోకుండా.

శాస్త్రులు యేసును, “నీ శిష్యులు పూర్వీకుల
ఆచారాన్ని పాటించకుండా అపవిత్రమైన చేతు
లతో భోజనం చేస్తున్నారేంటి?” అని అడిగారు.[a]
**6** దానికి ఆయన వాళ్లతో ఇలా అన్నాడు: “వేష
ధారులారా, మీ గురించి యెషయా సరిగ్గానే
చెప్పాడు. అతను ఇలా రాశాడు: ‘ఈ ప్రజలు
పెదవులతో నన్ను ఘనపరుస్తారు కానీ వీళ్ల
హృదయాలు నాకు చాలా దూరంగా ఉన్నాయి.[b]
**7** వీళ్లు మనుషుల ఆజ్ఞల్ని దేవుని బోధ
లన్నట్టు బోధిస్తారు కాబట్టి వీళ్లు నన్ను ఆరాధిస్తూ
ఉండడం వృథా.’[c] **8** మీరు దేవుని ఆజ్ఞల్ని వది
లేసి మనుషుల ఆచారాల్ని పట్టుకువేలాడ
తారు.”[d]

**9** ఆయన వాళ్లతో ఇంకా ఇలా అన్నాడు:
“మీరు మీ ఆచారాల్ని కాపాడుకోవడానికి దేవుని
ఆజ్ఞల్ని నేర్పుగా పక్కన పెట్టేస్తారు.[e] **10** ఉదా
హరణకు మోషే, ‘మీ అమ్మానాన్నల్ని గౌర
వించు’[f] అని, ‘అమ్మనైనా, నాన్ననైనా తిట్టేవా
డికి* మరణశిక్ష విధించాలి’[g] అని చెప్పాడు.
**11** కానీ మీరేమో, ‘ఒక వ్యక్తి వాళ్ల అమ్మతో
గానీ, నాన్నతో గానీ “నా వల్ల మీరు పొందగ
లిగే సహాయం ఏదైనా అది కొర్బాను (లేదా,
దేవునికి సమర్పించిన కానుక)” అని అంటే’
**12** అతన్ని వాళ్ల అమ్మానాన్నల కోసం ఇంకేమీ
చేయనివ్వరు.[h] **13** అలా మీరు, తరతరా
లుగా వస్తున్న మీ ఆచారంతో దేవుని వాక్యాన్ని
నీరుగారుస్తున్నారు.[i] ఇలాంటివి మీరు చాలా
చేస్తారు.”[j] **14** యేసు మళ్లీ ప్రజల్ని తన దగ్గ
రికి పిలిచి ఇలా అన్నాడు: “నేను చెప్పేది మీరంతా
వినండి, అర్థంచేసుకోండి.[k] **15** మనిషి లోప
లికి వెళ్లేదేదీ అతన్ని అపవిత్రం చేయదు కానీ,
మనిషి లోపలి నుండి వచ్చేవే అతన్ని అపవిత్రం
చేస్తాయి.”[l] **16** *——

**17** యేసు ప్రజల్ని విడిచి ఒక ఇంట్లోకి వెళ్లి
నప్పుడు, శిష్యులు ఆ ఉదాహరణ* గురించి
ఆయన్ని ప్రశ్నలు అడగడం మొదలుపెట్టారు.[m]
**18** అప్పుడు ఆయన వాళ్లతో ఇలా అన్నాడు:
“వాళ్లలాగే మీకూ అర్థం కాలేదా? మనిషి లోప
లికి వెళ్లేదేదీ మనిషిని అపవిత్రం చేయలేదని
మీకు తెలీదా? **19** ఎందుకంటే అది హృద
యంలోకి కాదు కడుపులోకి వెళ్తుంది, తర్వాత
బయటికి వచ్చేస్తుంది.” అలా ఆయన అన్ని
ఆహారపదార్థాలు పవిత్రమైనవని అన్నాడు.
**20** ఆయన ఇంకా ఇలా అన్నాడు: “మనిషి
లోపలి నుండి వచ్చేదే అతన్ని అపవిత్రం
చేస్తుంది.[a] **21** ఎందుకంటే హానికరమైన ఆలో
చనలు లోపలి నుండి, అంటే హృదయంలో నుండి
వస్తాయి.[b] అవి ఏంటంటే: లైంగిక పాపాలు,*
దొంగతనాలు, హత్యలు, **22** అక్రమ సంబం
ధాలు, అత్యాశ, దుర్మార్గపు పనులు, మోసం, లెక్క
లేనితనం,* ఈర్ష్య,# దైవదూషణ, అహంకారం,
మూర్ఖత్వం. **23** ఈ చెడ్డవన్నీ లోపలి నుండే
వస్తాయి, ఇవే మనిషిని అపవిత్రం చేస్తాయి.”

**24** ఆయన అక్కడి నుండి బయల్దేరి తూరు,
సీదోనుల ప్రాంతానికి వెళ్లాడు.[c] అక్కడ ఆయన
ఒక ఇంట్లోకి వెళ్లాడు, ఆ విషయం ఎవ్వరికీ
తెలియకూడదని అనుకున్నాడు, కానీ తెలిసిపో
యింది. **25** ఆయన గురించి విన్న ఒకామె
వెంటనే వచ్చి ఆయన కాళ్ల మీద పడింది, ఎందు
కంటే వాళ్ల పాపకు అపవిత్ర దూత* పట్టాడు.[d]
**26** ఆమె గ్రీసు దేశస్థురాలు, సిరియాలోని ఫేనీకే
వాసురాలు;* ఆమె తన కూతురికి పట్టిన అప
విత్ర దూతను వెళ్లగొట్టమని ఆయన్ని ఎంతో వేడు
కుంది. **27** కానీ ఆయన ఆమెతో, “ముందు
పిల్లల్ని తృప్తిగా తిననివ్వాలి, పిల్లల రొట్టెలు తీసి
కుక్కపిల్లలకు వేయడం సరికాదు” అన్నాడు.[e]
**28** అందుకు ఆమె, “నిజమే ప్రభువా, కానీ
బల్ల కింద ఉన్న కుక్కపిల్లలు కూడా పిల్లలు
పడేసే రొట్టె ముక్కల్ని తింటాయి కదా” అని
అంది. **29** అప్పుడు ఆయన ఆమెతో, “నువ్వు
ఈ మాట అన్నావు కాబట్టి వెళ్లు, అప
విత్ర దూత నీ కూతుర్ని వదిలి వెళ్లిపో
యాడు” అన్నాడు.[f] **30** ఆమె ఇంటికి వెళ్లి
చూసినప్పుడు, వాళ్లమ్మాయి మంచం మీద పడు

**7వ అధ్యా.**
a మత్త 15:2
b మత్త 15:7-9
c యెష 29:13
d గల 1:14; కొలొ 2:8
e మత్త 15:3-6
f నిర్గ 20:12; ద్వితీ 5:16; ఎఫె 6:2
g నిర్గ 21:17; లేవీ 20:9; సామె 20:20
h 1తి 5:8
i మత్త 15:6
j మార్కు 7:3
k మత్త 15:10
l మత్త 15:11; తీతు 1:15
m మత్త 15:15-20

**2వ వరుస**
a మత్త 15:18
b ఆది 6:5; ఆది 8:21; యిర్మీ 17:9
c మత్త 15:21
d మత్త 15:22-28
e మత్త 10:5, 6; మత్త 15:26; రోమా 9:4; ఎఫె 2:12
f మత్త 15:28

**7:10** *లేదా “అమ్మ గురించైనా, నాన్న గురించైనా చెడుగా మాట్లాడేవాడికి.” **7:16** *అనుబంధం A3 చూడండి. **7:17** *లేదా “ఉపమానం.”

**7:21** *ఇక్కడ గ్రీకులో పోర్నియా అనే పదానికి బహువచనం ఉపయోగించారు. పదకోశం చూడండి. **7:22** *లేదా “సిగ్గులేని ప్రవర్తన.” గ్రీకులో అసెల్జీయ. పదకోశం చూడండి. #అక్ష., “ఈర్ష్యతో చూసే చూపు.” **7:25** *పదకోశంలో “చెడ్డదూతలు” చూడండి. **7:26** *లేదా “ఫేనీకేలో పుట్టింది.”

కొని ఉంది, అపవిత్ర దూత ఆ అమ్మాయిని వది
లివెళ్లాడు.[a]
31 యేసు తూరు నుండి బయల్దేరి సీదోను
గుండా, దెకపోలి ప్రాంతం* గుండా గలిలయ
సముద్రం దగ్గరికి వచ్చాడు.[b] 32 అక్కడ
ప్రజలు నత్తి ఉన్న ఒక చెవిటివాణ్ణి[c] ఆయన
దగ్గరికి తీసుకొచ్చి, అతని మీద చేతులుంచమని
ఆయన్ని వేడుకున్నారు. 33 ఆయన అతన్ని
జనానికి దూరంగా పక్కకు తీసుకెళ్లాడు. తర్వాత
అతని చెవుల్లో వేళ్లు పెట్టి, ఉమ్మివేసి, అతని
నాలుకను ముట్టుకున్నాడు.[d] 34 ఆ తర్వాత
ఆయన ఆకాశం వైపు చూసి, గట్టిగా నిట్టూర్చి
అతనితో “ఎఫ్ఫతా” అన్నాడు, ఆ మాటకు
“తెరుచుకో” అని అర్థం. 35 దాంతో అతని
చెవులు తెరుచుకున్నాయి,[e] నత్తి పోయి అతను
మామూలుగా మాట్లాడడం మొదలుపెట్టాడు.
36 దాని గురించి ఎవ్వరికీ చెప్పొద్దని ఆయన
వాళ్లకు ఆజ్ఞాపించాడు.[f] కానీ, ఆయన అలా
చెప్పిన కొద్దీ, ప్రజలు ఇంకా ఎక్కువగా దాని
గురించి ప్రచారం చేశారు.[g] 37 నిజానికి,
వాళ్లు ఆశ్చర్యంతో ఉక్కిరిబిక్కిరై,[h] “ఆయన
చేసేవన్నీ చాలా అద్భుతంగా ఉన్నాయి. ఆయన
చివరికి చెవిటివాళ్లు కూడా వినేలా చేస్తున్నాడు,
మూగవాళ్లు కూడా మాట్లాడేలా చేస్తున్నాడు”
అన్నారు.[i]

**8** ఆ రోజుల్లో, ఇంకొకసారి చాలామంది
ప్రజలు యేసు దగ్గరికి వచ్చారు, వాళ్ల
దగ్గర తినడానికి ఏమీ లేదు. కాబట్టి ఆయన
శిష్యుల్ని పిలిచి ఇలా అన్నాడు: 2 “ఈ
ప్రజల్ని చూస్తే నాకు జాలేస్తోంది.[j] మూడు రోజు
లుగా వాళ్లు నాతోనే ఉన్నారు, తినడానికి వాళ్ల
దగ్గర ఏమీ లేదు.[k] 3 వాళ్లను ఇలాగే ఆకలితో
ఇళ్లకు పంపించేస్తే దారిలోనే కళ్లు తిరిగి పడి
పోతారు; కొందరైతే మరీ దూరం నుండి
వచ్చారు.” 4 అయితే శిష్యులు, “ఈ మారు
మూల ప్రాంతంలో ఇంతమంది ఆకలి తీర్చడానికి
కావాల్సినంత ఆహారం ఎక్కడ దొరుకుతుంది?”
అన్నారు. 5 అందుకు ఆయన, “మీ దగ్గర
ఎన్ని రొట్టెలు ఉన్నాయి?” అని వాళ్లను అడి
గాడు. వాళ్లు, “ఏడు రొట్టెలు” అని చెప్పారు.[l]
6 అప్పుడు ఆయన ప్రజల్ని నేలమీద కూర్చో
మని చెప్పాడు. తర్వాత ఆయన ఆ ఏడు రొట్టెల్ని
తీసుకొని దేవునికి కృతజ్ఞతలు చెప్పి, వాటిని
విరిచి ప్రజలకు పంచిపెట్టడానికి శిష్యులకు
ఇవ్వడం మొదలుపెట్టాడు, వాళ్లు ప్రజలకు పంచి
పెట్టారు.[a] 7 వాళ్ల దగ్గర కొన్ని చిన్నచేపలు
కూడా ఉన్నాయి, ఆయన వాటికోసం కూడా
దేవునికి కృతజ్ఞతలు చెప్పి వాటిని ప్రజలకు
పంచిపెట్టమని చెప్పాడు. 8 ప్రజలు తృప్తిగా
తిన్నారు, మిగిలిన ముక్కల్ని శిష్యులు పోగుచేసి
నప్పుడు ఏడు పెద్ద గంపలు నిండాయి.[b]
9 ఈసారి అక్కడ దాదాపు 4,000 మంది పురు
షులు ఉన్నారు. తర్వాత యేసు వాళ్లను పంపిం
చేశాడు.
10 వెంటనే ఆయన శిష్యులతో కలిసి పడవ
ఎక్కి, దల్మనూతా ప్రాంతానికి వచ్చాడు.[c]
11 పరిసయ్యులు అక్కడికి వచ్చి ఆయనతో
వాదించడం మొదలుపెట్టారు. ఆయన్ని పరీక్షిం
చాలని, ఆకాశం నుండి ఒక సూచన చూపిం
చమని పట్టుబట్టారు.[d] 12 ఆయన గట్టిగా
నిట్టూర్చి, “ఈ తరంవాళ్లు ఒక సూచన చూపిం
చమని ఎందుకు అడుగుతున్నారు?[e] నేను
నిజంగా చెప్తున్నాను, ఈ తరంవాళ్లకు ఏ సూచనా
ఇవ్వబడదు”[f] అన్నాడు. 13 తర్వాత ఆయన
వాళ్ల దగ్గర నుండి బయల్దేరి, మళ్లీ పడవ ఎక్కి
అవతలి ఒడ్డుకు వెళ్లాడు.
14 అయితే శిష్యులు రొట్టెలు తీసుకురా
వడం మర్చిపోయారు, పడవలో వాళ్ల దగ్గర
ఒక్క రొట్టె తప్ప ఇంకేమీ లేదు.[g] 15 ఆయన
వాళ్లను సూటిగా హెచ్చరిస్తూ, “అప్రమత్తంగా
ఉండండి, పరిసయ్యుల పులిసిన పిండి విష
యంలో, హేరోదు పులిసిన పిండి విషయంలో
జాగ్రత్తగా ఉండండి” అన్నాడు.[h] 16 అప్పుడు
వాళ్లు తమతోపాటు రొట్టెలు తీసుకురానందుకు
ఒకరితో ఒకరు గొడవపడడం మొదలుపెట్టారు.
17 అది గమనించి ఆయన వాళ్లతో ఇలా
అన్నాడు: “రొట్టెలు లేవని మీరెందుకు గొడ
వపడుతున్నారు? మీరు ఇంకా గ్రహించలేకపో
తున్నారా? మీకు ఇంకా అర్థంకాలేదా? మీ హృద
యాలు ఇంకా అర్థంచేసుకునే స్థితికి రాలేదా?
18 ‘మీరు కళ్లు ఉండీ చూడరా? చెవులు

7:31 *లేదా “పది నగరాలున్న ప్రాంతం.”

**7వ అధ్యా.**
a యోహా 4:49-51
b మత్త 15:29
c మత్త 9:32, 33; లూకా 11:14
d మార్కు 8:23; యోహా 9:6
e యెష 35:5; మత్త 11:5; మత్త 15:30
f యెష 42:2; మత్త 8:3, 4; మార్కు 5:42, 43
g మార్కు 1:43-45
h అపొ 14:11
i యెష 35:5, 6; మత్త 15:31

**8వ అధ్యా.**
j మత్త 14:14; మార్కు 6:34
k మత్త 15:32-38
l మార్కు 6:38

**2వ వరుస**
a మార్కు 6:41
b మత్త 15:37
c మత్త 15:39
d మత్త 16:1-3
e మత్త 12:38; యోహా 6:30
f మత్త 16:4
g మత్త 16:5-12
h మత్త 16:6; లూకా 12:1

ఉండీ వినరా?' ఒకసారి గుర్తుచేసుకోండి,
**19** నేను ఐదు రొట్టెలు[a] విరిచి 5,000 మంది
పురుషులకు పంచిపెట్టినప్పుడు మిగిలిన రొట్టె
ముక్కల్ని మీరు ఎన్ని గంపల నిండా పోగుచే
శారు?" అందుకు వాళ్లు, "పన్నెండు గంపలు"[b]
అన్నారు. **20** "నేను ఏడు రొట్టెలు విరిచి
4,000 మంది పురుషులకు పంచిపెట్టినప్పుడు
మిగిలిన రొట్టెముక్కల్ని ఎన్ని పెద్ద గంపల
నిండా పోగుచేశారు?" అని ఆయన అడిగాడు.
అందుకు వాళ్లు, "ఏడు పెద్ద గంపలు"[c] అన్నారు.
**21** అప్పుడు ఆయన వాళ్లతో, "మీకు ఇంకా అర్థం
కాలేదా?" అన్నాడు.

**22** ఆ తర్వాత వాళ్లు బేత్సయిదాలో ఆగారు.
అక్కడ ప్రజలు ఒక గుడ్డివాణ్ణి యేసు దగ్గరికి
తీసుకొచ్చి, అతన్ని ముట్టుకోమని ఆయన్ని బ్రతి
మాలారు.[d] **23** యేసు ఆ గుడ్డివాని చెయ్యి
పట్టుకొని ఊరి బయటికి తీసుకెళ్లాడు. ఆయన
అతని కళ్లమీద ఉమ్మి వేసి,[e] అతనిమీద చేతులు
ఉంచి, "నీకు ఏమైనా కనిపిస్తోందా?" అని అడి
గాడు. **24** అతను చుట్టూ చూసి, "నాకు మను
షులు కనిపిస్తున్నారు, కానీ వాళ్లు నడుస్తున్న
చెట్లలా ఉన్నారు" అన్నాడు. **25** ఆయన మళ్లీ
అతని కళ్లను ముట్టుకున్నాడు. అప్పుడు అతనికి
అన్నీ స్పష్టంగా కనిపించాయి. అతనికి చూపు
వచ్చింది, అతను ప్రతీది చక్కగా చూడగలిగాడు.
**26** యేసు అతనికి, "ఊళ్లోకి వెళ్లకు" అని చెప్పి
అతన్ని ఇంటికి పంపించేశాడు.

**27** తర్వాత యేసు, ఆయన శిష్యులు
ఫిలిప్పీ కైసరయ ప్రాంతంలోని గ్రామాలకు
వెళ్లారు. దారిలో ఆయన, "ప్రజలు నేను ఎవ
రినని చెప్పుకుంటున్నారు?" అని శిష్యుల్ని అడి
గాడు.[f] **28** అందుకు వాళ్లు, "బాప్తిస్మమిచ్చే
యోహానువని[g] చెప్పుకుంటున్నారు. కొందరేమో
ఏలీయావని,[h] ఇంకొందరేమో ప్రవక్తల్లో ఒకడి
వని చెప్పుకుంటున్నారు" అని అన్నారు.
**29** అప్పుడు ఆయన, "మరి మీరు నేనెవరి
నని అనుకుంటున్నారు?" అని వాళ్లను అడి
గాడు. అందుకు పేతురు, "నువ్వు క్రీస్తువి"[i] అని
చెప్పాడు. **30** అప్పుడు ఆయన తన గురించి
ఎవ్వరికీ చెప్పొద్దని వాళ్లకు గట్టిగా ఆజ్ఞాపిం
చాడు.[j] **31** అంతేకాదు, మానవ కుమారుడు
ఎన్నో బాధలు పడాలని; పెద్దల చేత, ముఖ్య
యాజకుల చేత, శాస్త్రుల చేత తిరస్కరించబడి
చంపబడతాడని;[a] మూడు రోజుల తర్వాత మళ్లీ
బ్రతుకుతాడని బోధించడం మొదలుపెట్టాడు.[b]
**32** నిజానికి ఆయన ఆ విషయాన్ని సూటిగా
చెప్పాడు. కానీ పేతురు ఆయన్ని పక్కకు తీసు
కెళ్లి, ఆయన్ని మందలించడం మొదలుపెట్టాడు.[c]
**33** అప్పుడు ఆయన శిష్యులవైపు తిరిగి వాళ్లను
చూసి, పేతురును ఇలా గద్దించాడు: "సాతానా!
నా వెనక్కి వెళ్లు. నువ్వు దేవుని ఆలోచనల మీద
కాకుండా మనుషుల ఆలోచనల మీద మనసు
పెడుతున్నావు."[d]

**34** తర్వాత ఆయన శిష్యులతో పాటు ప్రజల్ని
పిలిచి వాళ్లతో ఇలా అన్నాడు: "ఒక వ్యక్తి నా
శిష్యుడు అవ్వాలనుకుంటే, అతను ఇక తన
కోసం తాను జీవించకుండా, తన హింసాకొ
య్యను* మోస్తూ నన్ను అనుసరిస్తూ ఉండాలి.[e]
**35** ఎందుకంటే తన ప్రాణాన్ని కాపాడుకోవాల
నుకునే వ్యక్తి దాన్ని పోగొట్టుకుంటాడు. కానీ
నా కోసం, మంచివార్త కోసం తన ప్రాణాన్ని
పోగొట్టుకునే వ్యక్తి దాన్ని కాపాడుకుంటాడు.[f]
**36** నిజానికి, ఒక వ్యక్తి లోకాన్నంతా సంపా
దించుకొని తన ప్రాణాన్ని పోగొట్టుకుంటే, అత
నికి ఏం లాభం?[g] **37** ఒక వ్యక్తి తన
ప్రాణాన్ని తిరిగి పొందడానికి ఏం ఇవ్వగలడు?[h]
**38** వ్యభిచారులు,* పాపులు అయిన ఈ తరం
వాళ్ల మధ్య ఎవరైనా నా శిష్యుణ్ణని, నా మాటలు
నమ్ముతున్నానని చెప్పుకోవడానికి సిగ్గుపడితే,
మానవ కుమారుడు కూడా పవిత్ర దూత
లతో కలిసి తన తండ్రి మహిమతో వచ్చినప్పుడు
అతని విషయంలో సిగ్గుపడతాడు."[i]

**9** యేసు వాళ్లతో ఇంకా ఇలా అన్నాడు: "నేను
నిజంగా మీతో చెప్తున్నాను, ఇక్కడ ఉన్న
వాళ్లలో కొంతమంది దేవుని రాజ్యం గొప్ప శక్తితో
రావడం చూసేవరకు చనిపోరు."[j] **2** ఆరు
రోజుల తర్వాత యేసు పేతురును, యాకోబును,
యోహానును మాత్రమే తీసుకొని ఎత్తైన ఒక
కొండ మీదికి వెళ్లాడు. అక్కడ వాళ్ల ముందు

8:34 *పదకోశం చూడండి. 8:38 *లేదా "నమ్మ
కద్రోహులు."

**8వ అధ్యా.**
a మార్కు 6:38
b మత్త 14:20; లూకా 9:17; యోహా 6:13
c మత్త 15:37
d మార్కు 6:56
e మార్కు 7:32, 33; యోహా 9:1, 6
f మత్త 16:13-15; లూకా 9:18, 19
g మత్త 14:1, 2; మార్కు 6:14
h మార్కు 9:11
i మత్త 16:16; లూకా 9:20; యోహా 1:40, 41; యోహా 6:68, 69
j మత్త 16:20; మార్కు 9:9; లూకా 9:21, 22

**2వ వరుస**
a మత్త 26:2
b మత్త 16:21; మత్త 17:22, 23
c మత్త 16:22
d మత్త 16:23
e మత్త 10:38; లూకా 9:23; లూకా 14:27
f మత్త 10:39; మత్త 16:25; యోహా 12:25; ప్రక 12:11
g లూకా 9:25
h కీర్త 49:8
i మత్త 10:33; మత్త 16:27; మత్త 25:31; లూకా 9:26; 2థె 1:7; 2తి 1:7, 8

**9వ అధ్యా.**
j మత్త 16:28; లూకా 9:27

యేసు రూపం మారిపోయింది.*[a] 3 ఆయన
పైవస్త్రాలు భూమ్మీద ఏ చాకలీ ఉతకలే
నంత తెల్లగా అయ్యి తళతళ మెరుస్తున్నాయి.
4 అక్కడ మోషే, ఏలీయా కూడా వాళ్లకు కనిపిం
చారు, వాళ్లిద్దరు యేసుతో మాట్లాడుతున్నారు.
5 అప్పుడు పేతురు యేసుతో, "రబ్బీ, మనం
ఇక్కడ ఉంటే బాగుంటుంది. కాబట్టి మమ్మల్ని
మూడు డేరాలు వేయనివ్వు. ఒకటి నీకు,
ఒకటి మోషేకు, ఒకటి ఏలీయాకు" అన్నాడు.
6 నిజానికి పేతురుకు ఏమి మాట్లాడాలో తోచ
లేదు, ఎందుకంటే వాళ్లకు చాలా భయమేసింది.
7 అప్పుడు ఒక మేఘం ఏర్పడి వాళ్లను కమ్మే
సింది, ఆ మేఘంలో నుండి ఒక స్వరం[b] ఇలా
వినిపించింది: "ఈయన నా ప్రియ కుమారుడు.[c]
ఈయన మాట వినండి."[d] 8 వెంటనే వాళ్లు
చుట్టూ చూశారు, అక్కడ యేసు తప్ప ఇంకెవ్వరూ
వాళ్లకు కనిపించలేదు.

9 వాళ్లు కొండ దిగి వస్తుండగా యేసు,
మానవ కుమారుడు మృతుల్లో నుండి బ్రతి
కేంత వరకు తాము చూసినదాని గురించి ఎవ్వ
రికీ చెప్పొద్దని వాళ్లకు గట్టిగా ఆజ్ఞాపించాడు.[e]
10 వాళ్లు ఆయన మాటను గంభీరంగా తీసు
కున్నారు,* కానీ ఆయన మృతుల్లో నుండి బ్రత
కడమంటే ఏమిటనే దాని గురించి వాళ్లలో
వాళ్లు మాట్లాడుకున్నారు. 11 తర్వాత వాళ్లు,
"ముందు ఏలీయా రావాలని శాస్త్రులు
ఎందుకు అంటున్నారు?"[f] అని ఆయన్ని అడి
గారు. 12 అందుకు ఆయన వాళ్లతో ఇలా
అన్నాడు: "నిజమే, ఏలీయా ముందుగానే
వచ్చి అన్నిటినీ చక్కబెడతాడు; అయితే మానవ
కుమారుడు ఎన్నో బాధలు పడాలని,[g] తిరస్కా
రానికి గురవ్వాలని[h] ఎందుకు రాయబడింది?
13 నేను మీతో చెప్తున్నాను, నిజానికి ఏలీయా[i]
వచ్చాడు. అతని గురించి రాయబడినట్టుగానే
వాళ్లు అతనితో తమకు ఇష్టమొచ్చినట్టు ప్రవ
ర్తించారు."[j]

14 యేసు, ఆ ముగ్గురు శిష్యులు కలిసి
మిగతా శిష్యుల దగ్గరికి వచ్చేసరికి వాళ్ల చుట్టూ
చాలామంది ప్రజలు ఉన్నారు, శాస్త్రులు వాళ్లతో
వాదిస్తున్నారు.[a] 15 కానీ యేసు కనబడగానే
ఆ ప్రజలంతా ఆశ్చర్యపోయి, పరుగెత్తుకుంటూ
ఆయన దగ్గరికి వచ్చి నమస్కారం చేశారు.
16 యేసు, "మీరు దేని గురించి వాళ్లతో
వాదిస్తున్నారు?" అని అడిగాడు. 17 అప్పుడు
వాళ్లలో ఒకతను ఇలా చెప్పాడు: "బోధకుడా,
మా అబ్బాయికి మూగ దూత* పట్టాడు. అందుకే
అతన్ని నీ దగ్గరికి తీసుకొచ్చాను.[b] 18 ఆ చెడ్డ
దూత పట్టినప్పుడల్లా అతను కింద పడిపో
తాడు, అతని నోట్లో నుండి నురగ వస్తుంది,
పళ్లు కొరుక్కుంటాడు, నీరసించిపోతాడు. ఆ చెడ్డ
దూతను వెళ్లగొట్టమని నీ శిష్యుల్ని అడిగాను
కానీ వాళ్ల వల్ల కాలేదు." 19 అప్పుడు యేసు
వాళ్లతో, "విశ్వాసంలేని తరమా,[c] ఎంతకాలం
నేను మీతో ఉండాలి? ఎంతకాలం మిమ్మల్ని
సహించాలి? ఆ అబ్బాయిని నా దగ్గరికి తీసు
కురండి" అన్నాడు.[d] 20 వాళ్లు ఆ అబ్బాయిని
యేసు దగ్గరికి తీసుకొచ్చారు, కానీ ఆ చెడ్డ
దూత యేసును చూడగానే ఆ అబ్బాయిని గిల
గిలా కొట్టుకునేలా చేశాడు. అతను కిందపడి
అటూఇటూ దొర్లుతూ ఉన్నాడు, అతని నోట్లో
నుండి నురగ వస్తూ ఉంది. 21 అప్పుడు
యేసు, "అతనికి ఎంతకాలంగా ఇలా జరుగు
తోంది?" అని వాళ్ల నాన్నను అడిగాడు. అతను
ఇలా చెప్పాడు: "చిన్నప్పటి నుండీ ఇలాగే జరు
గుతోంది. 22 చెడ్డదూత అతన్ని చంపేయాలని
తరచూ మంటల్లోకి, నీళ్లలోకి తోసేస్తాడు. నువ్వు
ఏమైనా చేయగలిగితే, మామీద జాలి చూపించి
మాకు సహాయం చేయి." 23 అప్పుడు యేసు
అతనితో, "'చేయగలిగితే' అనే మాట ఎందుకు?
విశ్వాసం ఉన్న వ్యక్తికి అన్నీ సాధ్యమే"[e] అని
చెప్పాడు. 24 వెంటనే అతను గట్టిగా, "నాకు
విశ్వాసం ఉంది! ఒకవేళ విశ్వాసం తక్కువగా
ఉంటే సహాయం చేయి"[f] అన్నాడు.

25 ప్రజలు తమవైపు పరుగెత్తుకురావడం
గమనించి, యేసు ఆ అపవిత్ర దూతను*
గద్దిస్తూ, "చెవుడున్న మూగ దూతా, నీకు
ఆజ్ఞాపిస్తున్నాను, బయటికి రా. ఇంకెప్పుడూ
అతనిలోకి ప్రవేశించకు!" అన్నాడు.[g] 26 ఆ

**9వ అధ్యా.**
a మత్త 17:1-8; లూకా 9:28-36
b లూకా 3:22; యోహా 12:28
c కీర్త 2:7; యెష 42:1; మత్త 3:17; 2పే 1:17
d ద్వితీ 18:15; మత్త 17:5; లూకా 9:35; అపొ 3:22, 23
e మత్త 12:15, 16; మత్త 17:9; మార్కు 8:29, 30; లూకా 9:36
f మలా 4:5, 6; మార్కు 8:27, 28
g దాని 9:26
h కీర్త 22:6, 7; యెష 50:6; యెష 53:3; లూకా 23:11
i మత్త 11:13, 14; లూకా 1:13, 17
j మత్త 17:12

**2వ వరుస**
a లూకా 9:37
b మత్త 17:14-17; లూకా 9:38-42
c ద్వితీ 32:20
d మత్త 17:17; లూకా 9:41
e మత్త 17:20; మార్కు 11:23; లూకా 17:6; యోహా 11:40; అపొ 14:9, 10
f లూకా 17:5
g మత్త 17:18; మార్కు 1:23-25; లూకా 4:34, 35; అపొ 10:38

9:2 *లేదా "రూపాంతరం చెందాడు." 9:10 *లేదా "ఆ విషయాన్ని ఎవ్వరికీ చెప్పలేదు" అయ్యుంటుంది.

9:17, 25 *పదకోశంలో "చెడ్డదూతలు" చూడండి.

అపవిత్ర దూత గట్టిగా అరిచి, ఆ అబ్బాయిని
గిలగిల కొట్టుకునేలా చేసి అతనిలో నుండి
బయటికి వచ్చేశాడు. అప్పుడు ఆ అబ్బాయి
చనిపోయినవాడిలా పడివున్నాడు. దాంతో చాలా
మంది, “ఈ అబ్బాయి చనిపోయాడు!” అన్నారు.
**27** అయితే యేసు ఆ అబ్బాయి చెయ్యి పట్టు
కొని పైకి లేపాడు, అతను లేచి నిలబడ్డాడు.
**28** ఆ తర్వాత యేసు ఒక ఇంట్లోకి వెళ్లాడు.
యేసు ఒక్కడే ఉన్నప్పుడు శిష్యులు ఆయన్ని, “ఆ
చెడ్డదూతను మేము ఎందుకు వెళ్లగొట్ట
లేకపోయాం?” అని అడిగారు.[a] **29** అందుకు
యేసు, “ఇలాంటి చెడ్డదూతల్ని వెళ్లగొట్టడం
ప్రార్థన వల్ల మాత్రమే సాధ్యమౌతుంది” అని
చెప్పాడు.

**30** వాళ్లు అక్కడి నుండి బయల్దేరి గలి
లయ గుండా ప్రయాణించారు. అయితే యేసు
ఆ విషయం గురించి ఎవ్వరికీ తెలియకూడ
దని అనుకున్నాడు. **31** ఆయన తన శిష్యు
లకు బోధిస్తూ, “మానవ కుమారుడు శత్రు
వుల చేతికి అప్పగించబడబోతున్నాడు, వాళ్లు
ఆయన్ని చంపుతారు.[b] అయితే ఆయన చనిపో
యినా, మూడు రోజుల తర్వాత మళ్లీ బ్రతు
కుతాడు”[c] అని చెప్తూ ఉన్నాడు. **32** ఆయన
మాటలు వాళ్లకు అర్థంకాలేదు, కానీ దాని గురించి
ఆయన్ని అడగడానికి వాళ్లు భయపడ్డారు.

**33** వాళ్లు కపెర్నహూముకు చేరుకున్నారు.
ఇంటికి వచ్చాక యేసు వాళ్లను, “దారిలో
మీరు దేని గురించి వాదించుకుంటున్నారు?”[d]
అని అడిగాడు. **34** అయితే వాళ్లు మౌనంగా
ఉండిపోయారు, ఎందుకంటే దారిలో వాళ్లు
తమలో ఎవరు గొప్ప అని వాదించుకున్నారు.
**35** అప్పుడు ఆయన కూర్చొని ఆ పన్నెండు
మందిని పిలిచి, “ఎవరైనా అందరికంటే
ముందు ఉండాలని అనుకుంటే, అతను అందరి
కంటే చివర్లో ఉండాలి, అందరికీ సేవ చేయాలి”[e]
అని చెప్పాడు. **36** తర్వాత ఆయన ఒక చిన్న
బాబును వాళ్ల మధ్య నిలబెట్టి, అతని భుజాల
చుట్టూ చేతులేసి వాళ్లతో ఇలా అన్నాడు:
**37** “నా పేరున ఇలాంటి చిన్నపిల్లల్లో ఒకర్ని
చేర్చుకునే వ్యక్తి[f] నన్ను కూడా చేర్చుకుం
టున్నాడు. నన్ను చేర్చుకునే వ్యక్తి, నన్నే
కాదు నన్ను పంపిన దేవుణ్ణి కూడా చేర్చుకుం
టున్నాడు.”[g]

**9వ అధ్యా.**

a మత్త 17:19, 20
b మత్త 26:2
c మత్త 16:21; మత్త 17:22, 23; మార్కు 8:31; లూకా 9:44, 45
d మత్త 18:1-5; లూకా 9:46-48; లూకా 22:24
e మత్త 20:26-28; మార్కు 10:43-45; ఫిలి 2:8, 9
f లూకా 18:16
g మత్త 10:40; లూకా 9:48; యోహా 13:20

**2వ వరుస**

a లూకా 9:49
b లూకా 9:50
c మత్త 25:40
d లూకా 17:1, 2
e మత్త 5:30; మత్త 18:8; కొలొ 3:5
f మత్త 10:28; మత్త 23:33; లూకా 12:5
g గల 5:24
h మత్త 5:29; రోమా 8:13
i యెష 66:24
j లూకా 17:29
k మత్త 5:13
l కొలొ 4:6
m రోమా 12:18; ఎఫె 4:29; 1థె 5:13; హెబ్రీ 12:14

**38** యోహాను యేసుతో ఇలా అన్నాడు:
“బోధకుడా, ఒకతను నీ పేరున చెడ్డదూతల్ని
వెళ్లగొడుతుండడం మేము చూశాం; అతను
మనలో ఒకడు కాదు కాబట్టి మేము అతన్ని
ఆపడానికి ప్రయత్నించాం.”[a] **39** కానీ యేసు
ఇలా అన్నాడు: “అతన్ని ఆపడానికి ప్రయత్నిం
చొద్దు. ఎందుకంటే నా పేరున అద్భుతాలు
చేసేవాళ్లెవ్వరూ అంత త్వరగా నా గురించి
చెడ్డగా మాట్లాడలేరు. **40** మనకు వ్యతి
రేకంగా లేని వ్యక్తి మన వైపే ఉన్నాడు.[b]
**41** నేను నిజంగా మీతో చెప్తున్నాను, మీరు
క్రీస్తు శిష్యులని మీకు గిన్నెడు నీళ్లు ఇచ్చేవాళ్లు[c]
ఎవరైనా సరే తప్పకుండా ప్రతిఫలం పొందు
తారు. **42** విశ్వాసంగల ఈ చిన్నవాళ్లలో
ఒకరు విశ్వాసం కోల్పోవడానికి* ఎవరైతే
కారణమౌతారో, అతను మెడకు పెద్ద తిరుగలి
రాయి కట్టబడి సముద్రంలో పడేయబడడమే
అతనికి మంచిది.[d]

**43** “నీ చెయ్యి నీతో పాపం చేయిస్తుంటే*
దాన్ని నరికేయి. ఆర్పలేని మంటలు గల గెహెన్నా
లోకి# రెండు చేతులతో వెళ్లడం కన్నా ఒక్క
చెయ్యితో జీవాన్ని పొందడం నీకు మంచిది.[e]
**44** *—— **45** నీ కాలు నీతో పాపం చేయి
స్తుంటే దాన్ని నరికేయి. రెండు కాళ్లతో గెహె
న్నాలో#[f] పడేయబడడం కన్నా ఒక్క కాలుతో
జీవాన్ని పొందడం నీకు మంచిది. **46** *——
**47** నీ కన్ను నీతో పాపం చేయిస్తుంటే, దాన్ని
తీసిపారేయి.[g] రెండు కళ్లతో గెహెన్నాలో#
పడేయబడడం కన్నా ఒక్క కన్నుతో దేవుని
రాజ్యంలో ప్రవేశించడం నీకు మంచిది.[h]
**48** అక్కడ* పురుగు చావదు, అగ్ని ఆరదు.[i]

**49** “ఉప్పు చల్లినట్టుగా ప్రతీ ఒక్కరి మీద
అగ్ని కురిపించబడాలి.[j] **50** ఉప్పు చాలా
మంచిది, కానీ అది దాని రుచి* కోల్పోతే,
దానికి మళ్లీ ఉప్పదనం ఎలా వస్తుంది?[k] మీరు
ఉప్పులా ఉండండి,[l] ఒకరితో ఒకరు శాంతిగా
మెలగండి.”[m]

---

**9:42** *అక్ష., “తడబడడానికి.” **9:43** *అక్ష., “నిన్ను తడబడేలా చేస్తుంటే.” **9:43, 45, 47** #పద కోశం చూడండి. **9:44, 46** *అనుబంధం A3 చూడండి. **9:48** *లేదా “గెహెన్నాలో.” **9:50** *లేదా “సారం.”

**10** యేసు అక్కడి నుండి బయల్దేరి
యొర్దాను నది దాటి యూదయ
సరిహద్దులకు* వచ్చాడు. ప్రజలు మళ్లీ గుంపు
లుగుంపులుగా ఆయన దగ్గరికి వచ్చారు. ఆయన
అలవాటు ప్రకారం మళ్లీ వాళ్లకు బోధించడం
మొదలుపెట్టాడు. **2** అప్పుడు పరిసయ్యులు
ఆయన్ని పరీక్షించాలని ఆయన దగ్గరికి వచ్చి,
“ఒక వ్యక్తి తన భార్యకు విడాకులు ఇవ్వడం
సరైనదేనా?” అని అడిగారు.[a] **3** అప్పుడు
ఆయన, “మోషే మీకు ఏమని ఆజ్ఞాపించాడు?”
అని వాళ్లను అడిగాడు. **4** అందుకు వాళ్లు,
“విడాకుల పత్రం రాయించి ఆమెను వదిలేయ
డాన్ని మోషే అనుమతించాడు” అన్నారు.[b]
**5** కానీ యేసు వాళ్లతో ఇలా అన్నాడు: “మీ
హృదయాలు మొద్దుబారిపోవడం* వల్లే,[c] అతను
మీ కోసం ఆ ఆజ్ఞ రాశాడు.[d] **6** అయితే,
సృష్టి ఆరంభం నుండి ‘దేవుడు
వాళ్లను పురుషునిగా, స్త్రీగా సృష్టించాడు.[e]
**7** అందుకే పురుషుడు తన అమ్మానాన్నల్ని విడి
చిపెడతాడు,[f] **8** వాళ్లిద్దరు* ఒక్క శరీరంగా
ఉంటారు.’[g] కాబట్టి వాళ్లు ఇక ఇద్దరు కాదు
గానీ ఒకే శరీరం. **9** అందుకే, దేవుడు ఒకటి
చేసినవాళ్లను* ఏ మనిషీ విడదీయకూడదు.”[h]
**10** వాళ్లు ఇంటికి తిరిగొచ్చినప్పుడు, శిష్యులు
దాని గురించి ఆయన్ని అడిగారు. **11** ఆయన
వాళ్లకు ఇలా చెప్పాడు: “తన భార్యకు విడాకులు
ఇచ్చి ఇంకో స్త్రీని పెళ్లి చేసుకునే ప్రతీ వ్యక్తి
వ్యభిచారం చేస్తున్నాడు,[i] తన భార్య విషయంలో
పాపం చేస్తున్నాడు. **12** అలాగే తన భర్తకు
విడాకులు ఇచ్చి ఇంకొకతన్ని పెళ్లి చేసుకునే
భార్య వ్యభిచారం చేస్తోంది.”[j]

**13** యేసు చిన్నపిల్లల్ని ముట్టుకోవాలని
ప్రజలు వాళ్లను ఆయన దగ్గరికి తీసు
కొచ్చారు, కానీ శిష్యులు వాళ్లను కోప్పడ్డారు.[k]
**14** అది చూసి యేసుకు చాలా కోపం
వచ్చింది, ఆయన శిష్యులతో ఇలా అన్నాడు:
“చిన్నపిల్లల్ని నా దగ్గరికి రానివ్వండి, వాళ్లను
ఆపకండి. ఎందుకంటే దేవుని రాజ్యం ఇలాంటి
వాళ్లదే.[a] **15** నేను నిజంగా మీతో చెప్తున్నాను,
చిన్నపిల్లల్లా దేవుని రాజ్యాన్ని స్వీకరించని
వాళ్లు అందులోకి అస్సలు ప్రవేశించరు.”[b]
**16** ఆయన ఆ పిల్లల్ని దగ్గరికి తీసుకుని వాళ్ల
మీద చేతులుంచి, వాళ్లను దీవించాడు.[c]

**17** ఆయన వెళ్తుండగా, దారిలో ఒకతను పరు
గెత్తుకుంటూ వచ్చి ఆయన ముందు మోకరించి,
“మంచి బోధకుడా, శాశ్వత జీవితం పొందా
లంటే* నేను ఏంచేయాలి?” అని అడిగాడు.[d]
**18** యేసు అతనితో ఇలా అన్నాడు: “నన్ను
మంచివాడని ఎందుకు అంటున్నావు? దేవుడు
తప్ప మంచివాళ్లెవ్వరూ లేరు.[e] **19** ‘హత్య
చేయకూడదు,[f] వ్యభిచారం చేయకూడదు,[g]
దొంగతనం చేయకూడదు,[h] తప్పుడు సాక్ష్యం
చెప్పకూడదు,[i] మోసం చేయకూడదు,[j] మీ
అమ్మానాన్నల్ని గౌరవించు’[k] అనే ఆజ్ఞలు నీకు
తెలుసు కదా?” **20** అప్పుడు అతను, “బోధ
కుడా, చిన్నప్పటి నుండి నేను ఇవన్నీ పాటిస్తూనే
ఉన్నాను” అన్నాడు. **21** యేసు అతన్ని
ప్రేమగా చూసి, “నువ్వు చేయాల్సింది ఇంకొ
కటి ఉంది.* వెళ్లి, నీ దగ్గర ఉన్నవన్నీ అమ్మేసి,
ఆ డబ్బును పేదవాళ్లకు ఇవ్వు, అప్పుడు పరలో
కంలో నీకు ఐశ్వర్యం కలుగుతుంది; నువ్వు వచ్చి
నన్ను అనుసరించు” అన్నాడు.[l] **22** కానీ
యేసు చెప్పిన మాటలకు అతను బాధపడి,
దుఃఖిస్తూ వెళ్లిపోయాడు. ఎందుకంటే అతనికి
చాలా ఆస్తిపాస్తులు ఉన్నాయి.[m]

**23** యేసు చుట్టూ చూసి తన శిష్యులతో ఇలా
అన్నాడు: “డబ్బున్న వాళ్లు దేవుని రాజ్యంలోకి
ప్రవేశించడం ఎంత కష్టం!”[n] **24** కానీ శిష్యులు
యేసు మాటలకు ఆశ్చర్యపోయారు. అప్పుడు
యేసు ఇలా అన్నాడు: “పిల్లలారా, దేవుని రాజ్యం
లోకి ప్రవేశించడం ఎంత కష్టం! **25** ధనవం
తుడు దేవుని రాజ్యంలోకి ప్రవేశించడం కన్నా
సూది రంధ్రం గుండా ఒంటె దూరడం తేలిక.”[o]
**26** వాళ్లు ఇంకా ఆశ్చర్యపోయి, “అసలు రక్షణ
పొందడం ఎవరికైనా సాధ్యమేనా?” అని అడి
గారు.*[p] **27** యేసు వాళ్లను సూటిగా చూసి,
“మనుషులకు ఇది అసాధ్యమే, కానీ దేవు

**10వ అధ్యా.**
a మత్త 19:3
b ద్వితీ 24:1; మత్త 5:31; మత్త 19:7
c ద్వితీ 9:6; అపొ 13:18
d మత్త 19:8
e ఆది 1:27; ఆది 5:2
f మత్త 19:5
g ఆది 2:24; ఎఫె 5:31
h మత్త 19:6
i మత్త 5:32; మత్త 19:9; లూకా 16:18
j రోమా 7:3
k మత్త 19:13; లూకా 18:15

**2వ వరుస**
a మత్త 18:4; మత్త 19:14; లూకా 18:16; 1పే 2:2
b మత్త 18:3; లూకా 18:17
c మార్కు 9:36
d మత్త 19:16; లూకా 18:18
e కీర్త 86:5; మత్త 19:17
f ద్వితీ 5:17; మత్త 5:21; 1యో 3:15
g నిర్గ 20:14
h ద్వితీ 5:19
i నిర్గ 20:16
j లేవీ 19:13
k నిర్గ 20:12; ద్వితీ 5:16; ఎఫె 6:2
l మత్త 19:21
m లూకా 18:23
n యిర్మీ 9:23; 1తి 6:17
o మత్త 19:24; లూకా 18:25
p మత్త 19:25, 26; లూకా 18:26, 27

---

**10:1** *లేదా “పొలిమేర్లకు.” **10:5** *లేదా “కఠినంగా ఉండడం.” **10:8** *లేదా “అతను, అతని భార్య.” **10:9** *అక్ష., “దేవుడు ఒక కాడి కిందికి తెచ్చినవాళ్లను.”

**10:17** *అక్ష., “స్వాస్థ్యంగా పొందాలంటే.” **10:21** *అక్ష., “నీలో ఒకటి తక్కువగా ఉంది.” **10:26** *లేదా “అని ఒకరితో ఒకరు అనుకున్నారు” అయ్యుంటుంది.

నికి అన్నీ సాధ్యమే"[a] అన్నాడు. 28 అప్పుడు
పేతురు ఆయనతో, "ఇదిగో! మేము అన్నీ
విడిచిపెట్టి నిన్ను అనుసరించాం" అన్నాడు.[b]
29 అందుకు యేసు ఇలా అన్నాడు: "నేను
నిజంగా మీతో చెప్తున్నాను, నా కోసం, మంచివార్త
కోసం ఇల్లును గానీ, అన్నదమ్ముల్ని గానీ, అక్క
చెల్లెళ్లను గానీ, అమ్మను గానీ, నాన్నను గానీ,
పిల్లల్ని గానీ, భూముల్ని గానీ వదులుకున్న
వాళ్లు[c] 30 ఇప్పుడు* 100 రెట్లు ఎక్కువగా
ఇళ్లను, అన్నదమ్ముల్ని, అక్కచెల్లెళ్లను, తల్లుల్ని,
పిల్లల్ని, భూముల్ని, వాటితోపాటు హింసల్ని[d]
పొందుతారు; అలాగే రానున్న వ్యవస్థలో#
శాశ్వత జీవితాన్ని పొందుతారు. 31 అయితే
ముందున్న చాలామంది వెనక్కి వెళ్తారు, వెనక
ఉన్న చాలామంది ముందుకు వస్తారు."[e]

32 ఇప్పుడు వాళ్లు యెరూషలేముకు వెళ్లే
దారిలో నడుస్తున్నారు. యేసు శిష్యులకు ముందు
నడుస్తున్నాడు, శిష్యులు ఆశ్చర్యంలో మునిగిపో
యారు, వాళ్ల వెనక వస్తున్నవాళ్లు భయపడు
తున్నారు. అప్పుడు యేసు మళ్లీ పన్నెండుమంది
శిష్యుల్ని పక్కకు తీసుకెళ్లి, తనకు జరగబోయే
వాటి గురించి ఇలా చెప్పాడు:[f] 33 "ఇదిగో!
మనం యెరూషలేముకు వెళ్తున్నాం. అక్కడ
మానవ కుమారుడు ముఖ్య యాజకులకు,
శాస్త్రులకు అప్పగించబడతాడు. వాళ్లు ఆయనకు
మరణశిక్ష విధించి అన్యజనులకు అప్పగిస్తారు.
34 వాళ్లు ఆయన్ని ఎగతాళి చేస్తారు, ఆయన
మీద ఉమ్మేస్తారు, ఆయన్ని కొరడాలతో కొడ
తారు, చంపేస్తారు. కానీ మూడు రోజుల తర్వాత
ఆయన మళ్లీ బ్రతుకుతాడు."[g]

35 జెబెదయి కుమారులైన యాకోబు,
యోహాను[h] ఆయన దగ్గరికి వచ్చి, "బోధకుడా,
మేము ఏది అడిగినా నువ్వు కాదనకూడదు"[i]
అని అన్నారు. 36 అందుకు యేసు, "చెప్పండి,
నేను మీ కోసం ఏం చేయాలి?" అన్నాడు.
37 దానికి వాళ్లు, "నీ రాజ్యంలో* మా ఇద్ద
రిలో ఒకరు నీ కుడివైపు, ఒకరు నీ ఎడమ
వైపు కూర్చునే అవకాశం ఇవ్వు"[j] అన్నారు.
38 అప్పుడు యేసు, "మీరు ఏం అడుగుతు
న్నారో మీకు తెలియట్లేదు. నేను తాగుతున్న
గిన్నెలోది తాగడం, నేను తీసుకుంటున్న
బాప్తిస్మం తీసుకోవడం మీవల్ల అవుతుందా?"[a]
అని అడిగాడు. 39 అందుకు వాళ్లు, "మావల్ల
అవుతుంది" అన్నారు. అప్పుడు యేసు వాళ్లతో
ఇలా అన్నాడు: "నేను తాగే గిన్నెలోది మీరు
తాగుతారు, నేను తీసుకుంటున్న బాప్తిస్మం మీరు
తీసుకుంటారు.[b] 40 కానీ నా కుడివైపు గానీ,
నా ఎడమవైపు గానీ కూర్చోబెట్టుకోవడం నా
చేతుల్లో లేదు, అవి ఎవరి కోసం సిద్ధం చేయ
బడ్డాయో వాళ్లే ఆ స్థానాల్లో కూర్చుంటారు."

41 మిగతా పదిమంది ఆ విషయం గురించి
విన్నప్పుడు, యాకోబు యోహానుల మీద మండి
పడ్డారు.[c] 42 కానీ యేసు వాళ్లను దగ్గరికి
పిలిచి ఇలా అన్నాడు: "దేశాల పరిపాలకులు*
ప్రజల మీద అధికారం చెలాయిస్తారనీ, వాళ్లలో
గొప్పవాళ్లు వాళ్లమీద పెత్తనం చేస్తారనీ మీకు
తెలుసు కదా?[d] 43 కానీ మీలో అలా ఉండ
కూడదు; మీలో గొప్పవాడిగా ఉండాలనుకునే
వాడు మీకు సేవకుడిగా ఉండాలి,[e] 44 మీలో
అందరికన్నా ముఖ్యమైన స్థానంలో ఉండాల
నుకునేవాడు అందరికీ దాసుడిగా ఉండాలి.
45 మానవ కుమారుడు కూడా ఇతరులతో సేవ
చేయించుకోవడానికి రాలేదు కానీ ఇతరులకు
సేవచేయడానికి,[f] ఎంతోమంది కోసం విమోచన
క్రయధనంగా* తన ప్రాణాన్ని అర్పించడానికి
వచ్చాడు."[g]

46 ఆ తర్వాత వాళ్లు యెరికోకు వచ్చారు.
యేసు, ఆయన శిష్యులు, కొంతమంది
ప్రజలు యెరికో నుండి వెళ్తున్నప్పుడు బర్తి
మయి (తీమయి కుమారుడు) అనే కళ్లులేని
బిచ్చగాడు దారి పక్కన కూర్చొని ఉన్నాడు.[h]
47 అటుగా వెళ్తున్నది నజరేయుడైన యేసు
అని అతను విన్నప్పుడు, "దావీదు కుమారుడా,[i]
యేసూ, నన్ను కరుణించు!"[j] అని గట్టిగా అర
వడం మొదలుపెట్టాడు. 48 అది చూసి చాలా
మంది నిశ్శబ్దంగా ఉండమని అతన్ని గద్దించడం
మొదలుపెట్టారు, కానీ అతను ఇంకా ఎక్కువగా,

10:30 *లేదా "ఇప్పటి కాలంలో." #లేదా "యుగంలో." పదకోశం చూడండి. 10:37 *అక్ష., "మహిమలో."

10:42 *లేదా "పరిపాలకులుగా ఎంచబడేవాళ్లు." 10:45 *పదకోశం చూడండి.

10వ అధ్యా.
a యోబు 42:2
b మత్త 19:27; లూకా 18:28
c మత్త 10:37; మత్త 19:29; లూకా 18:29, 30
d మత్త 5:11; అపొ 14:22
e మత్త 20:16; లూకా 13:30
f మత్త 20:17-19; మార్కు 8:31; మార్కు 9:31; లూకా 9:22; లూకా 18:31-33
g అపొ 10:40; 1కొ 15:3, 4
h మత్త 10:2
i మత్త 20:20, 21
j మత్త 19:28

2వ వరుస
a మత్త 20:22, 23; లూకా 12:50; యోహా 18:11; రోమా 6:3
b అపొ 12:2; ప్రక 1:9
c మత్త 20:24
d మత్త 20:25; లూకా 22:25; 1పే 5:2, 3
e మత్త 20:26, 27; మార్కు 9:35; లూకా 9:48; లూకా 22:26
f యోహా 13:14; ఫిలి 2:7
g యెష 53:10; దాని 9:24; మత్త 20:28; గల 3:13; తీతు 2:13, 14
h మత్త 20:29-34; లూకా 18:35-43
i యిర్మీ 23:5; రోమా 1:3
j మత్త 9:27; మత్త 15:22

“దావీదు కుమారుడా, నన్ను కరుణించు!” అని
అరుస్తూ ఉన్నాడు. **49** అప్పుడు యేసు ఆగి,
“అతన్ని పిలవండి” అన్నాడు. వాళ్లు ఆ గుడ్డి
వాడితో, “ధైర్యం తెచ్చుకో! లే; ఆయన నిన్ను
పిలుస్తున్నాడు” అన్నారు. **50** అప్పుడు ఆ
గుడ్డివాడు తన పైవస్త్రాన్ని తీసిపారేసి, టక్కున
లేచి యేసు దగ్గరికి వచ్చాడు. **51** తర్వాత
యేసు, “నీ కోసం నన్ను ఏం చేయమం
టావు?” అని అడిగాడు. ఆ గుడ్డివాడు యేసుతో,
“రబ్బోనీ,* నాకు చూపు తెప్పించు” అన్నాడు.
**52** అప్పుడు యేసు అతనితో, “వెళ్లు, నీ
విశ్వాసం నిన్ను బాగుచేసింది”[a] అన్నాడు.
వెంటనే అతనికి చూపు తిరిగొచ్చింది,[b] అతను
ప్రజలతోపాటు యేసును అనుసరించాడు.

**11** ఇప్పుడు వాళ్లు యెరూషలేము
దగ్గర్లోకి, అంటే ఒలీవల కొండ
మీదున్న బేత్పగే, బేతనియ[c] గ్రామాల దగ్గర్లోకి
వచ్చారు. అప్పుడు ఆయన ఇద్దరు శిష్యుల్ని
పంపిస్తూ[d] **2** వాళ్లకు ఇలా చెప్పాడు: “కని
పించే ఆ గ్రామానికి వెళ్లండి. మీరు అక్కడికి
వెళ్లగానే కట్టేసివున్న ఒక చిన్న గాడిద మీకు
కనిపిస్తుంది. ఇప్పటివరకు దానిమీద ఎవరూ
కూర్చోలేదు. దాన్ని విప్పి ఇక్కడికి తీసుకు
రండి. **3** ఎవరైనా ‘మీరు గాడిదను ఎందుకు
విప్పుతున్నారు?’ అని అడిగితే, ‘ఇది ప్రభు
వుకు కావాలి, మళ్లీ వెంటనే పంపించేస్తాడు’ అని
చెప్పండి.” **4** ఆయన చెప్పినట్టే వాళ్లు వెళ్లారు.
ఒక సందులో ఓ ఇంటి గుమ్మం ముందు కట్టేసి
వున్న చిన్న గాడిదను చూసి, దాన్ని విప్పారు.[e]
**5** అక్కడ నిలబడి ఉన్న కొందరు, “మీరు దాన్ని
ఎందుకు విప్పుతున్నారు?” అని శిష్యుల్ని అడి
గారు. **6** శిష్యులు సరిగ్గా యేసు చెప్పమన్నట్టే
చెప్పారు; అప్పుడు వాళ్లు దాన్ని తీసుకెళ్లనిచ్చారు.
**7** వాళ్లు ఆ చిన్న గాడిదను[f] యేసు దగ్గ
రికి తీసుకొచ్చి, దాని మీద తమ పైవస్త్రాలు
వేశారు, యేసు దానిమీద కూర్చున్నాడు.[g]
**8** ఇంకా చాలామంది తమ పైవస్త్రాల్ని
దారిలో పరిచారు. కొందరేమో పొలంలో నరి
కిన చెట్ల మట్టలు తెచ్చారు.[h] **9** ఆయన
ముందు వెళ్తున్నవాళ్లు, ఆయన వెనక వస్తున్న
వాళ్లు ఇలా అరుస్తూ ఉన్నారు: “దేవా, ఈయన్ని
కాపాడు![a] యెహోవా* పేరున వస్తున్న ఈయన
దీవించబడాలి![b] **10** రాబోయే మన తండ్రైన
దావీదు రాజ్యం దీవించబడాలి![c] అత్యున్నత
స్థలాల్లో నివసించే దేవా, ఈయన్ని కాపాడు!”
**11** యేసు యెరూషలేముకు వచ్చి ఆలయం
లోకి వెళ్లి అక్కడ చుట్టూ ఉన్నవాటన్నిటినీ
చూశాడు. కానీ అప్పటికే సాయంకాలం అవ
డంతో, పన్నెండుమంది శిష్యుల్ని తీసుకొని బేతని
యకు వెళ్లిపోయాడు.[d]

**12** మరుసటి రోజు వాళ్లు బేతనియ నుండి
బయల్దేరినప్పుడు ఆయనకు ఆకలేసింది.
**13** ఆయనకు కాస్త దూరంలో ఆకులున్న ఒక
అంజూర చెట్టు కనిపించింది. దానికి పండ్లు
ఏమైనా ఉంటాయేమో అని ఆ చెట్టు దగ్గరికి
వెళ్లాడు. తీరా వెళ్లి చూసేసరికి దానికి ఆకులు
తప్ప ఒక్క పండు కూడా లేదు. ఎందు
కంటే అది అంజూర పండ్లు కాసే కాలం కాదు.
**14** అప్పుడు యేసు ఆ చెట్టుతో, “ఇంకెప్పుడూ
ఎవ్వరూ నీ పండ్లు తినరు”[e] అని అన్నాడు.
శిష్యులు ఆ మాట విన్నారు.

**15** తర్వాత వాళ్లు యెరూషలేముకు వచ్చారు.
ఆయన ఆలయంలోకి ప్రవేశించి ఆలయంలో
అమ్మేవాళ్లను, కొనేవాళ్లను బయటికి వెళ్ల
గొట్టాడు. డబ్బులు మార్చేవాళ్ల బల్లల్ని,
పావురాలు అమ్మేవాళ్ల బల్లల్ని తలకిందులుగా
పడేశాడు.[f] **16** వస్తువులు మోసుకెళ్లేవాళ్లను
ఆలయం గుండా వెళ్లనివ్వలేదు. **17** ఆయన
బోధిస్తూ వాళ్లతో ఇలా అన్నాడు: “ ‘నా మందిరం
అన్నిదేశాల ప్రజలకు ప్రార్థన మందిరమని పిల
వబడుతుంది’[g] అని లేఖనాల్లో రాసిలేదా? కానీ
మీరు దాన్ని దోపిడీదొంగల గుహగా మార్చే
శారు.”[h] **18** ఆ మాట విన్న ముఖ్య యాజ
కులు, శాస్త్రులు ఆయన్ని ఎలా చంపాలా అని
ఆలోచించడం మొదలుపెట్టారు;[i] ఎందుకంటే
ప్రజలంతా ఆయన బోధకు ఆశ్చర్యపోవడం[j]
చూసి వాళ్లు ఆయనకు భయపడ్డారు.

**19** సాయంకాలం అయినప్పుడు యేసు,
ఆయన శిష్యులు ఆ నగరం నుండి వెళ్లి
పోయారు. **20** అయితే తెల్లవారుజామున

---

**10:51** *“బోధకుడా” అని అర్థం.

**11:9** *అనుబంధం A5 చూడండి.

---

**10వ అధ్యా.**
a మత్త 9:20, 22
b యెష 35:5; యెష 42:7; మార్కు 8:25

**11వ అధ్యా.**
c యోహా 11:18
d మత్త 21:1-3; లూకా 19:29-34
e మత్త 21:6
f 1రా 1:33; జెక 9:9
g మత్త 21:7, 8; యోహా 12:14, 15
h యోహా 12:13

**2వ వరుస**
a మత్త 21:15
b కీర్త 118:25, 26; లూకా 19:37, 38; యోహా 12:13
c జెక 9:9; లూకా 1:32
d మత్త 21:10
e మత్త 21:19
f లూకా 19:45, 46; యోహా 2:14-16
g 1రా 8:43; యెష 56:7
h యిర్మీ 7:11; లూకా 19:46; యోహా 2:16
i మార్కు 14:1; లూకా 20:19
j లూకా 19:47, 48

వాళ్లు వెళ్తుండగా దారిలో ఆ అంజూర చెట్టు
వేర్లతోసహా ఎండిపోయి ఉండడం గమనించారు.[a]
21 ముందురోజు జరిగిన విషయం గుర్తుకొచ్చి
పేతురు యేసుతో, “రబ్బీ, చూడు! నువ్వు శపిం
చిన అంజూర చెట్టు ఎండిపోయింది” అన్నాడు.
22 అప్పుడు యేసు వాళ్లతో ఇలా అన్నాడు:
“దేవుని మీద విశ్వాసం ఉంచండి. 23 నేను
నిజంగా మీతో చెప్తున్నాను, ఎవరైనా ఈ
కొండతో, ‘నువ్వు లేచి సముద్రంలో పడిపో’
అని చెప్పి, సందేహపడకుండా తాను అన్నది
జరుగుతుందని విశ్వసిస్తే, అది జరిగి తీరు
తుంది.[b] 24 అందుకే చెప్తున్నాను, మీరు ప్రార్థ
నలో అడిగేవన్నీ మీరు అప్పటికే పొందేశారని
విశ్వసించండి, అప్పుడు మీరు వాటిని తప్పకుండా
పొందుతారు.[c] 25 మీరు ప్రార్థించడానికి నిల
బడినప్పుడు, మీకు ఎవరితోనైనా ఏదైనా గొడవ
ఉంటే వాళ్లను క్షమించండి, అప్పుడే పరలో
కంలో ఉన్న మీ తండ్రి కూడా మీ తప్పుల్ని
క్షమిస్తాడు.”[d] 26 *——

27 వాళ్లు మళ్లీ యెరూషలేముకు వచ్చారు.
యేసు ఆలయంలో నడుస్తుండగా ముఖ్య యాజ
కులు, శాస్త్రులు, పెద్దలు వచ్చి, 28 “నువ్వు
ఏ అధికారంతో ఇవి చేస్తున్నావు? ఇవి
చేసే అధికారం నీకు ఎవరు ఇచ్చారు?” అని
ఆయన్ని అడిగారు.[e] 29 యేసు వాళ్లతో ఇలా
అన్నాడు: “నేను మిమ్మల్ని ఒక ప్రశ్న అడు
గుతాను. దానికి మీరు సమాధానం చెప్తే,
నేను ఏ అధికారంతో ఇవి చేస్తున్నానో మీకు
చెప్తాను. 30 బాప్తిస్మమిచ్చే అధికారం యోహా
నుకు ఎవరు ఇచ్చారు? దేవుడా,* మను
షులా?”[f] 31 అప్పుడు వాళ్లలోవాళ్లు ఇలా
మాట్లాడుకున్నారు: “మనం ‘దేవుడు ఇచ్చాడు’
అని చెప్తే, ‘మరి మీరు అతన్ని ఎందుకు నమ్మ
లేదు?’ అంటాడు. 32 పోనీ తెగించి, ‘మను
షులు ఇచ్చారు’ అని చెప్పేద్దామా?” అయితే,
యోహానును నిజంగా ఒక ప్రవక్త అని ప్రజలంతా
నమ్మారు కాబట్టి వాళ్లు ప్రజలకు భయపడ్డారు.[g]
33 అందుకే వాళ్లు యేసుతో, “మాకు తెలీదు”
అని చెప్పారు. అప్పుడు యేసు వాళ్లతో,
“ఏ అధికారంతో ఇవి చేస్తున్నానో నేను కూడా
మీకు చెప్పను” అన్నాడు.

12 తర్వాత ఆయన వాళ్లకు ఉదాహరణ
లతో* బోధించడం మొదలుపెట్టాడు:
“ఒకతను ద్రాక్షతోట నాటించి,[a] చుట్టూ కంచె
వేయించాడు. ద్రాక్షపండ్లు తొక్కించడానికి ఒక
తొట్టి తొలిపించాడు, కాపలా కోసం ఒక బురుజు
కట్టించాడు;[b] తర్వాత దాన్ని కౌలుకిచ్చి వేరే
దేశానికి వెళ్లిపోయాడు.[c] 2 సమయం వచ్చి
నప్పుడు, అతను పంటలో తనకు రావాల్సిన
భాగాన్ని తీసుకురావడానికి ఆ రైతుల దగ్గ
రికి ఒక దాసుణ్ణి పంపించాడు. 3 కానీ వాళ్లు
అతన్ని పట్టుకొని కొట్టి, వట్టి చేతులతో పంపిం
చేశారు. 4 తర్వాత అతను ఇంకో దాసుణ్ణి
పంపించాడు. వాళ్లు ఆ దాసుణ్ణి తల మీద కొట్టి
అవమానించారు.[d] 5 యజమాని మళ్లీ ఇంకో
దాసుణ్ణి పంపించాడు, వాళ్లు అతన్ని చంపే
శారు. అలా ఆ యజమాని చాలామంది దాసుల్ని
పంపించాడు. వాళ్లు కొంతమందిని కొట్టారు,
కొంతమందిని చంపేశారు. 6 ఆ యజమానికి
ఎంతో ఇష్టమైన ఒక కుమారుడు ఉన్నాడు.[e]
కాబట్టి అతను, ‘వాళ్లు నా కుమారుణ్ణి గౌర
విస్తారు’ అని అనుకొని చివరికి ఆ కుమారుణ్ణి
వాళ్ల దగ్గరికి పంపించాడు. 7 కానీ ఆ రైతులు,
‘ఇతను వారసుడు.[f] రండి, ఇతన్ని చంపేద్దాం,
అప్పుడు ఆస్తి మనదైపోతుంది’ అని తమలో
తాము అనుకున్నారు. 8 దాంతో వాళ్లు అతన్ని
పట్టుకొని చంపేసి ద్రాక్షతోట బయట పడేశారు.[g]
9 అప్పుడు ద్రాక్షతోట యజమాని ఏమి చేస్తాడు?
అతను వచ్చి ఆ రైతుల్ని చంపి, ద్రాక్షతోటను
వేరేవాళ్లకు ఇస్తాడు.[h] 10 మీరు ఈ లేఖనాన్ని
ఎప్పుడూ చదవలేదా: ‘కట్టేవాళ్లు వద్దనుకున్న
రాయి ముఖ్యమైన మూలరాయి* అయింది.[i]
11 ఇది యెహోవా* వల్ల జరిగింది, ఇది మన
కళ్లకు ఆశ్చర్యం.’ ”[j]

12 ఆయన తమను మనసులో పెట్టుకునే ఆ
ఉదాహరణ చెప్పాడని వాళ్లకు అర్థమవ్వడంతో
వెంటనే ఆయన్ని పట్టుకోవాలనుకున్నారు,*

---

**11:26** *అనుబంధం A3 చూడండి. **11:30** *అక్ష., “పరలోకమా.”

**12:1** *లేదా “ఉపమానాలతో.” **12:10** *అక్ష., “మూలకు తల.” **12:11** *అనుబంధం A5 చూడండి. **12:12** *లేదా “బంధించాలనుకున్నారు.”

---

**11వ అధ్యా.**
a మత్త 21:19, 20
b మత్త 17:20; మత్త 21:21; లూకా 17:6
c మత్త 7:7; మత్త 18:19; లూకా 11:9; యోహా 14:13; యోహా 15:7; యోహా 16:24
d కీర్త 103:10-12; మత్త 6:12, 14; ఎఫె 4:32; కొలొ 3:13
e మత్త 21:23-27
f మత్త 21:25
g మత్త 3:1, 5; మత్త 14:3, 5; మార్కు 6:20

**2వ వరుస**

**12వ అధ్యా.**
a యెష 5:7
b యెష 5:2
c మత్త 21:33-41; లూకా 20:9-16
d హెబ్రీ 11:32, 37
e కీర్త 2:7; గల 4:4; 1యో 4:9
f కీర్త 2:8; హెబ్రీ 1:2
g అపొ 2:23
h మత్త 21:41, 43
i మత్త 21:42; లూకా 20:17; అపొ 4:10, 11; ఎఫె 2:20; 1పే 2:7
j కీర్త 118:22, 23

కానీ ప్రజలకు భయపడ్డారు. అందుకే వాళ్లు
ఆయన దగ్గర నుండి వెళ్లిపోయారు.[a]

**13** తర్వాత వాళ్లు ఆయన మాటల్లో తప్పు
పట్టుకోవాలని కొంతమంది పరిసయ్యుల్ని,
హేరోదు అనుచరుల్ని* ఆయన దగ్గరికి పంపిం
చారు.[b] **14** వాళ్లు ఆయన దగ్గరికి వచ్చి ఇలా
అన్నారు: "బోధకుడా, నువ్వు ఎప్పుడూ సత్యమే
మాట్లాడతావని, ఎవరి మెప్పూ కోరవని
మాకు తెలుసు. ఎందుకంటే నువ్వు మనుషుల
హోదా పట్టించుకోకుండా దేవుని మార్గం గురిం
చిన సత్యాన్ని బోధిస్తావు. అయితే మాకు ఒక
విషయం చెప్పు, కైసరుకు పన్ను* కట్టడం
న్యాయమా, కాదా?# **15** మేము పన్ను
కట్టాలా, వద్దా?" ఆయన వాళ్ల వేషధారణను
పసిగట్టి, "మీరు ఎందుకు నన్ను పరీక్షిస్తున్నారు?
ఒక దేనారం* తీసుకొచ్చి నాకు చూపించండి"
అన్నాడు. **16** వాళ్లు ఒక దేనారం తీసుకొచ్చి
చూపించారు. ఆయన వాళ్లను, "దీని మీదున్న
బొమ్మ, పేరు ఎవరివి?" అని అడిగాడు. దానికి
వాళ్లు, "కైసరువి" అన్నారు. **17** అప్పుడు
యేసు, "అయితే, కైసరువి కైసరుకు చెల్లిం
చండి,[c] కానీ దేవునివి దేవునికి చెల్లించండి"[d]
అన్నాడు. వాళ్లు ఆయన మాటలకు ఆశ్చర్య
పోయారు.

**18** ఆ తర్వాత, పునరుత్థానం లేదని చెప్పే*
సద్దూకయ్యులు[e] ఆయన దగ్గరికి వచ్చి ఇలా
అడిగారు:[f] **19** "బోధకుడా, ఒక వ్యక్తి పిల్లలు
లేకుండా చనిపోతే, అతని సహోదరుడు అతని
భార్యను పెళ్లి చేసుకుని అతని కోసం పిల్లల్ని
కనాలని మోషే రాశాడు.[g] **20** అయితే ఒక
కుటుంబంలో ఏడుగురు అన్నదమ్ములు ఉండే
వాళ్లు. మొదటివాడు ఒకామెను పెళ్లి చేసుకు
న్నాడు, కానీ పిల్లలు లేకుండానే చనిపోయాడు.
**21** రెండోవాడు ఆమెను పెళ్లి చేసుకున్నాడు, కానీ
అతను కూడా పిల్లలు లేకుండానే చనిపోయాడు.
మూడోవాడి విషయంలో కూడా అదే జరిగింది.
**22** అలా ఆ ఏడుగురూ పిల్లలు లేకుండానే
చనిపోయారు, చివరికి ఆమె కూడా చనిపో
యింది. **23** ఆ ఏడుగురూ ఆమెను పెళ్లి చేసు
కున్నారు కదా, మరి చనిపోయినవాళ్లు మళ్లీ బ్రతి
కినప్పుడు ఆమె ఎవరికి భార్యగా ఉంటుంది?"
**24** అప్పుడు యేసు వాళ్లతో ఇలా అన్నాడు:
"మీకు లేఖనాలూ తెలియవు, దేవుని శక్తీ తెలీదు.
అందుకే మీరు పొరబడుతున్నారు.[a] **25** చని
పోయినవాళ్లు మళ్లీ బ్రతికినప్పుడు స్త్రీలు గానీ
పురుషులు గానీ పెళ్లి చేసుకోరు, వాళ్లు పరలో
కంలోని దేవదూతల్లా ఉంటారు.[b] **26** అయితే
చనిపోయినవాళ్లు మళ్లీ బ్రతకడం విషయాని
కొస్తే, ముళ్లపొద దగ్గర దేవుడు మోషేతో
అన్న మాటలు అతను రాసిన పుస్తకంలో మీరు
చదవలేదా? దేవుడు అతనితో, 'నేను అబ్రాహా
ముకు దేవుణ్ణి, ఇస్సాకుకు దేవుణ్ణి, యాకోబుకు
దేవుణ్ణి'[c] అని అన్నాడు. **27** ఆయన చనిపో
యినవాళ్లకు కాదు, బ్రతికున్నవాళ్లకే దేవుడు.
మీరు చాలా పొరబడ్డారు."[d]

**28** అక్కడికి వచ్చి వాళ్ల వాదన విన్న ఒక
శాస్త్రి, యేసు వాళ్లకు చక్కగా జవా
బివ్వడం చూసి, "అన్నిటికన్నా ప్రాముఖ్య
మైన ఆజ్ఞ ఏది?" అని ఆయన్ని అడిగాడు.[e]
**29** దానికి యేసు ఇలా జవాబిచ్చాడు: "అన్నిటి
కన్నా ప్రాముఖ్యమైన ఆజ్ఞ ఏదంటే, 'ఓ ఇశ్రా
యేలూ, విను. మన దేవుడైన యెహోవా*
ఒకేఒక్క యెహోవా.* **30** నువ్వు నీ దేవు
డైన యెహోవాను* నీ నిండు హృదయంతో, నీ
నిండు ప్రాణంతో,# నీ నిండు మనసుతో, నీ
పూర్తి బలంతో ప్రేమించాలి.'[f] **31** రెండో ఆజ్ఞ
ఏదంటే, 'నిన్ను నువ్వు ప్రేమించుకున్నట్టు నీ సాటి
మనిషిని* ప్రేమించాలి.'[g] వీటికి మించిన గొప్ప
ఆజ్ఞ ఇంకేదీ లేదు." **32** అప్పుడు ఆ శాస్త్రి
ఇలా అన్నాడు: "బోధకుడా, బాగా చెప్పావు,
నిజం చెప్పావు. 'దేవుడు ఒక్కడే, ఆయన లాంటి
వాళ్లు ఎవ్వరూ లేరు';[h] **33** నిండు హృద
యంతో, పూర్తి అవగాహనతో, పూర్తి బలంతో
ఆయన్ని ప్రేమించడం, మనల్ని మనం ప్రేమిం
చుకున్నట్టు సాటిమనిషిని ప్రేమించడం సంపూర్ణ

---

**12:13** *లేదా "మద్దతుదారుల్ని." **12:14** *ఇది ప్రతీ ఒక్కరి మీద విధించే పన్నును సూచిస్తుండవచ్చు. #లేదా "సరైనదా, కాదా?" **12:15** *అనుబంధం B14 చూడండి. **12:18** *లేదా "చనిపోయినవాళ్లు మళ్లీ బ్రతుకుతారనే బోధను నమ్మని."

**12:29, 30** *అనుబంధం A5 చూడండి. **12:30** #పదకోశం చూడండి. **12:31** *లేదా "పొరుగు వాణ్ణి."

---

**12వ అధ్యా.**
a మత్త 21:45, 46; లూకా 20:19
b మత్త 22:15-22; లూకా 20:20-26
c రోమా 13:7; తీతు 3:1; 1పే 2:13
d మలా 3:8; మత్త 22:21; లూకా 20:25
e అపొ 23:8
f మత్త 22:23-28; లూకా 20:27-33
g ఆది 38:7, 8; ద్వితీ 25:5, 6

**2వ వరుస**
a మత్త 22:29
b మత్త 22:30; లూకా 20:34-36
c నిర్గ 3:2, 6; మత్త 22:31; లూకా 20:37
d మత్త 22:32; లూకా 20:38
e మత్త 22:34-36
f ద్వితీ 6:4, 5; యెహో 22:5; మత్త 22:37; లూకా 10:27
g లేవీ 19:18; మత్త 22:39, 40; రోమా 13:9; గల 5:14; యాకో 2:8
h ద్వితీ 4:39; ద్వితీ 6:4; యెష 45:21

దహనబలులన్నిటి కన్నా, అర్పణలన్నిటి కన్నా
శ్రేష్ఠమైనది."[a] **34** అతను తెలివిగా జవా
బిచ్చాడని గ్రహించి యేసు అతనితో,
"నువ్వు దేవుని రాజ్యానికి ఎంతో దూరంలో
లేవు" అన్నాడు. ఆ తర్వాత యేసును ప్రశ్నలు
అడగడానికి ఇంకెవ్వరికీ ధైర్యం చాలలేదు.[b]

**35** అయితే యేసు ఆలయంలో ఇంకా
బోధిస్తూనే ఉన్నాడు, ఆయన ఇలా అన్నాడు:
"మరైతే, క్రీస్తు దావీదు కుమారుడని శాస్త్రులు
ఎలా అంటున్నారు?[c] **36** పవిత్రశక్తి ప్రేర
ణతో[d] దావీదే స్వయంగా ఇలా అన్నాడు:
'యెహోవా* నా ప్రభువుతో ఇలా చెప్పాడు:
"నేను నీ శత్రువుల్ని నీ పాదాల కింద ఉంచే
వరకు నువ్వు నా కుడిపక్కన కూర్చో." '[e]
**37** దావీదు క్రీస్తును ప్రభువు అని అంటున్నాడు
కదా, అలాంటప్పుడు క్రీస్తు దావీదుకు కుమా
రుడు ఎలా అవుతాడు?"[f]

యేసు మాట్లాడుతుంటే చాలామంది
ప్రజలు సంతోషంగా వింటూ ఉండిపోయారు.
**38** ఆయన బోధిస్తూ ఇంకా ఇలా అన్నాడు:
"శాస్త్రుల విషయంలో జాగ్రత్తగా ఉండండి. పొడ
వాటి అంగీలు వేసుకొని తిరగడం, సంతల్లో
నమస్కారాలు పెట్టించుకోవడం వాళ్లకు ఇష్టం.[g]
**39** సమాజమందిరాల్లో ముందువరుస*
స్థానాలు, విందుల్లో ప్రత్యేక స్థానాలు వాళ్లకు
కావాలి.[h] **40** వాళ్లు విధవరాళ్ల ఇళ్లను*
మింగేస్తారు, అందరికీ కనిపించాలని పెద్దపెద్ద
ప్రార్థనలు చేస్తారు. వాళ్లు మరింత కఠినమైన
తీర్పు పొందుతారు."

**41** ఆయన ఆలయంలో కానుక పెట్టెలు[i] కన
బడేంత దూరంలో కూర్చొని, ప్రజలు వాటిలో
డబ్బులు ఎలా వేస్తున్నారో గమనిస్తూ ఉన్నాడు.
చాలామంది ధనవంతులు ఎన్నో నాణేలు
వేస్తున్నారు. **42** అప్పుడు ఒక పేద విధవ
రాలు వచ్చి చాలా తక్కువ విలువగల రెండు
చిన్న నాణేలు* వేసింది. **43** ఆయన తన
శిష్యుల్ని పిలిచి ఇలా అన్నాడు: "నేను నిజంగా
చెప్తున్నాను, కానుక పెట్టెల్లో డబ్బులు వేసిన
వాళ్లందరి కన్నా ఈ పేద విధవరాలే ఎక్కువ
వేసింది.[a] **44** ఎందుకంటే వాళ్లందరూ తమ
సంపదల్లో నుండి కొంచెం వేశారు, కానీ ఈమె
ఎంతో అవసరంలో* ఉన్నా, తన దగ్గర ఉన్న
దంతా వేసేసింది."[b]

**13** ఆయన ఆలయంలో నుండి బయటికి
వస్తుండగా ఆయన శిష్యుల్లో ఒకతను,
"బోధకుడా, ఒకసారి అటు చూడు! ఆ రాళ్లు,
కట్టడాలు ఎంత అద్భుతంగా ఉన్నాయో కదా!"[c]
అన్నాడు. **2** అయితే యేసు అతనితో, "ఈ
గొప్ప కట్టడాలు నువ్వు చూస్తున్నావు కదా?
రాయి మీద రాయి అనేదే లేకుండా ఇవి పడ
గొట్టబడతాయి"[d] అని చెప్పాడు.

**3** ఆయన ఒలీవల కొండ మీద ఆలయం
కనిపించే చోట కూర్చొని ఉన్నప్పుడు పేతురు,
యాకోబు, యోహాను, అంద్రెయ మాత్రమే
ఆయన దగ్గరికి వచ్చి ఇలా అడిగారు:
**4** "ఇవి ఎప్పుడు జరుగుతాయి? ఇవన్నీ ముగిం
పుకు రాబోతున్నాయని తెలిపే సూచన
ఏమిటి? మాతో చెప్పు."[e] **5** అందుకు యేసు
వాళ్లకు ఇలా చెప్పడం మొదలుపెట్టాడు:
"ఎవరూ మిమ్మల్ని తప్పుదారి పట్టించకుండా
చూసుకోండి.[f] **6** చాలామంది నా పేరుతో
వచ్చి, 'నేనే ఆయన్ని' అని చెప్పుకుంటూ ఎంతో
మందిని తప్పుదారి పట్టిస్తారు. **7** అంతేకాదు
మీరు యుద్ధాల గురించి, యుద్ధ వార్తల గురించి
విన్నప్పుడు కంగారుపడకండి; ఇవన్నీ జరగాలి,
కానీ అంతం అప్పుడే రాదు.[g]

**8** "ఒక దేశం మీద మరో దేశం, ఒక రాజ్యం
మీద మరో రాజ్యం దాడిచేస్తాయి;[h] ఒక ప్రాంతం
తర్వాత ఇంకో ప్రాంతంలో భూకంపాలు వస్తాయి;
ఆహారకొరతలు కూడా వస్తాయి.[i] ఇవి పురిటి
నొప్పుల లాంటి వేదనలకు ఆరంభం.

**9** "మీరు మాత్రం జాగ్రత్తగా ఉండండి. ప్రజలు
మిమ్మల్ని న్యాయస్థానాలకు అప్పగిస్తారు,[j]
సమాజమందిరాల్లో మిమ్మల్ని కొడతారు.[k] నా
కారణంగా మిమ్మల్ని అధిపతుల ముందు,
రాజుల ముందు నిలబెడతారు. అప్పుడు వాళ్లకు

---

**12:36** *అనుబంధం A5 చూడండి. **12:39** *లేదా "శ్రేష్ఠమైన." **12:40** *లేదా "ఆస్తుల్ని." **12:42** *అక్ష., "రెండు లెప్టా," అంటే ఒక క్వాడ్రన్స్. అనుబంధం B14 చూడండి.

**12:44** *లేదా "పేదరికంలో."

---

**12వ అధ్యా.**
a ద్వితీ 6:5; 1స 15:22; హోషే 6:6
b మత్త 22:46
c మత్త 22:42-45; లూకా 20:41-44; యోహా 7:42
d 2స 23:2; 2తి 3:16; 2పే 1:21
e కీర్త 110:1; అపొ 2:34, 35; 1కొ 15:25; హెబ్రీ 1:13
f రోమా 1:3; ప్రక 22:16
g లూకా 20:45-47
h మత్త 23:6, 7; లూకా 11:43
i 2రా 12:9

**2వ వరుస**
a 2కొ 8:12
b లూకా 21:4

**13వ అధ్యా.**
c మత్త 24:1; లూకా 21:5
d లేవీ 26:31; లూకా 19:44; లూకా 21:6
e మత్త 24:3; లూకా 21:7
f లూకా 21:8
g మత్త 24:6; లూకా 21:9
h ప్రక 6:4
i మత్త 24:7; ప్రక 6:6, 8
j అపొ 4:15
k మత్త 10:17; యోహా 16:2

సాక్ష్యమిచ్చే అవకాశం మీకు దొరుకుతుంది.[a]
10 అంతేకాదు అన్నిదేశాల్లో ముందుగా మంచి
వార్త ప్రకటించబడాలి.[b] 11 వాళ్లు మిమ్మల్ని
అప్పగించడానికి తీసుకెళ్తున్నప్పుడు, ఏమి
మాట్లాడాలా అని ముందే ఆందోళన పడ
కండి; ఆ సమయంలో మీకు ఏమి అనుగ్రహించ
బడితే అదే మాట్లాడండి, ఎందుకంటే మాట్లాడేది
మీరు కాదు పవిత్రశక్తి.[c] 12 సహోదరుడు
సహోదరుణ్ణి, తండ్రి తన బిడ్డను చంపడం
కోసం అప్పగిస్తారు, పిల్లలు తల్లిదండ్రుల మీద
తిరగబడి వాళ్లను చంపిస్తారు.[d] 13 మీరు
నా శిష్యులుగా ఉన్నందుకు అందరూ మిమ్మల్ని
ద్వేషిస్తారు. కానీ అంతం వరకు సహించిన
వాళ్లే*[e] రక్షించబడతారు.[f]

14 “అయితే, నాశనాన్ని కలగజేసే అసహ్య
మైన వస్తువు ఉండకూడని చోట ఉండడం[g]
మీరు చూసినప్పుడు (చదివే వ్యక్తి వివేచన
ఉపయోగించాలి), యూదయలో ఉన్నవాళ్లు
కొండలకు పారిపోవడం మొదలుపెట్టాలి.[h]
15 డాబా మీదున్న వ్యక్తి ఇంట్లో నుండి ఏదైనా
తెచ్చుకోవడానికి కిందికి దిగకూడదు, ఇంట్లోకి
వెళ్లకూడదు; 16 పొలంలో ఉన్న వ్యక్తి తన
పైవస్త్రం తెచ్చుకోవడానికి వెనక్కి రాకూడదు.
17 ఆ రోజుల్లో గర్భిణులకు, పాలిచ్చే
స్త్రీలకు శ్రమ![i] 18 అది చలికాలంలో రాకూ
డదని ప్రార్థిస్తూ ఉండండి; 19 ఎందుకంటే అవి
శ్రమతో నిండిన రోజులు;[j] దేవుని సృష్టి ఆరంభం
నుండి ఇప్పటివరకు అలాంటి శ్రమ రాలేదు,
మళ్లీ రాదు కూడా.[k] 20 నిజానికి, యెహోవా*
ఆ రోజుల్ని తగ్గించకపోతే, ఒక్కరు కూడా తప్పిం
చుకోలేరు. కానీ, తాను ఎంచుకున్నవాళ్ల కోసం
ఆయన ఆ రోజుల్ని తగ్గించాడు.

21 “ఎవరైనా మీతో, ‘ఇదిగో! క్రీస్తు
ఇక్కడ ఉన్నాడు,’ ‘అదిగో! ఆయన అక్కడ
ఉన్నాడు’ అని చెప్తే నమ్మకండి.[l] 22 ఎందు
కంటే అబద్ధ క్రీస్తులు, అబద్ధ ప్రవక్తలు పుట్టు
కొచ్చి[m] సాధ్యమైతే ఎంచుకోబడిన వాళ్లను కూడా
తప్పుదారి పట్టించడానికి సూచనలు, అద్భు
తాలు చేస్తారు. 23 కాబట్టి మీరు జాగ్రత్తగా
ఉండండి.[a] నేను అన్ని విషయాలు మీకు ముందే
చెప్పేశాను.

24 “కానీ ఆ రోజుల్లో, ఆ శ్రమ తర్వాత
సూర్యుడు చీకటిమయమౌతాడు, చంద్రుడు
వెలుగు ఇవ్వడు, 25 నక్షత్రాలు ఆకాశం
నుండి రాలిపోతాయి; ఆకాశంలోని శక్తులు కది
లించబడతాయి. 26 అప్పుడు మానవ కుమా
రుడు[b] గొప్ప శక్తితో, మహిమతో మేఘాల్లో
రావడం ప్రజలు చూస్తారు.[c] 27 తర్వాత
ఆయన దూతల్ని పంపి, నలుదిక్కుల నుండి
అంటే భూమి అంచుల నుండి, ఆకాశం అంచుల
వరకు దేవుడు ఎంచుకున్న వాళ్లను* సమకూ
రుస్తాడు.[d]

28 “అంజూర చెట్టు ఉదాహరణను* గమ
నించండి: ఆ చెట్టు కొమ్మలు పచ్చగా, లేతగా
తయారై చిగురించగానే ఎండాకాలం దగ్గరపడిం
దని మీకు తెలుస్తుంది.[e] 29 అదేవిధంగా, ఈ
విషయాలు జరగడం మీరు చూసినప్పుడు
ఆయన దగ్గర్లోనే అంటే గుమ్మం దగ్గరే ఉన్నా
డని తెలుసుకోండి. 30 నేను నిజంగా మీతో
చెప్తున్నాను, ఇవన్నీ జరిగే వరకు ఈ తరం
అస్సలు గతించిపోదు.[f] 31 ఆకాశం, భూమి
గతించిపోతాయి,[g] కానీ నా మాటలు ఎప్పటికీ
నిలిచివుంటాయి.[h]

32 “ఆ రోజు గురించి, ఆ గంట గురించి ఎవ్వ
రికీ తెలీదు. పరలోకంలోని దూతలకు గానీ,
కుమారునికి గానీ తెలీదు; తండ్రికి మాత్రమే
తెలుసు.[i] 33 ఆ సమయం* ఎప్పుడు వస్తుందో
మీకు తెలీదు[j] కాబట్టి అప్రమత్తంగా, మెలకువగా
ఉండండి.[k] 34 అది, ఒక వ్యక్తి తన దాసులకు
ఇంటిమీద అధికారం ఇచ్చి,[l] ఎవరెవరు ఏమేమి
చేయాలో చెప్పి, అప్రమత్తంగా ఉండమని కాప
లాదారుడికి ఆజ్ఞాపించి[m] వేరేదేశానికి వెళ్లి
పోయినట్టు ఉంటుంది. 35 ఇంటి యజమాని
ఎప్పుడు వస్తాడో, అంటే సాయంకాలం వస్తాడో,
అర్ధరాత్రి వస్తాడో, తెల్లవారకముందు* వస్తాడో,
పొద్దున వస్తాడో మీకు తెలీదు. అందుకే అప్ర
మత్తంగా ఉండండి.[n] 36 లేదంటే, అతను
అకస్మాత్తుగా వచ్చినప్పుడు మీరు నిద్రపోతూ
ఉండడం చూస్తాడు.[o] 37 నేను మీతో చెప్తున్న

---

13:13 *లేదా “సహించేవాళ్లే.” 13:20 *అను బంధం A5 చూడండి.

13:27 *లేదా “తనవాళ్లను.” 13:28 *లేదా “ఉపమానాన్ని.” 13:33 *లేదా “నిర్ణయించబడిన సమయం.” 13:35 *అక్ష., “కోడి కూసే వేళ.”

**13వ అధ్యా.**

a మత్త 24:9; 2తి 3:12; ప్రక 2:10
b మత్త 24:14; రోమా 10:18; ప్రక 14:6
c నిర్గ 4:12; లూకా 21:14, 15; అపొ 4:8; అపొ 6:9, 10
d మీకా 7:6; 2తి 3:1, 3
e 2తి 4:7; హెబ్రీ 3:6
f ప్రక 2:10
g దాని 9:27; దాని 11:31
h మత్త 24:15-20
i లూకా 23:28
j ప్రక 7:14
k దాని 12:1
l లూకా 17:23; లూకా 21:8; 1యో 4:1
m మత్త 7:15

**2వ వరుస**

a మత్త 24:42; ఎఫె 6:18; 2పే 3:17
b దాని 7:13
c మత్త 24:30; ప్రక 1:7
d మత్త 24:31
e లూకా 21:29-33
f మత్త 24:34; లూకా 21:32
g యెష 51:6
h యెహో 23:14; యెష 40:8; మత్త 24:35
i మత్త 24:36; అపొ 1:7
j మత్త 25:13; లూకా 21:34
k రోమా 13:11; 1థె 5:6
l మత్త 25:14
m లూకా 12:35, 36
n మత్త 24:42; లూకా 21:36
o మత్త 25:5

మాట అందరితో చెప్తున్నాను: అప్రమత్తంగా ఉండండి."[a]

**14** ఇంకో రెండు రోజుల్లో[b] పస్కా పండుగ,[c] పులవని రొట్టెల పండుగ[d] రాబోతున్నాయి. ముఖ్య యాజకులు, శాస్త్రులు కుయుక్తితో ఆయన్ని పట్టుకుని* చంపడానికి అవకాశం కోసం చూస్తున్నారు;[e] **2** అయితే, "పండుగ సమయంలో వద్దు, ప్రజల్లో అలజడి రేగవచ్చు" అని వాళ్లు అనుకున్నారు.

**3** ఆయన బేతనియలో సీమోను అనే కుష్ఠు రోగి ఇంట్లో భోంచేస్తున్నప్పుడు, ఒకామె పాలరాతి* బుడ్డి పట్టుకొని అక్కడికి వచ్చింది. అందులో చాలా ఖరీదైన అసలుసిసలు జటామాంసి# పరిమళ తైలం ఉంది. ఆమె ఆ బుడ్డి మూత పగలగొట్టి, ఆ తైలాన్ని ఆయన తలమీద పోయడం మొదలుపెట్టింది.[f] **4** అది చూసి కొందరు కోపంతో ఇలా చెప్పుకున్నారు: "ఈమె ఈ పరిమళ తైలాన్ని ఎందుకు వృథా చేస్తోంది? **5** ఈ తైలాన్ని 300 దేనారాల* కన్నా ఎక్కువకు అమ్మి, ఆ డబ్బును పేదవాళ్లకు ఇవ్వొచ్చు కదా!" వాళ్లు ఆమె మీద చాలా కోప్పడ్డారు.# **6** కానీ యేసు ఇలా అన్నాడు: "ఆమెను ఏమనకండి. ఎందుకు ఆమెను ఇబ్బందిపెడుతున్నారు? ఆమె నా విషయంలో మంచి పనే చేసింది.[g] **7** పేద వాళ్లు ఎప్పుడూ మీతోనే ఉంటారు,[h] మీకు ఎప్పుడు అనిపిస్తే అప్పుడు వాళ్లకు సహాయం చేయవచ్చు. కానీ నేను ఎప్పుడూ మీతో ఉండను.[i] **8** ఆమె చేయగలిగింది ఆమె చేసింది; ఆమె పరిమళ తైలాన్ని ముందే నా మీద పోసి నా శరీరాన్ని సమాధి కోసం సిద్ధం చేసింది.[j] **9** నేను నిజంగా మీతో చెప్తున్నాను, ప్రపంచంలో సువార్త ప్రకటించే ప్రతీ చోట[k] ఆమె చేసిన ఈ పని గురించి కూడా చెప్పుకుంటూ ఆమెను గుర్తుచేసుకుంటారు."

**10** అయితే పన్నెండుమందిలో ఒకడైన ఇస్కరియోతు యూదా ముఖ్య యాజకుల దగ్గరికి వెళ్లి, యేసును వాళ్లకు ఎలా అప్పగించాలనే విషయం గురించి వాళ్లతో మాట్లాడాడు.[a] **11** అతను చెప్పింది విన్న ముఖ్య యాజకులు సంతోషపడి, అతనికి వెండి నాణేలు ఇస్తామని మాటిచ్చారు.[b] కాబట్టి అతను యేసును అప్పగించే అవకాశం కోసం చూస్తూ ఉన్నాడు.

**12** ఆచారం ప్రకారం పస్కా బలిని అర్పించే[c] పులవని రొట్టెల పండుగ[d] మొదటి* రోజున యేసు శిష్యులు, "నువ్వు పస్కా భోజనం తినడానికి మమ్మల్ని ఎక్కడ ఏర్పాట్లు చేయమంటావు?"[e] అని ఆయన్ని అడిగారు. **13** అప్పుడు ఆయన ఇద్దరు శిష్యుల్ని పంపిస్తూ ఇలా చెప్పాడు: "మీరు నగరంలోకి వెళ్లండి. అక్కడ నీళ్లకుండ మోసుకెళ్తున్న ఒకతను మీకు ఎదురౌతాడు. అతని వెనక వెళ్లండి.[f] **14** అతను ఏ ఇంట్లోకి వెళ్తాడో ఆ ఇంటి యజమానితో, ' "నేను నా శిష్యులతో కలిసి పస్కా భోజనం చేయడానికి గది ఎక్కడ ఉంది?" అని బోధకుడు అడుగుతున్నాడు' అని అనండి. **15** అప్పుడు అతను ఒక పెద్ద మేడ గది చూపిస్తాడు. ఆ గదిలో కావాల్సిన వస్తువులన్నీ ఉంటాయి, అక్కడ మనకోసం ఏర్పాట్లు చేయండి." **16** ఆ ఇద్దరు శిష్యులు బయల్దేరి నగరంలోకి వెళ్లి, సరిగ్గా యేసు చెప్పినట్టే జరగడం చూసి, పస్కా కోసం ఏర్పాట్లు చేశారు.

**17** సాయంకాలమయ్యాక, ఆయన పన్నెండుమందితో కలిసి అక్కడికి వచ్చాడు.[g] **18** వాళ్లు భోంచేస్తున్నప్పుడు యేసు, "నేను నిజంగా మీతో చెప్తున్నాను, నాతో కలిసి భోంచేస్తున్న మీలో ఒకరు నన్ను అప్పగిస్తారు" అని చెప్పాడు.[h] **19** అప్పుడు వాళ్లు దుఃఖపడి ఒకరి తర్వాత ఒకరు, "నేను కాదు కదా?" అని ఆయన్ని అడిగారు. **20** అందుకు ఆయన వాళ్లతో ఇలా అన్నాడు: "మీ పన్నెండుమందిలో ఒకరు, అంటే నాతోపాటు గిన్నెలో చెయ్యి ముంచేవాడే నన్ను అప్పగిస్తాడు.[i] **21** మానవ కుమారుడు తన గురించి లేఖనాల్లో రాసివున్నట్టుగానే వెళ్లిపోతున్నాడు. కానీ ఎవరు మానవ కుమారుణ్ణి అప్పగిస్తారో అతనికి శ్రమ! అంతకన్నా, అతను పుట్టకపోయుంటేనే అతని పరిస్థితి బావుండేది."

---

**14:1** *లేదా "బంధించి." **14:3** *అక్ష., "అలబాస్టర్." పదకోశం చూడండి. #పదకోశం చూడండి. **14:5** *అనుబంధం B14 చూడండి. #లేదా "ఆమెతో కోపంగా మాట్లాడారు; ఆమెను తిట్టారు."

**14:12** *మత్తయి 26:17 అధస్సూచి చూడండి.

---

**13వ అధ్యా.**
a హబ 2:3

**14వ అధ్యా.**
b యోహా 13:1
c నిర్గ 12:3, 6; లేవీ 23:5
d లేవీ 23:6
e మత్త 26:2-5; లూకా 22:1, 2
f మత్త 26:6-9; యోహా 12:2-5
g యోహా 12:7
h ద్వితీ 15:11
i మత్త 26:11
j యోహా 12:7
k మత్త 24:14

**2వ వరుస**
a మత్త 26:14-16; లూకా 22:3-6
b జెక 11:12
c లూకా 22:1, 7
d నిర్గ 12:15, 18; నిర్గ 23:15
e సం 9:2; మత్త 26:17-19
f లూకా 22:10-13
g మత్త 26:20
h కీర్త 41:9; లూకా 22:21, 23; యోహా 13:21, 22
i మత్త 26:23

**22** వాళ్లు తింటూ ఉండగా ఆయన ఒక రొట్టె
తీసుకొని, ప్రార్థించి, దాన్ని విరిచి వాళ్లకు
ఇస్తూ, "ఇది తీసుకోండి; ఇది నా శరీ
రాన్ని సూచిస్తోంది"[a] అన్నాడు. **23** తర్వాత
ఆయన ఒక గిన్నె తీసుకొని, కృతజ్ఞతలు
చెల్లించి, వాళ్లకు ఇచ్చాడు; వాళ్లందరూ దానిలోది
తాగారు.[b] **24** ఆయన వాళ్లతో ఇలా అన్నాడు:
"ఇది, అనేకమంది కోసం[c] చిందించబోతున్న నా
'ఒప్పంద రక్తాన్ని'*[d] సూచిస్తోంది. **25** నేను
నిజంగా మీతో చెప్తున్నాను, దేవుని రాజ్యంలో
కొత్త ద్రాక్షారసం తాగేంతవరకు నేను ఇక
ద్రాక్షారసం అస్సలు తాగను." **26** చివర్లో,
వాళ్లు స్తుతిగీతాలు* పాడి, ఒలీవల కొండకు
వెళ్లారు.[e]

**27** అప్పుడు యేసు వాళ్లతో ఇలా అన్నాడు:
"మీరందరూ నన్ను వదిలేసి వెళ్లిపోతారు. ఎందు
కంటే లేఖనాల్లో ఇలా రాసివుంది: 'నేను
కాపరిని కొడతాను,[f] గొర్రెలు చెదిరిపోతాయి.'[g]
**28** అయితే నేను బ్రతికించబడిన తర్వాత,
మీకన్నా ముందు గలిలయకు వెళ్తాను."[h]
**29** అయితే పేతురు, "అందరూ నిన్ను వదిలి
వెళ్లినా నేను మాత్రం నిన్ను వదిలి వెళ్లను"[i]
అన్నాడు. **30** దానికి యేసు అతనితో ఇలా
అన్నాడు: "నేను నిజంగా నీతో చెప్తున్నాను,
ఇవాళే, ఈ రోజు రాత్రే, కోడి రెండుసార్లు కూయక
ముందే నేనెవరో తెలీదని నువ్వు మూడుసార్లు
అంటావు."[j] **31** కానీ పేతురు పదేపదే ఇలా
అంటూ ఉన్నాడు: "నేను నీతోపాటు చనిపో
వాల్సివచ్చినా సరే, నువ్వెవరో తెలీదని అననే
అనను." మిగతావాళ్లు కూడా అదే మాట
అన్నారు.

**32** తర్వాత వాళ్లు గెత్సేమనే అనే
చోటుకు వచ్చారు. ఆయన శిష్యులతో, "నేను
వెళ్లి ప్రార్థన చేసుకుంటాను, అప్పటిదాకా
మీరు ఇక్కడే కూర్చోండి"[k] అన్నాడు.
**33** ఆయన పేతురును, యాకోబును, యోహా
నును తనతోపాటు తీసుకెళ్లాడు.[l] అప్పుడు
ఆయనలో తీవ్రమైన ఆవేదన,* ఎంతో కల
వరం మొదలయ్యాయి. **34** ఆయన వాళ్లతో,
"నా ప్రాణం పోయేంత తీవ్రమైన దుఃఖం
కలుగుతోంది.[a] మీరు ఇక్కడే ఉండి, మెలకు
వగా ఉండండి" అన్నాడు. **35** ఆయన కాస్త
ముందుకు వెళ్లి మోకాళ్లూని, సాధ్యమైతే ఆ
పరిస్థితి తనకు రాకూడదని ప్రార్థించడం
మొదలుపెట్టాడు. **36** ఆయన ఇలా అన్నాడు:
"నాన్నా,* తండ్రీ,[b] నీకు అన్నీ సాధ్యమే; ఈ
గిన్నె నా దగ్గర నుండి తీసేయి. అయినా, నా
ఇష్టప్రకారం కాదు, నీ ఇష్టప్రకారమే జరగాలి."[c]
**37** ఆయన తిరిగొచ్చేసరికి వాళ్లు నిద్రపో
తున్నారు, అప్పుడు ఆయన పేతురుతో ఇలా
అన్నాడు: "సీమోనూ, నిద్రపోతున్నావా? కనీసం
ఒక్క గంట కూడా మెలకువగా ఉండలేవా?[d]
**38** మీరు ప్రలోభంలో పడిపోకుండా ఉండేలా[e]
మెలకువగా ఉంటూ ప్రార్థన చేస్తూ ఉండండి.
మనసు* సిద్ధమే# కానీ శరీరమే బలహీనం."[f]
**39** ఆయన తిరిగెళ్లి మళ్లీ ఆ మాటలే
చెప్తూ ప్రార్థించాడు.[g] **40** ఆయన తిరిగొచ్చేస
రికి వాళ్లు నిద్రపోతున్నారు. నిద్రమత్తుతో
వాళ్ల కళ్లు బరువెక్కాయి, కాబట్టి ఆయనకు
ఏం చెప్పాలో వాళ్లకు తోచలేదు. **41** ఆయన
మూడోసారి వచ్చి వాళ్లతో ఇలా అన్నాడు:
"ఇలాంటి సమయంలో మీరు నిద్రపోతూ
విశ్రాంతి తీసుకుంటున్నారా! ఇక చాలు!
సమయం వచ్చింది![h] ఇదిగో, మానవ కుమా
రుడు పాపుల చేతికి అప్పగించబడుతున్నాడు!
**42** లేవండి, వెళ్దాం. ఇదిగో! నన్ను అప్పగించే
వాడు దగ్గరికి వచ్చేశాడు."[i]

**43** వెంటనే, ఆయన ఇంకా మాట్లాడుతుండ
గానే, పన్నెండుమందిలో ఒకడైన యూదా అక్క
డికి వచ్చాడు. అతనితోపాటు ఒక గుంపు
కూడా వచ్చింది. వాళ్ల చేతుల్లో కత్తులు, కర్రలు
ఉన్నాయి. వాళ్లను ముఖ్య యాజకులు, శాస్త్రులు,
పెద్దలు పంపించారు.[j] **44** యేసును అప్పగించ
బోతున్న యూదా ముందుగానే వాళ్లకు ఒక గుర్తు
చెప్పాడు: "నేను ఎవర్ని ముద్దుపెట్టుకుంటానో,
ఆయనే యేసు. మీరు ఆయన్ని బంధించి, భద్రంగా

**14వ అధ్యా.**
a మత్త 26:26; లూకా 22:19; 1కొ 11:23, 24
b మత్త 26:27; 1కొ 10:16; 1కొ 11:25
c యెష 53:12; మత్త 26:28; లూకా 22:20
d నిర్గ 24:8; లేవీ 17:11; యిర్మీ 31:31; హెబ్రీ 7:22; హెబ్రీ 9:15; హెబ్రీ 9:22
e లూకా 22:39; యోహా 18:1
f యెష 53:5; దాని 9:26
g జెక 13:7; మత్త 26:31-33; మత్త 26:56; యోహా 16:32
h మార్కు 16:7
i లూకా 22:31-33; యోహా 13:37
j మత్త 26:34; లూకా 22:34; యోహా 13:38
k మత్త 26:36, 37; లూకా 22:39-41; యోహా 18:1
l మార్కు 9:2

**2వ వరుస**
a యోహా 12:27
b రోమా 8:15; గల 4:6
c మత్త 26:39; యోహా 6:38; హెబ్రీ 5:7
d మత్త 26:40; లూకా 22:45
e మత్త 6:13; లూకా 22:46
f రోమా 7:23
g మత్త 26:42-46
h యోహా 13:1
i యోహా 18:2
j యోహా 18:3

**14:24** *లేదా "నిబంధన రక్తాన్ని." **14:26** *లేదా "కీర్తనలు." **14:33** *లేదా "దిగ్భ్రాంతి."

**14:36** *ఇక్కడ "అబ్బా" అనే హీబ్రూ లేదా అరామిక్ పదం ఉంది. ఇది పిల్లలు తమ తండ్రిని పిలిచేటప్పుడు ఉపయోగించే పదం. **14:38** *పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి. #లేదా "ఉత్సాహంగానే ఉంది."

తీసుకెళ్లండి.” **45** అతను నేరుగా యేసు దగ్గ
రికి వచ్చి, “రబ్బీ!” అంటూ ఆప్యాయంగా
ఆయనకు ముద్దుపెట్టాడు. **46** అప్పుడు వాళ్లు
ఆయన్ని పట్టుకొని, బంధించారు. **47** అయితే,
ఆయన పక్కన ఉన్నవాళ్లలో ఒకతను తన
కత్తి దూసి ప్రధానయాజకుని దాసుడి చెవిని
తెగనరికాడు.[a] **48** కానీ యేసు వాళ్లతో ఇలా
అన్నాడు: “మీరు బందిపోటు దొంగను పట్టు
కోవడానికి వచ్చినట్టు కత్తులతో, కర్రలతో నన్ను
పట్టుకోవడానికి వచ్చారా?[b] **49** నేను రోజూ
ఆలయంలో బోధిస్తూ మీతోనే ఉన్నా[c] మీరు
నన్ను పట్టుకోలేదు. అయినా లేఖనాలు నెరవేర
డానికే ఇలా జరిగింది.”[d]

**50** అప్పుడు శిష్యులందరూ ఆయన్ని వది
లేసి పారిపోయారు.[e] **51** అయితే, నాణ్యమైన
నారవస్త్రం వేసుకున్న ఒక యువకుడు ఆయ
నకు కొంచెం వెనక నడుస్తూ ఉన్నాడు.
వాళ్లు అతన్ని పట్టుకోవాలని ప్రయత్నించినప్పుడు
**52** అతని వస్త్రం ఊడిపోయింది, అతను ఒంటి
మీద బట్టలు లేకుండానే* పారిపోయాడు.

**53** తర్వాత వాళ్లు యేసును ప్రధానయాజ
కుడి దగ్గరికి తీసుకెళ్లారు.[f] ముఖ్య యాజ
కులు, పెద్దలు, శాస్త్రులు అందరూ అక్కడ సమా
వేశమయ్యారు.[g] **54** అయితే పేతురు కాస్త
దూరంగా ఉండి ఆయన్ని వెంబడిస్తూ, ప్రధాన
యాజకుడి ఇంటి ప్రాంగణం వరకూ వచ్చాడు.
అతను ఆ ఇంటి పనివాళ్లతో కలిసి మంట
దగ్గర కూర్చొని చలికాచుకుంటూ ఉన్నాడు.[h]
**55** ముఖ్య యాజకులు, మహాసభ వాళ్లందరూ
యేసును చంపించడానికి సాక్ష్యాల కోసం
చూస్తూ ఉన్నారు, కానీ వాళ్లకు ఏమీ దొరక
లేదు.[i] **56** నిజానికి, చాలామంది ఆయనకు
వ్యతిరేకంగా తప్పుడు సాక్ష్యాలు చెప్పారు.[j] కానీ
ఒకరు చెప్పినదానికి, ఇంకొకరు చెప్పినదానికి
పొంతన కుదరలేదు. **57** అంతేకాదు, కొంత
మంది ముందుకొచ్చి ఆయనకు వ్యతిరే
కంగా ఇలా తప్పుడు సాక్ష్యం చెప్పారు:
**58** “ ‘చేతులతో కట్టిన ఈ ఆలయాన్ని నేను
పడగొట్టి, చేతులతో కట్టని ఇంకో ఆలయాన్ని
మూడు రోజుల్లో నిర్మిస్తాను’ అని ఇతను అనడం
మేము విన్నాం.”[a] **59** కానీ ఈ విషయంలో
కూడా ఒకరు చెప్పినదానికి, ఇంకొకరు చెప్పిన
దానికి పొంతన కుదరలేదు.

**60** తర్వాత ప్రధానయాజకుడు వాళ్ల మధ్య
లేచి నిలబడి యేసును, “నువ్వేమీ మాట్లా
డవా? నీకు వ్యతిరేకంగా వీళ్లు చెప్తున్న సాక్ష్యాల
గురించి నువ్వు ఏమంటావు?” అని అడి
గాడు.[b] **61** కానీ ఆయన అసలేమీ మాట్లాడ
కుండా మౌనంగా ఉండిపోయాడు.[c] ప్రధాన
యాజకుడు మళ్లీ ఆయన్ని ప్రశ్నించడం
మొదలుపెట్టి, “నువ్వు సర్వోన్నతుని కుమారు
డివైన క్రీస్తువా?” అని అడిగాడు. **62** దానికి
యేసు, “అవును, నేను క్రీస్తునే; మానవ కుమా
రుడు[d] శక్తిమంతుడైన దేవుని కుడిచెయ్యి దగ్గర
కూర్చొనివుండడం,[e] ఆకాశ మేఘాలతో రావడం
మీరు చూస్తారు”[f] అని అన్నాడు. **63** అప్పుడు
ప్రధానయాజకుడు తన బట్టలు చింపుకొని ఇలా
అన్నాడు: “ఇక మనకు సాక్షులతో పనేంటి?[g]
**64** ఆ దైవదూషణ మీరే విన్నారు కదా. మీరేమం
టారు?”* వాళ్లంతా ఆయన మరణశిక్షకు అర్హు
డని తీర్పు తీర్చారు.[h] **65** కొంతమంది ఆయన
మీద ఉమ్మి వేశారు.[i] ఆయన ముఖానికి ముసు
గేసి పిడికిళ్లతో గుద్ది, “నిన్ను ఎవరు కొట్టారో
ప్రవచించు!” అన్నారు. తర్వాత సభా భటులు
ఆయన్ని చెంపమీద కొట్టి అక్కడి నుండి తీసు
కెళ్లారు.[j]

**66** పేతురు, కింద ప్రాంగణంలో ఉండగా, ప్రధా
నయాజకుడి పనమ్మాయిల్లో ఒకామె అక్కడికి
వచ్చింది.[k] **67** పేతురు చలికాచుకుంటుండగా
ఆ పనమ్మాయి అతనివైపు పరిశీలనగా చూసి,
“నువ్వు కూడా నజరేయుడైన ఆ యేసుతో
ఉండేవాడివి కదా?” అంది. **68** కానీ పేతురు
ఒప్పుకోకుండా, “ఆయన ఎవరో నాకు తెలీదు,
నువ్వేం మాట్లాడుతున్నావో కూడా నాకు అర్థం
కావట్లేదు” అన్నాడు. ఆ తర్వాత పేతురు బయ
టిగుమ్మం వైపుకు* వెళ్లాడు. **69** అక్కడ కూడా
ఆ పనమ్మాయి అతన్ని చూసి, అక్కడ నిలబడి
ఉన్నవాళ్లతో, “ఈయన వాళ్లలో ఒకడు” అని

**14వ అధ్యా.**

a మత్త 26:51 లూకా 22:50 యోహా 18:10
b మత్త 26:55, 56 లూకా 22:52, 53
c లూకా 19:47 యోహా 18:20
d కీర్త 22:6 యెష 53:7 దాని 9:26 లూకా 22:37
e జెక 13:7 మత్త 26:31 యోహా 16:32
f యోహా 18:13
g మత్త 26:57
h మత్త 26:58 యోహా 18:15
i మత్త 26:59, 60
j కీర్త 35:11

**2వ వరుస**

a మత్త 26:61 మార్కు 15:29 యోహా 2:19
b మత్త 26:62, 63
c యెష 53:7 1పే 2:23
d దాని 7:13
e కీర్త 110:1 ఎఫె 1:20 కొలొ 3:1
f మత్త 24:30 మత్త 26:64 లూకా 21:27 ప్రక 1:7
g మత్త 26:65, 66
h లేవీ 24:16 యోహా 19:7
i యెష 50:6 యెష 53:3 మత్త 26:67, 68
j లూకా 22:63-65
k మత్త 26:69-75 లూకా 22:55-62 యోహా 18:25, 26

---

14:52 *లేదా “చాలీచాలని బట్టలతోనే; లోపలి వస్త్రం తోనే.”

14:64 *లేదా “మీకేం అనిపిస్తుంది?” 14:68 *లేదా “ముఖమంటపంలోకి.”

చెప్పడం మొదలుపెట్టింది. **70** ఈసారి కూడా
పేతురు ఒప్పుకోలేదు. కాసేపటికి, అక్కడ నిల
బడి ఉన్నవాళ్లు మళ్లీ పేతురుతో, “ఖచ్చి
తంగా నువ్వు కూడా వాళ్లలో ఒకడివే. ఎందుకంటే
నువ్వు గలిలయవాడివి” అని అనడం మొదలు
పెట్టారు. **71** కానీ పేతురు తనను తాను శపిం
చుకుంటూ, ఒట్టుపెట్టుకుంటూ, “మీరు ఎవరి
గురించి మాట్లాడుతున్నారో ఆ వ్యక్తి నాకు
తెలీదు!” అని అనడం మొదలుపెట్టాడు.
**72** సరిగ్గా అప్పుడే కోడి రెండోసారి కూసింది,[a]
“కోడి రెండుసార్లు కూయక ముందే నేనెవరో తెలీ
దని నువ్వు మూడుసార్లు అంటావు” అని యేసు
తనతో అన్న మాటలు పేతురుకు గుర్తొచ్చాయి.[b]
అప్పుడు పేతురు దుఃఖం కట్టలు తెంచుకుంది,
అతను కుమిలికుమిలి ఏడ్చాడు.

**15** తెల్లవారగానే ముఖ్య యాజకులు పెద్ద
లతో, శాస్త్రులతో, నిజానికి మహా
సభ వాళ్లందరితో చర్చలు జరిపి, యేసు
చేతులు కట్టేసి ఆయన్ని తీసుకెళ్లి పిలాతుకు
అప్పగించారు.[c] **2** అప్పుడు పిలాతు, “నువ్వు
యూదుల రాజువా?” అని యేసును అడిగాడు.[d]
అందుకు ఆయన, “నువ్వే స్వయంగా ఆ మాట
అంటున్నావు కదా” అన్నాడు.[e] **3** కానీ ముఖ్య
యాజకులు ఆయన మీద ఎన్నో తప్పులు ఆరో
పించారు. **4** పిలాతు మళ్లీ ఆయన్ని ప్రశ్నిస్తూ,
“నువ్వేమీ మాట్లాడవా?[f] వాళ్లు నీ మీద ఎన్ని
నేరాలు మోపుతున్నారో చూడు”[g] అన్నాడు.
**5** కానీ యేసు మాత్రం ఇంకేమీ మాట్లాడలేదు,
దాంతో పిలాతుకు చాలా ఆశ్చర్యమేసింది.[h]

**6** పిలాతు ప్రతీ పస్కా పండుగకు ప్రజలు
కోరుకున్న ఒక ఖైదీని విడుదల చేయడం వాడుక.[i]
**7** ఆ సమయంలో, రాజద్రోహానికి పాల్పడి హత్య
చేసిన నేరగాళ్లు చెరసాలలో ఉన్నారు. వాళ్లలో
బరబ్బ ఒకడు. **8** వాడుక ప్రకారం ప్రజలు
తమ కోరికను తెలపడానికి పిలాతు దగ్గరికి
వచ్చారు. **9** అప్పుడు పిలాతు, “మీ కోసం
యూదుల రాజును విడుదల చేయమంటారా?”
అని వాళ్లను అడిగాడు.[j] **10** ఎందుకంటే,
ముఖ్య యాజకులు ఈర్ష్యతోనే యేసును తనకు
అప్పగించారని పిలాతుకు తెలుసు.[k] **11** కానీ
ముఖ్య యాజకులు, యేసుకు బదులు బరబ్బను
విడుదల చేయమని కోరుకునేలా ప్రజల్ని ఉసి
గొల్పారు.[a] **12** పిలాతు మళ్లీ ప్రజల్ని, “మరి
యూదుల రాజు అని మీరు పిలిచే ఇతన్ని ఏమి
చేయాలి?” అని అడిగాడు.[b] **13** వాళ్లు మళ్లీ
బిగ్గరగా, “అతనికి కొయ్యపై శిక్ష వేయండి!”*
అని అరిచారు.[c] **14** కానీ పిలాతు వాళ్లను,
“ఎందుకు? ఇతను ఏం తప్పు చేశాడు?” అని
అడిగాడు. అయినా వాళ్లు ఇంకా బిగ్గరగా, “అత
నికి కొయ్యపై శిక్ష వేయండి!”* అని అరుస్తూ
ఉన్నారు.[d] **15** అప్పుడు పిలాతు ప్రజల్ని
తృప్తిపర్చడానికి బరబ్బను విడుదల చేశాడు;
యేసునేమో కొరడాలతో కొట్టించి,[e] కొయ్య
మీద మరణశిక్ష వేయడానికి సైనికులకు అప్ప
గించాడు.[f]

**16** సైనికులు ఆయన్ని అధిపతి భవనం
ప్రాంగణంలోకి తీసుకొచ్చారు, తర్వాత సైనికు
లందర్నీ పోగుచేశారు.[g] **17** వాళ్లు ఆయనకు
ఊదారంగు వస్త్రం తొడిగి, ముళ్ల కిరీటం
అల్లి ఆయన తలమీద పెట్టారు; **18** తర్వాత,
“యూదుల రాజా, నమస్కారం!”* అని
అనడం మొదలుపెట్టారు.[h] **19** అంతేకాదు,
రెల్లుకర్రతో ఆయన తలమీద కొట్టారు, ఆయన
మీద ఉమ్మేశారు, మోకాళ్లూని ఆయనకు వంగి
నమస్కారం* చేశారు. **20** ఆయన్ని ఎగతాళి
చేశాక, ఆయన ఒంటిమీదున్న ఊదారంగు
వస్త్రం తీసేసి, ఆయన పైవస్త్రాలు ఆయ
నకు వేశారు. తర్వాత, మేకులతో కొయ్యకు
దిగగొట్టడానికి ఆయన్ని బయటికి తీసుకెళ్లారు.[i]
**21** దారిలో, పల్లెటూరి నుండి వస్తున్న కురేనే
వాడైన సీమోను వాళ్లకు ఎదురయ్యాడు. అతను
అలెక్సంద్రు, రూఫువాళ్ల నాన్న. సైనికులు
అతన్ని యేసు హింసాకొయ్యను* మోయమని
బలవంతపెట్టారు.[j]

**22** సైనికులు యేసును *గొల్గొతా* అనే చోటుకు
తీసుకొచ్చారు, *గొల్గొతా* అనే మాటను అనువ
దిస్తే, “కపాల స్థలం” అని అర్థం.[k] **23** అక్కడ
వాళ్లు బోళం* కలిపిన ద్రాక్షారసాన్ని ఆయనతో

---

**15:13, 14** *లేదా “అతనికి కొయ్య శిక్ష వేసి చంపేయండి!” **15:18** *లేదా “జయం!” **15:19** *లేదా “సాష్టాంగ నమస్కారం.” **15:21** *పదకోశం చూడండి. **15:23** *ఈ పదార్థం మత్తు కలిగిస్తుంది.

**14వ అధ్యా.**
a యోహా 18:27
b మత్త 26:34; మార్కు 14:30; లూకా 22:34; యోహా 13:38

**15వ అధ్యా.**
c కీర్త 2:2; మత్త 27:1, 2; లూకా 22:66; యోహా 18:28; అపో 3:13; అపో 4:26
d యోహా 18:33, 37
e మత్త 27:11-14; లూకా 23:3
f మత్త 26:62
g యోహా 19:9, 10
h యెష 53:7
i మత్త 27:15-18; యోహా 18:39
j లూకా 23:16
k మత్త 21:38

**2వ వరుస**
a మత్త 27:20-23; అపో 3:14
b లూకా 23:20-25
c యోహా 19:6
d అపో 3:13; అపో 13:28
e యోహా 19:1
f మత్త 27:24, 26
g మత్త 27:27-31
h యోహా 19:3
i యోహా 19:16
j మత్త 27:32; లూకా 23:26
k మత్త 27:33-37; లూకా 23:33; యోహా 19:17; హెబ్రీ 13:12

తాగించాలని చూశారు,[a] కానీ ఆయన తాగలేదు.
**24** తర్వాత వాళ్లు ఆయన్ని మేకులతో కొయ్యకు
దిగగొట్టారు. ఆయన పైవస్త్రాల్లో ఎవరికి ఏది
వస్తుందో తెలుసుకోవడానికి చీట్లు* వేసి, వాటిని
పంచుకున్నారు.[b] **25** ఉదయం దాదాపు 9
గంటలకు* ఆయన్ని మేకులతో కొయ్యకు దిగ
గొట్టారు. **26** "యూదుల రాజు" అని ఆయన
మీద మోపిన నేరాన్ని చెక్కించి పెట్టారు.[c]
**27** అంతేకాదు ఆయన పక్కన ఇద్దరు బంది
పోటు దొంగల్ని కూడా కొయ్యలకు వేలాడ
దీశారు. ఒకతన్ని ఆయన కుడివైపున, ఇంకొ
కతన్ని ఆయన ఎడమవైపున వేలాడదీశారు.[d]
**28** *—— **29** ఆ దారిలో వెళ్తున్నవాళ్లు తల
లాడిస్తూ, ఆయన్ని దూషిస్తూ[e] ఇలా అన్నారు:
"అబ్బో, నువ్వు ఆలయాన్ని పడగొట్టి
మూడు రోజుల్లో కడతావా?[f] **30** హింసా
కొయ్య* మీద నుండి దిగొచ్చి నిన్ను నువ్వు రక్షిం
చుకో!" **31** శాస్త్రులతో కలిసి ముఖ్య యాజ
కులు కూడా ఆయన్ని ఎగతాళి చేస్తూ ఇలా
మాట్లాడుకున్నారు: "ఇతను వేరేవాళ్లను రక్షిం
చాడు; కానీ తనను తాను రక్షించుకోలేడు![g]
**32** ఈ క్రీస్తును, ఈ ఇశ్రాయేలు రాజును
హింసాకొయ్య* మీద నుండి దిగి రమ్మనండి
చూద్దాం, అప్పుడు నమ్మవచ్చు."[h] ఆయన పక్కన
కొయ్యల మీద వేలాడుతున్న దొంగలు కూడా
ఆయన్ని నిందిస్తూ ఉన్నారు.[i]

**33** దాదాపు మధ్యాహ్నం 12 గంటల* నుండి
దాదాపు మధ్యాహ్నం మూడింటి# వరకు ఆ
దేశమంతా చీకటి కమ్ముకుంది.[j] **34** దాదాపు
మూడింటికి యేసు బిగ్గరగా, "*ఏలీ, ఏలీ, లామా
సబక్తానీ?*" అని అన్నాడు. ఆ మాటల్ని అనువ
దిస్తే, "నా దేవా, నా దేవా, నన్నెందుకు విడి
చిపెట్టావు?" అని అర్థం.[k] **35** అక్కడ దగ్గర్లో
నిలబడి ఉన్నవాళ్లలో కొందరు అది విని,
"చూడండి! ఇతను ఏలీయాను పిలుస్తున్నాడు"
అన్నారు. **36** అంతలో ఒకతను పరుగెత్తుకెళ్లి
ఒక స్పాంజీని పుల్లటి ద్రాక్షారసంలో ముంచి,
రెల్లుకర్రకు తగిలించి, తాగడానికి ఆయనకు
ఇస్తూ,[a] "ఉండండి! ఇతన్ని కిందికి దించడా
నికి ఏలీయా వస్తాడేమో చూద్దాం" అన్నాడు.
**37** కానీ, యేసు గట్టిగా కేకవేసి చనిపో
యాడు.*[b] **38** అప్పుడు ఆలయంలోని తెర*[c]
పైనుండి కింది వరకు రెండుగా చిరిగిపోయింది.[d]
**39** యేసుకు ఎదురుగా నిలబడివున్న సైనికా
ధికారి ఆయన చనిపోయే సమయంలో జరి
గిన సంఘటనలు చూసి, "ఖచ్చితంగా ఈయన
దేవుని కుమారుడు" అని అన్నాడు.[e]

**40** కొంతమంది స్త్రీలు కాస్త దూరంలో నిల
బడి చూస్తున్నారు. వాళ్లలో మగ్దలేనే మరియ;
చిన్న యాకోబు, యోసే అనేవాళ్ల అమ్మ
మరియ; సలోమే ఉన్నారు.[f] **41** వీళ్లు యేసు
గలిలయలో ఉన్నప్పుడు ఆయన వెంటే
ఉంటూ ఆయనకు సేవలు చేసేవాళ్లు.[g] అక్కడ,
యేసుతో కలిసి యెరూషలేముకు వచ్చిన
చాలామంది వేరే స్త్రీలు కూడా వాళ్లతోపాటు
ఉన్నారు.

**42** అప్పటికే సాయంకాలం కావస్తోంది, పైగా
అది సిద్ధపడే రోజు, అంటే విశ్రాంతి రోజుకు
ముందురోజు. **43** కాబట్టి అరిమతయియకు
చెందిన యోసేపు పిలాతు దగ్గరికి వెళ్లాడు. ఈ
యోసేపు మహాసభలో గౌరవనీయ సభ్యుడు,
అతను దేవుని రాజ్యం కోసం ఎదురుచూస్తూ
ఉన్నవాడు. అతను ధైర్యం తెచ్చుకొని పిలాతు
దగ్గరికి వెళ్లి యేసు శరీరాన్ని ఇవ్వమని
అడిగాడు.[h] **44** కానీ పిలాతు, యేసు చని
పోయాడో లేదో తెలుసుకోవాలనుకుని, సైనికా
ధికారిని ఆ విషయం అడిగాడు. **45** యేసు
చనిపోయాడని పిలాతు సైనికాధికారి దగ్గర
నిర్ధారించుకున్నాక ఆయన శరీరాన్ని తీసుకెళ్ల
డానికి యోసేపుకు అనుమతి ఇచ్చాడు.
**46** యోసేపు ఒక నాణ్యమైన నారవస్త్రం
కొనుక్కొచ్చాడు; తర్వాత యేసును కిందికి దించి,
ఆ వస్త్రాన్ని ఆయనకు చుట్టి, తొలిచిన ఒక
రాతి సమాధిలో* ఆయన్ని పెట్టాడు;[i] తర్వాత

**15:24, 30, 32** *పదకోశం చూడండి. **15:25** *అక్ష., "మూడో గంటకు." **15:28** *అనుబంధం A3 చూడండి. **15:33** *అక్ష., "ఆరో గంట." #అక్ష., "తొమ్మిదో గంట."

**15:37** *లేదా "తుదిశ్వాస విడిచాడు." **15:38** *ఇది పవిత్ర స్థలాన్ని, అతి పవిత్ర స్థలాన్ని వేరుచేసే తెర. **15:46** *లేదా "స్మారక సమాధిలో."

**15వ అధ్యా.**
*a* కీర్త 69:21
*b* కీర్త 22:18; యోహా 19:23, 24
*c* మత్త 27:29, 37; లూకా 23:38; యోహా 19:19
*d* మత్త 27:38
*e* కీర్త 22:7; కీర్త 109:25; యెష 53:3
*f* మత్త 27:39-42; మార్కు 14:58
*g* లూకా 23:35
*h* మత్త 16:4
*i* మత్త 27:44; 1పే 2:23
*j* లూకా 23:44
*k* కీర్త 22:1; మత్త 27:46-49

**2వ వరుస**
*a* కీర్త 69:21; యోహా 19:29
*b* కీర్త 31:5; లూకా 23:46; యోహా 19:30
*c* నిర్గ 26:31-33; హెబ్రీ 6:19
*d* మత్త 27:51; లూకా 23:45; హెబ్రీ 10:19, 20
*e* మత్త 27:54; లూకా 23:47
*f* మత్త 27:55, 56; లూకా 23:49
*g* లూకా 8:2, 3
*h* ద్వితీ 21:22, 23; మత్త 27:57, 58; లూకా 23:50-52; యోహా 19:38
*i* యెష 53:9

ఆ సమాధి ద్వారానికి అడ్డుగా ఒక రాయిని
దొర్లించాడు.[a] 47 మగ్దలేనే మరియ, యోసే
వాళ్ల అమ్మ మరియ మాత్రం ఆ సమాధినే
చూస్తూ ఉండిపోయారు.[b]

16 విశ్రాంతి రోజు ముగిశాక మగ్ద
లేనే మరియ, యాకోబువాళ్ల అమ్మ
మరియ,[c] సలోమే యేసు సమాధి దగ్గరికి
వెళ్లి ఆయన శరీరానికి పూయడానికి సుగంధ
ద్రవ్యాలు కొన్నారు.[d] 2 వారం మొదటి రోజు*
పొద్దుపొద్దున సూర్యుడు ఉదయించగానే వాళ్లు
సమాధి# దగ్గరికి వచ్చారు.[e] 3 వాళ్లు, "మన
కోసం సమాధి రాయిని ఎవరు దొర్లిస్తారు?" అని
ఒకరితో ఒకరు అనుకున్నారు. 4 కానీ వాళ్లు
చూసేసరికి, ఆ పెద్ద రాయి అప్పటికే పక్కకు
దొర్లించి ఉంది.[f] 5 వాళ్లు సమాధి లోపలికి
వెళ్లారు; అక్కడ తెల్ల బట్టలు వేసుకున్న ఒక
యువకుడు కుడివైపున కూర్చొని ఉండడం చూసి
అవాక్కయ్యారు. 6 అతను వాళ్లతో ఇలా
అన్నాడు: "ఆశ్చర్యపోకండి.[a] మీరు కొయ్యపై
మరణశిక్ష వేయబడిన నజరేయుడైన యేసు
కోసం చూస్తున్నారని నాకు తెలుసు. ఆయన
బ్రతికించబడ్డాడు,[b] ఇక్కడ లేడు. ఇదిగో, ఇదే
ఆయన్ని ఉంచిన చోటు.[c] 7 అయితే మీరు వెళ్లి
ఆయన శిష్యులకు, పేతురుకు ఇలా చెప్పండి:
'ఆయన మీకన్నా ముందు గలిలయకు
వెళ్తున్నాడు.[d] ఆయన మీకు చెప్పినట్టే అక్కడ
మీరు ఆయన్ని చూస్తారు.'"[e] 8 వాళ్లు బయ
టికి వచ్చాక, భయంతో వణికిపోతూ ఆశ్చర్యంతో
ఉక్కిరిబిక్కిరౌతూ సమాధి దగ్గర నుండి పారి
పోయారు. వాళ్లు చాలా భయపడిపోవడం వల్ల
ఎవ్వరికీ ఏమీ చెప్పలేదు.*[f]

16:2 *మత్తయి 28:1 అధస్సూచి చూడండి. #లేదా "స్మారక సమాధి."

16:8 *నమ్మదగిన తొలి రాతప్రతుల ప్రకారం, 8వ వచనంలోని మాటలతో మార్కు సువార్త ముగుస్తుంది. అనుబంధం A3 చూడండి.

15వ అధ్యా.
a మత్త 27:59, 60; యోహా 19:40
b మత్త 27:61; లూకా 23:55

16వ అధ్యా.
c మత్త 28:1
d లూకా 23:55, 56
e యోహా 20:1
f లూకా 24:2, 3

2వ వరుస
a లూకా 24:4
b మార్కు 8:31; లూకా 18:33; అపొ 4:10
c మత్త 28:5, 6
d మత్త 26:32; మార్కు 14:28
e మత్త 28:7
f మత్త 28:8; లూకా 24:9

# లూకా
## సువార్త

### విషయసూచిక


1 థెయొఫిలాను సంబోధించడం (1-4)
బాప్తిస్మమిచ్చే యోహాను పుట్టుక గురించి గబ్రియేలు ముందే చెప్పడం (5-25)
యేసు పుట్టుక గురించి గబ్రియేలు ముందే చెప్పడం (26-38)
మరియ ఎలీసబెతు దగ్గరికి వెళ్లడం (39-45)
మరియ యెహోవాను కీర్తించడం (46-56)
యోహాను పుట్టడం, అతనికి పేరు పెట్టడం (57-66)
జెకర్యా ప్రవచనం (67-80)

2 యేసు పుట్టడం (1-7)
గొర్రెల కాపరులకు దేవదూతలు కనిపించడం (8-20)
సున్నతి, శుద్ధీకరణ (21-24)
సుమెయోను క్రీస్తును చూడడం (25-35)
బిడ్డ గురించి అన్న మాట్లాడడం (36-38)
నజరేతుకు తిరిగెళ్లడం (39, 40)
ఆలయంలో పన్నెండేళ్ల యేసు (41-52)

3 యోహాను తన పనిని ప్రారంభించిన సమయం (1, 2)
బాప్తిస్మం గురించి యోహాను ప్రకటించడం (3-20)
యేసు బాప్తిస్మం (21, 22)
యేసుక్రీస్తు వంశావళి (23-38)

4 అపవాది యేసును ప్రలోభపెట్టడానికి ప్రయత్నించడం (1-13)
యేసు గలిలయలో ప్రకటనా పని మొదలు పెట్టడం (14, 15)

నజరేతులోని వాళ్లు యేసును తిరస్కరించడం (16-30)
కపెర్నహూములోని సమాజ మందిరంలో (31-37)
సీమోను అత్త, ఇతరులు బాగవ్వడం (38-41)
ఎవరూలేని చోట ప్రజలు యేసును కనుగొనడం (42-44)

5 అద్భుతరీతిలో చేపలు పడడం; మొదటి శిష్యులు (1-11)
కుష్ఠురోగి బాగవ్వడం (12-16)
పక్షవాతం ఉన్న వ్యక్తిని యేసు బాగుచేయడం (17-26)
యేసు లేవిని పిలవడం (27-32)
ఉపవాసం గురించిన ప్రశ్న (33-39)

6 యేసు, "విశ్రాంతి రోజుకు ప్రభువు" (1-5)
చెయ్యి ఎండిపోయిన వ్యక్తి బాగవ్వడం (6-11)
12 మంది అపొస్తలులు (12-16)
యేసు బోధించడం, బాగుచేయడం (17-19)
సంతోషాలు, శ్రమలు (20-26)
శత్రువుల మీద ప్రేమ (27-36)
తీర్పుతీర్చడం మానేయండి (37-42)
దాని పండ్లను బట్టి తెలుస్తుంది (43-45)
చక్కగా కట్టిన ఇల్లు; బలమైన పునాది లేని ఇల్లు (46-49)

7 ఒక సైనికాధికారి విశ్వాసం (1-10)
యేసు నాయీనులో విధవరాలి కుమారుణ్ణి పునరుత్థానం చేయడం (11-17)
బాప్తిస్మమిచ్చే యోహానును మెచ్చుకోవడం (18-30)
స్పందించని తరాన్ని ఖండించడం (31-35)
పాపాత్మురాలైన ఒక స్త్రీ క్షమించబడడం (36-50)
అప్పు తీసుకున్నవాళ్ల ఉదాహరణ (41-43)

8 యేసుతోపాటు ఉన్న స్త్రీలు (1-3)
విత్తేవాడి ఉదాహరణ (4-8)
యేసు ఉదాహరణలు ఉపయోగించడానికి కారణం (9, 10)
విత్తేవాడి ఉదాహరణను వివరించడం (11-15)
దీపం మీద గిన్నె బోర్లించరు (16-18)
యేసు తల్లి, తమ్ముళ్లు (19-21)
యేసు తుఫానును నిమ్మళింపజేయడం (22-25)
యేసు చెడ్డదూతల్ని పందుల్లోకి పంపించడం (26-39)
యాయీరు కూతురు; యేసు పైవస్త్రాన్ని ఒక స్త్రీ ముట్టుకోవడం (40-56)

9 పరిచర్య కోసం పన్నెండుమందికి నిర్దేశాలు (1-6)
యేసును బట్టి హేరోదు కంగారుపడడం (7-9)
యేసు 5,000 మందికి ఆహారం పెట్టడం (10-17)
పేతురు క్రీస్తును గుర్తించడం (18-20)
యేసు తన మరణం గురించి ముందే చెప్పడం (21, 22)
యేసును అనుసరించాలంటే ఏంచేయాలి (23-27)
యేసు రూపాంతరం (28-36)
చెడ్డదూత పట్టిన అబ్బాయి బాగవ్వడం (37-43ఎ)
యేసు తన మరణం గురించి మళ్లీ చెప్పడం (43బి-45)
తమలో ఎవరు గొప్ప అని శిష్యులు వాదించుకోవడం (46-48)
మనకు వ్యతిరేకంగా లేని వ్యక్తి మనవైపే ఉన్నాడు (49, 50)
సమరయలోని ఒక గ్రామంవాళ్లు యేసును తిరస్కరించడం (51-56)
యేసును ఎలా అనుసరించాలి (57-62)

10 యేసు 70 మందిని పంపించడం (1-12)
పశ్చాత్తాపపడని నగరాలకు శ్రమ (13-16)
ఆ 70 మంది తిరిగి రావడం (17-20)
వినయస్థుల మీద అనుగ్రహం చూపిస్తున్నందుకు యేసు తన తండ్రిని స్తుతించడం (21-24)
పొరుగువాడైన సమరయుడి ఉదాహరణ (25-37)
యేసు మార్త, మరియల దగ్గరికి వెళ్లడం (38-42)

11 ఎలా ప్రార్థించాలి (1-13)
మాదిరి ప్రార్థన (2-4)

దేవుని వేలితో చెడ్డదూతల్ని వెళ్ల
గొట్టడం (14-23)
అపవిత్ర దూత తిరిగిరావడం (24-26)
నిజమైన సంతోషం (27, 28)
యోనాకు సంబంధించిన సూచన (29-32)
శరీరానికి దీపం (33-36)
మత వేషధారులకు శ్రమలు (37-54)

12 పరిసయ్యుల పులిసిన పిండి (1-3)
దేవునికి భయపడండి, మనుషులకు కాదు (4-7)
క్రీస్తు శిష్యులని ఒప్పుకోవడం (8-12)
అవివేకియైన ధనవంతుడి ఉదాహరణ (13-21)
ఆందోళనపడడం మానేయండి (22-34)
చిన్నమంద (32)
మెలకువగా ఉండడం (35-40)
నమ్మకమైన గృహనిర్వాహకుడు, నమ్మకంగా
లేని గృహనిర్వాహకుడు (41-48)
శాంతి కాదు, విరోధం (49-53)
సమయాల అర్థాన్ని పరిశీలించాలి (54-56)
రాజీపడడం గురించి (57-59)

13 పశ్చాత్తాపపడకపోతే నాశనమౌతారు (1-5)
పండ్లులేని అంజూర చెట్టు ఉదాహరణ (6-9)
నడుం వంగిపోయిన స్త్రీని విశ్రాంతి రోజున
బాగుచేయడం (10-17)
ఆవగింజ, పులిసిన పిండి
ఉదాహరణలు (18-21)
ఇరుకు ద్వారం గుండా వెళ్లాలంటే కష్టపడాలి
(22-30)
హేరోదు, "ఆ నక్క" (31-33)
యేసు యెరూషలేము గురించి
దుఃఖించడం (34, 35)

14 ఒంట్లో నీరు వచ్చిన వ్యక్తిని విశ్రాంతి రోజున
బాగుచేయడం (1-6)
వినయంగల అతిథిగా ఉండండి (7-11)
మీకు తిరిగివ్వలేని వాళ్లను
ఆహ్వానించండి (12-14)
సాకులు చెప్పిన అతిథుల ఉదాహరణ (15-24)
యేసును అనుసరించాలంటే
ఏంచేయాలి (25-33)
రుచిని కోల్పోయే ఉప్పు (34, 35)

15 తప్పిపోయిన గొర్రె ఉదాహరణ (1-7)
పోగొట్టుకున్న నాణెం ఉదాహరణ (8-10)
తప్పిపోయిన కుమారుడి ఉదాహరణ (11-32)

16 అన్యాయస్థుడైన గృహనిర్వాహకుడి
ఉదాహరణ (1-13)
"చాలా చిన్న విషయాల్లో నమ్మకంగా
ఉన్న వ్యక్తి, పెద్ద విషయాల్లో కూడా
నమ్మకంగా ఉంటాడు" (10)
ధర్మశాస్త్రం, దేవుని రాజ్యం (14-18)
ధనవంతుడు, లాజరుల ఉదాహరణ (19-31)

17 పాపంలో పడడం, క్షమాపణ, విశ్వాసం (1-6)
ఎందుకూ పనికిరాని దాసులు (7-10)
పదిమంది కుష్ఠురోగులు బాగవ్వడం (11-19)
దేవుని రాజ్యం రావడం (20-37)
"దేవుని రాజ్యం మీ మధ్యే ఉంది" (21)
"లోతు భార్యను గుర్తుచేసుకోండి" (32)

18 పట్టువిడవని విధవరాలి ఉదాహరణ (1-8)
పరిసయ్యుడు, పన్ను వసూలుచేసే
వ్యక్తి (9-14)
యేసు, పిల్లలు (15-17)
ధనవంతుడైన నాయకుడి ప్రశ్న (18-30)
యేసు తన మరణం గురించి మళ్లీ
చెప్పడం (31-34)
చూపులేని అడుక్కునేవాడికి
చూపు వస్తుంది (35-43)

19 యేసు జక్కయ్యను కలవడం (1-10)
పది మినాల ఉదాహరణ (11-27)
యేసు విజయోత్సాహంతో
ప్రవేశించడం (28-40)
యేసు యెరూషలేము గురించి
ఏడ్వడం (41-44)
ఆలయాన్ని యేసు శుద్ధి చేయడం (45-48)

20 యేసుకున్న అధికారాన్ని ప్రశ్నించడం (1-8)
హంతకులైన కౌలుదారుల ఉదాహరణ (9-19)
దేవుడు, కైసరు (20-26)
పునరుత్థానం గురించిన ప్రశ్న (27-40)
క్రీస్తు దావీదు కుమారుడా? (41-44)
శాస్త్రుల గురించి హెచ్చరిక (45-47)

21 పేద విధవరాలి రెండు నాణేలు (1-4)
జరగబోయే వాటికి సూచన (5-36)
యుద్ధాలు, తీవ్రమైన భూకంపాలు, అంటువ్యాధులు, ఆహారకొరతలు (10, 11)
యెరూషలేమును సైన్యాలు చుట్టుముడతాయి (20)
అన్యజనులకు నిర్ణయించిన కాలాలు (24)
మానవ కుమారుడు రావడం (27)
అంజూర చెట్టు ఉదాహరణ (29-33)
ఎప్పుడూ మెలకువగా ఉండండి (34-36)
యేసు ఆలయంలో బోధించడం (37, 38)

22 యేసును చంపడానికి యాజకులు కుట్రపన్నడం (1-6)
చివరి పస్కా పండుగ కోసం ఏర్పాట్లు చేయడం (7-13)
ప్రభువు రాత్రి భోజనాన్ని స్థాపించడం (14-20)
‘నన్ను అప్పగించే వ్యక్తి నాతోపాటు ఈ బల్ల’ దగ్గర ఉన్నాడు (21-23)
ఎవరు గొప్ప అనే విషయం గురించి పెద్ద గొడవ (24-27)
రాజ్యం గురించి యేసు ఒప్పందం (28-30)
యేసు తెలీదని పేతురు అంటాడని ముందే చెప్పడం (31-34)
సిద్ధంగా ఉండాల్సిన అవసరం; రెండు కత్తులు (35-38)
ఒలీవల కొండ మీద యేసు ప్రార్థన (39-46)
యేసును బంధించడం (47-53)
యేసు తెలీదని పేతురు చెప్పడం (54-62)
యేసును ఎగతాళి చేయడం (63-65)
మహాసభ ముందు విచారణ (66-71)

23 పిలాతు, హేరోదుల ముందు యేసు (1-25)
యేసు, ఇద్దరు నేరస్థులు కొయ్యకు వేలాడదీయబడడం (26-43)
“నువ్వు నాతోపాటు పరదైసులో ఉంటావు” (43)
యేసు చనిపోవడం (44-49)
యేసును సమాధి చేయడం (50-56)

24 యేసు పునరుత్థానం అవ్వడం (1-12)
ఎమ్మాయుకు వెళ్లే దారిలో (13-35)
యేసు తన శిష్యులకు కనిపించడం (36-49)
యేసు పరలోకానికి ఎక్కివెళ్లడం (50-53)


**1** జరిగిన విషయాలన్నిటినీ పరిశోధించ
డానికి, వాటిని రాయడానికి చాలామంది
కృషిచేశారు. మనం కూడా ఎలాంటి సందేహం
లేకుండా వాటిని నమ్ముతున్నాం.[a] **2** వాళ్లు
రాసిన విషయాలు, మనం మొదటినుండి ప్రత్యక్ష
సాక్షుల దగ్గర,[b] దేవుని సందేశాన్ని ప్రకటిం
చేవాళ్ల దగ్గర[c] విన్నవాటితో సరిపోతున్నాయి.
**3** అత్యంత గౌరవనీయుడివైన థెయొఫిలా,[d]
నేను కూడా ఈ విషయాలన్నిటినీ పరిశీలించాను
కాబట్టి అవి మొదటినుండి ఎలా జరిగాయో
అలా* నీకు రాయాలని నిశ్చయించుకున్నాను.
**4** నువ్వు నేర్చుకున్న విషయాలు ఎంత నమ్మద
గినవో నువ్వు తెలుసుకోవాలని నా ఉద్దేశం.[e]

**5** యూదయను హేరోదు* రాజు పరిపా
లిస్తున్న రోజుల్లో[a] అబీయా విభాగానికి*[b]
చెందిన జెకర్యా అనే యాజకుడు ఉండేవాడు.
అతని భార్య అహరోను వంశస్థురాలు, ఆమె
పేరు ఎలీసబెతు. **6** వాళ్లిద్దరు యెహోవా* ఆజ్ఞ
లన్నిటినీ పాటిస్తూ, ఆయన కోరినవన్నీ చేస్తూ,
నిందలేకుండా నడుచుకుంటూ ఆయన దృష్టిలో
నీతిమంతులుగా ఉండేవాళ్లు. **7** అయితే ఎలీస
బెతు గొడ్రాలు కాబట్టి వాళ్లకు పిల్లలు లేరు.
పైగా వాళ్లిద్దరూ చాలా ముసలివాళ్లు.

**8** అయితే అబీయా విభాగం[c] వంతు వచ్చి
నప్పుడు జెకర్యా దేవుని ముందు యాజకు
నిగా సేవ చేస్తున్నాడు. అప్పుడు **9** యాజ
కుల ఆనవాయితీ ప్రకారం, యెహోవా*
ఆలయం లోపల[d] ధూపం వేసే[e] వంతు

**1వ అధ్యా.**
*a* యోహా 20:30, 31
*b* యోహా 15:27; 1పే 5:1; 2పే 1:16
*c* హెబ్రీ 2:3
*d* అపొ 1:1
*e* యోహా 20:30, 31

**2వ వరుస**
*a* మత్త 2:1
*b* 1ది 24:3, 10
*c* 1ది 24:1, 19; 2ది 8:14; 2ది 31:2
*d* నిర్గ 40:5
*e* నిర్గ 30:7, 8

---

**1:3** *లేదా “అదే క్రమంలో.” **1:5** *పదకోశం చూడండి.

**1:5** *అంటే, అబీయా కుటుంబానికి చెందిన యాజకుల విభాగం. **1:6, 9** *అనుబంధం A5 చూడండి.

అతనికి వచ్చింది. **10** ధూపం వేసే సమ
యంలో ప్రజలందరూ బయట ఉండి ప్రార్థనలు
చేస్తున్నారు. **11** అప్పుడు యెహోవా* దూత
అతనికి కనిపించాడు, ఆ దూత ధూపవేదిక
కుడివైపున నిలబడి ఉన్నాడు. **12** జెకర్యా
అది చూసి కంగారుపడి చాలా భయపడిపో
యాడు. **13** అయితే ఆ దూత అతనితో ఇలా
అన్నాడు: "జెకర్యా, భయపడకు. దేవుడు నీ
అభ్యర్థనను విన్నాడు. నీ భార్య ఎలీసబెతు ఒక
కుమారుణ్ణి కంటుంది. నువ్వు అతనికి యోహాను
అని పేరు పెట్టాలి.[a] **14** నువ్వు ఆనందాన్ని,
గొప్ప సంతోషాన్ని పొందుతావు. అతను పుట్టినం
దుకు చాలామంది సంతోషిస్తారు.[b] **15** ఎందు
కంటే, అతను యెహోవా* దృష్టిలో గొప్పవా
డిగా ఉంటాడు.[c] అయితే, అతను ద్రాక్షారసాన్ని
గానీ మద్యాన్ని గానీ అస్సలు తాగకూడదు.[d]
తల్లి గర్భంలో ఉన్నప్పటి నుండే[e] దేవుడు అతనికి
పవిత్రశక్తిని ఇస్తాడు. **16** అతను చాలామంది
ఇశ్రాయేలీయుల్ని తమ దేవుడైన యెహోవా*
వైపుకు తిప్పుతాడు.[f] **17** అంతేకాదు, తండ్రుల
హృదయాల్ని పిల్లల వైపుకు తిప్పడానికి;[g] తెలి
విగా నడుచుకునేలా, సరైనది చేసేలా అవిధేయు
లకు సహాయం చేయడానికి దేవుడు ఏలీయా
లాంటి స్ఫూర్తితో, శక్తితో[h] నీ కుమారుణ్ణి తన
ముందు పంపిస్తాడు. అలా అతను యెహోవా*
కోసం ప్రజల్ని సిద్ధం చేస్తాడు."[i]

**18** అప్పుడు జెకర్యా ఆ దూతతో, "నేను
దీన్ని ఎలా నమ్మాలి? నేను ముసలివాడిని,
నా భార్యకేమో వయసైపోయింది" అన్నాడు.
**19** దానికి ఆ దూత ఇలా చెప్పాడు: "నేను
దేవుని సన్నిధిలో సేవ చేసే[j] గబ్రియేలును.[k]
నీతో మాట్లాడడానికి, ఈ శుభవార్త నీకు ప్రకటిం
చడానికి దేవుడు నన్ను పంపించాడు. **20** నిర్ణ
యించిన సమయం వచ్చినప్పుడు నా మాటలు
నెరవేరతాయి. అయితే ఇదిగో! నువ్వు నా
మాటలు నమ్మలేదు కాబట్టి ఇవి జరిగే
రోజు వరకు నువ్వు మూగవాడిగా ఉంటావు."
**21** ఈలోగా ప్రజలు జెకర్యా కోసం బయట
వేచి చూస్తూ, అతను ఆలయం లోపల
ఎందుకు అంతసేపు ఉన్నాడా అని ఆశ్చర్యపో
యారు. **22** అతను బయటికి వచ్చినప్పుడు
వాళ్లతో మాట్లాడలేకపోయాడు. అతను ఆల
యంలో ఏదో దర్శనం చూశాడని వాళ్లకు అర్థ
మైంది. అతను మూగవాడయ్యాడు కాబట్టి
వాళ్లకు సైగలు చేస్తూ ఉన్నాడు. **23** అతను
పవిత్రసేవ* చేసే రోజులు పూర్తయినప్పుడు
తిరిగి ఇంటికి వెళ్లిపోయాడు.

**24** కొన్ని రోజుల తర్వాత అతని భార్య ఎలీస
బెతు గర్భవతి అయింది, ఐదు నెలలపాటు ఆమె
ఇంట్లోనే ఉండిపోయింది. ఆమె ఇలా అను
కుంది: **25** "యెహోవాయే* నా కోసం దీన్ని
చేశాడు. మనుషుల్లో నాకున్న నిందను తీసేయ
డానికి ఆయన నన్ను గుర్తుచేసుకున్నాడు."[a]

**26** ఆమెకు ఆరో నెల వచ్చినప్పుడు దేవుడు
గబ్రియేలు దూతను[b] గలిలయలోని నజరేతు
అనే నగరానికి పంపించాడు. **27** దావీదు
వంశంలో పుట్టిన యోసేపు అనే వ్యక్తితో పెళ్లి నిశ్చ
యమైన ఒక కన్య[c] దగ్గరికి దేవుడు ఆ దూతను
పంపించాడు. ఆ కన్య పేరు మరియ.[d] **28** ఆ
దూత లోపలికి వచ్చి ఆమెతో, "శుభాకాంక్షలు,
నువ్వు ఎంతో దయ పొందావు. యెహోవా* నీకు
తోడుగా ఉన్నాడు" అని అన్నాడు. **29** కానీ
ఆమె చాలా కంగారుపడి, ఆ మాటలకు అర్థం
ఏమైవుంటుందా అని ఆలోచించడం మొదలు
పెట్టింది. **30** కాబట్టి దేవదూత ఆమెతో ఇలా
అన్నాడు: "మరియా, భయపడకు. నువ్వు దేవుని
దయ పొందావు. **31** ఇదిగో! నువ్వు గర్భవ
తివై కుమారుణ్ణి కంటావు, ఆయనకు నువ్వు
యేసు అని పేరు పెట్టాలి.[e] **32** ఆయన గొప్ప
వాడై[f] సర్వోన్నతుని కుమారుడని[g] పిలవబడ
తాడు. ఆయన తండ్రైన దావీదు సింహాస
నాన్ని యెహోవా* దేవుడు ఆయనకు ఇస్తాడు.[h]
**33** ఆయన యాకోబు వంశస్థుల్ని ఎప్పటికీ
రాజుగా పరిపాలిస్తాడు, ఆయన రాజ్యానికి
అంతం ఉండదు."[i]

**34** అయితే మరియ దేవదూతతో, "ఇదెలా
సాధ్యం? నేనింకా కన్యనే[j] కదా?" అని అంది.
**35** అప్పుడు దేవదూత ఇలా అన్నాడు:
"పవిత్రశక్తి నీ మీదికి వస్తుంది, సర్వోన్నతుని
శక్తి నిన్ను కమ్ముకుంటుంది. అందుకే పుట్టబోయే

**1వ అధ్యా.**
a లూకా 1:59, 60
b లూకా 1:57, 58
c లూకా 7:28
d సం 6:2, 3 మత్త 11:18
e యిర్మీ 1:5 రోమా 9:10-12
f మలా 4:6
g మలా 4:5, 6
h మత్త 11:13, 14 మత్త 17:10-12
i యెష 40:3 మలా 3:1
j హెబ్రీ 1:7, 14
k దాని 8:16 లూకా 1:26, 27

**2వ వరుస**
a ఆది 30:22, 23 1స 1:10, 11
b దాని 8:16 లూకా 1:19
c యెష 7:14
d మత్త 1:18
e మత్త 1:21-23 లూకా 2:21
f ఫిలి 2:9-11 1తి 6:15
g మత్త 27:54 యోహా 1:49
h 2స 7:8, 12 కీర్త 132:11 యెష 9:7 యెష 11:1, 10 యిర్మీ 23:5
i దాని 2:44 దాని 7:13, 14 హెబ్రీ 1:8
j యెష 7:14 మత్త 1:24, 25

**1:11, 15-17, 25, 28, 32** *అనుబంధం A5 చూడండి.

**1:23** *లేదా "ప్రజాసేవ."

బిడ్డ పవిత్రుడని,[a] దేవుని కుమారుడని[b] పిల
వబడతాడు. **36** ఇదిగో! మీ బంధువు ఎలీస
బెతు కూడా ముసలితనంలో గర్భవతి అయింది.
గొడ్రాలని పిలవబడిన ఆమెకు ఇప్పుడు ఆరో
నెల. **37** దేవునికి ఏదీ అసాధ్యం కాదు.”[c]
**38** అప్పుడు మరియ, “ఇదిగో! యెహోవా*
దాసురాలిని! నువ్వు చెప్పినట్టే నాకు జరగాలి”
అంది. అప్పుడు ఆ దేవదూత అక్కడి నుండి వెళ్లి
పోయాడు.

**39** కాబట్టి ఆ రోజుల్లో మరియ బయల్దేరి,
పర్వత ప్రాంతంలో ఉన్న యూదయలోని ఒక నగ
రానికి త్వరత్వరగా వెళ్లింది. **40** ఆమె జెకర్యా
ఇంట్లో అడుగుపెట్టి ఎలీసబెతుకు శుభాకాంక్షలు
చెప్పింది. **41** మరియ చెప్పిన శుభాకాంక్షల్ని
వినగానే ఎలీసబెతు గర్భంలో ఉన్న శిశువు
గంతులు వేశాడు. ఎలీసబెతు పవిత్రశక్తితో నిండి
పోయి **42** బిగ్గరగా ఇలా అంది: “స్త్రీలలో
నువ్వు దీవించబడిన దానివి. నీ గర్భఫలం దీవెన
పొందింది! **43** నా ప్రభువు తల్లి వచ్చి నన్ను
చూడడానికి నేను ఎంతటిదాన్ని? **44** ఇదిగో!
నీ శుభాకాంక్షలు నా చెవిన పడగానే నా గర్భంలో
ఉన్న శిశువు సంతోషంతో గంతులు వేశాడు.
**45** నమ్మిన నువ్వు కూడా ధన్యురాలివి.# ఎందు
కంటే, యెహోవా* నీకు చెప్పినవి పూర్తిగా నెర
వేరతాయి.”

**46** అప్పుడు మరియ ఇలా అంది: “నా
ప్రాణం# యెహోవాను* ఘనపరుస్తోంది.[d]
**47** నా రక్షకుడైన దేవుణ్ణి బట్టి నా
హృదయం సంతోషించకుండా ఉండలేకపో
తోంది.[e] **48** ఎందుకంటే, తన దాసురాలి
దీనస్థితిని ఆయన గుర్తుచేసుకున్నాడు.[f] ఇదిగో!
ఇప్పటినుండి అన్ని తరాలవాళ్లు నన్ను ధన్య
రాలు అంటారు.[g] **49** ఎందుకంటే, శక్తిమంతు
డైన దేవుడు నా విషయంలో గొప్ప
పనులు చేశాడు. ఆయన పేరు పవిత్రమైనది.[h]
**50** ఆయనకు భయపడేవాళ్ల మీద ఆయన
కరుణ తరతరాలు ఉంటుంది.[i] **51** ఆయన
తన బాహువుతో శక్తివంతమైన పనులు చేశాడు;
గర్విష్ఠుల్ని చెదరగొట్టాడు.[j] **52** గొప్ప అధి
కారం ఉన్నవాళ్లను సింహాసనాల నుండి కిందికి
దింపేసి,[a] తక్కువ స్థాయిలో ఉన్నవాళ్లను ఘన
పర్చాడు.[b] **53** ఆకలిగా ఉన్నవాళ్లను మంచి
వాటితో పూర్తిగా తృప్తిపర్చాడు,[c] ధనవంతుల్ని
వట్టి చేతులతో పంపేశాడు. **54** ఆయన తన
సేవకుడైన ఇశ్రాయేలుకు సహాయం చేయ
డానికి వచ్చాడు; మన పూర్వీకులతో చెప్పినట్టే[d]
**55** అబ్రాహాము మీద, అతని సంతానం* మీద[e]
ఎప్పటికీ కరుణ చూపించాడు.” **56** మరియ
మూడు నెలలపాటు ఆమెతోనే ఉండి, తర్వాత
ఇంటికి వెళ్లిపోయింది.

**57** ఎలీసబెతు బిడ్డను కనే సమయం వచ్చింది,
ఆమె మగబిడ్డను కన్నది. **58** యెహోవా*
ఆమె మీద ఎంతో కరుణ చూపించాడని విని ఆ
చుట్టుపక్కలవాళ్లు, బంధువులు ఆమెతో కలిసి
సంతోషించారు.[f] **59** ఎనిమిదో రోజున ఆ
పసికందుకు సున్నతి చేయించేటప్పుడు[g] వాళ్లు
వచ్చారు. వాళ్ల నాన్న జెకర్యా పేరే అతనికి పెట్ట
బోయారు. **60** అయితే వాళ్ల అమ్మ, “వద్దు,
అతనికి యోహాను అని పేరు పెట్టాలి” అంది.
**61** అప్పుడు వాళ్లు ఆమెతో, “మీ బంధువుల్లో
ఎవరికీ ఆ పేరు లేదే” అన్నారు. **62** తర్వాత
వాళ్లు సైగలు చేస్తూ, అతనికి ఏ పేరు పెట్టాలని
అనుకుంటున్నావని వాళ్ల నాన్నను అడిగారు.
**63** అతను ఒక పలకను తెమ్మని చెప్పి, దాని
మీద “అతని పేరు యోహాను” అని రాశాడు.[h]
దాంతో వాళ్లంతా చాలా ఆశ్చర్యపోయారు.
**64** వెంటనే అతని నోరు తెరుచుకుంది, అతని
నాలుక కదిలింది; అతను దేవుణ్ణి స్తుతిస్తూ మాట్లా
డడం మొదలుపెట్టాడు.[i] **65** దాంతో వాళ్ల
చుట్టుపక్కల ఉంటున్న వాళ్లందరికీ భయం
పట్టుకుంది. యూదయ పర్వత ప్రాంతమంతటా
ప్రజలు ఈ విషయాలన్నిటి గురించి మాట్లా
డుకోవడం మొదలుపెట్టారు. **66** విన్న వాళ్లం
దరూ వాటిని మనసులో ఉంచుకొని, “ఈ బాబు
పెద్దయ్యాక ఏమౌతాడో?” అని అనుకున్నారు.
ఎందుకంటే, యెహోవా* చెయ్యి నిజంగా అతనికి
తోడుగా ఉంది.

**67** అప్పుడు వాళ్ల నాన్న జెకర్యా పవిత్రశక్తితో
నిండిపోయి ఇలా ప్రవచించాడు: **68** “ఇశ్రా

---

**1:38, 45, 46, 58, 66** *అనుబంధం A5 చూడండి. **1:45** #లేదా “సంతోషంగా ఉంటావు.” **1:46** #పద కోశం చూడండి.

**1:55** *అక్ష., “విత్తనం.”

---

**1వ అధ్యా.**
a యోహా 6:68, 69
b మత్త 14:33; యోహా 1:32, 34
c ఆది 18:14
d 1స 2:1
e 2స 22:3; యెష 43:3; హబ 3:18; తీతు 1:3; యూదా 25
f 1స 1:10, 11
g లూకా 11:27
h కీర్త 71:19; కీర్త 111:9
i కీర్త 103:17
j 2స 22:28

**2వ వరుస**
a యోబు 12:19
b 1స 2:7
c 1స 2:5; కీర్త 34:10; కీర్త 107:9
d కీర్త 98:3; యెష 41:8, 9
e ఆది 17:19; మీకా 7:20; గల 3:16
f లూకా 1:14
g ఆది 17:10, 12; లేవీ 12:2, 3
h లూకా 1:13
i లూకా 1:20

యేలు దేవుడైన యెహోవా* స్తుతించబడాలి.[a]
ఎందుకంటే, ఆయన తన ప్రజల మీద దృష్టి
పెట్టాడు, వాళ్లకు విడుదల తీసుకొచ్చాడు.[b]
**69** ఆయన తన సేవకుడైన దావీదు ఇంట్లో*[c]
మన కోసం ఒక బలమైన రక్షకుణ్ణి#[d] పుట్టించాడు.
**70** అలా, ప్రాచీనకాలం నుండి తన ప్రవక్తల నోటి
ద్వారా ఆయన చెప్పినట్టే చేశాడు.[e] **71** మన
శత్రువుల నుండి, మనల్ని ద్వేషించే వాళ్లందరి
నుండి రక్షిస్తానని ఆయన చెప్పాడు.[f] **72** మన
పూర్వీకులతో చెప్పిన మాటను ఆయన నెరవే
రుస్తాడు, కరుణ చూపిస్తాడు. తన పవిత్ర ఒప్పం
దాన్ని* గుర్తు చేసుకుంటాడు.[g] **73** మన
పూర్వీకుడైన అబ్రాహాముకు ఆయన ఒట్టేసి
చేసిన ప్రమాణమే ఆ ఒప్పందం.[h] **74** ఆ
ప్రమాణం ప్రకారం, మనం శత్రువుల చేతుల్లో
నుండి తప్పించబడిన తర్వాత, భయపడకుండా
తనకు పవిత్రసేవ చేసే గొప్ప అవకాశాన్ని
ఆయన మనకు ఇస్తాడు. **75** దానివల్ల మనం
జీవితాంతం విశ్వసనీయంగా ఉంటూ సరైనది
చేయగలుగుతాం. **76** బాబూ, నువ్వు మాత్రం
సర్వోన్నతుని ప్రవక్తవని పిలవబడతావు. ఎందు
కంటే, తన మార్గాల్ని సిద్ధం చేయడానికి
యెహోవా* తనకు ముందు నిన్ను పంపిస్తాడు.[i]
**77** తమ పాపాలకు క్షమాపణ పొందడం ద్వారా
రక్షణ పొందవచ్చనే సందేశాన్ని తన ప్రజలకు
ప్రకటించడానికి అలా పంపిస్తాడు.[j] **78** మన
దేవుడు తన గొప్ప కనికరం వల్ల అలా
చేస్తాడు. ఆ కనికరంతో ఆయన మనల్ని సూర్యో
దయంలా ప్రకాశింపజేస్తాడు. **79** చీకట్లో,
మరణ నీడలో కూర్చున్న వాళ్లకు వెలుగును ఇవ్వ
డానికి,[k] మన పాదాల్ని శాంతి మార్గంలో నడిపిం
చడానికి ఆయన అలా చేస్తాడు.”

**80** ఆ పిల్లవాడు పెరిగి పెద్దౌతూ, ఆధ్యాత్మి
కంగా* బలపడుతూ వచ్చాడు. తనను తాను
ఇశ్రాయేలీయులకు కనబర్చుకునే రోజు వరకు
అతను ఎడారిలోనే జీవించాడు.

**1:68, 76; 2:9** *అనుబంధం A5 చూడండి. **1:69** *లేదా “వంశంలో.” #అక్ష., “రక్షణ కొమ్మును.” పదకోశంలో “కొమ్ము” చూడండి. **1:72** *లేదా “నిబంధనను.” **1:80** *అక్ష., “న్యూమాలో.” పదకోశంలో “రూ-ఆహ్; న్యూమా” చూడండి.

**2** ఆ రోజుల్లో కైసరు ఔగుస్తు
భూమంతటా ఉన్న ప్రజలు తమ పేర్లు
నమోదు చేయించుకోవాలని ఆజ్ఞ జారీచే
శాడు. **2** (కురేనియు సిరియాకు అధిపతిగా
ఉన్నప్పుడు ప్రజల పేర్లు నమోదు చేయడం
ఇది మొదటిసారి.) **3** కాబట్టి ప్రజలందరూ
పేర్లు నమోదు చేయించుకోవడానికి తమ సొంత
ఊళ్లకు వెళ్లారు. **4** యోసేపు[a] కూడా గలి
లయలోని నజరేతు నుండి బయల్దేరి యూద
యలో ఉన్న దావీదు నగరానికి అంటే బేత్లె
హేముకు[b] వెళ్లాడు. ఎందుకంటే అతను దావీదు
వంశస్థుడు. **5** అతను తాను పెళ్లిచేసుకున్న[c]
మరియను తీసుకొని పేరు నమోదు చేయించుకో
వడానికి వెళ్లాడు. అప్పుడు ఆమె నిండు గర్భిణి.[d]
**6** వాళ్లు అక్కడ ఉన్నప్పుడు, ఆమె బిడ్డను కనే
సమయం వచ్చింది. **7** ఆమె తన కుమారుణ్ణి,
అంటే మొట్టమొదటి బిడ్డను కన్నది.[e] ఆమె ఆ
బిడ్డను పొత్తిగుడ్డలతో చుట్టి, తాము ఉండడానికి
ఎక్కడా స్థలం* లేకపోవడంతో ఆ బిడ్డను పశు
వులు మేతమేసే తొట్టిలో పడుకోబెట్టింది.[f]

**8** అదే ప్రాంతంలో కొంతమంది గొర్రెల
కాపరులు రాత్రిపూట ఆరుబయట ఉండి
తమ మందల్ని కాస్తూ ఉన్నారు. **9** అప్పుడు
హఠాత్తుగా యెహోవా* దూత వాళ్ల ముందు
నిలబడ్డాడు. యెహోవా* మహిమ వాళ్ల
చుట్టూ ప్రకాశించింది. దాంతో వాళ్లు చాలా
భయపడిపోయారు. **10** అయితే ఆ దేవ
దూత వాళ్లతో ఇలా అన్నాడు: “భయపడకండి.
ఇదిగో! ప్రజలందరికీ గొప్ప సంతోషాన్ని తీసు
కొచ్చే శుభవార్తను నేను మీకు ప్రకటిస్తున్నాను.
**11** ఈ రోజు దావీదు నగరంలో[g] మీ
కోసం ఒక రక్షకుడు[h] పుట్టాడు, ఆయనే ప్రభు
వైన క్రీస్తు.[i] **12** ఆయన్ని మీరెలా గుర్తుపట్ట
వచ్చంటే, ఒక పసిబిడ్డ పొత్తిగుడ్డలతో చుట్ట
బడి పశువులు మేతమేసే తొట్టిలో పడుకొని
ఉంటాడు.” **13** ఉన్నట్టుండి, పరలోక సైన్యం
లోని చాలామంది దేవదూతలు[j] ఆ దేవదూతతో
పాటు కనిపించి దేవుణ్ణి ఇలా స్తుతిస్తూ ఉన్నారు:
**14** “అత్యున్నత స్థలాల్లో దేవునికి మహిమ,

**2:7** *లేదా “విడిది.”

**1వ అధ్యా.**
a 1రా 1:48, కీర్త 41:13, కీర్త 72:18, కీర్త 106:48
b కీర్త 111:9, లూకా 7:16
c కీర్త 132:17
d 1స 2:10
e యిర్మీ 23:5, దాని 9:24
f కీర్త 106:10
g ఆది 17:7, లేవీ 26:42, కీర్త 106:45, 46
h ఆది 22:15-18, కీర్త 105:8, 9, మీకా 7:20
i యెష 40:3, మలా 3:1, మత్త 3:3
j మార్కు 1:4
k కీర్త 107:10, యెష 9:2, మత్త 4:16

**2వ వరుస**

**2వ అధ్యా.**
a మత్త 1:16
b 1స 16:1, మీకా 5:2, మత్త 2:6
c లూకా 1:26, 27
d మత్త 1:18
e మత్త 1:25
f యెష 53:2
g 1స 20:6
h యెష 9:6
i అపొ 2:36, ఫిలి 2:11
j దాని 7:10, ప్రక 5:11

భూమ్మీద ఆయనకు ఇష్టమైన* మనుషులకు
శాంతి కలగాలి.”

15 ఆ దూతలు తమ దగ్గర నుండి పర
లోకానికి వెళ్లిపోగానే గొర్రెల కాపరులు, “ఎలా
గైనా సరే మనం బేత్లెహేముకు వెళ్లి, యెహోవా*
మనకు తెలియజేసినదాన్ని చూడాలి” అని ఒక
రితో ఒకరు చెప్పుకున్నారు. 16 వాళ్లు త్వరగా
వెళ్లి మరియను, యోసేపును, పశువుల
తొట్టిలో పడుకొని ఉన్న పసికందును చూశారు.
17 వాళ్లు ఆ బిడ్డను చూసినప్పుడు, ఆ బిడ్డ
గురించి దేవదూత తమతో చెప్పిన మాటల్ని
తెలియజేశారు. 18 ఆ గొర్రెల కాపరులు
చెప్పింది విన్నవాళ్లంతా చాలా ఆశ్చర్యపోయారు.
19 అయితే మరియ ఆ మాటలన్నిటినీ మన
సులో దాచుకొని, వాటి గురించి ధ్యానించడం
మొదలుపెట్టింది.[a] 20 గొర్రెల కాపరులు
తాము చూసినవన్నీ, విన్నవన్నీ దేవుడు తమకు
తెలియజేసినట్టే ఉండడంతో దేవుణ్ణి మహిమ
పరుస్తూ, ఘనపరుస్తూ తిరిగెళ్లిపోయారు.

21 ఎనిమిది రోజుల తర్వాత ఆ బిడ్డకు
సున్నతి చేయించే సమయం వచ్చినప్పుడు,[b]
ఆయనకు యేసు అని పేరు పెట్టారు.
మరియ గర్భవతి కాకముందు దేవదూత చెప్పిన
పేరు అదే.[c]

22 అంతేకాదు, మోషే ధర్మశాస్త్రం ప్రకారం
వాళ్లు శుద్ధి చేసుకునే సమయం వచ్చినప్పుడు,[d]
యోసేపు మరియలు ఆయన్ని యెహోవాకు*
చూపించడానికి యెరూషలేముకు తీసుకొచ్చారు.
23 ఎందుకంటే, “మొట్టమొదట పుట్టిన ప్రతీ
మగబిడ్డ యెహోవాకు* చెందాలి” అని
యెహోవా* ధర్మశాస్త్రంలో రాయబడి ఉంది.[e]
24 అంతేకాదు, “ఒక జత గువ్వల్ని గానీ
రెండు పావురం పిల్లల్ని గానీ అర్పించాలి” అని
యెహోవా* ధర్మశాస్త్రంలో చెప్పబడినట్టే[f] వాళ్లు
బలి అర్పించారు.

25 ఇదిగో! యెరూషలేములో సుమెయోను
అనే ఒకతను ఉండేవాడు. అతను నీతిమం
తుడు, దైవభక్తి గలవాడు. దేవుడు ఇశ్రాయే
లీయుల్ని రక్షించే సమయం కోసం[g] అతను ఎదు
రుచూస్తూ ఉండేవాడు. పవిత్రశక్తి అతని
మీద ఉండేది. 26 అంతేకాదు, యెహోవా*
అభిషేకించిన వ్యక్తిని# చూసేవరకు అతను
చనిపోడని దేవుడు పవిత్రశక్తి ద్వారా అత
నికి బయల్పర్చాడు. 27 పవిత్రశక్తి నిర్దేశంతో
అప్పుడతను ఆలయం లోపలికి వచ్చాడు. ధర్మ
శాస్త్రం కోరినట్టు చేయడానికి యేసు తల్లి
దండ్రులు పసివాడైన యేసును ఆలయంలోకి
తీసుకొచ్చినప్పుడు[a] 28 అతను ఆ బిడ్డను
చేతుల్లోకి తీసుకొని, దేవుణ్ణి ఇలా స్తుతించాడు:
29 “సర్వోన్నత ప్రభువా, ఇప్పుడు నువ్వు నీ
మాట ప్రకారం నీ దాసుణ్ణి మనశ్శాంతితో వెళ్లి
పోనిస్తున్నావు.*[b] 30 ఎందుకంటే నా కళ్లు నీ
రక్షణ మార్గాన్ని చూశాయి.[c] 31 ఆ మార్గాన్ని
అన్నిదేశాల ప్రజల కళ్లముందు నువ్వు సిద్ధం
చేశావు.[d] 32 ఆయన, దేశాల మీదున్న ముసు
గును తీసేసే వెలుగుగా,[e] నీ ప్రజలైన ఇశ్రా
యేలీయులకు మహిమగా ఉన్నాడు.” 33 ఆ
బిడ్డ గురించి సుమెయోను చెప్తున్న మాటల్ని విని
ఆయన తల్లిదండ్రులు ఆశ్చర్యపోతూ ఉన్నారు.
34 అంతేకాదు, సుమెయోను వాళ్లను దీవించి,
ఆ బిడ్డ తల్లి మరియతో ఇలా అన్నాడు: “ఇదిగో!
ఈయన వల్ల కొంతమంది ఇశ్రాయేలీయులు
పడిపోతారు,[f] ఇంకొంతమంది లేస్తారు.[g] తాను
ఈయనకు తోడుగా ఉన్నానని దేవుడు గుర్తులు*
చూపించినా, చాలామంది ఈయనకు వ్యతిరే
కంగా మాట్లాడతారు.[h] 35 దానివల్ల చాలా
మంది హృదయాల్లోని ఆలోచనలు బయటపడ
తాయి. ఇక నీ విషయానికొస్తే, నీలో నుండి ఒక
పొడవాటి ఖడ్గం దూసుకుపోతుంది.”[i]

36 అక్కడ అన్న అనే ఒక ప్రవక్త్రి ఉండేది.
ఆమె ఆషేరు గోత్రానికి చెందిన పనూయేలు
కూతురు. ఆమె చాలా వృద్ధురాలు. పెళ్లయి ఏడు
సంవత్సరాలు భర్తతో కాపురం చేసిన తర్వాత
37 ఆమె విధవరాలైంది. ఇప్పుడు ఆమెకు 84
ఏళ్లు. ఆమె మానకుండా ఆలయానికి వెళ్తూ, ఉప
వాసం ఉంటూ, పట్టుదలతో ప్రార్థిస్తూ రాత్రింబ
గళ్లు పవిత్రసేవ చేస్తూ ఉండేది. 38 ఆ సమ
యంలోనే ఆమె వాళ్ల దగ్గరికి వచ్చి దేవునికి

**2వ అధ్యా.**
a లూకా 2:51
b ఆది 17:10, 12; లేవీ 12:2, 3
c మత్త 1:20, 21; లూకా 1:30, 31
d లేవీ 12:2, 4
e నిర్గ 13:2, 12; నిర్గ 22:29; సం 3:13; సం 8:17
f లేవీ 12:6, 8
g యెష 40:1; యెష 49:13

**2వ వరుస**
a లేవీ 12:6, 7
b ఆది 46:30
c యెష 52:10; లూకా 3:4, 6; అపొ 4:12
d యెష 40:5
e యెష 9:2; యెష 11:10; యెష 42:6; యెష 49:6; మత్త 4:16; అపొ 13:47; అపొ 26:23
f యెష 8:14
g 1కొ 1:23, 24
h అపొ 28:22; 1పే 2:7, 8
i యోహా 19:25

2:14 *లేదా “ఆయన ఆమోదించే.” 2:15, 22-24, 26 *అనుబంధం A5 చూడండి.
2:26 #అక్ష., “క్రీస్తును.” 2:29 *లేదా “చనిపోనిస్తున్నావు.” 2:34 *అక్ష., “సూచన.”

కృతజ్ఞతలు చెప్పడం, అలాగే యెరూషలేము
విడుదల కోసం ఎదురుచూస్తున్న[a] వాళ్లందరితో
ఆ బిడ్డ గురించి మాట్లాడడం మొదలుపెట్టింది.
39 వాళ్లు యెహోవా* ధర్మశాస్త్రం ప్రకారం
అన్నీ చేసిన తర్వాత[b] గలిలయలో ఉన్న తమ
సొంతూరు నజరేతుకు తిరిగెళ్లారు.[c] 40 ఆ
చిన్న బిడ్డ ఎదుగుతూ బలంగా, తెలివిగలవా
డిగా తయారౌతున్నాడు; దేవుని దయ ఆయన
మీద అలాగే కొనసాగింది.[d]

41 ఆయన తల్లిదండ్రులు పస్కా పండుగ
కోసం ప్రతీ సంవత్సరం యెరూషలేముకు వెళ్లే
వాళ్లు.[e] 42 ఆయనకు 12 ఏళ్లు ఉన్నప్పుడు,
వాళ్లు ఎప్పటిలాగే పండుగకు వెళ్లారు.[f]
43 పండుగ రోజులు పూర్తయి వాళ్లు తిరిగెళ్తు
న్నప్పుడు, బాలుడైన యేసు యెరూషలేములోనే
ఉండిపోయాడు, అయితే ఆయన తల్లిదండ్రులు
ఆ విషయం గమనించుకోలేదు. 44 ఆయన
తమతో కలిసి ప్రయాణిస్తున్న గుంపులోనే ఉన్నా
డని అనుకుంటూ వాళ్లు ఒక రోజంతా ప్రయాణం
చేశారు. తర్వాత తమ బంధువుల్లో, తెలిసిన
వాళ్లలో ఆయన కోసం వెతకడం మొదలుపెట్టారు.
45 ఆయన కనిపించకపోయే సరికి వాళ్లు మళ్లీ
యెరూషలేముకు వచ్చి ఆయన కోసం అన్ని
చోట్లా వెతికారు. 46 మూడు రోజుల తర్వాత
ఆయన వాళ్లకు ఆలయంలో కనిపించాడు. అక్కడ
ఆయన బోధకుల మధ్య కూర్చొని వాళ్లు చెప్పేది
వింటూ, వాళ్లను ప్రశ్నలు అడుగుతూ ఉన్నాడు.
47 ఆయన మాటలు వింటున్న వాళ్లందరూ
ఆయన అవగాహనను, ఆయన చెప్తున్న జవా
బుల్ని చూసి చాలా ఆశ్చర్యపోతూ ఉన్నారు.[g]
48 ఆయన తల్లిదండ్రులు ఆయన్ని చూసి
నప్పుడు అవాక్కయ్యారు. అప్పుడు వాళ్ల అమ్మ
ఆయనతో, “బాబూ, నువ్వెందుకు ఇలా చేశావు?
ఇదిగో నేను, మీ నాన్న ఎంతో ఆందోళనతో నీ
కోసం వెతుకుతూ ఉన్నాం” అంది. 49 అయితే
ఆయన వాళ్లతో, “మీరెందుకు నా కోసం వెతు
కుతున్నారు? నేను నా తండ్రి మందిరంలో*[h]
ఉండాలని మీకు తెలీదా?” అన్నాడు. 50 కానీ
ఆయన ఏమంటున్నాడో వాళ్లకు అర్థంకాలేదు.

51 తర్వాత ఆయన వాళ్లతో పాటు నజరే
తుకు వెళ్లి, అన్నివేళలా వాళ్లకు లోబడి
ఉన్నాడు.[a] అంతేకాదు, వాళ్లమ్మ ఈ మాటలన్ని
టినీ జాగ్రత్తగా తన హృదయంలో దాచుకుంది.[b]
52 యేసు పెరిగి పెద్దవాడౌతూ, ఇంకా తెలి
విగలవాడిగా తయారౌతున్నాడు; అంతకంతకూ
దేవుని దయను, మనుషుల దయను పొందుతూ
ఉన్నాడు.

3 తిబెరి కైసరు పరిపాలనలోని 15వ సంవ
త్సరంలో, యూదయకు పొంతి పిలాతు
అధిపతిగా ఉన్నప్పుడు; గలిలయ ప్రాంతానికి
హేరోదు,*[c] ఇతూరయ-త్రకోనీతి ప్రాంతాలకు
అతని సహోదరుడు ఫిలిప్పు, అబిలేనే ప్రాంతా
నికి లుసానియ పరిపాలకులుగా# ఉన్నప్పుడు;
2 అన్న ముఖ్య యాజకుడిగా, కయప ప్రధాన
యాజకుడిగా ఉన్న రోజుల్లో,[d] ఎడారిలో* ఉన్న[e]
జెకర్యా కుమారుడైన యోహాను దగ్గరికి దేవుని
వాక్యం వచ్చింది.[f]

3 కాబట్టి అతను యొర్దాను చుట్టుపక్కల
ప్రాంతాల్లోకి వెళ్లి, పాపక్షమాపణ కోసం పశ్చాత్తా
పానికి గుర్తుగా బాప్తిస్మం తీసుకోమని ఆ ప్రాంతా
లన్నిట్లో ప్రకటిస్తూ ఉన్నాడు.[g] 4 ఎందుకంటే,
యెషయా ప్రవక్త పుస్తకంలో ఇలా రాసి ఉంది:
“ఎడారిలో ఒక వ్యక్తి# ఇలా అరుస్తున్నాడు:
‘యెహోవా* మార్గాన్ని సిద్ధం చేయండి! ఆయన
దారుల్ని ఖాళీగా ఉంచండి.[h] 5 ప్రతీ లోయను
పూడ్చాలి; ప్రతీ పర్వతాన్ని, కొండను చదును
చేయాలి. వంకరగా ఉన్న దారులు తిన్నగా
అవ్వాలి, గరుకుగా ఉన్న దారులు నున్నగా
అవ్వాలి. 6 మనుషులందరూ దేవుని రక్ష
ణను* చూస్తారు.’ ”[i]

7 కాబట్టి తన దగ్గర బాప్తిస్మం తీసుకోవ
డానికి వస్తున్న ప్రజలతో అతను ఇలా అనేవాడు:
“సర్పసంతానమా, రాబోయే ఉగ్రతను తప్పిం
చుకోమని ఎవరు మిమ్మల్ని హెచ్చరించారు?[j]
8 కాబట్టి పశ్చాత్తాపపడ్డారని చూపించే పనులు
చేయండి. ‘అబ్రాహాము మా తండ్రి’ అని అను
కోకండి. ఎందుకంటే నేను మీతో చెప్తున్నాను,

2:39; 3:4 *అనుబంధం A5 చూడండి. 2:49 *అక్ష., “ఇంట్లో.”

3:1 *అంటే, హేరోదు అంతిప. పదకోశం చూడండి. #లేదా “చతుర్థాధిపతులుగా.” 3:2 *పదకోశం చూడండి. 3:4 #అక్ష., “వ్యక్తి స్వరం.” 3:6 *లేదా “రక్షణ మార్గాన్ని.”

2వ అధ్యా.
a యెష 52:9; మార్కు 15:43; లూకా 2:25
b లేవీ 12:6
c మత్త 2:23; లూకా 1:26
d లూకా 2:52
e నిర్గ 23:14, 15; ద్వితీ 16:16
f నిర్గ 34:23
g కీర్త 119:99; మత్త 7:28; మార్కు 1:22; యోహా 7:15
h యోహా 2:16

2వ వరుస
a నిర్గ 20:12; ద్వితీ 5:16; ఎఫె 6:1; కొలొ 3:20
b లూకా 2:19

3వ అధ్యా.
c మత్త 14:1; లూకా 23:6, 7
d మత్త 26:57; యోహా 18:13; యోహా 18:24; అపొ 4:5, 6
e లూకా 1:80
f యోహా 1:6
g మత్త 3:1, 2; మార్కు 1:4; లూకా 1:76, 77
h మత్త 3:3; మార్కు 1:3; యోహా 1:23
i యెష 40:3-5; లూకా 2:30; అపొ 28:28
j మత్త 3:7-10; మత్త 23:33

దేవుడు ఈ రాళ్ల నుండి అబ్రాహాముకు పిల్లల్ని
పుట్టించగలడు. 9 నిజానికి, చెట్లను వేళ్లదగ్గర
నుండి నరకడానికి గొడ్డలి సిద్ధంగా ఉంది. మంచి
ఫలాలు ఫలించని ప్రతీ చెట్టు నరకబడి, అగ్నిలో
వేయబడుతుంది.”[a]

10 అప్పుడు ప్రజలు అతన్ని, “మరైతే మేమేం
చేయాలి?” అని అడిగేవాళ్లు. 11 దానికి
అతను, “రెండు వస్త్రాలు* ఉన్న వ్యక్తి, ఒక్క
వస్త్రం కూడా లేని వ్యక్తికి ఒక వస్త్రం ఇవ్వాలి.
ఆహారం ఉన్న వ్యక్తి కూడా అలాగే చేయాలి” అని
చెప్పేవాడు.[b] 12 పన్ను వసూలుచేసే వాళ్లు
కూడా బాప్తిస్మం తీసుకోవడానికి అతని దగ్గరికి
వచ్చి,[c] “బోధకుడా, మేమేం చేయాలి?” అని అడి
గేవాళ్లు. 13 అతను, “వసూలు చేయాల్సిన
దానికన్నా ఎక్కువ పన్ను వసూలు చేయకండి”
అని వాళ్లకు చెప్పేవాడు.[d] 14 అంతేకాదు సైని
కులు కూడా, “మేమేం చేయాలి?” అని అతన్ని
అడిగేవాళ్లు. అతను, “ఎవర్నీ దోచుకోకండి,
ఎవరి మీదా అన్యాయంగా నేరం మోపకండి.[e]
మీకు వచ్చే జీతంతో తృప్తిపడండి” అని వాళ్లకు
చెప్పేవాడు.

15 అప్పట్లో ప్రజలు క్రీస్తు కోసం ఎదురు
చూస్తూ యోహాను గురించి, “బహుశా ఈయనే
క్రీస్తు అయ్యుంటాడా?” అని తమ హృదయాల్లో
ఆలోచించుకుంటూ ఉన్నారు.[f] 16 కాబట్టి
యోహాను వాళ్లందరితో ఇలా చెప్పాడు: “నేనైతే
మీకు నీళ్లతో బాప్తిస్మం ఇస్తున్నాను. అయితే నా
కన్నా బలవంతుడు వస్తున్నాడు. ఆయన చెప్పుల
తాడు విప్పడానికి కూడా నేను అర్హుణ్ణి కాదు.[g]
ఆయన మీకు పవిత్రశక్తితో, అగ్నితో బాప్తిస్మం
ఇస్తాడు.[h] 17 తూర్పారబట్టే పార* ఆయన
చేతిలో ఉంది, ఆయన తన కళ్లాన్ని# పూర్తిగా
శుభ్రం చేసి గోధుమల్ని గోదాములో సమకూ
రుస్తాడు, పొట్టును మాత్రం ఆరని మంటల్లో
కాల్చేస్తాడు.”

18 అంతేకాదు, అతను ఇంకా చాలా విధాల్లో
ప్రజల్ని ప్రోత్సహించాడు, వాళ్లకు మంచివార్త
ప్రకటిస్తూ వచ్చాడు. 19 అయితే యోహాను
గలిలయ పరిపాలకుడైన హేరోదును అతని
సహోదరుడి భార్య హేరోదియ విషయంలో,
అలాగే అతను చేసిన చెడు పనులన్నిటి
విషయంలో గద్దించాడు. 20 దాంతో హేరోదు
యోహానును చెరసాలలో వేయించి[a] ఇంకో చెడ్డ
పని చేశాడు.

21 ప్రజలందరూ బాప్తిస్మం తీసుకుంటు
న్నప్పుడు, యేసు కూడా బాప్తిస్మం తీసు
కున్నాడు.[b] ఆయన ప్రార్థిస్తున్నప్పుడు, ఆకాశం
తెరుచుకుంది.[c] 22 పవిత్రశక్తి పావురం
రూపంలో ఆయన మీదికి దిగివచ్చింది. ఆకాశం
నుండి ఒక స్వరం ఇలా వినిపించింది: “నువ్వు నా
ప్రియ కుమారుడివి; నిన్ను చూసి నేను సంతో
షిస్తున్నాను.”*[d]

23 యేసు[e] తన పరిచర్య మొదలుపెట్టి
నప్పుడు ఆయనకు దాదాపు 30 ఏళ్లు.[f] ప్రజలు
అనుకున్నదాని ప్రకారం ఆయన

యోసేపు కుమారుడు,[g]
యోసేపు హేలీ కుమారుడు,
24 హేలీ మత్తతు కుమారుడు,
మత్తతు లేవి కుమారుడు,
లేవి మెల్కీ కుమారుడు,
మెల్కీ యన్న కుమారుడు,
యన్న యోసేపు కుమారుడు,
25 యోసేపు మత్తతీయ కుమారుడు,
మత్తతీయ ఆమోసు కుమారుడు,
ఆమోసు నాహోము కుమారుడు,
నాహోము ఎస్లి కుమారుడు,
ఎస్లి నగ్గయి కుమారుడు,
26 నగ్గయి మయతు కుమారుడు,
మయతు మత్తతీయ కుమారుడు,
మత్తతీయ సిమియ కుమారుడు,
సిమియ యోశేఖు కుమారుడు,
యోశేఖు యోదా కుమారుడు,
27 యోదా యోహన్న కుమారుడు,
యోహన్న రేసా కుమారుడు,
రేసా జెరుబ్బాబెలు[h] కుమారుడు,
జెరుబ్బాబెలు షయల్తీయేలు[i]
కుమారుడు,
షయల్తీయేలు నేరి కుమారుడు,

3:11 *లేదా “అదనపు వస్త్రం.” 3:17 *ధాన్యాన్ని, పొట్టును వేరుచేయడానికి ఉపయోగించే పనిముట్టు. #పదకోశం చూడండి.

3:22 *అక్ష., “నేను నిన్ను ఆమోదించాను.”

3వ అధ్యా.
a మత్త 7:19
b 1తి 6:18 యాకో 2:15, 16 1యో 3:17
c మత్త 21:32 లూకా 7:29
d లూకా 19:8
e నిర్గ 23:1, 7 లేవీ 19:11
f యోహా 1:25
g యోహా 1:26, 27
h మత్త 3:11, 12 మార్కు 1:7, 8 అపొ 2:1, 4

2వ వరుస
a మత్త 14:3-5 మార్కు 6:17-20
b మత్త 3:13
c మత్త 3:16 మార్కు 1:9, 10
d కీర్త 2:7 మత్త 3:17 మత్త 17:5 మార్కు 1:11 యోహా 1:32-34
e మత్త 1:1-17
f సం 4:2, 3
g మత్త 1:16 మత్త 13:55 లూకా 4:22 యోహా 6:42
h ఎజ్రా 3:2
i 1ది 3:17 మత్త 1:12

28 నేరి మెల్కీ కుమారుడు,
మెల్కీ అద్ది కుమారుడు,
అద్ది కోసాము కుమారుడు,
కోసాము ఎల్మదాము కుమారుడు,
ఎల్మదాము ఏరు కుమారుడు,
29 ఏరు యేసు కుమారుడు,
యేసు ఎలీయెజెరు కుమారుడు,
ఎలీయెజెరు యోరీము కుమారుడు,
యోరీము మత్తతు కుమారుడు,
మత్తతు లేవి కుమారుడు,
30 లేవి సుమెయోను కుమారుడు,
సుమెయోను యూదా కుమారుడు,
యూదా యోసేపు కుమారుడు,
యోసేపు యోనాము కుమారుడు,
యోనాము ఎల్యాకీము కుమారుడు,
31 ఎల్యాకీము మెలెయా కుమారుడు,
మెలెయా మెన్నా కుమారుడు,
మెన్నా మత్తతా కుమారుడు,
మత్తతా నాతాను[a] కుమారుడు,
నాతాను దావీదు[b] కుమారుడు,
32 దావీదు యెష్షయి[c] కుమారుడు,
యెష్షయి ఓబేదు[d] కుమారుడు,
ఓబేదు బోయజు[e] కుమారుడు,
బోయజు శల్మాను[f] కుమారుడు,
శల్మాను నయస్సోను[g] కుమారుడు,
33 నయస్సోను అమ్మీనాదాబు కుమారుడు,
అమ్మీనాదాబు అర్నీ* కుమారుడు,
అర్నీ ఎస్రోను కుమారుడు,
ఎస్రోను పెరెసు[h] కుమారుడు,
పెరెసు యూదా[i] కుమారుడు,
34 యూదా యాకోబు[j] కుమారుడు,
యాకోబు ఇస్సాకు[k] కుమారుడు,
ఇస్సాకు అబ్రాహాము[l] కుమారుడు,
అబ్రాహాము తెరహు[m] కుమారుడు,
తెరహు నాహోరు[n] కుమారుడు,
35 నాహోరు సెరూగు[o] కుమారుడు,
సెరూగు రయూ[p] కుమారుడు,
రయూ పెలెగు[a] కుమారుడు,
పెలెగు హెబెరు[b] కుమారుడు,
హెబెరు షేలహు[c] కుమారుడు,
36 షేలహు కేయినాను కుమారుడు,
కేయినాను అర్పక్షదు[d] కుమారుడు,
అర్పక్షదు షేము[e] కుమారుడు,
షేము నోవహు[f] కుమారుడు,
నోవహు లెమెకు[g] కుమారుడు,
37 లెమెకు మెతూషెల[h] కుమారుడు,
మెతూషెల హనోకు కుమారుడు,
హనోకు యెరెదు[i] కుమారుడు,
యెరెదు మహలలేలు[j] కుమారుడు,
మహలలేలు కేయినాను[k] కుమారుడు,
38 కేయినాను ఎనోషు[l] కుమారుడు,
ఎనోషు షేతు[m] కుమారుడు,
షేతు ఆదాము[n] కుమారుడు,
ఆదాము దేవుని కుమారుడు.

4 తర్వాత యేసు పవిత్రశక్తితో నిండిపోయి
యొర్దాను నది దగ్గర నుండి వెళ్లిపోయాడు.
పవిత్రశక్తి ఆయన్ని ఎడారిలోకి నడిపించింది.[o]
2 ఆయన ఎడారిలో 40 రోజులు ఉన్నాడు.
అక్కడ అపవాది ఆయన్ని ప్రలోభపెట్టడానికి
ప్రయత్నించాడు.[p] ఆ రోజుల్లో ఆయన ఏమీ తిన
లేదు కాబట్టి ఆ 40 రోజులు ముగిశాక ఆయనకు
బాగా ఆకలేసింది. 3 అప్పుడు అపవాది ఆయ
నతో, "నువ్వు దేవుని కుమారుడివైతే, ఈ రాయిని
రొట్టెగా మారమని ఆజ్ఞాపించు" అన్నాడు.
4 అయితే యేసు అపవాదితో, "'మనిషి రొట్టె
వల్ల మాత్రమే జీవించకూడదు' అని రాయబడి
ఉంది" అన్నాడు.[q]

5 అపవాది ఆయన్ని ఒక ఎత్తైన చోటికి తీసు
కెళ్లి, భూలోక రాజ్యాలన్నిటినీ ఒక్క క్షణంలో
ఆయనకు చూపించి[r] 6 ఆయనతో ఇలా
అన్నాడు: "ఈ అధికారం అంతటినీ, వాటి మహి
మను నేను నీకు ఇచ్చేస్తాను. ఎందుకంటే, అది
నాకు అప్పగించబడింది.[s] నేను దాన్ని ఎవరికి
ఇవ్వాలనుకుంటే వాళ్లకు ఇస్తాను. 7 కాబట్టి
నువ్వు ఒక్కసారి నన్ను పూజిస్తే, ఇక ఇవన్నీ
నీవే." 8 దానికి యేసు అపవాదితో, "'నీ
దేవుడైన యెహోవానే* నువ్వు ఆరాధించాలి.

3వ అధ్యా.
a 1ది 3:5
b 1స 16:13 1స 17:58
c యెష 11:1
d రూతు 4:17
e రూతు 4:13
f రూతు 4:21
g 1ది 2:11
h రూతు 4:18, 19 1ది 2:4, 5
i ఆది 29:35 1ది 2:1
j ఆది 25:26
k ఆది 21:2, 3
l 1ది 1:28
m ఆది 11:24 ఆది 11:26, 27
n ఆది 11:22
o ఆది 11:20
p ఆది 11:18

2వ వరుస
a ఆది 11:16
b ఆది 11:14
c ఆది 11:12
d ఆది 11:10
e ఆది 5:32
f ఆది 5:29
g ఆది 5:25
h ఆది 5:21
i ఆది 5:19
j ఆది 5:12, 16
k ఆది 5:9
l ఆది 4:26
m ఆది 5:7
n ఆది 5:1, 4 1ది 1:1

4వ అధ్యా.
o మత్త 4:1-4 మార్కు 1:12, 13
p హెబ్రీ 2:18
q ద్వితీ 8:3
r మత్త 4:8-10
s యోహా 12:31 యోహా 14:30 ఎఫె 2:2

3:33 *1 దినవృత్తాంతాలు 2:9; మత్తయి 1:3, 4లో ఉన్న "రాము" ఇతనే.

4:8 *అనుబంధం A5 చూడండి.

ఆయనకు మాత్రమే పవిత్రసేవ చేయాలి’ అని
రాయబడివుంది” అన్నాడు.[a]

9 తర్వాత అపవాది ఆయన్ని యెరూష
లేముకు తీసుకెళ్లి, ఆలయం గోడ* మీద నిల
బెట్టి ఆయనతో ఇలా అన్నాడు: “నువ్వు
దేవుని కుమారుడివైతే, ఇక్కడి నుండి కిందికి
దూకు.[b] 10 ఎందుకంటే, ‘నిన్ను కాపాడమని
ఆయన నీ గురించి తన దూతలకు ఆజ్ఞాపిస్తాడు’
అని రాయబడివుంది. 11 అంతేకాదు, ‘నీ
పాదానికి రాయి తగలకుండా వాళ్లు తమ చేతుల
మీద నిన్ను మోస్తారు.’ ”[c] 12 దానికి యేసు
అపవాదితో, “ ‘నువ్వు నీ దేవుడైన యెహోవాను*
పరీక్షించకూడదు’ అని చెప్పబడింది” అన్నాడు.[d]
13 ఆయన్ని ప్రలోభపెట్టడానికి ప్రయత్నించడం
పూర్తయ్యాక అపవాది ఇంకో మంచి అవకాశం
దొరికే వరకు ఆయన్ని విడిచి వెళ్లిపోయాడు.[e]

14 అప్పుడు యేసు పవిత్రశక్తి బలంతో గలి
లయకు తిరిగెళ్లాడు.[f] ఆయన గురించిన మంచి
నివేదికలు అక్కడున్న గ్రామాలన్నిటిలో వ్యాపిం
చాయి. 15 అంతేకాదు, ఆయన వాళ్ల సమాజ
మందిరాల్లో బోధించడం మొదలుపెట్టాడు,
అందరూ ఆయన గురించి గొప్పగా మాట్లాడు
కుంటూ ఉన్నారు.

16 తర్వాత ఆయన తాను పెరిగి పెద్దయిన
నజరేతుకు వచ్చి,[g] తన అలవాటు ప్రకారం
విశ్రాంతి రోజున* సమాజమందిరానికి వెళ్లి[h] లేఖ
నాలు చదవడానికి నిలబడ్డాడు. 17 అప్పుడు
ఆయనకు యెషయా ప్రవక్త గ్రంథపు చుట్ట
ఇవ్వబడింది. ఆయన దాన్ని తెరిచి, ఈ
మాటలు రాయబడివున్న చోటును కను
గొన్నాడు: 18 “యెహోవా* పవిత్రశక్తి నా
మీద ఉంది. ఎందుకంటే, పేదవాళ్లకు మంచి
వార్త ప్రకటించడానికి ఆయన నన్ను అభిషే
కించాడు. బందీలకు విడుదల కలుగుతుందని,
గుడ్డివాళ్లకు చూపు వస్తుందని ప్రకటించడా
నికి; అణచివేయబడిన వాళ్లను విడిపించడానికి
ఆయన నన్ను పంపించాడు.[i] 19 అంతేకాదు,
యెహోవా* అనుగ్రహ సంవత్సరం గురించి ప్రక
టించడానికి కూడా ఆయన నన్ను పంపిం
చాడు.”[a] 20 తర్వాత ఆయన ఆ గ్రంథపు
చుట్టను చుట్టేసి, దాన్ని అక్కడున్న సేవకుడికి
తిరిగిచ్చి కూర్చున్నాడు. ఆ సమాజమందిరంలో
ఉన్నవాళ్లందరూ రెప్పవాల్చకుండా ఆయన వైపే
చూస్తూ ఉన్నారు. 21 అప్పుడు ఆయన
వాళ్లతో ఇలా అన్నాడు: “ఇప్పుడు మీరు విన్న
లేఖనం ఈ రోజు నెరవేరింది.”[b]

22 దాంతో వాళ్లంతా ఆయన గురించి మంచిగా
మాట్లాడుకోవడం మొదలుపెట్టారు. వాళ్లు ఆయన
నోటి నుండి వస్తున్న దయగల మాటలకు[c]
ఆశ్చర్యపోతూ, “ఈయన యోసేపు కుమా
రుడే కదా?” అని చెప్పుకున్నారు.[d] 23 అప్పు
డాయన వాళ్లతో ఇలా అన్నాడు: “మీరు,
‘వైద్యుడా, నిన్ను నువ్వు బాగుచేసుకో’ అనే
సామెత చెప్పి, దాన్ని తప్పకుండా నాకు అన్వ
యిస్తారు. ‘కపెర్నహూములో[e] ఏమేం జరిగా
యని మేము విన్నామో వాటిని ఇక్కడ నీ సొంత
ఊరిలో కూడా చేయి’ అని నాతో అంటారు.”
24 తర్వాత ఆయన ఇలా అన్నాడు: “నేను
నిజంగా మీతో చెప్తున్నాను, ఏ ప్రవక్తకూ
సొంత ఊరిలో గౌరవం ఉండదు.[f] 25 నేను
చెప్పేది నమ్మండి: ఏలీయా రోజుల్లో మూడు
సంవత్సరాల ఆరు నెలలపాటు వర్షాలు లేక
దేశమంతటా గొప్ప కరువు వచ్చినప్పుడు[g]
ఇశ్రాయేలులో చాలామంది విధవరాళ్లు ఉన్నారు.
26 అయినా ఏలీయా వాళ్లలో ఏ ఒక్కరి దగ్గరికీ
పంపించబడలేదు, కానీ సీదోను దేశంలోని సారె
పతులో ఉన్న ఒక విధవరాలి దగ్గరికే పంపించ
బడ్డాడు.[h] 27 అంతేకాదు, ఎలీషా ప్రవక్త
రోజుల్లో ఇశ్రాయేలులో చాలామంది కుష్ఠు
రోగులు ఉన్నారు. అయినా వాళ్లలో ఏ
ఒక్కరూ శుద్ధులుగా చేయబడలేదు,* సిరియా
దేశస్థుడైన నయమాను మాత్రమే శుద్ధుడిగా
చేయబడ్డాడు.”[i] 28 సమాజమందిరంలో ఈ
విషయాలు వింటున్న వాళ్లందరూ కోపంతో ఊగి
పోయారు.[j] 29 కాబట్టి వాళ్లు లేచి ఆయన్ని
నగరం బయటికి తరిమి, తమ నగరం ఏ కొండ
మీదైతే కట్టబడిందో ఆ కొండ శిఖరానికి ఆయన్ని
తీసుకుపోయారు. అక్కడి నుండి ఆయన్ని తల
కిందులుగా కిందికి తోసేద్దామని అనుకున్నారు.

4:9 *లేదా “అన్నిటికన్నా ఎత్తైన చోటు.” 4:12, 18, 19 *అనుబంధం A5 చూడండి. 4:16 *లేదా “సబ్బాతు రోజున.”

4:27 *లేదా “బాగు చేయబడలేదు.”

**4వ అధ్యా.**
a నిర్గ 20:3; ద్వితీ 6:13; ద్వితీ 10:20
b మత్త 4:5-7
c కీర్త 91:11, 12
d ద్వితీ 6:16; 1కొ 10:9
e మత్త 4:11; హెబ్రీ 4:15
f మత్త 4:12; యోహా 4:3
g మత్త 2:23
h అపొ 17:1, 2
i మత్త 12:20

**2వ వరుస**
a యెష 61:1, 2
b మత్త 5:17
c కీర్త 45:2; యెష 50:4
d మత్త 13:54; మార్కు 6:2; యోహా 6:42
e మత్త 4:13
f మత్త 13:57; మార్కు 6:4; యోహా 4:44
g 1రా 18:1
h 1రా 17:9, 10
i 2రా 5:1, 14
j లూకా 2:34

30 కానీ ఆయన వాళ్ల మధ్య నుండి తప్పించుకొని తన దారిన వెళ్లిపోయాడు.[a]

31 తర్వాత ఆయన గలిలయలో ఉన్న కపెర్నహూము నగరానికి వెళ్లి, విశ్రాంతి రోజున వాళ్లకు బోధిస్తున్నాడు.[b] 32 ఆయన బోధించే తీరు చూసి వాళ్లు ఎంతో ఆశ్చర్యపోయారు,[c] ఎందుకంటే ఆయన అధికారంతో మాట్లాడాడు. 33 ఆ సమయంలో, అపవిత్ర దూత* పట్టిన ఒకతను ఆ సమాజమందిరంలో ఉన్నాడు. అతను ఇలా అరిచాడు:[d] 34 “నజరేయుడివైన యేసూ,[e] మాతో నీకేం పని? మమ్మల్ని నాశనం చేయడానికి వచ్చావా? నువ్వు ఎవరో నాకు బాగా తెలుసు, నువ్వు దేవుని పవిత్రుడివి!”[f] 35 అయితే యేసు ఆ అపవిత్ర దూతను గద్దిస్తూ, “మాట్లాడకుండా అతనిలో నుండి బయటికి రా!” అన్నాడు. దాంతో ఆ అపవిత్ర దూత అతన్ని వాళ్ల మధ్య కింద పడేసి, అతనికి ఏ హానీ చేయకుండా అతనిలో నుండి బయటికి వచ్చేశాడు. 36 దాంతో వాళ్లంతా ఆశ్చర్యపోయి, “ఈయన మాటలు చూడండి! ఈయన అధికారంతో, శక్తితో అపవిత్ర దూతల్ని ఆజ్ఞాపిస్తున్నాడు. వాళ్లు బయటికి వచ్చేస్తున్నారు!” అని చెప్పుకోవడం మొదలుపెట్టారు. 37 కాబట్టి ఆయన గురించిన వార్త ఆ చుట్టుపక్కల గ్రామాల్లో నలుమూలలా వ్యాపిస్తూ ఉంది.

38 సమాజమందిరం నుండి వచ్చేశాక ఆయన సీమోను ఇంటికి వెళ్లాడు. ఆ సమయంలో, సీమోను అత్త తీవ్రమైన జ్వరంతో బాధపడుతోంది. దాంతో వాళ్లు, ఆమెకు సహాయం చేయమని ఆయన్ని అడిగారు.[g] 39 కాబట్టి ఆయన ఆమె దగ్గర నిలబడి, వంగి ఆ జ్వరాన్ని గద్దించాడు; వెంటనే ఆ జ్వరం పోయింది. ఆ క్షణమే ఆమె లేచి వాళ్లకు సేవలు చేయడం మొదలుపెట్టింది.

40 అయితే సూర్యుడు అస్తమిస్తున్నప్పుడు, ప్రజలందరూ తమ ఇళ్లలో రకరకాల రోగాలతో బాధపడుతున్న వాళ్లను ఆయన దగ్గరికి తీసుకొచ్చారు. ఆయన వాళ్లలో ఒక్కొక్కరి మీద చేతులు ఉంచి వాళ్లను బాగుచేశాడు.[h] 41 అంతేకాదు, చాలామందిలో నుండి చెడ్డదూతలు* బయటికి వచ్చారు. వాళ్లు, “నువ్వు దేవుని కుమారుడివి” అంటూ బయటికి వచ్చారు.[a] కానీ ఆయన ఆ చెడ్డదూతల్ని గద్దించి మాట్లాడనివ్వలేదు.[b] ఎందుకంటే, ఆయనే క్రీస్తు అని ఆ చెడ్డదూతలకు తెలుసు.[c]

42 అయితే తెల్లవారినప్పుడు ఆయన అక్కడి నుండి బయల్దేరి, ఎవరూలేని చోటికి వెళ్లాడు.[d] అయితే ప్రజలు గుంపులుగుంపులుగా ఆయన కోసం వెతుక్కుంటూ ఆయన ఉన్న చోటికి వచ్చారు. వాళ్లు ఆయన్ని తమ దగ్గర నుండి వెళ్లిపోకుండా ఆపడానికి ప్రయత్నించారు. 43 కానీ ఆయన వాళ్లతో ఇలా అన్నాడు: “నేను మిగతా నగరాల్లో కూడా దేవుని రాజ్యం గురించిన మంచివార్తను ప్రకటించాలి. ఇందుకోసమే దేవుడు నన్ను పంపించాడు.”[e] 44 కాబట్టి ఆయన యూదయలో ఉన్న సమాజమందిరాల్లో ప్రకటిస్తూ వెళ్లాడు.

**5** ఒకసారి యేసు గెన్నేసరెతు సరస్సు*[f] దగ్గర దేవుని వాక్యాన్ని బోధిస్తున్నప్పుడు, చాలామంది ప్రజలు ఆయన చెప్పేది వింటూ ఆయన మీద పడుతూ ఉన్నారు. 2 యేసు సరస్సు ఒడ్డున రెండు పడవలు ఉండడం చూశాడు, జాలర్లు వాటిలో నుండి దిగి తమ వలలు కడుక్కుంటున్నారు.[g] 3 వాటిలో ఒక పడవ సీమోనుది. యేసు అందులోకి ఎక్కి, దాన్ని ఒడ్డు నుండి కాస్త దూరం లాగమని అతన్ని అడిగాడు. తర్వాత ఆయన పడవలో కూర్చొని, అందులో నుండే వాళ్లకు బోధించడం మొదలుపెట్టాడు. 4 ఆయన మాట్లాడడం పూర్తయ్యాక సీమోనుతో, “పడవను లోతుగా ఉన్న చోటికి తీసుకెళ్లి అక్కడ మీ వలలు వేయండి” అన్నాడు. 5 కానీ సీమోను, “బోధకుడా, మేము రాత్రంతా కష్టపడినా మాకు ఏమీ దొరకలేదు.[h] అయినా నువ్వు చెప్పావు కాబట్టి వలలు వేస్తాను” అన్నాడు. 6 వాళ్లు అలా వలలు వేసినప్పుడు చాలా చేపలు పడ్డాయి, దాంతో వాళ్ల వలలు పిగిలిపోసాగాయి.[i] 7 కాబట్టి వాళ్లు ఇంకో పడవలో ఉన్న తమ తోటి జాలర్లకు సైగ చేసి,

**4వ అధ్యా.**
a యోహా 8:59; యోహా 10:39
b మార్కు 1:21, 22
c మత్త 7:28; యోహా 7:46
d మార్కు 1:23-28
e మత్త 2:23
f మత్త 8:29; లూకా 4:41; లూకా 8:28; యాకో 2:19
g మత్త 8:14, 15; మార్కు 1:29-31
h మత్త 8:16, 17; మార్కు 1:32-34

**2వ వరుస**
a మత్త 8:28, 29; మార్కు 3:11
b అపొ 16:17, 18
c మార్కు 1:23-25; మార్కు 3:11, 12; లూకా 4:33-35
d మార్కు 1:35-38
e మత్త 4:23; లూకా 8:1

**5వ అధ్యా.**
f మత్త 4:18; మార్కు 1:16
g మత్త 4:21
h యోహా 21:3
i యోహా 21:6

4:33 *పదకోశంలో “చెడ్డదూతలు” చూడండి.

4:41 *పదకోశం చూడండి. 5:1 *అంటే, గలిలయ సముద్రం.

వచ్చి తమకు సహాయం చేయమన్నారు. వాళ్లు
వచ్చి రెండు పడవల నిండా చేపల్ని
నింపారు. దాంతో ఆ పడవలు మునిగిపోసా
గాయి. **8** అది చూసి సీమోను పేతురు యేసు
మోకాళ్ల ముందు పడి, "ప్రభువా, నేను పాపిని,
నన్ను విడిచివెళ్లు" అన్నాడు. **9** ఎందుకంటే,
తాము పట్టిన చేపల్ని చూసి అతను, అతనితో
ఉన్నవాళ్లు ఆశ్చర్యంతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు.
**10** సీమోను తోటి జాలర్లూ, జెబెదయి కుమా
రులూ అయిన యాకోబు, యోహాను[a] కూడా
ఆశ్చర్యపోయారు. అయితే యేసు సీమో
నుతో, "భయపడకు. ఇప్పటినుండి నువ్వు మను
షుల్ని పట్టే జాలరిగా ఉంటావు" అన్నాడు.[b]
**11** కాబట్టి వాళ్లు పడవల్ని ఒడ్డుకు లాగి, అన్నీ
విడిచిపెట్టి ఆయన్ని అనుసరించారు.[c]

**12** ఇంకో సందర్భంలో ఆయన ఆ నగరాల్లో
ఒకదానిలో ఉన్నప్పుడు, ఇదిగో! ఒంటి నిండా
కుష్ఠు ఉన్న ఒక వ్యక్తి అక్కడ ఉన్నాడు. అతను
యేసును చూసినప్పుడు సాష్టాంగపడి, "ప్రభువా,
నీకు ఇష్టమైతే, నన్ను శుద్ధుడిగా చేయగలవు"
అని ఆయన్ని వేడుకున్నాడు.[d] **13** కాబట్టి
ఆయన చెయ్యి చాపి, అతన్ని ముట్టుకుని, "నాకు
ఇష్టమే! శుద్ధుడివి అవ్వు" అన్నాడు. వెంటనే
అతని కుష్ఠురోగం పోయింది.[e] **14** తర్వాత
ఆయన దీని గురించి ఎవరికీ చెప్పొద్దని అతనికి
ఆజ్ఞాపించి, "అయితే వెళ్లి యాజకునికి కనిపించి,
నువ్వు శుద్ధుడివి అయినందుకు మోషే ధర్మ
శాస్త్రంలో చెప్పినట్టు ఒక అర్పణను అర్పించు.[f]
ఇది వాళ్లకు సాక్ష్యంగా ఉంటుంది" అన్నాడు.[g]
**15** ఆయన గురించిన వార్త అంతటా వ్యాపిస్తూ
ఉండడంతో ఆయన చెప్పేది వినడానికి, బాగవ్వ
డానికి చాలామంది వచ్చేవాళ్లు.[h] **16** అయితే,
ఆయన ప్రార్థించడం కోసం తరచూ ఎడారి
ప్రాంతానికి వెళ్లేవాడు.

**17** అలా ఒకరోజు ఆయన బోధిస్తున్నప్పుడు
గలిలయ, యూదయ గ్రామాలన్నిటిలో నుండి,
యెరూషలేము నుండి వచ్చిన పరిసయ్యులు,
ధర్మశాస్త్ర బోధకులు అక్కడ కూర్చొని ఉన్నారు.
బాగుచేయడానికి యెహోవా* శక్తి ఆయనకు
తోడుగా ఉంది.[i] **18** అప్పుడు ఇదిగో! పక్ష
వాతం వచ్చిన ఒక వ్యక్తిని కొంతమంది
మంచం* మీద మోసుకొచ్చారు. వాళ్లు అతన్ని
లోపలికి తీసుకొచ్చి యేసు ముందు ఉంచాలను
కున్నారు.[a] **19** ఆ ఇల్లు జనంతో కిటకిటలా
డుతున్నందువల్ల వాళ్లు అతన్ని లోపలికి తీసుకు
రాలేక, ఆ ఇంటి పైకప్పు మీదికి ఎక్కి,
పెంకులు తీసేసి, పక్షవాతం ఉన్న వ్యక్తిని
మంచంతో* పాటు సరిగ్గా ఆయన ముందు
దించారు. **20** వాళ్ల విశ్వాసాన్ని చూసినప్పుడు
యేసు అతనితో, "నీ పాపాలు క్షమించబడ్డాయి!"
అన్నాడు.[b] **21** అప్పుడు శాస్త్రులు, పరి
సయ్యులు "దేవుణ్ణి దూషిస్తున్న ఇతను ఎవరు?
పాపాల్ని క్షమించే అధికారం దేవునికి తప్ప ఇంకె
వరికి ఉంది?"[c] అని ఆలోచించడం మొదలు
పెట్టారు. **22** అయితే యేసు వాళ్ల ఆలోచనను
పసిగట్టి వాళ్లతో ఇలా అన్నాడు: "మీరు మన
సులో ఏమి ఆలోచిస్తున్నారు? **23** 'నీ పాపాలు
క్షమించబడ్డాయి' అని చెప్పడం తేలికా? 'లేచి,
నడువు' అని చెప్పడం తేలికా? **24** అయితే,
భూమ్మీద పాపాలు క్షమించే అధికారం మానవ
కుమారునికి* ఉందని మీరు తెలుసుకోవాలని
..." తర్వాత ఆయన పక్షవాతం ఉన్న వ్యక్తితో,
"నేను నీతో చెప్తున్నాను, లేచి, నీ మంచం తీసు
కొని మీ ఇంటికి వెళ్లు" అన్నాడు.[d] **25** దాంతో
అతను వాళ్ల ముందు లేచి నిలబడి, తాను
అప్పటివరకు పడుకొని ఉన్న మంచాన్ని తీసు
కొని దేవుణ్ణి మహిమపరుస్తూ తన ఇంటికి వెళ్లి
పోయాడు. **26** అప్పుడు వాళ్లంతా ఆశ్చర్యంలో
మునిగిపోయి దేవుణ్ణి మహిమపర్చడం మొదలు
పెట్టారు. అంతేకాదు వాళ్లు చాలా భయపడి,
"ఇలాంటివి మనం ఎప్పుడూ చూడలేదే!" అని
అనుకున్నారు.

**27** తర్వాత ఆయన అక్కడి నుండి వెళ్తూ,
పన్ను వసూలుచేసే కార్యాలయంలో కూర్చున్న
లేవి* అనే పన్ను వసూలుచేసే వ్యక్తిని
చూసి అతనితో, "వచ్చి, నన్ను అనుసరించు"
అన్నాడు.[e] **28** అప్పుడు అతను లేచి, అన్నీ
విడిచిపెట్టి ఆయన్ని అనుసరించాడు. **29** ఆ

**5వ అధ్యా.**
a మత్త 4:21; మార్కు 1:19
b మత్త 4:19; మార్కు 1:17
c మత్త 4:20; మత్త 6:33; మత్త 19:27; మార్కు 1:20; లూకా 18:28; ఫిలి 3:8
d మత్త 8:2; మార్కు 1:40-45
e మత్త 8:3; మార్కు 1:41
f లేవీ 14:2-4; లేవీ 14:10, 20
g మత్త 8:4
h మత్త 4:24, 25; మార్కు 3:7, 8; యోహా 6:2
i మార్కు 2:1, 2

**2వ వరుస**
a మత్త 9:2; మార్కు 2:3-12
b మత్త 9:2-8
c కీర్త 103:2, 3; కీర్త 130:3, 4; యెష 43:25
d యోహా 5:6-9
e మత్త 9:9; మార్కు 2:14

**5:17** *అనుబంధం A5 చూడండి.

**5:18, 19** *రోగుల్ని మోసుకెళ్లే చిన్న పరుపు. **5:24** *యేసు తన గురించి చెప్పడానికే ఈ పదం వాడాడు. పదకోశం చూడండి. **5:27** *ఇది మత్తయికి ఇంకో పేరు.

తర్వాత లేవి తన ఇంట్లో యేసు కోసం గొప్ప విందు ఏర్పాటు చేశాడు. చాలామంది పన్ను వసూలుచేసే వాళ్లు, ఇతరులు వాళ్లతో కలిసి భోంచేస్తున్నారు.[a] **30** అది చూసి పరిసయ్యులు, వాళ్ల శాస్త్రులు, "మీరు ఎందుకు పన్ను వసూలుచేసే వాళ్లతో, పాపులతో కలిసి భోంచేస్తున్నారు?" అంటూ యేసు శిష్యుల మీద సణుక్కున్నారు.[b] **31** అప్పుడు యేసు వాళ్లతో ఇలా అన్నాడు: "ఆరోగ్యంగా ఉన్నవాళ్లకు వైద్యుడు అవసరంలేదు, రోగులకే అవసరం.[c] **32** నేను నీతిమంతుల్ని పిలవడానికి రాలేదు కానీ పశ్చాత్తాపపడమని పాపుల్ని పిలవడానికే వచ్చాను."[d]

**33** వాళ్లు యేసుతో, "యోహాను శిష్యులు, పరిసయ్యుల శిష్యులు తరచూ ఉపవాసం ఉంటారు, పట్టుదలగా ప్రార్థనలు చేస్తారు. కానీ నీ శిష్యులు తింటారు, తాగుతారు" అని అన్నారు.[e] **34** అప్పుడు యేసు వాళ్లతో ఇలా అన్నాడు: "పెళ్లికుమారుడు తమతో ఉండగా, అతని స్నేహితులతో మీరు ఉపవాసం చేయించగలరా? **35** అయితే పెళ్లికుమారుణ్ణి[f] వాళ్ల దగ్గర నుండి తీసుకెళ్లిపోయే రోజులు వస్తాయి, ఆ రోజుల్లో వాళ్లు ఉపవాసం ఉంటారు."[g]

**36** ఆయన వాళ్లకు ఈ ఉదాహరణ* కూడా చెప్పాడు: "ఎవ్వరూ కొత్త గుడ్డముక్కను కత్తిరించి పాత వస్త్రానికి అతుకేసి కుట్టరు. అలా చేస్తే, కొత్త గుడ్డముక్క పాత వస్త్రాన్ని చింపేస్తుంది. కొత్త గుడ్డముక్క పాత దానితో కలవదు.[h] **37** అంతేకాదు, కొత్త ద్రాక్షారసాన్ని ఎవ్వరూ పాత ద్రాక్షతిత్తుల్లో పోయరు. ఒకవేళ పోస్తే, ఆ కొత్త ద్రాక్షారసం వల్ల ద్రాక్షతిత్తులు పిగిలిపోతాయి. అప్పుడు ద్రాక్షారసం కారిపోతుంది, ద్రాక్షతిత్తులు పాడౌతాయి. **38** అందుకే, కొత్త ద్రాక్షారసాన్ని కొత్త ద్రాక్షతిత్తుల్లోనే పోయాలి. **39** పాత ద్రాక్షారసం తాగిన తర్వాత ఎవ్వరూ కొత్తది తాగాలనుకోరు. 'పాతదే బాగుంది' అంటారు."

**6** విశ్రాంతి రోజున యేసు పంటచేలలో నుండి వెళ్తుండగా ఆయన శిష్యులు ధాన్యం వెన్నులు తుంచి,[i] వాటిని చేతులతో నలుపుకొని తింటున్నారు.[a] **2** అప్పుడు కొంతమంది పరిసయ్యులు, "విశ్రాంతి రోజున చేయకూడని పనిని మీరెందుకు చేస్తున్నారు?" అని అన్నారు.[b] **3** దానికి యేసు వాళ్లతో ఇలా అన్నాడు: "దావీదుకు, అతని మనుషులకు ఆకలేసినప్పుడు దావీదు ఏమి చేశాడో మీరు ఎప్పుడూ చదవలేదా?[c] **4** అతను దేవుని మందిరంలోకి వెళ్లి, ధర్మశాస్త్రం ప్రకారం యాజకులు తప్ప ఎవ్వరూ తినకూడని సముఖపు రొట్టెలు*[d] తిని, తన మనుషులకు కూడా ఇచ్చాడని మీరు చదవలేదా?" **5** తర్వాత ఆయన వాళ్లతో ఇలా అన్నాడు: "మానవ కుమారుడు విశ్రాంతి రోజుకు ప్రభువు."[e]

**6** ఇంకో విశ్రాంతి రోజున[f] ఆయన సమాజ మందిరంలోకి వెళ్లి బోధించడం మొదలుపెట్టాడు. అక్కడ, కుడిచెయ్యి ఎండిపోయిన* ఒక వ్యక్తి ఉన్నాడు.[g] **7** యేసు విశ్రాంతి రోజున ఎవరినైనా బాగుచేస్తే, ఆయన మీద నిందలు వేయాలని శాస్త్రులు, పరిసయ్యులు ఆయన్నే జాగ్రత్తగా గమనిస్తూ ఉన్నారు. **8** అయితే వాళ్లు ఏమి ఆలోచిస్తున్నారో యేసుకు తెలుసు[h] కాబట్టి ఆయన చెయ్యి ఎండిపోయిన* వ్యక్తితో, "లేచి, మధ్యలో నిలబడు" అన్నాడు. దాంతో అతను లేచి, మధ్యలో నిలబడ్డాడు. **9** తర్వాత యేసు వాళ్లతో ఇలా అన్నాడు: "మిమ్మల్ని ఒక మాట అడుగుతాను: విశ్రాంతి రోజున ఏమి చేయడం న్యాయం? మంచి చేయడమా, చెడు చేయడమా? ఏది ధర్మం? ప్రాణం కాపాడడమా, ప్రాణం తీయడమా?"[i] **10** ఆయన వాళ్లందర్నీ ఒకసారి చూసి ఆ వ్యక్తితో, "నీ చెయ్యి చాపు" అన్నాడు. అతను చెయ్యి చాపాడు, అది బాగైంది. **11** అప్పుడు వాళ్లు కోపంతో వెర్రెత్తిపోయి, యేసును ఏంచేయాలా అని చర్చించుకోవడం మొదలుపెట్టారు.

**12** ఒకరోజు యేసు ప్రార్థించడానికి కొండకు వెళ్లి,[j] రాత్రంతా దేవునికి ప్రార్థిస్తూ గడిపాడు.[k] **13** తెల్లవారినప్పుడు ఆయన తన శిష్యుల్ని తన దగ్గరికి పిలిచి, వాళ్లలో 12 మందిని ఎంచుకున్నాడు. ఆయన వాళ్లకు అపొస్తలులు* అనే పేరు కూడా పెట్టాడు. వాళ్లు ఎవరంటే:[l]

**5వ అధ్యా.**
a మత్త 9:10-13; మార్కు 2:15-17
b లూకా 15:1, 2
c యెష 53:4; మత్త 9:12; మార్కు 2:17
d మత్త 9:13; 1తి 1:15
e మత్త 9:14, 15; లూకా 7:34
f మత్త 22:2; 2కొ 11:2; ప్రక 19:7
g యోహా 16:19, 20
h మత్త 9:16, 17

**6వ అధ్యా.**
i ద్వితీ 23:25

**2వ వరుస**
a మత్త 12:1-8
b నిర్గ 20:9, 10; ద్వితీ 5:13, 14; యోహా 5:9, 10
c 1స 21:1-6
d లేవీ 24:5-9
e మత్త 12:8; మార్కు 2:27, 28
f లూకా 13:14; యోహా 9:16
g మత్త 12:9-14; మార్కు 3:1-6
h లూకా 5:22; యోహా 2:24, 25
i మత్త 12:11; మార్కు 3:4; యోహా 7:23
j మత్త 6:6; మార్కు 3:13
k మత్త 14:23
l మత్త 10:2-4; మార్కు 3:14-19; అపొ 1:13

5:36 *లేదా "ఉపమానం."

6:4 *లేదా "సన్నిధి రొట్టెలు." 6:6, 8 *లేదా "చచ్చుబడిన." 6:13 *పదకోశం చూడండి.

**14** సీమోను (యేసు ఇతనికి పేతురు అని పేరు పెట్టాడు), అతని సహోదరుడు అంద్రెయ, యాకోబు, యోహాను, ఫిలిప్పు, బర్తొలొమయి, **15** మత్తయి, తోమా,[a] అల్ఫయి కుమారుడు యాకోబు, “ఉత్సాహవంతుడు” అని పిలవబడిన సీమోను, **16** యాకోబు కుమారుడు యూదా, ఇస్కరియోతు యూదా. ఆ తర్వాత యేసుకు నమ్మకద్రోహం చేసింది ఇతనే.

**17** తర్వాత ఆయన వాళ్లతోపాటు కొండ దిగి, సమంగా ఉన్న చోట నిలబడ్డాడు. అక్కడ ఆయన శిష్యులు చాలామంది ఉన్నారు. అంతే కాదు ఆయన చెప్పేది వినాలని, తమ రోగాలు నయం చేసుకోవాలని యూదయ అంతటి నుండి, యెరూషలేము నుండి, తూరు-సీదోనుల తీరప్రాంతం నుండి వచ్చిన ఇంకా చాలా మంది అక్కడ ఉన్నారు. **18** చివరికి అపవిత్ర దూతల* వల్ల పీడించబడినవాళ్లు కూడా బాగయ్యారు. **19** ఆయనలో నుండి శక్తి వెళ్లి[b] వాళ్లందర్నీ బాగుచేస్తుండడంతో ప్రజలందరూ ఆయన్ని ముట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.

**20** అప్పుడు ఆయన తల ఎత్తి తన శిష్యుల్ని చూస్తూ ఇలా మాట్లాడడం మొదలుపెట్టాడు:

“పేదవాళ్లయిన మీరు సంతోషంగా ఉంటారు,* ఎందుకంటే దేవుని రాజ్యం మీదే.[c]

**21** “ఇప్పుడు ఆకలిగా ఉన్న మీరు సంతోషంగా ఉంటారు, ఎందుకంటే మీరు తృప్తిపర్చబడతారు.[d]

“ఇప్పుడు ఏడుస్తున్న మీరు సంతోషంగా ఉంటారు, ఎందుకంటే మీరు నవ్వుతారు.[e]

**22** “మానవ కుమారుణ్ణి బట్టి ప్రజలు మిమ్మల్ని ద్వేషించి, వెలివేసి,[f] నిందించి, మీరు చెడ్డవాళ్లని అంటూ మీ పేరు పాడు చేసినప్పుడు మీరు సంతోషంగా ఉంటారు.[g] **23** ఆ రోజు సంతోషించండి, ఆనందంతో గంతులు వేయండి. ఎందుకంటే, పరలోకంలో మీకోసం గొప్ప బహుమానం వేచివుంది. వాళ్ల పూర్వీకులు ప్రవక్తల విషయంలో అలాగే చేసేవాళ్లు.[h]

**24** “కానీ ధనవంతులైన మీకు శ్రమ,[i] ఎందుకంటే మీరు పొందబోయే సౌకర్యాలన్నీ ఇప్పటికే పొందేశారు.[j]

---

6:18 *పదకోశంలో “చెడ్డదూతలు” చూడండి.
6:20 *అక్ష., “ధన్యులు.”

**25** “ఇప్పుడు తృప్తిగా ఉన్న మీకు శ్రమ, ఎందుకంటే మీరు ఆకలితో అలమటిస్తారు.

“ఇప్పుడు నవ్వుతున్న మీకు శ్రమ, ఎందుకంటే మీరు దుఃఖిస్తారు, ఏడుస్తారు.[a]

**26** “మనుషులందరూ మీ గురించి మంచిగా మాట్లాడినప్పుడల్లా మీకు శ్రమ,[b] ఎందుకంటే వాళ్ల పూర్వీకులు అబద్ధ ప్రవక్తల విషయంలో అలాగే చేశారు.

**27** “అయితే నా మాటలు వింటున్న మీకు నేను చెప్పేది ఏమిటంటే, మీ శత్రువుల్ని ప్రేమిస్తూ ఉండండి; మిమ్మల్ని ద్వేషించేవాళ్లకు మంచి చేస్తూ ఉండండి.[c] **28** మిమ్మల్ని శపించేవాళ్లను దీవిస్తూ ఉండండి, మిమ్మల్ని అవమానించేవాళ్ల కోసం ప్రార్థిస్తూ ఉండండి.[d] **29** మిమ్మల్ని ఒక చెంప మీద కొట్టే వాళ్లకు ఇంకో చెంప కూడా చూపించండి. మీ పైవస్త్రాన్ని లాగేసే వాళ్లకు మీ లోపలి వస్త్రాన్ని కూడా ఇచ్చేయండి.[e] **30** మిమ్మల్ని అడిగే వాళ్లందరికీ ఇవ్వండి,[f] మీకున్నవి తీసుకునేవాళ్లను తిరిగి ఇచ్చేయమని అడగకండి.

**31** “అంతేకాదు, ఇతరులు మీతో ఎలా వ్యవహరించాలని మీరు కోరుకుంటారో మీరూ వాళ్లతో అలాగే వ్యవహరించండి.[g]

**32** “మిమ్మల్ని ప్రేమించేవాళ్లనే మీరు ప్రేమిస్తే, అందులో మీ గొప్ప ఏముంది? పాపులు కూడా తమను ప్రేమించేవాళ్లను ప్రేమిస్తారు.[h] **33** మీకు మంచి చేసేవాళ్లకే మీరు మంచి చేస్తే, అందులో మీ గొప్ప ఏముంది? పాపులు కూడా అలా చేస్తారు. **34** అంతేకాదు, తిరిగిస్తారని అనుకున్నవాళ్లకే మీరు అప్పు* ఇస్తే, అందులో మీ గొప్ప ఏముంది?[i] తాము ఇచ్చినంత తిరిగి పొందాలని పాపులు కూడా పాపులకు అప్పు ఇస్తారు. **35** అయితే మీరు మీ శత్రువుల్ని ప్రేమిస్తూ, మంచి చేస్తూ, తిరిగి ఏమీ ఆశించకుండా అప్పు ఇస్తూ ఉండండి.[j] అప్పుడు మీకోసం గొప్ప ప్రతిఫలం వేచివుంటుంది. మీరు సర్వోన్నతుని పిల్లలుగా ఉంటారు. ఎందుకంటే ఆయన కృతజ్ఞతలేని చెడ్డవాళ్ల మీద దయ చూపిస్తున్నాడు.[k] **36** మీ తండ్రిలాగే మీరూ కరుణ చూపిస్తూ ఉండండి.[l]

---

6:34 *అంటే, వడ్డీ లేకుండా.

**6వ అధ్యా.**

a యోహా 11:16
b మార్కు 5:30
c మత్త 5:2, 3 యాకో 2:5
d కీర్త 107:9 యెష 55:1 యిర్మీ 31:25
e యెష 61:3 ప్రక 21:4
f యోహా 16:2
g యోహా 17:14 1పే 3:14
h 2ది 36:16 మత్త 5:12 లూకా 11:47 అపో 7:52
i యాకో 5:1
j మత్త 6:2

**2వ వరుస**

a యెష 65:13
b యాకో 4:4 1యో 4:5
c నిర్గ 23:4 సామె 25:21 మత్త 5:44 రోమా 12:20
d అపో 7:59, 60 రోమా 12:14
e 1కొ 6:7
f ద్వితీ 15:7, 8 సామె 3:27 సామె 21:26 మత్త 5:42
g మత్త 7:12
h మత్త 5:46, 47
i లేవీ 25:35, 36 ద్వితీ 15:7, 8 మత్త 5:42
j నిర్గ 22:25 లేవీ 25:37 ద్వితీ 23:20 కీర్త 37:25, 26
k మత్త 5:45 అపో 14:17
l మత్త 5:48 ఎఫె 5:1, 2 యాకో 2:13

37 “అంతేకాదు, తీర్పు తీర్చడం ఆపే
యండి, అప్పుడు మీకు అస్సలు తీర్పు తీర్చబ
డదు;[a] విమర్శించడం మానేయండి, అప్పుడు
మీరు అస్సలు విమర్శించబడరు. క్షమిస్తూ*
ఉండండి, అప్పుడు మీరు క్షమించబడతారు.#[b]
38 ఇవ్వడం అలవాటు చేసుకోండి, అప్పుడు
ప్రజలు మీకు ఇస్తారు.[c] వాళ్లు మంచి కొల
తతో మీ ఒళ్లో పోస్తారు; వాటిని అదిమి, కుదిపి,
పొర్లిపోయేంతగా పోస్తారు. మీరు ఏ కొలతతో
కొలుస్తారో, వాళ్లూ మీకు అదే కొలతతో
కొలుస్తారు.”

39 తర్వాత ఆయన వాళ్లకు ఈ ఉదాహరణ*
కూడా చెప్పాడు: “ఒక గుడ్డివాడు ఇంకో గుడ్డి
వాడికి దారి చూపించగలడా? అలాచేస్తే ఇద్దరూ
గుంటలో పడిపోతారు కదా?[d] 40 విద్యార్థి*
తన బోధకుడి కన్నా గొప్పవాడు కాదు. అయితే
సంపూర్ణంగా శిక్షణ పొందిన ప్రతీ విద్యార్థి తన
బోధకుడిలా ఉంటాడు. 41 మరైతే నువ్వు నీ
కంట్లో ఉన్న దూలాన్ని గమనించుకోకుండా నీ
సహోదరుని కంట్లో ఉన్న నలుసును ఎందుకు
చూస్తున్నావు?[e] 42 నీ కంట్లో ఉన్న దూలాన్ని
చూసుకోకుండా నీ సహోదరునితో, ‘సహోద
రుడా, నన్ను నీ కంట్లో ఉన్న నలుసును తీసేయ
నివ్వు’ అని అతనితో ఎలా అంటావు? వేషధారీ!
ముందు నీ కంట్లో ఉన్న దూలాన్ని తీసేసుకో,
అప్పుడు నీ సహోదరుని కంట్లో ఉన్న నలుసును
ఎలా తీసేయాలో నీకు స్పష్టంగా కనిపిస్తుంది.

43 “ఏ మంచి చెట్టూ పనికిరాని పండ్లను
ఇవ్వదు. అలాగే ఏ పనికిరాని చెట్టూ మంచి
పండ్లను ఇవ్వదు.[f] 44 చెట్టు ఏది అనేది
దాని పండ్లను బట్టే తెలుస్తుంది.[g] ఉదాహరణకు,
ప్రజలు ముళ్లపొదల్లో అంజూర పండ్లను గానీ,
ద్రాక్షపండ్లను గానీ ఏరుకోరు. 45 మంచి వ్యక్తి
తన హృదయమనే మంచి ఖజానాలో నుండి
మంచివాటిని బయటికి తెస్తాడు. అయితే చెడ్డ
వ్యక్తి తన చెడ్డ ఖజానాలో నుండి చెడ్డవాటిని
బయటికి తెస్తాడు. ఎందుకంటే, హృదయం నిండా
ఏముంటే నోరు అదే మాట్లాడుతుంది.[h]

6:37 *లేదా “వదిలేస్తూ.” #లేదా “వదిలేయబడతారు.” 6:39 *లేదా “ఉపమానం.” 6:40 *లేదా “శిష్యుడు.”

6వ అధ్యా.
a మత్త 7:1, 2; రోమా 14:10
b మత్త 6:14; మార్కు 11:25
c సామె 19:17
d మత్త 15:14
e మత్త 7:3-5
f మత్త 7:16-18
g మత్త 12:33
h మత్త 12:34, 35

2వ వరుస
a మత్త 7:21; లూకా 13:24; రోమా 2:13; యాకో 1:22
b మత్త 7:24-27
c కీర్త 125:1
d యాకో 1:23, 24

7వ అధ్యా.
e మత్త 8:5, 6
f మత్త 8:8, 9

46 “మీరు నేను చెప్పేవి చేయకుండా,
‘ప్రభువా! ప్రభువా!’ అని నన్నెందుకు పిలు
స్తున్నారు?[a] 47 నా దగ్గరికి వచ్చి, నా మాటలు
విని, వాటిని పాటించే ప్రతీ వ్యక్తి ఎలా ఉంటాడో
నేను మీకు చెప్తాను.[b] 48 అతను ఇల్లు కట్ట
డానికి లోతుగా తవ్వి బండ మీద పునాది వేసిన
వ్యక్తిలా ఉంటాడు. వరద వచ్చినప్పుడు నదీ
ప్రవాహం ఆ ఇంటిని కొట్టింది. అయితే ఆ
ఇల్లు చక్కగా కట్టబడింది కాబట్టి ప్రవాహం
దాన్ని కదిలించలేకపోయింది.[c] 49 అయితే,
నా మాటలు విని కూడా ఏమీ చేయని వ్యక్తి,[d]
పునాది వేయకుండా నేల మీద ఇల్లు కట్టుకున్న
వ్యక్తిలా ఉంటాడు. నదీ ప్రవాహం ఆ ఇంటిని
కొట్టగానే అది కూలిపోయింది, పూర్తిగా నాశన
మైపోయింది.”

7 ప్రజలకు ఈ విషయాలు చెప్పడం పూర్త
యిన తర్వాత ఆయన కపెర్నహూముకు
వెళ్లాడు. 2 అప్పుడు ఒక సైనికాధికారికి
ఎంతో ఇష్టమైన దాసుడు తీవ్రమైన అనారో
గ్యంతో బాధపడుతూ చావుబ్రతుకుల మధ్య
ఉన్నాడు.[e] 3 ఆ సైనికాధికారి యేసు గురించి
విన్నప్పుడు, వచ్చి తన దాసుణ్ణి బాగుచేయ
మని యేసును అడగడానికి యూదుల
పెద్దల్లో కొందర్ని ఆయన దగ్గరికి పంపించాడు.
4 వాళ్లు యేసు దగ్గరికి వచ్చి ఆయన్ని ఇలా వేడు
కోవడం మొదలుపెట్టారు: “నీ సహాయం పొంద
డానికి అతను అర్హుడు. 5 ఎందుకంటే, మన
ప్రజలంటే అతనికి ప్రేమ. మన సమాజమంది
రాన్ని కట్టించింది కూడా అతనే.” 6 కాబట్టి
యేసు వాళ్లతో పాటు వెళ్లాడు. అయితే వాళ్లు
ఆ ఇంటికి దగ్గర్లో ఉన్నప్పుడు, ఆ సైనికాధికారి
తన స్నేహితుల్ని పంపి యేసుతో ఇలా చెప్ప
మన్నాడు: “అయ్యా, నా ఇంటికి రావడానికి కష్ట
పడొద్దు. ఎందుకంటే, నువ్వు నా ఇంట్లోకి రావ
డానికి నేను అర్హుణ్ణి కాను.[f] 7 అందుకే, నీ
దగ్గరికి వచ్చే అర్హత నాకుందని కూడా నేను అను
కోలేదు. నువ్వు ఒక్కమాట చెప్పు చాలు, నా సేవ
కుడు బాగైపోతాడు. 8 నేను కూడా అధికారం
కింద ఉన్నవాణ్ణే, నా కింద సైనికులు ఉన్నారు.
నేను ఒకతన్ని ‘వెళ్లు!’ అంటే వెళ్తాడు; ఇంకొక
తన్ని ‘రా!’ అంటే వస్తాడు; నా దాసునితో, ‘ఇది
చేయి!’ అంటే చేస్తాడు.” 9 యేసు ఈ మాటలు

విని చాలా ఆశ్చర్యపోయి, తన వెంట వస్తున్న
ప్రజల వైపు తిరిగి, “నేను మీతో చెప్తున్నాను,
ఇశ్రాయేలులో కూడా ఇంత గొప్ప విశ్వాసం ఉన్న
వాళ్లను నేను చూడలేదు” అన్నాడు.[a] **10** సైని
కాధికారి పంపినవాళ్లు ఇంటికి తిరిగొచ్చినప్పుడు,
ఆ దాసుడు ఆరోగ్యంగా ఉండడం చూశారు.[b]

**11** ఆ తర్వాత ఆయన నాయీను అనే నగరా
నికి బయల్దేరాడు. ఆయన శిష్యులు, చాలా
మంది ప్రజలు ఆయనతో పాటు వెళ్తున్నారు.
**12** ఆయన ఆ నగర ద్వారం దగ్గరికి వచ్చి
నప్పుడు, ఇదిగో! చనిపోయిన ఒక వ్యక్తిని కొంత
మంది మోసుకెళ్తున్నారు. అతను వాళ్లమ్మకు
ఒక్కగానొక్క కుమారుడు.[c] పైగా ఆమె విధవ
రాలు. ఆ నగరంవాళ్లు చాలామంది ఆమెతోపాటు
ఉన్నారు. **13** ఆమెను చూసినప్పుడు ప్రభు
వుకు ఆమె మీద జాలేసింది.[d] ఆయన
ఆమెతో, “ఏడ్వకు” అన్నాడు.[e] **14** తర్వాత
ఆయన పాడె దగ్గరికి వచ్చి దాన్ని ముట్టు
కున్నాడు, పాడెను మోస్తున్నవాళ్లు ఆగిపో
యారు. అప్పుడు యేసు, “బాబూ, నేను
నీతో చెప్తున్నాను, లే!” అన్నాడు.[f] **15** దాంతో
చనిపోయిన వ్యక్తి లేచి కూర్చొని, మాట్లాడడం
మొదలుపెట్టాడు. యేసు అతన్ని వాళ్లమ్మకు
అప్పగించాడు.[g] **16** అప్పుడు వాళ్లందరికీ
భయం పట్టుకుంది. వాళ్లు, “ఒక గొప్ప ప్రవక్త
మన మధ్యకు వచ్చాడు,”[h] “దేవుడు తన
ప్రజల్ని గుర్తుచేసుకున్నాడు” అంటూ దేవుణ్ణి
మహిమపర్చారు.[i] **17** యేసు గురించిన ఈ
వార్త యూదయ అంతటా, చుట్టుపక్కల ప్రాంతా
లన్నిట్లో వ్యాపించింది.

**18** యోహాను శిష్యులు ఈ విషయాలన్నిటి
గురించి యోహానుకు చెప్పారు.[j] **19** అప్పుడు
యోహాను తన శిష్యుల్లో ఇద్దర్ని పిలిపించి,
“రాబోతున్న వ్యక్తివి నువ్వేనా?[k] లేక ఇంకో వ్యక్తి
కోసం మేము ఎదురుచూడాలా?” అని అడగ
డానికి వాళ్లను ప్రభువు దగ్గరికి పంపించాడు.
**20** వాళ్లు యేసు దగ్గరికి వచ్చి ఇలా అన్నారు:
“బాప్తిస్మమిచ్చే యోహాను, ‘రాబోతున్న వ్యక్తివి
నువ్వేనా? లేక ఇంకో వ్యక్తి కోసం మేము ఎదు
రుచూడాలా?’ అని అడగమని మమ్మల్ని నీ దగ్గ
రికి పంపించాడు.” **21** యేసు ఆ సమయంలో
రకరకాల రోగాలతో బాధపడుతున్న వాళ్లను,[a]
చెడ్డదూతలు* పట్టినవాళ్లను చాలామందిని బాగు
చేశాడు. చాలామంది గుడ్డివాళ్లకు చూపు తెప్పిం
చాడు. **22** అందుకే ఆయన యోహాను శిష్యు
లతో ఇలా అన్నాడు: “మీరు చూసినవాటి
గురించి, విన్నవాటి గురించి వెళ్లి యోహానుకు
చెప్పండి: గుడ్డివాళ్లు ఇప్పుడు చూస్తున్నారు,[b]
కుంటివాళ్లు నడుస్తున్నారు, కుష్ఠురోగులు శుద్ధు
లౌతున్నారు, చెవిటివాళ్లు వింటున్నారు,[c] చని
పోయినవాళ్లు బ్రతికించబడుతున్నారు, పేద
వాళ్లకు మంచివార్త చెప్పబడుతోంది.[d] **23** ఏ
సందేహం లేకుండా నా మీద నమ్మకం ఉంచే వ్యక్తి
సంతోషంగా ఉంటాడు.”[e]

**24** యోహాను శిష్యులు వెళ్లిపోయిన తర్వాత,
యేసు అక్కడున్న ప్రజలతో యోహాను గురించి
ఇలా చెప్పడం మొదలుపెట్టాడు: “మీరు ఏం
చూడడానికి ఎడారిలోకి వెళ్లారు? గాలికి ఊగు
తున్న రెల్లునా? కాదు.[f] **25** మరైతే ఏం చూడ
డానికి వెళ్లారు? ఖరీదైన వస్త్రాలు వేసుకున్న
వ్యక్తినా?[g] కాదు. ప్రశస్తమైన వస్త్రాలు వేసుకొని
విలాసవంతంగా జీవించేవాళ్లు రాజభవనాల్లో
ఉంటారు. **26** మరి అలాంటప్పుడు మీరు ఏం
చూడడానికి వెళ్లారు? ఒక ప్రవక్తనా? అవును,
నేను మీతో చెప్తున్నాను, అతను ప్రవక్త కన్నా
చాలాచాలా గొప్పవాడు.[h] **27** ‘ఇదిగో! నా
సందేశకుణ్ణి నీకు ముందుగా పంపిస్తున్నాను,
అతను నీ ముందు నీ మార్గాన్ని సిద్ధం చేస్తాడు’
అని రాయబడింది అతని గురించే.[i] **28** నేను
మీతో చెప్తున్నాను, స్త్రీలకు పుట్టినవాళ్లలో
యోహాను కన్నా గొప్పవాడు లేడు. అయితే
దేవుని రాజ్యంలో తక్కువవాడు అతని కన్నా గొప్ప
వాడు.”[j] **29** (ప్రజలందరూ, అలాగే పన్ను
వసూలుచేసే వాళ్లు అది విన్నప్పుడు, దేవుడు నీతి
మంతుడని అంగీకరించారు. ఎందుకంటే, వాళ్లు
అప్పటికే బాప్తిస్మమిచ్చే యోహాను ప్రకటించిన
బాప్తిస్మం తీసుకున్నారు.[k] **30** అయితే పరి
సయ్యులు, ధర్మశాస్త్రంలో ఆరితేరినవాళ్లు
దేవుడు తమకు ఇస్తున్న నిర్దేశాన్ని లెక్కచే
యలేదు.[l] ఎందుకంటే, వాళ్లు యోహాను దగ్గర
బాప్తిస్మం తీసుకోలేదు.)

**7వ అధ్యా.**
*a* మత్త 8:10
*b* మత్త 8:13
*c* 1రా 17:17
*d* హెబ్రీ 4:15
*e* లూకా 8:52
యోహా 11:33
*f* 1రా 17:21, 22
లూకా 8:52-54
యోహా 11:43
అపొ 9:40
*g* 1రా 17:23
2రా 4:36
*h* ద్వితీ 18:15
యోహా 4:19
యోహా 6:14
యోహా 7:40
*i* లూకా 1:68
*j* మత్త 11:2-6
*k* కీర్త 40:7
కీర్త 118:26
జెక 9:9
మత్త 3:11

**2వ వరుస**
*a* యెష 53:4
*b* యెష 42:7
*c* యెష 29:18
యెష 35:5, 6
*d* యెష 61:1
లూకా 4:18
యాకో 2:5
*e* యెష 8:14
లూకా 2:34
యోహా 6:66
*f* మత్త 11:7-11
*g* మార్కు 1:6
*h* మార్కు 1:2
లూకా 1:67, 76
*i* యెష 40:3
మలా 3:1
లూకా 1:16, 17
యోహా 1:23
*j* మత్త 11:11
*k* మత్త 3:5, 6
లూకా 3:12
*l* అపొ 13:46
రోమా 10:2, 3

7:21 * పదకోశం చూడండి.

31 “కాబట్టి, ఈ తరం వాళ్లను నేను ఎవ
రితో పోల్చాలి? వాళ్లు ఎవరిలా ఉన్నారు?[a]
32 వాళ్లు సంతలో కూర్చొని ఇలా కేకలు వేసు
కునే చిన్నపిల్లల్లా ఉన్నారు: ‘మేము మీ కోసం
పిల్లనగ్రోవి* ఊదాం, కానీ మీరు నాట్యం
చేయలేదు; మేము ఏడ్పుపాట పాడాం, కానీ
మీరు ఏడ్వలేదు.’ 33 అదేవిధంగా, బాప్తిస్మ
మిచ్చే యోహాను అందరిలా రొట్టె తింటూ, ద్రాక్షా
రసం తాగుతూ జీవించలేదు;[b] అయినా మీరు,
‘అతనికి చెడ్డదూత పట్టాడు’ అని అంటున్నారు.
34 మానవ కుమారుడు అందరిలాగే తింటూ
తాగుతూ ఉన్నాడు; అయినా మీరు ఆయన్ని,
‘ఇదిగో! ఈయన తిండిబోతు, తాగుబోతు,
పన్ను వసూలుచేసే వాళ్లకూ పాపులకూ స్నేహి
తుడు!’ అని అంటున్నారు.[c] 35 అయితే ఒక
వ్యక్తి చేసే నీతి పనులే అతను తెలివిగలవాడని
చూపిస్తాయి.”[d]

36 ఒక పరిసయ్యుడు యేసును తన ఇంటికి
భోజనానికి రమ్మని ఆహ్వానిస్తూ ఉన్నాడు. కాబట్టి
ఆయన ఆ పరిసయ్యుడి ఇంటికి వెళ్లి, భోజనంబల్ల
దగ్గర కూర్చున్నాడు. 37 అప్పుడు ఇదిగో! ఆ
నగరంలో ఉన్న పాపాత్మురాలైన ఒక స్త్రీ, యేసు
ఆ పరిసయ్యుడి ఇంట్లో భోంచేస్తున్నాడని తెలుసు
కొని, పరిమళ తైలం ఉన్న పాలరాతి* బుడ్డి తీసు
కొచ్చింది.[e] 38 ఆమె ఆయన పాదాల దగ్గర
మోకాళ్లూని, ఏడుస్తూ తన కన్నీళ్లతో ఆయన
పాదాలు తడపడం మొదలుపెట్టింది. తర్వాత
తన తలవెంట్రుకలతో వాటిని తుడిచింది. అంతే
కాదు, ఆయన పాదాల్ని ఆప్యాయంగా ముద్దు
పెట్టుకొని వాటి మీద ఆ పరిమళ తైలం
పోసింది. 39 యేసును ఆహ్వానించిన పరి
సయ్యుడు అది చూసినప్పుడు, “ఈయన నిజంగా
ప్రవక్త అయితే, తనను ముట్టుకుంటున్న ఆ స్త్రీ
ఎవరో, ఆమె ఎలాంటిదో ఈయనకు తెలిసుం
డాలి. ఆమె పాపాత్మురాలు” అని తనలోతాను
అనుకున్నాడు.[f] 40 అయితే యేసు అతనితో,
“సీమోనూ, నీకు ఒక విషయం చెప్పాలి”
అన్నాడు. అతను, “బోధకుడా, చెప్పు!” అన్నాడు.
41 “అప్పు ఇచ్చే ఒక వ్యక్తి దగ్గర ఇద్దరు
అప్పు తీసుకున్నారు. ఒకతను 500 దేనారాలు,*
ఇంకొకతను 50 దేనారాలు అప్పు తీసుకున్నారు.
42 తిరిగివ్వడానికి వాళ్ల దగ్గర ఏమీ లేన
ప్పుడు అతను వాళ్లిద్దర్నీ మనస్ఫూర్తిగా క్షమిం
చాడు. కాబట్టి, వాళ్లలో ఎవరు అతన్ని ఎక్కు
వగా ప్రేమిస్తారు?” 43 అప్పుడు సీమోను,
“ఎక్కువ మొత్తంలో అప్పుపడిన వ్యక్తే అనుకుం
టున్నాను” అన్నాడు. దానికి యేసు, “నువ్వు
సరిగ్గా చెప్పావు” అన్నాడు. 44 తర్వాత
ఆయన ఆ స్త్రీ వైపు తిరిగి, సీమోనుతో ఇలా
అన్నాడు: “నువ్వు ఈమెను చూస్తున్నావు కదా?
నేను నీ ఇంట్లోకి వచ్చినప్పుడు, నా పాదాలు
కడుక్కోవడానికి నువ్వు నీళ్లు ఇవ్వలేదు. కానీ
ఈమె తన కన్నీళ్లతో నా పాదాలు తడిపి,
తన తలవెంట్రుకలతో తుడిచింది. 45 నువ్వు
నన్ను ముద్దు పెట్టుకోలేదు, కానీ ఈమె నేను వచ్చి
నప్పటినుండి నా పాదాల్ని ఆప్యాయంగా ముద్దు
పెట్టుకోవడం ఆపలేదు. 46 నువ్వు నా తల
మీద నూనె పోయలేదు, కానీ ఈమె నా పాదాల
మీద పరిమళ తైలం పోసింది. 47 కాబట్టి,
నేను నీతో చెప్తున్నాను, ఈమె చాలా పాపాలు
చేసినా అవి క్షమించబడ్డాయి.[a] అందుకే ఈమె
ఎక్కువ ప్రేమ చూపిస్తోంది. అయితే కొన్ని
పాపాలే క్షమించబడినవాళ్లు తక్కువ ప్రేమ
చూపిస్తారు.” 48 తర్వాత ఆయన ఆమెతో,
“నీ పాపాలు క్షమించబడ్డాయి” అన్నాడు.[b]
49 ఆయనతోపాటు భోజనం బల్ల దగ్గర
కూర్చున్నవాళ్లు, “పాపాలు కూడా క్షమిస్తున్నాడు,
ఈయన ఎవరు?” అని వాళ్లలో వాళ్లు అను
కోవడం మొదలుపెట్టారు.[c] 50 అయితే యేసు
ఆ స్త్రీతో, “నీ విశ్వాసం నిన్ను రక్షించింది;[d]
మనశ్శాంతితో వెళ్లు” అన్నాడు.

8 కొన్ని రోజుల తర్వాత, ఆయన దేవుని
రాజ్యం గురించిన మంచివార్త ప్రక
టిస్తూ ఒక నగరం నుండి ఇంకో నగరానికి,
ఒక గ్రామం నుండి ఇంకో గ్రామానికి ప్రయా
ణించాడు.[e] ఆ పన్నెండుమంది ఆయనతోపాటే
ఉన్నారు. 2 అలాగే, చెడ్డదూతలు* వెళ్లగొట్ట
బడిన, రోగాలు బాగైన కొంతమంది స్త్రీలు
కూడా ఆయనతోపాటు ఉన్నారు. వాళ్లెవరంటే:
ఏడుగురు చెడ్డదూతలు వెళ్లగొట్టబడిన మగ్దలేనే

7వ అధ్యా.
a మత్త 11:16-19
b సం 6:2, 3
మత్త 3:4
లూకా 1:13, 15
c మత్త 11:19
లూకా 5:30
d యోహా 10:37, 38
e మత్త 26:6, 7
మార్కు 14:3
యోహా 12:3
f లూకా 15:2

2వ వరుస
a కీర్త 32:1
కీర్త 51:1
కీర్త 103:2, 3
యెష 1:18
యెష 43:25
యెష 44:22
b మత్త 9:2
మార్కు 2:5
c లూకా 5:21
d మత్త 9:22

8వ అధ్యా.
e లూకా 4:43

7:32 *అంటే, ఫ్లూటు. 7:37 *అక్ష., “అలబాస్టర్.” పదకోశం చూడండి.
7:41 *అనుబంధం B14 చూడండి. 8:2 *పదకోశం చూడండి.

మరియ; **3** హేరోదు గృహనిర్వాహకుడైన
కూజా భార్య యోహన్న; సూసన్న; ఇంకా చాలా
మంది ఇతర స్త్రీలు ఉన్నారు. వీళ్లంతా తమకున్న
వాటితో యేసుకు, అపొస్తలులకు సేవలు చేస్తూ
ఉన్నారు.[a]

**4** వేర్వేరు నగరాల నుండి తన వెంట వచ్చిన
వాళ్లతోపాటు, ఇంకా చాలామంది ప్రజలు ఒక
చోట చేరినప్పుడు ఆయన వాళ్లకు ఈ ఉదాహ
రణ* చెప్పాడు: **5** "ఒకతను తన విత్తనాలు
చల్లడానికి బయల్దేరాడు. అతను విత్తనాలు చల్లు
తుండగా, కొన్ని విత్తనాలు దారి పక్కన పడ్డాయి.
ప్రజలు వాటిని తొక్కుకుంటూ వెళ్లారు, ఆకాశ
పక్షులు వాటిని తినేశాయి.[b] **6** కొన్ని విత్త
నాలు రాతినేల మీద పడి, మొలకెత్తాయి.
కానీ తేమ లేకపోవడం వల్ల ఎండిపోయాయి.
**7** మరికొన్ని విత్తనాలు ముళ్లపొదల్లో పడ్డాయి.
ముళ్లపొదలు వాటితోపాటు పెరిగి వాటి ఎదు
గుదలను అడ్డుకున్నాయి. **8** అయితే మిగతా
విత్తనాలు మంచినేల మీద పడి, మొలకెత్తి, 100
రెట్లు ఎక్కువగా ఫలించాయి." ఆయన ఈ విష
యాలు చెప్తూ బిగ్గరగా ఇలా అన్నాడు: "చెవులు
ఉన్నవాడు వినాలి."[c]

**9** అయితే ఆయన శిష్యులు, ఆ ఉదాహర
ణకు అర్థం చెప్పమని ఆయన్ని అడిగారు.
**10** అప్పుడాయన ఇలా చెప్పాడు: "దేవుని
రాజ్యం గురించిన పవిత్ర రహస్యాల్ని అర్థం
చేసుకునే అవకాశాన్ని దేవుడు మీకు ఇచ్చాడు.
కానీ వేరేవాళ్లకు అన్నీ ఉదాహరణలుగానే ఉండి
పోతాయి.[d] వాళ్లు తమ కళ్లతో చూసినా కని
పించకుండా, చెవులతో విన్నా అర్థంకాకుండా
ఉండేందుకే అవన్నీ ఉదాహరణల రూపంలో
ఉంటాయి.[e] **11** ఆ ఉదాహరణకు అర్థం ఇది:
విత్తనం దేవుని వాక్యం.[f] **12** దారిపక్కన నేల
లాంటివాళ్లు ఎవరంటే, వాళ్లు వింటారు కానీ వాళ్లు
దాన్ని నమ్మి రక్షించబడకుండా ఉండేలా అపవాది
వచ్చి వాళ్ల హృదయాల్లో నుండి ఆ వాక్యాన్ని
ఎత్తుకెళ్లిపోతాడు.[g] **13** రాతినేల లాంటివాళ్లు
ఎవరంటే, వాళ్లు వాక్యాన్ని విన్నప్పుడు సంతో
షంగా స్వీకరిస్తారు కానీ వాళ్లకు వేరు
ఉండదు. కొంతకాలం వరకు వాళ్లు నమ్ముతారు.
అయితే పరీక్షా కాలం వచ్చినప్పుడు పడిపో
తారు. **14** ముళ్లపొదలు ఉన్న నేల లాంటి
వాళ్లు ఎవరంటే, వాళ్లు వింటారు కానీ ఈ జీవితా
నికి సంబంధించిన ఆందోళనలు, సిరిసంపదలు,[a]
సుఖాల వల్ల[b] పక్కదారి పట్టి పూర్తిగా అణచి
వేయబడతారు, ఎప్పటికీ మంచి ఫలాలు ఫలిం
చరు. **15** అయితే మంచినేల లాంటివాళ్లు ఎవ
రంటే, వాళ్లు వాక్యాన్ని విన్న తర్వాత ఎంతో
మంచి మనసుతో[c] దాన్ని అంగీకరించి, ఓర్పుతో
ఫలిస్తారు.[d]

**16** "దీపాన్ని వెలిగించిన తర్వాత ఎవ్వరూ
దానిమీద గిన్నెను బోర్లించరు లేదా దాన్ని
మంచం కింద పెట్టరు. కానీ లోపలికి వచ్చేవాళ్లు
ఆ వెలుగును చూడగలిగేలా దాన్ని దీపస్తంభం
మీద పెడతారు.[e] **17** రహస్యంగా ఉన్న ప్రతీది
వెలుగులోకి వస్తుంది, జాగ్రత్తగా దాచివుం
చిన ప్రతీది తెలిసిపోతుంది, బయటికి వస్తుంది.[f]
**18** కాబట్టి మీరు ఎలా వింటున్నారనే దాని
మీద మనసుపెట్టండి. ఎవరి దగ్గర ఉందో, వాళ్లు
ఇంకా ఎక్కువ పొందుతారు.[g] కానీ ఎవరి దగ్గర
లేదో వాళ్లు తమ దగ్గర ఉందని ఊహించుకునేది
కూడా పోగొట్టుకుంటారు."[h]

**19** అప్పుడు యేసువాళ్ల అమ్మ, తమ్ముళ్లు[i]
ఆయన కోసం వచ్చారు. కానీ అక్కడ చాలామంది
ఉండడంతో ఆయన దగ్గరికి రాలేకపోయారు.[j]
**20** కాబట్టి, "మీ అమ్మ, తమ్ముళ్లు నిన్ను
చూడాలని వచ్చి బయట నిలబడ్డారు" అని
ఎవరో ఆయనకు చెప్పారు. **21** అప్పుడాయన
వాళ్లతో ఇలా అన్నాడు: "దేవుని వాక్యాన్ని విని,
దాన్ని పాటించే వీళ్లే మా అమ్మ, నా తమ్ముళ్లు."[k]

**22** ఒకరోజు యేసు, ఆయన శిష్యులు పడవ
ఎక్కినప్పుడు యేసు వాళ్లతో, "మనం సముద్రం
అవతలి ఒడ్డుకు వెళ్దాం" అన్నాడు. దాంతో వాళ్లు
తెరచాప ఎత్తి బయల్దేరారు.[l] **23** వాళ్లు అలా
వెళ్తుండగా ఆయనకు నిద్రొచ్చి పడుకున్నాడు.
అప్పుడు సముద్రంలో ఒక పెనుతుఫాను చెలరే
గింది. దాంతో వాళ్ల పడవ నీళ్లతో నిండి,
మునిగిపోయే పరిస్థితి వచ్చింది.[m] **24** కాబట్టి
వాళ్లు వచ్చి, "బోధకుడా, బోధకుడా, చనిపో
యేలా ఉన్నాం!" అంటూ ఆయన్ని నిద్రలేపారు.
దాంతో ఆయన లేచి గాలిని, ఎగసిపడుతున్న

**8వ అధ్యా.**

*a* మత్త 27:55
*b* మత్త 13:3-9
*c* మత్త 11:15; మార్కు 4:9
*d* కీర్త 78:2; మత్త 13:34, 35
*e* యెష 6:9, 10; మార్కు 4:11, 12
*f* మత్త 13:18-23
*g* 2కొ 4:3, 4

**2వ వరుస**

*a* 1తి 6:9
*b* 2తి 4:10
*c* అపొ 16:14
*d* మత్త 13:23; మార్కు 4:20; హెబ్రీ 10:36
*e* మత్త 5:15; మార్కు 4:21; లూకా 11:33; ఫిలి 2:15
*f* మత్త 10:26; మార్కు 4:22; లూకా 12:2
*g* మత్త 25:23
*h* మత్త 13:12; మత్త 25:29; లూకా 19:26
*i* మత్త 13:55; యోహా 7:5; అపొ 1:14
*j* మత్త 12:46, 47; మార్కు 3:31, 32
*k* మత్త 12:48-50; మార్కు 3:33-35; యోహా 15:14
*l* మత్త 8:18, 23; మార్కు 4:35, 36
*m* మత్త 8:24-27; మార్కు 4:37-41

**8:4** *లేదా "ఉపమానం."

నీళ్లను గద్దించాడు. అప్పుడు అవి సద్దుమణి
గాయి, అంతా ప్రశాంతంగా మారిపోయింది.[a]
**25** అప్పుడాయన వాళ్లతో, “మీ విశ్వాసం
ఏమైంది?” అన్నాడు. వాళ్లు మాత్రం చాలా
భయపడిపోయి ఆశ్చర్యంతో, “అసలు ఈయన
ఎవరు? ఈయన గాలుల్ని, నీళ్లను కూడా ఆజ్ఞా
పిస్తున్నాడు; అవి ఈయనకు లోబడుతున్నాయి”
అని చెప్పుకున్నారు.[b]

**26** తర్వాత వాళ్లు గలిలయకు ఎదురుగా
ఉన్న గెరసవాళ్ల ప్రాంతానికి చేరుకున్నారు.[c]
**27** యేసు పడవ దిగగానే, ఆ నగరంలో చెడ్డ
దూత పట్టిన ఒకతను ఆయనకు ఎదురుపడ్డాడు.
చాలాకాలం నుండి అతను బట్టలు వేసుకో
కుండానే తిరుగుతున్నాడు; ఇంట్లో కాకుండా
సమాధుల* మధ్య ఉంటున్నాడు.[d] **28** అతను
యేసును చూడగానే కేకలు వేసి, ఆయన
ముందు పడిపోయి, “సర్వోన్నత దేవుని కుమారు
డివైన యేసూ, నాతో నీకేం పని? నన్ను హింసిం
చవద్దని నిన్ను వేడుకుంటున్నాను” అని బిగ్గ
రగా అరిచాడు.[e] **29** (ఎందుకంటే, యేసు ఆ
అపవిత్ర దూతను* అతనిలో నుండి బయటికి
రమ్మని ఆజ్ఞాపిస్తూ ఉన్నాడు. ఆ అపవిత్ర దూత
చాలాసార్లు# ఆ వ్యక్తిని లొంగదీసుకున్నాడు.[f]
అతన్ని పదేపదే గొలుసులతో, సంకెళ్లతో బంధించి
కాపలా కింద ఉంచారు, కానీ అతను వాటిని తెంచే
సుకునేవాడు. ఆ చెడ్డదూత అతన్ని ఎవరూలేని
చోట్లకు ఈడ్చుకొని వెళ్లేవాడు.) **30** యేసు
అతన్ని, “నీ పేరేంటి?” అని అడిగాడు. దానికి
అతను, “సేన”* అని చెప్పాడు. ఎందుకంటే,
అతనిలో చాలామంది చెడ్డదూతలు ఉన్నారు.
**31** తమను అగాధంలోకి వెళ్లిపొమ్మని ఆజ్ఞాపిం
చవద్దని ఆ చెడ్డదూతలు ఆయన్ని వేడుకుంటూ
ఉన్నారు.[g] **32** అక్కడ కొండ మీద ఒక పెద్ద
పందుల మంద[h] మేత మేస్తూ ఉంది. కాబట్టి ఆ
చెడ్డదూతలు తమను ఆ పందుల్లోకి వెళ్లనివ్వమని
ఆయన్ని వేడుకున్నారు, ఆయన వెళ్లనిచ్చాడు.[i]
**33** అప్పుడు ఆ చెడ్డదూతలు అతనిలో నుండి
బయటికి వచ్చి ఆ పందుల్లో దూరారు. దాంతో ఆ
పందులు కొండ అంచు* వరకు పరుగెత్తుకుంటూ
వెళ్లి సముద్రంలో పడి, మునిగిపోయాయి.
**34** అయితే ఆ పందుల్ని మేపేవాళ్లు జరిగింది
చూసి, అక్కడి నుండి పారిపోయి ఆ నగరంలో,
అలాగే చుట్టుపక్కల గ్రామాల్లో దాని గురించి
చెప్పారు.

**35** అప్పుడు ప్రజలు జరిగింది చూడడానికి
వెళ్లారు. వాళ్లు యేసు దగ్గరికి వచ్చి, చెడ్డదూతలు
వదిలిపోయిన వ్యక్తి బట్టలు వేసుకొని స్థిమితంగా
యేసు పాదాల దగ్గర కూర్చొని ఉండడం చూసి
భయపడ్డారు. **36** ఆ సంఘటనను చూసిన
వాళ్లు, చెడ్డదూతలు పట్టిన వ్యక్తి ఎలా బాగయ్యా
డనే దాని గురించి వచ్చిన ప్రజలకు చెప్పారు.
**37** తర్వాత, గెరస చుట్టుపక్కల ప్రాంతం నుండి
వచ్చిన చాలామంది యేసును తమ దగ్గర
నుండి వెళ్లిపొమ్మని అడిగారు. ఎందుకంటే వాళ్లకు
చాలా భయం పట్టుకుంది. అప్పుడు ఆయన
అక్కడి నుండి వెళ్లిపోవడానికి పడవ ఎక్కాడు.
**38** అయితే చెడ్డదూతలు వదిలిపోయిన వ్యక్తి
మాత్రం తాను కూడా యేసుతో పాటు వస్తా
నని ఆయన్ని వేడుకుంటూ ఉన్నాడు. కానీ యేసు
ఇలా అంటూ అతన్ని పంపించేశాడు:[a] **39** “మీ
ఇంటికి వెళ్లి, దేవుడు నీ కోసం చేసినదాని గురించి
చెప్తూ ఉండు.” కాబట్టి అతను వెళ్లి, యేసు తన
కోసం చేసినదాని గురించి ఆ నగరమంతా ప్రక
టిస్తూ ఉన్నాడు.

**40** యేసు గలిలయకు తిరిగొచ్చినప్పుడు
జనం ఆయన్ని ప్రేమతో చేర్చుకున్నారు. ఎందు
కంటే వాళ్లందరూ ఆయన కోసం ఎదురుచూస్తు
న్నారు.[b] **41** అయితే ఇదిగో! యాయీరు
అనే ఒకతను వచ్చాడు. అతను సమాజమం
దిర అధికారి. అతను యేసు పాదాల దగ్గర
పడి, తన ఇంటికి రమ్మని ఆయన్ని బ్రతి
మాలడం మొదలుపెట్టాడు.[c] **42** ఎందుకంటే,
అతని ఒక్కగానొక్క కూతురు చావుబ్రతుకుల
మధ్య ఉంది. ఆమెకు 12 ఏళ్లు.

యేసు వెళ్తుండగా ప్రజలు తోసుకుంటూ
ఆయన మీద పడుతున్నారు. **43** వాళ్లలో 12
ఏళ్లుగా రక్తస్రావంతో[d] బాధపడుతున్న ఒకామె
ఉంది, అప్పటివరకు ఎవరూ ఆమెను బాగు
చేయలేకపోయారు.[e] **44** ఆమె యేసు వెనక

---

**8:27** *లేదా “స్మారక సమాధుల.” **8:29** *పద కోశంలో “చెడ్డదూతలు” చూడండి. #లేదా “చాలా కాలంగా” అయ్యుంటుంది. **8:30** *మత్తయి 26:53 అధస్సూచి చూడండి.

**8:33** *లేదా “నిటారుగా ఉన్న అంచు.”

---

**8వ అధ్యా.**
a కీర్త 89:9
b మత్త 8:27; మార్కు 4:41
c మార్కు 5:1
d మత్త 8:28, 29; మార్కు 5:2-10
e మార్కు 1:23, 24
f మార్కు 9:20, 21
g ప్రక 20:2, 3
h లేవీ 11:7, 8; ద్వితీ 14:8
i మత్త 8:30-34; మార్కు 5:11-17

**2వ వరుస**
a మార్కు 5:18-20
b మార్కు 5:21
c మత్త 9:18, 19; మార్కు 5:22-24
d లేవీ 15:25
e మత్త 9:20-22; మార్కు 5:25-29

నుండి వచ్చి ఆయన పైవస్త్రం అంచును[a] ముట్టు
కుంది, వెంటనే ఆమె రక్తస్రావం ఆగిపోయింది.
**45** అప్పుడు యేసు, "నన్ను ముట్టుకుంది
ఎవరు?" అని అడిగాడు. వాళ్లందరూ, "నేను
కాదు" అని అంటూ ఉండగా పేతురు,
"బోధకుడా, ప్రజలు తోసుకుంటూ నీ మీద పడు
తున్నారు" అని అన్నాడు. **46** అయితే యేసు,
"ఎవరో నన్ను ముట్టుకున్నారు, నాలో నుండి
శక్తి[b] బయటికి వెళ్లింది" అన్నాడు. **47** జరి
గింది యేసుకు తెలిసిపోయిందని గమనించిన
ఆ స్త్రీ వణికిపోతూ వచ్చి ఆయన ముందు
మోకరించి, తాను ఆయన్ని ఎందుకు ముట్టు
కుందో, వెంటనే ఎలా బాగైందో ఆ ప్రజలందరి
ముందు చెప్పింది. **48** అయితే యేసు ఆమెతో,
"అమ్మా,* నీ విశ్వాసం నిన్ను బాగుచేసింది.
మనశ్శాంతితో వెళ్లు" అన్నాడు.[c]

**49** ఆయన ఇంకా మాట్లాడుతుండగా,
సమాజమందిర అధికారి ఇంటినుండి ఒక
వ్యక్తి వచ్చి, "నీ కూతురు చనిపోయింది. ఇక
బోధకుణ్ణి ఇబ్బందిపెట్టకు" అన్నాడు.[d] **50** ఆ
మాట విని యేసు యాయీరుతో, "భయప
డకు, విశ్వాసం ఉంచు చాలు, ఆమె రక్షించబ
డుతుంది" అన్నాడు.[e] **51** ఆయన ఆ ఇంటికి
వచ్చినప్పుడు పేతురును, యోహానును, యాకో
బును, ఆ అమ్మాయి తల్లిదండ్రుల్ని తప్ప ఇంకె
వర్నీ తనతోపాటు లోపలికి రానివ్వలేదు.
**52** కానీ ప్రజలందరూ ఆ పాప గురించి ఏడుస్తూ,
దుఃఖంతో గుండెలు బాదుకుంటూ ఉన్నారు.
అప్పుడు యేసు, "ఏడ్వకండి,[f] ఆమె చనిపో
లేదు, నిద్రపోతోంది అంతే" అన్నాడు.[g] **53** ఆ
మాట వినగానే వాళ్లు ఆయన్ని చూసి వెట
కారంగా నవ్వడం మొదలుపెట్టారు, ఎందు
కంటే ఆమె చనిపోయిందని వాళ్లకు తెలుసు.
**54** అయితే యేసు ఆ పాప చెయ్యి పట్టుకొని,
"పాపా, లే!" అన్నాడు.[h] **55** దాంతో ఆమె
ప్రాణం*[i] తిరిగొచ్చింది, వెంటనే ఆమె లేచి నిల
బడింది.[j] ఆమెకు తినడానికి ఏమైనా పెట్టమని
యేసు ఆజ్ఞాపించాడు. **56** అప్పుడు ఆమె తల్లి
దండ్రులు సంతోషం పట్టలేకపోయారు. అయితే,

**8:48** *అక్ష., "కూతురా." **8:55** *లేదా "జీవశక్తి."
పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి.

**8వ అధ్యా.**
a సం 15:38, 39
b లూకా 5:17
c మత్త 9:22
లూకా 7:50
d మార్కు 5:35-37
e యోహా 11:25
రోమా 4:17
f లూకా 7:12, 13
g మత్త 9:23-26
మార్కు 5:38-43
యోహా 11:11
అపొ 7:60
అపొ 13:36
h మార్కు 5:41
లూకా 7:14
యోహా 11:43
i ఆది 2:7
ప్రస 3:19
యెష 42:5
j మార్కు 5:42

**2వ వరుస**
a మార్కు 7:35, 36

**9వ అధ్యా.**
b మత్త 10:1
మార్కు 6:7
c మత్త 10:9, 10
మార్కు 6:8, 9
లూకా 10:4
d మత్త 10:11
లూకా 10:5, 7
e మార్కు 6:11
లూకా 10:10, 11
అపొ 13:50, 51
f మత్త 11:1
g మత్త 14:1, 2
మార్కు 6:14-16
h మార్కు 8:27, 28
లూకా 9:18, 19
i మత్త 14:3, 10
j లూకా 23:8
k మార్కు 6:30

జరిగినదాని గురించి ఎవరికీ చెప్పొద్దని యేసు
వాళ్లకు ఆజ్ఞాపించాడు.[a]

**9** తర్వాత ఆయన ఆ పన్నెండుమందిని
పిలిచి, చెడ్డదూతలందర్నీ* వెళ్లగొట్టడా
నికి, రోగుల్ని బాగుచేయడానికి వాళ్లకు శక్తిని,
అధికారాన్ని ఇచ్చాడు.[b] **2** అలాగే, దేవుని
రాజ్యం గురించి ప్రకటించడానికి, రోగుల్ని
బాగుచేయడానికి వాళ్లను పంపిస్తూ **3** ఇలా
చెప్పాడు: "ప్రయాణం కోసం ఏమీ తీసు
కెళ్లొద్దు. చేతికర్రను గానీ, ఆహారం మూటను
గానీ, రొట్టెను గానీ, డబ్బులు* గానీ తీసు
కెళ్లొద్దు. అదనపు వస్త్రాన్ని# కూడా ఉంచుకో
వద్దు.[c] **4** అయితే ఎక్కడైనా మీరొక ఇంట్లో
అడుగుపెడితే, ఆ ఊరిని విడిచి వెళ్లిపోయేవరకు
ఆ ఇంట్లోనే ఉండండి.[d] **5** ఎక్కడైనా ప్రజలు
మిమ్మల్ని చేర్చుకోకపోతే, ఆ ఊరిని విడిచి వెళ్లే
టప్పుడు వాళ్లమీద సాక్ష్యంగా ఉండడానికి మీ
పాదాలకు అంటుకున్న దుమ్ము దులిపేయండి."[e]
**6** తర్వాత ఆ పన్నెండుమంది బయల్దేరి, ఆ
ప్రాంతంలోని గ్రామాలన్నిట్లో తిరుగుతూ ప్రతీ
చోట మంచివార్త ప్రకటిస్తూ, రోగుల్ని బాగు
చేస్తూ వెళ్లారు.[f]

**7** గలిలయ ప్రాంత పరిపాలకుడైన*
హేరోదు# జరుగుతున్న వాటన్నిటి గురించి విని,
చాలా కంగారుపడ్డాడు. ఎందుకంటే, యోహాను
మృతుల్లో నుండి బ్రతికించబడ్డాడని కొంతమంది
చెప్పుకుంటున్నారు.[g] **8** అయితే ఇంకొంత
మంది ఏలీయా మళ్లీ వచ్చాడని, మరికొంత
మంది ప్రాచీన ప్రవక్తల్లో ఒకరు మళ్లీ బ్రతి
కారని చెప్పుకుంటున్నారు.[h] **9** హేరోదు ఇలా
అన్నాడు: "నేను యోహాను తలను నరికించాను
కదా.[i] మరి ఈయన ఎవరు? ఈయన గురించి
నేను రకరకాల విషయాలు వింటున్నాను."
కాబట్టి హేరోదు ఆయన్ని చూడాలని ఎంతో కోరు
కున్నాడు.[j]

**10** అపొస్తలులు తిరిగొచ్చినప్పుడు, తాము
చేసినవాటన్నిటి గురించి యేసుకు చెప్పారు.[k]
కాబట్టి ఆయన వాళ్లను వెంటబెట్టుకొని,
వాళ్లు ఏకాంతంగా ఉండడం కోసం బేత్స

**9:1** *పదకోశం చూడండి. **9:3** *అక్ష., "వెండి."
#అక్ష., "రెండు వస్త్రాల్ని." **9:7** *అక్ష., "చతుర్థాధి
పతైన." #అంటే, హేరోదు అంతిప. పదకోశం
చూడండి.

యిదా నగరానికి తీసుకెళ్లాడు.[a] **11** అయితే
ప్రజలు ఆ సంగతి తెలుసుకొని, ఆయన వెనక
వెళ్లారు. ఆయన వాళ్లను ప్రేమతో చేర్చు
కొని, దేవుని రాజ్యం గురించి వాళ్లతో మాట్లా
డడం మొదలుపెట్టాడు; రోగాలతో బాధపడు
తున్న వాళ్లను బాగుచేశాడు.[b] **12** సాయంత్రం
కావస్తున్నప్పుడు ఆ పన్నెండుమంది ఆయన దగ్గ
రికి వచ్చి, “మనం మారుమూల ప్రాంతంలో
ఉన్నాం. కాబట్టి నువ్వు ప్రజల్ని పంపించేస్తే, వాళ్లు
చుట్టుపక్కల గ్రామాల్లోకి, ఊళ్లలోకి వెళ్లి ఉండ
డానికి స్థలం వెతుక్కుంటారు, ఆహారం కొనుక్కుం
టారు” అని అన్నారు.[c] **13** అయితే యేసు
వాళ్లతో, “మీరే వాళ్లకు తినడానికి ఏమైనా
పెట్టండి” అన్నాడు.[d] దానికి వాళ్లు, “మా దగ్గర
ఐదు రొట్టెలు, రెండు చేపలు తప్ప ఇంకేమీ
లేవు. మేము వెళ్లి వీళ్లందరి కోసం ఆహారం
కొనుక్కురావాలా?” అన్నారు. **14** నిజానికి
అక్కడ దాదాపు 5,000 మంది పురుషులు
ఉన్నారు. యేసు తన శిష్యులతో, “ఒక్కో
గుంపులో దాదాపు 50 మంది ఉండేలా వాళ్లం
దర్నీ గుంపులుగుంపులుగా కూర్చోబెట్టండి” అని
చెప్పాడు. **15** వాళ్లు ఆయన చెప్పినట్టే ప్రజ
లందర్నీ కూర్చోబెట్టారు. **16** ఆయన ఆ ఐదు
రొట్టెల్ని, రెండు చేపల్ని తీసుకొని ఆకాశం
వైపు చూసి వాటిని దీవించాడు. తర్వాత ఆయన
వాటిని విరిచి, ప్రజలకు పెట్టడానికి శిష్యు
లకు ఇవ్వడం మొదలుపెట్టాడు. **17** దాంతో
వాళ్లంతా తృప్తిగా తిన్నారు. మిగిలిన ముక్కల్ని
పోగుచేసినప్పుడు 12 గంపలు అయ్యాయి.[e]

**18** ఒకరోజు యేసు ఒంటరిగా ఉండి ప్రార్థి
స్తున్నప్పుడు శిష్యులు ఆయన దగ్గరికి వచ్చారు.
అప్పుడాయన, “ప్రజలు నేను ఎవరినని చెప్పు
కుంటున్నారు?” అని వాళ్లను అడిగాడు.[f]
**19** దానికి వాళ్లు, “బాప్తిస్మమిచ్చే యోహాను
వని చెప్పుకుంటున్నారు. కొందరేమో ఏలీయావని
చెప్పుకుంటున్నారు. ఇంకొందరేమో, ప్రాచీనకాల
ప్రవక్తల్లో ఒకరు మళ్లీ బ్రతికారని చెప్పు
కుంటున్నారు” అని అన్నారు.[g] **20** అప్పుడు
ఆయన, “మరి మీరు, నేనెవరినని అనుకుం
టున్నారు?” అని వాళ్లను అడిగాడు. అందుకు
పేతురు, “నువ్వు దేవుని అభిషిక్తుడివి”*
అన్నాడు.[a] **21** తర్వాత యేసు, ఆ విషయం
ఎవరికీ చెప్పొద్దని వాళ్లకు గట్టిగా ఆజ్ఞాపిం
చాడు.[b] **22** అంతేకాదు ఆయన ఇలా
అన్నాడు: “మానవ కుమారుడు ఎన్నో బాధలు
పడాలి; పెద్దల చేత, ముఖ్య యాజకుల చేత,
శాస్త్రుల చేత తిరస్కరించబడి, చంపబడాలి;[c]
తర్వాత మూడో రోజున బ్రతికించబడాలి.”[d]

**23** తర్వాత ఆయన అందరితో ఇలా చెప్పడం
మొదలుపెట్టాడు: “ఒక వ్యక్తి నా శిష్యుడు
అవ్వాలనుకుంటే, అతను ఇక తన కోసం తాను
జీవించకుండా,[e] ప్రతీరోజు తన హింసాకొ
య్యను* మోస్తూ, నన్ను అనుసరిస్తూ ఉండాలి.[f]
**24** ఎందుకంటే తన ప్రాణాన్ని కాపాడుకోవాల
నుకునే వ్యక్తి దాన్ని పోగొట్టుకుంటాడు. కానీ నా
కోసం తన ప్రాణాన్ని పోగొట్టుకునే వ్యక్తి దాన్ని
కాపాడుకుంటాడు.[g] **25** నిజానికి, ఒక వ్యక్తి
లోకాన్నంతా సంపాదించుకొని తన ప్రాణాన్ని
పోగొట్టుకుంటే లేదా హాని చేసుకుంటే, అత
నికి ఏం లాభం?[h] **26** ఎవరైనా నా శిష్యుణ్ణని,
నా మాటలు నమ్ముతున్నానని చెప్పుకోవడానికి
సిగ్గుపడితే మానవ కుమారుడు తన మహి
మతో, తన తండ్రి మహిమతో, తన పవిత్ర
దూతల మహిమతో వచ్చినప్పుడు అతని విష
యంలో సిగ్గుపడతాడు.[i] **27** నేను నిజంగా
మీతో చెప్తున్నాను, ఇక్కడ ఉన్నవాళ్లలో కొంత
మంది దేవుని రాజ్యాన్ని చూసేవరకు చనిపోరు.”[j]

**28** నిజానికి, ఆ మాటలు చెప్పిన దాదాపు
ఎనిమిది రోజుల తర్వాత యేసు పేతురును,
యోహానును, యాకోబును వెంటబెట్టుకొని
ప్రార్థించడానికి కొండ మీదికి వెళ్లాడు.[k]
**29** ఆయన ప్రార్థిస్తుండగా ఆయన ముఖ
రూపం మారిపోయింది. ఆయన బట్టలు తెల్లగా
అయ్యి తళతళ మెరుస్తున్నాయి. **30** అప్పుడు
ఇదిగో! ఇద్దరు మనుషులు ఆయనతో మాట్లా
డుతున్నారు. వాళ్లు ఎవరంటే మోషే, ఏలీయా.
**31** వాళ్లు తేజస్సుతో కనిపించి, యేసు ఈ
లోకం నుండి వెళ్లిపోవడం గురించి, అంటే
యెరూషలేములో ఆయన నెరవేర్చబోతున్న
దాని గురించి[l] మాట్లాడడం మొదలుపెట్టారు.

**9వ అధ్యా.**
a మత్త 14:13
b మత్త 14:14; మార్కు 6:34; యోహా 6:2
c మత్త 14:15-21; మార్కు 6:35-44; యోహా 6:5-13
d 2రా 4:42-44
e మత్త 14:20; మార్కు 6:43; యోహా 6:13
f మత్త 16:13-16; మార్కు 8:27-30
g లూకా 9:7, 8

**2వ వరుస**
a మత్త 16:16; మార్కు 8:29; యోహా 1:41; యోహా 6:68, 69
b మత్త 16:20
c యెష 53:5, 8; లూకా 17:25
d మత్త 16:21; మార్కు 8:31
e ఫిలి 3:7, 8
f మత్త 10:38; మత్త 16:24; మార్కు 8:34; లూకా 14:27
g మత్త 16:25; మార్కు 8:35; యోహా 12:25; అపొ 20:24; ప్రక 2:10
h మత్త 16:26; మార్కు 8:36
i మత్త 10:33; మార్కు 8:38; 2తి 2:12
j మత్త 16:28; మార్కు 9:1
k మత్త 17:1-8; మార్కు 9:2-8
l లూకా 9:22; లూకా 13:33

**9:20** *అక్ష., “దేవుని క్రీస్తువు.” **9:23** *పదకోశం చూడండి.

**32** అప్పుడు పేతురు, అతనితో పాటు ఉన్న
వాళ్లు నిద్రమత్తులో ఉన్నారు. వాళ్లు పూర్తిగా
మేల్కొన్నప్పుడు ఆయన తేజస్సును,[a] ఆయనతో
పాటు నిలబడి ఉన్న ఆ ఇద్దర్ని చూశారు.
**33** వాళ్లిద్దరు ఆయన దగ్గర నుండి వెళ్లిపోతుం
డగా పేతురు యేసుతో, “బోధకుడా, మనం
ఇక్కడ ఉంటే బాగుంటుంది. కాబట్టి మమ్మల్ని
మూడు డేరాలు వేయనివ్వు. ఒకటి నీకు, ఒకటి
మోషేకు, ఒకటి ఏలీయాకు” అన్నాడు. నిజా
నికి అతను ఏమి మాట్లాడుతున్నాడో అతనికే
తెలియట్లేదు. **34** అతను అలా మాట్లాడుతుం
డగా ఒక మేఘం ఏర్పడి వాళ్లను కమ్ముకో
వడం మొదలుపెట్టింది. దాంతో వాళ్లు భయపడి
పోయారు. **35** అప్పుడు ఆ మేఘంలో నుండి
ఒక స్వరం[b] ఇలా వినిపించింది: “ఈయన నేను
ఎంచుకున్న నా కుమారుడు.[c] ఈయన మాట
వినండి.”[d] **36** ఆ స్వరం వినిపించే సమయా
నికి అక్కడ యేసు మాత్రమే కనిపించాడు.
అయితే ఆ రోజుల్లో వాళ్లు తాము చూసిన దేని
గురించీ ఎవరికీ చెప్పలేదు.[e]

**37** తర్వాతి రోజు వాళ్లు కొండ దిగి వచ్చి
నప్పుడు, చాలామంది ప్రజలు ఆయనకు ఎదు
రయ్యారు.[f] **38** అప్పుడు ఇదిగో! వాళ్లలో
ఒకతను ఇలా అరిచాడు: “బోధకుడా, ఒక
సారి వచ్చి నా కుమారుణ్ణి చూడమని వేడుకుం
టున్నాను. అతను నా ఒక్కగానొక్క కుమారుడు.[g]
**39** ఇదిగో! ఒక చెడ్డదూత నా కుమారుణ్ణి
లొంగదీసుకుంటూ ఉంటాడు. దాంతో అతను
ఉన్నట్టుండి పెద్దగా కేకలు వేస్తాడు. ఆ చెడ్డ
దూత అతన్ని గిలగిల కొట్టుకునేలా చేస్తాడు.
అప్పుడు అతని నోటి నుండి నురగ వస్తుంది.
ఆ చెడ్డదూత అతన్ని గాయపర్చి, అతి కష్టం
మీద గానీ అతనిలో నుండి బయటికి రాడు.
**40** ఆ చెడ్డదూతను వెళ్లగొట్టమని నేను నీ
శిష్యుల్ని వేడుకున్నాను కానీ అది వాళ్లవల్ల
కాలేదు.” **41** అప్పుడు యేసు, “విశ్వాసంలేని
చెడ్డ* తరమా,[h] ఎంతకాలం నేను మీతో ఉంటూ
మిమ్మల్ని సహించాలి? నీ కుమారుణ్ణి ఇక్క
డికి తీసుకురా” అన్నాడు.[i] **42** అతను వస్తు
న్నప్పుడు కూడా ఆ చెడ్డదూత అతన్ని కిందప
డేసి, అతను భయంకరంగా గిలగిల కొట్టుకునేలా
చేశాడు. అయితే యేసు ఆ అపవిత్ర దూతను*
గద్దించి, ఆ అబ్బాయిని బాగుచేసి, అతన్ని వాళ్ల
నాన్నకు అప్పగించాడు. **43** వాళ్లంతా దేవుని
గొప్ప శక్తిని చూసి ఎంతో ఆశ్చర్యపోయారు.

ఆయన చేస్తున్న వాటన్నిటిని చూసి వాళ్లు అలా
ఆశ్చర్యపోతుండగా, ఆయన తన శిష్యులతో ఇలా
అన్నాడు: **44** “ఈ మాటలు జాగ్రత్తగా విని
గుర్తుపెట్టుకోండి. మానవ కుమారుడు శత్రువుల
చేతికి అప్పగించబడబోతున్నాడు.”[a] **45** కానీ
ఆయన ఏం చెప్తున్నాడో వాళ్లకు అర్థంకాలేదు.
నిజానికి వాళ్లు అర్థం చేసుకోకుండా ఉండేలా అది
దాచబడి ఉంది. పైగా ఆ మాట గురించి ఆయన్ని
ప్రశ్నించడానికి వాళ్లు భయపడ్డారు.

**46** తర్వాత, తమలో ఎవరు గొప్ప అనే దాని
గురించి వాళ్ల మధ్య గొడవ మొదలైంది.[b]
**47** యేసుకు వాళ్ల హృదయాలోచన తెలుసు
కాబట్టి, ఆయన ఒక చిన్న బాబును పిలిచి,
తన పక్కన నిలబెట్టుకొని **48** వాళ్లతో ఇలా
అన్నాడు: “నా పేరున ఈ పిల్లవాణ్ణి చేర్చు
కునే వ్యక్తి నన్ను కూడా చేర్చుకుంటున్నాడు.
నన్ను చేర్చుకునే వ్యక్తి, నన్ను పంపిన దేవుణ్ణి
కూడా చేర్చుకుంటున్నాడు.[c] మీ అందరిలో ఎవరు
తక్కువవాడిలా నడుచుకుంటాడో అతనే గొప్ప
వాడు.”[d]

**49** అప్పుడు యోహాను, “బోధకుడా, ఒక
తను నీ పేరున చెడ్డదూతల్ని వెళ్లగొడుతుండడం
మేము చూశాం. అతను మాతో కలిసి నిన్ను
అనుసరించట్లేదు కాబట్టి మేము అతన్ని ఆపడా
నికి ప్రయత్నించాం” అన్నాడు.[e] **50** అయితే
యేసు, “అతన్ని ఆపడానికి ప్రయత్నించొద్దు.
మీకు వ్యతిరేకంగా లేని వ్యక్తి మీ వైపే ఉన్నాడు”
అని అతనితో ఉన్నాడు.

**51** ఆయన పరలోకానికి వెళ్లే సమయం
దగ్గరపడుతుండగా,*[f] ఆయన యెరూషలే
ముకు వెళ్లాలని బలంగా నిశ్చయించుకున్నాడు.
**52** కాబట్టి ఆయన తనకు ముందుగా కొంత
మంది శిష్యుల్ని పంపించాడు. వాళ్లు ఆయన కోసం
ఏర్పాట్లు చేయడానికి సమరయుల గ్రామాల్లో

**9వ అధ్యా.**
a 2పే 1:16
b లూకా 3:22; యోహా 12:28
c కీర్త 2:7; యెష 42:1; మత్త 3:17; 2పే 1:17
d ద్వితీ 18:15; మత్త 17:5; మార్కు 9:7; అపొ 3:22, 23
e మత్త 17:9; మార్కు 9:9
f మార్కు 9:14, 15
g మత్త 17:14-16; మార్కు 9:17, 18
h ద్వితీ 32:5
i మత్త 17:17, 18; మార్కు 9:19-27

**2వ వరుస**
a మత్త 17:22, 23; మార్కు 9:31, 32; లూకా 18:31-33
b మత్త 18:1-5; మార్కు 9:33-37; లూకా 22:24
c మార్కు 9:37; యోహా 12:44
d సామె 18:12; మత్త 18:4, 5; మత్త 23:11, 12
e మార్కు 9:38-40
f అపొ 1:1, 2; 1తి 3:16

**9:41** *లేదా “వక్ర.”
**9:42** *పదకోశంలో “చెడ్డదూతలు” చూడండి.
**9:51** *అక్ష., “పూర్తి కావస్తుండగా.”

ఒకదానికి వెళ్లారు. 53 అయితే, ఆయన
యెరూషలేముకు వెళ్లాలని నిశ్చయించుకున్నాడు
కాబట్టి అక్కడివాళ్లు ఆయన్ని చేర్చుకోలేదు.[a]
54 ఆయన శిష్యులు యాకోబు, యోహాను[b]
అది చూసి, "ప్రభువా, వీళ్లను నాశనం చేయ
డానికి ఆకాశం నుండి అగ్ని రప్పించమంటావా?"
అని అన్నారు.[c] 55 కానీ ఆయన వాళ్లవైపు
తిరిగి, వాళ్లను గద్దించాడు. 56 అప్పుడు వాళ్లు
ఇంకో గ్రామానికి వెళ్లారు.

57 వాళ్లు దారిలో వెళ్తుండగా ఒకతను ఆయ
నతో, "నువ్వు ఎక్కడికి వెళ్లినా నీ వెంట వస్తాను"
అన్నాడు. 58 యేసు అతనితో, "నక్కలకు
బొరియలు, ఆకాశపక్షులకు గూళ్లు ఉన్నాయి.
కానీ మానవ కుమారుడు తల వాల్చడానికి
ఎక్కడా స్థలం లేదు" అన్నాడు.[d] 59 తర్వాత
ఆయన ఇంకో వ్యక్తితో, "వచ్చి, నన్ను అనుస
రించు" అన్నాడు. దానికి అతను, "ప్రభువా,
ముందు వెళ్లి నా తండ్రిని పాతిపెట్టడానికి
నాకు అనుమతి ఇవ్వు" అన్నాడు.[e] 60 కానీ
యేసు అతనితో, "మృతులు[f] తమ మృతుల్ని
పాతిపెట్టుకోనివ్వు. నువ్వు వెళ్లి ప్రతీచోట
దేవుని రాజ్యం గురించి ప్రకటించు" అన్నాడు.[g]
61 ఆ తర్వాత ఇంకో వ్యక్తి, "ప్రభువా, నేను నీ
వెంట వస్తాను. కానీ ముందు మా ఇంట్లోవాళ్లకు
వీడ్కోలు చెప్పిరావడానికి అనుమతి ఇవ్వు"
అన్నాడు. 62 యేసు అతనికి ఇలా చెప్పాడు:
"నాగలి మీద చెయ్యి పెట్టి వెనక ఉన్నవాటి
వైపు చూసే వాళ్లెవ్వరూ[h] దేవుని రాజ్యంలో ఉండ
డానికి తగినవాళ్లు కాదు."[i]

**10** ఆ తర్వాత ప్రభువు తన శిష్యుల్లో
నుండి ఇంకో 70 మందిని ఎంచుకొని,
తాను వెళ్లబోతున్న ప్రతీ నగరానికి, ప్రాంతా
నికి తనకన్నా ముందు ఇద్దరిద్దరిగా పంపించాడు.[j]
2 ఆయన వాళ్లతో ఇలా అన్నాడు: "అవును,
కోయాల్సిన పంట చాలా ఉంది, కానీ పనివాళ్లు
కొంతమందే ఉన్నారు. కాబట్టి తన పంట కోయ
డానికి పనివాళ్లను పంపించమని కోత యజ
మానిని వేడుకోండి.[k] 3 మీరు వెళ్లండి! ఇదిగో!
తోడేళ్ల మధ్యకు గొర్రెపిల్లల్ని పంపించినట్టు నేను
మిమ్మల్ని పంపిస్తున్నాను.[l] 4 డబ్బు సంచిని
గానీ, ఆహారం మూటను గానీ, చెప్పుల్ని గానీ
తీసుకెళ్లొద్దు.[a] దారిలో ఎవర్నీ పలకరించొద్దు.*
5 ఎక్కడైనా ఒక ఇంట్లో అడుగుపెట్టినప్పుడు
ముందు ఇలా అనండి: 'ఈ ఇంట్లో శాంతి
ఉండాలి.'[b] 6 శాంతిని ప్రేమించేవాళ్లు ఎవ
రైనా ఆ ఇంట్లో ఉంటే, మీ శాంతి అతని మీద నిలి
చివుంటుంది. లేకపోతే, మీ శాంతి మీ మీదే నిలిచి
వుంటుంది. 7 వాళ్లు ఇచ్చేవి తింటూ, తాగుతూ
మీరు ఆ ఇంట్లోనే ఉండండి.[c] ఎందుకంటే, పని
వాడు తన జీతానికి అర్హుడు.[d] ఇళ్లు మారుతూ
ఉండకండి.

8 "అంతేకాదు, మీరు ఏదైనా నగరంలోకి వెళ్లి
నప్పుడు అక్కడివాళ్లు మిమ్మల్ని చేర్చుకుంటే,
వాళ్లు మీకు ఏది వడ్డిస్తే అది తినండి.
9 అక్కడున్న రోగుల్ని బాగుచేసి, 'దేవుని
రాజ్యం మీ దగ్గరికి వచ్చేసింది' అని వాళ్లతో
చెప్పండి.[e] 10 కానీ ఏదైనా నగరంలోకి వెళ్లి
నప్పుడు అక్కడివాళ్లు మిమ్మల్ని చేర్చుకోకపోతే,
ఆ నగర ముఖ్య వీధుల్లోకి వెళ్లి ఇలా అనండి:
11 'మీకు హెచ్చరికగా ఉండడం కోసం, మీ నగ
రంలో మా పాదాలకు అంటుకున్న దుమ్మును
కూడా మేము దులిపేస్తున్నాం.[f] అయితే దేవుని
రాజ్యం దగ్గరికి వచ్చేసిందని తెలుసుకోండి.'
12 నేను మీతో చెప్తున్నాను, తీర్పు రోజున ఆ
నగరం పరిస్థితి సొదొమ పరిస్థితి కన్నా
ఘోరంగా ఉంటుంది.[g]

13 "కొరాజీను, నీకు శ్రమ! బేత్సయిదా, నీకు
శ్రమ! ఎందుకంటే, మీ మధ్య జరిగిన శక్తివంత
మైన పనులు తూరు, సీదోను నగరాల్లో జరి
గివుంటే వాటిలో ఉన్న ప్రజలు ఎప్పుడో
పశ్చాత్తాపపడి, గోనెపట్ట కట్టుకుని, బూడిదలో
కూర్చునేవాళ్లు.[h] 14 కాబట్టి తీర్పు రోజున మీ
పరిస్థితి తూరు, సీదోనుల పరిస్థితి కన్నా
ఘోరంగా ఉంటుంది. 15 కపెర్నహూమూ,
నువ్వు ఆకాశమంత ఎత్తుగా హెచ్చించబడతావని
అనుకుంటున్నావా? నువ్వు సమాధిలోకి* దిగి
పోతావు!

16 "మీ మాట వినేవాళ్లు నా మాట వింటారు.[i]
మిమ్మల్ని పట్టించుకోనివాళ్లు నన్ను కూడా

**9వ అధ్యా.**
a యోహా 4:9
b మార్కు 3:17
c 2రా 1:10
d మత్త 8:20
e మత్త 8:21
f ఎఫె 2:1
g మత్త 8:22
h ఆది 19:17
i మత్త 10:37; 1కొ 9:24; ఫిలి 3:13

**10వ అధ్యా.**
j మార్కు 6:7
k మత్త 9:37, 38; 1కొ 3:9; 2థె 3:1
l మత్త 10:16

**2వ వరుస**
a మత్త 10:9, 10; లూకా 9:3
b మత్త 10:12, 13
c మత్త 10:11; లూకా 9:4; గల 6:6
d మత్త 10:9, 10; 1కొ 9:11, 14; 1తి 5:18
e మత్త 3:1, 2; లూకా 9:2
f మత్త 10:14; లూకా 9:5; అపొ 13:50, 51
g మత్త 11:24
h మత్త 11:21-23
i మత్త 10:40; మార్కు 9:37; యోహా 13:20

10:4 *లేదా "పలకరిస్తూ కౌగిలించుకోవద్దు."
10:15 *లేదా "హేడిస్‌లోకి," అంటే మానవజాతి సాధారణ సమాధిలోకి. పదకోశం చూడండి.

పట్టించుకోరు. అంతేకాదు, నన్ను పట్టించుకోని
వాళ్లు నన్ను పంపిన దేవుణ్ణి కూడా పట్టించు
కోరు.”[a]

17 తర్వాత ఆ 70 మంది ఆనందంగా తిరి
గొచ్చి, “ప్రభువా, నీ పేరున ఆజ్ఞాపిస్తే చెడ్డ
దూతలు* కూడా మాకు లోబడుతున్నారు”[b]
అని చెప్పారు. 18 అప్పుడాయన వాళ్లతో ఇలా
అన్నాడు: “సాతాను ఇప్పటికే మెరుపులా
ఆకాశం నుండి కిందపడడం[c] చూస్తున్నాను.
19 ఇదిగో! పాముల్ని, తేళ్లను కాళ్ల కింద తొక్కే
అధికారాన్ని, అలాగే శత్రువు బలం అంతటి మీద
అధికారాన్ని నేను మీకు ఇచ్చాను.[d] అసలు ఏదీ
మీకు హానిచేయదు. 20 అయితే చెడ్డదూతలు
మీకు లోబడుతున్నారని సంతోషించకండి. బదు
లుగా, మీ పేర్లు పరలోకంలో రాయబడి
ఉన్నాయని సంతోషించండి.”[e] 21 ఆ క్షణం
లోనే యేసు పవిత్రశక్తితో నిండిపోయి ఎంతో
సంతోషించి, ఇలా అన్నాడు: “తండ్రీ, ఆకాశా
నికీ భూమికీ ప్రభువా, అందరిముందు నేను
నిన్ను స్తుతిస్తున్నాను. ఎందుకంటే, నువ్వు తెలివి
గలవాళ్లకు, మేధావులకు ఈ విషయాలు తెలి
యకుండా జాగ్రత్తగా దాచిపెట్టి[f] చిన్నపిల్లలకు
వాటిని బయల్పర్చావు. అవును తండ్రీ, అలా
చేయడం నీకు నచ్చింది.[g] 22 నా తండ్రి
అన్నిటినీ నాకు అప్పగించాడు. కుమారుడు
ఎవరో తండ్రికి తప్ప ఎవరికీ తెలీదు. అలాగే
తండ్రి ఎవరో కుమారుడికీ,[h] ఆ కుమారుడు
తండ్రిని ఎవరికి బయల్పర్చడానికి ఇష్టపడతాడో
వాళ్లకూ తప్ప ఇంకెవరికీ తెలీదు.”[i]

23 తర్వాత, శిష్యులు మాత్రమే ఉన్నప్పుడు
ఆయన వాళ్లతో ఇలా అన్నాడు: “మీరు చూస్తున్న
వాటిని చూసేవాళ్లు ధన్యులు.*[j] 24 ఎందు
కంటే నేను మీతో చెప్తున్నాను, చాలామంది
ప్రవక్తలు, రాజులు ఇప్పుడు మీరు చూస్తున్న
వాటిని చూడాలని కోరుకున్నారు కానీ చూడలే
కపోయారు;[k] మీరు వింటున్నవాటిని వినాలని
కోరుకున్నారు కానీ వినలేకపోయారు.”

25 అప్పుడు ఇదిగో! ధర్మశాస్త్రంలో ఆరితే
రిన ఒక వ్యక్తి లేచి, యేసును పరీక్షించడానికి,

10:17, 27 *పదకోశం చూడండి. 10:23 *లేదా “సంతోషంగా ఉంటారు.”

**10వ అధ్యా.**

a యోహా 5:23; యోహా 12:48; యోహా 15:23
b అపొ 16:17, 18
c యోహా 12:31; యోహా 16:11; హెబ్రీ 2:14; ప్రక 12:7-9
d కీర్త 91:13
e నిర్గ 32:32; దాని 12:1; ఫిలి 4:3; ప్రక 3:5
f 1కొ 1:19; 1కొ 2:6
g మత్త 11:25, 26
h యోహా 10:14
i మత్త 11:27; యోహా 1:18; 2కొ 4:6
j మత్త 13:16, 17
k 1పే 1:10, 11

**2వ వరుస**

a మత్త 19:16; మార్కు 10:17; లూకా 18:18
b ద్వితీ 6:5; ద్వితీ 10:12; యెహో 22:5; మార్కు 12:30
c లేవీ 19:18; మత్త 19:19; రోమా 13:9; గల 5:14; యాకో 2:8
d లేవీ 18:5; యోహా 17:3
e లూకా 16:15
f యోహా 4:9

“బోధకుడా, శాశ్వత జీవితం పొందడానికి నేను
ఏంచేయాలి?” అని అడిగాడు.[a] 26 అప్పుడు
యేసు, “ధర్మశాస్త్రంలో ఏం రాసివుంది?
నీకేం అర్థమైంది?” అని అడిగాడు. 27 దానికి
అతను, “ ‘నువ్వు నీ దేవుడైన యెహోవాను#
నీ నిండు హృదయంతో, నీ నిండు ప్రాణంతో,*
నీ పూర్తి బలంతో, నీ నిండు మనసుతో
ప్రేమించాలి.’[b] అలాగే ‘నిన్ను నువ్వు ప్రేమిం
చుకున్నట్టు నీ పొరుగువాణ్ణి△ ప్రేమించాలి’ ”[c]
అని జవాబిచ్చాడు. 28 అప్పుడు యేసు అత
నితో, “సరిగ్గా జవాబిచ్చావు; అలా చేస్తూ ఉండు,
అప్పుడు నువ్వు శాశ్వత జీవితం పొందుతావు”
అన్నాడు.[d]

29 అయితే తాను నీతిమంతుణ్ణి అని చూపిం
చుకోవడానికి[e] అతను, “ఇంతకీ నా పొరుగు
వాడు ఎవరు?” అని యేసును అడిగాడు.
30 దానికి యేసు ఇలా చెప్పాడు: “ఒక వ్యక్తి
యెరూషలేము నుండి యెరికోకు వెళ్తుండగా*
దొంగల చేతికి చిక్కాడు. వాళ్లు అతన్ని నిలు
వునా దోచుకొని, కొట్టి, కొనప్రాణంతో వదిలేసి
వెళ్లిపోయారు. 31 అనుకోకుండా ఒక యాజ
కుడు అదే దారిలో వెళ్తూ* ఉన్నాడు. అతను
ఆ వ్యక్తిని చూసి, పక్క నుండి వెళ్లిపోయాడు.
32 అలాగే, ఒక లేవీయుడు ఆ చోటికి వచ్చి
నప్పుడు అతన్ని చూసి, మరో వైపు నుండి వెళ్లి
పోయాడు. 33 అయితే ఒక సమరయుడు[f]
ఆ దారిలో వెళ్తూ అక్కడికి వచ్చాడు. ఆ వ్యక్తిని
చూసినప్పుడు అతనికి జాలేసింది. 34 కాబట్టి
ఆ సమరయుడు అతని దగ్గరికి వచ్చి, అతని
గాయాల మీద నూనె, ద్రాక్షారసం పోసి కట్టు
కట్టాడు. తర్వాత అతన్ని తన గాడిద మీదికి
ఎక్కించి, ఒక సత్రానికి తీసుకొచ్చి, అతని బాగో
గులు చూసుకున్నాడు. 35 తర్వాతి రోజు ఆ
సమరయుడు రెండు దేనారాలు* తీసి, ఆ సత్రం
యజమానికి ఇచ్చి, ‘ఇతని బాగోగులు చూసుకో.
ఇంతకన్నా ఎక్కువ ఖర్చయితే నేను తిరిగొచ్చి
నప్పుడు ఇస్తాను’ అని చెప్పాడు. 36 ఇప్పుడు
చెప్పు, దొంగల చేతుల్లో పడిన వ్యక్తికి ఆ ముగ్గు

10:27 #అనుబంధం A5 చూడండి. △లేదా “సాటి మనిషిని.” 10:30 *లేదా “దిగి వెళ్తుండగా.” 10:31 *లేదా “దిగి వెళ్తూ.” 10:35 *అనుబంధం B14 చూడండి.

రిలో ఎవరు పొరుగువాడు[a] అయ్యాడని నీకు
అనిపిస్తుంది?” 37 దానికి ధర్మశాస్త్రంలో ఆరి
తేరిన వ్యక్తి, “అతని మీద కరుణ చూపించిన
వ్యక్తే”[b] అని జవాబిచ్చాడు. అప్పుడు యేసు అత
నితో, “నువ్వు కూడా వెళ్లి అలా చేయి” అన్నాడు.[c]
38 తర్వాత వాళ్లు ప్రయాణిస్తూ ఒక గ్రామం
లోకి వెళ్లారు. అక్కడ, మార్త[d] అనే ఒక
స్త్రీ ఆయనకు తన ఇంట్లో ఆతిథ్యం ఇచ్చింది.
39 మార్తకు ఒక సహోదరి కూడా ఉంది,
ఆమె పేరు మరియ. ఆమె ప్రభువు పాదాల
దగ్గర కూర్చొని ఆయన చెప్పేవి వింటూ ఉంది.
40 అయితే మార్త మాత్రం చాలా పనులు చేస్తూ,
వాటిలో మునిగిపోయింది. ఆమె యేసు దగ్గ
రికి వచ్చి, “ప్రభువా, నా సహోదరి పనంతా నా
మీదే వదిలేసింది, దీని గురించి నువ్వు పట్టించు
కోవా? వచ్చి నాకు సాయం చేయమని ఆమెకు
చెప్పు” అని అంది. 41 అప్పుడు ప్రభువు
ఆమెతో ఇలా అన్నాడు: “మార్తా, మార్తా, నువ్వు
చాలా విషయాల గురించి ఆందోళనపడుతూ
కంగారుపడుతున్నావు. 42 అయితే అవసర
మైనవి కొన్నే, బహుశా ఒక్కటైనా సరిపోవచ్చు.
మరియ సరైనదాన్ని* ఎంచుకుంది,[e] అది ఆమె
నుండి తీసేయబడదు.”

**11** యేసు ఒక చోట ఉండి ప్రార్థి
స్తున్నాడు; ప్రార్థించడం అయిపోయి
నప్పుడు ఆయన శిష్యుల్లో ఒకతను, “ప్రభువా,
యోహాను తన శిష్యులకు నేర్పించినట్టే, నువ్వు
కూడా ఎలా ప్రార్థించాలో మాకు నేర్పించు” అని
అడిగాడు.
2 కాబట్టి ఆయన వాళ్లకు ఇలా చెప్పాడు:
“మీరు ఎప్పుడు ప్రార్థించినా, ఇలా అనండి:
‘తండ్రీ, నీ పేరు పవిత్రపర్చబడాలి.*[f] నీ
రాజ్యం రావాలి.[g] 3 ప్రతీరోజు మా అవసరా
లకు తగినట్టు మాకు ఆహారం ఇవ్వు.[h] 4 మా
పాపాలు క్షమించు.[i] ఎందుకంటే, మేము కూడా
మాకు అప్పుపడిన ప్రతీ ఒక్కర్ని క్షమిస్తున్నాం.[j]
మమ్మల్ని ప్రలోభానికి లొంగిపోనివ్వకు.’ ”[k]
5 తర్వాత ఆయన వాళ్లకు ఇలా చెప్పాడు:
“మీలో ఒకరికి ఒక స్నేహితుడు ఉన్నాడను
కోండి. మీరు అర్ధరాత్రి వేళ అతని ఇంటికి వెళ్లి
ఇలా అడిగారు: ‘స్నేహితుడా, నాకు మూడు
రొట్టెలు ఇవ్వు.* 6 నా స్నేహితుడు ఒకతను
ప్రయాణిస్తూ ఇప్పుడే మా ఇంటికి వచ్చాడు.
అతనికి పెట్టడానికి నా దగ్గర ఏమీ లేదు.’
7 కానీ అతను లోపలి నుండి ఇలా అన్నాడు:
‘నన్ను ఇబ్బందిపెట్టకు. తలుపు ఇప్పటికే తాళం
వేసి ఉంది. నా చిన్నపిల్లలు నాతోపాటు మంచం
మీద పడుకొని ఉన్నారు. నేను లేచి నీకు ఏమీ
ఇవ్వలేను.’ 8 నేను మీతో చెప్తున్నాను, మీరు
తన స్నేహితుడు అయినందుకు అతను మీకు
ఏమీ ఇవ్వకపోయినా, మీరు పట్టుదలతో పదే
పదే అడిగినందుకు[a] అతను లేచి మీకు కావాల్సి
నవన్నీ ఇస్తాడు. 9 కాబట్టి నేను మీతో
చెప్తున్నాను: అడుగుతూ ఉండండి,[b] మీకు ఇవ్వ
బడుతుంది; వెతుకుతూ ఉండండి, మీకు దొరుకు
తుంది; తడుతూ ఉండండి, మీ కోసం తెరవబడు
తుంది.[c] 10 అడిగే ప్రతీ వ్యక్తి పొందుతాడు,[d]
వెతికే ప్రతీ వ్యక్తికి దొరుకుతుంది, తట్టే ప్రతీ
వ్యక్తి కోసం తెరవబడుతుంది. 11 నిజానికి,
ఏ తండ్రైనా తన కుమారుడు చేపను అడిగితే
పామును ఇస్తాడా?[e] 12 లేదా గుడ్డును అడి
గితే తేలును ఇస్తాడా? 13 మీరు చెడ్డవాళ్ల
యినా మీ పిల్లలకు మంచి బహుమతుల్ని
ఇవ్వడం మీకు తెలుసు, అలాంటిది పరలోకంలో
ఉన్న తండ్రి తనను అడిగేవాళ్లకు ఇంకెంతగా
పవిత్రశక్తిని ఇస్తాడో కదా!”[f]
14 తర్వాత, చెడ్డదూత* పట్టడంవల్ల మూగ
వాడైన ఒక వ్యక్తిలో నుండి యేసు ఆ చెడ్డ
దూతను వెళ్లగొట్టాడు.[g] ఆ చెడ్డదూత బయ
టికి వచ్చాక ఆ మూగవాడు మాట్లాడాడు.
దాంతో ప్రజలు ఎంతో ఆశ్చర్యపోయారు.[h]
15 అయితే వాళ్లలో కొంతమంది, “ఇతను
చెడ్డదూతల నాయకుడైన బయెల్జెబూలు* సహా
యంతోనే చెడ్డదూతల్ని వెళ్లగొడుతున్నాడు”
అన్నారు.[i] 16 ఇంకొంతమంది ఆయన్ని పరీ
క్షించాలని, పరలోకం నుండి ఒక సూచన చూపిం
చమని ఆయన్ని అడగడం మొదలుపెట్టారు.[j]
17 యేసుకు వాళ్ల ఆలోచనలు తెలుసు[k] కాబట్టి
వాళ్లతో ఇలా అన్నాడు: “ఒక రాజ్యం దానిమీద

**10వ అధ్యా.**
a మత్త 19:19
b సామె 14:21
c లూకా 6:36; యోహా 13:17; ఎఫె 4:32
d యోహా 12:2
e మత్త 4:4; మత్త 6:33

**11వ అధ్యా.**
f లేవీ 22:32; యెష 5:16; యెహె 36:23
g దాని 2:44; దాని 7:13, 14; మత్త 6:9-13
h కీర్త 37:25
i కీర్త 79:9; దాని 9:19
j మార్కు 11:25; ఎఫె 4:32; కొలొ 3:13
k లూకా 22:46; 1కొ 10:13; యాకో 1:13; ప్రక 3:10

**2వ వరుస**
a లూకా 18:5
b రోమా 12:12
c మత్త 7:7, 8
d మార్కు 11:24; యోహా 15:7; యాకో 1:6; 1యో 3:22; 1యో 5:14
e మత్త 7:9, 10
f మత్త 7:11; యాకో 1:17
g మత్త 12:22
h మత్త 9:32-34
i మత్త 12:24-30; మార్కు 3:22-27
j మత్త 12:38; మార్కు 8:11
k యోహా 2:24, 25

10:42 *లేదా “శ్రేష్ఠమైనదాన్ని.” 11:2 *లేదా “పవిత్రంగా ఎంచబడాలి; పవిత్రంగా చూడబడాలి.”
11:5 *లేదా “బదులివ్వు.” 11:14 *పదకోశం చూడండి. 11:15 *లేదా “బయెల్జెబూబు.” సాతానుకు ఉన్న ఒక బిరుదు.

అదే తిరగబడి చీలిపోతే, అది నాశనమౌతుంది.
ఒక ఇంట్లోవాళ్లే ఒకరిమీద ఒకరు తిరగబడి విడి
పోతే, ఆ ఇల్లు నిలవదు. **18** అదేవిధంగా,
సాతాను కూడా తన మీద తానే తిరగబడి విడి
పోతే, అతని రాజ్యం ఎలా నిలుస్తుంది? నేను
బయెల్జెబూలు వల్ల చెడ్డదూతల్ని వెళ్లగొడు
తున్నానని మీరు అంటున్నారు. **19** ఒకవేళ
నేను బయెల్జెబూలు వల్ల చెడ్డదూతల్ని వెళ్లగొ
డుతుంటే, మరి మీవాళ్లు ఎవరి వల్ల వెళ్లగొడు
తున్నారు? అందుకే, వాళ్లే మీకు న్యాయమూర్తు
లుగా ఉంటారు. **20** కానీ నేను చెడ్డదూతల్ని
వెళ్లగొడుతున్నది దేవుని వేలితో*[a] అయితే,
నిజంగా దేవుని రాజ్యం మిమ్మల్ని దాటివెళ్లి
నట్టే.[b] **21** ఆయుధాలు ధరించిన ఒక బల
మైన వ్యక్తి తన ఇంటిని కాపలా కాస్తున్నప్పుడు,
ఎవ్వరూ అతని వస్తువుల్ని దొంగిలించలేరు.
**22** కానీ అతనికన్నా బలమైన వ్యక్తి అతని
మీదికి వచ్చి అతన్ని ఓడిస్తే, అతను ఏ ఆయు
ధాల మీదైతే నమ్మకం పెట్టుకున్నాడో వాటన్ని
టినీ తీసుకెళ్లిపోయి ఇతరులకు పంచిపెడతాడు.
**23** నావైపు ఉండనివాడు నాకు వ్యతిరేకంగా
ఉన్నాడు, నాతో కలిసి సమకూర్చనివాడు చెదర
గొడుతున్నాడు.[c]

**24** “అపవిత్ర దూత* ఒక మనిషిలో నుండి
బయటికి వచ్చినప్పుడు, విశ్రాంతి స్థలం కోసం
నీళ్లులేని ప్రదేశాల గుండా తిరుగుతాడు; కానీ
ఒక్కటి కూడా దొరకనప్పుడు, ‘నేను వదిలిపెట్టి
వచ్చిన ఇంటికే మళ్లీ వెళ్తాను’ అనుకుంటాడు.[d]
**25** ఆ అపవిత్ర దూత తిరిగొచ్చినప్పుడు,
ఆ ఇల్లు శుభ్రంగా ఊడ్వబడి, అలంకరించబడి
ఉండడం చూసి **26** వెళ్లి, తనకన్నా చెడ్డవాళ్ల
యిన ఇంకో ఏడుగురు దూతల్ని తీసుకొస్తాడు.
వాళ్లు ఆ మనిషిలోకి వెళ్లి అక్కడే నివసిస్తారు;
అప్పుడు ఆ మనిషి చివరి పరిస్థితి మొదటి
పరిస్థితికన్నా ఘోరంగా తయారౌతుంది.”

**27** ఆయన ఈ విషయాలు చెప్తున్నప్పుడు ఆ
గుంపులో ఉన్న ఒకామె బిగ్గరగా ఇలా
అంది: “నిన్ను కని, పాలిచ్చిన స్త్రీ సంతో
షంగా ఉంటుంది!”*[e] **28** కానీ ఆయన ఇలా
అన్నాడు: “దేవుని వాక్యాన్ని విని, పాటించేవాళ్లు
ఇంకా సంతోషంగా ఉంటారు!”[a]

**29** చాలామంది ప్రజలు గుమికూడుతు
న్నప్పుడు ఆయనిలా చెప్పడం మొదలుపెట్టాడు:
“ఈ తరం చెడ్డ తరం. వీళ్లు సూచన
కోసం చూస్తారు. అయితే యోనాకు సంబంధిం
చిన సూచన తప్ప వేరే ఏ సూచనా వీళ్లకు
ఇవ్వబడదు.[b] **30** యోనా[c] నీనెవె ప్రజలకు
సూచనగా ఉన్నట్టే, మానవ కుమారుడు ఈ
తరంవాళ్లకు సూచనగా ఉంటాడు. **31** తీర్పు
సమయంలో దక్షిణ దేశపు రాణి[d] ఈ తరం
వాళ్లతో పాటు లేచి వీళ్లమీద నేరం మోపుతుంది.
ఎందుకంటే సొలొమోను మాట్లాడిన తెలివిగల
మాటల్ని వినడానికి ఆమె చాలాదూరం నుండి
వచ్చింది. అయితే ఇదిగో! సొలొమోను కన్నా
గొప్పవాడు ఇక్కడ ఉన్నాడు.[e] **32** తీర్పు సమ
యంలో నీనెవె ప్రజలు ఈ తరంవాళ్లతో పాటు
లేచి, వీళ్లమీద నేరం మోపుతారు. ఎందుకంటే
యోనా ప్రకటించినప్పుడు నీనెవె ప్రజలు పశ్చా
త్తాపపడ్డారు.[f] అయితే ఇదిగో! యోనా కన్నా
గొప్పవాడు ఇక్కడ ఉన్నాడు. **33** దీపాన్ని వెలి
గించిన తర్వాత ఎవ్వరూ దాన్ని దాచిపెట్టరు
లేదా గంప కింద పెట్టరు కానీ దీపస్తంభం మీదే
పెడతారు.[g] అప్పుడు లోపలికి వచ్చేవాళ్లు ఆ
వెలుగును చూడగలుగుతారు. **34** శరీరానికి
దీపం నీ కన్నే కాబట్టి, నీ కన్ను ఒకేదానిపై
దృష్టి నిలిపితే* నీ శరీరమంతా ప్రకాశవంతంగా#
ఉంటుంది. అయితే నీ కన్ను ఈర్ష్యతో నిండిపోతే△
నీ శరీరం చీకటిగా ఉంటుంది.[h] **35** కాబట్టి
అప్రమత్తంగా ఉండండి, మీలో ఉన్న వెలుగు
చీకటి కావచ్చు. **36** మీ శరీరమంతా వెలుగు
మయమై దానిలోని ఏ భాగమూ చీకటిగా లేక
పోతే, ఆ వెలుగు ఒక దీపం ఇచ్చే వెలుగంత
ప్రకాశవంతంగా ఉంటుంది.”

**37** యేసు ఈ మాట చెప్పిన తర్వాత, ఒక పరి
సయ్యుడు ఆయన్ని భోజనానికి ఆహ్వానించాడు.
కాబట్టి యేసు అతని ఇంట్లోకి వెళ్లి భోజనం బల్ల
దగ్గర కూర్చున్నాడు. **38** అయితే భోజనా

---

**11:20** *లేదా “పవిత్రశక్తితో.” **11:24** *పదకోశంలో “చెడ్డదూతలు” చూడండి. **11:27** *లేదా “ధన్యురాలు.”

**11:34** *లేదా “నీ కన్ను తేటగా ఉంటే.” అక్ష., “సరళంగా ఉంటే.” #లేదా “వెలుగుమయంగా.” △అక్ష., “చెడ్డదైతే; దుష్టమైనదైతే.” అంటే, చాలా విషయాల కోసం చూస్తుంటే.

---

**11వ అధ్యా.**
a నిర్గ 8:19
b మత్త 12:28; లూకా 17:21
c మత్త 12:30
d మత్త 12:43-45
e లూకా 1:46-48

**2వ వరుస**
a ద్వితీ 29:9; కీర్త 1:1, 2; కీర్త 112:1; కీర్త 119:2; మత్త 7:21; యాకో 1:25
b మత్త 12:38-42; మత్త 16:4
c యోనా 1:17
d 1రా 10:1; 2ది 9:1
e మత్త 12:42
f యోనా 3:5
g మత్త 5:15; మార్కు 4:21; లూకా 8:16
h మత్త 6:22, 23

నికి ముందు యేసు చేతులు కడుక్కోకపో
వడం*[a] చూసి ఆ పరిసయ్యుడు ఆశ్చర్య
పోయాడు. 39 అప్పుడు ప్రభువు అతనితో
ఇలా అన్నాడు: “పరిసయ్యులారా, మీరు బయ
టికి శుభ్రంగా కనిపించి లోపల మురికిగా
ఉన్న గిన్నెల్లాంటివాళ్లు. లోపల మీరు అత్యా
శతో, దుష్టత్వంతో నిండివున్నారు.[b] 40 అవివే
కులారా! బయటి వైపును చేసిన దేవుడే లోపలి
వైపును కూడా చేశాడు కదా? 41 లోపల
ఉన్నవాటిని దానధర్మాలుగా* ఇవ్వండి. అప్పుడు
మీకు సంబంధించిన ప్రతీది శుభ్రంగా ఉంటుంది.
42 పరిసయ్యులారా, మీకు శ్రమ! ఎందుకంటే
మీరు పుదీనలో, సదాపలో, కూరమొక్కల్లో ప్రతీ
దానిలో పదోవంతు ఇస్తారు[c] కానీ న్యాయాన్ని,
దేవుని ప్రేమను పట్టించుకోరు! నిజమే పదో
వంతు ఇవ్వాల్సిన బాధ్యత మీ మీద ఉంది, కానీ
ఆ మిగతా విషయాల్ని మీరు అశ్రద్ధ చేయ
కూడదు.[d] 43 పరిసయ్యులారా, మీకు శ్రమ!
ఎందుకంటే సమాజమందిరాల్లో ముందువ
రుస* స్థానాల్లో కూర్చోవడం, సంతల్లో నమస్కా
రాలు పెట్టించుకోవడం మీకు చాలా ఇష్టం.[e]
44 మీకు శ్రమ! ఎందుకంటే మీరు స్పష్టంగా కని
పించని* సమాధుల# లాంటివాళ్లు.[f] మనుషులు
వాటి మీద నడుస్తారు కానీ అవి ఉన్న సంగతే
వాళ్లకు తెలీదు.”

45 అప్పుడు ధర్మశాస్త్రంలో ఆరితేరిన ఒక
వ్యక్తి యేసుతో, “బోధకుడా, ఇలా అంటూ నువ్వు
మమ్మల్ని కూడా అవమానిస్తున్నావు” అన్నాడు.
46 అందుకు యేసు ఇలా అన్నాడు: “ధర్మ
శాస్త్రంలో ఆరితేరిన మీకు కూడా శ్రమ! ఎందు
కంటే మీరు, మోయలేని బరువులు పెట్టి మను
షుల్ని కృంగదీస్తారు, కానీ మీ వేలితో కూడా
వాటిని ముట్టుకోరు![g]

47 “మీకు శ్రమ! ఎందుకంటే మీరు ప్రవక్తల
సమాధులు* కట్టిస్తారు. కానీ మీ పూర్వీ
కులే వాళ్లను చంపారు.[h] 48 మీ పూర్వీకులు
చేసినవాటి గురించి మీకు ఖచ్చితంగా తెలుసు,
అయినా మీరు వాళ్లకు మద్దతిస్తున్నారు. వాళ్లు
ప్రవక్తల్ని చంపితే,[a] మీరేమో ఆ ప్రవక్తలకు
సమాధులు కట్టిస్తున్నారు. 49 అందుకే దేవుడు
కూడా తన తెలివితో ఇలా చెప్పాడు: ‘నేను
వాళ్ల దగ్గరికి ప్రవక్తల్ని, అపొస్తలుల్ని పంపిస్తాను;
వాళ్లు ఆ ప్రవక్తల్లో, అపొస్తలుల్లో కొంతమం
దిని చంపుతారు, ఇంకొంతమందిని హింసిస్తారు.
50 కాబట్టి ప్రపంచం పుట్టిన* దగ్గర నుండి ఎంత
మంది ప్రవక్తల రక్తం చిందించబడిందో వాళ్లం
దరి రక్తం విషయంలో ఈ తరంవాళ్లు లెక్క అప్ప
జెప్పాలి.[b] 51 హేబెలు రక్తంతో[c] మొదలుపెట్టి
బలిపీఠానికీ మందిరానికీ* మధ్య చంపబడిన
జెకర్యా రక్తం వరకు అందరి రక్తం విషయంలో
వాళ్లు లెక్క అప్పజెప్పాలి.’[d] అవును, నేను మీతో
చెప్తున్నాను, ఈ తరంవాళ్లు దాని విషయంలో
లెక్క అప్పజెప్పాలి.

52 “ధర్మశాస్త్రంలో ఆరితేరిన మీకు శ్రమ!
ఎందుకంటే, మీరు జ్ఞానపు తాళంచెవిని తీసుకెళ్లి
పోయారు. మీరు లోపలికి వెళ్లలేదు, వెళ్లేవాళ్లను
కూడా మీరు ఆపుతున్నారు!”[e]

53 కాబట్టి ఆయన అక్కడి నుండి బయటికి
వెళ్లినప్పుడు శాస్త్రులు, పరిసయ్యులు ఆయన
మీదికి తీవ్రమైన ఒత్తిడి తీసుకొచ్చి ఆయన మీద
ప్రశ్నల వర్షం కురిపించారు. 54 ఆయన నోటి
నుండి వచ్చే ఏదోక మాటను బట్టి ఆయన్ని పట్టు
కుందామని వాళ్లు ఎదురుచూశారు.[f]

# 12

ఆ సమయంలో, వేలమంది ప్రజలు ఒక
చోట గుమికూడి ఒకరినొకరు తోసు
కుంటున్నప్పుడు ఆయన ముందుగా తన శిష్యు
లతో ఇలా అన్నాడు: “పరిసయ్యుల పులిసిన
పిండి విషయంలో, అంటే వాళ్ల మోసం విష
యంలో అప్రమత్తంగా ఉండండి.[g] 2 జాగ్రత్తగా
దాచివుంచిన ప్రతీది బయటికి వస్తుంది;
రహస్యంగా ఉన్న ప్రతీది తెలిసిపోతుంది.[h]
3 కాబట్టి, మీరు చీకట్లో చెప్పేవి వెలుగులో విన
బడతాయి, మీరు మీ ఇళ్ల లోపల గుసగుస
లాడుకునేవి ఇంటి పైకప్పుల మీద నుండి ప్రక
టించబడతాయి. 4 నా స్నేహితులారా,[i] నేను

11వ అధ్యా.
a మత్త 15:2
b మత్త 23:25, 26
c లేవీ 27:30
d మత్త 23:23, 24; యోహా 7:24
e మత్త 23:6, 7
f మత్త 23:27, 28
g మత్త 23:2, 4
h మత్త 23:29-31

2వ వరుస
a అపో 7:52; హెబ్రీ 11:32, 37
b ప్రక 18:21, 24
c ఆది 4:8, 10
d 2ది 24:20-22
e మత్త 23:13; 1థె 2:14-16
f లూకా 20:20

12వ అధ్యా.
g మత్త 16:6; మార్కు 8:15
h మత్త 10:26, 27; మార్కు 4:22; లూకా 8:17
i యోహా 15:14

11:38 *అంటే, ఆచార ప్రకారం శుద్ధి చేసుకోకపోవడం. 11:41 *లేదా “పేదవాళ్లకు దానధర్మాలు.” పదకోశం చూడండి. 11:43 *లేదా “శ్రేష్ఠమైన.” 11:44 *లేదా “గుర్తులు వేయబడని.” #లేదా “స్మారక సమాధుల.” 11:47 *లేదా “స్మారక సమాధులు.” 11:50 *అక్ష., “(విత్తనం) పడిన,” అంటే ఆదాము హవ్వలకు పిల్లలు పుట్టిన. 11:51 *లేదా “ఆలయానికీ.”

మీతో చెప్తున్నాను, శరీరాన్ని చంపి ఆ
తర్వాత ఏమీ చేయలేనివాళ్లకు భయపడకండి.[a]
5 అయితే ఎవరికి భయపడాలో నేను మీకు
చెప్తాను: చంపిన తర్వాత గెహెన్నాలో* పడేసే
అధికారం ఉన్న దేవునికే భయపడండి.[b] అవును,
ఆయనకే భయపడమని మీతో చెప్తున్నాను.[c]
6 తక్కువ విలువగల రెండు నాణేలకు* ఐదు
పిచ్చుకలు వస్తాయి కదా? అయినా వాటిలో ఒక్క
దాన్ని కూడా దేవుడు మర్చిపోడు.[d] 7 మీ తల
మీద ఎన్ని వెంట్రుకలు ఉన్నాయో కూడా ఆయ
నకు తెలుసు.[e] భయపడకండి, మీరు చాలా
పిచ్చుకల కన్నా విలువైనవాళ్లు.[f]

8 "నేను మీతో చెప్తున్నాను, మనుషుల
ముందు నన్ను ఒప్పుకునే[g] ప్రతీ ఒక్కర్నీ, మానవ
కుమారుడు కూడా దేవదూతల ముందు ఒప్పు
కుంటాడు.[h] 9 అయితే మనుషుల ముందు
ఎవరైనా నన్ను తిరస్కరిస్తే, అతను దేవదూతల
ముందు తిరస్కరించబడతాడు.[i] 10 మానవ
కుమారునికి వ్యతిరేకంగా మాట్లాడేవాళ్లకు
క్షమాపణ ఉంటుంది; కానీ పవిత్రశక్తిని దూషిం
చేవాళ్లకు క్షమాపణ ఉండదు.[j] 11 వాళ్లు
మిమ్మల్ని సమాజమందిరాల* ముందుకు, పరి
పాలకుల ముందుకు, అధికారుల ముందుకు
తీసుకెళ్లినప్పుడు ఏం మాట్లాడాలి? ఎలా జవాబు
చెప్పాలి? అని ఆందోళన పడకండి.[k] 12 మీరు
ఏం మాట్లాడాలో ఆ సమయంలోనే పవిత్రశక్తి
మీకు నేర్పిస్తుంది."[l]

13 అప్పుడు ఆ గుంపులో ఒకతను ఆయన్ని,
"బోధకుడా, మా నాన్న ఆస్తిలో నాకు వాటా
ఇవ్వమని నా సహోదరునికి చెప్పు"
అన్నాడు. 14 దానికి యేసు అతనితో, "మీ
మీద న్యాయమూర్తిగా గానీ మీకు మధ్య
వర్తిగా* గానీ నన్ను ఎవరు నియమించారు?"
అన్నాడు. 15 తర్వాత ఆయన వాళ్లకు ఇలా
చెప్పాడు: "ఏ రకమైన అత్యాశకూ* చోటివ్వ
కుండా జాగ్రత్తపడండి.[m] ఎందుకంటే, ఒక వ్యక్తికి
చాలా ఆస్తిపాస్తులు ఉన్నా, అవి అతనికి
జీవాన్ని ఇవ్వవు."[n] 16 అప్పుడాయన వాళ్లకు
ఈ ఉదాహరణ* చెప్పాడు: "ఒక ధనవంతుడి
పొలం బాగా పండింది. 17 కాబట్టి అతను
ఇలా ఆలోచించుకున్నాడు: 'నా ధాన్యాన్ని నిల్వ
చేయడానికి ఎక్కడా చోటు లేదు, ఇప్పుడు నేనేం
చేయాలి?' 18 తర్వాత అతను ఇలా అనుకు
న్నాడు:[a] 'నేను నా గోదాముల్ని పడగొట్టి
ఇంకా పెద్దవి కట్టిస్తాను, వాటిలో నా ధాన్యం
అంతటినీ నా వస్తువులన్నిటినీ నిల్వచేస్తాను.
19 తర్వాత నా ప్రాణంతో ఇలా అంటాను:
"నా ప్రాణమా, ఎన్నో సంవత్సరాలకు సరి
పోయే మంచి వస్తువులు నీకు ఉన్నాయి. కాబట్టి
హాయిగా ఉండు, తిను, తాగు, సంతోషించు." '
20 అయితే దేవుడు అతనితో ఇలా అన్నాడు:
'తెలివితక్కువవాడా, ఈ రాత్రి నీ ప్రాణం తీసేయ
బడుతుంది. నువ్వు నిల్వచేసుకున్న వాటిని
ఎవరు అనుభవిస్తారు?'[b] 21 దేవుని దృష్టిలో
ధనవంతుడిగా ఉండడానికి కృషి చేయకుండా,
తన కోసమే సంపదలు కూడబెట్టుకునే వాళ్ల
పరిస్థితి అలా ఉంటుంది."[c]

22 తర్వాత ఆయన తన శిష్యులతో ఇలా
చెప్పాడు: "అందుకే నేను మీతో చెప్తున్నాను, ఏం
తినాలా అని మీ ప్రాణం గురించి గానీ, ఏం వేసు
కోవాలా అని మీ శరీరం గురించి గానీ ఆందో
ళన పడడం మానేయండి.[d] 23 ఆహారం కన్నా
ప్రాణం, బట్టల కన్నా శరీరం చాలా విలువై
నవి. 24 కాకుల్ని గమనించండి: అవి విత్తవు,
కోయవు; వాటికి గోదాములు ఉండవు; అయినా
దేవుడు వాటిని పోషిస్తున్నాడు.[e] మీరు పక్షుల
కన్నా ఎంతో విలువైనవాళ్లు కారా?[f] 25 మీలో
ఎవరైనా ఆందోళన పడడం వల్ల మీ ఆయుష్షును
కాస్తయినా* పెంచుకోగలరా? 26 అంత చిన్న
పనే మీరు చేయలేనప్పుడు, మిగతా వాటి గురించి
ఎందుకు ఆందోళన పడాలి?[g] 27 లిల్లీ పూలు
ఎలా ఎదుగుతాయో గమనించండి. అవి కష్టప
డవు, వడకవు; కానీ తన పూర్తి వైభవంతో
ఉన్న సొలొమోను కూడా ఈ పూలలో ఒక
దానంత అందంగా అలంకరించబడలేదని నేను
మీతో చెప్తున్నాను.[h] 28 ఇవాళ ఉండి రేపు
పొయ్యిలో వేయబడే గడ్డిమొక్కలనే దేవుడు

12:5 *పదకోశం చూడండి. 12:6 *అక్ష., "రెండు అస్సారియోన్‌లకు." అనుబంధం B14 చూడండి. 12:11 *లేదా "ప్రజా సభల." 12:14 *లేదా "పంచేవాడిగా." 12:15 *లేదా "దురాశకూ."

12:16 *లేదా "ఉపమానం." 12:25 *అక్ష., "ఒక మూరైనా." అనుబంధం B14 చూడండి.

**12వ అధ్యా.**
a అపో 20:24
b మత్త 10:28
c యెష 8:13; హెబ్రీ 10:31; 1పే 2:17; ప్రక 14:7
d మత్త 10:29
e మత్త 10:30; లూకా 21:18
f మత్త 10:31; లూకా 12:24
g రోమా 10:9
h మత్త 10:32, 33
i మార్కు 8:38; లూకా 9:26; 2తి 2:12; 1యో 2:23
j మత్త 12:31, 32; మార్కు 3:28, 29
k మత్త 10:19, 20; మార్కు 13:11; లూకా 21:14, 15
l నిర్గ 4:12; అపో 6:8, 10
m నిర్గ 20:17; ద్వితీ 5:21; కొలొ 3:5
n 1తి 6:7

**2వ వరుస**
a యాకో 4:13-16
b కీర్త 49:16-19; సామె 27:1
c ప్రస 11:9; మత్త 6:20; 1తి 6:17-19; యాకో 2:5
d మత్త 6:25-30; ఫిలి 4:6
e యోబు 38:41; కీర్త 147:9
f మత్త 6:26; లూకా 12:7
g మత్త 6:34
h 1రా 10:4-7

ఇలా అలంకరిస్తున్నాడంటే, అల్పవిశ్వాసులారా,
ఆయన మీకు తప్పకుండా బట్టలు ఇస్తాడు కదా?
**29** కాబట్టి ఏం తినాలి? ఏం తాగాలి? అని
ఆందోళన పడడం మానేయండి. అతిగా చింతిం
చడం ఆపండి.[a] **30** ఎందుకంటే, లోకంలోని
అన్యజనులు వీటి వెనకే ఆత్రంగా పరుగెత్తు
తున్నారు. అయితే ఇవి మీకు అవసరమని మీ
తండ్రికి తెలుసు.[b] **31** మీరు మాత్రం, ఆయన
రాజ్యానికి మొదటిస్థానం ఇస్తూ ఉండండి;
అప్పుడు ఆయన వాటిని మీకు ఇస్తాడు.[c]

**32** “చిన్నమందా,[d] భయపడకండి, మీకు
రాజ్యాన్ని ఇవ్వడం మీ తండ్రికి ఇష్టం.[e]
**33** మీకు ఉన్నవాటిని అమ్మి దానధర్మాలు*
చేయండి.[f] పాడవ్వని డబ్బు సంచుల్ని తయారు
చేసుకోండి, అంటే పరలోకంలో ఎప్పటికీ ఉండే
సంపదను కూడబెట్టుకోండి.[g] ఏ దొంగా దాని దగ్గ
రికి రాలేడు, దానికి చెదలు పట్టవు. **34** ఎందు
కంటే, మీ సంపద ఎక్కడ ఉంటే మీ హృదయం
కూడా అక్కడే ఉంటుంది.

**35** “మీ నడుం కట్టుకొని సిద్ధంగా ఉండండి,[h]
మీ దీపాలు మండుతూ ఉండేలా చూసుకోండి.[i]
**36** యజమాని పెళ్లి నుండి తిరిగొచ్చి[j] తలుపు
తట్టగానే దాన్ని తీయాలని, అతని కోసం ఎదురు
చూస్తున్న దాసుల్లా[k] మీరు ఉండాలి. **37** యజ
మాని వచ్చి ఏ దాసులు అలా మెలకువగా
ఉండడం చూస్తాడో ఆ దాసులు సంతోషంగా
ఉంటారు! నేను నిజంగా మీతో చెప్తున్నాను,
అప్పుడు ఆ యజమాని నడుం కట్టుకొని,
వాళ్లను భోజనం బల్ల దగ్గర కూర్చోబెట్టి, పక్కనే
ఉండి వాళ్లకు సేవలు చేస్తాడు. **38** యజ
మాని రెండో జామున* వచ్చినా, చివరికి మూడో
జామున# వచ్చినా ఆ దాసులు సిద్ధంగా ఉంటే
వాళ్లు సంతోషంగా ఉంటారు! **39** అయితే ఈ
విషయం గుర్తుపెట్టుకోండి, దొంగ ఏ సమ
యంలో వస్తాడో ఇంటి యజమానికి ముందే
తెలిస్తే, అతను ఆ దొంగను ఇంట్లో చొరబడ
నిచ్చేవాడు కాదు.[l] **40** కాబట్టి మీరు కూడా
ఎప్పుడూ సిద్ధంగా ఉండండి. ఎందుకంటే, మీరు
అనుకోని సమయంలో మానవ కుమారుడు
వస్తున్నాడు.”[a]

**41** అప్పుడు పేతురు, “ప్రభువా, ఈ ఉదాహ
రణను మాకు మాత్రమే చెప్తున్నావా లేక అంద
రికీ చెప్తున్నావా?” అని అడిగాడు. **42** దానికి
ప్రభువు ఇలా చెప్పాడు: “తన సేవకులందరికీ*
తగిన సమయంలో, తగినంత ఆహారం పెడుతూ
ఉండేలా యజమాని వాళ్లమీద నియమించే
నమ్మకమైన, బుద్ధిగల# గృహనిర్వాహకుడు
నిజంగా ఎవరు?[b] **43** యజమాని వచ్చి ఆ
దాసుడు అలాచేస్తూ ఉండడం చూస్తే, ఆ దాసుడు
సంతోషంగా ఉంటాడు! **44** నేను మీతో నిజం
చెప్తున్నాను, ఆయన ఆ దాసుణ్ణి తన ఆస్తి
అంతటి మీద నియమిస్తాడు. **45** కానీ ఒకవేళ
ఆ దాసుడు, ‘నా యజమాని ఆలస్యం చేస్తున్నాడు’
అని తన హృదయంలో అనుకొని పనివాళ్లను,
పనికత్తెలను కొడుతూ, తింటూ తాగుతూ
మత్తుగా ఉంటే[c] **46** ఆ దాసుడు ఎదురుచూ
డని రోజున, అతనికి తెలియని సమయంలో
యజమాని వచ్చి అతన్ని అతి కఠినంగా
శిక్షిస్తాడు, నమ్మకంగాలేని వాళ్ల మధ్య అతన్ని
ఉంచుతాడు. **47** తన యజమాని ఇష్టాన్ని
అర్థం చేసుకొని కూడా సిద్ధపడకుండా, అతను
చెప్పింది* చేయకుండా ఉన్న ఆ దాసుడికి చాలా
దెబ్బలు పడతాయి.[d] **48** అయితే యజమాని
ఇష్టాన్ని అర్థం చేసుకోనందువల్ల దెబ్బలకు తగిన
పనులు చేసే వ్యక్తికి తక్కువ దెబ్బలు పడతాయి.
నిజానికి, ఎవరికైతే ఎక్కువ ఇవ్వబడిందో అతని
నుండి ఎక్కువ కోరబడుతుంది. ఎక్కువ వాటి
మీద నియమించబడిన వ్యక్తి నుండి మామూలు
కన్నా ఎక్కువ కోరబడుతుంది.[e]

**49** “నేను భూమ్మీద నిప్పు అంటించడానికి
వచ్చాను. అయితే అది ఇప్పటికే రగులుకుంది,
ఇక అంతకన్నా నాకు ఏంకావాలి? **50** నిజా
నికి నేను తీసుకోవాల్సిన బాప్తిస్మం ఒకటి
ఉంది. అది పూర్తయ్యేవరకు నేను ఎంతో వేదన
పడుతున్నాను![f] **51** నేను భూమ్మీదికి శాంతిని
తేవడానికి వచ్చానని మీరు అనుకుంటున్నారా?
శాంతిని తేవడానికి కాదు విరోధం పెట్టడానికే
వచ్చానని మీతో చెప్తున్నాను.[g] **52** ఇప్పటి

---

**12:33** *లేదా “పేదవాళ్లకు దానధర్మాలు.” పదకోశం చూడండి. **12:38** *అంటే, దాదాపు రాత్రి 9 గంటల నుండి మధ్యరాత్రి వరకు. #అంటే, మధ్యరాత్రి నుండి దాదాపు ఉదయం 3 గంటల వరకు.

**12:42** *లేదా “ఇంటి సేవకుల గుంపుకు.” #లేదా “తెలివిగల.” **12:47** *లేదా “అతని ఇష్టప్రకారం.”

---

**12వ అధ్యా.**
a మత్త 6:31, 32
b 2ది 16:9; ఫిలి 4:19
c కీర్త 34:10; మత్త 6:33; 1తి 4:8
d యోహా 10:15
e దాని 7:27; లూకా 22:28-30; హెబ్రీ 12:28; యాకో 2:5; ప్రక 1:6
f మత్త 19:21; లూకా 18:22; అపో 2:45; అపో 4:34, 35
g మత్త 6:20, 21; లూకా 16:9; 1తి 6:18, 19
h ఎఫె 6:14; 1పే 1:13
i మత్త 25:1; ఫిలి 2:15
j మత్త 25:5
k మార్కు 13:35
l మత్త 24:43; 1థె 5:2; 2పే 3:10; ప్రక 16:15

**2వ వరుస**
a మత్త 24:44; మత్త 25:13; ప్రక 3:3
b మత్త 24:45-47
c మత్త 24:48-51
d యాకో 1:22; యాకో 4:17
e మత్త 25:29; యోహా 15:2
f యోహా 12:27
g మత్త 10:34-36; యోహా 7:41, 43; యోహా 9:16

నుండి ఒక ఇంట్లో ఐదుగురు ఉంటే, వాళ్లలో
ముగ్గురికి వ్యతిరేకంగా ఇద్దరు, ఇద్దరికి వ్యతి
రేకంగా ముగ్గురు ఉంటారు. **53** తండ్రి కుమా
రుడికి, కుమారుడు తండ్రికి, తల్లి కూతురికి,
కూతురు తల్లికి, అత్త కోడలికి, కోడలు అత్తకు
వ్యతిరేకంగా ఉంటారు.”[a]

**54** తర్వాత ఆయన ప్రజలతో ఇలా కూడా
అన్నాడు: “పడమటి నుండి మబ్బు పైకి రావడం
మీరు చూసినప్పుడు వెంటనే, ‘తుఫాను రాబో
తుంది’ అంటారు; అది వస్తుంది. **55** అలాగే,
దక్షిణ గాలి వీచడం మీరు చూసినప్పుడు,
‘వడగాలి రాబోతుంది’ అంటారు; అది వస్తుంది.
**56** వేషధారులారా, భూమినీ ఆకాశాన్నీ చూసి
వాతావరణం ఎలా ఉంటుందో మీరు గ్రహించ
గలరు. కానీ ఈ సమయంలో జరుగుతున్న
వాటి అర్థాన్ని మీరు ఎందుకు గ్రహించట్లేదు?[b]
**57** అలాగే, ఏది సరైనదో మీ అంతట మీరే
ఎందుకు గ్రహించట్లేదు? **58** ఉదాహరణకు,
నువ్వు నీ ప్రతివాదితో న్యాయస్థానానికి వెళ్లే
దారిలో ఉన్నప్పుడే త్వరగా అతనితో రాజీపడు;
లేకపోతే అతను నిన్ను న్యాయమూర్తి ముందుకు
తీసుకెళ్తాడు, న్యాయమూర్తి నిన్ను భటుడికి అప్ప
గిస్తాడు, అతను నిన్ను చెరసాలలో వేస్తాడు.[c]
**59** నువ్వు చివరి నాణెం* చెల్లించేంత వరకు
అక్కడి నుండి బయటికి రానేరావని నేను నీతో
చెప్తున్నాను.”

**13** ఆ సమయంలో అక్కడున్న కొంత
మంది, బలులు అర్పిస్తున్న గలిలయ
వాళ్లను పిలాతు చంపించాడని ఆయనకు
చెప్పారు. **2** అప్పుడాయన వాళ్లతో ఇలా
అన్నాడు: “వాళ్లకు ఇలా జరిగింది కాబట్టి గలి
లయలోని మిగతావాళ్లందరి కన్నా వాళ్లు ఘోర
మైన పాపులని మీరు అనుకుంటున్నారా?
**3** కాదని నేను మీతో చెప్తున్నాను. మీరు
పశ్చాత్తాపపడకపోతే, వాళ్లలాగే మీరందరూ
నాశనమౌతారు.[d] **4** అలాగే, సిలోయములో
గోపురం కూలి చనిపోయిన ఆ 18 మంది,
యెరూషలేములో నివసించే మిగతావాళ్లందరి
కన్నా ఘోరమైన పాపులని మీరు అనుకుం
టున్నారా? **5** కాదని నేను మీతో చెప్తున్నాను.
మీరు పశ్చాత్తాపపడకపోతే, వాళ్లలాగే మీరం
దరూ నాశనమౌతారు.”

**6** తర్వాత ఆయన ఈ ఉదాహరణ*
చెప్పాడు: “ఒకతను తన ద్రాక్షతోటలో ఒక
అంజూర చెట్టును నాటించి, దానికి పండ్లు
వస్తాయేమో అని చూస్తూ ఉన్నాడు; కానీ
అవి రాలేదు.[a] **7** అప్పుడతను తోటమాలితో
ఇలా అన్నాడు: ‘ఇదిగో మూడు సంవత్సరా
లుగా ఈ అంజూర చెట్టుకు పండ్లు వస్తాయేమో
అని నేను ఎదురుచూస్తూ ఉన్నాను, కానీ ఏమీ
రాలేదు. దీన్ని నరికేయి! దీనివల్ల ఈ స్థలం
ఎందుకు వృథా కావాలి?’ **8** అప్పుడు తోట
మాలి అతనితో ఇలా అన్నాడు: ‘అయ్యా, ఈ
ఒక్క సంవత్సరం ఆగు. ఈలోగా నేను దాని
చుట్టూ తవ్వి ఎరువు వేస్తాను. **9** ఒకవేళ
దానికి పండ్లు వస్తే మంచిదే. లేకపోతే దాన్ని నరి
కేయి.’ ”[b]

**10** విశ్రాంతి రోజున యేసు ఒక సమాజమంది
రంలో బోధిస్తున్నాడు. **11** ఇదిగో! చెడ్డదూత*
పట్టిన ఒక స్త్రీ అక్కడుంది. ఆ చెడ్డదూత ఆమెను
18 సంవత్సరాల పాటు బలహీనం చేశాడు.
దానివల్ల ఆమె సగానికి వంగిపోయింది, నిటా
రుగా అస్సలు నిలబడలేకపోతోంది. **12** యేసు
ఆమెను చూసినప్పుడు, “అమ్మా, నీ బలహీనత
నుండి నువ్వు విడుదల పొందావు”[c] అన్నాడు.
**13** తర్వాత ఆయన ఆమె మీద చేతులు
ఉంచాడు. వెంటనే ఆమె నిటారుగా నిలబ
డింది, దేవుణ్ణి మహిమపర్చడం మొదలుపెట్టింది.
**14** అయితే యేసు విశ్రాంతి రోజున ఆమెను
బాగుచేశాడని చాలా కోపంగా ఉన్న ఆ సమా
జమందిరం అధికారి ప్రజలతో ఇలా అన్నాడు:
“పనిచేయడానికి ఆరు రోజులు ఉన్నాయి;[d]
అప్పుడు వచ్చి బాగవ్వండి, విశ్రాంతి రోజున
కాదు.”[e] **15** అప్పుడు ప్రభువు ఇలా అన్నాడు:
“వేషధారులారా,[f] మీలో ప్రతీ ఒక్కరు విశ్రాంతి
రోజున మీ ఎద్దును లేదా గాడిదను విప్పి, నీళ్లు
పెట్టడానికి తీసుకెళ్తారు కదా?[g] **16** అలాం
టప్పుడు 18 సంవత్సరాలుగా సాతాను చేత
బంధించబడిన అబ్రాహాము కూతురైన ఈ
స్త్రీని విశ్రాంతి రోజున విడుదల చేయకూడదా?”

12వ అధ్యా.
a మీకా 7:6
b మత్త 16:2, 3
లూకా 19:42
c మత్త 5:25, 26

13వ అధ్యా.
d అపొ 3:19

2వ వరుస
a మత్త 21:19
మార్కు 11:13
b 2పే 3:9
c యెష 61:1
లూకా 4:18
d నిర్గ 20:9, 10
నిర్గ 35:2
ద్వితీ 5:13, 14
e మత్త 12:10
మార్కు 3:2
యోహా 5:15, 16
f మత్త 23:27, 28
లూకా 12:1
g లూకా 14:5

**12:59** *అక్ష., “చివరి లెప్టాన్.” అనుబంధం B14 చూడండి.

**13:6** *లేదా “ఉపమానం.” **13:11** *పదకోశం చూడండి.

17 ఆయన ఈ విషయాలు చెప్పినప్పుడు,
ఆయన వ్యతిరేకులందరూ సిగ్గుపడ్డారు. కానీ
ప్రజలంతా ఆయన చేసిన గొప్ప పనులన్నీ చూసి
ఎంతో సంతోషించారు.[a]

18 కాబట్టి ఆయన ఇలా చెప్పసాగాడు:
“దేవుని రాజ్యం దేనిలా ఉంది? దాన్ని దేనితో
పోల్చాలి? 19 దేవుని రాజ్యం, ఒక మనిషి
తన పొలంలో విత్తిన ఆవగింజ లాంటిది. అది
పెరిగి పెద్ద చెట్టయింది, ఆకాశపక్షులు వచ్చి దాని
కొమ్మల్లో గూడు కట్టుకున్నాయి.”[b]

20 మళ్లీ ఆయన ఇలా చెప్పాడు: “దేవుని
రాజ్యాన్ని దేనితో పోల్చాలి? 21 ఒక స్త్రీ పులి
సిన పిండిని తీసుకొని పది కిలోల* పిండిలో
కలిపింది, దాంతో పిండి అంతా పులిసిపోయింది.
దేవుని రాజ్యం ఆ స్త్రీ కలిపిన పులిసిన పిండి
లాంటిది.”[c]

22 ఆయన యెరూషలేముకు ప్రయాణిస్తు
న్నప్పుడు, దారిలో ఒక నగరం నుండి ఇంకో నగ
రానికి, ఒక గ్రామం నుండి ఇంకో గ్రామానికి వెళ్తూ
ప్రజలకు బోధిస్తూ ఉన్నాడు. 23 అప్పుడు
ఒకతను, “ప్రభువా, రక్షించబడేవాళ్లు కొంతమం
దేనా?” అని ఆయన్ని అడిగాడు. యేసు వాళ్లకు
ఇలా చెప్పాడు: 24 “ఇరుకు ద్వారం గుండా
వెళ్లడానికి తీవ్రంగా కృషిచేయండి.[d] ఎందుకంటే,
చాలామంది లోపలికి వెళ్లడానికి ప్రయత్నిస్తారు
కానీ అది వాళ్ల వల్ల కాదని మీతో చెప్తున్నాను.
25 ఇంటి యజమాని లేచి తలుపుకు తాళం వేసి
నప్పుడు మీరు బయట నిలబడి తలుపు తడుతూ,
‘ప్రభువా, మా కోసం తలుపు తెరువు’ అని
అంటారు.[e] కానీ ఆయన, ‘మీరు ఎక్కడి నుండి
వచ్చారో నాకు తెలీదు’ అని మీతో అంటాడు.
26 అప్పుడు మీరు, ‘మేము నీతో కలిసి తిన్నాం,
తాగాం; నువ్వు మా ముఖ్య వీధుల్లో బోధించావు’
అని అంటారు.[f] 27 కానీ ఆయన, ‘మీరు
ఎక్కడి నుండి వచ్చారో నాకు తెలీదు. అక్రమంగా
నడుచుకునే వాళ్లారా, మీరంతా నా దగ్గర నుండి
వెళ్లిపోండి!’ అని మీతో అంటాడు. 28 అబ్రా
హాము, ఇస్సాకు, యాకోబు, అలాగే ప్రవక్తలం
దరూ దేవుని రాజ్యంలో ఉండడం, మీరు మాత్రం
బయటికి తోసేయబడడం చూసినప్పుడు మీరు
అక్కడే ఏడుస్తూ, పళ్లు కొరుక్కుంటూ ఉంటారు.[a]
29 అంతేకాదు ప్రజలు తూర్పు నుండి, పడ
మర నుండి, ఉత్తరం నుండి, దక్షిణం నుండి
వచ్చి దేవుని రాజ్యంలో బల్ల దగ్గర కూర్చుం
టారు. 30 ఇదిగో! ముందున్న కొంతమంది
వెనక్కి వెళ్తారు, వెనకున్న కొంతమంది ముందుకు
వస్తారు.”[b]

31 ఆ సమయంలోనే కొంతమంది పరి
సయ్యులు వచ్చి, “ఇక్కడి నుండి వెళ్లిపో, హేరోదు
నిన్ను చంపాలని అనుకుంటున్నాడు” అని ఆయ
నతో చెప్పారు. 32 అప్పుడాయన వాళ్లతో
ఇలా అన్నాడు: “మీరు వెళ్లి ఆ నక్కతో ఇలా
చెప్పండి: ‘ఇదిగో! ఇవాళ, రేపు నేను చెడ్డ
దూతల్ని వెళ్లగొడతాను, మూడో రోజున నా
పని అయిపోతుంది.’ 33 అయినాసరే ఇవాళ,
రేపు, ఎల్లుండి నేను ప్రయాణిస్తూనే ఉండాలి.
ఎందుకంటే, ప్రవక్త యెరూషలేము బయట చంప
బడకూడదు.[c] 34 యెరూషలేమా, యెరూష
లేమా, నువ్వు ప్రవక్తల్ని చంపుతూ, నీ దగ్గరికి
పంపబడినవాళ్లను రాళ్లతో కొడుతూ ఉన్నావు.[d]
కోడి తన పిల్లల్ని రెక్కల చాటున చేర్చుకున్నట్టు,
నేను ఎన్నోసార్లు నీ పిల్లల్ని చేర్చుకోవాలని
అనుకున్నాను! కానీ అది నీకు ఇష్టంలేదు.[e]
35 ఇదిగో! నీ ఇల్లు నీకే వదిలేయబడింది.[f]
నేను నీతో చెప్తున్నాను, ‘యెహోవా* పేరున
వస్తున్న ఈయన దీవించబడాలి!’ అని నువ్వు
చెప్పేవరకు ఇక నన్ను చూడవు.”[g]

**14** ఇంకో సందర్భంలో యేసు విశ్రాంతి
రోజున పరిసయ్యుల నాయకుల్లో
ఒకరి ఇంటికి భోజనానికి వెళ్లాడు. అక్కడున్న
వాళ్లు ఆయన్నే జాగ్రత్తగా గమనిస్తూ ఉన్నారు.
2 ఇదిగో! ఒంట్లో నీరు వచ్చి* బాధపడుతున్న
ఒక వ్యక్తి యేసు ముందు ఉన్నాడు. 3 కాబట్టి
యేసు ధర్మశాస్త్రంలో ఆరితేరినవాళ్లను, పరి
సయ్యుల్ని, “విశ్రాంతి రోజున బాగుచేయడం
సరైనదా, కాదా?” అని అడిగాడు.[h] 4 దానికి
వాళ్లు నోరు తెరవలేదు. దాంతో ఆయన
ఆ వ్యక్తిని పట్టుకొని, బాగుచేసి, పంపించేశాడు.

**13వ అధ్యా.**
a లూకా 9:43
b మత్త 13:31, 32; మార్కు 4:30-32
c మత్త 13:33
d యెష 55:6; మత్త 7:13, 14; ఫిలి 3:12-14; 1తి 6:12
e లూకా 6:46
f మత్త 7:22, 23

**2వ వరుస**
a మత్త 8:11, 12
b మత్త 19:30; మార్కు 10:31
c మత్త 16:21
d 2ది 24:20, 21; నెహె 9:26
e మత్త 23:37
f లేవీ 26:31; 1రా 9:7, 8; యిర్మీ 12:7; యిర్మీ 22:5
g కీర్త 118:26; మత్త 23:38, 39

**14వ అధ్యా.**
h లూకా 6:9; యోహా 7:23

13:21 *అక్ష., “మూడు సీయ కొలతల.” అప్పట్లో ఒక సీయ 7.33 లీటర్లతో సమానం. అనుబంధం B14 చూడండి.

13:35 *అనుబంధం A5 చూడండి. 14:2 *లేదా “వాపుతో.”

**5** తర్వాత ఆయన, “మీ కుమారుడు గానీ, మీ
ఎద్దు గానీ విశ్రాంతి రోజున బావిలో పడితే[a] మీలో
ఎవరైనా వెంటనే పైకి లాగకుండా ఉంటారా?”
అని వాళ్లను అడిగాడు.[b] **6** దానికి వాళ్లు ఏమీ
చెప్పలేకపోయారు.

**7** అక్కడికి వచ్చిన అతిథులు అన్నిటికన్నా
ముఖ్యమైన స్థానాలు ఎంచుకోవడం గమనించి[c]
యేసు వాళ్లకు ఈ ఉదాహరణ* చెప్పాడు:
**8** “ఎవరైనా నిన్ను పెళ్లి విందుకు ఆహ్వానిస్తే,
అన్నిటికన్నా ముఖ్యమైన స్థానంలో కూర్చోవద్దు.[d]
బహుశా అతను నీ కన్నా ప్రముఖుణ్ణి ఆహ్వానించి
ఉండొచ్చు. **9** అప్పుడతను నీ దగ్గరికి వచ్చి,
‘ఇతన్ని ఇక్కడ కూర్చోనివ్వు’ అంటాడు. అప్పుడు
నువ్వు అవమానంతో అక్కడి నుండి లేచి, అన్నిటి
కన్నా తక్కువ స్థానంలో కూర్చోవాల్సి వస్తుంది.
**10** కాబట్టి ఎవరైనా నిన్ను ఆహ్వానించినప్పుడు
వెళ్లి అన్నిటికన్నా తక్కువ స్థానంలో కూర్చో.
అప్పుడు నిన్ను ఆహ్వానించిన వ్యక్తి వచ్చి, ‘స్నేహి
తుడా, పై స్థానంలో కూర్చో’ అని నీతో అంటాడు.
దానివల్ల అతిథులందరి ముందు నీకు ఘనత
కలుగుతుంది.[e] **11** తనను తాను గొప్ప చేసు
కునే ప్రతీ వ్యక్తి తగ్గించబడతాడు. తనను తాను
తగ్గించుకునే వ్యక్తి గొప్ప చేయబడతాడు.”[f]

**12** తర్వాత యేసు తనను ఆహ్వానించిన
వ్యక్తితో ఇలా అన్నాడు: “మధ్యాహ్నమైనా,
సాయంత్రమైనా నువ్వు విందు ఏర్పాటు చేసి
నప్పుడు నీ స్నేహితుల్ని గానీ, సహోదరుల్ని
గానీ, బంధువుల్ని గానీ, బాగా డబ్బున్న ఇరుగు
పొరుగువాళ్లను గానీ పిలవద్దు. ఎందుకంటే,
వాళ్లు కూడా నిన్ను భోజనానికి పిలుస్తారేమో;
అది నువ్వు చేసినదానికి ప్రతిఫలం అవుతుంది.
**13** కానీ నువ్వు విందు ఏర్పాటు చేసినప్పుడు
పేదవాళ్లను, కుంటివాళ్లను, గుడ్డివాళ్లను, విక
లాంగుల్ని ఆహ్వానించు.[g] **14** అప్పుడు నువ్వు
సంతోషంగా ఉంటావు. ఎందుకంటే, నీకు తిరి
గివ్వడానికి వాళ్ల దగ్గర ఏమీ ఉండదు. నీతి
మంతుల పునరుత్థానంలో[h] నీకు ప్రతిఫలం ఇవ్వ
బడుతుంది.”

**15** ఆ మాటలు విన్నప్పుడు అక్కడున్న అతి
థుల్లో ఒకతను ఆయనతో ఇలా అన్నాడు:
“దేవుని రాజ్యంలో విందు ఆరగించే వ్యక్తి సంతో
షంగా ఉంటాడు.”

**16** యేసు అతనితో ఇలా అన్నాడు: “ఒక
వ్యక్తి గొప్ప విందు ఏర్పాటు చేస్తూ,[a] చాలామం
దిని ఆహ్వానించాడు. **17** విందుకు సమయ
మైనప్పుడు ఆహ్వానించబడిన వాళ్లతో, ‘అంతా
సిద్ధంగా ఉంది, రండి’ అని చెప్పడానికి ఆ యజ
మాని తన దాసుణ్ణి పంపించాడు. **18** కానీ
వాళ్లంతా ఒకేలా సాకులు చెప్పడం మొదలు
పెట్టారు.[b] ఒక వ్యక్తి, ‘నేనొక పొలం కొన్నాను,
వెళ్లి దాన్ని చూడాలి. కాబట్టి నేను రాలేను, నన్ను
క్షమించు’ అన్నాడు. **19** ఇంకో వ్యక్తి, ‘నేను
ఐదు జతల ఎద్దులు కొన్నాను, వాటిని పరీ
క్షించడానికి వెళ్తున్నాను. కాబట్టి రాలేను, నన్ను
క్షమించు’ అన్నాడు.[c] **20** మరో వ్యక్తి, ‘నాకు
ఈమధ్యే పెళ్లయింది, కాబట్టి నేను రాలేను’
అన్నాడు. **21** ఆ దాసుడు వచ్చి ఆ మాట
లన్నిటినీ ఇంటి యజమానికి చెప్పాడు. అప్పుడు
ఆ యజమానికి కోపమొచ్చి తన దాసునితో,
‘నువ్వు వెంటనే నగర ముఖ్య వీధుల్లోకి,
సందుల్లోకి వెళ్లి పేదవాళ్లను, గుడ్డివాళ్లను,
కుంటివాళ్లను, వికలాంగుల్ని ఇక్కడికి తీసుకురా’
అన్నాడు. **22** కాసేపటి తర్వాత ఆ దాసుడు
వచ్చి, ‘అయ్యా, నువ్వు చెప్పినట్టు చేశాను. కానీ
ఇంకా ఖాళీ ఉంది’ అన్నాడు. **23** కాబట్టి యజ
మాని ఆ దాసునికి ఇలా చెప్పాడు: ‘నువ్వు
నగరం బయట, అలాగే పొలాల మధ్య ఉన్న
దారుల్లోకి వెళ్లి అక్కడున్న వాళ్లను రమ్మని బల
వంతం చేయి. నా ఇల్లంతా నిండిపోవాలి.[d]
**24** ఎందుకంటే, నేను ముందు ఆహ్వానించిన
వాళ్లలో ఏ ఒక్కరూ నా విందును రుచి చూడరని
నేను నీతో చెప్తున్నాను.’ ”[e]

**25** ఒకసారి, చాలామంది ప్రజలు యేసుతో
పాటు ప్రయాణిస్తున్నారు. ఆయన వాళ్ల వైపు
తిరిగి వాళ్లతో ఇలా అన్నాడు: **26** “నా దగ్గ
రికి వచ్చే వాళ్లెవరైనా సరే తమ తండ్రిని, తల్లిని,
భార్యను, పిల్లల్ని, తోబుట్టువుల్ని, చివరికి తమ
ప్రాణాన్ని కూడా ద్వేషించకపోతే*[f] వాళ్లు నా
శిష్యులు కాలేరు.[g] **27** ఒక వ్యక్తి తన హింసా
కొయ్యను* మోస్తూ నన్ను అనుసరించకపోతే

**14:7** *లేదా “ఉపమానం.”

**14:26** *లేదా “నాకన్నా ఎక్కువగా ప్రేమిస్తే.”

**14:27** *పదకోశం చూడండి.

**14వ అధ్యా.**

a నిర్గ 23:5; ద్వితీ 22:4
b మత్త 12:11; లూకా 13:15
c మత్త 23:2, 6; లూకా 11:43; లూకా 20:46
d సామె 25:6, 7
e సామె 15:33; యాకో 4:10; 1పే 5:5
f సామె 29:23; మత్త 23:12; లూకా 18:14; యాకో 4:6
g యోబు 31:16, 22; సామె 3:27, 28
h యోహా 5:28, 29; యోహా 11:24; అపొ 24:15

**2వ వరుస**

a మత్త 22:2
b మత్త 22:3
c మత్త 22:5
d మత్త 22:9, 10
e మత్త 21:43; మత్త 22:8
f ప్రక 12:11
g మత్త 10:37; లూకా 18:29, 30; యోహా 12:25

అతను నా శిష్యుడు కాలేడు.[a] **28** ఉదాహరణకు, మీలో ఒక వ్యక్తి భవనం* కట్టాలనుకుంటే, దాన్ని పూర్తిచేయడానికి కావాల్సినంత డబ్బు తన దగ్గర ఉందో లేదో చూడడానికి ముందుగా కూర్చొని లెక్కలు వేసుకోడా? **29** అలా లెక్కలు వేసుకోకపోతే, అతను పునాది వేసినా దాన్ని పూర్తి చేయలేకపోవచ్చు. అప్పుడు చూసేవాళ్లందరూ అతన్ని ఎగతాళి చేస్తూ, **30** 'ఇతను కట్టడం మొదలుపెట్టాడు కానీ పూర్తి చేయలేకపోయాడు' అంటారు. **31** అలాగే ఒక రాజు ఇంకో రాజుతో యుద్ధానికి వెళ్తున్నాడనుకోండి. అప్పుడు అతను 20,000 మంది సైన్యంతో తన మీదికి వస్తున్న రాజును తన దగ్గరున్న 10,000 మంది సైన్యంతో ఎదుర్కోగలడా లేదా అని ముందు కూర్చొని సలహా తీసుకోడా? **32** ఒకవేళ ఎదుర్కోలేడంటే, అవతలి రాజు చాలా దూరంలో ఉన్నప్పుడే ఇతను రాయబారుల్ని పంపి ఆ రాజుతో సంధి చేసుకుంటాడు. **33** అదేవిధంగా, మీలో ఎవరైనా తనకు ఉన్నవన్నీ వదులుకోకపోతే అతను నా శిష్యుడు కాలేడు.[b]

**34** "నిజంగానే ఉప్పు చాలా మంచిది. కానీ ఉప్పు దాని రుచి* కోల్పోతే, దానికి మళ్లీ ఉప్పదనం ఎలా వస్తుంది?[c] **35** అది మట్టిలో కలపడానికి గానీ, ఎరువుగా గానీ పనికిరాదు. ప్రజలు దాన్ని పారేస్తారు. చెవులు ఉన్నవాడు వినాలి."[d]

**15** ఒక సందర్భంలో, పన్ను వసూలుచేసే వాళ్లు, పాపులు అందరూ యేసు మాటలు వినడానికి ఆయన చుట్టూ గుమికూడారు.[e] **2** అప్పుడు పరిసయ్యులు, శాస్త్రులు, "ఇతను పాపులతో కలిసిపోయి వాళ్లతో పాటు భోంచేస్తున్నాడు" అని గొణుక్కున్నారు. **3** కాబట్టి యేసు వాళ్లకు ఈ ఉదాహరణ* చెప్పాడు: **4** "మీలో ఎవరికైనా 100 గొర్రెలు ఉండి వాటిలో ఒకటి తప్పిపోతే, అతను మిగతా 99 గొర్రెల్ని ఎడారిలో విడిచిపెట్టి తప్పిపోయిన గొర్రె దొరికే వరకు దాన్ని వెతకడానికి వెళ్లడా?[f] **5** అది దొరికినప్పుడు, అతను దాన్ని భుజాల మీద వేసుకొని ఎంతో సంతోషిస్తాడు. **6** అతను ఇంటికి వచ్చినప్పుడు తన స్నేహితుల్ని, చుట్టుపక్కల వాళ్లను పిలిచి, 'నాతో కలిసి సంతోషించండి. తప్పిపోయిన నా గొర్రె దొరికింది'[a] అంటాడు. **7** అదేవిధంగా, పశ్చాత్తాపపడాల్సిన అవసరంలేని 99 మంది నీతిమంతుల కన్నా, పశ్చాత్తాపపడిన ఒక్క పాపి విషయంలో[b] పరలోకంలో ఎక్కువ సంతోషం కలుగుతుందని నేను మీతో చెప్తున్నాను.

**8** "అలాగే, ఏ స్త్రీకైనా పది వెండి నాణేలు* ఉండి వాటిలో ఒక నాణెం పోతే, ఆమె దీపం వెలిగించి, ఇల్లంతా ఊడ్చి, ఆ నాణెం దొరికే వరకు జాగ్రత్తగా వెతకదా? **9** ఆ నాణెం దొరికినప్పుడు ఆమె తన స్నేహితురాళ్లను, చుట్టుపక్కల వాళ్లను పిలిచి, 'నాతో కలిసి సంతోషించండి. పోయిన నా వెండి నాణెం దొరికింది' అంటుంది. **10** అదేవిధంగా, పశ్చాత్తాపపడే ఒక్క పాపి విషయంలో[c] దేవదూతల మధ్య ఎంతో సంతోషం కలుగుతుందని నేను మీతో చెప్తున్నాను."

**11** తర్వాత ఆయన ఇలా చెప్పాడు: "ఒకతనికి ఇద్దరు కుమారులు ఉన్నారు. **12** చిన్న కుమారుడు తండ్రితో, 'నాన్నా, ఆస్తిలో నా వాటా నాకు ఇవ్వు' అన్నాడు. దాంతో ఆ తండ్రి వాళ్లిద్దరికీ ఆస్తిని పంచి ఇచ్చాడు. **13** కొన్ని రోజుల తర్వాత ఆ చిన్న కుమారుడు తనకున్నదంతా పోగుచేసుకొని దూర దేశానికి వెళ్లాడు. అక్కడ విచ్చలవిడిగా జీవిస్తూ తన ఆస్తంతా దుబారా చేశాడు. **14** అతను మొత్తం ఖర్చు చేసిన తర్వాత, ఆ దేశమంతటా పెద్ద కరువు వచ్చింది. దాంతో అతని దగ్గర ఏమీ లేకుండా పోయింది. **15** చివరికి అతను ఆ దేశంలో ఒక వ్యక్తి దగ్గర పనిలో చేరాడు. ఆ వ్యక్తి అతన్ని పందుల్ని కాయడానికి తన పొలాల్లోకి పంపించాడు.[d] **16** అతను పందుల మేతతో కడుపు నింపుకోవాలని ఆశపడ్డాడు, కానీ ఎవ్వరూ అతనికి ఏమీ ఇవ్వలేదు.

**17** "అతనికి బుద్ధి వచ్చినప్పుడు ఇలా అనుకున్నాడు: 'మా నాన్న దగ్గర ఎంతోమంది

**14వ అధ్యా.**
a మత్త 16:24; మార్కు 8:34; లూకా 9:23
b మత్త 19:27; లూకా 9:62; ఫిలి 3:7, 8
c మత్త 5:13; మార్కు 9:50; కొలో 4:6
d మత్త 13:43; మార్కు 4:9; ప్రక 2:29

**15వ అధ్యా.**
e మత్త 9:10, 11; మార్కు 2:15, 16; లూకా 5:29, 30; 1తి 1:15
f యెహె 34:11, 16; మత్త 18:12, 13; లూకా 19:10

**2వ వరుస**
a మత్త 18:14; రోమా 12:15; 1పే 2:25
b యెహె 33:11; లూకా 5:32
c మత్త 9:13; మార్కు 2:17
d లేవీ 11:7, 8

**14:28** *అక్ష., "గోపురం." **14:34** *లేదా "సారం." **15:3** *లేదా "ఉపమానం."

**15:8** *అక్ష., "ద్రక్మాలు." ద్రక్మా అనేది 3.40 గ్రాముల బరువు ఉండే ఒక గ్రీకు వెండి నాణెం. అనుబంధం B14 చూడండి.

పనివాళ్లకు బోలెడంత ఆహారం ఉంది. నేనేమో
ఇక్కడ ఆకలితో చచ్చిపోతున్నాను! **18** నేను
లేచి, మా నాన్న దగ్గరికి వెళ్లి ఇలా అంటాను:
“నాన్నా, నేను దేవునికీ* నీకూ విరుద్ధంగా పాపం
చేశాను. **19** ఇక నీ కుమారుణ్ణని అనిపించు
కునే అర్హత నాకు లేదు. నన్ను నీ పనివాళ్లలో ఒక
డిగా పెట్టుకో.”’ **20** తర్వాత అతను లేచి వాళ్ల
నాన్న దగ్గరికి వెళ్లాడు. అతను ఇంకా దూరంగా
ఉన్నప్పుడే, వాళ్ల నాన్న అతన్ని చూసి, జాలి
పడి, పరుగెత్తుకుంటూ వచ్చి అతన్ని కౌగిలిం
చుకొని,* ఆప్యాయంగా ముద్దుపెట్టుకున్నాడు.
**21** అప్పుడు ఆ చిన్న కుమారుడు వాళ్ల నాన్నతో,
‘నాన్నా, నేను దేవునికీ* నీకూ విరుద్ధంగా పాపం
చేశాను.[a] ఇక నీ కుమారుణ్ణని అనిపించుకునే
అర్హత నాకు లేదు’ అన్నాడు. **22** కానీ ఆ
తండ్రి తన దాసులతో ఇలా చెప్పాడు: ‘వెంటనే
మీరు శ్రేష్ఠమైన వస్త్రం తెచ్చి ఇతనికి వేయండి,
ఇతని చేతికి ఉంగరం పెట్టండి, కాళ్లకు చెప్పులు
తొడగండి! **23** అలాగే, కొవ్విన దూడను తెచ్చి
వధించండి. మనం విందు చేసుకుందాం, సంబ
రాలు జరుపుకుందాం. **24** ఎందుకంటే, నా
కుమారుడు చనిపోయి బ్రతికాడు;[b] తప్పిపోయి
దొరికాడు.’ దాంతో వాళ్లు సంబరాలు చేసుకోవడం
మొదలుపెట్టారు.

**25** “అప్పుడు అతని పెద్ద కుమారుడు
పొలంలో ఉన్నాడు. అతను తిరిగొస్తూ ఇంటికి
దగ్గర్లో ఉన్నప్పుడు సంగీతం, నాట్యం చేస్తున్న
శబ్దం వినిపించాయి. **26** కాబట్టి అతను ఒక
సేవకుణ్ణి పిలిచి, ఏం జరుగుతోందని అడిగాడు.
**27** ఆ సేవకుడు అతనితో, ‘మీ తమ్ముడు
వచ్చాడు. అతను క్షేమంగా* తిరిగొచ్చినందుకు
మీ నాన్న కొవ్విన దూడను వధించాడు’ అని
చెప్పాడు. **28** దాంతో పెద్ద కుమారుడికి కోప
మొచ్చి లోపలికి రానన్నాడు. అప్పుడు వాళ్ల
నాన్న బయటికి వచ్చి అతన్ని లోపలికి రమ్మని
బ్రతిమాలాడు. **29** కానీ అతను వాళ్ల నాన్నతో
ఇలా అన్నాడు: ‘ఇదిగో! ఇన్ని సంవత్సరాలు
నేను నీకు సేవ చేశాను. ఇప్పటివరకు ఒక్క
సారి కూడా నీ మాట జవదాటలేదు.
అయినా నా స్నేహితులతో కలిసి సంతోషించ
మని నువ్వెప్పుడూ నాకు ఒక మేకపిల్లను
కూడా ఇవ్వలేదు. **30** కానీ వేశ్యలతో తిరిగి
నీ ఆస్తంతా దుబారా చేసిన* నీ చిన్న కుమా
రుడు రాగానే అతని కోసం కొవ్విన దూడను
వధించావు.’ **31** అప్పుడు తండ్రి అతనితో
ఇలా అన్నాడు: ‘బాబూ, నువ్వెప్పుడూ నాతోనే
ఉన్నావు. నావన్నీ నీవే కదా. **32** అయితే
మనం ఇప్పుడు సంతోషించాలి, సంబరాలు చేసు
కోవాలి. ఎందుకంటే, నీ తమ్ముడు చనిపోయి
బ్రతికాడు; తప్పిపోయి దొరికాడు.’ ”

**16** తర్వాత యేసు తన శిష్యులకు ఇలా
చెప్పాడు: “ఒక ధనవంతుడి కింద ఒక
గృహనిర్వాహకుడు ఉండేవాడు. అయితే, అతను
ఆస్తిని దుబారా చేస్తున్నాడని ఎవరో ఆ ధనవం
తుడికి ఫిర్యాదు చేశారు. **2** కాబట్టి అతను ఆ
గృహనిర్వాహకుడిని పిలిచి, ‘నీ గురించి నేను
వింటున్నది ఏంటి? నీ పని గురించి నాకు లెక్క
అప్పజెప్పు, ఇక నువ్వు నా గృహనిర్వాహకు
డిగా ఉండవు’ అని చెప్పాడు. **3** అప్పుడు ఆ
గృహనిర్వాహకుడు తనలోతాను ఇలా అను
కున్నాడు: ‘నా యజమాని నన్ను ఉద్యోగం
నుండి తీసేస్తున్నాడు, ఇప్పుడు నేనేం చేయాలి?
పొలంలో పనిచేసేంత బలం నాకు లేదు. భిక్ష
మెత్తుకోవాలంటే సిగ్గు. **4** ఆ! ఏం చేయాలో
నాకు తెలుసు! అలాచేస్తే, యజమాని నన్ను
ఉద్యోగం నుండి తీసేసినా ప్రజలు నన్ను తమ
ఇళ్లలో చేర్చుకుంటారు.’ **5** తర్వాత అతను
తన యజమానికి అప్పు ఉన్న వాళ్లలో ఒక్కొక్కర్ని
తన దగ్గరికి పిలిపించాడు. అతను మొదటి
వ్యక్తిని, ‘నువ్వు నా యజమానికి ఎంత అప్పు
ఉన్నావు?’ అని అడిగాడు. **6** అతను, ‘నేను
2,200 లీటర్ల* ఒలీవ నూనె అప్పు ఉన్నాను’
అని చెప్పాడు. అప్పుడు ఆ గృహనిర్వాహ
కుడు అతనితో, ‘నీ ఒప్పంద పత్రం వెనక్కి తీసు
కొని, కూర్చొని త్వరగా 1,100 లీటర్లు అని
రాయి’ అన్నాడు. **7** తర్వాత ఇంకో వ్యక్తిని,

**15వ అధ్యా.**

*a* 2ది 7:14
కీర్త 32:5
కీర్త 51:4
సామె 28:13
లూకా 18:13
1యో 1:9

*b* రోమా 6:13
ఎఫె 2:4, 5

**15:18, 21** *అక్ష., “పరలోకానికీ.” **15:20** *అక్ష., “అతని మెడ మీద పడి.” **15:27** *అక్ష., “ఆరోగ్యంగా.”

**15:30** *అక్ష., “మింగేసిన.” **16:6** *లేదా “100 బాత్ కొలతల.” అప్పట్లో ఒక బాత్ 22 లీటర్లతో సమానం. అనుబంధం B14 చూడండి.

‘నువ్వు ఎంత అప్పు ఉన్నావు?’ అని అడి
గాడు. అతను, ‘170 క్వింటాళ్ల* గోధు
మలు’ అని చెప్పాడు. అప్పుడా గృహనిర్వాహ
కుడు అతనితో, ‘నీ ఒప్పంద పత్రం వెనక్కి
తీసుకొని, 136 క్వింటాళ్లు అని రాయి’ అన్నాడు.
**8** అయితే, అతని యజమాని ఆ గృహనిర్వా
హకుడిని మెచ్చుకున్నాడు. ఎందుకంటే, అతను
అన్యాయస్థుడే అయినా తెలివిగా* నడుచు
కున్నాడు. తమ తరంవాళ్లతో వ్యవహరించే విష
యంలో ఈ వ్యవస్థకు# చెందినవాళ్లు వెలుగు
పుత్రుల[a] కన్నా తెలివిగా నడుచుకుంటారు.

**9** “నేను మీతో చెప్తున్నాను, ఈ అవినీతి
లోకంలోని సంపదలతో మీ కోసం స్నేహితుల్ని
సంపాదించుకోండి.[b] ఆ సంపదలు అయిపోయి
నప్పుడు వాళ్లు మిమ్మల్ని శాశ్వత నివాస స్థలాల్లో
చేర్చుకుంటారు.[c] **10** చాలా చిన్న విషయాల్లో
నమ్మకంగా ఉన్న వ్యక్తి, పెద్ద విషయాల్లో
కూడా నమ్మకంగా ఉంటాడు. చాలా చిన్న విష
యాల్లో నమ్మకంగా లేని వ్యక్తి, పెద్ద విష
యాల్లో కూడా నమ్మకంగా ఉండడు. **11** మీరు
అవినీతి లోకంలోని సంపదల విషయంలోనే నమ్మ
కంగా లేకపోతే, నిజమైన సంపదల్ని ఎవరు మీకు
అప్పగిస్తారు? **12** వేరేవాళ్లకు చెందినదాని
విషయంలోనే మీరు నమ్మకంగా లేకపోతే, మీకు
చెందినదాన్ని ఎవరు మీకు ఇస్తారు?[d] **13** ఏ
సేవకుడూ ఇద్దరు యజమానులకు దాసుడిగా
ఉండలేడు. అతను ఒక యజమానిని ద్వేషించి
ఇంకో యజమానిని ప్రేమిస్తాడు; లేదా ఒక యజ
మానికి నమ్మకంగా ఉండి ఇంకో యజమానిని
చిన్నచూపు చూస్తాడు. మీరు ఒకే సమయంలో
దేవునికీ సంపదలకూ దాసులుగా ఉండలేరు.”[e]

**14** డబ్బును ప్రేమించే పరిసయ్యులు అవన్నీ
వింటూ యేసును ఎగతాళి చేయడం మొదలు
పెట్టారు.[f] **15** కాబట్టి ఆయన వాళ్లతో ఇలా
అన్నాడు: “మీరు మనుషుల ముందు మిమ్మల్ని
మీరు నీతిమంతులని ప్రకటించుకుంటారు,[g]
కానీ దేవునికి మీ హృదయాలు తెలుసు.[h] మను

**16:7** *లేదా “100 కొర్ కొలతల.” అప్పట్లో ఒక కొర్ 220 లీటర్లతో సమానం. అనుబంధం B14 చూడండి. **16:8** *లేదా “ఆచరణాత్మక తెలివితో.” #లేదా “యుగానికి.” పదకోశం చూడండి.

**16వ అధ్యా.**
a యోహా 12:36, ఎఫె 5:8, 1థె 5:5
b మత్త 19:21, 1తి 6:17
c మత్త 25:34, లూకా 12:20, 21
d లూకా 12:48
e మత్త 6:24
f యెష 53:3
g మత్త 6:2, మత్త 23:27, 28, లూకా 18:9
h 1స 16:7, 1ది 28:9, 2ది 6:30

**2వ వరుస**
a 1పే 5:5
b మత్త 11:12, 13
c మత్త 5:17, 18
d మత్త 5:32, మత్త 19:9, మార్కు 10:11, 12

షులు గొప్పదని అనుకునేది దేవుని దృష్టిలో
నీచమైనది.[a]

**16** “యోహాను వచ్చేవరకు ధర్మశాస్త్రం,
ప్రవక్తల పుస్తకాలు ఉన్నాయి. అప్పటినుండి
దేవుని రాజ్యం గురించిన మంచివార్త ప్రకటించ
బడుతోంది. అన్నిరకాల ప్రజలు దానిలోకి ప్రవే
శించడానికి శాయశక్తులా కృషి చేస్తున్నారు.[b]
**17** నిజానికి ఆకాశం, భూమి నాశనమైనా,
ధర్మశాస్త్రమంతా నెరవేరేవరకు దానిలోని ఒక
చిన్న పొల్లు కూడా తప్పిపోదు.[c]

**18** “భార్యకు విడాకులు ఇచ్చి వేరే ఆమెను
పెళ్లి చేసుకునే ప్రతీ వ్యక్తి వ్యభిచారం చేస్తు
న్నాడు. విడాకులు తీసుకున్న స్త్రీని పెళ్లిచేసు
కునే వ్యక్తి వ్యభిచారం చేస్తున్నాడు.[d]

**19** “ఒక ధనవంతుడు ఉండేవాడు. అతను
ఊదారంగు వస్త్రాలు, ఖరీదైన వస్త్రాలు వేసుకు
నేవాడు. రోజూ సుఖభోగాలు అనుభవిస్తూ విలా
సవంతంగా బ్రతికేవాడు. **20** లాజరు అనే
ఒక అడుక్కునేవాడు కూడా ఉండేవాడు, అతని
ఒళ్లంతా కురుపులే. కొంతమంది అతన్ని మోసు
కొచ్చి ఆ ధనవంతుడి గుమ్మం దగ్గర పెట్టేవాళ్లు.
**21** అతను ఆ ధనవంతుడి భోజనం బల్ల
నుండి కింద పడేవాటితో తన పొట్ట నింపుకోవా
లని ఆశపడేవాడు. కుక్కలు వచ్చి అతని కురు
పులు నాకుతూ ఉండేవి. **22** కొంతకాలానికి
ఆ అడుక్కునేవాడు చనిపోయాడు. దేవదూతలు
అతన్ని తీసుకెళ్లి అబ్రాహాము పక్కన* కూర్చో
బెట్టారు.

“తర్వాత ఆ ధనవంతుడు కూడా చనిపోయి,
సమాధి చేయబడ్డాడు. **23** అతను సమా
ధిలో# వేదన పడుతూ తల ఎత్తి చూశాడు.
అప్పుడు అతనికి దూరంగా అబ్రాహాము, అబ్రా
హాము పక్కన* ఉన్న లాజరు కనిపించారు.
**24** కాబట్టి అతను ఇలా అరిచాడు: ‘తండ్రి
వైన అబ్రాహామూ, నా మీద కరుణ చూపించు.
నేను ఈ మంటల్లో ఎంతో వేదన పడు
తున్నాను. కాబట్టి లాజరును పంపించి, తన
వేలి కొనను నీళ్లలో ముంచి నా నాలుకను చల్ల

**16:22, 23** *అక్ష., “అబ్రాహాము రొమ్మున.” **16:23** #లేదా “హేడిస్‌లో,” అంటే మానవజాతి సాధారణ సమాధిలో. పదకోశం చూడండి.

బర్చుమని చెప్పు.’ 25 కానీ అబ్రాహాము ఇలా
అన్నాడు: ‘బాబూ, నీకు గుర్తు లేదా? నువ్వు బ్రతి
కున్నప్పుడు ఎన్నో మంచివాటిని అనుభవించావు,
కానీ లాజరు ఎన్నో కష్టాలు అనుభవించాడు.
అయితే ఇప్పుడతను ఇక్కడ ఊరట పొందు
తున్నాడు, నువ్వేమో వేదన పడుతున్నావు.
26 పైగా, మీకూ మాకూ మధ్య పెద్ద అగాధం
ఉంది. కాబట్టి ఇక్కడి నుండి మీ దగ్గరికి
వెళ్లాలనుకునేవాళ్లు వెళ్లలేరు. అలాగే, అక్కడి
నుండి ప్రజలు మా దగ్గరికి రాలేరు.’
27 అప్పుడు ఆ ధనవంతుడు ఇలా అన్నాడు:
‘అలాగైతే తండ్రీ, అతన్ని మా నాన్నవాళ్ల ఇంటికి
పంపించు. 28 నాకు ఐదుగురు సహోదరులు
ఉన్నారు. అతను వెళ్లి వాళ్లకు పూర్తిస్థాయిలో
సాక్ష్యమిస్తే, వాళ్లు నాలా ఇక్కడికి వచ్చి వేదన
పడకుండా ఉంటారు.’ 29 కానీ అబ్రాహాము
ఇలా చెప్పాడు: ‘వాళ్ల దగ్గర మోషే, అలాగే
ప్రవక్తలు ఉన్నారు; నీ సహోదరుల్ని వాళ్ల మాట
విననీ.’[a] 30 అప్పుడతను, ‘తండ్రివైన అబ్రా
హాము, అలా కాదు; చనిపోయినవాళ్లలో నుండి
ఎవరైనా వాళ్ల దగ్గరికి వెళ్తే, వాళ్లు పశ్చాత్తాప
పడతారు’ అన్నాడు. 31 అయితే అబ్రాహాము
అతనితో ఇలా చెప్పాడు: ‘వాళ్లు మోషే మాట,
ప్రవక్తల మాట వినకపోతే,[b] చనిపోయిన
వాళ్లలో నుండి ఒకడు బ్రతికి వచ్చినా వాళ్లకు
నమ్మకం కుదరదు.’ ”

**17** తర్వాత ఆయన తన శిష్యులకు ఇలా
చెప్పాడు: “ఒక వ్యక్తిని పాపంలో పడే
సేవి ఎప్పుడూ ఉంటాయి. కానీ ఎవరైతే ఒక మని
షిని పాపంలో పడేస్తారో అతనికి శ్రమ! 2 ఈ
చిన్నవాళ్లలో ఒకరు పాపం చేయడానికి కారణ
మవ్వడం కన్నా, మెడకు పెద్ద తిరుగలి రాయి
కట్టబడి సముద్రంలో పడేయబడడమే ఒక
వ్యక్తికి మంచిది.[c] 3 జాగ్రత్త! నీ సహోదరుడు
పాపం చేస్తే అతన్ని గద్దించు;[d] పశ్చాత్తాపపడితే
క్షమించు.[e] 4 అతను రోజుకు ఏడుసార్లు నీ
విషయంలో పాపం చేసినా, ఏడుసార్లు నీ దగ్గ
రికి వచ్చి, ‘నన్ను క్షమించు’ అని అడిగితే, నువ్వు
అతన్ని క్షమించాలి.”[f]

5 అప్పుడు అపొస్తలులు, “ఇంకా బలమైన
విశ్వాసం కలిగివుండేలా మాకు సాయం చేయి”
అని ప్రభువును అడిగారు.[a] 6 అప్పుడు
ప్రభువు ఇలా అన్నాడు: “మీకు ఆవగింజంత
విశ్వాసం ఉండి, ఈ కంబళి* చెట్టుతో, ‘ఇక్కడి
నుండి లేచి సముద్రంలో పడు!’ అని చెప్తే, అది
లేచి సముద్రంలో పడుతుంది.[b]

7 “మీలో ఎవరికైనా ఒక దాసుడు ఉన్నాడను
కోండి. ఆ దాసుడు పొలం దున్ని లేదా
మందను కాసి వస్తే యజమాని అతనితో,
‘వెంటనే వచ్చి ఇక్కడ భోజనానికి కూర్చో’
అని అంటాడా? 8 లేదు. బదులుగా యజ
మాని అతనితో, ‘నువ్వు బట్టలు మార్చుకొని,
నేను తినడానికి ఏదోకటి సిద్ధం చేయి. నేను
తిని తాగే వరకు పక్కనే ఉండి సేవలు చేయి.
తర్వాత నువ్వు తిని తాగుదువుగానీ’ అంటాడు.
9 ఇచ్చిన పని చేసినందుకు యజమాని ఆ
దాసునికి కృతజ్ఞతలు చెప్తాడా? చెప్పడు కదా.
10 అలాగే, మీరు కూడా మీకు ఇచ్చిన పనులన్నీ
చేసిన తర్వాత ఇలా అనండి: ‘మేము ఎందుకూ
పనికిరాని దాసులం. మేము చేయాల్సిన వాటినే
చేశాం.’ ”[c]

11 యేసు యెరూషలేముకు వెళ్తూ సమ
రయ, గలిలయ పొలిమేరల మీదుగా
ప్రయాణిస్తున్నాడు. 12 ఆయన ఒక గ్రామం
లోకి ప్రవేశిస్తున్నప్పుడు, పదిమంది కుష్ఠు
రోగులు ఆయనకు ఎదురొచ్చారు. వాళ్లు కాస్త
దూరంలోనే నిలబడి,[d] 13 “యేసూ, బోధ
కుడా, మమ్మల్ని కరుణించు!” అని బిగ్గరగా
కేకలు వేశారు. 14 యేసు వాళ్లను చూసి
నప్పుడు వాళ్లతో, “వెళ్లి యాజకులకు కనిపిం
చండి”[e] అని అన్నాడు. వాళ్లు అలా వెళ్తూ ఉండగా
శుద్ధులయ్యారు.[f] 15 వాళ్లలో ఒకతను తాను
బాగయ్యానని చూసుకున్నప్పుడు, దేవుణ్ణి బిగ్గ
రగా మహిమపరుస్తూ వెనక్కి తిరిగొచ్చాడు.
16 అతను యేసు పాదాల దగ్గర సాష్టాంగపడి,
ఆయనకు కృతజ్ఞతలు చెప్పాడు. అతనొక సమ
రయుడు.[g] 17 అప్పుడు యేసు ఇలా అడి
గాడు: “పదిమందీ శుద్ధులయ్యారు కదా? మరి
మిగతా తొమ్మిదిమంది ఎక్కడ? 18 అన్య
జనుడైన ఇతను తప్ప దేవుణ్ణి మహిమపర్చడా
నికి ఇంకెవ్వరూ తిరిగి రాలేదా?” 19 తర్వాత
యేసు అతనితో ఇలా అన్నాడు: “లేచి నీ దారిన
వెళ్లు, నీ విశ్వాసం నిన్ను బాగుచేసింది.”[h]

**16వ అధ్యా.**
a ద్వితీ 18:18; లూకా 24:25-27
b యోహా 5:46

**17వ అధ్యా.**
c మత్త 18:6; మార్కు 9:42
d సామె 17:10
e లేవీ 19:17; మత్త 18:15
f యెష 55:7; మత్త 6:12; మత్త 18:21, 22; కొలొ 3:13; 1పే 4:8

**2వ వరుస**
a మార్కు 9:23, 24; హెబ్రీ 12:2
b మత్త 17:20; మత్త 21:21; మార్కు 11:23
c 1కొ 9:16
d లేవీ 13:45, 46
e లేవీ 14:2-4; ద్వితీ 24:8; మత్త 8:3, 4; లూకా 5:13, 14
f 2రా 5:1, 14
g 2రా 17:24; యోహా 4:9
h మత్త 9:22; మార్కు 5:34; లూకా 7:50

17:6 *లేదా “మల్బరీ.”

20 దేవుని రాజ్యం ఎప్పుడు వస్తుందని పరి
సయ్యులు అడిగినప్పుడు[a] యేసు వాళ్లకు ఇలా
చెప్పాడు: “దేవుని రాజ్యం అందరికీ కనిపిం
చేలా రాదు. 21 అలాగే ప్రజలు, ‘ఇదిగో ఇక్క
డుంది!’ ‘అదిగో అక్కడుంది!’ అని అనరు. ఎందు
కంటే, ఇదిగో! దేవుని రాజ్యం మీ మధ్యే ఉంది.”[b]
22 తర్వాత ఆయన శిష్యులతో ఇలా
అన్నాడు: “మానవ కుమారుడి రోజుల్లో ఒక
రోజును చూడాలని మీరు కోరుకునే సమయం
రాబోతుంది; కానీ మీరు దాన్ని చూడరు.
23 ప్రజలు మీతో, ‘అదిగో అక్కడ!’ ‘ఇదిగో
ఇక్కడ!’ అని అంటారు. అప్పుడు మీరు వెళ్ల
కండి, వాళ్ల వెనక పరుగెత్తకండి.[c] 24 మెరుపు
ఆకాశంలో ఒక చోట మొదలై ఆకాశంలో
ఇంకో చోటి వరకు మెరుస్తుంది; మానవ
కుమారుడి[d] రోజుల్లో కూడా అలాగే ఉంటుంది.[e]
25 అయితే ముందుగా ఆయన చాలా బాధలు
పడి, ఈ తరంవాళ్ల చేత తిరస్కరించబడాలి.[f]
26 అంతేకాదు, నోవహు రోజుల్లో జరిగినట్టే[g]
మానవ కుమారుడి రోజుల్లో కూడా ఉంటుంది:[h]
27 నోవహు ఓడలోకి వెళ్లే రోజు[i] వరకు ప్రజలు
తింటూ, తాగుతూ, పెళ్లిళ్లు చేసుకుంటూ ఉన్నారు.
తర్వాత జలప్రళయం వచ్చి వాళ్లందర్నీ నాశనం
చేసింది.[j] 28 అలాగే అప్పుడు పరిస్థితి లోతు
రోజుల్లో ఉన్నట్టే[k] ఉంటుంది: ప్రజలు తింటూ,
తాగుతూ, కొంటూ, అమ్ముతూ, నాటుతూ,
ఇళ్లు కట్టుకుంటూ ఉన్నారు. 29 కానీ లోతు
సొదొమ నుండి బయటికి వచ్చిన రోజున
ఆకాశం నుండి అగ్నిగంధకాలు కురిసి వాళ్లందర్నీ
నాశనం చేశాయి.[l] 30 మానవ కుమారుడు
బయల్పర్చబడే రోజున పరిస్థితి అలాగే
ఉంటుంది.[m]

31 “ఆ రోజున, డాబా మీదున్న వ్యక్తి
ఇంట్లో ఉన్న వస్తువులు తీసుకోవడానికి
కిందికి దిగకూడదు. అలాగే, పొలంలో ఉన్న
వ్యక్తి తన వస్తువులు తీసుకోవడానికి వెనక్కి
రాకూడదు. 32 లోతు భార్యను[n] గుర్తుచేసు
కోండి. 33 తన ప్రాణాన్ని కాపాడుకోవాలని
ప్రయత్నించే వ్యక్తి దాన్ని పోగొట్టుకుంటాడు. కానీ
దాన్ని పోగొట్టుకునే వ్యక్తి దాన్ని కాపాడు
కుంటాడు.[o] 34 నేను మీతో చెప్తున్నాను, ఆ
రాత్రి ఇద్దరు ఒక మంచంలో పడుకొని ఉంటారు;
వాళ్లలో ఒకరు తీసుకెళ్లబడతారు, ఇంకొకరు
వదిలేయబడతారు.[a] 35 ఇద్దరు స్త్రీలు ఒకే
తిరుగలి విసురుతూ ఉంటారు; వాళ్లలో ఒకామె
తీసుకెళ్లబడుతుంది, ఇంకొకామె వదిలేయబడు
తుంది.” 36 *—— 37 అప్పుడు వాళ్లు
యేసును “ప్రభువా, ఇది ఎక్కడ జరుగుతుంది?”
అని అడిగారు. ఆయన వాళ్లతో, “శవం ఎక్కడ
ఉంటే గద్దలు అక్కడ పోగౌతాయి”[b] అన్నాడు.

**18** ఎప్పుడూ ప్రార్థించడం, పట్టువిడవ
కుండా* ఉండడం[c] ఎందుకు అవస
రమో చూపించడానికి యేసు ఆ తర్వాత
వాళ్లకు ఈ ఉదాహరణ# చెప్పాడు: 2 “ఒకా
నొక నగరంలో దేవుడంటే భయం గానీ మనుషు
లంటే గౌరవం గానీ లేని ఒక న్యాయమూర్తి
ఉండేవాడు. 3 అదే నగరంలో ఒక విధవరాలు
కూడా ఉండేది. ఆమె ఆ న్యాయమూర్తి దగ్గ
రికి వెళ్లి, ‘నా ప్రతివాదితో నాకున్న గొడవ
పరిష్కరించి నాకు న్యాయం జరిగేలా చూడు’
అని అడుగుతూ ఉండేది. 4 కొంతకాలంపాటు
అతను ఆమెను పట్టించుకోలేదు. కానీ ఆ తర్వాత
ఇలా అనుకున్నాడు: ‘నాకు దేవుడంటే భయం
గానీ మనుషులంటే గౌరవం గానీ లేకపోయినా,
5 ఈ విధవరాలు నన్ను అదేపనిగా విసిగిస్తోంది
కాబట్టి ఆమెకు న్యాయం జరిగేలా చూస్తాను.
అప్పుడిక ఆమె ఇలా నా దగ్గరికి వస్తూ తన
గొడవతో నన్ను విసిగించకుండా ఉంటుంది.’ ”[d]
6 తర్వాత ప్రభువు ఇలా చెప్పాడు: “అన్యా
యస్థుడే అయినా ఆ న్యాయమూర్తి ఏమన్నాడో
గమనించండి! 7 కాబట్టి తాను ఎంచుకున్న
వాళ్లు రాత్రింబగళ్లు తనను వేడుకుంటూ ఉంటే,[e]
దేవుడు తప్పకుండా వాళ్లకు న్యాయం జరిగేలా
చేయడా? అంతేకాదు, వాళ్ల విషయంలో ఆయన
ఓర్పు కూడా చూపిస్తాడు.[f] 8 నేను మీతో
చెప్తున్నాను, ఆయన వాళ్లకు త్వరగా న్యాయం
జరిగేలా చేస్తాడు. అయినా మానవ కుమారుడు
వచ్చినప్పుడు, ఆయనకు భూమ్మీద నిజంగా
ఇలాంటి విశ్వాసం కనిపిస్తుందా?”

9 అంతేకాదు, తమ సొంత నీతిని నమ్ము
కుంటూ, ఇతరుల్ని చిన్నచూపు చూసే

17:36 *అనుబంధం A3 చూడండి. 18:1 *లేదా “ఆశ వదులుకోకుండా.” #లేదా “ఉపమానం.”

**17వ అధ్యా.**
a మత్త 24:3
b మత్త 12:28, మత్త 21:5
c మత్త 24:23, మార్కు 13:21, లూకా 21:8, 1యో 4:1
d దాని 7:13
e మత్త 24:27
f మార్కు 8:31, మార్కు 9:31, లూకా 9:22
g ఆది 6:5
h మత్త 24:37-39
i ఆది 7:7
j ఆది 7:17, 21
k ఆది 19:15
l ఆది 19:24, 25
m 1కొ 1:7, 2థె 1:7, 8
n ఆది 19:17, 26
o మత్త 10:39, మత్త 16:25, మార్కు 8:35, లూకా 9:24, యోహా 12:25

**2వ వరుస**
a మత్త 24:40, 41
b మత్త 24:28

**18వ అధ్యా.**
c రోమా 12:12, ఎఫె 6:18, ఫిలి 4:6, కొలొ 4:2, 1థె 5:17
d లూకా 11:7, 8
e ప్రక 6:9, 10
f 2పే 3:9

కొంతమందికి ఆయన ఈ ఉదాహరణ చెప్పాడు:
10 "ఇద్దరు వ్యక్తులు ప్రార్థించడానికి ఆలయం
లోకి వెళ్లారు. వాళ్లలో ఒకతను పరిసయ్యుడు,
ఇంకొకతను పన్ను వసూలుచేసే వ్యక్తి. 11 ఆ
పరిసయ్యుడు నిలబడి, మనసులో ఇలా ప్రార్థిం
చడం మొదలుపెట్టాడు: 'దేవా, నేను మిగతా
వాళ్లలా లేనందుకు, అంటే దోచుకునేవాళ్లలా,
అనీతిమంతుల్లా, వ్యభిచారుల్లా, చివరికి ఈ
పన్ను వసూలుచేసే వాడిలా కూడా లేనం
దుకు నీకు కృతజ్ఞతలు. 12 నేను వారా
నికి రెండుసార్లు ఉపవాసం ఉంటాను; నాకు
వచ్చే ప్రతీదానిలో పదోవంతు చెల్లిస్తున్నాను.'[a]
13 అయితే పన్ను వసూలుచేసే వ్యక్తి కాస్త
దూరంలోనే నిలబడి, ఆకాశం వైపు తల ఎత్తి
చూడడానికి కూడా ధైర్యం చేయలేక, గుండెలు
బాదుకుంటూ, 'దేవా, నన్ను కరుణించు, నేను
పాపిని'[b] అన్నాడు. 14 నేను మీతో చెప్తు
న్నాను, ఆ పరిసయ్యుడి కన్నా ఇతను ఎక్కువ నీతి
మంతుడిగా ఇంటికి వెళ్లాడు.[c] ఎందుకంటే, తనను
తాను గొప్ప చేసుకునే ప్రతీ వ్యక్తి తగ్గించబడ
తాడు; కానీ తనను తాను తగ్గించుకునే వ్యక్తి
గొప్ప చేయబడతాడు."[d]

15 యేసు తమ పసిపిల్లల్ని ముట్టుకోవా
లని ప్రజలు వాళ్లను ఆయన దగ్గరికి తీసు
కొస్తూ ఉన్నారు. కానీ శిష్యులు అది చూసి
నప్పుడు వాళ్లను కోప్పడడం మొదలుపెట్టారు.[e]
16 అయితే యేసు ఆ పసిపిల్లల్ని తన దగ్గరికి
పిలుస్తూ ఇలా అన్నాడు: "చిన్నపిల్లల్ని నా దగ్గరికి
రానివ్వండి, వాళ్లను ఆపకండి, ఎందుకంటే దేవుని
రాజ్యం ఇలాంటివాళ్లదే.[f] 17 నేను నిజంగా
మీతో చెప్తున్నాను, చిన్నపిల్లల్లా దేవుని రాజ్యాన్ని
స్వీకరించనివాళ్లు అందులోకి అస్సలు ప్రవే
శించరు."[g]

18 యూదుల నాయకుడు ఒకతను యేసును
ఇలా అడిగాడు: "మంచి బోధకుడా, శాశ్వత
జీవితం పొందాలంటే* నేను ఏంచేయాలి?"
19 యేసు అతనితో ఇలా అన్నాడు: "నన్ను
మంచివాడని ఎందుకు అంటున్నావు? దేవుడు
తప్ప మంచివాళ్లెవరూ లేరు.[h] 20 నీకు ఈ
ఆజ్ఞలు తెలుసు కదా: 'వ్యభిచారం చేయకూడదు,[i]
హత్య చేయకూడదు,[a] దొంగతనం చేయ
కూడదు,[b] తప్పుడు సాక్ష్యం చెప్పకూడదు,[c] మీ
అమ్మానాన్నల్ని గౌరవించు.' "[d] 21 అప్పుడ
తను, "చిన్నప్పటి నుండి నేను ఇవన్నీ పాటిస్తూనే
ఉన్నాను" అని చెప్పాడు. 22 ఆ మాట విన్నాక
యేసు అతనితో, "నువ్వు చేయాల్సింది ఇంకొకటి
ఉంది: నీ దగ్గర ఉన్నవన్నీ అమ్మేసి, ఆ డబ్బును
పేదవాళ్లకు పంచిపెట్టు. అప్పుడు పరలోకంలో
నీకు ఐశ్వర్యం కలుగుతుంది. నువ్వు వచ్చి నన్ను
అనుసరించు" అన్నాడు.[e] 23 ఆ మాటలు
విన్నప్పుడు అతను ఎంతో దుఃఖపడ్డాడు. ఎందు
కంటే అతనికి చాలా ఆస్తి ఉంది.[f]

24 యేసు అతనివైపు చూసి ఇలా అన్నాడు:
"డబ్బున్న వాళ్లు దేవుని రాజ్యంలోకి ప్రవేశించడం
ఎంత కష్టం![g] 25 నిజానికి, ధనవంతుడు
దేవుని రాజ్యంలోకి ప్రవేశించడం కన్నా సూది
రంధ్రం గుండా ఒంటె దూరడం తేలిక."[h] 26 ఆ
మాట విన్నవాళ్లు, "అసలు రక్షణ పొందడం
ఎవరికైనా సాధ్యమేనా?" అని ఆయన్ని అడి
గారు.[i] 27 అప్పుడు యేసు, "మనుషులకు
సాధ్యంకానివి దేవునికి సాధ్యమే" అని చెప్పాడు.[j]
28 అయితే పేతురు, "ఇదిగో! మేము మాకు
ఉన్నవన్నీ విడిచిపెట్టి నిన్ను అనుసరించాం" అని
అన్నాడు.[k] 29 అందుకు యేసు వాళ్లతో ఇలా
అన్నాడు: "నేను నిజంగా మీతో చెప్తున్నాను,
దేవుని రాజ్యం కోసం ఇంటినైనా, భార్యనైనా,
అన్నదమ్ములనైనా, అమ్మానాన్నలనైనా, పిల్లల
నైనా విడిచిపెట్టే ప్రతీ వ్యక్తి[l] 30 ఇప్పటి
కాలంలో ఎన్నోరెట్లు ఎక్కువ పొందుతాడు,
అలాగే రానున్న వ్యవస్థలో* శాశ్వత జీవితం
పొందుతాడు."[m]

31 తర్వాత ఆయన ఆ పన్నెండుమందిని
పక్కకు తీసుకెళ్లి వాళ్లకు ఇలా చెప్పాడు: "ఇదిగో!
మనం యెరూషలేముకు వెళ్తున్నాం. మానవ
కుమారుడి గురించి ప్రవక్తల ద్వారా రాయబ
డినవన్నీ జరగబోతున్నాయి.[n] 32 ఉదాహర
ణకు, ఆయన అన్యజనుల చేతికి అప్పగించబడ
తాడు.[o] వాళ్లు ఆయన్ని ఎగతాళి చేస్తారు,[p]
ఆయనతో క్రూరంగా వ్యవహరిస్తారు, ఆయన
మీద ఉమ్మేస్తారు.[q] 33 ఆయన్ని కొరడాలతో
కొట్టి, చంపేస్తారు;[r] కానీ మూడో రోజున ఆయన

**18వ అధ్యా.**
a మత్త 23:23
b కీర్త 51:1-3
c యెష 66:2; మత్త 21:28-31
d యెష 2:11; యాకో 4:6; 1పే 5:5
e మత్త 19:13-15
f 1పే 2:2
g మత్త 18:3
h మత్త 19:17
i ద్వితీ 5:18

**2వ వరుస**
a నిర్గ 20:13
b ద్వితీ 5:19
c నిర్గ 20:16
d ద్వితీ 5:16; రోమా 13:9; ఎఫె 6:2
e మార్కు 10:21; లూకా 12:33; 1తి 6:18, 19
f మార్కు 10:22
g సామె 11:28; మత్త 19:23; 1తి 6:9
h మార్కు 10:25
i మత్త 19:25
j మత్త 19:26
k మత్త 19:27
l మత్త 19:28, 29; మార్కు 10:29, 30
m ప్రక 2:10
n మత్త 20:17-19; మార్కు 10:32-34
o మత్త 27:2; అపొ 3:13
p కీర్త 22:7
q యెష 50:6
r యెష 53:5, 7

**18:18** *అక్ష., "స్వాస్థ్యంగా పొందాలంటే."

**18:30** *లేదా "యుగంలో." పదకోశం చూడండి.

మళ్లీ బ్రతుకుతాడు."[a] **34** అయితే, అపొస్త
లులకు వాటిలో ఏదీ అర్థంకాలేదు. ఎందుకంటే
అవి వాళ్లకు అర్థంకాకుండా దాచబడ్డాయి.
**35** యేసు యెరికో దగ్గరికి వస్తున్నప్పుడు,
ఒక గుడ్డివాడు దారి పక్కన కూర్చొని అడు
క్కుంటున్నాడు.[b] **36** ఒక గుంపు అటుగా
వెళ్తున్న శబ్దం వినిపించడంతో, అతను ఏం
జరుగుతోందని అడగడం మొదలుపెట్టాడు.
**37** వాళ్లు, "నజరేయుడైన యేసు ఇటువైపు
నుండి వెళ్తున్నాడు!" అని అతనికి చెప్పారు.
**38** దాంతో అతను, "యేసూ, దావీదు కుమా
రుడా, నన్ను కరుణించు!" అని కేకలు వేశాడు.
**39** అప్పుడు ముందున్న వాళ్లు, నిశ్శబ్దంగా ఉండ
మని అతన్ని గద్దించడం మొదలుపెట్టారు. కానీ
అతను ఇంకా ఎక్కువగా, "దావీదు కుమా
రుడా, నన్ను కరుణించు!" అని కేకలు వేస్తూ
ఉన్నాడు. **40** అప్పుడు యేసు ఆగి, అతన్ని
తన దగ్గరికి తీసుకురమ్మని ఆజ్ఞాపించాడు.
అతను దగ్గరికి వచ్చాక, యేసు అతన్ని ఇలా
అడిగాడు: **41** "నీ కోసం నన్ను ఏం చేయమం
టావు?" దానికి అతను, "ప్రభువా, నాకు చూపు
తెప్పించు" అన్నాడు. **42** కాబట్టి యేసు అత
నితో, "మళ్లీ చూపు పొందు; నీ విశ్వాసం
నిన్ను బాగుచేసింది" అన్నాడు.[c] **43** ఆ క్షణమే
అతనికి చూపు తిరిగొచ్చింది; దాంతో అతను
దేవుణ్ణి మహిమపరుస్తూ యేసును అనుసరిం
చడం మొదలుపెట్టాడు.[d] అది చూసినప్పుడు ప్రజ
లందరూ దేవుణ్ణి స్తుతించారు.[e]

**19** తర్వాత ఆయన యెరికోలో ప్రవే
శించి, దాని గుండా ప్రయాణిస్తున్నాడు.
**2** అక్కడ జక్కయ్య అనే ఒక వ్యక్తి ఉన్నాడు.
అతను పన్ను వసూలుచేసే ముఖ్య అధికారి, ధన
వంతుడు. **3** అతను యేసు ఎవరో చూడాల
నుకున్నాడు. కానీ అతను పొట్టిగా ఉండడం
వల్ల, యేసు చుట్టూ ప్రజలు ఉండడం వల్ల చూడ
లేకపోయాడు. **4** అయితే కాసేపట్లో యేసు
అటువైపు నుండి వెళ్లబోతున్నాడని తెలిసి,
అతను యేసును చూడడానికి ముందుకు పరు
గెత్తి ఒక మేడి చెట్టు ఎక్కాడు. **5** యేసు
అక్కడికి వచ్చినప్పుడు పైకి చూసి, "జక్కయ్యా,
త్వరగా కిందికి దిగు. ఇవాళ నేను నీ ఇంట్లో
ఉండాలి" అని అతనితో అన్నాడు. **6** అతను
వెంటనే కిందికి దిగి, యేసును సంతోషంగా

**18వ అధ్యా.**
a మార్కు 10:33, 34
b మత్త 20:29-34; మార్కు 10:46-52
c లూకా 7:50; లూకా 17:19
d మత్త 20:34
e లూకా 5:26

**2వ వరుస**

**19వ అధ్యా.**
a మత్త 9:11; లూకా 5:30; లూకా 15:2
b నిర్గ 22:1; లేవీ 6:4, 5
c యెహె 34:16; మత్త 9:13; మత్త 15:24; లూకా 15:4; రోమా 5:8; 1తి 1:15
d అపొ 1:6
e మత్త 25:14; మార్కు 13:34; యోహా 18:36
f మత్త 25:15
g మత్త 25:19
h మత్త 25:20, 21

తన ఇంట్లోకి ఆహ్వానించాడు. **7** అది చూసి
నప్పుడు అందరూ, "ఈయన ఒక పాపి ఇంట్లో
ఉండడానికి వెళ్లాడేంటి?" అని గొణుక్కున్నారు.[a]
**8** కానీ జక్కయ్య నిలబడి ప్రభువుతో ఇలా
అన్నాడు: "ప్రభువా, ఇదిగో! నాకున్న వాటిలో
సగం పేదవాళ్లకు ఇస్తాను. అంతేకాదు, ఎవరి
దగ్గరైనా ఏమైనా అన్యాయంగా లాక్కొని
ఉంటే, దానికి నాలుగు రెట్లు తిరిగిస్తాను."[b]
**9** అప్పుడు యేసు అతనితో ఇలా అన్నాడు:
"ఈ రోజు ఈ ఇంటికి రక్షణ వచ్చింది, ఎందు
కంటే ఇతను కూడా అబ్రాహాము కుమారుడే.
**10** తప్పిపోయిన దాన్ని వెతకడానికి, దాన్ని
రక్షించడానికే మానవ కుమారుడు వచ్చాడు."[c]
**11** వాళ్లు ఈ మాటలు వింటుండగా యేసు
వాళ్లకు ఇంకో ఉదాహరణ* చెప్పాడు. ఎందు
కంటే, ఆయన యెరూషలేముకు దగ్గర్లో ఉన్నాడు;
పైగా శిష్యులేమో దేవుని రాజ్యం వెంటనే
కనిపిస్తుందని అనుకుంటున్నారు.[d] **12** కాబట్టి
ఆయన ఇలా చెప్పాడు: "గొప్ప ఇంట్లో పుట్టిన
ఒకతను రాజ్యాధికారం సంపాదించుకుని తిరిగి
వద్దామని దూర దేశానికి ప్రయాణమయ్యాడు.[e]
**13** వెళ్లేముందు అతను తన పదిమంది దాసుల్ని
పిలిచి, వాళ్లకు పది మినాలు* ఇచ్చి, 'నేను వచ్చే
వరకు వీటితో వ్యాపారం చేయండి' అని చెప్పాడు.[f]
**14** కానీ అతని పౌరులకు అతనంటే ఇష్టం లేదు.
కాబట్టి వాళ్లు అతని వెనక కొంతమంది రాయ
బారుల్ని పంపించి, 'ఇతను మాకు రాజవ్వడం
మాకు ఇష్టంలేదు' అని వాళ్లతో చెప్పించారు.
**15** "కొంతకాలం తర్వాత అతను రాజ్యాధి
కారం* సంపాదించుకొని తిరిగొచ్చాడు. అప్పుడు
అతను తాను ఎవరికైతే డబ్బులు# ఇచ్చాడో
ఆ దాసుల్ని పిలిపించి, వాళ్లు వ్యాపారం
చేసి ఎంత సంపాదించారో తెలుసుకోవాలని
అనుకున్నాడు.[g] **16** కాబట్టి మొదటి దాసుడు
ముందుకొచ్చి, 'ప్రభూ, నువ్విచ్చిన మినాతో
నేను పది మినాలు సంపాదించాను' అని
చెప్పాడు.[h] **17** అప్పుడు ఆ యజమాని అత
నితో, 'శభాష్, మంచి దాసుడా! నువ్వు చాలా

**19:11** *లేదా "ఉపమానం." **19:13** *ఒక గ్రీకు మినా 340 గ్రాములు ఉండేది, దాన్ని 100 డ్రక్మాలతో సమానంగా ఎంచేవాళ్లు. అనుబంధం B14 చూడండి. **19:15** *లేదా "రాజ్యం." #అక్ష., "వెండి."

చిన్న విషయంలో నమ్మకంగా ఉన్నావు కాబట్టి
పది నగరాల మీద నీకు అధికారం ఇస్తున్నాను’
అన్నాడు.[a] **18** అప్పుడు రెండో దాసుడు
వచ్చి, ‘ప్రభూ, నీ మినాతో నేను ఐదు మినాలు
సంపాదించాను’ అన్నాడు.[b] **19** యజమాని
అతనితో, ‘నీకు కూడా ఐదు నగరాల మీద అధి
కారం ఇస్తున్నాను’ అని చెప్పాడు. **20** అయితే
ఇంకో దాసుడు వచ్చి ఇలా అన్నాడు: ‘ప్రభూ,
ఇదిగో నీ మినా. దీన్ని నేను ఒక వస్త్రంలో
చుట్టి దాచిపెట్టాను. **21** నువ్వంటే నాకు
భయం. ఎందుకంటే నువ్వు కఠినుడివి. నువ్వు
జమ చేయనిదాన్ని తీసుకుంటావు, విత్తనిదాన్ని
కోస్తావు.’[c] **22** అప్పుడు యజమాని అతనితో
ఇలా అన్నాడు: ‘చెడ్డ దాసుడా, నీ మాటల్ని బట్టే
నేను నీకు తీర్పుతీరుస్తాను. నేను కఠినుడినని,
జమ చేయనిదాన్ని తీసుకుంటానని, విత్తనిదాన్ని
కోస్తానని నీకు తెలుసు కదా?[d] **23** అలాం
టప్పుడు నువ్వు నా డబ్బును* షావుకారు దగ్గర
ఎందుకు జమ చేయలేదు? అలా చేసివుంటే,
నేను వచ్చినప్పుడు వడ్డీతో సహా దాన్ని తీసుకునే
వాడిని కదా?’

**24** “తర్వాత ఆ యజమాని, దగ్గర్లో నిలబ
డివున్న వాళ్లతో ఇలా అన్నాడు: ‘ఇతని దగ్గర
నుండి ఆ మినా తీసుకొని పది మినాలు ఉన్న
అతనికి ఇవ్వండి.’[e] **25** అయితే వాళ్లు యజ
మానితో, ‘ప్రభూ, అతని దగ్గర పది మినాలు
ఉన్నాయి కదా!’ అన్నారు. **26** దానికి యజ
మాని ఇలా అన్నాడు: ‘ఎవరి దగ్గరైతే ఉందో,
వాళ్లకు ఇంకా ఎక్కువ ఇవ్వబడుతుంది; కానీ
ఎవరి దగ్గరైతే లేదో, వాళ్ల దగ్గర ఉన్నది కూడా
తీసేయబడుతుంది[f] అని నేను మీతో చెప్తున్నాను.
**27** అలాగే, నేను రాజుగా ఉండడం ఇష్టంలేని
నా శత్రువుల్ని ఇక్కడికి తీసుకొచ్చి, నా ముందు
చంపేయండి.’ ”

**28** ఈ మాటలు చెప్పాక, ఆయన
యెరూషలేము వైపుకు ప్రయాణం కొనసాగిం
చాడు. **29** ఆయన ఒలీవల కొండ దగ్గరున్న
బేత్పగే, బేతనియ ప్రాంతాల దగ్గరికి చేరుకు
న్నప్పుడు,[g] ఇద్దరు శిష్యుల్ని పంపిస్తూ[h]
**30** ఇలా చెప్పాడు: “కనిపించే ఆ గ్రామానికి
వెళ్లండి. మీరు అక్కడికి వెళ్లగానే, కట్టేసివున్న ఒక
చిన్న గాడిద మీకు కనిపిస్తుంది. ఇప్పటివరకు
దానిమీద ఎవరూ కూర్చోలేదు. దాన్ని విప్పి ఇక్క
డికి తీసుకురండి. **31** ఎవరైనా, ‘మీరు దాన్ని
ఎందుకు విప్పుతున్నారు?’ అని అడిగితే, ‘ఇది
ప్రభువుకు కావాలి’ అని చెప్పండి.” **32** యేసు
పంపించినవాళ్లు వెళ్లి, ఆయన చెప్పినట్టే అక్కడ
చిన్న గాడిద కట్టేసి ఉండడం చూశారు.[a]
**33** కానీ శిష్యులు ఆ చిన్న గాడిదను విప్పుతు
న్నప్పుడు దాని యజమానులు, “మీరు ఎందుకు
గాడిదను విప్పుతున్నారు?” అని అడిగారు.
**34** శిష్యులు, “ఇది ప్రభువుకు కావాలి” అని
చెప్పారు. **35** వాళ్లు దాన్ని యేసు దగ్గరికి
తోలుకొచ్చి, తమ పైవస్త్రాలు దానిమీద వేసి,
యేసును దానిమీద కూర్చోబెట్టారు.[b]

**36** ఆయన అలా వెళ్తుండగా ప్రజలు దారి
పొడవునా తమ పైవస్త్రాలు పరుస్తూ ఉన్నారు.[c]
**37** ఆయన ఒలీవల కొండ నుండి కిందికి వెళ్లే
దారి దగ్గరికి రాగానే, శిష్యుల గుంపంతా
తాము చూసిన శక్తివంతమైన పనుల్ని బట్టి సంతో
షిస్తూ దేవుణ్ణి బిగ్గరగా స్తుతించడం మొదలు
పెట్టారు. **38** వాళ్లు, “యెహోవా* పేరున
రాజుగా వస్తున్న ఈయన దీవించబడాలి! పర
లోకంలో శాంతి కలగాలి! అత్యున్నత స్థలాల్లో
మహిమ కలగాలి!” అని స్తుతించారు.[d]
**39** అయితే అక్కడున్న పరిసయ్యులు కొంత
మంది, “బోధకుడా, నీ శిష్యుల్ని గద్దించు” అని
యేసుకు చెప్పారు.[e] **40** కానీ యేసు వాళ్లతో
ఇలా అన్నాడు: “నేను మీతో చెప్తున్నాను, వీళ్లు
నిశ్శబ్దంగా ఉంటే ఈ రాళ్లు కేకలు వేస్తాయి.”

**41** ఆయన యెరూషలేము దగ్గరికి వచ్చి
నప్పుడు, ఆ నగరాన్ని చూసి, దాని గురించి
ఏడుస్తూ[f] **42** ఇలా అన్నాడు: “నువ్వే
గనుక నీకు శాంతిని తెచ్చే విషయాల్ని అర్థం
చేసుకొని ఉంటే ఎంత బావుండేది! కానీ ఇప్పు
డవి నీ కళ్లకు కనబడకుండా దాచబడ్డాయి.[g]
**43** ఎందుకంటే, నీ శత్రువులు పదునైన కర్ర
లతో నీ చుట్టూ ముట్టడిగోడ కట్టి, అన్నివైపుల
నిన్ను చుట్టుముట్టి, నిన్ను ఆక్రమించుకునే*
రోజులు రాబోతున్నాయి.[h] **44** వాళ్లు నిన్నూ

**19వ అధ్యా.**
a లూకా 16:10
b మత్త 25:22, 23
c మత్త 25:24
d మత్త 25:26, 27
e మత్త 25:28
f మత్త 13:12 మత్త 25:29 మార్కు 4:25 లూకా 8:18
g అపో 1:12
h మత్త 21:1-3 మార్కు 11:1-6

**2వ వరుస**
a మత్త 21:6, 7
b జెక 9:9 మార్కు 11:7-10 యోహా 12:14, 15
c మత్త 21:8
d కీర్త 118:26 మత్త 21:9 మార్కు 11:9
e మత్త 21:15 యోహా 12:19
f యోహా 11:35
g యెష 6:9, 10 మత్త 13:14
h ద్వితీ 28:52 దాని 9:26 లూకా 21:20

19:23 *అక్ష., “వెండిని.”

19:38 *అనుబంధం A5 చూడండి. 19:43 *లేదా “బాధించే.”

నీ పిల్లల్నీ నేలకేసి కొడతారు;[a] నీలో రాయి మీద
రాయి అనేదే లేకుండా చేస్తారు.[b] ఎందుకంటే,
నిన్ను తనిఖీ చేసే సమయాన్ని నువ్వు గుర్తించ
లేదు.”

**45** తర్వాత ఆయన ఆలయంలోకి ప్రవే
శించి, అమ్మేవాళ్లను బయటికి వెళ్లగొడుతూ[c]
**46** ఇలా అన్నాడు: “ ‘నా మందిరం ప్రార్థన మంది
రంగా ఉంటుంది’ అని రాయబడి ఉంది.[d]
కానీ మీరు దాన్ని దోపిడీదొంగల గుహగా
మార్చేశారు.”[e]

**47** ఆయన రోజూ ఆలయంలో బోధిస్తూ
ఉన్నాడు. అయితే ముఖ్య యాజకులు, శాస్త్రులు,
ప్రముఖులు ఆయన్ని చంపాలని చూస్తూ
ఉన్నారు.[f] **48** కానీ ఎలా చంపాలో వాళ్లకు
అర్థంకాలేదు. ఎందుకంటే ప్రజలందరూ ఆయన
మాటలు ఎంతో శ్రద్ధగా వింటూ ఉండేవాళ్లు.[g]

**20** యేసు ఒకరోజు ఆలయంలో ప్రజ
లకు బోధిస్తూ, మంచివార్త ప్రక
టిస్తూ ఉండగా ముఖ్య యాజకులు, శాస్త్రులు,
పెద్దలు వచ్చి **2** “నువ్వు ఏ అధికారంతో ఇవి
చేస్తున్నావు? ఈ అధికారం నీకు ఎవరిచ్చారు?
మాకు చెప్పు” అని ఆయన్ని అడిగారు.[h]
**3** యేసు వాళ్లతో ఇలా అన్నాడు: “నేను కూడా
మిమ్మల్ని ఒక ప్రశ్న అడుగుతాను, సమాధానం
చెప్పండి. **4** బాప్తిస్మమిచ్చే అధికారం యోహా
నుకు ఎవరు ఇచ్చారు? దేవుడా,* మను
షులా?” **5** అప్పుడు వాళ్లలో వాళ్లు ఇలా ఆలో
చించుకున్నారు: “మనం ‘దేవుడు ఇచ్చాడు’ అని
చెప్తే, ‘మరి మీరు అతన్ని ఎందుకు నమ్మలేదు?’
అంటాడు. **6** ఒకవేళ మనం ‘మనుషులు
ఇచ్చారు’ అని చెప్తే, ప్రజలందరూ మనల్ని రాళ్లతో
కొడతారు. ఎందుకంటే వాళ్లందరూ యోహాను
ఒక ప్రవక్త అని నమ్ముతున్నారు.”[i] **7** కాబట్టి
వాళ్లు, ఆ అధికారం ఎవరిచ్చారో తమకు తెలీదని
యేసుతో చెప్పారు. **8** దానికి యేసు వాళ్లతో,
“ఏ అధికారంతో ఇవి చేస్తున్నానో నేను కూడా
మీకు చెప్పను” అన్నాడు.

**9** తర్వాత యేసు ప్రజలకు ఈ ఉదాహ
రణ* చెప్పాడు: “ఒకతను ద్రాక్షతోట నాటించి,[j]
దాన్ని కౌలుకిచ్చి, వేరే దేశానికి వెళ్లిపోయి
అక్కడ చాలాకాలం ఉన్నాడు.[a] **10** సమయం
వచ్చినప్పుడు అతను, ద్రాక్ష పంటలో తనకు
రావాల్సిన భాగాన్ని తీసుకురావడానికి తన
దాసుణ్ణి ఆ రైతుల దగ్గరికి పంపించాడు. కానీ
వాళ్లు అతన్ని కొట్టి, వట్టి చేతులతో పంపిం
చేశారు.[b] **11** తర్వాత అతను ఇంకో దాసుణ్ణి
పంపించాడు. వాళ్లు అతన్ని కూడా కొట్టి,
అవమానించి, వట్టి చేతులతో పంపించేశారు.
**12** మళ్లీ అతను ఇంకో దాసుణ్ణి పంపించాడు.
వాళ్లు అతన్ని కూడా గాయపర్చి, బయటికి
వెళ్లగొట్టారు. **13** దాంతో ఆ ద్రాక్షతోట యజ
మాని, ‘ఇప్పుడు నేనేం చేయాలి? నేను ఎంతో
ప్రేమించే నా కుమారుణ్ణి పంపిస్తాను.[c] వాళ్లు
అతన్ని గౌరవిస్తారేమో’ అని అనుకున్నాడు.
**14** అతన్ని చూడగానే ఆ రైతులు, ‘ఇతను వార
సుడు. ఇతన్ని చంపేద్దాం రండి, అప్పుడు ఆస్తి మన
దైపోతుంది’ అని ఒకరితో ఒకరు అనుకున్నారు.
**15** కాబట్టి వాళ్లు అతన్ని ద్రాక్షతోట బయటికి
తోసేసి చంపేశారు.[d] అప్పుడు ఆ ద్రాక్షతోట యజ
మాని వాళ్లను ఏంచేస్తాడు? **16** అతను వచ్చి
ఆ రైతుల్ని చంపి, ద్రాక్షతోటను వేరేవాళ్లకు
ఇస్తాడు.”

అది విన్నప్పుడు వాళ్లు, “అలా ఎప్పటికీ జర
గకూడదు!” అన్నారు. **17** కానీ యేసు వాళ్ల
వైపు సూటిగా చూస్తూ ఇలా అడిగాడు:
“మరైతే, ‘కట్టేవాళ్లు వద్దనుకున్న రాయి ముఖ్య
మైన మూలరాయి* అయింది’[e] అని రాయబడిన
మాటలకు అర్థమేమిటి? **18** ఆ రాయిమీద
పడే ప్రతీ ఒక్కరు ముక్కలుముక్కలు అయిపో
తారు.[f] ఆ రాయి ఎవరి మీద పడుతుందో వాళ్లను
అది నలగ్గొడుతుంది.”

**19** యేసు తమను మనసులో పెట్టుకునే
ఆ ఉదాహరణ చెప్పాడని శాస్త్రులు, ముఖ్య
యాజకులు గ్రహించి ఆ సమయంలోనే ఆయన్ని
పట్టుకోవాలని చూశారు; కానీ ప్రజలకు భయ
పడ్డారు.[g] **20** వాళ్లు యేసును జాగ్రత్తగా
కనిపెట్టిన తర్వాత, రహస్యంగా కొందరికి
డబ్బిచ్చి, నీతిమంతుల్లా నటిస్తూ ఆయన మాటల్లో
తప్పు పట్టుకోమని పంపించారు.[h] అలా ఆయన్ని
ప్రభుత్వానికి, అధిపతికి అప్పగించాలనేది వాళ్ల

**20:4** *అక్ష., “పరలోకమా.” **20:9** *లేదా “ఉప
మానం.”

**20:17** *అక్ష., “మూలకు తల.”

**19వ అధ్యా.**
a లూకా 23:28, 29
b మత్త 24:2; మార్కు 13:2; లూకా 21:6
c మత్త 21:12; మార్కు 11:15, 16
d యెష 56:7
e యిర్మీ 7:11; మత్త 21:13; మార్కు 11:17; యోహా 2:16
f మార్కు 11:18
g మార్కు 12:37; లూకా 21:38

**20వ అధ్యా.**
h మత్త 21:23-27; మార్కు 11:27-33
i లూకా 7:29
j యెష 5:7

**2వ వరుస**
a మత్త 21:33-41; మార్కు 12:1-9
b 2రా 17:13, 14; 2ది 36:15, 16; అపొ 7:52; హెబ్రీ 11:36, 37
c మత్త 17:5; యోహా 3:16
d అపొ 3:15
e కీర్త 118:22; యెష 28:16; మత్త 21:42, 44; మార్కు 12:10, 11; అపొ 4:11; 1పే 2:7
f యెష 8:14, 15
g మత్త 21:45, 46; మార్కు 12:12
h మత్త 22:15-22; మార్కు 12:13-17

ఉద్దేశం. **21** వాళ్లు ఆయన్ని ప్రశ్నిస్తూ ఇలా
అన్నారు: “బోధకుడా, నువ్వు సరిగ్గా మాట్లా
డతావని, సరిగ్గా బోధిస్తావని, ఏమాత్రం పక్ష
పాతం చూపించవని, దేవుని మార్గం గురించిన
సత్యాన్ని బోధిస్తావని మాకు తెలుసు. **22** కైస
రుకు పన్నులు కట్టడం న్యాయమా, కాదా?”*
**23** వాళ్ల కపట బుద్ధిని పసిగట్టి ఆయన
వాళ్లతో ఇలా అన్నాడు: **24** “నాకు ఒక
దేనారం* చూపించండి. దాని మీదున్న బొమ్మ,
పేరు ఎవరివి?” వాళ్లు, “కైసరువి” అన్నారు.
**25** అప్పుడాయన, “అయితే, తప్పకుండా
కైసరువి కైసరుకు చెల్లించండి,[a] కానీ దేవునివి
దేవునికి చెల్లించండి” అని వాళ్లతో అన్నాడు.[b]
**26** కాబట్టి వాళ్లు ప్రజల ముందు ఆయన్ని
మాటల్లో తప్పు పట్టుకోలేకపోయారు. ఆయ
నిచ్చిన జవాబుకు ఆశ్చర్యపోయి వాళ్లు
ఇంకేమీ మాట్లాడలేకపోయారు.

**27** అయితే పునరుత్థానం లేదని చెప్పే* సద్దూ
కయ్యుల్లో[c] కొంతమంది ఆయన దగ్గరికి వచ్చి
ఇలా అడిగారు:[d] **28** “బోధకుడా, ‘ఒక వ్యక్తి
పిల్లలు లేకుండా చనిపోతే, అతని సహోదరుడు
అతని భార్యను పెళ్లి చేసుకొని అతని కోసం
పిల్లల్ని కనాలి’ అని మోషే రాశాడు.[e] **29** ఒక
కుటుంబంలో ఏడుగురు అన్నదమ్ములు ఉండే
వాళ్లు. మొదటివాడు ఒకామెను పెళ్లి చేసుకొని,
పిల్లలు లేకుండానే చనిపోయాడు. **30** కాబట్టి
రెండోవాడు, **31** ఆ తర్వాత మూడోవాడు
ఆమెను పెళ్లి చేసుకున్నారు. అలా ఆ ఏడుగురూ
ఆమెను పెళ్లి చేసుకున్నారు; కానీ పిల్లలు లేకుం
డానే చనిపోయారు. **32** చివరికి ఆమె కూడా
చనిపోయింది. **33** ఆ ఏడుగురూ ఆమెను
పెళ్లి చేసుకున్నారు కదా, మరి చనిపోయిన
వాళ్లు మళ్లీ బ్రతికినప్పుడు ఆమె ఎవరికి భార్యగా
ఉంటుంది?”

**34** యేసు వాళ్లతో ఇలా అన్నాడు:
“ఈ వ్యవస్థలోని* ప్రజలు పెళ్లి చేసుకుం
టారు. **35** కానీ రానున్న వ్యవస్థలో ఉండ
డానికి, పునరుత్థానం అవడానికి అర్హులైనవాళ్లు
పెళ్లి చేసుకోరు.[a] **36** నిజానికి వాళ్లు ఇక చని
పోరు* కూడా. ఎందుకంటే వాళ్లు దేవదూతల్లా
ఉంటారు. అంతేకాదు వాళ్లు పునరుత్థానం చేయ
బడతారు కాబట్టి దేవుని పిల్లలుగా ఉంటారు.
**37** ముళ్లపొద గురించిన భాగంలో మోషే
యెహోవాను* ‘అబ్రాహాముకు దేవుడు, ఇస్సా
కుకు దేవుడు, యాకోబుకు దేవుడు’ అని
పిలుస్తూ చనిపోయినవాళ్లు మళ్లీ బ్రతికించబడ
తారని సూచించాడు.[b] **38** ఆయన చనిపోయి
నవాళ్లకు కాదు, బ్రతికున్నవాళ్లకే దేవుడు.
ఎందుకంటే వాళ్లంతా ఆయన దృష్టిలో
బ్రతికే ఉన్నారు.”[c] **39** అప్పుడు కొంతమంది
శాస్త్రులు, “బోధకుడా, నువ్వు చక్కగా మాట్లా
డావు” అన్నారు. **40** తర్వాత వాళ్లు ఆయన్ని
ఒక్క ప్రశ్న అడగడానికి కూడా ధైర్యం చేయలేక
పోయారు.

**41** అప్పుడు యేసు వాళ్లను ఇలా అడిగాడు:
“మరైతే, క్రీస్తు దావీదు కుమారుడని వాళ్లు
ఎలా అంటున్నారు?[d] **42** కీర్తనల పుస్తకంలో
దావీదే స్వయంగా ఇలా అన్నాడు: ‘యెహోవా*
నా ప్రభువుతో ఇలా చెప్పాడు: “నేను నీ శత్రు
వుల్ని నీ పాదపీఠంగా చేసేవరకు **43** నువ్వు
నా కుడిపక్కన కూర్చో.”’[e] **44** అంటే, దావీదు
క్రీస్తును ప్రభువు అని అంటున్నాడు కదా, అలాం
టప్పుడు క్రీస్తు దావీదుకు కుమారుడు ఎలా
అవుతాడు?”

**45** తర్వాత, ప్రజలందరూ వింటుండగా యేసు
తన శిష్యులకు ఇలా చెప్పాడు: **46** “శాస్త్రుల
విషయంలో జాగ్రత్తగా ఉండండి. పొడవాటి
అంగీలు వేసుకొని తిరగడం, సంతల్లో నమస్కా
రాలు పెట్టించుకోవడం వాళ్లకు ఇష్టం. వాళ్లకు
సమాజమందిరాల్లో ముందువరుస* స్థానాలు,
విందుల్లో ప్రత్యేక స్థానాలు ఇష్టం.[f] **47** వాళ్లు
విధవరాళ్ల ఇళ్లను* మింగేస్తారు, అందరికీ
కనిపించాలని పెద్దపెద్ద ప్రార్థనలు చేస్తారు. వాళ్లు
మరింత కఠినమైన తీర్పు పొందుతారు.”

**21** యేసు కానుక పెట్టెల వైపు చూస్తు
న్నప్పుడు, ధనవంతులు తమ కాను
కలు వాటిలో వేయడం గమనించాడు.[g]
**2** అప్పుడు ఒక పేద విధవరాలు చాలా తక్కువ

20వ అధ్యా.
a రోమా 13:7
తీతు 3:1
1పే 2:13
b మత్త 22:21
మార్కు 12:17
c అపొ 23:8
d మత్త 22:23-28
మార్కు 12:18-23
e ఆది 38:7, 8
ద్వితీ 25:5, 6

2వ వరుస
a మత్త 22:29, 30
మార్కు 12:24, 25
b నిర్గ 3:2, 6
మత్త 22:31-33
మార్కు 12:26, 27
c మత్త 22:32
d మత్త 22:41-46
మార్కు 12:35-37
e కీర్త 110:1
అపొ 2:34, 35
f మత్త 23:2, 6, 7
మార్కు 12:38-40

21వ అధ్యా.
g మార్కు 12:41

20:22 *లేదా “సరైనదా, కాదా?” 20:24 *అను
బంధం B14 చూడండి. 20:27 *లేదా “చనిపోయిన
వాళ్లు మళ్లీ బ్రతుకుతారనే బోధను నమ్మని.” 20:34
*లేదా “యుగంలోని.” పదకోశం చూడండి.

20:36 *అక్ష., “చనిపోలేరు.” 20:37, 42 *అను
బంధం A5 చూడండి. 20:46 *లేదా “శ్రేష్ఠమైన.”
20:47 *లేదా “ఆస్తుల్ని.”

విలువగల రెండు చిన్న నాణేలు* వేయడం చూసి
3 ఆయనిలా అన్నాడు: “నేను నిజంగా మీతో
చెప్తున్నాను, వాళ్లందరి కన్నా ఈ పేద విధవరాలే
ఎక్కువ వేసింది.[a] 4 ఎందుకంటే వాళ్లందరూ
తమ సంపదల్లో నుండి కానుకలు వేశారు. కానీ
ఈమె ఎంతో అవసరంలో* ఉన్నా, బ్రతకడానికి
తన దగ్గర ఉన్నదంతా వేసేసింది.”[b]

5 తర్వాత, ఆలయం మంచిమంచి రాళ్లతో,
ప్రతిష్ఠిత వస్తువులతో అలంకరించబడి ఉండడం
గురించి కొంతమంది మాట్లాడుతున్నప్పుడు[c]
6 యేసు ఇలా అన్నాడు: “మీరు వీటిని
చూస్తున్నారు కదా, రాయి మీద రాయి అనేదే
లేకుండా ఇవి పడగొట్టబడే రోజులు వస్తాయి.”[d]
7 అప్పుడు వాళ్లు, “బోధకుడా, ఇవి నిజంగా
ఎప్పుడు జరుగుతాయి? ఇవి జరిగే సమయం
దగ్గరపడిందని తెలుసుకోవడానికి సూచన
ఏమిటి?” అని ఆయన్ని అడిగారు.[e] 8 ఆయన
ఇలా చెప్పాడు: “మీరు మోసపోకుండా చూసు
కోండి.[f] ఎందుకంటే చాలామంది నా పేరుతో
వచ్చి, ‘నేనే ఆయన్ని’ అనీ, ‘ఆ సమయం దగ్గ
రపడింది’ అనీ అంటారు. వాళ్ల వెనక వెళ్లకండి.
9 అంతేకాదు, మీరు యుద్ధాల గురించి, అల్ల
కల్లోల పరిస్థితుల* గురించి విన్నప్పుడు భయ
పడకండి. ఎందుకంటే ముందు ఇవన్నీ జరగాలి,
కానీ అంతం వెంటనే రాదు.”[g]

10 తర్వాత ఆయన వాళ్లకు ఇలా చెప్పాడు:
“ఒక దేశం మీద మరో దేశం, ఒక రాజ్యం
మీద మరో రాజ్యం దాడిచేస్తాయి.[h] 11 తీవ్ర
మైన భూకంపాలు వస్తాయి. ఒక ప్రాంతం
తర్వాత ఇంకో ప్రాంతంలో ఆహారకొరతలు,
పెద్దపెద్ద అంటువ్యాధులు* వస్తాయి.[i] భయంక
రమైన దృశ్యాలు, ఆకాశంలో గొప్ప సూచనలు
కనిపిస్తాయి.

12 “అయితే ఇవన్నీ జరగకముందు ప్రజలు
మిమ్మల్ని పట్టుకొని, హింసించి,[j] సమాజమం
దిరాలకు అప్పగిస్తారు; చెరసాలల్లో వేయిస్తారు.
నా శిష్యులుగా ఉన్నందుకు మిమ్మల్ని రాజుల
ముందుకు, అధిపతుల ముందుకు తీసుకెళ్తారు.[k]
13 దానివల్ల, సాక్ష్యమిచ్చే అవకాశం మీకు
దొరుకుతుంది. 14 కాబట్టి వాళ్లకు ఎలా జవా
బివ్వాలో ముందే ఆలోచించి పెట్టుకోకూడదని
మీ హృదయాల్లో నిశ్చయించుకోండి. 15 మీ
వ్యతిరేకులందరు కలిసినా ఎదిరించలేని, తిప్పి
కొట్టలేని తెలివిని, మాటల్ని నేను మీకు
ఇస్తాను.[a] 16 అంతేకాదు చివరికి మీ అమ్మా
నాన్నలు, అన్నదమ్ములు, బంధువులు, స్నేహి
తులే మిమ్మల్ని అప్పగిస్తారు.* మీలో కొందరు
చంపబడతారు.[b] 17 మీరు నా శిష్యులుగా
ఉన్నందుకు ప్రజలందరూ మిమ్మల్ని ద్వేషిస్తారు.[c]
18 అయితే మీ తలవెంట్రుకల్లో ఒక్కటి కూడా
నశించిపోదు.[d] 19 మీ సహనం వల్ల మీరు మీ
ప్రాణాలు రక్షించుకుంటారు.[e]

20 “అయితే, యెరూషలేమును సైన్యాలు
చుట్టుముట్టడం[f] మీరు చూసినప్పుడు, దాని
నాశనం దగ్గరపడిందని తెలుసుకోండి.[g]
21 అప్పుడు యూదయలో ఉన్నవాళ్లు కొండ
లకు పారిపోవడం మొదలుపెట్టాలి;[h] దాని
మధ్య ఉన్నవాళ్లు అక్కడి నుండి వెళ్లిపోవాలి;
గ్రామాల్లో ఉన్నవాళ్లు దానిలోకి వెళ్లకూడదు.
22 ఎందుకంటే రాయబడినవన్నీ నెరవేరేలా,
అవి న్యాయాన్ని అమలుచేసే రోజులు.*
23 ఆ రోజుల్లో గర్భిణులకు, పాలిచ్చే స్త్రీలకు
శ్రమ![i] ఎందుకంటే అప్పుడు ఈ దేశం మీద
పెద్ద కష్టం వచ్చిపడుతుంది; ఈ ప్రజల
మీదికి శిక్ష వస్తుంది. 24 కొంతమంది కత్తితో
చంపబడతారు, ఇంకొంతమంది వేరే* దేశాలకు
బందీలుగా తీసుకెళ్లబడతారు;[j] అన్యజనులకు
నిర్ణయించిన కాలాలు పూర్తయ్యేవరకు యెరూష
లేము అన్యజనుల చేత తొక్కబడుతుంది.[k]

25 “అంతేకాదు సూర్యచంద్ర నక్షత్రాల్లో సూచ
నలు కనిపిస్తాయి;[l] భూమ్మీదేమో సముద్ర తరం
గాల ఘోష వల్ల, దానిలోని అల్లకల్లోలం వల్ల
ఎలా తప్పించుకోవాలో తెలియక దేశాలకు తీవ్ర
మైన వేదన కలుగుతుంది. 26 ప్రజలు భయం
వల్ల, లోకం మీదికి రాబోతున్నవాటి గురించి
ఎదురుచూడడం వల్ల సొమ్మసిల్లుతారు. ఎందు
కంటే ఆకాశంలోని శక్తులు కదిలించబడతాయి.
27 అప్పుడు మానవ కుమారుడు[m] శక్తితో,

**21వ అధ్యా.**
a 2కొ 8:12
b మత్త 22:37
c మత్త 24:1, 2
d లూకా 19:44
e మత్త 24:3
f 2తి 3:13 1యో 4:1 ప్రక 12:9
g మత్త 24:6
h మార్కు 13:8 ప్రక 6:4
i అపో 11:28 ప్రక 6:8
j యోహా 16:2
k మత్త 10:17, 18 మార్కు 13:9 అపో 25:23 ప్రక 2:10

**2వ వరుస**
a మార్కు 13:11 అపో 6:8, 10
b మీకా 7:6 అపో 7:59
c మత్త 24:9
d మత్త 10:29, 30 లూకా 12:6, 7
e రోమా 5:3, 4 హెబ్రీ 10:36 2పే 1:5, 6
f లూకా 19:43
g దాని 9:26 మత్త 23:37, 38 మత్త 24:15, 16
h మార్కు 13:14
i మత్త 24:19 మార్కు 13:17 లూకా 23:28, 29
j ద్వితీ 28:64 దాని 9:26
k దాని 4:25
l మత్త 24:29
m దాని 7:13

**21:2** *అక్ష., “రెండు లెప్టా.” అనుబంధం B14 చూడండి. **21:4** *లేదా “పేదరికంలో.” **21:9** *లేదా “తిరుగుబాట్లు.” **21:11** *లేదా “తెగుళ్లు.”

**21:16** *లేదా “మీకు నమ్మకద్రోహం చేస్తారు.” **21:22** *లేదా “ప్రతీకార రోజులు.” **21:24** *అక్ష., “అన్ని.”

గొప్ప మహిమతో మేఘంలో రావడం వాళ్లు
చూస్తారు.[a] 28 అయితే ఇవి జరగడం మొద
లైనప్పుడు మీరు స్థిరంగా నిలబడి మీ తలలు
ఎత్తుకోండి; ఎందుకంటే మీ విడుదల దగ్గరపడు
తోంది.”

29 తర్వాత ఆయన వాళ్లకు ఈ ఉదాహరణ*
చెప్పాడు: “అంజూర చెట్టును, మిగతా చెట్లన్నిటినీ
గమనించండి.[b] 30 వాటికి చిగురు రావడం
చూసినప్పుడు, ఎండాకాలం రాబోతుందని మీ
అంతట మీరే గ్రహిస్తారు. 31 అదేవిధంగా,
ఈ విషయాలు జరగడం మీరు చూసినప్పుడు
దేవుని రాజ్యం దగ్గరపడిందని తెలుసుకోండి.
32 నేను నిజంగా మీతో చెప్తున్నాను, ఇవన్నీ
జరిగే వరకు ఈ తరం అస్సలు గతించిపోదు.
33 ఆకాశం, భూమి గతించిపోతాయి కానీ నా
మాటలు ఎప్పటికీ నిలిచివుంటాయి.

34 “మీ విషయంలో శ్రద్ధ తీసుకోండి. అతిగా
తినడం వల్ల, అతిగా తాగడం వల్ల,[c] జీవిత
చింతల వల్ల[d] మీ హృదయాలు ఎన్నడూ ఉక్కి
రిబిక్కిరి కాకుండా చూసుకోండి. లేకపోతే ఆ
రోజు అకస్మాత్తుగా ఒక ఉచ్చులా మీ మీదికి
వస్తుంది. 35 ఎందుకంటే అది భూమంతటా
ఉన్న వాళ్లందరి మీదికి వస్తుంది.[e] 36 కాబట్టి,
జరగాల్సిన వీటన్నిటినీ తప్పించుకొని మానవ
కుమారుడి ముందు నిలబడగలిగేలా మీరు
ఎప్పుడూ పట్టుదలగా ప్రార్థిస్తూ,[f] మెలకువగా
ఉండండి.”[g]

37 ఆయన పగటిపూట ఆలయంలో బోధించే
వాడు, రాత్రిపూట అక్కడి నుండి వెళ్లి ఒలీవల
కొండ మీద బస చేసేవాడు. 38 ప్రజలందరూ
ఆయన మాటలు వినడానికి పొద్దుపొద్దున్నే
ఆలయానికి వచ్చేవాళ్లు.

**22** పస్కా అని పిలిచే పులవని
రొట్టెల పండుగ[h] దగ్గరపడుతోంది.[i]
2 ముఖ్య యాజకులు, శాస్త్రులు యేసును చంప
డానికి అనువైన మార్గం కోసం చూస్తున్నారు.
ఎందుకంటే వాళ్లు ప్రజలకు భయపడ్డారు.[j]
3 అప్పుడు పన్నెండుమందిలో ఒకడైన ఇస్కరి
యోతు యూదాలోకి సాతాను ప్రవేశించాడు.[k]
4 కాబట్టి అతను వెళ్లిపోయి, యేసును వాళ్లకు
ఎలా అప్పగించాలనే విషయం గురించి ముఖ్య
యాజకులతో, ఆలయ పర్యవేక్షకులతో మాట్లా
డాడు.[a] 5 వాళ్లు సంతోషించి, అతనికి వెండి
నాణేలు ఇస్తామని చెప్పారు.[b] 6 దానికి
అతను ఒప్పుకొని, చుట్టూ జనం లేనప్పుడు
యేసును వాళ్లకు అప్పగించడానికి సరైన అవ
కాశం కోసం చూస్తూ ఉన్నాడు.

7 పులవని రొట్టెల పండుగ రోజు వచ్చే
సింది, అది పస్కా బలి అర్పించాల్సిన రోజు.[c]
8 కాబట్టి యేసు పేతురును, యోహానును
పంపిస్తూ, “మీరు వెళ్లి, మనం తినడానికి
పస్కా భోజనం సిద్ధం చేయండి”[d] అని చెప్పాడు.
9 వాళ్లు, “మమ్మల్ని ఎక్కడ సిద్ధం చేయమం
టావు?” అని ఆయన్ని అడిగారు. 10 ఆయన
వాళ్లకిలా చెప్పాడు: “మీరు నగరంలో అడుగు
పెట్టినప్పుడు, నీళ్లకుండ మోసుకెళ్తున్న ఒకతను
మీకు ఎదురొస్తాడు. అతను వెళ్లే ఇంటికి మీరూ
అతని వెనక వెళ్లండి.[e] 11 వెళ్లాక, ఆ ఇంటి
యజమానితో, ‘“నేను నా శిష్యులతో కలిసి
పస్కా భోజనం చేయడానికి గది ఎక్కడుంది?”
అని బోధకుడు నిన్ను అడుగుతున్నాడు’ అని
చెప్పండి. 12 అప్పుడతను కావాల్సిన వస్తువు
లన్నీ ఉన్న పెద్ద మేడగది చూపిస్తాడు. అక్కడ
సిద్ధం చేయండి.” 13 వాళ్లు వెళ్లినప్పుడు,
అంతా ఆయన చెప్పినట్టే జరగడం చూశారు;
అక్కడ వాళ్లు పస్కా కోసం ఏర్పాట్లు చేశారు.

14 పస్కా భోజనం చేసే సమయం వచ్చి
నప్పుడు యేసు తన అపొస్తలులతో పాటు
భోజనం బల్ల దగ్గర కూర్చున్నాడు. 15 ఆయన
వాళ్లకు ఇలా చెప్పాడు: “నేను బాధలు పడ
కముందు మీతో కలిసి ఈ పస్కా భోజనం
చేయాలని ఎంతో కోరుకున్నాను; 16 ఎందు
కంటే, దేవుని రాజ్యంలో ఇది నెరవేరేవరకు నేను
మళ్లీ దీన్ని తినను అని మీతో చెప్తున్నాను.”
17 తర్వాత ఆయన గిన్నె తీసుకొని, దేవునికి
కృతజ్ఞతలు చెప్పి ఇలా అన్నాడు: “దీన్ని తీసు
కొని, మీరు ఒకరి తర్వాత ఒకరు దీని
లోంచి తాగండి. 18 ఎందుకంటే, ఇప్పటినుండి
దేవుని రాజ్యం వచ్చేవరకు నేను మళ్లీ ద్రాక్షా
రసం తాగనని మీతో చెప్తున్నాను.”

19 అంతేకాదు, ఆయన ఒక రొట్టె తీసు
కొని,[f] దేవునికి కృతజ్ఞతలు చెప్పి, దాన్ని

**21వ అధ్యా.**
a మార్కు 13:26; ప్రక 1:7
b మత్త 24:32, 33
c యెష 5:11, 12; రోమా 13:13
d సామె 11:4; మత్త 6:25; 1తి 6:8
e 1థె 5:2, 3; 2పే 3:10
f రోమా 12:12; ఎఫె 6:18; 1పే 4:7
g మత్త 25:13; మార్కు 13:35; 1కొ 16:13; 1పే 5:8; ప్రక 6:16, 17; ప్రక 16:15

**22వ అధ్యా.**
h లేవీ 23:5-8; యోహా 13:1
i నిర్గ 12:3, 6
j మత్త 26:3-5; లూకా 20:19
k మత్త 26:14-16; యోహా 6:70; యోహా 13:2, 27; అపొ 1:16, 17

**2వ వరుస**
a యోహా 13:18
b జెక 11:12
c నిర్గ 12:14, 18; ద్వితీ 16:1, 2; మార్కు 14:12
d నిర్గ 12:8
e మార్కు 14:13-16
f నిర్గ 12:8

21:29 *లేదా “ఉపమానం.”

విరిచి వాళ్లకు ఇస్తూ ఇలా అన్నాడు: “ఇది
మీ కోసం నేను అర్పించబోతున్న[a] నా శరీ
రాన్ని సూచిస్తోంది.[b] నన్ను గుర్తుచేసుకోవడానికి
దీన్ని చేస్తూ ఉండండి.”[c] 20 వాళ్లు భోజనం*
చేసిన తర్వాత, ఆయన ద్రాక్షారసం గిన్నె కూడా
తీసుకొని ఇలా అన్నాడు: “ఈ గిన్నె, మీ కోసం
నేను చిందించబోతున్న[d] నా రక్తం ఆధారంగా[e]
ఏర్పడే కొత్త ఒప్పందాన్ని# సూచిస్తోంది.[f]

21 “అయితే ఇదిగో! నన్ను అప్పగించే వ్యక్తి
చెయ్యి నాతోపాటు ఈ బల్ల మీద ఉంది.[g]
22 నిజానికి, మానవ కుమారుడు ముందే
చెప్పబడిన విధంగా వెళ్లిపోతున్నాడు;[h] అయితే
ఎవరు ఆయన్ని అప్పగిస్తారో అతనికి శ్రమ!”
23 అప్పుడు వాళ్లు, తమలో ఎవరు నిజంగా
అలా చేయబోతున్నారో అని వాళ్లలో వాళ్లు
మాట్లాడుకోవడం మొదలుపెట్టారు.[i]

24 అయితే, తమలో ఎవరు అందరికన్నా
గొప్ప అనే విషయం గురించి వాళ్లలో పెద్ద గొడవ
మొదలైంది.[j] 25 కానీ ఆయన వాళ్లకు ఇలా
చెప్పాడు: “దేశాల్ని పాలించే రాజులు ప్రజల
మీద అధికారం చెలాయిస్తారు, అధికారం ఉన్న
వాళ్లు ప్రజా సేవకులు* అని పిలవబడతారు.[k]
26 అయితే మీరు అలా ఉండకూడదు.[l] మీలో
అందరికన్నా గొప్పవాడు అందరికన్నా చిన్న
వాడిలా ఉండాలి; ముందుండి నడిపించే వ్యక్తి
సేవకుడిలా ఉండాలి. 27 ఎవరు గొప్పవాడు?
భోజనానికి కూర్చున్న వ్యక్తా, సేవలు చేసే*
వ్యక్తా? భోజనానికి కూర్చున్న వ్యక్తే కదా. కానీ
నేను మీ మధ్య ఒక సేవకుడిలా# ఉన్నాను.[m]

28 “అయితే నా కష్టాల్లో* నన్ను అంటిపెట్టు
కొని ఉన్నవాళ్లు మీరే;[n] 29 నా తండ్రి నాతో
ఒప్పందం చేసినట్టే నేను కూడా రాజ్యం గురించి
మీతో ఒప్పందం చేస్తున్నాను.[o] 30 దీనివల్ల
మీరు నా రాజ్యంలో నాతో కలిసి నా బల్ల
దగ్గర తింటారు, తాగుతారు;[p] సింహాసనాల
మీద కూర్చొని[q] ఇశ్రాయేలు 12 గోత్రాలవాళ్లకు
తీర్పుతీరుస్తారు.

31 “సీమోనూ, సీమోనూ, ఇదిగో! సాతాను
మిమ్మల్ని గోధుమల్లా తూర్పారబట్టి జల్లించడా
నికి మీ అందర్నీ కోరుకున్నాడు.[a] 32 అయితే
నీ విశ్వాసం బలహీనపడకుండా ఉండాలని నేను
నీ కోసం పట్టుదలగా ప్రార్థించాను;* నువ్వు
పశ్చాత్తాపపడి తిరిగొచ్చిన తర్వాత నీ సహో
దరుల్ని బలపర్చు.” 33 అప్పుడు సీమోను
యేసుతో, “ప్రభువా, నీతోపాటు చెరసాలకు వెళ్ల
డానికైనా, నీతో కలిసి చనిపోవడానికైనా నేను
సిద్ధంగా ఉన్నాను” అన్నాడు. 34 కానీ యేసు
ఇలా అన్నాడు: “పేతురూ, నేనెవరో తెలీదని
నువ్వు మూడుసార్లు చెప్పేవరకు ఈ రోజు కోడి
కూయదని నేను నీతో చెప్తున్నాను.”[b]

35 అంతేకాదు ఆయన వాళ్లను ఇలా అడి
గాడు: “డబ్బు సంచి గానీ, ఆహారం మూట
గానీ, చెప్పులు గానీ తీసుకోకుండా వెళ్లినప్పుడు[c]
మీకేమైనా తక్కువైందా?” దానికి వాళ్లు, “లేదు!”
అన్నారు. 36 తర్వాత ఆయన వాళ్లకు ఇలా
చెప్పాడు: “ఇప్పుడైతే, డబ్బు సంచి గానీ
ఆహారం మూట గానీ ఉన్న వ్యక్తి దాన్ని తీసు
కెళ్లాలి; ఎవరి దగ్గరైనా కత్తి లేకపోతే అతను
తన పైవస్త్రం అమ్మి ఒక కత్తి కొనుక్కోవాలి.
37 ఎందుకంటే, నేను మీతో చెప్తున్నాను,
‘ఆయన అపరాధుల్లో ఒకడిగా లెక్కించబడ్డాడు’[d]
అని రాయబడిన మాటలు నా విషయంలో నెర
వేరాలి. ఇప్పుడు అవి నా విషయంలో నెరవేరు
తున్నాయి.”[e] 38 తర్వాత వాళ్లు ఆయనతో,
“ప్రభువా, ఇదిగో! ఇక్కడ రెండు కత్తులు
ఉన్నాయి” అని చెప్పారు. దానికి ఆయన, “అవి
సరిపోతాయి” అన్నాడు.

39 అక్కడి నుండి బయటికి వచ్చాక, ఆయన
అలవాటు ప్రకారం ఒలీవల కొండకు వెళ్లాడు.
శిష్యులు కూడా ఆయన వెనకే వెళ్లారు.[f]
40 ఆ చోటుకు చేరుకున్నాక ఆయన
వాళ్లతో, “మీరు ప్రలోభంలో పడిపోకుండా
ఉండేలా ప్రార్థిస్తూ ఉండండి”[g] అని చెప్పాడు.
41 తర్వాత ఆయన కాస్త ముందుకు*
వెళ్లి, మోకాళ్లూని ఇలా ప్రార్థించడం మొదలు
పెట్టాడు: 42 “తండ్రీ, నీకు ఇష్టమైతే ఈ గిన్నె
నా దగ్గర నుండి తీసేయి. అయినా, నా ఇష్ట

---

22:20 *లేదా “రాత్రి భోజనం.” #లేదా “నిబంధనను.” 22:25 *అక్ష., “ఉపకారులు.” 22:27 *లేదా “పరిచారం చేసే.” #లేదా “పరిచారం చేసే వ్యక్తిలా.” 22:28 *లేదా “పరీక్షల్లో.”

22:32 *లేదా “అభ్యర్థించాను.” 22:41 *లేదా “రాయి విసిరేసినంత దూరం.”

---

**22వ అధ్యా.**

a హెబ్రీ 10:10; 1పే 2:24
b 1కొ 10:16
c మత్త 26:27, 28; మార్కు 14:23, 24; 1కొ 11:23-25
d హెబ్రీ 9:13, 14; 1పే 1:18, 19
e నిర్గ 24:8
f యిర్మీ 31:31; హెబ్రీ 7:22; హెబ్రీ 8:8
g కీర్త 41:9; యోహా 13:21
h యెష 53:7, 8; దాని 9:26; అపో 4:27, 28
i మత్త 26:22
j మార్కు 9:34
k మార్కు 10:42-44
l 1పే 5:2, 3
m యోహా 13:3-5; ఫిలి 2:5-7
n యోహా 6:67, 68; హెబ్రీ 4:15
o దాని 7:27; లూకా 12:32; 2తి 2:12; హెబ్రీ 12:28; యాకో 2:5; ప్రక 1:6
p యోహా 17:24
q 1కొ 6:2; ప్రక 2:26, 27; ప్రక 20:6

**2వ వరుస**

a మత్త 26:31; 1పే 5:8
b యోహా 13:38
c మార్కు 6:7-9; లూకా 9:2, 3
d యెష 53:12
e లూకా 18:31
f మత్త 26:30; యోహా 18:1
g మార్కు 14:38; లూకా 22:46

ప్రకారం కాదు, నీ ఇష్టప్రకారమే జరగాలి."[a]
**43** అప్పుడు పరలోకం నుండి వచ్చిన ఒక దేవ
దూత ఆయనకు కనిపించి, ఆయన్ని బల
పర్చాడు.[b] **44** కానీ ఆయన ఎంతో ఆవే
దనతో ఇంకా తీవ్రంగా ప్రార్థిస్తూ ఉన్నాడు;[c]
ఆయన చెమట రక్తపు చుక్కల్లా నేల మీద పడు
తోంది. **45** ఆయన ప్రార్థించిన తర్వాత లేచి
తన శిష్యుల దగ్గరికి వచ్చాడు; వాళ్లు దుఃఖం
వల్ల అలసిపోయి నిద్రపోతున్నారు. **46** అప్పు
డాయన వాళ్లతో, "మీరెందుకు నిద్రపోతున్నారు?
లేవండి. ప్రలోభంలో పడిపోకుండా ఉండేలా
ప్రార్థిస్తూ ఉండండి" అన్నాడు.[d]

**47** ఆయన ఇంకా మాట్లాడుతుండగానే,
ఇదిగో! చాలామంది ప్రజలు అక్కడికి వచ్చారు.
పన్నెండుమందిలో ఒకడైన యూదా వాళ్లను
అక్కడికి తీసుకొచ్చాడు. యేసును ముద్దుపెట్టుకో
వడం కోసం అతను ఆయన దగ్గరికి వచ్చాడు.
**48** అయితే యేసు అతనితో, "యూదా, ఒక
ముద్దుతో మానవ కుమారుడిని అప్పగిస్తు
న్నావా?" అన్నాడు. **49** ఆయన చుట్టూ ఉన్న
వాళ్లు ఏం జరగబోతుందో గ్రహించి, "ప్రభువా,
కత్తితో వాళ్లను నరకమంటావా?" అని అడి
గారు. **50** ఒకతనైతే కత్తి దూసి ప్రధాన
యాజకుని దాసుడి కుడిచెవిని తెగనరికాడు.[e]
**51** అయితే యేసు అతనితో, "అలా చేయొద్దు"
అని చెప్పి, ఆ దాసుడి చెవిని ముట్టుకొని అతన్ని
బాగుచేశాడు. **52** తర్వాత తన దగ్గరికి వచ్చిన
ముఖ్య యాజకులతో, ఆలయ పర్యవేక్షకులతో,
పెద్దలతో యేసు ఇలా అన్నాడు: "మీరు బంది
పోటు దొంగ మీదికి వచ్చినట్టు కత్తులతో, కర్ర
లతో నా మీదికి వచ్చారా?[f] **53** నేను రోజూ
ఆలయంలో బోధిస్తూ మీతోనే ఉన్నా[g] మీరు
నన్ను పట్టుకోలేదు.[h] అయితే ఇది మీ సమయం,
చీకటి రాజ్యమేలే సమయం."[i]

**54** తర్వాత వాళ్లు ఆయన్ని బంధించి, ప్రధాన
యాజకుని ఇంటి లోపలికి తీసుకెళ్లారు.[j]
పేతురు కాస్త దూరంగా ఉండి ఆయన్ని అనుస
రిస్తున్నాడు.[k] **55** ఆ ఇంటి ప్రాంగణం మధ్యలో
కొంతమంది మంట వేసి, అందరూ ఒకచోట
కూర్చొని చలి కాచుకుంటున్నారు. పేతురు కూడా
వాళ్లతో పాటు కూర్చున్నాడు.[l] **56** పేతురు
మంట ముందు కూర్చొని చలి కాచుకోవడం
గమనించిన ఒక పనమ్మాయి అతన్ని పరిశీల
నగా చూసి, "ఇతను కూడా ఆయనతో పాటు
ఉండేవాడు" అంది. **57** కానీ పేతురు ఒప్పుకో
కుండా, "ఆయన ఎవరో నాకు తెలీదు" అన్నాడు.
**58** కాసేపటికి ఇంకొకతను పేతురును చూసి,
"నువ్వు కూడా వాళ్లలో ఒకడివే" అన్నాడు.
కానీ పేతురు, "లేదు, నేను కాదు" అన్నాడు.[a]
**59** సుమారు ఒక గంట తర్వాత ఇంకొకతను,
"ఖచ్చితంగా ఇతను కూడా ఆయనతో ఉండే
వాడు. ఎందుకంటే, ఇతను గలిలయవాడు!" అని
అంటూ ఉన్నాడు. **60** కానీ పేతురు, "నువ్వు
ఏమంటున్నావో నాకు అర్థంకావట్లేదు" అని
అన్నాడు. పేతురు ఇంకా మాట్లాడుతుండగానే,
వెంటనే కోడి కూసింది. **61** అప్పుడు ప్రభువు
పక్కకు తిరిగి సూటిగా పేతురు వైపు చూశాడు.
అప్పుడు పేతురుకు, "ఈ రోజు కోడి కూయక
ముందే, నేనెవరో తెలీదని నువ్వు మూడుసార్లు
అంటావు" అని ప్రభువు తనతో చెప్పిన మాటలు
గుర్తొచ్చాయి.[b] **62** కాబట్టి పేతురు బయటికి
వెళ్లిపోయి, కుమిలికుమిలి ఏడ్చాడు.

**63** యేసును కాపలా కాస్తున్న భటులు
ఆయన్ని ఎగతాళి చేయడం,[c] కొట్టడం[d] మొదలు
పెట్టారు. **64** వాళ్లు ఆయన ముఖం మీద
ముసుగు వేసి, "నిన్ను ఎవరు కొట్టారో ప్రవ
చించు!" అని అంటూ ఉన్నారు. **65** అంతే
కాదు వాళ్లు ఆయన్ని దూషిస్తూ ఇంకా ఎన్నో
మాటలు అన్నారు.

**66** తెల్లవారినప్పుడు ప్రజల పెద్దలు అంటే
ముఖ్య యాజకులు, శాస్త్రులు ఒకచోట సమావే
శమై[e] ఆయన్ని మహాసభలోకి తీసుకొచ్చి
ఇలా అడిగారు: **67** "నువ్వు క్రీస్తువైతే మాతో
చెప్పు."[f] కానీ ఆయన వాళ్లతో ఇలా అన్నాడు:
"నేను మీతో చెప్పినా మీరు అస్సలు నమ్మరు.
**68** అంతేకాదు, ఒకవేళ నేను మిమ్మల్ని ప్రశ్నిస్తే
మీరు జవాబు చెప్పరు. **69** అయితే ఇప్పటి
నుండి మానవ కుమారుడు[g] దేవుని శక్తివం
తమైన కుడిచెయ్యి దగ్గర కూర్చొని ఉంటాడు."[h]
**70** దాంతో వాళ్లంతా, "అయితే నువ్వు దేవుని
కుమారుడివా?" అని అడిగారు. దానికి ఆయన,
"నేను దేవుని కుమారుణ్ణి అని మీరే అంటున్నారు
కదా" అన్నాడు. **71** అప్పుడు వాళ్లు, "ఇతనే
స్వయంగా తన నోటితో చెప్పడం మనం విన్నాం

**22వ అధ్యా.**
*a* మత్త 6:10 మత్త 26:39 మార్కు 14:36 యోహా 5:30
*b* 1రా 19:5, 7 దాని 10:18, 19 మత్త 4:11
*c* యోహా 12:27 హెబ్రీ 5:7
*d* మత్త 26:41
*e* యోహా 18:10, 11
*f* మార్కు 14:48, 49
*g* లూకా 19:47
*h* యోహా 7:30
*i* యోహా 19:11
*j* యెష 53:7 అపొ 8:32
*k* మత్త 26:57, 58 మార్కు 14:53, 54 యోహా 18:15
*l* మత్త 26:69-75 మార్కు 14:66-72 యోహా 18:18

**2వ వరుస**
*a* యోహా 18:25-27
*b* మత్త 26:75 మార్కు 14:72
*c* కీర్త 22:7
*d* యెష 50:6 యెష 53:5 మత్త 26:67, 68 మార్కు 14:65
*e* కీర్త 2:2 మత్త 27:1 మార్కు 15:1 అపొ 4:26
*f* మత్త 26:63 మార్కు 14:61
*g* దాని 7:13
*h* కీర్త 110:1 మత్త 26:64 మార్కు 14:62 అపొ 2:32, 33 అపొ 7:55 రోమా 8:34 కొలొ 3:1 హెబ్రీ 1:3

కదా, మనకు ఇంతకన్నా సాక్ష్యం కావాలా?”
అన్నారు.[a]

**23** కాబట్టి వాళ్లందరూ లేచి యేసును
పిలాతు దగ్గరికి తీసుకెళ్లారు.[b]
**2** తర్వాత వాళ్లు, “ఇతను మా దేశాన్ని తప్పు
దారి పట్టిస్తున్నాడు, కైసరుకు పన్ను చెల్లించకూడ
దని చెప్తున్నాడు,[c] తనే క్రీస్తు అనే ఒక రాజునని
చెప్పుకుంటున్నాడు”[d] అని అంటూ ఆయన మీద
నేరం మోపడం మొదలుపెట్టారు.[e] **3** అప్పుడు
పిలాతు, “నువ్వు యూదుల రాజువా?” అని
అడిగాడు. అందుకాయన, “నువ్వే స్వయంగా
ఆ మాట అంటున్నావు కదా” అన్నాడు.[f]
**4** తర్వాత పిలాతు ముఖ్య యాజకులతో, ప్రజ
లతో, “ఇతనిలో నాకు ఏ తప్పూ కనిపించట్లేదు”
అన్నాడు.[g] **5** వాళ్లు మాత్రం పట్టువిడవ
కుండా, “ఇతను గలిలయ దగ్గర మొదలుపెట్టి
ఇక్కడి వరకు, యూదయ అంతటా ప్రజలకు
బోధిస్తూ వాళ్లను రెచ్చగొడుతున్నాడు” అని
అంటూ ఉన్నారు. **6** పిలాతు అది విన్నప్పుడు,
ఆయన గలిలయకు చెందినవాడేనా అని అడి
గాడు. **7** ఆయన హేరోదు అధికార పరిధి
కిందున్న ప్రాంతానికి చెందినవాడని తెలుసు
కున్నాక[h] పిలాతు ఆయన్ని హేరోదు దగ్గరికి
పంపించాడు. హేరోదు ఆ రోజుల్లో యెరూషలే
ములోనే ఉన్నాడు.

**8** హేరోదు యేసును చూసి ఎంతో సంతోషిం
చాడు. యేసు గురించి అతను చాలా విన్నాడు
కాబట్టి కొంతకాలం నుండి ఆయన్ని చూడాలని
కోరుకుంటున్నాడు;[i] యేసు ఏదైనా అద్భుతం
చేస్తే చూడాలని అతను ఎదురుచూస్తూ ఉన్నాడు.
**9** కాబట్టి అతను చాలాసేపు యేసును ప్రశ్నిం
చాడు, కానీ యేసు ఏ జవాబూ చెప్పలేదు.[j]
**10** అయితే ముఖ్య యాజకులు, శాస్త్రులు
మధ్యమధ్యలో లేచి నిలబడి, చాలా కోపంగా
ఆయన మీద నేరం మోపుతూ ఉన్నారు.
**11** అయితే హేరోదు తన సైనికులతో కలిసి
యేసును అవమానించి,[k] ప్రశస్తమైన వస్త్రం
తొడిగించి ఎగతాళి చేసి,[l] మళ్లీ పిలాతు దగ్గ
రికి పంపించాడు. **12** అప్పటివరకు శత్రువు
లుగా ఉన్న హేరోదు, పిలాతు ఆ రోజే స్నేహి
తులయ్యారు.

**13** తర్వాత పిలాతు ముఖ్య యాజ
కుల్ని, నాయకుల్ని, ప్రజల్ని సమావేశపర్చి

**22వ అధ్యా.**
a మత్త 26:65; మార్కు 14:63

**23వ అధ్యా.**
b మత్త 27:2; మార్కు 15:1; యోహా 18:28
c మార్కు 12:17
d యోహా 18:36
e కీర్త 35:11
f మత్త 27:11
g యోహా 18:38; హెబ్రీ 7:26; 1పే 2:21, 22
h లూకా 3:1
i మత్త 14:1; మార్కు 6:14; లూకా 9:7-9
j యెష 53:7
k యెష 53:3
l కీర్త 22:7

**2వ వరుస**
a యోహా 18:38
b మత్త 27:26; యోహా 19:1
c మత్త 27:20, 21; మార్కు 15:11; యోహా 18:40
d మత్త 27:22-26; మార్కు 15:12-15; యోహా 19:12
e యోహా 19:6
f యోహా 19:15, 16

**14** వాళ్లతో ఇలా అన్నాడు: “ఇతను తిరుగు
బాటు రేపుతున్నాడని అంటూ మీరు ఇతన్ని
నా దగ్గరికి తీసుకొచ్చారు. ఇదిగో! నేను
ఇతన్ని మీ ముందే విచారణ చేశాను. ఇతని
మీద మీరు మోపుతున్న నేరాల విషయంలో
నాకు ఏ ఆధారం కనిపించలేదు.[a] **15** నిజా
నికి హేరోదుకు కూడా ఏ ఆధారం కనిపించలేదు,
అందుకే ఇతన్ని మళ్లీ మా దగ్గరికి పంపించాడు.
మరణశిక్ష వేసేంత తప్పేదీ ఇతను చేయ
లేదు. **16** కాబట్టి నేను ఇతన్ని శిక్షించి[b] విడు
దల చేస్తాను.” **17** *—— **18** కానీ ప్రజ
లందరూ, “అతన్ని చంపేయండి, మా కోసం
బరబ్బను విడుదల చేయండి” అని గట్టిగా అరి
చారు.[c] **19** (బరబ్బ అనే అతను ఆ నగ
రంలో రాజద్రోహానికి, హత్యకు పాల్పడినందు
వల్ల చెరసాలలో వేయబడ్డాడు.) **20** పిలాతు
యేసును విడుదల చేయాలని కోరుకు
న్నాడు కాబట్టి మళ్లీ ప్రజలతో మాట్లాడాడు.[d]
**21** అప్పుడు వాళ్లు, “అతనికి కొయ్యపై శిక్ష
వేయండి! అతనికి కొయ్యపై శిక్ష వేయండి!”* అని
అరవడం మొదలుపెట్టారు.[e] **22** మూడోసారి
పిలాతు వాళ్లతో, “ఎందుకు? అతను ఏం తప్పు
చేశాడు? మరణశిక్ష వేసేంత తప్పేదీ అతనిలో
నాకు కనిపించలేదు. కాబట్టి నేను అతన్ని శిక్షించి
విడుదల చేస్తాను” అని అన్నాడు. **23** దాంతో
వాళ్లు గట్టిగా అరుస్తూ, ఆయనకు కొయ్యపై
శిక్ష వేయాలని* పట్టుబట్టారు. చివరికి వాళ్ల
అరుపులే నెగ్గాయి.[f] **24** పిలాతు వాళ్లు అడి
గినట్టే చేయాలని నిర్ణయించాడు. **25** వాళ్లు
అడుగుతున్న వ్యక్తిని, అంటే రాజద్రోహానికి,
హత్యకు పాల్పడినందువల్ల చెరసాలలో వేయ
బడిన వ్యక్తిని పిలాతు విడుదల చేశాడు. కానీ
యేసును మాత్రం, తమకు నచ్చినట్టు చేసుకో
మని వాళ్లకు అప్పగించాడు.

**26** వాళ్లు యేసును తీసుకెళ్తున్నప్పుడు, పల్లె
టూరి నుండి వస్తున్న కురేనేవాడైన సీమోను
అనే ఒకతన్ని పట్టుకొని అతని మీద ఆ

---

**23:17** *అనుబంధం A3 చూడండి. **23:21** *లేదా “అతనికి కొయ్య శిక్ష వేసి చంపేయండి! అతనికి కొయ్య శిక్ష వేసి చంపేయండి!” **23:23** *లేదా “ఆయనకు కొయ్య శిక్ష వేసి చంపేయాలని.”

హింసాకొయ్య* పెట్టి, దాన్ని మోసుకుంటూ
యేసు వెనక రమ్మని చెప్పారు.[a] **27** యేసు
వెనక చాలామంది ప్రజలు వెళ్తున్నారు. వాళ్లలో
స్త్రీలు కూడా ఉన్నారు, వాళ్లు దుఃఖంతో
గుండెలు బాదుకుంటూ ఆయన గురించి బిగ్గరగా
ఏడుస్తున్నారు. **28** యేసు ఆ స్త్రీల వైపు చూసి
ఇలా అన్నాడు: "యెరూషలేము కూతుళ్లారా, నా
కోసం ఏడ్వకండి. మీ కోసం, మీ పిల్లల కోసం
ఏడ్వండి.[b] **29** ఎందుకంటే, ఇదిగో! 'గొడ్రాళ్లు,
పిల్లల్ని కనని వాళ్లు, పాలివ్వని వాళ్లు సంతో
షంగా ఉంటారు!' అని ప్రజలు చెప్పే రోజులు
రాబోతున్నాయి.[c] **30** అప్పుడు ప్రజలు పర్వ
తాలతో, 'మా మీద పడండి!' అనీ కొండలతో,
'మమ్మల్ని కప్పేయండి!' అనీ అనడం మొదలు
పెడతారు.[d] **31** చెట్టు పచ్చగా ఉన్నప్పుడే
వాళ్లు ఇలా చేస్తే, అది ఎండిపోయినప్పుడు ఇక
పరిస్థితి ఎలా ఉంటుంది?"

**32** ఆయనతో పాటు మరణశిక్ష వేయడానికి
వాళ్లు ఇంకో ఇద్దరు నేరస్థుల్ని కూడా తీసు
కెళ్తున్నారు.[e] **33** వాళ్లు "కపాలం" అనే చోటికి
వచ్చినప్పుడు,[f] యేసును మేకులతో కొయ్యకు
దిగగొట్టి ఆ ఇద్దరు నేరస్థుల మధ్య వేలాడ
దీశారు. ఒకతన్ని యేసుకు కుడివైపున, ఇంకొ
కతన్ని యేసుకు ఎడమవైపున వేలాడదీశారు.[g]
**34** అప్పుడు యేసు, "తండ్రీ, వీళ్లను క్షమించు.
వీళ్లు ఏంచేస్తున్నారో వీళ్లకు తెలీదు" అన్నాడు.
అంతేకాదు, వాళ్లు ఆయన వస్త్రాలు పంచుకో
వడానికి చీట్లు* వేశారు.[h] **35** ప్రజలు నిల
బడి చూస్తూ ఉన్నారు. పరిపాలకులు మాత్రం
ఆయన్ని ఎగతాళి చేస్తూ, "ఇతను వేరేవాళ్లను
రక్షించాడు; ఇతను దేవుని అభిషిక్తుడూ,* దేవుడు
ఎంచుకున్నవాడూ అయితే తనను తాను రక్షిం
చుకోవాలి" అన్నారు.[i] **36** చివరికి సైనికులు
కూడా ఆయన దగ్గరికి వచ్చి, పుల్లటి ద్రాక్షారసం
ఇస్తూ[j] ఇలా ఎగతాళి చేశారు: **37** "నువ్వు
యూదుల రాజువైతే నిన్ను నువ్వు రక్షిం
చుకో." **38** ఆయన తలకు పైన, "ఇతను
యూదుల రాజు" అనే మాటలు చెక్కబడిన ఒక
పలక ఉంది.[k]

**39** అప్పుడు కొయ్యకు వేలాడుతున్న
నేరస్థుల్లో ఒకతను యేసును దూషించడం
మొదలుపెట్టి,[a] "నువ్వు క్రీస్తువే కదా? నిన్ను
నువ్వు రక్షించుకొని మమ్మల్ని కూడా రక్షించు!"
అన్నాడు. **40** అప్పుడు ఇంకో నేరస్థుడు
అతన్ని ఇలా గద్దించాడు: "నువ్వు దేవునికి
ఏమాత్రం భయపడవా? నీకూ అదే శిక్ష పడింది
కదా? **41** మనకు ఈ శిక్ష పడడం న్యాయమే.
ఎందుకంటే, మనం చేసిన వాటికి తగిన ప్రతిఫలం
అనుభవిస్తున్నాం. కానీ ఈయన ఏ తప్పూ చేయ
లేదు." **42** తర్వాత అతను, "యేసూ, నువ్వు
రాజ్యాధికారం పొందినప్పుడు*[b] నన్ను గుర్తుచే
సుకో" అన్నాడు. **43** అప్పుడు యేసు అత
నితో, "ఈ రోజు నేను నీకు మాటిస్తున్నాను,
నువ్వు నాతోపాటు పరదైసులో ఉంటావు"[c]
అన్నాడు.

**44** అప్పుడు సమయం దాదాపు మధ్యాహ్నం
12 గంటలు.* అయినా, అప్పటినుండి దాదాపు
మధ్యాహ్నం మూడింటి# వరకు ఆ దేశమంతటా
చీకటి కమ్ముకుంది.[d] **45** ఎందుకంటే సూర్య
కాంతి లేకుండా పోయింది. తర్వాత ఆలయంలోని
తెర*[e] మధ్యకు చిరిగిపోయింది.[f] **46** అప్పుడు
యేసు బిగ్గరగా కేకవేసి, "తండ్రీ, నా ప్రాణాన్ని*
నీ చేతికి అప్పగిస్తున్నాను"[g] అన్నాడు. ఆ
మాట అని ఆయన చనిపోయాడు.# **47** జరి
గింది చూసినప్పుడు అక్కడున్న సైనికాధికారి,
"నిజంగా ఇతను నీతిమంతుడు" అని అంటూ
దేవుణ్ణి మహిమపర్చడం మొదలుపెట్టాడు.[h]
**48** అక్కడికి వచ్చిన ప్రజలు జరిగినవాటిని
చూసినప్పుడు, గుండెలు బాదుకుంటూ తమ
ఇళ్లకు తిరిగెళ్లారు. **49** అయితే యేసుతో పరి
చయమున్న వాళ్లందరూ కాస్త దూరంలో నిలబడి
ఉన్నారు. అంతేకాదు, గలిలయ నుండి యేసుతో
పాటు వచ్చిన కొంతమంది స్త్రీలు కూడా అక్కడ
నిలబడి వీటిని చూశారు.[i]

**50** యోసేపు అనే ఒక వ్యక్తి ఉండేవాడు.
అతను మహాసభ సభ్యుడు, మంచివాడు, నీతి

**23వ అధ్యా.**
a మార్కు 15:21; యోహా 19:17
b మార్కు 13:17
c మత్త 24:19; లూకా 21:23
d హోషే 10:8
e యెష 53:12; మత్త 27:38
f మత్త 27:33
g యోహా 19:17, 18
h కీర్త 22:18; మత్త 27:35; మార్కు 15:24; యోహా 19:24
i కీర్త 22:7, 8; మత్త 27:42, 43; మార్కు 15:31
j కీర్త 69:21
k మత్త 27:37; మార్కు 15:26; యోహా 19:19

**2వ వరుస**
a మత్త 27:44; మార్కు 15:32
b లూకా 1:32, 33
c యెష 11:6; యెష 65:17; అపొ 24:15; ప్రక 21:1
d మత్త 27:45
e నిర్గ 26:31-33
f హెబ్రీ 10:19, 20
g కీర్త 31:5
h మత్త 27:54
i మత్త 27:55, 56; మార్కు 15:40, 41; లూకా 8:2, 3

**23:26, 34** *పదకోశం చూడండి. **23:35** *అక్ష., "క్రీస్తూ."

**23:42** *అక్ష., "నువ్వు నీ రాజ్యంలోకి వచ్చినప్పుడు." **23:44** *అక్ష., "దాదాపు ఆరో గంట." #అక్ష., "తొమ్మిదో గంట." **23:45** *ఇది పవిత్ర స్థలాన్ని, అతి పవిత్ర స్థలాన్ని వేరుచేసే తెర. **23:46** *పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి. #లేదా "తుదిశ్వాస విడిచాడు."

మంతుడు.[a] **51** (అతను వాళ్ల కుట్రకు మద్ద
తివ్వలేదు, దాన్ని అమలు చేయడానికి
సాయం చేయలేదు.) అతను యూదయ
లోని అరిమతయియ నగరానికి చెందిన
వాడు. అతను దేవుని రాజ్యం కోసం ఎదు
రుచూస్తూ ఉండేవాడు. **52** అతను పిలాతు
దగ్గరికి వెళ్లి, యేసు శరీరాన్ని ఇవ్వమని అడి
గాడు. **53** తర్వాత అతను యేసు శరీరాన్ని
కిందికి దించి,[b] దాన్ని నాణ్యమైన నార
వస్త్రంలో చుట్టి, తొలిచిన ఒక రాతి సమా
ధిలో* పెట్టాడు.[c] ఆ సమాధిలో అప్పటివరకు
ఎవర్నీ పెట్టలేదు. **54** అది సిద్ధపడే రోజు,[d]
కాసేపట్లో విశ్రాంతి రోజు[e] మొదలవ్వబోతుంది.
**55** యేసుతో పాటు గలిలయ నుండి వచ్చిన
స్త్రీలు కూడా అక్కడికి వెళ్లి సమాధిని* చూశారు,
అందులో యేసు శరీరాన్ని ఎలా పెట్టారో గమనిం
చారు.[f] **56** తర్వాత వాళ్లు సుగంధ ద్రవ్యాలు,
పరిమళ తైలాలు తయారుచేయడానికి తిరి
గెళ్లారు. అయితే ధర్మశాస్త్రం ప్రకారం వాళ్లు
విశ్రాంతి రోజున ఏ పనీ చేయలేదు.[g]

**24** వారం మొదటి రోజున* వాళ్లు తాము
తయారుచేసిన సుగంధ ద్రవ్యాలు
తీసుకొని పొద్దుపొద్దున్నే సమాధి# దగ్గరికి
వచ్చారు.[h] **2** అయితే అప్పటికే, సమాధికి*
అడ్డంగా ఉన్న రాయి పక్కకు దొర్లించి ఉంది.[i]
**3** వాళ్లు సమాధిలోకి అడుగుపెట్టినప్పుడు,
ప్రభువైన యేసు శరీరం అక్కడ కనిపించ
లేదు.[j] **4** వాళ్లు దాని గురించి కంగారుపడు
తుండగా, ఇదిగో! మెరిసే వస్త్రాలు వేసుకొని
ఉన్న ఇద్దరు మనుషులు వాళ్ల పక్కన నిల
బడ్డారు. **5** ఆ స్త్రీలు భయపడిపోయి, తమ
తలలు వంచుకున్నారు. అప్పుడు ఆ మను
షులు వాళ్లతో ఇలా అన్నారు: "మీరు బ్రతికున్న
వ్యక్తి కోసం, చనిపోయినవాళ్ల మధ్య ఎందుకు
వెతుకుతున్నారు?[k] **6** ఆయన ఇక్కడ లేదు,
బ్రతికించబడ్డాడు. ఆయన ఇంకా గలిలయ
లోనే ఉన్నప్పుడు మీతో ఏమన్నాడో గుర్తుచేసు

**23వ అధ్యా.**
a మత్త 27:57-60 మార్కు 15:43-46 యోహా 19:38
b ద్వితీ 21:22, 23
c యెష 53:9
d మార్కు 15:42 యోహా 19:42
e ద్వితీ 5:13, 14
f మత్త 27:61 మార్కు 15:47
g నిర్గ 16:29 నిర్గ 20:9, 10 నిర్గ 31:15

**24వ అధ్యా.**
h మత్త 28:1 మార్కు 16:1, 2 యోహా 20:1
i మత్త 28:2 మార్కు 16:4
j మార్కు 16:5
k మత్త 28:5-7 మార్కు 16:5-7

**2వ వరుస**
a యోనా 1:17 మత్త 16:21 మార్కు 8:31
b యోహా 2:22
c మత్త 28:8
d యోహా 20:14 యోహా 21:4

కోండి. **7** మానవ కుమారుడు పాపుల చేతికి
అప్పగించబడి, కొయ్య మీద చంపబడి, మూడో
రోజున తిరిగి బ్రతకాలని ఆయన చెప్పలేదా?"[a]
**8** అప్పుడు వాళ్లు ఆయన మాటలు గుర్తు
చేసుకొని,[b] **9** సమాధి# దగ్గర నుండి తిరి
గెళ్లి ఈ విషయాలన్నిటి గురించి ఆ పదకొండు
మందికి, మిగతావాళ్లందరికీ చెప్పారు.[c] **10** ఆ
స్త్రీలు ఎవరంటే: మగ్దలేనే మరియ, యోహన్న,
యాకోబు తల్లి మరియ. అంతేకాదు, వాళ్లతో
పాటు ఉన్న మిగతా స్త్రీలు ఈ విషయాల్ని అపొ
స్తలులకు చెప్తూ వచ్చారు. **11** అయితే వాళ్లకు
అవి అర్థంపర్థంలేని మాటల్లా అనిపించాయి,
కాబట్టి ఆ స్త్రీలు చెప్పినదాన్ని వాళ్లు నమ్మలేదు.
**12** అయితే పేతురు లేచి, పరుగెత్తుకుంటూ
సమాధి# దగ్గరికి వెళ్లి, లోపలికి వంగి చూశాడు.
అక్కడ నారవస్త్రాలు మాత్రమే ఉన్నాయి. కాబట్టి
అతను ఏం జరిగిందా అని ఆలోచిస్తూ అక్కడి
నుండి వెళ్లిపోయాడు.

**13** కానీ ఇదిగో! అదే రోజున ఇద్దరు శిష్యులు
ఎమ్మాయు అనే గ్రామానికి వెళ్తున్నారు; అది
యెరూషలేముకు దాదాపు ఏడు మైళ్ల* దూరంలో
ఉంది. **14** వాళ్లు జరిగిన ఈ విషయాలన్నిటి
గురించి ఒకరితో ఒకరు మాట్లాడుకుంటూ
వెళ్తున్నారు.

**15** వాళ్లు ఈ విషయాల గురించి మాట్లా
డుకుంటున్నప్పుడు, యేసే వాళ్ల దగ్గరికి
వచ్చి వాళ్లతోపాటు నడవడం మొదలుపెట్టాడు.
**16** కానీ వాళ్లు ఆయన్ని గుర్తుపట్టలేకపో
యారు.[d] **17** ఆయన వాళ్లను, "మీరు దేని
గురించి వాదించుకుంటున్నారు?" అని అడిగాడు.
అప్పుడు వాళ్లు ఆగిపోయారు, వాళ్ల ముఖాలు
బాధగా ఉన్నాయి. **18** ఆయన అడిగినదా
నికి క్లెయొపా అనే అతను ఇలా జవాబిచ్చాడు:
"ఈమధ్యే యెరూషలేములో జరిగిన విషయాల
గురించి తెలియకపోవడానికి నువ్వేమైనా విదేశీ
యుడివా? అక్కడ ఒంటరిగా జీవిస్తున్నావా?"*

**23:53** *లేదా "స్మారక సమాధిలో." **23:55** *లేదా "స్మారక సమాధిని." **24:1** *మత్తయి 28:1 అధస్సూచి చూడండి. **24:1, 9, 12** #లేదా "స్మారక సమాధి." **24:2** *లేదా "స్మారక సమాధికి."

**24:13** *దాదాపు 11 కిలోమీటర్లు. అక్ష., "60 స్టేడియా." అప్పట్లో ఒక స్టేడియం 185 మీటర్లతో (606.95 అడుగులతో) సమానం. అనుబంధం B14 చూడండి. **24:18** *లేదా "విషయాల గురించి తెలియని సందర్శకుడివి నువ్వు ఒక్కడివేనా?" అయ్యుంటుంది.

19 అప్పుడాయన, "ఏ విషయాలు?" అని అడి
గాడు. వాళ్లు ఇలా చెప్పారు: "నజరేయుడైన
యేసు[a] గురించిన విషయాలు. ఆయనొక ప్రవక్త.
దేవుని ముందు, మనుషుల ముందు ఆయన
చాలా ఆశ్చర్యకరమైన పనులు చేశాడు; ఆయన
మాటలు కూడా ఎంతో శక్తివంతంగా ఉండేవి.[b]
20 మన ముఖ్య యాజకులు, నాయకులు
మరణశిక్ష వేయడం కోసం ఆయన్ని అప్పగిం
చారు.[c] వాళ్లు ఆయన్ని మేకులతో కొయ్యకు దిగ
గొట్టారు. 21 ఇశ్రాయేలుకు విడుదల తీసుకు
రాబోయే వ్యక్తి ఆయనే అని మేము ఆశతో
ఎదురుచూశాం.[d] ఇవన్నీ కాక, ఈ విష
యాలు జరిగి ఇప్పటికి ఇది మూడో రోజు.
22 అంతేకాదు, కొంతమంది స్త్రీలు చెప్పిన
మాటలు కూడా మమ్మల్ని ఆశ్చర్యపర్చాయి.
వాళ్లు పొద్దున్నే సమాధి* దగ్గరికి వెళ్లారు;[e]
23 అక్కడ ఆయన శరీరం కనిపించకపోయే
సరికి, తమకు దేవదూతలు కనిపించి యేసు
బ్రతికే ఉన్నాడని చెప్పారని వాళ్లు వచ్చి మాకు
చెప్పారు. 24 అప్పుడు మాతోపాటు ఉన్న
కొంతమంది సమాధి* దగ్గరికి వెళ్లి చూశారు.[f]
అక్కడంతా ఆ స్త్రీలు చెప్పినట్టే ఉంది, కానీ వాళ్లు
ఆయన్ని చూడలేదు."

25 అప్పుడు ఆయన వాళ్లతో ఇలా అన్నాడు:
"తెలివితక్కువ మనుషులారా, ప్రవక్తలు చెప్పిన
విషయాల్ని మీరెందుకు అర్థం చేసుకోలేకపో
తున్నారు? 26 క్రీస్తు తన మహిమలో ప్రవే
శించాలంటే,[g] వీటిని అనుభవించడం తప్పనిసరి
కదా?"[h] 27 తర్వాత ఆయన మోషే, ప్రవక్త
లందరూ రాసిన వాటితో మొదలుపెట్టి[i] లేఖ
నాలన్నిటిలో తన గురించి రాయబడిన వాటిని
వాళ్లకు వివరించాడు.

28 చివరికి వాళ్లు తాము వెళ్లాల్సిన గ్రామం
దగ్గరికి వచ్చారు, ఆయన మాత్రం ఇంకా
ముందుకు వెళ్తున్నట్టు కనిపించాడు. 29 కానీ
వాళ్లు ఆయన్ని ఉండిపొమ్మని బ్రతిమాలుతూ,
"సాయంత్రం కావస్తోంది కాబట్టి మాతోనే
ఉండిపో" అన్నారు. దాంతో ఆయన వాళ్లతోపాటు
ఉండడానికి వాళ్లింటికి వెళ్లాడు. 30 ఆయన
వాళ్లతోపాటు భోజనం బల్ల దగ్గర కూర్చొని
ఉన్నప్పుడు ఒక రొట్టె తీసుకొని, దాన్ని
దీవించి, విరిచి వాళ్లకు ఇవ్వడం మొదలు
పెట్టాడు.[a] 31 దాంతో ఆయన ఎవరో వాళ్లకు
అర్థమైంది, వాళ్లు ఆయన్ని గుర్తుపట్టారు.
కానీ ఆయన వాళ్లకు కనిపించకుండా మాయ
మైపోయాడు.[b] 32 అప్పుడు వాళ్లు, "దారిలో
ఆయన మనతో మాట్లాడుతూ, లేఖనాల అర్థాన్ని
విడమర్చి చెప్తున్నప్పుడు లోలోపల మన హృద
యాలు మండుతున్నట్టు మనకు అనిపించలేదా?"
అని చెప్పుకున్నారు. 33 వెంటనే వాళ్లు లేచి
యెరూషలేముకు తిరిగెళ్లారు. అక్కడ ఆ పద
కొండుమంది, అలాగే ఇతర శిష్యులు ఒకచోట
సమావేశమై ఉన్నారు. 34 అక్కడున్న వాళ్లు,
"నిజంగానే ప్రభువు మళ్లీ బ్రతికించబడ్డాడు,
ఆయన సీమోనుకు కనిపించాడు!"[c] అన్నారు.
35 అప్పుడు వాళ్లిద్దరు దారిలో జరిగిన విష
యాల గురించి, ఆయన రొట్టె విరిచినప్పుడు
తాము ఆయన్ని ఎలా గుర్తుపట్టారనే దాని
గురించి వాళ్లకు చెప్పారు.[d]

36 వాళ్లు ఈ విషయాల గురించి మాట్లా
డుకుంటున్నప్పుడు, యేసు వాళ్ల మధ్య
నిలబడి, "మీకు శాంతి కలగాలి"[e] అన్నాడు.
37 కానీ వాళ్లు తాము దేవదూతను* చూస్తున్నా
మని అనుకుంటూ భయంతో వణికిపోయారు.
38 కాబట్టి ఆయన వాళ్లతో ఇలా అన్నాడు:
"మీరెందుకు కంగారుపడుతున్నారు? మీ హృద
యాల్లో సందేహాలు ఎందుకు వస్తున్నాయి?
39 నా చేతులు, పాదాలు చూసి నేనే అని తెలు
సుకోండి. నన్ను ముట్టుకొని చూడండి. మీరు
చూస్తున్నారు కదా, నాకు ఉన్నట్టుగా దేవదూతకు
మాంసం, ఎముకలు ఉండవు." 40 ఆయన
అలా అంటూ తన చేతులు, పాదాలు వాళ్లకు
చూపించాడు. 41 కానీ వాళ్లు సంతోషంలో,
ఆశ్చర్యంలో మునిగిపోయి ఇంకా నమ్మలేకపో
తున్నారు. కాబట్టి ఆయన, "మీ దగ్గర తినడానికి
ఏమైనా ఉందా?" అని అడిగాడు. 42 వాళ్లు
ఆయనకు కాల్చిన చేప ముక్కను ఇచ్చారు.
43 ఆయన దాన్ని తీసుకొని, వాళ్ల కళ్లముందే
తిన్నాడు.

44 తర్వాత ఆయన వాళ్లతో ఇలా అన్నాడు:
"నేను ఇంకా మీతోనే ఉన్నప్పుడు, నా గురించి

**24వ అధ్యా.**
a మత్త 2:23; మత్త 21:11
b ద్వితీ 18:18; లూకా 7:15, 16; యోహా 3:2; యోహా 6:14; అపొ 2:22
c లూకా 23:1; అపొ 3:13; అపొ 13:27, 28
d అపొ 1:6
e మత్త 28:1, 8; లూకా 24:9-11
f లూకా 24:12; యోహా 20:3
g ఫిలి 2:9-11; హెబ్రీ 2:9; 1పే 1:11
h కీర్త 22:16-18; యెష 53:7-9; 1కొ 15:3
i యోహా 1:45; అపొ 10:43; అపొ 26:22

**2వ వరుస**
a మత్త 14:19; మత్త 15:36; మార్కు 6:41
b యోహా 20:19
c 1కొ 15:3, 5
d లూకా 24:30, 31
e యోహా 20:21

24:22, 24 *లేదా "స్మారక సమాధి."

24:37 *పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి.

మోషే ధర్మశాస్త్రంలో, ప్రవక్తల పుస్తకాల్లో, కీర్త
నల పుస్తకంలో రాసినవన్నీ నెరవేరాలని మీతో
చెప్పాను కదా."[a] 45 తర్వాత, వాళ్లు లేఖనాల
అర్థాన్ని పూర్తిగా గ్రహించేలా ఆయన వాళ్ల మన
సుల్ని తెరిచి 46 వాళ్లతో ఇలా అన్నాడు: "లేఖ
నాలు ఇలా చెప్తున్నాయి: క్రీస్తు బాధలుపడి,
మూడో రోజున మృతుల్లో నుండి మళ్లీ బ్రతు
కుతాడు; 47 ప్రజలు పశ్చాత్తాపపడి పాపక్ష
మాపణ పొందాలనే సందేశం, యెరూషలే
ముతో మొదలుపెట్టి[b] అన్ని దేశాలకు[c] ఆయన
పేరున ప్రకటించబడుతుంది. 48 మీరు వీటికి
సాక్షులుగా ఉండాలి.[a] 49 ఇదిగో! నా తండ్రి
వాగ్దానం చేసిన దాన్ని మీ మీదికి పంపిస్తున్నాను.
మీరు మాత్రం, పైనుండి శక్తిని పొందేవరకు ఈ
నగరంలోనే ఉండండి."[b]

50 తర్వాత ఆయన వాళ్లను బేతనియ వరకు
తీసుకెళ్లి, తన చేతులెత్తి వాళ్లను దీవించాడు.
51 అలా దీవిస్తూ ఆయన వాళ్లను విడిచి పరలో
కానికి వెళ్లిపోయాడు.[c] 52 వాళ్లు ఆయనకు
వంగి నమస్కారం చేసి, చాలా సంతోషంగా యెరూ
షలేముకు తిరిగెళ్లారు. 53 వాళ్లు ప్రతీరోజు
ఆలయానికి వెళ్తూ, దేవుణ్ణి స్తుతిస్తూ ఉన్నారు.[d]

**24వ అధ్యా.**
a మత్త 16:21; లూకా 9:22; లూకా 24:27
b అపొ 4:1, 2
c గల 3:14

**2వ వరుస**
a అపొ 1:8
b యోవే 2:28; యోహా 14:16; అపొ 1:4, 5; అపొ 2:1, 4
c అపొ 1:9
d అపొ 2:46, 47

# యోహాను

## సువార్త

విషయసూచిక

1 వాక్యం శరీరంతో పుట్టాడు (1-18)
బాప్తిస్మమిచ్చే యోహాను ఇచ్చిన సాక్ష్యం (19-28)
యేసు, దేవుని గొర్రెపిల్ల (29-34)
యేసు మొదటి శిష్యులు (35-42)
ఫిలిప్పు, నతనయేలు (43-51)

2 కానాలో పెళ్లి; నీళ్లను ద్రాక్షారసంగా మార్చడం (1-12)
ఆలయాన్ని యేసు శుద్ధి చేయడం (13-22)
మనుషుల స్వభావం యేసుకు తెలుసు (23-25)

3 యేసు, నీకొదేము (1-21)
మళ్లీ పుట్టడం (3-8)
దేవుడు లోకంలోని ప్రజల్ని ఎంతో ప్రేమించాడు (16)
యేసు గురించి యోహాను ఇచ్చిన చివరి సాక్ష్యం (22-30)
పైనుండి వచ్చే వ్యక్తి (31-36)

4 యేసు, సమరయ స్త్రీ (1-38)
"పవిత్రశక్తితో, సత్యంతో" దేవుణ్ణి ఆరాధించాలి (23, 24)
చాలామంది సమరయులు యేసుమీద విశ్వాసం ఉంచడం (39-42)
రాజసేవకుడి కుమారుణ్ణి యేసు బాగు చేయడం (43-54)

5 బేతెస్ద దగ్గర ఒక రోగిని బాగుచేయడం (1-18)
యేసుకు తండ్రి అధికారం ఇవ్వడం (19-24)
చనిపోయినవాళ్లు యేసు స్వరం వింటారు (25-30)
యేసు గురించి సాక్ష్యాలు (31-47)

6 యేసు 5,000 మందికి ఆహారం పెట్టడం (1-15)
యేసు నీళ్లమీద నడవడం (16-21)
యేసు, "జీవాన్నిచ్చే ఆహారం" (22-59)
యేసు మాటలకు చాలామంది అభ్యంతర పడడం (60-71)

7 గుడారాల పండుగలో యేసు (1-13)
పండుగలో యేసు బోధించడం (14-24)
క్రీస్తు గురించి వేర్వేరు అభిప్రాయాలు (25-52)

8 యేసు గురించి తండ్రి సాక్ష్యం ఇస్తాడు (12-30)
యేసు, "లోకానికి వెలుగు" (12)
అబ్రాహాము పిల్లలు (31-41)

“సత్యం మిమ్మల్ని స్వతంత్రుల్ని చేస్తుంది” (32)
అపవాది పిల్లలు (42-47)
యేసు, అబ్రాహాము (48-59)

9 పుట్టు గుడ్డివాణ్ణి యేసు బాగుచేయడం (1-12)
బాగైన వ్యక్తిని పరిసయ్యులు ప్రశ్నించడం (13-34)
పరిసయ్యుల గుడ్డితనం (35-41)

10 గొర్రెల కాపరి, గొర్రెల దొడ్లు (1-21)
యేసు మంచి కాపరి (11-15)
“వేరే గొర్రెలు నాకు ఉన్నాయి” (16)
సమర్పణ పండుగలో యూదులు యేసును చుట్టుముట్టడం (22-39)
చాలామంది యూదులు నమ్మకపోవడం (24-26)
“నా గొర్రెలు నా స్వరాన్ని వింటాయి” (27)
కుమారుడు, తండ్రి ఐక్యంగా ఉన్నారు (30, 38)
యొర్దాను అవతల చాలామంది విశ్వాసం ఉంచడం (40-42)

11 లాజరు చనిపోవడం (1-16)
యేసు మార్తను, మరియను ఓదార్చడం (17-37)
యేసు లాజరును పునరుత్థానం చేయడం (38-44)
యేసును చంపడానికి కుట్ర (45-57)

12 యేసు పాదాల మీద మరియ తైలం పోయడం (1-11)
యేసు విజయోత్సాహంతో ప్రవేశించడం (12-19)
యేసు తన మరణం గురించి ముందే చెప్పడం (20-37)
యూదులకు విశ్వాసం లేకపోవడం ప్రవచనాన్ని నెరవేర్చింది (38-43)
లోకాన్ని రక్షించడానికి యేసు వచ్చాడు (44-50)

13 యేసు శిష్యుల పాదాల్ని కడగడం (1-20)
తనను అప్పగించబోయేది యూదా అని యేసు సూచించడం (21-30)
కొత్త ఆజ్ఞ (31-35)
“మీ మధ్య ప్రేమ ఉంటే” (35)
యేసు తెలీదని పేతురు అంటాడని ముందే చెప్పడం (36-38)

14 తండ్రి దగ్గరికి వెళ్లడానికి యేసు ఒక్కడే మార్గం (1-14)
“నేనే మార్గం, సత్యం, జీవం” (6)
పవిత్రశక్తి గురించి యేసు మాటివ్వడం (15-31)
“తండ్రి నాకన్నా గొప్పవాడు” (28)

15 నిజమైన ద్రాక్షచెట్టు ఉదాహరణ (1-10)
క్రీస్తులాంటి ప్రేమ చూపించాలనే ఆజ్ఞ (11-17)
ఇంతకన్నా గొప్ప ప్రేమ లేదు (13)
లోకం యేసు శిష్యుల్ని ద్వేషిస్తుంది (18-27)

16 యేసు శిష్యులు చనిపోవాల్సి రావచ్చు (1-4ఎ)
పవిత్రశక్తి పనులు (4బి-16)
శిష్యుల దుఃఖం సంతోషంగా మారుతుంది (17-24)
యేసు లోకాన్ని జయించాడు (25-33)

17 అపొస్తలులతో యేసు చివరి ప్రార్థన (1-26)
దేవుణ్ణి తెలుసుకోవడం శాశ్వత జీవితం (3)
క్రైస్తవులు లోకసంబంధులు కారు (14-16)
“నీ వాక్యమే సత్యం” (17)
‘నీ పేరును నేను తెలియజేశాను’ (26)

18 యూదా యేసును అప్పగించడం (1-9)
పేతురు కత్తి దూయడం (10, 11)
అన్న దగ్గరికి యేసును తీసుకెళ్లడం (12-14)
యేసు తెలీదని పేతురు మొదటిసారి అనడం (15-18)
అన్న ముందు యేసు (19-24)
యేసు తెలీదని పేతురు రెండోసారి, మూడోసారి అనడం (25-27)
పిలాతు ముందు యేసు (28-40)
“నా రాజ్యం ఈ లోకానికి సంబంధించినది కాదు” (36)

19 యేసును కొరడాలతో కొట్టి, ఎగతాళి చేయడం (1-7)
పిలాతు యేసును మళ్లీ ప్రశ్నించడం (8-16ఎ)
గొల్గొతాలో యేసును కొయ్యకు దిగగొట్టడం (16బి-24)

యేసు తన తల్లి కోసం ఏర్పాట్లు
చేయడం (25-27)

యేసు చనిపోవడం (28-37)

యేసును సమాధి
చేయడం (38-42)

20 ఖాళీగా ఉన్న సమాధి (1-10)

మగ్దలేనే మరియకు యేసు
కనిపించడం (11-18)

శిష్యులకు యేసు కనిపించడం (19-23)

తోమా సందేహపడడం, తర్వాత
నమ్మడం (24-29)

ఈ గ్రంథపు చుట్ట ఉద్దేశం (30, 31)

21 శిష్యులకు యేసు కనిపించడం (1-14)

యేసుమీద తనకున్న ప్రేమను పేతురు నొక్కి
చెప్పడం (15-19)

“నా చిన్న గొర్రెల్ని మేపు” (17)

యేసు ప్రేమించిన శిష్యుని భవిష్యత్తు (20-23)

ముగింపు (24, 25)

---

**1** మొదట్లో వాక్యం ఉన్నాడు,[a] ఆ వాక్యం దేవు
నితో ఉన్నాడు,[b] ఆ వాక్యం ఒక దేవుడు.*[c]
**2** మొదట్లో ఆయన దేవునితో ఉన్నాడు.
**3** అన్నీ ఆయన ద్వారానే సృష్టించబడ్డాయి,
ఆయన లేకుండా ఏదీ సృష్టించబడలేదు.

**4** ఆయన ద్వారా సృష్టించబడింది ఏమి
టంటే, జీవం. ఆ జీవం మనుషులకు వెలుగు.[d]
**5** ఆ వెలుగు చీకట్లో ప్రకాశిస్తోంది, అయితే
చీకటి ఆ వెలుగును జయించలేకపోయింది.

**6** దేవుడు పంపించిన ఒక మనిషి ఉన్నాడు,
అతని పేరు యోహాను.[e] **7** అతని ద్వారా
అన్నిరకాల ప్రజలు నమ్మకముంచేలా, అతను ఆ
వెలుగు గురించి సాక్ష్యమివ్వడానికి ఒక సాక్షిగా
వచ్చాడు.[f] **8** అతను ఆ వెలుగు కాదు, కానీ
ఆ వెలుగు గురించి సాక్ష్యమివ్వడానికి వచ్చాడు.

**9** అన్నిరకాల మనుషుల మీద ప్రకాశించే
నిజమైన వెలుగు లోకంలోకి రాబోతుంది.[g]
**10** ఆయన లోకంలో ఉన్నాడు. లోకం
ఆయన ద్వారానే సృష్టించబడింది,[h] అయినా
లోకం ఆయన్ని తెలుసుకోలేదు. **11** ఆయన
తన సొంత ప్రజల దగ్గరికి వచ్చాడు, కానీ తన
వాళ్లే ఆయన్ని అంగీకరించలేదు. **12** ఎవరైతే
ఆయన్ని అంగీకరించారో వాళ్లందరికీ దేవుని పిల్ల
లయ్యే అధికారాన్ని ఆయన ఇచ్చాడు.[i] ఎందు
కంటే వాళ్లు ఆయన పేరుమీద విశ్వాసం
ఉంచుతున్నారు. **13** వాళ్లు రక్తమాంసాలవల్ల
లేదా మానవ తండ్రుల ఇష్టంవల్ల పుట్టలేదు కానీ
దేవునివల్ల పుట్టారు.[a]

**14** ఆ వాక్యం శరీరంతో పుట్టి,[b] మన మధ్య
జీవించాడు. మనం ఆయన మహిమను చూశాం,
అది తండ్రి ఒక్కగానొక్క కుమారునికి[c] ఉండే
లాంటి మహిమ. ఆయన దేవుని అనుగ్రహంతో,*
సత్యంతో నిండివున్నాడు. **15** (యోహాను
ఆయన గురించి సాక్ష్యమిస్తూ బిగ్గరగా ఇలా
అన్నాడు: “‘నా వెనక వచ్చేవాడు ఇప్పుడు
నాకంటే గొప్పవాడయ్యాడు, ఎందుకంటే ఆయన
నాకన్నా ముందే ఉనికిలో ఉన్నాడు’[d] అని నేను
చెప్పింది ఈయన గురించే.”) **16** ఆయనలో
అపారదయ సమృద్ధిగా ఉంది కాబట్టి మనం
దరం ఆయన నుండి అపారదయను పొందుతూ
వచ్చాం. **17** దేవుడు మోషే ద్వారా ధర్మ
శాస్త్రాన్ని ఇచ్చాడు; అయితే అపారదయను,[e]
సత్యాన్ని యేసుక్రీస్తు ద్వారా ఇచ్చాడు.[f] **18** ఏ
మనిషీ ఎప్పుడూ దేవుణ్ణి చూడలేదు;[g] తండ్రి
పక్కన ఉన్న*[h] ఒక్కగానొక్క కుమారుడే ఆయన
గురించి వివరించాడు, ఆ కుమారుడు దేవునిలా
ఉన్నాడు.

**19** “నువ్వు ఎవరు?” అని అడగడానికి
యూదులు యెరూషలేము నుండి యాజకుల్ని,
లేవీయుల్ని పంపించినప్పుడు యోహాను ఈ
సాక్ష్యం ఇచ్చాడు.[i] **20** అతను జవాబివ్వ

---

1:1 *లేదా “దేవునిలా ఉన్నాడు.”

1:14 *లేదా “అపారదయతో.” 1:18 *లేదా “తండ్రి రొమ్మున ఉన్న.” ఇది ప్రత్యేక అనుగ్రహం ఉన్న స్థానాన్ని సూచిస్తుంది.

---

1వ అధ్యా.

a కొలొ 1:15; ప్రక 19:11, 13
b సామె 8:22, 30
c యెష 9:6; యోహా 1:18; ఫిలి 2:5, 6
d యోహా 8:12
e మత్త 3:1
f మత్త 3:11
g మత్త 4:16, 17; 1యో 2:8
h ఆది 1:26; 1కొ 8:6; కొలొ 1:16; హెబ్రీ 1:2
i రోమా 8:14, 16; ఎఫె 1:5

2వ వరుస

a 1పే 1:23
b 1తి 3:16; హెబ్రీ 2:14
c యోహా 3:16
d యోహా 8:58
e రోమా 3:23, 24; ఎఫె 1:5, 6
f యోహా 8:31, 32; యోహా 14:6; యోహా 18:37
g నిర్గ 33:17, 20; యోహా 6:46
h సామె 8:22, 30
i లూకా 3:15

కుండా తప్పించుకోలేదు కానీ, “నేను క్రీస్తును
కాను” అని ఒప్పుకున్నాడు. **21** “మరైతే
నువ్వు ఏలీయావా?”[a] అని వాళ్లు అడిగిన
ప్పుడు, “కాదు” అన్నాడు. “మరి నువ్వు
రావాల్సిన ఆ ప్రవక్తవా?”[b] అని అడిగినప్పుడు,
“కాదు” అని జవాబిచ్చాడు. **22** కాబట్టి
వాళ్లు, “ఇంతకీ నువ్వు ఎవరివి? మాతో
చెప్పు, మమ్మల్ని పంపినవాళ్లకు మేము సమా
ధానం చెప్పాలి. నీ గురించి నువ్వు ఏమని
చెప్పుకుంటున్నావు?” అని అతన్ని అడిగారు.
**23** అప్పుడు అతను, “యెషయా ప్రవక్త చెప్పి
నట్టు ‘యెహోవా* మార్గాన్ని ఖాళీగా ఉంచండి’
అని ఎడారిలో# బిగ్గరగా అరుస్తున్న వ్యక్తిని△
నేను”[c] అని చెప్పాడు.[d] **24** వాళ్లను పరి
సయ్యులు పంపించారు. **25** కాబట్టి వాళ్లు,
“నువ్వు క్రీస్తువు, ఏలీయావు, ఆ ప్రవక్తవు
కానప్పుడు బాప్తిస్మం ఎందుకు ఇస్తున్నావు?” అని
అతన్ని అడిగారు. **26** అప్పుడు యోహాను
వాళ్లకిలా చెప్పాడు: “నేను నీళ్లలో బాప్తిస్మం
ఇస్తున్నాను. మీ మధ్య ఒకాయన ఉన్నాడు,
ఆయన ఎవరో మీకు తెలీదు. **27** ఆయన నా
వెనక వస్తున్నాడు, ఆయన చెప్పుల తాడు విప్పే
అర్హత కూడా నాకు లేదు.”[e] **28** ఈ సంఘ
టనలు, యోహాను బాప్తిస్మం ఇస్తున్న యొర్దాను
నది అవతల ఉన్న బేతనియలో జరిగాయి.

**29** తర్వాతి రోజు యేసు తన దగ్గరికి రావడం
చూసి యోహాను ఇలా అన్నాడు: “ఇదిగో, లోక
పాపాల్ని తీసేసే[f] దేవుని గొర్రెపిల్ల![g] **30** ‘నా
వెనక ఒకాయన వస్తున్నాడు. ఆయన ఇప్పుడు
నాకంటే గొప్పవాడయ్యాడు, ఎందుకంటే ఆయన
నాకన్నా ముందే ఉనికిలో ఉన్నాడు’ అని
నేను చెప్పింది ఈయన గురించే.[h] **31** ఈయన
ఎవరో అప్పుడు నాకు కూడా తెలీదు. అయితే
ఈయన్ని ఇశ్రాయేలీయులు స్పష్టంగా చూడా
లని* నేను నీళ్లలో బాప్తిస్మం ఇస్తూ వచ్చాను.”[i]
**32** యోహాను ఇలా కూడా సాక్ష్యమిచ్చాడు:
“పవిత్రశక్తి పావురం రూపంలో ఆకాశం నుండి
దిగిరావడం నేను చూశాను, అది ఈయన మీద
ఉండిపోయింది.[a] **33** ఈయన ఎవరో అప్పుడు
నాకు కూడా తెలీదు. అయితే, నీళ్లలో బాప్తిస్మం
ఇవ్వడానికి నన్ను పంపించిన దేవుడే స్వయంగా
నాకు ఇలా చెప్పాడు: ‘పవిత్రశక్తి ఎవరిమీదికి
దిగివచ్చి ఉండిపోవడం[b] నువ్వు చూస్తావో
ఆయనే పవిత్రశక్తిలో బాప్తిస్మం ఇస్తాడు.’[c]
**34** నేను దాన్ని చూశాను, ఈయనే దేవుని
కుమారుడని సాక్ష్యమిచ్చాను.”[d]

**35** తర్వాతి రోజు యోహాను తన ఇద్దరు
శిష్యులతో మళ్లీ అక్కడ నిలబడివున్నాడు.
**36** అప్పుడు యేసు అటుగా వెళ్తుండడం
చూసి యోహాను, “ఇదిగో, దేవుని గొర్రె
పిల్ల!”[e] అన్నాడు. **37** ఆ మాట వినగానే,
ఆ ఇద్దరు శిష్యులు యేసును అనుసరించారు.
**38** యేసు వాళ్లవైపు తిరిగి, వాళ్లు తన వెనక
రావడం గమనించి, “మీకేం కావాలి?” అని అడి
గాడు. అప్పుడు వాళ్లు, “రబ్బీ (ఆ మాటను అను
వదిస్తే, “బోధకుడా” అని అర్థం), నువ్వు ఎక్కడ
ఉంటున్నావు?” అని అడిగారు. **39** అప్పుడా
యన వాళ్లతో, “వచ్చి చూడండి” అన్నాడు.
కాబట్టి వాళ్లు వెళ్లి, ఆయన ఎక్కడ ఉంటున్నాడో
చూసి ఆ రోజు ఆయనతోనే ఉండిపోయారు;
అప్పుడు దాదాపు సాయంత్రం నాలుగు
గంటలైంది.* **40** యోహాను మాటలు విని
యేసును అనుసరించిన ఇద్దరిలో ఒకతను
అంద్రెయ.[f] ఇతను సీమోను పేతురుకు సహోద
రుడు. **41** అంద్రెయ మొదట తన సహోదరు
డైన సీమోను దగ్గరికి వెళ్లి, “మేము మెస్సీయను
(ఆ మాటను అనువదిస్తే, “క్రీస్తు” అని అర్థం)
చూశాం”[g] అని చెప్పి, **42** అతన్ని యేసు దగ్గ
రికి తీసుకెళ్లాడు. యేసు అతనివైపు చూసి,
“నువ్వు యోహాను కుమారుడివైన సీమోనువు;[h]
నువ్వు కేఫా (దాన్ని అనువదిస్తే, “పేతురు”*[i])
అని పిలవబడతావు” అన్నాడు.

**43** ఆ తర్వాతి రోజు యేసు గలిలయకు
వెళ్లాలనుకున్నాడు. అప్పుడు ఆయన ఫిలిప్పును[j]
చూసి, “వచ్చి, నన్ను అనుసరించు” అన్నాడు.
**44** ఫిలిప్పు బేత్సయిదా నగరానికి చెందిన
వాడు. అంద్రెయ, పేతురు కూడా అక్కడి

**1వ అధ్యా.**
a మలా 4:5
b ద్వితీ 18:15; యోహా 6:14, 15; యోహా 7:37, 40; అపొ 3:22
c యెష 40:3
d మత్త 3:1, 3; లూకా 1:67, 76; లూకా 3:3, 4
e మత్త 3:11
f యెష 53:7, 11; యోహా 6:51; హెబ్రీ 9:13, 14; 1పే 2:24; 1యో 2:1, 2; 1యో 3:5
g అపొ 8:32, 35; 1పే 1:18, 19; ప్రక 5:6
h యోహా 1:15
i అపొ 19:4

**2వ వరుస**
a మత్త 3:16; మార్కు 1:10; లూకా 3:22
b మత్త 3:16
c మత్త 3:11; అపొ 1:5; అపొ 2:1, 4
d మత్త 3:17
e ప్రక 5:12
f మత్త 4:18
g దాని 9:25
h మత్త 10:2; అపొ 15:14
i మత్త 16:18
j మత్త 10:2, 3

**1:23** *అనుబంధం A5 చూడండి. #పదకోశం చూడండి. △అక్ష., “వ్యక్తి స్వరాన్ని.” **1:31** *అక్ష., “ఈయన ఇశ్రాయేలుకు వెల్లడిచేయబడాలని.”

**1:39** *అక్ష., “దాదాపు పదో గంట అయింది.” **1:42** *“కేఫా” లేదా “పేతురు” అంటే “రాయి” అని అర్థం.

వాళ్లే. 45 ఫిలిప్పు నతనయేలు[a] దగ్గరికి వెళ్లి,
“ధర్మశాస్త్రంలో మోషే ఎవరి గురించైతే రాశాడో,
ప్రవక్తలు ఎవరి గురించి రాశారో ఆయన్ని
మేము కనుగొన్నాం. ఆయనే నజరేతువాడూ
యోసేపు[b] కుమారుడూ అయిన యేసు”
అన్నాడు. 46 అయితే నతనయేలు, “నజరే
తులో నుండి మంచిదేదైనా రాగలదా?” అని అత
నితో అన్నాడు. అప్పుడు ఫిలిప్పు, “వచ్చి చూడు”
అన్నాడు. 47 నతనయేలు తనవైపు వస్తుం
డడం చూసి యేసు, “ఇదిగో, ఇతను ఏ కప
టమూ లేని నిజమైన ఇశ్రాయేలీయుడు”[c] అని
అన్నాడు. 48 అప్పుడు నతనయేలు, “నేను
నీకు ఎలా తెలుసు?” అని యేసును అడి
గాడు. దానికి యేసు, “ఫిలిప్పు నిన్ను పిలవక
ముందే, నువ్వు ఆ అంజూర చెట్టు కింద
ఉన్నప్పుడే నేను నిన్ను చూశాను” అన్నాడు.
49 అప్పుడు నతనయేలు, “రబ్బీ, నువ్వు దేవుని
కుమారుడివి, ఇశ్రాయేలు రాజువి”[d] అన్నాడు.
50 అందుకు యేసు అతనితో, “నేను నిన్ను
అంజూర చెట్టు కింద చూశానని చెప్పాను కాబట్టి
నమ్ముతున్నావా? నువ్వు వీటికన్నా గొప్పవాటిని
చూస్తావు” అన్నాడు. 51 తర్వాత యేసు అత
నితో ఇలా అన్నాడు: “నేను చాలా ఖచ్చితంగా
మీతో చెప్తున్నాను, ఆకాశం* తెరవబడడం, దేవ
దూతలు మానవ కుమారుని# దగ్గరికి దిగి
రావడం, పైకి ఎక్కివెళ్లడం మీరు చూస్తారు.”[e]

**2** రెండు రోజుల తర్వాత, గలిలయలోని
కానా అనే ఊరిలో ఒక పెళ్లివిందు
జరిగింది, యేసు తల్లి అక్కడే ఉంది. 2 ఆ పెళ్లి
విందుకు యేసును, ఆయన శిష్యుల్ని కూడా
ఆహ్వానించారు.

3 ద్రాక్షారసం అయిపోతున్నప్పుడు యేసు
తల్లి ఆయనతో, “వాళ్ల దగ్గర ద్రాక్షారసం
లేదు” అని చెప్పింది. 4 అయితే యేసు
ఆమెతో, “అమ్మా, దానికి మనమేం చేస్తాం?*
నా సమయం ఇంకా రాలేదు” అన్నాడు.
5 అప్పుడు వాళ్లమ్మ పనివాళ్లతో, “ఆయన మీకు
ఏంచెప్తే అది చేయండి” అంది. 6 యూదుల
శుద్ధీకరణ ఆచారం[a] కోసం అక్కడ ఆరు రాతి
బానలు ఉన్నాయి. ఒక్కోదానిలో రెండు లేదా
మూడు కుండల* నీళ్లు పడతాయి. 7 యేసు
ఆ పనివాళ్లతో, “ఆ బానల్ని నీళ్లతో నింపండి”
అన్నాడు. వాళ్లు అంచుల దాకా నింపారు.
8 తర్వాత ఆయన, “ఇప్పుడు మీరు వాటిలో
కొంచెం విందు నిర్వాహకుడి దగ్గరికి తీసుకె
ళ్లండి” అని వాళ్లకు చెప్పాడు. వాళ్లు ఆయన చెప్పి
నట్టే చేశారు. 9 విందు నిర్వాహకుడు ద్రాక్షా
రసంగా మారిన ఆ నీళ్లను రుచి చూశాడు.
ఆ ద్రాక్షారసం ఎక్కడి నుండి వచ్చిందో ఆ పని
వాళ్లకు మాత్రమే తెలుసు కానీ అతనికి
తెలీదు, కాబట్టి అతను పెళ్లికుమారుణ్ణి పిలిచి,
10 “అందరూ మొదట మంచి ద్రాక్షారసం
పోసి, ప్రజలు మత్తులో ఉన్నప్పుడు తక్కువ రకం
ద్రాక్షారసం పోస్తారు. నువ్వు మాత్రం ఇప్పుడు
మంచి ద్రాక్షారసాన్ని ఇస్తున్నావు” అన్నాడు.
11 గలిలయలోని కానాలో యేసు చేసిన
ఈ అద్భుతం ఆయన అద్భుతాల్లో మొదటిది.
దాని ద్వారా ఆయన తన మహిమను అందరికీ
వెల్లడిచేశాడు,[b] ఆయన శిష్యులు ఆయనమీద
విశ్వాసం ఉంచారు.

12 తర్వాత యేసు, ఆయన తల్లి, ఆయన
తమ్ముళ్లు,[c] ఆయన శిష్యులు కపెర్నహూముకు
వెళ్లారు.[d] అయితే వాళ్లు అక్కడ ఎక్కువ రోజులు
ఉండలేదు.

13 యూదుల పస్కా పండుగ[e] దగ్గరప
డింది కాబట్టి యేసు యెరూషలేముకు వెళ్లాడు.
14 ఆయన ఆలయంలోకి వెళ్లినప్పుడు అక్కడ
ప్రజలు పశువుల్ని, గొర్రెల్ని, పావురాల్ని
అమ్మడం,[f] డబ్బులు మార్చేవాళ్లు తమ స్థానాల్లో
కూర్చొని ఉండడం చూశాడు. 15 అప్పుడు
యేసు తాళ్లతో ఒక కొరడా చేసి వాళ్లందర్ని, వాళ్ల
గొర్రెల్ని, పశువుల్ని ఆలయంలో నుండి వెళ్ల
గొట్టాడు. డబ్బు మార్చేవాళ్ల నాణేల్ని, బల్లల్ని
కింద పడేశాడు.[g] 16 పావురాల్ని అమ్మే
వాళ్లతో, “వీటిని ఇక్కడి నుండి తీసుకెళ్లండి!
నా తండ్రి మందిరాన్ని వ్యాపార స్థలంగా*

**1వ అధ్యా.**
a మత్త 10:2, 3 లూకా 6:13, 14
b మత్త 1:16 మత్త 13:55 లూకా 2:4
c యోహా 2:24, 25
d మత్త 27:11 లూకా 1:31, 32 యోహా 12:13
e ఆది 28:10, 12 కీర్త 104:4 దాని 7:13 మత్త 4:11 లూకా 22:43

**2వ వరుస**

**2వ అధ్యా.**
a మార్కు 7:3
b యెష 9:1, 2 యోహా 1:14
c మత్త 13:55 మార్కు 3:31 అపొ 1:14
d మత్త 4:13
e నిర్గ 12:14 సం 28:16 ద్వితీ 16:1
f లేవీ 1:14
g మత్త 21:12 మార్కు 11:15, 16

**1:51** *ఇక్కడ ఉపయోగించిన గ్రీకు పదం, ఆకాశాన్ని గానీ పరలోకాన్ని గానీ సూచిస్తుండవచ్చు. #యేసు తన గురించి చెప్పడానికే ఈ పదం వాడాడు. పదకోశం చూడండి. **2:4** *అక్ష., “ఓ స్త్రీ, నాకేంటి? నీకేంటి?” ఏదైనా విషయంలో అభ్యంతరం తెలపడానికి ఈ నానుడి ఉపయోగిస్తారు. “స్త్రీ” అనడం గౌరవం లేకపోవడం కాదు.

**2:6** *బహుశా 22 లీటర్లతో సమానమైన బాత్ కొలతలు. అనుబంధం B14 చూడండి. **2:16** *లేదా “సంతలా.”

మార్చకండి!" అన్నాడు.[a] **17** అప్పుడు ఆయన
శిష్యులు, "నీ మందిరం* విషయంలో నాకున్న
ఆసక్తి మండుతున్న అగ్నిలా ఉంటుంది"[b] అని
రాయబడి ఉందని గుర్తుతెచ్చుకున్నారు.

**18** అది చూసి యూదులు, "నువ్వు ఈ
పనులు చేస్తున్నావు కదా, వీటిని చేసే
హక్కు నీకుందని నిరూపించుకోవడానికి ఏ
అద్భుతం చేస్తావు?"[c] అని యేసును అడి
గారు. **19** అప్పుడు యేసు వాళ్లతో, "ఈ ఆల
యాన్ని పడగొట్టండి, మూడు రోజుల్లో నేను
దాన్ని లేపుతాను" అని అన్నాడు.[d] **20** దానికి
యూదులు, "ఈ ఆలయాన్ని కట్టడానికి 46
సంవత్సరాలు పట్టింది, నువ్వు మూడు రోజుల్లో
దాన్ని లేపుతావా?" అన్నారు. **21** కానీ,
ఆయన తన శరీరం అనే ఆలయం గురించి ఆ
మాట అన్నాడు.[e] **22** అయితే ఆయన
మృతుల్లో నుండి బ్రతికించబడినప్పుడు, ఆయన
శిష్యులు యేసు ఈ మాట తరచూ చెప్పేవా
డని గుర్తుచేసుకుని లేఖనాల్ని, యేసు మాటల్ని
నమ్మారు.

**23** యేసు పస్కా పండుగ సమయంలో
యెరూషలేములో ఉన్నప్పుడు, ఆయన చేసిన
అద్భుతాల్ని చూసి చాలామంది ఆయన
పేరుమీద విశ్వాసం ఉంచారు. **24** కానీ యేసు
వాళ్లను పూర్తిగా నమ్మలేదు, ఎందుకంటే మను
షుల హృదయాల్లో ఏముందో ఆయనకు తెలుసు.
**25** అంతేకాదు, మనుషుల గురించి ఎవ్వరూ
ఆయనకు సాక్ష్యం ఇవ్వాల్సిన అవసరం లేదు,
ఎందుకంటే మనుషుల స్వభావం ఆయనకు
తెలుసు.[f]

**3** నీకొదేము[g] అనే ఒక పరిసయ్యుడు
ఉన్నాడు, అతను యూదుల నాయకుల్లో
ఒకడు. **2** రాత్రిపూట అతను యేసు దగ్గరికి
వచ్చి,[h] "రబ్బీ, నువ్వు దేవుని దగ్గర నుండి వచ్చిన
బోధకుడివని మాకు తెలుసు. దేవుడు తోడుగా
ఉంటే తప్ప ఎవరూ నువ్వు చేస్తున్న ఈ అద్భు
తాలు చేయలేరు"[i] అన్నాడు.[j] **3** అప్పుడు
యేసు ఇలా అన్నాడు: "నేను చాలా ఖచ్చితంగా
నీతో చెప్తున్నాను, ఒక వ్యక్తి మళ్లీ పుడితేనే*
తప్ప[a] అతను దేవుని రాజ్యాన్ని చూడలేడు."[b]
**4** కాబట్టి నీకొదేము, "ఒక వ్యక్తి ముసలివా
డైన తర్వాత మళ్లీ ఎలా పుట్టగలడు? అతను
మళ్లీ తన తల్లి గర్భంలోకి ప్రవేశించి పుట్టగలడా?"
అని అడిగాడు. **5** దానికి యేసు ఇలా జవా
బిచ్చాడు: "నేను చాలా ఖచ్చితంగా నీతో చెప్తు
న్నాను, ఒక వ్యక్తి నీళ్లవల్ల,[c] పవిత్రశక్తివల్ల[d]
పుడితేనే తప్ప దేవుని రాజ్యంలోకి వెళ్లలేడు.
**6** మానవ తల్లిదండ్రుల వల్ల పుట్టేవాళ్లు మను
షుల పిల్లలు, పవిత్రశక్తి వల్ల పుట్టేవాళ్లు దేవుని
పిల్లలు. **7** మీరు మళ్లీ పుట్టాలి అని నేను
నీతో చెప్పినందుకు ఆశ్చర్యపోవద్దు. **8** గాలి
ఎటు వీచాలనుకుంటే అటు వీస్తుంది, దాని శబ్దం
నీకు వినిపిస్తుంది కానీ అది ఎక్కడి నుండి
వస్తుందో, ఎక్కడికి వెళ్తుందో నీకు తెలీదు. పవిత్ర
శక్తి వల్ల పుట్టిన ప్రతీ ఒక్కరి[e] విషయం అలాగే
ఉంటుంది."

**9** అప్పుడు నీకొదేము యేసును, "ఇవి ఎలా
సాధ్యం?" అని అడిగాడు. **10** దానికి యేసు
ఇలా అన్నాడు: "ఇశ్రాయేలులో బోధకుడివై
ఉండి, నీకు ఈ విషయాలు తెలియకపోవడం
ఏంటి? **11** నేను చాలా ఖచ్చితంగా నీతో
చెప్తున్నాను, మేము మాకు తెలిసినవాటి గురించే
మాట్లాడుతున్నాం, చూసినవాటి గురించే సాక్ష్య
మిస్తున్నాం, అయితే మేమిచ్చే సాక్ష్యాన్ని మీరు
అంగీకరించరు. **12** నేను భూసంబంధమైన
విషయాలు మీకు చెప్పాను, అయినా మీరు
నమ్మట్లేదు. మరి నేను పరలోక సంబంధమైన
విషయాలు చెప్తే ఎలా నమ్ముతారు? **13** అంతే
కాదు, పరలోకం నుండి దిగివచ్చిన[f] మానవ
కుమారుడు తప్ప ఏ మనిషీ పరలోకానికి ఎక్కిపో
లేదు.[g] **14** మోషే ఎడారిలో సర్పాన్ని పైకెత్తి
నట్టే[h] మానవ కుమారుడు కూడా ఎత్తబడాలి.[i]
**15** దానివల్ల, ఆయన్ని నమ్మే ప్రతీ ఒక్కరు
శాశ్వత జీవితం పొందగలుగుతారు.[j]

**16** "దేవుడు లోకంలోని ప్రజల్ని ఎంతో
ప్రేమించాడు, ఎంతగా అంటే వాళ్లకోసం తన
ఒక్కగానొక్క కుమారుణ్ణి ఇచ్చాడు.[k] ఆయన

2:17 * అక్ష., "ఇంటి."

3:3 * లేదా "పైనుండి పుడితేనే" అయ్యుంటుంది.

**2వ అధ్యా.**

a యిర్మీ 7:11 మార్కు 11:17 లూకా 19:46
b కీర్త 69:9
c మత్త 12:38 మత్త 16:1 యోహా 4:48
d మత్త 26:59-61 మత్త 27:39, 40
e మత్త 16:21
f మత్త 9:3, 4 మార్కు 2:6-8 యోహా 1:47, 48 ప్రక 2:23

**3వ అధ్యా.**

g యోహా 7:50, 51 యోహా 19:39
h యోహా 12:42
i యోహా 2:11
j యోహా 14:11 అపొ 10:38

**2వ వరుస**

a యోహా 1:12, 13 1పే 1:3, 23
b 1కొ 15:50
c మత్త 28:19 అపొ 8:36
d మత్త 3:11 అపొ 1:5 అపొ 10:45 అపొ 19:5, 6
e రోమా 8:14, 16
f యోహా 6:38 యోహా 8:23, 42
g అపొ 2:34
h సం 21:8, 9
i యోహా 8:28 గల 3:13
j యోహా 20:31
k రోమా 5:8 రోమా 8:32 1యో 4:9, 10

మీద విశ్వాసం ఉంచే ఏ ఒక్కరూ నాశనం
కాకుండా శాశ్వత జీవితం పొందాలని అలా
చేశాడు.[a] **17** దేవుడు లోకానికి తీర్పు తీర్చ
డానికి తన కుమారుణ్ణి పంపించలేదు గానీ,
లోకం తన కుమారుడి ద్వారా రక్షించబడా
లనే ఆయన్ని పంపించాడు.[b] **18** ఆయనమీద
విశ్వాసం ఉంచే వాళ్లెవ్వరికీ తీర్పు తీర్చబ
డదు.[c] ఆయనమీద విశ్వాసం ఉంచనివాళ్లకు
అప్పటికే తీర్పు తీర్చబడింది, ఎందుకంటే
దేవుని ఒక్కగానొక్క కుమారుడి పేరుమీద వాళ్లు
విశ్వాసం ఉంచలేదు.[d] **19** తీర్పు దీని ఆధా
రంగా జరుగుతుంది: నిజంగానే వెలుగు లోకం
లోకి వచ్చింది.[e] అయితే మనుషులు చెడ్డపనులు
చేస్తున్నారు కాబట్టి వెలుగును కాకుండా చీక
టిని ప్రేమించారు. **20** నీచమైన పనులు చేస్తూ
ఉండే ప్రతీ ఒక్కరు వెలుగును ద్వేషిస్తారు; తమ
పనులు బయటపడతాయని* వాళ్లు వెలుగు దగ్గ
రికి రారు. **21** అయితే సరైన పనులు చేసే
ప్రతీ ఒక్కరు, తమ పనులు దేవుని ఇష్టప్రకారం
ఉన్నాయని అందరికీ తెలిసేలా వెలుగు దగ్గరికి
వస్తారు.”[f]

**22** ఆ తర్వాత యేసు, ఆయన శిష్యులు
యూదయలోని పల్లె ప్రాంతాలకు వెళ్లారు.
అక్కడ ఆయన వాళ్లతో కొంత సమయం గడి
పాడు; బాప్తిస్మం ఇస్తూ ఉన్నాడు.[g] **23** అయితే
యోహాను కూడా సలీము దగ్గర ఉన్న ఐనో
నులో బాప్తిస్మం ఇస్తూ ఉన్నాడు, ఎందుకంటే
అక్కడ ఒక పెద్ద నీటిమడుగు ఉంది.[h] ప్రజలు
ఆయన దగ్గరికి వస్తూ బాప్తిస్మం తీసుకుంటూ
ఉన్నారు. **24** అప్పటికి యోహాను ఇంకా చెర
సాలలో వేయబడలేదు.[i]

**25** శుద్ధీకరణ ఆచారం విషయంలో యోహాను
శిష్యులకు, ఒక యూదుడికి మధ్య వాదన జరి
గింది. **26** తర్వాత వాళ్లు యోహాను దగ్గరికి
వచ్చి ఇలా చెప్పారు: “రబ్బీ, యొర్దాను నది
అవతల నీ దగ్గరికి వచ్చిన వ్యక్తి, నువ్వు
సాక్ష్యమిచ్చిన వ్యక్తి[j] నీకు తెలుసు కదా. ఇదిగో
ఆయన బాప్తిస్మం ఇస్తున్నాడు, అందరూ ఆయన
దగ్గరికి వెళ్తున్నారు.” **27** అప్పుడు యోహాను
వాళ్లతో ఇలా అన్నాడు: “పరలోకం నుండి
ఇవ్వబడితేనే తప్ప ఒక వ్యక్తి ఏదీ పొంద
లేడు. **28** ‘నేను క్రీస్తును కాదుగానీ ఆయనకు
ముందుగా పంపబడ్డాను’[a] అని నేను చెప్పిన
మాట మీరే స్వయంగా విన్నారు. **29** పెళ్లికూ
తురు పెళ్లికుమారుడికి సొంతం.[b] అయితే పెళ్లికు
మారుడి స్నేహితుడు పక్కనే నిలబడి,
పెళ్లికుమారుడి స్వరం విని, అతని స్వరాన్ని బట్టి
ఎంతో సంతోషిస్తాడు. అలా, ఇప్పుడు నా
సంతోషం సంపూర్ణమైంది. **30** ఆయన ఎక్కు
వౌతూ ఉండాలి, నేను తగ్గిపోతూ ఉండాలి.”

**31** పైనుండి వచ్చే వ్యక్తి[c] అందరికన్నా
పైన ఉన్నాడు. భూమి నుండి వచ్చే వ్యక్తి
భూసంబంధమైన వ్యక్తి, అతను భూమ్మీది
విషయాల గురించే మాట్లాడతాడు. పరలోకం
నుండి వచ్చే వ్యక్తి అందరికన్నా పైన ఉన్నాడు.[d]
**32** ఆయన తాను చూసినవాటి గురించి,
విన్నవాటి గురించి సాక్ష్యమిస్తాడు.[e] కానీ
ఆయన సాక్ష్యాన్ని ఎవరూ అంగీకరించరు.[f]
**33** అయితే ఆయన సాక్ష్యాన్ని అంగీకరిం
చిన ప్రతీ ఒక్కరు దేవుడు సత్యవంతుడని ధృవీక
రించారు.*[g] **34** దేవుడు పంపించిన వ్యక్తి
దేవుని మాటలు మాట్లాడతాడు,[h] ఎందుకంటే
దేవుడు పవిత్రశక్తిని కొద్దికొద్దిగా* ఇవ్వడు.
**35** తండ్రి కుమారుణ్ణి ప్రేమిస్తున్నాడు,[i] అన్ని
టినీ ఆయన చేతికి అప్పగించాడు.[j] **36** కుమా
రుడి మీద విశ్వాసం చూపించే వ్యక్తి శాశ్వత
జీవితం పొందుతాడు;[k] కుమారుడికి విధే
యత చూపించని వ్యక్తి శాశ్వత జీవితం పొందడు,[l]
కానీ దేవుని ఆగ్రహం అతని మీద నిలిచివుం
టుంది.[m]

**4** యోహాను కన్నా యేసు ఎక్కువమందిని
శిష్యులుగా చేసుకుంటున్నాడని, వాళ్లకు
బాప్తిస్మం ఇస్తున్నాడని[n] పరిసయ్యులు విన్నారు.
ఆ విషయం ప్రభువుకు తెలిసింది. **2** (అయితే
యేసే స్వయంగా బాప్తిస్మం ఇవ్వలేదు గానీ
ఆయన శిష్యులు ఇచ్చారు.) **3** అప్పుడు
ఆయన యూదయ నుండి మళ్లీ గలిలయకు

**3వ అధ్యా.**
a యోహా 6:40 రోమా 6:23 2తి 3:15
b యోహా 12:47 1కొ 15:22 2కొ 5:18, 19 1యో 2:1, 2
c యోహా 5:24
d మత్త 10:33 హెబ్రీ 10:29
e యోహా 1:9 యోహా 8:12
f యోహా 12:36, 46 1యో 1:7
g యోహా 4:2
h మార్కు 1:10 అపొ 8:38
i లూకా 3:19, 20
j యోహా 1:33, 34

**2వ వరుస**
a లూకా 1:13, 17
b 2కొ 11:2 ఎఫె 5:25 ప్రక 21:9
c యోహా 8:23
d మత్త 3:11
e యోహా 8:26 యోహా 15:15
f యోహా 1:11 యోహా 3:11
g 1యో 5:10
h యోహా 7:16
i యోహా 5:20 యోహా 15:9, 10
j మత్త 11:27 లూకా 10:22
k యోహా 3:16 యోహా 6:47 రోమా 1:17 హెబ్రీ 5:9
l 2థె 1:7, 8 1యో 5:12
m ఎఫె 5:5, 6 హెబ్రీ 10:26, 27

**4వ అధ్యా.**
n యోహా 3:22

**3:20** *లేదా “గద్దించబడతాయని.”

**3:33** *అక్ష., “తమ ముద్ర వేశారు.” **3:34** *లేదా “కొలిచి.”

బయల్దేరాడు. 4 ఆయన సమరయ ప్రాంతం
గుండా ప్రయాణించాల్సి వచ్చింది. 5 అలా
ప్రయాణిస్తూ ఆయన సమరయలోని సుఖారు
అనే నగరానికి వచ్చాడు. అది యాకోబు తన
కుమారుడైన యోసేపుకు ఇచ్చిన పొలానికి[a]
దగ్గర్లో ఉంది. 6 అక్కడ యాకోబు బావి కూడా
ఉంది.[b] ప్రయాణం వల్ల అలసిపోయి యేసు ఆ
బావి* దగ్గర కూర్చున్నాడు, అప్పుడు దాదాపు
మధ్యాహ్నం 12 గంటలు# అయింది.

7 ఆ సమయంలో ఒక సమరయ స్త్రీ
నీళ్లు చేదుకోవడానికి అక్కడికి వచ్చింది. యేసు
ఆమెను, "తాగడానికి నాకు కొన్ని నీళ్లు ఇవ్వు"
అని అడిగాడు. 8 (ఆయన శిష్యులు ఆహారం
కొనుక్కురావడానికి నగరంలోకి వెళ్లారు.)
9 అప్పుడు ఆ సమరయ స్త్రీ ఆయనతో
ఇలా అంది: "నువ్వు యూదుడివి, నేనేమో సమ
రయ స్త్రీని, మరి నువ్వెలా నన్ను నీళ్లు అడు
గుతున్నావు?" (ఎందుకంటే యూదులు సమర
యులతో మాట్లాడరు.)[c] 10 అందుకు యేసు
ఆమెతో ఇలా అన్నాడు: "దేవుడు ఉచితంగా ఇచ్చే
బహుమతి[d] ఏమిటో, 'నాకు నీళ్లివ్వు' అని నిన్ను
అడుగుతున్నది ఎవరో నీకు తెలిసివుంటే, నువ్వు
ఆయన్ని నీళ్లు అడిగేదానివి, ఆయన నీకు
జీవజలం ఇచ్చేవాడు."[e] 11 అప్పుడు ఆమె
యేసుతో ఇలా అంది: "అయ్యా, నీళ్లు చేదుకోవ
డానికి నీ దగ్గర ఏమీ లేదు. పైగా ఈ బావి
లోతుగా ఉంది. మరి ఈ జీవజలాన్ని నువ్వు
ఎక్కడి నుండి తెచ్చిస్తావు? 12 మన పూర్వీకు
డైన యాకోబు ఈ బావిని మాకిచ్చాడు. అతను,
అతని కుమారులు, అతని పశువులు తాగింది ఈ
బావి నీళ్లే. నువ్వు అతని కన్నా గొప్పవాడివా?"
13 అందుకు యేసు ఇలా అన్నాడు: "ఈ బావి
నీళ్లు తాగే ప్రతీ ఒక్కరికి మళ్లీ దాహం వేస్తుంది.
14 కానీ నేను ఇచ్చే నీళ్లు తాగే ఏ వ్యక్తికీ
ఎప్పుడూ దాహం వేయదు.[f] నేనిచ్చే నీళ్లు అత
నిలో నీటి ఊటలా మారతాయి. ఆ ఊట అత
నికి శాశ్వత జీవితాన్ని ఇవ్వడానికి అతనిలో
ఉబుకుతూ ఉంటుంది."[g] 15 అప్పుడు ఆ స్త్రీ,
"అయ్యా, నాకు దాహం వేయకుండా, నేను నీళ్లు
చేదుకోవడానికి పదేపదే ఇక్కడికి రాకుండా ఆ
నీళ్లు నాకు ఇవ్వు" అని అడిగింది.

16 యేసు ఆమెతో, "నువ్వు వెళ్లి నీ భర్తను
పిలుచుకొని రా" అన్నాడు. 17 అప్పుడు ఆ
స్త్రీ, "నాకు భర్త లేడు" అని చెప్పింది. అందుకు
యేసు ఇలా అన్నాడు: "'నాకు భర్త లేడు' అని
నువ్వు సరిగ్గానే చెప్పావు. 18 నీకు ఐదుగురు
భర్తలు ఉండేవాళ్లు, ఇప్పుడు నువ్వు ఎవరితో
ఉంటున్నావో అతను నీ భర్త కాదు. నువ్వు
చెప్పింది నిజమే." 19 దానికి ఆ స్త్రీ ఆయనతో
ఇలా అంది: "అయ్యా, నువ్వు ప్రవక్తవని నాక
నిపిస్తుంది.[a] 20 మా పూర్వీకులు ఈ పర్వతం
మీద ఆరాధించారు, కానీ మీరు యెరూషలేము
లోనే ఆరాధించాలని చెప్తారు."[b] 21 అప్పుడు
యేసు ఆమెతో ఇలా అన్నాడు: "అమ్మా, నీతో
నిజంగా చెప్తున్నాను. ఒక సమయం రాబో
తుంది, అప్పుడు మీరు ఈ పర్వతం మీద
గానీ, యెరూషలేములో గానీ తండ్రిని ఆరా
ధించరు. 22 మీరు ఏం ఆరాధిస్తున్నారో మీకు
తెలీదు;[c] మేము ఏం ఆరాధిస్తున్నామో మాకు
తెలుసు, ఎందుకంటే రక్షణ యూదులతోనే
మొదలౌతుంది.[d] 23 అయినప్పటికీ, దేవుణ్ణి
సరైన విధంగా ఆరాధించేవాళ్లు పవిత్రశక్తితో,*
సత్యంతో ఆరాధించే సమయం రాబోతుంది,
అది ఇప్పటికే వచ్చేసింది. నిజానికి తనను అలా
ఆరాధించే వాళ్ల కోసమే తండ్రి చూస్తున్నాడు.[e]
24 దేవుడు అదృశ్య వ్యక్తి,[f] ఆయన్ని ఆరాధిం
చేవాళ్లు పవిత్రశక్తితో,* సత్యంతో ఆరాధిం
చాలి."[g] 25 అప్పుడు ఆ స్త్రీ ఆయనతో,
"క్రీస్తు అని పిలవబడే మెస్సీయ రాబోతున్నా
డని నాకు తెలుసు. ఆయన వచ్చినప్పుడు అన్ని
విషయాలు మాకు వివరంగా చెప్తాడు" అంది.
26 యేసు ఆమెతో, "నీతో మాట్లాడుతున్న నేనే
ఆయన్ని" అన్నాడు.[h]

27 సరిగ్గా అప్పుడే ఆయన శిష్యులు వచ్చారు.
ఆయన ఒక స్త్రీతో మాట్లాడుతుండడం చూసి
వాళ్లు ఆశ్చర్యపోయారు. అయితే, "నీకేం
కావాలి?" అని గానీ, "ఆమెతో ఎందుకు మాట్లా
డుతున్నావు?" అని గానీ ఎవ్వరూ ఆయన్ని

**4వ అధ్యా.**
a ఆది 33:18, 19; యెహో 24:32
b యోహా 4:12
c 2రా 17:24; అపొ 10:28
d ఎఫె 2:8
e యోహా 7:37
f యోహా 6:35
g యోహా 7:38; రోమా 6:23; 1యో 5:20

**2వ వరుస**
a లూకా 7:16; యోహా 9:17
b ద్వితీ 12:5, 6; 1రా 9:3; 2ది 7:12; కీర్త 122
c 2రా 17:29, 33
d యెష 2:3; రోమా 9:4
e 2ది 16:9
f 2కొ 3:17; 1తి 1:17; హెబ్రీ 11:27
g రోమా 12:1
h యోహా 9:35-37

4:6 *లేదా "ఊట; బుగ్గ." #అక్ష., "దాదాపు ఆరో గంట."

4:23, 24 *పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి.

అడగలేదు. **28** అప్పుడు ఆ స్త్రీ తన కుండను
అక్కడే విడిచిపెట్టి, నగరంలోకి వెళ్లి ప్రజ
లతో ఇలా అంది: **29** "ఒకాయన నేను చేసి
నవన్నీ చెప్పాడు, మీరు కూడా వచ్చి చూడండి.
ఆయనే క్రీస్తు అయ్యుంటాడా?" **30** దాంతో
వాళ్లు నగరం నుండి బయల్దేరి ఆయన దగ్గరికి
రావడం మొదలుపెట్టారు.

**31** ఈలోగా శిష్యులు, "రబ్బీ,[a] భోంచేయి"
అని ఆయన్ని వేడుకుంటూ ఉన్నారు.
**32** అయితే ఆయన వాళ్లతో, "మీకు తెలి
యని ఆహారం నా దగ్గర ఉంది" అన్నాడు.
**33** అప్పుడు శిష్యులు, "ఆయన కోసం ఎవరు
ఆహారం తెచ్చివుంటారు?" అని మాట్లాడు
కున్నారు. **34** యేసు వాళ్లతో ఇలా అన్నాడు:
"నన్ను పంపించిన వ్యక్తి ఇష్టాన్ని నెరవే
ర్చడం,[b] ఆయనిచ్చిన పనిని పూర్తిచేయడమే
నా ఆహారం.[c] **35** పంట కోతకు రావడానికి
ఇంకా నాలుగు నెలలు ఉందని మీరు
చెప్తున్నారు కదా? ఇదిగో! నేను మీతో
చెప్తున్నాను: మీ తలలెత్తి పొలాల్ని చూడండి,
అవి కోతకు సిద్ధంగా ఉన్నాయి.*[d] **36** కోత
కోసేవాడు ఇప్పటికే తన జీతం తీసుకుంటూ
శాశ్వత జీవితం కోసం పంటను సమకూ
రుస్తున్నాడు. దానివల్ల విత్తేవాడు, కోసేవాడు
కలిసి సంతోషిస్తారు.[e] **37** ఈ విషయంలో,
'విత్తేవాడు ఒకడు, కోసేవాడు ఒకడు' అనే మాట
నిజం. **38** మీరు కష్టపడని పంటను కోయడా
నికి మిమ్మల్ని పంపించాను. వేరేవాళ్లు కష్ట
పడ్డారు, మీరు వాళ్ల కష్టం నుండి ప్రయోజనం
పొందారు."

**39** ఆ స్త్రీ, "నేను చేసినవన్నీ ఆయన నాతో
చెప్పాడు" అని ఇచ్చిన సాక్ష్యంవల్ల[f] ఆ నగ
రంలోని చాలామంది సమరయులు ఆయనమీద
విశ్వాసం ఉంచారు. **40** వాళ్లు ఆయన దగ్గ
రికి వచ్చినప్పుడు, ఆయన్ని తమతోపాటు ఉండ
మని అడిగారు. ఆయన రెండురోజులు అక్కడే
ఉన్నాడు. **41** దానివల్ల, ఆయన బోధించిన
వాటిని విని ఇంకా చాలామంది నమ్మకం
ఉంచారు. **42** వాళ్లు ఆ స్త్రీతో, "మేము ఇప్ప
టినుండి కేవలం నీ మాటల్ని బట్టే నమ్మట్లేదు;
మేమే స్వయంగా ఆయన మాటలు విన్నాం,
ఆయన నిజంగా లోక రక్షకుడని[a] మాకు అర్థ
మైంది" అన్నారు.

**43** ఆ రెండు రోజుల తర్వాత ఆయన
అక్కడి నుండి గలిలయకు బయల్దేరాడు.
**44** అయితే, ప్రవక్తకు తన సొంత దేశంలో
గౌరవం ఉండదని యేసే స్వయంగా చెప్పాడు.[b]
**45** ఆయన గలిలయకు వచ్చినప్పుడు, అక్క
డివాళ్లు ఆయన్ని స్వాగతించారు; ఎందుకంటే
పండుగ సమయంలో ఆయన యెరూషలేములో
చేసిన వాటన్నిటినీ వాళ్లు చూశారు.[c] వాళ్లు కూడా
ఆ పండుగకు వెళ్లారు.[d]

**46** తర్వాత ఆయన మళ్లీ గలిలయలోని
కానాకు వచ్చాడు, ఆయన నీళ్లను ద్రాక్షార
సంగా మార్చింది అక్కడే.[e] అప్పుడు కపెర్నహూ
ములోని ఒక రాజసేవకుడి కుమారుడు
అనారోగ్యంతో బాధపడుతున్నాడు. **47** యేసు
యూదయ నుండి గలిలయకు వచ్చాడని అతను
విని, యేసు దగ్గరికి వెళ్లి, తన కుమారుణ్ణి
బాగుచేయడానికి కపెర్నహూముకు రమ్మని
వేడుకున్నాడు. అతని కుమారుడు చావుబ్రతు
కుల్లో ఉన్నాడు. **48** అయితే యేసు అతనితో,
"సూచనలు, అద్భుతాలు చూస్తేనే గానీ మీరు
అస్సలు నమ్మరు" అన్నాడు.[f] **49** అప్పుడు
రాజసేవకుడు, "ప్రభువా, మా అబ్బాయి చనిపో
కముందే నాతో రా" అని యేసును వేడు
కున్నాడు. **50** యేసు అతనితో, "వెళ్లు, మీ
అబ్బాయి బాగయ్యాడు"[g] అని చెప్పాడు. అతను
యేసు చెప్పిన మాటను నమ్మి వెళ్లిపోయాడు.
**51** అతను వెళ్తుండగా దారిలో అతని దాసులు
ఎదురొచ్చి, మీ అబ్బాయి బాగయ్యాడని చెప్పారు.
**52** అతను వాళ్లను ఎన్నింటికి బాగయ్యాడని
అడిగాడు. వాళ్లు, "నిన్న దాదాపు మధ్యాహ్నం
ఒంటిగంటకు* జ్వరం తగ్గిపోయింది" అని
చెప్పారు. **53** "మీ అబ్బాయి బాగయ్యాడు"
అని యేసు చెప్పింది సరిగ్గా అప్పుడే అని ఆ
తండ్రికి అర్థమైంది.[h] దాంతో అతను, అతని ఇంటి
వాళ్లందరూ విశ్వాసులయ్యారు. **54** ఇది,
యేసు యూదయ నుండి గలిలయకు వచ్చాక
చేసిన రెండో అద్భుతం.[i]

---

4:35 * అక్ష., "తెల్లబారి ఉన్నాయి."

4:52 * అక్ష., "ఏడో గంటకు."

**4వ అధ్యా.**
a యోహా 1:38
b యోహా 6:38
c యోహా 5:30, 36; యోహా 17:4; యోహా 19:30
d మత్త 9:37
e 1కొ 3:8
f యోహా 4:29

**2వ వరుస**
a మత్త 1:21; యోహా 1:29; 1తి 1:15; 1యో 4:14
b మత్త 13:57; మార్కు 6:4; లూకా 4:24
c యోహా 2:23
d ద్వితీ 16:16
e యోహా 2:1-11
f మత్త 16:1; 1కొ 1:22
g మత్త 8:13; మార్కు 7:29, 30
h మత్త 8:13
i యోహా 2:11

**5** ఆ తర్వాత, యూదుల పండుగ ఒకటి
వచ్చింది,[a] దాంతో యేసు యెరూషలే
ముకు వెళ్లాడు. **2** యెరూషలేములోని గొర్రెల
ద్వారం[b] దగ్గర ఒక కోనేరు ఉంది, హీబ్రూ
భాషలో దాని పేరు *బేతెస్డ*. దానికి ఐదు
మంటపాలు ఉన్నాయి. **3** ఆ మంటపాల్లో
రోగులు, గుడ్డివాళ్లు, కుంటివాళ్లు, కాళ్లూచే
తులు చచ్చుబడినవాళ్లు* గుంపులుగుంపు
లుగా పడివున్నారు. **4** *—— **5** అయితే,
38 సంవత్సరాలుగా జబ్బుతో బాధపడుతున్న
ఒక వ్యక్తి కూడా అక్కడ ఉన్నాడు. **6** అతను
అక్కడ పడుకొని ఉండడం యేసు చూశాడు.
అతను చాలాకాలంగా జబ్బుతో బాధపడుతున్నా
డని యేసుకు తెలుసు, కాబట్టి ఆయన, “నీకు
బాగవ్వాలని ఉందా?” అని అతన్ని అడి
గాడు.[c] **7** అందుకు అతను, “అయ్యా, నీళ్లు
కదిలించబడినప్పుడు నన్ను కోనేటిలోకి దించే
వాళ్లు ఎవరూ లేరు, నేను వెళ్లేలోపు నాకన్నా
ముందే ఎవరో ఒకరు అందులోకి దిగు
తున్నారు” అన్నాడు. **8** యేసు అతనితో,
“లేచి, నీ పరుపు* తీసుకొని నడువు” అన్నాడు.[d]
**9** అతను వెంటనే బాగయ్యి, తన పరుపు* తీసు
కొని నడవడం మొదలుపెట్టాడు.

అది విశ్రాంతి రోజు.# **10** కాబట్టి కొంత
మంది యూదులు అతనితో, “ఇవాళ విశ్రాంతి
రోజు, నువ్వు పరుపు* మోయడం తప్పు” అని
అంటూ ఉన్నారు.[e] **11** దానికి అతను, “నన్ను
బాగుచేసిన వ్యక్తే, ‘నీ పరుపు* తీసుకొని నడువు’
అని నాతో చెప్పాడు” అన్నాడు. **12** అప్పుడు
వాళ్లు, “‘దీన్ని తీసుకొని నడువు’ అని నీతో
చెప్పింది ఎవరు?” అని అడిగారు. **13** అయితే
అతనికి తనను బాగుచేసింది ఎవరో తెలీదు,
ఎందుకంటే యేసు ఆ చోటు నుండి వెళ్లిపోయి
అక్కడున్న ప్రజల గుంపులో కలిసిపోయాడు.

**14** తర్వాత యేసు అతన్ని ఆలయంలో
చూసి, “ఇప్పుడు నువ్వు బాగయ్యావు. నీకు
మరింత చెడు జరగకుండా ఇక మీదట పాపం
చేయకు” అని అతనితో అన్నాడు.
**15** అప్పుడు అతను వెళ్లి, తనను బాగుచేసింది
యేసు అని యూదులతో చెప్పాడు. **16** కాబట్టి
యూదులు యేసును హింసించడం మొదలు
పెట్టారు. ఎందుకంటే యేసు విశ్రాంతి రోజున
ఈ పనులు చేస్తున్నాడు. **17** అయితే యేసు
వాళ్లతో ఇలా అన్నాడు: “నా తండ్రి ఇప్పటికీ పని
చేస్తూనే ఉన్నాడు, కాబట్టి నేను కూడా పనిచేస్తూ
ఉన్నాను.”[a] **18** అప్పటినుండి యూదులు
యేసును చంపాలని ఇంకా ఎక్కువగా ప్రయత్నిం
చారు. ఎందుకంటే యేసు విశ్రాంతి రోజును ఆచ
రించకపోగా, దేవుణ్ణి తన సొంత తండ్రి అని
పిలుస్తూ[b] తనను దేవునితో సమానంగా చేసు
కుంటున్నాడని[c] వాళ్లు అనుకున్నారు.

**19** కాబట్టి యేసు వాళ్లతో ఇలా అన్నాడు:
“నేను చాలా ఖచ్చితంగా మీతో చెప్తున్నాను,
కుమారుడు తనంతట తానే ఏ పనీ చేయలేడు,
తండ్రి ఏ పనులు చేయడం కుమారుడు
చూస్తాడో వాటినే కుమారుడు చేస్తాడు.[d] తండ్రి
చేసే పనులే కుమారుడు కూడా చేస్తాడు,
ఆయనలాగే చేస్తాడు. **20** తండ్రి కుమారుణ్ణి
ప్రేమిస్తున్నాడు,*[e] అలాగే తాను చేసే వాటన్ని
టినీ కుమారుడికి చూపిస్తున్నాడు; అంతేకాదు
మీరు ఆశ్చర్యంలో మునిగిపోయేలా, వీటికన్నా
గొప్పవాటిని కూడా ఆయనకు చూపిస్తాడు.[f]
**21** తండ్రి ఎలాగైతే చనిపోయినవాళ్లను లేపి
వాళ్లకు జీవాన్నిస్తాడో,[g] అలాగే కుమారుడు
కూడా తనకు ఇష్టమైనవాళ్లకు జీవాన్నిస్తాడు.[h]
**22** తండ్రి ఏ ఒక్కరికీ తీర్పుతీర్చడు,
అయితే తీర్పుతీర్చే పనంతటినీ ఆయన కుమా
రుడికి అప్పగించాడు.[i] **23** తనను ఘనపర్చి
నట్టే అందరూ కుమారుణ్ణి కూడా ఘనపర్చాలని
తండ్రి అలా చేశాడు. కుమారుణ్ణి ఘనపర్చని
వాళ్లు ఆయన్ని పంపించిన తండ్రిని కూడా ఘన
పర్చడం లేదు. **24** నేను చాలా ఖచ్చితంగా
మీతో చెప్తున్నాను, నా మాటలు విని నన్ను పంపిం
చిన తండ్రిమీద నమ్మకముంచే ప్రతీ వ్యక్తి
శాశ్వత జీవితం పొందుతాడు;[j] అతనికి తీర్పు
తీర్చబడదు, అతను మరణాన్ని దాటి జీవంలోకి
వచ్చాడు.

**25** “నేను చాలా ఖచ్చితంగా మీతో
చెప్తున్నాను, చనిపోయినవాళ్లు దేవుని కుమా

**5:3** *అక్ష., “ఎండిపోయినవాళ్లు.” **5:4** *అనుబంధం A3 చూడండి. **5:8-11** *లేదా “చాప; మంచం.” **5:9** #లేదా “సబ్బాతు.”

**5:20** *లేదా “తండ్రికి కుమారుడి మీద అనురాగం ఉంది.”

**5వ అధ్యా.**
a నిర్గ 12:14 ద్వితీ 16:1, 16 యోహా 2:13 యోహా 6:4
b నెహె 3:1
c యెష 53:3
d మత్త 9:6 మార్కు 2:10, 11 లూకా 5:24
e నిర్గ 20:9, 10 మత్త 12:2 లూకా 6:2

**2వ వరుస**
a యోహా 9:4 యోహా 14:10
b యోహా 14:28
c ఫిలి 2:5, 6
d యోహా 5:30 యోహా 8:28 యోహా 12:49
e మత్త 3:17 యోహా 3:35 యోహా 10:17 2పే 1:17
f లూకా 8:25 యోహా 6:10, 11 యోహా 6:19
g 2రా 4:32-34 హెబ్రీ 11:35
h లూకా 7:12, 14 లూకా 8:52-54 యోహా 11:25
i అపొ 10:42 అపొ 17:31 2తి 4:1
j యోహా 3:16 యోహా 8:51

రుని స్వరం వినే ఒక సమయం రాబో
తుంది, అది ఇప్పటికే వచ్చేసింది. ఆయన
చెప్పేది శ్రద్ధగా విని, పాటించేవాళ్లు బ్రతుకు
తారు. **26** జీవాన్నిచ్చే శక్తి తండ్రికి ఉంది;*[a]
అలాగే జీవాన్నిచ్చే# శక్తిని ఆయన కుమారుడికి
కూడా ఇచ్చాడు.[b] **27** అంతేకాదు ఆ కుమా
రుడు మానవ కుమారుడు[c] కాబట్టి, తీర్పు
తీర్చే అధికారాన్ని తండ్రి ఆయనకు ఇచ్చాడు.[d]
**28** దీనికి ఆశ్చర్యపోకండి. ఒక సమయం రాబో
తుంది, అప్పుడు సమాధుల్లో* ఉన్న వాళ్లందరూ
ఆయన స్వరం విని[e] **29** బయటికి వస్తారు;
మంచిపనులు చేసినవాళ్లు జీవించడానికి బ్రతి
కించబడతారు,* అలవాటుగా నీచమైన పనులు
చేసినవాళ్లు తీర్పు పొందడానికి బ్రతికించబడ
తారు.[f] **30** నా అంతట నేను ఏ పనీ చేయ
లేను. తండ్రి ఎలా చెప్తే అలా తీర్పు తీరుస్తాను;
నా తీర్పు న్యాయమైనది,[g] ఎందుకంటే నేను
నా ఇష్టాన్ని కాదుగానీ నన్ను పంపించిన తండ్రి
ఇష్టాన్నే చేయాలని కోరుకుంటున్నాను.[h]
**31** "నా గురించి నేను ఒక్కడినే సాక్ష్యమిస్తే,
నా సాక్ష్యం చెల్లదు.[i] **32** అయితే నా గురించి
సాక్ష్యమిచ్చే ఇంకొక వ్యక్తి ఉన్నాడు, ఆయన నా
గురించి ఇచ్చే సాక్ష్యం నిజమని నాకు తెలుసు.[j]
**33** మీరు యోహాను దగ్గరికి మనుషుల్ని
పంపించారు, అతను సత్యం గురించి సాక్ష్య
మిచ్చాడు.[k] **34** అయినా మనుషులు ఇచ్చే
సాక్ష్యం నాకు అవసరం లేదు; అయితే మీరు
రక్షించబడాలనే ఉద్దేశంతో నేను మీకు ఈ
విషయాలు చెప్తున్నాను. **35** ఆ యోహాను
మండుతూ, ప్రకాశించే దీపంలా ఉన్నాడు; కొంత
కాలం మీరు అతని వెలుగులో సంతోషించడానికి
ఇష్టపడ్డారు.[l] **36** కానీ యోహాను ఇచ్చిన
సాక్ష్యం కన్నా గొప్ప సాక్ష్యం నాకు ఉంది. తండ్రి
నాకు నియమించిన పనులే, అంటే నేను
చేస్తున్న ఈ పనులే తండ్రి నన్ను పంపించాడని
సాక్ష్యం ఇస్తున్నాయి.[m] **37** నన్ను పంపించిన
తండ్రే స్వయంగా నా గురించి సాక్ష్యమిచ్చాడు.[n]

5:26 *లేదా "జీవ వరం తండ్రిలో ఉంది." అక్ష., "తండ్రి తనలో జీవం కలిగివున్నాడు." #అక్ష., "తనలో జీవం కలిగివుండే." 5:28 *లేదా "స్మారక సమాధుల్లో." 5:29 *లేదా "పునరుత్థానం అవుతారు."

**5వ అధ్యా.**
a కీర్త 36:9
b యోహా 11:25
c దాని 7:13
d 2తి 4:1
e యోబు 14:13 యెష 25:8 యెష 26:19
f ప్రక 20:12, 15
g యెష 11:4
h మత్త 26:39 యోహా 4:34
i ద్వితీ 19:15
j మత్త 3:17 మార్కు 9:7 యోహా 12:28-30 1యో 5:9
k యోహా 1:15, 32
l మత్త 3:1, 5, 6 మార్కు 6:20
m మత్త 11:5 యోహా 3:2 యోహా 7:31
n మార్కు 1:11

**2వ వరుస**
a ద్వితీ 4:11, 12 యోహా 1:18
b లూకా 11:52
c ద్వితీ 18:15
d యెష 53:3 యోహా 1:11
e యోహా 12:42, 43
f ద్వితీ 31:26, 27 యోహా 7:19
g ద్వితీ 18:15 లూకా 24:44 యోహా 1:45

**6వ అధ్యా.**
h మత్త 14:13 లూకా 9:10
i లూకా 9:11
j మార్కు 6:33
k యోహా 2:13 యోహా 5:1
l మత్త 14:14-17 మార్కు 6:35-38 లూకా 9:12, 13

మీరు ఎప్పుడూ ఆయన స్వరాన్ని వినలేదు,
ఆయన రూపాన్ని చూడలేదు.[a] **38** అంతే
కాదు, ఆయన వాక్యం మీ హృదయాల్లో లేదు,
ఎందుకంటే మీరు ఆయన పంపించిన వ్యక్తిని
నమ్మట్లేదు.

**39** "లేఖనాల వల్ల మీకు శాశ్వత జీవితం
వస్తుందని మీరు వాటిని పరిశోధిస్తున్నారు.[b]
అయితే అవే* నా గురించి సాక్ష్యం ఇస్తున్నాయి.[c]
**40** అయినా జీవం పొందేలా నా దగ్గరికి
రావడం మీకు ఇష్టంలేదు.[d] **41** మనుషులు
ఇచ్చే మహిమ నాకు అవసరంలేదు. **42** మీకు
దేవుని మీద ప్రేమ లేదని నాకు బాగా తెలుసు.
**43** నేను నా తండ్రి పేరున వచ్చాను, కానీ
మీరు నన్ను అంగీకరించరు. ఇంకెవరైనా తనం
తట తానే వస్తే, అతన్ని మీరు అంగీకరిస్తారు.
**44** మీరు ఏకైక దేవుడిచ్చే మహిమను కోరు
కోకుండా మనుషులు ఇచ్చే మహిమను కోరు
కుంటూ వాళ్లను మహిమపరుస్తూ ఉన్నారు;
అలాంటప్పుడు మీరు నన్నెలా నమ్ముతారు?[e]
**45** తండ్రి దగ్గర నేను మిమ్మల్ని తప్పుపడతా
నని అనుకోకండి; మీరు ఎవరి మీదైతే నమ్మకం
పెట్టుకున్నారో ఆ మోషేనే మిమ్మల్ని తప్పు
పడుతున్నాడు.[f] **46** నిజానికి మీరు మోషేని
నమ్మి ఉంటే, నన్నూ నమ్మేవాళ్లు; ఎందుకంటే
అతను నా గురించి రాశాడు.[g] **47** అతను రాసి
నవాటినే మీరు నమ్మనప్పుడు, నేను చెప్పేవి
ఎలా నమ్ముతారు?"

**6** ఆ తర్వాత యేసు గలిలయ సముద్రం దాటి
అవతలి వైపుకు వెళ్లాడు. ఆ సముద్రానికి
తిబెరియ సముద్రం అనే పేరు కూడా ఉంది.[h]
**2** ఆయన అద్భుతాలు చేస్తూ రోగుల్ని బాగుచే
యడం చూసి[i] చాలామంది ప్రజలు ఆయన
వెనక వెళ్తూ ఉన్నారు.[j] **3** కాబట్టి యేసు,
ఆయన శిష్యులు ఒక కొండ ఎక్కి అక్కడ
కూర్చున్నారు. **4** యూదుల పస్కా పండుగ[k]
దగ్గర్లో ఉంది. **5** యేసు తల ఎత్తి, చాలామంది
ప్రజలు తన దగ్గరికి రావడం చూసి ఫిలిప్పును,
"వీళ్లు తినడానికి రొట్టెలు ఎక్కడ కొందాం?"
అని అడిగాడు.[l] **6** అయితే ఫిలిప్పును పరీ
క్షించడానికే యేసు అలా అడిగాడు, ఎందుకంటే
తాను ఏమి చేయబోతున్నాడో యేసుకు తెలుసు.

5:39 *అంటే, లేఖనాలు.

**7** దానికి ఫిలిప్పు, "వీళ్లలో ప్రతీ ఒక్కరికి
కొంచెం ఇవ్వాలన్నా, రెండు వందల దేనారాల*
రొట్టెలు కూడా సరిపోవు" అన్నాడు. **8** యేసు
శిష్యుడూ సీమోను పేతురు సహోదరుడూ
అయిన అంద్రెయ ఇలా అన్నాడు: **9** "ఇక్కడ
ఒక చిన్న పిల్లవాడి దగ్గర ఐదు బార్లీ రొట్టెలు,
రెండు చిన్నచేపలు ఉన్నాయి. అయితే ఇంతమం
దికి ఇవి ఎలా సరిపోతాయి?"[a]

**10** అప్పుడు యేసు, "ప్రజల్ని కూర్చో
మనండి" అని చెప్పాడు. అక్కడ చాలా
గడ్డి ఉండడంతో వాళ్లు కూర్చున్నారు; వాళ్లలో
దాదాపు 5,000 మంది పురుషులు ఉన్నారు.[b]
**11** యేసు ఆ రొట్టెలు తీసుకొని, దేవునికి
కృతజ్ఞతలు చెప్పి, వాటిని అక్కడ కూర్చున్న
వాళ్లకు పంచిపెట్టాడు; చేపల విషయంలో కూడా
ఆయన అలాగే చేశాడు, ప్రజలు తృప్తిగా
తిన్నారు. **12** ప్రజలు కడుపునిండా తిన్నాక
యేసు తన శిష్యులతో, "మిగిలిన ముక్కలు పోగు
చేయండి, ఏదీ వృథా కానివ్వకండి" అన్నాడు.
**13** కాబట్టి ఆ ఐదు బార్లీ రొట్టెల నుండి ప్రజలు
తిన్నాక మిగిలిన ముక్కల్ని శిష్యులు పోగు
చేశారు. వాటితో 12 పెద్ద గంపల్ని నింపారు.

**14** యేసు చేసిన ఈ అద్భుతాన్ని చూసిన
ప్రజలు, "లోకంలోకి రావాల్సిన ప్రవక్త నిజంగా
ఈయనే"[c] అని అనడం మొదలుపెట్టారు.
**15** వాళ్లు తన దగ్గరికి వచ్చి, తనను పట్టుకుని
రాజుగా చేయబోతున్నారని తెలుసుకొని యేసు
ఒక్కడే[d] మళ్లీ కొండకు వెళ్లిపోయాడు.[e]

**16** సాయంత్రమైనప్పుడు ఆయన శిష్యులు
సముద్రం దగ్గరికి వెళ్లి,[f] **17** పడవ ఎక్కి,
సముద్రం అవతల ఉన్న కపెర్నహూముకు
బయల్దేరారు. అప్పటికల్లా చీకటిపడింది, యేసు
ఇంకా వాళ్ల దగ్గరికి రాలేదు.[g] **18** పైగా, బల
మైన గాలి వీస్తుండడం వల్ల సముద్రం అల్ల
కల్లోలంగా మారుతోంది.[h] **19** వాళ్లు దాదాపు
మూడునాలుగు మైళ్లు* ప్రయాణించాక, యేసు
ఆ సముద్రం మీద నడుస్తూ పడవ దగ్గరికి
రావడం చూశారు. దాంతో వాళ్లు భయ
పడ్డారు. **20** అయితే ఆయన వాళ్లతో, "భయ
పడకండి, నేనే!" అన్నాడు.[a] **21** వాళ్లు సంతో
షంగా యేసును పడవలోకి ఎక్కించుకున్నారు.
వెంటనే ఆ పడవ వాళ్లు వెళ్లాలనుకున్న ప్రాంతా
నికి చేరుకుంది.[b]

**22** తర్వాతి రోజు, సముద్రం అవతలి వైపు
ఉండిపోయిన ప్రజలు, అక్కడ ఒకేఒక్క చిన్న
పడవ ఉండేదని, శిష్యులతోపాటు యేసు ఆ
పడవ ఎక్కలేదని, శిష్యులు మాత్రమే అందులో
వెళ్లిపోయారని గమనించారు. **23** అయితే,
ప్రభువు కృతజ్ఞతలు చెప్పిన తర్వాత తాము
రొట్టెలు తిన్న ప్రాంతానికి తిబెరియ నుండి పడ
వలు వచ్చాయి. **24** యేసుగానీ ఆయన శిష్యు
లుగానీ అక్కడ లేకపోవడం చూసి, వాళ్లు ఆ
పడవలు ఎక్కి యేసును వెతకడానికి కపెర్న
హూముకు వచ్చారు.

**25** సముద్రం అవతల యేసు వాళ్లకు
కనిపించినప్పుడు, "రబ్బీ,[c] ఇక్కడికి ఎప్పుడు
వచ్చావు?" అని అడిగారు. **26** యేసు వాళ్లతో
ఇలా అన్నాడు: "నేను చాలా ఖచ్చితంగా మీతో
చెప్తున్నాను, మీరు అద్భుతాలు చూసినందువల్ల
కాదుగానీ రొట్టెలు తిని తృప్తి పొందినందువల్లే
నా కోసం వెదుకుతున్నారు.[d] **27** పాడైపోయే
ఆహారం కోసం కాకుండా, శాశ్వత జీవితాన్ని
ఇచ్చే పాడవ్వని ఆహారం కోసం కష్టపడండి.[e]
మానవ కుమారుడు దాన్ని మీకు ఇస్తాడు; ఎందు
కంటే తండ్రైన దేవుడే స్వయంగా ఆయనపై తన
ఆమోద ముద్ర వేశాడు."[f]

**28** అప్పుడు వాళ్లు, "దేవుని ఆమోదం పొందా
లంటే మేము ఏంచేయాలి?" అని ఆయన్ని అడి
గారు. **29** అందుకు యేసు వాళ్లతో, "మీరు
దేవుని ఆమోదం పొందాలంటే, ఆయన పంపిం
చిన వ్యక్తి మీద విశ్వాసం చూపించాలి"
అన్నాడు.[g] **30** అప్పుడు వాళ్లు ఆయనతో
ఇలా అన్నారు: "మేము చూసి, నిన్ను నమ్మేలా
నువ్వు ఏ అద్భుతం చేస్తావు?[h] ఏ శక్తివంత
మైన పని చేస్తావు? **31** మన పూర్వీకులు ఎడా
రిలో మన్నా తిన్నారు.[i] ఎందుకంటే, 'ఆయన పర
లోకం* నుండి వాళ్లకు ఆహారం ఇచ్చాడు' అని
లేఖనాల్లో రాయబడివుంది."[j] **32** అప్పుడు

**6వ అధ్యా.**
a 2రా 4:42-44
b మత్త 14:19-21
మార్కు 6:39-44
లూకా 9:14-17
c ద్వితీ 18:15, 18
d మత్త 14:23
మార్కు 6:45
e యోహా 17:16
యోహా 18:36
f మత్త 14:22
g మార్కు 6:47-51
h మత్త 8:24
మత్త 14:24-33

**2వ వరుస**
a మత్త 14:27
మార్కు 6:50
b మత్త 14:34
c యోహా 1:38
d యోహా 6:11
e యోహా 4:14
యోహా 17:3
రోమా 6:23
f మత్త 3:17
అపొ 2:22
2పే 1:17
g అపొ 16:31
1యో 3:23
h మత్త 12:38
మార్కు 8:12
1కొ 1:22
i నిర్గ 16:15
సం 11:7
j కీర్త 78:24
కీర్త 105:40

---

6:7 *అనుబంధం B14 చూడండి. 6:19 *దాదాపు ఐదారు కిలోమీటర్లు. అక్ష., "దాదాపు 25 నుండి 30 స్టేడియా." అనుబంధం B14 చూడండి.

6:31 *లేదా "ఆకాశం."

యేసు వాళ్లతో ఇలా అన్నాడు: “నేను చాలా
ఖచ్చితంగా మీతో చెప్తున్నాను. మోషే మీకు పర
లోకం నుండి ఆహారం ఇవ్వలేదు, అయితే నా
తండ్రి మీకు పరలోకం నుండి నిజమైన ఆహారం
ఇస్తున్నాడు. **33** దేవుడిచ్చే ఆహారం పరలోకం
నుండి వస్తుంది, లోకానికి జీవాన్నిస్తుంది.”
**34** అప్పుడు వాళ్లు, “అయ్యా, మాకు ఎప్పుడూ
ఆ ఆహారం ఇస్తూ ఉండు” అని అన్నారు.

**35** యేసు వాళ్లతో ఇలా అన్నాడు:
“జీవాన్నిచ్చే ఆహారాన్ని నేనే. నా దగ్గరికి వచ్చే
వాళ్లెవ్వరికీ అస్సలు ఆకలి వేయదు, నా మీద
విశ్వాసం ఉంచే వాళ్లెవ్వరికీ అస్సలు దాహం
వేయదు.[a] **36** కానీ నేను మీతో చెప్పినట్టు,
మీరు నన్ను చూసినా నా మీద నమ్మకం
ఉంచట్లేదు. **37** తండ్రి నాకు ఇచ్చే వాళ్లందరూ
నా దగ్గరికి వస్తారు, నా దగ్గరికి వచ్చేవాళ్లను
నేను ఎప్పటికీ పంపించేయను.[b] **38** ఎందు
కంటే నేను నా సొంత ఇష్టాన్ని నెరవేర్చడానికి
కాదుగానీ నన్ను పంపించిన వ్యక్తి ఇష్టాన్ని నెర
వేర్చడానికే[c] పరలోకం నుండి దిగివచ్చాను.[d]
**39** ఆయన నాకు ఇచ్చిన వాళ్లలో ఏ ఒక్కర్నీ
నేను పోగొట్టుకోకూడదు అనేదే నా తండ్రి ఇష్టం.
చివరి రోజున నేను వాళ్లందర్నీ తిరిగి బ్రతికించా
లన్నదే*[e] ఆయన ఇష్టం. **40** కుమారుణ్ణి అంగీ
కరించి, ఆయనమీద విశ్వాసం చూపించే ప్రతీ
ఒక్కరు శాశ్వత జీవితం పొందాలన్నదే నా తండ్రి
ఇష్టం.[f] చివరి రోజున నేను అతన్ని తిరిగి బ్రతి
కిస్తాను.”[g]

**41** “పరలోకం నుండి దిగివచ్చిన ఆహారం
నేనే”[h] అని యేసు చెప్పినందుకు యూదులు
ఆయనమీద సణుగుతూ, **42** “ఈయన
యోసేపు కుమారుడైన యేసే కదా? ఈయన
తల్లిదండ్రులు మనకు తెలిసినవాళ్లే కదా?[i]
మరి, ‘నేను పరలోకం నుండి దిగివచ్చాను’ అని
ఈయన ఎలా అంటున్నాడు?” అని అన్నారు.
**43** అప్పుడు యేసు ఇలా అన్నాడు: “మీలో మీరు
సణుక్కోకండి. **44** నన్ను పంపించిన తండ్రి
ఆకర్షిస్తేనే తప్ప ఏ ఒక్కరూ నా దగ్గరికి రాలేరు.[j]
చివరి రోజున నేను అతన్ని తిరిగి బ్రతికిస్తాను.[k]
**45** ‘వాళ్లందరూ యెహోవా* చేత బోధించబడ
తారు’ అని ప్రవక్తలు రాశారు.[a] తండ్రి చెప్పేది
విని, ఆయన బోధను అంగీకరించిన ప్రతీ ఒక్కరు
నా దగ్గరికి వస్తారు. **46** దేవుని దగ్గర నుండి
వచ్చిన నేను తప్ప ఏ మనిషీ తండ్రిని చూడ
లేదు,[b] నేను మాత్రమే ఆయన్ని చూశాను.[c]
**47** నేను చాలా ఖచ్చితంగా మీతో చెప్తున్నాను,
నమ్మేవాళ్లు శాశ్వత జీవితం పొందుతారు.[d]

**48** “జీవాన్నిచ్చే ఆహారాన్ని నేనే.[e] **49** మీ
పూర్వీకులు ఎడారిలో మన్నా తిన్నా చనిపో
యారు.[f] **50** అయితే పరలోకం నుండి వచ్చే
ఆహారం తినేవాళ్లెవ్వరూ చనిపోరు. **51** పర
లోకం నుండి దిగివచ్చిన సజీవమైన ఆహారం
నేనే. ఈ ఆహారాన్ని తినేవాళ్లు ఎప్పటికీ జీవిస్తూనే
ఉంటారు; నిజానికి లోకం జీవించేలా నేనిచ్చే
ఆహారం నా శరీరమే.”[g]

**52** అప్పుడు ఆ యూదులు, “ఈ మనిషి
మనం తినడానికి తన శరీరాన్ని ఎలా ఇవ్వగ
లడు?” అని ఒకరితో ఒకరు వాదించుకున్నారు.
**53** యేసు వాళ్లతో ఇలా అన్నాడు: “నేను చాలా
ఖచ్చితంగా మీతో చెప్తున్నాను, మీరు మానవ
కుమారుని శరీరాన్ని తిని, ఆయన రక్తాన్ని
తాగితే తప్ప జీవం పొందరు.*[h] **54** నా శరీ
రాన్ని తిని, నా రక్తాన్ని తాగే ప్రతీ ఒక్కరు
శాశ్వత జీవితం పొందుతారు, చివరి రోజున
నేను వాళ్లను తిరిగి బ్రతికిస్తాను.[i] **55** ఎందు
కంటే నా శరీరం నిజమైన ఆహారం, నా రక్తం
నిజమైన పానీయం. **56** నా శరీరాన్ని తిని,
నా రక్తాన్ని తాగే వ్యక్తి నాతో ఐక్యంగా ఉంటాడు,
నేను అతనితో ఐక్యంగా ఉంటాను.[j] **57** సజీ
వుడైన దేవుడు నన్ను పంపించాడు, ఆయనవల్ల
నేను జీవిస్తున్నాను; అదేవిధంగా నా శరీరాన్ని
తినే వ్యక్తి నావల్ల జీవిస్తాడు.[k] **58** పరలోకం
నుండి దిగివచ్చిన ఆహారం ఇదే. ఇది మీ పూర్వీ
కులు తిన్న ఆహారం లాంటిది కాదు, వాళ్లు
దాన్ని తిన్నా చనిపోయారు. అయితే ఈ ఆహా
రాన్ని తినేవాళ్లు ఎప్పటికీ జీవిస్తూనే ఉంటారు.”[l]
**59** యేసు కపెర్నహూములోని సమాజమంది
రంలో* బోధిస్తున్నప్పుడు ఈ విషయాలు
చెప్పాడు.

**6వ అధ్యా.**
a యోహా 4:14; ప్రక 22:17
b మత్త 11:28, 29; యోహా 17:6
c మత్త 26:39; యోహా 5:30
d యోహా 3:13; యోహా 8:23, 42
e యోహా 5:28, 29; రోమా 6:5
f యోహా 10:27, 28
g యోహా 11:24; అపొ 17:31; 1థె 4:16; ప్రక 20:12
h యోహా 6:33
i మార్కు 6:3
j యోహా 6:65
k యోహా 11:24

**2వ వరుస**
a యెష 54:13
b నిర్గ 33:17, 20
c మత్త 11:27; లూకా 10:22; యోహా 1:18
d యోహా 3:16
e యోహా 6:33
f యోహా 6:31
g హెబ్రీ 10:10
h యోహా 6:33
i యోహా 6:40; 1కొ 15:51, 52; 1థె 4:16
j యోహా 15:4
k యోహా 5:26; 1కొ 15:22
l యోహా 6:51

**6:39** *లేదా “పునరుత్థానం చేయాలన్నదే.” **6:45** *అనుబంధం A5 చూడండి.

**6:53** *అక్ష., “మీలో జీవం ఉండదు.” **6:59** *లేదా “ప్రజా సభలో.”

60 ఆ మాటలు విన్నప్పుడు ఆయన
శిష్యుల్లో చాలామంది, “ఈయన ఏం మాట్లాడు
తున్నాడు? ఈ మాటలు ఎవరైనా వినగలరా?”
అని చెప్పుకున్నారు. 61 తన శిష్యులు దీని
గురించి సణుక్కుంటున్నారని గ్రహించి యేసు
వాళ్లను ఇలా అడిగాడు: “ఈ మాటలు మీకు
కష్టంగా ఉన్నాయా? 62 మరి, మానవ కుమా
రుడు అంతకుముందున్న చోటికి[a] ఎక్కి
వెళ్లడం చూస్తే మీరు ఏమంటారు? 63 జీవాన్ని
ఇచ్చేది పవిత్రశక్తే;[b] శరీరం వల్ల ఏ ఉపయో
గమూ లేదు. నేను మీకు చెప్పిన మాటలు పవిత్ర
శక్తి వల్ల చెప్పాను, అవి జీవాన్ని ఇస్తాయి.[c]
64 అయితే మీలో నమ్మనివాళ్లు కొంతమంది
ఉన్నారు.” ఎవరు తనను నమ్మలేదో, ఎవరు
తనకు నమ్మకద్రోహం చేస్తారో యేసుకు ముందు
నుండే తెలుసు,[d] అందుకే అలా అన్నాడు.
65 ఆయన ఇంకా ఇలా అన్నాడు: “నా తండ్రి
అనుమతిస్తే తప్ప ఎవ్వరూ నా దగ్గరికి రాలేరని[e]
అందుకే నేను మీతో చెప్పాను.”

66 దానివల్ల ఆయన శిష్యుల్లో చాలా
మంది ఆయన్ని అనుసరించడం మానేసి,
తాము గతంలో చేసిన పనుల్ని చేసుకోవ
డానికి వెళ్లిపోయారు.[f] 67 దాంతో యేసు
పన్నెండుమంది అపొస్తలుల్ని,* “మీరు కూడా
వెళ్లిపోవాలని అనుకుంటున్నారా?” అని అడి
గాడు. 68 అప్పుడు సీమోను పేతురు ఇలా
అన్నాడు: “ప్రభువా, మేము ఎవరి దగ్గరికి
వెళ్లాలి?[g] శాశ్వత జీవితాన్నిచ్చే మాటలు
నీ దగ్గరే ఉన్నాయి.[h] 69 నువ్వు దేవుని
పవిత్రుడివని మేము నమ్మాం, తెలుసుకున్నాం.”[i]
70 అప్పుడు యేసు వాళ్లతో, “మీ పన్నెండు
మందిని ఎంచుకున్నది నేనే కదా,[j] అయితే మీలో
ఒకడు అపవాది* లాంటివాడు”[k] అని
అన్నాడు. 71 నిజానికి ఆయన, సీమోను
ఇస్కరియోతు కుమారుడైన యూదా గురించి
ఆ మాట అన్నాడు. అతను ఆ పన్నెండుమం
దిలో ఒకడైనప్పటికీ, ఆ తర్వాత యేసును అప్ప
గించాడు.[l]

6:67 *పదకోశం చూడండి. 6:70 *అపవాది కోసం ఉపయోగించబడిన గ్రీకు పదం, ఇతరుల మంచి పేరును పాడుచేసే వ్యక్తిని సూచిస్తుంది.

**6వ అధ్యా.**

a యోహా 3:13; యోహా 6:38; యోహా 8:23; అపొ 1:9
b గల 6:8
c ద్వితీ 8:3; మత్త 4:4
d మత్త 9:3, 4; యోహా 2:24, 25; యోహా 13:11
e యోహా 6:44
f లూకా 9:62
g మత్త 16:16; మార్కు 8:29
h యోహా 6:63; యోహా 17:3
i లూకా 9:20
j లూకా 6:13
k లూకా 22:3; యోహా 13:18
l మత్త 26:14, 15; యోహా 12:4

**2వ వరుస**

**7వ అధ్యా.**

a యోహా 5:18
b లేవీ 23:34
c మత్త 12:46; మార్కు 6:3; లూకా 8:19; యోహా 2:12; అపొ 1:14; గల 1:19
d మార్కు 3:21
e యోహా 2:4; యోహా 7:30
f యోహా 3:19; యోహా 15:19
g యోహా 8:20
h యోహా 9:16
i యోహా 9:22; యోహా 12:42; యోహా 19:38

**7** తర్వాత, యేసు గలిలయలోనే తిరుగుతూ
ప్రకటించాడు. యూదులు ఆయన్ని చంప
డానికి ప్రయత్నిస్తుండడం వల్ల ఆయన
యూదయలో ప్రకటించడానికి ఇష్టపడలేదు.[a]
2 అయితే, యూదుల గుడారాల* పండుగ[b] దగ్గ
రపడింది. 3 కాబట్టి ఆయన తమ్ముళ్లు[c] ఆయ
నతో ఇలా అన్నారు: “నువ్వు ఇక్కడి నుండి
బయల్దేరి యూదయకు వెళ్లు, అప్పుడు నువ్వు
చేస్తున్న పనుల్ని నీ శిష్యులు కూడా చూడగలు
గుతారు. 4 అందరూ తనను తెలుసుకోవాలని
కోరుకునే వ్యక్తి ఏ పనినీ రహస్యంగా చేయడు.
నువ్వు ఈ పనులు చేస్తున్నావు కదా, నిన్ను
నువ్వు లోకానికి చూపించుకో.” 5 నిజానికి
ఆయన తమ్ముళ్లు ఆయనమీద విశ్వాసం ఉంచ
లేదు.[d] 6 అప్పుడు యేసు వాళ్లతో ఇలా
అన్నాడు: “నా సమయం ఇంకా రాలేదు,[e] కానీ
మీకైతే ఏ సమయమైనా సరైనదే. 7 లోకం
మిమ్మల్ని ద్వేషించడానికి ఏ కారణమూ లేదు.
అయితే లోకం నన్ను ద్వేషిస్తుంది, ఎందుకంటే
దాని పనులు చెడ్డగా ఉన్నాయని నేను సాక్ష్య
మిస్తున్నాను.[f] 8 మీరు పండుగకి వెళ్లండి.
నేను ఇప్పుడే రావట్లేదు, నా సమయం ఇంకా
రాలేదు.”[g] 9 ఆయన వాళ్లకు ఈ విషయాలు
చెప్పిన తర్వాత గలిలయలోనే ఉండిపోయాడు.

10 అయితే ఆయన తమ్ముళ్లు పండుగకి వెళ్లిన
తర్వాత, ఆయన కూడా రహస్యంగా పండుగకి
వెళ్లాడు. 11 పండుగలో యూదులు, “ఆయన
ఎక్కడున్నాడు?” అంటూ ఆయన కోసం వెదకడం
మొదలుపెట్టారు. 12 చాలామంది ఆయన
గురించి రహస్యంగా మాట్లాడుకున్నారు. కొంత
మంది, “ఆయన మంచివాడు” అని అంటే ఇంకొం
తమంది, “ఆయన మంచివాడు కాదు, ప్రజల్ని
మోసం చేస్తున్నాడు” అన్నారు.[h] 13 అయితే
యూదులకు భయపడి ఎవ్వరూ ఆయన గురించి
బయటికి మాట్లాడేవాళ్లు కాదు.[i]

14 పండుగ సగం అయిపోయాక యేసు
ఆలయంలోకి వెళ్లి బోధించడం మొదలుపెట్టాడు.
15 అప్పుడు యూదులు ఎంతో ఆశ్చర్య
పోయి, “పాఠశాలల్లో* చదువుకోని ఈయ

7:2 *లేదా “పర్ణశాలల.” 7:15 *అంటే, రబ్బీల పాఠశాలల్లో.

నకు లేఖనాలు* ఇంత బాగా ఎలా తెలుసు?”[a]
అన్నారు.[b] 16 దానికి యేసు ఇలా అన్నాడు:
“నేను బోధించే బోధ నాది కాదు, నన్ను పంపిన
వ్యక్తిదే.[c] 17 ఎవరైనా దేవుని ఇష్టాన్ని చేయా
లని కోరుకుంటే, నేను చేసే బోధ దేవుని నుండి
వచ్చిందో, నా అంతట నేనే బోధిస్తున్నానో అతనికి
తెలుస్తుంది.[d] 18 సొంత ఆలోచనల్ని బోధించే
ప్రతీ వ్యక్తి సొంత మహిమ కోసం చూసుకుం
టాడు. అయితే తనను పంపిన వ్యక్తికి మహిమ
తేవాలని కోరుకునే వ్యక్తి[e] సత్యవంతుడు, అత
నిలో ఏ అబద్ధమూ లేదు. 19 మోషే మీకు
ధర్మశాస్త్రం ఇచ్చాడు[f] కదా? కానీ మీలో
ఒక్కరు కూడా దాన్ని పాటించట్లేదు. మీరెం
దుకు నన్ను చంపాలని చూస్తున్నారు?”[g]
20 అప్పుడు ఆ ప్రజలు, “నీకు చెడ్డదూత*
పట్టాడు. నిన్ను ఎవరు చంపాలని చూస్తున్నారు?”
అన్నారు. 21 దానికి యేసు వాళ్లతో ఇలా
అన్నాడు: “నేను చేసిన* ఒక్క పనికి మీరం
దరూ ఆశ్చర్యపోతున్నారు. 22 దీని గురించి
ఆలోచించండి: మోషే మీకు సున్నతి గురిం
చిన నియమం ఇచ్చాడు[h] (నిజానికి అది మోషే
కాలంలో కాదు అతని పూర్వీకుల కాలంలోనే
వచ్చింది).[i] విశ్రాంతి రోజున మీరు ఒక వ్యక్తికి
సున్నతి చేస్తారు. 23 మోషే ధర్మశాస్త్రాన్ని
మీరకూడదని ఒక వ్యక్తి విశ్రాంతి రోజున సున్నతి
పొందుతాడు కదా, అలాంటిది నేను విశ్రాంతి
రోజున ఒక వ్యక్తిని పూర్తిగా బాగుచేశానని[j]
నామీద ఎందుకు కోపంతో మండిపడుతున్నారు?
24 పైకి కనిపించే వాటిని బట్టి తీర్పు తీర్చకండి,
న్యాయంగా తీర్పు తీర్చండి.”[k]

25 అప్పుడు కొంతమంది యెరూషలేము నివా
సులు ఇలా చెప్పుకోవడం మొదలుపెట్టారు:
“వాళ్లు చంపాలని చూస్తున్నది ఈయన్నే కదా?[l]
26 అయినా చూడండి! ఈయన అందరిముందు
మాట్లాడుతున్నా వాళ్లు ఈయన్ని ఏమీ అనట్లేదు.
ఈయనే క్రీస్తు అని మన నాయకులకు నిజంగా
తెలిసిపోయిందా ఏంటి? 27 ఈయన ఎక్కడి
నుండి వచ్చాడో మనకు తెలుసు;[m] అయితే క్రీస్తు
వచ్చినప్పుడు ఆయన ఎక్కడి నుండి వస్తాడో ఎవ
రికీ తెలీదు.” 28 యేసు ఆలయంలో బోధిస్తూ
బిగ్గరగా ఇలా అన్నాడు: “నేను ఎవర్నో, ఎక్కడి
నుండి వచ్చానో మీకు తెలుసు. నా అంతట నేనే
రాలేదు.[a] నన్ను పంపిన వ్యక్తి నిజమైనవాడు,*
ఆయన మీకు తెలీదు.[b] 29 కానీ నాకు
ఆయన తెలుసు,[c] ఎందుకంటే నేను ఆయన
దగ్గర నుండి* వచ్చాను; ఆయనే నన్ను పంపిం
చాడు.” 30 అప్పుడు వాళ్లు ఆయన్ని పట్టుకో
వాలని చూశారు,[d] కానీ ఎవ్వరూ ఆయనమీద
చెయ్యి వేయలేకపోయారు. ఎందుకంటే ఆయన
సమయం ఇంకా రాలేదు.[e] 31 అయినా
ప్రజల్లో చాలామంది ఆయనమీద విశ్వాసం
ఉంచారు.[f] వాళ్లు, “క్రీస్తు వచ్చినప్పుడు, ఈయన
చేసిన అద్భుతాల కన్నా ఎక్కువ అద్భుతాలు
చేస్తాడా?” అని అనుకున్నారు.

32 ప్రజలు యేసు గురించి ఇలా రహస్యంగా
మాట్లాడుకుంటున్నారని పరిసయ్యులు విన్నారు,
దాంతో ముఖ్య యాజకులు, పరిసయ్యులు
ఆయన్ని పట్టుకోవడానికి* భటుల్ని పంపిం
చారు. 33 అప్పుడు యేసు ఇలా అన్నాడు:
“నేను ఇంకా కొంతకాలమే మీతో ఉంటాను,
తర్వాత నన్ను పంపిన తండ్రి దగ్గరికి వెళ్లిపో
తాను.[g] 34 మీరు నాకోసం వెదుకుతారు కానీ
నన్ను కనుక్కోలేరు, నేను వెళ్లే చోటికి మీరు
రాలేరు.”[h] 35 దాంతో యూదులు తమలో
తాము ఇలా అనుకున్నారు: “మనం కనుక్కో
కుండా ఉండేలా ఈయన ఎక్కడికి వెళ్లాలనుకుం
టున్నాడు? గ్రీసు దేశస్థుల మధ్య చెదిరిపోయిన
యూదుల దగ్గరికి వెళ్లి గ్రీసువాళ్లకు ప్రకటించా
లని అనుకుంటున్నాడా? 36 ‘మీరు నాకోసం
వెదుకుతారు కానీ నన్ను కనుక్కోలేరు, నేను వెళ్లే
చోటికి మీరు రాలేరు’ అని అనడంలో ఈయన
ఉద్దేశం ఏంటి?”

37 పండుగలో చివరి రోజు మిగతా రోజుల
కన్నా చాలా ముఖ్యమైనది.[i] ఆ రోజున యేసు
నిలబడి బిగ్గరగా ఇలా అన్నాడు: “ఎవరి
కైనా దాహంగా ఉంటే, నా దగ్గరికి రావాలి.
నేను అతనికి నీళ్లు ఇస్తాను.[j] 38 ఎవరైనా
నామీద విశ్వాసం ఉంచితే, లేఖనం చెప్తున్నట్టుగా

**7వ అధ్యా.**
a లూకా 4:16, 17
b మత్త 13:54; మార్కు 6:2; లూకా 2:46, 47; అపో 4:13
c యోహా 8:28; యోహా 12:49; యోహా 14:10
d యోహా 8:47
e యోహా 5:41; యోహా 8:50
f నిర్గ 24:3
g మత్త 12:14; మార్కు 3:6
h లేవీ 12:2, 3
i ఆది 17:9, 10
j యోహా 5:8, 9
k యెష 11:3, 4; మత్త 23:23
l యోహా 5:18
m మత్త 13:55

**2వ వరుస**
a యోహా 8:42
b యోహా 8:54, 55
c మత్త 11:27; యోహా 1:18; యోహా 10:14
d మార్కు 11:18; లూకా 19:47
e యోహా 8:20
f యోహా 2:23; యోహా 8:30; యోహా 10:40, 42; యోహా 11:45
g యోహా 13:33; యోహా 16:16
h యోహా 8:21, 22
i యోహా 7:2
j యోహా 4:14; యోహా 6:35

7:15 *అక్ష., “రాతలు.” 7:20 *పదకోశం చూడండి. 7:21 *లేదా “విశ్రాంతి రోజున చేసిన.”

7:28 *లేదా “నిజంగా ఉన్నాడు.” 7:29 *లేదా “ప్రతినిధిగా.” 7:32 *లేదా “బంధించడానికి.”

‘అతని హృదయంలో నుండి జీవజలాల
ధారలు ప్రవహిస్తాయి.’ ”[a] **39** అయితే, తన
మీద విశ్వాసం ఉంచేవాళ్లు పొందబోతున్న పవిత్ర
శక్తి గురించి యేసు ఆ మాట చెప్పాడు.
అప్పటికి వాళ్లు ఇంకా పవిత్రశక్తిని పొందలేదు,[b]
ఎందుకంటే యేసు ఇంకా మహిమపర్చబడలేదు.[c]
**40** ఆ మాటలు విన్నప్పుడు ప్రజల్లో కొంతమంది,
“రావాల్సిన ఆ ప్రవక్త నిజంగా ఈయనే” అని
అనడం మొదలుపెట్టారు.[d] **41** కొంతమంది,
“ఈయనే క్రీస్తు”[e] అని అన్నారు. కానీ ఇంకొంత
మంది ఇలా అన్నారు: “క్రీస్తు గలిలయ నుండి
రాడు కదా?[f] **42** క్రీస్తు దావీదు వంశంలో పుడ
తాడనీ,[g] దావీదు ఊరైన బేత్లెహేము[h] నుండే
వస్తాడనీ లేఖనం చెప్పట్లేదా?” **43** దాంతో
ఆయన గురించి ప్రజల్లో అభిప్రాయభేదం
తలెత్తింది. **44** అయితే కొంతమంది ఆయన్ని
పట్టుకోవాలని* అనుకున్నారు, కానీ ఎవ్వరూ
ఆయనమీద చెయ్యి వేయలేకపోయారు.

**45** ఆ భటులు ముఖ్య యాజకుల దగ్గరికి,
పరిసయ్యుల దగ్గరికి తిరిగెళ్లినప్పుడు వాళ్లు,
“మీరు ఆయన్ని ఎందుకు తీసుకురాలేదు?” అని
అడిగారు. **46** దానికి ఆ భటులు, “ఇప్పటి
వరకు ఎవ్వరూ అలా మాట్లాడలేదు”[i] అని
చెప్పారు. **47** అప్పుడు పరిసయ్యులు వాళ్లతో
ఇలా అన్నారు: “మీరు కూడా మోసపోయారా
ఏంటి? **48** నాయకుల్లో, పరిసయ్యుల్లో ఒక్క
రైనా ఆయనమీద విశ్వాసం ఉంచారా, లేదు
కదా?[j] **49** అయితే ధర్మశాస్త్రం తెలియని
ఈ ప్రజలు శపించబడిన వాళ్లు.” **50** ఆ
పరిసయ్యుల్లో, అంతకుముందు యేసు దగ్గ
రికి వచ్చిన నీకొదేము కూడా ఉన్నాడు. అతను
వాళ్లతో ఇలా అన్నాడు: **51** “మన ధర్మశాస్త్రం
ప్రకారం, ముందు ఒక వ్యక్తి చెప్పేది విని, అతను
ఏంచేస్తున్నాడో తెలుసుకోకుండా అతనికి తీర్పు
తీర్చలేం కదా?”[k] **52** దానికి వాళ్లు అతనితో,
“నువ్వు కూడా గలిలయ నుండే వచ్చావా ఏంటి?
లేఖనాల్ని పరిశీలించి చూడు, గలిలయలో
నుండి ఏ ప్రవక్తా రాదు” అన్నారు.*

**7:44** *లేదా “బంధించాలని.” **7:52** *ఎన్నో ముఖ్యమైన ప్రాచీన అధికారిక రాతప్రతుల్లో యోహాను 7:53–8:11 వచనాలు లేవు.

**7వ అధ్యా.**
a నిర్గ 17:6; సం 20:8; యోహా 4:14
b యోవే 2:28; యోహా 16:7; అపొ 2:17
c యోహా 12:16; యోహా 13:31, 32; 1తి 3:16
d ద్వితీ 18:18
e యోహా 4:40, 42
f యోహా 1:46
g 2ది 13:5; కీర్త 89:3, 4; కీర్త 132:11; యిర్మీ 23:5
h 1స 16:1; మీకా 5:2; లూకా 2:4
i మత్త 7:28, 29
j యోహా 12:42; అపొ 6:7
k ద్వితీ 1:16, 17

**2వ వరుస**

**8వ అధ్యా.**
a యెష 9:2; యెష 49:6; మత్త 4:16; యోహా 1:5; యోహా 12:35
b యోహా 12:46; 1పే 2:9; 1యో 2:8
c యోహా 7:28; యోహా 13:3; యోహా 16:28
d యోహా 14:10
e ద్వితీ 17:6; ద్వితీ 19:15
f యోహా 5:37; 2పే 1:17; 1యో 5:9
g యోహా 16:3
h మత్త 11:27; యోహా 14:7
i మార్కు 12:41
j యోహా 8:24
k యోహా 7:34; యోహా 13:33
l యోహా 3:31; యోహా 16:28

# 8
**12** అప్పుడు యేసు వాళ్లతో మళ్లీ ఇలా
అన్నాడు: “నేను లోకానికి వెలుగును.[a]
నన్ను అనుసరించేవాళ్లు చీకట్లో నడవనే నడ
వరు, కానీ జీవాన్నిచ్చే వెలుగు[b] వాళ్ల దగ్గర
ఉంటుంది.” **13** అందుకు పరిసయ్యులు, “నీ
గురించి నువ్వే సాక్ష్యం చెప్పుకుంటున్నావు.
నీ సాక్ష్యం చెల్లదు” అని ఆయనతో అన్నారు.
**14** అప్పుడు యేసు ఇలా అన్నాడు: “నా గురించి
నేనే సాక్ష్యం చెప్పుకున్నా, నా సాక్ష్యం చెల్లు
తుంది. ఎందుకంటే నేను ఎక్కడి నుండి
వచ్చానో, ఎక్కడికి వెళ్తున్నానో నాకు తెలుసు.[c]
మీకు మాత్రం నేను ఎక్కడి నుండి వచ్చానో,
ఎక్కడికి వెళ్తున్నానో తెలీదు. **15** మీరు మను
షుల ఆలోచన* ప్రకారం తీర్పు తీరుస్తారు; నేను
అసలు ఎవ్వరికీ తీర్పు తీర్చను. **16** ఒకవేళ
నేను తీర్పు తీర్చినా, నా తీర్పు సరైనదే. ఎందు
కంటే నేను ఒంటరిగా లేను, నన్ను పంపించిన
తండ్రి నాకు తోడుగా ఉన్నాడు.[d] **17** ‘ఇద్దరు
మనుషుల సాక్ష్యం చెల్లుతుంది’ అని మీ
ధర్మశాస్త్రంలో కూడా రాయబడివుంది కదా.[e]
**18** నా గురించి నేను సాక్ష్యమిస్తున్నాను, నన్ను
పంపిన తండ్రి కూడా నా గురించి సాక్ష్య
మిస్తున్నాడు.”[f] **19** అప్పుడు వాళ్లు, “నీ తండ్రి
ఎక్కడ ఉన్నాడు?” అని ఆయన్ని అడిగారు.
అందుకు యేసు ఇలా అన్నాడు: “మీకు నేను
తెలీదు, నా తండ్రి తెలీదు.[g] మీకు నేనెవరో
తెలిసి ఉంటే, నా తండ్రి ఎవరో కూడా తెలి
సుండేది.”[h] **20** ఆయన ఆలయంలో బోధిస్తు
న్నప్పుడు, కానుకలు వేసే చోట ఆ మాటలు
అన్నాడు.[i] కానీ ఎవ్వరూ ఆయన్ని పట్టుకోలేదు,
ఎందుకంటే ఆయన సమయం ఇంకా రాలేదు.

**21** ఆయన వాళ్లతో మళ్లీ ఇలా అన్నాడు: “నేను
వెళ్లిపోతున్నాను, మీరు నాకోసం వెదుకుతారు;
అయినా మీరు మీ పాపంలోనే చనిపోతారు.[j] నేను
వెళ్లే చోటికి మీరు రాలేరు.”[k] **22** అప్పుడు
యూదులు, “ ‘నేను వెళ్లే చోటికి మీరు రాలేరు’
అని అంటున్నాడు, ఆత్మహత్య చేసుకుంటాడా
ఏంటి?” అని చెప్పుకున్నారు. **23** ఆయన
వాళ్లతో ఇంకా ఇలా అన్నాడు: “మీరు కింద
నుండి వచ్చారు, నేను పై నుండి వచ్చాను.[l] మీరు
ఈ లోకం వాళ్లు, నేను ఈ లోకం వాణ్ణి కాదు.

**8:15** *లేదా “ప్రమాణాల.”

24 అందుకే, మీరు మీ పాపంలోనే చనిపోతా
రని నేను అన్నాను. ఎందుకంటే, రావాల్సిన వాణ్ణి
నేనే అని మీరు నమ్మకపోతే మీరు మీ
పాపంలోనే చనిపోతారు.” 25 అప్పుడు వాళ్లు,
“నువ్వు ఎవరు?” అని ఆయన్ని అడిగారు.
అందుకు యేసు ఇలా అన్నాడు: “అసలు నేను
ఇప్పటిదాకా మీతో ఎందుకు మాట్లాడుతున్నాను?
26 మీ గురించి మాట్లాడడానికి, తీర్పు తీర్చ
డానికి నా దగ్గర చాలా విషయాలు ఉన్నాయి.
నిజం చెప్పాలంటే, నన్ను పంపించిన వ్యక్తి సత్య
వంతుడు. నేను ఆయన దగ్గర విన్న విషయాలే
లోకంలో మాట్లాడుతున్నాను.”[a] 27 ఆయన
మాట్లాడుతున్నది తండ్రి గురించి అని వాళ్లకు
అర్థం కాలేదు. 28 అప్పుడు యేసు ఇలా
అన్నాడు: “మీరు మానవ కుమారుణ్ణి కొయ్యకు
వేలాడదీసిన తర్వాత[b] నేనే ఆయన్ని అని,[c]
నా అంతట నేనే ఏమీ చేయనని మీరు
తెలుసుకుంటారు.[d] తండ్రి నాకు నేర్పించిన
వాటినే నేను మాట్లాడుతున్నాను. 29 నన్ను
పంపించిన వ్యక్తి నాకు తోడుగా ఉన్నాడు. నేను
ఎప్పుడూ ఆయనకు ఇష్టమైన పనులే చేస్తాను,[e]
కాబట్టి ఆయన నన్ను ఒంటరిగా విడిచిపెట్ట
లేదు.” 30 ఆయన ఈ విషయాలు మాట్లాడు
తున్నప్పుడు చాలామంది ఆయన మీద విశ్వాసం
ఉంచారు.

31 తన మీద నమ్మకం ఉంచిన యూదు
లతో యేసు ఇంకా ఇలా అన్నాడు: “మీరు
ఎప్పుడూ నా బోధలు పాటిస్తూ ఉంటే,*
మీరు నిజంగా నా శిష్యులు. 32 అంతేకాదు,
మీరు సత్యాన్ని తెలుసుకుంటారు,[f] ఆ
సత్యం మిమ్మల్ని స్వతంత్రుల్ని* చేస్తుంది.”[g]
33 అప్పుడు కొందరు ఇలా అన్నారు: “మేము
అబ్రాహాము పిల్లలం, మేము ఎప్పుడూ
ఎవ్వరికీ దాసులుగా ఉండలేదు. అలాంటప్పుడు
నువ్వు, ‘మీరు స్వతంత్రులౌతారు’ అని ఎలా
అంటున్నావు?” 34 అప్పుడు యేసు వాళ్లతో
ఇలా అన్నాడు: “నేను చాలా ఖచ్చితంగా
మీతో చెప్తున్నాను, పాపం చేసే ప్రతీ వ్యక్తి పాపా
నికి దాసుడు.[h] 35 అంతేకాదు, దాసుడు తన
యజమాని ఇంట్లో శాశ్వతంగా ఉండిపోడు;
కుమారుడు మాత్రం ఉంటాడు. 36 కాబట్టి
కుమారుడు మిమ్మల్ని విడుదల చేస్తే, మీరు
నిజంగా స్వతంత్రులౌతారు. 37 మీరు అబ్రా
హాము పిల్లలని నాకు తెలుసు. అయినా
మీరు నన్ను చంపాలని చూస్తున్నారు, ఎందుకంటే
మీరు నా బోధల్ని అంగీకరించట్లేదు. 38 నేను
నా తండ్రి దగ్గర చూసిన విషయాలే మాట్లాడు
తున్నాను.[a] కానీ మీరు మీ తండ్రి దగ్గర విన్న
వాటిని చేస్తున్నారు.” 39 అందుకు వాళ్లు,
“మా తండ్రి అబ్రాహాము” అన్నారు. అప్పుడు
యేసు ఇలా అన్నాడు: “మీరు అబ్రాహాము పిల్ల
లైతే,[b] అబ్రాహాము చేసిన పనులే చేస్తూ ఉండే
వాళ్లు. 40 కానీ ఇప్పుడు మీరు, దేవుని దగ్గర
విన్న సత్యాన్ని మీకు చెప్పిన నన్ను[c] చంపా
లని చూస్తున్నారు. అబ్రాహాము ఎప్పటికీ అలా
చేసేవాడు కాదు. 41 మీరు మీ తండ్రి పనులే
చేస్తున్నారు.” అప్పుడు వాళ్లు, “మేము అక్రమ
సంతానం* కాదు. మాకు ఒక్కడే తండ్రి ఉన్నాడు,
ఆయనే దేవుడు” అన్నారు.

42 యేసు వాళ్లతో ఇలా అన్నాడు: “దేవుడే
మీ తండ్రి అయితే మీరు నన్ను ప్రేమించేవాళ్లు.[d]
ఎందుకంటే నేను దేవుని దగ్గర నుండి
వచ్చాను, ఆయన వల్లే ఇక్కడ ఉన్నాను. నా
అంతట నేనే రాలేదు, ఆయనే నన్ను
పంపించాడు.[e] 43 మీకు నా బోధను అంగీ
కరించడం ఇష్టంలేదు, అందుకే నా మాటలు
మీకు అర్థం కావట్లేదు. 44 మీ తండ్రి అప
వాది. మీరు మీ తండ్రి కోరికల్నే నెరవేర్చా
లని కోరుకుంటున్నారు.[f] మొదటి నుండి అతను
హంతకుడు.[g] అతను సత్యంలో స్థిరంగా నిలబ
డలేదు, ఎందుకంటే అతనిలో సత్యం లేదు.
అతను అబద్ధం చెప్పేటప్పుడు తన స్వభావం
ప్రకారమే మాట్లాడతాడు; ఎందుకంటే అతను
అబద్ధాలకోరు, అబద్ధానికి తండ్రి.[h] 45 కానీ
నేను నిజం మాట్లాడుతున్నాను, కాబట్టి మీరు
నన్ను నమ్మట్లేదు. 46 నేను పాపం చేశానని
మీలో ఎవరైనా నిరూపించగలరా? నేను నిజం
మాట్లాడుతుంటే మీరెందుకు నన్ను నమ్మట్లేదు?
47 దేవునికి చెందిన వ్యక్తి దేవుని మాటలు
వింటాడు.[i] కానీ మీరు దేవునికి చెందినవాళ్లు
కాదు కాబట్టే నా మాటలు వినట్లేదు.”[j]

**8వ అధ్యా.**
a యోహా 18:19, 20
b సం 21:8, 9; దాని 7:13; మత్త 26:64; యోహా 3:14; యోహా 12:32, 33; గల 3:13
c మత్త 27:54
d యోహా 5:19, 30
e యోహా 4:34; యోహా 14:10; హెబ్రీ 1:9
f యోహా 17:17; యోహా 18:37
g రోమా 6:14, 22; యాకో 1:25
h రోమా 6:6, 16; రోమా 7:14

**2వ వరుస**
a యోహా 5:19
b రోమా 2:28, 29; రోమా 9:7, 8; గల 3:7, 29
c యోహా 8:26
d యోహా 16:27; 1యో 5:1
e యోహా 3:16; యోహా 5:19, 30
f ఆది 3:15
g 1యో 3:8
h ఆది 3:4; 2కొ 11:3; ప్రక 12:9
i యోహా 18:37
j యోహా 10:26; 1యో 4:6

**8:31** *అక్ష., “నా వాక్యంలో నిలిచివుంటేనే.” **8:32** *లేదా “విడుదల.”

**8:41** *అక్ష., “లైంగిక పాపాల వల్ల పుట్టిన సంతానం.” గ్రీకులో పోర్నియా. పదకోశం చూడండి.

**48** అప్పుడు యూదులు యేసుతో, “ ‘నువ్వు
సమరయుడివి,[a] నీకు చెడ్డదూత* పట్టాడు’[b] అని
మేము అన్న మాట నిజం కాదా?” అన్నారు.
**49** అప్పుడు యేసు ఇలా అన్నాడు: “నాకు చెడ్డ
దూత పట్టలేదు కానీ నేను నా తండ్రిని ఘన
పరుస్తున్నాను, మీరు నన్ను అవమానిస్తున్నారు.
**50** నేను నాకు మహిమ రావాలని కోరుకో
వట్లేదు;[c] నాకు మహిమ రావాలని కోరుకునే
వ్యక్తి వేరే ఉన్నాడు; తీర్పు తీర్చేది ఆయనే.
**51** నేను చాలా ఖచ్చితంగా మీతో చెప్తున్నాను,
ఎవరైనా నా మాటలు పాటిస్తే అతను ఎప్పటికీ
చనిపోడు.”[d] **52** అప్పుడు యూదులు ఆయ
నతో ఇలా అన్నారు: “నీకు చెడ్డదూత పట్టా
డని మాకు ఇప్పుడు అర్థమైంది. అబ్రాహాము
చనిపోయాడు, ప్రవక్తలు కూడా చనిపోయారు.
నువ్వేమో, ‘ఎవరైనా నా మాటలు పాటిస్తే అతను
ఎప్పటికీ చనిపోడు’ అంటున్నావు. **53** నువ్వు
మా తండ్రైన అబ్రాహాము కన్నా గొప్పవాడివా?
అతను చనిపోయాడు, ప్రవక్తలు కూడా చనిపో
యారు. ఇంతకీ నువ్వు ఎవరు?” **54** దానికి
యేసు ఇలా అన్నాడు: “నన్ను నేనే మహిమ
పర్చుకుంటే, నా మహిమకు అర్థంలేదు. నా తండ్రే
నన్ను మహిమపరుస్తున్నాడు,[e] ఆయన్నే మీరు
మీ దేవుడని చెప్పుకుంటున్నారు. **55** అయినా
మీరు ఆయన్ని తెలుసుకోలేదు,[f] కానీ నాకు
ఆయన తెలుసు.[g] ఒకవేళ ఆయన నాకు తెలీదని
నేను చెప్తే, మీలాగే నేను కూడా అబద్ధాలకోరును
అవుతాను. కానీ ఆయన నాకు తెలుసు, ఆయన
వాక్యాన్ని నేను పాటిస్తున్నాను. **56** మీ తండ్రి
అబ్రాహాము నా రోజును చూస్తాననే ఆశతో
చాలా సంతోషించాడు. అతను దాన్ని చూశాడు,
సంతోషించాడు.”[h] **57** అప్పుడు యూదులు
ఆయనతో, “నీకు 50 ఏళ్లు కూడా లేవు,
నువ్వు అబ్రాహామును చూశావా?” అన్నారు.
**58** యేసు వాళ్లతో, “నేను చాలా ఖచ్చితంగా
మీతో చెప్తున్నాను, అబ్రాహాము పుట్టకముందే
నేను ఉన్నాను”[i] అన్నాడు. **59** దాంతో వాళ్లు
ఆయన మీద విసరడానికి రాళ్లు తీసుకున్నారు.
కానీ యేసు దాక్కొని, ఆలయంలో నుండి బయ
టికి వెళ్లిపోయాడు.

8:48 *పదకోశం చూడండి.

**8వ అధ్యా.**

a యోహా 4:9
b మత్త 12:24; యోహా 7:20; యోహా 10:20
c యోహా 5:41; యోహా 7:18
d యోహా 5:24; యోహా 11:25, 26; 1కొ 15:54; ప్రక 20:6
e యోహా 5:41; యోహా 13:31, 32; అపొ 3:13
f యోహా 7:28
g యోహా 7:29
h మత్త 13:17; హెబ్రీ 11:13
i సామె 8:22; యోహా 17:5; ఫిలి 2:6, 7; కొలొ 1:15-17

**2వ వరుస**

**9వ అధ్యా.**

a యోహా 1:38
b యోహా 11:2-4
c యోహా 4:34; యోహా 11:9
d యెష 49:6; యెష 61:1; యోహా 1:5; యోహా 8:12
e మార్కు 8:23
f 2రా 5:10, 14
g యోహా 9:7
h యోహా 9:6
i లూకా 13:14; యోహా 5:8, 9

**9** యేసు దారిలో వెళ్తున్నప్పుడు, పుట్టు
కతోనే గుడ్డివాడైన ఒక వ్యక్తిని చూశాడు.
**2** అప్పుడు శిష్యులు ఆయన్ని, “రబ్బీ,[a]
ఎవరు పాపం చేయడం వల్ల ఇతను గుడ్డివా
డిగా పుట్టాడు? ఇతనా, ఇతని తల్లిదండ్రులా?”
అని అడిగారు. **3** యేసు ఇలా జవాబిచ్చాడు:
“ఇతను పాపం చేయడం వల్లో, ఇతని తల్లి
దండ్రులు పాపం చేయడం వల్లో ఇతను గుడ్డి
వాడిగా పుట్టలేదు. కానీ ఇతని ద్వారా ప్రజలు
దేవుని పనులు చూడగలిగేలా ఇది అవకాశం
కల్పించింది.[b] **4** మనం పగటిపూట నన్ను
పంపించిన తండ్రి పనులు చేయాలి.[c] రాత్రి
రాబోతుంది, అప్పుడు ఎవ్వరూ పనిచేయలేరు.
**5** నేను లోకంలో ఉన్నంతకాలం నేనే లోకానికి
వెలుగును.”[d] **6** యేసు ఈ మాటలు చెప్పాక,
నేలమీద ఉమ్మి వేసి దానితో బురద చేసి, దాన్ని
అతని కళ్ల మీద పూశాడు.[e] **7** తర్వాత అత
నితో, “వెళ్లి, సిలోయము (ఆ మాటను అనువ
దిస్తే, “పంపబడిన” అని అర్థం) కోనేరులో
కడుక్కో” అని చెప్పాడు. అతను వెళ్లి కడుక్కొని
చూపుతో తిరిగొచ్చాడు.[f]

**8** అప్పుడు ఇరుగుపొరుగువాళ్లు, అంతకు
ముందు అతను అడుక్కోవడం చూసినవాళ్లు,
“ఇతను అడుక్కునేవాడు కదా?” అని మాట్లా
డుకున్నారు. **9** “అవును, అతనే” అని కొంత
మంది, “అతను కాదు, అతనిలా ఉన్నాడంతే” అని
ఇంకొంతమంది అన్నారు. అతను మాత్రం, “నేను
అతన్నే” అని అంటూ ఉన్నాడు. **10** అప్పుడు
వాళ్లు, “మరి నీకు చూపు ఎలా వచ్చింది?” అని
అతన్ని అడిగారు. **11** దానికి అతను, “యేసు
అనే ఒకాయన బురద చేసి, దాన్ని నా కళ్ల మీద
పూసి, ‘సిలోయము దగ్గరికి వెళ్లి కడుక్కో’[g]
అని చెప్పాడు. నేను వెళ్లి కడుక్కున్నప్పుడు నాకు
చూపు వచ్చింది” అని చెప్పాడు. **12** అప్పుడు
వాళ్లు, “ఆయన ఎక్కడ ఉన్నాడు?” అని అడి
గారు. అతను, “నాకు తెలీదు” అని చెప్పాడు.

**13** అంతకుముందు చూపులేని ఆ వ్యక్తిని
వాళ్లు పరిసయ్యుల దగ్గరికి తీసుకెళ్లారు.
**14** యేసు బురద చేసి అతనికి చూపు తెప్పిం
చిన[h] రోజు, అనుకోకుండా విశ్రాంతి రోజు.[i]
**15** దాంతో పరిసయ్యులు కూడా అతనికి చూపు

ఎలా వచ్చిందని అడగడం మొదలుపెట్టారు.
అప్పుడు అతను, “ఆయన నా కళ్ల మీద బురద
పూశాడు. నేను కడుక్కున్నాను, చూడగలుగు
తున్నాను” అని వాళ్లకు చెప్పాడు. **16** కొంత
మంది పరిసయ్యులు, “ఈయన దేవుని దగ్గర
నుండి వచ్చినవాడు కాదు, ఎందుకంటే ఈయన
విశ్రాంతి రోజును పాటించట్లేదు”[a] అన్నారు.
ఇంకొంతమంది, “ఒక పాపి ఇలాంటి అద్భుతాలు
ఎలా చేయగలడు?”[b] అన్నారు. దాంతో వాళ్ల
మధ్య అభిప్రాయభేదం తలెత్తింది.[c] **17** వాళ్లు
మళ్లీ ఆ గుడ్డివాణ్ణి, “ఆయన చూపు తెప్పించింది
నీకే కదా, ఇంతకీ ఆయన గురించి నువ్వు ఏమం
టావు?” అని అడిగారు. అతను, “ఆయన ఒక
ప్రవక్త” అన్నాడు.

**18** అయితే ఆ యూదులు అతను ఒకప్పుడు
గుడ్డివాడని, తర్వాత అతనికి చూపు వచ్చిందని
నమ్మలేదు. కాబట్టి వాళ్లు అతని తల్లిదండ్రుల్ని
పిలిపించి, **19** “ఇతను మీ అబ్బాయేనా?
ఇతను పుట్టుకతోనే గుడ్డివాడా? మరి ఇప్పుడు
ఎలా చూడగలుగుతున్నాడు?” అని అడిగారు.
**20** అప్పుడు అతని తల్లిదండ్రులు ఇలా చెప్పారు:
“ఇతను మా అబ్బాయే, ఇతను పుట్టుక
తోనే గుడ్డివాడు. **21** అయితే ఇప్పుడు ఎలా
చూడగలుగుతున్నాడో మాకు తెలీదు, ఇతనికి
ఎవరు చూపు తెప్పించారో కూడా తెలీదు. ఇతన్నే
అడగండి. ఇతను పెద్దవాడయ్యాడు, ఇతనే సమా
ధానం చెప్పుకుంటాడు.” **22** వాళ్లు యూదు
లకు భయపడి అలా చెప్పారు.[d] ఎందుకంటే,
ఎవరైనా యేసును క్రీస్తు అని ఒప్పుకుంటే
అతన్ని సమాజమందిరం నుండి వెలివేయాలని[e]
యూదులు అప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారు.
**23** అందుకే అతని తల్లిదండ్రులు, “ఇతను పెద్ద
వాడయ్యాడు, ఇతన్నే అడగండి” అన్నారు.

**24** దాంతో యూదులు, అంతకుముందు గుడ్డి
వాడిగా ఉన్న అతన్ని మళ్లీ పిలిచి, “దేవుణ్ణి మహి
మపర్చు; ఆ మనిషి పాపాత్ముడు అని మాకు
తెలుసు” అన్నారు. **25** అప్పుడు అతను,
“ఆయన పాపాత్ముడో కాదో నాకు తెలీదు. కానీ
ఒక విషయం తెలుసు. ఒకప్పుడు నేను గుడ్డి
వాణ్ణి, ఇప్పుడు చూడగలుగుతున్నాను”
అన్నాడు. **26** అప్పుడు వాళ్లు, “ఆయన నీకు
ఏంచేశాడు? ఎలా చూపు తెప్పించాడు?”
అని అడిగారు. **27** అతను, “నేను ఇంతకు
ముందే చెప్పాను, అయినా మీరు వినలేదు.
మీరు మళ్లీ ఎందుకు వినాలనుకుంటున్నారు?
మీరు కూడా ఆయన శిష్యులు అవ్వాలనుకుం
టున్నారా ఏంటి?” అని అన్నాడు. **28** దాంతో
వాళ్లు అతన్ని చులకన చేసి మాట్లాడుతూ ఇలా
అన్నారు: “నువ్వు ఆయన శిష్యుడివి. మేము
మోషే శిష్యులం. **29** దేవుడు మోషేతో మాట్లా
డాడని మాకు తెలుసు. అయితే ఈ మనిషి ఎక్కడి
నుండి వచ్చాడో మాకు తెలీదు.” **30** అప్పుడు
అతను ఇలా అన్నాడు: “ఇది చాలా ఆశ్చర్యంగా
ఉంది. ఆయన్ని ఎవరు పంపించారో మీకు
తెలీదు, అయినా ఆయన నాకు చూపు తెప్పిం
చాడు. **31** దేవుడు పాపుల ప్రార్థన వినడని[a]
మనకు తెలుసు. ఎవరైనా దేవునికి భయప
డుతూ ఆయన ఇష్టాన్ని చేస్తే, అతని ప్రార్థన
దేవుడు వింటాడు.[b] **32** పుట్టుకతోనే గుడ్డివా
డైన వ్యక్తికి ఎవరైనా చూపు తెప్పించినట్టు
ప్రాచీనకాలం నుండి ఎప్పుడూ ఎవ్వరూ విన
లేదు. **33** ఆయన దేవుని దగ్గర నుండి రాక
పోయుంటే ఏమీ చేయలేడు.”[c] **34** అప్పుడు
వాళ్లు అతనితో, “నువ్వు పుట్టుకతోనే పాపివి,
నువ్వు మాకు బోధిస్తున్నావా?” అంటూ అతన్ని
గెంటేశారు.[d]

**35** వాళ్లు అతన్ని గెంటేశారని యేసు విని,
అతను కనిపించినప్పుడు, “నువ్వు మానవ
కుమారుడి మీద విశ్వాసం ఉంచుతున్నావా?”
అని అడిగాడు. **36** అప్పుడతను, “అయ్యా,
నేను ఆయన మీద విశ్వాసం ఉంచడానికి ఆయన
ఎవరో నాకు చెప్పు” అన్నాడు. **37** దానికి
యేసు, “నువ్వు ఆయన్ని చూశావు, నిజా
నికి నీతో మాట్లాడుతున్నది ఆయనే” అన్నాడు.
**38** అప్పుడతను, “ప్రభువా, నేను ఆయనమీద
విశ్వాసం ఉంచుతున్నాను” అంటూ యేసుకు
వంగి నమస్కారం చేశాడు. **39** అప్పుడు
యేసు, “ఈ తీర్పు కోసమే, అంటే చూడలేని
వాళ్లు చూడగలిగేలా,[e] చూడగలిగేవాళ్లు గుడ్డి
వాళ్లయ్యేలా[f] నేను ఈ లోకంలోకి వచ్చాను”
అన్నాడు. **40** అక్కడున్న పరిసయ్యులు ఆ
మాటలు విని, “మేము కూడా గుడ్డివాళ్లమా?”
అని అన్నారు. **41** అందుకు యేసు, “మీరు

**9వ అధ్యా.**
a నిర్గ 20:9, 10
b యోహా 3:2
c లూకా 12:51; యోహా 7:12, 43; యోహా 10:19
d యోహా 7:13; యోహా 19:38
e యోహా 12:42; యోహా 16:2

**2వ వరుస**
a కీర్త 66:18; సామె 28:9; యెష 1:15
b కీర్త 34:15; సామె 15:29
c యోహా 5:36
d యోహా 9:22; యోహా 16:2
e లూకా 4:18; యోహా 12:46
f మత్త 11:25; మత్త 13:13; యోహా 3:19

గుడ్డివాళ్లు అయ్యుంటే, మీరు దోషులు కాకపో
యేవాళ్లు. కానీ మీరు, 'మేము చూస్తున్నాం' అని
చెప్పుకుంటున్నారు కాబట్టి మీ పాపం మీమీదే
ఉంటుంది"[a] అన్నాడు.

**10** "నేను చాలా ఖచ్చితంగా మీతో
చెప్తున్నాను, గొర్రెల దొడ్డిలోకి ద్వారం
నుండి రాకుండా వేరే మార్గంలో ఎక్కి వచ్చేవాడు
దొంగ, దోచుకునేవాడు.[b] **2** అయితే ద్వారం
నుండి వచ్చేవాడు గొర్రెల కాపరి.[c] **3** ద్వార
పాలకుడు ఆయన కోసం తలుపు తెరుస్తాడు.[d]
గొర్రెలు ఆయన స్వరం వింటాయి.[e] ఆయన
తన సొంత గొర్రెల్ని పేరు పెట్టి పిలిచి, వాటిని
బయటికి నడిపిస్తాడు. **4** తన గొర్రెలన్నిటినీ
బయటికి తీసుకొచ్చాక, ఆయన వాటి ముందు
నడుస్తాడు. అవి ఆయన స్వరాన్ని గుర్తుపడ
తాయి కాబట్టి ఆయన వెనక వెళ్తాయి. **5** అవి
పరాయి వ్యక్తి వెనక అస్సలు వెళ్లవు కానీ అతని
దగ్గర నుండి పారిపోతాయి. ఎందుకంటే పరాయి
వాళ్ల స్వరం వాటికి తెలీదు." **6** యేసు చెప్పిన
ఈ పోలిక ఆ యూదులకు అర్థం కాలేదు.

**7** కాబట్టి యేసు మళ్లీ ఇలా అన్నాడు:
"నేను చాలా ఖచ్చితంగా మీతో చెప్తున్నాను,
గొర్రెలు వెళ్లే ద్వారాన్ని నేనే.[f] **8** నా స్థానంలో
వచ్చిన వాళ్లందరూ దొంగలు, దోచుకునేవాళ్లు;
అయితే గొర్రెలు వాళ్ల మాట వినలేదు. **9** నేనే
ద్వారాన్ని; నా ద్వారా ప్రవేశించేవాళ్లు రక్షించబ
డతారు. వాళ్లు లోపలికి వెళ్తూ, బయటికి
వస్తూ ఉంటారు, వాళ్లకు ఆహారం దొరుకుతుంది.[g]
**10** దొంగ దొంగతనం చేయడానికి, చంపడానికి,
నాశనం చేయడానికే వస్తాడు.[h] అయితే గొర్రెలు
జీవం పొందాలని, శాశ్వత జీవితం పొందాలని
నేను వచ్చాను. **11** నేను మంచి కాపరిని;[i]
మంచి కాపరి గొర్రెల కోసం తన ప్రాణం పెడ
తాడు.[j] **12** జీతగాడు కాపరి కాదు, గొర్రెలు
అతనివి కావు, కాబట్టి తోడేలు రావడం
చూసినప్పుడు అతను గొర్రెల్ని విడిచిపెట్టి పారి
పోతాడు. (అప్పుడు తోడేలు వాటిని పట్టు
కుని చెదరగొడుతుంది.) **13** అతను జీత
గాడు కాబట్టి గొర్రెల గురించి పట్టించుకోడు.
**14** నేను మంచి కాపరిని. తండ్రికి నేను,
నాకు తండ్రి తెలిసినట్టే,[k] **15** నా గొర్రెలు
నాకు తెలుసు, నా గొర్రెలకు నేను తెలుసు;[a]
నేను గొర్రెల కోసం నా ప్రాణం పెడతాను.[b]

**16** "అలాగే, ఈ దొడ్డివికాని వేరే గొర్రెలు
నాకు ఉన్నాయి;[c] వాటిని కూడా నేను తీసుకొని
రావాలి, అవి నా స్వరాన్ని వింటాయి. అప్పుడు
గొర్రెలన్నీ ఒకే కాపరి కింద ఒకే మంద అవు
తాయి.[d] **17** తండ్రి నన్ను ప్రేమిస్తున్నాడు,[e]
ఎందుకంటే నా ప్రాణాన్ని నేను మళ్లీ
పొందేలా దాన్ని అర్పిస్తున్నాను.[f] **18** ఎవరూ
నా ప్రాణాన్ని నా నుండి తీసుకోలేరు, నా అంతట
నేనే దాన్ని అర్పిస్తున్నాను. దాన్ని అర్పించే అధి
కారం నాకు ఉంది, మళ్లీ తీసుకునే అధికారం
కూడా నాకు ఉంది.[g] ఈ ఆజ్ఞను నేను నా తండ్రి
నుండి పొందాను."

**19** ఈ మాటలవల్ల మళ్లీ యూదుల్లో అభిప్రా
యభేదం తలెత్తింది.[h] **20** వాళ్లలో చాలా
మంది, "ఇతనికి చెడ్డదూత* పట్టాడు,
ఇతను పిచ్చివాడు. ఇతని మాటలు ఎందుకు
వింటున్నారు?" అని అన్నారు. **21** కొంద
రేమో, "ఇవి చెడ్డదూత పట్టిన మనిషి మాట్లాడే
మాటలు కావు. చెడ్డదూత గుడ్డివాడికి చూపు
తెప్పించలేదు కదా?" అన్నారు.

**22** ఆ సమయంలో యెరూషలేములో సమ
ర్పణ పండుగ జరుగుతోంది. అది చలికాలం.
**23** యేసు, ఆలయంలోని సొలొమోను
మంటపంలో[i] నడుస్తున్నాడు. **24** అప్పుడు
యూదులు ఆయన్ని చుట్టుముట్టి, "నువ్వు ఎంత
కాలం మమ్మల్ని ఇలా సందేహాల మధ్య ఉంచు
తావు? నువ్వే క్రీస్తువైతే, ఆ మాట మాతో
స్పష్టంగా చెప్పు" అని అడగడం మొదలుపెట్టారు.
**25** అందుకు యేసు వాళ్లతో ఇలా అన్నాడు:
"నేను మీకు చెప్పాను, కానీ మీరు నమ్మట్లేదు.
నా తండ్రి పేరున నేను చేసే పనులే నా గురించి
సాక్ష్యం ఇస్తున్నాయి.[j] **26** అయితే మీరు నా
గొర్రెలు కాదు కాబట్టి నమ్మట్లేదు.[k] **27** నా
గొర్రెలు నా స్వరాన్ని వింటాయి, అవి నాకు
తెలుసు. అవి నన్ను అనుసరిస్తాయి.[l]
**28** వాటికి నేను శాశ్వత జీవితం ఇస్తాను,[m]
అవి ఏ విధంగానూ ఎప్పటికీ నాశనం కావు.
ఎవ్వరూ నా చేతిలో నుండి వాటిని లాక్కోరు.[n]

**10:20** * పదకోశం చూడండి.

**9వ అధ్యా.**
a యోహా 15:22

**10వ అధ్యా.**
b మత్త 7:15
c మత్త 26:31; మార్కు 14:27; యోహా 10:11
d లూకా 1:17; యోహా 3:28
e యోహా 10:27
f యోహా 14:6
g యోహా 21:17
h మత్త 7:15
i యెహె 34:23; మత్త 9:36
j 1స 17:34, 35; మత్త 20:28; హెబ్రీ 13:20
k మత్త 11:27

**2వ వరుస**
a యోహా 10:27
b మత్త 20:28; యోహా 15:13; 1యో 3:16
c లూకా 12:32
d యెహె 34:23; యెహె 37:24; 1పే 5:4
e యోహా 17:23
f యెష 53:12; ఫిలి 2:8; హెబ్రీ 2:9; హెబ్రీ 12:2
g అపొ 2:23, 24
h లూకా 12:51; యోహా 7:12; యోహా 9:16
i అపొ 3:11
j యోహా 3:2; యోహా 5:36; యోహా 10:38; యోహా 14:10; అపొ 2:22
k యోహా 8:47
l యోహా 10:3
m యోహా 5:24; యోహా 17:1, 2
n యోహా 6:37; యోహా 18:9

**29** నా తండ్రి నాకు ఇచ్చిన ఆ గొర్రెలు మిగతా అన్నిటికంటే గొప్పవి. వాటిని తండ్రి చేతిలో నుండి ఎవ్వరూ లాక్కోలేరు.[a] **30** నేను, తండ్రి ఒక్కటే."*[b]

**31** అప్పుడు యూదులు ఆయన్ని కొట్టడానికి మళ్లీ రాళ్లు తీసుకున్నారు. **32** కాబట్టి యేసు వాళ్లను, "తండ్రి నాకు చెప్పిన ఎన్నో మంచి పనుల్ని నేను మీకు చూపించాను. వాటిలో ఏ పనిని బట్టి మీరు నన్ను కొట్టాలనుకుంటున్నారు?" అని అడిగాడు. **33** అప్పుడు యూదులు, "మంచిపనుల్ని బట్టి కాదు గానీ, నువ్వు దేవుణ్ణి దూషించినందుకే నిన్ను రాళ్లతో కొట్టాలనుకుంటున్నాం;[c] నువ్వు మనిషివైనా దేవుణ్ణని చెప్పుకుంటున్నావు" అన్నారు. **34** అప్పుడు యేసు ఇలా అన్నాడు: "మీ ధర్మశాస్త్రంలో, '"మీరు దేవుళ్లు"*[d] అని దేవుడు అన్నాడు' అని రాయబడి ఉంది కదా? **35** దేవుని వాక్యం ఖండించేవాళ్లనే ఆయన 'దేవుళ్లు'[e] అని పిలిచినప్పుడు (దేవుని వాక్యం ఎప్పుడూ తప్పు కాదు), **36** తండ్రి పవిత్రపర్చి ఈ లోకంలోకి పంపించిన నేను, దేవుని కుమారుణ్ణని చెప్పుకున్నందుకు 'నువ్వు దేవుణ్ణి దూషిస్తున్నావు' అని అంటారా?[f] **37** నేను నా తండ్రి పనుల్ని చేయకపోతుంటే నన్ను నమ్మకండి. **38** కానీ నేను వాటిని చేస్తుంటే, నన్ను నమ్మకపోయినా ఆ పనుల్ని నమ్మండి.[g] అప్పుడు మీరు, తండ్రి నాతో ఐక్యంగా ఉన్నాడని, నేను తండ్రితో ఐక్యంగా ఉన్నానని గ్రహిస్తారు, స్పష్టంగా అర్థం చేసుకుంటారు."[h] **39** దాంతో వాళ్లు మళ్లీ ఆయన్ని పట్టుకోవడానికి ప్రయత్నించారు, కానీ ఆయన వాళ్లకు దొరకకుండా వెళ్లిపోయాడు.

**40** యేసు మళ్లీ, యొర్దాను అవతల యోహాను మొదట్లో బాప్తిస్మం ఇచ్చిన ప్రాంతానికి వెళ్లి,[i] అక్కడ ఉండిపోయాడు. **41** చాలామంది ఆయన దగ్గరికి వచ్చారు. వాళ్లు, "యోహాను ఒక్క అద్భుతం కూడా చేయలేదు, అయితే యోహాను ఈయన గురించి చెప్పినవన్నీ నిజం" అని చెప్పుకున్నారు.[j] **42** అక్కడ చాలామంది ఆయనమీద విశ్వాసం ఉంచారు.

10:30 *లేదా "ఐక్యంగా ఉన్నాం." 10:34 *లేదా "దేవునిలాంటి వాళ్లు."

10వ అధ్యా.
a 1పే 1:4, 5
b యోహా 10:38; యోహా 17:11, 21
c లేవీ 24:16
d కీర్త 82:6; 1కొ 8:5
e కీర్త 82:1
f లూకా 1:35; యోహా 5:18
g యోహా 5:36
h యోహా 14:10; యోహా 17:21
i యోహా 1:28
j యోహా 1:29

2వ వరుస

11వ అధ్యా.
a లూకా 10:38
b మత్త 26:6, 7; మార్కు 14:3; యోహా 12:3
c యోహా 9:1-3
d యోహా 1:38
e యోహా 8:59; యోహా 10:31
f యోహా 9:4; యోహా 12:35
g కీర్త 13:3; మత్త 9:24; అపొ 7:59, 60; 1కొ 15:6
h ప్రస 9:5

**11** బేతనియలో లాజరు అనే ఒకతను ఉండేవాడు, అతనికి జబ్బు చేసింది; మరియ, ఆమె సహోదరి మార్త[a] కూడా ఆ గ్రామంలోనే ఉండేవాళ్లు. **2** ప్రభువు పాదాల మీద అత్తరు పోసి, వాటిని తన తలవెంట్రుకలతో తుడిచింది ఈ మరియే;[b] జబ్బుపడిన లాజరు ఆమె సహోదరుడు. **3** కాబట్టి అతని సహోదరీలు, "ప్రభువా, ఇదిగో! నువ్వు ప్రేమించే అతనికి జబ్బు చేసింది" అంటూ యేసుకు కబురు పంపించారు. **4** అయితే అది విన్నప్పుడు యేసు, "ఈ జబ్బు అతను చనిపోవడానికి రాలేదు, కానీ దేవుని మహిమ కోసం వచ్చింది.[c] దాని ద్వారా దేవుని కుమారుడు మహిమపర్చబడడానికి వచ్చింది" అని అన్నాడు.

**5** యేసు మార్తను, ఆమె సహోదరిని, లాజరును ప్రేమించాడు. **6** అయితే లాజరు జబ్బుపడ్డాడని విన్నప్పుడు యేసు ఇంకో రెండు రోజులు తానున్న చోటే ఉండిపోయాడు. **7** ఆ తర్వాత ఆయన తన శిష్యులతో, "మనం మళ్లీ యూదయకు వెళ్దాం" అన్నాడు. **8** శిష్యులు ఆయనతో, "రబ్బీ,[d] ఈమధ్యే యూదయవాళ్లు నిన్ను రాళ్లతో కొట్టాలని చూశారు.[e] నువ్వు మళ్లీ అక్కడికి వెళ్తావా?" అన్నారు. **9** అప్పుడు యేసు ఇలా అన్నాడు: "పగలు 12 గంటలు ఉన్నాయి కదా?[f] ఎవరైనా పగటిపూట నడిస్తే, వాళ్లు ఈ లోకపు వెలుగును చూస్తారు కాబట్టి దేనివల్లా తడబడరు. **10** కానీ ఎవరైనా రాత్రిపూట నడిస్తే, అతనిలో వెలుగు లేదు కాబట్టి అతను తడబడతాడు."

**11** ఈ విషయాలు చెప్పాక యేసు ఇంకా ఇలా అన్నాడు: "మన స్నేహితుడు లాజరు నిద్రపోతున్నాడు,[g] అతన్ని లేపడానికి వెళ్తున్నాను." **12** అప్పుడు శిష్యులు ఆయనతో, "ప్రభువా, అతను నిద్రపోతుంటే బాగౌతాడు" అన్నారు. **13** నిజానికి యేసు లాజరు చనిపోయాడని చెప్తున్నాడు. కానీ వాళ్లేమో అతను నిద్రపోయి విశ్రాంతి తీసుకోవడం గురించి యేసు మాట్లాడుతున్నాడని అనుకున్నారు. **14** అప్పుడు యేసు వాళ్లతో స్పష్టంగా ఇలా చెప్పాడు: "లాజరు చనిపోయాడు,[h] **15** అయితే నేను అక్కడ

లేనందుకు సంతోషిస్తున్నాను. ఎందుకంటే నేను
చేయబోయే పని మీ నమ్మకాన్ని బలప
రుస్తుంది. మనం అతని దగ్గరికి వెళ్దాం పదండి.”
**16** అప్పుడు, దిదుమ అని పిలవబడిన తోమా
తన తోటి శిష్యులతో, “మనం కూడా వెళ్దాం,
ఆయనతో పాటు చనిపోదాం” అని అన్నాడు.[a]
**17** యేసు బేతనియకు చేరుకున్నప్పుడు,
లాజరు అప్పటికే నాలుగు రోజులుగా సమా
ధిలో* ఉన్నాడని తెలుసుకున్నాడు. **18** బేత
నియ యెరూషలేముకు దాదాపు రెండు మైళ్ల*
దూరంలో ఉంది. **19** తమ సహోదరుణ్ణి
పోగొట్టుకున్న మార్తను, మరియను ఓదార్చ
డానికి చాలామంది యూదులు వాళ్ల దగ్గరికి
వచ్చారు. **20** యేసు వస్తున్నాడని విన్నప్పుడు
మార్త ఆయన్ని కలుసుకోవడానికి వెళ్లింది,
మరియ[b] మాత్రం ఇంట్లోనే ఉండిపోయింది.
**21** మార్త యేసుతో ఇలా అంది: “ప్రభువా,
నువ్వు ఇక్కడ ఉండివుంటే నా సహోదరుడు
చనిపోయేవాడు కాదు. **22** ఇప్పటికీ నువ్వు
దేవుణ్ణి ఏది అడిగినా ఆయన నీకు ఇస్తాడని
నాకు నమ్మకం ఉంది.” **23** అప్పుడు యేసు
ఆమెతో, “నీ సహోదరుడు లేస్తాడు” అన్నాడు.
**24** అందుకు మార్త, “చివరి రోజున, చనిపో
యినవాళ్లు బ్రతికించబడినప్పుడు* అతను లేస్తా
డని నాకు తెలుసు” అంది.[c] **25** అప్పుడు
యేసు ఆమెతో ఇలా అన్నాడు: “చనిపోయిన
వాళ్లను బ్రతికించేది, జీవాన్ని ఇచ్చేది నేనే.*[d]
నా మీద విశ్వాసం చూపించే వ్యక్తి చనిపోయినా
మళ్లీ బ్రతుకుతాడు; **26** అంతేకాదు, ఇప్పుడు
జీవిస్తూ నా మీద విశ్వాసం చూపించే వ్యక్తి ఎప్ప
టికీ చనిపోడు.[e] నువ్వు దీన్ని నమ్ముతున్నావా?”
**27** అందుకు ఆమె, “అవును ప్రభువా, నువ్వు
దేవుని కుమారుడివైన క్రీస్తువు అని, లోకంలోకి
రావాల్సిన వ్యక్తివి అని నేను నమ్ముతున్నాను”
అంది. **28** ఆమె ఈ మాటలు చెప్పి అక్కడి
నుండి వెళ్లిపోయింది. ఆమె తన సహోదరి మరి
యను పక్కకు పిలిచి, “బోధకుడు[a] వచ్చాడు,
నిన్ను పిలుస్తున్నాడు” అంది. **29** మరియ ఆ
మాట వినగానే వెంటనే లేచి, ఆయన దగ్గరికి
వెళ్లింది.

**30** యేసు ఇంకా గ్రామంలోకి రాలేదు, మార్త
ఆయన్ని కలిసిన చోటే ఉన్నాడు. **31** ఆ సమ
యంలో కొంతమంది యూదులు మరియను
ఓదార్చడానికి ఆమె ఇంట్లో ఉన్నారు. ఆమె
వెంటనే లేచి బయటికి వెళ్లడం చూసి వాళ్లు,
ఆమె ఏడవడానికి సమాధి*[b] దగ్గరికి వెళ్తోందని
అనుకుని ఆమె వెనకే వెళ్లారు. **32** మరియ
యేసు ఉన్న చోటికి వచ్చి ఆయన్ని చూడగానే
ఆయన పాదాల మీద పడి, “ప్రభువా, నువ్వు
ఇక్కడ ఉండివుంటే నా సహోదరుడు చనిపోయే
వాడు కాదు” అని అంది. **33** ఆమె ఏడుస్తూ
ఉండడం, ఆమెతోపాటు వచ్చిన యూదులు
ఏడుస్తూ ఉండడం చూసినప్పుడు యేసు
లోలోపల మూలిగాడు, చాలా బాధపడ్డాడు.
**34** ఆయన, “మీరు అతన్ని ఎక్కడ ఉంచారు?”
అని అడిగాడు. అందుకు వాళ్లు, “ప్రభువా,
వచ్చి చూడు” అన్నారు. **35** యేసు కన్నీళ్లు
పెట్టుకున్నాడు.[c] **36** అది చూసి యూదులు,
“ఈయన అతన్ని ఎంతగా ప్రేమించాడో
చూడండి” అని చెప్పుకున్నారు. **37** కానీ
వాళ్లలో కొంతమంది, “గుడ్డివాడికి చూపు తెప్పిం
చిన ఈయన[d] అతన్ని చనిపోకుండా ఆపలేక
పోయేవాడా?” అన్నారు.

**38** అప్పుడు యేసు మళ్లీ లోలోపల మూలిగి,
సమాధి* దగ్గరికి వచ్చాడు. నిజానికి అది ఒక
గుహ. దానికి అడ్డంగా ఒక రాయి పెట్టబడి
ఉంది. **39** యేసు, “ఆ రాయిని తీసేయండి”
అని చెప్పాడు. చనిపోయిన వ్యక్తి సహోదరి
మార్త యేసుతో, “ప్రభువా, అతను చనిపోయి
నాలుగు రోజులైంది, ఇప్పటికి శరీరం వాసన
వస్తుంటుంది” అని అంది. **40** అప్పుడు యేసు
ఆమెతో, “నువ్వు నమ్మితే, దేవుని మహిమను
చూస్తావని[e] నేను నీకు చెప్పలేదా?” అన్నాడు.
**41** దాంతో వాళ్లు ఆ రాయిని తీసేశారు.
అప్పుడు యేసు ఆకాశం వైపు చూసి[f] ఇలా
అన్నాడు: “తండ్రీ, నువ్వు నా ప్రార్థన విన్నం

**11:17** *లేదా “స్మారక సమాధిలో.” **11:18** *దాదాపు మూడు కిలోమీటర్లు. అక్ష., “దాదాపు 15 స్టేడియా.” అనుబంధం B14 చూడండి. **11:24** *లేదా “పునరుత్థానమప్పుడు.” **11:25** *అక్ష., “పునరుత్థానాన్ని, జీవాన్ని నేనే.”

**11:31, 38** *లేదా “స్మారక సమాధి.”

**11వ అధ్యా.**
a యోహా 11:8
b లూకా 10:38, 39
c యెష 26:19; యోహా 5:28, 29; అపొ 24:15; హెబ్రీ 11:35; ప్రక 20:12
d యోహా 14:6
e యోహా 8:51

**2వ వరుస**
a మత్త 23:8; యోహా 13:13
b యోహా 11:17
c లూకా 19:41; హెబ్రీ 4:15
d యోహా 9:6, 7
e యోహా 9:1-3
f మత్త 14:19; మార్కు 7:34, 35

దుకు నీకు కృతజ్ఞతలు. **42** నువ్వు నా ప్రార్థ
నను ఎప్పుడూ వింటావని నాకు తెలుసు;
అయితే నా చుట్టూ ఉన్న ప్రజలు నువ్వు నన్ను
పంపించావని నమ్మేలా[a] వాళ్ల గురించే నేను ఈ
మాట అన్నాను.” **43** ఆయన ఈ మాటలు
అన్న తర్వాత, “లాజరూ, బయటికి రా!” అని
బిగ్గరగా పిలిచాడు.[b] **44** దాంతో చనిపోయిన
వ్యక్తి బయటికి వచ్చాడు. అతని కాళ్లకు, చేతు
లకు వస్త్రాలు చుట్టివున్నాయి, అతని ముఖానికి
గుడ్డ చుట్టివుంది. యేసు వాళ్లతో, “అతని కట్లు
విప్పి, అతన్ని వెళ్లనివ్వండి” అన్నాడు.

**45** కాబట్టి, మరియ దగ్గరికి వచ్చిన
యూదుల్లో చాలామంది యేసు చేసిన పనిని
చూసి ఆయనమీద విశ్వాసం ఉంచారు.[c]
**46** కొంతమంది మాత్రం పరిసయ్యుల దగ్గరికి
వెళ్లి యేసు చేసినదాని గురించి వాళ్లకు చెప్పారు.
**47** అప్పుడు ముఖ్య యాజకులు, పరిసయ్యులు
మహాసభను సమావేశపర్చి ఇలా అన్నారు:
“మనం ఏంచేద్దాం? ఈ మనిషి ఎన్నో అద్భుతాలు
చేస్తున్నాడు.[d] **48** ఆయన్ని ఇలాగే వదిలేస్తే,
అందరూ ఆయనమీద విశ్వాసం ఉంచుతారు.
అప్పుడు రోమీయులు వచ్చి మన స్థలాన్ని,*
మన దేశాన్ని లాక్కుంటారు.” **49** వాళ్లలో ఆ
సంవత్సరం ప్రధానయాజకుడిగా ఉన్న కయప[e]
కూడా ఉన్నాడు. అతను వాళ్లతో ఇలా అన్నాడు:
“మీకు అసలేమీ తెలీదు, **50** దేశమంతా
నాశనం కావడం కన్నా, అందరి కోసం ఒక
మనిషి చనిపోవడం మీకు మంచిదని అనిపిం
చట్లేదా?” **51** అతను తనంతట తాను ఈ
మాట చెప్పలేదు గానీ, ఆ సంవత్సరం అతను
ప్రధానయాజకుడిగా ఉన్నాడు కాబట్టి, యేసు
తన ప్రజల కోసం చనిపోవాల్సి ఉందని ప్రవచిం
చాడు. **52** తన ప్రజల కోసమే కాదు, చెదిరి
వున్న దేవుని పిల్లల్ని ఒకటిగా సమకూర్చడానికి
కూడా ఆయన చనిపోవాల్సి ఉందని అతను ప్రవ
చించాడు. **53** ఆ రోజు నుండి వాళ్లు ఆయన్ని
చంపడానికి కుట్ర పన్నుతూ ఉన్నారు.

**54** అందుకే యేసు అప్పటినుండి యూదుల
మధ్య బహిరంగంగా తిరగడం మానేశాడు.
ఆయన అక్కడి నుండి ఎడారికి దగ్గర్లో ఉన్న
ఎఫ్రాయిము[f] అనే నగరానికి వెళ్లి, తన శిష్యు
లతో పాటు అక్కడే ఉన్నాడు. **55** యూదుల
పస్కా పండుగ[a] దగ్గరపడింది. కాబట్టి, దేశమం
తటా ఉన్న చాలామంది ప్రజలు ఆచార ప్రకారం
శుద్ధి చేసుకోవడానికి పస్కా పండుగకు ముందే
యెరూషలేముకు వెళ్లారు. **56** వాళ్లు అక్కడ
యేసు కోసం వెతుకుతూ, ఆలయంలో నిల
బడి, “మీకు ఏమనిపిస్తుంది? ఆయన పండు
గకు అసలు రాడా?” అని మాట్లాడుకున్నారు.
**57** అయితే ముఖ్య యాజకులు, పరిసయ్యులు
యేసును పట్టుకోవడం* కోసం, ఆయన ఎక్కడ
ఉన్నాడో ఎవరికైనా తెలిస్తే చెప్పాలని ఆదేశాలు
ఇచ్చారు.

**12** పస్కా పండుగకు ఆరు రోజుల
ముందు యేసు బేతనియకు వచ్చాడు,
మృతుల్లో నుండి యేసు బ్రతికించిన లాజరు[b]
అక్కడే ఉన్నాడు. **2** వాళ్లు సాయంకాలం
యేసు కోసం ఒక విందు ఏర్పాటు చేశారు.
మార్త వాళ్లకు వడ్డిస్తూ ఉంది.[c] అయితే, ఆయన
తోపాటు భోజనం బల్ల దగ్గర కూర్చున్న
వాళ్లలో లాజరు కూడా ఉన్నాడు. **3** అప్పుడు
మరియ చాలా ఖరీదైన అసలుసిసలు జటా
మాంసి* పరిమళతైలం దాదాపు 300 గ్రాములు#
తీసుకొని, యేసు పాదాల మీద పోసి తన
తలవెంట్రుకలతో వాటిని తుడిచింది. దాంతో ఆ
ఇల్లంతా పరిమళ తైలం వాసనతో నిండిపో
యింది.[d] **4** కానీ ఆయన శిష్యుల్లో ఒకడు,
ఆయనకు నమ్మకద్రోహం చేయబోతున్నవాడు
అయిన ఇస్కరియోతు యూదా[e] ఇలా అన్నాడు:
**5** “ఈ పరిమళ తైలాన్ని 300 దేనారాలకు*
అమ్మి ఎందుకు పేదవాళ్లకు ఇవ్వలేదు?”
**6** అతను పేదవాళ్ల మీద శ్రద్ధతో అలా అన
లేదు కానీ అతను ఒక దొంగ, డబ్బు పెట్టె అతని
దగ్గరే ఉండేది, అతను దానిలో వేసిన డబ్బును
దొంగతనం చేసేవాడు కాబట్టే అలా అన్నాడు.
**7** అప్పుడు యేసు ఇలా అన్నాడు: “ఆమెను
ఏమనకండి. నన్ను సమాధి చేసే రోజు
కోసం నా శరీరాన్ని సిద్ధం చేయడానికి ఆమెను
ఈ ఆచారాన్ని చేయనివ్వండి.[f] **8** పేదవాళ్లు

---

**11:48** *అంటే, ఆలయాన్ని.

**11:57** *లేదా “బంధించడం.” **12:3** *పదకోశం చూడండి. #అక్ష., “ఒక పౌండ్,” అంటే రోమా పౌండ్. అనుబంధం B14 చూడండి. **12:5** *అనుబంధం B14 చూడండి.

---

**11వ అధ్యా.**

*a* యోహా 12:28-30, యోహా 17:8
*b* లూకా 7:12, 14
*c* యోహా 2:23, యోహా 10:42, యోహా 12:10, 11
*d* యోహా 12:37, అపో 4:15, 16
*e* మత్త 26:3, లూకా 3:2, అపో 4:5, 6
*f* 2స 13:23, 2ది 13:19

**2వ వరుస**

*a* నిర్గ 12:14, ద్వితీ 16:1, యోహా 2:13, యోహా 5:1, యోహా 6:4, యోహా 12:1

**12వ అధ్యా.**

*b* యోహా 11:1, 43
*c* లూకా 10:40
*d* మత్త 26:6-10, మార్కు 14:3-6
*e* మత్త 26:47, మార్కు 14:10, లూకా 22:48, యోహా 13:29, అపో 1:16
*f* మత్త 26:12, మార్కు 14:8, యోహా 19:40

ఎప్పుడూ మీతోనే ఉంటారు.[a] కానీ నేను ఎప్పుడూమీతో ఉండను."[b]

**9** ఈలోగా, యేసు అక్కడ ఉన్నాడని తెలుసుకొని చాలామంది యూదులు అక్కడికి వచ్చారు. వాళ్లు యేసును, అలాగే మృతుల్లో నుండి ఆయన బ్రతికించిన లాజరును చూడడానికి వచ్చారు. **10** అప్పుడు ముఖ్య యాజకులు లాజరును కూడా చంపడానికి కుట్రపన్నారు. **11** ఎందుకంటే, అతని వల్లే చాలామంది యూదులు అక్కడికి వెళ్తున్నారు, యేసుమీద విశ్వాసం ఉంచుతున్నారు.

**12** తర్వాతి రోజు, యేసు యెరూషలేముకు వస్తున్నాడని పండుగ కోసం వచ్చిన చాలామంది ప్రజలకు తెలిసింది. **13** అందుకే వాళ్లు ఖర్జూర మట్టలు తీసుకొని ఆయన్ని కలవడానికి వెళ్లారు. వాళ్లు, "దేవా, ఈయన్ని కాపాడు! యెహోవా* పేరున వస్తున్న ఈయన దీవించబడాలి![c] ఇశ్రాయేలు రాజు దీవించబడాలి!"[d] అని కేకలు వేయడం మొదలుపెట్టారు. **14** యేసుకు ఒక చిన్న గాడిద కనిపించినప్పుడు, ఆయన దానిమీద కూర్చున్నాడు.[e] ఎందుకంటే ఇలా రాయబడి ఉంది: **15** "సీయోను కూతురా, భయపడకు. ఇదిగో! నీ రాజు గాడిదపిల్ల మీద కూర్చొని వస్తున్నాడు."[f] **16** ఈ విషయాలు ఆయన శిష్యులకు మొదట్లో అర్థం కాలేదు. కానీ యేసు మహిమపర్చబడినప్పుడు,[g] ఆయన గురించి రాయబడినట్టే ఆ విషయాలు జరిగాయని వాళ్లు గుర్తుచేసుకున్నారు.[h]

**17** యేసు లాజరును సమాధి* నుండి బయటికి రమ్మని పిలవడం, అతన్ని మృతుల్లో నుండి బ్రతికించడం చూసిన ప్రజలు జరిగినదాని గురించి అందరికీ చెప్తూ ఉన్నారు.[i] **18** ఆయన ఈ అద్భుతం చేశాడని వినడం వల్ల కూడా చాలామంది ఆయన్ని కలవడానికి వెళ్లారు. **19** అప్పుడు పరిసయ్యులు ఇలా మాట్లాడుకున్నారు: "చూస్తున్నారా, మనం ఏమీ చేయలేకపోతున్నాం. ఇదిగో! లోకమంతా ఆయన వెంట వెళ్లింది."[j]

---

**12:13** *అనుబంధం A5 చూడండి. **12:17** *లేదా "స్మారక సమాధి."

**12వ అధ్యా.**

a ద్వితీ 15:11
b మత్త 26:11
c కీర్త 118:25, 26
d మత్త 21:8, 9; యోహా 1:49
e మార్కు 11:7; లూకా 19:35
f 1రా 1:33, 34; యెష 62:11; జెక 9:9; మత్త 21:5
g యోహా 7:39
h లూకా 24:45; యోహా 14:26
i మత్త 21:15; లూకా 19:37
j యోహా 11:48

**2వ వరుస**

a యోహా 1:44
b యోహా 13:31, 32
c మత్త 16:21; రోమా 14:9; 1కొ 15:36
d ప్రక 12:11
e మత్త 16:25; మార్కు 8:35
f యోహా 14:3; యోహా 17:24; 1థె 4:17
g మత్త 26:38
h లూకా 12:50; లూకా 22:41, 42; హెబ్రీ 5:7
i మత్త 3:17; మత్త 17:5; మార్కు 1:11; మార్కు 9:7; లూకా 3:22; లూకా 9:35; 2పే 1:17
j యోహా 17:1
k యోహా 14:30; యోహా 16:11; అపొ 26:17, 18; 2కొ 4:3, 4; ఎఫె 2:1, 2; 1యో 5:19
l లూకా 10:18; ప్రక 12:9

**20** ఆ పండుగలో ఆరాధించడానికి వచ్చిన వాళ్లలో కొంతమంది గ్రీకువాళ్లు కూడా ఉన్నారు. **21** వాళ్లు గలిలయలోని బేత్సయిదాకు చెందిన ఫిలిప్పు దగ్గరికి వచ్చి,[a] "అయ్యా, మేము యేసును చూడాలనుకుంటున్నాం" అని అడిగారు. **22** ఫిలిప్పు వెళ్లి అంద్రెయతో ఆ విషయం చెప్పాడు. తర్వాత వాళ్లిద్దరు వచ్చి యేసుకు చెప్పారు.

**23** అయితే యేసు వాళ్లతో ఇలా అన్నాడు: "మానవ కుమారుడు మహిమపర్చబడే సమయం వచ్చేసింది.[b] **24** నేను చాలా ఖచ్చితంగా మీతో చెప్తున్నాను, గోధుమ గింజ నేల మీద పడి చనిపోకపోతే అది ఒక్క గింజగానే ఉండిపోతుంది; కానీ అది చనిపోతే[c] ఎంతగానో ఫలిస్తుంది. **25** తన ప్రాణాన్ని ప్రేమించే వ్యక్తి దాన్ని కోల్పోతాడు,* కానీ ఈ లోకంలో తన ప్రాణాన్ని ద్వేషించే# వ్యక్తి[d] శాశ్వత జీవితం కోసం దాన్ని కాపాడుకుంటాడు.[e] **26** ఎవరైనా నాకు సేవకుడిగా ఉండాలనుకుంటే అతను నన్ను అనుసరించాలి. నేను ఎక్కడ ఉంటే నా సేవకుడు కూడా అక్కడే ఉంటాడు.[f] ఎవరైనా నాకు సేవచేస్తే తండ్రి అతన్ని ఘనపరుస్తాడు. **27** ఇప్పుడు నాకు ఆందోళనగా ఉంది,[g] నేను ఏమనాలి? తండ్రీ, జరగబోయేదాని నుండి* నన్ను కాపాడు.[h] అయినా, దీని కోసమే నేను వచ్చాను. **28** తండ్రీ, నీ పేరును మహిమపర్చు." అప్పుడు ఆకాశం నుండి ఒక స్వరం[i] ఇలా వినిపించింది: "నేను దాన్ని మహిమపర్చాను, మళ్లీ మహిమపరుస్తాను."[j]

**29** అక్కడ నిలబడి ఉన్న ప్రజలు అది విని, ఉరిమిందని అనడం మొదలుపెట్టారు. ఇంకొందరు, "దేవదూత ఆయనతో మాట్లాడాడు" అని అన్నారు. **30** అప్పుడు యేసు ఇలా అన్నాడు: "ఈ స్వరం వచ్చింది నా కోసం కాదు, మీ కోసమే. **31** ఇప్పుడు ఈ లోకానికి తీర్పు జరుగుతోంది. ఈ లోక పరిపాలకుడు[k] బయటికి తోసేయబడతాడు.[l] **32** అయితే

---

**12:25** *అక్ష., "నాశనం చేసుకుంటాడు." #లేదా "ప్రాణాన్ని కోల్పోవడానికి సిద్ధంగా ఉండే." **12:27** *అక్ష., "ఈ గంట నుండి."

నేను భూమి నుండి పైకి ఎత్తబడినప్పుడు*[a]
అన్నిరకాల ప్రజల్ని నావైపుకు ఆకర్షించుకుం
టాను.” **33** నిజానికి తాను ఏ విధంగా చని
పోబోతున్నాడో[b] చెప్పడానికి ఆయన ఆ మాట
అన్నాడు. **34** అప్పుడు ఆ ప్రజలు ఆయనతో,
“క్రీస్తు ఎప్పటికీ ఉంటాడని మేము ధర్మశాస్త్రం
నుండి విన్నాం.[c] అలాంటప్పుడు మానవ కుమా
రుడు పైకి ఎత్తబడాలని నువ్వెలా చెప్తున్నావు?[d]
ఇంతకీ ఈ మానవ కుమారుడు ఎవరు?”
అని అన్నారు. **35** కాబట్టి యేసు వాళ్లతో
ఇలా అన్నాడు: “ఇంక కొంతకాలమే వెలుగు
మీ మధ్య ఉంటుంది. చీకటి మిమ్మల్ని కమ్ము
కోకుండా ఉండేలా వెలుగు ఉండగానే దానిలో
నడవండి; చీకట్లో నడిచే వ్యక్తికి తాను ఎక్క
డికి వెళ్తున్నాడో తెలీదు. **36** మీరు వెలుగు
పుత్రులు అయ్యేలా[e] వెలుగు ఉండగానే వెలుగు
మీద విశ్వాసం చూపించండి.”

యేసు ఈ మాటలు చెప్పి అక్కడి నుండి వెళ్లి
పోయి వాళ్లకు కనిపించకుండా దాక్కున్నాడు.
**37** ఆయన వాళ్ల ముందు చాలా అద్భుతాలు
చేసినా, వాళ్లు ఆయనమీద విశ్వాసం ఉంచలేదు.
**38** దానివల్ల యెషయా ప్రవక్త చెప్పిన ఈ
మాట నెరవేరింది: “యెహోవా,* మేము మాట్లా
డిన# దానిమీద ఎవరు విశ్వాసం ఉంచారు?[f]
యెహోవా* బాహువు ఎవరికి వెల్లడైంది?”[g]
**39** వాళ్లు నమ్మకపోవడానికి గల కారణాన్ని
కూడా యెషయా ఇలా వివరించాడు: **40** “వాళ్లు
కళ్లతో చూసి, హృదయంతో అర్థం చేసుకొని ఆయ
నవైపు తిరిగి ఆయన చేత బాగుచేయబడకుండా
ఉండేలా ఆయన వాళ్ల కళ్లకు గుడ్డితనం కలి
గించాడు, వాళ్ల హృదయాల్ని కఠినం చేశాడు.”[h]
**41** యెషయా ఆయన* మహిమను చూశాడు,
కాబట్టి ఆయన గురించి ఆ మాటలు అన్నాడు.[i]
**42** నిజానికి యూదుల నాయకుల్లో కూడా
చాలామంది ఆయనమీద విశ్వాసముంచారు,[j]
కానీ సమాజమందిరం నుండి వెలివేయబడతా
మేమో అని పరిసయ్యులకు భయపడి ఆ విష
యాన్ని ఒప్పుకోలేదు.[k] **43** ఎందుకంటే, వాళ్లు

**12:32** *అంటే, కొయ్యకు వేలాడదీసినప్పుడు. **12:38** *అనుబంధం A5 చూడండి. #అక్ష., “మా నుండి విన్న.” **12:41** *అంటే, క్రీస్తు.

దేవుని ఆమోదం* కన్నా మనుషుల ఆమోదాన్నే
ఎక్కువగా ఇష్టపడ్డారు.[a]
**44** అయితే యేసు బిగ్గరగా ఇలా అన్నాడు:
“నామీద విశ్వాసముంచే వ్యక్తి నామీదే కాదు,
నన్ను పంపించిన వ్యక్తి మీద కూడా విశ్వాసం
ఉంచుతున్నాడు;[b] **45** నన్ను చూసే వ్యక్తి
నన్ను పంపించిన వ్యక్తిని కూడా చూస్తున్నాడు.[c]
**46** నామీద విశ్వాసముంచే ఏ వ్యక్తీ చీకట్లో
ఉండిపోకూడదని[d] నేను లోకానికి వెలు
గుగా వచ్చాను.[e] **47** అయితే, ఎవరైనా నా
మాటలు విని వాటిని పాటించకపోతే నేను అత
నికి తీర్పుతీర్చను; ఎందుకంటే నేను లోకానికి
తీర్పుతీర్చడానికి రాలేదు కానీ లోకాన్ని రక్షిం
చడానికే వచ్చాను.[f] **48** నన్ను గౌరవించని,
నా మాటలు స్వీకరించని వాళ్లకు తీర్పు తీర్చేది
ఒకటి ఉంది. నేను మాట్లాడిన మాటే చివరి
రోజున వాళ్లకు తీర్పు తీరుస్తుంది. **49** నేను
ఏదీ నా సొంతగా మాట్లాడలేదు. నేను ఏం
చెప్పాలో, ఏం మాట్లాడాలో నన్ను పంపించిన
తండ్రే నాకు ఆజ్ఞాపించాడు.[g] **50** ఆయన
ఆజ్ఞ శాశ్వత జీవితానికి నడిపిస్తుందని నాకు
తెలుసు.[h] కాబట్టి, నేను ఏం మాట్లాడినా తండ్రి
నాకు చెప్పినట్టే మాట్లాడతాను.”[i]

# 13
తాను ఈ లోకాన్ని విడిచి తండ్రి
దగ్గరికి వెళ్లే సమయం వచ్చిందని[j]
యేసుకు పస్కా పండుగకు ముందే తెలుసు,[k]
ఆయన లోకంలో ఉన్న తనవాళ్లను ప్రేమిం
చాడు, కాబట్టి చివరి వరకూ వాళ్లను
ప్రేమిస్తూనే ఉన్నాడు.[l] **2** వాళ్లు సాయంకాలం
భోజనం చేస్తున్నారు, అప్పటికే అపవాది
యేసును అప్పగించాలనే ఆలోచనను సీమోను
కుమారుడైన ఇస్కరియోతు యూదా హృద
యంలో నాటాడు.[m] **3** తండ్రి అన్నిటినీ తన
చేతుల్లో పెట్టాడని, తాను దేవుని దగ్గర నుండి
వచ్చానని, తిరిగి దేవుని దగ్గరికి వెళ్తున్నా
నని యేసుకు తెలుసు[n] కాబట్టి, **4** ఆయన
భోజనం బల్ల దగ్గర నుండి లేచి, తన పైవస్త్రాలు
తీసి పక్కనపెట్టి, ఒక తువాలు తీసుకుని
నడుముకు కట్టుకున్నాడు.[o] **5** తర్వాత ఒక
గిన్నెలో నీళ్లు పోసి శిష్యుల పాదాలు

**12:43** *అక్ష., “మహిమ.”

**12వ అధ్యా.**
*a* యోహా 8:28
*b* అపో 5:30
*c* కీర్త 89:35, 36; కీర్త 110:4; యెష 9:7
*d* యోహా 3:14
*e* ఎఫె 5:8
*f* రోమా 10:16
*g* యెష 53:1
*h* యెష 6:10; మత్త 13:14; మార్కు 4:11, 12; అపో 28:27
*i* యెష 6:1, 8
*j* యోహా 19:38
*k* యోహా 9:22; యోహా 16:2

**2వ వరుస**
*a* యోహా 5:44
*b* మత్త 10:40; మార్కు 9:37
*c* యోహా 14:9
*d* యోహా 12:35
*e* యోహా 3:19; యోహా 8:12; యోహా 9:5
*f* యోహా 3:16, 17
*g* యోహా 8:38; యోహా 14:10
*h* యోహా 6:40
*i* యోహా 3:34

**13వ అధ్యా.**
*j* యోహా 16:28; యోహా 17:11
*k* మత్త 26:2; యోహా 12:23; యోహా 17:1
*l* యోహా 15:9; ఎఫె 5:2; 1యో 3:16
*m* మత్త 26:14-16; మత్త 26:24; మార్కు 14:10, 11; లూకా 22:3, 4; యోహా 13:27
*n* యోహా 16:28
*o* ఫిలి 2:5-7

కడుగుతూ, నడుముకు కట్టుకున్న తువా
లుతో తుడవడం మొదలుపెట్టాడు. **6** ఆయన
సీమోను పేతురు దగ్గరికి వచ్చినప్పుడు అతను,
“ప్రభువా, నువ్వు నా పాదాలు కడుగు
తావా?” అన్నాడు. **7** అందుకు యేసు, “నేను
చేస్తున్నది నీకు ఇప్పుడు అర్థం కాదు, తర్వాత
అర్థమౌతుంది” అన్నాడు. **8** దానికి పేతురు,
“నిన్ను ఎప్పటికీ నా పాదాలు కడగనివ్వను”
అన్నాడు. అందుకు యేసు, “నేను నిన్ను కడ
గకపోతే[a] నాతో నీకు వంతు లేదు” అన్నాడు.
**9** అప్పుడు సీమోను పేతురు, “ప్రభువా, నా
పాదాలు మాత్రమే కాదు నా చేతులు, తల
కూడా కడుగు” అన్నాడు. **10** యేసు అత
నితో, “స్నానం చేసిన వ్యక్తి శరీరమంతా శుభ్రంగా
ఉంటుంది కాబట్టి అతను పాదాలు కడుక్కుంటే
సరిపోతుంది. మీరు శుభ్రంగా ఉన్నారు, కానీ
మీలో అందరూ శుభ్రంగా లేరు” అన్నాడు.
**11** తనకు నమ్మకద్రోహం చేస్తున్న వ్యక్తి ఎవరో
యేసుకు తెలుసు.[b] అందుకే, “మీలో అందరూ
శుభ్రంగా లేరు” అని అన్నాడు.

**12** ఆయన వాళ్ల పాదాలు కడిగి, తన
పైవస్త్రాలు వేసుకున్న తర్వాత మళ్లీ బల్ల దగ్గర
కూర్చొని వాళ్లతో ఇలా అన్నాడు: “నేను మీకు
చేసింది మీకు అర్థమైందా? **13** మీరు నన్ను
‘బోధకుడు’ అని, ‘ప్రభువు’ అని పిలుస్తున్నారు.
మీరు నన్ను అలా పిలవడం సరైనదే.[c]
**14** ప్రభువునూ బోధకుణ్ణీ అయిన నేను మీ
పాదాలు కడిగానంటే,[d] మీరు కూడా ఒకరి
పాదాలు ఒకరు కడగాలి.*[e] **15** నేను మీకు
చేసినట్టే మీరు కూడా చేయాలని మీకు ఆదర్శం
ఉంచాను.[f] **16** నేను చాలా ఖచ్చితంగా మీతో
చెప్తున్నాను, దాసుడు తన యజమాని కన్నా
గొప్పవాడు కాదు; అదేవిధంగా, పంపబడిన వ్యక్తి
తనను పంపించిన వ్యక్తి కన్నా గొప్పవాడు కాదు.
**17** మీకు ఈ విషయాలు తెలుసు కాబట్టి, వీటిని
చేస్తే మీరు సంతోషంగా ఉంటారు.[g] **18** నేను
మీ అందరి గురించి చెప్పట్లేదు; నేను ఎంచు
కున్నవాళ్లు నాకు తెలుసు. అయితే, ‘నాతోపాటు
భోజనం చేస్తూ వచ్చిన వ్యక్తి నాకు శత్రువు
అయ్యాడు’*[a] అనే లేఖనం నెరవేరాల్సి ఉంది.[b]
**19** అది జరిగినప్పుడు నేనే ఆయన్ని అని
మీరు నమ్మేలా ముందుగానే మీకు చెప్తున్నాను.[c]
**20** నేను చాలా ఖచ్చితంగా మీతో చెప్తున్నాను,
నేను పంపించే ఏ వ్యక్తినైనా చేర్చుకునేవాళ్లు
నన్ను కూడా చేర్చుకుంటున్నారు;[d] నన్ను చేర్చు
కునేవాళ్లు నన్ను పంపించిన దేవుణ్ణి కూడా
చేర్చుకుంటున్నారు.”

**21** ఈ మాటలు చెప్పిన తర్వాత యేసు ఎంతో
ఆవేదన చెందాడు. ఆయన, “నేను చాలా ఖచ్చి
తంగా మీతో చెప్తున్నాను, మీలో ఒకతను
నన్ను అప్పగిస్తాడు” అని స్పష్టంగా చెప్పాడు.[e]
**22** ఆయన ఎవరి గురించి మాట్లాడుతున్నాడో
అర్థంకాక శిష్యులు ఒకరి ముఖం ఒకరు
చూసుకున్నారు.[f] **23** వాళ్లలో యేసు ఎక్కు
వగా ప్రేమించిన శిష్యుడు[g] ఆయన పక్కనే*
కూర్చొని ఉన్నాడు. **24** కాబట్టి సీమోను
పేతురు, “ఆయన ఎవరి గురించి మాట్లాడు
తున్నాడో చెప్పు” అని అతనికి సైగ చేశాడు.
**25** అప్పుడు అతను వెనక్కి వాలి యేసు
రొమ్మును ఆనుకొని, “ప్రభువా ఎవరతను?”
అని అడిగాడు.[h] **26** అందుకు యేసు, “నేను
రొట్టె ముక్కను ముంచి ఎవరికి ఇస్తానో అతనే”[i]
అన్నాడు. కాబట్టి యేసు రొట్టెను ముంచి
సీమోను ఇస్కరియోతు కుమారుడైన యూదాకు
ఇచ్చాడు. **27** యూదా ఆ రొట్టె ముక్కను
తీసుకున్నాక, సాతాను అతనిలో ప్రవేశించాడు.[j]
కాబట్టి యేసు అతనితో, “నువ్వు చేస్తున్నది
ఇంకా త్వరగా చేయి” అన్నాడు. **28** అయితే,
యేసు అతనితో ఎందుకలా అన్నాడో బల్ల
దగ్గర కూర్చున్న వాళ్లెవ్వరికీ అర్థం కాలేదు.
**29** యూదా దగ్గర డబ్బుల పెట్టె ఉంది కాబట్టి,
పండుగ కోసం తమకు అవసరమైనవి కొనమనో,
పేదవాళ్లకు ఏమైనా ఇవ్వమనో యేసు అతనికి
చెప్తున్నాడని వాళ్లలో కొంతమంది అనుకున్నారు.
**30** కాబట్టి అతను ఆ రొట్టె ముక్క తీసుకున్నాక
వెంటనే అక్కడి నుండి వెళ్లిపోయాడు. అది
రాత్రిపూట.[k]

**31** అతను బయటికి వెళ్లిపోయినప్పుడు
యేసు ఇలా అన్నాడు: “ఇప్పుడు మానవ కుమా

---

**13:14** *లేదా “మీకు కూడా ఒకరి పాదాలు ఒకరు కడగాల్సిన బాధ్యత ఉంది.”

**13:18** *అక్ష., “నా మీదికి తన మడిమె ఎత్తాడు.”
**13:23** *అక్ష., “రొమ్మున ఆనుకొని.”

---

**13వ అధ్యా.**
a 1కొ 6:11; ఎఫె 5:25, 26; తీతు 3:5; హెబ్రీ 10:22
b యోహా 6:64
c మత్త 23:8
d లూకా 22:27
e మత్త 20:26, 27; లూకా 9:48; లూకా 22:26; రోమా 12:10; 1పే 5:5
f ఫిలి 2:5; 1పే 2:21; 1యో 2:6
g మత్త 7:24, 25; లూకా 11:28; యాకో 1:25

**2వ వరుస**
a కీర్త 41:9; మత్త 26:23
b యోహా 17:12
c యోహా 16:4
d మత్త 25:40
e మార్కు 14:18; లూకా 22:21; యోహా 6:70
f మత్త 26:22
g యోహా 19:26; యోహా 20:2
h యోహా 21:20
i మత్త 26:23
j లూకా 22:3, 4
k మత్త 26:20

రుడు మహిమపర్చబడుతున్నాడు. ఆయన
ద్వారా దేవుడు మహిమపర్చబడుతున్నాడు.
32 దేవుడే స్వయంగా ఆయన్ని మహిమపరు
స్తాడు,[a] వెంటనే మహిమపరుస్తాడు. 33 చిన్న
పిల్లలారా, నేను ఇంక కొంతకాలమే మీతో
పాటు ఉంటాను. మీరు నా కోసం వెదుకుతారు;
అయితే, 'నేను వెళ్లే చోటికి మీరు రాలేరు'
అని యూదులతో చెప్పిన మాటే ఇప్పుడు
మీతో కూడా చెప్తున్నాను. 34 నేను మీకు కొత్త
ఆజ్ఞ ఇస్తున్నాను, మీరు ఒకరినొకరు ప్రేమిం
చుకోవాలి, నేను మిమ్మల్ని ప్రేమించినట్టే మీరు
కూడా ఒకరినొకరు ప్రేమించుకోవాలి.[b] 35 మీ
మధ్య ప్రేమ ఉంటే, మీరు నా శిష్యులని అందరికీ
తెలుస్తుంది."[c]

36 సీమోను పేతురు, "ప్రభువా, నువ్వు ఎక్క
డికి వెళ్తున్నావు?" అని ఆయన్ని అడిగాడు.
అందుకు యేసు, "నేను వెళ్తున్న చోటికి ఇప్పుడు
నువ్వు నా వెంట రాలేవు కానీ తర్వాత వస్తావు"
అన్నాడు. 37 అప్పుడు పేతురు యేసుతో,
"ప్రభువా, నేను ఇప్పుడు నీ వెంట ఎందుకు
రాలేను? నీ కోసం నా ప్రాణమైనా ఇస్తాను"[d]
అన్నాడు. 38 దానికి యేసు, "నా కోసం నీ
ప్రాణం ఇస్తావా? నేను చాలా ఖచ్చితంగా నీతో
చెప్తున్నాను, నేనెవరో తెలీదని నువ్వు మూడు
సార్లు చెప్పే వరకు కోడి కూయనే కూయదు"[e]
అన్నాడు.

**14** "ఆందోళన పడకండి.[f] దేవుని మీద
విశ్వాసం చూపించండి;[g] నా మీద
కూడా విశ్వాసం చూపించండి. 2 నా తండ్రి
ఇంట్లో చాలా నివాసాలు ఉన్నాయి. లేకపోతే
నేను మీకు ఈ మాట చెప్పేవాణ్ణి కాదు. ఎందు
కంటే, నేను మీ కోసం స్థలం సిద్ధం చేయడానికి
వెళ్తున్నాను.[h] 3 నేను వెళ్లి మీ కోసం స్థలం
సిద్ధం చేశాక, మళ్లీ వచ్చి మిమ్మల్ని తీసుకెళ్తాను.
అప్పుడు నేను ఉన్న చోట మీరు కూడా ఉంటారు.[i]
4 నేను వెళ్లే చోటికి మార్గం మీకు తెలుసు."

5 అప్పుడు తోమా,[j] "ప్రభువా, నువ్వు ఎక్క
డికి వెళ్తున్నావో మాకు తెలీదు. మరి ఆ మార్గం
ఎలా తెలుస్తుంది?" అని అడిగాడు.

6 అందుకు యేసు ఇలా అన్నాడు: "నేనే
మార్గం,[k] సత్యం,[l] జీవం.[m] నా ద్వారానే తప్ప
ఎవరూ తండ్రి దగ్గరికి రాలేరు.[a] 7 మీకు నేను
తెలిస్తే, నా తండ్రి కూడా తెలిసినట్టే; ఈ క్షణం
నుండి మీకు ఆయన తెలుసు, మీరు ఆయన్ని
చూశారు."[b]

8 అప్పుడు ఫిలిప్పు ఆయనతో, "ప్రభువా,
మాకు తండ్రిని చూపించు, అది చాలు" అన్నాడు.

9 యేసు అతనితో ఇలా అన్నాడు: "ఫిలిప్పూ,
నేను ఇంతకాలం మీతో ఉన్నా నువ్వు నన్ను
తెలుసుకోలేదా? నన్ను చూసిన వ్యక్తి తండ్రిని
కూడా చూశాడు.[c] అయినాసరే 'మాకు తండ్రిని
చూపించు' అని ఎందుకు అడుగుతున్నావు?
10 నేను తండ్రితో ఐక్యంగా ఉన్నానని, తండ్రి
నాతో ఐక్యంగా ఉన్నాడని నువ్వు నమ్మట్లేదా?[d]
నేను మీతో చెప్పే విషయాలు నా అంతట నేనే
చెప్పట్లేదు.[e] కానీ నాతో ఐక్యంగా ఉన్న తండ్రే
నా ద్వారా తన పనులు చేస్తున్నాడు. 11 నేను
తండ్రితో ఐక్యంగా ఉన్నానని, తండ్రి నాతో
ఐక్యంగా ఉన్నాడని నేను చెప్పిన మాట నమ్మండి;
లేదా నా పనులు చూసైనా నమ్మండి. 12 నేను
చాలా ఖచ్చితంగా మీతో చెప్తున్నాను, నామీద
విశ్వాసం చూపించే వ్యక్తి కూడా నేను చేసే
పనులు చేస్తాడు; అంతకన్నా గొప్ప పనులు
కూడా చేస్తాడు,[f] ఎందుకంటే నేను తండ్రి దగ్గ
రికి వెళ్తున్నాను. 13 అంతేకాదు, నా పేరున
మీరు ఏది అడిగినా నేను అది చేస్తాను, కుమా
రుడి ద్వారా తండ్రికి మహిమ వచ్చేలా నేను అలా
చేస్తాను.[g] 14 మీరు నా పేరున ఏమి అడిగినా
నేను చేస్తాను.

15 "మీకు నా మీద ప్రేమ ఉంటే నా ఆజ్ఞలు
పాటిస్తారు.[h] 16 నేను తండ్రిని అడుగుతాను,
మీతో ఎప్పటికీ ఉండేలా ఆయన మీకు ఇంకో
సహాయకుణ్ణి* ఇస్తాడు.[i] 17 అంటే సత్యాన్ని
వెల్లడిచేసే పవిత్రశక్తిని[j] మీకు ఇస్తాడు. లోకం
దాన్ని పొందలేదు, ఎందుకంటే లోకం దాన్ని
చూడట్లేదు, లోకానికి అది తెలీదు.[k] కానీ మీకు
అది తెలుసు, ఎందుకంటే అది మీలో ఉంది,
మీతోనే ఉండిపోతుంది. 18 నేను మిమ్మల్ని
అనాథలుగా వదిలేయను, మళ్లీ మీ దగ్గరికి
వస్తాను.[l] 19 కొంత సమయం తర్వాత లోకం
ఇక ఎప్పుడూ నన్ను చూడదు. కానీ మీరు నన్ను

**13వ అధ్యా.**

a యోహా 17:1
b లేవీ 19:18; యాకో 2:8; 1యోహా 3:14
c రోమా 13:8; 1యోహా 4:20
d లూకా 22:33
e మత్త 26:34; యోహా 18:27

**14వ అధ్యా.**

f యోహా 14:27
g 1పే 1:21
h 1పే 1:3, 4
i యోహా 17:24; రోమా 8:17; ఫిలి 1:23
j యోహా 11:16
k యోహా 10:9; ఎఫె 2:18; హెబ్రీ 10:19, 20
l యోహా 1:17
m యోహా 1:4; యోహా 6:63; యోహా 17:3; రోమా 6:23

**2వ వరుస**

a అపొ 4:12
b మత్త 11:27; యోహా 1:18
c కొలొ 1:15; హెబ్రీ 1:3
d యోహా 10:38
e యోహా 7:16; యోహా 8:28
f మత్త 21:21; అపొ 1:8; అపొ 2:41
g యోహా 15:16
h యోహా 13:34; యోహా 15:10
i లూకా 24:49; యోహా 15:26; అపొ 1:5; అపొ 2:1, 4; రోమా 8:26
j మత్త 10:19, 20; యోహా 16:13; 1కొ 2:12; 1యోహా 2:27
k 1కొ 2:14
l మత్త 28:20

14:16 *లేదా "ఓదార్పునిచ్చేవాణ్ణి."

చూస్తారు;[a] ఎందుకంటే నేను జీవిస్తున్నాను,
మీరు జీవిస్తారు. 20 నేను తండ్రితో ఐక్యంగా
ఉన్నానని, మీరు నాతో ఐక్యంగా ఉన్నారని, నేను
మీతో ఐక్యంగా ఉన్నానని ఆ రోజు మీరు తెలు
సుకుంటారు.[b] 21 నా ఆజ్ఞల్ని అంగీకరించి,
వాటిని పాటించేవాళ్లు నన్ను ప్రేమిస్తున్నారు.
నన్ను ప్రేమించేవాళ్లను నా తండ్రి ప్రేమిస్తాడు.
నేను కూడా వాళ్లను ప్రేమించి, నన్ను నేను
వాళ్లకు స్పష్టంగా చూపించుకుంటాను.”

22 ఇస్కరియోతు యూదా కాని ఇంకో
యూదా[c] యేసును ఇలా అడిగాడు: “ప్రభువా,
నువ్వు లోకానికి కాకుండా మాకే నిన్ను నువ్వు
ఎందుకు స్పష్టంగా చూపించుకోవాలని అనుకుం
టున్నావు?”

23 అప్పుడు యేసు ఇలా అన్నాడు: “ఎవ
రైనా నన్ను ప్రేమిస్తే, అతను నా మాట ప్రకారం
నడుచుకుంటాడు, నా తండ్రి అతన్ని ప్రేమిస్తాడు.
మేము అతని దగ్గరికి వచ్చి అతనితో నివసిస్తాం.[d]
24 నా మీద ప్రేమ లేనివాడు నా మాటల్ని పాటిం
చడు. మీరు వింటున్న మాట నాది కాదు నన్ను
పంపించిన తండ్రిదే.[e]

25 “నేను మీతో ఉన్నప్పుడే మీకు ఈ
విషయాలు చెప్పాను. 26 అయితే తండ్రి నా
పేరున పంపించే సహాయకుడు అంటే పవిత్రశక్తి
అన్ని విషయాల్ని మీకు బోధిస్తాడు, నేను మీకు
చెప్పిన విషయాలన్నిటినీ మీకు గుర్తుచేస్తాడు.[f]
27 నేను మీకు శాంతిని ఇచ్చి వెళ్తున్నాను; నా
శాంతినే మీకు ఇస్తున్నాను.[g] నేను మీకు ఇచ్చే
శాంతి, లోకం ఇచ్చే శాంతి లాంటిది కాదు.
ఆందోళన పడకండి, భయపడకండి. 28 ‘నేను
వెళ్తున్నాను, మళ్లీ మీ దగ్గరికి వస్తాను’ అని నేను
మీతో చెప్పిన మాట విన్నారు కదా. మీకు నా
మీద ప్రేమ ఉంటే, నేను తండ్రి దగ్గరికి
వెళ్తున్నానని మీరు సంతోషిస్తారు. ఎందుకంటే
తండ్రి నాకన్నా గొప్పవాడు.[h] 29 అది జరిగి
నప్పుడు మీరు నమ్మాలని, అది ఇంకా జరగ
కముందే మీకు చెప్తున్నాను.[i] 30 నేను మీతో
ఇంక ఎక్కువగా మాట్లాడను; ఎందుకంటే ఈ
లోక పరిపాలకుడు[j] వస్తున్నాడు, అతనికి
నా మీద ఎలాంటి పట్టూ లేదు.[k] 31 అయితే
నేను తండ్రిని ప్రేమిస్తున్నానని లోకానికి తెలియా
లని, తండ్రి నాకు ఆజ్ఞాపించినట్టే చేస్తున్నాను.[a]
లేవండి, ఇక్కడి నుండి వెళ్దాం.

15 “నేను నిజమైన ద్రాక్షచెట్టును,
నా తండ్రి వ్యవసాయదారుడు.
2 నాలోని ఫలించని ప్రతీ తీగను ఆయన తెంచి
పారేస్తాడు; అంతేకాదు ఫలించే ప్రతీ తీగ ఇంకా
ఎక్కువగా ఫలించేలా దాన్ని శుభ్రం చేస్తాడు.[b]
3 నేను మీతో అన్న మాటను బట్టి మీరు
ఇప్పటికే శుభ్రంగా ఉన్నారు.[c] 4 ఎప్పుడూ
నాతో ఐక్యంగా ఉండండి, అప్పుడు నేను కూడా
మీతో ఎప్పుడూ ఐక్యంగా ఉంటాను. ద్రాక్ష
చెట్టుకు అంటుకొని ఉంటే తప్ప తీగ దానం
తటదే ఫలించలేదు. అలాగే మీరు కూడా
నాతో ఐక్యంగా ఉంటే తప్ప ఫలించలేరు.[d]
5 నేను ద్రాక్షచెట్టును, మీరు తీగలు. ఎవరైతే
నాతో ఎప్పుడూ ఐక్యంగా ఉంటారో, ఎవరితోనైతే
నేను ఎప్పుడూ ఐక్యంగా ఉంటానో అతను ఎక్కు
వగా ఫలిస్తాడు; నా నుండి వేరైపోయి మీరు
అసలు ఏమీ చేయలేరు. 6 ఎప్పుడూ నాతో
ఐక్యంగా ఉండని వ్యక్తి, బయట పారేయ
బడి ఎండిపోయిన తీగలా ఉంటాడు. ప్రజలు ఆ
తీగల్ని పోగుచేసి మంటల్లో వేస్తారు, అవి కాలి
పోతాయి. 7 మీరు ఎప్పుడూ నాతో ఐక్యంగా
ఉంటే, అలాగే నా మాటలు ఎప్పుడూ మీలో
ఉంటే మీకు ఇష్టమైనది ఏది అడిగినా దాన్ని
పొందుతారు.[e] 8 మీరు ఎక్కువగా ఫలిస్తూ నా
శిష్యులని నిరూపించుకుంటే నా తండ్రికి మహిమ
వస్తుంది.[f] 9 తండ్రి నన్ను ప్రేమిస్తున్నట్టే నేను
కూడా మిమ్మల్ని ప్రేమిస్తున్నాను; నా ప్రేమలో
నిలిచి ఉండండి.* 10 నేను తండ్రి ఆజ్ఞలు
పాటిస్తూ ఆయన ప్రేమలో నిలిచి ఉన్నట్టే, మీరు
నా ఆజ్ఞలు పాటిస్తే నా ప్రేమలో నిలిచి ఉంటారు.

11 “నాకున్న సంతోషమే మీలో ఉండాలని,
మీరు ఆ సంతోషాన్ని పూర్తిగా అనుభవించాలని
ఈ విషయాలు మీకు చెప్పాను.[g] 12 నేను
మిమ్మల్ని ప్రేమించినట్టే మీరు ఒకరినొకరు
ప్రేమించుకోవాలి, ఇదే నా ఆజ్ఞ.[h] 13 స్నేహి
తుల కోసం ప్రాణం పెట్టడం కన్నా గొప్ప ప్రేమ
లేదు.[i] 14 నేను మీకు ఆజ్ఞాపిస్తున్న వాటిని

15:9 *లేదా “ఎప్పుడూ నా ప్రేమను పొందేవాళ్లుగా ఉండండి.”

**14వ అధ్యా.**
a అపొ 10:40, 41
b యోహా 10:38
c లూకా 6:13, 16; అపొ 1:13
d ప్రక 3:20
e యోహా 5:19; యోహా 12:49
f లూకా 24:49; యోహా 15:26; యోహా 16:13
g యోహా 16:33; ఎఫె 2:14; ఫిలి 4:6, 7; కొలొ 3:15; 2థె 3:16
h యోహా 20:17; 1కొ 11:3; 1కొ 15:28; ఫిలి 2:5, 6
i యోహా 16:4
j యోహా 12:31; యోహా 16:11
k యోహా 16:33

**2వ వరుస**
a యోహా 10:18; యోహా 15:10; ఫిలి 2:8

**15వ అధ్యా.**
b 2పే 1:8
c యోహా 13:10; యోహా 17:17
d యోహా 6:56; 1కొ 12:27; ఎఫె 4:16
e మత్త 7:7
f మత్త 5:16; యోహా 13:35; ఫిలి 1:9, 11
g యోహా 17:13
h యోహా 13:34; 1పే 4:8
i యోహా 10:11; రోమా 5:7, 8; ఎఫె 5:1, 2; 1యో 3:16

చేస్తే మీరు నా స్నేహితులుగా ఉంటారు.[a]
**15** ఇప్పటినుండి నేను మిమ్మల్ని దాసులని
పిలవను, ఎందుకంటే యజమాని ఏం చేస్తాడో
దాసునికి తెలీదు. అయితే నేను మిమ్మల్ని
స్నేహితులని పిలిచాను, ఎందుకంటే నా తండ్రి
దగ్గర విన్న వాటన్నిటినీ నేను మీకు తెలియ
జేశాను. **16** మీరు నన్ను ఎంచుకోలేదు. కానీ
మీరు ఫలిస్తూ ఉండాలని, మీ ఫలం ఎప్పటికీ
ఉండాలని నేనే మిమ్మల్ని ఎంచుకున్నాను. దాని
వల్ల, మీరు నా పేరున తండ్రిని ఏది అడిగినా
ఆయన దాన్ని మీకు ఇస్తాడు.

**17** “మీరు ఒకరినొకరు ప్రేమించుకోవాలని
మీకు ఈ విషయాలు ఆజ్ఞాపిస్తున్నాను.[b]
**18** లోకం మిమ్మల్ని ద్వేషిస్తే, అది మీకన్నా
ముందు నన్ను ద్వేషించిందని గుర్తుంచుకోండి.[c]
**19** మీరు లోకానికి చెందినవాళ్లయితే, మీరు తన
వాళ్లు కాబట్టి లోకం మిమ్మల్ని ఇష్టపడుతుంది.
కానీ మీరు లోకానికి చెందినవాళ్లు కాదు, నేను
మిమ్మల్ని లోకంలో నుండి ఎంచుకున్నాను కాబట్టే
లోకం మిమ్మల్ని ద్వేషిస్తుంది.[d] **20** దాసుడు
తన యజమాని కన్నా గొప్పవాడు కాడని నేను
మీతో అన్న మాట గుర్తుపెట్టుకోండి. వాళ్లు నన్ను
హింసించారంటే మిమ్మల్ని కూడా హింసిస్తారు;[e]
నా మాటలు పాటించారంటే మీ మాటలు కూడా
పాటిస్తారు. **21** అయితే మీరు నా శిష్యులు
కాబట్టి* వాళ్లు ఇవన్నీ మీకు చేస్తారు; ఎందు
కంటే నన్ను పంపించిన వ్యక్తి వాళ్లకు తెలీదు.[f]
**22** నేను వచ్చి వాళ్లకు బోధించకపోయుంటే,
వాళ్లమీద ఏ పాపం ఉండేదికాదు. అయితే
ఇప్పుడు వాళ్లు తమ పాపానికి సాకులు చెప్ప
లేరు. **23** నన్ను ద్వేషించే వ్యక్తి నా తండ్రిని
కూడా ద్వేషిస్తున్నాడు.[g] **24** ఎవరూ చేయని
అద్భుతాల్ని నేను వాళ్ల మధ్య చేసుండక
పోతే వాళ్లమీద ఏ పాపం ఉండేది కాదు;[h] కానీ
ఇప్పుడు వాళ్లు నన్ను చూశారు, నన్నూ నా
తండ్రినీ ద్వేషించారు. **25** ‘ఏ కారణం లేకుండా
వాళ్లు నన్ను ద్వేషించారు’ అని వాళ్ల ధర్మ
శాస్త్రంలో రాయబడివున్న మాట నెరవేరడానికి
అలా జరిగింది.[i] **26** తండ్రి దగ్గర నుండి నేను
మీకు ఒక సహాయకుణ్ణి, అంటే సత్యాన్ని
వెల్లడిజేసే పవిత్రశక్తిని పంపిస్తాను;[a] తండ్రి
నుండి వచ్చే ఆ సహాయకుడు నా గురించి సాక్ష్య
మిస్తాడు.[b] **27** అలాగే మీరు మొదటినుండి
నాతోపాటు ఉన్నారు కాబట్టి మీరు కూడా నా
గురించి సాక్ష్యమివ్వాలి.[c]

**16** “మీరు తడబడకూడదని ఈ విష
యాలు మీకు చెప్పాను. **2** ప్రజలు
మిమ్మల్ని సమాజమందిరం నుండి వెలివేస్తారు.[d]
నిజానికి, మిమ్మల్ని చంపే[e] ప్రతీ ఒక్కరు
తాను దేవునికి పవిత్రసేవ చేస్తున్నానని అను
కునే సమయం రాబోతుంది. **3** వాళ్లు తండ్రిని
గానీ నన్ను గానీ తెలుసుకోలేదు కాబట్టి
అలా చేస్తారు.[f] **4** ఇవి జరిగే సమయం వచ్చి
నప్పుడు, నేను వీటి గురించి మీకు చెప్పానని
మీరు గుర్తుచేసుకునేలా ఈ విషయాలు మీకు
చెప్పాను.[g]

“మొదట్లో నేను ఈ విషయాలు మీకు చెప్ప
లేదు, ఎందుకంటే అప్పుడు నేను మీతో ఉన్నాను.
**5** కానీ ఇప్పుడు, నన్ను పంపించిన ఆయన దగ్గ
రికి వెళ్తున్నాను;[h] అయినాసరే మీలో ఎవ్వరూ,
‘నువ్వు ఎక్కడికి వెళ్తున్నావు?’ అని నన్ను అడ
గట్లేదు. **6** అయితే నేను ఈ విషయాలు మీకు
చెప్పడంవల్ల మీ హృదయాలు దుఃఖంతో నిండిపో
యాయి. **7** అయినా, నేను చెప్తున్నది నిజం;
నేను వెళ్లేది మీ మంచి కోసమే. ఎందుకంటే
నేను వెళ్లకపోతే ఆ సహాయకుడు[i] మీ దగ్గ
రికి రాడు; కానీ నేను వెళ్తే, ఆ సహాయకుణ్ణి మీ
దగ్గరికి పంపిస్తాను. **8** ఆ సహాయకుడు వచ్చి
నప్పుడు పాపం గురించి, నీతి గురించి, తీర్పు
గురించి లోకానికి ఒప్పింపజేసే రుజువుల్ని
ఇస్తాడు: **9** లోకం నా మీద విశ్వాసం చూపిం
చట్లేదు[j] కాబట్టి ముందుగా పాపం గురించిన రుజు
వుల్ని;[k] **10** నేను తండ్రి దగ్గరికి వెళ్తున్నాను,
తర్వాత మీరు నన్ను చూడరు కాబట్టి నీతి గురిం
చిన రుజువుల్ని; **11** ఈ లోక పరిపాలకు
నికి తీర్పు తీర్చబడింది[l] కాబట్టి తీర్పు గురించిన
రుజువుల్ని ఇస్తాడు.

**12** “నేను మీకు చెప్పాల్సిన విషయాలు
ఇంకా చాలా ఉన్నాయి, కానీ ఇప్పుడు మీరు
వాటిని అర్థం చేసుకోలేరు. **13** అయితే ఆ

15:21 * అక్ష., “నా పేరు కారణంగా.”

**15వ అధ్యా.**
*a* మత్త 12:50; యోహా 14:23
*b* యోహా 13:34
*c* మత్త 10:22
*d* లూకా 6:22; 1పే 4:4
*e* మత్త 5:11; మత్త 24:9; 2తి 3:12; 1పే 2:21
*f* యోహా 16:2, 3
*g* యోహా 5:23; 1యో 2:23
*h* మత్త 11:23; యోహా 11:47
*i* కీర్త 35:19; కీర్త 69:4; లూకా 23:22

**2వ వరుస**
*a* లూకా 24:49; యోహా 14:26
*b* 1యో 5:6
*c* లూకా 24:48; అపో 1:8; అపో 2:22; అపో 5:32

**16వ అధ్యా.**
*d* యోహా 9:22
*e* మత్త 24:9; అపో 8:1; అపో 12:1, 2; అపో 26:11
*f* యోహా 8:19; రోమా 10:2; 1కొ 2:8
*g* యోహా 13:19
*h* యోహా 13:3
*i* యోహా 14:16, 26; అపో 2:32, 33
*j* యోహా 5:37, 38
*k* యోహా 15:22
*l* యోహా 12:31; యోహా 14:30

సహాయకుడు* వచ్చినప్పుడు అంటే సత్యాన్ని
వెల్లడిజేసే పవిత్రశక్తి వచ్చినప్పుడు, మీరు
సత్యాన్ని పూర్తిగా అర్థం చేసుకునేలా సహాయం
చేస్తూ మిమ్మల్ని నడిపిస్తాడు. ఎందుకంటే ఆ సహా
యకుడు తనంతట తాను ఏదీ మాట్లాడడు కానీ
తాను విన్నవాటినే మాట్లాడతాడు; జరగబోయే
విషయాల్ని మీకు ప్రకటిస్తాడు.[a] **14** ఆ సహా
యకుడు నన్ను మహిమపరుస్తాడు,[b] ఎందుకంటే
నా దగ్గర విన్న విషయాల్నే మీకు ప్రకటిస్తాడు.[c]
**15** నా తండ్రి దగ్గర ఉన్నవన్నీ నావే.[d] అందుకే,
నా దగ్గర విన్న విషయాల్నే ఆ సహాయకుడు
మీకు ప్రకటిస్తాడని చెప్పాను. **16** కొంతకాలం
తర్వాత మీరు ఇక నన్ను చూడరు,[e] అయితే
ఇంకొంతకాలం తర్వాత మీరు నన్ను చూస్తారు.”

**17** అప్పుడు ఆయన శిష్యుల్లో కొంతమంది,
“ఈయన, ‘కొంతకాలం తర్వాత మీరు ఇక నన్ను
చూడరు, అయితే ఇంకొంతకాలం తర్వాత మీరు
నన్ను చూస్తారు,’ ‘ఎందుకంటే నేను తండ్రి దగ్గరికి
వెళ్తున్నాను’ అని ఎందుకు అంటున్నాడు?” అని
చెప్పుకున్నారు. **18** వాళ్లు, “ ‘కొంతకాలం’ అని
చెప్పడంలో ఈయన ఉద్దేశం ఏంటి? ఈయన
దేని గురించి మాట్లాడుతున్నాడో మనకు తెలి
యట్లేదే” అని అనుకున్నారు. **19** వాళ్లు తనను
ఏదో అడగాలనుకుంటున్నారని తెలిసి యేసు
వాళ్లతో ఇలా అన్నాడు: “ ‘కొంతకాలం తర్వాత
మీరు ఇక నన్ను చూడరు, అయితే ఇంకొంత
కాలం తర్వాత మీరు నన్ను చూస్తారు’ అని
నేను చెప్పినందుకు మీరు ఒకరినొకరు ప్రశ్నిం
చుకుంటున్నారా? **20** నేను చాలా ఖచ్చితంగా
మీతో చెప్తున్నాను: మీరు ఏడుస్తారు, దుఃఖపడ
తారు కానీ లోకం మాత్రం సంతోషిస్తుంది; మీరు
దుఃఖపడతారు కానీ మీ దుఃఖం సంతోషంగా
మారుతుంది.[f] **21** బిడ్డను కనే సమయం వచ్చి
నప్పుడు స్త్రీ వేదన పడుతుంది. అయితే బిడ్డను
కన్న తర్వాత, ఆ బిడ్డను చూసిన ఆనందంలో
ఇక ఆ బాధను గుర్తుచేసుకోదు. **22** అలాగే
మీరు కూడా ఇప్పుడు దుఃఖపడుతున్నారు;
కానీ నేను మిమ్మల్ని మళ్లీ కలుస్తాను,* అప్పుడు
మీ హృదయాలు ఆనందంతో ఉప్పొంగుతాయి,[a]
మీ ఆనందాన్ని ఎవ్వరూ తీసేయలేరు. **23** ఆ
రోజు మీరు నన్ను ఏ ప్రశ్నా అడగరు. మీరు
నా పేరున తండ్రిని ఏది అడిగినా[b] ఆయన
దాన్ని మీకు ఇస్తాడని[c] నేను చాలా ఖచ్చి
తంగా మీతో చెప్తున్నాను. **24** ఇప్పటివరకు
మీరు నా పేరున ఏదీ అడగలేదు. అడగండి,
మీరు దాన్ని పొందుతారు; అప్పుడు మీ సంతోషం
సంపూర్ణం అవుతుంది.

**25** “నేను ఉదాహరణల రూపంలో మీకు ఈ
విషయాలు చెప్పాను. అయితే ఒక సమయం
రాబోతుంది, అప్పుడు నేను ఇక ఉదాహరణల
రూపంలో కాకుండా స్పష్టంగా తండ్రి గురించి
మీకు చెప్తాను. **26** ఆ రోజు మీరు తండ్రిని
నా పేరున వేడుకుంటారు; అయితే దానర్థం,
నేను మీకోసం తండ్రిని వేడుకుంటానని కాదు.
**27** స్వయంగా తండ్రే మిమ్మల్ని ప్రేమిస్తు
న్నాడు;* ఎందుకంటే మీరు నన్ను ప్రేమించారు,#[d]
నేను దేవుని ప్రతినిధిగా వచ్చానని నమ్మారు.[e]
**28** నేను తండ్రి ప్రతినిధిగా లోకంలోకి వచ్చాను.
ఇప్పుడు లోకాన్ని విడిచిపెట్టి తండ్రి దగ్గరికి
వెళ్తున్నాను.”[f]

**29** ఆయన శిష్యులు ఇలా అన్నారు: “ఇదిగో!
ఇప్పుడు నువ్వు ఉదాహరణలు ఉపయోగించ
కుండా స్పష్టంగా మాట్లాడుతున్నావు. **30** నీకు
అన్ని విషయాలు తెలుసని, మాలో ఎవ్వరూ
ఏ ప్రశ్నా నిన్ను అడగాల్సిన అవసరం లేదని
ఇప్పుడు మాకు అర్థమైంది. నువ్వు దేవుని
దగ్గర నుండి వచ్చావని దీన్నిబట్టి మేము
నమ్ముతున్నాం.” **31** అప్పుడు యేసు వాళ్లతో
ఇలా అన్నాడు: “మీరు ఇప్పుడు నమ్ముతు
న్నారా? **32** ఇదిగో! మీలో ప్రతీ ఒక్కరు
తమతమ ఇళ్లకు పారిపోయి, నన్ను ఒంటరిగా
విడిచిపెట్టే సమయం రాబోతుంది.[g] నిజానికి
అది ఇప్పటికే వచ్చేసింది. అయితే నా తండ్రి
నాతోపాటు ఉన్నాడు కాబట్టి నేను ఒంటరివాణ్ణి
కాదు.[h] **33** నా వల్ల మీరు శాంతి పొందాలని

**16వ అధ్యా.**
a అపొ 11:28 అపొ 21:10, 11 1తి 4:1
b 1యో 4:2
c యోహా 15:26
d యోహా 17:10
e యోహా 7:33
f మత్త 28:8 లూకా 24:39-41 యోహా 20:19, 20

**2వ వరుస**
a లూకా 24:51, 52
b ఫిలి 4:6
c యోహా 14:13 యోహా 15:16 1యో 5:14
d యోహా 14:21
e యోహా 17:7, 8
f యోహా 13:3 హెబ్రీ 9:24
g జెక 13:7 మత్త 26:31 మార్కు 14:27
h యోహా 8:29

**16:13** *పవిత్రశక్తిని ఒక వ్యక్తిలా వర్ణిస్తూ యేసు “సహాయకుడు” (గ్రీకులో పుంలింగ పదం) అనే పదం ఉపయోగించాడు. పవిత్రశక్తి అనేది వ్యక్తి కాదు శక్తి మాత్రమే. దీనికి గ్రీకు భాషలో నపుంసక లింగాన్ని ఉపయోగిస్తారు.

**16:22** *అక్ష., “చూస్తాను.” **16:27** *లేదా “తండ్రికి మీమీద అనురాగం ఉంది.” #లేదా “మీకు నామీద అనురాగం ఉంది.”

మీకు ఈ విషయాలు చెప్పాను.[a] లోకంలో మీకు
శ్రమలు వస్తాయి, అయితే ధైర్యం తెచ్చుకోండి!
నేను లోకాన్ని జయించాను.”[b]

**17** యేసు ఈ మాటలు చెప్పాక,
ఆకాశం వైపు చూసి ఇలా అన్నాడు:
“తండ్రీ, సమయం వచ్చేసింది. నీ కుమారుడు
నిన్ను మహిమపర్చేలా నీ కుమారుణ్ణి మహి
మపర్చు. **2** ఎందుకంటే, నువ్వు మనుషులం
దరి మీద ఆయనకు అధికారం ఇచ్చావు.[c] దాని
వల్ల, నువ్వు తనకు అప్పగించిన వాళ్లందరికీ
ఆయన శాశ్వత జీవితాన్ని ఇవ్వగలుగుతాడు.[d]
**3** ఒకేఒక్క సత్యదేవుడివైన నిన్నూ,[e] నువ్వు
పంపించిన యేసుక్రీస్తునూ[f] తెలుసుకోవడమే
శాశ్వత జీవితం. **4** చేయడానికి నువ్వు నాకు
ఇచ్చిన పనిని పూర్తిచేసి[g] భూమ్మీద నిన్ను
మహిమపర్చాను.[h] **5** కాబట్టి తండ్రీ, లోకం
ఉనికిలోకి రాకముందు నీ దగ్గర నాకు ఎలాంటి
మహిమ ఉండేదో అదే మహిమతో ఇప్పుడు
నన్ను నీ దగ్గర మహిమపర్చు.[i]

**6** “లోకంలో నుండి నువ్వు నాకు ఇచ్చిన
మనుషులకు నీ పేరు వెల్లడిచేశాను.*[j] వాళ్లు
నీవాళ్లు, వాళ్లను నువ్వు నాకు ఇచ్చావు; వాళ్లు నీ
వాక్యాన్ని పాటించారు. **7** నువ్వు నాకు ఇచ్చి
నవన్నీ నీ నుండే వచ్చాయని వాళ్లిప్పుడు
తెలుసుకున్నారు; **8** ఎందుకంటే నువ్వు నాకు
చెప్పిన మాటల్ని నేను వాళ్లకు చెప్పినప్పుడు[k]
వాళ్లు వాటిని అంగీకరించి, నేను నీ ప్రతినిధిగా
వచ్చానని నిజంగా తెలుసుకున్నారు. అంతేకాదు,
నువ్వు నన్ను పంపావని వాళ్లు నమ్ముతున్నారు.
**9** నేను వాళ్ల గురించి ప్రార్థిస్తున్నాను. నేను
లోకం గురించి ప్రార్థించట్లేదు కానీ నువ్వు నాకు
ఇచ్చినవాళ్ల గురించే ప్రార్థిస్తున్నాను, ఎందు
కంటే వాళ్లు నీ వాళ్లు; **10** నావన్నీ నీవి, నీవన్నీ
నావి. నేను వాళ్ల మధ్య మహిమపర్చబడ్డాను.

**11** “నేను ఇక లోకంలో ఉండను, కానీ వాళ్లు
లోకంలో ఉన్నారు.[l] నేను నీ దగ్గరికి వస్తు
న్నాను. పవిత్రుడివైన తండ్రీ, నువ్వు నాకు
ఇచ్చిన నీ సొంత పేరును బట్టి వాళ్లను కాపాడు.[m]
అప్పుడు, మనం ఐక్యంగా ఉన్నట్టే వాళ్లు కూడా
ఐక్యంగా ఉంటారు. **12** నేను వాళ్లతో ఉన్న
ప్పుడు, నువ్వు నాకు ఇచ్చిన నీ సొంత పేరును
బట్టి వాళ్లను జాగ్రత్తగా చూసుకుంటూ వచ్చాను.[a]
నేను వాళ్లను కాపాడాను. లేఖనం నెరవేరేలా,[b]
నాశనపుత్రుడు తప్ప[c] వాళ్లలో ఏ ఒక్కరూ
నాశనం కాలేదు.[d] **13** కానీ ఇప్పుడు నేను
నీ దగ్గరికి వస్తున్నాను. నా సంతోషాన్ని వాళ్లు
పూర్తిగా అనుభవించేలా, నేను ఇంకా లోకంలో
ఉన్నప్పుడే ఈ విషయాలు మాట్లాడుతున్నాను.
**14** నేను వాళ్లకు నీ వాక్యాన్ని ఇచ్చాను,
అయితే లోకం వాళ్లను ద్వేషించింది; ఎందుకంటే
నేను లోకసంబంధిని* కానట్టే వాళ్లు కూడా లోక
సంబంధులు కారు.[e]

**15** “వాళ్లను లోకంలో నుండి తీసుకెళ్లి
పొమ్మని నేను ప్రార్థించట్లేదు కానీ, దుష్టుని నుండి
వాళ్లను కాపాడమని నీకు ప్రార్థిస్తున్నాను.[f]
**16** నేను లోకసంబంధిని కానట్టే[g] వాళ్లు కూడా
లోకసంబంధులు కారు.[h] **17** సత్యంతో వాళ్లను
పవిత్రపర్చు,*[i] నీ వాక్యమే సత్యం.[j] **18** నువ్వు
నన్ను లోకంలోకి పంపించినట్టే, నేను కూడా
వాళ్లను లోకంలోకి పంపించాను. **19** వాళ్లు
సత్యం వల్ల పవిత్రులు అవ్వాలని వాళ్ల కోసం
నన్ను నేను పవిత్రంగా ఉంచుకుంటున్నాను.

**20** “నేను వాళ్ల కోసం మాత్రమే ప్రార్థించ
ట్లేదు గానీ, వాళ్ల బోధ విని నా మీద విశ్వాసం
ఉంచే వాళ్లందరి కోసం కూడా ప్రార్థిస్తున్నాను.
**21** వాళ్లందరూ ఐక్యంగా ఉండాలని;[k] తండ్రీ,
నువ్వు నాతో ఐక్యంగా ఉన్నట్టు,[l] నేను నీతో
ఐక్యంగా ఉన్నట్టు వాళ్లు కూడా మనతో
ఐక్యంగా ఉండాలని ప్రార్థిస్తున్నాను. అప్పుడు,
నువ్వు నన్ను పంపించావని లోకం నమ్ము
తుంది. **22** మనం ఐక్యంగా ఉన్నట్టు వాళ్లు
కూడా ఐక్యంగా ఉండేలా,[m] నువ్వు నాకు ఇచ్చిన
మహిమను నేను వాళ్లకు ఇచ్చాను. **23** వాళ్లు
సంపూర్ణంగా ఐక్యంగా ఉండేలా నేను వాళ్లతో
ఐక్యంగా ఉన్నాను, నువ్వు నాతో ఐక్యంగా
ఉన్నావు. అలా, నువ్వు నన్ను పంపించావనీ
నన్ను ప్రేమించినట్టే వాళ్లను కూడా ప్రేమించా
వనీ లోకానికి తెలుస్తుంది. **24** తండ్రీ, నువ్వు
నాకు ఇచ్చిన వీళ్లు, నేను ఉండే చోట

**16వ అధ్యా.**
a ఎఫె 2:14
b అపొ 14:22; 1యో 4:4

**17వ అధ్యా.**
c ఫిలి 2:9, 10
d యోహా 4:14; యోహా 6:27
e 1యో 5:20
f ఎఫె 4:11, 13; 2పే 3:18
g యోహా 4:34
h యోహా 13:31
i యోహా 1:1; యోహా 8:58; కొలొ 1:15
j కీర్త 22:22; అపొ 15:14; హెబ్రీ 2:12
k యోహా 6:68; యోహా 8:28; యోహా 14:10
l యోహా 13:1
m 1పే 1:5; యూదా 24

**2వ వరుస**
a యోహా 6:39; యోహా 10:28
b కీర్త 41:9; కీర్త 109:8; అపొ 1:20
c మార్కు 14:21
d యోహా 18:9
e యాకో 4:4
f మత్త 6:13; 2థె 3:3; 1యో 5:18
g యోహా 18:36
h కొలొ 1:13
i ఎఫె 5:25, 26; 2థె 2:13; 1పే 1:22
j కీర్త 12:6; కీర్త 119:151, 160
k రోమా 12:5; 1కొ 1:10; గల 3:28
l యోహా 10:38
m యోహా 14:20; 1యో 3:24

**17:6** *లేదా “తెలియజేశాను.”

**17:14** *లేదా “లోకానికి చెందినవాణ్ణి.” **17:17** *లేదా “ప్రత్యేకపర్చు.”

నాతోపాటు ఉండాలని కోరుకుంటున్నాను.[a]
అప్పుడు, నువ్వు నాకు ఇచ్చిన మహిమను వీళ్లు
చూడగలుగుతారు. ఎందుకంటే ప్రపంచం పుట్టక
ముందే* నువ్వు నన్ను ప్రేమించావు. **25** నీతి
మంతుడివైన తండ్రీ, నిజానికి లోకం నిన్ను
తెలుసుకోకపోయినా,[b] నాకు నువ్వు తెలుసు,[c]
నువ్వు నన్ను పంపించావని వీళ్లు తెలుసుకు
న్నారు. **26** నువ్వు నామీద చూపించిన
ప్రేమను వీళ్లు ఇతరుల మీద చూపించేలా, నేను
వీళ్లతో ఐక్యంగా ఉండేలా[d] నీ పేరును వీళ్లకు తెలి
యజేశాను, ఇంకా తెలియజేస్తాను."[e]

**18** యేసు ఈ విషయాలు చెప్పాక, తన
శిష్యులతో పాటు కిద్రోను లోయ*[f]
దాటి, తోట ఉన్న చోటికి వెళ్లాడు. యేసు, ఆయన
శిష్యులు ఆ తోటలోకి వెళ్లారు.[g] **2** యేసు
తరచూ తన శిష్యులతో అక్కడికి వెళ్తుండేవాడు
కాబట్టి ఆయన్ని అప్పగించబోయే యూదాకు
కూడా ఆ చోటు తెలుసు. **3** కాబట్టి యూదా
సైనికుల గుంపును, ముఖ్య యాజకులు-పరిస
య్యులు పంపించిన అధికారుల్ని తీసుకుని
అక్కడికి వచ్చాడు. వాళ్ల చేతుల్లో దివిటీలు,
దీపాలు, ఆయుధాలు ఉన్నాయి.[h] **4** తనకు
జరగబోతున్నవన్నీ యేసుకు తెలుసు కాబట్టి
ఆయన ముందుకు వచ్చి, "మీరు ఎవరి కోసం
వెదుకుతున్నారు?" అని వాళ్లను అడిగాడు.
**5** వాళ్లు, "నజరేయుడైన యేసు[i] కోసం" అని
అన్నారు. అప్పుడు యేసు వాళ్లతో, "నేనే
ఆయన్ని" అని చెప్పాడు. ఆయన్ని అప్పగించ
బోతున్న యూదా కూడా వాళ్లతోపాటు నిలబడి
ఉన్నాడు.[j]

**6** యేసు, "నేనే ఆయన్ని" అని చెప్పినప్పుడు
వాళ్లు వెనక్కి తగ్గి, నేలమీద పడిపోయారు.[k]
**7** కాబట్టి ఆయన, "మీరు ఎవరి కోసం వెదు
కుతున్నారు?" అని వాళ్లను మళ్లీ అడిగాడు.
వాళ్లు, "నజరేయుడైన యేసు కోసం" అన్నారు.
**8** అప్పుడు యేసు వాళ్లతో, "నేనే ఆయన్ని అని
మీతో చెప్పాను కదా. మీరు వెదుకుతున్నది నా
కోసమే అయితే వీళ్లను వెళ్లనివ్వండి" అన్నాడు.
**9** "నువ్వు నాకు ఇచ్చిన వాళ్లలో ఏ ఒక్కర్నీ
నేను పోగొట్టుకోలేదు"[a] అని తాను చెప్పిన మాట
నెరవేరడానికే ఆయన అలా చేశాడు.

**10** సీమోను పేతురు దగ్గర ఒక కత్తి ఉంది.
అతను ఆ కత్తి దూసి ప్రధానయాజకుని దాసుడి
కుడిచెవి తెగనరికాడు.[b] ఆ దాసుని పేరు మల్కు.
**11** అయితే యేసు పేతురుతో, "ఆ కత్తిని ఒరలో
పెట్టు.[c] తండ్రి నాకు ఇచ్చిన గిన్నెలోది నేను
తాగవద్దా?"[d] అని అన్నాడు.

**12** అప్పుడు ఆ సైనికులు, సహస్రాధిపతి,*
యూదుల అధికారులు యేసును పట్టుకుని
బంధించారు. **13** వాళ్లు యేసును ముందుగా
అన్న అనే వ్యక్తి దగ్గరికి తీసుకెళ్లారు, అతను
ఆ సంవత్సరం ప్రధానయాజకుడిగా ఉన్న
కయపకు[e] మామ. **14** దేశమంతా నాశనం
కావడం కన్నా, అందరి కోసం ఒక మనిషి చని
పోవడం మంచిదని అంతకుముందు యూదులకు
సలహా ఇచ్చింది ఈ కయపే.[f]

**15** సీమోను పేతురు, ఇంకో శిష్యుడు యేసు
వెనక వెళ్తున్నారు.[g] ఆ శిష్యుడు ప్రధాన
యాజకుడికి తెలుసు కాబట్టి అతను యేసుతో
పాటు ప్రధానయాజకుడి ఇంటి ప్రాంగణం లోప
లికి వెళ్లాడు. **16** కానీ పేతురు బయటే ద్వారం
దగ్గర నిలబడివున్నాడు. దాంతో ప్రధానయాజకు
డికి తెలిసిన ఆ శిష్యుడు బయటికి వచ్చి, అక్కడ
కాపలా ఉన్న అమ్మాయితో మాట్లాడి పేతురును
లోపలికి తీసుకొచ్చాడు. **17** అప్పుడు, కాపలా
ఉన్న పనమ్మాయి పేతురును, "నువ్వూ
ఈయన శిష్యుల్లో ఒకడివి కాదు కదా?" అని
అడిగింది. దానికి పేతురు, "కాదు" అన్నాడు.[h]
**18** చలిగా ఉండడంతో దాసులు, అధికారులు
చలిమంట వేసుకుని, దాని చుట్టూ నిలబడి
చలి కాచుకుంటున్నారు. పేతురు కూడా వాళ్లతో
నిలబడి చలి కాచుకుంటున్నాడు.

**19** అప్పుడు ఆ ముఖ్య యాజకుడు*
యేసును ఆయన శిష్యుల గురించి, ఆయన
బోధ గురించి ప్రశ్నించాడు. **20** యేసు అత
నికి ఇలా జవాబిచ్చాడు: "నేను ప్రజలందరి
ముందు మాట్లాడాను. నేను ఎప్పుడూ యూదు

**17వ అధ్యా.**
a లూకా 22:28-30; 1థె 4:17
b యోహా 8:55; యోహా 15:21
c మత్త 11:27
d యోహా 15:9
e మత్త 6:9; యోహా 17:6

**18వ అధ్యా.**
f 2స 15:23
g మత్త 26:36; మార్కు 14:32; లూకా 22:39
h మత్త 26:47; మార్కు 14:43
i మత్త 2:23
j లూకా 22:47
k యోహా 7:46

**2వ వరుస**
a యోహా 6:39; యోహా 17:12
b మత్త 26:51; మార్కు 14:47; లూకా 22:50
c మత్త 26:52; లూకా 22:51; యోహా 18:36
d మత్త 20:22; మత్త 26:42
e మత్త 26:57; లూకా 3:2; యోహా 18:24; అపొ 4:5, 6
f యోహా 11:49, 50
g మత్త 26:58; మార్కు 14:54; లూకా 22:54
h మత్త 26:69, 70; మార్కు 14:66-68; లూకా 22:55-57; యోహా 18:25

---

**17:24** *అక్ష., "(విత్తనం) పడకముందే," అంటే ఆదాముహవ్వలకు పిల్లలు పుట్టకముందే. **18:1** *లేదా "చలికాలంలో ప్రవహించే కిద్రోను వాగు."

**18:12** *ఇతని కింద 1,000 మంది సైనికులు ఉండే వాళ్లు. **18:19** *అంటే, అన్న.

లందరూ వచ్చే సమాజమందిరాల్లో, ఆలయంలో
బోధించాను.[a] రహస్యంగా ఏదీ మాట్లాడలేదు.
**21** మీరు నన్నెందుకు ప్రశ్నిస్తున్నారు? నేను
వాళ్లకు ఏమి చెప్పానో విన్నవాళ్లనే అడగండి.
ఇదిగో! నేనేమి మాట్లాడానో వాళ్లకు తెలుసు.”
**22** యేసు ఈ మాటలు అన్నప్పుడు, ఆయన
దగ్గర నిలబడివున్న ఒక అధికారి యేసును చెంప
మీద కొట్టి,[b] “ముఖ్య యాజకుడితో ఇలాగేనా
మాట్లాడేది?” అన్నాడు. **23** అప్పుడు యేసు
అతనితో, “నేను ఏదైనా తప్పు మాట్లాడివుంటే,
ఆ తప్పేంటో చెప్పు. కానీ నేను మాట్లాడింది
సరిగ్గా ఉంటే నన్ను ఎందుకు కొడుతున్నావు?”
అని అన్నాడు. **24** తర్వాత అన్న, బంధించబ
డివున్న యేసును ప్రధానయాజకుడైన కయప
దగ్గరికి పంపించాడు.[c]

**25** సీమోను పేతురు ఇంకా మంట దగ్గరే నిల
బడి చలి కాచుకుంటున్నాడు. అక్కడున్న వాళ్లు
అతన్ని, “నువ్వూ ఈయన శిష్యుల్లో ఒకడివి
కాదా?” అని అడిగారు. దానికి పేతురు ఒప్పు
కోలేదు, “నేను కాదు” అన్నాడు.[d] **26** ప్రధా
నయాజకుడి దాసుల్లో, పేతురు ఎవరి చెవి నరి
కాడో అతని[e] బంధువు కూడా ఉన్నాడు. అతను
పేతురుతో, “నువ్వు ఆయనతోపాటు తోటలో
ఉండడం నేను చూడలేదా?” అన్నాడు.
**27** అయితే పేతురు మళ్లీ ఒప్పుకోలేదు, వెంటనే
కోడి కూసింది.[f]

**28** అప్పుడు వాళ్లు యేసును కయప ఇంటి
నుండి అధిపతి భవనానికి తీసుకెళ్లారు.[g]
అప్పటికి తెల్లవారింది. అయితే యూదులు
మాత్రం అధిపతి భవనం లోపలికి వెళ్లలేదు,
ఎందుకంటే వాళ్లు పస్కా భోజనాన్ని తినగలి
గేలా అపవిత్రులు కాకూడదని[h] అనుకున్నారు.
**29** కాబట్టి పిలాతు బయటికి వచ్చి, “ఇతని మీద
మీరు మోపుతున్న నేరమేమిటి?” అని వాళ్లను
అడిగాడు. **30** అప్పుడు వాళ్లు, “ఇతను తప్పు
చేయకపోయుంటే* ఇతన్ని నీకు అప్పగించేవాళ్లం
కాదు” అన్నారు. **31** దానికి పిలాతు వాళ్లతో,
“ఇతన్ని తీసుకెళ్లి మీరే మీ చట్టప్రకారం తీర్పు
తీర్చుకోండి” అన్నాడు. అప్పుడు యూదులు,
“చట్టప్రకారం ఎవరికీ మరణశిక్ష వేసే అధికారం
మాకు లేదు” అన్నారు.[a] **32** తాను ఏ విధంగా
చనిపోతాడో సూచించడానికి యేసు చెప్పిన
మాట నెరవేరేలా ఇది జరిగింది.[b]

**33** కాబట్టి పిలాతు మళ్లీ అధిపతి భవనం
లోకి వెళ్లి, యేసును పిలిపించి, “నువ్వు
యూదుల రాజువా?” అని అడిగాడు.[c]
**34** అప్పుడు యేసు, “నీ అంతట నువ్వే ఇలా
అడుగుతున్నావా? లేక వేరేవాళ్లు నా గురించి
చెప్పారా?” అని అడిగాడు. **35** దానికి పిలాతు,
“నేనేమైనా యూదుడినా? నీ సొంత ప్రజలూ
ముఖ్య యాజకులే నిన్ను నాకు అప్పగించారు.
ఇంతకీ నువ్వు ఏంచేశావు?” అని అడిగాడు.
**36** అప్పుడు యేసు ఇలా అన్నాడు:[d] “నా
రాజ్యం ఈ లోకానికి సంబంధించినది కాదు.[e]
నా రాజ్యం ఈ లోకానికి సంబంధించినదైతే,
నేను యూదులకు అప్పగించబడకుండా నా సేవ
కులు పోరాడి ఉండేవాళ్లు.[f] కానీ నా రాజ్యం ఈ
లోకానికి సంబంధించినది కాదు.” **37** కాబట్టి
పిలాతు యేసును, “అయితే నువ్వు రాజువా?”
అని అడిగాడు. దానికి యేసు, “నేను రాజునని
నువ్వే స్వయంగా అంటున్నావు. సత్యం గురించి
సాక్ష్యం ఇవ్వడానికే నేను పుట్టాను, అందుకే
ఈ లోకంలోకి వచ్చాను.[g] సత్యానికి లోబడే
ప్రతీ ఒక్కరు నేను చెప్పేది వింటారు” అన్నాడు.
**38** అప్పుడు పిలాతు, “సత్యం అంటే ఏమిటి?”
అన్నాడు.

ఆ మాట అన్న తర్వాత పిలాతు మళ్లీ బయ
టికి వెళ్లి యూదులతో ఇలా అన్నాడు: “అతనిలో
నాకు ఏ తప్పూ కనిపించలేదు.[h] **39** అంతే
కాదు, పస్కా పండుగప్పుడు మీకోసం నేను
ఒకర్ని విడుదల చేసే ఆచారం మీకు ఉంది
కదా.[i] మరి మీకోసం యూదుల రాజును విడు
దల చేయమంటారా?” **40** వాళ్లు, “ఇతన్ని
వద్దు, బరబ్బను విడుదల చేయి” అని అరిచారు.
ఈ బరబ్బ ఒక బందిపోటు దొంగ.[j]

**19** తర్వాత పిలాతు యేసును తీసుకెళ్లి
కొరడాలతో కొట్టించాడు.[k] **2** సైని
కులు ఒక ముళ్ల కిరీటం అల్లి యేసు తల
మీద పెట్టారు, ఆయనకు ఊదారంగు వస్త్రం
తొడిగించారు.[l] **3** వాళ్లు యేసు దగ్గరికి వస్తూ,

**18వ అధ్యా.**

*a* మత్త 26:55 లూకా 4:15 లూకా 19:47 యోహా 7:14
*b* యెష 50:6
*c* మత్త 26:57
*d* మత్త 26:69, 70 మార్కు 14:69, 70
*e* యోహా 18:10
*f* మత్త 26:74 మార్కు 14:72 లూకా 22:60 యోహా 13:38
*g* మత్త 27:2 మార్కు 15:1
*h* అపొ 10:28

**2వ వరుస**

*a* యోహా 19:10
*b* మత్త 20:18, 19 యోహా 3:14
*c* మత్త 27:11 యోహా 12:13
*d* 1తి 6:13
*e* యెష 9:6 దాని 2:44 దాని 7:14
*f* మత్త 26:52, 53
*g* యోహా 1:14, 17 యోహా 14:6
*h* మత్త 27:24 యోహా 15:25
*i* మత్త 27:15
*j* సం 35:31 లూకా 23:18, 19 అపొ 3:14

**19వ అధ్యా.**

*k* యెష 50:6 మత్త 20:18, 19 మత్త 27:26 మార్కు 15:15
*l* మత్త 27:27-29 మార్కు 15:16, 17 లూకా 23:11

18:30 * లేదా “నేరస్థుడు కాకపోతే.”

“యూదుల రాజా, నమస్కారం!”* అంటూ
ఉన్నారు. అంతేకాదు వాళ్లు ఆయన్ని చెంప మీద
కొడుతూ ఉన్నారు.[a] **4** పిలాతు మళ్లీ బయ
టికి వెళ్లి యూదులతో, “ఇదిగో! ఇతనిలో నాకు
ఏ తప్పూ కనబడలేదని[b] మీరు తెలుసుకోవడం
కోసం నేను ఇతన్ని బయటికి తీసుకొస్తున్నాను”
అన్నాడు. **5** అప్పుడు యేసు ముళ్ల కిరీటంతో,
ఊదారంగు వస్త్రంతో బయటికి వచ్చాడు.
పిలాతు వాళ్లతో, “ఇదిగో! ఈ మనిషి!” అన్నాడు.
**6** అయితే ముఖ్య యాజకులు, అధికారులు
యేసును చూసినప్పుడు, “అతనికి కొయ్యపై శిక్ష
వేయండి! అతనికి కొయ్యపై శిక్ష వేయండి!”*
అని అరిచారు.[c] పిలాతు వాళ్లతో, “మీరే ఇతన్ని
తీసుకెళ్లి మరణశిక్ష వేయండి,# నాకైతే
ఇతనిలో ఏ తప్పూ కనిపించట్లేదు” అన్నాడు.[d]
**7** అప్పుడు యూదులు, “మాకో చట్టం ఉంది, ఆ
చట్టం ప్రకారం అతను చనిపోవాలి,[e] ఎందుకంటే
అతను దేవుని కుమారుణ్ణని చెప్పుకున్నాడు”
అన్నారు.[f]

**8** వాళ్ల మాటలు విన్నప్పుడు పిలాతు ఇంకా
ఎక్కువగా భయపడ్డాడు. **9** అతను మళ్లీ అధి
పతి భవనంలోకి వెళ్లి యేసును, “నువ్వు
ఎక్కడి నుండి వచ్చావు?” అని అడిగాడు. అయితే
యేసు అతనికి ఏమీ చెప్పలేదు.[g] **10** దాంతో
పిలాతు, “నువ్వు నాతో మాట్లాడవా? నిన్ను
విడుదల చేసే అధికారం, నీకు మరణశిక్ష
వేసే* అధికారం నాకు ఉందని నీకు తెలీదా?”
అని యేసుతో అన్నాడు. **11** అప్పుడు యేసు,
“పైనుండి ఇవ్వబడివుంటే తప్ప నా మీద నీకు
అసలు ఎలాంటి అధికారమూ ఉండదు. అందుకే
నన్ను నీకు అప్పగించిన మనిషి మీద ఇంకా
ఎక్కువ పాపం ఉంది” అన్నాడు.

**12** దాంతో పిలాతు ఏదోవిధంగా యేసును
విడుదల చేయడానికి ప్రయత్నిస్తూ ఉన్నాడు.
కానీ యూదులు, “అతన్ని విడుదల చేస్తే
నువ్వు కైసరుకు స్నేహితుడివి కావు. తాను
రాజునని చెప్పుకునే ప్రతీ వ్యక్తి కైసరుకు వ్యతి
రేకంగా మాట్లాడుతున్నట్టే”* అని అరిచారు.[a]
**13** పిలాతు ఆ మాటలు విన్నాక యేసును
బయటికి తీసుకొచ్చి, రాళ్లు పరిచిన
స్థలంలో ఉన్న న్యాయపీఠం మీద కూర్చు
న్నాడు. హీబ్రూ భాషలో ఆ స్థలాన్ని
*గబ్బతా* అంటారు. **14** అది పస్కాకు* సిద్ధ
పడే రోజు,[b] సమయం మధ్యాహ్నం దాదాపు 12
గంటలు.# అప్పుడు పిలాతు యూదులతో ఇలా
అన్నాడు: “ఇదిగో! మీ రాజు!” **15** అయితే
వాళ్లు, “అతన్ని చంపేయండి! అతన్ని చంపేయండి!
అతనికి కొయ్యపై శిక్ష వేయండి!”* అని అరి
చారు. అప్పుడు పిలాతు, “నేను మీ రాజుకు
మరణశిక్ష వేయాలా?” అన్నాడు. అందుకు
ముఖ్య యాజకులు, “కైసరు ఒక్కడే మా రాజు”
అన్నారు. **16** అప్పుడు పిలాతు, కొయ్య మీద
మరణశిక్ష వేయడానికి యేసును వాళ్లకు అప్ప
గించాడు.[c]

దాంతో వాళ్లు యేసును తీసుకెళ్లిపోయారు.
**17** యేసే స్వయంగా హింసాకొయ్యను* మోసు
కుంటూ, “కపాల స్థలం” అనబడిన చోటికి
వెళ్లాడు.[d] హీబ్రూ భాషలో దాన్ని *గొల్గొతా*
అని పిలుస్తారు.[e] **18** అక్కడ వాళ్లు ఆయన్ని
మేకులతో కొయ్యకు దిగగొట్టి,[f] ఇంకో ఇద్దరి
తోపాటు వేలాడదీశారు. ఒకర్ని ఆయన కుడి
పక్కన, ఇంకొకర్ని ఆయన ఎడమపక్కన వేలాడ
దీశారు.[g] **19** అంతేకాదు, పిలాతు ఒక పలక
మీద “నజరేయుడైన యేసు యూదుల రాజు”
అని రాయించి ఆ హింసాకొయ్యపై* పెట్టించాడు.[h]
**20** యేసును కొయ్యపై వేలాడదీసిన ఆ చోటు
యెరూషలేముకు దగ్గర్లో ఉంది కాబట్టి చాలా
మంది యూదులు ఆ మాటలు చదివారు; అవి
హీబ్రూ, లాటిన్, గ్రీకు భాషల్లో రాయబడ్డాయి.
**21** అయితే యూదుల ముఖ్య యాజకులు పిలా
తుతో ఇలా అన్నారు: “ ‘యూదుల రాజు’ అని

---

**19:3** *లేదా “జయం!” **19:6** *లేదా “అతనికి కొయ్య శిక్ష వేసి చంపేయండి! అతనికి కొయ్య శిక్ష వేసి చంపేయండి!” #లేదా “కొయ్య శిక్ష వేసి చంపేయండి!” **19:10** *లేదా “నీకు కొయ్య శిక్ష వేసి చంపే.”

**19:12** *లేదా “కైసరును వ్యతిరేకిస్తున్నట్టే.” **19:14** *ఇక్కడ ‘పస్కా’ అనే పదం ఏడు రోజుల పులవని రొట్టెల పండుగతో కూడిన పస్కా వారాన్ని సూచిస్తోంది. లూకా 22:1తో పోల్చండి. #అక్ష., “దాదాపు ఆరో గంట.” **19:15** *లేదా “అతనికి కొయ్య శిక్ష వేసి చంపేయండి!” **19:17, 19** *పద కోశం చూడండి.

---

**19వ అధ్యా.**
a యెష 53:3
b లూకా 23:4; యోహా 18:38
c మత్త 27:22; మార్కు 15:13; లూకా 23:21
d యోహా 18:31
e లేవీ 24:16
f మత్త 26:63-65; యోహా 5:18
g యెష 53:7; మత్త 27:12, 14

**2వ వరుస**
a లూకా 23:2; అపొ 17:6, 7
b యోహా 19:31
c దాని 9:26; మత్త 27:26, 31; మార్కు 15:15; లూకా 23:24, 25
d హెబ్రీ 13:12
e మత్త 27:32, 33; మార్కు 15:22
f యోహా 3:14; అపొ 5:30; గల 3:13
g యెష 53:9; లూకా 23:33
h మత్త 27:37; మార్కు 15:26; లూకా 23:38

రాయవద్దు, ‘నేను యూదుల రాజుని’ అని అతను
చెప్పుకున్నాడు అన్నట్టు రాయి.” **22** దానికి
పిలాతు, “నేను రాసిందేదో రాశాను” అన్నాడు.
**23** సైనికులు యేసును మేకులతో కొయ్యకు
దిగగొట్టిన తర్వాత, ఆయన పైవస్త్రాలు తీసు
కుని ఒక్కో సైనికుడికి ఒక్కో భాగం వచ్చేలా
వాటిని నాలుగు భాగాలు చేశారు. వాళ్లు
ఆయన లోపలి వస్త్రాన్ని కూడా తీసుకున్నారు.
అది కుట్టులేకుండా పైనుండి కిందివరకు నేయబ
డింది. **24** కాబట్టి వాళ్లు, “మనం దీన్ని చింప
కుండా, చీట్లు* వేసి ఎవరికి వస్తుందో చూద్దాం”
అని చెప్పుకున్నారు.[a] “వాళ్లు నా వస్త్రాల్ని పంచు
కున్నారు, నా లోపలి వస్త్రం కోసం చీట్లు వేసు
కున్నారు” అనే లేఖనం నెరవేరడానికి ఇలా జరి
గింది.[b] కాబట్టి ఆ సైనికులు నిజంగా లేఖనంలో
ఉన్నట్టే చేశారు.

**25** యేసు హింసాకొయ్య* దగ్గర ఆయన
తల్లి,[c] ఆమె సహోదరి; క్లోపా భార్య మరియ,
మగ్దలేనే మరియ[d] నిలబడివున్నారు. **26** తన
తల్లి, తాను ప్రేమించిన శిష్యుడు[e] దగ్గర్లో నిల
బడి ఉండడం చూసి యేసు తన తల్లితో,
“అమ్మా, ఇదిగో! నీ కుమారుడు!” అన్నాడు.
**27** తర్వాత ఆ శిష్యుడితో, “ఇదిగో! మీ అమ్మ!”
అన్నాడు. కాబట్టి ఆమె తన ఇంట్లో ఉండేలా ఆ
శిష్యుడు ఆ రోజే ఆమెను ఇంటికి తీసుకెళ్లాడు.

**28** ఆ తర్వాత యేసు అప్పటికి అంతా
పూర్తయిందని తెలిసి, లేఖనం నెరవేర్చడం
కోసం, “నాకు దాహంగా ఉంది”[f] అన్నాడు.
**29** అక్కడ పుల్లటి ద్రాక్షారసం నిండివున్న
ఒక పాత్ర ఉంది. కాబట్టి అక్కడున్న వాళ్లు
ఒక స్పాంజీని ఆ పుల్లటి ద్రాక్షారసంలో ముంచి,
హిస్సోపు* కొమ్మకు తగిలించి ఆయన నోటికి
అందించారు.[g] **30** యేసు ఆ పుల్లటి ద్రాక్షా
రసాన్ని రుచి చూసిన తర్వాత, “అంతా పూర్త
యింది!”[h] అన్నాడు. అప్పుడు ఆయన తల వంచి,
తుదిశ్వాస విడిచాడు.*[i]

**31** అది సిద్ధపడే రోజు;[j] విశ్రాంతి రోజున
(అది గొప్ప విశ్రాంతి రోజు)[k] మృతదేహాలు
హింసాకొయ్యలకు వేలాడుతూ ఉండకూడదు[a]
కాబట్టి యూదులు పిలాతును వాళ్ల కాళ్లు విరగ
గొట్టించి వాళ్ల దేహాల్ని కిందికి దింపించమని అడి
గారు. **32** అప్పుడు సైనికులు వచ్చి, యేసు
పక్కన వేలాడదీయబడిన మొదటి వ్యక్తి కాళ్లు,
రెండో వ్యక్తి కాళ్లు విరగగొట్టారు. **33** కానీ
వాళ్లు యేసు దగ్గరికి వచ్చేసరికి ఆయన
అప్పటికే చనిపోయి ఉండడంతో వాళ్లు ఆయన
కాళ్లు విరగగొట్టలేదు. **34** అయితే ఒక సైని
కుడు ఈటెతో ఆయన పక్కటెముకల్లో పొడి
చాడు.[b] వెంటనే రక్తం, నీళ్లు బయటికి వచ్చాయి.
**35** దీన్ని చూసిన వ్యక్తి ఈ సాక్ష్యం ఇచ్చాడు,
అతని సాక్ష్యం సత్యం. తాను చెప్తున్నది సత్యమని
అతనికి తెలుసు, కాబట్టి మీరు కూడా నమ్మేలా
అతను ఈ విషయాలు చెప్తున్నాడు.[c] **36** నిజా
నికి, “ఆయన ఎముకల్లో ఒక్కటి కూడా విరగ
గొట్టబడదు” అనే లేఖనం నెరవేరడానికి[d] ఇవి
జరిగాయి. **37** అలాగే, “వాళ్లు తాము పొడి
చిన వ్యక్తి వైపు చూస్తారు” అని ఇంకో లేఖనం
చెప్తుంది.[e]

**38** ఇవి జరిగాక, అరిమతయియకు చెందిన
యోసేపు యేసు శరీరాన్ని తీసుకెళ్లడానికి పిలా
తును అనుమతి అడిగాడు. ఈ యోసేపు యేసు
శిష్యుడు, కానీ యూదులకు భయపడి ఆ విష
యాన్ని ఎవరికీ చెప్పలేదు.[f] పిలాతు అను
మతి ఇవ్వడంతో అతను వచ్చి, యేసు శరీ
రాన్ని తీసుకెళ్లాడు.[g] **39** అంతకుముందు
రాత్రిపూట యేసు దగ్గరికి వచ్చిన నీకొదేము[h]
కూడా సుమారు 30 కిలోల* బోళం-అగరు మిశ్ర
మాన్ని# తీసుకొచ్చాడు.[i] **40** కాబట్టి వాళ్లు
యేసు శరీరాన్ని తీసుకుని, సమాధి చేసేముందు
యూదుల ఆచారం ప్రకారం సుగంధ ద్రవ్యాలు
ఉంచిన నారవస్త్రాలతో దాన్ని చుట్టారు.[j]
**41** యేసుకు మరణశిక్ష విధించిన* చోట ఒక
తోట ఉంది, ఆ తోటలో ఒక కొత్త సమాధి#[k]
ఉంది. దానిలో అప్పటివరకు ఎవర్నీ పెట్టలేదు.

---

**19:24, 25, 29** *పదకోశం చూడండి. **19:30** *లేదా “ఊపిరి వదిలేశాడు.” పదకోశంలో “రూ-ఆహ్; న్యూమా” చూడండి.

**19:39** *అక్ష., “వంద పౌండ్‌ల,” అంటే రోమా పౌండ్‌లు. అనుబంధం B14 చూడండి. #లేదా “మూటను” అయ్యుంటుంది. **19:41** *లేదా “కొయ్య శిక్ష వేసి చంపిన.” #లేదా “స్మారక సమాధి.”

---

**19వ అధ్యా.**
a మత్త 27:35; మార్కు 15:24; లూకా 23:34
b కీర్త 22:18
c లూకా 2:34, 35
d మత్త 27:55, 56; మత్త 27:61; మార్కు 15:40; లూకా 23:49
e యోహా 21:7, 20
f కీర్త 22:15
g కీర్త 69:21; మార్కు 15:36; లూకా 23:36
h యోహా 17:4
i యెష 53:12; మత్త 27:50; లూకా 23:46
j యోహా 19:14
k లేవీ 23:5-7

**2వ వరుస**
a ద్వితీ 21:22, 23
b యెష 53:5; జెక 12:10; యోహా 20:25
c యోహా 21:24
d నిర్గ 12:46; సం 9:12; కీర్త 34:20
e జెక 12:10; ప్రక 1:7
f యోహా 9:22
g ద్వితీ 21:22, 23; మత్త 27:57-60; మార్కు 15:43-46
h యోహా 3:1, 2; యోహా 7:50-52
i లూకా 23:55, 56
j యోహా 20:7
k యెష 53:9

42 అది యూదుల సిద్ధపడే రోజు, పైగా ఆ
సమాధి దగ్గర్లో ఉంది కాబట్టి వాళ్లు యేసును
అందులో పెట్టారు.

20 వారం మొదటి రోజున* ఇంకా తెల్లవా
రకముందే మగ్దలేనే మరియ సమాధి#
దగ్గరికి వచ్చింది.[a] అయితే అప్పటికే సమా
ధికి△ ఉన్న రాయి దొర్లించబడి ఉండడం ఆమె
చూసింది.[b] 2 దాంతో ఆమె పరుగెత్తుకుంటూ
సీమోను పేతురు దగ్గరికి, యేసు ప్రేమించిన
ఇంకో శిష్యుడి[c] దగ్గరికి వచ్చి, "వాళ్లు ప్రభువును
సమాధిలో నుండి తీసుకెళ్లిపోయారు,[d] ఆయన్ని
ఎక్కడ ఉంచారో మాకు తెలీదు" అని చెప్పింది.

3 అప్పుడు పేతురు, ఆ ఇంకో శిష్యుడు సమాధి
దగ్గరికి బయల్దేరారు. 4 వాళ్లిద్దరూ కలిసి
పరుగెత్తడం మొదలుపెట్టారు, ఆ ఇంకో శిష్యుడు
పేతురుకన్నా వేగంగా పరుగెత్తి సమాధి దగ్గరికి
ముందుగా చేరుకున్నాడు. 5 అతను లోపలికి
వంగి చూసినప్పుడు, అక్కడ నారవస్త్రాలు పడి
వున్నాయి.[e] అయితే అతను లోపలికి వెళ్ల
లేదు. 6 అతని వెనక సీమోను పేతురు కూడా
వచ్చాడు. అతను సమాధిలోకి వెళ్లి, అక్కడ నార
వస్త్రాలు పడివుండడం చూశాడు. 7 యేసు
తలకు చుట్టబడిన నారవస్త్రం మిగతా నార
వస్త్రాల దగ్గర లేదు. అది చుట్టబడి వేరే చోట
ఉంది. 8 అప్పుడు సమాధి దగ్గరికి ముందుగా
చేరుకున్న శిష్యుడు కూడా లోపలికి వెళ్లి, చూసి,
నమ్మాడు. 9 ఆయన మృతుల్లో నుండి లేస్తా
డనే లేఖనాన్ని[f] వాళ్లు అప్పటికి ఇంకా అర్థం
చేసుకోలేదు. 10 కాబట్టి శిష్యులు తమ ఇళ్లకు
తిరిగెళ్లిపోయారు.

11 అయితే మరియ ఏడుస్తూ సమాధి బయటే
నిలబడి ఉంది. ఆమె సమాధిలోకి వంగి చూసి
నప్పుడు, 12 యేసు శరీరం ఉంచబడిన చోట
తెల్లని వస్త్రాలు వేసుకున్న ఇద్దరు దేవదూతలు[g]
ఆమెకు కనిపించారు. తలవైపు ఒక దూత, కాళ్ల
వైపు ఒక దూత కూర్చొని ఉన్నారు. 13 వాళ్లు
ఆమెను, "ఎందుకు ఏడుస్తున్నావు?" అని అడి
గారు. అప్పుడు ఆమె, "ఎవరో నా ప్రభువును
తీసుకెళ్లిపోయారు, ఆయన్ని ఎక్కడ ఉంచారో
నాకు తెలీదు" అంది. 14 ఆ మాట అని
ఆమె వెనక్కి తిరిగి చూసింది. అక్కడ
యేసు నిలబడివున్నాడు, కానీ ఆయన యేసని
ఆమె గుర్తుపట్టలేదు.[a] 15 యేసు ఆమెను,
"అమ్మా, ఎందుకు ఏడుస్తున్నావు? ఎవరి
కోసం వెదుకుతున్నావు?" అని అడిగాడు.
ఆమె ఆయన్ని తోటమాలి అనుకుని, "అయ్యా,
నువ్వు ఆయన్ని తీసుకెళ్లివుంటే ఆయన్ని ఎక్కడ
ఉంచావో చెప్పు. నేను ఆయన్ని తీసుకెళ్తాను"
అంది. 16 అప్పుడు యేసు, "మరియా!"
అన్నాడు. ఆమె వెనక్కి తిరిగి హీబ్రూ భాషలో,
"రబ్బోనీ!" (అంటే "బోధకుడా!" అని అర్థం) అని
పిలిచింది. 17 యేసు ఆమెతో ఇలా అన్నాడు:
"నేనింకా తండ్రి దగ్గరికి వెళ్లలేదు కాబట్టి నన్ను
అలాగే పట్టుకుని ఉండవద్దు. అయితే, నా సహో
దరుల దగ్గరికి వెళ్లి,[b] 'నా తండ్రీ మీ తండ్రీ, నా
దేవుడూ[c] మీ దేవుడూ అయిన ఆయన దగ్గరికి
నేను వెళ్తున్నాను'[d] అని చెప్పు." 18 మగ్దలేనే
మరియ వెళ్లి, "నేను ప్రభువును చూశాను!" అని
శిష్యులతో చెప్పింది. అంతేకాదు, యేసు తనకు
ఏంచెప్పాడో వాళ్లకు తెలియజేసింది.[e]

19 వారం మొదటి రోజైన ఆ రోజు సాయంత్రం
యేసు శిష్యులు ఒక ఇంట్లో కలుసుకున్నారు;
వాళ్లు యూదులకు భయపడి తలుపులు గట్టిగా
వేసుకున్నారు. అప్పుడు యేసు వచ్చి వాళ్ల
మధ్యలో నిలబడి, "మీకు శాంతి కలగాలి"[f]
అన్నాడు. 20 ఆ మాట అన్న తర్వాత ఆయన
తన చేతుల్ని, తన పక్కభాగాన్ని వాళ్లకు
చూపించాడు.[g] అప్పుడు శిష్యులు ప్రభువును
చూసి ఎంతో సంతోషించారు.[h] 21 యేసు మళ్లీ
వాళ్లతో, "మీకు శాంతి కలగాలి.[i] తండ్రి
నన్ను పంపించినట్టే[j] నేను కూడా మిమ్మల్ని
పంపిస్తున్నాను"[k] అన్నాడు. 22 ఆ మాటలు
అన్న తర్వాత యేసు వాళ్ల మీద ఊది ఇలా
అన్నాడు: "పవిత్రశక్తిని పొందండి.[l] 23 మీరు
ఎవరి పాపాలనైనా క్షమిస్తే, వాళ్ల పాపాలు
అప్పటికే క్షమించబడ్డాయి. మీరు ఎవరి పాపాల
నైనా క్షమించకపోతే అవి అలాగే నిలిచి
వున్నాయి."

24 యేసు వచ్చినప్పుడు పన్నెండుమందిలో
ఒకడైన తోమా[m] వాళ్లతోపాటు లేదు. అతనికి

20:1 *మత్తయి 28:1 అధస్సూచి చూడండి. #లేదా "స్మారక సమాధి." △లేదా "స్మారక సమాధికి."

**20వ అధ్యా.**
a మార్కు 16:1, 2
b లూకా 24:1-3
c యోహా 13:23; యోహా 19:26; యోహా 21:24
d యోహా 19:41, 42
e యోహా 19:40
f కీర్త 16:10; మత్త 16:21; అపొ 2:27
g మార్కు 16:5

**2వ వరుస**
a లూకా 24:15, 16; లూకా 24:30, 31; యోహా 21:4
b మత్త 28:10
c 1కొ 11:3; ఎఫె 1:17; కొలొ 1:3
d యోహా 14:28; యోహా 16:28
e లూకా 24:9, 10
f లూకా 24:36
g యోహా 19:34
h యోహా 16:22
i లూకా 24:36
j యెష 61:1; యోహా 5:36
k మత్త 28:19, 20; యోహా 17:18
l అపొ 2:2, 4
m యోహా 11:16

దిదుమ అనే పేరు కూడా ఉంది. **25** కాబట్టి
మిగతా శిష్యులు అతనితో, "మేము ప్రభువును
చూశాం!" అని చెప్పారు. అయితే తోమా వాళ్లతో,
"నేను ఆయన చేతుల్లోని మేకుల గాయాల్ని
చూసి, వాటిని నా వేలితో ముట్టుకుని, ఆయన
పక్కభాగంలో నా చేతిని ఉంచితేనేగానీ[a]
నమ్మను" అన్నాడు.

**26** ఎనిమిది రోజుల తర్వాత ఆయన శిష్యులు
మళ్లీ ఇంట్లో కలుసుకున్నారు, అప్పుడు తోమా
కూడా వాళ్లతో ఉన్నాడు. తలుపులు మూసివున్నా
యేసు వచ్చి వాళ్ల మధ్య నిలబడి, "మీకు శాంతి
కలగాలి"[b] అన్నాడు. **27** తర్వాత ఆయన
తోమాతో, "నీ వేలితో నా చేతుల్ని ముట్టుకో. నీ
చేతిని నా పక్కభాగంలో ఉంచు. ఇక సందేహప
డడం మాని, నమ్ము" అన్నాడు. **28** అప్పుడు
తోమా ఆయనతో, "నా ప్రభువా, నా దేవా!"
అన్నాడు. **29** యేసు అతనితో, "నువ్వు నన్ను
చూశావు కాబట్టి నమ్ముతున్నావా? చూడకుం
డానే నమ్మేవాళ్లు సంతోషంగా ఉంటారు"
అన్నాడు.

**30** నిజానికి యేసు, శిష్యుల ముందు ఇంకా
చాలా అద్భుతాలు చేశాడు, కానీ అవి ఈ గ్రంథపు
చుట్టలో రాయబడలేదు.[c] **31** అయితే, యేసే
దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మేలా,
అలా నమ్మి ఆయన పేరు ద్వారా జీవం పొందేలా
ఇవి రాయబడ్డాయి.[d]

**21** ఆ తర్వాత యేసు తిబెరియ సముద్రం
దగ్గర శిష్యులకు మళ్లీ కనిపిం
చాడు.* ఆయన ఈ విధంగా కనిపించాడు:#
**2** సీమోను పేతురు, తోమా (ఇతనికి దిదుమ
అనే పేరు కూడా ఉంది),[e] గలిలయలోని కానాకు
చెందిన నతనయేలు,[f] జెబెదయి కుమారులు,[g]
యేసు శిష్యుల్లో ఇంకో ఇద్దరు అంతా ఒక
చోట ఉన్నారు. **3** అప్పుడు సీమోను పేతురు
వాళ్లతో, "నేను చేపలు పట్టడానికి వెళ్తున్నాను"
అన్నాడు. వాళ్లు, "మేము కూడా నీతో వస్తాం"
అన్నారు. దాంతో వాళ్లు పడవలో బయల్దే
రారు. కానీ ఆ రాత్రి వాళ్లకు అసలు చేపలే
దొరకలేదు.[h]

**4** తెల్లవారుతున్నప్పుడు యేసు సముద్రం
ఒడ్డున నిలబడ్డాడు. అయితే ఆయన
యేసు అని శిష్యులు గుర్తుపట్టలేదు.[a]
**5** అప్పుడు యేసు వాళ్లను, "పిల్లలారా, తిన
డానికి మీ దగ్గర ఏమైనా ఉందా?"* అని అడి
గాడు. వాళ్లు, "లేదు" అన్నారు. **6** అప్పుడు
ఆయన, "పడవ కుడిపక్క వల వేయండి,
మీకు కొన్ని చేపలు దొరుకుతాయి" అని వాళ్లకు
చెప్పాడు. దాంతో వాళ్లు వల వేశారు, అయితే
చాలా చేపలు పడడంతో వాళ్లు వలను లాగ
లేకపోయారు.[b] **7** అప్పుడు యేసు ప్రేమించిన
శిష్యుడు[c] పేతురుతో, "ఆయన ప్రభువే!" అని
చెప్పాడు. ఆయన ప్రభువని విన్నప్పుడు, సీమోను
పేతురు తన పైవస్త్రం వేసుకుని సముద్రం
లోకి దూకాడు, ఎందుకంటే అప్పటివరకు అతను
బట్టల్లేకుండా* ఉన్నాడు. **8** కానీ మిగతా
శిష్యులు చేపలతో నిండిన వలను లాక్కుంటూ
పడవలో వచ్చారు, ఎందుకంటే వాళ్లు ఒడ్డుకు
దాదాపు 90 మీటర్ల* దూరంలోనే ఉన్నారు.

**9** వాళ్లు ఒడ్డుకు చేరుకున్నప్పుడు, కాలు
తున్న బొగ్గుల మీద ఉన్న చేపల్ని, రొట్టెను
చూశారు. **10** యేసు వాళ్లతో, "మీరు పట్టిన
చేపల్లో కొన్ని తీసుకురండి" అన్నాడు.
**11** కాబట్టి సీమోను పేతురు పడవ ఎక్కి, పెద్ద
చేపలతో నిండివున్న ఆ వలను ఒడ్డుకు లాగాడు.
అందులో 153 చేపలు ఉన్నాయి. అన్ని
చేపలున్నా ఆ వల పిగిలిపోలేదు. **12** యేసు
వాళ్లతో, "వచ్చి భోంచేయండి" అన్నాడు. అయితే
శిష్యుల్లో ఎవరూ ఆయన్ని, "నువ్వు ఎవరు?"
అని అడిగే ధైర్యం చేయలేదు. ఎందుకంటే ఆయన
ప్రభువని వాళ్లకు తెలుసు. **13** యేసు రొట్టెను
తీసుకుని వాళ్లకు ఇచ్చాడు, అలాగే చేపల్ని కూడా
ఇచ్చాడు. **14** యేసు మృతుల్లో నుండి లేప
బడిన తర్వాత శిష్యులకు కనబడడం ఇది
మూడోసారి.[d]

**15** వాళ్లు భోజనం చేశాక యేసు
సీమోను పేతురును, "యోహాను కుమారుడి
వైన సీమోనూ, నువ్వు వీటికన్నా నన్ను ఎక్కు
వగా ప్రేమిస్తున్నావా?" అని అడిగాడు. అందుకు

---

**21:1** *లేదా "తనను తాను వెల్లడిచేసుకున్నాడు." #లేదా "వెల్లడిచేసుకున్నాడు."

**21:5** *లేదా "ఏమైనా చేపలు ఉన్నాయా?" **21:7** *లేదా "చాలీచాలని బట్టలతో." **21:8** *అక్ష., "దాదాపు 200 మూరల." అనుబంధం B14 చూడండి.

---

**20వ అధ్యా.**
a యోహా 19:34
b యోహా 20:19
c యోహా 21:25
d యోహా 3:15; యోహా 5:24; 1పే 1:8, 9; 1యో 5:13

**21వ అధ్యా.**
e యోహా 11:16; యోహా 20:24
f యోహా 1:45
g మత్త 4:21
h లూకా 5:4, 5

**2వ వరుస**
a లూకా 24:15, 16; యోహా 20:11, 14
b లూకా 5:4, 6
c యోహా 13:23; యోహా 19:26; యోహా 20:2
d యోహా 20:19, 26

పేతురు, “అవును ప్రభువా, నేను నిన్ను
ప్రేమిస్తున్నానని నీకు తెలుసు” అని ఆయనతో
అన్నాడు. అప్పుడు యేసు పేతురుతో, “నా గొర్రె
పిల్లల్ని మేపు”[a] అని చెప్పాడు. **16** యేసు
మళ్లీ రెండోసారి, “యోహాను కుమారుడివైన
సీమోనూ, నువ్వు నన్ను ప్రేమిస్తున్నావా?” అని
అడిగాడు. అందుకు పేతురు, “అవును ప్రభువా,
నేను నిన్ను ప్రేమిస్తున్నానని నీకు తెలుసు”
అన్నాడు. అప్పుడు యేసు పేతురుతో, “నా
చిన్న గొర్రెల్ని కాయి”[b] అన్నాడు. **17** యేసు
మూడోసారి పేతురును, “యోహాను కుమారుడి
వైన సీమోనూ, నువ్వు నన్ను ప్రేమిస్తున్నావా?”
అని అడిగాడు. యేసు మూడోసారి, “నువ్వు
నన్ను ప్రేమిస్తున్నావా?” అని అడిగేసరికి పేతురు
చాలా బాధపడి, “ప్రభువా, నీకు అన్నీ
తెలుసు; నేను నిన్ను ప్రేమిస్తున్నానని నీకే
తెలుసు” అన్నాడు. అప్పుడు యేసు పేతురుతో
ఇలా అన్నాడు: “నా చిన్న గొర్రెల్ని మేపు.[c]
**18** నేను చాలా ఖచ్చితంగా నీతో చెప్తున్నాను,
నువ్వు యువకుడిగా ఉన్నప్పుడు నీ అంతట
నువ్వే బట్టలు వేసుకుని నీకు నచ్చిన చోటికి
వెళ్లేవాడివి. కానీ నువ్వు ముసలివాడివి అయి
నప్పుడు నువ్వు చేతులు చాపుతావు, ఇంకెవరో
నీకు బట్టలు వేసి నీకు నచ్చని చోటికి నిన్ను
తీసుకెళ్తారు.” **19** పేతురు ఎలాంటి మరణం
ద్వారా దేవునికి మహిమ తెస్తాడో సూచించడా
నికి యేసు ఆ మాట అన్నాడు. ఆ మాట అన్నాక
యేసు పేతురుతో, “నన్ను అనుసరిస్తూ ఉండు”[a]
అని చెప్పాడు.
**20** పేతురు వెనక్కి తిరిగి, యేసు ప్రేమించిన
శిష్యుడు[b] తమ వెనక రావడం చూశాడు.
రాత్రి భోజనమప్పుడు యేసు రొమ్మును
ఆనుకొని, “ప్రభువా, నిన్ను అప్పగించబోతున్నది
ఎవరు?” అని అడిగింది అతనే. **21** అతన్ని
చూసినప్పుడు పేతురు, “ప్రభువా, మరి
ఇతని సంగతేంటి?” అని యేసును అడిగాడు.
**22** అప్పుడు యేసు, “నేను వచ్చేంతవరకు
అతను ఉండడం నాకిష్టమైతే నీకేంటి? నువ్వైతే
నన్ను అనుసరిస్తూ ఉండు” అని పేతురుతో
అన్నాడు. **23** కాబట్టి ఆ శిష్యుడు చావడు
అనే మాట సహోదరుల్లో వ్యాపించింది. అయితే
అతను చావడని యేసు అతనితో అనలేదు కానీ,
“నేను వచ్చేంతవరకు అతను ఉండడం నాకిష్ట
మైతే నీకేంటి?” అని మాత్రమే అన్నాడు.
**24** వీటి గురించి సాక్ష్యం ఇస్తున్నది, వీటిని
రాసింది ఆ శిష్యుడే.[c] అతని సాక్ష్యం సత్యమని
మనకు తెలుసు.
**25** నిజానికి యేసు చేసిన పనులు ఇంకా
చాలా ఉన్నాయి. వాటిలో ఒక్కోదాని గురించి
వివరంగా రాస్తే, అలా రాసిన గ్రంథపు చుట్టల్ని
పెట్టడానికి ఈ భూమి కూడా సరిపోదని
నాకు అనిపిస్తుంది.[d]

**21వ అధ్యా.**
*a* లూకా 22:32; అపో 20:28; 1పే 5:2, 3
*b* అపో 1:15; హెబ్రీ 13:20; 1పే 2:25
*c* యోహా 10:14, 15

**2వ వరుస**
*a* మత్త 19:28; యోహా 12:26; ప్రక 14:4
*b* యోహా 13:23; యోహా 20:2
*c* యోహా 13:23; యోహా 19:26; యోహా 20:2; యోహా 21:7
*d* యోహా 20:30, 31

# అపొస్తలుల కార్యాలు

విషయసూచిక

1 థెయొఫిలాను సంబోధించడం (1-5)
భూమంతటా సాక్ష్యమిస్తారు (6-8)
యేసు పరలోకానికి వెళ్లడం (9-11)
శిష్యులు ఐక్యంగా కలవడం (12-14)
యూదా స్థానంలో మత్తీయను ఎంచుకోవడం (15-26)

2 పెంతెకొస్తు రోజున పవిత్రశక్తి కుమ్మరించబడడం (1-13)
పేతురు ప్రసంగం (14-36)
పేతురు ప్రసంగానికి ప్రజల స్పందన (37-41)
3,000 మంది బాప్తిస్మం తీసుకోవడం (41)
క్రైస్తవ సహవాసం (42-47)

3 భిక్షం ఎత్తుకునే కుంటివాణ్ణి పేతురు బాగుచేయడం (1-10)
సొలొమోను మంటపంలో పేతురు ప్రసంగం (11-26)
‘అన్నిటినీ చక్కదిద్దడం’ (21)
మోషేలాంటి ప్రవక్త (22)

4 పేతురును, యోహానును బంధించడం (1-4)
శిష్యుల్లో పురుషుల సంఖ్య 5,000కు చేరుకోవడం (4)
మహాసభ ముందు విచారణ (5-22)
‘మేము మాట్లాడకుండా ఉండలేం’ (20)
ధైర్యం కోసం ప్రార్థించడం (23-31)
శిష్యులు తమకున్నవి ఇతరులతో పంచుకోవడం (32-37)

5 అననీయ, సప్పీరా (1-11)
అపొస్తలులు ఎన్నో సూచనలు చేయడం (12-16)
చెరసాలలో వేయబడడం, విడుదలవ్వడం (17-21ఎ)
మళ్లీ మహాసభ ముందుకు తీసుకురాబడడం (21బి-32)
‘దేవునికే లోబడాలి, మనుషులకు కాదు’ (29)
గమలీయేలు సలహా (33-40)
ఇంటింటా ప్రకటించడం (41, 42)

6 పని కోసం ఏడుగురు పురుషుల్ని ఎంపిక చేయడం (1-7)
దైవదూషణ చేశాడని స్తెఫనును నిందించడం (8-15)

7 స్తెఫను మహాసభ ముందు మాట్లాడడం (1-53)
పూర్వీకుల కాలం (2-16)
మోషే నాయకత్వం, ఇశ్రాయేలీయుల విగ్రహపూజ (17-43)
మనుషులు కట్టిన ఆలయాల్లో దేవుడు నివసించడు (44-50)
స్తెఫనును రాళ్లతో కొట్టడం (54-60)

8 సౌలు హింసించడం (1-3)
సమరయలో ఫిలిప్పు పరిచర్యకు మంచి ఫలితాలు (4-13)
పేతురును, యోహానును సమరయకు పంపించడం (14-17)
పవిత్రశక్తిని కొనాలని సీమోను ప్రయత్నించడం (18-25)
ఇతియోపీయుడైన ఒక అధికారి (26-40)

9 దమస్కుకు వెళ్లే దారిలో సౌలు (1-9)
సౌలుకు సహాయం చేయడానికి అననీయను పంపించడం (10-19ఎ)
దమస్కులో సౌలు యేసు గురించి ప్రకటించడం (19బి-25)
సౌలు యెరూషలేముకు వెళ్లడం (26-31)
పేతురు ఐనెయను బాగుచేయడం (32-35)
ఉదార స్వభావం గల దొర్కా పునరుత్థానం (36-43)

10 కొర్నేలికి వచ్చిన దర్శనం (1-8)
పేతురు దర్శనంలో పవిత్రపర్చబడిన జంతువుల్ని చూడడం (9-16)
పేతురు కొర్నేలిని సందర్శించడం (17-33)
పేతురు అన్యజనులకు మంచివార్త ప్రకటించడం (34-43)
“దేవునికి పక్షపాతం లేదు” (34, 35)
అన్యజనులు పవిత్రశక్తిని పొంది, బాప్తిస్మం తీసుకోవడం (44-48)

11 పేతురు అపొస్తలుల దగ్గరికి వచ్చి చెప్పడం (1-18)
సిరియాలోని అంతియొకయలో బర్నబా, సౌలు (19-26)
శిష్యులు మొదటిసారి క్రైస్తవులని పిలవబడ్డారు (26)
కరువు రాబోతుందని అగబు ముందే చెప్పడం (27-30)

12 యాకోబు చంపబడడం; పేతురు చెరసాలలో వేయబడడం (1-5)
పేతురు అద్భుత రీతిలో విడుదలవ్వడం (6-19)

దేవదూత హేరోదును జబ్బుపడేలా చేయడం (20-25)

13 బర్నబాను, సౌలును మిషనరీలుగా పంపించడం (1-3)

కుప్రలో పరిచర్య (4-12)

పిసిదియలోని అంతియొకయలో పౌలు ప్రసంగం (13-41)

అన్యజనులు దగ్గరికి వెళ్లమనే ప్రవచనాత్మక ఆజ్ఞ (42-52)

14 ఈకొనియలో అభివృద్ధి, వ్యతిరేకత (1-7)

లుస్త్రలో పౌలును, బర్నబాను దేవుళ్లు అనుకోవడం (8-18)

పౌలును రాళ్లతో కొట్టడం, అతను ప్రాణాలతో బయటపడడం (19, 20)

సంఘాల్ని బలపర్చడం (21-23)

సిరియాలోని అంతియొకయకు తిరిగిరావడం (24-28)

15 సున్నతి గురించి అంతియొకయలో వివాదం (1, 2)

సమస్యను యెరూషలేముకు తీసుకెళ్లడం (3-5)

పెద్దలు, అపొస్తలులు సమావేశమవ్వడం (6-21)

పరిపాలక సభ ఉత్తరం (22-29)

రక్తానికి దూరంగా ఉండండి (28, 29)

ఉత్తరం వల్ల సంఘాలు ప్రోత్సాహం పొందడం (30-35)

పౌలు, బర్నబాలు ఎవరి దారిన వాళ్లు వెళ్లడం (36-41)

16 పౌలు తిమోతిని ఎంపిక చేసుకోవడం (1-5)

మాసిదోనియకు చెందిన వ్యక్తి గురించిన దర్శనం (6-10)

ఫిలిప్పీలో లూదియ విశ్వాసురాలు అవ్వడం (11-15)

పౌలును, సీలను చెరసాలలో వేయడం (16-24)

చెరసాల అధికారి, అతని ఇంటివాళ్లు బాప్తిస్మం తీసుకోవడం (25-34)

అధికారులు క్షమాపణ చెప్పాలని పౌలు అడగడం (35-40)

17 థెస్సలొనీకలో పౌలు, సీల (1-9)

బెరయలో పౌలు, సీల (10-15)

ఏథెన్సులో పౌలు (16-22ఎ)

అరేయొపగులో పౌలు ప్రసంగం (22బి-34)

18 కొరింథులో పౌలు పరిచర్య (1-17)

సిరియాలోని అంతియొకయకు తిరిగిరావడం (18-22)

పౌలు గలతీయ, ఫ్రుగియలకు వెళ్లడం (23)

మంచి ప్రసంగీకుడైన అపొల్లోకు సహాయం (24-28)

19 ఎఫెసులో పౌలు; కొంతమంది మళ్లీ బాప్తిస్మం తీసుకోవడం (1-7)

పౌలు బోధించడం (8-10)

చెడ్డదూతల ప్రభావం ఉన్నా మంచి ఫలితాలు (11-20)

ఎఫెసులో అలజడి (21-41)

20 మాసిదోనియలో, గ్రీసులో పౌలు (1-6)

త్రోయలో ఐతుకు పునరుత్థానం (7-12)

త్రోయ నుండి మిలేతుకు (13-16)

ఎఫెసు పెద్దల్ని పౌలు కలవడం (17-38)

ఇంటింటా బోధించడం (20)

“ఇవ్వడంలోనే ఎక్కువ సంతోషం” (35)

21 యెరూషలేముకు ప్రయాణం (1-14)

యెరూషలేముకు రావడం (15-19)

పెద్దల సలహాను పౌలు పాటించడం (20-26)

ఆలయంలో అలజడి; పౌలును బంధించడం (27-36)

ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడడానికి పౌలును అనుమతించడం (37-40)

22 ప్రజల ముందు పౌలు వాదన (1-21)

పౌలు తన రోమా పౌరసత్వాన్ని ఉపయోగించడం (22-29)

మహాసభ సమావేశమవ్వడం (30)

23 పౌలు మహాసభ ముందు మాట్లాడడం (1-10)

ప్రభువు పౌలును బలపర్చడం (11)

పౌలును చంపడానికి కుట్ర (12-22)

పౌలును కైసరయకు పంపించడం (23-35)

24 పౌలు మీద ఆరోపణలు (1-9)

ఫేలిక్సు ముందు పౌలు వాదన (10-21)

పౌలు తీర్పు రెండేళ్లు వాయిదా పడడం (22-27)

25 ఫేస్తు ముందు పౌలు విచారణ (1-12)

“నేను కైసరుకే విన్నవించుకుంటాను!” (11)

ఫేస్తు అగ్రిప్ప రాజును సంప్రదించడం (13-22)

అగ్రిప్ప ముందు పౌలు (23-27)

26 అగ్రిప్ప ముందు పౌలు వాదన (1-11)

తాను ఎలా విశ్వాసిగా మారాడో పౌలు వివరించడం (12-23)

ఫేస్తు, అగ్రిప్పల స్పందన (24-32)

27 పౌలు రోముకు ప్రయాణించడం (1-12)

తుఫాను ఓడను కొట్టడం (13-38)

ఓడ బద్దలవ్వడం (39-44)

28 మెలితే తీరానికి చేరుకోవడం (1-6)

పొప్లి వాళ్ల నాన్నను బాగుచేయడం (7-10)

రోముకు ప్రయాణం (11-16)

రోములో ఉన్న యూదులతో పౌలు మాట్లాడడం (17-29)

పౌలు రెండేళ్లు ధైర్యంగా ప్రకటించడం (30, 31)


**1** ఓ థెయొఫిలా, నేను నీకు రాసిన మొదటి
పుస్తకంలో యేసు చేసిన, బోధించిన
వాటన్నిటి గురించి వివరించాను.[a] **2** అంటే,
యేసు తాను ఎంచుకున్న అపొస్తలులకు*
పవిత్రశక్తి ద్వారా నిర్దేశాలు ఇచ్చి, పరలోకా
నికి ఎత్తబడిన[b] రోజు వరకు చేసిన, బోధించిన
వాటన్నిటి గురించి వివరించాను. **3** ఆయన
బాధలు పడిన తర్వాత, తాను బ్రతికి
ఉన్నానని ఎన్నో ఒప్పింపజేసే రుజువులతో
వాళ్లకు చూపించుకున్నాడు.[c] 40 రోజులపాటు
ఆయన వాళ్లకు చాలాసార్లు కనిపించి, దేవుని
రాజ్యం గురించి మాట్లాడాడు. **4** ఆయన
వాళ్లను కలిసినప్పుడు వాళ్లకు ఇలా ఆజ్ఞాపిం
చాడు: “మీరు యెరూషలేమును విడిచి వెళ్ల
కండి.[d] తండ్రి వాగ్దానం నెరవేరేవరకు ఎదురు
చూస్తూ ఉండండి.[e] ఆ వాగ్దానం గురించి
మీరు నా దగ్గర విన్నారు. **5** యోహాను నీళ్లతో
బాప్తిస్మం ఇచ్చాడు. అయితే, కొన్ని రోజుల్లో మీరు
పవిత్రశక్తితో బాప్తిస్మం పొందుతారు.”[f]

**6** కాబట్టి వాళ్లు మళ్లీ కలుసుకున్నప్పుడు,
“ప్రభువా, ఇప్పుడు ఇశ్రాయేలుకు రాజ్యాన్ని
మళ్లీ ఇస్తావా?”[g] అని ఆయన్ని అడిగారు.
**7** దానికి ఆయన వాళ్లతో ఇలా అన్నాడు:
“సమయాల్ని, కాలాల్ని తండ్రి తన అధికారం
కింద ఉంచుకున్నాడు.[a] వాటిని మీరు తెలుసు
కోవాల్సిన అవసరం లేదు. **8** అయితే పవిత్ర
శక్తి మీ మీదికి వచ్చినప్పుడు మీరు బలం
పొందుతారు;[b] అప్పుడు యెరూషలేములో,
యూదయ అంతటిలో, సమరయలో,[c] భూమం
తటా[d] మీరు నా గురించి సాక్ష్యమిస్తారు.”*[e]
**9** ఆయన ఈ మాటలు చెప్పిన తర్వాత, వాళ్లు
చూస్తుండగానే పైకి ఎత్తబడ్డాడు. ఒక మేఘం
ఆయన్ని కప్పేసింది, దాంతో వాళ్లిక ఆయన్ని
చూడలేకపోయారు.[f] **10** ఆయన వెళ్తున్న
ప్పుడు వాళ్లు ఆకాశంలోకి అలాగే చూస్తూ
ఉన్నారు. ఇంతలో తెల్లని వస్త్రాలు వేసు
కున్న ఇద్దరు మనుషులు[g] హఠాత్తుగా వాళ్ల
పక్కన నిలబడి **11** ఇలా అన్నారు: “గలిలయ
మనుషులారా, మీరెందుకు ఆకాశంలోకి చూస్తూ
ఉన్నారు? మీ దగ్గర నుండి ఆకాశంలోకి ఎత్త
బడిన ఈ యేసు ఏ విధంగా ఆకాశంలోకి వెళ్లడం
మీరు చూశారో అదేవిధంగా వస్తాడు.”

**12** అప్పుడు వాళ్లు ఒలీవల కొండ నుండి
యెరూషలేముకు తిరిగొచ్చారు.[h] ఆ కొండ
యెరూషలేముకు సుమారు ఒక కిలోమీటరు*
దూరంలోనే ఉంది. **13** వాళ్లు వచ్చాక, తాము

**1వ అధ్యా.**
a లూకా 1:3
b 1తి 3:16
c మత్త 28:9; యోహా 20:19; 1కొ 15:4-7
d లూకా 24:49
e యోహా 14:16, 17; అపొ 2:33
f యోవే 2:28; మత్త 3:11
g లూకా 19:11; లూకా 24:21

**2వ వరుస**
a దాని 2:20, 21; మత్త 24:36
b అపొ 4:33
c అపొ 8:14
d కొలొ 1:23
e యెష 43:10; లూకా 24:48; యోహా 15:26, 27
f లూకా 24:51; యోహా 6:62
g మత్త 28:2, 3
h లూకా 24:52

**1:2** *పదకోశం చూడండి.

**1:8** *అక్ష., “నాకు సాక్షులుగా ఉంటారు.” **1:12** *అక్ష., “విశ్రాంతి రోజు ప్రయాణమంత.” విశ్రాంతి రోజున ప్రయాణించేందుకు అనుమతించబడిన దూరం.

బస చేస్తున్న మేడగదిలోకి వెళ్లారు. వాళ్లెవరంటే: పేతురు, యోహాను, యాకోబు, అంద్రెయ, ఫిలిప్పు, తోమా, బర్తొలొమయి, మత్తయి, అల్ఫయి కుమారుడైన యాకోబు, ఉత్సాహవంతుడైన సీమోను, యాకోబు కుమారుడైన యూదా.[a] 14 వీళ్లందరూ, వీళ్లతో పాటు ఇంకొందరు స్త్రీలు,[b] యేసు తమ్ముళ్లు,[c] ఆయన తల్లి మరియ కలిసి ఏక మనసుతో పట్టుదలగా ప్రార్థన చేస్తూ ఉన్నారు.

15 అలాంటి ఒక రోజున పేతురు అక్కడున్న సహోదరుల (దాదాపు 120 మంది) మధ్య నిలబడి ఇలా అన్నాడు: 16 “సహోదరులారా,* యూదా గురించి పవిత్రశక్తి దావీదు ద్వారా చెప్పిన లేఖనం[d] నెరవేరాల్సి ఉంది. ఈ యూదా యేసును బంధించినవాళ్లకు దారి చూపించాడు.[e] 17 అతను మాలో ఒకడిగా లెక్కించబడ్డాడు,[f] మాలాగే పరిచర్య చేశాడు. 18 (అన్యాయంగా సంపాదించిన డబ్బుతో అతను ఒక పొలం కొన్నాడు.[g] అతను తలకిందులుగా పడడంతో అతని శరీరం చీలిపోయి లోపలి అవయవాలన్నీ బయటికి వచ్చాయి.[h] 19 ఈ సంగతి యెరూషలేము ప్రజలందరికీ తెలిసింది. దాంతో ఆ పొలానికి వాళ్ల భాషలో అకెల్దమ అనే పేరు వచ్చింది. ఆ మాటకు “రక్తపు పొలం” అని అర్థం.) 20 ఎందుకంటే కీర్తనల పుస్తకంలో ఇలా రాయబడింది: ‘అతను నివసించే చోటు నిర్మానుష్యమైపోవాలి. అందులో ఒక్క నివాసి కూడా ఉండకూడదు.’[i] ‘అతని స్థానాన్ని* వేరే వ్యక్తి తీసుకోవాలి.’[j] 21 కాబట్టి మనం ఒకర్ని ఎంచుకోవాలి. యేసు మన మధ్య పరిచర్య చేసిన* కాలమంతటిలో అతను మనతోపాటు ఉన్నవాడై ఉండాలి; 22 యేసు యోహాను దగ్గర బాప్తిస్మం తీసుకున్నప్పటి[k] నుండి పరలోకానికి ఎత్తబడిన[l] రోజు వరకు అతను మనతోపాటు ఉన్నవాడై ఉండాలి; అంతేకాదు, మనలాగే యేసు పునరుత్థానాన్ని[m] చూసినవాడై ఉండాలి.”

23 కాబట్టి వాళ్లు ఇద్దరు వ్యక్తుల్ని సూచించారు. ఒకతను, బర్సబ్బా అని పిలవబడిన యోసేపు. ఇతన్ని యూస్తు అని కూడా పిలిచేవాళ్లు. ఇంకొకతను మత్తీయ. 24 తర్వాత వాళ్లు ప్రార్థన చేసి ఇలా అన్నారు: “యెహోవా,* నీకు అందరి హృదయాలు తెలుసు.[a] ఈ ఇద్దరిలో నువ్వు ఎవర్ని ఎంచుకున్నావో దయచేసి మాకు చూపించు. 25 తన సొంత దారిలో వెళ్లడం కోసం యూదా వదిలేసిన ఈ పరిచర్యను, అపొస్తలత్వాన్ని పొందడానికి నువ్వు ఎవర్ని ఎంచుకున్నావో దయచేసి మాకు చూపించు.”[b] 26 కాబట్టి వాళ్లు ఆ ఇద్దరి గురించి చీట్లు* వేశారు,[c] చీటి మత్తీయ పేరు మీద వచ్చింది. కాబట్టి అతను 11 మంది అపొస్తలులతో పాటు లెక్కించబడ్డాడు.#

**2** పెంతెకొస్తు పండుగ రోజున[d] శిష్యులందరూ ఒకే చోట ఉన్నారు. 2 అప్పుడు ఉన్నట్టుండి ఆకాశం నుండి ఒక శబ్దం వచ్చింది. అది వేగంగా వీచే బలమైన గాలి శబ్దంలా ఉంది. వాళ్లు కూర్చున్న ఇల్లంతా ఆ శబ్దంతో నిండిపోయింది.[e] 3 అప్పుడు అగ్ని లాంటి నాలుకలు వాళ్లకు కనిపించాయి. ఆ నాలుకలు విడిపోయి, వాళ్లలో ఒక్కొక్కరి మీద ఒక్కో నాలుక వాలింది. 4 దాంతో వాళ్లంతా పవిత్రశక్తితో నిండిపోయారు;[f] ఆ పవిత్రశక్తి ఇచ్చిన సామర్థ్యం ప్రకారం వాళ్లు వేర్వేరు భాషల్లో మాట్లాడడం మొదలుపెట్టారు.[g]

5 ఆ సమయంలో భూమ్మీదున్న* అన్ని దేశాల నుండి వచ్చిన దైవభక్తిగల యూదులు యెరూషలేములో ఉన్నారు.[h] 6 ఆ శబ్దం వినిపించినప్పుడు చాలామంది ప్రజలు అక్కడికి వచ్చారు. శిష్యులు ఆ ప్రజల్లో ప్రతీ ఒక్కరి మాతృభాషలో మాట్లాడడం విని వాళ్లంతా అవాక్కయ్యారు. 7 వాళ్లు ఆశ్చర్యంలో మునిగిపోయి ఇలా అన్నారు: “ఇక్కడ చూడండి, మాట్లాడుతున్న వీళ్లంతా గలిలయ వాళ్లే కదా?[i] 8 అయితే మనలో ప్రతీ ఒక్కరం, వీళ్లు మన మాతృభాషల్లో* మాట్లాడడం వింటున్నామేంటి? 9 మనలో పార్తీయులు, మాదీయులు,[j] ఏలా

1:16 *అక్ష., “పురుషులారా, సహోదరులారా.” 1:20 *అంటే, పర్యవేక్షకునిగా అతని స్థానాన్ని. 1:21 *లేదా “వస్తూ వెళ్తూ ఉన్న.”

1:24 *అనుబంధం A5 చూడండి. 1:26 *పదకోశం చూడండి. #అంటే, మిగతా 11 మందిలాగే ఎంచబడ్డాడు. 2:5 *లేదా “ఆకాశం కింద ఉన్న.” 2:8 *లేదా “మనం పుట్టిన భాషల్లో.”

**1వ అధ్యా.**
a మత్త 10:2-4; మార్కు 3:16-19
b లూకా 23:49
c మత్త 13:55; యోహా 7:5; గల 1:19
d కీర్త 41:9; కీర్త 55:12; యోహా 13:18
e లూకా 22:47; యోహా 18:3
f మత్త 10:2, 4; లూకా 6:12-16; యోహా 6:70, 71
g జెక 11:12; మత్త 26:14, 15
h మత్త 27:5-8
i కీర్త 69:25
j కీర్త 109:8
k మత్త 3:13
l లూకా 24:51; అపొ 1:9
m మత్త 28:5, 6; మార్కు 16:6

**2వ వరుస**
a 1స 16:7; 1ది 28:9; యిర్మీ 11:20
b యోహా 6:70
c సామె 16:33

**2వ అధ్యా.**
d లేవీ 23:16; ద్వితీ 16:9-11
e అపొ 4:31
f మార్కు 1:8; యోహా 14:26
g అపొ 10:45, 46; 1కొ 12:8, 10
h నిర్గ 23:17
i మార్కు 14:70; అపొ 1:11
j 2రా 17:6

మీయులు,[a] మెసొపొతమియ, యూదయ, కప్ప
దొకియ, పొంతు, ఆసియా ప్రాంతం వాళ్లు,[b]
10 ఫ్రుగియ, పంఫూలియ, ఐగుప్తు,* కురేనేకు
దగ్గర్లో ఉన్న లిబియ ప్రాంతాల నివాసులు, రోము
నుండి వచ్చి యెరూషలేములో తాత్కాలికంగా
నివసిస్తున్న యూదులు, యూదులుగా మారిన
అన్యజనులు,[c] 11 క్రేతీయులు, అరబీయులు
ఉన్నారు. వీళ్లు మన భాషల్లో దేవుని శక్తివంత
మైన కార్యాల గురించి మాట్లాడడం మనమంతా
వింటున్నాం.” 12 వాళ్లంతా ఆశ్చర్యపోయి,
అయోమయంతో, “అసలు ఇక్కడ ఏం జరు
గుతోంది?” అని చెప్పుకున్నారు. 13 అయితే
ఇతరులు శిష్యుల్ని ఎగతాళి చేస్తూ, “వీళ్లు
కొత్త* ద్రాక్షారసం తాగిన మత్తులో ఉన్నారు” అని
అన్నారు.

14 అయితే పేతురు పదకొండుమంది అపొస్త
లులతో[d] పాటు లేచి నిలబడి బిగ్గరగా ఇలా
అన్నాడు: “యూదయ మనుషులారా, యెరూ
షలేములో నివసిస్తున్న సమస్త ప్రజలారా,
మీకు ఈ విషయం తెలియాలి. మీరు నా
మాటలు జాగ్రత్తగా వినండి. 15 మీరు అను
కుంటున్నట్టు వీళ్లేమీ తాగిన మత్తులో లేరు.
ఎందుకంటే ఇప్పుడు సమయం దాదాపు ఉదయం
9 గంటలే.* 16 అయితే, యోవేలు ప్రవక్త
చెప్పిన ఈ మాటలు వీళ్ల విషయంలో నెరవేరు
తున్నాయి: 17 ‘దేవుడు ఇలా అంటున్నాడు:
“చివరి రోజుల్లో అన్నిరకాల ప్రజల మీద నా
పవిత్రశక్తిని* కుమ్మరిస్తాను. మీ కుమారులు,
కూతుళ్లు ప్రవచిస్తారు. మీ యౌవనులు దర్శ
నాలు చూస్తారు, మీ వృద్ధులు కలలు కంటారు.[e]
18 ఆ రోజుల్లో నేను నా దాసుల మీద, దాసు
రాళ్ల మీద కూడా నా పవిత్రశక్తిని కుమ్మ
రిస్తాను; వాళ్లు ప్రవచిస్తారు.[f] 19 అంతేకాదు,
నేను పైన ఆకాశంలో అద్భుతాల్ని, కింద
భూమ్మీద సూచనల్ని అంటే రక్తాన్ని, అగ్నిని, పొగ
మేఘాల్ని కలగజేస్తాను. 20 మహిమాన్విత
మైన యెహోవా* మహారోజు రాకముందు
సూర్యుడు చీకటి అవుతాడు, చంద్రుడు రక్తంలా
మారతాడు. 21 అప్పుడు యెహోవా* పేరు
ఉపయోగించి ప్రార్థించే ప్రతీ ఒక్కరు రక్షించ
బడతారు.” ’[a]

22 “ఇశ్రాయేలు ప్రజలారా, ఈ మాటలు
వినండి: దేవుడు నజరేయుడైన యేసు ద్వారా
మీ మధ్య శక్తివంతమైన పనుల్ని, అద్భు
తాల్ని, సూచనల్ని చేసి యేసును తానే పంపిం
చానని స్పష్టంగా చూపించాడు.[b] ఈ సంగతి
మీకు బాగా తెలుసు. 23 యేసు బంధించ
బడతాడని దేవునికి ముందే తెలుసు, కాబట్టి
దేవుడే తన ఇష్టప్రకారం* దాన్ని నిర్ణయించాడు.[c]
ఈ వ్యక్తినే మీరు ధర్మశాస్త్రం తెలియని
వాళ్ల చేత కొయ్యకు దిగగొట్టించి చంపేశారు.[d]
24 అయితే దేవుడు ఆయన్ని మరణ బంధ
కాల* నుండి విడిపించి, మళ్లీ బ్రతికించాడు.[e]
ఎందుకంటే, మరణం ఆయన్ని బంధించి ఉంచడం
అసాధ్యం.[f] 25 దావీదు ఆయన గురించి ఇలా
చెప్పాడు: ‘నేను ఎప్పుడూ యెహోవాను* నా
ముందు# ఉంచుకుంటాను. ఆయన నా కుడి
పక్కన ఉన్నాడు కాబట్టి నేను ఎప్పటికీ
కదిలించబడను. 26 అందుకే నా హృదయం
ఉల్లాసంగా ఉంది, నా నాలుక ఎంతో సంతో
షిస్తోంది. నేను* ఆశతో జీవిస్తాను; 27 ఎందు
కంటే నువ్వు నన్ను* సమాధిలో# విడిచి
పెట్టవు. నీ విశ్వసనీయుణ్ణి కుళ్లిపోనివ్వవు.[g]
28 జీవ మార్గాలు నువ్వు నాకు తెలియజేశావు;
నీ సన్నిధిలో నా హృదయాన్ని గొప్ప సంతో
షంతో నింపుతావు.’[h]

29 “సహోదరులారా, మన కుటుంబ పెద్ద
దావీదు గురించి నన్ను ధైర్యంగా మాట్లాడ
నివ్వండి. దావీదు చనిపోయి పాతిపెట్టబడ్డాడని,[i]
అతని సమాధి ఈ రోజు వరకు మన మధ్యే
ఉందని మీకు తెలుసు. 30 దావీదు ఒక
ప్రవక్త; అంతేకాదు, అతని సంతానంలో ఒకర్ని
అతని సింహాసనం మీద కూర్చోబెడతానని

**2వ అధ్యా.**
a దాని 8:1, 2
b 1పే 1:1
c నిర్గ 12:48
d అపొ 1:13
e యోవే 2:28
f 1కొ 12:8, 10

**2వ వరుస**
a యోవే 2:28-32; రోమా 10:13
b యోహా 5:36; యోహా 14:10
c యోహా 19:10, 11; అపొ 4:27, 28; 1పే 1:20
d లూకా 23:33; అపొ 5:30; అపొ 7:52
e అపొ 3:15; రోమా 4:24; 1కొ 6:14; కొలొ 2:12; హెబ్రీ 13:20
f యోహా 10:17, 18
g అపొ 13:35
h కీర్త 16:8-11
i 1రా 2:10

**2:10** *లేదా “ఈజిప్టు.” **2:13** *లేదా “తియ్యని.” **2:15** *అక్ష., “మూడో గంటే.” **2:17** *అక్ష., “పవిత్రశక్తిలో కొంత.” **2:20, 21, 25** *అనుబంధం A5 చూడండి.

**2:23** *లేదా “ఆలోచన ప్రకారం.” **2:24** *అక్ష., “వేదనల.” లేదా “తాళ్ల” అయ్యుంటుంది. **2:25** #లేదా “నా కళ్లముందు.” **2:26** *అక్ష., “నా శరీరం.” **2:27** *లేదా “నా ప్రాణాన్ని.” #లేదా “హేడిస్‌లో,” అంటే మానవజాతి సాధారణ సమాధిలో. పదకోశం చూడండి.

దేవుడు ఒట్టేసి చేసిన ప్రమాణం అతనికి
తెలుసు.[a] **31** క్రీస్తు పునరుత్థానం గురించి
దావీదుకు ముందే తెలుసు, అతను దాని గురించి
మాట్లాడాడు కూడా. దేవుడు క్రీస్తును సమా
ధిలో* విడిచిపెట్టలేదని, ఆయన శరీరం కుళ్లి
పోలేదని దావీదు చెప్పాడు.[b] **32** ఈ యేసునే
దేవుడు పునరుత్థానం చేశాడు, దీనికి మేమందరం
సాక్షులం.[c] **33** ఆయన హెచ్చించబడి దేవుని
కుడివైపున కూర్చున్నాడు;[d] తండ్రి వాగ్దానం
చేసిన పవిత్రశక్తిని పొందాడు.[e] కాబట్టి మీరు
చూస్తున్న, వింటున్న ఈ పవిత్రశక్తిని కుమ్మ
రించాడు. **34** దావీదు పరలోకానికి ఎక్కిపో
లేదు. అయితే అతనే స్వయంగా ఇలా చెప్పాడు:
‘యెహోవా* నా ప్రభువుతో ఇలా అన్నాడు:
**35** “నేను నీ శత్రువుల్ని నీ పాదపీఠంగా
చేసేవరకు నువ్వు నా కుడిపక్కన కూర్చో.” ’[f]
**36** కాబట్టి మీరు కొయ్య మీద శిక్ష వేసిన ఈ
యేసునే[g] దేవుడు ప్రభువుగా,[h] క్రీస్తుగా నియ
మించాడని ఇశ్రాయేలు ఇంటివాళ్లందరూ ఖచ్చి
తంగా తెలుసుకోవాలి.”

**37** ఆ మాట విన్నప్పుడు వాళ్లకు గుండెల్లో
పొడిచినట్టు అనిపించింది. దాంతో వాళ్లు పేతు
రును, మిగతా అపొస్తలుల్ని, “సహోదరులారా,
ఇప్పుడు మేము ఏంచేయాలి?” అని అడిగారు.
**38** అప్పుడు పేతురు వాళ్లకిలా చెప్పాడు:
“పశ్చాత్తాపపడండి,[i] మీ పాపాలు క్షమించబ
డేలా[j] మీలో ప్రతీ ఒక్కరు యేసుక్రీస్తు పేరున
బాప్తిస్మం తీసుకోండి.[k] అప్పుడు మీరు పవిత్రశక్తి
అనే ఉచిత బహుమతిని పొందుతారు.
**39** ఎందుకంటే ఈ వాగ్దానం,[l] మన దేవుడైన
యెహోవా* తన దగ్గరికి పిలిచే వాళ్లందరి కోసం
అంటే మీ కోసం, మీ పిల్లల కోసం, దూరాన ఉన్న
వాళ్లందరి కోసం చేయబడింది.”[m] **40** అతను
ఇంకా చాలా మాటలతో పూర్తిస్థాయిలో సాక్ష్య
మిచ్చి, “ఈ చెడ్డ తరానికి[n] దూరంగా ఉండి నాశ
నాన్ని తప్పించుకోండి” అంటూ వాళ్లను ప్రోత్స
హిస్తూ ఉన్నాడు. **41** కాబట్టి అతని మాటను
సంతోషంగా అంగీకరించినవాళ్లు బాప్తిస్మం తీసు
కున్నారు.[o] ఆ రోజు దాదాపు 3,000 మంది
వాళ్లతో చేరారు.[a] **42** వాళ్లు అపొస్తలులు
బోధించేవాటిని పట్టుదలతో నేర్చుకుంటూ, తమ
దగ్గర ఉన్నవన్నీ ఒకరితో ఒకరు పంచుకుంటూ,*
కలిసి భోంచేస్తూ,[b] ప్రార్థిస్తూ ఉన్నారు.[c]

**43** అపొస్తలులు ఎన్నో అద్భుతాలు, సూచ
నలు చేయడం మొదలుపెట్టారు.[d] ఇది చూసిన
ప్రతీ ఒక్కరిలో భయం మొదలైంది. **44** విశ్వా
సులైన వాళ్లందరూ కలిసి ఉన్నారు, తమకు
ఉన్నవన్నీ ఒకరితో ఒకరు పంచుకున్నారు.
**45** వాళ్లు తమ భూముల్ని, ఆస్తిపాస్తుల్ని అమ్మి,[e]
వచ్చిన డబ్బును అందరికీ వాళ్లవాళ్ల అవసరాన్ని
బట్టి పంచిపెడుతూ ఉన్నారు.[f] **46** వాళ్లు ప్రతీ
రోజు ఏక మనసుతో, ఒకే ఉద్దేశంతో ఆలయంలో
కలుసుకుంటూ, వేర్వేరు ఇళ్లలో భోంచేస్తూ, తమ
ఆహారాన్ని ఎంతో సంతోషంతో పంచుకుంటూ
ఉన్నారు. వాళ్లు ప్రతీది మనస్ఫూర్తిగా చేస్తూ,
**47** దేవుణ్ణి స్తుతిస్తూ, ప్రజలందరి దగ్గర మంచి
పేరు సంపాదించుకుంటూ ఉన్నారు. అదే
సమయంలో, రక్షణ మార్గంలో ప్రవేశించిన
వాళ్లను యెహోవా* ప్రతీరోజు వాళ్లతో చేరుస్తూ
ఉన్నాడు.[g]

**3** ఒకరోజు ప్రార్థన సమయమప్పుడు
అంటే దాదాపు మధ్యాహ్నం మూడింటికి*
పేతురు, యోహాను ఆలయానికి వెళ్తున్నారు.
**2** అదే సమయంలో, పుట్టినప్పటి నుండి కుంటి
వాడిగా ఉన్న ఒక వ్యక్తిని కొంతమంది మోసు
కెళ్తున్నారు. అతను ఆలయానికి వచ్చేవాళ్ల
దగ్గర డబ్బులు అడుక్కునేలా, వాళ్లు అతన్ని
ప్రతీరోజు ఆలయంలో సౌందర్యం అనే ద్వారం
దగ్గర ఉంచేవాళ్లు. **3** అతను ఆలయంలోకి
వెళ్లబోతున్న పేతురును, యోహానును చూసి
నప్పుడు, వాళ్లను డబ్బులు అడగడం మొదలు
పెట్టాడు. **4** అప్పుడు పేతురు, యోహాను
అతని వైపు సూటిగా చూశారు. పేతురు అత
నితో, “మా వైపు చూడు” అన్నాడు. **5** కాబట్టి
అతను వాళ్ల దగ్గర ఏమైనా దొరుకుతుం
దేమో అనే ఆశతో వాళ్ల వైపే చూస్తూ ఉన్నాడు.
**6** అయితే పేతురు, “వెండిబంగారాలు నా దగ్గర
లేవు కానీ నా దగ్గర ఏది ఉందో అదే నీకు

**2:31** *లేదా “హేడిస్‌లో,” అంటే మానవజాతి సాధారణ సమాధిలో. పదకోశం చూడండి. **2:34, 39, 47** *అనుబంధం A5 చూడండి.

**2:42** *లేదా “కలిసి సహవసిస్తూ.” **3:1** *అక్ష., “తొమ్మిదో గంట అప్పుడు.”

**2వ అధ్యా.**
a 2స 7:12, 13; కీర్త 89:3, 4; కీర్త 132:11
b కీర్త 16:10
c లూకా 24:46-48; అపొ 1:8; అపొ 3:15
d రోమా 8:34; ఫిలి 2:9-11; 1పే 3:22
e యోహా 14:26
f కీర్త 110:1; లూకా 20:42, 43; 1కొ 15:25; హెబ్రీ 10:12, 13
g యోహా 19:6
h మత్త 28:18; యోహా 3:35; అపొ 5:31
i లూకా 24:46, 47; అపొ 17:30; అపొ 26:20
j మత్త 26:27, 28; ఎఫె 1:7
k మత్త 28:19
l యోవే 2:28
m యోవే 2:32
n ద్వితీ 32:5; కీర్త 78:8
o అపొ 8:12; అపొ 18:8

**2వ వరుస**
a అపొ 4:4; అపొ 5:14
b అపొ 2:46
c అపొ 1:14
d అపొ 5:12
e మత్త 19:21
f అపొ 4:32, 34
g అపొ 5:14; అపొ 11:21; 1కొ 3:7

ఇస్తున్నాను. నజరేయుడైన యేసుక్రీస్తు పేరున
చెప్తున్నాను, లేచి నడువు!” అన్నాడు. 7 ఆ
మాట చెప్పి పేతురు అతని కుడిచెయ్యి పట్టు
కొని పైకి లేపాడు. వెంటనే అతని పాదాలకు,
చీలమండలకు బలం వచ్చింది.[a] 8 అతను
వెంటనే లేచి, నడుస్తూ గెంతుతూ[b] దేవుణ్ణి
స్తుతిస్తూ వాళ్లతోపాటు ఆలయంలోకి వెళ్లాడు.
9 అతను నడవడం, దేవుణ్ణి స్తుతించడం
అక్కడున్న వాళ్లంతా చూశారు. 10 డబ్బులు
అడుక్కోవడానికి ఆలయంలో సౌందర్య ద్వారం
దగ్గర కూర్చునే వ్యక్తి అతనే అని వాళ్లు గుర్తు
పట్టారు. అతనికి జరిగింది చూసి వాళ్లు ఎంతో
ఆశ్చర్యంలో, సంతోషంలో మునిగిపోయారు.
11 అతను పేతురు యోహానుల చేతులు
పట్టుకొని ఉండగానే, సొలొమోను మంటపంలో
ఉన్న వీళ్ల దగ్గరికి[c] ప్రజలందరూ ఎంతో ఆశ్చ
ర్యంతో పరుగెత్తుకుంటూ వచ్చారు. 12 అది
చూసి పేతురు వాళ్లతో ఇలా అన్నాడు: “ఇశ్రా
యేలు ప్రజలారా, దీని గురించి మీరెందుకు
ఇంతగా ఆశ్చర్యపోతున్నారు? మేమేదో మా
సొంత శక్తితోనో, దైవభక్తితోనో అతన్ని నడి
చేలా చేసినట్టు ఎందుకు మా వైపు ఇలా కళ్లార్ప
కుండా చూస్తున్నారు? 13 మన పూర్వీకుల
దేవుడు, అంటే అబ్రాహాము ఇస్సాకు యాకో
బుల దేవుడు[d] తన సేవకుడైన[e] యేసును మహి
మపర్చాడు.[f] ఆ యేసును మీరు అప్పగించారు.
పిలాతు ఆయన్ని విడుదల చేయాలనే నిర్ణయా
నికి వచ్చినా మీరు ఆయన్ని వద్దనుకున్నారు.
14 అవును, పవిత్రుడూ నీతిమంతుడూ అయిన
ఆయన్ని మీరు వద్దనుకున్నారు. బదులుగా
నరహంతకుడైన ఒక వ్యక్తిని మీ కోసం
విడుదల చేయమని పిలాతును అడిగారు.[g]
15 జీవాన్ని ఇవ్వడానికి నియమించబడిన
ముఖ్య ప్రతినిధిని*[h] మీరు చంపారు. అయితే
దేవుడు ఆయన్ని మృతుల్లో నుండి లేపాడు, ఈ
వాస్తవానికి మేము సాక్షులం.[i] 16 ఆయన పేరు
ద్వారా, అంటే ఆయన పేరులో మాకున్న విశ్వా
సాన్ని బట్టి మీరు చూస్తున్న, మీకు తెలిసిన ఈ
వ్యక్తి బలపర్చబడ్డాడు. యేసు వల్ల మాకున్న
విశ్వాసాన్ని బట్టి ఈ వ్యక్తి మీ అందరి కళ్ల
ముందు పూర్తి ఆరోగ్యవంతుడు అయ్యాడు.
17 సహోదరులారా, మీ నాయకుల్లాగే[a] మీరు
కూడా తెలియకే అలా చేశారని[b] నాకు తెలుసు.
18 క్రీస్తు బాధలు పడతాడని దేవుడు తన ప్రవ
క్తలందరి ద్వారా ముందే ప్రకటించిన విషయాలు
నెరవేరేలా దేవుడే దాన్ని అనుమతించాడు.[c]
19 “కాబట్టి మీరు పశ్చాత్తాపపడి[d] దేవుని
వైపు తిరగండి.[e] అప్పుడు మీ పాపాలు
క్షమించబడతాయి,*[f] యెహోవాయే# మీకు సేద
దీర్పును ఇస్తాడు.△ 20 మీ కోసం నియమిం
చబడిన క్రీస్తును, అంటే యేసును పంపిస్తాడు.
21 అయితే, అన్నిటినీ చక్కదిద్దే* సమయాలు
వస్తాయని గతంలో తన పవిత్ర ప్రవక్తల ద్వారా
దేవుడు చెప్పాడు; అప్పటివరకు యేసు పరలో
కంలోనే ఉండాలి. 22 నిజానికి మోషే ఇలా
చెప్పాడు: ‘మీ దేవుడైన యెహోవా# మీ కోసం
మీ సహోదరుల్లో నుండి నాలాంటి ఒక ప్రవక్తను
రప్పిస్తాడు.[g] ఆయన మీకు చెప్పే ప్రతీది మీరు
వినాలి.[h] 23 ఎవరైనా* ఆ ప్రవక్త చెప్పింది
వినకపోతే అతను ప్రజల్లో ఉండకుండా
పూర్తిగా నాశనం చేయబడతాడు.’[i] 24 మోషే
మాత్రమే కాదు, సమూయేలు దగ్గర నుండి ప్రవ
క్తలందరూ ఈ రోజుల గురించి స్పష్టంగా ప్రక
టించారు.[j] 25 మీరు ప్రవక్తల పిల్లలు, దేవుడు
మీ పూర్వీకులతో చేసిన ఒప్పందానికి* వార
సులు.[k] దేవుడు అబ్రాహాముతో ఇలా చెప్పాడు:
‘నీ సంతానం# ద్వారా భూమ్మీదున్న అన్ని కుటుం
బాలు దీవించబడతాయి.’[l] 26 దేవుడు తన
సేవకుణ్ణి లేపిన తర్వాత, ఆయన్ని ముందుగా
మీ దగ్గరికి పంపించాడు.[m] మీలో ప్రతీ ఒక్కర్ని
మీ చెడుపనుల నుండి పక్కకు మళ్లించి మిమ్మల్ని
ఆశీర్వదించాలని ఆయన అలా చేశాడు.”

**4** పేతురు, యోహాను* ప్రజలతో మాట్లాడు
తున్నప్పుడు యాజకులు, ఆలయ పర్యవే
క్షకుడు, సద్దూకయ్యులు[n] వాళ్ల దగ్గరికి వచ్చారు.
2 అపొస్తలులు ప్రజలకు బోధిస్తుండడం,

**3వ అధ్యా.**
a యోహా 5:8, 9; అపొ 9:34; అపొ 14:8-10
b యెష 35:6
c యోహా 10:23; అపొ 5:12
d నిర్గ 3:6
e యెష 52:13; యెష 53:11
f ఫిలి 2:9-11
g మత్త 27:20, 21; లూకా 23:14, 18
h అపొ 5:31; హెబ్రీ 2:10
i లూకా 24:46-48; అపొ 1:8; అపొ 2:32

**2వ వరుస**
a 1కొ 2:8
b యోహా 16:2, 3; 1తి 1:13
c కీర్త 118:22; యెష 50:6; యెష 53:8; దాని 9:26; లూకా 22:15
d అపొ 2:38
e యెహె 33:11; ఎఫె 4:22
f యెహె 33:14, 16; 1యో 1:7
g ద్వితీ 34:10; అపొ 7:37
h ద్వితీ 18:15, 18
i ద్వితీ 18:19
j లూకా 24:27; అపొ 10:43
k రోమా 9:4
l ఆది 22:18; గల 3:8
m అపొ 13:45, 46; రోమా 1:16

**4వ అధ్యా.**
n అపొ 23:8

3:15 *లేదా “జీవాధిపతిని.”

3:19 *అక్ష., “తుడిచేయబడతాయి.” 3:19, 22 #అనుబంధం A5 చూడండి. 3:19 △లేదా “యెహోవా ముఖం నుండి విశ్రాంతి కాలాలు వస్తాయి.” 3:21 *లేదా “పునరుద్ధరించే.” 3:23 *లేదా “ఏ ప్రాణి అయినా.” 3:25 *లేదా “నిబంధనకు.” #అక్ష., “విత్తనం.” 4:1 *అక్ష., “వాళ్లు.”

మృతుల్లో నుండి యేసు పునరుత్థానం గురించి* అందరిముందు ప్రకటిస్తుండడం[a] చూసి వాళ్లకు చిరాకొచ్చింది. **3** కాబట్టి వాళ్లు ఆ ఇద్దర్నీ పట్టుకొని తర్వాతి రోజు వరకు బంధించి ఉంచారు,[b] ఎందుకంటే అప్పటికే సాయంత్రమైంది. **4** అయితే, వాళ్ల మాటలు విన్నవాళ్లలో చాలామంది నమ్మారు, దాంతో శిష్యుల్లో పురుషుల సంఖ్య దాదాపు 5,000కు చేరుకుంది.[c]

**5** తర్వాతి రోజు యూదుల నాయకులు, పెద్దలు, శాస్త్రులు యెరూషలేములో సమావేశమయ్యారు. **6** వాళ్లతోపాటు ముఖ్య యాజకుడు అన్న,[d] కయప,[e] యోహాను, అలెక్సంద్రు, అలాగే ముఖ్య యాజకుడి బంధువులందరు కూడా వచ్చారు. **7** వాళ్లు పేతురును, యోహానును తమ మధ్య నిలబెట్టి, "ఏ అధికారంతో, ఎవరి పేరున మీరు దీన్ని చేశారు?" అంటూ ప్రశ్నించడం మొదలుపెట్టారు. **8** అప్పుడు పేతురు పవిత్రశక్తితో నిండిపోయి,[f] వాళ్లతో ఇలా అన్నాడు:

"నాయకులారా, పెద్దలారా, **9** ఈ కుంటివాడి విషయంలో జరిగిన మంచిపని[g] గురించి ఈ రోజు మమ్మల్ని విచారణ చేస్తున్నారా, అతనెలా బాగయ్యాడో మీరు తెలుసుకోవాలని అనుకుంటున్నారా? **10** అలాగైతే మీరంతా, అలాగే ఇశ్రాయేలు ప్రజలంతా ఈ విషయం తెలుసుకోవాలి: నజరేయుడైన యేసుక్రీస్తు పేరున,[h] ఆయన ద్వారానే ఈ వ్యక్తి మీ ముందు ఆరోగ్యంగా నిలబడ్డాడు. ఆ యేసుక్రీస్తునే మీరు కొయ్య మీద శిక్ష వేసి చంపారు,[i] కానీ దేవుడు ఆయన్ని మృతుల్లో నుండి లేపాడు.[j] **11** 'కట్టేవాళ్లయిన మీరు వద్దనుకున్న రాయి, ముఖ్యమైన మూల రాయి* అయింది,' ఆ రాయి యేసే.[k] **12** అంతేకాదు, ఆయన ద్వారా తప్ప ఇంకెవ్వరి ద్వారా రక్షణ రాదు. ఎందుకంటే, మనల్ని రక్షించడానికి ప్రజల్లో నుండి దేవుడు ఎంచుకున్న* వేరే ఏ పేరూ భూమ్మీద# లేదు."[l]

**13** వాళ్లు పేతురు యోహానుల ధైర్యం చూసి, వాళ్లు చదువుకోని* సామాన్యులని[m] గ్రహించినప్పుడు చాలా ఆశ్చర్యపోయారు. ఆ ఇద్దరు యేసుతోపాటు ఉండేవాళ్లని వాళ్లు గ్రహించడం మొదలుపెట్టారు.[a] **14** బాగైన వ్యక్తి వాళ్లిద్దరితో పాటు నిలబడి ఉండడం చూసినప్పుడు[b] వాళ్లు ఏమీ బదులు చెప్పలేకపోయారు.[c] **15** కాబట్టి వాళ్లు ఆ ముగ్గుర్ని మహాసభ నుండి బయటికి వెళ్లమని ఆజ్ఞాపించి, ఇలా మాట్లాడుకోవడం మొదలుపెట్టారు: **16** "వీళ్లను మనం ఏమి చేయాలి?[d] నిజంగానే వీళ్లు ఒక అసాధారణమైన సూచన చేశారు, ఇది యెరూషలేములోని వాళ్లందరికీ తెలిసిపోయింది,[e] దీన్ని మనం కాదనలేం. **17** అయితే ఈ విషయం ప్రజల్లో ఇంకా వ్యాప్తిచెందకుండా ఉండేలా, ఆ పేరున ఇక ఎవరితోనూ మాట్లాడవద్దని వాళ్లను బెదిరిద్దాం."[f]

**18** కాబట్టి వాళ్లు ఆ ఇద్దరు శిష్యుల్ని పిలిచి, యేసు పేరున ఏమీ మాట్లాడవద్దని, బోధించవద్దని ఆజ్ఞాపించారు. **19** అప్పుడు పేతురు, యోహాను వాళ్లతో ఇలా అన్నారు: "దేవుని మాట కాకుండా మీ మాట వినడం దేవుని దృష్టిలో సరైనదేనా? మీరే ఆలోచించండి. **20** మేమైతే చూసినవాటి గురించి, విన్నవాటి గురించి మాట్లాడకుండా ఉండలేం."[g] **21** దాంతో వాళ్లు ఆ ఇద్దర్ని ఇంకోసారి బెదిరించి, విడుదల చేశారు. ఎందుకంటే వాళ్లను శిక్షించడానికి వాళ్లకు ఏ కారణం దొరకలేదు, పైగా వాళ్లు ప్రజలకు భయపడ్డారు.[h] ఎందుకంటే ప్రజలందరూ జరిగినదాన్ని బట్టి దేవుణ్ణి మహిమపరుస్తూ ఉన్నారు. **22** అంతేకాదు, ఈ అద్భుతం* ద్వారా బాగైన వ్యక్తి వయసు 40 ఏళ్ల పైనే ఉంటుంది.

**23** విడుదలైన తర్వాత పేతురు, యోహాను తమ సొంత ప్రజల దగ్గరికి వెళ్లి, ముఖ్య యాజకులు, పెద్దలు తమతో అన్న మాటల్ని వాళ్లకు చెప్పారు. **24** అది విన్నాక, వాళ్లంతా కలిసి దేవునికి ఇలా ప్రార్థించారు:

"సర్వోన్నత ప్రభువా, ఆకాశాన్నీ భూమినీ సముద్రాన్నీ వాటిలో ఉన్న వాటన్నిటినీ నువ్వే చేశావు.[i] **25** నీ సేవకుడూ మా పూర్వీకుడూ అయిన దావీదు నోట

**4వ అధ్యా.**
a అపొ 4:33; అపొ 17:18
b లూకా 21:12
c అపొ 2:41; అపొ 6:7
d యోహా 18:13
e మత్త 26:57; లూకా 3:2; యోహా 11:49-51
f అపొ 7:55
g అపొ 3:7
h అపొ 3:6
i అపొ 2:36
j అపొ 2:24; అపొ 5:30
k కీర్త 118:22; యెష 28:16; మత్త 21:42; 1పే 2:7
l మత్త 1:21; యోహా 1:12; యోహా 14:6; అపొ 10:43; ఫిలి 2:9, 10; 1తి 2:5, 6
m మత్త 11:25; 1కొ 1:26, 27

**2వ వరుస**
a యోహా 7:14, 15
b అపొ 3:11
c లూకా 21:15
d యోహా 11:47
e అపొ 3:9, 10
f అపొ 5:40
g అపొ 5:29
h లూకా 22:2; అపొ 5:26
i నిర్గ 20:11; నెహె 9:6; కీర్త 146:6

**4:2** *లేదా "యేసు ఉదాహరణతో మృతుల పునరుత్థానం గురించి." **4:11** *అక్ష., "మూలకు తల." **4:12** *అక్ష., "ప్రజల్లో ఇవ్వబడిన." #లేదా "ఆకాశం కింద." **4:13** *అంటే, నిరక్షరాస్యులని కాదు, రబ్బీల పాఠశాలల్లో చదువుకోనివాళ్లని అర్థం.

**4:22** *లేదా "సూచన."

పవిత్రశక్తి ద్వారా నువ్వే ఈ మాటలు
అన్నావు:[a] 'దేశాలు ఎందుకు అల్లకల్లోలంగా
మారాయి? దేశదేశాల ప్రజలు ఎందుకు
పనికిరాని వాటి గురించి ఆలోచిస్తున్నారు?
**26** భూరాజులు యెహోవాకు,* ఆయన అభి
షిక్తునికి# వ్యతిరేకంగా నిలబడ్డారు, పరిపాల
కులు వాళ్లకు వ్యతిరేకంగా పోగయ్యారు.'[b]
**27** నిజంగానే హేరోదు, పొంతి పిలాతు[c] అన్య
జనులతో ఇశ్రాయేలీయులతో కలిసి, నువ్వు
అభిషేకించిన[d] నీ పవిత్ర సేవకుడైన యేసుకు
వ్యతిరేకంగా ఈ నగరంలో గుమికూడారు.
**28** నువ్వు ముందే చెప్పినవి జరగాలని వాళ్లు
అలా గుమికూడారు. నీ ఇష్టప్రకారం, నీ శక్తితో
నువ్వే అలా జరిగేలా చేశావు.[e] **29** అయితే
ఇప్పుడు, యెహోవా,* దయచేసి వాళ్ల బెదిరిం
పుల్ని విని, నీ దాసులు నీ వాక్యాన్ని పూర్తి
ధైర్యంతో ప్రకటిస్తూ ఉండేలా సహాయం చేయి.
**30** అదే సమయంలో, నువ్వు నీ శక్తితో
రోగుల్ని బాగుచేస్తూ ఉండు. నీ పవిత్ర సేవకుడైన
యేసు పేరు ద్వారా సూచనలు, అద్భుతాలు జరు
గుతూ ఉండేలా చేయి."[f]

**31** వాళ్లు పట్టుదలగా ప్రార్థించినప్పుడు,*
వాళ్లు సమావేశమైన స్థలం కంపించింది; వాళ్లలో
ప్రతీ ఒక్కరు పవిత్రశక్తితో నిండిపోయి[g] దేవుని
వాక్యాన్ని ధైర్యంగా ప్రకటిస్తూ ఉన్నారు.[h]

**32** అంతేకాదు విశ్వసించినవాళ్లు చాలామంది
ఉన్నారు, వాళ్లందరికీ ఒకే అభిప్రాయం*
ఉంది. వాళ్లలో ఏ ఒక్కరూ తమకున్నవి తమ
వని అనుకునేవాళ్లు కాదు. బదులుగా,
తమకు ఉన్నవన్నీ ఇతరులతో పంచుకునే
వాళ్లు.[i] **33** అపొస్తలులు గొప్ప శక్తితో ప్రభు
వైన యేసు పునరుత్థానం గురించి సాక్ష్యమిస్తూ
ఉన్నారు,[j] దేవుడు వాళ్లందరి మీద తన అపార
దయ చూపించాడు. **34** నిజానికి వాళ్లలో ఎవ
రికీ లోటు ఉండేది కాదు.[k] ఎందుకంటే పొలాలు,
ఇళ్లు ఉన్నవాళ్లందరూ వాటిని అమ్మి, వచ్చిన
డబ్బును **35** అపొస్తలుల పాదాల దగ్గర పెట్టే
వాళ్లు.[a] అపొస్తలులు ఆ డబ్బును ప్రతీ ఒక్క
రికి వాళ్లవాళ్ల అవసరాన్ని బట్టి పంచేవాళ్లు.[b]
**36** కుప్రకు చెందిన ఒక లేవీయుడు ఉండేవాడు.
అతని పేరు యోసేపు. అపొస్తలులు అతనికి
బర్నబా[c] (ఆ మాటను అనువదిస్తే, "ఓదార్పు
పుత్రుడు"* అని అర్థం) అనే పేరు పెట్టారు.
**37** అతనికి కొంత భూమి ఉంది. అతను దాన్ని
అమ్మి, వచ్చిన డబ్బును అపొస్తలుల పాదాల
దగ్గర పెట్టాడు.[d]

**5** అయితే అననీయ అనే ఒక వ్యక్తి, తన
భార్య సప్పీరాతో కలిసి తమ ఆస్తిలో కొంత
అమ్మాడు. **2** కానీ వచ్చిన దానిలో కొంత
డబ్బును రహస్యంగా తన దగ్గరే పెట్టుకున్నాడు,
ఈ విషయం అతని భార్యకు కూడా తెలుసు.
అతను మిగతా డబ్బును తీసుకొచ్చి అపొస్తలుల
పాదాల దగ్గర పెట్టాడు.[e] **3** అయితే పేతురు
ఇలా అన్నాడు: "అననీయా, పవిత్రశక్తిని మోసం
చేసేలా,[f] పొలం డబ్బులో కొంత రహస్యంగా నీ
దగ్గర పెట్టుకునేలా* సాతాను నిన్ను ఎందుకు
ప్రేరేపించాడు? **4** నువ్వు దాన్ని అమ్మక
ముందు ఆ భూమి నీదే కదా? దాన్ని అమ్మిన
తర్వాత కూడా ఆ డబ్బు నీ దగ్గరే ఉంది కదా?
ఇలాంటి చెడ్డపని చేయాలని అసలు నీకెలా అని
పించింది? నువ్వు మనుషులతో కాదు, దేవుని
తోనే అబద్ధమాడావు." **5** ఈ మాటలు విన
గానే అననీయ కుప్పకూలి చనిపోయాడు. దాని
గురించి విన్న వాళ్లందరికీ చాలా భయమేసింది.
**6** తర్వాత అక్కడున్న కొంతమంది యువకులు
లేచి అతన్ని బట్టల్లో చుట్టి, మోసుకెళ్లి, పాతి
పెట్టారు.

**7** సుమారు మూడు గంటలు గడిచిన తర్వాత,
జరిగింది తెలియక అతని భార్య అక్కడికి
వచ్చింది. **8** పేతురు ఆమెను, "చెప్పు, మీరి
ద్దరు ఇంత మొత్తానికే పొలాన్ని అమ్మారా?" అని
అడిగాడు. అందుకు ఆమె, "అవును, ఇంతకే
అమ్మాం" అంది. **9** అప్పుడు పేతురు ఆమెతో,
"యెహోవా* పవిత్రశక్తిని పరీక్షించాలని మీరి
ద్దరూ కలిసి ఎందుకు అనుకున్నారు? ఇదిగో! నీ
భర్తను పాతిపెట్టినవాళ్లు తలుపు దగ్గరే ఉన్నారు,

**4వ అధ్యా.**
a 2స 23:1, 2
b కీర్త 2:1, 2
c లూకా 23:12
d కీర్త 45:7; అపొ 10:38
e యెష 53:10; లూకా 24:44; అపొ 2:23; 1పే 1:20
f అపొ 2:43; అపొ 3:16; అపొ 5:12
g అపొ 2:2, 4
h 1థె 2:2
i అపొ 2:44, 45
j అపొ 1:21, 22; అపొ 4:2
k అపొ 2:44, 45

**2వ వరుస**
a అపొ 5:1, 2
b అపొ 6:1
c అపొ 11:22; అపొ 12:25
d లూకా 12:33

**5వ అధ్యా.**
e అపొ 4:34, 35
f కీర్త 101:7; అపొ 5:9; ఎఫె 4:25; కొలొ 3:9

**4:26, 29; 5:9** *అనుబంధం A5 చూడండి. **4:26** #లేదా "ఆయన క్రీస్తుకు." **4:31** *లేదా "అభ్యర్థించినప్పుడు." **4:32** *అక్ష., "ఒకే హృదయం, ప్రాణం."

**4:36** *లేదా "ఇతరుల్ని ప్రోత్సహించేవాడు." **5:3** *లేదా "దగ్గర పెట్టుకునేట్టు తెగించేలా."

వాళ్లు నిన్ను కూడా మోసుకెళ్తారు” అన్నాడు.
**10** ఆ క్షణమే ఆమె పేతురు పాదాల దగ్గర కుప్ప
కూలి చనిపోయింది. ఆ యువకులు లోపలికి
వచ్చినప్పుడు ఆమె చనిపోయి ఉండడం చూసి,
ఆమెను బయటికి మోసుకెళ్లి, ఆమె భర్త పక్కనే
ఆమెను పాతిపెట్టారు. **11** దాంతో సంఘమం
తటికీ, ఈ విషయాల గురించి విన్న వాళ్లందరికీ
చాలా భయమేసింది.

**12** అంతేకాదు, అపొస్తలులు ప్రజల మధ్య
ఎన్నో సూచనలు, అద్భుతాలు చేస్తూ వచ్చారు.[a]
వాళ్లంతా సొలొమోను మంటపంలో కలు
సుకునేవాళ్లు.[b] **13** వేరే ఎవ్వరికీ వాళ్లతో
కలిసే ధైర్యం లేకపోయింది. అయినా, ప్రజలు
వాళ్ల గురించి గొప్పగా మాట్లాడుకునేవాళ్లు.
**14** అంతేకాదు ఇంకా చాలామంది స్త్రీపురు
షులు ప్రభువు మీద విశ్వాసముంచి శిష్యుల
య్యారు.[c] **15** చివరికి ప్రజలు రోగుల్ని ముఖ్య
వీధుల్లోకి తీసుకొచ్చి చిన్న పరుపుల మీద,
చాపల మీద పడుకోబెట్టారు; పేతురు అటు
వైపుగా వెళ్తున్నప్పుడు కనీసం అతని నీడైనా
వాళ్లలో కొంతమంది మీద పడాలని అలా
చేశారు.[d] **16** పైగా, యెరూషలేము చుట్టు
పక్కల నగరాల నుండి ప్రజలు గుంపులుగుంపు
లుగా వస్తూ ఉన్నారు. వాళ్లు రోగుల్ని, అపవిత్ర
దూతలు* పట్టినవాళ్లను మోసుకొని వచ్చారు.
వాళ్లలో ప్రతీ ఒక్కరు బాగయ్యారు.

**17** అయితే అసూయతో నిండిపోయిన
ప్రధానయాజకుడు, అతనితో ఉన్న వాళ్లందరూ
అంటే సద్దూకయ్యుల తెగవాళ్లు కోపంతో
లేచి **18** అపొస్తలుల్ని పట్టుకుని* చెరసాలలో
వేశారు.[e] **19** కానీ రాత్రిపూట యెహోవా*
దూత ఆ చెరసాల తలుపులు తెరిచి,[f]
వాళ్లను బయటికి తీసుకొచ్చి ఇలా చెప్పాడు:
**20** “మీరు ఆలయానికి వెళ్లి, రాబోయే జీవితం
గురించి ప్రజలతో మాట్లాడుతూ ఉండండి.”
**21** ఆ మాటలు విన్నాక, వాళ్లు తెల్లవారుజా
మున ఆలయంలోకి వెళ్లి బోధించడం మొదలు
పెట్టారు.

ప్రధానయాజకుడు, అతనితో ఉన్నవాళ్లు
వచ్చాక వాళ్లు మహాసభను, ఇశ్రాయేలీయుల*
పెద్దలందర్నీ# సమావేశపర్చారు. అపొస్తలుల్ని
తమ ముందుకు తీసుకురమ్మని అధికా
రుల్ని చెరసాలకు పంపించారు. **22** అయితే
ఆ అధికారులు అక్కడికి వెళ్లినప్పుడు, వాళ్లకు
చెరసాలలో అపొస్తలులు కనిపించలేదు. దాంతో
వాళ్లు తిరిగొచ్చి ఆ విషయం చెప్పారు.
**23** వాళ్లు ఇలా అన్నారు: “చెరసాల భద్రంగా
తాళం వేసి ఉంది. భటులు తలుపుల దగ్గరే నిల
బడి ఉన్నారు. కానీ దాన్ని తెరిచినప్పుడు లోపల
ఎవరూ లేరు.” **24** ఆలయ పర్యవేక్షకుడు,
ముఖ్య యాజకులు ఆ మాటలు విన్నప్పుడు,
ఇది ఎక్కడికి దారితీస్తుందో అని కంగారుపడ్డారు.
**25** అయితే ఒక వ్యక్తి వాళ్ల దగ్గరికి వచ్చి,
“ఇదిగో! మీరు చెరసాలలో వేసినవాళ్లు ఆల
యంలో ఉన్నారు, వాళ్లు ప్రజలకు బోధిస్తున్నారు”
అని చెప్పాడు. **26** అప్పుడు ఆలయ పర్యవే
క్షకుడు తన అధికారులతో పాటు వెళ్లి వాళ్లను
తీసుకొచ్చాడు. కానీ వాళ్లమీద ఎలాంటి దౌర్జన్యం
చేయలేదు. ఎందుకంటే ప్రజలు తమను రాళ్లతో
కొట్టి చంపుతారేమో అని వాళ్లు భయపడ్డారు.[a]

**27** కాబట్టి వాళ్లు ఆ అపొస్తలుల్ని తీసు
కొచ్చి మహాసభ ముందు నిలబెట్టారు.
అప్పుడు ప్రధానయాజకుడు వాళ్లను ప్రశ్నిస్తూ
**28** ఇలా అన్నాడు: “ఆ పేరున ఇక బోధించ
వద్దని మేము మీకు గట్టిగా ఆజ్ఞాపించాం.[b]
అయినాసరే, మీరు మీ బోధతో యెరూషలే
మును నింపేశారు. మీరు ఆ వ్యక్తి చావుకు*
మమ్మల్ని బాధ్యుల్ని చేయాలనుకుంటున్నారు.”[c]
**29** అప్పుడు పేతురు, మిగతా అపొస్తలులు ఇలా
అన్నారు: “మేము లోబడాల్సిన పరిపాలకుడు
దేవుడే కానీ మనుషులు కాదు.[d] **30** మీరు
కొయ్యకు* వేలాడదీసి చంపిన యేసును మన
పూర్వీకుల దేవుడు లేపాడు.[e] **31** తన కుడి
పక్కన కూర్చునేలా దేవుడు ఆయన్ని హెచ్చిం
చాడు.[f] ఇశ్రాయేలీయులు పశ్చాత్తాపపడి, పాప
క్షమాపణ పొందేలా[g] దేవుడు ఆయన్ని ముఖ్య

5వ అధ్యా.
a అపొ 4:29, 30
అపొ 6:8
అపొ 14:3
అపొ 15:12
రోమా 15:18, 19
2కొ 12:12
b యోహా 10:23
అపొ 3:11
c అపొ 6:7
d మత్త 9:20, 21
e లూకా 21:12
f కీర్త 34:7
అపొ 12:7
అపొ 16:26
హెబ్రీ 1:7, 14

2వ వరుస
a లూకా 20:19
b అపొ 4:18
c మత్త 27:25
అపొ 3:14, 15
d దాని 3:17, 18
అపొ 4:19, 20
e అపొ 2:23, 24
f అపొ 2:32, 33
ఫిలి 2:9
g యెష 53:11
అపొ 2:38
అపొ 10:43

5:16 *పదకోశంలో “చెడ్డదూతలు” చూడండి. 5:18 *లేదా “బంధించి.” 5:19 *అనుబంధం A5 చూడండి.

5:21 *అక్ష., “ఇశ్రాయేలు కుమారుల.” #లేదా “పెద్దల సభ అంతటినీ.” 5:28 *అక్ష., “రక్తానికి.” 5:30 *లేదా “చెట్టుకు.”

ప్రతినిధిగా,[a] రక్షకునిగా[b] నియమించాడు.
**32** ఈ విషయాలకు మేము సాక్షులం.[c] తనకు
లోబడేవాళ్లకు* దేవుడు ఇచ్చిన పవిత్రశక్తి
కూడా వీటికి సాక్షిగా ఉంది.”[d]

**33** ఆ మాట విన్నప్పుడు వాళ్లకు విపరీత
మైన కోపం వచ్చింది. దాంతో వాళ్లు అపొ
స్తలుల్ని చంపాలనుకున్నారు. **34** అయితే
గమలీయేలు[e] అనే ఒక పరిసయ్యుడు ఆ మహా
సభలో లేచి నిలబడ్డాడు. అతను ప్రజలందరూ
గౌరవించే ధర్మశాస్త్ర బోధకుడు. అతను, అపొస్త
లుల్ని కాసేపు బయట ఉంచమని ఆజ్ఞా
పించాడు. **35** తర్వాత, అక్కడున్న వాళ్లతో
ఇలా అన్నాడు: “ఇశ్రాయేలు ప్రజలారా, మీరు
వీళ్లకు విధించాలనుకుంటున్న శిక్ష విషయంలో
జాగ్రత్తగా ఉండండి. **36** కొంతకాలం క్రితం,
థూదా అనే వ్యక్తి తాను ఒక ప్రముఖుణ్ణని చెప్పు
కున్నాడు. దాదాపు 400 మంది అతనితో చేరారు.
అయితే అతను చంపబడ్డాడు. అప్పుడు అతని
గుంపు చెల్లాచెదురైపోయింది, ఎక్కడా లేకుండా
పోయింది. **37** ఆ తర్వాత, జనసంఖ్య తీసు
కున్న రోజుల్లో గలిలయవాడైన యూదా బయల్దే
రాడు. అతను ప్రజలు తనను అనుసరించేలా
చేసుకున్నాడు. అతను కూడా లేకుండా పోయాడు,
అతన్ని అనుసరించిన వాళ్లందరూ చెల్లాచెదురై
పోయారు. **38** కాబట్టి నేను మీకు చెప్పేదేమి
టంటే, ఈ మనుషుల జోలికి వెళ్లకండి, వాళ్లను
అలా వదిలేయండి. ఈ ఆలోచన గానీ ఈ పని
గానీ మనుషుల నుండి వచ్చినదైతే అది నాశ
నమైపోతుంది. **39** కానీ అది దేవుని నుండి
వచ్చినదైతే, మీరు దాన్ని నాశనం చేయలేరు.[f]
చివరికి మీరు దేవునితోనే పోరాడేవాళ్లు అవుతా
రేమో.”[g] **40** వాళ్లు అతని మాట విని అపొ
స్తలుల్ని పిలిపించి, వాళ్లను కొట్టించి,[h] ఇకమీదట
యేసు పేరున మాట్లాడవద్దని ఆజ్ఞాపించి వాళ్లను
వదిలేశారు.

**41** వాళ్లు యేసు పేరు కోసం అవమానిం
చబడే గొప్ప అవకాశం తమకు దక్కిందని
సంతోషిస్తూ[i] మహాసభ నుండి వెళ్లిపోయారు.
**42** వాళ్లు ప్రతీరోజు ఆలయంలో, అలాగే
ఇంటింటా[j] మానకుండా బోధిస్తూ, క్రీస్తు గురిం
చిన అంటే యేసు గురించిన మంచివార్తను ప్రక
టిస్తూ ఉన్నారు.[a]

**6** ఆ రోజుల్లో శిష్యుల సంఖ్య పెరుగు
తున్నప్పుడు, గ్రీకు భాష మాట్లాడే
యూదులు హీబ్రూ భాష మాట్లాడే యూదుల
మీద ఫిర్యాదు చేయడం మొదలుపెట్టారు. ఎందు
కంటే, ప్రతీరోజు ఆహారం పంచిపెడుతున్నప్పుడు,
గ్రీకు భాష మాట్లాడే విధవరాళ్లు నిర్లక్ష్యానికి
గురౌతున్నారు.[b] **2** కాబట్టి పన్నెండుమంది
అపొస్తలులు శిష్యులందర్నీ పిలిచి ఇలా అన్నారు:
“ఆహారం పంచిపెట్టడం కోసం మేము దేవుని
వాక్యాన్ని బోధించే పనిని ఆపడం సరైనది కాదు.*[c]
**3** కాబట్టి సహోదరులారా, మీ మధ్య మంచి
పేరు ఉన్న, పవిత్రశక్తితో తెలివితో నిండిన[d] ఏడు
గురు పురుషుల్ని మీరే ఎంచుకోండి;[e] మేము
వాళ్లను ఈ అవసరమైన పని మీద నియమిస్తాం.[f]
**4** మేము మాత్రం ప్రార్థించడానికి, వాక్యాన్ని
బోధించడానికి* మా పూర్తి సమయాన్ని, శక్తిని
వెచ్చిస్తాం.” **5** వాళ్లు చెప్పిన మాట శిష్యులంద
రికీ నచ్చింది. కాబట్టి వాళ్లు విశ్వాసంతో, పవిత్ర
శక్తితో నిండిన స్తెఫనును, అలాగే ఫిలిప్పును,[g]
ప్రొకొరును, నీకానోరును, తీమోనును, పర్మెనా
సును, అంతియొకయకు చెందిన నీకొలాసును
ఎంచుకున్నారు. ఈ నీకొలాసు యూదా మతం
లోకి మారినవాడు. **6** శిష్యులు వీళ్లను అపొస్త
లుల దగ్గరికి తీసుకొచ్చారు. అపొస్తలులు ప్రార్థన
చేసి, వాళ్ల మీద చేతులు ఉంచారు.[h]

**7** దానివల్ల దేవుని వాక్యం వ్యాప్తిచెందుతూ
ఉంది.[i] యెరూషలేములో శిష్యుల సంఖ్య అంత
కంతకూ పెరుగుతూ ఉంది.[j] యాజకుల్లో కూడా
చాలామంది విశ్వాసులయ్యారు.[k]

**8** స్తెఫను దేవుని అనుగ్రహంతో, శక్తితో నిండి
పోయి ప్రజల మధ్య గొప్ప అద్భుతాల్ని, సూచ
నల్ని చేస్తూ ఉన్నాడు. **9** కానీ స్వతంత్రుల*
సమాజమందిరానికి చెందిన కొంతమంది; కురే
నీయులు, అలెక్సంద్రియులు కొంతమంది; కిలి
కియ, ఆసియా నుండి వచ్చిన కొంతమంది
ముందుకొచ్చి స్తెఫనుతో వాదనకు దిగారు.

**5వ అధ్యా.**
a అపొ 3:15
b మత్త 1:21; హెబ్రీ 2:10
c లూకా 24:46-48; అపొ 1:8
d యోహా 15:26
e అపొ 22:3
f సామె 21:30
g అపొ 26:14
h మత్త 10:17; మార్కు 13:9
i మత్త 5:12; అపొ 16:25; రోమా 5:3; 2కొ 12:10; ఫిలి 1:29; హెబ్రీ 10:34; 1పే 4:13
j అపొ 20:20

**2వ వరుస**
a అపొ 4:31

**6వ అధ్యా.**
b అపొ 4:34, 35; 1తి 5:3; యాకో 1:27
c నిర్గ 18:17, 18
d అపొ 6:8, 10
e అపొ 16:1, 2; 1తి 3:7
f ద్వితీ 1:13
g అపొ 21:8
h ద్వితీ 34:9; అపొ 8:14, 17; అపొ 13:2, 3; 1తి 4:14; 1తి 5:22; 2తి 1:6
i అపొ 12:24; అపొ 19:20
j అపొ 2:47
k యోహా 12:42; అపొ 15:5

5:32 *అంటే, పరిపాలకునిగా తనకు లోబడేవాళ్లకు.

6:2 *లేదా “ఇష్టం లేదు.” 6:4 *లేదా “వాక్య పరిచర్యకు.” 6:9 *లేదా “స్వతంత్రులుగా చేయబడిన వాళ్ల.”

**10** అయితే స్తెఫను తెలివితో, పవిత్రశక్తితో
మాట్లాడుతున్నాడు కాబట్టి వాళ్లు అతని ముందు
నిలవలేకపోయారు.[a] **11** అప్పుడు వాళ్లు,
“ఇతను మోషేను, దేవుణ్ణి దూషిస్తూ మాట్లాడడం
మేము విన్నాం” అనే మాట ప్రజల్లో వ్యాప్తి చేయ
మని కొంతమందిని ఉసిగొల్పారు. **12** అంతే
కాదు వాళ్లు ప్రజల్ని, పెద్దల్ని, శాస్త్రుల్ని కూడా
రెచ్చగొట్టారు. వాళ్లు హఠాత్తుగా అతని మీదికి
వచ్చి, బలవంతంగా అతన్ని పట్టుకొని, మహా
సభకు తీసుకెళ్లారు. **13** వాళ్లు అబద్ధ సాక్షుల్ని
ముందుకు తీసుకొచ్చారు, ఆ సాక్షులు ఇలా
చెప్పారు: “ఇతను దేవుని ఆలయానికి, ధర్మ
శాస్త్రానికి వ్యతిరేకంగా మాట్లాడడం ఆపట్లేదు.
**14** ఉదాహరణకు, నజరేయుడైన యేసు ఈ
ఆలయాన్ని పడగొడతాడని, మోషే మనకిచ్చిన
ఆచారాల్ని ఆయన మారుస్తాడని ఇతను చెప్పడం
మేము విన్నాం.”

**15** మహాసభలో కూర్చున్న వాళ్లందరూ
అతని ముఖాన్ని చూసినప్పుడు, అతని ముఖం
వాళ్లకు దేవదూత ముఖంలా కనిపించింది.

**7** అయితే ప్రధానయాజకుడు, “ఈ మాటలు
నిజమేనా?” అని అడిగాడు. **2** అప్పుడు
స్తెఫను ఇలా అన్నాడు: “సహోదరులారా,
తండ్రులారా, వినండి. మన పూర్వీకుడైన అబ్రా
హాము హారానులో నివసించడానికి ముందు,[b]
మెసొపొతమియలో ఉన్నప్పుడు మహిమగల
దేవుడు అతనికి కనిపించి, **3** ‘నీ దేశాన్ని,
నీ బంధువుల్ని విడిచిపెట్టి నేను నీకు చూపిం
చబోయే దేశానికి వెళ్లు’ అని చెప్పాడు.[c]
**4** తర్వాత అతను కల్దీయుల దేశం నుండి బయ
టికి వచ్చి హారానులో నివసించాడు. అతని తండ్రి
చనిపోయాక,[d] దేవుడు అతన్ని మీరు ఇప్పుడు
ఉంటున్న ఈ దేశానికి వెళ్లమన్నాడు.[e] **5** కానీ
ఈ దేశంలో దేవుడు అతనికి వారసత్వ ఆస్తిగా
ఏమీ ఇవ్వలేదు, కనీసం అతను కాలు పెట్టేంత
స్థలం కూడా ఇవ్వలేదు. అయితే అతనికి, ఆ
తర్వాత అతని సంతానానికి* ఈ దేశాన్ని వార
సత్వ ఆస్తిగా ఇస్తానని దేవుడు వాగ్దానం
చేశాడు.[f] అప్పటికి అబ్రాహాముకు ఇంకా పిల్లలు
లేరు. **6** అంతేకాదు, అతని సంతానం* తమది
కాని దేశంలో పరదేశులుగా ఉంటారని, ఆ దేశ
ప్రజలు వీళ్లను బానిసలుగా చేసుకొని 400 ఏళ్ల
పాటు వీళ్లను కష్టాలు పెడతారని దేవుడు అత
నికి చెప్పాడు.[a] **7** అయితే, ‘ఏ దేశంలో వాళ్లు
బానిసలుగా ఉంటారో ఆ దేశానికి నేను తీర్పు
తీరుస్తాను.[b] ఇవి జరిగిన తర్వాత వాళ్లు ఆ దేశం
నుండి బయటికి వచ్చి ఈ స్థలంలో నాకు పవిత్ర
సేవ చేస్తారు’[c] అని దేవుడు చెప్పాడు.

**8** “దేవుడు అతనితో సున్నతి ఒప్పందం
కూడా చేశాడు.[d] తర్వాత అతను ఇస్సా
కుకు తండ్రి అయ్యాడు,[e] ఎనిమిదో రోజున
అతనికి సున్నతి చేశాడు.[f] ఇస్సాకు యాకో
బుకు తండ్రి అయ్యాడు.* యాకోబు, 12 మంది
కుటుంబ పెద్దలకు# తండ్రి అయ్యాడు. **9** ఆ
కుటుంబ పెద్దలు యోసేపు మీద అసూయపడి[g]
అతన్ని ఐగుప్తీయులకు అమ్మేశారు.[h] అయితే
దేవుడు అతనికి తోడుగా ఉండి[i] **10** అత
నికి వచ్చిన శ్రమలన్నిటిలో అతన్ని కాపా
డాడు; ఐగుప్తు రాజైన ఫరో ముందు అత
నికి దయను, తెలివిని అనుగ్రహించాడు. ఫరో
అతన్ని ఐగుప్తు మీద, తన ఇల్లంతటి మీద అధి
కారిగా నియమించాడు.[j] **11** తర్వాత ఐగుప్తు
దేశమంతటి మీదికి, అలాగే కనాను దేశమం
తటి మీదికి కరువు వచ్చింది. అవును, గొప్ప శ్రమ
వచ్చింది. దాంతో మన పూర్వీకులకు తినడానికి
ఏమీ దొరకలేదు.[k] **12** అయితే ఐగుప్తులో
ఆహారం* ఉందని తెలియడంతో యాకోబు
మన పూర్వీకుల్ని మొదటిసారి ఐగుప్తుకు పంపిం
చాడు.[l] **13** వాళ్లు రెండోసారి వెళ్లినప్పుడు,
యోసేపు తాను ఎవరో తన సహోదరులకు
చెప్పాడు. అప్పుడు యోసేపు కుటుంబం గురించి
ఫరోకు తెలిసింది.[m] **14** కాబట్టి యోసేపు తన
తండ్రి యాకోబును, తన బంధువులందర్నీ
కనాను దేశం నుండి రమ్మని కబురు పంపాడు.[n]
వాళ్లందరూ 75 మంది.[o] **15** కాబట్టి యాకోబు
ఐగుప్తుకు వెళ్లాడు.[p] తర్వాత అతను అక్కడే
చనిపోయాడు.[q] అలాగే మన పూర్వీకులు కూడా
చనిపోయారు.[r] **16** వాళ్ల ఎముకల్ని షెకె

---

**7:5** *అక్ష., “విత్తనానికి.” **7:6** *అక్ష., “విత్తనం.”

**7:8** *లేదా “ఇస్సాకు యాకోబు విషయంలో అలాగే చేశాడు” అయ్యుంటుంది. #లేదా “మూలపురుషులకు.” **7:12** *లేదా “ధాన్యం.”

---

**6వ అధ్యా.**
a యెష 54:17; లూకా 21:15; అపొ 6:3

**7వ అధ్యా.**
b ఆది 11:31
c ఆది 12:1
d ఆది 11:32
e ఆది 12:4, 5; హెబ్రీ 11:8
f ఆది 12:7; ఆది 13:14, 15; ఆది 17:1, 8

**2వ వరుస**
a ఆది 15:13; నిర్గ 12:40
b ఆది 15:14
c నిర్గ 3:12
d ఆది 17:9, 10
e ఆది 21:1-3
f ఆది 21:4
g ఆది 37:9-11
h ఆది 37:28; ఆది 45:4
i ఆది 39:2, 3
j ఆది 41:40-46
k ఆది 41:54; ఆది 42:5
l ఆది 42:2, 6
m ఆది 45:1, 16
n ఆది 45:9-11
o ఆది 46:27; ద్వితీ 10:22
p ఆది 46:29; ద్వితీ 26:5
q ఆది 49:33
r నిర్గ 1:6

ముకు తీసుకెళ్లి, షెకెములో హమోరు కుమారుల
దగ్గర అబ్రాహాము వెండి నాణేలతో కొన్న సమా
ధిలో పెట్టారు.[a]

17 “దేవుడు అబ్రాహాముకు ఇచ్చిన వాగ్దానం
నెరవేరే సమయం దగ్గరపడుతుండగా, ఐగు
ప్తులో ఇశ్రాయేలీయుల సంఖ్య ఎంతగానో
పెరుగుతూ వచ్చింది. 18 తర్వాత, యోసేపు
గురించి తెలియని ఇంకో రాజు ఐగుప్తును పరిపా
లించడం మొదలుపెట్టాడు.[b] 19 అతను మన
పూర్వీకుల మీద కుట్ర పన్నాడు. వాళ్ల పిల్లలు
బ్రతికి ఉండకూడదనే ఉద్దేశంతో, పుట్టగానే ఆ
పిల్లల్ని వదిలేయాలని వాళ్లను బలవంతం
చేశాడు. అలా వాళ్లతో చెడుగా వ్యవహరించాడు.[c]
20 ఆ సమయంలోనే మోషే పుట్టాడు, అతను
చాలా* అందంగా ఉండేవాడు. మూడు నెలలు
అతను తండ్రి ఇంట్లోనే పెరిగాడు.[d] 21 అయితే
అతను వదిలేయబడినప్పుడు[e] ఫరో కూతురు
అతన్ని తీసుకొని, తన సొంత కుమారుడిలా
పెంచింది.[f] 22 కాబట్టి ఐగుప్తీయుల విద్యల
న్నిటినీ* మోషేకు నేర్పించారు. నిజానికి అతను
శక్తివంతంగా మాట్లాడాడు, గొప్ప పనులు
చేశాడు.[g]

23 “అతనికి 40 ఏళ్లు వచ్చినప్పుడు, తన
సహోదరుల్ని అంటే ఇశ్రాయేలీయుల్ని చూడ
డానికి* వెళ్లాలని అతని మనసుకు అనిపిం
చింది.#[h] 24 అప్పుడు అతను ఒక ఐగుప్తీ
యుడు ఒక ఇశ్రాయేలీయునితో అన్యాయంగా
ప్రవర్తించడం చూసి ఆ ఇశ్రాయేలీయుణ్ణి కాపా
డాడు, ఆ ఐగుప్తీయుణ్ణి చంపి తన సహోదరుని
తరఫున పగతీర్చుకున్నాడు. 25 దేవుడు తన
ద్వారా వాళ్లను కాపాడబోతున్నాడనే విష
యాన్ని తన సహోదరులు గ్రహిస్తారని అతను
అనుకున్నాడు. కానీ వాళ్లు గ్రహించలేదు.
26 తర్వాతి రోజు అతను వాళ్ల దగ్గరికి వెళ్లి
నప్పుడు ఇద్దరు ఇశ్రాయేలీయులు పోట్లాడుకో
వడం చూశాడు. అతను వాళ్ల మధ్య రాజీ
కుదర్చడానికి ప్రయత్నిస్తూ, ‘మీరిద్దరు సహోద
రులు. మీరెందుకు ఇలా పోట్లాడుకుంటున్నారు?’
అని అన్నాడు. 27 అయితే తన సహోద
రుణ్ణి కొడుతున్న వ్యక్తి, మోషేను పక్కకు
నెట్టేసి ఇలా అన్నాడు: ‘మా మీద పరిపాల
కునిగా, న్యాయమూర్తిగా నిన్ను ఎవరు నియ
మించారు? 28 నిన్న ఆ ఐగుప్తీయుణ్ణి చంపి
నట్టే నన్ను కూడా చంపాలనుకుంటున్నావా?’
29 ఆ మాట విన్నప్పుడు మోషే పారిపోయి,
మిద్యాను దేశంలో పరదేశిగా జీవించాడు. అక్కడ
అతనికి ఇద్దరు కుమారులు పుట్టారు.[a]

30 “40 సంవత్సరాల తర్వాత, సీనాయి
పర్వతం దగ్గరున్న ఎడారి* ప్రాంతంలో, మండు
తున్న ముళ్లపొద మంటల్లో అతనికి ఒక
దేవదూత కనిపించాడు.[b] 31 ఆ దృశ్యాన్ని
చూసినప్పుడు మోషే ఎంతో ఆశ్చర్యపోయాడు.
అదేమిటో తెలుసుకుందామని దాని దగ్గరికి
వెళ్తుండగా, యెహోవా* స్వరం అతనికి ఇలా విని
పించింది: 32 ‘నేను మీ పూర్వీకుల దేవుణ్ణి,
అంటే అబ్రాహాము ఇస్సాకు యాకోబుల
దేవుణ్ణి.’[c] దాంతో మోషే వణికిపోయి, ఇక దాని
వైపు చూసే ధైర్యం చేయలేదు. 33 అప్పుడు
యెహోవా* అతనితో ఇలా చెప్పాడు: ‘నీ పాదాల
కున్న చెప్పులు తీసేయి, నువ్వు నిలబడిన స్థలం
పవిత్రమైనది. 34 ఐగుప్తులో ఉన్న నా ప్రజలు
పడుతున్న కష్టాల్ని నేను నిజంగా చూశాను,
వాళ్ల మూల్గులు నేను విన్నాను.[d] అందుకే
వాళ్లను కాపాడడానికి దిగివచ్చాను. రా, నేను
నిన్ను ఐగుప్తుకు పంపిస్తాను.’ 35 ‘నిన్ను పరి
పాలకునిగా, న్యాయమూర్తిగా ఎవరు నియమిం
చారు?’[e] అంటూ వాళ్లు తిరస్కరించిన ఆ మోషేనే
దేవుడు పరిపాలకునిగా, విమోచకునిగా పంపిం
చాడు.[f] ముళ్లపొదలో అతనికి కనిపించిన దేవ
దూత ద్వారా అలా పంపించాడు. 36 ఈ
మోషే ఐగుప్తులో, ఎర్రసముద్రం దగ్గర,[g] అలాగే
40 సంవత్సరాల పాటు ఎడారిలో[h] అద్భు
తాలు, సూచనలు చేస్తూ[i] వాళ్లను బయటికి నడి
పించాడు.[j]

37 “‘దేవుడు మీ కోసం మీ సహోదరుల్లో
నుండి నాలాంటి ఒక ప్రవక్తను రప్పిస్తాడు’[k]

**7వ అధ్యా.**
a ఆది 23:16
నిర్గ 13:19
యెహో 24:32
b నిర్గ 1:7, 8
c నిర్గ 1:10, 22
d నిర్గ 2:2
హెబ్రీ 11:23
e నిర్గ 2:3
f నిర్గ 2:5, 10
g నిర్గ 11:3
h నిర్గ 2:11-15

**2వ వరుస**
a నిర్గ 2:21, 22
నిర్గ 18:2-4
b నిర్గ 3:2-10
c నిర్గ 3:6
మార్కు 12:26
లూకా 20:37
d నిర్గ 2:23, 24
e నిర్గ 2:14
f నిర్గ 4:19
g నిర్గ 14:21, 22
h సం 14:33, 34
i నిర్గ 7:3
j నిర్గ 12:41
k ద్వితీ 18:15

**7:20** *లేదా “దేవుని దృష్టిలో.” **7:22** *అక్ష., “తెలివి అంతటినీ.” **7:23** *లేదా “ఇశ్రాయేలీయులు ఎలా ఉన్నారో చూడడానికి.” #లేదా “అతను నిర్ణయించుకున్నాడు.”

**7:30** *పదకోశం చూడండి. **7:31, 33** *అనుబంధం A5 చూడండి.

అని ఇశ్రాయేలీయులతో చెప్పిన మోషే ఇతనే.
**38** ఎడారిలో ఇశ్రాయేలీయుల* మధ్య ఉన్నదీ,
సీనాయి పర్వతం మీద తనతో మాట్లాడిన[a] దేవ
దూతతో,[b] అలాగే మన పూర్వీకులతో ఉన్నదీ
ఇతనే. ఇతనే మనకు ఇవ్వడానికి దేవుని
నుండి సజీవమైన సందేశాన్ని అందుకున్నాడు.[c]
**39** మన పూర్వీకులు అతని మాట విన
డానికి నిరాకరించారు.[d] వాళ్లు అతన్ని పక్కకు
నెట్టేసి, తమ హృదయాల్లో ఐగుప్తుకు వెళ్లాలని
కోరుకున్నారు.[e] **40** వాళ్లు అహరోనుతో ఇలా
అన్నారు: 'మనల్ని నడిపించడానికి మన కోసం
దేవుళ్లను చేయి. ఐగుప్తు దేశం నుండి మనల్ని
బయటికి నడిపించిన ఈ మోషేకు ఏమైందో
తెలీదు.'[f] **41** కాబట్టి వాళ్లు ఒక దూడ విగ్ర
హాన్ని తయారు చేసుకుని, దానికి బలి
అర్పించారు, తమ చేతులతో చేసినదాన్ని చూస్తూ
సంబరాలు జరుపుకున్నారు.[g] **42** కాబట్టి
ప్రవక్తల పుస్తకంలో రాసివున్నట్టే దేవుడు వాళ్లను
సూర్య చంద్ర నక్షత్రాల్ని పూజించేలా వదిలే
శాడు.[h] ఆ పుస్తకంలో ఇలా రాసివుంది: 'ఇశ్రా
యేలు ఇంటివాళ్లారా, ఎడారిలో 40 సంవత్స
రాల పాటు మీరు అర్పణలు, బలులు అర్పించింది
నాకా? కాదు కదా? **43** మీరు మొలొకు గుడా
రాన్ని,[i] రొంఫా దేవుడి నక్షత్రాన్ని ఒక చోటి నుండి
ఇంకో చోటికి మోసుకెళ్లారు. మీరు పూజించడా
నికే ఆ ప్రతిమల్ని చేసుకున్నారు. కాబట్టి నేను
మిమ్మల్ని బబులోను అవతలికి పంపించేస్తాను.'[j]
**44** "మన పూర్వీకులకు ఎడారిలో ఒక
సాక్ష్యపు గుడారం ఉండేది. దాన్ని చేయ
మని దేవుడు మోషేకు ఆజ్ఞాపించాడు. దేవుడు
మోషేకు చూపించిన నమూనా ప్రకారం వాళ్లు
దాన్ని చేశారు.[k] **45** తర్వాత, మన పూర్వీకుల
పిల్లలు ఆ గుడారాన్ని పొందారు. వాళ్లు యెహో
షువతో పాటు అన్యజనుల దేశానికి వెళ్లి
నప్పుడు దాన్ని తమతో తీసుకెళ్లారు.[l] దేవుడు
మన పూర్వీకుల ముందు నుండి వాళ్లను వెళ్ల
గొట్టాడు.[m] దావీదు రోజుల వరకు ఆ గుడారం
అక్కడే ఉంది. **46** దావీదు దేవుని దృష్టిలో
అనుగ్రహం పొందాడు. అతను యాకోబు దేవుని
కోసం ఒక మందిరాన్ని కట్టే గొప్ప అవ

7:38 *లేదా "సమాజం."

కాశం తనకు ఇవ్వమని కోరాడు.[a] **47** కానీ
దేవుని కోసం ఆ మందిరాన్ని సొలొమోను
కట్టాడు.[b] **48** అయితే చేతులతో చేసిన మంది
రాల్లో సర్వోన్నతుడు నివసించడు.[c] దీని గురించి
ప్రవక్త కూడా ఇలా చెప్పాడు: **49** 'యెహోవా*
ఇలా అంటున్నాడు: ఆకాశం నా సింహాసనం,[d]
భూమి నా పాదపీఠం.[e] మీరు నా కోసం ఎలాంటి
మందిరం కడతారు? నా విశ్రాంతి స్థలం ఎక్కడ?
**50** వీటన్నిటినీ చేసింది నా చేతులే కదా?'[f]
**51** "మొండి ప్రజలారా, మీరు మీ చెవులు
మూసుకున్నారు, మీ ఆలోచనాతీరు మార్చుకోవ
డానికి సిద్ధంగా లేరు.* మీరు ఎప్పుడూ పవిత్ర
శక్తిని ఎదిరిస్తున్నారు. మీ పూర్వీకులు చేసి
నట్టే మీరూ చేస్తున్నారు.[g] **52** మీ పూర్వీకులు
హింసించని ప్రవక్త ఒక్కరైనా ఉన్నారా?[h] అవును,
ఆ నీతిమంతుని రాక గురించి ముందే ప్రకటించిన
వాళ్లను మీ పూర్వీకులు చంపేశారు.[i] మీరేమో
ఆ నీతిమంతునికి ద్రోహం చేసి, ఆయన్ని హత్య
చేశారు;[j] **53** దేవదూతల ద్వారా ఇవ్వబడిన
ధర్మశాస్త్రాన్ని పొంది[k] కూడా దాన్ని పాటించ
లేదు."
**54** ఆ మాటలు విన్నప్పుడు వాళ్లకు విప
రీతమైన కోపం వచ్చింది. దాంతో వాళ్లు స్తెఫ
నును చూస్తూ పళ్లు కొరకడం మొదలుపెట్టారు.
**55** అయితే అతను పవిత్రశక్తితో నిండిపోయి,
ఆకాశం వైపు చూస్తూ ఉన్నాడు. అతనికి దేవుని
మహిమ, దేవుని కుడిపక్కన యేసు నిలబడి
ఉండడం కనిపించింది.[l] **56** అప్పుడు అతను,
"ఇదిగో! ఆకాశం తెరవబడి ఉండడం, మానవ
కుమారుడు[m] దేవుని కుడిపక్కన నిలబడి
ఉండడం[n] నేను చూస్తున్నాను" అన్నాడు.
**57** ఆ మాట వినగానే వాళ్లు గట్టిగా కేకలు వేస్తూ,
తమ చెవులు మూసుకొని, ఒక్కసారిగా అందరూ
అతని మీదికి వచ్చారు. **58** వాళ్లు అతన్ని
నగరం బయటికి లాక్కొచ్చి, అతని మీదికి రాళ్లు
విసరడం మొదలుపెట్టారు.[o] అతని మీద అబద్ధ
సాక్ష్యం చెప్పినవాళ్లు[p] తమ పైవస్త్రాల్ని సౌలు
అనే ఒక యువకుడి పాదాల దగ్గర పెట్టారు.[q]
**59** వాళ్లు స్తెఫను మీద రాళ్లు విసురుతు
న్నప్పుడు, అతను ఇలా వేడుకున్నాడు: "యేసు

7:49 *అనుబంధం A5 చూడండి. 7:51 *లేదా "మీ హృదయాలు, చెవులు సున్నతి పొందలేదు."

**7వ అధ్యా.**

*a* నిర్గ 19:3
*b* గల 3:19
*c* నిర్గ 21:1; ద్వితీ 9:10
*d* సం 14:3, 4
*e* నిర్గ 16:3
*f* నిర్గ 32:1, 23
*g* నిర్గ 32:4, 6
*h* 2రా 17:16
*i* 1రా 11:7
*j* యిర్మీ 25:11; ఆమో 5:25-27
*k* నిర్గ 25:40
*l* ద్వితీ 31:3; యెహో 3:14
*m* ఆది 17:1, 8; యెహో 23:9; యెహో 24:18

**2వ వరుస**

*a* 2స 7:2; 1ది 22:7; కీర్త 132:1-5
*b* 1రా 6:1
*c* అపొ 17:24
*d* కీర్త 11:4
*e* మత్త 5:34, 35
*f* యెష 66:1, 2; హెబ్రీ 3:4
*g* యెష 63:10
*h* 2ది 36:16
*i* మత్త 23:31
*j* యెష 53:8; అపొ 3:13, 14
*k* అపొ 7:38; గల 3:19
*l* కీర్త 110:1; మత్త 26:64
*m* దాని 7:13
*n* రోమా 8:34
*o* లేవీ 24:14, 16; మత్త 23:37; యోహా 16:2
*p* ద్వితీ 17:7
*q* అపొ 8:1; అపొ 22:20

ప్రభువా, నా ప్రాణాన్ని* నీకు అప్పగిస్తున్నాను.”
60 తర్వాత అతను మోకరించి బిగ్గరగా ఇలా
అన్నాడు: “యెహోవా,* ఈ పాపానికి వాళ్లను
బాధ్యులుగా ఎంచకు.”[a] ఆ మాట అన్నాక,
అతను చనిపోయాడు.#

**8** స్తెఫను హత్యను సౌలు ఆమోదించాడు.[b]
ఆ రోజు నుండి యెరూషలేములో ఉన్న
సంఘం మీదికి తీవ్రమైన హింస రావడం మొద
లైంది. అపొస్తలులు తప్ప మిగతా శిష్యులం
దరూ యూదయ, సమరయ అంతటా చెదిరిపో
యారు.[c] **2** అయితే దైవభక్తిగల పురుషులు
స్తెఫనును మోసుకెళ్లి సమాధి చేశారు. వాళ్లు
అతని గురించి చాలా ఏడ్చారు. **3** సౌలు
మాత్రం సంఘం మీద క్రూరంగా దాడిచే
యడం మొదలుపెట్టాడు. అతను ఒక ఇంటి
తర్వాత ఇంకో ఇంట్లో చొరబడి పురుషుల్ని,
స్త్రీలను బయటికి ఈడ్చుకొచ్చి చెరసాలలో
వేయించాడు.[d]

**4** అయితే చెదిరిపోయినవాళ్లు తాము
వెళ్లిన ప్రాంతాల్లో వాక్యం గురించిన మంచి
వార్తను ప్రకటిస్తూ ఉన్నారు.[e] **5** ఫిలిప్పు సమ
రయ[f] నగరానికి* వెళ్లి అక్కడి ప్రజలకు
క్రీస్తు గురించి ప్రకటించడం మొదలుపెట్టాడు.
**6** ప్రజలు గుంపులుగుంపులుగా వచ్చి ఫిలిప్పు
మాటల్ని మనసుపెట్టి విన్నారు, అతను చేస్తూ
ఉన్న సూచనల్ని గమనించారు. **7** వాళ్లలో
అపవిత్ర దూతలు* పట్టినవాళ్లు చాలామంది
ఉన్నారు. ఆ అపవిత్ర దూతలు పెద్దగా కేకలు
వేస్తూ వాళ్లలో నుండి బయటికి వచ్చేవాళ్లు.[g]
అంతేకాదు చాలామంది పక్షవాతం ఉన్నవాళ్లు,
కుంటివాళ్లు కూడా బాగయ్యారు. **8** దాంతో ఆ
నగరమంతా సంతోషంతో నిండిపోయింది.

**9** ఆ నగరంలో సీమోను అనే ఒక వ్యక్తి
ఉన్నాడు. అతను తాను గొప్పవాడినని చెప్పు
కుంటూ తన ఇంద్రజాలంతో సమరయ వాసుల్ని
ఆశ్చర్యంలో ముంచెత్తేవాడు. **10** సామాన్యుల
నుండి గొప్పవాళ్ల వరకు అందరూ అతను చెప్పేది
శ్రద్ధగా వింటూ, “ఇతను దేవుని శక్తి, గొప్ప
శక్తి” అనేవాళ్లు. **11** అతను చాలాకాలంపాటు
వాళ్లను తన ఇంద్రజాలంతో ఆశ్చర్యపర్చాడు
కాబట్టి అతను చెప్పేది వాళ్లు శ్రద్ధగా వినే
వాళ్లు. **12** అయితే ఫిలిప్పు వాళ్లకు దేవుని
రాజ్యం గురించిన,[a] యేసుక్రీస్తు పేరు గురించిన
మంచివార్త ప్రకటించిన తర్వాత వాళ్లు అతన్ని
నమ్మి పురుషులు, స్త్రీలు అందరూ బాప్తిస్మం
తీసుకోవడం మొదలుపెట్టారు.[b] **13** సీమోను
కూడా విశ్వాసి అయ్యాడు. బాప్తిస్మం తీసుకు
న్నాక సీమోను ఫిలిప్పుతోనే[c] ఉన్నాడు; జరుగు
తున్న సూచనల్ని, గొప్ప శక్తివంతమైన పనుల్ని
చూసి అతను ఎంతో ఆశ్చర్యపోయాడు.

**14** సమరయ ప్రజలు దేవుని వాక్యాన్ని
అంగీకరించారని యెరూషలేములో ఉన్న అపొ
స్తలులు విన్నప్పుడు[d] పేతురును, యోహానును
వాళ్ల దగ్గరికి పంపించారు. **15** వీళ్లు సమర
యకు వెళ్లి, అక్కడి విశ్వాసులు పవిత్రశక్తి
పొందేలా వాళ్లకోసం ప్రార్థించారు.[e] **16** ఎందు
కంటే, వాళ్లు యేసు ప్రభువు పేరున బాప్తిస్మం
తీసుకున్నారు కానీ అప్పటివరకు వాళ్లలో
ఎవ్వరూ పవిత్రశక్తి పొందలేదు.[f] **17** పేతురు,
యోహాను వాళ్ల మీద చేతులు ఉంచినప్పుడు[g]
వాళ్లు పవిత్రశక్తి పొందడం మొదలైంది.

**18** అపొస్తలులు ఎవరి మీదైనా చేతులు
ఉంచితే వాళ్లు పవిత్రశక్తి పొందుతున్నారని
సీమోను చూశాడు, కాబట్టి అతను అపొస్తలు
లకు డబ్బు ఇస్తూ, **19** “నేను ఎవరి మీద
చేతులు ఉంచితే వాళ్లు పవిత్రశక్తి పొందేలా,
ఈ అధికారం నాకు కూడా ఇవ్వండి”
అన్నాడు. **20** అయితే పేతురు అతనితో
ఇలా అన్నాడు: “నీ వెండి నీతోపాటు నాశ
నమైపోవాలి. ఎందుకంటే, దేవుడు ఉచితంగా
ఇచ్చే బహుమతిని నువ్వు డబ్బుతో కొనుక్కోగ
లనని[h] అనుకున్నావు. **21** ఈ విషయంతో
నీకు ఎలాంటి సంబంధం లేదు. ఎందుకంటే
దేవుని ముందు నీ హృదయం సరిగ్గా లేదు.
**22** కాబట్టి నీ చెడుతనం విషయంలో పశ్చాత్తా
పపడు. యెహోవాను* పట్టుదలగా వేడుకో.
బహుశా ఆయన నీ హృదయంలోని చెడ్డ

---

**7:59** *పదకోశంలో “రూ-ఆహ్; న్యూమా” చూడండి. **7:60; 8:22** *అనుబంధం A5 చూడండి. **7:60** #అక్ష., “మరణంలో నిద్రించాడు.” **8:5** *లేదా “సమరయలోని ఒక నగరానికి” అయ్యుంటుంది. **8:7** *పదకోశంలో “చెడ్డదూతలు” చూడండి.

---

**7వ అధ్యా.**
a మత్త 5:44

**8వ అధ్యా.**
b అపొ 7:58
c మత్త 10:23; అపొ 11:19
d అపొ 9:1, 2; అపొ 22:4; అపొ 26:10; గల 1:13; ఫిలి 3:5, 6
e అపొ 11:19
f యోహా 4:39-42; అపొ 1:8
g మత్త 10:1; మార్కు 6:7

**2వ వరుస**
a లూకా 8:1
b మత్త 28:19; అపొ 18:8
c అపొ 6:5
d అపొ 11:1
e మత్త 16:19
f అపొ 10:47, 48; అపొ 19:2, 3
g అపొ 6:5, 6; అపొ 19:6; 2తి 1:6
h మత్త 10:8; అపొ 10:45

ఆలోచనను క్షమిస్తాడేమో. **23** ఎందుకంటే
నువ్వు నాకు చేదైన విషంలా,* అవినీతికి దాసు
డిలా కనిపిస్తున్నావు." **24** అప్పుడు సీమోను
వాళ్లతో, "మీరు చెప్పిన వాటిలో ఏదీ నా మీదికి
రాకుండా దయచేసి నా కోసం యెహోవాను* వేడు
కోండి"# అన్నాడు.

**25** వాళ్లు పూర్తిస్థాయిలో సాక్ష్యమిచ్చి,
యెహోవా* వాక్యం గురించి మాట్లాడిన తర్వాత
యెరూషలేముకు తిరుగు ప్రయాణం మొదలు
పెట్టారు. వాళ్లు వెళ్తూవెళ్తూ, సమరయుల చాలా
గ్రామాల్లో మంచివార్త ప్రకటిస్తూ ఉన్నారు.[a]

**26** అయితే, యెహోవా* దూత[b] ఫిలిప్పుతో
మాట్లాడి ఇలా అన్నాడు: "నువ్వు లేచి దక్షిణం
వైపు యెరూషలేము నుండి గాజాకు వెళ్లే దారి
వెంబడి వెళ్లు." (ఈ దారి ఎడారిలో ఉంది.)
**27** దాంతో అతను లేచి వెళ్లాడు. అప్పుడు
ఇదిగో! ఇతియోపీయుడైన ఒక ఆస్థాన అధికారి*
అతనికి కనిపించాడు. అతను ఇతియోపీయుల
రాణియైన కందాకే కింద పనిచేసేవాడు. అతను
రాణి ఖజానా అంతటినీ చూసుకునేవాడు.
దేవుణ్ణి ఆరాధించడం కోసం అతను యెరూషలే
ముకు వచ్చి[c] **28** తిరిగెళ్తున్నాడు. అతను
తన రథంలో కూర్చొని యెషయా ప్రవక్త గ్రంథాన్ని
బిగ్గరగా చదువుతున్నాడు. **29** కాబట్టి దేవుడు
తన పవిత్రశక్తి ద్వారా ఫిలిప్పుతో, "ఆ రథం
దగ్గరికి వెళ్లు" అని చెప్పాడు. **30** అప్పుడు
ఫిలిప్పు రథం పక్కనే పరుగెత్తుతూ, ఆ వ్యక్తి
యెషయా ప్రవక్త గ్రంథాన్ని బిగ్గరగా చదువు
తుండడం విని, "నువ్వు చదువుతున్నది
నీకు అర్థమౌతోందా?" అని అడిగాడు.
**31** అందుకు అతను, "ఎవరో ఒకరు విడ
మర్చి చెప్పకపోతే నాకెలా అర్థమౌతుంది?"
అన్నాడు. తర్వాత అతను ఫిలిప్పును రథం
ఎక్కి తనతోపాటు కూర్చోమని వేడుకున్నాడు.
**32** అతను లేఖనాల్లోని ఈ భాగాన్ని చదువు
తున్నాడు: "గొర్రెలా వధించబడడానికి ఆయన్ని
తీసుకొచ్చారు. బొచ్చు కత్తిరించేవాళ్ల ముందు
గొర్రెపిల్ల మౌనంగా ఉన్నట్టు ఆయన తన
నోరు తెరవలేదు.[a] **33** ఆయన అవమానించ
బడినప్పుడు ఆయనకు న్యాయం జరగలేదు.[b]
భూమ్మీద లేకుండా ఆయన ప్రాణాన్ని తీసే
శారు,[c] ఆయన తరం గురించిన వివరాలు ఎవరు
చెప్తారు?"

**34** ఆ అధికారి ఫిలిప్పును, "ప్రవక్త ఎవరి
గురించి ఈ మాటలు అన్నాడు? తన గురించా,
వేరే వ్యక్తి గురించా? దయచేసి నాకు చెప్పు"
అని అడిగాడు. **35** అప్పుడు ఫిలిప్పు ఆ లేఖ
నంతో మొదలుపెట్టి యేసు గురించిన మంచివార్త
అతనికి ప్రకటించాడు. **36** వాళ్లు ఆ దారిలో
వెళ్తుండగా వాళ్లకు నీళ్లు కనిపించాయి. దాంతో ఆ
అధికారి, "ఇదిగో! ఇక్కడ నీళ్లు ఉన్నాయి; నేను
బాప్తిస్మం తీసుకోవడానికి ఆటంకం ఏంటి?" అని
అడిగాడు. **37** *—— **38** వెంటనే అతను
రథాన్ని ఆపమని ఆదేశించాడు. అప్పుడు ఫిలిప్పు,
ఆ అధికారి నీళ్లలోకి దిగారు; ఫిలిప్పు అతనికి
బాప్తిస్మం ఇచ్చాడు. **39** వాళ్లు నీళ్లలో నుండి
బయటికి వచ్చినప్పుడు, యెహోవా* పవిత్రశక్తి
వెంటనే ఫిలిప్పును అక్కడి నుండి వేరే చోటికి
తీసుకెళ్లింది. ఆ అధికారి అతన్ని ఇక చూడలేదు.
అయితే ఆ అధికారి సంతోషంగా తన దారిన వెళ్లి
పోయాడు. **40** ఫిలిప్పు అష్డోదుకు వెళ్లి, కైసర
యకు[d] వచ్చేవరకు ఆ నగరాలన్నిట్లో మంచివార్త
ప్రకటిస్తూ ఉన్నాడు.

**9** అయితే సౌలు ఇంకా ప్రభువు శిష్యుల్ని
బెదిరిస్తూ ఉన్నాడు; వాళ్లను చంపేయా
లని గట్టిగా కోరుకున్నాడు.[e] అతను ప్రధాన
యాజకుడి దగ్గరికి వెళ్లి, **2** ప్రభువు మార్గా
నికి[f] చెందిన స్త్రీపురుషులు ఎవరైనా కనిపిస్తే
వాళ్లను బంధించి యెరూషలేముకు తీసుకొచ్చేలా,
దమస్కు నగరంలోని సమాజమందిరాలకు ఉత్త
రాలు రాసి ఇవ్వమని అడిగాడు.

**3** అతను ప్రయాణిస్తూ దమస్కు దగ్గరికి వచ్చి
నప్పుడు, ఉన్నట్టుండి ఆకాశం నుండి ఒక
వెలుగు అతని చుట్టూ ప్రకాశించింది.[g]
**4** దాంతో అతను నేల మీద పడిపోయాడు.
అప్పుడు ఒక స్వరం, "సౌలా, సౌలా, నన్నెందుకు
హింసిస్తున్నావు?" అని తనతో చెప్పడం అతను
విన్నాడు. **5** అప్పుడు సౌలు, "ప్రభువా, నువ్వె

**8వ అధ్యా.**
a మత్త 9:35; అపొ 1:8
b హెబ్రీ 1:7, 14; ప్రక 14:6
c 2ది 6:32, 33

**2వ వరుస**
a 1పే 2:23
b మత్త 26:59
c యెష 53:7, 8; దాని 9:26; ఫిలి 2:8
d అపొ 21:8

**9వ అధ్యా.**
e అపొ 8:3; అపొ 22:4; అపొ 26:10, 11; గల 1:13; 1తి 1:12, 13
f అపొ 11:26; అపొ 22:4
g అపొ 22:6-11; అపొ 26:13-18

8:23 *లేదా "పైత్యరసంలా చేదుగా." 8:24-26, 39 *అనుబంధం A5 చూడండి. 8:24 #లేదా "పట్టుదలగా ప్రార్థించండి." 8:27 *అక్ష., "నపుంస కుడు." పదకోశం చూడండి.

8:37 *అనుబంధం A3 చూడండి.

వరు?” అని అడిగాడు. అందుకు ఆయన ఇలా
అన్నాడు: “నేను నువ్వు హింసిస్తున్న యేసును.[a]
6 నువ్వు లేచి దమస్కు నగరానికి వెళ్లు. నువ్వు
ఏంచేయాలో అక్కడ ఒక వ్యక్తి నీకు చెప్తాడు.”
7 అతనితో పాటు ప్రయాణిస్తున్న వాళ్లకు నోట
మాట రాక అలాగే నిలబడిపోయారు. వాళ్లకు
స్వరం* వినిపిస్తోంది కానీ మాట్లాడుతున్న వ్యక్తి
కనిపించట్లేదు.[b] 8 అప్పుడు సౌలు నేల మీద
నుండి లేచాడు, అతని కళ్లు తెరుచుకునే
ఉన్నా అతనికి ఏమీ కనిపించట్లేదు. కాబట్టి వాళ్లు
అతన్ని చేతులు పట్టుకొని నడిపించుకుంటూ
దమస్కుకు తీసుకొచ్చారు. 9 మూడు రోజుల
వరకు అతను ఏమీ చూడలేకపోయాడు.[c] అతను
ఏమీ తినలేదు, తాగలేదు.

10 దమస్కులో అననీయ[d] అనే ఒక శిష్యుడు
ఉన్నాడు. ప్రభువు ఒక దర్శనంలో అతనికి కని
పించి, “అననీయ!” అని పిలిచాడు. అతను,
“చెప్పు ప్రభువా” అన్నాడు. 11 ప్రభువు అత
నికి ఇలా చెప్పాడు: “నువ్వు లేచి, తిన్ననిది
అనబడే వీధికి వెళ్లు. అక్కడ యూదా ఇంట్లో
ఉన్న, తార్సుకు[e] చెందిన సౌలు అనే వ్యక్తి కోసం
అడుగు. ఇదిగో! అతను ఇప్పుడు ప్రార్థిస్తున్నాడు.
12 అతను ఒక దర్శనంలో, అననీయ అనే వ్యక్తి
లోపలికి రావడం, తనకు మళ్లీ చూపు వచ్చేలా[f]
ఆ వ్యక్తి తన మీద చేతులు ఉంచడం చూశాడు.”
13 అయితే అననీయ ఇలా అన్నాడు: “ప్రభువా,
అతని గురించి, యెరూషలేములో ఉన్న నీ
పవిత్రులకు అతను చేసిన హాని అంతటి గురించి
చాలామంది చెప్తుంటే విన్నాను. 14 ఇప్పుడ
తను ముఖ్య యాజకులు ఇచ్చిన అధికారంతో,
నీ పేరు మీద నమ్మకముంచే వాళ్లందర్నీ బంధిం
చడానికి ఇక్కడికి వచ్చాడు.”[g] 15 అయితే
ప్రభువు అతనికి ఇలా చెప్పాడు: “వెళ్లు! అన్య
జనులకు,[h] రాజులకు,[i] ఇశ్రాయేలు ప్రజలకు
నా పేరు గురించి సాక్ష్యమివ్వడానికి నేను
ఎంచుకున్న వ్యక్తి*[j] అతను. 16 నా పేరు కోసం
అతను ఎన్ని బాధలు పడాలో నేను అతనికి
చూపిస్తాను.”[k]

17 కాబట్టి అననీయ వెళ్లి ఆ ఇంట్లో ప్రవే
శించి, సౌలు మీద చేతులుంచి, “సౌలా, సహోద

9:7 *లేదా “స్వరం శబ్దం.” 9:15 *లేదా “పాత్ర.”

9వ అధ్యా.
a మత్త 25:45; 1కొ 15:8
b అపొ 22:9
c అపొ 13:11
d అపొ 22:12
e అపొ 21:39; అపొ 22:3
f అపొ 9:17
g అపొ 9:1, 2
h రోమా 1:5; గల 2:7; 1తి 2:7
i అపొ 26:1; అపొ 27:24
j అపొ 13:2; రోమా 1:1; 1తి 1:12
k అపొ 20:22, 23; అపొ 21:11; 2కొ 11:23-28; కొలొ 1:24; 2తి 1:12

2వ వరుస
a అపొ 22:12, 13
b అపొ 26:19, 20
c అపొ 8:3; గల 1:13, 23
d అపొ 9:1, 2
e అపొ 17:2, 3
f అపొ 20:2, 3; అపొ 23:12; 2కొ 11:23
g 2కొ 11:32, 33
h గల 1:18
i అపొ 4:36, 37
j అపొ 9:3, 4; 1కొ 9:1

రుడా, నువ్వు వస్తున్న దారిలో నీకు కనిపించిన
ప్రభువైన యేసే నువ్వు చూపు పొందేలా, పవిత్ర
శక్తితో నింపబడేలా నన్ను నీ దగ్గరికి పంపాడు”
అన్నాడు.[a] 18 వెంటనే సౌలు కళ్ల నుండి
పొరల లాంటివి రాలాయి, అతనికి మళ్లీ చూపు
వచ్చింది. అప్పుడు అతను లేచి బాప్తిస్మం తీసు
కున్నాడు. 19 తర్వాత అతను కాస్త భోంచేసి
బలపడ్డాడు.

సౌలు కొన్నిరోజులు దమస్కులోని[b] శిష్యు
లతో ఉన్నాడు. 20 వెంటనే అతను, యేసే
దేవుని కుమారుడని సమాజమందిరాల్లో ప్రక
టించడం మొదలుపెట్టాడు. 21 అయితే అతని
మాటలు విన్నవాళ్లంతా ఆశ్చర్యంలో మునిగి
పోయి, “యెరూషలేములో యేసు పేరు మీద
నమ్మకముంచిన వాళ్లను ఘోరంగా హింసించిన
వ్యక్తి ఇతను కాదా?[c] ఇతను ఇక్కడికి వచ్చింది
యేసు శిష్యుల్ని బంధించి ముఖ్య యాజకుల
దగ్గరికి తీసుకెళ్లడానికి కాదా?”[d] అని చెప్పు
కున్నారు. 22 అయితే సౌలు అంతకంతకూ
శక్తి పొందుతూ,* యేసే క్రీస్తని రుజువులతో నిరూ
పిస్తూ[e] దమస్కులో ఉన్న యూదుల్ని ఆశ్చర్యప
రుస్తూ ఉన్నాడు.

23 చాలా రోజులు గడిచాక, అక్కడి
యూదులు సౌలును చంపాలని కుట్రపన్నారు.[f]
24 అయితే తన మీద వాళ్లు పన్నిన కుట్ర
గురించి సౌలుకు తెలిసింది. అతన్ని చంపడానికి
వాళ్లు రాత్రింబగళ్లు ఆ నగర ద్వారాల దగ్గర
కూడా కాచుకొని ఉన్నారు. 25 కాబట్టి అతని
శిష్యులు అతన్ని తీసుకెళ్లి, నగర ప్రాకారానికి
ఉన్న కిటికీ గుండా రాత్రివేళ అతన్ని గంపలో
కిందికి దించారు.[g]

26 సౌలు యెరూషలేముకు చేరుకు
న్నప్పుడు,[h] అక్కడున్న శిష్యులతో కలవడానికి
ప్రయత్నాలు చేశాడు. కానీ వాళ్లంతా అతనికి
భయపడ్డారు. ఎందుకంటే అతను యేసు శిష్యు
డయ్యాడని వాళ్లు నమ్మలేదు. 27 అయితే
బర్నబా[i] అతనికి సహాయం చేసి, అతన్ని అపొస్త
లుల దగ్గరికి తీసుకెళ్లాడు. సౌలు దారిలో ప్రభు
వును చూడడం,[j] ప్రభువు సౌలుతో మాట్లా

9:22 *లేదా “ప్రకటించే విషయంలో అంతకంతకూ సమర్థుడిగా తయారౌతూ.”

డడం, దమస్కులో సౌలు యేసు పేరున
ధైర్యంగా మాట్లాడడం[a] గురించి బర్నబా
వాళ్లకు వివరంగా చెప్పాడు. **28** కాబట్టి
సౌలు యెరూషలేములో స్వేచ్ఛగా తిరుగుతూ,*
ప్రభువు పేరున ధైర్యంగా మాట్లాడుతూ వాళ్ల
తోనే ఉండిపోయాడు. **29** అతను గ్రీకు భాష
మాట్లాడే యూదులతో మాట్లాడుతూ, వాళ్లతో
వాదిస్తూ ఉన్నాడు. అయితే వాళ్లు అతన్ని చంప
డానికి ప్రయత్నాలు చేశారు.[b] **30** ఆ విషయం
సహోదరులకు తెలిసినప్పుడు, వాళ్లు అతన్ని
కైసరయకు తీసుకొచ్చి అక్కడి నుండి తార్సుకు
పంపించేశారు.[c]

**31** తర్వాత యూదయలో, గలిలయలో,
సమరయలో[d] ఉన్న సంఘమంతా కొంతకాలం
పాటు ప్రశాంతతను అనుభవించింది, అభి
వృద్ధి చెందుతూ వచ్చింది. శిష్యులు యెహోవా*
మార్గంలో# నడుస్తూ, పవిత్రశక్తి ద్వారా కలిగే
ఆదరణకు△[e] అనుగుణంగా జీవిస్తూ ఉండగా
వాళ్ల సంఖ్య పెరుగుతూ వచ్చింది.
**32** పేతురు ఆ ప్రాంతమంతా తిరుగుతూ,
లుద్దలో[f] ఉన్న పవిత్రుల దగ్గరికి కూడా
వచ్చాడు. **33** అక్కడ, ఎనిమిది సంవత్సరా
లుగా పక్షవాతంతో మంచం పట్టిన ఐనెయ అనే
వ్యక్తి అతనికి కనిపించాడు. **34** పేతురు అత
నితో, "ఐనెయా, యేసుక్రీస్తు నిన్ను బాగుచేస్తు
న్నాడు.[g] లేచి నీ పరుపు సర్దుకో"[h] అన్నాడు.
అతను వెంటనే లేచాడు. **35** లుద్దలో, షారోను
మైదానంలో నివసిస్తున్న వాళ్లంతా అతన్ని చూసి
నప్పుడు వాళ్లు ప్రభువు మీద విశ్వాసముంచారు.
**36** యొప్పేలో తబితా అనే శిష్యురాలు
ఉంది. గ్రీకు భాషలోకి అనువదిస్తే ఆమె పేరు
దొర్కా.* ఆమె ఎన్నో మంచిపనులు చేసేది, పేద
వాళ్లకు ఎంతో సహాయం చేసేది. **37** అయితే
ఆ రోజుల్లో ఆమె జబ్బుపడి చనిపోయింది. కాబట్టి
వాళ్లు ఆమెకు స్నానం చేయించి, మేడ మీదున్న
గదిలో పడుకోబెట్టారు. **38** లుద్ద యొప్పేకు
దగ్గర్లోనే ఉంది కాబట్టి పేతురు ఆ నగరంలో ఉన్నా
డని శిష్యులు విన్నప్పుడు వాళ్లు ఇద్దరు మను
షుల్ని అక్కడికి పంపించి, "దయచేసి, ఆలస్యం
చేయకుండా మా దగ్గరికి రా" అని అతన్ని వేడు
కోమన్నారు. **39** దాంతో పేతురు లేచి వాళ్లతో
పాటు వెళ్లాడు. అతను అక్కడికి చేరుకు
న్నప్పుడు, వాళ్లు అతన్ని మేడ మీది గదిలోకి తీసు
కెళ్లారు. విధవరాళ్లందరూ అతని దగ్గరికి వచ్చి
ఏడుస్తూ, దొర్కా తమతో ఉన్నప్పుడు చేసిన
వస్త్రాల్ని* చూపించారు. **40** అప్పుడు పేతురు
అందర్నీ బయటికి పంపించి,[a] మోకాళ్లూని
ప్రార్థించాడు. తర్వాత అతను ఆమె మృత
దేహం వైపుకు తిరిగి, "తబితా, లే!" అన్నాడు.
దాంతో ఆమె కళ్లు తెరిచింది, పేతురును చూసి
లేచి కూర్చుంది.[b] **41** అతను ఆమెకు చెయ్యి
అందించి లేపి, పవిత్రుల్ని, విధవరాళ్లను పిలిచి
తబితా మళ్లీ బ్రతికిందని వాళ్లకు చూపించాడు.[c]
**42** ఈ విషయం గురించి యొప్పే అంతటా తెలి
సిపోయింది. దాంతో చాలామంది ప్రభువు మీద
విశ్వాసముంచారు.[d] **43** పేతురు యొప్పేలో
సీమోను అనే చర్మకారుడి* ఇంట్లో చాలా రోజులు
ఉన్నాడు.[e]

**10** కైసరయలో కొర్నేలి అనే వ్యక్తి ఉండే
వాడు. అతను ఇటలీ దళంలో*
సైనికాధికారి.# **2** అతను దైవభక్తి గలవాడు.
అతను, అతని ఇంటివాళ్లందరూ దేవునికి భయ
పడేవాళ్లు. అతను ప్రజలకు ఎన్నో దానధర్మాలు
చేసేవాడు. ఎప్పుడూ పట్టుదలగా దేవునికి ప్రార్థిం
చేవాడు. **3** ఒకరోజు, మధ్యాహ్నం దాదాపు
మూడింటికి*[f] అతనికి ఒక దర్శనం వచ్చింది.
దానిలో అతను, ఒక దేవదూత తన దగ్గ
రికి రావడం స్పష్టంగా చూశాడు. ఆ దేవదూత
అతన్ని, "కొర్నేలీ!" అని పిలిచాడు. **4** కొర్నేలి
భయపడి ఆ దేవదూతనే చూస్తూ, "ఏంటి
ప్రభూ?" అని అడిగాడు. ఆ దేవదూత అతనితో
ఇలా అన్నాడు: "నీ ప్రార్థనలు, దానధర్మాలు

**9వ అధ్యా.**
a అపొ 9:19, 20
b 2కొ 11:23, 26
c అపొ 11:25; గల 1:21
d అపొ 8:1
e యోహా 14:16
f అపొ 9:38
g మత్త 10:8; అపొ 4:9, 10
h అపొ 3:6

**2వ వరుస**
a లూకా 8:51
b మత్త 9:24, 25; లూకా 7:14, 15; యోహా 11:43, 44
c 1రా 17:23
d యోహా 11:44, 45
e అపొ 10:6, 32

**10వ అధ్యా.**
f అపొ 3:1

9:28 *లేదా "వస్తూ వెళ్తూ." 9:31 *అనుబంధం A5 చూడండి. #అక్ష., "భయంలో." △లేదా "ప్రోత్సాహానికి; బలానికి." 9:36 *దొర్కా అనే గ్రీకు పేరుకు, తబితా అనే అరామిక్ పేరుకు "కొండ జింక" అని అర్థం.

9:39 *లేదా "పైవస్త్రాల్ని." 9:43 *అంటే, జంతు చర్మాల్ని తోలుగా మార్చే వ్యక్తి. 10:1 *ఇందులో 600 మంది రోమా సైనికులు ఉండేవాళ్లు. #లేదా "శతాధిపతి," ఇతని కింద 100 మంది సైనికులు ఉండేవాళ్లు. 10:3 *అక్ష., "దాదాపు తొమ్మిదో గంట అప్పుడు."

దేవుని సన్నిధికి చేరాయి. దేవుడు వాటిని గుర్తు
చేసుకున్నాడు.[a] 5 కాబట్టి యొప్పేకు మను
షుల్ని పంపి, పేతురు అని పిలవబడే సీమో
నును పిలిపించు. 6 అతను సముద్రతీరాన
ఉన్న సీమోను అనే చర్మకారుడి ఇంట్లో అతి
థిగా ఉన్నాడు.” 7 అతనితో మాట్లాడిన దేవ
దూత వెళ్లిపోగానే కొర్నేలి ఇద్దరు సేవకుల్ని,
తనకు ఎప్పుడూ సేవచేసే సైనికుల్లో దైవభక్తిగల
ఒకతన్ని పిలిచాడు. 8 అతను జరిగిందంతా
వాళ్లకు చెప్పి, వాళ్లను యొప్పేకు పంపించాడు.

9 తర్వాతి రోజు వాళ్లు ప్రయాణిస్తూ ఆ నగరం
దగ్గరికి చేరుకున్నారు. ఆ సమయంలో పేతురు
ప్రార్థించడానికి మిద్దె మీదికి వెళ్లాడు. అప్పుడు
మధ్యాహ్నం దాదాపు 12 గంటలు* అయింది.
10 అతనికి బాగా ఆకలి వేయడంతో ఏమైనా
తినాలనుకున్నాడు. భోజనం సిద్ధమౌతుండగా,
అతనికి ఒక దర్శనం వచ్చింది.*[b] 11 ఆకాశం
తెరవబడడం, పెద్ద దుప్పటి లాంటిదాన్ని నాలుగు
మూలల్లో పట్టుకొని భూమ్మీదికి దించడం అతను
చూశాడు. 12 భూమ్మీద ఉండే అన్నిరకాల
నాలుగు కాళ్ల జంతువులు, పాకే జీవులు,* ఆకాశ
పక్షులు అందులో ఉన్నాయి. 13 అప్పుడు ఒక
స్వరం పేతురుతో, “పేతురూ, లేచి వాటిని
చంపుకొని తిను!” అని చెప్పింది. 14 కానీ
పేతురు, “లేదు ప్రభువా, నేను అలా చేయలేను.
ధర్మశాస్త్రం ప్రకారం నిషిద్ధమైనదేదీ, అపవిత్ర
మైనదేదీ నేను ఎప్పుడూ తినలేదు” అన్నాడు.[c]
15 ఆ స్వరం రెండోసారి అతనితో మాట్లాడి,
“దేవుడు పవిత్రపర్చిన వాటిని నిషిద్ధమైన
వని అనొద్దు” అని చెప్పింది. 16 మూడోసారి
కూడా అలాగే జరిగింది. తర్వాత వెంటనే ఆ
దుప్పటి లాంటిది ఆకాశానికి ఎత్తబడింది.

17 ఆ దర్శనానికి అర్థం ఏమైవుంటుందో అని
పేతురు కలవరపడుతుండగా, కొర్నేలి పంపిన
మనుషులు సీమోను ఇల్లు ఎక్కడుందో అడిగి
తెలుసుకొని, అప్పుడే అతని ఇంటి గుమ్మం
దగ్గర నిలబడి,[d] 18 సీమోను పేతురు అక్కడ
అతిథిగా ఉన్నాడా అని బిగ్గరగా అడిగారు.
19 పేతురు ఇంకా ఆ దర్శనం గురించే ఆలో
చిస్తుండగా, దేవుడు తన పవిత్రశక్తి ద్వారా ఇలా
చెప్పాడు:[a] “ఇదిగో! ముగ్గురు మనుషులు నీ
గురించి అడుగుతున్నారు. 20 నువ్వు లేచి,
కిందికి దిగి, ఏమాత్రం సందేహించకుండా వాళ్లతో
వెళ్లు. ఎందుకంటే నేనే వాళ్లను పంపించాను.”
21 అప్పుడు పేతురు కిందికి దిగి, “మీరు వెతు
కుతున్న వ్యక్తిని నేనే. మీరు ఎందుకు వచ్చారు?”
అని ఆ మనుషుల్ని అడిగాడు. 22 దానికి
వాళ్లు ఇలా చెప్పారు: “సైనికాధికారి కొర్నేలి[b]
నీతిపరుడు, దేవునికి భయపడే వ్యక్తి. యూదు
లందరి మధ్య అతనికి మంచిపేరు ఉంది. దేవుడు
ఒక పవిత్ర దేవదూతను కొర్నేలి దగ్గరికి పంపి,
నిన్ను ఇంటికి పిలిపించుకొని, నువ్వు చెప్పేది
వినమని అతన్ని ఆదేశించాడు.” 23 కాబట్టి
అతను వాళ్లను లోపలికి పిలిచి, అతిథి మర్యా
దలు చేశాడు.

తర్వాతి రోజు అతను లేచి వాళ్లతో
వెళ్లాడు. యొప్పేకు చెందిన కొంతమంది సహో
దరులు కూడా అతనితో వెళ్లారు. 24 ఆ
తర్వాతి రోజు అతను కైసరయకు చేరుకున్నాడు.
కొర్నేలి వాళ్లకోసం ఎదురుచూస్తూ తన బంధు
వుల్ని, దగ్గరి స్నేహితుల్ని అక్కడికి పిలిపించాడు.
25 పేతురు వచ్చినప్పుడు, కొర్నేలి అతన్ని
కలుసుకొని, అతని పాదాల దగ్గర పడి, అత
నికి వంగి నమస్కారం చేశాడు. 26 అయితే
పేతురు, “లే, నేను కూడా మనిషినే”[c] అంటూ
అతన్ని పైకి లేపాడు. 27 తర్వాత అతనితో
మాట్లాడుకుంటూ లోపలికి వెళ్లి, అక్కడ చాలా
మంది ఉండడం చూశాడు. 28 అప్పుడు
పేతురు వాళ్లతో ఇలా అన్నాడు: “యూదుల
చట్టం ప్రకారం, ఒక యూదుడు వేరే జాతికి
చెందిన వ్యక్తితో సహవాసం చేయడం గానీ,
అతన్ని కలవడం గానీ ఎంత తప్పో[d] మీకు
బాగా తెలుసు. అయినాసరే, నేను ఏ మని
షినీ అపవిత్రుడిగా ఎంచకూడదని దేవుడు నాకు
చూపించాడు.[e] 29 అందుకే మీరు నా కోసం
మనుషుల్ని పంపినప్పుడు, ఎలాంటి అభ్యం
తరం చెప్పకుండా వచ్చాను. ఇంతకీ మీరు నన్ను
ఎందుకు పిలిచారో తెలుసుకోవాలని అనుకుం
టున్నాను.”

10:9 *అక్ష., “దాదాపు ఆరో గంట.” 10:10 *లేదా “అతను పరవశుడయ్యాడు.” 10:12 *లేదా “సరీసృపాలు.”

**10వ అధ్యా.**
a కీర్త 65:2
b అపొ 11:5-10
c లేవీ 11:4; లేవీ 11:13-20; లేవీ 20:25; ద్వితీ 14:3, 19; యెహె 4:14
d అపొ 11:11

**2వ వరుస**
a అపొ 13:2; అపొ 15:28; అపొ 16:6; అపొ 20:23
b అపొ 10:1
c లూకా 4:8; అపొ 14:12-15; ప్రక 19:10; ప్రక 22:8, 9
d యోహా 18:28
e అపొ 10:45; ఎఫె 3:5, 6

**30** అప్పుడు కొర్నేలి ఇలా చెప్పాడు:
“నాలుగు రోజుల క్రితం సరిగ్గా ఇదే సమయా
నికి అంటే మధ్యాహ్నం దాదాపు మూడింటికి*
నేను ప్రార్థన చేస్తూ ఉన్నాను. అప్పుడు, మెరిసే
వస్త్రాలు వేసుకున్న ఒక వ్యక్తి నా ముందు
నిలబడి **31** ఇలా అన్నాడు: ‘కొర్నేలీ, దేవుడు
నీ ప్రార్థన విన్నాడు, నీ దానధర్మాలు గుర్తు
చేసుకున్నాడు. **32** కాబట్టి యొప్పేకు మను
షుల్ని పంపి, పేతురు అనబడే సీమోనును పిలి
పించు. అతను సముద్రతీరాన ఉన్న సీమోను
అనే చర్మకారుడి ఇంట్లో అతిథిగా ఉన్నాడు.’[a]
**33** అప్పుడు నేను వెంటనే నీ కోసం మను
షుల్ని పంపాను. నువ్వు ఇక్కడికి వచ్చి మంచిపని
చేశావు. ఏ విషయాల్ని చెప్పమని యెహోవా*
నీకు ఆజ్ఞాపించాడో వాటిని వినడానికి మేమంతా
ఇప్పుడు దేవుని ముందు సిద్ధంగా ఉన్నాం.”

**34** అప్పుడు పేతురు మాట్లాడడం మొదలు
పెట్టి ఇలా అన్నాడు: “దేవునికి పక్షపాతం లేదని[b]
నాకు ఇప్పుడు నిజంగా అర్థమైంది. **35** ప్రతీ
జనంలో, తనకు భయపడి సరైనది చేసేవాళ్లను
ఆయన అంగీకరిస్తాడు.[c] **36** ఆయన ఇశ్రా
యేలు ప్రజలకు యేసుక్రీస్తు ద్వారా శాంతి గురిం
చిన మంచివార్త ప్రకటించి,[d] వాళ్లకు ఒక సందే
శాన్ని పంపించాడు. ఈ యేసుక్రీస్తు అందరికీ
ప్రభువు.[e] **37** యోహాను బాప్తిస్మం గురించి
ప్రకటించిన తర్వాత, గలిలయ దగ్గర మొదలు
పెట్టి[f] యూదయ అంతట ప్రజలు ఏ
అంశం గురించి మాట్లాడుకున్నారో మీకు
తెలుసు. **38** వాళ్లు నజరేతుకు చెందిన యేసు
గురించి మాట్లాడుకున్నారు. దేవుడు ఆయన్ని
పవిత్రశక్తితో అభిషేకించాడు.[g] ఆయనకు శక్తిని
ఇచ్చాడు. దానివల్ల ఆయన మంచిపనులు
చేస్తూ, అపవాది చేత పీడించబడుతున్న వాళ్లను
బాగుచేస్తూ[h] ఆ ప్రాంతమంతా తిరిగాడు. ఎందు
కంటే దేవుడు ఆయనకు తోడుగా ఉన్నాడు.[i]
**39** యూదుల దేశంలో, యెరూషలేములో
ఆయన చేసిన వాటన్నిటికీ మేము సాక్షులం.
అయితే వాళ్లు ఆయన్ని కొయ్యకు* వేలాడ
దీసి చంపేశారు. **40** దేవుడు మూడో రోజున
ఆయన్ని బ్రతికించి,[a] ఆయన ప్రజలకు కనిపిం
చేలా* చేశాడు. **41** అయితే దేవుడు ఆయన్ని
అందరికీ కనిపించేలా చేయలేదు కానీ ఆయన
మృతుల్లో నుండి లేచిన తర్వాత ఆయనతో
పాటు తిని తాగిన మాకు మాత్రమే కనిపించేలా
చేశాడు.[b] ఆయన్ని చూసేలా, ఆయన గురించి
మాట్లాడేలా దేవుడు ముందే మమ్మల్ని నియ
మించాడు. **42** అంతేకాదు బ్రతికున్నవాళ్లకు,
చనిపోయినవాళ్లకు తీర్పు తీర్చడానికి దేవుడు
న్యాయమూర్తిగా నియమించిన వ్యక్తి[c] ఈయనే
అని ప్రజలకు ప్రకటించమని, పూర్తిస్థాయిలో
సాక్ష్యమివ్వమని కూడా ఆయన మాకు ఆజ్ఞాపిం
చాడు.[d] **43** ప్రవక్తలందరూ ఆయన గురించి
సాక్ష్యమిచ్చారు.[e] ఆయన మీద విశ్వాసముంచే
ప్రతీ ఒక్కరి పాపాలు ఆయన పేరు ద్వారా క్షమిం
చబడతాయని[f] వాళ్లు చెప్పారు.”

**44** పేతురు ఈ విషయాల గురించి మాట్లా
డుతుండగానే, వాక్యం వింటున్న వాళ్లందరి
మీదికి పవిత్రశక్తి వచ్చింది.[g] **45** పవిత్రశక్తి
అనే ఉచిత బహుమతిని అన్యజనులు కూడా
పొందడం చూసి, పేతురుతో పాటు వచ్చిన
సున్నతి పొందిన విశ్వాసులు* ఎంతో ఆశ్చర్యపో
యారు. **46** ఎందుకంటే, అక్కడున్నవాళ్లు వేరే
భాషల్లో మాట్లాడుతూ దేవుణ్ణి మహిమపర్చడం
వాళ్లు విన్నారు.[h] అప్పుడు పేతురు ఇలా
అన్నాడు: **47** “వీళ్లు మనలాగే పవిత్రశక్తిని
పొందారు కాబట్టి వీళ్లు నీళ్లలో బాప్తిస్మం తీసు
కోకుండా ఎవరైనా ఆపగలరా?”[i] **48** దాంతో
పేతురు, వాళ్లు యేసుక్రీస్తు పేరున బాప్తిస్మం
తీసుకోవాలని ఆజ్ఞాపించాడు.[j] తర్వాత వాళ్లు
కొన్ని రోజులు తమ దగ్గరే ఉండమని అతన్ని
వేడుకున్నారు.

**11** అన్యజనులు కూడా దేవుని వాక్యాన్ని
అంగీకరించారని యూదయలో
ఉన్న అపొస్తలులు, సహోదరులు విన్నారు.
**2** కాబట్టి పేతురు యెరూషలేముకు వచ్చిన
ప్పుడు, సున్నతిని సమర్థించేవాళ్లు[k] అతన్ని
విమర్శించడం మొదలుపెట్టి, **3** “నువ్వు

**10వ అధ్యా.**
a అపొ 9:43
b ద్వితీ 10:17; 2ది 19:7; రోమా 2:11
c రోమా 2:13; 1కొ 12:13; గల 3:28
d యెష 52:7; నహూ 1:15
e మత్త 28:18; రోమా 14:9; ప్రక 19:11, 16
f లూకా 4:14
g యెష 11:2; యెష 42:1; యెష 61:1; మత్త 3:16
h లూకా 13:16
i యోహా 3:1, 2

**2వ వరుస**
a యోనా 1:17; యోనా 2:10; అపొ 2:23, 24
b లూకా 24:30, 31; యోహా 21:13, 14
c అపొ 17:31; రోమా 14:9; 2కొ 5:10; 2తి 4:1; 1పే 4:5
d మత్త 28:19, 20; అపొ 1:8
e లూకా 24:27; ప్రక 19:10
f యెష 53:11; యిర్మీ 31:34; దాని 9:24
g అపొ 4:31; అపొ 8:14, 15
h అపొ 2:1, 4; అపొ 19:6
i మత్త 3:11; అపొ 8:36; అపొ 11:17
j మత్త 16:19; అపొ 2:38

**11వ అధ్యా.**
k అపొ 10:45; గల 2:12

---

**10:30** *అక్ష., “తొమ్మిదో గంట అప్పుడు.” **10:33** *అనుబంధం A5 చూడండి. **10:39** *లేదా “చెట్టుకు.”

**10:40** *లేదా “వెల్లడయ్యేలా.” **10:45** *లేదా “నమ్మకమైనవాళ్లు.”

సున్నతి పొందనివాళ్ల ఇంటికి వెళ్లి, వాళ్లతో
కలిసి భోంచేశావు” అన్నారు. 4 అప్పుడు
పేతురు ఆ విషయం గురించి వాళ్లకిలా వివరిం
చడం మొదలుపెట్టాడు:

5 “నేను యొప్పే నగరంలో ప్రార్థిస్తున్నప్పుడు
ఒక దర్శనం చూశాను. పెద్ద దుప్పటి లాంటి
దాన్ని* నాలుగు మూలల్లో పట్టుకొని ఆకాశం
నుండి కిందికి దించడం నాకు కనిపించింది. అది
నా వరకూ వచ్చింది.[a] 6 దానిలోకి జాగ్రత్తగా
చూసినప్పుడు, అందులో భూమ్మీద ఉండే
నాలుగు కాళ్ల జంతువులు, క్రూరమృగాలు, పాకే
జీవులు,* ఆకాశపక్షులు నాకు కనిపించాయి.
7 అంతేకాదు, ‘పేతురూ, లేచి వీటిని చంపుకొని
తిను!’ అని ఒక స్వరం నాతో చెప్పడం విన్నాను.
8 అప్పుడు నేను, ‘లేదు ప్రభువా, నేను అలా
చేయలేను. ధర్మశాస్త్రం ప్రకారం నిషిద్ధమైన
దేదీ, అపవిత్రమైనదేదీ నేను ఎప్పుడూ తిన
లేదు’ అన్నాను. 9 రెండోసారి, ఆకాశం నుండి
వచ్చిన స్వరం ఇలా అంది: ‘దేవుడు పవిత్ర
పర్చిన వాటిని నిషిద్ధమైనవని అనొద్దు.’
10 మూడోసారి కూడా అలాగే జరిగింది.
తర్వాత అదంతా తిరిగి ఆకాశానికి ఎత్తబడింది.
11 సరిగ్గా అదే సమయానికి, ముగ్గురు మను
షులు మేము బస చేస్తున్న ఇంటి దగ్గర నిలబ
డ్డారు. నన్ను కలుసుకోమని ఒక వ్యక్తి కైసరయ
నుండి వాళ్లను పంపించాడు.[b] 12 ఏమాత్రం
సందేహించకుండా వాళ్లతో వెళ్లమని దేవుడు తన
పవిత్రశక్తి ద్వారా నాకు చెప్పాడు. అయితే ఈ
ఆరుగురు సహోదరులు కూడా నాతో వచ్చారు.
తర్వాత మేము ఆ వ్యక్తి ఇంట్లోకి వెళ్లాం.

13 “ఒక దేవదూత తమ ఇంట్లో నిలబడి ఇలా
అన్నాడని అతను చెప్పాడు: ‘యొప్పేకు మను
షుల్ని పంపి, పేతురు అని పిలవబడే సీమో
నును పిలిపించు.[c] 14 నువ్వూ, నీ ఇంటివాళ్లం
దరూ ఎలా రక్షణ పొందవచ్చో అతను నీకు
చెప్తాడు.’ 15 అయితే నేను ఇంకా మాట్లాడు
తుండగానే, మొదట్లో మన మీదికి వచ్చినట్టే
పవిత్రశక్తి వాళ్ల మీదికి కూడా వచ్చింది.[d]
16 అప్పుడు ప్రభువు చాలాసార్లు అన్న ఈ
మాటలు నాకు గుర్తొచ్చాయి: ‘యోహాను నీళ్లతో
బాప్తిస్మం ఇచ్చాడు.[a] అయితే మీరు పవిత్ర
శక్తితో బాప్తిస్మం పొందుతారు.’[b] 17 ప్రభు
వైన యేసుక్రీస్తు మీద విశ్వాసం ఉంచిన
మనకు దేవుడు పవిత్రశక్తి అనే ఉచిత
బహుమతిని ఇచ్చాడు. అదే ఉచిత బహుమతిని
దేవుడు వాళ్లకు కూడా ఇచ్చాడు. అలాంటప్పుడు,
దేవుణ్ణి అడ్డుకోవడానికి* నేను ఎవర్ని?”[c]

18 వాళ్లు ఈ విషయాలు విన్నప్పుడు పేతు
రుకు అడ్డు చెప్పడం మానేసి, “అంటే, దేవుడు
అన్యజనులు కూడా జీవాన్ని పొందేలా పశ్చాత్తా
పపడాలని కోరుకుంటున్నాడన్న మాట” అని
అంటూ దేవుణ్ణి మహిమపర్చారు.[d]

19 స్తెఫను చనిపోయిన తర్వాత వచ్చిన
శ్రమ వల్ల చెల్లాచెదురైపోయిన వాళ్లు[e] ఫేనీకే,
కుప్ర, అంతియొకయ వరకూ వెళ్లారు. కానీ
వాళ్లు యూదులకు మాత్రమే వాక్యాన్ని ప్రకటిం
చారు.[f] 20 అయితే కుప్ర నుండి, కురేనే
నుండి వచ్చిన కొంతమంది అంతియొకయలో
ఉన్నారు. వాళ్లు గ్రీకు భాష మాట్లాడే ప్రజలతో
మాట్లాడుతూ ప్రభువైన యేసు గురించిన మంచి
వార్త ప్రకటించడం మొదలుపెట్టారు. 21 పైగా
యెహోవా* చెయ్యి వాళ్లకు తోడుగా ఉంది
కాబట్టి చాలామంది విశ్వాసులై ప్రభువు వైపుకు
తిరిగారు.[g]

22 వాళ్ల గురించిన వార్త యెరూషలేములో
ఉన్న సంఘానికి తెలిసింది. దాంతో వాళ్లు
బర్నబాను[h] అంతియొకయ వరకు పంపిం
చారు. 23 అతను అక్కడికి చేరుకొని, దేవుని
అపారదయను చూసి చాలా సంతోషించాడు, ఇక
ముందు కూడా స్థిరమైన హృదయంతో
ప్రభువుకు విశ్వసనీయంగా ఉండమని వాళ్లం
దర్నీ ప్రోత్సహిస్తూ ఉన్నాడు;[i] 24 ఎందు
కంటే అతను మంచివాడు; పవిత్రశక్తితో, విశ్వా
సంతో నిండిన వ్యక్తి. అంతేకాదు, చాలామంది
ప్రభువు మీద విశ్వాసముంచారు.[j] 25 కాబట్టి
అతను ఎలాగైనా సౌలును వెతికి కనుక్కోవా
లని తార్సుకు వెళ్లాడు.[k] 26 సౌలు కనిపిం
చాక బర్నబా అతన్ని అంతియొకయకు తీసు

**11:5** *లేదా “ఒక రకమైన పాత్రను.” **11:6** *లేదా “సరీసృపాలు.”

**11:17** *లేదా “దేవుని మార్గంలో అడ్డుగా నిలబడ డానికి.” **11:21** *అనుబంధం A5 చూడండి.

**11వ అధ్యా.**
a అపొ 10:10-16
b అపొ 10:17-20
c అపొ 10:30-33
d అపొ 2:1, 4; అపొ 10:44, 45

**2వ వరుస**
a మత్త 3:11; మార్కు 1:8; లూకా 3:16; అపొ 1:5
b యోవే 2:28; యోహా 1:33; అపొ 2:17
c అపొ 10:47
d యెష 11:10; అపొ 17:30; రోమా 10:12; రోమా 15:8, 9
e అపొ 8:1
f మత్త 10:5, 6
g అపొ 2:47; అపొ 9:35
h అపొ 4:36, 37
i అపొ 13:43; అపొ 14:21, 22
j అపొ 2:47; అపొ 4:4; అపొ 5:14; అపొ 9:31
k అపొ 21:39

కొచ్చాడు. వాళ్లు ఒక సంవత్సరమంతా అక్క
డున్న సంఘంతో సహవసిస్తూ చాలామందికి
బోధించారు. దేవుని నిర్దేశం ప్రకారం శిష్యులు
క్రైస్తవులని[a] మొట్టమొదట పిలవబడింది అంతి
యొకయలోనే.

27 ఆ రోజుల్లో కొందరు ప్రవక్తలు[b] యెరూ
షలేము నుండి అంతియొకయకు వచ్చారు.
28 వాళ్లలో ఒకతను అగబు.[c] భూమంతటి
మీదికి గొప్ప కరువు రాబోతుందని[d] అతను
పవిత్రశక్తి ద్వారా ముందే చెప్పాడు. ఆ కరువు
క్లౌదియ కాలంలో నిజంగానే వచ్చింది.
29 కాబట్టి శిష్యులు ఒక్కొక్కరు తాము ఇవ్వగ
లిగిన దాన్నిబట్టి,[e] యూదయలో ఉన్న సహో
దరులకు సహాయం పంపించాలని[f] నిశ్చయించు
కున్నారు. 30 ఆ సహాయాన్ని వాళ్లు బర్నబా
ద్వారా, సౌలు ద్వారా అక్కడి పెద్దలకు
పంపించారు.[g]

**12** సుమారు ఆ రోజుల్లోనే హేరోదు
రాజు, సంఘంలోని కొంతమందిని
హింసించడం మొదలుపెట్టాడు.[h] 2 అతను
యోహాను సహోదరుడైన యాకోబును[i] కత్తితో
చంపించాడు.[j] 3 దానివల్ల యూదులు సంతో
షించారని గ్రహించి అతను పేతురును కూడా
బంధించమని తన సైనికులకు చెప్పాడు. (ఇది
పులవని రొట్టెల పండుగ రోజుల్లో జరి
గింది.)[k] 4 సైనికులు అతన్ని పట్టుకొని చెర
సాలలో వేశారు.[l] నాలుగు గుంపుల సైనికులు
వంతులవారీగా అతన్ని కాపలా కాశారు, ఒక్కో
గుంపులో నలుగురు సైనికులు ఉన్నారు. పస్కా
పండుగ తర్వాత పేతురును ప్రజల ముందుకు
తీసుకురావాలని* హేరోదు అనుకున్నాడు.
5 కాబట్టి పేతురును చెరసాలలోనే ఉంచారు.
సంఘం మాత్రం అతని కోసం పట్టుదలగా దేవు
నికి ప్రార్థిస్తూ ఉంది.[m]

6 హేరోదు పేతురును బయటికి తీసుకురావా
లనుకున్న రోజుకు ముందు రాత్రి, పేతురు రెండు
సంకెళ్లతో బంధించబడి ఇద్దరు సైనికుల మధ్య
నిద్రపోతున్నాడు. తలుపు ముందున్న కాపలా
వాళ్లు ఆ చెరసాలకు కాపలా కాస్తున్నారు.
7 అయితే ఇదిగో! యెహోవా* దూత అక్కడ
నిలబడి ఉన్నాడు.[a] దాంతో చెరసాల గదిలో
వెలుగు ప్రకాశించింది. ఆ దూత పేతురు భుజాన్ని
తట్టి, “త్వరగా లే!” అంటూ అతన్ని నిద్రలే
పాడు. అప్పుడు అతని చేతులకున్న సంకెళ్లు
ఊడిపోయాయి.[b] 8 తర్వాత ఆ దూత అత
నితో, “నీ నడుం కట్టుకుని చెప్పులు వేసుకో”
అన్నాడు. అతను అలాగే చేశాడు. చివరిగా
దూత అతనితో, “నీ పైవస్త్రం వేసుకుని నా
వెంట రా” అన్నాడు. 9 పేతురు ఆ దూత
వెనకే నడుస్తూ బయటికి వచ్చాడు. కానీ దేవ
దూత చేస్తున్నదంతా నిజమని అతనికి తెలీదు;
తాను ఒక దర్శనం చూస్తున్నానని అతను అను
కున్నాడు. 10 వాళ్లిద్దరు మొదటి కాపలాను,
రెండో కాపలాను దాటి, నగరంలోకి దారితీసే చెర
సాల ఇనుప ద్వారం దగ్గరికి వచ్చారు. అప్పుడు
ఆ ద్వారం దానంతటదే తెరుచుకుంది. వాళ్లు
బయటికి వచ్చాక ఒక వీధి దాటారు. వెంటనే
ఆ దేవదూత అతని దగ్గర నుండి వెళ్లిపోయాడు.
11 అప్పుడు పేతురు జరుగుతున్నది ఏమిటో
గ్రహించి, “నాకిప్పుడు స్పష్టంగా అర్థమైంది.
యెహోవా* తన దూతను పంపించి హేరోదు
చేతిలో నుండి నన్ను తప్పించాడు. నాకు ఎలాంటి
కీడు జరుగుతుందని యూదులు అనుకున్నారో
దానంతటి నుండి ఆయన నన్ను కాపాడాడు”[c]
అని అనుకున్నాడు.

12 అతను ఈ విషయాన్ని అర్థం చేసు
కున్నాక, యోహాను తల్లియైన మరియ ఇంటికి
వెళ్లాడు; ఈ యోహానుకు మార్కు అనే పేరు
కూడా ఉంది.[d] చాలామంది శిష్యులు అక్కడికి
వచ్చి ప్రార్థిస్తున్నారు. 13 అతను వాకిట్లో
ఉన్న తలుపు తట్టినప్పుడు, రొదే అనే
పనమ్మాయి తలుపు తీయడానికి వచ్చింది.
14 ఆమె పేతురు గొంతు గుర్తుపట్టి, ఆ సంతో
షంలో తలుపు కూడా తీయకుండా పరుగెత్తు
కుంటూ లోపలికి వెళ్లి, పేతురు తలుపు దగ్గర
నిలబడి ఉన్నాడని వాళ్లకు చెప్పింది. 15 వాళ్లు
ఆమెతో, “నీకు పిచ్చి పట్టింది” అన్నారు.
అయితే ఆమె మాత్రం పేతురు నిజంగానే వచ్చా

---

**12:4** *లేదా “విచారణ చేయడానికి తీసుకురావాలని.”

**12:7, 11** *అనుబంధం A5 చూడండి.

---

**11వ అధ్యా.**
a అపొ 9:2
b 1కొ 12:28
ఎఫె 4:11
c అపొ 21:10, 11
d మత్త 24:7
e 2కొ 8:12
f గల 2:10
g అపొ 12:25

**12వ అధ్యా.**
h యోహా 15:20
i మత్త 4:21
j మత్త 20:20-23
లూకా 11:49
k నిర్గ 12:15
నిర్గ 23:15
లేవీ 23:6
l లూకా 21:12
m 2కొ 1:11

**2వ వరుస**
a కీర్త 34:7
హెబ్రీ 1:7, 14
b అపొ 5:18, 19
c 2పే 2:9
d అపొ 13:5
అపొ 15:37, 38
కొలొ 4:10

డని బలంగా చెప్తూ ఉంది. అప్పుడు వాళ్లు,
“అది అతని దేవదూత” అని చెప్పడం మొదలు
పెట్టారు. **16** అయితే పేతురు అక్కడే నిలబడి
తలుపు తడుతూ ఉన్నాడు. వాళ్లు తలుపు తీసి
నప్పుడు, అతన్ని చూసి ఆశ్చర్యంలో మునిగిపో
యారు. **17** పేతురు వాళ్లకు నిశ్శబ్దంగా ఉండ
మని సైగ చేసి, చెరసాల నుండి యెహోవా*
తనను ఎలా బయటికి తీసుకొచ్చాడో వివరంగా
చెప్పాడు. తర్వాత, “ఈ విషయాల గురించి
యాకోబుకు,[a] మిగతా సహోదరులకు చెప్పండి”
అని వాళ్లతో అన్నాడు. ఆ తర్వాత అతను
అక్కడి నుండి బయల్దేరి వేరే ప్రాంతానికి వెళ్లి
పోయాడు.

**18** అయితే తెల్లవారినప్పుడు, పేతురు ఎక్క
డికి వెళ్లాడో తెలియక సైనికుల్లో కలకలం
మొదలైంది. **19** హేరోదు పేతురు కోసం జాగ్ర
త్తగా వెతికించాడు. పేతురు దొరకకపోయేసరికి
అతను కాపలావాళ్లను విచారణ చేసి, వాళ్లను
శిక్షించడానికి తీసుకెళ్లమని ఆజ్ఞాపించాడు.[b]
తర్వాత హేరోదు యూదయ నుండి కైసరయకు
వెళ్లి అక్కడ కొంతకాలం ఉన్నాడు.

**20** హేరోదు తూరు, సీదోను ప్రజల మీద
చాలా కోపంగా ఉన్నాడు. కాబట్టి వాళ్లు ఒకే
ఉద్దేశంతో హేరోదు దగ్గరికి వచ్చి, తమకు
సహాయం చేసేలా బ్లాస్తు అనే వ్యక్తిని ఒప్పిం
చారు. ఇతను రాజు ఇంటి వ్యవహారాలు చూసు
కునేవాడు. వాళ్లు హేరోదు పరిపాలించే ప్రాంతం
నుండి ఆహారం కొనుక్కునేవాళ్లు కాబట్టి తాము
రాజుతో శాంతి నెలకొల్పుకోవాలని కోరుకుం
టున్నామని రాజును వేడుకున్నారు. **21** ఒక
ప్రత్యేకమైన రోజున, హేరోదు రాజవస్త్రాలు
వేసుకొని న్యాయపీఠం మీద కూర్చొని ప్రజల్ని
ఉద్దేశిస్తూ ప్రసంగించడం మొదలుపెట్టాడు.
**22** అప్పుడు అక్కడికి వచ్చిన ప్రజలు, “ఇది
దేవుని స్వరమే కానీ మనిషి స్వరం కాదు!”
అని అరవడం మొదలుపెట్టారు. **23** అతను
దేవుణ్ణి మహిమపర్చలేదు కాబట్టి వెంటనే
యెహోవా* దూత అతన్ని జబ్బుపడేలా
చేశాడు. దాంతో అతను పురుగులు పడి చని
పోయాడు.

**24** అయితే యెహోవా* వాక్యం వ్యాప్తి
చెందుతూ వచ్చింది, చాలామంది విశ్వాసు
లయ్యారు.[a]

**25** బర్నబా,[b] సౌలు యెరూషలేములో
సహాయం* చేసిన తర్వాత[c] తిరిగి అంతియొక
యకు వచ్చి, మార్కు అనే పేరు కూడా ఉన్న
యోహానును తమతో తీసుకెళ్లారు.[d]

**13** అంతియొకయలోని సంఘంలో ప్రవ
క్తలు, బోధకులు ఉన్నారు.[e] వాళ్లు
ఎవరంటే: బర్నబా, నలుపు* అనే పేరున్న
సుమెయోను, కురేనేకు చెందిన లూకియ,
పరిపాలకుడైన హేరోదుతో పాటు చదువు
కున్న మనయేను, అలాగే సౌలు. **2** వాళ్లు
యెహోవాను* సేవిస్తూ ఉపవాసం చేస్తుండగా
దేవుడు తన పవిత్రశక్తి ద్వారా ఇలా చెప్పాడు:
“బర్నబాను, సౌలును నా కోసం ప్రత్యేకపర్చండి,[f]
ఒక పని కోసం నేను వాళ్లను ఎంచుకున్నాను.”[g]
**3** అప్పుడు వాళ్లు ఉపవాసం ఉండి, ప్రార్థించిన
తర్వాత వాళ్లిద్దరి మీద చేతులు ఉంచి వాళ్లను
పంపించారు.

**4** కాబట్టి, పవిత్రశక్తి ద్వారా పంపబడిన ఈ
ఇద్దరు సెలూకయకు వెళ్లారు. తర్వాత అక్కడి
నుండి ఓడలో కుప్ర అనే ద్వీపానికి వెళ్లారు.
**5** వాళ్లు ఆ ద్వీపంలోని సలమీ నగరానికి చేరు
కున్నప్పుడు, అక్కడున్న యూదుల సమాజమం
దిరాల్లో దేవుని వాక్యాన్ని ప్రకటించడం మొదలు
పెట్టారు. యోహాను* వాళ్లకు సహాయకుడిగా
ఉన్నాడు.[h]

**6** వాళ్లు సలమీ నుండి బయల్దేరి ఆ ద్వీపా
నికి అవతలి వైపున ఉన్న పాఫు నగరం దగ్గ
రికి వచ్చారు. అక్కడ వాళ్లకు బర్‌యేసు అనే
ఒక యూదుడు కలిశాడు. అతనొక మంత్రగాడు,
అబద్ధ ప్రవక్త. **7** అతను సెర్గి పౌలు అనే స్థానిక
అధిపతి* దగ్గర పనిచేసేవాడు. ఈ సెర్గి పౌలు
తెలివైనవాడు. అతను దేవుని వాక్యాన్ని వినా
లనే కోరికతో పౌలును, బర్నబాను తన
దగ్గరికి పిలిపించుకున్నాడు. **8** అయితే ప్రభు
వును విశ్వసించకుండా అతన్ని అడ్డుకోవాలనే

**12వ అధ్యా.**
a మత్త 13:55
అపొ 15:13
అపొ 21:18
1కొ 15:7
గల 1:19
గల 2:9
b అపొ 16:27

**2వ వరుస**
a అపొ 6:7
అపొ 19:20
కొలొ 1:6
b అపొ 4:36, 37
c అపొ 11:29, 30
d అపొ 13:5
అపొ 15:37, 38

**13వ అధ్యా.**
e 1కొ 12:28
ఎఫె 4:11, 12
f అపొ 9:15
g 1తి 2:7
h అపొ 12:25

12:17, 23, 24; 13:2 *అనుబంధం A5 చూడండి.

12:25 *అక్ష., “పరిచారం.” 13:1 *అక్ష., “నీగెరు.” 13:5 *అంటే, మార్కు అనే పేరున్న యోహాను. 13:7 *పదకోశం చూడండి.

ఉద్దేశంతో ఎలుమ* అనే ఆ మంత్రగాడు (నిజా
నికి, ఎలుమ అనే పేరును అనువదిస్తే,
"మంత్రగాడు" అని అర్థం) వాళ్లను వ్యతిరేకిం
చాడు. **9** అయితే పౌలు అని కూడా పిలవ
బడిన సౌలు పవిత్రశక్తితో నిండిపోయి, ఎలుమ
వైపు సూటిగా చూస్తూ **10** ఇలా అన్నాడు:
"అన్నిరకాల మోసంతో, చెడుతనంతో నిండిన
వాడా, అపవాది కుమారుడా,[a] సమస్తమైన నీతికి
విరోధీ, నువ్వు యెహోవా* సరైన మార్గాల్ని
చెడగొట్టడం ఆపవా? **11** ఇదిగో! యెహోవా*
చెయ్యి నీకు వ్యతిరేకంగా ఉంది. నువ్వు గుడ్డి
వాడివై కొంతకాలం సూర్యకాంతిని చూడకుండా
ఉంటావు." వెంటనే అతని కళ్లు మసకబారాయి,
వాటికి చీకటి కమ్ముకుంది. దాంతో అతను ఎవ
రైనా తనను చెయ్యి పట్టుకొని నడిపిస్తారేమో
అని వెతుకుతూ చుట్టూ తిరగడం మొదలు
పెట్టాడు. **12** జరిగింది చూశాక ఆ స్థానిక
అధిపతి విశ్వాసి అయ్యాడు, ఎందుకంటే అతను
యెహోవా* బోధకు చాలా ఆశ్చర్యపోయాడు.

**13** తర్వాత పౌలు, అతనితో ఉన్నవాళ్లు ఓడ
ఎక్కి పాఫు నుండి బయల్దేరి పంఫూలియలో
ఉన్న పెర్గేకు చేరుకున్నారు. అయితే యోహాను*[b]
వాళ్లను వదిలేసి యెరూషలేముకు తిరిగెళ్లిపో
యాడు.[c] **14** వాళ్లు పెర్గే నుండి బయల్దేరి
పిసిదియలో ఉన్న అంతియొకయకు వచ్చారు.
వాళ్లు విశ్రాంతి రోజున* సమాజమందిరా
నికి వెళ్లి[d] కూర్చున్నారు. **15** అక్కడ ధర్మ
శాస్త్రాన్ని, ప్రవక్తల పుస్తకాల్ని చదవడం పూర్త
యిన తర్వాత[e] సమాజమందిర అధికారులు
వాళ్లను, "సహోదరులారా, ప్రజల్ని ప్రోత్సహించే
మాట ఏదైనా మీ దగ్గరుంటే చెప్పండి" అని అడి
గారు. **16** అప్పుడు పౌలు లేచి నిలబడి, తన
చేతులతో సైగ చేస్తూ ఇలా అన్నాడు:

"ఇశ్రాయేలీయులారా, దేవునికి భయపడే
ఇతర ప్రజలారా, వినండి. **17** ఇశ్రాయేలు
ప్రజల దేవుడు మన పూర్వీకుల్ని ఎంచుకున్నాడు.
వాళ్లు ఐగుప్తు దేశంలో పరదేశులుగా ఉన్నప్పుడు
ఆయన వాళ్లను హెచ్చించి, తన శక్తివంతమైన
బాహువుతో వాళ్లను ఆ దేశం నుండి బయటికి
తీసుకొచ్చాడు.[a] **18** దాదాపు 40 సంవత్స
రాలు ఎడారిలో ఆయన వాళ్లను భరించాడు.[b]
**19** కనాను దేశంలో ఉన్న ఏడు జనాల్ని నాశనం
చేశాక వాళ్ల దేశాన్ని ఇశ్రాయేలీయులకు వార
సత్వ ఆస్తిగా పంచి ఇచ్చాడు.[c] **20** ఇదంతా
దాదాపు 450 సంవత్సరాల కాలంలో జరిగింది.

"తర్వాత, సమూయేలు ప్రవక్త కాలం వరకు
దేవుడు వాళ్లకు న్యాయాధిపతుల్ని ఇచ్చాడు.[d]
**21** కానీ ఆ తర్వాత ఇశ్రాయేలీయులు తమకు
రాజు కావాలని పట్టుబట్టారు.[e] దాంతో దేవుడు
కీషు కుమారుడైన సౌలును వాళ్లకు రాజుగా
ఇచ్చాడు. అతను బెన్యామీను గోత్రానికి చెంది
నవాడు.[f] అతను 40 సంవత్సరాలు వాళ్లను పరి
పాలించాడు. **22** అతన్ని సింహాసనం నుండి
తొలగించిన తర్వాత, దేవుడు వాళ్ల కోసం
దావీదును రాజుగా ఎంచుకున్నాడు.[g] దేవుడు
దావీదు గురించి సాక్ష్యమిస్తూ, 'నేను యెష్షయి
కుమారుడైన దావీదును కనుగొన్నాను,[h] అతను
నా హృదయానికి నచ్చిన వ్యక్తి.[i] నేను కోరు
కున్నవన్నీ అతను చేస్తాడు' అని అన్నాడు.
**23** దేవుడు తాను చేసిన వాగ్దానం ప్రకారం,
అతని సంతానంలో* నుండి ఇశ్రాయేలీయుల
దగ్గరికి ఒక రక్షకుణ్ణి పంపించాడు. ఆయనే
యేసు.[j] **24** ఆయన రావడానికి ముందు
యోహాను, పశ్చాత్తాపానికి గుర్తుగా బాప్తిస్మం
తీసుకొమ్మని ఇశ్రాయేలు ప్రజలందరికీ బహిరం
గంగా ప్రకటించాడు. **25** అయితే తన పరి
చర్య ముగింపుకు వచ్చినప్పుడు యోహాను ఇలా
అనేవాడు: 'నేను మీరు అనుకుంటున్న వ్యక్తిని
కాదు. అయితే ఇదిగో! నా తర్వాత ఒకాయన
వస్తున్నాడు, ఆయన పాదాలకున్న చెప్పులు విప్పే
అర్హత కూడా నాకు లేదు.'[k]

**26** "సహోదరులారా, అబ్రాహాము వంశస్థు
లారా, దేవునికి భయపడే ఇతర ప్రజలారా,
రక్షణ గురించిన ఈ సందేశాన్ని దేవుడు మన
దగ్గరికి పంపించాడు.[l] **27** యెరూషలేము నివా
సులు, వాళ్ల నాయకులు ఆయన్ని గుర్తుపట్ట

**13వ అధ్యా.**
a యోహా 8:44
b అపొ 12:12
c అపొ 15:37, 38
d అపొ 17:1, 2; అపొ 18:4; అపొ 19:8
e అపొ 15:21

**2వ వరుస**
a నిర్గ 6:1, 6; ద్వితీ 7:6, 8
b నిర్గ 16:35; సం 14:33, 34
c ద్వితీ 7:1; యెహో 14:1, 2
d న్యా 2:16; 1స 3:20
e 1స 8:4, 5
f 1స 10:21
g 1స 16:12, 13
h 1స 16:1
i 1స 13:13, 14
j 2స 7:12; యెష 11:1; లూకా 1:31, 32; లూకా 1:68, 69
k లూకా 3:16
l మత్త 10:5, 6; లూకా 24:47, 48

**13:8** *6వ వచనంలో ఉన్న "బర్‌యేసు" ఇతనే. **13:10-12** *అనుబంధం A5 చూడండి. **13:13** *అంటే, మార్కు అనే పేరున్న యోహాను. **13:14** *లేదా "సబ్బాతు రోజున."

**13:23** *అక్ష., "విత్తనంలో."

లేదు. అయితే వాళ్లు తాము తీర్చిన తీర్పు ద్వారా
ప్రవక్తలు చెప్పిన మాటల్ని నెరవేర్చారు.[a] ఆ
మాటలే ప్రతీ విశ్రాంతి రోజున బయటికి
చదవబడుతున్నాయి. **28** ఆయనకు మరణ
శిక్ష వేయడానికి ఏ కారణం దొరకకపోయినా,[b]
వాళ్లు ఆయన్ని చంపించమని పిలాతును పట్టు
బట్టారు.[c] **29** ఆయన గురించి రాయబడిన
వన్నీ నెరవేర్చిన తర్వాత, వాళ్లు ఆయన్ని కొయ్య*
మీద నుండి కిందికి దించి సమాధిలో# పెట్టారు.[d]
**30** అయితే దేవుడు ఆయన్ని మృతుల్లో నుండి
లేపాడు.[e] **31** తనతో కలిసి గలిలయ నుండి
యెరూషలేముకు వచ్చినవాళ్లకు ఆయన చాలా
రోజుల పాటు కనిపించాడు. వీళ్లు ఇప్పుడు
ఆయన గురించి ప్రజలకు సాక్ష్యమిస్తున్నారు.[f]

**32** “కాబట్టి దేవుడు మన పూర్వీకులకు
చేసిన వాగ్దానం గురించిన మంచివార్తను మేము
మీకు ప్రకటిస్తున్నాం. **33** దేవుడు యేసును
తిరిగి బ్రతికించడం* ద్వారా,[g] వాళ్ల పిల్లలమైన
మన కోసం ఆ వాగ్దానాన్ని పూర్తిగా నెర
వేర్చాడు. ఎందుకంటే, ‘నువ్వు నా కుమారుడివి;
ఈ రోజు నేను నీకు తండ్రిని అయ్యాను’[h] అని
రెండో కీర్తనలో ఉంది. **34** దేవుడు ఆయన్ని
మృతుల్లో నుండి తిరిగి బ్రతికించి, ఎప్ప
టికీ కుళ్లిపోని శరీరం ఇచ్చాడు; ఆ విషయాన్ని
దేవుడు ముందే ఇలా చెప్పాడు: ‘నేను దావీ
దుకు వాగ్దానం చేసిన విశ్వసనీయ ప్రేమను
మీ మీద చూపిస్తాను, ఆ వాగ్దానం నమ్మద
గినది.’*[i] **35** కాబట్టి ఇంకో కీర్తనలో కూడా
ఇలా రాయబడింది: ‘నువ్వు నీ విశ్వసనీయుణ్ణి
కుళ్లిపోనివ్వవు.’[j] **36** దావీదు తన జీవితకాల
మంతా దేవుణ్ణి సేవించి* చనిపోయాడు,# అతన్ని
వాళ్ల పూర్వీకులతో పాటు పాతిపెట్టారు, అతని
శరీరం కుళ్లిపోయింది.[k] **37** అయితే దేవుడు
తిరిగి బ్రతికించిన వ్యక్తి శరీరం కుళ్లిపోలేదు.[l]

**38** “కాబట్టి సహోదరులారా, ఒక విషయం
మీకు తెలియాలి. అదేమిటంటే, ఈయన
ద్వారానే దేవుడు మీ పాపాల్ని క్షమిస్తాడని
నేను మీకు ప్రకటిస్తున్నాను.[a] **39** మోషే ధర్మ
శాస్త్రం మిమ్మల్ని నీతిమంతులుగా చేయలేక
పోయింది.[b] అయితే దేవుడు, విశ్వసించే ప్రతీ
ఒక్కర్ని యేసు ద్వారా నీతిమంతులుగా తీర్పు
తీరుస్తాడు.[c] **40** కాబట్టి ప్రవక్తల పుస్తకాల్లో
రాయబడిన ఈ విషయాలు మీ మీదికి రాకుండా
జాగ్రత్తపడండి: **41** ‘తిరస్కరించే ప్రజలారా,
మీ రోజుల్లో నేను చేసే ఒక పనిని చూడండి.
మీరు దాన్ని అస్సలు నమ్మరు. ఎవరైనా దాని
గురించి వివరంగా చెప్పినా మీరు దాన్ని నమ్మరు.
బదులుగా మీరు ఆశ్చర్యపోతారు, నాశన
మౌతారు.’ ”[d]

**42** పౌలు, బర్నబా బయటికి వెళ్తున్నప్పుడు,
తర్వాతి విశ్రాంతి రోజున కూడా ఈ విష
యాల గురించి మాట్లాడమని ప్రజలు వాళ్లను
వేడుకున్నారు. **43** వాళ్లందరూ సమాజమం
దిరం నుండి వెళ్లిపోయిన తర్వాత చాలామంది
యూదులు, యూదులుగా మారి దేవుణ్ణి ఆరాధిం
చిన అన్యజనులు పౌలును, బర్నబాను అనుస
రించారు. పౌలు, బర్నబా వాళ్లతో మాట్లాడుతూ
దేవుని అపారదయను పొందుతూ ఉండమని
వాళ్లను ప్రోత్సహించారు.[e]

**44** తర్వాతి విశ్రాంతి రోజున, దాదాపు ఆ నగ
రంలోని వాళ్లంతా యెహోవా* వాక్యాన్ని విన
డానికి వచ్చారు. **45** యూదులు వాళ్లందర్నీ
చూసినప్పుడు అసూయతో నిండిపోయి, పౌలు
చెప్పే విషయాల్ని వ్యతిరేకిస్తూ దూషించడం
మొదలుపెట్టారు.[f] **46** కాబట్టి పౌలు, బర్నబా
వాళ్లతో ధైర్యంగా ఇలా అన్నారు: “దేవుని
వాక్యం మొదట మీకు ప్రకటించబడడం తప్ప
నిసరి.[g] అయితే మీరు దాన్ని నిరాక
రిస్తున్నారు, పైగా శాశ్వత జీవితం పొందడానికి
మీరు అర్హులని మీరు అనుకోవట్లేదు, కాబట్టి
ఇదిగో! మేము అన్యజనుల దగ్గరికి వెళ్తున్నాం.[h]
**47** ఎందుకంటే, ‘భూమి అంచుల వరకు రక్ష
ణను తీసుకెళ్లడానికి నేను నిన్ను అన్యజనులకు#
వెలుగుగా నియమించాను’ అని యెహోవా*
మాకు ఆజ్ఞాపించాడు.”[i]

**13:29** *లేదా “చెట్టు.” #లేదా “స్మారక సమాధిలో.” **13:33** *లేదా “పునరుత్థానం చేయడం.” **13:34** *లేదా “నమ్మకమైనది; ఆధారపడదగినది.” **13:36** *లేదా “దేవుని ఇష్టాన్ని నెరవేర్చి.” #అక్ష., “మరణంలో నిద్రించాడు.”

**13:44, 47** *అనుబంధం A5 చూడండి. **13:47** #లేదా “దేశాలకు.”

**13వ అధ్యా.**
a యెష 53:7, 8
b మత్త 26:59, 60; లూకా 23:13-15
c మత్త 27:22, 23; యోహా 19:15
d మత్త 27:59, 60; యోహా 19:40-42
e మత్త 28:5, 6; అపొ 2:24
f మత్త 28:16; అపొ 1:3; అపొ 3:15; 1కొ 15:4-7
g రోమా 1:4
h కీర్త 2:7; హెబ్రీ 1:5; హెబ్రీ 5:5
i యెష 55:3
j కీర్త 16:10; అపొ 2:31
k అపొ 2:29
l అపొ 2:27

**2వ వరుస**
a లూకా 24:46, 47; అపొ 5:31; అపొ 10:43
b హెబ్రీ 10:1
c యెష 53:11; రోమా 3:28; రోమా 5:18; రోమా 8:3; హెబ్రీ 7:19
d హబ 1:5
e అపొ 11:23; అపొ 14:21, 22
f అపొ 14:1, 2; అపొ 17:4, 5
g మత్త 10:5, 6; అపొ 3:25, 26; రోమా 1:16
h లూకా 2:29-32; అపొ 18:5, 6; రోమా 10:19
i యెష 49:6; అపొ 1:8

**48** అన్యజనులు ఆ మాటలు విన్నప్పుడు
సంతోషిస్తూ యెహోవా* వాక్యాన్ని మహిమ
పర్చడం మొదలుపెట్టారు. శాశ్వత జీవితం
పొందడానికి తగిన# హృదయ స్థితి ఉన్న
వాళ్లందరూ విశ్వాసులయ్యారు. **49** అంతే
కాదు యెహోవా* వాక్యం ఆ చుట్టుపక్కలంతా
వ్యాపిస్తూ ఉంది. **50** అయితే యూదులు ఆ
నగరంలో ఉన్న దైవభక్తిగల గొప్పింటి స్త్రీలను,
ప్రముఖులైన పురుషుల్ని రెచ్చగొట్టారు. దాంతో
వాళ్లు పౌలు బర్నబాల మీదికి హింస వచ్చేలా
చేసి,[a] వాళ్లను ఆ నగర పొలిమేరల అవతలికి
వెళ్లగొట్టారు. **51** కాబట్టి ఆ ప్రజలకు హెచ్చ
రికగా ఉండడానికి, వాళ్లిద్దరు తమ పాదాలకు
అంటుకున్న దుమ్ము దులిపేసుకుని ఈకొనియకు
వెళ్లిపోయారు.[b] **52** శిష్యులు పవిత్రశక్తితో,
సంతోషంతో నింపబడుతూ ఉన్నారు.[c]

**14** ఈకొనియలో పౌలు, బర్నబా
యూదుల సమాజమందిరంలోకి
వెళ్లారు. వాళ్లు అక్కడ ఎంత బాగా మాట్లాడా
రంటే చాలామంది యూదులు, గ్రీసు దేశస్థులు
విశ్వాసులయ్యారు. **2** అయితే విశ్వసించని
యూదులు అన్యజనుల్ని ప్రేరేపించి పౌలును,
బర్నబాను ద్వేషించేలా వాళ్ల మనసుల్ని చెడ
గొట్టారు.[d] **3** అందుకే వాళ్లు యెహోవా* అధి
కారంతో ధైర్యంగా మాట్లాడుతూ చాలాకాలం
అక్కడ ఉన్నారు. దేవుడు వాళ్ల ద్వారా సూచ
నలు, అద్భుతాలు జరిగేలా చేసి తన అపార
దయ గురించిన సందేశాన్ని# ధృవీకరించాడు.[e]
**4** అయితే ఆ నగరంలోని ప్రజలు రెండుగా
విడిపోయారు. కొందరు యూదులకు, మిగతా
వాళ్లు ఆ ఇద్దరు అపొస్తలులకు మద్దతిచ్చారు.
**5** అన్యజనులు, యూదులు, యూదుల నాయ
కులు వాళ్లిద్దర్ని అవమానించాలని, రాళ్లతో
కొట్టాలని అనుకున్నారు.[f] **6** ఈ విషయం
గురించి తెలిసినప్పుడు పౌలు, బర్నబా లుకయో
నియలోని లుస్త్ర, దెర్బే అనే నగరాలకు,
ఆ చుట్టుపక్కల ప్రాంతాలకు పారిపోయారు.[g]
**7** అక్కడ కూడా వాళ్లు మంచివార్త ప్రకటిస్తూనే
ఉన్నారు.

**8** లుస్త్రలో, పాదాలు చచ్చుబడిపోయిన ఒక
వ్యక్తి కూర్చొని ఉన్నాడు. అతను పుట్టుకతోనే
కుంటివాడు, ఎప్పుడూ నడవలేదు. **9** పౌలు
మాట్లాడుతుండగా అతను వింటున్నాడు. పౌలు
అతని వైపే చూస్తూ, బాగవ్వడానికి కావాల్సిన
విశ్వాసం అతనికి ఉందని గమనించి,[a] **10** "నీ
కాళ్ల మీద నిలబడు" అని బిగ్గరగా అన్నాడు.
దాంతో అతను వెంటనే లేచి, నడవడం మొదలు
పెట్టాడు.[b] **11** పౌలు చేసింది చూసినప్పుడు
ప్రజలు లుకయొనియ భాషలో, "దేవుళ్లు మను
షుల రూపంలో మన దగ్గరికి దిగివచ్చారు!"[c]
అని అరిచారు. **12** కాబట్టి వాళ్లు బర్నబాను
ద్యుపతి అని, పౌలును హెర్మే అని పిల
వడం మొదలుపెట్టారు. ఇద్దరిలో పౌలు ఎక్కు
వగా మాట్లాడాడు కాబట్టి అతన్ని హెర్మే అని
పిలిచారు. **13** ఆ నగర ప్రవేశ ద్వారం దగ్గర
ద్యుపతి ఆలయం ఉంది. దాని పూజారి ఎద్దుల్ని,
పూలదండల్ని నగర ద్వారాల దగ్గరికి తీసుకొచ్చి
ఆ ప్రజలతో కలిసి బలులు అర్పించాలని అను
కున్నాడు.

**14** అయితే అపొస్తలులైన బర్నబా, పౌలు
దాని గురించి విన్నప్పుడు తమ వస్త్రాలు
చింపుకొని ఆ గుంపులోకి చొరబడి ఇలా అరి
చారు: **15** "స్నేహితులారా, మీరెందుకు ఇలా
చేస్తున్నారు? మేము కూడా మనుషులమే,
మీకున్న లాంటి బలహీనతలే మాకూ ఉన్నాయి.[d]
మీరు ఇలాంటి వ్యర్థమైనవాటిని విడిచిపెట్టి
ఆకాశాన్ని, భూమిని, సముద్రాన్ని, వాటిలో
ఉన్న వాటన్నిటినీ చేసిన జీవంగల దేవుని[e]
వైపుకు తిరగాలని మేము మీకు మంచివార్త ప్రకటి
స్తున్నాం. **16** గతంలో ఆయన దేశాలన్నిటినీ
తమకునచ్చినట్టు చేయనిచ్చాడు.[f] **17** అయినా,
మంచి చేయడం ద్వారా ఆయన తన గురించి తాను
సాక్ష్యమిచ్చాడు.[g] ఆయన ఆకాశం నుండి వర్షాల్నీ
పుష్కలంగా పంటనిచ్చే రుతువుల్నీ ఇస్తూ,[h] ఆహా
రంతో మిమ్మల్ని సంతృప్తిపరుస్తూ, మీ హృద
యాల్ని సంతోషంతో నింపుతూ వచ్చాడు."[i]
**18** ఇంత చెప్పిన తర్వాత కూడా, తమకు బలి
అర్పించకుండా ప్రజల్ని ఆపడానికి వాళ్లు చాలా
కష్టపడాల్సి వచ్చింది.

**19** అయితే అంతియొకయ నుండి, ఈకొ
నియ నుండి యూదులు వచ్చి ప్రజల్ని తమ

**13:48, 49; 14:3** *అనుబంధం A5 చూడండి. **13:48** #లేదా "సరైన." **14:3** #లేదా "వాక్యాన్ని."

**13వ అధ్యా.**
a మత్త 23:34; అపొ 14:2, 19; అపొ 17:5
b మత్త 10:14; లూకా 9:5
c మత్త 5:12

**14వ అధ్యా.**
d అపొ 13:45
e అపొ 19:11; హెబ్రీ 2:3, 4
f అపొ 14:19
g మత్త 10:23

**2వ వరుస**
a మత్త 9:28
b యెష 35:6
c అపొ 28:3-6
d అపొ 10:25, 26
e నిర్గ 20:11; కీర్త 146:6
f అపొ 17:30
g అపొ 17:26, 27; రోమా 1:20
h కీర్త 147:8; యిర్మీ 5:24; మత్త 5:45
i కీర్త 145:16

వైపుకు తిప్పుకున్నారు.[a] దాంతో వాళ్లు పౌలును రాళ్లతో కొట్టి, అతను చనిపోయాడని అనుకొని నగరం బయటికి ఈడ్చుకెళ్లారు.[b] **20** అయితే శిష్యులు పౌలు చుట్టూ చేరినప్పుడు అతను లేచి నగరంలోకి ప్రవేశించాడు. తర్వాతి రోజు అతను బర్నబాతో కలిసి దెర్బేకు వెళ్లాడు.[c] **21** ఆ నగరంలో మంచివార్త ప్రకటించి చాలామందిని శిష్యుల్ని చేసిన తర్వాత వాళ్లు లుస్త్రకు, ఈకొనియకు, అంతియొకయకు తిరిగెళ్లారు. **22** అక్కడ పౌలు, బర్నబా విశ్వాసంలో స్థిరంగా ఉండమని శిష్యుల్ని ప్రోత్సహిస్తూ వాళ్లను బలపర్చారు.[d] వాళ్లు శిష్యులతో ఇలా అన్నారు: "ఎన్నో శ్రమల్ని ఎదుర్కొని మనం దేవుని రాజ్యంలోకి ప్రవేశించాలి."[e] **23** అంతేకాదు వాళ్లు ప్రార్థన చేసి, ఉపవాసం ఉండి[f] ఒక్కో సంఘంలో పెద్దల్ని నియమించారు;[g] ఆ పెద్దల్ని వాళ్లు నమ్మిన యెహోవాకు* అప్పగించారు.

**24** తర్వాత వాళ్లు పిసిదియ మీదుగా ప్రయాణించి పంఫూలియకు వచ్చారు.[h] **25** పెర్గేలో వాక్యం ప్రకటించిన తర్వాత వాళ్లు అత్తాలియకు వెళ్లారు. **26** అక్కడి నుండి వాళ్లు ఓడలో తిరిగి అంతియొకయకు బయల్దేరారు. ఇప్పుడు వాళ్లు ఏ పనైతే ముగించారో, ఆ పని కోసం సహోదరులు వాళ్లను దేవుని అపారదయకు అప్పగించింది అక్కడే.[i]

**27** వాళ్లు అక్కడికి చేరుకున్నాక, అక్కడున్న సంఘాన్ని ఒకచోట సమావేశపర్చి, తమ ద్వారా దేవుడు చేసిన వాటన్నిటి గురించి వాళ్లకు చెప్పారు. అలాగే, దేవుడు అన్యజనుల కోసం విశ్వాసమనే తలుపు తెరిచాడని కూడా వాళ్లకు చెప్పారు.[j] **28** వాళ్లు ఆ శిష్యుల దగ్గర చాలా కాలం ఉన్నారు.

**15** యూదయ నుండి కొంతమంది అంతియొకయకు వచ్చి, "మీరు మోషే ధర్మశాస్త్రం ప్రకారం సున్నతి చేయించుకుంటేనే[k] రక్షించబడతారు" అని సహోదరులకు బోధించడం మొదలుపెట్టారు. **2** వాళ్లకు, పౌలు బర్నబాలకు మధ్య చాలాసేపు తీవ్రమైన వాద ప్రతివాదాలు జరిగాయి. అప్పుడు సహోదరులు ఈ వివాదం గురించి యెరూషలేములో ఉన్న అపొస్తలులతో, పెద్దలతో మాట్లాడడానికి పౌలును, బర్నబాను, ఇంకొంతమందిని పంపాలని నిర్ణయించారు.[a]

**3** సంఘం వాళ్లను సాగనంపింది. వాళ్లు ఫేనీకే, సమరయ గుండా ప్రయాణిస్తూ, అన్యజనులు దేవుని వైపుకు తిరగడం గురించి అక్కడి సహోదరులకు వివరంగా చెప్తూ వాళ్లకు ఎంతో సంతోషం కలిగించారు. **4** వాళ్లు యెరూషలేముకు వచ్చినప్పుడు అక్కడి సంఘంలోని వాళ్లు, అపొస్తలులు, పెద్దలు వాళ్లను సాదరంగా ఆహ్వానించారు. పౌలు, బర్నబాలు దేవుడు తమ ద్వారా చేసిన వాటన్నిటి గురించి వాళ్లకు చెప్పారు. **5** అయితే, అంతకుముందు పరిసయ్యుల బోధల్ని అనుసరించి,* ఆ తర్వాత విశ్వాసులుగా మారిన కొంతమంది లేచి నిలబడి, "విశ్వాసులుగా మారిన అన్యజనులు సున్నతి చేయించుకోవాలి; మోషే ధర్మశాస్త్రాన్ని పాటించాలని వాళ్లకు ఆజ్ఞాపించాలి" అని అన్నారు.[b]

**6** కాబట్టి ఈ విషయం గురించి మాట్లాడడానికి అపొస్తలులు, పెద్దలు సమావేశమయ్యారు. **7** చాలాసేపు తీవ్రంగా చర్చించుకున్న తర్వాత పేతురు లేచి నిలబడి ఇలా అన్నాడు: "సహోదరులారా, అన్యజనులు మొదట నా ద్వారా మంచివార్త విని విశ్వాసం ఉంచాలని దేవుడు మీలో నుండి నన్ను ఎంచుకున్నాడని మీకు బాగా తెలుసు.[c] **8** అయితే, దేవునికి హృదయాలు తెలుసు;[d] ఆయన మనకు ఇచ్చినట్టే వాళ్లకు కూడా పవిత్రశక్తిని ఇచ్చి,[e] తాను వాళ్లను ఆమోదించానని సాక్ష్యమిచ్చాడు. **9** వాళ్లకున్న విశ్వాసాన్ని బట్టి వాళ్ల హృదయాల్ని పవిత్రపర్చడం ద్వారా[f] దేవుడు మనల్ని, అన్యజనుల్ని ఒకేలా చూస్తున్నానని తెలియజేశాడు.[g] **10** అలాంటిది, మన పూర్వీకులు గానీ మనం గానీ మోయలేని[h] బరువును*[i] శిష్యుల మీద పెడుతూ మీరెందుకు ఇప్పుడు దేవుణ్ణి పరీక్షిస్తున్నారు? **11** యూదులమైన మనం ప్రభువైన యేసు అపారదయ ద్వారా రక్షణ పొందుతామని నమ్ముతున్నాం,[j] శిష్యులుగా మారిన అన్యజనులు కూడా అదే నమ్ముతున్నారు."[k]

**14వ అధ్యా.**
*a* అపొ 17:13
*b* 2కొ 11:25
*c* అపొ 16:1
*d* అపొ 11:22, 23
*e* మత్త 10:38 యోహా 15:19 రోమా 8:17 1థె 3:4
*f* అపొ 13:2, 3
*g* తీతు 1:5
*h* అపొ 13:13
*i* అపొ 13:1, 2
*j* అపొ 11:18

**15వ అధ్యా.**
*k* ఆది 17:9, 10 నిర్గ 12:48 లేవీ 12:2, 3

**2వ వరుస**
*a* గల 2:1
*b* నిర్గ 12:48 అపొ 11:2, 3
*c* అపొ 10:34, 35 అపొ 11:16, 17
*d* 1ది 28:9 యిర్మీ 11:20
*e* అపొ 10:44, 45 అపొ 11:15
*f* గల 2:15, 16 1పే 1:22
*g* గల 3:28
*h* గల 3:10
*i* గల 5:1
*j* యెష 53:11 యోహా 1:17
*k* మత్త 20:28

**14:23** * అనుబంధం A5 చూడండి.

**15:5** * అక్ష., "పరిసయ్యుల తెగకు చెందిన." **15:10** * లేదా "కాడిని."

**12** దాంతో వాళ్లంతా నిశ్శబ్దంగా ఉండిపో
యారు. పౌలు, బర్నబాలు దేవుడు తమ ద్వారా
అన్యజనుల మధ్య చేసిన ఎన్నెన్నో సూచనల
గురించి, అద్భుతాల గురించి చెప్తుంటే వాళ్లు
వినడం మొదలుపెట్టారు. **13** వాళ్లు మాట్లా
డడం పూర్తయ్యాక యాకోబు ఇలా అన్నాడు:
“సహోదరులారా, నేను చెప్పేది వినండి.
**14** దేవుడు తన పేరు కోసం అన్యజనుల్లో నుండి
కూడా ప్రజల్ని ఎంచుకోవడానికి,[a] ఇప్పుడు
వాళ్లను అంగీకరిస్తున్నాడని ఇంతకుముందే
సుమెయోను*[b] వివరంగా చెప్పాడు. **15** ఇది
ప్రవక్తలు రాసిన ఈ మాటలకు అనుగుణంగా
ఉంది: **16** ‘ఆ తర్వాత నేను తిరిగొచ్చి, పడి
పోయిన దావీదు ఇంటిని* నిలబెడతాను. దాని
శిథిలాల్ని బాగుచేసి దాన్ని మళ్లీ ముందున్న
స్థితికి తీసుకొస్తాను. **17** అప్పుడు మిగిలిన
వాళ్లు, నా పేరుతో పిలవబడే అన్నిదేశాల
ప్రజలతో కలిసి పట్టుదలగా యెహోవాను*
వెతుకుతారని వీటిని చేస్తున్న యెహోవా*
చెప్తున్నాడు.[c] **18** వీటిని ఆయన ఎంతోకాలం
ముందే నిర్ణయించాడు.’[d] **19** కాబట్టి, దేవుని
వైపు తిరుగుతున్న అన్యజనుల్ని ఇబ్బందిపెట్టడం
మంచిదికాదని నా అభిప్రాయం.*[e] **20** అయితే
విగ్రహపూజ వల్ల కలుషితమైనవాటికి,[f] లైంగిక
పాపానికి,*[g] గొంతు పిసికి# చంపినవాటికి, రక్తా
నికి దూరంగా ఉండమని[h] వాళ్లకు రాసి
పంపాలన్నదే నా అభిప్రాయం. **21** మోషే
పుస్తకాల్లోని ఈ ఆజ్ఞల్ని ప్రకటించేవాళ్లు ప్రాచీన
కాలాల నుండి అన్ని నగరాల్లో ఉన్నారు. ఎందు
కంటే, ప్రతీ విశ్రాంతి రోజున ఆ పుస్తకాల్లో ఉన్న
వాటిని సమాజమందిరాల్లో బయటికి చదివి
వినిపిస్తున్నారు.”[i]

**22** అప్పుడు అపొస్తలులు, పెద్దలు సంఘమం
తటితో కలిసి ఒక నిర్ణయానికి వచ్చారు. వాళ్లు
తమలో నుండి ఎంచుకోబడినవాళ్లను పౌలు,
బర్నబాలతో పాటు అంతియొకయకు పంపాలని
అనుకున్నారు. కాబట్టి వాళ్లు సహోదరుల మధ్య
నాయకత్వం వహిస్తున్న ఇద్దర్ని అంటే బర్సబ్బా
అని పిలవబడిన యూదాను, సీలను[a] పంపిం
చారు. **23** అపొస్తలులు, పెద్దలు ఈ మాటలు
రాసి వాళ్లతో పంపించారు:

“అంతియొకయలో,[b] సిరియాలో, కిలికియలో
ఉన్న యూదులుకాని* సహోదరులకు మీ సహో
దరులైన అపొస్తలులు, పెద్దలు రాస్తున్న ఉత్తరం:
మీకు శుభాకాంక్షలు! **24** మేము ఎలాంటి నిర్దే
శాలు ఇవ్వకపోయినా, ఇక్కడి నుండి కొంతమంది
మీ దగ్గరికి వచ్చి మీ నమ్మకాల్ని నాశనం చేయ
డానికి ప్రయత్నిస్తూ తమ మాటలతో మిమ్మల్ని
ఇబ్బందిపెట్టారని మాకు తెలిసింది. **25** కాబట్టి
ఇద్దరు సహోదరుల్ని ఎంపికచేసి వాళ్లను మా
ప్రియ సహోదరులైన బర్నబాతో, పౌలుతో పాటు
మీ దగ్గరికి పంపాలని మేమంతా కలిసి ఒక
నిర్ణయానికి వచ్చాం. **26** వాళ్లు మన ప్రభు
వైన యేసుక్రీస్తు పేరు కోసం తమ జీవితాల్ని
అంకితం చేశారు.[c] **27** ఈ ఉత్తరంలో ఉన్న
విషయాల్నే స్వయంగా మీకు వివరించడానికి
మేము యూదాను, సీలను కూడా పంపిస్తున్నాం.[d]
**28** అవసరమైన ఈ విషయాలు తప్ప అద
నంగా ఏ భారం మీ మీద పెట్టకూడదని పవిత్రశక్తి
సహాయంతో[e] మేము ఒక ముగింపుకు వచ్చాం,
అవేమిటంటే: **29** విగ్రహాలకు బలి ఇచ్చిన
వాటికి,[f] రక్తానికి,[g] గొంతు పిసికి# చంపినవా
టికి,[h] లైంగిక పాపానికి*[i] ఎప్పుడూ దూరంగా
ఉండండి. మీరు జాగ్రత్తగా వీటికి దూరంగా ఉంటే
మీకు మంచి జరుగుతుంది. మీరు క్షేమంగా
ఉండాలి!”△

**30** వీళ్లు బయల్దేరి అంతియొకయకు
వచ్చారు. అక్కడ శిష్యులందర్నీ ఒక చోట
సమావేశపర్చి ఆ ఉత్తరం వాళ్ల చేతికి ఇచ్చారు.
**31** వాళ్లు ఉత్తరం చదివాక, అందులో ఉన్న
ప్రోత్సహించే మాటల్ని బట్టి ఎంతో సంతోషిం
చారు. **32** అయితే యూదా, సీల ప్రవక్తలు
కాబట్టి వాళ్లు చాలా ప్రసంగాలిచ్చి
సహోదరుల్ని ప్రోత్సహించారు, బలపర్చారు.[j]
**33** వాళ్లు అక్కడ కొన్ని రోజులు ఉన్నాక,

---

**15:14** *అంటే, పేతురు. **15:16** *లేదా “డేరాను; పర్ణశాలను.” **15:17** *అనుబంధం A5 చూడండి. **15:19** *లేదా “నిర్ణయం.” **15:20, 29** *గ్రీకులో పోర్నియా. పదకోశం చూడండి. **15:20, 29** #లేదా “రక్తం ఒలికించకుండా.”

**15:23** *లేదా “అన్యజనుల్లో నుండి వచ్చిన.” **15:29** △లేదా “వీడ్కోలు.”

---

**15వ అధ్యా.**
a 1పే 2:9, 10
b మత్త 10:2; అపొ 11:13; 2పే 1:1
c ఆమో 9:11, 12
d యెష 45:21
e అపొ 15:10
f ఆది 35:2; నిర్గ 20:3; 1కొ 10:14
g 1కొ 6:9, 10; కొలొ 3:5; 1థె 4:3
h ఆది 9:4; లేవీ 3:17; లేవీ 7:26; లేవీ 17:10, 13; లేవీ 19:26; ద్వితీ 12:23; ద్వితీ 15:23; 1స 14:32, 33
i అపొ 13:15; 2కొ 3:15

**2వ వరుస**
a 1థె 1:1; 1పే 5:12
b అపొ 11:26
c అపొ 13:50; 1కొ 15:30, 31; 2కొ 11:23-26
d అపొ 16:4
e యోహా 16:13; అపొ 5:32
f ఆది 35:2; నిర్గ 20:3; నిర్గ 34:15; 1కొ 10:14
g ఆది 9:4; లేవీ 3:17; లేవీ 7:26; లేవీ 17:10; ద్వితీ 12:16, 23; 1స 14:32, 33
h లేవీ 17:13
i ఆది 39:7-9; 1కొ 6:9, 10; ఎఫె 5:5; కొలొ 3:5; 1థె 4:3
j అపొ 18:23

సహోదరులు వాళ్లకు వీడ్కోలు చెప్పారు. తర్వాత
వాళ్లు యెరూషలేముకు తిరిగెళ్లారు.
**34** *—— **35** అయితే పౌలు, బర్నబా చాలా
మంది సహోదరులతో కలిసి యెహోవా* వాక్యం
గురించిన మంచివార్తను బోధిస్తూ, ప్రకటిస్తూ
అంతియొకయలో ఉండిపోయారు.

**36** కొన్ని రోజుల తర్వాత పౌలు బర్నబాతో,
"మనం ఏయే నగరాల్లో యెహోవా* వాక్యాన్ని
ప్రకటించామో ఆ నగరాలన్నిటికీ ఇప్పుడు# తిరి
గెళ్లి, అక్కడున్న సహోదరుల్ని కలుద్దాం. వాళ్ల
పరిస్థితి ఎలా ఉందో చూద్దాం"[a] అన్నాడు.
**37** అప్పుడు బర్నబా, మార్కు అని పిలవ
బడే యోహానును[b] తమతో తీసుకెళ్లాలని పట్టు
బట్టాడు. **38** కానీ అతన్ని తమతో పాటు తీసు
కెళ్లడం పౌలుకు ఇష్టంలేదు. ఎందుకంటే అతను
వాళ్లతో పాటు పనిచేయకుండా, పంఫూలియలో
వాళ్లను వదిలేసి వెళ్లిపోయాడు.[c] **39** కాబట్టి
వాళ్లిద్దరు చాలా కోపంతో గొడవపడి ఎవరి
దారిన వాళ్లు వెళ్లిపోయారు. బర్నబా[d] మార్కును
వెంటబెట్టుకొని ఓడలో కుప్రకు బయల్దేరాడు.
**40** పౌలు సీలను ఎంచుకున్నాడు. పౌలు
మీద యెహోవా* తన అపారదయ చూపిం
చాలని[e] సహోదరులు ప్రార్థించిన తర్వాత
అతను బయల్దేరాడు. **41** అతను సిరియా,
కిలికియ గుండా ప్రయాణిస్తూ సంఘాల్ని బలప
రుస్తూ ఉన్నాడు.

**16** పౌలు దెర్బేకు, ఆ తర్వాత లుస్త్రకు[f]
వెళ్లాడు. అక్కడ తిమోతి[g] అనే
శిష్యుడు ఉన్నాడు. వాళ్ల అమ్మ ఒక విశ్వాసి,
ఆమె యూదురాలు. కానీ వాళ్ల నాన్న గ్రీసు
దేశస్థుడు. **2** తిమోతికి లుస్త్రలో, ఈకొని
యలో ఉన్న సహోదరుల దగ్గర మంచిపేరు
ఉంది. **3** పౌలు అతన్ని తన వెంట తీసుకెళ్లా
లనే కోరికను వ్యక్తం చేశాడు. తిమోతి తండ్రి
గ్రీసు దేశస్థుడని ఆ ప్రాంతాల్లోని యూదులంద
రికీ తెలుసు కాబట్టి వాళ్లను బట్టి[h] పౌలు తిమో
తికి సున్నతి చేయించాడు. **4** వాళ్లు ఒక నగరం
నుండి ఇంకో నగరానికి వెళ్తూ యెరూషలేము
లోని అపొస్తలులు, పెద్దలు నిర్ణయించిన ఆజ్ఞల్ని
సహోదరులకు చెప్పి వాటిని పాటించమన్నారు.[a]
**5** దానివల్ల సంఘాలు విశ్వాసంలో స్థిరప
డుతూ ఉన్నాయి, విశ్వాసుల సంఖ్య రోజురోజుకీ
పెరుగుతూ ఉంది.

**6** అంతేకాదు, వాళ్లు ఫ్రుగియ గుండా, గల
తీయ[b] దేశం గుండా ప్రయాణించారు. ఎందు
కంటే, ఆసియా ప్రాంతంలో వాక్యాన్ని ప్రకటించ
కుండా పవిత్రశక్తి వాళ్లను అడ్డుకుంది.
**7** తర్వాత వాళ్లు ముసియకు వచ్చినప్పుడు
బితూనియలోకి[c] వెళ్లడానికి ప్రయత్నించారు.
అయితే పవిత్రశక్తి ద్వారా యేసు* వాళ్లను వెళ్ల
నివ్వలేదు. **8** కాబట్టి వాళ్లు ముసియ దాటి*
త్రోయకు వచ్చారు. **9** అయితే రాత్రిపూట
పౌలుకు ఒక దర్శనం వచ్చింది. ఆ దర్శనంలో,
మాసిదోనియకు చెందిన ఒక వ్యక్తి పౌలు
ముందు నిలబడి, "మాసిదోనియకు వచ్చి మాకు
సహాయం చేయి" అని వేడుకుంటున్నాడు.
**10** పౌలుకు ఆ దర్శనం రాగానే, మాసిదో
నియ వాళ్లకు మంచివార్త ప్రకటించడానికి దేవుడే
మమ్మల్ని పిలిపించాడని గుర్తించి మేము అక్క
డికి వెళ్లడానికి ప్రయత్నించాం.

**11** కాబట్టి మేము త్రోయ నుండి ఓడ
ఎక్కి నేరుగా సమొత్రాకే అనే ద్వీపానికి వెళ్లాం.
తర్వాతి రోజు నెయపొలి అనే నగరానికి చేరు
కున్నాం. **12** అక్కడి నుండి మేము ఫిలిప్పీ[d]
అనే రోమా నగరానికి* వెళ్లాం. ఇది మాసిదో
నియ ప్రాంతంలో ప్రముఖ నగరం. మేము కొన్ని
రోజులు ఆ నగరంలోనే ఉన్నాం. **13** ఆ నగర
ద్వారం బయట, నది ఒడ్డున ప్రార్థనా స్థలం
ఉంటుంది అనుకొని మేము విశ్రాంతి రోజున
అక్కడికి వెళ్లాం. మేము అక్కడ కూర్చొని, అక్కడ
సమావేశమైన స్త్రీలతో మాట్లాడడం మొదలు
పెట్టాం. **14** అప్పుడు, ఊదారంగు వస్త్రాలు*
అమ్ముకునే లూదియ అనే దైవభక్తిగల స్త్రీ
మేము చెప్పేది వింటూ ఉంది. ఆమె తుయ

**15వ అధ్యా.**
a 2కొ 11:28
b అపొ 13:4, 5; కొలొ 4:10; 2తి 4:11
c అపొ 13:13
d అపొ 4:36, 37
e అపొ 14:26

**16వ అధ్యా.**
f అపొ 14:5-7; 2తి 3:11
g అపొ 19:22; రోమా 16:21; 1కొ 4:17; 1థె 3:2; 1తి 1:2
h 1కొ 9:20

**2వ వరుస**
a అపొ 15:28, 29
b అపొ 18:23
c 1పే 1:1
d ఫిలి 1:1

**15:34** *అనుబంధం A3 చూడండి. **15:35, 36, 40** *అనుబంధం A5 చూడండి. **15:36** #లేదా "ఏదే మైనా" అయ్యుంటుంది.

**16:7** *లేదా "యేసు పవిత్రశక్తి," అంటే దేవుని నుండి యేసు పొందిన పవిత్రశక్తి. **16:8** *లేదా "గుండా." **16:12** *ఇది ఇటలీ వెలుపల ఉన్న నగరం, ఇక్కడి నివాసులకు ప్రత్యేక హక్కులు ఉండేవి. **16:14** *లేదా "అద్దకం."

తైర[a] నగరానికి చెందినది. పౌలు చెప్తున్నవా
టిని శ్రద్ధగా విని, అంగీకరించేలా యెహోవా*
ఆమె హృదయాన్ని తెరిచాడు. **15** ఆమె, ఆమె
ఇంటివాళ్లు బాప్తిస్మం తీసుకున్నప్పుడు[b] ఆమె
మమ్మల్ని, "నేను యెహోవాకు* నమ్మకంగా
ఉన్నానని మీకు అనిపిస్తే వచ్చి నా ఇంట్లో
ఉండండి" అని బ్రతిమాలింది. మొత్తానికి వాళ్లిం
టికి వెళ్లేలా ఆమె మమ్మల్ని ఒప్పించింది.

**16** మేము ప్రార్థనా స్థలానికి వెళ్తున్నప్పుడు,
చెడ్డదూత* పట్టిన ఒక పనమ్మాయి మాకు ఎదు
రుపడింది. ఆ దూత వల్ల ఆమె భవిష్యత్తు#
చెప్పేది.[c] అలా ఆమె తన యజమానులకు
ఎంతో లాభం సంపాదించి పెట్టింది. **17** ఆ
అమ్మాయి పౌలు వెనక, మా వెనక వస్తూ,
"వీళ్లు సర్వోన్నత దేవుని దాసులు.[d] వీళ్లు మీకు
రక్షణ మార్గాన్ని ప్రకటిస్తున్నారు" అని అరుస్తూ
ఉంది. **18** ఆమె చాలారోజుల పాటు అలా
చేస్తూ వచ్చింది. చివరికి పౌలుకు విసుగొచ్చి,
ఆమె వైపుకు తిరిగి చెడ్డదూతతో, "యేసుక్రీస్తు
పేరున నీకు ఆజ్ఞాపిస్తున్నాను, ఆమెలో నుండి
బయటికి రా" అన్నాడు. వెంటనే ఆ చెడ్డదూత
ఆమెలో నుండి బయటికి వచ్చాడు.[e]

**19** ఆమె యజమానులు డబ్బులు సంపాదిం
చుకునే అవకాశం పోయిందని[f] గుర్తించినప్పుడు
పౌలును, సీలను పట్టుకొని సంతలోకి ఈడ్చి పాల
కుల ముందుకు తీసుకెళ్లారు.[g] **20** వాళ్లు ఆ
ఇద్దర్ని నగర పాలకుల ముందుకు తీసుకెళ్లి ఇలా
అన్నారు: "వీళ్లు మన నగరంలో చాలా అలజడి
రేపుతున్నారు.[h] వీళ్లు యూదులు. **21** రోమీ
యులమైన మనం స్వీకరించలేని, పాటించలేని
ఆచారాల్ని వీళ్లు బోధిస్తున్నారు." **22** అప్పుడు
ప్రజలంతా కలిసి వాళ్ల మీదికి లేచారు. వాళ్ల
వస్త్రాలు చింపేసి, వాళ్లను కర్రలతో కొట్టమని
నగర పాలకులు ఆజ్ఞాపించారు.[i] **23** వాళ్లు
పౌలును, సీలను చాలా దెబ్బలు కొట్టి, చెరసా
లలో వేశారు. వాళ్లను జాగ్రత్తగా కాపలా
కాయమని చెరసాల అధికారికి ఆజ్ఞాపించారు.[j]
**24** కాబట్టి అతను వాళ్లను చెరసాల లోపలి
గదిలో వేసి, వాళ్ల కాళ్లను బొండలో బిగించాడు.

**25** అయితే దాదాపు మధ్యరాత్రి సమయంలో
పౌలు, సీల ప్రార్థిస్తూ పాటలు పాడుతూ దేవుణ్ణి
స్తుతిస్తున్నారు.[a] ఖైదీలు అది వింటున్నారు.
**26** అప్పుడు ఉన్నట్టుండి పెద్ద భూకంపం
వచ్చింది. దానివల్ల చెరసాల పునాదులు కదిల
లాయి, వెంటనే చెరసాల తలుపులన్నీ తెరుచు
కున్నాయి, ప్రతీ ఒక్కరి సంకెళ్లు, బొండలు ఊడి
పోయాయి.[b] **27** చెరసాల అధికారి నిద్రలేచి
చూసేసరికి చెరసాల తలుపులన్నీ తెరుచుకొని
ఉన్నాయి. దాంతో అతను ఖైదీలు పారిపోయారు
అనుకొని తన కత్తి తీసి, తనను తాను చంపుకోబో
యాడు.[c] **28** అయితే పౌలు, "అలా చేయకు,
మేమంతా ఇక్కడే ఉన్నాం!" అని బిగ్గరగా అరి
చాడు. **29** అప్పుడు ఆ అధికారి దీపాలు
తెమ్మని చెప్పి, లోపలికి పరుగెత్తి, భయంతో
వణికిపోతూ పౌలు, సీల ముందు మోకరిం
చాడు. **30** అతను వాళ్లను బయటికి తీసు
కొచ్చి, "అయ్యలారా, రక్షణ పొందాలంటే నేనేం
చేయాలి?" అని అడిగాడు. **31** వాళ్లు, "ప్రభు
వైన యేసు మీద విశ్వాసముంచు. అప్పుడు
నువ్వు, నీ ఇంటివాళ్లు రక్షణ పొందుతారు"[d] అని
చెప్పారు. **32** అప్పుడు వాళ్లు అతనికి, అతని
ఇంటివాళ్లందరికీ యెహోవా* వాక్యాన్ని ప్రకటిం
చారు. **33** రాత్రి ఆ సమయంలోనే* అతను
వాళ్లను తీసుకెళ్లి వాళ్ల గాయాల్ని కడిగాడు.
తర్వాత ఆలస్యం చేయకుండా అతను, అతని
ఇంటివాళ్లందరూ బాప్తిస్మం తీసుకున్నారు.[e]
**34** అతను వాళ్లను తన ఇంటికి తీసుకెళ్లి, వాళ్ల
కోసం భోజనం ఏర్పాటు చేశాడు. అతను
ఇప్పుడు దేవుని మీద విశ్వాసముంచాడు కాబట్టి
అతను, అతని ఇంటివాళ్లందరూ చాలా సంతో
షించారు.

**35** తెల్లవారినప్పుడు నగర పాలకులు రక్షక
భటుల్ని పంపి, "వాళ్లను విడుదల చేయి"
అని చెప్పారు. **36** చెరసాల అధికారి వాళ్ల
మాటల్ని పౌలుకు చెప్తూ, "మిమ్మల్ని విడుదల
చేయమని చెప్పడానికి నగర పాలకులు మను
షుల్ని పంపారు. కాబట్టి ఇప్పుడు మీరు బయ
టికి వెళ్లండి, మీరు విడుదలయ్యారు"
అన్నాడు. **37** కానీ పౌలు వాళ్లతో, "రోమీయు

**16వ అధ్యా.**
a ప్రక 1:11
b అపొ 16:33; అపొ 18:8
c లేవీ 19:31; లేవీ 20:6
d మార్కు 1:23, 24; లూకా 4:41
e మత్త 17:18; మార్కు 1:25, 26; మార్కు 1:34; లూకా 9:1; లూకా 10:17
f అపొ 19:24, 25
g మత్త 10:18
h అపొ 17:6
i 1థె 2:2
j లూకా 21:12

**2వ వరుస**
a ఎఫె 5:19; కొలొ 3:16
b అపొ 5:18-20; అపొ 12:7
c అపొ 12:18, 19
d యోహా 3:16; యోహా 6:47
e అపొ 8:12

**16:14, 15, 32** *అనుబంధం A5 చూడండి. **16:16** *పదకోశం చూడండి. #లేదా "సోదె."

**16:33** *అక్ష., "ఆ గంటలోనే."

లమైన మమ్మల్ని[a] వాళ్లు విచారణ చేయకుం
డానే అందరిముందు కొట్టి, చెరసాలలో వేశారు.
ఇప్పుడేమో రహస్యంగా బయటికి వెళ్లగొడ
తారా? లేదు, వాళ్లే స్వయంగా వచ్చి మమ్మల్ని
బయటికి తీసుకెళ్లాలి” అన్నాడు. **38** రక్షక
భటులు ఈ మాటల్ని నగర పాలకులకు
చెప్పారు. వాళ్లు రోమా పౌరులని విన్నప్పుడు ఆ
పాలకులు భయపడ్డారు.[b] **39** కాబట్టి వాళ్లు
వచ్చి, క్షమించమని వేడుకున్నారు. తర్వాత
వాళ్లను బయటికి తీసుకొచ్చి, నగరం విడిచి వెళ్లి
పొమ్మని బ్రతిమాలారు. **40** అయితే వాళ్లు
చెరసాల నుండి బయటికి వచ్చి లూదియ
ఇంటికి వెళ్లారు. వాళ్లక్కడ సహోదరుల్ని చూసి
నప్పుడు వాళ్లను ప్రోత్సహించి,[c] అక్కడి నుండి
వెళ్లిపోయారు.

**17** తర్వాత వాళ్లు అంఫిపొలి, అపొల్లో
నియ గుండా ప్రయాణించి థెస్సలో
నీకకు వచ్చారు.[d] అక్కడ యూదుల సమాజ
మందిరం ఉంది. **2** కాబట్టి పౌలు తన
అలవాటు ప్రకారం[e] దానిలోకి వెళ్లాడు. పౌలు
మూడు వారాలపాటు ప్రతీ విశ్రాంతి రోజున,
లేఖనాలు అర్థంచేసుకునేలా అక్కడి వాళ్లకు
సహాయం చేయడానికి ప్రయత్నించాడు.[f]
**3** క్రీస్తు బాధలు పడడం,[g] మృతుల్లో నుండి బ్రత
కడం[h] అవసరమని పౌలు వివరిస్తూ, లేఖనాల
ద్వారా రుజువు చేస్తూ ఉన్నాడు. “నేను మీకు
ప్రకటిస్తున్న ఈ యేసే క్రీస్తు” అని అతను
వాళ్లకు చెప్పాడు. **4** దానివల్ల వాళ్లలో కొంత
మంది విశ్వాసులయ్యారు; వాళ్లు పౌలుతో,
సీలతో సహవసించారు.[i] అంతేకాదు దైవభక్తి
ఉన్న చాలామంది గ్రీసు దేశస్థులు, ఎంతోమంది
ప్రముఖులైన స్త్రీలు కూడా విశ్వాసులై వాళ్లతో
సహవసించారు.

**5** కానీ యూదులు అసూయతో నిండిపోయి,[j]
పనీపాటా లేకుండా సంతలో తిరిగే కొంతమంది
చెడ్డవాళ్లను పోగుచేశారు; ఆ యూదులు ఒక
అల్లరిమూకను తయారుచేసి, నగరంలో అలజడి
రేపడం మొదలుపెట్టారు. వాళ్లు యాసోను
ఇంటి మీద దాడి చేశారు. పౌలును, సీలను
ఆ అల్లరిమూక ముందుకు తీసుకురావాలని
అనుకున్నారు. **6** పౌలు, సీల కనిపించక
పోయేసరికి వాళ్లు యాసోనును, కొంతమంది
సహోదరుల్ని నగర పాలకుల దగ్గరికి ఈడ్చు
కెళ్లి ఇలా అరిచారు: “లోకాన్ని తలకిందులు
చేసిన ఈ మనుషులు ఇక్కడికి కూడా వచ్చారు.[a]
**7** యాసోను వాళ్లను తన ఇంట్లో అతిథులుగా
ఉంచుకున్నాడు. యేసు అనే ఇంకో రాజు ఉన్నా
డని చెప్తూ వీళ్లందరూ కైసరు ఆజ్ఞలకు వ్యతి
రేకంగా ప్రవర్తిస్తున్నారు.”[b] **8** ఈ మాటలు
విన్నప్పుడు ఆ గుంపు, అలాగే నగర పాలకులు
ఆందోళనపడ్డారు. **9** వాళ్లు యాసోను దగ్గర,
మిగతావాళ్ల దగ్గర జామీను తీసుకొని వాళ్లను
వెళ్లనిచ్చారు.

**10** చీకటి పడగానే సహోదరులు పౌలును,
సీలను బెరయకు పంపించారు. వాళ్లు అక్కడికి
చేరుకున్న తర్వాత, యూదుల సమాజమందిరం
లోకి వెళ్లారు. **11** థెస్సలొనీకలోని వాళ్లకన్నా
బెరయలో ఉన్న యూదులు నేర్చుకోవడానికి
ఎక్కువ ఇష్టం చూపించారు. అందుకే వాళ్లు ఎంతో
ఆసక్తితో వాక్యాన్ని అంగీకరించారు. తాము విన్న
విషయాలు నిజమో కాదో తెలుసుకోవడానికి
వాళ్లు ప్రతీరోజు లేఖనాల్ని జాగ్రత్తగా పరిశో
ధిస్తూ వచ్చారు. **12** కాబట్టి వాళ్లలో చాలా
మంది విశ్వాసులయ్యారు. గ్రీసు దేశస్థుల్లో
చాలామంది ప్రముఖ స్త్రీలు, అలాగే కొంత
మంది పురుషులు కూడా విశ్వాసులయ్యారు.
**13** అయితే, పౌలు బెరయలో కూడా దేవుని
వాక్యాన్ని ప్రకటిస్తున్నాడని థెస్సలొనీకలో
ఉన్న యూదులకు తెలిసినప్పుడు, బెరయలో
ఉన్న ప్రజల్ని రెచ్చగొట్టి అలజడి రేపడానికి వాళ్లు
అక్కడికి వచ్చారు.[c] **14** అప్పుడు సహోద
రులు వెంటనే పౌలును సముద్రతీరం వరకు
పంపించారు.[d] సీల, తిమోతి మాత్రం అక్కడే
ఉండిపోయారు. **15** అయితే, పౌలుతో పాటు
ఉన్నవాళ్లు అతన్ని ఏథెన్సు వరకు తీసుకెళ్లారు.
కానీ వీలైనంత త్వరగా సీలను, తిమోతిని[e] తన
దగ్గరికి రమ్మని చెప్పమంటూ పౌలు వాళ్లకు నిర్దే
శాలు ఇచ్చాడు. దాంతో అతని వెంట వచ్చిన
వాళ్లు బయల్దేరి వెళ్లిపోయారు.

**16** పౌలు వాళ్ల కోసం ఏథెన్సులో వేచి ఉన్న
ప్పుడు, ఆ నగరం విగ్రహాలతో నిండి ఉండడం
చూసి అతని హృదయం రగిలిపోయింది.
**17** అప్పుడతను లేఖనాల్ని అర్థంచేసుకునేలా

**16వ అధ్యా.**

a అపొ 22:25
అపొ 23:27

b అపొ 22:27-29

c 2కొ 1:3, 4

**17వ అధ్యా.**

d 1థె 2:1

e అపొ 9:19, 20
అపొ 13:13, 14
అపొ 14:1
అపొ 18:4

f అపొ 18:19

g కీర్త 22:7
కీర్త 34:20
కీర్త 69:21
కీర్త 118:22
యెష 50:6
యెష 53:3, 5

h కీర్త 16:10
లూకా 24:45, 46

i అపొ 15:22, 40

j అపొ 13:45

**2వ వరుస**

a అపొ 16:19-21

b లూకా 23:1, 2
యోహా 19:12

c అపొ 14:2, 19

d మత్త 10:23

e అపొ 16:1, 2
1థె 3:2

సమాజమందిరంలో యూదులకు, దైవభక్తిగల
ఇతరులకు, అలాగే ప్రతీరోజు సంతలో కలిసే
వాళ్లకు సహాయం చేయడం మొదలుపెట్టాడు.
**18** అయితే ఎపికూరీయుల, స్తోయికుల తత్త్వ
వేత్తలు కొంతమంది పౌలుతో వాదించడం
మొదలుపెట్టారు. కొంతమంది, “ఈ వదరుబోతు
ఏం చెప్పాలని అనుకుంటున్నాడు?” అన్నారు.
ఇంకొంతమంది, “ఇతను మనకు తెలియని దేవుళ్ల
గురించి ప్రకటిస్తున్నట్టున్నాడు” అన్నారు. ఎందు
కంటే పౌలు యేసు గురించిన, చనిపోయినవాళ్లు
తిరిగి బ్రతకడం* గురించిన మంచివార్త ప్రక
టిస్తున్నాడు.[a] **19** కాబట్టి వాళ్లు అతన్ని అరే
యొపగుకు* తీసుకెళ్లి ఇలా అన్నారు: “నువ్వు
నేర్పిస్తున్న ఈ కొత్త బోధ ఏమిటో మేము తెలు
సుకోవచ్చా? **20** ఎందుకంటే మేము ఇప్పటి
వరకు వినని విషయాల గురించి నువ్వు
మాట్లాడుతున్నావు. మేము వాటి అర్థాన్ని తెలు
సుకోవాలని అనుకుంటున్నాం.” **21** నిజానికి
ఏథెన్సు ప్రజలందరూ, అలాగే అక్కడ నివసించే*
విదేశీయులు ఖాళీ సమయమంతా ఏదైనా కొత్త
విషయం గురించి చెప్తూనో, వింటూనో గడిపేస్తుం
టారు. **22** అప్పుడు పౌలు అరేయొపగు[b]
మధ్యలో నిలబడి ఇలా అన్నాడు:

“ఏథెన్సు ప్రజలారా, ఇతరులతో పోలిస్తే
అన్ని విషయాల్లో మీకు దైవభక్తి ఎక్కువని నేను
గమనించాను.[c] **23** ఉదాహరణకు, నేను నగ
రంలో నడుచుకుంటూ వెళ్తున్నప్పుడు, మీరు
పూజించే* విగ్రహాల్ని జాగ్రత్తగా గమనించాను.
నాకు ఒక బలిపీఠం కూడా కనిపించింది. దాని
మీద, ‘తెలియని దేవునికి’ అని చెక్కి ఉంది.
కాబట్టి మీరు తెలియక పూజిస్తున్న ఆ
దేవుని గురించే నేను మీకు ప్రకటిస్తున్నాను.
**24** లోకాన్ని, అందులో ఉన్న వాటన్నిటినీ చేసిన
దేవుడు ఆకాశానికి, భూమికి ప్రభువు[d]
కాబట్టి చేతులతో చేసిన ఆలయాల్లో నివ
సించడు.[e] **25** అంతేకాదు, తనకేదో అవసరం
ఉన్నట్టు ఆయన మనుషుల సహాయం కోసం
ఎదురుచూడడు.[f] ఎందుకంటే ఆయనే అందరికీ
ప్రాణాన్ని, ఊపిరిని,[a] అన్నిటినీ ఇస్తున్నాడు.
**26** భూమంతటి మీద జీవించడానికి[b] ఆయన
ఒకే ఒక్క మనిషి[c] నుండి అన్నిదేశాల మను
షుల్ని చేశాడు. చాలా విషయాలకు ఆయన సమ
యాన్ని నిర్ణయించాడు, మనుషులు ఎక్కడ నివ
సించాలో ఆ సరిహద్దుల్ని కూడా నిర్ణయించాడు.[d]
**27** ఎందుకంటే ప్రజలు తన కోసం వెతికి, తడ
వులాడి, తనను కనుక్కోవాలని దేవుడు కోరుకుం
టున్నాడు.[e] నిజానికి, ఆయన మనలో ఏ ఒక్క
రికీ దూరంగా లేడు. **28** ఆయన వల్లే మనకు
జీవం వచ్చింది, ఆయన వల్లే మనం కదులు
తున్నాం, ఇక్కడున్నాం. చివరికి, మీ కవులలో
కొంతమంది చెప్పినట్టు, ‘మనం కూడా ఆయన
పిల్లలమే.’*

**29** “మనం దేవుని పిల్లలం*[f] కాబట్టి,
దేవుడు బంగారంతోనో, వెండితోనో, రాయి
తోనో చేయబడిన వాటిలా, మనుషుల ఆలోచ
నల ప్రకారం చేతులతో చేసిన వాటిలా ఉంటా
డని అనుకోకూడదు.[g] **30** నిజమే, ప్రజలకు
తన గురించి తెలియని ఆ కాలాల్ని దేవుడు
చూసీచూడనట్టు వదిలేశాడు.[h] ఇప్పుడైతే ప్రజ
లందరూ పశ్చాత్తాపపడాలని ఆయన ప్రకటిస్తు
న్నాడు. **31** ఎందుకంటే, తాను నియమించిన
మనిషి ద్వారా ప్రపంచానికి న్యాయంగా తీర్పు
తీర్చే ఒక రోజును ఆయన నిర్ణయించాడు.[i]
దేవుడు ఆ మనిషిని మృతుల్లో నుండి తిరిగి బ్రతి
కించడం[j] ద్వారా, ఆ తీర్పు రోజు తప్పకుండా
వస్తుందని హామీ ఇచ్చాడు.”

**32** చనిపోయినవాళ్లు మళ్లీ బ్రతకడం* గురిం
చిన బోధను వాళ్లు విన్నప్పుడు, కొంతమంది ఎగ
తాళి చేశారు.[k] అయితే ఇంకొంతమంది, “దీని
గురించి నువ్వు చెప్పేది మేము ఇంకో సమ
యంలో వింటాం” అన్నారు. **33** కాబట్టి పౌలు
అక్కడి నుండి వెళ్లిపోయాడు. **34** అయితే
కొంతమంది పౌలుతో చేరి విశ్వాసులయ్యారు.
వాళ్లలో అరేయొపగు న్యాయస్థాన న్యాయమూర్తి
దియొనూసి, దమరి అనే స్త్రీ, ఇంకొంతమంది
ఉన్నారు.

**17వ అధ్యా.**
a యోహా 5:28, 29; యోహా 11:25; 1కొ 15:12
b అపొ 17:33, 34
c అపొ 17:16
d కీర్త 146:6
e 1రా 8:27
f కీర్త 50:12

**2వ వరుస**
a యెష 42:5
b ఆది 1:28
c ఆది 5:2
d ద్వితీ 2:5, 19; ద్వితీ 32:8; కీర్త 74:17
e ద్వితీ 4:29; కీర్త 145:18; రోమా 1:20
f ఆది 1:27
g ద్వితీ 5:8; యెష 37:19; యెష 40:18-20; యెష 46:5
h ఎఫె 4:17, 18
i కీర్త 96:13; కీర్త 98:9; యోహా 5:22; అపొ 10:42
j యోహా 11:25; అపొ 2:24; అపొ 13:32, 33
k 1కొ 1:23

**17:18** *లేదా “పునరుత్థానం.” **17:19** *పదకోశం చూడండి. **17:21** *లేదా “దాన్ని సందర్శించే.” **17:23** *లేదా “భక్తి చూపించే.”

**17:28** *లేదా “సంతానమే.” **17:29** *లేదా “సంతానం.” **17:32** *లేదా “మృతుల పునరుత్థానం.”

**18** ఆ తర్వాత పౌలు ఏథెన్సు
నుండి బయల్దేరి కొరింథుకు వచ్చాడు.
**2** అతనికి అకుల[a] అనే యూదుడు కలిశాడు.
అతని సొంత ఊరు పొంతు. క్లౌదియ చక్రవర్తి
యూదులందర్నీ రోము విడిచివెళ్లమని ఆజ్ఞాపిం
చడంతో అతను ఈమధ్యే తన భార్య ప్రిస్కిల్లతో
పాటు ఇటలీ నుండి అక్కడికి వచ్చాడు. అందుకే
పౌలు వాళ్లను కలవడానికి వెళ్లాడు. **3** వాళ్ల
వృత్తి కూడా డేరాలు తయారుచేయడమే కాబట్టి
పౌలు వాళ్లింట్లో ఉండి వాళ్లతో కలిసి పనిచేశాడు.[b]
**4** ప్రతీ విశ్రాంతి రోజున పౌలు సమాజ
మందిరంలో ప్రసంగం ఇస్తూ[c] యూదుల్ని, గ్రీసు
దేశస్థుల్ని ఒప్పించేవాడు.

**5** సీల,[d] తిమోతి[e] మాసిదోనియ నుండి
వచ్చాక, పౌలు తన సమయాన్నంతా వాక్యాన్ని
ప్రకటించడంలోనే గడిపాడు, యేసే క్రీస్తని
రుజువు చేయడానికి యూదులకు సాక్ష్యమిస్తూ
ఉన్నాడు.[f] **6** కానీ ఆ యూదులు పౌలును
వ్యతిరేకిస్తూ, దూషిస్తూ వచ్చారు. కాబట్టి పౌలు
తన వస్త్రాల్ని దులిపేసుకొని,[g] "మీకు ఏం
జరిగినా ఆ బాధ్యత మీదే.[h] మీ రక్తం విషయంలో
నేను నిర్దోషిని.[i] ఇప్పటినుండి నేను అన్యజ
నుల దగ్గరికి వెళ్తాను"[j] అని వాళ్లతో అన్నాడు.
**7** తర్వాత పౌలు సమాజమందిరాన్ని విడిచిపెట్టి,
భక్తిపరుడైన తీతియు యూస్తు అనే వ్యక్తి ఇంటికి
వెళ్లి అక్కడ ఉన్నాడు. అతని ఇల్లు సమాజమం
దిరం పక్కనే ఉంది. **8** సమాజమందిరం అధి
కారి క్రిస్పు,[k] అతని ఇంటివాళ్లందరూ ప్రభువు
మీద విశ్వాసముంచారు. మంచివార్త విన్న కొరిం
థీయుల్లో చాలామంది విశ్వాసముంచి, బాప్తిస్మం
తీసుకోవడం మొదలుపెట్టారు. **9** అంతేకాదు
రాత్రిపూట పౌలుకు ఒక దర్శనం వచ్చింది.
అందులో ప్రభువు అతనితో ఇలా చెప్పాడు:
"భయపడకు. మాట్లాడుతూనే ఉండు, ఆపకు.
**10** ఎందుకంటే నేను నీకు తోడుగా ఉన్నాను,[l]
నీకు హాని జరిగేలా ఎవరూ నీ మీద దాడిచే
యరు. ఈ నగరంలో నా మీద విశ్వాసం
ఉంచబోయేవాళ్లు ఇంకా చాలామంది ఉన్నారు."
**11** కాబట్టి పౌలు ఒకటిన్నర సంవత్సరాల పాటు
అక్కడే ఉండి, వాళ్ల మధ్య దేవుని వాక్యాన్ని
బోధిస్తూ ఉన్నాడు.

**12** గల్లియోను అకయ ప్రాంతానికి స్థానిక
అధిపతిగా* ఉన్నప్పుడు, యూదులు పౌలు మీద
మూకుమ్మడిగా దాడిచేసి, అతన్ని న్యాయపీఠం
ముందుకు తీసుకెళ్లి, **13** "ఇతను చట్ట వ్యతిరే
కమైన పద్ధతిలో దేవుణ్ణి ఆరాధించమని ప్రజలకు
నేర్పిస్తున్నాడు" అన్నారు. **14** పౌలు మాట్లాడ
బోతున్నప్పుడు గల్లియోను ఆ యూదులతో ఇలా
అన్నాడు: "యూదులారా, ఇతను చేసింది తప్పో,
ఘోరమైన నేరమో అయితే నేను మీ మాటల్ని
ఓపిగ్గా వినడం సరైనదే. **15** కానీ అది
మాటల గురించిన, పేర్ల గురించిన లేదా మీ ధర్మ
శాస్త్రం గురించిన వివాదమైతే[a] దాన్ని మీరే
చూసుకోవాలి. ఈ విషయాల్లో న్యాయమూర్తిగా
ఉండడం నాకు ఇష్టంలేదు." **16** ఆ మాటలు
అన్నాక, అతను వాళ్లను న్యాయపీఠం ముందు
నుండి వెళ్లగొట్టాడు. **17** అప్పుడు వాళ్లందరూ
సమాజమందిరం అధికారైన సొస్తెనేసును[b] పట్టు
కొని, న్యాయపీఠం ముందు అతన్ని కొట్టడం
మొదలుపెట్టారు. అయితే గల్లియోను ఈ విష
యాల్లో ఏమాత్రం కలగజేసుకోలేదు.

**18** పౌలు ఇంకా చాలా రోజులు అక్క
డున్నాక, అక్కడి సహోదరులకు వీడ్కోలు
చెప్పి ఓడలో సిరియాకు బయల్దేరాడు. అత
నితో పాటు ప్రిస్కిల్ల, అకుల కూడా ఉన్నారు.
కెంక్రేయలో[c] పౌలు తన మొక్కుబడి తీర్చు
కోవడానికి తలవెంట్రుకలు కత్తిరించుకున్నాడు.
**19** వాళ్లు ఎఫెసుకు చేరుకున్నప్పుడు పౌలు
వాళ్లను అక్కడ విడిచిపెట్టి, సమాజమంది
రంలోకి వెళ్లి లేఖనాలు అర్థంచేసుకునేలా
యూదులకు సహాయం చేయడానికి ప్రయత్నిం
చాడు.[d] **20** వాళ్లు పౌలును ఇంకొన్ని రోజులు
అక్కడే ఉండమని బ్రతిమాలినా అతను ఒప్పు
కోలేదు. **21** అతను వాళ్లకు వీడ్కోలు చెప్పి,
"యెహోవాకు* ఇష్టమైతే మళ్లీ మీ దగ్గరికి
వస్తాను" అన్నాడు. తర్వాత, ఓడలో ఎఫెసు
నుండి బయల్దేరి **22** కైసరయకు వచ్చాడు.
తర్వాత అతను వెళ్లి* సంఘాన్ని పలకరించి,
అంతియొకయకు వచ్చాడు.[e]

**18వ అధ్యా.**
a అపొ 18:24, 26; 1కొ 16:19
b అపొ 20:34; 1కొ 4:11, 12; 1కొ 9:15; 1థె 2:9; 2థె 3:8, 10
c మత్త 4:23
d అపొ 15:27; అపొ 17:14
e అపొ 16:1, 2; 1థె 3:6
f అపొ 17:2, 3; అపొ 28:23
g మత్త 10:14
h యెహె 33:4
i అపొ 20:26
j అపొ 13:46; అపొ 28:28; రోమా 1:16
k 1కొ 1:14
l మత్త 28:20

**2వ వరుస**
a అపొ 23:29; అపొ 25:19
b 1కొ 1:1
c రోమా 16:1
d అపొ 17:2
e అపొ 15:36

**18:12** *పదకోశం చూడండి. **18:21** *అనుబంధం A5 చూడండి. **18:22** *అక్ష., "ఎక్కివెళ్లి." యెరూషలేముకు అని తెలుస్తోంది.

**23** పౌలు కొంతకాలం అక్కడున్న తర్వాత గలతీయ, ఫ్రుగియ[a] దేశాల్లో ఒక ప్రాంతం నుండి ఇంకో ప్రాంతానికి వెళ్తూ శిష్యులందర్నీ బలపర్చాడు.[b]

**24** అపొల్లో[c] అనే ఒక యూదుడు ఎఫెసుకు వచ్చాడు. అతని సొంతూరు అలెక్సంద్రియ. అతను మంచి ప్రసంగీకుడు, లేఖనాల మీద అతనికి మంచి పట్టు ఉంది. **25** అతను యెహోవా* మార్గం గురించి ఉపదేశించబడ్డాడు. పవిత్రశక్తి నింపిన ఉత్సాహంతో అతను యేసుకు సంబంధించిన విషయాల గురించి ఖచ్చితంగా మాట్లాడుతూ, బోధిస్తూ ఉన్నాడు. అయితే, యోహాను ప్రకటించిన బాప్తిస్మం గురించి మాత్రమే అతనికి తెలుసు. **26** అతను సమాజ మందిరంలో ధైర్యంగా మాట్లాడడం మొదలుపెట్టాడు. ప్రిస్కిల్ల, అకుల[d] అతను చెప్పేది విన్నప్పుడు అతన్ని తమతో పాటు తీసుకెళ్లి దేవుని మార్గం గురించి ఇంకా ఖచ్చితంగా అతనికి వివరించారు. **27** తర్వాత, అపొల్లో అకయకు వెళ్లాలనుకున్నాడు కాబట్టి సహోదరులు అక్కడి శిష్యులకు ఉత్తరం రాసి, అతన్ని ప్రేమతో చేర్చుకోమని ప్రోత్సహించారు. అతను అక్కడికి వెళ్లాక, దేవుని అపారదయ ద్వారా విశ్వాసులైన వాళ్లకు ఎంతో సహాయం చేశాడు. **28** అతను యేసే క్రీస్తని లేఖనాల నుండి చూపిస్తూ, యూదులు బోధించేది తప్పు అని శక్తివంతమైన మాటలతో అందరిముందు సంపూర్ణంగా రుజువు చేశాడు.[e]

**19** అపొల్లో[f] కొరింథులో ఉన్నప్పుడు పౌలు సముద్రతీరానికి దూరంగా ఉన్న ప్రాంతాల గుండా ప్రయాణిస్తూ ఎఫెసుకు[g] వచ్చాడు. అక్కడ అతను కొంతమంది శిష్యుల్ని చూసి, **2** "మీరు విశ్వాసులైనప్పుడు పవిత్రశక్తిని పొందారా?"[h] అని అడిగాడు. వాళ్లు, "పవిత్రశక్తి గురించి అసలు మేమెప్పుడూ వినలేదు" అన్నారు. **3** అప్పుడు పౌలు, "మరైతే మీరు ఎలాంటి బాప్తిస్మం తీసుకున్నారు?" అని అడిగాడు. వాళ్లు, "మేము యోహాను బోధ ప్రకారం బాప్తిస్మం తీసుకున్నాం"[i] అన్నారు. **4** దానికి పౌలు ఇలా అన్నాడు: "యోహాను తన తర్వాత వస్తున్న వ్యక్తి మీద,[j] అంటే యేసు మీద విశ్వాసం ఉంచమని ప్రజలకు చెప్తూ పశ్చాత్తాపానికి గుర్తుగా బాప్తిస్మం ఇచ్చాడు."[a] **5** ఆ మాటలు విన్నాక వాళ్లు ప్రభువైన యేసు పేరున బాప్తిస్మం తీసుకున్నారు. **6** పౌలు వాళ్లమీద తన చేతులు ఉంచినప్పుడు, వాళ్లమీదికి పవిత్రశక్తి వచ్చింది.[b] దాంతో వాళ్లు వేరే భాషల్లో మాట్లాడడం, ప్రవచించడం మొదలుపెట్టారు.[c] **7** వాళ్లంతా దాదాపు 12 మంది పురుషులు.

**8** పౌలు సమాజమందిరంలోకి వెళ్లి[d] దేవుని రాజ్యం గురించి ప్రసంగాలిస్తూ, చర్చిస్తూ,* ప్రజల్ని ఒప్పించడానికి ప్రయత్నిస్తూ ధైర్యంగా మాట్లాడాడు.[e] అలా మూడు నెలలపాటు చేశాడు. **9** అయితే కొంతమంది నమ్మడానికి మొండిగా నిరాకరించారు, ప్రభువు మార్గాన్ని[f] ప్రజల ముందు దూషించారు. దాంతో పౌలు వాళ్లను విడిచిపెట్టి[g] శిష్యుల్ని తనతోపాటు తీసుకెళ్లాడు. అతను తురన్ను పాఠశాల సభా భవనంలో రోజూ ప్రసంగాలిస్తూ ఉన్నాడు. **10** అతను రెండు సంవత్సరాల పాటు అలా చేశాడు. దానివల్ల ఆసియా ప్రాంతంలో ఉన్న వాళ్లందరూ అంటే యూదులు, గ్రీసు దేశస్థులు ప్రభువు వాక్యాన్ని విన్నారు.

**11** అలాగే దేవుడు పౌలు ద్వారా ఎన్నో గొప్ప గొప్ప అద్భుతాలు చేస్తూ ఉన్నాడు.[h] **12** చివరికి పౌలు శరీరాన్ని తాకిన చేతి రుమాళ్లను, నడికట్లను కూడా ప్రజలు రోగుల దగ్గరికి తీసుకెళ్లేవాళ్లు.[i] అప్పుడు వాళ్లు బాగయ్యేవాళ్లు, చెడ్డదూతలు* బయటికి వచ్చేసేవాళ్లు.[j] **13** అయితే, చెడ్డదూతల్ని వెళ్లగొడుతూ తిరిగే కొంతమంది యూదులు కూడా, "పౌలు ప్రకటిస్తున్న యేసు అధికారంతో నేను ఆజ్ఞాపిస్తున్నాను"[k] అని అంటూ చెడ్డదూతలు పట్టినవాళ్ల మీద ప్రభువైన యేసు పేరును ఉపయోగించడానికి ప్రయత్నించేవాళ్లు. **14** స్కెవ అనే యూదుల ముఖ్య యాజకుడి ఏడుగురు కుమారులు కూడా అలా చేసేవాళ్లు. **15** కానీ ఆ చెడ్డదూత, "నాకు యేసు తెలుసు,[l] పౌలు తెలుసు.[m] కానీ మీరెవరు?" అని వాళ్లతో అన్నాడు. **16** అప్పుడు చెడ్డదూత పట్టిన వ్యక్తి

**18వ అధ్యా.**
a అపొ 16:6
b అపొ 14:21, 22; అపొ 15:32
c అపొ 19:1; 1కొ 1:12; 1కొ 3:5, 6
d రోమా 16:3; 1కొ 16:19
e ద్వితీ 18:15; కీర్త 16:10; యెష 7:14; మీకా 5:2

**19వ అధ్యా.**
f అపొ 18:24; 1కొ 3:5, 6
g 1కొ 16:8, 9
h అపొ 2:38
i అపొ 18:24, 25
j యోహా 1:15, 30

**2వ వరుస**
a మత్త 3:11; మార్కు 1:4
b అపొ 8:14, 17
c అపొ 2:1, 4; అపొ 10:45, 46; 1కొ 12:8, 10
d అపొ 17:2
e అపొ 1:3; అపొ 28:30, 31
f అపొ 9:1, 2; అపొ 22:4
g మత్త 10:14
h అపొ 14:3
i మార్కు 6:56; అపొ 5:15
j మత్త 10:1
k అపొ 16:18
l మత్త 8:28, 29; మార్కు 1:23, 24; లూకా 4:33, 34
m అపొ 16:16, 17

18:25 *అనుబంధం A5 చూడండి.

19:8 *లేదా "తర్కిస్తూ." 19:12 *పదకోశం చూడండి.

వాళ్ల మీదికి ఎగిరి దూకి, వాళ్లందర్నీ లొంగ
దీసుకొని, వాళ్ల మీద గెలిచాడు. దాంతో వాళ్లు
బట్టలు లేకుండా, గాయాలతో ఆ ఇంటినుండి
పారిపోయారు. **17** ఈ విషయం గురించి
ఎఫెసులో ఉన్నవాళ్లందరికీ అంటే యూదు
లకు, గ్రీసు దేశస్థులకు తెలిసింది. దాంతో
అందరికీ భయం పట్టుకుంది. అంతేకాదు, యేసు
ప్రభువు పేరుకు మహిమ కలుగుతూ వచ్చింది.
**18** విశ్వాసులైన వాళ్లలో చాలామంది వచ్చి
తమ పాపాల్ని అందరిముందు ఒప్పుకునేవాళ్లు,
తాము చేసిన చెడ్డపనుల గురించి చెప్పేవాళ్లు.
**19** నిజానికి, ఇంద్రజాలం చేసేవాళ్లలో చాలా
మంది తమ పుస్తకాల్ని ఒకచోటికి తీసుకొచ్చి
అందరిముందు వాటిని కాల్చేశారు.[a] వాటి
ఖరీదు లెక్కేసినప్పుడు, అది 50,000 వెండి
నాణేలు అని తేలింది. **20** అలా యెహోవా*
వాక్యం ఎంతో గొప్ప రీతిలో వ్యాప్తిచెందుతూ,
జయిస్తూ వచ్చింది.[b]

**21** ఇవి జరిగాక పౌలు మాసిదోనియ,[c]
అకయ గుండా ప్రయాణించి యెరూషలేముకు
వెళ్లాలని[d] నిర్ణయించుకున్నాడు. "యెరూషలే
ముకు వెళ్లాక, రోముకు కూడా వెళ్లాలి"[e] అని
అతను అనుకున్నాడు. **22** కాబట్టి అతను
తనకు సహాయం చేసేవాళ్లలో ఇద్దర్ని అంటే తిమో
తిని,[f] ఎరస్తును[g] మాసిదోనియకు పంపించాడు.
పౌలు మాత్రం కొంతకాలం ఆసియా ప్రాంతంలోనే
ఉండిపోయాడు.

**23** ఆ సమయంలో, ప్రభువు మార్గం[h]
గురించి పెద్ద అలజడి రేగింది.[i] **24** దేమేత్రి
అనే వెండి పనివాడు అర్తెమి ఆలయం లాంటి
చిన్నచిన్న వెండి ఆలయాలు తయారుచేస్తూ ఆ
పని చేసేవాళ్లకు చాలా లాభాలు తెచ్చిపెట్టాడు.[j]
**25** అతను వాళ్లను, అలాంటి పని చేసే ఇత
రుల్ని పోగుచేసి ఇలా అన్నాడు: "స్నేహితు
లారా, ఈ వ్యాపారం వల్లే మనం చాలా
డబ్బు సంపాదిస్తున్నామని మీకు బాగా తెలుసు.
**26** అయితే ఈ పౌలు, చేతులతో చేసిన
దేవుళ్లు అసలు దేవుళ్లే కాదని[k] చెప్తూ ఎఫెసు
లోనే[l] కాకుండా దాదాపు ఆసియా ప్రాంతమం
తటా చాలామందిని ఒప్పించాడు, వాళ్లు అతని
మాటలు నమ్మారు. దీని గురించి మీరు చూస్తు
న్నారు, వింటున్నారు. **27** దీన్ని ఇలాగే కొన
సాగనిస్తే, మనం చేస్తున్న ఈ వ్యాపారానికి చెడ్డ
పేరు వస్తుంది. అంతేకాదు, అర్తెమి మహాదేవి
ఆలయానికి విలువే లేకుండా పోతుంది. ఆసియా
ప్రాంతం అంతటా మాత్రమే కాకుండా భూమం
తటా పూజించబడుతున్న అర్తెమి వైభవం కూడా
నశించిపోతుంది." **28** ఆ మాటలు వినగానే
వాళ్లు కోపంతో ఊగిపోతూ, "ఎఫెసీయుల
దేవత అర్తెమి గొప్పది!" అని అరవడం మొదలు
పెట్టారు.

**29** దాంతో ఆ నగరమంతా అయోమయంతో
నిండిపోయింది, వాళ్లంతా కలిసి ఒక్కసారిగా
నాటకశాలలోకి దూసుకొచ్చి పౌలు ప్రయాణ
సహవాసులు, మాసిదోనియ వాళ్లు అయిన
గాయియును, అరిస్తార్కును[a] తమతో పాటు
ఈడ్చుకొని వచ్చారు. **30** అప్పుడు పౌలు
లోపలున్న ప్రజల దగ్గరికి వెళ్లాలని అనుకు
న్నాడు, కానీ శిష్యులు అతన్ని వెళ్లనివ్వ
లేదు. **31** పౌలుతో స్నేహంగా ఉన్న కొంత
మంది పండుగల, ఆటల అధికారులు కూడా
పౌలుకు కబురు పంపి, ఆ నాటకశాలలోకి
వెళ్లే సాహసం చేయొద్దని అతన్ని వేడుకున్నారు.
**32** అప్పుడు అక్కడున్న ప్రజలంతా అయోమ
యంలో ఉన్నారు, కొంతమంది ఒకలా ఇంకొం
తమంది ఇంకోలా కేకలు వేస్తున్నారు. అయితే
వాళ్లలో చాలామందికి అసలు వాళ్లు అక్కడికి
ఎందుకొచ్చారో కూడా తెలీదు. **33** కాబట్టి
యూదులు అలెక్సంద్రును ముందుకు తోస్తుండగా
ప్రజలు అతన్ని బయటికి తీసుకొచ్చారు. అతను
ప్రజల్ని నిశ్శబ్దంగా ఉండమని చేతితో సైగ చేసి,
ప్రజలకు తన వాదన వినిపించాలని అను
కున్నాడు. **34** కానీ అతను యూదుడని
గుర్తుపట్టినప్పుడు వాళ్లందరూ ముక్తకంఠంతో,
"ఎఫెసీయుల దేవత అర్తెమి గొప్పది!" అని
కేకలు వేయడం మొదలుపెట్టారు. వాళ్లు
అలా దాదాపు రెండు గంటలపాటు అరిచారు.

**35** చివరికి ఆ నగర ముఖ్య అధికారి ప్రజల్ని
శాంతపర్చి ఇలా అన్నాడు: "ఎఫెసు ప్రజలారా,
అర్తెమి మహాదేవికి, ఆకాశం నుండి పడిన ప్రతి
మకు ఎఫెసీయుల నగరం కాపలాదారు
అని తెలియని మనిషి ఎవరు? **36** ఈ విష
యాల్ని ఎవరూ కాదనలేరు. కాబట్టి మీరు
నిశ్శబ్దంగా ఉండండి, దూకుడుగా ప్రవర్తించకండి.

---

**19వ అధ్యా.**
*a* ద్వితీ 18:10, 11
*b* అపొ 6:7; అపొ 12:24; కొలొ 1:6
*c* 1కొ 16:5
*d* అపొ 20:22
*e* అపొ 23:11
*f* అపొ 16:1, 2
*g* 2తి 4:20
*h* అపొ 9:1, 2; అపొ 19:9; అపొ 22:4
*i* 2కొ 1:8
*j* అపొ 16:16
*k* అపొ 17:29; 1కొ 8:4
*l* ఎఫె 1:1

**2వ వరుస**
*a* అపొ 20:4; కొలొ 4:10; ఫిలే 23, 24

---

**19:20** *అనుబంధం A5 చూడండి.

**37** ఎందుకంటే మీరు ఇక్కడికి తీసుకొచ్చిన
మనుషులు గుళ్లను దోచేవాళ్లు కాదు, మన దేవ
తను దూషించేవాళ్లు కూడా కాదు. **38** కాబట్టి
దేమేత్రికి[a] గానీ, అతనితో ఉన్న పనివాళ్లకు
గానీ ఎవరితోనైనా సమస్య ఉంటే, అందుకోసం
న్యాయస్థానాలు ఉన్నాయి, స్థానిక అధిపతులు*
ఉన్నారు. వాళ్ల ముందు తమ ఆరోపణలు వినిపిం
చవచ్చు. **39** ఇది కాకుండా మీకు వేరే ఆరోప
ణలు ఏమైనా ఉంటే, అవి చట్టప్రకారం సభలో
నిర్ణయించబడాలి. **40** ఈ రోజు జరిగిన విష
యాల వల్ల మన మీద తిరుగుబాటు నేరం ఆరో
పించబడే ప్రమాదముంది. ఎందుకంటే ఈ అల్ల
రిమూక ఎందుకు అలజడి రేపిందని అడిగితే,
మనం కారణం చెప్పలేం." **41** ఈ మాటలు
చెప్పి అతను వాళ్లను పంపించేశాడు.

**20** అలజడి తగ్గిపోయాక పౌలు శిష్యుల్ని
పిలిపించాడు. తర్వాత వాళ్లను ప్రోత్స
హించి, వాళ్లకు వీడ్కోలు చెప్పి, మాసిదోని
యకు ప్రయాణం మొదలుపెట్టాడు. **2** ఆ
ప్రాంతాల్లో ప్రయాణిస్తూ అక్కడి శిష్యుల్ని
చాలా మాటలతో ప్రోత్సహించాక గ్రీసుకు చేరు
కున్నాడు. **3** పౌలు అక్కడ మూడు నెలలు
ఉన్నాడు. అతను ఓడలో సిరియాకు బయల్దేరు
తుండగా, తనను చంపడానికి యూదులు కుట్ర
పన్నారని[b] తెలుసుకొని మాసిదోనియ మీదుగా
తిరిగెళ్లాలని నిర్ణయించుకున్నాడు. **4** బెరయ
వాడైన పుర్రు కుమారుడు సోపత్రు; థెస్సలొ
నీక వాళ్లయిన అరిస్తార్కు,[c] సెకుందు; దెర్బే
వాడైన గాయియు; తిమోతి,[d] అలాగే ఆసియా
ప్రాంతానికి చెందిన తుకికు,[e] త్రోఫిము[f] అత
నితో పాటు ఉన్నారు. **5** వీళ్లు మా కన్నా
ముందే త్రోయకు వెళ్లి మా కోసం ఎదురుచూస్తు
న్నారు. **6** అయితే పులవని రొట్టెల పండుగ
రోజుల[g] తర్వాత మేము ఫిలిప్పీలో ఓడ ఎక్కి,
ఐదు రోజుల్లో త్రోయకు చేరుకొని వాళ్లను కలుసు
కున్నాం. అక్కడ మేము ఏడురోజులు ఉన్నాం.
**7** వారం మొదటి రోజున* మేము భోజనం
చేయడానికి# ఒకచోట కలుసుకున్నాం. అప్పుడు
పౌలు అక్కడున్న వాళ్లను ఉద్దేశించి మాట్లా
డడం మొదలుపెట్టాడు. ఎందుకంటే తర్వాతి
రోజు అతను అక్కడి నుండి బయల్దేరబోతు
న్నాడు. అతను మధ్యరాత్రి వరకు మాట్లాడు
తూనే ఉన్నాడు. **8** మేము కలుసుకున్న మేడ
గదిలో చాలా దీపాలున్నాయి. **9** ఐతుకు అనే
ఒక యువకుడు అక్కడ కిటికీ దగ్గర కూర్చొని
ఉన్నాడు. పౌలు మాట్లాడుతూ ఉండగా అత
నికి నిద్ర ముంచుకొచ్చింది. చివరికి అతను నిద్ర
పోయి, ఆ నిద్రలో మూడో అంతస్తు నుండి కింద
పడిపోయాడు. వాళ్లు అతని దగ్గరికి వెళ్లేసరికి
అతను చనిపోయి ఉన్నాడు. **10** అయితే
పౌలు కిందికి వెళ్లి, అతని మీద పడుకొని,
అతన్ని కౌగిలించుకొని,[a] "కంగారుపడకండి,
ఇతను బ్రతికే ఉన్నాడు"[b] అని అన్నాడు.
**11** తర్వాత పౌలు పైకి వెళ్లి, రొట్టె విరిచి,
భోజనం చేయడం మొదలుపెట్టాడు. అతను
చాలాసేపు, అంటే తెల్లారేవరకు మాట్లాడుతూనే
ఉన్నాడు. తర్వాత అక్కడి నుండి బయల్దేరాడు.
**12** వాళ్లు ఆ యువకుణ్ణి తీసుకెళ్లారు. అతను
తిరిగి బ్రతికించబడ్డాడని* చూసి చెప్పలేనంత
సంతోషించారు.

**13** అప్పుడు మేము ఓడ ఎక్కి అస్సుకు
వెళ్లాం. పౌలు మాత్రం కాలినడకన అక్కడికి
వచ్చాడు. అక్కడ పౌలును ఓడ ఎక్కించుకోవా
లన్నది మా ఉద్దేశం. నిజానికి పౌలే అలా చేయ
మని మాకు చెప్పాడు. **14** అస్సులో పౌలు
మమ్మల్ని కలుసుకున్నప్పుడు, మేము అతన్ని
ఓడ ఎక్కించుకొని మితులేనేకు వెళ్లాం.
**15** తర్వాతి రోజు మేము అక్కడి నుండి ఓడలో
బయల్దేరి కీయొసు ద్వీపానికి కొంతదూరంలో
ఆగాం. ఆ తర్వాతి రోజు సమొసులో కాసేపు
ఆగాం. మరుసటి రోజు మిలేతుకు చేరుకున్నాం.
**16** వీలైతే పెంతెకొస్తు పండుగ రోజున
యెరూషలేములో ఉండాలని[c] పౌలు హడావి
డిగా వెళ్తున్నాడు కాబట్టి ఆసియా ప్రాంతంలో
ఏమాత్రం సమయం గడపకూడదనే ఉద్దేశంతో
ఎఫెసును[d] దాటివెళ్లాలని నిర్ణయించుకున్నాడు.
**17** అయితే పౌలు మిలేతు నుండి ఎఫెసుకు
కబురు పంపి అక్కడి సంఘ పెద్దల్ని పిలిపిం

**19వ అధ్యా.**
a అపొ 19:24

**20వ అధ్యా.**
b అపొ 23:12, 16; 2కొ 11:23, 26
c అపొ 27:2
d అపొ 16:1, 2
e ఎఫె 6:21; కొలొ 4:7; 2తి 4:12
f అపొ 21:29; 2తి 4:20
g నిర్గ 12:15; నిర్గ 23:15

**2వ వరుస**
a 1రా 17:21, 22; 2రా 4:32, 34
b మత్త 9:23, 24; యోహా 11:39, 40; అపొ 9:39, 40
c అపొ 24:17
d అపొ 18:21

**19:38** *పదకోశం చూడండి. **20:7** *మత్తయి 28:1 అధస్సూచి చూడండి. #అక్ష., "రొట్టె విరవడానికి."

**20:12** *లేదా "పునరుత్థానం చేయబడ్డాడని."

చుకున్నాడు. **18** వాళ్లు తన దగ్గరికి వచ్చి
నప్పుడు పౌలు వాళ్లతో ఇలా అన్నాడు: “నేను
ఆసియా ప్రాంతంలో అడుగుపెట్టిన మొదటి
రోజు నుండి మీ మధ్య ఎలా నడుచుకున్నానో
మీకు బాగా తెలుసు.[a] **19** నేను పూర్తి విన
యంతో,*[b] కన్నీళ్లతో, యూదులు పన్నిన
కుట్రల వల్ల కష్టాలు పడుతూ ప్రభువుకు సేవ
చేశాను. **20** మీకు మంచి చేసే* దేన్నీ నేను
మీకు చెప్పకుండా ఉండలేదు, మీకు బహిరం
గంగా[c] ఇంటింటా[d] బోధించకుండా ఉండలేదు.
**21** అయితే, పశ్చాత్తాపపడి[e] దేవుని వైపు తిరగ
మని, మన ప్రభువైన యేసు మీద విశ్వాసం
ఉంచమని యూదులకు, గ్రీసు దేశస్థులకు
పూర్తిస్థాయిలో సాక్ష్యమిచ్చాను.[f] **22** ఇప్పుడు
ఇదిగో! పవిత్రశక్తి* నిర్దేశం ప్రకారం నేను యెరూ
షలేముకు వెళ్తున్నాను. అయితే అక్కడ నాకు
ఏమి జరుగుతుందో నాకు తెలీదు. **23** ఒకటి
మాత్రం తెలుసు. నా కోసం సంకెళ్లు, శ్రమలు
ఎదురుచూస్తున్నాయని పవిత్రశక్తి ప్రతీ నగ
రంలో నాకు మళ్లీమళ్లీ సాక్ష్యమిస్తోంది.[g]
**24** అయితే, నా ప్రాణం నాకు ఏమాత్రం ముఖ్య
మైనదని* నేను అనుకోవట్లేదు. ఈ పరుగు
పందాన్ని, ప్రభువైన యేసు నుండి నేను పొందిన
పరిచర్యను పూర్తి చేయాలన్నదే నా కోరిక.[h]
ఆ పరిచర్య ఏమిటంటే, దేవుని అపారదయకు
సంబంధించిన మంచివార్త గురించి పూర్తిస్థాయిలో
సాక్ష్యమివ్వడమే.

**25** “నేను మీ మధ్య రాజ్యాన్ని ప్రకటిస్తూ
వచ్చాను. అయితే ఇదిగో! మీలో ఎవ్వరూ మళ్లీ
నా ముఖం చూడరు. **26** ఎవరి రక్తం విషయం
లోనూ నేను దోషిని కానని[i] సాక్ష్యమివ్వడానికి
ఈ రోజు నేను మిమ్మల్ని పిలుస్తున్నాను.
**27** నేను దేవుని ఇష్టమంతటినీ* మీకు చెప్ప
కుండా ఉండలేదు.[j] **28** మీరు మీ విష
యంలో,[k] అలాగే దేవుని సంఘాన్ని కాయడం
కోసం పవిత్రశక్తి మిమ్మల్ని ఎవరి మధ్య
పర్యవేక్షకులుగా నియమించిందో[l] ఆ మంద
అంతటి విషయంలో శ్రద్ధ తీసుకోండి.[a] దేవుడు
ఆ సంఘాన్ని తన సొంత కుమారుడి రక్తంతో
కొన్నాడు.[b] **29** నేను వెళ్లిపోయిన తర్వాత
క్రూరమైన తోడేళ్ల లాంటి వాళ్లు మీలో ప్రవేశిస్తా
రని,[c] వాళ్లు మందతో మృదువుగా ప్రవర్తించరని
నాకు తెలుసు. **30** అంతేకాదు, శిష్యుల్ని తమ
వెంట ఈడ్చుకెళ్లాలని తప్పుడు బోధలు బోధించే
మనుషులు మీలో నుండే బయల్దేరతారు.[d]

**31** “కాబట్టి ఎప్పుడూ మెలకువగా ఉండండి.
నేను మూడు సంవత్సరాల పాటు[e] మానకుండా
రాత్రింబగళ్లు మీలో ఒక్కొక్కరికి కన్నీళ్లతో ఉప
దేశమిచ్చానని గుర్తుపెట్టుకోండి. **32** ఇప్పుడు
నేను మిమ్మల్ని దేవునికి, ఆయన అపార
దయ గురించిన వాక్యానికి అప్పగిస్తున్నాను. ఆ
వాక్యం మిమ్మల్ని బలపర్చి, పవిత్రపర్చబడిన
వాళ్లందరి మధ్య మీకు స్వాస్థ్యాన్ని ఇవ్వగలదు.[f]
**33** ఎవరి వెండిబంగారాల కోసం, వస్త్రాల
కోసం నేను ఆశపడలేదు.[g] **34** నేను నా అవ
సరాల కోసం, నాతోపాటు ఉన్నవాళ్ల అవస
రాల కోసం ఈ చేతులతో పని చేశానని[h] మీకు
తెలుసు. **35** మీరు ఇలా కష్టపడి పనిచేస్తూ[i]
బలహీనంగా ఉన్నవాళ్లకు సహాయం చేయాలని,
ప్రభువైన యేసు చెప్పిన మాటలు మనసులో
ఉంచుకోవాలని అన్ని విషయాల్లో మీకు చూపిం
చాను. యేసే స్వయంగా ఇలా చెప్పాడు: ‘తీసుకో
వడంలో కన్నా ఇవ్వడంలోనే[j] ఎక్కువ సంతోషం
ఉంది.’ ”

**36** పౌలు ఈ మాటలు చెప్పిన తర్వాత
వాళ్లందరితో పాటు మోకరించి ప్రార్థించాడు.
**37** వాళ్లంతా చాలా ఏడ్చి, పౌలును కౌగిలిం
చుకొని,* ఆప్యాయంగా# ముద్దు పెట్టుకున్నారు.
**38** ముఖ్యంగా, తన ముఖాన్ని ఇంకెప్పుడూ
చూడరని పౌలు అన్న మాటకు[k] వాళ్లు చాలా
బాధపడ్డారు. తర్వాత వాళ్లు పౌలును ఓడ వరకు
సాగనంపారు.

**21** మేము బరువైన హృదయాలతో
వాళ్లను విడిచి ఓడలో బయల్దేరాం.
మేము వేగంగా ప్రయాణించి నేరుగా కోసు ద్వీపా
నికి చేరుకున్నాం. తర్వాతి రోజు రొదుకి, అక్కడి

20:19 *లేదా “దీనమనస్సుతో.” 20:20 *లేదా “ప్రయోజనం చేకూర్చే.” 20:22 *పదకోశంలో “రూ-ఆహ్; న్యూమా” చూడండి. 20:24 *లేదా “విలువైనదని.” 20:27 *లేదా “సంకల్పమంతటినీ.”

20:37 *అక్ష., “పౌలు మెడ మీద పడి.” #లేదా “మృదువుగా.”

**20వ అధ్యా.**

a అపొ 19:9, 10
b 1కొ 15:9; 1థె 2:6
c మత్త 28:19, 20; 2తి 4:2
d అపొ 5:42
e మార్కు 1:14, 15
f లూకా 24:46, 47
g అపొ 9:15, 16; అపొ 21:4, 11
h 2తి 4:7
i యెహె 33:8
j మత్త 28:19, 20
k 1తి 4:16
l 1తి 3:1-7; తీతు 1:5-9; హెబ్రీ 13:17

**2వ వరుస**

a యోహా 21:15; ఎఫె 4:11; 1పే 5:2-4
b మత్త 26:27, 28; 1యో 1:7
c మత్త 7:15; 2థె 2:3; 2పే 2:1
d 1తి 4:1; 2తి 4:3, 4; 1యో 2:18, 19
e అపొ 19:9, 10
f ఎఫె 1:18; కొలొ 1:12
g 1స 12:1, 3; మత్త 10:8; 1కొ 9:11, 12; 2కొ 7:2; తీతు 1:7
h అపొ 18:3; 1కొ 4:11, 12; 1థె 2:9
i ఎఫె 4:28; 1థె 4:11, 12; 2థె 3:7, 8
j సామె 19:17; మత్త 10:8; లూకా 6:38
k అపొ 20:25

నుండి పతరకి చేరుకున్నాం. **2** అక్కడ మాకు
ఫేనీకేకి వెళ్తున్న ఒక ఓడ కనిపించడంతో అందు
లోకి ఎక్కి బయల్దేరాం. **3** మేము ప్రయా
ణిస్తుండగా మధ్యలో కుప్ర ద్వీపం కనిపించింది.
అది మాకు ఎడమవైపున ఉంది. మేము దాన్ని
దాటి సిరియా వైపుకు ప్రయాణించి తూరులో
దిగాం. అది ఓడలోని సరుకుల్ని దించాల్సిన స్థలం.
**4** అక్కడ మేము శిష్యుల కోసం వెతికాం. వాళ్లు
కనిపించినప్పుడు మేము ఏడురోజులు తూరు
లోనే ఉన్నాం. పవిత్రశక్తి వాళ్లకు తెలియజేసిన
దాన్నిబట్టి, యెరూషలేములో అడుగుపెట్టొద్దని
వాళ్లు పౌలుకు పదేపదే చెప్పారు.[a] **5** మేము
బయల్దేరాల్సిన సమయం వచ్చినప్పుడు, తిరిగి
మా ప్రయాణం కొనసాగించాం. అయితే స్త్రీలు,
పిల్లలతో సహా వాళ్లందరూ మమ్మల్ని సాగనం
పడానికి సముద్రతీరం వరకు వచ్చారు. అక్కడ
మేము మోకరించి ప్రార్థన చేసి, **6** ఒకరికొ
కరం వీడ్కోలు చెప్పుకున్నాం. తర్వాత మేము
ఓడ ఎక్కి బయల్దేరాం, వాళ్లు తమ ఇళ్లకు వెళ్లి
పోయారు.

**7** మేము ఓడలో తూరును విడిచి తొలె
మాయికి చేరుకున్నాం. అక్కడ మేము సహో
దరుల్ని పలకరించి వాళ్లతో ఒక రోజు ఉన్నాం.
**8** తర్వాతి రోజు మేము అక్కడి నుండి బయల్దేరి
కైసరయకు చేరుకున్నాం. అక్కడ మేము మంచి
వార్త ప్రచారకుడైన* ఫిలిప్పు ఇంట్లో బస
చేశాం. అతను యెరూషలేములో అపొస్తలులు
ఎంచుకున్న ఏడుగురిలో ఒకడు.[b] **9** అత
నికి పెళ్లికాని* నలుగురు కూతుళ్లు ఉన్నారు,
వాళ్లు ప్రవచించేవాళ్లు.[c] **10** అక్కడ మేము
చాలా రోజులు ఉన్న తర్వాత, యూదయ నుండి
అగబు[d] అనే ప్రవక్త వచ్చాడు. **11** అతను
మా దగ్గరికి వచ్చి, పౌలు నడికట్టు తీసు
కొని, దానితో తన కాళ్లూచేతులు కట్టేసుకొని
ఇలా అన్నాడు: "దేవుడు తన పవిత్రశక్తి ద్వారా
ఇలా చెప్తున్నాడు: 'ఈ నడికట్టు ఎవరిదో
అతన్ని యెరూషలేములో ఉన్న యూదులు
ఇలా బంధిస్తారు.[e] వాళ్లు అతన్ని అన్యజనుల
చేతికి అప్పగిస్తారు.' "[f] **12** ఆ మాటలు
విన్నప్పుడు మేము, అక్కడున్నవాళ్లు కలిసి
పౌలును యెరూషలేముకు వెళ్లొద్దని వేడు
కోవడం మొదలుపెట్టాం. **13** అప్పుడు పౌలు,
"మీరెందుకు ఇలా ఏడుస్తూ నా గుండెను* బల
హీనం చేస్తున్నారు? ప్రభువైన యేసు పేరు కోసం
యెరూషలేములో బంధించబడడానికే కాదు చని
పోవడానికి కూడా నేను సిద్ధమే"[a] అన్నాడు.
**14** అతను ఎంతకీ ఒప్పుకోకపోయే సరికి,
మేము అతన్ని ఒప్పించే ప్రయత్నం మానేసి,*
"యెహోవా# ఇష్టమే జరగాలి" అన్నాం.

**15** ఆ తర్వాత, మేము ప్రయాణానికి
సిద్ధమై యెరూషలేముకు బయల్దేరాం.
**16** తొలి శిష్యుల్లో ఒకడు, కుప్రవాడు అయిన
మ్నాసోను ఇంటికి మమ్మల్ని తీసుకెళ్లడానికి కైస
రయ నుండి కొంతమంది శిష్యులు మాతో
పాటు వచ్చారు. మేము అతని ఇంట్లో ఉండ
డానికి ఆహ్వానించబడ్డాం. **17** మేము యెరూ
షలేముకు వచ్చినప్పుడు, అక్కడి సహోద
రులు మాకు సంతోషంగా స్వాగతం పలికారు.
**18** అయితే ఆ తర్వాతి రోజు పౌలు మాతో
కలిసి యాకోబు[b] దగ్గరికి వచ్చాడు, పెద్దలందరూ
అక్కడున్నారు. **19** పౌలు వాళ్లను పలకరించి,
తన పరిచర్య ద్వారా దేవుడు అన్యజనుల మధ్య
చేసినవాటి గురించి వివరంగా చెప్పడం మొదలు
పెట్టాడు.

**20** పౌలు చెప్పింది విన్నాక వాళ్లు దేవుణ్ణి
మహిమపర్చడం మొదలుపెట్టారు. అయితే
వాళ్లు అతనితో ఇలా అన్నారు: "సహోద
రుడా, యూదుల్లో ఎన్ని వేలమంది విశ్వాసు
లయ్యారో చూస్తున్నావు కదా. వాళ్లందరూ ధర్మ
శాస్త్రాన్ని ఉత్సాహంగా పాటిస్తున్నారు.[c]
**21** అయితే వాళ్లు నీ గురించి కొన్ని పుకార్లు
విన్నారు. నువ్వు అన్యజనుల మధ్య ఉన్న
యూదులందరితో తమ పిల్లలకు సున్నతి చేయిం
చవద్దని, ఇతర ఆచారాలు పాటించవద్దని చెప్తూ
మోషే ధర్మశాస్త్రాన్ని విడిచిపెట్టమని* బోధిం
చావని[d] వాళ్లు విన్నారు. **22** దీని గురించి
మనం ఏంచేయాలి? నువ్వు ఇక్కడికి వచ్చా

**21వ అధ్యా.**
a అపొ 21:10-12
b అపొ 6:3, 5
c యోవే 2:28
అపొ 2:17
1కొ 11:5
d అపొ 11:27, 28
e అపొ 20:22, 23
అపొ 21:33
f అపొ 9:15, 16

**2వ వరుస**
a అపొ 20:24
2కొ 4:10, 11
2తి 4:6
b అపొ 12:17
అపొ 15:13
గల 1:19
గల 2:9
యాకో 1:1
c అపొ 15:1
d రోమా 2:28, 29
1కొ 7:18-20

**21:8** *లేదా "సువార్తికుడైన." **21:9** *అక్ష., "కన్య
లైన."

**21:13** *లేదా "నిశ్చయాన్ని." **21:14** *అక్ష.,
"మౌనంగా ఉండిపోయి." #అనుబంధం A5 చూడండి.
**21:21** *అక్ష., "మతభ్రష్టత్వాన్ని."

వనే సంగతి వాళ్లకు తప్పకుండా తెలుస్తుంది.
**23** కాబట్టి మేము చెప్పినట్టు చేయి. మొక్కు
బడి చేసుకున్న నలుగురు పురుషులు మా దగ్గర
ఉన్నారు. **24** వాళ్లను నీతో తీసుకెళ్లి, ఆచార
బద్ధంగా వాళ్లతోపాటు నువ్వు కూడా శుద్ధి
చేసుకో; వాళ్లు తలవెంట్రుకలు కత్తిరించుకోవ
డానికి అయ్యే ఖర్చులు నువ్వే పెట్టుకో.
అప్పుడు నీ గురించి విన్న పుకార్లు నిజం
కాదని, నువ్వు క్రమపద్ధతిలో నడుచుకుంటున్నా
వని, నువ్వు కూడా ధర్మశాస్త్రాన్ని పాటిస్తున్నా
వని[a] అందరికీ తెలుస్తుంది. **25** అన్యజనుల్లో
నుండి వచ్చిన విశ్వాసుల విషయానికొస్తే, విగ్ర
హాలకు బలి ఇచ్చినవాటికి,[b] రక్తానికి,[c] గొంతు
పిసికి* చంపినవాటికి,[d] లైంగిక పాపానికి#[e]
వాళ్లు దూరంగా ఉండాలనే మా నిర్ణయాన్ని
వాళ్లకు ఉత్తరంలో రాసి పంపించాం."

**26** కాబట్టి పౌలు ఆ తర్వాతి రోజు వాళ్లను
తీసుకెళ్లి, వాళ్లతోపాటు తాను కూడా ఆచార
బద్ధంగా శుద్ధి చేసుకున్నాడు.[f] తర్వాత పౌలు,
ఆ శుద్ధీకరణ రోజులు ఎప్పుడు పూర్తౌతాయో,
వాళ్లలో ఒక్కొక్కరి కోసం ఎప్పుడు అర్పణను
ఇవ్వాలో చెప్పడం కోసం ఆలయంలోకి వెళ్లాడు.
**27** ఆ ఏడురోజులు పూర్తి కావస్తుండగా,
ఆసియా నుండి వచ్చిన యూదులు ఆల
యంలో అతన్ని చూసి ప్రజలందర్నీ ఉసిగొల్పారు.
తర్వాత అతన్ని పట్టుకొని, **28** "ఇశ్రాయేలు
ప్రజలారా, మాకు సాయం చేయండి! మన ప్రజ
లకు, మన ధర్మశాస్త్రానికి, ఈ ఆలయా
నికి వ్యతిరేకంగా ప్రతీచోట ప్రతీ ఒక్కరికి బోధి
స్తున్న వ్యక్తి ఇతనే. అది చాలదన్నట్టు, చివరికి
గ్రీసు దేశస్థుల్ని ఆలయంలోకి తీసుకొచ్చి ఈ
పవిత్ర స్థలాన్ని అపవిత్రం చేశాడు"[g] అని అరి
చారు. **29** అంతకుముందు వాళ్లు నగరంలో,
పౌలుతో పాటు ఎఫెసీయుడైన త్రోఫిము[h]
ఉండడం చూసి, పౌలు అతన్ని ఆలయంలోకి
తీసుకొచ్చాడని అనుకున్నారు. **30** నగర
మంతా అల్లకల్లోలంగా తయారైంది. ప్రజలు
గుంపులుగుంపులుగా పరుగెత్తుకుంటూ వచ్చి
పౌలును పట్టుకొని, ఆలయంలో నుండి బయ
టికి ఈడ్చుకొచ్చారు. వెంటనే ఆలయం తలు
పులు మూయబడ్డాయి. **31** వాళ్లు పౌలును
చంపడానికి ప్రయత్నిస్తుండగా, యెరూషలేము
అంతా గందరగోళంగా ఉందని సహస్రాధిపతికి*
వార్త అందింది. **32** అతను వెంటనే సైనికుల్ని,
సైనికాధికారుల్ని తీసుకొని వేగంగా వాళ్ల దగ్గ
రికి వెళ్లాడు. ప్రజలు సహస్రాధిపతిని, సైనికుల్ని
చూసినప్పుడు పౌలును కొట్టడం ఆపేశారు.

**33** తర్వాత, ఆ సహస్రాధిపతి వాళ్ల దగ్గ
రికి వచ్చి పౌలును అదుపులోకి తీసుకున్నాడు,
అతన్ని రెండు సంకెళ్లతో బంధించమని ఆజ్ఞాపిం
చాడు;[a] అతను ఎవరో, ఏమి చేశాడో చెప్ప
మని ప్రజల్ని అడిగాడు. **34** అయితే ప్రజల్లో
కొంతమంది ఒకలా, ఇంకొంతమంది ఇంకోలా అర
వడం మొదలుపెట్టారు. అంతా గందరగోళంగా
ఉండేసరికి అక్కడ నిజంగా ఏమి జరుగుతోందో
అతనికి అర్థంకాలేదు. దాంతో పౌలును సైని
కుల కోటలోకి తీసుకెళ్లమని అతను ఆజ్ఞాపిం
చాడు. **35** అయితే పౌలు మెట్ల దగ్గరికి వచ్చి
నప్పుడు, ప్రజలు అతనికి హానిచేయాలని
చూస్తుండడంతో సైనికులు అతన్ని మోసుకొని
వెళ్లాల్సివచ్చింది. **36** ఎందుకంటే చాలామంది
ప్రజలు, "అతన్ని చంపేయండి!" అని అరుస్తూ
అతని వెనక వస్తూ ఉన్నారు.

**37** పౌలును సైనికుల కోటలోకి తీసుకెళ్లబో
తుండగా అతను సహస్రాధిపతిని, "నేను ఒక
మాట చెప్పవచ్చా?" అని అడిగాడు.
దానికి అతను ఇలా అన్నాడు: "నీకు
గ్రీకు భాష వచ్చా? **38** అయితే కొంత
కాలం క్రితం తిరుగుబాటు లేవదీసి 4,000
మంది హంతకుల్ని ఎడారిలోకి తీసుకెళ్లిన
ఐగుప్తీయుడివి నువ్వే కదా?" **39** అప్పుడు
పౌలు, "నిజానికి నేనొక యూదుణ్ణి.[b] కిలికి
యలోని తార్సు[c] అనే ముఖ్యమైన నగర పౌరు
డిని. కాబట్టి, ప్రజలతో మాట్లాడడానికి నాకు
అనుమతి ఇవ్వమని నిన్ను వేడుకుంటున్నాను"
అన్నాడు. **40** అతను అనుమతి ఇచ్చినప్పుడు
పౌలు మెట్లమీద నిలబడి తన చేతులతో ప్రజలకు
సైగ చేశాడు, అంతా నిశ్శబ్దంగా ఉన్నప్పుడు ప్రజ
లతో హీబ్రూ భాషలో[d] ఇలా అన్నాడు:

**21వ అధ్యా.**
a 1కొ 9:20
b ఆది 35:2; నిర్గ 34:15
c ఆది 9:4; లేవీ 3:17; లేవీ 17:10; 1స 14:32, 33
d లేవీ 17:13; ద్వితీ 12:23, 24
e అపొ 15:28, 29; 1కొ 6:9; కొలొ 3:5; 1థె 4:3; 1పే 4:3
f 1కొ 9:20
g అపొ 24:5, 6
h అపొ 20:4; 2తి 4:20

**2వ వరుస**
a అపొ 20:22, 23; అపొ 21:10, 11
b ఫిలి 3:4, 5
c అపొ 22:3
d అపొ 26:14

**21:25** *లేదా "రక్తం ఒలికించకుండా." #గ్రీకులో పోర్నియా. పదకోశం చూడండి.

**21:31** *ఇతని కింద 1,000 మంది సైనికులు ఉండే వాళ్లు.

**22** “సహోదరులారా, తండ్రులారా, ఏం
జరిగిందో నేను చెప్తాను, వినండి.”[a]
**2** పౌలు తమతో హీబ్రూ భాషలో మాట్లాడడం
విన్నప్పుడు, వాళ్లు ఇంకా నిశ్శబ్దంగా ఉన్నారు.
అప్పుడు పౌలు ఇలా అన్నాడు: **3** “నేనొక
యూదుణ్ణి,[b] కిలికియలోని తార్సులో[c] పుట్టాను.
కానీ ఈ నగరంలోనే గమలీయేలు[d] పాదాల
దగ్గర చదువు నేర్చుకున్నాను. మన పూర్వీకులు
పాటించిన ధర్మశాస్త్రాన్ని ఖచ్చితంగా పాటించా
లని ఉపదేశం పొందాను.[e] ఇప్పుడు మీరంతా
చూపిస్తున్నట్టే దేవుని సేవ విషయంలో ఉత్సాహం
చూపించాను.[f] **4** ప్రభువు మార్గాన్ని అనుస
రిస్తున్న పురుషుల్ని, స్త్రీలను బంధించి, చెరసా
లల్లో వేయడానికి అప్పగించాను. వాళ్లను
హింసించాను, చంపించాను.[g] **5** దీని గురించి
ప్రధానయాజకుడు, పెద్దల సభలోని వాళ్లంతా
సాక్ష్యం చెప్పగలరు. అంతేకాదు, దమస్కులోని
తోటి యూదులకు ఇవ్వడానికి వాళ్ల దగ్గర ఉత్త
రాలు కూడా తీసుకుని, దమస్కులో ప్రభువు
మార్గాన్ని అనుసరిస్తున్నవాళ్లను బంధించి, శిక్షిం
చడానికి వాళ్లను యెరూషలేముకు తీసుకురావా
లని అక్కడికి బయల్దేరాను.

**6** “అయితే, నేను ప్రయాణిస్తూ దమస్కు
దగ్గరికి వచ్చినప్పుడు మధ్యాహ్న సమయంలో,
ఉన్నట్టుండి ఆకాశం నుండి గొప్ప వెలుగు నా
చుట్టూ ప్రకాశించింది.[h] **7** ఆ వెలుగు వల్ల నేను
నేల మీద పడిపోయాను. అప్పుడు ఒక స్వరం,
‘సౌలా, సౌలా, నన్నెందుకు హింసిస్తున్నావు?’
అని నాతో అనడం విన్నాను. **8** అప్పుడు నేను,
‘ప్రభువా, నువ్వెవరు?’ అని అడిగాను. దానికి
ఆయన నాతో, ‘నేను నువ్వు హింసిస్తున్న నజ
రేయుడైన యేసును’ అన్నాడు. **9** నాతో
పాటు ఉన్నవాళ్లకు ఆ వెలుగు కనిపించింది,
కానీ ఆ స్వరం నాతో ఏం చెప్పిందో వాళ్లకు
అర్థం కాలేదు.* **10** అప్పుడు నేను, ‘ప్రభువా,
నేను ఏమి చేయాలి?’ అని అడిగాను. ప్రభువు
నాతో ఇలా అన్నాడు: ‘నువ్వు లేచి దమస్కుకు
వెళ్లు. నువ్వు ఏమి చేయాలని నిర్ణయించబడిందో
అక్కడ ఒక వ్యక్తి నీకు చెప్తాడు.’[i] **11** ఆ
వెలుగు చాలా ప్రకాశవంతంగా ఉండడం వల్ల
నేను ఏమీ చూడలేకపోయాను. కాబట్టి నాతో
ఉన్నవాళ్లు నన్ను చేతులు పట్టుకొని నడిపిం
చుకుంటూ తీసుకెళ్లడంతో దమస్కుకు చేరుకు
న్నాను.

**12** “ధర్మశాస్త్రాన్ని నిష్ఠగా పాటిస్తూ, అక్కడి
యూదులందరి మధ్య మంచిపేరు ఉన్న అననీయ
అనే వ్యక్తి **13** నా దగ్గరికి వచ్చాడు. అతను
నా పక్కన నిలబడి నాతో, ‘సౌలా, సహోద
రుడా, మళ్లీ చూపు పొందు!’ అన్నాడు. ఆ
క్షణమే నాకు చూపొచ్చింది, దాంతో నేను అతన్ని
చూశాను.[a] **14** అప్పుడతను ఇలా అన్నాడు:
‘తన ఇష్టాన్ని తెలుసుకోవడానికి, ఆ నీతిమం
తుణ్ణి చూడడానికి,[b] ఆయన స్వరం వినడానికి
మన పూర్వీకుల దేవుడు నిన్ను ఎంచుకున్నాడు.
**15** నువ్వు చూసిన వాటన్నిటి గురించి, విన్న
వాటన్నిటి గురించి మనుషులందరి ముందు ప్రక
టిస్తూ ఆయనకు సాక్షిగా ఉండాలని అలా ఎంచు
కున్నాడు.[c] **16** ఇంకా ఎందుకు ఆలస్యం
చేస్తున్నావు? లేచి బాప్తిస్మం తీసుకో. ఆయన
పేరున ప్రార్థించి[d] నీ పాపాలు కడిగేసుకో.’[e]

**17** “తర్వాత నేను యెరూషలేముకు తిరిగెళ్లి[f]
ఆలయంలో ప్రార్థిస్తున్నప్పుడు నాకు ఒక దర్శనం
వచ్చింది.* **18** దానిలో నేను ప్రభువును
చూశాను. ఆయన నాతో ఇలా అన్నాడు: ‘నువ్వు
వెంటనే లేచి, యెరూషలేము నుండి త్వరగా
వెళ్లిపో. ఎందుకంటే నా గురించి నువ్వు ఇచ్చే
సాక్ష్యాన్ని వాళ్లు ఒప్పుకోరు.’[g] **19** అప్పుడు
నేను ఇలా అన్నాను: ‘ప్రభువా, నేను ఒక
సమాజమందిరంలో నుండి ఇంకో సమాజమం
దిరంలోకి వెళ్తూ, నిన్ను విశ్వసిస్తున్నవాళ్లను చెర
సాలలో వేయించేవాణ్ణిని, కొట్టేవాణ్ణిని[h] వాళ్లకు
బాగా తెలుసు. **20** అంతేకాదు, స్తెఫను అనే
నీ సాక్షి చంపబడుతున్నప్పుడు* నేను అక్కడే
నిలబడి ఉన్నాను. వాళ్లు చేస్తున్నదాన్ని అంగీ
కరిస్తూ, అతన్ని చంపుతున్నవాళ్ల పైవస్త్రాలకు
కాపలా ఉన్నాను.’[i] **21** కానీ ఆయన నాతో,
‘వెళ్లు, నేను నిన్ను దూరంగా ఉన్న అన్యజనుల
దగ్గరికి పంపిస్తాను’ అన్నాడు.”[j]

**22** ఈ మాట వరకు వాళ్లు అతను
చెప్పింది వింటూ ఉన్నారు. తర్వాత వాళ్లు బిగ్గ

**22వ అధ్యా.**
*a* ఫిలి 1:7
*b* రోమా 11:1
*c* అపొ 21:39
*d* అపొ 5:34
*e* అపొ 26:4, 5
*f* గల 1:14; ఫిలి 3:4-6
*g* అపొ 8:3; అపొ 9:1, 2; అపొ 26:9-11; 1తి 1:12, 13
*h* అపొ 9:3-8; అపొ 26:13-15
*i* అపొ 26:16

**2వ వరుస**
*a* అపొ 9:17, 18
*b* 1కొ 9:1; 1కొ 15:8; గల 1:15, 16
*c* అపొ 23:11; అపొ 26:16
*d* అపొ 10:43
*e* 1కొ 6:11; 1యో 1:7; ప్రక 1:5
*f* అపొ 9:26; గల 1:18
*g* అపొ 9:28, 29
*h* అపొ 8:3
*i* అపొ 7:58; అపొ 8:1; 1తి 1:13, 15
*j* అపొ 9:15; అపొ 13:2; రోమా 1:5; రోమా 11:13; గల 2:7; 1తి 2:7

**22:9** *లేదా “వాళ్లు వినలేదు.”

**22:17** *లేదా “నేను పరవశుణ్ణి అయ్యాను.”

**22:20** *లేదా “రక్తం చిందించబడుతున్నప్పుడు.”

రగా ఇలా అరిచారు: “ఇతన్ని భూమ్మీద ఉండ
కుండా చంపేయండి. ఇతను బ్రతకడానికి అర్హుడు
కాడు!” **23** వాళ్లు అరుస్తూ, తమ పైవస్త్రాలు
విసిరేస్తూ, గాల్లోకి దుమ్ము ఎత్తి పోస్తూ ఉండ
డంతో[a] **24** పౌలును సైనికుల కోటలోకి తీసు
కెళ్లమని సహస్రాధిపతి* ఆజ్ఞాపించాడు. వాళ్లు
పౌలుకు వ్యతిరేకంగా ఎందుకలా అరుస్తున్నారో
ఖచ్చితంగా తెలుసుకోవడం కోసం అతన్ని కొర
డాలతో కొట్టి విచారణ చేయాలని చెప్పాడు.
**25** అయితే, పౌలును కొరడాలతో కొట్టడానికి
వాళ్లు అతన్ని కట్టేసినప్పుడు, పౌలు అక్కడ నిల
బడిన సైనికాధికారిని, “విచారణ చేయకుండానే
ఒక రోమీయుణ్ణి* కొరడాలతో కొట్టే హక్కు
మీకుందా?”[b] అని అడిగాడు. **26** సైనికాధి
కారి ఆ మాట విన్నప్పుడు సహస్రాధిపతి దగ్గ
రికి వెళ్లి, “నువ్వు ఏం చేయాలని అనుకుం
టున్నావు? ఇతను ఒక రోమీయుడు” అని
చెప్పాడు. **27** దాంతో ఆ సహస్రాధిపతి పౌలు
దగ్గరికి వచ్చి, “చెప్పు, నువ్వు రోమీయు
డివా?” అని అడిగాడు. పౌలు, “అవును”
అన్నాడు. **28** అప్పుడు సహస్రాధిపతి, “నేను
చాలా డబ్బులు ఇచ్చి రోమా పౌరసత్వ హక్కుల్ని
కొనుక్కున్నాను” అన్నాడు. అయితే పౌలు,
“నాకు మాత్రం అవి పుట్టుకతోనే వచ్చాయి”[c]
అని చెప్పాడు.

**29** దాంతో, అతన్ని హింసించి విచారణ
చేయాలనుకున్న వాళ్లు వెంటనే వెనక్కి తగ్గారు.
పౌలు రోమీయుడని, తాను అతన్ని సంకెళ్లతో
బంధించానని గ్రహించినప్పుడు ఆ సహస్రాధి
పతి భయపడిపోయాడు.[d]

**30** యూదులు అతన్ని ఎందుకు నిందిస్తు
న్నారో ఖచ్చితంగా తెలుసుకోవాలని ఆ సహస్రా
ధిపతి అనుకున్నాడు. కాబట్టి ఆ తర్వాతి రోజు
అతను పౌలును విడుదల చేసి, ముఖ్య యాజ
కుల్ని, మహాసభ వాళ్లందర్నీ సమావేశమవ్వ
మని ఆజ్ఞాపించాడు. తర్వాత పౌలును అక్కడికి
రప్పించి అతన్ని వాళ్ల మధ్య నిలబెట్టించాడు.[e]

**23** పౌలు మహాసభలోని వాళ్లవైపు
సూటిగా చూస్తూ, “సహోదరులారా,
ఈ రోజు వరకు నేను దేవుని ముందు ఏ తప్పూ
చేయకుండా నడుచుకున్నానని నా మనస్సాక్షి[a]
నాకు చెప్తుంది” అని అన్నాడు. **2** అప్పుడు
ప్రధానయాజకుడు అననీయ, పౌలును నోటి
మీద కొట్టమని పౌలు పక్కన నిలబడివున్న
వాళ్లకు ఆజ్ఞాపించాడు. **3** దానికి పౌలు అత
నితో, “సున్నం కొట్టిన గోడా, దేవుడు నిన్ను
కొడతాడు. ధర్మశాస్త్రం ప్రకారం నాకు తీర్పు
తీర్చడానికి కూర్చున్న నువ్వు, నన్ను కొట్ట
మని ఆజ్ఞాపించి ధర్మశాస్త్రాన్ని మీరతావా?”
అన్నాడు. **4** అప్పుడు అతని పక్కన నిలబడి
ఉన్నవాళ్లు, “నువ్వు దేవుని ప్రధానయాజకుణ్ణి
అవమానిస్తున్నావా?” అన్నారు. **5** అందుకు
పౌలు, “సహోదరులారా, అతను ప్రధానయాజ
కుడని నాకు తెలీదు. ఎందుకంటే, ‘నీ ప్రజల అధి
కారి గురించి అవమానకరంగా మాట్లాడ
కూడదు’ అని రాయబడి ఉంది”[b] అన్నాడు.

**6** అక్కడున్నవాళ్లలో సగం మంది సద్దూ
కయ్యులు, సగం మంది పరిసయ్యులు అని తెలిసి
పౌలు మహాసభలో బిగ్గరగా ఇలా అన్నాడు:
“సహోదరులారా, నేనొక పరిసయ్యుణ్ణి.[c] పరి
సయ్యుల కుటుంబంలో పుట్టాను. నేను చని
పోయినవాళ్లు తిరిగి బ్రతుకుతారనే బోధను*
నమ్ముతాను, అందుకే ఇప్పుడు నాకు తీర్పు జరు
గుతోంది.” **7** అతను అలా అనేసరికి పరి
సయ్యులకు, సద్దూకయ్యులకు మధ్య గొడవ
మొదలైంది. దాంతో వాళ్లు రెండుగా విడిపో
యారు. **8** ఎందుకంటే, సద్దూకయ్యులు పున
రుత్థానం గానీ, దేవదూతలు గానీ, అదృశ్య
ప్రాణులు* గానీ లేవని నమ్ముతారు.
పరిసయ్యులు మాత్రం అవన్నీ ఉన్నాయని
నమ్ముతారు.#[d] **9** కాబట్టి అక్కడ పెద్ద అల
జడి రేగింది. పరిసయ్యుల తెగకు చెందిన కొంత
మంది శాస్త్రులు లేచి చాలా కోపంగా ఇలా
వాదించడం మొదలుపెట్టారు: “ఇతనిలో మాకు
ఏ తప్పూ కనిపించలేదు. ఒకవేళ అతనితో ఒక
అదృశ్యప్రాణి గానీ, దేవదూత గానీ మాట్లాడి
వుంటే[e]—.” **10** గొడవ ఇంకా పెద్దదయ్యే
సరికి, వాళ్లు పౌలును చంపేస్తారేమోనని సహ
స్రాధిపతి* భయపడ్డాడు. కాబట్టి వాళ్ల దగ్గరికి

**22వ అధ్యా.**
a 2స 16:13
b అపొ 16:37, 38; అపొ 23:27
c అపొ 16:37
d అపొ 25:16
e మత్త 10:17, 18; లూకా 21:12

**2వ వరుస**

**23వ అధ్యా.**
a అపొ 24:15, 16; 2కొ 1:12; హెబ్రీ 13:18; 1పే 3:16
b నిర్గ 22:28
c అపొ 26:4, 5; ఫిలి 3:4, 5
d అపొ 4:1, 2
e అపొ 22:6, 7; అపొ 22:17, 18

**22:24; 23:10** *ఇతని కింద 1,000 మంది సైనికులు ఉండేవాళ్లు. **22:25** *లేదా “రోమా పౌరుణ్ణి.”

**23:6** *లేదా “మృతుల పునరుత్థానాన్ని.” **23:8** *పదకోశంలో “రూ-ఆఖ్; న్యూమా” చూడండి. #లేదా “బహిరంగంగా ప్రకటిస్తారు.”

వెళ్లి, వాళ్ల మధ్య నుండి పౌలును లాక్కొచ్చి సైనికుల కోటలోకి తీసుకెళ్లమని సహస్రాధిపతి సైనికులకు ఆజ్ఞాపించాడు.

**11** అయితే ఆ రాత్రి, ప్రభువు పౌలు పక్కన నిలబడి, “ధైర్యంగా ఉండు![a] నువ్వు నా గురించి యెరూషలేములో పూర్తిస్థాయిలో సాక్ష్యమిచ్చినట్టే రోములో కూడా సాక్ష్యమివ్వాలి”[b] అని చెప్పాడు.

**12** తెల్లవారినప్పుడు యూదులు పౌలు మీద కుట్రపన్నారు. అతన్ని చంపేంతవరకు తాము ఏమైనా తిన్నా, తాగినా తమ మీదికి శాపం రావాలని ఒట్టు పెట్టుకున్నారు. **13** అలా ఒట్టు పెట్టుకున్నవాళ్లు 40 కన్నా ఎక్కువ మంది. **14** వాళ్లు ముఖ్య యాజకుల దగ్గరికి, పెద్దల దగ్గరికి వెళ్లి ఇలా అన్నారు: “పౌలును చంపేంతవరకు మేము ఏమైనా తింటే మా మీదికి శాపం రావాలని ఒట్టు పెట్టుకున్నాం. **15** కాబట్టి ఇప్పుడు మీరూ, మహాసభ వాళ్లూ కలిసి సహస్రాధిపతి దగ్గరికి వెళ్లి పౌలును మీ దగ్గరికి తీసుకురమ్మని అడగండి. మీరు పౌలును ఇంకా పూర్తిస్థాయిలో విచారణ చేయాలని అనుకుంటున్నట్టు చెప్పండి. అయితే అతను మీ దగ్గరికి రాకముందే అతన్ని చంపేయడానికి మేము సిద్ధంగా ఉంటాం.”

**16** అయితే వాళ్లు పౌలు కోసం మాటు వేయడానికి పథకం వేస్తున్నారని పౌలు మేనల్లుడు విని, సైనికుల కోటలోకి వెళ్లి దాని గురించి పౌలుకు చెప్పాడు. **17** అప్పుడు పౌలు ఒక సైనికాధికారిని పిలిచి, “ఈ యువకుడు సహస్రాధిపతికి ఒక విషయం చెప్పాలనుకుంటున్నాడు, ఇతన్ని సహస్రాధిపతి దగ్గరికి తీసుకెళ్లు” అని చెప్పాడు. **18** దాంతో సైనికాధికారి ఆ యువకుణ్ణి సహస్రాధిపతి దగ్గరికి తీసుకెళ్లి ఇలా అన్నాడు: “చెరసాలలో ఉన్న పౌలు నన్ను పిలిచి, ఈ యువకుణ్ణి నీ దగ్గరికి తీసుకెళ్లమన్నాడు. ఇతను నీతో ఏదో చెప్పాలనుకుంటున్నాడు.” **19** సహస్రాధిపతి ఆ యువకుడి చెయ్యి పట్టుకొని పక్కకు తీసుకెళ్లి, “నువ్వు నాతో ఏమి చెప్పాలనుకుంటున్నావు?” అని అడిగాడు. **20** అప్పుడు ఆ యువకుడు ఇలా చెప్పాడు: “పౌలును ఇంకొన్ని ప్రశ్నలు అడగడం కోసం అన్నట్టు, అతన్ని రేపు మహాసభ దగ్గరికి తీసుకురమ్మని నిన్ను వేడుకోవాలని యూదులు ఒక నిర్ణయానికి వచ్చారు.[a] **21** వాళ్లు అడిగే దానికి నువ్వు ఒప్పుకోవద్దు. 40 కన్నా ఎక్కువ మంది పౌలు కోసం మాటువేసి ఉన్నారు. పౌలును చంపేంతవరకు తాము ఏమైనా తిన్నా, తాగినా తమ మీదికి శాపం రావాలని వాళ్లు ఒట్టు పెట్టుకున్నారు.[b] ఇప్పుడు వాళ్లు సిద్ధంగా ఉన్నారు, నీ అనుమతి కోసం ఎదురుచూస్తున్నారు.” **22** దాంతో సహస్రాధిపతి, “దీని గురించి నువ్వు నాతో చెప్పినట్టు ఎవరితో అనకు” అని ఆజ్ఞాపించి ఆ యువకుణ్ణి పంపించేశాడు.

**23** తర్వాత, సహస్రాధిపతి ఇద్దరు సైనికాధికారుల్ని పిలిపించి ఇలా చెప్పాడు: “రాత్రి దాదాపు తొమ్మిదింటికి* కైసరయ వరకు వెళ్లడానికి 200 మంది సైనికుల్ని, 70 మంది గుర్రపు రౌతుల్ని, 200 మంది ఈటెలు పట్టుకున్న సైనికుల్ని సిద్ధం చేయండి. **24** అలాగే అధిపతైన ఫేలిక్సు దగ్గరికి పౌలు క్షేమంగా చేరుకునేలా, అతన్ని తీసుకెళ్లడానికి గుర్రాల్ని కూడా సిద్ధం చేయండి.” **25** తర్వాత సహస్రాధిపతి ఇలా ఉత్తరం రాశాడు:

**26** “గౌరవనీయుడైన అధిపతి ఫేలిక్సుకు క్లౌదియ లూసియ రాస్తున్న ఉత్తరం: నీకు శుభాకాంక్షలు! **27** యూదులు ఈ వ్యక్తిని పట్టుకొని, చంపబోయారు. అయితే ఇతను ఒక రోమా పౌరుడని నాకు తెలిసింది.[c] కాబట్టి నేను నా సైనికులతో త్వరగా వెళ్లి ఇతన్ని కాపాడాను.[d] **28** వాళ్లు ఇతన్ని నిందించడానికి కారణం ఏమిటో తెలుసుకోవాలని, నేను ఇతన్ని వాళ్ల మహాసభకు[e] తీసుకెళ్లాను. **29** వాళ్లు తమ ధర్మశాస్త్రానికి సంబంధించిన విషయాల గురించి[f] ఇతన్ని నిందిస్తున్నారని నేను తెలుసుకున్నాను. అయితే మరణశిక్ష విధించడానికి గానీ, చెరసాలలో వేయడానికి గానీ సరిపోయే ఏ ఒక్క నేరం ఇతని మీద మోపబడలేదు. **30** కానీ వాళ్లు ఇతన్ని చంపడానికి కుట్ర చేస్తున్నారని నాకు తెలిసింది[g] కాబట్టి ఉన్నపళంగా ఇతన్ని నీ దగ్గరికి పంపిస్తున్నాను. ఇతని మీద ఏమైనా చెప్పాలంటే నీ ముందు

**23:23** *అక్ష., “మూడో గంట అప్పుడు.”

**23వ అధ్యా.**
a అపొ 18:9
b అపొ 27:23, 24; అపొ 28:23; అపొ 28:30, 31

**2వ వరుస**
a అపొ 23:15
b అపొ 23:12
c అపొ 16:37; అపొ 22:25
d అపొ 21:31-33
e అపొ 22:30
f అపొ 25:19
g అపొ 23:16

చెప్పమని ఇతన్ని నిందిస్తున్నవాళ్లను ఆదేశిం
చాను.”

**31** కాబట్టి సైనికులు తమకు ఇవ్వబడిన ఆదే
శాల ప్రకారం రాత్రిపూట పౌలును తీసు
కొని[a] అంతిపత్రికి చేరుకున్నారు. **32** తర్వాతి
రోజు గుర్రపురౌతులు పౌలుతోపాటు వెళ్లారు.
మిగతా సైనికులు, సైనికుల కోటకు తిరిగెళ్లారు.
**33** రౌతులు కైసరయలోకి ప్రవేశించి, అధిప
తికి ఆ ఉత్తరాన్ని అందజేశారు. వాళ్లు పౌలును
కూడా అతనికి అప్పగించారు. **34** అధిపతి ఆ
ఉత్తరం చదివి, పౌలు ఏ ప్రాంతానికి చెంది
నవాడో అడిగి, అతను కిలికియకు[b] చెందిన
వాడని తెలుసుకున్నాడు. **35** తర్వాత అతను
ఇలా అన్నాడు: “నిన్ను నిందిస్తున్నవాళ్లు వచ్చి
నప్పుడు[c] నీ విషయం గురించి పూర్తిగా
వింటాను.” పౌలును హేరోదు రాజభవనంలో*
కాపలావాళ్ల సంరక్షణలో ఉంచమని అతను
ఆజ్ఞాపించాడు.

**24** ఐదు రోజుల తర్వాత, ప్రధాన
యాజకుడు అననీయ[d] కొంతమంది
పెద్దలతో, తెర్తుల్లు అనే న్యాయవాదితో కలిసి
అధిపతి[e] దగ్గరికి వచ్చాడు. పౌలు మీద ఆరో
పణలు చేయడానికి వాళ్లు అక్కడికి వచ్చారు.
**2** తెర్తుల్లును మాట్లాడమని అన్నప్పుడు అతను
పౌలును నిందించడం మొదలుపెట్టి అధిపతి
ముందు ఇలా అన్నాడు:

“నీ వల్ల మేము ఎంతో శాంతిని అను
భవిస్తున్నామని, నీ ముందుచూపు వల్ల ఈ
ప్రజల్లో ఎన్నో సంస్కరణలు జరుగుతున్నా
యని మాకు తెలుసు. **3** గౌరవనీయుడివైన
ఫేలిక్సూ, ఈ విషయాల్ని మేము అన్ని సమ
యాల్లో ప్రతీ చోట ఎంతో కృతజ్ఞతా భావంతో
ఒప్పుకుంటున్నాం. **4** అయితే నీ సమయాన్ని
ఇంక వృథా చేయకుండా మా సంగతి గురించి
క్లుప్తంగా చెప్తాను, దయతో వినమని వేడుకుం
టున్నాను. **5** ఈ మనిషి ఒక చీడపురుగని,*[f]
భూమ్మీదున్న యూదులందరి మధ్య తిరుగు
బాట్లు లేవదీస్తున్నాడని[g] మేము గమనించాం.
ఇతను నజరేయులు అనే తెగకు[h] నాయకుడు.
**6** అంతేకాదు ఇతను ఆలయాన్ని అపవిత్రం
చేయడానికి కూడా ప్రయత్నించాడు, కాబట్టి
మేము ఇతన్ని పట్టుకున్నాం.[a] **7** *——
**8** నువ్వే స్వయంగా ఇతన్ని విచారిస్తే, మేము
ఇతని మీద చేసిన ఆరోపణలన్నీ నిజమని నీకు
తెలుస్తుంది.”

**9** అప్పుడు, యూదులు కూడా ఆ మాటలు
నిజమని పదేపదే చెప్తూ పౌలును నిందిం
చడం మొదలుపెట్టారు. **10** అధిపతి పౌలును
మాట్లాడమన్నట్టు సైగ చేయడంతో పౌలు ఇలా
అన్నాడు:

“నువ్వు ఎన్నో సంవత్సరాల నుండి ఈ ప్రజ
లకు న్యాయమూర్తిగా ఉన్నావని నాకు తెలుసు.
కాబట్టి నేను సంతోషంగా నా వాదన నీకు విని
పిస్తాను.[b] **11** ఆరాధించడానికి నేను యెరూ
షలేముకు వెళ్లి 12 రోజులు కూడా దాటలేదు.[c]
కావాలంటే ఈ విషయం గురించి నువ్వు అడిగి
తెలుసుకోవచ్చు. **12** నేను ఆలయంలో ఎవరి
తోనైనా వాదిస్తున్నట్టు లేదా సమాజమందిరాల్లో
గానీ, ఆ నగరంలో గానీ అల్లరిమూకను రేపు
తున్నట్టు వాళ్లు చూడలేదు. **13** అంతేకాదు,
ఇప్పుడు వాళ్లు నా మీద చేస్తున్న ఆరోపణల్ని నీ
ముందు రుజువు చేయలేరు. **14** అయితే ఒక
విషయాన్ని నీ దగ్గర ఒప్పుకుంటున్నాను. వీళ్లు
తెగ అని దేన్నైతే పిలుస్తున్నారో ఆ మార్గంలో
నడుస్తూ నేను నా పూర్వీకుల దేవునికి పవిత్ర
సేవ చేస్తున్నాను.[d] ధర్మశాస్త్రంలో, ప్రవక్తల
పుస్తకాల్లో రాసివున్న వాటన్నిటినీ[e] నేను నమ్ము
తాను. **15** అంతేకాదు నీతిమంతుల్ని, అనీతి
మంతుల్ని దేవుడు తిరిగి బ్రతికిస్తాడని*[f] వాళ్ల
లాగే నేనూ నమ్మకంతో ఎదురుచూస్తున్నాను.
**16** దానివల్లే నేను దేవుని ముందు, మనుషుల
ముందు మంచి* మనస్సాక్షిని కాపాడుకోవడా
నికి[g] ఎప్పుడూ కృషి చేస్తున్నాను. **17** చాలా
సంవత్సరాల తర్వాత నేను నా ప్రజల్లో కొంత
మందికి దానధర్మాలు[h] అందజేయడానికి, దేవు
నికి అర్పణలు అర్పించడానికి యెరూషలేముకు
వెళ్లాను. **18** అలా చేస్తున్నప్పుడు, నేను ఆచా
రబద్ధంగా శుద్ధి చేసుకొని ఆలయంలో ఉండగా

23:35 *లేదా “ప్రేతోర్యంలో.” 24:5 *లేదా “సమస్యలు సృష్టిస్తున్నాడని.” అక్ష., “తెగులని.”

24:7 *అనుబంధం A3 చూడండి. 24:15 *లేదా “పునరుత్థానం చేస్తాడని.” 24:16 *లేదా “మచ్చ లేని.”

**23వ అధ్యా.**
a అపొ 23:23, 24
b అపొ 21:39; అపొ 22:3
c అపొ 24:1

**24వ అధ్యా.**
d అపొ 23:2
e అపొ 23:26
f మత్త 5:11; అపొ 16:20, 21; అపొ 17:6, 7
g లూకా 23:1, 2
h మత్త 2:23; అపొ 28:22

**2వ వరుస**
a అపొ 21:27, 28
b ఫిలి 1:7
c అపొ 21:17, 26
d నిర్గ 3:15; అపొ 3:13; 2తి 1:3
e అపొ 28:23; రోమా 3:21
f యెష 26:19; మత్త 22:31, 32; లూకా 14:13, 14; లూకా 23:43; యోహా 5:28, 29; యోహా 11:25; హెబ్రీ 11:35; ప్రక 20:12
g అపొ 23:1; 1కొ 4:4; హెబ్రీ 13:18
h 2కొ 8:4

వాళ్లు నన్ను చూశారు.[a] అంతేగానీ, నా
దగ్గర గుంపులుగుంపులుగా ప్రజలు ఉండడం
గానీ, నేను అలజడి సృష్టించడం గానీ వాళ్లు
చూడలేదు. అయితే ఆసియా ప్రాంతం నుండి
వచ్చిన కొంతమంది యూదులు అక్కడ ఉన్నారు.
**19** వాళ్లు నిజంగా నా మీద ఏవైనా ఆరోపణలు
చేయాలనుకుంటే, నీ ముందుకు వచ్చి చేయాలి.[b]
**20** లేదా ఇక్కడున్న వాళ్లయినా సరే, నేను మహా
సభ ముందు నిలబడి ఉన్నప్పుడు నాలో ఏ
తప్పు కనిపించిందో చెప్పొచ్చు. **21** నేను వాళ్ల
మధ్య నిలబడి ఉన్నప్పుడు, 'నేను చనిపోయిన
వాళ్లు తిరిగి బ్రతుకుతారనే బోధను నమ్ముతాను,
అందుకే ఇప్పుడు నాకు తీర్పు జరుగుతోంది' అని
బిగ్గరగా అన్నాను. అది కాకుండా నేను ఏ తప్పు
యినా చేసుంటే వాళ్లు చెప్పొచ్చు."[c]

**22** అయితే, ప్రభువు మార్గం[d] గురించిన వాస్త
వాలు బాగా తెలిసిన ఫేలిక్సు తీర్పు వాయిదా
వేస్తూ, "సహస్రాధిపతి* లూసియ రాగానే ఈ
విషయంలో నిర్ణయం తీసుకుంటాను" అన్నాడు.
**23** తర్వాత, పౌలును కాపలాలో ఉంచమని,
అయితే అతనికి కొంత స్వేచ్ఛ ఇవ్వమని, అత
నివాళ్లు ఎవరైనా అతని అవసరాలు చూసుకో
వాలనుకుంటే అనుమతించమని సైనికాధికారికి
ఆదేశాలు ఇచ్చాడు.

**24** కొన్ని రోజుల తర్వాత ఫేలిక్సు తన భార్య
ద్రుసిల్లతో కలిసి వచ్చాడు, ఆమె యూదురాలు.
అప్పుడు ఫేలిక్సు పౌలును పిలిపించుకొని, క్రీస్తు
యేసు మీద విశ్వాసం గురించి పౌలు మాట్లా
డుతుంటే విన్నాడు.[e] **25** అయితే పౌలు నీతి
గురించి, ఆత్మనిగ్రహం గురించి, రాబోయే తీర్పు
గురించి[f] మాట్లాడినప్పుడు ఫేలిక్సు భయపడి
పోయి, "ఇప్పటికైతే వెళ్లు, నాకు అవకాశం దొరి
కినప్పుడు నిన్ను మళ్లీ పిలిపిస్తాను" అన్నాడు.
**26** అదే సమయంలో, పౌలు తనకు డబ్బు ఇస్తా
డని ఫేలిక్సు ఆశించాడు. అందుకే అతన్ని పదే
పదే పిలిపించుకొని మాట్లాడేవాడు. **27** రెండు
సంవత్సరాలు గడిచాక ఫేలిక్సు స్థానంలోకి
పోర్కియు ఫేస్తు వచ్చాడు. అయితే ఫేలిక్సు
యూదుల దగ్గర మంచిపేరు సంపాదించుకోవా
లనే కోరికతో[a] పౌలును చెరసాలలోనే ఉంచి
వెళ్లిపోయాడు.

# 25
కాబట్టి ఫేస్తు[b] ఆ ప్రాంతానికి వచ్చి
అధికారం చేపట్టిన మూడు రోజుల
తర్వాత కైసరయ నుండి యెరూషలేముకు
వెళ్లాడు. **2** అక్కడ ముఖ్య యాజకులు,
యూదుల్లో ప్రముఖులు పౌలు మీద తమ ఆరో
పణల గురించి ఫేస్తుకు చెప్పి[c] అతన్ని వేడుకో
వడం మొదలుపెట్టారు. **3** తమ మనవి అంగీ
కరించి పౌలును యెరూషలేముకు పంపించమని
అడిగారు. నిజానికి వాళ్లు పౌలు కోసం మాటు
వేసి అతన్ని దారిలోనే చంపేయాలని పథకం
వేస్తున్నారు.[d] **4** అయితే పౌలు కైసరయలోనే
ఉండాలని, త్వరలో తానే స్వయంగా అక్కడికి
వెళ్తున్నానని ఫేస్తు వాళ్లకు చెప్పాడు.
**5** తర్వాత అతను ఇలా అన్నాడు: "అతను
నిజంగా ఏదైనా తప్పు చేసివుంటే, మీలో
పలుకుబడి ఉన్నవాళ్లు నాతో పాటు వచ్చి అతని
మీద ఆరోపణలు చేయవచ్చు."[e]

**6** ఫేస్తు వాళ్ల మధ్య ఎనిమిది, పది రోజుల
కన్నా ఎక్కువ రోజులు గడపకుండానే కైసరయకు
వెళ్లాడు. తర్వాతి రోజు అతను న్యాయపీఠం మీద
కూర్చొని, పౌలును తన ముందుకు తీసుకురమ్మని
ఆజ్ఞాపించాడు. **7** పౌలు లోపలికి రాగానే,
యెరూషలేము నుండి వచ్చిన యూదులు అతని
చుట్టూ నిలబడి అతని మీద ఎన్నో తీవ్రమైన ఆరో
పణలు చేశారు. కానీ వాటిని రుజువు చేయలేక
పోయారు.[f]

**8** అయితే పౌలు తనను తాను సమర్థించు
కుంటూ, "యూదుల ధర్మశాస్త్రం విషయంలో
గానీ, ఆలయం విషయంలో గానీ, కైసరు విష
యంలో గానీ నేను ఏ పాపం చేయలేదు"[g]
అన్నాడు. **9** అయితే ఫేస్తు యూదుల దగ్గర
మంచిపేరు సంపాదించుకోవాలనే కోరికతో,[h]
"మనం యెరూషలేముకు వెళ్లడం, ఈ విషయాల
గురించి అక్కడ నా సమక్షంలో నీకు తీర్పు జర
గడం నీకు ఇష్టమేనా?" అని పౌలును అడి
గాడు. **10** కానీ పౌలు ఇలా అన్నాడు: "నేను
కైసరు న్యాయపీఠం ముందు నిలబడి ఉన్నాను,
నాకు తీర్పు జరగాల్సింది ఇక్కడే. నేను యూదుల
విషయంలో ఏ తప్పూ చేయలేదు. దీని గురించి
నీకు కూడా బాగా తెలుసు. **11** నేను నిజంగా

**24వ అధ్యా.**
a అపొ 21:24, 26
b అపొ 25:16
c అపొ 23:6
d అపొ 9:1, 2; అపొ 19:9
e మత్త 10:18
f అపొ 17:30, 31; 2కొ 5:10

**2వ వరుస**
a అపొ 25:9

**25వ అధ్యా.**
b అపొ 24:27
c అపొ 24:1
d అపొ 23:20, 21
e అపొ 25:16
f మత్త 5:11; లూకా 23:1, 2; అపొ 24:5
g అపొ 24:11, 12
h అపొ 24:27

**24:22** *ఇతని కింద 1,000 మంది సైనికులు ఉండే వాళ్లు.

దోషినైతే, మరణశిక్ష వేసేంత తప్పు ఏదైనా చేసి
ఉంటే[a] చనిపోవడానికి వెనుకాడను. కానీ
వాళ్లు నా మీద చేస్తున్న ఆరోపణలు నిజం కాక
పోతే, వాళ్ల దగ్గర మంచిపేరు సంపాదించుకో
వడం కోసం నన్ను వాళ్ల చేతికి అప్పగించే హక్కు
ఎవరికీ లేదు. నేను కైసరుకే విన్నవించుకుం
టాను!"[b] **12** ఫేస్తు తన సలహాదారులతో*
మాట్లాడిన తర్వాత, "కైసరుకు విన్నవించుకుం
టానని అన్నావు కదా, కైసరు దగ్గరికే వెళ్తావు"
అని చెప్పాడు.

**13** కొన్ని రోజుల తర్వాత అగ్రిప్ప రాజు,
బెర్నీకే కలిసి ఫేస్తును పలకరించడానికి అధి
కారిక సందర్శనం మీద కైసరయకు వచ్చారు.
**14** వాళ్లు అక్కడ చాలా రోజులు ఉండడంతో
ఫేస్తు పౌలు విషయాన్ని రాజు ముందు పెట్టి
ఇలా అన్నాడు:

"ఫేలిక్సు ఒక వ్యక్తిని చెరసాలలోనే వదిలి
వెళ్లిపోయాడు. **15** నేను యెరూషలేములో
ఉన్నప్పుడు ముఖ్య యాజకులు, యూదుల
పెద్దలు అతని గురించి నాకు చెప్పారు.[c] అతనికి
శిక్షపడేలా తీర్పు ఇవ్వమని వాళ్లు నన్ను అడి
గారు. **16** అయితే, తనను నిందించేవాళ్లతో
ముఖాముఖిగా మాట్లాడి, తన మీద చేసిన
ఫిర్యాదు విషయంలో తనను తాను సమర్థిం
చుకునే అవకాశం నిందితుడికి ఇవ్వకుండానే
ఇతరుల కోరిక ప్రకారం అతన్ని వాళ్లకు అప్ప
గించడం రోమీయుల పద్ధతి కాదని చెప్పాను.[d]
**17** కాబట్టి వాళ్లు ఇక్కడికి వచ్చినప్పుడు, నేను
ఆలస్యం చేయకుండా, ఆ తర్వాతి రోజే న్యాయ
పీఠం మీద కూర్చొని అతన్ని తీసుకురమ్మని ఆజ్ఞా
పించాను. **18** వాళ్లు లేచి మాట్లాడడం మొద
లుపెట్టినప్పుడు, వాళ్లు అతని మీద ఎలాంటి
చెడ్డ విషయాలు ఆరోపిస్తారని నేను అను
కున్నానో వాటిలో ఒక్కటి కూడా అతని మీద ఆరో
పించలేదు.[e] **19** వాళ్లకు తమ మతం గురించి,[f]
యేసు అనే వ్యక్తి గురించి కొన్ని గొడవలు ఉన్నా
యంతే. ఈ యేసు చనిపోయాడు, కానీ అతను
బ్రతికే ఉన్నాడని పౌలు గట్టిగా చెప్తూ ఉన్నాడు.[g]
**20** ఈ గొడవ ఎలా పరిష్కరించాలో నాకు అర్థం
కాలేదు. దాంతో యెరూషలేముకు వెళ్లడం, ఈ
విషయాల గురించి అక్కడ తీర్పు జరగడం అత
నికి ఇష్టమో కాదో అడిగాను.[a] **21** కానీ చక్ర
వర్తి* నిర్ణయం కోసం ఎదురుచూస్తున్న సమ
యంలో తనను కాపలాలో ఉంచమని పౌలు
విన్నవించుకున్నాడు.[b] కాబట్టి అతన్ని కైసరు దగ్గ
రికి పంపించేంత వరకు కాపలాలోనే ఉంచమని
నేను ఆజ్ఞాపించాను."

**22** అప్పుడు అగ్రిప్ప, "అతను ఏం చెప్తాడో
నాకూ వినాలని ఉంది"[c] అని ఫేస్తుతో అన్నాడు.
దానికి ఫేస్తు, "రేపు వినవచ్చు" అన్నాడు.
**23** తర్వాతి రోజు అగ్రిప్ప, బెర్నీకే సహ
స్రాధిపతులతో,* నగర ప్రముఖులతో కలిసి
ఎంతో ఆడంబరంగా సభా భవనంలోకి ప్రవేశిం
చారు. ఫేస్తు ఆజ్ఞాపించినప్పుడు, పౌలును
అక్కడికి తీసుకొచ్చారు. **24** అప్పుడు ఫేస్తు
ఇలా అన్నాడు: "అగ్రిప్ప రాజా, నువ్వూ ఇక్క
డున్న మీరంతా ఈ మనిషిని చూస్తున్నారు కదా.
యెరూషలేములో, అలాగే ఇక్కడా యూదులం
దరూ ఇతను ఇక ఏమాత్రం బ్రతకకూడదని
కేకలు వేస్తూ[d] ఇతని గురించి నాకు మనవి
చేశారు. **25** అయితే మరణశిక్ష వేసేంత తప్పు
ఏదీ ఇతను చేయలేదని నేను గ్రహించాను.[e]
కాబట్టి ఇతను చక్రవర్తికి* విన్నవించుకుంటానని
అన్నప్పుడు, ఇతన్ని చక్రవర్తి దగ్గరికి పంపించా
లని నిర్ణయించుకున్నాను. **26** అయితే ఇతని
గురించి చక్రవర్తికి* ఖచ్చితంగా రాయడానికి
నా దగ్గర ఏమీ లేదు. అందుకే, న్యాయ
విచారణ జరిగితే ఉత్తరంలో రాయడానికి నాకు
ఏదోకటి దొరుకుతుందనే ఉద్దేశంతో ఇతన్ని మీ
అందరి ముందుకు, ముఖ్యంగా అగ్రిప్ప రాజా, నీ
ముందుకు తీసుకొచ్చాను. **27** ఖైదీ మీదున్న
ఆరోపణలు ఏమిటో తెలపకుండానే అతన్ని
పంపించడం సమంజసం కాదని నాకు అని
పిస్తుంది."

# 26

అగ్రిప్ప[f] పౌలుతో, "నువ్వు నీ వాదన
వినిపించవచ్చు" అన్నాడు. అప్పుడు
పౌలు తన చెయ్యి చాపి, తన వాదన వినిపించడం
మొదలుపెట్టాడు:

25:12 *లేదా "సలహాదారుల సభతో."

25:21 *లేదా "ఔగుస్తు." ఇది రోమా చక్రవర్తికి ఉన్న బిరుదు, పేరు కాదు. 25:23 *వీళ్ల కింద 1,000 మంది సైనికులు ఉండేవాళ్లు. 25:25 *లేదా "ఔగుస్తుకు." ఇది రోమా చక్రవర్తికి ఉన్న బిరుదు, పేరు కాదు. 25:26 *అక్ష., "ప్రభువుకు."

**25వ అధ్యా.**
a అపొ 23:26, 29
b అపొ 28:17-19
c అపొ 25:2, 3
d అపొ 25:5
e అపొ 25:7
f అపొ 18:14, 15
అపొ 23:26, 29
g అపొ 22:6-8

**2వ వరుస**
a అపొ 25:9
b అపొ 25:11, 12
c అపొ 9:15
d అపొ 22:22
e అపొ 23:26, 29

**26వ అధ్యా.**
f అపొ 25:13

2 “అగ్రిప్ప రాజా, యూదులు ఏ విషయాల
గురించి నా మీద ఆరోపణలు చేస్తున్నారో[a]
వాటి గురించి ఈ రోజు నీ ముందు నా
వాదన వినిపించడం నాకు సంతోషంగా ఉంది.
3 ముఖ్యంగా, యూదుల ఆచారాల గురించి,
వాళ్ల మధ్య ఉన్న వివాదాల గురించి నీకు బాగా
తెలుసు కాబట్టి నీ ముందు మాట్లాడడం నాకు
సంతోషంగా ఉంది. నా వాదనను ఓపిగ్గా విన
మని నిన్ను వేడుకుంటున్నాను.

4 “నిజానికి చిన్నప్పటి నుండి నా ప్రజల
మధ్య ఉన్నప్పుడు, అలాగే యెరూషలేములో
ఉన్నప్పుడు నా జీవితం ఎలా ఉండేదో యూదు
లందరికీ బాగా తెలుసు.[b] 5 కాబట్టి నేను
చాలాకాలం నుండి వాళ్లకు తెలుసు. వాళ్లు కావా
లనుకుంటే, నేను పరిసయ్యుల తెగకు చెందిన
వాణ్ణని[c] నీ ముందు సాక్ష్యం చెప్పగలరు.
మిగతా యూదుల కన్నా ఈ తెగవాళ్లు చాలా
నిష్ఠగా ఉంటారని[d] నీకు తెలుసు. 6 అయితే,
దేవుడు మన పూర్వీకులకు చేసిన వాగ్దానం
నెరవేరడం కోసం నేను ఎదురుచూస్తున్నాను,[e]
అందుకే ఇప్పుడు నాకు విచారణ జరుగు
తోంది. 7 మన 12 గోత్రాలవాళ్లు ఎంతో
ఉత్సాహంగా రాత్రింబగళ్లు పవిత్రసేవ చేస్తూ ఆ
వాగ్దానం నెరవేరడం కోసమే ఎదురుచూస్తు
న్నారు. రాజా, నేను దానికోసం ఎదురుచూస్తు
న్నాను కాబట్టే యూదులు నా మీద ఆరోపణలు
చేస్తున్నారు.[f]

8 “దేవుడు చనిపోయినవాళ్లను బ్రతికిస్తాడనే
విషయం నమ్మశక్యం కాదని మీలో కొంతమం
దికి ఎందుకు అనిపిస్తోంది? 9 ఒకప్పుడు నేను
కూడా నజరేయుడైన యేసు పేరుకు వ్యతిరేకంగా
చాలా పనులు చేయాలని గట్టిగా నమ్మాను.
10 యెరూషలేములో నేను సరిగ్గా అదే చేశాను.
ముఖ్య యాజకుల దగ్గర పొందిన అధికా
రంతో[g] పవిత్రుల్లో చాలామందిని చెరసాలల్లో
వేశాను.[h] వాళ్లను చంపడానికి మద్దతు తెలిపాను.
11 అన్ని సమాజమందిరాల్లో, వాళ్లను అదేప
నిగా శిక్షిస్తూ తమ విశ్వాసం విడిచిపెట్టేలా వాళ్లను
బలవంతం చేయడానికి ప్రయత్నించాను. వాళ్ల
మీద నాకు చాలా కోపం ఉండేది కాబట్టి వాళ్లను
హింసించడానికి వేరే నగరాలకు కూడా వెళ్లాను.

12 “అలా ఒక సందర్భంలో, ముఖ్య
యాజకులు ఇచ్చిన అధికారంతో, వాళ్ల ఆజ్ఞ
మేరకు నేను దమస్కుకు ప్రయాణిస్తున్నాను.
13 రాజా, మధ్యాహ్నం అప్పుడు దారిలో
సూర్యకాంతి కన్నా గొప్ప వెలుగు ఆకాశం
నుండి నా చుట్టూ, నాతో ప్రయాణిస్తున్న వాళ్ల
చుట్టూ ప్రకాశించడం చూశాను.[a] 14 దాంతో
మేమంతా నేల మీద పడిపోయాం. అప్పుడు
ఒక స్వరం హీబ్రూ భాషలో, ‘సౌలా, సౌలా,
నన్నెందుకు హింసిస్తున్నావు? ముల్లుకర్రకు*
ఎదురుతన్నడం వల్ల నీకే హాని జరుగుతుంది’ అని
నాతో చెప్పడం విన్నాను. 15 అప్పుడు నేను,
‘ప్రభువా, నువ్వెవరు?’ అని అడిగాను. దానికి
ప్రభువు ఇలా అన్నాడు: ‘నేను నువ్వు హింసి
స్తున్న యేసును. 16 ఇప్పుడు నువ్వు లేచి నిల
బడు. నువ్వు చూసిన విషయాలకూ నేను నీకు
చూపించబోయే విషయాలకూ నిన్ను సాక్షిగా,
సేవకుడిగా ఎంచుకోవడానికే నేను నీకు కని
పించాను.[b] 17 ఈ ప్రజల నుండి, అలాగే
నేను నిన్ను ఎక్కడికైతే పంపించబోతున్నానో ఆ
దేశాల ప్రజల[c] నుండి నేను నిన్ను కాపాడ
తాను. 18 వాళ్ల కళ్లు తెరవడానికి,[d] వాళ్లను
చీకట్లో[e] నుండి వెలుగు[f] వైపుకు, సాతాను అధి
కారం[g] నుండి దేవుని అధికారం వైపుకు తిప్ప
డానికి నిన్ను వాళ్ల దగ్గరికి పంపిస్తున్నాను. దాని
వల్ల వాళ్లు పాపక్షమాపణను,[h] అలాగే నా
మీదున్న విశ్వాసం వల్ల పవిత్రపర్చబడిన వాళ్ల
మధ్య స్వాస్థ్యాన్ని పొందగలుగుతారు.’

19 “కాబట్టి అగ్రిప్ప రాజా, పరలోకం నుండి
వచ్చిన ఆ దర్శనానికి నేను అవిధేయత చూపించ
లేదు. 20 అయితే ముందుగా దమస్కులోని[i]
వాళ్లకు, తర్వాత యెరూషలేములో,[j] అలాగే
యూదయ దేశమంతటా ఉన్నవాళ్లకు, అన్యజను
లకు, ‘పశ్చాత్తాపపడండి, పశ్చాత్తాపానికి తగిన
పనులు చేస్తూ[k] దేవుని వైపుకు తిరగండి’ అనే
సందేశాన్ని ప్రకటిస్తూ వచ్చాను. 21 అందుకే
యూదులు ఆలయంలో నన్ను పట్టుకొని చంప
డానికి ప్రయత్నించారు.[l] 22 అయితే దేవు
డిచ్చిన సహాయంతో ఈ రోజు వరకు నేను
సామాన్యులకు, గొప్పవాళ్లకు ప్రకటిస్తున్నాను.

26:14 *పదకోశం చూడండి.

**26వ అధ్యా.**
a అపొ 24:5, 9
b గల 1:13, 14
c అపొ 23:6; ఫిలి 3:4, 5
d అపొ 22:3
e అపొ 24:15
f అపొ 24:20, 21
g అపొ 9:1, 2, 14
h యోహా 16:2; అపొ 8:3; 1కొ 15:9; గల 1:13; 1తి 1:13

**2వ వరుస**
a అపొ 9:3-5; అపొ 22:6-8
b అపొ 22:14, 15; గల 1:11, 12; 1తి 1:12
c అపొ 22:21; రోమా 11:13
d యెష 61:1
e కొలొ 1:13
f యోహా 8:12; 2కొ 4:6
g ఎఫె 2:1, 2
h 1యో 3:5
i అపొ 9:22
j అపొ 9:28
k మత్త 3:8
l అపొ 21:30, 31

ప్రవక్తలు, మోషే ఏమేం జరగబోతున్నాయని
రాశారో వాటిని మాత్రమే నేను ప్రకటిస్తున్నాను.[a]
**23** క్రీస్తు బాధలు పడతాడని,[b] చనిపోయిన
వాళ్లలో నుండి మొదట బ్రతికించబడిన* వ్యక్తిగా[c]
ఈ ప్రజలకు, అలాగే అన్యజనులకు వెలుగును
ప్రకటిస్తాడని[d] వాళ్లు రాశారు."

**24** పౌలు ఇలా తన వాదన వినిపిస్తు
న్నప్పుడు ఫేస్తు బిగ్గరగా, "పౌలూ! నీకు మతిపో
యింది. అతిగా చదువుకోవడం వల్ల నీకు పిచ్చి
పట్టింది!" అన్నాడు. **25** కానీ పౌలు ఇలా
అన్నాడు: "గౌరవనీయుడివైన ఫేస్తూ, నాకు పిచ్చి
పట్టలేదు. నేను సత్యమే చెప్తున్నాను, మంచి
వివేచనతో మాట్లాడుతున్నాను. **26** నిజానికి,
నేను ఎవరితోనైతే ఇంత స్వేచ్ఛగా మాట్లాడు
తున్నానో ఆ రాజుకు ఈ విషయాల గురించి
బాగా తెలుసు. వీటిలో ఏ ఒక్కటీ అతనికి తెలి
యనిది కాదని నా నమ్మకం. ఎందుకంటే వీటిలో
ఏదీ రహస్యంగా జరగలేదు.[e] **27** అగ్రిప్ప
రాజా, నువ్వు ప్రవక్తల్ని నమ్ముతావా? నమ్ము
తావని నాకు తెలుసు." **28** అయితే అగ్రిప్ప
పౌలుతో, "త్వరలోనే నువ్వు నన్ను క్రైస్తవుడిగా
మార్చేస్తావు" అన్నాడు. **29** దానికి పౌలు,
"త్వరగానైనా ఆలస్యంగానైనా నువ్వే కాదు, ఈ
రోజు నా మాటలు వింటున్న వాళ్లందరూ నాలాగే
అవ్వాలని, కానీ ఈ సంకెళ్లు మాత్రం ఉండకూడ
దని దేవునికి ప్రార్థిస్తున్నాను" అన్నాడు.

**30** అప్పుడు రాజు లేచి నిలబడ్డాడు. అలాగే
అధిపతి, బెర్నీకే, వాళ్లతోపాటు కూర్చొని ఉన్న
వాళ్లు కూడా లేచి నిలబడ్డారు. **31** అయితే,
వాళ్లు వెళ్లిపోతూ ఒకరితో ఒకరు, "ఇతను
మరణశిక్ష వేసేంత, చెరసాలలో వేసేంత తప్పేదీ
చేయట్లేదు"[f] అని మాట్లాడుకోవడం మొదలు
పెట్టారు. **32** తర్వాత అగ్రిప్ప ఫేస్తుతో ఇలా
అన్నాడు: "ఇతను కైసరుకు విన్నవించుకుంటా
నని[g] అనకపోయుంటే ఇతన్ని విడుదల చేయ
గలిగేవాళ్లం."

**27** మేము ఓడలో ఇటలీకి వెళ్లాలని నిర్ణ
యించారు[h] కాబట్టి వాళ్లు పౌలును,
ఇంకొంతమంది ఖైదీల్ని యూలికి అప్పగించారు.
అతను ఔగుస్తు* దళంలో ఒక సైనికాధికారి.
**2** మేము, అద్రముత్తియ నుండి ఆసియా ప్రాంత
తీరం పొడవునా ఉన్న ఓడరేవులకు వెళ్లే ఓడ
ఎక్కి ప్రయాణం మొదలుపెట్టాం. మాతోపాటు
అరిస్తార్కు[a] ఉన్నాడు. అతను మాసిదోని
యలోని థెస్సలొనీక నగరానికి చెందినవాడు.
**3** తర్వాతి రోజు మేము సీదోనుకు చేరు
కున్నాం. యూలి మానవత్వంతో పౌలు మీద
దయ చూపించి అతన్ని తన స్నేహితుల దగ్గరికి
వెళ్లనిచ్చాడు. దానివల్ల వాళ్లు పౌలుకు సహాయం
చేయగలిగారు.

**4** అక్కడి నుండి మేము ఓడ ఎక్కి బయల్దేరాం.
ఎదురుగాలి వీస్తుండడంతో మేము కుప్ర అనే
ద్వీపం చాటున ప్రయాణించాం. **5** తర్వాత
సముద్రం గుండా కిలికియ, పంఫూలియ
వెంబడి ప్రయాణిస్తూ లుకియలోని మూర దగ్గ
రున్న ఓడరేవులో దిగాం. **6** అక్కడ సైనికాధి
కారి, అలెక్సంద్రియ నుండి ఇటలీకి వెళ్తున్న ఒక
ఓడను చూసి మమ్మల్ని అందులోకి ఎక్కించాడు.
**7** తర్వాత మేము చాలా రోజులు ఓడలో నెమ్మ
దిగా ప్రయాణించి, కష్టం మీద క్నీదుకు వచ్చాం.
గాలి మమ్మల్ని నేరుగా ముందుకు వెళ్లనివ్వలేదు
కాబట్టి మేము క్రేతు చాటున సల్మోనేకు ఎదు
రుగా ప్రయాణించాం. **8** మేము కష్టం మీద
తీరం వెంబడి ప్రయాణిస్తూ మంచిరేవులు అనే
చోటికి వచ్చాం. అది లసైయ నగరానికి
దగ్గర్లో ఉంది.

**9** చాలా రోజులు గడిచాయి. ప్రాయశ్చిత్త
రోజు[b] ఉపవాసం కూడా అయిపోయింది. కాబట్టి
అప్పటికల్లా ప్రయాణం ప్రమాదకరంగా తయా
రైంది. దాంతో పౌలు వాళ్లకు ఇలా సలహా
ఇచ్చాడు: **10** "స్నేహితులారా, ఈ ప్రయాణం
వల్ల ఓడలో ఉన్న సరుకులకు, ఓడకు
మాత్రమే కాదు మన ప్రాణాలకు కూడా హాని,
గొప్ప నష్టం జరుగుతుందని నాకు అనిపిస్తుంది."
**11** కానీ సైనికాధికారి పౌలు చెప్పేది వినకుండా,
ఓడ నడిపే వ్యక్తి మాటను, ఓడ యజ
మాని మాటను విన్నాడు. **12** అయితే చలి
కాలంలో ఉండడానికి ఆ రేవు అనుకూలంగా
ఉండదు కాబట్టి అక్కడి నుండి బయల్దేరి ఎలా
గోలా ఫీనిక్సుకి వెళ్లగలిగితే చలికాలం అక్కడ
గడపవచ్చని చాలామంది సలహా ఇచ్చారు.

26వ అధ్యా.
a లూకా 24:27, 44; రోమా 3:21
b కీర్త 22:7; కీర్త 35:19; యెష 50:6; యెష 53:5
c కీర్త 16:10
d కీర్త 18:49; యెష 11:10; లూకా 2:30-32
e యోహా 18:20
f అపొ 23:26, 29; అపొ 25:24, 25
g అపొ 25:11, 12

27వ అధ్యా.
h అపొ 25:12

2వ వరుస
a అపొ 19:29; అపొ 20:4; కొలొ 4:10
b లేవీ 16:29, 30; లేవీ 23:27

26:23 *లేదా "పునరుత్థానం చేయబడిన." 27:1 *ఇది రోమా చక్రవర్తికి ఉన్న బిరుదు, పేరు కాదు.

ఫీనిక్సు క్రేతు ద్వీపంలో ఉన్న ఒక ఓడరేవు.
ఈ రేవులోకి ప్రవేశించడానికి ఈశాన్యం నుండి,
ఆగ్నేయం నుండి దారి ఉంది.

13 దక్షిణ దిక్కు నుండి గాలి మెల్లగా వీచే
సరికి వాళ్లు తమ గమ్యం చేరుకోగలమని
అనుకున్నారు. కాబట్టి వాళ్లు లంగరు పైకెత్తి
క్రేతు వెంబడి, తీరానికి దగ్గర్లో ప్రయాణించడం
మొదలుపెట్టారు. 14 అయితే ఎంతోసేపు కాక
ముందే, ఊరకులోను* అనే భయంకరమైన
గాలి వీచింది. 15 బలమైన గాలి ఓడ మీదికి
వీస్తుండడంతో గాలికి ఎదురుగా ఓడను నడ
పడం వీలుకాలేదు. దాంతో గాలి వీస్తున్న వైపు
మా ఓడను కొట్టుకొనిపోనిచ్చాం. 16 తర్వాత
మేము కౌద అనే చిన్న ద్వీపం చాటున
వేగంగా ప్రయాణించాం. అయినాసరే, ఓడ వెనక
భాగంలో ఉన్న పడవను* కాపాడుకోవడానికి
చాలా కష్టపడ్డాం. 17 అయితే దాన్ని ఓడ పైకి
ఎక్కించిన తర్వాత తాళ్లతో బిగించి కట్టారు. ఓడ
సూర్తిసు* అనే ఇసుక తిప్పల మీదికి దూసు
కెళ్తుందేమో అని భయపడి తెరచాప తాళ్లను
కొన్నిటిని లాగేసి ఓడను కొట్టుకొనిపోనిచ్చారు.
18 తుఫాను బలంగా కొడుతుండడంతో తర్వాతి
రోజు వాళ్లు ఓడను తేలిక చేయడానికి సరు
కుల్ని సముద్రంలో పడేయడం మొదలుపెట్టారు.
19 మూడో రోజు వాళ్లు ఓడ పరికరాల్ని తమ
చేతులారా సముద్రంలో పడేశారు.

20 చాలారోజుల పాటు సూర్యుడు గానీ
నక్షత్రాలు గానీ కనిపించలేదు. భయంకరమైన
తుఫాను ఓడను కొడుతుండడంతో చివరికి
మేము బ్రతికి బయటపడతామనే ఆశ సన్న
గిల్లడం మొదలైంది. 21 చాలా రోజులుగా
వాళ్లు ఆహారం ముట్టలేదు. అప్పుడు పౌలు వాళ్ల
మధ్య నిలబడి ఇలా అన్నాడు: "స్నేహితులారా,
మీరు నా సలహా విని క్రేతు నుండి బయల్దే
రకుండా ఉండుంటే ఈ హాని, ఈ నష్టం జరిగేవి
కావు.[a] 22 అయినాసరే, ధైర్యం తెచ్చుకోమని
మిమ్మల్ని వేడుకుంటున్నాను. ఎందుకంటే, మీలో
ఏ ఒక్కరూ చనిపోరు. ఓడ మాత్రం బద్దలౌతుంది.
23 నేను ఏ దేవుణ్ణి ఆరాధిస్తున్నానో, ఎవరికి
పవిత్రసేవ చేస్తున్నానో ఆ దేవుని దూత[a] నిన్న
రాత్రి నా పక్కన నిలబడి, 24 'పౌలూ, భయప
డకు. నువ్వు కైసరు ముందు నిలబడాలి.[b] ఇదిగో!
నీతోపాటు ప్రయాణిస్తున్నవాళ్ల ప్రాణాల్ని కూడా
దేవుడు దయతో కాపాడతాడు' అని చెప్పాడు.
25 కాబట్టి స్నేహితులారా, ధైర్యం తెచ్చుకోండి.
నాకు దేవుని మీద నమ్మకం ఉంది, ఆయన ఆ
దూత నాతో చెప్పినట్టే చేస్తాడు. 26 అయితే
మన ఓడ ఏదైనా ఒక ద్వీపానికి[c] తగిలి బద్ద
లవ్వాల్సి ఉంది."

27 మేము సముద్రం మీద 14 రోజులు
ఉన్నాం. మేము అద్రియ సముద్రం మీద గాలికి
అటూఇటూ కొట్టుకొనిపోతుండగా, అర్ధరాత్రి
వేళ ఓడ ఒక తీరానికి దగ్గరగా వెళ్తోందని నావి
కులకు అనిపించింది. 28 అక్కడ వాళ్లు లోతు
కొలిచినప్పుడు, దాదాపు 36 మీటర్లు* ఉంది.
కాబట్టి వాళ్లు ఇంకాస్త దూరం వెళ్లి కొలిచారు.
అక్కడ లోతు దాదాపు 27 మీటర్లు# ఉంది.
29 ఓడ వెళ్లి రాళ్లకు కొట్టుకుంటుందేమో అని
భయపడి వాళ్లు ఓడ వెనక భాగం నుండి నాలుగు
లంగర్లు వేశారు. తర్వాత, ఎప్పుడెప్పుడు తెల్లవా
రుతుందా అని ఎదురుచూశారు. 30 అయితే,
నావికులు ఓడ ముందు భాగం నుండి లంగర్లు
దింపుతున్నట్టు నటిస్తూ చిన్న పడవను సముద్రం
లోకి దించి పారిపోవడానికి ప్రయత్నిస్తుండ
డంతో 31 పౌలు సైనికాధికారితో, సైనికులతో
ఇలా అన్నాడు: "వీళ్లు ఓడలో ఉంటేనే తప్ప మీరు
ప్రాణాలతో బయటపడలేరు."[d] 32 దాంతో
సైనికులు ఆ చిన్న పడవ తాళ్లను కోసేసి దాన్ని
పడిపోనిచ్చారు.

33 తెల్లవారబోతున్నప్పుడు పౌలు వాళ్లం
దర్నీ కాస్త భోంచేయమని చెప్తూ ఇలా
అన్నాడు: "ఇప్పటికి 14 రోజుల నుండి
మీరు ఏమీ తినకుండా ఆందోళనగా ఎదురు
చూస్తున్నారు. 34 కాబట్టి కాస్త భోంచేయమని
మిమ్మల్ని వేడుకుంటున్నాను. ఇది మీ మంచి
కోసమే. ఎందుకంటే, మీలో ఎవరికీ ఏ హానీ

**27వ అధ్యా.**
a అపొ 27:9, 10

**2వ వరుస**
a అపొ 5:18, 19
హెబ్రీ 1:7, 14
b అపొ 23:11
అపొ 25:11, 12
c అపొ 28:1
d అపొ 27:22

**27:14** *అంటే, ఈశాన్య గాలి. **27:16** *ఇది ప్రాణాలు కాపాడడానికి ఉపయోగపడే చిన్న పడవ. **27:17** *పదకోశం చూడండి.

**27:28** *అక్ష., "20 ఫాథమ్‌లు." అనుబంధం B14 చూడండి. #అక్ష., "15 ఫాథమ్‌లు." అనుబంధం B14 చూడండి.

జరగదు.” **35** ఆ మాట అన్న తర్వాత అతను
ఒక రొట్టె తీసుకొని, వాళ్లందరి ముందు దేవునికి
కృతజ్ఞతలు చెప్పి, దాన్ని విరిచి, తినడం మొదలు
పెట్టాడు. **36** దాంతో వాళ్లంతా ధైర్యం తెచ్చు
కొని కాస్త భోంచేశారు. **37** ఓడలో మొత్తం
276 మందిమి ఉన్నాం. **38** వాళ్లు తృప్తిగా
భోంచేసిన తర్వాత, ఓడను తేలిక చేయడం
కోసం అందులో ఉన్న గోధుమల్ని సముద్రంలో
పడేశారు.[a]

**39** తెల్లవారినప్పుడు, అది ఏ ప్రాంతమో వాళ్లు
గుర్తుపట్టలేకపోయారు.[b] అయితే ఒక ఇసుక
తీరాన్ని చూసి సాధ్యమైతే ఓడను అక్కడికి చేర్చా
లని నిశ్చయించుకున్నారు. **40** కాబట్టి వాళ్లు
తాళ్లను కోసేసి లంగర్లను సముద్రంలో పడిపో
నిచ్చారు. అదే సమయంలో తెడ్ల కట్లు విప్పారు.
తర్వాత గాలి ఓడను తీరం వైపుకు నడిపిం
చేలా ఓడ ముందు భాగంలో ఉన్న తెరచాపను
పైకెత్తారు. **41** ఓడ రెండు ప్రవాహాలు కలి
సిన చోట ఉన్న పెద్ద ఇసుక దిబ్బలోకి దూసు
కెళ్లింది. దాంతో ఓడ ముందు భాగం అందులో
ఇరుక్కుపోయి కదల్లేకపోయింది. అయితే ఓడ
వెనక భాగం అలల తాకిడికి ముక్కలుముక్కలు
అయింది.[c] **42** కాబట్టి ఖైదీలెవ్వరూ ఈదు
కుంటూ పారిపోకూడదని సైనికులు వాళ్లను
చంపాలని నిర్ణయించుకున్నారు. **43** అయితే
సైనికాధికారి పౌలును క్షేమంగా తీసుకెళ్లాలని
నిశ్చయించుకున్నాడు కాబట్టి సైనికులు తాము
అనుకున్నట్టు చేయకుండా ఆపాడు. అతను,
ఈత వచ్చినవాళ్లను సముద్రంలోకి దూకి
ముందుగా ఒడ్డుకు చేరుకోమని ఆజ్ఞాపించాడు.
**44** తర్వాత మిగతావాళ్లు అక్కడికి వెళ్లాలని
చెప్పాడు. కొంతమంది చెక్క పలకల మీద, ఇంకొం
తమంది పగిలిన ఓడ ముక్కల మీద వెళ్లాలని
చెప్పాడు. అలా అందరూ క్షేమంగా ఒడ్డుకు చేరు
కున్నారు.[d]

**28** మేము క్షేమంగా తీరాన్ని చేరుకున్న
తర్వాత, ఆ ద్వీపం పేరు మెలితే[e] అని
తెలుసుకున్నాం. **2** ఆ ద్వీపవాసులు* మాన
వత్వంతో మా మీద ఎంతో దయ చూపించారు.
అప్పుడు వర్షం కురుస్తోంది, చలిగా ఉంది కాబట్టి
వాళ్లు మంట వెలిగించి, ప్రేమతో మమ్మల్నందర్నీ
చేర్చుకున్నారు. **3** అయితే పౌలు మోపెడు
కట్టెలు పోగేసి వాటిని ఆ మంటలో వేసి
నప్పుడు, ఆ సెగకు ఒక విషసర్పం బయటి
కొచ్చి అతని చేతిని కరిచి పట్టుకుంది. **4** ఆ
విషసర్పం పౌలు చేతికి వేలాడుతుండడం చూసి
ఆ ద్వీపవాసులు, “ఇతను ఖచ్చితంగా హంత
కుడు. సముద్రం నుండి తప్పించుకున్నా న్యాయం*
ఇతన్ని బ్రతకనివ్వలేదు” అని చెప్పుకున్నారు.
**5** అయితే పౌలు తన చేతిని విదిలించడంతో ఆ
విషసర్పం మంటల్లో పడింది. దాని కాటు
వల్ల అతనికి ఏ హానీ జరగలేదు. **6** వాళ్లు
మాత్రం అతని శరీరం వాచిపోతుందేమో,
అతను ఉన్నట్టుండి కిందపడి చనిపోతాడేమో
అని చూస్తూ ఉన్నారు. ఎంతసేపైనా అతనికి ఏ
హానీ జరగకపోవడంతో వాళ్లు తమ అభిప్రాయం
మార్చుకొని, అతనొక దేవుడు అనడం మొదలు
పెట్టారు.

**7** ఆ ద్వీప ప్రముఖుడు పొప్లికి ఆ చుట్టుపక్కల
కొన్ని భూములు ఉన్నాయి. అతను మమ్మల్ని
ఆహ్వానించి, మూడురోజుల పాటు మాకు
అతిథిమర్యాదలు చేశాడు. **8** అయితే పొప్లి
వాళ్ల నాన్న అనారోగ్యంతో మంచం మీద పడుకొని
ఉన్నాడు. అతను జ్వరంతో, జిగట విరేచనాలతో
బాధపడుతున్నాడు. పౌలు అతని దగ్గరికి వెళ్లి,
ప్రార్థించి, అతని మీద చేతులుంచి అతన్ని బాగు
చేశాడు.[a] **9** ఇది జరిగిన తర్వాత, ఆ
ద్వీపంలో అనారోగ్యంతో బాధపడుతున్న మిగతా
వాళ్లు కూడా పౌలు దగ్గరికి వచ్చి బాగయ్యారు.[b]
**10** అంతేకాదు ఆ ద్వీపవాసులు ఎన్నో బహు
మతులు ఇచ్చి మమ్మల్ని గౌరవించారు, మేము
ఓడలో బయల్దేరే సమయం వచ్చినప్పుడు మాకు
కావాల్సినవన్నీ తెచ్చి ఇచ్చారు.

**11** మూడు నెలల తర్వాత మేము “ద్యుపతి
కుమారులు” అనే చిహ్నం ఉన్న ఓడలో
బయల్దేరాం. ఆ ఓడ అలెక్సంద్రియ నుండి వచ్చి
చలికాలం అక్కడే ఉండిపోయింది. **12** మేము
సురకూసై ఓడరేవుకు చేరుకొని అక్కడ మూడు
రోజులు ఉన్నాం. **13** అక్కడి నుండి బయల్దేరి

**28:2** *లేదా “వేరే భాష మాట్లాడే ప్రజలు.”

**28:4** *గ్రీకులో డైకె. ఈ పదం న్యాయాన్ని అమలు చేసే దేవతను సూచిస్తుండవచ్చు.

**27వ అధ్యా.**
*a* యోనా 1:5
*b* అపొ 28:1
*c* అపొ 27:22; 2కొ 11:25
*d* అపొ 27:23, 24

**28వ అధ్యా.**
*e* అపొ 27:26

**2వ వరుస**
*a* లూకా 4:38, 39
*b* మత్త 10:8

రేగియుకు వచ్చాం. ఒక రోజు తర్వాత,
దక్షిణ గాలి వీచడంతో రెండో రోజు పొతియొ
లీకి చేరుకున్నాం. **14** అక్కడ మాకు సహో
దరులు కలిశారు. వాళ్లు ఒక వారం రోజులు
తమతో ఉండమని బ్రతిమాలడంతో ఏడు
రోజులు వాళ్లతోపాటు ఉండి ఆ తర్వాత రోముకు
బయల్దేరాం. **15** మేము రోముకు వస్తున్నా
మని అక్కడి సహోదరులు విన్నప్పుడు వాళ్లు
మమ్మల్ని కలుసుకోవడానికి త్రిసత్రముల దగ్గ
రికి వచ్చారు. కొంతమందైతే, అప్పీయాలోని సంత
వరకూ వచ్చారు. పౌలు వాళ్లను చూడగానే దేవు
నికి కృతజ్ఞతలు చెప్పి, ధైర్యం తెచ్చుకున్నాడు.[a]
**16** చివరికి మేము రోముకు వచ్చినప్పుడు, ఒక
సైనికుడి కాపలాలో పౌలు తన ఇంట్లో ఒంటరిగా
ఉండడానికి అనుమతి దొరికింది.

**17** అయితే మూడు రోజుల తర్వాత పౌలు
అక్కడి యూదుల్లో ప్రముఖుల్ని పిలిపిం
చాడు. వాళ్లు వచ్చినప్పుడు అతను వాళ్లతో
ఇలా అన్నాడు: "సహోదరులారా, మన ప్రజ
లకు గానీ, మన పూర్వీకుల ఆచారాలకు గానీ
వ్యతిరేకంగా నేనేమీ చేయకపోయినా,[b] నన్ను
యెరూషలేములో బంధించి రోమీయుల చేతికి
అప్పగించారు.[c] **18** నన్ను విచారణ చేసిన
తర్వాత,[d] మరణశిక్ష వేయడానికి ఏ కారణం లేక
పోవడంతో[e] వాళ్లు నన్ను విడుదల చేయాలని
అనుకున్నారు. **19** కానీ యూదులు అందుకు
ఒప్పుకోకపోయేసరికి, నేను కైసరుకు విన్నవిం
చుకుంటానని చెప్పాల్సి వచ్చింది.[f] అంతేగానీ
నా ప్రజల మీద ఆరోపణలు చేయాలనేది నా
ఉద్దేశం కాదు. **20** ఇందుకే మిమ్మల్ని చూడా
లని, మీతో మాట్లాడాలని వేడుకున్నాను. ఇశ్రా
యేలీయులు ఎవరి కోసం ఎదురుచూస్తున్నారో
ఆయన వల్లే నేను ఇలా సంకెళ్లతో బంధించ
బడి ఉన్నాను."[g] **21** అప్పుడు వాళ్లు పౌలుతో
ఇలా అన్నారు: "నీ గురించి యూదయ నుండి
మాకు ఉత్తరాలు అందలేదు. అక్కడి నుండి
వచ్చిన సహోదరుల్లో ఎవరూ నీ గురించి చెప్ప
లేదు, ఏమాత్రం చెడుగా మాట్లాడలేదు.
**22** అయితే నీ ఆలోచనలు ఏమిటో నీ నోటి
నుండే వినడం సరైనదని మాకు అనిపిస్తుంది.
ఎందుకంటే, నిజంగానే ప్రతీచోట ప్రజలు ఈ
తెగకు[a] వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని[b]
మాకు తెలుసు."

**23** వాళ్లు పౌలును కలవడానికి ఒక రోజును
అనుకున్నారు. ఆ రోజు అంతకుముందు కన్నా
ఎక్కువమంది పౌలు ఉంటున్న ఇంటికి వచ్చారు.
పౌలు ఉదయం నుండి సాయంత్రం వరకు
దేవుని రాజ్యం గురించి పూర్తిస్థాయిలో సాక్ష్య
మిస్తూ వాళ్లకు ప్రకటించాడు. అలా మోషే
ధర్మశాస్త్రంలో,[c] ప్రవక్తల పుస్తకాల్లో రాసివున్న
వాటిని[d] ఉపయోగిస్తూ యేసు గురించి వాళ్లను
ఒప్పించడానికి[e] ప్రయత్నించాడు. **24** పౌలు
చెప్పింది కొంతమంది నమ్మారు, ఇంకొంతమంది
నమ్మలేదు. **25** వాళ్లకు వేర్వేరు అభిప్రా
యాలు ఉండడంతో వాళ్లు అక్కడి నుండి వెళ్లి
పోవడం మొదలుపెట్టారు. అప్పుడు పౌలు ఇలా
అన్నాడు:

"పవిత్రశక్తి యెషయా ప్రవక్త ద్వారా మీ పూర్వీ
కులతో చెప్పిన ఈ మాట నిజమే: **26** 'ఈ
ప్రజల దగ్గరికి వెళ్లి ఇలా చెప్పు: "మీరు వినడం
వరకు వింటారు కానీ మీకు ఏమాత్రం అర్థం
కాదు, మీరు చూడడం వరకు చూస్తారు కానీ
మీకు ఏమీ కనిపించదు.[f] **27** ఈ ప్రజల
హృదయాలు మొద్దుబారిపోయాయి. వాళ్లు చెవు
లతో వింటారు కానీ స్పందించరు. వాళ్లు తమ
కళ్లు మూసుకున్నారు. వాళ్లు తమ కళ్లతో చూడ
డానికి, చెవులతో వినడానికి ఇష్టపడట్లేదు; తమ
హృదయాలతో అర్థంచేసుకొని నావైపుకు తిర
గడానికి నిరాకరిస్తున్నారు. నేను వాళ్లను బాగు
చేయకుండా ఉండాలని అలా చేస్తున్నారు." '[g]
**28** కాబట్టి, దేవుడు అనుగ్రహించే రక్షణ గురిం
చిన సందేశం అన్యజనుల దగ్గరికి పంపించబడిం
దని[h] మీరు తెలుసుకోవాలి. వాళ్లు తప్పకుండా
దాన్ని వింటారు."[i] **29** *——

**30** కాబట్టి పౌలు తన అద్దె ఇంట్లో నివ
సిస్తూ పూర్తిగా రెండు సంవత్సరాలు అక్కడే
ఉండిపోయాడు.[j] అతను తన దగ్గరికి వచ్చే వాళ్లం
దర్నీ సాదరంగా ఆహ్వానిస్తూ, **31** ఎలాంటి
ఆటంకం లేకుండా పూర్తి ధైర్యంతో దేవుని
రాజ్యం గురించి ప్రకటిస్తూ, ప్రభువైన యేసుక్రీస్తు
గురించి బోధిస్తూ ఉన్నాడు.[k]

**28వ అధ్యా.**
a 2కొ 1:3, 4
b అపొ 24:11, 12; అపొ 25:8
c అపొ 21:33
d అపొ 24:10
e అపొ 23:26, 29; అపొ 25:24, 25; అపొ 26:31, 32
f అపొ 25:11, 12
g అపొ 23:6; అపొ 26:6; ఎఫె 6:19, 20; 2తి 1:16

**2వ వరుస**
a అపొ 24:14
b లూకా 2:34; యోహా 15:19
c యోహా 5:46
d అపొ 26:22, 23
e అపొ 17:2, 3
f రోమా 11:8
g యెష 6:9, 10; మత్త 13:14, 15
h లూకా 3:4, 6; అపొ 13:45, 46; అపొ 22:21; రోమా 11:11
i కీర్త 67:2; కీర్త 98:3; యెష 11:10
j అపొ 28:16
k ఎఫె 6:19

28:29 *అనుబంధం A3 చూడండి.

# రోమీయులకు

## రాసిన ఉత్తరం

విషయసూచిక


1 శుభాకాంక్షలు (1-7)
రోముకు వెళ్లాలనే పౌలు కోరిక (8-15)
నీతిమంతుడు విశ్వాసం వల్ల జీవిస్తాడు (16, 17)
భక్తిహీనులు క్షమాపణకు అర్హులు కారు (18-32)
సృష్టిలో దేవుని లక్షణాలు కనిపిస్తున్నాయి (20)

2 యూదుల మీద, గ్రీకువాళ్ల మీద దేవుని తీర్పు (1-16)
మనస్సాక్షి ఎలా పనిచేస్తుంది (14, 15)
యూదులు, ధర్మశాస్త్రం (17-24)
హృదయ సంబంధమైన సున్నతి (25-29)

3 "దేవుడు మాత్రం సత్యవంతుడిగానే ఉంటాడు" (1-8)
యూదులు, గ్రీకువాళ్లు పాపం కింద ఉన్నారు (9-20)
విశ్వాసం వల్ల కలిగే నీతి (21-31)
దేవుని మహిమను ప్రతిబింబించలేక పోతున్నారు (23)

4 విశ్వాసం వల్ల అబ్రాహాము నీతిమంతునిగా తీర్పు తీర్చబడ్డాడు (1-12)
అబ్రాహాము విశ్వాసం చూపించే వాళ్లకు తండ్రి (11)
విశ్వాసం వల్ల పొందిన వాగ్దానం (13-25)

5 క్రీస్తు ద్వారా దేవునితో శాంతియుత సంబంధం (1-11)
ఆదాము ద్వారా మరణం, క్రీస్తు ద్వారా జీవం (12-21)
పాపం, మరణం అందరికీ వ్యాపించాయి (12)
ఒక్క నీతికార్యం (18)

6 బాప్తిస్మం తీసుకుని క్రీస్తుతో ఐక్యంగా ఉండడం ద్వారా కొత్త జీవితం (1-11)
పాపాన్ని మీ శరీరాల మీద రాజుగా ఏలనివ్వకండి (12-14)
పాపానికి దాసులుగా ఉన్నవాళ్లు దేవునికి దాసులుగా మారడం (15-23)
పాపం వల్ల వచ్చే జీతం మరణం; దేవుడు ఇచ్చే బహుమతి శాశ్వత జీవితం (23)

7 ధర్మశాస్త్రం నుండి కలిగే విడుదలను పోల్చడం (1-6)
ధర్మశాస్త్రం వల్ల పాపం అంటే ఏమిటో తెలిసింది (7-12)
పాపంతో పోరాటం (13-25)

8 పవిత్రశక్తి ద్వారా జీవం, విడుదల (1-11)
దేని ద్వారా దత్తత తీసుకోబడతామో ఆ పవిత్రశక్తే సాక్ష్యమిస్తుంది (12-17)
దేవుని పిల్లలు ఆస్వాదించే స్వాతంత్ర్యం కోసం సృష్టి ఎదురుచూస్తోంది (18-25)
'పవిత్రశక్తి మన తరఫున వేడుకుంటుంది' (26, 27)
దేవుడు ముందే నిర్ణయించడం (28-30)
దేవుని ప్రేమ ద్వారా విజయం సాధించడం (31-39)

9 ఇశ్రాయేలీయుల విషయంలో పౌలు దుఃఖం (1-5)
అబ్రాహాము నిజమైన సంతానం (6-13)
దేవుని ఎంపికను ప్రశ్నించలేం (14-26)
ఉగ్రతా పాత్రలు, కరుణా పాత్రలు (22, 23)
కేవలం కొంతమందే రక్షించబడతారు (27-29)
ఇశ్రాయేలీయులు తడబడ్డారు (30-33)

10 దేవుని నీతిని ఎలా పొందాలి (1-15)
బహిరంగంగా ప్రకటించడం (10)
యెహోవా పేరు ఉపయోగించి ప్రార్థిస్తే రక్షించబడతారు (13)
ప్రకటించేవాళ్ల అందమైన పాదాలు (15)
మంచివార్త తిరస్కరించబడింది (16-21)

11 ఇశ్రాయేలీయులు పూర్తిగా తిరస్కరించబడలేదు (1-16)
ఒలీవ చెట్టు ఉదాహరణ (17-32)
దేవుని తెలివి ఎంతో లోతైనది (33-36)

12 మీ శరీరాల్ని సజీవమైన బలిగా అప్పగించండి (1, 2)
వేర్వేరు వరాలున్నా శరీరం ఒక్కటే (3-8)
నిజ క్రైస్తవులు ఎలా జీవించాలనే దానిపై సలహాలు (9-21)
13 అధికారాలకు లోబడివుండడం (1-7)
పన్నులు కట్టడం (6, 7)
ప్రేమ చూపిస్తే ధర్మశాస్త్రాన్ని పాటించినట్టే (8-10)
పగటిపూట నడుచుకున్నట్టు నడుచుకోండి (11-14)
14 ఒకరికొకరు తీర్పు తీర్చుకోకండి (1-12)
వేరేవాళ్లను విశ్వాసంలో తడబడేలా చేయకండి (13-18)
శాంతి, ఐక్యతల కోసం కృషిచేయండి (19-23)
15 క్రీస్తులా ఒకరినొకరు స్వీకరించండి (1-13)
పౌలు అన్యజనులకు సేవకుడు (14-21)
పౌలు ప్రయాణ ప్రణాళికలు (22-33)
16 పౌలు ఫీబేను శిష్యురాలిగా పరిచయం చేయడం (1, 2)
రోములోని క్రైస్తవులకు శుభాకాంక్షలు (3-16)
విభజనల విషయంలో హెచ్చరిక (17-20)
పౌలు తోటి పనివాళ్ల శుభాకాంక్షలు (21-24)
ఇప్పుడు పవిత్ర రహస్యం బయల్పర్చబడింది (25-27)


**1** క్రీస్తుయేసు దాసుడినైన పౌలు అనే
నేను మీకు ఈ ఉత్తరం రాస్తున్నాను.
నేను అపొస్తలునిగా ఉండడానికి పిలవబడ్డాను,
దేవుని మంచివార్త ప్రకటించడానికి నియమించ
బడ్డాను.*[a] **2** ఆ మంచివార్తను దేవుడు తన
ప్రవక్తల ద్వారా ముందే పవిత్ర లేఖనాల్లో
వాగ్దానం చేశాడు. **3** అది ఆయన కుమారు
నికి సంబంధించిన మంచివార్త; ఆ కుమారుడు
దావీదు సంతానం*[b] నుండి వచ్చాడు, మనిషిగా
పుట్టాడు. **4** అయితే ఆయన మృతుల్లో నుండి
తిరిగి బ్రతికించబడినప్పుడు*[c] పవిత్రశక్తి బలం
ద్వారా ఆయన దేవుని కుమారుడని[d] తెలియ
జేయబడింది, ఆయనే మన ప్రభువైన యేసు
క్రీస్తు. **5** ఆయన నా* మీద అపారదయ
చూపించి నన్ను# అపొస్తలునిగా నియమిం
చాడు.[e] అన్నిదేశాల ప్రజలు విశ్వాసంతో విధే
యత చూపించాలని అలా చేశాడు.[f] దానివల్ల
ఆయన పేరుకు మహిమ వస్తుంది. **6** ఆ అన్ని
దేశాల ప్రజల్లో మీరు కూడా ఉన్నారు, మీరు
కూడా యేసుక్రీస్తు శిష్యులుగా ఉండడానికి పిల
వబడ్డారు. **7** పవిత్రులుగా ఉండడానికి పిల
వబడిన రోములోని దేవుని ప్రియమైన వాళ్లంద
రికీ నేను ఈ ఉత్తరం రాస్తున్నాను.
మన తండ్రైన దేవుడు, అలాగే ప్రభువైన యేసు
క్రీస్తు మీకు అపారదయను, శాంతిని అనుగ్ర
హించాలి.
**8** నేను ముందుగా యేసుక్రీస్తు ద్వారా
మీ అందరి విషయంలో నా దేవునికి కృత
జ్ఞతలు చెప్తున్నాను, ఎందుకంటే మీ విశ్వాసం
గురించి ప్రపంచమంతటా మాట్లాడుకుంటు
న్నారు. **9** నేను ఆయన కుమారుని గురించిన
మంచివార్తను తెలియజేయడం ద్వారా నిండు
హృదయంతో* దేవునికి పవిత్రసేవ చేస్తున్నాను.
నేను మానకుండా ఎప్పుడూ నా ప్రార్థనల్లో
మిమ్మల్ని గుర్తుచేసుకుంటున్నాను,[a] దీనికి ఆ
దేవుడే సాక్షి. **10** దేవునికి ఇష్టమైతే, కనీసం
ఇప్పుడైనా మీ దగ్గరికి వచ్చే అవకాశం నాకు
దొరకాలని ప్రార్థనల్లో ఆయన్ని వేడుకుంటు
న్నాను. **11** మిమ్మల్ని చూడాలని, మీరు స్థిర
పడేలా దేవునికి సంబంధించిన ఏదైనా వరాన్ని
మీతో పంచుకోవాలని నేను ఎంతో తపించిపో
తున్నాను; **12** మనం ఒకరి విశ్వాసం వల్ల
ఒకరం ప్రోత్సాహం పొందాలన్నదే[b] నా ఉద్దేశం.

**1వ అధ్యా.**
a అపొ 9:11, 15
b 2స 7:8, 12; లూకా 1:32; 2తి 2:8
c అపొ 13:33
d కీర్త 2:7; హెబ్రీ 1:5
e 1తి 2:7
f అపొ 15:14; గల 2:7

**2వ వరుస**
a 1థె 3:10; 2తి 1:3
b 1థె 5:11; హెబ్రీ 10:25

**1:1** *అక్ష., "ప్రత్యేకించబడ్డాను." **1:3** *అక్ష., "విత్తనం." **1:4** *లేదా "పునరుత్థానం చేయబడినప్పుడు." **1:5** *అక్ష., "మా." #అక్ష., "మమ్మల్ని."

**1:9** *పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి.

**13** అయితే సహోదరులారా, ఒక విషయం
మీకు తెలియాలని కోరుకుంటున్నాను. అదేమి
టంటే, నా ప్రకటనా పని వల్ల వేరే దేశాల్లో వచ్చి
నట్టే మీ దగ్గర కూడా మంచి ఫలితాలు రావడం
చూడాలనే ఉద్దేశంతో చాలాసార్లు మీ దగ్గరికి
రావాలనుకున్నాను. కానీ ప్రతీసారి ఏదో ఒకటి
నన్ను అడ్డగిస్తోంది. **14** నేను గ్రీకువాళ్లకు-
విదేశీయులకు,* తెలివిగలవాళ్లకు-తెలివిలేని
వాళ్లకు రుణపడివున్నాను. **15** అందుకే
రోములో ఉన్న మీకు కూడా మంచివార్త ప్రకటిం
చాలని ఎంతో కోరుకుంటున్నాను.[a] **16** మంచి
వార్త విషయంలో నేను సిగ్గుపడను;[b] నిజానికి
అది, విశ్వాసం ఉన్న ప్రతీ ఒక్కర్నీ,[c] ముందు
యూదుల్నీ,[d] తర్వాత గ్రీకువాళ్లను[e] రక్షించ
డానికి దేవుని శక్తిగా పనిచేస్తుంది. **17** ఎందు
కంటే మంచివార్త ద్వారా దేవుడు తన నీతిని
బయల్పరుస్తున్నాడని విశ్వాసం ఉన్నవాళ్లు
గుర్తిస్తారు, అది వాళ్ల విశ్వాసాన్ని బలపరు
స్తుంది.[f] "నీతిమంతుడు విశ్వాసం వల్ల జీవి
స్తాడు"[g] అని లేఖనాల్లో కూడా రాసివుంది.

**18** తమ అవినీతి పనులతో ప్రజలు సత్యం
తెలుసుకోకుండా అడ్డుకుంటున్న[h] భక్తిహీనుల
మీద, తన నీతి ప్రమాణాలు పాటించనివాళ్ల
మీద దేవుడు పరలోకం నుండి తన ఆగ్ర
హాన్ని[i] బయల్పరుస్తున్నాడు. **19** ఎందుకంటే
వాళ్లు తన గురించి తెలుసుకోవడానికి కావాల్సి
నన్ని రుజువుల్ని దేవుడు వాళ్లకు ఇచ్చాడు.[j]
**20** ఆయన అదృశ్య లక్షణాలు, అంటే ఆయన
శాశ్వత శక్తి,[k] దైవత్వం*[l] లోకం సృష్టించబడి
నప్పటి నుండి స్పష్టంగా కనిపిస్తున్నాయి; ఆయన
చేసినవాటిని గమనించడం ద్వారా ఆ లక్షణాల్ని
తెలుసుకోవచ్చు,[m] కాబట్టి వాళ్లకు సాకులు చెప్పే
అవకాశం లేదు. **21** వాళ్లకు దేవుడు తెలిసినా,
వాళ్లు ఆయన్ని దేవునిగా మహిమపర్చలేదు,
ఆయనకు కృతజ్ఞతలు తెలపలేదు. వాళ్ల మనసు
మూర్ఖమైనది, వాళ్ల తెలివిలేని హృదయాలు
చీకటిమయం అయిపోయాయి.[n] **22** వాళ్లు
తెలివిగల వాళ్లమని చెప్పుకుంటూ మూర్ఖు
లయ్యారు. **23** వాళ్లు అక్షయుడైన* దేవుణ్ణి
మహిమపర్చే బదులు నశించిపోయే మనుషుల,
పక్షుల, నాలుగు కాళ్ల జంతువుల, పాకే జీవుల*
విగ్రహాల్ని మహిమపర్చారు.[a]

**24** వాళ్లు తమ హృదయంలోని కోరికల
ప్రకారం జీవించాలనుకున్నారు కాబట్టి, అప
విత్రమైన పనులు చేస్తూ తమ సొంత శరీరాల్ని
అవమానపర్చుకునేలా దేవుడు వాళ్లను వదిలే
శాడు. **25** వాళ్లు దేవుని గురించిన సత్యాన్ని
కాకుండా అబద్ధాన్ని నమ్మారు; సృష్టికర్తకు
బదులు సృష్టిని పూజించారు, దానికి పవిత్ర
సేవ చేశారు. ఆ సృష్టికర్త నిరంతరం స్తుతించబడ
తాడు, ఆమేన్. **26** అందుకే దేవుడు వాళ్లను
నీచమైన లైంగిక వాంఛకు[b] అప్పగించాడు,
వాళ్లలో స్త్రీలు సహజమైన లైంగిక సంబం
ధాలు వదిలేసి అసహజమైన లైంగిక సంబంధాలు
పెట్టుకున్నారు;[c] **27** అలాగే పురుషులు సహ
జంగా స్త్రీలతో కలిగివుండాల్సిన లైంగిక సంబం
ధాలు వదిలేసి, ఒకరిపట్ల ఒకరు విపరీత
మైన కామంతో రగిలిపోయారు. పురుషులతో
పురుషులు[d] అసహ్యమైన పనులు చేస్తూ, తమ
తప్పుడు ప్రవర్తనకు తగిన శిక్షను* తామే పూర్తి
స్థాయిలో పొందుతున్నారు.[e]

**28** వాళ్లు దేవుని గురించి తెలుసుకోవా
ల్సిన* అవసరంలేదని అనుకున్నారు కాబట్టి,
చేయకూడని పనులు[f] చేసేలా దేవుడు
వాళ్లను భ్రష్ట మనసుకు అప్పగించాడు.
**29** వాళ్ల ఆలోచనలు అన్నిరకాల అవినీ
తితో,[g] దుష్టత్వంతో, అత్యాశతో,*[h] చెడుత
నంతో, విపరీతమైన ఈర్ష్యతో[i] నిండిపో
యాయి; అందుకే వాళ్లు హత్యలు[j] చేస్తారు,
గొడవలు పెట్టుకుంటారు, మోసాలు[k] చేస్తారు,
ఇతరులకు హాని చేయాలనుకుంటారు;[l] గుస
గుసలు# చెప్పుకుంటారు, **30** వెనక మాట్లా
డుకుంటారు,[m] దేవుణ్ణి ద్వేషిస్తారు, తలబిరు
సుగా ప్రవర్తిస్తారు, గర్వం చూపిస్తారు, గొప్పలు
చెప్పుకుంటారు, హాని తలపెట్టడానికి పన్నా
గాలు పన్నుతారు,* తల్లిదండ్రులకు లోబడరు,[n]

**1వ అధ్యా.**
a అపొ 19:21
b మార్కు 8:38; 2తి 1:8
c హెబ్రీ 11:6
d అపొ 3:25, 26
e అపొ 18:5, 6
f యోహా 3:36; రోమా 3:21, 22
g హబ 2:4; గల 3:11; హెబ్రీ 10:38
h రోమా 1:25
i రోమా 2:5; ఎఫె 5:6
j కీర్త 19:1; అపొ 14:17
k యిర్మీ 10:12
l కీర్త 103:19; యిర్మీ 10:10; ప్రక 15:3
m యెష 40:26; ప్రక 4:11
n ఆది 6:5

**2వ వరుస**
a యిర్మీ 2:11; అపొ 17:29
b గల 5:19; 1థె 4:4, 5
c యూదా 7
d ఆది 19:5; లేవీ 18:22; లేవీ 20:13; 1కొ 6:9, 10
e గల 6:7
f గల 5:19-21
g 1పే 4:3
h ద్వితీ 5:21
i తీతు 3:3
j 1యో 3:15
k 1పే 2:1
l ఎఫె 4:31
m 1పే 2:1
n ద్వితీ 21:18, 21

**1:14** *లేదా "గ్రీకువాళ్లు కానివాళ్లకు." **1:20** *లేదా "నిజంగా ఆయన దేవుడని." **1:23** *లేదా "నశించిపోని."

**1:23** *లేదా "సరీసృపాల." **1:27** *లేదా "ప్రతిఫలాన్ని." **1:28** *లేదా "సరైన జ్ఞానం సంపాదించాల్సిన." **1:29** *లేదా "దురాశతో." #లేదా "పుకార్లు." **1:30** *లేదా "కొత్తకొత్త మార్గాలు కనిపెడతారు."

**31** వాళ్లకు అవగాహన ఉండదు,[a] ఇచ్చిన
మాటకు* కట్టుబడి ఉండరు, ప్రేమానురా
గాలు చూపించరు, వాళ్లకు కరుణ ఉండదు.
**32** అలాంటి పనులు చేస్తూ ఉండేవాళ్లు మరణా
నికి అర్హులనే[b] దేవుని నీతి నియమం వాళ్లకు
చాలా బాగా తెలుసు. అయినా వాళ్లు అలాంటివి
చేస్తూనే ఉంటారు, పైగా అలాంటివి చేసేవాళ్లకు
తమ ఆమోదం తెలుపుతుంటారు.

**2** ఇతరులకు తీర్పు తీర్చే ఓ మనిషీ,
నిన్ను నువ్వు సమర్థించుకోలేవు. నువ్వు
ఎదుటి వ్యక్తికి తీర్పు తీర్చినప్పుడు, నువ్వు
దోషివని నీకు నువ్వే తీర్పు తీర్చుకుంటు
న్నావు. ఎందుకంటే నువ్వు వేటి విషయంలో
తీర్పు తీరుస్తున్నావో అవే పనులు నువ్వు
కూడా చేస్తున్నావు.[c] **2** అలవాటుగా అలాంటి
పనులు చేసేవాళ్లకు వ్యతిరేకంగా దేవుడు
తీర్చే తీర్పు సత్యానికి అనుగుణంగా ఉంటుందని
మనకు తెలుసు.

**3** కానీ ఓ మనిషీ, అలవాటుగా అలాంటివి
చేసేవాళ్లకు తీర్పు తీర్చే నువ్వు అవే పనులు
చేస్తూ దేవుని తీర్పును తప్పించుకుంటావని అను
కుంటున్నావా? **4** దేవుని గొప్ప దయను,[d]
సహనాన్ని,[e] ఓర్పును[f] చిన్నచూపు చూస్తావా?
ఆయన తన దయతో నిన్ను పశ్చాత్తాపం వైపు
నడిపించడానికి ప్రయత్నిస్తున్నాడని[g] నీకు
తెలీదా? **5** అయితే నీ మొండితనం వల్ల,
నువ్వు పశ్చాత్తాపం చూపించడానికి ఇష్టపడక
పోవడం వల్ల నీకోసం నువ్వే దేవుని ఆగ్రహాన్ని
మూటగట్టుకుంటున్నావు. దేవుడు తన నీతి
యుక్తమైన తీర్పును బయల్పర్చే రోజున ఆ ఆగ్ర
హాన్ని చూపిస్తాడు.[h] **6** దేవుడు ప్రతీ ఒక్కరికి
వాళ్లవాళ్ల పనులకు తగ్గట్టు ప్రతిఫలం ఇస్తాడు.[i]
**7** ఓర్పుగా మంచిపనులు చేస్తూ మహిమను,
ఘనతను, అక్షయతను*[j] పొందాలని ప్రయత్నిం
చేవాళ్లకు ఆయన శాశ్వత జీవితాన్ని ఇస్తాడు;
**8** అయితే గొడవలకు దిగే మనస్తత్వం ఉండి,
సత్యానికి లోబడకుండా అవినీతిగా నడుచుకు
నేవాళ్ల మీద ఆయన ఆగ్రహాన్ని, కోపాన్ని వెళ్ల
గక్కుతాడు.[k] **9** హానికరమైన పనులు చేసే
ప్రతీ ఒక్కరి మీదికి, ముందు యూదుల మీదికి,
తర్వాత గ్రీకువాళ్ల మీదికి ఆయన శ్రమలు,
బాధలు తీసుకొస్తాడు; **10** కానీ మంచి
పనులు చేసే ప్రతీ ఒక్కరికి, ముందు యూదు
లకు,[a] తర్వాత గ్రీకువాళ్లకు[b] మహిమ, ఘనత,
శాంతి అనుగ్రహిస్తాడు. **11** ఎందుకంటే దేవు
నికి పక్షపాతం లేదు.[c]

**12** ధర్మశాస్త్రం లేకుండా పాపం చేసిన వాళ్లం
దరూ ధర్మశాస్త్రం లేకుండానే నాశనమౌతారు;[d]
కానీ ధర్మశాస్త్రం కింద ఉండి పాపం చేసిన
వాళ్లందరూ ధర్మశాస్త్రం ప్రకారం తీర్పు పొందు
తారు.[e] **13** ధర్మశాస్త్రాన్ని వినేవాళ్లు దేవుని
దృష్టిలో నీతిమంతులు అవ్వరు గానీ, దాన్ని
పాటించేవాళ్లే నీతిమంతులుగా తీర్పుతీర్చబ
డతారు.[f] **14** ధర్మశాస్త్రంలేని అన్యజనులు[g]
స్వతహాగా ధర్మశాస్త్రంలోని పనులు చేసి
నప్పుడు, ధర్మశాస్త్రం లేకపోయినా వాళ్లకు
వాళ్లే ధర్మశాస్త్రంలా ఉన్నారు. **15** వాళ్లు తమ
పనుల ద్వారా, ధర్మశాస్త్రం తమ హృద
యాల్లో రాసివుందని చూపిస్తారు. వాళ్లతోపాటు
వాళ్ల మనస్సాక్షి కూడా, వాళ్లు చేసే పనులు
మంచివని గానీ చెడ్డవని గానీ సాక్ష్యం ఇస్తుంది.
అలా, ఫలానా విషయంలో వాళ్లు దోషులో
కాదో వాళ్ల ఆలోచనలే చెప్తాయి. **16** క్రీస్తు
యేసు ద్వారా దేవుడు మనుషుల రహస్యమైన
పనులకు తీర్పుతీర్చే రోజున ఆ విషయం బయ
టపడుతుంది.[h] నేను ప్రకటిస్తున్న మంచివార్తకు
అనుగుణంగా అది జరుగుతుంది.

**17** నువ్వు యూదుణ్ణని చెప్పుకుంటున్నావు,[i]
ధర్మశాస్త్రం మీద ఆధారపడుతున్నావు, దేవుని
విషయంలో గర్వపడుతున్నావు, **18** ఆయన
ఇష్టం ఏమిటో నీకు తెలుసు, ధర్మశాస్త్రం
లోని విషయాలు నేర్చుకోవడం* వల్ల ఏవి శ్రేష్ఠ
మైనవో గుర్తించగలుగుతున్నావు;[j] **19** నువ్వు
గుడ్డివాళ్లకు దారి చూపించేవాడిగా, చీకట్లో
ఉన్నవాళ్లకు వెలుగుగా, **20** తెలివితక్కువ
వాళ్లను సరిదిద్దేవాడిగా, పిల్లలకు* బోధకుడిగా,
ధర్మశాస్త్రంలోని జ్ఞానానికీ సత్యానికీ సంబంధిం

**1వ అధ్యా.**
a రోమా 1:21
b ప్రక 21:8

**2వ అధ్యా.**
c మత్త 7:5; రోమా 2:9
d రోమా 11:22; ఎఫె 1:7
e రోమా 3:25
f యెష 30:18
g 2పే 3:9
h 2థె 1:7, 8; ప్రక 6:16, 17; ప్రక 11:18
i కీర్త 62:12; సామె 24:12; మత్త 16:27
j 1కొ 15:53; ప్రక 20:6
k రోమా 1:18; కొలొ 3:6; హెబ్రీ 10:26, 27

**2వ వరుస**
a యోహా 4:22; అపొ 13:45, 46
b అపొ 15:14
c ద్వితీ 10:17; 2ది 19:7; అపొ 10:34, 35
d ఎఫె 2:12
e రోమా 3:19
f ద్వితీ 30:14; యోహ 20:11; యాకో 1:22
g కీర్త 147:19, 20
h యోహా 5:22; అపొ 10:42; 1పే 4:5
i రోమా 9:6
j ద్వితీ 4:8

**1:31** *లేదా “ఒప్పందాలకు.” **2:7** *లేదా “కుళ్లిపోయే అవకాశం లేని జీవాన్ని.”

**2:18** *లేదా “ఉపదేశించబడడం.” **2:20** *ఈ పదం జ్ఞానంలో, అవగాహనలో ఎదగాల్సిన వాళ్లను సూచిస్తుండవచ్చు.

చిన ప్రాథమిక విషయాలు* తెలిసిన
వాడిగా ఉన్నావని బలంగా నమ్ముతున్నావు.
**21** అలాంటిది, ఇతరులకు బోధించే నువ్వు,
నీకు నువ్వు బోధించుకోవా?[a] “దొంగతనం
చేయకూడదు”[b] అని ప్రకటించే నువ్వు దొంగ
తనం చేస్తావా? **22** “వ్యభిచారం చేయకూ
డదు”[c] అని చెప్పే నువ్వు వ్యభిచారం చేస్తావా?
విగ్రహాల్ని అసహ్యించుకునే నువ్వు గుళ్లను దోచు
కుంటావా? **23** ధర్మశాస్త్రం విషయంలో గర్వ
పడే నువ్వు ధర్మశాస్త్రాన్ని మీరి దేవుణ్ణి అవ
మానిస్తావా? **24** లేఖనాల్లో రాసివున్నట్టే, “మీ
వల్లే అన్యజనుల మధ్య దేవుని పేరు దూషించబ
డుతోంది.”[d]

**25** నిజానికి, ధర్మశాస్త్రాన్ని పాటిస్తేనే[e]
సున్నతివల్ల[f] నీకు ప్రయోజనం ఉంటుంది;
కానీ నువ్వు ధర్మశాస్త్రాన్ని మీరుతూ ఉంటే
నువ్వు సున్నతి చేయించుకున్నా, చేయించుకో
నట్టే లెక్క. **26** సున్నతి చేయించుకోని వ్యక్తి[g]
ధర్మశాస్త్రంలోని దేవుని నియమాల్ని పాటిస్తే,
అతను సున్నతి చేయించుకోకపోయినా, సున్నతి
చేయించుకున్నట్టే లెక్క, కాదంటారా?[h] **27** నీ
దగ్గర ధర్మశాస్త్రం ఉంది, నువ్వు సున్నతి చేయిం
చుకున్నావు, అయినా ధర్మశాస్త్రాన్ని మీరావు.
అలాంటి నీకు, సున్నతి చేయించుకోని వ్యక్తి
ధర్మశాస్త్రాన్ని పాటించడం ద్వారా తీర్పుతీ
రుస్తాడు. **28** యూదుణ్ణని చెప్పుకునే వ్యక్తి
అసలైన యూదుడు కాదు;[i] శరీర ప్రకారం
చేయించుకునే సున్నతి అసలైన సున్నతి కాదు.[j]
**29** హృదయంలో యూదునిగా ఉన్నవాడే అస
లైన యూదుడు;[k] అతని సున్నతి హృదయా
నికి సంబంధించినది.[l] ఆ సున్నతి పవిత్రశక్తి
ద్వారా జరుగుతుంది, ధర్మశాస్త్రం ద్వారా
కాదు.[m] అతన్ని మనుషులు కాదు, దేవుడే
మెచ్చుకుంటాడు.[n]

**3** అలాగైతే యూదునిగా ఉండడం వల్ల లాభం
ఏమిటి? సున్నతి చేయించుకోవడం వల్ల
ప్రయోజనం ఏమిటి? **2** ఏ రకంగా చూసినా
ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. మొట్టమొదటిది
ఏమిటంటే, దేవుని పవిత్ర సందేశాలు వాళ్లకు
ఇవ్వబడ్డాయి.[o] **3** మరైతే కొందరు యూదు
లకు విశ్వాసం లేనంత మాత్రాన, ప్రజలు ఇక
దేవుని మీద నమ్మకం పెట్టుకోలేరని దానర్థమా?
**4** కానేకాదు! ప్రతీ మనిషి అబద్ధాలకోరు అని
రుజువైనా,[a] దేవుడు మాత్రం సత్యవంతుడిగానే
ఉంటాడు.[b] ఎందుకంటే లేఖనాల్లో ఇలా రాసి
వుంది: “నీ మాటలు నువ్వు నీతిమంతుడివని
చూపిస్తాయి, విచారణలో నువ్వే గెలుస్తావు.”[c]
**5** మన అవినీతి దేవుని నీతిని గొప్పచేస్తుందని
అంటుంటారు, కానీ అది ఈ ప్రశ్నను లేవదీ
స్తుంది: దేవుడు తన ఆగ్రహం వ్యక్తం చేసిన
ప్పుడు అన్యాయస్థుడౌతాడా? (కొందరి ఆలోచన
అది.) **6** అది అసంభవం! ఒకవేళ ఆయన
అన్యాయస్థుడైతే, లోకానికి ఎలా తీర్పుతీ
రుస్తాడు?[d]

**7** నా అబద్ధం వల్ల దేవుని సత్యం ఇంకా
కొట్టొచ్చినట్టు కనిపించి ఆయనకు మహిమ వస్తే,
నేను పాపిగా ఎందుకు తీర్పు తీర్చబడుతున్నాను?
**8** మేము, “మంచి జరగడానికి చెడ్డపనులు
చేద్దాం పదండి” అని అంటున్నామని కొందరు
అబద్ధారోపణ చేస్తున్నారు. మేము నిజంగానే
అలా అనొచ్చు కదా, మరి ఎందుకు అనట్లేదు?
అలాంటివాళ్ల మీదికి వచ్చే తీర్పు న్యాయా
నికి అనుగుణంగా ఉంటుంది.[e]

**9** మరైతే మన ఆలోచన ఏమిటి? యూదు
లమైన మనం ఇతరుల కంటే మెరుగైన
స్థానంలో ఉన్నామా? లేనేలేము! ఎందుకంటే
యూదులు, గ్రీకువాళ్లు అందరూ పాపం కింద
ఉన్నారని మేము ఇంతకుముందే స్పష్టం చేశాం;[f]
**10** లేఖనాల్లో ఇలా రాసివుంది: “నీతిమంతుడు
అనేవాడే లేడు, కనీసం ఒక్కడు కూడా లేడు;[g]
**11** కాస్తయినా అవగాహన* ఉన్నవాడు ఒక్కడూ
లేడు; దేవుని కోసం వెతికేవాడు ఒక్కడూ
లేడు. **12** అందరూ దారితప్పారు, అందరూ
పనికిమాలినవాళ్లు అయ్యారు; దయ చూపిం
చేవాడే లేడు, కనీసం ఒక్కడు కూడా లేడు.”[h]
**13** “వాళ్ల గొంతు తెరిచివున్న సమాధి; వాళ్లు
తమ నాలుకలతో మోసం చేశారు.”[i] “వాళ్ల
పెదాల వెనక పాము విషం ఉంది.”[j]
**14** “వాళ్ల నోటి నిండా శాపనార్థాలే,
కఠినమైన మాటలే.”[k] **15** “వాళ్ల పాదాలు

**2వ అధ్యా.**
a మత్త 23:2, 3
b నిర్గ 20:15
c ద్వితీ 5:18
d యెష 52:5; యెహె 36:20
e 1కొ 7:19; గల 5:3
f ఆది 17:10
g ఎఫె 2:11
h రోమా 4:9, 10
i యోహా 8:39; ప్రక 2:9
j 1కొ 7:19
k రోమా 9:6
l యిర్మీ 4:4; అపొ 7:51; ఫిలి 3:3
m రోమా 7:6
n యోహా 5:44; 1కొ 4:5

**3వ అధ్యా.**
o ద్వితీ 4:8; కీర్త 147:19, 20; అపొ 7:38

**2వ వరుస**
a సం 23:19; కీర్త 116:11
b యెష 55:10, 11; యోహా 8:26; 2తి 2:13
c కీర్త 51:4
d కీర్త 9:8; కీర్త 96:13; కీర్త 98:9; అపొ 17:31
e హెబ్రీ 2:2, 3
f రోమా 3:23; గల 3:22
g సామె 20:9; ప్రస 7:20
h కీర్త 14:1-3
i కీర్త 5:9
j కీర్త 140:3
k కీర్త 10:7; యాకో 3:8, 9

2:20 *లేదా “సంబంధించిన నమూనా.”

3:11 *లేదా “లోతైన అవగాహన.”

రక్తం చిందించడానికి వేగంగా పరుగెత్తుతాయి."[a]
16 "వాళ్ల దారుల్లో నాశనం, దుఃఖం ఉన్నాయి;
17 శాంతి మార్గం వాళ్లకు తెలీదు."[b]
18 "వాళ్లకు దేవుడంటే భయమే లేదు."[c]

19 ధర్మశాస్త్రం చెప్పే విషయాలన్నీ దాని
కింద ఉన్నవాళ్లను ఉద్దేశించి చెప్పేవేనని మనకు
తెలుసు. దానివల్ల ప్రతీ ఒక్కరి నోరు మూత
పడుతుంది, లోకమంతా దేవుని ముందు
దోషి అవుతుంది.[d] 20 కాబట్టి ధర్మశాస్త్రాన్ని
పాటించడం వల్ల ఏ ఒక్కరూ దేవుని ఎదుట నీతి
మంతులని తీర్పు పొందరు.[e] ఎందుకంటే ధర్మ
శాస్త్రం వల్ల, పాపం అంటే ఏమిటో స్పష్టంగా
తెలుస్తుంది.[f]

21 అయితే ఇప్పుడు ధర్మశాస్త్రాన్ని పాటించ
కుండానే దేవుని దృష్టిలో నీతియుక్తమైన స్థానం
పొందవచ్చనే విషయం వెల్లడిచేయబడింది.*[g]
ఇదే విషయం ధర్మశాస్త్రంలో, అలాగే ప్రవక్తల
పుస్తకాల్లో కూడా రాసివుంది.[h] 22 అవును,
విశ్వాసంగల వాళ్లందరూ యేసుక్రీస్తు మీద
విశ్వాసం ఉంచడం ద్వారా దేవుని దృష్టిలో నీతి
యుక్తమైన స్థానం పొందవచ్చు. దేవుని దృష్టిలో
అందరూ ఒక్కటే. 23 అందరూ పాపం
చేశారు, దేవుని మహిమను ప్రతిబింబించలేకపో
తున్నారు.[i] 24 క్రీస్తుయేసు చెల్లించిన విమో
చన క్రయధనం*[j] వల్ల కలిగిన విడుదల
ద్వారా వాళ్లు నీతిమంతులుగా తీర్పు తీర్చబడు
తున్నారు. ఇది, దేవుడు తన అపారదయతో
ఇచ్చిన ఉచిత బహుమతి.[k] 25 క్రీస్తుయేసు
రక్తం మీద విశ్వాసం ఉంచడం ద్వారా[l] మను
షులు తనతో తిరిగి శాంతియుత సంబంధం నెల
కొల్పుకునేలా[m] దేవుడు ఆయన్ని ఒక బలిగా*
ఏర్పాటు చేశాడు. దేవుడు తన నీతిని కనబర్చ
డానికి అలా చేశాడు, ఎందుకంటే గతంలో ప్రజలు
చేసిన పాపాల్ని దేవుడు సహనంతో క్షమిస్తూ
వచ్చాడు. 26 ప్రస్తుత కాలంలో, అంటే యేసు
మీద విశ్వాసం[n] ఉంచే వ్యక్తిని నీతిమంతునిగా
తీర్పు తీర్చేటప్పుడు కూడా తన నీతిని కనబర్చా
లని[o] ఆయన అలా చేశాడు.

27 కాబట్టి, ఎవరైనా గొప్పలు చెప్పుకో
గలరా? లేదు, దానికి అవకాశమే లేదు. ఏ
నియమం వల్ల? ఒక వ్యక్తి చేసే పనులు ప్రాము
ఖ్యమని చెప్పే నియమం వల్లా?[a] కాదు, అత
నికి విశ్వాసం ఉండాలని చెప్పే నియమం వల్లే.
28 ఎందుకంటే, ధర్మశాస్త్రం చెప్తున్న పనులు
చేయడం వల్ల కాదుగానీ విశ్వాసం వల్లే ఒక వ్యక్తి
నీతిమంతునిగా తీర్పు తీర్చబడతాడనే ముగిం
పుకు మనం వచ్చాం.[b] 29 ఆయన యూదు
లకు మాత్రమే దేవుడా?[c] అన్యజనులకు దేవుడు
కాడా?[d] అవును, ఆయన అన్యజనులకు కూడా
దేవుడే.[e] 30 దేవుడు ఒక్కడే[f] కాబట్టి, సున్నతి
చేయించుకున్నవాళ్లను విశ్వాసం ఆధారంగా,
సున్నతి చేయించుకోనివాళ్లను వాళ్ల విశ్వాసం
ద్వారా నీతిమంతులుగా తీర్పు తీరుస్తాడు.[g]
31 అలాగైతే, మన విశ్వాసం ద్వారా ధర్మ
శాస్త్రాన్ని రద్దు చేస్తున్నామా? లేనేలేదు! బదు
లుగా, దాన్ని స్థిరపరుస్తున్నాం.[h]

4 అలాగైతే, మన పూర్వీకుడైన అబ్రా
హాముకు ఏమి దొరికిందని చెప్పాలి?
2 ఉదాహరణకు, అబ్రాహాము తాను చేసిన
పనుల వల్ల నీతిమంతునిగా తీర్పు తీర్చబడి
ఉంటే, అతనికి గొప్పలు చెప్పుకునే అవకాశం
ఉండేది, కానీ దేవుని ముందు కాదు. 3 లేఖనం
ఏమి చెప్తోంది? "అబ్రాహాము యెహోవా* మీద
విశ్వాసం ఉంచాడు, దానివల్ల దేవుడు అతన్ని
నీతిమంతునిగా ఎంచాడు."#[i] 4 పని చేసే
వ్యక్తికి ఇచ్చే జీతం బహుమతి* అవ్వదు, అది
అతని హక్కు అవుతుంది. 5 మరోవైపున, తన
సొంత పనుల మీద ఆధారపడకుండా, భక్తిహీ
నుణ్ణి నీతిమంతునిగా తీర్పుతీర్చే దేవుని మీద
విశ్వాసం ఉంచే వ్యక్తి, తన విశ్వాసం వల్ల
నీతిమంతునిగా ఎంచబడతాడు.[j] 6 ఒక వ్యక్తి
పనులు పూర్తిగా ధర్మశాస్త్రానికి అనుగుణంగా
లేకపోయినా దేవుడు అతన్ని నీతిమంతునిగా
ఎంచితే, అతని సంతోషం ఎలా ఉంటుందో
దావీదు కూడా చెప్పాడు: 7 "తమ అక్రమాలు,
పాపాలు క్షమించబడినవాళ్లు* సంతోషంగా

3వ అధ్యా.
a కీర్త 5:16
b యెష 59:7, 8
c కీర్త 36:1
d రోమా 5:13
గల 3:10
e గల 2:16
f రోమా 7:9, 13
గల 3:19
g రోమా 1:16, 17
h యెష 53:11
యిర్మీ 31:34
దాని 9:24
i ప్రస 7:20
j 1తి 2:5, 6
1పే 2:24
k రోమా 5:17
l లేవీ 17:11
అపొ 13:39
ఎఫె 1:7
m యెష 53:11
2కొ 5:19
1యో 2:1, 2
n 1కొ 1:30
1యో 1:9
o కీర్త 89:14

2వ వరుస
a అపొ 13:38, 39
ఎఫె 2:8, 9
b గల 2:15, 16
యాకో 2:24
c అపొ 17:26, 27
d అపొ 10:4
e యెష 54:5
రోమా 10:12
గల 3:14
f ద్వితీ 6:4
1కొ 8:6
ఎఫె 4:6
g 1కొ 7:18
గల 3:8
h మత్త 5:17
రోమా 8:3, 4
రోమా 13:10

4వ అధ్యా.
i ఆది 15:6
గల 3:6
యాకో 2:23
j గల 2:15, 16

3:21 *లేదా "ధర్మశాస్త్రం లేకుండానే దేవుని నీతి వెల్లడిచేయబడింది." 3:24 *పదకోశం చూడండి. 3:25 *లేదా "ప్రాయశ్చిత్త బలిగా."

4:3 *అనుబంధం A5 చూడండి. #లేదా "లెక్కించాడు." 4:4 *లేదా "అపారదయ చూపించడం." 4:7 *లేదా "కప్పబడినవాళ్లు."

ఉంటారు; **8** ఎవరి పాపాన్నైతే యెహోవా*
అస్సలు గుర్తుపెట్టుకోడో ఆ వ్యక్తి సంతోషంగా
ఉంటాడు."[a]

**9** ఈ సంతోషం కేవలం సున్నతి చేయించు
కున్నవాళ్లకు మాత్రమే కలుగుతుందా, లేక
సున్నతి చేయించుకోనివాళ్లకు కూడానా?[b]
"అబ్రాహాము చూపించిన విశ్వాసం వల్లే దేవుడు
అతన్ని నీతిమంతునిగా ఎంచాడు"[c] అని మనం
ముందే అనుకున్నాం. **10** దేవుడు అతన్ని
ఎప్పుడు నీతిమంతునిగా ఎంచాడు? సున్నతి
చేయించుకున్న తర్వాతనా? చేయించుకోక
ముందా? దేవుడు అతన్ని నీతిమంతునిగా ఎంచే
సమయానికి అతను ఇంకా సున్నతి చేయించు
కోని స్థితిలోనే ఉన్నాడు. **11** అయితే దేవుడు
అతన్ని సున్నతి చేయించుకోమన్నాడు. సున్నతి
చేయించుకోని స్థితిలో ఉన్నప్పుడు అతను చూపిం
చిన విశ్వాసాన్ని బట్టి దేవుడు అతన్ని నీతి
మంతునిగా ఎంచాడనడానికి సున్నతి గుర్తుగా*
ఉంది.[d] అలా అబ్రాహాము, సున్నతి చేయించు
కోని స్థితిలో విశ్వాసం చూపించే వాళ్లందరికీ
తండ్రి అయ్యాడు;[e] దేవుడు వాళ్లను కూడా నీతి
మంతులుగా ఎంచుతాడు; **12** అంతేకాదు,
అబ్రాహాము సున్నతి చేయించుకున్నవాళ్లకు
కూడా తండ్రి అయ్యాడు; సున్నతి ఆచారాన్ని
పాటించేవాళ్లకు మాత్రమే కాదు, సున్నతి చేయిం
చుకోని స్థితిలో ఉన్నప్పుడు మన తండ్రి అబ్రా
హాము[f] చూపించిన విశ్వాసపు అడుగుజాడల్లో
సక్రమంగా నడిచేవాళ్లకు కూడా అతను తండ్రి
అయ్యాడు.

**13** అబ్రాహాము ఒక లోకానికి* వారసుడు
అవుతాడనే వాగ్దానాన్ని అతను గానీ అతని
సంతానం# గానీ ధర్మశాస్త్రాన్ని పాటించడం వల్ల
పొందలేదు.[g] కానీ, అబ్రాహాము విశ్వాసాన్ని
బట్టి[h] దేవుడు అతన్ని నీతిమంతునిగా ఎంచడం
వల్లే ఆ వాగ్దానాన్ని పొందాడు. **14** ధర్మ
శాస్త్రాన్ని పాటించేవాళ్లు వారసులైతే, విశ్వాసం
వృథా అవుతుంది, వాగ్దానం రద్దౌతుంది.
**15** వాస్తవానికి, ధర్మశాస్త్రం ఒక వ్యక్తిని దేవుని
ఆగ్రహానికి గురిచేస్తుంది.[a] అయితే ధర్మశాస్త్రం
లేని చోట దాన్ని అతిక్రమించడం అనేది కూడా
ఉండదు.[b]

**16** అబ్రాహాము తన విశ్వాసం కారణంగా
వాగ్దానాన్ని పొందాడు, అది దేవుని అపార
దయకు[c] రుజువు. కాబట్టి అబ్రాహాము
సంతానం#[d] కూడా ఆ వాగ్దానాన్ని పొందింది. ధర్మ
శాస్త్రాన్ని పాటించినవాళ్లు మాత్రమే కాకుండా,
మనందరికీ తండ్రైన[e] అబ్రాహాము చూపించిన
లాంటి విశ్వాసం చూపించినవాళ్లు కూడా ఆ
వాగ్దానాన్ని పొందారు. **17** (లేఖనాల్లో కూడా
ఇలా రాసివుంది: "నిన్ను అనేక దేశాల ప్రజ
లకు తండ్రిగా నియమించాను.")[f] చనిపోయిన
వాళ్లను బ్రతికించే దేవుని మీద, ఇంకా నెరవే
రనివి ఇప్పటికే నెరవేరినట్టు మాట్లాడే* దేవుని
మీద అబ్రాహాము విశ్వాసం ఉంచాడు, ఆయన
నుండి ఆ వాగ్దానాన్ని పొందాడు. **18** నిరీక్షిం
చడానికి ఆధారం లేకపోయినా, అతను నిరీక్షిం
చాడు; "నీ సంతానం# కూడా అంతమంది అవు
తారు"[g] అని చెప్పబడిన మాటకు అనుగుణంగా
తాను అనేక దేశాల ప్రజలకు తండ్రి అవుతానని
అతను విశ్వసించాడు. **19** అతని విశ్వాసం
బలహీనపడలేదు కానీ, అతను (దాదాపు
100 ఏళ్ల వయసులో ఉన్నందువల్ల)[h] చనిపో
యినట్టుగా ఉన్న తన శరీరం గురించి, పిల్లల్ని
కనే స్థితిలో లేని శారా[i] గురించి ఆలోచిం
చాడు. **20** అయినా దేవుని వాగ్దానం ఉన్నందు
వల్ల అతను విశ్వాసం కోల్పోలేదు; తన విశ్వాసం
వల్ల శక్తిమంతుడయ్యాడు, దేవుణ్ణి మహిమ
పర్చాడు, **21** చేసిన వాగ్దానాన్ని నెరవేర్చే
సామర్థ్యం కూడా దేవునికి ఉందని అబ్రాహాము
పూర్తిగా నమ్మాడు.[j] **22** "దానివల్ల దేవుడు
అతన్ని నీతిమంతునిగా ఎంచాడు."[k]

**23** "దానివల్ల దేవుడు అతన్ని నీతిమంతు
నిగా ఎంచాడు" అనే మాట కేవలం అతని కోసం
మాత్రమే రాయబడలేదు.[l] **24** కానీ, దేవుడు
నీతిమంతులుగా ఎంచబోతున్న మన కోసం
కూడా రాయబడింది. ఎందుకంటే మన ప్రభు
వైన యేసును మృతుల్లో నుండి బ్రతికించిన

---

**4:8** *అనుబంధం A5 చూడండి. **4:11** *లేదా "ముద్రగా; హామీగా." **4:13** *లేదా "కొత్త లోకానికి." **4:13, 16, 18** #అక్ష., "విత్తనం."

**4:17** *లేదా "లేనివాటిని ఉన్నట్టుగా పిలిచే" అయ్యుంటుంది.

---

**4వ అధ్యా.**
a కీర్త 32:1, 2
b రోమా 3:30
c రోమా 4:3
d ఆది 17:1, 2, 11
e రోమా 4:16 గల 3:7
f గల 3:29
g ఆది 12:1-3 ఆది 17:5, 6 ఆది 22:17, 18
h హెబ్రీ 11:8

**2వ వరుస**
a రోమా 3:20 రోమా 5:20 2కొ 3:7
b రోమా 5:13
c రోమా 3:24
d రోమా 9:8 గల 3:29
e రోమా 4:11
f ఆది 17:5
g ఆది 15:5 హెబ్రీ 11:17, 18
h ఆది 17:17
i ఆది 18:11 హెబ్రీ 11:11, 12
j హెబ్రీ 11:19
k ఆది 15:6 యాకో 2:23
l రోమా 15:4

దేవుని మీద మనం నమ్మకం ఉంచుతున్నాం.[a]
**25** యేసు మన పాపాల కోసం మరణానికి అప్ప
గించబడ్డాడు,[b] మనం నీతిమంతులుగా తీర్పు
తీర్చబడేందుకు[c] బ్రతికించబడ్డాడు.

**5** విశ్వాసం వల్ల మనం నీతిమంతులుగా
తీర్పుతీర్చబడ్డాం[d] కాబట్టి మన ప్రభువైన
యేసుక్రీస్తు ద్వారా దేవునితో శాంతియుత సంబం
ధాన్ని ఆస్వాదిద్దాం.*[e] **2** మనం యేసుక్రీస్తు
మీద విశ్వాసం ఉంచడం వల్ల, దేవుని అపార
దయను పొందడానికి మనకు మార్గం తెరుచు
కుంది, ఆ అపారదయను మనం ఇప్పుడు పొందు
తున్నాం.[f] అలాగే దేవుని మహిమను పొందే
నిరీక్షణ మనకు ఉంది కాబట్టి మనం సంతో
షిద్దాం.* **3** అంతేకాదు, శ్రమలు వచ్చినప్పుడు
కూడా మనం ఆనందిద్దాం.*[g] ఎందుకంటే శ్రమలు
సహనాన్ని పుట్టిస్తాయని, **4** సహనం దేవుని
అనుగ్రహాన్ని తెస్తుందని,[h] దేవుని అనుగ్రహం
నిరీక్షణను కలిగిస్తుందని[i] మనకు తెలుసు.
**5** ఆ నిరీక్షణ మనల్ని నిరాశపర్చదని[j] కూడా
మనకు తెలుసు; ఎందుకంటే మనకు ఇవ్వబ
డిన పవిత్రశక్తి ద్వారా దేవుని ప్రేమ మన హృద
యాల్లో నింపబడింది.[k]

**6** నిజానికి మనం ఇంకా బలహీనులుగా
ఉన్నప్పుడే,[l] నిర్ణయించబడిన సమయంలో క్రీస్తు
భక్తిహీనుల కోసం చనిపోయాడు. **7** నీతిమం
తుడి కోసం ఒకరు చనిపోవడం అరుదు;
బహుశా మంచివాడి కోసమైతే ఎవరైనా చనిపో
వడానికి సిద్ధపడతారేమో. **8** అయితే దేవుడు
మనపట్ల తనకున్న ప్రేమను చూపిస్తున్నాడు.
ఎలాగంటే మనం ఇంకా పాపులుగా ఉన్నప్పుడే
క్రీస్తు మనకోసం చనిపోయాడు.[m] **9** ఇప్పుడు
మనం ఆయన రక్తం ద్వారా నీతిమంతులుగా
తీర్పుతీర్చబడ్డాం[n] కాబట్టి ఆయన ద్వారా మనం
దేవుని ఆగ్రహాన్ని తప్పించుకుంటామని మరింత
బలంగా నమ్మవచ్చు. **10** మనం శత్రువులుగా
ఉన్నప్పుడే దేవుని కుమారుడి మరణం ద్వారా
దేవునితో శాంతియుత సంబంధాన్ని తిరిగి నెల
కొల్పుకున్నాం.[a] అలాంటిది, క్రీస్తు సజీవంగా
ఉన్నాడు కాబట్టి ఇప్పుడు దేవునితో శాంతి
యుత సంబంధాన్ని తిరిగి నెలకొల్పుకున్న మనం
రక్షణ పొందుతామని ఇంకెంత బలంగా నమ్మ
వచ్చు. **11** అంతేకాదు, మన ప్రభువైన యేసు
క్రీస్తు ద్వారా మనం దేవుని విషయంలో సంతో
షిస్తున్నాం; ఆయన ద్వారానే ఇప్పుడు మనం
దేవునితో శాంతియుత సంబంధాన్ని తిరిగి నెల
కొల్పుకున్నాం.[b]

**12** ఒక మనిషి ద్వారా పాపం, పాపం
ద్వారా మరణం లోకంలోకి ప్రవేశించాయి.[c]
అదేవిధంగా, అందరూ పాపం చేశారు కాబట్టి
మరణం అందరికీ వ్యాపించింది.[d] **13** ధర్మ
శాస్త్రం రాకముందే పాపం లోకంలో ఉంది, కానీ
ధర్మశాస్త్రం లేనప్పుడు ఎవ్వరి మీదా పాపం
మోపబడదు.[e] **14** అయినా, ఆదాము దగ్గర
నుండి మోషే వరకు పాపం రాజుగా ఏలింది.
ఆదాములా పాపం చేయనివాళ్ల మీద కూడా
అలాగే ఏలింది. ఆదాము కొన్ని విషయాల్లో
రాబోయే వ్యక్తిలా ఉన్నాడు.[f]

**15** అయితే దేవుని బహుమతి వల్ల వచ్చే
ఫలితం ఆ పాపంవల్ల వచ్చిన ఫలితంలా
లేదు. ఒక్క మనిషి చేసిన పాపంవల్ల అనేక
మంది చనిపోయారు. కానీ దేవుడు ఇచ్చే
ఉచిత బహుమతి వల్ల, ఆయన అపారదయ
వల్ల, యేసుక్రీస్తు అపారదయ వల్ల అనేకమంది
ఇంకెంతగా సాటిలేని ప్రయోజనాలు పొందు
తున్నారు![g] **16** అంతేకాదు, ఉచిత బహుమతి
వల్ల వచ్చిన ప్రయోజనాలు, ఒక్క మనిషి చేసిన
పాపంవల్ల వచ్చిన పర్యవసానాల్లా లేవు.[h] ఎందు
కంటే ఒక్క పాపం తర్వాత వచ్చిన తీర్పు వల్ల
మనుషులు దోషులు అయ్యారు,[i] కానీ ఎన్నో
పాపాల తర్వాత వచ్చిన బహుమతి వల్ల
మనుషులు నీతిమంతులుగా తీర్పు తీర్చబడు
తున్నారు.[j] **17** మరణం ఒక్క మనిషి చేసిన
పాపంవల్ల వచ్చి, అతని ద్వారా రాజుగా ఏలింది.
అలాంటప్పుడు విస్తారమైన అపారదయను, నీతి
అనే ఉచిత బహుమతిని[k] పొందినవాళ్లు ఒక్క
మనిషి ద్వారా, అంటే యేసుక్రీస్తు ద్వారా
జీవిస్తూ[l] రాజులుగా ఏలతారని[m] ఇంకెంత
బలంగా నమ్మవచ్చు.

---

5:1 *లేదా “దేవునితో మనకు శాంతియుత సంబంధం ఉంది” అయ్యుంటుంది. 5:2 *లేదా “సంతోషిస్తున్నాం” అయ్యుంటుంది. 5:3 *లేదా “ఆనందిస్తున్నాం” అయ్యుంటుంది.

---

**4వ అధ్యా.**
a అపొ 2:24; అపొ 13:30; 1పే 1:21
b మత్త 20:28
c యెష 53:11, 12

**5వ అధ్యా.**
d అపొ 13:38, 39
e ఎఫె 2:14
f ఎఫె 3:11, 12; హెబ్రీ 10:19
g ఫిలి 2:17; 1పే 4:12, 13
h యాకో 1:12
i ఫిలి 1:18-20
j యెహో 21:45
k గల 4:6; ఎఫె 1:13, 14
l ఎఫె 2:1, 5
m యెష 53:12; ఎఫె 2:4, 5; 1పే 3:18; 1యో 4:10
n అపొ 13:38, 39; హెబ్రీ 9:14

**2వ వరుస**
a కొలొ 1:21, 22
b 2కొ 5:19
c ఆది 2:17; ఆది 3:6; ఆది 3:19
d కీర్త 51:5
e రోమా 4:15
f 1కొ 15:45
g యెష 53:11; మత్త 20:28; హెబ్రీ 2:9
h ఆది 2:17; ఆది 3:6
i ఆది 3:17-19
j రోమా 4:25
k రోమా 3:24
l 1పే 3:18; ప్రక 1:5, 6
m ప్రక 5:9, 10; ప్రక 20:4

**18** కాబట్టి, ఎలాగైతే ఒక్క పాపంవల్ల అన్ని
రకాల ప్రజలకు శిక్ష వచ్చిందో,[a] అలాగే
ఒక్క మనిషి చేసిన నీతికార్యం వల్ల అన్నిరకాల
ప్రజలు జీవం పొందేలా[b] నీతిమంతులుగా తీర్పు
తీర్చబడుతున్నారు. **19** ఒక్క మనిషి అవిధే
యత ద్వారా అనేకులు పాపులైనట్టే, ఒక్క
మనిషి విధేయత ద్వారా అనేకులు నీతిమంతు
లౌతారు.[c] **20** ప్రజలు తాము అనేక పాపాలు
చేస్తున్నామని గుర్తించాలని దేవుడు ధర్మశా
స్త్రాన్ని ఇచ్చాడు.[d] అయితే పాపాలు ఎక్కువై
నప్పుడు దేవుడు ఇంకా ఎక్కువగా అపారదయ
చూపించాడు. **21** ఎందుకోసం? పాపం మర
ణంతో కలిసి రాజుగా ఏలినట్టే,[e] నీతి ద్వారా
అపారదయ రాజుగా ఏలాలని దేవుడు అలా
చేశాడు; ప్రజలు మన ప్రభువైన యేసుక్రీస్తు
ద్వారా శాశ్వత జీవితం పొందాలన్నది దేవుని
ఉద్దేశం.[f]

**6** మరైతే ఏమనాలి? దేవుడు ఎక్కువ అపార
దయ చూపించాలని మనం పాపం చేస్తూనే
ఉండాలా? **2** కానేకాదు! పాపం విషయంలో
చనిపోయిన మనం,[g] ఇంకా పాపం చేస్తూ ఎలా
ఉండగలం?[h] **3** బాప్తిస్మం తీసుకొని క్రీస్తుయే
సుతో ఐక్యంగా ఉన్న మనందరం[i] ఆయన మర
ణంలోకి కూడా బాప్తిస్మం తీసుకున్నామని[j]
మీకు తెలీదా? **4** ఆయన మరణంలోకి
బాప్తిస్మం తీసుకోవడం ద్వారా మనం ఆయన
తోపాటు పాతిపెట్టబడ్డాం.[k] తండ్రి మహిమగల
శక్తి ద్వారా క్రీస్తు మృతుల్లో నుండి బ్రతికించ
బడి కొత్త జీవితం జీవిస్తున్నట్టే మనం
కూడా కొత్త జీవితం జీవించడానికి పాతి
పెట్టబడ్డాం.[l] **5** మనం ఆయనలా చనిపోయాం
అంటే,[m] నిస్సందేహంగా ఆయనలాగే తిరిగి
బ్రతికించబడతాం* కూడా.[n] అలా మనం ఆయ
నతో ఐక్యంగా ఉంటాం. **6** మన పాత వ్యక్తిత్వం
ఆయనతోపాటు కొయ్యకు దిగగొట్టబడిందని[o]
మనకు తెలుసు. మన పాపభరిత శరీరం మన
మీద అధికారం చెలాయించకూడదని,[p] మనం
ఇకమీదట పాపానికి దాసులుగా ఉండకూడ
దని[q] అలా దిగగొట్టబడింది. **7** ఎందుకంటే
చనిపోయిన వ్యక్తి తన పాపం నుండి విడుదల
పొందాడు.*

**8** అంతేకాదు, మనం క్రీస్తుతోపాటు చని
పోయాం అంటే, ఆయనతోపాటు జీవిస్తాం అని
కూడా నమ్ముతాం. **9** మృతుల్లో నుండి బ్రతికిం
చబడిన క్రీస్తు ఇక చనిపోడని[a] మనకు తెలుసు.
మరణానికి ఇక ఆయన మీద అధికారం
లేదు. **10** పాపం విషయంలో* ఆయన ఒక్క
సారే చనిపోయాడు;[b] కానీ ఇప్పుడు ఆయన
దేవుని ఇష్టాన్ని నెరవేర్చడానికి జీవిస్తున్నాడు.
**11** అలాగే, మీరు కూడా పాపం విష
యంలో చనిపోయారని, క్రీస్తుయేసు శిష్యులుగా
దేవుని ఇష్టాన్ని నెరవేర్చడానికి జీవిస్తున్నారని
అనుకోండి.[c]

**12** కాబట్టి నశించిపోయే మీ శరీరాల మీద
పాపాన్ని రాజుగా ఏలనివ్వకండి,[d] అప్పుడు
మీరు శరీర కోరికలకు లొంగిపోరు. **13** అంతే
కాదు మీ శరీరాల్ని* అవినీతి ఆయుధా
లుగా పాపానికి అప్పగిస్తూ ఉండకండి. బదు
లుగా చనిపోయి బ్రతికిన వాళ్లలా మిమ్మల్ని
మీరు దేవునికి అప్పగించుకోండి, మీ శరీరాల్ని*
కూడా నీతి ఆయుధాలుగా దేవునికి అప్పగిం
చండి.[e] **14** ఇప్పుడు మీరు ధర్మశాస్త్రం కింద
కాకుండా దేవుని అపారదయ[f] కింద ఉన్నారు
కాబట్టి పాపాన్ని మీ మీద ఏలనివ్వకండి.[g]

**15** మరైతే మనం ఏ ముగింపుకు రావాలి?
మనం ధర్మశాస్త్రం కింద కాకుండా దేవుని అపా
రదయ కింద ఉన్నామని[h] పాపం చేయాలా?
అలా ఎప్పటికీ జరగకూడదు! **16** మీకు
తెలీదా? మీరు లోబడడానికి ఎవరికైనా
మిమ్మల్ని మీరు దాసుల్లా అప్పగించుకుంటే, ఆ
వ్యక్తికి* మీరు దాసులౌతారు;[i] మీరు పాపానికి
దాసులుగా[j] ఉంటే చనిపోతారు,[k] కానీ దేవునికి
దాసులుగా ఉండి ఆయనకు లోబడితే నీతిమంతు
లౌతారు. **17** ఒకప్పుడు మీరు పాపానికి
దాసులుగా ఉన్నా, మీకు అప్పగించబడిన బోధకు
మనస్ఫూర్తిగా లోబడ్డారు, అందుకు దేవునికి
కృతజ్ఞతలు. **18** అవును, మీరు పాపం
నుండి విడుదల చేయబడ్డారు[l] కాబట్టి నీతికి
దాసులయ్యారు.[m] **19** నేను మనుషులకు

**6:5** *లేదా "పునరుత్థానం చేయబడతాం." **6:7** *లేదా "పాపక్షమాపణ పొందాడు."

**6:10** *అంటే, పాపాన్ని తీసేయడానికి. **6:13** *అక్ష., "అవయవాల్ని." **6:16** *లేదా "మీరు ఎవరికైతే లోబడుతున్నారో ఆ వ్యక్తికి."

**5వ అధ్యా.**
a 1కొ 15:21
b రోమా 1:16; 1తి 2:3, 4
c యెష 53:11; హెబ్రీ 2:10
d రోమా 3:20; గల 3:19
e 1కొ 15:56
f యోహా 3:16; 1యో 4:9

**6వ అధ్యా.**
g 1పే 2:24
h హెబ్రీ 10:26, 27
i 1కొ 12:13; గల 3:27
j మార్కు 10:38, 39; 1కొ 15:29
k కొలొ 2:12
l కొలొ 3:10; 1యో 3:14
m 2కొ 4:10; ఫిలి 3:10
n 1కొ 15:42, 49
o గల 5:24
p కొలొ 2:11; కొలొ 3:5
q 2కొ 7:1

**2వ వరుస**
a అపొ 13:34; ప్రక 1:17, 18
b హెబ్రీ 9:28; 1పే 3:18
c 1పే 2:24
d ఆది 4:7
e రోమా 12:1
f యోహా 1:17
g రోమా 7:6; గల 5:18; కొలొ 2:13, 14
h రోమా 5:21
i 2పే 2:19
j యోహా 8:34
k రోమా 6:23
l యోహా 8:31, 32
m 1పే 2:24

అర్థమయ్యే మాటలు ఉపయోగిస్తూ మాట్లాడు
తున్నాను, ఎందుకంటే మీరు పాపం వల్ల
బలహీనంగా ఉన్నారు; అంతకుముందు మీరు
చెడ్డపనులు చేయడానికి మీ అవయవాల్ని
అపవిత్రతకు, అవినీతికి దాసులుగా అప్పగించు
కున్నారు, అలాగే ఇప్పుడు పవిత్రమైన పనులు
చేయడానికి మీ అవయవాల్ని నీతికి దాసు
లుగా అప్పగించుకోండి.[a] **20** ఎందుకంటే,
మీరు పాపానికి దాసులుగా ఉన్నప్పుడు నీతి విష
యంలో స్వతంత్రులుగా ఉండేవాళ్లు.

**21** మరైతే ఆ సమయంలో మీరు ఎలాంటి
ఫలాలు ఫలించారు? ఎలాంటివంటే, వాటి
గురించి ఇప్పుడు మీరు సిగ్గుపడుతున్నారు. వాటి
వల్ల చివరికి వచ్చేది మరణమే.[b] **22** ఇప్పు
డైతే మీరు పాపం నుండి విడుదల చేయబడి
దేవునికి దాసులయ్యారు కాబట్టి, పవిత్రతకు
సంబంధించిన ఫలాలు ఫలిస్తున్నారు.[c] వాటివల్ల
చివరికి శాశ్వత జీవితం వస్తుంది.[d] **23** పాపం
వల్ల వచ్చే జీతం మరణం,[e] కానీ దేవుడు ఇచ్చే
బహుమతి మన ప్రభువైన క్రీస్తుయేసు ద్వారా
శాశ్వత జీవితం.[f]

**7** సహోదరులారా, ఈ విషయం మీకు
తెలియకుండా ఉంటుందా? (ఎందుకంటే,
నేను ధర్మశాస్త్రం తెలిసినవాళ్లతో మాట్లాడుతు
న్నాను) ఒక మనిషి బ్రతికున్నంత వరకే ధర్మ
శాస్త్రానికి అతని మీద అధికారం ఉంటుంది.
**2** ఉదాహరణకు, పెళ్లయిన స్త్రీ తన భర్త బ్రతి
కున్నంత వరకే ధర్మశాస్త్రం ప్రకారం అతనికి
కట్టుబడి ఉంటుంది; కానీ భర్త చనిపోతే, అతనికి
సంబంధించిన నియమం నుండి ఆమెకు విడుదల
కలుగుతుంది.[g] **3** కాబట్టి, భర్త బ్రతికుండగా
ఆమె ఇంకొకర్ని పెళ్లి చేసుకుంటే, ఆమె వ్యభిచా
రిణి అవుతుంది.[h] కానీ భర్త చనిపోతే, అతనికి
సంబంధించిన నియమం నుండి ఆమెకు విడుదల
కలుగుతుంది కాబట్టి ఇంకొకర్ని పెళ్లి చేసుకున్నా
ఆమె వ్యభిచారిణి అవ్వదు.[i]

**4** కాబట్టి సహోదరులారా, మీరు క్రీస్తు శరీరం
ద్వారా ధర్మశాస్త్రం విషయంలో చనిపోయారు;
దేవునికి నచ్చే పనులు చేసేలా[j] మీరు ఇంకో
వ్యక్తికి, అంటే మృతుల్లో నుండి బ్రతికించబడిన
క్రీస్తుకు[a] చెందినవాళ్లు అవ్వడానికి[b] అలా చని
పోయారు. **5** మనం శరీర కోరికల ప్రకారం
జీవించినప్పుడు, మరణానికి దారితీసే ఫలాలు
ఫలించేలా శరీర కోరికలు మన అవయవాల్లో*
పనిచేసేవి.[c] ఆ కోరికలు చెడ్డవని ధర్మశాస్త్రం
వెల్లడిచేసింది. **6** మనల్ని అడ్డుకున్న ధర్మ
శాస్త్రం విషయంలో మనం చనిపోయాం కాబట్టి
ఇప్పుడు దాని నుండి విడుదల పొందాం.[d] మనం
ధర్మశాస్త్రం ద్వారా పాత విధానంలో కాకుండా,[e]
పవిత్రశక్తి ద్వారా కొత్త విధానంలో దాసులమవ్వ
డానికి[f] అలా విడుదల పొందాం.

**7** మరైతే ఏమనాలి? ధర్మశాస్త్రంలో లోపం
ఉందా? లేనేలేదు! నిజంగా, ధర్మశాస్త్రమే లేక
పోతే పాపం అంటే ఏమిటో నాకు తెలిసేది
కాదు.[g] ఉదాహరణకు, "ఇతరులకు చెందిన
వాటిని ఆశించకూడదు" అని ధర్మశాస్త్రం ఆజ్ఞ[h]
ఇవ్వకపోతే దురాశ అంటే ఏమిటో నాకు తెలి
సేదికాదు. **8** కానీ పాపం ఆ ఆజ్ఞను అవకా
శంగా తీసుకొని నాలో అన్నిరకాల దురాశల్ని
కలిగించింది, ధర్మశాస్త్రం లేకపోతే పాపానికి
శక్తి లేదు.[i] **9** నిజానికి ధర్మశాస్త్రం లేనప్పుడు
నేను సజీవంగా ఉన్నాను. అయితే ఆ ఆజ్ఞ
వచ్చాక పాపానికి ప్రాణం వచ్చింది, కానీ నేను
చనిపోయాను.[j] **10** జీవానికి నడిపించాల్సిన
ఆ ఆజ్ఞ[k] మరణానికి నడిపించిందని నేను గ్రహిం
చాను. **11** ఎందుకంటే, పాపం ఆ ఆజ్ఞను అవ
కాశంగా తీసుకొని నన్ను ప్రలోభపెట్టింది,
చంపేసింది. **12** నిజానికి ధర్మశాస్త్రం పవిత్ర
మైనది; ఆ ఆజ్ఞ కూడా పవిత్రమైనది, నీతియుక్త
మైనది, మంచిది.[l]

**13** అలాగైతే, ఏది మంచిదో అదే నా మరణా
నికి కారణమైందా? కానేకాదు! అయితే పాపమే
నన్ను చంపేసింది. పాపం అంటే ఏమిటో వెల్లడిచే
యడానికి, మంచిదాని ద్వారా పాపం నాకు మర
ణాన్ని తీసుకొచ్చింది.[m] పాపం చాలా చెడ్డదని ధర్మ
శాస్త్రం వెల్లడిచేసింది.[n] **14** ధర్మశాస్త్రం
దేవునికి చెందినదని మనకు తెలుసు; నేనేమో
పాపానికి అమ్మేయబడిన మనిషిని.[o] **15** నేను
ఏమి చేస్తున్నానో నాకు అర్థంకావట్లేదు. ఎందు

**6వ అధ్యా.**
a రోమా 12:1
b రోమా 8:6; గల 5:19-21
c గల 5:22, 23
d 1కొ 9:25
e ఆది 2:17
f 1తి 1:16; 1పే 1:3, 4; 1యో 2:1, 2; యూదా 21

**7వ అధ్యా.**
g 1కొ 7:39
h మత్త 5:32; మత్త 19:9; మార్కు 10:11, 12; లూకా 16:18
i 1కొ 7:8, 9; 1తి 5:14
j గల 5:22, 23; కొలొ 1:10

**2వ వరుస**
a అపొ 5:30; 2కొ 5:15
b 2కొ 11:2
c యాకో 1:14, 15
d రోమా 10:4; ఎఫె 2:15; కొలొ 2:13, 14
e గల 3:10
f రోమా 12:11
g రోమా 3:20; గల 3:19
h నిర్గ 20:17; ద్వితీ 5:21
i రోమా 4:15; రోమా 5:20
j 2కొ 3:6
k లేవీ 18:5; లూకా 10:26-28
l ద్వితీ 4:8; కీర్త 19:8
m 1కొ 15:56
n రోమా 5:13
o కీర్త 51:5; యోహా 8:34; రోమా 6:16

7:5 *లేదా "శరీరాల్లో."

కంటే నేను కోరుకున్నవాటిని చేయకుండా, నేను
ద్వేషించేవాటిని చేస్తున్నాను. **16** నేను కోరు
కోనివాటిని చేస్తున్నానంటే, నేను ధర్మశాస్త్రం
మంచిదని ఒప్పుకుంటున్నట్టే. **17** కాబట్టి, ఇక
వాటిని చేస్తున్నది నేను కాదు, నాలో ఉన్న
పాపమే.[a] **18** నాలో, అంటే నా శరీరంలో
మంచిదేదీ లేదని నాకు తెలుసు; మంచి చేయాలనే
కోరిక నాకు ఉన్నా, దాన్ని చేసే సామర్థ్యం నాకు
లేదు.[b] **19** ఎందుకంటే, నేను కోరుకున్న మంచి
నేను చేయట్లేదు, కానీ నేను కోరుకోని చెడు చేస్తూ
ఉన్నాను. **20** నేను కోరుకోనివాటిని చేస్తున్నా
నంటే, ఇక వాటిని చేస్తున్నది నేను కాదు, నాలో
ఉన్న పాపమే.

**21** కాబట్టి నాలో ఈ నియమం ఉన్నట్టు
నేను గ్రహించాను: నేను సరైనది చేయాలను
కున్నప్పుడు, చెడు చేయడం వైపే మొగ్గుచూపు
తున్నాను.[c] **22** దేవుని ధర్మశాస్త్రాన్ని బట్టి నా
హృదయంలో నేను నిజంగా సంతోషిస్తున్నాను.[d]
**23** కానీ నా శరీరంలో* ఇంకో నియమం ఉన్నట్టు
నాకు అనిపిస్తోంది. అది నా మనసులో ఉన్న
నియమానికి విరుద్ధంగా పోరాడుతోంది,[e] నా
శరీరంలో* ఉన్న పాపపు నియమానికి నన్ను
బందీగా అప్పగిస్తోంది.[f] **24** అయ్యో, నేను
ఎంత దౌర్భాగ్యుణ్ణి! ఇలాంటి మరణానికి నడి
పించే శరీరం నుండి నన్ను ఎవరు కాపాడతారు?
**25** మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవు
నికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను! మనసు విష
యంలో నేను దేవుని నియమానికి దాసుణ్ణి,
కానీ శరీరం విషయంలో పాపపు నియమానికి
దాసుణ్ణి.[g]

**8** కాబట్టి, క్రీస్తుయేసుతో ఐక్యంగా ఉన్నవాళ్లు
దోషులుగా తీర్పుతీర్చబడరు. **2** క్రీస్తు
యేసు ద్వారా జీవాన్నిచ్చే పవిత్రశక్తి నియమం
పాపమరణాల నియమం నుండి మిమ్మల్ని విడు
దల చేసింది.[h] **3** మనుషుల అపరిపూర్ణత
వల్ల ధర్మశాస్త్రాన్ని పూర్తిగా పాటించడం కుదర
లేదు, కాబట్టి అది మనుషుల్ని పూర్తిగా కాపా
డలేకపోయింది.[i] అయితే ధర్మశాస్త్రం చేయలేని
దాన్ని దేవుడు చేశాడు. ఎలాగంటే, పాపాన్ని

7:23 *అక్ష., "అవయవాల్లో."

**7వ అధ్యా.**
a ఆది 8:21
b మత్త 26:41
c యిర్మీ 17:9
d 2కొ 4:16
ఎఫె 3:16
ఎఫె 4:23, 24
e గల 5:17
యాకో 4:1
f యోహా 8:34
g రోమా 6:13
గల 5:17

**8వ అధ్యా.**
h యోహా 8:31, 32
యాకో 1:25
i రోమా 3:20
హెబ్రీ 7:11
హెబ్రీ 7:18

**2వ వరుస**
a యోహా 1:14
b 1యో 4:9
c గల 5:16, 18
d రోమా 3:31
e గల 5:19-21
f గల 5:22, 23
g రోమా 6:21
h గల 6:7, 8
i యెష 59:2
కొలొ 1:21
j గల 5:25
k యోహా 15:4
l అపొ 2:24
m ఎఫె 2:1, 5
n గల 5:19-21

తీసేయడానికి ఆయన తన సొంత కుమారుణ్ణి
పాపులైన మనుషుల రూపంలో[a] పంపించాడు,[b]
అలా శరీరంలో ఉన్న పాపానికి శిక్ష విధించాడు.
**4** శరీర ప్రకారం కాకుండా పవిత్రశక్తికి అను
గుణంగా నడుచుకోవడం[c] ద్వారా మనం ధర్మ
శాస్త్రం కోరే నీతియుక్తమైన వాటిని నెర
వేర్చాలని[d] దేవుడు అలా చేశాడు. **5** శరీర
కోరికల ప్రకారం నడుచుకునేవాళ్లు శరీర సంబం
ధమైన విషయాల మీద మనసుపెడతారు,[e] కానీ
పవిత్రశక్తికి అనుగుణంగా నడుచుకునేవాళ్లు
పవిత్రశక్తికి సంబంధించిన విషయాల మీద మన
సుపెడతారు.[f] **6** శరీర కోరికల మీద మనసు
పెడితే మరణాన్ని పొందుతాం,[g] కానీ పవిత్రశక్తికి
సంబంధించిన విషయాల మీద మనసుపెడితే
జీవాన్ని, శాంతిని పొందుతాం;[h] **7** శరీర కోరి
కల మీద మనసుపెడితే దేవునికి శత్రువుల
మౌతాం;[i] ఎందుకంటే శరీరం దేవుని నియమా
నికి లోబడదు, లోబడలేదు కూడా. **8** కాబట్టి
శరీర కోరికల ప్రకారం నడుచుకునేవాళ్లు దేవుణ్ణి
సంతోషపెట్టలేరు.

**9** దేవుని పవిత్రశక్తి నిజంగా మీలో నివ
సిస్తుంటే, మీరు శరీర కోరికల ప్రకారం నడు
చుకోరు, బదులుగా పవిత్రశక్తికి అనుగుణంగా
నడుచుకుంటారు.[j] కానీ, ఎవరికైనా క్రీస్తు
మనసు* లేకపోతే అతను క్రీస్తుకు చెందినవాడు
కాదు. **10** ఒకవేళ మీరు క్రీస్తుతో ఐక్యంగా
ఉంటే,[k] పాపం వల్ల మీ శరీరం చనిపో
యినా, మీరు నీతిమంతులుగా తీర్పు తీర్చబ
డుతున్నారు కాబట్టి పవిత్రశక్తి జీవాన్ని ఇస్తుంది.
**11** అయితే మృతుల్లో నుండి యేసును బ్రతి
కించిన దేవుని[l] పవిత్రశక్తి మీలో నివసిస్తుంటే,
క్రీస్తుయేసును మృతుల్లో నుండి బ్రతికించిన
దేవుడే మీలో నివసిస్తున్న తన పవిత్ర
శక్తి ద్వారా, నశించిపోయే మీ శరీరాల్ని బ్రతి
కిస్తాడు.[m]

**12** కాబట్టి సహోదరులారా, శరీర కోరికల
ప్రకారం జీవించేలా శరీరానికి లోబడాల్సిన అవ
సరం మనకు లేదు;[n] **13** ఎందుకంటే మీరు
శరీర కోరికల ప్రకారం జీవిస్తే, ఖచ్చితంగా

8:9 *పదకోశంలో "రూ-ఆఖ్; న్యూమా" చూడండి.

చనిపోతారు;[a] కానీ పవిత్రశక్తి సహాయంతో
పాపపు అలవాట్లను చంపేస్తే, మీరు బ్రతుకు
తారు.[b] **14** దేవుని పవిత్రశక్తి చేత నిర్దేశిం
చబడే వాళ్లందరూ నిజానికి దేవుని పిల్లలే.*[c]
**15** దేవుని పవిత్రశక్తి మనల్ని మళ్లీ బానిసల్ని
చేయదు, మనలో మళ్లీ భయాన్ని పుట్టిం
చదు; కానీ, దాని ద్వారా మనం దేవుని పిల్ల
లుగా దత్తత తీసుకోబడతాం, దేవుణ్ణి “నాన్నా,*
తండ్రీ!” అని పిలిచేలా[d] పురికొల్పబడతాం.
**16** మనం దేవుని పిల్లలమని[e] పవిత్రశక్తే
మన మనసుకు*[f] సాక్ష్యమిస్తుంది. **17** మనం
దేవుని పిల్లలమైతే, ఆయన వారసులం; క్రీస్తు
కైతే తోటి వారసులం.[g] మనం క్రీస్తుతో కలిసి
బాధలు అనుభవిస్తే[h] ఆయనతోపాటు మహిమ
పర్చబడతాం[i] కూడా.

**18** మన విషయంలో బయల్పర్చబడే మహి
మతో పోలిస్తే, ఇప్పుడు మనం అనుభవి
స్తున్న బాధలు అసలేమాత్రం లెక్కలోకి రావు.[j]
**19** దేవుని పిల్లల మహిమ* బయల్పర్చబడే
సమయం కోసం సృష్టి అంతా ఆత్రంగా ఎదురు
చూస్తోంది.[k] **20** ఎందుకంటే సృష్టి వ్యర్థమైన
జీవితానికి లోబర్చబడింది.[l] సృష్టి సొంత ఇష్టం
వల్ల అలా లోబర్చబడలేదు కానీ, నిరీక్షణ ఆధా
రంగా దేవుడే దాన్ని వ్యర్థమైన జీవితానికి
లోబర్చాడు. **21** సృష్టి పాపమరణాల బాని
సత్వం నుండి విడుదలై,[m] దేవుని పిల్లల మహిమ
గల స్వాతంత్ర్యాన్ని పొందుతుంది అన్నదే ఆ
నిరీక్షణ. **22** ఇప్పటివరకు సృష్టి అంతా ఏక
స్వరంతో మూల్గుతూ వేదన పడుతోందని
మనకు తెలుసు. **23** అంతేకాదు ప్రథమఫ
లాల్ని, అంటే పవిత్రశక్తిని పొందిన మనం కూడా
మనలో మనం మూల్గుతున్నాం;[n] విమోచన
క్రయధనం* ఆధారంగా మన శరీరాల నుండి
విడుదల పొంది దేవుని పిల్లలుగా దత్తత తీసు
కోబడడం కోసం ఆశగా ఎదురుచూస్తున్నాం.[o]

**24** దేవుడు మనల్ని కాపాడినప్పుడు మనం ఈ
నిరీక్షణను పొందాం; అయితే ఒక వ్యక్తి తాను
నిరీక్షించేదాన్ని పొందితే, అతను ఇక దాని
కోసం నిరీక్షించాల్సిన అవసరం ఉంటుందా?
**25** కానీ మనం నిరీక్షించేదాన్ని[a] ఇంకా పొందక
పోతే, దానికోసం ఆశతో ఓపిగ్గా ఎదురుచూస్తూ
ఉంటాం.[b]

**26** అలాగే, మనం బలహీనంగా ఉన్నప్పుడు
దేవుని పవిత్రశక్తి మనకు సహాయం చేస్తుంది;[c]
కొన్నిసార్లు ప్రార్థన చేయాల్సి వచ్చినప్పుడు దేని
కోసం ప్రార్థించాలో మనకు తెలీదు. అలాం
టప్పుడు పవిత్రశక్తే, లోలోపల మూల్గుతున్న*
మన తరఫున వేడుకుంటుంది. **27** అయితే
మన హృదయాల్ని పరిశోధించే దేవుడు[d] ఆ
పవిత్రశక్తి చేస్తున్న విన్నపాల్ని అర్థంచేసుకుం
టాడు. ఎందుకంటే, అది దేవుని ఇష్టానికి అను
గుణంగా పవిత్రుల తరఫున వేడుకుంటోంది.

**28** తనను ప్రేమించేవాళ్ల మంచి కోసం,
అంటే తన సంకల్పం ప్రకారం తాను పిలిచిన
వాళ్ల మంచి కోసం దేవుడు తన పనులన్నీ ఒక
దానితో ఒకటి సహకరించుకునేలా* చేస్తా
డని మనకు తెలుసు;[e] **29** ఎందుకంటే, తాను
మొట్టమొదట ఆమోదించినవాళ్లు తన కుమా
రుడి ప్రతిబింబంలా ఉండాలని[f] ఆయన
ముందే నిర్ణయించాడు; అలా చాలామంది
సహోదరుల్లో[g] ఆ కుమారుడే మొట్టమొదట పుట్టి
నవాడు అవ్వాలన్నది[h] దేవుని ఉద్దేశం.
**30** అంతేకాదు, తాను ముందుగా నిర్ణయించి
నవాళ్లనే[i] ఆయన పిలిచాడు;[j] అలా పిలిచిన
వాళ్లనే నీతిమంతులుగా తీర్పుతీర్చాడు.[k] చివ
రిగా, అలా నీతిమంతులుగా తీర్పుతీర్చినవాళ్లనే
ఆయన మహిమపర్చాడు[l] కూడా.

**31** మరైతే ఈ విషయాల గురించి ఏమ
నాలి? దేవుడు మన వైపు ఉండగా, ఎవరు
మనకు ఎదురు నిలవగలరు?[m] **32** ఆయన
మనందరి కోసం తన సొంత కుమారుణ్ణి
మరణానికి అప్పగించడానికి కూడా సిద్ధ
పడ్డాడు;[n] అలాంటిది, ఆయనతోపాటు మిగతా

---

**8:14** *అక్ష., “కుమారులే.” **8:15** *ఇక్కడ “అబ్బా” అనే హీబ్రూ లేదా అరామిక్ పదం ఉంది. ఇది పిల్లలు తమ తండ్రిని పిలిచేటప్పుడు ఉపయోగించే పదం. **8:16** *పదకోశంలో “రూ-ఆహ్; న్యూమా” చూడండి. **8:19** *అక్ష., “దేవుని కుమారులు.” **8:23** *పదకోశం చూడండి.

**8:26** *లేదా “మాటలతో చెప్పడానికి వీలుకాని మూల్గులతో.” **8:28** *లేదా “క్రమపద్ధతిలో ముందుకు సాగేలా.”

---

**8వ అధ్యా.**
a 1కొ 9:27; గల 5:24; కొలొ 3:5
b గల 6:7, 8
c యోహా 1:12; యోహా 3:5
d గల 4:4-6
e యోహా 1:12; 1యో 3:2
f 1కొ 2:10, 12; 2కొ 1:22
g లూకా 12:32; గల 3:29
h ఫిలి 1:29; కొలొ 1:24
i 1కొ 15:53; ప్రక 3:21
j 2కొ 4:17; 1పే 4:13
k 1యో 3:2
l ఆది 3:17-19
m యోహా 8:31, 32; 1కొ 15:22
n 2కొ 5:1, 2
o గల 4:4, 5; ప్రక 21:7

**2వ వరుస**
a 1పే 1:3, 4
b రోమా 5:3-5
c యోహా 14:16, 26
d యిర్మీ 11:20
e ఎఫె 1:9-11; 2తి 1:9
f యోహా 13:15; రోమా 6:5; 1కొ 15:49
g హెబ్రీ 2:11
h హెబ్రీ 1:6
i ఎఫె 1:5
j ఫిలి 3:14; 1థె 2:12; హెబ్రీ 3:1
k రోమా 5:18; తీతు 3:7
l 2కొ 4:6
m కీర్త 118:6; 1యో 4:4
n యోహా 3:16; రోమా 3:25; 1యో 4:9

వన్నీ మనకు దయతో ఇవ్వడా? **33** అంతే
కాదు, దేవుడు ఎంచుకున్నవాళ్ల మీద ఎవరు
నేరం మోపగలరు?[a] వాళ్లను నీతిమంతులుగా
తీర్పుతీర్చేది దేవుడే.[b] **34** ఎవరు మనకు
శిక్ష విధించగలరు? ఎందుకంటే క్రీస్తుయేసు చని
పోయాడు, బ్రతికించబడ్డాడు, దేవుని కుడిపక్కన
ఉండి[c] మనకోసం వేడుకుంటున్నాడు.[d]

**35** క్రీస్తు ప్రేమ నుండి మనల్ని ఎవరు
వేరుచేయగలరు?[e] శ్రమలైనా, కష్టాలైనా, హింస
లైనా, ఆకలైనా, దిగంబరత్వమైనా, ప్రమాదా
లైనా, ఖడ్గమైనా మనల్ని వేరుచేయగలవా?[f]
**36** లేఖనాల్లో రాసివున్నట్టే, "నీ కోసం మేము
రోజంతా మరణాన్ని ఎదుర్కొంటున్నాం; వధిం
చబోయే గొర్రెల్లా ఎంచబడ్డాం."[g] **37** అయితే,
మనల్ని ప్రేమించిన క్రీస్తు ద్వారా మనం
వాటన్నిట్లో పూర్తి విజయం సాధిస్తున్నాం.[h]
**38** మరణమైనా, జీవమైనా, దేవదూతలైనా,
ప్రభుత్వాలైనా, ఇప్పుడున్నవైనా, రాబోయే
వైనా, శక్తులైనా,[i] **39** ఎత్తైనా, లోతైనా, సృష్టిం
చబడిన ఇంకేదైనా మన ప్రభువైన క్రీస్తుయేసు
ద్వారా దేవుడు చూపించే ప్రేమ నుండి మనల్ని
వేరుచేయలేవని నాకు నమ్మకం కుదిరింది.

**9** క్రీస్తు శిష్యుడిగా నేను నిజమే చెప్తున్నాను;
నా మనస్సాక్షి పవిత్రశక్తి ద్వారా నిర్దేశించ
బడుతోంది. నేను చెప్పేది అబద్ధం కాదు,
**2** నా హృదయంలో ఎంతో దుఃఖం, తీరని
వేదన ఉన్నాయి. **3** నా సహోదరుల కోసం,
అంటే నా బంధువుల కోసం, నేను శాపగ్రస్తు
డిగా క్రీస్తు నుండి వేరుచేయబడడానికి కూడా
సిద్ధమే, **4** వాళ్లే ఇశ్రాయేలీయులు. దేవుడు
తన కుమారులుగా దత్తత తీసుకున్నది,[j] ఘన
పర్చింది, ఒప్పందాలు* చేసింది,[k] ధర్మశాస్త్రాన్ని,
పవిత్రసేవ చేసే గొప్ప అవకాశాన్ని ఇచ్చింది,[l]
వాగ్దానాలు చేసింది[m] వాళ్లకే. **5** అంతేకాదు,
క్రీస్తు ఎవరి నుండైతే వచ్చాడో ఆ పూర్వీకుల
వంశస్థులే వీళ్లు.[n] అన్నిటిపైన అధికారం ఉన్న
దేవుడు నిరంతరం స్తుతించబడాలి. ఆమేన్.

**6** అయితే, దేవుని మాట నెరవేరకుండా
పోయిందని దానర్థం కాదు. ఎందుకంటే ఇశ్రాయే
లుకు పుట్టినవాళ్లంతా ఇశ్రాయేలీయులు కాదు.[o]
**7** అబ్రాహాము సంతానం*[a] అయినంత మాత్రాన
అందరూ పిల్లలు కాదు; అయితే, "ఇస్సాకు
ద్వారా వచ్చేదే నీ సంతానం* అనబడుతుంది."[b]
**8** అంటే, అబ్రాహాము పిల్లలందరూ దేవుని
పిల్లలు కాదు,[c] కానీ వాగ్దానం ద్వారా పుట్టిన
వాళ్లే[d] అబ్రాహాము సంతానంగా* ఎంచబడతారు.
**9** ఎందుకంటే, "వచ్చే సంవత్సరం ఈ సమ
యానికి నేను వస్తాను, అప్పటికి శారాకు ఒక
కుమారుడు పుడతాడు"[e] అని దేవుడు వాగ్దానం
చేశాడు. **10** అంతేకాదు, మన పూర్వీకుడైన
ఇస్సాకు ద్వారా రిబ్కా గర్భవతి అయ్యి, ఆమె
కడుపులో కవల పిల్లలు ఉన్నప్పుడు కూడా
దేవుడు వాగ్దానం చేశాడు;[f] **11** ఆ పిల్లలు
ఇంకా పుట్టకముందే, వాళ్లు మంచి గానీ చెడు గానీ
చేయడం మొదలుపెట్టక ముందే, తాను ఎవర్ని
ఎంచుకోబోతున్నాడో దేవుడు ముందే చెప్పాడు.
దేవుడు ఒక మనిషి పనుల్ని బట్టి అతన్ని ఎంచు
కోడు కానీ తాను ఎవర్ని ఎంచుకోవాలనుకుంటే
వాళ్లను ఎంచుకుంటాడు. **12** అందుకే దేవుడు
ఆమెతో, "పెద్దవాడు చిన్నవాడికి దాసునిగా
ఉంటాడు" అని చెప్పాడు.[g] **13** అంతేకాదు,
"నేను యాకోబును ప్రేమించాను, కానీ ఏశావును
ద్వేషించాను" అని లేఖనాల్లో కూడా రాసివుంది.[h]

**14** మరైతే ఏమనాలి? దేవుడు అన్యాయ
స్థుడా? కానేకాదు![i] **15** ఎందుకంటే ఆయన
మోషేతో ఇలా అన్నాడు: "నేను ఎవరి
మీద కరుణ చూపించాలనుకుంటానో వాళ్లమీద
కరుణ చూపిస్తాను, ఎవరి మీద కనికరం
చూపించాలనుకుంటానో వాళ్లమీద కనికరం
చూపిస్తాను."[j] **16** కాబట్టి దేవుడు ఒక వ్యక్తిని
ఎంచుకోవడం అనేది ఆ వ్యక్తి కోరిక మీదో,
ప్రయత్నం మీదో* ఆధారపడి ఉండదు కానీ
కరుణగల దేవుడి మీదే ఆధారపడి ఉంటుంది.[k]
**17** అందుకే దేవుడు ఫరోతో, "నీ విష
యంలో నా బలాన్ని చూపించాలి, భూమంతటా
నా పేరు ప్రకటించబడాలి అనే ఒక్క కారణంతోనే
నిన్ను ఇంకా ప్రాణాలతో ఉండనిచ్చాను" అని
అన్నాడని లేఖనాల్లో రాసివుంది.[l] **18** కాబట్టి

**8వ అధ్యా.**
a యెష 50:8
b అపొ 13:38, 39; హెబ్రీ 10:16, 17
c కీర్త 110:1
d హెబ్రీ 7:25; 1యో 2:1
e యోహా 15:10
f 2కొ 4:8, 9
g కీర్త 44:22
h యోహా 16:33
i ఎఫె 6:12

**9వ అధ్యా.**
j నిర్గ 4:22
k అపొ 3:25; అపొ 7:8
l నిర్గ 24:12; అపొ 26:7; హెబ్రీ 9:1
m రోమా 4:13
n ద్వితీ 10:15; మత్త 1:17
o రోమా 2:28; ప్రక 2:9

**2వ వరుస**
a యోహా 8:39; గల 3:29
b ఆది 21:12; హెబ్రీ 11:18
c యోహా 1:12, 13
d గల 4:28
e ఆది 18:10, 14
f ఆది 25:21, 24
g ఆది 25:23
h మలా 1:2, 3; హెబ్రీ 12:16
i ద్వితీ 32:4; యోబు 34:10
j నిర్గ 33:19
k తీతు 3:4, 5
l నిర్గ 9:16

**9:4** *లేదా "నిబంధనలు."

**9:7** *అక్ష., "విత్తనం." **9:8** *అక్ష., "విత్తనంగా." **9:16** *అక్ష., "కోరుకునేవాడి మీదో, పరుగెత్తేవాడి మీదో."

ఆయన కోరుకున్నవాళ్ల మీద కరుణ చూపిస్తాడు,
ఇతరుల్ని తమ హృదయాల్ని కఠినం చేసుకో
నిస్తాడు.[a]

19 “అలాంటప్పుడు ఆయన ఇంకా ఎందుకు
తప్పులు పడుతున్నాడు? ఆయన ఇష్టాన్ని
ఎవరు ఎదిరించగలరు?” అని మీరు నాతో
అంటారు. 20 కానీ ఓ మనిషీ, దేవునికి
ఎదురుచెప్పడానికి నువ్వెవరు?[b] మట్టిపాత్ర
తనను చేసిన వ్యక్తితో, “నన్నెందుకు ఇలా
చేశావు?” అని అంటుందా?[c] 21 ఒకే మట్టి
ముద్ద నుండి ఒక ముఖ్యమైన పాత్రను, ఒక
మామూలు పాత్రను* చేసే అధికారం కుమ్మరికి
లేదా?[d] 22 దేవుడు తన ఉగ్రతను ప్రదర్శిం
చాలనీ తన శక్తిని చాటాలనీ అనుకుని,
అయినాసరే నాశనానికి తగిన ఉగ్రతా పాత్రల్ని
ఓర్పుతో సహిస్తే ఏంటి? 23 ఆయన అలా
చేసింది, మహిమ కోసం తాను ముందే సిద్ధం
చేసిన కరుణా పాత్రల మీద తన గొప్ప మహి
మను చూపించడానికే అయితే,[e] 24 అంటే
యూదుల్లో నుండి మాత్రమే కాక అన్యజనుల్లో
నుండి కూడా దేవుడు పిలిచిన మన మీద[f] తన
గొప్ప మహిమను చూపించడానికే అయితే అప్పు
డేంటి? 25 అది హోషేయ పుస్తకంలో ఆయన
అన్న ఈ మాటలకు అనుగుణంగా ఉంది: “నా
ప్రజలుకాని వాళ్లను[g] నేను ‘నా ప్రజలు’ అని
పిలుస్తాను, ప్రియురాలు కాని స్త్రీని ‘ప్రియు
రాలు’ అని పిలుస్తాను;[h] 26 ‘మీరు నా ప్రజలు
కాదు’ అని ఎక్కడైతే వాళ్లకు చెప్పబడిందో
అక్కడే వాళ్లు ‘జీవంగల దేవుని కుమారులు’ అని
పిలవబడతారు.”[i]

27 అంతేకాదు, ఇశ్రాయేలు గురించి
యెషయా ఇలా ప్రకటించాడు: “ఇశ్రాయేలు
ప్రజల సంఖ్య సముద్రపు ఇసుక రేణువు
లంత ఉన్నా, వాళ్లలో కొంతమందే రక్షించబడ
తారు.[j] 28 ఎందుకంటే భూమ్మీదున్న వాళ్లను
యెహోవా* లెక్క అడుగుతాడు, ఆయన ఆ
పనిని త్వరగా పూర్తి చేస్తాడు.”[k] 29 అంతే
కాదు యెషయా ప్రవచించినట్టే, “సైన్యాలకు
అధిపతైన యెహోవా* మనకు ఒక సంతానాన్ని#
మిగల్చకపోయుంటే, మనం అచ్చం సొదొమలా
అవ్వాల్సిన వాళ్లం, గొమొర్రాలా ఉండేవాళ్లం.”[a]

30 మరైతే ఏమనాలి? అన్యజనులు నీతిమం
తులవ్వాలని ప్రయత్నించకపోయినా, విశ్వాసం
కారణంగా దేవుని దృష్టిలో నీతిమంతుల
య్యారు;[b] 31 కానీ ఇశ్రాయేలీయులు ధర్మ
శాస్త్రం ప్రకారం నీతిమంతులవ్వాలని ప్రయ
త్నించినా, ధర్మశాస్త్రాన్ని పూర్తిగా పాటించలేక
పోయారు. 32 ఎందుకని? ఎందుకంటే, వాళ్లు
విశ్వాసం ద్వారా కాకుండా పనుల ద్వారా నీతి
మంతులవ్వాలని ప్రయత్నించారు; “అడ్డురాయి”
తగిలి పడిపోయారు;[c] 33 దీని గురించి లేఖ
నాల్లో కూడా ఇలా రాసివుంది: “ఇదిగో! నేను
సీయోనులో అడ్డురాయిని,[d] అడ్డుబండను పెడు
తున్నాను. అయితే దానిమీద విశ్వాసం ఉంచే
వాళ్లు నిరాశపడరు.”[e]

**10** సహోదరులారా, ఇశ్రాయేలీయులు
రక్షించబడాలని నేను మనస్ఫూర్తిగా
కోరుకుంటున్నాను, దేవుణ్ణి వేడుకుంటున్నాను.[f]
2 వాళ్లకు దేవుని విషయంలో ఆసక్తి ఉందని
నేను సాక్ష్యం చెప్పగలను,[g] అయితే ఆ ఆసక్తి
సరైన జ్ఞానానికి అనుగుణంగా లేదు. 3 దేవుడు
ఒక వ్యక్తిని దేని ఆధారంగా నీతిమంతుడిగా
ఎంచుతాడో వాళ్లకు తెలీదు.[h] కానీ వాళ్లు తమ
సొంత పద్ధతిలో తాము నీతిమంతులమని
రుజువు చేసుకోవాలని ప్రయత్నిస్తూ,[i] దేవుని
నీతి ప్రమాణానికి లోబడలేదు.[j] 4 విశ్వాసం
చూపించే ప్రతీ ఒక్కరు దేవుని దృష్టిలో నీతి
మంతులుగా ఎంచబడేలా[k] క్రీస్తు ధర్మశాస్త్రాన్ని
నెరవేర్చాడు.*[l]

5 ధర్మశాస్త్రం వల్ల కలిగే నీతి గురించి మోషే
ఇలా రాశాడు: “వీటిని పాటించే వ్యక్తి వీటి
వల్ల జీవిస్తాడు.”[m] 6 అయితే విశ్వాసం వల్ల
కలిగే నీతి గురించి ఇలా రాసివుంది:
“ ‘ఎవరు పరలోకానికి ఎక్కి వెళ్తారు?’[n] అంటే,
క్రీస్తును కిందికి తీసుకురావడానికి ఎవరు
పరలోకానికి ఎక్కి వెళ్తారు అని మీ హృద
యాల్లో అనుకోకండి.[o] 7 లేదా ‘ఎవరు అగా

**9వ అధ్యా.**
a నిర్గ 10:1; నిర్గ 14:4
b యోబు 40:2
c యెష 29:16; యెష 45:9
d యెష 64:8; యిర్మీ 18:6
e 1థె 5:9
f రోమా 11:13; ఎఫె 3:6
g ఎఫె 2:12
h హోషే 2:23; మత్త 21:43; 1పే 2:10
i హోషే 1:10; గల 3:26
j హోషే 1:10; రోమా 11:4, 5
k యెష 10:22, 23

**2వ వరుస**
a యెష 1:9
b రోమా 4:11; రోమా 10:20; ఫిలి 3:9
c యెష 8:14; లూకా 20:17, 18; 1కొ 1:23
d కీర్త 118:22; మత్త 21:42
e యెష 28:16; రోమా 10:11; 1పే 2:6

**10వ అధ్యా.**
f రోమా 9:3, 4
g అపొ 21:20; గల 1:14
h రోమా 1:16, 17
i లూకా 16:15; ఫిలి 3:9
j లూకా 7:29, 30
k గల 3:24
l మత్త 5:17; రోమా 7:6; ఎఫె 2:15; కొలొ 2:13, 14
m లేవీ 18:5; గల 3:12
n ద్వితీ 30:12
o ద్వితీ 9:4

**9:21** *లేదా “ఘనత కోసం ఒక పాత్రను, ఘనహీనత కోసం ఒక పాత్రను.” **9:28, 29** *అనుబంధం A5 చూడండి.

**9:29** #అక్ష., “విత్తనాన్ని.” **10:4** *అక్ష., “ధర్మశాస్త్రానికి ముగింపు.”

ధంలోకి దిగి వెళ్తారు?’[a] అంటే, క్రీస్తును
మృతుల్లో నుండి పైకి తీసుకురావడానికి ఎవరు
అగాధంలోకి దిగి వెళ్తారు? అని మీ హృద
యాల్లో అనుకోకండి.” **8** మరైతే లేఖనం ఏమి
చెప్తోంది? “దేవుని సందేశం నీకు దగ్గరగా ఉంది,
నీ నోట్లోనే ఉంది, నీ హృదయంలోనే ఉంది”;[b]
అది, విశ్వాసం గురించిన “సందేశం,” దాన్నే
మేము ప్రకటిస్తున్నాం. **9** యేసు ప్రభువని మీ
నోటితో బహిరంగంగా ప్రకటిస్తే,[c] యేసును
దేవుడు మృతుల్లో నుండి బ్రతికించాడని మీ
హృదయాల్లో విశ్వసిస్తే, మీరు రక్షించబడతారు.
**10** ఎందుకంటే ఒక వ్యక్తి దేవుని దృష్టిలో
నీతిమంతుడు అవ్వాలంటే అతను హృదయంలో
విశ్వసించాలి, రక్షణ పొందాలంటే నోటితో బహి
రంగంగా ప్రకటించాలి.[d]

**11** లేఖనం ఇలా చెప్తోంది: “ఆయన మీద
విశ్వాసం ఉంచేవాళ్లు ఎవ్వరూ నిరాశపడరు.”[e]
**12** యూదుడు, గ్రీసు దేశస్థుడు అనే తేడా ఏమీ
లేదు.[f] అందరికీ ప్రభువు ఒక్కడే, తనను
పిలిచే వాళ్లందరి విషయంలో ఆయన ఉదారంగా
ఉంటాడు. **13** ఎందుకంటే, “యెహోవా* పేరు
ఉపయోగించి ప్రార్థించే ప్రతీ ఒక్కరు రక్షించబ
డతారు.”[g] **14** అసలు ఆయన మీద వాళ్లకు
విశ్వాసమే లేకపోతే, ఆయన పేరు ఉపయో
గించి ఎలా ప్రార్థిస్తారు? తాము వినని వ్యక్తి మీద
వాళ్లెలా విశ్వాసం ఉంచుతారు? ఎవరైనా ప్రకటిం
చకపోతే వాళ్లెలా వింటారు? **15** తమను
ఎవరూ పంపించకపోతే ప్రకటించేవాళ్లు ఎలా
ప్రకటిస్తారు?[h] లేఖనాల్లో రాసివున్నట్టు, “మంచి
విషయాల గురించిన మంచివార్త ప్రకటించేవాళ్ల
పాదాలు ఎంత అందమైనవి!”[i]

**16** అయినా, వాళ్లలో అందరూ మంచివార్తకు
లోబడలేదు. ఎందుకంటే, యెషయా ఇలా
రాశాడు: “యెహోవా,* మేము మాట్లాడిన# దాని
మీద ఎవరు విశ్వాసం ఉంచారు?”[j] **17** దేని
గురించైనా విన్నప్పుడే విశ్వాసం కలుగుతుంది.[k]
ఎవరైనా క్రీస్తు గురించి మాట్లాడినప్పుడే ఆ సందే
శాన్ని వినడం జరుగుతుంది. **18** నేను అడి
గేది ఏమిటంటే, వాళ్లు వినలేదా? విన్నారు
కదా. నిజానికి, “ఆ* సాక్ష్యం భూమంతటికి, ఆ
సందేశం భూమి నలుమూలలకు చేరుకుంది”[a]
అని రాసివుంది. **19** మరైతే ఇశ్రాయేలీ
యులకు తెలీదా? అని నేను అడుగుతున్నాను.
తెలుసు కదా.[b] “నేను జనం కాని దాన్ని ఉపయో
గించి మీకు రోషం పుట్టిస్తాను; మూర్ఖమైన జనం
ద్వారా మీకు విపరీతమైన కోపం తెప్పిస్తాను”
అని మోషే ముందుగా అన్నాడు.[c] **20** తర్వాత
యెషయా చాలా ధైర్యంగా ఇలా అన్నాడు:
“నన్ను వెతకనివాళ్లకు నేను దొరికాను;[d] నా
గురించి అడగనివాళ్లకు నన్ను నేను కనబర్చు
కున్నాను.”[e] **21** అయితే ఇశ్రాయేలీయుల
గురించి అతను ఇలా అన్నాడు: “అవిధేయు
లైన మొండి ప్రజల కోసం రోజంతా నా చేతులు
చాపాను.”[f]

# 11

కాబట్టి నేను అడిగేది ఏమిటంటే,
దేవుడు తన ప్రజల్ని తిరస్కరించాడా?[g]
లేనేలేదు! ఎందుకంటే నేను కూడా ఇశ్రాయేలీ
యుణ్ణే, అబ్రాహాము సంతానంలో ఒకణ్ణి,*
బెన్యామీను గోత్రానికి చెందినవాణ్ణి. **2** దేవుడు
మొట్టమొదట ఎంచుకున్న తన ప్రజల్ని తిర
స్కరించలేదు.[h] ఏలీయా ఇశ్రాయేలీయుల మీద
దేవునికి ఫిర్యాదు చేసిన సందర్భం గురించి
లేఖనం ఏమి చెప్తుందో మీకు తెలీదా?
**3** ఏలీయా ఇలా అన్నాడు: “యెహోవా,* వాళ్లు
నీ ప్రవక్తల్ని చంపేశారు, నీ బలిపీఠాల్ని ధ్వంసం
చేశారు; నేను ఒక్కడినే మిగిలాను, ఇప్పుడు
వాళ్లు నా ప్రాణం తీయాలని చూస్తున్నారు.”[i]
**4** కానీ అప్పుడు దేవుడు అతనితో ఏమన్నాడు?
“బయలుకు మోకరించని 7,000 మంది పురు
షులు నాకు మిగిలివున్నారు.”[j] **5** అలాగే,
ఈ కాలంలో కూడా దేవుడు తన అపారదయతో
ఎంచుకున్న ఇశ్రాయేలీయులు కొంతమంది
మిగిలివున్నారు.[k] **6** దేవుడు అపారదయతో
ఎంచుకున్నాడంటే,[l] పనుల్ని బట్టి ఎంచుకోలే
దని దానర్థం.[m] ఒకవేళ పనుల వల్ల ఎంచుకుని
వుంటే, ఇక అది అపారదయ అవ్వదు.

**7** మరైతే ఏమనాలి? ఇశ్రాయేలీయులు దేని
కోసమైతే పట్టుదలగా ప్రయత్నించారో దాన్ని

**10వ అధ్యా.**
a ద్వితీ 30:13
b ద్వితీ 30:14
c అపొ 16:31
d 1కొ 9:16; 2కొ 4:13; హెబ్రీ 13:15
e యెష 28:16; రోమా 9:33
f అపొ 15:7-9; గల 3:28
g యోవే 2:32; అపొ 2:21
h మత్త 28:19, 20
i యెష 52:7; ఎఫె 6:14, 15
j యెష 53:1; యోహా 12:37, 38
k యోహా 4:42

**2వ వరుస**
a కీర్త 19:4; అపొ 1:8
b మత్త 10:5, 6; అపొ 2:14
c ద్వితీ 32:21
d రోమా 9:30
e యెష 65:1
f యెష 65:2

**11వ అధ్యా.**
g 1స 12:22; యిర్మీ 31:37
h నిర్గ 19:5; కీర్త 94:14
i 1రా 19:2, 14
j 1రా 19:18
k రోమా 9:27
l ఎఫె 1:7; ఎఫె 2:8
m గల 2:15, 16

**10:13, 16; 11:3** *అనుబంధం A5 చూడండి. **10:16** #అక్ష., “మా నుండి విన్న.”

**10:18** *అక్ష., “వాటి.” **11:1** *అక్ష., “విత్తనం నుండి వచ్చినవాణ్ణి.”

వాళ్లు పొందలేదు; కానీ దేవుడు ఎంచుకున్న
వాళ్లు దాన్ని పొందారు.[a] మిగతావాళ్ల హృద
యాలు కఠినం అయ్యాయి.[b] **8** ఇది లేఖనాల్లో
రాసివున్నట్టే జరిగింది: “దేవుడు వాళ్ల హృదయా
లకు గాఢనిద్ర కలగజేశాడు;[c] వాళ్లకు చూడ
లేని కళ్లను, వినలేని చెవుల్ని ఇచ్చాడు. ఈ
రోజు వరకు వాళ్లు అదే స్థితిలో ఉన్నారు.”[d]
**9** అంతేకాదు దావీదు కూడా ఇలా అన్నాడు:
“వాళ్ల భోజనం బల్ల వాళ్లకు ఉరిగా, ఉచ్చుగా,
అడ్డురాయిగా మారాలి. వాళ్లు శిక్షించబడాలి.
**10** వాళ్ల కళ్లకు చీకటి కమ్మాలి, వాళ్లకు ఏమీ
కనబడకూడదు; వాళ్ల నడుములు వంగిపోయే
ఉండాలి.”[e]

**11** కాబట్టి నేను అడిగేది ఏమిటంటే,
వాళ్లు తట్టుకొని పూర్తిగా పడిపోయారా? అలా
అస్సలు జరగలేదు! కానీ వాళ్ల తప్పటడుగు
వల్ల అన్యజనులకు రక్షణ కలిగింది. ఇశ్రాయేలీ
యులకు రోషం పుట్టించడానికే అలా జరిగింది.[f]
**12** వాళ్ల తప్పటడుగు వల్ల లోకానికి దీవెనలు,*
వాళ్ల సంఖ్య తగ్గడం వల్ల అన్యజనులకు దీవెనలు
వస్తే,[g] వాళ్ల పూర్తి సంఖ్య వల్ల ఇంకెన్ని దీవెనలు
వస్తాయో కదా!

**13** ఇప్పుడు నేను అన్యజనులైన మీతో మాట్లా
డుతున్నాను. నేను అన్యజనులకు అపొస్తలుణ్ణి[h]
కాబట్టి నా పరిచర్యను మహిమపరుస్తున్నాను.*[i]
**14** నా సొంత ప్రజలకు ఏదోవిధంగా రోషం
పుట్టించి, వాళ్లలో కొందరినైనా రక్షించాలన్నదే
నా ఉద్దేశం. **15** దేవుడు వాళ్లను నిరాకరిం
చడం వల్ల[j] లోకానికి ఆయనతో శాంతియుత
సంబంధం ఏర్పడితే, దేవుడు వాళ్లను అంగీక
రించినప్పుడు పరిస్థితి ఎలా ఉంటుంది? వాళ్లు
మృతుల్లో నుండి మళ్లీ బ్రతికినట్టు ఉంటుంది.
**16** అంతేకాదు, పిండిముద్ద నుండి ప్రథమఫలా
లుగా తీసుకున్న భాగం పవిత్రమైనదైతే, పిండి
ముద్దంతా పవిత్రమైనదే; చెట్టు వేరు పవిత్రమైన
దైతే, కొమ్మలు కూడా పవిత్రమైనవే.

**17** దేవుడు మంచి ఒలీవ చెట్టుకున్న కొన్ని
కొమ్మలు విరిచి, అడవి ఒలీవ కొమ్మలైన
మిమ్మల్ని దానికి అంటుకట్టాడు, దానివల్ల మీరు
కూడా మంచి ఒలీవ చెట్టు వేరు సారం నుండి
ప్రయోజనం పొందుతున్నారు. **18** కాబట్టి
విరవబడిన అసలు కొమ్మల్ని చిన్నచూపు చూడ
కండి.*[a] ఎందుకంటే చెట్టు వేరు మీకు పోషణ
ఇస్తోంది కానీ మీరు దానికి పోషణ ఇవ్వట్లేదు.
**19** అయితే మీరు ఇలా అంటారు: “నన్ను
అంటుకట్టడం కోసం[b] దేవుడు ఆ కొమ్మల్ని విరి
చాడు.” **20** నిజమే! వాళ్లకు విశ్వాసం లేక
పోవడం వల్ల దేవుడు వాళ్లను విరిచేశాడు;[c]
అయితే మీరు విశ్వాసం వల్ల స్థిరంగా ఉన్నారు.[d]
అలాగని గర్వించకండి, బదులుగా జాగ్రత్తగా
ఉండండి. **21** ఎందుకంటే, దేవుడు సహజ
మైన కొమ్మల్నే విరిచేశాడంటే, మిమ్మల్ని విరిచే
యకుండా ఉంటాడా? **22** కాబట్టి దేవుడు
ఎలా దయ చూపించాడో,[e] ఎలా విరిచేశాడో
ఆలోచించండి. ఆయన పడిపోయిన* కొమ్మల్ని
విరిచేశాడు,[f] కానీ మీ మీద దయ చూపిం
చాడు. అయితే మీరు ఆయన దయలో నిలిచి
వుండాలి, లేదంటే మిమ్మల్ని కూడా విరిచేస్తాడు.
**23** వాళ్లు కూడా మళ్లీ విశ్వాసం చూపిస్తే
తిరిగి అంటుకట్టబడతారు,[g] ఎందుకంటే దేవుడు
వాళ్లను తిరిగి అంటుకట్టగలడు. **24** దేవుడు
అడవి ఒలీవ చెట్టు నుండి మిమ్మల్ని విరిచి,
సహజ విరుద్ధంగా మంచి ఒలీవ చెట్టుకు
అంటుకట్టాడంటే, మంచి ఒలీవ కొమ్మలైన వీళ్లను
తిరిగి సొంత చెట్టుకు అంటుకట్టడం ఇంకెంత
సులభం!

**25** సహోదరులారా, మీ దృష్టిలో మీరు
తెలివిగలవాళ్లు కాకుండా ఉండడానికి, మీరు
ఈ పవిత్ర రహస్యం తెలుసుకోవాలని[h] కోరు
కుంటున్నాను: అన్యజనుల సంఖ్య పూర్తయ్యే
వరకు కొందరు ఇశ్రాయేలీయుల హృద
యాలు కఠినం అయ్యాయి. **26** ఈ విధంగా
పూర్తి ఇశ్రాయేలు[i] రక్షించబడుతుంది. లేఖ
నాల్లో ఇలా ఉంది: “సీయోను నుండి విమో
చకుడు* వచ్చి,[j] యాకోబు# వంశస్థులతో భక్తి

**11వ అధ్యా.**
a యోహా 1:11, 12
b 2కొ 3:14, 15
c యెష 29:10
d ద్వితీ 29:4
e కీర్త 69:22, 23
f ద్వితీ 32:21; రోమా 10:19
g రోమా 9:23, 24
h అపొ 9:15; గల 1:15, 16; ఎఫె 3:8
i అపొ 28:30, 31; కొలొ 1:23; 2తి 4:5
j మత్త 21:43

**2వ వరుస**
a 1కొ 10:12
b అపొ 15:14
c మత్త 21:43
d ఎఫె 2:8
e రోమా 2:4
f మత్త 23:38
g అపొ 2:38
h ఎఫె 3:5, 6
i రోమా 2:29; రోమా 9:6; గల 3:29
j కీర్త 14:7

**11:12** *అక్ష., “సంపదలు.” **11:13** *లేదా “ఘన పరుస్తున్నాను.”

**11:18** *లేదా “అసలు కొమ్మలకు వ్యతిరేకంగా గొప్పలు చెప్పుకోకండి.” **11:22** *అంటే, విశ్వాసంలో పడిపోయిన. **11:26** *లేదా “రక్షకుడు.” #అంటే, ఇశ్రాయేలు.

హీన పనుల్ని మాన్పిస్తాడు. 27 నేను వాళ్ల
పాపాల్ని తీసేసేటప్పుడు[a] వాళ్లతో చేసే ఒప్పందం
ఇదే.”[b] 28 నిజమే, మంచివార్త విషయంలో
వాళ్లు మీ కోసం శత్రువులుగా ఉన్నారు;
అయితే దేవుడు ఎంచుకోవడం విషయానికొస్తే,
వాళ్ల పూర్వీకుల్ని బట్టి వాళ్లు ప్రియమైనవాళ్లుగా
ఉన్నారు.[c] 29 వరాలిచ్చే విషయంలో, ఎంచు
కునే విషయంలో దేవుడు తన మనసు మార్చు
కోడు. 30 మీరు ఒకప్పుడు దేవునికి అవిధే
యులుగా ఉండి,[d] ఇప్పుడు వాళ్ల అవిధేయత
వల్ల[e] కరుణించబడినట్టే,[f] 31 మీరు కరుణ
పొందేలా ఇప్పుడు వాళ్లు అవిధేయులుగా
ఉన్నారు. అలా వాళ్లమీద కూడా కరుణ చూపించ
వచ్చు. 32 వాళ్లందరి మీద కరుణ చూపించా
లని[g] దేవుడు వాళ్లందర్నీ అలా అవిధేయులుగా
ఉండనిచ్చాడు.[h]

33 ఆహా! దేవుని ఔదార్యం,* తెలివి, జ్ఞానం
ఎంత లోతైనవి!# ఆయన నిర్ణయాల్ని△ పరిశోధిం
చడం, ఆయన మార్గాల్ని కనుక్కోవడం అసాధ్యం!
34 ఎందుకంటే, “యెహోవా* మనసును తెలు
సుకున్నది ఎవరు? ఆయనకు సలహాదారు
డిగా ఉన్నది ఎవరు?”[i] 35 “ఆయన తిరిగి
ఇవ్వడానికి, ముందుగా ఆయనకు ఇచ్చింది
ఎవరు?”[j] 36 ఎందుకంటే అన్నీ ఆయన
నుండే వచ్చాయి, అన్నీ ఆయన్ని బట్టి, ఆయన
కోసం ఉన్నాయి. నిరంతరం ఆయనకు మహిమ
కలగాలి. ఆమేన్.

**12** కాబట్టి సహోదరులారా, దేవుని కనిక
రాన్ని బట్టి నేను మిమ్మల్ని కోరేదేమి
టంటే, మీ శరీరాల్ని సజీవమైన, పవిత్రమైన,[k]
దేవునికి ఇష్టమైన బలిగా అప్పగించండి,[l] మీ
ఆలోచనా సామర్థ్యాల్ని[m] ఉపయోగించి పవిత్ర
సేవ చేయండి. 2 ఇకమీదట ఈ వ్యవస్థ*
మిమ్మల్ని మలచనివ్వకండి. బదులుగా మీ
ఆలోచనాతీరులో మార్పులు చేసుకుంటూ మీ
వ్యక్తిత్వాన్ని మార్చుకోండి.#[n] అలా మీరు
మంచిది, ఆమోదయోగ్యమైనది, సంపూర్ణమైనది
అయిన దేవుని ఇష్టాన్ని పరీక్షించి తెలుసుకో
గలుగుతారు.[a]

3 దేవుడు నాకు అనుగ్రహించిన అపారదయ
ద్వారా అక్కడున్న మీలో ప్రతీ ఒక్కరికి నేను
చెప్పేదేమిటంటే, ఎవ్వరూ తన గురించి తాను
ఎక్కువగా* అంచనా వేసుకోవద్దు.[b] బదులుగా
ప్రతీ ఒక్కరు దేవుడు తనకు ఇచ్చిన# విశ్వాసం
ప్రకారం, తనకు మంచి వివేచన ఉందని చూపిం
చేలా అంచనా వేసుకోవాలి.[c] 4 ఒకే శరీరంలో
చాలా అవయవాలు ఉన్నా,[d] అన్నీ ఒకే పని
చేయవు. 5 అలాగే మనం కూడా చాలామం
దిమి ఉన్నా, క్రీస్తులో ఒకే శరీరంగా ఉన్నాం;
మనం ఒకదానికొకటి జతచేయబడిన* అవయ
వాలం.[e] 6 అయితే దేవుడు మనకు అనుగ్ర
హించిన అపారదయకు అనుగుణంగా మనకు
వేర్వేరు వరాలు ఉన్నాయి.[f] కాబట్టి మనకు
ఒకవేళ ప్రవచించే వరం ఉంటే, మన విశ్వా
సానికి తగ్గట్టు ప్రవచిద్దాం; 7 పరిచర్య వరం
ఉంటే, పరిచర్య చేస్తూ ఉందాం; అలాగే బోధించే
వ్యక్తి బోధిస్తూ ఉండాలి;[g] 8 ప్రోత్సహించే*
వ్యక్తి ప్రోత్సహించాలి;#[h] పంచిపెట్టే△ వ్యక్తి ఉదా
రంగా పంచిపెట్టాలి;⊠[i] నాయకత్వం వహించే వ్యక్తి
ఆ పనిని శ్రద్ధగా□ చేయాలి;[j] కరుణ చూపించే
వ్యక్తి సంతోషంగా కరుణ చూపించాలి.[k]

9 మీ ప్రేమలో కపటం ఉండకూడదు.[l] చెడ్డ
దాన్ని అసహ్యించుకోండి;[m] మంచిదాన్ని అంటి
పెట్టుకొని ఉండండి. 10 సహోదర ప్రేమను,
ఆ ప్రేమలో వాత్సల్యాన్ని చూపించండి. ఒకరి
నొకరు ఘనపర్చుకునే విషయంలో ముందుం
డండి.*[n] 11 కష్టపడి# పనిచేసేవాళ్లుగా
ఉండండి, సోమరులుగా ఉండకండి.△[o] పవిత్ర
శక్తి మీలో ఉత్సాహం నింపనివ్వండి.[p] దాసు
లుగా యెహోవాకు* సేవ చేయండి.[q] 12 నిరీ
క్షణను బట్టి సంతోషించండి. శ్రమల్లో సహనం

**11వ అధ్యా.**
a యెష 27:9
b యెష 59:20, 21
c ద్వితీ 10:15
d ఎఫె 2:1, 2
e అపొ 7:51
f అపొ 15:7-9
g 1తి 2:3, 4
h రోమా 3:9
i యెష 40:13; దాని 4:35
j యోబు 41:11

**12వ అధ్యా.**
k 2కొ 7:1; 1పే 1:15
l రోమా 6:13
m 2తి 1:7
n ఎఫె 4:23, 24

**2వ వరుస**
a 1తి 4:15
b సామె 16:18; గల 6:3; 1పే 5:5
c ఎఫె 2:8
d 1కొ 12:12
e 1కొ 12:25
f ఎఫె 3:7
g 1తి 5:17; 1పే 4:10, 11
h 2తి 4:2
i ద్వితీ 15:11; 2కొ 8:2
j 1థె 5:12; 1పే 5:2
k ఎఫె 4:32
l 1తి 1:5; యాకో 3:17; 1పే 1:22
m కీర్త 97:10; సామె 8:13
n ఫిలి 2:3
o సామె 13:4
p అపొ 18:24, 25
q రోమా 6:22

**11:33** *అక్ష., “సంపదలు.” #లేదా “గొప్పవి!” △అక్ష., “తీర్పుల్ని.” **11:34; 12:11** *అనుబంధం A5 చూడండి. **12:2** *లేదా “యుగం.” పదకోశం చూడండి. #లేదా “రూపాంతరం చెందండి.”

**12:3** *లేదా “అవసరమైన దానికన్నా ఎక్కువగా.” #లేదా “పంచి ఇచ్చిన.” **12:5** *లేదా “చెందిన.” **12:8** *లేదా “ఉపదేశించే.” #లేదా “ఉపదేశించాలి.” △లేదా “విరాళమిచ్చే.” ⊠లేదా “విరాళమివ్వాలి.” □లేదా “ఉత్సాహంగా.” **12:10** *లేదా “చొరవ తీసుకోండి.” **12:11** #లేదా “శ్రద్ధగా; ఉత్సాహంగా.” △లేదా “కాలయాపన చేస్తూ పనిచేయకండి.”

చూపించండి.[a] పట్టుదలగా ప్రార్థిస్తూ ఉండండి.[b]
13 పవిత్రుల అవసరాల్ని బట్టి మీకున్నవాటిని
వాళ్లతో పంచుకోండి. ఆతిథ్యం ఇస్తూ ఉండండి.[c]
14 హింసించేవాళ్లను దీవిస్తూ ఉండండి;[d] దీవిం
చండి కానీ శపించకండి.[e] 15 సంతోషించే
వాళ్లతో సంతోషించండి; ఏడ్చేవాళ్లతో ఏడ్వండి.
16 మీ గురించి మీరు ఎలా శ్రద్ధ తీసుకుంటారో,
ఇతరుల గురించి కూడా అలాగే శ్రద్ధ తీసుకోండి;
గొప్పగొప్ప వాటిమీద మనసుపెట్టకండి, బదు
లుగా తక్కువ వాటిని ఇష్టపడండి.*[f] మీకు మీరే
తెలివిగలవాళ్లని అనుకోకండి.[g]

17 ఎవరైనా మీకు చెడు చేస్తే, తిరిగి వాళ్లకు
చెడు చేయకండి.[h] మనుషులందరి దృష్టిలో
ఏది సరైనదో పరిగణనలోకి తీసుకోండి.
18 సాధ్యమైతే, మీకు చేతనైనంత వరకు మను
షులందరితో శాంతిగా మెలగండి.[i] 19 ప్రియ
సహోదరులారా, మీకు మీరే పగతీర్చుకోకండి,
దేవుణ్ణే ఆగ్రహం చూపించనివ్వండి;[j] ఎందు
కంటే లేఖనాల్లో ఇలా ఉంది: " 'పగతీర్చుకోవడం,
ప్రతిఫలం ఇవ్వడం నా పని' అని యెహోవా*
అంటున్నాడు."[k] 20 "నీ శత్రువు ఆకలితో
ఉంటే ఆహారం పెట్టు, దాహంతో ఉంటే తాగ
డానికి నీళ్లు ఇవ్వు. అలా చేయడం ద్వారా
అతని తలమీద నిప్పుల్ని కుప్పగా పోస్తావు."*[l]
21 చెడును నీ మీద విజయం సాధించనివ్వకు,
బదులుగా మంచి చేసి చెడు మీద విజయం
సాధిస్తూ ఉండు.[m]

**13** ప్రతీ ఒక్కరు పై అధికారాలకు లోబడి
ఉండాలి,[n] ఎందుకంటే అధికారాలన్నీ
దేవుని అనుమతితోనే ఉనికిలో ఉన్నాయి;[o] ఇప్పు
డున్న అధికారాల్ని దేవుడే వాటివాటి స్థానాల్లో
ఉంచాడు.[p] 2 కాబట్టి, అధికారాన్ని ఎదిరించే
వ్యక్తి దేవుని ఏర్పాటును వ్యతిరేకిస్తున్నాడు; ఆ
ఏర్పాటును వ్యతిరేకించేవాళ్లు తమ మీదికి
తామే శిక్ష తెచ్చుకుంటారు. 3 మంచిపనులు
చేసేవాళ్లు కాదుగానీ చెడ్డపనులు చేసేవాళ్లే ఆ
పరిపాలకులకు భయపడతారు.[a] మీరు అధికా
రుల పట్ల భయంతో జీవించకూడదని అను
కుంటున్నారా? అలాగైతే మంచిపనులు చేస్తూ
ఉండండి,[b] అప్పుడు వాళ్లు మిమ్మల్ని మెచ్చు
కుంటారు; 4 ఎందుకంటే వాళ్లు మీ మంచి
కోసమే దేవుని సేవకులుగా పనిచేస్తున్నారు. కానీ
ఒకవేళ మీరు చెడ్డపనులు చేస్తుంటే మాత్రం
భయపడండి. ఎందుకంటే వాళ్ల చేతుల్లో ఖడ్గం*
ఉన్నది ఊరికే కాదు. వాళ్లు, చెడ్డపనులు చేస్తూ
ఉండేవాళ్ల మీద ఆగ్రహం చూపించే# దేవుని
సేవకులు.

5 కాబట్టి మీరు లోబడివుండడానికి బల
మైన కారణమే ఉంది. కేవలం ఆగ్రహాన్ని*
బట్టి మాత్రమే కాదుగానీ మీ మనస్సాక్షిని బట్టి
కూడా మీరు లోబడివుండాలి.[c] 6 అందుకే
కదా మీరు పన్నులు కూడా కడుతున్నారు;
ఎందుకంటే వాళ్లు ఎప్పుడూ ప్రజలకు సేవ
చేసే దేవుని సేవకులు. 7 కాబట్టి ప్రతీ ఒక్క
రికి ఏమి ఇవ్వాలో అది ఇచ్చేయండి: ఎవరికి
పన్ను కట్టాలో వాళ్లకు పన్ను కట్టండి,[d] ఎవ
రికి కప్పం చెల్లించాలో వాళ్లకు కప్పం చెల్లించండి,
ఎవరికి భయపడాలో వాళ్లకు భయపడండి,[e]
ఎవర్ని ఘనపర్చాలో వాళ్లను ఘనపర్చండి.[f]

8 ఒకరినొకరు ప్రేమించుకునే విషయంలో
తప్ప ఎవ్వరికీ ఏమీ రుణపడి ఉండకండి;[g] సాటి
మనిషిని ప్రేమించే వ్యక్తి ధర్మశాస్త్రాన్ని
నెరవేర్చినట్టే.[h] 9 ఎందుకంటే, "వ్యభిచారం
చేయకూడదు,[i] హత్య చేయకూడదు,[j] దొంగ
తనం చేయకూడదు,[k] ఇతరులకు చెందినవాటిని
ఆశించకూడదు"[l] అనే ఆజ్ఞలతో సహా ధర్మ
శాస్త్రంలో ఉన్న ఏ ఆజ్ఞ అయినా, "నిన్ను నువ్వు
ప్రేమించుకున్నట్టు నీ సాటిమనిషిని* ప్రేమిం
చాలి"[m] అనే ఒక్క ఆజ్ఞలో నిక్షిప్తమై ఉంది.
10 ప్రేమ సాటిమనిషికి హాని తలపెట్టదు;[n]
కాబట్టి ప్రేమ చూపిస్తే ధర్మశాస్త్రాన్ని నెర
వేర్చినట్టే.[o]

11 మీరు వీటిని పాటించాలి, ఎందుకంటే
మనం ఏ కాలంలో జీవిస్తున్నామో మీకు తెలుసు,
మీరు నిద్ర మేల్కోవాల్సిన సమయం వచ్చేసింది.[p]

**12వ అధ్యా.**
a అపొ 14:22
b ఫిలి 4:6
c 3యో 8
d మత్త 5:44
e యాకో 3:9, 10
f యోహా 13:14; ఫిలి 2:3
g యోబు 37:24
h 1పే 2:23; 1పే 3:9
i 2తి 2:24
j లేవీ 19:18; మత్త 5:39
k ద్వితీ 32:35
l సామె 25:21, 22
m నిర్గ 23:4; లూకా 6:27

**13వ అధ్యా.**
n తీతు 3:1; 1పే 2:13, 14
o యోహా 19:10, 11
p అపొ 17:26

**2వ వరుస**
a 1పే 2:13, 14
b 1పే 3:13
c 1పే 2:19; 1పే 3:16
d మత్త 22:21; మార్కు 12:17; లూకా 20:25
e సామె 24:21
f 1పే 2:13, 17
g కొలొ 3:14; 1తి 1:5; 1యో 4:11
h గల 5:14; యాకో 2:8
i నిర్గ 20:14; మత్త 5:27, 28; 1కొ 6:9, 10
j ఆది 9:6; ద్వితీ 5:17
k నిర్గ 20:15
l నిర్గ 20:17
m లేవీ 19:18; మత్త 22:39
n లూకా 6:31
o మత్త 22:37-40
p లూకా 21:36

12:16 *లేదా "గర్వపు ఆలోచనలు పెంపొందించుకోకండి, బదులుగా వినయ స్వభావం కలిగివుండండి." 12:19 *అనుబంధం A5 చూడండి. 12:20 *అంటే, అతన్ని మెత్తబర్చి అతని కఠిన త్వాన్ని కరిగించేస్తావు.

13:4 *లేదా "శిక్షించే అధికారం." #లేదా "శిక్షించే." 13:5 *లేదా "శిక్షను." 13:9 *లేదా "పొరుగువాణ్ణి."

మనం విశ్వాసులమైనప్పటి కంటే ఇప్పుడు
మన రక్షణ మరింత దగ్గరగా ఉంది. **12** రాత్రి
చాలావరకు గడిచిపోయింది; పగలు దగ్గరప
డింది. కాబట్టి చీకటి పనుల్ని వదిలేసి వెలుగు
ఆయుధాల్ని ధరించుకుందాం.[a] **13** పగటి
పూట నడుచుకున్నట్టు మర్యాదగా నడుచు
కుందాం.[b] విచ్చలవిడి విందులు,* తాగుబోతు
తనం, అక్రమ సంబంధాలు, లెక్కలేనితనం,#[c]
గొడవలు, అసూయ అనేవాటికి దూరంగా
ఉందాం. **14** అయితే ప్రభువైన యేసుక్రీస్తును
అనుకరించండి,*[d] శరీర కోరికలు తీర్చుకోవడం
మీద మనసుపెట్టకండి.

**14** విశ్వాసంలో బలహీనంగా ఉన్న వ్యక్తిని
స్వీకరించండి,[e] అయితే వ్యక్తిగత
అభిప్రాయాల్ని* బట్టి అతనికి తీర్పు తీర్చ
కండి. **2** ఒక వ్యక్తి తన విశ్వాసాన్ని బట్టి అన్నీ
తింటాడు, విశ్వాసంలో బలహీనంగా ఉన్న వ్యక్తి
కూరగాయలు మాత్రమే తింటాడు. **3** అన్నీ
తినే వ్యక్తి, అన్నీ తినని వ్యక్తిని చిన్నచూపు చూడ
కూడదు. అన్నీ తినని వ్యక్తి, అన్నీ తినే వ్యక్తికి
తీర్పు తీర్చకూడదు.[f] ఎందుకంటే దేవుడు అతన్ని
స్వీకరించాడు. **4** ఇంకొకరి సేవకునికి తీర్పు
తీర్చడానికి నువ్వు ఎవరు?[g] అతను చేసేది
తప్పో కాదో అతని యజమాని నిర్ణయిస్తాడు.[h]
యెహోవా* అతనికి సహాయం చేయగలడు,
అతను ఆయన ముందు మంచి స్థానం కలిగి
వుండవచ్చు.

**5** ఒకతను, ఒక రోజు కన్నా ఇంకో రోజు
మంచిదని అనుకుంటాడు; ఇంకొకతను అన్ని
రోజులూ ఒకటే అనుకుంటాడు;[i] అయితే
తాను నమ్మేది సరైనది అనే పూర్తి నమ్మకం
ప్రతీ ఒక్కరికి ఉండాలి. **6** ఒక రోజును
ప్రత్యేకంగా ఎంచే వ్యక్తి యెహోవా* కోసం అలా
చేస్తున్నాడు. అన్నీ తినే వ్యక్తి యెహోవా* కోసం
తింటున్నాడు, ఎందుకంటే అతను దేవునికి కృత
జ్ఞతలు తెలుపుతున్నాడు;[j] అలాగే అన్నీ తినని
వ్యక్తి యెహోవా* కోసం అలా తినకుండా ఉంటు
న్నాడు, అయినా అతను దేవునికి కృతజ్ఞతలు
తెలుపుతున్నాడు.[a] **7** మనలో ఏ ఒక్కరం
మనకోసమే బ్రతకం,[b] మనకోసమే చనిపోం.
**8** మనం బ్రతికినా యెహోవా* కోసం బ్రతు
కుతాం,[c] చనిపోయినా యెహోవా* కోసం చని
పోతాం. కాబట్టి మనం బ్రతికినా, చనిపోయినా
యెహోవాకు* చెందినవాళ్లం.[d] **9** క్రీస్తు ఇందు
కోసమే, అంటే చనిపోయినవాళ్ల మీద, బ్రతికున్న
వాళ్ల మీద ప్రభువుగా ఉండడం కోసం చనిపోయి
తిరిగి బ్రతికాడు.[e]

**10** అలాంటప్పుడు, నువ్వు ఎందుకు నీ సహో
దరునికి తీర్పు తీరుస్తున్నావు?[f] లేదా ఎందుకు
నీ సహోదరుణ్ణి చిన్నచూపు చూస్తున్నావు? మన
మందరం దేవుని న్యాయపీఠం ముందు నిలబ
డతాం.[g] **11** ఎందుకంటే లేఖనాల్లో ఇలా రాసి
వుంది: “యెహోవా* ఏమంటున్నాడంటే, ‘నా
జీవం తోడు’[h] ‘ప్రతీ మోకాలు నా ముందు వంగు
తుంది, ప్రతీ నాలుక నేను దేవుణ్ణని బహిరంగంగా
ఒప్పుకుంటుంది.’ ”[i] **12** అందుకే, మనలో
ప్రతీ ఒక్కరు తన గురించి దేవునికి లెక్క అప్ప
జెప్పాల్సి ఉంటుంది.[j]

**13** కాబట్టి, ఇకమీదట మనం ఒకరి
కొకరం తీర్పు తీర్చుకోకుండా ఉందాం.[k] బదు
లుగా, సహోదరుని ముందు అడ్డురాయి గానీ,
అడ్డంకి గానీ పెట్టకూడదని గట్టిగా నిర్ణయిం
చుకుందాం.[l] **14** సహజంగా ఏదీ అపవిత్రమై
నది కాదని ప్రభువైన యేసు శిష్యునిగా నాకు
తెలుసు, నేను దీన్ని బలంగా నమ్ముతున్నాను;[m]
అయితే ఒక వ్యక్తి దేన్నైనా అపవిత్రమని ఎంచితే,
అప్పుడది అతనికి అపవిత్రమైనది అవుతుంది.
**15** నువ్వు తినే ఆహారం వల్ల నీ సహోదరుడు
నొచ్చుకుంటే, నువ్వు ఇక ప్రేమతో నడుచుకో
వట్లేదని అర్థం.[n] ఎవరి కోసం క్రీస్తు చనిపో
యాడో అతన్ని నీ ఆహారంతో నాశనం చేయకు.[o]
**16** కాబట్టి మీకు మంచివని అనిపించినా, ఇత
రులు మీ గురించి చెడుగా మాట్లాడుకునేట్టు
చేసే వాటిని చేయకండి. **17** ఎందుకంటే
దేవుని రాజ్యం అంటే తినడం, తాగడం కాదు
గానీ[p] నీతి, శాంతి, పవిత్రశక్తి ద్వారా కలిగే
సంతోషం. **18** ఈ విధంగా క్రీస్తుకు దాసులుగా

**13వ అధ్యా.**
a 2కొ 6:4, 7; ఎఫె 6:11; 1థె 5:8
b 1పే 2:12
c ఎఫె 4:19; 1పే 4:3
d 1కొ 11:1; గల 3:27; ఎఫె 4:24

**14వ అధ్యా.**
e 1థె 5:14
f కొలొ 2:16
g మత్త 7:1; యాకో 4:12
h 1కొ 4:4
i కొలొ 2:16
j 1తి 4:4

**2వ వరుస**
a 1కొ 10:31
b 1కొ 6:19, 20
c కీర్త 146:2; 1పే 4:1, 2
d 1థె 4:14
e 1థె 5:10; ప్రక 1:17, 18
f లూకా 6:37
g అపొ 10:42; 2కొ 5:10
h యెష 49:18
i యెష 45:23
j ప్రస 12:14; మత్త 12:36; 2కొ 5:10
k మత్త 7:1
l మత్త 18:6; 1కొ 8:9; 1కొ 10:32
m మత్త 15:11; అపొ 10:15; 1తి 4:4
n ఎఫె 5:2
o 1కొ 8:10, 11
p 1కొ 8:8

**13:13** *లేదా “అల్లరి విందులు.” #లేదా “సిగ్గు లేని ప్రవర్తన.” గ్రీకులో అసెల్జీయ అనే పదానికి బహువచనం ఉపయోగించారు. పదకోశం చూడండి. **13:14** *అక్ష., “ధరించండి.” **14:1** *లేదా “మన సులో మెదిలే ప్రశ్నల్ని” అయ్యుంటుంది. **14:4, 6, 8, 11** *అనుబంధం A5 చూడండి.

ఉండేవాళ్లు దేవుని అంగీకారాన్ని, మనుషుల
ఆమోదాన్ని పొందుతారు.
19 కాబట్టి ఇతరులతో శాంతిగా ఉండడా
నికి,[a] ఒకరినొకరం బలపర్చుకోవడానికి[b] చేయ
గలిగినదంతా చేద్దాం. 20 కేవలం ఆహారం
కోసం దేవుని పనిని పాడుచేయడం ఆపేయి.[c]
నిజమే, అన్నీ పవిత్రమైనవే; అయితే ఇతరుల్ని
విశ్వాసంలో తడబడేలా చేసే వాటిని తినడం
తప్పు.*[d] 21 మాంసం తినడమైనా, ద్రాక్షా
రసం తాగడమైనా, నీ సహోదరుణ్ణి విశ్వాసంలో
తడబడేలా చేసే ఏ పనైనా చేయకపోవడమే
మంచిది.[e] 22 నీకున్న విశ్వాసాన్ని నీకూ దేవు
నికీ మధ్యే ఉంచుకో. తాను ఆమోదించే వాటిని
బట్టి తనకు తాను తీర్పు తీర్చుకోని వ్యక్తి సంతో
షంగా ఉంటాడు. 23 కానీ అతనికి అనుమా
నాలు ఉండి దేన్నైనా తింటే, అతను అప్పటికే
తనకు తాను శిక్ష విధించుకున్నాడు. ఎందుకంటే
అతను విశ్వాసంతో తినలేదు. నిజానికి, విశ్వా
సంతో చేయని ప్రతీది పాపమే.

**15** విశ్వాసంలో బలంగా ఉన్న మనం,
ఎక్కువ బలంగాలేని వాళ్ల బలహీన
తల్ని భరించాలి;[f] మనం మన సంతోషం
మాత్రమే చూసుకోకూడదు.[g] 2 మనలో ప్రతీ
ఒక్కరం ఇతరుల్ని బలపర్చడానికి వాళ్లకు మంచి
చేస్తూ వాళ్లను సంతోషపెట్టడానికి ప్రయత్నిం
చాలి.[h] 3 ఎందుకంటే క్రీస్తు కూడా తనను
తాను సంతోషపెట్టుకోలేదు.[i] బదులుగా,
“నిన్ను నిందించేవాళ్ల నిందలు నా మీద
పడ్డాయి”[j] అని లేఖనాల్లో రాసివున్నట్టు జరి
గింది. 4 మన సహనం వల్ల, లేఖనాలు ఇచ్చే
ఊరట వల్ల మనం నిరీక్షణ కలిగివుండాలని[k]
పూర్వం రాయబడినవన్నీ మనకు బోధించడా
నికే రాయబడ్డాయి.[l] 5 సహనాన్ని, ఊరటను
ఇచ్చే దేవుడు, మీరందరూ క్రీస్తుయేసుకు ఉన్న
అదే మనోవైఖరి కలిగివుండేలా సహాయం చేయా
లని కోరుకుంటున్నాను. 6 అప్పుడు మీరు
ఐక్యంగా,[m] ఒకే స్వరంతో* మన ప్రభువైన
యేసుక్రీస్తుకు తండ్రి అయిన దేవుణ్ణి మహిమ
పర్చగలుగుతారు.

7 కాబట్టి దేవునికి మహిమ కలిగేలా,
క్రీస్తు మిమ్మల్ని స్వీకరించినట్టే*[a] మీరు కూడా
ఒకరినొకరు స్వీకరించండి.#[b] 8 నేను మీకు
చెప్తున్నాను, దేవుడు సత్యవంతుడని చూపించ
డానికి క్రీస్తు సున్నతి చేయించుకున్నవాళ్లకు
పరిచారకుడు అయ్యాడు.[c] దేవుడు వాళ్ల
పూర్వీకులకు చేసిన వాగ్దానాలు నిజమైనవని
రుజువు చేయడానికీ,[d] 9 అలాగే దేవుని కరు
ణను బట్టి అన్యజనులు* ఆయన్ని మహిమ
పర్చాలనీ[e] క్రీస్తు అలా పరిచారకుడు అయ్యాడు.
ఎందుకంటే లేఖనాల్లో ఇలా రాసివుంది:
“అందుకే అన్యజనుల మధ్య నేను నిన్ను
ఘనపరుస్తాను, నీ పేరును స్తుతిస్తూ పాటలు
పాడతాను.”[f] 10 అంతేకాదు, “దేశాల్లారా,
ఆయన ప్రజలతో సంతోషించండి”[g] అని
కూడా రాసివుంది. 11 ఇంకో లేఖనంలో,
“సమస్త దేశాల్లారా, యెహోవాను* స్తుతించండి.
దేశదేశాల ప్రజలంతా ఆయన్ని స్తుతించాలి”[h]
అని ఉంది. 12 అంతేకాదు యెషయా ఇలా
అంటున్నాడు: “యెష్షయి వేరు వస్తాడు,[i] ఆయన
దేశాల్ని పరిపాలిస్తాడు;[j] దేశాలు ఆయన మీద
నిరీక్షణ ఉంచుతాయి.”[k] 13 నిరీక్షణను ఇచ్చే
దేవుడు మీరు తన మీద ఉంచిన నమ్మకం ద్వారా
మీలో గొప్ప సంతోషాన్ని, శాంతిని నింపాలని
కోరుకుంటున్నాను. అప్పుడు పవిత్రశక్తి బలం
ద్వారా మీ నిరీక్షణ బలపడుతుంది.*[l]
14 నా సహోదరులారా, మీరు మంచితనంతో,
సమస్తమైన జ్ఞానంతో నిండివున్నారని, మీరు
ఒకరికొకరు ఉపదేశించుకునే స్థితిలో ఉన్నారని
నాకు నమ్మకం కుదిరింది. 15 అయినాసరే,
దేవుడు నాకు అనుగ్రహించిన అపారదయను
బట్టి కొన్ని విషయాలు మీకు గుర్తుచేయా
లని వాటి గురించి చాలా నిర్మొహమాటంగా
రాశాను. 16 నేను క్రీస్తుయేసుకు సేవకునిగా
ఉంటూ అన్యజనులకు ప్రకటించాలని దేవుడు
నాకు ఆ అపారదయను అనుగ్రహించాడు.[m]
ఈ అన్యజనులు కూడా పవిత్రశక్తితో పవిత్ర

**14వ అధ్యా.**
a మత్త 5:9
b 1కొ 14:12; హెబ్రీ 10:24
c 1కొ 8:11
d 1కొ 8:9
e రోమా 14:13; 1కొ 8:13; 1కొ 10:24

**15వ అధ్యా.**
f రోమా 14:1; 1థె 5:14
g 1కొ 10:24
h 1కొ 9:22
i మార్కు 10:45; యోహా 5:30
j కీర్త 69:9
k కీర్త 119:49, 50; హెబ్రీ 3:6; 1పే 1:10
l 1కొ 10:11; 2తి 3:16, 17; 2పే 1:19
m 1కొ 1:10; 2కొ 13:11; ఫిలి 2:2; 1పే 3:8

**2వ వరుస**
a యోహా 6:37
b ఫిలే 10, 17
c మత్త 15:24; యోహా 1:11
d ఆది 22:16-18; కీర్త 89:3
e రోమా 9:23, 24
f 2స 22:50; కీర్త 18:49
g ద్వితీ 32:43
h కీర్త 117:1
i ప్రక 5:5
j ఆది 49:10
k యెష 11:1, 10; మత్త 12:21
l యెష 40:31
m రోమా 11:13; గల 2:7, 8

**14:20** *లేదా “హానికరం.” **15:6** *అక్ష., “నోటితో.”

**15:7** *లేదా “ఆహ్వానించినట్టే.” #లేదా “ఆహ్వానించండి.” **15:9** *లేదా “ఇతర దేశాలు.” **15:11** *అనుబంధం A5 చూడండి. **15:13** *లేదా “పొంగి పొర్లుతుంది.”

పర్చబడి దేవుడు అంగీకరించే అర్పణగా ఉండాలని, నేను దేవుని మంచివార్తకు సంబంధించిన పవిత్రమైన పని చేస్తున్నాను.[a]

**17** కాబట్టి క్రీస్తుయేసు శిష్యునిగా నేను దేవునికి సంబంధించిన విషయాల్లో సంతోషిస్తున్నాను. **18** అన్యజనులు విధేయత చూపించేలా క్రీస్తు నా ద్వారా చేసిన పని గురించి తప్ప వేరే దేని గురించీ మాట్లాడే సాహసం నేను చేయను. క్రీస్తు నా మాటల ద్వారా, చేతల ద్వారా, **19** సూచనల ద్వారా, అద్భుతాల ద్వారా,[b] దేవుని పవిత్రశక్తి బలం ద్వారా పని చేశాడు. దానివల్ల నేను యెరూషలేము నుండి ఇల్లూరికు ప్రాంతం వరకు క్రీస్తు గురించిన మంచివార్తను పూర్తిస్థాయిలో ప్రకటించాను.[c] **20** అప్పటికే క్రీస్తు పేరు ప్రకటించబడిన ప్రాంతాల్లో మంచివార్త ప్రకటించకూడదని, ఇంకో వ్యక్తి వేసిన పునాది మీద కట్టకూడదని నేను లక్ష్యం పెట్టుకున్నాను. **21** ఎందుకంటే లేఖనాల్లో ఇలా రాసివుంది: “ఆయన గురించి ఏమీ చెప్పబడని వాళ్లు ఆయన్ని చూస్తారు, ఆయన గురించి వినని వాళ్లు అర్థంచేసుకుంటారు.”[d]

**22** నేను చాలాసార్లు మీ దగ్గరికి రావాలనుకున్నా రాలేకపోవడానికి ఇది కూడా ఒక కారణం. **23** అయితే ఇప్పుడు ఈ ప్రాంతాల్లో నేను అడుగుపెట్టని చోటు అంటూ ఏదీ లేదు. నేను మీ దగ్గరికి రావాలని ఎన్నో* ఏళ్లుగా ఎదురుచూస్తున్నాను. **24** కాబట్టి నేను స్పెయిన్‌కు వెళ్లేటప్పుడు దారిలో మిమ్మల్ని కలిసి, మీతో కొంత సమయం సంతోషంగా గడపాలని, తర్వాత మీరు అక్కడి నుండి నన్ను సాగనంపాలని ఆశిస్తున్నాను. **25** అయితే ఇప్పుడు నేను పవిత్రులకు సహాయం* చేయడానికి యెరూషలేముకు బయల్దేరుతున్నాను.[e] **26** ఎందుకంటే యెరూషలేములో ఉన్న పవిత్రుల్లోని పేదవాళ్లతో పంచుకోవడానికి మాసిదోనియ, అకయ ప్రాంతాల్లోని సహోదరులు తమకున్న వాటిని సంతోషంగా విరాళమిచ్చారు.[f] **27** నిజమే, వాళ్లు సంతోషంగా విరాళమిచ్చారు. వాస్తవానికి ఆ సహోదరులు ఆ పవిత్రులకు రుణపడివున్నారు; ఎందుకంటే తాము దేవుని నుండి పొందిన మంచి విషయాలన్నిటినీ పవిత్రులు ఆ సహోదరులతో పంచుకున్నారు; కాబట్టి ఇప్పుడు తమకున్న వాటితో పవిత్రులకు సహాయం* చేయాల్సిన బాధ్యత ఆ సహోదరులకు ఉంది.[a] **28** కాబట్టి నేను ఈ పని పూర్తిచేసి విరాళాన్ని* భద్రంగా వాళ్లకు అందజేసిన తర్వాత, దారిలో మిమ్మల్ని కలిసి స్పెయిన్‌కు వెళ్తాను. **29** అంతేకాదు, నేను మీ దగ్గరికి వచ్చినప్పుడు క్రీస్తు మెండైన దీవెనలతో వస్తానని నాకు తెలుసు.

**30** సహోదరులారా, నేను ఇప్పుడు ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా, పవిత్రశక్తి వల్ల కలిగే ప్రేమ ద్వారా మిమ్మల్ని వేడుకునేది ఏమిటంటే, నాతోపాటు మీరు కూడా పట్టుదలగా నాకోసం దేవునికి ప్రార్థించండి.[b] **31** యూదయలోని అవిశ్వాసుల చేతుల్లో నుండి నేను తప్పించబడాలని;[c] యెరూషలేములో ఉన్న పవిత్రులకు నేను చేసే పరిచర్య[d] వాళ్లకు నచ్చాలని ప్రార్థించండి. **32** అప్పుడు, దేవుని ఇష్టప్రకారం నేను సంతోషంగా మీ దగ్గరికి వస్తాను, మీతో కలిసి సేదదీరుతాను. **33** శాంతిని అనుగ్రహించే దేవుడు మీ అందరికీ తోడుండాలి.[e] ఆమేన్.

**16** కెంక్రేయలోని[f] సంఘంలో సేవ చేస్తున్న మన సహోదరి ఫీబేను మీకు పరిచయం* చేస్తున్నాను. **2** మీరు పవిత్రులకు తగ్గట్టు ప్రభువు శిష్యురాలిగా ఆమెను చేర్చుకుని, ఆమెకు కావాల్సిన సహాయం చేయాలని కోరుకుంటున్నాను.[g] ఎందుకంటే ఆమె కూడా చాలామంది సహోదరులకు, అలాగే నాకు సహాయం చేసింది.

**3** క్రీస్తుయేసు సేవలో నా తోటి పనివాళ్లయిన ప్రిస్కను,* అకులను[h] అడిగినట్టు చెప్పండి. **4** వాళ్లు నాకోసం తమ ప్రాణాల్ని పణంగా పెట్టారు.[i] వాళ్లకు నేనే కాదు, అన్యజనులు ఉన్న సంఘాల వాళ్లంతా కృతజ్ఞతలు చెప్తున్నారు. **5** అదేవిధంగా, వాళ్ల ఇంట్లో ఉన్న సంఘానికి

15:23 *లేదా “కొన్ని” అయ్యుంటుంది. 15:25, 27 *అక్ష., “పరిచారం.” 15:28 *అక్ష., “ఆ ఫలాన్ని.” 16:1 *లేదా “సిఫారసు.” 16:3 *ప్రిస్కిల్ల అని కూడా పిలవబడింది.

**15వ అధ్యా.**
a అపొ 20:24
b అపొ 15:12; 2కొ 12:12
c అపొ 21:18, 19
d యెష 52:15
e అపొ 19:21; అపొ 20:22
f 1కొ 16:1; 2కొ 8:1-4; 2కొ 9:2, 12

**2వ వరుస**
a గల 6:6; హెబ్రీ 13:16
b 2కొ 1:11; ఎఫె 6:18; కొలొ 4:3; 1థె 5:25
c 2థె 3:1, 2
d రోమా 15:26
e 1కొ 14:33; ఫిలి 4:9

**16వ అధ్యా.**
f అపొ 18:18
g రోమా 12:13; 1యో 3:17
h అపొ 18:2; అపొ 18:24, 26; 2తి 4:19
i 1యో 3:16

కూడా శుభాకాంక్షలు చెప్పండి.[a] నా ప్రియ సహో
దరుడు ఎపైనెటును అడిగినట్టు చెప్పండి, ఆసి
యాలో మొట్టమొదట క్రీస్తు శిష్యులైన వాళ్లలో
అతను ఒకడు.* **6** మీకోసం కష్టపడి పని
చేసిన మరియను అడిగినట్టు చెప్పండి. **7** నా
బంధువులు,[b] నా తోటి ఖైదీలు అయిన అంద్రొనీ
కును, యూనీయను అడిగినట్టు చెప్పండి.
అపొస్తలుల దగ్గర వాళ్లకు మంచిపేరు ఉంది.
వాళ్లు నాకన్నా ముందు నుండి క్రీస్తు శిష్యులుగా
ఉన్నారు.

**8** నా ప్రియ సహోదరుడూ ప్రభువు శిష్యుడూ
అయిన అంప్లీయతును అడిగినట్టు చెప్పండి.
**9** క్రీస్తు సేవలో మన తోటి పనివాడైన ఊర్బా
నును, నా ప్రియ సహోదరుడైన స్టాకును అడి
గినట్టు చెప్పండి. **10** క్రీస్తు ఆమోదం పొందిన
అపెల్లెను అడిగినట్టు చెప్పండి. అరిస్టొబూలు
ఇంటివాళ్లను అడిగినట్టు చెప్పండి. **11** నా
బంధువైన హెరోదియోనును అడిగినట్టు
చెప్పండి. నార్కిస్సు ఇంటివాళ్లలో ప్రభువు శిష్యు
లైన వాళ్లను అడిగినట్టు చెప్పండి. **12** ప్రభువు
సేవలో కష్టపడి పనిచేస్తున్న త్రుఫైనా, త్రుఫోసా
అనే సహోదరీల్ని అడిగినట్టు చెప్పండి. మన
ప్రియ సహోదరి పెర్సిసును అడిగినట్టు చెప్పండి,
ఆమె ప్రభువు సేవలో కష్టపడి పనిచేసింది.
**13** ప్రభువు సేవకుల్లో శ్రేష్ఠుడైన రూఫును,
వాళ్ల అమ్మను అడిగినట్టు చెప్పండి; ఆమె నాకూ
అమ్మ లాంటిది. **14** అసుంక్రితును, ఫ్లెగో
నును, హెర్మేను, పత్రొబను, హెర్మాను, వాళ్లతో
పాటు ఉన్న సహోదరుల్ని అడిగినట్టు చెప్పండి.
**15** పిలొలొగును, యూలియాను, నేరియను,
అతని సహోదరిని, ఒలుంపాను, వాళ్లతో
ఉన్న పవిత్రులందర్నీ అడిగినట్టు చెప్పండి.
**16** పవిత్రమైన ముద్దు పెట్టుకొని ఒకరినొకరు
పలకరించుకోండి. క్రీస్తు సంఘాలన్నీ మీకు శుభా
కాంక్షలు చెప్తున్నాయి.

**17** సహోదరులారా, ఇప్పుడు నేను మిమ్మల్ని
వేడుకునేది ఏమిటంటే, మీరు నేర్చుకున్న
బోధకు విరుద్ధంగా విభజనలు సృష్టించేవాళ్లను,
తప్పుదోవ పట్టించేవాళ్లను ఓ కంట కనిపెడుతూ
వాళ్లకు దూరంగా ఉండండి.[c] **18** అలాంటి
వాళ్లు మన ప్రభువైన క్రీస్తుకు కాదుగానీ
తమ సొంత కోరికలకు* దాసులు. వాళ్లు
ఇంపైన మాటలతో, పొగడ్తలతో అజాగ్రత్తగా
ఉన్నవాళ్లను# మోసం చేస్తారు. **19** మీ విధే
యతను అందరూ గమనించారు, కాబట్టి మీ
గురించి నేను సంతోషిస్తున్నాను. అయితే మీరు
మంచివాటి విషయంలో తెలివిగలవాళ్లుగా,
చెడ్డవాటి విషయంలో నిర్దోషులుగా ఉండా
లని కోరుకుంటున్నాను.[a] **20** శాంతిని అనుగ్ర
హించే దేవుడు త్వరలోనే సాతానును మీ కాళ్ల
కింద చితకతొక్కిస్తాడు.[b] ప్రభువైన యేసు
చూపించే అపారదయ మీకు తోడుండాలి.

**21** నా తోటి పనివాడైన తిమోతి మీకు
శుభాకాంక్షలు చెప్తున్నాడు. అలాగే నా బంధువు
లైన[c] లూకియ, యాసోను, సోసిపత్రు కూడా
మీకు శుభాకాంక్షలు చెప్తున్నారు.

**22** ఈ ఉత్తరం రాసిపెట్టిన తెర్తియు అనే నేను
కూడా ప్రభువు పేరున నా శుభాకాంక్షలు
చెప్తున్నాను.

**23** నాకు, సంఘమంతటికి ఆతిథ్యం ఇచ్చే
గాయియు[d] మీకు శుభాకాంక్షలు చెప్తున్నాడు.
ఈ నగర కోశాధికారి ఎరస్తు, అతని సహో
దరుడు క్వర్తు మీకు శుభాకాంక్షలు
చెప్తున్నారు. **24** *——

**25** నేను ప్రకటించే మంచివార్త, అలాగే
యేసుక్రీస్తు గురించిన సందేశం దేవుడు
మిమ్మల్ని స్థిరపర్చగలడని చూపిస్తున్నాయి.
ఈ మంచివార్త, ఎంతోకాలం పాటు దాచ
బడి ఇప్పుడు బయల్పర్చబడిన పవిత్ర రహస్యం[e]
గురించిన అవగాహనకు అనుగుణంగా ఉంది.
**26** వెల్లడి చేయబడిన ఆ రహస్యం గురించి
అన్నిదేశాల ప్రజలు లేఖనాల్లోని ప్రవచ
నాల ద్వారా తెలుసుకున్నారు. ఇది, అన్ని
దేశాల ప్రజలు విశ్వాసంతో విధేయత చూపిం
చేలా నిత్యదేవుడు ఇచ్చిన ఆజ్ఞకు అనుగుణంగా
ఉంది. **27** ఆయన మాత్రమే అత్యంత తెలివి
గలవాడు.[f] యేసుక్రీస్తు ద్వారా దేవునికి నిరం
తరం మహిమ కలగాలి, ఆమేన్.

**16వ అధ్యా.**
a 1కొ 16:19; కొలొ 4:15; ఫిలే 2
b రోమా 16:11
c మత్త 7:15; తీతు 3:10; 2యో 10

**2వ వరుస**
a 1కొ 14:20
b ఆది 3:15; హెబ్రీ 2:14
c రోమా 16:7
d 1కొ 1:14
e ఎఫె 1:9-12; కొలొ 1:26, 27
f రోమా 11:33

**16:5** *అక్ష., “ఆసియాలో క్రీస్తుకు ప్రథమఫలాలు.” **16:18** *లేదా “కడుపులకు.” #లేదా “అజాగ్రత్తగా ఉన్నవాళ్ల హృదయాల్ని.” **16:24** *అనుబంధం A3 చూడండి.

# కొరింథీయులకు

## రాసిన మొదటి ఉత్తరం

విషయసూచిక


1 శుభాకాంక్షలు (1-3)
కొరింథీయుల విషయంలో పౌలు దేవునికి కృతజ్ఞతలు చెప్పడం (4-9)
ఐక్యంగా ఉండమని ప్రోత్సహించడం (10-17)
క్రీస్తే దేవుని శక్తి, దేవుని తెలివి (18-25)
యెహోవాను బట్టే గొప్పలు చెప్పుకోవాలి (26-31)

2 కొరింథులో పౌలు ప్రకటనా పని (1-5)
దేవుని తెలివి ఎంతో గొప్పది (6-10)
దేవుని పవిత్రశక్తి నిర్దేశం ప్రకారం ప్రవర్తించే వ్యక్తికి, సొంత కోరికల ప్రకారం ప్రవర్తించే వ్యక్తికి తేడా (11-16)

3 కొరింథీయులు ఇంకా శరీర కోరికల ప్రకారం ప్రవర్తిస్తున్నారు (1-4)
దేవుడే పెరిగేలా చేస్తాడు (5-9)
దేవుని తోటి పనివాళ్లం (9)
అగ్ని నిరోధక పదార్థాలతో కట్టండి (10-15)
మీరు దేవుని ఆలయం (16, 17)
లోకపు తెలివి దేవుని దృష్టిలో మూర్ఖత్వం (18-23)

4 గృహనిర్వాహకులు నమ్మకమైనవాళ్లుగా ఉండాలి (1-5)
క్రైస్తవ పరిచారకుల వినయం (6-13)
"లేఖనాల్లో రాసివున్న వాటిని మీరకండి" (6)
క్రైస్తవులు రంగస్థల నటులు (9)
పౌలుకు తన ఆధ్యాత్మిక పిల్లల మీదున్న శ్రద్ధ (14-21)

5 లైంగిక పాపం గురించిన వార్త (1-5)
కొంచెం పులిసిన పిండి, ముద్ద అంతటినీ పులిసేలా చేస్తుంది (6-8)
వెలివేయాల్సిన ఒక దుష్టుడు (9-13)

6 క్రైస్తవ సహోదరులు న్యాయస్థానానికి వెళ్తున్నారు (1-8)
దేవుని రాజ్యానికి వారసులుకాని వాళ్లు (9-11)
మీ శరీరాన్ని దేవునికి మహిమ తెచ్చేలా ఉపయోగించండి (12-20)
"లైంగిక పాపానికి దూరంగా పారిపోండి!" (18)

7 పెళ్లికానివాళ్లకు, పెళ్లయినవాళ్లకు సలహాలు (1-16)
దేవుడు మిమ్మల్ని ఏ స్థితిలో పిలిచాడో, ఆ స్థితిలోనే కొనసాగాలి (17-24)
పెళ్లికానివాళ్లు, విధవరాళ్లు (25-40)
పెళ్లి చేసుకోకుండా ఉండడం వల్ల ప్రయోజనాలు (32-35)
"ప్రభువును అనుసరించే వ్యక్తినే పెళ్లి చేసుకోవాలి" (39)

8 విగ్రహాలకు అర్పించిన ఆహారం గురించి (1-13)
మనకు ఒక్కడే దేవుడు ఉన్నాడు (5, 6)

9 ఒక అపొస్తలుడిగా పౌలు ఆదర్శం (1-27)
"ఎద్దు మూతికి చిక్కం వేయకూడదు" (9)
'నేను ప్రకటించకపోతే నాకు శ్రమ!' (16)
అన్నిరకాల ప్రజలకు సహాయం చేయడానికి శాయశక్తులా కృషి చేశాను (19-23)
జీవపు పరుగుపందెంలో నిగ్రహం (24-27)

10 ఇశ్రాయేలు చరిత్రలో హెచ్చరికా ఉదాహరణలు (1-13)
విగ్రహపూజ విషయంలో హెచ్చరిక (14-22)
యెహోవా బల్ల, చెడ్డదూతల బల్ల (21)
స్వేచ్ఛ, ఇతరుల గురించి ఆలోచించడం (23-33)
"అన్నీ దేవునికి మహిమ తీసుకొచ్చేలా చేయండి" (31)

11 "నన్ను ఆదర్శంగా తీసుకొని నడుచుకోండి" (1)
శిరస్సత్వం, తల మీద ముసుగు (2-16)
ప్రభువు రాత్రి భోజనం ఆచరించడం (17-34)

12 పవిత్రశక్తి ఇచ్చే వరాలు (1-11)
ఒక్క శరీరం, చాలా అవయవాలు (12-31)

13 అన్నిటికన్నా గొప్ప మార్గం ప్రేమే (1-13)

14 ప్రవచించే వరం, భాషలు మాట్లాడే వరం (1-25)
పద్ధతిగా క్రైస్తవ కూటాలు (26-40)
సంఘంలో స్త్రీల స్థానం (34, 35)

15 క్రీస్తు పునరుత్థానం (1-11)
పునరుత్థానం విశ్వాసానికి ఆధారం (12-19)
క్రీస్తు పునరుత్థానం ఒక హామీ (20-34)
భూసంబంధమైన శరీరం, పరలోక సంబంధమైన శరీరం (35-49)
కుళ్లిపోని శరీరం, నాశనంకాని శరీరం (50-57)
ప్రభువు సేవలో నిమగ్నమై ఉండాలి (58)

16 యెరూషలేములోని క్రైస్తవుల కోసం చందాలు సేకరించడం (1-4)
పౌలు ప్రయాణ ప్రణాళికలు (5-9)
తిమోతి, అపొల్లో సందర్శనా ప్రణాళికలు (10-12)
ప్రోత్సాహం, శుభాకాంక్షలు (13-24)

---

**1** దేవుని ఇష్టప్రకారం క్రీస్తుయేసుకు అపొస్త
లుడిగా ఉండడానికి పిలవబడిన[a] పౌలు
అనే నేను, అలాగే సహోదరుడు సొస్తెనేసు
రాస్తున్న ఉత్తరం. **2** క్రీస్తుయేసు శిష్యులుగా
పవిత్రపర్చబడి,[b] పవిత్రులుగా ఉండడానికి
పిలవబడిన కొరింథులోని[c] దేవుని సంఘా
నికి, అలాగే మనందరికీ ప్రభువైన యేసుక్రీస్తును
అంగీకరించిన ఇతర ప్రాంతాల వాళ్లందరికి[d] ఈ
ఉత్తరం రాస్తున్నాం.

**3** మన తండ్రైన దేవుడు, అలాగే ప్రభు
వైన యేసుక్రీస్తు మీకు అపారదయను, శాంతిని
అనుగ్రహించాలి.

**4** క్రీస్తుయేసు ద్వారా దేవుడు మీకు అనుగ్ర
హించిన అపారదయను బట్టి నేను మీ కోసం
ఎప్పుడూ నా దేవునికి కృతజ్ఞతలు చెప్తున్నాను;
**5** ఎందుకంటే, దేవుని వాక్యాన్ని ప్రకటించడానికి
కావాల్సిన పూర్తి సామర్థ్యం, పూర్తి జ్ఞానంతో
సహా ప్రతీది ఆయన ద్వారా మీరు సమృ
ద్ధిగా పొందారు.[e] **6** క్రీస్తు గురించిన సాక్ష్యం[f]
మీలో బలంగా నాటుకుంది. **7** అందువల్ల,
మన ప్రభువైన యేసుక్రీస్తు బయల్పర్చబడే
సమయం[g] కోసం ఆత్రంగా ఎదురుచూస్తున్న
మీకు ఏ విషయంలోనూ లోటు లేదు. **8** అంతే
కాదు, మన ప్రభువైన యేసుక్రీస్తు రోజున[h]
మిమ్మల్ని నిందించే అవకాశం ఎవ్వరికీ ఉండ
కుండా, దేవుడు చివరివరకు మిమ్మల్ని బలప
రుస్తాడు. **9** తన కుమారుడితో, అంటే మన
ప్రభువైన యేసుక్రీస్తుతో ఐక్యంగా ఉండడా
నికి* మిమ్మల్ని పిలిచిన దేవుడు నమ్మకమై
నవాడు.[a]

**10** సహోదరులారా, మన ప్రభువైన యేసు
క్రీస్తు పేరున నేను మిమ్మల్ని కోరేదేమి
టంటే, మీరంతా ఒకే మాట మీద ఉండాలి;
మీ మధ్య విభజనలు ఉండకూడదు;[b] మీరు
ఒకే మనసుతో, ఒకే ఆలోచనాతీరుతో పూర్తి
స్థాయిలో ఐక్యంగా ఉండాలి.[c] **11** సహోద
రులారా, మీ మధ్య అభిప్రాయభేదాలు ఉన్నా
యని క్లోయె ఇంటివాళ్ల ద్వారా నాకు తెలిసింది.
**12** మీలో ఒకరు “నేను పౌలు శిష్యుణ్ణి”
అనీ, ఇంకొకరు “నేను అపొల్లో[d] శిష్యుణ్ణి” అనీ,
మరొకరు “నేను కేఫా* శిష్యుణ్ణి” అనీ, ఇంకొ
కరు “నేను క్రీస్తు శిష్యుణ్ణి” అనీ అంటున్నా
రట. **13** క్రీస్తు విభజించబడ్డాడా? మీ కోసం
కొయ్య మీద శిక్షకు గురైంది పౌలా? కాదు
కదా. మీరు పౌలు పేరున బాప్తిస్మం తీసు
కున్నారా? **14** నేను క్రిస్పుకు,[e] గాయియుకు[f]
తప్ప ఎవ్వరికీ బాప్తిస్మం ఇవ్వనందుకు దేవు
నికి కృతజ్ఞతలు చెప్తున్నాను. **15** ఎందుకంటే,
నా పేరున బాప్తిస్మం తీసుకున్నామని మీలో
ఎవ్వరూ అనలేరు. **16** నిజమే, స్తెఫాను ఇంటి
వాళ్లకు[g] కూడా నేను బాప్తిస్మం ఇచ్చాను.
వాళ్లకు కాకుండా ఇంకెవరికైనా బాప్తిస్మం ఇచ్చి
నట్టు నాకు గుర్తులేదు. **17** క్రీస్తు నన్ను పంపిం
చింది బాప్తిస్మం ఇవ్వడానికి కాదు, మంచివార్త
ప్రకటించడానికి;[h] మేధావిలా* మాట్లాడుతూ
ప్రకటించడానికి ఆయన నన్ను పంపలేదు, ఒక

**1వ అధ్యా.**
a అపొ 9:15
b 1కొ 6:11; హెబ్రీ 9:13, 14
c అపొ 18:1
d మత్త 12:18, 21; అపొ 4:12
e కొలొ 1:9
f అపొ 18:5
g లూకా 17:29, 30; 2థె 1:7; 1పే 1:7
h 1కొ 4:5; 1కొ 5:5; ప్రక 1:10

**2వ వరుస**
a ద్వితీ 7:9
b రోమా 16:17
c రోమా 15:5, 6; 2కొ 13:11; ఎఫె 4:1, 3; ఫిలి 2:2
d అపొ 18:24; 1కొ 3:4, 5; 1కొ 3:21-23
e అపొ 18:8
f రోమా 16:23
g 1కొ 16:15
h అపొ 9:15

1:9 *లేదా “సహవాసంలోకి.” 1:12 *పేతురు అని కూడా పిలవబడ్డాడు. 1:17 *లేదా “తెలివిగా.”

వేళ నేను అలా ప్రకటిస్తే క్రీస్తు హింసాకొయ్య*
వ్యర్థమైపోతుంది.
**18** హింసాకొయ్య* గురించిన సందేశం నాశ
నమౌతున్నవాళ్లకు మూర్ఖత్వంలా కనిపిస్తుంది,[a]
కానీ రక్షణ పొందుతున్న మనకైతే అది దేవుని
శక్తి.[b] **19** లేఖనాల్లో ఇలా రాసివుంది: “నేను
జ్ఞానుల తెలివిని నాశనం చేస్తాను, మేధావుల
బుద్ధిని తిరస్కరిస్తాను.”*[c] **20** ఈ వ్యవస్థ
లోని* తెలివిగలవాడు ఎక్కడ? శాస్త్రి# ఎక్కడ?
తర్కవాది ఎక్కడ? ఈ లోకపు తెలివి మూర్ఖ
త్వమని దేవుడు నిరూపించలేదా? **21** లోకం
తన సొంత తెలివిని[d] నమ్ముకుని దేవుణ్ణి
తెలుసుకోలేదు[e] కాబట్టి, ఈ లోకం మూర్ఖత్వంగా
భావించే ప్రకటనా సందేశం ద్వారా నమ్మినవా
ళ్లను రక్షించడం దేవునికి నచ్చింది.[f] ఇందులో
దేవుని తెలివి కనిపిస్తుంది.

**22** యూదులు అద్భుతాలు కావాలని అడుగు
తారు,[g] గ్రీకువాళ్లు తెలివి కోసం వెతుకుతారు;
**23** మనమైతే కొయ్య మీద శిక్షకు గురై చని
పోయిన క్రీస్తు గురించి ప్రకటిస్తాం. అది యూదు
లకు అడ్డురాయిగా, అన్యజనులకు మూర్ఖత్వంగా
ఉంది.[h] **24** అయితే పిలవబడినవాళ్లకు, అది
యూదులైనా సరే, గ్రీకువాళ్లయినా సరే క్రీస్తు
దేవుని శక్తిగా, దేవుని తెలివిగా ఉన్నాడు.[i]
**25** దేవుని మూర్ఖత్వం మనుషుల తెలివి కన్నా
తెలివిగలది; దేవుని బలహీనత మనుషుల
బలం కన్నా బలమైనది.[j]

**26** సహోదరులారా, మీ విషయమే చూడండి.
దేవుని పిలుపు అందుకున్న మీలో చాలామంది,
మనుషుల దృష్టిలో* తెలివిగలవాళ్లు కాదు,[k]
శక్తిమంతులు కాదు, గొప్ప వంశాల్లో# పుట్టిన
వాళ్లు కాదు.[l] **27** అయితే, జ్ఞానుల్ని అవమాన
పర్చడానికి దేవుడు లోకంలోని మూర్ఖుల్ని ఎంచు
కున్నాడు; బలవంతుల్ని అవమానపర్చడానికి
లోకంలోని బలహీనుల్ని ఎంచుకున్నాడు;[m]
**28** ప్రాముఖ్యమైన వాటిని నాశనం చేయ
డానికి[n] లోకంలో ప్రాముఖ్యంకాని వాటిని,
ప్రజలు చిన్నచూపు చూసే వాటిని, లెక్కచే
యని వాటిని దేవుడు ఎంచుకున్నాడు.
**29** తన ముందు గొప్పలు చెప్పుకునే అవ
కాశం ఎవ్వరికీ ఉండకూడదని దేవుడు అలా
చేశాడు. **30** అయితే, దేవుని వల్లే మీరు క్రీస్తు
యేసు శిష్యులుగా ఉన్నారు. క్రీస్తుయేసు మనకు
దేవుని తెలివిని, దేవుని నీతిని[a] వెల్లడి
చేశాడు. ఆయన ద్వారానే మనం పవిత్రులమౌ
తున్నాం,[b] ఆయన విమోచన క్రయధనం* వల్లే
మనం విడుదల పొందుతున్నాం.[c] **31** కాబట్టి
లేఖనాల్లో రాయబడినట్టు, “గొప్పలు చెప్పు
కునేవాడు, యెహోవాను* బట్టే గొప్పలు చెప్పు
కోవాలి.”[d]

**2** సహోదరులారా, దేవుని పవిత్ర రహస్యం
గురించి ప్రకటించడానికి[e] నేను మీ దగ్గ
రికి వచ్చినప్పుడు మాటలతోనో, తెలివితోనో
మిమ్మల్ని ముగ్ధుల్ని చేయడానికి ప్రయత్నిం
చలేదు.[f] **2** ఎందుకంటే యేసుక్రీస్తు గురించి,
ఆయన కొయ్య మీద శిక్షకు గురవ్వడం గురించి
మాత్రమే మిమ్మల్ని ఆలోచింపజేయాలని నేను
నిర్ణయించుకున్నాను.[g] **3** నేను బలహీనతతో,
భయంతో, ఎంతో వణుకుతో మీ దగ్గరికి
వచ్చాను; **4** నేను తెలివితో, ఒప్పించే మాట
లతో మాట్లాడలేదు, ప్రకటించలేదు. బదులుగా,
నా మాటలు పవిత్రశక్తి బలాన్ని చూపించాయి.[h]
**5** మీ విశ్వాసం మనుషుల తెలివి మీద కాకుండా
దేవుని శక్తి మీద ఆధారపడి ఉండాలని నేను
అలా చేశాను.

**6** మేము పరిణతి చెందినవాళ్ల మధ్య
తెలివి గురించి మాట్లాడుతున్నాం.[i] అయితే,
మేము మాట్లాడేది ఈ వ్యవస్థ* తెలివి
గురించో, నాశనం కాబోయే లోక పాలకుల[j]
తెలివి గురించో కాదు. **7** బదులుగా, పవిత్ర
రహస్యంలో దాచబడివున్న దేవుని తెలివి
గురించి మేము మాట్లాడుతున్నాం.[k] మనం
మహిమపర్చబడాలనే ఉద్దేశంతో దేవుడు ఈ
వ్యవస్థలు ఉనికిలోకి రాకముందే దాన్ని సంక
ల్పించాడు. **8** ఈ వ్యవస్థలోని* పాలకు
లెవ్వరూ ఆ తెలివిని తెలుసుకోలేదు.[l] ఒకవేళ
వాళ్లు దాన్ని తెలుసుకొనివుంటే, మహిమాన్విత
ప్రభువుకు మరణశిక్ష విధించేవాళ్లు# కాదు.

**1వ అధ్యా.**
a అపొ 17:18; 1కొ 2:14
b రోమా 1:16
c యెష 29:14
d కొలొ 2:8
e లూకా 10:21
f 1కొ 2:14; 1కొ 3:18
g మత్త 12:38; లూకా 11:29
h అపొ 17:32
i కొలొ 2:3
j 2కొ 13:4
k అపొ 4:13
l యోహా 7:48; యాకో 2:5
m మత్త 11:25
n 1కొ 2:6

**2వ వరుస**
a రోమా 10:4; 2కొ 5:21
b యోహా 17:19; హెబ్రీ 10:10
c రోమా 3:24; కొలొ 1:13, 14
d యిర్మీ 9:24; 2కొ 10:17

**2వ అధ్యా.**
e ఎఫె 3:5, 6; కొలొ 2:2
f 1కొ 1:17
g గల 6:14
h రోమా 15:18, 19; 1కొ 4:20; 1థె 1:5
i 1కొ 14:20; ఎఫె 4:13; హెబ్రీ 5:14
j 1కొ 15:24
k రోమా 16:25, 26; ఎఫె 3:8, 9
l యోహా 7:48; అపొ 13:27, 28

**1:17, 18, 30** *పదకోశం చూడండి. **1:19** *లేదా “పక్కకు నెట్టేస్తాను.” **1:20; 2:8** *లేదా “యుగం లోని.” పదకోశం చూడండి. **1:20** #అంటే, ధర్మ శాస్త్రంలో ఆరితేరినవాడు. **1:26** *లేదా “ప్రమా ణాల ప్రకారం.” #లేదా “ప్రముఖ కుటుంబాల్లో.”

**1:31** *అనుబంధం A5 చూడండి. **2:6** *లేదా “యుగం.” పదకోశం చూడండి. **2:8** #లేదా “కొయ్య శిక్ష వేసి చంపేవాళ్లు.”

**9** లేఖనాల్లో రాసివున్నట్టుగానే, “తనను ప్రేమించేవాళ్ల కోసం దేవుడు సిద్ధం చేసినవాటిని కళ్లు చూడలేదు, చెవులు వినలేదు, మనిషి హృదయానికి అవి తట్టలేదు.”[a] **10** ఎందుకంటే, దేవుడు తన పవిత్రశక్తి ద్వారా[b] మనకే వాటిని బయల్పర్చాడు.[c] ఆ పవిత్రశక్తి అన్నిటినీ, చివరికి దేవుని లోతైన విషయాల్ని కూడా పరిశోధిస్తుంది.[d]

**11** ఒక మనిషి ఆలోచనలు అతని మనసుకు తప్ప ఇంకెవ్వరికీ తెలియవు. అలాగే, దేవుని ఆలోచనలు దేవుని పవిత్రశక్తికి తప్ప ఇంకెవ్వరికీ తెలియవు. **12** మనం ఈ లోక స్ఫూర్తిని పొందలేదు కానీ, దేవుడు ప్రేమతో మనకు ఇచ్చినవాటిని అర్థంచేసుకునేలా ఆయన పవిత్రశక్తినే పొందాం.[e] **13** మేము వీటి గురించి కూడా మనుషుల తెలివి నేర్పే మాటలతో కాదుగానీ,[f] దేవుని పవిత్రశక్తి నేర్పే మాటలతో మాట్లాడుతున్నాం.[g] ఎందుకంటే మేము దేవుని విషయాల్ని ఆయన పవిత్రశక్తి నుండి వచ్చే మాటలతో వివరిస్తున్నాం.

**14** తన సొంత కోరికల ప్రకారం ప్రవర్తించే వ్యక్తి* దేవుని పవిత్రశక్తికి సంబంధించిన విషయాల్ని అంగీకరించడు.# ఎందుకంటే, అవి అతనికి మూర్ఖత్వంగా కనిపిస్తాయి; అతను వాటిని అర్థంచేసుకోలేడు, వాటిని పరిశీలించాలంటే దేవుని పవిత్రశక్తి అవసరం. **15** అయితే, దేవుని పవిత్రశక్తి నిర్దేశం ప్రకారం ప్రవర్తించే వ్యక్తి* అన్ని విషయాల్నీ సరిగ్గా అంచనా వేస్తాడు.[h] కానీ అతన్ని మాత్రం ఏ మనిషీ సరిగ్గా అంచనా వేయలేడు. **16** ఎందుకంటే, “యెహోవాకు* నేర్పించగలిగేలా ఆయన మనసును అర్థంచేసుకున్నది ఎవరు?”[i] మనకైతే క్రీస్తు మనసు ఉంది.[j]

**3** సహోదరులారా, పవిత్రశక్తి నిర్దేశం ప్రకారం ఆలోచించేవాళ్లతో* మాట్లాడినట్టు కాకుండా[k] లోక ప్రజల్లా ఆలోచించేవాళ్లతో, క్రీస్తు మార్గం విషయంలో పసిపిల్లల్లా ఉన్నవాళ్లతో* మాట్లాడినట్టు[a] మీతో మాట్లాడాను. **2** అప్పటికి ఇంకా మీరు బలమైన ఆహారం తినే స్థితిలో లేరు కాబట్టి నేను మిమ్మల్ని బలమైన ఆహారంతో కాకుండా పాలతో పోషించాను. నిజానికి, ఇప్పుడు కూడా మీరు అంత బలంగా ఏమీ లేరు.[b] **3** ఇప్పటికీ మీరు లోక ప్రజల్లాగే ఆలోచిస్తున్నారు.[c] మీ మధ్య అసూయలు, గొడవలు ఉన్నాయంటే మీరు లోక ప్రజల్లా ఆలోచిస్తూ వాళ్లలా ప్రవర్తిస్తున్నట్టే కదా?[d] **4** ఒకరు “నేను పౌలు శిష్యుణ్ణి” అనీ, ఇంకొకరు “నేను అపొల్లో[e] శిష్యుణ్ణి” అనీ అంటున్నారంటే మీరు లోక ప్రజల్లా ప్రవర్తిస్తున్నట్టు కాదా?

**5** ఇంతకీ అపొల్లో ఎవరు? పౌలు ఎవరు? వాళ్లు ప్రభువు అప్పగించిన పనిని చేసే పరిచారకులు[f] మాత్రమే. వాళ్ల ద్వారా మీరు విశ్వాసులయ్యారు. **6** నేను నాటాను,[g] అపొల్లో నీళ్లు పోశాడు,[h] కానీ పెరిగేలా చేసింది దేవుడే; **7** నాటేవాడిది ఏమీలేదు, నీళ్లు పోసేవాడిది ఏమీలేదు, పెరిగేలా చేసిన దేవునిదే గొప్పతనమంతా.[i] **8** నాటేవాడి పని, నీళ్లు పోసేవాడి పని* ఒక్కటే. అయితే ప్రతీ వ్యక్తి తన పనిని బట్టి తగిన ప్రతిఫలం పొందుతాడు.[j] **9** ఎందుకంటే, మేము దేవుని తోటి పనివాళ్లం. మీరేమో సాగుచేయబడుతున్న దేవుని పొలం, దేవుని భవనం.[k]

**10** దేవుడు నాకు అనుగ్రహించిన అపార దయకు తగ్గట్టు నేను నైపుణ్యంగల* ముఖ్య నిర్మాణకుడిగా పునాది వేశాను,[l] కానీ ఇంకొకరు దాని మీద కడుతున్నారు. అయితే కట్టే ప్రతీ ఒక్కరు ఎలా కడుతున్నారో చూసుకుంటూ ఉండాలి. **11** ఎందుకంటే, ఇప్పటికే వేసివున్న పునాది కాకుండా వేరే ఏ పునాదిని ఎవ్వరూ వేయలేరు. ఆ పునాది యేసుక్రీస్తే.[m] **12** ఎవరైనా ఆ పునాది మీద బంగారం, వెండి, అమూల్యమైన రాళ్లు, చెక్క, ఎండుగడ్డి లేదా గడ్డిపోచలతో నిర్మిస్తే, **13** వాళ్లవాళ్ల పని ఎలాంటిదో పరీక్ష రోజున బయటపడుతుంది.* ఎందుకంటే,

**2వ అధ్యా.**
a యెష 64:4
b యోహా 14:26; 1యో 2:27
c మత్త 16:17; మార్కు 4:11; ఎఫె 3:5; 2తి 1:9, 10; 1పే 1:12
d రోమా 11:33
e యోహా 15:26
f కొలొ 2:8
g యోహా 16:13
h రోమా 8:5
i యెష 40:13
j రోమా 15:5

**3వ అధ్యా.**
k 1కొ 2:15; కొలొ 1:9

**2వ వరుస**
a 1కొ 14:20
b హెబ్రీ 5:12-14
c రోమా 8:7, 8
d గల 5:19, 20
e అపొ 18:24, 25
f 2కొ 3:5, 6; కొలొ 1:23; 1తి 1:12
g అపొ 18:4
h అపొ 18:26-28; అపొ 19:1
i రోమా 9:16
j రోమా 2:6; 1కొ 4:5; ప్రక 22:12
k ఎఫె 2:22; 1పే 2:5
l రోమా 15:20; హెబ్రీ 6:1
m కీర్త 118:22; యెష 28:16; మత్త 21:42; ఎఫె 2:20; 1పే 2:6

**2:14** *లేదా “శరీర సంబంధమైన వ్యక్తి.” #లేదా “స్వీకరించడు.” **2:15** *లేదా “ఆధ్యాత్మిక వ్యక్తి.” **2:16** *అనుబంధం A5 చూడండి. **3:1** *లేదా “ఆధ్యాత్మిక వ్యక్తులతో.”

**3:1** *లేదా “క్రైస్తవ మార్గాన్ని సరిగ్గా అర్థంచేసుకోని వాళ్లతో.” **3:8** *లేదా “ఉద్దేశం.” **3:10** *లేదా “తెలివిగల.” **3:13** *అక్ష., “వెల్లడిచేయబడుతుంది.”

అగ్ని ప్రతీదాన్ని బయటపెడుతుంది,[a] అప్పుడు
ఒక్కొక్కరి పని ఎంత నాణ్యంగా ఉందో తెలిసి
పోతుంది. **14** పునాది మీద ఒక వ్యక్తి
కట్టింది మంటల్లో కాలిపోకుండా ఉంటే,
అతను ప్రతిఫలం పొందుతాడు; **15** ఒకవేళ
అది కాలిపోతే, అతను బాగా నష్టపోతాడు,
కానీ అతను మాత్రం తప్పించుకుంటాడు;
కాకపోతే అతను మంటల్లో నుండి బయటపడిన
వ్యక్తిలా ఉంటాడు.

**16** మీరే దేవుని ఆలయమని,[b] దేవుని పవిత్ర
శక్తి మీలో నివసిస్తుందని[c] మీకు తెలీదా?
**17** ఎవరైనా దేవుని ఆలయాన్ని నాశనం చేస్తే,
దేవుడు అతన్ని నాశనం చేస్తాడు; ఎందు
కంటే దేవుని ఆలయం పవిత్రమైనది, మీరే ఆ
ఆలయం.[d]

**18** ఎవరూ తమను తాము మోసం చేసు
కోకూడదు: మీలో ఎవరైనా ఈ వ్యవస్థలో*
తెలివిగలవాణ్ణని అనుకుంటే, అతను మూర్ఖు
డవ్వాలి; అప్పుడే అతను నిజంగా తెలివిగల
వాడు అవుతాడు. **19** ఎందుకంటే ఈ
లోకపు తెలివి దేవుని దృష్టిలో మూర్ఖత్వం. లేఖ
నాల్లో ఇలా రాసివుంది: "ఆయన, తెలివిగల
వాళ్లు తమ కుయుక్తిలో తామే చిక్కుకునేలా
చేస్తాడు."[e] **20** అంతేకాదు, "జ్ఞానుల ఆలోచ
నలు వ్యర్థమైనవని యెహోవాకు* తెలుసు."[f]
**21** కాబట్టి ఎవ్వరూ మనుషులు చేసేవాటి విష
యంలో గొప్పలు చెప్పుకోకూడదు; ఎందుకంటే
అన్నీ మీవే. **22** పౌలు గానీ, అపొల్లో గానీ,
కేఫా*[g] గానీ, లోకం గానీ, జీవం గానీ,
మరణం గానీ, ఇప్పుడు ఉన్నవి గానీ, రాబోయేవి
గానీ అన్నీ మీవే; **23** మీరేమో క్రీస్తుకు చెందిన
వాళ్లు;[h] క్రీస్తేమో దేవునికి చెందినవాడు.

**4** ప్రజలు మమ్మల్ని క్రీస్తు సేవకులుగా,*
దేవుని పవిత్ర రహస్యాలకు[i] గృహనిర్వా
హకులుగా ఎంచాలి. **2** అంతేకాదు, గృహ
నిర్వాహకులు నమ్మకమైనవాళ్లుగా ఉండాలి.
**3** మీరు గానీ, మనుషుల న్యాయస్థానం గానీ
నన్ను విచారణ చేస్తే, నేను దాన్ని అస్సలు
లెక్కచేయను. నిజానికి, నన్ను నేను కూడా విచా
రణ చేసుకోను. **4** ఎందుకంటే నాలో తప్పు
ఉన్నట్టు నాకు అనిపించట్లేదు. అంతమాత్రాన
నేను నీతిమంతుణ్ణి అయిపోను; నన్ను పరిశీ
లించేది యెహోవాయే.*[a] **5** కాబట్టి సమయం
రాకముందు, అంటే ప్రభువు వచ్చేవరకు ఎవరికీ
తీర్పు తీర్చకండి.[b] ఆయన చీకట్లోని రహస్యాల్ని
వెలుగులోకి తెస్తాడు, హృదయంలోని ఉద్దే
శాల్ని బయటపెడతాడు. అప్పుడు దేవుడు
ప్రతీ ఒక్కర్ని వాళ్లవాళ్ల పనులకు తగ్గట్టు మెచ్చు
కుంటాడు.[c]

**6** సహోదరులారా, మీ మంచి కోసమే నన్ను,
అపొల్లోను[d] ఉదాహరణలుగా తీసుకొని ఈ
విషయాలు మీకు చెప్పాను; "లేఖనాల్లో రాసి
వున్న వాటిని మీరకండి" అనే నియమాన్ని మా
ద్వారా మీరు నేర్చుకోవాలని, అలా మీరు ఒక
రికంటే ఇంకొకరు గొప్పవాళ్లని గర్వంతో ఉప్పొం
గిపోకుండా ఉండాలని నా ఉద్దేశం.[e] **7** ఎదు
టివ్యక్తి కన్నా మిమ్మల్ని గొప్పవాళ్లుగా చేసేది
ఏమిటి? మీ దగ్గరున్న ప్రతీది దేవుడు ఇచ్చిందే
కదా?[f] అన్నీ దేవుడే ఇచ్చినప్పుడు, మీరేదో
మీ సొంత శక్తితో సంపాదించుకున్నట్టు ఎందుకు
గొప్పలు చెప్పుకుంటున్నారు?

**8** ఇప్పటికే మీకు కావాల్సినవన్నీ మీ
దగ్గర ఉన్నాయా? ఇప్పటికే మీరు ధనవంతు
లైపోయారా? మేము లేకుండానే మీరు
రాజులుగా పరిపాలించడం మొదలుపెట్టేశారా?[g]
మీరు నిజంగానే రాజులుగా పరిపాలించడం
మొదలుపెట్టివుంటే నేను సంతోషిస్తాను, ఎందు
కంటే అప్పుడు మేము కూడా మీతో కలిసి
రాజులుగా పరిపాలించవచ్చు.[h] **9** దేవుడు
అపొస్తలులైన మమ్మల్ని మరణశిక్ష విధించబ
డిన వ్యక్తుల్లా[i] చివర్లో వేదిక మీదికి తెచ్చినట్టు నాక
నిపిస్తోంది. ఎందుకంటే మేము లోకానికి, దేవ
దూతలకు రంగస్థల నటుల్లా ఉన్నాం.[j]
**10** క్రీస్తును అనుసరిస్తున్నందుకు మేము
మూర్ఖులం,[k] మీరేమో బుద్ధిగలవాళ్లు; మేము
బలహీనులం, మీరు బలవంతులు; ప్రజలు
మిమ్మల్ని గొప్పగా చూస్తున్నారు, మమ్మల్ని
హీనంగా చూస్తున్నారు. **11** ఈ క్షణం వరకూ
మేము ఆకలిదప్పులతో ఉన్నాం,[l] మాకు సరైన

**3వ అధ్యా.**
a 1పే 4:12
b 2కొ 6:16; ఎఫె 2:21; 1పే 2:5
c 1కొ 6:19
d 1పే 2:5
e యోబు 5:13
f కీర్త 94:11
g 1కొ 1:12
h యోహా 17:9; 2కొ 10:7

**4వ అధ్యా.**
i మత్త 13:11; రోమా 16:25, 26

**2వ వరుస**
a సామె 21:2; రోమా 14:10; హెబ్రీ 4:13
b మత్త 7:1
c సామె 10:9; 2కొ 10:18; 1తి 5:24, 25
d 1కొ 1:12
e రోమా 12:3; 2కొ 12:20; 3యో 9
f యోహా 3:27
g ప్రక 20:4, 6
h 2తి 2:12; ప్రక 3:21
i రోమా 8:36; 1కొ 15:32; 2కొ 6:4, 9
j హెబ్రీ 10:33
k 1కొ 3:18
l 2కొ 11:27; ఫిలి 4:12

3:18 *లేదా "యుగంలో." పదకోశం చూడండి. 3:20; 4:4 *అనుబంధం A5 చూడండి. 3:22 *పేతురు అని కూడా పిలవబడ్డాడు. 4:1 *లేదా "కింద పనిచేసేవాళ్లుగా."

బట్టలు లేవు,* దెబ్బలు# తింటున్నాం,[a] ఉండ
డానికి ఇల్లు లేదు, **12** మేము మా చేతులతో
కష్టపడి పనిచేస్తున్నాం.[b] అవమానించినప్పుడు
దీవిస్తున్నాం,[c] హింసించినప్పుడు ఓర్పుతో
సహిస్తున్నాం,[d] **13** మా గురించి లేనిపోనివి
కల్పించి చెప్పేవాళ్లతో సౌమ్యంగా మాట్లాడు
తున్నాం;*[e] ఇప్పటివరకు మేము ప్రజల దృష్టిలో
లోకంలోని చెత్తలా ఉన్నాం.

**14** మిమ్మల్ని అవమానించాలని నేను
ఈ విషయాలు రాయట్లేదు, మీరు నా ప్రియ
మైన పిల్లలు అనుకుని మీకు ఉపదేశించడా
నికే రాస్తున్నాను. **15** క్రీస్తు శిష్యుల్లో మీకు
10,000 మంది సంరక్షకులు* ఉంటే ఉండొచ్చు
కానీ తండ్రులైతే చాలామంది లేరు; ఎందుకంటే
క్రీస్తుయేసుతో ఐక్యంగా ఉన్న నేను మంచివార్త
ద్వారా మీకు తండ్రినయ్యాను.[f] **16** కాబట్టి,
నన్ను ఆదర్శంగా తీసుకోమని మిమ్మల్ని వేడు
కుంటున్నాను.[g] **17** అందుకే నేను తిమోతిని
మీ దగ్గరికి పంపిస్తున్నాను. అతను ప్రభువు
సేవలో నా ప్రియమైన, నమ్మకమైన కుమా
రుడు. క్రీస్తుయేసు సేవలో నేను పాటించే పద్ధ
తుల్ని* అతను మీకు గుర్తుచేస్తాడు.[h] నేను అవే
పద్ధతులు పాటిస్తూ ప్రతీ చోట, ప్రతీ సంఘంలో
బోధిస్తున్నాను.

**18** నేను మీ దగ్గరికి రావట్లేదనుకొని
మీలో కొందరు గర్వంతో విర్రవీగుతున్నారు.
**19** కానీ, యెహోవాకు* ఇష్టమైతే త్వరలోనే
నేను మీ దగ్గరికి వస్తాను. గర్వంతో విర్రవీగుతు
న్నవాళ్ల మాటలతో నాకు పనిలేదు, అయితే
వాళ్లకు దేవుని శక్తి ఉందో లేదో తెలుసుకుంటాను.
**20** ఎందుకంటే, దేవుని రాజ్యం మాటల మీద
కాదు, దేవుని శక్తి మీద ఆధారపడి ఉంది.
**21** నేను మీ దగ్గరికి ఎలా రావాలి? కర్రతో
రావాలా?[i] ప్రేమతో, సౌమ్యంగా రావాలా?

**5** మీ మధ్య జరుగుతున్న ఒక లైంగిక
పాపం*[j] గురించి నాకు వార్త అందింది.
ఒక వ్యక్తి తన తండ్రి భార్యను ఉంచుకున్నాడట.[k]
అలాంటి లైంగిక పాపం* అన్యజనుల్లో కూడా
జరగదు. **2** దాని గురించి మీరు గర్వపడు
తున్నారా? నిజానికి మీరు దాని గురించి ఏడ్వాలి,[a]
ఆ పాపం చేసిన వ్యక్తిని మీ మధ్య నుండి వెలివే
యాలి.[b] **3** నేను మీ దగ్గర లేకపోయినా, నా
మనసు అక్కడే ఉంది. నేను నిజంగా మీ మధ్య
ఉన్నట్టే, పాపం చేసిన ఆ వ్యక్తికి తీర్పుతీర్చేశాను.
**4** కాబట్టి మీరు మన ప్రభువైన యేసు పేరున
సమావేశమైనప్పుడు, మన ప్రభువైన యేసు
శక్తి ద్వారా నా మనసు మీతోనే ఉందని గుర్తుంచు
కొని, **5** ప్రభువు రోజున సంఘ స్ఫూర్తి కాపా
డబడేలా,[c] అతని పాపపు ప్రభావాన్ని నాశనం
చేయడానికి అతన్ని సాతానుకు అప్పగించండి.[d]

**6** మీరు గర్వపడడం మంచిదికాదు. కొంచెం
పులిసిన పిండి, ముద్ద అంతటినీ పులిసేలా
చేస్తుందని[e] మీకు తెలీదా? **7** మీరు కొత్త
పిండి అయ్యేలా, పులిసిన పాత పిండిని తీసిపా
రేయండి. నిజానికి మీరు పులిసిన పిండి
లేని కొత్త పిండిలా ఉన్నారు. ఎందుకంటే, క్రీస్తు
అనే మన పస్కా గొర్రెపిల్ల బలిగా అర్పించ
బడ్డాడు.[f] **8** కాబట్టి, మనం పులిసిన పాత
పిండితోనో చెడుతనం, దుష్టత్వం అనే పులిసిన
పిండితోనో కాకుండా నిజాయితీ, సత్యం అనే
పులవని రొట్టెతో పండుగ ఆచరిద్దాం.[g]

**9** లైంగిక పాపులతో* సహవాసం మానేయ
మని నా ఉత్తరంలో మీకు రాశాను.
**10** ఈ లోకానికి చెందిన[h] లైంగిక పాపు
లతో,* అత్యాశపరులతో, దోచుకునేవాళ్లతో,
విగ్రహాల్ని పూజించేవాళ్లతో పూర్తిగా సహ
వాసం మానేయమని నా ఉద్దేశం కాదు. అలా
గైతే, మీరు ఈ లోకం నుండే బయటికి వెళ్లి
పోవాల్సి వస్తుంది.[i] **11** కానీ ఇప్పుడు నేను
మీకు రాసేదేమిటంటే, ఒక సహోదరుడు లైంగిక
పాపి* గానీ, అత్యాశపరుడు గానీ, విగ్రహాల్ని
పూజించేవాడు గానీ, తిట్టేవాడు# గానీ, తాగు
బోతు[j] గానీ, దోచుకునేవాడు[k] గానీ అయితే
అతనితో సహవాసం మానేయాలి,[l] కనీసం
అతనితో కలిసి భోజనం కూడా చేయకూడదు.
**12** బయటివాళ్లకు తీర్పుతీర్చడం గురించి నాకెం
దుకు? మీరు సంఘంలో ఉన్నవాళ్లకు తీర్పు

**4:11** *అక్ష., "దిగంబరంగా ఉన్నాం." #లేదా "పిడిగుద్దులు." **4:13** *అక్ష., "బ్రతిమాలుతున్నాం." **4:15** *లేదా "శిక్షకులు." **4:17** *అక్ష., "నా మార్గాల్ని." **4:19** *అనుబంధం A5 చూడండి. **5:1** *గ్రీకులో పోర్నియా. పదకోశం చూడండి.

**5:9-11** *పదకోశంలో "లైంగిక పాపం" చూడండి. **5:11** #లేదా "దూషించేవాడు."

**4వ అధ్యా.**
a అపొ 14:19; అపొ 23:2; 2కొ 11:24
b అపొ 18:3; అపొ 20:34; 1థె 2:9
c రోమా 12:14; 1పే 3:9
d మత్త 5:44
e 1పే 2:23
f గల 4:19; 1థె 2:11
g 1కొ 11:1; ఫిలి 3:17; 1థె 1:6
h 2తి 1:13
i 2కొ 13:10

**5వ అధ్యా.**
j ఎఫె 5:3
k లేవీ 18:8

**2వ వరుస**
a 2కొ 7:9
b 1కొ 5:13; 2యో 10
c 1కొ 1:8
d 1తి 1:20
e 1కొ 15:33; 2తి 2:16, 17
f 1పే 1:19, 20; ప్రక 5:12
g నిర్గ 13:7
h 1యో 2:17
i యోహా 17:15
j ద్వితీ 21:20, 21
k 1కొ 6:9, 10
l సం 16:25, 26; రోమా 16:17; 2యో 10

తీర్చండి, **13** దేవుడు బయటివాళ్లకు తీర్పు
తీరుస్తాడు.[a] "ఆ దుష్టుణ్ణి మీ మధ్య నుండి వెలి
వేయండి."[b]

**6** మీ మధ్య తగాదా వచ్చినప్పుడు[c] మీరు
పవిత్రుల ముందుకు కాకుండా న్యాయస్థా
నంలో అవిశ్వాసుల ముందుకు వెళ్లే సాహసం
ఎందుకు చేస్తున్నారు? **2** పవిత్రులు లోకా
నికి తీర్పుతీరుస్తారని మీకు తెలీదా?[d] లోకా
నికే తీర్పుతీర్చబోయే మీరు, చిన్నచిన్న
విషయాల్లో తీర్పుతీర్చలేరా? **3** మనం దేవ
దూతలకు తీర్పుతీరుస్తామని మీకు తెలీదా?[e]
అలాంటిది, ఈ జీవితానికి సంబంధించిన విష
యాల్లో తీర్పుతీర్చలేమా? **4** మరి ఈ జీవి
తానికి సంబంధించిన విషయాల్లో తీర్పుతీర్చాల్సి
వస్తే, మీరు బయటివాళ్లను న్యాయమూర్తు
లుగా ఎంచుకుంటారా? **5** మీకు సిగ్గు రావా
లని నేను ఇలా మాట్లాడుతున్నాను. సహోద
రుల మధ్య తీర్పుతీర్చేంత తెలివిగలవాళ్లు
మీలో ఒక్కరు కూడా లేరా? **6** ఒక సహోద
రుడు మరో సహోదరునితో తగాదా పరిష్కరిం
చుకోవడానికి న్యాయస్థానానికి వెళ్తున్నాడు, అదీ
అవిశ్వాసుల దగ్గరికి!

**7** సహోదరులు తీర్పు కోసం న్యాయస్థానానికి
వెళ్తున్నారంటే, నిజంగా అది మీకు సిగ్గు
చేటు. దానికన్నా మీరే అన్యాయాన్ని సహిం
చడం నయం కాదా?[f] మీరే మోసాన్ని సహిం
చడం మంచిది కాదా? **8** కానీ మీరే అన్యాయం
చేస్తున్నారు, మీరే మోసం చేస్తున్నారు. అదీ మీ
సహోదరులకు!

**9** అన్యాయస్థులు* దేవుని రాజ్యానికి వార
సులు అవ్వరని మీకు తెలీదా? మోసపో
కండి.# లైంగిక పాపం△ చేసేవాళ్లు, విగ్రహాల్ని
పూజించేవాళ్లు, వ్యభిచారులు,[g] ఆడంగి
వాళ్లు,⊠[h] స్వలింగ సంపర్కులైన పురుషులు,[i]
**10** దొంగలు, అత్యాశపరులు,[j] తాగుబోతులు,[k]
తిట్టేవాళ్లు,* దోచుకునేవాళ్లు దేవుని రాజ్యా
నికి వారసులు అవ్వరు.[l] **11** మీలో కొందరు
ఒకప్పుడు అలాంటివాళ్లే. కానీ దేవుడు మిమ్మల్ని
శుభ్రం చేసి,[a] పవిత్రపర్చాడు,[b] ప్రభువైన యేసు
క్రీస్తు పేరున తన పవిత్రశక్తితో నీతిమంతులుగా
తీర్పు తీర్చాడు.[c]

**12** అన్నీ చేసే అధికారం నాకు ఉంది, కానీ
అన్నీ ప్రయోజనకరమైనవి కావు. అన్నీ
చేసే అధికారం నాకు ఉంది, కానీ నన్ను అదు
పులో పెట్టుకునే అవకాశం దేనికీ ఇవ్వను.
**13** ఆహారం ఉన్నది కడుపు కోసం, కడుపు
ఉన్నది ఆహారం కోసం. అయితే దేవుడు
ఆ రెండిటినీ నాశనం చేస్తాడు.[d] శరీరం ఉన్నది
లైంగిక పాపం* కోసం కాదు, ప్రభువు కోసం;[e]
శరీరానికి కావాల్సినవాటిని ప్రభువు ఇస్తాడు.
**14** దేవుడు తన శక్తితో[f] ప్రభువును బ్రతికిం
చాడు,[g] మనల్ని కూడా బ్రతికిస్తాడు.[h]

**15** మీ శరీరాలు క్రీస్తు అవయవాలని మీకు
తెలీదా?[i] మరైతే నేను క్రీస్తు శరీరంలోని
అవయవాల్ని తీసి వేశ్య శరీరంలోని అవ
యవాలుగా చేయవచ్చా? అస్సలు చేయ
కూడదు! **16** వేశ్యతో లైంగిక సంబంధం పెట్టు
కునే వ్యక్తి ఆమెతో ఒక్క శరీరం అవుతాడని
మీకు తెలీదా? ఎందుకంటే, "వాళ్లిద్దరూ ఒక్క
శరీరంగా ఉంటారు"[j] అని దేవుడు అన్నాడు.
**17** కానీ ఎవరైతే ప్రభువుతో ఐక్యం అవుతారో
వాళ్ల మనసు ఆయన మనసుతో ఒక్కటౌతుంది.[k]
**18** లైంగిక పాపానికి* దూరంగా పారిపోండి![l]
ఒక వ్యక్తి చేసే మిగతా పాపాలన్నీ శరీరంతో
నేరుగా సంబంధం లేనివి; కానీ లైంగిక పాపం
చేసేవాడు మాత్రం తన సొంత శరీరానికి వ్యతి
రేకంగా పాపం చేస్తున్నాడు.[m] **19** మీ శరీరం,
దేవుడు మీకు ఇచ్చిన పవిత్రశక్తికి ఆలయమని[n]
మీకు తెలీదా? పైగా మీరు మీ సొంతం కాదు.[o]
**20** ఎందుకంటే దేవుడు మిమ్మల్ని ఎంతో ఖరీదు
పెట్టి కొన్నాడు.[p] కాబట్టి, మీ శరీరాన్ని దేవునికి
మహిమ తెచ్చేలా[q] ఉపయోగించండి.[r]

**7** మీరు అడిగినవాటి గురించి ఇప్పుడు
రాస్తున్నాను. పురుషుడు స్త్రీని ముట్టకపో
వడం* మంచిది; **2** కానీ, లైంగిక పాపాలు*

---

**6:9** *లేదా "దేవుని నీతి ప్రమాణాల్ని పాటించని వాళ్లు." #లేదా "తప్పుదోవ పట్టకండి." △పద కోశం చూడండి. ⊠ఇది స్వలింగ సంపర్కంలో, స్త్రీ పాత్ర పోషించే మగవాళ్లను సూచిస్తుండవచ్చు.
**6:10** *లేదా "దూషించేవాళ్లు."

**6:13, 18** *గ్రీకులో పోర్నియా. పదకోశం చూడండి.
**7:1** *అంటే, స్త్రీతో లైంగిక సంబంధం పెట్టుకోక పోవడం. **7:2** *ఇక్కడ గ్రీకులో పోర్నియా అనే పదానికి బహువచనం ఉపయోగించారు. పదకోశం చూడండి.

---

**5వ అధ్యా.**
a ప్రస 12:14
b ఆది 3:23, 24; తీతు 3:10; 2యో 10

**6వ అధ్యా.**
c మత్త 18:15-17
d ప్రక 2:26, 27; ప్రక 20:4
e రోమా 16:20
f మత్త 5:39, 40
g హెబ్రీ 13:4
h రోమా 1:27
i 1తి 1:9, 10
j 1కొ 5:11
k ద్వితీ 21:20, 21; సామె 23:20; 1పే 4:3
l హెబ్రీ 12:14

**2వ వరుస**
a అపొ 22:16; హెబ్రీ 10:22
b ఎఫె 5:25, 26; 2థె 2:13
c రోమా 5:18
d రోమా 14:17
e 1థె 4:3
f రోమా 8:11; ఎఫె 1:19, 20
g అపొ 2:24
h 2కొ 4:14
i రోమా 12:4, 5; 1కొ 12:18, 27; ఎఫె 4:15
j ఆది 2:24; మత్త 19:4, 5
k యోహా 17:20, 21
l ఆది 39:10-12; 1థె 4:3
m రోమా 1:24, 27
n 1కొ 3:16; 2కొ 6:16
o రోమా 14:8
p 1కొ 7:23; హెబ్రీ 9:12; 1పే 1:18, 19
q మత్త 5:16
r రోమా 12:1

ఎక్కువౌతున్నాయి కాబట్టి, ప్రతీ పురుషునికి
సొంత భార్య ఉండాలి,[a] ప్రతీ స్త్రీకి సొంత భర్త
ఉండాలి.[b] **3** భర్త తన భార్య అవసరాన్ని*
తీర్చాలి. అలాగే భార్య కూడా తన భర్త అవస
రాన్ని తీర్చాలి.[c] **4** భార్యకు తన సొంత
శరీరం మీద అధికారం లేదు, భర్తకే ఆ
అధికారం ఉంది; అలాగే భర్తకు కూడా తన
సొంత శరీరం మీద అధికారం లేదు, భార్యకే ఆ
అధికారం ఉంది. **5** ప్రార్థనకు సమయం కేటా
యించగలిగేలా, ఇద్దరూ కలిసి ఒక మాట అను
కొని కొంత సమయం దూరంగా ఉండాలనుకుంటే
తప్ప ఒకరికొకరు అస్సలు దూరంగా ఉండకండి.
కానీ మీరు నిగ్రహించుకోలేనప్పుడు, సాతాను
మిమ్మల్ని శోధిస్తూ ఉండకుండా మళ్లీ కలుసు
కోండి. **6** అయితే, నేను దీన్ని ఒక ఆజ్ఞలా
చెప్పట్లేదు; మీరు పాటించాలనుకుంటే పాటిం
చవచ్చు. **7** నిజానికి, అందరూ నాలా ఉండా
లని నా కోరిక. అయినా, దేవుడు ప్రతీ ఒక్కరికి
వాళ్లకంటూ ఒక బహుమతిని ఇచ్చాడు;[d] ఒక
రికి ఒక బహుమతిని ఇస్తే, ఇంకొకరికి ఇంకో
బహుమతిని ఇచ్చాడు.

**8** పెళ్లికానివాళ్లకు, విధవరాళ్లకు నేను చెప్పే
దేమిటంటే, మీరు నాలా ఉంటే మీకు మంచిది.[e]
**9** కానీ నిగ్రహం లేకపోతే పెళ్లిచేసుకోండి.
లైంగిక కోరికలతో రగిలిపోవడం కన్నా పెళ్లి
చేసుకోవడమే మంచిది.[f]

**10** ఇప్పుడు నేను పెళ్లయినవాళ్లకు నిర్దేశా
లిస్తున్నాను, నిజానికి నేను కాదు, ప్రభువే
ఇస్తున్నాడు. ఏమనంటే, భార్య తన భర్త
నుండి విడిపోకూడదు.[g] **11** ఒకవేళ విడిపోతే
పెళ్లిచేసుకోకుండా ఉండాలి లేదా భర్తతో తిరిగి
సమాధానపడాలి;* అలాగే భర్త తన భార్యను
వదిలేయకూడదు.[h]

**12** అయితే ఇతరులకు నేను చెప్తున్నాను,
అవును, ప్రభువు కాదు నేనే చెప్తున్నాను.[i]
ఒక సహోదరునికి అవిశ్వాసియైన భార్య
ఉండి, ఆమెకు అతనితో కలిసి ఉండడం
ఇష్టమైతే, అతను ఆమెను వదిలేయకూడదు;
**13** అలాగే ఒక స్త్రీకి అవిశ్వాసియైన భర్త ఉండి,
అతనికి ఆమెతో కలిసి ఉండడం ఇష్టమైతే,
ఆమె అతన్ని వదిలేయకూడదు. **14** ఎందు
కంటే, అవిశ్వాసియైన భర్త తన భార్యతో
ఉన్న బంధం వల్ల పవిత్రపర్చబడతాడు. అలాగే
అవిశ్వాసియైన భార్య విశ్వాసియైన తన
భర్తతో ఉన్న బంధం వల్ల పవిత్రపర్చబడుతుంది;
లేదంటే, మీ పిల్లలు అపవిత్రులౌతారు. ఇప్పుడైతే
వాళ్లు పవిత్రులు. **15** అవిశ్వాసియైన వ్యక్తి
విడిపోవాలనుకుంటే,* విడిపోనివ్వండి; అలాంటి
పరిస్థితుల్లో సహోదరుడు గానీ, సహోదరి గానీ
ఖచ్చితంగా తన భాగస్వామితో కలిసి ఉండా
లని ఏమీ లేదు. దేవుడు మిమ్మల్ని ప్రశాం
తంగా ఉండడానికి పిలిచాడు.[a] **16** ఓ స్త్రీ, నీ
భర్తను రక్షిస్తావో లేదో నీకేం తెలుసు?[b] ఓ
పురుషుడా, నీ భార్యను రక్షిస్తావో లేదో నీకేం
తెలుసు?

**17** అయితే, ప్రతీ ఒక్కరు యెహోవా*
తమకు ఇచ్చిన భాగానికి తగ్గట్టు, తాము
పిలుపు అందుకున్న స్థితికి తగ్గట్టు నడుచు
కోవాలి.[c] అందుకే నేను ఈ నిర్దేశాన్ని అన్ని
సంఘాలకు ఇస్తున్నాను. **18** సున్నతి చేయిం
చుకున్న వ్యక్తి దేవుని పిలుపు అందుకున్నాడా?[d]
అయితే అతను సున్నతిని పోగొట్టుకోవాల్సిన
అవసరం లేదు. సున్నతి చేయించుకోని వ్యక్తి
దేవుని పిలుపు అందుకున్నాడా? అయితే
అతను సున్నతి చేయించుకోవాల్సిన అవసరం
లేదు.[e] **19** సున్నతి చేయించుకున్నామా లేదా
అన్నది ముఖ్యం కాదుగానీ,[f] దేవుని ఆజ్ఞల్ని
పాటిస్తున్నామా లేదా అన్నదే ముఖ్యం.[g]
**20** దేవుడు ప్రతీ ఒక్కర్ని ఏ స్థితిలో ఉండగా
పిలిచాడో ఆ స్థితిలోనే వాళ్లు కొనసాగాలి.[h]
**21** దాసులుగా ఉన్నప్పుడు దేవుడు మిమ్మల్ని
పిలిచాడా? దాని గురించి ఆందోళన పడకండి;[i]
అయితే విడుదల పొందే అవకాశం మీకుంటే
దాన్ని చేజార్చుకోకండి. **22** ఎందుకంటే దాసు
లుగా ఉన్నప్పుడు పిలుపు అందుకున్న ప్రభువు
శిష్యులు, ప్రభువుకు చెందిన స్వతంత్రులు* అవు
తారు;[j] అలాగే స్వతంత్రులుగా ఉన్నప్పుడు
పిలుపు అందుకున్నవాళ్లు క్రీస్తు దాసులు అవు

**7వ అధ్యా.**
a సామె 5:18, 19
b ఆది 2:24; హెబ్రీ 13:4
c నిర్గ 21:10; 1కొ 7:5
d మత్త 19:10, 11
e 1కొ 7:39, 40; 1కొ 9:5
f 1థె 4:4, 5; 1తి 5:11, 14
g మత్త 5:32; మత్త 19:6
h మార్కు 10:11; లూకా 16:18
i 1కొ 7:25, 40

**2వ వరుస**
a హెబ్రీ 12:14
b 1పే 3:1, 2
c 1కొ 7:7
d అపొ 21:20
e అపొ 10:45; అపొ 15:1, 24; గల 5:2
f గల 6:15; కొలొ 3:11
g ప్రస 12:13; యిర్మీ 7:23; రోమా 2:25; గల 5:6; 1యో 5:3
h 1కొ 7:17
i గల 3:28
j యోహా 8:36; ఫిలే 15, 16

**7:3** *అంటే, లైంగిక అవసరాల్ని. **7:11** *లేదా "సఖ్యత కుదుర్చుకోవాలి."
**7:15** *లేదా "వెళ్లిపోవాలనుకుంటే." **7:17** *అనుబంధం A5 చూడండి. **7:22** *లేదా "స్వతంత్రులుగా చేయబడినవాళ్లు."

తారు. **23** దేవుడు మిమ్మల్ని ఎంతో ఖరీదు
పెట్టి కొన్నాడు;[a] మనుషులకు దాసులుగా
ఉండడం మానేయండి. **24** సహోదరులారా,
దేవుడు ప్రతీ ఒక్కర్ని ఏ స్థితిలో ఉండగా పిలి
చాడో, వాళ్లు దేవుని ముందు ఆ స్థితిలోనే కొన
సాగాలి.

**25** పెళ్లికానివాళ్ల* విషయానికొస్తే, వాళ్ల
గురించి ప్రభువు నాకు ఏ ఆజ్ఞా ఇవ్వ
లేదు. కానీ, ప్రభువు కరుణను పొందిన నమ్మక
మైన వ్యక్తిగా నా అభిప్రాయం[b] చెప్తున్నాను.
**26** మనం కష్టకాలాల్లో ఉన్నాం, కాబట్టి ఒక
వ్యక్తి తానున్న స్థితిలోనే కొనసాగడం మంచి
దని నాకనిపిస్తోంది. **27** నీకు భార్య ఉందా?
అయితే ఆమె నుండి విడిపోవాలని చూడకు.[c]
నీకు భార్య లేదా? అయితే పెళ్లి చేసుకోవా
లని చూడకు. **28** ఒకవేళ నువ్వు పెళ్లి చేసు
కున్నా, అది పాపమేమీ కాదు. పెళ్లికానివాళ్లు*
పెళ్లి చేసుకుంటే, అందులో పాపమేమీ లేదు.
అయితే పెళ్లి చేసుకునేవాళ్లకు శరీర సంబంధ
మైన శ్రమలు వస్తాయి. మీకు ఆ శ్రమలు
రాకుండా చూడాలన్నదే నా ప్రయత్నం.

**29** అంతేకాదు సహోదరులారా, కొంచెం
సమయమే మిగిలి ఉంది.[d] ఇప్పటినుండి
భార్య ఉన్నవాళ్లు భార్య లేనట్టు ఉండాలి.
**30** ఏడుస్తున్నవాళ్లు ఏడ్వనట్టు, సంతోషిస్తున్న
వాళ్లు సంతోషించనట్టు, కొనుక్కునేవాళ్లు కొన్నవి
తమవి కానట్టు ఉండాలి. **31** ఈ లోకాన్ని
ఉపయోగించుకునేవాళ్లు దాన్ని పూర్తిగా ఉపయో
గించుకోనట్టు ఉండాలి. ఎందుకంటే ఈ లోకం
తీరుతెన్నులు మారుతున్నాయి. **32** నిజానికి,
మీకు ఏ ఆందోళనా ఉండకూడదు అన్నదే నా
కోరిక. పెళ్లికాని వ్యక్తి ప్రభువును సంతోషపెట్టా
లని కోరుకుంటాడు కాబట్టి ప్రభువుకు
సంబంధించిన విషయాల గురించే ఆలో
చిస్తాడు. **33** కానీ పెళ్లయిన వ్యక్తి తన
భార్యను సంతోషపెట్టాలని అనుకుంటాడు కాబట్టి
లోక సంబంధమైన విషయాల గురించి ఆలో
చిస్తాడు.[e] **34** అతని మనసు రెండువైపులకు
లాగుతూ ఉంటుంది. అయితే పెళ్లి చేసుకోని
స్త్రీలు, కన్యలు తమ శరీరం, మనసు పవిత్రంగా
ఉండేలా ప్రభువు సేవకు సంబంధించిన విషయాల
గురించే ఆలోచిస్తారు.[a] కానీ, పెళ్లయిన స్త్రీ తన
భర్తకు ఇష్టమైనవి చేయాలనుకుంటుంది కాబట్టి
లోక సంబంధమైన విషయాల గురించే ఆలో
చిస్తుంది. **35** నేను మీ మంచికోసమే ఈ విష
యాలు చెప్తున్నాను, మిమ్మల్ని కట్టడిచేయాలని
కాదు. సరైనది చేసేలా మిమ్మల్ని పురికొల్ప
డానికి, మీ ధ్యాస పక్కకు మళ్లకుండా ఎప్పుడూ
ప్రభువు సేవ చేసేలా మిమ్మల్ని ప్రోత్సహించ
డానికి ఈ విషయాలు చెప్తున్నాను.

**36** అయితే, పెళ్లికాని ఒక వ్యక్తికి తన లైంగిక
కోరికల్ని అణచుకోలేకపోతున్నానని* అని
పిస్తే, మరిముఖ్యంగా అతనికి యౌవనప్రాయం
దాటిపోయుంటే, అలాంటి పరిస్థితిలో అతను
పెళ్లిచేసుకోవాలనుకుంటే చేసుకోవచ్చు; అతను
పాపం చేసినట్టు కాదు.[b] **37** అదే ఒక వ్యక్తి
తాను పెళ్లి చేసుకోవాల్సిన అవసరం లేదని,
తనను తాను అదుపులో ఉంచుకోగలనని అను
కొని, పెళ్లి చేసుకోకూడదని* తన మనసులో
గట్టిగా నిర్ణయించుకొని, ఆ నిర్ణయానికి కట్టుబడి
ఉంటే అతనికి ఎక్కువ ప్రయోజనం ఉంటుంది.[c]
**38** అలాగే, పెళ్లి చేసుకునేవాళ్లకు* కూడా
ఎక్కువ ప్రయోజనాలు ఉన్నాయి, కానీ పెళ్లి
చేసుకోనివాళ్లకు ఇంకా ఎక్కువ ప్రయోజనాలు
ఉన్నాయి.[d]

**39** భర్త బ్రతికున్నంత కాలం భార్య అతనికి
కట్టుబడి ఉండాలి.[e] ఒకవేళ అతను చని
పోతే,* ఆమె ఎవర్ని పెళ్లి చేసుకోవాలనుకుంటే
వాళ్లను పెళ్లి చేసుకునే స్వేచ్ఛ ఆమెకు ఉంటుంది.
కానీ, ప్రభువును అనుసరించే వ్యక్తినే పెళ్లి చేసు
కోవాలి.[f] **40** అయితే నా అభిప్రాయం ఏమి
టంటే, ఆమె మళ్లీ పెళ్లిచేసుకోకుండా ఉంటే ఇంకా
సంతోషంగా ఉంటుంది; నాకు కూడా దేవుని
పవిత్రశక్తి ఉందని నమ్ముతున్నాను.

**7వ అధ్యా.**
a 1కొ 6:19, 20; హెబ్రీ 9:12; 1పే 1:18, 19
b 1కొ 7:12; 1కొ 7:40
c మలా 2:16; మత్త 19:6; ఎఫె 5:33
d రోమా 13:11; 1పే 4:7
e 1తి 5:8

**2వ వరుస**
a 1తి 5:5
b మత్త 19:12; 1కొ 7:28
c మత్త 19:10, 11
d 1కొ 7:32
e రోమా 7:2
f ఆది 24:2, 3; ద్వితీ 7:3, 4; నెహె 13:25, 26; 2కొ 6:14

**7:25, 28** *ఇక్కడ ఉపయోగించిన గ్రీకు పదం, ఎప్పుడూ లైంగిక సంబంధం పెట్టుకోని యువకుల్ని, యువతుల్ని సూచిస్తోంది.

**7:36** *లేదా "తన అవివాహ స్థితి విషయంలో సరిగ్గా ప్రవర్తించట్లేదని." **7:37** *లేదా "తన అవివాహ స్థితిని కాపాడుకోవాలని." **7:38** *లేదా "పెళ్లితో తమ అవివాహ స్థితిని పోగొట్టుకునేవాళ్లకు." **7:39** *అక్ష., "మరణంలో నిద్రిస్తే."

**8** ఇప్పుడు, విగ్రహాలకు అర్పించిన ఆహారం[a]
గురించి రాస్తున్నాను. నిజమే, ఈ విష
యంలో మనందరికీ జ్ఞానం ఉంది.[b] జ్ఞానం వల్ల
గర్వం వస్తుంది, కానీ ప్రేమ బలపరుస్తుంది.[c]
**2** ఒక విషయం గురించిన జ్ఞానం తనకుందని
ఎవరైనా అనుకుంటే, నిజానికి దాని గురించి
ఉండాల్సినంత జ్ఞానం అతనికి లేదు. **3** కానీ
ఎవరికైనా దేవుని మీద ప్రేమ ఉంటే, ఆ వ్యక్తి
దేవునికి తెలుసు.

**4** విగ్రహాలకు అర్పించినవాటిని తినడం విష
యానికొస్తే, లోకంలో విగ్రహం వట్టిదని,[d] ఒకే
ఒక్క దేవుడు తప్ప వేరే దేవుడు లేడని[e] మనకు
తెలుసు. **5** పరలోకంలో గానీ, భూమ్మీద గానీ
దేవుళ్లని పిలవబడేవాళ్లు ఉన్నారు;[f] నిజం
గానే, ప్రజలు చాలామందిని “దేవుళ్లు,” “ప్రభు
వులు” అని అంటున్నారు, **6** అయినా మనకు
మాత్రం ఒక్కడే దేవుడు ఉన్నాడు,[g] ఆయనే
తండ్రి;[h] ఆయన వల్లే అన్నీ ఉనికిలోకి వచ్చాయి,
మనం ఉన్నది ఆయన కోసమే.[i] అలాగే, ఒక్కడే
ప్రభువు ఉన్నాడు, ఆయన యేసుక్రీస్తు; ఆయన
ద్వారానే అన్నీ సృష్టించబడ్డాయి,[j] మనం కూడా
ఆయన ద్వారానే ఉనికిలోకి వచ్చాం.

**7** అయితే, అందరికీ ఈ జ్ఞానం లేదు.[k]
కొందరు ఒకప్పుడు విగ్రహాల్ని పూజించే
వాళ్లు కాబట్టి ఆహారం తినేటప్పుడు అది విగ్ర
హాలకు అర్పించిందన్నట్టుగా తింటారు.[l] వాళ్ల
మనస్సాక్షి బలహీనంగా ఉండడం వల్ల అది
వాళ్లను బాధిస్తుంది.*[m] **8** ఆహారం మనల్ని
దేవునికి దగ్గర చేయదు;[n] మనం తినక
పోతే నష్టమేమీ లేదు, తింటే ఒరిగేదేమీ
లేదు.[o] **9** అయితే, ఆహారాన్ని ఎంచుకునే విష
యంలో మీకున్న హక్కు బలహీనంగా ఉన్న
వాళ్లకు అడ్డురాయిలా మారకుండా చూసు
కుంటూ ఉండండి.[p] **10** ఎందుకంటే, జ్ఞానం
ఉన్న నువ్వు విగ్రహపూజ జరిగే ఆలయంలో
భోంచేయడం బలహీనమైన మనస్సాక్షి ఉన్న
సహోదరుడు చూస్తే, అతను విగ్రహాలకు అర్పిం
చింది తినేంత దూరం వెళ్లడా? **11** కాబట్టి నీ
జ్ఞానం వల్ల, బలహీనంగా ఉన్న నీ సహోద
రుడు, అంటే క్రీస్తు ఎవరి కోసమైతే చనిపోయాడో

8వ అధ్యా.
a అపొ 15:20, 29
b రోమా 14:14; 1కొ 8:10
c 1కొ 8:13; 1కొ 13:4, 5
d ద్వితీ 32:21; 2రా 19:17, 18; యిర్మీ 16:20
e ద్వితీ 6:4; ద్వితీ 32:39
f కీర్త 82:1, 6; యోహా 10:34, 35
g 1తి 2:5
h మలా 2:10; మత్త 23:9
i అపొ 17:28; రోమా 11:36
j యోహా 1:1, 3; కొలొ 1:15, 16
k రోమా 14:14
l 1కొ 10:27, 28
m రోమా 14:23
n రోమా 14:17
o హెబ్రీ 13:9
p రోమా 14:13, 20

2వ వరుస
a రోమా 14:15
b 1కొ 10:28, 29
c మత్త 18:6; రోమా 14:15, 21

9వ అధ్యా.
d అపొ 9:3-5; 1కొ 15:7, 8
e మత్త 13:55; గల 1:19
f యోహా 1:42
g మత్త 19:11
h అపొ 13:2
i ద్వితీ 20:6; సామె 27:18
j ద్వితీ 25:4; 1తి 5:18

ఆ సహోదరుడు నాశనమౌతాడు.[a] **12** ఈ
విధంగా మీరు మీ సహోదరుల విషయంలో
పాపం చేసి వాళ్ల బలహీనమైన మనస్సాక్షిని
గాయపరిస్తే,[b] మీరు క్రీస్తుకు వ్యతిరేకంగా పాపం
చేస్తున్నట్టే. **13** అందుకే, నేను తినే ఆహారం
నా సహోదరుణ్ణి విశ్వాసంలో తడబడేట్టు చేస్తే,
నా వల్ల నా సహోదరుడు విశ్వాసంలో తడబడ
కుండా ఉండడం కోసం ఇంకెప్పుడూ నేను మాంసం
తినను.[c]

**9** నాకు స్వేచ్ఛ లేదా? నేను అపొస్తలుణ్ణి
కానా? మన ప్రభువైన యేసును నేను
చూడలేదా?[d] ప్రభువు సేవలో నేను పడిన కష్టా
నికి ఫలితం మీరు కాదా? **2** వేరేవాళ్లకు కాక
పోయినా, మీకు మాత్రం నేను అపొస్తలుణ్ణే!
ప్రభువు సేవలో నేను అపొస్తలుణ్ణని ధృవీకరించే
ముద్ర మీరే.

**3** నన్ను విచారణ చేసేవాళ్లకు నా వాదన
వినిపిస్తున్నాను: **4** వేరేవాళ్ల దగ్గర తినే
హక్కు,* తాగే హక్కు మాకు లేదా?
**5** మిగతా అపొస్తలుల్లా, ప్రభువు తమ్ముళ్లలా,[e]
కేఫాలా*[f] విశ్వాసియైన భార్యను వెంట
తీసుకెళ్లే హక్కు మాకు లేదా?[g] **6** నేను,
బర్నబా[h] మాత్రమే జీవనం కోసం కష్టపడాలా?
**7** ఏ సైనికుడైనా సొంత ఖర్చుతో సైన్యంలో పని
చేస్తాడా? ద్రాక్షతోటను వేసి దాని పండ్లు తినని
వాళ్లు ఉంటారా?[i] మందను కాసి దాని పాలు తాగ
నివాళ్లు ఉంటారా?

**8** నేను కేవలం మనుషుల ఆలోచన
ప్రకారం మాట్లాడుతున్నానా? ధర్మశాస్త్రం కూడా
ఈ విషయాలు చెప్తుంది కదా. **9** మోషే ధర్మ
శాస్త్రంలో ఇలా రాసివుంది: “నూర్చే ఎద్దు
మూతికి చిక్కం వేయకూడదు.”[j] దేవుడు కేవలం
ఎద్దుల గురించి ఆలోచించే ఆ మాట చెప్పాడా?
**10** లేక నిజానికి మన కోసమే ఆ మాట
అన్నాడా? ఆ మాట నిజానికి మన కోసమే రాయ
బడింది. ఎందుకంటే దున్నేవాడు, నూర్చేవాడు
పంటలో కొంత దొరుకుతుందనే ఆశతో పనిచే
యడం సరైనదే.

**11** మీకు దేవుని విషయాలు నేర్పిం
చిన* మేము, మా అవసరాలకు కావాల్సి

8:7 *అక్ష., “అది కలుషితమైంది.”

9:4 *అక్ష., “అధికారం.” 9:5 *పేతురు అని కూడా పిలవబడ్డాడు. 9:11 *అక్ష., “విత్తిన.”

నవి మీ దగ్గర తీసుకోవడం* తప్పా?[a]
**12** మీ దగ్గర తీసుకునే హక్కు వేరేవాళ్లకే
ఉంటే, మాకు ఇంకెంత ఉండాలి? అయినా
సరే మేము ఆ హక్కును* వినియోగించుకో
లేదు,[b] క్రీస్తు గురించిన మంచివార్తకు ఏ రకం
గానూ ఆటంకం కలిగించకూడదని మేము
అన్నిటినీ సహిస్తున్నాం.[c] **13** ఆలయంలో
విధులు* నిర్వర్తించేవాళ్లు ఆలయంలోనివి తింటా
రనీ, ఎప్పుడూ బలిపీఠం దగ్గర సేవచేసేవాళ్లు
బలిపీఠం మీద అర్పించినదానిలో కొంతభాగం
పొందుతారనీ మీకు తెలీదా?[d] **14** అదేవి
ధంగా, మంచివార్త ప్రకటించేవాళ్లు మంచి
వార్త ద్వారా పోషించబడాలని ప్రభువు ఆజ్ఞా
పించాడు.[e]

**15** కానీ నేను ఈ ఏర్పాట్లలో ఒక్కటి కూడా
ఉపయోగించుకోలేదు.[f] అలాగని, ఇప్పుడు మీరు
నాకు అవన్నీ చేయాలనే ఉద్దేశంతో ఈ విష
యాలు రాయట్లేదు, అంతకన్నా చనిపోవడమే
నాకు మేలు. ఈ విషయంలో గొప్పలు చెప్పు
కోవడానికి నాకున్న కారణాన్ని నేను ఎప్ప
టికీ పోగొట్టుకోను.[g] **16** నేను మంచివార్త
ప్రకటిస్తున్నానంటే, అందులో గొప్పలు చెప్పు
కోవాల్సిందేమీ లేదు, ఎందుకంటే ప్రకటించడం
నా బాధ్యత. నేను మంచివార్త ప్రకటించకపోతే
నిజంగా నాకు శ్రమ![h] **17** నేను ఆ పనిని
ఇష్టంగా చేస్తే, నాకు ప్రతిఫలం దక్కుతుంది; ఒక
వేళ నేను ఆ పనిని ఇష్టం లేకుండా చేసినా,
దేవుడు అప్పగించిన బాధ్యత నా మీద అలాగే
ఉంటుంది.[i] **18** మరైతే నాకు వచ్చే ప్రతిఫలం
ఏమిటి? మంచివార్త ప్రకటించే విషయంలో
నాకున్న అధికారాన్ని* దుర్వినియోగం చేయ
కుండా ఉండడం కోసం, దాన్ని ఉచితంగా ప్రకటిం
చడమే నాకు వచ్చే ప్రతిఫలం.

**19** నేను ఏ మనిషికీ దాసుణ్ణి కాకపోయినా,
ఎంతమందిని వీలైతే అంతమందిని సంపాదించు
కోవడానికి నన్ను నేను అందరికీ దాసునిగా చేసు
కున్నాను. **20** యూదుల్ని సంపాదించుకోవ
డానికి యూదులకు యూదుడిలా అయ్యాను;[j]
నేను ధర్మశాస్త్రం కింద లేకపోయినా, ధర్మ
శాస్త్రం కింద ఉన్నవాళ్లను సంపాదించుకోవ
డానికి ధర్మశాస్త్రం కింద ఉన్నవాడిలా
అయ్యాను;[a] **21** ధర్మశాస్త్రం లేనివాళ్ల కోసం
నేను ధర్మశాస్త్రం లేనివాడిలా అయ్యాను. నిజా
నికి నేను దేవుని ధర్మశాస్త్రాన్ని పాటిస్తున్నాను,
క్రీస్తు నియమం కింద కూడా ఉన్నాను.[b] అయినా,
ధర్మశాస్త్రం లేనివాళ్లను సంపాదించుకోవడానికి
ధర్మశాస్త్రం లేనివాడిలా అయ్యాను. **22** బల
హీనుల్ని సంపాదించుకోవడానికి బలహీనులకు
బలహీనుణ్ణి అయ్యాను.[c] ఎలాగైనాసరే కొందర్ని
రక్షించాలనే ఉద్దేశంతో, అన్నిరకాల ప్రజలకు
సహాయం చేయడానికి శాయశక్తులా కృషిచే
శాను. **23** మంచివార్తను ఇతరులతో పంచు
కోవాలని, మంచివార్త కోసమే నేను అన్నీ
చేస్తున్నాను.[d]

**24** పరుగుపందెంలో అందరూ పరుగెత్తినా,
ఒక్కరే బహుమతి గెల్చుకుంటారని మీకు
తెలీదా? అందుకే మీరు బహుమతి గెల్చు
కునేలా పరుగెత్తండి.[e] **25** పోటీలో పాల్గొనే
ప్రతీ ఒక్కరు* అన్ని విషయాల్లో నిగ్రహం
పాటిస్తారు. వాళ్లేమో పాడైపోయే కిరీటం కోసం
అలా చేస్తారు, మనం మాత్రం పాడవ్వని
కిరీటం కోసం అలా చేస్తాం.[f] **26** కాబట్టి,
నేను గమ్యం లేకుండా పరుగెత్తట్లేదు;[g] నేను
చేసే ప్రయత్నాలు గాలిని గుద్దినట్టు ఉండకుండా
చూసుకుంటున్నాను; **27** అయితే ఇతరులకు
ప్రకటించిన తర్వాత, ఏవిధంగానూ దేవుడు
నన్ను తిరస్కరించే* పరిస్థితి రాకూడదని నా శరీ
రాన్ని అదుపులో పెట్టుకుంటున్నాను,#[h] దాన్ని
బానిసగా చేసుకుంటున్నాను.

**10** సహోదరులారా, మీరు ఒక విషయం
తెలుసుకోవాలని కోరుకుంటున్నాను.
మన పూర్వీకులు అందరూ మేఘం[i] కింద
నడిచారు, అందరూ సముద్రం గుండా వెళ్లారు.[j]
**2** వాళ్లంతా మోషేను అనుసరిస్తుండగా మేఘం
ద్వారా, సముద్రం ద్వారా బాప్తిస్మం పొందారు.

9:11 *అక్ష., "కోయడం." 9:12 *అక్ష., "అధికారాన్ని." 9:13 *లేదా "పవిత్ర విధులు." 9:18 *లేదా "హక్కుల్ని."

9:25 *లేదా "క్రీడాకారులు." 9:27 *లేదా "అనర్హుడిగా ఎంచే." #లేదా "శిక్షించుకుంటున్నాను; దానికి కఠినమైన క్రమశిక్షణ ఇస్తున్నాను." అక్ష., "నలగ్గొట్టుకుంటున్నాను."

**9వ అధ్యా.**
a రోమా 15:26, 27; గల 6:6; ఫిలి 4:15-17
b అపొ 18:3; అపొ 20:34; 2థె 3:7, 8
c 2కొ 6:3; 2కొ 11:7
d లేవీ 6:14, 16; సం 18:30, 31; ద్వితీ 18:1
e మత్త 10:9, 10; లూకా 10:7, 8
f అపొ 18:3; అపొ 20:34; 1కొ 4:11, 12; 2థె 3:8
g 2కొ 11:8-10
h యోహా 3:18
i గల 2:7; ఎఫె 3:1, 2; కొలొ 1:25
j అపొ 16:3; అపొ 18:18

**2వ వరుస**
a అపొ 21:24, 26
b యోహా 13:34; గల 6:2
c రోమా 14:1; రోమా 15:1
d అపొ 19:26; 1థె 2:8
e ఫిలి 3:14; 2తి 4:7, 8
f యాకో 1:12
g గల 2:2; ఫిలి 2:16; హెబ్రీ 12:1
h కొలొ 3:5

**10వ అధ్యా.**
i నిర్గ 13:21
j నిర్గ 14:21, 22

**3** వాళ్లంతా దేవుడు ఇచ్చిన ఒకే ఆహారం తిన్నారు,[a] **4** దేవుడు ఇచ్చిన ఒకే నీళ్లు తాగారు.[b] వాళ్లు తమ వెంట వచ్చిన రాతిబండలోని నీళ్లు తాగేవాళ్లు, అది దేవుడు అనుగ్రహించిన రాతిబండ, ఆ రాతిబండ క్రీస్తును సూచించింది.*[c] **5** అయితే, వాళ్లలో చాలామందిని దేవుడు అంగీకరించలేదు, అందుకే వాళ్లు ఎడారిలో* చనిపోయారు.[d]

**6** మనం వాళ్లలా హానికరమైనవి కోరుకోకుండా ఉండడానికి[e] ఈ విషయాలు మనకు హెచ్చరికలుగా ఉన్నాయి. **7** వాళ్లలో కొందరు విగ్రహాల్ని పూజించేవాళ్లుగా తయారయ్యారు, మనం వాళ్లలా తయారవ్వకుండా ఉందాం; లేఖనాల్లో రాసివున్నట్టు, “ఆ ప్రజలు తిని తాగడానికి కూర్చున్నారు. ఆ తర్వాత వాళ్లు లేచి జల్సాగా సమయం గడపడం మొదలుపెట్టారు.”[f] **8** అంతేకాదు, మనం లైంగిక పాపం* చేయకుండా ఉందాం. వాళ్లలో కొందరు లైంగిక పాపం* చేసి, ఒక్కరోజే 23,000 మంది చనిపోయారు.[g] **9** అంతేకాదు, మనం యెహోవాను* పరీక్షించకుండా ఉందాం.[h] వాళ్లలో కొందరు అలా పరీక్షించి, పాముల వల్ల చనిపోయారు.[i] **10** అంతేకాదు, మనం సణగకుండా ఉందాం. వాళ్లలో కొందరు సణిగి,[j] నాశకుడి చేతిలో చనిపోయారు.[k] **11** మనం వాటి నుండి నేర్చుకోవడానికి ఇవన్నీ వాళ్లకు జరిగాయి, ఈ వ్యవస్థలు అంతం కాబోయే సమయంలో జీవిస్తున్న మనకు హెచ్చరికగా ఉండడానికి అవి లేఖనాల్లో రాయబడ్డాయి.[l]

**12** అందుకే, తాను నిలబడి ఉన్నానని అనుకునే వ్యక్తి పడిపోకుండా జాగ్రత్తగా చూసుకోవాలి.[m] **13** మనుషులకు సాధారణంగా వచ్చే పరీక్షలు* తప్ప కొత్తవేమీ మీకు రాలేదు.[n] అయితే దేవుడు నమ్మకమైనవాడు, మీరు తట్టుకోగలిగే దానికన్నా ఎక్కువగా మిమ్మల్ని పరీక్షకు గురికానివ్వడు;[o] ఏదైనా పరీక్ష వచ్చినప్పుడు, దాన్నుండి తప్పించుకునే మార్గం కలగజేస్తాడు, సహించడానికి సహాయం చేస్తాడు.[p]

**14** కాబట్టి నా ప్రియ సహోదరులారా, విగ్రహపూజకు దూరంగా పారిపోండి.[a] **15** మీరు వివేచనాపరులు కాబట్టి నేను చెప్తున్నవాటి విషయంలో ఏమి చేయాలో మీరే నిర్ణయించుకోండి. **16** మనం దీవించే* దీవెన పాత్ర క్రీస్తు రక్తానికి గుర్తు కాదా?[b] మనం విరిచే రొట్టె, క్రీస్తు శరీరానికి గుర్తు కాదా?[c] **17** రొట్టె ఒక్కటే; మనమంతా ఆ ఒక్క రొట్టెనే తింటున్నాం, కాబట్టి మనం చాలామందిమి ఉన్నా ఒకే శరీరంగా ఉన్నాం.[d]

**18** ఇశ్రాయేలీయుల గురించి ఆలోచించండి. బలి అర్పించినవాటిని తినేవాళ్లు బలిపీఠంతో భాగస్వాములు కారా?[e] **19** ఇంతకీ నేను ఏమి చెప్తున్నాను? విగ్రహాలకు బలి అర్పించినవాటిలో ఏదో ఉందని, లేదా విగ్రహంలో ఏదో ఉందని చెప్తున్నానా? **20** లేదు. నేను చెప్పేదేమిటంటే, అన్యజనులు అర్పించే బలులు చెడ్డదూతలకే* అర్పిస్తున్నారు కానీ దేవునికి కాదు;[f] అందుకే, మీరు ఆ చెడ్డదూతలతో భాగస్వాములు కాకూడదని కోరుకుంటున్నాను.[g] **21** మీరు యెహోవా* గిన్నెలోది తాగుతూ, చెడ్డదూతల గిన్నెలోది తాగలేరు. “యెహోవా* బల్ల”[h] మీదివి తింటూ, చెడ్డదూతల బల్ల మీదివి తినలేరు. **22** మరైతే మనం ఏమి చేయడానికి ప్రయత్నిస్తున్నాం? ‘మనం యెహోవాకు* రోషం పుట్టిస్తున్నామా’?[i] ఆయన కన్నా మనం బలవంతులమా?

**23** అన్నీ సరైనవే, కానీ అన్నీ ప్రయోజనకరమైనవి కావు. అన్నీ చేయదగినవే, కానీ అన్నీ ప్రోత్సాహాన్ని ఇవ్వవు.[j] **24** ప్రతీ ఒక్కరు సొంత ప్రయోజనం గురించి కాకుండా ఇతరుల ప్రయోజనం గురించి ఆలోచిస్తూ ఉండాలి.[k]

**25** మీ మనస్సాక్షిని బట్టి ఆరాలేమీ తీయకుండా, మాంసం కొట్టులో అమ్మే దేన్నైనా సరే తినండి. **26** ఎందుకంటే “భూమి, దానిలో ఉన్న ప్రతీది యెహోవా* సొంతం.”[l] **27** ఒక అవిశ్వాసి మిమ్మల్ని భోజనానికి పిలిస్తే, మీకు ఇష్టమైతే వెళ్లండి. మీ మనస్సాక్షిని బట్టి ఆరాలేమీ తీయకుండా, అక్కడ ఏది పెడితే అది తినండి. **28** కానీ ఎవరైనా, “ఇది విగ్రహా

**10వ అధ్యా.**

a నిర్గ 16:14, 15
b నిర్గ 17:6
c సం 20:11; యోహా 4:10, 25
d సం 14:29; సం 14:35
e సం 11:4, 34
f నిర్గ 32:4, 6
g సం 25:1, 9
h ద్వితీ 6:16
i సం 21:5, 6
j సం 14:2
k సం 14:36, 37
l రోమా 15:4
m సామె 28:14; లూకా 22:33, 34; గల 6:1
n 1పే 5:8, 9
o లూకా 22:31, 32; 2పే 2:9
p యెష 40:29; ఫిలి 4:13

**2వ వరుస**

a ద్వితీ 4:25, 26; 2కొ 6:17
b మత్త 26:27, 28
c మత్త 26:26; లూకా 22:19; 1కొ 12:18
d రోమా 12:5
e లేవీ 7:15
f ద్వితీ 32:17
g యూదా 6
h యెహె 41:22; మలా 1:12
i నిర్గ 34:14; ద్వితీ 32:21
j రోమా 14:19; రోమా 15:2
k 1కొ 10:32, 33; 1కొ 13:4, 5; ఫిలి 2:4
l కీర్త 24:1; 1తి 4:4

10:4 *లేదా “ఆ రాతిబండ క్రీస్తే.” 10:5, 8, 20 *పదకోశం చూడండి. 10:9, 21, 22, 26 *అనుబంధం A5 చూడండి. 10:13 *లేదా “శ్రమలు, ప్రలోభాలు.”

10:16 *లేదా “ప్రార్థించే.”

లకు అర్పించింది” అని మీతో అంటే, వాళ్లను
బట్టి, మనస్సాక్షిని బట్టి తినకండి.[a] **29** ఇక్కడ
నేను మాట్లాడేది మీ మనస్సాక్షి గురించి కాదు,
వాళ్ల మనస్సాక్షి గురించి. అయినా వేరేవాళ్ల
మనస్సాక్షి ఆధారంగా నా స్వేచ్ఛ ఎందుకు
విమర్శకు గురికావాలి?[b] **30** నేను దేవునికి
కృతజ్ఞతలు చెప్పి తిన్నా సరే, నేను తినేదాని
గురించి ఇతరులు నన్ను విమర్శిస్తే నేను దాన్ని
తినడం సరైనదేనా?[c]

**31** కాబట్టి మీరు తిన్నా, తాగినా, ఇంకేమి
చేసినా అన్నీ దేవునికి మహిమ తీసుకొ
చ్చేలా చేయండి.[d] **32** యూదులకు, గ్రీకు
వాళ్లకు, దేవుని సంఘానికి అభ్యంతరం కలిగించ
కుండా చూసుకోండి.[e] **33** నేను కూడా అందర్నీ
అన్ని విషయాల్లో సంతోషపెట్టడానికి ప్రయత్నిస్తు
న్నాను; నా సొంత ప్రయోజనం చూసుకోకుండా,[f]
ఎక్కువమంది రక్షించబడాలనే ఉద్దేశంతో వాళ్ల
ప్రయోజనం గురించి ఆలోచిస్తున్నాను.[g]

**11** నేను క్రీస్తును ఆదర్శంగా తీసు
కొని నడుచుకుంటున్నట్టే మీరు నన్ను
ఆదర్శంగా తీసుకొని నడుచుకోండి.[h]

**2** అన్ని విషయాల్లో మీరు నన్ను గుర్తు
చేసుకుంటున్నందుకు, నేనిచ్చిన నిర్దేశాలు పాటి
స్తున్నందుకు మిమ్మల్ని మెచ్చుకుంటున్నాను.
**3** అయితే మీరు ఈ విషయం తెలుసుకోవాలని
కోరుకుంటున్నాను: ప్రతీ పురుషునికి శిరస్సు*
క్రీస్తు;[i] స్త్రీకి శిరస్సు పురుషుడు;[j] క్రీస్తుకు
శిరస్సు దేవుడు.[k] **4** తల మీద ముసుగు వేసు
కొని ప్రార్థించే లేదా ప్రవచించే ప్రతీ పురుషుడు
తన తలను అవమానిస్తున్నాడు. **5** కానీ స్త్రీల
విషయానికొస్తే, తల మీద ముసుగు వేసుకో
కుండా ప్రార్థించే లేదా ప్రవచించే ప్రతీ స్త్రీ[l] తన
తలను అవమానిస్తోంది, అలా చేయడం గుండు
చేయించుకోవడంతో సమానం. **6** ఒక స్త్రీ
తల మీద ముసుగు వేసుకోకపోతే, ఆమె తన
జుట్టు కత్తిరించుకోవాలి; ఒకవేళ జుట్టు కత్తిరిం
చుకోవడం లేదా గుండు చేసుకోవడం ఆమెకు
అవమానమైతే, ఆమె తల మీద ముసుగు
వేసుకోవాలి.

**7** పురుషుడు దేవుని ప్రతిబింబం,[m] దేవుని
మహిమ; కాబట్టి అతను తల మీద ముసుగు
వేసుకోకూడదు. అయితే స్త్రీ పురుషుని మహిమ.
**8** ఎందుకంటే, దేవుడు పురుషుణ్ణి స్త్రీ శరీరం
నుండి సృష్టించలేదు కానీ స్త్రీనే పురుషుని
శరీరం నుండి సృష్టించాడు.[a] **9** అంతేకాదు
దేవుడు స్త్రీ కోసం పురుషుణ్ణి సృష్టించలేదు
కానీ పురుషుని కోసం స్త్రీని సృష్టించాడు.[b]
**10** అందుకే దేవదూతల్ని బట్టి,[c] స్త్రీ తన విధే
యతకు గుర్తుగా తల మీద ముసుగు
వేసుకోవాలి.

**11** అయితే ప్రభువు సంఘంలో, స్త్రీ లేకుండా
పురుషుడు లేడు, పురుషుడు లేకుండా స్త్రీ లేదు.
**12** ఎందుకంటే స్త్రీ పురుషుని నుండి వచ్చినట్టే,[d]
పురుషుడు స్త్రీ ద్వారా వచ్చాడు; కానీ అన్ని
టినీ దేవుడే సృష్టించాడు.[e] **13** మీరే ఆలోచిం
చుకోండి: స్త్రీ తల మీద ముసుగు వేసుకోకుండా
దేవునికి ప్రార్థించడం సరైనదేనా? **14** మను
షులు సృష్టించబడిన తీరును గమనిస్తే, పొడవు
జుట్టు పురుషునికి అవమానమని మీకు తెలి
యట్లేదా? **15** కానీ స్త్రీకైతే పొడవు జుట్టు
ఘనత. ఎందుకంటే, ముసుగుకు బదులు ఆమెకు
జుట్టు ఇవ్వబడింది. **16** అయితే, ఎవరైనా
వేరే పద్ధతి పాటించాలని వాదిస్తే, మాలో గానీ
దేవుని సంఘాల్లో గానీ వేరే ఏ పద్ధతీ లేదని
అతను తెలుసుకోవాలి.

**17** ఈ నిర్దేశాలు ఇస్తున్నప్పుడు నేను
మిమ్మల్ని మెచ్చుకోవట్లేదు. ఎందుకంటే, మీరు
సమావేశమైనప్పుడు మీకు ప్రయోజనం కలగా
ల్సిందిపోయి నష్టమే కలుగుతోంది. **18** మీరు
సంఘంగా సమావేశమైనప్పుడు, మీ మధ్య విభ
జనలు కనిపిస్తున్నాయని నాకు వార్తలు అందు
తున్నాయి; కొంతవరకు నేను వాటిని నమ్ము
తున్నాను. **19** ఖచ్చితంగా మీ మధ్య తెగలు
కూడా ఏర్పడతాయి,[f] దాంతో మీలో ఎవరికి
దేవుని ఆమోదం ఉందో తేలిపోతుంది.

**20** మీరు ఒకచోట సమావేశమైనప్పుడు,
నిజంగా ప్రభువు రాత్రి భోజనం[g] చేయాలనే
ఉద్దేశంతో సమావేశమవ్వట్లేదు. **21** ఎందు
కంటే మీరు ప్రభువు రాత్రి భోజనానికి వచ్చి
నప్పుడు, మీలో కొందరు ముందే ఎవరి
భోజనం వాళ్లు చేసేస్తున్నారు. దానివల్ల ఒకరు
ఆకలితో ఉంటున్నారు, ఇంకొకరు మత్తులో

**10వ అధ్యా.**
a 1కొ 8:7, 10
b రోమా 14:15, 16; 1కొ 8:12
c రోమా 14:6; 1తి 4:3
d మత్త 5:16; కొలొ 3:17
e రోమా 14:13; 1కొ 8:13; 2కొ 6:3
f రోమా 15:2; ఫిలి 2:4
g 1కొ 9:22

**11వ అధ్యా.**
h ఫిలి 3:17; 2థె 3:9
i రోమా 14:9; ఎఫె 4:15; కొలొ 2:10
j ఎఫె 5:23; 1పే 3:1
k 1కొ 15:27, 28
l యోవే 2:28; అపొ 21:8, 9
m ఆది 1:27

**2వ వరుస**
a ఆది 2:22, 23
b ఆది 2:18
c 1కొ 4:9
d ఆది 2:21, 22
e 1కొ 8:6
f అపొ 20:29, 30; 1కొ 1:12; 1తి 4:1; 2పే 2:1
g లూకా 22:19, 20

11:3 *లేదా “తల.”

తూలుతున్నారు. 22 తినడానికి, తాగడానికి
మీకు ఇళ్లు లేవా? మీరు దేవుని సంఘాన్ని
అగౌరవపరుస్తారా? ఏమీ లేనివాళ్లు సిగ్గుప
డేలా చేస్తారా? మీకు ఏమని చెప్పాలి? మిమ్మల్ని
మెచ్చుకోవాలా? ఈ విషయంలోనైతే మిమ్మల్ని
మెచ్చుకోను.

23 నేను ప్రభువు నుండి అందుకున్నదే మీకు
ఇచ్చాను. అదేంటంటే, యేసు ప్రభువు తాను
నమ్మకద్రోహానికి గురైన రాత్రి[a] ఒక రొట్టె తీసు
కొని, 24 కృతజ్ఞతలు చెల్లించి, దాన్ని విరిచి,
“ఇది మీ కోసం నేను అర్పించబోయే నా శరీ
రాన్ని సూచిస్తోంది.[b] నన్ను గుర్తుచేసుకోవడానికి
దీన్ని చేస్తూ ఉండండి”[c] అన్నాడు. 25 అలాగే
వాళ్లు భోజనం చేసిన తర్వాత, ఆయన ద్రాక్షా
రసం గిన్నె కూడా తీసుకొని,[d] “ఈ గిన్నె నా
రక్తం ఆధారంగా[e] ఏర్పడే కొత్త ఒప్పం
దాన్ని* సూచిస్తోంది.[f] మీరు దీన్ని తాగినప్పు
డల్లా, నన్ను గుర్తుచేసుకోవడానికి దీన్ని చేస్తూ
ఉండండి”[g] అన్నాడు. 26 ఎందుకంటే, మీరు
ఈ రొట్టె తిన్నప్పుడల్లా, ఈ గిన్నెలోది తాగి
నప్పుడల్లా ప్రభువు మరణం గురించి ప్రకటిస్తూ
ఉంటారు; ఆయన వచ్చేవరకు అలా చేస్తారు.

27 కాబట్టి ఎవరైతే అర్హత లేకుండా ఆ రొట్టె
తింటారో లేదా ప్రభువు గిన్నెలోది తాగుతారో
వాళ్లు ప్రభువు శరీరం విషయంలో, ఆయన
రక్తం విషయంలో పాపం చేసినవాళ్లౌతారు.
28 ముందు ఒక వ్యక్తి తనను తాను జాగ్ర
త్తగా పరిశీలించుకుని తాను అర్హుణ్ణని నిర్ధా
రించుకోవాలి.[h] తర్వాతే ఆ రొట్టె తినాలి, ఆ
గిన్నెలోది తాగాలి. 29 ఎవరైతే అది ప్రభువు
శరీరాన్ని సూచిస్తుందని అర్థంచేసుకోకుండా ఆ
రొట్టె తింటారో, ఆ గిన్నెలోది తాగుతారో
వాళ్లు తమ మీదికి తాము శిక్ష తెచ్చుకుం
టారు. 30 అందుకే మీలో చాలామంది బలహీ
నంగా, అనారోగ్యంగా ఉన్నారు; ఎంతోమంది చని
పోయారు.*[i] 31 కానీ, మనమేమిటో మనం
గ్రహిస్తే, మనం తీర్పు పొందం. 32 అయితే,
అలా గ్రహించనప్పుడు మనకు తీర్పు తీర్చబడు
తుంది, మనం యెహోవా* చేతుల్లో క్రమ
శిక్షణ పొందుతాం.[a] దానివల్ల మనం ఈ
లోకంతో పాటు శిక్ష పొందకుండా ఉండగలు
గుతాం.[b] 33 కాబట్టి సహోదరులారా, మీరు
ప్రభువు రాత్రి భోజనం చేయడానికి వచ్చినప్పుడు
ఒకరికోసం ఒకరు ఆగండి. 34 ఒకవేళ ఎవరి
కైనా ఆకలేస్తే, ఇంటిదగ్గరే తిని రండి. అలా
చేస్తే, మీరు ప్రభువు రాత్రి భోజనం చేయడానికి
వచ్చినప్పుడు మీ మీదికి శిక్ష తెచ్చుకోకుండా
ఉంటారు.[c] ఇక మిగతా విషయాల మాటకొస్తే,
నేను మీ దగ్గరికి వచ్చినప్పుడు వాటిని సరి
చేస్తాను.

**12** సహోదరులారా, పవిత్రశక్తి ఇచ్చే
వరాల[d] గురించి మీకు తెలియా
లని కోరుకుంటున్నాను. 2 మీరు అన్యజను
లుగా* ఉన్నప్పుడు, పక్కదారి పట్టి మూగ విగ్ర
హాల్ని[e] పూజించేవాళ్లని మీకు తెలుసు.
3 అయితే ఇప్పుడు మీరు ఈ విషయం తెలుసు
కోవాలని కోరుకుంటున్నాను: దేవుని పవిత్రశక్తి
ప్రేరణతో మాట్లాడుతున్నప్పుడు ఎవ్వరూ,
“యేసు శాపగ్రస్తుడు!” అని అనరు; అలాగే
పవిత్రశక్తి ప్రేరణ ఉంటే తప్ప ఎవ్వరూ, “యేసే
ప్రభువు!” అని అనలేరు.[f]

4 వరాలు వివిధ రకాలుగా ఉన్నా, పవిత్ర
శక్తి ఒక్కటే;[g] 5 పరిచర్యలు వివిధ రకా
లుగా[h] ఉన్నా, ప్రభువు ఒక్కడే; 6 కార్యక
లాపాలు వివిధ రకాలుగా ఉన్నా, ప్రతీ ఒక్కరి
ద్వారా వాటన్నిటినీ చేస్తున్న దేవుడు[i] ఒక్కడే.
7 అయితే, అందరి ప్రయోజనం కోసమే
పవిత్రశక్తి ఒక్కొక్కరిలో పనిచేయడం కని
పిస్తోంది.[j] 8 ఎందుకంటే పవిత్రశక్తి ఒకరికి
తెలివితో మాట్లాడే* వరాన్ని, అదే పవిత్రశక్తి
ఇంకొకరికి జ్ఞానంతో మాట్లాడే వరాన్ని ఇస్తోంది.
9 ఆ పవిత్రశక్తే ఒకరికి విశ్వాసాన్ని,[k] ఇంకొ
కరికి రోగాలు బాగుచేసే వరాల్ని[l] ఇస్తోంది;
10 అదే పవిత్రశక్తి ఒకరికి అద్భుతాలు* చేసే
వరాన్ని,[m] ఒకరికి ప్రవచించే వరాన్ని, ఒకరికి
ప్రేరేపిత సందేశాన్ని గుర్తించే వరాన్ని,[n] ఒక

**11:25** *లేదా “నిబంధనను.” **11:30** *ఇది ఆధ్యాత్మిక మరణాన్ని, అంటే దేవునితో సంబంధం కోల్పోవడాన్ని సూచిస్తుందని స్పష్టమౌతోంది.

**11:32** *అనుబంధం A5 చూడండి. **12:2** *అంటే, అవిశ్వాసులుగా. **12:8** *లేదా “తెలివిగల సందేశాన్ని ప్రకటించే.” **12:10** *లేదా “శక్తివంతమైన కార్యాలు.”

**11వ అధ్యా.**
a మత్త 26:20; లూకా 22:14
b మత్త 26:26; మార్కు 14:22; రోమా 7:4; 1కొ 10:17
c లూకా 22:19
d మత్త 26:27; మార్కు 14:23; 1కొ 10:16
e లూకా 22:20; హెబ్రీ 9:13, 14; 1పే 1:18, 19
f యిర్మీ 31:31; హెబ్రీ 8:8; హెబ్రీ 9:15
g నిర్గ 12:14
h 2కొ 13:5
i 1థె 5:6

**2వ వరుస**
a హెబ్రీ 12:5
b 2పే 2:20; 2పే 3:7
c 1కొ 11:29

**12వ అధ్యా.**
d 1కొ 14:1
e కీర్త 115:5; హబ 2:18; 1కొ 8:4; గల 4:8; 1థె 1:9
f 1యో 4:2, 3
g ఎఫె 4:4
h ఎఫె 4:11
i 1పే 4:11
j 1కొ 14:26
k 1కొ 13:2
l అపొ 3:5-8; అపొ 28:8, 9
m హెబ్రీ 2:3, 4
n 1యో 4:1

రికి వివిధ భాషల్లో మాట్లాడే వరాన్ని,[a] ఒకరికి భాషల అర్థాన్ని వివరించే* వరాన్ని[b] ఇస్తోంది. **11** దాని ఇష్టప్రకారం ఒక్కొక్కరికి ఒక్కో వరాన్ని ఇస్తూ ఆ పవిత్రశక్తే ఇవన్నీ చేస్తోంది.

**12** శరీరం ఒక్కటే అయినా అవయవాలు చాలా ఉంటాయి; అలాగే అవయవాలు చాలా ఉన్నా శరీరం ఒక్కటే.[c] క్రీస్తు శరీరం కూడా అంతే. **13** యూదులమైనా గ్రీకువాళ్లమైనా, దాసులమైనా స్వతంత్రులమైనా అందరం ఒకే పవిత్రశక్తి ద్వారా, ఒక్క శరీరంగా రూపొందడానికి బాప్తిస్మం తీసుకున్నాం; అందరం ఒకే పవిత్రశక్తిని పొందాం.

**14** నిజానికి, శరీరంలో ఒక్క అవయవమే ఉండదు, చాలా అవయవాలు ఉంటాయి.[d] **15** పాదం, "నేను చెయ్యిని కాదు కాబట్టి శరీరంలో భాగం కాను" అని అన్నంత మాత్రాన అది శరీరంలో భాగం కాకుండా పోదు. **16** అలాగే చెవి, "నేను కన్నును కాదు కాబట్టి శరీరంలో భాగం కాను" అని అన్నంత మాత్రాన అది శరీరంలో భాగం కాకుండా పోదు. **17** ఒకవేళ శరీరం మొత్తం కన్నే ఉంటే, దేనితో వింటాం? శరీరం మొత్తం చెవే ఉంటే, దేనితో వాసన చూస్తాం? **18** కానీ దేవుడు, శరీరంలోని ప్రతీ అవయవాన్ని తనకు నచ్చినట్టు చక్కగా అమర్చాడు.

**19** ఒకవేళ అవన్నీ ఒకే అవయవం అయితే, అది శరీరం అవుతుందా? **20** ఇప్పుడైతే అవయవాలు చాలా ఉన్నాయి, కానీ శరీరం ఒక్కటే. **21** కన్ను చెయ్యితో, "నువ్వు నాకు అవసరం లేదు" అని అనలేదు. అలాగే తల పాదాలతో, "మీరు నాకు అవసరం లేదు" అని అనలేదు. **22** నిజానికి, శరీరంలో కాస్త బలహీనంగా ఉన్నట్టు కనిపించే అవయవాలు ముఖ్యమైనవి. **23** అంత ఘనమైనవి కావని మనకు అనిపించే అవయవాల్ని మనం ఎంతో ఘనంగా చూసుకుంటాం.[e] అందుకే మనం అంత ఆకర్షణీయం కాని అవయవాలకు ఎక్కువ గౌరవం ఇస్తాం. **24** అదే ఆకర్షణీయమైన అవయవాలకైతే ఏమీ అవసరం లేదు. అయితే గౌరవంలేని వాటికి ఎక్కువ గౌరవం దక్కేలా దేవుడు శరీరాన్ని అమర్చాడు. **25** శరీరంలో చీలికలు ఉండకూడదని, అవయవాలు ఒకదాని మీద ఒకటి శ్రద్ధ చూపించుకోవాలని[a] దేవుడు అలా అమర్చాడు. **26** ఒక అవయవం బాధపడితే, ఇతర అవయవాలన్నీ దానితో కలిసి బాధపడతాయి;[b] ఒక అవయవం ఘనత పొందితే, మిగతా అవయవాలన్నీ దానితో కలిసి సంతోషిస్తాయి.[c]

**27** మీరిప్పుడు క్రీస్తు శరీరంగా ఉన్నారు;[d] మీలో ఒక్కొక్కరు ఒక్కో అవయవం.[e] **28** దేవుడు సంఘంలో వేర్వేరు వ్యక్తుల్ని నియమించాడు: ముందు అపొస్తలుల్ని,[f] తర్వాత ప్రవక్తల్ని,[g] ఆ తర్వాత బోధకుల్ని,[h] అలాగే అద్భుతాలు* చేసేవాళ్లను,[i] రోగాలు బాగుచేసే వరాలు ఉన్నవాళ్లను,[j] ఇతరులకు సేవలు అందించేవాళ్లను, నిర్దేశించే సామర్థ్యాలు ఉన్నవాళ్లను,[k] వేర్వేరు భాషలు మాట్లాడేవాళ్లను[l] నియమించాడు. **29** అందరూ అపొస్తలులా? అందరూ ప్రవక్తలా? అందరూ బోధకులా? అందరూ అద్భుతాలు చేస్తున్నారా? లేదు కదా. **30** అందరికీ రోగాలు బాగుచేసే వరాలు ఉన్నాయా? అందరూ వేర్వేరు భాషల్లో మాట్లాడుతున్నారా? అందరూ భాషల అర్థాన్ని వివరించే వాళ్లా?*[m] కాదు కదా. **31** కానీ మీరు ఇంకా గొప్ప వరాల కోసం గట్టిగా* ప్రయత్నిస్తూ ఉండండి.[n] అయితే, అన్నిటికన్నా గొప్ప మార్గాన్ని[o] నేను మీకు చూపిస్తాను.

**13** నేను మనుషుల భాషల్లో, దేవదూతల భాషల్లో మాట్లాడినా ప్రేమ లేకపోతే నేను గణగణ మోగే గంటతో, టంగ్‌టంగ్‌మనే తాళంతో* సమానం. **2** ఒకవేళ నాకు ప్రవచించే వరం ఉన్నా, పవిత్ర రహస్యాలన్నీ నేను అర్థంచేసుకున్నా, నాకు సర్వజ్ఞానం ఉన్నా,[p] కొండల్ని జరిపేంత* బలమైన విశ్వాసం ఉన్నా ప్రేమ లేకపోతే నేను వట్టివాడినే.#[q] **3** ఇతరుల్ని పోషించడానికి నాకున్నవన్నీ ఇచ్చేసినా,[r] గొప్పలు చెప్పుకోవచ్చని నా

12వ అధ్యా.
a అపొ 10:45, 46; 1కొ 14:18
b 1కొ 14:26
c రోమా 12:4, 5
d ఎఫె 4:16
e ఆది 3:7, 21

2వ వరుస
a రోమా 12:10; గల 6:2
b హెబ్రీ 13:3
c రోమా 12:15
d ఎఫె 1:22, 23
e రోమా 12:4, 5
f ఎఫె 2:20
g అపొ 13:1
h ఎఫె 4:11
i గల 3:5
j అపొ 5:16
k హెబ్రీ 13:17
l అపొ 2:6, 7
m 1కొ 14:5
n 1కొ 14:1
o 1కొ 13:8

13వ అధ్యా.
p 1కొ 12:8
q 1యో 4:20
r మత్త 6:2

12:10 *లేదా "అనువదించే."

12:28 *లేదా "శక్తివంతమైన కార్యాలు." 12:30 *లేదా "అనువాదకులా?" 12:31 *లేదా "ఉత్సాహంగా." 13:1 *అంటే, ఒక సంగీత పరికరం. 13:2 *లేదా "ఎత్తి ఇంకో చోట పెట్టేంత." #లేదా "పనికిరానివాడినే."

శరీరాన్ని బలి కోసం అప్పగించినా ప్రేమ లేక
పోతే[a] నాకు ప్రయోజనమేమీ ఉండదు.
4 ప్రేమ[b] ఓర్పు,*[c] దయ[d] చూపిస్తుంది.
ప్రేమ అసూయపడదు.[e] అది గొప్పలు చెప్పు
కోదు, గర్వంతో ఉబ్బిపోదు,[f] 5 అమర్యాదగా
ప్రవర్తించదు,[g] సొంత ప్రయోజనం మాత్రమే
చూసుకోదు,[h] త్వరగా కోపం తెచ్చుకోదు.[i]
ప్రేమ హానిని మనసులో పెట్టుకోదు.*[j] 6 అది
చెడు* విషయంలో సంతోషించదు[k] కానీ, సత్యం
విషయంలో సంతోషిస్తుంది. 7 అది అన్నిటినీ
భరిస్తుంది,[l] అన్నిటినీ నమ్ముతుంది,[m] అన్నిటినీ
నిరీక్షిస్తుంది,[n] అన్నిటినీ సహిస్తుంది.[o]
8 ప్రేమ శాశ్వతంగా ఉంటుంది.* ప్రవచించే
వరాలైనా, భాషలు మాట్లాడడమైనా,# అద్భుత
రీతిలో జ్ఞానం పొందడమైనా ఆగిపోతాయి.
9 మన జ్ఞానం అసంపూర్ణం,[p] మనం ప్రవచిస్తు
న్నది కూడా అసంపూర్ణ స్థాయిలోనే. 10 కానీ
సంపూర్ణమైనది వచ్చినప్పుడు అసంపూర్ణమై
నది ఆగిపోతుంది. 11 నేను పిల్లవాడిగా ఉన్న
ప్పుడు పిల్లవాడిలా మాట్లాడేవాణ్ణి, పిల్లవాడిలా
ఆలోచించేవాణ్ణి, పిల్లవాడిలానే విషయాల్ని పరి
శీలించేవాణ్ణి; కానీ ఇప్పుడు నేను పెద్దవాణ్ణి
అయ్యాను కాబట్టి పిల్లచేష్టలు మానుకున్నాను.
12 ఎందుకంటే ఇప్పుడు మనం లోహపు
అద్దంలో చూసినట్టు మసకమసకగా చూస్తున్నాం,
కానీ భవిష్యత్తులో స్పష్టంగా చూస్తాం. ఇప్పుడు
నాకు విషయాలు కొంతవరకే తెలుసు, కానీ
భవిష్యత్తులో పూర్తిగా* తెలుస్తాయి. దేవునికి
నా గురించి పూర్తిగా తెలిసినట్టే, నాకు పూర్తిగా
తెలుస్తాయి. 13 అయితే విశ్వాసం, నిరీక్షణ,
ప్రేమ ఈ మూడు నిలిచివుంటాయి; కానీ వీటిలో
అన్నిటికన్నా గొప్పది ప్రేమే.[q]

## 14
ప్రేమ చూపించడానికి శాయశక్తులా
కృషిచేస్తూ ఉండండి. పవిత్రశక్తి ఇచ్చే
వరాల కోసం కూడా గట్టిగా* ప్రయత్నిస్తూ
ఉండండి, ముఖ్యంగా ప్రవచించే వరం కోసం
ప్రయత్నించండి.[a] 2 భాషలు మాట్లాడే వ్యక్తి
మనుషులతో కాదుగానీ దేవునితో మాట్లాడు
తున్నాడు. ఎందుకంటే, పవిత్రశక్తి వల్ల అతను
మాట్లాడే పవిత్ర రహస్యాలు[b] ఎవరికీ అర్థం
కావు.*[c] 3 అయితే ప్రవచించే వ్యక్తి, తన
మాటలతో ఇతరుల్ని బలపరుస్తాడు, ప్రోత్స
హిస్తాడు, ఓదారుస్తాడు. 4 భాషలు మాట్లాడే
వ్యక్తి తనను తాను బలపర్చుకుంటాడు, కానీ
ప్రవచించే వ్యక్తి సంఘాన్ని బలపరుస్తాడు.
5 మీరంతా భాషలు మాట్లాడాలని కోరుకుం
టున్నాను;[d] అయితే మీరు ప్రవచిస్తే ఇంకా
మంచిది.[e] నిజానికి, భాషలు మాట్లాడే వ్యక్తి
సంఘం బలపడేలా అర్థం వివరిస్తే* తప్ప అతని
కన్నా ప్రవచించే వ్యక్తే గొప్పవాడు. 6 సహోద
రులారా, ఇప్పుడు నేను మీ దగ్గరికొచ్చి దేవుని
నుండి అందుకున్న ఒక సందేశాన్నో,[f] జ్ఞానాన్నో,[g]
ప్రవచనాన్నో, బోధనో తెలియజేస్తే తప్ప నేను
భాషలు మాట్లాడితే మీకేం ప్రయోజనం?
7 పిల్లనగ్రోవి,* వీణ# వంటి జీవంలేని వస్తు
వుల విషయం కూడా అంతే. వాటి స్వరాల్లో
తేడా లేకపోతే వాయించేది ఏ రాగమో ఎలా
తెలుస్తుంది? 8 బాకా శబ్దం స్పష్టంగా లేకపోతే
యుద్ధానికి ఎవరు సిద్ధపడతారు? 9 అలాగే,
మీరు సులభంగా అర్థమయ్యే మాటలు మాట్లా
డకపోతే మీరేం చెప్తున్నారో ఎవరికైనా ఎలా
తెలుస్తుంది? నిజానికి మీరు గాలితో మాట్లా
డుతున్నట్టు ఉంటుంది. 10 లోకంలో ఎన్నో
భాషలు ఉన్నా, వాటిలో అర్థంలేని భాషంటూ
ఏదీ లేదు. 11 మాట్లాడే వ్యక్తి భాష నాకు
అర్థంకాకపోతే, నేను అతనికి విదేశీయుడిలా
ఉంటాను, అతను నాకు విదేశీయుడిలా
ఉంటాడు. 12 మీ విషయం కూడా అంతే.
మీరు పవిత్రశక్తి ఇచ్చే వరాల్ని ఎంతో కోరుకుం
టున్నారు కాబట్టి సంఘాన్ని బలపర్చే వరాల్ని
పుష్కలంగా పొందడానికి ప్రయత్నించండి.[h]
13 కాబట్టి భాషలు మాట్లాడే వ్యక్తి, అర్థాన్ని

---

**13:4** *లేదా "దీర్ఘశాంతం." **13:5** *లేదా "తప్పుల్ని లెక్కపెట్టుకోదు." **13:6** *లేదా "అవినీతి." **13:8** *లేదా "ఎప్పటికీ విఫలం కాదు." #అంటే, అద్భుతరీతిలో వేరే భాషలు మాట్లాడడమైనా. **13:12** *లేదా "సరిగ్గా." **14:1** *లేదా "ఉత్సాహంగా."

**14:2** *లేదా "ఎవరూ వినరు." **14:5** *లేదా "అనువదిస్తే." **14:7** *అంటే, ఫ్లూటు. #ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు.

---

**13వ అధ్యా.**
a 2కొ 9:7
b 1యో 4:8
c 1థె 5:14
d రోమా 13:10
ఎఫె 4:32
e గల 5:26
f 1పే 5:5
g రోమా 13:13
1కొ 14:40
h 1కొ 10:24
ఫిలి 2:4
i మత్త 5:39
యాకో 1:19
j ఎఫె 4:32
కొలొ 3:13
k రోమా 12:9
l 1పే 4:8
m అపొ 17:11
n రోమా 8:25
రోమా 12:12
o 1థె 1:3
p సామె 4:18
q మత్త 22:37
రోమా 13:10

**2వ వరుస**

**14వ అధ్యా.**
a 1థె 5:20
b 1కొ 13:2
c 1కొ 14:5
d 1కొ 12:30
e యోవే 2:28
అపొ 2:17
అపొ 21:8, 9
f గల 1:11, 12
గల 2:2
g 1కొ 12:8
h 1కొ 12:7
1కొ 14:4, 26

వివరించే* సామర్థ్యం ఇవ్వమని దేవునికి ప్రార్థిం
చాలి.[a] 14 ఎందుకంటే నేను వేరే భాషలో
ప్రార్థిస్తే, పవిత్రశక్తి ఇచ్చిన వరం వల్ల ప్రార్థి
స్తున్నానే తప్ప నా ప్రార్థన నాకు అర్థంకాదు.
15 మరైతే ఏం చేయాలి? నేను పవిత్రశక్తి ఇచ్చిన
వరంతో ప్రార్థిస్తాను, అలాగే నాకు అర్థమయ్యే
భాషలో కూడా ప్రార్థిస్తాను. పవిత్రశక్తి ఇచ్చిన
వరంతో స్తుతిగీతం పాడతాను, అలాగే నాకు అర్థ
మయ్యే భాషలో కూడా పాడతాను. 16 ఒక
వేళ మీరు పవిత్రశక్తి ఇచ్చిన వరంతో దేవుణ్ణి
స్తుతిస్తే, మీ మధ్య ఉన్న ఒక సామాన్య వ్యక్తికి
మీరు మాట్లాడేది అర్థంకాదు కదా, మరి మీరు
కృతజ్ఞతలు చెల్లించినప్పుడు అతను, “ఆమేన్”
అని ఎలా అంటాడు? 17 నిజమే, మీరు
చక్కగా కృతజ్ఞతలు చెల్లిస్తున్నారు, కానీ దాని
వల్ల అవతలి వ్యక్తి బలపడట్లేదు. 18 నేను
మీ అందరికన్నా ఎక్కువ భాషలు మాట్లాడు
తున్నందుకు దేవునికి కృతజ్ఞతలు. 19 అయి
నాసరే, సంఘంలో నేను వేరే భాషలో పదివేల
మాటలు మాట్లాడే కన్నా, ఇతరులకు ఉపదేశం
ఇవ్వగలిగేలా అర్థమయ్యే భాషలో ఐదు మాటలు
మాట్లాడతాను.[b]

20 సహోదరులారా, ఆలోచించే విషయంలో
చిన్నపిల్లల్లా ఉండకండి,[c] చెడుతనం విషయంలో
చిన్నపిల్లల్లా ఉండండి;[d] కానీ ఆలోచించే విష
యంలో పెద్దవాళ్లలా ఉండండి.[e] 21 ధర్మ
శాస్త్రంలో ఇలా రాసివుంది: “‘నేను ఈ ప్రజ
లతో విదేశీయుల భాషల్లో, అపరిచితుల
మాటలతో మాట్లాడతాను. అయినా వాళ్లు నా
మాట వినరు’ అని యెహోవా* చెప్తున్నాడు.”[f]
22 కాబట్టి భాషలు విశ్వాసులకు కాదు, అవి
శ్వాసులకే గుర్తు.*[g] కానీ ప్రవచనం అవిశ్వాసు
లకు కాదు, విశ్వాసులకు గుర్తు. 23 కాబట్టి
సంఘమంతా ఒకచోట సమావేశమై అందరూ
వేర్వేరు భాషల్లో మాట్లాడుతున్నప్పుడు సామాన్య
ప్రజలు గానీ, అవిశ్వాసులు గానీ లోపలికి
వచ్చారనుకోండి; వాళ్లు మిమ్మల్ని చూసి మీకు
పిచ్చిపట్టిందని అనుకోరా? 24 కానీ మీరంతా
ప్రవచిస్తున్నప్పుడు ఒక అవిశ్వాసి గానీ, ఒక
సామాన్యుడు గానీ లోపలికి వచ్చాడనుకోండి.
మీ మాటలు అతన్ని సరిదిద్దుతాయి, తనను
తాను పరిశీలించుకోవడానికి కావాల్సిన ప్రేర
ణను అతనికి ఇస్తాయి. 25 అతని హృదయం
లోని రహస్యాలు అతనికి తెలుస్తాయి. దాని
వల్ల అతను సాష్టాంగపడి, “దేవుడు నిజంగా మీ
మధ్య ఉన్నాడు”[a] అంటూ దేవుణ్ణి ఆరాధిస్తాడు.

26 సహోదరులారా, మరైతే ఏమి చేయాలి?
మీరు ఒకచోట సమావేశమైనప్పుడు, ఒకరు
కీర్తనలు పాడతారు, ఒకరు బోధిస్తారు, ఒకరు
దేవుని నుండి అందుకున్న సందేశం చెప్తారు,
ఒకరు భాషలు మాట్లాడతారు, ఒకరు అర్థం
వివరిస్తారు.[b] అయితే ఇవన్నీ ఒకరినొకరు బల
పర్చుకోవడానికే చేయండి. 27 ఒకవేళ ఎవ
రైనా భాషలు మాట్లాడితే ఇద్దరు, మహా
అయితే ముగ్గురు మాట్లాడాలి; అది కూడా ఒకరి
తర్వాత ఒకరు మాట్లాడాలి; ఎవరో ఒకరు దాని
అర్థం వివరించాలి.*[c] 28 కానీ అర్థం వివరించే
వాళ్లు* ఎవరూ లేకపోతే, భాషలు మాట్లాడే
వ్యక్తి సంఘంలో మౌనంగా ఉండాలి, అయితే
అతను మనసులో దేవునితో మాట్లాడుకోవచ్చు.
29 అదే ప్రవక్తలైతే,[d] ఇద్దరు ముగ్గురు మాట్లా
డాలి, మిగతావాళ్లు ఆ మాటల అర్థాన్ని గ్రహిం
చాలి. 30 ఒకవేళ అక్కడ కూర్చొని ఉన్న
వాళ్లలో ఎవరికైనా దేవుని సందేశం అందితే,
అప్పటిదాకా మాట్లాడుతున్న వ్యక్తి మాట్లా
డడం ఆపేయాలి. 31 అందరూ నేర్చుకొని
ప్రోత్సాహం పొందేలా,[e] మీరంతా ఒకరి తర్వాత
ఒకరు ప్రవచించవచ్చు. 32 ప్రవక్తలు పవిత్ర
శక్తి ఇచ్చిన వరాన్ని ఉపయోగిస్తున్నప్పుడు
దాన్ని పద్ధతిగా ఉపయోగించాలి. 33 ఎందు
కంటే దేవుడు శాంతికి మూలం, ఆయన అన్నీ
క్రమపద్ధతిలో చేస్తాడు.*[f]

పవిత్రుల సంఘాలన్నిట్లో లాగే, 34 స్త్రీలు
సంఘాల్లో మౌనంగా ఉండాలి, మాట్లాడడానికి
వాళ్లకు అనుమతి లేదు.[g] వాళ్లు పురుషు
లకు లోబడివుండాలి,[h] ధర్మశాస్త్రం కూడా అదే
చెప్తోంది. 35 వాళ్లకు ఏమైనా అర్థంకాకపోతే

14:13 *లేదా “అనువదించే.” 14:21 *అనుబంధం A5 చూడండి. 14:22 *లేదా “సూచన.”

14:27 *లేదా “అనువదించాలి.” 14:28 *లేదా “అనువదించేవాళ్లు.” 14:33 *లేదా “దేవుడు శాంతికే మూలం కానీ గందరగోళానికి కాదు.”

**14వ అధ్యా.**
a 1కొ 12:8, 10
1కొ 14:5
b 1కొ 14:4
c ఎఫె 4:14
d రోమా 16:19
e హెబ్రీ 5:13, 14
f యెష 28:11, 12
g అపొ 2:4, 13

**2వ వరుస**
a యెష 45:14
జెక 8:23
b 1కొ 12:8, 10
c 1కొ 14:5
d అపొ 13:1
e హెబ్రీ 10:24, 25
f 1కొ 14:40
కొలొ 2:5
g 1తి 2:11, 12
h 1కొ 11:3
ఎఫె 5:22
కొలొ 3:18
తీతు 2:5
1పే 3:1

ఇంట్లో తమ భర్తల్ని అడిగి తెలుసుకోవాలి,
ఎందుకంటే స్త్రీలు సంఘంలో మాట్లాడడం అవ
మానకరమైన విషయం.

36 దేవుని వాక్యం మీ దగ్గరే పుట్టిందా? లేదా
అది మీ వరకు మాత్రమే వచ్చిందా?

37 ఎవరైనా తాను ప్రవక్తనని అనుకుంటే
లేదా పవిత్రశక్తి ఇచ్చిన వరం తనకుందని అను
కుంటే, నేను మీకు రాస్తున్న విషయాలు
ప్రభువు ఆజ్ఞలని అతను గుర్తించాలి. 38 కానీ
ఎవరైనా దీన్ని నిర్లక్ష్యం చేస్తే, దేవుడు వాళ్లను
నిర్లక్ష్యం చేస్తాడు.* 39 కాబట్టి నా సహోద
రులారా, ప్రవచించడానికి గట్టిగా ప్రయత్నిస్తూ
ఉండండి,[a] అలాగని భాషలు మాట్లాడేవాళ్లను
అడ్డుకోకండి.[b] 40 అయితే అన్నీ మర్యాదగా,
పద్ధతి ప్రకారం* జరగనివ్వండి.[c]

15 సహోదరులారా, నేను మీకు ప్రకటిం
చిన మంచివార్తను[d] ఇప్పుడు గుర్తు
చేస్తున్నాను. మీరు దాన్ని అంగీకరించారు,
దానిలో స్థిరంగా కొనసాగుతున్నారు. 2 నేను
మీకు ప్రకటించిన మంచివార్తను మీరు గట్టిగా
పట్టుకొని ఉంటేనే దాని ద్వారా మీరు రక్షణ
పొందుతారు. లేకపోతే మీరు విశ్వాసులై ఉప
యోగం లేదు.

3 నేను అందుకున్న దాన్నే మీకు బోధిం
చాను, అది అత్యంత ప్రాముఖ్యమైనది. అదేమి
టంటే, లేఖనాలు చెప్పినట్టే క్రీస్తు మన
పాపాల కోసం చనిపోయాడు;[e] 4 లేఖ
నాల్లో రాసివున్నట్టే[f] ఆయన సమాధి చేయ
బడ్డాడు,[g] మూడో రోజున[h] బ్రతికించబడ్డాడు;[i]
5 తర్వాత ఆయన కేఫాకు,*[j] ఆ తర్వాత పన్నెం
డుమంది అపొస్తలులకు కనిపించాడు.[k] 6 ఆ
తర్వాత ఆయన ఒకేసారి 500 కన్నా ఎక్కు
వమంది సహోదరులకు కనిపించాడు;[l] వాళ్లలో
చాలామంది ఇప్పటికీ మనతో ఉన్నారు,
కొందరు చనిపోయారు.* 7 తర్వాత ఆయన
యాకోబుకు,[m] ఆ తర్వాత అపొస్తలులందరికీ

14:38 *లేదా "ఎవరైనా దీన్ని గుర్తించకపోతే, వాళ్లు ఆ స్థితిలోనే ఉండిపోతారు" అయ్యుంటుంది. 14:40 *లేదా "క్రమంగా." 15:5 *పేతురు అని కూడా పిలవబడ్డాడు. 15:6 *అక్ష., "మరణంలో నిద్రించారు."

14వ అధ్యా.
a 1థె 5:20
b 1కొ 14:27
c 1కొ 14:33
కొలొ 2:5

15వ అధ్యా.
d అపొ 18:1, 11
e కీర్త 22:15
యెష 53:8, 12
దాని 9:26
1పే 2:24
f కీర్త 16:10
g యెష 53:9
మత్త 27:59, 60
h యోనా 1:17
లూకా 24:46
i మత్త 28:7
j మత్త 10:2
లూకా 24:33, 34
k యోహా 20:26
l మత్త 28:16, 17
m అపొ 12:17

2వ వరుస
a అపొ 1:3, 6
b అపొ 9:3-5
c అపొ 8:3
గల 1:13
d అపొ 4:2
అపొ 17:31
e అపొ 2:24
అపొ 4:10
అపొ 13:30, 31
f అపొ 3:15
g రోమా 4:25
హెబ్రీ 7:25
h అపొ 7:59
1కొ 15:14
1పే 1:3

కనిపించాడు.[a] 8 చిట్టచివరిగా, నెలలు నిండ
కముందే పుట్టినట్టున్న నాకు కూడా ఆయన కని
పించాడు.[b]

9 నేను అపొస్తలులందరిలో తక్కువవాణ్ణి.
నేను దేవుని సంఘాన్ని హింసించాను,[c] కాబట్టి
అపొస్తలుణ్ణని పిలవబడే అర్హత కూడా నాకు
లేదు. 10 అయితే దేవుని అపారదయ వల్లే
నేను అపొస్తలుణ్ణి అయ్యాను. ఆయన నా మీద
చూపించిన అపారదయ వృథా కాలేదు. ఎందు
కంటే నేను మిగతా అపొస్తలులందరి కన్నా ఎక్కు
వగా కష్టపడ్డాను; నా సొంత శక్తితో కాదు, దేవుని
అపారదయ నాకు తోడుండడం వల్లే అలా కష్టప
డగలిగాను. 11 అయితే నేనైనా, వాళ్లయినా
ప్రకటించేది ఒకే సందేశాన్ని, మీరు నమ్మింది ఆ
సందేశాన్నే.

12 క్రీస్తును దేవుడు బ్రతికించాడని ప్రకటించ
బడుతుంటే,[d] మీలో కొందరు, మృతుల పునరు
త్థానం లేదని* ఎలా చెప్తున్నారు? 13 మృతుల
పునరుత్థానమే లేకపోతే, క్రీస్తు బ్రతికించబ
డనట్టే లెక్క. 14 క్రీస్తు బ్రతికించబడకపో
యుంటే మన ప్రకటనా పని వృథా, మీ
విశ్వాసం కూడా వృథా. 15 అంతేకాదు, చని
పోయినవాళ్లు బ్రతికించబడరంటే, దేవుడు
క్రీస్తును కూడా బ్రతికించనట్టే. అదే నిజ
మైతే, దేవుడు క్రీస్తును బ్రతికించాడని ప్రకటిస్తూ[e]
మేము దేవుని గురించి అబద్ధాలు చెప్తున్నట్టే.[f]
16 ఎందుకంటే, చనిపోయినవాళ్లు బ్రతికించబ
డరంటే, క్రీస్తు కూడా బ్రతికించబడలేదు.
17 అంతేకాదు, క్రీస్తు బ్రతికించబడకపోయుంటే
మీ విశ్వాసం వృథా, మీరింకా మీ పాపాల
నుండి విడుదల పొందలేదు.[g] 18 అలాగైతే,
క్రీస్తు శిష్యులుగా చనిపోయినవాళ్లు* నశించిపో
యినట్టే లెక్క.[h] 19 కేవలం ఇప్పటి జీవితం
కోసమే మనం క్రీస్తు మీద నిరీక్షణ ఉంచితే, వేరే
ఎవ్వరికన్నా కూడా మన పరిస్థితి దయనీయంగా
ఉంటుంది.

20 అయితే చనిపోయినవాళ్లలో* ప్రథమఫ
లంగా క్రీస్తు మృతుల్లో నుండి బ్రతికించ

15:12 *లేదా "చనిపోయినవాళ్లు తిరిగి బ్రతికించబడరని." 15:18 *అక్ష., "మరణంలో నిద్రించినవాళ్లు." 15:20 *అక్ష., "మరణంలో నిద్రించినవాళ్లలో."

బద్ధాడు.[a] **21** ఎలాగైతే మరణం ఒక మనిషి ద్వారా వచ్చిందో,[b] అలాగే మృతుల పునరుత్థానం కూడా ఒక మనిషి ద్వారానే కలుగుతుంది.[c] **22** ఆదాము వల్ల అందరూ చనిపోతున్నట్టే,[d] క్రీస్తు వల్ల అందరూ బ్రతికించబడతారు.[e] **23** అయితే ప్రతీ ఒక్కరు తమతమ వరుసలో బ్రతికించబడతారు. ప్రథమ ఫలం క్రీస్తు;[f] ఆ తర్వాత, ఆయన ప్రత్యక్షత సమయంలో[g] ఆయనకు చెందినవాళ్లు బ్రతికించబడతారు. **24** చివర్లో ఆయన ప్రభుత్వాలన్నిటినీ, సమస్తమైన అధికారాన్ని, శక్తిని నిర్మూలించి తన తండ్రైన దేవునికి రాజ్యాన్ని అప్పగిస్తాడు.[h] **25** ఎందుకంటే, దేవుడు శత్రువులందర్నీ క్రీస్తు పాదాల కింద ఉంచేంతవరకు[i] క్రీస్తు రాజుగా పరిపాలించాలి. **26** ఆయన నాశనం చేసే చివరి శత్రువు, మరణం.[j] **27** ఎందుకంటే దేవుడు "అన్నిటినీ ఆయన పాదాల కింద లోబర్చాడు."[k] 'అన్నీ లోబర్చబడ్డాయి'[l] అని అంటున్నప్పుడు, అన్నిటినీ లోబర్చిన దేవుడు తప్ప మిగతావన్నీ ఆయనకు లోబర్చబడ్డాయని స్పష్టమౌతోంది.[m] **28** అయితే అన్నీ తనకు లోబర్చబడిన తర్వాత, కుమారుడు కూడా తనకు అన్నిటినీ లోబర్చిన దేవునికి తానే లోబడతాడు.[n] దేవుడే అందరికీ అన్నీ అవ్వాలని[o] ఆయన అలా చేస్తాడు.

**29** చనిపోయినవాళ్లు బ్రతికించబడరంటే, మృతులుగా ఉండడం కోసం బాప్తిస్మం తీసుకునేవాళ్లకు ప్రయోజనం ఏంటి?[p] చనిపోయినవాళ్లను బ్రతికించడం అనేదే లేకపోతే, మృతులుగా ఉండడం కోసం బాప్తిస్మం తీసుకోవడం దేనికి? **30** ప్రతీ గంట* మన ప్రాణాల్ని అపాయంలో పడేసుకోవడం దేనికి?[q] **31** నాకు ప్రతీరోజు చావు ఎదురౌతోంది. సహోదరులారా, ప్రభువైన క్రీస్తుయేసు శిష్యులుగా మీ విషయంలో నేను గర్వపడుతున్నాననే మాట ఎంత నిజమో, ఇదీ అంతే నిజం. **32** ఇతర మనుషుల్లా,* నేను ఎఫెసులో క్రూరమృగాలతో పోరాడినా[r] నాకు లాభం ఏంటి? చనిపోయినవాళ్లు బ్రతికించబడకపోతే, "ఎలాగూ రేపు చచ్చిపోతాం కదా, రండి తిందాం, తాగుదాం."[a] **33** మోసపోకండి. చెడు సహవాసాలు మంచి అలవాట్లను* పాడుచేస్తాయి.[b] **34** కళ్లు తెరవండి, నీతిగా నడుచుకోండి; పాపపు మార్గంలో నడవకండి. ఎందుకంటే మీలో కొందరికి దేవుని గురించి సరైన జ్ఞానం లేదు. మీకు సిగ్గు రావాలని నేను ఇలా మాట్లాడుతున్నాను.

**35** అయినా, కొందరు ఇలా అంటారు: "చనిపోయినవాళ్లు ఎలా బ్రతికించబడతారు? ఎలాంటి శరీరంతో వస్తారు?"[c] **36** మూర్ఖుడా! నువ్వు విత్తే విత్తనం ముందు చనిపోతేనే గానీ మొలకెత్తదు.* **37** నువ్వు విత్తేది గోధుమ గింజే కావచ్చు, ఇంకే గింజైనా కావచ్చు, నువ్వు విత్తేది విత్తనాన్ని మాత్రమే, దాన్నుండి మొలకెత్తే మొక్కను కాదు. **38** అయితే దేవుడే ఆ విత్తనానికి తనకు నచ్చిన శరీరాన్ని ఇస్తాడు, ఒక్కో విత్తనానికి ఒక్కో శరీరాన్ని ఇస్తాడు. **39** అన్ని శరీరాలు ఒకటి కాదు. మనుషుల శరీరం వేరు; పశువుల శరీరం వేరు; పక్షుల శరీరం వేరు; చేపల శరీరం వేరు; **40** అంతేకాదు, పరలోక* సంబంధమైన శరీరాలు ఉన్నాయి,[d] భూసంబంధమైన శరీరాలు ఉన్నాయి;[e] కానీ పరలోక సంబంధమైన శరీరాల వైభవం వేరు, భూసంబంధమైన శరీరాల వైభవం వేరు. **41** సూర్యుడి వైభవం వేరు, చంద్రుడి వైభవం వేరు,[f] నక్షత్రాల వైభవం వేరు; నిజానికి, నక్షత్రాల్లో కూడా ఒక్కో నక్షత్రం వైభవం వేరు.

**42** మృతుల పునరుత్థానం విషయం కూడా అంతే. కుళ్లిపోయే శరీరం* పాతిపెట్టబడుతుంది,# అది కుళ్లిపోని శరీరంగా△ లేపబడుతుంది.[g] **43** అది ఘనత లేనిదిగా పాతిపెట్టబడుతుంది; మహిమగలదిగా బ్రతికించబడుతుంది.[h] బలహీనమైనదిగా పాతిపెట్టబడుతుంది; శక్తిగలదిగా బ్రతికించబడుతుంది.[i] **44** అది భౌతిక శరీరంగా పాతిపెట్టబడుతుంది; పరలోక సంబంధమైన* శరీరంగా బ్రతికించబడు

**15వ అధ్యా.**
a అపొ 26:23 కొలొ 1:18
b ఆది 3:17, 19
c యోహా 11:25
d రోమా 5:12
e రోమా 5:17 రోమా 6:23
f ప్రక 1:5
g మత్త 24:3 1థె 4:16
h దాని 2:44
i కీర్త 110:1, 2
j ప్రక 20:14
k కీర్త 8:6 ఎఫె 1:22
l హెబ్రీ 2:8
m 1పే 3:22
n యోహా 14:28
o 1కొ 3:23
p రోమా 6:4
q రోమా 8:36 2కొ 11:23-27
r 2కొ 1:8

**2వ వరుస**
a యెష 22:13
b సామె 13:20 1కొ 5:6
c 1యో 3:2
d మత్త 28:3 లూకా 24:4
e హెబ్రీ 2:6, 7
f ఆది 1:16
g రోమా 2:6, 7
h కొలొ 3:4
i ప్రక 20:4

**15:30** *లేదా "ఎప్పుడూ." **15:32** *లేదా "మనుషుల దృక్కోణంలో" అయ్యుంటుంది.

**15:33** *లేదా "మంచి నైతిక విలువల్ని." **15:36** *అక్ష., "బ్రతికించబడదు." **15:40** *లేదా "ఆకాశ." **15:42** *లేదా "క్షయమైనది." #అక్ష., "విత్తబడుతుంది." △లేదా "అక్షయమైనదిగా; కుళ్లిపోయే అవకాశం లేనిదిగా." **15:44** *పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి.

తుంది. భౌతిక శరీరం ఉందంటే, పరలోక సంబంధమైన శరీరం కూడా ఉంది. **45** లేఖనాల్లో ఇలా రాసివుంది: “మొదటి మనిషి ఆదాము జీవించే వ్యక్తి* అయ్యాడు.”[a] చివరి ఆదాము జీవాన్నిచ్చే పరలోక సంబంధమైన వ్యక్తి అయ్యాడు.[b] **46** అయితే, పరలోక సంబంధమైనది ముందు రాలేదు. ముందు భౌతికమైనది వచ్చింది, తర్వాతే పరలోక సంబంధమైనది వచ్చింది. **47** మొదటి మనిషి భూమి నుండి వచ్చాడు, అతను మట్టితో చేయబడ్డాడు;[c] రెండో మనిషి పరలోకం నుండి వచ్చాడు.[d] **48** భూమ్మీద ఉండేవాళ్లు భూమి నుండి వచ్చిన వ్యక్తిలా ఉన్నారు; పరలోకంలో ఉండేవాళ్లు పరలోకం నుండి వచ్చిన వ్యక్తిలా ఉన్నారు.[e] **49** మనం భూమి నుండి వచ్చిన వ్యక్తిలా ఉన్నట్టే,[f] పరలోకం నుండి వచ్చిన వ్యక్తిలా కూడా ఉంటాం.[g]

**50** కానీ సహోదరులారా, నేను మీకు చెప్తున్నాను, రక్తమాంసాలు దేవుని రాజ్యంలోకి ప్రవేశించలేవు, కుళ్లిపోయేది* కుళ్లిపోని# దానిలో భాగంగా ఉండదు. **51** ఇదిగో, నేను మీకు ఒక పవిత్ర రహస్యం చెప్తున్నాను: మనమందరం మరణంలో నిద్రించం, కానీ మనమందరం మార్పు చెందుతాం;[h] **52** ఒక్క క్షణంలో, రెప్పపాటున, చివరి బాకా ఊదబడుతుండగా మనం మార్పు చెందుతాం. బాకా ఊదబడుతుంది,[i] అప్పుడు మృతులు కుళ్లిపోని శరీరంతో* బ్రతికించబడతారు, మనం మార్పు చెందుతాం. **53** కుళ్లిపోయే ఈ శరీరం* కుళ్లిపోని శరీరంగా# మార్పు చెందుతుంది,[j] నాశనమయ్యే ఈ శరీరం△ నాశనంకాని శరీరంగా⊠ మార్పు చెందుతుంది.[k] **54** కుళ్లిపోయే ఈ శరీరం* కుళ్లిపోని శరీరంగా# మార్పు చెందినప్పుడు, నాశనమయ్యే ఈ శరీరం△ నాశనంకాని శరీరంగా⊠ మార్పు చెందినప్పుడు, “మరణం శాశ్వతంగా మింగేయబడింది”[l] అని లేఖనంలో రాసివున్న మాట నెరవేరుతుంది. **55** “మరణమా, నీ విజయం ఎక్కడ? మరణమా, నీ విషపు కొండి* ఎక్కడ?”[a] **56** మరణాన్ని తీసుకొచ్చే విషపు కొండి పాపమే.[b] ఆ పాపానికి ఉన్న శక్తి ధర్మశాస్త్రమే.*[c] **57** అయితే, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా మనకు మరణంపై విజయాన్ని దయచేస్తున్న దేవునికి కృతజ్ఞతలు![d]

**58** కాబట్టి నా ప్రియ సహోదరులారా, స్థిరంగా,[e] నిలకడగా ఉండండి; ప్రభువు సేవలో మీరు పడే కష్టం వృథా కాదని గుర్తుంచుకొని,[f] ఎప్పుడూ ప్రభువు సేవలో నిమగ్నమై ఉండండి.[g]

**16** పవిత్రుల కోసం చందాలు సేకరించడం విషయానికొస్తే,[h] నేను గలతీయలోని సంఘాలకు ఇచ్చిన నిర్దేశాల్ని మీరు పాటించవచ్చు. **2** ప్రతీవారం మొదటి రోజున,* మీలో ప్రతీ ఒక్కరు మీ సంపాదనకు తగ్గట్టు కొంత తీసి పక్కకు పెట్టండి. అలాచేస్తే, నేను మీ దగ్గరికి వచ్చినప్పుడు చందాలు సేకరించాల్సిన అవసరం ఉండదు. **3** కానీ, నేను మీ దగ్గరికి వచ్చినప్పుడు, మీరు ఇష్టపూర్వకంగా* ఇచ్చిన బహుమతిని యెరూషలేముకు తీసుకెళ్లడానికి మీ ఉత్తరాల్లో మీరు సిఫారసు చేసే సహోదరుల్ని[i] పంపిస్తాను. **4** అయితే, నేను కూడా అక్కడికి వెళ్లడం మంచిదనిపిస్తే, వాళ్లు నాతో పాటు వస్తారు.

**5** అయితే నేను మాసిదోనియ గుండా వెళ్లాలనుకుంటున్నాను[j] కాబట్టి మాసిదోనియ గుండా ప్రయాణించినప్పుడు మీ దగ్గరికి వస్తాను. **6** వీలైతే కొన్నిరోజులు, బహుశా చలికాలమంతా మీ దగ్గరే ఉంటాను. అప్పుడు నేను వెళ్లబోయే చోటికి మీరు నన్ను సాగనంపవచ్చు. **7** యెహోవా* అనుమతిస్తే నేను మీ దగ్గర కొన్నిరోజులు ఉండాలనుకుంటున్నాను,[k] కాబట్టి ఇప్పుడు దారిలో మిమ్మల్ని ఊరికే కలిసి వెళ్లడం నాకు ఇష్టంలేదు. **8** అయితే పెంతెకొస్తు పండుగ అయిపోయేదాకా నేను ఇక్కడ ఎఫెసులోనే ఉంటాను.[l] **9** ఎందుకంటే సేవచేసే గొప్ప అవకాశాన్ని దేవుడు నా

**15వ అధ్యా.**
a ఆది 2:7
b యోహా 5:26; 1తి 3:16
c ఆది 2:7
d యోహా 3:13
e ఫిలి 3:20, 21
f ఆది 5:3
g రోమా 8:29
h 1థె 4:17
i 1థె 4:16
j రోమా 2:6, 7
k 2కొ 5:4
l యెష 25:8; ప్రక 20:6

**2వ వరుస**
a హోషే 13:14
b రోమా 6:23
c రోమా 3:20; రోమా 7:12, 13
d యోహా 3:16; అపొ 4:12
e కొలొ 1:23; హెబ్రీ 3:14; 2పే 3:17
f 2ది 15:7; 1కొ 3:8; ప్రక 14:13
g రోమా 12:11

**16వ అధ్యా.**
h అపొ 24:17; రోమా 15:26; 2కొ 8:3, 4
i 2కొ 8:19
j అపొ 19:21; 2కొ 1:15, 16
k అపొ 20:2
l అపొ 19:1

**15:45** *లేదా “జీవించే ప్రాణి.” **15:50, 53, 54** *లేదా “క్షయమైనది.” **15:50** #లేదా “అక్షయమైన; కుళ్లిపోయే అవకాశం లేని.” **15:52** *లేదా “అక్షయులుగా; కుళ్లిపోయే అవకాశం లేనివాళ్లుగా.” **15:53, 54** #లేదా “అక్షయమైనదిగా; కుళ్లిపోయే అవకాశం లేనిదిగా.” **15:53, 54** △లేదా “మర్త్యమైనది.” **15:53, 54** ⊠లేదా “అమర్త్యమైనదిగా.”

**15:55** *లేదా “నీ ముల్లు.” **15:56** *లేదా “పాపానికి దాని శక్తినిచ్చేది ధర్మశాస్త్రమే.” **16:2** *మత్తయి 28:1 అధస్సూచి చూడండి. **16:3** *లేదా “దయతో.” **16:7** *అనుబంధం A5 చూడండి.

ముందు ఉంచాడు,*[a] అయితే చాలామంది
వ్యతిరేకులు ఉన్నారు.
**10** తిమోతి[b] అక్కడికి వస్తే, అతను మీ
మధ్య ఉన్నంతకాలం నిర్భయంగా ఉండేలా అత
నికి సహకరించండి. ఎందుకంటే, నాలాగే అతను
యెహోవా* పని చేస్తున్నాడు.[c] **11** కాబట్టి,
ఎవ్వరూ అతన్ని చిన్నచూపు చూడకూడదు.
అతన్ని క్షేమంగా నా దగ్గరికి సాగనంపండి. నేను,
సహోదరులు అతని కోసం ఎదురుచూస్తున్నాం.
**12** ఇక మన సహోదరుడు అపొల్లో[d] విష
యానికొస్తే, సహోదరులతో కలిసి మీ దగ్గరికి
వెళ్లమని అతన్ని చాలా బ్రతిమాలాను. కానీ
ఇప్పుడు రావడం అతనికి ఇష్టంలేదు. అయితే
అవకాశం దొరికినప్పుడు అతను వస్తాడు.
**13** మెలకువగా ఉండండి,[e] విశ్వాసంలో
స్థిరంగా ఉండండి,[f] ధైర్యంగా* ఉండండి,[g] బల
వంతులు అవ్వండి.[h] **14** మీరు చేసే ప్రతీది
ప్రేమతో చేయండి.[i]
**15** సహోదరులారా, అకయలో మొట్ట
మొదట శిష్యులైంది* స్తెఫాను ఇంటివాళ్లేననీ,
వాళ్లు పవిత్రులకు సేవలు చేయడానికి తమను
తాము అంకితం చేసుకున్నారనీ మీకు తెలుసు;
అందుకే మిమ్మల్ని ఏమని ప్రోత్సహిస్తున్నానంటే,
**16** మీరు కూడా అలాంటివాళ్లకు, అలాగే ఎవ
రైతే సహకరిస్తూ కష్టపడుతున్నారో వాళ్లందరికీ
లోబడుతూ ఉండండి.[a] **17** స్తెఫాను,[b] ఫోర్తు
నాతు, అకాయికు నా దగ్గర ఉన్నందుకు
నేను ఎంతో సంతోషిస్తున్నాను, మీరు లేని
లోటును వాళ్లు తీర్చారు. **18** వాళ్లు నా మన
సుకు, మీ మనసులకు ఉత్తేజాన్నిచ్చారు. కాబట్టి,
అలాంటివాళ్ల విలువను గుర్తించండి.
**19** ఆసియాలోని సంఘాలవాళ్లు మీకు శుభా
కాంక్షలు చెప్తున్నారు. అకుల, ప్రిస్క,* అలాగే
వాళ్లింట్లో ఉన్న సంఘంలోని[c] వాళ్లు ప్రభువు
శిష్యులుగా మీకు హృదయపూర్వక శుభా
కాంక్షలు చెప్తున్నారు. **20** సహోదరులందరూ
మీకు శుభాకాంక్షలు చెప్తున్నారు. పవిత్రమైన
ముద్దుపెట్టుకొని ఒకరినొకరు పలకరించుకోండి.
**21** పౌలు అనే నేను స్వహస్తాలతో నా శుభా
కాంక్షలు రాస్తున్నాను.
**22** ఎవరికైనా ప్రభువు మీద ప్రేమ* లేకపోతే,
అతను శాపగ్రస్తుడిగా ఉండాలి. మా ప్రభువా,
దయచేసి రా! **23** యేసు ప్రభువు అపారదయ
మీకు తోడుండాలి. **24** క్రీస్తుయేసు శిష్యులైన
మీకందరికీ నా ప్రేమలు.

**16వ అధ్యా.**
*a* అపొ 19:10, 11
*b* అపొ 16:1, 2
*c* ఫిలి 2:19, 20
*d* అపొ 18:24, 25
*e* 1థె 5:6
*f* 1కొ 15:58 ఫిలి 1:27
*g* అపొ 4:29
*h* ఎఫె 6:10 కొలొ 1:11
*i* 1కొ 13:4 1పే 4:8

**2వ వరుస**
*a* ఫిలి 2:29, 30 1థె 5:12 1తి 5:17
*b* 1కొ 1:16
*c* రోమా 16:3, 5 ఫిలే 2

**16:9** *అక్ష., "పెద్ద తలుపు తెరవబడింది." **16:10** *అనుబంధం A5 చూడండి. **16:13** *లేదా "పౌరుషం గలవాళ్లుగా." **16:15** *అక్ష., "అకయలో ప్రథమఫలాలు."

**16:19** *ప్రిస్కిల్ల అని కూడా పిలవబడింది. **16:22** *లేదా "అనురాగం."

# కొరింథీయులకు

## రాసిన రెండో ఉత్తరం

విషయసూచిక

1 శుభాకాంక్షలు (1, 2)
ఎలాంటి పరిస్థితిలోనైనా దేవుడు ఇచ్చే ఓదార్పు (3-11)
పౌలు ప్రయాణ ప్రణాళికల్లో మార్పు (12-24)
2 సంతోషపెట్టాలనే పౌలు ఆలోచన (1-4)
ఒక పాపి క్షమించబడి, తిరిగి చేర్చుకోబడ్డాడు (5-11)
త్రోయలో, మాసిదోనియలో పౌలు (12, 13)
పరిచర్య, విజయోత్సాహపు ఊరేగింపు (14-17)
దేవుని వాక్యాన్ని అమ్ముకుంటూ తిరగట్లేదు (17)
3 సిఫారసు ఉత్తరాలు (1-3)
కొత్త ఒప్పందానికి పరిచారకులు (4-6)
కొత్త ఒప్పందానికి ఉన్న గొప్ప మహిమ (7-18)

**4** మంచివార్త వెలుగు (1-6)
అవిశ్వాసుల మనసులకు గుడ్డితనం (4)
మట్టి పాత్రల్లో సంపద (7-18)

**5** దేవుడు ఇచ్చే భవనాన్ని ధరించడం (1-10)
మళ్లీ శాంతియుత సంబంధాన్ని కలగజేసే పరిచర్య (11-21)
కొత్త సృష్టి (17)
క్రీస్తుకు రాయబారులు (20)

**6** దేవుని దయను నిర్లక్ష్యం చేయకూడదు (1, 2)
పౌలు పరిచర్య వర్ణన (3-13)
అవిశ్వాసులతో జతకట్టకండి (14-18)

**7** కళంకం లేకుండా శుభ్రపర్చుకుందాం (1)
కొరింథీయుల విషయంలో పౌలు ఆనందం (2-4)
తీతు సంతోషకరమైన వార్త తెచ్చాడు (5-7)
దేవుని ఇష్టానికి తగ్గట్టు ఉన్న దుఃఖం, పశ్చాత్తాపం (8-16)

**8** యూదయలోని క్రైస్తవుల కోసం విరాళాల సేకరణ (1-15)
తీతును కొరింథుకు పంపడం (16-24)

**9** ఇవ్వడానికి పురికొల్పు (1-15)
సంతోషంగా ఇచ్చేవాళ్లంటే దేవునికి ఇష్టం (7)

**10** పౌలు తన పరిచర్యను సమర్థించుకోవడం (1-18)
మన ఆయుధాలు లోకంలోని ప్రజలు వాడేవి కాదు (4, 5)

**11** పౌలు, అతిశ్రేష్ఠులైన అపొస్తలులు (1-15)
అపొస్తలుడిగా పౌలు కష్టాలు (16-33)

**12** పౌలుకు వచ్చిన దర్శనాలు (1-7ఎ)
పౌలు "శరీరంలో ఒక ముల్లు" (7బి-10)
అతిశ్రేష్ఠులైన అపొస్తలులకన్నా తక్కువ కాదు (11-13)
కొరింథీయుల మీద పౌలుకున్న ఆసక్తి(14-21)

**13** తుది హెచ్చరికలు, ప్రోత్సాహం (1-14)
"మీరు విశ్వాసంలో ఉన్నారో లేదో పరీక్షించు కుంటూ ఉండండి" (5)
మార్పులు చేసుకుంటూ ఉండండి; ఒకేలా ఆలోచించండి (11)

---

**1** దేవుని ఇష్టప్రకారం క్రీస్తుయేసుకు అపొస్త
లుడినైన పౌలు అనే నేను, మన సహో
దరుడైన తిమోతి[a] కొరింథులో ఉన్న దేవుని
సంఘానికీ, అకయలో[b] ఉన్న పవిత్రులందరికీ
రాస్తున్న ఉత్తరం.
**2** మన తండ్రైన దేవుడు, అలాగే ప్రభు
వైన యేసుక్రీస్తు మీకు అపారదయను, శాంతిని
అనుగ్రహించాలి.
**3** మన ప్రభువైన యేసుక్రీస్తుకు తండ్రి
అయిన దేవుడు[c] స్తుతించబడాలి. ఆయన ఎంతో
కరుణగల* తండ్రి,[d] ఎలాంటి పరిస్థితిలోనైనా
ఓదార్పును ఇచ్చే దేవుడు.[e] **4** ఆయన మన
కష్టాలన్నిట్లో* మనల్ని ఓదారుస్తాడు.#[a] దాని
వల్ల, దేవుని నుండి మనం పొందే ఓదార్పుతో,[b]
ఎలాంటి కష్టంలో△ ఉన్నవాళ్లనైనా మనం ఓదార్చ
గలుగుతాం.[c] **5** ఎందుకంటే క్రీస్తు కోసం
మనం పడే బాధలు ఎక్కువయ్యే కొద్దీ,[d] క్రీస్తు
ద్వారా మనం పొందే ఓదార్పు కూడా ఎక్కువౌతూ
ఉంది. **6** మాకు కష్టాలు* ఎదురైతే, అది మీ
ఓదార్పు కోసమే, మీ రక్షణ కోసమే; మాకు
ఓదార్పు దొరికినా, అది కూడా మీ ఓదార్పు
కోసమే. ఎందుకంటే, మేము పడుతున్న బాధలే

**1వ అధ్యా.**
*a* ఫిలి 2:19, 20
*b* 1థె 1:8
*c* యోహా 20:17
*d* నిర్గ 34:6; మీకా 7:18
*e* యెష 51:3; రోమా 15:5

**2వ వరుస**
*a* కీర్త 23:4; 2కొ 7:6
*b* రోమా 15:4; 2థె 2:16, 17
*c* ఎఫె 6:21, 22; 1థె 4:18
*d* 1కొ 4:11-13; కొలొ 1:24

---

**1:3** *లేదా "మృదువైన కరుణగల."

**1:4** *లేదా "పరీక్షలన్నిట్లో; శ్రమ అంతటిలో." #లేదా "ప్రోత్సహిస్తాడు." △లేదా "పరీక్షలో; శ్రమలో." **1:6** *లేదా "పరీక్షలు; శ్రమ."

మీరు పడేటప్పుడు వాటిని సహించడానికి ఆ
ఓదార్పు మీకు సహాయం చేస్తుంది. **7** మీరు
మా బాధల్లో పాలుపంచుకున్నట్టే, మేము
పొందే ఓదార్పులో కూడా పాలుపంచుకుంటా
రని[a] తెలుసు కాబట్టి మీ విషయంలో మాకున్న
ఆశాభావం చెక్కుచెదరలేదు.

**8** సహోదరులారా, ఆసియా ప్రాంతంలో
మాకు ఎదురైన శ్రమ[b] గురించి మీకు చెప్పా
లనుకుంటున్నాం. మేము మా సొంత శక్తితో
తట్టుకోలేనంత తీవ్రమైన ఒత్తిడికి లోనయ్యాం,
ప్రాణాల మీద ఆశలు వదులుకున్నాం.[c]
**9** చావు తప్పదని అనుకున్నాం. మేము మా మీద
కాకుండా, చనిపోయినవాళ్లను బ్రతికించే దేవుని
మీద నమ్మకం పెట్టుకోవాలని[d] అలా జరిగింది.
**10** అంతటి ప్రాణాపాయ పరిస్థితి నుండి ఆయన
మమ్మల్ని కాపాడాడు, కాపాడతాడు. ముందు
ముందు కూడా ఆయన మమ్మల్ని కాపాడుతూనే
ఉంటాడనే నమ్మకం మాకుంది.[e] **11** మా
కోసం పట్టుదలగా ప్రార్థించడం ద్వారా మీరు
కూడా మాకు సహాయం చేయవచ్చు.[f] అప్పుడు,
ఎక్కువమంది ప్రార్థనలకు జవాబుగా దేవుడు
మాకు సహాయం చేస్తాడేమో,[g] దానివల్ల ఎక్కువ
మంది మా విషయంలో దేవునికి కృతజ్ఞతలు
తెలియజేస్తారు.

**12** ఒక విషయంలో మేము గర్వపడు
తున్నాం. అదేమిటంటే, మేము ఈ లోకంలో,
ముఖ్యంగా మీ విషయంలో పవిత్రంగా, దేవుడు
నేర్పించిన నిజాయితీతో నడుచుకున్నామని,
మనుషుల తెలివి ప్రకారం కాకుండా[h] దేవుని
అపారదయకు అనుగుణంగా జీవించామని మా
మనస్సాక్షి చెప్తోంది. **13** మీరు చదివి,* అర్థం
చేసుకోగలిగే విషయాల్నే మేము రాస్తున్నాం,
కాబట్టి మీరు వీటిని పూర్తిగా# అర్థం చేసుకుంటా
రని నమ్ముతున్నాను. **14** మేము మీకు గర్వ
కారణంగా ఉన్నామని ఇప్పటికే మీలో కొందరు
అర్థం చేసుకున్నారు. అలాగే మన ప్రభువైన
యేసు రోజున మీరు కూడా మాకు గర్వ
కారణంగా ఉంటారు.

**15** నేను ఆ నమ్మకంతోనే, మీరు ఇంకోసారి
సంతోషించేలా* రెండోసారి మీ దగ్గరికి రావాల
నుకున్నాను; **16** నేను మాసిదోనియకు వెళ్లే
టప్పుడు, అక్కడి నుండి తిరిగొచ్చేటప్పుడు మీ
దగ్గరికి రావాలనుకున్నాను. తర్వాత మీరు
నన్ను యూదయకు సాగనంపుతారని అను
కున్నాను.[a] **17** నేను ఏమీ ఆలోచించకుండా
ఊరికే అలా అనుకోలేదు. నేనేమైనా స్వార్థంతో
ప్రణాళికలు వేసుకుంటానా? ముందు "అవున
వును" అని, తర్వాత "కాదుకాదు" అంటున్నానా?
**18** ఈ విషయంలో దేవుడు నమ్మదగినవాడు,
మేము ముందు మీకు "అవును" అని చెప్పి,
తర్వాత "కాదు" అని అనలేదు. **19** దేవుని
కుమారుడు, అంటే యేసుక్రీస్తు ముందు
"అవును" అన్నట్టుగా ఉండి తర్వాత "కాదు"
అన్నట్టుగా లేదు; నేను, సిల్వాను,* తిమోతి[b]
మీకు ప్రకటించింది ఆయన గురించే. ఆయన
విషయంలో ఎప్పుడైనా సరే "అవును" అనేది
"అవును" అన్నట్టుగానే ఉంది. **20** దేవుడు
చేసిన వాగ్దానాలు ఎన్నైనాసరే అవన్నీ యేసు
క్రీస్తు ద్వారా "అవును" అన్నట్టుగానే ఉన్నాయి.*[c]
కాబట్టి, ఆయన ద్వారానే మనం దేవునితో
"ఆమేన్" అంటాం,[d] అలా మన ద్వారా దేవునికి
మహిమ కలుగుతుంది. **21** అయితే మీరు,
మేము, మనందరం క్రీస్తుకు చెందినవాళ్లమని
భరోసా ఇచ్చేది, మనల్ని అభిషేకించింది దేవుడే.[e]
**22** అంతేకాదు, ఆయన మన మీద తన ముద్ర
కూడా వేశాడు,[f] మనం పొందబోయే ఆశీర్వా
దాలకు గుర్తును* ఇచ్చాడు; మన హృదయాల్లో
ఉన్న పవిత్రశక్తే ఆ గుర్తు.[g]

**23** దేవుణ్ణి సాక్షిగా పెట్టుకుని ఈ మాట
చెప్తున్నాను, మిమ్మల్ని బాధపెట్టకూడదనే ఉద్దే
శంతోనే నేను కొరింథుకు రాలేదు. **24** మీ
విశ్వాసం మీద మేము యజమానులమని
నేనలా చెప్పట్లేదు.[h] బదులుగా మేము మీ
సంతోషం కోసం పాటుపడే తోటిపనివాళ్లం, మీ
విశ్వాసం వల్లే మీరు స్థిరంగా నిలబడుతున్నారు.

---

**1:13** *లేదా "మీకు ఇప్పటికే బాగా తెలిసిన" అయ్యుంటుంది. #అక్ష., "చివరి వరకు."

**1:15** *లేదా "మీరు రెండుసార్లు ప్రయోజనం పొందేలా" అయ్యుంటుంది. **1:19** *సీల అని కూడా పిలవబడ్డాడు. **1:20** *లేదా "నెరవేరాయి." **1:22** *లేదా "బయానా (అడ్వాన్సు); పూచీ (టోకెన్)."

---

**1వ అధ్యా.**

a రోమా 8:18; 2తి 2:11, 12
b అపొ 20:18, 19
c 1కొ 15:32
d 2కొ 12:10
e కీర్త 34:7, 19; 2తి 4:18; 2పే 2:9
f ఫిలి 1:19; ఫిలే 22
g అపొ 12:5; రోమా 15:30-32
h 1కొ 2:4, 5

**2వ వరుస**

a 1కొ 16:5, 6
b అపొ 18:5
c రోమా 15:8
d ప్రక 3:14
e 1యో 2:20, 27
f ఎఫె 4:30
g రోమా 8:23; 2కొ 5:5; ఎఫె 1:13, 14
h హెబ్రీ 13:17; 1పే 5:2, 3

2 నేను మళ్లీ అక్కడికి వచ్చి మిమ్మల్ని
బాధపెట్టకూడదని నిర్ణయించుకున్నాను.
2 నన్ను సంతోషపెట్టే మిమ్మల్నే నేను బాధపె
డితే, ఇంకెవరు నన్ను సంతోషపెడతారు?
3 నేను అక్కడికి వచ్చినప్పుడు ఎవరి విషయం
లోనైతే నేను సంతోషించాలో వాళ్ల వల్ల నాకు
దుఃఖం కలగకూడదని ఇంతకుముందు మీకు
అలా రాశాను. ఎందుకంటే నన్ను సంతోష
పెట్టే విషయాలే మీ అందర్నీ సంతోషపెడతా
యనే నమ్మకం నాకుంది. 4 నేను ఎంతో వేద
నతో, గుండె బరువుతో, కన్నీళ్లతో మీకు ఉత్తరం
రాశాను. మిమ్మల్ని బాధపెట్టాలని కాదుగానీ,[a]
మిమ్మల్ని నేను ఎంత ప్రేమిస్తున్నానో మీకు తెలి
యాలనే అలా రాశాను.

5 ఎవరైనా బాధ కలిగించి ఉంటే,[b] అతను
బాధ కలిగించింది నాకు కాదు, కొంతవరకు
మీ అందరికీ బాధ కలిగించాడు. అయినా, నేని
ప్పుడు మరీ కఠినంగా మాట్లాడాలనుకోవట్లేదు.
6 అలాంటి వ్యక్తికి మీలో చాలామంది ఇప్ప
టికే ఇచ్చిన క్రమశిక్షణ సరిపోతుంది;
7 కాబట్టి ఇప్పుడు మీరు దయతో అతన్ని
క్షమించి ఓదార్చండి.[c] లేదంటే అతను తీవ్రమైన
దుఃఖంలో మునిగిపోతాడు.[d] 8 అందుకే,
మీరు అతన్ని ప్రేమిస్తున్నారనే భరోసా అత
నికి ఇవ్వమని[e] మిమ్మల్ని బ్రతిమాలుతున్నాను.
9 నేను మీకు ఉత్తరం రాయడానికి ఒక
కారణం ఏమిటంటే, మీరు అన్ని విష
యాల్లో విధేయత చూపిస్తున్నారో లేదో నేను
తెలుసుకోవాలనుకున్నాను. 10 మీరు క్షమిం
చినవాళ్లను నేను కూడా క్షమిస్తాను. నిజానికి,
నేను దేన్నైనా క్షమిస్తే (ఒకవేళ క్షమించివుంటే)
దాన్ని మీ కోసం, క్రీస్తు ముందు క్షమించాను.
11 అలాచేస్తే మనం సాతాను చేతుల్లో మోసపో
కుండా ఉంటాం,[f] సాతాను పన్నాగాలు* మనకు
తెలియనివి కావు.[g]

12 నేను క్రీస్తు గురించిన మంచివార్తను ప్రక
టించడానికి త్రోయకు వచ్చినప్పుడు,[h] ప్రభువు
సేవలో నాకొక అవకాశం ఇవ్వబడింది.*
13 అయితే, నా సహోదరుడు తీతు[a] కనబ
డకపోయేసరికి నేను చాలా ఆందోళనపడ్డాను.
అందుకే వాళ్ల దగ్గర సెలవు తీసుకొని మాసిదోని
యకు బయల్దేరాను.[b]

14 అయితే దేవునికి కృతజ్ఞతలు! ఆయన
మనల్ని విజయోత్సాహపు ఊరేగింపులో క్రీస్తుతో
పాటు ఎల్లప్పుడూ నడిపిస్తున్నాడు, మనల్ని ఉప
యోగించుకొని తన గురించిన జ్ఞానపు పరిమ
ళాన్ని అంతటా వెదజల్లుతున్నాడు. 15 క్రీస్తు
గురించి ప్రకటిస్తున్న మనం రక్షణ పొందేవాళ్ల
మధ్య, నాశనమయ్యేవాళ్ల మధ్య దేవుని దృష్టికి
సుగంధ పరిమళంగా ఉన్నాం; 16 నాశన
మయ్యేవాళ్లకు మనం మరణానికి దారితీసే మర
ణకరమైన పరిమళంగా ఉన్నాం,[c] రక్షణ పొందే
వాళ్లకేమో జీవానికి నడిపించే జీవదాయక
పరిమళంగా ఉన్నాం. అయితే ఇలాంటి సేవకు
తగిన అర్హతలు ఉన్నవాళ్లు ఎవరు? 17 మేమే.
ఎందుకంటే చాలామంది చేస్తున్నట్టు మేము
దేవుని వాక్యాన్ని అమ్ముకుంటూ తిరగట్లేదు.*[d]
కానీ, దేవుడు పంపించిన వ్యక్తులుగా, క్రీస్తు
శిష్యులుగా దేవుని ముందు పూర్తి నిజాయితీతో
ప్రకటిస్తున్నాం.

3 మమ్మల్ని మేము మళ్లీ కొత్తగా సిఫా
రసు చేసుకోవడం మొదలుపెట్టామా? వేరే
వాళ్లలా మా గురించిన సిఫారసు ఉత్తరాలు మీకు
చూపించాలా, లేక మీ నుండి మాకు సిఫారసు
ఉత్తరాలు అవసరమా? 2 నిజానికి, మీరే మా
సిఫారసు ఉత్తరం;[e] ఈ ఉత్తరం మా హృద
యాల మీద చెక్కబడింది, అది మనుషులంద
రికీ తెలుసు, వాళ్లు దాన్ని చదువుతున్నారు.
3 మా పరిచర్య ద్వారా మేము రాసిన క్రీస్తు
ఉత్తరం మీరే అని స్పష్టమౌతోంది. అది సిరాతో
రాయబడలేదు కానీ జీవంగల దేవుని పవిత్ర
శక్తితో చెక్కబడింది; రాతి పలకల[f] మీద కాదు,
హృదయాల మీద చెక్కబడింది.[g]

4 క్రీస్తు ద్వారా దేవుణ్ణి బట్టి మాకు ఈ
నమ్మకం ఉంది. 5 మా సొంత శక్తితో మేము
ఈ పనికి అర్హులమయ్యామని అనట్లేదు,
మమ్మల్ని అర్హుల్ని చేసింది దేవుడే.[h] 6 ఆయన

**2వ అధ్యా.**
a 2కొ 7:8, 9
b 1కొ 5:1
c లూకా 15:23, 24
d హెబ్రీ 12:12
e రోమా 12:10
f లూకా 22:31; 2తి 2:26
g ఎఫె 6:11, 12; 1పే 5:8
h అపొ 16:8

**2వ వరుస**
a గల 2:3; తీతు 1:4
b 2కొ 7:5
c యోహా 15:19; 2కొ 4:3; 1పే 2:7, 8
d 2కొ 4:2

**3వ అధ్యా.**
e 1కొ 9:2
f నిర్గ 31:18
g సామె 3:3; సామె 7:3
h నిర్గ 4:12, 15; ఫిలి 2:13

---
**2:11** *లేదా “ఉద్దేశాలు; కుయుక్తులు.” **2:12** *అక్ష., “తలుపు తెరవబడింది.”

**2:17** *లేదా “వాక్యంతో వ్యాపారం చేయట్లేదు; దానితో లాభం సంపాదించట్లేదు.”

వల్లే మేము కొత్త ఒప్పందానికి*[a] పరిచారకు
లుగా ఉండడానికి అర్హులమయ్యాం, రాతపూ
ర్వక ధర్మశాస్త్రం నిర్దేశం కింద కాకుండా
పవిత్రశక్తి నిర్దేశం కింద సేవచేస్తున్నాం; ఎందు
కంటే రాతపూర్వక ధర్మశాస్త్రం మరణానికి
గురిచేస్తుంది,[b] కానీ పవిత్రశక్తి బ్రతికిస్తుంది.[c]

7 రాతి పలకల మీద చెక్కబడి[d] మర
ణానికి గురిచేసే ధర్మశాస్త్రమే ఎంత మహి
మతో వచ్చిందంటే, మోషే ముఖం మీద
ప్రకాశించిన ఆ మహిమ కారణంగా ఇశ్రాయే
లీయులు అతని ముఖాన్ని చూడలేకపో
యారు. కనుమరుగైపోయే మహిమతో వచ్చిన
ధర్మశాస్త్రానికే అంత మహిమ ఉంటే,
8 పవిత్రశక్తితో చేసే పరిచర్యకు ఇంకెంత
మహిమ ఉండాలి?[e] 9 శిక్షకు గురిచేసే ధర్మ
శాస్త్రమే[f] మహిమగలదిగా ఉంటే,[g] నీతిని
కలగజేసే పరిచర్య[h] ఇంకెంత మహిమగల
దిగా ఉండాలి? 10 నిజానికి, ఇప్పుడున్నదాని
గొప్ప మహిమ కారణంగా, ఒకప్పుడు మహిమ
గలదిగా చేయబడినదాని మహిమ తొలగి
పోయింది.[i] 11 ఎందుకంటే, కనుమరుగైపో
యేదే మహిమతో వచ్చిందంటే,[j] నిలిచివుండే
దానికి ఇంకెంత మహిమ ఉండాలి![k]

12 మనకు ఇలాంటి నిరీక్షణ[l] ఉంది కాబట్టే
చాలా ధైర్యంగా మాట్లాడుతున్నాం. 13 కను
మరుగైపోయే దానికి ఏమౌతుందో ఇశ్రాయేలీ
యులకు కనబడకుండా మోషే తన ముఖం
మీద ముసుగు వేసుకునేవాడు. మేము అత
నిలా చేయట్లేదు. 14 వాళ్ల మనసులు మొద్దు
బారాయి. నేటికీ పాత ఒప్పందం* చదువు
తున్నప్పుడు ఆ ముసుగు వాళ్ల మనసుల
మీద అలాగే ఉంటుంది.[m] ఎందుకంటే క్రీస్తు మీద
విశ్వాసం ఉంచడం ద్వారా మాత్రమే అది తొలగి
పోతుంది.[n] 15 నిజం చెప్పాలంటే, నేటికీ
మోషే పుస్తకాలు చదువుతున్నప్పుడల్లా[o] వాళ్ల
హృదయాల మీద ముసుగు ఉంటుంది.[p]
16 కానీ ఒక వ్యక్తి యెహోవా* వైపు తిరిగి
నప్పుడు ఆ ముసుగు తొలగిపోతుంది.[q]
17 యెహోవా* అదృశ్యుడు.#[a] యెహోవా*
పవిత్రశక్తి ఎక్కడ ఉంటుందో అక్కడ స్వేచ్ఛ
ఉంటుంది.[b] 18 మనమంతా ముసుగులేని
ముఖాలతో అద్దాల్లా యెహోవా* మహిమను
ప్రతిఫలిస్తున్నాం. మనం అంతకంతకూ ఎక్కువ
మహిమను ప్రతిఫలిస్తూ, అదృశ్యుడైన#
యెహోవా* మనల్ని ఎలా మారుస్తున్నాడో△
సరిగ్గా అలాగే, ఆయన ప్రతిబింబంలాగే మారు
తున్నాం.⊠[c]

4 దేవుడు మమ్మల్ని కరుణించి మాకు ఈ పరి
చర్య ఇచ్చాడు కాబట్టి మేము అధైర్యపడం.
2 అయితే సిగ్గుపడాల్సి వచ్చే మోసకరమైన
వాటిని మేము వదిలేశాం, మేము కుయుక్తితో
నడుచుకోవట్లేదు, దేవుని వాక్యాన్ని కలుషితం
చేయట్లేదు;[d] అయితే ప్రజలకు సత్యాన్ని ప్రక
టిస్తూ,* దేవుని ముందు ప్రతీ వ్యక్తి
మనస్సాక్షికి మమ్మల్ని మేము సిఫారసు చేసు
కుంటున్నాం.[e] 3 మేము ప్రకటించే మంచివార్త
ముసుగు వేయబడి ఉందంటే, అది నాశనం కాబో
యేవాళ్లకే. 4 దేవుని ప్రతిబింబమైన క్రీస్తు[f]
గురించిన మహిమగల మంచివార్త వెలుగు వాళ్ల
మీద ప్రకాశించకుండా[g] ఉండేలా, ఈ లోక*
దేవుడు[h] ఆ అవిశ్వాసుల మనసులకు గుడ్డి
తనం కలగజేశాడు.[i] 5 మేము మా గురించి
కాదుగానీ యేసుక్రీస్తు గురించి ప్రకటిస్తున్నాం,
యేసుక్రీస్తు ప్రభువని, యేసు కోసం మేము మీ
దాసులమని ప్రకటిస్తున్నాం. 6 ఎందుకంటే,
"చీకట్లో నుండి వెలుగు ప్రకాశించాలి" అని
చెప్పిన దేవుడే[j] మన హృదయాల మీద ప్రకా
శించి, క్రీస్తు ముఖం ద్వారా దేవుని మహిమా
న్విత జ్ఞానంతో మన హృదయాలు ప్రకాశించేలా
చేశాడు.[k]

7 అయితే, మాకున్న అసాధారణ శక్తి
దేవుడు ఇచ్చిందే కానీ మా సొంతది కాదనే[l]
విషయం స్పష్టమవ్వడానికి మట్టి పాత్రల్లో[m]
ఈ సంపద మాకు ఉంది.[n] 8 మమ్మల్ని

---

3:6 *లేదా "కొత్త నిబంధనకు." 3:14 *లేదా "పాత నిబంధన." 3:16-18 *అనుబంధం A5 చూడండి.

3:17, 18 #పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి. 3:18 △లేదా "యెహోవా పవిత్రశక్తి మనల్ని ఎలా మారుస్తోందో" అయ్యుంటుంది. ⊠లేదా "రూపాంతరం చెందుతున్నాం." 4:2 *లేదా "వెల్లడి చేస్తూ." 4:4 *అక్ష., "వ్యవస్థ." లేదా "యుగ." పదకోశం చూడండి.

---

**3వ అధ్యా.**
a హెబ్రీ 8:6
b గల 3:10
c యోహా 6:63
d నిర్గ 31:18
e 1పే 4:14
f ద్వితీ 27:26
g నిర్గ 34:35
h రోమా 3:21, 22
i కొలొ 2:16, 17
j నిర్గ 19:16; నిర్గ 24:17
k హెబ్రీ 12:22-24
l 1పే 1:3, 4
m యోహా 12:40
n రోమా 7:6; ఎఫె 2:15
o అపో 15:21
p రోమా 11:8
q నిర్గ 34:34

**2వ వరుస**
a యోహా 4:24
b యెష 61:1; రోమా 6:14; రోమా 8:15; గల 5:1, 13
c 2కొ 4:6; ఎఫె 4:23, 24; ఎఫె 5:1

**4వ అధ్యా.**
d 2కొ 2:17; గల 1:9
e 2కొ 6:3, 4
f కొలొ 1:15; హెబ్రీ 1:3
g యెష 60:2; యోహా 8:12
h యోహా 14:30; ఎఫె 2:2; 1యో 5:19
i 2కొ 11:14
j ఆది 1:3
k 1పే 2:9
l 2కొ 12:9, 10; ఫిలి 4:13
m యెష 64:8; అపో 9:15; 1కొ 15:47
n 2కొ 4:1

అన్నివైపులా కష్టాలు చుట్టుముడుతున్నాయి,
కానీ పూర్తిగా కదల్లేని స్థితిలో లేము; అయోమ
యంలో ఉన్నాం, కానీ దిక్కుతోచని స్థితిలో
లేము;*[a] **9** హింసించబడుతున్నాం, కానీ విడి
చిపెట్టబడలేదు;[b] పడగొట్టబడుతున్నాం, కానీ
నశించిపోవట్లేదు.[c] **10** మేము ఎక్కడికి
వెళ్లినా యేసులాగే మాకు ప్రాణాపాయ పరిస్థితి
ఎదురౌతోంది.[d] మేము యేసులాంటి జీవితాన్ని
గడుపుతున్నామని ప్రజలు తెలుసుకోవాలని*
అలా జరుగుతోంది. **11** బ్రతికున్న మాకు
యేసు కోసం ఎప్పుడూ మరణం ఎదురౌతోంది.[e]
యేసులా మేము కష్టాలు పడుతున్నామని
ప్రజలు తెలుసుకోవడానికి* అలా జరుగుతోంది.
**12** మేము మరణాన్ని ఎదుర్కొంటున్నా, అది
మీరు జీవం పొందడానికే.

**13** "నాకు విశ్వాసం ఉంది, కాబట్టే నేను
మాట్లాడాను"[f] అని లేఖనాల్లో రాసివున్న లాంటి
విశ్వాసంగల మనోవైఖరే మాకు ఉంది; మాకు
కూడా విశ్వాసం ఉంది కాబట్టే మేము మాట్లా
డుతున్నాం. **14** ఎందుకంటే, యేసును బ్రతి
కించిన దేవుడు మమ్మల్ని కూడా యేసులాగే
బ్రతికించి మీతోపాటు ఆయన ముందుకు తీసు
కొస్తాడని[g] మాకు తెలుసు. **15** ఎందుకంటే
ఇవన్నీ మీ కోసమే; దేవునికి మహిమ కలి
గేలా ఎక్కువమంది ప్రజలు దేవునికి కృతజ్ఞ
తలు చెప్పడం వల్ల విస్తరిస్తున్న అపారదయ
ఇంకా సమృద్ధిగా విస్తరించేలా, ఇవన్నీ మీ
కోసమే.[h]

**16** అందుకే మనం అధైర్యపడం. మన శరీ
రాలు కృశించిపోతున్నా మన హృదయాలు,
మన మనసులు రోజురోజుకీ నూతనమౌ
తున్నాయి. **17** ఎందుకంటే, మనకు వచ్చే
శ్రమలు* కొంతకాలమే ఉంటాయి, అవి
చాలా చిన్నవి. కానీ వాటివల్ల మనం పొందే
బహుమతి ఎంతో గొప్పది,# శాశ్వతమైనది.[i]
**18** అందుకే మనం, కనిపించేవాటి మీద
కాకుండా కనిపించనివాటి మీద దృష్టిపెడతాం.[a]
ఎందుకంటే కనిపించేవి తాత్కాలికం, కనిపించ
నివి శాశ్వతం.

**5** మన భూసంబంధ ఇల్లు* అయిన
ఈ డేరా నాశనమైతే,[b] దేవుడు మనకు
పరలోకంలో శాశ్వతమైన భవనాన్ని ఇస్తాడని
మనకు తెలుసు, అది చేతులతో కట్టిన భవనం
కాదు.[c] **2** ఈ ఇంట్లో ఉన్న మనం మూల్గు
తున్నాం; దేవుడు పరలోకంలో మనకు ఇచ్చే
దాన్ని* ధరించాలని బలంగా కోరుకుంటున్నాం.[d]
**3** దాన్ని ధరించినప్పుడు మనం దిగంబరంగా
కనిపించం. **4** నిజానికి ఈ ఇంట్లో ఉన్న మనం
ఎంతో ఆందోళనతో మూల్గుతున్నాం. దీన్ని తీసే
యాలని కాదుగానీ, నాశనమైపోయేది జీవం
చేత మింగేయబడేలా,[e] పరలోకంలో ఉన్న
దాన్ని ధరించాలని కోరుకుంటున్నాం.[f] **5** దీని
కోసం దేవుడే మనల్ని సిద్ధం చేశాడు,[g] రాబోయే
ఆశీర్వాదానికి గుర్తుగా* మనకు పవిత్రశక్తిని
ఇచ్చాడు.[h]

**6** కాబట్టి మనం ఎప్పుడూ మంచి
ధైర్యంతో ఉన్నాం. మనం ఇల్లు లాంటి ఈ శరీ
రంలో నివసించినంత కాలం ప్రభువుకు దూరంగా
ఉంటామని మనకు తెలుసు.[i] **7** ఎందుకంటే,
మనం కనిపించేవాటిని బట్టి కాదుగానీ విశ్వా
సంతో నడుచుకుంటున్నాం. **8** అయితే మనం
మంచి ధైర్యంతో ఉన్నాం, ఈ శరీరంలో నివ
సించడం కన్నా దీనికి దూరంగా ప్రభువు దగ్గర
నివసించడమే మనకు ఇష్టం.[j] **9** కాబట్టి మనం
ఆయన దగ్గర నివసించినా, ఆయనకు దూరంగా
నివసించినా, ఆయనకు నచ్చేలా ఉండాలన్నదే
మన లక్ష్యం. **10** ఎందుకంటే మనమందరం
క్రీస్తు న్యాయపీఠం ముందు నిలబడాలి.*
మనలో ప్రతీ ఒక్కరం ఈ శరీరంలో ఉన్నప్పుడు
చేసిన పనులకు తగిన ప్రతిఫలాన్ని పొందుతాం,
అవి మంచి పనులైనా సరే, చెడ్డ# పనులైనా సరే.[k]

**4వ అధ్యా.**
*a* 1కొ 10:13
*b* హెబ్రీ 13:5
*c* ప్రక 2:10
*d* ఫిలి 3:10; 1పే 4:13
*e* రోమా 8:36; 1కొ 4:9; 1కొ 15:31
*f* కీర్త 116:10
*g* 1కొ 6:14
*h* 2తి 2:10
*i* మత్త 5:12; రోమా 8:18

**2వ వరుస**
*a* 2కొ 5:7; హెబ్రీ 11:1

**5వ అధ్యా.**
*b* 2పే 1:13, 14
*c* 1కొ 15:50; ఫిలి 3:20, 21
*d* రోమా 6:5; రోమా 8:23; 1కొ 15:48, 49
*e* 1పే 1:3, 4
*f* 1కొ 15:43, 44; ఫిలి 1:21
*g* ఎఫె 2:10
*h* రోమా 8:23; ఎఫె 1:13, 14
*i* యోహా 14:3
*j* ఫిలి 1:23
*k* ప్రక 22:12

**4:8** *లేదా "నిరాశానిస్పృహల్లో విడిచిపెట్టబడ లేదు" అయ్యుంటుంది. **4:10** *లేదా "యేసు జీవితం మా శరీరాల్లో వెల్లడిచేయబడాలని." **4:11** *లేదా "నాశనమయ్యే మా శరీరాల్లో యేసు జీవితం వెల్లడిచేయబడడానికి." **4:17** *లేదా "పరీక్షలు." #లేదా "బరువైనది."

**5:1** *"ఇల్లు," "భవనం" అనే పదాలు భౌతిక లేదా పరలోక సంబంధ శరీరాన్ని సూచిస్తున్నాయి. **5:2** *లేదా "మన పరలోక నివాసాన్ని." **5:5** *లేదా "బయానాగా (అడ్వాన్సుగా); పూచీగా (టోకెన్‌గా)." **5:10** *లేదా "మనం ఎలాంటి వ్యక్తులమో క్రీస్తు న్యాయపీఠం ముందు వెల్లడౌతుంది." #లేదా "నీచమైన."

**11** ప్రభువుకు భయపడడమంటే ఏమిటో
మాకు తెలుసు కాబట్టి మేము ఇతరుల్ని ఒప్పిం
చేలా బోధిస్తూ ఉన్నాం; దేవునికి మాత్రం
మేమేంటో బాగా తెలుసు. అయితే, మేమేంటో
మీ మనస్సాక్షికి కూడా బాగా తెలుసని
ఆశిస్తున్నాను. **12** మమ్మల్ని మేము మళ్లీ
మీకు సిఫారసు చేసుకోవట్లేదు కానీ, మా విష
యంలో గొప్పలు చెప్పుకునేలా మిమ్మల్ని ప్రోత్స
హించడానికే ఇదంతా చెప్తున్నాం. దానివల్ల
మీరు, హృదయంలో ఉన్నదాన్ని బట్టి కాకుండా
పైరూపాన్ని బట్టి గొప్పలు చెప్పుకునేవాళ్లకు
జవాబివ్వగలుగుతారు.[a] **13** మేము పిచ్చి
వాళ్లలా ప్రవర్తించివుంటే,[b] అది దేవుని కోసమే;
మేము స్థిమితంగా ఉంటే, అది మీ కోసమే.
**14** ఎందుకంటే, క్రీస్తు ప్రేమ మమ్మల్ని
బలంగా పురికొల్పుతోంది. మేము ఈ విష
యాన్ని అర్థం చేసుకున్నాం: ఒక్క మనిషి అందరి
కోసం చనిపోయాడు; అందరూ అప్పటికే చని
పోయారు కాబట్టి ఆయన అందరి కోసం
చనిపోవాల్సి వచ్చింది;[c] **15** బ్రతికున్నవాళ్లు
ఇకమీదట తమకోసం జీవించకుండా,[d] తమ
కోసం చనిపోయి బ్రతికించబడిన వ్యక్తి
కోసం జీవించాలని ఆయన అందరి కోసం చని
పోయాడు.

**16** ఇప్పటినుండి మేము ఎవర్నీ మనుషుల
దృష్టితో చూడం.[e] ఒకవేళ గతంలో మేము క్రీస్తును
మనుషుల దృష్టితో చూసినా, ఇప్పటినుండి
మాత్రం అస్సలు అలా చూడం.[f] **17** కాబట్టి
ఎవరైనా క్రీస్తుతో ఐక్యంగా ఉన్నారంటే, అతను
కొత్త సృష్టి;[g] పాతవి గతించిపోయాయి; ఇదిగో!
కొత్తవి ఉనికిలోకి వచ్చాయి. **18** అయితే,
అన్నీ దేవుని నుండే వచ్చాయి. మేము క్రీస్తు ద్వారా
తనతో మళ్లీ శాంతియుత సంబంధం కలిగివుం
డేలా చేసింది ఆయనే;[h] శాంతిని తిరిగి నెలకొల్పే
పరిచర్యను మాకు ఇచ్చింది కూడా ఆయనే;[i]
**19** ఆ పరిచర్య ఏమిటంటే, దేవుడు ప్రజలు
చేసిన తప్పుల్ని పరిగణనలోకి తీసుకోకుండా,[j]
క్రీస్తు ద్వారా లోకం తనతో మళ్లీ శాంతియుత
సంబంధం కలిగివుండేలా చేస్తూ వచ్చాడు.[k] ఈ
శాంతి సందేశాన్ని ప్రకటించే బాధ్యతను ఆయన
మాకు అప్పగించాడు.[l]

**5వ అధ్యా.**
a 2కొ 10:10
b 2కొ 11:1, 16
c యెష 53:10; మత్త 20:28; 1తి 2:5, 6
d రోమా 14:7, 8
e మత్త 12:50
f యోహా 20:17
g గల 6:15
h రోమా 5:10; ఎఫె 2:15, 16; కొలొ 1:19, 20
i అపొ 20:24
j రోమా 4:25; రోమా 5:18
k రోమా 5:6; 1యో 2:1, 2
l మత్త 28:19, 20; అపొ 13:38, 39

**2వ వరుస**
a ఎఫె 6:19, 20
b ఫిలి 3:20
c హెబ్రీ 4:15; హెబ్రీ 7:26
d రోమా 1:16, 17

**6వ అధ్యా.**
e 2కొ 5:20
f రోమా 2:4
g యెష 49:8
h 1కొ 9:22
i 2కొ 4:1, 2
j 2కొ 11:23
k ప్రక 2:10
l 2కొ 11:25, 27
m కొలొ 3:13; 1థె 5:14
n రోమా 12:9
o 1కొ 2:4, 5
p 2కొ 10:4; ఎఫె 6:11

**20** కాబట్టి క్రీస్తుకు బదులు మేము రాయ
బారులుగా పనిచేస్తున్నాం.[a] అది ఒకవిధంగా
దేవుడు మా ద్వారా విన్నపం చేస్తున్నట్టు ఉంది.
క్రీస్తుకు బదులు రాయబారులుగా[b] పనిచేస్తున్న
మేము, “దేవునితో శాంతియుత సంబంధాన్ని
తిరిగి నెలకొల్పుకోండి” అని వేడుకుంటున్నాం.
**21** ఏ పాపం చేయని క్రీస్తును[c] దేవుడు మన
కోసం పాపపరిహారార్థ బలిగా* చేశాడు, ఆయన
ద్వారా మనం తన దృష్టిలో నీతిమంతులుగా
ఉండాలని అలా చేశాడు.[d]

**6** దేవుని తోటిపనివాళ్లమైన మేము[e]
మిమ్మల్ని వేడుకుంటున్నాం, దేవుని అపార
దయను పొందిన మీరు దాని ఉద్దేశాన్ని మర్చి
పోకండి.[f] **2** ఎందుకంటే, “అనుకూల సమ
యంలో నీ మొర విన్నాను, రక్షణ రోజున నీకు
సహాయం చేశాను”[g] అని దేవుడు చెప్తున్నాడు.
ఇదిగో! ఇదే చాలా అనుకూలమైన సమయం.
ఇదిగో! ఇదే రక్షణ రోజు.

**3** మా పరిచర్యను తప్పుబట్టే అవకాశం
ఏమాత్రం ఇవ్వకూడదని, మేము ఎవ్వరికీ ఏ
విషయంలోనూ ఎలాంటి ఆటంకం కలిగించ
ట్లేదు;[h] **4** బదులుగా, అన్నివిధాలా మమ్మల్ని
మేము దేవుని పరిచారకులుగా సిఫారసు
చేసుకుంటున్నాం:[i] మేము ఎంతో సహించాం;
శ్రమల్ని, ఇబ్బందుల్ని, కష్టాల్ని ఎదుర్కొన్నాం;[j]
**5** దెబ్బలు తిన్నాం, చెరసాలల్లో ఉన్నాం,[k]
అల్లరిమూకల్ని ఎదుర్కొన్నాం, కష్టపడి పని
చేశాం, నిద్రలేని రాత్రులు గడిపాం, కొన్నిసార్లు
పస్తులున్నాం;[l] **6** స్వచ్ఛమైన జీవితం గడుపు
తున్నాం, జ్ఞానం ప్రకారం నడుచుకుంటున్నాం,
ఓర్పునూ[m] దయనూ చూపిస్తున్నాం, పవిత్రశక్తి
నిర్దేశం ప్రకారం నడుచుకుంటున్నాం, వేషధారణ
లేని ప్రేమ[n] చూపిస్తున్నాం, **7** నిజం మాట్లాడు
తున్నాం, దేవుని శక్తి మీద ఆధారపడుతున్నాం;[o]
కుడిచేతితో,* ఎడమచేతితో# నీతి ఆయు
ధాలు[p] పట్టుకున్నాం; **8** కొందరు మమ్మల్ని
గౌరవిస్తున్నారు, కొందరు అవమానిస్తున్నారు;
కొందరు మా గురించి చెడుగా మాట్లాడుతున్నారు,
కొందరు మంచిగా మాట్లాడుతున్నారు. ప్రజలు

**5:21** *అక్ష., “పాపంగా.” **6:7** *బహుశా దాడి చేయడానికి కావచ్చు. #బహుశా రక్షించుకోవడానికి కావచ్చు.

మమ్మల్ని మోసగాళ్లుగా ఎంచుతున్నారు, కానీ
మేము నిజమే మాట్లాడుతున్నాం; 9 తెలియ
నివాళ్లుగా చూస్తున్నారు, కానీ మేము బాగా
తెలిసినవాళ్లమే; చనిపోతున్నవాళ్లుగా* ఎంచు
తున్నారు, కానీ ఇదిగో! బ్రతికే ఉన్నాం;[a]
శిక్షించబడినవాళ్లుగా# చూస్తున్నారు, కానీ
మేము చనిపోలేదు;[b] 10 దుఃఖంలో ఉన్న
వాళ్లుగా ఎంచుతున్నారు, కానీ మేము ఎప్పుడూ
సంతోషంగానే ఉన్నాం; పేదవాళ్లుగా ఎంచు
తున్నారు, కానీ చాలామందిని ధనవంతులుగా
చేస్తున్నాం; ఏమీ లేనివాళ్లుగా ఎంచుతున్నారు,
కానీ మా దగ్గర అన్నీ ఉన్నాయి.[c]

11 కొరింథీయులారా, మేము దాపరికం
లేకుండా మాట్లాడుతున్నాం, మీ కోసం మా హృద
యాల్ని విశాలం చేసుకున్నాం. 12 మీ మీద
ప్రేమ* చూపించే విషయంలో మేము ఎలాంటి
హద్దులు పెట్టుకోలేదు,[d] కానీ మీరు మాత్రం మా
మీద ప్రేమ* చూపించే విషయంలో హద్దులు పెట్టు
కున్నారు. 13 అందుకే, మీరు నా పిల్లలు అను
కొని చెప్తున్నాను, మీరు కూడా మీ హృదయాల్ని
విశాలం చేసుకోండి.[e]

14 అవిశ్వాసులతో జతకట్టకండి.*[f] నీతికి,
అవినీతికి పొత్తు ఉంటుందా?[g] వెలుగుకు, చీక
టికి సంబంధం ఉంటుందా?[h] 15 క్రీస్తుకు, బెలి
యాలుకు* పొంతన ఉంటుందా?[i] విశ్వాసికి,#
అవిశ్వాసికి పోలిక△ ఉంటుందా?[j] 16 దేవుని
ఆలయంలో విగ్రహాలకు చోటు ఉంటుందా?[k]
మనం జీవంగల దేవుని ఆలయంగా ఉన్నాం;[l]
ఎందుకంటే దేవుడు ఇలా చెప్పాడు: "నేను వాళ్ల
మధ్య నివసిస్తాను,[m] వాళ్ల మధ్య నడుస్తాను, నేను
వాళ్ల దేవుడిగా ఉంటాను, వాళ్లు నా ప్రజలుగా
ఉంటారు."[n] 17 "'అందుకే, మీరు వాళ్లమధ్య
నుండి బయటికి వచ్చేసి, వేరుగా ఉండండి,' 'అప
విత్రమైనదాన్ని ముట్టకండి,'[o] అని యెహోవా*
చెప్తున్నాడు"; "'అప్పుడు, నేను మిమ్మల్ని స్వీక
రిస్తాను.'"[a] 18 "'నేను మీకు తండ్రిని అవు
తాను,[b] మీరు నాకు కుమారులు, కూతుళ్లు అవు
తారు'[c] అని సర్వశక్తిమంతుడైన యెహోవా*
చెప్తున్నాడు."

7 ప్రియ సహోదరులారా, మనకు ఈ వాగ్దా
నాలు ఉన్నాయి[d] కాబట్టి శరీరానికి, మన
సుకు* ఏ కళంకం లేకుండా మనల్ని మనం శుభ్ర
పర్చుకుందాం;[e] దైవభయంతో పూర్తిస్థాయిలో
పవిత్రులమవ్వడానికి కృషిచేద్దాం.

2 మీ హృదయాల్లో మాకు చోటివ్వండి.[f]
మేము ఎవ్వరికీ అన్యాయం చేయలేదు, ఎవ్వర్నీ
తప్పుదారి పట్టించలేదు, ఎవ్వర్నీ స్వార్థానికి
వాడుకోలేదు.[g] 3 నేను మీ మీద నేరం మోపా
లని అలా అనట్లేదు. ఎందుకంటే నేను ఇంతకు
ముందు మీతో చెప్పినట్టు, మేము చనిపోయినా,
బ్రతికున్నా మీరు మా హృదయాల్లో ఉంటారు.
4 నేను మీతో ఎంతో ధైర్యంగా మాట్లాడగలుగు
తున్నాను. మీ విషయంలో నేను చాలా గొప్పలు
చెప్పుకుంటున్నాను. నేను ఎంతో ఊరట పొందు
తున్నాను, మా బాధలన్నిట్లో ఎంతో సంతో
షిస్తున్నాను.[h]

5 నిజానికి, మేము మాసిదోనియకు వచ్చి
నప్పుడు[i] మాకు ఏ రకంగానూ ఉపశమనం దొర
కలేదు. బయట చాలా వ్యతిరేకత, లోపల భయం,
ఇలా అన్నివైపులా కష్టాలు మమ్మల్ని చుట్టు
ముట్టాయి. 6 అయితే, కృంగిపోయిన వాళ్లకు
ఊరటనిచ్చే దేవుడు[j] తీతు సందర్శనం ద్వారా
మాకు ఊరటనిచ్చాడు; 7 అతను మాతో
ఉన్నందుకే కాదు, మీ వల్ల అతను పొందిన ఊర
టను బట్టి కూడా మేము ఊరట పొందాం. అతను
తిరిగొచ్చినప్పుడు, మీరు నన్ను చూడాలని ఎంతో
కోరుకుంటున్నారని, చాలా దుఃఖపడుతున్నారని,
మీకు నా మీద నిజమైన శ్రద్ధ* ఉందని మాకు
చెప్పాడు; అది విని నేను ఇంకా ఎక్కువ సంతో
షించాను.

8 నా ఉత్తరం ఒకవేళ మిమ్మల్ని దుఃఖ
పెట్టినా,[k] దాని గురించి నేను బాధపడను. (నా
ఉత్తరం వల్ల మీకు కొంతకాలంపాటు దుఃఖం కలి
గిందని తెలిసి) నేను మొదట్లో కాస్త బాధప

6:9 *లేదా "మరణానికి అర్హులుగా." #లేదా "క్రమశిక్షణలో పెట్టబడినవాళ్లుగా." 6:12 *లేదా "వాత్సల్యం." 6:14 *లేదా "ఎగుడుదిగుడు కాడి కిందికి వెళ్లకండి." 6:15 *"పనికిమాలిన" అనే అర్థమున్న హీబ్రూ పదం నుండి వచ్చింది. సాతానును సూచిస్తోంది. #లేదా "నమ్మకమైన వ్యక్తికి." △లేదా "భాగం." 6:17, 18 *అనుబంధం A5 చూడండి.

7:1 *పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి.
7:7 *అక్ష., "ఆసక్తి."

6వ అధ్యా.
a 2కొ 4:10, 11
b అపొ 14:19; 2కొ 4:8, 9
c ఫిలి 4:13; ప్రక 2:9
d 2కొ 12:15
e 1పే 2:17
f నిర్గ 23:32, 33; ద్వితీ 7:3, 4; 1రా 11:4; 1కొ 7:39
g యాకో 4:4
h ఎఫె 5:7, 8
i మత్త 4:10; ప్రక 12:7, 8
j 1కొ 10:21
k 1కొ 10:14
l 1కొ 3:16
m నిర్గ 29:45
n లేవీ 26:11, 12; యెహె 37:27
o యెష 52:11; యిర్మీ 51:45; ప్రక 18:4

2వ వరుస
a యెహె 20:41; 2కొ 7:1
b 2స 7:14
c యెష 43:6; హోషే 1:10; యోహా 1:12

7వ అధ్యా.
d 2కొ 6:16
e రోమా 12:1; 1తి 1:5; 1తి 3:9; 1యో 3:3
f రోమా 12:10; 2కొ 6:12, 13
g అపొ 20:33, 34; 2కొ 12:17
h ఫిలి 2:17; ఫిలే 7
i అపొ 20:1
j 2కొ 1:3, 4
k 2కొ 2:4

డినా, 9 ఇప్పుడైతే సంతోషిస్తున్నాను. మీకు
దుఃఖం కలిగినందుకే కాదు, ఆ దుఃఖం మీలో
పశ్చాత్తాపం కలిగించినందుకు సంతోషిస్తున్నాను.
ఎందుకంటే, మీకు కలిగిన దుఃఖం దేవుని ఇష్టా
నికి అనుగుణంగా ఉంది. కాబట్టి, మా వల్ల
మీకు ఏ నష్టం జరగలేదు. 10 దేవుని ఇష్టా
నికి అనుగుణంగా ఉన్న దుఃఖం పశ్చాత్తాపాన్ని
కలిగించి రక్షణకు నడిపిస్తుంది, ఇక బాధప
డాల్సిన అవసరం ఉండదు;[a] కానీ లోక
సంబంధమైన దుఃఖం మరణానికి నడిపిస్తుంది.
11 దేవుని ఇష్టానికి అనుగుణంగా ఉన్న దుఃఖం
మీలో ఎంత పట్టుదలను కలిగించిందో చూడండి.
అది, మీ మీద పడిన నిందను తీసేసుకోవడానికి
మీకు సహాయం చేసింది; తప్పు విషయంలో ఆగ్ర
హాన్ని, దైవభయాన్ని, పశ్చాత్తాపపడాలనే బల
మైన కోరికను కలిగించింది; తప్పు దిద్దే విష
యంలో ఆసక్తిని నింపింది.[b] ఈ విషయంలో
మీరు అన్నివిధాలా స్వచ్ఛంగా* ఉన్నట్టు చూపిం
చుకున్నారు. 12 నేను మీకు ఉత్తరం రాసింది
తప్పు చేసిన వ్యక్తి కోసమో, ఆ తప్పు వల్ల
గాయపడిన వ్యక్తి కోసమో కాదు.[c] బదులుగా
మా మాట వినడానికి మీరు ఎంత పట్టుదలగా
ప్రయత్నిస్తున్నారో దేవుని ముందు స్పష్టమవ్వా
లని రాశాను. 13 దానివల్లే మేము ఊరట
పొందాం.

అయితే మేము ఊరట పొందడమే కాదు,
తీతు ఆనందాన్ని చూసి ఇంకా ఎక్కువగా సంతో
షించాం. ఎందుకంటే మీరందరూ అతని మన
సుకు* ఎంతోసేదదీర్పును ఇచ్చారు. 14 నేను
తీతు ముందు మీ గురించి గొప్పలు చెప్పినా,
దానివల్ల నేను సిగ్గుపడాల్సిన పరిస్థితి రాలేదు;
అయితే, మేము మీకు చెప్పినవన్నీ ఎంత నిజమో,
తీతు ముందు మీ గురించి గొప్పగా మాట్లా
డినవి కూడా అంతే నిజం. 15 అంతేకాదు,
మీరందరు ఎలా విధేయత చూపించారో,[d] తనను
ఎంత గౌరవంతో చేర్చుకున్నారో గుర్తుచేసుకుం
టున్నప్పుడు మీ మీద అతనికి ఉన్న ప్రేమ*
ఇంకా పెరుగుతోంది. 16 నేను అన్ని విష
యాల్లో మీ మీద నమ్మకంపెట్టుకోవచ్చని* సంతో
షిస్తున్నాను.

**8** సహోదరులారా, మాసిదోనియలోని
సంఘాలకు అనుగ్రహించబడిన దేవుని
అపారదయ గురించి మీకు చెప్పాలనుకుం
టున్నాం.[a] 2 ఒక పెద్ద పరీక్ష వల్ల వాళ్లకు
కష్టాలు ఎదురైనా, వాళ్లు ఎంతో ఆనం
దంగా ఉన్నారు, ఎంతో ఉదారత చూపిం
చారు; చాలా పేదరికంలో ఉన్నా అలా చేశారు.
3 వాళ్లు ఇవ్వగలిగింది ఇచ్చారు,[b] నిజానికి ఇవ్వ
గలిగిన దానికన్నా ఎక్కువే ఇచ్చారని[c]
నేను సాక్ష్యమిస్తున్నాను. 4 వాళ్లంతట వాళ్లే
ముందుకొచ్చి, విరాళమిచ్చే గొప్ప అవకాశం,
ఇతరులతోపాటు పవిత్రులకు సహాయం* చేసే
గొప్ప అవకాశం తమకూ ఇవ్వమని మమ్మల్ని
ఎంతో బ్రతిమాలారు.[d] 5 మేము అనుకున్న
దానికన్నా వాళ్లు ఎక్కువే చేశారు. వాళ్లు
ముందుగా దేవుని ఇష్టప్రకారం ప్రభువు సేవకు
తమను తాము అంకితం చేసుకున్నారు, అలాగే
మాకు కూడా సేవచేశారు. 6 అందుకే, మీ
దగ్గర విరాళాలు సేకరించే పనిని మొదలుపెట్టిన
తీతునే దాన్ని పూర్తిచేయమని ప్రోత్సహించాం.[e]
7 మీరు అన్ని విషయాల్లో సమృద్ధిగా ఉన్నారు;
మీ విశ్వాసం బలంగా ఉంది, మీకు మాట్లాడే
సామర్థ్యం ఉంది, మీ జ్ఞానం పెరుగుతోంది, మీరు
చేసే ప్రతీది ఎంతో కష్టపడి చేస్తున్నారు,
మేము మిమ్మల్ని ప్రేమించినట్టే మీరు నిజంగా
ఇతరుల్ని ప్రేమిస్తున్నారు. అదేవిధంగా, విరా
ళాలిచ్చే విషయంలో మీరు కూడా మీ సమృద్ధిని
చూపించండి.[f]

8 మిమ్మల్ని ఆజ్ఞాపించాలని కాదుగానీ ఇత
రులు చూపిస్తున్న పట్టుదల గురించి మీకు తెలి
యాలని, మీ ప్రేమ ఎంత నిజమైనదో పరీక్షిం
చాలని ఇలా చెప్తున్నాను. 9 మన ప్రభువైన
యేసుక్రీస్తు అపారదయ గురించి మీకు తెలుసు.
ఆయన ధనవంతుడైనా, తన పేదరికం ద్వారా
మీరు ధనవంతులు అవ్వాలని మీకోసం పేదవా
డయ్యాడు.[g]

10 ఈ విషయంలో నా అభిప్రాయం ఏమి
టంటే,[h] ఈ పని చేయడంవల్ల మీకు ప్రయోజనం

7:11 *లేదా "పవిత్రంగా; నిర్దోషంగా." 7:13 *పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి. 7:15 *లేదా "వాత్సల్యం."

7:16 *లేదా "మీ వల్ల నేను మంచి ధైర్యంతో ఉండ వచ్చని" అయ్యుంటుంది. 8:4 *అక్ష., "పరిచారం."

**7వ అధ్యా.**
a కీర్త 32:5; 1యో 1:9
b మత్త 3:8
c 1కొ 5:5
d 2కొ 2:9; హెబ్రీ 13:17

**2వ వరుస**

**8వ అధ్యా.**
a రోమా 15:26
b అపొ 11:29; 2కొ 9:7
c మార్కు 12:43, 44
d రోమా 15:25, 26; 1కొ 16:1; 2కొ 9:1, 2
e 2కొ 12:18
f 1తి 6:18
g మత్త 8:20; ఫిలి 2:7
h 1కొ 7:25

కలుగుతుంది. ఒక సంవత్సరం క్రితం మీరు దీన్ని
చేయాలని కోరుకున్నారు, కోరుకోవడమే కాదు
ప్రారంభించారు కూడా. **11** అందుకే, మీరు
ఎంత ఉత్సాహంగా ఈ సేకరించే పని మొదలు
పెట్టారో అంతే ఉత్సాహంగా మీకున్న దానితో ఈ
పనిని పూర్తిచేయండి. **12** ఎందుకంటే, ఇవ్వా
లనే మనసు ఒక వ్యక్తికి ఉంటే, అతను ఇవ్వగ
లిగింది ఇచ్చినప్పుడు దేవుడు దాన్ని సంతోషంగా
అంగీకరిస్తాడు,[a] అతను ఇవ్వలేని దాన్ని ఆయన
ఆశించడు. **13** ఇతరుల భారం తగ్గించి, మీ
భారం పెంచాలనేది నా ఉద్దేశం కాదు; **14** బదు
లుగా ఇప్పుడు మీకున్న సమృద్ధి వాళ్ల అవస
రాన్ని తీర్చాలని, అలాగే వాళ్ల సమృద్ధి మీ అవ
సరాన్ని తీర్చాలని, అలా మీ భారాల్ని సమానం
చేయాలనేది నా ఉద్దేశం. **15** లేఖనాల్లో కూడా
ఇలా ఉంది: "ఎక్కువ సమకూర్చుకున్న వ్యక్తి
దగ్గర మరీ ఎక్కువ లేదు, తక్కువ సమకూర్చు
కున్న వ్యక్తి దగ్గర మరీ తక్కువ లేదు."[b]
**16** మీ మీద మాకు ఎంత శ్రద్ధ ఉందో తీతుకు
కూడా అంతే శ్రద్ధ ఉంది,[c] అందుకు దేవునికి
కృతజ్ఞతలు. **17** ఎందుకంటే మేము ఇచ్చిన
ప్రోత్సాహానికి అతను స్పందించాడు. అయితే, ఈ
పని చేయాలనే కోరిక అతనిలో కూడా ఉంది
కాబట్టి తనంతట తానే మీ దగ్గరికి వస్తున్నాడు.
**18** మేము అతనితో పాటు ఇంకో సహోదరుణ్ణి
పంపిస్తున్నాం. మంచివార్త ప్రకటించే విషయంలో
సంఘాలన్నిట్లో అతనికి మంచిపేరు ఉంది.
**19** అంతేకాదు, మాతో కలిసి ప్రయాణిస్తూ ఈ
విరాళాల్ని పంచిపెట్టడానికి సంఘాలు అతన్ని
నియమించాయి. ఈ పని ప్రభువుకు మహిమను
తీసుకొస్తుంది, మేము ఇతరులకు సహాయం
చేయడానికి సిద్ధంగా ఉన్నామని నిరూపిస్తుంది.
**20** ఈ విధంగా మేము, ఉదారంగా మీరు
ఇస్తున్న విరాళాల్ని పంచిపెట్టే బాధ్యత విష
యంలో[d] మమ్మల్ని ఎవ్వరూ తప్పుబట్టకుండా
చూసుకుంటున్నాం. **21** ఎందుకంటే మేము
'ప్రతీ పనిని యెహోవా* ముందే కాదు, మను
షుల ముందు కూడా నిజాయితీగా చేస్తున్నాం.'[e]
**22** మేము వాళ్లతో పాటు మరో సహోద
రుణ్ణి కూడా పంపిస్తున్నాం. చాలా విషయాల్లో
మేము అతన్ని ఎన్నోసార్లు పరీక్షించి చూశాం,
ఇచ్చిన పనిని అతను కష్టపడి చేస్తాడని తెలు
సుకున్నాం. అతనికి మీ మీద ఎంతో నమ్మ
కముంది కాబట్టి ఇప్పుడు ఇంకా కష్టపడి పని
చేస్తాడు. **23** అయితే, ఎవరైనా తీతు గురించి
ప్రశ్నిస్తే, అతను నా సహచరుడనీ మీకు
సహాయం చేసే విషయంలో నా తోటి పనివా
డనీ చెప్పండి. ఎవరైనా ఈ సహోదరుల
గురించి ప్రశ్నిస్తే, వాళ్లు సంఘాలకు అపొస్తలు
లనీ వాళ్లు క్రీస్తును మహిమపరుస్తున్నారనీ
చెప్పండి. **24** కాబట్టి ఈ సహోదరుల మీద
మీకున్న ప్రేమను రుజువు చేసుకోండి,[a] మేము
మీ గురించి ఎందుకు గొప్పగా చెప్పామో సంఘా
లకు చూపించండి.

**9** పవిత్రులకు చేసే సహాయం* గురించి[b]
నేను మీకు రాయాల్సిన అవసరం అంతగా
లేదు. **2** ఎందుకంటే, మీరు ఎంత ఇష్టపూర్వ
కంగా సహాయం చేస్తారో నాకు తెలుసు. దాని
గురించే నేను మాసిదోనియ వాళ్ల దగ్గర గొప్పగా
మాట్లాడుతున్నాను. అకయలోని సహోదరులు
ఒక సంవత్సరం నుండి సహాయం చేయడానికి
సిద్ధంగా ఉన్నారని నేను వాళ్లకు చెప్తున్నాను,
మీ ఉత్సాహం వాళ్లలో చాలామందిని పురి
కొల్పింది. **3** అయితే, ఈ విషయంలో మేము
మీ గురించి గొప్పగా చెప్పిన మాటలు వట్టి
మాటలు కాకూడదని, నేను వాళ్లకు చెప్పినట్టే
మీరు నిజంగా సిద్ధంగా ఉండాలని నేను సహోద
రుల్ని మీ దగ్గరికి పంపిస్తున్నాను. **4** ఒకవేళ
మాసిదోనియ సహోదరులు నాతో కలిసి అక్క
డికి వచ్చి మీరు సిద్ధంగా లేకపోవడం చూస్తే మీ
మీద నమ్మకం పెట్టుకున్నందుకు మేము సిగ్గుప
డాల్సి వస్తుంది, మీరు కూడా సిగ్గుపడాల్సి వస్తుం
దని వేరే చెప్పనక్కర్లేదు. **5** కాబట్టి సహోద
రులు కాస్త ముందుగానే మీ దగ్గరికి వచ్చి, మీరు
ఇస్తానని మాటిచ్చిన ఉదారమైన బహుమతిని
సేకరించేలా* వాళ్లను ప్రోత్సహించడం అవసర
మనిపించింది. అప్పుడు మీరు ఇచ్చే బహుమతి
ఉదారంగా ఇచ్చినట్టు అవుతుంది కానీ ఎవరి
బలవంతం మీదో ఇచ్చినట్టు అవ్వదు.

**8వ అధ్యా.**
a ద్వితీ 16:10, 17
సామె 3:27, 28
b నిర్గ 16:18
c 2కొ 12:18
d 1కొ 16:1
e సామె 3:4
1పే 2:12

**2వ వరుస**
a 1పే 1:22
1పే 2:17

**9వ అధ్యా.**
b రోమా 15:26
1కొ 16:1
2కొ 9:12

**8:21** *అనుబంధం A5 చూడండి.

**9:1** *అక్ష., "పరిచారం." **9:5** *లేదా "ముందే సిద్ధం చేసేలా."

**6** అయితే ఈ విషయంలో తక్కువ విత్తే
వాళ్లు తక్కువ పంట కోస్తారు, ఎక్కువ విత్తే
వాళ్లు ఎక్కువ పంట కోస్తారు.[a] **7** ప్రతీ ఒక్కరు
అయిష్టంగానో బలవంతంగానో కాకుండా తమ
మనసులో ఎంత ఇవ్వాలని తీర్మానించుకున్నారో
అంత ఇవ్వాలి.[b] ఎందుకంటే సంతోషంగా ఇచ్చే
వాళ్లంటే దేవునికి ఇష్టం.[c]

**8** పైగా, దేవుడు మీ మీద తన అపార
దయ అంతటినీ చూపించగలడు. దానివల్ల, మీకు
కావాల్సినవన్నీ ఎప్పుడూ ఉంటాయి, అలాగే
ప్రతీ మంచిపనికి అవసరమైనవన్నీ మీ దగ్గర
పుష్కలంగా ఉంటాయి.[d] **9** (ఎందుకంటే లేఖ
నాల్లో ఇలా రాసివుంది: "అతను విస్తారంగా*
పంచిపెట్టాడు, పేదవాళ్లకు ఇచ్చాడు. అతని నీతి
ఎప్పటికీ ఉంటుంది."[e] **10** విత్తేవాళ్లకు విత్త
నాల్ని, తినడానికి ఆహారాన్ని పుష్కలంగా ఇచ్చే
దేవుడే విత్తడానికి మీకు విత్తనాల్ని ఇస్తాడు,
అది కూడా పుష్కలంగా ఇస్తాడు; అలాగే మీరు
ఎక్కువ నీతి ఫలాలు ఫలించడానికి సహాయం
చేస్తాడు.) **11** మీరు అన్నిరకాల పద్ధతుల్లో
ఉదారంగా ఇవ్వగలిగేలా దేవుడు ప్రతీ విష
యంలో మిమ్మల్ని దీవిస్తున్నాడు, మీరిచ్చే బహు
మతిని మేము ఇతరులకు పంచడం వల్ల ప్రజలు
దేవునికి కృతజ్ఞతలు చెప్తారు; **12** ఎందుకంటే
ఈ సేవ వల్ల పవిత్రుల అవసరాలు చక్కగా తీర
డమే కాదు,[f] చాలామంది దేవునికి ఎన్నో
కృతజ్ఞతలు చెప్తారు కూడా. **13** మీరు ఎలాం
టివాళ్లో ఈ సేవ రుజువుచేస్తుంది కాబట్టి వాళ్లు
దేవుణ్ణి మహిమపరుస్తారు. ఎందుకంటే క్రీస్తు
గురించిన మంచివార్తకు సంబంధించి మీరు బహి
రంగంగా ప్రకటించే సందేశానికి మీరు లోబడి
ఉంటున్నారు; అంతేకాదు మీరు వాళ్లకు, అలాగే
అందరికీ ఉదారంగా విరాళాలు ఇస్తున్నారు.[g]
**14** మీ మీద ఉన్న దేవుని సాటిలేని అపార
దయను చూసి వాళ్లు మీ కోసం దేవుణ్ణి వేడు
కుంటున్నారు, మీ మీద తమ ప్రేమను* వ్యక్తం
చేస్తున్నారు.

**15** వర్ణించలేని దేవుని ఉచిత బహుమతిని
బట్టి ఆయనకు కృతజ్ఞతలు.

**9:9** *లేదా "ఉదారంగా." **9:14** *లేదా "అనురాగాన్ని."

**9వ అధ్యా.**
a సామె 11:24
సామె 19:17
సామె 22:9
ప్రస 11:1
లూకా 6:38
b ద్వితీ 15:7, 10
c నిర్గ 22:29
సామె 11:25
అపొ 20:35
హెబ్రీ 13:16
d సామె 28:27
మలా 3:10
ఫిలి 4:18, 19
e కీర్త 112:9
f రోమా 15:26, 27
2కొ 8:14
g మత్త 5:16
హెబ్రీ 13:16
యాకో 1:27
1యో 3:17

**2వ వరుస**

**10వ అధ్యా.**
a మత్త 11:29, 30
b 1కొ 2:3
c 2కొ 10:10
d మత్త 26:52
1తి 1:18, 19
e 2కొ 6:4, 7
f 1కొ 1:19, 20
1కొ 3:19, 20
2తి 2:24, 25
g 1తి 1:20
h హెబ్రీ 13:17

**10** పౌలు అనే నేను క్రీస్తులాంటి సౌమ్య
తతో, దయతో[a] మిమ్మల్ని వేడుకుం
టున్నాను. నేను మీ ముందు ఉన్నప్పుడు దీనంగా
కనిపిస్తానని,[b] మీ ముందు లేనప్పుడు ఉత్తరాల్లో
ముక్కుసూటిగా మాట్లాడతానని మీలో కొందరు
అంటున్నారు.[c] **2** నేను మీ దగ్గరికి వచ్చి మీతో
ఉన్నప్పుడు వాళ్ల విషయంలో ధైర్యంగా, గట్టి
చర్యలు తీసుకునే పరిస్థితి రాకుండా చూసు
కోమని మిమ్మల్ని బ్రతిమాలుతున్నాను. ఎందు
కంటే, మేము ఈ లోక ఆలోచన ప్రకారం
ప్రవర్తిస్తున్నామని వాళ్లు అనుకుంటున్నారు.
**3** మేము ఈ లోకంలో జీవిస్తున్నా, లోకంలోని
ప్రజలు చేసేలాంటి యుద్ధం చేయట్లేదు. **4** మా
యుద్ధ ఆయుధాలు లోకంలోని ప్రజలు వాడేవి
కాదు,[d] అవి దేవుడు ఇచ్చినవి,[e] బలమైన
కోటల్ని కూడా కూలగొట్టేంత శక్తివంతమైనవి.
**5** ఎందుకంటే మేము దేవుని జ్ఞానానికి వ్యతిరే
కంగా ఉన్న తర్కాల్ని, ప్రతీ ఆటంకాన్ని తిప్పికొ
డుతున్నాం;[f] ప్రతీ ఆలోచనను బంధించి, క్రీస్తుకు
లోబడేలా చేస్తున్నాం; **6** మీరు సంపూర్ణ
విధేయత చూపిస్తున్నారని నిరూపించుకున్న
తర్వాత, ఇంకా అవిధేయత చూపించేవాళ్లు ఎవ
రైనా ఉంటే, వాళ్లకు శిక్ష విధించడానికి మేము
సిద్ధంగా ఉన్నాం.[g]

**7** మీరు పైకి కనిపించే దాన్ని బట్టే విషయాల్ని
అంచనా వేస్తారు. ఎవరైనా తాను క్రీస్తు అను
చరుణ్ణని బలంగా నమ్ముతుంటే, అతను ఈ
విషయం గురించి ఇంకొకసారి ఆలోచించాలి:
అతనిలాగే మేము కూడా క్రీస్తు అనుచరులం.
**8** ప్రభువు మాకు ఇచ్చిన అధికారం గురించి
నేను కాస్త ఎక్కువ గొప్పలు చెప్పుకున్నా, నేను
సిగ్గుపడాల్సిన పరిస్థితి రాదు. మిమ్మల్ని పడ
గొట్టడానికి కాదుగానీ[h] బలపర్చడానికే ఆ
అధికారం ఇవ్వబడింది. **9** నా ఉత్తరాలతో
మిమ్మల్ని భయపెట్టడానికి ప్రయత్నిస్తున్నాననే
అభిప్రాయం మీకు కలగకూడదని ఆ మాట
చెప్పాను. **10** కొంతమంది, "అతని ఉత్తరాలు
చాలా గంభీరంగా, శక్తివంతంగా ఉంటాయి; కానీ
అతను మన ముందు ఉన్నప్పుడు మామూలుగా*

**10:10** *లేదా "బలహీనంగా."

కనిపిస్తాడు, అతని మాటల్లో వినడానికి ఏమీ
ఉండదు” అని అంటున్నారు. **11** అలాంటి
వాళ్లు ఈ విషయాన్ని గ్రహించాలి, మేము మీ
ముందు లేనప్పుడు ఉత్తరాల్లో ఏదైతే చెప్తామో,
దాన్ని మీ దగ్గర ఉన్నప్పుడు చేతల్లో కూడా
చూపిస్తాం.[a] **12** తమను తాము సిఫారసు
చేసుకునేవాళ్లతో సమానంగా ఉండడానికి గానీ
వాళ్లతో పోల్చుకోవడానికి గానీ మేము సాహ
సించం.[b] వాళ్లు తమ సొంత ప్రమాణాల ప్రకారం
తమను తాము అంచనా వేసుకుంటూ, వాళ్లలో
వాళ్లే పోల్చుకుంటూ తమకు అవగాహన లేదని
చూపించుకుంటున్నారు.[c]

**13** అయితే, దేవుడు మాకు నియమించిన
పరిధుల్ని దాటి మేము గొప్పలు చెప్పుకోం కానీ,
దేవుడు మాకు కొలిచి ఇచ్చిన ప్రాంతపు పరి
ధిలోనే గొప్పలు చెప్పుకుంటాం. మీరు కూడా
ఆ పరిధి లోపలే ఉన్నారు.[d] **14** మీరేదో
మా పరిధిలో లేనట్టు, మేము మా పరిధి దాటి
మీ దగ్గరికి రాలేదు. నిజానికి మీ దాకా
వచ్చి, క్రీస్తు గురించిన మంచివార్తను మొట్టమొ
దట మీకు ప్రకటించింది మేమే.[e] **15** అవును,
మేము మాకు నియమించబడిన పరిధులు దాటి
ఇంకెవరో పడ్డ కష్టం గురించి గొప్పలు చెప్పు
కోవట్లేదు; కానీ మీ విశ్వాసం పెరుగుతుండగా,
మేము చేసిన పని కూడా మా ప్రాంతపు పరి
ధిలో వృద్ధి చెందుతూ ఉంటుందని ఆశిస్తున్నాం.
అప్పుడు మేము ఇంకా ఎక్కువ పని చేయ
గలుగుతాం, **16** మిమ్మల్ని దాటి వేరే దేశాల
వాళ్లకు మంచివార్త ప్రకటించగలుగుతాం. దాని
వల్ల, వేరేవాళ్ల ప్రాంతంలో అప్పటికే జరిగిన
దాని గురించి మేము గొప్పలు చెప్పుకునే
పరిస్థితి రాదు. **17** “అయితే గొప్పలు చెప్పు
కునేవాడు, యెహోవాను* బట్టే గొప్పలు చెప్పు
కోవాలి.”[f] **18** తనను తాను సిఫారసు చేసు
కునే వ్యక్తిని యెహోవా* ఆమోదించడు[g]
కానీ, తాను సిఫారసు చేసే వ్యక్తినే ఆయన
ఆమోదిస్తాడు.[h]

**11** నేను కాస్త అవివేకిలా కనిపించినా,
మీరు నన్ను సహించాలని కోరు
కుంటున్నాను. నిజానికి ఇప్పటికే మీరు అలా
చేస్తున్నారు! **2** మీ మీద నాకున్న ఆసక్తి దేవు
నికున్న ఆసక్తి లాంటిది. ఎందుకంటే నేను మీకు
ఒక్క భర్తతో, అంటే క్రీస్తుతో పెళ్లి నిశ్చయం
చేశాను, మిమ్మల్ని పవిత్రమైన* కన్యగా
ఆయనకు అప్పగించాలని అనుకుంటున్నాను.[a]
**3** అయితే సర్పం కుయుక్తితో హవ్వను మోసం
చేసినట్టే,[b] మీ మనసులు కూడా ఏదోవిధంగా
కలుషితమైపోతాయేమో, క్రీస్తుకు చెందాల్సిన
నిజాయితీని, పవిత్రతను* మీరు పోగొట్టు
కుంటారేమో[c] అని నేను భయపడుతున్నాను.
**4** ఎందుకంటే ఎవరైనా వచ్చి, మేము ప్రకటించిన
యేసును కాకుండా ఇంకో యేసును ప్రకటించినా,
ఇప్పుడు మీ మనసుల్ని ప్రభావితం చేస్తున్న ఆలో
చనా విధానాన్ని* కాకుండా వేరే ఆలోచనా విధా
నాన్ని ప్రవేశపెట్టినా, మీరు స్వీకరించిన మంచి
వార్తను కాకుండా ఇంకో మంచివార్తను
ప్రకటించినా[d] మీరు వెంటనే అతని మాటల్ని
ఒప్పుకుంటారు. **5** నేను అతిశ్రేష్ఠులైన మీ అపో
స్తలుల కన్నా ఏ విషయంలోనూ తక్కువవాణ్ణి
కానని అనుకుంటున్నాను.[e] **6** మాట్లాడే విష
యంలో నాకు అంతగా నైపుణ్యం లేకపోయినా,[f]
జ్ఞానం విషయంలో మాత్రం అస్సలు అలా కాదు;
నిజానికి ఆ జ్ఞానాన్ని మేము ప్రతీ విషయంలో,
ప్రతీ విధంగా మీకు స్పష్టం చేశాం.

**7** దేవుని మంచివార్తను మీకు ఉచితంగా
ప్రకటిస్తూ,[g] మీకు ఘనత రావడం కోసం నన్ను
నేను తగ్గించుకుని పాపం చేశానా? **8** మీకు
పరిచారం చేయడం కోసం నేను వేరే
సంఘాల దగ్గర సహాయం తీసుకొని ఒకవి
ధంగా వాళ్లను దోచుకున్నాను.[h] **9** అయినా
సరే, నేను మీ దగ్గర ఉన్న సమయంలో
నాకు కొన్ని అవసరమైనప్పుడు నేను ఎవ్వరికీ
భారంగా తయారవ్వలేదు. ఎందుకంటే మాసిదో
నియ నుండి వచ్చిన సహోదరులు నాకు అవసర
మైన వాటిని సమృద్ధిగా ఇచ్చారు.[i] అవును,
నేను మీకు ఏ విధంగానూ భారంగా ఉండకుండా
జాగ్రత్తపడ్డాను, ముందుముందు కూడా అలాగే
ఉంటాను.[j] **10** నేను క్రీస్తు శిష్యునిగా ఉన్నంత

**10:17, 18** *అనుబంధం A5 చూడండి.

**11:2** *లేదా “స్వచ్ఛమైన.” **11:3** *లేదా “స్వచ్ఛతను.” **11:4** *పదకోశంలో “రూ-ఆహ్; న్యూమా” చూడండి.

**10వ అధ్యా.**
a 2కొ 13:2
b 2కొ 5:12
c సామె 26:12, గల 6:3
d అపొ 9:15, గల 2:8
e 1కొ 3:10, 1కొ 4:15
f యిర్మీ 9:24, 1కొ 1:31
g లూకా 18:10-14
h 1కొ 4:5, 2తి 2:15

**2వ వరుస**

**11వ అధ్యా.**
a మార్కు 2:19, ఎఫె 5:23, ప్రక 21:2, 9
b ఆది 3:4, 5, యోహా 8:44
c 1తి 6:3-5, హెబ్రీ 13:9, 2పే 3:17
d గల 1:7, 8
e 2కొ 11:23
f 2కొ 10:10
g అపొ 18:3, 1కొ 9:18
h ఫిలి 4:10
i ఫిలి 4:15, 16
j 1థె 2:9

కాలం అకయ ప్రాంతాల్లో ఇలా గొప్పలు చెప్పుకో
వడం ఆపను.[a] 11 నేను మీకు భారంగా
లేనిది ఎందుకు? మీ మీద ప్రేమ లేకనా? నేను
మిమ్మల్ని ప్రేమిస్తున్నానని దేవుడికి తెలుసు.

12 నేను ఇప్పుడు చేస్తున్నది ఇకముందు
కూడా చేస్తాను.[b] అప్పుడు, తమ హోదా గురించి
గొప్పలు చెప్పుకుంటూ మాతో సమానంగా
ఉండాలని ప్రయత్నించేవాళ్లకు గొప్పలు చెప్పు
కునే అవకాశమే లేకుండా చేయగలుగుతాను.
13 అలాంటివాళ్లు దొంగ అపొస్తలులు, మోస
గాళ్లు, వాళ్లు క్రీస్తు అపొస్తలుల్లా వేషం వేసు
కుంటున్నారు.[c] 14 ఇందులో ఆశ్చర్యం లేదు,
ఎందుకంటే స్వయంగా సాతాను కూడా
వెలుగు దూత వేషం వేసుకుంటూ ఉంటాడు.[d]
15 కాబట్టి అతని పరిచారకులు నీతి పరిచా
రకుల వేషం వేసుకుంటూ ఉండడం వింతేమీ
కాదు. వాళ్ల అంతం వాళ్ల పనులకు తగ్గట్టే
ఉంటుంది.[e]

16 నేను మళ్లీ చెప్తున్నాను: నేను అవి
వేకినని ఎవ్వరూ అనుకోకూడదు. ఒకవేళ మీరు
అలా అనుకున్నా, అవివేకిగానే నన్ను స్వీకరిం
చండి. అప్పుడు నేను కూడా కాస్త గొప్పలు చెప్పు
కోగలుగుతాను. 17 నేను ఇప్పుడు ప్రభువు
ఆదర్శాన్ని పాటిస్తున్న వ్యక్తిలా కాకుండా ఆత్మ
విశ్వాసంతో గొప్పలు చెప్పుకునే అవివేకిలా
మాట్లాడుతున్నాను. 18 చాలామంది, లోక
సంబంధమైన వాటి గురించి* గొప్పలు చెప్పు
కుంటున్నారు కాబట్టి నేను కూడా అలాగే
గొప్పలు చెప్పుకుంటాను. 19 మీరు “వివే
కులు” కాబట్టి అవివేకుల్ని సంతోషంగా
సహిస్తున్నారు. 20 నిజానికి, మిమ్మల్ని బాని
సలుగా చేసుకునేవాళ్లను, మీ ఆస్తిపాస్తుల్ని
మింగేసేవాళ్లను, మీకున్న వాటిని లాక్కునే
వాళ్లను, మీ మీద పెత్తనం చెలాయించేవాళ్లను,
మిమ్మల్ని ముఖం మీద కొట్టేవాళ్లను మీరు
సహిస్తున్నారు.

21 ఇలా మాట్లాడడం మాకే అవమానం.
ఎందుకంటే కొందరి దృష్టికి మేము బలహీనంగా
ప్రవర్తించినట్టు అనిపించవచ్చు.

కానీ ఇతరులు ధైర్యంగా ప్రవర్తిస్తే నేను కూడా

**11వ అధ్యా.**
a 1కొ 9:14, 15
b 1కొ 9:11, 12
c రోమా 16:17, 18; 2పే 2:1
d గల 1:8; 2థె 2:9
e మత్త 16:27; ఫిలి 3:18, 19; 2తి 4:14

**2వ వరుస**
a అపొ 22:3
b రోమా 11:1; ఫిలి 3:4, 5
c రోమా 11:13; 1కొ 15:10
d అపొ 16:23, 24
e అపొ 9:15, 16; 2కొ 6:4, 5; 1పే 2:20, 21
f ద్వితీ 25:3
g అపొ 16:22
h అపొ 14:19
i అపొ 27:41
j అపొ 20:3; అపొ 23:10
k అపొ 14:5, 6
l అపొ 13:50
m అపొ 20:31
n 1కొ 4:11
o 2కొ 6:4, 5
p 2కొ 2:4; కొలొ 2:1

ధైర్యంగా ప్రవర్తిస్తాను,* నేను అవివేకిలా కని
పించినా సరే అలా చేస్తాను. 22 వాళ్లు హెబ్రీ
యులా? నేనూ హెబ్రీయుణ్ణే.[a] వాళ్లు ఇశ్రా
యేలీయులా? నేనూ ఇశ్రాయేలీయుణ్ణే. వాళ్లు
అబ్రాహాము సంతానమా?* నేను కూడా అబ్రా
హాము సంతానాన్నే.[b] 23 వాళ్లు క్రీస్తు పరిచార
కులా? పిచ్చివాడిలా అరుస్తూ చెప్తాను, నేను వాళ్ల
కన్నా అసాధారణ రీతిలో క్రీస్తు పరిచారకుణ్ణి:
వాళ్లకన్నా ఎక్కువ పని చేశాను,[c] ఎక్కువసార్లు
చెరసాలలో వేయబడ్డాను,[d] లెక్కలేనన్ని దెబ్బలు
తిన్నాను, ఎన్నోసార్లు ప్రాణాపాయ స్థితిలో
ఉన్నాను,[e] 24 ఐదుసార్లు యూదుల చేతుల్లో
ఒకటి తక్కువ 40 దెబ్బలు తిన్నాను.[f]
25 మూడుసార్లు నన్ను కర్రలతో కొట్టారు,[g]
ఒకసారి రాళ్లతో కొట్టారు,[h] మూడు సందర్భాల్లో
నేను ప్రయాణిస్తున్న ఓడ బద్దలైంది,[i] ఒక రాత్రీ
పగలూ సముద్రంలో గడిపాను, 26 ఎన్నో
ప్రయాణాలు చేశాను; నదుల్లో, దొంగల చేతుల్లో,
నా సొంత ప్రజల చేతుల్లో,[j] అన్యజనుల
చేతుల్లో,[k] నగరంలో,[l] ఎడారిలో,* సముద్రంలో,
కపట సహోదరుల చేతుల్లో ప్రమాదాలు
ఎదుర్కొన్నాను; 27 చెమటోడ్చి కష్టపడ్డాను,
ఎన్నోసార్లు నిద్రలేని రాత్రులు గడిపాను,[m] ఆక
లిదప్పులతో బాధపడ్డాను,[n] చాలాసార్లు
పస్తులున్నాను,[o] చలిలో ఉన్నాను, వేసుకోవ
డానికి బట్టలు లేకుండా గడిపాను.

28 ఇవేకాక, సంఘాలన్నిటి గురించిన చింత
కూడా ప్రతీరోజు నన్ను కలచివేస్తోంది.[p]
29 ఎవరైనా బలహీనంగా ఉంటే నేను బాధ
పడనా? ఎవరైనా విశ్వాసంలో తడబడితే నా
మనసు రగిలిపోదా?

30 నేను గొప్పలు చెప్పుకోవాల్సి వస్తే, నా
బలహీనతను చూపించే విషయాల గురించే
గొప్పలు చెప్పుకుంటాను. 31 నేను అబద్ధమా
డట్లేదని యేసు ప్రభువుకు తండ్రైన దేవు
నికి, అంటే నిరంతరం స్తుతించబడాల్సిన దేవునికి
తెలుసు. 32 దమస్కులో అరెత రాజు కింద
ఉన్న అధిపతి నన్ను పట్టుకోవాలని దమస్కు

**11:18** *అక్ష., “శరీర ప్రకారం.”

**11:21** *లేదా “గొప్పలు చెప్పుకోవడానికి సిగ్గుపడకపోతే, నేను కూడా సిగ్గుపడను.” **11:22** *అక్ష., “విత్తనమా?” **11:26** *పదకోశం చూడండి.

నగరానికి కాపలా పెట్టించాడు. 33 కానీ
సహోదరులు నన్ను ఒక గంపలో పెట్టి నగర
ప్రాకారానికి ఉన్న కిటికీలో నుండి కిందికి
దించారు,[a] అలా నేను అతనికి దొరకకుండా
తప్పించుకున్నాను.

**12** నేను గొప్పలు చెప్పుకోవాలి. నిజమే,
దానివల్ల ఏ ప్రయోజనం లేదు. అయి
నాసరే, ప్రభువు నుండి వచ్చిన దర్శనాల
గురించి,[b] సందేశాల గురించి[c] నేను చెప్తాను.
**2** క్రీస్తు శిష్యుడైన ఒక వ్యక్తి నాకు తెలుసు.
14 ఏళ్ల క్రితం, అతను మూడో పరలోకా
నికి తీసుకెళ్లబడ్డాడు. అతను శరీరంతో వెళ్లాడో,
శరీరం లేకుండా వెళ్లాడో నాకు తెలీదు, దేవు
నికి తెలుసు. **3** అవును, అలాంటి వ్యక్తి
నాకు తెలుసు. అతను శరీరంతో వెళ్లాడో,
శరీరం లేకుండా వెళ్లాడో నాకు తెలీదు, దేవు
నికి తెలుసు. **4** అతను పరదైసులోకి తీసు
కెళ్లబడి, మనుషులు పలకకూడని, మాట్లాడ
కూడని మాటలు విన్నాడు. **5** అలాంటి వ్యక్తి
గురించి నేను గొప్పలు చెప్తాను; కానీ నా విష
యానికొస్తే, నా బలహీనతల గురించి తప్ప వేరే
వాటి గురించి గొప్పలు చెప్పుకోను. **6** ఒక
వేళ నాకు గొప్పలు చెప్పుకోవాలని అనిపించినా
నేను అవివేకిలా ఉండను, ఎందుకంటే నేను
నిజమే చెప్తాను. కానీ, నేను గొప్పలు చెప్పుకోను.
ఎందుకంటే నాలో చూసినదాని కన్నా, నా దగ్గర
విన్నదాని కన్నా ఎవ్వరూ నాకు ఎక్కువ ఘన
తను ఇవ్వకూడదు. **7** కేవలం అలాంటి అసా
ధారణ సందేశాలు నాకు అందాయనే ఉద్దేశంతో
ఎవ్వరూ నాకు ఎక్కువ ఘనత ఇవ్వకూడదు.

నేను గర్వంతో ఉప్పొంగిపోకుండా ఉండడానికి
నా శరీరంలో ఒక ముల్లు ఉంది.[d] అది సాతాను
దూతలా పనిచేస్తూ, నేను ఉప్పొంగిపోకుండా
అదేపనిగా నన్ను బాధిస్తోంది. **8** దాన్ని నాలో
నుండి తీసేయమని నేను మూడుసార్లు ప్రభు
వును బ్రతిమాలాను. **9** కానీ ఆయన నాతో
ఇలా అన్నాడు: "నా అపారదయ నీకు చాలు.
ఎందుకంటే నువ్వు బలహీనంగా ఉన్నప్పుడే నా
శక్తి ఇంకా బలంగా పనిచేస్తుంది."*[e] కాబట్టి
క్రీస్తు శక్తి నా మీద డేరాలా నిలిచివుండేలా,
నా బలహీనతల గురించి నేను ఇంకా సంతో
షంగా గొప్పలు చెప్పుకుంటాను. **10** అందుకే
నేను క్రీస్తును బట్టి, నా బలహీనతల విష
యంలో, ఇతరులు నన్ను ఎగతాళి చేసినప్పుడు,
నేను అవసరంలో ఉన్నప్పుడు, నాకు హింసలూ
కష్టాలూ ఎదురైనప్పుడు సంతోషిస్తాను. ఎందు
కంటే, నేను ఎప్పుడు బలహీనుణ్ణో అప్పుడే బల
వంతుణ్ణి.[a]

**11** నేను అవివేకిలా మాట్లాడుతున్నాను. మీ
వల్లే నేను ఇలా మాట్లాడాల్సి వస్తోంది. ఒక
వేళ మీరు నన్ను సిఫారసు చేసివుంటే నేను
ఇలా మాట్లాడేవాణ్ణి కాదు. మీ దృష్టిలో నాకు
ఏమాత్రం విలువ లేకపోయినా, అతిశ్రేష్ఠులైన
మీ అపొస్తలుల కంటే నేను ఎందులోనూ తక్కువ
వాణ్ణి కాను.[b] **12** నిజానికి నేను సూచనలు,
అద్భుతాలు, శక్తివంతమైన కార్యాలు చేస్తూ[c]
ఎంతో సహనంతో నా అపొస్తలత్వానికి రుజు
వులు మీకు చూపించాను.[d] **13** నేను మీకు
భారంగా లేనన్న ఒక్క కారణం వల్లే కదా
మీరు మిగతా సంఘాల కన్నా తక్కువవాళ్లు
అయింది?[e] దయచేసి ఈ తప్పును మన్నించండి.

**14** ఇదిగో! నేను మీ దగ్గరికి రావడానికి సిద్ధ
పడడం ఇది మూడోసారి, నేను మీ దగ్గరికి
వచ్చినప్పుడు మీకు భారంగా ఉండను. ఎందు
కంటే నాకు కావాల్సింది మీ ఆస్తిపాస్తులు కాదు,[f]
మీరు. పిల్లలు[g] తల్లిదండ్రుల కోసం కూడబెట్టడం
కాదు, తల్లిదండ్రులే పిల్లల కోసం కూడబెట్టాలి.
**15** నా వంతుగా నేను నాకున్నవన్నీ సంతో
షంగా మీకోసం ఖర్చుపెడతాను, నా సర్వస్వం
ధారపోస్తాను.[h] నేను మిమ్మల్ని ఇంత ఎక్కు
వగా ప్రేమిస్తుంటే, మీరు నన్ను తక్కువగా
ప్రేమిస్తారా? **16** ఏదేమైనా, నేను మీ మీద
భారం మోపలేదు.[i] అయినాసరే మీరు, నేను
మిమ్మల్ని "మోసంచేసి," "మాయచేసి" బుట్టలో
వేసుకున్నానని అంటున్నారు. **17** నేను మీ దగ్గ
రికి పంపించినవాళ్లలో ఏ ఒక్కరి ద్వారానైనా
మిమ్మల్ని నా స్వార్థానికి వాడుకున్నానా? లేదు.
**18** మీ దగ్గరికి వెళ్లమని నేను తీతును బ్రతి
మాలాను, అతనితో ఒక సహోదరుణ్ణి పంపిం
చాను. తీతు కూడా మిమ్మల్ని ఏమాత్రం తన

---

**12:9** *లేదా "పరిపూర్ణం అవుతుంది."

**11వ అధ్యా.**
a అపొ 9:24, 25

**12వ అధ్యా.**
b అపొ 2:17
c అపొ 22:17, 18
d గల 4:13
e యెష 40:29

**2వ వరుస**
a ఫిలి 4:13
b 2కొ 11:23
c అపొ 14:3 అపొ 15:12 రోమా 15:18, 19
d 2కొ 6:4
e 1కొ 9:11, 12 2కొ 11:9
f అపొ 20:33
g 1కొ 4:14
h 2కొ 1:6 కొలొ 1:24 1థె 2:8 హెబ్రీ 13:17
i 2కొ 11:9

స్వార్థానికి వాడుకోలేదు.[a] మేము ఒకే స్ఫూర్తిని
చూపించాం, ఒకేవిధంగా ప్రవర్తించాం.
**19** ఇప్పటివరకు మమ్మల్ని మేము మీ
ముందు సమర్థించుకుంటున్నామని అనుకుం
టున్నారా? మేము క్రీస్తు శిష్యులుగా దేవుని
ముందు మాట్లాడుతున్నాం. ప్రియ సహోద
రులారా, మేము చేసేవన్నీ మిమ్మల్ని బలపర్చ
డానికే. **20** నేను మీ దగ్గరికి వచ్చినప్పుడు
మీరు నేను అనుకున్నట్టు ఉండరేమోనని, నేను
మీరు అనుకున్నట్టు ఉండనేమోనని భయపడు
తున్నాను. బదులుగా మీ మధ్య గొడవలు,
అసూయలు, కోపం వెళ్లగక్కడాలు, అభిప్రాయ
భేదాలు, వెనక మాట్లాడుకోవడాలు, గుసగు
సలు,* గర్వంతో ఉప్పొంగిపోవడాలు, అల్లర్లు
ఉంటాయేమో. **21** బహుశా నేను మళ్లీ అక్క
డికి వచ్చినప్పుడు నా దేవుడు మీ ముందు నన్ను
అవమానపరుస్తాడేమో. అంతకుముందు పాపపు
మార్గంలో నడిచి, ఇంకా తమ అపవిత్రత విష
యంలో, లైంగిక పాపం* విషయంలో, లెక్కలేని
తనం# విషయంలో పశ్చాత్తాపపడని చాలామంది
గురించి నేను ఏడ్వాల్సి వస్తుందేమో.

**13** నేను మీ దగ్గరికి రావడానికి సిద్ధప
డడం ఇది మూడోసారి. “ఇద్దరి లేదా
ముగ్గురి సాక్ష్యం ఆధారంగా* ప్రతీ విషయం నిర్ధా
రించబడాలి.”[b] **2** నేను ఇప్పుడు మీ దగ్గర
లేకపోయినా, నేను రెండోసారి మీ దగ్గరికి వచ్చి
మాట్లాడుతున్నానని అనుకోండి. గతంలో తప్పు
చేసినవాళ్లకు, అలాగే మిగతావాళ్లందరికీ నేను
ముందే ఇస్తున్న హెచ్చరిక ఏంటంటే, నేను మళ్లీ
అక్కడికి రావడం అంటూ జరిగితే వాళ్లను వది
లిపెట్టను. **3** ఎందుకంటే, క్రీస్తు నిజంగా నా
ద్వారా మాట్లాడుతున్నాడని అనడానికి మీరు
రుజువు అడుగుతున్నారు. ఆయన మీ విష
యంలో బలహీనంగా లేడు కానీ, మీ మధ్య శక్తివం
తంగా పనిచేస్తున్నాడు. **4** నిజానికి, ఆయన
బలహీనమైన స్థితిలో కొయ్య మీద మరణశిక్ష
పొందాడు, కానీ దేవుని శక్తి వల్ల ఇప్పుడు
జీవిస్తున్నాడు.[a] నిజమే, అప్పుడు ఆయన
ఉన్నట్టే మేము కూడా బలహీనమైన స్థితిలో
ఉన్నాం, కానీ మీ మీద పనిచేస్తున్న దేవుని శక్తి
వల్ల[b] ఆయనతో కలిసి జీవిస్తాం.[c]
**5** మీరు విశ్వాసంలో ఉన్నారో లేదో పరీక్షిం
చుకుంటూ ఉండండి; మీరేమిటో రుజువు చేసు
కుంటూ ఉండండి.[d] యేసుక్రీస్తు మీతో ఐక్యంగా
ఉన్నాడనే విషయం మీరు గ్రహించట్లేదా? మీరు
దేవుని ఆమోదం కోల్పోతే మాత్రం యేసుక్రీస్తు
మీతో ఐక్యంగా ఉండడు. **6** మాకు దేవుని
ఆమోదం ఉందనే విషయం మీరు తెలుసు
కోవాలని నేను నిజంగా కోరుకుంటున్నాను.
**7** మీరు ఏ తప్పూ చేయకూడదని మేము
దేవునికి ప్రార్థిస్తున్నాం. మేము దేవుడు ఆమోదిం
చిన వ్యక్తులుగా కనిపించాలని కాదుగానీ, మాకు
దేవుని ఆమోదం లేనట్టు కనిపించినా, మీరు
మాత్రం సరైనది చేయాలన్నదే మా ఉద్దేశం.
**8** ఎందుకంటే మేము సత్యానికి వ్యతిరేకంగా
ఏమీ చేయలేం, సత్యం కోసమే అన్నీ చేయ
గలం. **9** మేము బలహీనంగా ఉండి మీరు
శక్తిమంతులుగా ఉన్నప్పుడు మేము సంతో
షిస్తాం. మీరు అవసరమైన మార్పులు చేసు
కోవాలని మేము ప్రార్థిస్తున్నాం. **10** నేను మీ
దగ్గర ఉన్నప్పుడు, ప్రభువు నాకు ఇచ్చిన అధికా
రాన్ని కఠినంగా ఉపయోగించే పరిస్థితి రాకూడ
దని[e] నేను మీ దగ్గర లేని ఈ సమయంలో ఈ
విషయాలు రాస్తున్నాను. ప్రభువు నాకు ఆ అధి
కారం ఇచ్చింది బలపర్చడానికే కానీ కృంగదీయ
డానికి కాదు.
**11** చివరిగా సహోదరులారా, సంతోషిస్తూ
ఉండండి; అవసరమైన మార్పులు చేసుకుంటూ,
ఓదార్పు పొందుతూ,[f] ఒకేలా ఆలోచిస్తూ,[g]
శాంతిగా జీవిస్తూ ఉండండి;[h] అప్పుడు ప్రేమకు,
శాంతికి మూలమైన దేవుడు[i] మీకు తోడుంటాడు.
**12** పవిత్రమైన ముద్దు పెట్టుకొని ఒకరినొకరు
పలకరించుకోండి. **13** పవిత్రులందరూ మీకు
శుభాకాంక్షలు చెప్తున్నారు.
**14** ప్రభువైన యేసుక్రీస్తు అపారదయ, దేవుని
ప్రేమ, అలాగే సంఘంగా మీరు దేని నుండైతే
ప్రయోజనం పొందుతున్నారో ఆ పవిత్రశక్తి మీ
అందరికీ తోడుండాలి.

**12వ అధ్యా.**
*a* 2కొ 8:6

**13వ అధ్యా.**
*b* ద్వితీ 19:15; మత్త 18:16

**2వ వరుస**
*a* రోమా 6:4; 1పే 3:18
*b* 1కొ 6:14
*c* 2తి 2:11, 12
*d* 1కొ 11:28; గల 6:4
*e* 1కొ 4:21
*f* 2కొ 1:3, 4
*g* ఫిలి 2:2
*h* 1థె 5:13; యాకో 3:17; 1పే 3:11; 2పే 3:14
*i* 1కొ 14:33

---
**12:20** *లేదా “పుకార్లు.” **12:21** *గ్రీకులో పోర్నియా. పదకోశం చూడండి. #లేదా “సిగ్గులేని ప్రవర్తన.” గ్రీకులో అసెల్జీయ. పదకోశం చూడండి. **13:1** *అక్ష., “నోట.”

# గలతీయులకు

## రాసిన ఉత్తరం

విషయసూచిక


1 శుభాకాంక్షలు (1-5)
ఇంకే మంచివార్త లేదు (6-9)
పౌలు ప్రకటించిన మంచివార్త దేవుని నుండి వచ్చింది (10-12)
పౌలు మారడం, అతని తొలి పరిచర్య (13-24)

2 పౌలు యెరూషలేములో అపొస్తలుల్ని కలవడం (1-10)
పౌలు పేతురును (కేఫాను) సరిదిద్దడం (11-14)
విశ్వాసం వల్లే నీతిమంతులుగా తీర్పు పొందుతారు (15-21)

3 ధర్మశాస్త్రాన్ని పాటించడానికి, విశ్వసించడానికి మధ్య తేడా (1-14)
నీతిమంతులు విశ్వాసం వల్ల జీవిస్తారు (11)
అబ్రాహాముకు చేసిన వాగ్దానం ధర్మశాస్త్రం ద్వారా చేసింది కాదు (15-18)
అబ్రాహాము సంతానం, క్రీస్తు (16)
ధర్మశాస్త్రం పుట్టుక, దాని ఉద్దేశం (19-25)
విశ్వాసం ద్వారా దేవుని పిల్లలు (26-29)
అబ్రాహాము సంతానం, క్రీస్తుకు చెందిన వాళ్లు (29)

4 ఇక దాసులు కాదు, కుమారులు (1-7)
గలతీయుల మీద పౌలుకున్న శ్రద్ధ (8-20)
హాగరు, శారా: రెండు ఒప్పందాలు (21-31)
పైనున్న యెరూషలేము స్వతంత్రంగా ఉంది, ఆమె మన తల్లి (26)

5 క్రైస్తవ స్వాతంత్ర్యం (1-15)
పవిత్రశక్తి నిర్దేశం ప్రకారం నడుచుకోవడం (16-26)
శరీర కార్యాలు (19-21)
పవిత్రశక్తి మనుషుల్లో పుట్టించే లక్షణాలు (22, 23)

6 ఒకరి భారాలు ఒకరు మోయండి (1-10)
ఏమి విత్తుతామో అదే పంట కోస్తాం (7, 8)
సున్నతికి విలువలేదు (11-16)
కొత్త సృష్టి (15)
ముగింపు మాటలు (17, 18)


**1** మనుషుల నుండో, ఒక మనిషి ద్వారానో
కాకుండా యేసుక్రీస్తు ద్వారా,[a] మృతుల్లో
నుండి ఆయన్ని బ్రతికించిన తండ్రైన దేవుని
ద్వారా[b] అపొస్తలునిగా నియమించబడిన పౌలు
అనే నేను, **2** నాతో ఉన్న సహోదరులందరూ
గలతీయలోని సంఘాలకు రాస్తున్న ఉత్తరం:
**3** మన తండ్రైన దేవుడు, అలాగే ప్రభు
వైన యేసుక్రీస్తు మీకు అపారదయను,
శాంతిని అనుగ్రహించాలి. **4** మన తండ్రైన
దేవుని ఇష్టప్రకారం[c] మనల్ని ఈ దుష్ట
వ్యవస్థ*[d] నుండి కాపాడడానికి యేసుక్రీస్తు మన
పాపాల కోసం తనను తాను అర్పించుకున్నాడు.[a]
**5** దేవునికి యుగయుగాలు మహిమ కలగాలి.
ఆమేన్.
**6** క్రీస్తు అపారదయతో మిమ్మల్ని పిలిచిన
దేవుణ్ణి మీరు ఇంత త్వరగా వదిలేసి వేరే మంచి
వార్త వైపు తిరగడం[b] చూస్తుంటే నాకు చాలా
ఆశ్చర్యంగా ఉంది. **7** అంటే, వేరే మంచివార్త
ఉందని కాదు; బదులుగా క్రీస్తు గురించిన మంచి
వార్తను తప్పుగా చిత్రీకరిస్తూ మిమ్మల్ని పక్క
దారి పట్టించాలని అనుకుంటున్నవాళ్లు కొందరు
ఉన్నారు.[c] **8** అయితే, మేము గానీ పరలోకం
నుండి వచ్చిన ఒక దేవదూత గానీ, మేము

**1వ అధ్యా.**
*a* అపొ 9:15
అపొ 26:15, 16
*b* అపొ 22:14, 15
*c* 1తి 2:3, 4
*d* యోహా 15:19

**2వ వరుస**
*a* 1యో 2:1, 2
*b* 2కొ 11:3, 4
గల 5:7
*c* గల 5:10

1:4 *లేదా “దుష్ట యుగం.” పదకోశం చూడండి.

మీకు ప్రకటించిన మంచివార్తకు భిన్నమైన
దాన్ని మంచివార్తలా మీకు ప్రకటిస్తే, అతను
శాపగ్రస్తుడు. **9** నేను ముందు చెప్పాను,
ఇప్పుడు మళ్లీ చెప్తున్నాను: మీరు అంగీకరిం
చిన మంచివార్తకు భిన్నమైన దాన్ని మంచివార్తలా
ప్రకటించేవాళ్లు ఎవరైనాసరే, వాళ్లు శాపగ్రస్తులు.

**10** నిజానికి, ఇప్పుడు నేను మనుషుల్ని
మెప్పించడానికి ప్రయత్నిస్తున్నానా, దేవుణ్ణి
మెప్పించడానికి ప్రయత్నిస్తున్నానా? లేదా నేను
మనుషుల్ని సంతోషపెట్టడానికి ప్రయత్నిస్తు
న్నానా? నేనింకా మనుషుల్నే సంతోషపెడుతుంటే
గనుక క్రీస్తు దాసుణ్ణి కాను. **11** సహోద
రులారా, మీరు ఒక విషయం తెలుసుకోవాలని
కోరుకుంటున్నాను. అదేమిటంటే, నేను మీకు ప్రక
టించిన మంచివార్త మనుషుల నుండి వచ్చింది
కాదు;[a] **12** ఎందుకంటే, నేను దాన్ని మను
షుల నుండి పొందలేదు, మనుషులు దాన్ని నాకు
బోధించలేదు, బదులుగా యేసుక్రీస్తే స్వయంగా
దాన్ని నాకు బయల్పర్చాడు.

**13** నేను అంతకుముందు యూదా మతంలో
ఉన్నప్పుడు[b] ఎలా ఉండేవాడినో మీరు విన్నారు.
అప్పట్లో నేను దేవుని సంఘాన్ని తీవ్రంగా
హింసిస్తూ నాశనం చేస్తూ వచ్చాను;[c] **14** నా
పూర్వీకుల సంప్రదాయాల పట్ల నేను ఎంతో
ఉత్సాహం చూపించేవాణ్ణి.[d] అందువల్ల యూదా
మతాన్ని అనుసరించే విషయంలో నా వయసు
ఉన్న చాలామంది యూదుల కన్నా నేను ఎంతో
ముందుండేవాణ్ణి. **15** కానీ తల్లి గర్భం నుండి
నన్ను బయటికి తెచ్చి, తన అపారదయతో నన్ను
పిలిచిన దేవుడు[e] **16** నేను తన కుమారుని
గురించిన మంచివార్తను అన్యజనులకు ప్రకటిం
చేలా[f] నా ద్వారా ఆయన్ని బయల్పర్చడం మంచి
దని అనుకున్నప్పుడు, నేను వెంటనే ఏ
మనిషినీ సంప్రదించలేదు; **17** లేదా నాకంటే
ముందు అపొస్తలులైన వాళ్లను కలవడానికి
యెరూషలేముకు వెళ్లలేదు; బదులుగా నేను
అరేబియాకు వెళ్లాను, తర్వాత దమస్కుకు[g] తిరి
గొచ్చాను.

**18** మూడు సంవత్సరాల తర్వాత, నేను
కేఫాను*[h] కలవడానికి యెరూషలేముకు
వెళ్లి[a] 15 రోజులు అతని దగ్గర ఉన్నాను.
**19** ప్రభువు తమ్ముడైన యాకోబును[b] తప్ప
మిగతా అపొస్తలుల్లో ఎవ్వర్నీ నేను చూడ
లేదు. **20** నేను మీకు రాస్తున్న సంగతులు
అబద్ధాలు కావని దేవుని ముందు మీకు హామీ
ఇస్తున్నాను.

**21** తర్వాత నేను సిరియా, కిలికియ ప్రాంతా
లకు వెళ్లాను.[c] **22** అయితే అప్పటికి, యూద
యలో ఉన్న క్రీస్తు సంఘాలు నన్ను చూడలేదు.
**23** కానీ వాళ్లు ఆ నోటా ఈ నోటా ఈ మాట
వినేవాళ్లు: “గతంలో మనల్ని హింసించిన వ్యక్తి,[d]
తాను ఏ విశ్వాసాన్నైతే నాశనం చేస్తూ వచ్చాడో[e]
ఇప్పుడు అదే విశ్వాసం గురించిన మంచి
వార్తను ప్రకటిస్తున్నాడు.” **24** అలా వాళ్లు నా
కారణంగా దేవుణ్ణి మహిమపర్చడం మొదలు
పెట్టారు.

**2** మళ్లీ 14 సంవత్సరాల తర్వాత నేను తీతును
వెంటబెట్టుకుని బర్నబాతో[f] పాటు యెరూ
షలేముకు వెళ్లాను.[g] **2** అలా వెళ్లాలని నాకు
బయల్పర్చబడింది కాబట్టే వెళ్లాను. అక్కడ నేను
గౌరవనీయులుగా ఎంచబడిన సహోదరుల్ని
కలిసి, నేను అన్యజనుల మధ్య ప్రకటిస్తున్న
మంచివార్త గురించి వివరించాను. నేను ఇప్పటి
వరకు చేసిన, లేదా చేస్తూ ఉన్న పరిచర్య వృథా
కాలేదని నిర్ధారించుకోవడానికి ఆ విషయాలు
వాళ్లకు ఏకాంతంగా వివరించాను. **3** నాతో
వచ్చిన తీతు[h] గ్రీకువాడే అయినా, సున్నతి చేయిం
చుకోమని అతన్ని కూడా ఎవ్వరూ బలవంతపెట్ట
లేదు.[i] **4** కానీ సంఘంలోకి రహస్యంగా ప్రవే
శించిన కపట సహోదరుల[j] వల్ల ఆ విషయం
చర్చకు వచ్చింది. క్రీస్తుయేసు శిష్యులుగా మన
కున్న స్వేచ్ఛను పాడుచేసి,[k] మనల్ని పూర్తిగా
బానిసలుగా చేసుకోవడానికి వాళ్లు దొంగచా
టుగా చొరబడ్డారు;[l] **5** అయితే సత్యం గురిం
చిన మంచివార్త ఎప్పుడూ మీలో ఉండాలని మేము
వాళ్ల మాట వినలేదు, ఒక్క క్షణం కూడా వాళ్లకు
లొంగిపోలేదు.[m]

**6** గౌరవనీయులుగా ఎంచబడే సహోదరుల[n]
విషయానికొస్తే, వాళ్లు నాకు కొత్తవేమీ నేర్పించ
లేదు. వాళ్లు ఎంతటివాళ్లయినా నాకు ఫర్వాలేదు,
ఎందుకంటే దేవుడు మనిషి హోదాను చూడడు.

**1వ అధ్యా.**
- a 1థె 2:13
- b అపొ 23:6
- c అపొ 8:3, అపొ 9:1, 2, అపొ 22:4, అపొ 26:9-11
- d అపొ 22:3, ఫిలి 3:4-6
- e 1కొ 15:10
- f అపొ 9:15, రోమా 11:13
- g అపొ 9:19
- h యోహా 1:42, 1కొ 15:5

**2వ వరుస**
- a అపొ 9:26
- b మత్త 13:55, అపొ 12:17
- c అపొ 9:29, 30
- d గల 1:13
- e అపొ 8:3

**2వ అధ్యా.**
- f అపొ 9:27
- g అపొ 15:1, 2
- h 2కొ 2:13
- i అపొ 16:3
- j అపొ 15:1, 24
- k 2కొ 3:17, గల 5:1
- l గల 4:9
- m గల 2:14
- n గల 2:9

**1:18** *పేతురు అని కూడా పిలవబడ్డాడు.

**7** అయితే, సున్నతి పొందినవాళ్లకు మంచివార్త
ప్రకటించే పని పేతురుకు అప్పగించబడినట్టే,
సున్నతి పొందనివాళ్లకు మంచివార్త ప్రకటించే
పని నాకు అప్పగించబడిందని[a] ఆ సహోదరులు
గుర్తించారు. **8** ఎందుకంటే, సున్నతి పొందిన
వాళ్లకు అపొస్తలునిగా పనిచేసే సామర్థ్యాన్ని
పేతురుకు ఇచ్చిన దేవుడే అన్యజనులకు అపొస్త
లునిగా పనిచేసే సామర్థ్యాన్ని నాకు ఇచ్చాడు.[b]
**9** ఆ సహోదరులు దేవుడు నాకు అనుగ్రహిం
చిన అపారదయను[c] గుర్తించినప్పుడు, సంఘా
నికి స్తంభాల్లా కనిపించే యాకోబు,[d] కేఫా,*
యోహానులు నాతో, బర్నబాతో[e] కరచాలనం
చేసి మేము అన్యజనుల దగ్గరికి, వాళ్లు సున్నతి
పొందినవాళ్ల దగ్గరికి వెళ్లడానికి అంగీకరించినట్టు
చూపించారు. **10** పేద సహోదరుల్ని మన
సులో ఉంచుకోమని మాత్రం మాకు చెప్పారు,
అలా చేయడానికి నేను కూడా మనస్ఫూర్తిగా
కృషిచేశాను.[f]

**11** అయితే, కేఫా*[g] అంతియొకయకు[h]
వచ్చినప్పుడు అతను చేసినదానిలో తప్పు
ఉండడంతో నేను అతన్ని ముఖాముఖిగా ఎది
రించాను. **12** ఎందుకంటే, యాకోబు[i] పంపిం
చినవాళ్లు వచ్చేవరకు అతను అన్యజనులతో
కలిసి భోంచేస్తూ ఉండేవాడు;[j] కానీ వాళ్లు వచ్చి
నప్పుడు, సున్నతి పొందినవాళ్లకు భయపడి[k]
అన్యజనులతో కలిసి భోంచేయడం మానేసి, అన్య
జనులకు దూరంగా ఉండడం మొదలుపెట్టాడు.
**13** మిగిలిన యూదులు కూడా అతనితోపాటు
నటించడం మొదలుపెట్టారు. వాళ్ల ప్రభావం
వల్ల చివరికి బర్నబా కూడా వాళ్లలాగే చేశాడు.
**14** అయితే వాళ్లు మంచివార్తకు సంబంధించిన
సత్యానికి తగ్గట్టు నడుచుకోవట్లేదని[l] నేను గమ
నించినప్పుడు, వాళ్లందరి ముందు కేఫాతో* ఇలా
అన్నాను: "నువ్వు యూదుడివై ఉండి యూదుల్లా
కాకుండా అన్యజనుల్లా నడుచుకుంటున్నావు,
అలాంటప్పుడు అన్యజనుల్ని యూదుల ఆచారం
ప్రకారం నడుచుకోమని ఎలా బలవంతపెడు
తున్నావు?"[m]

**15** మనం పుట్టుకతో యూదులం, అన్య
జనుల్లో నుండి వచ్చిన పాపులం కాదు.
**16** ధర్మశాస్త్రాన్ని పాటించడం వల్ల కాదుగానీ
యేసుక్రీస్తు మీద విశ్వాసం[a] ఉంచడం ద్వారానే
ఒక వ్యక్తి నీతిమంతునిగా తీర్పు పొందుతాడని
మనకు తెలుసు.[b] కాబట్టి మనం క్రీస్తుయేసు
మీద విశ్వాసం ఉంచాం, ధర్మశాస్త్రాన్ని పాటిం
చడం వల్ల కాకుండా క్రీస్తు మీద విశ్వాసం ఉంచడం
వల్ల నీతిమంతులుగా తీర్పు పొందాలని మనం
అనుకుంటున్నాం. ఎందుకంటే ధర్మశాస్త్రాన్ని
పాటించడం వల్ల ఎవ్వరూ నీతిమంతులుగా తీర్పు
పొందరు.[c] **17** క్రీస్తు ద్వారా నీతిమంతులుగా
తీర్పు పొందాలని ప్రయత్నిస్తున్న మనం పాపు
లుగా కూడా కనిపిస్తే, క్రీస్తు మనతో పాపం
చేయిస్తున్నట్టా? అలా ఎప్పటికీ జరగదు!
**18** నేను ఒకప్పుడు పడగొట్టిన వాటినే మళ్లీ
కడితే నేను దోషిని అవుతాను. **19** నేను ధర్మ
శాస్త్రం విషయంలో చనిపోయాను,[d] కానీ అలా
చనిపోవడం వల్ల దేవుని విషయంలో బ్రతికాను.
**20** నేను క్రీస్తుతోపాటు మేకులతో కొయ్యకు
దిగగొట్టబడ్డాను.[e] ఇక నుండి బ్రతికేది నేను
కాదు,[f] నాలో జీవిస్తున్న క్రీస్తే. నిజానికి నేను
ఇప్పుడు జీవించే జీవితం, నన్ను ప్రేమించి నా
కోసం తనను తాను అప్పగించుకున్న దేవుని
కుమారుని మీద విశ్వాసంతోనే జీవిస్తున్నాను.[g]
**21** నేను దేవుని అపారదయను[h] తిరస్కరిం
చను.* ఎందుకంటే ధర్మశాస్త్రం వల్లే ఒక
వ్యక్తి నీతిమంతుడైపోతే, క్రీస్తు అనవసరంగా చని
పోయినట్టే.[i]

**3** తెలివితక్కువ గలతీయులారా! మిమ్మల్ని
ఎవరు మోసం చేశారు?[j] యేసుక్రీస్తు మేకు
లతో కొయ్యకు దిగగొట్టబడడం గురించి మీకు
స్పష్టంగా వివరించబడింది కదా. **2** మిమ్మల్ని
ఒక విషయం అడగాలని* అనుకుంటున్నాను:
మీరు పవిత్రశక్తిని ఎలా పొందారు? ధర్మ
శాస్త్రాన్ని పాటించడం వల్లా, లేక మీరు విన్న
వాటిని విశ్వసించడం వల్లా?[k] **3** మీరు ఇంత
తెలివితక్కువవాళ్లా? మొదట్లో దేవుని పవిత్ర
శక్తికి అనుగుణంగా నడుచుకున్న మీరు, ఇప్పుడు
చివర్లో మనుషుల ఆలోచన ప్రకారం నడుచు
కోవాలని అనుకుంటున్నారా?[l] **4** మీరు ఇన్ని
బాధలు అనుభవించింది ఊరికేనా? నేను అలా

**2వ అధ్యా.**
a అపొ 22:21 రోమా 11:13 1తి 2:7
b అపొ 9:15
c ఎఫె 3:8
d అపొ 15:13
e అపొ 13:2 అపొ 15:25
f అపొ 11:29, 30 1కొ 16:1
g యోహా 1:42
h అపొ 11:25, 26 అపొ 15:35
i అపొ 12:17
j అపొ 10:26, 28 అపొ 11:2, 3
k అపొ 21:20, 21
l అపొ 10:34, 35
m అపొ 15:10 అపొ 15:28, 29

**2వ వరుస**
a రోమా 1:17 యాకో 2:23
b అపొ 13:39 రోమా 5:17 1కొ 6:11
c రోమా 3:20-22
d రోమా 7:9
e రోమా 6:6 గల 5:24
f 1పే 4:1, 2
g 2కొ 5:15
h యోహా 1:17
i హెబ్రీ 7:11

**3వ అధ్యా.**
j గల 5:7
k ఎఫె 1:13
l గల 4:9, 10

**2:9, 11, 14** *పేతురు అని కూడా పిలవబడ్డాడు.

**2:21** *లేదా "పక్కకు నెట్టేయను." **3:2** *అక్ష., "మీ నుండి నేర్చుకోవాలని."

అనుకోవట్లేదు. **5** మీకు పవిత్రశక్తినిచ్చి, మీ
మధ్య శక్తివంతమైన పనులు[a] చేస్తున్న ఆయన
అవన్నీ ఎందుకు చేస్తున్నాడు? మీరు ధర్మ
శాస్త్రాన్ని పాటిస్తున్నందుకా, లేక మీరు
విన్నవాటిని విశ్వసిస్తున్నందుకా? **6** అబ్రా
హాము కూడా “యెహోవా* మీద విశ్వాసం
ఉంచాడు, దానివల్ల దేవుడు అతన్ని నీతిమంతు
నిగా ఎంచాడు.”#[b]

**7** విశ్వాసం ఉన్నవాళ్లే అబ్రాహాము కుమారు
లని మీకు ఖచ్చితంగా తెలుసు.[c] **8** దేవుడు
అన్యజనుల్ని విశ్వాసం ద్వారా నీతిమంతు
లుగా తీర్పు తీరుస్తాడన్న సంగతిని లేఖనం
ముందే గ్రహించి, అబ్రాహాముకు ముందు
గానే ఈ మంచివార్తను ప్రకటించింది: “అన్ని
దేశాల ప్రజలు నీ ద్వారా దీవించబడతారు.”[d]
**9** కాబట్టి, విశ్వాసం ఉన్నవాళ్లు విశ్వాసంగల
అబ్రాహాముతో పాటు దీవించబడుతున్నారు.[e]

**10** ధర్మశాస్త్రం మీద మాత్రమే ఆధారపడే
వాళ్లందరూ శాపం కింద ఉన్నారు. ఎందు
కంటే లేఖనంలో ఇలా రాసివుంది: “ధర్మశాస్త్ర
గ్రంథంలో రాసివున్నవన్నీ పాటిస్తూ ఉండని ప్రతీ
వ్యక్తి శాపగ్రస్తుడు.”[f] **11** అంతేకాదు, ధర్మ
శాస్త్రం ఆధారంగా ఎవరూ దేవుని ముందు నీతి
మంతులుగా తీర్పు తీర్చబడరని స్పష్టమౌతోంది.
ఎందుకంటే, “నీతిమంతుడు విశ్వాసం వల్ల
జీవిస్తాడు” అని లేఖనాల్లో రాసివుంది.[g]
**12** అయితే ధర్మశాస్త్రం విశ్వాసం మీద ఆధార
పడిలేదు. బదులుగా, “వీటిని* పాటించేవాళ్లు
వీటి వల్ల జీవిస్తారు” అని రాసివుంది.[h]
**13** అంతేకాదు, “కొయ్యకు వేలాడదీయబడిన
ప్రతీ మనిషి శాపగ్రస్తుడు” అని కూడా రాసి
వుంది.[i] క్రీస్తు మనల్ని ధర్మశాస్త్ర శాపంనుండి విడి
పించాడు,[j] మన స్థానంలో ఆయన శాపగ్రస్తుడు
అయ్యాడు. అలా ఆయన మనల్ని కొన్నాడు.[k]
**14** అబ్రాహాముకు దేవుడు వాగ్దానం చేసిన దీవె
నలు క్రీస్తుయేసు ద్వారా అన్నిదేశాల ప్రజలకు
రావాలని,[l] మనం మన విశ్వాసం వల్ల దేవుడు
వాగ్దానం చేసిన పవిత్రశక్తిని పొందాలని[m] అలా
జరిగింది.

---

**3:6** *అనుబంధం A5 చూడండి. #లేదా “లెక్కించాడు.” **3:12** *అంటే, ధర్మశాస్త్రాన్ని.

**3వ అధ్యా.**

a 1కొ 12:8-10
b ఆది 15:6; యాకో 2:23
c రోమా 4:11, 12
d ఆది 12:3; ఆది 18:18
e రోమా 4:16, 17
f ద్వితీ 27:26; యాకో 2:10
g హబ 2:4; హెబ్రీ 10:38
h లేవీ 18:5; రోమా 10:5
i ద్వితీ 21:23; అపొ 5:30
j మత్త 26:27, 28; హెబ్రీ 9:15
k 1కొ 7:23
l ఎఫె 2:15, 16
m యోవే 2:28

**2వ వరుస**

a ఆది 12:1-3; ఆది 12:7; ఆది 13:14, 15; ఆది 17:7; ఆది 22:17, 18; ఆది 24:7
b మత్త 1:17
c నిర్గ 12:40, 41
d ఆది 22:17
e యోహా 1:29; రోమా 10:4
f రోమా 3:20
g అపొ 7:38, 53; హెబ్రీ 2:2
h నిర్గ 20:19; ద్వితీ 5:5; యోహా 1:17

**15** సహోదరులారా, మనందరికీ తెలిసిన ఒక
ఉదాహరణ* చెప్తాను: ఏదైనా ఒప్పందం#
ఒక్కసారి స్థిరపర్చబడిందంటే, చివరికి అది ఒక
మనిషి ద్వారా స్థిరపర్చబడినా సరే, ఎవరూ
దాన్ని రద్దు చేయలేరు, దానికి ఏమీ కలపలేరు.
**16** అబ్రాహాముకు, అతని సంతానానికి* వాగ్దా
నాలు చేయబడ్డాయి.[a] ఆ లేఖనం, చాలామంది
గురించి చెప్తున్నట్టు, “నీ వంశస్థులకు”# అని
అనట్లేదు, బదులుగా ఒక్కరి గురించే చెప్తున్నట్టు,
“నీ సంతానానికి”* అని అంటుంది, ఆ సంతానం
క్రీస్తు.[b] **17** నేను చెప్పేదేమిటంటే, దేవుడు
ముందుగా స్థిరపర్చిన ఒప్పందాన్ని, ఆ తర్వాత
430 సంవత్సరాలకు[c] ఉనికిలోకి వచ్చిన ధర్మ
శాస్త్రం రద్దు చేయలేదు, వాగ్దానాన్ని కొట్టివే
యలేదు. **18** దేవుడు ఇచ్చే వారసత్వం ధర్మ
శాస్త్రం మీద ఆధారపడి ఉంటే, ఇక అది వాగ్దానం
మీద ఆధారపడి ఉండదు; కానీ దేవుడు దయతో,
ఆ వారసత్వాన్ని వాగ్దానం ద్వారా అబ్రాహాముకు
ఇచ్చాడు.[d]

**19** మరైతే, ధర్మశాస్త్రం ఎందుకు? దేవుడు
ఎవరి గురించైతే* వాగ్దానం చేశాడో ఆ సంతానం#
వచ్చేవరకు,[e] మనుషుల పాపాల్ని వెల్లడిచేయ
డానికి ధర్మశాస్త్రం ఆ తర్వాత ఇవ్వబడింది.[f]
అది దేవదూతల ద్వారా[g] మధ్యవర్తి చేత[h] ఇవ్వ
బడింది. **20** అయితే రెండు పక్షాలు ఉంటేనే
మధ్యవర్తి అవసరం, కానీ వాగ్దానం చేసింది
దేవుడొక్కడే. **21** మరైతే ధర్మశాస్త్రం దేవుని
వాగ్దానాలకు విరుద్ధంగా ఉందా? ఎంతమాత్రం
లేదు! ఎందుకంటే, జీవాన్ని ఇవ్వగలిగే ధర్మ
శాస్త్రాన్ని ప్రజలు అందుకొని ఉంటే, వాళ్లు దాని
ద్వారానే నీతిమంతులుగా ఎంచబడి ఉండేవాళ్లు.
**22** అయితే లేఖనాలు ప్రతీ ఒక్కర్ని పాపం అధీ
నంలో ఉంచాయి. యేసుక్రీస్తును విశ్వసించడం
వల్ల వచ్చే వాగ్దానాన్ని,* విశ్వాసం చూపించేవాళ్లు
పొందాలని అలా జరిగింది.

**23** అయితే విశ్వాసం* రాకముందు మనం

---

**3:15** *లేదా “ఉపమానం.” #లేదా “నిబంధన.” **3:16** *అక్ష., “విత్తనానికి.” #అక్ష., “విత్తనాలకు.” **3:19** *అక్ష., “ఎవరికైతే.” #అక్ష., “విత్తనం.” **3:22** *లేదా “వచ్చే వాగ్దానం చేయబడిన ఆశీర్వాదాన్ని.” **3:23** *ఇది క్రైస్తవ విశ్వాసాన్ని సూచిస్తుందని స్పష్టమౌతోంది.

ధర్మశాస్త్రానికి అప్పగించబడి, దాని చేత సంరక్షించబడుతూ, వెల్లడికాబోయే విశ్వాసం కోసం ఎదురుచూస్తూ ఉన్నాం.[a] **24** కాబట్టి, మనం విశ్వాసం వల్ల నీతిమంతులుగా తీర్పు తీర్చబడేలా,[b] క్రీస్తు దగ్గరికి నడిపించడానికి ధర్మశాస్త్రం మనకు సంరక్షకునిగా* పనిచేసింది.[c] **25** కానీ ఇప్పుడు విశ్వాసం వచ్చేసింది,[d] కాబట్టి ఇక మనం సంరక్షకుని* కింద లేము.[e]

**26** నిజానికి, క్రీస్తుయేసు మీద ఉన్న విశ్వాసం ద్వారా మీరంతా దేవుని పిల్లలు.*[f] **27** ఎందుకంటే, బాప్తిస్మం తీసుకుని క్రీస్తుతో ఐక్యంగా ఉన్న మీరంతా క్రీస్తును* ధరించుకున్నారు.[g] **28** ఇందులో యూదులు-గ్రీకువాళ్లు,[h] దాసులు-స్వతంత్రులు,[i] స్త్రీలు-పురుషులు[j] అనే తేడా లేదు. ఎందుకంటే క్రీస్తుయేసు శిష్యులుగా మీరంతా ఒక్కటిగా ఉన్నారు.[k] **29** అంతేకాదు మీరు క్రీస్తుకు చెందినవాళ్లయితే, మీరు నిజంగా అబ్రాహాము సంతానం,*[l] అలాగే వాగ్దానం[m] విషయంలో వారసులు.[n]

**4** నేను చెప్పేదేమిటంటే, వారసుడు అన్నిటికీ యజమానే అయినా అతను పసివాడిగా ఉన్నంతకాలం అతనికీ దాసునికీ ఏ తేడా ఉండదు. **2** తన తండ్రి నిర్ణయించిన సమయం వచ్చేవరకు అతను సంరక్షకుల, గృహనిర్వాహకుల అధీనంలో ఉంటాడు. **3** అలాగే మనం కూడా పిల్లలుగా ఉన్నప్పుడు లోకంలోని ప్రాథమిక విషయాలకు[o] దాసులుగా ఉండేవాళ్లం. **4** అయితే నిర్ణయించిన సమయం వచ్చినప్పుడు* దేవుడు తన కుమారుణ్ణి పంపించాడు, ఆ కుమారుడు ఒక స్త్రీకి పుట్టాడు,[p] ధర్మశాస్త్రానికి లోబడ్డాడు.[q] **5** ఆయన ధర్మశాస్త్రం కింద ఉన్నవాళ్లను కొని,[r] విడుదల చేయాలనే ఉద్దేశంతో దేవుడు ఆయన్ని పంపించాడు. అలా దేవుడు మనల్ని కుమారులుగా దత్తత తీసుకోవడం సాధ్యమౌతుంది.[s]

**6** ఇప్పుడు మీరు కుమారులు కాబట్టి, దేవుడు తన కుమారుడికి ఇచ్చిన పవిత్రశక్తినే మన హృదయాల్లోకి పంపించాడు.[a] ఆ పవిత్రశక్తి వల్ల మనం “నాన్నా,* తండ్రీ!” అని పిలవగలుగుతున్నాం.[b] **7** కాబట్టి మీరిక దాసులు కాదు, కుమారులు. మీరు కుమారులైతే, దేవుని ద్వారా వారసులు కూడా.[c]

**8** అయితే మీకు దేవుడు తెలియకముందు, మీరు దేవుళ్లుకాని వాటికి దాసులుగా ఉండేవాళ్లు. **9** కానీ ఇప్పుడు మీకు దేవుడు తెలుసు, సరిగ్గా చెప్పాలంటే, మీరు దేవుడికి తెలుసు. అలాంటిది, మీరు మళ్లీ పనికిరాని,[d] విలువలేని ప్రాథమిక విషయాల వైపుకు తిరిగి, ఎందుకు వాటికి దాసులు అవ్వాలనుకుంటున్నారు?[e] **10** మీరు రోజుల్ని, నెలల్ని,[f] కాలాల్ని, సంవత్సరాల్ని నిష్ఠగా ఆచరిస్తున్నారు. **11** మీ విషయంలో నేను పడ్డ ప్రయాస వృథా అయిపోతుందేమోనని భయపడుతున్నాను.

**12** సహోదరులారా, ఇప్పుడు మీరెలా ఉన్నారో అంతకుముందు నేనూ అలాగే ఉన్నాను,[g] కానీ ఇప్పుడు మారాను. కాబట్టి నాలాగే మారమని మిమ్మల్ని బ్రతిమాలుతున్నాను. అంతకుముందు మీరు నాతో చెడుగా వ్యవహరించలేదు. **13** అయితే నా అనారోగ్యం కారణంగా మీకు మొదటిసారి మంచివార్త ప్రకటించే అవకాశం నాకు దొరికిందని మీకు తెలుసు. **14** అప్పుడు నా ఆరోగ్య పరిస్థితి వల్ల మీకు ఇబ్బంది కలిగినా, మీరు నన్ను పట్టించుకోకుండా వదిలేయలేదు, అసహ్యించుకోలేదు;* కానీ ఒక దేవదూతను చేర్చుకున్నట్టు, యేసుక్రీస్తును చేర్చుకున్నట్టు నన్ను చేర్చుకున్నారు. **15** ఆ సంతోషమంతా ఇప్పుడు ఏమైంది? అప్పట్లో మీరు, సాధ్యమైతే మీ కళ్లు కూడా పీకి నాకు ఇచ్చివుండేవాళ్లు[h] అని మీ గురించి సాక్ష్యం చెప్తున్నాను. **16** అలాంటిది, ఇప్పుడు నేను నిజం చెప్తున్నందుకు మీకు శత్రువునయ్యానా? **17** ఆ మనుషులు మిమ్మల్ని తమవైపు లాక్కోవడానికి ఉత్సాహంగా ప్రయత్నిస్తున్నారు, కానీ అదంతా మీ

**3వ అధ్యా.**

a రోమా 10:4
b అపొ 13:39; రోమా 5:1; రోమా 8:33
c మత్త 5:17
d కొలా 2:17
e హెబ్రీ 8:6
f యోహా 1:12; రోమా 8:14
g రోమా 13:14; ఎఫె 4:24
h రోమా 10:12
i 1కొ 12:13; కొలా 3:10, 11
j అపొ 2:17; 1పే 3:7
k యోహా 17:20, 21
l రోమా 9:7, 8
m ఆది 22:18
n రోమా 8:17

**4వ అధ్యా.**

o కొలా 2:8; కొలా 2:20-22
p యోహా 1:14; హెబ్రీ 2:14
q మత్త 5:17
r 1కొ 7:23; గల 3:13
s యోహా 1:12; రోమా 8:23

**2వ వరుస**

a యోహా 14:26; రోమా 5:5
b రోమా 8:15
c రోమా 8:17; గల 3:29; ఎఫె 1:13, 14
d రోమా 8:3; హెబ్రీ 7:18, 19
e కొలా 2:20-22
f కొలా 2:16
g గల 1:14
h అపొ 23:5; గల 6:11

**3:24** *లేదా “బాల శిక్షకునిగా.” **3:25** *లేదా “బాల శిక్షకుని.” **3:26** *అక్ష., “కుమారులు.” **3:27** *లేదా “క్రీస్తు వ్యక్తిత్వాన్ని.” **3:29** *అక్ష., “విత్తనం.” **4:4** *లేదా “సమయం పూర్తయినప్పుడు.”

**4:6** *ఇక్కడ “అబ్బా” అనే హీబ్రూ లేదా అరామిక్ పదం ఉంది. ఇది పిల్లలు తమ తండ్రిని పిలిచేటప్పుడు ఉపయోగించే పదం. **4:14** *లేదా “నా మీద ఉమ్మేయలేదు.”

మంచి కోరి కాదు. మిమ్మల్ని నాకు దూరం
చేసి, తమ వెంట తిప్పుకోవాలనే వాళ్లు
అలా చేస్తున్నారు. **18** అయితే, మంచి ఉద్దే
శంతో మీ విషయంలో ఉత్సాహం చూపించేవాళ్లు
ఉండడం మంచిదే. నేను మీ దగ్గర ఉన్నప్పుడు
మాత్రమే కాదు, అన్ని సమయాల్లో వాళ్లు అలా
ఉండాలి. **19** నా చిన్నపిల్లలారా,[a] మీరు క్రీస్తు
వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే వరకు,* మీకోసం మళ్లీ
నాకు ఈ ప్రసవ వేదన కలుగుతూనే ఉంటుంది.
**20** నాకు ఇప్పటికిప్పుడు మీ దగ్గరికి రావా
లని, మీతో ఇంకోలా మాట్లాడాలని ఉంది. ఎందు
కంటే, మీ విషయంలో ఏంచేయాలో నాకు అర్థం
కావట్లేదు.

**21** ధర్మశాస్త్రాన్ని పాటించాలనుకునే
వాళ్లారా, ఒక విషయం చెప్పండి, ధర్మశాస్త్రం ఏం
చెప్తుందో మీరు వినట్లేదా? **22** ఉదాహరణకు,
అబ్రాహాముకు ఇద్దరు కుమారులు ఉన్నారని,
ఒకతను సేవకురాలికి పుట్టినవాడని,[b] ఇంకొ
కతను స్వతంత్రురాలికి పుట్టినవాడని[c] రాయ
బడివుంది; **23** అయితే, సేవకురాలికి పుట్టిన
కుమారుడు మామూలుగా* పుట్టాడు,[d] కానీ
స్వతంత్రురాలికి పుట్టిన కుమారుడు వాగ్దానం
ద్వారా పుట్టాడు.[e] **24** ఈ విషయాలకు వేరే
అర్థం ఉంది. ఆ ఇద్దరు స్త్రీలు రెండు ఒప్పందాల్ని
సూచిస్తున్నారు. హాగరు సీనాయి పర్వతం[f] దగ్గర
జరిగిన ఒప్పందాన్ని సూచిస్తుంది, ఈ ఒప్పందం
కింద ఉన్నవాళ్లు దాసులు. **25** ఇక్కడ, హాగరు
అరేబియాలో ఉన్న సీనాయి పర్వతాన్ని,[g] ఇప్పటి
యెరూషలేమును సూచిస్తుంది; ఎందుకంటే
యెరూషలేము తన పిల్లలతోపాటు దాసత్వంలో
ఉంది. **26** కానీ పైనున్న యెరూషలేము
స్వతంత్రంగా ఉంది, ఆమె మన తల్లి.

**27** ఎందుకంటే లేఖనంలో ఇలా రాసి
వుంది: "గొడ్రాలా, పిల్లలు కననిదానా, సంతో
షించు; పురిటినొప్పులు పడనిదానా, సంతో
షంతో కేకలు వేయి. ఎందుకంటే, భర్త ఉన్న
స్త్రీ పిల్లల కన్నా వదిలేయబడిన స్త్రీ పిల్లలే
చాలా ఎక్కువమంది."[h] **28** సహోదరులారా,
మీరు ఇస్సాకులా వాగ్దానం వల్ల పుట్టిన పిల్లలు.[i]
**29** అయితే అప్పట్లో, మామూలుగా* పుట్టిన
వాడు పవిత్రశక్తి ద్వారా పుట్టినవాణ్ణి హింసిం
చడం మొదలుపెట్టాడు.[a] ఇప్పుడూ అలాగే జరు
గుతోంది.[b] **30** కానీ, లేఖనం ఏం చెప్తోంది?
"సేవకురాలిని, ఆమె కుమారుణ్ణి వెళ్లగొట్టు,
ఎందుకంటే సేవకురాలి కుమారుడు ఎట్టిప
రిస్థితుల్లోనూ స్వతంత్రురాలి కుమారుడితోపాటు
వారసుడు అవ్వడు."[c] **31** సహోదరులారా,
మనం సేవకురాలి పిల్లలం కాదు, స్వతంత్రురాలి
పిల్లలం.

**5** అలాంటి స్వాతంత్ర్యాన్ని పొందడానికే క్రీస్తు
మనల్ని విడిపించాడు. కాబట్టి స్థిరంగా
ఉండండి,[d] మళ్లీ దాస్యం అనే కాడి కిందికి
వెళ్లకండి.[e]

**2** చూడండి! నేనే, పౌలును చెప్తున్నాను,
మీరు సున్నతి చేయించుకుంటే క్రీస్తువల్ల మీకు
ఏ ఉపయోగం ఉండదు. **3** సున్నతి చేయించు
కునే ప్రతీ ఒక్కరికి నేను మళ్లీ గుర్తుచేస్తున్నాను,
వాళ్లు సున్నతి చేయించుకుంటే, మొత్తం ధర్మ
శాస్త్రాన్ని పాటించాల్సి ఉంటుంది.[f] **4** ధర్మ
శాస్త్రాన్ని పాటించి నీతిమంతులుగా తీర్పు
పొందాలని ప్రయత్నించేవాళ్లు[g] క్రీస్తును వది
లేశారు, ఆయన అపారదయ నుండి దూరమైపో
యారు. **5** మనమైతే విశ్వాసం వల్ల నీతిమం
తులుగా తీర్పు పొందాలని నిరీక్షిస్తూ పవిత్రశక్తి
ద్వారా దానికోసం ఆశగా ఎదురుచూస్తున్నాం.
**6** ఎందుకంటే, క్రీస్తుయేసు శిష్యులకు సున్నతి
చేయించుకోవడంలో గానీ చేయించుకోకపోవ
డంలో గానీ ఏమీలేదు,[h] కానీ ప్రేమతో పనిచేసే
విశ్వాసమే ముఖ్యం.

**7** చక్కగా పరుగెత్తుతున్న మిమ్మల్ని[i] సత్యం
అనుసరించకుండా అడ్డుకున్నది ఎవరు?
**8** సున్నతి అవసరమని మిమ్మల్ని ఒప్పిం
చింది ఎవరు? మిమ్మల్ని పిలిచిన దేవుడు
అలా చేయడు. **9** పులిసిన పిండి కొంచెం కలి
సినా, దానివల్ల పిండి మొత్తం పులిసిపోతుంది.[j]
**10** ప్రభువు శిష్యులుగా ఉన్న మీరు నాతో అంగీ
కరిస్తారని నా నమ్మకం. అయితే మిమ్మల్ని ఇబ్బం
దిపెడుతున్న వాళ్లు,[k] వాళ్లు ఎవరైనాసరే, తగిన
తీర్పు పొందుతారు. **11** సహోదరులారా, నా
విషయానికొస్తే, నేను ఇంకా సున్నతి గురించి
ప్రకటిస్తుంటే గనుక ఇప్పటికీ నాకు హింసలు

**4:19** *లేదా "క్రీస్తు మీలో రూపుదిద్దుకునే వరకు."
**4:23, 29** *అక్ష., "శరీర ప్రకారం."

**4వ అధ్యా.**
a 1కొ 4:15; 1థె 2:11; ఫిలే 10
b ఆది 16:15
c ఆది 21:2, 3
d ఆది 16:1, 2
e ఆది 17:15, 16
f నిర్గ 19:20; నిర్గ 24:12
g నిర్గ 19:18
h యెష 54:1
i రోమా 9:8; గల 3:29

**2వ వరుస**
a ఆది 21:9
b గల 5:11; 2తి 3:12
c ఆది 21:10

**5వ అధ్యా.**
d 1కొ 16:13; ఫిలి 4:1
e అపొ 15:10
f రోమా 2:25; గల 3:10
g రోమా 3:20
h 1కొ 7:19; గల 6:15; కొలొ 3:10, 11
i 1కొ 9:24; గల 3:3
j 1కొ 5:6; 1కొ 15:33; 2తి 2:16-18
k గల 1:7

ఎందుకు ఎదురౌతున్నాయి? ఇప్పటికీ నేను సున్నతి గురించి ప్రకటిస్తుంటే గనుక హింసా కొయ్య* గురించిన అడ్డంకి[a] ఉండేది కాదు. **12** సున్నతి పేరుతో మిమ్మల్ని అయోమయంలో పడేయడానికి ప్రయత్నించేవాళ్లు అంగచ్ఛేదన చేసుకోవడం* మంచిది.

**13** సహోదరులారా, మీరు స్వేచ్ఛగా ఉండడానికి పిలవబడ్డారు. అయితే, ఆ స్వేచ్ఛను శరీర కోరికలు తీర్చుకోవడానికి అవకాశంగా ఉపయోగించకండి, బదులుగా ప్రేమతో ఒకరికొకరు దాసులుగా సేవ చేసుకోండి.[b] **14** ఎందుకంటే ధర్మశాస్త్రం అంతా ఈ ఒక్క ఆజ్ఞతో నెరవేరుతుంది:* "నిన్ను నువ్వు ప్రేమించుకున్నట్టు నీ సాటిమనిషిని# ప్రేమించాలి."[c] **15** కానీ మీరు ఒకరినొకరు కరుచుకుంటూ మింగేసుకుంటూ ఉంటే,[d] ఒకరి వల్ల ఒకరు పూర్తిగా నాశనమైపోతారేమో జాగ్రత్తగా చూసుకోండి![e]

**16** అందుకే నేను చెప్పేదేమిటంటే, మీరు పవిత్రశక్తి నిర్దేశం ప్రకారం నడుచుకోండి,[f] అప్పుడు మీరు శరీర కోరికల ప్రకారం ప్రవర్తించరు.[g] **17** ఎందుకంటే, శరీరం దాని కోరికల వల్ల పవిత్రశక్తికి విరుద్ధంగా ఉంటుంది, పవిత్రశక్తి శరీరానికి విరుద్ధంగా ఉంటుంది. ఇవి ఒకదానికొకటి వ్యతిరేకం, కాబట్టి మీరు ఏవైతే చేయాలనుకుంటారో అవి చేయరు.[h] **18** అంతేకాదు, మీరు పవిత్రశక్తి నిర్దేశం ప్రకారం నడుచుకుంటే, ఇక మీరు ధర్మశాస్త్రం కింద ఉండరు.

**19** శరీర కార్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అవి ఏమిటంటే: లైంగిక పాపం,*[i] అపవిత్రత, లెక్కలేనితనం,#[j] **20** విగ్రహపూజ, మంత్రవిద్య,*[k] శత్రుత్వం, గొడవలు, అసూయ, విపరీతమైన కోపం, విభేదాలు, విభజనలు, తెగలు, **21** ఈర్ష్య, తాగుబోతుతనం,[a] విచ్చలవిడి విందులు* మొదలైనవి.[b] నేను వీటి గురించి గతంలో మిమ్మల్ని హెచ్చరించినట్టే ఇప్పుడూ హెచ్చరిస్తున్నాను, ఇలాంటివి చేస్తూ ఉండేవాళ్లు దేవుని రాజ్యానికి వారసులు అవ్వరు.[c]

**22** మరోవైపున, పవిత్రశక్తి మనుషుల్లో పుట్టించే లక్షణాలు* ఏమిటంటే: ప్రేమ, సంతోషం, శాంతి, ఓర్పు,# దయ, మంచితనం,[d] విశ్వాసం, **23** సౌమ్యత, ఆత్మనిగ్రహం.[e] ఇలాంటివాటికి వ్యతిరేకమైన నియమమేదీ లేదు. **24** అంతేకాదు, క్రీస్తుయేసు అనుచరులు శరీరాన్ని దాని తీవ్రవాంఛలతో, కోరికలతో సహా కొయ్యకు దిగగొట్టేశారు.[f]

**25** మనం పవిత్రశక్తి ప్రకారం జీవిస్తుంటే, ఇక ముందు కూడా పవిత్రశక్తి నిర్దేశం ప్రకారమే సక్రమంగా నడుచుకుంటూ ఉందాం.[g] **26** అహంకారంతో[h] ఎదుటివాళ్లలో పోటీతత్వాన్ని కలిగించకుండా,[i] ఒకరి మీద ఒకరం ఈర్ష్య పడకుండా ఉందాం.

**6** సహోదరులారా, ఒక వ్యక్తి తెలియక తప్పటడుగు వేసినా సరే, పరిణతిగల* మీరు సౌమ్యంగా[j] అతన్ని సరైన దారిలోకి తీసుకురావడానికి ప్రయత్నించండి. అయితే, మీరు కూడా ప్రలోభానికి గురయ్యే ప్రమాదముందని[k] గుర్తుంచుకొని మీ విషయంలో కూడా జాగ్రత్తగా ఉండండి.[l] **2** ఒకరి భారం ఒకరు మోసుకుంటూ,[m] అలా క్రీస్తు నియమాన్ని పాటించండి.[n] **3** ఒక వ్యక్తి ఏమీ కాకపోయినా తాను గొప్పవాణ్ణని అనుకుంటే,[o] అతను తనను తాను మోసం చేసుకుంటున్నాడు. **4** అయితే ప్రతీ వ్యక్తి తాను చేసే పనుల్ని పరిశీలించుకోవాలి,[p] అంతేగానీ వేరేవాళ్లతో పోల్చుకోకూడదు.[q] అప్పుడు, తాను చేసే పనుల వల్లే అతనికి సంతోషం కలుగుతుంది. **5** ఎందుకంటే, ప్రతీ వ్యక్తి తన బరువు* తానే మోసుకోవాలి.[r]

---

**5:11** *పదకోశం చూడండి. **5:12** *లేదా "నపుంసకులు అవ్వడం." అలా వాళ్లు, ఏ నియమాన్నైతే పాటించమని పట్టుబడుతున్నారో అదే నియమాన్ని పాటించడానికి అనర్హులౌతారు. **5:14** *లేదా "మొత్తం ధర్మశాస్త్ర సారాంశం ఈ ఒక్క ఆజ్ఞలో ఉంది" అయ్యుంటుంది. #లేదా "పొరుగువాణ్ణి." **5:19** *గ్రీకులో పోర్నియా. పదకోశం చూడండి. #లేదా "సిగ్గులేని ప్రవర్తన." గ్రీకులో అసెల్జీయ. పదకోశం చూడండి. **5:20** *లేదా "క్షుద్రవిద్య; మాదకద్రవ్యాల ఉపయోగం."

**5:21** *లేదా "అల్లరి విందులు." **5:22** *అక్ష., "పవిత్రశక్తి ఫలం." #లేదా "దీర్ఘశాంతం." **6:1** *లేదా "ఆధ్యాత్మిక అర్హతలు గల." **6:5** *లేదా "బాధ్యత అనే బరువు."

---

**5వ అధ్యా.**
a 1కొ 1:23
b 1కొ 9:19
c లేవీ 19:18; మత్త 7:12; రోమా 13:8, 9
d యాకో 3:14
e యాకో 4:1, 2
f రోమా 8:5, 13
g 1పే 2:11
h రోమా 7:15, 19; రోమా 7:23
i ఎఫె 5:3; కొలొ 3:5
j ఎఫె 4:19; 2పే 2:2; యూదా 4
k లేవీ 19:26, 31; ద్వితీ 18:10, 11

**2వ వరుస**
a ద్వితీ 21:20, 21; యెష 5:11
b 1పే 4:3
c 1కొ 6:9, 10
d ఎఫె 5:9
e యాకో 3:17
f రోమా 6:6
g రోమా 8:4
h ఫిలి 2:3
i ప్రస 4:4; 1కొ 4:7; గల 6:4

**6వ అధ్యా.**
j సామె 15:1; కొలొ 3:12; 1తి 6:11; తీతు 3:2
k యాకో 3:2
l 1కొ 10:12
m 1థె 5:14
n యోహా 13:34; యోహా 15:12; 1యో 4:21
o రోమా 12:3
p 2కొ 13:5
q గల 5:26
r రోమా 14:4; 2కొ 5:10

**6** అంతేకాదు, దేవుని వాక్యాన్ని నేర్చుకునే
వాళ్లు,[*] తమకు దాన్ని నేర్పేవాళ్లతో[#] మంచి
వాటన్నిటినీ పంచుకోవాలి.[a]
**7** మోసపోకండి, దేవుణ్ణి వెక్కిరించలేం. ఎందు
కంటే మనిషి ఏమి విత్తుతాడో అదే పంట
కోస్తాడు;[b] **8** శరీర కోరికల ప్రకారం విత్తే
వ్యక్తి, తన శరీరం నుండి నాశనం[*] అనే
పంట కోస్తాడు. పవిత్రశక్తి నిర్దేశం ప్రకారం
విత్తే వ్యక్తి, పవిత్రశక్తి వల్ల శాశ్వత జీవితం
అనే పంట కోస్తాడు.[c] **9** కాబట్టి మనం మాన
కుండా మంచిపనులు చేద్దాం; ఎందుకంటే, మనం
అలసిపోకుండా ఉంటే[*] సరైన సమయంలో పంట
కోస్తాం.[d] **10** అందుకే మనకు అవకాశం[*]
ఉన్నంతవరకు అందరికీ మంచి చేద్దాం, ముఖ్యంగా
తోటి విశ్వాసులకు.
**11** నేను నా స్వహస్తాలతో ఎంత పెద్దపెద్ద అక్ష
రాలతో ఈ ఉత్తరం రాశానో చూడండి.
**12** మనుషుల్ని మెప్పించాలని[*] అనుకునే
వాళ్లే మిమ్మల్ని సున్నతి చేయించుకోమని
బలవంతపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. క్రీస్తు
హింసాకొయ్య[#] గురించి ఎదురయ్యే హింసల్ని
తప్పించుకోవడానికే వాళ్లు అలా చేస్తున్నారు.
**13** నిజానికి సున్నతి చేయించుకుంటున్న
వాళ్లు కూడా ధర్మశాస్త్రాన్ని పాటించరు,[a]
అయితే సున్నతి చేయించుకునేలా మిమ్మల్ని
ఒప్పించామని గొప్పలు చెప్పుకోవడానికే వాళ్లు
మిమ్మల్ని సున్నతి చేయించుకోమంటారు.
**14** నేను మాత్రం, మన ప్రభువైన యేసుక్రీస్తు
హింసాకొయ్య[#] విషయంలో తప్ప ఇంకే విష
యంలోనూ గొప్పలు చెప్పుకోను.[b] ఆయన వల్ల
నా దృష్టిలో లోకం, లోకం దృష్టిలో నేను చని
పోయాం.[*] **15** ఎందుకంటే సున్నతి చేయిం
చుకోవడంలో గానీ చేయించుకోకపోవడంలో
గానీ ఏమీలేదు;[c] కానీ కొత్త సృష్టి అయ్యామా
లేదా అన్నదే ముఖ్యం.[d] **16** ఈ నియమం[*]
ప్రకారం జీవించేవాళ్ల విషయానికొస్తే, వాళ్లమీద
అంటే దేవుని ఇశ్రాయేలు[e] మీద శాంతి, కరుణ
ఉండాలి.
**17** ఇకమీదట ఎవరూ నన్ను ఇబ్బంది పెట్ట
కూడదు. ఎందుకంటే నేను యేసు దాసుణ్ణని
చూపించే ముద్రలు నా ఒంటి మీద ఉన్నాయి.[f]
**18** సహోదరులారా, మన ప్రభువైన యేసు
క్రీస్తు అపారదయ మీరు చూపించే స్ఫూర్తికి
తోడుండాలి. ఆమేన్.

**6వ అధ్యా.**
a మత్త 10:9, 10; లూకా 10:7; రోమా 15:27; 1కొ 9:11, 14
b రోమా 2:6-8
c రోమా 8:6, 13
d హెబ్రీ 3:14; హెబ్రీ 12:3; ప్రక 2:10

**2వ వరుస**
a యాకో 2:10
b 1కొ 2:2
c 1కొ 7:19; గల 5:6; కొలొ 3:10, 11
d 2కొ 5:17; ఎఫె 2:10
e రోమా 9:6
f 2కొ 4:10; ఫిలి 3:10

**6:6** *లేదా "ఉపదేశం పొందేవాళ్లు." #లేదా "ఉప దేశించేవాళ్లతో." **6:8** *లేదా "కుళ్లు; క్షయం." **6:9** *లేదా "మానకుండా చేస్తే." **6:10** *అక్ష., "నియమిత సమయం." **6:12** *లేదా "పైకి మంచివాళ్లలా కనిపించాలని." **6:12, 14** #పద కోశం చూడండి.

**6:14** *లేదా "కొయ్య శిక్షకు గురయ్యాం." **6:16** *లేదా "ప్రవర్తనా నియమం."

# ఎఫెసీయులకు

## రాసిన ఉత్తరం

విషయసూచిక


1 శుభాకాంక్షలు (1, 2)
పవిత్రశక్తి దీవెనలు (3-7)
క్రీస్తులో అన్నిటినీ ఐక్యం చేయడం (8-14)
నిర్ణయించబడిన కాలాల్లో "వ్యవహార నిర్వహణ" (10)
పవిత్రశక్తితో ముద్ర వేయడం 'ముందుగా ఇచ్చిన గుర్తు' (13, 14)
పౌలు ఎఫెసీయుల విశ్వాసాన్ని బట్టి దేవునికి కృతజ్ఞతలు చెప్పడం, వాళ్ల కోసం ప్రార్థించడం (15-23)
2 క్రీస్తుతోపాటు బ్రతికించాడు (1-10)
అడ్డుగోడను పడగొట్టేశాడు (11-22)
3 పవిత్ర రహస్యంలో అన్యజనులు కూడా చేరి ఉన్నారు (1-13)

అన్యజనులు క్రీస్తు తోటి వారసులౌతారు (6)
దేవుని నిత్య సంకల్పం (11)
ఎఫెసీయులు అవగాహన సంపాదించుకోవాలని ప్రార్థన (14-21)
4 క్రీస్తు శరీరంలో ఐక్యత (1-16)
మనుషుల్లో వరాలు (8)
పాత వ్యక్తిత్వం, కొత్త వ్యక్తిత్వం (17-32)
5 స్వచ్ఛమైన మాటలు, ప్రవర్తన (1-5)
వెలుగు బిడ్డల్లా నడుచుకోండి (6-14)
పవిత్రశక్తితో నింపబడండి (15-20)
మీ సమయాన్ని శ్రేష్ఠమైన విధంగా ఉపయోగించుకోండి (16)
భర్తలకు, భార్యలకు సలహాలు (21-33)
6 పిల్లలకు, తల్లిదండ్రులకు సలహాలు (1-4)
దాసులకు, యజమానులకు సలహాలు (5-9)
దేవుడు ఇచ్చే సంపూర్ణ యుద్ధ కవచం (10-20)
చివర్లో శుభాకాంక్షలు (21-24)

---

1 దేవుని ఇష్టప్రకారం క్రీస్తుయేసుకు అపొస్త
లుడినైన పౌలు అనే నేను ఎఫెసులో[a]
ఉన్న పవిత్రులకు, అంటే క్రీస్తుయేసు నమ్మకమైన
శిష్యులకు రాస్తున్న ఉత్తరం.
2 మన తండ్రైన దేవుడు, అలాగే ప్రభు
వైన యేసుక్రీస్తు మీకు అపారదయను, శాంతిని
అనుగ్రహించాలి.
3 మన ప్రభువైన యేసుక్రీస్తుకు తండ్రి అయిన
దేవుడు స్తుతించబడాలి; ఆయన క్రీస్తు శిష్యుల
మైన మనకు పవిత్రశక్తి ద్వారా పరలోకంలో
ప్రతీ వరాన్ని ఇచ్చి దీవించాడు.[b]
4 ఎందు
కంటే, మనం ఆయనతో* ఐక్యంగా ఉండాలని
ప్రపంచం పుట్టకముందే# దేవుడు మనల్ని ఎంచు
కున్నాడు. మనం ప్రేమ చూపిస్తూ ఆయన ముందు
పవిత్రులుగా, మచ్చలేనివాళ్లుగా ఉండాలని[c]
ఆయన అలా చేశాడు.
5 ఎందుకంటే ఆయన
తన సంతోషం కోసం, తన ఇష్టప్రకారం[d] యేసు
క్రీస్తు ద్వారా మనల్ని తన సొంత పిల్లలుగా*
దత్తత తీసుకోవాలని[e] ముందే నిర్ణయించాడు.[f]
6 ఆయన తన ప్రియ కుమారుడి[g] ద్వారా మనపై
చూపించిన మహిమాన్విత అపారదయను[h] బట్టి
ప్రజలు తనను స్తుతించాలని అలా చేశాడు.
7 ఆయన ద్వారానే, అంటే ఆ కుమారుడి రక్తం
ద్వారానే విమోచన క్రయధనం* వల్ల మనకు
విడుదల దొరికింది;[a] అవును, మన పాపాలకు
క్షమాపణ దొరికింది.[b] నిజంగా దేవుని అపార
దయ చాలా గొప్పది!
8 దేవుడు తెలివి, అవగాహనతో ఆ అపార
దయను మనకు పుష్కలంగా ఇచ్చి,
9 తన
సంకల్పం గురించిన పవిత్ర రహస్యాన్ని మనకు
తెలియజేశాడు.[c] ఆ రహస్యం ఆయన ఇష్టా
నికి, ఆయన సంకల్పానికి అనుగుణంగా
ఉంది.
10 నిర్ణయించబడిన కాలాలు ముగిసి
నప్పుడు, అన్నిటినీ అంటే పరలోకంలో ఉన్న
వాటిని, భూమ్మీద ఉన్నవాటిని క్రీస్తులో
ఐక్యం చేయడానికి[d] ఒక వ్యవహార నిర్వహణను
ఏర్పాటు చేయాలనేది ఆ సంకల్పం. అవును,
క్రీస్తులో అన్నీ ఐక్యమౌతాయి.
11 యూదుల
మైన మేము ఆయనతోనే ఐక్యంగా ఉన్నాం,
వారసులుగా నియమించబడ్డాం.[e] ఎందుకంటే,
తన ఇష్టప్రకారం తాను అనుకున్న ప్రతీది నెర
వేర్చే దేవుడు తన సంకల్పం ప్రకారం ముందు
గానే మమ్మల్ని నిర్ణయించాడు.
12 క్రీస్తు మీద
మొట్టమొదట నిరీక్షణ ఉంచిన మా ద్వారా
తనకు స్తుతి, మహిమ కలగాలని అలా చేశాడు.
13 అయితే అన్యజనులైన మీరు కూడా సత్యాన్ని
విన్న తర్వాత, అంటే మీ రక్షణ గురించిన
మంచివార్తను విన్న తర్వాత క్రీస్తు మీద నిరీ
క్షణ ఉంచారు. మీరు ఆయన్ని నమ్మిన తర్వాత,
దేవుడు క్రీస్తును ఉపయోగించుకొని, వాగ్దానం
చేయబడిన పవిత్రశక్తితో మీకు ముద్రవేశాడు.[f]
14 మనం తప్పకుండా స్వాస్థ్యాన్ని పొందుతాము

**1వ అధ్యా.**
a ప్రక 2:1, 3
b ఎఫె 2:6
c ఎఫె 5:25-27
d రోమా 8:28
e రోమా 8:15, 29; రోమా 8:23
f 2థె 2:13; 1పే 1:2
g యోహా 3:35
h రోమా 3:24

**2వ వరుస**
a అపొ 20:28; రోమా 3:25; ప్రక 5:9
b అపొ 13:38; కొలొ 1:14; కొలొ 2:13
c రోమా 16:25, 26
d ఫిలి 2:9, 10; కొలొ 1:19, 20
e రోమా 8:17; ఎఫె 3:5, 6
f 2కొ 1:22; ఎఫె 4:30; ప్రక 7:4

---

1:4 *అంటే, క్రీస్తుతో. #అక్ష., "(విత్తనం) పడకముందే," అంటే ఆదాముహవ్వలకు పిల్లలు పుట్టకముందే. 1:5 *అక్ష., "కుమారులుగా." 1:7 *పదకోశం చూడండి.

నడానికి దేవుడు మనకు ముందుగా ఇచ్చిన
గుర్తే* ఆ పవిత్రశక్తి.[a] విమోచన క్రయధనం[b]
ద్వారా తన ప్రజల్ని#[c] విడిపించడానికి దేవుడు
అలా ముద్రవేశాడు. దానివల్ల ఆయనకు స్తుతి,
మహిమ కలుగుతాయి.

**15** అందుకే, ప్రభువైన యేసు మీద మీకున్న
విశ్వాసం గురించి, పవిత్రులందరి మీద మీరు
చూపించే ప్రేమ గురించి విన్న నేను కూడా
**16** మానకుండా మీ విషయంలో దేవునికి
కృతజ్ఞతలు చెప్తున్నాను. ఎప్పుడూ నా ప్రార్థనల్లో
మిమ్మల్ని గుర్తుచేసుకుంటున్నాను; **17** మన
ప్రభువైన యేసుక్రీస్తుకు దేవుడు, తేజోమయు
డైన తండ్రి మీకు తెలివిని, తాను బయల్పర్చే విష
యాల గురించిన అవగాహనను ఇవ్వాలని, అలా
మీరు ఆయన గురించిన సరైన జ్ఞానం సంపాదిం
చాలని ప్రార్థిస్తున్నాను.[d] **18** మీరు స్పష్టంగా
చూసేలా ఆయన మీ హృదయాల్ని* తెరి
చాడు. దానివల్ల మీరు ఆయన ఏ నిరీక్షణ కోసం
మిమ్మల్ని పిలిచాడో, పవిత్రులకు స్వాస్థ్యంగా
ఇవ్వడానికి ఆయన ఏ గొప్ప సంపదల్ని సిద్ధం
చేశాడో తెలుసుకోగలుగుతారు.[e] **19** అంతే
కాదు, విశ్వాసులమైన మనమీద పనిచేసే
ఆయన శక్తి ఎంత గొప్పదో[f] కూడా మీరు
తెలుసుకోగలుగుతారు. ఆ శక్తి ఎంత గొప్ప
దనే విషయం, **20** దేవుడు మృతుల్లో నుండి
క్రీస్తును బ్రతికించి పరలోకంలో తన కుడి
పక్కన[g] కూర్చోబెట్టుకున్నప్పుడు రుజువైంది.
**21** దేవుడు క్రీస్తుకు ఇచ్చిన ఆ స్థానం ప్రభుత్వా
లన్నిటి కన్నా, అధికారాలన్నిటి కన్నా, శక్తుల
న్నిటి కన్నా, పరిపాలనలన్నిటి కన్నా, పేర్లన్నిటి
కన్నా ఎంతో ఉన్నతమైనది.[h] ఈ వ్యవస్థలో*
ఉన్నవే కాదు రానున్న వ్యవస్థలో ఉండే అన్నిటి
కన్నా కూడా అది ఉన్నతమైనది. **22** అంతే
కాదు దేవుడు అన్నిటినీ క్రీస్తు పాదాల కింద
లోబర్చి,[i] సంఘానికి సంబంధించి అన్నిటిమీద
ఆయన్ని శిరస్సుగా* నియమించాడు.[j] **23** ఆ
సంఘం ఆయన శరీరం,[k] అది ఆయన లక్షణా
లతో నిండివుంది, ఆయనే అన్నిటినీ సంపూర్ణం
చేస్తాడు.

**2** అంతేకాదు మీ తప్పుల వల్ల,
పాపాల వల్ల చనిపోయిన స్థితిలో ఉన్న
మిమ్మల్ని దేవుడు బ్రతికించాడు.[a] **2** అంతకు
ముందు మీరు ఈ లోక వ్యవస్థకు* అనుగు
ణంగా, ఈ లోక వైఖరిని పాలించేవాడి[b] ఇష్టాను
సారంగా నడుచుకున్నారు.[c] ఆ వైఖరి[d] గాలిలా
అంతటా వ్యాపించి, అవిధేయుల# మీద ప్రభావం
చూపిస్తోంది. **3** అవును, ఒకప్పుడు మనం
దరం వాళ్లలాగే మన శరీర కోరికల ప్రకారం
నడుచుకునేవాళ్లం;[e] శరీరం కోరుకున్నవాటిని,
మనసుకు నచ్చినవాటిని చేసేవాళ్లం,[f] వాళ్ల
లాగే మనం కూడా పుట్టుకతోనే దేవుని ఆగ్రహా
నికి గురవ్వాల్సినవాళ్లం.[g] **4** అయితే దేవుడు
అత్యంత కరుణామయుడు,[h] ఆయనకు మన
మీద ఉన్న ప్రేమ ఎంతో గొప్పది[i] కాబట్టి,
**5** పాపాల వల్ల చనిపోయిన స్థితిలో ఉన్న
మనల్ని క్రీస్తుతోపాటు బ్రతికించాడు.[j] దేవుని
అపారదయ వల్లే మీరు రక్షణ పొందారు.
**6** అంతేకాదు, క్రీస్తుయేసు శిష్యులమైన మనల్ని
దేవుడు క్రీస్తుతోపాటు బ్రతికించి, ఆయనతో
పాటు పరలోకంలో కూర్చోబెట్టాడు.[k] **7** క్రీస్తు
యేసు శిష్యులమైన మనమీద దేవుడు తన
మంచితనంతో* రానున్న కొత్తలోకంలో# గొప్ప
అపారదయను చూపించాలని అలా చేశాడు.

**8** ఆ అపారదయ వల్లే, విశ్వాసం ద్వారా
మీరు రక్షణ పొందారు.[l] అది మీ అంతట
మీరు పొందింది కాదు, దేవుడు ఇచ్చిన బహు
మతి. **9** అది మనం చేసే పనుల వల్ల
పొందేది కాదు[m] కాబట్టి దాని విషయంలో
గొప్పలు చెప్పుకునే అవకాశం ఎవరికీ ఉండదు.
**10** మనం దేవుని చేతి పని; ఆయన క్రీస్తుయేసు
శిష్యులమైన మనల్ని[n] మంచిపనులు చేయ
డానికి సృష్టించాడు.[o] ఆ మంచిపనుల్ని దేవుడు
మన కోసం ముందే ఏర్పాటుచేశాడు.

**11** కాబట్టి పుట్టుకతో అన్యజనులైన మీరు
ఒక విషయం గుర్తుంచుకోండి. ఒకప్పుడు, మను
షులచేత సున్నతి పొందినవాళ్లు మిమ్మల్ని

**1వ అధ్యా.**
a 2కొ 5:5; 1పే 1:3, 4
b రోమా 8:23; 1తి 2:5, 6
c 1పే 2:9
d కొలొ 1:9; 1తి 2:3, 4
e 1పే 1:3, 4
f 2కొ 13:4
g కీర్త 110:1; అపొ 7:55
h అపొ 4:12; ఫిలి 2:9-11
i కీర్త 8:6; 1కొ 15:27; హెబ్రీ 2:8
j మత్త 28:18; ఎఫె 5:23; కొలొ 1:18
k రోమా 12:5; ఎఫె 4:16

**2వ వరుస**

**2వ అధ్యా.**
a కొలొ 2:13
b యోహా 12:31
c రోమా 12:2; ఎఫె 4:17
d 1కొ 2:12
e 1కొ 6:9-11
f 1పే 4:3
g యోహా 3:36
h కీర్త 145:9
i రోమా 5:8; 1యో 4:9, 19
j కొలొ 2:12, 13
k ఎఫె 1:3
l రోమా 4:16
m రోమా 3:20
n ఎఫె 1:3, 4
o గల 6:15

**1:14** *లేదా "బయానా (అడ్వాన్సు); పూచీ (టోకెన్)." #అక్ష., "సొత్తును." **1:18** *లేదా "మనోనేత్రాల్ని." **1:21** *లేదా "యుగంలో." పద కోశం చూడండి. **1:22** *లేదా "తలగా."

**2:2** *లేదా "పోకడలకు." #లేదా "అవిధేయత పుత్రులు." **2:7** *లేదా "అనుగ్రహంతో." #అక్ష., "వ్యవస్థల్లో." లేదా "యుగాల్లో." పదకోశం చూడండి.

సున్నతి పొందనివాళ్లు అని పిలిచేవాళ్లు.
**12** అప్పట్లో మీకు క్రీస్తు తెలీదు, మీరు ఇశ్రా
యేలు ప్రజలకు దూరంగా ఉండేవాళ్లు, వాగ్దానం
మీద ఆధారపడిన ఒప్పందాల్లో* మీకు వంతు
ఉండేది కాదు;[a] మీరు ఈ లోకంలో ఏ నిరీక్షణా
లేకుండా జీవించేవాళ్లు, మీకు దేవుడు తెలీదు.[b]
**13** ఒకప్పుడు దేవునికి దూరంగా ఉన్న మీరు
ఇప్పుడు క్రీస్తుయేసు శిష్యులుగా, ఆయన రక్తం
వల్ల దేవునికి దగ్గరయ్యారు. **14** ఎందుకంటే
ఆయనే మనకు శాంతిని తెచ్చాడు,[c] రెండు
గుంపుల ప్రజల్ని ఒక్కటి చేశాడు,[d] వాళ్ల మధ్య
ఉన్న అడ్డుగోడను పడగొట్టాడు.[e] **15** ఆయన
తన శరీరాన్ని అర్పించడం ద్వారా ఆ రెండు
గుంపుల మధ్య ఉన్న శత్రుత్వాన్ని తీసే
శాడు; అంటే ఆజ్ఞలు, నియమాలు ఉన్న ధర్మ
శాస్త్రాన్ని రద్దు చేశాడు. ఆ రెండు గుంపుల్లో
ఉన్న తన శిష్యుల్ని ఒకే కొత్త గుంపుగా*
చేయాలని,[f] శాంతిని తేవాలని అలా చేశాడు;
**16** అంతేకాదు, హింసాకొయ్య* మీద తన
మరణం ద్వారా[g] అప్పటికే శత్రుత్వాన్ని తీసే
శాడు[h] కాబట్టి, ఆ రెండు గుంపుల ప్రజలకు,
దేవునికి మధ్య శాంతియుత సంబంధాన్ని
తిరిగి నెలకొల్పి వాళ్లను ఒక్క గుంపుగా# చేయా
లని అలా చేశాడు. **17** ఆయన వచ్చి, దేవు
నికి దూరంగా ఉన్న మీకు, దేవునికి దగ్గరగా
ఉన్నవాళ్లకు శాంతి సువార్తను ప్రకటించాడు.
**18** ఎందుకంటే, ఆయన ద్వారా రెండు గుంపుల
వాళ్లం ఒకే పవిత్రశక్తిని పొంది, ఏ ఆటంకం
లేకుండా తండ్రికి ప్రార్థించగలుగుతున్నాం.

**19** కాబట్టి మీరిక అపరిచితులు, పరదే
శులు కాదు.[i] బదులుగా, మీరు పవిత్రుల తోటి
పౌరులు,[j] దేవుని ఇంటివాళ్లు;[k] **20** మీరు
అపొస్తలులు, ప్రవక్తలు[l] అనే పునాది మీద ఒక
భవనంగా నిర్మించబడ్డారు. ఆ పునాదికి ముఖ్య
మైన మూలరాయి క్రీస్తుయేసే.[m] **21** క్రీస్తుతో
ఐక్యంగా ఉండడం వల్ల ఆ భవనం భాగాలన్నీ
ఒకదానితో ఒకటి చక్కగా అమర్చబడుతూ,[n]
భవనమంతా యెహోవాకు* పవిత్ర ఆలయంగా
రూపొందుతోంది.[o] **22** ఆయనతో ఐక్యంగా
ఉన్న మీరు కూడా దేవుని కోసం ఒక ఆలయంగా
నిర్మించబడుతున్నారు. అది దేవుడు తన పవిత్ర
శక్తి ద్వారా నివసించే ఆలయం.[a]

**3** అందుకే, పౌలు అనే నేను అన్యజనులైన
మీకోసం క్రీస్తుయేసు ఖైదీగా[b] ఉన్నాను.
**2** మీరు దేవుని అపారదయ నుండి ప్రయో
జనం పొందేలా మీకు సహాయం చేసే బాధ్యత*[c]
నాకు అప్పగించబడిందని మీరు వినే ఉంటారు.
**3** అవును, దేవుడు పవిత్ర రహస్యాన్ని నాకు
బయల్పర్చడం ద్వారా ఆ బాధ్యతను అప్పగిం
చాడు. దీనిగురించి ఇంతకుముందే మీకు
క్లుప్తంగా రాశాను. **4** కాబట్టి మీరు ఇది చది
వినప్పుడు, క్రీస్తు గురించిన పవిత్ర రహస్యం[d]
మీద నాకెంత అవగాహన ఉందో మీకు
తెలుస్తుంది. **5** దేవుడు పవిత్రశక్తి ద్వారా ఆ
రహస్యాన్ని తన పవిత్ర అపొస్తలులకు, ప్రవక్త
లకు ఇప్పుడు స్పష్టంగా బయల్పర్చాడు, అయితే
వెనకటి తరాల వాళ్లకు దాన్ని అంత స్పష్టంగా
తెలియజేయలేదు.[e] **6** ఆ రహస్యం ఏమి
టంటే, క్రీస్తుయేసు శిష్యులైన అన్యజనులు మంచి
వార్త ద్వారా తోటి వారసులూ ఒకే శరీరంలో
అవయవాలూ అవుతారు,[f] దేవుడు వాగ్దానం
చేసినవాటిని మాతోపాటు పంచుకుంటారు.
**7** దేవుని అపారదయను బట్టి నేను ఈ రహస్యా
నికి పరిచారకుణ్ణి అయ్యాను. ఆయన తన శక్తిని
ఉపయోగించి నాకు ఈ ఉచిత బహుమతిని
ఇచ్చాడు.[g]

**8** పవిత్రులందరిలో అల్పుడైనవాని కన్నా
తక్కువవాడినైన నాకు[h] దేవుడు ఆ అపార
దయను అనుగ్రహించాడు.[i] లెక్కకు అందని క్రీస్తు
సంపదల గురించిన మంచివార్తను నేను అన్య
జనులకు ప్రకటించాలని, **9** పవిత్ర రహస్యం
ఎలా అమలులోకి తీసుకురాబడిందో గుర్తించేలా[j]
నేను ప్రతీ ఒక్కరికి సహాయం చేయాలని ఆయన
నాకు ఆ అపారదయను అనుగ్రహించాడు. అన్ని
టినీ సృష్టించిన దేవుడు ఆ రహస్యాన్ని ఎంతో
కాలం దాచివుంచాడు. **10** ఎన్నో విధాల్లో కని
పించే దేవుని తెలివి ఇప్పుడు సంఘం[k] ద్వారా
పరలోకంలో ఉన్న ప్రభుత్వాలకు, అధికారాలకు
తెలియజేయబడాలని ఆయన అలా చేశాడు.[l]

**2:12** *లేదా "నిబంధనల్లో." **2:15** *అక్ష., "కొత్త వ్యక్తిగా." **2:16** *పదకోశం చూడండి. #అక్ష., "ఒక్క శరీరంగా." **2:21** *అనుబంధం A5 చూడండి.

**3:2** *లేదా "ఆ గృహనిర్వాహకత్వం."

**2వ అధ్యా.**
a రోమా 9:4
b యెష 65:1
c కొలొ 1:19, 20
d కొలొ 3:11
e లేవీ 20:26; కొలొ 2:13, 14
f 1కొ 12:12; గల 3:28
g హెబ్రీ 12:2
h అపొ 10:28
i ఎఫె 2:12
j ఫిలి 3:20
k 1తి 3:15; హెబ్రీ 3:6
l 1కొ 12:28
m యెష 28:16
n కొలొ 2:19
o 1కొ 3:16; 1కొ 6:19

**2వ వరుస**
a 1పే 2:5

**3వ అధ్యా.**
b ఎఫె 4:1
c 1కొ 9:16, 17; కొలొ 1:25, 26
d 1కొ 4:1; ఎఫె 6:19
e రోమా 11:25; రోమా 16:25, 26
f ఎఫె 2:15, 16
g కొలొ 1:25-27
h 1కొ 15:9
i 1తి 1:13, 14
j ఎఫె 1:9, 10
k 1పే 1:10, 12
l 1పే 2:9

**11** ఇది మన ప్రభువైన క్రీస్తుయేసుకు సంబం
ధించి దేవుడు అనుకున్న నిత్య సంకల్పానికి
అనుగుణంగా ఉంది.[a] **12** క్రీస్తుయేసు వల్లే
మనం ధైర్యంగా మాట్లాడగలుగుతున్నాం, ఆయన
మీద ఉన్న విశ్వాసం ద్వారానే దేవునికి నిర్భ
యంగా ప్రార్థించగలుగుతున్నాం.[b] **13** కాబట్టి
నేను మిమ్మల్ని కోరేది ఏమిటంటే, మీ కోసం నేను
అనుభవిస్తున్న శ్రమల్ని చూసి కృంగిపోకండి.
ఎందుకంటే, అవి మీకు ఘనతను తెస్తాయి.[c]

**14** అందుకే నేను మోకరించి తండ్రికి
ప్రార్థిస్తున్నాను. **15** పరలోకంలో, భూమ్మీద
ఉన్న ప్రతీ కుటుంబం ఆయన వల్లే ఉని
కిలో ఉంది. **16** ఆయన ఎంతో మహిమగల
దేవుడు. ఆయన తన పవిత్రశక్తి ద్వారా మీకు
శక్తినిచ్చి మీ హృదయాల్ని, మనసుల్ని బల
పర్చాలని[d] ప్రార్థిస్తున్నాను; **17** మీ విశ్వాసం
ద్వారా మీ హృదయాల్లో ప్రేమతోపాటు క్రీస్తు
నివసించాలని,[e] మీరు వేళ్లూనుకున్న చెట్టులా[f]
పునాది మీద స్థిరంగా ఉండాలని,[g] **18** అలా
మీరు పవిత్రులందరితో పాటు దేవుని విష
యాల వెడల్పు, పొడవు, ఎత్తు, లోతు ఎంత
అనేది పూర్తిగా గ్రహించాలని, **19** జ్ఞానాన్ని
మించిన క్రీస్తు ప్రేమను[h] తెలుసుకోవాలని కోరు
కుంటున్నాను; అప్పుడు మీరు దేవుడు ఇచ్చే
దైవిక లక్షణాలన్నిటినీ పూర్తిగా అలవర్చుకో
గలుగుతారు.

**20** మనలో పనిచేస్తున్న తన శక్తి[i] ప్రకారం,
దేవుడు మనం అడిగే వాటన్నిటికన్నా, ఊహించ
గలిగే వాటన్నిటికన్నా ఎంతో గొప్పవాటిని చేయ
గలడు.[j] **21** ఆయనకు సంఘం ద్వారా, క్రీస్తు
యేసు ద్వారా తరతరాలు, యుగయుగాలు
మహిమ కలగాలి. ఆమేన్.

**4** కాబట్టి ప్రభువు ఖైదీనైన నేను,[k] మీరు
అందుకున్న పిలుపుకు తగ్గట్టు నడు
చుకోమని[l] మిమ్మల్ని బ్రతిమాలుతున్నాను.
**2** అంటే, ఎప్పుడూ వినయంగా*[m] సౌమ్యంగా
ఉంటూ, ఓర్పు చూపిస్తూ,[n] ప్రేమతో ఒకరినొకరు
భరించుకుంటూ,[o] **3** ఒకరితో ఒకరు శాంతి
యుతంగా మెలుగుతూ, పవిత్రశక్తి వల్ల కలి
గిన ఐక్యతను కాపాడుకోవడానికి పట్టుదలగా
ప్రయత్నిస్తూ ఉండమని బ్రతిమాలుతున్నాను.[a]
**4** మీరు ఏ నిరీక్షణ కోసం పిలుపు అందుకు
న్నారో ఆ నిరీక్షణ ఒక్కటే,[b] అలాగే శరీరం
ఒక్కటే,[c] పవిత్రశక్తి ఒక్కటే;[d] **5** ప్రభువు
ఒక్కడే,[e] విశ్వాసం* ఒక్కటే, బాప్తిస్మం ఒక్కటే;
**6** అందరికీ తండ్రైన దేవుడు ఒక్కడే. ఆయనకు
అందరి మీద అధికారం ఉంది, ఆయన అందరి
ద్వారా పనిచేస్తున్నాడు, ఆయన శక్తి అందరిలో
పనిచేస్తోంది.

**7** క్రీస్తు ఉచిత బహుమతిని పంచి
ఇచ్చిన ప్రకారం దేవుడు మనలో ఒక్కొక్కరికి
అపారదయను అనుగ్రహించాడు.[f] **8** ఎందు
కంటే లేఖనం ఇలా చెప్తుంది: "ఆయన పైకి
వెళ్తున్నప్పుడు బందీల్ని తీసుకెళ్లాడు; మనుషుల్లో
వరాల్ని* ఇచ్చాడు."[g] **9** ఇక్కడ, "ఆయన పైకి
వెళ్తున్నప్పుడు" అనే మాటకు అర్థం ఏంటి?
ఆయన కిందికి, అంటే భూమ్మీదికి వచ్చాడనే కదా.
**10** కిందికి వచ్చిన ఆయనే, అన్నిటినీ పూర్తిచే
యగలిగేలా ఆకాశమంతటినీ దాటి[h] ఎంతో పైకి
వెళ్లాడు.[i]

**11** ఆయన కొందర్ని అపొస్తలులుగా,[j]
కొందర్ని ప్రవక్తలుగా,[k] కొందర్ని మంచివార్త
ప్రచారకులుగా,*[l] కొందర్ని కాపరులుగా, బోధ
కులుగా[m] ఇచ్చాడు. **12** పవిత్రుల్ని సరైన
దారిలో పెట్టడానికి,* పరిచర్య పని చేయడానికి,
క్రీస్తు శరీరాన్ని# బలపర్చడానికి△[n] వాళ్లను
ఏర్పాటు చేశాడు. **13** మనందరం విశ్వాసం
విషయంలో, దేవుని కుమారుని గురించిన సరైన
జ్ఞానం విషయంలో ఒక్కటయ్యేవరకు, సంపూర్ణ
పరిణతిగల క్రీస్తులా పూర్తిస్థాయిలో పరిణతి
సాధించేవరకు[o] వాళ్లు ఆ పని చేస్తుంటారు.
**14** కాబట్టి మనం ఇకనుండి చిన్నపిల్లల్లా ఉండ
కూడదు. అంటే, కుయుక్తితో ఇతరుల్ని మోసం
చేసేవాళ్ల తప్పుడు బోధల్ని నమ్మి సముద్రపు
కెరటాలకు, గాలికి అటూఇటూ కొట్టుకుపోయే
పడవలా ఉండకూడదు.[p] **15** అయితే, మనం
నిజమే మాట్లాడుతూ, ప్రేమతో పురికొల్పబడి
మన శిరస్సయిన క్రీస్తు[q] కింద అన్ని విషయాల్లో

**3వ అధ్యా.**
a ఎఫె 1:11
b యోహా 14:6 హెబ్రీ 4:15, 16
c 2తి 2:10
d 2కొ 4:16
e యోహా 14:23
f కొలొ 2:6, 7
g కొలొ 1:23
h రోమా 8:35
i కొలొ 1:29
j మార్కు 11:24

**4వ అధ్యా.**
k ఫిలే 9
l ఫిలి 1:27
m మత్త 11:29 రోమా 12:3 ఫిలి 2:3 1పే 5:5
n 1థె 5:14
o 1కొ 13:4

**2వ వరుస**
a 1కొ 1:10 కొలొ 3:15
b 1పే 1:3, 4
c రోమా 12:5
d 1కొ 12:4
e 1కొ 8:6 1కొ 12:5, 6
f 1కొ 12:11
g కీర్త 68:18 1కొ 12:28 ఎఫె 4:11
h హెబ్రీ 9:24
i అపొ 1:9 1తి 3:16
j మత్త 10:2-4
k 1కొ 12:28
l అపొ 21:8
m అపొ 13:1 యాకో 3:1
n 1కొ 14:26
o 1కొ 14:20
p హెబ్రీ 13:9
q 1కొ 11:3 కొలొ 1:18

4:2 *లేదా "దీనమనస్సుతో."

4:5 *లేదా "సరైన మార్గం." 4:8 *లేదా "కానుకల్ని." 4:11 *లేదా "సువార్తికులుగా." 4:12 *లేదా "పవిత్రులకు శిక్షణ ఇవ్వడానికి." #అంటే, సంఘాన్ని. △అక్ష., "కట్టడానికి."

పరిణతి సాధించేవరకు ఎదుగుతూ ఉందాం.
**16** ఆయన నుండి శరీరమంతా[a] చక్కగా అమ
ర్చబడుతుంది, అవయవాలన్నీ ఒకదానికొకటి
సహకరించుకుంటూ శరీరానికి అవసరమైన
దాన్ని అందిస్తాయి. ప్రతీ అవయవం తన పనిని
సరిగ్గా చేస్తే శరీరం బాగా ఎదుగుతుంది, ప్రేమలో
బలపడుతుంది.[b]

**17** కాబట్టి ప్రభువు పేరున నేను మీకు చెప్పేది,
మిమ్మల్ని వేడుకునేది ఏమిటంటే, మీరిక అన్యజ
నుల్లా అర్థంపర్థంలేని* ఆలోచనల[c] ప్రకారం నడు
చుకోకండి.[d] **18** తమ అజ్ఞానం వల్ల, మొద్దు
బారిన హృదయాల వల్ల వాళ్లు* చీకట్లో ఉన్నారు,
దేవుడు ఇస్తానన్న శాశ్వత జీవితానికి దూరంగా
ఉన్నారు. **19** వాళ్లు నైతిక విచక్షణను పూర్తిగా
కోల్పోయి, అత్యాశతో అన్నిరకాల అపవిత్ర
మైన పనులు చేస్తూ లెక్కలేనితనంలో*[e] మునిగి
పోయారు.

**20** అయితే క్రీస్తు గురించి మీరు అలా నేర్చు
కోలేదు. **21** (మీరు నిజంగా ఆయన మాటలు
విని, యేసులో ఉన్న సత్యానికి అనుగుణంగా
బోధించబడివుంటే, ఈ విషయం మీకు తెలుసు.)
**22** మీరు మీ పాత ప్రవర్తనకు అనుగుణంగా
ఉన్న పాత వ్యక్తిత్వాన్ని వదిలేయాలని[f] నేర్చు
కున్నారు. అది దాని మోసపూరిత కోరికల
వల్ల దిగజారుతూ ఉంది.[g] **23** అలాగే మీరు
కొత్త ఆలోచనా విధానాన్ని* అలవర్చుకుంటూ
ఉండాలి;[h] **24** నిజమైన నీతికి, విశ్వసనీయ
తకు అనుగుణంగా దేవుని ఇష్టప్రకారం సృష్టించ
బడిన కొత్త వ్యక్తిత్వాన్ని ధరించుకోవాలి.[i]

**25** కాబట్టి, మోసం చేయడం మానేసిన
మీరు సాటిమనిషితో* నిజమే మాట్లాడండి.[j]
ఎందుకంటే మనందరం ఒకే శరీరంలోని అవ
యవాలం.[k] **26** మీకు కోపం వచ్చినా, పాపం
మాత్రం చేయకండి,[l] సూర్యుడు అస్తమించే
లోపే మీ కోపాన్ని తీసేసుకోండి;[m] **27** అపవా
దికి అవకాశం* ఇవ్వకండి.[n] **28** దొంగతనం
చేసేవాళ్లు ఇకనుండి దొంగతనం చేయకూడదు;
బదులుగా కష్టపడి పనిచేయాలి,[a] అవసరంలో
ఉన్నవాళ్లకు ఎంతోకొంత ఇవ్వగలిగేలా తమ
సొంత చేతులతో నిజాయితీగల పని చేయాలి.[b]
**29** మీ నోటి నుండి చెడ్డ మాట అనేదే
రాకూడదు.[c] బదులుగా, వినేవాళ్లకు ప్రయో
జనం కలిగేలా అవసరాన్ని బట్టి, బలపర్చే మంచి
మాటలే మాట్లాడండి.[d] **30** దేవుని పవిత్ర
శక్తిని బాధపెట్టకండి.*[e] మీరు విమోచన క్రయ
ధనం# ద్వారా విడుదల పొందే[f] రోజు కోసం
దేవుడు ఆ పవిత్రశక్తితోనే మీకు ముద్ర వేశాడు.[g]

**31** మీరు అన్నిరకాల ద్వేషం, అలాగే కోపం,
ఆగ్రహం, అరవడం, తిట్టడం, అన్నిరకాల చెడు
తనం మానేయండి.[h] **32** బదులుగా ఒకరితో
ఒకరు దయగా మెలగండి, కనికరం చూపిం
చండి,[i] క్రీస్తు ద్వారా దేవుడు మిమ్మల్ని
మనస్ఫూర్తిగా క్షమించినట్టే మీరూ ఒకరినొకరు
మనస్ఫూర్తిగా క్షమించుకోండి.[j]

**5** కాబట్టి మీరు, దేవునికి ప్రియమైన పిల్లల్లా
ఆయన్ని అనుకరించండి,[k] **2** ప్రేమతో
నడుచుకుంటూ ఉండండి, క్రీస్తు కూడా మనల్ని*
ప్రేమించి,[l] మన# కోసం తనను తాను దేవు
నికి పరిమళభరిత అర్పణగా, బలిగా అర్పించు
కున్నాడు.[m]

**3** లైంగిక పాపం,* అన్నిరకాల అపవిత్రత,
అత్యాశ అనేవాటి ప్రస్తావన కూడా మీ మధ్య
రానివ్వకండి,[n] అది పవిత్రులకు తగదు;[o]
**4** అంతేకాదు అవమానకరమైన ప్రవర్తన,
మూర్ఖంగా మాట్లాడడం, అసభ్యమైన హాస్యం
అనేవి కూడా పవిత్రులకు తగవు. బదులుగా,
మీరు దేవునికి కృతజ్ఞతలు చెప్తూ ఉండండి.[p]
**5** ఎందుకంటే లైంగిక పాపి*[q] గానీ, అప
విత్రుడు గానీ, విగ్రహపూజ చేసేవాళ్లతో సమా
నుడైన అత్యాశపరుడు[r] గానీ క్రీస్తు పరిపాలించే
దేవుని రాజ్యానికి వారసుడు అవ్వడని[s] మీకు
తెలుసు, ఈ విషయాన్ని మీరు పూర్తిగా అర్థం
చేసుకున్నారు.

**4వ అధ్యా.**
a 1కొ 12:27
b కొలా 2:19
c రోమా 1:21
d 1పే 4:3
e గల 5:19
f రోమా 6:6; కొలా 3:9
g రోమా 7:23
h కీర్త 51:10; రోమా 12:2
i కొలా 3:10
j జెక 8:16; కొలా 3:8, 9; ప్రక 21:8
k రోమా 12:5
l కీర్త 4:4
m లేవీ 19:17; కొలా 3:13
n యాకో 4:7

**2వ వరుస**
a 2థె 3:10
b అపొ 20:35; 1థె 4:11, 12
c మత్త 15:11; యాకో 3:10
d కొలా 4:6
e యెష 63:10
f రోమా 8:23
g ఎఫె 1:13
h తీతు 3:2
i కొలా 3:12
j మత్త 6:14; మత్త 18:35

**5వ అధ్యా.**
k మత్త 5:48; లూకా 6:36
l యోహా 13:34
m నిర్గ 29:18
n 1కొ 5:11
o 1థె 4:3
p 1థె 5:18
q అపొ 15:28, 29
r 1తి 3:8; తీతు 1:7
s 1కొ 6:9, 10; గల 5:19, 21

**4:17** *లేదా "వ్యర్థమైన." **4:18** *అక్ష., "వాళ్ల మనసులు." **4:19** *లేదా "సిగ్గులేని ప్రవర్తనలో." గ్రీకులో అసెల్జీయ. పదకోశం చూడండి. **4:23** *లేదా "మనసును నిర్దేశించే శక్తిని." అక్ష., "మానసిక స్ఫూర్తిని." **4:25** *లేదా "పొరుగువాడితో." **4:27** *లేదా "చోటు."

**4:30** *లేదా "దుఃఖపెట్టకండి." #పదకోశం చూడండి. **5:2** *లేదా "మిమ్మల్ని" అయ్యుంటుంది. #లేదా "మీ" అయ్యుంటుంది. **5:3** *గ్రీకులో పోర్నియా. పదకోశం చూడండి. **5:5** *పదకోశంలో "లైంగిక పాపం" చూడండి.

**6** పనికిరాని మాటలతో ఎవరూ మిమ్మల్ని మోసం చేయకుండా చూసుకోండి, ఎందుకంటే అలాంటివాటి వల్ల అవిధేయుల మీదికి దేవుని ఆగ్రహం వస్తుంది. **7** కాబట్టి, మీరు వాళ్లలా ఉండకండి; **8** ఒకప్పుడు మీరు చీకట్లో ఉన్నారు, కానీ ఇప్పుడు ప్రభువు శిష్యులుగా వెలుగులో ఉన్నారు.[a] కాబట్టి వెలుగు బిడ్డల్లా నడుచుకోండి, **9** ఎందుకంటే వెలుగు ఫలంలో అన్నిరకాల మంచితనం, నీతి, సత్యం ఉన్నాయి.[b] **10** ప్రభువుకు ఏది ఇష్టమో జాగ్రత్తగా తెలుసుకుంటూ* ఉండండి;[c] **11** పనికిరాని చీకటి పనులు మానేయండి;[d] బదులుగా వాటిని బట్టబయలు చేయండి. **12** ఎందుకంటే, ప్రజలు రహస్యంగా చేసే పనుల గురించి ప్రస్తావించడం కూడా సిగ్గుచేటు. **13** వెలుగు అన్నిటినీ బట్టబయలు చేస్తుంది, కాబట్టి బట్టబయలు అయ్యేవన్నీ వెలుగే. **14** అందుకే దేవుడు ఇలా అంటున్నాడు: "నిద్రిస్తున్న ఓ మనిషీ, మేలుకో, మృతుల్లో నుండి బ్రతికి రా,[e] క్రీస్తు నీ మీద ప్రకాశిస్తాడు."[f]

**15** కాబట్టి మీరు చాలా జాగ్రత్తగా ఉంటూ తెలివితక్కువవాళ్లలా కాకుండా తెలివిగలవాళ్లలా నడుచుకోండి, **16** మీ సమయాన్ని శ్రేష్ఠమైన విధంగా ఉపయోగించుకోండి,* ఎందుకంటే రోజులు చెడ్డవి. **17** అందుకే మీరు మూర్ఖుల్లా ప్రవర్తించకండి, బదులుగా యెహోవా* ఇష్టం ఏమిటో అర్థంచేసుకుంటూ ఉండండి.[g] **18** అంతేకాదు మద్యం* మత్తులో ఉండకండి,[h] అది విపరీత# ప్రవర్తనకు దారి తీస్తుంది. బదులుగా పవిత్రశక్తితో నింపబడుతూ ఉండండి. **19** కీర్తనలు, దేవుణ్ణి స్తుతించే పాటలు, ఆరాధనా గీతాలు పాడుతూ#[i] ఒకరినొకరు బలపర్చుకోండి, మీ హృదయాల్లో యెహోవాకు* స్తుతిగీతాలు పాడండి,[j] **20** ఎల్లప్పుడూ మన తండ్రైన దేవునికి మన ప్రభువైన యేసుక్రీస్తు పేరున ప్రతీ విషయంలో కృతజ్ఞతలు చెప్తూ ఉండండి.[k]

**21** క్రీస్తు మీద ప్రగాఢ గౌరవంతో* ఒకరికొకరు లోబడివుండండి.[a] **22** భార్యలు ప్రభువుకు లోబడివున్నట్టే భర్తలకు లోబడివుండాలి.[b] **23** ఎందుకంటే, సంఘం అనే శరీరానికి క్రీస్తు శిరస్సుగా,[c] రక్షకుడిగా ఉన్నట్టే, భర్త కూడా తన భార్యకు శిరస్సుగా ఉన్నాడు.[d] **24** సంఘం క్రీస్తుకు లోబడివున్నట్టే, భార్య కూడా ప్రతీ విషయంలో భర్తకు లోబడివుండాలి. **25** భర్తలారా, క్రీస్తు సంఘాన్ని ప్రేమించి, దాని కోసం తన ప్రాణం పెట్టాడు,[e] అలాగే మీరు కూడా మీ భార్యల్ని ప్రేమిస్తూ ఉండండి;[f] **26** ఆయన, సంఘాన్ని దేవుని వాక్యమనే నీళ్లతో కడిగి పవిత్రపర్చాలని[g] అలా చేశాడు; **27** సంఘం మచ్చ గానీ ముడత గానీ ఇంకే లోపం గానీ లేకుండా[h] పవిత్రంగా, నిష్కళంకంగా ఉండాలని,[i] అలా అది తన కళ్లముందు వైభవంగా కనిపించాలని ఆయన అలా చేశాడు.

**28** అలాగే భర్తలు కూడా తమ సొంత శరీరాన్ని ప్రేమించుకున్నట్టు తమ భార్యల్ని ప్రేమించాలి. తన భార్యను ప్రేమించే వ్యక్తి తనను తాను ప్రేమించుకుంటున్నాడు. **29** ఏ మనిషీ తన శరీరాన్ని ద్వేషించుకోడు కానీ దాన్ని పోషించి, సంరక్షించుకుంటాడు. క్రీస్తు కూడా సంఘాన్ని అలాగే చూసుకుంటున్నాడు. **30** ఎందుకంటే మనం ఆయన శరీర అవయవాలం.[j] **31** "అందుకే, పురుషుడు తన అమ్మానాన్నల్ని విడిచిపెట్టి, తన భార్యను అంటిపెట్టుకొని ఉంటాడు,* వాళ్లిద్దరూ ఒక్క శరీరంగా ఉంటారు."[k] **32** ఈ పవిత్ర రహస్యం[l] గొప్పది. ఇప్పుడు నేను క్రీస్తు గురించి, సంఘం గురించి మాట్లాడుతున్నాను.[m] **33** ఏదేమైనా, మీలో ప్రతీ ఒక్కరు తనను తాను ప్రేమించుకున్నట్టు తన భార్యను ప్రేమించాలి;[n] భార్య విషయానికొస్తే, ఆమెకు తన భర్త మీద ప్రగాఢ గౌరవం ఉండాలి.[o]

**6** పిల్లలారా, ప్రభువు ఇష్టానికి అనుగుణంగా మీ అమ్మానాన్నల మాట వినండి,*[p] ఇది దేవుని దృష్టికి సరైనది. **2** వాగ్దానంతో పాటు

5:10 *లేదా "నిర్ధారించుకుంటూ." 5:16 *అక్ష., "నియమిత సమయాన్ని కొనుక్కోండి." 5:17, 19 *అనుబంధం A5 చూడండి. 5:18 *అక్ష., "ద్రాక్షారసం." #లేదా "అమర్యాదకరమైన." 5:19 #లేదా "మీకోసం పాడుకుంటూ" అయ్యుంటుంది.

5:21 *అక్ష., "భయంతో." 5:31 *లేదా "భార్యతోనే ఉండిపోతాడు." 6:1 *లేదా "విధేయులై ఉండండి."

**5వ అధ్యా.**
a మత్త 5:16; యోహా 12:36; 1పే 2:9
b గల 5:22, 23
c రోమా 12:2
d రోమా 13:12, 13; 2కొ 6:14
e కొలొ 2:13
f యోహా 8:12
g రోమా 12:2; 1థె 4:3; 1పే 4:2
h యెష 5:11
i యాకో 5:13
j కీర్త 33:2, 3; అపొ 16:25; కొలొ 3:16
k కొలొ 3:17; 1థె 5:18

**2వ వరుస**
a ఫిలి 2:3; 1పే 5:5
b తీతు 2:4, 5; 1పే 3:1
c 1కొ 11:3
d రోమా 7:2
e అపొ 20:28
f 1పే 3:7
g యోహా 17:17
h తీతు 2:13, 14
i కొలొ 1:21, 22
j రోమా 12:5; ఎఫె 1:22, 23
k ఆది 2:24; మత్త 19:5
l ఎఫె 1:9, 10; కొలొ 1:26, 27
m ఎఫె 3:5, 6
n కొలొ 3:19
o 1పే 3:5, 6

**6వ అధ్యా.**
p సామె 1:8; సామె 6:20; కొలొ 3:20

ఇవ్వబడిన మొదటి ఆజ్ఞ ఇదే: “నువ్వు మీ అమ్మా
నాన్నల్ని గౌరవించు.[a] 3 అప్పుడు నీ జీవితం
బాగుంటుంది,* నువ్వు భూమ్మీద ఎక్కువకాలం
జీవిస్తావు.” 4 తండ్రులారా, మీ పిల్లలకు
కోపం తెప్పించకండి;[b] బదులుగా యెహోవా*
నిర్దేశాల ప్రకారం క్రమశిక్షణను,[c] ఉపదేశాన్ని
ఇస్తూ# వాళ్లను పెంచండి.[d]

5 దాసులారా, క్రీస్తుకు విధేయత చూపించి
నట్టు, భూమ్మీదున్న మీ యజమానులకు
భయంతో, గౌరవంతో మనస్ఫూర్తిగా విధే
యత చూపించండి.[e] 6 మనుషుల్ని మెప్పిం
చాలనే ఉద్దేశంతో, వాళ్లు చూస్తున్నప్పుడు
మాత్రమే కాదుగానీ[f] క్రీస్తు దాసుల్లా దేవుని
ఇష్టాన్ని జరిగిస్తున్నట్టు నిండు హృదయంతో*
విధేయత చూపించండి.[g] 7 మనుషులకు సేవ
చేస్తున్నట్టు కాకుండా యెహోవాకు* సేవ చేస్తు
న్నట్టు[h] మంచి మనసుతో చేయండి. 8 ఎందు
కంటే దాసుడైనా, స్వతంత్రుడైనా మంచిపని చేసే
ప్రతీ వ్యక్తి యెహోవా* నుండి ప్రతిఫలం పొందు
తాడని మీకు తెలుసు.[i] 9 యజమానులారా,
మీరు కూడా మీ దాసులతో అలాగే ప్రవర్తిం
చండి, వాళ్లను బెదిరించకండి. ఎందుకంటే
వాళ్లకూ మీకూ యజమాని అయిన వ్యక్తి పర
లోకంలో ఉన్నాడని[j] మీకు తెలుసు. ఆయనకు
పక్షపాతం లేదు.

10 చివరిగా నేను మిమ్మల్ని వేడుకునేది ఏమి
టంటే, ప్రభువు తన మహాబలంతో ఇచ్చే శక్తిని
పొందుతూ ఉండండి.[k] 11 మీరు అపవాది
పన్నాగాలకు* పడిపోకుండా స్థిరంగా నిలబడగ
లిగేలా దేవుడు ఇచ్చే సంపూర్ణ యుద్ధ కవచాన్ని
ధరించండి.[l] 12 ఎందుకంటే, మనం పోరాడు
తున్నది*[m] మనుషులతో కాదు; మనం ప్రభుత్వా
లతో, అధికారాలతో, ఈ చీకటి ప్రపంచ
పాలకులతో, అంటే పరలోకంలోని చెడ్డదూతల#
సైన్యంతో[n] పోరాడుతున్నాం. 13 అందుకే,
మీరు దేవుడు ఇచ్చే సంపూర్ణ యుద్ధ కవచాన్ని
ధరించండి.[a] మీరలా చేస్తే, శత్రువు దాడిచేసి
నప్పుడు* అతన్ని ఎదిరించగలుగుతారు; మీరు
చేయాల్సినవన్నీ చేస్తే, స్థిరంగా నిలబడి పోరాడగ
లుగుతారు.

14 కాబట్టి మీరు నడుముకు సత్యం అనే దట్టీ
కట్టుకుని,[b] ఛాతికి నీతి అనే కవచం తొడుక్కుని[c]
స్థిరంగా నిలబడండి; 15 మీ పాదాలకు,
శాంతి సువార్త ప్రకటించడం కోసం సంసిద్ధత
అనే చెప్పులు వేసుకోండి.[d] 16 వీటన్నిటితో
పాటు విశ్వాసం అనే పెద్ద డాలు పట్టుకోండి,[e]
దానితో మీరు దుష్టుడి అగ్ని బాణాలన్నీ* ఆర్పే
యగలుగుతారు.[f] 17 అంతేకాదు, మీ తలకు
రక్షణ అనే శిరస్త్రాణం* పెట్టుకోండి,[g] పవిత్రశక్తి
ద్వారా ఇవ్వబడిన దేవుని వాక్యం అనే ఖడ్గం పట్టు
కోండి.[h] 18 అలాగే, ప్రతీ సందర్భంలో అన్ని
రకాల ప్రార్థనలతో,[i] అభ్యర్థనలతో పవిత్రశక్తికి
అనుగుణంగా ప్రార్థిస్తూ ఉండండి.[j] అందుకోసం
ఎల్లప్పుడూ మెలకువగా ఉంటూ, పవిత్రులం
దరి కోసం వేడుకుంటూ ఉండండి. 19 నేను
మంచివార్త గురించిన పవిత్ర రహస్యాన్ని తెలియ
జేయడానికి నోరు తెరిచినప్పుడు సరైన పదా
లతో ధైర్యంగా మాట్లాడగలిగేలా నాకోసం కూడా
ప్రార్థించండి.[k] 20 ఆ మంచివార్త కోసమే నేను
సంకెళ్లు వేయబడిన రాయబారిగా పనిచేస్తు
న్నాను.[l] నేను దాని గురించి మాట్లాడాల్సినంత
ధైర్యంగా మాట్లాడేలా నాకోసం ప్రార్థించండి.

21 ప్రియ సహోదరుడూ ప్రభువుకు నమ్మక
మైన పరిచారకుడూ అయిన తుకికు[m] నా
గురించి, నా పనుల గురించి మీకు అన్నీ వివ
రంగా చెప్తాడు.[n] 22 మేమెలా ఉన్నామో మీకు
తెలియాలని, అతను మీ హృదయాలకు ఊరట
నివ్వాలని అతన్ని మీ దగ్గరికి పంపిస్తున్నాను.

23 తండ్రైన దేవుని నుండి, ప్రభువైన యేసు
క్రీస్తు నుండి సహోదరులు శాంతిని, విశ్వాసంతో
కూడిన ప్రేమను పొందాలని కోరుకుంటున్నాను.
24 మన ప్రభువైన యేసుక్రీస్తు మీద చెక్కుచెద
రని ప్రేమ ఉన్నవాళ్లందరికీ దేవుని అపారదయ
తోడుండాలి.

---

6:3 *లేదా “నువ్వు వర్ధిల్లుతావు.” 6:4, 7, 8 *అనుబంధం A5 చూడండి. 6:4 #లేదా “మార్గ నిర్దేశాన్ని ఇస్తూ; ఆయన మనసును నాటుతూ.” 6:6 *లేదా “ప్రాణంతో.” పదకోశం చూడండి. 6:11 *లేదా “వ్యూహాలకు.” 6:12 *అక్ష., “మన కుస్తీ పట్టు.” #పదకోశం చూడండి.

6:13 *అక్ష., “చెడ్డ రోజున.” 6:16 *లేదా “విసిరే ఆయుధాలన్నీ; చిన్న బల్లెములన్నీ.” 6:17 *అంటే, హెల్మెట్.

---

**6వ అధ్యా.**

a నిర్గ 20:12; ద్వితీ 5:16; సామె 20:20; సామె 23:22; మత్త 15:4
b కొలొ 3:21
c సామె 13:24
d ద్వితీ 6:6, 7; సామె 3:11; సామె 19:18; సామె 22:6
e 1తి 6:1; 1పే 2:18
f కొలొ 3:22
g లూకా 10:27
h 1కొ 10:31
i కొలొ 3:23, 24
j 1కొ 7:22
k ఎఫె 3:16
l రోమా 13:12
m 2తి 4:7
n 2పే 2:4

**2వ వరుస**

a 2కొ 6:4, 7
b యెష 11:5
c సామె 4:23; యెష 59:17
d యెష 52:7; రోమా 10:15
e 1యో 5:4
f 1పే 5:8, 9
g యెష 59:17; 1థె 5:8
h హెబ్రీ 4:12
i కొలొ 4:2
j యూదా 20
k కొలొ 4:3
l 2కొ 5:20
m 2తి 4:12; తీతు 3:12
n కొలొ 4:7, 8

# ఫిలిప్పీయులకు

## రాసిన ఉత్తరం

విషయసూచిక


1 శుభాకాంక్షలు (1, 2)
దేవునికి కృతజ్ఞతలు; పౌలు ప్రార్థన (3-11)
సమస్య ఉన్నా మంచివార్త వ్యాపించడం (12-20)
బ్రతికుంటే క్రీస్తు కోసం, చనిపోయినా లాభమే (21-26)
మంచివార్తకు తగ్గట్టు ప్రవర్తించండి (27-30)

2 క్రైస్తవ వినయం (1-4)
క్రీస్తు వినయం, ఆయన హెచ్చించబడడం (5-11)
మీ సొంత రక్షణ కోసం కృషి చేయండి (12-18)
జ్యోతుల్లా ప్రకాశిస్తున్నారు (15)
తిమోతిని, ఎపఫ్రొదితును పంపడం (19-30)

3 శరీరం విషయంలో గొప్పలు చెప్పుకోను (1-11)
క్రీస్తు కోసం అన్నిటినీ నష్టంగా ఎంచాను (7-9)
లక్ష్యం వైపే పరుగెత్తుతున్నాను (12-21)
పరలోకంలో పౌరసత్వం (20)

4 ఐక్యత, సంతోషం, సరైన ఆలోచనలు (1-9)
ఏ విషయం గురించీ ఆందోళన పడకండి (6, 7)
ఫిలిప్పీయులు ఇచ్చిన బహుమతుల విషయంలో కృతజ్ఞత (10-20)
చివర్లో శుభాకాంక్షలు (21-23)


**1** ఫిలిప్పీలోని[a] క్రీస్తుయేసు శిష్యులైన
పవిత్రులందరికీ, అలాగే పర్యవేక్షకులకు,
సంఘ పరిచారకులకు[b] క్రీస్తుయేసు దాసులైన
పౌలు, తిమోతి రాస్తున్న ఉత్తరం.

**2** మన తండ్రైన దేవుడు, అలాగే ప్రభు
వైన యేసుక్రీస్తు మీకు అపారదయను, శాంతిని
అనుగ్రహించాలి.

**3** నేను మిమ్మల్ని గుర్తుచేసుకున్న ప్రతీసారి
నా దేవునికి కృతజ్ఞతలు చెప్తున్నాను. **4** నేను
మీ అందరి కోసం పట్టుదలగా ప్రార్థించినప్పు
డల్లా అలా కృతజ్ఞతలు చెప్తున్నాను. నేను
ఎప్పుడూ మీ గురించి సంతోషంగా దేవుణ్ణి వేడు
కుంటున్నాను.[c] **5** ఎందుకంటే మీరు మంచి
వార్త విన్న రోజు నుండి ఈ రోజు వరకు
దాన్ని వ్యాప్తి చేయడంలో మీ సహకారం అందిం
చారు. **6** మీలో ఒక మంచిపనిని మొదలు
పెట్టిన దేవుడే, క్రీస్తుయేసు రోజుకల్లా[d] దాన్ని
పూర్తి చేస్తాడని[e] నేను గట్టిగా నమ్ముతున్నాను.
**7** మీరు నా హృదయంలో ఉన్నారు కాబట్టి నేను
మీ అందరి గురించి అలా ఆలోచించడం సరై
నదే. నేను చెరసాలలో ఉన్నప్పుడు[a] మీరు నాకు
సహాయం చేశారు. అంతేకాదు, మంచివార్త తర
ఫున వాదించే విషయంలో,* దాన్ని ప్రకటించేలా
చట్టబద్ధమైన హక్కును సంపాదించే విషయంలో[b]
మీరు నాకు మద్దతిచ్చారు. అలా మీరూ, నేనూ
దేవుని అపారదయ నుండి ప్రయోజనం పొందాం.

**8** క్రీస్తుయేసుకు ఉన్నలాంటి వాత్సల్యమే మీ
మీద నాకు ఉంది. ఆ వాత్సల్యంతోనే నేను మీ
అందరి కోసం తపిస్తున్నాను, దీనికి దేవుడే సాక్షి.
**9** మీ ప్రేమ సరైన జ్ఞానం,[c] మంచి వివేచన
లతో[d] పాటు అంతకంతకూ పెరగాలని[e] నేను
ప్రార్థిస్తూ ఉన్నాను; **10** మీరు ఏవి ఎక్కువ
ప్రాముఖ్యమైనవో పరిశీలించి తెలుసుకోవాలని,[f]
అలా మీరు క్రీస్తు రోజు వరకు స్వచ్ఛంగా ఉండా
లని, ఇతరులు విశ్వాసం కోల్పోవడానికి కారణం
కాకుండా ఉండాలని[g] నేను ప్రార్థిస్తున్నాను;
**11** అలాగే యేసుక్రీస్తు ద్వారా మీరు పుష్కలంగా
నీతిఫలం ఫలించాలని[h] ప్రార్థిస్తున్నాను, దాని
వల్ల దేవునికి మహిమ, స్తుతి కలుగుతాయి.

---

**1వ అధ్యా.**
*a* అపొ 16:12
*b* 1తి 3:1, 8
*c* 1థె 1:2
*d* 1కొ 1:8
*e* ఫిలి 2:13

**2వ వరుస**
*a* ఎఫె 3:1
ఫిలి 1:13
కొలొ 4:18
2తి 1:8
ఫిలే 13
*b* అపొ 24:10, 14
అపొ 25:10-12
*c* యోహా 17:3
*d* హెబ్రీ 5:14
*e* 1థె 3:12
*f* రోమా 12:2
*g* రోమా 14:13, 21
*h* యోహా 15:5

**1:7** *న్యాయస్థానంలో అని తెలుస్తోంది.

12 సహోదరులారా, మీకు ఒక విషయం
చెప్పాలనుకుంటున్నాను. నా పరిస్థితి నిజానికి
మంచివార్తను వ్యాప్తి చేయడానికే తోడ్పడింది.
13 నేను క్రీస్తు కోసం ఖైదీగా ఉన్నాననే
విషయం[a] ప్రేతోర్య సైనికులందరికీ,* మిగతా
వాళ్లందరికీ తెలిసింది.[b] 14 ప్రభువు సేవలో
ఉన్న చాలామంది సహోదరులు నా సంకెళ్ల
వల్ల ప్రోత్సాహం పొంది చాలా ధైర్యంగా,
ఏమాత్రం భయపడకుండా దేవుని వాక్యాన్ని ప్రక
టిస్తున్నారు.

15 నిజమే, కొందరు ఈర్ష్యతో, శత్రుభావంతో
క్రీస్తును ప్రకటిస్తున్నారు, కానీ ఇతరులు మంచి
ఉద్దేశంతో ప్రకటిస్తున్నారు. 16 మంచి ఉద్దే
శంతో ప్రకటించేవాళ్లు ప్రేమతో క్రీస్తును ప్రక
టిస్తున్నారు, ఎందుకంటే మంచివార్త తరఫున
వాదించడానికి*[c] దేవుడు నన్ను నియమించా
డని వాళ్లకు తెలుసు. 17 కానీ ఈర్ష్యతో, శత్రు
భావంతో ప్రకటించేవాళ్లు స్వచ్ఛమైన ఉద్దేశంతో
కాకుండా, గొడవలకు దిగే మనస్తత్వంతో ప్రక
టిస్తున్నారు; ఖైదీగా ఉన్న నాకు సమ
స్యలు సృష్టించాలని వాళ్లు అలా చేస్తున్నారు.
18 కానీ దానివల్ల ఏమైంది? చెడు ఉద్దేశం
తోనో, మంచి ఉద్దేశంతోనో అన్నివిధాలుగా
క్రీస్తు గురించిన సందేశం ప్రకటించబడుతోంది;
అందుకు నేను సంతోషిస్తున్నాను. ఇకముందు
కూడా సంతోషిస్తూనే ఉంటాను. 19 ఎందు
కంటే మీ ప్రార్థనల వల్ల,[d] యేసుక్రీస్తు ఇచ్చే
పవిత్రశక్తి వల్ల[e] నాకు రక్షణ కలుగుతుందని
నాకు తెలుసు. 20 నేను ఏ రకంగానూ సిగ్గుప
డాల్సిన అవసరం రాదనే నమ్మకం, ఆశ
నాకున్నాయి. అయితే, నేను ధైర్యంగా మాట్లా
డడంవల్ల ఎప్పటిలాగే ఇప్పుడు కూడా నా* ద్వారా
క్రీస్తు మహిమపర్చబడతాడు; నేను బ్రతికున్నా
సరే, చనిపోయినా సరే, నా ద్వారా ఆయన మహి
మపర్చబడతాడు.[f]

21 నేను బ్రతికుంటే, నా జీవితాన్ని క్రీస్తు
కోసం ఉపయోగిస్తాను.[g] ఒకవేళ నేను చనిపో
యినా, అదీ నాకు లాభమే.[h] 22 నేను బ్రతి
కుంటే, నా సేవలో ఇంకా ఎక్కువ ఫలితాలు
సాధిస్తాను; అయితే నేను ఏది ఎంచుకుంటా
ననేది మాత్రం చెప్పను. 23 నేను ఈ రెండిటి
మధ్య నలిగిపోతున్నాను. ఒకవైపు నేను విడు
దల పొంది క్రీస్తుతో ఉండాలనుకుంటున్నాను,[a]
నిజానికి క్రీస్తుతో ఉండడమే చాలా మంచిది.[b]
24 మరోవైపు, మీకోసం నేను బ్రతికుండడం
చాలా అవసరం. 25 కాబట్టి మీ ప్రగతి కోసం,
విశ్వాసం వల్ల మీలో కలిగే సంతోషం కోసం
నేను బ్రతికుండి మీ అందరితో పాటు ఉంటాననే
నమ్మకం నాకుంది. 26 దానివల్ల, నేను మళ్లీ
మీతో ఉన్నప్పుడు, క్రీస్తుయేసు శిష్యులైన మీకు
నా వల్ల పట్టలేని సంతోషం కలుగుతుంది.

27 మీరు క్రీస్తు గురించిన మంచివార్తకు
తగ్గట్టు ప్రవర్తించాలన్నదే* నా కోరిక.[c] అప్పుడు,
నేను మిమ్మల్ని చూడడానికి వచ్చినా, రాకపో
యినా, మీరు ఒకే ఆలోచనతో[d] స్థిరంగా ఉంటూ,
మంచివార్త మీదున్న విశ్వాసాన్ని కాపాడుకోవ
డానికి కలిసికట్టుగా కృషి చేస్తున్నారనే వార్త
నేను వినగలుగుతాను. 28 అంతేకాదు, మీరు
వ్యతిరేకుల బెదిరింపులకు ఏమాత్రం లొంగిపో
వట్లేదని కూడా నాకు తెలుస్తుంది. ఇది వాళ్ల
నాశనానికి,[e] మీ రక్షణకు రుజువు;[f] ఈ రుజువు
దేవుని నుండి వస్తుంది. 29 ఎందుకంటే, క్రీస్తు
మీద నమ్మకం ఉంచే అవకాశమే కాదు,
ఆయన కోసం బాధలు అనుభవించే అవకాశం
కూడా మీకు దొరికింది.[g] 30 నేను ఏ పోరాటం
చేయడం మీరు చూశారో,[h] ఇప్పటికీ నేను ఏ
పోరాటం చేస్తున్నానని మీరు వింటున్నారో, అదే
పోరాటం మీరూ చేస్తున్నారు.

2 మీరు క్రీస్తుతో ఐక్యంగా ఉన్నారు, ఇత
రుల్ని ప్రోత్సహిస్తున్నారు, ప్రేమతో ఊర
టనిస్తున్నారు, శ్రద్ధ, వాత్సల్యం, కనికరం
చూపిస్తున్నారు; కాబట్టి 2 మీకందరికీ ఒకే
ఆలోచన ఉందని, ఒకే రకమైన ప్రేమ ఉందని,
మీరు పూర్తిస్థాయిలో ఐక్యంగా ఉన్నారని, మీకు
ఒకే మనసు ఉందని చూపిస్తూ[i] నా ఆనం
దాన్ని సంపూర్ణం చేయండి. 3 గొడవలకు దిగే
మనస్తత్వాన్ని,[j] అహాన్ని చూపించకండి; బదు
లుగా వినయంతో* ఇతరుల్ని మీకన్నా గొప్ప

1:13 *అంటే, రోమా చక్రవర్తిని కాపాడే సైనికుల
గుంపు. 1:16 *న్యాయస్థానంలో అని తెలుస్తోంది.
1:20 *అక్ష., “నా శరీరం.”

1:27 *లేదా “పౌరులుగా నడుచుకోవాలన్నదే.”
2:3 *లేదా “దీనమనస్సుతో.”

1వ అధ్యా.
a ఎఫె 3:1
b అపొ 28:30, 31
c ఫిలి 1:7
d 2కొ 1:11
e యోహా 15:26
f రోమా 14:8
1పే 4:16
g గల 2:20
h 1థె 4:14
2తి 4:8
ప్రక 14:13

2వ వరుస
a 2తి 4:6
b 2కొ 5:6, 8
c ఎఫె 4:1, 3
d 1కొ 1:10
e 2థె 1:6
f 2థె 1:4, 5
g అపొ 5:41
h అపొ 16:22, 23
1థె 2:2

2వ అధ్యా.
i 2కొ 13:11
1పే 3:8
j యాకో 3:14, 16

వాళ్లుగా ఎంచండి;[a] 4 మీ గురించి మాత్రమే
ఆలోచించుకోకుండా[b] ఇతరుల మీద కూడా శ్రద్ధ
చూపిస్తూ ఉండండి.[c]
5 క్రీస్తుయేసుకు ఉన్న ఈ మనస్తత్వాన్నే
మీరూ కలిగివుండండి.[d] 6 ఆయన దేవుని
స్వరూపంలో ఉన్నాసరే,[e] దేవుని స్థానాన్ని
చేజిక్కించుకోవాలనే, ఆయనతో సమానంగా
ఉండాలనే ఆలోచన కూడా రానివ్వలేదు.[f]
7 బదులుగా ఆయన అన్నీ వదులుకుని, దాసు
నిలా మారి,[g] మనిషిలా అయ్యాడు.[h] 8 అంతే
కాదు, ఆయన మనిషిగా వచ్చినప్పుడు తనను
తాను తగ్గించుకుని, చనిపోయేంతగా విధేయత
చూపించాడు;[i] అవును, హింసాకొయ్య* మీద
చనిపోయేంతగా విధేయుడయ్యాడు.[j] 9 ఈ
కారణం వల్లే దేవుడు ఆయన్ని హెచ్చించి, అంతకు
ముందు కన్నా ఉన్నతమైన స్థానంలో పెట్టాడు,[k]
దయతో అన్నిటికన్నా శ్రేష్ఠమైన పేరును ఆయ
నకు ఇచ్చాడు.[l] 10 పరలోకంలో, భూమ్మీద,
భూమికింద ఉన్న ప్రతీ ఒక్కరు యేసు
పేరున మోకరించాలని, 11 తండ్రైన దేవునికి
మహిమ కలిగేలా ప్రతీ ఒక్కరు యేసుక్రీస్తే ప్రభు
వని బహిరంగంగా ఒప్పుకోవాలని[m] దేవుడు అలా
చేశాడు.

12 నా ప్రియ సహోదరులారా, మీరు
ఎప్పుడూ లోబడుతూ ఉన్నారు, నేను మీతో
ఉన్నప్పుడే కాదు, నేను మీతో లేని ఈ సమ
యంలో ఇంకా ఎక్కువగా లోబడుతున్నారు. అదే
విధంగా మీరు భయంతో, వణుకుతో మీ సొంత
రక్షణ కోసం కృషిచేస్తూ ఉండండి. 13 ఎందు
కంటే తనకు ఇష్టమైనవి చేయాలనే కోరికను,
దాని ప్రకారం ప్రవర్తించే శక్తిని ఇచ్చి దేవుడే
మిమ్మల్ని బలపరుస్తాడు. అలా చేయడం ఆయ
నకు ఇష్టం. 14 మీరు ఏమి చేసినా సణగ
కుండా,[n] వాదించుకోకుండా[o] చేయండి;
15 అప్పుడే మీరు ఏ నిందా లేకుండా నిర్దో
షంగా ఉండగలుగుతారు; లోకంలో జ్యోతుల్లా
ప్రకాశిస్తున్న మీరు,[p] ఈ చెడ్డ* తరం[q] మధ్య ఏ
మచ్చా లేకుండా దేవుని పిల్లలుగా ఉండగలుగు
తారు. 16 మీరు జీవ వాక్యాన్ని[r] గట్టిగా పట్టు
కొని ఉండండి. దానివల్ల, నేను అనవసరంగా పరు
గెత్తలేదని, వృథాగా కష్టపడలేదని తెలుసుకుని
క్రీస్తు రోజున నాకు సంతోషం కలుగుతుంది.
17 మీ విశ్వాసం వల్ల మీరు చేసే పవిత్రసేవ*
అనే బలి[a] మీద నేను పానీయార్పణగా పోయ
బడుతున్నా[b] సరే నాకు ఆనందమే, మీ అంద
రితో పాటు నేనూ సంతోషిస్తాను. 18 అలాగే
మీరు కూడా ఆనందించాలి, నాతో పాటు సంతో
షించాలి.

19 యేసు ప్రభువుకు ఇష్టమైతే, త్వరలోనే
తిమోతిని మీ దగ్గరికి పంపించాలని అనుకుం
టున్నాను.[c] అతను మీ గురించిన విశేషాలు
నాకు చెప్తే, నాకు ప్రోత్సాహం కలుగుతుంది.
20 అతనిలాంటి మనస్తత్వం కలిగి మీ విష
యంలో నిజమైన శ్రద్ధ చూపించేవాళ్లు ఇంకె
వ్వరూ నా దగ్గర లేరు. 21 మిగతావాళ్లంతా
ఎవరి పనులు వాళ్లు చూసుకుంటున్నారే తప్ప
యేసుక్రీస్తుకు సంబంధించిన పనులు చూడట్లేదు.
22 కానీ తిమోతి తానేంటో నిరూపించుకున్నా
డని మీకు తెలుసు. ఒక పిల్లవాడు[d] తన తండ్రితో
కలిసి పనిచేసినట్టు, మంచివార్తను వ్యాప్తిచేయ
డానికి అతను నాతో కలిసి సేవచేశాడు.
23 అందుకని, అతన్నే మీ దగ్గరికి పంపించా
లని అనుకుంటున్నాను. నా విషయంలో పరిస్థి
తులు ఎలా మారతాయో తెలియగానే అతన్ని
పంపిస్తాను. 24 నిజానికి, ప్రభువుకు ఇష్ట
మైతే త్వరలో నేను కూడా వస్తాననే నమ్మకం
నాకుంది.[e]

25 ప్రస్తుతానికి, ఎపఫ్రొదితును మీ దగ్గరికి
పంపించడం అవసరమని నాకు అనిపిస్తోంది.
అతను నా సహోదరుడు, నా తోటి పనివాడు, నా
తోటి సైనికుడు, నా అవసరాలు చూసుకోవడా
నికి మీరు పంపిన ప్రతినిధి.[f] 26 అతను
మిమ్మల్ని చూడాలని పరితపిస్తున్నాడు, అతనికి
జబ్బుచేసిన సంగతి మీకు తెలిసిందని అతను
కృంగిపోయాడు. 27 నిజమే, అనారోగ్యం వల్ల
అతను చనిపోయేవాడే; కానీ దేవుడు అతని
మీద కరుణ చూపించాడు, అతని మీదే
కాదు నా మీద కూడా కరుణ చూపిం
చాడు. ఇప్పటికే దుఃఖంలో ఉన్న నాకు ఇంకా

**2వ అధ్యా.**

a ఎఫె 4:1, 2; ఎఫె 5:21
b 1కొ 13:4, 5
c 1కొ 10:32, 33
d మత్త 11:29; యోహా 13:14, 15
e హెబ్రీ 1:3
f యోహా 14:28
g యెష 53:2, 3
h యోహా 1:14
i యోహా 10:17; హెబ్రీ 2:9; హెబ్రీ 5:8
j గల 3:13
k యెష 52:13; అపొ 2:32, 33
l అపొ 4:12; ఎఫె 1:20, 21
m రోమా 10:9
n 1పే 4:9
o 1తి 2:8
p మత్త 5:14; ఎఫె 5:8, 9; 1పే 2:9, 12
q ద్వితీ 32:5
r యోహా 6:68; హెబ్రీ 4:12

**2వ వరుస**

a హెబ్రీ 13:15; 1పే 2:5
b సం 28:6, 7; 2కొ 12:15; 2తి 4:6
c 1కొ 4:17; 1కొ 16:10
d 2తి 1:2
e ఫిలే 22
f ఫిలి 4:18

2:8 *పదకోశం చూడండి. 2:15 *లేదా “కుటిలమైన, వక్ర.”

2:17 *లేదా “ప్రజాసేవ.”

ఎక్కువ దుఃఖం కలగకూడదని అలా చేశాడు.
**28** కాబట్టి, వీలైనంత త్వరగా అతన్ని మీ దగ్గ
రికి పంపిస్తాను. అప్పుడు మీరు అతన్ని
చూసి మళ్లీ సంతోషిస్తారు, నా ఆందోళన కూడా
కాస్త తగ్గుతుంది. **29** మీరు ప్రభువు శిష్యుల్ని
ఎప్పుడూ ఆహ్వానించే విధంగా పూర్తి సంతోషంతో
అతన్ని ఆహ్వానించండి, అలాంటి సహోదరుల్ని
విలువైనవాళ్లుగా చూడండి.[a] **30** ఎందుకంటే,
క్రీస్తు పనికోసం* అతను దాదాపు చనిపోయే
పరిస్థితి వచ్చింది, మీ స్థానంలో నాకు సేవచేయ
డానికి అతను తన ప్రాణాన్ని ప్రమాదంలో పడేసు
కున్నాడు.[b]

**3** చివరిగా, నా సహోదరులారా, ప్రభువు
సేవలో ఆనందిస్తూ ఉండండి.[c] రాసిన విష
యాల్నే మీకు మళ్లీ రాయడం నాకు కష్టమేమీ
కాదు, నేను రాసేది మీ మంచి కోసమే.

**2** కుక్కల* విషయంలో జాగ్రత్త; హాని తల
పెట్టేవాళ్ల విషయంలో జాగ్రత్త; సున్నతి చేయించు
కోవాలని పట్టుబట్టేవాళ్ల#[d] విషయంలో జాగ్రత్త.
**3** ఎందుకంటే, మనం చేసుకున్నదే అసలైన
సున్నతి;[e] మనం దేవుని పవిత్రశక్తితో పవిత్ర
సేవ చేస్తున్నాం, శరీరం విషయంలో కాకుండా
క్రీస్తుయేసు విషయంలో గొప్పలు చెప్పుకుం
టున్నాం.[f]

**4** శరీరం విషయంలో గొప్పలు చెప్పుకోవాల
నుకుంటే నేను కూడా చెప్పుకోగలను. ఆ మాట
కొస్తే, గొప్పలు చెప్పుకోవడానికి వేరే ఎవ్వరి కన్నా
నాకే ఎక్కువ కారణాలు ఉన్నాయి. **5** నేను
ఎనిమిదో రోజున సున్నతి పొందాను,[g] ఇశ్రా
యేలీయుణ్ణి, బెన్యామీను గోత్రం వాణ్ణి, అస
లైన హెబ్రీయుణ్ణి,[h] ధర్మశాస్త్రం పాటించే
విషయానికొస్తే, పరిసయ్యుణ్ణి;[i] **6** ఉత్సాహం
మాటకొస్తే, సంఘాన్ని హింసించాను;[j] ధర్మ
శాస్త్రం ద్వారా కలిగే నీతి విషయానికొస్తే, నింద
లేనివాణ్ణి. **7** అయితే, ఏవేవి నాకు లాభంగా
ఉన్నాయో వాటిని నేను క్రీస్తు కోసం నష్టంగా
ఎంచుకున్నాను.*[k] **8** చెప్పాలంటే, నా ప్రభు
వైన క్రీస్తుయేసు గురించిన సాటిలేని జ్ఞానం
కోసం నేను అన్నిటినీ నష్టంగా ఎంచుకుంటు
న్నాను. ఆయన కోసం నేను అన్నీ వదులు
కున్నాను, వాటిని చెత్తతో సమానంగా ఎంచు
తున్నాను. ఎందుకంటే నేను క్రీస్తు అనుగ్రహం
పొందాలని, **9** ఆయనతో ఐక్యంగా ఉండాలని
అనుకుంటున్నాను; ధర్మశాస్త్రాన్ని పాటించడం
వల్ల కలిగే నా సొంత నీతిని బట్టి కాదు
గానీ క్రీస్తు మీద విశ్వాసం వల్ల దేవుడు అనుగ్ర
హించే నీతిని[a] బట్టి అలా ఉండాలని నా కోరిక.
**10** నా లక్ష్యం ఏమిటంటే క్రీస్తును, ఆయన
పునరుత్థానానికి ఉన్న శక్తిని[b] తెలుసుకోవాలి,
ఆయనలా బాధలు అనుభవించాలి,[c] ఆయనలా
చనిపోవాలి.[d] **11** సాధ్యమైతే నేను మొదటి
పునరుత్థానంలో ఉండాలన్నదే నా ఉద్దేశం.[e]

**12** నేను ఇప్పటికే బహుమతిని పొందా
ననో, పరిపూర్ణుడిని అయ్యాననో అనుకో
వట్లేదు. బదులుగా, క్రీస్తుయేసు దేని కోసమైతే
నన్ను ఎంచుకున్నాడో* దాన్ని పట్టుకోవడానికి[f]
నేను కృషిచేస్తూ ఉన్నాను.[g] **13** సహోద
రులారా, నేను ఇప్పటికే దాన్ని పట్టుకున్నా
నని అనుకోవట్లేదు. కానీ ఒకటి మాత్రం నిజం,
వెనక ఉన్నవాటిని మర్చిపోయి,[h] ముందున్న
వాటి కోసం పరుగెత్తుతున్నాను. **14** క్రీస్తు
యేసు ద్వారా దేవుడు తాను పిలిచినవాళ్లకు
ఇచ్చే బహుమతిని, అంటే పరలోక జీవితాన్ని
పొందాలని నేను లక్ష్యం వైపే పరుగెత్తుతున్నాను.[i]
**15** కాబట్టి, మనలో పరిణతి చెందినవాళ్లం[j] ఇదే
మనస్తత్వాన్ని కలిగివుందాం. ఒకవేళ ఏ విషయం
లోనైనా మీ ఆలోచన వేరుగా ఉంటే, మీరు సరైన
మనస్తత్వాన్ని కలిగివుండడానికి దేవుడు మీకు
సహాయం చేస్తాడు. **16** ఏదేమైనా, మనం
ప్రగతి సాధించినమేరకు ఇదే పద్ధతిలో ముందుకు
సాగిపోతూ ఉందాం.

**17** సహోదరులారా, మీరందరూ నన్ను
ఆదర్శంగా తీసుకోండి.[k] మేము ఉంచిన
ఆదర్శానికి తగ్గట్టు నడుచుకునేవాళ్లను గమ
నిస్తూ ఉండండి. **18** ఎందుకంటే క్రీస్తు హింసా
కొయ్యకు* శత్రువుల్లా నడుచుకునేవాళ్లు చాలా
మంది ఉన్నారు. వాళ్ల గురించి నేను తరచూ

**2వ అధ్యా.**
a 1కొ 16:18; 1థె 5:12, 13
b ఫిలే 10, 13

**3వ అధ్యా.**
c 2కొ 13:11; ఫిలి 4:4; 1థె 5:16
d గల 5:2
e యిర్మీ 4:4; రోమా 2:29; కొలొ 2:11
f గల 6:14; హెబ్రీ 9:13, 14
g ఆది 17:12; లేవీ 12:3
h 2కొ 11:22
i అపొ 23:6; అపొ 26:4, 5
j అపొ 8:3; అపొ 9:1, 2; గల 1:13
k మత్త 13:44

**2వ వరుస**
a రోమా 3:20-22; రోమా 4:5; గల 2:15, 16
b 1కొ 15:22; 2కొ 13:4
c రోమా 8:17; 2కొ 4:10
d రోమా 6:5
e 1థె 4:16; ప్రక 20:6
f 1తి 6:12
g లూకా 13:24
h లూకా 9:62
i 2తి 4:8; హెబ్రీ 12:1
j హెబ్రీ 5:14
k 2థె 3:9

---

**2:30** *లేదా "ప్రభువు పనికోసం" అయ్యుంటుంది. **3:2** *అంటే, అపవిత్రులు. #లేదా "శరీరాన్ని కోసుకునేవాళ్లు." **3:7** *లేదా "ఇష్టపూర్వకంగా వదులుకున్నాను" అయ్యుంటుంది.

**3:12** *అక్ష., "పట్టుకున్నాడో." **3:18** *పదకోశం చూడండి.

చెప్పేవాణ్ణి, ఇప్పుడు కూడా కన్నీళ్లతో చెప్తున్నాను.
**19** నాశనమే వాళ్ల అంతం; వాళ్ల కోరికలే* వాళ్ల
దేవుడు; సిగ్గుపడాల్సిన విషయాల గురించి వాళ్లు
గర్వపడుతున్నారు; వాళ్ల మనసంతా లోక
సంబంధ విషయాల పైనే ఉంది.[a] **20** కానీ
మన పౌరసత్వం[b] పరలోకంలో ఉంది;[c] అక్కడి
నుండి వచ్చే రక్షకుని కోసం, అంటే ప్రభువైన
యేసుక్రీస్తు కోసం మనం ఆతురతతో ఎదురు
చూస్తున్నాం.[d] **21** అన్నిటినీ లోబర్చుకోగల[e]
తన గొప్పశక్తితో ఆయన మన బలహీన
మైన శరీరాన్ని తన మహిమాన్విత శరీరంలా
మారుస్తాడు.[f]

**4** కాబట్టి నా ప్రియ సహోదరులారా,
మీరు ఇలాగే క్రీస్తుతో ఐక్యంగా ఉంటూ
స్థిరంగా ఉండండి.[g] నా సహోదరులారా, నేను
మిమ్మల్ని ప్రేమిస్తున్నాను, మిమ్మల్ని చూడాలని
తపిస్తున్నాను; మీరే నా సంతోషం, నా కిరీటం.
**2** ప్రభువు సేవలో ఒకే ఆలోచనతో ఉండ
మని[h] యువొదియను, సుంటుకేను బ్రతిమా
లుతున్నాను. **3** ఆ స్త్రీలకు సహాయం చేస్తూ
ఉండమని నా నిజమైన తోటి పనివాడివైన
నిన్ను కూడా కోరుతున్నాను. ఆ ఇద్దరు నాతో,
క్లెమెంతుతో, నా తోటి పనివాళ్లయిన మిగతా
వాళ్లతో కలిసి మంచివార్త కోసం ఎంతో ప్రయా
సపడ్డారు.* వాళ్లందరి పేర్లు జీవగ్రంథంలో
ఉన్నాయి.[i]
**4** ఎల్లప్పుడూ ప్రభువును బట్టి ఆనందించండి.
మళ్లీ చెప్తున్నాను, ఆనందించండి![j] **5** మీరు
పట్టుబట్టే ప్రజలు కాదని*[k] అందరికీ తెలియ
నివ్వండి. ప్రభువు దగ్గరగా ఉన్నాడు. **6** ఏ
విషయం గురించీ ఆందోళన పడకండి.[l] కానీ
ప్రతీ విషయంలో ప్రార్థనల ద్వారా, అభ్యర్థనల
ద్వారా మీ విన్నపాలు దేవునికి తెలియజేయండి,
అలాగే కృతజ్ఞతలు చెప్పండి;[m] **7** అప్పుడు,
మానవ అవగాహనకు మించిన దేవుని శాంతి[n]
క్రీస్తుయేసు ద్వారా మీ హృదయాలకు, మీ మన
సులకు* కాపలా ఉంటుంది.[o]

**8** చివరిగా సహోదరులారా, ఏవి నిజమై
నవో, ఏవి ప్రాముఖ్యమైనవో, ఏవి నీతిగలవో,
ఏవి పవిత్రమైనవో,* ఏవి ప్రేమించదగినవో, ఏవి
గౌరవప్రదమైనవో, ఏవి మంచివో, ఏవి పొగడ
దగినవో వాటి గురించి ఆలోచిస్తూ# ఉండండి.[a]
**9** వేటినైతే మీరు నా దగ్గర నేర్చుకున్నారో, అంగీ
కరించారో, విన్నారో, నాలో చూశారో, వాటిని
పాటించండి.[b] అప్పుడు శాంతికి మూలమైన
దేవుడు మీకు తోడుగా ఉంటాడు.
**10** ఇప్పుడు మీరు మళ్లీ నా గురించి ఆలో
చిస్తున్నందుకు[c] ప్రభువు సేవకుడినైన నాకు
చాలా సంతోషంగా ఉంది. నా బాగోగుల విష
యంలో మీకు ఎప్పుడూ శ్రద్ధ ఉంది, కానీ దాన్ని
చూపించే అవకాశం కొంతకాలం మీకు దొరక
లేదు. **11** నాకు ఏదో అవసరం ఉండి నేనిలా
మాట్లాడట్లేదు; ఎందుకంటే నా పరిస్థితులు
ఎలా ఉన్నా సంతృప్తిగా ఉండడం నేను నేర్చు
కున్నాను.[d] **12** తక్కువగా ఉన్నప్పుడు ఎలా
ఉండాలో,[e] ఎక్కువగా ఉన్నప్పుడు ఎలా ఉండాలో
నాకు తెలుసు. అన్ని విషయాల్లో, అన్ని పరిస్థి
తుల్లో, అంటే కడుపు నిండినా, ఆకలిగా ఉన్నా,
సమృద్ధిగా ఉన్నా, ఏమీ లేకున్నా తృప్తిగా జీవిం
చడమనే రహస్యం నేర్చుకున్నాను. **13** ఎందు
కంటే, నాకు శక్తిని ఇచ్చే దేవుని ద్వారా నేను
ఏదైనా చేయగలను.[f]
**14** అయినాసరే, నా కష్టాల్లో మీరు నాకు
సహాయం చేశారు, అది మంచి విషయం.
**15** నిజానికి ఫిలిప్పీయులారా, మీరు మొదటి
సారి మంచివార్త తెలుసుకున్న తర్వాత, నేను
మాసిదోనియ నుండి బయల్దేరుతున్నప్పుడు,
మీరు తప్ప ఒక్క సంఘం కూడా నాకు సహాయం
చేయలేదు, నా సహాయం తీసుకోలేదు.[g] ఈ
విషయం మీకూ తెలుసు. **16** ఎందుకంటే,
నేను థెస్సలొనీకలో ఉన్నప్పుడు మీరు నా అవస
రాల్లో సహాయం చేశారు, ఒక్కసారి కాదు, రెండు
సార్లు అలా సహాయం చేశారు. **17** మీ నుండి
బహుమతిని ఆశించి నేనిలా చెప్పట్లేదు, బదు
లుగా దేవుని దగ్గర మీ సంపదను పెంచే మంచి
పనుల్ని మీరు ఇంకా ఎక్కువగా చేయాలని కోరు
కుంటున్నాను. **18** నాకు కావాల్సిన ప్రతీది

**3:19** *అక్ష., "కడుపే." **4:3** *లేదా "తీవ్రంగా పోరాడారు." **4:5** *లేదా "అర్థం చేసుకునేవాళ్లని; సహేతుకత గలవాళ్లని." **4:7** *లేదా "ఆలోచనలకు; మానసిక సామర్థ్యాలకు."

**4:8** *లేదా "స్వచ్ఛమైనవో." #లేదా "ధ్యానిస్తూ."

**3వ అధ్యా.**
a యాకో 3:15
b ఎఫె 2:19
c యోహా 18:36; కొలొ 3:1
d 1కొ 1:7; తీతు 2:13; హెబ్రీ 9:28
e 1కొ 15:27
f 1కొ 15:42, 49

**4వ అధ్యా.**
g ఫిలి 1:27
h రోమా 15:5, 6; 1కొ 1:10; 2కొ 13:11; 1పే 3:8
i కీర్త 69:28; లూకా 10:20
j కీర్త 64:10
k తీతు 3:2; యాకో 3:17
l మత్త 6:25
m యోహా 16:23; రోమా 12:12; 1పే 5:6, 7
n యోహా 16:33; రోమా 5:1
o కొలొ 3:15

**2వ వరుస**
a కొలొ 3:2
b ఫిలి 3:17
c 2కొ 11:8, 9
d 1తి 6:6, 8; హెబ్రీ 13:5
e 1కొ 4:11; 2కొ 6:4, 10; 2కొ 11:27
f యెష 40:29; 2కొ 4:7; 2కొ 12:9, 10
g 2కొ 11:8, 9

నా దగ్గర ఉంది, చెప్పాలంటే ఇంకా ఎక్కువే ఉంది.
నాకు ఏ లోటూ లేదు, ఎందుకంటే మీరు ఎపఫ్రొ
దితు[a] ద్వారా పంపించింది నాకు అందింది. అది
దేవుడు అంగీకరించే, ఇష్టపడే, పరిమళభరిత
బలి.[b] 19 మీరు చేసినదానికి ప్రతిఫలంగా,
మహిమాన్విత సంపదలుగల దేవుడు మీకు
కావాల్సినవన్నీ క్రీస్తుయేసు ద్వారా పూర్తిగా దయ
చేస్తాడు.[c] 20 మన తండ్రైన దేవునికి యుగ
యుగాలు మహిమ కలగాలి. ఆమేన్.

21 క్రీస్తుయేసు శిష్యులుగా ఉన్న పవిత్రుల్లో
ప్రతీ ఒక్కరికి నా శుభాకాంక్షలు చెప్పండి.
నాతో ఉన్న సహోదరులు కూడా మీకు
శుభాకాంక్షలు చెప్తున్నారు. 22 పవిత్రులంతా,
ముఖ్యంగా కైసరు* ఇంటివాళ్లు[a] మీకు శుభాకాం
క్షలు చెప్తున్నారు.
23 ప్రభువైన యేసుక్రీస్తు అపారదయ మీరు
చూపించే స్ఫూర్తికి తోడుండాలి.

4వ అధ్యా.
a ఫిలి 2:25
b నిర్గ 29:18
c 2కొ 9:8

2వ వరుస
a ఫిలి 1:12, 13

4:22 *లేదా “రోమా చక్రవర్తి.”

# కొలొస్సయులకు

## రాసిన ఉత్తరం

విషయసూచిక


1 శుభాకాంక్షలు (1, 2)
కొలొస్సయుల విశ్వాసాన్ని బట్టి కృతజ్ఞతలు (3-8)
సరైన జ్ఞానం విషయంలో ఎదుగుతూ ఉండమని ప్రార్థన (9-12)
క్రీస్తు కీలక పాత్ర (13-23)
సంఘం కోసం పౌలు పడిన కష్టం (24-29)

2 దేవుని పవిత్ర రహస్యం, క్రీస్తు (1-5)
మోసం చేసేవాళ్ల విషయంలో జాగ్రత్త (6-15)
నిజం క్రీస్తులో ఉంది (16-23)

3 పాత వ్యక్తిత్వం, కొత్త వ్యక్తిత్వం (1-17)
శరీర అవయవాల్ని చంపేసుకోండి (5)
ప్రేమ ప్రజల్ని పూర్తిస్థాయిలో ఐక్యం చేస్తుంది (14)
క్రైస్తవ కుటుంబాలకు సలహాలు (18-25)

4 యజమానులకు సలహాలు (1)
“పట్టుదలతో ప్రార్థించండి” (2-4)
బయటివాళ్లతో తెలివిగా నడుచుకోండి (5, 6)
చివర్లో శుభాకాంక్షలు (7-18)


**1** దేవుని ఇష్టప్రకారం క్రీస్తుయేసుకు అపొ
స్తలుడినైన పౌలు అనే నేను, మన సహో
దరుడైన తిమోతి[a] 2 కొలొస్సయిలో క్రీస్తు
శిష్యులుగా ఉన్న పవిత్రులకు, నమ్మకమైన
సహోదరులకు రాస్తున్న ఉత్తరం.
మన తండ్రైన దేవుడు మీకు అపారదయను,
శాంతిని అనుగ్రహించాలి.
3 మేము మీ గురించి ప్రార్థించినప్పుడల్లా, మన
ప్రభువైన యేసుక్రీస్తుకు తండ్రైన దేవునికి కృతజ్ఞ
తలు చెప్తున్నాం. 4 ఎందుకంటే, క్రీస్తుయేసు
మీద మీకున్న విశ్వాసం గురించి, పవిత్రులందరి
మీద మీకున్న ప్రేమ గురించి మేము విన్నాం.
5 పరలోకంలో మీకోసం సిద్ధంగా ఉన్నవాటి మీద
మీకున్న నిరీక్షణ[a] వల్ల మీరు ఆ ప్రేమ
చూపిస్తున్నారు. మంచివార్త గురించిన సత్యం
మీకు ప్రకటించబడినప్పుడు మీరు ఆ నిరీక్షణ
గురించి విన్నారు. 6 మంచివార్త ఫలించి ప్రపం
చమంతటా వ్యాపిస్తున్నట్టే,[b] మీ మధ్య కూడా
ఫలించి వ్యాపిస్తోంది. మీరు దేవుని అపారదయ
గురించిన సత్యాన్ని విని, దాన్ని సరిగ్గా అర్థంచేసు

1వ అధ్యా.
a 1కొ 4:17

2వ వరుస
a 2తి 4:8
1పే 1:3, 4
b కొలొ 1:23
1తి 3:16

కున్న రోజు నుండి అలా జరుగుతోంది. 7 మా
ప్రియమైన తోటి దాసుడూ క్రీస్తుకు నమ్మకమైన
పరిచారకుడూ అయిన ఎపఫ్రా[a] దగ్గర మీరు
నేర్చుకున్నది ఆ సత్యాన్నే. 8 మీరు దేవుని
పవిత్రశక్తి సహాయంతో అలవర్చుకున్న ప్రేమ
గురించి అతనే మాకు చెప్పాడు.

9 అందుకే, అది విన్న రోజు నుండి మేము
మానకుండా మీ గురించి ప్రార్థిస్తూ ఉన్నాం.[b] మీరు
అసలైన తెలివిని, పవిత్రశక్తి ఇచ్చే అవగాహనను
పొంది[c] దేవుని ఇష్టం గురించిన సరైన జ్ఞానంతో
నిండివుండాలని;[d] 10 మీరు ప్రతీ మంచిపని
చేస్తూ, దేవుని గురించిన సరైన జ్ఞానం విష
యంలో ఎదుగుతూ[e] ఆయన్ని పూర్తిగా సంతోష
పెట్టేలా యెహోవాకు* తగినట్టు నడుచుకో
వాలని; 11 మీరు ఓర్పుతో, సంతోషంతో
అన్నిటినీ సహించేలా దేవుని గొప్పశక్తి మీకు
కావాల్సిన బలాన్ని ఇవ్వాలని;[f] 12 వెలు
గులో ఉన్న పవిత్రులకు తాను ఇచ్చే స్వాస్థ్యంలో
భాగం పొందేలా[g] మిమ్మల్ని అర్హుల్ని చేసిన
తండ్రికి మీరు కృతజ్ఞతలు తెలుపుతూ ఉండాలని
ప్రార్థిస్తున్నాం.

13 దేవుడు మనల్ని చీకటి అధికారం నుండి
విడిపించి,[h] తన ప్రియ కుమారుని రాజ్యంలోకి
తెచ్చాడు. 14 ఆ కుమారుని ద్వారానే విమో
చన క్రయధనం* వల్ల మనం విడుదలయ్యాం,
అంటే మన పాపాలకు క్షమాపణ దొరికింది.[i]
15 ఆయన, కనిపించని దేవుని ప్రతిబింబం,[j]
మొత్తం సృష్టిలో మొట్టమొదట పుట్టినవాడు;[k]
16 మిగతా వాటన్నిటినీ, అంటే అటు పరలో
కంలో ఇటు భూమ్మీద, కనిపించేవాటినీ కని
పించనివాటినీ అవి సింహాసనాలైనా, పరిపాల
నలైనా, ప్రభుత్వాలైనా, అధికారాలైనా అన్నిటినీ
దేవుడు ఆయన్ని ఉపయోగించుకునే సృష్టిం
చాడు.[l] అన్నీ ఆయన ద్వారా,[m] ఆయన కోసం
సృష్టించబడ్డాయి. 17 అంతేకాదు, ఆ కుమా
రుడు మిగతా వాటన్నిటికన్నా ముందే
ఉన్నాడు,[n] దేవుడు ఆయన్ని ఉపయోగించుకునే
వాటన్నిటినీ ఉనికిలోకి తెచ్చాడు. 18 సంఘ
మనే శరీరానికి ఆయనే శిరస్సు.*[o] ఆయనే
అన్నిటికీ ఆరంభం. మృతుల్లో నుండి మొట్ట
మొదట బ్రతికించబడింది కూడా ఆయనే,[a]
అలా ఆయన అన్నిట్లో మొదటివాడు అయ్యాడు;
19 ఎందుకంటే, అన్నిటినీ ఆయనలో సంపూర్ణం
చేయడం[b] దేవునికి నచ్చింది. 20 అంతేకాదు
అన్నీ, అంటే ఇటు భూమ్మీద ఉన్నవి, అటు పర
లోకంలో ఉన్నవి ఆ కుమారుని ద్వారా మళ్లీ
తనతో శాంతియుత సంబంధం కలిగివుండేలా
చేయడం[c] దేవునికి నచ్చింది. ఆ కుమారుడు
హింసాకొయ్య* మీద చిందించిన రక్తం వల్లే అది
సాధ్యమైంది.[d]

21 నిజంగానే, ఒకప్పుడు మీరు దేవునికి
దూరంగా ఉండేవాళ్లు, దేవునికి శత్రువులుగా
ఉండేవాళ్లు; ఎందుకంటే, మీ మనసు చెడ్డ
వాటి మీద ఉండేది; 22 కానీ ఇప్పుడు, శరీ
రాన్ని అర్పించిన తన కుమారుని మరణం ద్వారా
మీరు మళ్లీ తనతో శాంతియుత సంబంధం
కలిగివుండేలా దేవుడు చేశాడు. మిమ్మల్ని
తన ముందు పవిత్రులుగా, మచ్చలేనివాళ్లుగా,
నిందలేనివాళ్లుగా నిలబెట్టుకోవాలని[e] ఆయన
అలా చేశాడు. 23 అయితే అందుకోసం మీరు
మీ విశ్వాసాన్ని పునాది[f] మీద స్థాపించుకుని,
స్థిరంగా ఉంటూ[g] అందులో కొనసాగాలి.[h] అంతే
కాదు, మీరు ఏ మంచివార్తనైతే విన్నారో,
ఏ మంచివార్తయితే భూమంతటా* ప్రకటించబ
డిందో[i] ఆ మంచివార్త ఇచ్చిన నిరీక్షణ నుండి
మీరు పక్కకు వెళ్లకూడదు. పౌలు అనే నేను ఆ
మంచివార్తకే పరిచారకుణ్ణి అయ్యాను.

24 ఇప్పుడు నేను మీకోసం పడుతున్న
బాధల్ని బట్టి సంతోషిస్తున్నాను; క్రీస్తు విషయంలో
ఆయన శరీరం కోసం, అంటే సంఘం కోసం[j]
నేను* అనుభవించాల్సి ఉన్న శ్రమల్ని ఇప్పుడు
అనుభవిస్తున్నాను.[k] 25 దేవుడు నాకు అప్ప
గించిన బాధ్యత[l] ప్రకారం ఆ సంఘానికే నేను
పరిచారకుణ్ణి అయ్యాను. మీకు ప్రయోజనం కలి
గేలా దేవుని వాక్యాన్ని పూర్తిగా ప్రకటించాలని,
26 అంటే ఎన్నో యుగాలుగా,* ఎన్నో తరాలుగా
దాచబడిన[m] పవిత్ర రహస్యాన్ని[n] ప్రకటించా

1:10 *అనుబంధం A5 చూడండి. 1:14, 20 *పదకోశం చూడండి. 1:18 *లేదా "తల."

1:23 *లేదా "ఆకాశం కింద ఉన్న సృష్టంతటికీ." 1:24 *అక్ష., "నా శరీరంలో." 1:26 *అక్ష., "గత వ్యవస్థల్లో." పదకోశం చూడండి.

**1వ అధ్యా.**

a కొలొ 4:12, 13; ఫిలే 23
b ఎఫె 1:15, 16
c 2తి 2:7; 1యో 5:20
d ఫిలి 1:9
e ఎఫె 1:17; 2పే 1:2
f ఎఫె 3:14, 16
g రోమా 8:17; ఎఫె 1:13, 14
h ఎఫె 2:1, 2
i ఎఫె 1:7
j యోహా 4:24; యోహా 10:30; యోహా 14:9; 1తి 1:17
k ప్రక 3:14
l యోహా 1:3
m యోహా 1:10; హెబ్రీ 1:2
n యోహా 17:5
o ఎఫె 1:22

**2వ వరుస**

a 1కొ 15:23; ప్రక 1:5
b కొలొ 2:3, 9
c 2కొ 5:19; ఎఫె 1:10
d లేవీ 17:11
e 1కొ 1:8
f 1కొ 3:11
g 1కొ 15:58
h ప్రక 2:10
i 1తి 3:16
j ఎఫె 1:22, 23
k అపొ 9:16; ఫిలి 3:10
l 1కొ 9:16, 17
m లూకా 8:10; 1కొ 2:7
n ఎఫె 3:5-7; ఎఫె 5:32

లని దేవుడు నాకు ఆ బాధ్యతను అప్పగించాడు.
ఆ రహస్యం ఇప్పుడు దేవుని పవిత్రులకు బయ
ల్పర్చబడింది;[a] **27** అలాగే అన్యజనుల్లో ప్రక
టించబడుతున్న ఆ పవిత్ర రహస్యం గొప్ప సంప
దల్ని పవిత్రులైన మీకు వెల్లడిచేయడం దేవునికి
నచ్చింది.[b] మీరు క్రీస్తుతో ఐక్యమవ్వడం, ఆయ
నతో పాటు మహిమపర్చబడడం[c] అన్నదే ఆ
రహస్యం. **28** దేవుని ముందు ప్రతీ ఒక్కర్ని
పరిణతిగల క్రీస్తు శిష్యునిగా నిలబెట్టడం
కోసం[d] క్రీస్తు గురించే మనం ప్రతీ ఒక్కరికి
ప్రకటిస్తున్నాం, ఉపదేశిస్తున్నాం, పూర్తి తెలివితో
బోధిస్తున్నాం. **29** ఇందుకోసమే నేను కష్టప
డుతున్నాను, నాలో బలంగా పనిచేస్తున్న ఆయన
శక్తి సహాయంతో తీవ్రంగా కృషిచేస్తున్నాను.[e]

**2** మీ కోసం, లవొదికయలో ఉన్నవాళ్ల
కోసం,[f] ఇప్పటివరకు నన్ను చూడని
వాళ్లందరి కోసం నేను ఎంతగా పోరాడు
తున్నానో మీరు గ్రహించాలని కోరుకుంటున్నాను.
**2** అలా వాళ్లకు ఊరట కలగాలని,[g] వాళ్లంతా
ప్రేమతో ఒక్కటవ్వాలని,[h] వాళ్లు స్పష్టమైన, ఖచ్చి
తమైన అవగాహన అనే సంపదనూ దేవుని పవిత్ర
రహస్యం గురించిన సరైన జ్ఞానం అనే సంపదనూ
కలిగివుండాలని నా ఉద్దేశం. ఆ పవిత్ర రహస్యం
క్రీస్తే.[i] **3** తెలివికి, జ్ఞానానికి సంబంధించిన
సంపదలన్నీ ఆయనలోనే జాగ్రత్తగా దాచబడి
వున్నాయి.[j] **4** మీరు ఎవరి మాయమాటల
వల్లా మోసపోకూడదని ఈ విషయం చెప్తున్నాను.
**5** నేను మీ దగ్గర లేకపోయినా, నా మనసు
మాత్రం మీతోనే ఉంది. మీరు సక్రమంగా నడు
చుకోవడం,[k] క్రీస్తు మీద మీ విశ్వాసం స్థిరంగా
ఉండడం[l] చూస్తుంటే నాకు ఆనందంగా ఉంది.

**6** కాబట్టి, మీరు ప్రభువైన క్రీస్తుయేసును
ఎలా అంగీకరించారో, అలాగే ఆయనతో ఐక్యంగా
నడుస్తూ ఉండండి. **7** మీరు నేర్చుకున్నట్టే,
క్రీస్తు మీద మీకున్న విశ్వాసం లోతుగా వేళ్లూ
నుకున్న చెట్టులా బలంగా,[m] స్థిరంగా ఉండాలి.[n]
మీరు దేవునికి కృతజ్ఞతలు చెప్తున్నప్పుడు[o] మీ
విశ్వాసం ఉప్పొంగాలి.

**8** క్రీస్తు బోధలకు కాకుండా, మనుషుల సంప్ర
దాయాలకూ ఈ లోకంలోని ప్రాథమిక విషయా
లకూ అనుగుణంగా ఉన్న తత్త్వజ్ఞానంతో, మోస
పూరితమైన వట్టి మాటలతో ఎవ్వరూ మిమ్మల్ని
బానిసలుగా చేసుకోకుండా* జాగ్రత్తపడండి;[a]
**9** ఎందుకంటే, దేవుని లక్షణాలన్నీ పూర్తి
స్థాయిలో ఉన్నది క్రీస్తులోనే.[b] **10** కాబట్టి,
ఆయన వల్లే మీరు సంపూర్ణులయ్యారు. ప్రభుత్వా
లన్నిటికీ, అధికారాలన్నిటికీ ఆయన శిరస్సుగా
ఉన్నాడు.[c] **11** ఆయనతో మీకున్న సంబంధం
వల్ల మీరు సున్నతి కూడా పొందారు, అది మను
షుల వల్ల పొందే సున్నతి కాదు, బదులుగా
పాపభరిత శరీరాన్ని* వదిలేయడం[d] ద్వారా
క్రీస్తు సేవకులు పొందే సున్నతి.[e] **12** ఎందు
కంటే, మీరు క్రీస్తు తీసుకున్న బాప్తిస్మం తీసుకో
వడం ద్వారా ఆయనతోపాటు పాతిపెట్టబడ్డారు.[f]
అయితే, ఆయనతో మీకున్న సంబంధం ద్వారా
మీరు క్రీస్తుతోపాటు బ్రతికించబడ్డారు.[g] ఎందు
కంటే, మృతుల్లో నుండి క్రీస్తును లేపిన దేవుని
శక్తివంతమైన పనిమీద[h] మీకు విశ్వాసం ఉంది.

**13** అంతేకాదు మీ పాపాల వల్ల, సున్నతి
లేకపోవడం వల్ల చనిపోయిన స్థితిలో ఉన్న
మిమ్మల్ని దేవుడు ఆయనతోపాటు బ్రతికిం
చాడు. దేవుడు మన పాపాలన్నిటినీ దయతో
క్షమించాడు; **14** చేతితో రాయబడిన, మనకు
వ్యతిరేకంగా ఉన్న[i] ధర్మశాస్త్రాన్ని తుడిచేశాడు.[j]
ఆయన దాన్ని మేకులతో హింసాకొయ్యకు* దిగ
గొట్టి రద్దుచేశాడు.[k] **15** ఆ హింసాకొయ్య*
ద్వారా దేవుడు ప్రభుత్వాల, అధికారాల బట్టలు
తీసేసి, విజయోత్సాహంతో అందరిముందు
వాటిని ఖైదీలుగా నడిపించుకొని తీసుకెళ్తూ,
వాటిమీద గెలిచానని చూపించాడు.[l]

**16** కాబట్టి మీరు ఏమి తినాలో, ఏమి తాగాలో
నిర్ణయించే అవకాశాన్ని గానీ ఫలానా పండుగను,
అమావాస్యను, విశ్రాంతి రోజును* ఆచరించాలో
వద్దో చెప్పే అవకాశాన్ని గానీ ఎవ్వరికీ ఇవ్వకండి.
**17** అవి రాబోయేవాటి నీడ మాత్రమే,[m] కానీ
నిజం క్రీస్తులో ఉంది.[n] **18** దొంగ వినయంలో,
దేవదూతల ఆరాధనలో సంతోషిస్తూ, తమకు
కలిగిన దర్శనాల విషయంలో పట్టుబట్టే

**1వ అధ్యా.**
a రోమా 16:25, 26
b ఎఫె 3:8, 9
c రోమా 8:18
d ఎఫె 4:13
e ఫిలి 4:13

**2వ అధ్యా.**
f కొలొ 4:16
g 2కొ 1:6
h కొలొ 3:14
i 1కొ 2:7; ఎఫె 3:5, 6
j 1కొ 1:30; 1కొ 2:16
k 1కొ 14:40
l 1కొ 15:58; హెబ్రీ 3:14
m ఎఫె 2:20; ఎఫె 3:17
n మత్త 7:24, 25
o ఎఫె 5:20; 1థె 5:18

**2వ వరుస**
a ఎఫె 5:6; హెబ్రీ 13:9
b కొలొ 1:19
c ఎఫె 1:20, 21; 1పే 3:22
d రోమా 6:6
e రోమా 2:29; ఫిలి 3:3
f రోమా 6:4
g ఎఫె 2:6; కొలొ 3:1
h అపొ 2:24; ఎఫె 1:19, 20
i రోమా 7:10; గల 3:10
j నిర్గ 34:27; ద్వితీ 31:24-26
k హెబ్రీ 9:15; 1పే 2:24
l 1యో 5:4; ప్రక 3:21
m హెబ్రీ 8:5; హెబ్రీ 10:1
n యోహా 14:6; హెబ్రీ 9:11, 12

**2:8** *లేదా "ఎరగా పట్టుకుపోకుండా." **2:11** *లేదా "శరీర పద్ధతుల్ని." **2:14** *పదకోశం చూడండి. **2:15** *లేదా "ఆయన" అయ్యుంటుంది. **2:16** *లేదా "సబ్బాతును."

వాళ్లెవరి వల్లా మీ బహుమతిని పోగొట్టుకో
కండి. అలాంటివాళ్లు అపరిపూర్ణ మనుషుల్లా
ఆలోచిస్తూ, సరైన కారణం లేకుండానే గర్వపడు
తుంటారు. **19** వాళ్లు శిరస్సును[a] అంటిపెట్టు
కొని లేరు. నిజానికి, ఆ శిరస్సు నుండి శరీర
మంతా పోషించబడి, కీళ్లు-కండరాలతో చక్కగా
అమర్చబడి, దేవుని శక్తితో ఎదుగుతూ ఉంది.[b]

**20** ఈ లోకంలోని ప్రాథమిక విషయాలకు[c]
సంబంధించి మీరు క్రీస్తుతోపాటు చనిపోయారు.
అలాంటిది, మీరు ఇంకా లోకంలో భాగంగా
ఉన్నట్టు, **21** “దీన్ని తీసుకోవద్దు, దాన్ని రుచి
చూడొద్దు, అది ముట్టుకోవద్దు” అనే ఆజ్ఞ
లకు[d] ఎందుకు లోబడుతున్నారు? **22** నిజా
నికి అవి, తినగానే తాగగానే మాయమైపోయే
వాటికి సంబంధించిన నియమాలు; అవి
కేవలం మనుషుల ఆజ్ఞలు, బోధలు మాత్రమే.
**23** వాళ్లు ఇష్టమొచ్చినట్టు చేసే ఆరాధనలో,
వాళ్లు చూపించే దొంగ వినయంలో, తమ శరీ
రాల్ని బాధ పెట్టుకోవడంలో తెలివి ఉన్నట్టు కని
పించవచ్చు,[e] కానీ శరీర కోరికలతో పోరాడ
డానికి అవి ఏమాత్రం ఉపయోగపడవు.

**3** అయితే మీరు క్రీస్తుతోపాటు బ్రతికించ
బడివుంటే, పైనున్న వాటినే వెతు
కుతూ ఉండండి. క్రీస్తు అక్కడే దేవుని కుడి
పక్కన కూర్చొని ఉన్నాడు.[f] **2** మీరు పైనున్న
వాటిమీదే మనసుపెట్టండి,[g] భూమ్మీదున్న వాటి
మీద కాదు. **3** ఎందుకంటే మీరు చనిపో
యారు, ఇప్పుడు మీ జీవం దేవుని ఇష్టప్రకారం
క్రీస్తు దగ్గర దాచబడివుంది. **4** మన జీవమైన
క్రీస్తు[h] వెల్లడి చేయబడినప్పుడు, మీరు కూడా
ఆయనతోపాటు వెల్లడి చేయబడి ఆయన మహి
మలో పాలుపంచుకుంటారు.[i]

**5** కాబట్టి, భూమ్మీద ఉన్న మీ శరీర అవ
యవాల్ని చంపేసుకోండి.[j] లైంగిక పాపం,* అప
విత్రత, అదుపులేని లైంగిక వాంఛ,[k] చెడు
కోరిక, విగ్రహపూజతో సమానమైన అత్యాశ
అనేవి వాటిలోనుండే పుడతాయి. **6** వాటివల్ల
దేవుని ఆగ్రహం రాబోతుంది. **7** ఒకప్పుడు
మీరు కూడా అలాగే ప్రవర్తించేవాళ్లు.[l] **8** కానీ
ఇప్పుడు మీరు వాటన్నిటినీ వదిలేయాలి. మీరు
ఆగ్రహం, కోపం, చెడుతనం, తిట్టడం మానే
యాలి,[a] మీ నోటి నుండి అసభ్యమైన మాటలు
రాకూడదు.[b] **9** ఒకరితో ఒకరు అబద్ధమాడ
కండి.[c] మీ పాత వ్యక్తిత్వాన్ని* దాని అలవా
ట్లతో సహా తీసిపారేయండి,[d] **10** అయితే కొత్త
వ్యక్తిత్వాన్ని ధరించండి.[e] ఆ వ్యక్తిత్వం, దాన్ని
సృష్టించిన దేవుణ్ణి ప్రతిబింబించేలా[f] సరైన
జ్ఞానంతో అంతకంతకూ కొత్తదౌతూ ఉంటుంది.
**11** ఇందులో గ్రీకువాళ్లని, యూదులని; సున్నతి
చేయించుకున్నవాళ్లని, సున్నతి చేయించుకోని
వాళ్లని; విదేశీయులని, సిథియనులని;* దాసు
లని, స్వతంత్రులని తేడా లేదు. క్రీస్తే అన్నీ,
ఆయనే అందరిలో ఉన్నాడు.

**12** మీరు దేవుడు ఎంచుకున్న వ్యక్తులు,[g]
పవిత్రులు, ఆయన ప్రేమించేవాళ్లు కాబట్టి
వాత్సల్యంతో కూడిన కనికరాన్ని, దయను, విన
యాన్ని,*[h] సౌమ్యతను, ఓర్పును[i] అల
వర్చుకోండి.# **13** ఒకరి విషయంలో ఒకరు
సహనం చూపిస్తూ, మనస్ఫూర్తిగా ఒకరి
నొకరు క్షమించుకుంటూ ఉండండి.[j] ఇతరుల
మీద ఫిర్యాదు చేయడానికి కారణం ఉన్నా
సరే అలా క్షమించండి.[k] యెహోవా* మిమ్మల్ని
మనస్ఫూర్తిగా క్షమించినట్టే మీరూ క్షమించాలి.[l]
**14** వీటన్నిటి కన్నా ముఖ్యంగా, ప్రేమను అల
వర్చుకోండి.# ఎందుకంటే ప్రేమ ప్రజల్ని పూర్తి
స్థాయిలో ఐక్యం చేస్తుంది.[m]

**15** అంతేకాదు, మీరు ఒకే శరీరంగా ఉంటూ
శాంతితో మెలగాలని దేవుడు మిమ్మల్ని పిలి
చాడు కాబట్టి క్రీస్తు శాంతి మీ హృదయాల్లో
ఏలనివ్వండి.*[n] అలాగే కృతజ్ఞులై ఉండండి.
**16** క్రీస్తు సందేశం మీలో పూర్తిగా పనిచేయ
నివ్వండి, మీకు పూర్తి తెలివిని అనుగ్రహించ
నివ్వండి. మీరు కీర్తనలతో,[o] దేవుణ్ణి స్తుతించే
పాటలతో, కృతజ్ఞత* ఉట్టిపడే ఆరాధనా గీతా
లతో ఒకరికొకరు బోధించుకోండి, ఒకరినొకరు

**2వ అధ్యా.**
a ఎఫె 1:22, 23
b ఎఫె 2:21
c గల 4:3
d ఎఫె 2:15; కొలొ 2:14
e 1తి 4:3

**3వ అధ్యా.**
f కీర్త 110:1
g ఫిలి 3:20; ఫిలి 4:8
h యోహా 11:25
i 1కొ 15:42, 43
j మార్కు 9:43
k 1కొ 6:18
l 1కొ 6:9-11; తీతు 3:3

**2వ వరుస**
a ఎఫె 4:31
b ఎఫె 5:3, 4
c ఎఫె 4:25; ప్రక 21:8
d ఎఫె 4:22
e రోమా 12:2; ఎఫె 4:24
f ఆది 1:26, 27; 1పే 1:16
g 1పే 2:9
h రోమా 12:16
i 1థె 5:14
j సామె 19:11; 1పే 4:8
k మత్త 18:15
l మత్త 6:14; మార్కు 11:25
m 1కొ 13:4-7
n యోహా 14:27; ఫిలి 4:7
o 1కొ 14:26

**3:5** *గ్రీకులో పోర్నియా. పదకోశం చూడండి.

**3:9** *అక్ష., “వ్యక్తిని.” **3:11** *“సిథియనులు” అనే మాట అనాగరికుల్ని సూచించింది. **3:12** *లేదా “దీనమనస్సును.” **3:12, 14** #లేదా “ధరించండి.” **3:13** *అనుబంధం A5 చూడండి. **3:15** *లేదా “మీ హృదయాల్ని అదుపుచేయనివ్వండి.” **3:16** *లేదా “మంచితనం; దయ.”

ప్రోత్సహించుకోండి,* అలాగే మీ హృదయాల్లో
యెహోవాకు# పాటలు పాడండి.[a] **17** మీరు
ఏమి మాట్లాడినా, ఏమి చేసినా ప్రతీది యేసు
ప్రభువు పేరున చేయండి, ఆయన ద్వారా తండ్రైన
దేవునికి కృతజ్ఞతలు చెప్తూ అలా చేయండి.[b]

**18** భార్యలారా, మీ భర్తలకు లోబడి
ఉండండి.[c] ప్రభువు శిష్యులు అలా చేయడం
సరైనది. **19** భర్తలారా, మీ భార్యల్ని ప్రేమిస్తూ
ఉండండి,[d] వాళ్ల మీద విపరీతమైన కోపం చూపిం
చకండి.*[e] **20** పిల్లలారా, ప్రతీ విషయంలో
మీ అమ్మానాన్నల మాట వినండి.*[f] ఇది ప్రభు
వుకు ఇష్టం. **21** తండ్రులారా, మీ పిల్లలకు
కోపం తెప్పించకండి.*[g] అలాచేస్తే వాళ్లు కృంగి
పోతారు.# **22** దాసులారా, భూమ్మీదున్న మీ
యజమానులకు ప్రతీ విషయంలో విధే
యత చూపించండి.[h] మనుషుల్ని మెప్పించా
లనే ఉద్దేశంతో, వాళ్లు చూస్తున్నప్పుడు
మాత్రమే కాదుగానీ, యెహోవా# మీదున్న
భయంతో మనస్ఫూర్తిగా విధేయత చూపిం
చండి. **23** మీరు ఏమి చేసినా, మనుషుల
కోసం చేస్తున్నట్టు కాకుండా, యెహోవా# కోసం
చేస్తున్నట్టు మనస్ఫూర్తిగా, మీ పూర్తి శక్తితో
చేయండి.[i] **24** ఎందుకంటే, మీరు యెహోవా#
నుండే స్వాస్థ్యాన్ని బహుమతిగా పొందుతా
రని మీకు తెలుసు.[j] మీ యజమాని అయిన
క్రీస్తుకు దాసులుగా ఉండండి. **25** తప్పుచేసిన
వ్యక్తికి తప్పకుండా శిక్ష పడుతుంది,[k] దేవునికి
పక్షపాతం లేదు.[l]

**4** యజమానులారా, మీకు కూడా పరలో
కంలో ఒక యజమాని ఉన్నాడని[m] గుర్తుం
చుకుని, మీ దాసులతో నీతిగా, న్యాయంగా వ్యవ
హరించండి.

**2** పట్టుదలతో ప్రార్థించండి,[n] ఈ విష
యంలో మెలకువగా ఉంటూ కృతజ్ఞతలు తెల
పండి.[o] **3** అలాగే మా కోసం కూడా ప్రార్థిం
చండి.[p] మేము వాక్యాన్ని ప్రకటించడానికి, క్రీస్తు
గురించిన పవిత్ర రహస్యం గురించి మాట్లాడ
డానికి దేవుడు మార్గం* తెరవాలని వేడుకోండి.
ఆ పవిత్ర రహస్యం కోసమే నేను చెరసాలలో
ఉన్నాను.[a] **4** నేను దాని గురించి మాట్లాడాల్సి
నంత స్పష్టంగా మాట్లాడేలా సహాయం చేయమని
దేవునికి ప్రార్థించండి.

**5** మీ సమయాన్ని శ్రేష్ఠమైన విధంగా ఉప
యోగించుకుంటూ,* బయటివాళ్లతో తెలివిగా
నడుచుకుంటూ ఉండండి.[b] **6** మీ మాటలు
ఎప్పుడూ దయగా, ఉప్పు వేసినట్టు రుచిగా
ఉండాలి.[c] అప్పుడు, ప్రతీ ఒక్కరికి ఎలా జవా
బివ్వాలో మీకు తెలుస్తుంది.[d]

**7** నా ప్రియ సహోదరుడూ ప్రభువు సేవలో
నమ్మకమైన పరిచారకుడూ తోటి దాసుడూ
అయిన తుకికు[e] నా గురించిన సంగతు
లన్నీ మీకు చెప్తాడు. **8** మేము ఎలా ఉన్నామో
మీకు చెప్పడానికి, మీ హృదయాలకు ఊరట
నివ్వడానికి అతన్ని మీ దగ్గరికి పంపిస్తున్నాను.
**9** అతను, నమ్మకమైన నా ప్రియ సహోదరుడూ
మీ ప్రాంతంవాడూ అయిన ఒనేసిముతో[f] కలిసి
వస్తున్నాడు; వాళ్లిద్దరు ఇక్కడి సంగతులన్నీ మీకు
చెప్తారు.

**10** నా తోటి ఖైదీ అరిస్తార్కు,[g] అలాగే
బర్నబా దగ్గరి బంధువు మార్కు[h] (మీ దగ్గరికి
వస్తే సాదరంగా ఆహ్వానించమని[i] నేను చెప్పింది
ఇతని గురించే) మీకు శుభాకాంక్షలు చెప్తున్నారు.
**11** యూస్తు అనే పేరున్న యేసు కూడా మీకు
శుభాకాంక్షలు చెప్తున్నాడు. వీళ్లంతా సున్నతి
చేయించుకున్న ప్రజల్లోని వాళ్లు. దేవుని రాజ్యం
కోసం పాటుపడే విషయంలో వీళ్లు మాత్రమే
నా తోటి పనివాళ్లు, వీళ్లు నాకు ఎంతో ఊర
టను ఇచ్చారు.* **12** క్రీస్తుయేసు దాసుడూ మీ
ప్రాంతంవాడూ అయిన ఎపఫ్రా[j] మీకు శుభా
కాంక్షలు చెప్తున్నాడు. మీరు పరిణతిగల వాళ్లలా
స్థిరంగా నిలబడాలని, దేవుడు చేయబోయే ప్రతీ
దాని విషయంలో మీకు గట్టి నిశ్చయత ఉండా
లని అతను మీ కోసం ఎప్పుడూ పట్టుదలతో
ప్రార్థిస్తున్నాడు. **13** అతను మీ కోసం, అలాగే

---

**3:16** *లేదా "ఒకరికొకరు ఉపదేశించుకోండి." **3:16, 22-24** #అనుబంధం A5 చూడండి. **3:19** *లేదా "వాళ్లతో కఠినంగా వ్యవహరించకండి." **3:20** *లేదా "విధేయులై ఉండండి." **3:21** *లేదా "రెచ్చగొట్టకండి; చిరాకు తెప్పించకండి." #లేదా "నిరుత్సాహపడతారు."

**4:3** *లేదా "తలుపు." **4:5** *అక్ష., "నియమిత సమయాన్ని కొనుక్కుంటూ." **4:11** *లేదా "నాకు సహాయం చేసి నన్ను బలపర్చారు."

---

**3వ అధ్యా.**
a ఎఫె 5:19
b 1కొ 10:31
c ఎఫె 5:22; 1పే 3:1
d ఎఫె 5:25; 1పే 3:7
e ఎఫె 4:31
f సామె 6:20; లూకా 2:51; ఎఫె 6:1
g ఎఫె 6:4
h ఎఫె 6:5, 6; తీతు 2:9; 1పే 2:18
i లూకా 10:27; రోమా 12:11
j ఎఫె 6:8; 1పే 1:3, 4
k రోమా 2:6; గల 6:7
l రోమా 2:11; 1పే 1:17

**4వ అధ్యా.**
m ఎఫె 6:9
n లూకా 18:1; రోమా 12:12; ఎఫె 6:18
o కొలొ 3:15; 1థె 5:18
p రోమా 15:30

**2వ వరుస**
a ఎఫె 6:19, 20; ఫిలి 1:7
b ఎఫె 5:15, 16
c మత్త 5:13; మార్కు 9:50
d 1పే 3:15
e ఎఫె 6:21, 22
f ఫిలే 10
g అపొ 19:29; అపొ 20:4; అపొ 27:2
h అపొ 12:12; అపొ 15:37; ఫిలే 23, 24
i రోమా 15:7
j కొలొ 1:7, 8

లవొదికయ, హియెరాపొలి ప్రాంతాల వాళ్లకోసం
ఎంతో ప్రయాసపడుతున్నాడని అతని గురించి
సాక్ష్యం చెప్తున్నాను.
14 ప్రియమైన వైద్యుడు లూకా,[a] దేమా[b]
మీకు శుభాకాంక్షలు చెప్తున్నారు. 15 లవొదిక
యలో ఉన్న సహోదరులకు, సహోదరి
నుంఫాకు, ఆమె ఇంట్లో సమకూడే సంఘానికి[c]
నా శుభాకాంక్షలు చెప్పండి. 16 ఈ ఉత్తరం
మీ దగ్గర చదివి వినిపించాక, లవొదికయవాళ్ల
సంఘంలో కూడా చదివే ఏర్పాటు చేయండి.[a]
అలాగే, లవొదికయవాళ్లకు నేను పంపిన ఉత్త
రాన్ని మీ దగ్గర చదివే ఏర్పాటు కూడా చేయండి.
17 అంతేకాదు, ప్రభువు శిష్యునిగా తాను స్వీక
రించిన పరిచర్యను పూర్తిచేసేలా దానిమీద శ్రద్ధ
పెట్టమని అర్ఖిప్పుకు[b] చెప్పండి.
18 పౌలు అనే నేను స్వహస్తాలతో నా శుభా
కాంక్షలు రాస్తున్నాను.[c] నా సంకెళ్లను గుర్తుపెట్టు
కోండి.[d] దేవుని అపారదయ మీకు తోడుండాలి.

4వ అధ్యా.
a లూకా 1:3
అపొ 1:1
b ఫిలే 23, 24
c రోమా 16:5
1కొ 16:19

2వ వరుస
a 1థె 5:27
b ఫిలే 1, 2
c 2థె 3:17
d ఫిలి 1:7
ఫిలే 9

# థెస్సలొనీకయులకు

## రాసిన మొదటి ఉత్తరం

విషయసూచిక


1 శుభాకాంక్షలు (1)
థెస్సలొనీకయుల విశ్వాసాన్ని బట్టి కృతజ్ఞతలు (2-10)

2 థెస్సలొనీకలో పౌలు పరిచర్య (1-12)
థెస్సలొనీకయులు దేవుని వాక్యాన్ని స్వీకరించారు (13-16)
థెస్సలొనీకయుల్ని చూడాలని పౌలు ఎంతో కోరుకున్నాడు (17-20)

3 ఏథెన్సులో పౌలు ఆందోళనగా ఎదురుచూశాడు (1-5)
తిమోతి తెచ్చిన ఊరటనిచ్చే కబురు (6-10)
థెస్సలొనీకయుల కోసం ప్రార్థన (11-13)

4 లైంగిక పాపం విషయంలో హెచ్చరిక (1-8)
ఒకరి మీద ఒకరు పూర్తిస్థాయిలో ప్రేమ చూపించుకోండి (9-12)
"ఇతరుల విషయాల్లో జోక్యం చేసుకోకూడదు" (11)
క్రీస్తు శిష్యులుగా చనిపోయినవాళ్లు ముందు బ్రతికించబడతారు (13-18)

5 యెహోవా రోజు రావడం (1-5)
"అందరూ ప్రశాంతంగా, సురక్షితంగా ఉన్నారు!" (3)
మెలకువగా ఉండండి, ఆలోచనా సామర్థ్యాన్ని కాపాడుకోండి (6-11)
ప్రోత్సాహం (12-24)
చివర్లో శుభాకాంక్షలు (25-28)


**1** తండ్రైన దేవునితో, అలాగే ప్రభువైన
యేసుక్రీస్తుతో ఐక్యంగా ఉన్న థెస్సలొనీక
యుల సంఘానికి పౌలు, సిల్వాను,*[a] తిమోతి[b]
రాస్తున్న ఉత్తరం.
దేవుడు మీకు అపారదయను, శాంతిని
అనుగ్రహించాలి.
2 మేము మా ప్రార్థనల్లో మీ అందర్నీ
గుర్తుచేసుకున్న ప్రతీసారి దేవునికి కృతజ్ఞతలు
చెప్తున్నాం.[a] 3 విశ్వాసం వల్ల మీరు చేస్తున్న
పనిని, ప్రేమతో మీరు చేస్తున్న కృషిని, ప్రభు
వైన యేసుక్రీస్తు మీద మీకున్న నిరీక్షణనుబట్టి[b]
మీరు చూపిస్తున్న సహనాన్ని తండ్రైన దేవుని
ముందు మేము ఎప్పుడూ గుర్తుచేసుకుంటున్నాం.

1:1 *సీల అని కూడా పిలవబడ్డాడు.

1వ అధ్యా.
a అపొ 15:22
1పే 5:12
b అపొ 16:1, 2

2వ వరుస
a 2థె 1:11, 12
b 1పే 1:3, 4

4 దేవుడు ప్రేమించే సహోదరులారా, ఆయన
మిమ్మల్ని ఎంచుకున్నాడని మాకు తెలుసు.
5 ఎందుకంటే, మేము మీకు మంచివార్తను
కేవలం మాటలతో మాత్రమే కాదుగానీ దేవుని
పవిత్రశక్తితో, బలమైన నమ్మకంతో ప్రకటించాం,
అది మీపై గొప్ప ప్రభావం చూపించింది.
మీ మంచి కోసం మేము మీ మధ్య ఎలా పని
చేశామో మీకే తెలుసు. 6 మీరు మమ్మల్ని,
ప్రభువును ఆదర్శంగా తీసుకున్నారు.[a] ఎందు
కంటే, మీరు ఎన్నో కష్టాల్లో ఉన్నా[b] పవిత్ర
శక్తి వల్ల కలిగే సంతోషంతో వాక్యాన్ని స్వీకరిం
చారు. 7 అలా మీరు మాసిదోనియ, అకయ
ప్రాంతాల్లో ఉన్న విశ్వాసులందరికీ ఆదర్శంగా
నిలిచారు.

8 మీ వల్ల మాసిదోనియ, అకయ ప్రాంతా
ల్లోని ప్రజలు యెహోవా* వాక్యాన్ని విన్నారు.
అంతేకాదు, దేవుని మీద మీకున్న విశ్వాసం
గురించి అన్ని ప్రాంతాల వాళ్లకు తెలిసింది.[c]
కాబట్టి ఇక మేము ఏమీ చెప్పాల్సిన అవ
సరం లేదు. 9 ఎందుకంటే, మేము మిమ్మల్ని
మొదటిసారి ఎలా కలిశామో, మీరు జీవం
గల సత్యదేవునికి దాసులుగా ఉండడానికి
ఎలా మీ విగ్రహాల్ని వదిలేసి[d] దేవునివైపు
తిరిగారో వాళ్లే చెప్తుంటారు. 10 అంతేకాదు,
దేవుడు మృతుల్లో నుండి బ్రతికించిన తన కుమా
రుడి కోసం, అంటే యేసు కోసం మీరు ఎలా ఎదు
రుచూస్తున్నారో[e] వాళ్లు చెప్తుంటారు. రానున్న
దేవుని ఆగ్రహం[f] నుండి మనల్ని రక్షించేది
ఆయనే.

**2** సహోదరులారా, మేము మీ దగ్గరికి
రావడం వృథా అవ్వలేదని మీకు బాగా
తెలుసు.[g] 2 ఎందుకంటే, మేము ఫిలిప్పీలో
ఉండగా మొదట్లో బాధలు అనుభవించాం,[h]
అవమానాలపాలయ్యాం. ఈ విషయం మీకు
కూడా తెలుసు. అయినాసరే, మన దేవుని
సహాయంతో మేము ధైర్యం కూడగట్టుకుని,
ఎంతో వ్యతిరేకత మధ్య* మీకు దేవుని గురిం
చిన మంచివార్తను ప్రకటించాం.[i] 3 మేము
తప్పుడు ఆలోచనలతోనో, అపవిత్రమైన, మోస
పూరితమైన ఉద్దేశాలతోనో మీకు ఉపదేశం
చట్లేదు. 4 అయితే, మంచివార్తను ప్రకటించే
బాధ్యత చేపట్టడానికి దేవుడు మమ్మల్ని అర్హు
లుగా ఎంచాడు కాబట్టి, మేము మనుషుల్ని
సంతోషపెట్టాలని కాకుండా మా హృదయాల్ని
పరిశోధించే దేవుణ్ణి[a] సంతోషపెట్టాలని మాట్లాడు
తున్నాం.

5 నిజానికి, మేము ఎప్పుడూ ముఖస్తుతి
చేయలేదని, అత్యాశతో[b] లోపల ఒకటి పెట్టు
కొని బయటికి ఒకటి మాట్లాడలేదని మీకు
తెలుసు; దీనికి దేవుడే సాక్షి! 6 అంతేకాదు
మేము మనుషుల నుండి, అంటే మీ నుండో,
ఇతరుల నుండో ఘనత పొందాలని ప్రయత్నిం
చలేదు. కావాలంటే మేము క్రీస్తు అపొస్తలు
లుగా మీ మీద ఎక్కువ ఖర్చుల భారం
మోపవచ్చు.[c] 7 కానీ మేము, పాలిచ్చే తల్లి
తన పిల్లల్ని అపురూపంగా చూసుకున్నట్టు
మీతో మృదువుగా వ్యవహరించాం. 8 మీ
మీద ఉన్న వాత్సల్యం వల్ల, మీకు దేవుని గురిం
చిన మంచివార్తను చెప్పడమే కాదు, మీకోసం
మా ప్రాణాల్ని కూడా ఇవ్వాలని నిశ్చయించు
కున్నాం,[d] ఎందుకంటే మీరు మాకు చాలా
ప్రియమైనవాళ్లు.[e]

9 సహోదరులారా, మేము ఎంత కష్ట
పడ్డామో, ఎంత ప్రయాసపడ్డామో మీకు ఖచ్చి
తంగా గుర్తుండే ఉంటుంది. మేము దేవుని గురిం
చిన మంచివార్తను మీకు ప్రకటించినప్పుడు,
మీలో ఎవ్వరికీ భారంగా ఉండకూడదని రాత్రిం
బగళ్లు కష్టపడి పనిచేశాం.[f] 10 మేము విశ్వా
సులైన మీతో విశ్వసనీయంగా, నీతిగా, నింద
లేకుండా నడుచుకున్నాం అనడానికి మీరే
సాక్షులు, అలాగే దేవుడు కూడా. 11 తండ్రి
తన పిల్లలతో వ్యవహరించినట్టు మేము మీతో
వ్యవహరించాం.[g] మీకు ఉపదేశాన్ని, ఊరటను,
మీలో ప్రతీ ఒక్కరికి సలహాల్ని ఇస్తూ వచ్చాం.[h]
ఈ విషయం మీకు బాగా తెలుసు. 12 మీరు
దేవునికి నచ్చేలా, అంటే మిమ్మల్ని తన రాజ్యం
లోకి పిలిచి[i] మీకు తన మహిమను ఇచ్చే దేవు
నికి[j] నచ్చేలా నడుచుకోవాలని[k] మేము అలా
చేశాం.

**1వ అధ్యా.**
a 1కొ 11:1; ఫిలి 3:17; 2థె 3:9; 1పే 2:21
b 1థె 2:14
c 2థె 1:4
d 1కొ 10:14; 1కొ 12:2; గల 4:8; 1యో 5:21
e అపొ 1:10, 11; తీతు 2:13
f 1థె 5:2; 2పే 3:12

**2వ అధ్యా.**
g అపొ 17:1, 4
h అపొ 16:12; అపొ 16:22-24
i అపొ 17:1, 2

**2వ వరుస**
a సామె 17:3; యిర్మీ 11:20
b అపొ 20:33
c 2కొ 11:9; 2థె 3:8, 10
d యోహా 15:13
e యోహా 13:35
f అపొ 18:3; అపొ 20:34; 2కొ 11:9; 2థె 3:8, 10
g 1కొ 4:15
h అపొ 20:31
i లూకా 22:28-30
j 1పే 5:10
k ఎఫె 4:1; కొలొ 1:10; 1పే 1:15

**1:8** *అనుబంధం A5 చూడండి. **2:2** *లేదా "సంఘర్షణతో" అయ్యుంటుంది.

**13** నిజానికి, ఇందుకే మేము మానకుండా
దేవునికి కృతజ్ఞతలు చెప్తున్నాం.[a] ఎందుకంటే,
మీరు మా దగ్గర దేవుని వాక్యాన్ని
విన్నప్పుడు, దాన్ని మనుషుల వాక్యంలా
కాకుండా దేవుని వాక్యంలా స్వీకరించారు. అది
నిజంగా దేవుని వాక్యమే. ఆ వాక్యమే విశ్వా
సులైన మీ మీద గొప్ప ప్రభావం చూపిస్తోంది.
**14** ఎందుకంటే సహోదరులారా, యూద
యలో క్రీస్తుయేసుతో ఐక్యంగా ఉన్న దేవుని
సంఘాల్ని మీరు ఆదర్శంగా తీసుకున్నారు;
వాళ్లు యూదుల చేతుల్లో అనుభవిస్తున్న
కష్టాల్నే మీరు మీ సొంత ఊరివాళ్ల చేతుల్లో
అనుభవించారు.[b] **15** ఆ యూదులు చివరికి
ప్రభువైన యేసును, ప్రవక్తల్ని కూడా చంపారు,[c]
మమ్మల్ని హింసించారు.[d] వాళ్లు దేవుణ్ణి సంతోష
పెట్టట్లేదు. పైగా, మనుషులందరికీ ప్రయోజనం
చేకూర్చే దాన్ని వ్యతిరేకిస్తున్నారు. **16** ఎలా
గంటే, అన్యజనులు రక్షణ పొందేలా మేము
మంచివార్త ప్రకటిస్తుంటే వాళ్లు అడ్డుకుం
టున్నారు.[e] ఈ విధంగా, వాళ్ల పాపాలు ఇంకా
ఎక్కువౌతున్నాయి. చివరికి దేవుని ఆగ్రహం వాళ్ల
మీదికి వచ్చేసింది.[f]

**17** సహోదరులారా, మేము కొంతకాలం
మీకు దూరంగా ఉండాల్సి వచ్చినప్పుడు (మేము
మిమ్మల్ని చూడలేకపోయినా మీరు మా హృద
యాల్లో ఉన్నారు), మిమ్మల్ని చూడాలనే బల
మైన కోరికతో మిమ్మల్ని కలవడానికి అన్నిర
కాలుగా ప్రయత్నించాం. **18** అందుకే మేము
మీ దగ్గరికి రావాలనుకున్నాం. పౌలు అనే నేను
ఒక్కసారి కాదు, రెండుసార్లు అలా రావడానికి
ప్రయత్నించాను. కానీ సాతాను మా దారిని అడ్డు
కున్నాడు. **19** మన ప్రభువైన యేసు ప్రత్య
క్షత సమయంలో ఆయన ఎదుట మా నిరీక్షణ,
మా ఆనందం, మా సంతోష కిరీటం ఎవరు? మీరే
కదా?[g] **20** అవును, మీరే మా ఘనత, మా
ఆనందం.

**3** కాబట్టి మేము ఇక తట్టుకోలేకపోయి
నప్పుడు, ఒంటరిగా ఏథెన్సులో[h] ఉండి
పోవడమే మంచిదనుకొని, **2** మన సహోద
రుడూ క్రీస్తు గురించిన మంచివార్త విషయంలో
దేవుని పరిచారకుడూ* అయిన తిమోతిని[a] మీ
దగ్గరికి పంపించాం. మీ విశ్వాసం విష
యంలో మిమ్మల్ని స్థిరపర్చడానికి,# ఓదార్చ
డానికి అతన్ని పంపించాం. **3** ఈ శ్రమల
వల్ల ఎవ్వరూ విశ్వాసంలో బలహీనపడకూడ
దని* అలా పంపించాం. ఇలాంటి శ్రమలు మనం
అనుభవించక తప్పదని[b] మీకు కూడా తెలుసు.
**4** ఎందుకంటే, మేము మీ దగ్గర ఉన్నప్పుడు,
మనకు శ్రమలు వస్తాయని ముందుగానే మీతో
చెప్తూ వచ్చాం. ఇప్పుడు జరిగింది అదేనని
మీకు తెలుసు.[c] **5** అందుకే, నేను ఇక తట్టు
కోలేకపోయినప్పుడు, మీ నమ్మకత్వం గురించి
తెలుసుకోవడానికి తిమోతిని పంపించాను.[d]
అపవాది*[e] ఏదోకరకంగా మిమ్మల్ని ప్రలోభ
పెట్టాడేమో, మేము పడ్డ కష్టం వృథా అయి
పోయిందేమో అనే ఆందోళనతో అతన్ని
పంపించాను.

**6** అయితే ఇప్పుడే తిమోతి మీ దగ్గర
నుండి వచ్చి,[f] మీ నమ్మకత్వం గురించి, మీ
ప్రేమ గురించి సంతోషకరమైన వార్త చెప్పాడు.
అలాగే, మీరు ఎప్పుడూ మమ్మల్ని ప్రేమతో గుర్తు
చేసుకుంటున్నారని, మేము మిమ్మల్ని చూడా
లని తపిస్తున్నట్టే మీరూ మమ్మల్ని చూడాలని
తపిస్తున్నారని మాకు చెప్పాడు. **7** అందుకే
సహోదరులారా, మాకు ఇన్ని కష్టాలూ శ్రమలూ
వచ్చినా, మీ వల్ల, మీరు చూపించే నమ్మకత్వం
వల్ల మాకు ఊరట కలిగింది.[g] **8** ప్రభువు
శిష్యులుగా మీరు స్థిరంగా నిలబడితే మాకు
కొత్త బలం వస్తుంది.* **9** మీ విషయంలో
దేవుని ముందు మాకు కలుగుతున్న గొప్ప సంతో
షాన్ని బట్టి మీ గురించి ఆయనకు ఎలా కృతజ్ఞ
తలు చెప్పగలం? **10** మిమ్మల్ని చూసేలా, మీ
విశ్వాసం బలపడడానికి కావాల్సిన సహాయం
చేసేలా అవకాశం కలిగించమని మేము రాత్రింబ
గళ్లు ఎంతో పట్టుదలతో దేవుణ్ణి వేడుకుం
టున్నాం.[h]

**11** మన తండ్రైన దేవుడు, అలాగే మన
ప్రభువైన యేసు మేము మీ దగ్గరికి

**2వ అధ్యా.**
a 1థె 1:2, 3
b అపొ 17:5
c అపొ 2:22, 23; అపొ 7:52
d మత్త 23:34
e లూకా 11:52; అపొ 13:49, 50
f రోమా 1:18
g 1థె 5:23; 2థె 1:4

**3వ అధ్యా.**
h అపొ 17:15

**2వ వరుస**
a అపొ 16:1, 2; రోమా 16:21; 1కొ 16:10
b అపొ 14:22; 1కొ 4:9; 1పే 2:21
c 1థె 2:14
d 1థె 3:2
e మత్త 4:3; 2కొ 11:3
f అపొ 18:5
g 2థె 1:4
h 2థె 1:3

**3:2** *లేదా "దేవుని తోటి పనివాడూ" అయ్యుంటుంది. #లేదా "బలపర్చడానికి." **3:3** *లేదా "ఊగిసలాడకూడదని." **3:5** *లేదా "ప్రలోభపెట్టేవాడు." **3:8** *లేదా "మేము బ్రతికినట్టే."

వచ్చేలా మార్గం తెరవాలని కోరుకుంటున్నాం.
**12** అంతేకాదు, మీ మీద మాకున్న ప్రేమ ఎక్కు
వౌతున్నట్టే, మీకు మీ తోటి విశ్వాసుల మీద,
అలాగే అందరి మీద ఉన్న ప్రేమ ఇంకా ఎక్కు
వయ్యేలా[a] ప్రభువు మీకు సహాయం చేయాలని
కోరుకుంటున్నాం. **13** అలా, మన ప్రభువైన
యేసు తన పవిత్రులందరితో పాటు ప్రత్యక్ష
మైనప్పుడు,[b] మన తండ్రైన దేవుని ముందు
మీ హృదయాల్ని స్థిరపర్చాలని, మిమ్మల్ని నింద
లేనివాళ్లుగా, పవిత్రులుగా చేయాలని[c] కోరు
కుంటున్నాం.

**4** సహోదరులారా, దేవుణ్ణి సంతోషపెట్ట
డానికి మీరు ఎలా నడుచుకోవాలో మేము
మీకు నిర్దేశాలు ఇచ్చాం,[d] నిజానికి మీరు
ఇప్పుడు అలాగే నడుచుకుంటున్నారు. అయితే,
ఇంకా పూర్తిస్థాయిలో అలా నడుచుకోమని
యేసు ప్రభువు పేరున మిమ్మల్ని అర్థిస్తున్నాం,
బ్రతిమాలుతున్నాం. **2** యేసు ప్రభువు పేరున
మేము మీకు ఇచ్చిన నిర్దేశాలేమిటో* మీకు
తెలుసు.

**3** మీరు పవిత్రులుగా ఉండాలి,[e] లైంగిక
పాపానికి* దూరంగా ఉండాలి[f] అనేదే దేవుని
ఇష్టం. **4** మీరు పవిత్రంగా,[g] గౌరవప్రదంగా
ఉండాలంటే, మీలో ప్రతీ ఒక్కరికి మీ శరీరాన్ని
ఎలా అదుపులో ఉంచుకోవాలో తెలిసుం
డాలి.[h] **5** మీరు దేవుడు తెలియని ప్రజల్లా[i]
అత్యాశతో కూడిన లైంగిక వాంఛతో[j] రగిలిపో
కూడదు. **6** ఈ విషయంలో ఎవ్వరూ హద్దులు
దాటి తోటి సహోదరుని హక్కులకు భంగం కలి
గించకూడదు. ఎందుకంటే వీటన్నిటి విషయంలో
యెహోవా* తగిన శిక్ష విధిస్తాడు. దీని గురించి
మేము ఇంతకుముందు కూడా చెప్పాం, గట్టిగా
హెచ్చరించాం. **7** ఎందుకంటే దేవుడు మనల్ని
పిలిచింది అపవిత్రంగా జీవించడానికి కాదు,
పవిత్రంగా జీవించడానికి.[k] **8** కాబట్టి ఎవ
రైనా ఈ విషయాన్ని లెక్కచేయకపోతే, అతను
మనిషిని కాదుగానీ మీకు తన పవిత్రశక్తినిచ్చే
దేవుణ్ణే[l] లెక్కచేయట్లేదు.[m]

**9** ఇక సహోదర ప్రేమ విషయానికొస్తే,[a]
దాని గురించి మేము మీకు రాయాల్సిన
అవసరం లేదు. ఎందుకంటే మీరు ఒకరినొకరు
ప్రేమించుకోవాలని దేవుడే మీకు నేర్పిస్తున్నాడు.[b]
**10** నిజానికి, మీరు మాసిదోనియ అంతటా
ఉన్న సహోదరులందరి మీద ప్రేమ చూపి
స్తున్నారు. అయితే సహోదరులారా, ఇంకా
పూర్తిస్థాయిలో అలా ప్రేమ చూపిస్తూ ఉండమని
మిమ్మల్ని బ్రతిమాలుతున్నాం. **11** మేము
మీకు నిర్దేశాలు ఇచ్చినట్టే, మీరు ప్రశాం
తంగా జీవించాలని,[c] ఇతరుల విషయాల్లో
జోక్యం చేసుకోకూడదని,[d] మీ చేతులతో కష్ట
పడి పనిచేయాలని[e] గట్టిగా తీర్మానించుకోండి.
**12** అప్పుడు మీరు గౌరవప్రదంగా నడుచుకుం
టున్నారని బయటివాళ్లు గమనిస్తారు,[f] మీకు ఏ
లోటూ ఉండదు.

**13** అంతేకాదు సహోదరులారా, చనిపోయి
నవాళ్ల#[g] భవిష్యత్తు గురించి మీకు తెలియ
కుండా ఉండడం, మీరు నిరీక్షణలేని ప్రజల్లా
దుఃఖంలో మునిగిపోవడం[h] నాకు ఇష్టం
లేదు. **14** యేసు చనిపోయి బ్రతికించబడ్డా
డని మనం విశ్వసిస్తే,[i] యేసు శిష్యులుగా
చనిపోయినవాళ్లను కూడా దేవుడు యేసుతో
పాటు ఉండడానికి బ్రతికిస్తాడని విశ్వసిస్తాం.[j]
**15** యెహోవా* వాక్యం ఆధారంగా మేము
మీకు చెప్పేదేమిటంటే, మనలో ఎవరైతే ప్రభువు
ప్రత్యక్షత కాలం వరకు బ్రతికుంటారో వాళ్లు
ఇప్పటికే చనిపోయినవాళ్ల# కన్నా ఏ విధం
గానూ ముందుగా బ్రతికించబడరు; **16** ఎందు
కంటే, స్వయంగా ప్రభువే అధికార స్వరంతో,
ప్రధానదూత[k] స్వరంతో, దేవుని బాకా శబ్దంతో
పరలోకం నుండి దిగివస్తాడు; క్రీస్తు శిష్యు
లుగా చనిపోయినవాళ్లు ముందుగా బ్రతికించ
బడతారు.[l] **17** ఆ తర్వాత, బ్రతికున్న మనం
వాళ్లతోపాటు ఉండడానికి, పైనున్న ప్రభువును
కలవడానికి మేఘాల మీద వెళ్తాం;[m] అలా
మనం ఎప్పుడూ ప్రభువుతోనే ఉంటాం.[n]
**18** ఈ మాటలతో ఒకరినొకరు ఓదార్చు
కుంటూ ఉండండి.

**3వ అధ్యా.**
a 2థె 1:3
b 1థె 5:23
c 1కొ 1:8

**4వ అధ్యా.**
d కొలొ 1:10; 1పే 2:12
e యోహా 17:19; ఎఫె 5:25-27; 1పే 1:15, 16
f ఎఫె 5:3
g రోమా 6:19
h కొలొ 3:5; 2తి 2:22
i కీర్త 79:6; ఎఫె 4:17, 19; 1పే 4:3
j 1కొ 6:18; ఎఫె 5:5
k హెబ్రీ 12:14; 1పే 1:15, 16
l 1యో 3:24
m 1కొ 6:18, 19

**2వ వరుస**
a రోమా 12:10
b యోహా 13:34, 35; 1పే 1:22; 1యో 4:21
c 2థె 3:11, 12
d 1పే 4:15
e 1కొ 4:11, 12; ఎఫె 4:28; 2థె 3:10; 1తి 5:8
f రోమా 12:17
g యోహా 11:11; అపొ 7:59, 60; 1కొ 15:6
h 1కొ 15:32
i 1కొ 15:3, 4
j 1కొ 15:22, 23; ఫిలి 3:20, 21; 2థె 2:1; ప్రక 20:4
k యూదా 9
l 1కొ 15:51, 52
m అపొ 1:9
n యోహా 17:24; 2కొ 5:8; ఫిలి 1:23; ప్రక 20:6

**4:2** *లేదా "ఆదేశాలేమిటో." **4:3** *గ్రీకులో పోర్నియా. పదకోశం చూడండి. **4:6, 15** *అనుబంధం A5 చూడండి.

**4:13, 15** #అక్ష., "మరణంలో నిద్రిస్తున్నవాళ్ల."

**5** సహోదరులారా, సమయాల గురించి,
కాలాల గురించి మీకు ఏమీ రాయాల్సిన
అవసరం లేదు. **2** ఎందుకంటే, యెహోవా*
రోజు[a] రాత్రిపూట దొంగ వచ్చినట్టు వస్తుందని[b]
మీకు బాగా తెలుసు. **3** ప్రజలు ఎప్పుడైతే,
“అందరూ ప్రశాంతంగా, సురక్షితంగా ఉన్నారు!”
అని అంటూ ఉంటారో అప్పుడు, గర్భిణీ
స్త్రీకి పురిటినొప్పులు వచ్చినట్టు, హఠాత్తుగా
వాళ్ల మీదికి నాశనం వస్తుంది,[c] వాళ్లు అస్సలు
తప్పించుకోలేరు. **4** అయితే సహోదరులారా,
ఆ రోజు అకస్మాత్తుగా మీ మీదికి రావ
డానికి మీరేమీ దొంగల్లా చీకట్లో లేరు.
**5** ఎందుకంటే, మీరంతా వెలుగు పుత్రులు, పగటి
పుత్రులు.[d] మనం రాత్రికో, చీకటికో చెందిన
వాళ్లం కాదు.[e]

**6** కాబట్టి, ఇతరుల్లా మనం నిద్రపోకుండా
మెలకువగా ఉందాం,[f] మన ఆలోచనా
సామర్థ్యాన్ని కాపాడుకుందాం. **7** ఎందుకంటే,
నిద్రపోయేవాళ్లు రాత్రిపూట నిద్రపోతారు,
మద్యం మత్తులో ఉండేవాళ్లు రాత్రిపూట మత్తుగా
ఉంటారు. **8** అయితే పగటికి చెందిన మనం
మన ఆలోచనా సామర్థ్యాన్ని కాపాడుకుందాం;
విశ్వాసం, ప్రేమ అనే కవచాన్ని* ధరించు
కుందాం; రక్షణ నిరీక్షణ అనే శిరస్త్రా
ణాన్ని# పెట్టుకుందాం.[g] **9** ఎందుకంటే, దేవుడు
మనల్ని ఎంచుకున్నది తన ఆగ్రహం చూపించ
డానికి కాదు, మన ప్రభువైన యేసుక్రీస్తు
ద్వారా రక్షించడానికి.[h] **10** మనం మెలకు
వగా ఉన్నా, నిద్రపోయినా* తనతో కలిసి జీవిం
చాలని[i] క్రీస్తు మన కోసం చనిపోయాడు.
**11** కాబట్టి మీరు ఇప్పుడు చేస్తున్నట్టే, ఒకరి
నొకరు ప్రోత్సహించుకుంటూ,* ఒకరినొకరు బల
పర్చుకుంటూ ఉండండి.[j]

**12** సహోదరులారా, ఇప్పుడు మేము
మిమ్మల్ని కోరేదేమిటంటే, మీ మధ్య కష్టపడి
పనిచేస్తూ, ప్రభువు సేవలో మీకు నాయకత్వం
వహిస్తూ, మీకు ఉపదేశిస్తున్న వాళ్లను గౌరవిం
చండి; **13** వాళ్లు చేసే పనిని బట్టి, ప్రేమతో
వాళ్లమీద విశేషమైన గౌరవం చూపించండి.[a]
ఒకరితో ఒకరు శాంతిగా మెలగండి.[b] **14** అదే
సమయంలో సహోదరులారా, మేము మిమ్మల్ని
వేడుకునేది ఏమిటంటే, పద్ధతిగా నడుచుకోని
వాళ్లను హెచ్చరించండి,[c] కృంగినవాళ్లతో* ఊర
టనిచ్చేలా మాట్లాడండి, బలహీనులకు మద్ద
తివ్వండి, అందరితో ఓర్పుగా ఉండండి.[d]
**15** మీలో ఎవ్వరూ హాని చేసినవాళ్లకు తిరిగి
హాని చేయకూడదు.[e] బదులుగా తోటి విశ్వా
సులకు, అలాగే అందరికీ ఏది మంచిదో దాన్నే
ఎప్పుడూ చేయండి.[f]

**16** ఎప్పుడూ ఆనందిస్తూ ఉండండి.[g]
**17** ఎప్పుడూ ప్రార్థించండి.[h] **18** ప్రతీ విష
యంలో దేవునికి కృతజ్ఞతలు చెప్పండి.[i] క్రీస్తు
యేసు శిష్యులుగా మీరు అలా చేయడమే దేవుని
ఇష్టం. **19** దేవుని పవిత్రశక్తి జ్వాలను ఆర్ప
కండి.[j] **20** ప్రవచనాల్ని చులకనగా చూడ
కండి.[k] **21** అన్నిటినీ పరీక్షించి, ఏది మంచిదో
నిర్ధారించుకోండి,[l] దాన్ని గట్టిగా పట్టుకోండి.
**22** అన్నిరకాల దుష్టత్వానికి దూరంగా
ఉండండి.[m]

**23** శాంతికి మూలమైన దేవుడు తానే
స్వయంగా మిమ్మల్ని పూర్తిగా పవిత్రపర్చాలి.
సహోదరులారా, మన ప్రభువైన యేసుక్రీస్తు
ప్రత్యక్షత వరకు* మీ స్ఫూర్తి, మీ ప్రాణం,#
మీ శరీరం అంతా ఏ విషయంలోనూ కళంకం△
లేకుండా కాపాడబడాలి.[n] **24** మిమ్మల్ని
పిలుస్తున్న దేవుడు నమ్మకమైనవాడు, ఆయన
తప్పకుండా అలా చేస్తాడు.

**25** సహోదరులారా, మా కోసం ప్రార్థిస్తూ
ఉండండి.[o]

**26** సహోదరులందర్నీ పవిత్రమైన ముద్దు
పెట్టుకొని పలకరించండి.

**27** ఈ ఉత్తరాన్ని సహోదరులందరికీ చదివి
వినిపించమని ప్రభువు పేరున మిమ్మల్ని వేడు
కుంటున్నాను.[p]

**28** మన ప్రభువైన యేసుక్రీస్తు అపారదయ
మీకు తోడుండాలి.

---

**5:2** *అనుబంధం A5 చూడండి. **5:8** *లేదా “ఛాతి కవచాన్ని.” #అంటే, హెల్మెట్. **5:10** *లేదా “మరణంలో నిద్రించినా.” **5:11** *లేదా “ఒకరికొకరు ఊరటను ఇచ్చుకుంటూ.”

**5:14** *లేదా “నిరుత్సాహంలో ఉన్నవాళ్లతో.” **5:23** *అక్ష., “ప్రత్యక్షమైనప్పుడు.” #పదకోశం చూడండి. △లేదా “నింద.”

**5వ అధ్యా.**
a జెఫ 1:14
b మత్త 24:36
c కీర్త 37:10; యిర్మీ 8:11
d ఎఫె 5:8
e యోహా 8:12; 1పే 2:9
f మత్త 24:42
g ఎఫె 6:14-17
h 2థె 2:13
i 1థె 4:16, 17
j రోమా 1:11, 12; రోమా 15:2

**2వ వరుస**
a ఫిలి 2:29, 30; 1తి 5:17; హెబ్రీ 13:7
b మార్కు 9:50; 2కొ 13:11
c లేవీ 19:17; 2తి 4:2
d 1కొ 13:4; గల 5:22; ఎఫె 4:1, 2; కొలొ 3:13
e మత్త 5:39
f రోమా 12:17, 19
g 2కొ 6:4, 10
h లూకా 18:1
i ఎఫె 5:20; కొలొ 3:17
j ఎఫె 4:30
k 1కొ 14:1
l 1యో 4:1
m యోబు 2:3
n 1కొ 1:8
o రోమా 15:30
p కొలొ 4:16

# థెస్సలొనీకయులకు

## రాసిన రెండో ఉత్తరం

### విషయసూచిక


1 శుభాకాంక్షలు (1, 2)
అంతకంతకూ ఎక్కువౌతున్న థెస్సలొనీకయుల విశ్వాసం (3-5)
లోబడనివాళ్ల మీద పగతీర్చుకోవడం (6-10)
సంఘం కోసం ప్రార్థన (11, 12)

2 పాపపురుషుడు (1-12)
స్థిరంగా ఉండమనే ప్రోత్సాహం (13-17)

3 ప్రార్థిస్తూ ఉండండి (1-5)
పద్ధతిగా నడుచుకోనివాళ్లకు హెచ్చరిక (6-15)
చివర్లో శుభాకాంక్షలు (16-18)


**1** మన తండ్రైన దేవునితో, అలాగే ప్రభువైన
యేసుక్రీస్తుతో ఐక్యంగా ఉన్న థెస్సలొనీక
యుల సంఘానికి పౌలు, సిల్వాను,* తిమోతి[a]
రాస్తున్న ఉత్తరం.

**2** తండ్రైన దేవుడు, అలాగే ప్రభువైన యేసు
క్రీస్తు మీకు అపారదయను, శాంతిని అనుగ్ర
హించాలి.

**3** సహోదరులారా, మీ గురించి ఎప్పుడూ దేవు
నికి కృతజ్ఞతలు చెప్పాల్సిన బాధ్యత మామీద
ఉంది. అది సరైనదే, ఎందుకంటే మీ విశ్వాసం
అంతకంతకూ ఎక్కువౌతోంది, మీ అందరికీ ఒకరి
పట్ల ఒకరికి ఉన్న ప్రేమ కూడా పెరుగుతోంది.[b]
**4** అందుకే దేవుని సంఘాల్లో మేము మీ గురించి
గొప్పగా మాట్లాడుతుంటాం;[c] ఎందుకంటే ఎన్నో
హింసలు, కష్టాలు* ఎదురైనా మీరు సహనాన్ని,
విశ్వాసాన్ని చూపించారు.[d] **5** ఇది దేవుని నీతి
గల తీర్పుకు రుజువు. దీనివల్ల మీరు దేవుని
రాజ్యానికి అర్హులుగా ఎంచబడతారు. నిజానికి,
మీరు బాధలు అనుభవిస్తున్నది కూడా దాని
కోసమే.[e]

**6** దేవుడు నీతిగలవాడు కాబట్టి మిమ్మల్ని
శ్రమ పెట్టేవాళ్లను ఆయన శ్రమలపాలు
చేస్తాడు.[f] **7** అయితే ఇప్పుడు శ్రమలు అను
భవిస్తున్న మీరు మాతోపాటు విడుదల పొందు
తారు. ఇది, యేసు ప్రభువు తన శక్తిమంతు
లైన దూతలతో పాటు పరలోకం నుండి[g]
మండుతున్న అగ్నిలో బయల్పర్చబడినప్పుడు[a]
జరుగుతుంది. **8** అప్పుడు ఆయన, దేవుడు
తెలియనివాళ్ల మీదికి, మన ప్రభువైన యేసు
గురించిన మంచివార్తకు లోబడనివాళ్ల మీదికి
శిక్ష తీసుకొస్తాడు.*[b] **9** శాశ్వత నాశనమనే
శిక్ష పడడం[c] వల్ల వాళ్లు ప్రభువు ఎదుట నుండి,
ఆయన మహిమాన్విత శక్తి నుండి వెళ్లగొట్ట
బడతారు. **10** ఇది ఆయన తన పవిత్రులతో
పాటు మహిమపర్చబడడానికి వచ్చినప్పుడు
జరుగుతుంది. ఆ రోజు, ఆయన మీద విశ్వాసం
చూపించిన వాళ్లంతా ఆయన్ని బట్టి ఆశ్చర్యపో
తారు. మేము ఇచ్చిన సాక్ష్యాన్ని మీరు
విశ్వసించారు కాబట్టి వాళ్లలో మీరు కూడా
ఉంటారు.

**11** అందుకే మేము ఎప్పుడూ మీ కోసం
ప్రార్థిస్తున్నాం. దేవుడు దేనికోసమైతే మిమ్మల్ని
పిలిచాడో దానికి ఆయన మిమ్మల్ని అర్హులుగా
ఎంచాలనీ,[d] ఆయన తన శక్తితో తనకు నచ్చిన
మంచి అంతటినీ చేయాలనీ, విశ్వాసంతో మీరు
చేసే ప్రతీ పనిని ఆయన సంపూర్ణం చేయాలనీ
ప్రార్థిస్తున్నాం. **12** అలా మీ ద్వారా మన ప్రభు
వైన యేసు పేరు మహిమపర్చబడాలని, మీరు
ఆయన వల్ల మహిమపర్చబడాలని మా ఉద్దేశం.
మన దేవుడు, అలాగే ప్రభువైన యేసుక్రీస్తు
అనుగ్రహించే అపారదయ వల్లే ఆ మహిమ
కలుగుతుంది.

**1వ అధ్యా.**
*a* 2కొ 1:19
*b* 1థె 3:12
1థె 4:9, 10
*c* 1థె 2:19
*d* 1థె 1:6
1థె 2:14
1పే 2:21
*e* అపొ 14:22
రోమా 8:17
2తి 2:12
*f* రోమా 12:19
ప్రక 6:9, 10
*g* మార్కు 8:38

**2వ వరుస**
*a* లూకా 17:29, 30
1పే 1:7
*b* రోమా 2:8
*c* 2పే 3:7
*d* రోమా 8:30

**1:1** *సీల అని కూడా పిలవబడ్డాడు. **1:4** *లేదా "శ్రమలు."

**1:8** *లేదా "పగ తీర్చుకుంటాడు."

2 అయితే సహోదరులారా, మన ప్రభువైన
యేసుక్రీస్తు ప్రత్యక్షతకు,[a] మనం
ఆయన దగ్గరికి సమకూర్చబడడానికి[b] సంబం
ధించి మేము మిమ్మల్ని కోరేదేమిటంటే,
2 యెహోవా* రోజు[c] వచ్చేసిందని ఎవరైనా
చెప్తే, అది ప్రవచన# రూపంలో అయినాసరే,[d]
మాటల రూపంలో అయినాసరే, మా నుండి వచ్చి
నట్టు కనిపించే ఉత్తరం రూపంలో అయినాసరే
వెంటనే అయోమయంలో పడిపోకండి, భయాం
దోళనలకు గురికాకండి.

3 ఎవ్వరూ ఏ రకంగానూ మిమ్మల్ని తప్పు
దోవ పట్టించకుండా* చూసుకోండి. ఎందుకంటే,
ముందు మతభ్రష్టత్వం[e] పుట్టుకొచ్చి పాపపురు
షుడు,[f] అంటే నాశనపుత్రుడు[g] బయల్పర్చ
బడితేనే గానీ ఆ రోజు రాదు. 4 ఆ పాప
పురుషుడు ఒక వ్యతిరేకి. దేవుడని పిలవబడే
ప్రతీదాని మీద, పూజించబడే ప్రతీ వస్తువు మీద
అతను తనను తాను హెచ్చించుకుంటాడు. అలా,
తానే ఒక దేవుణ్ణని అందరిముందూ చూపిం
చుకుంటూ దేవుని ఆలయంలో కూర్చుంటాడు.
5 నేను మీతో ఉన్నప్పుడు మీకు ఈ విషయాలు
చెప్పేవాణ్ణని గుర్తులేదా?

6 ఆ పాపపురుషుడు తన సమయం
వచ్చినప్పుడే బయల్పర్చబడేలా అతన్ని అడ్డు
కుంటున్నది ఎవరో ఇప్పుడు మీకు తెలుసు.
7 నిజమే, ఆ పాపపురుషుడి దుష్టత్వం
ఇప్పటికే రహస్యంగా పనిచేస్తోంది,[h] అయితే
అతన్ని అడ్డుకుంటున్న వ్యక్తి వెళ్లిపోయేవరకే ఆ
దుష్టత్వం అలా రహస్యంగా ఉంటుంది. 8 ఆ
తర్వాత, పాపపురుషుడు బయల్పర్చబడతాడు.
యేసు ప్రభువు ప్రత్యక్షత వెల్లడైనప్పుడు[i]
ఆయన తన నోటి ఊపిరితో అతన్ని నాశనం
చేస్తాడు.[j] 9 అయితే, పాపపురుషుడి ప్రత్య
క్షత సాతాను వల్ల జరుగుతుంది.[k] అతను
సాతాను శక్తితోనే శక్తివంతమైన పనులు, బూట
కపు సూచనలు, అద్భుతాలు,[l] 10 నశించిపో
తున్న వాళ్లను మోసగించే అన్నిరకాల అవినీతి
పనులు[m] చేస్తాడు. వాళ్లు రక్షణనిచ్చే సత్యం పట్ల
బలమైన కోరికను చూపించలేదు కాబట్టి ఇదే
వాళ్లకు శిక్ష. 11 వాళ్లు సత్యం పట్ల ఆసక్తి
చూపించలేదు కాబట్టి, వాళ్లు అబద్ధాన్ని నమ్మేలా
మోసపోవడానికి[a] దేవుడు అనుమతిస్తాడు.
12 సత్యాన్ని నమ్మకుండా అవినీతిని ప్రేమించి
నందుకు వాళ్లందరూ తగిన తీర్పు పొందాలని
దేవుడు అలా అనుమతిస్తాడు.

13 అయితే, యెహోవా* ప్రేమించే సహోదరు
లారా, మీ కోసం ఎప్పుడూ దేవునికి కృతజ్ఞతలు
చెప్పాల్సిన బాధ్యత మామీద ఉంది. ఎందుకంటే
మీకు రక్షణ కలగాలని దేవుడు మొదటినుండి
మిమ్మల్ని ఎంచుకున్నాడు.[b] ఆయన తన పవిత్ర
శక్తితో మిమ్మల్ని పవిత్రపర్చడం ద్వారా,[c] సత్యం
విషయంలో మీకున్న విశ్వాసం ద్వారా అలా
ఎంచుకున్నాడు. 14 మేము ప్రకటించే మంచి
వార్త ద్వారానే దేవుడు మిమ్మల్ని ఆ రక్షణ కోసం
పిలిచాడు. మీరు మన ప్రభువైన యేసు
క్రీస్తు మహిమను పొందాలనే ఉద్దేశంతో దేవుడు
అలా చేశాడు.[d] 15 కాబట్టి సహోదరులారా,
స్థిరంగా ఉండండి.[e] నోటి మాట ద్వారా గానీ
మేము రాసిన ఉత్తరం ద్వారా గానీ మీరు ఏ
విషయాలైతే నేర్చుకున్నారో వాటిని ఎప్పుడూ
పాటిస్తూ ఉండండి.[f] 16 మన ప్రభువైన యేసు
క్రీస్తు, అలాగే మనల్ని ప్రేమించి తన అపార
దయతో మనకు శాశ్వతమైన ఊరటను, గొప్ప
నిరీక్షణను[g] ఇచ్చిన మన తండ్రైన దేవుడు
17 మీ హృదయాలకు ఊరటనివ్వాలి, మీరు
ఎప్పుడూ మంచిపనులు చేసేలా, మంచిమాటలు
మాట్లాడేలా మిమ్మల్ని స్థిరపర్చాలి.*

3 చివరిగా సహోదరులారా, మా కోసం
ప్రార్థిస్తూ ఉండండి.[h] యెహోవా* వాక్యం
వేగంగా వ్యాప్తిచెందుతూ ఉండాలని,[i] అది మీ
మధ్య మహిమపర్చబడుతూ ఉన్నట్టే ప్రజల
మధ్య కూడా మహిమపర్చబడుతూ ఉండాలని,
2 హానిచేసే దుష్టుల నుండి దేవుడు మమ్మల్ని
కాపాడాలని[j] ప్రార్థించండి. ఎందుకంటే విశ్వాసం
అందరికీ లేదు.[k] 3 కానీ ప్రభువు నమ్మక
మైనవాడు. ఆయన మిమ్మల్ని బలపరుస్తాడు,
దుష్టుని నుండి కాపాడతాడు. 4 అంతేకాదు,
మేము ఇచ్చిన నిర్దేశాలు మీరు పాటిస్తున్నారని,

2:2, 13; 3:1 *అనుబంధం A5 చూడండి. 2:2 #లేదా “ప్రేరేపిత సందేశం.” 2:3 *లేదా “మోసగించకుండా.”

2:17 *లేదా “బలపర్చాలి.”

**2వ అధ్యా.**
a మత్త 24:3
b 1థె 4:17
c జెఫ 1:14; 2పే 3:10
d 1యో 4:1
e 1తి 4:1; 2తి 2:16-18; 2తి 4:3; 2పే 2:1; 1యో 2:18, 19
f మత్త 7:15; అపొ 20:29, 30
g 2పే 2:1, 3
h అపొ 20:29, 30; 1కొ 11:18, 19; 1యో 2:18
i 1తి 6:13-15; 2తి 4:1, 8
j యెష 11:4; ప్రక 19:15
k 2కొ 11:3
l మత్త 24:24
m మత్త 24:11

**2వ వరుస**
a మత్త 24:5; 1తి 4:1; 2తి 4:3, 4
b యోహా 6:44; రోమా 8:30
c యోహా 17:17; 1కొ 6:11; 1థె 4:7
d 1పే 5:10
e 1కొ 16:13
f 1కొ 11:2
g 1పే 1:3, 4

**3వ అధ్యా.**
h రోమా 15:30; 1థె 5:25; హెబ్రీ 13:18
i అపొ 19:20; 1థె 1:8
j యెష 25:4
k అపొ 28:24; రోమా 10:16

ముందుముందు కూడా ఇలా పాటిస్తూ ఉంటారని
ప్రభువును బట్టి మీ మీద మాకు నమ్మకం ఉంది.
**5** మీరు దేవుణ్ణి ప్రేమించేలా,[a] క్రీస్తు కోసం సహిం
చేలా[b] ప్రభువు మీ హృదయాల్ని సరైన దిశలో
నడిపిస్తూనే ఉండాలి.

**6** సహోదరులారా, పద్ధతిగా నడుచుకోని
ప్రతీ సహోదరునికి,[c] మా నుండి మీరు* అందు
కున్న నిర్దేశాల# ప్రకారం నడుచుకోని ప్రతీ సహో
దరునికి దూరంగా ఉండమని మన ప్రభువైన
యేసుక్రీస్తు పేరున ఇప్పుడు మీకు నిర్దేశాలు
ఇస్తున్నాం.[d] **7** మమ్మల్ని ఎలా ఆదర్శంగా
తీసుకోవాలో మీకు తెలుసు.[e] ఎందుకంటే మేము
మీ దగ్గర ఉన్నప్పుడు పద్ధతిగా నడుచుకున్నాం,
**8** ఎవరి దగ్గరా ఉచితంగా* భోజనం చేయ
లేదు.[f] అయితే మేము మీలో ఏ ఒక్కరికీ
భారంగా ఉండకూడదని రాత్రింబగళ్లు ఎంతో
కష్టపడి పనిచేశాం.[g] **9** మాకు అధికారం లేక
కాదుగానీ[h] మీకు ఆదర్శంగా ఉండాలని[i] అలా
చేశాం. **10** నిజానికి మేము మీతో ఉన్నప్పుడు,
“ఎవరికైనా పనిచేయడం ఇష్టంలేకపోతే వాళ్లు
భోజనం చేయకూడదు”[j] అని ఆదేశించేవాళ్లం.

**11** మీలో కొందరు పద్ధతిగా నడుచుకోవట్లే
దని,[a] అసలు ఏ పనీ చేయట్లేదని, తమకు
సంబంధంలేని విషయాల్లో తలదూరుస్తున్నారని[b]
మాకు వార్తలు అందుతున్నాయి. **12** ప్రభు
వైన యేసుక్రీస్తు పేరున అలాంటివాళ్లకు మేము
ఆజ్ఞాపించేది, ఉపదేశించేది ఏమిటంటే, వాళ్లు
ఇతరుల విషయాల్లో జోక్యం చేసుకోకుండా
వాళ్ల పని వాళ్లు చూసుకోవాలి, సొంతగా సంపా
దించుకున్న ఆహారం తినాలి.[c]

**13** సహోదరులారా, మీరైతే మంచి చేయడం
మానకండి. **14** ఎవరైనా మేము ఈ ఉత్త
రంలో చెప్పిన మాటకు లోబడకపోతే, అతను
సిగ్గుపడేలా అతనికి గుర్తువేసి అతనితో సహ
వాసం మానేయండి.[d] **15** అయితే అతన్ని
శత్రువుగా చూడకండి, బదులుగా అతన్ని సహో
దరుడిగా భావించి ఉపదేశిస్తూ ఉండండి.[e]

**16** శాంతికి మూలమైన ప్రభువు అన్ని విష
యాల్లో మీకు శాంతిని అనుగ్రహిస్తూ ఉండాలి.[f]
ప్రభువు మీ అందరికీ తోడుండాలి.

**17** పౌలు అనే నేను స్వహస్తాలతో[g] నా శుభా
కాంక్షలు రాస్తున్నాను. నా ఉత్తరాలన్నిటినీ గుర్తు
పట్టడానికి నా చేతిరాతే మీకు గుర్తు, ఇదే నా
చేతిరాత.

**18** మన ప్రభువైన యేసుక్రీస్తు అపారదయ
మీ అందరికీ తోడుండాలి.

3:6 *లేదా “వాళ్లు” అయ్యుంటుంది. #లేదా “సంప్రదాయం.” 3:8 *లేదా “డబ్బు చెల్లించకుండా.”

**3వ అధ్యా.**
*a* 1యో 5:3
*b* లూకా 21:19; రోమా 5:3
*c* 1థె 5:14
*d* 1కొ 11:2; 2థె 2:15; 2థె 3:14
*e* 1కొ 4:16; 1థె 1:6
*f* అపొ 20:34
*g* అపొ 18:3; 1కొ 9:14, 15; 2కొ 11:9; 1థె 2:9
*h* మత్త 10:9, 10; 1కొ 9:6, 7
*i* 1కొ 11:1; ఫిలి 3:17
*j* 1థె 4:11, 12; 1తి 5:8

**2వ పరుస**
*a* 1థె 5:14
*b* 1తి 5:13; 1పే 4:15
*c* ఎఫె 4:28
*d* 2థె 3:6
*e* 1థె 5:14
*f* యోహా 14:27
*g* 1కొ 16:21; కొలొ 4:18

# తిమోతికి

## రాసిన మొదటి ఉత్తరం

విషయసూచిక

1 శుభాకాంక్షలు (1, 2)
అబద్ధ బోధకుల విషయంలో హెచ్చరిక (3-11)
పౌలు మీద అపారదయ చూపించబడింది (12-16)
యుగయుగాలకు రాజు (17)
‘మంచి పోరాటం పోరాడుతూ ఉండు’ (18-20)

2 అన్నిరకాల ప్రజల కోసం ప్రార్థన (1-7)
దేవుడు ఒక్కడే, మధ్యవర్తి ఒక్కడే (5)
అందరి కోసం సరిసమానమైన విమోచన క్రయధనం (6)
పురుషులకు, స్త్రీలకు నిర్దేశాలు (8-15)
అణకువ ఉట్టిపడేలా బట్టలు వేసుకోండి (9, 10)

3 పర్యవేక్షకుల అర్హతలు (1-7)
సంఘ పరిచారకుల అర్హతలు (8-13)
దైవభక్తికి సంబంధించిన పవిత్ర రహస్యం (14-16)
4 చెడ్డదూతల బోధల విషయంలో హెచ్చరిక (1-5)
క్రీస్తుకు మంచి పరిచారకుడిగా ఎలా ఉండాలి (6-10)
శారీరక శిక్షణకు, దైవభక్తికి మధ్య తేడా (8)
నీ బోధ గురించి జాగ్రత్తగా ఉండు (11-16)
5 యౌవనులతో, వృద్ధులతో ఎలా వ్యవహరించాలి (1, 2)
విధవరాళ్లకు మద్దతు (3-16)
కుటుంబ సభ్యులకు అవసరమైనవి సమకూర్చాలి (8)
కష్టపడి పనిచేసే పెద్దల్ని గౌరవించండి (17-25)
'నీ కడుపు కోసం కొంచెం ద్రాక్షారసం' (23)
6 దాసులు తమ యజమానుల్ని గౌరవించాలి (1, 2)
అబద్ధ బోధకులు, డబ్బు మీద మోజు (3-10)
దేవుని సేవకునికి నిర్దేశాలు (11-16)
మంచిపనులు ఎక్కువగా చేయాలి (17-19)
నీకు అప్పగించబడినదాన్ని కాపాడు (20, 21)

**1** మన రక్షకుడైన దేవుడూ మన నిరీక్షణైన
క్రీస్తుయేసూ[a] ఇచ్చిన ఆజ్ఞ ప్రకారం క్రీస్తు
యేసుకు అపొస్తలుడినైన పౌలు అనే నేను,
**2** విశ్వాసంలో నా నిజమైన కుమారుడు[b]
తిమోతికి*[c] రాస్తున్న ఉత్తరం.

తండ్రైన దేవుడు, అలాగే మన ప్రభువైన క్రీస్తు యేసు నీకు అపారదయను, కరుణను, శాంతిని అనుగ్రహించాలి.

**3** నేను మాసిదోనియకు బయల్దేరే ముందు
ఎఫెసులో ఉండమని నీకు చెప్పాను, ఇప్పుడు
కూడా చెప్తున్నాను, నువ్వు అక్కడ ఉండి
భిన్నమైన సిద్ధాంతాల్ని బోధించేవాళ్లను అలా
చేయొద్దని ఆజ్ఞాపించు. **4** అలాగే కట్టుకథల
మీద, వంశావళుల మీద మనసు పెట్టొద్దని[d]
వాళ్లను ఆజ్ఞాపించు. ఎందుకంటే వాటివల్ల ఒరి
గేదేమీ లేదు;[e] అవి అనవసరమైన ఊహాగా
నాలకే దారితీస్తాయి తప్ప, మన విశ్వాసాన్ని
బలపర్చడానికి దేవుడు ఇస్తున్నవాటిలో అవి
లేవు. **5** మనం స్వచ్ఛమైన హృదయంతో,
మంచి మనస్సాక్షితో, వేషధారణలేని విశ్వా
సంతో[f] ప్రేమ చూపించాలని[g] నేను ఈ నిర్దేశం*
ఇస్తున్నాను. **6** కొందరు వీటి నుండి పక్కకు
మళ్లి అర్థంపర్థంలేని ముచ్చట్ల వైపు తిరి
గారు.[a] **7** వాళ్లకు ధర్మశాస్త్ర బోధకులు
అవ్వాలని[b] ఉంది కానీ వాళ్లేం చెప్తున్నారో,
వేటి గురించి గట్టిగా పట్టుబట్టుతున్నారో వాళ్లకే
తెలీదు.

**8** ధర్మశాస్త్రం మంచిదని మనకు తెలుసు,
అయితే దాన్ని సరిగ్గా అన్వయించాలి.
**9** అలాగే ఈ వాస్తవాన్ని మనసులో ఉంచుకో
వాలి, ధర్మశాస్త్రం నీతిమంతుల కోసం రూపొం
దించబడలేదు కానీ అక్రమంగా నడుచుకునే
వాళ్లకోసం,[c] తిరుగుబాటుచేసే వాళ్లకోసం, భక్తి
హీనుల కోసం, పాపుల కోసం, విశ్వసనీ
యంగాలేని* వాళ్లకోసం, పవిత్రమైనవాటిని
లెక్కచేయని వాళ్లకోసం, తల్లిదండ్రుల్ని చంపే వాళ్ల
కోసం, హంతకుల కోసం, **10** లైంగిక పాపం*
చేసేవాళ్ల కోసం, స్వలింగ సంపర్కులైన పురు
షుల కోసం, మనుషుల్ని అపహరించేవాళ్ల కోసం,
అబద్ధాలకోరుల కోసం, బూటకపు ప్రమాణాలు
చేసేవాళ్ల కోసం, మంచి# బోధకు[d] విరుద్ధంగా
ఉన్న దేన్నైనా చేసేవాళ్ల కోసం రూపొందించబ
డింది. **11** ఈ మంచి బోధ, సంతోషంగల

**1:2** *"దేవుణ్ణి ఘనపర్చే వ్యక్తి" అని అర్థం. **1:5** *లేదా "ఆదేశం; ఆజ్ఞ."

**1:9** *లేదా "విశ్వసనీయ ప్రేమ లేని." **1:10** *పద కోశం చూడండి. #లేదా "ఆరోగ్యకరమైన; ప్రయోజనకరమైన."

**1వ అధ్యా.**
a 1పే 1:3, 4
b 1కొ 4:17
c అపొ 16:1, 2; ఫిలి 2:19, 20
d 1తి 4:7; 2తి 4:3, 4; తీతు 1:13, 14
e 1తి 6:20; 2తి 2:14
f గల 5:6
g రోమా 13:8

**2వ వరుస**
a 1తి 6:20; 2తి 2:16-18
b యాకో 3:1
c గల 3:19
d 2తి 1:13; తీతు 1:7, 9

దేవుడు నాకు అప్పగించిన మహిమగల మంచి
వార్తకు[a] అనుగుణంగా ఉంది.
**12** నాకు బలాన్నిచ్చిన మన ప్రభువైన క్రీస్తు
యేసుకు నేను కృతజ్ఞుణ్ణి. ఎందుకంటే, ఆయన
తన పరిచర్య కోసం నన్ను నియమించి నన్ను
నమ్మకమైనవానిగా ఎంచాడు.[b] **13** నిజానికి
ఒకప్పుడు నేను దైవదూషణ చేసేవాణ్ణి, హింసిం
చేవాణ్ణి, తలబిరుసుగా ప్రవర్తించేవాణ్ణి.[c] అయితే
నేను తెలియక, విశ్వాసం లేక అలా ప్రవర్తిం
చాను కాబట్టి ఆయన నా మీద కరుణ
చూపించాడు. **14** మన ప్రభువు నామీద
ఎంతో అపారదయ చూపించాడు, క్రీస్తుయేసు
నుండి నేను విశ్వాసాన్ని, ప్రేమను పొందాను.
**15** ఈ మాట నమ్మదగినది, దీన్ని పూర్తిగా
అంగీకరించవచ్చు: పాపుల్ని రక్షించడానికి క్రీస్తు
యేసు ఈ లోకంలోకి వచ్చాడు.[d] వాళ్లంద
రిలో నేనే పెద్ద పాపిని.[e] **16** అయినాసరే, నా
ద్వారా తన ఓర్పును పూర్తిస్థాయిలో చూపించా
లని, అలాంటి పెద్ద పాపినైన నా మీద క్రీస్తు
యేసు కరుణ చూపించాడు. శాశ్వత జీవితం
కోసం తన మీద విశ్వాసం ఉంచబోయే
వాళ్లకు[f] నేను ఒక ఉదాహరణగా ఉండాలని
అలా చేశాడు.

**17** యుగయుగాలకు రాజు,[g] అక్షయుడు,*
అదృశ్యుడు అయిన ఏకైక దేవునికి[h] యుగ
యుగాలు ఘనత, మహిమ కలగాలి. ఆమేన్.

**18** నా కుమారుడా, తిమోతీ, నీ గురించి
చెప్పబడిన ప్రవచనాలకు అనుగుణంగా నేను
ఈ నిర్దేశాన్ని* నీకు అప్పగిస్తున్నాను. వీటిని బట్టి
నువ్వు మంచి పోరాటం పోరాడుతూ[i] **19** నీ
విశ్వాసాన్ని, మంచి మనస్సాక్షిని కాపాడుకోవా
లని నా ఉద్దేశం.[j] అలాంటి మనస్సాక్షిని పక్కకు
నెట్టేయడం వల్ల కొందరి విశ్వాసం ఓడ బద్ద
లైనట్టు బద్దలైంది. **20** వాళ్లలో హుమెనైయు,[k]
అలెక్సంద్రు కూడా ఉన్నారు. దైవదూషణ చేయ
కూడదనే విషయాన్ని వాళ్లు క్రమశిక్షణ ద్వారా
తెలుసుకోవాలని నేను వాళ్లను సాతానుకు అప్ప
గించాను.[l]

**2** కాబట్టి ముందుగా నేను వేడుకునేదేమి
టంటే, మనం అన్నిరకాల ప్రజల కోసం
అభ్యర్థనలు, ప్రార్థనలు, విన్నపాలు చేయాలి,
కృతజ్ఞతలు చెల్లించాలి. **2** రాజుల కోసం,
ఉన్నత స్థానాల్లో* ఉన్నవాళ్లందరి కోసం కూడా
అలా చేయాలి.[a] అప్పుడు మనం అన్ని విష
యాల్లో దైవభక్తిని, పట్టుదలను చూపిస్తూ
నెమ్మది కలిగి, ప్రశాంతంగా జీవించగలు
గుతాం.[b] **3** ఇది మన రక్షకుడైన దేవుని
దృష్టికి మంచిది, అంగీకారమైనది. **4** ఆయన
అన్నిరకాల ప్రజలు సత్యం గురించిన సరైన
జ్ఞానాన్ని సంపాదించుకొని రక్షించబడాలని కోరు
కుంటున్నాడు.*[c] **5** దేవుడు ఒక్కడే,[d] దేవు
నికీ మనుషులకూ[e] మధ్యవర్తి[f] ఒక్కడే, ఆయన
క్రీస్తుయేసు[g] అనే మనిషి. **6** ఆయన అందరి*
కోసం సరిసమానమైన విమోచన క్రయధ
నంగా# తనను తాను అర్పించుకున్నాడు.[h] దాని
గురించిన సాక్ష్యం తగిన సమయంలో ఇవ్వ
బడుతుంది. **7** దాని గురించి సాక్ష్యమివ్వడా
నికే[i] నేను ప్రచారకుడిగా, అపొస్తలుడిగా,[j]
అలాగే విశ్వాసం, సత్యం విషయంలో అన్యజ
నులకు బోధకుడిగా[k] నియమించబడ్డాను. నేను
నిజమే చెప్తున్నాను, అబద్ధం చెప్పట్లేదు.

**8** కాబట్టి మీరు సమావేశమయ్యే ప్రతీ
చోట, పురుషులు కోపానికి గానీ[l] వాదులాట
లకు గానీ చోటివ్వకుండా,[m] పవిత్రమైన* చేతు
లెత్తి ప్రార్థిస్తూ ఉండాలని[n] కోరుకుంటున్నాను.
**9** అలాగే స్త్రీలు రకరకాల జడలతో, బంగా
రంతో, ముత్యాలతో, ఖరీదైన బట్టలతో కాకుండా,
అణకువ, మంచి వివేచన ఉట్టిపడే గౌరవ
ప్రదమైన* బట్టలతో తమను తాము అలంక
రించుకోవాలి.[o] **10** దైవభక్తిగల స్త్రీలకు తగి
నట్టు మంచిపనులు చేయాలి, అదే వాళ్లకు
అలంకారం.[p]

**11** స్త్రీలు మౌనంగా* ఉంటూ పూర్తి
విధేయతతో[q] నేర్చుకోవాలి. **12** బోధించ

1:17 *లేదా "నశించిపోనివాడు." 1:18 *లేదా "ఆదేశాన్ని; ఆజ్ఞను."

2:2 *లేదా "అధికార స్థానాల్లో." 2:4 *లేదా "రక్షించబడాలనేది ఆయన ఇష్టం." 2:6 *లేదా "అన్నిరకాల ప్రజల." #పదకోశం చూడండి. 2:8 *అక్ష., "విశ్వసనీయమైన." 2:9 *లేదా "తగిన." 2:11 *లేదా "నిశ్శబ్దంగా; ప్రశాంతంగా."

**1వ అధ్యా.**
a గల 2:7, 8
b 2కొ 3:5, 6
c అపొ 8:3; అపొ 9:1, 2
d 2కొ 5:19; 1యో 2:1, 2
e 1కొ 15:9
f యోహా 6:40
g కీర్త 90:2; దాని 6:26; ప్రక 15:3
h యెష 43:10; 1కొ 8:4
i 2తి 2:3
j 1తి 1:5
k 2తి 2:16-18
l 1కొ 5:5, 11

**2వ వరుస**

**2వ అధ్యా.**
a మత్త 5:44
b యిర్మీ 29:7
c యెష 45:22; అపొ 17:30; రోమా 5:18; 1తి 4:10
d ద్వితీ 6:4; రోమా 3:30
e 1కొ 11:25
f హెబ్రీ 8:6; హెబ్రీ 9:15
g అపొ 4:12; రోమా 5:15; 2తి 1:9, 10
h మత్త 20:28; మార్కు 10:45; కొలొ 1:13, 14
i అపొ 9:15
j గల 2:7, 8
k గల 1:15, 16
l యాకో 1:20
m ఫిలి 2:14
n కీర్త 141:2
o 1పే 3:3, 4
p సామె 31:30
q ఎఫె 5:24

డానికి గానీ పురుషుని మీద అధికారం చెలా
యించడానికి గానీ స్త్రీకి నేను అనుమతి ఇవ్వను;
ఆమె మౌనంగా* ఉండాలి.[a] **13** ఎందుకంటే
ముందు ఆదాము సృష్టించబడ్డాడు, ఆ తర్వాతే
హవ్వ సృష్టించబడింది.[b] **14** అంతేకాదు,
ఆదాము మోసపోలేదు కానీ స్త్రీయే పూర్తిగా
మోసపోయి,[c] అపరాధి అయింది. **15** ఏదే
మైనా, స్త్రీ మంచి వివేచన చూపిస్తూ[d] విశ్వా
సంతో, ప్రేమతో, పవిత్రతతో నడుచుకుంటూ
ఉంటే, పిల్లల్ని కనడం ద్వారా ఆమె* సురక్షితంగా
ఉంటుంది.[e]

**3** ఈ మాట నమ్మదగినది: ఒక వ్యక్తి పర్యవే
క్షకుడు[f] అవ్వడానికి కృషిచేస్తుంటే, అతను
మంచిపని చేయడానికి ఆసక్తి చూపిస్తున్నాడు.
**2** కాబట్టి, పర్యవేక్షకుడు ఎలా ఉండాలంటే:
అతని మీద ఏ నిందా ఉండకూడదు, అతనికి ఒకే
భార్య ఉండాలి, అలవాట్ల విషయంలో మితంగా
ఉండాలి, మంచి వివేచన ఉండాలి,[g] పద్ధతిగా
నడుచుకోవాలి, ఆతిథ్యం ఇచ్చేవాడై ఉండాలి,[h]
బోధించే సామర్థ్యం ఉండాలి,[i] **3** అతను తాగు
బోతు గానీ[j] ఇతరుల్ని కొట్టేవాడు గానీ పట్టుబ
ట్టేవాడు గానీ అయ్యుండకూడదు,*[k] గొడవలు
పెట్టుకునేవాడు గానీ[l] డబ్బును ప్రేమించేవాడు
గానీ అయ్యుండకూడదు,[m] **4** అతను తన
ఇంటివాళ్లకు చక్కగా నాయకత్వం వహించేవాడై*
ఉండాలి, అతనికి చక్కని ప్రవర్తన కలిగి లోబడి
ఉండే పిల్లలు ఉండాలి[n] **5** (ఎందుకంటే తన
ఇంటివాళ్లకు ఎలా నాయకత్వం వహించాలో
తెలియని వ్యక్తి దేవుని సంఘాన్ని ఎలా చూసు
కుంటాడు?), **6** అతను ఈ మధ్యే విశ్వా
సిగా మారినవాడు అయ్యుండకూడదు,[o] లేదంటే
అతను గర్వంతో ఉప్పొంగిపోయి అపవాది
పొందిన తీర్పునే పొందే అవకాశం ఉంది.
**7** అంతేకాదు, అతనికి బయటివాళ్ల దగ్గర కూడా
మంచిపేరు* ఉండాలి.[p] అప్పుడే అతను నిందల
పాలు[#] కాకుండా, అపవాది ఉరిలో చిక్కుకో
కుండా ఉంటాడు.

**8** అలాగే సంఘ పరిచారకులు కూడా బాధ్య
తగా* నడుచుకునేవాళ్లు అయ్యుండాలి; వాళ్లకు
రెండు నాలుకల ధోరణి# ఉండకూడదు; వాళ్లు
మితిమీరి మద్యం సేవించేవాళ్లు గానీ, అక్రమ
లాభాన్ని ఆశించేవాళ్లు గానీ అయ్యుండకూడదు;[a]
**9** వాళ్లు స్వచ్ఛమైన మనస్సాక్షితో విశ్వాసానికి
సంబంధించిన పవిత్ర రహస్యాన్ని అంటిపెట్టు
కునేవాళ్లు[b] అయ్యుండాలి.

**10** అంతేకాదు, వాళ్లు అర్హులో కాదో
ముందుగా పరీక్షించబడాలి; వాళ్ల మీద ఏ
నిందా లేకపోతే[c] సంఘ పరిచారకులుగా సేవ
చేయవచ్చు.

**11** అలాగే, స్త్రీలు కూడా బాధ్యతగా* నడు
చుకునేవాళ్లు అయ్యుండాలి; లేనిపోనివి కల్పించి
చెప్పే స్వభావం వాళ్లకు ఉండకూడదు;[d] వాళ్లు
అలవాట్ల విషయంలో మితంగా ఉండాలి, అన్ని
విషయాల్లో నమ్మకంగా ఉండాలి.[e]

**12** సంఘ పరిచారకుడికి ఒకే భార్య
ఉండాలి; అతను తన పిల్లలకు, ఇంటివాళ్లకు
చక్కగా నాయకత్వం వహించేవాడై ఉండాలి.
**13** చక్కగా పరిచారం చేసే పురుషులు మంచి
పేరు సంపాదించుకుంటారు, క్రీస్తుయేసుకు
సంబంధించిన విశ్వాసం గురించి ఎంతో ధైర్యంగా
మాట్లాడగలుగుతారు.

**14** నేను త్వరలోనే నీ దగ్గరికి వస్తానని
అనుకుంటున్నాను. అయినాసరే నీకు ఈ విష
యాలు ఎందుకు రాస్తున్నానంటే, **15** ఒకవేళ
నేను రావడం ఆలస్యమైనా, దేవుని ఇంటి
వాళ్ల మధ్య,[f] అంటే జీవంగల దేవుని సంఘం
మధ్య ఎలా నడుచుకోవాలో నీకు తెలుస్తుంది.
ఆ సంఘం సత్యానికి స్తంభం, పునాది.
**16** దైవభక్తికి సంబంధించిన పవిత్ర రహస్యం
చాలా గొప్పది: ‘ఆయన* మానవ శరీ
రంతో వెల్లడిచేయబడ్డాడు,[g] పరలోక శరీరంతో
ఉన్నప్పుడు దేవుడు ఆయన్ని నీతిమంతుడిగా
తీర్పుతీర్చాడు,[h] ఆయన దేవదూతలకు కనిపిం
చాడు;[i] అన్యజనుల మధ్య ఆయన గురించి
ప్రకటించబడింది;[j] లోకంలోని ప్రజలు ఆయన్ని

2వ అధ్యా.
a 1కొ 14:34
b ఆది 2:18, 22; 1కొ 11:8
c ఆది 3:6, 13
d 1తి 2:9, 10
e 1తి 5:14

3వ అధ్యా.
f అపొ 20:28; తీతు 1:5-9
g రోమా 12:3; 1పే 4:7
h అపొ 28:7; 1పే 4:9
i 1తి 5:17; 2తి 2:24; తీతు 1:7, 9
j రోమా 13:13
k ఫిలి 4:5; యాకో 3:17
l రోమా 12:18; యాకో 3:18
m హెబ్రీ 13:5; 1పే 5:2
n ఎఫె 6:4
o 1తి 5:22
p అపొ 22:12; 1థె 4:11, 12

2వ వరుస
a అపొ 6:3; తీతు 1:7; 1పే 5:2
b 1తి 1:5; 1తి 1:18, 19; 2తి 1:3; 1పే 3:16
c 1పే 2:12
d 1తి 5:13
e తీతు 2:3-5
f హెబ్రీ 3:6
g యోహా 1:14; ఫిలి 2:7
h 1పే 3:18
i 1పే 3:19, 20
j కొలొ 1:23

2:12 *లేదా “నిశ్శబ్దంగా; ప్రశాంతంగా.” 2:15 *అక్ష., “వాళ్లు.” 3:3 *లేదా “అర్థం చేసుకునే వాడై ఉండాలి; సహేతుకత గలవాడై ఉండాలి.” 3:4 *లేదా “చక్కగా చూసుకునేవాడై.” 3:7 *లేదా “మంచిసాక్ష్యం.” #లేదా “అవమానాలపాలు.”

3:8, 11 *లేదా “గౌరవంగా.” 3:8 #లేదా “మోసపూరిత మాటలు మాట్లాడే గుణం.” 3:16 *అంటే, యేసు.

నమ్మారు;[a] ఆయన మహిమతో పరలోకానికి
తీసుకెళ్లబడ్డాడు.’

**4** అయితే, తర్వాతి కాలాల్లో కొందరు, దేవుని
నుండి వచ్చాయనిపించే మోసపూరిత సందే
శాల* మీద,[b] చెడ్డదూతల# బోధల మీద మనసు
పెట్టడం వల్ల విశ్వాసం నుండి తొలగిపో
తారని దేవుని పవిత్రశక్తి స్పష్టంగా చెప్తోంది.
**2** అబద్ధాలాడేవాళ్ల వేషధారణ వల్ల[c] వాళ్లు
అలా తయారౌతారు, వాళ్ల మనస్సాక్షి మొద్దు
బారిపోయింది.* **3** వాళ్లు, పెళ్లి చేసుకోవడం
తప్పంటారు.[d] అలాగే విశ్వాసం, సత్యం
గురించిన సరైన జ్ఞానం ఉన్నవాళ్లు కృతజ్ఞ
తలు చెల్లించి[e] తినడం కోసం దేవుడు సృష్టిం
చినవాటిని[f] తినకూడదని వాళ్లు ఆజ్ఞాపిస్తారు.[g]
**4** దేవుడు సృష్టించిన ప్రతీది మంచిదే;[h] కృతజ్ఞ
తలు చెల్లించి తింటే, ఏదీ నిషిద్ధమైనది కాదు.[i]
**5** ఎందుకంటే దేవుని మాటతో, ప్రార్థనతో అది
పవిత్రమౌతుంది.

**6** నువ్వు ఈ సలహాను సహోదరులకు ఇస్తే,
క్రీస్తుయేసుకు మంచి పరిచారకునిగా ఉంటావు;
అలాగే విశ్వాసానికి సంబంధించిన మాట
లతో, నువ్వు జాగ్రత్తగా అనుసరించిన మంచి
బోధకు సంబంధించిన మాటలతో పోషించబ
డుతూ ఉంటావు.[j] **7** అయితే, ముసలమ్మల
కథల్లాంటి భక్తిహీనమైన కట్టుకథల్ని తిరస్క
రించు.[k] బదులుగా, దైవభక్తి చూపించడమే
లక్ష్యంగా పెట్టుకుని నీకు నువ్వే శిక్షణ
ఇచ్చుకో. **8** శారీరక శిక్షణ* కొంతవరకే
ప్రయోజనకరం, కానీ దైవభక్తి అన్ని విష
యాల్లో ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందు
కంటే, అది ఇప్పటి జీవితం గురించి, రాబోయే
జీవితం[l] గురించి వాగ్దానం చేస్తుంది. **9** ఆ
మాట నమ్మదగినది, దాన్ని పూర్తిగా అంగీకరిం
చవచ్చు. **10** ఇందుకే మనం కష్టపడుతున్నాం,
ప్రయాసపడుతున్నాం.[m] ఎందుకంటే మనం జీవం
గల దేవుని మీద నిరీక్షణ ఉంచాం; ఆయన అన్ని
రకాల ప్రజలకు,[n] ముఖ్యంగా నమ్మకమైన సేవ
కులకు రక్షకుడు.[o]

**11** ఈ ఆజ్ఞల్ని తెలియజేస్తూ, బోధిస్తూ ఉండు.
**12** నీ యౌవనాన్ని బట్టి నిన్ను ఎవ్వరూ,
ఎప్పుడూ చిన్నచూపు చూడకుండా జాగ్రత్తపడు.
బదులుగా మాట్లాడే విషయంలో, ప్రవర్తన విష
యంలో, ప్రేమ విషయంలో, విశ్వాసం విష
యంలో, పవిత్రత* విషయంలో నమ్మకమైన
సేవకులకు ఆదర్శంగా ఉండు. **13** నేను వచ్చే
వరకు, బహిరంగంగా చదివే విషయంలో,[a] ప్రోత్స
హించే* విషయంలో, బోధించే విషయంలో కృషి
చేస్తూ ఉండు. **14** నీలో ఉన్న వరాన్ని, అంటే
పెద్దల సభ నీ మీద చేతులు ఉంచినప్పుడు[b] ప్రవ
చనం ద్వారా నీకు ఇవ్వబడిన వరాన్ని నిర్లక్ష్యం
చేయకు. **15** వీటి గురించి ధ్యానించు; వీటిలో
నిమగ్నమవ్వు, అప్పుడు నీ ప్రగతి అందరికీ
స్పష్టంగా కనిపిస్తుంది. **16** నీ మీద, నీ బోధ
మీద ఎప్పుడూ శ్రద్ధ పెట్టు.[c] ఈ విషయాల్లో
పట్టుదల చూపించు, అలాచేస్తే నిన్ను నువ్వు
రక్షించుకుంటావు, నీ బోధ వినేవాళ్లను కూడా
రక్షిస్తావు.[d]

**5** వృద్ధుడితో కఠినంగా మాట్లాడకు.[e] బదు
లుగా అతన్ని తండ్రిగా భావించి దయతో
ఉపదేశమివ్వు. అలాగే యౌవనుల్ని అన్నదమ్ము
లుగా, **2** వృద్ధ స్త్రీలను తల్లులుగా, యౌవన
స్త్రీలను స్వచ్ఛమైన మనసుతో అక్కచెల్లెళ్లుగా
భావించి దయతో ఉపదేశమివ్వు.

**3** ఏ ఆధారంలేని విధవరాళ్ల మీద శ్రద్ధ
చూపించు.*[f] **4** అయితే ఏ విధవరాలికైనా
పిల్లలు గానీ, మనవళ్లు-మనవరాళ్లు గానీ ఉంటే,
వాళ్లు ముందుగా తమ ఇంట్లో దైవభక్తిని చూపిం
చడం నేర్చుకోవాలి; తమ అమ్మానాన్నల, తాతా
మామ్మల రుణం తీర్చుకోవాలి;[g] ఇది దేవుని
దృష్టికి అంగీకారమైనది.[h] **5** ఏ ఆధారంలేని,
ఎవరూ లేని విధవరాలు దేవుని మీద నిరీ
క్షణ ఉంచి,[i] రాత్రింబగళ్లు అభ్యర్థనలు, ప్రార్థ
నలు చేస్తూ ఉంటుంది.[j] **6** కానీ శరీర కోరికలు
తీర్చుకోవడంలో మునిగిపోయే విధవరాలు బ్రతి
కున్నా చనిపోయినట్టే. **7** కాబట్టి, వాళ్లు ఏ
నిందా లేకుండా జీవించేలా ఈ నిర్దేశాల్ని* ఇస్తూ

---

4:1 *లేదా “మోసపూరిత ప్రేరేపిత సందేశాల.” #పదకోశం చూడండి. 4:2 *లేదా “కాల్చిన ఇనుముతో వాతవేయబడింది.” 4:8 *లేదా “వ్యాయామం.”

4:12 *లేదా “స్వచ్ఛత.” 4:13 *లేదా “ఉపదేశించే.” 5:3 *లేదా “గౌరవించు.” 5:7 *లేదా “ఆజ్ఞల్ని.”

---

**3వ అధ్యా.**
a కొలొ 1:6

**4వ అధ్యా.**
b 2థె 2:1, 2; 2తి 4:3, 4; 2పే 2:1
c అపొ 20:29, 30; 2తి 2:16; 2పే 2:3
d 1కొ 7:36; 1కొ 9:5
e రోమా 14:17; 1కొ 10:25
f ఆది 9:3
g రోమా 14:3
h ఆది 1:31
i అపొ 10:15
j 2తి 2:15
k 1తి 6:20; తీతు 1:13, 14
l యోహా 17:3
m లూకా 13:24
n 1తి 2:3, 4
o యూదా 25

**2వ వరుస**
a కొలొ 4:16; 1థె 5:27
b అపొ 6:5, 6; అపొ 13:2, 3; అపొ 19:6; 2తి 1:6
c 2తి 4:2
d 1కొ 9:22

**5వ అధ్యా.**
e లేవీ 19:32
f 1తి 5:16
g మత్త 15:4
h యాకో 1:27
i 1కొ 7:34
j లూకా 2:36, 37

ఉండు. **8** ఎవరైనా తన వాళ్లకు, ముఖ్యంగా తన ఇంటివాళ్లకు అవసరమైనవి సమకూర్చకపోతే, అతను విశ్వాసాన్ని విడిచిపెట్టినట్టే; అతను అవిశ్వాసి కన్నా చెడ్డవాడు.[a]

**9** ఒక విధవరాలిని విధవరాళ్ల జాబితాలో చేర్చాలంటే, ఆమెకు 60 ఏళ్ల కన్నా ఎక్కువ వయసు ఉండాలి; ఆమె ఒకే పురుషునికి భార్యగా ఉండివుండాలి; **10** ఆమెకు మంచి పనులు చేసే స్త్రీ అనే పేరు[b] ఉండాలి; ఆమె పిల్లల్ని పెంచినదై ఉండాలి; ఆతిథ్యమిచ్చే అలవాటు ఉన్నదై[c] ఉండాలి; పవిత్రుల పాదాలు కడిగినదై[d] ఉండాలి; కష్టాల్లో ఉన్నవాళ్లను ఆదుకున్నదై[e] ఉండాలి; ప్రతీ మంచిపనికి తనను తాను అంకితం చేసుకున్నదై ఉండాలి.

**11** అయితే, యౌవన విధవరాళ్లను ఆ జాబితాలో చేర్చకు. ఎందుకంటే, తమ లైంగిక కోరికలు క్రీస్తు సేవకు అడ్డు వచ్చినప్పుడు, వాళ్లు పెళ్లి చేసుకోవాలనుకుంటారు. **12** వాళ్లు తాము మొదట చేసిన ప్రమాణాన్ని* వదిలేశారు కాబట్టి వాళ్లకు తీర్పు ఉంటుంది. **13** వాళ్లు పనీపాటా లేకుండా ఆ ఇంటికీ ఈ ఇంటికీ తిరగడం నేర్చుకుంటారు; పనీపాటా లేకుండా ఉండడమే కాదు, ఊసుపోని కబుర్లు చెప్పడం, ఇతరుల విషయాల్లో జోక్యం చేసుకోవడం,[f] తాము మాట్లాడకూడని విషయాల గురించి మాట్లాడడం నేర్చుకుంటారు. **14** కాబట్టి యౌవన విధవరాళ్లు పెళ్లి చేసుకుని,[g] పిల్లల్ని కని,[h] ఇంటిని చూసుకోవాలని, విమర్శించే అవకాశం వ్యతిరేకికి ఇవ్వకూడదని నా కోరిక. **15** నిజానికి, కొందరు విధవరాళ్లు ఇప్పటికే దారితప్పి సాతానును అనుసరించారు. **16** విశ్వాసియైన ఏ స్త్రీకైనా తన బంధువుల్లో విధవరాళ్లు ఉంటే, ఆమె వాళ్లకు సహాయం చేయాలి, అప్పుడు సంఘం మీద భారం పడకుండా ఉంటుంది. దానివల్ల సంఘం ఏ ఆధారంలేని విధవరాళ్లకు సహాయం చేయగలుగుతుంది.[i]

**17** చక్కగా నాయకత్వం వహించే పెద్దలు,[j] ముఖ్యంగా దేవుని వాక్యం గురించి మాట్లాడే విషయంలో, బోధించే విషయంలో కష్టపడి పనిచేసే పెద్దలు[a] రెట్టింపు గౌరవానికి అర్హులు.[b] **18** ఎందుకంటే లేఖనాల్లో ఇలా ఉంది: "నూర్చే ఎద్దు మూతికి చిక్కం వేయకూడదు,"[c] "పనివాడు తన జీతానికి అర్హుడు."[d] **19** ఇద్దరు ముగ్గురు సాక్షులు ఉంటే తప్ప,[e] సంఘపెద్ద* మీద వేసిన నిందను అంగీకరించొద్దు. **20** అలవాటుగా పాపం చేసేవాళ్లను[f] అందరి* ముందు గద్దించు,[g] అది మిగతావాళ్లకు హెచ్చరికగా ఉంటుంది.# **21** ముందే ఒక నిర్ణయానికి రాకుండా, పక్షపాతం చూపించకుండా ఈ నిర్దేశాల్ని పాటించమని[h] దేవుని ముందు, క్రీస్తు యేసు ముందు, దేవుడు ఎంపిక చేసుకున్న దేవదూతల ముందు నీకు ఆజ్ఞాపిస్తున్నాను.

**22** తొందరపడి ఎప్పుడూ ఏ పురుషుని మీదా చేతులు ఉంచకు;*[i] ఇతరుల పాపాల్లో పాలుపంచుకోకు; నిన్ను నువ్వు పవిత్రంగా ఉంచుకో.

**23** ఇకమీదట నీళ్లు తాగకు,* బదులుగా నీ కడుపు కోసం, తరచూ నీకు వచ్చే జబ్బు కోసం కొంచెం ద్రాక్షారసం తాగు.

**24** కొందరి పాపాలు అందరికీ తెలుస్తాయి, అవి నేరుగా తీర్పుకు నడిపిస్తాయి. కానీ ఇంకొందరి పాపాలు తర్వాత బయటపడతాయి.[j] **25** మంచిపనుల విషయంలో కూడా అంతే. కొన్ని అందరికీ తెలుస్తాయి,[k] తెలియనివాటిని దాచివుంచడం కుదరదు.[l]

**6** దాసులుగా ఉన్నవాళ్లు ఎప్పుడూ తమ యజమానుల్ని పూర్తి గౌరవానికి అర్హులుగా ఎంచాలి.[m] అప్పుడు ప్రజలు దేవుని పేరు గురించి, ఆయన బోధ గురించి చెడుగా మాట్లాడుకోకుండా ఉంటారు.[n] **2** అలాగే, విశ్వాసులైన యజమానులు ఉన్న దాసులు తమ యజమానులు సహోదరులే కదా అని వాళ్లతో గౌరవం లేకుండా ప్రవర్తించకూడదు. బదులుగా, తమ మంచి సేవ నుండి ప్రయోజనం పొందేది తోటి విశ్వాసులు, ప్రియ సహోదరులు కాబట్టి వాళ్లు ఇంకా చక్కగా సేవచేయాలి.

**5వ అధ్యా.**
a మత్త 15:4-6
b అపొ 9:39
c హెబ్రీ 13:2
d యోహా 13:5, 14
e 1తి 5:16; యాకో 1:27
f 2థె 3:11
g 1కొ 7:8, 9
h 1తి 2:15
i ద్వితీ 15:11; 1తి 5:5; యాకో 1:27
j 1పే 5:2, 3

**2వ వరుస**
a 1థె 5:12; హెబ్రీ 13:7
b అపొ 28:10; హెబ్రీ 13:17
c ద్వితీ 25:4; 1కొ 9:7, 9
d లేవీ 19:13; మత్త 10:9, 10; లూకా 10:7; గల 6:6
e ద్వితీ 19:15; మత్త 18:16
f 1కొ 15:34; 1యో 3:9
g తీతు 1:7, 9; తీతు 1:13; ప్రక 3:19
h లేవీ 19:15; యాకో 3:17
i అపొ 6:5, 6; అపొ 14:23; 1తి 3:2, 6; 1తి 4:14
j యోహా 7:11; హెబ్రీ 4:13
k మత్త 5:16
l 1కొ 4:5

**6వ అధ్యా.**
m రోమా 13:7; కొలొ 3:22
n 1పే 2:13, 14

---

**5:12** *అక్ష., "మొదటి విశ్వాసాన్ని."

**5:19** *లేదా "వృద్ధుడి." **5:20** *లేదా "చూసేవాళ్లందరి." #అక్ష., "అప్పుడు మిగతావాళ్లకు భయం ఉంటుంది." **5:22** *అంటే, ఏ పురుషుణ్ణీ తొందరపడి నియమించకు. **5:23** *లేదా "కేవలం నీళ్లు మాత్రమే తాగడం మానేయి."

ఈ విషయాల్ని బోధిస్తూ, ఈ ఆజ్ఞల్ని తెలియజేస్తూ ఉండు. **3** ఎవరైనా మన ప్రభువైన యేసుక్రీస్తు నుండి వచ్చిన మంచి* బోధతో,[a] దైవభక్తికి అనుగుణంగా ఉన్న బోధతో[b] ఏకీభవించకుండా తప్పుడు సిద్ధాంతాన్ని బోధిస్తే, **4** అతను గర్వంతో ఉప్పొంగిపోతున్నట్టు; అతనికి ఏమీ అర్థంకాదు.[c] అతనికి పదాల గురించి వాదించడం, చర్చించడమే లోకం.*[d] వాటివల్ల ఈర్ష్య, గొడవలు, లేనిపోనివి కల్పించి చెప్పడాలు,# హానికరమైన సందేహాలు తలెత్తుతాయి, **5** చిన్నచిన్న విషయాల గురించి వాదోపవాదాలు జరుగుతాయి. తమ మనసు కలుషితమైపోయి,[e] సత్యాన్ని ఇక అర్థం చేసుకునే స్థితిలో లేని మనుషులు ఆ వాదోపవాదాల్ని ఉసిగొల్పుతారు. వాళ్లు దైవభక్తిని స్వలాభం కోసం ఉపయోగించుకుంటారు.[f] **6** నిజమే, ఉన్న వాటితో తృప్తిపడుతూ దైవభక్తితో జీవిస్తే ఎంతో ప్రయోజనం ఉంటుంది. **7** ఎందుకంటే, మనం ఈ లోకంలోకి ఏమీ తీసుకురాలేదు, ఈ లోకం నుండి ఏమీ తీసుకుపోలేం.[g] **8** కాబట్టి మనకు ఆహారం, బట్టలు* ఉంటే చాలు, వాటితో తృప్తి పడదాం.[h]

**9** అయితే ధనవంతులు అవ్వాలని నిశ్చయించుకున్నవాళ్లు ప్రలోభంలో, ఉరిలో,[i] ఎన్నో హానికరమైన వెర్రి కోరికల్లో చిక్కుకుంటారు; అవి మనుషుల్ని కష్టాల్లోకి లాగుతాయి, నాశనం చేస్తాయి.[j] **10** ఎందుకంటే డబ్బు మీది మోజు అన్నిరకాల చెడ్డవాటికి* మూలం. కొందరు దాని మోజులో పడి విశ్వాసం నుండి తొలగిపోయారు, ఎన్నో బాధలతో తమను తామే పొడుచుకున్నారు.#[k]

**11** దేవుని సేవకుడా, నువ్వైతే వీటి నుండి పారిపో. బదులుగా నీతిని, దైవభక్తిని, విశ్వాసాన్ని, ప్రేమను, సహనాన్ని, సౌమ్యతను చూపించడానికి[l] గట్టిగా కృషిచేయి. **12** విశ్వాసం కోసం మంచి పోరాటం పోరాడు; నువ్వు దేనికోసం పిలవబడ్డావో, దేని గురించి ఎంతోమంది ముందు మంచి సాక్ష్యం ఇచ్చావో ఆ శాశ్వత జీవితం మీద గట్టి పట్టు సాధించు.

**13** అన్నిటినీ సజీవంగా ఉంచే దేవుని ఎదుట, అలాగే పొంతి పిలాతు ముందు మంచి సాక్ష్యం ఇచ్చిన క్రీస్తుయేసు[a] ఎదుట నీకు ఈ ఆదేశాలు ఇస్తున్నాను: **14** మన ప్రభువైన యేసుక్రీస్తు వెల్లడయ్యే[b] వరకు, నేను నీకు ఇచ్చిన ఆజ్ఞను ఏ కళంకం లేకుండా, నిందకు చోటివ్వకుండా పాటిస్తూ ఉండు; **15** సంతోషంగల, శక్తిమంతుడైన ప్రభువు నిర్ణయించబడిన సమయంలో తనను తాను వెల్లడి చేసుకుంటాడు. ఆయన రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువు.[c] **16** ఆయన మాత్రమే అమర్త్యత గలవాడు,[d] సమీపించలేని తేజస్సులో[e] నివసిస్తున్నాడు, ఏ మనిషీ ఆయన్ని చూడలేదు, చూడలేడు కూడా.[f] ఘనత, శాశ్వత బలం ఆయనకు చెందాలి. ఆమేన్.

**17** ఈ వ్యవస్థలో* ధనవంతులుగా ఉన్నవాళ్లు గర్విష్ఠులుగా ఉండకూడదనీ, నశించిపోయే సిరిసంపదల మీద కాకుండా[g] మనం ఆస్వాదిస్తున్న వాటన్నిటిని పుష్కలంగా ఇచ్చే దేవుని[h] మీద నిరీక్షణ ఉంచాలనీ వాళ్లకు ఉపదేశించు.# **18** మేలు చేస్తూ మంచిపనుల విషయంలో ధనవంతులుగా ఉండమని, ఉదారస్ఫూర్తి చూపించమని, తమకున్నవాటిని ఇతరులతో పంచుకోవడానికి సిద్ధంగా ఉండమని[i] వాళ్లకు చెప్పు. **19** అలాచేస్తే వాళ్లు దేవుని నుండి వచ్చే సంపదల్ని పోగు చేసుకుంటారు, అంటే భవిష్యత్తు కోసం మంచి పునాది వేసుకుంటారు, వాస్తవమైన జీవితం మీద గట్టి పట్టు సాధించగలుగుతారు.[j]

**20** ప్రియమైన తిమోతీ, నీకు అప్పగించబడిన దాన్ని కాపాడు,[k] పవిత్రమైన దాన్ని తిరస్కరించే వట్టి మాటలకు, సత్యానికి విరుద్ధంగా మాట్లాడేలా చేసే తప్పుడు “జ్ఞానానికి” దూరంగా ఉండు.[l] **21** అలాంటి జ్ఞానాన్ని ప్రదర్శించి కొందరు విశ్వాసం నుండి తొలగిపోయారు.

దేవుని అపారదయ నీకు తోడుండాలి.

---

**6:3** *లేదా “ఆరోగ్యకరమైన; ప్రయోజనకరమైన.” **6:4** *లేదా “అతను హానికరమైన ఊహాలోకంలో విహరిస్తాడు.” #లేదా “తిట్టడాలు.” **6:8** *లేదా “ఆశ్రయం.” **6:10** *లేదా “హానికరమైన వాటికి.” #లేదా “తమను తాము అంతటా పొడుచుకున్నారు.”

**6:17** *లేదా “యుగంలో.” పదకోశం చూడండి. #లేదా “ఆదేశించు.”

---

**6వ అధ్యా.**
- a 2తి 1:13
- b తీతు 1:1, 2
- c 1కొ 8:2
- d 2తి 2:14; తీతు 3:9
- e 2కొ 11:3; 2తి 3:8; యూదా 10
- f 1పే 5:2
- g యోబు 1:21; కీర్త 49:16, 17
- h సామె 30:8, 9; హెబ్రీ 13:5
- i మత్త 13:22
- j సామె 28:20, 22; యాకో 5:1
- k మత్త 6:24
- l సామె 15:1; మత్త 5:5; గల 5:22, 23; 1పే 3:15

**2వ వరుస**
- a యోహా 18:33, 36; యోహా 19:10, 11
- b 2థె 2:8; 2తి 4:1, 8
- c ప్రక 17:14; ప్రక 19:16
- d హెబ్రీ 7:15, 16
- e అపొ 9:3; ప్రక 1:13, 16
- f యోహా 14:19; 1పే 3:18
- g మత్త 13:22
- h ప్రస 5:19; మత్త 6:33; యాకో 1:17
- i 2కొ 8:14
- j లూకా 16:9
- k 2తి 1:13, 14; 2తి 3:14
- l 1కొ 2:13; కొలొ 2:8

# తిమోతికి

## రాసిన రెండో ఉత్తరం

విషయసూచిక


1 శుభాకాంక్షలు (1, 2)
తిమోతి విశ్వాసాన్ని బట్టి పౌలు దేవునికి కృతజ్ఞతలు చెప్పడం (3-5)
వరాన్ని అగ్ని రాజేసినట్టు రాజేస్తూ ఉండాలి (6-11)
మంచి మాటల్ని పాటిస్తూ ఉండాలి (12-14)
పౌలు శత్రువులు, స్నేహితులు (15-18)

2 అర్హులైన పురుషులకు సందేశాన్ని అప్పగించు (1-7)
మంచివార్త కోసం బాధల్ని సహించడం (8-13)
దేవుని వాక్యాన్ని సరిగ్గా ఉపయోగించాలి (14-19)
యౌవన కోరికల నుండి పారిపో (20-22)
వ్యతిరేకులతో ఎలా వ్యవహరించాలి (23-26)

3 చివరి రోజుల్లో కష్టమైన కాలాలు (1-7)
పౌలు ఆదర్శాన్ని జాగ్రత్తగా అనుసరించడం (8-13)
‘నువ్వు నేర్చుకున్నవాటిని పాటిస్తూ ఉండు’ (14-17)
లేఖనాలన్నిటినీ దేవుడు ప్రేరేపించాడు (16)

4 “నీ పరిచర్యను పూర్తిగా నెరవేర్చు” (1-5)
వాక్యాన్ని చురుగ్గా ప్రకటించు (2)
“నేను మంచి పోరాటం పోరాడాను” (6-8)
సొంత విషయాలు (9-18)
చివర్లో శుభాకాంక్షలు (19-22)


**1** క్రీస్తుయేసు ద్వారా పొందబోయే జీవం[a]
గురించిన వాగ్దానానికి అనుగు
ణంగా, దేవుని ఇష్టప్రకారం క్రీస్తుయేసుకు అపొ
స్తలుడినైన పౌలు అనే నేను **2** నా ప్రియమైన
కుమారుడు తిమోతికి[b] రాస్తున్న ఉత్తరం.
తండ్రైన దేవుడు, అలాగే మన ప్రభువైన క్రీస్తు
యేసు నీకు అపారదయను, కరుణను, శాంతిని
అనుగ్రహించాలి.
**3** నా పూర్వీకుల్లా నేను ఎవరికైతే పవిత్రసేవ
చేస్తున్నానో ఆ దేవునికి నేను కృతజ్ఞుణ్ణి. నేను
స్వచ్ఛమైన మనస్సాక్షితో అలా సేవ చేస్తున్నాను;
నేను రాత్రింబగళ్లు పట్టుదలతో చేసే ప్రార్థనల్లో
మానకుండా నిన్ను గుర్తుచేసుకుంటున్నాను.
**4** నీ కన్నీళ్లను తలచుకున్నప్పుడు, నిన్ను చూడా
లని బలంగా అనిపిస్తుంది. ఎందుకంటే నిన్ను
చూస్తే నా హృదయం సంతోషంతో నిండిపో
తుంది. **5** వేషధారణలేని నీ విశ్వాసం[c] నాకు
గుర్తొస్తుంది. అలాంటి విశ్వాసం మొదట మీ
అమ్మమ్మ లోయిలో, మీ అమ్మ యునీకేలో ఉంది.
అదే విశ్వాసం నీలో కూడా ఉందని నేను నమ్ము
తున్నాను.

**1వ అధ్యా.**
a యోహా 3:16; 1పే 1:3, 4
b 1కొ 4:17
c 1తి 4:6

**2వ వరుస**
a 1తి 4:14
b రోమా 8:15; 1థె 2:2
c లూకా 24:49; అపొ 1:8
d రోమా 1:16
e ఫిలి 4:13; కొలొ 1:11
f కొలొ 1:24; 2తి 2:3
g ఎఫె 2:5; ఎఫె 2:8; తీతు 3:5
h ఎఫె 1:4; హెబ్రీ 3:1
i యోహా 1:14; హెబ్రీ 2:9
j 1కొ 15:54; హెబ్రీ 2:14
k యోహా 5:24; 1యో 1:2
l 1పే 1:3, 4
m రోమా 1:16

**6** అందుకే, నీలో ఉన్న వరాన్ని, అంటే
నేను నీ మీద చేతులు ఉంచినప్పుడు దేవుడు నీకు
ఇచ్చిన వరాన్ని అగ్ని రాజేసినట్టు రాజే
యమని నీకు గుర్తుచేస్తున్నాను.[a] **7** దేవుడు
ఇచ్చే పవిత్రశక్తి మనలో పిరికితనాన్ని కాదు
గానీ[b] శక్తిని,[c] ప్రేమను, మంచి వివేచనను
పుట్టిస్తుంది. **8** కాబట్టి మన ప్రభువు గురించిన
సాక్ష్యం విషయంలో గానీ, ఆయన కోసం ఖైదీగా
ఉన్న నా విషయంలో గానీ సిగ్గుపడకు.[d] బదు
లుగా దేవుని శక్తి మీద ఆధారపడుతూ[e] మంచి
వార్త కోసం కష్టాలు అనుభవించడానికి సిద్ధంగా
ఉండు.[f] **9** దేవుడు మన పనుల్ని బట్టి కాదు
గానీ తన సంకల్పాన్ని, అపారదయను బట్టి
మనల్ని కాపాడాడు,[g] పవిత్రులుగా ఉండడానికి
మనల్ని పిలిచాడు.[h] ఆ అపారదయ, క్రీస్తుయేసు
ద్వారా ఎంతోకాలం క్రితమే మనకు ఇవ్వబడింది.
**10** మన రక్షకుడైన క్రీస్తుయేసు వెల్లడవ్వడం[i]
ద్వారా ఇప్పుడు అది స్పష్టంగా చూపించబడింది.
ఆయన, మరణాన్ని రద్దు చేసి,[j] జీవాన్ని,[k] అక్ష
యతను*[l] పొందడం ఎలాగో మంచివార్త[m]

**1:10** *లేదా “కుళ్లిపోయే అవకాశం లేని శరీరాన్ని.”

ద్వారా వెల్లడిచేశాడు. **11** ఆ మంచివార్తకే
నేను ప్రచారకుడిగా, అపొస్తలుడిగా, బోధకుడిగా
నియమించబడ్డాను.[a]

**12** నేను ఈ బాధలు అనుభవిస్తున్నది కూడా
అందుకే,[b] కానీ నేను సిగ్గుపడను.[c] ఎందుకంటే
నేను నమ్మిన దేవుడు నాకు తెలుసు; నేను ఆయ
నకు అప్పగించినదాన్ని ఆ రోజు వచ్చేంతవరకు
ఆయన కాపాడగలడనే నమ్మకం నాకు ఉంది.[d]
**13** నువ్వు నా దగ్గర విన్న మంచి* మాటల
ప్రమాణాన్ని# పాటిస్తూ ఉండు;[e] క్రీస్తుయేసుతో
ఐక్యంగా ఉండడం వల్ల కలిగే విశ్వాసంతో,
ప్రేమతో అలా పాటించు. **14** నీకు అప్పగించ
బడిన ఈ అమూల్యమైన సంపదను మనలో నివ
సిస్తున్న పవిత్రశక్తి[f] సహాయంతో కాపాడు.

**15** ఆసియా ప్రాంతం వాళ్లందరూ,[g] ఫుగెల్లు,
హెర్మొగెనేతో సహా అందరూ నన్ను విడిచి
వెళ్లిపోయారని నీకు తెలుసు. **16** ఒనేసిఫోరు
ఇంటివాళ్ల[h] మీద ప్రభువు కరుణ చూపిం
చాలి. ఎందుకంటే అతను చాలాసార్లు నాకు
సేదదీర్పు ఇచ్చాడు, నా సంకెళ్ల విషయంలో
అతను సిగ్గుపడలేదు. **17** బదులుగా అతను
రోములో ఉన్నప్పుడు నాకోసం పట్టుదలగా
వెదికి, నన్ను కలిశాడు. **18** తీర్పు రోజున
ప్రభువైన యెహోవా* అతని మీద కరుణ చూపిం
చాలి. ఎఫెసులో అతను నాకు ఎంత సేవ చేశాడో
నీకు బాగా తెలుసు.

**2** కాబట్టి నా కుమారుడా,[i] క్రీస్తుయేసుతో
ఐక్యంగా ఉండడం వల్ల పొందిన అపా
రదయ ద్వారా నువ్వు శక్తి పొందుతూ
ఉండు. **2** నువ్వు నా దగ్గర విన్న విష
యాల్ని, అంటే ఎంతోమంది సాక్షులు ధృవీక
రించిన విషయాల్ని[j] నమ్మకమైన పురుషులకు
అప్పగించు. దానివల్ల వాళ్లు కూడా ఇతరులకు
బోధించడానికి తగినవిధంగా అర్హులౌతారు.
**3** క్రీస్తుయేసుకు మంచి సైనికుడిగా,[k] కష్టాలు
అనుభవించడానికి సిద్ధంగా ఉండు.[l] **4** సైనికు
డిగా సేవచేసే ఏ వ్యక్తీ వ్యాపారాల్లో* పాల్గొ
నడు.* ఎందుకంటే అతను, తనను సైనికుడిగా
చేర్చుకున్న వ్యక్తి ఆమోదం పొందాలనుకుంటాడు.
**5** ఆటల పోటీల్లో కూడా, నియమాల ప్రకారం
ఆడితేనే తప్ప ఎవ్వరూ బహుమతిని* గెల్చు
కోలేరు.[a] **6** కష్టపడి పనిచేసే రైతు పంటను
మొదట తినాలి. **7** నేను చెప్తున్న విషయాల
గురించి ఎప్పుడూ ఆలోచిస్తూ ఉండు; ప్రభువు
నీకు అన్ని విషయాల్లో అవగాహనను* అనుగ్ర
హిస్తాడు.

**8** దావీదు సంతానమైన*[b] యేసుక్రీస్తు
మృతుల్లో నుండి బ్రతికించబడ్డాడని[c] గుర్తుం
చుకో; దాని గురించిన మంచివార్తనే నేను ప్రక
టిస్తున్నాను.[d] **9** ఆ మంచివార్త కోసమే నేను
బాధలు అనుభవిస్తున్నాను, నేరస్తుడిగా చెరసా
లలో ఉన్నాను.[e] అయితే, దేవుని వాక్యం బంధిం
చబడి లేదు.[f] **10** అందుకే, దేవుడు ఎంచు
కున్నవాళ్ల కోసం నేను అన్నిటినీ సహిస్తూ
ఉన్నాను.[g] వాళ్లు కూడా క్రీస్తుయేసు ద్వారా కలిగే
రక్షణను, శాశ్వతమైన మహిమను పొందాలన్నదే
నా ఉద్దేశం. **11** ఈ మాట నమ్మదగినది:
మనం ఆయనతో కలిసి చనిపోయి ఉంటే, ఆయ
నతో కలిసి బ్రతుకుతాం కూడా;[h] **12** మనం
సహిస్తూ ఉంటే, ఆయనతో కలిసి రాజులుగా పరి
పాలిస్తాం;[i] మనం ఆయన్ని తిరస్కరిస్తే, ఆయన
మనల్ని తిరస్కరిస్తాడు;[j] **13** మనం నమ్మ
కంగా లేకపోయినా, ఆయన మాత్రం నమ్మకం
గానే ఉంటాడు; ఎందుకంటే ఆయన తన స్వభావా
నికి విరుద్ధంగా ప్రవర్తించలేడు.

**14** ఈ విషయాలు వాళ్లకు గుర్తుచేస్తూ
ఉండు, పదాల గురించి పోట్లాడుకోవద్దని ఉప
దేశిస్తూ* ఉండు. ఎందుకంటే దానివల్ల వినే
వాళ్లకు హాని జరగడం# తప్ప ఒరిగేదేమీ
ఉండదు. **15** దేవుని ఆమోదం పొందిన సేవ
కుడిగా, ఏమాత్రం సిగ్గుపడాల్సిన అవసరంలేని
పనివాడిగా, సత్యవాక్యాన్ని సరిగ్గా ఉపయోగిం
చేవాడిగా[k] నిన్ను నువ్వు దేవునికి కనబర్చుకో
వడానికి శాయశక్తులా కృషిచేయి. **16** పవిత్ర

**1వ అధ్యా.**
a అపొ 9:15; 1తి 2:7
b అపొ 9:16; ఎఫె 3:1
c 2కొ 4:2
d 2తి 4:8
e 1తి 6:3, 4; తీతు 1:7, 9
f రోమా 8:11
g అపొ 19:10
h 2తి 4:19

**2వ అధ్యా.**
i 1తి 1:2
j 2తి 3:14
k 1తి 1:18
l 2తి 1:8

**2వ వరుస**
a 1కొ 9:25
b అపొ 2:29-32; రోమా 1:3
c అపొ 2:24
d అపొ 13:23
e అపొ 9:16; ఫిలి 1:7
f కొలొ 4:3, 4
g 2కొ 1:6; ఎఫె 3:13; కొలొ 1:24
h రోమా 6:5, 8
i ప్రక 3:21; ప్రక 20:4, 6
j మత్త 10:33; లూకా 12:9
k 2తి 4:2

1:13 *లేదా "ఆరోగ్యకరమైన; ప్రయోజనకరమైన." #లేదా "నమూనాను." 1:18 *అనుబంధం A5 చూడండి. 2:4 *లేదా "రోజువారీ కార్యకలాపాల్లో" అయ్యుంటుంది.

2:4 *అక్ష., "చిక్కుకోడు." 2:5 *అక్ష., "కిరీటాన్ని." 2:7 *లేదా "వివేచనను." 2:8 *అక్ష., "విత్తనం నుండి వచ్చిన." 2:14 *అక్ష., "పూర్తిస్థాయిలో సాక్ష్యమిస్తూ." #లేదా "వాళ్లను నాశనం చేయడం; వాళ్లను తలక్రిందులు చేయడం."

మైనదాన్ని అగౌరవపర్చే పనికిరాని మాటల్ని
తిరస్కరించు.[a] ఎందుకంటే అలాంటి మాటలు
మాట్లాడేవాళ్లు అంతకంతకూ దేవునికి దూరమౌ
తారు. **17** వాళ్లమాటలు కొరుకుడు పుండులా
వ్యాపిస్తాయి. హుమెనైయు, ఫిలేతు అలాంటి
వాళ్లే.[b] **18** వాళ్లు, పునరుత్థానం ఇప్పటికే జరి
గిపోయిందని చెప్తూ[c] సత్యం నుండి తొలగి
పోయారు, అలాగే కొందరి విశ్వాసాన్ని
పాడుచేస్తున్నారు. **19** అయినా దేవుని గట్టి
పునాది ఇంకా నిలిచే ఉంది, దానిమీద ఈ
ముద్ర ఉంది: “తనవాళ్లు ఎవరో యెహోవాకు*
తెలుసు,”[d] “యెహోవా* పేరు ఉపయోగించి
ప్రార్థించే[e] ప్రతీ ఒక్కరు అవినీతిని వదిలేయాలి.”

**20** ఒక గొప్ప ఇంట్లో బంగారు పాత్రలు, వెండి
పాత్రలే కాకుండా చెక్క పాత్రలు, మట్టి పాత్రలు
కూడా ఉంటాయి. కొన్నిటిని ముఖ్యమైన పను
లకు ఉపయోగిస్తారు, కొన్నిటిని మామూలు
పనులకు ఉపయోగిస్తారు. **21** ఎవరైనా ఈ
రెండో రకం పాత్రలకు దూరంగా ఉంటే,
అతను ముఖ్యమైన పనులకు ఉపయోగపడే
పనిముట్టుగా* ఉంటాడు; అతను శుద్ధీకరిం
చబడి, తన యజమానికి పనికొచ్చే పాత్రగా
ఉంటాడు, ప్రతీ మంచిపనికి సిద్ధంగా ఉంటాడు.
**22** అందుకే నువ్వు యౌవన కోరికల నుండి
పారిపో; పవిత్రమైన హృదయంతో ప్రభువు పేరు
ఉపయోగించి ప్రార్థించేవాళ్లతో కలిసి నీతిని,
విశ్వాసాన్ని, ప్రేమను, శాంతిని అలవర్చుకోవ
డానికి గట్టిగా కృషిచేయి.

**23** అంతేకాదు, గొడవల్ని రేపే మూర్ఖమైన,
అర్థంపర్థంలేని వాదనల్ని తిరస్కరించు.[f]
**24** ఎందుకంటే, ప్రభువు దాసుడు గొడవలు
పెట్టుకోవాల్సిన అవసరం లేదు. బదులుగా
అతను అందరితో మృదువుగా* వ్యవహరిం
చాలి,[g] అతనికి బోధించే సామర్థ్యం ఉండాలి, అత
నికి ఎవరైనా హాని చేస్తే నిగ్రహం చూపించాలి,[h]
**25** వ్యతిరేకించేవాళ్లకు సౌమ్యంగా ఉపదేశిం
చాలి.[i] బహుశా, దేవుడు వాళ్లలో పశ్చాత్తా
పాన్ని* కలిగించి, వాళ్లు సత్యం గురించిన సరైన
జ్ఞానం పొందేలా చేయవచ్చు.[j] **26** దానివల్ల
వాళ్లు, అపవాది తన ఇష్టం నెరవేర్చేలా తమను
సజీవంగా పట్టుకున్నాడని[a] గుర్తించి, కళ్లు తెరిచి,
అతని ఉచ్చులో నుండి తప్పించుకోవచ్చు.

**3** అయితే ఈ విషయం తెలుసుకో. చివరి
రోజుల్లో[b] ప్రమాదకరమైన, కష్టమైన
కాలాలు వస్తాయి. **2** ఎందుకంటే ఇలాంటి
మనుషులు ఉంటారు: తమను తాము ప్రేమించు
కునేవాళ్లు,* డబ్బును ప్రేమించేవాళ్లు, గొప్పలు
చెప్పుకునేవాళ్లు, గర్విష్ఠులు, దూషించేవాళ్లు,
తల్లిదండ్రులకు లోబడనివాళ్లు, కృతజ్ఞత లేని
వాళ్లు, విశ్వసనీయంగా ఉండనివాళ్లు, **3** మమ
కారం లేనివాళ్లు, మొండివాళ్లు,* లేనిపోనివి
కల్పించి చెప్పేవాళ్లు, ఆత్మనిగ్రహం లేనివాళ్లు,
క్రూరులు, మంచిని ప్రేమించనివాళ్లు, **4** నమ్మ
కద్రోహులు, మూర్ఖులు,* గర్వంతో ఉబ్బిపోయే
వాళ్లు, దేవుణ్ణి కాకుండా సుఖాల్ని ప్రేమించే
వాళ్లు, **5** పైకి దైవభక్తి ఉన్నట్టు కనిపించినా,
దానికి తగ్గట్టు జీవించనివాళ్లు.[c] అలాంటివాళ్లకు
నువ్వు దూరంగా ఉండు. **6** వాళ్లలో కొందరు
కుయుక్తిగా ఇళ్లలో చొరబడతారు; పాపాల అదు
పులో ఉండి వివిధరకాల కోరికల వెంట
పరుగులుతీసే బలహీనమైన స్త్రీలను చెర
పట్టుకుపోతారు. **7** అలాంటి స్త్రీలు ఎప్పుడూ
నేర్చుకుంటూనే ఉంటారు, అయినా ఎప్పటికీ
సత్యం గురించిన సరైన జ్ఞానం సంపాదించు
కోలేరు.

**8** యన్నే, యంబ్రే అనేవాళ్లు మోషేను వ్యతిరే
కించినట్టే, ఈ మనుషులు కూడా సత్యాన్ని వ్యతి
రేకిస్తూ ఉంటారు. అలాంటివాళ్ల మనసు పూర్తిగా
భ్రష్టుపట్టింది; వాళ్లు విశ్వాసానికి తగ్గట్టు నడు
చుకోవట్లేదు కాబట్టి దేవుడు వాళ్లను ఆమోదిం
చడు. **9** అయితే వాళ్లు అంతకుమించి ఏమీ
చేయలేరు. ఎందుకంటే ఆ ఇద్దరు మనుషుల్లాగే
వాళ్ల మూర్ఖత్వం కూడా అందరికీ స్పష్టంగా కని
పిస్తుంది.[d] **10** నువ్వైతే నా బోధను, నా జీవన
విధానాన్ని, నా లక్ష్యాన్ని, నా విశ్వాసాన్ని, నా
ఓర్పును, నా ప్రేమను, నా సహనాన్ని జాగ్రత్తగా
అనుసరించావు.[e] **11** అంతేకాదు అంతియొక
యలో,[f] ఈకొనియలో,[g] లుస్త్రలో[h] నాకు

**2వ అధ్యా.**
a 1తి 4:7; 1తి 6:20
b 1తి 1:20
c 1కొ 15:12
d సం 16:5
e యెష 26:13
f 1తి 1:3, 4; 1తి 4:7; తీతు 3:9
g 1థె 2:7
h మత్త 5:39
i సామె 15:1; గల 6:1; తీతు 3:2; 1పే 3:15
j 1తి 2:3, 4

**2వ వరుస**
a యోహా 13:27; అపొ 5:3; 1తి 1:20

**3వ అధ్యా.**
b మత్త 24:3; 1తి 4:1; 2పే 3:3; యూదా 17, 18
c మత్త 7:15; మత్త 7:22, 23
d నిర్గ 7:11, 12; నిర్గ 9:11
e 1కొ 4:17; 2తి 1:13
f అపొ 13:50
g అపొ 14:1, 5, 6
h అపొ 14:19

2:19 *అనుబంధం A5 చూడండి. 2:21 *లేదా “పాత్రగా.” 2:24 *లేదా “యుక్తితో.” 2:25 *లేదా “మారుమనసును.”

3:2 *లేదా “స్వార్థపరులు.” 3:3 *లేదా “ఇతరులతో సమ్మతించడానికి ఇష్టపడనివాళ్లు.” 3:4 *లేదా “తలబిరుసుగా ప్రవర్తించేవాళ్లు.”

ఎదురైన హింసలు, నేను పడిన బాధలు నీకు
తెలుసు. వాటన్నిటి నుండి ప్రభువు నన్ను కాపా
డాడు. **12** నిజానికి, క్రీస్తుయేసు శిష్యులుగా
దైవభక్తితో జీవించాలని కోరుకునే వాళ్లందరికీ
హింసలు వస్తాయి.[a] **13** అయితే దుష్టులు,
మోసగాళ్లు ఇతరుల్ని తప్పుదోవ పట్టిస్తూ, వాళ్లూ
తప్పుదోవ పడుతూ అంతకంతకూ చెడిపోతారు.[b]
**14** నువ్వు మాత్రం, నువ్వు నేర్చుకున్నవాటిని,
నీకు నమ్మకం కుదిరినవాటిని పాటిస్తూ ఉండు.
ఎందుకంటే, నువ్వు ఎవరి నుండి ఆ విషయాలు
నేర్చుకున్నావో నీకు తెలుసు; **15** అంతేకాదు
పసితనం[c] నుండే నీకు పవిత్ర లేఖనాలు
తెలుసు.[d] క్రీస్తుయేసు మీద విశ్వాసం ఉంచడం
ద్వారా వచ్చే రక్షణను పొందడానికి కావాల్సిన
తెలివిని అవి నీకు ఇవ్వగలవు.[e] **16** లేఖనా
లన్నిటినీ దేవుడు ప్రేరేపించాడు.[f] అవి బోధించ
డానికి,[g] గద్దించడానికి, సరిదిద్దడానికి, దేవుని
నీతి ప్రమాణాల ప్రకారం క్రమశిక్షణ ఇవ్వడానికి
ప్రయోజనకరంగా ఉంటాయి.[h] **17** దానివల్ల
దేవుని సేవకుడు ప్రతీ మంచిపని చేయడానికి
పూర్తిగా సమర్థుడు అవ్వగలుగుతాడు, పూర్తిగా
సిద్ధంగా ఉండగలుగుతాడు.

**4** దేవుని ముందు, క్రీస్తుయేసు ముందు నేను
నీకు ఆజ్ఞాపిస్తున్నాను. క్రీస్తుయేసు వెల్లడై[i]
తన రాజ్యంతో వచ్చినప్పుడు[j] బ్రతికున్నవాళ్లకు,
చనిపోయినవాళ్లకు తీర్పుతీరుస్తాడు.[k] నేను
నీకు ఆజ్ఞాపించేది ఏమిటంటే, **2** వాక్యాన్ని
ప్రకటించు;[l] అనుకూలంగా ఉన్న సమయాల్లో,
కష్టమైన సమయాల్లో చురుగ్గా* ఆ పని
చేయి; సంపూర్ణమైన ఓర్పుతో, బోధనాకళతో[m]
గద్దించు,[n] గట్టిగా హెచ్చరించు, ప్రోత్సహించు.
**3** ఎందుకంటే, ప్రజలు మంచి* బోధను సహిం
చని[o] రోజులు వస్తాయి; వాళ్లు తమ
సొంత కోరికలకు అనుగుణంగా, తమకు నచ్చే
వాటిని చెప్పే బోధకుల్ని పోగుచేసుకుంటారు.[p]
**4** వాళ్లు సత్యాన్ని వినడం మానేసి, కట్టుకథల
వైపు తిరుగుతారు. **5** కానీ నువ్వైతే అన్ని విష
యాల్లో నీ ఆలోచనా సామర్థ్యాన్ని కాపాడుకో,
కష్టాల్ని సహించు,[a] మంచివార్త ప్రచారకుడిగా*
పనిచేయి,# నీ పరిచర్యను పూర్తిగా నెరవేర్చు.[b]
**6** నేను ఇప్పటికే పానీయార్పణగా[c] పోయ
బడుతున్నాను, నా విడుదల సమయం[d] దగ్గర
పడింది. **7** నేను మంచి పోరాటం పోరాడాను,[e]
పరుగుపందెంలో చివరిదాకా పరుగెత్తాను,[f] విశ్వా
సాన్ని అనుసరించాను. **8** ఇప్పుడు నాకోసం
నీతి కిరీటం[g] సిద్ధంగా ఉంచబడింది. నీతిగల
న్యాయమూర్తి అయిన ప్రభువు[h] ఆ రోజున నాకు
దాన్ని బహుమతిగా ఇస్తాడు;[i] నా ఒక్కడికే కాదు,
ఆయన వెల్లడయ్యే సమయం కోసం ఆశగా ఎదు
రుచూసే వాళ్లందరికీ ఇస్తాడు.
**9** వీలైనంత త్వరగా నా దగ్గరికి రావడానికి
ప్రయత్నించు. **10** ఎందుకంటే ఈ వ్యవస్థ*
మీద ప్రేమతో దేమా[j] నన్ను వదిలి థెస్సలొనీకకు
వెళ్లిపోయాడు; క్రేస్కే గలతీయకు వెళ్లాడు, తీతు
దల్మతియకు వెళ్లాడు. **11** లూకా ఒక్కడే నా
దగ్గర ఉన్నాడు. నువ్వు వచ్చేటప్పుడు మార్కును
వెంటబెట్టుకుని రా, అతను పరిచర్యలో నాకు
సహాయంగా ఉంటాడు. **12** తుకికును[k] నేను
ఎఫెసుకు పంపించాను. **13** నువ్వు వచ్చే
టప్పుడు త్రోయలో కర్పు దగ్గర నేను వది
లేసి వచ్చిన అంగీని, అలాగే గ్రంథపు చుట్టల్ని,
ముఖ్యంగా తోలు కాగితాల్ని* తీసుకురా.
**14** రాగిపనివాడైన అలెక్సంద్రు నాకు
ఎంతో హాని చేశాడు. అతని పనులకు
తగ్గట్టు యెహోవా* అతనికి ప్రతిఫలమిస్తాడు.[l]
**15** అతని విషయంలో నువ్వు కూడా జాగ్రత్తగా
ఉండాలి, ఎందుకంటే అతను మా సందేశాన్ని
తీవ్రంగా వ్యతిరేకించాడు.
**16** మొదటిసారి నేను నా వాదన విని
పిస్తున్నప్పుడు ఎవ్వరూ నా పక్షాన నిలబడ
లేదు, అందరూ నన్ను విడిచి వెళ్లిపోయారు.
వాళ్లు చేసినదానికి దేవుడు వాళ్లను జవాబు
దారులుగా ఎంచకూడదని కోరుకుంటున్నాను.
**17** అయితే ప్రభువు నా దగ్గర నిలబడి, నాలో
శక్తిని నింపాడు. నా ద్వారా ప్రకటనా పని పూర్తిగా

**3వ అధ్యా.**

a మత్త 16:24; అపొ 14:22
b 1తి 4:1
c సామె 22:6
d అపొ 16:1, 2
e యోహా 5:39
f యోహా 14:26; 2పే 1:21
g రోమా 15:4
h 1కొ 10:11

**4వ అధ్యా.**

i 1తి 6:14, 15
j ప్రక 11:15; ప్రక 12:10
k యోహా 5:28, 29; అపొ 17:31; 2కొ 5:10
l 2తి 2:15
m 2తి 2:24, 25
n 1తి 5:20; తీతు 1:7, 9; తీతు 1:13; తీతు 2:15
o 1తి 1:9, 10
p 1తి 4:1

**2వ వరుస**

a 2తి 1:8; 2తి 2:3
b రోమా 15:19; కొలొ 1:25
c సం 28:6, 7
d ఫిలి 1:23
e 1కొ 9:26; 1తి 6:12
f ఫిలి 3:14
g 1కొ 9:25; యాకో 1:12
h యోహా 5:22
i 1పే 5:4; ప్రక 2:10
j కొలొ 4:14; ఫిలే 23, 24
k ఎఫె 6:21; కొలొ 4:7
l కీర్త 28:4; కీర్త 62:12; సామె 24:12

4:2 *లేదా "అత్యవసర భావంతో." 4:3 *లేదా "ఆరోగ్యకరమైన; ప్రయోజనకరమైన."

4:5 *లేదా "సువార్తికుడిగా." #లేదా "మంచి వార్త ప్రకటిస్తూ ఉండు." 4:10 *లేదా "యుగం." పదకోశం చూడండి. 4:13 *అంటే, తోలు గ్రంథపు చుట్టల్ని. 4:14 *అనుబంధం A5 చూడండి.

జరగాలని, అన్నిదేశాల ప్రజలు దాన్ని వినాలని[a]
అలా చేశాడు; నేను సింహం నోటి నుండి కాపా
డబడ్డాను.[b] **18** ప్రభువు, ప్రతీ చెడ్డపని నుండి
నన్ను కాపాడి, తన పరలోక రాజ్యం కోసం నన్ను
సురక్షితంగా ఉంచుతాడు.[c] ఆయనకు యుగ
యుగాలు మహిమ కలగాలి. ఆమేన్.

**19** ప్రిస్కకు,* అకులకు,[d] ఒనేసిఫోరు ఇంటి
వాళ్లకు[e] నా శుభాకాంక్షలు చెప్పు.

**20** ఎరస్తు[a] కొరింథులో ఉండిపోయాడు.
అయితే త్రోఫిము[b] అనారోగ్యంగా ఉండడంతో
నేను అతన్ని మిలేతులో వదిలేసి వచ్చాను.
**21** చలికాలం మొదలవ్వకముందే ఇక్కడికి
రావడానికి గట్టిగా ప్రయత్నించు.

యుబూలు, పుదే, లిను, క్లౌదియ, సహోదరు
లందరూ నీకు శుభాకాంక్షలు చెప్తున్నారు.

**22** ప్రభువు నువ్వు చూపించే స్ఫూర్తికి తోడుం
డాలి. ఆయన అపారదయ నీకు తోడుండాలి.

4:19 *ప్రిస్కిల్ల అని కూడా పిలవబడింది.

**4వ అధ్యా.**
a అపొ 9:15
b కీర్త 22:21
c ప్రక 20:4
d రోమా 16:3
e 2తి 1:16

**2వ వరుస**
a అపొ 19:22
b అపొ 21:29

# తీతుకు
## రాసిన ఉత్తరం

### విషయసూచిక


1 శుభాకాంక్షలు (1-4)
తీతు క్రేతులో పెద్దల్ని నియమించాలి (5-9)
తిరుగుబాటు చేసేవాళ్లను గద్దించు (10-16)

2 యౌవనులకు, వృద్ధులకు మంచి బోధ (1-15)
భక్తిహీన ప్రవర్తనకు దూరంగా ఉండు (12)
మంచిపనుల విషయంలో ఉత్సాహం (14)

3 సరైన విధంగా లోబడివుండడం (1-3)
మంచిపనులు చేయడానికి సిద్ధంగా ఉండు (4-8)
మూర్ఖమైన వాదనల్ని, అబద్ధ బోధలు
వ్యాప్తి చేసేవాళ్లను తిరస్కరించు (9-11)
సొంత విషయాలకు సంబంధించిన నిర్దేశాలు,
శుభాకాంక్షలు (12-15)


**1** దేవుని దాసుణ్ణి, యేసుక్రీస్తు అపొస్తలుణ్ణి
అయిన పౌలు అనే నేను ఈ ఉత్తరం
రాస్తున్నాను. నా విశ్వాసం, అపొస్తలుడిగా నేను
చేస్తున్న సేవ దేవుడు ఎంచుకున్నవాళ్ల విశ్వాసా
నికి, సత్యం గురించిన సరైన జ్ఞానానికి అనుగు
ణంగా ఉన్నాయి; ఈ సత్యం దైవభక్తికి అను
గుణంగా ఉంది. **2** ఇవి శాశ్వత జీవితమనే[a]
నిరీక్షణమీద ఆధారపడి ఉన్నాయి. ఆ శాశ్వత
జీవితాన్ని అబద్ధమాడలేని దేవుడు[b] ఎంతోకాలం
క్రితమే వాగ్దానం చేశాడు; **3** కానీ ఆయన
తాను అనుకున్న సమయంలో, మంచివార్తను
ప్రకటించే పని ద్వారా తన సందేశాన్ని తెలియ
జేశాడు. ఆ మంచివార్తను ప్రకటించే బాధ్యత
మన రక్షకుడైన దేవుని ఆజ్ఞమేరకు నాకు అప్ప
గించబడింది.[c] **4** తోటి విశ్వాసివైన తీతూ, నా
నిజమైన కుమారుడా,

తండ్రైన దేవుడు, అలాగే మన రక్షకుడైన క్రీస్తు
యేసు నీకు అపారదయను, శాంతిని అనుగ్ర
హించాలి.

**5** నేను నీకు ఇచ్చిన నిర్దేశాల ప్రకారం,
నువ్వు లోపాల్ని* సరిచేయాలని, ఒక్కో నగరా
నికి వెళ్తూ పెద్దల్ని నియమించాలని నిన్ను
క్రేతులో ఉంచి వచ్చాను. **6** ఒక సహోదరుణ్ణి
పెద్దగా నియమించాలంటే అతని మీద ఏ నిందా
ఉండకూడదు, అతనికి ఒకే భార్య ఉండాలి,
అతని పిల్లలు విశ్వాసులై ఉండాలి, ఆ పిల్ల
లకు చెడు తిరుగుళ్లు తిరుగుతారనే* లేదా తిరగ
బడేవాళ్లనే చెడ్డపేరు ఉండకూడదు.[a] **7** పర్యవే
క్షకుడు దేవుని సంఘాన్ని చూసుకునే వ్యక్తి*

1:5 *లేదా “దోషాల్ని.” 1:6 *లేదా “అడ్డూ అదుపూ లేనివాళ్లనే.” 1:7 *లేదా “దేవుని గృహ నిర్వాహకుడు.”

**1వ అధ్యా.**
a రోమా 6:23
b సం 23:19
c అపొ 9:15

**2వ వరుస**
a 1తి 3:2-7

కాబట్టి అతని మీద ఏ నిందా ఉండకూడదు, అతను మొండివాడు[a] గానీ, ముక్కోపి[b] గానీ, తాగుబోతు గానీ, కొట్టేవాడు గానీ, అక్రమ లాభాన్ని ఆశించేవాడు గానీ అయ్యుండకూడదు. **8** బదులుగా అతను ఆతిథ్యమిచ్చేవాడు,[c] మంచితనాన్ని ప్రేమించేవాడు, మంచి వివేచన గలవాడు,[d] నీతిమంతుడు, విశ్వసనీయుడు,[e] ఆత్మనిగ్రహం గలవాడు[f] అయ్యుండాలి; **9** బోధించేటప్పుడు* నమ్మకమైన వాక్యాన్ని# గట్టిగా అంటిపెట్టుకునేవాడై ఉండాలి.[g] అప్పుడే అతను మంచి△ బోధతో[h] ఇతరుల్ని ప్రోత్సహించగలుగుతాడు, ఆ బోధను వ్యతిరేకించేవాళ్లను గద్దించగలుగుతాడు.[i]

**10** ఎందుకంటే తిరుగుబాటు చేసేవాళ్లు, పనికిరాని మాటలు మాట్లాడేవాళ్లు, మోసగాళ్లు, ముఖ్యంగా సున్నతి గురించి పట్టుబట్టేవాళ్లు చాలామంది ఉన్నారు.[j] **11** వాళ్ల నోళ్లు మూయించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే వాళ్లు అక్రమ లాభం కోసం, బోధించకూడని విషయాల్ని బోధిస్తూ కుటుంబాలకు కుటుంబాల్నే నాశనం చేస్తున్నారు. **12** వాళ్లలో ఒకతను, అంటే వాళ్ల సొంత ప్రవక్తే ఇలా అన్నాడు: "క్రేతువాళ్లు ఎప్పుడూ అబద్ధాలాడతారు, వాళ్లు ప్రమాదకరమైన క్రూరమృగాలు, సోమరులు, తిండిబోతులు."

**13** అతని సాక్ష్యం నిజం. అందుకే వాళ్లను తీవ్రంగా గద్దిస్తూ ఉండు. అప్పుడే వాళ్లు విశ్వాసంలో దృఢంగా* ఉంటూ **14** యూదుల కట్టుకథల్ని, సత్యాన్ని విడిచిపెట్టేవాళ్ల ఆజ్ఞల్ని లెక్కచేయకుండా ఉంటారు. **15** పవిత్రులకు అన్నీ పవిత్రం;[k] కానీ అపవిత్రులకు, అవిశ్వాసులకు ఏదీ పవిత్రం కాదు. ఎందుకంటే వాళ్ల మనసు, మనస్సాక్షి రెండూ కలుషితమైపోయాయి.[l] **16** వాళ్లు తమకు దేవుడు తెలుసని అందరి ముందు చెప్పుకుంటారు, కానీ వాళ్ల పనులు[m] వాళ్లు దేవుణ్ణి తిరస్కరిస్తున్నారని చూపిస్తాయి. ఎందుకంటే వాళ్లు అసహ్యమైనవాళ్లు, అవిధేయులు, ఏ మంచిపనికీ పనికిరానివాళ్లు.

---

**1:9** *లేదా "బోధనాకళను ఉపయోగిస్తున్నప్పుడు." #లేదా "నమ్మదగిన సందేశాన్ని." **1:9; 2:1, 8** △లేదా "ఆరోగ్యకరమైన; ప్రయోజనకరమైన." **1:13; 2:2** *అక్ష., "ఆరోగ్యంగా."

**1వ అధ్యా.**

a 2పే 2:10
b యాకో 1:19
c 1పే 4:9
d రోమా 12:3; 1తి 3:2
e 1తి 2:8
f 2తి 2:24; యాకో 3:13
g 1తి 4:16; 1తి 6:3, 4
h 1తి 1:9, 10; 2తి 1:13
i 1తి 5:20; 2తి 4:2; తీతు 1:13; ప్రక 3:19
j అపొ 15:1
k రోమా 14:14
l మత్త 15:11
m మత్త 7:16-18

**2వ వరుస**

**2వ అధ్యా.**

a 1తి 4:16; 2తి 1:13
b 1కొ 14:34, 35; 1పే 3:1, 2
c రోమా 12:3; 1పే 5:5
d 2తి 2:15
e కొలొ 3:8
f 1పే 2:15
g ఎఫె 6:5; 1తి 6:1
h మత్త 5:16
i 1యో 2:16

**2** నువ్వైతే మంచి△ బోధకు అనుగుణంగా ఉన్నవాటినే బోధిస్తూ ఉండు.[a] **2** వృద్ధ పురుషులు అలవాట్ల విషయంలో మితంగా ఉండాలి, బాధ్యతగా# నడుచుకోవాలి, మంచి వివేచన చూపించాలి; విశ్వాసం, ప్రేమ, సహనం విషయంలో దృఢంగా* ఉండాలి. **3** అలాగే వృద్ధ స్త్రీలు భయభక్తులతో నడుచుకోవాలి, లేనిపోనివి కల్పించి చెప్పకూడదు, మద్యానికి బానిసలు కాకూడదు, మంచి విషయాలు బోధించాలి. **4** వాళ్లు అలా ఉంటే భర్తల్ని, పిల్లల్ని ప్రేమించమని తమకన్నా చిన్నవయసు స్త్రీలకు సలహా ఇవ్వగలుగుతారు.* **5** అంతేకాదు మంచి వివేచన చూపించమని, పవిత్రంగా ఉండమని, ఇంట్లో పనులు చేసుకోమని, మంచిపనులు చేయమని, భర్తలకు లోబడివుండమని[b] సలహా ఇవ్వగలుగుతారు. అప్పుడు దేవుని వాక్యం గురించి చెడ్డగా మాట్లాడే అవకాశం ఎవ్వరికీ ఉండదు.

**6** అలాగే, యువకుల్ని మంచి వివేచన చూపించమని[c] ప్రోత్సహిస్తూ* ఉండు. **7** నువ్వు అన్ని విషయాల్లో మంచిపనులకు ఆదర్శంగా ఉంటూ అలా చేయి. స్వచ్ఛమైన విషయాల్ని* పూర్తి పట్టుదలతో బోధించు,[d] **8** విమర్శించే అవకాశం ఎవ్వరికీ ఇవ్వకుండా మంచి△ మాటలతో బోధించు.[e] అప్పుడు వ్యతిరేకులు, ఏ విషయంలోనూ మన గురించి చెడ్డగా* మాట్లాడే అవకాశం దొరకక సిగ్గుపడతారు.[f] **9** దాసులు అన్ని విషయాల్లో తమ యజమానులకు లోబడివుండాలి,[g] వాళ్లను సంతోషపెట్టడానికి ప్రయత్నించాలి, వాళ్లకు ఎదురు మాట్లాడకూడదు, **10** వాళ్లవేవీ దొంగిలించకూడదు; బదులుగా పూర్తి నమ్మకస్థులుగా ఉండాలి. అలా వాళ్లు, ప్రతీ విషయంలో మన రక్షకుడైన దేవుని బోధను అలంకరిస్తారు.[h]

**11** ఎందుకంటే, అన్నిరకాల ప్రజలకు రక్షణ తీసుకొచ్చే దేవుని అపారదయ వెల్లడైంది. **12** ఆ అపారదయ మనం భక్తిహీన ప్రవర్తనను, లోక సంబంధమైన కోరికల్ని[i] తిరస్కరిం

---

**2:2** #లేదా "గౌరవంగా." **2:4** *లేదా "బుద్ధి చెప్పగలుగుతారు." **2:6** *లేదా "వేడుకుంటూ." **2:7** *లేదా "స్వచ్ఛతతో" అయ్యుంటుంది. **2:8** *లేదా "నీచంగా."

చేలా, ఈ వ్యవస్థలో* మంచి వివేచనతో, నీతితో, దైవభక్తితో జీవించేలా మనకు శిక్షణ ఇస్తుంది. **13** అదే సమయంలో మనం, మన అద్భుతమైన నిరీక్షణ నిజమవ్వాలని,[a] మహాదేవుని మహిమ, మన రక్షకుడైన యేసుక్రీస్తు మహిమ వెల్లడవ్వాలని ఎదురుచూస్తూ ఉందాం. **14** మనం తనకు ప్రత్యేకమైన సొత్తు అయ్యేలా, మంచి పనుల విషయంలో ఉత్సాహం చూపించే ప్రజలుగా ఉండేలా,[b] మనల్ని అన్నిరకాల చెడుతనం నుండి విడుదల చేసి*[c] శుద్ధి చేయడానికి ఆయన తనను తాను అర్పించుకున్నాడు.[d]

**15** నువ్వు పూర్తి అధికారంతో ఈ విషయాలు బోధిస్తూ, ప్రోత్సహిస్తూ, గద్దిస్తూ ఉండు.[e] నిన్ను చిన్నచూపు చూసే అవకాశం ఎవ్వరికీ ఇవ్వకు.

**3** ప్రభుత్వాలకు, అధికారాలకు లోబడమని, విధేయులుగా ఉండమని,[f] ప్రతీ మంచి పని కోసం సిద్ధంగా ఉండమని వాళ్లకు గుర్తుచేస్తూ ఉండు. **2** అలాగే ఎవరి గురించీ చెడుగా మాట్లాడొద్దని, గొడవలు పెట్టుకునే వాళ్లుగా, పట్టుబట్టేవాళ్లుగా ఉండొద్దని,*[g] అందరి పట్ల పూర్తి సౌమ్యతతో మెలగమని[h] కూడా వాళ్లకు గుర్తుచేస్తూ ఉండు. **3** ఎందుకంటే ఒకప్పుడు మనం కూడా బుద్ధిలేనివాళ్లుగా, అవిధేయులుగా, దారితప్పినవాళ్లుగా, రకరకాల కోరికలకూ సుఖాలకూ బానిసలుగా ఉండే వాళ్లం, చెడ్డపనులు చేసేవాళ్లం, ఈర్ష్యపడే వాళ్లం, అసహ్యంగా ప్రవర్తించేవాళ్లం, ఒకరినొకరం ద్వేషించుకునేవాళ్లం.

**4** అయితే మన రక్షకుడైన దేవుని దయ,[i] మనుషుల పట్ల ఆయనకున్న ప్రేమ వెల్లడైనప్పుడు **5** (మనం చేసిన ఏ నీతి పనుల వల్లో కాదుగానీ[j] తన కరుణ వల్ల)[k] ఆయన మనల్ని రక్షించాడు. మనం జీవం పొందేలా[l] మనల్ని శుభ్రపర్చడం* ద్వారా, పవిత్రశక్తితో నూతనం చేయడం ద్వారా[m] ఆయన మనల్ని రక్షించాడు. **6** మన రక్షకుడైన యేసుక్రీస్తు ద్వారా ఆయన మనమీద ఈ పవిత్రశక్తిని సమృద్ధిగా* కుమ్మరించాడు.[a] **7** తన అపారదయ ద్వారా మనం నీతిమంతులమని తీర్పు పొందిన తర్వాత,[b] శాశ్వత జీవిత నిరీక్షణ[c] ప్రకారం మనం వారసులం అవ్వాలని[d] ఆయన అలా చేశాడు.

**8** ఈ మాటలు నమ్మదగినవి. నువ్వు వీటిని నొక్కిచెప్తూ ఉండాలని నేను కోరుకుంటున్నాను. అలాచేస్తే, దేవుని మీద విశ్వాసముంచిన వాళ్లు అన్ని సమయాల్లో మంచిపనుల మీదే మనసు పెట్టగలుగుతారు. ఈ మాటలు మంచివి, ఉపయోగకరమైనవి.

**9** అయితే మూర్ఖమైన వాదనలకు, వంశావళులకు, ధర్మశాస్త్రం గురించిన గొడవలూ కొట్లాటలకు దూరంగా ఉండు. ఎందుకంటే వాటివల్ల ఏ ఉపయోగమూ ఉండదు, అవి వ్యర్థమైనవి.[e] **10** అబద్ధ బోధను*[f] వ్యాప్తిచేసే వ్యక్తికి ఒకట్రెండుసార్లు బుద్ధిచెప్పి,#[g] అప్పటికీ వినకపోతే అతనితో సహవాసం మానేయి. **11** ఎందుకంటే, అలాంటి వ్యక్తి సత్యమార్గాన్ని వదిలేశాడని, పాపం చేస్తూ తనను తాను దోషిగా ప్రకటించుకున్నాడని నీకు తెలుసు.

**12** నేను అర్తెమాను గానీ తుకికును[h] గానీ నీ దగ్గరికి పంపించినప్పుడు, నికొపొలికి రావడానికి గట్టిగా ప్రయత్నించు. ఎందుకంటే నేను చలికాలం అక్కడే ఉండాలని నిర్ణయించుకున్నాను. **13** ధర్మశాస్త్రంలో ఆరితేరిన జేనాకు, అలాగే అపొల్లోకు కావాల్సినవన్నీ శ్రద్ధగా ఏర్పాటు చేయి, వాళ్ల ప్రయాణానికి ఏమీ తక్కువ కాకుండా చూసుకో.[i] **14** అయితే మనవాళ్లు కూడా, అత్యవసర పరిస్థితుల్లో ఇతరులకు సహాయం చేయగలిగేలా మంచిపనులు చేస్తూ ఉండడం నేర్చుకోవాలి. అప్పుడు వాళ్ల మంచిపనులకు లోటు లేకుండా ఉంటుంది.*

**15** నాతో ఉన్నవాళ్లంతా నీకు శుభాకాంక్షలు చెప్తున్నారు. మామీద ప్రేమ* ఉన్న విశ్వాసులకు నా శుభాకాంక్షలు చెప్పు.

దేవుని అపారదయ మీ అందరికీ తోడుండాలి.

**2వ అధ్యా.**
a 1పే 1:13
b ఎఫె 2:10 హెబ్రీ 9:14
c ఎఫె 1:7
d 1తి 2:5, 6
e 2తి 4:2

**3వ అధ్యా.**
f మార్కు 12:17 రోమా 13:1 1పే 2:13, 14
g ఫిలి 4:5 యాకో 3:17
h సామె 15:1 గల 6:1 ఎఫె 4:1, 2 1తి 6:11 2తి 2:24, 25 1పే 3:15
i లూకా 6:35 రోమా 2:4 ఎఫె 4:32
j ద్వితీ 9:5 రోమా 3:10 గల 3:21
k రోమా 5:15, 21 రోమా 6:23
l రోమా 5:18
m యోహా 3:5 రోమా 8:23 2కొ 5:17

**2వ వరుస**
a అపొ 2:33
b రోమా 3:24 గల 2:15, 16
c రోమా 6:23
d రోమా 8:17
e 1తి 6:3-5
f ప్రక 2:6
g 2తి 4:2
h అపొ 20:4 ఎఫె 6:21
i 1కొ 9:14

**2:12** *లేదా "యుగంలో." పదకోశం చూడండి. **2:14** *అక్ష., "విమోచించి; విడిపించి." **3:2** *లేదా "అర్థం చేసుకునేవాళ్లుగా ఉండమని; సహేతుకత గల వాళ్లుగా ఉండమని." **3:5** *లేదా "మనకు స్నానం చేయించడం."

**3:6** *లేదా "ఉదారంగా." **3:10** *అక్ష., "తెగను." #లేదా "హెచ్చరించి." **3:14** *అక్ష., "వాళ్లు నిష్ఫలులు కాకుండా ఉంటారు." **3:15** *లేదా "అనురాగం."

# ఫిలేమోనుకు

## రాసిన ఉత్తరం

విషయసూచిక


శుభాకాంక్షలు (1-3)
ఫిలేమోను ప్రేమ, విశ్వాసం (4-7)
ఒనేసిము కోసం పౌలు విన్నపం (8-22)
చివర్లో శుభాకాంక్షలు (23-25)


**1** క్రీస్తుయేసు కోసం ఖైదీగా ఉన్న పౌలు[a] అనే
నేను, మన సహోదరుడు తిమోతి[b] మా ప్రియ
మైన తోటి పనివాడు ఫిలేమోనుకు, **2** మా
సహోదరి అప్ఫియకు, మా తోటి సైనికుడు
అర్ఖిప్పుకు,[c] మీ ఇంట్లో సమకూడే సంఘానికి[d]
రాస్తున్న ఉత్తరం:
**3** మన తండ్రైన దేవుడు, అలాగే ప్రభు
వైన యేసుక్రీస్తు మీకు అపారదయను, శాంతిని
అనుగ్రహించాలి.
**4** నేను నా ప్రార్థనల్లో నిన్ను గుర్తుచేసుకున్న
ప్రతీసారి నా దేవునికి కృతజ్ఞతలు చెప్తున్నాను.[e]
**5** ఎందుకంటే నీ విశ్వాసం గురించీ ప్రభువైన
యేసు మీద, పవిత్రులందరి మీద నీకున్న ప్రేమ
గురించీ నేను వింటూ ఉన్నాను. **6** నువ్వు ఏ
విశ్వాసంలో అయితే ఇతరులతోపాటు భాగస్థు
డిగా ఉన్నావో ఆ విశ్వాసం, క్రీస్తు ద్వారా మనం
పొందిన ప్రతీ దీవెనను గుర్తించేలా నిన్ను కదిలిం
చాలని ప్రార్థిస్తున్నాను. **7** ఎందుకంటే సహోద
రుడా, నీవల్ల పవిత్రుల హృదయాలు సేదదీ
రాయి; కాబట్టి నీ ప్రేమ గురించి విన్నప్పుడు
నాకెంతో ఆనందం, ఊరట కలిగాయి.
**8** అందుకే, సరైనది చేయమని క్రీస్తు పేరున
నిన్ను ఆజ్ఞాపించే అధికారం* నాకున్నా సరే,
**9** నేను ప్రేమతో నిన్ను వేడుకుంటున్నాను.
ఎందుకంటే, పౌలు అనే నేను వృద్ధుణ్ణి, ఇప్పుడు
క్రీస్తుయేసు కోసం ఖైదీగా ఉన్నాను. **10** నా
కుమారుడైన ఒనేసిము[f] కోసం నేను నిన్ను
వేడుకుంటున్నాను. చెరసాలలో* ఉన్నప్పుడు
నేను అతనికి తండ్రినయ్యాను.[g] **11** గతంలో
అతను నీకు పనికిరానివాడే; కానీ ఇప్పుడు
నీకు, నాకు పనికొచ్చేవాడు. **12** అతన్ని,
అవును నా ప్రాణాన్ని తిరిగి నీ దగ్గరికి పంపి
స్తున్నాను.
**13** మంచివార్త కోసం నేను ఖైదీగా ఉన్న సమ
యంలో[a] అతను నీ స్థానంలో నాకు సేవలు
చేసేలా అతన్ని నా దగ్గరే ఉంచుకోవాలనుంది.
**14** కానీ, నిన్ను అడగకుండా నేను ఏదీ చేయాల
నుకోవట్లేదు. ఎందుకంటే, నువ్వు చేసే మేలు
బలవంతంగా కాకుండా ఇష్టపూర్వకంగా చేసేదై
ఉండాలని[b] నా ఉద్దేశం. **15** బహుశా ఎప్పటికీ
నీ దగ్గర ఉండడానికేనేమో అతను కొంతకాలం*
నీకు దూరమయ్యాడు. **16** అయితే అతను
ఇకమీదట నీకు దాసుడిగా కాదుగానీ[c] అంత
కన్నా ఎక్కువైనవాడిగా, అంటే ప్రియమైన సహో
దరుడిగా ఉంటాడు.[d] ముఖ్యంగా నాకు అతను
ప్రియమైనవాడు, కానీ ఒక దాసుడిగా, ప్రభువు
శిష్యుడిగా నీకు ఇంకెంతో ప్రియమైనవాడు.
**17** కాబట్టి, నేను నీ స్నేహితుణ్ణని నువ్వు
అనుకుంటే, నన్ను ఎలా చేర్చుకుంటావో అతన్ని
కూడా అలాగే దయతో చేర్చుకో. **18** అతను
నీకేమైనా నష్టం చేసి ఉంటే లేదా బాకీ ఉంటే,
అది నా ఖాతాలో రాయి. **19** పౌలు అనే
నేను నా స్వహస్తాలతో రాస్తున్నాను, అది నేను
తీరుస్తాను. అయినా, నువ్వు నీ జీవితమే నాకు
బాకీ ఉన్నావని వేరే చెప్పక్కర్లేదు. **20** అవును
సహోదరుడా, ప్రభువు పేరున నీ నుండి ఈ
సహాయం పొందాలని అనుకుంటున్నాను. క్రీస్తు
పేరున నా హృదయాన్ని సేదదీర్చు.

a ఎఫె 4:1
b అపొ 16:1, 2; హెబ్రీ 13:23
c కొలొ 4:17
d రోమా 16:5; 1కొ 16:19
e ఎఫె 1:15, 16; 1థె 1:2
f కొలొ 4:9
g 1కొ 4:15

**2వ వరుస**

a ఎఫె 6:19, 20; ఫిలి 1:7
b 2కొ 9:7
c 1కొ 7:22
d 1తి 6:2

8 *లేదా "ధైర్యం." 10 *అక్ష., "సంకెళ్లతో."

15 *అక్ష., "ఒక గంట."

21 నువ్వు నా మాట వింటావనే నమ్మ
కంతో రాస్తున్నాను, నేను అడిగినదాని కన్నా
నువ్వు ఇంకా ఎక్కువే చేస్తావని నాకు తెలుసు.
22 అలాగే, నేను ఉండడానికి ఏర్పాట్లు చేయి.
ఎందుకంటే, మీ ప్రార్థనలు ఫలించి నేను మీ
దగ్గరికి వస్తానని* అనుకుంటున్నాను.[a]

22 *లేదా “మీకోసం విడుదలౌతానని.”

a ఫిలి 2:24

2వ వరుస

a కొలొ 1:7 కొలొ 4:12, 13
b అపొ 19:29 అపొ 27:2 కొలొ 4:10
c 2తి 4:10
d కొలొ 4:14

23 క్రీస్తుయేసు కోసం నా తోటి ఖైదీగా
ఉన్న ఎపఫ్రా[a] నీకు శుభాకాంక్షలు చెప్తున్నాడు.
24 అలాగే నా తోటి పనివాళ్లయిన మార్కు,
అరిస్తార్కు,[b] దేమా,[c] లూకా[d] కూడా శుభాకాం
క్షలు చెప్తున్నారు.
25 ప్రభువైన యేసుక్రీస్తు అపారదయ మీరు
చూపించే స్ఫూర్తికి తోడుండాలి.

# హెబ్రీయులకు

## రాసిన ఉత్తరం

విషయసూచిక


1 దేవుడు తన కుమారుడి ద్వారా మాట్లాడడం (1-4)
కుమారుడు దేవదూతలకన్నా పైస్థానంలో ఉన్నాడు (5-14)

2 ఇంకా ఎక్కువ ధ్యాసపెట్టండి (1-4)
అన్నీ యేసుకు లోబర్చబడ్డాయి (5-9)
యేసు, ఆయన సహోదరులు (10-18)
వాళ్లకు రక్షణనిచ్చే ముఖ్య ప్రతినిధి (10)
కరుణగల ప్రధానయాజకుడు (17)

3 యేసు మోషే కన్నా గొప్పవాడు (1-6)
అన్నిటినీ కట్టింది దేవుడే (4)
విశ్వాసం లేకపోవడానికి సంబంధించిన హెచ్చరిక (7-19)
“ఈ రోజు మీరు ఆయన స్వరాన్ని వింటే” (7, 15)

4 దేవుని విశ్రాంతిలో అడుగుపెట్టకపోవడమనే ప్రమాదం (1-10)
దేవుని విశ్రాంతిలో అడుగుపెట్టమనే ప్రోత్సాహం (11-13)
దేవుని వాక్యం సజీవమైనది (12)
యేసు గొప్ప ప్రధానయాజకుడు (14-16)

5 మానవ ప్రధానయాజకుల కన్నా యేసు గొప్పవాడు (1-10)
మెల్కీసెదెకు లాంటి ప్రధాన యాజకుడు (6, 10)
బాధల వల్ల విధేయత నేర్చుకున్నాడు (8)
శాశ్వత రక్షణనిచ్చే బాధ్యత ఆయనది (9)
పరిణతి లేకపోవడం గురించి హెచ్చరిక (11-14)

6 పరిణతి సాధించే దిశగా ముందుకు సాగిపోండి (1-3)
విశ్వాసం నుండి పడిపోయేవాళ్లు దేవుని కుమారుణ్ణి మళ్లీ మేకులతో కొయ్యకు దిగగొడుతున్నారు (4-8)
మీ నిరీక్షణను దృఢంగా ఉంచుకోండి (9-12)
దేవుని వాగ్దానం ఖచ్చితంగా నెరవేరుతుంది (13-20)
దేవుడు చేసిన వాగ్దానం, వేసిన ఒట్టు మారవు (17, 18)

7 మెల్కీసెదెకు ప్రత్యేకమైన రాజు, యాజకుడు (1-10)
క్రీస్తు యాజకత్వానికున్న గొప్పతనం (11-28)
క్రీస్తు పూర్తిస్థాయిలో రక్షించగలడు (25)

8 పరలోక సంబంధమైన ప్రాముఖ్యతను కలిగివున్న గుడారం (1-6)
పాత ఒప్పందానికి, కొత్త ఒప్పందానికి మధ్య తేడా (7-13)

9 భూమ్మీది ఆలయంలో పవిత్ర సేవ (1-10)
క్రీస్తు తన రక్తంతో పరలోకంలో అడుగుపెట్టాడు (11-28)
కొత్త ఒప్పందానికి మధ్యవర్తి (15)

10 జంతు బలులు పాపాన్ని తీసేయలేవు (1-4)
ధర్మశాస్త్రం ఒక నీడ (1)
అన్నికాలాలకు సరిపోయేలా ఒక్కసారే క్రీస్తు బలి (5-18)
జీవానికి నడిపించే ఒక కొత్త మార్గం (19-25)
కూటాలు మానేయకూడదు (24, 25)
కావాలని పాపం చేసే విషయంలో హెచ్చరిక (26-31)
సహించడానికి నమ్మకం, విశ్వాసం అవసరం (32-39)

11 విశ్వాసానికి నిర్వచనం (1, 2)
విశ్వాసం చూపించినవాళ్ల ఉదాహరణలు (3-40)
విశ్వాసం లేకుండా దేవుణ్ణి సంతోషపెట్టడం అసాధ్యం (6)

12 యేసు మన విశ్వాసాన్ని పరిపూర్ణం చేస్తాడు (1-3)
మేఘంలాంటి పెద్ద సాక్షుల సమూహం (1)
యెహోవా ఇచ్చే క్రమశిక్షణను చిన్నచూపు చూడకండి (4-11)
మీ పాదాల కోసం దారుల్ని చదును చేసుకోండి (12-17)
పరలోక యెరూషలేము దగ్గరికి వెళ్లడం (18-29)

13 ప్రోత్సాహకరమైన ముగింపు మాటలు, శుభాకాంక్షలు (1-25)
ఆతిథ్యం ఇవ్వడం మర్చిపోకండి (2)
వివాహాన్ని అందరూ గౌరవప్రదమైనదిగా చూడాలి (4)
నాయకత్వం వహిస్తున్నవాళ్లకు లోబడండి (7, 17)
స్తుతి బలిని అర్పించండి (15, 16)

**1** పూర్వకాలంలో దేవుడు ఎన్నో సందర్భాల్లో,
ఎన్నో పద్ధతుల్లో ప్రవక్తల ద్వారా మన
పూర్వీకులతో మాట్లాడాడు.[a] **2** అయితే ఈ
కాలంలో* ఆయన తన కుమారుడి ద్వారా
మనతో మాట్లాడాడు.[b] ఆ కుమారుణ్ణి ఆయన
అన్నిటికీ వారసుడిగా నియమించాడు,[c] ఆయన
ద్వారానే విశ్వంలోని వాటన్నిటినీ# సృష్టిం
చాడు.[d] **3** ఆ కుమారుడు దేవుని మహిమకు
ప్రతిబింబం,[e] దేవుని అచ్చమైన ప్రతిరూపం,
ఆయన తన శక్తివంతమైన మాటతో అన్నిటినీ
ఉనికిలో ఉంచుతున్నాడు. ఆయన మన పాపాల
నుండి మనల్ని శుద్ధిచేసిన తర్వాత,[f] అత్యున్నత
స్థానంలో ఉన్న మహాదేవుని కుడిపక్కన
కూర్చున్నాడు.[g] **4** అలా ఆయన దేవదూతల
కన్నా ఎంతో గొప్పవాడయ్యాడు,[h] ఎంతగా అంటే,
ఆయన వాళ్లందరి కన్నా ఎంతో శ్రేష్ఠమైన పేరును
పొందాడు.[i]

**5** ఉదాహరణకు, దేవుడు ఏ దేవదూతతో
నైనా ఎప్పుడైనా, "నువ్వు నా కుమారుడివి; ఈ
రోజు నేను నీకు తండ్రిని అయ్యాను" అని
చెప్పాడా?[a] లేదా, "నేను అతనికి తండ్రిని అవు
తాను, అతను నాకు కుమారుడు అవుతాడు"
అని అన్నాడా?[b] **6** అయితే, తన మొదటి
కుమారుణ్ణి[c] మళ్లీ భూమ్మీదికి పంపించినప్పుడు
ఆయన ఇలా అంటాడు: "దేవదూతలందరూ
ఆయనకు వంగి నమస్కారం చేయాలి."

**7** అలాగే, దేవదూతల గురించి ఆయన ఇలా
అంటున్నాడు: "ఆయన తన దూతల్ని వాయువు
లుగా,* తన పరిచారకుల్ని#[d] అగ్నిజ్వాలలా
చేస్తాడు."[e] **8** కానీ తన కుమారుని గురిం
చైతే ఆయన ఇలా అంటున్నాడు: "యుగయు
గాలు దేవుడే నీ సింహాసనం,[f] నీ రాజదండం
న్యాయమైనది. **9** నువ్వు నీతిని ప్రేమించావు,
అవినీతిని ద్వేషించావు. అందుకే దేవుడు, నీ
దేవుడు నీ తోటివాళ్ల కన్నా ఎక్కువగా నిన్ను
ఆనందతైలంతో అభిషేకించాడు."[g] **10** అంతే
కాదు, "ప్రభువా, ఆరంభంలో నువ్వు భూమికి

**1:2** *అక్ష., "ఈ రోజుల చివర్లో." #అక్ష., "వ్యవస్థల్ని." లేదా "యుగాల్ని." పదకోశం చూడండి.

**1:7** *లేదా "పరలోక ప్రాణులుగా." పదకోశంలో "రూ-ఆహ్; న్యూమా" చూడండి. #లేదా "ప్రజా సేవకుల్ని."

**1వ అధ్యా.**
*a* యిర్మీ 7:25
*b* మత్త 17:5
*c* కీర్త 2:8
*d* కొలొ 1:16
*e* యోహా 1:14
*f* హెబ్రీ 9:26
*g* కీర్త 110:1; అపొ 7:55
*h* ఎఫె 1:20, 21
*i* ఫిలి 2:9, 10

**2వ వరుస**
*a* కీర్త 2:7
*b* 2స 7:14; లూకా 9:35; 2పే 1:17
*c* యోహా 1:14; కొలొ 1:15
*d* కీర్త 91:11; లూకా 22:43
*e* కీర్త 104:4
*f* ప్రక 3:21
*g* కీర్త 45:6, 7; యెష 61:1; లూకా 3:21, 22

పునాదులు వేశావు, ఆకాశం నీ చేతి పనే.
11 అవి నశించిపోతాయి, కానీ నువ్వు ఎప్ప
టికీ ఉంటావు; వస్త్రంలా అవన్నీ చీకిపోతాయి.
12 పొడవైన వస్త్రాన్ని మడతపెట్టినట్టు నువ్వు
వాటిని మడతపెడతావు, బట్టలు మార్చినట్టు
వాటిని మార్చేస్తావు. కానీ నువ్వు ఎప్పుడూ
ఒకేలా ఉంటావు, నీ సంవత్సరాలకు ముగింపు
లేదు."[a]

13 కానీ ఆయన ఏ దేవదూతతోనైనా ఎప్పు
డైనా, "నేను నీ శత్రువుల్ని నీ పాదపీఠంగా
చేసేవరకు నువ్వు నా కుడిపక్కన కూర్చో"
అని అన్నాడా?[b] 14 వాళ్లందరూ పవిత్రసేవ*
చేసే దేవదూతలు#[c] కారా? రక్షణ పొందబోయే
వాళ్లకు సహాయం చేయమని దేవుడు ఆజ్ఞాపించేది
వాళ్లకు కాదా?

2 అందుకే, మనం విన్నవాటి మీద
ఇంకా ఎక్కువ ధ్యాసపెట్టడం అవసరం.[d]
అలాచేస్తే, మనం ఎప్పటికీ విశ్వాసం నుండి
కొట్టుకుపోకుండా ఉంటాం.[e] 2 దేవదూతల
ద్వారా చెప్పబడిన సందేశం[f] స్థిరమైనదని రుజు
వైంది; అలాగే ప్రతీ పాపానికి, అవిధేయతతో
చేసిన ప్రతీ పనికి న్యాయప్రకారం శిక్షపడింది.[g]
3 అలాంటప్పుడు, ఇంత గొప్ప రక్షణను అశ్రద్ధ
చేస్తే మనం ఎలా శిక్ష తప్పించుకుంటాం?[h] ఎందు
కంటే ఆ రక్షణ గురించి మన ప్రభువు
మొదట ప్రకటించాడు, ఆయన దగ్గర విన్నవాళ్లు
దాని గురించి మనకు చెప్పారు. 4 అంతేకాదు
దేవుడు కూడా సూచనలు, అద్భుతాలు, రక
రకాల శక్తివంతమైన పనులు చేయడం ద్వారా,
తన ఇష్టప్రకారం పవిత్రశక్తి వరాలు ఇవ్వడం
ద్వారా[i] ఆ రక్షణ గురించి సాక్ష్యమిచ్చాడు.

5 మేము దేని గురించి మాట్లాడుతున్నామో
ఆ రానున్న భూమిని[j] దేవుడు దేవదూతలకు
లోబర్చలేదు. 6 కానీ, ఒకసారి ఒక సాక్షి ఇలా
రాశాడు: "నువ్వు గుర్తుంచుకోవడానికి మనిషి
ఎంతటివాడు? నువ్వు శ్రద్ధ చూపించడానికి మని
షికి పుట్టినవాడు ఎంతటివాడు?[k] 7 నువ్వు
అతన్ని దేవదూతల కన్నా కాస్త తక్కువవాడిగా
చేశావు; మహిమను, ఘనతను అతనికి కిరీ
టంలా పెట్టావు, నీ చేతులతో చేసినవాటి మీద
అతన్ని అధికారిగా నియమించావు. 8 అన్ని
టినీ అతని పాదాల కింద లోబర్చావు."[a] దేవుడు
దేన్నీ వదిలిపెట్టకుండా అన్నిటినీ ఆయనకు
లోబర్చాడు.[b] అయితే ప్రస్తుతానికి, అన్నీ ఆయ
నకు లోబర్చబడినట్టు మనం ఇంకా చూడట్లేదు.[c]
9 కానీ, దేవదూతల కన్నా కాస్త తక్కువవాడిగా
చేయబడిన యేసు[d] మరణాన్ని చవిచూసినం
దుకు ఇప్పుడు మహిమను, ఘనతను కిరీటంగా
పొందినట్టు[e] మాత్రం మనం చూస్తున్నాం. దేవుని
అపారదయ వల్ల ప్రతీ మనిషి కోసం ఆయన
మరణాన్ని రుచి చూశాడు.[f]

10 దేవుని మహిమ కోసమే అన్నీ ఉని
కిలో ఉన్నాయి, అన్నీ ఆయన ద్వారానే ఉనికిలో
ఉన్నాయి. కాబట్టి ఆయన అనేకమంది కుమా
రుల్ని మహిమపర్చడం[g] కోసం, వాళ్లకు రక్షణ
నిచ్చే ముఖ్య ప్రతినిధిని[h] బాధల ద్వారా పరి
పూర్ణుణ్ణి చేయడం[i] సరైనదే. 11 పవిత్రపర్చే
వ్యక్తికి, పవిత్రపర్చబడేవాళ్లకు[j] తండ్రి ఒక్కడే[k]
కాబట్టి వాళ్లను సహోదరులని పిలవడానికి[l]
ఆయన సిగ్గుపడడు. 12 ఎందుకంటే ఆయన
ఇలా అన్నాడు: "నేను నీ పేరును నా సహో
దరులకు ప్రకటిస్తాను; సమాజం మధ్యలో పాట
లతో నిన్ను స్తుతిస్తాను."[m] 13 ఆయన ఇంకా
ఇలా అన్నాడు: "నేను ఆయన మీద నమ్మకం
ఉంచుతాను."[n] అంతేకాదు ఆయన ఇలా కూడా
అన్నాడు: "ఇదిగో! నేనూ, యెహోవా* నాకిచ్చిన
పిల్లలూ."[o]

14 ఆ "పిల్లలు" రక్తమాంసాలు గల
వాళ్లు కాబట్టి ఆయన కూడా రక్తమాంసాలు
గల మనిషి అయ్యాడు. మరణాన్ని కలగ
జేసే సామర్థ్యం ఉన్నవాణ్ణి,[p] అంటే అపవాదిని
తన మరణం ద్వారా నాశనం చేయడానికి,[q]
15 అలాగే మరణ భయం వల్ల జీవితాంతం
బానిసత్వంలో ఉన్నవాళ్లందర్నీ విడుదల చేయ
డానికి[r] ఆయన అలా అయ్యాడు. 16 ఎందు
కంటే ఆయన వచ్చింది దేవదూతలకు సహాయం
చేయడానికి కాదు, అబ్రాహాము సంతానానికి*
సహాయం చేయడానికి.[s] 17 కాబట్టి ఆయన
అన్నిరకాలుగా తన "సహోదరుల్లా" అవ్వాల్సి

1:14 *లేదా "ప్రజాసేవ." #పదకోశంలో "రూ-
ఆహ్; న్యూమా" చూడండి.

2:13 *అనుబంధం A5 చూడండి. 2:16 *అక్ష.,
"విత్తనానికి."

1వ అధ్యా.
a కీర్త 102:25-27
b కీర్త 110:1; మత్త 22:44
c కీర్త 34:7

2వ అధ్యా.
d లూకా 8:15
e కీర్త 73:2; హెబ్రీ 3:12; 2పే 3:17
f గల 3:19
g ద్వితీ 4:3
h హెబ్రీ 10:28, 29
i 1కొ 12:11
j అపొ 17:31; 2పే 3:13
k కీర్త 144:3

2వ వరుస
a కీర్త 8:4-6
b మత్త 28:18; 1కొ 15:27; 1పే 3:22
c కీర్త 110:1
d ఫిలి 2:7
e ప్రక 5:9
f యెష 53:5, 8; రోమా 5:17; 1తి 2:5, 6
g రోమా 8:18, 19; 2కొ 6:18
h అపొ 5:31; హెబ్రీ 12:2
i లూకా 24:26
j యోహా 17:19; హెబ్రీ 10:14
k యోహా 20:17
l రోమా 8:29
m కీర్త 22:22
n యెష 8:17
o యెష 8:18
p యోబు 1:19
q ఆది 3:15; యోహా 8:44; 1యో 3:8; ప్రక 12:9
r యెష 25:8; రోమా 8:20, 21; 1కొ 15:26
s గల 3:29

వచ్చింది.[a] అలా ఆయన, ప్రజల పాపాల కోసం
ప్రాయశ్చిత్త* బలిని అర్పించడానికి[b] వీలుగా
దేవుని పనిని కరుణతో, నమ్మకంగా చేసే ప్రధాన
యాజకుడు అవ్వగలుగుతాడు. **18** పరీక్షలు
ఎదురైనప్పుడు ఆయన స్వయంగా బాధ అనుభ
వించాడు కాబట్టి పరీక్షలు ఎదుర్కొంటున్నవాళ్లకు
ఆయన సహాయం చేయగలడు.[c]

**3** కాబట్టి, పరలోక పిలుపులో వంతు ఉన్న[d]
పవిత్ర సహోదరులారా, అపొస్తలుడిగా,*
ప్రధానయాజకుడిగా మనం అంగీకరించే# యేసు
గురించి ఆలోచించండి. **2** దేవుని ఇల్లు
అంతట్లో నమ్మకంగా ఉన్న మోషేలాగే[e] యేసు
కూడా తనను నియమించిన దేవునికి నమ్మకంగా
ఉన్నాడు.[f] **3** ఆయన* మోషే కన్నా ఎక్కువ
మహిమకు అర్హుడిగా ఎంచబడ్డాడు.[g] ఎందుకంటే
ఇంటి కన్నా ఇల్లు కట్టే వ్యక్తికే ఎక్కువ ఘనత
కలుగుతుంది. **4** నిజమే, ప్రతీ ఇంటిని ఎవరో
ఒకరు కడతారు; అయితే అన్నిటినీ కట్టింది
దేవుడే. **5** మోషే ఒక సేవకుడిగా దేవుని ఇల్లు
అంతట్లో నమ్మకంగా ఉన్నాడు; అది, ఆ తర్వాత
దేవుడు చెప్పబోయేవాటికి సాక్ష్యంగా పని
చేసింది. **6** అయితే క్రీస్తు ఒక కుమారుడిగా
దేవుని ఇంటిని చూసుకునే విషయంలో నమ్మ
కంగా ఉన్నాడు. మనమే దేవుని ఇల్లు.[h] కానీ
మనం, మాట్లాడే విషయంలో మనకున్న ధైర్యాన్ని,
మనం గొప్పగా చెప్పుకునే నిరీక్షణను అంతం
వరకు చెక్కుచెదరకుండా కాపాడుకుంటేనే దేవుని
ఇల్లుగా ఉంటాం.

**7** కాబట్టి, పవిత్రశక్తి ద్వారా ఇలా చెప్పబ
డింది:[i] "ఈ రోజు మీరు ఆయన స్వరాన్ని
వింటే, **8** మీ పూర్వీకులు నాకు విపరీత
మైన కోపం తెప్పించిన సందర్భంలో తమ హృద
యాల్ని కఠినపర్చుకున్నట్టు మీ హృదయాల్ని
కఠినపర్చుకోకండి. వాళ్లు ఎడారిలో* పరీక్ష
రోజున తమ హృదయాల్ని కఠినపర్చుకున్నారు.[j]
**9** అక్కడే మీ పూర్వీకులు 40 ఏళ్లపాటు నేను
చేసిన పనుల్ని చూసి కూడా నన్ను పరీక్షిం
చారు, సవాలుచేశారు.[a] **10** అందుకే ఆ
తరంవాళ్లతో విసిగిపోయి నేను ఇలా అన్నాను:
'వీళ్ల హృదయాలు ఎప్పుడూ పక్కదారి పడుతూ
ఉంటాయి, వీళ్లు నా మార్గాల్ని తెలుసుకోలేదు.'
**11** కాబట్టి నేను కోపంతో, 'వీళ్లు నా విశ్రాంతి
లోకి ప్రవేశించరు' అని ప్రమాణం చేశాను."[b]

**12** సహోదరులారా, జీవంగల దేవునికి
దూరమవ్వడం వల్ల మీలో ఎవరి హృదయ
మైనా విశ్వాసంలేని దుష్ట హృదయంగా మారి
పోయే ప్రమాదముంది కాబట్టి జాగ్రత్తగా
ఉండండి;[c] **13** బదులుగా, "ఈ రోజు"[d] అనేది
ఉన్నంతకాలం ప్రతీరోజు ఒకరినొకరు ప్రోత్స
హించుకుంటూ ఉండండి. అప్పుడే, పాపాని
కున్న మోసకరమైన శక్తి వల్ల మీలో ఎవరి
హృదయమూ కఠినమైపోకుండా ఉంటుంది.
**14** మొదట్లో మనకున్న నమ్మకాన్ని చివరి
వరకు దృఢంగా ఉంచుకుంటేనే, క్రీస్తు పొందిన
దాన్ని మనం పొందుతాం.[e] **15** లేఖనం చెప్పి
నట్టే, "ఈ రోజు మీరు ఆయన స్వరాన్ని
వింటే, మీ పూర్వీకులు నాకు విపరీతమైన కోపం
తెప్పించిన సందర్భంలో తమ హృదయాల్ని కఠి
నపర్చుకున్నట్టు మీ హృదయాల్ని కఠినపర్చు
కోకండి."[f]

**16** ఆయన స్వరం విని కూడా ఆయనకు
విపరీతమైన కోపం తెప్పించింది ఎవరు? మోషే
నాయకత్వంలో ఐగుప్తు* నుండి బయటికి
వచ్చిన వాళ్లందరూ కాదా?[g] **17** దేవుడు 40
ఏళ్లపాటు ఎవరితో విసిగిపోయాడు?[h] పాపం
చేసినవాళ్లతో కాదా? వాళ్ల శవాలు ఎడారిలోనే
రాలిపోయాయి.[i] **18** తన విశ్రాంతిలోకి అడు
గుపెట్టనివ్వనని ఆయన ఎవరితో ప్రమాణం
చేశాడు? అవిధేయంగా ప్రవర్తించినవాళ్లతో
కాదా? **19** కాబట్టి, విశ్వాసం లేకపోవడంవల్లే
వాళ్లు ఆయన విశ్రాంతిలోకి అడుగుపెట్టలేకపో
యారని[j] మనకు అర్థమౌతుంది.

**4** దేవుని విశ్రాంతిలోకి అడుగుపెట్టడానికి
సంబంధించిన వాగ్దానం ఇప్పటికీ వర్తి
స్తుంది, కాబట్టి మనలో ఎవరమూ అందులోకి
అడుగుపెట్టే అర్హత కోల్పోకుండా జాగ్రత్తగా*
ఉందాం.[k] **2** మన పూర్వీకుల్లాగే మనకూ

**2వ అధ్యా.**
a ఫిలి 2:7
b రోమా 3:25; 1యో 2:1, 2
c హెబ్రీ 7:25

**3వ అధ్యా.**
d ఫిలి 3:14
e సం 12:7
f యోహా 8:29
g మత్త 17:1, 2
h 1పే 2:5
i 2స 23:2; అపో 1:16
j నిర్గ 17:7

**2వ వరుస**
a సం 32:13; కీర్త 95:9
b సం 14:22, 23; కీర్త 95:7-11
c హెబ్రీ 2:1
d కీర్త 95:7
e ప్రక 2:10
f కీర్త 95:7, 8
g నిర్గ 17:1-3; సం 14:2, 4
h సం 14:11; ద్వితీ 32:21
i సం 14:22, 23; సం 14:28-30; యూదా 5
j హెబ్రీ 4:6

**4వ అధ్యా.**
k హెబ్రీ 3:12, 13

**2:17** *లేదా "దేవునితో శాంతియుత సంబంధం తిరిగి నెలకొల్పుకోవడానికి తోడ్పడే." **3:1** *లేదా "పంపబడినవానిగా." #లేదా "ఒప్పుకునే." **3:3** *అంటే, యేసు. **3:8** *పదకోశం చూడండి.

**3:16** *లేదా "ఈజిప్టు." **4:1** *అక్ష., "భయంతో."

మంచివార్త ప్రకటించబడింది;[a] అయితే వాళ్లు,
తాము విన్న వాక్యం నుండి ప్రయోజనం
పొందలేదు. ఎందుకంటే, విధేయత చూపించిన
వాళ్లకు ఉన్నంత బలమైన విశ్వాసం వాళ్లకు లేదు.
3 కానీ మనం విశ్వాసం చూపించాం, ఆయన
విశ్రాంతిలోకి అడుగుపెడతాం. వాళ్ల గురించైతే
ఆయన ఇలా అన్నాడు: “కాబట్టి నేను కోపంతో,
‘వీళ్లు నా విశ్రాంతిలోకి ప్రవేశించరు’ అని
ప్రమాణం చేశాను.”[b] నిజానికి, ఆయన తన
పనులు ముగించుకొని ప్రపంచం పుట్టిన దగ్గర
నుండి విశ్రాంతి తీసుకుంటున్నాడు.[c] 4 ఎందు
కంటే, ఏడో రోజు గురించి ఒక లేఖనంలో ఇలా
ఉంది: “దేవుడు తన పనులన్నిటి నుండి ఏడో
రోజున విశ్రాంతి తీసుకున్నాడు.”[d] 5 ఇక్కడ
ఆయన మళ్లీ ఇలా అంటున్నాడు: “వీళ్లు నా
విశ్రాంతిలోకి ప్రవేశించరు.”[e]

6 మంచివార్త మొదట విన్నవాళ్లు తమ అవి
ధేయత కారణంగా ఆ విశ్రాంతిలోకి అడుగుపెట్ట
లేదు.[f] అయితే, కొందరు అందులోకి అడుగుపెట్టే
అవకాశం ఇంకా ఉంది కాబట్టి, 7 చాలాకాలం
గడిచిన తర్వాత దావీదు రాసిన కీర్తనలో “ఈ
రోజు” అనే మాట ఉపయోగించడం ద్వారా
దేవుడు ఒక ప్రత్యేకమైన రోజు గురించి చెప్పాడు;
పైన ప్రస్తావించినట్టు, “ఈ రోజు మీరు ఆయన
స్వరాన్ని వింటే” “మీ హృదయాల్ని కఠినపర్చు
కోకండి” అని అన్నాడు.[g] 8 యెహోషువ[h]
వాళ్లను విశ్రాంతిలోకి నడిపించివుంటే, దేవుడు
ఆ తర్వాత ఇంకో రోజు గురించి చెప్పుండేవాడు
కాదు. 9 కాబట్టి విశ్రాంతి రోజులో* అడుగు
పెట్టే అవకాశం దేవుని ప్రజలకు ఇంకా ఉంది.[i]
10 దేవుని విశ్రాంతిలోకి అడుగుపెట్టిన వ్యక్తి,
ఆయనలాగే తన సొంత పనుల నుండి విశ్రాంతి
తీసుకున్నాడు.[j]

11 కాబట్టి, మనలో ఏ ఒక్కరం వాళ్ల అవిధే
యతను అనుసరించకుండా ఉండేలా, ఆ
విశ్రాంతిలోకి అడుగుపెట్టడానికి శాయశక్తులా
కృషిచేద్దాం.[k] 12 ఎందుకంటే, దేవుని వాక్యం*
సజీవమైనది, చాలా శక్తివంతమైనది.#[l] రెండు
వైపులా పదునున్న ఎలాంటి ఖడ్గం కన్నా పదునై
నది.[a] అది ఎంత లోతుగా దూసుకెళ్తుందంటే,
ఒక మనిషి పైకి కనిపించేదానికీ* అతని
అంతరంగానికీ# మధ్యవున్న తేడాను బయట
పెడుతుంది; కీళ్లలోకి, మూలుగలోకి దూసుకె
ళ్తుంది; హృదయంలోని ఆలోచనల్ని, ఉద్దేశాల్ని
వెల్లడిచేస్తుంది. 13 ఈ సృష్టిలో దేవునికి కని
పించనిదంటూ ఏదీ లేదు.[b] మనం ఎవరికి లెక్క
అప్పజెప్పాలో ఆ దేవుని కళ్లకు అన్నీ స్పష్టంగా,
తేటతెల్లంగా కనిపిస్తున్నాయి.[c]

14 పరలోకానికి వెళ్లిన దేవుని కుమా
రుడైన యేసు[d] అనే గొప్ప ప్రధానయాజకుడు
మనకు ఉన్నాడు కాబట్టి, ఆయన గురించి
మనం ప్రకటిస్తూనే ఉందాం.[e] 15 మన ప్రధాన
యాజకుడు మన బలహీనతల్ని అర్థంచేసుకో
లేనివాడు కాదు;[f] మనలాగే ఆయనకు అన్ని
రకాల పరీక్షలు ఎదురయ్యాయి, కానీ ఆయన
ఏ పాపం చేయలేదు.[g] 16 కాబట్టి, మనకు
సహాయం అవసరమైనప్పుడు* కరుణను,
అపారదయను పొందగలిగేలా మనం ఆ అపార
దయను అనుగ్రహించే దేవుని సింహాసనం దగ్గ
రికి వెళ్లి ధైర్యంగా ప్రార్థిద్దాం.[h]

**5** మనుషుల్లో నుండి తీసుకోబడిన
ప్రతీ ప్రధానయాజకుడు దేవునికి సంబం
ధించిన విషయాల్లో ప్రజల తరఫున సేవచే
యడానికి నియమించబడతాడు;[i] అతను కాను
కల్ని, పాపాల కోసం బలుల్ని అర్పిస్తాడు.[j]
2 అతనికి కూడా బలహీనతలు ఉంటాయి
కాబట్టి, తెలియక తప్పుచేసే* వాళ్లతో అతను
సున్నితంగా# వ్యవహరించగలుగుతాడు.
3 అతనికీ బలహీనతలు ఉంటాయి కాబట్టి
ఇతరుల పాపాల కోసం బలులు అర్పించి
నట్టే తన పాపాల కోసం కూడా అతను
బలులు అర్పించాలి.[k]

4 ఒక వ్యక్తి తనంతట తానే ప్రధాన
యాజకుడు అవ్వలేదు. బదులుగా, అహరోనును
నియమించినట్టు దేవుడే అతన్ని ఆ స్థానంలో
నియమించాలి.[l] 5 అలాగే క్రీస్తు కూడా తనం
తట తానే ప్రధానయాజకుడు అవ్వలేదు, తనను

**4వ అధ్యా.**
a మత్త 4:23; అపొ 15:7; కొలొ 1:23
b కీర్త 95:11; హెబ్రీ 3:11
c నిర్గ 31:17
d ఆది 2:2, 3
e కీర్త 95:11
f సం 14:30; ద్వితీ 31:27
g కీర్త 95:7, 8
h నిర్గ 24:13; ద్వితీ 1:38
i మార్కు 2:28
j ఆది 2:2, 3
k కీర్త 95:11
l యిర్మీ 23:29; 1థె 2:13

**2వ వరుస**
a ఎఫె 6:17
b కీర్త 7:9; కీర్త 90:8; సామె 15:11
c అపొ 17:31; రోమా 2:16; రోమా 14:12
d మార్కు 1:11
e హెబ్రీ 10:23
f యెష 53:4; హెబ్రీ 2:17
g హెబ్రీ 7:26; 1పే 2:22
h ఎఫె 3:11, 12; హెబ్రీ 10:19-22

**5వ అధ్యా.**
i నిర్గ 40:13
j లేవీ 5:6
k లేవీ 9:7; లేవీ 16:6
l నిర్గ 28:1

4:9 *లేదా “సబ్బాతులో.” 4:12 *లేదా “మాట.” #లేదా “శక్తివంతంగా పనిచేస్తుంది.”

4:12 *పదకోశంలో “ప్రాణం” చూడండి. #పదకోశంలో “రూ-ఆహ్; న్యూమా” చూడండి. 4:16 *లేదా “సరిగ్గా అవసరమైనప్పుడు.” 5:2 *లేదా “దారితప్పిన.” #లేదా “కనికరంతో; మృదువుగా.”

తానే మహిమపర్చుకోలేదు.[a] కానీ ఆయనతో,
“నువ్వు నా కుమారుడివి; ఈ రోజు నేను
నీకు తండ్రిని అయ్యాను” అని అన్న దేవుడే[b]
ఆయన్ని మహిమపర్చాడు. **6** దేవుడు మరో
చోట ఇలా కూడా అన్నాడు: “నువ్వు మెల్కీసె
దెకు లాంటి యాజకుడివి, నువ్వు ఎప్పటికీ యాజ
కుడిగా ఉంటావు.”[c]

**7** క్రీస్తు భూమ్మీద ఉన్నప్పుడు, తనను మరణం
నుండి కాపాడగల దేవునికి కన్నీళ్లతో బిగ్గ
రగా అభ్యర్థనలు, విన్నపాలు చేశాడు;[d] ఆయ
నకున్న దైవభయం వల్ల దేవుడు ఆయన ప్రార్థ
నలు విన్నాడు. **8** ఆయన దేవుని కుమారుడే
అయినా, తాను పడిన బాధల వల్ల విధేయత
నేర్చుకున్నాడు.[e] **9** ఆయన పూర్తిగా అర్హు
డయ్యాక,*[f] తనకు లోబడే వాళ్లందరికీ శాశ్వత
రక్షణను[g] ఇచ్చే బాధ్యత ఆయనకు అప్పగించ
బడింది. **10** ఎందుకంటే దేవుడు ఆయన్ని
మెల్కీసెదెకు లాంటి ప్రధానయాజకునిగా నియ
మించాడు.[h]

**11** ఆయన* గురించి చెప్పాల్సిన విషయాలు
ఇంకా చాలా ఉన్నాయి, కానీ అర్థంచేసుకునే
మీ సామర్థ్యం మందగించింది కాబట్టి మీకు వివ
రించడం కష్టం. **12** ఈపాటికి* మీరు బోధకు
లుగా ఉండాల్సినవాళ్లు. కానీ దేవుని సందే
శాల గురించిన ప్రాథమిక బోధల్ని ఇంకొకరు
మళ్లీ మొదటినుండి మీకు నేర్పించాల్సి వస్తోంది;[i]
మీరు మళ్లీ పాలు తాగే స్థితికి వచ్చారు,
గట్టి ఆహారం తినే స్థితిలో లేరు. **13** ఎప్పటికీ
పాలే తాగేవాళ్లకు నీతి వాక్యం తెలీదు, ఎందు
కంటే వాళ్లు ఇంకా పసిపిల్లలే.[j] **14** అయితే
గట్టి ఆహారం పరిణతిగల వాళ్ల కోసం. అలాంటి
వాళ్లు తమ వివేచనా సామర్థ్యాల్ని ఉపయోగిస్తూ
వాటికి శిక్షణ ఇచ్చుకున్నారు. దానివల్ల వాళ్లు
తప్పొప్పులను గుర్తించగలుగుతారు.

**6** మనం క్రీస్తు గురించిన ప్రాథమిక బోధలు
నేర్చుకునే స్థాయి దాటేశాం[k] కాబట్టి
ఇప్పుడు పరిణతి సాధించే దిశగా ముందుకు
సాగిపోదాం.[l] వేసిన పునాదినే మళ్లీ వేయకుండా
ఉందాం; అంటే, పనికిరాని పనుల* విషయంలో
పశ్చాత్తాపం, దేవుని మీద విశ్వాసం, **2** వివిధ
రకాల బాప్తిస్మాల గురించిన బోధ, తలమీద
చేతులుంచడం,[a] మృతుల పునరుత్థానం,[b] శాశ్వ
తమైన తీర్పు వంటివాటిని మళ్లీ కొత్తగా నేర్చుకో
కుండా ఉందాం. **3** దేవుడు అనుమతిస్తే మనం
అలా పరిణతి సాధిస్తూ ఉంటాం.

**4** ఎవరైతే ఒకసారి సత్యమనే వెలుగును
పొందీ,[c] పరలోక సంబంధమైన ఉచిత బహు
మతిని రుచిచూసి, పవిత్రశక్తిని పొంది,
**5** శ్రేష్ఠమైన దేవుని వాక్యాన్ని, రానున్న
వ్యవస్థకు* సంబంధించిన ఆశీర్వాదాల్ని# రుచి
చూసి కూడా **6** విశ్వాసం నుండి పడిపో
యారో,[d] వాళ్లను మళ్లీ పశ్చాత్తాపపడేలా
చేయడం అసాధ్యం. ఎందుకంటే వాళ్లు దేవుని
కుమారుణ్ణి మళ్లీ మేకులతో కొయ్యకు దిగ
గొట్టి, ఆయన్ని నలుగురిలో అవమానానికి గురి
చేస్తున్నారు.[e] **7** తరచూ పడే వర్షాలు నేలకు
దేవుడు ఇచ్చే వరం. నేల ఆ వర్షపు నీళ్లను పీల్చు
కుని, అది ఎవరి కోసం సాగుచేయబడుతుందో
వాళ్లకు మంచి పంటనిస్తుంది. **8** కానీ అది
ముళ్ల చెట్లను, పిచ్చి మొక్కల్ని మొలిపిస్తే తిరస్క
రించబడుతుంది, త్వరలోనే శపించబడుతుంది,
చివరికి కాల్చేయబడుతుంది.

**9** ప్రియ సహోదరులారా, మేము ఇలా
మాట్లాడుతున్నా సరే, మీరు వాళ్లకన్నా మెరు
గైన స్థానంలో ఉన్నారని, రక్షణకు నడిపించే
పనులు చేస్తున్నారని మాకు నమ్మకం ఉంది.
**10** మీరు పవిత్రులకు సేవచేశారు, ఇంకా సేవ
చేస్తున్నారు; ఈ విధంగా మీరు చేసే పనిని,
తన పేరు విషయంలో మీరు చూపించే
ప్రేమను[f] దేవుడు మర్చిపోడు, ఎందుకంటే
ఆయన అన్యాయస్థుడు కాడు. **11** మీ నిరీ
క్షణ[g] అంతం వరకు దృఢంగా ఉండేలా, మీలో
ప్రతీ ఒక్కరు ఇలాగే కష్టపడి పనిచేస్తూ ఉండా
లని మా కోరిక.[h] **12** అప్పుడు మీరు బద్ధ
కస్తుల్లా తయారవ్వకుండా[i] విశ్వాసం ద్వారా,
ఓర్పు ద్వారా వాగ్దానాలకు వారసులైనవాళ్లను
అనుసరించగలుగుతారు.

---

**5:9** *అక్ష., “పరిపూర్ణుడిగా చేయబడ్డాక.” **5:11** *అంటే, క్రీస్తు. **5:12** *అక్ష., “కాలాన్ని బట్టి చూస్తే.”

**6:1** *లేదా “నిర్జీవ క్రియల.” **6:5** *లేదా “యుగానికి.” పదకోశం చూడండి. #అక్ష., “శక్తుల్ని.”

**5వ అధ్యా.**
a యోహా 8:54
b కీర్త 2:7; అపొ 13:33
c కీర్త 110:4
d లూకా 22:44; యోహా 12:27
e మత్త 26:39; ఫిలి 2:8
f హెబ్రీ 7:28
g యోహా 3:16
h కీర్త 110:4
i హెబ్రీ 6:1
j ఎఫె 4:14

**6వ అధ్యా.**
k హెబ్రీ 5:12
l 1కొ 14:20; ఎఫె 4:13; హెబ్రీ 5:14

**2వ వరుస**
a అపొ 8:17
b మత్త 22:31; యోహా 5:28, 29; యోహా 11:25
c ఎఫె 1:18; హెబ్రీ 10:26
d 1యో 2:19
e హెబ్రీ 10:29
f హెబ్రీ 10:32, 33
g 1పే 1:3, 4
h హెబ్రీ 3:14
i రోమా 12:11; ప్రక 2:4

13 దేవుడు అబ్రాహాముకు వాగ్దానం చేసి
నప్పుడు, తాను ఒట్టేయడానికి తనకన్నా గొప్ప
వాళ్లెవరూ లేనందువల్ల తనమీదే ఒట్టు పెట్టు
కొని,[a] 14 ఇలా అన్నాడు: “నేను నిన్ను
ఖచ్చితంగా దీవిస్తాను, నీ సంతానం* ఖచ్చితంగా
ఎక్కువయ్యేలా చేస్తాను.”[b] 15 అబ్రాహాము
ఓర్పు చూపించిన తర్వాత ఆ వాగ్దానం పొందాడు.
16 మనుషులు తమకన్నా గొప్పవాళ్ల మీద
ఒట్టేస్తారు. వాళ్ల ఒట్టు ప్రతీ వివాదాన్ని పరిష్క
రిస్తుంది. ఎందుకంటే అది చట్టబద్ధమైన హామీగా
పనిచేస్తుంది.[c] 17 అదేవిధంగా, దేవుడు తన
సంకల్పం* మారదనే విషయాన్ని వాగ్దానానికి
వారసులైనవాళ్లకు[d] మరింత స్పష్టంగా చూపిం
చాలని నిర్ణయించుకున్నప్పుడు, ఆయన ఒట్టేసి
హామీ ఇచ్చాడు. 18 దేవుడు చేసిన ఈ రెండు
పనులు* ఎప్పటికీ మారవు, ఆయన అబద్ధమా
డడం అసాధ్యం;[e] తన ఆశ్రయంలోకి పరు
గెత్తిన మనం మన ముందున్న నిరీక్షణను
స్థిరంగా ఉంచుకునేలా అవి మనల్ని బల
పర్చాలని ఆయన అలా చేశాడు. 19 నిశ్చయ
మైన, స్థిరమైన ఈ నిరీక్షణ[f] మన ప్రాణాలకు
లంగరులా ఉంది. అది మనల్ని తెర* అవత
లికి తీసుకెళ్తుంది.[g] 20 మన తరఫున మన
కన్నా ముందు యేసు అక్కడికి వెళ్లాడు,[h] ఆయన
మెల్కీసెదెకు లాంటి ప్రధానయాజకునిలా నిరం
తరం సేవ చేస్తాడు.[i]

**7** షాలేము రాజూ సర్వోన్నత దేవుని యాజ
కుడూ అయిన ఈ మెల్కీసెదెకు, రాజుల్ని
చంపి తిరిగొస్తున్న అబ్రాహామును కలిసి అతన్ని
దీవించాడు.[j] 2 అప్పుడు అబ్రాహాము తన దగ్గ
రున్న ప్రతీదానిలో పదోవంతును* అతనికి
ఇచ్చాడు. అతని పేరును అనువదిస్తే, “నీతికి
రాజు” అనే అర్థం వస్తుంది. అంతేకాదు అతను
షాలేముకు రాజు, అంటే “శాంతికి రాజు.”
3 అతని తల్లిదండ్రులెవరో తెలీదు, అతని వంశా
వళి తెలీదు; అతను ఎప్పుడు పుట్టాడో, ఎప్పుడు
చనిపోయాడో తెలీదు. కానీ అతను దేవుని
కుమారుడికి సాదృశ్యంగా చేయబడ్డాడు కాబట్టి
ఎప్పటికీ యాజకునిగా ఉంటాడు.[a]
4 మన కుటుంబ పెద్ద* అబ్రాహాము, దోపుడు
సొమ్ములో శ్రేష్ఠమైనవాటి నుండి పదోవం
తును మెల్కీసెదెకుకు ఇచ్చాడంటే,[b] ఈ మెల్కీ
సెదెకు ఎంత గొప్పవాడో ఆలోచించండి.
5 నిజమే, ధర్మశాస్త్రం ప్రకారం, యాజకులుగా
నియమితులయ్యే లేవి కుమారులు[c] ప్రజల
దగ్గర, అంటే తమ సహోదరుల దగ్గర పదో
వంతు సేకరించాలని ఆజ్ఞాపించబడ్డారు.[d] ఆ
సహోదరులు కూడా అబ్రాహాము సంతానమే
అయినా, లేవీయులు వాళ్ల దగ్గర పదోవంతు
సేకరించాలి. 6 అయితే, లేవి వంశస్థుడుకాని
మెల్కీసెదెకు అబ్రాహాము దగ్గర పదోవంతు తీసు
కొని, వాగ్దానాలు పొందిన అబ్రాహామును దీవిం
చాడు.[e] 7 దీవెనలు అందుకునే వ్యక్తి కన్నా
దీవించే వ్యక్తే గొప్పవాడన్న విషయాన్ని
ఎవరూ కాదనలేరు. 8 పదోవంతు తీసుకునే
లేవీయుల విషయానికొస్తే, వాళ్లకు చావు
ఉంది; కానీ పదోవంతు తీసుకున్న ఆ ఇంకో
వ్యక్తి విషయానికొస్తే, అతను బ్రతికే ఉన్నా
డని లేఖనాలు సాక్ష్యమిస్తున్నాయి. 9 ఒకవి
ధంగా చెప్పాలంటే, పదోవంతు తీసుకునే లేవి
కూడా అబ్రాహాము ద్వారా అతనికి పదోవంతు
చెల్లించాడు. 10 ఎలాగంటే, లేవి పూర్వీకుడైన
అబ్రాహామును మెల్కీసెదెకు కలిసే సమయా
నికి[f] లేవి ఇంకా అబ్రాహాములోనే* ఉన్నాడు.
11 లేవీయుల యాజకత్వంతోనే (ఎందుకంటే
ఈ ఏర్పాటు, దేవుడు ప్రజలకు ఇచ్చిన ధర్మ
శాస్త్రంలో ఒక అంశం) మనం పరిపూర్ణులమై
పోతే,[g] మెల్కీసెదెకు లాంటి ఇంకో యాజకుడు[h]
మనకు అవసరమా? అహరోను లాంటి యాజ
కుడు సరిపోడా? 12 అయితే, యాజకత్వం
మార్చబడుతోంది కాబట్టి, ధర్మశాస్త్రం కూడా
మార్చబడాలి.[i] 13 ఎందుకంటే, మనం ఎవరి
గురించైతే మాట్లాడుకుంటున్నామో ఆ వ్యక్తి వేరే
గోత్రానికి చెందినవాడు, ఆ గోత్రంలోని వాళ్లలో
ఎవ్వరూ ఎప్పుడూ బలిపీఠం దగ్గర సేవ

6:14 *అక్ష., “నిన్ను.” 6:17 *లేదా “ఆలోచన.”
6:18 *అంటే, దేవుడు చేసిన వాగ్దానం, ఆయన వేసిన ఒట్టు. 6:19 *ఇది గుడారంలో పవిత్ర స్థలాన్ని, అతి పవిత్ర స్థలాన్ని వేరుచేసే తెరను సూచిస్తోంది.
7:2 *లేదా “దశమభాగాన్ని.”

7:4 *లేదా “మూలపురుషుడు.” 7:10 *అక్ష., “అబ్రాహాము గర్భవాసంలోనే.”

**6వ అధ్యా.**
a ఆది 22:16
b ఆది 22:17
c ఆది 31:53
d గల 3:29
e సం 23:19; తీతు 1:2
f 1పే 1:3, 4
g లేవీ 16:2, 12; హెబ్రీ 9:7; హెబ్రీ 10:19, 20
h హెబ్రీ 4:14
i కీర్త 110:4; హెబ్రీ 5:6

**7వ అధ్యా.**
j ఆది 14:17-20

**2వ వరుస**
a కీర్త 110:4
b ఆది 14:20
c నిర్గ 40:12, 15
d సం 18:21, 26; ద్వితీ 14:28
e ఆది 12:7; ఆది 14:18-20; ఆది 17:6
f ఆది 14:18
g రోమా 3:20; హెబ్రీ 9:9; హెబ్రీ 10:1
h కీర్త 110:4
i 1కొ 9:21; గల 6:2; కొలొ 2:13, 14

చేయలేదు.[a] **14** మన ప్రభువు యూదా గోత్రం
నుండి వచ్చాడని మనకు స్పష్టంగా తెలుసు,[b]
ఆ గోత్రం నుండి యాజకులు రావడం గురించి
మోషే ఏమీ చెప్పలేదు.

**15** మెల్కీసెదెకు లాంటి ఇంకో యాజకుడు[c]
వచ్చాడు కాబట్టి ఆ విషయం మరింత స్పష్ట
మైంది. **16** ఆయన, ధర్మశాస్త్రం ప్రకారం
ఫలానా గోత్రం నుండి రావడం వల్ల కాదుగానీ,
నాశనం అవ్వని జీవాన్ని ఇచ్చే శక్తి[d] వల్ల యాజ
కుడయ్యాడు. **17** ఎందుకంటే ఆయన గురించి
లేఖనంలో ఇలా ఉంది: "నువ్వు మెల్కీసెదెకు
లాంటి యాజకుడివి, నువ్వు ఎప్పటికీ యాజకు
డిగా ఉంటావు."[e]

**18** కాబట్టి, మనకు సహాయం చేయలేని బల
హీనమైన ధర్మశాస్త్రాన్ని* దేవుడు రద్దుచేశాడు.[f]
**19** ఎందుకంటే, ధర్మశాస్త్రం దేన్నీ పరిపూర్ణం
చేయలేకపోయింది,[g] కానీ దేవుడు పరిచయం
చేసిన మెరుగైన నిరీక్షణ[h] ఆ పని చేసింది. దాని
వల్లే మనం దేవుణ్ణి సమీపించగలుగుతున్నాం.[i]
**20** అంతేకాదు, దేవుడు దాన్ని ఒట్టేయకుండా
చెప్పలేదు కాబట్టి **21** (నిజానికి, దేవుడు ఒట్టు
వేయకుండానే యాజకులైనవాళ్లు ఉన్నారు, కానీ
ఈయన మాత్రం దేవుడు వేసిన ఒట్టు ద్వారా
యాజకుడు అయ్యాడు. ఎందుకంటే, ఈయన
గురించి దేవుడు ఇలా అన్నాడు: " 'నువ్వు ఎప్ప
టికీ యాజకుడిగా ఉంటావు' అని యెహోవా*
ప్రమాణం చేశాడు, ఆయన తన మనసు మార్చు
కోడు"#),[j] **22** ఈ విధంగా యేసు మెరుగైన
ఒప్పందానికి* హామీ అయ్యాడు.[k] **23** అంతే
కాదు, మరణం కారణంగా ఆ యాజకులు
సేవలో కొనసాగలేకపోయేవాళ్లు, అందుకే ఒకరి
తర్వాత ఒకరు అలా చాలామంది ఆ స్థానంలో
సేవ చేయాల్సి వచ్చింది.[l] **24** కానీ ఈ యాజ
కుడు ఎప్పటికీ బ్రతికే ఉంటాడు[m] కాబట్టి
ఆయన స్థానంలో ఇంకొకరు సేవ చేయాల్సిన
అవసరం రాదు. **25** కాబట్టి తన ద్వారా
దేవుని దగ్గరికి వచ్చేవాళ్లను ఆయన పూర్తిస్థా
యిలో రక్షించగలడు, ఎందుకంటే వాళ్ల తర
ఫున వేడుకోవడానికి ఆయన ఎప్పటికీ బ్రతికే
ఉంటాడు.[a]

**26** విశ్వసనీయుడు, నిర్దోషి, కళంకం లేని
వాడు,[b] పాపులకు భిన్నంగా ఉన్నవాడు, ఆకాశం
కన్నా ఎత్తుగా హెచ్చించబడినవాడు[c] అయిన
ఇలాంటి ప్రధానయాజకుడు మనకు అవస
రమే. **27** ఆ ప్రధానయాజకుల్లా ఆయన ప్రతీ
రోజు బలులు అర్పించాల్సిన అవసరం లేదు,[d]
వాళ్లలా ముందు తన పాపాల కోసం, తర్వాత
ప్రజల పాపాల కోసం బలులు అర్పించాల్సిన
అవసరం లేదు.[e] ఎందుకంటే, ఆయన తనను
తాను బలిగా అర్పించుకున్నప్పుడు, అన్నికాలా
లకు సరిపోయేలా ఒక్కసారే ఆ పని చేశాడు.[f]
**28** ధర్మశాస్త్రం బలహీనతలున్న మనుషుల్ని
ప్రధానయాజకులుగా నియమిస్తుంది;[g] కానీ
దాని తర్వాత దేవుడు ఒట్టేసి చేసిన ప్రమాణం,[h]
శాశ్వతకాలం కోసం పరిపూర్ణుడిగా చేయబడిన[i]
కుమారుణ్ణి నియమించింది.

**8** మేము చెప్తున్నవాటి ముఖ్యాంశం ఇదే:
మనకు ఇలాంటి ప్రధానయాజకుడు
ఉన్నాడు,[j] ఆయన పరలోకంలో మహాదేవుని
సింహాసనానికి కుడిపక్కన కూర్చున్నాడు.[k]
**2** మనుషులు కాకుండా యెహోవాయే* స్థాపిం
చిన నిజమైన గుడారంలోని అతి పవిత్ర స్థలా
నికి[l] ఆయన పరిచారకుడు.# **3** ప్రతీ ప్రధాన
యాజకుడు కానుకలు, బలులు అర్పించడానికి
నియమించబడతాడు; అలాగే, ఈయన దగ్గర
కూడా అర్పించడానికి ఏదో ఒకటి ఉండాలి.[m]
**4** ఆయన భూమ్మీద ఉంటే యాజకునిగా
ఉండడు,[n] ఎందుకంటే ధర్మశాస్త్రం ప్రకారం కాను
కలు అర్పించే యాజకులు ఇప్పటికే ఉన్నారు.
**5** వాళ్లు చేసే పవిత్రసేవ పరలోక సంబంధ
మైన విషయాలకు ప్రతిబింబంగా, నీడగా ఉంది;[o]
ఎందుకంటే, గుడారాన్ని నిర్మించే ముందు దేవుడు
మోషేకు ఈ ఆజ్ఞ ఇచ్చాడు: "పర్వతం మీద నీకు
చూపించిన నమూనా ప్రకారమే అన్నీ తయా
రుచేసేలా చూసుకో."[p] **6** అయితే యేసు
మరింత శ్రేష్ఠమైన పరిచర్యను* పొందాడు,
ఎందుకంటే ఆయన మెరుగైన ఒప్పందానికి మధ్య

**7:18** *లేదా "ముందటి ఆజ్ఞను." **7:21; 8:2** *అనుబంధం A5 చూడండి. **7:21** #లేదా "విచార పడడు." **7:22** *లేదా "నిబంధనకు."

**8:2** #లేదా "ప్రజా సేవకుడు." **8:6** *లేదా "ప్రజా సేవను."

**7వ అధ్యా.**
*a* సం 18:6, 7
*b* ఆది 49:10; లూకా 3:23, 33
*c* హెబ్రీ 3:1
*d* రోమా 6:9; 1తి 6:16
*e* కీర్త 110:4
*f* రోమా 8:3
*g* అపొ 13:38, 39; గల 2:15, 16
*h* 1పే 1:3, 4
*i* యోహా 14:6; హెబ్రీ 4:16
*j* కీర్త 110:4
*k* యిర్మీ 31:31; మత్త 26:27, 28; 1కొ 11:25; హెబ్రీ 8:6; హెబ్రీ 9:15
*l* 1దిన 6:4
*m* లూకా 1:33

**2వ వరుస**
*a* రోమా 8:34; హెబ్రీ 9:24; 1యో 2:1
*b* యెష 53:9
*c* ఎఫె 1:20, 21; 1పే 3:22
*d* సం 28:3
*e* లేవీ 9:8, 15
*f* రోమా 6:10; హెబ్రీ 9:28; హెబ్రీ 10:14
*g* లేవీ 16:11
*h* కీర్త 2:7; కీర్త 110:4
*i* హెబ్రీ 2:10

**8వ అధ్యా.**
*j* హెబ్రీ 7:26
*k* కీర్త 110:1
*l* హెబ్రీ 9:8, 24
*m* ఎఫె 5:2
*n* హెబ్రీ 7:14
*o* కొలొ 2:16, 17; హెబ్రీ 9:9, 24
*p* నిర్గ 25:9, 40; సం 8:4

వర్తిగా ఉన్నాడు.[a] ఈ ఒప్పందం మెరుగైన వాగ్దా
నాల మీద చట్టబద్ధంగా స్థాపించబడింది.[b]

**7** మొదటి ఒప్పందంలో లోపం లేకపో
యుంటే, రెండో ఒప్పందం అవసరమయ్యేది
కాదు.[c] **8** దేవుడు ఈ మాట అన్నప్పుడు
ప్రజల్లో ఉన్న లోపం గురించి ప్రస్తావించాడు:
“‘ఇదిగో! నేను ఇశ్రాయేలు ఇంటివాళ్లతో,
యూదా ఇంటివాళ్లతో ఒక కొత్త ఒప్పందం
చేసే రోజులు రాబోతున్నాయి’ అని యెహోవా*
అంటున్నాడు. **9** ‘అది, నేను వాళ్ల పూర్వీకుల
చెయ్యి పట్టుకొని ఐగుప్తు దేశం నుండి బయటికి
తీసుకొచ్చినప్పుడు[d] వాళ్లతో చేసిన ఒప్పందంలా
ఉండదు. వాళ్లు నా ఒప్పందానికి కట్టుబడి ఉండ
లేదు, అందుకే నేను వాళ్లను పట్టించుకోవడం
మానేశాను’ అని యెహోవా* అంటున్నాడు.

**10** “‘ఆ రోజుల తర్వాత ఇశ్రాయేలు ఇంటి
వాళ్లతో నేను చేసే ఒప్పందం ఇదే: నేను నా నియ
మాల్ని వాళ్ల మనసుల్లో పెడతాను, వాళ్ల హృద
యాల మీద వాటిని రాస్తాను.[e] నేను వాళ్లకు
దేవుణ్ణి అవుతాను, వాళ్లు నాకు ప్రజలౌతారు’
అని యెహోవా* అంటున్నాడు.[f]

**11** “‘ఇకమీదట వాళ్లలో ఎవ్వరూ,
“యెహోవాను* తెలుసుకో!” అంటూ తమ సాటి
పౌరునికి గానీ సహోదరునికి గానీ బోధిం
చరు. ఎందుకంటే, సామాన్యుల నుండి గొప్ప
వాళ్ల వరకు అందరూ నన్ను తెలుసుకుంటారు.
**12** నేను వాళ్లను కరుణించి, వాళ్లు చేసిన అవి
నీతి పనుల్ని క్షమిస్తాను, వాళ్ల పాపాల్ని ఇక
గుర్తుచేసుకోను’ అని ఆయన అంటున్నాడు.”[g]

**13** ఆయన “కొత్త ఒప్పందం” అనే మాట
ఉపయోగించడం ద్వారా, ముందటి ఒప్పందాన్ని
పాతదిగా చేశాడు.[h] పాతదైపోయి, కాలం చెల్లి
పోతున్నది త్వరలో అంతరించిపోతుంది.[i]

**9** ముందటి ఒప్పందం విషయానికొస్తే, పవిత్ర
సేవకు సంబంధించి దానికి కొన్ని నియ
మాలు, భూమ్మీద ఒక పవిత్ర స్థలం[j] ఉండేవి.
**2** గుడారం రెండు గదులుగా నిర్మించబడింది.
మొదటి గదిలో దీపస్తంభం,[k] బల్ల, సముఖపు
రొట్టెలు*[l] ఉండేవి. ఆ గదికి “పవిత్ర స్థలం”
అని పేరు.[a] **3** అయితే, రెండో తెర*[b] అవతల
ఉన్న గదికి “అతి పవిత్ర స్థలం” అని పేరు.[c]
**4** అందులో బంగారు ధూపపాత్ర,[d] అన్నివైపులా
బంగారు రేకు తొడిగిన[e] ఒప్పంద మందసం*[f]
ఉండేవి. ఈ ఒప్పంద మందసంలో మన్నా ఉన్న
బంగారు పాత్ర,[g] చిగురించిన అహరోను కర్ర,[h]
ఒప్పందపు రాతి పలకలు[i] ఉండేవి. **5** ఆ
మందసం పైన మహిమగల కెరూబులు ఉండేవి,
అవి ప్రాయశ్చిత్త మూతను* కప్పేవి.[j] అయితే,
ఈ విషయాల గురించి వివరంగా మాట్లాడడానికి
ఇది సమయం కాదు.

**6** అలా అన్నిటి నిర్మాణం పూర్తయ్యాక, యాజ
కులు పవిత్రసేవకు సంబంధించిన పనులు చేయ
డానికి ప్రతీరోజు గుడారంలోని మొదటి గది
లోకి వెళ్లేవాళ్లు;[k] **7** అయితే సంవత్సరానికి
ఒకసారి ప్రధానయాజకుడు ఒక్కడే రెండో గది
లోకి వెళ్లేవాడు,[l] కానీ రక్తం లేకుండా కాదు.[m] ఆ
రక్తాన్ని అతను తన కోసం,[n] ప్రజలు తెలియక
చేసిన పాపాల కోసం[o] అర్పించేవాడు. **8** ఈ
విధంగా, మొదటి గుడారం* ఉన్నంతకాలం అతి
పవిత్ర స్థలంలోకి# వెళ్లే మార్గం తెరవబడలేదని△
పవిత్రశక్తి స్పష్టం చేస్తోంది.[p] **9** ఈ గుడారం
ప్రస్తుత కాలానికి ఒక ఉదాహరణగా* ఉంది;[q] ఈ
ఏర్పాటు ప్రకారమే కానుకలు, బలులు అర్పించ
బడుతున్నాయి.[r] కానీ అవి పవిత్రసేవ చేసే
వ్యక్తి మనస్సాక్షిని పరిపూర్ణం చేయలేవు.[s]
**10** అవి కేవలం ఆహారపానీయాలకు, ఆచార
బద్ధమైన రకరకాల శుద్ధీకరణలకు*[t] సంబం
ధించినవి మాత్రమే. అవి శరీరానికి సంబంధిం
చిన నియమాలు,[u] అన్నిటినీ చక్కదిద్దే సమయం
వచ్చేంతవరకే అవి అమలులో ఉంటాయి.

**11** అయితే మనం ఇప్పటికే అనుభవిస్తున్న
ఆశీర్వాదాలకు ప్రధానయాజకునిగా క్రీస్తు వచ్చి
నప్పుడు ఆయన మరింత గొప్పది, మరింత

**8వ అధ్యా.**
a 1కొ 11:25; హెబ్రీ 9:15; హెబ్రీ 12:22, 24
b కీర్త 110:4; రోమా 8:17
c హెబ్రీ 7:11, 18
d నిర్గ 12:51
e రోమా 2:29
f 2కొ 6:16
g యిర్మీ 31:31-34
h రోమా 10:4; హెబ్రీ 7:12
i కొలొ 2:13, 14

**9వ అధ్యా.**
j నిర్గ 25:8
k సం 4:9
l నిర్గ 40:22-24

**2వ వరుస**
a నిర్గ 26:33
b నిర్గ 36:35
c నిర్గ 26:31, 33
d లేవీ 16:12; ప్రక 8:3
e నిర్గ 25:10, 11
f నిర్గ 40:21
g నిర్గ 16:33
h సం 17:10
i నిర్గ 32:15
j నిర్గ 25:18, 22; సం 7:89
k లేవీ 24:3, 4
l లేవీ 16:2
m నిర్గ 30:10; లేవీ 16:14
n లేవీ 16:6, 11
o లేవీ 16:15
p హెబ్రీ 10:19, 20
q కొలొ 2:16, 17; హెబ్రీ 8:5; హెబ్రీ 10:1
r లేవీ 23:37, 38
s గల 3:21; హెబ్రీ 7:11, 19
t నిర్గ 30:17-19
u సం 19:13

**8:8-11** *అనుబంధం A5 చూడండి. **9:2** *లేదా “సన్నిధి రొట్టెలు.”

**9:3** *ఇది గుడారంలో పవిత్ర స్థలాన్ని, అతి పవిత్ర స్థలాన్ని వేరుచేసే తెరను సూచిస్తోంది. **9:4** *లేదా “పెద్దపెట్టె.” **9:5** *లేదా “ప్రాయశ్చిత్త స్థలాన్ని.” **9:8** *ఇది భూమ్మీది గుడారాన్ని సూచిస్తోంది. #ఇది పరలోకంలోని పవిత్ర స్థలాన్ని సూచిస్తుండవచ్చు. △లేదా “వెల్లడి చేయబడలేదని.” **9:9** *లేదా “ఉపమానంగా.” **9:10** *అక్ష., “బాప్తిస్మాలకు.”

పరిపూర్ణమైనది అయిన గుడారంలో అడుగు
పెట్టాడు. అది చేతులతో చేసింది కాదు,
అంటే భూసంబంధమైన సృష్టికి చెందింది కాదు.
**12** ఆయన మేకల రక్తంతోనో, కోడెదూడల
రక్తంతోనో కాకుండా తన సొంత రక్తంతో అతి
పవిత్ర స్థలంలో అడుగుపెట్టాడు.[a] అలా ఆయన
అన్నికాలాలకు సరిపోయేలా ఒక్కసారే అందులో
అడుగుపెట్టి, మనకు శాశ్వతమైన విడుదలను*
తీసుకొచ్చాడు.[b] **13** మేకల రక్తం, ఎద్దుల
రక్తం,[c] దహించిన ఆవుదూడ బూడిదను మైల
పడినవాళ్ల మీద చల్లడం అనేవే శరీరాన్ని
శుద్ధీకరించి పవిత్రుల్ని చేస్తే,[d] **14** క్రీస్తు రక్తం
ఇంకెంత గొప్పగా శుద్ధి చేస్తుంది![e] ఎందుకంటే,
ఆయన శాశ్వతమైన పవిత్రశక్తి ద్వారా తనను
తాను ఏ కళంకం లేకుండా దేవునికి అర్పించు
కున్నాడు. కాబట్టి ఆయన రక్తం, మనం జీవంగల
దేవునికి పవిత్రసేవ చేసేలా[f] వ్యర్థమైన పనుల*
నుండి మన మనస్సాక్షిని ఎంతో గొప్పగా శుద్ధి
చేస్తుంది.[g]

**15** అందుకే, పిలవబడినవాళ్లు శాశ్వత దీవె
నలకు సంబంధించిన వాగ్దానాన్ని పొందాలని[h]
ఆయన ఒక కొత్త ఒప్పందానికి మధ్యవర్తి
అయ్యాడు.[i] ఇది ఆయన మరణం వల్లే సాధ్య
మైంది; దానివల్ల వాళ్లు పాత ఒప్పందం కింద
చేసిన పాపాల నుండి విమోచన క్రయధనం*[j]
ద్వారా విడుదల పొందారు. **16** ఎందుకంటే,
ఒక ఒప్పందం జరిగినప్పుడు, ఒప్పందం చేసిన
మనిషి* చనిపోవాలి. **17** ఒప్పందం చేసిన
మనిషి చనిపోయాకే అది చెల్లుతుంది, ఎందు
కంటే ఒప్పందం చేసిన మనిషి బ్రతికున్నంత
కాలం అది అమల్లోకి రాదు. **18** అందుకే,
పాత ఒప్పందం కూడా రక్తం లేకుండా అమల్లోకి
రాలేదు. **19** ఎందుకంటే ధర్మశాస్త్రంలోని
ప్రతీ ఆజ్ఞను మోషే ప్రజలందరికీ చెప్పినప్పుడు
అతను కోడెదూడల రక్తాన్ని, మేకల రక్తాన్ని తీసు
కొని, నీళ్లు కలిపి, ఎర్రని ఉన్ని కట్టిన హిస్సోపు*
రెమ్మలతో ఆ గ్రంథపు చుట్ట మీద, ప్రజలం
దరి మీద దాన్ని చల్లుతూ **20** ఇలా అన్నాడు:
“ఈ రక్తం, మీరు కట్టుబడి ఉండాలని దేవుడు
మీతో చేసిన ఒప్పందాన్ని అమల్లోకి తెస్తుంది.”[a]
**21** అతను ఆ రక్తాన్ని గుడారం మీద,
పవిత్రసేవకు* వాడే పాత్రలన్నిటి మీద కూడా
చల్లాడు.[b] **22** అవును, ధర్మశాస్త్రం ప్రకారం
రక్తంతో దాదాపు అన్నీ శుద్ధి అవుతాయి,[c]
అంతేకాదు రక్తం చిందించబడకపోతే పాప
క్షమాపణే ఉండదు.[d]

**23** కాబట్టి, పరలోకంలోని వాటికి ప్రతి
బింబాలుగా ఉన్నవాటిని[e] జంతు బలుల ద్వారా
శుద్ధి చేయడం[f] అవసరమైంది. అయితే పరలోకం
లోని వాటిని శుద్ధి చేయడానికి ఇంకా మెరుగైన
బలులు అవసరం. **24** ఎందుకంటే, చేతులతో
చేయబడిన, అసలైనవాటికి ప్రతిబింబంగా ఉన్న[g]
అతి పవిత్ర స్థలంలో క్రీస్తు అడుగుపెట్టలేదు;[h]
కానీ ఇప్పుడు మన తరఫున దేవుని ముందు
కనబడడానికి పరలోకంలోనే అడుగుపెట్టాడు.[i]
**25** ప్రధానయాజకుడు తనదికాని రక్తంతో ప్రతీ
సంవత్సరం అతి పవిత్ర స్థలంలోకి వెళ్లినట్టు,[j]
తనను తాను చాలాసార్లు అర్పించుకోవడానికి
క్రీస్తు పరలోకానికి వెళ్లలేదు. **26** ఒకవేళ
అలా అర్పించుకోవాల్సి వస్తే, ప్రపంచం పుట్టింది*
మొదలుకొని ఆయన చాలాసార్లు వేదన అను
భవించాల్సి వచ్చేది. అయితే ఇప్పుడు, ఈ
వ్యవస్థల# ముగింపులో తనను తాను అర్పించు
కోవడం ద్వారా పాపాన్ని తీసేయడానికి ఆయన
ఒక్కసారే తనను తాను కనబర్చుకున్నాడు.△[k]
**27** ప్రతీ మనిషి ఒక్కసారే చనిపోతాడు, ఆ
తర్వాత తీర్పు ఉంటుంది. **28** అలాగే క్రీస్తు
కూడా అనేకుల పాపాల్ని భరించడానికి ఒక్క
సారే అర్పించబడ్డాడు;[l] అయితే ఆయన రెండో
సారి వచ్చేది పాపాన్ని తీసేయడానికి కాదుగానీ
తనకోసం పట్టుదలగా ఎదురుచూస్తున్నవాళ్లను
రక్షించడానికి.[m]

**10** ధర్మశాస్త్రం రాబోయే మంచివాటికి
నీడ మాత్రమే[n] కానీ అదే నిజమైన
రూపం కాదు. కాబట్టి, ప్రతీ సంవత్సరం అర్పించ

---

**9:12** *అక్ష., “విమోచనను.” **9:14** *లేదా “నిర్జీవ క్రియల.” **9:15, 19** *పదకోశం చూడండి. **9:16** *లేదా “ఒప్పందానికి మధ్యవర్తిగా ఉన్న మనిషి.”

**9:21** *లేదా “ప్రజాసేవకు.” **9:26** *అక్ష., “(విత్తనం) పడింది,” అంటే ఆదాముహవ్వలకు పిల్లలు పుట్టింది. #లేదా “యుగాల.” పదకోశం చూడండి. △లేదా “వెల్లడిచేసుకున్నాడు.”

**9వ అధ్యా.**

a హెబ్రీ 12:24; హెబ్రీ 13:20
b దాని 9:24; మత్త 20:28; 1తి 2:5, 6
c లేవీ 16:6, 15
d సం 19:9, 17, 19
e 1పే 1:18, 19
f రోమా 12:1
g 1యో 1:7
h రోమా 8:17
i లూకా 22:20; 1తి 2:5; హెబ్రీ 12:22, 24
j మత్త 20:28

**2వ వరుస**

a నిర్గ 24:6-8
b నిర్గ 29:12; లేవీ 8:15
c లేవీ 17:11
d లేవీ 9:7-9
e హెబ్రీ 8:5; హెబ్రీ 9:9
f లేవీ 16:19, 20
g కొలొ 2:16, 17
h హెబ్రీ 8:1, 2
i లేవీ 16:15; రోమా 8:34; హెబ్రీ 6:19, 20; హెబ్రీ 9:12
j లేవీ 16:2, 34
k దాని 9:24; హెబ్రీ 7:27; 1పే 3:18
l యెష 53:12; రోమా 6:10; 1పే 2:24
m 2తి 4:8; తీతు 2:13

**10వ అధ్యా.**

n కొలొ 2:16, 17; హెబ్రీ 8:5

బడే ఒకే రకమైన బలుల ద్వారా అది,* దేవుని
దగ్గరికి వచ్చేవాళ్లను ఎన్నడూ పరిపూర్ణుల్ని
చేయలేదు.[a] **2** ఒకవేళ అదే సాధ్యమైతే,
బలులు అర్పించడం ఆగిపోయి ఉండేది కదా?
ఎందుకంటే పవిత్రసేవ చేసేవాళ్లు ఒక్కసారి శుద్ధీ
కరించబడ్డాక, ఇక తమ పాపాల్ని బట్టి అపరాధ
భావాలతో నలిగిపోరు కదా? **3** బదులుగా, ఆ
బలులు ప్రతీ సంవత్సరం వాళ్ల పాపాల్ని గుర్తు
చేస్తాయి.[b] **4** ఎందుకంటే ఎద్దుల రక్తం,
మేకల రక్తం పాపాల్ని తీసేయడం అసాధ్యం.

**5** అందుకే క్రీస్తు ఈ లోకంలోకి వచ్చినప్పుడు
ఇలా అన్నాడు: "'బలిని, అర్పణను నువ్వు కోరు
కోలేదు, కానీ నాకు ఒక శరీరాన్ని ఏర్పాటు
చేశావు. **6** సంపూర్ణ దహనబలుల్ని, పాపపరి
హారార్థ బలుల్ని నువ్వు ఆమోదించలేదు.'[c]
**7** తర్వాత నేను ఇలా అన్నాను: 'దేవా, ఇదిగో
(గ్రంథపు చుట్టలో నా గురించి రాసివున్నట్టే)
నీ ఇష్టాన్ని నెరవేర్చడానికి నేను వచ్చాను.'"[d]
**8** ఆయన ముందుగా ఇలా అన్నాడు: "బలుల్ని,
అర్పణల్ని, సంపూర్ణ దహనబలుల్ని, పాపపరి
హారార్థ బలుల్ని నువ్వు కోరుకోలేదు, ఆమో
దించలేదు." అవన్నీ ధర్మశాస్త్రం ప్రకారం
అర్పించే బలులు. **9** ఆ తర్వాత ఆయన ఇలా
అన్నాడు: "ఇదిగో, నీ ఇష్టాన్ని నెరవేర్చ
డానికి నేను వచ్చాను."[e] రెండోదాన్ని స్థాపించ
డానికి ఆయన మొదటిదాన్ని రద్దు చేస్తున్నాడు.
**10** ఆ "ఇష్టం" ప్రకారమే,[f] అన్నికాలాలకు సరి
పోయేలా యేసుక్రీస్తు శరీరం ఒక్కసారే అర్పించ
బడడం వల్ల మనం పవిత్రపర్చబడ్డాం.[g]

**11** అంతేకాదు, ప్రతీ యాజకుడు రోజూ
పవిత్రసేవ* చేస్తూ,[h] ఒకే రకమైన బలులు
పదేపదే అర్పిస్తూ ఉంటాడు.[i] అయితే ఆ
బలులు ఎన్నడూ పాపాల్ని పూర్తిగా తీసేయ
లేవు.[j] **12** కానీ ఈయన, పాపాల నుండి విడి
పించడానికి అన్నికాలాలకు సరిపోయేలా ఒకే
ఒక్క బలిని అర్పించి, దేవుని కుడిపక్కన
కూర్చున్నాడు.[k] **13** అప్పటినుండి తన శత్రు
వులు తన పాదపీఠంగా చేయబడేవరకు ఆయన
ఎదురుచూస్తూ ఉన్నాడు.[l] **14** ఆయన ఒకే
ఒక్క బలిని అర్పించి, పవిత్రపర్చబడుతున్న
వాళ్లను శాశ్వతంగా పరిపూర్ణుల్ని చేశాడు.[a]
**15** అంతేకాదు, ఈ విషయంలో పవిత్రశక్తి
కూడా మనకు సాక్ష్యమిస్తోంది. ఎందుకంటే అది
ముందుగా ఇలా చెప్పింది: **16** "'ఆ రోజుల
తర్వాత వాళ్లతో నేను చేసే ఒప్పందం ఇదే: నేను
నా నియమాల్ని వాళ్ల హృదయాల్లో పెడతాను,
వాళ్ల మనసుల మీద వాటిని రాస్తాను' అని
యెహోవా* అంటున్నాడు."[b] **17** అది ఇంకా
ఇలా అంది: "వాళ్ల పాపాల్ని, అక్రమాల్ని
ఇక గుర్తుచేసుకోను."[c] **18** దేవుడు ఆ పాపా
లన్నిటినీ క్షమించినప్పుడు, ఇక వాటికోసం బలి
అర్పించాల్సిన అవసరం ఉండదు.

**19** కాబట్టి సహోదరులారా, యేసు రక్తం
వల్ల, అతి పవిత్ర స్థలంలోకి తీసుకెళ్లే మార్గంలో
అడుగుపెట్టడానికి[d] మనం అస్సలు భయపడం.
**20** అది జీవానికి నడిపించే ఒక కొత్త మార్గం.
తెర* గుండా వెళ్లడం ద్వారా ఆయన మన కోసం
ఆ మార్గాన్ని తెరిచాడు,#[e] ఆ తెర ఆయన శరీ
రమే. **21** అంతేకాదు, దేవుని ఇంటి[f] మీద
నియమించబడిన ఒక గొప్ప యాజకుడు మనకు
ఉన్నాడు కాబట్టి, **22** మనం నిండు హృదయా
లతో, పూర్తి విశ్వాసంతో దేవుని దగ్గరికి వెళ్దాం.
ఎందుకంటే, రక్తం చిలకరించబడడం వల్ల మన
హృదయాలు శుద్ధి అయ్యాయి, చెడ్డ మనస్సాక్షి
పోయింది;[g] అలాగే మన శరీరాలు స్వచ్ఛమైన
నీళ్లతో కడగబడ్డాయి.[h] **23** వాగ్దానం చేసిన
వ్యక్తి నమ్మకమైనవాడు కాబట్టి, మనం అటూ
ఇటూ ఊగిసలాడకుండా[i] మన నిరీక్షణ గురించి
పట్టుదలగా ప్రకటిద్దాం. **24** అంతేకాదు ప్రేమ
చూపించేలా, మంచిపనులు చేసేలా[j] పురికొల్పు
కోవడానికి మనం ఒకరి గురించి ఒకరం ఆలో
చిద్దాం.* **25** కూటాలు మానేయడం కొందరికి
అలవాటు, కానీ మనం అలా మానేయకుండా[k]
ఒకరినొకరం ప్రోత్సహించుకుంటూ ఉందాం,[l] ఆ
రోజు దగ్గరపడే కొద్దీ ఇంకా ఎక్కువగా ఇవన్నీ
చేద్దాం.[m]

**10వ అధ్యా.**
a హెబ్రీ 7:19; హెబ్రీ 9:9
b లేవీ 16:34
c కీర్త 40:6
d కీర్త 40:8
e కీర్త 40:6-8
f గల 1:4
g హెబ్రీ 13:12
h 1స 2:27, 28
i నిర్గ 29:38; సం 28:3
j హెబ్రీ 7:18; హెబ్రీ 10:1
k రోమా 8:34
l కీర్త 110:1; 1కొ 15:25

**2వ వరుస**
a హెబ్రీ 7:19
b యిర్మీ 31:33; హెబ్రీ 8:10
c యిర్మీ 31:34; హెబ్రీ 8:12
d హెబ్రీ 9:8, 24
e మత్త 27:51
f జెక 6:13; హెబ్రీ 3:6
g 1యో 1:7
h ఎఫె 5:25, 26
i 1కొ 15:58; కొలొ 1:23
j కొలొ 3:23; 1తి 6:18
k ద్వితీ 31:12; అపొ 2:42
l యెష 35:3; రోమా 1:11, 12
m రోమా 13:11; 2పే 3:11, 12

**10:1** *లేదా "మనుషులు" అయ్యుంటుంది. **10:11** *లేదా "ప్రజాసేవ."

**10:16** *అనుబంధం A5 చూడండి. **10:20** *ఇది గుడారంలో పవిత్ర స్థలాన్ని, అతి పవిత్ర స్థలాన్ని వేరు చేసే తెరను సూచిస్తోంది. #అక్ష., "ప్రారంభించాడు." **10:24** *లేదా "శ్రద్ధ తీసుకుందాం; పట్టించుకుందాం."

26 సత్యం గురించిన సరైన జ్ఞానం పొందిన
తర్వాత, మనం కావాలని పాపం చేస్తూ ఉంటే,[a]
మన పాపాల కోసం ఇక బలి అనేదే ఉండదు.[b]
27 బదులుగా, భయంకరమైన తీర్పు కోసం,
వ్యతిరేకుల్ని నాశనం చేయబోతున్న కోపాగ్ని[c]
కోసం ఎదురుచూడడం మాత్రమే ఉంటుంది.
28 మోషే ధర్మశాస్త్రాన్ని ఎవరైనా మీరితే,
ఇద్దరిముగ్గురి సాక్ష్యం ఆధారంగా వాళ్లను
ఏమాత్రం కనికరం చూపించకుండా చంపేవాళ్లు.[d]
29 అలాంటిది, దేవుని కుమారుణ్ణి కాళ్లతో
తొక్కినవానికి, తనను పవిత్రపర్చిన ఒప్పంద
రక్తాన్ని[e] విలువలేనిదన్నట్టు చూసినవానికి,
దేవుడు తన అపారదయను దేని ద్వారా వెల్లడి
చేస్తాడో ఆ పవిత్రశక్తికి ధిక్కార స్వభావంతో
కోపం తెప్పించినవానికి ఎంత గొప్ప శిక్ష పడు
తుందో ఆలోచించండి![f] 30 ఎందుకంటే, "పగ
తీర్చుకోవడం నా పని; నేనే ప్రతిఫలం ఇస్తాను"
అని చెప్పిన దేవుడు మనకు తెలుసు. అంతే
కాదు, "యెహోవా* తన ప్రజలకు తీర్పు#
తీరుస్తాడు" అని కూడా లేఖనాలు చెప్తున్నాయి.[g]
31 జీవంగల దేవుని చేతుల్లో పడడం భయంకర
మైన విషయం.

32 అయితే మీరు వెనుకటి రోజుల్ని, అంటే
మీరు సత్యం గురించిన జ్ఞానం పొందిన[h]
తర్వాతి రోజుల్ని గుర్తుచేసుకుంటూ ఉండండి.
అప్పట్లో మీరు ఎన్నో బాధలు సహిస్తూ
గట్టి పోరాటం చేశారు. 33 కొన్నిసార్లు మీరు
అందరిముందు* నిందలపాలయ్యారు, శ్రమలు
అనుభవించారు. ఇంకొన్నిసార్లు అలాంటి పరిస్థి
తుల్లో ఉన్నవాళ్లకు మీరు అండగా నిలబడ్డారు.
34 మీరు చెరసాలలో ఉన్నవాళ్ల మీద సాను
భూతి చూపించారు; మీ ఆస్తులు దోచుకోబ
డినా సంతోషంగానే ఉన్నారు.[i] ఎందుకంటే, ఇంకా
మెరుగైన ఆస్తి, కలకాలం నిలిచే ఆస్తి[j] మీ దగ్గర
ఉందని మీకు తెలుసు.

35 కాబట్టి మీ ధైర్యాన్ని వదులుకోకండి,
దానివల్ల గొప్ప ప్రతిఫలం వస్తుంది.[k] 36 మీరు
దేవుని ఇష్టాన్ని నెరవేర్చి, ఆయన వాగ్దానం చేసి

10:30 *అనుబంధం A5 చూడండి. #లేదా "న్యాయం." 10:33 *అక్ష., "రంగస్థలంలో నిలబెట్టినట్టు."

**10వ అధ్యా.**
a 2పే 2:21
b మత్త 12:32; హెబ్రీ 6:4-6; 1యో 5:16
c యెష 26:11
d ద్వితీ 17:6
e మత్త 26:27, 28; లూకా 22:20
f హెబ్రీ 6:4-6
g ద్వితీ 32:35, 36
h 2కొ 4:6; హెబ్రీ 6:4
i మత్త 5:12
j లూకా 16:9
k మత్త 10:32; 1కొ 15:58

**2వ వరుస**
a లూకా 21:19; యాకో 5:11
b యెష 26:20
c హబ 2:3; 2పే 3:9
d యోహా 3:16; రోమా 1:17
e హబ 2:4
f 2పే 2:20

**11వ అధ్యా.**
g హెబ్రీ 11:13
h ఆది 4:5
i ఆది 4:4
j ఆది 4:8, 10
k ఆది 5:22; యూదా 14
l ఆది 5:24

నదాన్ని పొందాలంటే మీకు సహనం అవ
సరం.[a] 37 "చాలా తక్కువ సమయం" మిగి
లివుంది,[b] "వస్తున్నవాడు తప్పక వస్తాడు,
ఆలస్యం చేయడు."[c] 38 "కానీ, నీతిమంతు
డైన నా సేవకుడు విశ్వాసం వల్ల జీవిస్తాడు,"[d]
"ఒకవేళ అతను వెనకడుగు వేస్తే, అతని విష
యంలో నేను సంతోషించను."[e] 39 మనం
వెనకడుగు వేసి నాశనమయ్యే ప్రజలం కాదు
గానీ[f] ప్రాణాలు కాపాడుకోవడానికి విశ్వాసం
చూపించే ప్రజలం.

**11** మనం ఎదురుచూసేవి తప్పక
జరుగుతాయని బలంగా నమ్మడమే
విశ్వాసం;[g] అంతేకాదు, మనం నమ్మేవి
కంటికి కనిపించకపోయినా అవి నిజంగా ఉన్నా
యనడానికి రుజువే* విశ్వాసం. 2 అలాంటి
విశ్వాసం ఉండడం వల్లే పూర్వకాలంలోని
కొందరు,* దేవుడు తమ విషయంలో సంతో
షిస్తున్నాడని సాక్ష్యం పొందారు.
3 విశ్వాసం వల్ల మనం, దేవుని మాటతో
ఈ విశ్వంలోనివన్నీ* ఒక క్రమపద్ధతిలో ఉంచ
బడ్డాయని, కంటికి కనిపించేవి కంటికి కనిపిం
చనివాటి నుండి ఉనికిలోకి వచ్చాయని
గ్రహిస్తున్నాం.
4 విశ్వాసం వల్ల హేబెలు, కయీను అర్పిం
చిన దానికన్నా శ్రేష్ఠమైన బలిని దేవునికి అర్పిం
చాడు.[h] ఆ విశ్వాసం ద్వారా అతను నీతిమం
తుడని సాక్ష్యం పొందాడు. ఎందుకంటే దేవుడు
అతని అర్పణల్ని ఆమోదించాడు.[i] హేబెలు చని
పోయినా, తన విశ్వాసం ద్వారా ఇంకా మాట్లాడు
తున్నాడు.[j]
5 విశ్వాసం వల్ల హనోకు,[k] మరణం రుచి
చూడకుండా తీసుకెళ్లబడ్డాడు. దేవుడు అతన్ని
తీసుకెళ్లాడు[l] కాబట్టి అతను ఎక్కడా కనిపించ
లేదు; అయితే అలా తీసుకెళ్లబడడానికి ముందు,
అతను దేవుణ్ణి సంతోషపెట్టాడని సాక్ష్యం
పొందాడు. 6 అంతేకాదు, విశ్వాసం లేకుండా
దేవుణ్ణి సంతోషపెట్టడం అసాధ్యం. దేవుని దగ్గ
రికి వచ్చేవాళ్లు ఆయన ఉన్నాడని, తనను

11:1 *లేదా "ఒప్పింపజేసే రుజువే." 11:2 *లేదా "మన పూర్వీకులు." 11:3 *అక్ష., "వ్యవస్థలు." లేదా "యుగాలు." పదకోశం చూడండి.

మనస్ఫూర్తిగా వెదికేవాళ్లకు ఆయన ప్రతిఫలం
ఇస్తాడని తప్పకుండా నమ్మాలి.[a]
7 విశ్వాసం వల్ల నోవహు,[b] అప్పటికింకా
చూడనివాటి గురించి దేవుడు హెచ్చరిక ఇచ్చి
నప్పుడు[c] దైవభయం చూపించాడు, తన కుటుం
బాన్ని కాపాడుకోవడానికి ఓడ నిర్మించాడు;[d] ఆ
విశ్వాసం ద్వారానే అతను ఈ లోకం నాశనానికి
తగినదని చూపించాడు;[e] అంతేకాదు, విశ్వాసం
వల్ల కలిగే నీతికి వారసుడయ్యాడు.
8 విశ్వాసం వల్ల అబ్రాహాము,[f] దేవుడు
తనను పిలిచినప్పుడు విధేయత చూపించి,
తాను స్వాస్థ్యంగా పొందబోయే చోటికి బయల్దే
రాడు; తాను ఎక్కడికి వెళ్తున్నాడో తెలియక
పోయినా బయల్దేరాడు.[g] 9 విశ్వాసం వల్ల
అతను వాగ్దాన దేశంలో పరదేశిగా జీవించాడు;[h]
తాను పొందిన వాగ్దానానికి వారసులైన ఇస్సాకు,
యాకోబులతో పాటు[i] డేరాల్లో నివసించాడు.[j]
10 ఎందుకంటే, అతను నిజమైన పునాదులు
గల నగరం కోసం ఎదురుచూశాడు; దాని రూప
కర్త, నిర్మాణకుడు దేవుడే.[k]
11 విశ్వాసం వల్ల శారా, వయసు అయి
పోయిన* తర్వాత కూడా గర్భవతి అవ్వ
డానికి శక్తిని పొందింది.[l] ఎందుకంటే వాగ్దానం
చేసిన వ్యక్తి నమ్మకమైనవాడని# ఆమె విశ్వసిం
చింది. 12 అందుకే, ఇక తండ్రి అయ్యే అవకా
శంలేని[m] ఒక్క మనిషి ద్వారా ఆకాశ నక్షత్రాలం
తమంది, సముద్రతీరాన ఉండే లెక్కలేని ఇసుక
రేణువులంతమంది[n] పిల్లలు పుట్టారు.[o]
13 వీళ్లందరూ దేవుని వాగ్దానాలు తమ
కాలంలో నెరవేరడం చూడకపోయినా,[p] చనిపో
యేంతవరకు విశ్వాసం చూపించారు; వాళ్లు
ఆ నెరవేర్పుల్ని దూరం నుండి చూశారు;[q]
వాటిని స్వాగతించారు; తాము నివసించిన
దేశంలో అపరిచితులమని, తాత్కాలిక నివాసుల
మని అందరిముందు ప్రకటించారు. 14 ఎందు
కంటే, అలా ప్రకటించేవాళ్లు సొంత స్థలం కోసం
మనస్ఫూర్తిగా ప్రయత్నిస్తున్నామని రుజువు
చేస్తున్నారు. 15 ఒకవేళ వాళ్లు తాము విడిచి
వచ్చిన స్థలాన్నే గుర్తుచేసుకుంటూ ఉండుంటే,[a]
వాళ్లకు తిరిగెళ్లిపోయే అవకాశం ఉండేది.
16 కానీ అలాంటివాళ్లు అంతకన్నా మెరుగైన
స్థలాన్ని, అంటే పరలోక సంబంధమైన స్థలాన్ని
పొందడానికి కృషి చేస్తున్నారు. కాబట్టి వాళ్ల
దేవుణ్ణని అనిపించుకోవడానికి దేవుడు సిగ్గుప
డడు.[b] వాళ్లకోసం ఆయన ఒక నగరాన్ని కూడా
సిద్ధం చేశాడు.[c]
17 అబ్రాహాము పరీక్షించబడినప్పుడు[d]
విశ్వాసం వల్ల ఇస్సాకును దాదాపు బలి ఇచ్చే
శాడు. దేవుని వాగ్దానాల్ని సంతోషంగా అందు
కున్న అబ్రాహాము తన ఒక్కగానొక్క కుమారుణ్ణి
అర్పించడానికి సిద్ధపడ్డాడు.[e] 18 అంతకు
ముందు దేవుడు అతనికి, “ఇస్సాకు ద్వారా
వచ్చేదే నీ సంతానం* అనబడుతుంది” అని
చెప్పాడు.[f] అయినాసరే, అతను ఇస్సాకును
బలి ఇవ్వడానికి సిద్ధపడ్డాడు. 19 ఎందుకంటే
దేవుడు ఇస్సాకును తిరిగి బ్రతికించగలడని
అబ్రాహాము నమ్మాడు. ఒకరకంగా, అతను తన
కుమారుణ్ణి మరణం నుండి తిరిగి పొందాడు.
ఇది భవిష్యత్తులో జరగబోయేదానికి ఉదాహర
ణగా ఉంది.[g]
20 విశ్వాసం వల్ల ఇస్సాకు కూడా, రాబో
యేవాటి విషయంలో యాకోబును, ఏశావును
దీవించాడు.[h]
21 విశ్వాసం వల్ల యాకోబు, తాను చని
పోయేముందు[i] యోసేపు ఇద్దరు కుమారుల్ని
దీవించాడు;[j] తన చేతికర్ర మీద ఆనుకొని
దేవుణ్ణి ఆరాధించాడు.[k]
22 విశ్వాసం వల్ల యోసేపు, తాను చనిపోయే
సమయం దగ్గరపడినప్పుడు, ఇశ్రాయేలీయులు
ఐగుప్తు నుండి వెళ్లిపోవడం గురించి మాట్లాడాడు,
అక్కడి నుండి తన ఎముకల్ని తీసుకెళ్లమని*
ఆజ్ఞ# ఇచ్చాడు.[l]
23 విశ్వాసం వల్ల మోషే తల్లిదండ్రులు, మోషే
పుట్టాక మూడు నెలల పాటు అతన్ని దాచి
పెట్టారు. ఎందుకంటే ఆ పసివాడు అందంగా
ఉండడం వాళ్లు చూశారు,[m] వాళ్లు రాజాజ్ఞకు

**11వ అధ్యా.**
a కీర్త 58:11 జెఫ 2:3 మత్త 5:12 మత్త 6:33
b ఆది 6:8, 9
c ఆది 6:13, 17
d ఆది 6:14
e ఆది 6:22 2పే 2:5
f రోమా 4:9, 11
g ఆది 12:1, 4
h ఆది 23:4
i ఆది 17:6 ఆది 26:3 ఆది 28:13
j ఆది 12:8
k హెబ్రీ 11:16
l ఆది 17:17 ఆది 21:2
m రోమా 4:19
n ఆది 22:17 1రా 4:20
o ఆది 21:5
p ఆది 47:9
q యోహా 8:56

**2వ వరుస**
a ఆది 11:31
b నిర్గ 3:6, 15
c హెబ్రీ 11:10 హెబ్రీ 12:22
d ఆది 22:1, 2
e ఆది 22:9, 10 యోహా 3:16
f ఆది 21:12
g 1కొ 10:11
h ఆది 27:27-29 ఆది 27:38-40
i ఆది 47:29
j ఆది 48:15, 16, 20
k ఆది 47:31
l ఆది 50:24, 25 నిర్గ 13:19
m అపొ 7:20

**11:11** *లేదా “పిల్లల్ని కనే వయసు దాటిపోయిన.” #లేదా “నమ్మదగినవాడని.”

**11:18** *అక్ష., “విత్తనం.” **11:22** *లేదా “తనను సమాధి చేయడం గురించి.” #లేదా “ఆదేశాలు.”

భయపడలేదు.[a] **24** విశ్వాసం వల్ల మోషే,
తాను పెద్దవాడైనప్పుడు ఫరో కూతురి కుమా
రుణ్ణని అనిపించుకోవడానికి ఇష్టపడలేదు.
**25** పాపం వల్ల వచ్చే తాత్కాలిక సుఖాల్ని
కాకుండా, దేవుని ప్రజలతో కలిసి హింసలు
అనుభవించడాన్ని అతను ఎంచుకున్నాడు.
**26** ఎందుకంటే అతను ఐగుప్తు సిరిసంపదల
కన్నా అభిషిక్తునిగా* ఎదుర్కొనే అవమానాలే
గొప్ప ఆస్తి అనుకున్నాడు; బహుమతిని పొందా
లని ఆత్రంగా ఎదురుచూశాడు. **27** విశ్వాసం
వల్ల అతను, రాజాగ్రహానికి భయపడకుండా[b]
ఐగుప్తును వదిలి వెళ్లిపోయాడు.[c] ఎందుకంటే
అతను అదృశ్యుడైన దేవుణ్ణి చూస్తున్నట్టు
స్థిరంగా ముందుకుసాగాడు. **28** విశ్వాసం వల్ల
అతను పస్కాను ఆచరించాడు, గుమ్మాలకు రక్తం
పూశాడు. సంహారకుడు దేవుని ప్రజల మొదటి
సంతానానికి హాని తలపెట్టకూడదని* అతను
అలా చేశాడు.[d]

**29** విశ్వాసం వల్ల దేవుని ప్రజలు, ఆరిన
నేల మీద నడిచినట్టు ఎర్రసముద్రం గుండా
వెళ్లారు. అయితే ఐగుప్తీయులు అలా వెళ్లడానికి
ప్రయత్నించినప్పుడు సముద్రం వాళ్లను ముంచే
సింది.[e]

**30** విశ్వాసం వల్ల ఇశ్రాయేలీయులు, ఏడు
రోజులు యెరికో ప్రాకారాల చుట్టూ తిరిగిన
తర్వాత అవి కూలిపోయాయి.[f] **31** విశ్వాసం
వల్ల రాహాబు అనే వేశ్య, అవిధేయులతో పాటు
నాశనం కాలేదు. ఎందుకంటే ఆమె గూఢ
చారుల్ని స్నేహపూర్వకంగా ఇంట్లోకి ఆహ్వా
నించింది.[g]

**32** ఇంకా ఎంతమంది గురించని చెప్పను?
గిద్యోను,[h] బారాకు,[i] సమ్సోను,[j] యెఫ్తా,[k]
దావీదు,[l] అలాగే సమూయేలు,[m] మరితర
ప్రవక్తల గురించి చెప్పుకుంటూపోతే సమయం
చాలదు. **33** విశ్వాసం ద్వారా వాళ్లు రాజ్యాల్ని
ఓడించారు,[n] నీతిని స్థాపించారు, వాగ్దానాల్ని
పొందారు,[o] సింహాల నోళ్లను మూశారు.[p]
**34** అగ్ని ప్రభావాన్ని చల్లార్చారు,[q] కత్తివాతను
తప్పించుకున్నారు,[r] బలహీన స్థితి నుండి బలవం
తులుగా చేయబడ్డారు,[a] యుద్ధంలో పరాక్రమం
చూపించారు,[b] దండెత్తి వచ్చిన సైన్యాల్ని తరి
మికొట్టారు.[c] **35** స్త్రీలు, మరణించిన తమ
వాళ్లను పునరుత్థానం ద్వారా తిరిగి పొందారు.[d]
ఇతరులేమో హింసించబడినా, ఏదో విధంగా
విడుదల పొందాలని విశ్వాసాన్ని వదులుకో
లేదు; ఎందుకంటే వాళ్లు మెరుగైన పునరుత్థానం
కోసం ఎదురుచూశారు. **36** అవును, మరిత
రులు ఎగతాళికి గురయ్యారు, కొరడా దెబ్బలు
తిన్నారు. వాళ్ల పరీక్షలు అంతటితో ఆగిపోలేదు.
వాళ్లు బంధించబడ్డారు,[e] చెరసాల పాలయ్యారు.[f]
**37** వాళ్లు రాళ్లతో కొట్టబడ్డారు;[g] పరీక్షించ
బడ్డారు; రంపాలతో రెండుగా కోయబడ్డారు;
కత్తితో క్రూరంగా చంపబడ్డారు;[h] గొర్రె చర్మాలు,
మేక చర్మాలు వేసుకొని తిరిగారు;[i] చాలీచాలని
పరిస్థితుల్లో జీవించారు, శ్రమలు ఎదుర్కొన్నారు,[j]
ప్రజలు తమతో చెడుగా వ్యవహరించినప్పుడు
సహించారు.[k] **38** వాళ్లకు ఈ లోకం తగినది
కాదు. వాళ్లు ఎడారుల్లో, కొండల్లో తిరిగారు;
గుహల్లో,[l] గోతుల్లో తలదాచుకున్నారు.

**39** వీళ్లందరూ తమ విశ్వాసాన్ని బట్టి మంచి
సాక్ష్యం పొందినా, దేవుని వాగ్దానం నెరవేరడం
వాళ్లు చూడలేదు. **40** ఎందుకంటే, మనం
లేకుండా వాళ్లు పరిపూర్ణులు కాకూడదని దేవుడు
మనకు మెరుగైనదాన్ని ఇవ్వాలనుకున్నాడు.[m]

**12** ఇంతపెద్ద సాక్షుల సమూహం
మేఘంలా మన చుట్టూ ఆవరించి
ఉంది కాబట్టి మనం కూడా ప్రతీ బరువును,
మనల్ని సులభంగా చిక్కుల్లో పడేసే పాపాన్ని
వదిలేసి,[n] మన ముందున్న పరుగుపందెంలో
ఓపిగ్గా పరుగెత్తుదాం.[o] **2** మన విశ్వాసానికి
ముఖ్య ప్రతినిధి, దాన్ని పరిపూర్ణం చేసే
వ్యక్తి అయిన యేసు[p] వైపే చూస్తూ అలా
పరుగెత్తుదాం. ఆయన తన ముందు ఉంచ
బడిన సంతోషం కోసం హింసాకొయ్య* మీద
బాధను ఓర్చుకున్నాడు, అవమానాన్ని లెక్కచేయ
లేదు; ఇప్పుడాయన దేవుని సింహాసనానికి కుడి
పక్కన కూర్చున్నాడు.[q] **3** మీరు అలసిపోయి
పట్టువదలకుండా ఉండేలా,[r] పాపుల దూషణకర
మైన మాటల్ని సహించిన[s] ఆయన్ని శ్రద్ధగా గమ

**11వ అధ్యా.**
a నిర్గ 1:16, 22
b నిర్గ 10:28
c నిర్గ 12:51
d నిర్గ 12:21-23
e నిర్గ 14:27, 28
f యెహో 6:15, 20
g యెహో 6:17
h న్యా 6:11
i న్యా 4:6
j న్యా 13:24
k న్యా 11:1
l 1స 16:13
m 1స 3:20
n న్యా 7:12, 22
o 2స 7:8, 12
p న్యా 14:5, 6 1స 17:34-36 దాని 6:21, 22
q దాని 3:23-25
r 2రా 6:15, 16

**2వ వరుస**
a న్యా 16:28 1రా 18:46
b న్యా 11:32
c న్యా 4:16
d 1రా 17:22-24 2రా 4:32, 34
e యిర్మీ 20:2
f యిర్మీ 37:15
g 2ది 24:20, 21
h 1రా 19:10
i 2రా 1:8
j 1రా 19:2
k 1రా 22:24 యిర్మీ 38:6
l 1రా 18:4 1రా 19:9
m హెబ్రీ 3:1

**12వ అధ్యా.**
n హెబ్రీ 3:12
o 1కొ 9:24, 26
p యోహా 14:6 అపొ 5:31 హెబ్రీ 2:10
q కీర్త 110:1 హెబ్రీ 10:12
r గల 6:9
s మత్త 27:39

**11:26** *అక్ష., "క్రీస్తుగా." **11:28** *లేదా "ముట్ట కూడదని."

**12:2** *పదకోశం చూడండి.

నించండి. ఆ పాపులు అలా మాట్లాడి తమకు
తామే హాని చేసుకున్నారు.

**4** ఆ పాపానికి వ్యతిరేకంగా మీరు చేస్తున్న
పోరాటం విషయానికొస్తే, మీరింకా మీ రక్తం
చిందేంతగా పోరాడలేదు. **5** అంతేకాదు,
మిమ్మల్ని కుమారులుగా సంబోధిస్తూ దేవుడు
ఇచ్చిన ఈ ఉపదేశాన్ని మీరు పూర్తిగా మర్చిపో
యారు: “నా కుమారుడా, యెహోవా* ఇచ్చే క్రమ
శిక్షణను చిన్నచూపు చూడకు, ఆయన నిన్ను
సరిదిద్దినప్పుడు నిరుత్సాహపడకు; **6** ఎందు
కంటే, యెహోవా* తాను ప్రేమించేవాళ్లకు క్రమ
శిక్షణ ఇస్తాడు; నిజానికి తాను కుమారుడిగా
స్వీకరించే ప్రతీ ఒక్కర్ని ఆయన శిక్షిస్తాడు.”[a]

**7** మీరు పొందే క్రమశిక్షణలో* భాగంగా
మీరు సహించాలి. దేవుడు మిమ్మల్ని కుమా
రులుగా ఎంచుతున్నాడు.[b] తండ్రి క్రమశిక్షణ
ఇవ్వని కుమారుడు ఉంటాడా?[c] **8** ఒకవేళ
మీరందరూ ఈ క్రమశిక్షణను పొందకపో
యుంటే, మీరు అక్రమ సంతానమే అవుతారు
కానీ కుమారులు అవ్వరు. **9** అంతేకాదు,
మానవ తండ్రులు మనకు క్రమశిక్షణ ఇచ్చే
వాళ్లు, మనం వాళ్లను గౌరవించేవాళ్లం. అలాం
టిది, జీవం సంపాదించుకోవాలంటే, తన పవిత్ర
శక్తితో మనల్ని ఎంచుకున్న తండ్రికి మనం
ఇంకెంత ఎక్కువగా లోబడాలి?[d] **10** మానవ
తండ్రులు తమకు మంచిదని అనిపించిన దాని
ప్రకారం మనకు క్రమశిక్షణ ఇచ్చారు, అదీ
కొంతకాలం వరకే. కానీ దేవుడు మన ప్రయో
జనం కోసమే మనకు క్రమశిక్షణ ఇస్తున్నాడు,
మనం తనలా పవిత్రులమవ్వాలని[e] అలా
చేస్తున్నాడు. **11** నిజమే, ప్రస్తుతం ఏ క్రమ
శిక్షణా సంతోషకరంగా అనిపించదు, బాధాక
రంగానే ఉంటుంది; కానీ ఆ క్రమశిక్షణ వల్ల
శిక్షణ పొందినవాళ్లకు అది నీతి అనే శాంతికర
మైన ఫలాన్ని ఇస్తుంది.

**12** కాబట్టి బలహీనమైన చేతుల్ని, బలంలేని
మోకాళ్లను బలపర్చండి;[f] **13** మీ పాదాల
కోసం దారుల్ని చదును చేసుకుంటూ ఉండండి;[g]
అప్పుడు బెణికిన కీలు ఊడిపోకుండా
ఉంటుంది, బదులుగా బాగౌతుంది. **14** అంద
రితో శాంతిగా ఉండడానికి,[a] పవిత్రులు అవ్వ
డానికి[b] శాయశక్తులా కృషిచేయండి; ఎందు
కంటే పవిత్రత లేకుండా ఎవ్వరూ ప్రభువును
చూడరు. **15** మీలో ఎవ్వరూ దేవుని అపార
దయను పొందలేని పరిస్థితి తెచ్చుకోకుండా
జాగ్రత్తపడండి.* లేదంటే, విషపూరితమైన వేరు
మొలకెత్తి సమస్యలు సృష్టిస్తుంది, దానివల్ల చాలా
మంది అపవిత్రులు అవుతారు;[c] **16** మీలో
ఎవ్వరూ లైంగిక పాపిగా* గానీ, పవిత్రమైన
విషయాలపట్ల మెప్పుదల చూపించని ఏశావులా
గానీ ఉండకుండా చూసుకోండి. ఏశావు ఒక్క
పూట భోజనం కోసం తన జ్యేష్ఠత్వపు హక్కుల్ని
అమ్మేశాడు.[d] **17** ఆ తర్వాత అతను దీవెన
పొందాలని కోరుకున్నా, తిరస్కరించబడ్డాడని
మీకు తెలుసు; అతను కన్నీళ్లతో[e] వాళ్ల నాన్న
మనసు మార్చాలని ఎంతో ప్రయత్నించినా
ప్రయోజనం లేకపోయింది.

**18** ఎందుకంటే మీరు ముట్టుకోగలిగే పర్వతం
దగ్గరికో,[f] మండుతున్న పర్వతం దగ్గరికో,[g]
కారుమబ్బు, చిమ్మచీకటి, తుఫాను కమ్ముకున్న
పర్వతం దగ్గరికో[h] రాలేదు; **19** బాకా
శబ్దాన్నో,[i] మాట్లాడుతున్న స్వరాన్నో[j] మీరు
వినట్లేదు. ఆ స్వరం వినిపించినప్పుడు ప్రజలు అది
తమతో ఇంకేమీ మాట్లాడవద్దని వేడుకున్నారు.[k]
**20** ఎందుకంటే, “చివరికి ఒక జంతువు ఆ పర్వ
తాన్ని తాకినా, దాన్ని రాళ్లతో కొట్టి చంపాలి”
అనే ఆజ్ఞకు[l] వాళ్లు భయపడిపోయారు.
**21** అంతేకాదు, ఆ దృశ్యం ఎంత భయాన
కంగా ఉందంటే, మోషే ఇలా అన్నాడు: “నేను
భయంతో వణికిపోతున్నాను.”[m] **22** అయితే
మీరు వచ్చింది సీయోను పర్వతం[n] దగ్గరికి,
జీవంగల దేవుని నగరమైన పరలోక యెరూష
లేము[o] దగ్గరికి, సమావేశమైన[p] లక్షలాది
దూతల దగ్గరికి, **23** పరలోకంలో తమ పేర్లు
నమోదైన జ్యేష్ఠుల* సంఘం దగ్గరికి, అందరికీ
న్యాయమూర్తి అయిన దేవుని[q] దగ్గరికి, పవిత్ర
శక్తి వల్ల పుట్టి[r] పరిపూర్ణులుగా చేయబడిన[s]

**12:5, 6** *అనుబంధం A5 చూడండి. **12:7** *లేదా “శిక్షణలో.”

**12:15** *లేదా “జాగ్రత్తగా కనిపెట్టుకొని ఉండండి.”
**12:16** *పదకోశంలో “లైంగిక పాపం” చూడండి.
**12:23** *లేదా “మొదట పుట్టినవాళ్ల.”

**12వ అధ్యా.**
a సామె 3:11, 12
b 2స 7:14; హెబ్రీ 2:10
c సామె 13:24
d యాకో 4:10
e 1పే 1:15, 16
f యెష 35:3
g సామె 4:26

**2వ వరుస**
a కీర్త 34:14; రోమా 12:18
b రోమా 6:19; 1థె 4:3, 4
c ద్వితీ 29:18
d ఆది 25:32, 34
e ఆది 27:34
f నిర్గ 19:12
g నిర్గ 19:18
h నిర్గ 19:16
i నిర్గ 19:19
j ద్వితీ 4:11, 12
k నిర్గ 20:18, 19
l నిర్గ 19:12, 13
m ద్వితీ 9:19
n ప్రక 14:1
o ప్రక 21:2
p దాని 7:10
q ఆది 18:25; కీర్త 94:2; యెష 33:22
r హెబ్రీ 12:9
s హెబ్రీ 10:14

నీతిమంతుల జీవితాల దగ్గరికి, **24** కొత్త
ఒప్పందానికి[a] మధ్యవర్తి అయిన యేసు[b] దగ్గ
రికి, చిలకరించబడిన రక్తం దగ్గరికి. ఈ రక్తం
హేబెలు రక్తం కన్నా మెరుగైన రీతిలో మాట్లాడు
తుంది.[c]

**25** మీరైతే, పరలోకం నుండి మాట్లాడుతున్న
వ్యక్తి చెప్పేదాన్ని నిరాకరించకుండా* చూసు
కోండి. ఎందుకంటే, భూమ్మీద దేవుని హెచ్చరి
కను చెప్పిన వ్యక్తి మాట విననివాళ్లే శిక్షించ
బడ్డారంటే, పరలోకం నుండి మాట్లాడుతున్న
వ్యక్తి చెప్పేదాన్ని నిరాకరిస్తే మనం ఇంకెం
తగా శిక్షించబడతామో కదా![d] **26** ఆ సమ
యంలో ఆయన స్వరం భూమిని కంపింపజే
సింది.[e] అయితే ఇప్పుడు ఆయన, "ఇంకొకసారి
నేను భూమినే కాదు, ఆకాశాన్ని కూడా కంపిం
పజేస్తాను" అని మాటిస్తున్నాడు.[f] **27** ఇక్కడ
"ఇంకొకసారి" అనే మాట, కంపించిపోయేవి
అంటే దేవుడు చేయనివి నాశనమౌతాయని
సూచిస్తోంది. కంపించిపోనివి నిలిచివుండడా
నికే అలా జరుగుతుంది. **28** మనం కంపింప
జేయబడలేని రాజ్యాన్ని పొందబోతున్నాం
కాబట్టి దేవుని అపారదయను పొందుతూనే
ఉందాం. దాని ద్వారానే మనం దైవభయంతో,
సంభ్రమాశ్చర్యాలతో దేవుడు అంగీకరించే పవిత్ర
సేవ చేయగలుగుతాం. **29** ఎందుకంటే మన
దేవుడు దహించే అగ్ని.[g]

**13** సహోదర ప్రేమ చూపిస్తూ ఉండండి.[h]
**2** ఆతిథ్యం ఇవ్వడం* మర్చిపోకండి;[i]
దానివల్ల కొందరు తమకు తెలియకుండానే దేవ
దూతలకు ఆతిథ్యం ఇచ్చారు.[j] **3** చెరసాలలో
ఉన్నవాళ్లను గుర్తుచేసుకోండి.[k] మీరు కూడా
వాళ్లతోపాటు చెరసాలలో ఉన్నట్టు భావిస్తూ[l]
వాళ్లను గుర్తుచేసుకోండి. అలాగే ఇతరుల
చేతుల్లో బాధలు పడుతున్నవాళ్లను గుర్తుచేసు
కోండి, ఎందుకంటే మీరు కూడా వాళ్లతోపాటు
ఒకే శరీరంలో భాగంగా ఉన్నారు.* **4** వివా
హాన్ని అందరూ గౌరవప్రదమైనదిగా చూడాలి,
భార్యాభర్తలు ఒకరికొకరు నమ్మకద్రోహం చేసు
కోకూడదు.*[a] లైంగిక పాపం# చేసేవాళ్లకు,
వ్యభిచారం చేసేవాళ్లకు దేవుడు తీర్పుతీరు
స్తాడు.[b] **5** డబ్బును ప్రేమించకండి,[c] ఉన్నవా
టితో సంతృప్తిగా జీవించండి.[d] ఎందుకంటే,
దేవుడే ఇలా అన్నాడు: "నిన్ను ఎప్పుడూ విడి
చిపెట్టను, నిన్ను ఎన్నడూ వదిలేయను."[e]
**6** అందుకే మనం మంచి ధైర్యంతో ఇలా అన
గలం: "నాకు సహాయం చేసేది యెహోవాయే;*
నేను భయపడను. మనుషులు నన్నేమి చేయ
గలరు?"[f]

**7** మీకు దేవుని వాక్యాన్ని బోధించి, మీలో
నాయకత్వం వహిస్తున్నవాళ్లను గుర్తుచేసు
కోండి.[g] వాళ్ల ప్రవర్తన వల్ల వచ్చే మంచి ఫలితాల
గురించి ఆలోచిస్తూ వాళ్ల విశ్వాసాన్ని ఆదర్శంగా
తీసుకోండి.[h]

**8** యేసుక్రీస్తు నిన్న, నేడు ఒకేలా ఉన్నాడు,
ఎప్పటికీ ఒకేలా ఉంటాడు.

**9** రకరకాల వింత బోధల వల్ల తప్పుదోవ
పట్టకండి. మీ హృదయాల్ని బలపర్చుకోవడా
నికి దేవుని అపారదయ మీద ఆధారపడండి,
ఆహారపదార్థాల* మీద కాదు. వాటికి అనవస
రమైన ప్రాధాన్యం ఇచ్చేవాళ్లు వాటివల్ల ఎలాంటి
ప్రయోజనం పొందరు.[i]

**10** మనకు ఒక బలిపీఠం ఉంది. దానిమీద
ఉన్నదాన్ని తినే హక్కు* గుడారంలో పవిత్ర
సేవ చేసేవాళ్లకు లేదు.[j] **11** ఎందుకంటే,
వాళ్లు పాపపరిహారార్థ బలిగా అర్పించే జంతు
వుల కళేబరాల్ని పాలెం బయట కాల్చేస్తారు;[k]
అయితే వాళ్ల పాపాల క్షమాపణ కోసం ప్రధాన
యాజకుడు వాటి రక్తాన్ని అతి పవిత్ర స్థలం
లోకి తీసుకెళ్తాడు. **12** కాబట్టి యేసు కూడా
తన సొంత రక్తంతో ప్రజల్ని పవిత్రపర్చడానికి,[l]
నగర ద్వారం బయట బాధలు అనుభవించాడు.[m]
**13** అందుకే మనం ఆయన భరించిన నిందను
భరిస్తూ,[n] పాలెం బయట ఉన్న ఆయన దగ్గ

**12వ అధ్యా.**
a మత్త 26:27, 28
b 1తి 2:5; హెబ్రీ 9:15
c ఆది 4:8, 10
d హెబ్రీ 1:2; హెబ్రీ 2:2-4
e నిర్గ 19:18
f హగ్గ 2:6
g ద్వితీ 4:24

**13వ అధ్యా.**
h 1థె 4:9; 1పే 1:22
i రోమా 12:13; 1తి 3:2
j ఆది 18:2, 3; ఆది 19:1-3
k కొలొ 4:18
l రోమా 12:15

**2వ వరుస**
a సామె 5:16, 20; మత్త 5:28
b సామె 6:32; 1కొ 6:9, 10; 1కొ 6:18; గల 5:19, 21
c 1తి 6:10
d సామె 30:8, 9; 1తి 6:8
e ద్వితీ 31:6, 8
f కీర్త 118:6; దాని 3:17; లూకా 12:4
g 1తి 5:17; హెబ్రీ 13:17
h 1కొ 11:1; 2థె 3:7
i రోమా 14:17; 1కొ 8:8; కొలొ 2:16
j 1కొ 9:13; 1కొ 10:18
k లేవీ 16:27
l హెబ్రీ 9:13, 14
m యోహా 19:17
n రోమా 15:3; 2కొ 12:10; 1పే 4:14

**12:25** *లేదా "సాకులు చెప్పకుండా; నిర్లక్ష్యం చేయకుండా." **13:2** *లేదా "అపరిచితుల పట్ల దయ చూపించడం." **13:3** *లేదా "మీరు కూడా వాళ్లతో కలిసి బాధలు పడుతున్నట్టు వాళ్లను గుర్తుచేసుకోండి" అయ్యుంటుంది.

**13:4** *అక్ష., "పెళ్లి పాన్పు ఏ కళంకం లేనిదై ఉండాలి." #పదకోశం చూడండి. **13:6** *అనుబంధం A5 చూడండి. **13:9** *అంటే, ఆహారం గురించిన నియమాలు. **13:10** *అక్ష., "అధికారం."

రికి వెళ్లాం. 14 ఎందుకంటే, ఎప్పటికీ నిలిచి
వుండే నగరం మనకు ఇక్కడ లేదు, మనం
రానున్న నగరం కోసం ఆత్రంగా ఎదురు
చూస్తున్నాం.[a] 15 కాబట్టి మనం యేసు ద్వారా
ఎల్లప్పుడూ దేవునికి స్తుతి బలిని అర్పిద్దాం,[b]
అంటే మన పెదాలతో[c] దేవుని పేరును అందరికీ
చాటుదాం.[d] 16 అంతేకాదు మంచి చేయడం,
మీకున్న వాటిని ఇతరులతో పంచుకోవడం
మర్చిపోకండి.[e] అలాంటి బలులు దేవునికి చాలా
ఇష్టం.[f]

17 మీలో నాయకత్వం వహిస్తున్నవాళ్లకు
విధేయత చూపిస్తూ,[g] వాళ్లకు లోబడివుండండి.[h]
ఎందుకంటే వాళ్లు మీ ప్రాణాలకు కాపలాగా
ఉన్నారు, ఈ విషయంలో వాళ్లు దేవునికి లెక్క
అప్పజెప్పాలి.[i] మీరు అలా లోబడివుంటే వాళ్లు
దుఃఖంతో కాకుండా సంతోషంతో ఆ పని చేయ
గలుగుతారు. ఒకవేళ వాళ్లు దుఃఖంతో ఆ పని
చేయాల్సివస్తే మీకే నష్టం.

18 మా గురించి ప్రార్థిస్తూ ఉండండి; ఎందు
కంటే, మేము అన్ని విషయాల్లో నిజాయి
తీగా ప్రవర్తించాలని అనుకుంటున్నాం,[j] మంచి
మనస్సాక్షి కలిగివున్నామని నమ్ముతున్నాం.
19 అయితే ముఖ్యంగా, నేను ఇంకా త్వరగా మీ
దగ్గరికి వచ్చేలా ప్రార్థించమని మిమ్మల్ని వేడు
కుంటున్నాను.

20 శాశ్వత ఒప్పందపు రక్తాన్ని కలిగివున్న
గొప్ప కాపరి[a] అయిన మన యేసు ప్రభువును
మృతుల్లో నుండి బ్రతికించిన, శాంతికి మూల
మైన దేవుడు 21 తన ఇష్టాన్ని నెరవేర్చడానికి
కావాల్సిన ప్రతీ మంచిదాన్ని మీకు ఇవ్వాలని
కోరుకుంటున్నాను. తనకు ఇష్టమైనది చేసేలా
యేసుక్రీస్తు ద్వారా ఆయన మనల్ని పురికొల్పు
తాడు. యుగయుగాలు దేవునికి మహిమ కల
గాలి. ఆమేన్.

22 సహోదరులారా, ఈ ప్రోత్సాహకరమైన
మాటల్ని ఓపిగ్గా వినమని మిమ్మల్ని బ్రతిమా
లుతున్నాను, నిజానికి నేను రాసిన ఈ ఉత్తరం
చిన్నదే. 23 మన సహోదరుడు తిమోతి విడు
దలయ్యాడనే విషయం మీకు చెప్పాలనుకుం
టున్నాను. అతను త్వరగా వస్తే, మిమ్మల్ని చూడ
డానికి మేమిద్దరం కలిసి వస్తాం.

24 మీలో నాయకత్వం వహిస్తున్న వాళ్లంద
రికీ, పవిత్రులందరికీ నా శుభాకాంక్షలు చెప్పండి.
ఇక్కడ ఇటలీలో ఉన్నవాళ్లు[b] మీకు శుభా
కాంక్షలు చెప్తున్నారు.

25 దేవుని అపారదయ మీ అందరికీ
తోడుండాలి.

**13వ అధ్యా.**
- a హెబ్రీ 11:10; హెబ్రీ 12:22
- b లేవీ 7:12; కీర్త 50:14, 23
- c కీర్త 69:30, 31; హోషే 14:2
- d రోమా 10:9
- e రోమా 12:13
- f ఫిలి 4:18
- g 1థె 5:12
- h ఎఫె 5:21; 1పే 5:5
- i అపొ 20:28
- j 2కొ 1:12

**2వ వరుస**
- a 1పే 5:4
- b అపొ 27:1

# యాకోబు

## రాసిన ఉత్తరం

విషయసూచిక


1 శుభాకాంక్షలు (1)
సహనం వల్ల సంతోషం కలుగుతుంది (2-15)
పరీక్షించబడిన విశ్వాసం (3)
విశ్వాసంతో అడుగుతూ ఉండండి (5-8)
కోరిక పాపానికి, మరణానికి నడిపిస్తుంది (14, 15)
ప్రతీ మంచి బహుమతి పైనుండే వస్తుంది (16-18)
వాక్యాన్ని వినడం, పాటించడం (19-25)
అద్దంలో చూసుకునే మనిషి (23, 24)
పవిత్రమైన, కళంకంలేని ఆరాధన (26, 27)

2 పక్షపాతం చూపించడం పాపం (1-13)
సర్వోన్నతమైన ఆజ్ఞ ప్రేమ (8)
చేతలు లేని విశ్వాసం నిర్జీవం (14-26)
చెడ్డదూతలు నమ్ముతున్నారు, భయంతో వణుకుతున్నారు (19)
అబ్రాహాము యెహోవా స్నేహితుడని పిలవబడ్డాడు (23)

3 నాలుకను మచ్చిక చేసుకోవడం (1-12)
ఎక్కువమంది బోధకులు అవ్వకూడదు (1)
పరలోకం నుండి వచ్చే తెలివి (13-18)

4 లోకంతో స్నేహం చేయకండి (1-12)
అపవాదిని ఎదిరించండి (7)
దేవునికి దగ్గరవ్వండి (8)
అహంకారం చూపించే విషయంలో హెచ్చరిక (13-17)
“యెహోవాకు ఇష్టమైతే” (15)

5 ధనవంతులకు హెచ్చరిక (1-6)
ఓర్పుతో సహిస్తే దేవుడు దీవిస్తాడు (7-11)
మీ మాట “అవును” అంటే అవును అన్నట్టు ఉండాలి (12)
విశ్వాసంతో చేసే ప్రార్థన శక్తివంతమైనది (13-18)
తిరిగొచ్చేలా పాపికి సహాయం చేయడం (19, 20)

---

**1** దేవునికి, ప్రభువైన యేసుక్రీస్తుకు దాసు
డైన యాకోబు[a] ఆయా ప్రాంతాల్లో చెదిరి
వున్న 12 గోత్రాలవాళ్లకు రాస్తున్న ఉత్తరం.
మీకు శుభాకాంక్షలు!
**2** నా సహోదరులారా, మీకు రకరకాల
కష్టాలు* ఎదురైనప్పుడు సంతోషించండి.[b]
**3** ఎందుకంటే, ఈ విధంగా పరీక్షించబడిన మీ
విశ్వాసం మీలో సహనాన్ని పుట్టిస్తుందని మీకు
తెలుసు.[c] **4** అయితే సహనం తన పనిని పూర్తి
చేయనివ్వండి. అప్పుడు మీరు అన్ని విషయాల్లో
సంపూర్ణులుగా, నిర్దోషులుగా, దేనిలోనూ లోపం
లేని వాళ్లుగా ఉండగలుగుతారు.[d]
**5** కాబట్టి, మీలో ఎవరికైనా తెలివి తక్కువగా
ఉంటే అతను దేవుణ్ణి అడుగుతూ ఉండాలి,[e] అది
అతనికి ఇవ్వబడుతుంది.[f] ఎందుకంటే ఆయన
కోప్పడకుండా* అందరికీ ఉదారంగా ఇస్తాడు.[g]
**6** అయితే అతను ఏమాత్రం సందేహించకుండా
విశ్వాసంతో[h] అడుగుతూ ఉండాలి.[i] ఎందుకంటే
సందేహించే వ్యక్తి, గాలిచేత రేపబడి ఎగసిపడే
సముద్ర కెరటం లాంటివాడు. **7** నిజానికి,
అతను యెహోవా* నుండి ఏదైనా దొరుకు
తుందని ఆశపడకూడదు; **8** అతను చంచల
స్వభావం గలవాడు,[j] ఏ విషయంలోనూ అతనికి
నిలకడ ఉండదు.
**9** దీనస్థితిలో ఉన్న సహోదరుడు దేవుని
దృష్టిలో ఉన్నతస్థితి పొందినందుకు సంతోషిం
చాలి,*[a] **10** ధనవంతుడేమో దీనస్థితి పొంది
నందుకు సంతోషించాలి,[b] ఎందుకంటే అతను
గడ్డిపువ్వులా గతించిపోతాడు. **11** సూర్యుడు
ఉదయించినప్పుడు దాని వేడికి మొక్క వాడిపో
తుంది, పువ్వు రాలిపోతుంది, దాని అందం నశిం
చిపోతుంది. అలాగే ధనవంతుడు కూడా తన
లక్ష్యాల వేటలో పడి కనుమరుగైపోతాడు.[c]
**12** కష్టాన్ని# సహిస్తూ ఉండే వ్యక్తి సంతో
షంగా ఉంటాడు.[d] ఎందుకంటే అతను దేవుని
ఆమోదం పొందిన తర్వాత అతనికి జీవకిరీటం
ఇవ్వబడుతుంది.[e] యెహోవా* తనను ప్రేమిస్తూ
ఉండేవాళ్లకు ఆ కిరీటం ఇస్తానని వాగ్దానం
చేశాడు. **13** కష్టం* వచ్చినప్పుడు ఎవ్వరూ,
“దేవుడు నన్ను పరీక్షిస్తున్నాడు” అని అన
కూడదు. ఎందుకంటే, చెడ్డవాటితో ఎవ్వరూ
దేవుణ్ణి పరీక్షించలేరు,# దేవుడు కూడా అలా
ఎవ్వర్నీ పరీక్షించడు. **14** అయితే ఒక వ్యక్తి
కోరికే అతన్ని లాక్కెళ్లి, వలలో పడేసి
అతన్ని పరీక్షకు గురిచేస్తుంది.[f] **15** కోరిక బల
పడినప్పుడు అతను పాపం చేస్తాడు;* దానివల్ల
మరణం వస్తుంది.
**16** నా ప్రియ సహోదరులారా, మోసపోకండి.
**17** ప్రతీ మంచి బహుమతి, ప్రతీ పరిపూర్ణ వరం

1వ అధ్యా.
a మత్త 13:55
b మత్త 5:11, 12
c 1పే 1:6, 7
d 1కొ 14:20 ఎఫె 4:13
e 1రా 3:9 మార్కు 11:24 1యో 3:22
f సామె 2:3-6 యోహా 15:7 1యో 5:14
g మత్త 7:11
h మత్త 21:22 హెబ్రీ 11:6
i మత్త 7:7
j యాకో 4:8

2వ వరుస
a యాకో 2:5
b 1తి 6:17
c యెష 40:6, 7 మత్త 19:24
d మత్త 5:10 యాకో 1:2
e 2తి 4:8 1పే 5:4 ప్రక 2:10
f ఆది 3:6

**1:2** *లేదా “పరీక్షలు.” **1:5** *లేదా “తప్పుబట్ట కుండా.” **1:7, 12** *అనుబంధం A5 చూడండి.

**1:9** *అక్ష., “గొప్పలు చెప్పుకోవాలి.” **1:12** #లేదా “పరీక్షను.” **1:13** *లేదా “పరీక్ష.” #లేదా “చెడ్డపనులు చేసేలా ఎవ్వరూ దేవుణ్ణి ప్రలోభపెట్టలేరు.” **1:15** *లేదా “కోరిక గర్భం ధరించి పాపాన్ని కంటుంది.”

పైనుండే వస్తాయి. అవి, ఆకాశ కాంతులకు
మూలమైన తండ్రి[a] నుండి వస్తాయి. మారుతూ
ఉండే నీడలా ఆయన మారిపోడు.[b] **18** తన
సృష్టి ప్రాణుల్లో మనం ఒకవిధంగా ప్రథమఫ
లాలు అయ్యేలా,[c] సత్యవాక్యం ద్వారా మనల్ని
ఉనికిలోకి తేవాలనేది ఆయన సంకల్పం.[d]

**19** నా ప్రియ సహోదరులారా, ఈ విషయం
తెలుసుకోండి: ప్రతీ ఒక్కరు వినడానికి త్వర
పడాలి, మాట్లాడడానికి తొందరపడకూడదు,[e]
త్వరగా కోపం తెచ్చుకోకూడదు.[f] **20** ఎందు
కంటే కోపంగా ఉన్న వ్యక్తి దేవుని దృష్టిలో
సరైనది చేయడు.* **21** కాబట్టి ప్రతీ మలినా
నికి, చెడుతనపు జాడకు* దూరంగా ఉంటూ,[g]
మిమ్మల్ని రక్షించగల దేవుని వాక్యం మీ హృద
యాల్లో నాటబడేటప్పుడు దాన్ని సౌమ్యంగా
స్వీకరించండి.

**22** అయితే తప్పుడు ఆలోచనతో* మిమ్మల్ని
మీరు మోసం చేసుకుంటూ వాక్యాన్ని వినే
వాళ్లుగా మాత్రమే ఉండకండి, దాన్ని పాటించే
వాళ్లుగా ఉండండి.[h] **23** ఒక వ్యక్తి వాక్యాన్ని
వింటూ, దాన్ని పాటించకపోతుంటే[i] అతను
అద్దంలో తన ముఖం చూసుకునే మనిషిలా
ఉంటాడు. **24** ఎందుకంటే, అతను అద్దంలో
తనను తాను చూసుకొని, బయటికి వెళ్ల
గానే వెంటనే తాను ఎలాంటివాడో మర్చిపోతాడు.
**25** అయితే స్వేచ్ఛను ఇచ్చే పరిపూర్ణ నియమం
లోకి*[j] పరిశీలనగా చూసి, దాన్ని పాటిస్తూ ఉండే
వ్యక్తి ఊరికే విని మర్చిపోడు కానీ దాని ప్రకారం
నడుచుకుంటాడు; అలా చేయడంలో సంతోషం
పొందుతాడు.[k]

**26** ఒక వ్యక్తి, తాను దేవుని ఆరాధకుణ్ణని*
అనుకుంటూ, నాలుకను అదుపులో# పెట్టుకోక
పోతే[l] అతను తన హృదయాన్ని మోసం చేసుకుం
టున్నాడు; అతని ఆరాధన వ్యర్థం. **27** మన
తండ్రైన దేవుని దృష్టిలో పవిత్రమైన, కళంకంలేని
ఆరాధన* ఏదంటే, కష్టాల్లో ఉన్న అనాథల్ని,[m]
విధవరాళ్లను[a] ఆదుకోవడం,[b] ఈ లోక మలినం
తనకు అంటకుండా చూసుకోవడం.[c]

**2** నా సహోదరులారా, మీరు పక్షపాతం
చూపిస్తే,[d] మహిమగల మన ప్రభువైన
యేసుక్రీస్తు మీద మీకు విశ్వాసం ఉన్నట్టేనా?
**2** ఎందుకంటే, బంగారు ఉంగరాలు పెట్టుకొని
ఖరీదైన బట్టలు వేసుకున్న ఒకతను, అలాగే
మురికి బట్టలు వేసుకున్న పేదవాడు మీ కూటా
లకు వస్తే, **3** మీరు ఖరీదైన బట్టలు వేసు
కున్న వ్యక్తి మీద ప్రత్యేక అభిమానం చూపిస్తూ,
"ఇది మంచి చోటు, ఇక్కడ కూర్చోండి" అని
చెప్పి, పేదవాడితోనేమో, "నువ్వు నిలబడే
ఉండు" లేదా "నా కాళ్ల దగ్గర కింద కూర్చో" అని
అంటారా?[e] **4** అలాచేస్తే, మీ మధ్య ఎక్కువ-
తక్కువ అనే భేదాలు ఉన్నట్టే కదా?[f] మీరు
తప్పుడు తీర్పులు తీర్చే న్యాయమూర్తులుగా
ఉన్నట్టే కదా?[g]

**5** ప్రియ సహోదరులారా, వినండి. లోకం
దృష్టిలో పేదవాళ్లు విశ్వాసంలో ధనవంతులూ[h]
రాజ్యానికి వారసులూ అయ్యేలా దేవుడు
వాళ్లను ఎంచుకోలేదా? ఆయన ఆ రాజ్యాన్ని
తనను ప్రేమించేవాళ్లకు ఇస్తానని వాగ్దానం
చేశాడు.[i] **6** కానీ మీరు పేదవాళ్లను అవ
మానించారు. నిజానికి మిమ్మల్ని అణచివేసి,
న్యాయస్థానాలకు ఈడ్చేది ధనవంతులు కాదా?[j]
**7** మీకు ఇవ్వబడిన శ్రేష్ఠమైన పేరును అవ
మానించేది వాళ్లు కాదా? **8** అయితే, "నిన్ను
నువ్వు ప్రేమించుకున్నట్టు నీ సాటిమనిషిని*
ప్రేమించాలి" అని లేఖనాల్లో ఉన్న సర్వోన్నతమైన
ఆజ్ఞను#[k] మీరిప్పుడు పాటిస్తుంటే, మీరు చాలా
చక్కగా ప్రవర్తిస్తున్నట్టే. **9** కానీ మీరు పక్ష
పాతం చూపిస్తూనే ఉంటే,[l] మీరు పాపం
చేస్తున్నారు, ధర్మశాస్త్రం మిమ్మల్ని దోషులుగా
తీర్పు తీరుస్తుంది.*[m]

**10** ఎవరైనా ధర్మశాస్త్రంలోని నియమాలన్నీ
పాటిస్తూ, ఒక్క ఆజ్ఞ విషయంలో తప్పటడుగు
వేస్తే, అతను మొత్తం ధర్మశాస్త్రాన్ని మీరినట్టే.[n]
**11** ఎందుకంటే, "వ్యభిచారం చేయకూడదు"

---

**1:20** *లేదా "మనిషి కోపం దేవుని నీతిని నెర వేర్చదు." **1:21** *లేదా "విపరీతమైన చెడుతనా నికి" అయ్యుంటుంది. **1:22** *లేదా "తర్కంతో." **1:25** *ఇది దేవుని వాక్యాన్ని సూచిస్తోంది. **1:26** *లేదా "భక్తిపరుణ్ణని." #లేదా "నోటికి కళ్లెం." **1:27** *లేదా "మతం."

**2:8** *లేదా "పొరుగువాణ్ణి." #లేదా "రాజ శాసనాన్ని." **2:9** *లేదా "గద్దిస్తుంది."

**1వ అధ్యా.**
a యిర్మీ 31:35; 2కొ 4:6
b మలా 3:6
c ప్రక 14:4
d యోహా 1:12, 13; ఎఫె 1:13, 14; 2థె 2:13; 1పే 1:23
e సామె 10:19
f ప్రస 7:9; మత్త 5:22
g కొలొ 3:8
h 1స 15:22; మత్త 7:21
i లూకా 6:46
j కీర్త 19:7
k మత్త 7:24; లూకా 11:28
l కీర్త 39:1; సామె 12:18; సామె 15:2; 1పే 3:10
m ద్వితీ 14:29; ద్వితీ 27:19; కీర్త 68:5

**2వ వరుస**
a యెష 1:17; 1తి 5:3
b యోబు 29:12, 13; యెష 58:7
c 1కొ 5:7; యాకో 4:4; ప్రక 18:4

**2వ అధ్యా.**
d 1తి 5:21; యాకో 3:17
e లేవీ 19:15
f గల 3:28
g ద్వితీ 1:17
h ప్రక 2:9
i లూకా 22:28-30
j అపొ 13:50
k లేవీ 19:18; మత్త 22:39; రోమా 13:10
l యాకో 2:1
m లేవీ 19:15
n ద్వితీ 27:26; గల 3:10

అని చెప్పిన దేవుడే[a] “హత్య చేయకూడదు”
అని కూడా చెప్పాడు.[b] కాబట్టి మీరు వ్యభి
చారం చేయకపోయినా, హత్య చేస్తే, మీరు
ధర్మశాస్త్రాన్ని మీరినట్టే. **12** మీరు, స్వేచ్ఛను
ఇచ్చే* నియమం[c] ప్రకారం తీర్పు పొంద
బోయే ప్రజల్లా మాట్లాడుతూ, ప్రవర్తిస్తూ
ఉండండి. **13** కరుణ చూపించని వ్యక్తి కరుణ
లేని తీర్పే పొందుతాడు.[d] కరుణ తీర్పుపై విజయం
సాధిస్తుంది.

**14** నా సహోదరులారా, ఎవరైనా విశ్వాసం
ఉందని చెప్పుకుంటూ దాన్ని చేతల్లో చూపించక
పోతే ఏమి లాభం?[e] అలాంటి విశ్వాసం అతన్ని
రక్షించగలదా? లేదు కదా.[f] **15** సహోదర
సహోదరీల్లో ఎవరైనా వేసుకోవడానికి బట్టలు
లేకుండా, ఆ రోజు తినడానికి సరిపడా ఆహారం
లేకుండా బాధపడుతుంటే, **16** మీలో ఒకరు,
వాళ్ల శరీరానికి అవసరమైనవి ఇవ్వకుండా,
“మనశ్శాంతితో వెళ్లండి; చలి కాచుకోండి, కడుపు
నిండా తినండి” అని అంటే ఏమి లాభం?[g]
**17** అలాగే విశ్వాసాన్ని చేతల్లో చూపించకపోతే
అది చనిపోయినట్టే.[h]

**18** ఒకతను ఇలా అంటాడు: “నీకు
విశ్వాసం ఉంది, నా దగ్గర చేతలు ఉన్నాయి.
నువ్వు చేతలు లేకుండా నీ విశ్వాసాన్ని నాకు
చూపించు, నేను నా చేతలతో నా విశ్వాసాన్ని
నీకు చూపిస్తాను.” **19** దేవుడు ఒక్కడే అని
నువ్వు నమ్ముతున్నావా? మంచిదే. చెడ్డదూతలు*
కూడా నమ్ముతున్నారు, భయంతో వణుకుతు
న్నారు.[i] **20** కానీ మూర్ఖుడా, చేతల్లో చూపిం
చని విశ్వాసం వ్యర్థమని తెలుసుకోవాలనే
ఆలోచన నీకు ఉందా? **21** మన తండ్రి అబ్రా
హాము తన కుమారుడు ఇస్సాకును బలిపీఠం
మీద అర్పించినప్పుడు,[j] తన చేతల వల్లే నీతి
మంతుడని తీర్పు పొందాడు కదా? **22** అతని
విశ్వాసం చేతల్లో కనిపించింది కాబట్టి అది సజీ
వంగా ఉందని స్పష్టమైంది, చేతల వల్ల ఆ విశ్వాసం
పరిపూర్ణం చేయబడింది.[k] **23** అలా, “అబ్రా
హాము యెహోవా* మీద విశ్వాసం ఉంచాడు,
దానివల్ల దేవుడు అతన్ని నీతిమంతునిగా
ఎంచాడు”* అనే లేఖనం నెరవేరింది.[a] అంతే
కాదు, అతనికి యెహోవా* స్నేహితుడు అనే
పేరు వచ్చింది.[b]

**24** మీరు చూస్తున్నారు కదా, కేవలం విశ్వాసం
ఉండడం వల్ల కాదుగానీ, దాన్ని చేతల్లో చూపిం
చినప్పుడే ఒక వ్యక్తి నీతిమంతుడని తీర్పు
పొందుతాడు. **25** అలాగే రాహాబు అనే వేశ్య
కూడా, గూఢచారుల్ని* తన ఇంట్లో చేర్చుకుని,
వాళ్లను ఇంకో దారిలో పంపించేసినప్పుడు తన
చేతల వల్ల నీతిమంతురాలని తీర్పు పొందింది.[c]
**26** అవును, ప్రాణం* లేని శరీరంలాగే[d] చేతలు
లేని విశ్వాసం కూడా నిర్జీవమైనది.[e]

**3** నా సహోదరులారా, బోధకులమైన మనం
మరింత కఠినమైన తీర్పు పొందుతా
మని మీకు తెలుసు కాబట్టి మీలో ఎక్కువమంది
బోధకులు అవ్వకూడదు.[f] **2** ఎందుకంటే,
మనందరం తరచూ పొరపాట్లు చేస్తుంటాం.*[g]
ఎవరైనా మాట్లాడే విషయంలో పొరపాటు
చేయకపోతే అతను పరిపూర్ణుడు, అతను
మొత్తం శరీరాన్ని అదుపులో ఉంచుకోగలడు.
**3** గుర్రాన్ని మాట వినేలా చేయడానికి దాని
నోటికి కళ్లెం వేస్తాం, ఆ కళ్లెంతో మొత్తం గుర్రాన్నే
నియంత్రిస్తాం. **4** అంతేకాదు, ఓడల విష
యమే తీసుకోండి. అవి చాలా పెద్దగా ఉంటాయి,
బలమైన గాలులతో ముందుకు కదులుతాయి.
అయినాసరే, ఓడ నడిపే వ్యక్తి చిన్న చుక్కా
నితో దాన్ని ఎటు తిప్పాలనుకుంటే అటు తిప్పగ
లుగుతాడు.

**5** అలాగే నాలుక కూడా శరీరంలో చిన్న
అవయవమే, కానీ చాలా గొప్పలు చెప్పుకుం
టుంది. ఎంత చిన్న నిప్పు ఎంత పెద్ద అడ
విని తగలబెడుతుందో చూడండి! **6** నాలుక
కూడా నిప్పులాంటిదే.[h] మన అవయవాలన్నిట్లో
అది చెడుతో నిండివున్న అవయవం.# అది శరీ
రమంతటినీ కలుషితం చేస్తుంది,[i] మొత్తం జీవి
తాన్నే తగలబెడుతుంది, గెహెన్నాలా* నాశనం
చేస్తుంది. **7** అన్నిరకాల అడవి జంతువుల్ని,

**2:12** *లేదా “స్వతంత్రుల.” **2:19; 3:6** *పదకోశం చూడండి. **2:23** *అనుబంధం A5 చూడండి.

**2:23** *లేదా “లెక్కించాడు.” **2:25** *అక్ష., “సందేశకుల్ని.” **2:26** *లేదా “ఊపిరి.” పదకోశంలో “రూ-ఆహ్; న్యూమా” చూడండి. **3:2** *లేదా “తడబడుతుంటాం.” **3:6** #లేదా “పాప ప్రపంచం.”

**2వ అధ్యా.**
a నిర్గ 20:14; ద్వితీ 5:18
b నిర్గ 20:13; ద్వితీ 5:17
c యాకో 1:25
d సామె 21:13; మత్త 5:7; మత్త 6:15; లూకా 6:36
e తీతు 3:8; యాకో 1:25
f 1కొ 13:2
g ద్వితీ 15:7, 8; మత్త 25:35, 36; లూకా 3:11; రోమా 12:13; 1తి 5:4; యాకో 1:27; 1యో 3:17
h మత్త 7:21; హెబ్రీ 10:24
i మత్త 8:28, 29; లూకా 4:33, 34
j ఆది 22:9, 12
k హెబ్రీ 11:17

**2వ వరుస**
a ఆది 15:6; రోమా 4:3; గల 3:6
b 2ది 20:7; యెష 41:8
c యెహో 2:1, 15; యెహో 6:17; హెబ్రీ 11:31
d కీర్త 146:4
e రోమా 10:10

**3వ అధ్యా.**
f లూకా 12:48
g 1రా 8:46; 1యో 1:8
h సామె 16:27; మత్త 12:36, 37
i కీర్త 39:1; మత్త 15:11, 18

పక్షుల్ని, నేలమీద పాకే ప్రాణుల్ని,* సముద్ర
జీవుల్ని మచ్చిక చేసుకోవచ్చు, మనిషి అలా
మచ్చిక చేసుకున్నాడు కూడా. **8** కానీ నాలు
కను మచ్చిక చేసుకోవడం ఎవ్వరి వల్లా కాదు.
అది ఎవ్వరికీ లొంగదు, అది హానికరమైనది,
ప్రాణాంతక విషంతో నిండినది.[a] **9** దానితోనే
మనం తండ్రైన యెహోవాను* స్తుతిస్తాం;
దానితోనే, "దేవుని స్వరూపంలో" సృష్టించ
బడిన మనుషుల్ని[b] శపిస్తాం. **10** ఒకే నోటితో
దీవిస్తాం, శపిస్తాం.

నా సహోదరులారా, అలా చేయడం సరైనది
కాదు. **11** ఒకే ఊట నుండి మంచి* నీళ్లు,
చేదు నీళ్లు వస్తాయా? రావు కదా! **12** నా
సహోదరులారా, అంజూర చెట్టుకు ఒలీవ పండ్లు,
ద్రాక్షతీగకు అంజూర పండ్లు కాస్తాయా? కాయవు
కదా! అలాగే ఉప్పు నీళ్లలో నుండి మంచి
నీళ్లు ఊరవు.

**13** మీలో తెలివి, అవగాహన ఉన్నవాళ్లు
ఎవరు? వాళ్లు తమ మంచి ప్రవర్తన ద్వారా,
తెలివి నుండి పుట్టే సౌమ్యత వల్ల చేసే
పనుల ద్వారా వాటిని చూపించాలి. **14** కానీ
మీ హృదయాల్లో మితిమీరిన అసూయ,[c] గొడ
వలకు దిగే స్వభావం*[d] ఉంటే గొప్పలు చెప్పు
కోకండి,[e] అలా సత్యానికి వ్యతిరేకంగా అబద్ధం
ఆడకండి. **15** ఇది పరలోకం నుండి వచ్చే
తెలివి కాదు; ఇది భూ సంబంధమైనది,[f]
జంతు సంబంధమైనది, చెడ్డదూతలకు* సంబం
ధించినది. **16** ఎందుకంటే అసూయ, గొడవ
లకు దిగే స్వభావం* ఎక్కడ ఉంటే అక్కడ గందర
గోళం, అన్నిరకాల చెడుతనం ఉంటాయి.[g]

**17** కానీ పరలోకం నుండి వచ్చే తెలివి మొట్ట
మొదట స్వచ్ఛమైనది,[h] తర్వాత శాంతికరమై
నది,[i] పట్టుబట్టే స్వభావం లేనిది,*[j] లోబడడానికి
సిద్ధంగా ఉండేది, కరుణతో, మంచి ఫలాలతో
నిండివున్నది,[k] పక్షపాతం గానీ[l] వేషధారణ గానీ
లేనిది.[m] **18** అంతేకాదు, అందరితో శాంతిగా
ఉండడానికి కృషి చేసేవాళ్లు[a] శాంతిని వ్యాప్తి
చేస్తారు; దానివల్ల వాళ్లు నీతియుక్తమైన పనులు
చేయగలుగుతారు.*[b]

**4** మీ మధ్య గొడవలకు, కొట్లాటలకు కారణం
ఏమిటి? మీ లోపల పోరాటం చేస్తున్న
శరీర కోరికలే కదా?[c] **2** మీరు ఆశపడుతు
న్నారు కానీ మీకు దొరకట్లేదు. మీరు హత్యలు
చేస్తున్నారు, పరాయివాళ్లది ఆశిస్తున్నారు; అయి
నాసరే, మీరు కోరుకున్నవి పొందలేకపోతు
న్నారు. మీరు కొట్లాడుతూ, గొడవలుపడుతూ
ఉన్నారు.[d] అయినా మీకు దొరకట్లేదు, ఎందు
కంటే మీరు దేవుణ్ణి అడగట్లేదు. **3** ఒకవేళ
మీరు అడిగినా, మీరు వాటిని పొందట్లేదు. ఎందు
కంటే, మీరు శరీర కోరికలు తీర్చుకోవాలనే
దురుద్దేశంతో అడుగుతున్నారు.

**4** వ్యభిచారులారా,* ఈ లోకంతో స్నేహం
దేవునితో శత్రుత్వమని మీకు తెలీదా? ఈ లోకా
నికి స్నేహితుడిగా ఉండాలనుకునే వ్యక్తి తనను
తాను దేవునికి శత్రువుగా చేసుకుంటున్నాడు.[e]
**5** "మన లోపల గూడు కట్టుకున్న ఈర్ష్య
ఏవేవో కావాలని ఆరాటపడుతూ ఉంటుంది"
అని లేఖనం ఊరికే చెప్తుందని మీరు అనుకుం
టున్నారా?[f] **6** అయితే, దేవుడు అనుగ్రహించే
అపారదయ ఇంకా గొప్పది. అందుకే లేఖనం
ఇలా చెప్తుంది: "దేవుడు గర్విష్ఠుల్ని వ్యతిరే
కిస్తాడు[g] కానీ వినయస్థులకు అపారదయను
అనుగ్రహిస్తాడు."[h]

**7** కాబట్టి మీరు దేవునికి లోబడివుండండి;[i]
అపవాదిని ఎదిరించండి,[j] అప్పుడు అతను మీ
దగ్గర నుండి పారిపోతాడు.[k] **8** దేవునికి దగ్గ
రవ్వండి, అప్పుడు ఆయన మీకు దగ్గరౌ
తాడు.[l] పాపులారా, మీ చేతులు శుభ్రం చేసు
కోండి;[m] చంచల స్వభావం గలవాళ్లారా, మీ
హృదయాల్ని శుద్ధి చేసుకోండి. **9** విచారప
డండి, దుఃఖించండి, ఏడ్వండి.[n] మీ నవ్వును
దుఃఖంగా, మీ సంతోషాన్ని విచారంగా మార్చు
కోండి. **10** యెహోవా* దృష్టిలో మిమ్మల్ని

**3:7** *లేదా "సరీసృపాల్ని." **3:9; 4:10** *అనుబంధం A5 చూడండి. **3:11** *అక్ష., "తియ్యని." **3:14, 16** *లేదా "గొప్పవాణ్ణి కావాలనే బలమైన కోరిక" అయ్యుంటుంది. **3:15** *పదకోశం చూడండి. **3:17** *లేదా "అర్థం చేసుకునేది; సహేతుకమైనది."

**3:18** *అక్ష., "నీతి ఫలం, శాంతిని నెలకొల్పేవాళ్లకు శాంతియుత పరిస్థితుల్లో నాటబడుతుంది." **4:4** *లేదా "నమ్మకద్రోహులారా."

**3వ అధ్యా.**
a కీర్త 140:3, సామె 12:18, సామె 18:7
b ఆది 1:26, 27
c రోమా 13:13
d ఎఫె 4:31
e 1కొ 13:4
f 1కొ 2:14
g సామె 14:30, గల 5:19-21
h రోమా 12:9, 1తి 5:1, 2
i 2కొ 13:11, 1థె 5:13, 2పే 3:14
j 1తి 3:3, తీతు 3:2
k గల 5:22, 23
l యాకో 2:9
m 1పే 1:22

**2వ వరుస**
a మత్త 5:9, 1పే 3:11
b యెష 32:17, హెబ్రీ 12:11

**4వ అధ్యా.**
c రోమా 7:23, గల 5:17, యాకో 3:14, 1పే 2:11
d మత్త 5:22
e 2ది 19:2, యోహా 15:19, యోహా 18:36, 1యో 5:19
f ఆది 6:5, ఆది 8:21
g కీర్త 138:6
h సామె 3:34
i హెబ్రీ 12:9, 1పే 5:6
j ఎఫె 4:27, ఎఫె 6:11
k మత్త 4:10, 11
l యెష 44:22, యెష 55:6, 7
m యెష 1:16
n యోవే 2:12

మీరు తగ్గించుకోండి,[a] అప్పుడు ఆయన మిమ్మల్ని
గొప్ప చేస్తాడు.[b]
**11** సహోదరులారా, ఒకరికి వ్యతిరేకంగా
ఒకరు మాట్లాడడం మానేయండి.[c] తన సహో
దరునికి వ్యతిరేకంగా మాట్లాడే వ్యక్తి, అతనికి
తీర్పు తీర్చే వ్యక్తి దేవుని నియమానికి విరు
ద్ధంగా మాట్లాడుతున్నాడు, దానికి తీర్పు
తీరుస్తున్నాడు. నువ్వు నియమానికి తీర్పు
తీరిస్తే నువ్వు దాన్ని పాటించేవాడివి అవ్వవు
కానీ న్యాయమూర్తివి అవుతావు. **12** నిజా
నికి, నియమాలు ఇచ్చే వ్యక్తి,* తీర్పు తీర్చే
వ్యక్తి ఒక్కడే.[d] ఆయన రక్షించగలడు, నాశనం
కూడా చేయగలడు. అలాంటప్పుడు, సాటిమని
షికి తీర్పు తీర్చడానికి నువ్వెవరు?[e]
**13** "ఇవాళో రేపో ఈ నగరానికి వెళ్లి, ఒక
సంవత్సరం అక్కడ ఉండి, వ్యాపారం చేసి
డబ్బు సంపాదిద్దాం" అని చెప్పుకునేవాళ్లారా,
వినండి.[f] **14** రేపు మీకు ఏమౌతుందో మీకు
తెలీదు.[g] మీరు, కాసేపు కనబడి మాయమై
పోయే ఆవిరి లాంటివాళ్లు.[h] **15** కాబట్టి మీరు,
"యెహోవాకు* ఇష్టమైతే[i] మనం ప్రాణాలతో
ఉండి అదో ఇదో చేద్దాం" అని అనుకోవాలి.
**16** ఇప్పుడైతే మీరు అహంకారంతో గొప్పలు
చెప్పుకుంటూ గర్వపడుతున్నారు. అలా గొప్పలు
చెప్పుకోవడం చాలా చెడ్డది. **17** కాబట్టి, ఎవ
రైనా సరైనది చేయడం తెలిసి కూడా దాన్ని
చేయకపోతే, అతను పాపం చేస్తున్నట్టే.[j]

**5** ధనవంతులారా, మీ మీదికి రాబోతున్న
కష్టాల్ని బట్టి దుఃఖించండి, బోరున
ఏడ్వండి.[k] **2** మీ సిరిసంపదలు కుళ్లిపో
యాయి, మీ బట్టల్ని చెదలు తినేశాయి.[l]
**3** మీ వెండిబంగారాలకు తుప్పు పట్టింది. వాటికి
పట్టిన తుప్పు మీ మీద సాక్ష్యం చెప్తుంది, అది
మీ శరీరాన్ని తినేస్తుంది. మీరు కూడబెట్టుకు
న్నవి చివరి రోజుల్లో అగ్నిలా తయారౌతాయి.[m]
**4** ఇదిగో, మీ పొలాల్లో పంట కోసిన పనివాళ్లకు
ఇవ్వకుండా మీరు మీ దగ్గరే ఉంచుకున్న కూలి
కేకలు వేస్తోంది, వాళ్ల మొరలు సైన్యాలకు అధిప
తైన యెహోవా* చెవులకు చేరాయి.[n] **5** మీరు
ఈ భూమ్మీద భోగభాగ్యాలతో జీవించారు,
సుఖాల కోసం బ్రతికారు. వధించే రోజు
కోసం[a] మీ హృదయాల్ని కొవ్వెక్కేలా చేసు
కున్నారు. **6** మీరు నీతిమంతుణ్ణి దోషి అని
తీర్పుతీర్చి, హత్య చేశారు. ఆయన* మిమ్మల్ని
వ్యతిరేకించడం లేదా?
**7** కాబట్టి సహోదరులారా, ప్రభువు ప్రత్య
క్షత[b] వరకు ఓర్పు చూపించండి. రైతు
విషయమే తీసుకోండి, అతను భూమి ఇచ్చే
విలువైన పంట కోసం ఎదురుచూస్తూ, తొల
కరి వానలు,* కడవరి వానలు#[c] కురిసే
వరకు ఓర్పు చూపిస్తాడు. **8** మీరు కూడా
ఓర్పు చూపించండి;[d] మీ హృదయాల్ని స్థిర
పర్చుకోండి, ఎందుకంటే ప్రభువు ప్రత్యక్షత దగ్గ
రపడింది.[e]
**9** సహోదరులారా, మీరు తీర్పుకు గురవ్వ
కుండా ఉండేలా ఒకరి మీద ఒకరు సణు
క్కోకండి.*[f] ఇదిగో, న్యాయమూర్తి గుమ్మం
దగ్గరే ఉన్నాడు. **10** సహోదరులారా, కష్టాల్ని
సహించే విషయంలో, ఓర్పు చూపించే
విషయంలో,[g] యెహోవా* పేరున మాట్లాడిన
ప్రవక్తల్ని[h] ఆదర్శంగా తీసుకోండి.[i]
**11** మనం, సహించినవాళ్లను ధన్యులని#
అంటాం.[j] మీరు యోబు సహనం గురించి
విన్నారు,[k] యెహోవా* అతన్ని ఎలా ఆశీర్వ
దించాడో మీకు తెలుసు.[l] యెహోవా* ఎంతో
వాత్సల్యం△ గలవాడని, కరుణామయుడని[m]
మీరు తెలుసుకున్నారు.
**12** నా సహోదరులారా, అన్నిటికన్నా
ముఖ్యంగా, ఒట్టేయడం మానేయండి. ఆకాశం
మీద గానీ, భూమ్మీద గానీ, ఇంక దేనిమీద
గానీ ఒట్టేయకండి. మీ మాట "అవును" అంటే
అవును, "కాదు" అంటే కాదు అన్నట్టు ఉండాలి.[n]
అప్పుడు మీరు తీర్పుకు గురవ్వరు.
**13** మీలో ఎవరైనా కష్టాలు పడుతున్నారా?
అతను ప్రార్థిస్తూ ఉండాలి.[o] ఎవరైనా ఉల్లా

**4వ అధ్యా.**
a 2ది 33:12, 13
b సామె 29:23
c లేవీ 19:16; సామె 17:9
d యెష 33:22
e లూకా 6:37; రోమా 14:4
f లూకా 12:18-20
g కీర్త 39:6; ప్రస 6:12
h యోబు 14:1, 2; కీర్త 102:3; 1పే 1:24
i అపొ 18:21
j లూకా 12:47; యోహా 9:41; యోహా 15:22

**5వ అధ్యా.**
k సామె 11:28; లూకా 18:25
l లూకా 12:33
m యోహా 7:19
n లేవీ 19:13; ద్వితీ 24:14, 15; యిర్మీ 22:13

**2వ వరుస**
a యిర్మీ 12:3
b మత్త 24:3
c ద్వితీ 11:14; యిర్మీ 5:24
d హెబ్రీ 6:12
e 1థె 3:13
f 1కొ 4:5
g హెబ్రీ 6:12
h 2ది 36:16
i మత్త 5:12
j యాకో 1:2-4
k యోబు 1:20, 21
l యోబు 42:10
m కీర్త 103:8; లూకా 6:36
n మత్త 5:34-37
o కీర్త 50:15

4:12 *లేదా "శాసనకర్త." 4:15; 5:4, 10, 11 *అనుబంధం A5 చూడండి.

5:6 *లేదా "దేవుడు" అయ్యుంటుంది. 5:7 *తొలకరి వానలు దాదాపు అక్టోబరు మధ్యలో మొదలయ్యేవి. అనుబంధం B15 చూడండి. #కడవరి వానలు దాదాపు ఏప్రిల్ మధ్యలో మొదలయ్యేవి. అనుబంధం B15 చూడండి. 5:9 *లేదా "ఏడ్వకండి; ఫిర్యాదు చేసుకోకండి." 5:11 #లేదా "సంతోషంగా ఉంటారని." △లేదా "కనికరం."

సంగా ఉన్నారా? అతను స్తుతిగీతాలు* పాడాలి.[a]
**14** మీలో ఎవరైనా అనారోగ్యంగా* ఉన్నారా?
అతను సంఘ పెద్దల్ని పిలవాలి,[b] వాళ్లు
యెహోవా# పేరున అతనికి నూనె రాసి,[c] అతని
కోసం ప్రార్థన చేయాలి. **15** విశ్వాసంతో చేసే
ప్రార్థన ఆ రోగిని* బాగుచేస్తుంది, యెహోవా#
అతన్ని లేపుతాడు. అంతేకాదు, ఒకవేళ అతను
పాపాలు చేసివుంటే, క్షమాపణ పొందుతాడు.

**16** కాబట్టి, ఒకరి దగ్గర ఒకరు పాపాల్ని
ఒప్పుకోండి,[d] ఒకరి కోసం ఒకరు ప్రార్థించండి,
అప్పుడు మీరు బాగౌతారు. నీతిమంతుడు పట్టు
దలగా చేసే ప్రార్థనకు చాలా శక్తి ఉంటుంది.[a]
**17** ఏలీయా కూడా మనలాంటి భావాలు ఉన్న
మనిషే. అయినా, అతను వర్షం పడకూడదని
పట్టుదలగా ప్రార్థించినప్పుడు, మూడు సంవత్స
రాల ఆరు నెలలు దేశంలో వర్షం పడలేదు.[b]
**18** తర్వాత, అతను మళ్లీ ప్రార్థించినప్పుడు
ఆకాశం నుండి వర్షం కురిసింది, భూమి పంట
నిచ్చింది.[c]

**19** నా సహోదరులారా, మీలో ఎవరైనా
సత్యం నుండి పక్కదారి పట్టినప్పుడు* ఇంకొకరు
అతన్ని తిరిగి సత్యం వైపు మళ్లిస్తే, **20** అలా
పాపిని చెడు మార్గం నుండి మళ్లించే వ్యక్తి,[d]
అతన్ని మరణం నుండి రక్షిస్తున్నాడు, ఎన్నో
పాపాల్ని కప్పేస్తున్నాడు.[e]

**5:13** *లేదా "కీర్తనలు." **5:14** *ఇది దేవునితో ఉన్న సంబంధం బలహీనపడడాన్ని సూచిస్తుందని స్పష్టమౌతోంది. **5:14, 15** #అనుబంధం A5 చూడండి. **5:15** *లేదా "అలసిపోయిన వ్యక్తిని" అయ్యుంటుంది.

**5:19** *లేదా "పట్టించబడినప్పుడు."

**5వ అధ్యా.**

*a* కొలో 3:16
*b* అపొ 20:28, 35; 1పే 5:2
*c* కీర్త 141:5; మార్కు 6:13; లూకా 10:34
*d* 2స 12:13; కీర్త 32:5; సామె 28:13; 1యో 1:9

**2వ వరుస**

*a* 1స 12:18; 1రా 13:6
*b* 1రా 17:1
*c* 1రా 18:42, 45
*d* గల 6:1
*e* 1తి 4:16

# పేతురు

## రాసిన మొదటి ఉత్తరం

విషయసూచిక

1 శుభాకాంక్షలు (1, 2)
సజీవమైన నిరీక్షణ కలిగివుండేలా కొత్తగా జన్మించడం (3-12)
లోబడే పిల్లలుగా పవిత్రంగా ఉండండి (13-25)

2 వాక్యం మీద ఆకలి పెంచుకోండి (1-3)
సజీవమైన రాళ్లుగా ఉన్నవాళ్లు పవిత్రశక్తి ద్వారా ఒక ఇల్లుగా కట్టబడడం (4-10)
ఈ లోకంలో పరదేశులుగా జీవించడం (11, 12)
సరైన విధంగా లోబడివుండడం (13-25)
క్రీస్తు మనకు ఆదర్శం (21)

3 భార్యలు, భర్తలు (1-7)
సహానుభూతిని చూపించండి, శాంతిని వెదకండి (8-12)
నీతిమంతులుగా ఉన్నందుకు బాధలుపడడం (13-22)
మీ నిరీక్షణ గురించి జవాబు ఇవ్వడానికి సిద్ధంగా ఉండండి (15)
బాప్తిస్మం, మంచి మనస్సాక్షి (21)

4 క్రీస్తులా మీరు దేవుని ఇష్టప్రకారం జీవించండి (1-6)
అన్నిటి అంతం దగ్గరపడింది (7-11)
క్రైస్తవుడిగా ఉన్నందుకు బాధలుపడడం (12-19)

5 దేవుని మందను కాయండి (1-4)
వినయంగా, అప్రమత్తంగా ఉండండి (5-11)
మీ ఆందోళనంతా దేవుని మీద వేయండి (7)
అపవాది గర్జించే సింహంలా ఉన్నాడు (8)
ముగింపు మాటలు (12-14)

1 యేసుక్రీస్తు అపొస్తలుడైన పేతురు[a]
పొంతు, గలతీయ, కప్పదొకియ,[b]
ఆసియా, బితూనియ ప్రాంతాల్లో చెదిరివున్న
తాత్కాలిక నివాసులకు రాస్తున్న ఉత్తరం.
మీరు దేవుడు ఎంచుకున్న ప్రజలు. 2 తండ్రైన
దేవుడు తనకున్న భవిష్యత్ జ్ఞానం[c] ప్రకారం*
మిమ్మల్ని ఎంచుకున్నాడు, పవిత్రశక్తితో
మిమ్మల్ని పవిత్రపర్చాడు.[d] మీరు విధేయులుగా
ఉండాలని, యేసుక్రీస్తు రక్తంతో[e] మిమ్మల్ని శుద్ధి
కరించాలని దేవుడు అలా చేశాడు.

దేవుడు మీకు ఇంకా ఎక్కువగా అపారద
యను, శాంతిని అనుగ్రహించాలి.

3 మన ప్రభువైన యేసుక్రీస్తుకు తండ్రి
అయిన దేవుడు స్తుతించబడాలి. దేవుడు తన
గొప్ప కరుణను బట్టి మనం సజీవమైన నిరీ
క్షణ[f] కలిగివుండేలా మనల్ని కొత్తగా జన్మింప
జేశాడు.[g] యేసుక్రీస్తు మృతుల్లో నుండి బ్రతికిం
చబడ్డాడు*[h] కాబట్టి మనకు ఆ నిరీక్షణ ఉంది.
4 కుళ్లిపోయే అవకాశం లేని,* కళంకం లేని,
వాడిపోని జీవాన్ని#[i] మనం పొందాలని దేవుడు
అలా చేశాడు. ఆ జీవం పరలోకంలో మీ కోసం
భద్రపర్చబడి ఉంది.[j] 5 మీకు విశ్వాసం ఉంది
కాబట్టి దేవుడు తన శక్తితో మిమ్మల్ని కాపాడు
తున్నాడు. చివరికాలంలో బయల్పర్చబడడానికి
సిద్ధంగా ఉన్న రక్షణను మీరు పొందాలని దేవుడు
అలా కాపాడుతున్నాడు. 6 ఇందుకే మీరు
చాలా సంతోషిస్తున్నారు. అయితే, ప్రస్తుతం కొంత
కాలంపాటు మీరు రకరకాల కష్టాల* వల్ల దుఃఖ
పడాల్సి ఉంటుంది.[k] 7 ఎందుకంటే, ఆ కష్టాల
వల్ల పరీక్షించబడిన మీ విశ్వాసం[l] బంగారం
కన్నా చాలా విలువైనది. బంగారం అగ్నిలో
పరీక్షించబడినా* నశించిపోతుంది; కానీ పరీక్షిం
చబడిన మీ విశ్వాసం యేసుక్రీస్తు బయల్పర్చబ
డినప్పుడు[m] మీకు పొగడ్తల్ని, మహిమను, ఘన
తను తెస్తుంది. 8 మీరు ఆయన్ని ఎప్పుడూ
చూడలేదు, అయినా ఆయన్ని ప్రేమిస్తున్నారు.
ఇప్పుడు కూడా మీరు ఆయన్ని చూడట్లేదు,
అయినా ఆయన మీద విశ్వాసం చూపిస్తున్నారు;
వర్ణించలేని గొప్ప ఆనందంతో ఎంతో సంతో
షిస్తున్నారు. 9 ఎందుకంటే మీ విశ్వాసం వల్ల
మీరు రక్షణ పొందుతారనే[a] నమ్మకం మీకుంది.

10 మీకు అనుగ్రహించబడిన అపారదయ
గురించి ప్రవచించిన ప్రవక్తలు ఆ రక్షణ గురించి
శ్రద్ధగా వెదికారు, జాగ్రత్తగా పరిశోధించారు.[b]
11 తమలో ఉన్న పవిత్రశక్తి ప్రవచించిన విష
యాలు ఏ సమయంలో, ఎలాంటి పరిస్థితుల
మధ్య క్రీస్తులో నెరవేరతాయనే దాని గురించి
వాళ్లు బాగా పరిశోధిస్తూ వచ్చారు;[c] ఎందు
కంటే క్రీస్తు ఎలా బాధలు అనుభవిస్తాడో, ఆ
తర్వాత ఎలా మహిమపర్చబడతాడో ఆ పవిత్ర
శక్తి ముందుగానే ప్రవచించింది.[d] 12 సేవకు
లుగా ఆ ప్రవక్తలు ప్రకటించిన విషయాలు వాళ్ల
కోసం కాదని, మీ కోసమేనని దేవుడు వాళ్లకు
బయల్పర్చాడు. పరలోకం నుండి వచ్చే పవిత్ర
శక్తి సహాయంతో మీకు మంచివార్త ప్రకటించిన
వాళ్లు[e] ఆ విషయాల్నే మీకు ప్రకటించారు. ఈ
విషయాల్నే దేవదూతలు కూడా తొంగిచూడా
లని కోరుకుంటున్నారు.

13 కాబట్టి, కష్టపడి పనిచేయడానికి మీ
మనసుల్ని సిద్ధం చేసుకోండి;[f] అన్ని విషయాల్లో
మీ ఆలోచనా సామర్థ్యాల్ని కాపాడుకోండి;[g]
యేసుక్రీస్తు బయల్పర్చబడినప్పుడు మీరు పొంద
బోయే అపారదయ మీద నిరీక్షణ ఉంచండి.
14 మీరు విధేయులైన పిల్లల్లా ఉండండి, దేవుని
గురించి తెలియని రోజుల్లో మీకున్న చెడ్డ కోరి
కల ప్రకారం నడుచుకోకండి.* 15 మిమ్మల్ని
పిలిచిన దేవుడు పవిత్రుడు, ఆయనలాగే
మీరు కూడా మీ ప్రవర్తనంతటిలో పవిత్రులుగా
ఉండండి.[h] 16 ఎందుకంటే లేఖనాల్లో ఇలా
రాసివుంది: "మీరు పవిత్రులుగా ఉండాలి, ఎందు
కంటే నేను పవిత్రుణ్ణి."[i]

17 ఎవరి పనికి తగ్గట్టు వాళ్లకు నిష్పక్షపా
తంగా తీర్పుతీర్చే తండ్రికి[j] మీరు ప్రార్థిస్తుంటే
గనుక, ఈ లోకంలో తాత్కాలిక నివాసు
లుగా ఉన్నంతకాలం దైవభయంతో నడుచు
కోండి. 18 ఎందుకంటే, మీ పూర్వీకుల నుండి

---

1:2 *లేదా "భవిష్యత్తు తెలుసుకునే సామర్థ్యాన్ని ఉపయోగించి." 1:3 *లేదా "పునరుత్థానం చేయబడ్డాడు." 1:4 *లేదా "అక్షయమైన." #అక్ష., "స్వాస్థ్యాన్ని." 1:6 *లేదా "పరీక్షల." 1:7 *లేదా "శుద్ధి చేయబడినా."

1:14 *లేదా "మలచబడడం ఆపేయండి."

---

**1వ అధ్యా.**
a మత్త 10:2
b అపొ 2:5, 9
c రోమా 8:29
d 2థె 2:13
e హెబ్రీ 12:22, 24
f ప్రక 20:6
g 1పే 1:23
h 1కొ 15:20
i 1కొ 15:53; 2తి 1:10; 1పే 5:4
j యోహా 14:2; 2తి 4:8
k 2కొ 4:17; 2తి 3:12
l యాకో 1:2, 3
m 2థె 1:7

**2వ వరుస**
a రోమా 6:22
b మత్త 13:17
c దాని 9:24-27
d యెష 53:5
e యోహా 15:26; అపొ 2:4
f లూకా 12:35
g ఎఫె 5:17; 1పే 4:7
h ద్వితీ 28:9; రోమా 12:1
i లేవీ 11:44; లేవీ 20:7, 26
j ద్వితీ 10:17

పారంపర్యంగా వచ్చిన వ్యర్థమైన జీవన విధానం
నుండి మీరు విడుదల చేయబడింది* వెండి,
బంగారం లాంటి నశించిపోయే# వాటితో కాదని[a]
మీకు తెలుసు. **19** బదులుగా అమూల్యమైన
రక్తంతో,[b] అంటే ఏ కళంకం గానీ మచ్చ గానీ
లేని గొర్రెపిల్ల రక్తంలాంటి[c] క్రీస్తు రక్తంతో[d] మీరు
విడుదల చేయబడ్డారు. **20** ప్రపంచం పుట్టక
ముందే* దేవుడు ఆయన్ని ఎంచుకున్నాడు,[e] కానీ
ఈ చివరి రోజుల్లో ఆయన మీకోసం వెల్లడి
చేయబడ్డాడు.[f] **21** ఆయన ద్వారానే మీరు
దేవుని మీద నమ్మకం ఉంచుతున్నారు.[g] దేవుడే
ఆయన్ని మృతుల్లో నుండి బ్రతికించి ఆయనకు
మహిమను ఇచ్చాడు.[h] దానివల్ల మీరు దేవుని
మీద విశ్వాసం, నిరీక్షణ ఉంచగలుగుతారు.

**22** సత్యానికి లోబడడం వల్ల మిమ్మల్ని
మీరు శుద్ధీకరించుకున్నారు. అందుకే వేషధా
రణలేని సహోదర అనురాగం[i] మీలో ఉంది.
కాబట్టి మనస్ఫూర్తిగా ఒకరి మీద ఒకరు ప్రగాఢ
మైన ప్రేమ చూపించుకోండి.[j] **23** ఎందుకంటే,
మీరు కుళ్లిపోయే# విత్తనం నుండి కాదు
గానీ కుళ్లిపోయే అవకాశం లేని* విత్తనం△[k]
నుండి మళ్లీ పుట్టారు;[l] ఎల్లకాలం నిలిచేవాడూ
సజీవుడూ అయిన దేవుని వాక్యం[m] ద్వారా అలా
పుట్టారు. **24** లేఖనం చెప్తున్నట్టుగా, "మను
షులంతా గడ్డి లాంటివాళ్లు, వాళ్ల వైభవం
గడ్డిపువ్వు లాంటిది; గడ్డి వాడిపోతుంది, పువ్వు
రాలిపోతుంది, **25** కానీ యెహోవా* మాట#
ఎప్పటికీ నిలుస్తుంది."[n] మీకు ప్రకటించబడిన
మంచివార్తే ఆ "మాట."#

**2** కాబట్టి అన్నిరకాల చెడుతనాన్ని,[o]
మోసాన్ని, కపటాన్ని, ఈర్ష్యను, వెనక
మాట్లాడుకోవడాన్ని వదిలేయండి. **2** అయితే,
రక్షణ పొందే దిశగా ఎదగడం కోసం, అప్పుడే
పుట్టిన పిల్లల్లా,[p] వాక్యం అనే స్వచ్ఛమైన పాల
మీద ఆకలిని పెంచుకోండి.[q] **3** ఎందుకంటే,
ప్రభువు దయగలవాడని మీరు రుచిచూసి*
తెలుసుకున్నారు.

**4** మీరు సజీవమైన రాయిగా ఉన్న ఆయన
దగ్గరికి వచ్చారు. మనుషులు ఆయన్ని తిరస్క
రించారు;[a] కానీ దేవుడు ఆయన్ని ఎంపిక
చేసుకున్నాడు, దేవునికి ఆయన అమూల్య
మైన వ్యక్తి.[b] **5** మీరు కూడా సజీవమైన
రాళ్లుగా ఉన్నారు. దేవుని పవిత్రశక్తి ద్వారా
మీరు ఒక ఇల్లుగా కట్టబడుతున్నారు.[c] యేసు
క్రీస్తు ద్వారా, దేవుని పవిత్రశక్తికి అనుగుణంగా
దేవునికి ఇష్టమైన బలులు[d] అర్పించే[e] పవిత్ర
మైన యాజక బృందంగా ఉండడానికి మీరు
అలా కట్టబడుతున్నారు. **6** ఎందుకంటే లేఖ
నంలో ఇలా ఉంది: "ఇదిగో! నేను ఎంపిక చేసు
కున్న రాయిని, అమూల్యమైన పునాది మూల
రాయిని సీయోనులో ఉంచుతున్నాను. దానిమీద
విశ్వాసం చూపించే వాళ్లెవ్వరూ ఎప్పుడూ నిరాశ
పడరు."*[f]

**7** మీరు విశ్వాసులు కాబట్టి మీకు
ఆయన అమూల్యమైన వ్యక్తి; కానీ విశ్వసించ
నివాళ్ల విషయానికొస్తే, "కట్టేవాళ్లు వద్దనుకున్న
రాయి[g] ముఖ్యమైన మూలరాయి* అయింది,"[h]
**8** అలాగే "అడ్డురాయి, అడ్డుబండ" అయింది.[i]
వాళ్లు వాక్యానికి లోబడరు కాబట్టి దానికి తగిలి
పడిపోతున్నారు. అలాంటివాళ్లకు చివరికి పట్టే
గతి అదే. **9** కానీ మీరు, చీకటిలో నుండి
అద్భుతమైన తన వెలుగులోకి మిమ్మల్ని పిలిచిన
దేవుని[j] "గొప్ప లక్షణాల* గురించి దేశదేశాల్లో
ప్రకటించడానికి ఎంచుకోబడిన వంశం,[k] రాజు
లైన యాజక బృందం, పవిత్ర జనం,[l] దేవుని
సొత్తైన ప్రజలు."[m] **10** ఎందుకంటే ఒకప్పుడు
మీరు దేవుని ప్రజలు కాదు, కానీ ఇప్పుడు మీరు
ఆయన ప్రజలు;[n] ఒకప్పుడు మీరు కరుణ పొంద
లేదు, కానీ ఇప్పుడు మీరు కరుణ పొందారు.[o]

**11** ప్రియ సహోదరులారా, ఈ లోకంలో
మీరు పరదేశులుగా, తాత్కాలిక నివాసులుగా
ఉన్నారు. కాబట్టి మీకు వ్యతిరేకంగా పోరాడే

**1వ అధ్యా.**
a 1కొ 6:20
b యెష 53:12; హెబ్రీ 9:14
c నిర్గ 12:5; యోహా 1:29
d 1కొ 5:7
e యోహా 17:5; ఎఫె 1:4
f కొలొ 1:26, 27
g యోహా 14:6
h హెబ్రీ 2:9
i రోమా 12:9; 1యో 3:17
j 1తి 1:5
k యోహా 3:6
l యోహా 3:3; 2కొ 5:17
m యోహా 6:63; యాకో 1:18
n యెష 40:6-8

**2వ అధ్యా.**
o గల 5:16; యాకో 1:21
p మార్కు 10:15
q 2తి 3:15

**2వ వరుస**
a యెష 53:3; యోహా 19:15
b కీర్త 118:22; యెష 42:1; మత్త 21:42; అపొ 4:11
c ఎఫె 2:21
d రోమా 12:1
e హెబ్రీ 13:15
f యెష 28:16
g కీర్త 69:8
h కీర్త 118:22; మత్త 21:42; అపొ 4:11
i యెష 8:14
j కొలొ 1:13
k యెష 43:20, 21
l ప్రక 5:10; ప్రక 20:6
m నిర్గ 19:5, 6; మలా 3:17
n హోషే 1:10; రోమా 9:25
o హోషే 2:23

**1:18** *అక్ష., "విమోచించబడింది; విడిపించబడింది." **1:18, 23** #లేదా "క్షయమైన." **1:20** *అక్ష., "(విత్తనం) పడకముందే," అంటే ఆదాముహవ్వలకు పిల్లలు పుట్టకముందే. **1:23** *లేదా "అక్షయమైన." △అంటే, పునరుత్పత్తి చేసే లేదా ఫలించే సామర్థ్యం ఉన్న విత్తనం. **1:25** *అనుబంధం A5 చూడండి. #లేదా "వాక్యం."

**2:3** *లేదా "అనుభవపూర్వకంగా." **2:6** *అక్ష., "సిగ్గుపర్చబడరు." **2:7** *అక్ష., "మూలకు తల." **2:9** *అంటే, స్తుతిపాత్రమైన ఆయన లక్షణాలు, పనులు.

శరీర కోరికలకు[a] దూరంగా ఉండమని[b]
మిమ్మల్ని వేడుకుంటున్నాను. **12** లోక ప్రజల
మధ్య మీ మంచి ప్రవర్తనను కాపాడుకోండి.[c]
అప్పుడు, తప్పు చేశారని మిమ్మల్ని నిందించిన
వాళ్లు మీ మంచిపనుల్ని కళ్లారా చూడగలుగు
తారు,[d] దేవుడు తనిఖీ చేసే రోజున ఆయన్ని
మహిమపర్చగలుగుతారు.

**13** మనుషులు స్థాపించిన ప్రతీ అధికా
రానికి ప్రభువును బట్టి లోబడివుండండి.[e] మీ
మీద అధికారిగా ఉన్నందుకు రాజుకు లోబడి
వుండండి. **14** అలాగే అధిపతులకు కూడా
లోబడివుండండి. ఎందుకంటే వాళ్లు తప్పు చేసిన
వాళ్లను శిక్షించడానికి, మంచి చేసినవాళ్లను
మెచ్చుకోవడానికి రాజు నియమించిన వ్యక్తులు.[f]
**15** ఎందుకంటే మీరు మంచి చేయడం ద్వారా,
మూర్ఖంగా మాట్లాడే తెలివితక్కువ మనుషుల
నోళ్లు మూయించాలనేది[g] దేవుని ఇష్టం.
**16** మీరు స్వతంత్రులుగా ఉండండి. అయితే మీ
స్వేచ్ఛను తప్పు చేయడానికి సాకుగా* ఉపయో
గించుకోకుండా, దేవునికి దాసులుగా ఉండండి.[h]
**17** అన్నిరకాల ప్రజల్ని ఘనపర్చండి;[i] ప్రపం
చవ్యాప్త సహోదర బృందాన్ని ప్రేమించండి;[j] దేవు
నికి భయపడుతూ ఉండండి;[k] రాజును ఘన
పర్చండి.

**18** సేవకులు తమ యజమానులకు పూర్తి
గౌరవంతో లోబడివుండాలి.[l] మంచి యజమా
నులకు, అర్థంచేసుకునే యజమానులకే కాదు,
కఠినులైన యజమానులకు కూడా అలా లోబ
డివుండాలి. **19** ఎందుకంటే, దేవుని ముందు
మంచి మనస్సాక్షి కలిగివుండడానికి కష్టాల్ని*
సహించేవాళ్లను, అన్యాయంగా బాధలుపడే
వాళ్లను దేవుడు ఇష్టపడతాడు. **20** పాపం చేసి
నందుకు దెబ్బలు తిని సహిస్తే అందులో
గొప్పతనం ఏముంది?[m] అయితే, మంచి చేసినం
దుకు బాధలుపడి సహిస్తే దేవుడు దాన్ని ఇష్టప
డతాడు.[n]

**21** నిజానికి, ఇందుకోసమే మీరు పిల
వబడ్డారు. క్రీస్తు కూడా మీ కోసం బాధలు అను
భవించి, మీరు నమ్మకంగా తన అడుగు
జాడల్లో నడవాలని మీకు ఆదర్శాన్ని
ఉంచాడు.[a] **22** ఆయన ఏ పాపం చేయ
లేదు,[b] ఆయన నోట ఏ మోసం కనిపించలేదు.[c]
**23** ఇతరులు ఆయన్ని అవమానించినప్పుడు*[d]
ఆయన తిరిగి వాళ్లను అవమానించలేదు.#[e]
ఆయన బాధ అనుభవించినప్పుడు[f] తనను
బాధపెట్టినవాళ్లను బెదిరించలేదు. బదులుగా
నీతిగా తీర్పుతీర్చే దేవునికే[g] తనను తాను
అప్పగించుకున్నాడు. **24** ఆయన కొయ్యకు*
దిగగొట్టబడినప్పుడు, తన సొంత శరీరంతో
మన పాపాల్ని మోశాడు.[h] మనం పాపం విష
యంలో చనిపోయి, నీతి విషయంలో బ్రతకాలని
అలా చేశాడు. "ఆయన గాయాల వల్ల మీరు
బాగయ్యారు."[i] **25** ఎందుకంటే ఒకప్పుడు
మీరు దారితప్పిన గొర్రెల్లా ఉండేవాళ్లు;[j] కానీ
ఇప్పుడు, మీ ప్రాణాల్ని సంరక్షించే కాపరి[k] దగ్గ
రికి* తిరిగొచ్చారు.

**3** అలాగే భార్యలారా, మీరు మీ భర్తలకు
లోబడివుండండి.[l] అప్పుడు, భర్త ఒకవేళ
వాక్యానికి లోబడని వ్యక్తయితే, అతను భార్య
మంచి ప్రవర్తనను చూసి వాక్యం లేకుండానే
విశ్వాసంలోకి వచ్చే అవకాశం ఉంది.[m]
**2** ఎందుకంటే మీరు చూపించే ప్రగాఢ గౌర
వాన్ని, మీ పవిత్ర ప్రవర్తనను అతను కళ్లారా
చూస్తాడు.[n] **3** మీరు పైకి కనిపించే అలంక
రణ మీద, అంటే జడలు అల్లుకోవడం, బంగారు
నగలు పెట్టుకోవడం[o] లేదా ఖరీదైన దుస్తులు
వేసుకోవడం మీద దృష్టిపెట్టకండి. **4** బదు
లుగా మీ హృదయ అలంకరణ మీద దృష్టి
పెట్టండి. ప్రశాంతత, సౌమ్యత అనే లక్షణాలతో
మిమ్మల్ని మీరు అలంకరించుకోండి.[p] ఈ అలంక
రణ చెరిగిపోనిది, దేవుని దృష్టిలో చాలా విలువై
నది. **5** గతంలో దేవుని మీద నిరీక్షణ ఉంచిన
భక్తిగల స్త్రీలు తమ భర్తలకు లోబడివుంటూ
తమను తాము అలాగే అలంకరించుకునేవాళ్లు.
**6** శారా కూడా అబ్రాహామును, "నా ప్రభువు"
అని పిలుస్తూ అతనికి లోబడింది.[q] మీరు కూడా
మంచి చేస్తూ, భయానికి చోటివ్వకుండా ఉంటే[r]
ఆమె పిల్లలుగా ఉంటారు.

---

**2:16** *లేదా "తప్పును దాచిపెట్టడానికి." **2:19** *లేదా "దుఃఖాన్ని; నొప్పిని." **2:23** *లేదా "దూషించినప్పుడు." #లేదా "దూషించలేదు." **2:24** *లేదా "చెట్టుకు." **2:25** *లేదా "మీ ప్రాణాల కాపరి, పర్యవేక్షకుడు అయిన వ్యక్తి దగ్గరికి."

---

**2వ అధ్యా.**
a గల 5:17
b గల 5:24
c 1తి 3:7
d మత్త 5:16
e ఎఫె 6:5; తీతు 3:1
f రోమా 13:3, 4
g తీతు 2:7, 8
h 1కొ 7:22
i లేవీ 19:32; రోమా 12:10; రోమా 13:7
j 1యో 4:21
k కీర్త 111:10; సామె 8:13
l ఎఫె 6:5; 1తి 6:1; తీతు 2:9
m 1పే 4:15
n మత్త 5:10; అపో 5:41; 1పే 4:14

**2వ వరుస**
a మత్త 16:24; యోహా 13:15
b యోహా 8:46; హెబ్రీ 4:15
c యెష 53:9
d మత్త 27:39
e యెష 53:7; రోమా 12:21
f హెబ్రీ 5:8
g యిర్మీ 11:20; యోహా 8:50
h లేవీ 16:21
i యెష 53:5
j యెష 53:6
k కీర్త 23:1; యెష 40:11

**3వ అధ్యా.**
l రోమా 7:2; 1కొ 11:3
m 1కొ 7:16
n 1పే 2:12
o సామె 11:22
p కొలొ 3:10, 12; 1తి 2:9, 10
q ఆది 18:12; ఎఫె 5:33
r సామె 3:25

**7** అలాగే భర్తలారా, మీరు మీ భార్యల్ని అర్థం
చేసుకుంటూ* కాపురం చేయండి. స్త్రీలు మీకన్నా
బలహీనమైనవాళ్లు, సున్నితమైన పాత్ర లాంటి
వాళ్లు; అంతేకాదు దేవుడు అపారదయతో ఇచ్చే
జీవాన్ని పొందే విషయంలో వాళ్లు మీ తోటి
వారసులు.[a] కాబట్టి వాళ్లకు గౌరవం ఇవ్వండి.[b]
అప్పుడు మీ ప్రార్థనలకు ఆటంకం కలగకుండా
ఉంటుంది.

**8** చివరిగా, మీరందరూ ఏకమనస్సు కలిగి
వుండండి;*[c] సహానుభూతిని, సహోదర అనురా
గాన్ని, కనికరాన్ని,[d] వినయాన్ని చూపించండి.[e]
**9** మీకు ఎవరైనా హానిచేస్తే తిరిగి వాళ్లకు
హానిచేయకండి,[f] ఎవరైనా మిమ్మల్ని అవమా
నిస్తే తిరిగి వాళ్లను అవమానించకండి.[g] బదు
లుగా వాళ్లను దీవించండి,[h] ఇందుకోసమే దేవుడు
మిమ్మల్ని పిలిచాడు. అప్పుడు మీరు దీవెన
పొందుతారు.*

**10** ఎందుకంటే లేఖనం ఇలా చెప్తోంది:
“జీవాన్ని ప్రేమిస్తూ, ఎన్నో మంచి రోజులు చూడా
లనుకునే వ్యక్తి, చెడ్డమాటలు మాట్లాడకుండా
నాలుకను, కపటంతో మాట్లాడకుండా పెదాల్ని
అదుపులో పెట్టుకోవాలి.[i] **11** అతను చెడుకు
దూరంగా ఉండాలి,[j] మంచి చేయాలి; శాంతిని
వెదికి, దాన్ని వెంటాడాలి.[k] **12** ఎందుకంటే
యెహోవా* కళ్లు నీతిమంతుల్ని చూస్తూ
ఉంటాయి, ఆయన చెవులు వాళ్ల ప్రార్థనల్ని#
వింటాయి. అయితే యెహోవా* ముఖం చెడ్డ
పనులు చేసేవాళ్లకు వ్యతిరేకంగా ఉంది.”[l]

**13** నిజానికి, మీరు మంచిపనుల విషయంలో
ఉత్సాహం చూపిస్తే మీకు ఎవరు హానిచేస్తారు?[m]
**14** మీరు నీతిమంతులుగా ఉన్నందుకు బాధలు
పడాల్సి వచ్చినా, మీరు సంతోషంగా ఉంటారు.[n]
అయితే, వాళ్లు భయపడేదానికి మీరు భయ
పడకండి,* ఆందోళనపడకండి. **15** కానీ మీ
హృదయాల్లో క్రీస్తును ప్రభువుగా, పవిత్రుడిగా
స్వీకరించండి. మీ నిరీక్షణ గురించి అడిగే ప్రతీ
ఒక్కరికి జవాబు ఇవ్వడానికి ఎప్పుడూ సిద్ధంగా
ఉండండి. అయితే, అలా జవాబు ఇస్తున్నప్పుడు
సౌమ్యంగా,[a] ప్రగాఢ గౌరవంతో మాట్లాడండి.[b]

**16** మంచి మనస్సాక్షిని కాపాడుకోండి.[c]
అప్పుడు ప్రజలు మిమ్మల్ని ఏ రకంగానైనా
నిందిస్తే, క్రీస్తు శిష్యులుగా మీరు చూపించే
మంచి ప్రవర్తన వల్ల[d] వాళ్లు సిగ్గుపడతారు.
**17** మీరు చెడు చేస్తున్నందుకు బాధలుప
డడం కన్నా, మంచి చేస్తున్నందుకు బాధలుప
డడం మేలు[e] (ఒకవేళ ఆ బాధల్ని దేవుడు
అనుమతిస్తే). **18** ఎందుకంటే అనీతిమంతుల
కోసం నీతిమంతుడైన క్రీస్తు[f] అన్నికాలాలకు సరి
పోయేలా ఒక్కసారే చనిపోయాడు. పాపాల్ని తీసే
యడానికి, మిమ్మల్ని దేవుని దగ్గరికి నడిపించ
డానికి ఆయన అలా చనిపోయాడు.[g] ఆయన
మానవ శరీరంతో చనిపోయాడు, కానీ పర
లోక సంబంధమైన శరీరంతో బ్రతికించబడ్డాడు.[h]
**19** క్రీస్తు పరలోక సంబంధమైన శరీరంతోనే
వెళ్లి, బంధించబడివున్న దేవదూతలకు[i] ప్రకటిం
చాడు. **20** ఆ దేవదూతలు నోవహు కాలంలో
అవిధేయులయ్యారు. ఆ కాలంలో ఓడ నిర్మిం
చబడుతుండగా[j] దేవుడు ఓర్పుతో వేచిచూస్తూ
ఉన్నాడు.[k] ఆ ఓడలో కొందరే, అంటే ఎనిమిది
మంది* మాత్రమే నీటి ద్వారా రక్షించబడ్డారు.[l]

**21** దానికి పోలికగా ఉన్న బాప్తిస్మం కూడా
యేసుక్రీస్తు పునరుత్థానం ద్వారా మిమ్మల్ని
ఇప్పుడు రక్షిస్తోంది (బాప్తిస్మం అంటే శరీర
మలినాన్ని తీసేసుకోవడం కాదుగానీ, మంచి
మనస్సాక్షి[m] కోసం దేవునికి చేసుకునే విన్నపం).
**22** యేసుక్రీస్తు పరలోకానికి వెళ్లాడు, దేవుని
కుడిపక్కన ఉన్నాడు.[n] దేవుడు దేవదూతల్ని,
అధికారాల్ని ఆయనకు లోబర్చాడు.[o]

**4** క్రీస్తు మనిషిగా ఉన్నప్పుడు బాధలు అను
భవించాడు, కాబట్టి మీరు కూడా క్రీస్తులా
ఆలోచించడానికి సిద్ధమవ్వండి;* ఎందుకంటే
బాధలు అనుభవించే వ్యక్తి పాపం చేయడం మానే
శాడని చూపిస్తాడు.[p] **2** ఇకపై మనుషుల
కోరికల ప్రకారం కాకుండా[q] దేవుని ఇష్టప్రకారం

3:7 *లేదా “మీ భార్యలతో జ్ఞానం ప్రకారం.” 3:8 *లేదా “ఒకేలా ఆలోచించండి.” 3:9 *లేదా “దీవెనను స్వాస్థ్యంగా పొందుతారు.” 3:12 *అనుబంధం A5 చూడండి. #లేదా “అభ్యర్థనల్ని.” 3:14 *లేదా “వాళ్ల బెదిరింపులకు భయపడకండి” అయ్యుంటుంది.

3:20 *లేదా “ప్రాణాలు.” 4:1 *లేదా “అలాంటి మనోవైఖరిని ఆయుధంగా ధరించండి.”

**3వ అధ్యా.**
a గల 3:28
b ఎఫె 5:25
c 1కొ 1:10
d రోమా 12:10
e రోమా 15:5
f రోమా 12:17
g 1పే 2:23
h 1కొ 4:12
i యాకో 3:8
j సామె 8:13
k యాకో 3:17
l కీర్త 34:12-16
m రోమా 13:3, 4
n మత్త 5:11, 12 అపొ 5:41

**2వ వరుస**
a 2తి 2:24, 25 తీతు 3:1, 2
b కొలొ 4:6
c అపొ 23:1 అపొ 24:16 1తి 1:5 1తి 1:18, 19 1తి 3:9
d 1పే 2:12
e కొలొ 1:24
f రోమా 5:6
g 2కొ 5:18
h 1తి 3:16
i 2పే 2:4 యూదా 6
j ఆది 6:14
k ఆది 6:2, 3
l ఆది 7:13, 23
m హెబ్రీ 10:22
n కీర్త 110:1 అపొ 7:55
o మత్త 28:18 1కొ 15:25 ఎఫె 1:20, 21 ఫిలి 2:9, 10 హెబ్రీ 1:6

**4వ అధ్యా.**
p రోమా 6:11 కొలొ 3:5
q 2కొ 5:15

జీవించాలని[a] అతను అలా మానేస్తాడు.
**3** గతంలో మీరు లెక్కలేనట్టు* ప్రవర్తిస్తూ, అదు
పులేని వాంఛలు తీర్చుకుంటూ, అతిగా తాగుతూ,
విచ్చలవిడి విందులు# చేసుకుంటూ, తాగుబో
తుల విందుల్లో పాల్గొంటూ, అసహ్యమైన△ విగ్ర
హపూజలు చేస్తూ లోక ప్రజల ఇష్టప్రకారం
జీవించారు.[b] అవన్నీ చేయడానికి గతంలో మీరు
వెచ్చించిన సమయం చాలు. **4** మీరు ఇక
తమతో కలిసి చెడ్డపనులు చేయట్లేదని వాళ్లు
ఆశ్చర్యపోతున్నారు, అందుకే మీ గురించి చెడుగా
మాట్లాడుతున్నారు.[c] **5** కానీ వాళ్లు క్రీస్తుకు
జవాబు చెప్పాల్సి ఉంటుంది. ఆయన బ్రతికున్న
వాళ్లకు, మృతులకు తీర్పు తీర్చడానికి సిద్ధంగా
ఉన్నాడు.[d] **6** నిజానికి, ఇందుకే మృతులకు*
కూడా మంచివార్త ప్రకటించబడింది.[e] వాళ్లకు
మనుషుల దృష్టిలో శరీర ప్రకారం తీర్పు జరి
గినా, వాళ్లు దేవుని దృష్టిలో పవిత్రశక్తికి అనుగు
ణంగా జీవించాలని అలా ప్రకటించబడింది.

**7** అయితే అన్నిటి అంతం దగ్గరపడింది.
కాబట్టి మంచి వివేచన కలిగివుండండి,[f]
ప్రార్థించడానికి ఎప్పుడూ సిద్ధంగా* ఉండండి.[g]
**8** అన్నిటికన్నా ముఖ్యంగా, ఒకరి మీద
ఒకరు ప్రగాఢమైన ప్రేమ కలిగివుండండి.[h]
ఎందుకంటే ప్రేమ చాలా పాపాల్ని కప్పుతుంది.[i]
**9** గొణుక్కోకుండా ఒకరికొకరు ఆతిథ్యం ఇచ్చు
కుంటూ ఉండండి.[j] **10** మీరు పొందినంత
మేరకు మీలో ప్రతీ ఒక్కరు మీ వరాన్ని
ఒకరికొకరు పరిచారం చేసుకోవడానికి ఉప
యోగించండి. వివిధ రకాలుగా చూపించబడే
దేవుని అపారదయకు[k] మంచి గృహనిర్వాహకు
లుగా ఉంటూ అలా చేయండి. **11** ఎవరికైనా
మాట్లాడే సామర్థ్యం ఉంటే, అతను దేవుని సందే
శాల్ని చెప్తున్నట్టు మాట్లాడాలి; ఎవరైనా పరి
చారం చేస్తే, అతను దేవుడిచ్చే బలం మీద
ఆధారపడుతున్నట్టు ఆ పని చేయాలి;[l]
అప్పుడు యేసుక్రీస్తు ద్వారా దేవుడు అన్ని
విషయాల్లో మహిమపర్చబడతాడు.[a] యుగయు
గాలు మహిమ, బలం దేవునికే చెందుతాయి.
ఆమేన్.

**12** ప్రియ సహోదరులారా, మీరు అనుభ
విస్తున్న అగ్నిలాంటి కష్టాల్ని* చూసి, మీకు
ఏదో వింత జరుగుతున్నట్టు ఆశ్చర్యపోకండి.[b]
**13** బదులుగా, క్రీస్తు పడిన బాధల్లో మీరు పాలు
పంచుకుంటున్నారనే[c] విషయాన్ని బట్టి సంతో
షిస్తూ ఉండండి.[d] దానివల్ల మీరు, ఆయన
మహిమ బయల్పర్చబడినప్పుడు ఇంకా ఎక్కు
వగా ఆనందించగలుగుతారు.[e] **14** మీరు
క్రీస్తు పేరు కోసం నిందలు* ఎదుర్కొంటుంటే,
మీరు సంతోషంగా ఉంటారు.[f] ఎందుకంటే దేవుని
మహిమగల పవిత్రశక్తి మీ మీద ఉంది.

**15** అయితే, మీలో ఎవ్వరూ హంతకుడిగా
గానీ, దొంగగా గానీ, తప్పుచేసిన వాడిగా గానీ,
ఇతరుల విషయాల్లో జోక్యం చేసుకునే వాడిగా
గానీ బాధలు అనుభవించకూడదు.[g] **16** కానీ
ఎవరైనా క్రైస్తవుడిగా ఉన్నందుకు బాధలు అను
భవిస్తే అతను సిగ్గుపడకూడదు;[h] బదులుగా,
ఆ పేరుకు తగ్గట్టు జీవిస్తూ దేవుణ్ణి మహిమప
రుస్తూ ఉండాలి. **17** ఎందుకంటే, తీర్పు దేవుని
ఇంటి[i] దగ్గర మొదలయ్యే సమయం* వచ్చే
సింది. అది మనతోనే మొదలౌతుందంటే,[j]
దేవుని మంచివార్తకు లోబడనివాళ్ల గతి ఏంటి?[k]
**18** "రక్షణ పొందడానికి నీతిమంతుడే కష్టప
డాల్సి ఉందంటే, ఇక భక్తిహీనుడి పరిస్థితి,
పాపి పరిస్థితి ఏంటి?"[l] **19** కాబట్టి దేవుని
ఇష్టాన్ని నెరవేరుస్తున్నందుకు బాధలు పడుతు
న్నవాళ్లు, మంచి చేస్తూ నమ్మకమైన సృష్టికర్తకు
తమను తాము అప్పగించుకుంటూ ఉండాలి.

**5** కాబట్టి మీ తోటి పెద్దగా, క్రీస్తు పడిన
బాధల్ని చూసినవాడిగా, బయల్పర్చబడే
మహిమలో[m] పాలుపంచుకునేవాడిగా నేను
మీలోని పెద్దల్ని వేడుకునేది* ఏమిటంటే:
**2** పర్యవేక్షకులుగా సేవచేస్తూ,* మీ సంరక్ష

4:3 *లేదా "సిగ్గులేనట్టు." గ్రీకులో అసెల్గేయ అనే పదానికి బహువచనం ఉపయోగించారు. పదకోశం చూడండి. #లేదా "అల్లరి విందులు." △లేదా "అక్రమమైన." 4:6 *అంటే, తప్పుల వల్ల, పాపాల వల్ల చనిపోయిన స్థితిలో ఉన్నవాళ్లకు అని అర్థం. ఎఫెసీయులు 2:1 చూడండి. 4:7 *లేదా "అప్రమత్తంగా; మెలకువగా."

4:12 *లేదా "పరీక్షల్ని." 4:14 *లేదా "అవమానాలు." 4:17 *లేదా "నిర్ణయించబడిన సమయం." 5:1 *లేదా "ప్రోత్సహించేది." 5:2 *లేదా "దేవుని మందను జాగ్రత్తగా కనిపెట్టుకొని ఉంటూ."

**4వ అధ్యా.**
a గల 2:20
b 1కొ 5:11; గల 5:19, 21; ఎఫె 4:17-19
c 1పే 3:16
d అపొ 10:42; అపొ 17:31; 2తి 4:1; ప్రక 20:12
e ఎఫె 2:1
f రోమా 12:3; 1తి 3:2; తీతు 2:6
g కొలొ 4:2
h కొలొ 3:14
i సామె 10:12; సామె 17:9; 1కొ 13:4, 7
j 2కొ 9:7; హెబ్రీ 13:2
k రోమా 12:6-8
l యెష 12:2; ఎఫె 3:20

**2వ వరుస**
a 1కొ 10:31
b 1పే 5:9
c రోమా 8:17; 2తి 3:12
d అపొ 5:41
e 1పే 1:7
f యాకో 5:11
g 1తి 5:13
h హెబ్రీ 12:2
i హెబ్రీ 3:6
j 1కొ 11:32
k 2థె 1:7, 8
l సామె 11:31; మత్త 7:13, 14

**5వ అధ్యా.**
m రోమా 8:18

ణలో ఉన్న దేవుని మందను కాయండి.[a] బల
వంతంగా కాకుండా దేవుని ముందు ఇష్టపూర్వ
కంగా ఆ పని చేయండి;[b] అక్రమ లాభం మీద
ప్రేమతో కాకుండా,[c] ఉత్సాహంతో కాయండి;
**3** దేవుని సొత్తుగా* ఉన్నవాళ్ల మీద పెత్తనం
చెలాయించకుండా,[d] దేవుని మందకు ఆదర్శంగా
ఉండండి.[e] **4** ముఖ్య కాపరి[f] వెల్లడి చేయబ
డినప్పుడు మీరు వాడిపోని మహిమా కిరీటాన్ని
పొందుతారు.[g]

**5** అలాగే యువకులారా, పెద్దవాళ్లకు* లోబ
డివుండండి.[h] అయితే, మీరందరూ ఒకరితో
ఒకరు వినయంగా# వ్యవహరించండి. ఎందుకంటే
దేవుడు గర్విష్ఠుల్ని వ్యతిరేకిస్తాడు, కానీ విన
యస్థులకు అపారదయను అనుగ్రహిస్తాడు.[i]

**6** కాబట్టి, దేవుడు తగిన సమయంలో
మిమ్మల్ని హెచ్చించేలా ఆయన బలమైన చేతి
కింద మిమ్మల్ని మీరు తగ్గించుకుని ఉండండి.[j]
**7** అంతేకాదు, ఆయనకు మీ మీద శ్రద్ధ
ఉంది కాబట్టి మీ ఆందోళనంతా* ఆయన మీద
వేయండి.[k] **8** మీ ఆలోచనా సామర్థ్యాల్ని కాపా
డుకోండి, అప్రమత్తంగా ఉండండి! మీ శత్రువైన
అపవాది గర్జించే సింహంలా ఎవర్ని మింగాలా
అని వెతుకుతూ తిరుగుతున్నాడు.[l] **9** మీరు
విశ్వాసంలో స్థిరంగా ఉంటూ అతన్ని ఎదిరిం
చండి.[a] ఎందుకంటే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న
మీ సహోదరులందరూ* ఇలాంటి బాధలే అను
భవిస్తున్నారని మీకు తెలుసు.[b] **10** అయితే
మీరు కొంతకాలం బాధలు అనుభవించిన
తర్వాత, క్రీస్తు ద్వారా మిమ్మల్ని తన శాశ్వత
మహిమకు[c] పిలిచిన దేవుడే మీ శిక్షణను పూర్తి
చేస్తాడు. ఆయన అన్నివిధాలా అపారదయను
అనుగ్రహించే దేవుడు. ఆయన మిమ్మల్ని స్థిర
పరుస్తాడు,[d] బలపరుస్తాడు,[e] గట్టి పునాది మీద
మిమ్మల్ని నిలబెడతాడు. **11** బలం ఎప్పటికీ
ఆయనకే చెందాలి. ఆమేన్.

**12** నేను నమ్మకమైన సహోదరునిగా
భావించే సిల్వాను*[f] సహాయంతో ఈ చిన్న
ఉత్తరం రాశాను. మీకు ప్రోత్సాహాన్ని, దేవుని
నిజమైన అపారదయ ఇదే అన్న అభయాన్ని
ఇవ్వాలన్నదే నా ఉద్దేశం. ఆ అపారదయలో
స్థిరంగా ఉండండి. **13** బబులోనులో ఉన్న
ఆమె* మీకు శుభాకాంక్షలు చెప్తోంది. దేవుడు
మిమ్మల్ని ఎంచుకున్నట్టే ఆమెను కూడా ఎంచు
కున్నాడు. నా కుమారుడైన మార్కు[g] కూడా శుభా
కాంక్షలు చెప్తున్నాడు. **14** ప్రేమతో ముద్దు
పెట్టుకొని ఒకరినొకరు పలకరించుకోండి.

క్రీస్తు శిష్యులుగా ఉన్న మీ అందరికీ శాంతి
కలగాలి.

**5వ అధ్యా.**
a యెష 40:11 యోహా 21:16 అపొ 20:28
b యోహా 10:11
c 1తి 3:2, 3
d 2కొ 1:24
e ఫిలి 3:17
f హెబ్రీ 13:20
g 2తి 4:8 1పే 1:3, 4
h ఎఫె 5:21 యాకో 3:17
i సామె 3:34 యెష 57:15 యాకో 4:6
j లూకా 14:11
k కీర్త 55:22 మత్త 6:25
l లూకా 22:31

**2వ వరుస**
a ఎఫె 6:11 యాకో 4:7
b అపొ 14:22 2తి 3:12
c 2కొ 4:17 1థె 2:12
d 2థె 2:16, 17
e ఎఫె 6:10
f అపొ 15:27
g అపొ 12:12

5:3 *లేదా “స్వాస్థ్యంగా.” 5:5 *లేదా “పెద్దలకు.” #లేదా “దీనమనస్సుతో.” 5:7 *లేదా “చింతలన్నీ.”

5:9 *అక్ష., “సహోదర బృందమంతా.” 5:12 *సీల అని కూడా పిలవబడ్డాడు. 5:13 *ఇక్కడ “ఆమె” అనే పదం ఒక సంఘాన్ని సూచిస్తుండవచ్చు.

# పేతురు

## రాసిన రెండో ఉత్తరం

విషయసూచిక

1 శుభాకాంక్షలు (1)
మీ పిలుపును కాపాడుకోవడానికి శాయశక్తులా కృషిచేయండి (2-15)
విశ్వాసానికి జోడించాల్సిన లక్షణాలు (5-9)
ప్రవచన వాక్యం మీద నమ్మకం మరింత బలపర్చబడింది (16-21)

2 అబద్ధ బోధకులు కనిపిస్తారు (1-3)
అబద్ధ బోధకులకు తీర్పు ఖాయం (4-10ఎ)
దేవదూతలు టార్టరస్‌లో పడవేయబడ్డారు (4)
జలప్రళయం; సొదొమ, గొమొర్రా (5-7)

అబద్ధ బోధకుల
లక్షణాలు (10బి-22)

3 ఎగతాళి చేసేవాళ్లు రాబోయే నాశనాన్ని
పట్టించుకోరు (1-7)

యెహోవా ఆలస్యం చేయడు (8-10)

మీరు ఎలాంటి వ్యక్తులుగా ఉండాలో
ఆలోచించండి (11-16)

కొత్త ఆకాశం, కొత్త భూమి (13)

తప్పుదోవ పట్టకుండా జాగ్రత్తపడండి (17, 18)

---

**1** మన దేవుని నీతిని బట్టి, రక్షకుడైన యేసు
క్రీస్తు నీతిని బట్టి మా లాంటి అమూల్యమైన
విశ్వాసాన్ని సంపాదించుకున్న వాళ్లకు, యేసు
క్రీస్తు దాసుడూ అపొస్తలుడూ అయిన సీమోను
పేతురు రాస్తున్న ఉత్తరం.
**2** దేవుని గురించిన, మన ప్రభువైన యేసు
గురించిన సరైన జ్ఞానం ద్వారా మీరు దేవుని
అపారదయను, శాంతిని ఇంకా ఎక్కువగా
పొందాలని కోరుకుంటున్నాను. **3** దైవభక్తితో
జీవించడానికి కావాల్సినవన్నీ దేవుడు తన
శక్తితో మనకు అనుగ్రహించాడు.* తన గురించిన
సరైన జ్ఞానం ద్వారా అలా అనుగ్రహించాడు.[a]
తన మహిమను బట్టి, మంచితనాన్ని బట్టి
ఆయనే మనల్ని పిలిచాడు. **4** వాటి ద్వారా
ఆయన అమూల్యమైన, ఎంతో గొప్పవైన వాగ్దా
నాల్ని[b] మనకు అనుగ్రహించాడు.* మనం
తప్పుడు కోరికల# వల్ల కలిగే ఈ లోక కల్మషం
నుండి తప్పించుకున్నాం కాబట్టి, ఆ వాగ్దానాల
ద్వారా మనం తనలాంటి పరలోక సంబంధమైన
శరీరాన్ని పొందాలని[c] దేవుడు అలా చేశాడు.
**5** అందుకే, మీరు శాయశక్తులా కృషిచేస్తూ[d]
మీ విశ్వాసానికి మంచితనాన్ని,[e] మీ మంచిత
నానికి జ్ఞానాన్ని,[f] **6** మీ జ్ఞానానికి ఆత్మ
నిగ్రహాన్ని, మీ ఆత్మనిగ్రహానికి[g] సహనాన్ని,
మీ సహనానికి దైవభక్తిని,[h] **7** మీ దైవభక్తికి
సహోదర అనురాగాన్ని, మీ సహోదర అనురా
గానికి ప్రేమను జోడించండి.[i] **8** ఈ లక్షణాలు
మీలో సమృద్ధిగా ఉంటే, మన ప్రభువైన యేసు
క్రీస్తు గురించిన సరైన జ్ఞానం విషయంలో మీరు
సోమరులుగా ఉండరు, ప్రగతి సాధించకుండా*
ఉండరు.[a]
**9** ఎవరికైనా ఈ లక్షణాలు లేకపోతే అతను
గుడ్డివాడు, వెలుగును చూడకుండా అతను తన
కళ్లు మూసుకున్నాడు,*[b] అతను గతంలో
చేసిన పాపాల్ని దేవుడు కడిగేశాడనే[c] విష
యాన్ని అతను మర్చిపోయాడు. **10** సహోద
రులారా, మిమ్మల్ని దేవుడు పిలిచాడు,[d]
ఎంచుకున్నాడు కాబట్టి ఆ అర్హతను కాపాడుకో
వడానికి శాయశక్తులా కృషిచేయండి; మీరు ఆ
లక్షణాల్ని అలవర్చుకుంటూ ఉంటే, అసలె
న్నడూ విఫలం కారు.[e] **11** నిజానికి ఈ
విధంగా మన ప్రభువూ రక్షకుడూ అయిన యేసు
క్రీస్తు శాశ్వత రాజ్యంలోకి[f] మీకు ఘనస్వాగతం
లభిస్తుంది.[g]
**12** అందుకే, మీకు ఈ విషయాలు తెలిసినా
సరే, మీరు నేర్చుకున్న సత్యంలో మీరు
దృఢంగా ఉన్నా సరే, వాటిని మీకు గుర్తుచే
యడానికి నేను ఎప్పుడూ సిద్ధమే. **13** నేను
ఈ శరీరంలో*[h] ఉన్నంతకాలం మీకు జ్ఞాపికలు
ఇస్తూ[i] మిమ్మల్ని పురికొల్పడం సరైనదని అను
కుంటున్నాను. **14** ఎందుకంటే మన ప్రభువైన
యేసుక్రీస్తు కూడా నాకు స్పష్టం చేసినట్టు,[j] ఈ
శరీరం* నాకు ఇంక కొంతకాలమే ఉంటుందని
నాకు తెలుసు. **15** నేను వెళ్లిపోయిన తర్వాత
మీ అంతట మీరే ఈ విషయాలు గుర్తుచేసు
కునేలా, నేను ఎల్లప్పుడూ చేయగలిగినదంతా
చేస్తాను.
**16** మన ప్రభువైన యేసుక్రీస్తు శక్తి గురించి,

---

**1వ అధ్యా.**
a యోహా 17:3
b లూకా 22:29, 30; యోహా 14:2
c 1కొ 15:53; 1పే 1:3, 4; ప్రక 20:6
d ఫిలి 2:12; 2తి 2:15; యూదా 3
e ఫిలి 4:8
f యోహా 17:3; హెబ్రీ 5:14
g 1కొ 9:25; 2తి 2:24
h 2పే 2:9
i 1థె 4:9

**2వ వరుస**
a తీతు 3:14
b 1యో 2:9; ప్రక 3:17
c హెబ్రీ 9:14
d హెబ్రీ 3:1
e 2తి 4:7, 8
f దాని 2:44
g లూకా 16:9; యోహా 3:5
h 2కొ 5:1
i రోమా 15:15; యూదా 5
j యోహా 21:18

---

**1:3, 4** *లేదా "ఉచితంగా ఇచ్చాడు." **1:4** #లేదా "వాంఛల."

**1:8** *లేదా "నిష్ఫలులుగా." **1:9** *లేదా "గుడ్డివాడు, దూరదృష్టి లేనివాడు" అయ్యుంటుంది. **1:13** *లేదా "డేరాలో." **1:14** *లేదా "డేరా."

ప్రత్యక్షత గురించి మేము మీకు చెప్పినప్పుడు,
తెలివిగా అల్లిన కట్టుకథల ఆధారంగా దాన్ని
మీకు తెలియజేయలేదు. కానీ ఆయన గొప్ప
మహిమను మేము కళ్లారా చూశాం,[a] దాని
ఆధారంగానే మీకు తెలియజేశాం. **17** గొప్ప
మహిమగల దేవుడు, "ఈయన నా ప్రియ
కుమారుడు, ఈయన్ని చూసి నేను సంతో
షిస్తున్నాను"*[b] అని ఆయనకు చెప్పినప్పుడు
తండ్రైన దేవుని నుండి ఆయన ఘనతను, మహి
మను పొందాడు. **18** అవును, మేము ఆయ
నతో పాటు పవిత్రమైన కొండ మీద ఉన్నప్పుడు
ఆకాశం నుండి ఆ మాటలు రావడం విన్నాం.

**19** కాబట్టి ప్రవచన వాక్యం మీద మన
కున్న నమ్మకం మరింత బలపర్చబడింది. మీరు
ఆ వాక్యం మీద మనసుపెట్టి మంచిపని
చేస్తున్నారు. ఎందుకంటే (తెల్లవారి, వేకువ
చుక్క[c] ఉదయించే వరకు) చీకటిగా ఉన్న
చోట వెలిగే దీపంలా[d] ఆ వాక్యం మీ హృద
యాల్లో వెలుగుతోంది. **20** లేఖనాల్లో ఏ ప్రవ
చనం సొంత ఆలోచనల నుండి పుట్టదని మీకు
తెలుసు. **21** ఎందుకంటే ప్రవచనం ఎప్పుడూ
మనిషి ఇష్టాన్ని బట్టి కలగలేదు[e] కానీ
మనుషులు పవిత్రశక్తితో ప్రేరేపించబడి,[f] దేవుని
నుండి వచ్చిన విషయాలు మాట్లాడారు.

**2** అయితే, ఇశ్రాయేలు ప్రజల మధ్య అబద్ధ
ప్రవక్తలు కూడా బయల్దేరారు. అలాగే మీ
మధ్య కూడా అబద్ధ బోధకులు ఉంటారు.[g] వీళ్లు
రహస్యంగా విభజనలు* సృష్టిస్తారు, అవి మీ
విశ్వాసాన్ని పాడుచేస్తాయి. అంతేకాదు వాళ్లు
తమను కొన్న యజమానిని[h] కూడా వది
లేస్తారు. అలా తమ మీదికి తాము వేగంగా
నాశనాన్ని కొనితెచ్చుకుంటారు. **2** వాళ్ల లెక్క
లేనితనాన్ని*[i] చాలామంది అనుసరిస్తారు, వాళ్ల
కారణంగా ప్రజలు సత్యమార్గం గురించి చెడుగా
మాట్లాడుకుంటారు.[j] **3** అంతేకాదు, వాళ్లు
అత్యాశపరులు కాబట్టి మోసపూరిత మాటలతో
మిమ్మల్ని తమ స్వార్థానికి వాడుకుంటారు.
అయితే, ఎంతోకాలం క్రితమే వాళ్లకోసం నిర్ణయిం
చబడిన తీర్పు[a] ఆలస్యం కాదు, వాళ్లు తప్పక
నాశనమౌతారు.[b]

**4** పాపం చేసిన దేవదూతల్ని[c] దేవుడు శిక్షిం
చకుండా వదిలేయలేదు, వాళ్లను టార్టరస్‌లో*
పడేశాడు.[d] తీర్పు కోసం వాళ్లను కటిక చీకట్లో
సంకెళ్లతో# బంధించాడు.[e] **5** అలాగే, ప్రాచీన
లోకాన్ని కూడా ఆయన శిక్షించకుండా విడిచి
పెట్టలేదు.[f] బదులుగా, భక్తిహీన లోకం మీదికి
జలప్రళయాన్ని తీసుకొచ్చాడు;[g] నీతిని ప్రకటిం
చిన నోవహును,[h] మరో ఏడుగుర్ని రక్షించాడు.[i]
**6** అంతేకాదు దేవుడు సొదొమ, గొమొర్రా నగ
రాల్ని బూడిద చేసి వాటిని శిక్షించాడు.[j] ఇది
భక్తిహీనులకు జరగబోయేదానికి ఒక నమూ
నాగా ఉంది.[k] **7** అలాగే, దుష్టుల లెక్కలేని
తనాన్ని* చూసి చాలా బాధపడిన నీతిమంతుడైన
లోతును ఆయన రక్షించాడు.[l] **8** ఎందుకంటే,
ఆ నీతిమంతుడు దుష్టుల మధ్య నివసిస్తు
న్నప్పుడు వాళ్లు చేస్తున్న చెడ్డపనుల్ని చూసి,
వాటి గురించి విని ప్రతీరోజు చాలా బాధపడే
వాడు. **9** కాబట్టి, దైవభక్తిగల ప్రజల్ని
కష్టాల* నుండి ఎలా తప్పించాలో, తీర్పు
రోజున జరిగే నాశనం కోసం అనీతిమంతుల్ని[m]
ఎలా వేరుగా ఉంచాలో యెహోవాకు# తెలుసు.[n]
**10** ముఖ్యంగా, అక్రమ సంబంధాలు పెట్టుకొని
ఇతరుల్ని అపవిత్రం చేయాలని చూసేవాళ్లను,[o]
అధికారాన్ని ధిక్కరించేవాళ్లను[p] ఎలా వేరుగా
ఉంచాలో దేవునికి తెలుసు.

వాళ్లు తెగింపుతో, గర్వంతో గౌరవప్రదమైన
స్థానాల్లో ఉన్నవాళ్ల గురించి అమర్యాదగా
మాట్లాడడానికి భయపడరు. **11** కానీ దేవ
దూతల విషయానికొస్తే, వాళ్లకు ఈ అబద్ధ బోధ
కుల కన్నా ఎక్కువ బలం, శక్తి ఉన్నప్పటికీ
యెహోవా# మీద గౌరవంవల్ల వాళ్లు అవమాన
కరమైన మాటలతో ఆ బోధకుల్ని నిందించరు.[q]
**12** అయితే ఈ అబద్ధ బోధకులు మాత్రం,
సహజ ప్రవృత్తి ప్రకారం ప్రవర్తించే విచక్షణలేని

**1:17** *అక్ష., "ఈయన్ని నేను ఆమోదించాను."
**2:1** *అక్ష., "నాశనకరమైన తెగలు." **2:2** *లేదా "సిగ్గులేని ప్రవర్తనను." గ్రీకులో అసెల్జీయ అనే పదానికి బహువచనం ఉపయోగించారు. పదకోశం చూడండి.

**2:4** *పదకోశం చూడండి. #లేదా "కటిక చీకటి ఉన్న అగాధాల్లో" అయ్యుంటుంది. **2:7** *లేదా "సిగ్గులేని ప్రవర్తనను." గ్రీకులో అసెల్జీయ. పదకోశం చూడండి. **2:9** *లేదా "పరీక్షల." **2:9, 11** #అనుబంధం A5 చూడండి.

**1వ అధ్యా.**
a మత్త 17:2; మార్కు 9:2; లూకా 9:29
b కీర్త 2:7; మత్త 17:1, 5; మార్కు 9:7; లూకా 9:35
c సం 24:17; ప్రక 22:16
d కీర్త 119:105; యోహా 1:9
e 2తి 3:16
f 2స 23:2; అపొ 1:16; అపొ 28:25; 1పే 1:11

**2వ అధ్యా.**
g మత్త 24:24; 1తి 4:1
h 1కొ 6:20
i యూదా 4
j యెష 52:5

**2వ వరుస**
a యూదా 4
b 2పే 3:9
c ఆది 6:4; ఎఫె 6:12
d 1పే 3:19, 20
e యూదా 6
f ఆది 7:23
g 2పే 3:6
h ఆది 6:9; హెబ్రీ 11:7
i ఆది 8:18
j ఆది 19:24, 25
k యూదా 7
l ఆది 19:15, 16
m రోమా 2:5; 2పే 3:7
n కీర్త 34:19; 1కొ 10:13; 2తి 4:18; ప్రక 3:10
o యూదా 7
p నిర్గ 22:28; యూదా 8
q యూదా 9

జంతువుల్లా, పట్టబడి నాశనం చేయబడడానికే
పుట్టే జంతువుల్లా తమకు తెలియనివాటి గురించి
అవమానకరంగా మాట్లాడతారు.[a] వాళ్లు తమ
నాశనకరమైన ప్రవర్తన వల్ల తామే నాశన
మౌతారు, **13** వాళ్ల హానికరమైన ప్రవర్తనకు
ప్రతిఫలంగా వాళ్లకే హాని జరుగుతుంది.

వాళ్లు పట్టపగలే శరీర కోరికల్ని తీర్చుకుంటూ
అదే సంతోషం అనుకుంటారు.[b] వాళ్లు మీ మధ్య
మచ్చ లాంటివాళ్లు, మురికి లాంటివాళ్లు. వాళ్లు
విందుల్లో మీతో కలిసివుంటూనే, తమ మోస
పూరిత బోధల్ని వ్యాప్తిచేస్తూ ఇతరుల్ని తప్పుదోవ
పట్టించడంలో ఎక్కడలేని ఆనందం పొందుతారు.[c]
**14** వాళ్ల కళ్లు కామంతో నిండివుంటాయి;[d] వాళ్లు
పాపం చేయడం మానుకోలేరు; వాళ్లు విశ్వా
సంలో బలహీనంగా ఉన్నవాళ్లను బుట్టలో వేసు
కుంటారు. వాళ్ల హృదయం నిండా అత్యాశే.*
వాళ్లు శపించబడిన పిల్లలు. **15** వాళ్లు తిన్నని
దారిని విడిచిపెట్టి తప్పుదోవ పట్టారు, బహుమ
తిని పొందాలనే విపరీతమైన కోరికతో[e] తప్పు
చేసిన బెయోరు కుమారుడైన బిలాము బాటలో
నడిచారు.[f] **16** అతను తాను చేసిన తప్పు
వల్ల గద్దించబడ్డాడు.[g] నోరులేని గాడిద మనిషి
స్వరంతో మాట్లాడి ఆ ప్రవక్త చేయబోతున్న వెర్రి
పనిని అడ్డుకుంది.[h]

**17** ఆ అబద్ధ బోధకులు నీళ్లులేని బావులు,
పెనుగాలికి కొట్టుకుపోయే మబ్బులు. వాళ్ల
కోసం కటిక చీకటి సిద్ధం చేయబడి
ఉంది.[i] **18** వాళ్లు ఇతరుల్ని ముగ్ధుల్ని చేసే
విషయాలు మాట్లాడతారు, కానీ వాటిలో
ఏమీ ఉండదు. శరీర కోరికల్ని రేపడం ద్వారా,[j]
లెక్కలేనట్టు* ప్రవర్తించడం ద్వారా వాళ్లు, తప్పు
దారిలో నడిచే ప్రజల నుండి ఇప్పుడిప్పుడే
తప్పించుకున్నవాళ్లను బుట్టలో వేసుకుంటారు.[k]
**19** తాము చెప్పినట్టు చేస్తే స్వేచ్ఛ లభిస్తుందని
వాళ్లు ఇతరులకు వాగ్దానం చేస్తారు, కానీ
వాళ్లే భ్రష్టత్వానికి దాసులుగా ఉన్నారు;[l] ఎందు
కంటే ఒక వ్యక్తి దేనికైనా లొంగిపోయాడంటే
అతను దానికి దాసుడైనట్టే.*[a] **20** ప్రభువూ
రక్షకుడూ అయిన యేసుక్రీస్తు గురించిన
సరైన జ్ఞానం ద్వారా ఈ లోకంలోని పాపపు
బురద నుండి బయటపడిన తర్వాత[b] మళ్లీ
అవే చెడ్డపనులు చేస్తూ వాటికి దాసులైతే,
వాళ్ల చివరి స్థితి వాళ్ల మొదటి స్థితి కన్నా ఘోరంగా
ఉంటుంది.[c] **21** వాళ్లు నీతిమార్గం గురించిన
సరైన జ్ఞానాన్ని సంపాదించుకున్న తర్వాత పవిత్ర
మైన ఆజ్ఞల్ని విడిచిపెట్టడం కన్నా, అసలు ఆ
జ్ఞానాన్ని సంపాదించుకోకుండా ఉంటేనే బాగుం
డేది.[d] **22** వాళ్ల విషయంలో ఈ సామెత
నిజమైంది: “కుక్క తన వాంతి దగ్గరికి తిరిగెళ్లింది;
కడగబడిన పంది మళ్లీ బురదలో దొర్లడానికి
వెళ్లింది.”[e]

**3** ప్రియ సహోదరులారా, నా మొదటి ఉత్త
రంలోలాగే నేను రాస్తున్న ఈ రెండో ఉత్త
రంలో కూడా మీకు కొన్ని విషయాలు గుర్తుచేసి,
స్పష్టంగా ఆలోచించే మీ సామర్థ్యాల్ని పురికొల్పు
తున్నాను.[f] **2** పవిత్ర ప్రవక్తలు ముందే
చెప్పిన విషయాల్ని, రక్షకుడైన ప్రభువు మీ అపో
స్తలుల ద్వారా ఇచ్చిన ఆజ్ఞను మీరు గుర్తుం
చుకోవాలన్నదే నా ఉద్దేశం. **3** ముందుగా ఈ
విషయం తెలుసుకోండి. చివరి రోజుల్లో ఎగతాళి
చేసేవాళ్లు వస్తారు, మంచి విషయాల్ని ఎగతాళి
చేస్తారు. వాళ్లు తమ సొంత కోరికల్ని అనుస
రిస్తూ[g] **4** ఇలా అంటారు: “ఆయన ప్రత్యక్షత
గురించిన వాగ్దానం ఏమైంది?[h] మా పూర్వీకులు
చనిపోయిన* రోజు నుండి ఇప్పటివరకు ఏదీ
మారలేదు. అన్నీ సృష్టి ఆరంభం నుండి ఉన్నట్టే
ఉన్నాయి.”[i]

**5** వాళ్లు కావాలనే ఈ వాస్తవాన్ని పట్టించు
కోరు. ఎంతోకాలం క్రితం ఆకాశం ఉండేదని,
దేవుని నోటిమాటతో భూమి నీళ్లలో నుండి వేరు
చేయబడిందని, అది నీళ్ల మధ్యలో ఉండేదని,[j]
**6** జలప్రళయం వచ్చినప్పుడు ఆ నీళ్ల వల్లే
అప్పటి లోకం నాశనమైందని వాళ్లు పట్టించు
కోరు.[k] **7** అయితే ఇప్పుడున్న ఆకాశం, భూమి
అదే మాట వల్ల అగ్నిలో నాశనం కావడా
నికి సిద్ధంగా ఉంచబడ్డాయి; భక్తిహీనులు నాశ
నమయ్యే తీర్పు రోజు వరకు అవి అలా ఉంచ
బడుతున్నాయి.[l]

**2వ అధ్యా.**
a యూదా 10
b రోమా 13:13
c యూదా 12
d మత్త 5:28
e సం 22:7; నెహె 13:2
f సం 22:5, 6; యూదా 11; ప్రక 2:14
g సం 22:31, 34; సం 31:8
h సం 22:28
i యూదా 12, 13
j యూదా 16
k 2పే 2:14
l 1పే 2:16

**2వ వరుస**
a రోమా 6:16
b 2పే 1:4
c హెబ్రీ 6:4-6; హెబ్రీ 10:26
d లూకా 12:47; యోహా 15:22
e సామె 26:11

**3వ అధ్యా.**
f రోమా 15:15; 2పే 1:13
g యూదా 17, 18
h యిర్మీ 17:15; మత్త 24:48; లూకా 12:45
i యెహె 12:22, 27
j ఆది 1:6, 9
k ఆది 7:11, 23; మత్త 24:38, 39
l ద్వితీ 7:10; 2థె 1:7-9

**2:14** *లేదా “అత్యాశ చూపించే విషయంలో వాళ్ల హృదయం ఆరితేరింది.” **2:18** *లేదా “సిగ్గులేనట్టు.” గ్రీకులో అసెల్జీయ అనే పదానికి బహువచనం ఉపయోగించారు. పదకోశం చూడండి.

**2:19** *లేదా “ఎవరికైనా లొంగిపోయాడంటే అతనికి దాసుడైనట్టే.” **3:4** *అక్ష., “మరణంలో నిద్రించిన.”

8 అయితే ప్రియ సహోదరులారా, ఈ
విషయం మర్చిపోకండి. యెహోవాకు* ఒక్క
రోజు వెయ్యి సంవత్సరాలతో సమానం, అలాగే
వెయ్యి సంవత్సరాలు ఒక్క రోజుతో సమానం.[a]
9 కొందరు అనుకుంటున్నట్టు యెహోవా* తన
వాగ్దానాన్ని నెరవేర్చే విషయంలో ఆలస్యం
చేయట్లేదు[b] కానీ మీ విషయంలో ఓర్పు
చూపిస్తున్నాడు. ఎందుకంటే ఎవ్వరూ నాశన
మవ్వడం ఆయనకు ఇష్టంలేదు. ఆయన, అంద
రికీ పశ్చాత్తాపపడే అవకాశం దొరకాలని కోరు
కుంటున్నాడు.[c] 10 అయితే, యెహోవా*
రోజు[d] దొంగలా వస్తుంది.[e] అప్పుడు ఆకాశం
గర్జన శబ్దంతో వేగంగా గతించిపోతుంది;[f]
ఆకాశంలోనివి, భూమిలోనివి తీవ్రమైన వేడి
వల్ల కరిగిపోతాయి; భూమి, దానిమీద జరిగే
పనులు బట్టబయలౌతాయి.[g]
11 ఇవన్నీ ఇలా నాశనమైపోతాయి కాబట్టి
మీరు ఎలాంటి వ్యక్తులుగా ఉండాలో ఆలోచిం
చండి. మీరు పవిత్రంగా నడుచుకుంటూ, దైవ
భక్తిగల పనులు చేస్తూ ఉండాలి. 12 అలాగే
యెహోవా* రోజు కోసం# ఎదురుచూస్తూ,△
దాన్ని ఎప్పుడూ మనసులో ఉంచుకుని జీవిం
చాలి.[h] ఆ సమయంలో ఆకాశం మంటల్లో కాలిపో
తుంది;[i] ఆకాశంలోనివి, భూమిలోనివి తీవ్రమైన
వేడికి కరిగిపోతాయి. 13 అయితే మనం,
ఆయన చేసిన వాగ్దానాన్ని బట్టి కొత్త ఆకాశం
కోసం, కొత్త భూమి కోసం ఎదురుచూస్తున్నాం;[a]
వాటిలో ఎప్పుడూ నీతి ఉంటుంది.*[b]
14 ప్రియ సహోదరులారా, మీరు వీటికోసం
ఎదురుచూస్తున్నారు కాబట్టి చివరికి ఆయన
దృష్టిలో మచ్చ గానీ కళంకం గానీ లేని
వాళ్లుగా, శాంతిని కాపాడుకున్న వాళ్లుగా
ఉండడానికి చేయగలిగినదంతా చేయండి.[c]
15 అంతేకాదు, మన ప్రభువు చూపించే ఓర్పు
మీ రక్షణ కోసమేనని గ్రహించండి. మన
ప్రియ సహోదరుడు పౌలు కూడా, దేవుడు తనకు
అనుగ్రహించిన తెలివి ప్రకారం దాని గురించే
మీకు రాశాడు.[d] 16 నిజానికి, అతను ఈ
విషయాల గురించి తన ఉత్తరాలన్నిట్లో మాట్లా
డాడు. అయితే వాటిలో ఉన్న కొన్ని విషయాలు
అర్థంచేసుకోవడానికి కష్టంగా ఉంటాయి. జ్ఞానం
లేనివాళ్లు, నిలకడ లేనివాళ్లు మిగతా లేఖనాల్ని
వక్రీకరించినట్టే ఆ విషయాల్ని కూడా వక్రీ
కరిస్తున్నారు, అలా తమ నాశనాన్ని కొనితెచ్చు
కుంటున్నారు.
17 ప్రియ సహోదరులారా, మీకు ఈ విష
యాలు ముందే తెలుసు కాబట్టి మీరు అక్ర
మంగా నడుచుకునేవాళ్ల మోసం వల్ల తప్పు
దోవ పట్టకుండా, మీ స్థిరత్వం కోల్పోకుండా
జాగ్రత్తగా ఉండండి.[e] 18 మన ప్రభువూ రక్ష
కుడూ అయిన యేసుక్రీస్తు అపారదయ విష
యంలో, జ్ఞానంవిషయంలో ఎదుగుతూ ఉండండి.
ఆయనకు ఇప్పుడూ, ఎల్లప్పుడూ మహిమ
కలగాలి. ఆమేన్.

3:8-10, 12 *అనుబంధం A5 చూడండి. 3:12 #అక్ష., “రోజు ప్రత్యక్షత కోసం.” △లేదా “బాగా కోరుకుంటూ.” అక్ష., “త్వరపెడుతూ.”

3:13 *లేదా “వాటిలో నీతి నివసిస్తుంది.”

3వ అధ్యా.
a కీర్త 90:4
b హబ 2:3
c రోమా 2:4
d యోవే 2:31 జెఫ 1:14
e 1థె 5:2
f ప్రక 21:1
g కీర్త 37:10 యెష 13:9 జెఫ 1:18 ప్రక 6:14
h జెఫ 1:14
i యెష 34:4

2వ వరుస
a యెష 65:17 యెష 66:22 ప్రక 21:1
b యెష 11:4, 5
c 2కొ 13:11
d రోమా 2:4
e మత్త 24:24 ఎఫె 4:14

# యోహాను

## రాసిన మొదటి ఉత్తరం

విషయసూచిక

1 జీవ వాక్యం (1-4)
వెలుగులో నడవడం (5-7)
పాపాల్ని ఒప్పుకోవాల్సిన అవసరం (8-10)

2 దేవునితో శాంతియుత సంబంధం తిరిగి నెలకొల్పుకోవడానికి తోడ్పడే బలి యేసే (1, 2)
ఆయన ఆజ్ఞల్ని పాటించడం (3-11)
పాత ఆజ్ఞ, కొత్త ఆజ్ఞ (7, 8)

ఉత్తరం రాయడానికి కారణాలు (12-14)
లోకాన్ని ప్రేమించకండి (15-17)
క్రీస్తువిరోధి గురించి హెచ్చరిక (18-29)

3 మనం దేవుని పిల్లలం (1-3)
దేవుని పిల్లలకు, అపవాది పిల్లలకు మధ్య తేడా (4-12)
అపవాది పనుల్ని యేసు నాశనం చేస్తాడు (8)
ఒకరి మీద ఒకరు ప్రేమ చూపించుకోండి (13-18)
దేవుడు మన హృదయాల కన్నా గొప్పవాడు (19-24)

4 సందేశాలు దేవుని నుండి వచ్చాయో లేదో నిర్ధారించుకోండి (1-6)
దేవుణ్ణి తెలుసుకోవడం, ఆయన్ని ప్రేమించడం (7-21)
“దేవుడు ప్రేమ” (8, 16)
ప్రేమలో భయం ఉండదు (18)

5 యేసుమీద విశ్వాసముంటే లోకాన్ని జయిస్తారు (1-12)
దేవుణ్ణి ప్రేమించడమంటే (3)
ప్రార్థనకున్న శక్తిమీద నమ్మకం (13-17)
దుష్టలోకంలో జాగ్రత్తగా ఉండండి (18-21)
లోకమంతా దుష్టుని గుప్పిట్లో ఉంది (19)

**1** జీవ వాక్యం[a] గురించి మేము మీకు
రాస్తున్నాం. ఆయన మొదటి నుండి
ఉన్నాడు, మేము ఆయన మాట్లాడుతుంటే
విన్నాం, ఆయన్ని కళ్లారా చూశాం, జాగ్ర
త్తగా గమనించాం, చేతులతో ముట్టుకున్నాం.
**2** (అవును, శాశ్వత జీవితం వెల్లడిచేయబ
డింది, మేము దాన్ని చూశాం, దాని గురించి
సాక్ష్యం ఇస్తున్నాం,[b] దాని గురించి మీకు ప్రక
టిస్తున్నాం. ఈ శాశ్వత జీవితం[c] తండ్రి నుండి
వచ్చింది, అది మాకు వెల్లడిచేయబడింది.)
**3** మేము చూసింది, విన్నది మీకు ప్రక
టిస్తున్నాం.[d] మేము తండ్రితో, ఆయన కుమా
రుడైన యేసుక్రీస్తుతో ఐక్యంగా* ఉన్నట్టే మీరు
మాతో ఐక్యంగా# ఉండాలని[e] అలా చేస్తున్నాం.
**4** మన ఆనందం సంపూర్ణం అవ్వాలని మేము
ఈ విషయాలు రాస్తున్నాం.

**5** మేము ఆయన నుండి విని, మీకు ప్రక
టిస్తున్న సందేశం ఇదే: దేవుడు వెలుగు,[f] ఆయ
నలో చీకటి ఏమాత్రం లేదు. **6** ఒకవేళ మనం,
“ఆయనతో ఐక్యంగా ఉన్నాం” అని చెప్పుకుంటూ
చీకట్లో నడుస్తూ ఉంటే, మనం అబద్ధమాడు
తున్నాం, మనం సత్యానికి అనుగుణంగా నడు
చుకోవట్లేదు.[g] **7** అయితే, ఆయన వెలుగులో
ఉన్నట్టే మనం కూడా వెలుగులో నడుస్తుంటే,
మనం ఒకరితో ఒకరం ఐక్యంగా ఉన్నాం, ఆయన
కుమారుడైన యేసు రక్తం మన పాపాలన్నిటి
నుండి మనల్ని పవిత్రుల్ని చేస్తుంది.[a]

**8** ఒకవేళ మనం, “మాలో ఏ పాపం లేదు”
అని చెప్పుకుంటే, మనల్ని మనం మోసం
చేసుకున్నట్టే,[b] మనలో సత్యం లేనట్టే. **9** కానీ
మనం మన పాపాల్ని ఒప్పుకుంటే, ఆయన నమ్మ
కమైనవాడు, నీతిమంతుడు కాబట్టి మనల్ని
క్షమిస్తాడు, అన్నిరకాల చెడుతనం నుండి మనల్ని
పవిత్రుల్ని చేస్తాడు.[c] **10** అయితే మనం,
“మేము పాపం చేయలేదు” అని చెప్పుకుంటే,
మనం ఆయన్ని అబద్ధాలకోరుగా చేస్తున్నట్టే,
ఆయన వాక్యం మనలో లేనట్టే.

**2** నా చిన్నపిల్లలారా, మీరు పాపం చేయ
కుండా ఉండాలని ఈ విషయాలు
మీకు రాస్తున్నాను. ఒకవేళ ఎవరైనా పాపం
చేసినా, తండ్రి దగ్గర మనకు ఒక సహాయ
కుడు* ఉన్నాడు, ఆయనే నీతిమంతుడైన
యేసుక్రీస్తు.[d] **2** ఆయన మన పాపాల కోసం
ప్రాయశ్చిత్త* బలిని అర్పించాడు.[e] కేవలం మన

**1:3** *లేదా “సహవాసంలో.” #లేదా “మా సహవాసంలో.”

**2:1** *లేదా “మన తరఫున వాదించే వ్యక్తి.” **2:2** *లేదా “దేవునితో శాంతియుత సంబంధం తిరిగి నెలకొల్పుకోవడానికి తోడ్పడే; దేవుణ్ణి శాంతింపజేసే.”

**1వ అధ్యా.**
*a* యోహా 1:4; యోహా 6:68
*b* యోహా 21:24; అపొ 2:32
*c* యోహా 17:3
*d* యోహా 15:26, 27; అపొ 4:20
*e* యోహా 17:20, 21
*f* యాకో 1:17
*g* 2కొ 6:14; ఎఫె 5:8; తీతు 1:16; 1యో 2:4

**2వ వరుస**
*a* రోమా 3:25; ఎఫె 1:7; హెబ్రీ 9:14; హెబ్రీ 10:22; ప్రక 1:5
*b* 1రా 8:46; ప్రస 7:20
*c* కీర్త 32:5; సామె 28:13; యాకో 5:16

**2వ అధ్యా.**
*d* హెబ్రీ 7:25
*e* రోమా 3:25; హెబ్రీ 2:17

పాపాల కోసమే కాదు, లోకమంతటా ఉన్న
ప్రజల పాపాల కోసం ఆ బలిని అర్పించాడు.[a]
3 మనం ఆయన ఆజ్ఞల్ని పాటిస్తూ ఉంటే,
మనకు ఆయన తెలుసని గ్రహిస్తాం. 4 ఎవ
రైనా, "నేను ఆయన్ని తెలుసుకున్నాను" అని
చెప్పుకుంటూ ఆయన ఆజ్ఞల్ని పాటించక
పోతే ఆ వ్యక్తి అబద్ధాలకోరు, అతనిలో సత్యం
లేదు. 5 కానీ ఎవరైనా ఆయన వాక్యాన్ని
పాటిస్తుంటే, దేవుని ప్రేమ అతనిలో నిజంగా
పరిపూర్ణం చేయబడింది. దీన్నిబట్టి మనం ఆయ
నతో ఐక్యంగా ఉన్నామని మనకు తెలుస్తుంది.[b]
6 ఆయనతో ఐక్యంగా ఉన్నానని చెప్పుకునే
వ్యక్తికి ఆయనలాగే నడుచుకుంటూ ఉండాల్సిన
బాధ్యత ఉంది.[c]

7 ప్రియ సహోదరులారా, నేను మీకు
రాస్తున్న ఆజ్ఞ కొత్తదేమీ కాదు, పాతదే, మొదటి
నుండీ మీ దగ్గర ఉన్నదే.[d] మీరు విన్న వాక్యమే
ఆ పాత ఆజ్ఞ. 8 యేసు, అలాగే మీరు పాటిం
చిన ఆ ఆజ్ఞనే మళ్లీ కొత్త ఆజ్ఞలా మీకు
రాస్తున్నాను. ఎందుకంటే చీకటి వెళ్లిపోతోంది,
నిజమైన వెలుగు ఇప్పటికే ప్రకాశిస్తోంది.[e]

9 వెలుగులో ఉన్నానని చెప్పుకుంటూ తన
సహోదరుణ్ణి ద్వేషించే వ్యక్తి ఇంకా చీకట్లోనే
ఉన్నాడు.[f] 10 తన సహోదరుణ్ణి ప్రేమించే
వ్యక్తి వెలుగులో ఉంటాడు, అతను దేని
వల్లా తడబడడు. 11 కానీ తన సహోద
రుణ్ణి ద్వేషించే వ్యక్తి చీకట్లో ఉన్నాడు, చీకట్లోనే
నడుస్తున్నాడు,[g] చీకటి వల్ల అతని కళ్లకు ఏమీ
కనిపించదు కాబట్టి అతను ఎక్కడికి వెళ్తున్నాడో
అతనికి తెలీదు.[h]

12 చిన్నపిల్లలారా, ఆయన* పేరును బట్టి
దేవుడు మీ పాపాల్ని క్షమించాడు[i] కాబట్టి మీకు
రాస్తున్నాను. 13 తండ్రులారా, మొదటి నుండి
ఉన్న వ్యక్తిని మీరు తెలుసుకున్నారు కాబట్టి
మీకు రాస్తున్నాను. యువకులారా, మీరు దుష్టు
డిపై[j] విజయం సాధించారు కాబట్టి మీకు
రాస్తున్నాను. చిన్నపిల్లలారా, మీరు తండ్రిని
తెలుసుకున్నారు కాబట్టి మీకు రాస్తున్నాను.
14 తండ్రులారా, మొదటి నుండి ఉన్న వ్యక్తిని
మీరు తెలుసుకున్నారు కాబట్టి మీకు రాస్తు
న్నాను. యువకులారా, మీరు బలవంతులు,
దేవుని వాక్యం మీ హృదయాల్లో ఉంది,[a] మీరు
దుష్టుడిపై విజయం సాధించారు[b] కాబట్టి మీకు
రాస్తున్నాను.

15 లోకాన్ని గానీ, లోకంలో ఉన్నవాటిని గానీ
ప్రేమించకండి.[c] ఎవరైనా లోకాన్ని ప్రేమిస్తే, ఆ
వ్యక్తిలో తండ్రి ప్రేమ ఉండదు;[d] 16 ఎందు
కంటే లోకంలో ఉన్న ప్రతీదానికి, అంటే
శరీరాశ,[e] నేత్రాశ,*[f] వస్తుసంపదల్ని గొప్పగా
చూపించుకోవడం# అనేవాటికి మూలం తండ్రి
కాదు, లోకమే. 17 అంతేకాదు లోకం, దాని
ఆశ నాశనం కాబోతున్నాయి,[g] అయితే దేవుని
ఇష్టాన్ని చేసే వ్యక్తి నిరంతరం జీవిస్తాడు.[h]

18 చిన్నపిల్లలారా, ఇది చివరి గంట. క్రీస్తు
విరోధి వస్తున్నాడని మీరు విన్నట్టే,[i] ఇప్ప
టికే చాలామంది క్రీస్తువిరోధులు వచ్చారు.[j] ఈ
వాస్తవాన్ని బట్టి ఇది చివరి గంట అని
మనకు తెలుసు. 19 వాళ్లు మన మధ్యే
ఉండేవాళ్లు, కానీ మనల్ని వదిలి వెళ్లిపోయారు,
వాళ్లు మనవాళ్లు* కాదు.[k] వాళ్లు మనవాళ్ల
యితే మనతోనే ఉండేవాళ్లు. కానీ వాళ్లు అలా
వెళ్లిపోయి, అందరూ మనవాళ్లు కాదని చూపిం
చారు.[l] 20 మీరు పవిత్రుడైన దేవుని చేత అభి
షేకించబడ్డారు,[m] అంతేకాదు మీ అందరికీ
జ్ఞానం ఉంది. 21 మీకు సత్యం తెలీదని కాదు
గానీ[n] మీకు సత్యం తెలుసు కాబట్టి, సత్యం
నుండి ఏ అబద్ధం పుట్టదు[o] కాబట్టి నేను మీకు
రాస్తున్నాను.

22 యేసే క్రీస్తని ఒప్పుకోని వ్యక్తి తప్ప అబద్ధా
లకోరు ఎవరు?[p] తండ్రిని, కుమారుణ్ణి ఒప్పు
కోని వ్యక్తే క్రీస్తువిరోధి.[q] 23 కుమారుణ్ణి ఒప్పు
కోని ప్రతీ వ్యక్తికి తండ్రి ఆమోదం కూడా
ఉండదు.[r] కానీ కుమారుణ్ణి ఒప్పుకునే వ్యక్తికి[s]
తండ్రి ఆమోదం కూడా ఉంటుంది.[t] 24 మీ
విషయానికొస్తే, మొదటి నుండి మీరు విన్న విష
యాలు మీ హృదయాల్లో ఉండాలి.[u] మొదటి
నుండి మీరు విన్న విషయాలు మీ హృదయాల్లో
ఉంటే, మీరు కుమారుడితో, తండ్రితో ఐక్యంగా

**2వ అధ్యా.**
a మత్త 20:28 యోహా 1:29
b యోహా 17:21
c 1పే 2:21
d యోహా 13:34
e యోహా 8:12
f 1కొ 13:2 1యో 3:15
g 1యో 4:20
h యోహా 12:35
i అపొ 4:12 అపొ 10:43
j యాకో 4:7

**2వ వరుస**
a 3యో 3
b రోమా 8:37
c రోమా 12:2 1కొ 7:31 తీతు 2:11, 12
d మత్త 6:24 యాకో 4:4
e మత్త 5:28 రోమా 13:14
f ఆది 3:6 సామె 27:20 మత్త 4:8
g 1కొ 7:31 1పే 1:24
h కీర్త 37:29 మత్త 7:21 యోహా 6:40
i 2థె 2:3 2పే 2:1
j 2థె 2:7 2యో 7 యూదా 4
k అపొ 20:30
l 1కొ 11:19
m 2కొ 1:21 1యో 2:27
n యోహా 8:31, 32
o యోహా 8:44
p 1యో 4:3 2యో 7
q 1యో 2:18
r యోహా 5:23
s రోమా 10:9, 10
t 1యో 4:15
u యోహా 14:23

2:12 *అంటే, యేసు.

2:16 *లేదా "కంటికి నచ్చేది కావాలనుకోవడం." #లేదా "తమకు ఉన్నవాటి గురించి గొప్పలు చెప్పుకోవడం." 2:19 *లేదా "మనలాంటి వాళ్లు."

ఉంటారు. **25** అంతేకాదు, ఆయనే స్వయంగా
మనకు శాశ్వత జీవితాన్ని[a] వాగ్దానం చేశాడు.

**26** మిమ్మల్ని తప్పుదోవ పట్టించడానికి
ప్రయత్నిస్తున్న వాళ్ల గురించి నేను ఈ విష
యాలు మీకు రాస్తున్నాను. **27** మీ విషయాని
కొస్తే, దేవుడు తన పవిత్రశక్తితో మిమ్మల్ని అభిషే
కించాడు,[b] ఆ పవిత్రశక్తి మీలో ఉంది. ఇప్పుడు
మీకు ఇంకొకరు బోధించాల్సిన అవసరం లేదు;
అయితే మిమ్మల్ని అభిషేకించడం ద్వారా దేవుడే
మీకు అన్ని విషయాలు బోధిస్తున్నాడు.[c] ఆ అభి
షేకం సత్యం, అది అబద్ధం కాదు, అది మీకు
బోధించినట్టే మీరు ఆయనతో ఐక్యంగా ఉండండి.[d]
**28** కాబట్టి చిన్నపిల్లలారా, మీరు ఆయనతో
ఐక్యంగా ఉండండి. అలాచేస్తే, ఆయన ప్రత్యక్ష
మైనప్పుడు మనం ధైర్యంగా ఉంటాం,[e] సిగ్గుపడి
ఆయనకు దూరంగా వెళ్లం. **29** ఆయన నీతి
మంతుడని మీకు తెలిసివుంటే, నీతిగా నడుచు
కునే వాళ్లందరూ ఆయన పిల్లలని[f] కూడా మీకు
తెలుసు.

**3** తండ్రి మనమీద చూపించిన ప్రేమ ఎలాం
టిదో చూడండి,[g] దేవుని పిల్లలని పిల
వబడే అవకాశాన్ని ఆయన మనకు ఇచ్చాడు![h]
అవును, మనం దేవుని పిల్లలం. అందుకే లోకానికి
మనం తెలీదు,[i] ఎందుకంటే అది ఆయన్ని తెలు
సుకోలేదు.[j] **2** ప్రియ సహోదరులారా, మనం
ఇప్పుడు దేవుని పిల్లలం,[k] కానీ భవిష్యత్తులో
మనం ఎలా ఉంటామో ఇంకా వెల్లడి చేయబడ
లేదు.[l] అయితే ఆయన వెల్లడి చేయబడినప్పుడు
మనం ఆయనలా ఉంటామని మాత్రం మనకు
తెలుసు, ఎందుకంటే మనం ఆయన్ని నిజంగా
చూస్తాం. **3** ఈ నిరీక్షణ ఉన్న ప్రతీ ఒక్కరు
తమను తాము పవిత్రపర్చుకుంటారు,[m] ఎందు
కంటే ఆయన పవిత్రుడు.

**4** అలవాటుగా పాపం చేసే ప్రతీ ఒక్కరు
నియమాన్ని కూడా మీరుతున్నారు, నియ
మాన్ని మీరడమే పాపం. **5** మన పాపాల్ని
తీసేయడానికి[n] ఆయన వెల్లడి చేయబడ్డా
డనే విషయం కూడా మీకు తెలుసు, ఆయ
నలో ఏ పాపం లేదు. **6** ఆయనతో ఐక్యంగా
ఉన్న వాళ్లెవ్వరూ అలవాటుగా పాపం చేయరు;[o]
అలవాటుగా పాపం చేసే వాళ్లెవ్వరూ ఆయన్ని
చూడలేదు, ఆయన్ని తెలుసుకోలేదు. **7** చిన్న
పిల్లలారా, ఎవ్వరూ మిమ్మల్ని తప్పుదారి పట్టిం
చకుండా చూసుకోండి; నీతిగా నడుచుకునేవాళ్లు
ఆయనలాగే నీతిమంతులు. **8** అలవాటుగా
పాపం చేసేవాళ్లు అపవాది వైపు ఉన్నారు, ఎందు
కంటే అపవాది మొదటి నుండి పాపం చేస్తూనే
ఉన్నాడు.[a] అపవాది పనుల్ని నాశనం చేయడా
నికే దేవుని కుమారుడు వెల్లడి చేయబడ్డాడు.[b]

**9** దేవుని పిల్లలెవ్వరూ అలవాటుగా పాపం
చేయరు,[c] ఎందుకంటే అలాంటి వాళ్లలో దేవుని
విత్తనం* ఉంది. వాళ్లు దేవుని పిల్లలు[d] కాబట్టి
అలవాటుగా పాపం చేయలేరు. **10** దేవుని
పిల్లలు ఎవరో, అపవాది పిల్లలు ఎవరో
దీన్నిబట్టి స్పష్టమౌతుంది: నీతిగా నడుచుకోని
వాళ్లెవ్వరూ, సహోదరుణ్ణి ప్రేమించని వాళ్లెవ్వరూ
దేవుని పిల్లలు కారు.[e] **11** మొదటి నుండి
మీరు విన్నది, మనం ఒకరినొకరం ప్రేమించుకో
వాలనే సందేశాన్నే;[f] **12** మనం కయీనులా
ఉండకూడదు, అతను దుష్టుడి వైపు ఉండి తన
తమ్ముణ్ణి దారుణంగా చంపేశాడు.[g] అతను
ఎందుకు అలా చేశాడు? ఎందుకంటే అతని
పనులు చాలా చెడ్డవి,[h] కానీ అతని తమ్ముడి
పనులు నీతిగలవి.[i]

**13** సహోదరులారా, లోకం మిమ్మల్ని ద్వేషి
స్తున్నందుకు ఆశ్చర్యపోకండి.[j] **14** మనం
సహోదరుల్ని ప్రేమిస్తాం[k] కాబట్టి, మరణాన్ని
దాటి జీవంలోకి వచ్చామని[l] మనకు తెలుసు.
అలా ప్రేమించని వ్యక్తి మరణంలోనే ఉండి
పోయాడు.[m] **15** తన సహోదరుణ్ణి ద్వేషించే
ప్రతీ వ్యక్తి హంతకుడే,[n] ఏ హంతకుడూ
శాశ్వత జీవితం పొందడని మీకు తెలుసు.[o]
**16** ఆయన తన ప్రాణాన్ని మనకోసం అర్పిం
చాడు కాబట్టి మనం ప్రేమంటే ఏమిటో తెలు
సుకున్నాం.[p] అలాగే సహోదరుల కోసం మన
ప్రాణాలు ఇవ్వాల్సిన బాధ్యత మనమీద ఉంది.[q]
**17** ఈ లోకంలో బ్రతకడానికి కావాల్సినవి
ఉన్న ఒక వ్యక్తి, తన సహోదరుడు అవసరంలో
ఉండడం చూసి కూడా అతని మీద కని
కరం చూపించకపోతే, ఆ వ్యక్తికి దేవుని మీద

**2వ అధ్యా.**
a యోహా 17:3
b 2కొ 1:21
c యోహా 14:26; యోహా 16:13
d యోహా 17:21
e 1యో 4:17
f 1పే 1:23; 1యో 4:7

**3వ అధ్యా.**
g యోహా 3:16
h యోహా 1:12, 13
i యోహా 15:19
j యోహా 17:25
k రోమా 8:15, 16; ఎఫె 1:5
l 1కొ 15:49; ఫిలి 3:20, 21
m 2కొ 7:1
n లేవీ 16:21, 22; యెష 53:11; యోహా 1:29
o రోమా 6:12

**2వ వరుస**
a ఆది 3:14; యోహా 8:44
b యోహా 16:33; హెబ్రీ 2:14
c 1యో 5:18
d 1పే 1:23
e 1యో 4:8
f యోహా 13:34; 1యో 2:7; 2యో 5
g ఆది 4:8
h ఆది 4:5
i ఆది 4:4; హెబ్రీ 11:4
j మత్త 5:11; 2తి 3:12
k 1యో 2:10
l యోహా 5:24
m యోహా 3:36
n మత్త 5:21, 22
o సం 35:31; ప్రక 21:8
p యోహా 3:16; యోహా 13:1
q రోమా 16:3, 4; 1థె 2:8

3:9 *అంటే, పునరుత్పత్తి చేసే లేదా ఫలించే సామర్థ్యం ఉన్న విత్తనం.

ప్రేమ ఉందని ఎలా చెప్పగలం?[a] **18** చిన్న
పిల్లలారా, మన ప్రేమను మాటల్లో కాదు[b]
చేతల్లో చూపించాలి,[c] ఆ ప్రేమలో నిజాయితీ
ఉండాలి.

**19** దానివల్ల, మనం సత్యం వైపు ఉన్నా
మని గ్రహిస్తాం, దేవుడు మనల్ని ప్రేమిస్తున్నా
డని మన హృదయాలకు భరోసా ఇస్తాం,*
**20** ఎందుకంటే కొన్ని విషయాల్లో మన
హృదయాలు మనల్ని నిందించవచ్చు; దేవుడు
మన హృదయాల కన్నా గొప్పవాడని, ఆయ
నకు అన్నీ తెలుసని[d] మనం గుర్తుంచు
కుందాం. **21** ప్రియ సహోదరులారా, ఒకవేళ
మన హృదయాలు మనల్ని నిందించకపోతే,
మనం దేవునితో ధైర్యంగా మాట్లాడగలుగుతాం;[e]
**22** అంతేకాదు, మనం ఏమి అడిగినా ఆయన
మనకు ఇస్తాడు.[f] ఎందుకంటే మనం ఆయన
ఆజ్ఞలు పాటిస్తున్నాం, ఆయనకు నచ్చే పనులు
చేస్తున్నాం. **23** నిజానికి దేవుని ఆజ్ఞ ఏమి
టంటే: మనం తన కుమారుడైన యేసు
క్రీస్తు పేరు మీద విశ్వాసం ఉంచాలి, ఆయన
ఆజ్ఞాపించినట్టు ఒకరినొకరం ప్రేమించుకోవాలి.[g]
**24** అంతేకాదు, దేవుని ఆజ్ఞలు పాటించేవాళ్లు
ఆయనతో ఐక్యంగా ఉంటారు, ఆయన వాళ్లతో
ఐక్యంగా ఉంటాడు. ఆయన మనకు ఇచ్చిన
పవిత్రశక్తిని బట్టి, ఆయన మనతో ఐక్యంగా
ఉన్నాడని మనకు తెలుసు.[h]

**4** ప్రియ సహోదరులారా, దేవుని నుండి
వచ్చిందనిపించే ప్రతీ సందేశాన్ని* నమ్మ
కండి,[i] అయితే అవి# నిజంగా దేవుని నుండి
వచ్చాయో లేదో నిర్ధారించుకోండి.[j] ఎందుకంటే
లోకంలో చాలామంది అబద్ధ ప్రవక్తలు బయ
ల్దేరారు.[k]

**2** ఒక సందేశం* దేవుని నుండి వచ్చిందో
లేదో ఇలా నిర్ధారించుకోవచ్చు: యేసుక్రీస్తు మని
షిగా# వచ్చాడని చెప్పే ప్రతీ సందేశం దేవుని
నుండి వచ్చింది.[l] **3** కానీ యేసు మనిషిగా
వచ్చాడని ఒప్పుకోని ఏ సందేశమైనా* అది
దేవుని నుండి వచ్చింది కాదు.[a] అది క్రీస్తువి
రోధి నుండి వచ్చిన సందేశం. అతను అలాంటి
విషయాలు చెప్తాడని మీరు విన్నారు,[b] అతని
సందేశం ఇప్పటికే లోకంలో వినిపిస్తోంది.[c]

**4** చిన్నపిల్లలారా, మీరు దేవునివైపు ఉన్నారు,
మీరు అబద్ధ ప్రవక్తల్ని జయించారు.[d] ఎందు
కంటే మీతో ఐక్యంగా ఉన్న దేవుడు,[e] లోకంతో
ఐక్యంగా ఉన్న అపవాది[f] కన్నా బలవంతుడు.
**5** అబద్ధ ప్రవక్తలు లోకంవైపు ఉన్నారు;[g]
అందుకే వాళ్లు లోక సంబంధమైన విషయాలు
మాట్లాడతారు, లోకం వాళ్ల మాట వింటుంది.[h]
**6** మనం దేవునివైపు ఉన్నాం. దేవుణ్ణి తెలుసు
కున్న ప్రతీ ఒక్కరు మన మాట వింటారు;[i] దేవుని
వైపు లేనివాళ్లు మన మాట వినరు.[j] ఈ విధంగా
మనం ఏది సత్య సందేశమో,* ఏది తప్పుడు
సందేశమో గుర్తించగలుగుతాం.[k]

**7** ప్రియ సహోదరులారా, మనం ఒకరినొ
కరం ప్రేమిస్తూనే ఉందాం;[l] ఎందుకంటే ప్రేమకు
మూలం దేవుడు, ప్రేమ ఉన్నవాళ్లంతా దేవుని
పిల్లలు, వాళ్లకు దేవుడు తెలుసు.[m] **8** ప్రేమ
లేనివాళ్లకు దేవుడు తెలీదు, ఎందుకంటే దేవుడు
ప్రేమ.[n] **9** దేవుడు తన ఒక్కగానొక్క కుమా
రుణ్ణి లోకంలోకి పంపించినప్పుడు ఆయనకు
మనమీద ఉన్న ప్రేమ వెల్లడైంది. ఆ కుమారుని
ద్వారా మనం జీవం పొందాలని దేవుడు ఆయన్ని
పంపించాడు.[o] **10** మనం తనను ప్రేమించా
మని దేవుడు మనల్ని ప్రేమించలేదు, బదులుగా
దేవుడే మనల్ని ప్రేమించి, మన పాపాల
కోసం ప్రాయశ్చిత్త* బలిగా తన కుమారుణ్ణి
పంపించాడు.[p]

**11** ప్రియ సహోదరులారా, దేవుడు మనల్ని
ఇంతగా ప్రేమించాడు కాబట్టి, ఒకరినొకరం
ప్రేమించుకోవాల్సిన బాధ్యత మనమీద ఉంది.[q]
**12** ఎవ్వరూ ఎప్పుడూ దేవుణ్ణి చూడలేదు.[r]
మనం ఒకరినొకరం ప్రేమిస్తూ ఉంటే దేవుడు మన
తోనే ఉంటాడు, మనలో ఆయన ప్రేమ పరిపూర్ణం

**3వ అధ్యా.**

a ద్వితీ 15:7,8; లూకా 3:11; యాకో 2:15,16; 1యో 4:20
b రోమా 12:9
c యాకో 1:22; యాకో 2:17
d హెబ్రీ 4:13
e 1యో 5:14
f కీర్త 34:15; మత్త 7:8; 1పే 3:12
g యోహా 13:34
h యోహా 14:23

**4వ అధ్యా.**

i 2థె 2:1, 2; 1తి 4:1
j ప్రక 22:6
k 2పే 2:1
l యోహా 1:14; 1కొ 12:3; ప్రక 19:10

**2వ వరుస**

a 1యో 2:22
b 2థె 2:7; 1యో 2:18
c అపొ 20:29, 30
d 1యో 5:4
e యోహా 17:21
f ఎఫె 2:2
g 1యో 5:19
h యోహా 15:19
i యోహా 10:27
j యోహా 8:47
k 1యో 4:1
l 1పే 1:22
m 1యో 4:16
n నిర్గ 34:6
o యోహా 3:16; రోమా 8:32
p రోమా 3:25; హెబ్రీ 9:26
q యోహా 15:12; 1యో 3:16
r నిర్గ 33:20; యోహా 6:46

**3:19** *లేదా “మన హృదయాల్ని ఒప్పిస్తాం.” **4:1** *లేదా “ప్రతీ ప్రేరేపిత సందేశాన్ని.” #లేదా “ఆ ప్రేరేపిత సందేశాలు.” **4:2** *లేదా “ప్రేరేపిత సందేశం.” #లేదా “శరీరంతో.”

**4:3** *లేదా “ఏ ప్రేరేపిత సందేశమైనా.” **4:6** *లేదా “ప్రేరేపిత సందేశమో.” **4:10** *లేదా “దేవునితో శాంతియుత సంబంధం తిరిగి నెలకొల్పుకోవడానికి తోడ్పడే; దేవుణ్ణి శాంతింపజేసే.”

చేయబడుతుంది. **13** దేవుడు మనకు తన పవిత్రశక్తిని ఇచ్చాడు కాబట్టి, మనం ఆయనతో ఐక్యంగా ఉన్నామని, ఆయన మనతో ఐక్యంగా ఉన్నాడని మనకు తెలుసు. **14** అంతేకాదు, తండ్రి తన కుమారుణ్ణి లోక రక్షకునిగా పంపించాడని[a] మేము స్వయంగా చూశాం, దాని గురించి సాక్ష్యం ఇస్తున్నాం. **15** యేసును దేవుని కుమారుడని ఒప్పుకునే వాళ్లతో[b] దేవుడు ఐక్యంగా ఉన్నాడు, వాళ్లు దేవునితో ఐక్యంగా ఉన్నారు. **16** దేవునికి మనమీద ఎంత ప్రేమ ఉందో మనం తెలుసుకున్నాం, దాన్ని నమ్ముతున్నాం.[c]

దేవుడు ప్రేమ. ఎప్పుడూ ప్రేమ చూపించే వ్యక్తి దేవునితో ఐక్యంగా ఉన్నాడు, దేవుడు అతనితో ఐక్యంగా ఉన్నాడు. **17** ఈ విధంగా ప్రేమ మనలో పరిపూర్ణం చేయబడింది. దాని వల్లే మనం తీర్పు రోజున ధైర్యంగా* ఉండగలుగుతాం.[d] ఎందుకంటే ఈ లోకంలో మనం యేసు లాగే ఉన్నాం. **18** ప్రేమలో భయం ఉండదు,[e] పరిపూర్ణ ప్రేమ భయాన్ని తరిమేస్తుంది; ఎందుకంటే, భయం మనల్ని వెనక్కి లాగుతుంది. భయపడే వ్యక్తిలో ప్రేమ పరిపూర్ణం చేయబడలేదు. **19** దేవుడే మొదట మనల్ని ప్రేమించాడు కాబట్టి మనం ప్రేమిస్తున్నాం.

**20** ఎవరైనా, "నేను దేవుణ్ణి ప్రేమిస్తున్నాను" అని చెప్పుకుంటూ తన సహోదరుణ్ణి ద్వేషిస్తే అతను అబద్ధాలకోరు. ఎందుకంటే, తాను చూసే సహోదరుణ్ణి ప్రేమించని వ్యక్తి,[f] తాను చూడని దేవుణ్ణి[g] ప్రేమించలేడు. **21** దేవుణ్ణి ప్రేమించే వ్యక్తి తన సహోదరుణ్ణి కూడా ప్రేమించాలి, ఇది దేవుడు మనకు ఇచ్చిన ఆజ్ఞ.[h]

**5** యేసే క్రీస్తు అని నమ్మే ప్రతీ ఒక్కరు దేవుని పిల్లలే.*[i] తండ్రైన దేవుణ్ణి ప్రేమించే ప్రతీ ఒక్కరు ఆయన పిల్లల్ని కూడా ప్రేమిస్తారు. **2** మనం దేవుణ్ణి ప్రేమిస్తూ ఆయన ఆజ్ఞల్ని పాటించినప్పుడు, మనం ఆయన పిల్లల్ని[j] ప్రేమిస్తున్నామని మనకు తెలుస్తుంది. **3** దేవుణ్ణి ప్రేమించడమంటే ఆయన ఆజ్ఞల్ని పాటించడమే; ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు.[k] **4** ఎందుకంటే, దేవుని పిల్లలంతా* లోకాన్ని జయిస్తారు.[a] మనం మన విశ్వాసంతో లోకాన్ని జయించాం.[b]

**5** లోకాన్ని జయించేది ఎవరు?[c] యేసు దేవుని కుమారుడని విశ్వసించేవాళ్లే[d] కదా? **6** నీళ్ల ద్వారా, రక్తం ద్వారా వచ్చింది ఆయనే, అంటే యేసుక్రీస్తే; ఆయన నీళ్లతో మాత్రమే కాదు,[e] నీళ్లతో, రక్తంతో వచ్చాడు.[f] దీని గురించి పవిత్రశక్తే సాక్ష్యం ఇస్తోంది,[g] అది సత్యాన్ని వెల్లడి చేస్తుంది.* **7** ఈ మూడు సాక్ష్యం ఇస్తున్నాయి: **8** పవిత్రశక్తి,[h] నీళ్లు,[i] రక్తం;[j] ఈ మూడూ ఒకే విధమైన సాక్ష్యం ఇస్తున్నాయి.

**9** మనుషుల సాక్ష్యాన్ని మనం అంగీకరిస్తాం కదా, దేవుని సాక్ష్యం ఇంకా గొప్పది. ఎందుకంటే స్వయంగా దేవుడే తన కుమారుని గురించి సాక్ష్యం ఇస్తున్నాడు. **10** దేవుని కుమారుని మీద విశ్వాసం ఉంచే వ్యక్తి, దేవుడు ఇచ్చిన సాక్ష్యాన్ని తన హృదయంలో అంగీకరిస్తాడు. దేవుని మీద విశ్వాసంలేని వ్యక్తి దేవుణ్ణి అబద్ధాలకోరుగా చేశాడు,[k] ఎందుకంటే తన కుమారుని గురించి దేవుడు ఇచ్చిన సాక్ష్యాన్ని అతను విశ్వసించలేదు. **11** ఆ సాక్ష్యం ఏమిటంటే, దేవుడు మనకు శాశ్వత జీవితాన్ని ఇచ్చాడు, ఈ శాశ్వత జీవితం ఆయన కుమారునిలో ఉంది.[l] **12** కుమారుణ్ణి అంగీకరించే వాళ్లకు ఈ శాశ్వత జీవితం ఉంటుంది; దేవుని కుమారుణ్ణి అంగీకరించని వాళ్లకు ఈ శాశ్వత జీవితం ఉండదు.[m]

**13** దేవుని కుమారుని పేరు మీద విశ్వాసముంచే మీకు శాశ్వత జీవితం ఉందనే సంగతి మీరు తెలుసుకోవాలని మీకు ఈ విషయాలు రాస్తున్నాను. **14** మనకున్న నమ్మకం* ఏమిటంటే,[n] మనం ఆయన ఇష్టానికి తగ్గట్టు ఏది అడిగినా ఆయన మన మనవి వింటాడు.[o] **15** మనం ఏది అడిగినా ఆయన వింటాడని మనకు తెలిస్తే, మనం ఆయన్ని ఏవైతే అడిగామో వాటిని పొందుతామని కూడా మనకు తెలుసు.[p]

**16** తన సహోదరుడు మరణశిక్షకు తగని

4:17 *లేదా "నమ్మకంతో." 5:1 *అక్ష., "దేవుని నుండి పుట్టినవాళ్లే."

5:4 *అక్ష., "దేవుని నుండి పుట్టిన ప్రతీది." 5:6 *లేదా "అదే సత్యం." 5:14 *లేదా "ధైర్యం."

**4వ అధ్యా.**
a మత్త 1:21; యోహా 12:47; అపొ 5:31
b రోమా 10:9
c యోహా 3:16
d హెబ్రీ 4:16
e రోమా 8:15
f 1యో 3:17
g 1యో 4:12
h మత్త 22:37, 39; యోహా 13:34

**5వ అధ్యా.**
i యోహా 3:3; 1పే 1:3, 23
j యోహా 1:12, 13; రోమా 8:14
k ద్వితీ 30:11; మీకా 6:8

**2వ వరుస**
a యోహా 16:33; 1యో 5:18
b ఎఫె 6:16; 2తి 4:7; ప్రక 12:10, 11
c 1యో 4:4
d యోహా 20:31
e మత్త 3:13
f అపొ 20:28; ఎఫె 1:7; 1పే 1:19
g మత్త 3:16; యోహా 1:32, 33
h లూకా 3:22; లూకా 4:18
i లూకా 3:21
j హెబ్రీ 9:14
k యోహా 3:33
l యోహా 5:26
m యోహా 3:36
n హెబ్రీ 4:16; 1యో 3:21
o సామె 15:29
p లూకా 11:13

పాపం చేయడం ఒక వ్యక్తి చూస్తే, అతను తన
సహోదరుని కోసం ప్రార్థించాలి. అప్పుడు దేవుడు
ఆ సహోదరునికి, అవును మరణశిక్షకు తగని
పాపం చేసినవాళ్లకు జీవాన్ని ఇస్తాడు.[a] అయితే
మరణశిక్షకు తగిన పాపం కూడా ఉంది.[b]
ఇలాంటి పాపం చేసేవాళ్ల గురించి ప్రార్థించమని
నేను చెప్పట్లేదు. **17** అన్నిరకాల చెడ్డపనులు
పాపమే,[c] అయితే మరణశిక్షకు తగని పాపం
కూడా ఉంది.

**18** దేవుని పిల్లలెవ్వరూ అలవాటుగా పాపం
చేయరని మనకు తెలుసు. దేవుని కుమా
రుడు* వాళ్లకు కాపలా ఉంటాడు కాబట్టి దుష్టుడు
వాళ్లను తాకలేడు.* **19** మనం దేవునివైపు
ఉన్నామని మనకు తెలుసు, కానీ లోకమంతా
దుష్టుని గుప్పిట్లో* ఉంది.[a] **20** అయితే దేవుని
కుమారుడు వచ్చాడని[b] మనకు తెలుసు. మనం
సత్యదేవుని గురించిన జ్ఞానాన్ని సంపాదించుకు
నేలా కుమారుడు మనకు లోతైన అవగా
హన ఇచ్చాడు. ఆయన కుమారుడైన యేసు
క్రీస్తు ద్వారా మనం ఆయనతో ఐక్యంగా
ఉన్నాం. ఆయనే సత్యదేవుడు, ఆయనే శాశ్వత
జీవితాన్ని ఇస్తాడు.[c] **21** చిన్నపిల్లలారా, విగ్ర
హాల నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోండి.[d]

5:18 *అక్ష., "దేవుని నుండి పుట్టినవాడు."

5:18 *లేదా "వాళ్లమీద తన పట్టు బిగించడు."

5:19 *లేదా "అధీనంలో."

**5వ అధ్యా.**

a యాకో 5:15; 1యో 1:9

b మత్త 12:31; లూకా 12:10; హెబ్రీ 6:4-6; హెబ్రీ 10:26

c 1యో 3:4

**2వ వరుస**

a మత్త 13:19; లూకా 4:6; యోహా 12:31

b 1తి 3:16

c యోహా 17:3

d 1కొ 10:14

# యోహాను

## రాసిన రెండో ఉత్తరం

విషయసూచిక

శుభాకాంక్షలు (1-3)
సత్యంలో నడుస్తూ ఉండండి (4-6)
మోసగాళ్ల విషయంలో జాగ్రత్తగా ఉండండి (7-11)
వాళ్లను పలకరించకండి (10, 11)
సందర్శనా ప్రణాళికలు, శుభాకాంక్షలు (12, 13)

**1** దేవుడు ఎంచుకున్న సహోదరికి,* ఆమె
పిల్లలకు వృద్ధుడు# రాస్తున్న ఉత్తరం. నేను
మిమ్మల్ని నిజంగా ప్రేమిస్తున్నాను. నేనే కాదు,
సత్యం తెలుసుకున్న వాళ్లంతా మిమ్మల్ని ప్రేమి
స్తున్నారు. **2** ఇప్పుడు మనలో ఉన్న, ఎప్పుడూ
మనతో ఉండే సత్యం వల్లే మేము మిమ్మల్ని
ప్రేమించగలుగుతున్నాం. **3** తండ్రైన దేవుడు,
ఆయన కుమారుడైన యేసుక్రీస్తు చూపించే అపా
రదయ, కరుణ, శాంతితో పాటు సత్యం, ప్రేమ
మనకు తోడుంటాయి.

**4** తండ్రి మనకు ఆజ్ఞాపించినట్టే, నీ పిల్లల్లో
కొందరు సత్యంలో నడుస్తున్నారని తెలుసుకుని
నేను చాలా సంతోషిస్తున్నాను.[a] **5** కాబట్టి
సహోదరీ, నేను కోరేదేమిటంటే, మనం ఒకరినొ
కరం ప్రేమించుకోవాలి. (నేను నీకు రాస్తున్న ఈ
ఆజ్ఞ కొత్తదేమీ కాదు, మొదటి నుండీ ఉన్నదే.)[b]
**6** మనం తండ్రి ఆజ్ఞల ప్రకారం నడుచుకుంటూ
ఉండడమే ప్రేమించడం.[c] మీరు మొదటి నుండి
విన్నది ఈ ఆజ్ఞనే, ఈ ఆజ్ఞ ప్రకారమే
మీరు నడుచుకుంటూ ఉండాలి. **7** ఎందు
కంటే, లోకంలో చాలామంది మోసగాళ్లు బయల్దే
రారు,[d] వాళ్లు యేసుక్రీస్తు మనిషిగా వచ్చాడని

1 *అక్ష., "స్త్రీకి." ఇది ఒక సంఘాన్ని సూచిస్తుండ వచ్చు. #లేదా "పెద్ద."

**2వ వరుస**

a 2కొ 4:2

b యోహా 13:34; యోహా 15:12; 1యో 2:7

c యోహా 14:21

d అపొ 20:29, 30; 2థె 2:3, 7; 2పే 2:1; ప్రక 2:2

ఒప్పుకోరు.[a] అలా ఒప్పుకోని వ్యక్తే మోసగాడు,
క్రీస్తువిరోధి.[b]
8 మేము కష్టపడి సాధించినవాటిని మీరు
పోగొట్టుకోకుండా ఉండేలా, పూర్తి బహుమతి
పొందేలా జాగ్రత్తగా ఉండండి.[c] 9 ఎవరైనా
క్రీస్తు బోధల్ని అనుసరించకుండా వేరేలా
బోధిస్తే, అతనికి దేవుని ఆమోదం ఉండదు.[d]
కానీ ఎవరైతే క్రీస్తు బోధల్ని అనుసరిస్తూ
ఉంటారో అతనికి తండ్రి ఆమోదం, కుమారుడి
ఆమోదం ఉంటాయి.[e] 10 ఎవరైనా మీ దగ్గరికి
వచ్చి ఆ బోధలకు అనుగుణంగా బోధించకపోతే,
అతన్ని మీ ఇంట్లోకి రానివ్వకండి,[a] అతన్ని
పలకరించకండి. 11 ఎందుకంటే, అతన్ని పల
కరించే వ్యక్తి అతని చెడ్డపనులకు మద్దతు
ఇచ్చినట్టే.
12 నేను మీకు రాయాల్సిన విషయాలు
చాలా ఉన్నాయి, కానీ ఇలా కాగితం మీద
సిరాతో రాయాలని అనుకోవట్లేదు. అయితే మీ
సంతోషం ఎక్కువయ్యేలా మీ దగ్గరికి వచ్చి
ముఖాముఖిగా మీతో మాట్లాడాలని అనుకుం
టున్నాను.
13 దేవుడు ఎంచుకున్న నీ సహోదరి పిల్లలు
నీకు శుభాకాంక్షలు చెప్తున్నారు.

a 1యో 4:2
b యూదా 4
c హెబ్రీ 10:35
d యోహా 14:6 యోహా 15:6 3యో 9
e హెబ్రీ 3:14

2వ వరుస
a ద్వితీ 17:2-5 రోమా 16:17 1కొ 5:11

# యోహాను
## రాసిన మూడో ఉత్తరం

### విషయసూచిక


శుభాకాంక్షలు, ప్రార్థన (1-4)
గాయియును మెచ్చుకోవడం (5-8)
ప్రముఖుడిగా ఉండాలని కోరుకున్న దియొత్రెఫే (9, 10)
దేమేత్రి గురించి సహోదరులు మంచిగా చెప్పడం (11, 12)
సందర్శనా ప్రణాళికలు, శుభాకాంక్షలు (13, 14)


1 ప్రియమైన గాయియుకు వృద్ధుడు*
రాస్తున్న ఉత్తరం. నేను నిన్ను నిజంగా ప్రేమి
స్తున్నాను.
2 ప్రియ సహోదరుడా, ఇప్పుడు ఉన్నట్టే
నువ్వు అన్ని విషయాల్లో వర్ధిల్లుతూ ఉండా
లని, ఆరోగ్యంగా ఉండాలని నేను ప్రార్థిస్తున్నాను.
3 నీలో ఉన్న సత్యం గురించి సహోదరులు
వచ్చి చెప్పినప్పుడు నేను ఎంతో సంతోషిం
చాను. నువ్వు సత్యంలో నడుస్తున్నందుకు నాకు
ఆనందంగా ఉంది.[a] 4 నా పిల్లలు సత్యంలో
నడుస్తున్నారని[b] వినడం కన్నా నాకు సంతోష
కరమైన విషయం* ఇంకొకటి లేదు.

1 *లేదా “పెద్ద.” 4 *లేదా “కృతజ్ఞత కలిగివుండ
డానికి కారణం” అయ్యుంటుంది.

5 ప్రియ సహోదరుడా, నీకు సహోద
రులు పరిచయం లేకపోయినా, నువ్వు వాళ్ల
కోసం చేసేవన్నీ నమ్మకంగా చేస్తున్నావు.[a]
6 నీ ప్రేమ గురించి వాళ్లు సంఘం ముందు
సాక్ష్యం ఇచ్చారు. దయచేసి దేవుడు ఇష్టపడే
విధంగా వాళ్లను సాగనంపు.[b] 7 ఎందుకంటే,
వాళ్లు అన్యజనుల దగ్గర ఏమీ తీసుకోకుండా[c]
దేవుని పేరున బయల్దేరారు. 8 అలాంటి
వాళ్లకు అతిథిమర్యాదలు చేయాల్సిన బాధ్యత
మనమీద ఉంది.[d] అలా చేసినప్పుడు, సత్యాన్ని
వ్యాప్తిచేసే విషయంలో మనం వాళ్లతోటి
పనివాళ్లం అవుతాం.[e]
9 నేను సంఘానికి ఒక విషయం రాశాను.
కానీ వాళ్లలో ప్రముఖుడిగా ఉండాలని కోరు
కునే దియొత్రెఫే[f] మేము చెప్పే ఏ మాటనూ

a 2యో 4
b 1కొ 4:15 2తి 1:2 తీతు 1:4 ఫిలే 10

2వ వరుస
a హెబ్రీ 13:2
b తీతు 3:13
c 1కొ 9:11, 12
d మత్త 10:41 ఫిలే 22 1పే 4:9
e రోమా 12:13
f అపొ 20:29, 30

లెక్కచేయట్లేదు.[a] **10** అందుకే, నేను అక్కడికి
వస్తే అతని పనుల్ని జ్ఞాపకం చేస్తాను.
అతను మా గురించి చెడు ప్రచారం చేస్తు
న్నాడు.[b] అది చాలదన్నట్టు అతను సహోద
రుల్ని[c] గౌరవంతో స్వీకరించట్లేదు; పైగా
వాళ్లను స్వీకరించాలని అనుకునేవాళ్లను అడ్డుకో
వడానికి, వాళ్లను సంఘం నుండి వెళ్లగొట్టడానికి
ప్రయత్నిస్తున్నాడు.

**11** ప్రియ సహోదరుడా, చెడ్డవాళ్లను కాదు
గానీ మంచివాళ్లను ఆదర్శంగా తీసుకో.[d]
మంచి చేసేవాళ్లు దేవునివైపు ఉన్నారు.[e] చెడు
చేసేవాళ్లు దేవుణ్ణి చూడలేదు.[f] **12** దేమేత్రి
గురించి సహోదరులందరూ మంచిగా చెప్పారు,
సత్యానికి తగ్గట్టు అతను జీవిస్తున్న విధానం
కూడా దాన్ని రుజువుచేస్తోంది. నిజానికి, మేము
కూడా అతని గురించి సాక్ష్యం ఇస్తున్నాం. మేము
ఇచ్చే సాక్ష్యం నిజమని నీకు తెలుసు.

**13** నీకు రాయాల్సిన విషయాలు చాలా
ఉన్నాయి, కానీ ఇలా సిరాతో, కలంతో రాయా
లనుకోవట్లేదు. **14** త్వరలో నిన్ను కలుస్తా
నని అనుకుంటున్నాను, అప్పుడు మనం ముఖా
ముఖిగా మాట్లాడుకుందాం.

నీకు శాంతి కలగాలి.

మన స్నేహితులు నీకు శుభాకాంక్షలు
చెప్తున్నారు. అక్కడ ఉన్న మన స్నేహితులకు
పేరుపేరున నా శుభాకాంక్షలు చెప్పు.

a రోమా 12:10; ఫిలి 2:3; హెబ్రీ 13:17
b కీర్త 101:5; సామె 6:16, 19
c అపొ 15:25, 27; ఎఫె 6:21; ఫిలి 2:19; కొలొ 4:7; తీతు 1:5
d రోమా 12:9; 1పే 3:11
e 1యో 3:9
f 1యో 3:6, 10

# యూదా

## రాసిన ఉత్తరం

### విషయసూచిక


శుభాకాంక్షలు (1, 2)

అబద్ధ బోధకులు తప్పకుండా తీర్పు పొందుతారు (3-16)

- అపవాదితో మిఖాయేలు వాదన (9)
- హనోకు ప్రవచనం (14, 15)

ఎప్పుడూ దేవుడు ప్రేమించే ప్రజలుగా ఉండండి (17-23)

దేవునికి మహిమ చెందాలి (24, 25)


**1** యేసుక్రీస్తు దాసుడూ యాకోబు సహోద
రుడూ అయిన యూదా[a] పిలవబడినవాళ్లకు,[b]
అంటే మన తండ్రైన దేవుడు ప్రేమిస్తున్న,
యేసుక్రీస్తు కోసం కాపాడబడుతున్న వాళ్లకు[c]
రాస్తున్న ఉత్తరం.

**2** దేవుడు మీకు ఇంకా ఎక్కువ కరుణను,
శాంతిని, ప్రేమను దయచేయాలి.

**3** ప్రియ సహోదరులారా, మనందరం ఎదురు
చూస్తున్న రక్షణ[d] గురించి మీకు ఉత్తరం
రాయాలని ఇంతకుముందు చాలా ప్రయత్నిం
చాను. కానీ ఇప్పుడు, పవిత్రులకు ఒక్కసారే
ఇవ్వబడిన విశ్వాసం కోసం గట్టిగా పోరాడమని[e]
మిమ్మల్ని ప్రోత్సహించడానికి ఉత్తరం రాయడం
అవసరమని నాకు అనిపిస్తుంది. **4** ఎందు
కంటే, కొందరు రహస్యంగా మీలో చొరబడ్డారు.
వాళ్లకు ఎంతోకాలం క్రితమే లేఖనాలు ఈ తీర్పు
విధించాయి; వాళ్లు భక్తిహీనులు, వాళ్లు దేవుని
అపారదయను అలుసుగా తీసుకుని లెక్కలే
నట్టు* ప్రవర్తిస్తున్నారు;[a] తమ ప్రవర్తనతో మన
ఒకేఒక్క యజమానీ ప్రభువూ అయిన యేసు
క్రీస్తును తిరస్కరిస్తున్నారు.[b]

a మత్త 13:55; మార్కు 6:3; గల 2:9; యాకో 1:1
b హెబ్రీ 3:1
c యోహా 17:15; 1పే 1:5
d హెబ్రీ 2:3
e ఎఫె 6:11; 1తి 1:18, 19; 1తి 6:12

**2వ వరుస**

a గల 5:19
b అపొ 20:29, 30; 2పే 2:1

4 *లేదా "సిగ్గులేనట్టు." గ్రీకులో అసెల్జీయ. పదకోశం చూడండి.

**5** ఈ విషయాలన్నీ మీకు బాగా తెలుసు,
అయినాసరే వాటిని మళ్లీ మీకు గుర్తుచేయాలని
అనుకుంటున్నాను. యెహోవా* ఐగుప్తు# దేశం
నుండి ఒక జనాన్ని కాపాడి తీసుకొచ్చాడు,[a]
అయితే వాళ్లలో విశ్వాసం చూపించనివాళ్లను
తర్వాత నాశనం చేశాడు.[b] **6** అలాగే, తమ
అసలు స్థానాన్ని కాపాడుకోకుండా, తాము
ఉండాల్సిన చోటును వదిలేసిన దేవదూతల్ని[c]
ఆయన మహారోజున జరిగే తీర్పు కోసం కటిక
చీకట్లో శాశ్వత సంకెళ్లతో బంధించివుంచాడు.[d]
**7** అదేవిధంగా, సొదొమ గొమొర్రాలు, వాటి
చుట్టుపక్కల నగరాలు విపరీతంగా లైంగిక
పాపానికి* పాల్పడ్డాయి, అసహజమైన శరీర
కోరికలు తీర్చుకోవడంలో మునిగిపోయాయి;[e]
అవి నిత్యాగ్ని# శిక్షకు గుర్తై మనకు హెచ్చరికగా
ఉన్నాయి.[f]

**8** అయినాసరే, ఈ మనుషులు ఊహా
లోకాల్లో విహరిస్తున్నారు, శరీరాన్ని అప
విత్రం చేసుకుంటున్నారు, అధికారాన్ని ధిక్క
రిస్తున్నారు, గౌరవప్రదమైన స్థానాల్లో ఉన్నవాళ్ల
గురించి అమర్యాదగా మాట్లాడుతున్నారు.[g]
**9** అయితే ప్రధానదూత[h] మిఖాయేలు[i] మోషే
శరీరం[j] గురించి అపవాదితో వాదిస్తున్నప్పుడు
అమర్యాదకరమైన మాటలతో[k] అతనికి తీర్పు
తీర్చే సాహసం చేయలేదు కానీ “యెహోవాయే*
నిన్ను గద్దించాలి” అన్నాడు.[l] **10** ఈ మను
షులు మాత్రం తమకు అస్సలు అర్థంకాని
వాటన్నిటి గురించి అమర్యాదగా మాట్లాడు
తున్నారు; విచక్షణలేని జంతువుల్లా సహజ
జ్ఞానంతో వేటినైతే అర్థంచేసుకుంటున్నారో[m]
వాటన్నిటి ద్వారా తమను తాము పాడుచేసు
కుంటూ ఉన్నారు.

**11** వాళ్లకు నాశనం తప్పదు. ఎందుకంటే
వాళ్లు కయీను దారిలో నడిచారు,[n] బహుమతి
కోసం బిలాము వెళ్లిన తప్పుడు దారిలో పరు
గెత్తారు,[o] కోరహులా ఎదిరించి మాట్లాడి[p]
నాశనం కొనితెచ్చుకున్నారు![q] **12** వాళ్లు మీ
విందుల్లో* మీతో కలిసి తింటారు, తాగుతారు

a నిర్గ 12:41
b సం 14:35; 1కొ 10:1, 5
c ఆది 6:1-4; 1పే 3:19, 20
d లూకా 8:30, 31; 2పే 2:4; ప్రక 20:1, 2
e ఆది 19:4, 5; లేవీ 18:22
f 2పే 2:6
g నిర్గ 22:28; 3యో 9, 10
h 1థె 4:16
i దాని 10:21; దాని 12:1
j ద్వితీ 34:5, 6
k 2పే 2:11
l జెక 3:2
m 2పే 2:12
n ఆది 4:5, 8
o సం 22:32; 2పే 2:15, 16; ప్రక 2:14
p 1తి 1:20
q సం 16:3, 32

**2వ వరుస**

a యెహె 34:8
b 2పే 2:17
c యెష 57:20
d హెబ్రీ 6:4-6; ప్రక 21:8
e ఆది 5:21, 22
f ద్వితీ 33:2; దాని 7:10; జెక 14:5
g 2థె 1:6
h మత్త 12:36
i 1కొ 10:10; ఫిలి 2:14
j 2పే 2:18
k యాకో 2:9
l అపొ 20:29, 30; 1తి 4:1

కానీ వాళ్లు నీళ్ల కింద కనిపించకుండా
ఉండే రాళ్లలాంటి వాళ్లు;* తమ కడుపు
నిండితే చాలు అనుకునే సిగ్గులేని కాపరులు;[a]
గాలికి అటూఇటూ కొట్టుకుపోయే నీళ్లులేని
మేఘాలు;[b] కాపు కాయాల్సిన కాలంలో#
కాయకుండా, పూర్తిగా△ చచ్చిపోయి వేళ్లతో
సహా పెకిలించబడిన చెట్లు; **13** తమ అవ
మానమనే నురగను వెళ్లగక్కే ప్రచండమైన
అలలు;[c] శాశ్వతంగా కటిక చీకట్లో ఉంచబడే
దారితప్పిన నక్షత్రాలు.[d]

**14** ఆదాము నుండి ఏడో తరంవాడైన
హనోకు[e] వాళ్ల గురించి ఇలా ప్రవచించాడు:
“ఇదిగో! యెహోవా* తన లక్షలాది పవిత్ర
దూతలతో వచ్చాడు.[f] **15** ఆయన అందరికీ
తీర్పు తీర్చడానికి వచ్చాడు.[g] భక్తిహీనులు
దైవభక్తి లేకుండా చేసిన భక్తిహీన పనులన్ని
టిని బట్టి, అలాగే భక్తిహీన పాపులు
దేవుని గురించి నీచంగా మాట్లాడిన మాట
లన్నిటిని బట్టి వాళ్లను శిక్షించడానికి ఆయన
వచ్చాడు.”[h]

**16** ఈ మనుషులు సణుగుతారు,[i] తమ
పరిస్థితి గురించి అసంతృప్తి వ్యక్తం చేస్తారు,
సొంత కోరికల ప్రకారం ప్రవర్తిస్తారు,[j] తమ
గురించి విపరీతంగా గొప్పలు చెప్పుకుంటారు,
తమ ప్రయోజనం కోసం ఇతరుల్ని పొగు
డుతారు.[k]
**17** ప్రియ సహోదరులారా, మీరైతే మన ప్రభు
వైన యేసుక్రీస్తు అపొస్తలులు గతంలో చెప్పిన*
విషయాల్ని గుర్తుచేసుకోండి; **18** వాళ్లు మీతో,
“చివరి రోజుల్లో తమ సొంత* కోరికల ప్రకారం
ప్రవర్తిస్తూ ఎగతాళి చేసే మనుషులు ఉంటారు”[l]
అని చెప్పేవాళ్లు. **19** ఈ మనుషులు విభజ
నలు సృష్టిస్తారు, వాళ్లు జంతువుల లాంటివాళ్లు,*
వాళ్లలో దేవుని పవిత్రశక్తి# లేదు. **20** కానీ

**5, 9, 14** *అనుబంధం A5 చూడండి. **5** #లేదా “ఈజిప్టు.” **7** *పదకోశం చూడండి. #ఇది శాశ్వత నాశనాన్ని సూచిస్తోంది. పదకోశంలో “గెహెన్నా” చూడండి. **12** *అక్ష., “ప్రేమ విందుల్లో.”

**12** *నీటి కింద ఉండే మొనదేలిన రాళ్లు పడవల అడుగుభాగాన్ని కోసేయగలవు. ఈ రాళ్ల వల్ల ఈతగాళ్లు గాయపడే లేదా చనిపోయే ప్రమాదం ఉంది. #అక్ష., “శరదృతువు చివర్లో.” △అక్ష., “రెండుసార్లు.” **17** *లేదా “ముందే చెప్పిన.” **18** *లేదా “భక్తిహీన.” **19** *లేదా “శారీరక విషయాలపై మనసుపెట్టే మనుషులు.” #పదకోశంలో “రూ-అహ్; న్యూమా” చూడండి.

ప్రియ సహోదరులారా, మీరైతే అతి పవిత్రమైన
మీ విశ్వాసం అనే పునాది మీద మిమ్మల్ని మీరు
కట్టుకోండి, పవిత్రశక్తికి అనుగుణంగా ప్రార్థిం
చండి.[a] **21** అలాచేస్తే, మీరు దేవుడు ప్రేమించే
ప్రజలుగా ఉంటూ,*[b] శాశ్వత జీవితానికి నడి
పించే[c] మన ప్రభువైన యేసుక్రీస్తు కరుణ కోసం
ఎదురుచూస్తూ ఉండగలుగుతారు. **22** సందే
హాలు ఉన్నవాళ్ల[d] మీద కరుణ చూపిస్తూ
ఉండండి,[e] **23** మంటల్లో నుండి లాగినట్టు
వాళ్లను కాపాడండి.[f] అయితే ఇతరుల మీద,
అంటే చెడ్డపనుల వల్ల తమ బట్టలు మురికైన
వాళ్ల మీద కూడా కరుణ చూపిస్తూ ఉండండి.
కానీ జాగ్రత్త, వాళ్ల బట్టల మురికి మీకు అంటుకో
కుండా చూసుకోండి.[a]

**24** మిమ్మల్ని పడిపోకుండా కాపాడి, మీలో
గొప్ప సంతోషాన్ని నింపి, మిమ్మల్ని కళంకం లేని
వాళ్లుగా తన మహిమాన్విత సన్నిధిలో నిలబె
ట్టగల[b] **25** మన రక్షకుడైన ఏకైక దేవునికి
గతంలో, ఇప్పుడూ, ఎల్లప్పుడూ మన ప్రభువైన
యేసుక్రీస్తు ద్వారా మహిమ, వైభవం, బలం,
అధికారం చెందాలి. ఆమేన్.

21 *లేదా "దేవుని ప్రేమలో నిలిచివుంటూ."

*a* రోమా 8:26
*b* యోహా 15:10
*c* తీతు 3:7 1యో 1:2
*d* యాకో 1:6
*e* యాకో 2:13
*f* గల 6:1 యాకో 5:19, 20

**2వ వరుస**
*a* గల 5:19-21
*b* రోమా 8:33 ఎఫె 1:4 కొలొ 1:22

## యోహానుకు ఇచ్చిన
# ప్రకటన

### విషయసూచిక

1 యేసు ద్వారా దేవుడు వెల్లడిచేసిన విషయాలు (1-3)
ఏడు సంఘాలకు శుభాకాంక్షలు (4-8)
"నేనే ఆల్ఫాను, ఓమెగను" (8)
పవిత్రశక్తి వల్ల ప్రభువు రోజున జరిగేవాటిని యోహాను చూశాడు (9-11)
మహిమపర్చబడిన యేసు దర్శనం (12-20)

2 ఎఫెసు (1-7), స్ముర్న (8-11), పెర్గము (12-17), తుయతైర (18-29) సంఘాలకు సందేశాలు

3 సార్దీస్ (1-6), ఫిలదెల్ఫియ (7-13), లవొదికయ (14-22) సంఘాలకు సందేశాలు

4 పరలోకంలో యెహోవా సన్నిధికి సంబంధించిన దర్శనం (1-11)
యెహోవా తన సింహాసనం మీద కూర్చొని ఉండడం (2)
సింహాసనాల మీద 24 మంది పెద్దలు (4)
నాలుగు జీవులు (6)

5 ఏడు ముద్రలున్న గ్రంథపు చుట్ట (1-5)
గొర్రెపిల్ల గ్రంథపు చుట్టను తీసుకోవడం (6-8)
ముద్రలు విప్పడానికి గొర్రెపిల్ల అర్హుడు (9-14)

6 గొర్రెపిల్ల మొదటి ఆరు ముద్రలు విప్పడం (1-17)
తెల్లని గుర్రం మీద జయించే వ్యక్తి (1, 2)
ఎర్రని గుర్రం మీదున్న వ్యక్తి శాంతి లేకుండా చేస్తాడు (3, 4)
నల్లని గుర్రం మీదున్న వ్యక్తి కరువు తీసుకొస్తాడు (5, 6)
పాలిపోయిన గుర్రం మీదున్న వ్యక్తి పేరు "మరణం" (7, 8)
వధించబడిన వాళ్లు బలిపీఠం కింద ఉండడం (9-11)
ఒక పెద్ద భూకంపం (12-17)

7 నలుగురు దేవదూతలు నాశనకరమైన గాలుల్ని పట్టుకొని ఉన్నారు (1-3)
1,44,000 మంది ముద్రించబడ్డారు (4-8)
తెల్లని వస్త్రాల్లో ఒక గొప్పసమూహం (9-17)

8 ఏడో ముద్ర విప్పబడింది (1-6)
మొదటి నాలుగు బూరలు ఊదడం (7-12)
మూడు పెద్దపెద్ద కష్టాలు వస్తాయని ప్రకటించడం (13)

9 ఐదో బూర (1-11)
ఒక కష్టం పోయింది, ఇంకో రెండు వస్తున్నాయి (12)
ఆరో బూర (13-21)

10 బలంగా ఉన్న దేవదూత చేతిలో చిన్న గ్రంథపు చుట్ట (1-7)
"ఇక ఏమాత్రం ఆలస్యం ఉండదు" (6)
పవిత్ర రహస్యం ముగింపుకు వస్తుంది (7)
యోహాను చిన్న గ్రంథపు చుట్టను తినడం (8-11)

11 ఇద్దరు సాక్షులు (1-13)
గోనెపట్ట కట్టుకొని 1,260 రోజులు ప్రవచించడం (3)
చంపేసి, పాతిపెట్టకుండా వదిలేయడం (7-10)
మూడున్నర రోజుల తర్వాత మళ్లీ బ్రతికించబడడం (11, 12)
రెండో కష్టం పోయింది, మూడోది వస్తోంది (14)
ఏడో బూర (15-19)
మన దేవునికి, ఆయన క్రీస్తుకు చెందిన రాజ్యం (15)
భూమిని నాశనం చేస్తున్నవాళ్లు నాశనం చేయబడతారు (18)

12 స్త్రీ, మగబిడ్డ, మహాసర్పం (1-6)
మిఖాయేలు మహాసర్పంతో యుద్ధం చేయడం (7-12)
మహాసర్పం భూమ్మీదికి పడేయబడడం (9)
తనకు కొంచెం సమయమే ఉందని అపవాదికి తెలుసు (12)
మహాసర్పం స్త్రీని హింసించడం (13-17)

13 ఏడు తలల క్రూరమృగం సముద్రంలో నుండి పైకి రావడం (1-10)
రెండు కొమ్ముల క్రూరమృగం భూమిలో నుండి పైకి రావడం (11-13)
ఏడు తలల మృగపు ప్రతిమ (14, 15)
క్రూరమృగం గుర్తు, సంఖ్య (16-18)

14 గొర్రెపిల్ల, 1,44,000 మంది (1-5)
ముగ్గురు దేవదూతల సందేశాలు (6-12)
మంచివార్తతో ఆకాశం మధ్యలో దేవదూత (6, 7)
ప్రభువు శిష్యులుగా చనిపోయేవాళ్లు సంతోషంగా ఉంటారు (13)
భూమ్మీది రెండు కోతలు (14-20)

15 ఏడు తెగుళ్లతో ఏడుగురు దేవదూతలు (1-8)
మోషే పాట, గొర్రెపిల్ల పాట (3, 4)

16 దేవుని కోపంతో నిండిన ఏడు గిన్నెలు (1-21)
భూమ్మీద (2), సముద్రం మీద (3), నదుల మీద, నీటి ఊటల మీద (4-7), సూర్యుని మీద (8, 9), క్రూరమృగం సింహాసనం మీద (10, 11), యూఫ్రటీసు నది మీద (12-16), గాలి మీద కుమ్మరించబడ్డాయి (17-21)
హార్‌మెగిద్దోన్‌లో దేవుని యుద్ధం (14, 16)

17 "మహాబబులోను" మీద తీర్పు (1-18)
గొప్ప వేశ్య ఎర్రని క్రూరమృగం మీద కూర్చొని ఉండడం (1-3)
క్రూరమృగం 'అంతకుముందు ఉంది, ఇప్పుడు లేదు, కానీ త్వరలో అగాధం నుండి పైకి వస్తుంది' (8)
పది కొమ్ములు గొర్రెపిల్లతో యుద్ధం చేస్తాయి (12-14)
పది కొమ్ములు వేశ్యను ద్వేషిస్తాయి (16, 17)

18 "మహాబబులోను" కూలిపోవడం (1-8)
'నా ప్రజలారా, అక్కడి నుండి బయటికి రండి' (4)
బబులోను కూలిపోయిందని దుఃఖించడం (9-19)
బబులోను కూలిపోయిందని పరలోకంలో గొప్ప సంతోషం (20)
బబులోను ఒక రాయిలా సముద్రంలోకి పడవేయబడుతుంది (21-24)

19 యెహోవా తీర్పుల్ని బట్టి ఆయన్ని స్తుతించండి (1-10)
గొర్రెపిల్ల పెళ్లి (7-9)
తెల్లని గుర్రం మీదున్న వ్యక్తి (11-16)
దేవుని గొప్ప విందు (17, 18)
క్రూరమృగం ఓడించబడింది (19-21)

20 సాతానును 1,000 ఏళ్లపాటు బంధించడం (1-3)
క్రీస్తుతో పాటు వెయ్యేళ్లు పరిపాలించే వాళ్లు (4-6)
సాతాను విడుదల చేయబడి, తర్వాత నాశనం చేయబడడం (7-10)
మృతులకు తెల్లని సింహాసనం ముందు తీర్పు జరగడం (11-15)

21 ఒక కొత్త ఆకాశం, కొత్త భూమి (1-8)
మరణం ఇక ఉండదు (4)
అన్నిటినీ కొత్తవిగా చేయడం (5)
కొత్త యెరూషలేము వర్ణన (9-27)

22 జీవజలాల నది (1-5)
ముగింపు (6-21)
'రండి! ఉచితంగా జీవజలాలు తాగండి' (17)
"ప్రభువైన యేసూ, రా" (20)

---

**1** ఇవి యేసుక్రీస్తు బయల్పర్చిన* విష
యాలు. దేవుడు త్వరలో జరగబోయే
వాటిని తన దాసులకు చూపించడానికి[a] వాటిని
యేసుకు ఇచ్చాడు.[b] యేసు తన దూతను
పంపించి, తన దాసుడైన యోహానుకు[c] సూచ
నల ద్వారా వాటిని చూపించాడు. **2** దేవుడు
ఇచ్చిన వాక్యం గురించీ యేసుక్రీస్తు ఇచ్చిన
సాక్ష్యం గురించీ, అవును, తాను చూసిన
వాటన్నిటి గురించీ యోహాను సాక్ష్యమిచ్చాడు.
**3** ఈ ప్రవచనంలోని మాటల్ని చదివి వినిపిం
చేవాళ్లు, వాటిని వినేవాళ్లు, అందులో రాసి
ఉన్న వాటిని పాటించేవాళ్లు సంతోషంగా
ఉంటారు.[d] ఎందుకంటే, నిర్ణయించిన సమయం
దగ్గరపడింది.

**4** ఆసియా ప్రాంతంలో ఉన్న ఏడు సంఘాలకు
యోహాను రాస్తున్న విషయాలు:

"ఇప్పుడూ గతంలోనూ ఉన్నవాడు, రాబో
తున్నవాడు అయిన దేవుడు,"[e] అలాగే ఆయన
సింహాసనం ముందున్న ఏడు శక్తులు[f] మీకు
అపారదయను, శాంతిని అనుగ్రహించాలి.
**5** అంతేకాదు, "నమ్మకమైన సాక్షి,"[g]
"మృతుల్లో నుండి మొదట బ్రతికినవాడు,"*[h]
"భూరాజులకు పరిపాలకుడు"[i] అయిన యేసు
క్రీస్తు కూడా మీకు అపారదయను, శాంతిని
అనుగ్రహించాలి.

మనల్ని ప్రేమిస్తున్న, తన సొంత రక్తంతో మన
పాపాల నుండి మనల్ని విడిపించిన,[j] **6** తన
తండ్రైన దేవునికి మనల్ని రాజ్యంగా,[a] యాజకు
లుగా[b] చేసిన యేసుకు ఎప్పటికీ మహిమ, శక్తి
కలగాలి. ఆమేన్.

**7** ఇదిగో! ఆయన మేఘాలతో వస్తున్నాడు,[c]
ప్రతీ ఒక్కరు ఆయన్ని చూస్తారు, ఆయన్ని పొడిచి
నవాళ్లు కూడా ఆయన్ని చూస్తారు; భూమ్మీదున్న
అన్ని తెగలవాళ్లు దుఃఖంతో గుండెలు బాదుకుం
టారు. అవును, ఆమేన్.

**8** "నేనే ఆల్ఫాను, ఓమెగను;*[d] ఇప్పుడూ
గతంలోనూ ఉన్నవాణ్ణి, రాబోతున్నవాణ్ణి; సర్వ
శక్తిమంతుణ్ణి"[e] అని యెహోవా# దేవుడు
చెప్తున్నాడు.

**9** యోహాను అనే నేను మీ సహోద
రుణ్ణి, అలాగే యేసుకు అనుచరుడిగా ఉండడం
వల్ల వచ్చే శ్రమల్లో,[f] రాజ్యంలో,[g] సహ
నంలో[h] మీతోపాటు భాగస్థుణ్ణి. దేవుని గురించి
మాట్లాడడం వల్ల, యేసు గురించి సాక్ష్య
మివ్వడం వల్ల నేను పత్మాసు ద్వీపంలో
ఉన్నాను. **10** నేను పవిత్రశక్తితో నిండిపోయి
ప్రభువు రోజున జరిగే విషయాల్ని చూశాను.
నా వెనక నుండి బాకా శబ్దం లాంటి పెద్ద
స్వరం వినిపించింది. **11** ఆ స్వరం ఇలా అంది:
"నువ్వు చూసే విషయాల్ని గ్రంథపు చుట్టలో రాసి
ఎఫెసు,[i] స్ముర్న, పెర్గము, తుయతైర, సార్దీస్,
ఫిలదెల్ఫియ, లవొదికయ అనే ఏడు సంఘాలకు
పంపించు."

**1వ అధ్యా.**
a ఆమో 3:7; ప్రక 7:3, 4
b దాని 2:28
c మత్త 10:2; యోహా 21:20
d కీర్త 1:2; యోహా 13:17; యాకో 1:22
e ప్రక 4:8; ప్రక 11:17
f ప్రక 4:5
g ప్రక 3:14
h కొలొ 1:18
i కీర్త 89:27; 1తి 6:15
j హెబ్రీ 9:14; 1పే 1:18, 19; 1యో 1:7

**2వ వరుస**
a నిర్గ 19:6; లూకా 22:28-30
b 1పే 2:5; ప్రక 5:9, 10; ప్రక 20:6
c మత్త 26:64
d యెష 48:12; ప్రక 21:6
e నిర్గ 6:3
f మత్త 24:9; రోమా 8:17
g లూకా 12:32
h మత్త 10:22; 2తి 2:12
i ఎఫె 1:1

---

**1:1** *లేదా "ప్రకటించిన." **1:5** *అక్ష., "మృతుల్లో నుండి బ్రతికినవాళ్లలో జ్యేష్ఠుడు."

**1:8** *ఆల్ఫా, ఓమెగ అనేవి గ్రీకు అక్షరమాలలో మొదటి, చివరి అక్షరాలు. #అనుబంధం A5 చూడండి.

**12** నాతో మాట్లాడుతున్నది ఎవరో చూడాలని
నేను అటువైపు తిరిగాను. అప్పుడు నాకు ఏడు
బంగారు దీపస్తంభాలు కనిపించాయి. **13** ఆ
దీపస్తంభాల మధ్యలో మానవ కుమారుడి[a]
లాంటి ఒక వ్యక్తి ఉన్నాడు. ఆయన పొడవాటి
వస్త్రం వేసుకొని ఉన్నాడు, ఆయన ఛాతి చుట్టూ
బంగారు దట్టీ ఉంది. **14** అంతేకాదు ఆయన
తల, తలవెంట్రుకలు తెల్లని ఉన్నిలా, మంచులా
తెల్లగా ఉన్నాయి. ఆయన కళ్లు అగ్నిజ్వా
లలా ఉన్నాయి. **15** ఆయన పాదాలు కొలి
మిలో మెరిసే రాగిలా ఉన్నాయి.[b] ఆయన స్వరం
అనేక జలాల శబ్దంలా ఉంది. **16** ఆయన కుడి
చేతిలో ఏడు నక్షత్రాలు ఉన్నాయి. ఆయన నోటి
నుండి రెండువైపులా పదునున్న పొడవాటి ఖడ్గం
వస్తోంది.[c] ఆయన ముఖం ఎంతో తేజస్సుతో
ప్రకాశిస్తున్న సూర్యునిలా ఉంది.[d] **17** నేను
ఆయన్ని చూసినప్పుడు, చచ్చినవాడిలా ఆయన
పాదాల దగ్గర పడిపోయాను.

ఆయన నా మీద తన కుడిచెయ్యి
పెట్టి ఇలా అన్నాడు: "భయపడకు. నేను మొద
టివాణ్ణి,[e] చివరివాణ్ణి.[f] **18** నేను జీవిస్తున్న
వాణ్ణి.[g] నేను చనిపోయాను, కానీ ఇదిగో
యుగయుగాలు జీవిస్తూనే ఉన్నాను.[h] మరణపు
తాళంచెవులు, సమాధి* తాళంచెవులు నా దగ్గర
ఉన్నాయి.[i] **19** కాబట్టి నువ్వు చూసినవాటి
గురించి, ఇప్పుడు జరుగుతున్నవాటి గురించి,
వీటి తర్వాత జరగబోయేవాటి గురించి
రాయి. **20** నా కుడిచేతిలో నువ్వు చూసిన
ఏడు నక్షత్రాల గురించిన, ఏడు బంగారు
దీపస్తంభాల గురించిన పవిత్ర రహస్యం ఇదే:
ఆ ఏడు నక్షత్రాలు ఏడు సంఘాల దూతల్ని
సూచిస్తున్నాయి, ఆ ఏడు దీపస్తంభాలు ఏడు
సంఘాల్ని సూచిస్తున్నాయి.[j]

**2** "ఎఫెసు[k] సంఘ దూతకు[l] ఇలా రాయి:
కుడిచేతిలో ఏడు నక్షత్రాలు పట్టుకొని,
ఏడు బంగారు దీపస్తంభాల మధ్య నడిచే వ్యక్తి ఈ
మాటలు చెప్తున్నాడు: **2** 'నీ పనుల గురించి,
నీ కష్టం గురించి, నీ సహనం గురించి నాకు
తెలుసు. నీ మధ్య చెడ్డవాళ్లను ఉండనివ్వవని
కూడా నాకు తెలుసు. అపొస్తలులు కాకపోయినా
అపొస్తలులమని చెప్పుకునేవాళ్లను నువ్వు పరీ
క్షించి,[a] వాళ్లు అబద్ధాలకోరులని కనిపెట్టావు.
**3** అంతేకాదు నువ్వు నా పేరు కోసం[b] ఎన్నో
సహించావు, అయినా అలసిపోకుండా స్థిరంగా
ఉన్నావు.[c] **4** అయితే నీలో ఒక లోపం ఉందని
నేను గమనించాను. అదేమిటంటే, మొదట్లో
నీకున్న ప్రేమను నువ్వు వదిలేశావు.

**5** "'కాబట్టి నువ్వు ఏ స్థితిలో నుండి
పడిపోయావో గుర్తుచేసుకొని, పశ్చాత్తాపపడి,[d]
మొదట్లో చేసిన పనులు చేయి. నువ్వు పశ్చాత్తా
పపడకపోతే,[e] నేను నీ దగ్గరికి వచ్చి నీ
దీపస్తంభాన్ని[f] దాని చోటు నుండి తీసేస్తాను.
**6** అయితే ఒక విషయంలో నువ్వు సరిగ్గా
ఉన్నావు. నీకొలాయితు తెగవాళ్ల[g] పనులంటే
నీకు అసహ్యం, అవంటే నాకూ అసహ్యమే.
**7** సంఘాలకు పవిత్రశక్తి చెప్తున్న ఈ మాటల్ని
చెవులు ఉన్నవాడు వినాలి:[h] జయించే వ్యక్తికి[i]
దేవుని పరదైసులో ఉన్న జీవవృక్షం పండ్లు తినే
అవకాశం ఇస్తాను.'[j]

**8** "స్ముర్న సంఘ దూతకు ఇలా రాయి:
'మొదటివాడు, చివరివాడు,'[k] చనిపోయి మళ్లీ
బ్రతికినవాడు[l] ఈ మాటలు చెప్తున్నాడు:
**9** 'నీ శ్రమల గురించి, నీ పేదరికం గురించి
నాకు తెలుసు; అయినా నువ్వు ధనవంతుడివే.[m]
అంతేకాదు, యూదులు కాకపోయినా యూదుల
మని చెప్పుకుంటూ నిన్ను దూషించేవాళ్ల గురించి
నాకు తెలుసు. నిజానికి వాళ్లు సాతాను గుంపుకు
చెందినవాళ్లు.*[n] **10** నీకు రాబోతున్న కష్టాల
గురించి భయపడకు.[o] ఇదిగో! మీరు పూర్తిగా
పరీక్షించబడేలా అపవాది మీలో కొందర్ని చెర
సాలలో వేస్తూనే ఉంటాడు. మీరు పది రోజులు
శ్రమ అనుభవిస్తారు. చనిపోయేవరకు నమ్మ
కంగా ఉండు, నేను నీకు జీవకిరీటం ఇస్తాను.[p]
**11** సంఘాలకు పవిత్రశక్తి చెప్తున్న ఈ
మాటల్ని చెవులు ఉన్నవాడు వినాలి:[q] జయించే
వ్యక్తికి[r] రెండో మరణం*[s] వల్ల అసలు ఏ హానీ
జరగదు.'

**12** "పెర్గము సంఘ దూతకు ఇలా రాయి:

**1వ అధ్యా.**
a దాని 7:13
b ప్రక 2:18
c యెష 49:2
d మత్త 17:1, 2
e అపొ 26:23; కొలొ 1:18; ప్రక 1:5
f ప్రక 2:8
g 1కొ 15:45
h రోమా 6:9; 1తి 6:16
i మత్త 16:18; యోహా 11:25
j మత్త 5:16; ఫిలి 2:15

**2వ అధ్యా.**
k అపొ 19:1
l ప్రక 1:20

**2వ వరుస**
a అపొ 20:29, 30; 1యో 4:1
b 1పే 4:14
c గల 6:9
d ప్రక 3:19
e ప్రక 2:16
f ప్రక 1:20
g 1కొ 11:19; ప్రక 2:15
h మత్త 11:15; ప్రక 2:17, 29
i 1యో 5:4
j రోమా 2:6, 7; ప్రక 2:10
k ప్రక 1:13, 17
l రోమా 14:9
m 2కొ 6:4, 10; 1తి 6:18, 19; యాకో 2:5
n ప్రక 3:9
o మత్త 10:28
p రోమా 2:6, 7; 2తి 4:7, 8; యాకో 1:12; ప్రక 20:4
q ప్రక 13:9
r 1యో 5:5
s ప్రక 20:6; ప్రక 20:14; ప్రక 21:8

**1:18** *లేదా "హేడిస్," అంటే మానవజాతి సాధారణ సమాధి. పదకోశం చూడండి.

**2:9** *అక్ష., "వాళ్లు సాతాను సమాజమందిరం."

**2:11** *అంటే, శాశ్వత మరణం.

రెండువైపులా పదునున్న పొడవాటి ఖడ్గంగల
వ్యక్తి[a] ఈ మాటలు చెప్తున్నాడు: **13** ‘సాతాను
సింహాసనం ఉన్న చోట నువ్వు నివసిస్తున్నావని
నాకు తెలుసు. అయినా నువ్వు నాకు విశ్వసనీ
యంగా ఉన్నావు.*[b] సాతాను నివాసముంటున్న
మీ నగరంలో అంతిప అనే నా నమ్మకమైన
సాక్షి[c] చంపబడిన[d] రోజుల్లో కూడా నువ్వు నా
మీదున్న విశ్వాసాన్ని విడిచిపెట్టలేదు.#[e]

**14** “‘అయితే నీలో కొన్ని లోపాలు ఉన్నా
యని నేను గమనించాను. బిలాము బోధను[f]
అనుసరించేవాళ్లను నీ మధ్య ఉండనిస్తున్నావు.
ఇశ్రాయేలీయులు పాపం చేసేలా, అంటే విగ్రహా
లకు బలి ఇచ్చినవాటిని తినేలా, లైంగిక పాపం*
చేసేలా[g] ప్రలోభపెట్టమని ఆ బిలాము బాలా
కుకు[h] నేర్పించాడు. **15** అంతేకాదు, నీకొలా
యితు తెగవాళ్ల బోధను అనుసరించేవాళ్లు కూడా
నీ మధ్య ఉన్నారు.[i] **16** కాబట్టి పశ్చాత్తాప
పడు. లేకపోతే నేను త్వరగా నీ దగ్గరికి వస్తాను;
నా నోటి నుండి వస్తున్న పొడవాటి ఖడ్గంతో[j] వాళ్ల
మీద యుద్ధం చేస్తాను.

**17** “‘సంఘాలకు పవిత్రశక్తి చెప్తున్న ఈ
మాటల్ని చెవులు ఉన్నవాడు వినాలి:[k] జయించే
వ్యక్తికి[l] దాచివున్న మన్నాలో[m] కొంతభాగం,
తెల్లని గులకరాయి ఇస్తాను. దానిమీద ఒక కొత్త
పేరు రాసివుంటుంది, ఆ పేరు దాన్ని పొందిన
వ్యక్తికి తప్ప ఇంకెవ్వరికీ తెలీదు.’

**18** “తుయతైర[n] సంఘ దూతకు ఇలా
రాయి: అగ్నిజ్వాలలాంటి కళ్లు,[o] మెరిసే రాగి
లాంటి పాదాలు ఉన్న[p] దేవుని కుమారుడు ఈ
మాటలు చెప్తున్నాడు: **19** ‘నీ పనుల గురించి,
నీ ప్రేమ గురించి, నీ విశ్వాసం గురించి, నీ పరి
చర్య గురించి, నీ సహనం గురించి నాకు తెలుసు.
మొదట్లో నువ్వు చేసిన పనులకన్నా ఈమధ్య
చేసిన పనులు మెరుగ్గా ఉన్నాయని కూడా నాకు
తెలుసు.

**20** “‘అయితే నీలో ఒక లోపం ఉందని నేను
గమనించాను. యెజెబెలు[q] అనే స్త్రీని నీ
మధ్య ఉండనిస్తున్నావు. ఆమె ప్రవక్త్రిని అని
చెప్పుకుంటూ నా దాసులు లైంగిక పాపం*
చేసేలా,[a] విగ్రహాలకు బలి ఇచ్చినవాటిని తినేలా
తన బోధలతో వాళ్లను తప్పుదారి పట్టిస్తోంది.
**21** పశ్చాత్తాపపడేందుకు నేను ఆమెకు సమ
యమిచ్చాను. కానీ తన లైంగిక పాపం* విష
యంలో పశ్చాత్తాపపడడం ఆమెకు ఇష్టం
లేదు. **22** ఇదిగో, నేను ఆమెను మంచాన
పడేలా చేయబోతున్నాను. ఆమెతో వ్యభి
చారం చేస్తున్నవాళ్లు ఆమె పనుల విషయంలో
పశ్చాత్తాపపడకపోతే వాళ్లను తీవ్రమైన శ్రమ
లపాలు చేయబోతున్నాను. **23** ఆమె పిల్లల్ని
నేను ప్రాణాంతకమైన జబ్బుతో చంపుతాను.
అప్పుడు, నేను అంతరంగంలోని ఆలోచనల్ని,*
హృదయాల్ని పరిశోధించేవాడినని సంఘాలన్నీ
తెలుసుకుంటాయి. అలాగే, మీలో ఒక్కొక్కరికి మీ
పనుల్ని బట్టి ప్రతిఫలం ఇస్తాను.[b]

**24** “‘అయితే, తుయతైరలో ఉన్న మిగతా
వాళ్లతో, అంటే యెజెబెలు బోధను అనుసరిం
చనివాళ్లతో, సాతాను అబద్ధ బోధలు*[c] తెలియ
నివాళ్లతో నేను చెప్పేది ఏమిటంటే: మీ మీద
నేను వేరే ఏ భారం పెట్టట్లేదు. **25** నేను వచ్చే
వరకు మీ దగ్గర ఉన్నవాటిని గట్టిగా పట్టు
కొని ఉండండి.[d] **26** నేను ఆజ్ఞాపించినవాటిని
చివరివరకు పాటించి జయించే వ్యక్తికి లోకం
లోని దేశాల మీద అధికారం ఇస్తాను.[e]
**27** అలాంటి అధికారాన్నే నేను నా తండ్రి
నుండి పొందాను. జయించే వ్యక్తి ఇనుప
దండంతో ఆ ప్రజల్ని శిక్షిస్తాడు,*[f] వాళ్లు మట్టి
పాత్రల్లా పగలగొట్టబడతారు. **28** నేను అత
నికి వేకువ చుక్కను ఇస్తాను.[g] **29** సంఘా
లకు పవిత్రశక్తి చెప్తున్న మాటల్ని చెవులు
ఉన్నవాడు వినాలి.’

**3** “సార్దీస్‌లో ఉన్న సంఘ దూతకు ఇలా
రాయి: దేవుని ఏడు శక్తులు,[h] ఏడు
నక్షత్రాలు ఉన్నవాడు ఈ మాటలు చెప్తున్నాడు:
‘నీ పనులు నాకు తెలుసు, నువ్వు పేరుకే బ్రతి
కున్నావు గానీ నిజానికి నువ్వు చచ్చిపోయావు.[i]

**2వ అధ్యా.**
a ప్రక 19:15
b మార్కు 13:9; ప్రక 2:3
c అపొ 1:8
d మత్త 24:9
e లూకా 12:8; 1యో 2:23
f సం 31:16; 2పే 2:15; యూదా 11
g సం 25:1, 2; అపొ 15:28, 29
h సం 22:4
i 2పే 2:1; ప్రక 2:6
j ప్రక 1:13, 16
k ప్రక 2:7
l 1యో 5:5; ప్రక 3:12
m నిర్గ 16:15, 31; కీర్త 78:24; హెబ్రీ 9:4
n అపొ 16:14
o ప్రక 19:12
p ప్రక 1:13-15
q 1రా 16:31; 2రా 9:22

**2వ వరుస**
a 1కొ 5:11; గల 5:19; ఎఫె 5:5
b ప్రక 22:12
c యోహా 8:44
d ప్రక 3:11
e కీర్త 2:8, 9; మత్త 19:28; లూకా 22:28-30; ప్రక 3:21; ప్రక 20:4
f ప్రక 12:5; ప్రక 19:15
g ప్రక 22:16

**3వ అధ్యా.**
h ప్రక 1:4; ప్రక 4:5
i యాకో 2:26

**2:13** *అక్ష., “నా పేరును గట్టిగా పట్టుకునే ఉన్నావు.” #లేదా “నిరాకరించలేదు.” **2:14, 20** *పదకోశం చూడండి.

**2:21** *గ్రీకులో పోర్నియా. పదకోశం చూడండి. **2:23** *లేదా “లోతైన భావోద్వేగాల్ని.” అక్ష., “మూత్ర పిండాల్ని.” **2:24** *అక్ష., “సాతాను లోతైన విషయాలు.” **2:27** *లేదా “పరిపాలిస్తాడు.”

**2** కాబట్టి మేలుకో.[a] చనిపోవడానికి సిద్ధంగా
ఉన్న మిగతావాళ్లను* బలపర్చు. ఎందుకంటే,
నువ్వు ఏ పని చేయాలని నా దేవుడు కోరు
తున్నాడో దాన్ని నువ్వు పూర్తిచేయలేదు.#
**3** కాబట్టి నువ్వు వేటిని పొందావో, వేటిని
విన్నావో వాటిని గుర్తుచేసుకుంటూ పాటిస్తూ
ఉండు, పశ్చాత్తాపపడు.[b] ఒకవేళ నువ్వు మేలు
కోకపోతే, నేను దొంగలా వస్తాను. నేను ఏ
గంటలో నీ మీదికి వస్తానో నువ్వు అస్సలు తెలు
సుకోలేవు.[c]

**4** “‘అయితే, తమ వస్త్రాలు మురికి చేసుకోని
కొందరు* సార్దీస్‌లో నీ మధ్య ఉన్నారు.[d] వాళ్లు
తెల్లని వస్త్రాలు వేసుకుని నాతో నడుస్తారు.[e]
ఈ గౌరవానికి వాళ్లు అర్హులు. **5** జయించే
వ్యక్తి[f] అలా తెల్లని వస్త్రాలు వేసుకుంటాడు.[g]
అతని పేరును నేను జీవగ్రంథంలో నుండి
అస్సలు తుడిచేయను.[h] బదులుగా, నా తండ్రి
ముందు, ఆయన దూతల ముందు అతను
నాకు తెలుసని* ఒప్పుకుంటాను. **6** సంఘా
లకు పవిత్రశక్తి చెప్తున్న మాటల్ని చెవులు
ఉన్నవాడు వినాలి.’

**7** “ఫిలదెల్ఫియలో ఉన్న సంఘ దూతకు ఇలా
రాయి: పవిత్రుడు,[i] ఎప్పుడూ సత్యమే మాట్లాడే
వాడు,[j] దావీదు తాళంచెవి ఉన్నవాడు,[k] ఎవరూ
మూయకుండా తెరిచేవాడూ ఎవరూ తెరవ
కుండా మూసేవాడూ ఈ మాటలు చెప్తున్నాడు:
**8** ‘నీ పనులు నాకు తెలుసు. ఇదిగో! నీ
ముందు తలుపు తెరిచి ఉంచాను,[l] దాన్ని ఎవరూ
మూయలేరు. నీకు కనీసం కొంచెం బలం ఉందని,
నువ్వు నా ఆజ్ఞల్ని పాటించావని, నాకు* నమ్మ
కంగా ఉన్నావని నాకు తెలుసు. **9** ఇదిగో!
యూదులు కాకపోయినా యూదులమని చెప్పు
కుంటూ అబద్ధాలాడే సాతాను గుంపుకు* చెందిన
వాళ్లు[m] వచ్చి నీ కాళ్ల ముందు వంగి నమస్కరిం
చేలా# చేస్తాను. నేను నిన్ను ప్రేమించానని వాళ్లు
తెలుసుకునేలా చేస్తాను. **10** నా సహనం
గురించి నువ్వు విన్నదాన్ని పాటించావు*[a] కాబట్టి,
భూమ్మీద ఉన్నవాళ్లను పరీక్షించడానికి భూమం
తటి మీదికి రాబోతున్న పరీక్షా సమయంలో#
నేను నిన్ను కాపాడతాను. **11** నేను త్వరగా
వస్తున్నాను.[b] నీ దగ్గర ఉన్నదాన్ని ఎప్పుడూ
గట్టిగా పట్టుకో, అప్పుడు నీ కిరీటాన్ని
ఎవరూ తీసుకోరు.[c]

**12** “‘జయించే వ్యక్తిని నా దేవుని ఆల
యంలో స్తంభంగా చేస్తాను. అతను ఇక ఎప్ప
టికీ అక్కడి నుండి బయటికి వెళ్లడు. నేను అతని
మీద నా దేవుని పేరును,[d] నా దేవుని నగరం
పేరును, అంటే పరలోకంలో నుండి నా దేవుని
దగ్గర నుండి దిగివచ్చే కొత్త యెరూషలేము[e]
పేరును, అలాగే నా కొత్త పేరును రాస్తాను.[f]
**13** సంఘాలకు పవిత్రశక్తి చెప్తున్న మాటల్ని
చెవులు ఉన్నవాడు వినాలి.’

**14** “లవొదికయలో[g] ఉన్న సంఘ దూతకు
ఇలా రాయి: ఆమేన్ అనే పేరున్నవాడు,[h]
నమ్మకమైన సత్యసాక్షి,[i] దేవుని మొట్టమొదటి
సృష్టి అయినవాడు[j] ఈ మాటలు చెప్తున్నాడు:
**15** ‘నీ పనులు నాకు తెలుసు. నువ్వు చల్లగా
లేవు, వేడిగా లేవు. నువ్వు చల్లగానైనా వేడి
గానైనా ఉంటే బావుండేది. **16** నువ్వు వేడిగా[k]
గానీ చల్లగా[l] గానీ లేకుండా గోరువెచ్చగా
ఉన్నావు కాబట్టి నిన్ను నా నోట్లో నుండి ఊసి
వేయబోతున్నాను. **17** నువ్వు, “నేను ధన
వంతుణ్ణి,[m] ఆస్తిపాస్తులు సంపాదించుకున్నాను,
నాకు ఇంకేమీ అవసరం లేదు” అని చెప్పుకుం
టున్నావు. కానీ నువ్వు దుర్భరమైన, దయనీ
యమైన స్థితిలో ఉన్నావని, పేదవాడివని, గుడ్డి
వాడివని, దిగంబరంగా ఉన్నావని నీకు తెలీదు.
**18** కాబట్టి నేను నీకు ఇచ్చే సలహా ఏమి
టంటే, అగ్నిలో శుద్ధి చేసిన బంగారం నా దగ్గర
కొనుక్కో; అప్పుడు నువ్వు ధనవంతుడివి అవు
తావు. వేసుకోవడానికి తెల్లని వస్త్రాలు నా దగ్గర
కొనుక్కో; అప్పుడు, దిగంబరంగా ఉండడంవల్ల
ఇతరుల ముందు సిగ్గుపడే పరిస్థితి నీకు రాదు.
అలాగే నీ కళ్లకు రాసుకోవడానికి నా దగ్గర

**3:2** *అక్ష., “మిగతావాటిని.” #లేదా “నా దేవుని ముందు నీ పనులు సంపూర్ణంగా లేవు.” **3:4** *అక్ష., “కొన్ని పేర్లు.” **3:5** *అక్ష., “అతని పేరును.” **3:8** *అక్ష., “నా పేరుకు.” **3:9** *అక్ష., “సమాజ మందిరానికి.” #లేదా “సాష్టాంగ నమస్కారం చేసేలా.”

**3:10** *లేదా “సహనం విషయంలో నా ఆదర్శాన్ని పాటించావు” అయ్యుంటుంది. #అక్ష., “గంటలో.”

**3వ అధ్యా.**
a లూకా 21:34; ఎఫె 5:15
b 2కొ 7:11
c లూకా 12:37, 39
d యాకో 1:27
e ప్రక 6:11
f 1యో 5:4
g ప్రక 4:4
h ఫిలి 4:3
i హెబ్రీ 7:26
j ప్రక 19:11
k యెష 22:22; లూకా 1:32
l 1కొ 16:9; 2కొ 2:12
m రోమా 2:28

**2వ వరుస**
a లూకా 8:15; 2తి 2:12; హెబ్రీ 10:36
b ప్రక 2:16
c యాకో 1:12; ప్రక 2:10
d ప్రక 22:3, 4
e హెబ్రీ 12:22
f ప్రక 14:1; ప్రక 19:12
g కొలొ 4:16
h 2కొ 1:20
i యోహా 1:14; యోహా 18:37; 1తి 6:13; ప్రక 1:5; ప్రక 19:11
j సామె 8:22; కొలొ 1:15
k 2కొ 9:2
l సామె 25:13
m హోషే 12:8

కాటుక కొనుక్కో;[a] అప్పుడు నువ్వు చూడగలుగుతావు.[b]

**19** "'నేను ప్రేమించే వాళ్లందర్నీ గద్దిస్తాను, వాళ్లకు క్రమశిక్షణ ఇస్తాను. కాబట్టి దేవుని సేవలో నీకు ఉత్సాహం ఉందని చూపించు, పశ్చాత్తాపపడు.[c] **20** ఇదిగో! నేను తలుపు దగ్గర నిలబడి తడుతున్నాను. ఎవరైనా నా స్వరం విని తలుపు తీస్తే, నేను అతని ఇంట్లోకి వెళ్లి అతనితో కలిసి రాత్రి భోజనం చేస్తాను; అతను నాతో కలిసి భోజనం చేస్తాడు. **21** నేను జయించి, నా తండ్రితోపాటు ఆయన సింహాసనం మీద కూర్చున్నట్టే,[d] జయించిన వ్యక్తిని[e] నాతోపాటు నా సింహాసనం మీద కూర్చోనిస్తాను.[f] **22** సంఘాలకు పవిత్రశక్తి చెప్తున్న మాటల్ని చెవులు ఉన్నవాడు వినాలి.'"

**4** ఆ తర్వాత నేను చూసినప్పుడు పరలోకంలో తెరిచివున్న ఒక తలుపు కనిపించింది. నేను మొదట విన్న స్వరం బాకా శబ్దంలా ఉంది. అది నాతో, "ఇక్కడికి ఎక్కి రా, జరగాల్సిన సంగతుల్ని నీకు చూపిస్తాను" అంది. **2** వెంటనే దేవుని పవిత్రశక్తి నా మీదికి వచ్చింది. ఇదిగో, పరలోకంలో ఒక సింహాసనాన్ని చూశాను, దానిమీద ఒక వ్యక్తి కూర్చొని ఉన్నాడు.[g] **3** ఆ సింహాసనం మీద కూర్చున్న వ్యక్తి రూపం సూర్యకాంతపు రాయిలా,[h] కెంపులా* ఉంది. సింహాసనం చుట్టూ మరకతం లాంటి ఇంద్రధనుస్సు ఉంది.[i]

**4** ఆ సింహాసనం చుట్టూ 24 సింహాసనాలు ఉన్నాయి. వాటిమీద 24 మంది పెద్దలు[j] కూర్చొని ఉండడం చూశాను. వాళ్లు తెల్లని వస్త్రాలు వేసుకొని ఉన్నారు. వాళ్ల తలల మీద బంగారు కిరీటాలు ఉన్నాయి. **5** సింహాసనం నుండి మెరుపులు,[k] స్వరాలు, ఉరుములు[l] వస్తున్నాయి. సింహాసనం ముందు మండుతున్న ఏడు పెద్ద దీపాలు ఉన్నాయి. అవి దేవుని ఏడు శక్తుల్ని సూచిస్తున్నాయి.[m] **6** సింహాసనం ముందు గాజు లాంటి, స్ఫటికం లాంటి సముద్రం[n] ఉంది.

మధ్యలో, సింహాసనం ఉన్న చోట,* సింహాసనం చుట్టూ నాలుగు జీవులు[a] ఉన్నాయి. వాటి ముందుభాగం, వెనుకభాగం కళ్లతో నిండిపోయాయి. **7** మొదటి జీవి సింహంలా[b] ఉంది, రెండో జీవి ఎద్దులా[c] ఉంది, మూడో జీవి[d] ముఖం మనిషి ముఖంలా ఉంది, నాలుగో జీవి[e] ఎగిరే గద్దలా[f] ఉంది. **8** ఆ నాలుగు జీవుల్లో ప్రతీ దానికి ఆరు రెక్కలు ఉన్నాయి. ఆ రెక్కల నిండా కళ్లు ఉన్నాయి.[g] ఆ జీవులు రాత్రింబగళ్లు ఇలా అంటూనే ఉన్నాయి: "సర్వశక్తిమంతుడు, ఇప్పుడూ గతంలోనూ ఉన్నవాడు, రాబోతున్నవాడు[h] అయిన యెహోవా* దేవుడు పవిత్రుడు, పవిత్రుడు, పవిత్రుడు."[i]

**9** సింహాసనం మీద కూర్చున్న, యుగయుగాలు జీవించే దేవునికి[j] ఆ జీవులు మహిమ, ఘనత, కృతజ్ఞతలు చెల్లించే ప్రతీసారి **10** ఆ 24 మంది పెద్దలు[k] సింహాసనం మీద కూర్చున్న వ్యక్తి ముందు మోకరించి యుగయుగాలు జీవించే దేవుణ్ణి ఆరాధిస్తారు. వాళ్లు తమ కిరీటాల్ని ఆ సింహాసనం ముందు వేసి ఇలా అంటారు: **11** "యెహోవా* మా దేవా, నువ్వు అన్నిటినీ సృష్టించావు;[l] నీ ఇష్టాన్ని బట్టే అవి ఉనికిలోకి వచ్చాయి, సృష్టించబడ్డాయి. కాబట్టి మహిమ,[m] ఘనత,[n] శక్తి[o] పొందడానికి నువ్వు అర్హుడవు."

**5** ఆ తర్వాత నేను, సింహాసనం మీద కూర్చున్న దేవుని కుడిచేతిలో ఒక గ్రంథపు చుట్ట ఉండడం చూశాను. అది రెండువైపులా* రాయబడి, ఏడు ముద్రలతో గట్టిగా ముద్రించబడి ఉంది. **2** అంతేకాదు, బలంగా ఉన్న ఒక దేవదూతను నేను చూశాను. అతను పెద్ద స్వరంతో, "గ్రంథపు చుట్ట మీదున్న ముద్రలు విప్పి దాన్ని తెరవడానికి ఎవరు అర్హులు?" అన్నాడు. **3** అయితే పరలోకంలో, భూమ్మీద, భూమికింద ఉన్నవాళ్లలో ఏ ఒక్కరూ ఆ గ్రంథపు చుట్టను తెరవలేకపోయారు, దానిలో ఏముందో చూడలేకపోయారు. **4** గ్రంథపు చుట్టను తెరవడానికి, దానిలో ఏముందో చూడడానికి అర్హులైనవాళ్లు ఎవరూ కనిపించకపోయేసరికి నేను

**3వ అధ్యా.**
a కీర్త 19:8
b 1తి 6:17-19
c ప్రక 2:5
d హెబ్రీ 10:12
e ప్రక 12:11
f మత్త 19:28; లూకా 22:28-30

**4వ అధ్యా.**
g 1రా 22:19; యెష 6:1; యెహె 1:26, 27; దాని 7:9; అపో 7:55
h ప్రక 21:10, 11
i 1యో 1:5
j ప్రక 4:10; ప్రక 5:8; ప్రక 19:4
k యెహె 1:13
l నిర్గ 19:16
m ప్రక 1:4; ప్రక 5:6
n నిర్గ 30:18; 1రా 7:23

**2వ వరుస**
a యెహె 1:5-10
b సామె 28:1; యెష 31:4
c యోబు 39:9-11; ప్రక 6:3
d ప్రక 6:5
e ప్రక 6:7
f యోబు 39:27, 29; యెహె 1:10
g యెహె 10:9, 12
h ప్రక 1:4
i యెష 6:2, 3
j కీర్త 90:2; దాని 12:7
k ప్రక 5:8
l ప్రక 10:6
m మత్త 5:16; ప్రక 14:7
n ప్రక 19:10
o ప్రక 5:13; ప్రక 12:10

**4:3** *లేదా "అమూల్యమైన ఎర్రని రాయిలా." **4:6** *లేదా "సింహాసనంతో పాటు."

**4:8, 11** *అనుబంధం A5 చూడండి. **5:1** *లేదా "లోపల, బయట."

చాలా ఏడ్చాను. 5 అయితే ఆ పెద్దల్లో ఒకతను
నాతో ఇలా అన్నాడు: “ఏడ్వకు. ఇదిగో! యూదా
గోత్రపు సింహం,[a] దావీదు వేరు[b] అయిన వ్యక్తి
జయించాడు[c] కాబట్టి గ్రంథపు చుట్టను, దాని
ఏడు ముద్రల్ని విప్పడానికి ఆయన అర్హుడు.”

6 సింహాసనానికి దగ్గర్లో,* నాలుగు జీవుల
మధ్యలో, ఆ పెద్దల మధ్యలో నేను ఒక గొర్రె
పిల్లను[d] చూశాను. అది వధించబడినట్టు ఉంది.
దానికి ఏడు కొమ్ములు, ఏడు కళ్లు ఉన్నాయి.
ఆ ఏడు కళ్లు, భూమంతటి మీదికి పంపించ
బడిన దేవుని ఏడు శక్తుల్ని సూచిస్తున్నాయి.
7 ఆయన* వెంటనే ముందుకొచ్చి, సింహాసనం
మీద కూర్చున్న దేవుని[e] కుడిచేతిలో నుండి ఆ
గ్రంథపు చుట్టను తీసుకున్నాడు. 8 ఆయన
గ్రంథపు చుట్టను తీసుకున్నప్పుడు ఆ నాలుగు
జీవులు, 24 మంది పెద్దలు[f] గొర్రెపిల్ల ముందు
మోకరించారు. ఆ పెద్దలలో ప్రతీ ఒక్కరి దగ్గర
ఒక వీణ,* ధూపంతో నిండిన ఒక బంగారు
గిన్నె ఉన్నాయి. (ఆ ధూపం పవిత్రుల ప్రార్థ
నల్ని సూచిస్తుంది.)[g] 9 వాళ్లు ఒక కొత్త పాట
పాడుతూ[h] ఇలా అన్నారు: “గ్రంథపు చుట్టను
తీసుకొని దాని ముద్రలు విప్పడానికి నువ్వు
అర్హుడివి. ఎందుకంటే నువ్వు వధించబడి, నీ
రక్తంతో ప్రతీ తెగకు, భాషకు, జాతికి, దేశా
నికి చెందినవాళ్లలో నుండి దేవుని కోసం ప్రజల్ని
కొన్నావు;[i] 10 మన దేవుణ్ణి సేవించడానికి
వాళ్లను ఒక రాజ్యంగా,[j] యాజకులుగా[k] చేశావు.
వాళ్లు రాజులుగా ఈ భూమిని పరిపాలిస్తారు.”[l]

11 నేను సింహాసనం చుట్టూ, ఆ జీవుల
చుట్టూ, పెద్దల చుట్టూ ఎంతోమంది దేవదూతలు
ఉండడం చూశాను, వాళ్ల స్వరం విన్నాను.
ఆ దేవదూతల సంఖ్య లక్షల్లో-కోట్లలో ఉంది.[m]
12 వాళ్లు పెద్ద స్వరంతో ఇలా అంటూ ఉన్నారు:
“వధించబడిన గొర్రెపిల్ల[n] శక్తిని, ఐశ్వర్యాన్ని,
తెలివిని, బలాన్ని, ఘనతను, మహిమను, స్తుతిని
పొందడానికి అర్హుడు.”[o]

13 పరలోకంలో, భూమ్మీద, భూమికింద,
సముద్రం మీద ఉన్న ప్రతీ ప్రాణి,[p] అవును
వాటిలో ఉన్నవన్నీ, “సింహాసనం మీద కూర్చున్న
దేవునికి, గొర్రెపిల్లకు[a] యుగయుగాలు స్తుతి,
ఘనత,[b] మహిమ, శక్తి కలగాలి” అని అనడం
నేను విన్నాను. 14 ఆ నాలుగు జీవులు,
“ఆమేన్!” అంటూ ఉండగా ఆ పెద్దలు మోకరించి
దేవుణ్ణి ఆరాధించారు.

6 గొర్రెపిల్ల ఆ ఏడు ముద్రల్లో[c] ఒకదాన్ని
విప్పడం నేను చూశాను. అప్పుడు నాలుగు
జీవుల్లో[d] ఒక జీవి ఉరుము లాంటి స్వరంతో,
“రా!” అని చెప్పడం విన్నాను. 2 నేను చూసి
నప్పుడు ఇదిగో, ఒక తెల్లని గుర్రం[e] కనిపిం
చింది. దానిమీద కూర్చున్న వ్యక్తి దగ్గర ఒక
విల్లు ఉంది. ఆయనకు ఒక కిరీటం ఇవ్వబడింది.[f]
ఆయన జయిస్తూ తన విజయాన్ని పూర్తి చేయ
డానికి బయల్దేరాడు.[g]

3 ఆయన రెండో ముద్ర విప్పినప్పుడు
రెండో జీవి, “రా!” అని చెప్పడం విన్నాను.
4 అప్పుడు ఎర్రగా ఉన్న ఇంకో గుర్రం వచ్చింది.
దానిమీద కూర్చున్న వ్యక్తికి భూమ్మీద శాంతి
లేకుండా చేసేందుకు అనుమతి ఇవ్వబడింది.
ప్రజలు ఒకరినొకరు చంపుకోవాలనే ఉద్దేశంతో
అలా అనుమతి ఇవ్వబడింది. అంతేకాదు అతనికి
ఒక పెద్ద ఖడ్గం[h] ఇవ్వబడింది.

5 ఆయన మూడో ముద్ర విప్పినప్పుడు[i]
మూడో జీవి,[j] “రా!” అని చెప్పడం విన్నాను. నేను
చూసినప్పుడు ఇదిగో, ఒక నల్లని గుర్రం కని
పించింది. దానిమీద కూర్చున్న వ్యక్తి చేతిలో ఒక
త్రాసు ఉంది. 6 ఆ నాలుగు జీవుల మధ్యలో
ఒక స్వరం ఇలా అనడం విన్నాను: “దేనా
రానికి* ఒక కిలో# గోధుమలు,[k] దేనారానికి
మూడు కిలోల△ బార్లీ; ఒలీవ నూనెను, ద్రాక్షార
సాన్ని పాడుచేయొద్దు.”[l]

7 ఆయన నాలుగో ముద్ర విప్పినప్పుడు
నాలుగో జీవి,[m] “రా!” అని చెప్పడం విన్నాను.
8 నేను చూసినప్పుడు ఇదిగో, పాలిపోయిన
ఒక గుర్రం కనిపించింది. దానిమీద కూర్చున్న
వ్యక్తికి “మరణం” అనే పేరు ఉంది. సమాధి*
అతని వెనకాలే వెళ్తూ ఉంది. ఖడ్గంతో, ఆహార

5:6 *లేదా “మధ్యలో.” 5:7 *లేదా “గొర్రెపిల్ల.” 5:8 *ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు.

6:6 *ఇది ఒక రోజు కూలితో సమానమైన రోమా వెండి నాణెం. అనుబంధం B14 చూడండి. #అక్ష., “ఒక క్వార్ట్.” అనుబంధం B14 చూడండి. △అక్ష., “మూడు క్వార్ట్‌లు.” అనుబంధం B14 చూడండి. 6:8 *లేదా “హేడిస్,” అంటే మానవజాతి సాధారణ సమాధి. పద కోశం చూడండి.

5వ అధ్యా.
a ఆది 49:9, 10; హెబ్రీ 7:14
b యెష 11:1, 10; రోమా 15:12
c యోహా 16:33
d యెష 53:7; యోహా 1:29
e యెష 6:1
f ప్రక 5:14
g కీర్త 141:2
h కీర్త 33:3; ప్రక 14:3
i మత్త 26:27, 28; 1కొ 6:20; హెబ్రీ 9:12; ప్రక 14:4
j లూకా 12:32; లూకా 22:28-30
k నిర్గ 19:6; 1పే 2:9; ప్రక 1:5, 6
l మత్త 19:28; ప్రక 20:4, 6; ప్రక 22:5
m దాని 7:9, 10
n యెష 53:7
o మత్త 28:18
p ఫిలి 2:9, 10

2వ వరుస
a ప్రక 7:17
b యోహా 5:23; 1తి 6:16

6వ అధ్యా.
c ప్రక 5:5
d ప్రక 4:7
e ప్రక 19:11
f ప్రక 14:14
g కీర్త 110:1, 2; ప్రక 12:7; ప్రక 17:14
h మత్త 24:7; లూకా 21:10
i ప్రక 5:5
j ప్రక 4:7
k మత్త 20:2
l మార్కు 13:8
m ప్రక 4:7

కొరతతో,[a] ప్రాణాంతకమైన జబ్బుతో, క్రూర
మృగాలతో ప్రజల్ని చంపేలా భూమి నాల్గవ
భాగం మీద వాళ్లకు అధికారం ఇవ్వబడింది.[b]

**9** ఆయన ఐదో ముద్ర విప్పినప్పుడు, దేవుని
వాక్యాన్ని పాటించడం వల్ల, తాము ఇచ్చిన
సాక్ష్యం వల్ల[c] వధించబడినవాళ్ల రక్తాన్ని*[d]
బలిపీఠం కింద[e] చూశాను. **10** ఆ రక్తం పెద్ద
స్వరంతో ఇలా అరిచింది: "సర్వోన్నత ప్రభువా,
పవిత్రుడా, సత్యవంతుడా,[f] భూమ్మీద జీవిస్తున్న
వాళ్లకు ఎప్పుడు తీర్పుతీరుస్తావు? మా రక్తం
చిందించినందుకు వాళ్ల మీద ఎప్పుడు పగ
తీర్చుకుంటావు?"[g] **11** వధించబడిన వాళ్లలో
ప్రతీ ఒక్కరికి ఒక తెల్లని వస్త్రం ఇవ్వబడింది.[h]
ఇంకొంతకాలం పాటు వేచివుండమని, అంటే
వాళ్లలాగే చంపబడబోతున్న[i] తోటి దాసుల,
సహోదరుల సంఖ్య పూర్తయ్యేవరకు వేచివుండ
మని వాళ్లకు చెప్పబడింది.

**12** ఆయన ఆరో ముద్ర విప్పడం నేను
చూశాను, అప్పుడు ఒక పెద్ద భూకంపం
వచ్చింది. సూర్యుడు వెంట్రుకలతో* చేసిన
గోనెపట్టలా నల్లగా అయ్యాడు; చంద్రుడు
రక్తంలా ఎర్రగా అయ్యాడు;[j] **13** ఆకాశం
లోని నక్షత్రాలు, పెద్ద గాలికి ఊగుతున్న
అంజూర చెట్టు నుండి కాయలు రాలినట్టు
భూమ్మీద రాలాయి. **14** ఆకాశం గ్రంథపు
చుట్టలా చుట్టుకొని[k] కనుమరుగైపోయింది. ప్రతీ
పర్వతం, ప్రతీ ద్వీపం వాటివాటి స్థానాల నుండి
తొలగిపోయాయి.[l] **15** తర్వాత భూరాజులు,
ఉన్నతాధికారులు, సహస్రాధిపతులు,* ధనవం
తులు, బలవంతులు, ప్రతీ దాసుడు, ప్రతీ
స్వతంత్రుడు గుహల్లో, కొండల్లోని బండల మధ్య
దాక్కున్నారు.[m] **16** పర్వతాలతో, బండలతో
వాళ్లిలా అంటూ ఉన్నారు: "మా మీద పడండి.[n]
సింహాసనం మీద కూర్చున్న దేవుని[o] నుండి, గొర్రె
పిల్ల[p] ఆగ్రహం నుండి మమ్మల్ని దాచేయండి.
**17** ఎందుకంటే వాళ్లు ఆగ్రహం చూపించే
మహారోజు వచ్చేసింది,[q] దాన్ని ఎవరు తట్టుకోగ
లరు?"[r]

6:9 *లేదా "ప్రాణాల్ని." పదకోశం చూడండి. 6:12 *బహుశా మేక వెంట్రుకలు కావచ్చు. 6:15 *వీళ్ల కింద 1,000 మంది సైనికులు ఉండేవాళ్లు.

**6వ అధ్యా.**

a లూకా 21:11
b యిర్మీ 15:2, 3; యెహె 14:21
c మత్త 24:9, 14; యోహా 18:37; ప్రక 17:6; ప్రక 20:4
d లేవీ 17:11
e లేవీ 4:7; ప్రక 8:3
f 1యో 5:20
g ద్వితీ 32:43; లూకా 18:7; ప్రక 19:1, 2
h ప్రక 3:5
i మత్త 24:9; అపో 9:1; 2కొ 1:8
j యోవే 2:31; మత్త 24:29
k యెష 34:4
l ప్రక 16:20
m యెష 2:10, 19
n హోషే 10:8; లూకా 23:30
o ప్రక 4:2, 3
p ప్రక 5:6
q జెఫ 1:14, 18; రోమా 2:5
r యోవే 2:11

**2వ వరుస**

**7వ అధ్యా.**

a 2కొ 1:22; ఎఫె 1:13; ఎఫె 4:30
b ప్రక 9:4
c రోమా 2:29; రోమా 9:6; గల 6:16; ప్రక 21:12
d ప్రక 14:1, 3
e ఆది 41:51
f యెష 2:2; ప్రక 15:4
g లేవీ 23:40; యోహా 12:13
h అపో 4:12

**7** ఆ తర్వాత, నలుగురు దేవదూతలు భూమి
నాలుగు మూలల్లో నిలబడి ఉండడం
నేను చూశాను. భూమ్మీద గానీ, సముద్రంమీద
గానీ, ఏ చెట్టుమీద గానీ గాలి అనేదే వీచకుండా
వాళ్లు భూమి నాలుగు గాలుల్ని గట్టిగా పట్టుకొని
ఉన్నారు. **2** అప్పుడు తూర్పు* నుండి ఇంకో
దేవదూత పైకి రావడం నేను చూశాను. అతను
జీవంగల దేవుని ముద్ర పట్టుకొని ఉన్నాడు.
భూమికి, సముద్రానికి హాని చేసేందుకు అను
మతి పొందిన నలుగురు దేవదూతలతో ఆ
దేవదూత బిగ్గరగా **3** ఇలా అన్నాడు: "మన
దేవుని దాసుల నొసళ్ల మీద మేము ముద్ర
వేసే[a] వరకు భూమికి గానీ, సముద్రానికి గానీ,
చెట్లకు గానీ హాని చేయొద్దు."[b]

**4** ముద్రించబడిన వాళ్ల సంఖ్య నేను విన్నాను.
ఇశ్రాయేలీయుల గోత్రాలన్నిట్లో[c] ముద్రించబ
డిన వాళ్ల సంఖ్య 1,44,000.[d]

**5** యూదా గోత్రంలో ముద్రించబడిన వాళ్లు
12,000 మంది;
రూబేను గోత్రంలో 12,000 మంది;
గాదు గోత్రంలో 12,000 మంది;
**6** ఆషేరు గోత్రంలో 12,000 మంది;
నఫ్తాలి గోత్రంలో 12,000 మంది;
మనష్షే[e] గోత్రంలో 12,000 మంది;
**7** షిమ్యోను గోత్రంలో 12,000 మంది;
లేవి గోత్రంలో 12,000 మంది;
ఇశ్శాఖారు గోత్రంలో 12,000 మంది;
**8** జెబూలూను గోత్రంలో 12,000 మంది;
యోసేపు గోత్రంలో 12,000 మంది;
బెన్యామీను గోత్రంలో 12,000 మంది;

**9** ఆ తర్వాత నేను చూసినప్పుడు, ఇదిగో!
ఏ మనిషీ లెక్కపెట్టలేని ఒక గొప్పసమూహం
కనిపించింది. వాళ్లు అన్నిదేశాల నుండి, గోత్రాల
నుండి, జాతుల నుండి, భాషల[f] నుండి వచ్చారు.
వాళ్లు తెల్లని వస్త్రాలు వేసుకొని ఆ సింహాసనం
ముందు, గొర్రెపిల్ల ముందు నిలబడి ఉన్నారు.
వాళ్ల చేతుల్లో ఖర్జూర మట్టలు[g] ఉన్నాయి.
**10** వాళ్లు పెద్ద స్వరంతో ఇలా అంటూ ఉన్నారు:
"సింహాసనం మీద కూర్చున్న మన దేవుని నుండి,
గొర్రెపిల్ల నుండి మా రక్షణ వస్తుంది."[h]

7:2 *లేదా "సూర్యోదయం వైపు."

**11** దేవదూతలందరూ ఆ సింహాసనం చుట్టూ,
పెద్దల[a] చుట్టూ, నాలుగు జీవుల చుట్టూ నిలబడి
ఉన్నారు. ఆ దేవదూతలు సింహాసనం ముందు
సాష్టాంగపడి దేవుణ్ణి ఆరాధిస్తూ **12** ఇలా
అన్నారు: “ఆమేన్! యుగయుగాలు మన దేవు
నికి స్తుతి, మహిమ, తెలివి, కృతజ్ఞతలు, ఘనత,
శక్తి, బలం చెందాలి.[b] ఆమేన్.”

**13** అప్పుడు ఆ పెద్దల్లో ఒకతను, “తెల్లని
వస్త్రాలు వేసుకున్న వీళ్లు[c] ఎవరు? ఎక్కడి నుండి
వచ్చారు?” అని నన్ను అడిగాడు. **14** వెంటనే
నేను అతనితో, “నా ప్రభువా, అది నీకే
తెలుసు” అన్నాను. అప్పుడతను నాతో ఇలా
అన్నాడు: “వీళ్లు మహాశ్రమను[d] దాటి వచ్చే
వాళ్లు. వీళ్లు గొర్రెపిల్ల రక్తంలో[e] తమ వస్త్రాలు
ఉతుక్కొని వాటిని తెల్లగా చేసుకున్నారు.
**15** అందుకే వీళ్లు దేవుని సింహాసనం ముందు
ఉన్నారు, దేవుని ఆలయంలో రాత్రింబగళ్లు ఆయ
నకు పవిత్రసేవ చేస్తున్నారు. సింహాసనం మీద
కూర్చున్న దేవుడు[f] వాళ్లమీద తన డేరా కప్పు
తాడు.*[g] **16** ఇప్పటినుండి వాళ్లకు ఆకలి
వేయదు, దాహం వేయదు; ఎండదెబ్బ గానీ వడ
గాలి గానీ వాళ్లకు తగలదు.[h] **17** ఎందుకంటే
సింహాసనం పక్కన* ఉన్న గొర్రెపిల్ల[i] వాళ్లను
కాపరిలా చూసుకుంటూ,[j] జీవజలాల ఊటల#
దగ్గరికి నడిపిస్తాడు.[k] దేవుడు వాళ్ల కళ్ల నుండి
కారే ప్రతీ కన్నీటి బొట్టును తుడిచేస్తాడు.”[l]

**8** ఆయన[m] ఏడో ముద్ర విప్పినప్పుడు,[n] పర
లోకంలో సుమారు అరగంటసేపు నిశ్శబ్దం
అలుముకుంది. **2** అప్పుడు, దేవుని ముందు
నిలబడి ఉండే ఏడుగురు దేవదూతల్ని[o] నేను
చూశాను, దేవుడు వాళ్లకు ఏడు బాకాలు
ఇచ్చాడు.

**3** బంగారు ధూపపాత్ర పట్టుకొని ఉన్న
ఇంకొక దేవదూత వచ్చి బలిపీఠం[p] దగ్గర నిల
బడ్డాడు. పవిత్రులందరూ ప్రార్థనలు చేస్తు
న్నప్పుడు సింహాసనం ముందున్న బంగారు బలి
పీఠం[q] మీద అర్పించడానికి ఆ దూతకు
పెద్ద మొత్తంలో ధూపద్రవ్యం[r] ఇవ్వబడింది.
**4** పవిత్రుల ప్రార్థనలతో పాటు దేవదూత
చేతిలో నుండి ధూపం పొగ పైకి లేచి[a] దేవుని
సన్నిధికి చేరింది. **5** అయితే ఆ దూత వెంటనే
ధూపపాత్రను తీసుకొని, బలిపీఠం మీదున్న
నిప్పుల్లో కొన్నిటితో దాన్ని నింపి భూమ్మీద పడే
శాడు. దానివల్ల ఉరుములు, మెరుపులు,[b]
భూకంపం వచ్చాయి; స్వరాలు వినిపించాయి.
**6** ఏడు బాకాలు[c] పట్టుకొని ఉన్న ఏడుగురు
దేవదూతలు వాటిని ఊదడానికి సిద్ధమయ్యారు.

**7** మొదటి దేవదూత తన బాకా ఊదాడు.
అప్పుడు రక్తంతో కలిసిన వడగండ్లు, అగ్ని
భూమ్మీద కురిశాయి.[d] దానివల్ల భూమిలో
మూడోభాగం, చెట్లలో మూడోభాగం కాలిపో
యింది; పచ్చని మొక్కలన్నీ కాలిపోయాయి.[e]

**8** రెండో దేవదూత తన బాకా ఊదాడు.
అప్పుడు అగ్నితో మండుతున్న పెద్ద పర్వతం
లాంటిది సముద్రంలో పడేయబడింది.[f] దాంతో
సముద్రంలో మూడోభాగం రక్తంగా మారిపో
యింది.[g] **9** దానివల్ల సముద్ర జీవుల్లో మూడో
భాగం చనిపోయాయి,[h] ఓడల్లో మూడోభాగం
నాశనమయ్యాయి.

**10** మూడో దేవదూత తన బాకా ఊదాడు.
అప్పుడు, దీపంలా మండుతున్న ఒక పెద్ద నక్షత్రం
ఆకాశం నుండి రాలింది. అది నదుల్లో మూడో
భాగం మీద, నీటి ఊటల# మీద పడింది.[i]
**11** ఆ నక్షత్రం పేరు మాచిపత్రి.* దానివల్ల
నీళ్లలో మూడోభాగం చేదుగా మారిపోయాయి.
నీళ్లు చేదుగా[j] మారడంవల్ల చాలామంది చని
పోయారు.

**12** నాలుగో దేవదూత తన బాకా ఊదాడు.
అప్పుడు సూర్యుడిలో,[k] చంద్రుడిలో, నక్షత్రాల్లో
మూడోభాగం చీకటిగా చేయబడ్డాయి.[l] దాని
వల్ల పగటిలో మూడోభాగం, రాత్రిలో మూడో
భాగం వెలుగు లేకుండా పోయింది.

**13** నేను చూసినప్పుడు ఆకాశం మధ్యలో
ఎగురుతున్న ఒక గద్ద కనిపించింది. అది పెద్ద
స్వరంతో ఇలా అనడం విన్నాను: “బాకాలు ఊద
డానికి సిద్ధంగా ఉన్న మిగతా ముగ్గురు దేవ
దూతలు తమ బాకాలు ఊదినప్పుడు[m]

---

**7:15** *లేదా “వాళ్లను కాపాడతాడు.” **7:17** *లేదా “మధ్యలో.” **7:17; 8:10** #లేదా “బుగ్గల.”

**8:11** *పదకోశం చూడండి.

---

**7వ అధ్యా.**
a ప్రక 4:4; ప్రక 11:16
b ప్రక 4:11
c ప్రక 7:9
d మత్త 24:21; మార్కు 13:19
e యోహా 1:29; హెబ్రీ 9:14; 1యో 1:7; ప్రక 1:5
f ప్రక 4:2
g కీర్త 15:1; ప్రక 21:3
h కీర్త 121:6; యెష 49:10
i ప్రక 5:6
j యోహా 10:11
k ప్రక 22:1
l యెష 25:8; ప్రక 21:4

**8వ అధ్యా.**
m ప్రక 6:1
n ప్రక 5:1
o ప్రక 15:1
p నిర్గ 30:1, 3
q ప్రక 9:13
r ప్రక 5:8

**2వ వరుస**
a కీర్త 141:2; లూకా 1:10
b నిర్గ 19:16; ప్రక 4:5
c ప్రక 8:7, 8; ప్రక 8:10, 12; ప్రక 9:1, 13; ప్రక 11:15
d ప్రక 16:2
e నిర్గ 9:23-25; కీర్త 97:3, 5
f యెష 17:12, 13; యెష 57:20
g నిర్గ 7:20
h ప్రక 16:1, 3
i ప్రక 16:1, 4
j ఆమో 5:7
k ప్రక 16:1, 8
l నిర్గ 10:22
m ప్రక 8:2

భూమ్మీద జీవించేవాళ్లకు పెద్దపెద్ద కష్టాలు
వస్తాయి!”[a]

9 ఐదో దేవదూత తన బాకా ఊదాడు.[b]
అప్పుడు ఆకాశం నుండి ఒక నక్షత్రం
భూమ్మీదికి రాలడం చూశాను; అగాధపు తాళం
చెవి[c] ఆయనకు ఇవ్వబడింది. 2 ఆయన అగా
ధాన్ని తెరిచాడు. అప్పుడు పెద్ద కొలిమిలో నుండి
పొగ లేచినట్టు దానిలో నుండి పొగ పైకి లేచింది.
ఆ పొగ వల్ల సూర్యుడు, గాలి చీకటిమయం
అయ్యాయి.[d] 3 ఆ పొగలో నుండి మిడతలు
బయల్దేరాయి, అవి భూమ్మీదికి వచ్చాయి.[e]
భూమ్మీది తేళ్లకు ఉన్న శక్తినే దేవుడు వాటికి
ఇచ్చాడు. 4 నొసళ్ల మీద దేవుని ముద్రలేని
ప్రజలకు తప్ప పచ్చగడ్డికి గానీ, మొక్కకు గానీ,
చెట్టుకు గానీ హాని చేయవద్దని వాటికి చెప్ప
బడింది.[f]

5 ఐదు నెలలపాటు వాళ్లను హింసించే అధి
కారం ఆ మిడతలకు ఇవ్వబడింది కానీ చంపే
అధికారం ఇవ్వబడలేదు. వాటివల్ల కలిగిన
బాధ, తేలు[g] కుట్టినప్పుడు కలిగే బాధలా ఉంది.
6 ఆ రోజుల్లో ప్రజలు చావు కోసం వెతుకు
తారు కానీ అది వాళ్లకు అస్సలు దొరకదు. వాళ్లు
చనిపోవాలని ఎంతో కోరుకుంటారు కానీ చావు
వాళ్ల నుండి పారిపోతుంది.

7 ఆ మిడతలు చూడడానికి యుద్ధానికి
సిద్ధంగా ఉన్న గుర్రాల్లా ఉన్నాయి.[h] వాటి తలల
మీద బంగారు కిరీటాల లాంటివి ఉన్నాయి.
వాటి ముఖాలు మనుషుల ముఖాల్లా ఉన్నాయి.
8 కానీ వాటి వెంట్రుకలు స్త్రీల తలవెంట్రుకల్లా
ఉన్నాయి. వాటి పళ్లు సింహపు కోరల్లా ఉన్నాయి.[i]
9 వాటికి ఇనుప కవచాల* లాంటి ఛాతి కవ
చాలు ఉన్నాయి. వాటి రెక్కల శబ్దం యుద్ధానికి
పరుగులు తీస్తున్న గుర్రపురథాల శబ్దంలా ఉంది.[j]
10 అంతేకాదు, వాటికి తోకలు ఉన్నాయి. ఆ
తోకలకు తేలు కొండి లాంటి కొండ్లు ఉన్నాయి.
ఐదు నెలలపాటు ప్రజల్ని బాధించే శక్తి వాటి
తోకల్లోనే ఉంది.[k] 11 అగాధపు దూత[l] వాటికి
రాజు. హీబ్రూ భాషలో ఆయన పేరు అబద్దోను.*
అయితే, గ్రీకు భాషలో ఆయన పేరు అపొ
ల్లుయోను.*

12 ఒక కష్టం పోయింది. ఇదిగో! ఇంకో రెండు
కష్టాలు[a] వస్తున్నాయి.

13 ఆరో దేవదూత[b] తన బాకా ఊదాడు.[c]
అప్పుడు, దేవుని ముందున్న బంగారు బలిపీఠం[d]
కొమ్ముల నుండి ఒక స్వరం నాకు వినిపించింది.
14 బాకా పట్టుకొని ఉన్న ఆరో దూతతో ఆ స్వరం
ఇలా చెప్పింది: “యూఫ్రటీసు మహానది[e] దగ్గర
బంధించబడివున్న నలుగురు దేవదూతల్ని విడి
పించు.” 15 అప్పుడు ఆ గంట కోసం, ఆ రోజు
కోసం, ఆ నెల కోసం, ఆ సంవత్సరం కోసం సిద్ధం
చేయబడిన ఆ నలుగురు దేవదూతలు విడిపిం
చబడ్డారు. ప్రజల్లో మూడోభాగాన్ని చంపడానికి
వాళ్లు అలా విడిపించబడ్డారు.

16 గుర్రపు దండ్లలోని రౌతుల సంఖ్య 20
కోట్లు అని నేను విన్నాను. 17 దర్శనంలోని
గుర్రాలు, వాటిమీద కూర్చున్న రౌతులు నాకు
ఇలా కనిపించారు: వాళ్లకు నిప్పు లాంటి ఎర్రని
రంగులో, ముదురు నీలం రంగులో, పసుపుపచ్చ
రంగులో ఉన్న ఛాతి కవచాలు ఉన్నాయి. ఆ
గుర్రాల తలలు సింహాల తలల్లా ఉన్నాయి.[f] వాటి
నోళ్లలో నుండి అగ్ని, పొగ, గంధకం బయటికి
వచ్చాయి. 18 ఈ మూడు తెగుళ్ల వల్ల, అంటే
వాటి నోళ్లలో నుండి బయటికి వచ్చిన అగ్ని వల్ల,
పొగ వల్ల, గంధకం వల్ల ప్రజల్లో మూడోభాగం
చంపబడ్డారు. 19 ఎందుకంటే ఆ గుర్రాల శక్తి
వాటి నోళ్లలో, వాటి తోకల్లో ఉంది. వాటి తోకలు
పాముల్లా ఉన్నాయి, వాటికి తలలు ఉన్నాయి. ఆ
తోకలతో అవి హాని చేస్తాయి.

20 అయితే ఈ తెగుళ్ల వల్ల చనిపోని
మిగతా ప్రజలు తమ చేతులతో చేసిన పనుల
విషయంలో పశ్చాత్తాపపడలేదు. వాళ్లు చెడ్డదూ
తల్ని,* విగ్రహాల్ని పూజించడం మానలేదు.
బంగారంతో, వెండితో, రాగితో, రాయితో, చెక్కతో
చేసిన ఆ విగ్రహాలు చూడలేవు, వినలేవు, నడ
వలేవు.[g] 21 అంతేకాదు, ఆ ప్రజలు తాము
చేసిన హత్యల విషయంలో గానీ, మంత్రతంత్రాల

9:9 *లేదా “ఛాతి కవచాల.” 9:11 *“నాశనం” అని అర్థం.

9:11 *“నాశకుడు” అని అర్థం. 9:20 *పదకోశం చూడండి.

8వ అధ్యా.
a ప్రక 9:12; ప్రక 11:14

9వ అధ్యా.
b ప్రక 8:2
c లూకా 8:30, 31; ప్రక 9:11; ప్రక 20:1-3
d యోవే 2:2, 10
e నిర్గ 10:12
f ప్రక 7:2, 3
g ప్రక 9:10
h యోవే 2:4, 5
i యోవే 1:6
j యోవే 2:4, 5
k ప్రక 9:5
l ప్రక 9:1; ప్రక 20:1-3

2వ వరుస
a ప్రక 8:13
b ప్రక 8:6
c ప్రక 11:15
d ప్రక 8:3
e ప్రక 16:1, 12; ప్రక 17:1, 15
f సామె 28:1
g కీర్త 115:4-7

విషయంలో గానీ, లైంగిక పాపం* విషయంలో గానీ, దొంగతనాల విషయంలో గానీ పశ్చాత్తాపపడలేదు.

**10** అప్పుడు, బలంగా ఉన్న ఇంకో దేవదూత పరలోకం నుండి దిగిరావడం నేను చూశాను. ఆయన మేఘాన్ని ధరించి ఉన్నాడు; ఆయన తలమీద ఇంద్రధనుస్సు ఉంది; ఆయన ముఖం సూర్యునిలా ఉంది;[a] ఆయన కాళ్లు* అగ్ని స్తంభాల్లా ఉన్నాయి; **2** ఆయన చేతిలో తెరిచివున్న చిన్న గ్రంథపు చుట్ట ఉంది. ఆయన తన కుడి పాదాన్ని సముద్రంమీద, ఎడమ పాదాన్ని భూమ్మీద పెట్టి, **3** సింహం గర్జించినట్టు పెద్ద స్వరంతో అరిచాడు.[b] ఆయన అరిచినప్పుడు, ఏడు ఉరుములు[c] మాట్లాడాయి.

**4** ఆ ఏడు ఉరుములు మాట్లాడినప్పుడు నేను ఆ మాటలు రాయబోయాను. అయితే పరలోకం నుండి ఒక స్వరం[d] ఇలా చెప్పడం విన్నాను: "ఆ ఏడు ఉరుములు చెప్పిన వాటిని రహస్యంగా ఉంచు, వాటిని రాయొద్దు." **5** సముద్రంమీద, భూమ్మీద నిలబడివున్నట్టు నేను చూసిన ఆ దేవదూత తన కుడిచేతిని పరలోకం వైపు ఎత్తి, **6** యుగయుగాలు జీవించే దేవుని[e] పేరున అంటే ఆకాశాన్ని, అందులో ఉన్నవాటిని; భూమిని, అందులో ఉన్నవాటిని; సముద్రాన్ని, అందులో ఉన్నవాటిని సృష్టించిన దేవుని[f] పేరున ఒట్టేసి ఇలా అన్నాడు: "ఇక ఏమాత్రం ఆలస్యం ఉండదు. **7** దేవుడు తన దాసులైన ప్రవక్తలకు మంచివార్తగా ప్రకటించిన[g] పవిత్ర రహస్యం,[h] ఏడో దేవదూత[i] తన బాకా ఊదబోతున్న[j] రోజుల్లో తప్పకుండా ముగింపుకు వస్తుంది."

**8** పరలోకం నుండి వచ్చిన ఆ స్వరం[k] మళ్లీ నాతో మాట్లాడుతూ ఇలా చెప్పడం విన్నాను: "నువ్వు వెళ్లి సముద్రంమీద, భూమ్మీద నిలబడిన దేవదూత చేతిలోని తెరిచివున్న గ్రంథపు చుట్టను తీసుకో."[l] **9** నేను ఆ దేవదూత దగ్గరికి వెళ్లి, ఆ చిన్న గ్రంథపు చుట్టను నాకు ఇవ్వమని అడిగాను. అప్పుడు ఆ దేవదూత నాతో ఇలా అన్నాడు: "దీన్ని తీసుకొని తిను,[m] ఇది నీ కడుపుకు చేదుగా ఉంటుంది, కానీ నీ నోటికి మాత్రం తేనెలా తియ్యగా ఉంటుంది." **10** నేను ఆ దేవదూత చేతిలో నుండి ఆ చిన్న గ్రంథపు చుట్టను తీసుకొని తిన్నాను.[a] అది నా నోటికి తేనెలా తియ్యగా ఉంది,[b] కానీ దాన్ని తిన్నప్పుడు నా కడుపు చేదు అయింది. **11** తర్వాత నేను ఈ మాటలు విన్నాను: "నువ్వు జాతుల గురించి, దేశాల గురించి, భాషల గురించి, చాలామంది రాజుల గురించి మళ్లీ ప్రవచించాలి."

**11** ఆయన నాతో ఈ మాటలు అంటున్నప్పుడు, కొలవడానికి నాకొక రెల్లు కర్ర*[c] ఇవ్వబడింది: "నువ్వు లేచి దేవుని ఆలయాన్ని, బలిపీఠాన్ని కొలువు; అందులో ఆరాధించేవాళ్లను లెక్కపెట్టు. **2** అయితే ఆలయం బయట ఉన్న ప్రాంగణాన్ని పూర్తిగా వదిలేయి, దాన్ని కొలవద్దు. ఎందుకంటే అది అన్యజనులకు ఇవ్వబడింది, వాళ్లు పవిత్ర నగరాన్ని[d] 42 నెలల పాటు[e] కాళ్లతో తొక్కుతారు. **3** నేను నా ఇద్దరు సాక్షుల్ని పంపిస్తాను, వాళ్లు గోనెపట్ట కట్టుకొని 1,260 రోజులు ప్రవచిస్తారు." **4** ఆ ఇద్దరు సాక్షులు రెండు ఒలీవ చెట్లను,[f] రెండు దీపస్తంభాల్ని[g] సూచిస్తున్నారు, వాళ్లు భూమికి ప్రభువైన వ్యక్తి ముందు నిలబడి ఉన్నారు.[h]

**5** ఎవరైనా ఆ ఇద్దరు సాక్షులకు హాని చేయాలనుకుంటే, వాళ్ల నోళ్లలో నుండి అగ్ని వచ్చి ఆ శత్రువుల్ని కాల్చేస్తుంది. వాళ్లకు హాని చేయాలని ఎవరైనా అనుకుంటే, అతను ఈ విధంగా చంపబడాలి. **6** వాళ్లు ప్రవచిస్తున్న రోజుల్లో అసలు వర్షమే పడకుండా[i] ఆకాశాన్ని* మూసివేసే శక్తి[j] వాళ్లకు ఉంది. అంతేకాదు, నీళ్లను రక్తంగా మార్చే[k] శక్తి, తాము అనుకున్నప్పుడల్లా భూమ్మీదికి రకరకాల తెగుళ్లను రప్పించే శక్తి వాళ్లకు ఉంది.

**7** ఆ ఇద్దరు సాక్షులు సాక్ష్యమివ్వడం పూర్తయినప్పుడు, అగాధం నుండి పైకి వచ్చిన క్రూరమృగం వాళ్లతో యుద్ధం చేసి వాళ్లను జయిస్తుంది, వాళ్లను చంపుతుంది.[l] **8** వాళ్ల శవాలు మహానగర ప్రధాన వీధిలో పడివుంటాయి. ఆ నగ

**10వ అధ్యా.**
a మత్త 17:1, 2
b ప్రక 5:5
c నిర్గ 19:16; ప్రక 4:5; ప్రక 11:19
d ప్రక 10:8
e కీర్త 90:2; ప్రక 4:9
f నిర్గ 20:11; నెహె 9:6; కీర్త 146:6
g ఆమో 3:7
h మార్కు 4:11
i ప్రక 8:6
j ప్రక 11:15
k ప్రక 10:4
l ప్రక 10:1, 2
m యెహె 2:8

**2వ వరుస**
a యిర్మీ 15:16
b కీర్త 119:103; యెహె 3:1-3

**11వ అధ్యా.**
c యెహె 40:3
d ప్రక 21:2
e ప్రక 13:5
f జెక 4:3, 11
g జెక 4:12; మత్త 5:14
h జెక 4:14
i 1రా 17:1; యాకో 5:17
j లూకా 4:25
k నిర్గ 7:19
l ప్రక 12:17; ప్రక 13:7

**9:21** *గ్రీకులో పోర్నియా. పదకోశం చూడండి. **10:1** *అక్ష., "పాదాలు." **11:1** *లేదా "కొలకర్ర." **11:6** *లేదా "పరలోకాన్ని."

రానికి అలంకారికంగా సొదొమ, ఐగుప్తు* అనే
పేర్లు ఉన్నాయి. వాళ్ల ప్రభువు కూడా అక్కడే
కొయ్య మీద మరణశిక్ష పొందాడు. **9** వేర్వేరు
జాతులకు, తెగలకు, భాషలకు, దేశాలకు
చెందిన ప్రజలు ఆ శవాల్ని మూడున్నర
రోజుల పాటు[a] చూస్తారు; వాళ్లు వాటిని పాతి
పెట్టనివ్వరు. **10** ఆ ఇద్దరు ప్రవక్తలు తమ
సందేశంతో భూమ్మీదున్న ప్రజలకు వేదన కలిగిం
చారు కాబట్టి వాళ్లు చనిపోయినందుకు ప్రజలు
సంతోషంతో వేడుకలు జరుపుకుంటారు, ఒకరి
కొకరు బహుమతులు పంపుకుంటారు.

**11** ఆ మూడున్నర రోజుల తర్వాత,
దేవుని దగ్గర నుండి జీవశక్తి వచ్చి ఆ ఇద్ద
రిలోకి ప్రవేశించింది.[b] దాంతో వాళ్లు లేచి నిల
బడ్డారు, వాళ్లను చూసిన ప్రజలు ఎంతో భయ
పడ్డారు. **12** ఆకాశం నుండి ఒక పెద్ద స్వరం,
"ఇక్కడికి పైకి రండి" అని తమతో చెప్పడం
వాళ్లు విన్నారు. కాబట్టి వాళ్లు మేఘంలో ఆకాశా
నికి వెళ్లారు, వాళ్ల శత్రువులు వాళ్లను చూశారు.*
**13** ఆ క్షణమే* పెద్ద భూకంపం వచ్చింది, దాని
వల్ల ఆ నగరంలో పదోభాగం కూలిపోయింది.
భూకంపం వల్ల 7,000 మంది చనిపోయారు.
మిగిలినవాళ్లు చాలా భయపడిపోయి, పరలో
కంలో ఉన్న దేవుణ్ణి మహిమపర్చారు.

**14** రెండో కష్టం[c] పోయింది. ఇదిగో! మూడో
కష్టం త్వరగా వస్తోంది.

**15** ఏడో దేవదూత తన బాకా ఊదాడు.[d]
అప్పుడు పరలోకంలో పెద్ద స్వరాలు ఇలా
చెప్పాయి: "ఈ లోక రాజ్యం మన దేవునిది,[e]
ఆయన క్రీస్తుది[f] అయింది. దేవుడు యుగయు
గాలు రాజుగా పరిపాలిస్తాడు."[g]

**16** అప్పుడు, దేవుని ముందు తమ సింహాస
నాల్లో కూర్చొని ఉన్న ఆ 24 మంది పెద్దలు[h]
సాష్టాంగపడి దేవుణ్ణి ఆరాధిస్తూ **17** ఇలా
అన్నారు: "యెహోవా* దేవా, సర్వశక్తిమంతుడా,
ఇప్పుడూ[i] గతంలోనూ ఉన్నవాడా, నీకు కృతజ్ఞ
తలు చెల్లిస్తున్నాం. ఎందుకంటే, నీ గొప్ప శక్తిని
ఉపయోగించి నువ్వు రాజుగా పరిపాలించడం

**11:8** *లేదా "ఈజిప్టు." **11:12** *లేదా "చూస్తూ ఉన్నారు." **11:13** *అక్ష., "ఆ గంటలోనే." **11:17** *అనుబంధం A5 చూడండి.

**11వ అధ్యా.**
*a* ప్రక 11:11
*b* యెహె 37:5, 10
*c* ప్రక 9:12
*d* ప్రక 8:6
*e* 1ది 29:11 కీర్త 22:28 దాని 4:17, 34 ప్రక 12:10
*f* కీర్త 2:6 దాని 7:13, 14 లూకా 1:32, 33 లూకా 22:28, 29 2పే 1:11
*g* కీర్త 145:13 దాని 2:44
*h* ప్రక 4:10
*i* ప్రక 1:4 ప్రక 16:5

**2వ వరుస**
*a* కీర్త 99:1 జెక 14:9 ప్రక 19:6
*b* ఆమో 3:7 హెబ్రీ 1:1 యాకో 5:10
*c* హెబ్రీ 11:6
*d* ఆది 6:11
*e* 1రా 8:1, 6 హెబ్రీ 8:1, 2 హెబ్రీ 9:11

**12వ అధ్యా.**
*f* ఆది 3:15
*g* ప్రక 20:2
*h* యోబు 38:7
*i* ఆది 6:2
*j* ప్రక 11:15
*k* కీర్త 110:2 ప్రక 19:15
*l* ప్రక 12:14
*m* దాని 10:13 దాని 12:1 యూదా 9

మొదలుపెట్టావు.[a] **18** దేశాలు ఆగ్రహించినం
దువల్ల నీకు ఆగ్రహం వచ్చింది. చనిపోయిన
వాళ్లు తీర్పుపొందడానికి; నీ దాసులైన ప్రవ
క్తలకు,[b] పవిత్రులకు, సామాన్యులే గానీ
గొప్పవాళ్లే గానీ నీ పేరుకు భయపడేవాళ్లకు
ప్రతిఫలం ఇవ్వడానికి;[c] భూమిని నాశనం
చేస్తున్న వాళ్లను నాశనం చేయడానికి[d] నిర్ణయిం
చిన సమయం వచ్చింది."

**19** తర్వాత, పరలోకంలో ఉన్న దేవుని
ఆలయం* తెరవబడింది. అక్కడున్న ఒప్పంద#
మందసం△ నాకు కనిపించింది.[e] అప్పుడు మెరు
పులు, ఉరుములు, భూకంపం, పెద్ద వడగండ్ల
వర్షం వచ్చాయి; స్వరాలు వినిపించాయి.

**12** ఆ తర్వాత పరలోకంలో ఒక గొప్ప
సూచన కనిపించింది. ఒక స్త్రీ[f]
సూర్యుణ్ణి ధరించి ఉంది, ఆమె పాదాల కింద
చంద్రుడు ఉన్నాడు, ఆమె తల మీద 12 నక్షత్రాల
కిరీటం ఉంది. **2** ఆమె గర్భవతి. బిడ్డను కనే
సమయం దగ్గరపడడంతో ఆమె పురిటినొప్పుల
వల్ల కేకలు పెడుతోంది.

**3** పరలోకంలో ఇంకొక సూచన కనిపించింది.
ఇదిగో! ఏడు తలలు, పది కొమ్ములు ఉన్న ఎర్రని
మహాసర్పం[g] కనిపించింది. దాని తలల మీద
ఏడు కిరీటాలు ఉన్నాయి. **4** దాని తోక ఆకాశ
నక్షత్రాల్లో[h] మూడో భాగాన్ని ఈడ్చి భూమ్మీద
పడేసింది.[i] ఆ స్త్రీ బిడ్డను కనగానే ఆ బిడ్డను
మింగేయాలని మహాసర్పం ఆమె ముందు అలాగే
నిలబడి ఉంది.

**5** ఆ స్త్రీ ఒక మగబిడ్డను[j] కన్నది. ఆయన
ఇనుప దండంతో అన్నిదేశాల్ని పరిపాలిస్తాడు.[k]
వెంటనే ఆ బిడ్డను సింహాసనం మీద కూర్చొని
ఉన్న దేవుని దగ్గరికి తీసుకెళ్లారు. **6** అప్పుడు
ఆ స్త్రీ ఎడారికి* పారిపోయింది. అక్కడ దేవుడు
ఆమె కోసం ఒక స్థలాన్ని సిద్ధం చేశాడు. అక్కడ
ఆమె 1,260 రోజులు పోషించబడుతుంది.[l]

**7** అప్పుడు పరలోకంలో యుద్ధం మొద
లైంది. మిఖాయేలు,*[m] ఆయన దూతలు మహా

**11:19** *అంటే, ఆలయంలోని అతి పవిత్ర స్థలం. #లేదా "నిబంధన." △లేదా "పెద్దపెట్టె." **12:6** *పదకోశం చూడండి. **12:7** *"దేవుని వంటి వాడు ఎవడు?" అని అర్థం.

సర్పంతో యుద్ధం చేశారు. మహాసర్పం, దాని
దూతలు కూడా యుద్ధం చేశారు **8** కానీ ఓడి
పోయారు.* కాబట్టి పరలోకంలో వాళ్లకు ఇక
స్థలం లేకుండా పోయింది. **9** దాంతో ఆ మహా
సర్పం కిందికి పడేయబడింది. అది మొదటి
సర్పం.[a] దానికి అపవాది,[b] సాతాను[c] అనే
పేర్లు ఉన్నాయి. అతను లోకమంతటినీ మోసం
చేస్తున్నాడు.[d] అతను భూమ్మీద పడేయబడ్డాడు,[e]
అతని దూతలు కూడా అతనితోపాటు పడేయ
బడ్డారు. **10** అప్పుడు పరలోకంలో ఒక పెద్ద
స్వరం ఇలా చెప్పడం నేను విన్నాను:

“ఇప్పుడు రక్షణ,[f] శక్తి, రాజ్యం మన దేవునివి
అయ్యాయి. అధికారం ఆయన క్రీస్తుకు వచ్చింది.
ఎందుకంటే, మన దేవుని ముందు రాత్రింబగళ్లు
మన సహోదరుల్ని నిందించేవాడు[g] కిందికి పడే
యబడ్డాడు! **11** వాళ్లు గొర్రెపిల్ల రక్తం వల్ల,
తాము ప్రకటించిన సందేశం వల్ల[h] అతన్ని
జయించారు.[i] చనిపోవాల్సి వచ్చినా వాళ్లు తమ
ప్రాణాల్ని* లెక్కచేయలేదు.[j] **12** కాబట్టి పర
లోకమా, పరలోక నివాసులారా, సంతోషిం
చండి! అయితే భూమీ, సముద్రమా, మీకు శ్రమ.[k]
ఎందుకంటే అపవాది తనకు కొంచెం సమయమే
ఉందని తెలిసి[l] చాలా కోపంతో మీ దగ్గరికి దిగి
వచ్చాడు.”

**13** ఆ మహాసర్పం తాను భూమ్మీదికి పడే
యబడ్డానని[m] తెలుసుకున్నప్పుడు, మగబిడ్డను
కన్న స్త్రీని[n] హింసించింది. **14** అయితే ఆ స్త్రీ
ఎడారిలో ఉన్న తన స్థలానికి ఎగిరిపోయేలా,
పెద్ద గద్దరెక్కలు[o] రెండు ఆమెకు ఇవ్వబడ్డాయి.
అక్కడ సర్పానికి[p] దూరంగా ఆమె ఒక కాలం,
రెండు కాలాలు, అర్ధ కాలం*[q] పోషించబడాలి.

**15** సర్పం ఆ స్త్రీని ముంచేయాలని తన
నోటితో ఆమె వెనక నీళ్లను నదిలా వెళ్లగక్కింది.
**16** అయితే భూమి ఆమెకు సహాయం చేసింది.
భూమి నోరు తెరిచి, మహాసర్పం తన నోటితో వెళ్ల
గక్కిన నదిని మింగేసింది. **17** దాంతో మహా
సర్పానికి ఆ స్త్రీ మీద చాలా కోపం వచ్చింది.
కాబట్టి దేవుని ఆజ్ఞల్ని పాటిస్తూ యేసు
గురించి సాక్ష్యమివ్వడానికి[r] నియమించబడిన
ఆమె సంతానంలో* మిగిలినవాళ్లతో యుద్ధం
చేయడానికి[a] అది బయల్దేరింది.

**13** అది* సముద్రపు ఇసుక మీద కదల
కుండా నిలబడింది.

అప్పుడు పది కొమ్ములు, ఏడు తలలు ఉన్న ఒక
క్రూరమృగం సముద్రంలో[b] నుండి పైకి రావడం
నేను చూశాను. దాని కొమ్ముల మీద పది కిరీ
టాలు ఉన్నాయి. దాని తలల మీద దేవుణ్ణి
దూషించే పేర్లు ఉన్నాయి. **2** నేను చూసిన ఆ
క్రూరమృగం చిరుతపులిలా ఉంది. దాని పాదాలు
మాత్రం ఎలుగుబంటి పాదాల్లా ఉన్నాయి. దాని
నోరు సింహం నోరులా ఉంది. ఆ క్రూరమృగం
తన శక్తిని, సింహాసనాన్ని, గొప్ప అధికారాన్ని ఆ
మహాసర్పం[c] నుండి పొందింది.[d]

**3** దాని తలల్లో ఒకదానికి చావుదెబ్బ తగిలి
ఉండడం నేను చూశాను, కానీ ఆ దెబ్బ మాని
పోయింది.[e] దాంతో భూమ్మీదున్న ప్రజలందరూ
ఆశ్చర్యపోయి ఆ క్రూరమృగాన్ని పొగుడుతూ
దాన్ని అనుసరించారు. **4** అంతేకాదు, క్రూర
మృగానికి అధికారం ఇచ్చినందుకు వాళ్లు ఆ
మహాసర్పాన్ని పూజించారు. అలాగే వాళ్లు ఆ
క్రూరమృగాన్ని కూడా పూజిస్తూ, “ఈ క్రూరమృ
గానికి సాటి ఎవరు? దీనితో ఎవరు యుద్ధం
చేయగలరు?” అన్నారు. **5** గర్వపు మాటలు,
దేవుణ్ణి దూషించే మాటలు మాట్లాడేలా దానికి
ఒక నోరు ఇవ్వబడింది. అలాగే 42 నెలల
పాటు[f] తనకు నచ్చినట్టు చేసే అధికారం కూడా
దానికి ఇవ్వబడింది. **6** అది దేవుణ్ణి దూషించ
డానికి[g] అంటే ఆయన పేరును, ఆయన నివాస
స్థలాన్ని, చివరికి పరలోకంలో నివసించేవాళ్లను[h]
కూడా దూషించడానికి తన నోరు తెరిచింది.
**7** పవిత్రులతో యుద్ధం చేసి, వాళ్లను జయిం
చేందుకు ఆ క్రూరమృగానికి అనుమతి ఇవ్వ
బడింది.[i] అంతేకాదు ప్రతీ తెగ, జాతి, భాష,
దేశం మీద దానికి అధికారం ఇవ్వబడింది.
**8** భూమ్మీద నివసించే వాళ్లందరూ దాన్ని
పూజిస్తారు. ప్రపంచం పుట్టిన* దగ్గర నుండి
వాళ్లలో ఏ ఒక్కరి పేరూ జీవగ్రంథంలో రాయ
బడలేదు.[j] ఆ గ్రంథం వధించబడిన గొర్రెపిల్లది.[k]

**12వ అధ్యా.**
a ఆది 3:1
b యోహా 8:44; యాకో 4:7; 1పే 5:8
c 1ది 21:1; యోబు 1:6; మత్త 4:10; రోమా 16:20
d 2కొ 4:4; 2కొ 11:14; ఎఫె 2:2
e లూకా 10:18
f హెబ్రీ 9:28
g యోబు 1:9; జెక 3:1
h అపో 1:8; 2తి 1:8; ప్రక 1:9
i 1యో 2:14
j లూకా 14:26; అపో 20:24
k యెష 57:20; యెష 60:2; ప్రక 17:15
l మత్త 24:34; రోమా 16:20; 2తి 3:1
m లూకా 10:18
n ఆది 3:15
o నిర్గ 19:4
p ఆది 3:1; 2కొ 11:3
q ప్రక 12:6
r మత్త 24:9

**2వ వరుస**
a ఆది 3:15

**13వ అధ్యా.**
b ప్రక 21:1
c ప్రక 12:9
d లూకా 4:6
e ప్రక 13:14
f ప్రక 11:2, 3
g దాని 7:25
h ప్రక 12:12
i ప్రక 12:17
j ప్రక 3:5; ప్రక 21:27
k యెష 53:7; మత్త 27:50; ప్రక 5:6, 12

**12:8** *లేదా “కానీ అది [అంటే, ఆ మహాసర్పం] ఓడిపోయింది” అయ్యుంటుంది. **12:11** *పదకోశం చూడండి. **12:14** *అంటే, మూడున్నర కాలాలు.

**12:17** *అక్ష., “విత్తనంలో.” **13:1** *అంటే, మహాసర్పం. **13:8** *అక్ష., “(విత్తనం) పడిన,” అంటే ఆదాముహవ్వలకు పిల్లలు పుట్టిన.

**9** ఎవరికైనా చెవులు ఉంటే, వాళ్లు వినాలి.
**10** ఎవరైనా చెరలోకి వెళ్లాల్సి ఉంటే అతను చెర
లోకి వెళ్తాడు. ఎవరైనా ఖడ్గంతో చంపితే,* అతను
ఖడ్గంతో చంపబడాలి.[a] అందుకే పవిత్రులకు[b]
సహనం,[c] విశ్వాసం[d] అవసరం.

**11** తర్వాత ఇంకో క్రూరమృగం భూమిలో
నుండి పైకి రావడం చూశాను. దానికి గొర్రె
పిల్ల కొమ్ముల లాంటి రెండు కొమ్ములు ఉన్నాయి.
అయితే అది ఒక మహాసర్పంలా మాట్లాడడం
మొదలుపెట్టింది. **12** అది మొదటి క్రూర
మృగం[e] అధికారమంతటినీ దాని ముందే చెలా
యిస్తోంది; భూమి, దానిలో నివసించేవాళ్లు
చావుదెబ్బ తగిలి బాగుపడిన మొదటి క్రూర
మృగాన్ని పూజించేలా అది చేస్తోంది. **13** అది
గొప్ప ఆశ్చర్యకార్యాలు చేస్తోంది. మనుషులు
చూస్తుండగా, ఆకాశం నుండి భూమ్మీదికి అగ్ని
దిగివచ్చేలా కూడా చేస్తోంది.

**14** మొదటి క్రూరమృగం ముందు ఏ ఆశ్చర్య
కార్యాలు చేయడానికి అది అనుమతి పొందిందో
వాటితో అది భూమ్మీద నివసించేవాళ్లను మోసం
చేస్తోంది. అదే సమయంలో, కత్తి దెబ్బ తిని
కోలుకున్న[f] మొదటి క్రూరమృగపు ప్రతిమను[g]
చేయమని అది భూమ్మీద నివసించేవాళ్లకు
చెప్తోంది. **15** అంతేకాదు, ఆ మొదటి క్రూర
మృగపు ప్రతిమకు ఊపిరి* పోసేందుకు ఈ
రెండో క్రూరమృగానికి అనుమతి ఇవ్వబడింది.
ఆ క్రూరమృగపు ప్రతిమ మాట్లాడేలా, దాన్ని
పూజించని వాళ్లందర్నీ చంపించేలా దానికి ఆ
అనుమతి ఇవ్వబడింది.

**16** సామాన్యులు-గొప్పవాళ్లు, ధనవంతులు-
పేదవాళ్లు, స్వతంత్రులు-దాసులు అందరూ తమ
కుడిచేతి మీద గానీ నొసటి మీద గానీ
గుర్తు వేయించుకోవాలని[h] అది ప్రజలందర్నీ బల
వంతం చేస్తోంది. **17** ఎవరికైనా ఆ గుర్తు లేక
పోతే, అంటే ఆ క్రూరమృగం పేరుగానీ[i] దాని
పేరుకు సంబంధించిన సంఖ్యగానీ[j] లేకపోతే వాళ్లు
కొనలేరు, అమ్మలేరు. **18** లోతైన అవగాహన
ఉన్న వ్యక్తి క్రూరమృగం సంఖ్యను లెక్కించాలి.
అది ఒక మనిషి సంఖ్య,* ఆ సంఖ్య 666.[a]
తెలివి ఉన్నవాళ్లు మాత్రమే దీన్ని అర్థం చేసు
కుంటారు.

**14** నేను చూసినప్పుడు, ఇదిగో! ఆ గొర్రె
పిల్ల[b] సీయోను పర్వతం[c] మీద నిల
బడి ఉంది. ఆయన పేరు, ఆయన తండ్రి పేరు[d]
నొసళ్ల మీద రాయబడిన 1,44,000 మంది[e]
ఆయనతో పాటు ఉన్నారు. **2** ఆ తర్వాత, పర
లోకం నుండి ఒక శబ్దం రావడం నేను
విన్నాను. అది అనేక జలాల శబ్దంలా, పెద్ద
ఉరుము శబ్దంలా ఉంది. నేను విన్న ఆ శబ్దం
తమ వీణలు* వాయిస్తూ, పాడుతున్న గాయ
కుల స్వరంలా ఉంది. **3** వాళ్లు సింహాసనం
ముందు, నాలుగు జీవుల[f] ముందు, పెద్దల[g]
ముందు కొత్త పాట[h] లాంటిది పాడుతున్నారు.
దేవుడు భూమ్మీది నుండి కొన్న ఆ 1,44,000
మంది[i] తప్ప ఇంకెవ్వరూ ఆ పాట నేర్చుకోలేకపో
యారు. **4** వీళ్లు స్త్రీలతో సంబంధాలు పెట్టుకో
కుండా తమను తాము స్వచ్ఛంగా ఉంచుకున్నారు.
నిజానికి వీళ్లు పవిత్రులు.[j] వీళ్లు గొర్రెపిల్ల ఎక్క
డికి వెళ్లినా సరే, ఆయన వెంట వెళ్తూ ఉంటారు.[k]
వీళ్లు దేవుని కోసం, గొర్రెపిల్ల కోసం మను
షుల్లో నుండి ప్రథమఫలాలుగా[l] కొనబడ్డారు.[m]
**5** వీళ్ల నోళ్లలో ఏ మోసం కనిపించలేదు, వీళ్లు
మచ్చలేనివాళ్లు.[n]

**6** అప్పుడు ఆకాశం మధ్యలో* ఎగురుతున్న
ఇంకో దేవదూతను నేను చూశాను. అతను
భూమ్మీద నివసించేవాళ్లకు అంటే ప్రతీ దేశానికి,
తెగకు, భాషకు, జాతికి చెందిన ప్రజలకు నిత్య
సువార్త# ప్రకటిస్తున్నాడు.[o] **7** అతను పెద్ద
స్వరంతో ఇలా అంటున్నాడు: “దేవునికి భయ
పడండి, ఆయన్ని మహిమపర్చండి. ఎందు
కంటే ఆయన తీర్పు తీర్చే గంట వచ్చేసింది.[p]
కాబట్టి ఆకాశాన్ని, భూమిని, సముద్రాన్ని, నీటి
ఊటల్ని* చేసిన[q] దేవుణ్ణే ఆరాధించండి.”

**8** తర్వాత రెండో దేవదూత వచ్చి
ఇలా అన్నాడు: “ఆమె కూలిపోయింది!

---

**13:10** *లేదా “ఎవరైనా ఖడ్గంతో చంపబడాల్సి ఉంటే” అయ్యుంటుంది. **13:15** *పదకోశంలో “రూ-అహ్; న్యూమా” చూడండి.

**13:18** *లేదా “మానవ సంఖ్య.” **14:2** *ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు. **14:6** *లేదా “తల పైన.” #లేదా “శాశ్వతకాల మంచివార్త.” **14:7** *లేదా “బుగ్గల్ని.”

---

**13వ అధ్యా.**
a మత్త 26:52
b దాని 7:18; 1కొ 6:2; ప్రక 20:6
c మత్త 24:13; హెబ్రీ 10:36; హెబ్రీ 12:3
d ప్రక 2:10
e ప్రక 13:1
f ప్రక 13:3
g ప్రక 19:20; ప్రక 20:4
h ప్రక 14:9, 10; ప్రక 16:2; ప్రక 19:20
i ప్రక 14:11
j ప్రక 15:2

**2వ వరుస**
a దాని 3:1

**14వ అధ్యా.**
b యోహా 1:29; ప్రక 5:6; ప్రక 22:3
c కీర్త 2:6; హెబ్రీ 12:22; 1పే 2:6
d ప్రక 3:12
e ప్రక 7:4
f ప్రక 4:6
g ప్రక 4:4
h కీర్త 33:3; కీర్త 98:1; కీర్త 149:1; ప్రక 5:9
i ప్రక 7:4
j 2కొ 11:2; యాకో 1:27; యాకో 4:4
k 1పే 2:21
l యాకో 1:18
m 1కొ 6:20; 1కొ 7:23; ప్రక 5:9
n ఎఫె 5:25-27; యూదా 24
o మత్త 24:14; మార్కు 13:10; అపో 1:8
p 2పే 2:9
q నిర్గ 20:11; కీర్త 146:6

మహాబబులోను[a] కూలిపోయింది.[b] లైంగిక
పాపం* చేయాలన్న కోరిక# అనే తన మద్యాన్ని
దేశాలన్నిటితో ఆమె తాగించింది.”[c]

9 వాళ్ల వెంట మూడో దేవదూత వచ్చి పెద్ద
స్వరంతో ఇలా అన్నాడు: “ఎవరైనా క్రూరమృ
గాన్ని,[d] దాని ప్రతిమను పూజించి, నొసటిమీద
గానీ చేతిమీద గానీ గుర్తు వేయించుకుంటే,[e]
10 అతను దేవుని కోపం అనే మద్యాన్ని కూడా
తాగుతాడు. అది ఘాటైన మద్యం. దేవుడు తన
ఆగ్రహం అనే గిన్నెలో దాన్ని పోస్తాడు.[f] ఆ
వ్యక్తి పవిత్ర దేవదూతల ముందు, గొర్రె
పిల్ల ముందు అగ్నిగంధకాలతో[g] బాధించబడ
తాడు. 11 వాళ్లను బాధించే అగ్ని నుండి
వచ్చే పొగ యుగయుగాలు పైకి లేస్తుంది.[h]
వాళ్లకు అంటే క్రూరమృగాన్ని, దాని ప్రతిమను
పూజించేవాళ్లకు, దాని పేరుకు సంబంధించిన
గుర్తును వేయించుకునేవాళ్లకు[i] రాత్రింబగళ్లు
విశ్రాంతి ఉండదు. 12 అందుకే పవిత్రులకు,
అంటే దేవుని ఆజ్ఞలు పాటిస్తూ యేసు
మీదున్న విశ్వాసానికి కట్టుబడి[j] ఉండేవాళ్లకు
సహనం అవసరం.”[k]

13 అప్పుడు పరలోకం నుండి ఒక స్వరం ఇలా
చెప్పడం విన్నాను: “ఈ మాటలు రాయి: ఇప్ప
టినుండి ప్రభువు శిష్యులుగా* చనిపోయేవాళ్లు[l]
సంతోషంగా ఉంటారు. అవును, వాళ్లు చేసిన
పనులు వాళ్లతోపాటే వెళ్తాయి కాబట్టి వాళ్లను
విశ్రాంతి తీసుకోనివ్వమని దేవుని పవిత్రశక్తి
చెప్తుంది.”

14 తర్వాత నేను చూసినప్పుడు, ఇదిగో! ఒక
తెల్లని మేఘం కనిపించింది. దానిమీద మానవ
కుమారుడి లాంటి ఒక వ్యక్తి[m] కూర్చొని ఉన్నాడు.
ఆయన తలమీద బంగారు కిరీటం ఉంది, ఆయన
చేతిలో పదునైన కొడవలి ఉంది.

15 ఇంకో దేవదూత ఆలయం* నుండి బయ
టికి వచ్చి, మేఘం మీద కూర్చొని ఉన్న
వ్యక్తికి పెద్ద స్వరంతో ఇలా చెప్పాడు: “భూమ్మీది
పంట పండింది, కోత కోసే సమయం# వచ్చే
సింది కాబట్టి నీ కొడవలితో భూమ్మీది పంట
కొయ్యి.”[a] 16 అప్పుడు మేఘం మీద కూర్చొని
ఉన్న వ్యక్తి తన కొడవలితో భూమ్మీది పంటను
కోశాడు.

17 ఆ తర్వాత ఇంకో దేవదూత పరలోకం
లోని ఆలయం నుండి బయటికి వచ్చాడు. అతని
చేతిలో కూడా పదునైన కొడవలి ఉంది.

18 అప్పుడు మరో దేవదూత బలిపీఠం
వైపు నుండి వచ్చాడు. అతనికి అగ్ని మీద
అధికారం ఉంది. అతను పదునైన కొడవలి పట్టు
కొనివున్న దేవదూతకు పెద్ద స్వరంతో ఇలా
చెప్పాడు: “భూమ్మీదున్న ద్రాక్షపండ్లు పండాయి
కాబట్టి నీ పదునైన కొడవలితో ద్రాక్షగెలల్ని
కోసి సమకూర్చు.”[b] 19 ఆ దేవదూత తన
కొడవలితో భూమ్మీదున్న ద్రాక్షతీగను కోసి ఆ
తీగను, దానికున్న పండ్లను దేవుని కోపమనే
పెద్ద ద్రాక్షతొట్టిలో పడేశాడు.[c] 20 ఆ ద్రాక్ష
తొట్టిని నగరం బయట తొక్కారు. అప్పుడు
దానిలో నుండి రక్తం బయటికి వచ్చింది. ఆ
రక్తం గుర్రం కళ్లెం అంత ఎత్తు వరకు,
దాదాపు 300 కిలోమీటర్ల* దూరం వరకు ప్రవ
హించింది.

**15** అప్పుడు పరలోకంలో అద్భుతమైన
ఇంకొక గొప్ప సూచన చూశాను.
ఏడుగురు దేవదూతలు ఏడు తెగుళ్లు పట్టుకొని
ఉన్నారు. ఇవి చివరి తెగుళ్లు, వీటితో దేవుని
కోపం తీరిపోతుంది.

2 తర్వాత, అగ్ని కలిసివున్న గాజు సముద్రం[d]
లాంటిదాన్ని నేను చూశాను. క్రూరమృగాన్ని,
దాని ప్రతిమను,[e] దాని పేరుకు సంబంధించిన
సంఖ్యను[f] జయించినవాళ్లు[g] ఆ గాజు సముద్రం
దగ్గర నిలబడివున్నారు. వాళ్ల చేతుల్లో దేవుని
వీణలు* ఉన్నాయి. 3 వాళ్లు దేవుని దాసుడైన
మోషే పాటను,[h] గొర్రెపిల్ల పాటను పాడుతూ
ఇలా అంటున్నారు:

“యెహోవా* దేవా, సర్వశక్తిమంతుడా,[i] నీ

**14వ అధ్యా.**
a ప్రక 17:18
b యెష 21:9 ప్రక 18:21
c యిర్మీ 51:7, 8 ప్రక 17:1, 2 ప్రక 18:2, 3
d ప్రక 13:1
e ప్రక 13:15, 16
f కీర్త 75:8 ప్రక 11:18 ప్రక 16:19
g ప్రక 21:8
h మత్త 25:46 2థె 1:9 ప్రక 19:3
i ప్రక 13:16-18 ప్రక 16:2 ప్రక 20:4
j హెబ్రీ 10:38
k ప్రక 13:10
l 1కొ 15:51, 52 1థె 4:16, 17
m దాని 7:13

**2వ వరుస**
a మత్త 13:30
b యోవే 3:13
c ప్రక 19:11, 15

**15వ అధ్యా.**
d 1రా 7:23
e ప్రక 13:15
f ప్రక 13:18
g ప్రక 2:7
h నిర్గ 15:1
i నిర్గ 6:3

14:8 *గ్రీకులో పోర్నియా. పదకోశం చూడండి. #లేదా “ఉద్రేకం.” 14:13 *లేదా “ప్రభువుతో ఐక్యంగా ఉండి.” 14:15 *అంటే, ఆలయంలోని అతి పవిత్ర స్థలం. #అక్ష., “గంట.”

14:20 *అక్ష., “1,600 స్టేడియా.” అప్పట్లో ఒక స్టేడియం 185 మీటర్లతో (606.95 అడుగులతో) సమానం. అనుబంధం B14 చూడండి. 15:2 *ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు. 15:3 *అనుబంధం A5 చూడండి.

పనులు గొప్పవి, అద్భుతమైనవి.[a] యుగయుగా
లకు రాజా,[b] నీ మార్గాలు న్యాయమైనవి, సత్య
మైనవి.[c] **4** యెహోవా,* నువ్వు మాత్రమే
విశ్వసనీయుడివి; నీకు భయపడని వాళ్లెవరు?[d]
నీ పేరును మహిమపర్చని వాళ్లెవరు? నీతియుక్త
మైన నీ తీర్పులు వెల్లడి చేయబడ్డాయి కాబట్టి
అన్నిదేశాల ప్రజలు నీ ముందుకు వచ్చి నిన్ను
ఆరాధిస్తారు.”[e]

**5** ఆ తర్వాత నేను పరలోకంలో సాక్ష్యపు
గుడార పవిత్ర స్థలం[f] తెరవబడి ఉండడం
చూశాను. **6** ఆ పవిత్ర స్థలంలో నుండి ఏడు
గురు దేవదూతలు ఏడు తెగుళ్లను పట్టు
కొని వచ్చారు. వాళ్లు స్వచ్ఛమైన, మెరిసే నార
వస్త్రాలు వేసుకొని ఉన్నారు, వాళ్ల ఛాతి చుట్టూ
బంగారు దట్టీ ఉంది. **7** నాలుగు జీవుల్లో
ఒక జీవి ఆ ఏడుగురు దేవదూతలకు ఏడు
బంగారు గిన్నెలు ఇచ్చింది. ఆ గిన్నెలు యుగయు
గాలు జీవించే దేవుని కోపంతో నిండివున్నాయి.[g]
**8** దేవుని మహిమవల్ల, ఆయన శక్తివల్ల ఆ
పవిత్ర స్థలం పొగతో నిండిపోయింది.[h] ఏడు
గురు దేవదూతలు పట్టుకొని ఉన్న ఏడు
తెగుళ్లు[i] పూర్తయ్యేవరకు ఎవ్వరూ పవిత్ర స్థలం
లోకి వెళ్లలేకపోయారు.

**16** అప్పుడు పవిత్ర స్థలం నుండి ఒక
పెద్ద స్వరం ఆ ఏడుగురు దేవదూత
లతో ఇలా చెప్పడం విన్నాను: “మీరు వెళ్లి, దేవుని
కోపంతో నిండిన ఏడు గిన్నెలు భూమ్మీద కుమ్మ
రించండి.”[j]

**2** మొదటి దేవదూత వెళ్లి తన గిన్నెను
భూమ్మీద కుమ్మరించాడు.[k] అప్పుడు క్రూర
మృగం గుర్తు ఉన్నవాళ్లను,[l] దాని ప్రతిమను
పూజిస్తున్నవాళ్లను[m] హానికరమైన, ఘోరమైన
పుండ్లు[n] బాధించాయి.

**3** రెండో దేవదూత తన గిన్నెను సముద్రం
మీద కుమ్మరించాడు.[o] అప్పుడు సముద్రం చని
పోయిన వ్యక్తి రక్తంలా[p] మారిపోయింది. దాంతో
సముద్రంలోని జీవులన్నీ[q] చనిపోయాయి.

**4** మూడో దేవదూత తన గిన్నెను నదుల
మీద, నీటి ఊటల* మీద కుమ్మరించాడు.[r] దాంతో
అవి రక్తంగా మారిపోయాయి.[a] **5** అప్పుడు
నీళ్ల మీద అధికారం ఉన్న దేవదూత ఇలా అనడం
విన్నాను: “ఇప్పుడూ గతంలోనూ ఉన్నవాడా,[b]
విశ్వసనీయుడా,[c] ఈ తీర్పులు జారీ చేశావు
కాబట్టి నువ్వు నీతిమంతుడివి.[d] **6** వాళ్లు
పవిత్రుల రక్తాన్ని, ప్రవక్తల రక్తాన్ని చిందించారు.[e]
అందుకే నువ్వు వాళ్లకు తాగడానికి రక్తాన్ని
ఇచ్చావు.[f] వాళ్లకు అలా జరగాల్సిందే.”[g]
**7** అప్పుడు బలిపీఠం నుండి ఒక స్వరం ఇలా
చెప్పడం విన్నాను: “అవును, యెహోవా* దేవా,
సర్వశక్తిమంతుడా,[h] నీ తీర్పులు# సత్యమైనవి,
న్యాయమైనవి.”[i]

**8** నాలుగో దేవదూత తన గిన్నెను సూర్యుడి
మీద కుమ్మరించాడు.[j] అప్పుడు తన వేడితో
ప్రజల్ని కాల్చేసేందుకు సూర్యుడికి అనుమతి
ఇవ్వబడింది. **9** ఆ తీవ్రమైన వేడికి ప్రజలు
మాడిపోయారు. అయితే వాళ్లు, ఈ తెగుళ్ల
మీద అధికారం ఉన్న దేవుని పేరును దూషిం
చారే తప్ప పశ్చాత్తాపపడి ఆయన్ని మహిమ
పర్చలేదు.

**10** ఐదో దేవదూత తన గిన్నెను క్రూరమృగం
సింహాసనంమీద కుమ్మరించాడు. అప్పుడు దాని
రాజ్యం చీకటిమయం అయిపోయింది.[k] ఆ
బాధవల్ల ప్రజలు పళ్లు* కొరుక్కోవడం మొదలు
పెట్టారు. **11** అయితే వాళ్లు తమ బాధల్ని
బట్టి, పుండ్లను బట్టి పరలోకంలో ఉన్న దేవుణ్ణి
దూషించారే తప్ప తమ పనుల విషయంలో
పశ్చాత్తాపపడలేదు.

**12** ఆరో దేవదూత తన గిన్నెను యూఫ్ర
టీసు మహానది[l] మీద కుమ్మరించాడు. అప్పుడు,
తూర్పు* నుండి వచ్చే రాజుల కోసం దారి ఏర్ప
డేలా[m] ఆ నది నీళ్లు ఎండిపోయాయి.[n]

**13** తర్వాత మహాసర్పం[o] నోటి నుండి, క్రూర
మృగం నోటి నుండి, అబద్ధ ప్రవక్త నోటి
నుండి కప్పల లాంటి మూడు అపవిత్రమైన
ప్రేరేపిత సందేశాలు* రావడం నేను చూశాను.
**14** నిజానికి అవి చెడ్డదూతలు* ప్రేరేపించిన

---

**15:4; 16:7** *అనుబంధం A5 చూడండి. **16:4** *లేదా “బుగ్గల.”

**16:7** #లేదా “న్యాయనిర్ణయాలు.” **16:10** *లేదా “నాలుకలు.” **16:12** *లేదా “సూర్యోదయం వైపు.” **16:13** *పదకోశంలో “రూ-ఆహ్; న్యూమా” చూడండి. **16:14** *పదకోశం చూడండి.

---

**15వ అధ్యా.**
a నిర్గ 15:11
b 1తి 1:17
c ద్వితీ 32:4
d యిర్మీ 10:6, 7
e కీర్త 86:9; మలా 1:11
f హెబ్రీ 8:1, 2; హెబ్రీ 9:11
g కీర్త 75:8; యిర్మీ 25:15; ప్రక 14:9, 10
h నిర్గ 40:34, 35; 1రా 8:10, 11; యెహె 44:4
i ప్రక 15:1

**16వ అధ్యా.**
j కీర్త 69:24; జెఫ 3:8
k ప్రక 8:7
l ప్రక 13:16, 18
m ప్రక 13:15; ప్రక 19:20
n నిర్గ 9:10
o ప్రక 8:8
p నిర్గ 7:20
q యెష 57:20
r ప్రక 8:10

**2వ వరుస**
a నిర్గ 7:20; కీర్త 78:44
b ప్రక 1:4
c కీర్త 145:17; ప్రక 15:4
d ద్వితీ 32:4; కీర్త 119:137
e కీర్త 79:3
f యెష 49:26
g ప్రక 18:20
h నిర్గ 6:3
i కీర్త 19:9; కీర్త 119:137; ప్రక 19:1, 2
j ప్రక 8:12
k నిర్గ 10:21; యెష 8:22
l ప్రక 9:13, 14
m యెష 44:27, 28
n యిర్మీ 50:38
o ప్రక 12:3

సందేశాలు. అవి* ఆశ్చర్యకార్యాలు చేస్తాయి.[a]
అవి సర్వశక్తిమంతుడైన దేవుని మహారోజున[b]
జరిగే యుద్ధం కోసం[c] భూమంతటా ఉన్న
రాజుల్ని పోగు చేయడానికి వాళ్ల దగ్గరికి
వెళ్తాయి.

**15** తర్వాత ఒక స్వరం ఇలా చెప్పడం నేను
విన్నాను: "ఇదిగో! నేను దొంగలా వస్తున్నాను.[d]
మెలకువగా ఉంటూ[e] తన పైవస్త్రాలు కాపా
డుకునే వ్యక్తి సంతోషంగా ఉంటాడు, లేకపోతే
అతను పైవస్త్రం లేకుండా* నడవడం ప్రజలు
చూస్తారు, దానివల్ల అతను సిగ్గుపడాల్సి
వస్తుంది."[f]

**16** అవి ఆ రాజుల్ని ఒక చోటికి పోగు
చేశాయి. హీబ్రూ భాషలో దాని పేరు *హార్
మెగిద్దోన్.* *[g]

**17** ఏడో దేవదూత తన గిన్నెను గాలి మీద
కుమ్మరించాడు. అప్పుడు పవిత్ర స్థలంలో ఉన్న
సింహాసనం నుండి ఒక పెద్ద స్వరం వినిపిం
చింది. ఆ స్వరం ఇలా అంది: "సమాప్తమైంది!"
**18** అప్పుడు మెరుపులు, ఉరుములు వచ్చాయి;
స్వరాలు వినిపించాయి; పెద్ద భూకంపం వచ్చింది.
భూమ్మీద మనిషి సృష్టించబడినప్పటి నుండి
అలాంటి భూకంపం ఎప్పుడూ రాలేదు.[h] అది చాలా
శక్తివంతమైన, పెద్ద భూకంపం. **19** అప్పుడు
మహానగరం[i] మూడు భాగాలుగా చీలిపో
యింది. దేశాల నగరాలు కూలిపోయాయి.
దేవుడు తన మహా కోపమనే మద్యాన్ని మహాబ
బులోనుతో[j] తాగించడానికి[k] ఆమెను గుర్తుచేసు
కున్నాడు. **20** అంతేకాదు ప్రతీ ద్వీపం పారిపో
యింది, పర్వతాలు కనిపించకుండా పోయాయి.[l]
**21** తర్వాత ఆకాశం నుండి పెద్దపెద్ద వడగండ్లు
ప్రజల మీద పడ్డాయి.[m] వాటిలో ఒక్కో దాని
బరువు దాదాపు 20 కిలోలు.* ఈ తెగులు[n]
చాలా తీవ్రంగా ఉండడంతో ప్రజలు దాన్నిబట్టి
దేవుణ్ణి దూషించారు.

**17** ఏడు గిన్నెలు[o] పట్టుకొని ఉన్న
ఏడుగురు దేవదూతల్లో ఒక దేవ
దూత వచ్చి నాతో ఇలా అన్నాడు: "రా, అనేక
జలాల మీద కూర్చున్న గొప్ప వేశ్య పొందే
తీర్పును[a] నీకు చూపిస్తాను. **2** భూమ్మీది
రాజులు ఆమెతో లైంగిక పాపం* చేశారు.[b]
భూమ్మీది ప్రజలు ఆమె మద్యం మత్తులో
ఉన్నారు. ఆ మద్యం ఆమె లైంగిక పాపాన్ని#
సూచిస్తుంది."[c]

**3** ఆ దేవదూత పవిత్రశక్తి ద్వారా నన్ను ఎడా
రిలోకి తీసుకెళ్లాడు. అప్పుడు నేను ఒక స్త్రీని
చూశాను. ఆమె ఒక ఎర్రని క్రూరమృగం మీద
కూర్చొని ఉంది. ఆ మృగం ఒంటి నిండా
దేవుణ్ణి దూషించే పేర్లు ఉన్నాయి; దానికి ఏడు
తలలు, పది కొమ్ములు ఉన్నాయి. **4** ఆ స్త్రీ
ఊదారంగు వస్త్రం,[d] ఎర్రని వస్త్రం వేసుకొని
ఉంది; బంగారంతో, విలువైన రాళ్లతో, ముత్యా
లతో[e] చేసిన నగలు పెట్టుకొని ఉంది. ఆమె
చేతిలో ఒక బంగారు గిన్నె ఉంది. ఆ గిన్నె
అసహ్యమైన వాటితో, ఆమె లైంగిక పాపానికి#
సంబంధించిన అపవిత్రమైన వాటితో నిండి ఉంది.
**5** ఆమె నొసటి మీద ఒక పేరు ఉంది. ఆ
పేరు ఒక రహస్యం. ఆ పేరు: "వేశ్యలకు, భూమ్మీ
దున్న అసహ్యమైన వాటికి తల్లియైన మహా
బబులోను."[f] **6** ఆ స్త్రీ పవిత్రుల రక్తాన్ని,
యేసు గురించి సాక్ష్యం ఇచ్చినవాళ్ల రక్తాన్ని
తాగడంవల్ల[g] మత్తుగా ఉండడం నేను చూశాను.
ఆమెను చూసినప్పుడు నేను చాలా ఆశ్చర్య
పోయాను. **7** కాబట్టి ఆ దేవదూత నాతో ఇలా
అన్నాడు: "నువ్వెందుకు ఆశ్చర్యపోయావు? ఆ
స్త్రీ గురించిన రహస్యాన్ని,[h] ఆ స్త్రీ కూర్చొని
ఉన్న ఏడు తలలు, పది కొమ్ములు గల క్రూర
మృగం[i] గురించిన రహస్యాన్ని నీకు చెప్తాను:
**8** నువ్వు చూసిన ఆ క్రూరమృగం అంతకు
ముందు ఉంది, ఇప్పుడు లేదు, కానీ త్వరలో
అది అగాధం[j] నుండి పైకి వచ్చి, నాశనం చేయ
బడుతుంది. భూమ్మీది ప్రజలు, అంటే ప్రపంచం
పుట్టిన* దగ్గర నుండి ఎవరి పేర్లయితే జీవ
గ్రంథంలో రాయబడలేదో[k] వాళ్లు ఆ క్రూర
మృగం అంతకుముందు ఉండడం, ఆ తర్వాత

**16వ అధ్యా.**
*a* ప్రక 13:11, 13
*b* యెష 13:6; యిర్మీ 25:33; యెహె 30:3; యోవే 1:15; యోవే 2:1, 11; జెఫ 1:15; 2పే 3:11, 12
*c* ప్రక 19:19
*d* 1థె 5:2; 2పే 3:10
*e* లూకా 21:36
*f* ప్రక 3:18
*g* 2ది 35:22; జెక 12:11; ప్రక 19:19
*h* యెహె 38:19; దాని 12:1; హెబ్రీ 12:26
*i* ప్రక 17:18
*j* ప్రక 18:2
*k* యిర్మీ 25:15; ప్రక 15:7
*l* ప్రక 6:14
*m* యోబు 38:22, 23
*n* నిర్గ 9:24

**17వ అధ్యా.**
*o* ప్రక 16:1

**2వ వరుస**
*a* యిర్మీ 51:13; ప్రక 17:15; ప్రక 19:2
*b* యాకో 4:4; ప్రక 18:9
*c* యిర్మీ 51:7; ప్రక 14:8; ప్రక 18:3
*d* లూకా 16:19
*e* ప్రక 18:11, 12; ప్రక 18:19
*f* ప్రక 18:5; ప్రక 19:2
*g* ప్రక 6:9; ప్రక 18:24; ప్రక 19:2
*h* ప్రక 17:5
*i* ప్రక 17:3
*j* ప్రక 20:1
*k* నిర్గ 32:32; కీర్త 69:28; ఫిలి 4:3

**16:14** *లేదా "ఆ సందేశాలు." **16:15** *అక్ష., "దిగంబరంగా." **16:16** *"మెగిద్దో పర్వతం" అని అర్థం. లేదా "అర్మగిద్దోను." **16:21** *అక్ష., "ఒక తలాంతు బరువు." అప్పట్లో ఒక గ్రీకు తలాంతు 20.4 కిలోలతో సమానం. అనుబంధం B14 చూడండి.

**17:2** *పదకోశం చూడండి. **17:2, 4** #గ్రీకులో పోర్నియా. పదకోశం చూడండి. **17:8** *అక్ష., "(విత్తనం) పడిన," అంటే ఆదాముహవ్వలకు పిల్లలు పుట్టిన.

లేకపోవడం, అది మళ్లీ రావడం చూసి ఆశ్చర్య
పోతారు.
**9** "దీన్ని అర్థం చేసుకోవడానికి తెలివిగల
మనసు అవసరం: ఆ ఏడు తలలు,[a] ఆ స్త్రీ
కూర్చొని ఉన్న ఏడు పర్వతాల్ని సూచిస్తున్నాయి.
**10** ఏడుగురు రాజులు ఉన్నారు. వాళ్లలో
ఐదుగురు పడిపోయారు, ఒక రాజు ఇప్పుడు
ఉన్నాడు, ఇంకొక రాజు ఇంకా రాలేదు. అయితే
అతను వచ్చినప్పుడు కొంతకాలంపాటు ఉండాలి.
**11** అంతకుముందు ఉండి, ఇప్పుడు లేని ఆ
క్రూరమృగమే[b] ఎనిమిదో రాజు. అయితే అది
ఆ ఏడుగురు రాజుల్లో నుండి వస్తుంది. చివరికి
అది నాశనం చేయబడుతుంది.
**12** "నువ్వు చూసిన ఆ పది కొమ్ములు ఇంకా
పరిపాలన మొదలుపెట్టని పదిమంది రాజుల్ని
సూచిస్తున్నాయి. అయితే వాళ్లు ఒక గంటపాటు
ఆ క్రూరమృగంతో కలిసి రాజులుగా పరిపాలిం
చడానికి అధికారం పొందుతారు. **13** వాళ్లకు
ఒకే ఆలోచన ఉంటుంది. అందుకే వాళ్లు తమ
శక్తిని, అధికారాన్ని ఆ క్రూరమృగానికి ఇస్తారు.
**14** వాళ్లు గొర్రెపిల్లతో[c] యుద్ధం చేస్తారు. కానీ
గొర్రెపిల్ల ప్రభువులకు ప్రభువు, రాజులకు
రాజు[d] కాబట్టి ఆయన వాళ్లను జయిస్తాడు.[e]
అంతేకాదు దేవుడు పిలిచినవాళ్లు, దేవుడు
ఎంచుకున్నవాళ్లు, దేవునికి నమ్మకంగా ఉన్న
వాళ్లు ఆయనతోపాటు జయిస్తారు."[f]
**15** ఆ దేవదూత నాతో ఇలా అన్నాడు:
"ఆ వేశ్య ఏ నీళ్ల మీద కూర్చొని ఉండడం
నువ్వు చూశావో ఆ నీళ్లు జాతుల్ని, ప్రజల
గుంపుల్ని, దేశాల్ని, భాషల్ని సూచిస్తున్నాయి.[g]
**16** నువ్వు చూసిన ఆ పది కొమ్ములు,[h] అలాగే ఆ
క్రూరమృగం[i] ఈ వేశ్యను[j] ద్వేషించి, ఆమెను కొల్ల
గొట్టి, ఆమె బట్టలు తీసేసి, ఆమె మాంసాన్ని తిని,
అగ్నితో ఆమెను పూర్తిగా కాల్చివేస్తాయి.[k]
**17** ఎందుకంటే తాను అనుకున్నట్టు జరగాలని
దేవుడే తన ఆలోచనను వాళ్లలో పెట్టాడు.[l] వాళ్లం
దరికీ ఒకే ఆలోచన ఉంది. దేవుని మాటలు
నెరవేరేవరకు తమ రాజ్యాన్ని క్రూరమృగా
నికి ఇవ్వాలన్నదే[m] ఆ ఆలోచన. **18** నువ్వు
చూసిన ఆ స్త్రీ[n] మహానగరాన్ని సూచిస్తోంది.
ఆ మహానగరం భూమ్మీద రాజుల్ని పరిపా
లిస్తుంది."

**17వ అధ్యా.**
a ప్రక 17:7
b ప్రక 17:8
c యోహా 1:29; ప్రక 5:6
d మత్త 28:18; అపొ 2:36; 1తి 6:15
e ప్రక 19:11, 15
f రోమా 16:20
g యెష 57:20; యిర్మీ 51:13
h ప్రక 17:12
i ప్రక 17:8
j ప్రక 17:7
k లేవీ 21:9; ప్రక 18:8
l యెహో 11:19, 20; సామె 21:1
m ప్రక 17:12
n ప్రక 17:5

**2వ వరుస**

**18వ అధ్యా.**
a యెష 21:9; యిర్మీ 51:8; ప్రక 14:8
b యెష 13:21; యిర్మీ 50:39
c యిర్మీ 51:7
d ప్రక 17:1, 2
e యెష 48:20; యెష 52:11; యిర్మీ 50:8; యిర్మీ 51:6, 45; 2కొ 6:17
f యిర్మీ 51:9
g ప్రక 16:19
h యిర్మీ 50:29; 2థె 1:6
i కీర్త 137:8; యిర్మీ 50:15
j కీర్త 75:8
k ప్రక 16:19
l యెష 47:7-9
m లేవీ 21:9
n యిర్మీ 50:34

**18** ఆ తర్వాత ఇంకో దేవదూత గొప్ప
అధికారంతో పరలోకం నుండి దిగి
రావడం నేను చూశాను. అతని మహిమ వల్ల
భూమి ప్రకాశించింది. **2** అతను గట్టి స్వరంతో
అరుస్తూ ఇలా అన్నాడు: "ఆమె కూలిపోయింది!
మహాబబులోను కూలిపోయింది.[a] చెడ్డదూత
లకు,* అపవిత్రమైన-అసహ్యమైన ప్రతీ పక్షికి
ఆమె నివాస స్థలంగా మారింది! విషపూరిత
మైన గాలితో# నిండిన స్థలంగా మారింది![b]
**3** ఎందుకంటే, లైంగిక పాపం* చేయాలనే
కోరిక# అనే తన మద్యాన్ని ఆమె అన్నిదేశాలతో
తాగించింది.[c] భూమ్మీది రాజులు ఆమెతో లైంగిక
పాపం చేశారు.[d] భూమ్మీది వర్తకులు△ ఆమె
సుఖభోగాల వల్ల ధనవంతులయ్యారు."
**4** అప్పుడు పరలోకం నుండి ఇంకొక స్వరం
ఇలా చెప్పడం విన్నాను: "నా ప్రజలారా,
మీరు ఆమె పాపాల్లో భాగస్థులు అవ్వకూడ
దని, ఆమె తెగుళ్లలో పాలుపంచుకోకూడదని
అనుకుంటే అక్కడి* నుండి బయటికి రండి.[e]
**5** ఎందుకంటే, ఆమె పాపాలు ఆకాశాన్నం
టాయి.[f] ఆమె చేసిన అన్యాయాల్ని* దేవుడు
గుర్తుచేసుకున్నాడు.[g] **6** ఆమె ఇతరులకు
చేసిందే ఆమెకూ చేయండి,[h] రెండింతలు
చేయండి;[i] ఆమె కలిపిన గిన్నెలో[j] ఆమెకు రెండు
రెట్లు కలపండి.[k] **7** ఆమె తనను తాను ఎంత
గానో మహిమపర్చుకుంది, ఎన్నో సుఖభోగాలు
అనుభవించింది. కాబట్టి ఆమె అంతగా బాధను,
దుఃఖాన్ని అనుభవించాలి. ఎందుకంటే ఆమె తన
హృదయంలో, 'నేను రాణిలా కూర్చున్నాను, నేను
విధవరాలిని కాను, దుఃఖపడాల్సిన పరిస్థితి
నాకు ఎప్పటికీ రాదు' అని అనుకుంటూ ఉంది.[l]
**8** కాబట్టి ఒక్క రోజులోనే ఆమె మీదికి తెగుళ్లు,
అంటే మరణం, దుఃఖం, కరువు వస్తాయి. ఆమె
అగ్నితో పూర్తిగా కాల్చేయబడుతుంది.[m] ఎందు
కంటే, ఆమెకు తీర్పు తీర్చిన యెహోవా* దేవుడు
శక్తిమంతుడు.[n]

---

**18:2** *పదకోశం చూడండి. #లేదా "ఊపిరితో; నిశ్వాసతో; ప్రేరేపిత సందేశంతో" అయ్యుంటుంది. **18:3** *గ్రీకులో పోర్నియా. పదకోశం చూడండి. #లేదా "ఉద్రేకం." △లేదా "ప్రయాణ వర్తకులు." **18:4** *అక్ష., "ఆమెలో." **18:5** *లేదా "ఆమె నేరాల్ని." **18:8** *అనుబంధం A5 చూడండి.

**9** “ఆమెతో లైంగిక పాపం* చేసి, ఆమెతో పాటు సుఖభోగాలు అనుభవించిన భూరాజులు ఆమె కాలిపోతున్నప్పుడు వచ్చే పొగను చూసి ఏడుస్తూ, దుఃఖంతో గుండెలు బాదుకుంటారు. **10** ఆమెలా బాధించబడతామేమో అనే భయంతో వాళ్లు దూరంగా నిలబడి, ‘అయ్యో! అయ్యో! మహానగరమా,[a] బలమైన బబులోను నగరమా, ఒక్క గంటలోనే నీ మీదికి శిక్ష వచ్చిందే!’ అని అంటారు.

**11** “భూమ్మీది వర్తకులు ఆమెను చూసి ఏడుస్తున్నారు, దుఃఖపడుతున్నారు. ఎందుకంటే వాళ్ల సరుకులన్నీ కొనేవాళ్లు ఎవ్వరూ లేరు; **12** అవేమిటంటే: బంగారం, వెండి, రత్నాలు, ముత్యాలు, సన్నని నారవస్త్రం, ఊదారంగు వస్త్రం, పట్టు వస్త్రం, ఎర్రని వస్త్రం; సువాసనగల కలప నుండి తయారుచేసిన అన్ని వస్తువులు; దంతంతో, ఖరీదైన కలపతో, రాగితో, ఇనుముతో, చలువరాయితో చేసిన అన్ని రకాల వస్తువులు; **13** అంతేకాదు దాల్చిన చెక్క, ఏలక్కాయ, ధూపద్రవ్యం, పరిమళ తైలం, సాంబ్రాణి, ద్రాక్షారసం, ఒలీవ నూనె, మెత్తని పిండి, గోధుమలు, పశువులు, గొర్రెలు, గుర్రాలు, బండ్లు, దాసులు, ప్రజలు. **14** నువ్వు* కోరుకున్న మంచివన్నీ నీకు దూరమయ్యాయి. రుచికరమైన ఆహారపదార్థాలన్నీ, వైభవంగల వస్తువులన్నీ శాశ్వతంగా నీకు దూరమైపోయాయి.

**15** “ఈ సరుకులు అమ్ముకొని, ఆమె వల్ల ధనవంతులైన వర్తకులు ఆమెలా బాధించబడతామేమో అనే భయంతో దూరంగా నిలబడి ఏడుస్తూ, దుఃఖిస్తూ **16** ఇలా అంటారు: ‘అయ్యో! అయ్యో! సన్నని నారవస్త్రం, ఊదారంగు వస్త్రం, ఎర్రని వస్త్రం ధరించుకొని బంగారు నగలతో, అమూల్యమైన రాళ్లతో, ముత్యాలతో ఆడంబరంగా అలంకరించుకున్న మహానగరానికి[b] ఇలా జరిగిందే! **17** ఆమె గొప్ప సంపదలన్నీ ఒక్క గంటలోనే నాశనమైపోయాయే!’

“ప్రతీ ఓడ అధికారి, ప్రతీ సముద్ర ప్రయాణికుడు, నావికులు, సముద్రం మీద ఆధారపడి జీవనం సంపాదించుకునే వాళ్లందరూ దూరంగా నిలబడి, **18** ఆమె కాలిపోతున్నప్పుడు వచ్చే పొగను చూసి గట్టిగా అరుస్తూ, ‘ఈ మహానగరం లాంటి నగరం ఏదైనా ఉందా?’ అన్నారు. **19** వాళ్లు తలల మీద దుమ్ము పోసుకుంటూ ఏడుస్తూ, దుఃఖిస్తూ, ‘అయ్యో! అయ్యో! మహానగరానికి ఇలా జరిగిందే! సముద్రంలో ఓడలు ఉన్న వాళ్లందరూ ఆమె సంపదల వల్ల ధనవంతులయ్యారు; అలాంటిది ఒక్క గంటలోనే ఆమె నాశనమైపోయిందే!’[a] అని అరిచారు.

**20** “పరలోకమా,[b] పవిత్రులారా,[c] అపొస్తలులారా, ప్రవక్తలారా, ఆమెకు జరిగినదాన్ని బట్టి సంతోషించండి. ఎందుకంటే, ఆమె మీకు చేసినదాన్ని బట్టి దేవుడు ఆమె మీద తీర్పు ప్రకటించాడు!”[d]

**21** అప్పుడొక బలమైన దేవదూత, పెద్ద తిరుగలి రాయి లాంటి ఒక రాయిని ఎత్తి సముద్రంలో విసిరేస్తూ ఇలా అన్నాడు: “బబులోను మహానగరం ఇలా వేగంగా పడేయబడుతుంది, అది ఇక ఎప్పటికీ కనిపించదు.[e] **22** వీణ* వాయించే గాయకుల శబ్దం, సంగీతకారుల శబ్దం, పిల్లనగ్రోవి# ఊదేవాళ్ల శబ్దం, బాకా ఊదేవాళ్ల శబ్దం ఇక మళ్లీ నీలో వినిపించదు. ఏదైనా వృత్తిపని చేసేవాళ్లెవ్వరూ ఇక ఎప్పటికీ నీలో కనిపించరు, తిరుగలి రాయి శబ్దం ఇక ఎప్పటికీ నీలో వినిపించదు. **23** దీపకాంతి ఇక ఎప్పటికీ నీలో ప్రకాశించదు; పెళ్లికుమారుడి స్వరం, పెళ్లికూతురి స్వరం మళ్లీ నీలో వినిపించదు. ఎందుకంటే నీ వర్తకులు భూమ్మీదున్న వాళ్లలో ప్రముఖులుగా ఉండేవాళ్లు, నీ మంత్రతంత్రాల[f] వల్ల దేశాలన్నీ మోసపోయాయి. **24** అవును, ప్రవక్తల రక్తం, పవిత్రుల రక్తం,[g] భూమ్మీద దారుణంగా చంపబడిన వాళ్లందరి రక్తం ఈ నగరంలో కనిపించింది.”[h]

# 19

ఆ తర్వాత, చాలామంది దేవదూతల స్వరం లాంటి పెద్ద స్వరం పరలోకం నుండి రావడం నేను విన్నాను. వాళ్లు ఇలా అన్నారు: “యెహోవాను స్తుతించండి!* రక్షణ,

**18వ అధ్యా.**
*a* దాని 4:30
*b* ప్రక 17:4

**2వ వరుస**
*a* యెష 47:11
*b* యిర్మీ 51:48
*c* ప్రక 14:12
*d* ద్వితీ 32:43; రోమా 12:19; ప్రక 6:9, 10; ప్రక 19:1, 2
*e* యిర్మీ 51:63, 64
*f* యెష 47:9; గల 5:19, 20
*g* ప్రక 6:9, 10; ప్రక 16:5, 6
*h* ఆది 9:6; యిర్మీ 51:49

18:9 *పదకోశం చూడండి. 18:14 *లేదా “నీ ప్రాణం.”

18:22 *ఇది ప్రాచీనకాల తంతివాద్యం; ఇప్పటి వీణలాంటిది కాదు. #అంటే, ఫ్లూటు. 19:1 *లేదా “హల్లెలూయా!” “యా” అనేది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం.

మహిమ, శక్తి మన దేవునికి చెందుతాయి.
**2** ఆయన తీర్పులు సత్యమైనవి, న్యాయమై
నవి.[a] ఎందుకంటే, గొప్ప వేశ్య మీద ఆయన తీర్పు
అమలుచేశాడు. ఆమె తన లైంగిక పాపంతో*
భూమిని పాడుచేసింది. దేవుడు తన సేవకుల
రక్తం విషయంలో ఆమె మీద పగ తీర్చు
కున్నాడు.”[b] **3** వెంటనే రెండోసారి వాళ్లు ఇలా
అన్నారు: “యెహోవాను స్తుతించండి!* ఆమె
కాలిపోవడం వల్ల వచ్చే పొగ యుగయుగాలు
పైకి లేస్తుంది.”[c]

**4** అప్పుడు 24 మంది పెద్దలు, నాలుగు
జీవులు మోకరించి, సింహాసనం మీద కూర్చునే
దేవుణ్ణి ఆరాధిస్తూ ఇలా అన్నారు: “ఆమేన్!
యెహోవాను స్తుతించండి!”*

**5** అంతేకాదు, సింహాసనం నుండి వచ్చిన ఒక
స్వరం ఇలా అంది: “సామాన్యులే గానీ గొప్పవాళ్లే
గానీ దేవునికి భయపడే[d] ఆయన దాసులారా,
మన దేవుణ్ణి స్తుతిస్తూ ఉండండి.”

**6** అప్పుడు ఒక శబ్దం విన్నాను. అది పెద్ద
గుంపు స్వరంలా, అనేక జలాల శబ్దంలా,
పెద్ద ఉరుముల శబ్దంలా ఉంది. వాళ్లు ఇలా
అన్నారు: “యెహోవాను స్తుతించండి,* సర్వశక్తి
మంతుడూ[e] మన దేవుడూ అయిన యెహోవా#
రాజుగా పరిపాలించడం మొదలుపెట్టాడు![f]
**7** మనం సంతోషిస్తూ సంబరపడుతూ ఆయన్ని
మహిమపరుద్దాం. ఎందుకంటే గొర్రెపిల్ల పెళ్లి దగ్గ
రపడింది, ఆయనకు కాబోయే భార్య పెళ్లికోసం
సిద్ధంగా ఉంది. **8** శుభ్రమైన, మెరిసే, సన్నని
నారవస్త్రం వేసుకోవడానికి ఆమెకు అనుమతి
ఇవ్వబడింది. ఎందుకంటే, సన్నని నారవస్త్రం
పవిత్రుల నీతికార్యాల్ని సూచిస్తుంది.”[g]

**9** ఆ దేవదూత నాతో ఇలా అన్నాడు: “ఈ
మాటలు రాయి: గొర్రెపిల్ల గొప్ప పెళ్లివిందుకు
ఆహ్వానించబడిన వాళ్లు ధన్యులు.”*[h] అంతే
కాదు అతను నాతో, “ఇవి దేవుని నమ్మదగిన
మాటలు” అని కూడా అన్నాడు. **10** అప్పుడు
నేను అతన్ని ఆరాధించడానికి అతని పాదాల
ముందు మోకరించాను. కానీ అతను, “వద్దు!
అలా చేయొద్దు![a] నేను కూడా నీలాగే, యేసు
గురించి సాక్ష్యమివ్వడానికి నియమించబడిన నీ
సహోదరుల్లాగే ఒక దాసుణ్ణి మాత్రమే.[b] దేవుణ్ణే
ఆరాధించు![c] ఎందుకంటే యేసు గురించి సాక్ష్య
మివ్వడమే ప్రవచనాల ఉద్దేశం”[d] అని నాతో
అన్నాడు.

**11** ఆ తర్వాత, పరలోకం తెరవబడి ఉండడం
నేను చూశాను. అప్పుడు ఇదిగో! ఒక తెల్లని
గుర్రం[e] కనిపించింది. దానిమీద కూర్చొని ఉన్న
వ్యక్తికి నమ్మకమైనవాడు-సత్యవంతుడు[f] అనే
పేరు ఉంది. దేవుని నీతి ప్రమాణాల ప్రకారం
ఆయన తీర్పుతీరుస్తాడు, యుద్ధం చేస్తాడు.[g]
**12** ఆయన కళ్లు అగ్నిజ్వాలలా ఉన్నాయి.[h]
ఆయన తల మీద చాలా కిరీటాలు ఉన్నాయి.
ఆయన మీద ఒక పేరు రాయబడివుంది, అది
ఆయనకు తప్ప ఇంకెవరికీ తెలీదు. **13** రక్తం
మరకలు ఉన్న* పైవస్త్రాన్ని ఆయన వేసు
కొని ఉన్నాడు. ఆయనకు దేవుని వాక్యం అనే
పేరుంది.[i] **14** అంతేకాదు, పరలోక సైన్యాలు
తెల్లని గుర్రాల మీద ఆయన్ని అనుసరిస్తున్నాయి.
వాళ్లు శుభ్రమైన, తెల్లని, సన్నని నారవస్త్రాలు
వేసుకొని ఉన్నారు. **15** దేశాల్ని నాశనం
చేయడానికి ఆయన నోటి నుండి పదునైన, పొడ
వాటి ఖడ్గం[j] వస్తోంది. ఆయన ఇనుప దండంతో
వాళ్లను పరిపాలిస్తాడు.[k] అంతేకాదు, సర్వశక్తి
మంతుడైన దేవుని మహా కోపమనే ద్రాక్ష
తొట్టిని ఆయన తొక్కుతాడు.[l] **16** రాజులకు
రాజు, ప్రభువులకు ప్రభువు అనే పేరు[m] ఆయన
పైవస్త్రం తొడ భాగం మీద రాయబడివుంది.

**17** అంతేకాదు, సూర్యుని మధ్యలో నిలబడి
వున్న ఒక దేవదూతను నేను చూశాను.
అతను పెద్ద స్వరంతో అరిచి, ఆకాశం మధ్యలో*
ఎగిరే పక్షులన్నిటితో ఇలా అన్నాడు: “ఇక్కడికి
రండి, దేవుని గొప్ప విందు కోసం సమకూడండి.[n]
**18** రాజుల మాంసాన్ని, సహస్రాధిపతుల*
మాంసాన్ని, బలవంతుల మాంసాన్ని,[o] గుర్రాల
మాంసాన్ని, వాటిమీద కూర్చున్న వాళ్ల

---

**19:2** *గ్రీకులో పోర్నియా. పదకోశం చూడండి. **19:3, 4, 6** *లేదా “హల్లెలూయా!” “యా” అనేది యెహోవా పేరుకు సంక్షిప్త రూపం. **19:6** #అనుబంధం A5 చూడండి. **19:9** *లేదా “సంతోషంగా ఉంటారు.”

**19:13** *లేదా “రక్తం చిమ్మబడిన” అయ్యుంటుంది. **19:17** *లేదా “తల పైన.” **19:18** *వీళ్ల కింద 1,000 మంది సైనికులు ఉండేవాళ్లు.

---

**19వ అధ్యా.**
a ద్వితీ 32:4; కీర్త 19:9; ప్రక 15:3
b ద్వితీ 32:43; 2రా 9:7; కీర్త 79:10; ప్రక 18:20, 24
c యెష 34:10
d కీర్త 115:13
e నిర్గ 6:3
f కీర్త 97:1; యెష 52:7; ప్రక 11:15
g యెష 61:10; ఎఫె 5:25-27; ప్రక 14:4
h మత్త 22:2; మత్త 25:10

**2వ వరుస**
a అపో 10:25, 26; ప్రక 22:8, 9
b మత్త 28:19, 20; అపో 1:8
c మత్త 4:10; యోహా 4:23
d లూకా 24:27; అపో 10:43; 1పే 1:10, 11
e ప్రక 6:2
f యోహా 1:14; ప్రక 1:5; ప్రక 3:14
g యెష 11:4, 5; హెబ్రీ 1:8, 9
h ప్రక 1:13, 14
i యోహా 1:1
j 2థె 2:8; ప్రక 1:13, 16
k కీర్త 2:9; ప్రక 2:26, 27
l యోవే 3:13; ప్రక 14:19, 20
m మత్త 28:18; ఫిలి 2:9-11; 1తి 6:15; ప్రక 17:14
n యెహె 39:4, 17
o యెహె 39:18

మాంసాన్ని,[a] అందరి మాంసాన్ని అంటే
స్వతంత్రుల-దాసుల, సామాన్యుల-గొప్పవాళ్ల
మాంసాన్ని తినడానికి రండి.”

**19** ఆ తర్వాత, గుర్రం మీద కూర్చున్న
వ్యక్తితో, ఆయన సైన్యంతో యుద్ధం చేయడా
నికి క్రూరమృగం, భూమ్మీది రాజులు, వాళ్ల
సైన్యాలు సమకూడడం[b] నేను చూశాను.
**20** గుర్రం మీద కూర్చున్న వ్యక్తి ఆ క్రూరమృ
గాన్ని, అబద్ధ ప్రవక్తను[c] పట్టుకున్నాడు. క్రూర
మృగం ముందు ఆశ్చర్యకార్యాలు చేసి, క్రూర
మృగం గుర్తును వేయించుకున్నవాళ్లనూ[d] దాని
ప్రతిమను పూజించేవాళ్లనూ[e] మోసం చేసింది
ఈ అబద్ధ ప్రవక్తే. ఆ క్రూరమృగం, అబద్ధ
ప్రవక్త ఇంకా బ్రతికుండగానే అగ్నిగంధకా
లతో మండుతున్న సరస్సులో పడేయబడ్డారు.[f]
**21** అయితే మిగతావాళ్లు మాత్రం, గుర్రం మీద
కూర్చున్న వ్యక్తి నోటి నుండి వచ్చిన పొడవాటి
ఖడ్గంతో చంపబడ్డారు.[g] వాళ్ల మాంసాన్ని పక్షు
లన్నీ కడుపునిండా తిన్నాయి.[h]

**20** అప్పుడు పరలోకం నుండి ఒక దేవ
దూత కిందికి దిగిరావడం నేను
చూశాను. ఆయన చేతిలో అగాధపు తాళంచెవి,[i]
పెద్ద గొలుసు ఉన్నాయి. **2** ఆయన ఆ మహా
సర్పాన్ని[j] పట్టుకొని 1,000 సంవత్సరాల పాటు
బంధించాడు. అదే మొదటి సర్పం,[k] అపవాది,[l]
సాతాను.[m] **3** ఆ దేవదూత అతన్ని అగా
ధంలో[n] పడేసి, దాన్ని మూసేసి, ముద్రవేశాడు.
ఆ 1,000 సంవత్సరాలు ముగిసేవరకు అతను
దేశాల్ని ఇక మోసం చేయకుండా ఉండాలని అలా
చేశాడు. ఆ తర్వాత అతను కొంతకాలం విడుదల
చేయబడాలి.[o]

**4** తర్వాత నేను సింహాసనాల్ని చూశాను.
వాటిమీద కూర్చున్న వాళ్లు తీర్పుతీర్చే అధి
కారం పొందారు. అవును, యేసు గురించి
సాక్ష్యమిచ్చినందుకు, దేవుని గురించి ప్రకటించి
నందుకు చంపబడిన* వాళ్ల రక్తాన్ని;# అలాగే
క్రూరమృగాన్ని గానీ దాని ప్రతిమను గానీ
పూజించకుండా, తమ నొసటిమీద, చేతిమీద
గుర్తు వేయించుకోకుండా ఉన్నవాళ్లను నేను
చూశాను.[a] వాళ్లు బ్రతికి, క్రీస్తుతోపాటు 1,000
సంవత్సరాలు రాజులుగా పరిపాలించారు.[b]
**5** (చనిపోయిన వాళ్లలో మిగిలినవాళ్లు[c] ఆ
1,000 సంవత్సరాలు పూర్తయ్యేవరకు బ్రతక
లేదు.) ఇది మొదటి పునరుత్థానం.[d] **6** ఈ
మొదటి పునరుత్థానంలో బ్రతికేవాళ్లు సంతో
షంగా ఉంటారు,[e] వీళ్లు పవిత్రులు. వీళ్ల మీద
రెండో మరణానికి[f] అధికారం లేదు.[g] వీళ్లు దేవు
నికి, క్రీస్తుకు యాజకులుగా[h] ఉంటారు, క్రీస్తుతో
కలిసి 1,000 సంవత్సరాలు రాజులుగా పరి
పాలిస్తారు.[i]

**7** ఆ 1,000 సంవత్సరాలు పూర్తవ్వగానే
చెరలో నుండి సాతాను విడుదల చేయబడతాడు.
**8** అప్పుడు అతను భూమి నలుమూలలా ఉన్న
దేశాల్ని, అంటే గోగును, మాగోగును మోసం
చేసి యుద్ధం కోసం సమకూర్చడానికి బయల్దేర
తాడు. వాళ్ల సంఖ్య సముద్రపు ఇసుక రేణు
వులంత ఉంది. **9** వాళ్లు భూమంతటా విస్త
రించి పవిత్రుల శిబిరాన్ని, దేవుడు ప్రేమించే
నగరాన్ని చుట్టుముట్టారు. అయితే పరలోకం
నుండి అగ్ని దిగివచ్చి వాళ్లను కాల్చేసింది.[j]
**10** వాళ్లను మోసం చేస్తున్న అపవాది అగ్ని
గంధకాల సరస్సులో పడేయబడ్డాడు. అప్పటికే
అందులో క్రూరమృగం, అబద్ధ ప్రవక్త ఉన్నారు.
వాళ్లు రాత్రింబగళ్లు, యుగయుగాలు బాధించ
బడతారు.*

**11** అప్పుడు తెల్లగా ఉన్న ఒక పెద్ద
సింహాసనాన్ని, దానిమీద కూర్చొని ఉన్న
దేవుణ్ణి[k] నేను చూశాను. భూమ్యాకాశాలు
ఆయన ముందు నుండి పారిపోయాయి,[l] వాటికి
ఎక్కడా స్థలం దొరకలేదు. **12** గొప్పవాళ్లే
గానీ, సామాన్యులే గానీ చనిపోయిన వాళ్లం
దరూ ఆ సింహాసనం ముందు నిలబడి ఉండడం
నేను చూశాను. అప్పుడు గ్రంథపు చుట్టలు విప్ప
బడ్డాయి. అయితే ఇంకో గ్రంథపు చుట్ట విప్ప
బడింది, అది జీవగ్రంథం.[m] చనిపోయినవాళ్లు
గ్రంథపు చుట్టల్లో రాసివున్న వాటి ప్రకారం తమ
తమ పనుల్ని బట్టి తీర్పు పొందారు.[n]

---

**20:4** *అక్ష., “గొడ్డలితో నరకబడిన.” #లేదా “ప్రాణాల్ని.” పదకోశం చూడండి.

**20:10** *లేదా “అదుపుచేయబడతారు; బంధించబడతారు.”

**19వ అధ్యా.**

a యెహె 39:20
b ప్రక 16:14, 16
c ప్రక 16:13
d ప్రక 13:16, 17
e ప్రక 13:15
f మత్త 10:28; 2పే 2:6; యూదా 7; ప్రక 20:14
g ప్రక 2:16; ప్రక 6:2
h యెహె 39:4

**20వ అధ్యా.**

i ప్రక 9:1
j ప్రక 12:3
k ఆది 3:1
l యోహా 8:44
m జెక 3:1; ప్రక 12:9
n ప్రక 9:11
o ప్రక 20:7

**2వ వరుస**

a ప్రక 13:15-17
b మత్త 19:28; లూకా 22:28-30; 2తి 2:12; ప్రక 1:6
c అపో 24:15
d 1కొ 15:23, 52; ఫిలి 3:10, 11; 1థె 4:16
e ప్రక 14:13
f ప్రక 2:11; ప్రక 20:14
g 1కొ 15:54
h 1పే 2:9
i ప్రక 1:6; ప్రక 5:9, 10
j 2రా 1:10
k ప్రక 4:2, 3
l 2పే 3:7
m నిర్గ 32:33; దాని 12:1
n యోహా 5:28, 29

**13** సముద్రం దానిలో ఉన్న మృతుల్ని అప్ప
గించింది. మరణం, సమాధి* వాటిలో ఉన్న
మృతుల్ని అప్పగించాయి. వాళ్లలో ప్రతీ ఒక్కరు
తమతమ పనుల్ని బట్టి తీర్పు పొందారు.[a]
**14** మరణం, సమాధి* అగ్ని సరస్సులో పడేయ
బడ్డాయి.[b] ఈ అగ్ని సరస్సు రెండో మరణాన్ని
సూచిస్తుంది.[c] **15** అంతేకాదు, ఎవరి పేర్ల
యితే జీవగ్రంథంలో లేవో వాళ్లు అగ్ని సరస్సులో
పడేయబడ్డారు.

**21** అప్పుడు నేను కొత్త ఆకాశాన్ని,
కొత్త భూమిని చూశాను.[d] ఎందుకంటే
ముందున్న ఆకాశం, భూమి గతించిపోయాయి;[e]
సముద్రం ఇక లేదు. **2** అంతేకాదు, పవిత్ర
నగరమైన కొత్త యెరూషలేము, కాబోయే భర్త
కోసం అలంకరించబడిన పెళ్లికూతురిలా[f] పర
లోకంలోని దేవుని దగ్గర నుండి దిగిరా
వడం[g] నేను చూశాను. **3** అప్పుడు సింహా
సనం నుండి వచ్చిన ఒక పెద్ద స్వరం ఇలా
చెప్పడం నేను విన్నాను: “ఇదిగో! దేవుని
నివాసం* మనుషులతో ఉంది. ఆయన వాళ్లతో
పాటు నివసిస్తాడు. వాళ్లు ఆయన ప్రజలుగా
ఉంటారు. దేవుడే స్వయంగా వాళ్లతోపాటు
ఉంటాడు.[h] **4** వాళ్ల కళ్లలో నుండి కారే ప్రతీ
కన్నీటి బొట్టును ఆయన తుడిచేస్తాడు.[i] మరణం
ఇక ఉండదు,[j] దుఃఖం గానీ ఏడ్పు గానీ నొప్పి
గానీ ఇక ఉండవు.[k] అంతకుముందున్న విష
యాలు గతించిపోయాయి.”

**5** అప్పుడు సింహాసనం మీద కూర్చొని ఉన్న
దేవుడు ఇలా అన్నాడు: “ఇదిగో! నేను అన్ని
టినీ కొత్తవిగా చేస్తున్నాను.”[l] ఆయన ఇంకా
ఇలా అన్నాడు: “ఈ మాటలు నమ్మదగి
నవి,* సత్యమైనవి కాబట్టి రాయి.” **6** ఆయన
నాతో ఇలా అన్నాడు: “అవి నెరవేరాయి! నేనే
ఆల్ఫాను, ఓమెగను.* నేనే ఆరంభాన్ని, ముగిం
పును.[m] ఎవరికైనా దాహంగా ఉంటే, వాళ్లకు
నేను జీవజలాల ఊట# నుండి ఉచితంగా
నీళ్లు ఇస్తాను.[a] **7** జయించే ప్రతీ వ్యక్తి
వీటిని పొందుతాడు.* నేను అతనికి దేవునిగా
ఉంటాను, అతను నాకు కుమారుడిగా ఉంటాడు.
**8** అయితే పిరికివాళ్లు, విశ్వాసం లేనివాళ్లు,[b]
అసహ్యమైన పనులు చేసే అపవిత్రులు,
హంతకులు,[c] లైంగిక పాపం* చేసేవాళ్లు,[d]
మంత్రతంత్రాలు చేసేవాళ్లు, విగ్రహాల్ని పూజిం
చేవాళ్లు, అబద్ధాలకోరులందరూ[e] అగ్నిగంధకా
లతో మండుతున్న సరస్సులో పడేయబడతారు.[f]
ఇది రెండో మరణాన్ని సూచిస్తుంది.”[g]

**9** చివరి ఏడు తెగుళ్లతో[h] నిండిన ఏడు
గిన్నెలు పట్టుకొని ఉన్న ఏడుగురు దేవదూతల్లో
ఒక దేవదూత వచ్చి నాతో ఇలా అన్నాడు: “రా,
గొర్రెపిల్లకు భార్య కాబోయే పెళ్లికూతుర్ని[i] నీకు
చూపిస్తాను.” **10** అతను పవిత్రశక్తి ద్వారా
నన్ను ఒక ఎత్తైన గొప్ప పర్వతానికి తీసుకెళ్లాడు.
అతను, పవిత్ర నగరమైన యెరూషలేము పర
లోకంలోని దేవుని దగ్గర నుండి దిగిరా
వడం[j] నాకు చూపించాడు. **11** దానికి దేవుని
మహిమ ఉంది.[k] అది ఎంతో అమూల్యమైన
రాయిలా, స్ఫటికమంత స్పష్టంగా మెరిసే సూర్య
కాంతపు రాయిలా ప్రకాశిస్తోంది.[l] **12** ఆ నగ
రానికి ఎత్తైన పెద్ద ప్రాకారం, 12 గుమ్మాలు
ఉన్నాయి. ఆ గుమ్మాల దగ్గర 12 మంది దేవ
దూతలు ఉన్నారు. ఆ గుమ్మాల మీద ఇశ్రాయే
లీయుల 12 గోత్రాల పేర్లు చెక్కబడి ఉన్నాయి.
**13** తూర్పు వైపు మూడు గుమ్మాలు, ఉత్తరంవైపు
మూడు గుమ్మాలు, దక్షిణం వైపు మూడు
గుమ్మాలు, పడమటి వైపు మూడు గుమ్మాలు
ఉన్నాయి.[m] **14** ఆ నగర ప్రాకారానికి 12
పునాదిరాళ్లు కూడా ఉన్నాయి. వాటిమీద
గొర్రెపిల్ల 12 మంది అపొస్తలుల 12 పేర్లు[n]
ఉన్నాయి.

**15** నాతో మాట్లాడుతున్న దేవదూత ఆ నగ
రాన్ని, దాని గుమ్మాల్ని, ప్రాకారాన్ని కొలవడా
నికి పొడవైన బంగారు కొలకర్ర చేతితో పట్టుకొని
ఉన్నాడు.[o] **16** ఆ నగరం చతురస్రాకారంలో
ఉంది; దాని పొడవు, వెడల్పు సమానం.
అతను ఆ కొలకర్రతో నగరాన్ని కొలిచినప్పుడు

---

**20:13, 14** *లేదా “హేడిస్,” అంటే మానవజాతి సాధారణ సమాధి. పదకోశం చూడండి. **21:3** *అక్ష., “డేరా.” **21:5** *లేదా “నమ్మకమైనవి.” **21:6** *ఆల్ఫా, ఓమెగ అనేవి గ్రీకు అక్షరమాలలో మొదటి, చివరి అక్షరాలు. #లేదా “బుగ్గ.”

**21:7** *అక్ష., “స్వాస్థ్యంగా పొందుతాడు.” **21:8** *పదకోశం చూడండి.

---

**20వ అధ్యా.**
a అపొ 10:42
b యెష 25:8; 1కొ 15:26
c ప్రక 2:11; ప్రక 21:8

**21వ అధ్యా.**
d యెష 65:17; యెష 66:22; 2పే 3:13
e 2పే 3:10
f ప్రక 19:7
g ప్రక 3:12
h యెహె 37:27
i ప్రక 7:17
j యెష 25:8; 1కొ 15:26
k యెష 35:10; యెష 65:19
l 2పే 3:13
m ప్రక 1:8; ప్రక 22:13

**2వ వరుస**
a కీర్త 36:9; యెష 55:1; ప్రక 7:17; ప్రక 22:1
b 1యో 5:10
c 1యో 3:15
d ఎఫె 5:5
e యోహా 8:44
f ప్రక 19:20
g సామె 10:7; హెబ్రీ 10:26, 27; ప్రక 2:11; ప్రక 20:6
h ప్రక 15:1
i ప్రక 19:7
j హెబ్రీ 12:22; ప్రక 3:12; ప్రక 21:2
k యెష 60:1, 2
l నిర్గ 24:9, 10
m ప్రక 22:14
n మత్త 10:2-4; లూకా 6:13-16; అపొ 1:13
o యెహె 40:3, 5

అది దాదాపు 2,220 కిలోమీటర్లు* ఉంది. దాని పొడవు, వెడల్పు, ఎత్తు అన్నీ సమానంగా ఉన్నాయి. **17** అతను ఆ నగర ప్రాకారాన్ని కూడా కొలిచాడు. మనిషి కొలత ప్రకారం అది 144 మూరలు* ఉంది. దేవదూత కొలత ప్రకారం కూడా అంతే ఉంది. **18** ఆ ప్రాకారం సూర్యకాంతపు రాయితో చేయబడింది;[a] ఆ నగరం స్పష్టమైన గాజు లాంటి స్వచ్ఛమైన బంగారంతో చేయబడింది. **19** ఆ నగర ప్రాకారం పునాదులు అన్నిరకాల అమూల్యమైన రాళ్లతో అలంకరించబడి ఉన్నాయి: మొదటి పునాది సూర్యకాంతపు రాయి, రెండో పునాది నీలం రాయి, మూడో పునాది యమునారాయి, నాలుగో పునాది మరకతం, **20** ఐదో పునాది వైదూర్యం, ఆరో పునాది కెంపు, ఏడో పునాది లేతపచ్చ రాయి, ఎనిమిదో పునాది గోమేధికం, తొమ్మిదో పునాది పుష్యరాగం, పదో పునాది సువర్ణ సునీయం, పదకొండో పునాది పద్మరాగం, పన్నెండో పునాది ఊదారంగు రాయి. **21** అంతేకాదు, దాని 12 గుమ్మాలు 12 ముత్యాలు. ఒక్కో గుమ్మం ఒక ముత్యంతో చేయబడింది. ఆ నగర ముఖ్యవీధి పారదర్శక గాజు లాంటి స్వచ్ఛమైన బంగారంతో చేయబడింది.

**22** ఆ నగరంలో నాకు ఆలయం కనిపించలేదు. ఎందుకంటే సర్వశక్తిమంతుడైన యెహోవా* దేవుడే[b] దాని ఆలయం, అలాగే గొర్రెపిల్ల కూడా. **23** ఆ నగరం మీద సూర్యుడు గానీ చంద్రుడు గానీ ప్రకాశించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే దేవుని మహిమ దాన్ని ప్రకాశింపజేసింది.[c] గొర్రెపిల్లే దానికి దీపం.[d] **24** ఆ నగరం వెలుగులో దేశాలు నడుస్తాయి.[e] భూమ్మీది రాజులు తమ మహిమను దానిలోకి తీసుకొస్తారు. **25** పగలు దాని గుమ్మాలు అస్సలు మూయబడవు. ఎందుకంటే అక్కడ రాత్రి అనేదే ఉండదు.[f] **26** దేశాల మహిమను, ఘనతను వాళ్లు దానిలోకి తీసుకొస్తారు.[a] **27** అయితే అపవిత్రమైనది ఏదీ, అసహ్యమైన-మోసకరమైన పనులుచేసే వాళ్లెవ్వరూ ఏ విధంగానూ దానిలో ప్రవేశించరు.[b] గొర్రెపిల్ల జీవగ్రంథంలో ఎవరి పేర్లయితే రాయబడ్డాయో వాళ్లు మాత్రమే దానిలో ప్రవేశిస్తారు.[c]

# 22

తర్వాత ఆ దేవదూత నాకు జీవజలాల నదిని[d] చూపించాడు. ఆ నది స్ఫటికంలా స్పష్టంగా ఉంది. అది దేవునికి, గొర్రెపిల్లకు చెందిన సింహాసనం నుండి ప్రవహిస్తోంది. **2** ఆ నది, నగర ముఖ్యవీధి మధ్యలో ప్రవహిస్తోంది. నదికి రెండువైపులా జీవవృక్షాలు ఉన్నాయి. అవి ప్రతీనెల ఫలిస్తూ సంవత్సరానికి 12 కాపులు కాస్తున్నాయి. ఆ వృక్షాల ఆకులు దేశాల్ని స్వస్థపర్చడం కోసం ఉన్నాయి.[e]

**3** ఇక ఎప్పటికీ ఆ నగరం మీద శాపం అనేదే ఉండదు. అయితే దేవునికి, గొర్రెపిల్లకు చెందిన సింహాసనం[f] ఆ నగరంలో ఉంటుంది. దేవుని దాసులు ఆయనకు పవిత్రసేవ చేస్తారు. **4** వాళ్లు ఆయన ముఖం చూస్తారు,[g] ఆయన పేరు వాళ్ల నొసళ్ల మీద ఉంటుంది. **5** అంతేకాదు, రాత్రి ఇక ఉండదు. దీపకాంతి గానీ సూర్యకాంతి గానీ వాళ్లకు అవసరం లేదు. ఎందుకంటే యెహోవా* దేవుడే వాళ్లమీద వెలుగు ప్రసరిస్తాడు.[h] వాళ్లు యుగయుగాలు రాజులుగా పరిపాలిస్తారు.[i]

**6** ఆ దేవదూత నాతో ఇలా అన్నాడు: "ఈ మాటలు నమ్మదగినవి,# సత్యమైనవి.[j] అవును, ప్రవక్తల్ని ప్రేరేపించిన యెహోవా* దేవుడే,[k] త్వరలో జరగబోయేవాటిని తన దాసులకు చూపించడానికి తన దూతను పంపించాడు. **7** ఇదిగో! నేను త్వరగా వస్తున్నాను.[l] ఈ గ్రంథపు చుట్టలోని ప్రవచన మాటల్ని పాటించే వ్యక్తి సంతోషంగా ఉంటాడు."[m]

**8** యోహాను అనే నేను ఈ విషయాలు విన్నాను, చూశాను. నేను వాటిని విన్నప్పుడు, చూసినప్పుడు నాకు వాటిని చూపించిన దేవదూతను ఆరాధించడానికి అతని పాదాల

**21:16** *అక్ష., "12,000 స్టేడియా." అప్పట్లో ఒక స్టేడియం 185 మీటర్లతో (606.95 అడుగులతో) సమానం. అనుబంధం B14 చూడండి. **21:17** *దాదాపు 64 మీటర్లు (210 అడుగులు). అనుబంధం B14 చూడండి. **21:22; 22:5, 6** *అనుబంధం A5 చూడండి.

**22:6** #లేదా "నమ్మకమైనవి."

**21వ అధ్యా.**
a ప్రక 4:3; ప్రక 21:10, 11
b నిర్గ 6:3
c యెష 60:19, 20; ప్రక 22:5
d యోహా 1:9; అపొ 26:13, 15; హెబ్రీ 1:3
e యెష 60:3
f యెష 60:11, 20

**2వ వరుస**
a యెష 60:5
b కీర్త 5:6; యెష 52:1; 1కొ 6:9, 10; గల 5:19-21; ప్రక 21:8
c దాని 12:1; ఫిలి 4:3; ప్రక 13:8

**22వ అధ్యా.**
d యెహె 47:1
e యెహె 47:12
f ప్రక 3:21
g మత్త 5:8
h యెష 60:19, 20; 1యో 1:5
i దాని 7:18
j తీతు 1:2
k 2తి 3:16
l ప్రక 16:15
m యోహా 13:17; ప్రక 1:3

ముందు మోకరించాను. **9** అయితే అతను నాతో ఇలా అన్నాడు: “వద్దు! అలా చేయొద్దు! నేను కూడా నీలాగే, ప్రవక్తలైన నీ సహోదరుల్లాగే, ఈ గ్రంథపు చుట్టలోని మాటల్ని పాటిస్తున్న వాళ్లలాగే ఒక దాసుణ్ణి మాత్రమే. దేవుణ్ణే ఆరాధించు.”[a]

**10** అతను నాతో ఇంకా ఇలా అన్నాడు: “ఈ గ్రంథపు చుట్టలోని ప్రవచన మాటల్ని రహస్యంగా ఉంచొద్దు. ఎందుకంటే, నిర్ణయించిన సమయం దగ్గర్లో ఉంది. **11** అన్యాయస్థుణ్ణి అన్యాయంగానే నడుచుకోనివ్వు, అపవిత్రుణ్ణి అపవిత్రంగానే నడుచుకోనివ్వు; అయితే, నీతిమంతుణ్ణి నీతిగానే నడుచుకోనివ్వు, పవిత్రుణ్ణి పవిత్రంగానే నడుచుకోనివ్వు.

**12** “‘ఇదిగో! నేను త్వరగా వస్తున్నాను. నేనిచ్చే బహుమతి నా దగ్గరే ఉంది. నేను ప్రతీ ఒక్కరికి వాళ్ల పనిని బట్టి ప్రతిఫలం ఇస్తాను.[b] **13** నేనే ఆల్ఫాను, ఓమెగను;*[c] మొదటివాణ్ణి, చివరివాణ్ణి; ఆరంభాన్ని, ముగింపును. **14** తమ వస్త్రాలు ఉతుక్కున్న వాళ్లు[d] సంతోషంగా ఉంటారు. వాళ్లకు జీవవృక్షాల దగ్గరికి వెళ్లే అధికారం ఉంటుంది,[e] వాళ్లు గుమ్మాల[f] ద్వారా నగరంలోకి వెళ్లగలుగుతారు. **15** అయితే కుక్కల లాంటివాళ్లు,* మంత్రతంత్రాలు చేసేవాళ్లు, లైంగిక పాపం# చేసేవాళ్లు, హంతకులు, విగ్రహాల్ని పూజించేవాళ్లు, అబద్ధాన్ని ప్రేమించి అబద్ధాలాడే ప్రతీ ఒక్కరు నగరం బయట ఉంటారు.’[a]

**16** “‘యేసు అనే నేను, సంఘాల ప్రయోజనం కోసం ఈ విషయాల గురించి మీకు సాక్ష్యమివ్వడానికి నా దూతను పంపించాను. నేను దావీదు వేరును, దావీదు సంతానాన్ని;[b] ప్రకాశవంతమైన వేకువ చుక్కను.’ ”[c]

**17** పవిత్రశక్తి, పెళ్లికూతురు,[d] “రండి!” అని అంటూ ఉన్నారు. దాన్ని వింటున్నవాళ్లు ఎవరైనా సరే “రండి!” అని చెప్పాలి. దాహంగా ఉన్న ఎవరినైనా సరే రానివ్వండి.[e] ఇష్టమున్న ఎవరినైనా ఉచితంగా జీవజలాలు తాగనివ్వండి.[f]

**18** “ఈ గ్రంథపు చుట్టలోని ప్రవచన మాటల్ని వినే ప్రతీ ఒక్కరికి నేను సాక్ష్యమిస్తున్నాను: వీటికి ఎవరైనా ఏదైనా కలిపితే,[g] ఈ గ్రంథపు చుట్టలో రాసివున్న తెగుళ్లను దేవుడు అతని మీదికి రప్పిస్తాడు.[h] **19** ఎవరైనా ఈ ప్రవచనానికి సంబంధించిన గ్రంథపు చుట్టలోని మాటల్లో నుండి ఏదైనా తీసేస్తే, దేవుడు అతన్ని ఈ గ్రంథపు చుట్టలో వర్ణించిన మంచివాటిని పొందనివ్వడు. అంటే దేవుడు అతన్ని జీవవృక్షాల పండ్లు[i] తిననివ్వడు, పవిత్ర నగరంలో[j] అడుగుపెట్టనివ్వడు.

**20** “ఈ విషయాల గురించి సాక్ష్యమిచ్చే వ్యక్తి ఇలా అంటున్నాడు: ‘అవును, నేను త్వరగా వస్తున్నాను.’ ”[k]

“ఆమేన్! ప్రభువైన యేసూ, రా.”

**21** యేసు ప్రభువు అపారదయ పవిత్రులకు తోడుండాలి.

**22వ అధ్యా.**
- *a* మత్త 4:10; అపో 10:25, 26; ప్రక 19:10
- *b* కీర్త 62:12; యెష 40:10
- *c* యెష 44:6; యెష 48:12; ప్రక 1:8
- *d* 1యో 1:7
- *e* ప్రక 2:7
- *f* ప్రక 21:10, 12

**2వ వరుస**
- *a* గల 5:19-21; ఎఫె 5:5; ప్రక 21:8
- *b* యెష 11:1, 10; యెష 53:2; యిర్మీ 23:5; యిర్మీ 33:15; ప్రక 5:5
- *c* సం 24:17
- *d* ప్రక 21:9
- *e* యోహా 4:14
- *f* యెష 55:1; యోహా 7:37; ప్రక 7:17; ప్రక 21:6
- *g* ద్వితీ 4:2; ద్వితీ 12:32; గల 1:8; 1యో 4:3; 2యో 9
- *h* ప్రక 15:1
- *i* ప్రక 2:7
- *j* ప్రక 21:2
- *k* ప్రక 3:11; ప్రక 22:7

**22:13** *ఆల్ఫా, ఓమెగ అనేవి గ్రీకు అక్షరమాలలో మొదటి, చివరి అక్షరాలు. **22:15** *అంటే, ఎవరి పనులైతే దేవుని దృష్టికి అసహ్యంగా ఉన్నాయో వాళ్లు. #పదకోశం చూడండి.

# బైబిలు పుస్తకాల పట్టిక

సామాన్య శకం (క్రీస్తు) పూర్వం రాసిన హీబ్రూ లేఖనాల పుస్తకాలు

| పుస్తకం పేరు | రచయిత(లు) | రాసిన స్థలం | రాయడం పూర్తైన కాలం (సా.శ.పూ.) | సంఘటనల కాలవ్యవధి (సా.శ.పూ.) |
|---|---|---|---|---|
| ఆదికాండం | మోషే | ఎడారి | 1513 | “మొదట్లో” నుండి 1657 |
| నిర్గమకాండం | మోషే | ఎడారి | 1512 | 1657-1512 |
| లేవీయకాండం | మోషే | ఎడారి | 1512 | 1 నెల (1512) |
| సంఖ్యాకాండం | మోషే | ఎడారి, మోయాబు మైదానాలు | 1473 | 1512-1473 |
| ద్వితీయోపదేశకాండం | మోషే | మోయాబు మైదానాలు | 1473 | 2 నెలలు (1473) |
| యెహోషువ | యెహోషువ | కనాను | దాదాపు 1450 | 1473–దాదాపు 1450 |
| న్యాయాధిపతులు | సమూయేలు | ఇశ్రాయేలు | దాదాపు 1100 | దాదాపు 1450–దాదాపు 1120 |
| రూతు | సమూయేలు | ఇశ్రాయేలు | దాదాపు 1090 | న్యాయాధిపతుల 11 ఏళ్ల పాలన |
| 1 సమూయేలు | సమూయేలు; గాదు; నాతాను | ఇశ్రాయేలు | దాదాపు 1078 | దాదాపు 1180-1078 |
| 2 సమూయేలు | గాదు; నాతాను | ఇశ్రాయేలు | దాదాపు 1040 | 1077–దాదాపు 1040 |
| 1 రాజులు | యిర్మీయా | యూదా, ఐగుప్తు | 1 చుట్ట 580 | దాదాపు 1040-580 |
| 2 రాజులు | యిర్మీయా | | | |
| 1 దినవృత్తాంతాలు | ఎజ్రా | యెరూషలేము (?) | 1 చుట్ట దాదాపు 460 | 1 దినవృత్తాంతాలు 9:44 తర్వాత: దాదాపు 1077-537 |
| 2 దినవృత్తాంతాలు | ఎజ్రా | యెరూషలేము (?) | | |
| ఎజ్రా | ఎజ్రా | యెరూషలేము | దాదాపు 460 | 537–దాదాపు 467 |
| నెహెమ్యా | నెహెమ్యా | యెరూషలేము | 443 తర్వాత | 456-443 తర్వాత |
| ఎస్తేరు | మొర్దెకై | షూషను, ఏలాము | దాదాపు 475 | 493–దాదాపు 475 |
| యోబు | మోషే | ఎడారి | దాదాపు 1473 | 140 ఏళ్లకన్నా ఎక్కువకాలం 1657-1473 మధ్య |
| కీర్తనలు | దావీదు, ఇతరులు | | దాదాపు 460 | |
| సామెతలు | సొలొమోను; ఆగూరు; లెమూయేలు | యెరూషలేము | దాదాపు 717 | |
| ప్రసంగి | సొలొమోను | యెరూషలేము | 1000 ముందు | |
| పరమగీతం | సొలొమోను | యెరూషలేము | దాదాపు 1020 | |
| యెషయా | యెషయా | యెరూషలేము | 732 తర్వాత | దాదాపు 778-732 తర్వాత |
| యిర్మీయా | యిర్మీయా | యూదా; ఐగుప్తు | 580 | 647-580 |
| విలాపవాక్యాలు | యిర్మీయా | యెరూషలేము దగ్గర్లో | 607 | |
| యెహెజ్కేలు | యెహెజ్కేలు | బబులోను | దాదాపు 591 | 613–దాదాపు 591 |
| దానియేలు | దానియేలు | బబులోను | దాదాపు 536 | 618–దాదాపు 536 |
| హోషేయ | హోషేయ | సమరయ (ప్రాంతం) | 745 తర్వాత | 804 ముందు–745 తర్వాత |
| యోవేలు | యోవేలు | యూదా | దాదాపు 820 (?) | |
| ఆమోసు | ఆమోసు | యూదా | దాదాపు 804 | |
| ఓబద్యా | ఓబద్యా | | దాదాపు 607 | |
| యోనా | యోనా | | దాదాపు 844 | |
| మీకా | మీకా | యూదా | 717 ముందు | దాదాపు 777-717 |
| నహూము | నహూము | యూదా | 632 ముందు | |
| హబక్కూకు | హబక్కూకు | యూదా | దాదాపు 628 (?) | |
| జెఫన్యా | జెఫన్యా | యూదా | 648 ముందు | |
| హగ్గయి | హగ్గయి | తిరిగి కట్టిన యెరూషలేము | 520 | 112 రోజులు (520) |
| జెకర్యా | జెకర్యా | తిరిగి కట్టిన యెరూషలేము | 518 | 520-518 |
| మలాకీ | మలాకీ | తిరిగి కట్టిన యెరూషలేము | 443 తర్వాత | |

# బైబిలు పుస్తకాల పట్టిక

సామాన్య (క్రీస్తు) శకంలో రాసిన గ్రీకు లేఖనాల పుస్తకాలు

| పుస్తకం పేరు | రచయిత | రాసిన స్థలం | రాయడం పూర్తైన కాలం (సా.శ.) | సంఘటనల కాలవ్యవధి |
|---|---|---|---|---|
| మత్తయి | మత్తయి | ఇశ్రాయేలు | దాదాపు 41 | సా.శ.పూ. 2–సా.శ. 33 |
| మార్కు | మార్కు | రోము | దాదాపు 60-65 | సా.శ. 29-33 |
| లూకా | లూకా | కైసరయ | దాదాపు 56-58 | సా.శ.పూ. 3–సా.శ. 33 |
| యోహాను | అపొస్తలుడైన యోహాను | ఎఫెసు, లేదా ఆ దగ్గర్లో | దాదాపు 98 | 1:19 నుండి, సా.శ. 29-33 |
| అపొస్తలుల కార్యాలు | లూకా | రోము | దాదాపు 61 | సా.శ. 33–దాదాపు 61 |
| రోమీయులు | పౌలు | కొరింథు | దాదాపు 56 | |
| 1 కొరింథీయులు | పౌలు | ఎఫెసు | దాదాపు 55 | |
| 2 కొరింథీయులు | పౌలు | మాసిదోనియ | దాదాపు 55 | |
| గలతీయులు | పౌలు | కొరింథు లేదా సిరియాలోని అంతియొకయ | దాదాపు 50-52 | |
| ఎఫెసీయులు | పౌలు | రోము | దాదాపు 60-61 | |
| ఫిలిప్పీయులు | పౌలు | రోము | దాదాపు 60-61 | |
| కొలొస్సయులు | పౌలు | రోము | దాదాపు 60-61 | |
| 1 థెస్సలొనీకయులు | పౌలు | కొరింథు | దాదాపు 50 | |
| 2 థెస్సలొనీకయులు | పౌలు | కొరింథు | దాదాపు 51 | |
| 1 తిమోతి | పౌలు | మాసిదోనియ | దాదాపు 61-64 | |
| 2 తిమోతి | పౌలు | రోము | దాదాపు 65 | |
| తీతు | పౌలు | మాసిదోనియ (?) | దాదాపు 61-64 | |
| ఫిలేమోను | పౌలు | రోము | దాదాపు 60-61 | |
| హెబ్రీయులు | పౌలు | రోము | దాదాపు 61 | |
| యాకోబు | యాకోబు (యేసు తమ్ముడు) | యెరూషలేము | 62 ముందు | |
| 1 పేతురు | పేతురు | బబులోను | దాదాపు 62-64 | |
| 2 పేతురు | పేతురు | బబులోను (?) | దాదాపు 64 | |
| 1 యోహాను | అపొస్తలుడైన యోహాను | ఎఫెసు, లేదా ఆ దగ్గర్లో | దాదాపు 98 | |
| 2 యోహాను | అపొస్తలుడైన యోహాను | ఎఫెసు, లేదా ఆ దగ్గర్లో | దాదాపు 98 | |
| 3 యోహాను | అపొస్తలుడైన యోహాను | ఎఫెసు, లేదా ఆ దగ్గర్లో | దాదాపు 98 | |
| యూదా | యూదా (యేసు తమ్ముడు) | ఇశ్రాయేలు (?) | దాదాపు 65 | |
| ప్రకటన | అపొస్తలుడైన యోహాను | పత్మాసు | దాదాపు 96 | |

[కొన్ని పుస్తకాల రచయితల పేర్లు, వాటిని రాసిన స్థలాల పేర్లు ఖచ్చితంగా తెలీదు. చాలా తేదీలు సుమారుగా చెప్పినవే.]

## అధస్సూచీల్లోని చిన్న పేరు అర్థం

| | |
|---|---|
| అక్ష. | అక్షరార్థంగా |
| మి.లీ. | మిల్లీ లీటర్లు |

# బైబిలు పదాల అకారాది పట్టిక

బైబిలు పుస్తకాల చిన్న పేర్ల కోసం 40వ పేజీ చూడండి

**అ**

**అంగీకరించట్లేదు,** యోహా 8:37 మీరు నా బోధల్ని ~
**అంచనా,** రోమా 12:3 తన గురించి తాను ఎక్కువగా ~ వేసుకోవద్దు
**అంజూర చెట్టు,** 1రా 4:25 వాళ్లవాళ్ల ద్రాక్షచెట్టు, ~ కింద సురక్షితంగా
మీకా 4:4 ప్రతీ ఒక్కరు తమ ద్రాక్షచెట్టు, తమ ~ కింద
మత్త 21:19 వెంటనే ఆ ~ ఎండిపోయింది
మార్కు 13:28 ~ ఉదాహరణను గమనించండి
**అంటిపెట్టుకొని,** ఆది 2:24 అమ్మానాన్నల్ని విడిచిపెట్టి, భార్యను ~
ద్వితీ 10:20 యెహోవాకు ~ ఉండాలి
లూకా 22:28 కష్టాల్లో నన్ను ~ ఉన్నవాళ్లు
రోమా 12:9 మంచిదాన్ని ~ ఉండండి
**అంటువ్యాధులు,** లూకా 21:11 ఒక ప్రాంతం తర్వాత ఇంకో ప్రాంతంలో ~
**అంతం,** మత్త 24:14 ఆ తర్వాత ~ వస్తుంది
**అంతరంగంలోని,** ప్రక 2:23 ~ ఆలోచనల్ని పరిశోధించేవాడిని
**అంతరంగాన్ని,** కీర్త 26:2 నా ~ శుద్ధి చేయి
**అందం,** సామె 31:30 ~ అబద్ధం కావచ్చు, సౌందర్యం నశించిపోవచ్చు
**అందరూ,** యిర్మీ 8:6 ~ నడిచే దారిలోకి వెళ్తున్నారు
**అంధకారం,** జెఫ 1:15 చీకటి, ~ కమ్ముకునే రోజు
**అకస్మాత్తుగా,** లూకా 21:34 ఆ రోజు ~ మీ మీదికి వస్తుంది
**అకుల,** అపొ 18:2 ~ అనే యూదుడు కలిశాడు
**అక్రమంగా,** మత్త 7:23 ~ నడుచుకునేవాళ్లారా, వెళ్లిపోండి!
**అక్రమ లాభం,** సామె 15:27 ~ సంపాదించేవాడు సమస్యలు తెచ్చిపెడతాడు
**అగాధం,** ప్రక 11:7 ~ నుండి పైకి వచ్చిన క్రూరమృగం
ప్రక 17:8 క్రూరమృగం ~ నుండి పైకి వస్తుంది
ప్రక 20:3 ~లో పడేసి
**అగౌరవంగా,** 2స 12:14 యెహోవా పట్ల ఎంతో ~ ప్రవర్తించావు
**అగ్ని,** యిర్మీ 20:9 నా ఎముకల్లో మూయబడిన ~లా
1కొ 3:13 ~ ఒక్కొక్కరి పని ఎంత నాణ్యంగా ఉందో బయటపెడుతుంది
2తి 1:6 నీకు ఇచ్చిన వరాన్ని ~ రాజేసినట్టు రాజేయమని
2పే 3:7 ఇప్పుడున్న భూమి ~లో నాశనం కావడానికి
**అజాజేలు,** లేవీ 16:8 అహరోను ~ పేరున చీట్లు వేస్తాడు
**అడగక,** మత్త 6:8 ~ముందే మీకేమి అవసరమో తండ్రికి తెలుసు
**అడిగిన,** యోబు 23:12 ~ దానికన్నా ఎక్కువే
**అడిగినా,** యోహా 14:13 నా పేరున మీరు ఏది ~ అది చేస్తాను
1యో 5:14 ఆయన ఇష్టానికి తగ్గట్టు ఏది ~
**అడిగే,** ఎఫె 3:20 మనం ~ వాటన్నిటికన్నా ఎంతో గొప్పవాటిని
**అడుగు,** కీర్త 2:8 నన్ను ~, దేశాల్ని నీకు ఇస్తాను
**అడుగుజాడల్లో,** 1పే 2:21 క్రీస్తు ~ నడవాలని
**అడుగుతున్నాడు,** ద్వితీ 10:12 యెహోవా నిన్ను ఏమి ~?
మీకా 6:8 యెహోవా నిన్నేమి ~?
**అడుగుతూ,** మత్త 7:7 ~ ఉండండి, ఇవ్వబడుతుంది
**అడుగును,** యిర్మీ 10:23 ~ నిర్దేశించుకునే అధికారం లేదు
**అడ్డుకుంటున్నది,** 2థె 2:6 పాపపురుషున్ని ~ ఎవరో మీకు తెలుసు
**అడ్డుకుంటున్నారు,** 1థె 2:16 మంచివార్త ప్రకటిస్తుంటే వాళ్లు ~
**అడ్డుకోగలరు,** యెష 14:27 యెహోవా నిర్ణయించాడు, ఎవరు ~?
**అడ్డురాయి,** రోమా 14:13 సహోదరుని ముందు ~ పెట్టకూడదని
**అణకువ,** సామె 11:2 ~ గలవాళ్ల దగ్గర తెలివి ఉంటుంది
మీకా 6:8 ~ కలిగి నీ దేవునితో నడవడం
1తి 2:9 స్త్రీలు ~తో అలంకరించుకోవాలి
**అణచివేత,** కీర్త 72:14 ~ నుండి, దౌర్జన్యం నుండి రక్షిస్తాడు
ప్రస 7:7 ~ తెలివిగలవాణ్ణి పిచ్చివాణ్ణి చేయగలదు
**అణచివేస్తాయి,** మార్కు 4:19 వాక్యాన్ని ~, దాంతో అది ఫలించకుండా పోతుంది
**అతిథి,** కీర్త 15:1 నీ గుడారంలో ఎవరు ~గా ఉండగలరు?
**అతిథిమర్యాదలు,** 3యో 8 అలాంటివాళ్లకు ~ చేయాల్సిన బాధ్యత
**అత్యాశ,** లూకా 12:15 ఏ రకమైన ~కూ చోటివ్వకుండా జాగ్రత్తపడండి
కొలొ 3:5 విగ్రహపూజతో సమానమైన ~
**అత్యాశపరునితో,** 1కొ 5:11 ~ సహవాసం మానేయాలి
**అత్యాశపరులు,** 1కొ 6:10 ~ రాజ్యానికి వారసులు అవ్వరు
**అదుపు,** సామె 10:19 పెదాల్ని ~ చేసుకునేవాడు బుద్ధిగలవాడు
సామె 16:32 కోపాన్ని ~ చేసుకునేవాడు శక్తిమంతుడు
సామె 29:15 ~లో పెట్టని పిల్లవాడు అవమానం తీసుకొస్తాడు
1కొ 6:12 నన్ను ~లో పెట్టుకునే అవకాశం దేనికీ ఇవ్వను
1కొ 9:27 నా శరీరాన్ని ~లో పెట్టుకుంటున్నాను
1థె 4:4 శరీరాన్ని ఎలా ~లో ఉంచుకోవాలో తెలిసుండాలి
**అదృశ్య,** యోహా 4:24 దేవుడు ~ వ్యక్తి, ఆయన్ని ఆరాధించేవాళ్లు
రోమా 1:20 ~ లక్షణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి
**అదృశ్యుడు,** 2కొ 3:17 యెహోవా ~
**అదృశ్యుడైన,** హెబ్రీ 11:27 ~ దేవుణ్ణి చూస్తున్నట్టు

**అదృష్ట,** యెష 65:11 ~ దేవతకు పానీయార్పణలు అర్పిస్తారు
**అద్దం,** 1కొ 13:12 లోహపు ~లో
యాకో 1:23 ~లో తన ముఖం చూసుకునే
**అద్దాల్లా,** 2కొ 3:18 ~ మహిమను ప్రతిఫలిస్తున్నాం
**అద్భుతంగా,** కీర్త 139:14 నేను ~ చేయబడ్డాను
**అధికారం,** మత్త 28:18 నాకు పూర్తి ~ ఇవ్వబడింది
లూకా 4:6 ఈ ~ అంతటినీ, వాటి మహిమను ఇస్తాను
1కొ 6:12 అన్నీ చేసే ~ ఉంది, అన్నీ ప్రయోజనకరమైనవి కావు
**అధికారాన్ని,** సామె 28:16 వివేచనలేని నాయకుడు ~ దుర్వినియోగం
1కొ 9:18 నాకున్న ~ దుర్వినియోగం చేయకుండా
2పే 2:10 ~ ధిక్కరించేవాళ్లను
**అధికారాలకు,** రోమా 13:1 పై ~ లోబడివుండాలి
తీతు 3:1 ~ విధేయులుగా, మంచిపనికి సిద్ధంగా
**అధికారి,** అపొ 8:27 ఇదిగో! ఇతియోపీయుడైన ఒక ~
**అధిపతి,** యెష 9:6 శాంతికి ~ అని ఆయనకు పేరు
**అధిపతులు,** కీర్త 45:16 వాళ్లను భూమంతటా ~గా నియమిస్తావు
యెష 32:1 ~ న్యాయం కోసం పరిపాలన చేస్తారు
**అధైర్యపడం,** 2కొ 4:1 ఈ పరిచర్య ఇచ్చాడు, మేము ~
2కొ 4:16 అందుకే, మనం ~
**అననీయ,** అపొ 5:1 ~ తన భార్య సప్పీరాతో
**అనర్గళంగా,** నిర్గ 4:10 నేను ~ మాట్లాడే వ్యక్తిని కాదు
**అనాథల్ని,** యాకో 1:27 ~, విధవరాళ్లను ఆదుకోవడం
**అనారోగ్యం,** కీర్త 41:3 ~తో మంచం పట్టినప్పుడు ఆదుకుంటాడు
యాకో 5:14 మీలో ఎవరైనా ~గా ఉన్నారా?
**అనావృష్టి,** యిర్మీ 17:8 ~ సంవత్సరంలో ఆందోళనపడడు
**అనీతిమంతుల్ని,** అపొ 24:15 ~ తిరిగి బ్రతికిస్తాడని
**అనుకరించండి,** ఎఫె 5:1 దేవునికి పిల్లల్లా ఆయన్ని ~
**అనుకూలమైన,** 2కొ 6:2 ఇదే చాలా ~ సమయం
**అనుకోని,** ప్రస 9:11 ~ సమయాల్లో, ~ సంఘటనలు ఎదురౌతాయి
మత్త 24:44 మీరు ~ సమయంలో
**అనుభవంలేని,** కీర్త 19:7 ~వాళ్లను తెలివిగలవాళ్లుగా చేస్తుంది
సామె 14:15 ~వాడు ప్రతీ మాట నమ్ముతాడు
సామె 22:3 ~వాడు పర్యవసానాలు అనుభవిస్తాడు
**అనుసరించు,** మత్త 19:21 వచ్చి నన్ను ~
**అనుసరిస్తాయి,** యోహా 10:27 నా గొర్రెలు వింటాయి, నన్ను ~
**అన్న,** లూకా 2:36, 37 ~ అనే ఒక ప్రవక్త్రికి 84 ఏళ్లు
**అన్నిరకాల,** 1కొ 9:22 ~ ప్రజలకు సహాయం చేయడానికి
**అన్యజనులకు,** లూకా 21:24 ~ నిర్ణయించిన కాలాలు పూర్తయ్యేవరకు
**అన్యాయం,** ద్వితీ 32:4 దేవుడు ఎన్నడూ ~ చేయడు
1కొ 6:7 మీరే ~ సహించడం నయం కాదా
1పే 2:19 ~గా బాధలుపడేవాళ్లను దేవుడు ఇష్టపడతాడు
**అన్యాయస్థుడా,** రోమా 9:14 దేవుడు ~? కానేకాదు!
**అన్యాయస్థులు,** 1కొ 6:9 ~ దేవుని రాజ్యానికి వారసులు అవ్వరు
**అపరాధుల్లో,** లూకా 22:37 ఆయన ~ ఒకడిగా లెక్కించబడ్డాడు
**అపరిపూర్ణ మనుషుల్లా,** కొలొ 2:18 అలాంటివాళ్లు ~ ఆలోచిస్తూ
**అపవాది,** మత్త 25:41 ~, అతని చెడ్డదూతలు నిత్యాగ్నిలోకి
లూకా 4:6 అధికారం నాకు అప్పగించబడింది అని ~ అన్నాడు
లూకా 8:12 ~ వచ్చి హృదయాల్లో నుండి వాక్యాన్ని ఎత్తుకెళ్లిపోతాడు
యోహా 8:44 మీ తండ్రి ~
ఎఫె 4:27 ~కి అవకాశం ఇవ్వకండి
ఎఫె 6:11 ~ పన్నాగాలకు స్థిరంగా నిలబడండి
యాకో 4:7 ~ని ఎదిరించండి, అప్పుడు అతను పారిపోతాడు
1పే 5:8 ~ గర్జించే సింహంలా తిరుగుతున్నాడు
1యో 3:8 ~ పనుల్ని నాశనం చేయడానికే
ప్రక 12:12 శ్రమ. ఎందుకంటే ~ దిగివచ్చాడు
ప్రక 20:10 ~ అగ్నిగంధకాల సరస్సులో పడేయబడ్డాడు
**అపవిత్రం,** యెహె 39:7 ఇక నా పేరును ~ చేయనివ్వను
**అపవిత్రత,** కొలొ 3:5 లైంగిక పాపం, ~ వంటివి
**అపవిత్రమైన,** రోమా 1:24 ~ పనులు చేసేలా దేవుడు వాళ్లను వదిలేశాడు
**అపవిత్రుడికి,** యోబు 14:4 ~ పవిత్రుడు పుడతాడా?
**అపవిత్రుణ్ణి,** లేవీ 13:45 ~! ~! అని అరవాలి
**అపహరించిన,** ద్వితీ 24:7 ~ వ్యక్తిని చంపేయాలి
**అపాయానికి,** సామె 3:25 హఠాత్తుగా వచ్చే ~ భయపడవు
**అపాయాన్ని,** సామె 22:3 వివేకం గలవాడు ~ చూసి దాక్కుంటాడు
**అపారదయ,** యోహా 1:17 ~ను యేసు ద్వారా ఇచ్చాడు
1కొ 15:10 దేవుని ~ వృథా కాలేదు
2కొ 6:1 ~ ఉద్దేశాన్ని మర్చిపోకండి
2కొ 12:9 నా ~ నీకు చాలు
**అపొల్లో,** అపొ 18:24 ~ మంచి ప్రసంగీకుడు
**అపొస్తలుల,** 2కొ 11:5 అతిశ్రేష్ఠులైన మీ ~
**అపొస్తలులందరిలో,** 1కొ 15:9 ~ తక్కువవాణ్ణి
**అపొస్తలులు,** మత్త 10:2 12 మంది ~ ఎవరంటే
అపొ 15:6 ~, పెద్దలు సమావేశమయ్యారు
**అప్పగించు,** రోమా 6:13 మిమ్మల్ని దేవునికి ~కోండి
1పే 2:23 తనను తాను ~కున్నాడు
1పే 4:19 సృష్టికర్తకు తమను తాము ~కుంటూ
**అప్పగిస్తాడు,** మత్త 26:21 మీలో ఒకతను నన్ను ~
**అప్పగిస్తారు,** లూకా 16:11 నిజమైన సంపదల్ని ఎవరు మీకు ~?
**అప్పగిస్తున్నాను,** కీర్త 31:5 నా ప్రాణాన్ని నీ చేతికి ~
**అప్పు,** కీర్త 37:21 దుష్టుడు ~ తీసుకొని తిరిగి ఇవ్వడు
సామె 11:15 ~కు హామీగా ఉండే వ్యక్తి
సామె 19:17 పేదవాళ్ల మీద దయ, యెహోవాకు ~
సామె 22:7 ~ చేసినవాడు అప్పిచ్చినవాడికి దాసుడు
లూకా 6:35 తిరిగి ఏమీ ఆశించకుండా ~ ఇస్తూ ఉండండి

**అప్పులు,** మత్త 6:12 మేము క్షమించినట్టే, మా ~ కూడా క్షమించు
**అప్రమత్తంగా,** మత్త 10:16 పాముల్లా ~, పావురాల్లా కపటం లేకుండా
**అబద్ధ,** మత్త 26:59 మహాసభ వాళ్లందరూ ~ సాక్ష్యాల కోసం చూస్తూ ఉన్నారు
**అబద్ధ క్రీస్తులు,** మత్త 24:24 ~, అబద్ధ ప్రవక్తలు పుట్టుకొచ్చి
**అబద్ధ ప్రవక్తలు,** మత్త 7:15 గొర్రె తోలు కప్పుకొని వచ్చే ~
మత్త 24:11 ~ పుట్టుకొచ్చి, తప్పుదారి పట్టిస్తారు
మార్కు 13:22 ~ అద్భుతాలు చేస్తారు
**అబద్ధ బోధ,** తీతు 3:10 ~ వ్యాప్తిచేసే వ్యక్తికి బుద్ధిచెప్పు
**అబద్ధమాడకండి,** కొలొ 3:9 ఒకరితో ఒకరు ~
**అబద్ధమాడలేని,** తీతు 1:2 ~ దేవుడు వాగ్దానం చేశాడు
**అబద్ధాన్ని,** 2థె 2:11 వాళ్లు ~ నమ్మేలా
**అబద్ధాలకోరు,** సామె 19:22 ~గా ఉండడం కన్నా పేదవాడిగా ఉండడం మేలు
యోహా 8:44 అపవాది ~, అబద్ధానికి తండ్రి
**అబద్ధాలాడే,** కీర్త 101:7 ~ వాళ్లెవ్వరూ నా కళ్లముందు నిలబడరు
**అబీగయీలు,** 1స 25:3 ~ వివేచనగలది, అందంగా ఉంటుంది
**అబ్రాహాము,** ఆది 21:12 దేవుడు ~తో ఆమె మాట విను అన్నాడు
2ది 20:7 నీ స్నేహితుడైన ~
మత్త 22:32 ~కు దేవుణ్ణి, బ్రతికున్నవాళ్లకే దేవుడు
రోమా 4:3 ~ విశ్వాసం ఉంచాడు, నీతిమంతునిగా ఎంచబడ్డాడు
**అభిప్రాయాల,** 1రా 18:21 రెండు ~ మధ్య ఎంతకాలం ఊగిసలాడుతుంటారు?
**అభిప్రాయాల్ని,** రోమా 14:1 వ్యక్తిగత ~ బట్టి తీర్పు తీర్చకండి
**అభిషిక్తునికి,** కీర్త 2:2 భూరాజులు ~ వ్యతిరేకంగా నిలబడ్డారు
**అభిషిక్తుల్ని,** కీర్త 105:15 నా ~ ముట్టకండి
**అభిషేకించాడు,** 1స 16:13 సమూయేలు దావీదును ~
యెష 61:1 మంచివార్త ప్రకటించడానికి యెహోవా నన్ను ~
**అభ్యంతరం,** 1కొ 10:32 ~ కలిగించకుండా చూసుకోండి
**అభ్యర్థనలు,** 1తి 2:1 ~, ప్రార్థనలు చేయాలి
హెబ్రీ 5:7 క్రీస్తు ~, విన్నపాలు చేశాడు
**అమూల్యమైన,** దాని 9:23 నువ్వు ఎంతో ~వాడివి
1పే 1:19 ~ క్రీస్తు రక్తంతో
**అమ్మ,** లూకా 8:21 వీళ్లే మా ~, నా తమ్ముళ్లు
యోహా 19:27 ఆ శిష్యుడితో, ఇదిగో! మీ ~! అన్నాడు
**అమ్మానాన్నల,** లూకా 18:29 రాజ్యం కోసం ~ను విడిచి పెట్టి
ఎఫె 6:1 మీ ~ మాట వినండి
కొలొ 3:20 ప్రతీ విషయంలో మీ ~ మాట వినండి
**అమ్మానాన్నలు,** లూకా 21:16 చివరికి ~ అప్పగిస్తారు
**అమ్మానాన్నల్ని,** ఆది 2:24 తన ~ విడిచిపెట్టి
నిర్గ 20:12 మీ ~ గౌరవించు
**అమ్మాయి,** 2రా 5:2 ఒక ~ని బందీగా తీసుకొచ్చారు
**అమ్ముకుంటూ,** 2కొ 2:17 వాక్యాన్ని ~ తిరగట్లేదు
**అయోమయం,** 2థె 2:2 ~లో పడిపోకండి, భయాందోళనలకు గురికాకండి
**అరవడం,** ఎఫె 4:31 ~, తిట్టడం మానేయండి
**అరారాతు,** ఆది 8:4 ఓడ ~ మీద ఆగింది
**అరేయొపగు,** అపొ 17:22 పౌలు ~లో నిలబడి ఇలా అన్నాడు
**అర్తెమి,** అపొ 19:34 ~ గొప్పది! అని కేకలు వేయడం
**అర్థం,** హెబ్రీ 4:15 బలహీనతల్ని ~ చేసుకోలేనివాడు కాదు
**అర్థంచేసుకునేలా,** అపొ 17:2 లేఖనాలు ~ సహాయం చేయడానికి ప్రయత్నించాడు
**అర్థం చేసుకోవడానికి,** నెహె 8:8 చదువుతున్న దాన్ని ~ సహాయం
**అర్థంపర్థంలేని,** లూకా 24:11 ~ మాటల్లా అనిపించాయి
ఎఫె 4:17 ~ ఆలోచనల ప్రకారం
**అర్థాన్ని వివరించేవాళ్లా,** 1కొ 12:30 అందరూ భాషల ~?
**అర్పించను,** 2స 24:24 వెల ఇవ్వకుండా తీసుకున్న వాటిని ~
**అర్హత,** మత్త 10:37 నా శిష్యుడిగా ఉండే ~ లేదు
లూకా 15:19 నీ కుమారుణ్ణని అనిపించుకునే ~ నాకు లేదు
**అర్హత లేకుండా,** 1కొ 11:27 ~ ప్రభువు గిన్నెలోది తాగుతారో
**అర్హుడవు,** ప్రక 4:11 నువ్వు అన్నిటినీ సృష్టించావు, నువ్వు ~
**అర్హులు,** అపొ 13:46 శాశ్వత జీవితం పొందడానికి ~ అని మీరు అనుకోవట్లేదు
2థె 1:5 దేవుని రాజ్యానికి ~గా ఎంచబడతారు
**అర్హులో,** మత్త 10:11 ఎవరు మీ సందేశానికి ~ వెదకండి
**అర్హులౌతారు,** 2తి 2:2 ఇతరులకు బోధించడానికి తగినవిధంగా ~
**అర్హుల్ని,** 2కొ 3:5 మమ్మల్ని ~ చేసింది దేవుడే
**అలంకరణ,** 1పే 3:3 పైకి కనిపించే ~ మీద దృష్టి పెట్టకండి
**అలంకరిస్తారు,** తీతు 2:10 దేవుని బోధను ~
**అలవాటుగా,** 1యో 3:6 ఆయనతో ఐక్యంగా ఉన్నవాళ్లు ~ పాపం చేయరు
**అలసిన,** సామె 25:25 ~ ప్రాణానికి చల్లటి నీళ్ల లాంటిది
**అలసిపోకుండా,** గల 6:9 ~ ఉంటే పంట కోస్తాం
**అలసిపోడు,** యెష 40:28 యెహోవా ఎప్పుడూ ~
**అలసిపోయి,** హెబ్రీ 12:3 ~ పట్టువదలకుండా ఉండేలా
**అలసిపోయిన,** యెష 40:29 ~ వాళ్లకు శక్తినిస్తాడు
యెష 50:4 ~ వ్యక్తికి సరైన మాటలతో
**అలా చేయవు,** ఆది 18:25 నువ్వు ఎన్నడూ ~
**అలుసుగా,** యూదా 4 ~ తీసుకుని లెక్కలేనట్టు ప్రవర్తిస్తున్నారు
**అల్పుడు,** యెష 60:22 ~ వెయ్యిమంది అవుతాడు
**అల్పుణ్ణి,** కీర్త 119:141 నేను ~, నీచంగా చూస్తున్నారు. అయినా
**అల్లరిమూక,** అపొ 17:5 చెడ్డవాళ్లను పోగుచేసి ఒక ~ను తయారుచేశారు
**అవకాశం,** గల 6:10 ~ ఉన్నంతవరకు మంచి చేద్దాం
ఫిలి 1:29 ఆయన కోసం బాధలు అనుభవించే ~

**అవకాశాన్ని,** 1కొ 16:9 సేవచేసే గొప్ప ~ నా ముందు ఉంచాడు
**అవగాహన,** 1రా 3:11 ~ కోసం అడిగావు
కీర్త 119:99 బోధకులందరి కన్నా నాకు ఎక్కువ ~
సామె 3:5 నీ సొంత ~ మీద ఆధారపడకు
సామె 4:7 వాటితోపాటు ~ను సంపాదించు
సామె 19:11 లోతైన ~ కోపాన్ని చల్లారుస్తుంది
దాని 11:33 చాలామందికి ~ కల్పిస్తారు
దాని 12:3 లోతైన ~ ఉన్నవాళ్లు ప్రకాశవంతంగా మెరుస్తారు
**అవమానకరమైన,** ఎఫె 5:4 ~ ప్రవర్తన, మూర్ఖంగా మాట్లాడడం
**అవమానాలపాలు,** కీర్త 25:3 నీ మీద ఆశపెట్టుకునే వాళ్లు ~ కారు
**అవమానించలేదు,** 1పే 2:23 అవమానించినప్పుడు తిరిగి ~
**అవమానించాలని,** 1కొ 4:14 ~ రాయట్లేదు, ఉపదేశించడానికే రాస్తున్నాను
**అవయవాన్ని,** 1కొ 12:18 దేవుడు శరీరంలోని ప్రతీ ~ చక్కగా అమర్చాడు
**అవసరమని,** మత్త 6:32 ఇవన్నీ ~ తండ్రికి తెలుసు
**అవసరాన్ని,** 1కొ 7:3 భర్త తన భార్య ~ తీర్చాలి
**అవసరాల్ని,** రోమా 12:13 పవిత్రుల ~ బట్టి పంచుకోండి
**అవినీతికి,** దాని 6:4 దానియేలు అశ్రద్ధగా ఉండేవాడు కాదు, ~ పాల్పడేవాడు కాదు
**అవిశ్వాసియైన,** 1కొ 7:12 ~ భార్య ఉండి, ఆమెకు కలిసి ఉండడం ఇష్టమైతే
**అవిశ్వాసుల,** 1కొ 6:6 న్యాయస్థానానికి, అదీ ~ దగ్గరికి
2కొ 6:14 ~తో జతకట్టకండి
**అవుతాను,** నిర్గ 3:14 ఎలా అవ్వాలని అనుకుంటే అలా ~ పంపించాడు
**అవును,** మత్త 5:37 ~ అంటే ~ అన్నట్టే ఉండాలి
**అశ్రద్ధగా,** దాని 6:4 దానియేలు పనిలో ~ ఉండేవాడు కాదు
**అసంతృప్తి,** యూదా 16 సణుగుతారు, ~ వ్యక్తం చేస్తారు
**అసంపూర్ణం,** 1కొ 13:9 మన జ్ఞానం ~
**అసభ్యమైన,** ఎఫె 5:4 మూర్ఖంగా మాట్లాడడం, ~ హాస్యం
కొలొ 3:8 ~ మాటలు రాకూడదు
**అసహజమైన,** యూదా 7 ~ శరీర కోరికలు తీర్చుకోవడంలో
**అసహ్యమైన,** రోమా 1:27 పురుషులతో పురుషులు ~ పనులు చేస్తూ
**అసహ్యమైన వస్తువు,** మత్త 24:15 నాశనాన్ని కలగజేసే ~
**అసహ్యించుకోండి,** కీర్త 97:10 యెహోవాను ప్రేమించేవాళ్లారా, చెడును ~
రోమా 12:9 చెడ్డదాన్ని ~ మంచిదాన్ని అంటిపెట్టుకోండి
**అసహ్యించుకోవడమే,** సామె 8:13 యెహోవాకు భయపడడం చెడును ~
**అసాధ్యం,** యోబు 42:2 ఏదీ నీకు ~ కాదు
**అసాధ్యమే,** మత్త 19:26 మనుషులకు ~ కానీ దేవునికి అన్నీ సాధ్యమే
**అసూయ,** కీర్త 106:16 వాళ్లు మోషే మీద ~పడ్డారు
సామె 14:30 ~ ఎముకలకు కుళ్లు
1కొ 13:4 ప్రేమ ~పడదు
**అహంకారం,** ద్వితీ 17:12 వినకుండా, ఎవరైనా ~గా ప్రవర్తిస్తే
1స 15:23 ~గా ప్రవర్తించడం, విగ్రహపూజతో సమానం
కీర్త 19:13 ~తో పనులు చేయకుండా ఆపు
సామె 11:2 ~ వెనకే అవమానం
**అహాన్ని,** ఫిలి 2:3 ~ చూపించకండి

**ఆ**

**ఆందోళన,** కీర్త 94:19 ~లు ఉక్కిరిబిక్కిరి చేసినప్పుడు నువ్వే ఓదార్చావు
సామె 12:25 హృదయంలో ఉన్న ~ దాన్ని కృంగదీస్తుంది
యెష 41:10 ~పడకు, ఎందుకంటే నేను నీ దేవుణ్ణి
మత్త 6:34 రేపటి గురించి ఎప్పుడూ ~ పడకండి
మత్త 10:19 ఏమి మాట్లాడాలి అని ~ పడకండి
మార్కు 4:19 వ్యవస్థలో ఉన్న ~లు, మోసకరమైన శక్తి
లూకా 8:14 ~లు, సిరిసంపదలు, సుఖాల వల్ల పక్కదారి పట్టి
లూకా 12:25 ~ వల్ల ఆయుష్షు కాస్తయినా పెంచుకోగలరా?
1కొ 7:32 మీకు ఏ ~ ఉండకూడదన్నదే నా కోరిక
ఫిలి 4:6 ఏ విషయం గురించీ ~ పడకండి
**ఆకర్షిస్తేనే,** యోహా 6:44 తండ్రి ~ తప్ప
**ఆకలి,** యెష 65:13 నా సేవకులు భోజనం చేస్తారు, కానీ మీరు ~గా
1పే 2:2 వాక్యం అనే పాల మీద ~ని పెంచుకోండి
**ఆకలిదప్పులతో,** యెష 49:10 వాళ్లు ~ అలమటించరు
**ఆకాను,** యెహో 7:1 ~ కొన్నిటిని తీసుకున్నాడు
**ఆకాశం,** కీర్త 19:1 ~ దేవుని మహిమను చాటుతోంది
2పే 3:13 కొత్త ~ కోసం, కొత్త భూమి కోసం
**ఆకాశపక్షుల్ని,** మత్త 6:26 ~ బాగా గమనించండి
**ఆకాశాన్ని,** కీర్త 8:3 నేను నీ ~, చంద్రుణ్ణి, నక్షత్రాల్ని చూసి
**ఆకులు,** యెహె 47:12 వాటి ~ స్వస్థత కోసం
**ఆచారం,** మత్త 15:3 మీ ~ కోసం దేవుని ఆజ్ఞను మీరుతున్నారు
మార్కు 7:13 మీ ~తో దేవుని వాక్యాన్ని నీరుగారుస్తున్నారు
**ఆజ్ఞ,** మార్కు 12:28 అన్నిటికన్నా ప్రాముఖ్యమైన ~ ఏది?
మార్కు 12:31 వీటికి మించిన గొప్ప ~ ఇంకేదీ లేదు
యోహా 13:34 కొత్త ~ ఇస్తున్నాను, మీరు ఒకరినొకరు ప్రేమించుకోవాలి
యాకో 2:8 సర్వోన్నతమైన ~ను మీరిప్పుడు పాటిస్తుంటే
**ఆజ్ఞలే,** మత్త 22:40 రెండు ~ మొత్తం ధర్మశాస్త్రానికి ఆధారం
**ఆజ్ఞాపించాం,** అపొ 5:28 బోధించవద్దని మీకు గట్టిగా ~
**ఆట,** సామె 10:23 అవమానకరంగా ప్రవర్తించడం మూర్ఖునికి ~లా
**ఆతిథ్యం,** రోమా 12:13 ~ ఇస్తూ ఉండండి
హెబ్రీ 13:2 ~ ఇవ్వడం మర్చిపోకండి
1పే 4:9 గొణుక్కోకుండా ~ ఇచ్చుకుంటూ ఉండండి
**ఆతిథ్యమిచ్చేవాడు,** తీతు 1:7, 8 పర్యవేక్షకుడు ~ అయ్యుండాలి
**ఆత్మనిగ్రహం,** గల 5:22, 23 పవిత్రశక్తి పుట్టించే లక్షణం ~

**ఆదర్శం,** యోహా 13:15 మీకు ~ ఉంచాను
1కొ 11:1 క్రీస్తును ~గా తీసుకొన్నట్టు నన్ను ~గా తీసుకొని
1తి 4:12 నమ్మకమైన సేవకులకు ~గా ఉండు
హెబ్రీ 13:7 వాళ్ల విశ్వాసాన్ని ~గా తీసుకోండి
యాకో 5:10 ప్రవక్తల్ని ~గా తీసుకోండి
1పే 5:3 మందకు ~గా ఉండండి
**ఆదర్శాన్ని,** 1పే 2:21 క్రీస్తు మీకు ~ ఉంచాడు
**ఆదాము,** ఆది 5:5 ~ 930 ఏళ్లు బ్రతికి చనిపోయాడు
1కొ 15:22 ~ వల్ల అందరూ చనిపోతున్నట్టు
1కొ 15:45 చివరి ~
1తి 2:14 ~ మోసపోలేదు కానీ స్త్రీ
**ఆదాయం,** ప్రస 5:10 ~తో ఎప్పటికీ తృప్తిపడరు
**ఆధారపడకు,** సామె 3:5 నీ సొంత అవగాహన మీద ~
**ఆధారపడుతున్నట్టు,** 1పే 4:11 దేవుడిచ్చే బలం మీద ~
**ఆనందం,** యోబు 38:7 ఉదయ నక్షత్రాలు ~తో కేకలు వేసినప్పుడు
**ఆనందాన్ని,** యోహా 16:22 మీ ~ ఎవ్వరూ తీసేయలేరు
**ఆనందించండి,** ఫిలి 4:4 ప్రభువును బట్టి ~. మళ్లీ చెప్తున్నాను ~!
**ఆనందించాడు,** కీర్త 1:2 యెహోవా ధర్మశాస్త్రాన్ని బట్టి ~
**ఆనందిద్దాం,** రోమా 5:3 శ్రమలు వచ్చినప్పుడు ~
**ఆనందిస్తూ,** ఫిలి 3:1 ప్రభువు సేవలో ~ ఉండండి
**ఆపద,** యెష 38:14 యెహోవా, నేను ~లో ఉన్నాను; నన్ను ఆదుకో!
**ఆపిల్,** సామె 25:11 వెండి పళ్లెంలో ఉన్న బంగారు ~ పండ్లు
**ఆమేన్,** ద్వితీ 27:15 ప్రజలంతా ~ అనాలి
1కొ 14:16 మీరు కృతజ్ఞతలు చెల్లించినప్పుడు ~
2కొ 1:20 ఆయన ద్వారానే దేవునితో ~ అంటాం
**ఆమోదం,** 2తి 2:15 దేవుని ~ పొందిన సేవకుడిగా కన బర్చుకో
**ఆమోదాన్నే,** యోహా 12:43 మనుషుల ~ ఎక్కువగా ఇష్టపడ్డారు
**ఆయాసం,** మలా 1:13 అబ్బ! ఎంత ~!
**ఆయుధం,** యెష 54:17 నీకు విరోధంగా రూపొందించబడిన ఏ ~
**ఆయుధాలు,** 2కొ 10:4 మా ~ లోకంలోని ప్రజలు వాడేవి కాదు
**ఆరంభం,** మత్త 24:8 ఇవన్నీ పురిటినొప్పుల లాంటి వేదనలకు ~
**ఆరాధించాలి,** మత్త 4:10 నీ దేవుడైన యెహోవానే ~
యోహా 4:24 పవిత్రశక్తితో, సత్యంతో ~
**ఆలయం. మందిరం కూడా చూడండి,** కీర్త 11:4 యెహోవా ~లో ఉన్నాడు
కీర్త 27:4 యెహోవా ~ను సంతోషంతో చూసేలా
యెహె 41:13 ~ కొలిచాడు, పొడవు 100 మూరలు
మత్త 21:12 యేసు ~లోకి ప్రవేశించి, వెళ్లగొట్టాడు
యోహా 2:19 ~ పడగొట్టండి, మూడు రోజుల్లో లేపుతాను
1కొ 3:16 మీరే దేవుని ~
**ఆలయ సేవకుల్ని,** ఎజ్రా 8:20 లేవీయులకు ~ ఇచ్చారు
**ఆలయానికి. మందిరం కూడా చూడండి,** మలా 3:1 ప్రభువు అకస్మాత్తుగా ~ వస్తాడు
**ఆలయాల్లో,** అపో 17:24 చేతులతో చేసిన ~ నివసించడు
**ఆలస్యం,** సామె 13:12 ఎదురుచూసింది ~ అయినప్పుడు బాధ
యెష 46:13 నేను దయచేసే రక్షణ ~ అవ్వదు
హబ 2:3 ఒకవేళ ~ అయినా, కనిపెట్టుకొని ఉండు!
లూకా 12:45 యజమాని ~ చేస్తున్నాడని హృదయంలో అనుకొని
2పే 3:9 వాగ్దానాన్ని నెరవేర్చే విషయంలో ~ చేయట్లేదు
**ఆలోచన,** 2కొ 10:5 ప్రతీ ~ క్రీస్తుకు లోబడేలా
ప్రక 17:17 దేవుడే తన ~ వాళ్లలో పెట్టాడు
**ఆలోచనలు,** కీర్త 139:17 నీ ~ అమూల్యమైనవి!
కీర్త 146:4 ఆ రోజే వాళ్ల ~ నశించిపోతాయి
సామె 20:5 మనిషి హృదయంలోని ~ లోతైన నీళ్ల లాంటివి
యెష 55:8 నా ~ మీ ~ లాంటివి కావు
**ఆలోచనా విధానాన్ని,** ఎఫె 4:23 కొత్త ~ అలవర్చుకుంటూ
**ఆలోచనా సామర్థ్యాన్ని,** సామె 1:4 యౌవనులకు ~ ఇవ్వడానికి
**ఆలోచించకుండా,** సామె 12:18 ~ మాట్లాడే మాటలు కత్తిపోట్లు
**ఆలోచించే విషయంలో,** 1కొ 14:20 ~ పెద్దవాళ్లలా ఉండండి
**ఆల్ఫా,** ప్రక 1:8 ~ను, ఓమెగను
**ఆవగింజ,** లూకా 13:19 ఒక మనిషి విత్తిన ~ లాంటిది
**ఆవిరి,** యాకో 4:14 మీరు, కాసేపు కనబడే ~ లాంటివాళ్లు
**ఆశపెట్టుకునే,** కీర్త 146:5 యెహోవా మీద ~ వాళ్లు ధన్యులు
**ఆశించకూడదు,** నిర్గ 20:17 సాటిమనిషి భార్యను ~
**ఆశీర్వదించబడినది,** న్యా 5:24 యాయేలు స్త్రీలందరిలో ఎక్కువగా ~
**ఆశీర్వాదమే,** సామె 10:22 యెహోవా ~ ధనవంతుణ్ణి చేస్తుంది
**ఆశ్చర్యపోతున్నారు,** 1పే 4:4 మీరు చెడుపనులు చేయట్లేదని ~
**ఆశ్రయం,** కీర్త 9:9 అణచివేయబడిన వాళ్లకు యెహోవా సురక్షితమైన ~
**ఆశ్రయదుర్గం,** ద్వితీ 32:4 ~, ఆయన కార్యం పరిపూర్ణం
**ఆశ్రయపురాలు,** సం 35:11 ~గా పనిచేయడానికి అనుకూలమైన
యెహో 20:2 మీ కోసం ~ ఎంపిక చేసుకోండి
**ఆశ్రయిస్తారు,** జెఫ 3:12 యెహోవా పేరును ~
**ఆసక్తి,** కీర్త 69:9 మందిరం విషయంలో ~ మండుతున్న అగ్నిలా
యెష 37:32 సైన్యాలకు అధిపతైన యెహోవా ~తో జరిగిస్తాడు
రోమా 10:2 వాళ్లకు దేవుని విషయంలో ~ ఉంది, అయితే
**ఆస్తి,** కీర్త 127:3 పిల్లలు యెహోవా ఇచ్చే ~
సామె 11:4 ఉగ్రత రోజున ~ పనికిరాదు
సామె 18:11 ధనవంతుడి ~, ఊహలో అది ప్రాకారం
హెబ్రీ 10:34 ఇంకా మెరుగైన ~

**ఆస్తిపాస్తులు,** లూకా 12:15 చాలా ~ ఉన్నా, అవి జీవాన్ని ఇవ్వవు
**ఆస్తులు,** హెబ్రీ 10:34 ~ దోచుకోబడినా సంతోషంగానే ఉన్నారు
**ఆహారం,** నెహె 9:15 ఆకాశం నుండి వాళ్లకు ~ ఇచ్చావు
కీర్త 37:25 అతని పిల్లలు ~ కోసం భిక్షమెత్తుకోవడం
కీర్త 145:15 నువ్వు తగిన కాలంలో ~ ఇస్తావు
యెష 55:2 ~కాని దానికోసం ఎందుకు డబ్బు చెల్లిస్తున్నారు?
మత్త 6:11 మాకు ఈ రోజుకు అవసరమైన ~ ఇవ్వు
మత్త 24:45 తగిన సమయంలో ~ పెట్టేది ఎవరు?
యోహా 4:34 నన్ను పంపించిన వ్యక్తి ఇష్టాన్ని నెరవేర్చడం నా ~
యోహా 6:27 పాడైపోయే ~ కోసం కాకుండా
యోహా 6:35 జీవాన్నిచ్చే ~ నేనే
అపొ 14:17 వర్షాల్ని ఇస్తూ, ~తో సంతృప్తిపరుస్తూ
1కొ 8:13 ~ నా సహోదరుణ్ణి తడబడేట్టు చేస్తే
**ఆహారకొరతలు,** మత్త 24:7 ~ వస్తాయి
**ఆహ్వానించబడినవాళ్లు,** మత్త 22:14 ~ చాలామంది, ఎంచుకోబడినవాళ్లు కొందరే

**ఇ**

**ఇంటి,** హెబ్రీ 3:4 ప్రతీ ~ని ఎవరో ఒకరు కడతారు
**ఇంటింటా,** అపొ 5:42 ~ మానకుండా బోధిస్తూ
అపొ 20:20 మీకు బహిరంగంగా ~ బోధించకుండా
**ఇంటివాళ్లు,** ఎఫె 2:19 దేవుని ~
**ఇంట్లో,** కీర్త 101:2 నా ~ యథార్థ హృదయంతో నడుచుకుంటాను
యోహా 14:2 నా తండ్రి ~ చాలా నివాసాలు
**ఇంద్రజాలం,** ద్వితీ 18:10 ~ చేసేవాడు
అపొ 19:19 ~ చేసేవాళ్లు తమ పుస్తకాల్ని కాల్చేశారు
**ఇంద్రధనుస్సు,** ఆది 9:13 ~ గుర్తుగా ఉంటుంది
**ఇంపైన,** రోమా 16:18 ~ మాటలతో మోసం చేస్తారు
**ఇద్దరిద్దరి,** లూకా 10:1 70 మందిని ఎంచుకొని, ~గా పంపించాడు
**ఇద్దరూ కలిసి,** 1కొ 7:5 ~ ఒక మాట అనుకొని ఉంటే తప్ప దూరంగా ఉండకండి
**ఇనుప దండం,** ప్రక 12:5 ~తో అన్నిదేశాల్ని పరిపాలిస్తాడు
**ఇనుము,** సామె 27:17 ~ ఇనుముకు పదునుపెట్టినట్టు
యెష 60:17 ~కు బదులు వెండిని తీసుకొస్తాను
దాని 2:43 ~ బంకమట్టితో అతకనట్టు
**ఇబ్బందిగా,** ఎజ్రా 9:6 దేవుని వైపు ముఖం ఎత్తాలంటే ~ ఉంది
**ఇరుకు,** మత్త 7:13 ~ ద్వారం గుండా వెళ్లండి
**ఇల్లు,** కీర్త 127:1 యెహోవా ~ కట్టించకపోతే
**ఇళ్లు,** యెష 65:21 ~ కట్టుకొని వాటిలో నివసిస్తారు
**ఇవ్వడంలోనే,** అపొ 20:35 ~ ఎక్కువ సంతోషం ఉంది
**ఇవ్వను,** కీర్త 116:12 యెహోవాకు ఏమి ~?
**ఇవ్వబడిందో,** లూకా 12:48 ఎవరికైతే ఎక్కువ ~ ఎక్కువ కోరబడుతుంది
**ఇవ్వాలనే మనసు,** 2కొ 8:12 ~ ఒక వ్యక్తికి ఉంటే
**ఇశ్రాయేలు,** ఆది 35:10 ఇకమీదట నీ పేరు ~
కీర్త 135:4 ~ను ప్రత్యేకమైన సొత్తుగా ఎంచుకున్నాడు
గల 6:16 దేవుని ~ మీద శాంతి, కరుణ ఉండాలి
**ఇష్టం,** నిర్గ 19:8 చెప్పినవన్నీ చేయడం మాకు ~
యెహె 18:32 ఒక్కరైనా చనిపోవడం నాకు ~లేదు
మత్త 6:10 నీ ~ భూమ్మీద నెరవేరాలి
లూకా 22:42 నా ~ ప్రకారం కాదు, నీ ~ ప్రకారమే జరగాలి
అపొ 21:14 యెహోవా ~ జరగాలి
1థె 4:3 మీరు లైంగిక పాపానికి దూరంగా ఉండాలన్నదే దేవుని ~
**ఇష్టపూర్వకంగా,** 1ది 28:9 ~ దేవుణ్ణి సేవించు
కీర్త 110:3 ప్రజలు ~ ముందుకొస్తారు
1పే 5:2 దేవుని మందను ~ కాయండి
**ఇష్టమైన,** యోహా 8:29 ఎప్పుడూ ఆయనకు ~ పనులే చేస్తాను
**ఇష్టమో,** ఎఫె 5:10 ప్రభువుకు ఏది ~ తెలుసుకుంటూ ఉండండి
**ఇష్టానికి,** 1యో 5:14 ఆయన ~ తగ్గట్టు ఏమి అడిగినా వింటాడు
**ఇష్టాన్ని,** కీర్త 40:8 నీ ~ నెరవేర్చడం నాకు సంతోషం
కీర్త 143:10 నీ ~ చేయడం నాకు నేర్పించు
యోహా 6:38 నా సొంత ~ నెరవేర్చడానికి కాదు
రోమా 12:2 ఆమోదయోగ్యమైన, సంపూర్ణమైన దేవుని ~
1యో 2:17 దేవుని ~ చేసే వ్యక్తి నిరంతరం జీవిస్తాడు
**ఇసుక,** ఆది 22:17 నీ సంతానాన్ని ~ రేణువులంత
ప్రక 20:8 వాళ్ల సంఖ్య సముద్రపు ~ రేణువులంత
**ఇస్సాకు,** ఆది 22:9 తన కుమారుడు ~ను కట్టేసి

**ఈ**

**ఈటె,** 1స 18:11 దావీదును గోడకు బిగిస్తాను! అని ~ విసిరాడు
**ఈర్ష్య,** కీర్త 37:1 తప్పుచేసేవాళ్లను చూసి ~పడకు
కీర్త 73:3 అహంకారుల్ని బట్టి నేను ~పడ్డాను

**ఉ**

**ఉక్కిరిబిక్కిరి,** లూకా 21:34 హృదయాలు ~ కాకుండా చూసుకోండి
**ఉచితంగా,** మత్త 10:8 మీరు ~ పొందారు, ~ ఇవ్వండి
1కొ 9:18 మంచివార్తను ~ ప్రకటించాను
ప్రక 22:17 ఎవరినైనా ~ జీవజలాలు తాగనివ్వండి
**ఉచ్చు,** లూకా 21:34, 35 ఆ రోజు ఒక ~లా మీ మీదికి వస్తుంది
**ఉజ్జియా,** 2ది 26:21 ~ రాజు చనిపోయే వరకు కుష్ఠురోగి
**ఉత్తర రాజు,** దాని 11:7 ~ కోట మీదికి
దాని 11:40 ~ రథాలతో దూసుకొస్తాడు
**ఉత్సాహం,** రోమా 12:11 పవిత్రశక్తి మీలో ~ నింపనివ్వండి
తీతు 2:14 మంచిపనుల విషయంలో ~ చూపించే ప్రజలుగా
**ఉదారంగా,** ద్వితీ 15:8 నీ చెయ్యి చాపి ~ ఇవ్వాలి
సామె 11:24 ఒక వ్యక్తి ~ ఇచ్చినా వృద్ధి పొందుతాడు
సామె 11:25 ~ ఇచ్చేవాళ్లు వర్ధిల్లుతారు

యాకో 1:5 దేవుణ్ణి అడుగుతూ ఉండాలి. ఆయన ~ ఇస్తాడు
**ఉదారస్ఫూర్తి,** 1తి 6:18 ~ చూపించమని, పంచుకోవడానికి సిద్ధంగా ఉండమని
**ఉదాహరణలతో,** మత్త 13:34 యేసు ~ బోధించాడు
మార్కు 4:2 ~ బోధించడం మొదలుపెట్టాడు
**ఉద్దేశాన్ని,** 1ది 28:9 దేవుడు ప్రతీ ఆలోచనను, ~ గ్రహిస్తాడు
**ఉద్దేశాల్ని,** సామె 16:2 యెహోవా ~ పరిశీలిస్తాడు
**ఉన్నవన్నీ,** లూకా 14:33 ~ వదులుకోకపోతే నా శిష్యుడు కాలేడు
**ఉపదేశిస్తాను,** కీర్త 32:8 నువ్వు నడవాల్సిన మార్గాన్ని ~
**ఉపపత్నులు,** 1రా 11:3 700 మంది భార్యలు, 300 మంది ~
**ఉపయోగించుకునే,** 1కొ 7:31 లోకాన్ని ~వాళ్లు
**ఉపవాసం,** యెష 58:6 నేను చెప్పిన ~ ఏమిటంటే
లూకా 18:12 వారానికి రెండుసార్లు ~ ఉంటాను; పదో వంతు చెల్లిస్తున్నాను
**ఉప్పు,** ఆది 19:26 ఆమె ~ స్తంభం అయ్యింది
మత్త 5:13 మీరు లోకానికి ~ లాంటివాళ్లు
కొలొ 4:6 మీ మాటలు ~ వేసినట్టు రుచిగా
**ఉమ్మేసి,** మత్త 26:67 ముఖం మీద ~, పిడికిళ్లతో గుద్దారు
**ఉరి,** కీర్త 91:3 వేటగాడి ~ నుండి రక్షిస్తాడు
సామె 29:25 మనుషులకు భయపడడం ~

ఊ

**ఊగిసలాడుతుంటారు,** 1రా 18:21 రెండు అభిప్రాయాల మధ్య ఎంతకాలం ~?
**ఊట,** కీర్త 36:9 నీ దగ్గర జీవపు ~ ఉంది
యిర్మీ 2:13 జీవజలాల ~ అయిన నన్ను విడిచిపెట్టారు
**ఊపిరి,** కీర్త 104:29 ~ తీసేసినప్పుడు, అవి చనిపోయి
కీర్త 146:4 ~ వెళ్లిపోతుంది, తిరిగి మట్టికి
**ఊరట,** రోమా 15:4 లేఖనాలు ఇచ్చే ~ వల్ల
1థె 2:11 ఉపదేశాన్ని, ~ను ఇస్తూ వచ్చాం
**ఊరికే,** యెష 45:19 ~ నన్ను వెదకండి
**ఊరీము, తుమ్మీము,** నిర్గ 28:30 ~ పెట్టాలి
**ఊసుపోని కబుర్లు,** 1తి 5:13 ~ చెప్పడం, ఇతరుల విషయాల్లో జోక్యం చేసుకోవడం
**ఊహాగానాలకు,** 1తి 1:4 అవి అనవసరమైన ~ దారి తీస్తాయి

ఎ

**ఎంచుకుంటాడు,** రోమా 9:11 దేవుడు ఎవర్ని ఎంచుకోవాలను కుంటే వాళ్లను ~
**ఎంచుకున్న,** మత్త 24:31 దూతలు ~వాళ్లను సమకూరుస్తారు
అపొ 9:15 నేను ~ వ్యక్తి అతను
**ఎంచుకోండి,** యెహో 24:15 మీరు ఎవర్ని సేవిస్తారో ~
**ఎంచుకోడు,** రోమా 9:11 దేవుడు ఒక మనిషి పనుల్ని బట్టి ~
**ఎంచుకోబడినవాళ్ల,** మత్త 24:22 ~ కోసం ఆ రోజులు తగ్గించబడతాయి
**ఎండాకాలం,** మత్త 24:32 ~ దగ్గరపడిందని తెలుస్తుంది
**ఎందుకూ పనికిరాని,** లూకా 17:10 మేము ~ దాసులం
**ఎక్కిపోలేదు,** యోహా 3:13 ఏ మనిషీ పరలోకానికి ~
**ఎక్కువ ఇష్టం,** అపొ 17:11 నేర్చుకోవడానికి ~
**ఎక్కువగా,** రోమా 12:3 ~ అంచనా వేసుకోవద్దు
**ఎగతాళి,** లూకా 18:32 ~ చేస్తారు, ఆయన మీద ఉమ్మేస్తారు
లూకా 22:63 ఆయన్ని ~ చేయడం, కొట్టడం మొదలుపెట్టారు
2పే 3:3 చివరి రోజుల్లో ~ చేసేవాళ్లు వస్తారు
**ఎజ్రా,** ఎజ్రా 7:11 యాజకుడూ, అధ్యయనంలో ప్రవీణుడూ అయిన ~
**ఎడారి,** యెష 35:1 ~ మైదానం సంతోషించి వికసిస్తుంది
యెష 35:6 ~ మైదానంలో కాలువలు పారతాయి
యెష 35:6 ~లో నీళ్లు ఉబుకుతాయి
యెష 41:18 ~ని జమ్ము మడుగులా చేస్తాను
**ఎదురుచూడడం,** లూకా 21:26 భయం వల్ల, రాబోతున్నవాటి గురించి ~ వల్ల సొమ్మసిల్లుతారు
**ఎదురుచూడు,** కీర్త 37:7 యెహోవా కోసం ఓపిగ్గా ~
**ఎదురుచూసింది,** సామె 13:12 ~ ఆలస్యమైనప్పుడు బాధ కలుగుతుంది
**ఎదురుచూస్తూ,** లూకా 3:15 ప్రజలు క్రీస్తు కోసం ~ ఆలో చించుకుంటూ ఉన్నారు
రోమా 8:25 ఆశతో ఓపిగ్గా ~ ఉంటాం
**ఎదురు నిలవగలరు,** రోమా 8:31 దేవుడు మనవైపు ఉంటే, ఎవరు మనకు ~?
**ఎద్దు,** నిర్గ 21:28 ఒక ~ పురుషుణ్ణి పొడిస్తే
ద్వితీ 25:4 నూర్చే ~ మూతికి చిక్కం వేయకూడదు
**ఎద్దుల,** 1కొ 9:9 దేవుడు ~ గురించే ఆ మాట చెప్పాడా?
**ఎప్పటికీ,** ప్రస 3:14 దేవుడు చేసే ప్రతీది ~ నిలిచివుంటుంది
1పే 1:25 యెహోవా మాట ~ నిలుస్తుంది
**ఎఫెసు,** 1కొ 15:32 ~లో క్రూరమృగాలతో పోరాడి
**ఎముక,** ఆది 2:23 ఇది నిజంగా నా ఎముకల్లో ~
2రా 13:21 ఎలీషా ~లు తాకగానే
కీర్త 34:20 అతని ~ల్ని కాపాడుతున్నాడు వాటిలో ఒక్కటీ విరగలేదు
సామె 25:15 మృదువైన నాలుక ~ల్ని విరగ్గొడుతుంది
యిర్మీ 20:9 నా ~ల్లో మూయబడిన అగ్నిలా
యోహా 19:36 ఆయన ~ల్లో ఒక్కటీ విరగగొట్టబడదు
**ఎర్ర,** యెష 1:18 మీ పాపాలు రక్తంలా ~గా ఉన్నా
**ఎర్రని,** ఆది 25:30 ఆ ~ కూర కొంచెం పెట్టు
**ఎలాంటి,** 2పే 3:11 మీరు ~ వ్యక్తులుగా ఉండాలో ఆలోచించండి
**ఎలా పెంచాలో,** న్యా 13:8 మానోహ, పుట్టబోయే బాబును ~ చెప్పడానికి
**ఎలుగుబంటి,** 1స 17:37 సింహం, ~ నుండి రక్షించాడు
యెష 11:7 ఆవు, ~ కలిసి మేస్తాయి
**ఎల్లప్పుడూ,** దాని 6:16 నువ్వు ~ సేవిస్తున్న
**ఎవరి పనులు వాళ్లు,** ఫిలి 2:21 మిగతావాళ్లంతా ~ చూసు కుంటున్నారు

## ఏ

**ఏం మాట్లాడుతున్నాడు,** యోహా 6:60 ~? ఎవరైనా వినగలరా?
**ఏడుస్తున్న,** లూకా 6:21 ఇప్పుడు ~ మీరు సంతోషంగా ఉంటారు
**ఏడుస్తూ,** కీర్త 126:5 ~ విత్తనాలు చల్లేవాళ్లు
హోషే 12:4 అనుగ్రహం కోసం ~ బ్రతిమాలాడు
**ఏడ్చాడు,** మత్త 26:75 పేతురు బయటికి వెళ్లి, కుమిలి కుమిలి ~
**ఏడ్చే,** రోమా 12:15 ~వాళ్లతో ఏడ్వండి
**ఏడ్పులు,** యెష 65:19 ~ ఇంకెప్పుడూ వినిపించవు
**ఏదెను,** ఆది 2:8 దేవుడు ~లో ఒక తోట వేసి
**ఏమీ కాకపోయినా,** గల 6:3 ~ గొప్పవాణ్ణని అనుకుంటే
**ఏమౌతుందో,** యెష 46:10 మొదటి నుండి నేనే ~ చెప్తున్నాను
**ఏలండి,** ఆది 1:28 ప్రతీ జీవిని ~
**ఏలనివ్వకండి,** రోమా 6:12 మీ శరీరాల మీద పాపాన్ని ~
రోమా 6:14 పాపాన్ని మీమీద ~
**ఏలీ,** 1స 1:3 ~ కుమారులు యాజకులుగా సేవ చేసేవాళ్లు
**ఏలీయా,** యాకో 5:17 ~ మనలాంటి భావాలున్న మనిషే
**ఏవి,** ఫిలి 4:8 ~ నిజమైనవో, ~ ప్రేమించదగినవో
**ఏశావు,** ఆది 25:34 ~ జ్యేష్ఠత్వపు హక్కును తృణీకరించాడు
హెబ్రీ 12:16 పవిత్రమైన విషయాలపట్ల మెప్పుదల చూపించని ~

## ఐ

**ఐక్యం,** ఎఫె 1:10 అన్నిటినీ క్రీస్తులో ~ చేసే
కొలొ 3:14 ప్రేమ ప్రజల్ని పూర్తిస్థాయిలో ~ చేస్తుంది
**ఐక్యంగా,** కీర్త 133:1 సహోదరులు ~ కలిసిమెలిసి జీవించడం
జెఫ 3:9 ~ నన్ను సేవిస్తారు
ఫిలి 2:2 పూర్తిస్థాయిలో ~ ఉన్నారని
**ఐక్యత,** ఎఫె 4:3 పవిత్రశక్తి వల్ల కలిగే ~
ఎఫె 4:3 శాంతియుతంగా మెలుగుతూ ~ను కాపాడు కోవడానికి
**ఐగుప్తు,** మత్త 2:15 నా కుమారుణ్ణి ~లో నుండి పిలిచాను
**ఐశ్వర్యాన్ని,** సామె 30:8 పేదరికాన్ని గానీ ~ గానీ ఇవ్వకు

## ఒ

**ఒంటరి,** యోహా 16:32 నన్ను ~గా విడిచిపెట్టే సమయం రాబోతుంది. అయితే ~వాణ్ణి కాదు
**ఒంటె,** మత్త 19:24 సూది రంధ్రం గుండా ~ దూరడం తేలిక
**ఒంట్లో బాలేదు,** యెష 33:24 అందులోని వాళ్లెవ్వరూ, నాకు ~ అనరు
**ఒకటయ్యేవరకు,** ఎఫె 4:13 మనందరం విశ్వాసంలో ~
**ఒకటి చేసినవాళ్లను,** మత్త 19:6 దేవుడు ~ ఏ మనిషీ విడదీయకూడదు
**ఒక నిర్ణయానికి,** అపొ 15:25 మేమంతా కలిసి ~ వచ్చాం
**ఒకరి వల్ల ఒకరం,** రోమా 1:12 ~ ప్రోత్సాహం పొందాలన్నదే
**ఒకే మాట,** 1కొ 1:10 మీరంతా ~ మీద ఉండాలి
**ఒక్కగానొక్క,** యోహా 1:18 ~ కుమారుడే వివరించాడు
యోహా 3:16 దేవుడు ~ కుమారుణ్ణి ఇచ్చాడు
**ఒక్కడే,** 1కొ 8:6 ~ దేవుడు; ~ ప్రభువు, ఆయన యేసుక్రీస్తు
**ఒట్టు,** ఆది 22:16 యెహోవా ప్రకటిస్తున్నాడు: నామీద ~ వేసుకొని
మత్త 5:34 అసలు ~ వేయొద్దు
**ఒత్తిడి,** 2కొ 1:8 సొంత శక్తితో తట్టుకోలేనంత తీవ్రమైన ~కి
**ఒప్పందం,** ఆది 15:18 యెహోవా అబ్రాముతో ఒక ~ చేశాడు
యిర్మీ 31:31 నేను ఒక కొత్త ~ చేస్తాను
లూకా 22:20 నా రక్తం ఆధారంగా ఏర్పడే కొత్త ~
లూకా 22:29 నా తండ్రిలా నేను మీతో ~ చేస్తున్నాను
**ఒప్పించే,** 1కొ 2:4 తెలివితో, ~ మాటలతో మాట్లాడలేదు
2కొ 5:11 ఇతరుల్ని ~లా బోధిస్తూ ఉన్నాం
**ఒప్పుకుంటే,** 1యో 1:9 మన పాపాల్ని ~ క్షమిస్తాడు
**ఒప్పుకున్నాను,** కీర్త 32:5 చివరికి నా పాపాన్ని నీ దగ్గర ~
**ఒప్పుకొనేవాడి,** సామె 28:13 ~ మీద కరుణ చూపించబడుతుంది
**ఒప్పుకోండి,** యాకో 5:16 ఒకరి దగ్గర ఒకరు పాపాల్ని ~
**ఒలీవ,** రోమా 11:17 అడవి ~ కొమ్మల్ని అంటుకట్టాడు
**ఒలీవ చెట్టు,** కీర్త 52:8 దేవుని మందిరంలో ~లా
**ఒలీవల కొండ,** లూకా 22:39 ఆయన ~కు వెళ్లాడు
అపొ 1:12 యెరూషలేముకు కిలోమీటరు దూరంలోని ~

## ఓ

**ఓడ,** ఆది 6:14 నీ కోసం ఒక ~ తయారుచేసుకో
2కొ 11:25 మూడుసార్లు నేను ప్రయాణిస్తున్న ~ బద్దలైంది
**ఓడ బద్దలైనట్టు,** 1తి 1:19 వాళ్ల విశ్వాసం ~ బద్దలైంది
**ఓదార్చగలుగుతాం,** 2కొ 1:4 ఎలాంటి కష్టంలో ఉన్నవాళ్లనైనా ~
**ఓదార్చడానికి,** యోబు 2:11 యోబు మీద సానుభూతి చూపించి, ~
యెష 61:2 దుఃఖించే వాళ్లందర్నీ ~
**ఓదార్చబడతారు,** మత్త 5:4 దుఃఖించేవాళ్లు సంతోషంగా ఉంటారు, వాళ్లు ~
**ఓదార్చలేకపోతున్నారు,** యిర్మీ 31:15 కుమారుల కోసం ఏడుస్తున్న రాహేలును ~
**ఓదార్చాడు,** యెష 49:13 యెహోవా తన ప్రజల్ని ~
**ఓదార్చావు,** కీర్త 94:19 ఆందోళనలు ఉక్కిరిబిక్కిరి చేసినప్పుడు నువ్వే ~
**ఓదార్చే,** యోబు 16:2 మీరు ~ బదులు బాధను పెంచుతున్నారు!
**ఓదార్పు,** 2కొ 1:3 ఎలాంటి పరిస్థితిలోనైనా ~ను ఇచ్చే దేవుడు
**ఓర్పు,** నెహె 9:30 ఎన్నో సంవత్సరాల పాటు నువ్వు ~
కీర్త 103:8 యెహోవా ~ చూపిస్తాడు
సామె 25:15 ~తో అధికారిని ఒప్పించవచ్చు
లూకా 8:15 ~తో ఫలిస్తారు
రోమా 9:22 దేవుడు తగిన ఉగ్రతా పాత్రల్ని ~తో సహిస్తే
1కొ 13:4 ప్రేమ ~, దయ చూపిస్తుంది

1థె 5:14 అందరితో ~గా ఉండండి
యాకో 5:8 ~ చూపించండి; హృదయాల్ని స్థిరపర్చుకోండి
2పే 3:9 యెహోవా మీ విషయంలో ~ చూపిస్తున్నాడు
2పే 3:15 మన ప్రభువు చూపించే ~ మీ రక్షణ కోసమేనని

## ఔ

**ఔషధం,** సామె 17:22 సంతోష హృదయం మంచి ~

## క

**కంగారు,** యెష 28:16 విశ్వాసం చూపించే వాళ్లెవరూ ~పడరు
**కంటికి,** మత్త 5:38 ~ కన్ను, పంటికి పన్ను
**కంపింపజేస్తాను,** హగ్గ 2:7 నేను అన్నిదేశాల్ని ~
**కట్టడిచేయాలని,** 1కొ 7:35 మిమ్మల్ని ~ కాదు
**కట్టించకపోతే,** కీర్త 127:1 యెహోవా ఇల్లు ~
**కట్టు,** యెహె 34:16 గాయపడిన దానికి ~ కడతాను
**కట్టుకుంటూ,** లూకా 17:28 ప్రజలు నాటుతూ, ఇళ్లు ~ ఉన్నారు
**కట్టుకొని,** యెష 65:21 ఇళ్లు ~ వాటిలో నివసిస్తారు
**కట్టుకోండి,** యూదా 20 అతి పవిత్రమైన మీ విశ్వాసం మీద ~
**కట్టెలు,** సామె 26:20 ~ లేకపోతే నిప్పు ఆరిపోతుంది
**కట్టేసి,** ఆది 22:9 తన కుమారుడు ఇస్సాకును ~
**కఠినంగా,** మార్కు 3:5 వాళ్ల హృదయాలు ~ ఉండడం చూసి బాధపడ్డాడు
1తి 5:1 వృద్ధుడితో ~ మాట్లాడకు
**కఠినమైపోకుండా,** హెబ్రీ 3:13 పాపానికున్న శక్తి వల్ల హృదయం ~
**కడిగేయి,** కీర్త 51:2 నా తప్పును పూర్తిగా ~
**కడుగుతూ,** యోహా 13:5 శిష్యుల పాదాలు ~
**కడుతున్నారో,** 1కొ 3:10 ప్రతీ ఒక్కరు ఎలా ~ చూసుకుంటూ ఉండాలి
**కత్తి,** 1స 17:47 యెహోవా రక్షించేది ~తో కాదని
మత్త 26:52 ~ పట్టుకున్న వాళ్లందరూ ~తోనే నాశనమౌతారు
**కనికరం,** నిర్గ 34:6 యెహోవా కరుణ, ~ గల దేవుడు
కొలొ 3:12 వాత్సల్యంతో కూడిన ~
1యో 3:17 అతని మీద ~ చూపించకపోతే
**కనిపించని,** 2కొ 4:18 ~వాటి మీద దృష్టి పెడతాం
**కనిపించాలని,** మత్త 6:1 ~ నీతికార్యాలు చేయకుండా
**కనిపించే,** యోహా 7:24 పైకి ~ వాటిని బట్టి తీర్పు తీర్చకండి
**కనిపెట్టుకొని,** హబ 2:3 ఒకవేళ ఆలస్యమైనా, దానికోసం ~ ఉండు
**కనుక్కోవాలని,** అపొ 17:27 ప్రజలు తనను ~ దేవుడు కోరుకుంటున్నాడు
**కనుగుడ్డు,** జెక 2:8 నా ~ను ముట్టుకున్నట్టే
**కనుపాప,** కీర్త 17:8 నీ ~లా నన్ను కాపాడు
**కన్నది,** యెష 66:7 పురిటినొప్పులు రాకముందే ఆమె బిడ్డను ~
**కన్నీళ్లతో,** కీర్త 6:6 నా పరుపు ~ తడిచిపోతోంది
కీర్త 90:10 సంవత్సరాలు ~ నిండివుంటాయి
అపొ 20:19 ~ కష్టాలు పడుతూ ప్రభువుకు సేవ చేశాను
అపొ 20:31 మీలో ఒక్కొక్కరికి ~ ఉపదేశమిచ్చాను
హెబ్రీ 5:7 క్రీస్తు ~ విన్నపాలు చేశాడు
**కన్నీళ్లలో,** కీర్త 6:6 నా మంచం ~ మునిగిపోతోంది
**కన్నీళ్లు,** 2రా 20:5 ప్రార్థన విన్నాను, ~ చూశాను
ప్రస 4:1 దౌర్జన్యానికి గురై ~ పెట్టుకుంటున్నారు, ఓదార్చేవాళ్లు లేరు
ప్రక 21:4 ~ తుడిచేస్తాడు
**కన్ను,** మత్త 6:22 నీ ~ ఒకేదానిపై దృష్టి నిలిపితే
1కొ 12:21 ~ చెయ్యితో, నువ్వు నాకు అవసరం లేదు
**కన్యల,** మత్త 25:1 పరలోక రాజ్యాన్ని పదిమంది ~తో పోల్చవచ్చు
**కపట,** గల 2:4 రహస్యంగా ప్రవేశించిన ~ సహోదరుల
**కపటం,** కీర్త 34:13 ~తో మాట్లాడకుండా మీ పెదాల్ని కాచుకోండి
రోమా 12:9 మీ ప్రేమలో ~ ఉండకూడదు
**కపట బుద్ధి,** సామె 3:32 ~ గలవాళ్లు యెహోవాకు అసహ్యం
**కప్పిపెట్టేవాడు,** సామె 28:13 తన దోషాన్ని ~ వర్ధిల్లడు
**కబురు,** సామె 25:25 దూరదేశం నుండి మంచి ~
**కయీను,** 1యో 3:12 ~లా ఉండకూడదు, అతను తన తమ్ముణ్ణి చంపేశాడు
**కరుచుకుంటూ,** గల 5:15 మీరు ఒకరినొకరు ~ ఉంటే
**కరుణ,** ద్వితీ 4:31 యెహోవా ~గల దేవుడు
1ది 21:13 ఆయన ఎంతో ~గల దేవుడు
నెహె 9:19 గొప్ప ~ చూపించి, వాళ్లను విడిచిపెట్టలేదు
కీర్త 78:38 కానీ ఆయన ~ గలవాడు, క్షమించేవాడు
సామె 28:13 ఒప్పుకొనేవాడి మీద ~ చూపించబడుతుంది
యెష 55:7 యెహోవా దగ్గరికి తిరిగి రావాలి, ~ చూపిస్తాడు
మత్త 5:7 ~ చూపించేవాళ్లు సంతోషంగా ఉంటారు
మత్త 9:13 నేను ~నే కోరుకుంటున్నాను బలిని కాదు
లూకా 6:36 మీ తండ్రిలాగే ~ చూపిస్తూ ఉండండి
2కొ 1:3 ఎంతో ~గల తండ్రి
యాకో 2:13 ~ తీర్పుపై విజయం సాధిస్తుంది
**కరుణామయుడని,** యాకో 5:11 యెహోవా ఎంతో వాత్సల్యం గలవాడని, ~
**కరువు,** కీర్త 37:19 ~ సమయంలో ఆహారం సమృద్ధిగా ఉంటుంది
ఆమో 8:11 ఆహారం కోసమో, నీళ్ల కోసమో తపించే ~ కాదు
**కలలు,** ప్రస 5:3 విస్తారమైన చింతల వల్ల ~ వస్తాయి
**కలుద్దాం,** అపొ 15:36 సహోదరుల్ని ~, వాళ్ల పరిస్థితి ఎలా ఉందో చూద్దాం
**కలుషితం,** 2కొ 4:2 దేవుని వాక్యాన్ని ~ చేయట్లేదు
**కల్పించి చెప్తూ,** లేవీ 19:16 లేనిపోనివి ~ తిరగకూడదు
**కల్పించి చెప్పేవాడు,** సామె 16:28 ~ ప్రాణ స్నేహితుల్ని విడదీస్తాడు
**కల్పించి చెప్పేవాళ్లతో,** 1కొ 4:13 లేనిపోనివి ~ సౌమ్యంగా మాట్లాడుతున్నాం

**కళంకం,** 2కొ 7:1 ఏ ~ లేకుండా శుభ్రపర్చుకుందాం
**కళ్లు,** కీర్త 115:5 [విగ్రహాలకు] ~ ఉన్నాయి, కానీ చూడలేవు
సామె 15:3 యెహోవా ~ ప్రతీ చోట ఉన్నాయి
1కొ 2:9 ~ చూడలేదు, చెవులు వినలేదు
**కవచం,** ఎఫె 6:13 సంపూర్ణ యుద్ధ ~
ఎఫె 6:14 ఛాతికి నీతి అనే ~
**కవచాన్ని,** ఎఫె 6:11 సంపూర్ణ యుద్ధ ~ ధరించండి
**కవులలో,** అపొ 17:28 మీ ~ కొంతమంది చెప్పినట్టు
**కష్టకాలాల్లో,** కీర్త 46:1 ~ ఎప్పుడూ సహాయం చేస్తాడు
**కష్టపడండి,** యోహా 6:27 పాడవ్వని ఆహారం కోసం ~
**కష్టపడాల్సి,** 1పే 4:18 రక్షణ పొందడానికి నీతిమంతుడే ~ ఉందంటే
**కష్టపడి,** సామె 10:4 ~ పనిచేసేవాళ్లు ధనవంతులౌతారు
రోమా 12:11 ~ పనిచేసేవాళ్లుగా ఉండండి, సోమరులుగా కాదు
హెబ్రీ 6:11 ఇలాగే ~ పనిచేస్తూ ఉండాలి
**కష్టపడే,** సామె 12:27 ~ స్వభావమే మనిషి అమూల్యమైన ఆస్తి
**కష్టాన్ని,** యాకో 1:12 ~ సహిస్తూ ఉండే వ్యక్తి సంతోషంగా ఉంటాడు
**కష్టార్జితం,** ప్రస 2:24 ~తో సుఖపడడం
**కష్టాలు,** కీర్త 34:19 నీతిమంతునికి ఎన్నో ~ వస్తాయి
కీర్త 119:71 నేను ~ పడడం మంచిదైంది
2థె 1:4 ~ ఎదురైనా సహనాన్ని, విశ్వాసాన్ని చూపించారు
యాకో 1:2 ~ ఎదురైనప్పుడు సంతోషించండి
**కష్టాల్లో,** యోబు 36:15 దీనులు ~ ఉన్నప్పుడు కాపాడతాడు
కీర్త 119:50 ~ అదే నాకు ఓదార్పు
లూకా 22:28 నా ~ అంటిపెట్టుకొని ఉన్నవాళ్లు మీరే
**కాటుక,** ప్రక 3:18 ~ కొనుక్కో; అప్పుడు నువ్వు చూడ గలుగుతావు
**కాడి,** 1రా 12:14 నా తండ్రి ~ని బరువుగా చేశాడు, నేను ఇంకా
మత్త 11:30 నా ~ సులభంగా, తేలిగ్గా ఉంటుంది
**కానా,** యోహా 2:1 గలిలయలోని ~ అనే ఊరిలో పెళ్లివిందు
**కాపరి,** కీర్త 23:1 యెహోవా నా ~
యెష 40:11 గొర్రెల ~లా మంద బాగోగులు చూసుకుంటాడు
యెహె 37:24 దావీదు, వాళ్లందరికీ ఒకే ~
జెక 13:7 ~ని కొట్టు, మందను
మత్త 9:36 ~లేని గొర్రెల్లా ఉన్నారు
యోహా 10:11 నేను మంచి ~ని; గొర్రెల కోసం ప్రాణం
యోహా 10:14 నేను మంచి ~ని
యోహా 10:16 ఒకే ~ కింద ఒకే మంద అవుతాయి
**కాపరులు,** యెహె 34:2 తమ కడుపు నింపుకుంటున్న ~
ఎఫె 4:11 కొందర్ని ~గా, బోధకులుగా
**కాపాడుకో,** సామె 4:23 హృదయాన్ని ~, దానిలో నుండే
**కాపాడుకోవాలి,** మత్త 16:25 ప్రాణాన్ని ~ అనుకునే వ్యక్తి
**కామం,** రోమా 1:27 ఒకరిపట్ల ఒకరు విపరీతమైన ~తో రగిలిపోయారు
**కాయండి,** 1పే 5:2 మీ సంరక్షణలో ఉన్న దేవుని మందను ~
**కాయడం,** అపొ 20:28 దేవుని సంఘాన్ని ~ కోసం
**కారణం,** ప్రస 7:25 విషయాల వెనకున్న ~ తెలుసుకోవడం
రోమా 13:5 లోబడివుండడానికి బలమైన ~ ఉంది
**కారణమయ్యే,** మత్త 13:41 ఇతరులు పాపం చేయడానికి ~వాళ్లను
**కారణమవ్వడం,** లూకా 17:2 ఈ చిన్నవాళ్లలో ఒకరు పాపం చేయడానికి ~ కన్నా
**కాలం,** దాని 7:25 వాళ్లు ఒక ~, కాలాలు, అర్ధ~
**కాలాల,** 1థె 5:1 సమయాల గురించి, ~ గురించి
**కాలాల్ని,** దాని 2:21 ఆయన సమయాల్ని, ~ మారుస్తాడు
అపొ 1:7 సమయాల్ని, ~ మీరు తెలుసుకోవాల్సిన అవసరం లేదు
**కాలేబు,** సం 13:30 ~ ప్రజల్ని శాంతపర్చడానికి ప్రయత్నించాడు
సం 14:24 ~ వైఖరి వేరుగా ఉంది
**కాళ్ల,** రోమా 16:20 త్వరలోనే సాతానును మీ ~ కింద చితక తొక్కిస్తాడు
**కావలిబురుజు,** యెష 21:8 రోజంతా ~ మీద నిలబడు తున్నాను
**కావాలని,** హెబ్రీ 10:26 ~ పాపం చేస్తూ ఉంటే
**కావాల్సిన ప్రతీది,** హెబ్రీ 13:21 ఇష్టం నెరవేర్చడానికి ~ ఇవ్వాలని
**కాసేపు,** యెష 26:20 ~ దాక్కోండి
**కాస్తయినా,** మత్త 6:27 మీ ఆయుష్షును ~ పెంచుకోగలరా?
**కిటికీ,** అపొ 20:9 ఐతుకు ~ దగ్గర కూర్చొని ఉన్నాడు
**కిరీటం,** సామె 12:4 సమర్థురాలైన భార్య భర్తకు ~
మత్త 27:29 ముళ్ల ~ అల్లి
1కొ 9:25 వాళ్లు పాడైపోయే ~ కోసం అలా చేస్తారు
**కుంటిదాన్ని,** మలా 1:8 ~ గానీ జబ్బుగలదాన్ని గానీ బలిగా
**కుంటివాళ్లు,** యెష 35:6 ~ జింకలా గంతులేస్తారు
**కుక్క,** సామె 26:17 ~ చెవులు పట్టుకునే వాడు
ప్రస 9:4 చనిపోయిన సింహం కన్నా బ్రతికున్న ~ మేలు
2పే 2:22 ~ తన వాంతి దగ్గరికి తిరిగెళ్లింది
**కుచ్చులున్న,** సం 15:39 ~ అంచును
**కుటుంబం,** ఎఫె 3:15 ప్రతీ ~ ఆయన వల్లే ఉనికిలో ఉంది
**కుదిరినవాటిని,** 2తి 3:14 నేర్చుకున్నవాటిని, నమ్మకం ~
**కుమారుడు,** మత్త 3:17 ఈయన నా ప్రియ ~
లూకా 15:13 చిన్న ~ ఆస్తంతా దుబారా చేశాడు
**కుమారుణ్ణి,** కీర్త 2:12 ~ ఘనపర్చండి, లేకపోతే దేవునికి
సామె 13:24 బెత్తం వాడని తండ్రి ~ ద్వేషిస్తున్నాడు
**కుమారులు,** ఆది 6:2 సత్యదేవుని ~ నచ్చిన వాళ్లను భార్య లుగా
1స 8:3 ~ అతని మార్గాల్లో నడవలేదు
యోబు 38:7 దేవుని ~ స్తుతిగీతాలు పాడినప్పుడు

**కుమారుల్ని,** యెష 66:8 సీయోను ~ కన్నది
**కుమిలికుమిలి,** మత్త 26:75 పేతురు బయటికి వెళ్లి ~ ఏడ్చాడు
**కుమ్మరి,** యెష 64:8 మేము బంకమట్టి, నువ్వు మా ~
రోమా 9:21 అధికారం ~కి లేదా?
**కుమ్మరించండి,** కీర్త 62:8 ఆయన ముందు మీ హృదయాలు ~
**కుళ్లిపోని,** 1కొ 15:42 ~ శరీరంగా లేపబడుతుంది
**కుష్ఠు,** లేవీ 13:45 ~రోగి అపవిత్రుణ్ణి! అపవిత్రుణ్ణి! అని అరవాలి
సం 12:10 మిర్యాముకు ~వ్యాధి వచ్చింది
లూకా 5:12 ఇదిగో! ఒంటి నిండా ~ ఉన్న వ్యక్తి అక్కడ ఉన్నాడు
**కూటాలు,** హెబ్రీ 10:25 ~ మానేయకుండా ఉందాం
**కూతురు,** లూకా 8:49 నీ ~ చనిపోయింది
**కూతుళ్లు,** యోవే 2:28 మీ కుమారులు, ~ ప్రవచిస్తారు
అపో 21:9 నలుగురు ~ ప్రవచించేవాళ్లు
2కొ 6:18 మీరు నాకు కుమారులు, ~ అవుతారు
**కూర్చో,** కీర్త 110:1 పాదపీఠంగా చేసేవరకు నా కుడిపక్కన ~
**కూలగొట్టేంత,** 2కొ 10:4 బలమైన కోటల్ని ~
**కూలి,** యిర్మీ 22:13 ~ ఇవ్వడానికి నిరాకరించేవాడు
**కూలిపోతాడు,** సామె 29:1 ఎన్నిసార్లు గద్దించినా తల బిరుసుగా ప్రవర్తించేవాడు ~
**కృంగినవాళ్లతో,** 1థె 5:14 ~ ఊరటనిచ్చేలా మాట్లాడండి
**కృంగిపోతారు,** కొలొ 3:21 అలాచేస్తే వాళ్లు ~
**కృంగిపోయాడు,** ఫిలి 2:26 [ఎపఫ్రొదితు] ~
**కృతజ్ఞతలతో,** కీర్త 95:2 ~ వద్దాం
**కృతజ్ఞతలు,** కీర్త 92:1 యెహోవాకు ~ తెలపడం మంచిది
యోహా 11:41 తండ్రీ, నా ప్రార్థన విన్నందుకు ~
అపో 28:15 పౌలు వాళ్లను చూడగానే దేవునికి ~ చెప్పి
1కొ 1:4 మీ కోసం ఎప్పుడూ దేవునికి ~ చెప్తున్నాను
ఎఫె 5:20 దేవునికి ప్రతీ విషయంలో ~ చెప్పండి
**కృతజ్ఞతలేని,** సామె 29:21 గారాబం చేస్తే ~ వాడిగా
**కృతజ్ఞుణ్ణి,** 1తి 1:12 క్రీస్తుయేసుకు నేను ~
**కృతజ్ఞులై,** కొలొ 3:15 ~ ఉండండి
**కృశించిపోతున్నా,** 2కొ 4:16 మన శరీరాలు ~
**కృషి,** 2పే 1:5 శాయశక్తులా ~ చేస్తూ
**కెరూబు,** యెహె 28:14 నిన్ను అభిషేకించి, ~గా నియమించాను
**కెరూబుల్ని,** ఆది 3:24 ~, మండే ఖడ్గాన్ని నిలబెట్టాడు
**కేఫా,** 1కొ 15:5 ~కు, తర్వాత పన్నెండుమందికి కనిపించాడు
గల 2:11 ~ అంతియొకయకు వచ్చినప్పుడు నేను ఎదిరించాను
**కైసరు,** మత్త 22:17 ~కు పన్ను కట్టడం న్యాయమా, కాదా?
మార్కు 12:17 కైసరువి ~కు చెల్లించండి, దేవునివి
యోహా 19:12 అతన్ని విడుదల చేస్తే నువ్వు ~కు స్నేహితుడివి కావు
యోహా 19:15 ~ ఒక్కడే మా రాజు
అపో 25:11 నేను ~కే విన్నవించుకుంటాను!
**కొంతకాలమే,** 2కొ 4:17 శ్రమలు ~ ఉంటాయి
**కొట్టుకుపోకుండా,** హెబ్రీ 2:1 అలాచేస్తే విశ్వాసం నుండి ~ ఉంటాం
**కొట్టుకుపోయే,** ఎఫె 4:14 అటూఇటూ ~ పడవలా ఉండకూడదు
**కొత్త,** యెష 42:9 ~ సంగతులు చెప్తున్నాను
యోహా 13:34 మీకు ~ ఆజ్ఞ ఇస్తున్నాను
అపో 17:21 ~ విషయం చెప్తూనో, వింటూనో
ప్రక 21:1 ~ ఆకాశాన్ని, ~ భూమిని
ప్రక 21:5 ఇదిగో! అన్నిటినీ ~విగా చేస్తున్నాను
**కొన్నాడు,** 1కొ 7:23 దేవుడు మిమ్మల్ని ఎంతో ఖరీదు పెట్టి ~
**కొన్నావు,** ప్రక 5:9 నీ రక్తంతో ప్రజల్ని ~
**కొమ్ము,** దాని 7:7 నాలుగో మృగానికి పది ~లు ఉన్నాయి
దాని 8:8 గొప్ప ~ విరిగిపోయింది
**కొయ్య,** మార్కు 15:25 మేకులతో ~కు దిగగొట్టారు
లూకా 23:21 అతనికి ~పై శిక్ష వేయండి
గల 3:13 ~కు వేలాడదీయబడిన మనిషి శాపగ్రస్తుడు
**కొర్నేలి,** అపో 10:24 ~ తన బంధువుల్ని, స్నేహితుల్ని పిలిపించాడు
**కొలత,** లూకా 6:38 మీరు ఏ ~తో కొలుస్తారో
**కొలిమి,** దాని 3:17 మా దేవుడు ~లో నుండి రక్షించగలడు
**కోట,** కీర్త 18:2 యెహోవా నా ~
యెష 25:4 దీనులకు ~గా, పేదవాడికి దుర్గంగా
**కోడి,** మత్త 23:37 ~ తన పిల్లల్ని చేర్చుకున్నట్టు
మత్త 26:34 ~ కూయక ముందే నేనెవరో తెలీదని
**కోడెదూడల్ని,** హోషే 14:2 ~ అర్పించినట్టు స్తుతిని అర్పిస్తాం
**కోపం,** కీర్త 37:8 ~ మానుకో, ఆగ్రహం విడిచిపెట్టు
కీర్త 37:8 ~ తెచ్చుకొని చెడు చేయాలనుకోకు
అపో 15:39 వాళ్లిద్దరు చాలా ~తో గొడవపడి
1కొ 13:5 త్వరగా ~ తెచ్చుకోదు
ఎఫె 6:4 మీ పిల్లలకు ~ తెప్పించకండి
కొలొ 3:8 ~, తిట్టడం మానేయాలి
**కోపం తెప్పించకండి,** కొలొ 3:21 మీ పిల్లలకు ~
**కోపాన్ని,** సామె 16:32 ~ అదుపు చేసుకునేవాడు శక్తిమంతుడు
ఎఫె 4:26 సూర్యుడు అస్తమించే లోపే ~ తీసేసుకోండి
**కోప్పడేవాడు,** సామె 14:17 త్వరగా ~ తెలివితక్కువగా ప్రవర్తిస్తాడు
**కోయడు,** ప్రస 11:4 మేఘాల్ని చూసేవాడు పంట ~
**కోరబడుతుంది,** లూకా 12:48 ఎక్కువ ఇవ్వబడితే ఎక్కువ ~
**కోరహు,** సం 26:11 ~ కుమారులు చనిపోలేదు
యూదా 11 ~లా ఎదిరించి మాట్లాడి
**కోరిక,** కీర్త 37:4 నీ హృదయ ~ల్ని తీరుస్తాడు
కీర్త 51:12 నీకు లోబడాలనే ~ను నాలో రేపు
కీర్త 145:16 ప్రతీ జీవి ~ను తృప్తిపరుస్తున్నావు
రోమా 7:18 మంచి చేయాలనే ~ నాకు ఉన్నా

ఫిలి 2:13 ఇష్టమైనవి చేయాలనే ~ను, దాని ప్రకారం ప్రవర్తించే
**కోరికల,** రోమా 16:18 తమ సొంత ~కు దాసులు
గల 5:16 శరీర ~ ప్రకారం ప్రవర్తించరు
ఎఫె 2:3 శరీర ~ ప్రకారం నడుచుకునే
2తి 2:22 యౌవన ~ నుండి పారిపో
1పే 2:11 శరీర ~కు దూరంగా ఉండండి
**కోరికలే,** ఫిలి 3:19 వాళ్ల ~ వాళ్ల దేవుడు
**కోరికే,** యాకో 1:14 ఒక వ్యక్తి ~ అతన్ని లాక్కెళ్లి, వలలో పడేసి
**కోరుకుంటాడు,** 1కొ 7:32 పెళ్లికాని వ్యక్తి ప్రభువును సంతోష పెట్టాలని ~
**కోరుకుంటావు,** యోబు 14:15 నీ చేతుల పనిని చూడాలని ~
**కోరుకుంటున్నాను,** రోమా 1:15 మంచివార్త ప్రకటించాలని ఎంతో ~
**కోరుకునే,** నిర్గ 35:5 ఇవ్వాలని ~ ప్రతీ ఒక్కరు తేవాలి
**కోరుకోవాలి,** ద్వితీ 30:19 నువ్వు జీవాన్ని ~
**కోరెషు,** ఎజ్రా 6:3 ~: మందిరాన్ని తిరిగి కట్టాలి
యెష 45:1 ~ను అభిషేకించి, అతని కుడిచేతిని పట్టుకున్నాడు
**కోరేదేమిటంటే,** రోమా 12:1 దేవుని కనికరాన్ని బట్టి మిమ్మల్ని ~
**కోరేవాటిని,** మత్త 7:21 నా తండ్రి ~ చేసేవాళ్లే
**కోల్పోవడానికి,** ఫిలి 1:10 స్వచ్ఛంగా, ఇతరులు విశ్వాసం ~ కారణం కాకుండా
**కోసుకోకూడదు,** లేవీ 21:5 శరీరాన్ని ~
**కోస్తాం,** గల 6:9 అలసిపోకుండా ఉంటే పంట ~
**కోస్తాడు,** గల 6:7 మనిషి ఏమి విత్తుతాడో అదే పంట ~
**కోస్తారు,** హోషే 8:7 గాలి విత్తుతున్నారు, సుడిగాలి ~
2కొ 9:6 తక్కువ విత్తేవాళ్లు, తక్కువ పంట ~
**క్రమపద్ధతిలో,** 1కొ 14:33 దేవుడు శాంతికి మూలం, ఆయన అన్నీ ~ చేస్తాడు
**క్రమశిక్షణ,** సామె 1:7 మూర్ఖులే తెలివిని, ~ను నీచంగా చూస్తారు
సామె 3:11 యెహోవా ఇచ్చే ~ను తిరస్కరించకు
సామె 19:18 చెయ్యి దాటిపోకముందే నీ కుమారుణ్ణి ~లో పెట్టు
సామె 23:13 బాలుడికి ~ ఇవ్వకుండా ఉండకు
హెబ్రీ 12:11 ఏ ~ సంతోషకరంగా అనిపించదు
ప్రక 3:19 నేను ప్రేమించేవాళ్లకు ~ ఇస్తాను
**క్రయపత్రాన్ని,** యిర్మీ 32:12 బారూకుకు ~ ఇచ్చాను
**క్రీస్తు,** మత్త 16:16 నువ్వు ~వి, దేవుని కుమారుడివి
లూకా 24:26 ~ వీటిని అనుభవించడం తప్పనిసరి కదా?
అపొ 18:28 యేసే ~ అని లేఖనాల నుండి చూపిస్తూ
1కొ 11:3 ~కు శిరస్సు దేవుడు
**క్రీస్తువిరోధులు,** 1యో 2:18 ఇప్పటికే చాలామంది ~ వచ్చారు
**క్రూరంగా,** సామె 12:10 దుష్టుల కరుణ కూడా ~ ఉంటుంది
**క్రూరమృగాలే,** యెహె 34:25 దేశంలో ~ లేకుండా చేస్తాను
**క్రూరుడు,** సామె 11:17 ~ తన మీదికి తానే హాని తెచ్చుకుంటాడు
**క్రైస్తవులు,** అపొ 11:26 దేవుని నిర్దేశం ప్రకారం ~ అని పిలవబడింది
**క్షణకాలమే,** కీర్త 30:5 ఆయన కోపం ~ ఉంటుంది
**క్షమించడానికి,** నెహె 9:17 ~ సిద్ధంగా ఉండే దేవుడివి
**క్షమించబడతాయి,** అపొ 3:19 మీ పాపాలు ~
**క్షమించాలి,** మత్త 18:21 ఎన్నిసార్లు అతన్ని ~?
**క్షమించినట్టే,** కొలొ 3:13 యెహోవా మిమ్మల్ని మనస్ఫూర్తిగా ~
**క్షమించు,** కీర్త 25:11 నేను చేసిన తప్పు పెద్దదే అయినా ~
**క్షమించేవాడు,** సామె 17:9 దోషాన్ని ~ ప్రేమను వెతుకు తున్నాడు
**క్షమిస్తాడు,** కీర్త 103:3 నా తప్పులన్నిటినీ ~
యెష 55:7 దేవుడు అధికంగా ~
మత్త 6:14 మీరు క్షమిస్తే, మీ పరలోక తండ్రి మిమ్మల్ని ~

## ఖ

**ఖజానా,** లూకా 6:45 హృదయమనే మంచి ~ నుండి మంచి వాటిని తెస్తాడు
**ఖడ్గం,** ఎఫె 6:17 దేవుని వాక్యం అనే ~
హెబ్రీ 4:12 దేవుని వాక్యం ~ కన్నా పదునైనది
**ఖడ్గాల్ని,** యెష 2:4 ~ నాగటి నక్కులుగా సాగగొడతారు
**ఖరీదు,** 1కొ 7:23 ఎంతో ~ పెట్టి కొన్నాడు

## గ

**గంట,** మత్త 24:36 ఆ రోజు గురించి, ఆ ~ గురించి ఎవ్వరికీ తెలీదు
**గంపలు,** మత్త 14:20 మిగిలిన ముక్కలు 12 ~ నిండాయి
**గట్టి ఆహారం,** హెబ్రీ 5:14 ~ పరిణతిగల వాళ్ల కోసం
**గట్టు,** లేవీ 23:22 మీ పొలాల్ని ~దాకా కోయకూడదు
**గడ్డి,** యెష 65:25 సింహం ఎద్దులా ~ తింటుంది
**గడ్డిపోచలతో,** 1కొ 3:12 పునాది మీద ~ నిర్మిస్తే
**గదుల్లోకి,** యెష 26:20 ప్రజలారా, వెళ్లండి, లోపలి ~ ప్రవేశించి
**గద్దలా,** యెష 40:31 ~ రెక్కలు చాపి పైకి ఎగురుతారు
**గద్దించడం,** సామె 27:5 లోలోపల ప్రేమించడం కన్నా బహి రంగంగా ~ మేలు
**గద్దించినా,** సామె 29:1 ~ తలబిరుసుగా ప్రవర్తించేవాడు కూలిపోతాడు
**గద్దింపు,** ప్రస 7:5 తెలివిగలవాళ్ల ~ వినడం మంచిది
**గద్దింపును,** సామె 3:11 ఆయన ~ అసహ్యించుకోకు
**గద్దిస్తే,** కీర్త 141:5 నన్ను ~, తైలం పోసినట్టే
**గబ్రియేలు,** లూకా 1:19 దేవుని సన్నిధిలో సేవ చేసే ~ను
**గమలీయేలు,** అపొ 22:3 ~ పాదాల దగ్గర చదువు నేర్చు కున్నాను
**గమ్యం లేకుండా,** 1కొ 9:26 నేను ~ పరుగెత్తట్లేదు
**గయ్యాళి,** సామె 21:19 విసిగించే ~ భార్యతో కలిసి బ్రతకడం
**గర్భస్రావం,** నిర్గ 23:26 స్త్రీలకు ~ కలగదు
**గర్భిణీ,** నిర్గ 21:22 ~ స్త్రీకి దెబ్బ తగిలి
1థె 5:3 ~ స్త్రీకి పురిటినొప్పులు వచ్చినట్టు

**గర్వ,** సామె 16:5 ∼హృదయులు యెహోవాకు అసహ్యం
**గర్వం,** సామె 8:13 తనను తాను హెచ్చించుకోవడం, ∼ నాకు అసహ్యం
సామె 16:18 నాశనానికి ముందు ∼
2పే 2:10 తెగింపుతో, ∼తో అమర్యాదగా మాట్లాడడానికి
**గర్విష్ఠుల్ని,** యాకో 4:6 దేవుడు ∼ వ్యతిరేకిస్తాడు
**గాడిద,** సం 22:28 యెహోవా ఆ ∼ను మాట్లాడేలా చేశాడు
జెక 9:9 నీ రాజు ∼ మీద వస్తున్నాడు
**గాయకుల్ని,** 1ది 15:16 దావీదు ∼ నియమించమని చెప్పాడు
**గాయాల,** యెష 53:5 ఆయన ∼ వల్ల మనం బాగయ్యాం
**గాయాలు,** సామె 23:29 ఎవరికి కారణం లేకుండా ∼?
సామె 27:6 స్నేహితుడు చేసే ∼ నమ్మకమైనవి
**గారాబం,** సామె 29:21 ∼ చేస్తే కృతజ్ఞతలేని వాడిగా తయారౌతాడు
**గాలి,** ప్రస 11:4 ∼ని గమనించేవాడు విత్తడు
1కొ 9:26 ∼ని గుద్దినట్టు ఉండకుండా
1కొ 14:9 ∼తో మాట్లాడుతున్నట్టు ఉంటుంది
ఎఫె 2:2 ఆ వైఖరి ∼లా అంతటా వ్యాపించి
ఎఫె 4:14 ∼కి అటూఇటూ కొట్టుకుపోయే పడవలా
**గాలులు,** మత్త 7:25 భయంకరంగా ∼ వీచినా ఇల్లు కూలిపోలేదు
ప్రక 7:1 భూమి నాలుగు ∼ గట్టిగా పట్టుకొని
**గిద్యోను,** న్యా 7:20 యెహోవా ఖడ్గం! ∼ ఖడ్గం!
**గిన్నె,** మత్త 20:22 నేను తాగబోతున్న ∼లోది మీరు తాగగలరా?
లూకా 22:20 ఈ ∼ కొత్త ఒప్పందాన్ని సూచిస్తోంది
లూకా 22:42 నీకు ఇష్టమైతే ఈ ∼ నా దగ్గర నుండి తీసేయి
1కొ 11:25 ఆయన ద్రాక్షారసం ∼ కూడా తీసుకొని
**గిబియోనీయులు,** యెహో 9:3 ∼ కూడా విన్నారు
**గీతాలతో,** కొలొ 3:16 కృతజ్ఞత ఉట్టిపడే ఆరాధనా ∼
**గీతాలు,** నెహె 12:46 స్తుతి∼, కృతజ్ఞతా ∼
**గుంట,** సామె 26:27 ∼ తవ్వేవాడు అందులో పడిపోతాడు
మత్త 15:14 గుడ్డివాడు, గుడ్డివాడికి దారి చూపిస్తే, ∼లో పడతారు
**గుండెల,** యెష 40:11 వాటిని తన ∼ మీద మోస్తాడు
**గుడారం,** యెహో 18:1 షిలోహు దగ్గర ప్రత్యక్ష ∼ నిలబెట్టారు
కీర్త 15:1 నీ ∼లో ఎవరు అతిథిగా ఉండగలరు?
కీర్త 78:60 చివరికి షిలోహులోని ∼ వదిలేశాడు
కీర్త 84:1 నీ గొప్ప ∼ ప్రియమైనది
**గుడ్డితనం,** ఆది 19:11 పురుషులకు ∼ కలగజేశారు
2కొ 4:4 ఈ లోక దేవుడు అవిశ్వాసుల మనసులకు ∼ కలగజేశాడు
**గుడ్డివాడు,** మత్త 15:14 ∼ ఇంకో గుడ్డివాడికి దారి చూపిస్తే
**గుడ్డివాని,** లేవీ 19:14 ∼ దారికి అడ్డంగా ఏదీ పెట్టకూడదు
**గుడ్డివాళ్ల,** యెష 35:5 ∼ కళ్లు తెరవబడతాయి
**గుప్పిలి,** కీర్త 145:16 నువ్వు నీ ∼ విప్పి తృప్తిపరుస్తున్నావు
**గుర్తించండి,** 1కొ 16:18 అలాంటివాళ్ల విలువను ∼
**గుర్తించగలిగేలా,** హెబ్రీ 5:14 తప్పొప్పులను ∼ శిక్షణ ఇచ్చుకున్నారు
**గుర్తు,** యెహె 9:4 నొసళ్ల మీద ∼ వేయి
2కొ 1:22 పొందబోయే ఆశీర్వాదాలకు పవిత్రశక్తే ∼
ఎఫె 1:14 స్వాస్థ్యాన్ని పొందుతామనడానికి ఇచ్చిన ∼
2థె 3:14 అతనికి ∼వేసి అతనితో సహవాసం మానేయండి
ప్రక 13:17 ఎవరికైనా ఆ ∼ లేకపోతే
**గుర్తుంచుకోవడానికి,** కీర్త 8:4 నువ్వు ∼ మనిషి ఎంతటివాడు?
**గుర్తుకురావు,** యెష 65:17 పాత సంగతులు ∼
**గుర్తుచేయడానికి,** 2పే 1:12 వాటిని మీకు ∼ నేను ఎప్పుడూ సిద్ధమే
**గుర్తుచేసుకుంటూ,** హెబ్రీ 10:32 వెనుకటి రోజుల్ని ∼ ఉండండి
**గుర్తుచేసుకో,** యోబు 14:13 ఇంత సమయమని నియమించి, నన్ను ∼
ప్రస 12:1 యౌవనకాలంలోనే నీ సృష్టికర్తను ∼
**గుర్తుచేసుకోవడానికి,** లూకా 22:19 నన్ను ∼ దీన్ని చేస్తూ ఉండండి
**గుర్రం,** ప్రక 6:2 తెల్లని ∼ కనిపించింది. దానిమీద కూర్చున్న వ్యక్తి
ప్రక 19:11 ఇదిగో! ఒక తెల్లని ∼
**గుహ,** దాని 6:7 సింహాల ∼లో పడేయబడాలి
మత్త 21:13 దాన్ని దోపిడీదొంగల ∼గా మారుస్తున్నారు
**గృహనిర్వాహకుడు,** లూకా 12:42 నమ్మకమైన, బుద్ధిగల ∼ నిజంగా ఎవరు?
**గృహనిర్వాహకులు,** 1కొ 4:2 ∼ నమ్మకమైనవాళ్లుగా ఉండాలి
**గెలవరు,** యిర్మీ 1:19 వాళ్లు నీ మీద ∼, ఎందుకంటే
**గెహెన్నా,** మత్త 10:28 ప్రాణాన్ని, శరీరాన్ని ∼లో నాశనం
**గేహజీ,** 2రా 5:20 అతని వెనక పరుగెత్తుకుంటూ వెళ్తాను అని ∼
**గొడవ,** సామె 15:18 కోప్పడే విషయంలో నిదానించేవాడు ∼ సద్దుమణిగేలా
సామె 17:14 ∼ మొదలవ్వకముందే వెళ్లిపో
**గొడవలు,** సామె 6:19 సహోదరుల మధ్య ∼ పెట్టేవాడు
2తి 2:24 ప్రభువు దాసుడు ∼ పెట్టుకోవాల్సిన అవసరం లేదు
**గొడ్రాలా,** యెష 54:1 ∼, సంతోషంతో కేకలు వేయి!
**గొడ్రాళ్లు,** నిర్గ 23:26 స్త్రీలు ∼గా ఉండరు
**గొప్ప,** 1కొ 1:26 తెలివిగలవాళ్లు, ∼ వంశాల్లో పుట్టినవాళ్లు కాదు
**గొప్ప అవకాశం,** అపొ 5:41 అవమానించబడే ∼ దక్కిందని సంతోషిస్తూ
**గొప్పగా,** 2థె 1:4 సంఘాల్లో మీ గురించి ∼ మాట్లాడుతుంటాం
**గొప్పగొప్ప,** రోమా 12:16 ∼ వాటిమీద మనసుపెట్టకండి
**గొప్ప మార్గాన్ని,** 1కొ 12:31 ∼ నేను మీకు చూపిస్తాను
**గొప్పలు,** 1కొ 1:31 ∼ చెప్పుకునేవాడు యెహోవాను బట్టే ∼ చెప్పుకోవాలి

**గొప్పవాటిని,** ఎఫె 3:20 ఊహించగలిగే వాటన్నిటికన్నా ~ చేయగలడు
**గొప్పవాడు,** యోహా 14:28 తండ్రి నాకన్నా ~
1యో 3:20 దేవుడు మన హృదయాల కన్నా ~
**గొప్పవాళ్లుగా,** ఫిలి 2:3 ఇతరుల్ని మీకన్నా ~ ఎంచండి
**గొప్పసమూహం,** ప్రక 7:9 ఏ మనిషీ లెక్క పెట్టలేని ~
**గొమొర్రా,** ఆది 19:24 ~ మీద అగ్నిగంధకాల్ని
**గొర్రె,** యెష 53:7 వధించడానికి ~ను తీసుకొచ్చినట్టు
యెహె 34:12 నా ~ల బాగోగులు చూసుకుంటాను
**గొర్రెపిల్ల,** 2స 12:3 చిన్న ~ తప్ప ఇంకేమీ లేదు
యోహా 1:29 ఇదిగో, లోక పాపాల్ని తీసేసే దేవుని ~!
**గొర్రెపిల్లల్ని,** యెష 40:11 ~ ఆయన సమకూరుస్తాడు
యోహా 21:15 నన్ను ప్రేమిస్తున్నావా? నా ~ మేపు
**గొర్రెబొచ్చు,** న్యా 6:37 ~ మీద మాత్రమే మంచు
**గొర్రెలం,** కీర్త 100:3 ఆయన ప్రజలం, ఆయన ~
**గొర్రెల్ని,** మత్త 25:33 ~ కుడివైపున ఉంచుతాడు
యోహా 21:16 నా చిన్న ~ కాయి
**గొల్గొతా,** యోహా 19:17 కపాల స్థలం. హీబ్రూలో ~ అని పిలుస్తారు
**గొల్యాతు,** 1స 17:4 ఒక యోధుడు; అతని పేరు ~
**గోడ,** దాని 5:5 రాజభవనం ~ మీద రాయడం
**గోత్రాలు,** ఆది 49:28 వీళ్ల నుండే ఇశ్రాయేలు 12 ~
**గోధుమల,** మత్త 13:25 ~ మధ్య గురుగుల్ని నాటి
**గోపురం,** ఆది 11:4 మనకోసం ~ కట్టుకుందాం
లూకా 13:4 సిలోయములో ~ కూలి చనిపోయిన ఆ 18 మంది
**గోరువెచ్చగా,** ప్రక 3:16 నువ్వు ~ ఉన్నావు కాబట్టి
**గౌరవం,** ఎఫె 5:33 భార్యకు భర్త మీద ప్రగాఢ ~ ఉండాలి
1థె 5:13 వాళ్లు చేసే పనిని బట్టి, విశేషమైన ~
1పే 3:2 ప్రగాఢ ~, మీ పవిత్ర ప్రవర్తన
1పే 3:15 ప్రగాఢ ~తో మాట్లాడండి
**గౌరవనీయుడివైన,** అపొ 24:3 ~ ఫేలిక్సూ
**గౌరవప్రదమైన,** 2పే 2:10 ~ స్థానాల్లో ఉన్నవాళ్ల గురించి అమర్యాదగా మాట్లాడడం
**గౌరవానికి,** 1తి 5:17 రెట్టింపు ~ అర్హులు
**గౌరవించమని,** 1థె 5:12 నాయకత్వం వహిస్తున్నవాళ్లను ~
**గౌరవించు,** నిర్గ 20:12 మీ అమ్మానాన్నల్ని ~
**గ్రంథం,** మలా 3:16 ఒక జ్ఞాపకార్థ ~ రాయబడింది
**గ్రంథపు చుట్టలు,** ప్రక 20:12 సింహాసనం ముందు ~ విప్ప బడ్డాయి
**గ్రహించేలా,** కీర్త 119:27 నీ ఆదేశాల అర్థాన్ని ~ సహాయం

### ఘ

**ఘనత,** సామె 19:11 తప్పును పట్టించుకోకుండా ఉండడం ~ను తెస్తుంది
**ఘనపర్చు,** సామె 3:9 నీకున్న విలువైన వాటితో యెహోవాను ~
**ఘనపర్చుకునే,** రోమా 12:10 ~ విషయంలో ముందుండండి

### చ

**చంచల స్వభావం,** యాకో 1:8 అతను ~ గలవాడు, నిలకడ ఉండదు
**చంద్ర,** లూకా 21:25 సూర్య~ నక్షత్రాల్లో సూచనలు
**చంద్రుడు,** యోవే 2:31 ~ రక్తంలా మారతాడు
**చంపే,** యోహా 16:2 మిమ్మల్ని ~ ప్రతీ ఒక్కరు పవిత్రసేవ చేస్తున్నానని
**చంపేసుకోండి,** కొలొ 3:5 మీ శరీర అవయవాల్ని ~
**చక్కగా,** ఎఫె 4:16 ~ అమర్చబడుతుంది
**చక్రం,** యెహె 1:16 ఒక ~లో ఇంకో ~ ఉన్నట్టు
**చచ్చుబడిపోకండి,** యెష 44:8 భయంతో ~
**చట్టం,** కీర్త 94:20 ~ పేరుతో సమస్యలు సృష్టించడానికి
**చట్టబద్ధమైన హక్కు,** ఫిలి 1:7 మంచివార్త ప్రకటించేలా ~ను సంపాదించే
**చదవాలి,** ద్వితీ 17:19 జీవించినన్ని రోజులు దాన్ని ~
**చదువుకోని,** యోహా 7:15 పాఠశాలల్లో ~ ఈయనకు
అపొ 4:13 వాళ్లు ~ సామాన్యులని
**చదువుతున్నది,** అపొ 8:30 ~ నీకు అర్థమౌతోందా
**చనిపోడు,** యోహా 8:51 నా మాటలు పాటిస్తే ఎప్పటికీ ~
యోహా 11:26 నా మీద విశ్వాసం చూపించే వ్యక్తి ఎప్పటికీ ~
**చనిపోతే,** యోబు 14:14 మనిషి ~ మళ్లీ బ్రతకగలడా?
**చనిపోయి,** లూకా 15:24 నా కుమారుడు ~ బ్రతికాడు
**చనిపోయిన,** 2కొ 5:15 తమకోసం ~ వ్యక్తి కోసం జీవించాలి
ఎఫె 2:1 పాపాల వల్ల ~ స్థితిలో ఉన్న మిమ్మల్ని బ్రతికించాడు
**చనిపోయినవాళ్ల,** 1థె 4:13 ~ భవిష్యత్తు గురించి మీకు తెలియాలి
**చనిపోయినవాళ్లకు,** ప్రస 9:5 ~ ఏమీ తెలీదు
లూకా 20:38 ~ కాదు, బ్రతికున్నవాళ్లకే దేవుడు
**చనిపోయినవాళ్లతో మాట్లాడేవాణ్ణి,** ద్వితీ 18:11 ~ సంప్రదించేవాడు
**చనిపోయినవాళ్లు,** 1థె 4:16 క్రీస్తు శిష్యులుగా ~ ముందుగా బ్రతికించబడతారు
**చనిపోయినా,** యోహా 11:25 ~ మళ్లీ బ్రతుకుతాడు
రోమా 14:8 మనం ~ యెహోవాకు చెందినవాళ్లం
**చనిపోయేవాళ్లు,** ప్రక 14:13 ప్రభువు శిష్యులుగా ~ సంతోషంగా ఉంటారు
**చనిపోవడం,** యెహె 18:32 ఏ ఒక్కరైనా ~ నాకు అస్సలు ఇష్టంలేదు
**చల్లేవాళ్లు,** కీర్త 126:5 ఏడుస్తూ విత్తనాలు ~
**చాటున,** కీర్త 91:1 సర్వోన్నతుని ~
**చాలు,** 1పే 4:3 గతంలో వెచ్చించిన సమయం ~
**చావరు,** ఆది 3:4 మీరు చావనే ~
**చావు,** రూతు 1:17 ~ తప్ప ఇంకేదైనా నీ నుండి నన్ను వేరుచేస్తే
2కొ 1:9 ~ తప్పదని అనుకున్నాం
**చావుదెబ్బ,** ప్రక 13:3 దాని తలల్లో ఒకదానికి ~ తగిలి
**చింత,** 2కొ 11:28 సంఘాలన్నిటి గురించిన ~
**చింతల,** లూకా 21:34 జీవిత ~ వల్ల మీ హృదయాలు ఉక్కిరిబిక్కిరి
**చింపుకొని,** యోవే 2:13 మీ హృదయాల్ని ~
**చిక్కం,** ద్వితీ 25:4 ఎద్దు మూతికి ~ వేయకూడదు

**చిగురించగానే,** మత్త 24:32 కొమ్మలు ~ ఎండాకాలం దగ్గర పడిందని
**చిన్నగా,** జెక 4:10 పనులు ~ మొదలైన రోజును చిన్నచూపు
**చిన్నపిల్లలకు,** లూకా 10:21 తెలివిగలవాళ్లకు దాచిపెట్టి ~ బయల్పర్చావు
**చిన్నపిల్లల్ని,** మత్త 19:14 ~ నా దగ్గరికి రానివ్వండి, వాళ్లను ఆపకండి
**చిన్నపిల్లల్లా,** మత్త 11:16 సంతల్లో ~ ఉన్నారు
మత్త 18:3 పరలోక రాజ్యంలోకి వెళ్లాలంటే ~ మారాలి
1కొ 14:20 చెడుతనం విషయంలో ~ ఉండండి
**చిన్న పిల్లవాడు,** యెష 11:6 ~ వాటిని తోలుతాడు
**చిన్నప్పటి,** కీర్త 71:17 ~ నుండి నాకు బోధించావు
మార్కు 10:20 ~ నుండి ఇవన్నీ పాటిస్తూనే ఉన్నాను
**చిన్నమందా,** లూకా 12:32 ~ భయపడకండి
**చిన్నవాణ్ణి,** యిర్మీ 1:7 నేను ~ అని అనొద్దు
**చిన్న విషయాల్లో,** లూకా 16:10 చాలా ~ నమ్మకంగా ఉన్న వ్యక్తి, పెద్ద విషయాల్లో
**చిరుతపులి,** యెష 11:6 ~ మేకపిల్లతో పడుకుంటుంది
దాని 7:6 ~ లాంటి మరో మృగం
**చివరి,** ప్రస 12:13 ~కి చెప్పేది ఏమిటంటే
యోహా 13:1 యేసు తనవాళ్లను ~ వరకూ ప్రేమిస్తూనే ఉన్నాడు
2తి 4:7 పరుగుపందెంలో ~దాకా పరుగెత్తాను
**చివరి రోజుల్లో,** 2తి 3:1 ~ ప్రమాదకరమైన కాలాలు వస్తాయి
**చివర్లో,** యెష 2:2 ఆ రోజుల ~
**చీకటి,** యెష 60:2 ~ భూమిని కమ్ముకుంటుంది
యోవే 2:31 సూర్యుడు ~ అవుతాడు
**చీకటిని,** యోహా 3:19 మనుషులు ~ ప్రేమించారు
**చీకట్లో,** మత్త 4:16 ~ కూర్చున్న ప్రజలు గొప్ప వెలుగు చూశారు
ఎఫె 4:18 మొద్దుబారిన హృదయాల వల్ల ~ ఉన్నారు
1పే 2:9 ~ నుండి మిమ్మల్ని పిలిచాడు
**చీట్లు,** కీర్త 22:18 నా వస్త్రాలు కోసం ~ వేసుకుంటున్నారు
**చీదరించుకున్నారు,** యెష 53:3 ప్రజలు ఆయన్ని ~, దూరం పెట్టారు
**చీమల,** సామె 6:6 సోమరీ, ~ దగ్గరికి వెళ్లు
**చీమలు,** సామె 30:25 ~ ఎండాకాలంలో ఆహారం సిద్ధం చేసుకుంటాయి
**చురుగ్గా,** 2తి 4:2 వాక్యాన్ని ప్రకటించు, ~ ఆ పని చేయి
**చూడలేదు,** యోహా 1:18 ఏ మనిషీ ఎప్పుడూ దేవుణ్ణి ~
**చూపించుకోవడం,** 1యో 2:16 వస్తుసంపదల్ని గొప్పగా ~
**చూపిస్తున్నాడు,** యోహా 5:20 తండ్రి తాను చేసే వాటన్నిటినీ కుమారుడికి ~
రోమా 5:8 దేవుడు మనపట్ల తనకున్న ప్రేమను ~
**చూసిన,** యోహా 14:9 నన్ను ~ వ్యక్తి తండ్రిని కూడా చూశాడు
**చూస్తున్నప్పుడు,** కొలొ 3:22 వాళ్లు ~ మాత్రమే కాదు
**చూస్తున్నాడు,** యోహా 4:23 అలా ఆరాధించే వాళ్ల కోసమే తండ్రి ~
**చెందినవాళ్లం,** రోమా 14:8 మనం చనిపోయినా యెహోవాకు ~
**చెంప,** మత్త 5:39 కుడి ~ మీద కొడితే ఎడమ ~ చూపించండి
యోహా 19:3 ఆయన్ని ~ మీద కొడుతూ ఉన్నారు
**చెట్టు,** ఆది 2:9 మంచిచెడుల తెలివినిచ్చే ~
కీర్త 1:3 నీటి పక్కనే నాటబడిన ~లా
దాని 4:14 ~ నరకండి, కొమ్మల్ని నరికేయండి
**చెట్లు,** యెహె 47:12 ఒడ్డున రెండువైపులా అన్నిరకాల ~ పెరుగుతాయి
**చెడు,** యెష 5:20 మంచిని ~ అని చెప్పేవాళ్లకు శ్రమ!
రోమా 7:19 నేను కోరుకోని ~ చేస్తున్నాను
రోమా 12:17 ఎవరైనా ~ చేస్తే, తిరిగి ~ చేయకండి
**చెడుతనం,** మత్త 24:12 ~ పెరిగిపోవడం వల్ల ప్రేమ
**చెడ్డగా,** తీతు 2:8 ~ మాట్లాడే అవకాశం దొరకక
**చెడ్డదూత,** అపొ 16:16 ~ పట్టిన ఒక పనమ్మాయి భవిష్యత్తు చెప్పేది
1కొ 10:20 అన్యజనులు బలులు అర్పించేది ~లకే
1కొ 10:21 ~ల బల్ల మీదివి తినలేరు
ఎఫె 6:12 మనం పోరాడుతున్నది ~ల సైన్యంతో
యాకో 2:19 ~లు నమ్ముతున్నారు, భయంతో వణుకుతున్నారు
**చెడ్డదూతలు పట్టిన,** మత్త 8:28 ~ ఇద్దరు మనుషులు ఎదురొచ్చారు
**చెడ్డ మాట,** ఎఫె 4:29 ~ రాకూడదు
**చెడ్డవాళ్లు,** కీర్త 37:9 ~ నాశనమౌతారు
**చెత్త,** 1కొ 4:13 ప్రజల దృష్టిలో లోకంలోని ~లా ఉన్నాం
ఫిలి 3:8 నేను వాటిని ~తో సమానంగా ఎంచుతున్నాను
**చెప్పకుండా,** లేవీ 5:1 సాక్షిగా ఉన్నా దాని గురించి ~
**చెయ్యి,** జెక 14:13 వాళ్ల ~ వాళ్ల సహవాసి ~ మీదికి లేస్తుంది
మత్త 6:3 కుడి~ చేసేది నీ ఎడమచేతికి తెలియనివ్వకు
**చెరసాల,** మత్త 25:36 నేను ~లో ఉన్నప్పుడు చూడడానికి వచ్చారు
అపొ 5:18 అపొస్తలుల్ని పట్టుకుని ~లో వేశారు
అపొ 5:19 దూత ~ తలుపులు తెరిచి
అపొ 12:5 పేతురును ~లో ఉంచారు. సంఘం ప్రార్థిస్తూ
అపొ 16:26 ~ పునాదులు కదిలాయి
హెబ్రీ 13:3 ~లో ఉన్నవాళ్లను గుర్తుచేసుకోండి
ప్రక 2:10 అపవాది మీలో కొందర్ని ~లో వేస్తూనే
**చెలాయించి,** ప్రస 8:9 మనిషి ఇంకో మనిషి మీద అధికారం ~ హాని
**చెలాయిస్తాడు,** ఆది 3:16 నీ భర్త నీ మీద అధికారం ~
**చెల్లించండి,** మత్త 22:21 కైసరువి కైసరుకు, దేవునివి దేవునికి ~
**చెవిటివాణ్ణి,** లేవీ 19:14 ~ శపించకూడదు
**చెవిటివాళ్ల,** యెష 35:5 ~ చెవులు విప్పబడతాయి
**చెవిటివాళ్లు,** మార్కు 7:37 ~ కూడా వినేలా చేస్తున్నాడు
**చేతనైనంత,** రోమా 12:18 మీకు ~ వరకు శాంతిగా మెలగండి
**చేతనైనప్పుడు,** సామె 3:27 ~ మేలు చేయకుండా ఉండకు

**చేతి,** యెష 41:10 నా కుడి ~తో నిన్ను గట్టిగా పట్టుకొని
**చేతుల్ని,** యెష 35:3 బలహీనంగా ఉన్న ~ బలపర్చండి
**చేతుల్లేనివాళ్లు,** మత్త 15:31 ~ బాగవ్వడం
**చేప,** యోనా 1:17 యోనాను మింగడానికి ~ను పంపించాడు
**చేపల,** యోహా 21:11 పెద్ద ~తో నిండివున్న వల. 153 చేపలు
**చేయకుండా,** రోమా 7:15 నేను కోరుకున్నవాటిని ~
**చేయగలిగినదంతా,** 2పే 3:14 మచ్చ లేనివాళ్లుగా ఉండడానికి ~ చేయండి
**చేయలేదు,** యెష 45:18 ఆయన భూమిని ఊరికే ~
**చేయాల్సిందల్లా,** ప్రస 12:13 మనుషులు ~ ఇదే
**చోటు,** రోమా 15:23 అడుగుపెట్టని ~ అంటూ లేదు

**జ**

**జంతువు,** ఆది 7:2 పవిత్ర ~ల్లో ఏడేడు చొప్పున తీసుకెళ్లాలి
లేవీ 18:23 ~తో సంపర్కం
లేవీ 26:6 దేశంలో క్రూరమైన ~లు లేకుండా చేస్తాను
ప్రస 3:19 మనుషులకూ ~లకూ పట్టే గతి ఒక్కటే
హోషే 2:18 అడవి ~లతో ఒప్పందం చేస్తాను
**జక్కయ్య,** లూకా 19:2 ~ పన్ను వసూలుచేసే ముఖ్య అధికారి
**జతకట్టకండి,** 2కొ 6:14 అవిశ్వాసులతో ~
**జనం,** నిర్గ 19:6 యాజకులతో రూపొందిన రాజ్యంగా, పవిత్ర ~గా
1పే 2:9 ఎంచుకోబడిన వంశం, పవిత్ర ~
**జనమంతా,** యెష 66:8 ఒక్కసారిగా ~ పుడుతుందా?
**జనానికి,** మత్త 21:43 తగిన ఫలాలు ఫలించే ~ ఇస్తాడు
**జన్మింపజేశాడు,** 1పే 1:3 సజీవమైన నిరీక్షణ కలిగివుండేలా కొత్తగా ~
**జబ్బుల్ని,** మత్త 9:35 అన్నిరకాల ~ బాగుచేస్తూ
**జయించాను,** యోహా 16:33 ధైర్యం తెచ్చుకోండి! నేను లోకాన్ని ~
**జయించే,** ప్రక 2:7 ~ వ్యక్తికి ఇస్తాను
**జలం,** యోహా 4:10 ఆయన నీకు జీవ~ ఇచ్చేవాడు
**జలప్రళయానికి,** మత్త 24:38 ~ ముందున్న కాలంలో ప్రజలు తింటూ, తాగుతూ
**జలప్రళయాన్ని,** 2పే 2:5 ఆయన లోకం మీదికి ~ తీసుకొచ్చాడు
**జలాల,** యిర్మీ 2:13 జీవ~ ఊట అయిన నన్ను విడిచిపెట్టారు
ప్రక 17:1 అనేక ~ మీద కూర్చున్న గొప్ప వేశ్య
**జలాలు,** యిర్మీ 50:38 ఆమె ~ ఎండిపోతాయి
జెక 14:8 యెరూషలేము నుండి జీవ~ బయటికి ప్రవహిస్తాయి
**జవాబు,** సామె 15:1 సౌమ్యంగా ఇచ్చే ~ కోపాన్ని చల్లారుస్తుంది
సామె 15:23 సరైన ~ చెప్పేవాడు సంతోషంగా ఉంటాడు
సామె 15:28 నీతిమంతుడు ~ ఇచ్చే ముందు ధ్యానిస్తాడు
యెష 65:24 వాళ్లు వేడుకోకముందే నేను ~ ఇస్తాను
కొలొ 4:6 ప్రతీ ఒక్కరికి ఎలా ~ ఇవ్వాలో తెలుస్తుంది
1పే 3:15 ~ ఇవ్వడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉండండి
**జాగ్రత్తగా,** సామె 14:16 తెలివిగలవాడు ~ ఉంటూ చెడు నుండి తప్పుకుంటాడు
ఎఫె 5:15 చాలా ~ తెలివిగలవాళ్లలా నడుచుకోండి
**జాగ్రత్తగా చూసుకుంటూ,** యోహా 17:12 వాళ్లను ~ వచ్చాను
**జారత్వం. లైంగిక పాపం చూడండి.**
**జారుడు,** కీర్త 73:18 వాళ్లను ~ నేలమీదే ఉంచావు
**జాలరులు,** మత్త 4:19 మనుషుల్ని పట్టే ~గా చేస్తాను
**జాలి,** మత్త 9:36 ప్రజల్ని చూసినప్పుడు వాళ్లమీద ~పడ్డాడు
మత్త 20:34 యేసు ~పడి కళ్లను ముట్టుకున్నాడు
**జీతం,** ఆది 31:7 పదిసార్లు నా ~ మార్చాడు
రోమా 6:23 పాపంవల్ల వచ్చే ~ మరణం
**జీవంగల,** దాని 6:26 ఆయన ~ దేవుడు
**జీవగ్రంథంలో,** ప్రక 20:15 ఎవరి పేర్లయితే ~ లేవో
**జీవజలాల,** ప్రక 7:17 ~ ఊటల దగ్గరికి నడిపిస్తాడు
**జీవపు,** కీర్త 36:9 నీ దగ్గర ~ ఊట ఉంది
**జీవ వాయువును,** ఆది 2:7 ముక్కు రంధ్రాల్లో ~ ఊదాడు
**జీవవృక్షం,** ప్రక 2:7 ~ పండ్లు తినే అవకాశం ఇస్తాను
**జీవవృక్షాల,** ప్రక 22:14 ~ దగ్గరికి వెళ్లే అధికారం ఉంటుంది
**జీవశక్తి,** ప్రస 12:7 ~ దేవుని దగ్గరికి తిరిగెళ్తుంది
**జీవాన్ని,** ద్వితీ 30:19 నేను ~, మరణాన్ని ఉంచుతున్నాను
యోహా 5:26 ~ ఇచ్చే శక్తి తండ్రికి ఉంది; కుమారుడికి ఇచ్చాడు
యోహా 11:25 బ్రతికించేది, ~ ఇచ్చేది నేనే
1పే 1:4 కళంకంలేని, వాడిపోని ~
**జీవించకుండా,** మత్త 16:24 అతను తన కోసం తాను ~ తన హింసాకొయ్యను మోస్తూ
2కొ 5:15 ఇకమీదట తమకోసం ~
**జుట్టు,** 1కొ 11:14 పొడవు ~ పురుషునికి అవమానం
**జెకర్యా 1.,** లూకా 11:51 బలిపీఠానికీ మందిరానికీ మధ్య చంపబడిన ~
**జెకర్యా 2.,** ఎజ్రా 5:1 ప్రవక్తలైన హగ్గయి, ~
**జెకర్యా 3.,** లూకా 1:5 ~ అనే యాజకుడు
**జోక్యం,** 1థె 4:11 ఇతరుల విషయాల్లో ~ చేసుకోకూడదని
1తి 5:13 ఇతరుల విషయాల్లో ~ చేసుకోవడం
1పే 4:15 ఇతరుల విషయాల్లో ~ చేసుకునేవాడిగా
**జోలికి,** అపొ 5:38 ఈ మనుషుల ~ వెళ్లకండి
**జ్ఞానం,** సామె 2:10 ~ నీ ప్రాణానికి మనోహరంగా
సామె 24:5 ~తో ఒక వ్యక్తి తన శక్తిని పెంచుకుంటాడు
యెష 5:13 ~ లేదు కాబట్టి చెరలోకి వెళ్తారు
యెష 11:9 భూమి యెహోవా ~తో నిండిపోతుంది
దాని 12:4 నిజమైన ~ ఎక్కువౌతుంది
మలా 2:7 యాజకుని పెదాల మీద ~ ఉండాలి
1కొ 8:1 ~ వల్ల గర్వం వస్తుంది, కానీ ప్రేమ బలపరుస్తుంది
**జ్ఞానపు,** లూకా 11:52 మీరు ~ తాళంచెవిని తీసుకెళ్లిపోయారు
**జ్ఞానానికి,** సామె 1:7 యెహోవా పట్ల భయమే ~ ఆరంభం
**జ్ఞానాన్ని,** హోషే 4:6 మీరు ~ తిరస్కరించారు కాబట్టి
**జ్ఞాపికలు,** కీర్త 119:24 నీ ~ అంటే నాకు ఇష్టం

**జ్యోతిష్యులు,** మత్త 2:1 ~ యెరూషలేముకు వచ్చి
**జ్యోతుల్లా,** ఫిలి 2:15 ~ ప్రకాశిస్తున్న
**జ్వాల,** 1థె 5:19 దేవుని పవిత్రశక్తి ~ను ఆర్పకండి

ట

**టార్టరస్,** 2పే 2:4 దేవదూతల్ని ~లో పడేశాడు

డ

**డబ్బు,** ప్రస 7:12 ~ రక్షణగా ఉంటుంది, కానీ తెలివి
ప్రస 10:19 ~ అన్నిటికీ పనికొస్తుంది
లూకా 14:12 విందు ఏర్పాటు చేసినప్పుడు ~ ఉన్న వాళ్లను పిలవద్దు
1తి 6:10 ~ మీది మోజు చెడ్డవాటికి మూలం
హెబ్రీ 13:5 ~ను ప్రేమించకండి
**డాలు,** కీర్త 84:11 యెహోవా సూర్యుడు, ~
ఎఫె 6:16 విశ్వాసం అనే పెద్ద ~ పట్టుకోండి
**డేరా,** యెష 54:2 ~ తెరల్ని పెద్దవి చేయి
2కొ 12:9 క్రీస్తు శక్తి ~లా నిలిచివుండేలా
**డేరాలు తయారుచేయడం,** అపొ 18:3 వాళ్ల వృత్తి ~

త

**తండ్రి,** కీర్త 2:7 ఈ రోజు నేను నీకు ~ని అయ్యాను
కీర్త 89:26 నువ్వే నా ~వి, నా దేవుడివి
కీర్త 103:13 ~ కుమారుల మీద కరుణ చూపించినట్టు, యెహోవా
యెష 9:6 నిత్యుడైన ~, శాంతికి అధిపతి అని ఆయనకు
లూకా 2:49 నేను నా ~ మందిరంలో ఉండాలని
యోహా 5:20 ~ తాను చేసే వాటిని కుమారుడికి చూపిస్తాడు
యోహా 10:30 నేను, ~ ఒక్కటే
యోహా 14:6 నా ద్వారానే తప్ప ఎవరూ ~ దగ్గరికి రాలేరు
యోహా 14:9 నన్ను చూసిన వ్యక్తి ~ని చూశాడు
యోహా 14:28 ~ నాకన్నా గొప్పవాడు
యోహా 14:28 ~ దగ్గరికి వెళ్తున్నానని మీరు సంతోషిస్తారు
**తండ్రిలేని,** నిర్గ 22:22 ~ పిల్లల్ని బాధించకూడదు
కీర్త 68:5 ~వాళ్లకు తండ్రి, విధవరాళ్లకు రక్షకుడు
**తండ్రీ,** మత్త 6:9 పరలోకంలో ఉన్న మా ~, నీ పేరు
మత్త 23:9 భూమ్మీద ఎవర్నీ మీరు ~ అని పిలవద్దు
**తక్కువవాడి,** లూకా 9:48 ~లా నడుచుకుంటాడో
**తగినట్టు,** కొలొ 1:10 యెహోవాను సంతోషపెట్టేలా ఆయనకు ~ నడుచుకోవాలని
**తగినది,** హెబ్రీ 11:38 వాళ్లకు ఈ లోకం ~ కాదు
**తగ్గట్టు,** ఎఫె 4:1 పిలుపుకు ~ నడుచుకోమని
ఫిలి 1:27 మంచివార్తకు ~ ప్రవర్తించాలన్నదే
**తగ్గించుకుని,** 1పే 5:6 దేవుని బలమైన చేతి కింద ~ ఉండండి
**తగ్గించుకునేవాడే,** మత్త 18:4 ఈ చిన్న బాబులా తనను తాను ~
**తగ్గించుకోండి,** యాకో 4:10 యెహోవా దృష్టిలో మిమ్మల్ని మీరు ~
**తడబడేట్టు,** 1కొ 8:13 నేను తినే ఆహారం నా సహోదరుణ్ణి ~ చేస్తే
**తడబడేలా,** కీర్త 119:165 ధర్మశాస్త్రాన్ని ప్రేమించేవాళ్లను ఏదీ ~
**తడుతూ,** మత్త 7:7 ~ ఉండండి, మీ కోసం తెరవబడుతుంది
**తత్త్వజ్ఞానం,** కొలొ 2:8 ~తో బానిసలుగా చేసుకోకుండా
**తత్త్వవేత్తలు,** అపొ 17:18 ఎపికూరీయులు, స్తోయికుల ~
**తపిస్తున్నాను,** ఫిలి 1:8 మీ అందరి కోసం ~
**తపిస్తోంది,** కీర్త 84:2 యెహోవా ప్రాంగణాల కోసం నా ప్రాణం ~
కీర్త 84:2 యెహోవా, నా ప్రాణం ఎంతో ~
యెష 26:9 నా ప్రాణం నీ కోసం ~
**తప్పటడుగు,** గల 6:1 ఒక వ్యక్తి తెలియక ~ వేసినా సరే
**తప్పించాలో,** 2పే 2:9 ప్రజల్ని కష్టాల నుండి ఎలా ~ యెహోవాకు తెలుసు
**తప్పించుకోలేరు,** మత్త 24:22 ఆ రోజులు తగ్గించబడకపోతే ఒక్కరు కూడా ~
**తప్పిపోయి,** లూకా 15:24 నా కుమారుడు ~ దొరికాడు
**తప్పిపోయిన,** కీర్త 119:176 ~ గొర్రెలా దారితప్పి తిరిగాను
యెహె 34:4 ~ వాటిని వెదకలేదు
**తప్పు తెలుసుకొని,** 1రా 8:47 వాళ్లు తమ ~, తిరిగొచ్చి
**తప్పులు,** కీర్త 40:12 నేను ఎన్నో ~ చేశాను
కీర్త 40:12 నా ~ తలవెంట్రుకల కన్నా ఎక్కువగా
**తప్పుల్ని,** కీర్త 130:3 నువ్వు ~ గమనిస్తూ ఉంటే
యెష 53:5 మన ~ బట్టి నలగ్గొట్టబడ్డాడు
**తప్పేంటో,** యోబు 6:24 నా ~ తెలుసుకునేలా సహాయం
**తమ్ముళ్లే,** మత్త 13:55 యాకోబు, యోసేపు ఇతని ~ కదా?
**తరం,** మత్త 24:34 ఈ ~ గతించిపోదు
**తర్షీషు,** యోనా 1:3 యోనా ~కు పారిపోవాలనుకున్నాడు
**తల,** ఆది 3:15 ఆయన నీ ~ చితగ్గొడతాడు
దాని 2:32 ఆ ప్రతిమ ~ మేలిమి బంగారుది
**తలనెరపు,** సామె 16:31 ~ అందమైన కిరీటం
**తలపాగా,** యెహె 21:26 ~ పక్కనపెట్టు, కిరీటం తీసేయి
**తలవెంట్రుకల్లో,** లూకా 21:18 మీ ~ ఒక్కటి కూడా నశించిపోదు
**తలాంతులు,** మత్త 25:15 ఒక దాసునికి ఐదు ~, ఇంకో దాసునికి రెండు ~
**తలుపు,** ప్రక 3:20 నేను ~ దగ్గర నిలబడి తడుతున్నాను
**తలుపులు,** యోహా 20:19 ~ వేసుకున్నారు. అప్పుడు యేసు వచ్చాడు
**తల్లి,** సామె 23:22 వయసైపోయిందనే కారణంతో ~ని నీచంగా చూడకు
గల 4:26 కానీ పైనున్న యెరూషలేము మన ~
**తల్లిదండ్రులే,** కీర్త 27:10 నా ~ నన్ను విడిచిపెట్టినా
2కొ 12:14 ~ పిల్లల కోసం కూడబెట్టాలి
**తాగుబోతు,** 1కొ 5:11 ~తో సహవాసం మానేయాలి
**తాగుబోతులు,** సామె 23:21 ~ పేదవాళ్లౌతారు
1కొ 6:10 ~ రాజ్యానికి వారసులవ్వరు
**తాడు,** ప్రస 4:12 మూడు పేటల ~ త్వరగా తెగిపోదు
**తాతామామ్మల,** 1తి 5:4 ~ రుణం తీర్చుకోవాలి
**తాత్కాలిక,** హెబ్రీ 11:13 ~ నివాసులమని
హెబ్రీ 11:25 పాపం వల్ల వచ్చే ~ సుఖాల్ని

**తాళంచెవి,** లూకా 11:52 జ్ఞానపు ~ని తీసుకెళ్లిపోయారు
**తాళంచెవులు,** ప్రక 1:18 నా దగ్గర మరణపు ~, సమాధి ~ ఉన్నాయి
**తాళంచెవుల్ని,** మత్త 16:19 రాజ్యం ~ నేను నీకు ఇస్తాను
**తాళ్లను,** యెష 54:2 నీ డేరా ~ పొడుగ్గా చేయి
**తిట్టడం,** ఎఫె 4:31 ఆగ్రహం, అరవడం, ~
**తిమోతి,** అపో 16:1 అక్కడ ~ అనే శిష్యుడు ఉన్నాడు
1కొ 4:17 ప్రియమైన, నమ్మకమైన కుమారుడు ~ని పంపిస్తున్నాను
1తి 1:2 విశ్వాసంలో నిజమైన కుమారుడు ~
**తియ్యని మాటలతో,** సామె 7:21 ~ బుట్టలో వేసుకుంది
**తిరస్కరించారు,** యిర్మీ 8:9 యెహోవా వాక్యాన్ని ~
**తిరస్కరించే,** 1కొ 9:27 దేవుడు నన్ను ~ పరిస్థితి రాకూడదు
**తిరస్కరిస్తానేమో,** సామె 30:9 నేను తృప్తిచెంది, నిన్ను ~
**తిరస్కరిస్తున్నారని,** తీతు 1:16 వాళ్ల పనులు వాళ్లు దేవుణ్ణి ~ చూపిస్తాయి
**తిరిగాం,** యెష 53:6 మనందరం గొర్రెల్లా దారితప్పి ~
**తిరిగాను,** కీర్త 119:176 తప్పిపోయిన గొర్రెలా దారితప్పి ~
**తిరిగి,** కీర్త 37:21 దుష్టుడు అప్పు తీసుకొని ~ ఇవ్వడు
**తిరిగి పొందడానికి,** మత్త 16:26 ఒక వ్యక్తి తన ప్రాణాన్ని ~ ఏం ఇవ్వగలడు?
**తిరిగిరండి,** యోవే 2:12 హృదయపూర్వకంగా నా దగ్గరికి ~
మలా 3:7 నా దగ్గరికి ~, నేను మీ దగ్గరికి తిరిగొస్తాను
**తిరిగి సమాధానపడాలి,** 1కొ 7:11 పెళ్లిచేసుకోకుండా ఉండాలి లేదా ~
**తిరుగుతారు,** దాని 12:4 చాలామంది అటూఇటూ ~
**తిరుగుబాటు,** 1స 15:23 ~, సోదె చెప్పడంతో సమానం
సామె 1:32 అనుభవంలేని వాళ్ల ~ వాళ్లను చంపుతుంది
సామె 24:21 ~ చేసేవాళ్లతో సహవాసించకు
**తిరుగుబాటుదారులారా,** సం 20:10 ~, వినండి!
**తీగ,** యోహా 15:4 ~ దానంతటదే ఫలించలేదు
**తీరుతుంది,** యెష 55:11 నా నోటి మాట పనిని చేసి ~
**తీరుతెన్నులు,** 1కొ 7:31 ఈ లోకం ~ మారుతున్నాయి
**తీర్చుకుంటాను,** సామె 20:22 ప్రతీకారం ~! అనకు
**తీర్పు,** మత్త 7:2 ఎలా ~ తీరుస్తారో మీకూ అలాగే ~ తీర్చబడుతుంది
లూకా 6:37 ~ తీర్చడం ఆపేయండి, అప్పుడు మీకు ~ తీర్చబడదు
లూకా 22:30 సింహాసనాలమీద కూర్చొని ఇశ్రాయేలు 12 గోత్రాలకు ~తీరుస్తారు
యోహా 5:22 ~తీర్చే పనంతటినీ కుమారుడికి అప్పగించాడు
అపో 17:31 ~తీర్చే ఒక రోజును ఆయన నిర్ణయించాడు
రోమా 14:4 సేవకునికి ~తీర్చడానికి నువ్వు ఎవరు?
1కొ 6:2 పవిత్రులు లోకానికి ~తీరుస్తారని మీకు తెలీదా?
1కొ 6:7 ~ కోసం న్యాయస్థానానికి వెళ్తున్నారంటే
1పే 4:17 ~ దేవుని ఇంటి దగ్గర మొదలౌతుంది
**తీర్పుతీర్చడానికి,** యాకో 4:12 సాటిమనిషికి ~ నువ్వెవరు?
**తీర్పులు,** యెష 26:9 నువ్వు భూమికి ~ జారీ చేసినప్పుడు
**తీవ్రంగా,** లూకా 13:24 ~ కృషి చేయండి
**తీవ్రమైన వేదన,** లూకా 21:25 ఎలా తప్పించుకోవాలో తెలియక దేశాలకు ~
**తూచి,** దాని 5:27 త్రాసులో ~, తక్కువ ఉన్నట్టు గమనించాడు
**తృప్తిపడదాం,** 1తి 6:8 ఆహారం, బట్టలతో ~
**తెగ,** అపో 28:22 ఈ ~కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని
**తెగులు,** నిర్గ 11:1 ఫరో మీదికి ఇంకొక ~
**తెగుళ్లలో,** ప్రక 18:4 ఆమె ~ పాలుపంచుకోకూడదని
**తెప్పరిల్లేలా,** యెష 57:15 దీనుల ప్రాణాలు ~ చేస్తాను
**తెలియక,** 1తి 1:13 ~ అలా ప్రవర్తించాను
**తెలియనివి,** 2కొ 2:11 సాతాను పన్నాగాలు మనకు ~ కావు
**తెలివి,** కీర్త 111:10 యెహోవా మీద భయం ~కి ఆరంభం
కీర్త 119:98 శత్రువుల కన్నా ఎక్కువ ~ ఇస్తుంది
సామె 2:6 ~ ఇచ్చేది యెహోవాయే
సామె 2:7 ఖజానాలో నుండి నిజాయితీపరులకు ~
సామె 3:7 సొంత ~ని నమ్ముకోకు
సామె 3:21 ~ని, ఆలోచనా సామర్థ్యాన్ని కాపాడుకో
సామె 4:7 ~ అన్నిటికన్నా ముఖ్యమైనది
సామె 8:11 పగడాల కంటే ~ విలువైనది
సామె 13:20 ~గలవాళ్లతో తిరిగేవాడు ~గలవాడు అవుతాడు
సామె 24:3 ~ వల్ల ఇల్లు కట్టబడుతుంది
సామె 27:11 నా కుమారుడా, ~ సంపాదించి నా హృదయాన్ని
ప్రస 7:12 ~ యజమాని ప్రాణాన్ని కాపాడుతుంది
ప్రస 10:10 ~తో విజయం సాధించవచ్చు
యెష 5:21 ~గల వాళ్లమని అనుకునేవాళ్లకు శ్రమ
లూకా 21:15 వ్యతిరేకులు ఎదిరించలేని ~ ఇస్తాను
రోమా 11:33 దేవుని ~, జ్ఞానం ఎంత లోతైనవి
1కొ 2:5 మనుషుల ~ మీద కాకుండా దేవుని శక్తి మీద ఆధారపడి
1కొ 2:6 లోక పాలకుల ~ గురించో కాదు
1కొ 3:19 ఈ లోకపు ~ దేవుని దృష్టిలో మూర్ఖత్వం
కొలొ 2:3 ~కి సంబంధించిన సంపదలన్నీ ఆయనలోనే ఉన్నాయి
యాకో 1:5 ఎవరికైనా ~ తక్కువగా ఉంటే అతను
యాకో 3:17 పరలోకం నుండి వచ్చే ~ శాంతికరమైనది
**తెలివిగల,** సామె 9:9 ~వాడికి ఉపదేశం ఇస్తే, ఇంకా ~వాడు అవుతాడు
1కొ 1:26 మీలో చాలామంది మనుషుల దృష్టిలో ~వాళ్లు కాదు
ఎఫె 5:15 ~వాళ్లలా నడుచుకోండి
**తెలివిగలవాడని,** మత్త 11:19 ఒక వ్యక్తి నీతి పనులే అతను ~ చూపిస్తాయి
**తెలివిగలవాడు,** సామె 15:20 ~ తండ్రిని సంతోష పెడతాడు
**తెలివిగా,** లూకా 16:8 వెలుగు పుత్రుల కన్నా ~
లూకా 16:8 గృహనిర్వాహకుడు ~ నడుచుకున్నాడు
**తెలివితక్కువతనం,** సామె 19:3 ~ మనిషిని తప్పుదారి పట్టిస్తుంది
**తెలివితక్కువవాడా,** లూకా 12:20 ~, ఈ రాత్రి నీ ప్రాణం

**తెలివైన,** మత్త 11:25 ~వాళ్లకు ఈ విషయాలు తెలియ కుండా దాచిపెట్టావు
**తెలిసినవాళ్లమే,** 2కొ 6:9 తెలియనివాళ్లుగా చూస్తున్నారు కానీ మేము ~
**తెలీదని,** మార్కు 14:30 నేనెవరో ~ నువ్వు మూడుసార్లు అంటావు
**తెలుసు,** యోబు 6:24 నా తప్పేంటో ~కునేలా సహాయం
ప్రస 7:14 భవిష్యత్తులో ఏం జరుగుతుందో ~కోకూడదని
యిర్మీ 31:34 యెహోవాను ~కో! అందరూ నన్ను తెలుసుకుంటారు
నహూ 1:7 తనను ఆశ్రయించే వాళ్లు ఆయనకు ~
గల 4:9 మీరు దేవుడికి ~
**తెల్లగా,** ప్రక 7:14 వస్త్రాలు ఉతుక్కొని ~ చేసుకున్నారు
**తేడా,** మలా 3:18 నీతిమంతునికి, దుష్టునికి మధ్య ~ను చూస్తారు
**తేనె,** నిర్గ 3:8 పాలు ~లు ప్రవహించే దేశం
సామె 25:27 అతిగా ~ తినడం మంచిదికాదు
**తైలాన్ని,** మార్కు 14:4 పరిమళ ~ ఎందుకు వృథా
**తొంగిచూడాలని,** 1పే 1:12 దేవదూతలు ~ కోరుకుం టున్నారు
**తొందరపడకూడదు,** యాకో 1:19 మాట్లాడడానికి, కోప్పడడానికి ~
**తొందరపడి,** సామె 29:20 ~ మాట్లాడేవాణ్ణి చూశావా?
**తొక్కిన,** హెబ్రీ 10:29 దేవుని కుమారుణ్ణి కాళ్లతో ~వానికి
**తొట్టి,** సామె 5:15 నీ సొంత ~లో నీళ్లను తాగు
**తోట,** ఆది 2:15 ఏదెను ~లో పెట్టాడు
**తోటి పనివాళ్లం,** 1కొ 3:9 మేము దేవుని ~
**తోడేలు,** యెష 11:6 ~ గొర్రెపిల్లతో నివసిస్తుంది
**తోడేళ్ల,** లూకా 10:3 ~ మధ్యకు గొర్రెపిల్లల్ని పంపించినట్టు
అపొ 20:29 క్రూరమైన ~ లాంటి వాళ్లు ప్రవేశిస్తారని
**తోడేళ్లు,** మత్త 7:15 గొర్రె తోలు కప్పుకొని వచ్చే ~
**త్రాసు,** లేవీ 19:36 ఖచ్చితమైన ~ను ఉపయోగించాలి
సామె 11:1 దొంగ ~ యెహోవాకు అసహ్యం
**త్వరగా,** యాకో 1:19 ~ కోపం తెచ్చుకోకూడదు
**త్వరపెడతాను,** యెష 60:22 యెహోవానైన నేనే ~

### ద

**దండం,** కీర్త 2:9 ఇనుప ~తో వాటిని నలగ్గొడతావు
**దక్షిణ రాజు,** దాని 11:11 ~కు కోపం వచ్చి
దాని 11:40 ~ అతనితో పోరాటం చేస్తాడు
**దగా,** లేవీ 19:13 మీరు సాటిమనిషిని ~ చేయకూడదు
**దగ్గరగా,** కీర్త 145:18 తనకు మొరపెట్టే వాళ్లకు యెహోవా ~ ఉన్నాడు
**దగ్గరవ్వండి,** యాకో 4:8 దేవునికి ~, అప్పుడు ఆయన దగ్గ రౌతాడు
**దగ్గరవ్వడం,** కీర్త 73:28 దేవునికి ~ నాకు మంచిది
**దత్తత,** రోమా 8:15 పవిత్రశక్తి ద్వారా ~ తీసుకోబడతాం
**దయ,** సామె 11:17 ~గలవాడు ప్రాణానికి మేలు చేసు కుంటాడు
సామె 31:26 ఉపదేశించేటప్పుడు ~గా మాట్లాడుతుంది
యెష 26:10 దుష్టుడి మీద ~ చూపించినా నేర్చుకోడు
అపొ 28:2 ద్వీపవాసులు మా మీద ఎంతో ~ చూపించారు
**దయచేసి,** ఆది 15:5 ~ ఆకాశం వైపు చూసి
**దయనీయంగా,** 1కొ 15:19 వేరే ఎవ్వరికన్నా ~ ఉంటుంది
**దర్యాప్తు,** ద్వితీ 13:14 పూర్తిగా ~ చేయించాలి
**దర్శనం,** దాని 10:14 జరగబోయేదానికి సంబంధించిన ~
**దారి,** సామె 4:18 నీతిమంతుల ~ వేకువ వెలుగు లాంటిది
యెష 30:21 ఇదే ~. ఇందులో నడువు
యోవే 2:7 ప్రతీది తన ~లోనే వెళ్తుంది
మత్త 7:14 జీవానికి నడిపించే ~ కష్టంగా
మత్త 13:4 కొన్ని విత్తనాలు ~ పక్కన పడ్డాయి
**దావీదు,** 1స 16:13 సమూయేలు ~ను అభిషేకించాడు
లూకా 1:32 ఆయన తండ్రైన ~ సింహాసనాన్ని
అపొ 2:34 ~ పరలోకానికి ఎక్కిపోలేదు
**దాసుడా,** మత్త 25:21 శభాష్, నమ్మకమైన మంచి ~!
**దాసుడు,** సామె 22:7 అప్పు చేసినవాడు అప్పిచ్చినవాడికి ~
మత్త 24:45 నమ్మకమైన, బుద్ధిగల ~ ఎవరు?
యోహా 8:34 పాపం చేసే ప్రతీ వ్యక్తి పాపానికి ~
**దాసులం,** లూకా 17:10 మేము ఎందుకూ పనికిరాని ~
**దాసులు,** 1కొ 7:23 మనుషులకు ~గా ఉండడం మానేయండి
గల 5:13 ప్రేమతో ఒకరికొకరు ~గా సేవ చేసుకోండి
**దాహంగా,** యెష 55:1 ~ ఉన్నవాళ్లారా, రండి
యోహా 7:37 ఎవరికైనా ~ ఉంటే, నా దగ్గరికి రావాలి
**దీనా,** ఆది 34:1 ~ సమయం గడపడానికి వెళ్తూ ఉండేది
**దీనుణ్ణి,** 1స 2:8 ఆయన ధూళి నుండి ~ లేపుతాడు
**దీనుల,** కీర్త 41:1 ~కు సహాయం చేసే వ్యక్తి
యెష 57:15 ~ ప్రాణాలు తెప్పరిల్లేలా చేస్తాను
**దీపం,** కీర్త 119:105 నీ వాక్యం నా పాదానికి ~
మత్త 6:22 శరీరానికి ~ కన్నే
**దీపాలు,** మత్త 25:1 ~ పట్టుకొని వెళ్లిన పదిమంది కన్యలు
**దీవించబడాలి,** యోహా 12:13 యెహోవా పేరున వస్తున్న ఈయన ~
**దీవించాలి,** సం 6:24 యెహోవా మిమ్మల్ని ~
**దీవించే,** ఆది 32:26 నన్ను ~ వరకు నిన్ను వెళ్లనివ్వను
**దీవిస్తూ,** ఆది 1:28 దేవుడు వాళ్లను ~ ఇలా అన్నాడు
లూకా 6:28 శపించేవాళ్లను ~ ఉండండి
రోమా 12:14 హింసించేవాళ్లను ~ ఉండండి
**దీవెన,** ద్వితీ 30:19 ~ను, శాపాన్ని మీ ముందు పెడుతున్నాను
మలా 3:10 కొరత అనేదే లేకుండాపోయే వరకు ~ల్ని కుమ్మరిస్తాను
**దుఃఖం,** 1స 1:15 హన్నా: ఎంతో ~లో ఉన్నాను
కీర్త 31:10 ~వల్ల నా జీవితం తరిగిపోయింది
2కొ 2:7 తీవ్రమైన ~లో మునిగిపోతాడు
2కొ 7:9 మీ ~ దేవుని ఇష్టానికి అనుగుణంగా ఉంది
1థె 4:13 నిరీక్షణలేని ప్రజల్లా ~లో మునిగిపోవడం
**దుఃఖపెట్టారు,** కీర్త 78:41 ఇశ్రాయేలు పవిత్ర దేవుణ్ణి ~
**దుఃఖించే,** ప్రస 7:2 ~ ఇంటికి వెళ్లడం మంచిది
**దుఃఖించేవాళ్లు,** మత్త 5:4 ~ సంతోషంగా ఉంటారు
**దుబారా,** లూకా 15:13 ఆస్తంతా ~ చేశాడు

**దుమ్ము,** యెష 40:15 దేశాలు త్రాసు మీది ~ పొరలా ఉన్నాయి
**దురుసుగా,** సామె 19:2 ~ ప్రవర్తించేవాడు పాపం చేస్తున్నాడు
**దుర్వినియోగం,** 1కొ 9:18 అధికారాన్ని ~ చేయకుండా
**దుష్టత్వం,** 2థె 2:7 ~ ఇప్పటికే రహస్యంగా పనిచేస్తోంది
**దుష్టత్వానికి,** 1థె 5:22 అన్నిరకాల ~ దూరంగా ఉండండి
**దుష్టుడి,** యెష 26:10 ~ మీద దయ చూపించినా నేర్చుకోడు
**దుష్టుడు,** సామె 29:2 ~ పరిపాలించినప్పుడు ప్రజలు నిట్టూరుస్తారు
**దుష్టుని,** 1యో 5:19 లోకమంతా ~ గుప్పిట్లో ఉంది
**దుష్టుల,** సామె 15:8 ~ బలి యెహోవాకు అసహ్యం
సామె 15:29 ~కు యెహోవా దూరం
యెష 57:21 ~కు మనశ్శాంతి ఉండదు
**దుష్టులు,** కీర్త 37:10 ~ ఇక ఉండరు
**దూడ,** నిర్గ 32:4 ఒక ~ విగ్రహాన్ని తయారుచేశాడు
యెష 11:6 ~, సింహం ఒకే చోట ఉంటాయి
**దూత,** 2రా 19:35 ~ 1,85,000 మందిని చంపేశాడు
కీర్త 34:7 యెహోవా ~ కాపలా ఉంటాడు
దాని 3:28 తన ~ను పంపించి రక్షించాడు
అపొ 5:19 ~ చెరసాల తలుపులు తెరిచి
అపొ 12:11 తన ~ను పంపించి నన్ను తప్పించాడు
**దూతలు,** మత్త 24:31 ఆ ~ ఎంచుకున్న వాళ్లను సమకూరుస్తారు
**దూతల్ని,** మత్త 13:41 తన ~ పంపిస్తాడు. వాళ్లు తొలగించి
**దూతల్లో,** యోబు 4:18 ఆయన తన ~ తప్పులు వెదుకుతాడు
**దూరంగా,** అపొ 17:27 ఆయన మనలో ఏ ఒక్కరికీ ~ లేడు
1కొ 7:5 ఒకరికొకరు అస్సలు ~ ఉండకండి
**దూరంగా ఉండాలని,** 1కొ 7:5 ఇద్దరూ కలిసి, ~ అనుకుంటే తప్ప
**దూరం పెట్టారు,** యెష 53:3 ప్రజలు ఆయన్ని చీదరించుకున్నారు, ~
**దూషించి,** యోబు 2:9 దేవుణ్ణి ~ చచ్చిపో! అంది
**దూషిస్తాడు,** యోబు 2:5 నీ ముఖం మీదే నిన్ను ~
**దూషిస్తే,** మార్కు 3:29 పవిత్రశక్తిని ~
**దెబ్బలు,** 2కొ 6:5 ~ తిన్నాం, చెరసాలల్లో ఉన్నాం
**దేనారాలు,** లూకా 7:41 ఒకతను 500 ~ అప్పు తీసుకున్నాడు
**దేవదూత,** ఆది 28:12 ~లు ఎక్కుతూ, దిగుతూ ఉన్నారు
హోషే 12:4 [యాకోబు] ~తో పోరాడి
మత్త 22:30 వాళ్లు పరలోకంలోని ~ల్లా ఉంటారు
1కొ 4:9 ~లకు రంగస్థల నటుల్లా ఉన్నాం
1కొ 6:3 ~లకు తీర్పుతీరుస్తామని మీకు తెలీదా?
హెబ్రీ 13:2 తెలియకుండానే ~లకు ఆతిథ్యం ఇచ్చారు
1పే 1:12 ~లు కూడా తొంగిచూడాలని కోరుకుంటున్నారు
యూదా 6 ~లు తమ అసలు స్థానాన్ని కాపాడుకోకుండా
**దేవా,** మత్త 27:46 నా ~, నన్నెందుకు విడిచిపెట్టావు?
**దేవుడివైన,** యోహా 17:3 ఒకేఒక్క సత్య~ నిన్ను తెలుసుకోవడమే
**దేవుడు,** ద్వితీ 10:17 దేవుడైన యెహోవా దేవుళ్లకు ~
1కొ 8:4 ఒకేఒక్క ~ తప్ప వేరే ~ లేడు
2కొ 4:4 ఈ లోక ~ మనసులకు గుడ్డితనం కలగజేశాడు
ఎఫె 4:6 అందరికీ తండ్రైన ~ ఒక్కడే
1యో 4:8 ~ ప్రేమ
**దేవుడూ,** యోహా 20:17 నా ~ మీ ~ అయిన ఆయన దగ్గరికి వెళ్తున్నాను
**దేవుణ్ణి,** యోహా 1:18 ఏ మనిషీ ఎప్పుడూ ~ చూడలేదు
**దేవునికి సంబంధించిన,** రోమా 1:11 ~ ఓ వరాన్ని పంచుకోవాలని
**దేవుని నిర్దేశం,** మత్త 5:3 ~ అవసరమని గుర్తించేవాళ్లు
**దేవుని వాక్యం,** యెష 40:8 ~ ఎప్పటికీ నిలిచివుంటుంది
1థె 2:13 ~లా స్వీకరించారు
హెబ్రీ 4:12 ~ సజీవమైనది, శక్తివంతమైనది
**దేవుని వాక్యాన్ని,** మార్కు 7:13 మీరు ఆచారంతో ~ నీరుగారుస్తున్నారు
**దేశం,** కీర్త 33:12 యెహోవా దేవునిగా ఉన్న ~ సంతోషంగా
మత్త 24:7 ఒక ~ మీద మరో ~ దాడిచేస్తాయి
**దేశానికి,** యెష 66:8 ఒక్కరోజులో ~ జన్మనివ్వడం వీలౌతుందా?
**దేశాల,** ఆది 22:18 అన్ని~ ప్రజలు దీవెన సంపాదించుకుంటారు
మత్త 25:32 అన్ని~ వాళ్లు ఆయన ముందు సమకూర్చబడతారు
అపొ 17:26 ఒక్క మనిషి నుండి అన్ని~ మనుషుల్ని
**దైవభక్తి,** 1తి 4:7 ~ చూపించడమే లక్ష్యంగా శిక్షణ ఇచ్చుకో
1తి 4:8 ~ అన్ని విషయాల్లో ప్రయోజనకరం
1తి 6:6 ~తో జీవిస్తే ఎంతో ప్రయోజనం
2తి 3:12 ~తో జీవించేవాళ్లకు హింసలు వస్తాయి
**దొంగ,** సామె 6:30 ~ కడుపు నింపుకోవడానికి దొంగతనం చేస్తే
సామె 29:24 ~తో చేరేవాడు తన ప్రాణాన్ని ద్వేషిస్తున్నాడు
మత్త 24:43 ఏ సమయంలో ~ వస్తున్నాడో ముందే తెలిస్తే
1థె 5:2 రాత్రిపూట ~ వచ్చినట్టు వస్తుందని
**దొంగతనం,** నిర్గ 20:15 ~ చేయకూడదు
సామె 30:9 ~ చేసి నా దేవుని పేరుకు అపకీర్తి
ఎఫె 4:28 ~ చేసేవాళ్లు ఇకనుండి ~ చేయకూడదు
**దొంగలు,** మత్త 6:20 పరలోకంలో ~ కన్నం వేసి దోచుకోరు
1కొ 6:10 ~ రాజ్యానికి వారసులు అవ్వరు
**దొడ్డివి,** యోహా 10:16 ఈ ~కాని వేరే గొర్రెలు ఉన్నాయి
**దొర్కా,** అపొ 9:36 తబితా, గ్రీకు భాషలో ఆమె పేరు ~
**దోచుకోకూడదు,** లేవీ 19:13 మీరు ~
**దోచుకోబడినా,** హెబ్రీ 10:34 ఆస్తులు ~ సంతోషంగానే
**దోపుడుసొమ్ము,** యిర్మీ 39:18 నీ ప్రాణాన్ని ~గా పొందుతావు
**దోషిని కాను,** అపొ 20:26 ఎవరి రక్తం విషయంలోనూ ~
**దౌర్జన్యం,** ఆది 6:11 భూమి ~తో నిండిపోయింది
కీర్త 72:14 అణచివేత, ~ నుండి రక్షిస్తాడు

**దౌర్జన్యపరుల్ని,** కీర్త 5:6 ~, వంచకుల్ని యెహోవా అసహ్యించుకుంటాడు
**దౌర్భాగ్యుణ్ణి,** రోమా 7:24 నేను ఎంత ~!
**ద్యుపతి,** అపొ 14:12 బర్నబాను ~ అని, పౌలును హెర్మే అని
**ద్రాక్షచెట్టు,** మీకా 4:4 ప్రతీ ఒక్కరు తమ ~ కింద, అంజూర చెట్టు కింద
యోహా 15:1 నేను నిజమైన ~, నా తండ్రి
**ద్రాక్షతోట,** యెష 65:21 ~లు నాటుకొని పండ్లు తింటారు
మత్త 20:1 ~లో పనివాళ్లను కూలికి పెట్టుకోవడానికి
మత్త 21:28 బాబూ, ఈ రోజు ~లోకి వెళ్లి పనిచేయి
లూకా 20:9 ఒకతను ~ నాటించి, వేరే దేశానికి వెళ్లిపోయి
**ద్రాక్షారసం,** లేవీ 10:9 వచ్చేటప్పుడు ~ తాగకూడదు
కీర్త 104:15 హృదయాన్ని సంతోష పెట్టే ~
సామె 20:1 ~ నవ్వులపాలు, మద్యం అదుపుతప్పేలా చేస్తుంది
సామె 23:31 ~ ఎర్రని రంగు చూడకు
ప్రస 10:19 జీవితాన్ని ఆనందించడం కోసం ~
యెష 25:6 వడగట్టిన శ్రేష్ఠమైన ~తో విందు
హోషే 4:11 ~ ప్రేరణను అణచివేస్తాయి
యోహా 2:9 ~గా మారిన నీళ్లను
1తి 5:23 నీ కడుపు కోసం కొంచెం ~ తాగు
**ద్వారం,** మత్త 7:13 ఇరుకు ~ గుండా వెళ్లండి
**ద్వేషం,** ఎఫె 4:31 అన్నిరకాల ~, కోపం, ఆగ్రహం
**ద్వేషించండి,** ఆమో 5:15 చెడును ~, మంచిని ప్రేమించండి
**ద్వేషించకూడదు,** లేవీ 19:17 నీ సహోదరుణ్ణి ~
**ద్వేషించారు,** యోహా 15:25 కారణం లేకుండా వాళ్లు నన్ను ~
**ద్వేషించావు,** కీర్త 45:7 దుష్టత్వాన్ని ~
**ద్వేషించే,** సామె 6:16 యెహోవా ~వి ఆరు
లూకా 6:27 మిమ్మల్ని ~వాళ్లకు మంచి చేస్తూ
1యో 3:15 తన సహోదరుణ్ణి ~ ప్రతీ వ్యక్తి హంతకుడే
**ద్వేషిస్తారు,** మత్త 24:9 నా శిష్యులుగా ఉన్నందుకు ~
**ద్వేషిస్తుంది,** యోహా 7:7 లోకం నన్ను ~ ఎందుకంటే నేను సాక్ష్యమిస్తున్నాను

## ధ

**ధనవంతుడు,** యిర్మీ 9:23 ~ తన ధనం గురించి గొప్పలు చెప్పుకోకూడదు
**ధనవంతుణ్ణి,** సామె 10:22 యెహోవా ఆశీర్వాదమే ~ చేస్తుంది
ప్రక 3:17 నేను ~ అని చెప్పుకుంటున్నావు కానీ
**ధనవంతుల,** లేవీ 19:15 ~ మీద అభిమానం చూపించకూడదు
**ధనవంతులు,** 2కొ 6:10 పేదవాళ్లుగా ఎంచుతున్నారు కానీ ~గా చేస్తున్నాం
1తి 6:9 ~ అవ్వాలని నిశ్చయించుకున్నవాళ్లు ఉరిలో
1తి 6:17 ~ గర్విష్ఠులుగా ఉండకూడదనీ
**ధన్యుడు,** కీర్త 94:12 నువ్వు సరిదిద్దే మనిషి ~
**ధన్యులు,** కీర్త 144:15 యెహోవా తమకు దేవుడిగా ఉన్న ప్రజలు ~!
**ధర్మశాస్త్రం,** యెహో 1:8 ~లోని విషయాలు మాట్లాడడం మానేయకూడదు
కీర్త 19:7 యెహోవా ~ పరిపూర్ణమైనది
కీర్త 40:8 నీ ~ నా అంతరంగంలో ఉంది
హబ 1:4 ~ బలహీనమైపోయింది, న్యాయం
గల 3:24 ~ క్రీస్తు దగ్గరికి నడిపించే సంరక్షకునిగా
**ధర్మశాస్త్రాన్ని,** కీర్త 119:97 నీ ~ ఎంతో ప్రేమిస్తున్నాను!
రోమా 7:22 దేవుని ~ బట్టి సంతోషిస్తున్నాను
రోమా 10:4 క్రీస్తు ~ నెరవేర్చాడు
రోమా 13:8 సాటిమనిషిని ప్రేమించే వ్యక్తి ~ నెరవేర్చినట్టే
**ధారపోస్తాను,** 2కొ 12:15 సంతోషంగా నా సర్వస్వం ~
**ధైర్యం,** యెహో 1:7 ~గా, ఎంతో నిబ్బరంగా ఉండు
యెష 35:4 ~గా ఉండండి. భయపడకండి
అపొ 28:15 పౌలు వాళ్లను చూడగానే ~ తెచ్చుకున్నాడు
2కొ 5:6 మనం మంచి ~తో ఉన్నాం
ఫిలి 1:14 ~గా దేవుని వాక్యాన్ని ప్రకటిస్తున్నారు
1థె 2:2 దేవుని సహాయంతో ~ కూడగట్టుకున్నాం
**ధైర్యంగా,** సామె 28:1 నీతిమంతుడు సింహంలా ~ ఉంటాడు
అపొ 4:31 వాక్యాన్ని ~ ప్రకటిస్తున్నారు
1కొ 16:13 ~ ఉండండి
ఎఫె 6:20 నేను ~ మాట్లాడేలా ప్రార్థించండి
**ధ్యానం,** కీర్త 19:14 నా హృదయ ~ నీకు సంతోషం
**ధ్యానించడానికి,** ఆది 24:63 ~ పొలంలోకి వెళ్లాడు
**ధ్యానించాలి,** యెహో 1:8 ధర్మశాస్త్రాన్ని పగలూ రాత్రీ ~
**ధ్యానిస్తాడు,** కీర్త 1:2 ధర్మశాస్త్రాన్ని పగలూ రాత్రీ ~
సామె 15:28 నీతిమంతుడు జవాబిచ్చే ముందు ~
**ధ్యానిస్తాను,** కీర్త 77:12 నీ పనులన్నిటినీ ~
**ధ్యాస పక్కకు,** 1కొ 7:35 ~ మళ్లకుండా ప్రభువు సేవ చేసేలా

## న

**నకలు,** ద్వితీ 17:18 ఈ ధర్మశాస్త్రాన్ని ~ రాసుకోవాలి
**నక్కలకు,** మత్త 8:20 ~ బొరియలు ఉన్నాయి. కానీ
**నక్షత్రాల,** కీర్త 147:4 ~ పేరు పెట్టి పిలుస్తున్నాడు
**నక్షత్రాలు,** మత్త 24:29 శ్రమ ముగిసిన వెంటనే ~ రాలిపోతాయి
ప్రక 2:1 కుడిచేతిలో ఏడు ~
**నగరం,** హెబ్రీ 11:10 నిజమైన పునాదులుగల ~
**నగరాల్లో,** లూకా 4:43 నేను మిగతా ~ మంచివార్తను ప్రకటించాలి
**నచ్చినట్టు,** 1కొ 12:18 దేవుడు తనకు ~ చక్కగా అమర్చాడు
**నచ్చేవాటిని,** 2తి 4:3 ~ చెప్పే బోధకులు
**నడవడం,** మీకా 6:8 అణకువ కలిగి నీ దేవునితో ~
**నడికట్టు,** యెష 11:5 నీతి ఆయనకు ~లా ఉంటుంది
**నడిపించుకుంటూ,** ఆది 33:14 మందకు, పిల్లలకు ఏమీ కాకుండా నెమ్మదిగా ~
**నడిపిస్తాడు,** కీర్త 48:14 దేవుడు ఎప్పటికీ మనల్ని ~
**నడుచుకోకండి,** 1పే 1:14 మీ కోరికల ప్రకారం ~
**నడుస్తూ,** యోహా 6:19 యేసు సముద్రం మీద ~ రావడం చూశారు

**నది,** ప్రక 12:16 భూమి నోరు తెరిచి ～ని మింగేసింది
ప్రక 22:1 జీవజలాల ～ చూపించాడు
**నపుంసకులకు,** యెష 56:4 నాకు నచ్చేవాటిని ఎంచుకుంటూ ఉండే ～
**నపుంసకులుగా,** మత్త 19:12 పుట్టడమే ～ పుట్టినవాళ్లు ఉన్నారు
**నమూనా,** నిర్గ 26:30 ～ ప్రకారం గుడారాన్ని నిలబెట్టాలి
1రా 6:38 ～ ప్రకారం మందిరం
హెబ్రీ 8:5 చూపించిన ～ ప్రకారమే అన్నీ తయారుచేసేలా
**నమ్మకం,** కీర్త 9:10 నీ పేరు తెలిసినవాళ్లు నీ మీద ～
కీర్త 27:13 ～ లేకపోతే, ఎక్కడ ఉండేవాణ్ణి?
కీర్త 56:11 దేవుని మీద ～ పెట్టుకున్నాను, భయపడను
కీర్త 146:3 రాజుల మీద ～ పెట్టుకోకండి
సామె 3:5 నిండు హృదయంతో యెహోవా మీద ～ ఉంచు
సామె 3:26 యెహోవా మీద ～ పెట్టుకుంటావు
యిర్మీ 17:5 మనుషుల మీద ～ పెట్టుకునేవాడు శాపగ్రస్తుడు
2కొ 1:9 మా మీద కాకుండా, దేవుని మీద ～ పెట్టుకోవాలని
1థె 1:5 పవిత్రశక్తితో, బలమైన ～తో
2థె 3:4 ప్రభువునుబట్టి మీమీద మాకు ～ ఉంది
**నమ్మకం కుదిరింది,** రోమా 8:38 మరణమైనా, జీవమైనా వేరు చేయలేదని ～
రోమా 15:14 నా సహోదరులారా, మీ మీద నాకు ～
**నమ్మకంగా,** లూకా 16:10 చాలా చిన్న విషయాల్లో ～ ఉన్న వ్యక్తి, పెద్ద విషయాల్లో
ప్రక 2:10 చనిపోయేవరకు ～ ఉండు
**నమ్మకత్వం,** హబ 2:4 తన ～ వల్ల జీవిస్తాడు
**నమ్మకత్వాన్ని,** పర 8:6 సమాధి అంత పట్టుదలగా ～ కోరుకుంటుంది
**నమ్మకద్రోహం,** హెబ్రీ 13:4 భార్యాభర్తలు ఒకరికొకరు ～ చేసుకోకూడదు
**నమ్మకమైనవాడు,** 1కొ 10:13 దేవుడు ～, మీరు తట్టుకోగలిగే దానికన్నా
**నమ్మకమైనవాళ్లుగా,** 1కొ 4:2 గృహనిర్వాహకులు ～ ఉండాలి
**నమ్మకస్థులు,** తీతు 2:10 పూర్తి ～గా ఉండాలి
**నమ్మకుండా,** 2థె 2:12 సత్యాన్ని ～ అవినీతిని ప్రేమించినందుకు
**నమ్మదగిన,** నిర్గ 18:21 సమర్థులైన ～ పురుషుల్ని ఎంచుకోవాలి
కీర్త 19:7 యెహోవా జ్ఞాపిక ～ది
కీర్త 33:4 యెహోవా చేసేవన్నీ ～వి
**నమ్మాడు,** రోమా 4:21 నెరవేర్చే సామర్థ్యం దేవునికి ఉందని పూర్తిగా ～
**నమ్ముకునే,** కీర్త 84:12 నిన్ను ～ వ్యక్తి ధన్యుడు
**నమ్ముకునేవాడు,** సామె 28:26 తన హృదయాన్ని ～ మూర్ఖుడు
**నమ్ముకోండి,** కీర్త 62:8 అన్ని సమయాల్లో ఆయన్ని ～
**నమ్మేవాళ్లు,** యోహా 20:29 చూడకుండానే ～ సంతోషంగా ఉంటారు
**నయం,** సామె 12:18 తెలివిగలవాళ్ల మాటలు గాయాల్ని ～ చేస్తాయి
**నలిగిన,** కీర్త 34:18 ～ మనస్సుగలవాళ్లను కాపాడతాడు
సామె 18:14 ～ మనస్సును భరించడం ఎవరికి సాధ్యం?
యెష 42:3 ఆయన ～ రెల్లును విరవడు
**నలిగిపోతున్నాను,** ఫిలి 1:23 రెండిటి మధ్య ～
**నలిగిపోయిన,** యెష 57:15 ～ వాళ్లతో, దీనమనస్సు గల వాళ్లతో నివసిస్తాను
**నలుసు,** మత్త 7:3 నీ సహోదరుని కంట్లో ఉన్న ～
**నవ్వింది,** ఆది 18:13 శారా ఎందుకు ～?
**నవ్వుకుంటున్నారు,** యిర్మీ 20:7 నన్ను చూసి ～
**నవ్వుతాడు,** కీర్త 2:4 పరలోకంలో సింహాసనం మీదున్న దేవుడు ～
**నవ్వుతున్నా,** సామె 14:13 ～ లోపల బాధ ఉండవచ్చు
**నవ్వులాటలా,** ఆది 19:14 లోతు చెప్పేది ～ అనిపించింది
**నష్టం,** ఫిలి 3:7 లాభంగా ఉన్నవాటిని ～గా ఎంచుకున్నాను
**నష్టపరిహారం,** నిర్గ 21:36 అతను ～ చెల్లించాలి
**నాగలి,** లూకా 9:62 ～ మీద చెయ్యి పెట్టి వెనుకకు చూసే
**నాగుపాము,** యెష 11:8 ～ పుట్టమీద ఆడుకుంటుంది
**నాటాను,** 1కొ 3:6 నేను ～, అపొల్లో నీళ్లు పోశాడు, దేవుడే
**నాటాలి,** ద్వితీ 6:7 నీ కుమారుల హృదయాల్లో ～
**నాటుకున్న,** యెష 65:22 వాళ్లు ～ వాటిని వేరేవాళ్లు తినరు
**నాట్యం,** న్యా 11:34 అతని కూతురు ～ చేస్తూ వస్తోంది!
**నాతాను,** 2స 12:7 ～: ఆ మనిషివి నువ్వే!
**నాన్న,** లూకా 15:20 ～ పరుగెత్తుకుంటూ వచ్చి అతన్ని కౌగిలించుకున్నాడు
**నాన్నా,** రోమా 8:15 దేవుణ్ణి ～, తండ్రీ! అని పిలిచేలా
**నాయకత్వం,** రోమా 12:8 ～ వహించే వ్యక్తి, పనిని శ్రద్ధగా చేయాలి
1థె 5:12 ～ వహిస్తున్నవాళ్లను గౌరవించండి
హెబ్రీ 13:7, 17 మీలో ～ వహిస్తున్న
**నాయకుడు,** సామె 28:16 ～ అధికారాన్ని దుర్వినియోగం చేస్తాడు
మత్త 23:10 క్రీస్తు ఒక్కడే మీ ～
**నాయకులు,** యోహా 12:42 ～ చాలామంది ఆయనమీద విశ్వాసముంచారు
**నాయీను,** లూకా 7:11 ఆయన ～ నగరానికి బయల్దేరాడు
**నాలుక,** కీర్త 34:13 చెడ్డ మాటలు మాట్లాడకుండా ～ను కాచుకోండి
సామె 18:21 జీవమరణాలు ～ అధీనం
యెష 35:6 మూగవాళ్ల ～ సంతోషంతో కేకలు
యాకో 1:26 ～ను అదుపులో పెట్టుకోకపోతే
యాకో 3:8 ～ను మచ్చిక చేసుకోవడం ఎవ్వరి వల్లా కాదు
**నాశనం,** 1కొ 15:53 నాశనమయ్యే ఈ శరీరం ～కాని శరీరంగా మారుతుంది
ప్రక 11:18 భూమిని ～ చేస్తున్న వాళ్లను ～ చేయడానికి
**నాశనమనే,** 2థె 1:9 శాశ్వత ～ శిక్షపడడం

**నాశనమయ్యే,** 2పే 3:7 భక్తిహీనులు ~
**నాశనమౌతారు,** మత్త 25:46 శాశ్వతంగా ~
**నిండు హృదయంతో,** ఎఫె 6:6 దేవుని ఇష్టాన్ని ~
**నిందను,** 1తి 5:19 సంఘ పెద్ద మీద వేసిన ~ అంగీకరించవద్దు
**నింద లేనివాడు,** యోబు 1:8 యోబు ~, నిజాయితీపరుడు
**నిందా,** తీతు 1:7 పర్యవేక్షకుని మీద ఏ ~ ఉండకూడదు
**నిందించినప్పుడు,** మత్త 5:11 ప్రజలు మిమ్మల్ని ~, మీరు సంతోషంగా ఉంటారు
**నిందించే,** సామె 27:11 నన్ను ~వాడికి జవాబివ్వ గలుగుతాను
ప్రక 12:10 సహోదరుల్ని ~వాడు కిందికి పడేయబడ్డాడు
**నింపండి,** ఆది 1:28 భూమిని ~, దాన్ని లోబర్చుకోండి
**నిగ్రహం,** 2తి 2:24 ఎవరైనా హాని చేస్తే ~ చూపించాలి
**నిగ్రహించుకోలేనప్పుడు,** 1కొ 7:5 ~ సాతాను మిమ్మల్ని శోధిస్తూ ఉండకుండా
**నిచ్చెన,** ఆది 28:12 ~ పరలోకం వరకు ఉంది
**నిజం,** ఎఫె 4:25 సాటి మనిషితో ~ మాట్లాడండి
**నిజమైనవాడు,** యోహా 7:28 నన్ను పంపిన వ్యక్తి ~
**నిజాయితీ,** 2కొ 8:21 ప్రతీ పనిని ~గా చేస్తున్నాం
హెబ్రీ 13:18 అన్ని విషయాల్లో ~గా ప్రవర్తించాలని
**నిట్టూరుస్తూ,** యెహె 9:4 ఎవరైతే ~, మూల్గుతూ ఉన్నారో గుర్తు వేయి
**నిట్టూర్పు,** యెష 35:10 దుఃఖం, ~ ఎగిరిపోతాయి
**నిత్యాగ్ని,** మత్త 25:41 అపవాదికి సిద్ధం చేయబడిన ~
**నిద్ర,** సామె 6:10 కాసేపు ~, కాసేపు కునికిపాట్లు
రోమా 13:11 ~ మేలుకోవాల్సిన సమయం
1థె 5:6 ఇతరుల్లా ~పోకుండా మెలకువగా ఉందాం
**నిద్రమత్తు,** సామె 23:21 ~ వల్ల చింపిరిగుడ్డలు వేసుకునే పరిస్థితి
**నిద్రలేని,** 2కొ 6:5 ~ రాత్రులు గడిపాం, పస్తులున్నాం
2కొ 11:27 ~ రాత్రులు గడిపాను
**నిధి,** మత్త 13:44 పరలోక రాజ్యం, పొలంలో దాచబడిన ~ లాంటిది
**నిప్పుల్ని,** రోమా 12:20 తలమీద ~ కుప్పగా పోస్తావు
**నిబ్బరంగా,** యెహో 1:7 ధైర్యంగా, ఎంతో ~ ఉండి
**నిమగ్నమవ్వు,** 1తి 4:15 వీటిని ధ్యానించు, వీటిలో ~
**నిమగ్నమై,** 1కొ 15:58 ప్రభువు సేవలో ~ ఉండండి
**నియమం,** గల 6:16 ఈ ~ ప్రకారం జీవించేవాళ్ల
**నియమాన్ని,** గల 6:2 క్రీస్తు ~ పాటించండి
**నియమాల,** 2తి 2:5 ~ ప్రకారం ఆడితేనే
**నియమాలిచ్చే వ్యక్తి,** యాకో 4:12 ~, తీర్పుతీర్చే వ్యక్తి ఒక్కడే
**నియమాల్ని,** యిర్మీ 31:33 నా ~ వాళ్ల మనసుల్లో పెడతాను
**నియమిత సమయం,** హబ 2:3 దర్శనం దాని ~ కోసం ఎదురుచూస్తోంది
**నిరంతరం,** ఆది 3:22 తిని, ~ జీవించకుండా
ప్రస 3:11 ~ జీవించడమనే ఆలోచనను కూడా పెట్టాడు
1యో 2:17 దేవుని ఇష్టాన్ని చేసే వ్యక్తి ~ జీవిస్తాడు
**నిరాశపడరు,** రోమా 9:33 దానిమీద విశ్వాసం ఉంచేవాళ్లు ~
**నిరాశపర్చదు,** రోమా 5:5 నిరీక్షణ మనల్ని ~
**నిరీక్షణ,** రోమా 12:12 ~ను బట్టి సంతోషించండి
రోమా 15:4 సహనం వల్ల, ~ కలిగివుండాలని
ఎఫె 1:18 ఏ ~ కోసం మిమ్మల్ని పిలిచాడో
హెబ్రీ 6:19 ~ లంగరులా
**నిరీక్షణా,** ఎఫె 2:12 ఏ ~ లేకుండా జీవించేవాళ్లు, మీకు దేవుడు తెలీదు
**నిరీక్షించేదాన్ని,** రోమా 8:24 ~ పొందితే, నిరీక్షించాల్సిన అవసరం ఉందా?
**నిరుత్సాహపడకండి,** 2ది 15:7 మీరైతే ~
**నిరుత్సాహపడితే,** సామె 24:10 కష్టం వచ్చిన రోజున ~ నీ శక్తి తగ్గిపోతుంది
**నిర్ణయించిన కాలాలు,** లూకా 21:24 అన్యజనులకు ~
**నిర్దేశం,** సామె 11:14 తెలివిగల ~ లేనప్పుడు ప్రజలు నాశనమౌతారు
**నిర్దేశించుకునే,** యిర్మీ 10:23 తన అడుగును ~ అధికారం మనిషికి లేదు
**నిర్ధారించుకోండి,** 1థె 5:21 ఏది మంచిదో ~
1యో 4:1 సందేశాలు దేవుని నుండి వచ్చాయో లేదో ~
**నిర్లక్ష్యం,** యిర్మీ 48:10 యెహోవా పనిని ~గా చేసేవాడు
1తి 4:14 ఇవ్వబడిన వరాన్ని ~ చేయకు
**నిర్లక్ష్య స్వభావం,** సామె 14:16 మూర్ఖుడు ~, మితిమీరిన ఆత్మవిశ్వాసం
**నిలబడి,** 1కొ 10:12 ~ ఉన్నానని అనుకునే వ్యక్తి
**నిలబెడతాడు,** 1పే 5:10 దేవుడు గట్టి పునాది మీద మిమ్మల్ని ~
**నివాసం,** ప్రక 21:3 దేవుని ~ మనుషులతో ఉంది
**నివాసస్థలంగా,** యెష 45:18 భూమిని ~ చేశాడు
**నివేదిక,** సం 14:36 దేశం గురించి చెడ్డ ~ తీసుకొచ్చి
దాని 11:44 ~లు అతనికి ఆందోళన కలిగిస్తాయి
**నిశ్చయత,** కొలొ 4:12 దేవుడు చేయబోయే దాని విషయంలో గట్టి ~
**నిశ్చింత వైఖరి,** సామె 1:32 మూర్ఖుల ~ వాళ్లను నాశనం చేస్తుంది
**నిస్సహాయుణ్ణి,** కీర్త 40:17 నేను ~, దీనస్థితిలో ఉన్నాను
**నీచమైన,** సం 21:5 ~ ఈ ఆహారం అంటేనే వెగటు పుట్టింది
**నీడ,** 1ది 29:15 మా జీవితాలు ~లాంటివి
కీర్త 91:1 సర్వశక్తిమంతుని ~లో విశ్రమిస్తారు
కొలొ 2:17 రాబోయేవాటి ~ మాత్రమే
యాకో 1:17 ~లా ఆయన మారిపోడు
**నీతి,** యెష 26:9 దేశ నివాసులు ~ నేర్చుకుంటారు
యెష 32:1 రాజు ~ కోసం పాలన చేస్తాడు
2పే 3:13 వాటిలో ఎప్పుడూ ~ ఉంటుంది
**నీతిని,** కీర్త 45:7 నువ్వు ~ ప్రేమించావు, దుష్టత్వాన్ని ద్వేషించావు
యెష 60:17 ~ నీకు అధికారులుగా నియమిస్తాను
జెఫ 2:3 ~ వెదకండి, సాత్వికాన్ని వెదకండి
**నీతిన్యాయాలు,** ప్రస 5:8 ~ జరగకపోవడం గమనిస్తే ఆశ్చర్యపోకు

**నీతిమంతుడు,** కీర్త 141:5 ~ నన్ను కొడితే, నా మీద
సామె 24:16 ~ ఏడుసార్లు పడిపోవచ్చు
**నీతిమంతుడైనా,** కీర్త 37:25 ఒక్క ~ విడిచిపెట్టబడడం చూడలేదు
**నీతిమంతునికి,** కీర్త 34:19 ~ ఎన్నో కష్టాలు వస్తాయి
**నీతిమంతునిగా,** ఆది 15:6 దేవుడు అతన్ని ~ ఎంచాడు
**నీతిమంతులు,** కీర్త 72:7 ఆయన రోజుల్లో ~ వర్ధిల్లుతారు
**నీతిమంతుల్ని,** 1పే 3:12 యెహోవా కళ్లు ~ చూస్తూ ఉంటాయి
**నీనెవె,** యోనా 4:11 ~ విషయంలో నేను బాధపడవద్దా?
**నీళ్ల,** సామె 20:5 హృదయంలోని ఆలోచనలు లోతైన ~లాంటివి
సామె 25:25 అలసిన ప్రాణానికి చల్లటి ~ లాంటిది.
యెష 55:1 దాహంగా ఉన్నవాళ్లారా, ~ దగ్గరికి రండి!
**నీళ్లు,** సం 20:10 బండలో నుండి ~ రప్పించాలా?
**నీళ్లు పోశాడు,** 1కొ 3:6 నేను నాటాను, అపొల్లో ~
**నుదురు,** యెహె 3:9 ~ను చెకుముకి రాయి కంటే గట్టిగా
**నూనె,** 1రా 17:16 చిన్న బుడ్డిలోని ~ అయిపోలేదు
మత్త 25:4 బుద్ధిగల కన్యలు దీపాలతో ~
**నెఫీలీయులు,** ఆది 6:4 భూమ్మీద ~ ఉండేవాళ్లు
**నెబుకద్నెజరు,** దాని 2:1 ~కు కలలు వచ్చాయి
**నెరవేర్చడానికే,** మత్త 5:17 ధర్మశాస్త్రాన్ని రద్దు చేయడానికి కాదు, ~ వచ్చాను
**నేను యెహోవానని,** యెహె 39:7 ~ జనాలు తెలుసుకుంటాయి
**నేనే యెహోవానని,** నిర్గ 7:5 ~ ఐగుప్తీయులు తెలుసుకుంటారు
**నేరం,** రోమా 8:33 వాళ్ల మీద ఎవరు ~ మోపగలరు?
**నేర్చుకుంటూనే,** 2తి 3:7 ఎప్పుడూ ~ ఉంటారు, అయినా ఎప్పటికీ
**నేర్చుకున్నవాటిని,** ఫిలి 4:9 మీరు ~ పాటించండి
**నేర్పించండి,** మత్త 28:20 ఆజ్ఞాపించిన వాటన్నిటినీ పాటించడం వాళ్లకు ~
**నేర్పించు,** కీర్త 143:10 నీ ఇష్టాన్ని చేయడం ~
సామె 22:6 బాలునికి ~, ముసలివాడైనప్పుడు కూడా
**నేర్పు,** నిర్గ 35:35 ~ను వాళ్ల హృదయాల్లో పెట్టాడు
**నేల,** మత్త 13:23 మంచి ~ లాంటివాళ్లు
**నైతిక,** ఎఫె 4:19 ~ విచక్షణను పూర్తిగా కోల్పోయి
**నైపుణ్యం,** సామె 22:29 పనిలో ~ ఉన్న వ్యక్తి, రాజుల
**నొప్పించే,** సామె 15:1 ~ మాట కోపాన్ని రేపుతుంది
**నొసళ్ల,** యెహె 9:4 వాళ్ల ~ మీద గుర్తు వేయి
**నోటి,** కీర్త 8:2 పిల్లల ~ నుండి వచ్చే మాటలు
యెష 50:4 యెహోవా శిష్యునికి ఉండేలాంటి ~ని ఇచ్చాడు
రోమా 10:10 ~తో బహిరంగంగా ప్రకటించాలి
యాకో 3:10 ఒకే ~తో దీవిస్తాం, శపిస్తాం
**నోళ్లు మూయించాలనేది,** 1పే 2:15 మూర్ఖంగా మాట్లాడే మనుషుల ~
**నోవహు,** ఆది 6:9 ~ దేవునితో నడిచాడు
మత్త 24:37 ప్రత్యక్షత ~ రోజుల్లాగే
**న్యాయం,** సామె 29:4 ~తో రాజు దేశాన్ని సుస్థిరం చేస్తాడు
యెష 32:1 అధిపతులు ~ కోసం పరిపాలన చేస్తారు
మీకా 6:8 ~గా ఉంటూ, విశ్వసనీయతను ప్రేమించడం
లూకా 18:7 దేవుడు వాళ్లకు ~ జరిగేలా చేయడా?
అపొ 28:4 ~ ఇతన్ని బ్రతకనివ్వలేదు
**న్యాయపీఠం,** యోహా 19:13 పిలాతు ~ మీద కూర్చున్నాడు
రోమా 14:10 మనమందరం దేవుని ~ ముందు నిలబడతాం
**న్యాయమూర్తి,** యెష 33:22 యెహోవా మన ~, మన రాజు
లూకా 18:2 దేవుడంటే భయం గానీ గౌరవం గానీ లేని ~
**న్యాయసభ,** దాని 7:10 ~ మొదలైంది
**న్యాయస్థానానికి,** 1కొ 6:6 సహోదరునితో ఉన్న తగాదా పరిష్కారానికి ~ వెళ్తున్నాడు
**న్యాయస్థానాలకు,** మార్కు 13:9 ప్రజలు మిమ్మల్ని ~ అప్పగిస్తారు
**న్యాయాన్ని,** యోబు 34:12 సర్వశక్తిమంతుడు ~ వక్రీకరించడు
యోబు 40:8 నా ~ ప్రశ్నిస్తావా?
కీర్త 37:28 యెహోవా ~ ప్రేమిస్తాడు

### ప

**పంచుకోండి,** రోమా 12:13 పవిత్రుల అవసరాల్ని బట్టి మీకున్నవాటిని ~
**పంట,** మత్త 9:37 కోయాల్సిన ~ చాలా ఉంది, కానీ పనివాళ్లు కొంతమందే
**పండుగలు,** లేవీ 23:4 ఆయా కాలాల్లో యెహోవాకు ఆచరించాల్సిన ~
**పండ్లను,** ఆది 3:3 మీరు దాని ~ ముట్టకూడదు
**పంది,** 2పే 2:22 కడగబడిన ~ మళ్లీ బురదలో దొర్లడానికి
**పందుల్ని,** లూకా 15:15 ~ కాయడానికి పంపించాడు
**పందుల్లో,** లూకా 8:33 చెడ్డదూతలు ~ దూరారు
**పందెం,** ప్రస 9:11 వేగం గలవాళ్లు అన్నిసార్లూ ~లో గెలవరు
**పంపించాడు,** యోహా 7:29 ఆయనే నన్ను ~
**పంపు,** యెష 6:8 నేనున్నాను! నన్ను ~!
**పక్కటెముక,** ఆది 2:22 ~ను స్త్రీగా చేసి
**పక్షపాతం,** ద్వితీ 10:17 దేవుడు ~ చూపించడు
అపొ 10:34 దేవునికి ~ లేదని
యాకో 2:9 మీరు ~ చూపిస్తూనే ఉంటే
**పక్షవాతం,** లూకా 5:24 ~ ఉన్న వ్యక్తితో, లేచి, నీ మంచం తీసుకొని
**పగతీర్చుకోకండి,** రోమా 12:19 మీకు మీరే ~
**పగతీర్చుకోవడం,** ద్వితీ 32:35 ~, ప్రతిఫలం ఇవ్వడం నా పని
**పగపెట్టుకోకూడదు,** లేవీ 19:18 నీ ప్రజల మీద ~
**పచ్చబొట్లు,** లేవీ 19:28 ~ పొడిపించుకోకూడదు
**పట్టుకొని,** ఫిలి 2:16 జీవ వాక్యాన్ని గట్టిగా ~ ఉండండి
**పట్టుబట్టే,** ఫిలి 4:5 మీరు ~ ప్రజలు కాదని అందరికీ తెలియనివ్వండి

**పట్టే,** లూకా 5:10 ఇప్పటినుండి మనుషుల్ని ~ జాలరిగా ఉంటావు
**పడదోస్తాను,** యెహె 21:27 నేను దాన్ని ~, ~, ~
**పడిపోకుండా,** 1కొ 10:12 ~ జాగ్రత్తగా చూసుకోవాలి
**పడిపోతే,** ప్రస 4:10 ఒకరు ~, తోటివ్యక్తి పైకి లేపుతాడు
**పడిపోవచ్చు,** సామె 24:16 నీతిమంతుడు ఏడుసార్లు ~
**పది,** ఆది 18:32 ~ మంది కోసం నాశనం చేయను
**పది ఆజ్ఞలు,** నిర్గ 34:28 ~ రాశాడు
**పదోవంతు,** నెహె 10:38 లేవీయులు ~ నుండి ~ను ఇవ్వాలి
మలా 3:10 ~లన్నీ గోదాములోకి తీసుకురండి
**పద్ధతి,** 1ది 15:13 సరైన ~ తెలుసుకోవడానికి ప్రయత్నించలేదు
1కొ 14:40 మర్యాదగా, ~ ప్రకారం
1థె 5:14 ~గా నడుచుకోనివాళ్లను హెచ్చరించండి
2థె 3:6 ~గా నడుచుకోని సహోదరునికి దూరంగా ఉండు
1తి 3:2 పర్యవేక్షకునికి వివేచన ఉండాలి; ~గా నడుచుకోవాలి
**పద్ధతుల్ని,** 1కొ 4:17 నేను పాటించే ~ గుర్తుచేస్తాడు
**పని,** నెహె 4:6 ప్రజలు మనసుపెట్టి ~చేస్తూ ఉన్నారు
రోమా 12:4 చాలా అవయవాలు ఉన్నా, అన్నీ ఒకే ~ చేయవు
ఎఫె 4:16 ప్రతీ అవయవం తన ~ని సరిగ్గా చేస్తే
ఎఫె 4:28 ఇకనుండి దొంగతనం చేయకుండా కష్టపడి ~చేయాలి
2థె 3:10 ~చేయడం ఇష్టంలేకపోతే భోజనం చేయకూడదు
**పనిచేయడానికి,** 1పే 1:13 కష్టపడి ~ మీ మనసుల్ని సిద్ధం చేసుకోండి
**పనిచేశాం,** 1థె 2:9 రాత్రింబగళ్లు కష్టపడి ~
**పనిచేస్తూనే,** యోహా 5:17 తండ్రి ఇప్పటికీ ~ ఉన్నాడు
**పనిముట్టు,** ప్రస 10:10 ఇనుప ~ మొద్దుబారినప్పుడు
**పనివాడు,** లూకా 10:7 ~ జీతానికి అర్హుడు
**పనులు,** కీర్త 104:24 యెహోవా, నీ ~ అసంఖ్యాకం!
యోహా 14:12 విశ్వాసం చూపించే వ్యక్తి అంతకన్నా గొప్ప ~ చేస్తాడు
హెబ్రీ 9:14 వ్యర్థమైన ~ నుండి మనస్సాక్షిని శుద్ధి చేస్తుంది
**పనుల్ని,** మత్త 7:20 మీరు వాళ్ల ~ బట్టి గుర్తుపడతారు
**పన్ను,** మత్త 17:25 భూరాజులు ~ ఎవరి దగ్గర వసూలు చేస్తారు?
లూకా 20:22 కైసరుకు ~లు కట్టడం న్యాయమా?
లూకా 23:2 కైసరుకు ~ చెల్లించకూడదని
రోమా 13:6 అందుకే కదా మీరు ~లు కూడా కడుతున్నారు
రోమా 13:7 ఎవరికి ~ కట్టాలో వాళ్లకు ~ కట్టండి
**పన్ను వసూలుచేసేవాడు,** మత్త 18:17 అతన్ని ~గా ఉండనీ
లూకా 18:11 ఈ ~లా లేనందుకు నీకు కృతజ్ఞతలు
**పరదేశి,** నిర్గ 22:21 ~తో చెడుగా వ్యవహరించకూడదు
సం 9:14 మీకూ, ~కీ ఒకే నియమం
**పరదేశుల్ని,** ద్వితీ 10:19 మీరు ~ ప్రేమించాలి
**పరదైసు,** లూకా 23:43 నువ్వు నాతోపాటు ~లో ఉంటావు
2కొ 12:4 ~లోకి తీసుకెళ్లబడి
**పరలోక సంబంధమైన,** 1కొ 15:44 ~ శరీరంగా బ్రతికించబడుతుంది
1పే 3:18 ~ శరీరంతో బ్రతికించబడ్డాడు
**పరలోకానికి,** యోహా 3:13 ఏ మనిషీ ~ ఎక్కిపోలేదు
2కొ 12:2 మూడో ~ తీసుకెళ్లబడ్డాడు
**పరాయివాళ్ల,** యోహా 10:5 ~ స్వరం వాటికి తెలీదు
**పరిగె,** లేవీ 19:9 మీ పంటలో ~ను ఏరుకోకూడదు
రూతు 2:8 ~ ఏరుకోవడానికి వేరే పొలానికి వెళ్లకు అని బోయజు
**పరిచర్య,** అపొ 20:24 ఈ పరుగుపందాన్ని, ~ను పూర్తి చేయాలన్నదే
రోమా 11:13 నా ~ను మహిమపరుస్తున్నాను
2కొ 4:1 కరుణించి మాకు ఈ ~ ఇచ్చాడు
2కొ 6:3 మా ~ను తప్పుబట్టే అవకాశం ఇవ్వకూడదని
1తి 1:12 ~ కోసం నియమించి నమ్మకమైనవానిగా ఎంచాడు
2తి 4:5 నీ ~ను పూర్తిగా నెరవేర్చు
**పరిచారం,** దాని 7:10 వేవేలమంది ఆయనకు ~ చేస్తూ ఉన్నారు
1పే 4:10 మీ వరాన్ని ఒకరికొకరు ~ చేసుకోవడానికి
**పరిచారకులు,** 2కొ 3:6 ~గా ఉండడానికి అర్హులమయ్యాం
2కొ 6:4 దేవుని ~గా సిఫారసు చేసుకుంటున్నాం
**పరిణతి,** గల 6:1 ~గల మీరు సౌమ్యంగా
ఎఫె 4:13 పూర్తిస్థాయిలో ~ సాధించేవరకు
హెబ్రీ 5:14 ~గలవాళ్లు వివేచనా సామర్థ్యాలకు శిక్షణ ఇచ్చుకున్నారు
హెబ్రీ 6:1 ~ సాధించే దిశగా ముందుకు సాగిపోదాం
**పరిపాలకుడు,** దాని 4:17 సర్వోన్నతుడు ~ అని తెలుసుకునేలా
యోహా 12:31 ఈ లోక ~ బయటికి తోసేయబడతాడు
యోహా 14:30 ఈ లోక ~ వస్తున్నాడు, నా మీద అతనికి పట్టు లేదు
**పరిపాలన,** దాని 4:34 ఆయన ~ శాశ్వతం
**పరిపాలించినప్పుడు,** సామె 29:2 దుష్టుడు ~ ప్రజలు నిట్టూరుస్తారు
**పరిపాలిస్తాడు,** ప్రక 11:15 యుగయుగాలు రాజుగా ~
**పరిపూర్ణం,** ద్వితీ 32:4 ఆశ్రయదుర్గం, ఆయన కార్యం ~
**పరిపూర్ణమైనది,** కీర్త 19:7 యెహోవా ధర్మశాస్త్రం ~
**పరిపూర్ణుడు,** మత్త 5:48 తండ్రి ~ కాబట్టి మీరు పరిపూర్ణులుగా ఉండాలి
**పరిపూర్ణుణ్ణి,** హెబ్రీ 2:10 ముఖ్య ప్రతినిధిని బాధల ద్వారా ~ చేయడం
**పరిమితి,** కీర్త 119:96 నీ ఆజ్ఞకు ~ లేదు
**పరిశీలించి,** ఫిలి 1:10 ఏవి ఎక్కువ ప్రాముఖ్యమైనవో ~ తెలుసుకోవాలి
**పరిశీలించు,** కీర్త 26:2 యెహోవా, నన్ను ~, హృదయాన్ని శుద్ధి చేయి

**పరిశీలించుకుని,** 1కొ 11:28 తనను తాను జాగ్రత్తగా ~
**పరిశీలించుకోవాలి,** గల 6:4 ప్రతీ వ్యక్తి తన పనుల్ని ~
**పరిశీలిస్తాడు,** సామె 21:2 యెహోవా హృదయాల్ని ~
**పరిశోధించడం,** సామె 25:2 విషయాన్ని ~ రాజులకు ఘనత
**పరిశోధించారు,** 1పే 1:10 శ్రద్ధగా వెదికారు, జాగ్రత్తగా ~
**పరిశోధిస్తూ,** అపొ 17:11 లేఖనాల్ని జాగ్రత్తగా ~ వచ్చారు
**పరీక్ష,** లూకా 8:13 ~ కాలం వచ్చినప్పుడు పడిపోతారు
1కొ 10:13 సాధారణంగా వచ్చే ~లు తప్ప
2కొ 13:5 విశ్వాసంలో ఉన్నారో లేదో ~ చేసుకుంటూ
1తి 3:10 అర్హులో కాదో ముందుగా ~ చేయాలి
**పరీక్షించండి,** మలా 3:10 ఈ విషయంలో నన్ను ~
**పరీక్షించకుండా,** 1కొ 10:9 యెహోవాను ~ ఉందాం
**పరీక్షించబడిన,** యాకో 1:3 ~ మీ విశ్వాసం
**పరీక్షించవచ్చు,** సామె 27:21 వ్యక్తిని పొగడ్తలతో ~
**పరీక్షించాలని,** అపొ 5:9 యెహోవా పవిత్రశక్తిని ~
**పరీక్షిస్తున్నాడు,** ద్వితీ 13:3 యెహోవా మిమ్మల్ని ~
**పరుగుపందాన్ని,** అపొ 20:24 ఈ ~, పరిచర్యను పూర్తి చేయాలి
**పరుగుపందెం,** 2తి 4:7 ~లో చివరిదాకా పరుగెత్తాను
**పరుగెత్తండి,** 1కొ 9:24 బహుమతి గెల్చుకునేలా ~
**పరుగెత్తుతున్న,** గల 5:7 చక్కగా ~ మిమ్మల్ని అడ్డుకున్నది ఎవరు?
**పర్యవసానాలు,** సామె 27:12 అనుభవం లేనివాడు ~ అనుభవిస్తాడు
**పర్యవేక్షకుడు,** 1తి 3:1 ~ అవ్వడానికి కృషి చేస్తుంటే
**పర్యవేక్షకులు,** యెష 60:17 శాంతిని నీకు ~గా నియమిస్తాను
అపొ 20:28 పవిత్రశక్తి మిమ్మల్ని ~గా నియమించింది
1పే 5:2 ~ ఇష్టపూర్వకంగా పని చేయాలి
**పర్వత,** ఆది 7:20 నీటిమట్టం ~ శిఖరాల ఎత్తు
**పర్వతం,** యెష 2:3 యెహోవా ~ మీదికి వెళ్దాం
యెష 11:9 నా పవిత్ర ~ అంతటి మీద అవి హాని చేయవు
**పర్వతమై,** దాని 2:35 పెద్ద ~, భూమంతా నిండిపోయింది
**పర్వతానికి,** కీర్త 24:3 యెహోవా ~ ఎవరు ఎక్కగలరు?
**పలకరించకండి,** 2యో 10 అతన్ని ~
**పలకల్ని,** నిర్గ 31:18 మోషేకు రెండు ~ ఇచ్చాడు
**పవిత్రపర్చబడాలి,** లూకా 11:2 తండ్రీ, నీ పేరు ~
**పవిత్రపర్చాను,** 1రా 9:3 ఈ మందిరాన్ని ~
**పవిత్రపర్చుకుంటాను,** యెహె 36:23 నా గొప్ప పేరును ~
**పవిత్రమైన స్థలం,** నిర్గ 25:8 నా కోసం ~ నిర్మించాలి
కీర్త 73:17 దేవుని మహిమాన్విత ~లోకి అడుగుపెట్టే వరకు
**పవిత్ర రహస్యం,** రోమా 16:25 ఎంతోకాలంగా దాచబడిన ~
ఎఫె 3:4 ~ మీద నా అవగాహన
**పవిత్రశక్తి,** సం 11:25 అతనిపై ఉన్న ~లో కొంచెం తీసి
1స 16:13 ~ దావీదును శక్తిమంతుణ్ణి చేయడం
2స 23:2 యెహోవా ~ నా ద్వారా మాట్లాడింది
1ది 28:12 ~ ద్వారా వెల్లడిచేయబడిన నమూనా
కీర్త 51:11 ~ని నా నుండి తీసేయకు
యెష 61:1 యెహోవా ~ నా మీద ఉంది
యోవే 2:28 ~ని ప్రజల మీద కుమ్మరిస్తాను
జెక 4:6 సైన్యాల వల్ల కాదుగానీ నా ~ వల్లే
మత్త 3:16 ~ పావురం రూపంలో దిగిరావడం
మత్త 12:31 ~ని దూషిస్తే క్షమాపణ ఉండదు
లూకా 1:35 ~ నిన్ను కమ్ముకుంటుంది
లూకా 3:22 ~ పావురం రూపంలో
లూకా 11:13 తండ్రి తనను అడిగేవాళ్లకు ఇంకెంతగా ~ని ఇస్తాడో
యోహా 4:24 దేవుడు అదృశ్య వ్యక్తి, ఆయన్ని ~తో ఆరాధించాలి
యోహా 14:26 ~ బోధిస్తాడు, మీకు గుర్తుచేస్తాడు
యోహా 16:13 సత్యాన్ని వెల్లడిజేసే ~ వచ్చినప్పుడు
అపొ 1:8 ~ వచ్చినప్పుడు మీరు బలం పొందుతారు
అపొ 2:4 వాళ్లంతా ~తో నిండిపోయారు
అపొ 5:32 తనకు లోబడేవాళ్లకు దేవుడు ఇచ్చిన ~
రోమా 8:16 దేవుని పిల్లలమని ~ మన మనసుకు సాక్ష్యమిస్తుంది
రోమా 8:26 ~ లోలోపల మూల్గుతున్న మన తరఫున
1కొ 2:15 ~ నిర్దేశం ప్రకారం ప్రవర్తించే వ్యక్తి
గల 5:16 ~ నిర్దేశం ప్రకారం నడుచుకోండి
గల 5:22 ~ పుట్టించే లక్షణం ప్రేమ
గల 6:8 ~ నిర్దేశం ప్రకారం విత్తే వ్యక్తి
ఎఫె 4:30 దేవుని ~ని బాధపెట్టకండి
**పవిత్రసేవ,** రోమా 12:1 ఆలోచనా సామర్థ్యాల్ని ఉపయోగించి ~
**పవిత్ర స్థలాన్ని,** నిర్గ 26:33 ~, అతి ~ వేరుచేస్తుంది
**పవిత్రుడు,** ప్రక 4:8 యెహోవా దేవుడు ~, ~, ~
**పవిత్రులు,** లేవీ 19:2 ~గా ఉండాలి, ఎందుకంటే నేను పవిత్రుణ్ణి
దాని 7:18 ~ రాజ్యాన్ని పొందుతారు
హెబ్రీ 12:14 ~ అవ్వడానికి శాయశక్తులా కృషి చేయండి
1పే 1:15 మీ ప్రవర్తనంతటిలో ~గా ఉండండి
**పశువు,** సామె 7:22 ~ వధకు పోయినట్టు వెళ్లాడు
**పశువుల,** సామె 12:10 నీతిమంతుడు ~ బాగోగులు చూసుకుంటాడు
**పశ్చాత్తాపం,** రోమా 2:4 దేవుడు నిన్ను ~ వైపు నడిపించడానికి
**పశ్చాత్తాపపడలేదు,** ప్రక 16:11 తమ పనుల విషయంలో ~
**పశ్చాత్తాపపడాలని,** అపొ 17:30 ప్రజలందరూ ~ ప్రకటిస్తున్నాడు
**పశ్చాత్తాపపడి,** అపొ 3:19 ~ దేవుని వైపు తిరగండి
**పశ్చాత్తాపపడిన,** లూకా 15:7 ~ ఒక్క పాపి విషయంలో ఎక్కువ సంతోషం
**పశ్చాత్తాపపడ్డారని చూపించే,** లూకా 3:8 ~ పనులు చేయండి
**పశ్చాత్తాపానికి,** అపొ 26:20 ~ తగిన పనులు చేస్తూ
**పశ్చాత్తాపాన్ని,** 2కొ 7:10 దేవుని ఇష్టానికి అనుగుణంగా ఉన్న దుఃఖం ~ కలిగించి
**పసితనం,** 2తి 3:15 ~ నుండే లేఖనాలు తెలుసు

**పస్కా,** నిర్గ 12:11 అది యెహోవాకు ~ పండుగ
నిర్గ 12:27 ఇది యెహోవాకు ~ బలి
1కొ 5:7 క్రీస్తు అనే ~ గొర్రెపిల్ల బలిగా అర్పించబడ్డాడు
**పాట,** కీర్త 98:1 యెహోవాకు కొత్త ~ పాడండి
అపొ 16:25 పౌలు, సీల ~లు పాడుతూ దేవుణ్ణి స్తుతిస్తున్నారు
**పాటించడం,** మత్త 28:20 వాటన్నిటినీ ~ నేర్పించండి
**పాటించేవాళ్లుగా,** యాకో 1:22 వాక్యాన్ని ~ ఉండండి
**పాటిస్తారు,** యోహా 14:15 ప్రేమ ఉంటే నా ఆజ్ఞలు ~
**పాఠశాలల్లో,** యోహా 7:15 ~ చదువుకోని ఈయనకు
**పాడండి,** కీర్త 96:1 యెహోవాకు ఒక కొత్త పాట ~
ఎఫె 5:19 స్తుతించే పాటలు, ఆరాధనా గీతాలు ~
**పాడి,** మత్త 26:30 స్తుతిగీతాలు ~ వెళ్లారు
**పాడుచేయడం,** రోమా 14:20 దేవుని పనిని ~ ఆపేయి
**పాత,** యెష 65:17 ~ సంగతులు గుర్తుకురావు
**పాత్ర,** రోమా 9:21 మట్టి ముద్ద నుండి ఒక ముఖ్యమైన ~ ఒక మామూలు ~
**పాదాల కింద,** 1కొ 15:27 అన్నిటినీ ఆయన ~ లోబర్చాడు
**పాదాలు,** యెష 52:7 మంచివార్తను తెస్తున్నవాళ్ల ~ అందంగా
యోహా 13:5 శిష్యుల ~ కడుగుతూ
**పానీయార్పణ,** ఫిలి 2:17 ~గా పోయబడుతున్నా
**పాప,** మార్కు 5:42 ~ లేచి నడిచింది
**పాపం,** ఆది 4:7 ~ నీ వాకిట్లో పొంచి ఉంటుంది
ఆది 39:9 చెడ్డపని చేసి, దేవునికి వ్యతిరేకంగా ~
2స 12:13 దావీదు: నేను యెహోవాకు వ్యతిరేకంగా ~ చేశాను
1రా 8:46 ~ చేయని వ్యక్తి ఎవ్వరూ లేరు
కీర్త 32:1 ~ క్షమించబడిన వ్యక్తి సంతోషంగా
కీర్త 38:18 నా ~ నన్ను బాధించింది
మత్త 5:29 కుడి కన్ను నీతో ~ చేయిస్తుంటే
మత్త 18:15 నీ సహోదరుడు నీ విషయంలో ఏదైనా ~ చేస్తే
మార్కు 3:29 పవిత్రశక్తిని దూషిస్తే వాళ్ల ~ ఎప్పటికీ పోదు
రోమా 3:23 అందరూ ~ చేశారు
రోమా 5:12 ఒక మనిషి ద్వారా ~, ~ ద్వారా మరణం
రోమా 6:23 ~వల్ల వచ్చే జీతం మరణం
యాకో 4:17 సరైనది చేయడం తెలిసి చేయకపోతే, ~ చేస్తున్నట్టే
1యో 2:1 ఒకవేళ ఎవరైనా ~ చేసినా
**పాపక్షమాపణ,** మత్త 26:28 ~ కోసం చిందించబోతున్న రక్తం
**పాపపురుషుడు,** 2థె 2:3 ~ బయల్పర్చబడితేనే
**పాపమే,** 1యో 5:17 అన్నిరకాల చెడ్డపనులు ~
**పాపాన్ని,** యిర్మీ 31:34 వాళ్ల ~ ఇక గుర్తుచేసుకోను
రోమా 6:14 ~ మీ మీద ఏలనివ్వకండి
**పాపాలు,** యెష 1:18 మీ ~ రక్తంలా ఎర్రగా ఉన్నా
యెష 38:17 నా ~ అన్నిటినీ నీ వెనక పారేశావు
అపొ 3:19 పశ్చాత్తాపపడండి. మీ ~ క్షమించబడతాయి
1తి 5:24 ఇంకొందరి ~ తర్వాత బయటపడతాయి
యాకో 5:15 అతను ~ చేసివుంటే, క్షమాపణ పొందుతాడు
1యో 1:7 యేసు రక్తం మన ~ అన్నిటి నుండి పవిత్రుల్ని
**పాపాల్ని,** యెష 53:12 అనేకమంది ~ మోశాడు
యెహె 33:14 దుష్టుడు తన ~ విడిచిపెట్టి
యోహా 1:29 లోక ~ తీసేసే దేవుని గొర్రెపిల్ల!
రోమా 3:25 గతంలో చేసిన ~ క్షమిస్తూ వచ్చాడు
**పాపి,** లూకా 15:7 పశ్చాత్తాపపడిన ~ విషయంలో పరలోకంలో సంతోషం
లూకా 18:13 దేవా, నన్ను కరుణించు, నేను ~ని
**పాపుల,** యోహా 9:31 దేవుడు ~ ప్రార్థన వినడని మనకు తెలుసు
**పాపులు,** కీర్త 1:5 సమాజంలో ~ నిలబడలేరు
రోమా 5:8 మనం ~గా ఉన్నప్పుడే క్రీస్తు మనకోసం చనిపోయాడు
**పారిపోండి,** 1కొ 6:18 లైంగిక పాపానికి దూరంగా ~!
**పాల,** 1పే 2:2 స్వచ్ఛమైన ~ మీద ఆకలిని పెంచుకోండి
**పాలిచ్చే,** 1థె 2:7 ~ తల్లి చూసుకున్నట్టు
**పాలు,** నిర్గ 3:8 ~తేనెలు ప్రవహించే దేశం
యెష 60:16 దేశాల ~ తాగుతావు
హెబ్రీ 5:12 మళ్లీ ~ తాగే స్థితికి వచ్చారు
**పావురం,** మత్త 3:16 దేవుని పవిత్రశక్తి ~ రూపంలో దిగిరావడం
**పావురాల్లా,** మత్త 10:16 పాముల్లా అప్రమత్తంగా, ~ కపటం లేకుండా
**పిండం,** కీర్త 139:16 ~గా ఉన్నప్పుడే నీ కళ్లు నన్ను చూశాయి
**పిచ్చివాడు,** యోహా 10:20 ఇతనికి చెడ్డదూత పట్టాడు, ఇతను ~
**పిచ్చుకలు,** మత్త 10:29 ఒక నాణేనికి రెండు ~
**పిరికితనాన్ని,** 2తి 1:7 దేవుడు ఇచ్చే పవిత్రశక్తి మనలో ~ పుట్టించదు
**పిలాతు,** యోహా 19:6 ~ వాళ్లతో, ఇతనిలో ఏ తప్పూ కని పించట్లేదు
**పిలుపు,** ఎఫె 4:1 ~కు తగ్గట్టు నడుచుకోమని
**పిల్లల,** యోబు 33:25 శరీరం ~ శరీరం కన్నా ఆరోగ్యంగా
కీర్త 8:2 ~ నోటి నుండి వచ్చే మాటలు
రోమా 8:21 దేవుని ~ మహిమగల స్వాతంత్ర్యాన్ని
**పిల్లలం,** 1యో 3:2 మనం ఇప్పుడు దేవుని ~
**పిల్లలారా,** ఎఫె 6:1 ~, మీ అమ్మానాన్నల మాట వినండి
**పిల్లలు,** యెష 54:13 నీ ~ యెహోవా చేత బోధించ బడతారు
రోమా 8:14 పవిత్రశక్తి చేత నిర్దేశించబడే వాళ్లందరూ దేవుని ~
1కొ 7:14 మీ ~ అపవిత్రులౌతారు. ఇప్పుడైతే వాళ్లు పవిత్రులు
2కొ 12:14 ~ తల్లిదండ్రుల కోసం కూడబెట్టడం కాదు
**పిల్లల్ని,** ఆది 1:28 మీరు ~ కని, ఎక్కువమంది అయ్యి
ద్వితీ 31:12 ప్రజల్ని, ~ సమావేశపర్చండి
**పిల్లవాడిలా,** 1కొ 13:11 ~ ఆలోచించేవాణ్ణి, ~ విష యాల్ని పరిశీలించేవాణ్ణి
**పిసినారి,** సామె 23:6 ~ ఆహారం తినకు

**పుకార్లు,** సామె 20:19 ~ చెప్పడాన్ని ఇష్టపడేవాళ్లతో
**పుటం,** మలా 3:3 ~ వేసి వెండిని శుద్ధిచేసే కంసాలిలా కూర్చొని
**పుట్టాను,** కీర్త 51:5 నేను పుట్టడమే దోషంతో ~
**పుట్టించే లక్షణాలు,** గల 5:22 పవిత్రశక్తి ~ ఏమిటంటే: ప్రేమ, సంతోషం
**పుట్టిన,** యోబు 14:1 స్త్రీకి ~ మనిషి కొంతకాలమే బ్రతుకుతాడు
మత్త 25:34 ప్రపంచం ~ దగ్గర నుండి సిద్ధం చేయబడిన రాజ్యం
**పుట్టినరోజు,** ఆది 40:20 ఫరో ~
మత్త 14:6 హేరోదు ~ వేడుక
**పుడతాయి,** కీర్త 104:30 నీ ఊపిరిని పంపినప్పుడు అవి ~
**పునరుత్థానం,** మత్త 22:23 ~ లేదని చెప్పే సద్దూకయ్యులు
మత్త 22:30 ~ అయినప్పుడు పెళ్లి చేసుకోరు
1కొ 15:13 ~ లేకపోతే, క్రీస్తు బ్రతికించబడనట్టే లెక్క
**పునాది,** లూకా 6:48 బండ మీద ~
రోమా 15:20 ఇంకో వ్యక్తి వేసిన ~ మీద కట్టకూడదు
1కొ 3:11 వేసివున్న ~ కాకుండా వేరే ఏ ~ని
**పురికొల్పుకోవడానికి,** హెబ్రీ 10:24 ప్రేమ చూపించేలా, మంచిపనులు చేసేలా ~
**పురుషుడు,** లేవీ 20:13 ఒక ~ పురుషునితో పడుకుంటే
**పులిసిన పిండి,** మత్త 13:33 పరలోక రాజ్యం, ~ లాంటిది
1కొ 5:6 కొంచెం ~ ముద్ద అంతటినీ పులిసేలా చేస్తుంది
**పుస్తకం,** నిర్గ 32:33 అతని పేరునే నా ~లో నుండి తుడిచేస్తాను
**పుస్తకాలు,** ప్రస 12:12 ప్రజలు ఎన్నో ~ రాస్తూ ఉంటారు
**పుస్తకాల్ని,** అపొ 19:19 తమ ~ అందరిముందు కాల్చేశారు
**పూర్తి,** అపొ 20:24 ఈ పరుగుపందాన్ని, పరిచర్యను ~ చేయాలన్నదే
**పూర్తి శక్తితో,** కొలొ 3:23 ఏమి చేసినా మనస్ఫూర్తిగా, ~ చేయండి
**పూర్తిస్థాయిలో,** 1థె 4:1 ఇంకా ~ అలా నడుచుకోమని
1థె 4:10 ఇంకా ~ ప్రేమ చూపిస్తూ ఉండమని
**పెదవులతో,** యెష 29:13 ~ నన్ను ఘనపరుస్తున్నారు
**పెదాల,** హోషే 14:2 మా ~ స్తుతిని అర్పిస్తాం
**పెదాలతో,** హెబ్రీ 13:15 స్తుతి బలిని అంటే ~ దేవుని పేరును చాటుదాం
**పెదాల్ని,** సామె 10:19 ~ అదుపు చేసుకునేవాడు బుద్ధి గలవాడు
**పెద్దల్ని,** తీతు 1:5 ~ నియమించాలని
**పెద్ద వల,** మత్త 13:47 పరలోక రాజ్యం ~ లాంటిది
**పెద్దవాళ్లలా,** 1కొ 14:20 ~ ఆలోచించండి
**పెళ్లి,** ఆది 27:46 యాకోబు హేతు కూతుళ్లలో ఒకర్ని ~
ద్వితీ 7:3 వాళ్లతో ~ సంబంధాలు కలుపుకోకూడదు
మత్త 22:2 ~ విందు ఏర్పాటు చేసిన రాజు
మత్త 22:30 పునరుత్థానమైనప్పుడు ~ చేసుకోరు
యోహా 2:1 కానాలో ఒక ~విందు
1కొ 7:9 లైంగిక కోరికలతో రగిలిపోవడంకన్నా ~ చేసుకోవడమే మంచిది
1కొ 7:36 ~ చేసుకోవాలనుకుంటే చేసుకోవచ్చు; పాపం చేసినట్టు కాదు
1కొ 7:38 ~ చేసుకోనివాళ్లకు ఎక్కువ ప్రయోజనాలు
1కొ 7:39 ప్రభువును అనుసరించే వ్యక్తినే ~ చేసుకోవాలి
ప్రక 19:7 గొర్రెపిల్ల ~ దగ్గరపడింది
**పెళ్లికాని,** 1కొ 7:8 ~వాళ్లకు, విధవరాళ్లకు నేను చెప్పేదేమిటంటే
1కొ 7:25 ~వాళ్ల గురించి ప్రభువు నాకు ఏ ఆజ్ఞా ఇవ్వలేదు
1కొ 7:32 ~ వ్యక్తి ప్రభువును సంతోషపెట్టాలని కోరుకుంటాడు
**పెళ్లికూతుర్ని,** ప్రక 21:9 గొర్రెపిల్లకు భార్య కాబోయే ~ చూపిస్తాను
**పెళ్లిళ్లు,** మత్త 24:38 జలప్రళయానికి ముందున్న కాలంలో లాగే ~ చేసుకుంటూ
**పేతురు,** మత్త 14:29 ~ నీళ్లమీద నడుచుకుంటూ
లూకా 22:54 ~ కాస్త దూరంగా ఉండి అనుసరిస్తున్నాడు
యోహా 18:10 ~ కత్తి దూసి దాసుడి కుడిచెవి తెగనరికాడు
అపొ 12:5 ~ను చెరసాలలోనే ఉంచారు. సంఘం
**పేద,** గల 2:10 ~ సహోదరుల్ని మనసులో ఉంచుకోమని
**పేదరికం,** సామె 30:8 ~ గానీ ఐశ్వర్యం గానీ ఇవ్వకు
2కొ 8:2 వాళ్లు ~లో ఉన్నా ఉదారత చూపించారు
**పేదవాడయ్యాడు,** 2కొ 8:9 క్రీస్తు మీకోసం ~
**పేదవాణ్ణి,** సామె 30:9 ~ కానివ్వకు, లేదంటే దొంగతనం చేసి అపకీర్తి
**పేదవాళ్ల,** 1స 2:8 ~ను బూడిద కుప్ప నుండి ఎత్తుతాడు
కీర్త 69:33 యెహోవా ~ మొర వింటున్నాడు
లూకా 4:18 ~కు మంచివార్త ప్రకటించడానికి
**పేదవాళ్లు,** కీర్త 9:18 ~ ఎల్లకాలం మరవబడరు
యోహా 12:8 ~ మీతోనే ఉంటారు
2కొ 6:10 ~గా ఎంచుతున్నారు కానీ చాలామందిని ధనవంతులుగా
**పేరు,** ఆది 11:4 మనకోసం ~ సంపాదించుకుందాం
నిర్గ 3:13 ఒకవేళ వాళ్లు, ఆయన ~ ఏంటి? అని అడిగితే
నిర్గ 3:15 యెహోవా. ఎప్పటికీ నా ~ ఇదే
నిర్గ 9:16 భూమంతటా నా ~ ప్రకటించబడాలి
నిర్గ 20:7 తన ~ను వ్యర్థంగా ఉపయోగించే వ్యక్తిని
1స 17:45 యెహోవా ~న వస్తున్నాను
1ది 29:13 నీ రమ్యమైన ~ను స్తుతిస్తున్నాం
కీర్త 9:10 నీ ~ తెలిసినవాళ్లు నమ్మకముంచుతారు
కీర్త 79:9 నీ ~ను బట్టి రక్షించు
సామె 5:9 అలా వెళ్తే, నీ ~ పాడౌతుంది
సామె 18:10 యెహోవా ~ బలమైన బురుజు
సామె 22:1 గొప్ప సంపదల కన్నా మంచి ~ మంచిది
ప్రస 7:1 శ్రేష్ఠమైన తైలం కంటే మంచి ~ మేలు
యిర్మీ 23:27 నా ప్రజలు నా ~ను మర్చిపోయేలా చేయడానికి
యెహె 39:25 నా పవిత్రమైన ~ విషయంలో ఉత్సాహంతో

మలా 1:11 దేశాల మధ్య నా ~ గొప్పదిగా ఉంటుంది
మలా 3:16 ఆయన ~ గురించి ధ్యానిస్తున్నవాళ్ల కోసం
మత్త 6:9 నీ ~ పవిత్రపర్చబడాలి
యోహా 12:28 తండ్రీ, నీ ~ను మహిమపర్చు
యోహా 14:14 నా ~న ఏమి అడిగినా చేస్తాను
యోహా 17:26 నీ ~ను వీళ్లకు తెలియజేశాను
అపొ 15:14 తన ~ కోసం అన్యజనుల్లో నుండి ప్రజల్ని
రోమా 10:13 యెహోవా ~ ఉపయోగించి ప్రార్థించే
ఫిలి 2:9 అన్నిటికన్నా శ్రేష్ఠమైన ~ను
**పేరూ,** అపొ 4:12 రక్షించడానికి వేరే ఏ ~ లేదు
**పై అధికారాలకు,** రోమా 13:1 ~ లోబడివుండాలి
**పైకి కనిపించే,** 2కొ 10:7 మీరు ~ దాన్ని బట్టే విషయాల్ని అంచనా వేస్తారు
**పైచేయి,** కీర్త 119:133 చెడును నా మీద ~ సాధించనివ్వకు
**పొగడాలి,** సామె 27:2 వేరేవాళ్లే నిన్ను ~
**పొగడ్తలతో,** సామె 27:21 ఒక వ్యక్తికి వచ్చే ~ అతన్ని పరీక్షించవచ్చు
సామె 29:5 పొరుగువాణ్ణి ~ ముంచెత్తేవాడు వల పరుస్తున్నాడు
రోమా 16:18 ~ మోసం చేస్తారు
**పొగిడే,** సామె 26:28 ~ నోరు నాశనం చేస్తుంది
**పొగుడుతారు,** యూదా 16 ప్రయోజనం కోసం ఇతరుల్ని ~
**పొట్టు,** జెఫ 2:2 ~ ఎగిరిపోయినట్టు ఆ రోజు గడిచిపోక ముందే
**పొడిచిన,** జెక 12:10 తాము ~ వ్యక్తి వైపు చూస్తారు
**పొడుగ్గా,** యెష 54:2 నీ డేరా తాళ్లను ~ చేయి
**పొరపాట్లు,** యాకో 3:2 మనందరం తరచూ ~ చేస్తుంటాం
**పొరుగువాడు,** లూకా 10:36 ఈ ముగ్గురిలో ఎవరు ~?
**పొరుగువాణ్ణి,** లూకా 10:27 నిన్ను ప్రేమించుకున్నట్టు ~ ప్రేమించాలి
**పొలం,** మత్త 13:38 ~ ఈ లోకం
1కొ 3:9 మీరేమో సాగుచేయబడుతున్న దేవుని ~
**పొలాల్ని,** యోహా 4:35 ~ చూడండి, అవి కోతకు సిద్ధంగా ఉన్నాయి
**పోటీతత్వం,** గల 5:26 ~ కలిగించకుండా
**పోరాటం,** 1తి 6:12 విశ్వాసం కోసం మంచి ~ పోరాడు
**పోరాడమని,** యూదా 3 విశ్వాసం కోసం గట్టిగా ~
**పోరాడాల్సిన,** 2ది 20:17 మీరు ~ అవసరం లేదు
**పోరాడుతున్నది,** ఎఫె 6:12 మనం ~ మనుషులతో కాదు
**పోరాడే,** అపొ 5:39 దేవునితోనే ~వాళ్లు అవుతారేమో
**పోలుస్తారు,** యెష 46:5 మీరు నన్ను ఎవరితో ~?
**పోల్చుకోకూడదు,** గల 6:4 వేరేవాళ్లతో ~
**పౌరసత్వం,** ఫిలి 3:20 మన ~ పరలోకంలో ఉంది
**పౌలు. సౌలు కూడా చూడండి,** 1కొ 1:12 నేను ~ శిష్యుణ్ణి
**ప్రకటించకపోతే,** రోమా 10:14 ఎవరైనా ~ వాళ్లెలా వింటారు
**ప్రకటించబడాలి,** నిర్గ 9:16 నా పేరు ~
**ప్రకటించబడుతుంది,** మత్త 24:14 రాజ్య సువార్త భూమంతటా ~
**ప్రకటించాలి,** రోమా 10:10 రక్షణ పొందాలంటే బహిరంగంగా ~
**ప్రకటించిన,** 2పే 2:5 నీతిని ~ నోవహు
**ప్రకటించు,** 2తి 4:2 వాక్యాన్ని ~; చురుగ్గా ఆ పని చేయి
**ప్రకటిద్దాం,** హెబ్రీ 10:23 మన నిరీక్షణ గురించి పట్టుదలగా ~
**ప్రకటిస్తూ,** మత్త 9:35 యేసు రాజ్యం గురించిన మంచివార్త ~
లూకా 8:1 మంచివార్త ~ ప్రయాణించాడు
1కొ 11:26 ప్రభువు మరణం గురించి ~ ఉంటారు
**ప్రగతి,** ఫిలి 3:16 ~ సాధించినమేరకు సాగిపోతూ ఉందాం
1తి 4:15 ~ అందరికీ కనిపించేలా
**ప్రచారకుడిగా,** 2తి 4:5 మంచివార్త ~ పనిచేయి
**ప్రణాళికలు,** సామె 15:22 సంప్రదించుకోకపోతే ~ విఫలం
సామె 19:21 మనిషి హృదయంలో చాలా ~ ఉంటాయి
**ప్రతిఫలం,** రూతు 2:12 యెహోవా నీకు ~ ఇవ్వాలి
రోమా 12:19 పగతీర్చుకోవడం, ~ ఇవ్వడం నా పని
హెబ్రీ 11:6 దేవుడు ~ ఇస్తాడని నమ్మాలి
**ప్రతిమ,** దాని 2:31 ఒక భారీ ~ నీకు కనిపించింది
దాని 3:18 మేము బంగారు ~కు మొక్కము
**ప్రత్యక్షత,** మత్త 24:3 నీ ~కు సూచన
మత్త 24:37 మానవ కుమారుడి ~ నోవహు రోజుల్లాగే
2పే 3:4 ఆయన ~ గురించిన వాగ్దానం
**ప్రత్యేకపర్చాను,** యిర్మీ 1:5 నువ్వు పుట్టకముందే నిన్ను ~
**ప్రథమఫలాల్ని,** రోమా 8:23 ~ అంటే పవిత్రశక్తిని పొందిన మనం
**ప్రధానదూత,** 1థె 4:16 ~ స్వరంతో
యూదా 9 ~ మిఖాయేలు అపవాదితో వాదిస్తున్నప్పుడు
**ప్రధానయాజకుడు,** హెబ్రీ 2:17 కరుణతో, నమ్మకంగా చేసే ~
**ప్రధానశిల్పి,** సామె 8:30 ~గా ఆయన పక్కనే ఉన్నాను
**ప్రభువా,** మత్త 7:22 ~, ~, మేము నీ పేరున ప్రవచించ లేదా?
**ప్రభువు,** ద్వితీ 10:17 యెహోవా ~లకు ~
మత్త 22:44 యెహోవా నా ~తో ఇలా చెప్పాడు
1కొ 7:39 ~ను అనుసరించే వ్యక్తినే పెళ్లి చేసుకోవాలి
**ప్రభువు రాత్రి భోజనం,** 1కొ 11:20 ~ చేయాలనే
**ప్రభువులు,** 1కొ 8:5 దేవుళ్లు, ~ చాలామంది ఉన్నారు
**ప్రమాణాన్ని,** 2తి 1:13 మంచి మాటల ~ పాటిస్తూ ఉండు
**ప్రమాదకరమైన,** 2తి 3:1 ~, కష్టమైన కాలాలు
**ప్రమాదాలు,** 2కొ 11:26 నగరంలో, ఎడారిలో ~ ఎదుర్కొన్నాను
**ప్రయోజనం,** ద్వితీ 8:16 భవిష్యత్తులో నీకు ~ చేకూరేలా
సామె 14:23 ఏ కష్టం చేసినా ~ ఉంటుంది
యెష 48:17 నీకు ~ కలిగేలా నేనే బోధిస్తున్నాను
1కొ 10:24 సొంత ~ గురించి కాకుండా
**ప్రయోజనకరంగా,** 2తి 3:16 దేవుడు ప్రేరేపించాడు, ~ ఉంటాయి
**ప్రయోజనకరమైనవి,** 1కొ 6:12 అన్నీ చేసే అధికారం ఉంది, కానీ అన్నీ ~ కావు
**ప్రలోభం,** మత్త 26:41 మీరు ~లో పడిపోకుండా ఉండేలా ప్రార్థిస్తుండండి

**ప్రలోభానికి,** మత్త 6:13 మమ్మల్ని ~ లొంగిపోనివ్వకు
**ప్రవక్త,** ద్వితీ 18:18 నీలాంటి ~ను రప్పిస్తాను
1రా 18:4 ఓబద్యా 100 మంది ~ల్ని దాచిపెట్టాడు
యెహె 2:5 తమ మధ్య ~ ఉన్నాడని తెలుసుకుంటారు
ఆమో 3:7 ~లకు రహస్యాన్ని తెలియజేయకుండా చేయడు
ఆమో 7:14 నేను ~ను కాదు, ~ కుమారుణ్ణీ కాదు
**ప్రవక్తలందరూ,** అపొ 10:43 ~ ఆయన గురించి సాక్ష్యమిచ్చారు
**ప్రవచన,** 2పే 1:19 ~ వాక్యం మీద నమ్మకం బలపర్చబడింది
**ప్రవచనం,** 2పే 1:20 ఏ ~ సొంత ఆలోచనల నుండి పుట్టదు
2పే 1:21 ~ ఎప్పుడూ మనిషి ఇష్టాన్ని బట్టి కలగలేదు
**ప్రవచిస్తారు,** యోవే 2:28 మీ కుమారులు, కూతుళ్లు ~
**ప్రవర్తన,** 1పే 2:12 లోక ప్రజల మధ్య మంచి ~ను కాపాడుకోండి
1పే 3:1 మంచి ~ చూసి విశ్వాసంలోకి రావచ్చు
1పే 3:16 మంచి ~ వల్ల వాళ్లు సిగ్గుపడతారు
**ప్రశాంతంగా,** సామె 17:1 ~ ఉన్న చోట ఎండిన రొట్టె ముక్క మంచిది
సామె 17:27 వివేచన గలవాడు ~ ఉంటాడు
1థె 4:11 ~ జీవించాలని తీర్మానించుకోండి
1థె 5:3 ~, సురక్షితంగా ఉన్నారు! హఠాత్తుగా నాశనం
**ప్రశాంతత,** అపొ 9:31 సంఘం కొంతకాలంపాటు ~ను అనుభవించింది
1పే 3:4 ~, సౌమ్యత అనే లక్షణాలతో అలంకరించుకోండి
**ప్రశాంతమైన,** సామె 14:30 ~ హృదయం శరీరానికి ఆరోగ్యం
యెష 32:18 నా ప్రజలు ~ నివాస స్థలంలో
**ప్రసంగాలు,** అపొ 15:32 చాలా ~ ఇచ్చి సహోదరుల్ని ప్రోత్సహించారు
**ప్రస్తావన,** ఎఫె 5:3 వాటి ~ కూడా రానివ్వకండి
**ప్రాకారం,** యెహో 6:5 నగర ~ కుప్పకూలుతుంది
**ప్రాకారాలు,** యెహె 38:11 ~, అడ్డగడియలు లేకుండా నివసిస్తున్న వాళ్లు
యోవే 2:7 అవి సైనికుల్లా ~ ఎక్కుతాయి
**ప్రాణం,** మత్త 22:37 యెహోవాను నిండు ~తో ప్రేమించాలి
లూకా 23:46 నా ~ నీ చేతికి అప్పగిస్తున్నాను
అపొ 20:24 నా ~ నాకు ఏమాత్రం ముఖ్యమైనదని
రోమా 16:4 వాళ్లు నాకోసం తమ ~ పణంగా పెట్టారు
**ప్రాణాన్ని,** లూకా 9:24 తన ~ కాపాడుకోవాలనుకునే వ్యక్తి పోగొట్టుకుంటాడు
**ప్రాణి,** సం 31:28 ప్రజల్లో, మందల్లో ఒక ~ చొప్పున
కీర్త 150:6 ప్రతీ ~ యెహోవాను స్తుతించాలి
**ప్రాణుల్ని,** ఆది 9:11 ఇంకెప్పుడూ జలప్రళయంతో ~ నాశనం చేయను
**ప్రాథమిక విషయాల,** గల 4:9 ~ వైపుకు తిరిగి
**ప్రాథమిక విషయాలు,** రోమా 2:20 సత్యానికి సంబంధించిన ~
**ప్రాముఖ్యంకాని,** 1కొ 1:28 దేవుడు ~ వాటిని ఎంచుకున్నాడు
**ప్రాముఖ్యమైన,** మత్త 23:23 ధర్మశాస్త్రంలోని ~ విషయాల్ని అంటే న్యాయాన్ని, కరుణను
**ప్రాముఖ్యమైనవో,** ఫిలి 1:10 ఏవి ఎక్కువ ~ పరిశీలించి తెలుసుకోవాలని
**ప్రాయశ్చిత్తం,** లేవీ 16:34 సంవత్సరానికి ఒకసారి ~ చేయడానికి
**ప్రార్థన,** కీర్త 65:2 ~లు వినే దేవా
కీర్త 141:2 ~, సిద్ధం చేసిన ధూపంలా
సామె 15:8 నిజాయితీపరుల ~లు ఆయనకు సంతోషాన్నిస్తాయి
సామె 28:9 వాళ్ల ~ అసహ్యం
దాని 6:13 రోజుకు మూడుసార్లు ~ చేస్తున్నాడు
మార్కు 11:24 ~లో అడిగేవన్నీ మీరు పొందేశారని విశ్వసించండి
యాకో 5:15 విశ్వాసంతో చేసే ~ రోగిని బాగుచేస్తుంది
యాకో 5:16 నీతిమంతుడు పట్టుదలగా చేసే ~కు శక్తి
1పే 3:7 ~లకు ఆటంకం కలగకుండా
ప్రక 8:4 పవిత్రుల ~లతో పాటు ధూపం పొగ
**ప్రార్థించండి,** 1థె 5:17 ఎప్పుడూ ~
**ప్రార్థించడం,** మార్కు 1:35 తెల్లవారుజామున బయల్దేరి ~ మొదలుపెట్టాడు
లూకా 5:16 ~ కోసం ఎడారి ప్రాంతానికి వెళ్లేవాడు
**ప్రార్థించాడు,** 2రా 19:15 హిజ్కియా ఇలా ~
**ప్రార్థించాలి,** మత్త 6:9 మీరు ఈ విధంగా ~
**ప్రార్థించాలో,** రోమా 8:26 దేనికోసం ~ మనకు తెలీదు
**ప్రార్థించే,** రోమా 10:13 యెహోవా పేరు ఉపయోగించి ~
**ప్రార్థిస్తూ,** మత్త 5:44 హింసించేవాళ్ల కోసం ~ ఉండండి
అపొ 12:5 పేతురును చెరసాలలోనే ఉంచారు. సంఘం ~ ఉంది
రోమా 12:12 పట్టుదలగా ~ ఉండండి
2థె 3:1 ~ ఉండండి, వాక్యం వ్యాప్తి చెందాలని
**ప్రియ,** మత్త 3:17 నా ~ కుమారుడు
**ప్రిస్కిల్ల,** అపొ 18:26 ~, అకుల అతన్ని తమతో పాటు
**ప్రేమ,** పర 8:6 ~ మరణం అంత బలమైనది
మత్త 24:12 ఎక్కువమంది ~ చల్లారిపోతుంది
మార్కు 10:21 యేసు అతన్ని ~గా చూసి ఇలా అన్నాడు
యోహా 14:15 మీకు నా మీద ~ ఉంటే ఆజ్ఞలు పాటిస్తారు
యోహా 15:13 ప్రాణం పెట్టడం కన్నా గొప్ప ~ లేదు
రోమా 8:39 దేవుడు చూపించే ~ నుండి మనల్ని వేరు చేయలేవని
రోమా 13:8 ~ విషయంలో తప్ప ఏమీ రుణపడి ఉండకండి
రోమా 13:10 ~ చూపిస్తే ధర్మశాస్త్రాన్ని నెరవేర్చినట్టే
1కొ 8:1 జ్ఞానం వల్ల గర్వం వస్తుంది, ~ బలపరుస్తుంది
1కొ 13:2 ~ లేకపోతే నేను వట్టివాడినే
1కొ 13:8 ~ శాశ్వతంగా ఉంటుంది
1కొ 16:14 మీరు చేసే ప్రతీది ~తో చేయండి
కొలొ 3:14 ~ పూర్తిస్థాయిలో ఐక్యం చేస్తుంది
1పే 4:8 ప్రగాఢమైన ~ కలిగివుండండి. ~ పాపాల్ని కప్పుతుంది
1యో 3:18 ~ను మాటల్లో కాదు చేతల్లో చూపించాలి
1యో 4:8 దేవుడు ~
ప్రక 2:4 మొదట్లో ఉన్న ~ను వదిలేశావు

**ప్రేమించకండి,** 1యో 2:15 లోకాన్నిగానీ, లోకంలో ఉన్న వాటినిగానీ ~
**ప్రేమించడమంటే,** 1యో 5:3 దేవుణ్ణి ~ ఆయన ఆజ్ఞల్ని పాటించడమే
**ప్రేమించని,** 1యో 4:20 సహోదరుణ్ణి ~ వ్యక్తి దేవుణ్ణి ప్రేమించలేడు
**ప్రేమించాడు,** యోహా 3:16 దేవుడు లోకంలోని ప్రజల్ని ఎంతో ~
యోహా 13:1 తనవాళ్లను ~ కాబట్టి వాళ్లను చివరివరకూ ప్రేమిస్తూనే
1యో 4:10 మనం ప్రేమించామని కాదు, ఆయనే మనల్ని ~
**ప్రేమించాలి,** లేవీ 19:18 నిన్ను ప్రేమించుకున్నట్టు సాటిమనిషిని ~
ద్వితీ 6:5 యెహోవాను నిండు హృదయంతో ~
మత్త 22:37 యెహోవాను నిండు హృదయంతో ~
**ప్రేమించి,** గల 2:20 నన్ను ~ నాకోసం అప్పగించుకున్న దేవుని కుమారుడు
**ప్రేమించుకోవాలి,** యోహా 13:34 మీరు ఒకరినొకరు ~
**ప్రేమించే,** మత్త 10:37 నాకన్నా ఎక్కువగా ~ వ్యక్తికి
యోహా 12:25 తన ప్రాణాన్ని ~ వ్యక్తి దాన్ని కోల్పోతాడు
యూదా 21 దేవుడు ~ ప్రజలుగా ఉంటూ
ప్రక 3:19 నేను ~ వాళ్లను గద్దిస్తాను
**ప్రేమిస్తున్నారనే,** 2కొ 2:8 అతన్ని ~ భరోసా ఇవ్వమని
**ప్రేమిస్తున్నావా,** యోహా 21:17 సీమోనూ నువ్వు నన్ను ~?
**ప్రేమిస్తూ,** కొలొ 3:19 భర్తలారా, మీ భార్యల్ని ~ ఉండండి
**ప్రేమే,** 1కొ 13:13 వీటిలో అన్నిటికన్నా గొప్పది ~
**ప్రేరేపించాడు,** 2తి 3:16 లేఖనాలన్నిటినీ దేవుడు ~
**ప్రేరేపించిందో,** నిర్గ 35:21 ఎవరి హృదయం ~ కానుక తెచ్చారు
**ప్రోత్సహించగలుగుతాడు,** తీతు 1:9 బోధతో ఇతరుల్ని ~, గద్దించగలుగుతాడు
**ప్రోత్సహించుకుంటూ,** హెబ్రీ 10:25 ఇంకా ఎక్కువగా ~ ఉందాం
**ప్రోత్సహించుకోండి,** కొలొ 3:16 ఒకరినొకరు ~
**ప్రోత్సహించే,** అపొ 13:15 ~ మాట ఏదైనా మీ దగ్గరుంటే చెప్పండి
**ప్రోత్సాహం,** రోమా 1:12 ఒకరి వల్ల ఒకరం ~ పొందాలన్నదే
1కొ 14:31 నేర్చుకొని ~ పొందగలుగుతారు
**ప్రోత్సాహాన్ని,** 1కొ 10:23 అన్నీ చేయదగినవే, కానీ అన్నీ ~ ఇవ్వవు

ఫ

**ఫలాలు,** మత్త 21:43 తగిన ~ ఫలించే జనానికి ఇస్తాడు
**ఫలించేలా,** యోహా 15:2 ఎక్కువగా ~ దాన్ని శుభ్రం చేస్తాడు
**ఫలితాలు,** యెష 55:11 నా నోటి మాట ~ సాధించకుండా తిరిగిరాదు
**ఫలిస్తారు,** లూకా 8:15 ఓర్పుతో ~
**ఫలిస్తూ,** యోహా 15:8 ఎక్కువగా ~ ఉంటే తండ్రికి మహిమ వస్తుంది
**ఫిర్యాదు,** కొలొ 3:13 ఇతరుల మీద ~ చేయడానికి కారణం ఉన్నాసరే
**ఫిలిప్పు,** అపొ 8:26 యెహోవా దూత ~తో మాట్లాడి
అపొ 21:8 ప్రచారకుడైన ~, ఏడుగురిలో ఒకడు
**ఫీనెహాసు,** సం 25:7 ~ అది చూసినప్పుడు, ఈటె తీసుకున్నాడు

బ

**బంకమట్టి,** యెష 45:9 ~ కుమ్మరితో అనొచ్చా?
యెష 64:8 మేము ~, నువ్వు మా కుమ్మరివి
దాని 2:42 కొంతభాగం ఇనుపవిగా, కొంతభాగం ~విగా
**బంగారం,** యెహె 7:19 వెండి గానీ, ~ గానీ వాళ్లను రక్షించలేదు
**బంగారు,** దాని 3:1 నెబుకద్నెజరు ~ ప్రతిమను చేయించాడు
**బండ,** మత్త 7:24 ~ మీద ఇల్లు కట్టుకున్న
**బంధించబడి,** మత్త 16:19 భూమ్మీద బంధిస్తే అది పరలోకంలో ~ ఉంటుంది
**బంధించి,** 2కొ 10:5 ప్రతీ ఆలోచనను ~
**బంధువుల్ని,** అపొ 10:24 కొర్నేలి తన ~ పిలిపించాడు
**బట్టతల,** లేవీ 13:40 ఒక వ్యక్తికి ~ వస్తే, అతను పవిత్రుడే
**బట్టతలవాడా,** 2రా 2:23 ~, వెళ్లిపో!
**బట్టలు,** సామె 7:10 వేశ్యలా ~ వేసుకున్న
యాకో 2:15 సహోదరసహోదరీల్లో ఎవరైనా ~ లేకుండా
**బత్షెబ,** 2స 11:3 ~ ఊరియా భార్య
**బద్ధకంగా,** సామె 19:15 ~ పనిచేసేవాడు ఆకలితో
**బద్ధకస్తుడు,** సామె 10:26 కళ్లకు పొగలా ~ తన యజమానికి
**బబులోను,** యిర్మీ 51:6 ~ నుండి పారిపోండి
యిర్మీ 51:30 ~ యోధులు పోరాడడం ఆపేశారు
యిర్మీ 51:37 ~ రాళ్లకుప్పగా తయారౌతుంది
**బయట,** 1కొ 5:13 దేవుడు ~వాళ్లకు తీర్పు తీరుస్తాడు
కొలొ 4:5 ~వాళ్లతో తెలివిగా నడుచుకుంటూ
**బయటికి రండి,** ప్రక 18:4 నా ప్రజలారా, అక్కడి నుండి ~
**బయలు,** యిర్మీ 19:5 తమ కుమారుల్ని కాల్చి ~కు అర్పించారు
**బయల్పర్చబడే,** రోమా 8:19 దేవుని పిల్లల మహిమ ~ సమయం కోసం
**బయల్పర్చాడు,** 1కొ 2:10 పవిత్రశక్తి ద్వారా మనకే వాటిని ~
ఎఫె 3:5 రహస్యాన్ని అపొస్తలులకు, ప్రవక్తలకు ~
**బయల్పర్చావు,** మత్త 11:25 చిన్నపిల్లలకు ~
**బరువు,** గల 6:5 ప్రతీ వ్యక్తి తన ~ తానే మోసుకోవాలి
హెబ్రీ 12:1 మనం ప్రతీ ~ను వదిలేసి
**బరువులు,** లూకా 11:46 మోయలేని ~ పెట్టి మనుషుల్ని కృంగదీస్తారు
**బర్నబా,** అపొ 9:27 ~ అతనికి సహాయం చేసి
**బలం,** 1స 30:6 యెహోవా సహాయంతో ~
కీర్త 29:11 తన ప్రజలకు ~ ఇస్తాడు
కీర్త 84:7 నడుస్తూ అంతకంతకూ ~ పొందుతారు
యెష 40:31 యెహోవా మీద ఆశపెట్టుకునేవాళ్లు కొత్త ~

మార్కు 12:30 యెహోవాను పూర్తి ~తో ప్రేమించాలి
అపొ 1:8 పవిత్రశక్తి వచ్చినప్పుడు ~ పొందుతారు
ప్రక 3:8 నీకు కొంచెం ~ ఉందని తెలుసు
**బలంగాలేని,** రోమా 15:1 ~ వాళ్ల బలహీనతల్ని భరించాలి
**బలపరుస్తాడు,** 1కొ 1:8 దేవుడు మిమ్మల్ని ~
ఫిలి 2:13 కోరికను ఇచ్చి, దేవుడే మిమ్మల్ని ~
**బలపరుస్తాను,** యెష 41:10 నిన్ను ~, అవును, సహాయం చేస్తాను
**బలపరుస్తుంది,** 1కొ 8:1 జ్ఞానం వల్ల గర్వం వస్తుంది, కానీ ప్రేమ ~
**బలపర్చండి,** యెష 35:3 బలహీనంగా ఉన్న చేతుల్ని ~
**బలపర్చారు,** అపొ 14:22 విశ్వాసంలో స్థిరంగా ఉండమని శిష్యుల్ని ప్రోత్సహిస్తూ ~
**బలపర్చు,** లూకా 22:32 తిరిగొచ్చిన తర్వాత నీ సహోదరుల్ని ~
**బలపర్చుకోవడానికి,** రోమా 14:19 ~ చేయగలిగినదంతా చేద్దాం
**బలపర్చుకోవడానికే,** 1కొ 14:26 ఇవన్నీ ఒకరినొకరు ~ చేయండి
**బలమైన కోటల్ని,** 2కొ 10:4 ~ కూలగొట్టేంత
**బలవంతుణ్ణి,** 2కొ 12:10 నేను ఎప్పుడు బలహీనుణ్ణో అప్పుడే ~
**బలవంతులు,** 1కొ 16:13 విశ్వాసంలో స్థిరంగా ఉండండి, ~ అవ్వండి
**బలహీనంగా,** రోమా 14:1 విశ్వాసంలో ~ ఉన్న వ్యక్తిని స్వీకరించండి
**బలహీనతల్ని,** రోమా 15:1 బలంగాలేని వాళ్ల ~ భరించాలి
**బలహీనపడకూడదు,** 1థె 3:3 శ్రమల వల్ల ఎవ్వరూ విశ్వాసంలో ~
**బలహీనుణ్ణో,** 2కొ 12:10 ఎప్పుడు ~ అప్పుడే బలవంతుణ్ణి
**బలహీనులకు,** 1థె 5:14 ~ మద్దతివ్వండి, ఓర్పుగా ఉండండి
**బలహీనుల్ని,** 1కొ 1:27 దేవుడు ~ ఎంచుకున్నాడు
**బలి,** లేవీ 7:37 దహన~, ధాన్యార్పణ, పాపపరిహారార్థ ~
1స 15:22 ~ కన్నా లోబడడం మంచిది
కీర్త 40:6 ~ని, అర్పణను నువ్వు కోరుకోలేదు
కీర్త 51:17 విరిగిన మనస్సే దేవునికి ఇష్టమైన ~
సామె 15:8 దుష్టులు అర్పించే ~ యెహోవాకు అసహ్యం
యెష 1:11 మీ దహన~ మీద విరక్తి కలిగింది
రోమా 12:1 మీ శరీరాల్ని సజీవమైన ~గా అప్పగించండి
హెబ్రీ 13:15 దేవునికి స్తుతి ~ అర్పిద్దాం
**బలిపీఠం,** ఆది 8:20 నోవహు ఒక ~ కట్టి
నిర్గ 27:1 తుమ్మ చెక్కతో ~ చేయాలి
మత్త 5:24 ~ ఎదుటే నీ అర్పణను విడిచిపెట్టి
అపొ 17:23 తెలియని దేవునికి ఒక ~
**బలుల్ని,** హోషే 6:6 విశ్వసనీయ ప్రేమను ఇష్టపడతాను, ~ కాదు
**బల్ల,** దాని 11:27 ఒకే ~ దగ్గర కూర్చుని అబద్ధాలాడతారు
1కొ 10:21 యెహోవా ~ మీదివి తింటూ
**బహుమతి,** రోమా 6:23 దేవుడు ఇచ్చే ~ శాశ్వత జీవితం
1కొ 7:7 ప్రతీ ఒక్కరికి వాళ్లకంటూ ఒక ~ని ఇచ్చాడు
1కొ 9:24 ఒక్కరే ~ గెల్చుకుంటారని
కొలొ 2:18 వాళ్లెవరి వల్లా ~ని పోగొట్టుకోకండి
కొలొ 3:24 యెహోవా నుండే ~ పొందుతారని
యాకో 1:17 ప్రతీ మంచి ~ పైనుండే వస్తుంది
**బాగయ్యారు,** అపొ 5:16 వాళ్లలో ప్రతీ ఒక్కరు ~
**బాగుంది,** ఆది 1:31 తాను చేసిన ప్రతీది చాలా ~
**బాగుచేయడానికి,** యెష 61:1 నలిగిన హృదయం గలవాళ్లను ~
**బాగుచేశాడు,** లూకా 9:11 రోగాలతో బాధపడుతున్న వాళ్లను ~
**బాగుచేసి,** లూకా 10:9 రోగుల్ని ~ దేవుని రాజ్యం దగ్గరికి వచ్చిందని చెప్పండి
**బాగుచేసుకో,** లూకా 4:23 వైద్యుడా, నిన్ను నువ్వు ~
**బాగుచేస్తాడు,** కీర్త 147:3 విరిగిన హృదయంగల వాళ్లను ~
**బాగుపడని,** 2ది 36:16 వాళ్లు ఇక ~ స్థితికి చేరుకునేవరకు
**బాణాల,** కీర్త 127:4 బలవంతుడి చేతిలో ~ లాంటివాళ్లు
**బాధ,** కీర్త 38:6 రోజంతా ~తో
సామె 14:10 హృదయంలో ఉన్న ~ హృదయానికే తెలుస్తుంది
1కొ 12:26 ఒక అవయవం ~పడితే, ఇతర అవయవాలన్నీ
**బాధపెట్టకండి,** ఎఫె 4:30 దేవుని పవిత్రశక్తిని ~
**బాధపెట్టారు,** కీర్త 78:40 ఎడారిలో ఆయన్ని ~!
**బాధపెడుతున్నవాళ్లు,** ప్రస 4:1 ~ బలవంతులు
**బాధలు,** రోమా 8:17 క్రీస్తుతో కలిసి ~ అనుభవిస్తే
రోమా 8:18 మన ~ అసలేమాత్రం లెక్కలోకి రావు
ఫిలి 1:29 ఆయన కోసం ~ అనుభవించే అవకాశం
హెబ్రీ 2:10 ముఖ్య ప్రతినిధిని ~ ద్వారా పరిపూర్ణుణ్ణి చేయడం
1పే 3:14 నీతిమంతులుగా ఉన్నందుకు ~పడాల్సి వచ్చినా
1పే 5:9 ఇలాంటి ~ అనుభవిస్తున్నారని మీకు తెలుసు
**బాధ్యత,** 1యో 3:16 సహోదరుల కోసం ప్రాణాలు ఇవ్వాల్సిన ~
**బాధ్యుణ్ణి,** 1స 22:22 చావుకు నేనే ~
**బాప్తిస్మం,** మత్త 3:13 యేసు, యోహాను దగ్గర ~ తీసుకోవడానికి వచ్చాడు
మత్త 28:19 శిష్యుల్ని చేయండి; ~ ఇవ్వండి
లూకా 3:3 పశ్చాత్తాపానికి గుర్తుగా ~
అపొ 2:41 ~ తీసుకున్నారు. దాదాపు 3,000 మంది చేరారు
అపొ 8:36 నేను ~ తీసుకోవడానికి ఆటంకం ఏంటి?
రోమా 6:4 ఆయన మరణంలోకి ~ తీసుకోవడం ద్వారా పాతిపెట్టబడ్డాం
1పే 3:21 ~ మిమ్మల్ని ఇప్పుడు రక్షిస్తోంది
**బాబు,** న్యా 13:8 ~ను ఎలా పెంచాలో చెప్పడానికి
లూకా 9:47 ఒక చిన్న ~ను పిలిచి, తన పక్కన నిలబెట్టుకొని
**బాబెలు,** ఆది 11:9 ~ అనే పేరు వచ్చింది. ఎందుకంటే
**బారూకూ,** యిర్మీ 45:2 ~ యెహోవా నీ గురించి ఇలా అంటున్నాడు

**బాలుడు,** సామె 22:6 ~ నడవాల్సిన దారి నేర్పించు; ముసలివాడైనప్పుడు
**బాహువు,** యోహా 12:38 యెహోవా ~ ఎవరికి వెల్లడైంది?
**బిగబట్టుకోకూడదు,** ద్వితీ 15:7 నీ చేతిని ~
**బిలాము,** సం 22:28 గాడిద ~తో ఇలా అంది
**బుద్ధి,** లూకా 15:17 అతనికి ~ వచ్చినప్పుడు ఇలా అనుకున్నాడు
**బుద్ధిగల,** మత్త 24:45 నమ్మకమైన, ~ దాసుడు ఎవరు?
**బురుజు,** సామె 18:10 యెహోవా పేరు బలమైన ~
**బృందాన్ని,** 1పే 2:17 ప్రపంచవ్యాప్త సహోదర ~ ప్రేమించండి
**బెత్తం,** సామె 13:24 ~ వాడని తండ్రి కుమారుణ్ణి ద్వేషిస్తున్నాడు
**బెదిరించకండి,** ఎఫె 6:9 దాసులను ~
**బెదిరించలేదు,** 1పే 2:23 తనను బాధపెట్టినవాళ్లను ~
**బెదిరిద్దాం,** అపొ 4:17 ఎవరితోనూ మాట్లాడొద్దని వాళ్లను ~
**బెల్షస్సరు,** దాని 5:1 ~ రాజు గొప్ప విందు ఏర్పాటు చేశాడు
**బెసలేలును,** నిర్గ 31:2 ~ నేను ఎంచుకున్నాను
**బేతేలు,** ఆది 28:19 ఆ స్థలానికి ~ అని పేరు పెట్టాడు
**బేత్లెహేము,** మీకా 5:2 ~ ఎఫ్రాతా, నీలో నుండే
**బోడి,** లేవీ 21:5 వాళ్లు తమ తలను ~ చేసుకోకూడదు
**బోధ,** యోహా 7:16 నేను బోధించే ~ నాది కాదు
**బోధకులు,** కీర్త 119:99 నా ~ అందరికన్నా ఎక్కువ అవగాహన
ఎఫె 4:11 కొందర్ని కాపరులుగా, ~గా
**బోధనాకళ,** 2తి 4:2 సంపూర్ణమైన ఓర్పుతో, ~తో
**బోధించడానికి,** ఎజ్రా 7:10 ఎజ్రా ~ హృదయాన్ని సిద్ధం
1తి 2:12 ~ స్త్రీకి నేను అనుమతి ఇవ్వను
**బోధించడానికే,** రోమా 15:4 మనకు ~ రాయబడ్డాయి
**బోధించబడతారు,** యెష 54:13 నీ పిల్లలందరూ యెహోవా చేత ~
**బోధించరు,** యిర్మీ 31:34 ఇకమీదట ఎవ్వరూ సహోదరునికి ~
**బోధించాడు,** మత్త 7:29 అధికారంగల వ్యక్తిలా ~
**బోధించిన తీరు,** మత్త 7:28 ~ చూసి చాలా ఆశ్చర్యపోయారు
**బోధించు,** సామె 9:9 నీతిమంతునికి ~, జ్ఞానాన్ని పెంచుకుంటాడు
**బోధించుకోవా,** రోమా 2:21 ఇతరులకు బోధించే నువ్వు, నీకు నువ్వు ~
**బోధిస్తారు,** మత్త 15:9 వీళ్లు మనుషుల ఆజ్ఞల్ని దేవుని బోధలన్నట్టు ~
**బోధిస్తూ,** యెష 48:17 నీకు ప్రయోజనం కలిగేలా ~
**బ్రతకగలడా,** యోబు 14:14 మనిషి చనిపోతే మళ్లీ ~?
**బ్రతికించబడతారు,** యోహా 5:29 జీవించడానికి ~
**బ్రతికించబడినప్పుడు,** యోహా 11:24 చివరి రోజున చనిపోయినవాళ్లు ~ లేస్తాడని
**బ్రతికించబడ్డాడు,** 1పే 3:18 పరలోక సంబంధమైన శరీరంతో ~
**బ్రతికించాడు,** అపొ 2:24 దేవుడు ఆయన్ని మళ్లీ ~
**బ్రతికించాలి,** యోహా 6:39 చివరి రోజున నేను వాళ్లందర్నీ తిరిగి ~ అన్నదే
**బ్రతికించేది,** యోహా 11:25 చనిపోయినవాళ్లను ~, జీవాన్ని ఇచ్చేది నేనే
**బ్రతికిస్తాడని,** అపొ 24:15 నీతిమంతుల్ని, అనీతిమంతుల్ని తిరిగి ~
**బ్రతికుంటారో,** 1థె 4:15 మనలో ఎవరైతే ~
**బ్రతికున్న,** లూకా 20:38 ~వాళ్లకే దేవుడు. ఆయన దృష్టిలో బ్రతికేవున్నారు

## భ

**భక్తిహీనుడు,** సామె 11:9 ~ పొరుగువాణ్ణి నాశనం చేస్తాడు
**భద్రత,** యెష 32:17 నీతికి ఫలం ~
**భయం,** యెష 44:8 ~తో చచ్చుబడిపోకండి
లూకా 21:26 ప్రజలు ~ వల్ల సొమ్మసిల్లుతారు
1యో 4:18 ప్రేమలో ~ ఉండదు
**భయంకరమైన,** హెబ్రీ 10:31 దేవుని చేతుల్లో పడడం ~ విషయం
**భయపడకండి,** 2ది 20:15 పెద్ద సమూహాన్ని చూసి ~
లూకా 12:4 శరీరాన్ని చంపేవాళ్లకు ~
**భయపడకు,** యెష 41:10 ~, నేను నీకు తోడుగా ఉన్నాను
ప్రక 2:10 నీకు రాబోతున్న కష్టాల గురించి ~
**భయపడడం,** సామె 29:25 మనుషులకు ~ ఉరి
**భయపడను,** కీర్త 56:4 దేవుణ్ణి నమ్ముకున్నాను, ~
కీర్త 118:6 యెహోవా నా పక్షాన ఉన్నాడు; నేను ~
**భయపడిపోయి,** యోబు 31:34 పెద్ద గుంపుకు ~
**భయపడుతుంది,** ఆది 9:2 ప్రతీ ప్రాణి మీకు ~
**భయపెట్టరు,** మీకా 4:4 ఎవ్వరూ వాళ్లను ~
**భయాలకు,** కీర్త 91:5 రాత్రి కలిగే ~ భయపడవు
**భరించాలి,** రోమా 15:1 బలంగా ఉన్న మనం బలహీనతల్ని ~
**భరించుకుంటూ,** ఎఫె 4:2 ప్రేమతో ఒకరినొకరు ~
**భర్త,** 1కొ 7:2 ప్రతీ స్త్రీకి సొంత ~ ఉండాలి
1కొ 7:14 అవిశ్వాసియైన ~ పవిత్రపర్చబడతాడు
**భర్తలకు,** కొలొ 3:18 భార్యలారా, మీ ~ లోబడివుండండి
**భర్తలారా,** ఎఫె 5:25 ~, మీ భార్యల్ని ప్రేమిస్తూ ఉండండి
**భవనాన్ని,** 2కొ 5:1 పరలోకంలో శాశ్వతమైన ~ ఇస్తాడని
**భవిష్యత్తు,** కీర్త 73:17 వాళ్ల ~ ఏమిటో గ్రహించే వరకు
సామె 24:20 చెడ్డవాళ్లెవ్వరికీ మంచి ~ ఉండదు
**భవిష్యత్తు చెప్పేవాళ్లను,** లేవీ 19:31 ~ సంప్రదించకండి
**భారం,** కీర్త 38:4 నా తప్పులు నేను మోయలేనంత ~గా
కీర్త 55:22 నీ ~ యెహోవా మీద వేయి
అపొ 15:28 ఇవి తప్ప అదనంగా ఏ ~ మీ మీద పెట్టకూడదని
గల 6:2 ఒకరి ~ ఒకరు మోసుకుంటూ
1థె 2:6 మీ మీద ఎక్కువ ఖర్చుల ~ మోపవచ్చు
ప్రక 2:24 మీ మీద నేను వేరే ఏ ~ పెట్టట్లేదు
**భారమైనవి,** 1యో 5:3 ఆయన ఆజ్ఞలు ~ కావు
**భారాలు,** కీర్త 68:19 ప్రతీరోజు మన ~ మోస్తున్న యెహోవా
**భార్య,** ఆది 2:24 ~ను అంటిపెట్టుకొని ఉంటాడు
1రా 11:3 700 మంది ~లు, 300 మంది

సామె 5:18 యౌవనకాల ~తో సంతోషించాలి
సామె 12:4 సమర్థురాలైన ~ భర్తకు కిరీటం
సామె 18:22 మంచి ~, యెహోవా అనుగ్రహం
సామె 21:19 విసిగించే గయ్యాళి ~తో కన్నా
సామె 31:10 సమర్థురాలైన ~ అరుదు
ప్రస 9:9 నువ్వు ప్రేమించే ~తో సంతోషంగా గడుపు
మలా 2:15 ~తో మోసపూరితంగా ప్రవర్తించకు
1కొ 7:2 ప్రతీ పురుషునికి సొంత ~ ఉండాలి
1కొ 9:5 విశ్వాసిరైన ~ను వెంట తీసుకెళ్లే
ఎఫె 5:22 ~ భర్తకు లోబడివుండాలి
ఎఫె 5:28 భర్త తన శరీరాన్ని ప్రేమించుకున్నట్టు ~ను ప్రేమించాలి
**భావాలు,** యాకో 5:17 ఏలీయా మనలాంటి ~ ఉన్న మనిషే
**భాష,** ఆది 11:7 ~ను తారుమారు చేద్దాం
జెఫ 3:9 ప్రజలకు స్వచ్ఛమైన ~ నేర్పిస్తాను
జెక 8:23 అన్ని ~ల ప్రజల్లో నుండి పదేసిమంది
అపొ 2:4 వేర్వేరు ~ల్లో మాట్లాడడం మొదలుపెట్టారు
**భాషలు,** 1కొ 13:8 ~ ఆగిపోతాయి
1కొ 14:22 ~ అవిశ్వాసులకే గుర్తు
ప్రక 7:9 అన్నిదేశాలు, గోత్రాలు, ~ నుండి
**భూకంపాలు,** లూకా 21:11 తీవ్రమైన ~ వస్తాయి
**భూగోళానికి,** యెష 40:22 దేవుడు ~ పైన నివసిస్తున్నాడు
**భూమంతటా,** కొలొ 1:23 ~ ప్రకటించబడింది
**భూమి,** ఆది 1:28 ~ని నింపండి, దాన్ని లోబర్చుకోండి
నిర్గ 9:29 ~ యెహోవాది
యోబు 38:4 నేను ~కి పునాది వేసినప్పుడు
కీర్త 37:11 సాత్వికులు ~ని స్వాధీనం చేసుకుంటారు
కీర్త 37:29 నీతిమంతులు ~ని స్వాధీనం చేసుకుంటారు
కీర్త 104:5 ~ దాని చోటు నుండి కదిలించబడదు
కీర్త 115:16 ~ని ఆయన మనుషులకు ఇచ్చాడు
సామె 2:21 నిజాయితీపరులే ~ మీద నివసిస్తారు
యెష 45:18 ~ని నివాస స్థలంగా ఉండేలా చేశాడు
మత్త 5:5 సౌమ్యులు ~కి వారసులౌతారు
**భూరాజులు,** అపొ 4:26 ~ యెహోవాకు వ్యతిరేకంగా నిలబడ్డారు
**భోజనం,** 1కొ 5:11 కనీసం అతనితో ~ కూడా చేయకూడదు
2థె 3:10 పనిచేయడం ఇష్టంలేకపోతే ~ చేయకూడదు

## మ

**మంచి,** ఆది 3:5 దేవునిలా మీకు ~చెడులు తెలుస్తాయి
ద్వితీ 10:13 నీ ~ కోసం ఆజ్ఞల్ని పాటించడం
అపొ 20:20 ~ చేసే దేన్నీ చెప్పకుండా ఉండలేదు
రోమా 5:7 ~వాడి కోసం ఎవరైనా చనిపోవడానికి సిద్ధపడతారేమో
రోమా 7:19 నేను కోరుకున్న ~ నేను చేయట్లేదు
1కొ 7:35 మీ ~కోసమే ఈ విషయాలు
గల 6:10 అందరికీ ~ చేద్దాం
ఫిలి 3:1 రాసిన విషయాల్నే మళ్లీ రాసేది మీ ~ కోసమే
2తి 1:13 ~ మాటల ప్రమాణాన్ని పాటిస్తూ ఉండు
తీతు 2:1 ~ బోధకు అనుగుణంగా
**మంచి అవకాశం,** లూకా 4:13 అపవాది ~ దొరికే వరకు విడిచి వెళ్లిపోయాడు
**మంచిచెడులు,** ఆది 3:5 ~ తెలిసి దేవునిలా అవుతారని
**మంచివార్త,** యెష 52:7 ~ను తెస్తున్నవాళ్ల పాదాలు
లూకా 4:43 ~ ప్రకటించాలి. ఇందుకోసమే దేవుడు పంపించాడు
రోమా 1:16 ~ విషయంలో సిగ్గుపడను
1కొ 9:16 ~ ప్రకటించకపోతే నాకు శ్రమ
1కొ 9:23 ~ కోసమే అన్నీ చేస్తున్నాను
**మంచివార్త ప్రచారకుడైన,** అపొ 21:8 ~ ఫిలిప్పు ఏడుగురిలో ఒకడు
**మంచు,** ద్వితీ 32:2 నా మాటలు ~ బిందువుల్లా ఉంటాయి
కీర్త 110:3 యౌవనులు ~ బిందువుల్లా వస్తారు
యెష 1:18 పాపాలు ~ అంత తెల్లగా
**మంత్రగాడు,** అపొ 13:6 బర్‌యేసు ఒక ~
**మంత్రవిద్య,** గల 5:20 విగ్రహపూజ, ~, శత్రుత్వం
**మందగించింది,** హెబ్రీ 5:11 అర్థంచేసుకునే మీ సామర్థ్యం ~
**మందసం,** నిర్గ 25:10 తుమ్మ చెక్కతో ఒక ~ తయారు చేయాలి
**మందసాన్ని,** 2స 6:6 ఉజ్జా ~ పట్టుకున్నాడు
1ది 15:2 ~ లేవీయులు తప్ప ఎవ్వరూ మోయకూడదు
**మందా,** లూకా 12:32 చిన్న~, భయపడకండి
**మందిరం,** 2స 7:13 అతనే నా పేరు కోసం ~ కడతాడు
కీర్త 27:4 యెహోవా ~లో నివసించాలని అడిగాను
యెష 56:7 అన్నిదేశాల ప్రజలకు ప్రార్థన ~ అని పిలవబడుతుంది
యిర్మీ 7:4 ఇది యెహోవా ~, యెహోవా ~
లూకా 2:49 నేను నా తండ్రి ~లో ఉండాలి
**మందిరాన్ని,** యోహా 2:16 నా తండ్రి ~ వ్యాపారస్థలంగా మార్చకండి
**మందిరాల్లో,** అపొ 7:48 చేసిన ~ సర్వోన్నతుడు నివసించడు
**మట్టి,** ఆది 2:7 నేల ~తో మనిషిని చేసి
ఆది 3:19 నువ్వు మట్టే కాబట్టి తిరిగి ~కి చేరుతావు
కీర్త 103:14 ~వాళ్లమని ఆయన గుర్తుచేసుకుంటాడు
**మతభ్రష్టత్వం,** 2థె 2:3 ముందు ~ పుట్టుకొచ్చి
**మత్తులో,** ఎఫె 5:18 మద్యం ~ ఉండకండి
**మద్దతు,** లూకా 23:51 అతను వాళ్ల కుట్రకు ~ ఇవ్వలేదు
**మద్యం,** సామె 20:1 ద్రాక్షారసం నవ్వులపాలు చేస్తుంది, ~ అదుపుతప్పేలా
**మధ్యవర్తి,** 1తి 2:5 దేవునికీ, మనుషులకూ ~ ఒక్కడే
**మనశ్శాంతి,** యెష 57:21 దుష్టులకు ~ ఉండదు
**మనష్షే,** 2ది 33:13 యెహోవాయే దేవుడని ~ తెలుసుకున్నాడు
**మనసంతా,** ఫిలి 3:19 ~ లోకసంబంధ విషయాల పైనే ఉంది
**మనసు,** కీర్త 51:17 విరిగిన ~ దేవునికి బలి
మత్త 22:37 యెహోవాను నిండు ~తో ప్రేమించాలి
మత్త 26:41 ~ సిద్ధమే, శరీరమే బలహీనం
రోమా 7:25 ~ విషయంలో దేవుని నియమానికి దాసుణ్ణి
రోమా 8:6 శరీర కోరికల మీద ~పెడితే మరణాన్ని పొందుతాం

1కొ 2:16 మనకైతే క్రీస్తు ~ ఉంది
ఎఫె 6:7 యెహోవాకు చేస్తున్నట్టు మంచి ~తో చేయండి
కొలొ 3:2 పైనున్న వాటిమీదే ~ పెట్టండి
**మనసుపెట్టకండి,** రోమా 13:14 శరీర కోరికలు తీర్చుకోవడం మీద ~
**మనసుపెట్టి,** యోబు 37:14 ~ అద్భుతమైన పనుల్ని ఆలోచించు
**మనసులో పెట్టుకోదు,** 1కొ 13:5 ప్రేమ హానిని ~
**మనస్తత్వం,** ఫిలి 2:5 క్రీస్తుకు ఉన్న ~
ఫిలి 2:20 అతనిలాంటి ~ ఉన్నవాళ్లు ఇంకెవ్వరూ లేరు
**మనస్ఫూర్తిగా,** రోమా 6:17 ~ లోబడ్డారు
**మనస్సాక్షి,** రోమా 2:15 వాళ్ల ~ వాళ్లకు సాక్ష్యం ఇస్తుంది
రోమా 13:5 మీ ~ని బట్టి కూడా
1కొ 8:12 బలహీనమైన ~ని గాయపరిస్తే
1తి 4:2 వాళ్ల ~ మొద్దుబారిపోయింది
1పే 3:16 మంచి ~ని కాపాడుకోండి
1పే 3:21 మంచి ~ కోసం విన్నపం
**మనిషి,** కీర్త 8:4 గుర్తుంచుకోవడానికి ~ ఎంతటివాడు?
**మనోవైఖరి,** కీర్త 51:10 స్థిరంగా ఉండే కొత్త ~ ఇవ్వు
**మనోహరం,** కీర్త 147:1 ఆయన్ని స్తుతించడం ~, సరైనది
**మన్నా,** నిర్గ 16:31 ఇశ్రాయేలు ఆహారానికి ~ అని పేరు పెట్టారు
యెహో 5:12 ~ ఆగిపోయింది
**మరణ,** హెబ్రీ 2:15 ~ భయం వల్ల బానిసత్వంలో ఉన్న
**మరణం,** రోమా 5:12 ~ అందరికీ వ్యాపించింది
రోమా 6:23 పాపంవల్ల వచ్చే జీతం ~
1కొ 15:26 నాశనం చేసే చివరి శత్రువు, ~
ప్రక 21:4 ~ ఇక ఉండదు
**మరణమా,** హోషే 13:14 ~, నీ విషపు కొండ్లు ఎక్కడ?
**మరణాన్ని,** కీర్త 89:48 ~ చూడకుండా ఉండే మనిషి ఎవరైనా ఉన్నారా?
యెష 25:8 ~ ఆయన మింగేస్తాడు
హెబ్రీ 2:9 ప్రతీ మనిషి కోసం యేసు ~ రుచి చూశాడు
**మరియ 1.,** మార్కు 6:3 వడ్రంగే కదా? ~ కుమారుడే కదా?
**మరియ 2.,** లూకా 10:39 ~ వింటూ ఉంది
లూకా 10:42 ~ సరైనదాన్ని ఎంచుకుంది
యోహా 12:3 ~ చాలా ఖరీదైన పరిమళ తైలం తీసుకొని
**మరియ 3.,** మత్త 27:56 వాళ్లలో మగ్దలేనే ~
లూకా 8:2 ఏడుగురు చెడ్డదూతలు వెళ్లగొట్టబడిన మగ్దలేనే ~
**మరియ 4.,** మత్త 27:56 యాకోబు, యోసే అనేవాళ్ల అమ్మ ~
**మరియ 5.,** అపొ 12:12 మార్కు అనే పేరున్న యోహాను తల్లియైన ~
**మర్చిపోకుండా,** ద్వితీ 4:23 ఒప్పందాన్ని ~ జాగ్రత్తపడండి
**మర్చిపోడు,** హెబ్రీ 6:10 మీ పనిని దేవుడు ~, ఆయన అన్యాయస్థుడు కాడు
**మర్చిపోతుందా,** యెష 49:15 స్త్రీ, పాలుతాగే తన చంటి బిడ్డను ~?
**మర్చిపోయి,** ఫిలి 3:13 వెనక ఉన్నవాటిని ~
**మర్చిపోలేదు,** కీర్త 119:141 అయినా నేను నీ ఆదేశాల్ని ~
**మర్యాదగా,** రోమా 13:13 పగటిపూట నడుచుకున్నట్టు ~ నడుచుకుందాం
1కొ 14:40 అన్నీ ~ జరగనివ్వండి
**మలచనివ్వకండి,** రోమా 12:2 ఇకమీదట ఈ వ్యవస్థ మిమ్మల్ని ~
**మలాన్ని,** ద్వితీ 23:13 బయటికి వెళ్లినప్పుడు, నీ ~ కప్పేయాలి
**మళ్లీమళ్లీ ఎత్తేవాడు,** సామె 17:9 జరిగినదాన్ని ~ విడదీస్తాడు
**మహాబబులోను,** ప్రక 17:5 వాటికి తల్లియైన ~
ప్రక 18:2 ~ కూలిపోయింది
**మహా వృద్ధుడు,** దాని 7:9 ~ కూర్చున్నాడు
**మహాసభ,** అపొ 5:41 సంతోషిస్తూ ~ నుండి వెళ్లిపోయారు
**మహాసర్పం,** ప్రక 12:9 ~ కిందికి పడేయబడింది. అది మొదటి సర్పం
**మహిమ,** రోమా 3:23 దేవుని ~ను ప్రతిబింబించలేక పోతున్నారు
రోమా 8:18 బయల్పర్చబడే ~తో పోలిస్తే
1కొ 10:31 అన్నీ దేవునికి ~ తీసుకొచ్చేలా చేయండి
ప్రక 4:11 యెహోవా, నువ్వు ~ పొందడానికి అర్హుడవు
**మహోన్నతుడు,** కీర్త 83:18 యెహోవా ~
**మాంసం,** సామె 23:20 ~ అతిగా తినేవాళ్లతో
**మాగోగు,** యెహె 38:2 ~ దేశం వాడైన గోగుకు వ్యతిరేకంగా
**మాట,** సామె 25:11 సరైన సమయంలో మాట్లాడిన ~
యెష 55:11 నా ~ ఖచ్చితంగా నెరవేరుతుంది
**మాటలతో ముగ్ధుల్ని,** 1కొ 2:1 ~ చేయడానికి ప్రయత్నించలేదు
**మాటలు,** సామె 14:23 ఊరికే ~ చెప్పడం వల్ల లేమి
**మాట్లాడడం,** సామె 18:13 వినకముందే ఒక విషయం గురించి ~
**మాట్లాడుతున్నారు,** 2కొ 6:8 కొందరు చెడుగా, కొందరు మంచిగా ~
**మాట్లాడొద్దు,** మత్త 16:22 ప్రభువా, అలా ~
**మానకుండా,** అపొ 5:42 ~ బోధిస్తూ
గల 6:9 ~ మంచిపనులు చేద్దాం
**మానవ కుమారుడు,** మత్త 10:23 మీ పని పూర్తి చేసేలోపే ~ వస్తాడని
లూకా 21:27 ~ మేఘంలో రావడం చూస్తారు
**మానవ కుమారుని,** దాని 7:13 ~లా ఉన్న ఒకాయన మేఘాలతో
**మార్కు,** కొలొ 4:10 బర్నబా దగ్గరి బంధువు ~
**మార్గం,** సామె 16:25 ~ సరైనదిగా కనిపిస్తుంది, కానీ మరణానికి దారితీస్తుంది
యోహా 14:6 నేనే ~, సత్యం, జీవం
1కొ 10:13 తప్పించుకునే ~ కలగజేస్తాడు
**మార్గానికి,** అపొ 9:2 ప్రభువు ~ చెందిన ఎవరైనా కనిపిస్తే
**మార్తా,** లూకా 10:41 ~, నువ్వు ఆందోళన పడుతున్నావు
**మార్పు,** మలా 3:6 నేను యెహోవాను; నేను ~లేనివాణ్ణి
రోమా 12:2 ఆలోచనాతీరులో ~లు చేసుకుంటూ
2కొ 13:11 సంతోషిస్తూ, అవసరమైన ~లు చేసుకుంటూ

**మాసిదోనియ,** అపొ 16:9 ~కు వచ్చి మాకు సహాయం చేయి
**మిఖాయేలు,** దాని 10:13 ప్రధాన అధిపతుల్లో ఒకడైన ~
దాని 12:1 ~ ఆ కాలంలో నిలబడతాడు
ప్రక 12:7 ~, ఆయన దూతలు యుద్ధం చేశారు
**మిగిలిన ముక్కల్ని,** మత్త 14:20 ~ పోగుచేసినప్పుడు 12 గంపలు నిండాయి
**మిగిలినవాళ్లతో,** ప్రక 12:17 ~ యుద్ధం చేయడానికి బయల్దేరింది
**మిడత,** యెష 40:22 నివాసులు ~ల్లా ఉన్నారు
**మిడతలు,** యోవే 1:4 నాశనకరమైన ~ వదిలేసినదాన్ని
**మితిమీరిన ఆత్మవిశ్వాసం,** సామె 14:16 మూర్ఖుడు నిర్లక్ష్య స్వభావంతో, ~తో
**మినా,** లూకా 19:16 ప్రభూ, నువ్విచ్చిన ~తో పది మినాలు సంపాదించాను
**మిర్యాము,** సం 12:1 ~, అహరోను మోషేకు వ్యతిరేకంగా
**మీరకండి,** 1కొ 4:6 లేఖనాల్లో రాసివున్న వాటిని ~
**ముందు,** మార్కు 9:35 ~ ఉండాలని అనుకుంటే చివర్లో ఉండాలి
**ముందున్న,** మత్త 19:30 ~ చాలామంది వెనక్కి వెళ్తారు
**ముక్కోపి,** సామె 14:29 ~ తెలివితక్కువతనాన్ని ప్రదర్శిస్తాడు
సామె 19:19 ~ తగిన మూల్యం చెల్లిస్తాడు
**ముఖ్య ప్రతినిధి,** అపొ 3:15 జీవాన్ని ఇవ్వడానికి నియమించబడిన ~ని చంపారు
హెబ్రీ 12:2 విశ్వాసానికి ~, దాన్ని పరిపూర్ణం చేసే వ్యక్తి
**ముఖ్యమైన,** 2తి 2:20 ~ పనులకు ఉపయోగిస్తారు
**ముగింపు,** మత్త 28:20 ఈ వ్యవస్థ ~ వరకు నేను మీతో ఉంటాను
**ముట్టకండి,** 2కొ 6:17 అపవిత్రమైనదాన్ని ~
**ముట్టడిగోడ,** లూకా 19:43 పదునైన కర్రలతో ~
**ముట్టుకుని,** మత్త 8:3 అతన్ని ~ నాకు ఇష్టమే, శుద్ధుడివి అవ్వు
**ముట్టుకునేవాడికి,** సామె 6:29 ఆమెను ~ శిక్ష తప్పదు
**ముట్టుకోకండి,** యెష 52:11 అపవిత్రమైన దేన్నీ ~!
**ముత్యాల,** మత్త 13:45 రాజ్యం ~ కోసం వెదుకుతున్న వ్యాపారి
**ముత్యాలు,** మత్త 7:6 ~ పందుల ముందు వేయకండి
**ముద్దు,** లూకా 22:48 ఒక ~తో మానవ కుమారుడిని అప్పగిస్తున్నావా?
**ముద్ర,** పర 8:6 నన్ను హృదయం మీద ~గా పెట్టుకో
దాని 12:9 అంత్యకాలం వరకు ~ వేయబడి ఉండాలి
2కొ 1:22 మన మీద తన ~ వేశాడు
ఎఫె 1:13 నమ్మిన తర్వాత మీకు ~వేశాడు
ప్రక 7:3 దాసుల నొసళ్ల మీద ~ వేసే వరకు
**మునిగిపోయింది,** లూకా 10:40 మార్త చాలా పనుల్లో ~
**ముల్లు,** 2కొ 12:7 నా శరీరంలో ఒక ~ ఉంది
**ముళ్ల,** మార్కు 15:17 ~ కిరీటం అల్లి పెట్టారు
**ముళ్లపొద,** అపొ 7:30 ~ మంటల్లో కనిపించాడు
**ముసలి,** కీర్త 37:25 ఒకప్పుడు చిన్నవాణ్ణి, ఇప్పుడు ~వాణ్ణి
కీర్త 71:9 ~వాడిని అయినప్పుడు నన్ను త్రోసివేయకు
కీర్త 92:14 ~తనంలో కూడా ఫలిస్తూ ఉంటారు
**ముసుగు,** 1కొ 11:6 ఒక స్త్రీ తల మీద ~ వేసుకోకపోతే
2కొ 3:15 వాళ్ల హృదయాల మీద ~ ఉంటుంది
**మూగవాళ్ల,** యెష 35:6 ~ నాలుక సంతోషంతో కేకలు వేస్తుంది
**మూడు,** ద్వితీ 16:16 పురుషులందరూ సంవత్సరానికి ~సార్లు
**మూర్ఖత్వం,** సామె 22:15 బాలుడి హృదయంలో ~ ఉంటుంది
1కొ 3:19 లోకపు తెలివి దేవుని దృష్టిలో ~
**మూర్ఖులు,** కీర్త 14:1 యెహోవా లేడని ~ అనుకుంటారు
**మూర్ఛ రోగుల్ని,** మత్త 4:24 ~, పక్షవాతం వచ్చిన వాళ్లను ఆయన బాగుచేశాడు
**మూలరాయి,** కీర్త 118:22 ముఖ్యమైన ~ అయింది
ఎఫె 2:20 ఆ పునాదికి ముఖ్యమైన ~ యేసే
**మూల్గుతున్న,** రోమా 8:26 పవిత్రశక్తే, లోలోపల ~ మన తరఫున వేడుకుంటుంది
**మూల్గుతూ,** యెహె 9:4 నిట్టూరుస్తూ, ~ ఉన్నవాళ్లు
రోమా 8:22 సృష్టి అంతా ~
**మూల్గుల్ని,** నిర్గ 2:24 దేవుడు వాళ్ల ~ విన్నాడు
**మృగాలు,** దాని 7:3 నాలుగు పెద్ద ~ సముద్రంలో నుండి బయటికి వచ్చాయి
**మృదువు,** 1థె 2:7 తల్లిలా ~గా వ్యవహరించాం
2తి 2:24 అందరితో ~గా వ్యవహరించాలి
**మృదువైన,** సామె 25:15 ~ నాలుక ఎముకల్ని విరగ్గొడుతుంది
**మెచ్చుకుంటున్నాను,** 1కొ 11:2 పాటిస్తున్నందుకు మిమ్మల్ని ~
**మెప్పించడానికి,** గల 1:10 నేను మనుషుల్ని ~ ప్రయత్నిస్తున్నానా
**మెప్పించాలనే,** ఎఫె 6:6 మనుషుల్ని ~ ఉద్దేశంతో, వాళ్లు చూస్తున్నప్పుడు
**మెరిసే నక్షత్రమా,** యెష 14:12 ~, ఆకాశం నుండి కింద పడ్డావు
**మెరుపు,** మత్త 24:27 ~ మొదలై మెరిసినట్టే
లూకా 10:18 సాతాను ~లా ఆకాశం నుండి కిందపడడం
**మెలకువ,** మత్త 26:41 ~గా ఉంటూ, ప్రార్థన చేస్తూ ఉండండి
**మెలకువగా,** లూకా 21:36 పట్టుదలగా ప్రార్థిస్తూ ~ ఉండండి
1కొ 16:13 ~, విశ్వాసంలో స్థిరంగా ఉండండి
ప్రక 16:15 ~ ఉండే వ్యక్తి సంతోషంగా ఉంటాడు
**మెలితే,** అపొ 28:1 ఆ ద్వీపం పేరు ~ అని తెలుసుకున్నాం
**మెల్కీసెదెకు,** ఆది 14:18 షాలేము రాజైన ~ యాజకుడు
కీర్త 110:4 ~లా ఎప్పటికీ యాజకుడిగా ఉంటావు
**మెస్సీయ,** దాని 9:25 నాయకుడైన ~ వచ్చేవరకు
దాని 9:26 62 వారాల తర్వాత, ~ చంపబడతాడు
యోహా 1:41 మేము ~ను చూశాం
యోహా 4:25 క్రీస్తు అని పిలవబడే ~ రాబోతున్నాడని తెలుసు
**మేకల్లో,** మత్త 25:32 కాపరి ~ నుండి గొర్రెల్ని వేరుచేసినట్టు
**మేఘం,** హెబ్రీ 12:1 ఇంత పెద్ద సాక్షుల సమూహం ~లా
**మేఘాల,** మత్త 24:30 మానవ కుమారుడు ~ మీద రావడం చూస్తారు

**మేఘూల్ని,** ప్రస 11:4 ~ చూసేవాడు పంట కోయడు
**మేతమేసే తొట్టి,** లూకా 2:7 పశువులు ~లో పడుకోబెట్టింది
**మేధావులకు,** లూకా 10:21 ~ తెలియకుండా దాచిపెట్టి
**మేపు,** యోహా 21:17 నా చిన్న గొర్రెల్ని ~
**మేలు,** సామె 3:27 ~ చేయకుండా ఉండకు
**మేలూ చేయకుండా,** కీర్త 84:11 యెహోవా ఏ ~ ఉండడు
**మైదానాల్లో,** యెష 30:23 పశువులు విశాలమైన పచ్చిక ~
**మొండి,** అపొ 19:9 నమ్మడానికి ~గా నిరాకరించారు
**మొక్కుబడి,** ద్వితీ 23:21 యెహోవాకు ~ చేసుకుంటే
న్యా 11:30 యెఫ్తా ~ చేసుకున్నాడు
**మొగ్గుచూపుతుంది,** ఆది 8:21 హృదయం చిన్నప్పటి నుండి చెడువైపే ~
**మొట్టమొదట,** కొలొ 1:15 మొత్తం సృష్టిలో ~ పుట్టినవాడు
**మొదటినుండి,** యెష 46:10 ~ నేనే చివరికి ఏమౌతుందో చెప్తున్నాను
లూకా 1:3 ~ ఎలా జరిగాయో అలా నీకు రాయాలని
**మొదటి సంతానం,** నిర్గ 11:5 ఐగుప్తులోని ప్రతీ ~ చనిపోతుంది
**మొదలైన,** జెక 4:10 పనులు చిన్నగా ~ రోజును చిన్నచూపు
**మొద్దు,** యెష 11:1 యెష్షయి ~ నుండి చిగురు
దాని 4:15 ~ను వేళ్లతో ఉండిపోనివ్వండి
**మొద్దుబారిపోయాయి,** మత్త 13:15 ప్రజల హృదయాలు ~
**మొద్దుబారిపోయింది,** కీర్త 143:4 నా హృదయం ~
**మొలక,** యిర్మీ 23:5 దావీదుకు నీతి ~ను పుట్టించే
**మోతాదు,** యిర్మీ 30:11 తగిన ~లో క్రమశిక్షణ ఇస్తాను
**మోషే,** సం 12:3 ~ అత్యంత సాత్వికుడు
కీర్త 106:32 దానివల్ల ~కు నష్టం జరిగింది
అపొ 7:22 ~ శక్తివంతంగా మాట్లాడాడు, గొప్ప పనులు చేశాడు
2కొ 3:7 ~ ముఖాన్ని చూడలేకపోయారు
**మోసం,** మత్త 24:24 సాధ్యమైతే ఎంచుకోబడినవాళ్లను కూడా ~ చేయడానికి
ఎఫె 4:25 ~ చేయడం మానేసి నిజమే మాట్లాడండి
**మోసకరమైంది,** యిర్మీ 17:9 హృదయం అన్నిటికన్నా ~
**మోసపూరిత,** 2పే 2:3 ~ మాటలతో స్వార్థానికి వాడుకుంటారు
**మోసపూరితంగా,** మలా 2:15 భార్యతో ~ ప్రవర్తించకు
**మోసపోకండి,** గల 6:7 ~, దేవుణ్ణి వెక్కిరించలేం
**మోసాన్ని,** 1కొ 6:7 మీరే ~ సహించడం
**మౌనంగా,** కీర్త 4:4 హృదయంలోనే అనుకొని, ~ ఉండండి
కీర్త 32:3 ~ ఉన్నప్పుడు, నా ఎముకలు క్షీణించాయి
ప్రస 3:7 ~ ఉండడానికి, మాట్లాడడానికి ఒక సమయం
యెష 53:7 బొచ్చు కత్తిరించే వాళ్లముందు ఆడగొర్రె ~ ఉన్నట్టు

## య

**యజమాని,** రోమా 14:4 అతను చేసేది తప్పో కాదో అతని ~ నిర్ణయిస్తాడు
కొలొ 4:1 మీకూ పరలోకంలో ఒక ~ ఉన్నాడు
**యజమానిని,** మత్త 9:38 పనివాళ్లను పంపించమని కోత ~ వేడుకోండి
**యజమానులకు,** మత్త 6:24 ఏ వ్యక్తీ ఇద్దరు ~ దాసునిగా ఉండలేడు
**యథార్థ,** కీర్త 101:2 నా ఇంట్లో ~ హృదయంతో
**యథార్థంగా,** కీర్త 26:11 నేనైతే ~ నడుచుకుంటాను
**యథార్థత,** 1ది 29:17 ~ను చూసి సంతోషిస్తావు
యోబు 27:5 చనిపోయేంతవరకు ~ను విడిచిపెట్టను!
కీర్త 25:21 ~ నన్ను కాపాడాలి
**యాకోబు,** ఆది 32:24 ఒక వ్యక్తి ~తో కుస్తీ పడుతూ
**యాకోబు 1.,** లూకా 6:16 ~ కుమారుడు యూదా
**యాకోబు 2.,** అపొ 12:2 యోహాను సహోదరుడైన ~ను చంపించాడు
**యాకోబు 3.,** మార్కు 15:40 చిన్న ~వాళ్ల అమ్మ మరియ
**యాకోబు 4.,** మత్త 13:55 ~, యోసేపు ఇతని తమ్ముళ్లే కదా?
అపొ 15:13 వాళ్లు మాట్లాడాక, ~ ఇలా అన్నాడు
1కొ 15:7 ~కు, ఆ తర్వాత అపొస్తలులందరికీ కనిపించాడు
యాకో 1:1 దేవునికి, యేసుక్రీస్తుకు దాసుడైన ~
**యాజక బృందం,** 1పే 2:9 రాజులైన ~, పవిత్ర జనం
**యాజకుని,** మలా 2:7 ~ పెదాల మీద జ్ఞానం ఉండాలి
**యాజకునిగా,** కీర్త 110:4 ఎప్పటికీ ~ ఉంటావు!
హోషే 4:6 జ్ఞానాన్ని తిరస్కరించారు, ~ తిరస్కరిస్తాను
**యాజకులు,** మీకా 3:11 దాని ~ డబ్బు కోసం బోధిస్తున్నారు
ప్రక 20:6 దేవునికి ~గా 1,000 సంవత్సరాలు
**యాజకుల్లో,** అపొ 6:7 ~ చాలామంది విశ్వాసులయ్యారు
**యిర్మీయా,** యిర్మీ 38:6 ~ను గోతిలో పడేశారు
**యుద్ధం,** 1స 17:47 ~ యెహోవాది
యెష 2:4 వాళ్లిక ~ చేయడం నేర్చుకోరు
హోషే 2:18 ఖడ్గం, ~ దేశంలో లేకుండా చేస్తాను
ప్రక 12:7 పరలోకంలో ~ మొదలైంది. మిఖాయేలు
ప్రక 16:14 దేవుని మహారోజున జరిగే ~
**యుద్ధానికి,** 1కొ 14:8 ~ ఎవరు సిద్ధపడతారు?
**యుద్ధాలు,** కీర్త 46:9 ఆయన ~ జరగకుండా చేస్తాడు
**యువొదియ,** ఫిలి 4:2 ~ను, సుంటుకేను బ్రతిమాలుతున్నాను
**యూదా,** ఆది 49:10 ~ దగ్గర నుండి రాజదండం తొలగిపోదు
మత్త 27:3 ~ తీవ్రమైన వేదనకు గురై, 30 నాణేలు
**యూదుని,** జెక 8:23 ఒక ~ చెంగు పట్టుకుని
1కొ 9:20 యూదులకు ~లా అయ్యాను
**యూదులకు,** రోమా 3:29 ఆయన ~ మాత్రమే దేవుడా?
**యెజెబెలు,** 1రా 21:23 కుక్కలు ~ను తింటాయి
ప్రక 2:20 ~ను నీ మధ్య ఉండనిస్తున్నావు
**యెఫ్తా,** న్యా 11:30 ~ మొక్కుబడి చేసుకున్నాడు
**యెరూషలేమా,** మత్త 23:37 ~, ~, నువ్వు ప్రవక్తల్ని చంపుతూ
**యెరూషలేము,** యెహో 18:28 యెబూసు, అంటే ~
దాని 9:25 ~ను పునరుద్ధరించి, మళ్లీ కట్టమనే ఆజ్ఞ

లూకా 2:41 పస్కా పండుగ కోసం ~కు వెళ్లేవాళ్లు
లూకా 21:20 ~ను సైన్యాలు చుట్టుముట్టడం చూసినప్పుడు
లూకా 21:24 ~ అన్యజనుల చేత తొక్కబడుతుంది
అపో 5:28 మీ బోధతో ~ను నింపేశారు
అపో 15:2 ఈ వివాదం గురించి ~లో ఉన్న అపొస్తలులతో, పెద్దలతో
గల 4:26 పైనున్న ~ స్వతంత్రంగా ఉంది, ఆమె మన తల్లి
హెబ్రీ 12:22 మీరు వచ్చింది పరలోక ~ దగ్గరికి
ప్రక 3:12 పరలోకంలో నుండి దిగివచ్చే కొత్త ~
ప్రక 21:2 కొత్త ~ పెళ్లికూతురిలా పరలోకం నుండి

**యెష్షయి,** 1స 17:12 ~కి ఎనిమిది మంది కుమారులు
యెష 11:1 ~ మొద్దు నుండి చిగురు వస్తుంది

**యెహోవా,** నిర్గ 3:15 ఎప్పటికీ నా పేరు ~
నిర్గ 5:2 ~ ఎవరు? ~ ఎవరో నాకు అస్సలు తెలీదు
నిర్గ 6:3 ~ అనే నా పేరును బయల్పర్చుకోలేదు
నిర్గ 15:2 నా శక్తి, నా బలం ~యే
నిర్గ 20:7 ~ పేరు వ్యర్థంగా ఉపయోగించకూడదు
ద్వితీ 6:5 ~ను నీ నిండు హృదయంతో ప్రేమించాలి
ద్వితీ 7:9 ~ సత్యదేవుడని, నమ్మకమైన దేవుడని
కీర్త 83:18 ~ అనే పేరున్న నువ్వు మాత్రమే మహోన్నతుడివి
యెష 12:2 ~ యెహోవాయే నా శక్తి
యెష 42:8 నేను ~ను. ఇదే నా పేరు
హోషే 12:5 సైన్యాలకు దేవుడైన ~, ~ ఆయన జ్ఞాపకార్థ పేరు
మలా 3:6 నేను ~ను. నేను మార్పులేనివాణ్ణి
మార్కు 12:29 మన దేవుడైన ~ ఒకేఒక్క ~

**యెహోవాకు భయపడడం,** సామె 8:13 ~ అంటే చెడును అసహ్యించుకోవడమే

**యెహోవా గురించిన భయం,** కీర్త 19:9 ~ పవిత్రమైనది
కీర్త 111:10 ~ తెలివికి ఆరంభం

**యెహోవాను స్తుతించండి,** కీర్త 146:1 ~! నా ప్రాణమా
ప్రక 19:1 చాలామంది ఇలా అన్నారు: ~!

**యెహోవాను స్తుతించాలి,** కీర్త 150:6 ప్రతీ ప్రాణి ~

**యెహోవా మహారోజు,** జెఫ 1:14 ~ దగ్గరపడింది! అది సమీపంగా ఉంది

**యెహోవా రోజు,** యోవే 2:1 ~ వస్తోంది! అది దగ్గర్లో ఉంది!
ఆమో 5:18 ~న ఏమి జరుగుతుంది?
1థె 5:2 ~ దొంగ వచ్చినట్టు వస్తుంది
2థె 2:2 ~ వచ్చేసిందని
2పే 3:12 ~ను మనసులో ఉంచుకుని జీవించాలి

**యెహోషాపాతు,** 2ది 20:3 ~ భయపడి

**యెహోషువ,** నిర్గ 33:11 నూను కుమారుడూ, పరిచారకుడైన ~

**యేసు,** మత్త 1:21 నువ్వు ఆయనకు ~ అని పేరుపెట్టాలి

**యేసుక్రీస్తు,** యోహా 17:3 నువ్వు పంపించిన ~నూ

**యొర్దాను,** యెహో 3:13 ~ నది నీళ్లు ఆగిపోతాయి
2రా 5:10 ~ నదిలో ఏడుసార్లు స్నానం చేయి

**యోధుని,** యిర్మీ 20:11 ~లా యెహోవా నాతో ఉన్నాడు

**యోనా,** యోనా 2:1 ~ చేప కడుపులో నుండి ప్రార్థించాడు

**యోనాతాను,** 1స 18:3 ~ దావీదు ఒప్పందం చేసుకున్నారు
1స 23:16 ~ వెళ్లి, దావీదు నమ్మకం పెంచుకునేలా

**యోబు,** యోబు 1:9 ~ ఊరికే దేవునిపట్ల భయభక్తులు కలిగివున్నాడా?
యాకో 5:11 ~ సహనం గురించి విన్నారు

**యోషీయా,** 2రా 22:1 ~ 31 సంవత్సరాలు పరిపాలించాడు

**యోసేపు,** ఆది 39:23 యెహోవా ~కు తోడుగా ఉన్నాడు
లూకా 4:22 ఈయన ~ కుమారుడే కదా? అనుకున్నారు

**యోహాను 1.,** మత్త 21:25 బాప్తిస్మమిచ్చే అధికారం ~కు ఎవరు ఇచ్చారు?
మార్కు 1:9 యేసు యొర్దానులో ~ దగ్గర బాప్తిస్మం తీసుకున్నాడు

**యోహాను 2.,** యోహా 1:42 నువ్వు ~ కుమారుడివైన సీమోనువు

**యోహాను 3.,** మత్త 4:21 జెబెదయి కుమారుడు యాకోబు, అతని సహోదరుడు ~

**యౌవనప్రాయం,** 1కొ 7:36 ~ దాటిపోయుంటే

**యౌవనాన్ని,** 1తి 4:12 నీ ~ బట్టి చిన్నచూపు చూడకుండా

**యౌవనుల,** సామె 20:29 ~ బలమే వాళ్లకు అలంకారం

**యౌవనులు,** కీర్త 110:3 ~ మంచు బిందువుల్లా

## ర

**రంగస్థల,** 1కొ 4:9 ~ నటుల్లా ఉన్నాం

**రండి,** యెష 55:1 దాహంగా ఉన్నవాళ్లారా, మీరంతా నీళ్ల దగ్గరికి ~!
ప్రక 22:17 వింటున్నవాళ్లు ఎవరైనా సరే ~ అని చెప్పాలి

**రక్తం,** ఆది 9:4 మాంసాన్ని దాని ~తో తినకూడదు
లేవీ 17:11 ఒక జీవి ప్రాణం దాని ~లో ఉంటుంది
కీర్త 72:14 వాళ్ల ~ ఆయన దృష్టికి విలువైనది
మత్త 27:25 అతని ~ మా మీదికి, మా పిల్లల మీదికి రానివ్వు
అపో 20:26 ఎవరి ~ విషయంలోనూ నేను దోషిని కాను
అపో 20:28 తన సొంత కుమారుడి ~తో కొన్నాడు
ఎఫె 1:7 ~ ద్వారా విడుదల దొరికింది
1పే 1:19 క్రీస్తు అమూల్యమైన ~తో
1యో 1:7 యేసు ~ పాపం నుండి పవిత్రుల్ని చేస్తుంది
ప్రక 18:24 పవిత్రుల ~ ఈ నగరంలో కనిపించింది

**రక్తమాంసాలు,** 1కొ 15:50 ~ రాజ్యంలోకి ప్రవేశించలేవు

**రక్తస్రావంతో,** మత్త 9:20 12 ఏళ్లుగా ~ బాధపడుతున్న

**రక్తానికి,** యెహె 3:18 అతని ~ నిన్ను బాధ్యునిగా ఎంచుతాను
అపో 15:29 ~ ఎప్పుడూ దూరంగా ఉండండి

**రక్తాన్ని,** లేవీ 17:13 ~ పారబోసి, మట్టితో కప్పేయాలి
మత్త 26:28 ఇది నా ఒప్పంద ~ సూచిస్తోంది

**రక్తాన్నీ,** లేవీ 7:26 మీరు దేని ~ తినకూడదు

**రక్షకుడు,** 2స 22:3 నా సురక్షితమైన ఆశ్రయం, నా ~

**రక్షకునిగా,** అపో 5:31 ముఖ్య ప్రతినిధిగా, ~ నియమించాడు

**రక్షణ,** 2ది 20:17 స్థిరంగా నిలబడి, ~ చూడండి
ప్రస 7:12 డబ్బులాగే తెలివి కూడా ~
అపో 4:12 ఇంకెవ్వరి ద్వారా ~ రాదు

రోమా 13:11 ఇప్పుడు ~ మరింత దగ్గరగా ఉంది
ఫిలి 2:12 భయంతో, వణుకుతో మీ సొంత ~ కోసం
ప్రక 7:10 దేవుని నుండి మా ~ వస్తుంది
**రక్షించడానికి,** లూకా 19:10 వెతకడానికి, ~ మానవ కుమారుడు వచ్చాడు
**రక్షించలేనంత,** యెష 59:1 యెహోవా చెయ్యి ~ చిన్నగా లేదు
**రక్షించుకుంటావు,** 1తి 4:16 నిన్ను నువ్వు ~, వినేవాళ్లను కూడా రక్షిస్తావు
**రక్షించేవాడివి,** కీర్త 3:8 యెహోవా, ~ నువ్వే
**రథాలు,** న్యా 4:13 ఇనుప కత్తులుగల 900 ~
2రా 6:17 ఎలీషా చుట్టూరా అగ్ని ~
**రహస్యం,** సామె 25:9 ~గా నీతో చెప్పినవాటిని బయటపెట్టకు
లూకా 8:17 ~గా ఉన్న ప్రతీది వెలుగులోకి వస్తుంది
ఫిలి 4:12 తృప్తిగా జీవించడమనే ~ నేర్చుకున్నాను
యూదా 4 కొందరు ~గా మీలో చొరబడ్డారు
**రహస్యాన్ని,** ఆమో 3:7 ప్రవక్తలకు తన ~ తెలియజేయకుండా
**రహస్యాలు,** సామె 11:13 నమ్మదగినవాడు ~ దాచిపెడతాడు
సామె 20:19 లేనిపోనివి కల్పించి చెప్పేవాడు ~ బయటపెడుతుంటాడు
**రాజదండం,** ఆది 49:10 యూదా నుండి ~ తొలగిపోదు
**రాజా,** మత్త 27:29 యూదుల ~, నమస్కారం!
**రాజు,** న్యా 21:25 ఆ రోజుల్లో ఇశ్రాయేలీయులకు ~ లేడు
1స 23:17 నువ్వు ~వు అవుతావు, నేను తర్వాతి స్థానంలో
కీర్త 2:6 సీయోను మీద నా ~ను ఆసీనుణ్ణి చేశాను
సామె 21:1 ~ హృదయం నీటి కాలువ లాంటిది
యెష 32:1 ~ నీతి కోసం రాజ్యపాలన చేస్తాడు
జెక 14:9 యెహోవా భూమంతటికీ ~గా ఉంటాడు
మత్త 21:5 నీ ~ గాడిద మీద కూర్చొని వస్తున్నాడు
యోహా 19:15 కైసరు ఒక్కడే మా ~
1కొ 15:25 ఉంచేంతవరకు క్రీస్తు ~గా పరిపాలించాలి
**రాజుల,** సామె 22:29 నైపుణ్యంగల వ్యక్తి ~ ముందు నిలబడతాడు
లూకా 21:12 ~ ముందుకు, అధిపతుల ముందుకు తీసుకెళ్తారు
**రాజులు,** అపొ 4:26 భూ~ వ్యతిరేకంగా నిలబడ్డారు
ప్రక 5:10 ~గా ఈ భూమిని పరిపాలిస్తారు
ప్రక 18:3 ~ ఆమెతో లైంగిక పాపం చేశారు
**రాజ్య,** మత్త 24:14 ~ సువార్త ప్రకటించబడుతుంది
**రాజ్యం,** నిర్గ 19:6 యాజకులతో రూపొందిన ~గా తయారౌతారు
దాని 7:14 పరిపాలన, ఘనత, ఒక ~ ఆయనకు ఇవ్వబడ్డాయి
మత్త 6:10 నీ ~ రావాలి. నీ ఇష్టం
లూకా 22:29 ~ గురించి మీతో ఒప్పందం చేస్తున్నాను
యోహా 18:36 నా ~ ఈ లోకానికి సంబంధించినది కాదు
కొలొ 1:13 మనల్ని తన కుమారుని ~లోకి తెచ్చాడు
ప్రక 1:6 తన దేవునికి మనల్ని ~గా చేసి
ప్రక 11:15 ఈ లోక ~ మన దేవునిది, ఆయన క్రీస్తుది అయింది
**రాజ్యాధికారం,** యెష 9:7 ~ పెరుగుతూ పోతుంది
**రాజ్యాధిపతి,** దాని 10:13 పారసీక ~ వ్యతిరేకిస్తూ ఉన్నాడు
**రాజ్యానికి,** మత్త 6:33 ~ మొదటిస్థానం ఇస్తూ ఉండండి
మత్త 21:43 ~ తగిన ఫలాలు ఫలించే జనానికి ఇస్తాడు
మత్త 25:34 రండి. మీకోసం సిద్ధం చేసిన ~ వారసులవ్వండి
గల 5:21 ఇలాంటివి చేస్తూ ఉండేవాళ్లు ~ వారసులవ్వరు
**రాజ్యాన్ని,** దాని 2:44 పరలోకంలో ఉన్న దేవుడు ఒక ~ స్థాపిస్తాడు
దాని 7:18 పవిత్రులు ~ పొందుతారు
లూకా 12:32 మీకు ~ ఇవ్వడం తండ్రికి ఇష్టం
అపొ 1:6 ఇప్పుడు ఇశ్రాయేలుకు ~ మళ్లీ ఇస్తావా?
1కొ 15:24 తన దేవునికి ~ అప్పగిస్తాడు
**రాజ్యాలన్నిటినీ,** మత్త 4:8 అపవాది ~ ఆయనకు చూపించి
**రాణి,** 1రా 10:1 షేబ ~ సొలొమోను దగ్గరికి వచ్చింది
**రాత్రి,** కీర్త 19:2 ప్రతీ ~ జ్ఞానాన్ని వెల్లడి చేస్తున్నాయి
రోమా 13:12 ~ చాలావరకు గడిచిపోయింది; పగలు
**రాయబడినవన్నీ,** రోమా 15:4 పూర్వం ~ మనకు బోధించడానికే
**రాయబారులు,** 2కొ 5:20 క్రీస్తుకు బదులు ~గా
**రాయి,** దాని 2:34 చేతి సహాయం లేకుండా తీయబడిన ~
మత్త 21:42 కట్టేవాళ్లు వద్దనుకున్న ~
**రాళ్లు,** లూకా 19:40 నిశ్శబ్దంగా ఉంటే ఈ ~ కేకలు వేస్తాయి
**రాసివున్న,** 1కొ 4:6 లేఖనాల్లో ~ వాటిని మీరకండి
**రాహేలు,** ఆది 29:18 ~ కోసం ఏడేళ్లు పనిచేస్తాను
యిర్మీ 31:15 ~ కుమారుల కోసం ఏడుస్తోంది
**రిబ్కా,** ఆది 26:7 ~ అందంగా ఉండేది
**రుచికరమైన,** దాని 1:5 రాజు ~ ఆహారపదార్థాల్లో నుండి ప్రతీరోజు ఒక భాగం
**రుచిచూసి,** కీర్త 34:8 యెహోవా మంచివాడని ~ తెలుసుకోండి
హెబ్రీ 6:4 పరలోక సంబంధమైన ఉచిత బహుమతిని ~
1పే 2:3 ప్రభువు దయగలవాడని ~ తెలుసుకున్నారు
**రుజువు,** అపొ 17:3 లేఖనాల ద్వారా ~ చేస్తూ
**రుజువులతో,** అపొ 9:22 యేసే క్రీస్తని ~ నిరూపిస్తూ
**రుణపడి,** రోమా 13:8 ప్రేమించుకునే విషయంలో తప్ప ~ ఉండకండి
**రుణపడివున్నాను,** రోమా 1:14 తెలివిగలవాళ్లకు, తెలివిలేని వాళ్లకు ~
**రుతుస్రావ,** లేవీ 18:19 ~ అశుద్ధత సమయంలో లైంగిక సంబంధం
**రుతుస్రావం,** లేవీ 15:19 ~ వల్ల ఏడురోజులు అపవిత్రులు
**రూపం మారిపోయింది,** మత్త 17:2 వాళ్లముందు యేసు ~
**రూపాన్ని,** 1స 16:7 అతని ~ పట్టించుకోకు
**రెండో మరణం,** ప్రక 2:11 ~ వల్ల ఏ హానీ జరగదు
ప్రక 20:6 వీళ్ల మీద ~కు అధికారం లేదు
ప్రక 20:14 అగ్ని సరస్సు ~ను సూచిస్తుంది

**రెక్కల,** రూతు 2:12 నువ్వు ఎవరి ~ కిందైతే
**రెప్పపాటున,** 1కొ 15:52 ~ మార్పు చెందుతాం
**రేకాబీయుల,** యిర్మీ 35:5 ద్రాక్షారసం ~ ముందు పెట్టి
**రేపటి,** సామె 27:1 ~ గురించి గొప్పలు చెప్పుకోకు
**రేపు,** 1కొ 15:32 ~ చచ్చిపోతాం, రండి తిందాం, తాగుదాం
**రొట్టె,** మత్త 4:4 మనిషి ~ వల్ల మాత్రమే జీవించడు
మత్త 26:26 యేసు ఒక ~ తీసుకొని, విరిచి
1కొ 10:17 ~ ఒక్కటే; మనమంతా ఆ ఒక్క ~నే తింటున్నాం
**రొమ్ముల,** సామె 5:19 ఆమె ~వల్ల నువ్వు తృప్తి పొందాలి
**రోగాల్ని,** యెష 53:4 ఆయన మన ~ మోశాడు
**రోజు,** కీర్త 84:10 నీ ప్రాంగణాల్లో ఒక్క ~ గడపడం మేలు
యెహె 4:6 సంవత్సరానికి ఒక ~ చొప్పున, సంవత్సరానికి ఒక ~ చొప్పున
మత్త 24:36 ఆ ~ గురించి, గంట గురించి ఎవ్వరికీ తెలీదు
2పే 3:8 ఒక్క ~ వెయ్యి సంవత్సరాలతో సమానం
**రోజువారీ,** దాని 11:31 ~ బలుల్ని నిలిపేస్తారు
దాని 12:11 ~ బలులు నిలిపేయబడినప్పటి నుండి
**రోషం,** 2రా 10:16 యెహోవా విషయంలో నాకెంత ~ ఉందో
సామె 6:34 ~ వల్ల భర్తకు విపరీతమైన కోపం వస్తుంది

## ల

**లంగరు,** హెబ్రీ 6:19 నిరీక్షణ మన ప్రాణాలకు ~లా
**లంచం,** ప్రస 7:7 ~ హృదయాన్ని పాడుచేస్తుంది
**లక్షల్లో-కోట్లల్లో,** ప్రక 5:11 ఆ దేవదూతల సంఖ్య ~ ఉంది
**లాజరు,** లూకా 16:20 ~ అనే అడుక్కునేవాడు
యోహా 11:11 మన స్నేహితుడు ~ నిద్రపోతున్నాడు
**లాజరూ,** యోహా 11:43 ~, బయటికి రా!
**లాభం,** సామె 15:27 అక్రమ ~ వల్ల సమస్యలు
**లిల్లీ పూలు,** లూకా 12:27 ~ ఎలా ఎదుగుతాయో గమనించండి
**లూకా,** కొలొ 4:14 ప్రియమైన వైద్యుడు ~
**లూదియ,** అపొ 16:14 ఊదారంగు వస్త్రాలు అమ్ముకునే ~
**లెక్క అప్పజెప్పాలి,** రోమా 14:12 ప్రతీ ఒక్కరు దేవునికి ~
**లెక్క చేయట్లేదు,** 1థె 4:8 మనిషిని కాదుగానీ దేవుణ్ణే ~
**లెక్క పెట్టడం,** కీర్త 90:12 మా రోజులు ~ నేర్పించు
**లెక్కలు,** లూకా 14:28 ముందుగా కూర్చొని ~ వేసుకోడా?
**లెక్కలేనితనం,** గల 5:19 లైంగిక పాపం, ~
2పే 2:7 ~ చూసి లోతు చాలా బాధపడ్డాడు
**లెక్కించబడ్డాడు,** లూకా 22:37 ఆయన అపరాధుల్లో ఒకడిగా ~
**లేఖనాల,** లూకా 24:32 ~ అర్థాన్ని చెప్తున్నప్పుడు హృదయాలు మండుతున్నట్టు
**లేఖనాలు,** మత్త 22:29 మీకు ~ తెలియవు, దేవుని శక్తి తెలీదు
అపొ 17:2 ~ అర్థంచేసుకునేలా సహాయం చేయడానికి
అపొ 17:11 ప్రతీరోజు ~ జాగ్రత్తగా పరిశోధిస్తూ
రోమా 15:4 ~ ఇచ్చే ఊరట వల్ల మనం నిరీక్షణ
2తి 3:16 ~ అన్నిటినీ దేవుడు ప్రేరేపించాడు
**లేపడానికి,** యోహా 11:11 అతన్ని ~ వెళ్తున్నాను
**లేవి,** మలా 3:3 ~ కుమారుల్ని శుద్ధీకరిస్తాడు
**లేవీయులంతా,** నిర్గ 32:26 ~ అతని చుట్టూ చేరారు
**లేవీయులు,** సం 3:12 ~ నావాళ్లు అవుతారు
2ది 35:3 ఇశ్రాయేలీయులకు ఉపదేశకులుగా ఉన్న ~
**లైంగిక పాపం,** 1కొ 6:9 ~ చేసేవాళ్లు దేవుని రాజ్యానికి వారసులు అవ్వరు
1కొ 10:8 ~ చేయకుండా ఉందాం
గల 5:19 ~, అపవిత్రత, లెక్కలేనితనం
ఎఫె 5:3 ~, అనేవాటి ప్రస్తావన కూడా రానివ్వకండి
**లైంగిక పాపానికి,** అపొ 15:20 ~, రక్తానికి దూరంగా ఉండమని
1కొ 6:18 ~ దూరంగా పారిపోండి!
1థె 4:3 ~ దూరంగా ఉండాలి అనేదే దేవుని ఇష్టం
**లైంగిక పాపాలు,** మత్త 15:19 ~ హృదయంలో నుండే వస్తాయి
**లైంగిక పాపులతో,** 1కొ 5:9 ~ సహవాసం మానేయమని
**లొంగిపోవట్లేదనే,** ఫిలి 1:28 వ్యతిరేకుల బెదిరింపులకు ~
**లోక,** యోహా 17:16 వీళ్లు ~సంబంధులు కారు
**లోకం,** లూకా 9:25 ~ అంతా సంపాదించుకొని ప్రాణాన్ని పోగొట్టుకుంటే
యోహా 15:19 ~కు చెందినవాళ్లు కాదు కాబట్టే ~ మిమ్మల్ని ద్వేషిస్తుంది
1తి 6:4 వాదించడం, చర్చించడమే ~
1యో 2:15 ~ను గానీ, ~లో ఉన్నవాటిని గానీ ప్రేమించకండి
1యో 2:17 ~ నాశనమౌతుంది, అయితే దేవుని ఇష్టాన్ని చేసే వ్యక్తి
**లోక ప్రజల్లాగే,** 1కొ 3:3 ఇప్పటికీ మీరు ~ ఆలోచిస్తున్నారు
**లోతు,** లూకా 17:32 ~ భార్యను గుర్తుచేసుకోండి
ఎఫె 3:18 ~ పూర్తిగా గ్రహించగలుగుతారు
2పే 2:7 ఆయన నీతిమంతుడైన ~ను రక్షించాడు
**లోతైన,** 1కొ 2:10 పవిత్రశక్తి ~ విషయాల్ని పరిశోధిస్తుంది
**లోతైనవి,** రోమా 11:33 దేవుని తెలివి, జ్ఞానం ఎంత ~!
**లోపమూ,** లేవీ 22:21 జంతువులో ఏ ~ ఉండకూడదు
**లోబడడం,** 1స 15:22 బలి అర్పించడం కన్నా ~ మంచిది
**లోబడాలనే,** కీర్త 51:12 ~ కోరికను నాలో రేపు
**లోబడాల్సిన,** అపొ 5:29 ~ పరిపాలకుడు దేవుడే, మనుషులు కాదు
**లోబడి,** నిర్గ 24:7 చేయడం మాకు ఇష్టమే, ~ ఉంటాం
లూకా 2:51 అన్నివేళలా వాళ్లకు ~వున్నాడు
రోమా 13:1 పై అధికారాలకు ~వుండాలి
హెబ్రీ 13:17 నాయకత్వం వహిస్తున్నవాళ్లకు ~వుండండి
1పే 2:13 అధికారిగా ఉన్నందుకు రాజుకు ~వుండండి
**లోబడే,** 1రా 3:9 నీ సేవకునికి ~ హృదయం దయచేయి
**లోబడ్డారు,** రోమా 6:17 మనస్ఫూర్తిగా ~

## వ

**వంకర,** ప్రస 1:15 ~గా ఉన్నదాన్ని సరిచేయలేం
**వంతు,** విలా 3:24 యెహోవాయే నా ~
దాని 12:13 చివర్లో నీ ~ కోసం నిలబడతావు
**వట్టి చేతులతో,** ద్వితీ 16:16 ఎవ్వరూ ~ కనిపించకూడదు
**వడ్రంగే,** మార్కు 6:3 ఇతను ~ కదా, మరియ కుమారుడే కదా?

**వణుకు,** ఫిలి 2:12 భయంతో, ~తో సొంత రక్షణ కోసం కృషి
**వత్తి,** యెష 42:3 ఆరిపోబోతున్న ~ని ఆర్పడు
**వదిలేయడు,** ద్వితీ 31:8 నిన్ను విడిచిపెట్టడు, ~
**వదిలేయను,** హెబ్రీ 13:5 నిన్ను ఎప్పుడూ విడిచిపెట్టను, ఎన్నడూ ~
**వదులుకున్న,** మత్త 19:29 ఇళ్లను గానీ, భూముల్ని గానీ ~ ప్రతీ ఒక్కరు
**వదులుకొని,** ఫిలి 2:7 ఆయన అన్నీ ~ దాసునిలా మారి
**వధించడానికి,** యెష 53:7 ~ గొర్రెను తీసుకొచ్చినట్టు
**వధించబోయే,** కీర్త 44:22 ~ గొర్రెల్లా ఎంచబడ్డాం
**వనరులు,** యెష 60:5 దేశాల ~ వస్తాయి
**వనరుల్ని,** యెష 61:6 మీరు దేశాల ~ అనుభవిస్తారు
**వరాలు,** రోమా 12:6 మనకు వేర్వేరు ~ ఉన్నాయి
**వరాల్ని,** ఎఫె 4:8 బందీల్ని తీసుకెళ్లి, మనుషుల్లో ~ ఇచ్చాడు
**వరుస,** 1కొ 15:23 తమతమ ~లో. క్రీస్తు
**వర్తకులు,** ప్రక 18:3 ~ ధనవంతులయ్యారు
**వర్షం,** ఆది 7:12 40 పగళ్లు కుండపోతగా ~ కురిసింది
యెష 55:10 ~, మంచు భూమిని తడిపి
మత్త 5:45 నీతిమంతుల మీద, అనీతిమంతుల మీద ~
**వలలు,** లూకా 5:4 మీ ~ వేయండి
**వస్త్రాలు,** ఆది 3:21 దేవుడు పొడవాటి ~ చేశాడు
**వాంఛ,** రోమా 1:26 నీచమైన లైంగిక ~కు
కొలొ 3:5 అదుపులేని లైంగిక ~
1థె 4:5 అత్యాశతో కూడిన లైంగిక ~
**వాక్యం,** లూకా 8:12 అపవాది వాళ్ల హృదయాల్లో నుండి ~ ఎత్తుకెళ్లిపోతాడు
యోహా 1:1 మొదట్లో ~ ఉన్నాడు
యోహా 17:17 నీ ~ సత్యం
అపొ 18:5 పౌలు సమయాన్నంతా ~ ప్రకటించడంలోనే గడిపాడు
ఫిలి 2:16 జీవ ~ గట్టిగా పట్టుకొని ఉండండి
2తి 2:15 సత్య~ సరిగ్గా ఉపయోగించేవాడిగా
**వాగ్దానం,** 1రా 8:56 ~ అంతటిలో ఒక్కమాట తప్పిపోలేదు
కీర్త 15:4 నష్టం కలిగినా ~ నిలబెట్టుకుంటాడు
హెబ్రీ 10:23 ~ చేసిన వ్యక్తి నమ్మకమైనవాడు
**వాగ్దానాలు,** 2కొ 1:20 దేవుని ~ యేసుక్రీస్తు ద్వారా అవును అన్నట్టుగా
**వాత్సల్యం,** కొలొ 3:12 ~తో కూడిన కనికరం
యాకో 5:11 యెహోవా ఎంతో ~ గలవాడని
**వాదించడానికి,** ఫిలి 1:7 మంచివార్త తరఫున ~, చట్టబద్ధమైన హక్కు సంపాదించడానికి
**వాన,** ద్వితీ 11:14 తొలకరి ~, కడవరి ~ ఇస్తాను
ద్వితీ 32:2 నా ఉపదేశం ~లా కురుస్తుంది
**వారం,** 1కొ 16:2 ప్రతీ ~ మొదటి రోజున, మీ సంపాదన కొంత పక్కకు పెట్టండి
**వారసులం,** రోమా 8:17 ఆయన ~ క్రీస్తుకైతే తోటి ~
**వారసులు,** మత్త 5:5 సౌమ్యులు భూమికి ~ అవుతారు
మత్త 25:34 మీకోసం సిద్ధం చేయబడిన రాజ్యానికి ~ అవ్వండి
గల 3:29 అబ్రాహాము సంతానం, వాగ్దానం విషయంలో ~
**వారాలు,** దాని 9:24 70 ~ నిర్ణయించాడు
**వార్త,** నిర్గ 23:1 నిజంకాని ~ను ప్రచారం చేయకూడదు
కీర్త 112:7 అతను చెడ్డ ~కు భయపడడు
**వాస్తవమైన,** 1తి 6:19 ~ జీవితం మీద గట్టి పట్టు
**వింటారు,** రోమా 10:14 ఎవరైనా ప్రకటించకపోతే వాళ్లెలా ~
**విందు,** యెష 25:6 వంటకాలతో, ద్రాక్షారసంతో ~
**విందులు,** రోమా 13:13 విచ్చలవిడి ~, తాగుబోతుతనం
గల 5:21 తాగుబోతుతనం, విచ్చలవిడి ~
**వికసిస్తుంది,** యెష 35:1 ఎడారి మైదానం కుంకుమ పువ్వులా ~
**విగ్రహపూజకు,** 1కొ 10:14 ~ దూరంగా పారిపోండి
**విగ్రహాన్ని,** నిర్గ 20:4 నువ్వు ~ చేసుకోకూడదు
**విగ్రహాల,** 1యో 5:21 ~ నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోండి
**విగ్రహాలు,** కీర్త 115:4 వాళ్ల ~ వెండిబంగారాలతో చేసినవి
**విగ్రహాల్ని పూజించేవాళ్లు,** 1కొ 6:9 ~ దేవుని రాజ్యానికి వారసులు అవ్వరు
**విచారంగా,** ప్రస 7:3 ముఖం ~ ఉంటే హృదయం మెరుగౌతుంది
**విజయం,** యెహో 1:8 అప్పుడే ~ సాధిస్తావు
1రా 2:3 ఏ పని చేసినా ~
2ది 20:20 ప్రవక్తల మీద విశ్వాసముంచండి, ~ సాధిస్తారు
రోమా 8:37 క్రీస్తు ద్వారా వాటన్నిట్లో పూర్తి ~ సాధిస్తున్నాం
రోమా 12:21 మంచి చేసి చెడు మీద ~ సాధిస్తూ ఉండు
**విజయాన్ని,** ప్రక 6:2 జయిస్తూ తన ~ పూర్తిచేయడానికి
**విజయోత్సాహపు,** 2కొ 2:14 ~ ఊరేగింపులో నడిపిస్తున్నాడు
**విడాకుల పత్రం,** ద్వితీ 24:1 ~ రాసి
మత్త 19:7 ~ ఇవ్వమని మోషే ఎందుకు చెప్పాడు?
**విడాకులు,** మలా 2:16 ~ నాకు అసహ్యం
మత్త 19:9 అనే కారణాన్ని బట్టి కాకుండా ~ ఇచ్చి
మార్కు 10:11 భార్యకు ~ ఇచ్చి ఇంకో స్త్రీని పెళ్లి చేసుకునే
**విడిచిపెట్టడు,** 1స 12:22 యెహోవా తన ప్రజల్ని ~
కీర్త 37:28 యెహోవా తన విశ్వసనీయుల్ని ~
**విడిచిపెట్టలేదు,** యోహా 8:29 ఆయన నన్ను ఒంటరిగా ~
**విడిచిపెట్టినా,** కీర్త 27:10 నా తల్లిదండ్రులే ~
**విడిచిపెట్టే,** యెష 1:28 యెహోవాను ~ వాళ్లు అంతమౌతారు
**విడిచిపెట్టేలా,** అపొ 26:11 విశ్వాసం ~ బలవంతం చేయడానికి ప్రయత్నించాను
**విడిపించలేడు,** కీర్త 49:7 ఏ వ్యక్తీ ఇంకో వ్యక్తిని ~
**విడిపిస్తాను,** హోషే 13:14 సమాధి నుండి వాళ్లను ~
**విడిపోకూడదు,** 1కొ 7:10 భార్య తన భర్త నుండి ~
**విడిపోవాలనుకుంటే,** 1కొ 7:15 అవిశ్వాసియైన వ్యక్తి ~
**విడుదల,** ఎస్తే 4:14 ~ మరోవైపు నుండి వస్తుంది
లూకా 21:28 మీ ~ దగ్గరపడుతోంది
రోమా 6:7 చనిపోయిన వ్యక్తి పాపం నుండి ~ పొందాడు
రోమా 6:18 పాపం నుండి ~ చేయబడ్డారు
2థె 1:7 శ్రమలు అనుభవిస్తున్న మీరు ~ పొందుతారు

**విత్తనం,** లూకా 8:11 ~ దేవుని వాక్యం
**విత్తు,** ప్రస 11:6 ఉదయం విత్తనాలు ~
**విత్తుతాడో,** గల 6:7 మనిషి ఏమి ~ అదే పంట కోస్తాడు
**విధంగా,** అపొ 1:11 ఏ ~ మీరు చూశారో అదే ~ వస్తాడు
**విధవరాలు,** మార్కు 12:43 అందరికన్నా ఈ పేద ~ ఎక్కువ వేసింది
లూకా 18:3 ~ న్యాయమూర్తి దగ్గరికి వెళ్లి అడుగుతూ
**విధవరాళ్లను,** కీర్త 146:9 తండ్రిలేని పిల్లల్ని, ~ చూసుకుంటున్నాడు
యాకో 1:27 అనాథల్ని, ~ ఆదుకోవడం
**విధేయత,** రోమా 5:19 ఒక్క మనిషి ~ ద్వారా
రోమా 16:26 విశ్వాసంతో ~ చూపించేలా
ఎఫె 6:5 దాసులారా, యజమానులకు ~ చూపించండి
ఫిలి 2:8 చనిపోయేంత ~ చూపించాడు
హెబ్రీ 5:8 బాధల వల్ల ~ నేర్చుకున్నాడు
హెబ్రీ 13:17 నాయకత్వం వహిస్తున్నవాళ్లకు ~
**విధేయత చూపించని,** యోహా 3:36 కుమారుడికి ~ వ్యక్తి శాశ్వత జీవితం పొందడు
**వినండి,** మత్త 17:5 ఈయన నా ప్రియ కుమారుడు. ఈయన మాట ~
**వినడం,** అపొ 4:19 దేవుని మాట కాకుండా మీ మాట ~
**వినడానికి,** యాకో 1:19 ~ త్వరపడాలి, మాట్లాడడానికి తొందరపడకూడదు
**వినయం,** ద్వితీ 8:2 నీకు ~ నేర్పించడానికీ, పరీక్షించడానికీ
సామె 15:33 ఘనతకు ముందు ~ ఉంటుంది
**వినయస్థుడు,** జెక 9:9 ~, గాడిద మీద వస్తున్నాడు
**వినయస్థులకు,** యాకో 4:6 ~ అపారదయను అనుగ్రహిస్తాడు
**విని,** సామె 1:5 తెలివిగలవాళ్లు ~
**వినే,** లూకా 10:16 మీ మాట ~వాళ్లు నా మాట వింటారు
**వినేలా,** ద్వితీ 4:10 నా మాటలు ~ వాళ్లను సమావేశపర్చు
**విన్నపాలు,** కీర్త 20:5 యెహోవా నీ ~ అనుగ్రహించాలి
**విన్నా,** యెహె 2:7 వాళ్లు ~, వినకపోయినా చెప్పాలి
**విపరీతమైన,** కొలొ 3:19 వాళ్ల మీద ~ కోపం చూపించకండి
**విప్పితే,** మత్త 18:18 మీరు భూమ్మీద వేటినైనా ~
**విభజనలు,** రోమా 16:17 ~ సృష్టించేవాళ్లను ఓ కంట కనిపెట్టండి
1కొ 1:10 మీ మధ్య ~ ఉండకూడదు
2పే 2:1 వీళ్లు రహస్యంగా ~ సృష్టిస్తారు
**విమోచన క్రయధనం,** కీర్త 49:7 ఏ వ్యక్తీ దేవునికి ~ చెల్లించలేడు
మత్త 20:28 ~గా తన ప్రాణాన్ని అర్పించడానికి
రోమా 8:23 ~ ఆధారంగా మన శరీరాల నుండి విడుదల
**విరాళాలు,** 2ది 31:10 ~ తీసుకురావడం మొదలు పెట్టినప్పటి
**విరిగిన,** కీర్త 34:18 ~ హృదయంగలవాళ్లకు యెహోవా దగ్గరగా ఉంటాడు
కీర్త 51:17 ~ మనస్సే దేవునికి ఇష్టమైన బలి
కీర్త 147:3 ~ హృదయంగల వాళ్లను బాగుచేస్తాడు
యెష 66:2 ~ మనసు కలిగిన వినయస్థుల్ని చూస్తాను
**విరోధం,** మత్త 10:35 ~ పెట్టడానికే వచ్చాను
**విలువైన,** సామె 3:9 ~ వాటితో యెహోవాను ఘనపర్చు
హగ్గ 2:7 అన్నిదేశాల ~ వస్తువులు వస్తాయి
**విలువైనవాళ్లు,** మత్త 6:26 మీరు వాటికన్నా ~ కారా
ఫిలి 2:29 అలాంటి సహోదరుల్ని ~గా చూడండి
**వివరించాడు,** యోహా 1:18 కుమారుడే ఆయన గురించి ~
**వివరిస్తూ,** నెహె 8:8 ధర్మశాస్త్రాన్ని ~, అర్థాన్ని చెప్పారు
అపొ 17:3 ~, లేఖనాల ద్వారా రుజువు చేస్తూ ఉన్నాడు
**వివాహాన్ని,** హెబ్రీ 13:4 ~ అందరూ గౌరవప్రదమైనదిగా చూడాలి
**వివేకం గలవాడు,** సామె 12:23 ~ తెలిసింది బయటికి చెప్పడు
సామె 14:15 ~ ఆచితూచి అడుగులు వేస్తాడు
సామె 22:3 ~ అపాయాన్ని చూసి దాక్కుంటాడు
**వివేచన,** మత్త 24:15 చదివే వ్యక్తి ~ ఉపయోగించాలి
**విశ్రాంతి,** దాని 12:13 ~ తీసుకుంటావు, చివర్లో నిలబడతావు
**విశ్రాంతి రోజు,** నిర్గ 20:8 ~ను మర్చిపోకు
మత్త 12:8 మానవ కుమారుడు ~కు ప్రభువు
మార్కు 2:27 మనిషి కోసమే ~ను ఏర్పాటు చేశాడు కానీ
లూకా 14:5 మీ కుమారుడు గానీ, మీ ఎద్దు గానీ ~న బావిలో పడితే
కొలొ 2:16 ~ను ఆచరించాలో వద్దో చెప్పే అవకాశం ఇవ్వకండి
హెబ్రీ 4:9 ~లో అడుగుపెట్టే అవకాశం దేవుని ప్రజలకు
**విశ్వసనీయంగా,** 2స 22:26 ~ ఉండేవాళ్లతో ~ ఉంటావు
**విశ్వసనీయతను,** మీకా 6:8 న్యాయంగా నడుచుకోవడం, ~ ప్రేమించడం
**విశ్వసనీయ ప్రేమ,** నిర్గ 34:6 యెహోవా అపారమైన ~ను
కీర్త 13:5 నీ ~ మీద నమ్మకం ఉంది
కీర్త 136:1-26 ఆయన ~ ఎప్పటికీ ఉంటుంది
హోషే 6:6 ~ను ఇష్టపడతాను, బలుల్ని కాదు
**విశ్వసనీయుణ్ణి,** కీర్త 16:10 ~ గోతిని చూడనివ్వవు
**విశ్వసనీయుల,** 1స 2:9 ~ అడుగుల్ని కాపాడతాడు
**విశ్వసనీయుల్ని,** కీర్త 37:28 యెహోవా తన ~ విడిచి పెట్టడు
**విశ్వాసం,** లూకా 17:6 మీకు ఆవగింజంత ~ ఉండి
లూకా 18:8 మానవ కుమారుడు వచ్చినప్పుడు, ఆయనకు ఇలాంటి ~ కనిపిస్తుందా?
యోహా 3:16 ఆయనమీద ~ ఉంచే ఏ ఒక్కరూ
రోమా 1:17 నీతిమంతుడు ~ వల్ల జీవిస్తాడు
రోమా 4:20 తన ~ వల్ల శక్తిమంతుడయ్యాడు
2కొ 4:13 మాకు ~ ఉంది కాబట్టే మాట్లాడుతున్నాం
2కొ 5:7 కనిపించేవాటిని బట్టి కాదుగానీ ~తో నడుచుకుంటున్నాం
ఎఫె 4:5 ప్రభువు ఒక్కడే, ~ ఒక్కటే, బాప్తిస్మం ఒక్కటే
2థె 3:2 ~ అందరికీ లేదు
2తి 1:5 వేషధారణలేని నీ ~ మొదట మీ అమ్మమ్మ
హెబ్రీ 11:1 ఎదురుచూసేవి తప్పక జరుగుతాయని బలంగా నమ్మడమే ~
హెబ్రీ 11:6 ~ లేకుండా దేవుణ్ణి సంతోషపెట్టడం అసాధ్యం

యాకో 2:26 చేతలు లేని ~ నిర్జీవమే
1పే 1:7 కష్టాల వల్ల పరీక్షించబడే మీ ~
**విశ్వాసులకు,** గల 6:10 ముఖ్యంగా తోటి ~
**వృక్షం,** ఆది 2:9 ఆ తోట మధ్యలో జీవ ~
**వృక్షాలు,** యెష 61:3 నీతి ~ అని పిలవబడతారు
**వృథా,** యెష 65:23 వాళ్లు ~గా ప్రయాసపడరు
మత్త 15:9 వీళ్లు నన్ను ఆరాధిస్తూ ఉండడం ~
1కొ 15:58 ప్రభువు సేవలో పడే కష్టం ~ కాదు
**వెంట వెళ్తూ,** ప్రక 14:4 గొర్రెపిల్ల ఎక్కడికి వెళ్లినా, ఆయన ~
**వెంట వెళ్లారు,** మత్త 4:20 వలలు వదిలేసి ఆయన ~
**వెంట్రుకలు,** మత్త 10:30 మీ తలమీద ఎన్ని ~ ఉన్నాయో కూడా
**వెండి,** సామె 2:4 ~ని వెదికినట్టు వెదుకుతూ ఉంటే
యెహె 7:19 తమ ~ని వీధుల్లో పడేస్తారు
జెఫ 1:18 ~ గానీ, బంగారం గానీ కాపాడలేవు
లూకా 15:8 పది ~ నాణేలు ఉండి వాటిలో ఒకటి పోతే
**వెక్కిరించలేం,** గల 6:7 దేవుణ్ణి ~
**వెతకదా,** లూకా 15:8 ఇల్లంతా ఊడ్చి, నాణెం దొరికే వరకు జాగ్రత్తగా ~
**వెతుకు,** కీర్త 119:176 తప్పిపోయిన గొర్రె. నీ సేవకుడి కోసం ~
**వెతుకుతూ,** కొలొ 3:1 పైనున్న వాటినే ~ ఉండండి
**వెదకండి,** యెష 55:6 యెహోవా దగ్గరగా ఉన్నప్పుడే ~
జెఫ 2:3 సాత్వికులారా, యెహోవాను ~
**వెదికి,** యెహె 34:11 నేనే స్వయంగా నా గొర్రెల కోసం ~
**వెదికితే,** 1ది 28:9 ఆయన్ని ~ కనుగొంటావు
**వెనక,** లూకా 9:62 నాగలి మీద చెయ్యి పెట్టి ~ చూసే
**వెనకడుగు,** హెబ్రీ 10:39 ~ వేసి నాశనమయ్యే ప్రజలం కాదు
**వెయ్యి,** కీర్త 91:7 నీ పక్కన ~ మంది పడిపోతారు
యెష 60:22 అల్పుడు ~మంది అవుతాడు
2పే 3:8 ఒక్క రోజు ~ సంవత్సరాలతో సమానం
**వెర్రి,** యోబు 6:3 నేను ~మాటలు మాట్లాడాను
**వెర్రివాణ్ణి,** యిర్మీ 20:7 యెహోవా, నువ్వు నన్ను ~ చేశావు
**వెలివేయండి,** 1కొ 5:13 ఆ దుష్టుణ్ణి మీ మధ్య నుండి ~
**వెలుగు,** కీర్త 36:9 నీ ~ వల్లే ~ చూడగలుగుతున్నాం
కీర్త 119:105 నీ వాక్యం నా త్రోవకు ~
సామె 4:18 నీతిమంతుల దారి ~ లాంటిది
యెష 42:6 దేశాలకు ~గా చేస్తాను
మత్త 5:14 మీరు లోకానికి ~లాంటివాళ్లు
మత్త 5:16 మీ ~ను మనుషుల ముందు ప్రకాశించనివ్వండి
యోహా 8:12 నేను లోకానికి ~ను
2కొ 4:6 చీకట్లో నుండి ~ ప్రకాశించాలి
**వెల్లుల్లి,** సం 11:5 ఉల్లిపాయలు, ~ గుర్తొస్తున్నాయి!
**వెళ్లిపోండి,** యెష 52:11 అక్కడినుండి ~, అపవిత్రమైన దేన్నీ ముట్టకండి
**వేచివుంటాను,** మీకా 7:7 నేనైతే ఓపిగ్గా ~
**వేటగాడి,** కీర్త 91:3 ఆయన ~ ఉరిలో నుండి
**వేటాడితే,** లేవీ 17:13 ~ రక్తాన్ని పారబోసి
**వేడుకుంటున్నాం,** 2కొ 5:20 దేవునితో శాంతి నెలకొల్పుకోమని ~
**వేడుకుంటున్నాడు,** రోమా 8:34 క్రీస్తుయేసు మనకోసం ~
**వేడుకుంటున్నాను,** ఫిలే 9 ప్రేమతో నిన్ను ~
**వేదన,** యోబు 6:2 నా ~ తూచబడితే
సామె 17:25 మూర్ఖుడు తండ్రిని దుఃఖపెడతాడు ~ కలిగిస్తాడు
యెష 51:11 ~, నిట్టూర్పు ఎగిరిపోతాయి
రోమా 8:22 ఇప్పటివరకు సృష్టి అంతా ~ పడుతోందని
రోమా 9:2 హృదయంలో దుఃఖం, తీరని ~ ఉన్నాయి
**వేదిక,** 1కొ 4:9 అపొస్తలుల్ని చివర్లో ~ మీదికి తెచ్చినట్టు
**వేరు,** లూకా 8:13 సంతోషంగా స్వీకరిస్తారు కానీ వాళ్లకు ~ ఉండదు
**వేరుచేయడానికి,** లేవీ 11:47 పవిత్రమైనదాన్ని, అపవిత్రమైన దాన్ని ~
**వేరుచేయలేవని,** రోమా 8:39 దేవుడు చూపించే ప్రేమ నుండి మనల్ని ~
**వేరుచేసుకునేవాడు,** సామె 18:1 తనను తాను ~ స్వార్థ కోరికల్ని
**వేరుచేస్తాడు,** మత్త 25:32 ఆయన ప్రజల్ని రెండు గుంపులుగా ~
**వేరే గొర్రెలు,** యోహా 10:16 ఈ దొడ్డివికాని ~
**వేలాడదీయు. కొయ్య చూడండి.**
**వేలి,** నిర్గ 31:18 దేవుని ~తో రాయబడిన పలకలు
**వేళ్లూనుకున్న,** కొలొ 2:7 మీ విశ్వాసం లోతుగా ~ చెట్టులా
**వేశ్య,** సామె 7:10 ~లా బట్టలు వేసుకున్న
లూకా 15:30 ~లతో తిరిగి ఆస్తంతా దుబారా
1కొ 6:16 ~తో సంబంధం పెట్టుకునే వ్యక్తి ఆమెతో ఒక్క శరీరమౌతాడు
ప్రక 17:1 అనేక జలాల మీద కూర్చున్న గొప్ప ~
ప్రక 17:16 ~ను ద్వేషించి, ఆమెను కొల్లగొట్టి
**వైద్యుడు,** లూకా 5:31 ఆరోగ్యంగా ఉన్నవాళ్లకు ~ అవసరంలేదు
**వ్యక్తి,** యెహె 18:4 ఏ ~ పాపం చేస్తాడో ఆ వ్యక్తే చనిపోతాడు
**వ్యక్తిత్వాన్ని,** ఎఫె 4:24 కొత్త ~ ధరించుకోవాలి
కొలొ 3:9 పాత ~, అలవాట్లతో సహా తీసిపారేయండి
**వ్యతిరేకంగా,** అపొ 17:7 కైసరు ఆజ్ఞలకు ~ ప్రవర్తిస్తున్నారు
**వ్యతిరేకత,** 1థె 2:2 ధైర్యం కూడగట్టుకుని ~ మధ్య
**వ్యతిరేకుల,** ఫిలి 1:28 ~ బెదిరింపులకు లొంగిపోవట్లేదని
**వ్యతిరేకులు,** లూకా 21:15 ~ అందరు కలిసినా ఎదిరించ లేని తెలివిని
1కొ 16:9 చాలామంది ~ ఉన్నారు
**వ్యభిచారం,** నిర్గ 20:14 ~ చేయకూడదు
మత్త 5:28 అప్పటికే తన హృదయంలో ~ చేశాడు
మత్త 19:9 ఇంకో స్త్రీని పెళ్లి చేసుకునే వ్యక్తి ~ చేస్తున్నాడు
**వ్యభిచారులు,** 1కొ 6:9 ~ రాజ్యానికి వారసులు అవ్వరు
**వ్యర్థం,** ప్రస 1:2 అంతా ~!
**వ్యర్థమైనది,** కీర్త 101:3 ~ ఏదీ నా కళ్లముందు
**వ్యర్థమైనవి,** యెష 41:29 పోత విగ్రహాలు గాలి లాంటివి, ~
**వ్యవహార నిర్వహణ,** ఎఫె 1:10 ~ ఏర్పాటు కోసం

**వ్యాపారం,** మత్త 22:5 లెక్క చేయకుండా ~ చూసుకోవడానికి వెళ్లిపోయారు
యాకో 4:13 ~ చేసి డబ్బు సంపాదిద్దాం
**వ్యాపారి,** మత్త 13:45 ముత్యాల కోసం వెదుకుతున్న ఒక ~
**వ్రేలు,** నిర్గ 8:19 ఇది దేవుని ~!

శ

**శకునాలు,** సం 23:23 యాకోబుకు వ్యతిరేకమైన ~ లేవు
ద్వితీ 18:10 ~ చూసేవాడు
**శక్తి,** కీర్త 31:10 నా తప్పు కారణంగా ~ క్షీణిస్తోంది
యెష 40:29 అలసిపోయిన వాళ్లకు ~ ఇస్తాడు
జెక 4:6 మనుషుల ~ వల్ల కాదు, నా పవిత్రశక్తి వల్లే
మార్కు 5:30 తనలో నుండి ~ వెళ్లినట్లు అర్థమైంది
2కొ 4:7 అసాధారణ ~ దేవుడు ఇచ్చిందే
2కొ 12:9 బలహీనంగా ఉన్నప్పుడే ~ బలంగా పని చేస్తుంది
ఫిలి 4:13 ~ని ఇచ్చే దేవుని ద్వారా ఏదైనా చేయగలను
**శక్తినంతా,** సామె 17:22 నలిగిన మనసు ~ లాగేస్తుంది
**శత్రుత్వం,** ఆది 3:15 నీకూ స్త్రీకీ ~ పెడతాను
**శత్రువు,** కీర్త 110:2 నీ ~ల మధ్య జయిస్తూ వెళ్లు
మత్త 5:44 మీ ~ల్ని ప్రేమిస్తూ ఉండండి
మత్త 10:36 ఒక మనిషి ఇంటివాళ్లే అతనికి ~లు అవుతారు
రోమా 12:20 నీ ~ ఆకలితో ఉంటే ఆహారం పెట్టు
**శపించకండి,** రోమా 12:14 దీవించండి కానీ ~
**శపించగలను,** సం 23:8 వాళ్లను నేనెలా ~?
**శపించబడిన వాళ్లు,** యోహా 7:49 ధర్మశాస్త్రం తెలియని ఈ ప్రజలు ~
**శభాష్,** మత్త 25:21 ~, నమ్మకమైన మంచి దాసుడా!
**శరీర,** గల 5:19 ~ కార్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి
**శరీరం,** ఆది 2:24 ఒక్క ~ అవుతారు
యోబు 33:25 అతని ~ ఆరోగ్యంగా ఉంటుంది
1కొ 7:4 భర్తకు తన ~ మీద అధికారం లేదు, భార్యకే ఉంది
1కొ 12:18 దేవుడు ~లోని అవయవాల్ని చక్కగా అమర్చాడు
1కొ 15:44 భౌతిక ~గా పాతిపెట్టబడి, పరలోక సంబంధ ~గా బ్రతికించబడుతుంది
**శరీర కోరికల,** రోమా 8:5 ~ ప్రకారం నడుచుకునేవాళ్లు
**శరీరాన్ని,** మత్త 10:28 ~ చంపేవాళ్లకు భయపడకండి
మత్త 26:26 దీన్ని తీసుకొని తినండి, ఇది నా ~ సూచిస్తోంది
ఫిలి 3:21 మన బలహీనమైన ~ మారుస్తాడు
**శరీరాల్ని,** రోమా 6:13 మీ ~ దేవునికి అప్పగించండి
రోమా 12:1 మీ ~ సజీవమైన బలిగా అప్పగించండి
**శరీరాశ,** 1యో 2:16 ~, నేత్రాశ
**శాంతి,** కీర్త 29:11 తన ప్రజల్ని ~తో దీవిస్తాడు
కీర్త 37:11 ఎంతో ~ అనుభవిస్తూ సంతోషంగా
కీర్త 72:7 చంద్రుడు లేకుండా పోయేవరకు ~ విస్తరిస్తుంది
కీర్త 119:165 ధర్మశాస్త్రాన్ని ప్రేమించేవాళ్లకు అపారమైన ~
యెష 9:7 అంతులేని ~ ఉంటుంది
యెష 48:18 నీ ~ నదిలా ఉంటుంది
యెష 54:13 నీ పిల్లలకు ఎంతో ~ ఉంటుంది
యెష 60:17 ~ని పర్యవేక్షకులుగా నియమిస్తాను
యిర్మీ 6:14 ~ లేకపోయినా ~ ఉంది అని చెప్తూ
మార్కు 9:50 ఒకరితో ఒకరు ~గా మెలగండి
యోహా 14:27 మీకు ~ని ఇచ్చి వెళ్తున్నాను; నా ~నే ఇస్తున్నాను
రోమా 8:6 జీవాన్ని, ~ని పొందుతాం
రోమా 12:18 మనుషులందరితో ~గా మెలగండి
రోమా 14:19 ~గా ఉండడానికి చేయగలిగినదంతా
ఫిలి 4:7 దేవుని ~ హృదయాలకు కాపలా
1పే 3:11 ~ని వెదికి, దాన్ని వెంటాడాలి
ప్రక 6:4 భూమ్మీద ~ లేకుండా చేసేందుకు అనుమతి
**శాంతిని నెలకొల్పేవాళ్లు,** మత్త 5:9 ~ సంతోషంగా ఉంటారు
**శాంతియుత సంబంధం,** రోమా 3:25 తనతో తిరిగి ~ నెలకొల్పుకునేలా
రోమా 5:10 దేవునితో ~ తిరిగి నెలకొల్పుకున్న
2కొ 5:19 లోకం తనతో మళ్లీ ~ కలిగివుండేలా
1యో 2:2 ~ తిరిగి నెలకొల్పుకోవడానికి బలి
**శాంతియుత సంబంధాన్ని,** రోమా 5:1 యేసు ద్వారా దేవునితో ~
**శాయశక్తులా,** 2తి 2:15 ~ కృషి చేయి
**శారా,** ఆది 17:19 ~ నీకు కుమారుణ్ణి కంటుంది
1పే 3:6 ~ అబ్రాహామును నా ప్రభువు అని పిలుస్తూ
**శాశ్వతం,** కీర్త 37:29 నీతిమంతులు భూమి మీద ~గా జీవిస్తారు
**శాశ్వత జీవితం,** దాని 12:2 కొంతమంది ~ కోసం లేస్తారు
లూకా 18:30 ఇప్పటి కాలంలో ఎన్నోరెట్లు పొందుతాడు, అలాగే ~ పొందుతాడు
యోహా 3:16 నాశనం కాకుండా ~ పొందాలని
యోహా 10:10 జీవం పొందాలని, ~ పొందాలని
యోహా 17:3 నిన్ను తెలుసుకోవడమే ~
అపో 13:48 ~ పొందడానికి తగిన హృదయ స్థితి
రోమా 6:23 దేవుడు ఇచ్చే బహుమతి ~
1తి 6:12 ~ మీద గట్టి పట్టు సాధించు
**శిక్ష,** ప్రస 8:11 త్వరగా ~ పడకపోవడం వల్ల
1కొ 11:29 అర్థం చేసుకోకుండా తాగేవాళ్లు ~ తెచ్చుకుంటారు
2థె 1:8 వాళ్ల మీదికి ~ తీసుకొస్తాడు
**శిక్షణ,** 1పే 5:10 దేవుడే మీ ~ను పూర్తిచేస్తాడు
**శిరస్త్రాణం,** ఎఫె 6:17 రక్షణ అనే ~ పెట్టుకోండి
**శిరస్సు,** 1కొ 11:3 స్త్రీకి ~ పురుషుడు
ఎఫె 5:23 సంఘానికి ~ క్రీస్తు
ఎఫె 5:23 భర్త తన భార్యకు ~
**శిష్యులు,** యోహా 8:31 నా బోధలు పాటిస్తూ ఉంటే మీరు నా ~
యోహా 13:35 మీ మధ్య ప్రేమ ఉంటే, మీరు నా ~ అని తెలుస్తుంది
**శిష్యుల్ని,** మత్త 28:19 అన్నిదేశాల ప్రజల్ని ~ చేయండి
**శుద్ధి,** జెక 13:9 వెండిని ~ చేసినట్టు ~చేస్తాను
**శుద్ధీకరించే,** దాని 11:35 ~ పని జరగాలని

**శుభ్రం,** కీర్త 51:2 నా పాపం పోయేలా ~ చేయి
దాని 12:10 చాలామంది తమను తాము ~ చేసుకుని
యోహా 15:3 మీతో అన్న మాటనుబట్టి ఇప్పటికే ~గా ఉన్నారు
1కొ 6:11 దేవుడు మిమ్మల్ని ~ చేసి, పవిత్రపర్చాడు
**శుభ్రపర్చుకుందాం,** 2కొ 7:1 ఏ కళంకం లేకుండా మనల్ని మనం ~
**శ్రద్ధ,** సామె 21:5 ~గలవాళ్ల ప్రణాళికలు విజయానికి నడిపిస్తాయి
అపొ 20:28 మీ విషయంలో, మంద విషయంలో ~ తీసుకోండి
1కొ 12:25 ఒకదాని మీద ఒకటి ~ చూపించుకోవాలని
ఫిలి 2:4 మీ గురించే కాదు, ఇతరుల మీద ~ చూపించండి
1తి 4:16 నీ మీద, నీ బోధ మీద ~ పెట్టు
1పే 5:7 ఆయనకు మీ మీద ~ ఉంది కాబట్టి
**శ్రమ,** 2స 22:7 నా ~లో యెహోవాకు ప్రార్థించాను
యెష 5:20 చెడును మంచి అని చెప్పేవాళ్లకు ~
మత్త 24:21 మహా ~ వస్తుంది
అపొ 14:22 ~ల్ని ఎదుర్కొని దేవుని రాజ్యంలోకి ప్రవేశించాలి
రోమా 5:3 ~లు వచ్చినప్పుడు ఆనందిద్దాం. ~లు సహనాన్ని పుట్టిస్తాయి
1కొ 7:28 పెళ్లి చేసుకునేవాళ్లకు శరీర సంబంధ ~లు వస్తాయి
1కొ 9:16 ప్రకటించకపోతే నాకు ~
2కొ 4:17 మనకు వచ్చే ~లు కొంతకాలమే ఉంటాయి
ప్రక 7:14 మహా~ దాటి వచ్చేవాళ్లు
ప్రక 12:12 భూమీ, సముద్రమా మీకు ~
**శ్రమలపాలు,** 2థె 1:6 శ్రమ పెట్టేవాళ్లను ~ చేస్తాడు
**శ్రమల్లో,** రోమా 12:12 ~ సహనం చూపించండి

### ష

**షిలోహు,** ఆది 49:10 ~ వచ్చేవరకు

### స

**సంకల్పం,** సామె 16:4 ప్రతీది తన ~ కోసం చేశాడు
రోమా 8:28 దేవుడు తన ~ ప్రకారం పిలిచినవాళ్ల
**సంకల్పానికి,** ఎఫె 3:11 నిత్య ~ అనుగుణంగా
**సంఘ పరిచారకులు,** 1తి 3:8 ~ కూడా
**సంఘానికి,** రోమా 16:5 వాళ్ల ఇంట్లో ఉన్న ~ శుభాకాంక్షలు
**సంఘాన్ని,** మత్త 16:18 ఈ బండమీద నా ~ కడతాను
అపొ 20:28 దేవుని ~ కాయడం
**సంచరిస్తూ,** 2ది 16:9 యెహోవా కళ్లు ~ ఉన్నాయి
**సంతలో,** అపొ 17:17 ~ కలిసేవాళ్లకు సహాయం చేయడం
**సంతానం,** ఆది 22:17 నీ ~ నక్షత్రాలంతమంది అయ్యేలా
యెష 65:23 వాళ్లు యెహోవా దీవించిన ~
గల 3:29 మీరు అబ్రాహాము ~, వారసులు
**సంతానంలేని,** ద్వితీ 7:14 ~ పురుషులు, స్త్రీలు ఉండరు
**సంతానానికి,** ఆది 3:15 నీ ~, ఆమె ~ శత్రుత్వం
గల 3:16 నీ ~, ఆ సంతానం క్రీస్తు
**సంతృప్తిగా,** ఫిలి 4:11 ~ ఉండడం నేర్చుకున్నాను
**సంతోష,** రోమా 15:3 క్రీస్తు కూడా తనను తాను ~పెట్టుకోలేదు
గల 1:10 నేనింకా మనుషుల్నే ~పెడుతుంటే
కొలొ 1:10 యెహోవాను పూర్తిగా ~పెట్టేలా
**సంతోషం,** నెహె 8:10 యెహోవా ఇచ్చే ~ బలమైన దుర్గం
కీర్త 32:1 పాపం క్షమించబడిన వ్యక్తి ~గా ఉంటాడు
కీర్త 40:8 నీ ఇష్టాన్ని నెరవేర్చడం నాకు ~
యెష 65:14 నా సేవకులు ~గా కేకలు వేస్తారు
మత్త 5:3 దేవుని నిర్దేశం అవసరమని గుర్తించేవాళ్లు ~గా ఉంటారు
లూకా 8:13 వాక్యాన్ని విన్నప్పుడు ~గా స్వీకరిస్తారు కానీ
లూకా 15:7 పశ్చాత్తాపపడిన పాపి విషయంలో పరలోకంలో ~
అపొ 20:35 ఇవ్వడంలోనే ఎక్కువ ~ ఉంది
రోమా 15:1 మన ~ మాత్రమే చూసుకోకూడదు
2కొ 9:7 ~గా ఇచ్చేవాళ్లంటే దేవునికి ఇష్టం
ఎఫె 1:5 తన ~ కోసం, తన ఇష్టప్రకారం
1తి 1:11 ~గల దేవుడు అప్పగించిన మంచివార్త
హెబ్రీ 12:2 తన ముందున్న ~ కోసం ఓర్చుకున్నాడు
**సంతోషంతో,** కీర్త 27:4 ఆలయాన్ని ~ చూసేలా
కీర్త 100:2 ~ యెహోవాను సేవించండి
1థె 1:6 పవిత్రశక్తి వల్ల కలిగే ~
**సంతోషకరమైన,** 3యో 4 పిల్లలు సత్యంలో నడుస్తున్నారని వినడం ~ విషయం
**సంతోషపెట్టడానికి,** రోమా 15:2 ఇతరుల్ని ~ ప్రయత్నించాలి
1కొ 10:33 అందర్నీ అన్ని విషయాల్లో ~
**సంతోషపెట్టాలని,** 1కొ 7:33 భార్యను ~ అనుకుంటాడు
**సంతోషపెట్టు,** సామె 27:11 తెలివి సంపాదించి నా హృదయాన్ని ~
**సంతోషాన్ని,** కీర్త 137:6 నాకు అత్యంత ~ ఇచ్చే
రోమా 15:13 దేవుడు మీలో ~, శాంతిని నింపాలి
**సంతోషించండి,** రోమా 12:12 నిరీక్షణను బట్టి ~
రోమా 12:15 సంతోషించేవాళ్లతో ~
**సంతోషించడం,** ప్రస 8:15 తింటూ, తాగుతూ, ~ కన్నా మేలైనది లేదు
**సంతోషించారు,** 1ది 29:9 ప్రజలు స్వేచ్ఛార్పణలు ఇచ్చి ~
**సంతోషించు,** కీర్త 37:4 యెహోవాను బట్టి అధికంగా ~
**సంతోషించేవాడు,** సామె 8:30 నన్ను చూసి ఎంతో ~
**సంతోషిస్తాడు,** కీర్త 149:4 యెహోవా తన ప్రజల్ని బట్టి ~
**సంతోషిస్తారు,** యెష 65:13 నా సేవకులు ~, మీరు అవమానాలపాలు
**సంతోషిస్తున్నాను,** లూకా 3:22 నా ప్రియ కుమారుడివి; నిన్ను చూసి ~
రోమా 7:22 ధర్మశాస్త్రాన్నిబట్టి నేను నిజంగా ~
**సంతోషిస్తూ,** సామె 8:30 ఎప్పుడూ ఆయన ముందు ~ ఉండేవాణ్ణి
అపొ 5:41 ~ మహాసభ నుండి వెళ్లిపోయారు
**సందేశకుణ్ణి,** మలా 3:1 నా ~ పంపుతున్నాను
**సందేహపడకపోతే,** మత్త 21:21 మీకు విశ్వాసం ఉంటే, మీరు ~
**సందేహాలు,** యూదా 22 ~ ఉన్నవాళ్ల మీద కరుణ

**సందేహించకుండా,** యాకో 1:6 ~ విశ్వాసంతో అడుగుతూ ఉండాలి
**సంపద,** కీర్త 62:10 ~ విస్తరించినప్పుడు, మనసు పెట్టకండి
సామె 2:4 దాచబడిన ~ల కోసం తవ్వినట్టు
సామె 11:28 ~ల్ని నమ్ముకునేవాడు నాశనమౌతాడు
యెహె 28:5 ~ వల్ల హృదయానికి పొగరెక్కింది
మత్త 6:21 ~ ఎక్కడ ఉంటే హృదయం అక్కడే ఉంటుంది
మత్త 6:24 దేవునికీ ~లకూ దాసులుగా ఉండలేరు
లూకా 12:33 పరలోకంలో ఎప్పటికీ ఉండే ~ కూడబెట్టుకోండి
లూకా 16:9 అవినీతి లోకంలోని ~లతో స్నేహితుల్ని
2కొ 4:7 మట్టి పాత్రల్లో ఈ ~ మాకు ఉంది
**సంపాదన,** సామె 10:2 అక్రమ ~ పనికిరాదు
**సంపూర్ణ,** 1ది 28:9 దేవుణ్ణి ~ హృదయంతో సేవించు
**సంపూర్ణం,** 2ది 16:9 ఎవరి హృదయమైతే ~గా ఉంటుందో
**సంపూర్ణ భక్తి,** నిర్గ 34:14 యెహోవా ~ని కోరుకుంటాడు
**సంప్రదాయాల,** గల 1:14 పూర్వీకుల ~ పట్ల ఉత్సాహం చూపించేవాణ్ణి
**సంప్రదించుకోకపోతే,** సామె 15:22 ~ ప్రణాళికలు విఫలమౌతాయి
**సంరక్షించుకుంటాడు,** ఎఫె 5:29 దాన్ని పోషించి, ~
**సంరక్షించే కాపరి,** 1పే 2:25 మీ ప్రాణాల్ని ~
**సంవత్సరం,** సం 14:34 ఒక్కో రోజుకి ఒక్కో ~ చొప్పున 40 రోజులు
**సంసిద్ధత,** ఎఫె 6:15 ~ అనే చెప్పులు వేసుకోండి
**సక్రమంగా,** గల 5:25 పవిత్రశక్తి నిర్దేశం ప్రకారం ~ నడుచుకుంటూ
**సజీవమైనది,** హెబ్రీ 4:12 దేవుని వాక్యం ~, శక్తివంతమైనది
**సణగకుండా,** 1కొ 10:10 మనం ~ ఉందాం
ఫిలి 2:14 మీరు ఏమి చేసినా ~ చేయండి
**సణుగుతారు,** యూదా 16 ఈ మనుషులు ~
**సణుగుల్ని,** సం 14:27 ఇశ్రాయేలీయుల ~ విన్నాను
**సత్య,** యోహా 17:3 ఒకేఒక్క ~దేవుడివైన నిన్నూ
**సత్యం,** కీర్త 15:2 హృదయంలో ~ మాట్లాడే వ్యక్తే
కీర్త 119:160 నీ వాక్య సారం ~
సామె 23:23 ~ కొనుక్కో, ఎన్నడూ అమ్మకు
యోహా 4:24 దేవుణ్ణి పవిత్రశక్తితో, ~తో ఆరాధించాలి
యోహా 8:32 ~ తెలుసుకుంటారు, ఆ ~ మిమ్మల్ని స్వతంత్రుల్ని చేస్తుంది
యోహా 14:6 నేనే మార్గం, ~, జీవం
యోహా 16:13 ~ వెల్లడిజేసే పవిత్రశక్తి, ~ పూర్తిగా అర్థం చేసుకునేలా
యోహా 17:17 ~తో పవిత్రపర్చు, నీ వాక్యమే ~
యోహా 18:38 పిలాతు, ~ అంటే ఏమిటి? అన్నాడు
2కొ 13:8 ~కు వ్యతిరేకంగా ఏమీ చేయలేం
2పే 1:12 ~లో మీరు దృఢంగా ఉన్నా
3యో 4 నా పిల్లలు ~లో నడుస్తున్నారని
**సన్హెరీబు,** 2రా 19:16 దేవుణ్ణి దూషించడానికి ~ పంపిన మాటలు
**సఫలం,** కీర్త 1:3 అతను చేసే ప్రతీది ~ అవుతుంది
**సమకూర్చకపోతే,** 1తి 5:8 తన వాళ్లకు అవసరమైనవి ~
**సమతలమైన,** కీర్త 26:12 నా పాదాలు ~ నేల మీద ఉన్నాయి
**సమయం,** ప్రస 3:1 ప్రతీ పనికి ~ ఉంది
యోహా 7:8 నా ~ ఇంకా రాలేదు
1కొ 7:29 కొంచెం ~ మిగిలి ఉంది
ఎఫె 5:16 ~ శ్రేష్ఠమైన విధంగా ఉపయోగించుకోండి
**సమయాల్లో,** ప్రస 9:11 అనుకోని ~, అనుకోని సంఘటనలు ఎదురౌతాయి
**సమరయ,** 2రా 17:6 అష్షూరు రాజు ~ను స్వాధీనం
యోహా 4:7 ~ స్త్రీ నీళ్లు చేదుకోవడానికి వచ్చింది
**సమరయుడికి,** లూకా 10:33 అతన్ని చూసినప్పుడు ~ జాలేసింది
**సమర్థవంతులైన,** సామె 31:29 ~ చాలామంది స్త్రీలను నువ్వు మించిన దానివి
**సమర్థులైన,** నిర్గ 18:21 ~ నమ్మదగిన పురుషుల్ని ఎంచుకోవాలి
**సమస్యలు సృష్టించడానికి,** కీర్త 94:20 చట్టం పేరుతో ~
**సమాజంలో,** కీర్త 22:25 మహా~ నిన్ను స్తుతిస్తాను
కీర్త 40:9 మహా~ నీతి సువార్త ప్రకటిస్తాను
**సమాధానపడు,** మత్త 5:24 నీ సహోదరునితో ~
**సమాధి,** యోబు 14:13 నువ్వు నన్ను ~లో దాచిపెడితే
ప్రస 9:10 ~లో పని గానీ, ఉపాయం గానీ ఉండదు
హోషే 13:14 ~ నుండి వాళ్లను విడిపిస్తాను
అపొ 2:31 క్రీస్తును ~లో విడిచిపెట్టలేదు
ప్రక 1:18 మరణపు తాళంచెవులు, ~ తాళంచెవులు
ప్రక 20:13 మరణం, ~ మృతుల్ని అప్పగించాయి
**సమాధుల్లో,** యోహా 5:28 ~ ఉన్న వాళ్లు ఆయన స్వరం విని
**సమానం,** 2కొ 8:14 మీ భారాల్ని ~ చేయాలని
ఫిలి 2:6 దేవునితో ~గా ఉండాలనే ఆలోచన రానివ్వలేదు
**సమావేశాలు,** లేవీ 23:4 పవిత్రమైన ~ ఇవి
**సముద్రం,** నిర్గ 14:21 ~ను ఆరిన నేలగా మార్చాడు
యెష 57:20 దుష్టులు నిమ్మళించని ~లా ఉంటారు
**సమూయేలు,** 1స 1:20 హన్నా అతనికి ~ అని పేరు పెట్టింది
1స 2:18 ~ చిన్నపిల్లవాడే అయినా సేవచేసేవాడు
**సమూహం,** నిర్గ 23:2 చెడు చేయడానికి ~తో పాటు వెళ్లకూడదు
**సమ్సోను,** న్యా 13:24 ~ అని పేరు పెట్టింది
**సరదాకి,** సామె 26:19 ఊరికే, ~ చేశాను!
**సరస్సు,** ప్రక 19:20 అగ్నిగంధకాలతో మండుతున్న ~
**సరిదిద్దుతాడు,** ద్వితీ 8:5 ఒక వ్యక్తి తన కుమారుణ్ణి సరిదిద్దినట్టు, దేవుడు ~
**సరిదిద్దే,** కీర్త 94:12 నువ్వు ~ మనిషి ధన్యుడు
**సరైన జ్ఞానం,** కొలొ 3:10 ~తో వ్యక్తిత్వం కొత్తదౌతుంది
1తి 2:4 ~ సంపాదించుకోవాలని కోరుకుంటున్నాడు
**సరైన జ్ఞానానికి,** రోమా 10:2 ~ అనుగుణంగా లేదు
**సరైన దారి,** గల 6:1 సౌమ్యంగా అతన్ని ~లోకి తీసుకురావడానికి
ఎఫె 4:12 పవిత్రుల్ని ~లో పెట్టడానికి
**సర్పం,** ఆది 3:4 ~ స్త్రీతో ఇలా అంది:
యోహా 3:14 మోషే ఎడారిలో ~ను పైకెత్తినట్టే

**సర్వోన్నత ప్రభువా,** అపొ 4:24 ~, ఆకాశాన్నీ భూమినీ నువ్వే చేశావు
**సర్వోన్నత ప్రభువైన,** కీర్త 73:28 ~ యెహోవా నా ఆశ్రయం
**సర్వోన్నతుడు,** దాని 4:17 ~ పరిపాలకుడనీ తెలుసుకునేలా
**సలహాదారుడు,** యెష 9:6 అద్భుతమైన ~ అని పేరు పెట్ట బడుతుంది
**సలహాదారులు,** సామె 15:22 ~ ఎక్కువమంది ఉంటే పనులు జరుగుతాయి
**సవాలు,** 1స 17:26 సైన్యాన్ని ~ చేయడానికి
**సస్యసమృద్ధి,** కీర్త 72:16 భూమ్మీద ~ ఉంటుంది
**సహకరించుకుంటూ,** ఎఫె 4:16 అవయవాలన్నీ ఒకదాని కొకటి ~
**సహకరించుకునేలా,** రోమా 8:28 తన పనులన్నీ ఒకదానితో ఒకటి ~ చేస్తాడని
**సహజ,** లేవీ 18:23 అది ~ విరుద్ధమైనది
**సహజంగా,** రోమా 1:27 పురుషులు ~ స్త్రీలతో లైంగిక సంబంధాల్ని వదిలేసి
**సహజమైన,** రోమా 1:26 స్త్రీలు ~ లైంగిక సంబంధాలు వదిలేసి
**సహనం,** లూకా 21:19 ~ వల్ల మీ ప్రాణాలు రక్షించు కుంటారు
రోమా 12:12 శ్రమల్లో ~ చూపించండి
యాకో 1:4 ~ తన పనిని పూర్తిచేయనివ్వండి
యాకో 5:11 యోబు ~ గురించి విన్నారు
**సహనాన్ని,** రోమా 5:3 శ్రమలు ~ పుట్టిస్తాయి
**సహవాసం,** 1కొ 5:9 లైంగిక పాపులతో ~ మానేయమని
2థె 3:14 అతనితో ~ మానేయండి
**సహవాసాలు,** 1కొ 15:33 చెడు ~ మంచి అలవాట్లను పాడుచేస్తాయి
**సహాయం,** కీర్త 41:1 దీనులకు ~ చేసే వ్యక్తి
కీర్త 46:1 కష్టకాలాల్లో ఎప్పుడూ ~ చేస్తాడు
**సహాయకుడు,** యోహా 14:26 ~ అంటే పవిత్రశక్తి మీకు బోధిస్తాడు
**సహాయకుణ్ణి,** యోహా 14:16 ఆయన మీకు ఇంకో ~ ఇస్తాడు
**సహించలేవు,** హబ 1:13 నువ్వు దుష్టత్వాన్ని ~
**సహించిన,** మత్త 24:13 అంతం వరకు ~వాళ్లే
**సహిస్తున్నాం,** 1కొ 4:12 హింసించినప్పుడు ఓర్పుతో ~
**సహిస్తే,** రోమా 9:22 దేవుడు ఉగ్రతా పాత్రల్ని ఓర్పుతో ~
1పే 2:20 మంచి చేసినందుకు ~
**సహోదర ప్రేమ,** రోమా 12:10 ~లో వాత్సల్యాన్ని చూపించండి
**సహోదరి,** ద్వితీ 27:22 ~తో పడుకునేవాడు శాపగ్రస్తుడు
**సహోదరుడి,** సామె 17:17 కష్టకాలంలో అతను ~లా ఉంటాడు
సామె 18:24 ~ కన్నా ఎక్కువగా ప్రేమించే స్నేహితుడు
**సహోదరుడు,** 1కొ 5:11 ఒక ~ లైంగిక పాపి అయితే
**సహోదరులందరూ,** 1పే 5:9 ప్రపంచవ్యాప్తంగా ఉన్న మీ ~
**సహోదరులకు,** మత్త 25:40 నా ~ చేసిందేదైనా నాకు చేసినట్టే
**సహోదరులు,** మత్త 23:8 మీరంతా ~
**సాకులు,** యోహా 15:22 ఇప్పుడు వాళ్లు తమ పాపానికి ~ చెప్పలేరు
రోమా 1:20 ~ చెప్పే అవకాశం లేదు
**సాక్షి,** ప్రక 1:5 నమ్మకమైన ~ అయిన యేసుక్రీస్తు
**సాక్షులు,** యెష 43:10 మీరే నా ~ అని యెహోవా అంటున్నాడు
ప్రక 11:3 ఇద్దరు ~ 1,260 రోజులు ప్రవచిస్తారు
**సాక్ష్యం,** ద్వితీ 19:15 ఇద్దరి ~ ఆధారంగా
కీర్త 19:4 వాటి ~ భూమంతటికి చేరుకుంది
మత్త 18:16 ఇద్దరి లేదా ముగ్గురి ~ ఆధారంగా
మత్త 24:14 అన్నిదేశాల ప్రజలకు ~గా ఉండేలా
యోహా 7:7 లోకం నన్ను ద్వేషిస్తుంది, దాని పనులు చెడ్డవని ~ ఇస్తున్నాను
యోహా 18:37 సత్యం గురించి ~ ఇవ్వడానికే నేను పుట్టాను
అపొ 1:8 భూమంతటా నా గురించి ~ ఇస్తారు
అపొ 10:42 ప్రకటించమని, పూర్తిస్థాయిలో ~ ఇవ్వమని ఆజ్ఞాపించాడు
అపొ 28:23 దేవుని రాజ్యం గురించి పూర్తి స్థాయిలో ~ ఇస్తూ
**సాతానా,** మత్త 4:10 ~, వెళ్లిపో!
మత్త 16:23 ~ నా వెనక్కి వెళ్లు
**సాతాను,** యోబు 1:6 ~ వాళ్లతోపాటు నిలబడ్డాడు
మార్కు 4:15 ~ వచ్చి వాక్యాన్ని ఎత్తుకెళ్లిపోతాడు
రోమా 16:20 దేవుడు ~ను మీ కాళ్ల కింద చితక తొక్కిస్తాడు
1కొ 5:5 అతన్ని ~కు అప్పగించండి
2కొ 2:11 ~ పన్నాగాలు మనకు తెలియనివి కావు
2కొ 11:14 ~ వెలుగు దూత వేషం వేసుకుంటూ ఉంటాడు
2థె 2:9 అతను ~ శక్తితోనే శక్తివంతమైన పనులు
ప్రక 12:9 అపవాది, ~ అనే పేర్లు ఉన్నాయి
ప్రక 20:2 అదే మొదటి సర్పం, అపవాది, ~
**సాతానూ,** జెక 3:2 ~, యెహోవా నిన్ను గద్దించాలి
**సాత్వికులారా,** జెఫ 2:3 భూమ్మీదున్న ~, యెహోవాను వెదకండి
**సాత్వికులు,** కీర్త 37:11 ~ భూమిని స్వాధీనం చేసుకుంటారు
**సాధ్యంకానిది,** ఆది 18:14 యెహోవాకు ~ అంటూ ఏదైనా ఉందా?
**సామర్థ్యాలకు,** మత్త 25:15 వాళ్లవాళ్ల ~ తగ్గట్టుగా తలాంతులు
**సామాన్యులని,** అపొ 4:13 పేతురు యోహానులు చదువుకోని ~
**సింహం,** యెష 11:7 ఎద్దు మేసినట్టు ~ గడ్డి మేస్తుంది
1పే 5:8 అపవాది గర్జించే ~లా తిరుగుతున్నాడు
ప్రక 5:5 యూదా గోత్రపు ~
**సింహాన్ని,** 1స 17:36 ~, ఎలుగుబంటిని చంపాడు
కీర్త 91:13 ~, పెద్ద పామును తొక్కుతావు
**సింహాల,** దాని 6:27 దానియేలును ~ నుండి కాపాడాడు
**సింహాసనం,** కీర్త 45:6 యుగయుగాలు దేవుడే నీ ~
యెష 6:1 యెహోవా ఉన్నతమైన ~ మీద కూర్చొని ఉండడం

మత్త 25:31 మానవ కుమారుడు వచ్చినప్పుడు ~ మీద కూర్చుంటాడు
లూకా 1:32 దావీదు ~ దేవుడు ఆయనకు ఇస్తాడు
**సింహాసనాలు,** దాని 7:9 ~ వేయబడ్డాయి
**సిగ్గుగా,** ఎజ్రా 9:6 నీ వైపు ముఖం ఎత్తాలంటే ~ ఉంది
**సిగ్గుపడకు,** 2తి 1:8 సాక్ష్యం విషయంలో ~
**సిగ్గుపడకూడదు,** 1పే 4:16 క్రైస్తవుడిగా ఉన్నందుకు బాధలు పడితే ~
**సిగ్గుపడడు,** హెబ్రీ 11:16 వాళ్ల దేవుణ్ణని అనిపించుకోవడానికి దేవుడు ~
**సిగ్గుపడను,** రోమా 1:16 మంచివార్త విషయంలో నేను ~
**సిగ్గుపడాల్సిన,** 2తి 2:15 ~ అవసరంలేని పనివాడిగా
**సిగ్గుపడితే,** మార్కు 8:38 ఎవరైనా నా శిష్యుణ్ణని చెప్పుకోవడానికి ~
**సిద్కియా,** యిర్మీ 52:11 ~ను గుడ్డివాణ్ణి చేసి
**సిద్ధం,** యోహా 14:2 మీ కోసం స్థలం ~ చేయడానికి
**సిద్ధంగా,** మత్త 24:44 మీరు కూడా ~ ఉండండి
2తి 3:17 ప్రతీ మంచిపని చేయడానికి ~ ఉండగలుగుతాడు
1పే 4:7 ప్రార్థించడానికి ఎప్పుడూ ~ ఉండండి
**సిఫారసు,** 2కొ 4:2 మమ్మల్ని మేము ~ చేసుకుంటున్నాం
2కొ 6:4 దేవుని పరిచారకులుగా ~ చేసుకుంటున్నాం
**సిరిసంపదల,** మత్త 13:22 ~ మోసకరమైన శక్తి
**సిరిసంపదల్ని,** ప్రస 5:10 ~ ప్రేమించేవాళ్లు ఎప్పటికీ తృప్తిపడరు
**సీనాయి,** నిర్గ 19:20 యెహోవా ~ పర్వతం మీదికి దిగి వచ్చాడు
**సీమోను,** అపొ 8:18 ~ అపొస్తలులకు డబ్బు ఇస్తూ
**సీయోను,** కీర్త 2:6 ~ మీద నా రాజును ఆసీనుణ్ణి చేశాను
కీర్త 48:2 ~ పర్వతం. మహారాజు నగరం
యెష 66:8 ~ కుమారుల్ని కన్నది
ప్రక 14:1 గొర్రెపిల్ల ~ పర్వతం మీద; 1,44,000 మందితో పాటు
**సుందరమైన,** దాని 11:45 ~ పవిత్ర పర్వతం
**సుఖపడడం,** ప్రస 2:24 కష్టార్జితంతో ~ కన్నా
**సుఖభోగాలు,** ప్రక 18:7 ఎన్నో ~ అనుభవించింది
**సుఖాల,** లూకా 8:14 ~ వల్ల పక్కదారి పట్టి
**సునాద సంవత్సరం,** లేవీ 25:10 మీకు ~గా ఉంటుంది
**సున్నతి,** రోమా 2:29 హృదయ సంబంధ ~ పవిత్రశక్తి ద్వారా జరుగుతుంది
1కొ 7:19 ~ చేయించుకున్నామా లేదా ముఖ్యం కాదు
**సున్నితమైన,** 1పే 3:7 స్త్రీలు ~ పాత్ర లాంటివాళ్లు
**సురక్షితంగా,** 1రా 4:25 ఇశ్రాయేలు ప్రజలు ~ నివసించారు
సామె 3:23 అప్పుడు నువ్వు ~ నడుస్తావు
హోషే 2:18 వాళ్లు ~ పడుకునేలా చేస్తాను
**సువార్త,** మత్త 24:14 రాజ్య ~ ప్రకటించబడుతుంది
**సూచన,** మత్త 24:3 నీ ప్రత్యక్షతకు ~ ఏమిటి?
మత్త 24:30 మానవ కుమారుడి ~ ఆకాశంలో కనిపిస్తుంది
**సూచనలు,** లూకా 21:25 సూర్యచంద్ర నక్షత్రాల్లో ~ కనిపిస్తాయి
2థె 2:9 బూటకపు ~, అద్భుతాలు
**సూర్యుడా,** యెహో 10:12 ~, గిబియోనుపై నిలిచిపో
**సూర్యుడు,** మత్త 24:29 శ్రమ ముగిసిన వెంటనే ~ చీకటిమయమౌతాడు
అపొ 2:20 ~ చీకటి అవుతాడు
**సూర్యోదయం,** యెష 41:2 ~ వైపు నుండి ఒక వ్యక్తిని బయల్దేరజేసింది
**సృష్టి,** రోమా 8:20 నిరీక్షణ ఆధారంగా ~ వ్యర్థమైన జీవితానికి లోబర్చబడింది
2కొ 5:17 క్రీస్తుతో ఐక్యంగా ఉన్నవాళ్లు కొత్త ~
ప్రక 3:14 దేవుని మొట్టమొదటి ~
**సృష్టించబడినప్పటి,** రోమా 1:20 లోకం ~ నుండి కనిపిస్తున్నాయి
**సృష్టించాడు,** ఆది 1:1 మొదట్లో దేవుడు ~
కొలొ 1:16 దేవుడు అన్నిటినీ ఆయన ద్వారా ~
**సృష్టించావు,** ప్రక 4:11 నువ్వు అన్నిటినీ ~ నీ ఇష్టాన్ని బట్టే
**సృష్టికర్తను,** ప్రస 12:1 యౌవనకాలంలోనే నీ ~ గుర్తుచేసుకో
**సేదదీర్పు,** మత్త 11:28 నా దగ్గరికి రండి, నేను ~ ఇస్తాను
అపొ 3:19 యెహోవాయే మీకు ~ ఇస్తాడు
**సేవ,** 1స 2:11 చిన్నవాడు యెహోవా ~ చేస్తున్నాడు
మత్త 20:28 మానవ కుమారుడు ~ చేయడానికి వచ్చాడు
**సేవకుడిగా,** మార్కు 10:43 గొప్పవాడిగా ఉండాలనుకునేవాడు ~ ఉండాలి
**సేవకుడు,** యెష 42:1 ఇదిగో! నేను ఆదుకునే నా ~!
**సేవకులు,** యెష 65:13 నా ~ భోజనం చేస్తారు, కానీ మీరు
**సేవించండి,** కీర్త 100:2 సంతోషంతో యెహోవాను ~
**సేవించు,** 1ది 28:9 సంపూర్ణ హృదయంతో, ఇష్టపూర్వకంగా ~
**సేవిస్తారో,** యెహో 24:15 ఎవర్ని ~ ఎంచుకోండి
**సైనికుడిగా,** 2తి 2:4 ~ సేవచేసే వ్యక్తి వ్యాపారాల్లో పాల్గొనడు
**సైన్యం,** కీర్త 68:11 ప్రకటించే స్త్రీలు గొప్ప ~గా ఉన్నారు
**సైన్యాల,** జెక 4:6 ~ వల్ల కాదుగానీ, నా పవిత్రశక్తి వల్లే
**సైన్యాలు,** ప్రక 19:14 పరలోక ~ ఆయన్ని అనుసరిస్తున్నాయి
**సొంతం,** 1కొ 6:19 మీరు మీ ~ కాదు
**సొంత ఊరివాళ్ల,** 1థె 2:14 ~ చేతుల్లో కష్టాలు అనుభవించారు
**సొంత కోరికల,** 1కొ 2:14 ~ ప్రకారం ప్రవర్తించే వ్యక్తి
**సొంత ప్రయోజనం,** 1కొ 13:5 [ప్రేమ] ~ చూసుకోదు
**సొత్తు,** నిర్గ 19:5 నాకు ప్రత్యేకమైన ~ అవుతారు
**సొదొమ,** ఆది 19:24 ~ మీద అగ్నిగంధకాలు
2పే 2:6 దేవుడు బూడిద చేసిన ~ ఒక నమూనాగా ఉంది
యూదా 7 ~ గొమొర్రాలు హెచ్చరికగా ఉన్నాయి
**సొమ్మసిల్లకుండా,** యెష 40:31 ~ నడుచుకుంటూ వెళ్తారు
**సొమ్మసిల్లడు,** యెష 40:28 ఆయన ఎప్పుడూ ~, అలసిపోడు
**సొర చెట్టు,** యోనా 4:10 ~ విషయంలోనే ఇంత బాధపడుతున్నావే
**సొలొమోను,** 1రా 4:29 దేవుడు ~కు తెలివి ఇచ్చాడు
మత్త 6:29 పూర్తి వైభవంతో ఉన్న ~ కూడా అలంకరించబడలేదు

**సోదె,** సం 23:23 ఇశ్రాయేలుకు వ్యతిరేకమైన ~ ఏదీ లేదు
ద్వితీ 18:10 ~ చెప్పేవాడు నీ మధ్య ఉండకూడదు
**సోమరి,** సామె 19:24 ~ విందుపాత్రలో చెయ్యి ఉంచుతాడు
సామె 20:4 ~ చలికాలంలో పొలం దున్నడు
మత్త 25:26 ~వైన చెడ్డదాసుడా
**సోమరీ,** సామె 6:6 ~, చీమల దగ్గరికి వెళ్లు
**సోమరులుగా,** రోమా 12:11 కష్టపడి పనిచేయండి, ~ ఉండకండి
2పే 1:8 ~ ఉండరు, ప్రగతి సాధించకుండా ఉండరు
**సౌందర్యం,** సామె 31:30 ~ నశించిపోవచ్చు
యెహె 28:17 ~ వల్ల హృదయానికి పొగరెక్కింది
**సౌందర్యాన్ని,** సామె 6:25 ఆమె ~ నీ హృదయంలో ఆశించకు
**సౌమ్యంగా,** 1కొ 4:13 లేనిపోనివి కల్పించి చెప్పేవాళ్లతో ~ మాట్లాడుతున్నాం
**సౌమ్యత,** 1పే 3:4 ప్రశాంతత, ~ అనే లక్షణాలతో
**సౌలు,** 1స 15:11 ~ను రాజుగా చేసినందుకు విచారపడుతున్నాను
అపొ 7:58 పైవస్త్రాల్ని ~ అనే యువకుడి పాదాల దగ్గర
అపొ 8:3 ~ సంఘం మీద దాడిచేయడం
అపొ 9:1 ~ శిష్యుల్ని బెదిరిస్తూ, చంపేయాలని కోరుకున్నాడు
అపొ 9:4 ~, ~, నన్నెందుకు హింసిస్తున్నావు?
**స్తంభం,** ఆది 19:26 లోతు భార్య ఉప్పు ~ అయ్యింది
నిర్గ 13:22 మేఘ~, అగ్ని~
1తి 3:15 సత్యానికి ~, పునాది
**స్తంభాల్లా,** గల 2:9 సంఘానికి ~ కనిపించే
**స్తుతి,** 1ది 16:25 యెహోవా అత్యంత ~పాత్రుడు
**స్తుతించడం,** కీర్త 147:1 ఆయన్ని ~ మనోహరం, సరైనది
**స్త్రీ,** ఆది 3:15 నీకూ ~కీ శత్రుత్వం
ప్రస 7:26 లాంటి ~, మరణంకన్నా ఘోరమైనది
ప్రక 12:1 ఒక ~ సూర్యుణ్ణి ధరించి ఉంది
**స్త్రీలకు,** సామె 31:3 నీ బలాన్ని ~ ఇవ్వకు
**స్త్రీలను,** ద్వితీ 31:12 ప్రజల్ని అంటే పురుషుల్ని, ~ సమావేశపర్చండి
**స్థానాన్ని,** అపొ 1:20 అతని ~ వేరే వ్యక్తి
**స్థిరంగా,** 1కొ 15:58 ~, నిలకడగా ఉండండి
1కొ 16:13 విశ్వాసంలో ~ ఉండండి
కొలొ 2:7 విశ్వాసం ~ ఉండాలి
**స్థిరపర్చబడరు,** సామె 12:3 దుష్టత్వం వల్ల ఎవరూ ~
**స్నానం,** 2రా 5:10 యొర్దానులో ఏడుసార్లు ~ చేయి
**స్నేహం,** యాకో 4:4 లోకంతో ~ దేవునితో శత్రుత్వం
**స్నేహాన్ని,** కీర్త 25:14 యెహోవాతో దగ్గరి ~ అనుభవిస్తారు
**స్నేహితుడివీ,** కీర్త 55:13 నా దగ్గరి ~ బాగా తెలిసినవాడివీ
**స్నేహితుడు,** సామె 3:32 నిజాయితీపరులకు ఆయన దగ్గరి ~
సామె 17:17 నిజమైన ~ ఎల్లప్పుడూ ప్రేమిస్తాడు
సామె 18:24 సహోదరుడి కన్నా ఎక్కువగా ప్రేమించే ~
సామె 27:6 ~ చేసే గాయాలు నమ్మకమైనవి
యాకో 2:23 అబ్రాహాముకు యెహోవా ~ అనే పేరు వచ్చింది
**స్నేహితుడైన,** 2ది 20:7 నీ ~ అబ్రాహాము
**స్నేహితుల,** యోహా 15:13 ~ కోసం ప్రాణం పెట్టడం
**స్నేహితులు,** సామె 14:20 ధనవంతుడికి చాలామంది ~ ఉంటారు
యోహా 15:14 మీకు ఆజ్ఞాపిస్తున్న వాటిని చేస్తే ~గా ఉంటారు
**స్నేహితుల్ని,** సామె 16:28 లేనిపోనివి కల్పించి చెప్పేవాడు ~ విడదీస్తాడు
లూకా 16:9 అవినీతి లోకంలోని సంపదలతో ~ సంపాదించుకోండి
**స్పష్టంగా లేకపోతే,** 1కొ 14:8 శబ్దం ~ యుద్ధానికి ఎవరు
**స్వచ్ఛందంగా,** నిర్గ 36:2 ~ పనిచేసేలా ఎవరి హృదయమైతే కదిలించిందో
1ది 29:17 వీటన్నిటినీ ~ ఇచ్చాను
**స్వచ్ఛమైన,** హబ 1:13 నీ కళ్లు చెడును చూడలేనంత ~వి
జెఫ 3:9 ప్రజలకు ~ భాష నేర్పిస్తాను
మత్త 5:8 ~ హృదయం గలవాళ్లు సంతోషంగా ఉంటారు
**స్వతంత్రుల్ని,** యోహా 8:32 ఆ సత్యం మిమ్మల్ని ~ చేస్తుంది
**స్వరం,** 1రా 19:12 అగ్ని తర్వాత ప్రశాంతమైన, మెల్లని ~
యోహా 5:28 సమాధుల్లో ఉన్న వాళ్లందరూ ఆయన ~ విని
యోహా 10:27 నా గొర్రెలు నా ~ వింటాయి
**స్వరూపం,** ఆది 1:26 మన ~లో మనిషిని తయారుచేద్దాం
**స్వలింగ సంపర్కులైన,** 1కొ 6:9 ~ పురుషులు
**స్వస్థపర్చడం,** ప్రక 22:2 ఆకులు దేశాల్ని ~ కోసం ఉన్నాయి
**స్వాతంత్ర్యం,** రోమా 8:21 దేవుని పిల్లల మహిమగల ~
**స్వార్థానికి,** 2కొ 7:2 ఎవ్వర్నీ మా ~ వాడుకోలేదు
**స్వాస్థ్యం,** సం 18:20 నేనే మీ భాగం, నేనే మీ ~
**స్వాస్థ్యంగా,** ఎఫె 1:18 పవిత్రులకు ~ గొప్ప సంపదలు
**స్వీకరించండి,** రోమా 14:1 విశ్వాసంలో బలహీనంగా ఉన్న వ్యక్తిని ~
రోమా 15:7 క్రీస్తులా మీరు కూడా ఒకరినొకరు ~
**స్వీకరించాలా,** యోబు 2:10 దేవుని నుండి మేలును మాత్రమే ~?
**స్వేచ్ఛ,** 2కొ 3:17 యెహోవా పవిత్రశక్తి ఎక్కడ ఉంటుందో అక్కడ ~
1పే 2:16 ~ను సాకుగా ఉపయోగించుకోకుండా
2పే 2:19 ~ లభిస్తుందని వాగ్దానం చేస్తారు
**స్వేచ్ఛార్పణ,** 1ది 29:9 ప్రజలు ~లు ఇచ్చారు, సంతోషించారు

### హ

**హంతకుడు,** యోహా 8:44 మొదటి నుండి అతను ~
**హక్కుదారుడు,** యెహె 21:27 చట్టబద్ధమైన ~ వచ్చే వరకు
**హత్తుకొని,** యెహో 23:8 యెహోవాను ~ ఉండాలి
**హత్య,** నిర్గ 20:13 నువ్వు ~ చేయకూడదు
సం 35:6 ~ చేసిన వాళ్లు పారిపోవడానికి
**హద్దులు,** 1థె 4:6 ఎవ్వరూ ~ దాటకూడదు
**హనోకు,** ఆది 5:24 ~ దేవునితో నడుస్తూ ఉన్నాడు
**హల్లెలూయా. యెహోవాను స్తుతించండి చూడండి.**

**హాని,** కీర్త 23:4 ~ కలుగుతుందని భయపడను, నువ్వు తోడుగా
యెష 11:9 అవి ~ గానీ నాశనం గానీ చేయవు
**హామీ,** సామె 17:18 ~గా ఉంటానని చేతులు కలిపి
అపొ 17:31 తిరిగి బ్రతికించడం ద్వారా ~ ఇచ్చాడు
**హాయిగా,** లూకా 12:19 ~ ఉండు, తిను, తాగు, సంతోషించు
**హార్‌మెగిద్దోన్,** ప్రక 16:16 హీబ్రూ భాషలో దాని పేరు ~
**హింస,** కీర్త 11:5 ~ను ప్రేమించేవాళ్లంటే అసహ్యం
**హింసలు,** మత్త 13:21 ~ వస్తే వెంటనే విశ్వాసాన్ని వదిలేస్తారు
మార్కు 4:17 ~ వస్తే వాళ్లు వెంటనే విశ్వాసాన్ని వదిలేస్తారు
**హింసల్ని,** మార్కు 10:30 పిల్లల్ని, భూముల్ని వాటితోపాటు ~
**హింసాకొయ్య,** మత్త 10:38 తన ~ను మోసుకుంటూ నన్ను అనుసరించని
లూకా 9:23 ప్రతీరోజు తన ~ మోస్తూ
**హింసించబడుతున్నాం,** 2కొ 4:9 ~ కానీ విడిచిపెట్టబడలేదు
**హింసించబడే,** మత్త 5:10 ~వాళ్లు సంతోషంగా ఉంటారు
**హింసించాను,** అపొ 22:4 ప్రభువు మార్గాన్ని అనుసరిస్తున్న వాళ్లను ~
**హింసించినప్పుడు,** 1కొ 4:12 ~ ఓర్పుతో సహిస్తున్నాం
**హింసించే,** రోమా 12:14 ~వాళ్లను దీవిస్తూ ఉండండి
**హింసిస్తారు,** యోహా 15:20 నన్ను హింసించారంటే మిమ్మల్ని కూడా ~
**హింసిస్తున్నారు,** కీర్త 119:86 మనుషులు కారణం లేకుండా ~
**హిజ్కియా,** 2రా 19:15 ~ యెహోవా ముందు ప్రార్థించాడు
**హృదయం,** ఆది 6:5 వాళ్ల ~లోని ఆలోచనలన్నీ
ద్వితీ 6:6 ఈ మాటలు నీ ~లో ఉండాలి
1రా 8:38 ప్రతీ ఒక్కరికి వాళ్ల ~లోని వేదన తెలుసు
2ది 16:9 ఎవరి ~ తన పట్ల సంపూర్ణంగా ఉంటుందో
ఎజ్రా 7:10 ఎజ్రా తన ~ సిద్ధం చేసుకున్నాడు
సామె 17:22 సంతోష ~ మంచి ఔషధం
యిర్మీ 17:9 ~ అన్నిటికన్నా మోసకరమైంది
మత్త 15:19 హత్యలు, దొంగతనాలు ~లో నుండే వస్తాయి
మత్త 22:37 యెహోవాను నీ నిండు ~తో ప్రేమించాలి
లూకా 12:34 మీ సంపద ఎక్కడ ఉంటే మీ ~ కూడా అక్కడే
రోమా 7:22 నా ~లో నేను సంతోషిస్తున్నాను
హెబ్రీ 3:12 దేవునికి దూరమవ్వడం వల్ల దుష్ట ~గా మారిపోయే
**హృదయం నిండా,** లూకా 6:45 ~ ఏముంటే నోరు అదే మాట్లాడుతుంది
**హృదయాన్ని,** కీర్త 51:10 నాలో పవిత్ర ~ కలిగించు
కీర్త 51:17 విరిగి నలిగిన ~ తిరస్కరించవు
సామె 4:23 ~ భద్రంగా కాపాడుకో, దానిలో నుండే
సామె 28:26 ~ నమ్ముకునేవాడు మూర్ఖుడు
యిర్మీ 17:10 యెహోవా అనే నేను ~ పరిశీలిస్తున్నాను
అపొ 16:14 పౌలు చెప్తున్నవాటిని శ్రద్ధగా వినేలా ఆమె ~ తెరిచాడు
**హృదయాల,** యిర్మీ 31:33 నా నియమాల్ని వాళ్ల ~ మీద రాస్తాను
1యో 3:20 దేవుడు మన ~ కన్నా గొప్పవాడు
**హృదయాలు,** లూకా 21:34 ~ ఎన్నడూ ఉక్కిరిబిక్కిరి కాకుండా
లూకా 24:32 ఆయన మాట్లాడుతున్నప్పుడు మన ~ మండుతున్నట్టు
**హృదయాలు, మనసులు,** 2కొ 4:16 మన ~ రోజురోజుకీ నూతనమౌతున్నాయి
**హృదయాల్ని,** సామె 17:3 ~ పరిశీలించేది యెహోవాయే
ఎఫె 3:16 మీ ~ బలపర్చాలని
**హెచ్చరించినా,** యెహె 33:9 ప్రవర్తనను మార్చుకోమని దుష్టుణ్ణి ~
**హెచ్చరిక,** యెహె 3:17 నా ~ను వాళ్లకు చెప్పాలి
యెహె 33:4 ~ను పట్టించుకోకపోతే, చావుకు అతనే బాధ్యుడు
1కొ 10:11 మనకు ~గా ఉండడానికి అవి రాయబడ్డాయి
**హెచ్చరికలు,** 1కొ 10:6 ఈ విషయాలు మనకు ~గా ఉన్నాయి
**హేడిస్. సమాధి చూడండి.**
**హేబెలు,** ఆది 4:8 కయీను ~ మీద దాడిచేశాడు
మత్త 23:35 నీతిమంతుడైన ~ రక్తంతో మొదలుపెట్టి
**హోదా,** మత్త 22:16 మనుషుల ~ పట్టించుకోవు
గల 2:6 దేవుడు మనిషి ~ను చూడడు

## 0-9

**12,** మార్కు 3:14 ~ మందికి అపొస్తలులు అనే పేరు పెట్టాడు
**24,** ప్రక 4:4 ~ సింహాసనాలు, ~ మంది పెద్దలు
**70,** కీర్త 90:10 మా ఆయుష్షు ~ సంవత్సరాలు
దాని 9:2 యెరూషలేము ~ సంవత్సరాలు శిథిలాలుగా ఉంటుంది
దాని 9:24 నీ ప్రజల కోసం ~ వారాలు నిర్ణయించాడు
లూకా 10:1 ప్రభువు ~ మందిని ఎంచుకొని పంపించాడు
**77,** మత్త 18:22 ఏడుసార్లు కాదు, ~ సార్లు
**100,** మత్త 13:8 ~ రెట్లు ఎక్కువగా ఫలించడం
మత్త 18:12 ~ గొర్రెలు ఉండి వాటిలో ఒకటి తప్పిపోతే
మార్కు 10:30 ఇప్పుడు ~ రెట్లు ఎక్కువ పొందుతారు
**300,** న్యా 7:7 ~ మందితో మిమ్మల్ని రక్షిస్తాను
**500,** 1కొ 15:6 ~ కన్నా ఎక్కువమంది సహోదరులకు కనిపించాడు
**666,** ప్రక 13:18 ఆ సంఖ్య ~
**1,000,** ప్రక 20:2 ~ సంవత్సరాల పాటు సాతానును బంధించాడు
ప్రక 20:4 క్రీస్తుతోపాటు ~ సంవత్సరాలు రాజులుగా పరిపాలించారు
**4,000,** మార్కు 8:20 ~ మంది పురుషులకు ఏడు రొట్టెలు
**5,000,** మత్త 14:21 దాదాపు ~ మంది పురుషులు తిన్నారు
**1,44,000,** ప్రక 7:4 ముద్రించబడిన వాళ్ల సంఖ్య ~
ప్రక 14:3 భూమ్మీది నుండి కొన్న ~ మంది
**1,85,000,** 2రా 19:35 దూత ~ మందిని చంపేశాడు

# బైబిలు పదాల పదకోశం

## అ

**అకయ.** క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో అకయ అనేది రోమా పరిపాలన కిందవున్న దక్షిణ గ్రీసు ప్రాంతం. దాని రాజధాని కొరింథు. పెలపన్నీస్ ప్రాంతమంతా, అలాగే గ్రీసులోని మధ్యభాగం కూడా అకయలో భాగమే. (అపో 18:12) —అనుబంధం B13 చూడండి.

**అగాధం.** ఇది అబిస్సోస్ అనే గ్రీకు పదం నుండి వచ్చింది. దీనికి "చాలా లోతైన" లేదా "కొలవలేని, హద్దుల్లేని" అనే అర్థాలున్నాయి. క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో, ఈ పదాన్ని బంధించి ఉంచే చోటును లేదా బంధించబడిన స్థితిని సూచించడానికి వాడారు. సమాధి కూడా దీనిలోకే వస్తుంది, కానీ ఇది సమాధికి మాత్రమే పరిమితం కాదు.—లూకా 8:31; రోమా 10:7; ప్రక 20:3.

**అగ్ని సరస్సు.** 'అగ్నిగంధకాలతో మండే' సూచనార్థక స్థలం. ఇది 'రెండో మరణం' అని కూడా వర్ణించబడింది. పశ్చాత్తాపపడని పాపులు, అపవాది అందులో పడేయబడతారు. ఆఖరికి మరణం, సమాధి (లేదా హేడిస్) కూడా అందులో పడేయబడతాయి. పరలోక ప్రాణుల్ని, మరణాన్ని, హేడిస్‌ని అగ్ని ఏమీ చేయలేదు. అవి కూడా అందులో పడేయబడుతున్నాయి అంటే, ఈ సరస్సు నిత్యయాతన పడే స్థలాన్ని కాదుగానీ శాశ్వత నాశనాన్ని సూచిస్తుందని అర్థమౌతుంది. —ప్రక 19:20; 20:14, 15; 21:8.

**అజాజేలు.** ఈ హీబ్రూ పదానికి బహుశా "మాయమయ్యే మేక" అని అర్థం. ప్రాయశ్చిత్త రోజున, అజాజేలు పేరున చీటీ పడిన మేకను ఎడారిలోకి పంపేవాళ్లు, అలా అది సూచనార్థకంగా గడిచిన సంవత్సరంలో ఇశ్రాయేలు జనం చేసిన పాపాల్ని మోసుకెళ్లేది.—లేవీ 16:8, 10.

**అతి పవిత్ర స్థలం.** గుడారంలో, ఆ తర్వాత ఆలయంలో ఉన్న చాలా లోపలి గది. అక్కడ ఒప్పంద మందసం ఉండేది; దీన్ని అత్యంత పవిత్రమైనది అని కూడా అంటారు. మోషే ధర్మశాస్త్రం ప్రకారం అతి పవిత్ర స్థలంలోకి వెళ్లడానికి అనుమతి ఉన్న ఏకైక వ్యక్తి ప్రధానయాజకుడు మాత్రమే. ప్రధానయాజకుడు ప్రతీ సంవత్సరం ప్రాయశ్చిత్త రోజున మాత్రమే ఆ స్థలంలోకి వెళ్లవచ్చు.—నిర్గ 26:33; లేవీ 16:2, 17; 1రా 6:16; హెబ్రీ 9:3.

**అదారు.** ఇది బబులోను చెర తర్వాత, యూదుల పవిత్ర క్యాలెండరులో 12వ నెల, వ్యవసాయ క్యాలెండరులో 6వ నెల. ఇది మన క్యాలెండరులో ఫిబ్రవరి మధ్య నుండి మార్చి మధ్య వరకు ఉంటుంది. (ఎస్తే 3:7)—అనుబంధం B15 చూడండి.

**అద్భుతాలు; శక్తివంతమైన పనులు.** మనుషులకు తెలిసిన శక్తులన్నిటినీ మించిన పనులు లేదా సంఘటనలు. అవి మానవాతీత శక్తి వల్ల జరుగుతాయని అంటారు. బైబిల్లో కొన్నిసార్లు "సూచనలు" అనే పదాన్ని పర్యాయపదంగా వాడారు.—నిర్గ 4:21; అపో 4:22; హెబ్రీ 2:4.

**అపరాధ పరిహారార్థ బలి.** ఒక వ్యక్తి తన పాపాల్ని బట్టి అర్పించే బలి. ఇతర పాపపరిహారార్థ బలులకు దీనికి కొంచెం తేడా ఉంది. కొన్ని ఒప్పంద హక్కుల్ని నెరవేర్చడానికి లేదా పాపం చేసి పశ్చాత్తాపపడిన వ్యక్తి తాను కోల్పోయిన హక్కుల్ని తిరిగి పొందడానికి, శిక్ష నుండి విముక్తి పొందడానికి దీన్ని అర్పించేవాడు.—లేవీ 7:37; 19:22; యెష 53:10.

**అపవాది.** క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో, సాతానును వర్ణించడానికి ఉపయోగించిన పేరు. దీనికి "నిందలు వేసేవాడు" అని అర్థం. యెహోవా గురించి, ఆయన మంచిమాట గురించి, ఆయన పవిత్రమైన పేరు గురించి లేనిపోనివి కల్పించి చెప్పిన వాళ్లలో, నిందలు వేసినవాళ్లలో సాతాను ముఖ్యుడు, మొట్టమొదటివాడు. అందుకే అతనికి ఈ పేరు ఇవ్వబడింది. —మత్త 4:1; యోహా 8:44; ప్రక 12:9.

**అపవిత్రం.** భౌతికంగా మురికిగా ఉండడాన్ని లేదా నైతిక నియమాలు మీరడాన్ని సూచించవచ్చు. బైబిల్లో ఈ పదం తరచూ మోషే ధర్మశాస్త్రం ప్రకారం అంగీకారంకాని లేదా పవిత్రంగాలేని దాన్ని సూచిస్తుంది. (లేవీ 5:2; 13:45; మత్త 10:1; అపో 10:14; ఎఫె 5:5)—శుద్ధమైన చూడండి.

**అపారదయ.** దీని గ్రీకు పదం ముఖ్యంగా ప్రీతికరమైన, మనోహరమైన దాన్ని సూచిస్తుంది. దయతో ఇచ్చే బహుమతిని లేదా దయతో ఇవ్వడాన్ని సూచించడానికి దీన్ని తరచూ ఉపయోగించారు. దేవుని అపారదయను సూచించడానికి ఈ పదాన్ని ఉపయోగించినప్పుడు, తిరిగిస్తారని ఆశించకుండా దేవుడు ఉదారంగా ఇచ్చే ఒక ఉచిత బహుమతిని వర్ణిస్తుంది. కాబట్టి ఈ పదం దేవుడు సమృద్ధిగా ఇవ్వడాన్ని, మనుషులపట్ల ఆయనకున్న గొప్ప ప్రేమను, దయను సూచిస్తుంది. ఈ గ్రీకు పదాన్ని "అనుగ్రహం," "దయతో ఇచ్చిన బహుమానం" లాంటి మాటలతో కూడా అనువదించారు. ఒక వ్యక్తి కష్టపడకున్నా, అతనికి అర్హత లేకున్నా, కేవలం ఇచ్చే వ్యక్తి తన ఔదార్యంతో పురికొల్పబడి దీన్ని ఇస్తాడు.—2కొ 6:1; ఎఫె 1:7.

**అపొస్తలుడు.** ఈ పదానికి ప్రాథమికంగా "పంపబడినవాడు" అనే అర్థం ఉంది. యేసు గురించి, ఇతరులకు సేవచేయడానికి పంపించబడిన కొంతమంది గురించి చెప్తున్నప్పుడు ఈ పదాన్ని వాడారు. అయితే యేసు స్వయంగా ఎంపిక చేసుకున్న 12 మంది నియమిత ప్రతినిధుల గుంపులోని శిష్యుల్ని సూచించడానికి ఈ పదాన్ని ఎక్కువసార్లు వాడారు.—మార్కు 3:14; అపో 14:14.

**అబీబు.** ఇది మొదట్లో యూదుల పవిత్ర క్యాలెండరులో మొదటి నెల, వ్యవసాయ క్యాలెండరులో 7వ నెల. ఆ పేరుకు

"పచ్చని వెన్నులు (ధాన్యం)" అని అర్థం. ఇది మన క్యాలెండరులో మార్చి మధ్య నుండి ఏప్రిల్ మధ్య వరకు ఉంటుంది. యూదులు బబులోను నుండి తిరిగొచ్చాక దాన్ని "నీసాను" అని పిలిచారు. (ద్వితీ 16:1)—అనుబంధం B15 చూడండి.

**అబ్.** ఇది బబులోను చెర తర్వాత, యూదుల పవిత్ర క్యాలెండరులో 5వ నెల, వ్యవసాయ క్యాలెండరులో 11వ నెల. ఇది మన క్యాలెండరులో జూలై మధ్య నుండి ఆగస్టు మధ్య వరకు ఉంటుంది. బైబిల్లో అబ్ అనే పేరు లేదుగానీ దాన్ని "ఐదో నెల" అన్నారు. (సం 33:38; ఎజ్రా 7:9)—అనుబంధం B15 చూడండి.

**అభిషేకించడం.** హీబ్రూ భాషలో ఉపయోగించిన పదానికి ప్రాథమికంగా "ద్రవాన్ని పూయడం" అని అర్థం. ఒక వ్యక్తిని గానీ వస్తువును గానీ ప్రత్యేకమైన సేవకు సమర్పించారనడానికి గుర్తుగా తైలం రాసేవాళ్లు. క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో, పరలోక నిరీక్షణ కోసం ఎంచుకోబడిన వాళ్లమీద పవిత్రశక్తి కుమ్మరించడం గురించి చెప్తున్నప్పుడు కూడా ఈ పదాన్ని ఉపయోగించారు.—నిర్గ 28:41; 1స 16:13; 2కొ 1:21.

**అమావాస్య.** యూదుల క్యాలెండరులో ప్రతీనెల మొదటి రోజు. అందరూ కలుసుకోవడానికి, విందులు చేసుకోవడానికి, ప్రత్యేక బలులు అర్పించడానికి కేటాయించిన రోజుగా దీన్ని ఆచరించేవాళ్లు. తర్వాత, ఇది ప్రాముఖ్యమైన జాతీయ పండుగగా మారింది. ఆ రోజున ప్రజలు పనిచేసేవాళ్లు కాదు.—సం 10:10; 2ది 8:13; కొలొ 2:16.

**అరామిక్.** ఇది ఒక భాష పేరు. దీనికి హీబ్రూ భాషతో చాలా దగ్గరి సంబంధం ఉంది. ఈ భాషలో హీబ్రూ అక్షరమాలనే ఉపయోగించేవాళ్లు. మొదట్లో ఈ భాషను అరామీయులు మాట్లాడేవాళ్లు. కానీ ఆ తర్వాత ఇది అష్షూరు, బబులోను సామ్రాజ్యాల్లో అంతర్జాతీయ వ్యాపార భాషగా, వ్యవహార భాషగా మారిపోయింది. అంతేకాదు, పారసీక సామ్రాజ్యంలో ఇది అధికార కార్యనిర్వాహక భాషగా ఉండేది. (ఎజ్రా 4:7) ఎజ్రా, యిర్మీయా, దానియేలు పుస్తకాల్లోని కొన్ని భాగాలు అరామిక్ భాషలో రాయబడ్డాయి.—ఎజ్రా 4:8–6:18; 7:12-26; యిర్మీ 10:11; దాని 2:4బి–7:28.

**అరాము; అరామీయులు.** ముఖ్యంగా లెబానోను పర్వతాల నుండి మెసొపొతమియ వరకు, ఉత్తరాన టౌరస్ పర్వతాల నుండి దక్షిణాన దమస్కు, ఆ తర్వాతి ప్రాంతం వరకు ఉన్న ప్రాంతాల్లో నివసించిన షేము కుమారుడైన అరాము వంశస్థులు. హీబ్రూలో ఈ ప్రాంతాన్ని అరాము అని పిలిచేవాళ్లు; తర్వాత దీన్నే సిరియా అని, ఇందులో నివసించినవాళ్లను సిరియన్లు అని పిలిచేవాళ్లు.—ఆది 25:20; ద్వితీ 26:5; హోషే 12:12.

**అరేయొపగు.** ఇది ఏథెన్సులో ఉన్న ఒక పెద్ద కొండ. ఇది అక్రొపోలిస్‌కు వాయవ్య దిశలో ఉంది. అరేయొపగు అనేది ఒక సభ (న్యాయస్థానం) పేరు కూడా; అక్కడ సమావేశాలు జరిగేవి. పౌలు తన నమ్మకాలు వివరించేలా స్తోయికుల, ఎపికూరీయుల తత్త్వవేత్తలు అతన్ని అరేయొపగుకు తీసుకొచ్చారు.—అపొ 17:19.

**అలబాస్టర్.** ఐగుప్తులోని అలబాస్ట్రన్ ప్రాంతం దగ్గర దొరికే ఒక రాయితో తయారుచేసిన చిన్న అత్తరు బుడ్డీలను అలబాస్టర్ అంటారు. సాధారణంగా వాటి మూతి భాగం సన్నగా ఉంటుంది; దానివల్ల వాటిలో ఉన్న ఖరీదైన అత్తరు కొంచెం కూడా కారిపోకుండా మూత గట్టిగా బిగించడం వీలౌతుంది. తర్వాతి కాలంలో ఆ రాయికి కూడా అలబాస్టర్ అనే పేరే వచ్చింది.—మార్కు 14:3, అధస్సూచి.

**అలమోతు.** ఇది సంగీతానికి సంబంధించిన పదం. దీనికి "కన్యలు; యువతులు" అని అర్థం. ఇది బహుశా యువతుల ఉచ్చస్వరాన్ని సూచిస్తుండవచ్చు. సంగీతాన్ని ఉచ్చస్వరంలో వాయించాలని సూచించడానికి దీన్ని ఉపయోగించి ఉండవచ్చు.—1ది 15:20; కీర్త 46:పైవిలాసం.

**అల్లాడించే అర్పణ.** ఈ అర్పణను ఆరాధకుడు తన చేతులతో పట్టుకునేవాడు, యాజకుడు తన చేతుల్ని అతని చేతుల కింద ఉంచి ముందుకు, వెనకకు కదిలించేవాడు; లేదా యాజకుడు ఆ అర్పణను తన చేతుల్లోకి తీసుకుని ముందుకు, వెనకకు కదిలించేవాడు. ఇలా కదిలించడం లేదా అల్లాడించడం బలి అర్పణల్ని యెహోవాకు **అర్పించడాన్ని** సూచిస్తుంది.—లేవీ 7:30.

**అష్తారోతు.** కనానీయుల యుద్ధ, సంతాన సాఫల్య దేవత; బయలు దేవుని భార్య.—1స 7:3.

**అసెల్జీయ.**—లెక్కలేనితనం చూడండి.

**అహరోను కుమారులు.** లేవి మనవడైన అహరోను వంశస్థులు. మోషే ధర్మశాస్త్రం ప్రకారం మొట్టమొదట ప్రధాన యాజకునిగా ఎంచుకోబడిన వ్యక్తి ఇతను. అహరోను కుమారులు గుడారంలో, ఆలయంలో యాజక విధులు నిర్వహించేవాళ్లు.—1ది 23:28.

## ఆ

**ఆకాశరాణి.** యిర్మీయా కాలంలో మతభ్రష్టులైన ఇశ్రాయేలీయులు పూజించిన ఒక దేవత బిరుదు. ఈ బిరుదు బబులోనీయుల ఇష్తార్ (అస్టార్టె) దేవతను సూచిస్తుందని కొందరు అంటారు. అంతకుముందు సుమేరియన్లు ఆమెలాంటి ఇంకో దేవతను, అంటే "ఆకాశరాణి" అనే అర్థం ఉన్న ఇనానా దేవతను ఆరాధించేవాళ్లు. ఈమె ఆకాశ దేవత మాత్రమే కాదు, సంతాన సాఫల్య దేవత కూడా. ఒక ఐగుప్తీయుల చెక్కడంలో అస్టార్టె "ఆకాశ యజమానురాలు" అని కూడా పిలవబడింది.—యిర్మీ 44:19.

**ఆమేన్.** ఈ మాటకు, "అలాగే జరగాలి" లేదా "ఖచ్చితంగా" అని అర్థం. ఈ పదం అమన్ అనే హీబ్రూ మూలపదం నుండి వచ్చింది. దానికి "నమ్మకంగా, నమ్మదగిన విధంగా ఉండడం" అనే అర్థాలు ఉన్నాయి. ఒక ఒట్టుకు, ప్రార్థనకు లేదా మాటకు అంగీకారం తెలపడానికి "ఆమేన్" అని అనేవాళ్లు. ప్రకటన గ్రంథంలో, ఈ పదాన్ని యేసుకు బిరుదుగా ఉపయోగించారు.—ద్వితీ 27:26; 1ది 16:36; ప్రక 3:14.

**ఆలయం.** యెరూషలేములో ఇశ్రాయేలీయుల ఆరాధనకు కేంద్రంగా ఉన్న శాశ్వత కట్టడం, ఇది ఒక చోటి నుండి ఇంకో చోటికి తీసుకెళ్లగలిగే గుడారం స్థానంలో వచ్చింది. మొట్టమొదటి ఆలయాన్ని సొలొమోను కట్టించాడు, దాన్ని

బబులోనీయులు నాశనం చేశారు. రెండో ఆలయాన్ని బబులోను చెర నుండి తిరిగొచ్చిన తర్వాత జెరుబ్బాబెలు కట్టించాడు. ఆ తర్వాత హేరోద్ ద గ్రేట్ దాన్ని తిరిగి కట్టించాడు. ఈ ఆలయాన్ని లేఖనాల్లో ఎక్కువగా "యెహోవా మందిరం" అని పిలిచారు. (ఎజ్రా 1:3; 6:14, 15; 1ది 29:1; 2ది 2:4; మత్త 24:1)—అనుబంధం B8, B11 చూడండి.

**ఆల్ఫా, ఓమెగ.** ఇవి గ్రీకు అక్షరమాలలో మొదటి, చివరి అక్షరాలు; ప్రకటన గ్రంథంలో ఈ రెండు పదాల్ని కలిపి దేవునికి బిరుదుగా మూడుసార్లు ఉపయోగించారు. ఈ మూడు సందర్భాల్లో, ఆ పదాలకు 'మొదటి, చివరి' అలాగే 'ఆరంభం, ముగింపు' అనే అర్థమే ఉంది.—ప్రక 1:8; 21:6; 22:13.

**ఆశ్రయపురాలు.** ఇవి లేవీయుల నగరాలు. అనుకోకుండా ఎవరినైనా చంపిన వ్యక్తి, ప్రతీకారం తీర్చుకునే వ్యక్తి నుండి తనను తాను కాపాడుకోవడానికి ఈ నగరాలకు వెళ్లేవాడు. యెహోవా నిర్దేశం కింద మొదట మోషే, ఆ తర్వాత యెహోషువ వాగ్దాన దేశమంతటా అలాంటి ఆరు నగరాల్ని ఏర్పాటు చేశారు. పారిపోయి వచ్చిన వ్యక్తి ఆ నగరానికి చేరుకున్నాక, నగర ద్వారం దగ్గరున్న పెద్దలకు తన వ్యాజ్యాన్ని వినిపించేవాడు, తర్వాత వాళ్లు అతన్ని లోపలికి రానిచ్చేవాళ్లు. కావాలని హత్య చేసిన వ్యక్తి ఈ ఏర్పాటును ఉపయోగించుకునే వీలు లేకుండా, పారిపోయి వచ్చిన వ్యక్తి తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవడానికి హత్య జరిగిన నగరంలో న్యాయ విచారణకు హాజరవ్వాలి. అతను నిర్దోషి అని తేలితే, ఆ ఆశ్రయపురానికి తిరిగెళ్లి తాను చనిపోయేంతవరకు, లేదా ప్రధానయాజకుడు చనిపోయేంతవరకు దాని సరిహద్దుల లోపలే ఉండాలి.—సం 35:6, 11-15, 22-29; యెహో 20:2-8.

**ఆసియా.** క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో, రోమా ఆధిపత్యం కింద ఉన్న ఒక ప్రాంతం. ఇప్పటి పశ్చిమ టర్కీ అందులో భాగంగా ఉండేది; అలాగే కోస్తా ప్రాంతానికి దగ్గర్లో ఉన్న సమొసు, పత్మాసు వంటి కొన్ని ద్వీపాలు కూడా అందులో భాగంగా ఉండేవి. అప్పటి ఆసియా రాజధాని ఎఫెసు. (అపొ 20:16; ప్రక 1:4)—అనుబంధం B13 చూడండి.

## ఇ

**ఇతియోపియా.** ఐగుప్తుకు దక్షిణాన ఉన్న ప్రాచీన దేశం. ఇప్పటి ఈజిప్టులో దక్షిణాన చిట్టచివర ఉన్న ప్రాంతం, అలాగే ఇప్పటి సూడాన్‌లోని ఉత్తర సగభాగం అప్పటి ఇతియోపియాలో ఉండేవి. కొన్నిసార్లు హీబ్రూలో "కూషు" అనే ప్రాంతాన్ని సూచించడానికి ఈ పదాన్ని ఉపయోగించారు. —ఎస్తే 1:1.

**ఇల్లూరికు.** గ్రీసుకు వాయవ్య దిశలో ఉన్న రోమా ప్రాంతం. పౌలు తన పరిచర్యలో భాగంగా ఇల్లూరికు వరకు వెళ్లాడు. అయితే ఆయన ఇల్లూరికులో కూడా ప్రకటించాడా లేక కేవలం అక్కడి వరకు వెళ్లాడా అన్నది బైబిలు చెప్పట్లేదు. (రోమా 15:19)—అనుబంధం B13 చూడండి.

**ఇశ్రాయేలు.** దేవుడు యాకోబుకు ఇచ్చిన పేరు. తర్వాతి కాలంలో అతని వంశస్థులందర్నీ కలిపి ఇశ్రాయేలు అని పిలవడం మొదలైంది. యాకోబు 12 మంది కుమారుల వంశస్థుల్ని తరచూ ఇశ్రాయేలు కుమారులు, ఇశ్రాయేలు కుటుంబం, ఇశ్రాయేలు ప్రజలు (పురుషులు), లేదా ఇశ్రాయేలీయులు అని పిలిచారు. దక్షిణ రాజ్యం నుండి విడిపోయిన పది గోత్రాల ఉత్తర రాజ్యాన్ని కూడా ఇశ్రాయేలు అని పిలిచారు. ఆ తర్వాతి కాలంలో ఈ పదం అభిషిక్త క్రైస్తవుల్ని సూచించడానికి ఉపయోగించబడింది, వాళ్లు "దేవుని ఇశ్రాయేలు" అని పిలవబడ్డారు.—గల 6:16; ఆది 32:28; 2స 7:23; రోమా 9:6.

## ఈ

**ఈ వ్యవస్థ ముగింపు.** సాతాను అధికారం కిందవున్న వ్యవస్థ అంతానికి ముందున్న కాలం. ఇది క్రీస్తు ప్రత్యక్షత కాలానికి సమాంతరంగా నడుస్తుంది. యేసు నిర్దేశంలో దేవదూతలు "నీతిమంతుల మధ్య నుండి దుష్టుల్ని వేరుచేసి" నాశనం చేస్తారు. (మత్త 13:40-42, 49) యేసు శిష్యులు ఆ "ముగింపు" ఎప్పుడు వస్తుందో తెలుసుకోవాలనుకున్నారు. (మత్త 24:3) ఆ సమయం వరకు తన అనుచరులకు తోడుగా ఉంటానని పరలోకానికి వెళ్లేముందు యేసు వాళ్లకు మాటిచ్చాడు.—మత్త 28:20.

**ఈఫా.** ధాన్యాన్ని కొలవడానికి ఉపయోగించే ఒక ఘన కొలత, ఆ కొలిచే పాత్రను కూడా ఈఫా అంటారు. ఇది ఒక ద్రవ బాత్ కొలతతో, అంటే 22 లీటర్లతో సమానం. (నిర్గ 16:36; యెహె 45:10)—అనుబంధం B14 చూడండి.

## ఉ

**ఉన్నత స్థలం.** ఇది సాధారణంగా ఒక కొండ మీద, పర్వతం మీద లేదా వేదిక మీద ఉండే ఆరాధనా స్థలం. కొన్ని సందర్భాల్లో వీటిని దేవుణ్ణి ఆరాధించడానికి ఉపయోగించినా, అవి ఎక్కువగా అబద్ధ దేవుళ్ల పూజతో ముడిపెట్టబడ్డాయి.—సం 33:52; 1రా 3:2; యిర్మీ 19:5.

**ఉపపత్నులు.** బహుభార్యత్వంలో ఒక వ్యక్తికి ఉన్న భార్య (లేదా, భార్యలు) కాకుండా అతను పెళ్లి చేసుకున్న మిగతా స్త్రీలు. భార్యలకు ఉన్నన్ని హక్కులు వీళ్లకు ఉండేవికాదు. ఎక్కువగా దాసురాళ్లే ఉపపత్నులుగా ఉండేవాళ్లు.—నిర్గ 21:8; 2స 5:13; 1రా 11:3.

**ఉపవాసం.** కొంత సమయం పాటు ఏ రకమైన ఆహారమూ తీసుకోకపోవడం. ఇశ్రాయేలీయులు ప్రాయశ్చిత్త రోజున, అలాగే కష్టసమయాల్లో, దేవుని నిర్దేశం అవసరమైన సమయంలో ఉపవాసం ఉండేవాళ్లు. యూదులు తమ చరిత్రలో జరిగిన విపత్కర సంఘటనలకు గుర్తుగా సంవత్సరంలో నాలుగుసార్లు ఉపవాసం ఏర్పాటు చేసుకున్నారు. క్రైస్తవులు ఉపవాసం ఉండాల్సిన అవసరం లేదు.—ఎజ్రా 8:21; యెష 58:6; లూకా 18:12.

## ఊ

**ఊరీము, తుమ్మీము.** మొత్తం జనానికి సంబంధించిన ముఖ్యమైన ప్రశ్నలకు యెహోవా ఇచ్చే జవాబు ఏంటో తెలుసుకోవడానికి ప్రధానయాజకుడు వీటిని చీటీల్లా ఉపయోగించేవాడు. ప్రధానయాజకుడు గుడారంలోకి ప్రవేశించేటప్పుడు అతని వక్షపతకంలో ఇవి ఉండేవి. బబులోనీయులు యెరూషలేమును నాశనం చేసిన తర్వాత వీటిని ఉపయోగించడం ఆగిపోయి ఉండవచ్చు.—నిర్గ 28:30; నెహె 7:65.

## ఎ

**ఎడారి.** హీబ్రూ లేఖనాల్లో కొన్నిచోట్ల ఈ పదం నిర్మానుష్య ప్రదేశాల్ని, అడవుల్ని కూడా సూచిస్తుంది. గ్రీకు లేఖనాల్లో ఈ పదాన్ని ఇసుక, బండరాళ్లతో కూడిన ఎండిపోయిన ప్రాంతాల్ని వర్ణించడానికి ఉపయోగించారు. (యోహా 3:14) అయితే సంవత్సరంలోని ఆయా సమయాల్లో పచ్చిక ఉండడం వల్ల ఆ ప్రాంతాల్లో పశువుల్ని మేపే అవకాశముంది. (లూకా 15:4) కొన్ని సందర్భాల్లో ఒక ప్రాంతంలోని భౌతిక అంశాల్ని కాకుండా అక్కడ తక్కువ జనాభా ఉందని సూచించడానికి ఈ పదం ఉపయోగించబడింది.

**ఎదోము.** ఇది ఇస్సాకు కుమారుడైన ఏశావు మరో పేరు. ఏశావు (ఎదోము) వంశస్థులు మృత సముద్రానికి, అకాబా సింధుశాఖకు మధ్య ఉన్న శేయీరు కొండ ప్రాంతంలో నివాసం ఏర్పర్చుకున్నారు. ఆ ప్రాంతం ఎదోము అని పిలవబడింది. (ఆది 25:30; 36:8)—అనుబంధం B3, B4 చూడండి.

**ఎపికూరీయుల తత్త్వవేత్తలు.** గ్రీకు తత్త్వవేత్త ఎపికూరు (సా.శ.పూ. 341-270) అనుచరులు. సొంత సుఖాలే జీవిత అంతిమ లక్ష్యం అన్నది వాళ్ల సిద్ధాంతం.—అపొ 17:18.

**ఎఫ్రాయిము.** యోసేపు రెండో కుమారుడి పేరు; తర్వాతి కాలంలో ఇశ్రాయేలు గోత్రాల్లో ఒక గోత్రాన్ని ఈ పేరుతో పిలిచారు. ఇశ్రాయేలు రెండు భాగాలుగా విడిపోయిన తర్వాత పది గోత్రాల రాజ్యం ఈ పేరుతోనే పిలవబడింది, ఎందుకంటే వాటిలో అది ముఖ్యమైన గోత్రం.—ఆది 41:52; యిర్మీ 7:15.

## ఏ

**ఏతనీము.** ఇది యూదుల పవిత్ర క్యాలెండరులో 7వ నెల, వ్యవసాయ క్యాలెండరులో మొదటి నెల. ఇది మన క్యాలెండరులో సెప్టెంబరు మధ్య నుండి అక్టోబరు మధ్య వరకు ఉంటుంది. యూదులు బబులోను నుండి తిరిగొచ్చిన తర్వాత, దీనికి తిష్రీ అనే పేరు వచ్చింది. (1రా 8:2)—అనుబంధం B15 చూడండి.

**ఏఫోదు.** యాజకులు బట్టల పైన ధరించే చిన్న వస్త్రం. ప్రధానయాజకుడు ఒక ప్రత్యేకమైన ఏఫోదును ధరించేవాడు, దానిమీద 12 రత్నాలు పొదిగిన వక్షపతకం ఉండేది. (నిర్గ 28:4, 6)—అనుబంధం B5 చూడండి.

**ఏలూలు.** ఇది బబులోను చెర తర్వాత, యూదుల పవిత్ర క్యాలెండరులో 6వ నెల, వ్యవసాయ క్యాలెండరులో 12వ నెల. ఇది మన క్యాలెండరులో ఆగస్టు మధ్య నుండి సెప్టెంబరు మధ్య వరకు ఉంటుంది. (నెహె 6:15)—అనుబంధం B15 చూడండి.

## ఒ

**ఒట్టు.** ఒక విషయం నిజమని చెప్పడానికి, లేదా ఏదైనా చేస్తానని గానీ, చేయనని గానీ మాట ఇవ్వడానికి సాధారణంగా తమకన్నా పైస్థానంలో ఉన్నవాళ్లకు, ముఖ్యంగా దేవునికి చేసే ప్రమాణం. యెహోవా ఒట్టేసి ప్రమాణం చేయడం ద్వారా, అబ్రాహాముతో తాను చేసిన ఒప్పందాన్ని బలపర్చాడు.—ఆది 14:22; హెబ్రీ 6:16, 17.

**ఒప్పంద మందసం.** దీన్ని సాక్ష్యపు మందసం అని కూడా పిలిచేవాళ్లు. ఇది తుమ్మ కర్రతో తయారుచేసి, బంగారు రేకు తొడిగిన పెట్టె. ఇది గుడారంలోని అతి పవిత్ర స్థలంలో ఉండేది. ఆ తర్వాతి కాలంలో దీన్ని సొలొమోను నిర్మించిన ఆలయంలోని అతి పవిత్ర స్థలంలో పెట్టారు. దీనికి బంగారంతో చేసిన గట్టి మూత ఉండేది. ఆ మూత మీద రెండు కెరూబులు ఎదురెదురుగా ఉండేవి. ఆ మందసంలో ముఖ్యంగా పది ఆజ్ఞలు ఉన్న రెండు రాతిపలకలు ఉండేవి. వీటిని సాక్ష్యంగా ఉండే రాతి పలకలు అని కూడా అనేవాళ్లు. (నిర్గ 25:22; 31:18; ద్వితీ 31:26; 1రా 6:19; హెబ్రీ 9:4)—అనుబంధం B5, B8 చూడండి.

**ఒప్పందం/నిబంధన.** ఏదైనా ఒక పని చేసేందుకు లేదా చేయకుండా ఉండేందుకు దేవునికి, మనుషులకు మధ్య గానీ మనుషుల్లోనే రెండు పక్షాల మధ్య గానీ లాంఛనప్రాయంగా జరిగే ఒడంబడిక. కొన్నిసార్లు కేవలం ఒక పక్షం వాళ్లే ఒప్పందంలోని షరతుల్ని పాటించాల్సి ఉండేది (ఇది ఏకపక్ష ఒప్పందం; ఇది చాలామట్టుకు వాగ్దాన రూపంలోనే ఉంటుంది). వేరే ఒప్పందాల్లో ఇరుపక్షాల వాళ్లు షరతుల్ని పాటించాల్సి ఉండేది (ఇవి ద్వైపాక్షిక ఒప్పందాలు). దేవుడు మనుషులతో చేసిన ఒప్పందాల గురించే కాకుండా, మనుషుల మధ్య, గోత్రాల మధ్య, దేశాల మధ్య లేదా ప్రజల గుంపుల మధ్య జరిగిన ఒప్పందాల గురించి కూడా బైబిలు ప్రస్తావిస్తోంది. ఎంతగానో ప్రభావం చూపించిన కొన్ని ఒప్పందాలు ఏంటంటే: దేవుడు అబ్రాహాముతో, దావీదుతో, ఇశ్రాయేలు జనంతో (ధర్మశాస్త్ర ఒప్పందం), దేవుని ఇశ్రాయేలుతో (కొత్త ఒప్పందం) చేసిన ఒప్పందాలు.—ఆది 9:11; 15:18; 21:27; నిర్గ 24:7; 2ది 21:7.

## ఓ

**ఓమెరు.** ఇది ఒక ఘన కొలత, 2.2 లీటర్లతో సమానం. ఇది ఈఫాలో పదోవంతు. (నిర్గ 16:16, 18)—అనుబంధం B14 చూడండి.

## క

**కనాను.** నోవహు మనవడు, హాము నాలుగో కుమారుడు. కనాను నుండి వచ్చిన 11 గోత్రాలు క్రమక్రమంగా మధ్యధరా సముద్రానికి తూర్పు వైపున ఐగుప్తు, సిరియాల మధ్య ఉన్న ప్రాంతంలో నివసించాయి. ఆ ప్రాంతాన్నే "కనాను దేశం" అని పిలిచారు. (లేవీ 18:3; ఆది 9:18; అపొ 13:19)—అనుబంధం B4 చూడండి.

**కప్పం.** ఒక దేశం లేదా పరిపాలకుడు విధేయతకు గుర్తుగా మరో దేశానికి లేదా పరిపాలకునికి చెల్లించే సొమ్ము. శాంతిని కాపాడుకోవడానికి లేదా రక్షణను పొందడానికి ఇలా చెల్లించేవాళ్లు. (2రా 3:4; 18:14-16; 2ది 17:11) ఈ పదం ఒక వ్యక్తికి విధించే పన్నును కూడా సూచిస్తుంది.—నెహె 5:4; రోమా 13:7.

**కల్దీయ; కల్దీయులు.** టైగ్రిస్, యూఫ్రటీసు నదుల డెల్టా ప్రాంతం, ఆ ప్రాంతంలో నివసించిన ప్రజలు. కొంతకాలానికి, మొత్తం బాబిలోనియాను, దాని ప్రజల్ని సూచించడానికి ఈ పదాలు ఉపయోగించారు. "కల్దీయులు" అనే పదం చదువుకున్నవాళ్ల ఒక గుంపును కూడా సూచిస్తుంది. వీళ్లు విజ్ఞానశాస్త్రాన్ని, చరిత్రను, భాషల్ని, ఖగోళ శాస్త్రాన్ని

అధ్యయనం చేసేవాళ్లు కానీ ఇంద్రజాలాన్ని, జ్యోతిష్యాన్ని అభ్యసించేవాళ్లు.—ఎజ్రా 5:12; దాని 4:7; అపో 7:4.

**కళ్లం.** ధాన్యపు గింజల్ని కాండం నుండి, పొట్టు నుండి వేరు చేయడాన్ని నూర్చడం అంటారు; అలా చేసే స్థలాన్ని కళ్లం అంటారు. ధాన్యాన్ని నూర్చడం కోసం కర్రతో కొట్టేవాళ్లు. ఒకవేళ ధాన్యం ఎక్కువగా ఉంటే, జంతువులు లాగే చెక్క పలకలు లేదా రోలర్ల లాంటి ప్రత్యేకమైన పరికరాలు ఉపయోగించేవాళ్లు. కళ్లంలో పరిచివున్న ధాన్యం మీద ఆ పరికరాల్ని తిప్పేవాళ్లు. కళ్లం అనేది చదునుగా, వృత్తాకారంలో ఉంటుంది; అది సాధారణంగా గాలి బాగా వీచే ఎత్తైన స్థలంలో ఉంటుంది.—లేవీ 26:5; యెష 41:15; మత్త 3:12.

**కాడి.** ఒక వ్యక్తి భుజం మీద మోసే కొయ్య, దీనికి రెండు వైపులా బరువులు తగిలిస్తారు. అలాగే, పొలంలో వాడే పరికరాన్ని గానీ బండిని గానీ లాగేటప్పుడు రెండు జంతువుల (సాధారణంగా ఎద్దుల) మెడల మీద పెట్టే చెక్క కొయ్యను లేదా ఫ్రేమును కూడా కాడి అంటారు. దాసులు తరచూ పెద్దపెద్ద బరువులు మోయడానికి కాడిని ఉపయోగించేవాళ్లు. కాబట్టి వేరే వ్యక్తికి దాసుడిగా ఉండడాన్ని లేదా లోబడి ఉండడాన్ని సూచించడానికి, అలాగే అణచివేతను-బాధను సూచించడానికి కాడిని అలంకారికంగా ఉపయోగించారు. కాడిని తీసేయడం లేదా విరగ్గొట్టడం చెర నుండి, అణచివేత నుండి, దోపిడి నుండి విడుదలవ్వడాన్ని సూచించింది.—లేవీ 26:13; మత్త 11:29, 30.

**కావలివాడు.** ఎక్కువగా రాత్రిపూట, మనుషులకు లేదా ఆస్తికి హాని జరగకుండా కాపలా కాసే వ్యక్తి. ఏదైనా అపాయం వస్తుందని తెలిసినప్పుడు అతను శబ్దం చేయవచ్చు. వస్తున్న వాళ్లను కాస్త దూరంలో ఉండగానే చూడడం కోసం కావలివాళ్లను తరచూ నగర ప్రాకారాల మీద, బురుజుల మీద నిలబెట్టేవాళ్లు. సైన్యంలో ఉన్న కావలివాళ్లను తరచూ గార్డు లేదా భటుడు అంటారు. ప్రవక్తలు రాబోయే నాశనం గురించి హెచ్చరిస్తూ ఇశ్రాయేలు జనానికి సూచనార్థకంగా కావలివాళ్లలా పనిచేశారు.—2రా 9:20; యెహె 3:17.

**కిస్లేవు.** ఇది బబులోను చెర తర్వాత, యూదుల పవిత్ర క్యాలెండరులో 9వ నెల, వ్యవసాయ క్యాలెండరులో 3వ నెల. ఇది మన క్యాలెండరులో నవంబరు మధ్య నుండి డిసెంబరు మధ్య వరకు ఉంటుంది. (నెహె 1:1; జెక 7:1)—అనుబంధం B15 చూడండి.

**కీర్తన.** దేవునికి పాడే స్తుతిగీతం. కీర్తనల్ని సంగీతానికి తగ్గట్టు కట్టేవాళ్లు, యెరూషలేము ఆలయంలో యెహోవా దేవునికి బహిరంగంగా చేసే ఆరాధనలో వీటిని పాడేవాళ్లు.—లూకా 20:42; అపో 13:33; యాకో 5:13, అధస్సూచి.

**కుమ్మరి.** మట్టితో కుండలు, పాత్రలు, మరితర వస్తువులు తయారుచేసే వ్యక్తి. హీబ్రూ భాషలో వాడిన పదానికి అక్షరార్థంగా "రూపకర్త" అని అర్థం. ఆయా వ్యక్తుల మీద, దేశాల మీద యెహోవాకు ఉన్న సర్వాధిపత్యాన్ని వివరించడానికి మట్టి మీద కుమ్మరికి ఉన్న అధికారాన్ని తరచూ ఉదాహరణగా వాడారు.—యెష 64:8; రోమా 9:21.

**కుష్ఠువ్యాధి; కుష్ఠురోగి.** తీవ్రమైన ఒక చర్మవ్యాధి. లేఖనాల్లో ప్రస్తావించిన కుష్ఠురోగం, మన కాలంలో ఉన్న కుష్ఠురోగానికి మాత్రమే పరిమితం కాదు. ఎందుకంటే అది మనుషులకే కాకుండా బట్టలకు, ఇళ్లకు కూడా వచ్చేది. ఈ వ్యాధి వచ్చిన వ్యక్తిని కుష్ఠురోగి అంటారు.—లేవీ 14:54; లూకా 5:12.

**కృతజ్ఞతార్పణ.** దేవుడు ఇచ్చిన వాటిని బట్టి, ఆయన చూపించిన విశ్వసనీయ ప్రేమను బట్టి ఆయన్ని స్తుతించడానికి అర్పించే సమాధానబలి. బలిగా అర్పించిన జంతువు మాంసాన్ని, పులిసిన రొట్టెల్ని, పులవని రొట్టెల్ని తినేవాళ్లు. మాంసాన్ని ఆ రోజే తినాలి.—2ది 29:31.

**కెమోషు.** మోయాబీయుల ముఖ్య దేవుడు.—1రా 11:33.

**కెరూబులు.** ప్రత్యేక విధులు నిర్వహించే ఉన్నత శ్రేణి దేవదూతలు. వీళ్లు, సెరాపులు ఒకటి కాదు.—ఆది 3:24; నిర్గ 25:20; యెష 37:16; హెబ్రీ 9:5.

**కైసరు.** రోమన్ల ఇంటి పేర్లలో ఇదొకటి. తర్వాత అది రోమా చక్రవర్తులకు బిరుదుగా మారింది. వాళ్లలో ఔగుస్తు, తిబెరి, క్లాదియ వంటి కొంతమంది పేర్లు బైబిల్లో ఉన్నాయి; నీరో చక్రవర్తి పేరు బైబిల్లో లేకపోయినా, కైసరు అనే బిరుదు అతనికి కూడా వర్తిస్తుంది. క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో, లౌకిక అధికారాన్ని లేదా ప్రభుత్వాన్ని సూచించడానికి కూడా "కైసరు" అనే పదం వాడారు.—మార్కు 12:17; అపో 25:12.

**కొమ్ము.** ఇది జంతువుల కొమ్ముల్ని సూచిస్తుంది. వీటిని తాగే పాత్రలుగా, నూనె పాత్రలుగా, సిరాబుడ్డీలుగా, అలంకార ద్రవ్యాల పాత్రలుగా, సంగీత వాయిద్యాలుగా, సంకేతాల్నిచ్చే పరికరాలుగా వాడేవాళ్లు. (1స 16:1, 13; 1రా 1:39, అధస్సూచి; యెహె 9:2, అధస్సూచి) బలాన్ని, జయించడాన్ని, గెలుపును సూచించడానికి "కొమ్ము" అనే పదాన్ని తరచూ అలంకారికంగా ఉపయోగించారు.—ద్వితీ 33:17; మీకా 4:13; జెక 1:19.

**కొయ్య.** బాధితుడిని వేలాడదీసే ఒక నిలువు కొయ్య. దీన్ని కొన్నిదేశాల్లో మరణశిక్ష వేయడానికీ, ఇతరులకు హెచ్చరికగా ఉండడం కోసం లేదా అందరిముందు అవమానించడం కోసం మృతదేహాన్ని వేలాడదీయడానికీ ఉపయోగించేవాళ్లు. కొన్నిసార్లు వాటిలో ఏదో ఒకదానికి ఉపయోగించేవాళ్లు. పాశవిక యుద్ధాలకు పేరుగాంచిన అష్షూరీయులు, బందీలను పదునైన కొయ్యల మొన మీద వేలాడదీసేవాళ్లు. ఆ కొయ్య, బాధితుడి కడుపు గుండా ఛాతి భాగంలోకి దూసుకెళ్లేది. అయితే యూదుల ధర్మశాస్త్రం ప్రకారం, దైవదూషణ లేదా విగ్రహపూజ వంటి ఘోరమైన నేరాలు చేసే వాళ్లను ముందు రాళ్లతో కొట్టి చంపేవాళ్లు లేదా వేరే పద్ధతిలో చంపేవాళ్లు. తర్వాత, ఇతరులకు హెచ్చరికగా ఉండడం కోసం ఆ శవాల్ని కొయ్యలకు లేదా చెట్లకు వేలాడదీసేవాళ్లు. (ద్వితీ 21:22, 23; 2స 21:6, 9) రోమీయులు కొన్నిసార్లు బాధితుల్ని కొయ్యకు కట్టి అలా వదిలేసేవాళ్లు; దాంతో వాళ్లు నొప్పి, ఆకలి, దప్పిక, ఎండదెబ్బ వల్ల బాధపడి కొన్ని రోజులకు చనిపోయేవాళ్లు. ఇంకొన్నిసార్లు వాళ్లు నిందితుడి చేతుల్ని, పాదాల్ని మేకులతో కొయ్యకు దిగగొట్టేవాళ్లు. యేసుకు మరణశిక్ష విధించినప్పుడు వాళ్లు అలాగే

చేశారు. (లూకా 24:20; యోహా 19:14-16; 20:25; అపొ 2:23, 36)—హింసాకొయ్య చూడండి.

**కొరడా.** యేసు కాలంలో కొరడాలకు ఇనుప గుండ్లు లేదా పదునైన ఎముక ముక్కలు ఉండేవి. ఈ కొరడాలను శిక్షించడానికి ఉపయోగించేవాళ్లు.—యోహా 19:1.

**కొర్.** దీన్ని ద్రవ కొలతల్లో, ఘన కొలతల్లో రెండిట్లోనూ ఉపయోగించేవాళ్లు. బాత్ కొలత ఆధారంగా చూస్తే ఒక కొర్ 220 లీటర్లతో సమానం. (1రా 5:11)—అనుబంధం B14 చూడండి.

**కొలకర్ర.** దీన్ని సాధారణంగా రెల్లుతో తయారుచేస్తారు. ఇది ఆరు మూరల పొడవు ఉంటుంది. సాధారణ మూరతో కొలిచేది 2.67 మీటర్ల (8.75 అడుగుల) పొడవు ఉండేది; పొడవైన మూరతో కొలిచేది 3.11 మీటర్ల (10.2 అడుగుల) పొడవు ఉండేది. (యెహె 40:3, 5; ప్రక 11:1, అధస్సూచి)—అనుబంధం B14 చూడండి.

**కొలిమి.** ముడి ఖనిజాన్ని లేదా లోహాన్ని కరిగించడానికి ఉపయోగించే నిర్మాణం. కుండల్ని, పింగాణీ వస్తువుల్ని కాల్చడానికి కూడా దీన్ని వాడతారు. బైబిలు కాలాల్లో వీటిని ఇటుకలతో లేదా రాళ్లతో చేసేవాళ్లు. కుండలు, పింగాణీ పాత్రలు, సున్నం కాల్చడానికి ఉపయోగించే కొలిమిని 'బట్టీ' అని కూడా పిలుస్తారు.—ఆది 15:17; దాని 3:17; ప్రక 9:2.

**కోత పండుగ; వారాల పండుగ.**— పెంతెకొస్తు చూడండి.

**క్యాబ్.** ఇది ఒక ఘన కొలత, దాదాపు 1.22 లీటర్లతో సమానం. బాత్ కొలత ఘనపరిమాణం ప్రకారం దీన్ని లెక్కకట్టేవాళ్లు. (2రా 6:25)—అనుబంధం B14 చూడండి.

**క్రీస్తు.** యేసుకు ఉన్న ఈ బిరుదు క్రిస్టోస్ అనే గ్రీకు పదం నుండి వచ్చింది. ఆ పదం "మెస్సీయ" లేదా "అభిషిక్తుడు" అని అనువదించబడిన హీబ్రూ పదానికి సరిసమానమైన పదం. —మత్త 1:16; యోహా 1:41.

**క్రీస్తువిరోధి.** గ్రీకు భాషలో ఉపయోగించిన పదానికి రెండు అర్థాలు ఉన్నాయి. ఇది క్రీస్తుకు ***విరోధంగా*** లేదా ***వ్యతిరేకంగా*** ఉన్నదాన్ని సూచిస్తుంది. ఇది క్రీస్తు ***స్థానంలో*** వచ్చే దొంగ క్రీస్తును కూడా సూచించవచ్చు. క్రీస్తు ప్రతినిధులు కాకపోయినా క్రీస్తు ప్రతినిధులమని చెప్పుకునే ప్రజల్ని, సంస్థల్ని, గుంపుల్ని, 'నేనే మెస్సీయను' అని చెప్పుకునేవాళ్లను లేదా క్రీస్తునూ, ఆయన శిష్యుల్నీ వ్యతిరేకించేవాళ్లను క్రీస్తువిరోధులు అనడంలో తప్పులేదు. —1యో 2:22.

**క్రైస్తవులు.** యేసుక్రీస్తు అనుచరులకు దేవుడు ఇచ్చిన పేరు. —అపొ 11:26; 26:28.

## గ

**గిత్తీత్.** ఇది సంగీతానికి సంబంధించిన ఒక పదం, దీని అర్థం ఖచ్చితంగా తెలీదు. ఇది *గాత్* అనే హీబ్రూ పదం నుండి వచ్చివుంటుంది. *గాత్* ద్రాక్షతొట్టిని సూచిస్తుంది, కాబట్టి ఇది ద్రాక్షారసాన్ని తయారుచేసేటప్పుడు పాడే పాటలకు సంబంధించిన రాగం అని కొందరి అభిప్రాయం.—కీర్త 81: పైవిలాసం.

**గిలాదు.** ఖచ్చితంగా చెప్పాలంటే, యొర్దాను నది తూర్పున యబ్బోకు లోయ ఉత్తరం నుండి దక్షిణం వరకు విస్తరించిన సారవంతమైన ప్రాంతం. కొన్నిసార్లు, యొర్దానుకు తూర్పున రూబేను, గాదు గోత్రాలు, అలాగే మనష్షే అర్ధగోత్రం నివసించిన ఇశ్రాయేలు ప్రాంతమంతటినీ సూచించడానికి ఈ పదాన్ని ఉపయోగించారు. (సం 32:1; యెహో 12:2; 2రా 10:33)—అనుబంధం B4 చూడండి.

**గేరా.** ఒక తూకం రాయి, 0.57 గ్రాములతో సమానం. ఇది ఒక షెకెల్‌లో 20వ వంతు. (లేవీ 27:25)—అనుబంధం B14 చూడండి.

**గుడారం.** ఐగుప్తు నుండి వచ్చిన తర్వాత ఇశ్రాయేలీయులు ఆరాధన కోసం ఉపయోగించిన డేరా. దీన్ని ఒకచోటు నుండి ఇంకో చోటుకు తీసుకెళ్లవచ్చు. ఇందులో యెహోవా సన్నిధికి సూచనగా ఉండే ఒప్పంద మందసం ఉండేది, అక్కడ బలులు అర్పించేవాళ్లు, ఆరాధించేవాళ్లు. దీన్ని "ప్రత్యక్ష గుడారం" అని కూడా పిలిచేవాళ్లు. ఇది చెక్క పలకలతో, తెరలతో చేసినది. ఆ తెరలమీద బుట్టాపని చేసిన కెరూబుల రూపాలు ఉండేవి. ఇందులో పవిత్ర స్థలం, అతి పవిత్ర స్థలం అని రెండు భాగాలు ఉండేవి. (యెహో 18:1; నిర్గ 25:9)—అనుబంధం B5 చూడండి.

**గృహదేవత.** కులదైవం, విగ్రహం. కొన్నిసార్లు వీటిని శకునాలు చూడడానికి ఉపయోగించేవాళ్లు. (యెహె 21:21) కొన్ని విగ్రహాలు మనిషి అంత ఎత్తుగా, మనిషి రూపంలో ఉండేవి; కొన్ని చిన్నగా ఉండేవి. (ఆది 31:34; 1స 19:13, 16) కుటుంబ స్వాస్థ్యాన్ని ఎవరు పొందుతారనేది కొంతవరకు గృహదేవతల విగ్రహాలు ఎవరి దగ్గర ఉన్నాయనే దానిమీద ఆధారపడి ఉంటుందని మెసొపొతమియలో జరిపిన పురావస్తు తవ్వకాలు సూచిస్తున్నాయి. (రాహేలు తన తండ్రి గృహదేవతల విగ్రహాల్ని ఎందుకు తీసుకుందో దీన్నిబట్టి అర్థమౌతుంది.) ఇశ్రాయేలులో ఇలా జరిగివుండకపోవచ్చు. అయితే న్యాయాధిపతుల కాలంలో, రాజుల కాలంలో ఇశ్రాయేలు ప్రజలు గృహదేవతల విగ్రహాల్ని పూజించేవాళ్లు. దేవునికి నమ్మకంగా ఉన్న యోషీయా రాజు నాశనం చేసిన వాటిలో గృహదేవతల విగ్రహాలు కూడా ఉన్నాయి. —న్యా 17:5; 2రా 23:24; హోషే 3:4.

**గెహెన్నా.** ప్రాచీన యెరూషలేముకు నైరుతి వైపున ఉన్న హిన్నోము లోయకు గ్రీకు పేరు. (యిర్మీ 7:31) ఇది శవాల్ని చెల్లాచెదురుగా పారేసే చోటు అని ప్రవచనాత్మకంగా చెప్పబడింది. (యిర్మీ 7:32; 19:6) జంతువుల్ని, మనుషుల్ని కాల్చేందుకు లేదా బాధించేందుకు సజీవంగా అందులో పారేసేవాళ్లు అని చెప్పడానికి ఎలాంటి రుజువులూ లేవు. కాబట్టి గెహెన్నా, అక్షరార్థమైన మంటల్లో మనుషుల ఆత్మల్ని శాశ్వతంగా బాధించే అదృశ్యమైన చోటును సూచించదు. బదులుగా, శాశ్వత శిక్ష అయిన "రెండో మరణాన్ని" అంటే నిత్యనాశనాన్ని సూచించడానికి యేసు, ఆయన శిష్యులు గెహెన్నా అనే పదాన్ని ఉపయోగించారు.—ప్రక 20:14; మత్త 5:22; 10:28.

**గోనెపట్ట.** ధాన్యం నిల్వచేయడానికి ఉపయోగించే సంచుల లాంటివి తయారుచేసేందుకు వాడే దట్టమైన బట్ట. అప్పట్లో దీన్ని సాధారణంగా ముదురు రంగు మేక వెంట్రుకలతో

నేసేవాళ్లు. దీన్ని దుఃఖానికి సూచనగా వేసుకోవడం సంప్రదాయంగా ఉండేది.—ఆది 37:34; లూకా 10:13.

**గ్రంథపు చుట్ట.** పొడవాటి తోలు కాగితం లేదా పపైరస్. దీని మీద ఒకవైపే రాసేవాళ్లు. సాధారణంగా దీన్ని ఒక కర్రకు చుట్టి ఉంచేవాళ్లు. లేఖనాల్ని రాసింది, వాటిని నకలు చేసింది ఇలాంటి గ్రంథపు చుట్టల్లోనే. బైబిలు రాసిన కాలాల్లో ఇలాంటి పుస్తక రూపమే వాడుకలో ఉంది.—యిర్మీ 36:4, 18, 23; లూకా 4:17-20; 2తి 4:13.

**గ్రీకు.** గ్రీకు అంటే గ్రీసు ప్రజలు మాట్లాడే భాష.

**గ్రీకువాళ్లు.** గ్రీకువాళ్లు అంటే గ్రీసు దేశస్థులు లేదా గ్రీసు సంతతివాళ్లు. క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో ఈ మాటను విస్తృత అర్థంలో కూడా వాడారు; అంటే యూదులుకాని ప్రజలందర్నీ లేదా గ్రీకు భాషతో, సంస్కృతితో ప్రభావితులైన ప్రజల్ని సూచించడానికి ఉపయోగించారు.—యోవే 3:6; యోహా 12:20.

## చ

**చివరి రోజులు.** చారిత్రక సంఘటనలు చివరి దశకు చేరుకునే సమయాన్ని సూచించడానికి బైబిలు ప్రవచనాల్లో ఈ పదాన్ని ఉపయోగించారు. (యెహె 38:16; దాని 10:14; అపొ 2:17) ప్రవచన స్వభావాన్ని బట్టి, ఇది కేవలం కొన్ని సంవత్సరాల కాలాన్ని లేదా ఎన్నో సంవత్సరాల కాలాన్ని సూచించవచ్చు. ముఖ్యంగా గమనిస్తే, బైబిలు ఈ పదాన్ని యేసు అదృశ్య ప్రత్యక్షత సమయంలో ప్రస్తుత వ్యవస్థ 'చివరి రోజుల' గురించి చెప్పడానికి ఉపయోగిస్తుంది.—2తి 3:1; యాకో 5:3; 2పే 3:3.

**చీట్లు.** నిర్ణయాలు తీసుకునేందుకు ఉపయోగించిన గులకరాళ్లు లేదా చిన్నచిన్న చెక్క ముక్కలు లేదా చిన్నరాళ్లు. వాటిని ఒక బట్ట మడతలో వేసి లేదా గిన్నెలో వేసి ఊపేవాళ్లు, బయట పడిన దాన్ని లేదా బయటికి తీసిన దాన్ని ఎంచుకునేవాళ్లు. సాధారణంగా, ప్రార్థన చేసి వీటిని వేసేవాళ్లు. "చీటి" అనే పదాన్ని అక్షరార్థంగా ఉపయోగించేవాళ్లు, అలాగే "వంతు" లేదా "భాగం" వంటి అర్థాలు వచ్చేలా సూచనార్థకంగా ఉపయోగించేవాళ్లు.—యెహో 14:2; కీర్త 16:5; సామె 16:33; మత్త 27:35.

**చెడ్డదూతలు.** వీళ్లు కంటికి కనిపించరు. ఈ దుష్టులు మానవాతీత శక్తులున్న పరలోక ప్రాణులు. ఆదికాండం 6:2లో "సత్య దేవుని కుమారులు" అనీ, యూదా 6లో "దేవదూతలు" అనీ పిలవబడిన వీళ్లను దేవుడు దుష్టులుగా సృష్టించలేదు. కానీ, నోవహు కాలంలో వాళ్లు దేవునికి అవిధేయత చూపించి, యెహోవాకు వ్యతిరేకంగా సాతాను రేపిన తిరుగుబాటులో అతనితో చేతులు కలిపి తమంతట తామే దేవునికి శత్రువులయ్యారు. వీళ్లు అపవిత్ర దూతలు అని కూడా పిలవబడ్డారు.—ద్వితీ 32:17; లూకా 8:30; అపొ 16:16; యాకో 2:19.

**చెర.** స్వదేశం నుండి లేదా ఉంటున్న ఊరు నుండి దూరంగా తీసుకెళ్లడం. సాధారణంగా జయించిన రాజులు అలా చేసేవాళ్లు. హీబ్రూలో ఉపయోగించిన పదానికి "దూరంగా వెళ్లిపోవడం" అని అర్థం. ఇశ్రాయేలీయులకు ముఖ్యంగా రెండుసార్లు అలా జరిగింది. పది గోత్రాల ఉత్తర రాజ్యానికి చెందినవాళ్లను అష్షూరీయులు చెరగా లేదా బందీలుగా తీసుకెళ్లారు, తర్వాత రెండు గోత్రాల దక్షిణ రాజ్యానికి చెందిన వాళ్లను బబులోనీయులు చెరగా తీసుకెళ్లారు. చెరగా వెళ్లిన రెండు రాజ్యాల వాళ్లలో కొంతమంది పారసీక రాజైన కోరెషు పరిపాలనలో తమ దేశానికి తిరిగొచ్చారు.—2రా 17:6; 24:16; ఎజ్రా 6:21.

**చేతులు ఉంచడం.** ఒక ప్రత్యేకమైన పని కోసం నియమించడానికి లేదా దీవించడానికి, బాగుచేయడానికి, పవిత్రశక్తికి సంబంధించిన ఒక వరాన్ని ఇవ్వడానికి ఒక వ్యక్తి మీద చేతులు ఉంచేవాళ్లు. కొన్నిసార్లు జంతువుల్ని బలి ఇచ్చేముందు వాటిమీద చేతులు ఉంచేవాళ్లు.—నిర్గ 29:15; సం 27:18; అపొ 19:6; 1తి 5:22.

## జ

**జటామాంసి.** లేత ఎరుపు రంగులో ఉండే ఖరీదైన సుగంధ తైలం. దీన్ని జటామాంసి మొక్క (నార్డోస్టకిస్ జటామాంసి) నుండి సేకరిస్తారు. ఇది చాలా ఖరీదైనది కాబట్టి, దీన్ని తరచూ మామూలు నూనెలతో కలిపేవాళ్లు. కొన్నిసార్లు నకిలీవి కూడా తయారుచేసేవాళ్లు. ఆసక్తికరంగా, యేసు మీద పోసింది "అసలుసిసలు జటామాంసి" అని మార్కు, యోహాను ఇద్దరూ చెప్పారు.—మార్కు 14:3; యోహా 12:3.

**జీవవృక్షం.** ఏదెను తోటలో ఉన్న ఒక చెట్టు. జీవాన్నిచ్చే లక్షణాలున్న పండ్లు దానికి ఉండేవని బైబిలు సూచించట్లేదు. బదులుగా, దేవుడు ఎవరినైతే దాని పండ్లు తిననిస్తాడో వాళ్లు శాశ్వత జీవితం పొందుతారనే దేవుని హామీని అది సూచించింది.—ఆది 2:9; 3:22.

**జీవ్.** యూదుల పవిత్ర క్యాలెండరులో 2వ నెల, వ్యవసాయ క్యాలెండరులో 8వ నెల అసలు పేరు. మన క్యాలెండరులో ఇది ఏప్రిల్ మధ్య నుండి మే మధ్య వరకు ఉంటుంది. యూదుల టాల్ముడ్‌లో, బబులోను చెర తర్వాతి కాలంలో దీన్ని అయ్యార్ అని రాశారు. (1రా 6:37)—అనుబంధం B15 చూడండి.

**జేన.** ఇది రేఖీయ కొలత. ఇది దాదాపు, చేతివేళ్లను చాపినప్పుడు బొటనవేలి చివరి నుండి చిటికెనవేలి చివరివరకు ఉండే దూరమంత ఉంటుంది. మూర 44.5 సెంటీమీటర్లు (17.5 అంగుళాలు) అయితే, జేన 22.2 సెంటీమీటర్లు (8.75 అంగుళాలు) ఉంటుంది. (నిర్గ 28:16; 1స 17:4)—అనుబంధం B14 చూడండి.

**జ్యోతిష్యుడు.** భవిష్యత్తు సంఘటనల్ని అంచనా వేయడానికి సూర్యచంద్ర నక్షత్రాల కదలికల్ని పరిశీలించే వ్యక్తి.—దాని 2:27; మత్త 2:1.

## ట

**టార్టరస్.** క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో, ఈ పదాన్ని నోవహు కాలంలో తిరుగుబాటు చేసిన దేవదూతల్ని పడేసిన జైలు లాంటి హీనమైన స్థితిని సూచించడానికి ఉపయోగించారు. 2 పేతురు 2:4లో ఉపయోగించిన టార్టరూ ('టార్టరస్‌లో పడేయడం') అనే క్రియాపదం, "పాపం చేసిన దేవదూతల్ని" అన్యమత పురాణాల్లో ఉన్న టార్టరస్‌లో (అంటే, తక్కువ

స్థాయి దేవుళ్లు ఉండే భూగర్భంలోని జైలు, చీకటి స్థలం) పడేశారని సూచించట్లేదు. బదులుగా ఆ క్రియాపదం దేవుడు ఆ దేవదూతల్ని పరలోకంలో వాళ్లకున్న స్థానం నుండి, సేవా వకాశాల నుండి తొలగించి, ఉజ్వలమైన తన సంకల్పాల విషయంలో వాళ్లను మానసికంగా కటికచీకటి స్థితిలో ఉంచాడని సూచిస్తుంది. అంతేకాదు ఆ చీకటి, వాళ్లకు చివరికి పట్టే గతికి సూచనగా ఉంది; వాళ్లు తమ పరిపాలకుడితో పాటు అంటే అపవాదియైన సాతానుతో పాటు నిత్యనాశనం పొందుతారని లేఖనాలు చూపిస్తున్నాయి. కాబట్టి టార్టరస్ అనే పదం తిరుగుబాటు చేసిన ఆ దేవదూతల అత్యంత హీనస్థితిని సూచిస్తుంది. టార్టరస్, ప్రకటన 20:1-3లో ఉన్న "అగాధం" ఒకటి కాదు.

**టెబేతు.** బబులోను చెర తర్వాత, యూదుల పవిత్ర క్యాలెండరులో 10వ నెల, వ్యవసాయ క్యాలెండరులో 4వ నెల. మన క్యాలెండరులో ఇది డిసెంబరు మధ్య నుండి జనవరి మధ్య వరకు ఉంటుంది. ఎక్కువసార్లు దీన్ని "పదో నెల" అని మాత్రమే పిలిచారు. (ఎస్తే 2:16)—అనుబంధం B15 చూడండి.

## డ

**డారిక్.** ఇది ఒక పారసీక బంగారు నాణెం, దీని బరువు 8.4 గ్రాములు. (1ది 29:7)—అనుబంధం B14 చూడండి.

**డ్రక్మా.** క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో, ఈ పదం గ్రీకుల వెండి నాణేన్ని సూచిస్తుంది. ఆ కాలంలో దాని బరువు 3.4 గ్రాములు. హీబ్రూ లేఖనాల్లో, పారసీకుల కాలం నాటి బంగారు డ్రక్మా గురించి ఉంది. అది డారిక్‌తో సమానమని భావించబడుతోంది. (నెహె 7:70; మత్త 17:24, అధస్సూచి)—అనుబంధం B14 చూడండి.

## త

**తమ్మూజు.** (1) ఇది ఒక దేవుని పేరు. యెరూషలేములో మతభ్రష్టులైన హెబ్రీ స్త్రీలు ఏడ్చింది ఇతని కోసమే. నిజానికి ఇదివరకు తమ్మూజు అనే ఒక రాజు ఉన్నాడని, అతను చనిపోయిన తర్వాత అతన్ని దేవునిగా పూజించారని కొందరు అంటారు. సుమేరియన్‌ల రాతల్లో, తమ్మూజును డుముజి అని పిలిచారు. అతన్ని సంతాన సాఫల్య దేవత అయిన ఇనానా (బబులోనీయుల ఇష్తార్) భర్తగా లేదా ప్రేమికుడిగా గుర్తించేవాళ్లు. (యెహె 8:14) (2) బబులోను చెర తర్వాత, యూదుల పవిత్ర చాంద్రమాన క్యాలెండరులో 4వ నెల, వ్యవసాయ క్యాలెండరులో 10వ నెల. ఇది మన క్యాలెండరులో జూన్ మధ్య నుండి జూలై మధ్య వరకు ఉంటుంది.—అనుబంధం B15 చూడండి.

**తర్షీషు ఓడలు.** ప్రాచీన తర్షీషుకు (ఇప్పుడు స్పెయిన్) ప్రయాణించే ఓడల్ని మొదట్లో అలా పిలిచేవాళ్లు. ఆ తర్వాత, సుదూర ప్రయాణాలు చేయగలిగే పెద్దపెద్ద ఓడల్ని అలా పిలిచి ఉండవచ్చు. వ్యాపారం కోసం సొలొమోను, యెహోషాపాతు అలాంటి ఓడల్ని ఉపయోగించారు.—1రా 9:26; 10:22; 22:48.

**తలపాగా.** తల చుట్టూ అలంకారంగా కట్టుకునే వస్త్రం. ప్రధాన యాజకుడు సన్నని నారతో చేసిన తలపాగా పెట్టుకునేవాడు, దాని ముందుభాగంలో నీలంరంగు దారంతో కట్టిన ఒక బంగారు రేకు ఉండేది. రాజు తన కిరీటం కింద తలపాగా పెట్టుకునేవాడు. యోబు తన న్యాయాన్ని తలపాగాతో పోలుస్తూ ఈ పదాన్ని సూచనార్థకంగా ఉపయోగించాడు.—నిర్గ 28:36, 37; యోబు 29:14; యెహె 21:26.

**తలాంతు.** బరువును, డబ్బును కొలవడానికి ఉపయోగించే అతి పెద్ద హీబ్రూ కొలమానం. ఒక తలాంతు 34.2 కిలోలు ఉండేది. గ్రీకు తలాంతు కాస్త తక్కువ, అంటే 20.4 కిలోలు ఉండేది. (1ది 22:14; మత్త 18:24)—అనుబంధం B14 చూడండి.

**తాకట్టు.** అప్పు తీసుకున్న వ్యక్తి దాన్ని తిరిగిస్తాననే హామీ కోసం అప్పు ఇచ్చిన వ్యక్తికి ఇచ్చే ఒక వస్తువు. దీన్ని జామీను అని కూడా అంటారు. దేశంలో ఉన్న పేదల, నిస్సహాయుల ప్రయోజనం కోసం దీనికి సంబంధించి మోషే ధర్మశాస్త్రంలో కొన్ని నియమాలు ఉండేవి.—నిర్గ 22:26; యెహె 18:7.

**తిరుగలి రాయి.** ఒక గుండ్రటి రాయి మీద మరో గుండ్రటి రాయి ఉంటుంది, పై రాయిని తిప్పుతూ ధాన్యాన్ని పిండి చేసేవాళ్లు. బైబిలు కాలాల్లో, చాలా ఇళ్లల్లో స్త్రీలు దీన్ని ఉపయోగించేవాళ్లు. ప్రతీరోజు భోజనం తయారుచేయడానికి తిరుగలి రాయి అవసరం కాబట్టి, దాన్ని లేదా దాని పై రాయిని తాకట్టుగా తీసుకోవడాన్ని ధర్మశాస్త్రం నిషేధించింది. ఇలానే ఉండే పెద్ద తిరుగలి రాయిని జంతువులతో తిప్పించేవాళ్లు. —ద్వితీ 24:6; మార్కు 9:42.

**తిష్రీ.**—ఏతనీము, అలాగే అనుబంధం B15 చూడండి.

**తీర్పు రోజు.** తనకు లెక్క చెప్పమని కొన్ని గుంపుల్ని, దేశాల్ని లేదా మనుషులందర్నీ దేవుడు అడిగే ఒక నిర్దిష్ట రోజు లేదా కాలం. ఇది మరణశిక్షకు తగినవాళ్లుగా తీర్పు పొందినవాళ్లు చంపబడే సమయం అయ్యుండవచ్చు; లేదా ఆ తీర్పువల్ల కొంతమందికి రక్షించబడి, శాశ్వత జీవితం పొందే అవకాశం దొరకవచ్చు. భవిష్యత్తులో రాబోయే "తీర్పు రోజు" గురించి యేసుక్రీస్తు, ఆయన అపొస్తలులు మాట్లాడారు. అప్పుడు బ్రతికున్నవాళ్లకే కాక గతంలో చనిపోయినవాళ్లకు కూడా తీర్పు జరుగుతుంది.—మత్త 12:36.

**తెగ.** ఒక సిద్ధాంతాన్ని లేదా నాయకుణ్ణి అంటిపెట్టుకొని సొంత నమ్మకాల్ని అనుసరించే ప్రజల గుంపు. యూదా మతంలోని రెండు ప్రముఖ శాఖల్ని, అంటే పరిసయ్యుల్ని, సద్దూకయ్యుల్ని సూచించడానికి ఈ పదాన్ని ఉపయోగించారు. క్రైస్తవులుకాని వాళ్లు కూడా క్రైస్తవత్వాన్ని "తెగ" అని, లేదా "నజరేయులు అనే తెగ" అని పిలిచారు. క్రైస్తవుల్ని యూదా మతం నుండి విడిపోయిన గుంపుగా భావించి వాళ్లు అలా పిలిచివుంటారు. ఆ తర్వాత మెల్లమెల్లగా క్రైస్తవ సంఘంలో కూడా తెగలు పుట్టుకొచ్చాయి; ప్రకటన గ్రంథంలో "నీకొలాయితు తెగ" గురించి ప్రత్యేకంగా ప్రస్తావించబడింది. —అపొ 5:17; 15:5, అధస్సూచి; 24:5; 28:22; ప్రక 2:6; 2పే 2:1, అధస్సూచి.

**తెగులు.** చాలా వేగంగా ఎక్కువమందికి వ్యాపించి, ప్రాణాలు తీసే ఏదైనా పెద్ద అంటువ్యాధి. సాధారణంగా దేవుని తీర్పులు

అమలు చేయడంలో భాగంగా దీన్ని ప్రస్తావించారు.—సం 14:12; యెహె 38:22, 23; ఆమో 4:10.

**తెర.** ఇది గుడారంలో, ఆ తర్వాత ఆలయంలో పవిత్ర స్థలాన్ని, అతి పవిత్ర స్థలాన్ని వేరు చేసేంది. ఇది అందంగా నేసిన వస్త్రం. దీనిమీద బుట్టాపని చేసిన కెరూబుల రూపాలు ఉండేవి. (నిర్గ 26:31; 2ది 3:14; మత్త 27:51; హెబ్రీ 9:3) —అనుబంధం B5 చూడండి.

**తోలు కాగితం.** రాయడానికి ఉపయోగించేలా సిద్ధం చేసిన గొర్రె, మేక లేదా దూడ చర్మం. ఇది పపైరస్ కన్నా ఎక్కువ కాలంపాటు పాడవకుండా ఉంటుంది; బైబిలు గ్రంథపు చుట్టల కోసం దీన్ని ఉపయోగించారు. పౌలు తిమోతిని తీసుకు రమ్మని చెప్పిన తోలు కాగితాలు బహుశా హీబ్రూ లేఖనాల కొన్ని భాగాలు అయ్యుండవచ్చు. కొన్ని మృతసముద్ర గ్రంథపు చుట్టలు తోలు కాగితంపై రాశారు.—2తి 4:13.

## ద

**దహనబలి.** బలి ఇచ్చే పశువును బలిపీఠం మీద దహించి, దేవునికి సంపూర్ణంగా అర్పించే బలి; ఆ జంతువులో (ఎద్దు, పొట్టేలు, మేకపోతు, గువ్వ లేదా పావురం పిల్ల) ఏ భాగాన్నీ ఆరాధకుడు ఉంచుకోకూడదు.—నిర్గ 29:18; లేవీ 6:9.

**దాగోను.** ఫిలిష్తీయుల దేవుడు. ఈ పదం ఎలా వచ్చిందో ఖచ్చితంగా తెలీదు, అయితే కొందరు పండితులు దీన్ని దాగ్ (చేప) అనే హీబ్రూ పదంతో ముడిపెడతారు.—న్యా 16:23; 1స 5:4.

**దానధర్మాలు.** అవసరంలో ఉన్నవాళ్లకు సహాయం చేయడానికి ఇచ్చే బహుమతులు. హీబ్రూ లేఖనాలు వీటి గురించి నేరుగా ప్రస్తావించట్లేదు కానీ పేదవాళ్ల విషయంలో ఇశ్రాయేలీయులు తప్పనిసరిగా చేయాల్సిన పనుల గురించి ధర్మశాస్త్రం కొన్ని నిర్దేశాలు ఇచ్చింది.—మత్త 6:2.

**దావీదు కుమారుడు.** ఈ మాటను తరచూ యేసును సూచించడానికి ఉపయోగించారు. దావీదు వంశస్థుల్లో ఒకరు నెరవేర్చాల్సిన రాజ్య ఒప్పందానికి యేసే వారసుడని ఈ మాట నొక్కి చెప్తుంది.—మత్త 12:23; 21:9.

**దావీదు నగరం.** దావీదు యెబూసు నగరాన్ని జయించి, అక్కడ తన రాజభవనాన్ని నిర్మించిన తర్వాత దానికి ఆ పేరు వచ్చింది. దీనిని సీయోను అని కూడా పిలిచేవాళ్లు. ఇది యెరూషలేములో ఆగ్నేయం వైపు ఉన్న అతి పురాతన స్థలం. —2స 5:7; 1ది 11:4, 5.

**దీర్ఘదర్శి.** దేవుని ఇష్టాన్ని గ్రహించే సామర్థ్యాన్ని దేవుని నుండి పొందిన వ్యక్తి. ఇతను సాధారణంగా మనుషులు చూడలేని, అర్థం చేసుకోలేని వాటిని చూస్తాడు లేదా అర్థం చేసుకుంటాడు. దీనికి సంబంధించిన హీబ్రూ పదం అక్షరార్థంగా లేదా సూచనార్థకంగా "చూడడం" అనే అర్థమున్న మూల పదం నుండి వచ్చింది. సమస్యలు వచ్చినప్పుడు తెలివైన సలహా కోసం ప్రజలు దీర్ఘదర్శి దగ్గరికి వెళ్లేవాళ్లు.—1స 9:9.

**దుఃఖం.** ఎవరైనా చనిపోతే లేదా ఏదైనా విపత్తు జరిగితే బయటికి వ్యక్తం చేసే బాధ. బైబిలు కాలాల్లో, అలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు కొంతకాలంపాటు దుఃఖపడడం ఆచారం. అలా దుఃఖపడేవాళ్లు పెద్దగా ఏడ్వడంతోపాటు ప్రత్యేకమైన బట్టలు వేసుకునేవాళ్లు, తలమీద బూడిద పోసుకునేవాళ్లు, బట్టలు చింపుకునేవాళ్లు, గుండెలు బాదుకునేవాళ్లు. ఏడ్వడమే వృత్తిగా చేసుకున్నవాళ్లను కొన్నిసార్లు అంత్యక్రియలకు పిలిచేవాళ్లు.—ఆది 23:2; ఎస్తే 4:3; ప్రక 21:4.

**దుష్టుడు.** దేవుణ్ణి, ఆయన నీతియుక్త ప్రమాణాల్ని వ్యతిరేకించే అపవాదియైన సాతానుకు ఉన్న ఒక బిరుదు.—మత్త 6:13; 1యో 5:19.

**దెకపొలి.** కొన్ని గ్రీకు నగరాల్ని కలిపి అలా అంటారు. మొదట్లో, దీనిలో పది నగరాలు (గ్రీకులో డెక అంటే "పది," పొలిస్ అంటే "నగరం.") ఉండేవి. వీటిలో ఎక్కువ నగరాలున్న ప్రాంతానికి అంటే గలిలయ సముద్రానికి, యొర్దాను నదికి తూర్పున ఉన్న ప్రాంతానికి కూడా ఆ పేరే ఉండేది. గ్రీకుల (హెల్లెనిస్టిక్) సంస్కృతికి, వ్యాపారానికి ఆ నగరాలు కేంద్రంగా ఉండేవి. యేసు ఈ ప్రాంతాన్ని దాటుకుంటూ వెళ్లాడు, కానీ ఆయన ఈ నగరాల్లో ఏదైనా ఒకదాన్ని సందర్శించిన దాఖలాలు లేవు. (మత్త 4:25; మార్కు 5:20) —అనుబంధం A7, B10 చూడండి.

**దేనారం.** ఇది సుమారు 3.85 గ్రాములు ఉండే రోమన్ల వెండి నాణెం. దీనికి ఒకవైపు కైసరు బొమ్మ ఉండేది. ఇది ఒక కూలివాడికి ఇచ్చే ఒక రోజు కూలి; అలాగే రోమన్లు యూదుల్లో "ప్రతీ ఒక్కరి" దగ్గర వసూలు చేసే పన్ను నాణెం. (మత్త 22:17, అధస్సూచి; లూకా 20:24)—అనుబంధం B14 చూడండి.

**దేవదూతలు.** మలఖ్ అనే హీబ్రూ పదం నుండి, ఎజ్జిలొస్ అనే గ్రీకు పదం నుండి వచ్చింది. ఈ రెండు పదాలకు అక్షరార్థంగా 'సందేశకుడు' అనే అర్థం ఉంది, కానీ పరలోక సందేశకుల గురించి చెప్తున్నప్పుడు "దేవదూత" అని అనువదించారు. (ఆది 16:7; 32:3; యాకో 2:25, అధస్సూచి; ప్రక 22:8) దేవదూతలు శక్తివంతమైన పరలోక ప్రాణులు. దేవుడు మనుషుల్ని సృష్టించడానికి ఎంతోకాలం ముందే దేవదూతల్ని సృష్టించాడు. బైబిల్లో వాళ్లను "లక్షలాది పవిత్ర దూతలు," "దేవుని కుమారులు," "ఉదయ నక్షత్రాలు" అని కూడా పిలిచారు. (ద్వితీ 33:2; యోబు 1:6; 38:7) వాళ్లు తమ లాంటి ప్రాణుల్ని కనే సామర్థ్యంతో సృష్టించబడలేదు, బదులుగా దేవుడు వాళ్లలో ప్రతీ ఒక్కర్ని విడివిడిగా సృష్టించాడు. వాళ్ల సంఖ్య కోట్లలో ఉంటుంది. (దాని 7:10) వాళ్లలో ప్రతీ ఒక్కరికి ఒక్కో పేరు, ఒక్కో వ్యక్తిత్వం ఉన్నాయని బైబిలు చెప్తోంది. అయితే వాళ్లు వినయంగా ఉంటూ, ఆరాధనను స్వీకరించడానికి ఒప్పుకోరు; చాలామంది దేవదూతలు తమ పేర్లు కూడా చెప్పరు. (ఆది 32:29; లూకా 1:26; ప్రక 22:8, 9) దేవదూతల్లో వేర్వేరు శ్రేణులు ఉన్నాయి. యెహోవా సింహాసనం ముందు సేవచేయడం, ఆయన సందేశాల్ని తెలియజేయడం, భూమ్మీదున్న యెహోవా సేవకుల తరఫున చర్య తీసుకోవడం, దేవుని తీర్పుల్ని అమలుచేయడం, మంచి వార్తను ప్రకటించే పనికి మద్దతివ్వడం లాంటి ఎన్నో రకాల పనులు ఆయన వాళ్లకు అప్పగిస్తాడు. (2రా 19:35; కీర్త 34:7; లూకా 1:30, 31; ప్రక 5:11; 14:6) భవిష్యత్తులో హార్‌మెగిద్దోన్ యుద్ధమప్పుడు వాళ్లు యేసుకు మద్దతిస్తారు.—ప్రక 19:14, 15.

**దేవుని రాజ్యం.** దేవుని సర్వాధిపత్యానికి ప్రాతినిధ్యం వహించే ఆయన కుమారుని ప్రభుత్వాన్ని, అంటే క్రీస్తుయేసు ప్రభుత్వాన్ని సూచించడానికి ఈ మాటను ముఖ్యంగా ఉపయోగించారు.—మత్త 12:28; లూకా 4:43; 1కొ 15:50.

**దైవభక్తి.** యెహోవా దేవుని సర్వాధిపత్యానికి నమ్మకంగా ఉంటూ ఆయన పట్ల చూపించే పూజ్యభావాన్ని, ఆయనకు చేసే ఆరాధనను, సేవను సూచిస్తుంది.—1తి 4:8; 2తి 3:12.

**దోపుడుసొమ్ము.** శత్రువుల్ని ఓడించాక వాళ్ల దగ్గర నుండి కొల్లగొట్టిన లేదా దోచుకున్న సామగ్రి, పశువులు, ఇతర విలువైన వస్తువులు.—యెహో 7:21; 22:8; హెబ్రీ 7:4.

**ద్యుపతి.** రకరకాల దేవతల్ని పూజించే గ్రీకు ప్రజల ప్రధాన దేవుడు. లుస్త్రలో ప్రజలు బర్నబాను పొరపాటున ద్యుపతి అనుకున్నారు. లుస్త్రకు దగ్గర్లో దొరికిన ప్రాచీన చెక్కడాల్లో "ద్యుపతి యాజకులు," "సూర్యదేవుడు ద్యుపతి" అనే మాటలు ఉన్నాయి. మెలితే అనే ద్వీపం నుండి పౌలు ప్రయాణించిన ఓడ మీద "ద్యుపతి కుమారులు" అనే చిహ్నం ఉంది; వీళ్లు కాస్టర్, పోలక్స్ అనే కవలలు.—అపొ 14:12; 28:11.

**ద్రాక్షతిత్తి.** మేక లేదా గొర్రె లాంటి జంతువు పూర్తి తోలుతో తయారుచేసే తోలు తిత్తి. దీన్ని ద్రాక్షారసం ఉంచడానికి ఉపయోగిస్తారు. ద్రాక్షారసం పులిసిపోయే కొద్దీ కార్బన్ డై ఆక్సైడ్ ($CO_2$) వాయువును ఉత్పత్తి చేసి ద్రాక్షతిత్తుల మీద ఒత్తిడి కలుగజేస్తుంది కాబట్టి ద్రాక్షారసాన్ని కొత్త ద్రాక్షతిత్తుల్లో పోసేవాళ్లు. కొత్త ద్రాక్షతిత్తులు వ్యాకోచిస్తాయి; పాతవి అంతగా వ్యాకోచించవు కాబట్టి ఆ ఒత్తిడికి పిగిలిపోతాయి.—యెహో 9:4; మత్త 9:17.

**ద్రాక్షతొట్టి.** సహజ సున్నపురాయిలో రెండు తొట్లు (గుంతలు) తొలిచి వాటిమధ్య చిన్న దారి చేస్తారు. వాటిలో ఒకటి ఇంకోదాని కన్నా ఎత్తుగా ఉంటుంది. ఎత్తుగా ఉన్న తొట్టిలో ద్రాక్ష పండ్లను తొక్కినప్పుడు ఆ రసం కింద ఉన్న తొట్టిలోకి వెళ్లేది. ఈ పదాన్ని దేవుని తీర్పును సూచించడానికి అలంకారికంగా ఉపయోగించారు.—యెష 5:2; ప్రక 19:15.

## ధ

**ధర్మశాస్త్రం.** సా.శ.పూ. 1513లో సీనాయి ఎడారిలో యెహోవా ఇశ్రాయేలీయులకు ఇచ్చిన మోషే ధర్మశాస్త్రాన్ని ఇది సూచిస్తుండవచ్చు. బైబిల్లోని మొదటి ఐదు పుస్తకాల్ని తరచూ ధర్మశాస్త్రం అని పిలుస్తారు. (యెహో 23:6; లూకా 24:44; మత్త 7:12; గల 3:24) ధర్మశాస్త్రంలోని ఆయా నియమాల్ని లేదా ఒక నియమం వెనకున్న సూత్రాన్ని కూడా ఇది సూచించవచ్చు.—సం 15:16; ద్వితీ 4:8.

**ధూపద్రవ్యం.** సువాసన వెదజల్లే జిగురుల, తైలాల మిశ్రమం. ఇది మెల్లగా మండుతూ మంచి సువాసన వెదజల్లుతుంది. గుడారంలో, ఆ తర్వాత ఆలయంలో ఉపయోగించడం కోసం నాలుగు పదార్థాలున్న ఒక ప్రత్యేక ధూపద్రవ్యాన్ని తయారు చేసేవాళ్లు. ప్రతీ ఉదయం, ప్రతీ రాత్రి పవిత్ర స్థలంలోని ధూపవేదిక మీద దీన్ని కాల్చేవాళ్లు; ప్రాయశ్చిత్త రోజున అతి పవిత్ర స్థలం లోపల దీన్ని కాల్చేవాళ్లు. దేవుడు అంగీకరించే నమ్మకమైన సేవకుల ప్రార్థనల్ని ఇది సూచిస్తుంది. క్రైస్తవులు ధూపం వేయాల్సిన అవసరం లేదు.—నిర్గ 30:34, 35; లేవీ 16:13; ప్రక 5:8.

**ధూపవేదిక.** ఇది చెక్కతో చేసి బంగారు రేకు కప్పిన ఒక చిన్న వేదిక లాంటిది. అది గుడారంలోని, ఆలయంలోని మొదటి గదిలో ఉండేది. దీన్ని ధూపం వేయడానికి ఉపయోగించేవాళ్లు. (నిర్గ 39:38; 1రా 6:20; లూకా 1:11)—అనుబంధం B5 చూడండి.

## న

**నగర అధికారులు (పాలకులు).** బబులోను పరిపాలనలో, చట్టం తెలిసిన నిర్ణీత ప్రాంతాల ప్రజాధికారులు. వీళ్లకు న్యాయ సంబంధ విషయాల్లో పరిమిత అధికారం ఉండేది. రోమన్ల కాలనీల్లో, నగర అధికారులు ప్రభుత్వ పరిపాలనా వ్యవహారాలు చూసుకునేవాళ్లు. శాంతిభద్రతల్ని కాపాడడం, ఆర్థిక వ్యవహారాల్ని చూసుకోవడం, చట్టాన్ని ఉల్లంఘించిన వాళ్లకు తీర్పు తీర్చడం, శిక్ష అమలు చేయమని ఆజ్ఞాపించడం వంటి పనులు వీళ్లు చేసేవాళ్లు.—దాని 3:2; అపొ 16:20.

**నజరేయుడు.** యేసుకున్న ఒక పేరు. ఆయన నజరేతు పట్టణం నుండి వచ్చాడు కాబట్టి ఆ పేరు వచ్చింది. యెషయా 11:1లోని "మొలక" కోసం ఉపయోగించిన హీబ్రూ పదంతో దీనికి సంబంధం ఉండివుండవచ్చు. ఆ తర్వాత, యేసు అనుచరులకు కూడా ఈ పదాన్ని ఉపయోగించారు.—మత్త 2:23; అపొ 24:5.

**నపుంసకుడు.** అక్షరార్థంగా వృషణాలు తొలగించబడిన పురుషుడు అని అర్థం. సాధారణంగా అలాంటి పురుషులు రాజగృహాల్లో రాణులకు-ఉపపత్నులకు సేవకులుగా, సంరక్షకులుగా నియమించబడేవాళ్లు. అయితే ఈ పదం, అక్షరార్థమైన నపుంసకుడినే (షండుడినే) కాకుండా, రాజదర్బారులో విధులు నిర్వహించడానికి నియమించబడిన అధికారిని కూడా సూచిస్తుంది. బైబిల్లో 'రాజ్యం కోసం నపుంసకుడు' అనే మాట కూడా ఉంది. దేవుని సేవకు తనను తాను పూర్తిగా అంకితం చేసుకునేలా ఆత్మనిగ్రహం చూపించే వ్యక్తిని సూచించడానికి అది అలంకారికంగా ఉపయోగించబడింది.—మత్త 19:12; ఎస్తే 2:15; అపొ 8:27, అధస్సూచి.

**నాజీరు.** "వేరుచేయబడిన వ్యక్తి," "సమర్పించబడిన వ్యక్తి," "ప్రత్యేకించబడిన వ్యక్తి," అనే అర్థాలు ఉన్న హీబ్రూ పదం నుండి వచ్చింది. రెండు రకాల నాజీరులు ఉండేవాళ్లు. (1) స్వచ్ఛందంగా నాజీరులు అయినవాళ్లు, (2) దేవుడు నాజీరులుగా నియమించినవాళ్లు. ఒక పురుషుడు లేదా స్త్రీ కొంతకాలం పాటు నాజీరుగా జీవిస్తానని యెహోవాకు ప్రత్యేక మొక్కుబడి చేసుకోవచ్చు. నాజీరుగా ఉంటానని స్వచ్ఛందంగా మొక్కుబడి చేసుకునేవాళ్లు ముఖ్యంగా ఈ మూడు నియమాలు పాటించాలి: (1) వాళ్లు మద్యం తాగకూడదు, ద్రాక్షలతో చేసిన దేన్నీ తినకూడదు; (2) వెంట్రుకలు కత్తిరించుకోకూడదు; (3) మృతదేహాన్ని తాకకూడదు. దేవుడు నాజీరులుగా నియమించినవాళ్లు జీవితాంతం అలాగే ఉండేవాళ్లు, యెహోవా వాళ్లకు కొన్ని ప్రత్యేక నియమాలు ఏర్పర్చాడు.—సం 6:2-7; న్యా 13:5.

**నిప్పు పాత్రలు.** బంగారం, వెండి, లేదా రాగితో తయారుచేసిన పాత్రలు. వీటిని గుడారంలో, ఆలయంలో ధూపం వేయడానికి వాడేవాళ్లు. అలాగే బలిపీఠం మీద నుండి బొగ్గుల్ని, బంగారు దీపస్తంభం మీద నుండి కాలిపోయిన వత్తుల్ని తీసేయడానికి ఉపయోగించేవాళ్లు. వీటిని ధూపపాత్రలు అని కూడా పిలిచేవాళ్లు.—నిర్గ 37:23; 2ది 26:19; హెబ్రీ 9:4.

**నీతి.** లేఖనాల్లో ఈ పదం, తప్పొప్పుల విషయంలో దేవుని ప్రమాణం ప్రకారం ఏది సరైనదో దాన్ని సూచిస్తుంది.—ఆది 15:6; ద్వితీ 6:25; సామె 11:4; జెఫ 2:3; మత్త 6:33.

**నీసాను.** బబులోను చెర తర్వాత యూదుల పవిత్ర క్యాలెండరులోని మొదటి నెల అయిన అబీబుకు వచ్చిన కొత్త పేరు. వ్యవసాయ క్యాలెండరులో అది 7వ నెల. అది మన క్యాలెండరులో మార్చి నెల మధ్య నుండి ఏప్రిల్ నెల మధ్య వరకు ఉంటుంది. (నెహె 2:1)—అనుబంధం B15 చూడండి.

**నెతీనీయులు.** ఇశ్రాయేలీయులుకాని ఆలయ సేవకులు లేదా పరిచారకులు. దీని హీబ్రూ పదానికి అక్షరార్థంగా "ఇవ్వబడినవాళ్లు" అని అర్థం. అంటే వాళ్లు ఆలయ సేవ కోసం ఇవ్వబడ్డారని సూచిస్తుంది. వీళ్లలో చాలామంది 'సమాజం కోసం, యెహోవా బలిపీఠం కోసం కట్టెలు ఏరేవాళ్లుగా, నీళ్లు తోడేవాళ్లుగా' యెహోషువ నియమించిన గిబియోనీయుల వంశస్థులు అయ్యుంటారు.—యెహో 9:23, 27; 1ది 9:2; ఎజ్రా 8:17.

**నెఫీలీయులు.** జలప్రళయం రాకముందు, మానవ శరీరాన్ని ధరించిన దేవదూతలకు, మానవ స్త్రీలకు పుట్టిన సంకరజాతి పిల్లలు. వీళ్లు చాలా క్రూరులు.—ఆది 6:4.

**నెహిలోతు.** ఈ పదం 5వ కీర్తన పైవిలాసంలో కనిపిస్తుంది. దీని అర్థం ఏమిటో ఖచ్చితంగా తెలీదు. ఇది కాలీల్ (ఫ్లూటు) అనే హీబ్రూ మూలపదానికి సంబంధించినదని, ఇది ఒక రకమైన ఊదే పరికరమని కొంతమంది అంటారు. అయితే, ఇది ఒక రాగం కూడా కావచ్చు.

**న్యాయపీఠం.** సాధారణంగా ఆరు బయట ఎత్తుగా ఉండే ఒక వేదిక. అక్కడికి మెట్లు ఎక్కి చేరుకోవాల్సి ఉంటుంది. దాని మీద కూర్చొని అధికారులు ప్రజల గుంపును ఉద్దేశించి మాట్లాడతారు లేదా తమ నిర్ణయాల్ని ప్రకటిస్తారు. "దేవుని న్యాయపీఠం," "క్రీస్తు న్యాయపీఠం" అనే పదాలు మనుషులకు తీర్పుతీర్చడానికి యెహోవా చేసిన ఏర్పాటును సూచిస్తున్నాయి.—రోమా 14:10; 2కొ 5:10; యోహా 19:13.

**న్యాయాధిపతులు.** ఇశ్రాయేలీయులకు మానవ రాజులు రాకముందు తన ప్రజల్ని కాపాడడానికి యెహోవా ఇచ్చిన పురుషులు.—న్యా 2:16.

## ప

**పగడం.** చిన్న సముద్ర ప్రాణుల నుండి తయారయ్యే రాయి లాంటి గట్టి పదార్థం. ఇవి మహా సముద్రాల్లో ఎరుపు, తెలుపు, నలుపు వంటి రకరకాల రంగుల్లో ఉంటాయి. ఎర్ర సముద్రంలో పగడాలు చాలా విరివిగా ఉండేవి. బైబిలు కాలాల్లో, ఎరుపు రంగు పగడాలు చాలా ఖరీదైనవి; వాటిని పూసలు, ఆభరణాలు తయారుచేయడానికి ఉపయోగించేవాళ్లు.—సామె 8:11.

**పట్టుకారు.** బంగారంతో చేసిన పనిముట్టు. గుడారంలో, ఆలయంలో దీపాల నిప్పును ఆర్పడానికి దీన్ని ఉపయోగించేవాళ్లు.—నిర్గ 37:23.

**పదోవంతు.** ముఖ్యంగా మతసంబంధ పనుల కోసం కప్పంలా చెల్లించే పదోభాగం లేదా 10 శాతం. దీన్ని "దశమభాగం" అని కూడా అంటారు. (మలా 3:10; ద్వితీ 26:12; మత్త 23:23) మోషే ధర్మశాస్త్రం ప్రకారం, ఇశ్రాయేలీయులు ప్రతీ సంవత్సరం తమ పంటలో పదోవంతును, అలాగే పశువుల, గొర్రెల, మేకల మందలు వృద్ధి చెందినప్పుడు వాటిలో పదోవంతును లేవీయులకు సహాయంగా ఇచ్చేవాళ్లు. లేవీయులు ఆ పదోవంతులో పదోవంతును అహరోను వంశంలోని యాజక బృందానికి సహాయంగా ఉండడం కోసం వాళ్లకు ఇచ్చేవాళ్లు. ఇవే కాకుండా వేరే పదోవంతులు కూడా ఉండేవి. క్రైస్తవులు పదోవంతు చెల్లించాల్సిన అవసరం లేదు.

**పపైరస్.** గంపలు, పాత్రలు, పడవల వంటివి తయారుచేయడానికి ఉపయోగించే జమ్ములాంటి నీటి మొక్క. రాయడానికి వీలుగా ఉండే కాగితం లాంటి పదార్థాన్ని తయారుచేయడానికి కూడా దీన్ని ఉపయోగించేవాళ్లు. దీన్ని చాలా గ్రంథపుచుట్టల్లో ఉపయోగించారు.—నిర్గ 2:3, అధస్సూచి.

**పరదైసు.** అందమైన ఉద్యానవనం, లేదా ఉద్యానవనం లాంటి తోట. అలాంటిది మొదట ఏదెనులో ఉండేది. యెహోవా దాన్ని మొదటి మానవ జంట కోసం చేశాడు. యేసు హింసాకొయ్యపై ఉన్నప్పుడు, తన పక్కనున్న ఒక నేరస్తునితో మాట్లాడుతూ భూమి పరదైసుగా మారుతుందని సూచించాడు. 2 కొరింథీయులు 12:4లో ఉన్న "పరదైసు" భవిష్యత్తు పరదైసును, ప్రకటన 2:7లో ఉన్న "పరదైసు" పరలోక పరదైసును సూచిస్తుందని స్పష్టమౌతుంది.—పర 4:13, అధస్సూచి; లూకా 23:43.

**పరిగె ఏరుకోవడం.** కోతకోసేటప్పుడు కావాలని లేదా అనుకోకుండా వదిలేసిన ధాన్యపు వెన్నుల్ని ఏరుకోవడం. పొలాన్ని అంచుల దాకా కోయకూడదని; ఒలీవ పండ్లను, ద్రాక్ష పండ్లను పూర్తిగా తీసుకోకూడదని మోషే ధర్మశాస్త్రం ప్రజలకు చెప్పింది. కోతకోసిన తర్వాత మిగిలినదాన్ని ఏరుకునే హక్కును దేవుడు పేదవాళ్లకు, కష్టాల్లో ఉన్నవాళ్లకు, పరదేశులకు, తండ్రిలేని పిల్లలకు, విధవరాళ్లకు ఇచ్చాడు.—రూతు 2:7.

**పరిసయ్యులు.** సా.శ. మొదటి శతాబ్దంలో యూదా మతానికి చెందిన ఒక ప్రముఖ తెగ. యాజక వంశస్థులు కాకపోయినా, చిన్న పొల్లు కూడా పోకుండా ధర్మశాస్త్రాన్ని నిష్ఠగా పాటించేవాళ్లు. మౌఖిక ఆచారాలకు కూడా వాళ్లు అంతే ప్రాముఖ్యత ఇచ్చేవాళ్లు. (మత్త 23:23) గ్రీకు సంస్కృతి ప్రభావాన్ని వాళ్లు వ్యతిరేకించేవాళ్లు. ధర్మశాస్త్ర పండితులుగా, సంప్రదాయాల విద్వాంసులుగా వాళ్లకు ప్రజలమీద ఎంతో అధికారం ఉండేది. (మత్త 23:2-6) వాళ్లలో కొంతమంది మహాసభలో సభ్యులుగా కూడా ఉండేవాళ్లు. విశ్రాంతి రోజును ఆచరించడం, సంప్రదాయాలు పాటించడం, పాపులతో, పన్ను వసూలు చేసేవాళ్లతో సహవసించడం వంటి విషయాల్లో వాళ్లు యేసును తరచూ వ్యతిరేకించారు. వాళ్లలో కొంతమంది క్రైస్తవులయ్యారు, అందులో తార్సుకు

చెందిన సౌలు కూడా ఉన్నాడు.—మత్త 9:11; 12:14; మార్కు 7:5; లూకా 6:2; అపొ 26:5.

**పర్ణశాలల పండుగ.** దీన్ని గుడారాల పండుగ లేదా సమకూర్చే పండుగ అని కూడా పిలుస్తారు. దీన్ని ఏతనీము నెల 15-21 తేదీల్లో చేసుకునేవాళ్లు. ఇది ఇశ్రాయేలీయుల వ్యవసాయ సంవత్సరం చివర్లో పంట చేతికి వచ్చినందుకు చేసుకునే పండుగ. ఇది సంతోషించే సమయం, తమ పంటల్ని దీవించినందుకు యెహోవాకు కృతజ్ఞతలు చెల్లించే సమయం. ఐగుప్తు నుండి కలిగిన విడుదలను గుర్తుచేసుకోవడానికి పండుగ రోజుల్లో ప్రజలు పర్ణశాలల్లో లేదా పందిరిలాంటి వాటిలో నివసించేవాళ్లు. పురుషులు యెరూషలేముకు వెళ్లాల్సిన మూడు పండుగల్లో ఇదొకటి.—లేవీ 23:34; ఎజ్రా 3:4.

**పర్యవేక్షకుడు.** సంఘాన్ని చూసుకుంటూ, దాన్ని కాసే ముఖ్యమైన బాధ్యత ఉన్న ఒక పురుషుడు. ఎపిస్కొపొస్ అనే గ్రీకు పదంలో సంరక్షణతో కూడిన పర్యవేక్షణ అనే ప్రాథమిక అర్థం ఉంది. "పర్యవేక్షకుడు," "పెద్ద" (ప్రెస్బిటిరోస్) అనే పదాలు క్రైస్తవ సంఘంలో ఒకే స్థానాన్ని సూచిస్తున్నాయి. "పెద్ద" అనే పదం నియమితుడైన వ్యక్తిలోని పరిణతితో కూడిన లక్షణాల్ని సూచిస్తుంది. "పర్యవేక్షకుడు" అనే పదం ఆ నియామకంలో ఉన్న విధుల్ని నొక్కిచెప్తుంది.—అపొ 20:28; 1తి 3:2-7; 1పే 5:2.

**పవిత్ర రహస్యం.** దేవుని సంకల్పంలో ఒక అంశం. దీనికి దేవుడే మూలం. ఆయన అనుకున్న సమయం వచ్చేంత వరకు దాన్ని తన దగ్గరే ఉంచుకుంటాడు. ఆయన ఎవరికి తెలియజేయాలని అనుకుంటాడో వాళ్లకు మాత్రమే దాన్ని తెలియజేస్తాడు.—మార్కు 4:11; కొలొ 1:26.

**పవిత్ర స్థలం.** గుడారంలో, ఆ తర్వాత ఆలయంలో మొట్టమొదటి పెద్ద గది; చాలా లోపలి భాగమైన అతి పవిత్ర స్థలానికి వేరుగా ఉండే భాగం. గుడారంలోని పవిత్ర స్థలంలో బంగారు దీపస్తంభం, బంగారు ధూపవేదిక, సముఖపు రొట్టెల బల్ల, బంగారు పాత్రలు ఉండేవి; ఆలయంలోని పవిత్ర స్థలంలో అయితే బంగారు ధూపవేదిక, పది బంగారు దీపస్తంభాలు, సముఖపు రొట్టెలు పెట్టే పది బల్లలు ఉండేవి. (నిర్గ 26:33; హెబ్రీ 9:2)—అనుబంధం B5, B8 చూడండి.

**పవిత్రమైన స్థలం.** సాధారణంగా, ఆరాధన కోసం ప్రత్యేకించబడిన ఒక పవిత్రమైన చోటు. ఎక్కువగా అది యెరూషలేములో ఉన్న గుడారం లేదా ఆలయం కోసం ఉపయోగించబడింది. పరలోకంలో ఉన్న దేవుని ఆలయం లేదా నివాసం కోసం కూడా ఆ పదాన్ని వాడారు.—నిర్గ 25:8, 9; 1ది 28:10; ప్రక 11:19.

**పవిత్రమైన; పవిత్రత.** యెహోవాకు స్వతహాగా ఉన్న లక్షణం; పూర్తిస్థాయిలో నైతిక స్వచ్ఛతను, పరిశుద్ధతను కలిగివుండే స్థితి. (నిర్గ 28:36; 1స 2:2; సామె 9:10; యెష 6:3) హీబ్రూ భాషలోని పదాన్ని మనుషులకు (నిర్గ 19:6; 2రా 4:9), జంతువులకు (సం 18:17), వస్తువులకు (నిర్గ 28:38; 30:25; లేవీ 27:14), స్థలాలకు (నిర్గ 3:5; యెష 27:13), సమయాలకు (నిర్గ 16:23; లేవీ 25:12), పనులకు (నిర్గ 36:4) ఉపయోగించినప్పుడు, అది పవిత్రుడైన దేవుని కోసం వేరుగా ఉండడాన్ని, ప్రత్యేకించబడడాన్ని లేదా ప్రతిష్ఠించబడడాన్ని సూచిస్తుంది; అంటే యెహోవా సేవ కోసం ప్రత్యేకించబడిన స్థితిని సూచిస్తుంది. క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో, "పవిత్రమైన," "పవిత్రత" అని అనువదించబడిన పదాలు కూడా దేవుని కోసం వేరుగా ఉండడాన్ని సూచిస్తాయి. ఆ పదాలు, ఒక వ్యక్తి ప్రవర్తనలో స్వచ్ఛతను సూచించడానికి కూడా ఉపయోగించారు.—మార్కు 6:20; 2కొ 7:1; 1పే 1:15, 16.

**పవిత్రశక్తి.** దేవుడు తన ఇష్టాన్ని నెరవేర్చడానికి ఉపయోగించే శక్తి. ఇది బలాన్నిచ్చే అదృశ్యమైన శక్తి. అత్యున్నత స్థాయిలో పవిత్రుడు, నీతిమంతుడు అయిన యెహోవా నుండి వస్తుంది కాబట్టి, పవిత్రమైన దాన్ని నెరవేర్చడానికి దేవుడు దాన్ని ఉపయోగిస్తాడు కాబట్టి అది పవిత్రమైనది.—లూకా 1:35; అపొ 1:8.

**పవిత్రసేవ.** దేవుని ఆరాధనకు సంబంధించిన పవిత్ర పరిచర్య లేదా పని.—రోమా 12:1; ప్రక 7:15.

**పశ్చాత్తాపం.** బైబిలు వాడుకలో ఈ పదం, గత జీవన విధానం విషయంలో, తప్పుల విషయంలో, చేయలేకపోయిన వాటి విషయంలో హృదయపూర్వకంగా బాధపడుతూ మనసు మార్చుకోవడాన్ని సూచిస్తుంది. నిజమైన పశ్చాత్తాపం ఒక వ్యక్తి పనుల్లో కనిపిస్తుంది, అది అతను తన ప్రవర్తనా తీరును మార్చుకునేలా చేస్తుంది.—మత్త 3:8; అపొ 3:19; 2పే 3:9.

**పస్కా.** ఐగుప్తు నుండి ఇశ్రాయేలీయులు పొందిన విడుదలకు గుర్తుగా ప్రతీ సంవత్సరం అబీబు నెల (ఆ తర్వాత నీసాను నెల అని పిలిచారు) 14వ రోజున చేసుకునే పండుగ. ఆ పండుగలో గొర్రెపిల్లను (లేదా మేకను) వధించి, కాల్చేవాళ్లు. తర్వాత దాన్ని చేదు ఆకుకూరలతో, పులవని రొట్టెలతో తినేవాళ్లు.—నిర్గ 12:27; యోహా 6:4; 1కొ 5:7.

**పానీయార్పణ.** ద్రాక్షారసాన్ని బలిపీఠం మీద పోసి అర్పించడం; దీన్ని ఇతర అనేక అర్పణలతో పాటు అర్పించేవాళ్లు. తోటి క్రైస్తవుల కోసం తన శక్తినంతా ధారపోయడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పడానికి పౌలు ఈ పదాన్ని అలంకారిక భావంలో వాడాడు.—సం 15:5, 7; ఫిలి 2:17.

**పాపపరిహారార్థ బలి.** ఉద్దేశపూర్వకంగా కాకుండా అపరిపూర్ణ శరీర బలహీనత వల్ల చేసిన పాపం విషయంలో అర్పించే బలి. పాపం చేసిన వ్యక్తి స్థాయిని బట్టి, పరిస్థితుల్ని బట్టి ఎద్దు నుండి పావురం వరకు ఆయా జంతువుల్ని ప్రాయశ్చిత్తంగా అర్పించేవాళ్లు.—లేవీ 4:27, 29; హెబ్రీ 10:8.

**పారసీక; పారసీకులు.** తరచూ మాదీయులతో పాటు ప్రస్తావించిన దేశం, ఆ దేశ ప్రజలు. వీళ్లకు మాదీయులతో సంబంధం ఉందని తెలుస్తుంది. మొదట్లో, పారసీకులు ఇరాన్ పీఠభూమి నైరుతి ప్రాంతంలో మాత్రమే ఉండేవాళ్లు. కోరెషు రాజు (ఇతని నాన్న పారసీకుడు అని, అమ్మ మాదీయురాలు అని కొందరు ప్రాచీన చరిత్రకారులు అంటారు) నాయకత్వంలో పారసీకులు మాదీయుల కన్నా బలంగా తయారయ్యారు, అయినా అది మాదీయ-పారసీక అనే ద్వంద్వ సామ్రాజ్యంగా కొనసాగింది. కోరెషు సా.శ.పూ. 539లో బాబిలోనియా సామ్రాజ్యాన్ని జయించి, చెరలో

ఉన్న యూదుల్ని తమ స్వదేశానికి తిరిగి వెళ్లనిచ్చాడు. పారసీక సామ్రాజ్యం తూర్పు వైపు సింధు నది నుండి పడమటి వైపు ఏజియన్‌ సముద్రం వరకు విస్తరించింది. సా.శ.పూ. 331లో అలెగ్జాండర్‌ ద గ్రేట్‌ పారసీకుల్ని జయించేవరకు యూదులు పారసీకుల పరిపాలన కింద ఉన్నారు. దానియేలు దర్శనం పారసీక సామ్రాజ్యం రాబోతుందని సూచించింది. బైబిల్లో ఎజ్రా, నెహెమ్యా, ఎస్తేరు పుస్తకాల్లో ఈ సామ్రాజ్యం గురించి కనబడుతుంది. (ఎజ్రా 1:1; దాని 5:28)—అనుబంధం B9 చూడండి.

**పిమ్‌.** ఇది ఒక తూకంరాయి. వేర్వేరు లోహపు పరికరాల్ని పదును పెట్టడానికి ఫిలిష్తీయులు వసూలు చేసే ఒక వెల. ఇశ్రాయేలులో జరిపిన పురావస్తు తవ్వకాల్లో చాలా తూకం రాళ్ల మీద “పిమ్‌” అనే పదానికి సంబంధించిన ప్రాచీన హీబ్రూ హల్లులు ఉన్నాయి; వాటి సగటు బరువు 7.8 గ్రాములు, అంటే షెకెల్‌లో మూడింట రెండు వంతులు.—1స 13:20, 21.

**పునరుత్థానం.** చనిపోయిన స్థితి నుండి లేవడం, తిరిగి బ్రతకడం. గ్రీకులో దీనికి వాడిన అనేస్టసిస్‌ అనే పదానికి అక్షరార్థంగా “లేపడం; నిలబడడం” అని అర్థం. యెహోవా దేవుడు చేసిన యేసు పునరుత్థానంతో కలుపుకొని బైబిల్లో తొమ్మిది పునరుత్థానాల ప్రస్తావన ఉంది. అయితే ఏలీయా, ఎలీషా, యేసు, పేతురు, పౌలు పునరుత్థానాలు చేసినప్పటికీ, వాళ్లు ఆ అద్భుతాలన్నీ దేవుని శక్తితోనే చేసినట్టు స్పష్టంగా చెప్పబడింది. భూమ్మీద జరిగే ‘నీతిమంతుల, అనీతిమంతుల’ పునరుత్థానానికి దేవుని సంకల్పంలో ఎంతో ప్రాముఖ్యత ఉంది. (అపొ 24:15) బైబిల్లో పరలోక పునరుత్థానం గురించి కూడా ఉంది. బైబిలు దాన్ని “మొదటి పునరుత్థానం” అని అంటుంది. ఆ పునరుత్థానం, పవిత్రశక్తితో అభిషేకించబడిన యేసు సహోదరులకు సంబంధించినది.—ఫిలి 3:11; ప్రక 20:5, 6; యోహా 5:28, 29, అధస్సూచి; 11:25, అధస్సూచి.

**పులవని రొట్టెల పండుగ.** ప్రతీ సంవత్సరం ఇశ్రాయేలీయులు చేసుకునే మూడు పెద్ద పండుగల్లో ఇది మొదటిది. ఇది పస్కా పండుగ తర్వాతి రోజున అంటే నీసాను 15న మొదలై ఏడు రోజుల పాటు కొనసాగేది. ఐగుప్తు నుండి కలిగిన విడుదలకు గుర్తుగా, ఈ పండుగలో కేవలం పులవని రొట్టెలు మాత్రమే తినాలి.—నిర్గ 23:15; మార్కు 14:1.

**పులిసిన పిండి.** పిండిముద్ద లేదా పానీయాలు పులవడానికి కలిపే పదార్థం; ముఖ్యంగా అంతకుముందు ఉపయోగించిన పులిసిన ముద్దలో నుండి పక్కకు పెట్టిన కొంత భాగం. ఈ పదాన్ని బైబిల్లో ఎక్కువగా పాపాన్ని, అవినీతిని సూచించడానికి ఉపయోగించారు. అయితే, బయటికి కనిపించకుండా లోలోపల పెరుగుతూ వ్యాప్తిచెందడాన్ని సూచించడానికి కూడా ఈ పదాన్ని ఉపయోగించారు.—నిర్గ 12:20; మత్త 13:33; గల 5:9.

**పూజా కర్ర.** ఇది అషేరా అనే హీబ్రూ పదం నుండి వచ్చింది. ఇది (1) కనానీయుల సంతాన సాఫల్య దేవత అషేరాను సూచించే పూజా కర్రను, లేదా (2) అషేరా దేవత ప్రతిమను సూచిస్తుంది. ఈ కర్రల్ని నిలువుగా పాతేవాళ్లని తెలుస్తోంది. వీటిలో కొంతభాగమైనా చెక్కతో చేసేవాళ్లు. ఇవి చెక్కబడని కొయ్య దుంగలు లేదా చెట్లు కూడా అయ్యుండవచ్చు.—ద్వితీ 16:21; న్యా 6:26; 1రా 15:13.

**పూజా స్తంభం.** నిలువుగా పాతిన స్తంభం, సాధారణంగా రాతితో చేసినది. ఇది బయలు లేదా ఇతర అబద్ధ దేవుళ్ల లింగం గుర్తు అని స్పష్టమౌతోంది.—నిర్గ 23:24.

**పూరీము.** ప్రతీ సంవత్సరం అదారు నెల 14, 15 తేదీల్లో జరుపుకునే పండుగ. ఎస్తేరు రాణి కాలంలో యూదులకు కలిగిన రక్షణకు గుర్తుగా దీన్ని జరుపుకునేవాళ్లు. పూరీము హీబ్రూ పదం కాదు, ఆ పదానికి “చీట్లు” అని అర్థం. యూదుల్ని సమూలంగా తుడిచిపెట్టే రోజును ఎంచుకోవడానికి హామాను పూరు (అంటే, చీటి) వేశాడు, అందుకే దీనికి పూరీము పండుగ లేదా చీట్ల పండుగ అనే పేరు వచ్చింది.—ఎస్తే 3:7; 9:26.

**పెంతెకొస్తు.** యూదా పురుషులందరూ తప్పనిసరిగా యెరూషలేములో జరుపుకోవాల్సిన మూడు పెద్ద పండుగల్లో ఇది రెండవది. పెంతెకొస్తు అంటే “యాభైయవ (రోజు)” అని అర్థం; హీబ్రూ లేఖనాల్లో “కోత పండుగ” లేదా “వారాల పండుగ” అనే పేర్లతో ఉన్న పండుగను క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో పెంతెకొస్తు పండుగ అని ప్రస్తావించారు. నీసాను 16 నుండి లెక్కించి 50వ రోజున దీన్ని చేసుకునేవాళ్లు.—నిర్గ 23:16; 34:22; అపొ 2:1.

**పెద్ద; వృద్ధుడు.** ఇది వయసు పైబడిన వాళ్లను సూచించే పదమే అయినా, లేఖనాల్లో ప్రాథమికంగా ఈ పదాన్ని సమాజంలో గానీ దేశంలో గానీ అధికార స్థానంలో, బాధ్యతాయుత స్థానంలో ఉన్నవాళ్లను సూచించడానికి ఉపయోగించారు. ప్రకటన గ్రంథంలో పరలోక ప్రాణుల్ని సూచించడానికి కూడా ఈ పదాన్ని వాడారు. ప్రెస్బైటిరోస్‌ అనే గ్రీకు పదాన్ని సంఘంలో నాయకత్వం వహించే బాధ్యత ఉన్నవాళ్లను సూచించడానికి ఉపయోగించినప్పుడు దాన్ని “పెద్ద” అని అనువదించారు.—నిర్గ 4:29; సామె 31:23; 1తి 5:17; ప్రక 4:4.

**పైవిలాసం.** కొన్ని కీర్తనల ప్రారంభంలో ఉండే సమాచారం. అందులో రచయిత పేరు, నేపథ్య సమాచారం, సంగీతానికి సంబంధించిన నిర్దేశాలు లేదా ఆ కీర్తన ఉపయోగం లేదా ఉద్దేశం వంటివి ఉంటాయి.—కీర్తన 3, 4, 5, 6, 7, 30, 38, 60, 92, 102 పైవిలాసాలు చూడండి.

**పొట్టు.** నూర్చేటప్పుడు, తూర్పారబట్టేటప్పుడు ధాన్యం నుండి వేరైపోయే ఊక లేదా పైపొర. పనికిరాని దాన్ని, అవసరం లేని దాన్ని సూచించడానికి దీన్ని ఒక పదచిత్రంగా ఉపయోగించేవాళ్లు.—కీర్త 1:4; మత్త 3:12.

**పొడుగు గోధుమలు.** తక్కువ రకం గోధుమలు (ట్రిటికమ్‌ స్పెల్టా). వీటి గింజల నుండి పొట్టు అంత తేలిగ్గా ఊడిరాదు.—నిర్గ 9:32.

**పోర్నియా.**—లైంగిక పాపం చూడండి.

**ప్రత్యక్ష గుడారం.** మోషే డేరాను, మొదట ఎడారిలో నిలబెట్టిన పవిత్ర గుడారాన్ని సూచించడానికి ఈ మాటను ఉపయోగించారు.—నిర్గ 33:7; 39:32.

**ప్రత్యక్షత.** క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో ఈ పదం కొన్ని సందర్భాల్లో యేసుక్రీస్తు రాజరిక ప్రత్యక్షతను సూచిస్తుంది. ఆ ప్రత్యక్షత ఈ వ్యవస్థ చివరి రోజుల్లో మెస్సీయ రాజ్యానికి రాజుగా యేసుక్రీస్తు అదృశ్యంగా సింహాసనాన్ని అధిష్ఠించినప్పటి నుండి మొదలైంది. క్రీస్తు ప్రత్యక్షత అనేది ఇలా వచ్చి అలా వెళ్లిపోయేది కాదు; బదులుగా అది ఒక ప్రత్యేకమైన కాల మంతటినీ సూచిస్తుంది.—మత్త 24:3.

**ప్రథమఫలాలు.** కోతకాలంలో మొట్టమొదట వచ్చే పంట; దేని కైనా వచ్చే మొదటి ఫలితం లేదా ఉత్పత్తి. మనుషుల్లోనే గానీ, జంతువుల్లోనే గానీ, పంటల్లోనే గానీ ప్రథమఫలాల్ని తనకు అర్పించాలని యెహోవా ఇశ్రాయేలీయులకు ఆజ్ఞా పించాడు. పులవని రొట్టెల పండుగ రోజున, పెంతెకొస్తు పండుగ రోజున ఇశ్రాయేలీయులందరూ తమ ప్రథమఫ లాల్ని దేవునికి అర్పించేవాళ్లు. క్రీస్తు, ఆయన అభిషిక్త అను చరుల విషయంలో కూడా 'ప్రథమఫలాలు' అనే మాటను అలంకారికంగా ఉపయోగించారు.—1కొ 15:23; సం 15:21, అధస్సూచి; సామె 3:9; ప్రక 14:4.

**ప్రధానదూత.** ఈ పదానికి, "దేవదూతల్లో ముఖ్యుడు" అని అర్థం. ఈ అర్థాన్నీ, అలాగే "ప్రధానదూత" అనే మాటను బైబిల్లో ఏకవచనంలో మాత్రమే ఉపయోగించారనే వాస్త వాన్నీ గమనిస్తే కేవలం ఒకేఒక్క ప్రధానదూత ఉన్నాడని అర్థమౌతుంది. ఆ ప్రధానదూత పేరు మిఖాయేలు అని బైబిలు చెప్తోంది.—దాని 12:1; యూదా 9; ప్రక 12:7.

**ప్రధానయాజకుడు.** మోషే ధర్మశాస్త్రం ప్రకారం, దేవుని ముందు ప్రజలకు ప్రాతినిధ్యం వహించే ముఖ్యమైన యాజ కుడు. ఇతను వేరే యాజకుల్ని పర్యవేక్షించేవాడు కూడా. ఇతన్ని "ముఖ్య యాజకుడు" అని కూడా పిలిచేవాళ్లు. (2ది 26:20; ఎజ్రా 7:5) గుడారంలో, ఆ తర్వాత ఆలయంలో చాలా లోపలి భాగమైన అతి పవిత్ర స్థలంలోకి ప్రవేశించ డానికి ఇతనికి మాత్రమే అనుమతి ఉండేది. ఇతను సంవత్స రానికి ఒకసారి వచ్చే ప్రాయశ్చిత్త రోజున మాత్రమే అందులోకి వెళ్లేవాడు. "ప్రధానయాజకుడు" అనే మాటను యేసుక్రీస్తుకు కూడా ఉపయోగించారు.—లేవీ 16:2, 17; 21:10; మత్త 26:3; హెబ్రీ 4:14.

**ప్రభువు రాత్రి భోజనం.** క్రీస్తు శరీరానికి, రక్తానికి సూచనలుగా ఉన్న పులవని రొట్టె, ద్రాక్షారసం ఉన్న ఒక అక్షరార్థ భోజనం; యేసు మరణానికి జ్ఞాపకార్థంగా దీన్ని చేస్తారు. లేఖనాల ప్రకారం క్రైస్తవులు దీన్ని తప్పనిసరిగా ఆచరించాలి కాబట్టి, "జ్ఞాపకార్థ ఆచరణ" అనే పేరు కూడా దీనికి సరిగ్గా సరిపో తుంది.—1కొ 11:20, 23-26.

**ప్రవక్త.** దేవుని ఉద్దేశాల్ని తెలియజేసే వ్యక్తి. ప్రవక్తలు దేవుని తరఫున మాట్లాడుతూ ప్రవచనాలు చెప్పేవాళ్లు, యెహోవా బోధల్ని, ఆజ్ఞల్ని, తీర్పుల్ని ప్రజలకు తెలియజేసేవాళ్లు.—ఆమో 3:7; 2పే 1:21.

**ప్రవచనం.** ఒక ప్రేరేపిత సందేశం. ఇది దేవుని ఇష్టాన్ని వెల్ల డిచేయడం కావచ్చు లేదా ప్రకటించడం కావచ్చు. ప్రవ చనం అనేది ప్రేరేపిత నైతిక బోధ కావచ్చు, దేవుని ఆజ్ఞను లేదా తీర్పును తెలిపే మాటలు కావచ్చు, లేదా రాబోయే దాని గురించిన ప్రకటన కావచ్చు.—యెహె 37:9, 10; దాని 9:24; మత్త 13:14; 2పే 1:20, 21.

**ప్రాంగణం.** గుడారం చుట్టూ తెరల లోపల ఉన్న ఖాళీ స్థలం; ఆ తర్వాతి కాలంలో, ఆలయ ముఖ్య భవనం చుట్టూ ప్రహరీ గోడ లోపల ఉన్న ఖాళీ స్థలం. బలులు అర్పించే బలి పీఠం గుడారపు ప్రాంగణంలో ఉండేది; ఆలయంలో అయితే అది లోపలి ప్రాంగణంలో ఉండేది. (అనుబంధం B5, B8, B11 చూడండి.) ఇళ్లు, రాజభవనాల ప్రాంగణాల లేదా ఆవర ణల గురించి కూడా బైబిల్లో ఉంది.—నిర్గ 8:13, అధస్సూచి; 27:9; 1రా 7:12; ఎస్తే 4:11; మత్త 26:3.

**ప్రాంత పాలకుడు.** బాబిలోనియా, పారసీక సామ్రాజ్యాల్లో ఒక సంస్థానానికి అధిపతి. రాజు ఇతన్ని ముఖ్య పరిపాలకునిగా నియమించేవాడు.—ఎజ్రా 8:36; దాని 6:1.

**ప్రాణం.** మూలభాషలోని చాలా పదాలు "ప్రాణం" అని అనువదించబడ్డాయి. వాటిలో నెఫెష్ అనే హీబ్రూ పదం, సైఖే అనే గ్రీకు పదం కూడా ఉన్నాయి. ఈ అనువా దంలో ఈ పదాలు ఎక్కువగా "ప్రాణం" అని అనువదించ బడ్డాయి. బైబిల్లో ఈ పదాల్ని ఉపయోగించిన తీరును పరిశీ లిస్తే, ఇవి ప్రాథమికంగా (1) మనుషుల్ని, (2) జంతువుల్ని లేదా (3) ఒక వ్యక్తికి లేదా జంతువుకు ఉన్న ప్రాణాన్ని సూచిస్తున్నాయని అర్థమౌతుంది. (ఆది 1:20; 2:7; 1పే 3:20; అధస్సూచీలు కూడా) ఈ అనువాదంలో, ఆ మూల భాష పదాల్ని ఎక్కువగా ఆయా సందర్భాల్లో వాటికున్న అర్థానికి తగినట్టు "ప్రాణం," "ప్రాణి," "వ్యక్తి," "పూర్తి సామర్థ్యం" అని గానీ లేదా సర్వనామంగా (ఉదాహరణకు, "నేను") అని గానీ అనువదించారు. కొన్ని లేఖనాల్లో నెఫెష్, సైఖే అనే పదాలు "నిండు ప్రాణంతో" అని అనువదించ బడ్డాయి; అంటే దేన్నైనా నిండు హృదయంతో చేయడమని అర్థం. (ద్వితీ 6:5; మత్త 22:37) ఈ పదాలు చనిపోయిన వ్యక్తిని లేదా శవాన్ని కూడా సూచించవచ్చు.—సం 6:6; హగ్గ 2:13.

**ప్రాయశ్చిత్త మూత.** ఇది ఒప్పంద మందసం మూత (కరుణా పీఠం). ప్రాయశ్చిత్త రోజున ప్రధానయాజకుడు పాపపరిహా రార్థ బలుల రక్తాన్ని చిలకరించేది దీని ముందే. దీనికి ఉపయో గించిన హీబ్రూ పదం, "(పాపాన్ని) కప్పడం" లేదా బహుశా "(పాపాన్ని) తుడిచేయడం" అనే మూల క్రియాపదం నుండి వచ్చింది. ఇది గట్టి బంగారంతో చేయబడింది. దానిమీద ఆ చివర ఒక కెరూబు, ఈ చివర ఒక కెరూబు ఉండేవి. కొన్నిసార్లు దీన్ని సూచించడానికి కేవలం "మూత" అని మాత్రమే వాడారు. (నిర్గ 25:17-22; 1ది 28:11; హెబ్రీ 9:5)—అనుబంధం B5 చూడండి.

**ప్రాయశ్చిత్త రోజు.** ఇది ఇశ్రాయేలీయుల పవిత్రమైన రోజుల్లో అత్యంత ప్రాముఖ్యమైనది. దీన్ని యోమ్ కిప్పూర్ ("కప్పేసే రోజు" అనే అర్థం ఉన్న యోమ్ హక్కిప్పు రిమ్ అనే హీబ్రూ పదం నుండి వచ్చింది) అని కూడా పిలిచేవాళ్లు. ఇది ఏతనీము నెలలో 10వ తారీఖున వచ్చేది. సంవత్సరంలో కేవలం ఆ రోజున మాత్రమే ప్రధాన యాజకుడు అతి పవిత్ర స్థలంలోకి ప్రవేశించేవాడు. ఆ రోజు

అతను తన పాపాల కోసం, ఇతర లేవీయుల పాపాల కోసం, ప్రజల పాపాల కోసం వధించిన బలుల రక్తాన్ని అక్కడ అర్పించేవాడు. ఆ రోజు పవిత్ర సమావేశం జరిగేది, ప్రజలు ఉపవాసం ఉండేవాళ్లు. అంతేకాదు అది, సాధారణంగా రోజూ చేసే పనికి దూరంగా ఉండాల్సిన విశ్రాంతి రోజు కూడా. —లేవీ 23:27, 28.

**ప్రాయశ్చిత్తం.** హీబ్రూ లేఖనాల్లో, ప్రజలు దేవుని దగ్గరికి వచ్చి ఆయన్ని ఆరాధించగలిగేలా బలులు అర్పించేవాళ్లు, ఇది ఆ సందర్భానికి సంబంధించి ఉపయోగించే పదం. ఆయా వ్యక్తులు, అలాగే పూర్తి ఇశ్రాయేలు సమాజం పాపం చేసినప్పుడు వాళ్లు దేవునితో తిరిగి శాంతియుత సంబంధం కలిగివుండేలా మోషే ధర్మశాస్త్రం ప్రకారం బలులు అర్పించేవాళ్లు, ముఖ్యంగా సంవత్సరానికి ఒకసారి వచ్చే ప్రాయశ్చిత్త రోజున అలా అర్పించేవాళ్లు. ఆ బలులు యేసు బలిని సూచించాయి. యేసు అర్పించిన బలి అన్నికాలాలకు సరిపోయేలా ఒక్కసారే మనుషుల పాపాలకు పూర్తిగా ప్రాయశ్చిత్తం చేసింది. అలా అది యెహోవాతో మళ్లీ శాంతియుత సంబంధం నెలకొల్పుకునే అవకాశాన్ని ప్రజలకు ఇచ్చింది.—లేవీ 5:10; 23:28; కొలొ 1:20; హెబ్రీ 9:12.

**ప్రేతోర్య సైనికులు.** రోమా చక్రవర్తికి అంగరక్షకులుగా ఉండడానికి నియమితులైన రోమా సైనికుల గుంపు. తర్వాతి కాలంలో ఈ సైనికులు చక్రవర్తికి మద్దతివ్వగల లేదా అతన్ని ఆ స్థానం నుండి తీసేయగల బలమైన రాజకీయ శక్తిగా మారారు.—ఫిలి 1:13.

## ఫ

**ఫరో.** ఐగుప్తు రాజులకు ఇవ్వబడిన బిరుదు. బైబిల్లో ఐదుగురు ఫరోల పేర్లు ఉన్నాయి (షీషకు, సో, తిర్హాకా, నెకో, హొఫ్ర). కానీ మిగతా ఫరోల పేర్లు బైబిల్లో లేవు. వాళ్లలో అబ్రాహాము, మోషే, యోసేపులతో అనేకసార్లు వ్యవహరించిన ఫరోలు కూడా ఉన్నారు.—నిర్గ 15:4; రోమా 9:17.

**పాథమ్.** నీటి లోతును కొలవడానికి ఉపయోగించే రేఖీయ కొలత, ఇది 1.8 మీటర్లతో (6 అడుగులతో) సమానం. (అపొ 27:28, అధస్సూచీలు)—అనుబంధం B14 చూడండి.

**ఫిలిష్తియ; ఫిలిష్తీయులు.** ఇశ్రాయేలు దక్షిణ తీరాన ఉన్న దేశాన్ని ఫిలిష్తియ అని పిలిచేవాళ్లు. క్రేతు నుండి వలసవచ్చి అక్కడ స్థిరపడినవాళ్లను ఫిలిష్తీయులు అని పిలిచేవాళ్లు. దావీదు వాళ్లను జయించాడు, కానీ వాళ్లు స్వతంత్రులుగానే ఉంటూ ఎప్పుడూ ఇశ్రాయేలీయులకు శత్రువులుగానే ఉన్నారు. (నిర్గ 13:17; 1స 17:4; ఆమో 9:7)—అనుబంధం B4 చూడండి.

## బ

**బయలు.** కనానీయుల దేవుడు. బయలును ఆకాశానికి యజమానిగా, వర్షాలు ఇచ్చేవాడిగా, సంతాన సాఫల్యాన్ని కలగజేసే దేవుడిగా ఎంచేవాళ్లు. స్థానికంగా పూజించిన చిన్నచిన్న దేవుళ్లను కూడా "బయలు" అనేవాళ్లు. దీనికి ఉపయోగించిన హీబ్రూ పదానికి "యజమాని" అని అర్థం.—1రా 18:21; రోమా 11:4.

**బయెల్జెబూలు.** ఇది చెడ్డదూతల అధిపతి లేదా పరిపాలకుడు అయిన సాతానుకు ఉపయోగించిన ఒక బిరుదు. ఎక్రోనులో ఫిలిష్తీయులు పూజించిన బయలు-జెబూబు అనే బయలు దేవత పేరే బహుశా ఇలా మారివుంటుంది.—2రా 1:3; మత్త 12:24.

**బలి.** దేవుని పట్ల కృతజ్ఞత తెలపడానికి, తప్పు ఒప్పుకోవడానికి, ఆయనతో మంచి సంబంధం తిరిగి నెలకొల్పుకోవడానికి గుర్తుగా ఆయనకు సమర్పించే అర్పణ. హేబెలు మొదలుకొని మనుషులు స్వచ్ఛందంగా రకరకాల బలులు అర్పించారు, వాటిలో జంతు బలులు కూడా ఉండేవి. ఆ తర్వాత మోషే ధర్మశాస్త్ర ఒప్పందం దీన్ని ఒక ఆజ్ఞగా చేసింది. యేసు తన ప్రాణాన్ని పరిపూర్ణ బలిగా అర్పించిన తర్వాత, ఇక జంతు బలులు అర్పించాల్సిన అవసరం లేకుండా పోయింది. అయితే క్రైస్తవులు దేవునికి ఆధ్యాత్మిక బలుల్ని అర్పిస్తూనే ఉంటారు.—ఆది 4:4; హెబ్రీ 13:15, 16; 1యో 4:10.

**బలిపీఠం.** మట్టితో, రాళ్లతో, బండరాయితో, లేదా లోహపు రేకు కప్పిన చెక్కతో నేలమీద కాస్త ఎత్తులో నిర్మించిన కట్టడం లేదా వేదిక. ఆరాధనలో భాగంగా దానిమీద బలుల్ని, ధూపాన్ని అర్పించేవాళ్లు. గుడారంలోని, ఆలయంలోని ప్రాంగణంలో దీనికన్నా పెద్దగా ఉండే "రాగి బలిపీఠం" ఉండేది. దీనిమీద దహనబలులు అర్పించేవాళ్లు. (నిర్గ 27:1; 39:39; ఆది 8:20; 2ది 4:1)—అనుబంధం B5, B8 చూడండి.

**బలిపీఠపు కొమ్ములు.** కొన్ని బలిపీఠాలకు వాటి నాలుగు మూలల్లో బయటికి పొడుచుకొచ్చినట్టుగా ఉండే కొమ్ము లాంటి ఆకారాలు. (లేవీ 8:15; 1రా 2:28)—అనుబంధం B5, B8 చూడండి.

**బాకా.** లోహంతో చేసిన ఊదే పరికరం. దీన్ని సంకేతాలు ఇవ్వడం కోసం, సంగీతం కోసం ఉపయోగించేవాళ్లు. సంఖ్యాకాండం 10:2లో ఉన్నట్టు సమాజాన్ని పిలవడానికి, డేరాలు ఎప్పుడు తీసేయాలో సూచించడానికి లేదా యుద్ధం చాటించడానికి రెండు వెండి బాకాలు చేసుకోమని యెహోవా నిర్దేశాలు ఇచ్చాడు. ఇవి నిటారుగా ఉండేవి. అచ్చంగా జంతువుల కొమ్ములతో తయారుచేసిన "బూరల్లా" వంపు తిరిగి ఉండేవి కావు. ఆలయంలోని సంగీత పరికరాల్లో కూడా బాకాలు ఉండేవి, అయితే వీటి ఆకారం ఎలా ఉండేదో తెలీదు. తరచూ బాకాల శబ్దంతో పాటు అలంకారార్థంగా యెహోవా తీర్పుల ప్రకటన లేదా దేవుడు జరిగించే ఇతర ముఖ్యమైన సంఘటనలు ఉంటాయి.—2ది 29:26; ఎజ్రా 3:10; 1కొ 15:52; ప్రక 8:7–11:15.

**బాత్.** ఇది ద్రవ కొలత. పురావస్తు తవ్వకాల్లో బాత్ అనే పేరుతో దొరికిన కూజా పెంకుల ఆధారంగా వేసిన అంచనా ప్రకారం అది దాదాపు 22 లీటర్లతో సమానం. బైబిల్లోని ఇతర ఘన కొలతల్ని, ద్రవ కొలతల్ని బాత్ కొలత ఘనపరిమాణం ప్రకారం లెక్కకట్టేవాళ్లు. (1రా 7:38; యెహె 45:14) —అనుబంధం B14 చూడండి.

**బాప్తిస్మం; బాప్తిస్మం ఇవ్వడం.** దీని క్రియాపదానికి "ముంచడం," అంటే నీళ్లలో ముంచడం అని అర్థం. తన అనుచరులు బాప్తిస్మం తీసుకోవడం తప్పనిసరి అని యేసు చెప్పాడు. లేఖనాల్లో యోహాను బాప్తిస్మం, పవిత్రశక్తితో బాప్తిస్మం, అగ్నితో బాప్తిస్మం, ఇతర బాప్తిస్మాల గురించి

కూడా ఉంది.—మత్త 3:11, 16; 28:19; యోహా 3:23; 1పే 3:21.

**బూజు.** శిలీంధ్రాల వల్ల వచ్చే పరాన్నజీవి మొక్కల వ్యాధి. బైబిల్లో ప్రస్తావించిన బూజు నల్ల కుంకుమ తెగులు (పూచి నియ గ్రామినిస్) అనే అభిప్రాయం ఉంది.—1రా 8:37, అధస్సూచి.

**బూలు.** యూదుల పవిత్ర క్యాలెండరులో 8వ నెల, వ్యవసాయ క్యాలెండరులో 2వ నెల. "పంట" అనే అర్థమున్న పదం నుండి ఈ పేరు వచ్చింది. ఇది మన క్యాలెండరులో అక్టోబరు మధ్య నుండి నవంబరు మధ్య వరకు ఉంటుంది. (1రా 6:38)—అనుబంధం B15 చూడండి.

**బొండ.** శిక్షించడం కోసం నిర్బంధించడానికి ఉపయోగించే పరికరం. కొన్ని పరికరాలు పాదాలను మాత్రమే నిర్బంధించేవి. ఇంకొన్ని బహుశా పాదాల్ని, చేతుల్ని, మెడని నిర్బంధించి శరీరాన్ని వంకరగా పట్టి ఉంచేవి.—యిర్మీ 20:2; అపో 16:24.

**బోళం.** ఇది సువాసనను ఇచ్చే జిగురు పదార్థం. దీన్ని ఒక రకమైన ముళ్లపొద నుండి లేదా కామ్మీఫోరా జాతికి చెందిన చిన్న చెట్ల నుండి సేకరిస్తారు. పవిత్రమైన అభిషేక తైలం తయారీలో ఈ బోళాన్ని కూడా కలిపేవాళ్లు. బట్టలు లేదా పరుపుల వంటివాటికి సువాసన తెప్పించడానికి దీన్ని వాడేవాళ్లు; మర్దన కోసం వాడే నూనెలో, శరీరానికి పూసేవాటిలో దీన్ని కలిపేవాళ్లు. సమాధి చేయడానికి శరీరాల్ని సిద్ధం చేసేందుకు కూడా బోళం వాడేవాళ్లు.—నిర్గ 30:23; సామె 7:17; యోహా 19:39.

## భ

**భవిష్యత్తు చెప్పేవాళ్లు.** ఇంద్రజాలం చేసే పూజారులు, చెడ్డదూతల సహాయంతో సోది చెప్పేవాళ్లు, జ్యోతిష్యులు, మరితరులు ఈ కోవలోకి వస్తారని బైబిలు చెప్తుంది.—లేవీ 19:31; ద్వితీ 18:11; అపో 16:16.

## మ

**మంచిచెడుల తెలివినిచ్చే చెట్టు.** ఏదెను తోటలో ఉన్న ఒక చెట్టు. ఏది "మంచి," ఏది "చెడు" అనే విషయంలో మనుషులకు ప్రమాణాలు ఏర్పర్చే తన హక్కుకు గుర్తుగా దేవుడు దీన్ని ఉపయోగించాడు.—ఆది 2:9, 17.

**మంచివార్త/సువార్త.** క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో, దేవుని రాజ్యం గురించిన మంచివార్తను, యేసుక్రీస్తు మీద విశ్వాసం ఉంచడం వల్ల కలిగే రక్షణ గురించిన మంచివార్తను సూచించడానికి ఈ పదాన్ని వాడారు.—లూకా 4:18, 43; అపో 5:42; ప్రక 14:6.

**మంత్రవిద్య.** భౌతిక శరీరం చనిపోయినప్పుడు ఆత్మలు బ్రతికే ఉంటాయనే, అవి బ్రతికున్న వాళ్లతో మాట్లాడగలవనే, మాట్లాడతాయనే నమ్మకం; ముఖ్యంగా వాటి ప్రభావానికి తేలిగ్గా లొంగిపోయే వ్యక్తి (మాధ్యమం) ద్వారా అలా మాట్లాడతాయని నమ్ముతుంటారు. "మంత్రతంత్రాలు చేయడం" అనే దానికి ఉపయోగించిన గ్రీకు పదం ఫార్మాకియా. దానికి అక్షరార్థంగా "మాదకద్రవ్యాలు ఉపయోగించడం" అని అర్థం. పూర్వకాలంలో క్షుద్రపూజలు చేసేటప్పుడు చెడ్డదూతల శక్తిని ఆహ్వానించడానికి మాదకద్రవ్యాలు ఉపయోగించేవాళ్లు కాబట్టి ఈ పదాన్ని మంత్రవిద్యతో ముడిపెట్టడం మొదలైంది.—గల 5:20; ప్రక 21:8.

**మగ్గం.** దారంతో లేదా నూలుతో వస్త్రాన్ని నేయడానికి ఉపయోగించే యంత్రం.—నిర్గ 39:27.

**మతభ్రష్టత్వం.** గ్రీకు భాషలో ఉపయోగించిన పదం (అపోస్టసైయా) అక్షరార్థంగా "దూరంగా నిలబడడం" అనే అర్థం ఉన్న క్రియాపదం నుండి వచ్చింది. దాని నామవాచక పదానికి "వదిలేయడం, విడిచిపెట్టడం, లేదా తిరుగుబాటు చేయడం" అనే అర్థాలు ఉన్నాయి. క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో, "మతభ్రష్టత్వం" అనే పదాన్ని ముఖ్యంగా సత్యారాధనను వదిలేసినవాళ్లను సూచించడానికి వాడారు.—సామె 11:9, అధస్సూచి; అపో 21:21, అధస్సూచి; 2థె 2:3.

**మధ్యవర్తి.** రెండు పక్షాల మధ్య రాజీ కుదిర్చేందుకు మధ్యవర్తిత్వం వహించే వ్యక్తి. లేఖనాల్లో ధర్మశాస్త్ర ఒప్పందానికి మోషే, కొత్త ఒప్పందానికి యేసు మధ్యవర్తులుగా ఉన్నారు.—గల 3:19; 1తి 2:5.

**మన్నా.** ఇశ్రాయేలీయులు 40 సంవత్సరాలు ఎడారిలో ఉన్నప్పుడు తిన్న ముఖ్య ఆహారం. యెహోవాయే దాన్ని వాళ్లకు ఇచ్చాడు. అది విశ్రాంతి రోజున తప్ప ప్రతీ రోజు అద్భుతరీతిలో నేలమీద కనిపించేది. దానిమీద మంచు పొర కప్పబడి ఉండేది. ఇశ్రాయేలీయులు మొదటిసారి దాన్ని చూసినప్పుడు, "ఇది ఏంటి?" లేదా హీబ్రూలో "మ్యాన్ హు?" అని అడిగారు. (నిర్గ 16:13-15, 35) వేరే సందర్భాల్లో దీన్ని "ఆకాశ ధాన్యం" (కీర్త 78:24) అని, "ఆకాశం నుండి ఆహారం" (కీర్త 105:40) అని, "బలశాలుల ఆహారం" (కీర్త 78:25) అని వర్ణించారు. యేసు కూడా మన్నాను అలంకారికంగా ప్రస్తావించాడు.—యోహా 6:49, 50.

**మరిది ధర్మం.** ఇది ఒక ఆచారం. కొంతకాలానికి దీన్ని మోషే ధర్మశాస్త్రంలో చేర్చారు. ఆ ఆచారం ప్రకారం ఒకతను కుమారులు లేకుండా చనిపోతే, అతని అన్న లేదా తమ్ముడు అతని భార్యను పెళ్లి చేసుకుని, పిల్లల్ని కని అతని వంశాన్ని నిలబెట్టాలి.—ఆది 38:8; ద్వితీ 25:5.

**మల్కాము.** ఇతను, అమ్మోనీయుల ముఖ్య దేవుడైన మోలెకు ఒకటే కావచ్చు. (జెఫ 1:5)—మోలెకు చూడండి.

**మహాశ్రమ.** "శ్రమ" అనే పదానికి గ్రీకులో వాడిన పదం, పరిస్థితులు సృష్టించే ఒత్తిళ్ల వల్ల కలిగే వేదన లేదా బాధ అనే అర్థాన్నిస్తుంది. ముందెప్పుడూ రాని "మహాశ్రమ" గురించి యేసు మాట్లాడాడు. అంటే యెరూషలేము మీదికి, మరిముఖ్యంగా భవిష్యత్తులో తాను "మహిమతో" వచ్చే సమయంలో మనుషులందరి మీదికి రాబోయే మహాశ్రమ గురించి యేసు మాట్లాడాడు. (మత్త 24:21, 29-31) పౌలు ఈ శ్రమను, "దేవుడు తెలియనివాళ్ల మీద," యేసుక్రీస్తు గురించిన "మంచివార్తకు లోబడనివాళ్ల మీద" దేవుడు తీసుకోబోయే నీతియుక్త చర్య అని వర్ణించాడు. ప్రకటన 19వ అధ్యాయం 'క్రూరమృగానికి, భూమ్మీది రాజులకు, వాళ్ల

సైన్యాలకు వ్యతిరేకంగా పరలోక సైన్యాల్ని నడిపించే వ్యక్తి యేసు అని తెలియజేస్తోంది. (2థె 1:6-8; ప్రక 19:11-21) "ఒక గొప్పసమూహం" ఆ శ్రమ నుండి తప్పించుకున్నట్టు బైబిలు చూపిస్తోంది. (ప్రక 7:9, 14) —హార్‌మెగిద్దోన్ చూడండి.

**మహాసభ.** యెరూషలేములో ఉన్న యూదుల ఉన్నత న్యాయస్థానం. యేసు కాలంలోని మహాసభలో ప్రధాన యాజకుడు, గతంలో ప్రధానయాజకులుగా సేవచేసిన వాళ్లు, ప్రధానయాజకుల కుటుంబ సభ్యులు, పెద్దలు, గోత్ర పెద్దలు, కుటుంబ పెద్దలు, శాస్త్రులతో కలుపుకొని మొత్తం 71 మంది సభ్యులు ఉండేవాళ్లు.—మార్కు 15:1; అపొ 5:34; 23:1, 6.

**మాచిపత్రి.** చాలా చేదైన రుచి, ఘాటైన వాసన ఉండే రకరకాల అడవి మొక్కలు. బైబిల్లో ఈ పదాన్ని అనైతికత, బానిసత్వం, అన్యాయం, మతభ్రష్టత్వం వల్ల వచ్చే చేదు పర్యవసానాల్ని సూచించడానికి సూచనార్థకంగా వాడారు. ప్రకటన 8:11లో "మాచిపత్రి" అనే పదం చేదైన, విషపూరితమైన పదార్థాన్ని సూచిస్తుంది.—ద్వితీ 29:18; సామె 5:4; యిర్మీ 9:15; ఆమో 5:7.

**మాదీయులు; మాదీయ.** యాపెతు కుమారుడైన మాదయి నుండి వచ్చిన ప్రజలు; వాళ్లు పర్వత ప్రాంతమైన ఇరాన్ పీఠభూమిలో స్థిరపడ్డారు. తర్వాత ఆ ప్రాంతానికి మాదీయ దేశమనే పేరు వచ్చింది. అష్షూరును జయించడానికి మాదీయులు బబులోనుతో చేతులు కలిపారు. ఆ సమయంలో, పారసీక ప్రాంతం మాదీయ కింద ఒక సంస్థానంగా ఉండేది, అయితే కోరెషు తిరుగుబాటు చేయడంతో మాదీయ పారసీకలో చేరిపోయి మాదీయ-పారసీక సామ్రాజ్యం ఏర్పడింది. సా.శ.పూ. 539లో నియో-బాబిలోనియన్ సామ్రాజ్యాన్ని జయించింది ఈ సామ్రాజ్యమే. సా.శ. 33 పెంతెకొస్తు రోజున యెరూషలేముకు వచ్చినవాళ్లలో మాదీయులు కూడా ఉన్నారు. (దాని 5:28, 31; అపొ 2:9)—అనుబంధం B9 చూడండి.

**మానవ కుమారుడు.** సువార్త పుస్తకాల్లో ఈ మాట దాదాపు 80 సార్లు కనిపిస్తుంది. ఇది యేసుక్రీస్తుకు వర్తిస్తుంది. ఆయన కేవలం మానవ శరీరం ధరించిన పరలోక ప్రాణి కాదుగానీ, భౌతిక శరీరంతో పుట్టడం వల్ల మానవుడు అయ్యాడని ఆ మాట చూపిస్తుంది. దానియేలు 7:13, 14లో ఉన్న ప్రవచనాన్ని యేసు నెరవేరుస్తాడని కూడా ఈ మాట సూచిస్తుంది. హీబ్రూ లేఖనాల్లో యెహెజ్కేలును, దానియేలును ఇలా పిలిచారు. వాళ్ల సందేశానికి మూలమైన దేవునికి, మానవమాత్రులైన వీళ్లకు మధ్య ఉన్న తేడాను స్పష్టంగా చూపించడానికి అలా పిలిచారు.—యెహె 3:17; దాని 8:17; మత్త 19:28; 20:28.

**మార్గం.** యెహోవాకు అంగీకారమైన లేదా అంగీకారంకాని పనితీరును, ప్రవర్తనా తీరును సూచించడానికి లేఖనాల్లో ఈ పదం సూచనార్థకంగా ఉపయోగించబడింది. యేసుక్రీస్తు అనుచరులుగా మారిన వాళ్లు 'ప్రభువు మార్గానికి' చెందిన వాళ్లు అని పిలవబడ్డారు. అంటే, వాళ్లు యేసుక్రీస్తు మీది విశ్వాసమే కేంద్రంగా ఉన్న జీవన విధానాన్ని అనుసరించారని, ఆయన ఆదర్శాన్ని పాటించారని అర్థం.—అపొ 19:9.

**మాసిదోనియ.** గ్రీసుకు ఉత్తరాన ఉన్న ప్రాంతం. అలెగ్జాండర్ ద గ్రేట్ పరిపాలనలో ఇది ప్రాముఖ్యతను సంపాదించుకొని, రోమన్లు జయించే వరకు స్వతంత్ర ప్రాంతంగా ఉంది. అపొస్తలుడైన పౌలు మొదటిసారి యూరప్‌కు వెళ్లినప్పుడు అది రోమా ప్రాంతంగా ఉంది. పౌలు ఈ ప్రాంతానికి మూడు సార్లు వెళ్లాడు. (అపొ 16:9)—అనుబంధం B13 చూడండి.

**మాస్కిల్.** 13 కీర్తనల పైవిలాసాల్లో కనిపించే హీబ్రూ పదం. దీని అర్థం ఏంటో ఖచ్చితంగా తెలీదు, బహుశా "ధ్యాన కవిత" అనేది దీని అర్థం అయ్యుంటుంది. దీని లాంటి ఇంకొక పదం ఉంది, దాన్ని 'వివేచనతో సేవించడం' అని అనువదించారు. ఆ పదం అర్థానికి, ఈ పదం అర్థానికి సంబంధం ఉండొచ్చని కొంతమంది అనుకుంటారు.—2ది 30:22; కీర్త 32:పైవిలాసం.

**మాహలతు.** ఇది సంగీతానికి సంబంధించిన పదం. 53వ, 88వ కీర్తనల పైవిలాసాల్లో కనిపిస్తుంది. "బలహీనపడు; జబ్బుపడు" అనే అర్థమున్న హీబ్రూ మూలపదంతో దీనికి సంబంధం ఉండివుంటుంది. కాబట్టి బాధను, కృంగుదలను తెలిపే రాగాన్ని సూచిస్తుండవచ్చు. ఈ రెండు కీర్తనల్లోని మాటలు చూసినా అలాగే అనిపిస్తుంది.

**మిక్తాము.** ఆరు కీర్తనల (కీర్త 16, 56-60) పైవిలాసాల్లో ఉపయోగించిన హీబ్రూ పదం. ఈ పదానికి అర్థం ఏమిటో తెలియకపోయినా, "లిఖించడం" అనే పదంతో దీనికి సంబంధం ఉండొచ్చు.

**మిడతలు.** పెద్ద దండుగా వలస వెళ్లే ఒక రకమైన గొల్లభామ జాతి పురుగులు. మోషే ధర్మశాస్త్రం ప్రకారం వీటిని తినవచ్చు. దారిలో ఉండే ప్రతీదాన్ని తినేసి, భారీ ఎత్తున నాశనాన్ని కలుగజేసే పెద్ద మిడతల దండును ఒక తెగులుగా పరిగణించేవాళ్లు.—నిర్గ 10:14; మత్త 3:4.

**మినా.** యెహెజ్కేలు పుస్తకంలో మనె అని కూడా పిలవబడింది. ఇది బరువును, డబ్బును కొలిచే ప్రమాణం. పురావస్తు ఆధారాల ప్రకారం అప్పట్లో ఒక మినా 50 షెకెల్‌లతో సమానం. ఒక షెకెల్ 11.4 గ్రాములు కాబట్టి హీబ్రూ లేఖనాల్లో ఒక మినా అంటే 570 గ్రాములు. మూర విషయంలో ఉన్నట్టే మినా విషయంలో కూడా రాజ మినా ఉండుంటుంది. క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో, ఒక మినా 100 ద్రక్మాలతో సమానం. దాని బరువు 340 గ్రాములు ఉండేది. 60 మినాలు ఒక తలాంతుతో సమానం. (ఎజ్రా 2:69; లూకా 19:13)—అనుబంధం B14 చూడండి.

**మిల్కోము.** అమ్మోనీయులు పూజించిన దేవుడు. ఇతను, మోలెకు బహుశా ఒక్కరే అయ్యుండొచ్చు. (1రా 11:5, 7) సొలొమోను తన పరిపాలన చివర్లో ఈ అబద్ధ దేవుని కోసం ఉన్నత స్థలాలు కట్టించాడు.—మోలెకు చూడండి.

**మిల్లో.** ఈ హీబ్రూ పదానికి అక్షరార్థంగా మట్టిదిబ్బ అని అర్థం. సెప్టువజింటు బైబిల్లో అది "కోట" అని అనువదించబడింది. అది దావీదు నగర భౌగోళిక స్వరూపాన్ని లేదా కట్టడాన్ని సూచించేది. అయితే అది ఖచ్చితంగా ఏమిటో ఎవరికీ తెలీదు. —2స 5:9; 1రా 11:27.

**ముఖ్య ప్రతినిధి.** గ్రీకులో వాడిన పదానికి “ముఖ్య నాయకుడు” అని అర్థం. పాపం వల్ల వచ్చిన ఘోరమైన పర్యవసానాల నుండి నమ్మకమైన మనుషుల్ని విడిపించడానికి, వాళ్లను శాశ్వత జీవితానికి నడిపించడానికి యేసుక్రీస్తు పోషించిన అతి ముఖ్యమైన పాత్రను అది సూచిస్తోంది. —అపొ 3:15; 5:31; హెబ్రీ 2:10; 12:2.

**ముఖ్య యాజకుడు.** హీబ్రూ లేఖనాల్లో వాడిన “ప్రధాన యాజకుడు” అనే పదానికి ఇది ప్రత్యామ్నాయ పదం. క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో, “ముఖ్య యాజకులు” అనే మాట యాజకుల్లోని ముఖ్యుల్ని సూచించడానికి వాడివుంటారని స్పష్టమౌతుంది. బహుశా వాళ్లలో ప్రధానయాజకుడి హోదా నుండి తొలగించబడినవాళ్లు, అలాగే 24 యాజకత్వ విభాగాల పెద్దలు కూడా ఉండివుంటారు.—2ది 26:20; ఎజ్రా 7:5; మత్త 2:4; మార్కు 8:31.

**ముత్లబ్బేను.** ఈ పదం 9వ కీర్తన పైవిలాసంలో కనిపిస్తుంది. కొంతమంది దీన్ని “కుమారుని మరణం గురించి” అని అనువదించారు. ఇది బాగా తెలిసిన ఒక పాట పేరు లేదా దాని ప్రారంభ మాటలు అయ్యుంటాయని, దీన్నిబట్టి ఆ కీర్తన ఎలా పాడాలో తెలుస్తుందని కొందరు అంటారు.

**ముద్ర.** ఇది యాజమాన్యపు హక్కును, అధికారికతను లేదా ఒప్పందాన్ని చూపించే గుర్తును (సాధారణంగా బంకమట్టి మీద లేదా మైనం మీద) వేయడానికి ఉపయోగించే పరికరం. ప్రాచీన ముద్రల్లో గట్టి పదార్థాల (రాయి, దంతం, లేదా చెక్క) మీద అక్షరాలు గానీ ఆకారాలు గానీ వ్యతిరేక దిశలో చెక్కబడి ఉండేవి. అయితే, అధికారికమైనదని చూపించడానికి గానీ, ఫలానా వాళ్ల సొత్తు అనడానికి గుర్తుగా గానీ, దాచబడిన దాన్ని లేదా రహస్యంగా ఉన్నదాన్ని సూచించడానికి గానీ ముద్ర అనే పదాన్ని అలంకారికంగా ఉపయోగించారు. —నిర్గ 28:11; నెహె 9:38; ప్రక 5:1; 9:4.

**ముద్ర-ఉంగరం.** ఉంగరం మీద లేదా బహుశా మెడలో వేసుకునే తాడు మీద ధరించే ముద్ర. దీన్ని ఒక అధికారి లేదా పాలకుని అధికారానికి గుర్తుగా ఉపయోగించేవాళ్లు. (ఆది 41:42)—ముద్ర చూడండి.

**ముల్లుకర్ర.** పదునైన లోహపు మొన ఉండే ఒక పొడవాటి కర్ర. జంతువుల్ని తోలడానికి రైతులు దీన్ని వాడేవాళ్లు. తెలివిగలవాళ్ల మాటల్ని ముల్లుకర్రతో పోల్చారు. తెలివైన సలహాను పాటించేలా అవతలి వ్యక్తిని ఆ మాటలు కదిలిస్తాయి. రైతు తోలడానికి ప్రయత్నిస్తున్నప్పుడు ముల్లుకర్రకు ఎదురుతన్నుతూ ఎదురుతిరిగే మొండి ఎద్దు దానికదే హాని చేసుకుంటుంది. “ముల్లుకర్రకు ఎదురుతన్నడం” అనే మాట దాని నుండే వచ్చింది.—అపొ 26:14; న్యా 3:31.

**మూర.** ఇది రేఖీయ కొలత. సుమారు మోచేతి నుండి మధ్యవేలి కొన వరకు ఉన్న దూరాన్ని మూర అంటారు. ఇశ్రాయేలీయులు సాధారణంగా 44.5 సెంటీమీటర్ల (17.5 అంగుళాల) పొడవు ఉండే మూరను ఉపయోగించేవాళ్లు. వాళ్లు దాని కన్నా పెద్ద మూరను కూడా ఉపయోగించేవాళ్లు. అది ఒక బెత్తెడు ఎక్కువ, అంటే దాదాపు 51.8 సెంటీమీటర్ల (20.4 అంగుళాల) పొడవు ఉండేది. (ఆది 6:15; లూకా 12:25, అధస్సూచి)—అనుబంధం B14 చూడండి.

**మూలరాయి.** భవనంలో రెండు గోడలు కలిసే చోట లేదా మూలన పెట్టే రాయి. ఇది ఆ రెండు గోడల్ని కలిపివుంచడానికి చాలా ప్రాముఖ్యం. ముఖ్యమైన మూలరాయి పునాది మూలరాయి; సాధారణంగా ప్రజా భవనాల్లో, నగర గోడల్లో చాలా బలమైన పునాది మూలరాయి వాడేవాళ్లు. ఈ పదాన్ని భూమికి పునాది వేయడం గురించి ప్రస్తావిస్తున్నప్పుడు అలంకారికంగా వాడారు. ఆధ్యాత్మిక ఇల్లుతో పోల్చబడిన క్రైస్తవ సంఘానికి యేసు ‘పునాది మూలరాయి’ అని బైబిలు చెప్తుంది.—ఎఫె 2:20; యోబు 38:6.

**మెరోదకు.** బబులోను నగర ముఖ్య దేవుడు. బబులోను రాజు, శాసనకర్త అయిన హమ్మురాబి బబులోనును బాబిలోనియా రాజధానిగా చేశాక మెరోదకు (లేదా, మార్దుక్) ప్రాముఖ్యత సంతరించుకొని, చివరికి అంతకుముందున్న ఎందరో దేవుళ్ల స్థానంలో, బాబిలోనియా దేవుళ్ల గుంపులో ముఖ్య దేవుడు అయ్యాడు. తర్వాతి కాలాల్లో, మెరోదకు (లేదా, మార్దుక్) అనే పేరుకు బదులు “బెలు” (“యజమాని”) అనే బిరుదు ఉపయోగించడంతో మెరోదకును సాధారణంగా బేలు అని పిలిచారు.—యిర్మీ 50:2.

**మెస్సీయ.** “అభిషేకించబడిన” లేదా “అభిషేకించబడినవాడు” అనే అర్థమున్న హీబ్రూ పదం నుండి వచ్చింది. దానికి సరిసమానమైన గ్రీకు భాషా పదం నుండి “క్రీస్తు” అనే పదం వచ్చింది.—దాని 9:25; యోహా 1:41.

**మైలు.** దూరాన్ని కొలవడానికి వాడే కొలత. క్రైస్తవ గ్రీకు లేఖనాల మూలప్రతుల్లో మత్తయి 5:41లో మాత్రమే ఈ పదం కనిపిస్తుంది. అది బహుశా రోమన్ మైలును సూచిస్తుండవచ్చు. ఆ మైలు 1,479.5 మీటర్లతో (4,854 అడుగులతో) సమానం. అయితే లూకా 24:13, యోహాను 6:19; 11:18 అనే మూడు చోట్ల కనిపించే ‘మైలు,’ మూలప్రతిలోని ప్రాచీన స్టేడియా కొలతను ప్రభుత్వ మైలు కొలతకు మారిస్తే వచ్చింది.—అనుబంధం B14 చూడండి.

**మొక్కుబడి అర్పణ.** కొన్ని మొక్కుబడులతో పాటు అర్పించే స్వేచ్ఛార్పణ.—లేవీ 23:38; 1స 1:21.

**మొక్కుబడి.** ఏదైనా చేస్తానని, ఒక అర్పణ లేదా కానుక ఇస్తానని, ఫలానా సేవలో అడుగుపెడతానని, లేదా ధర్మశాస్త్రం ప్రకారం తప్పుకాని కొన్నిటికి దూరంగా ఉంటానని దేవునికి చేసే ఒక ముఖ్యమైన ప్రమాణం. అది ఒట్టుతో సమానంగా ఎంచబడేది.—సం 6:2; ప్రస 5:4; మత్త 5:33.

**మొలొకు.**—మోలెకు చూడండి.

**మోలెకు.** అమ్మోనీయుల దేవుడు; మల్కాము, మిల్కోము, మొలొకు అని పిలవబడింది ఇతనే అయ్యుండవచ్చు. ఇది ప్రత్యేకంగా ఒక దేవుని పేరు కాదుగానీ ఒక బిరుదు అయ్యుంటుంది. మోలెకుకు తన పిల్లల్ని బలి ఇచ్చే ఏ వ్యక్తికైనా మరణశిక్ష విధించాలని మోషే ధర్మశాస్త్రం ఆజ్ఞాపించింది. —లేవీ 20:2; యిర్మీ 32:35; అపొ 7:43.

**మోషే ధర్మశాస్త్రం.** సా.శ.పూ. 1513లో, సీనాయి ఎడారిలో యెహోవా మోషే ద్వారా ఇశ్రాయేలీయులకు ఇచ్చిన చట్టం. తరచూ బైబిల్లోని మొదటి ఐదు పుస్తకాల్ని ధర్మశాస్త్రం అని పిలుస్తారు.—యెహో 23:6; లూకా 24:44.

## య

**యాకోబు.** ఇస్సాకు, రిబ్కాల కుమారుడు. తర్వాతి కాలంలో దేవుడు ఇతనికి ఇశ్రాయేలు అనే పేరు పెట్టాడు. ఇశ్రాయేలు ప్రజలకు (ఇశ్రాయేలీయులు అని కూడా పిలుస్తారు, ఆ తర్వాతి కాలంలో యూదులు అనే పేరు వచ్చింది) ఇతను పూర్వీకుడయ్యాడు. ఇతనికి 12 మంది కుమారులు. వాళ్ల నుండి, వాళ్ల వంశస్థుల నుండి ఇశ్రాయేలీయుల 12 గోత్రాలు వచ్చాయి. ఆ తర్వాత కూడా యాకోబు అనే పేరును ఇశ్రాయేలు ప్రజలకు ఉపయోగిస్తూ వచ్చారు.—ఆది 32:28; మత్త 22:32.

**యాజకుడు.** తాను సేవచేస్తున్న ప్రజలకు దేవుని అధికారిక ప్రతినిధిగా ఉండేవాడు. ఇతను దేవుని గురించి, ఆయన నియమాల గురించి వాళ్లకు ఉపదేశించేవాడు. అంతేకాదు యాజకులు బలులు అర్పిస్తూ, ప్రజలకూ దేవునికీ మధ్యవర్తులుగా ఉంటూ, ప్రజల తరఫున వేడుకుంటూ దేవుని ముందు ప్రజల ప్రతినిధులుగా కూడా ఉండేవాళ్లు. మోషే ధర్మశాస్త్రం స్థాపించబడక ముందు, కుటుంబ పెద్దే తన కుటుంబానికి యాజకుడిగా సేవచేసేవాడు. మోషే ధర్మశాస్త్రం కింద, లేవి గోత్రంవాడైన అహరోను వంశంలోని పురుషులతో యాజకత్వం రూపొందింది. లేవి గోత్రంలోని మిగతా పురుషులందరూ వాళ్లకు సహాయకులుగా ఉండేవాళ్లు. కొత్త ఒప్పందం ప్రారంభమవడంతో, ఆధ్యాత్మిక ఇశ్రాయేలు యాజక బృందంగా తయారయ్యారు, వాళ్ల ప్రధాన యాజకుడు యేసుక్రీస్తు.—నిర్గ 28:41; హెబ్రీ 9:24; ప్రక 5:10.

**యాత్ర కీర్తన.** కీర్తనలు 120-134 పైవిలాసాల్లో కనిపిస్తుంది. ఈ మాట అర్థం గురించి వేర్వేరు అభిప్రాయాలు ఉన్నాయి. అయితే, సంతోషవంతులైన ఇశ్రాయేలు ఆరాధకులు సంవత్సరంలో వచ్చే మూడు పెద్ద పండుగల్ని ఆచరించడానికి యూదా పర్వతాల మీద ఎత్తులో ఉన్న యెరూషలేముకు ఎక్కి వెళ్తున్నప్పుడు ఈ 15 కీర్తనల్ని పాడేవాళ్లని చాలామంది అంటారు.

**యుద్ధ కవచం.** రక్షణ కోసం సైనికులు ధరించే వాటన్నిటినీ కలిపి యుద్ధ కవచం అంటారు. ఇందులో శిరస్త్రాణం, రొమ్ము-కవచం, దట్టీ, కాళ్ల-తొడుగులు, డాలు ఉండేవి. —1సమ 31:9; ఎఫె 6:13-17.

**యూదా.** యాకోబు, లేయాల నాలుగో కుమారుడు. యాకోబు తాను చనిపోయేముందు చెప్పిన ప్రవచనంలో, యూదా వంశం నుండి శాశ్వత కాలం పరిపాలించే ఒక గొప్ప రాజు వస్తాడని అన్నాడు. యేసు మనిషిగా వచ్చినప్పుడు యూదా వంశంలోనే పుట్టాడు. యూదా అనే పేరు ఒక గోత్రాన్ని, అలాగే ఆ తర్వాత యూదా అని పేరుపెట్టబడిన ఒక రాజ్యాన్ని సూచిస్తుంది. ఇది దక్షిణ రాజ్యంగా వర్ణించబడింది, ఇందులో యూదా, బెన్యామీను గోత్రాలవాళ్లు, యాజకులు, లేవీయులు ఉండేవాళ్లు. యెరూషలేము, దానిలోని ఆలయం ఉన్న దక్షిణ ప్రాంతం యూదా కిందికి వచ్చేది. —ఆది 29:35; 49:10; 1రా 4:20; హెబ్రీ 7:14.

**యూదుడు.** పదిగోత్రాల ఇశ్రాయేలు రాజ్యం పతనమైన తర్వాతి నుండి యూదా గోత్రానికి చెందిన వ్యక్తిని సూచించడానికి ఈ పదం వాడేవాళ్లు. (2రా 16:6) బబులోను చెర నుండి విడుదలైన తర్వాత ఇశ్రాయేలు దేశానికి తిరిగి వచ్చిన వేర్వేరు గోత్రాల ఇశ్రాయేలీయుల్ని సూచించడానికి ఈ పదాన్ని వాడారు. (ఎజ్రా 4:12) ఆ తర్వాత, ఇశ్రాయేలీయుల్ని ఇతర దేశాల వాళ్ల నుండి వేరు చేసి చెప్పడానికి ప్రపంచమంతటా ఆ పదాన్ని వాడారు. (ఎస్తే 3:6) అంతేకాదు, క్రైస్తవ సంఘంలో ఎవరు ఏ జాతికి చెందినవాళ్లనేది ప్రాముఖ్యంకాదని వివరించడానికి అపొస్తలుడైన పౌలు ఈ పదాన్ని అలంకారికంగా వాడాడు.—రోమా 2:28, 29; గల 3:28.

**యూఫ్రటీసు.** ఆసియా నైరుతి వైపున ఉన్న అత్యంత పొడవైన, ప్రాముఖ్యమైన నది. అంతేకాదు, మెసొపొతమియలో ఉన్న రెండు ప్రధాన నదుల్లో ఇదొకటి. యూఫ్రటీసు అనే పదం మొట్టమొదటిసారిగా ఆదికాండం 2:14లో కనిపిస్తుంది; ఏదెనుకు సంబంధించిన నాలుగు నదుల్లో ఇదొకటి. దీన్ని తరచూ "నది" అని మాత్రమే పిలిచేవాళ్లు. (ఆది 31:21) ఇశ్రాయేలీయులకు నియమించబడిన ప్రాంతానికి ఇది ఉత్తర సరిహద్దు. (ఆది 15:18; ప్రక 16:12)—అనుబంధం B2 చూడండి.

**యెదూతూను.** 39వ, 62వ, 77వ కీర్తనల పైవిలాసాల్లో ఈ పదం కనబడుతుంది, దీని అర్థం ఏమిటో ఖచ్చితంగా తెలీదు. ఈ పైవిలాసాలు ఆ కీర్తనను ఏ శైలిలో పాడాలో లేదా దానికి ఏ సంగీత వాయిద్యాన్ని ఉపయోగించాలో సూచిస్తుండవచ్చు. యెదూతూను అనేది లేవీ వంశస్థుడైన ఒక సంగీతకారుని పేరు కూడా, కాబట్టి ఈ శైలి లేదా సంగీత వాయిద్యం అతనికి లేదా అతని కుమారులకు సంబంధించినది అయ్యుండవచ్చు.

**యెహోవా.** టెట్రగ్రామటన్‌కు (దేవుని పేరును సూచించే నాలుగు హీబ్రూ అక్షరాలు) తెలుగులో సాధారణంగా ఉపయోగించే పదం. ఈ అనువాదంలో ఆ పేరు 7,000 కన్నా ఎక్కువసార్లు కనిపిస్తుంది.—అనుబంధం A4, A5 చూడండి.

## ర

**రథం.** ముఖ్యంగా యుద్ధంలో ఉపయోగించే రెండు చక్రాల గుర్రపు బండి.—నిర్గ 14:23; న్యా 4:13; అపొ 8:28.

**రాజదండం.** పరిపాలకుడు తన రాజ అధికారానికి గుర్తుగా ఉపయోగించే కర్ర లేదా కడ్డీ.—ఆది 49:10; హెబ్రీ 1:8.

**రాహాబు.** యోబు, కీర్తనలు, యెషయా పుస్తకాల్లో సూచనార్థకంగా ఉపయోగించిన పదం (యెహోషువ పుస్తకంలోని రాహాబు అనే స్త్రీ కాదు). యోబు పుస్తకంలోని సందర్భాన్ని చూస్తే రాహాబు అంటే భారీ సముద్ర ప్రాణి అని అర్థమౌతుంది; మిగతా సందర్భాల్లో ఈ భారీ సముద్ర ప్రాణిని ఐగుప్తును సూచించడానికి ఉపయోగించారు.—యోబు 9:13; కీర్త 87:4; యెష 30:7; 51:9, 10.

**రూ-ఆహ్; న్యూమా.** రూ-ఆహ్ హీబ్రూ పదం, న్యూమా దానికి సమానమైన గ్రీకు పదం. చాలా తెలుగు బైబిళ్లలో ఈ పదాలు ఆత్మ అని అనువదించబడ్డాయి. కానీ అలా అనువదించడం సరైనది కాదు. ఎందుకంటే అది అమర్త్యమైన ఆత్మ అనే తప్పుడు సిద్ధాంతానికి మద్దతిస్తుంది. (కీర్త 146:4)

రూ-ఆహ్, న్యూమా అనే పదాల ప్రాథమిక అర్థం, “ఊపిరి.” ఆ పదాలకు (1) గాలి, (2) భూమ్మీది ప్రాణుల్లో చురుగ్గా ఉండే జీవశక్తి, (3) ఒక వ్యక్తి అలంకారార్థ హృదయంలో పుట్టి ఫలానా విధంగా మాట్లాడేలా లేదా పనిచేసేలా ప్రేరేపించే శక్తి, (4) అదృశ్య మూలం నుండి వచ్చే ప్రేరేపిత సందేశాలు, (5) పరలోక ప్రాణులు, (6) దేవుని చురుకైన శక్తి లేదా పవిత్ర శక్తి అనే అర్థాలు కూడా ఉన్నాయి. (నిర్గ 35:21; కీర్త 104:29; మత్త 12:43; లూకా 11:13) కాబట్టి ఈ అనువాదంలో ఆ పదాలు సందర్భానికి తగినట్టు అనువదించబడ్డాయి.

**రెల్లు.** చిత్తడి నేలల్లో పెరిగే వేర్వేరు మొక్కల్ని సూచించడానికి ఉపయోగించిన పదం. చాలా సందర్భాల్లో ఇది అరుండో డోనాక్స్ అనే మొక్కను సూచిస్తుంది. (యోబు 8:11; యెష 42:3; మత్త 27:29; ప్రక 11:1) రెల్లు కర్రల్ని కొలకర్రలుగా ఉపయోగించేవాళ్లు.—కొలకర్ర చూడండి.

## ల

**లవంగిపట్ట.** దాల్చినచెక్క చెట్టు జాతికి చెందిన ఒక చెట్టు (సిన్నమోమమ్ కేసియా) నుండి తీసిన బెరడు. దీన్ని పరిమళ ద్రవ్యంగా, పవిత్రమైన అభిషేక తైలంలో ఒక భాగంగా ఉప యోగించేవాళ్లు.—నిర్గ 30:24; కీర్త 45:8; యెహె 27:19.

**లాగ్.** బైబిల్లోని అతిచిన్న ద్రవ కొలత. యూదుల టాల్ ముడ్‌లో దీన్ని హిన్‌లో 12వ వంతుగా వర్ణించారు, దాని ఆధా రంగా చూస్తే ఇది 0.31 లీటర్లతో సమానం. (లేవీ 14:10, అధస్సూచి)—అనుబంధం B14 చూడండి.

**లివ్యాతన్.** దీన్ని సాధారణంగా నీళ్లలో ఉన్నట్టు చెప్తారు, కాబట్టి ఇది ఒక రకమైన నీటి ప్రాణి అని తెలుస్తోంది. యోబు 3:8; 41:1 వచనాల్లో ఇది మొసలిని గానీ బలమైన మరో భారీ నీటిప్రాణిని గానీ సూచిస్తుంది. కీర్తన 104:26లో ఉన్నది ఒక రకమైన తిమింగలం అయ్యుంటుంది. మిగతా వచనాల్లో ఇది సూచనార్థకంగా ఉపయోగించబడింది, ఆ వచనాల్లో దీన్ని ఫలానా జంతువు అని చెప్పలేం.—కీర్త 74:14; యెష 27:1.

**లెక్కలేనితనం.** ఇది అసెల్జీయ అనే గ్రీకు పదం నుండి వచ్చింది. దేవుని నియమాల్ని తీవ్రంగా ఉల్లంఘించే పనులకు, లెక్క లేని స్వభావానికి లేదా తెగింపుతో కూడిన ధిక్కార వైఖరికి సంబంధించిన పదం; అంతేకాదు అధికారం పట్ల, నియమాల పట్ల, ప్రమాణాల పట్ల అగౌరవాన్ని, ఆఖరికి ధిక్కారాన్ని చూపించే స్వభావం. ఇది చిన్నచిన్న తప్పుల్ని సూచించే మాట కాదు.—గల 5:19; 2పే 2:7.

**లెప్టాన్.** క్రైస్తవ గ్రీకు లేఖనాల కాలంలో, యూదులు వాడిన అతిచిన్న రాగి లేదా కంచు నాణెం. (మార్కు 12:42; లూకా 21:2; అధస్సూచీలు)—అనుబంధం B14 చూడండి.

**లెబానోను పర్వతశ్రేణి.** లెబానోను పర్వత ప్రాంతంలోని రెండు పర్వత శ్రేణుల్లో ఒకటి. ఇది పడమర వైపు ఉండేది. దానికి ఎదురుగా తూర్పు వైపు అమాన పర్వతశ్రేణి ఉండేది. ఈ రెండిటి మధ్య పొడవైన, సారవంతమైన లోయ ఉంటుంది. లెబానోను పర్వతశ్రేణి దాదాపు మధ్యధరా సముద్ర తీరాన్ని ఆనుకుని మొదలౌతుంది. ఆ పర్వతాలు సగటున 1,800 మీటర్ల నుండి 2,100 మీటర్ల (6,000 అడుగుల నుండి 7,000 అడుగుల) ఎత్తు ఉంటాయి. ప్రాచీన కాలాల్లో, లెబానోను అంతటా పెద్దపెద్ద దేవదారు చెట్లు ఉండేవి, చుట్టుపక్కల దేశాల్లో వాటికి మంచి గిరాకీ ఉండేది. (ద్వితీ 1:7; కీర్త 29:6; 92:12)—అనుబంధం B7 చూడండి.

**లేఖనం (లేఖనాలు).** దేవుని వాక్యంలోని పవిత్ర రాతలు. ఈ పదాలు క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో మాత్రమే కనిపిస్తాయి. —లూకా 24:27; 2తి 3:16.

**లేవి; లేవీయుడు.** యాకోబు లేయాల మూడో కుమారుడు లేవి. అంతేకాదు, ఒక గోత్రానికి లేవి గోత్రం అని అతని పేరే పెట్టారు. అతని ముగ్గురు కుమారులు లేవీయుల మూడు ప్రధాన విభాగాలకు మూలపురుషులు అయ్యారు. కొన్ని సార్లు, “లేవీయులు” అనే పదం లేవి గోత్రం మొత్తానికి వర్తిస్తుంది కానీ సాధారణంగా, అహరోను యాజక వంశం ఇందులోకి రాదు. వాగ్దాన దేశంలో లేవి గోత్రానికి ప్రత్యేకంగా ఒక భూభాగాన్ని ఇవ్వలేదు కానీ వేరే గోత్రాలకు ఇచ్చిన భూభాగంలోనే 48 నగరాల్ని కేటాయించారు.—ద్వితీ 10:8; 1ది 6:1; హెబ్రీ 7:11.

**లైంగిక పాపం.** ఇది పోర్నియా అనే గ్రీకు పదం నుండి వచ్చింది. దేవుని నియమాలకు విరుద్ధమైన లైంగిక సంబంధాలన్నిటి గురించి చెప్పడానికి ఉపయోగించే పదం. వ్యభిచారం, వేశ్యా వృత్తి, పెళ్లికానివాళ్ల మధ్య లైంగిక సంబంధాలు, స్వలింగ సంపర్కం, జంతువులతో సంపర్కం వంటివన్నీ దీని కిందికి వస్తాయి. “మహాబబులోను” అనే పేరున్న మతసంబంధమైన వేశ్య అధికారం కోసం, ఆర్థిక లాభాల కోసం ఈ లోక పాలకు లతో సంబంధం పెట్టుకోవడాన్ని వర్ణించడానికి, ప్రకటన గ్రంథంలో ఈ పదం సూచనార్థకంగా ఉపయోగించబడింది. (ప్రక 14:8; 17:2; 18:3; మత్త 5:32; అపొ 15:29; గల 5:19)—వేశ్య చూడండి.

## వ

**వక్షపతకం.** ఇశ్రాయేలీయుల ప్రధానయాజకుడు పవిత్ర స్థలం లోకి వెళ్లే ప్రతీసారి తన ఛాతి పైన ధరించే రత్నాలు పొదిగిన సంచి. యెహోవా తీర్పుల్ని తెలియజేయడానికి ఉపయో గించే ఊరీము, తుమ్మీము దానిలో ఉండేవి కాబట్టి దాన్ని “న్యాయనిర్ణయ వక్షపతకం” అని కూడా పిలిచేవాళ్లు. (నిర్గ 28:15-30)—అనుబంధం B5 చూడండి.

**వడిసెల.** జంతువుల నరాలతో, పొడవాటి గడ్డితో లేదా వెంట్రు కలతో అల్లే పట్టీ లేదా తోలు పట్టీ. విసరాల్సిన దానిని (సాధారణంగా రాయిని) వెడల్పుగా ఉండే మధ్య భాగంలో పెట్టేవాళ్లు. వడిసెల ఒక కొనను చేతికి గానీ మణికట్టుకు గానీ కట్టుకునేవాళ్లు, మరో కొనను చేతిలో పట్టుకుని గిరగిరా తిప్పి వదిలేవాళ్లు, అప్పుడు రాయి దూసుకెళ్లేది. ప్రాచీన దేశాలు వడిసెల విసిరేవాళ్లను తమ సైన్యాల్లో పెట్టుకునేవి. —న్యా 20:16; 1స 17:50.

**వాగు.** లోయ లేదా నీళ్లు వెళ్లే దారి. వర్షాకాలంలో తప్ప మిగతా రోజుల్లో ఇది ఎండిపోయి ఉంటుంది. ఈ పదం నీటి ప్రవాహాన్ని కూడా సూచిస్తుంది. కొన్ని నీటి ప్రవా హాలు ఊటల్లో నుండి వచ్చేవి, కాబట్టి ఎప్పుడూ పారుతూనే ఉండేవి. దీన్ని కొన్ని చోట్ల “లోయ” అని కూడా అనువ దించారు.—ఆది 26:19; సం 34:5; ద్వితీ 8:7; 1రా 18:5; యోబు 6:15.

**విగ్రహం; విగ్రహపూజ.** నిజమైన లేదా ఊహించుకున్న దేన్నైనా ఒకదాన్ని పూజించడానికి ప్రజలు ఉపయోగించే ఒక ప్రతిమ లేదా రూపమే విగ్రహం. విగ్రహం మీద భక్తి, ప్రేమ చూపించడం, దాన్ని పూజించడం లేదా దానిమీద ఎంతో గౌరవం, అభిమానం కలిగివుండడమే విగ్రహపూజ.—కీర్త 115:4; అపొ 17:16; 1కొ 10:14.

**విమోచన క్రయధనం.** విమోచనా మూల్యం చూడండి.

**విమోచనా మూల్యం.** చెర నుండి, శిక్ష నుండి, బాధ నుండి, పాపం నుండి లేదా బాధ్యత నుండి విడిపించడానికి చెల్లించే వెల. ఇది అన్నివేళలా డబ్బే కానవసరం లేదు. (యెష 43:3) రకరకాల పరిస్థితుల్లో విమోచనా మూల్యం చెల్లించాల్సి వచ్చేది. ఉదాహరణకు, ఇశ్రాయేలులో మొదట పుట్టిన మగ పిల్లలు యెహోవాకు చెందుతారు, అలాగే మొదట పుట్టిన మగ జంతువులు కూడా ఆయనకే చెందుతాయి. యెహోవా సేవలో మాత్రమే ఉపయోగించాల్సిన ఆ వ్యక్తుల్ని లేదా ఆ జంతువుల్ని విడిపించడానికి విమోచనా మూల్యం చెల్లించాల్సి ఉండేది. (సం 3:45, 46; 18:15, 16) ఒకవేళ కట్టేయని ప్రమాదకరమైన ఎద్దు ఎవరినైనా చంపితే, మోషే ధర్మశాస్త్రం విధించిన మరణశిక్ష నుండి ఆ ఎద్దు యజమాని తనను తాను విడిపించుకోవడానికి విమోచన వెల చెల్లించాల్సి ఉండేది. (నిర్గ 21:29, 30) అయితే కావాలని హత్య చేసిన వ్యక్తి నుండి ఎలాంటి విమోచనా మూల్యం అంగీకరించబడేది కాదు. (సం 35:31) అన్నిటికన్నా ప్రాముఖ్యంగా, విధేయులైన మనుషుల్ని పాపం నుండి, మరణం నుండి విడిపించడానికి త్యాగపూరితంగా మరణించి క్రీస్తు చెల్లించిన విమోచన క్రయధనం లేదా విమోచనా మూల్యం గురించి బైబిలు నొక్కి చెప్తుంది.—కీర్త 49:7, 8; మత్త 20:28; ఎఫె 1:7.

**విశ్రాంతి రోజు/సబ్బాతు.** "విశ్రమించడం; పని ఆపేయడం" అనే అర్థమున్న హీబ్రూ పదం నుండి వచ్చింది. ఇది యూదుల వారంలో ఏడో రోజు (శుక్రవారం సూర్యాస్తమయం నుండి శనివారం సూర్యాస్తమయం వరకు). సంవత్సరంలో జరుపుకునే కొన్ని పండుగ రోజుల్ని కూడా విశ్రాంతి రోజులని అనేవాళ్లు; అలాగే 7వ, 50వ సంవత్సరాల్ని విశ్రాంతి సంవత్సరాలు అని అనేవాళ్లు. ఆలయంలో చేసే యాజక సేవ తప్ప విశ్రాంతి రోజున ఇంకే పనీ చేయడానికి అనుమతి లేదు. విశ్రాంతి సంవత్సరాల్లో, నేలను సేద్యం చేయకుండా వదిలేయాలి. ఆ సంవత్సరంలో అప్పులు తీర్చమని తోటి హెబ్రీయుల్ని ఒత్తిడి చేసేవాళ్లు కాదు. మోషే ధర్మశాస్త్రంలో, విశ్రాంతి రోజుకు సంబంధించిన నియమాలు ప్రజలు పాటించగలిగేలా ఉండేవి. కానీ మతనాయకులు మెల్లమెల్లగా కొత్త కొత్త నియమాలు చేర్చుకుంటూ వెళ్లడం వల్ల, యేసు కాలానికల్లా అవి ప్రజలు పాటించలేనంత కష్టంగా తయారయ్యాయి.—నిర్గ 20:8; లేవీ 25:4; లూకా 13:14-16; కొలొ 2:16.

**విశ్వసనీయ ప్రేమ.** ఎక్కువగా కెసెద్ అనే హీబ్రూ పదాన్ని ఇలా అనువదించారు. నిబద్ధత, యథార్థత, విశ్వసనీయత, ప్రగాఢ అనుబంధం అనేవాటి వల్ల పుట్టే ప్రేమను సూచించడానికి దీన్ని ఉపయోగించారు. ఇది సాధారణంగా దేవునికి మనుషుల మీద ఉన్న ప్రేమను సూచిస్తుంది, అయితే మనుషుల మధ్య కూడా ఈ ప్రేమ ఉంటుంది.—నిర్గ 34:6; రూతు 3:10.

**వేకువ చుక్క.** సూర్యుడు కనిపించే ముందు ఆకాశంలో (భూమ్యాకాశాలు కలిసినట్టుండే చోట) తూర్పు దిక్కున ఉదయించే చివరి నక్షత్రం. అలా అది ఒక కొత్త రోజు ప్రారంభాన్ని చాటుతుంది.—ప్రక 22:16; 2పే 1:19.

**వేశ్య.** వివాహ బంధం అనేది లేకుండా, ముఖ్యంగా డబ్బు కోసం లైంగిక సంబంధాలు పెట్టుకునే వ్యక్తి. ("వేశ్య" అని అనువదించబడిన గ్రీకు పదం పోర్నీ, "అమ్మడానికి" అనే అర్థమున్న మూలపదం నుండి వచ్చింది.) బైబిల్లో మగవేశ్యల లేదా పురుషగాముల గురించిన ప్రస్తావన కూడా ఉన్నప్పటికీ, ఈ పదం సాధారణంగా స్త్రీలను సూచిస్తుంది. మోషే ధర్మశాస్త్రం వేశ్యావృత్తిని ఖండించింది. అంతేకాదు, రాబడి కోసం ఆలయ వేశ్యల్ని ఉపయోగించే అన్యుల ఆచారానికి భిన్నంగా, పడుపుసొమ్మును యెహోవా ఆలయంలో చందా వేయడం అనుమతించబడలేదు. (ద్వితీ 23:17, 18; 1రా 14:24) దేవుని ఆరాధకులమని చెప్పుకుంటూ ఏదో ఒక విధమైన విగ్రహపూజలో పాల్గొనే ప్రజల్ని, దేశాల్ని లేదా సంస్థల్ని సూచించడానికి బైబిలు ఈ పదాన్ని అలంకారికంగా కూడా వాడుతుంది. ఉదాహరణకు, "మహాబబులోను" అని పిలవబడే మత వ్యవస్థను ప్రకటన గ్రంథం వేశ్య అని వర్ణిస్తోంది. ఎందుకంటే ఆమె అధికారం కోసం, డబ్బు కోసం ఈ ప్రపంచ పరిపాలకులతో సంబంధం పెట్టుకుంది.—ప్రక 17:1-5; 18:3; 1ది 5:25.

**వ్యభిచారం.** పెళ్లయిన పురుషుడు లేదా స్త్రీ తన వివాహభాగస్వామి కాని వ్యక్తితో ఇష్టపూర్వకంగా పెట్టుకునే లైంగిక సంబంధం.—నిర్గ 20:14; మత్త 5:27; 19:9.

**వ్యవస్థ(లు).** ఎయాన్ అనే గ్రీకు పదం ఒకానొక కాలాన్ని, శకాన్ని లేదా యుగాన్ని ప్రత్యేకంగా గుర్తుపట్టేలా చేసే అప్పటి వ్యవహారాల స్థితిని లేదా అంశాల్ని సూచిస్తున్నప్పుడు దాన్ని వ్యవస్థ అని అనువదించారు. బైబిలు "ఈ వ్యవస్థ" అనే మాటను ఉపయోగించినప్పుడు, అది సాధారణంగా లోకంలో ఉన్న వ్యవహారాల స్థితిని, లోకసంబంధమైన జీవన విధానాన్ని సూచిస్తుంది. (2తి 4:10) ధర్మశాస్త్ర ఒప్పందం ద్వారా దేవుడు ఒక వ్యవస్థను ప్రారంభించాడు. కొంతమంది దాన్ని ఇశ్రాయేలీయుల లేదా యూదుల శకం అని అంటారు. విమోచన క్రయధనం ద్వారా, యేసుక్రీస్తును ఉపయోగించుకొని దేవుడు ఇంకో వ్యవస్థను ప్రారంభించాడు. అందులో ముఖ్యంగా అభిషిక్త క్రైస్తవుల సంఘం ఉంది. దాంతో ఒక కొత్త శకం, అంటే ధర్మశాస్త్ర ఒప్పందంలో ముందుగా ఏవైతే సూచించబడ్డాయో వాటి నెరవేర్పులతో గుర్తించబడిన శకం ఆరంభమైంది. వ్యవస్థ అనే పదాన్ని బహువచనంలో ఉపయోగించినప్పుడు, అది అంతకుముందున్న లేదా భవిష్యత్తులో ఉండబోయే వేర్వేరు వ్యవస్థల్ని లేదా అప్పటి వ్యవహారాల స్థితుల్ని సూచిస్తుంది.—మత్త 24:3; మార్కు 4:19; రోమా 12:2; 1కొ 10:11.

## శ

**శపించడం.** ఎవరికైనా, దేనికైనా కీడు జరుగుతుందని బెదిరించడం లేదా ప్రకటించడం. బూతులు లేదా విపరీతమైన కోపం

దీని కిందికి రావు. తరచూ, శపించడం అంటే ఒక తీర్పును అధికారికంగా ప్రకటించడం లేదా కీడు జరుగుతుందని ప్రవచించడం. అయితే దేవుడు, లేదా అధికారం ఇవ్వబడిన ఒక వ్యక్తి శపించినప్పుడు ఆ శాపానికి ప్రవచనాత్మక విలువ ఉంటుంది, ఆ శాపం శక్తివంతంగా ఉంటుంది.—ఆది 12:3; సం 22:12; గల 3:10.

**శాస్త్రి.** హీబ్రూ లేఖనాల్ని నకలు రాసే వ్యక్తి. యేసు భూమ్మీదికి వచ్చే సమయానికి, ధర్మశాస్త్రంలో ఆరితేరిన పురుషుల వర్గానికి ఈ పేరు వచ్చింది. వీళ్లు యేసును వ్యతిరేకించారు. —ఎజ్రా 7:6; మార్కు 12:38, 39; 14:1.

**శీర్షం.** అలంకారం కోసం స్తంభాల పైన ఉన్న ఒక భాగం. సొలొమోను నిర్మించిన ఆలయంలో యాకీను, బోయజు అనే రెండు స్తంభాల మీద ఈ భారీ శీర్షాలు ఉండేవి. (1రా 7:16) —అనుబంధం B8 చూడండి.

**శుద్ధమైన.** బైబిలు వాడుకలో, ఈ పదం భౌతిక పరిశుభ్రతను మాత్రమే సూచించట్లేదు; ఇది కళంకం లేకుండా, మచ్చ లేకుండా ఉండడాన్ని, లేదా ఆ స్థితికి తిరిగి రావడాన్ని కూడా సూచిస్తుంది. అంతేకాదు, నైతికంగా లేదా ఆధ్యాత్మికంగా మలినపర్చే, పాడుచేసే లేదా కళంకపర్చే దేనికైనా దూరంగా ఉండడాన్ని కూడా సూచిస్తుంది. మోషే ధర్మశాస్త్రం ప్రకారం ఈ పదాన్ని ఆచారబద్ధంగా శుద్ధి చేసుకోవడానికి సంబంధించి ఉపయోగించారు.—లేవీ 10:10; కీర్త 51:7; మత్త 8:2; 1కొ 6:11.

**శెబాటు.** బబులోను చెర తర్వాత, యూదుల పవిత్ర క్యాలెండరులో 11వ నెల, వ్యవసాయ క్యాలెండరులో 5వ నెల. మన క్యాలెండరులో ఇది జనవరి మధ్య నుండి ఫిబ్రవరి మధ్య వరకు ఉంటుంది. (జెక 1:7)—అనుబంధం B15 చూడండి.

**శోకగీతం.** స్నేహితుడు గానీ బాగా కావాల్సిన వ్యక్తి గానీ చనిపోయినప్పుడు కలిగే బాధ లాంటి తీవ్రమైన దుఃఖాన్ని తెలియజేసే కవిత లేదా పాట; దీన్నే విలాపగీతం అని కూడా అంటారు.—2స 1:17; కీర్త 7:పైవిలాసం.

## ష

**షియోల్.** "హేడిస్‌" అనే గ్రీకు పదానికి సమానమైన హీబ్రూ పదం. దీన్ని "సమాధి" అని అనువదించారు. అన్ని పనులు, స్పృహ ఆగిపోయే సూచనార్థక చోటును లేదా స్థితిని ఇది సూచిస్తుంది.—ఆది 37:35; కీర్త 16:10; అపొ 2:31 (అధస్సూచీలు).

**షెకెల్.** బరువును, డబ్బును కొలవడానికి ఉపయోగించే ప్రాథమిక హీబ్రూ కొలమానం. ఇది 11.4 గ్రాములతో సమానం. "పవిత్ర స్థల షెకెల్‌" అనే మాటను, బరువు ఖచ్చితంగా ఉండాలని లేదా అది గుడారంలోని ప్రామాణిక తూకంరాయి ప్రకారం ఉండాలని నొక్కిచెప్పడానికి ఉపయోగించి ఉండవచ్చు. బహుశా సామాన్య షెకెల్‌ కాని "రాజ" షెకెల్‌ లేదా రాజభవనంలోని ప్రామాణిక తూకంరాయి అనేది కూడా ఒకటి ఉండుంటుంది.—నిర్గ 30:13.

**షెమినీతు.** ఇది సంగీతానికి సంబంధించిన పదం. దీనికి అక్షరార్థంగా "ఎనిమిదవ" అని అర్థం. ఇది తక్కువ స్వరస్థాయిని సూచిస్తుండవచ్చు. సంగీత పరికరాల విషయానికొస్తే, ఈ పదం సంగీత శ్రేణిలో తక్కువస్థాయి శబ్దాల్ని సూచిస్తుండవచ్చు. పాటల విషయానికొస్తే, సంగీతాన్ని తక్కువ స్థాయిలో వాయించాలని, పాటలు కూడా దానికి తగినట్టు పాడాలని ఈ పదం సూచిస్తుండవచ్చు.—1ది 15:21; కీర్త 6:పైవిలాసం; 12:పైవిలాసం.

## స

**సంగీత నిర్దేశకుడు.** కీర్తనల్లో ఉపయోగించినదాన్ని బట్టి, దీని హీబ్రూ పదం పాటల్ని కూర్చి, అవి ఎలా పాడాలో నిర్దేశించి, లేవీ గాయకులతో వాటిని అభ్యాసం చేయించి, శిక్షణనిచ్చే వ్యక్తిని సూచిస్తుండవచ్చు. అంతేకాదు ముఖ్యమైన సందర్భాల్లో అతను సంగీతానికి నాయకత్వం వహించేవాడు. వేరే అనువాదాలు ఈ పదాన్ని "గాయకుల నాయకుడు," లేదా "సంగీత నాయకుడు" అని అనువదించాయి. —కీర్త 4:పైవిలాసం; 5:పైవిలాసం.

**సంఘ పరిచారకుడు.** గ్రీకు పదమైన *డయాకొనొస్‌* నుండి వచ్చింది. ఇది తరచూ "పరిచారకుడు" లేదా "సేవకుడు" అని అనువదించబడింది. సంఘంలో పెద్దల సభకు సహాయకునిగా పనిచేసే వ్యక్తిని "సంఘ పరిచారకుడు" అంటారు. ఒక వ్యక్తి ఈ సేవావకాశానికి అర్హుడవ్వాలంటే అతను బైబిల్లో ఉన్న ప్రమాణాల్ని చేరుకోవాలి.—1తి 3:8-10, 12.

**సత్యదేవుడు.** హా-ఎలోహిమ్‌, హా-ఎల్‌ అనే రెండు హీబ్రూ మాటల్ని "సత్యదేవుడు" అని అనువదించారు. చాలా చోట్ల, ఈ హీబ్రూ మాటలు అబద్ధ దేవతల నుండి ఒకేఒక్క సత్యదేవుడైన యెహోవాను వేరుచేసి చూపిస్తాయి. అలాంటి చోట్ల **"సత్య** దేవుడు" అనే మాట హీబ్రూలోని పూర్తి అర్థాన్ని తెలియజేస్తుంది.—ఆది 5:22, 24; 46:3; ద్వితీ 4:39.

**సద్దూకయ్యులు.** యూదా మతానికి చెందిన ఒక ప్రముఖ తెగ. సమాజంలో పలుకుబడి, హోదా ఉన్న ధనికులు, యాజకులు ఈ తెగలో ఉండేవాళ్లు. ఆలయంలో జరిగే కార్యకలాపాల మీద వీళ్లు చాలా అధికారం చెలాయించేవాళ్లు. పరిసయ్యులు ఆచరించే అనేక మౌఖిక సంప్రదాయాల్ని, పరిసయ్యుల నమ్మకాల్ని వీళ్లు తిరస్కరించారు. పునరుత్థానాన్ని గానీ దేవదూతలు ఉన్నారని గానీ వీళ్లు నమ్మేవాళ్లు కాదు. వీళ్లు యేసును వ్యతిరేకించారు.—మత్త 16:1; అపొ 23:8.

**సన్నిధి రొట్టెలు.**—సముఖపు రొట్టెలు చూడండి.

**సమరయ.** పదిగోత్రాల ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలుకు దాదాపు 200 సంవత్సరాల పాటు రాజధానిగా ఉంది; అలాగే, ఆ రాజ్యం మొత్తానికి కూడా అదే పేరు ఉంది. సమరయ అనే పేరున్న కొండ మీదే ఆ నగరం కట్టబడింది. యేసు కాలంలో సమరయ అనేది ఒక జిల్లా, దీనికి ఉత్తరాన గలిలయ, దక్షిణాన యూదయ ఉండేది. సాధారణంగా యేసు ప్రకటించడానికి ఈ ప్రాంతానికి వెళ్లలేదు కానీ, కొన్నిసార్లు ఆ ప్రాంతం గుండా ప్రయాణిస్తున్నప్పుడు అక్కడి వాళ్లతో మాట్లాడాడు. సమరయులు పవిత్రశక్తిని పొందిన సందర్భంలో రాజ్యానికి సంబంధించిన రెండో అలంకారిక తాళపుచెవిని పేతురు ఉపయోగించాడు. (1రా 16:24; యోహా 4:7; అపొ 8:14)—అనుబంధం B10 చూడండి.

**సమరయులు.** మొదట్లో, ఈ పదాన్ని పదిగోత్రాల ఉత్తర రాజ్యంలోని ఇశ్రాయేలీయుల్ని సూచించడానికి ఉపయోగించేవాళ్లు. కానీ సా.శ.పూ. 740లో అష్షూరీయులు సమరయను జయించిన తర్వాత ఈ ప్రాంతంలోకి పరదేశుల్ని తీసుకొచ్చారు. దానివల్ల, కేవలం ఇశ్రాయేలీయుల్నే కాకుండా ఇశ్రాయేలీయుల్ని, ఈ పరదేశుల్ని కలిపి సమరయులు అని పిలవడం మొదలైంది. అయితే యేసు కాలంలో, జాతిపరమైన, రాజకీయపరమైన విషయాల్ని బట్టి కాకుండా ప్రాచీన షెకెము, సమరయ పరిసర ప్రాంతాల్లో ఉన్న మత తెగలోని సభ్యుల్ని సూచించడానికే ఎక్కువగా ఈ పదాన్ని వాడేవాళ్లు. యూదా మత నమ్మకాలకు పూర్తి భిన్నమైన కొన్ని నమ్మకాలు వాళ్లకు ఉండేవి.—యోహా 8:48.

**సమర్పణ పండుగ.** ఆంటియోకస్ ఎపిఫనెస్ అనే వ్యక్తి ఆలయాన్ని మలినం చేసిన తర్వాత జరిగిన ఆలయ శుద్ధీకరణను గుర్తుచేసుకోవడానికి ప్రతీ సంవత్సరం ఈ పండుగ జరుపుకునేవాళ్లు. ఈ పండుగ కిస్లేవు నెల 25న మొదలై ఎనిమిది రోజుల పాటు జరిగేది.—యోహా 10:22.

**సమర్పణకు గుర్తుగా ఉన్న పవిత్రమైన రేకు.** స్వచ్ఛమైన బంగారంతో చేసిన మెరిసే రేకు. దానిపైన "పవిత్రత యెహోవాకు చెందుతుంది" అనే మాట హీబ్రూలో చెక్కి ఉంటుంది. దీన్ని ప్రధానయాజకుని తలపాగా ముందు భాగంలో పెట్టేవాళ్లు. (నిర్గ 39:30)—అనుబంధం B5 చూడండి.

**సమాజం/సంఘం.** ఒక ప్రత్యేకమైన ఉద్దేశం లేదా పని కోసం ఒకచోట సమకూడిన గుంపు. హీబ్రూ లేఖనాల్లో సమాజం అనే మాట సాధారణంగా ఇశ్రాయేలు జనాన్ని సూచిస్తుంది. క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో, ఇది ఒక్కో క్రైస్తవ సంఘాన్ని సూచిస్తుంది, కానీ ఎక్కువసార్లు క్రైస్తవ సంఘాలన్నిటినీ కలిపి సూచిస్తుంది.—1రా 8:22; అపొ 9:31; రోమా 16:5.

**సమాజమందిరం.** ఈ మాటకు "సమకూర్చడం, సమావేశం" అని అర్థం. కానీ చాలా లేఖనాల్లో, యూదులు లేఖనాలు చదవడానికి, ఉపదేశం పొందడానికి, ప్రకటించడానికి, ప్రార్థించడానికి సమావేశమైన కట్టడాన్ని లేదా స్థలాన్ని సూచించడానికి ఈ పదాన్ని వాడారు. యేసు రోజుల్లో, కాస్త పెద్దగా ఉన్న ప్రతీ ఇశ్రాయేలు పట్టణంలో ఒక సమాజమందిరం ఉండేది. అదే పెద్దపెద్ద నగరాల్లో అయితే ఒకటి కన్నా ఎక్కువ సమాజమందిరాలు ఉండేవి.—లూకా 4:16; అపొ 13:14, 15.

**సమాధానబలి.** యెహోవాతో శాంతియుత సంబంధాన్ని కోరుతూ అర్పించే బలి. బలి ఇచ్చే వ్యక్తి, అతని ఇంటివాళ్లు, బలి అర్పిస్తున్న యాజకుడు, సేవచేస్తున్న ఇతర యాజకులు అంతా దాన్ని తినేవాళ్లు. బలి జంతువు కొవ్వును కాలిస్తే వచ్చే పొగ యెహోవాను సంతోషపెట్టేది, ఆ బలిని ఆయన అంగీకరించేవాడు. ప్రాణాన్ని సూచించే రక్తాన్ని కూడా ఆయనకు అర్పించేవాళ్లు. ఒకరకంగా ఆ యాజకులు, ఆరాధకులు యెహోవాతో కలిసి భోజనం చేసినట్టు ఉండేది, అది శాంతియుత సంబంధానికి గుర్తుగా ఉండేది.—లేవీ 7:29, 32; ద్వితీ 27:7.

**సమాధి.** ఇది ఒక వ్యక్తి సమాధిని గానీ, మానవజాతి సాధారణ సమాధిని గానీ సూచించడానికి ఉపయోగించిన పదం. దీనికి హీబ్రూ భాషలో "షియోల్" అనే పదాన్ని, గ్రీకు భాషలో "హేడిస్" అనే పదాన్ని ఉపయోగించారు. అన్ని పనులు, స్పృహ ఆగిపోయే సూచనార్థక చోటు లేదా స్థితి అని బైబిలు దీన్ని వర్ణిస్తోంది.—ఆది 47:30; ప్రస 9:10; అపొ 2:31.

**సమావేశం.** ముందే అనుకుని కలుసుకున్న ప్రజల గుంపును సమావేశం లేదా సమాజం అని పిలిచేవాళ్లు. హీబ్రూ లేఖనాల్లో ఈ పదాల్ని ఎక్కువగా మతపరమైన పండుగల సమయంలో, దేశమంతటికీ సంబంధించిన ముఖ్యమైన సందర్భాల్లో ఇశ్రాయేలు ప్రజలు సమకూడడాన్ని సూచించడానికి ఉపయోగించారు.—ద్వితీ 16:8; 1రా 8:5.

**సముఖపు రొట్టెలు.** గుడారంలోని, ఆ తర్వాత ఆలయంలోని పవిత్ర స్థలంలో ఉన్న బల్ల మీద ఒక్కొక్క వరుసలో ఆరు చొప్పున రెండు వరుసల్లో పెట్టే పన్నెండు రొట్టెలు. వీటిని "సన్నిధి రొట్టెలు" అని కూడా అంటారు. దేవునికి అర్పించే ఈ రొట్టెలను ప్రతీ విశ్రాంతి రోజున తీసేసి కొత్త రొట్టెలు పెట్టేవాళ్లు. తీసేసిన రొట్టెల్ని సాధారణంగా యాజకులు మాత్రమే తినేవాళ్లు. (2ది 2:4; మత్త 12:4; నిర్గ 25:30; లేవీ 24:5-9; హెబ్రీ 9:2)—అనుబంధం B5 చూడండి.

**సాంబ్రాణి.** బోస్వెల్లియ జాతికి చెందిన కొన్నిరకాల చెట్ల నుండి, పొదల నుండి సేకరించే ఎండు జిగురు. దాన్ని కాల్చినప్పుడు సుగంధ పరిమళాలు వెదజల్లేది. గుడారంలో, ఆలయంలో వేసే పవిత్రమైన ధూపంలో అది కూడా ఉండేది. ధాన్యార్పణల్లో అది ఉండేది; అలాగే పవిత్ర స్థలం లోపలున్న సముఖపు రొట్టెల ప్రతీ వరుస మీద కూడా దాన్ని ఉంచేవాళ్లు.—నిర్గ 30:34-36; లేవీ 2:1; 24:7; మత్త 2:11.

**సాతాను.** ఈ పదం "ఎదిరించేవాడు" లేదా "వ్యతిరేకించేవాడు" అనే అర్థం ఉన్న హీబ్రూ పదం నుండి వచ్చింది. ఇతను దేవుని ముఖ్య వ్యతిరేకి. ఇతనికి అపవాది అనే పేరు కూడా ఉంది.—యోబు 1:6; మత్త 4:10; ప్రక 12:9.

**సామెత.** కేవలం కొన్ని మాటల్లో ఒక పాఠాన్ని నేర్పించే లేదా లోతైన సత్యాన్ని తెలియజేసే జ్ఞానవాక్కు లేదా చిన్న కథ. కొన్నిసార్లు బైబిలు సామెతలు చిక్కు ప్రశ్నల రూపంలోనో, పొడుపుకథల రూపంలోనో ఉండవచ్చు. సామెత ఒక సత్యాన్ని వర్ణనాత్మక శైలిలో వివరిస్తుంది, తరచూ అలంకారిక భాషలో వివరిస్తుంది. కొంతమందిని ఎగతాళి చేయడానికి లేదా వాళ్లపట్ల తిరస్కారాన్ని వ్యక్తం చేయడానికి కూడా కొన్ని సామెతల్ని వాడుతుంటారు.—ప్రస 12:9; 2పే 2:22.

**సిద్ధపడే రోజు.** విశ్రాంతి రోజుకు ముందురోజు. ఆ రోజున యూదులు విశ్రాంతి రోజు కోసం కావాల్సిన ఏర్పాట్లు చేసుకునేవాళ్లు. ఇప్పటి లెక్కలో చెప్పాలంటే, సిద్ధపడే రోజు శుక్రవారం సూర్యాస్తమయంతో ముగుస్తుంది, ఆ తర్వాత విశ్రాంతి రోజు మొదలౌతుంది. యూదులు ఒక సాయంత్రం నుండి మరుసటి సాయంత్రం వరకు ఒక రోజుగా పరిగణించేవాళ్లు.—మార్కు 15:42; లూకా 23:54.

**సిరియా; సిరియన్లు.**—అరాము; అరామీయులు చూడండి.

**సీయ.** ఘన కొలత. బాత్ అనే ద్రవ కొలత ఆధారంగా చూస్తే ఇది 7.33 లీటర్లతో సమానం. (2రా 7:1)—అనుబంధం B14 చూడండి.

**సీయోను; సీయోను పర్వతం.** ఇది యెబూసీయులకు చెందిన, యెబూసు అనే పేరున్న కోటగల నగరం. ఇది యెరూషలేముకు ఆగ్నేయ దిశలో ఉన్న కొండ పైన ఉండేది. దావీదు దాన్ని ఆక్రమించుకున్నాక, తన రాజ భవనాన్ని అక్కడ కట్టుకున్నాడు. దాంతో ఆ నగరాన్ని "దావీదు నగరం" అని పిలవడం మొదలుపెట్టారు. (2స 5:7, 9) దావీదు యెహోవా మందసాన్ని అక్కడికి మార్చినప్పుడు సీయోను యెహోవాకు ఎంతో పవిత్రమైన పర్వతం అయింది. తర్వాత, మోరీయా పర్వతం మీదున్న ఆలయ ప్రాంతాన్ని, అలాగే కొన్నిసార్లు మొత్తం యెరూషలేము నగరాన్ని ఆ పేరుతో పిలిచేవాళ్లు. క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో దాన్ని తరచూ అలంకార భావంలో ఉపయోగించారు.—కీర్త 2:6; 1పే 2:6; ప్రక 14:1.

**సీవాను.** బబులోను చెర తర్వాత, యూదుల పవిత్ర క్యాలెండరులో మూడో నెల, వ్యవసాయ క్యాలెండరులో తొమ్మిదో నెల. ఇది మన క్యాలెండరులో మే మధ్య నుండి జూన్ మధ్య వరకు ఉంటుంది. (ఎస్తే 8:9)—అనుబంధం B15 చూడండి.

**సునాద సంవత్సరం.** ఇశ్రాయేలీయులు వాగ్దాన దేశంలోకి అడుగుపెట్టినప్పటి నుండి ప్రతీ 50వ సంవత్సరం. సునాద సంవత్సరంలో నేలను సాగుచేయకూడదు, హెబ్రీయులైన దాసుల్ని స్వతంత్రుల్ని చేయాలి. అమ్ముకున్న వారసత్వ భూములు తిరిగొచ్చేవి. ఒకవిధంగా అది పండుగ సంవత్సరంలా, విడుదల సంవత్సరంలా ఉండేది, దేవుడు ఇశ్రాయేలు జనాన్ని మొట్టమొదటిగా స్థాపించినప్పుడు ఉన్న స్థితికి తిరిగి తీసుకొచ్చేది.—లేవీ 25:10.

**సున్నతి.** పురుషాంగానికి ముందు ఉండే తోలును తీసేయడం. అబ్రాహాము, అతని వంశస్థులు ఖచ్చితంగా సున్నతి చేసుకోవాలని దేవుడు ఆజ్ఞాపించాడు. అయితే, క్రైస్తవులు సున్నతి చేసుకోవాల్సిన అవసరం లేదు. వేర్వేరు సందర్భాల్లో ఆ పదం అలంకారికంగా కూడా ఉపయోగించబడింది.—ఆది 17:10; 1కొ 7:19; ఫిలి 3:3.

**సులిమాని రాయి.** మధ్యమధ్యలో తెల్లని పొరలు కలిగి రకరకాల రంగుల్లో (నలుపు, గోధుమ, ఎరుపు, బూడిద, ఆకుపచ్చ) ఉండే విలువైన రాయి. దీన్ని ప్రధానయాజకుని ప్రత్యేక వస్త్రాల్లో ఉపయోగించారు.—నిర్గ 28:9, 12; 1ది 29:2; యోబు 28:16.

**సూచన.** ప్రస్తుతం లేదా భవిష్యత్తులో జరిగే ఒకదాన్ని సూచించగల వస్తువు, పని, పరిస్థితి, లేదా అసాధారణ ప్రదర్శన. —ఆది 9:12, 13, అధస్సూచి; 2రా 20:9; మత్త 24:3; ప్రక 1:1.

**సూర్తిసు.** ఉత్తర ఆఫ్రికాలోని లిబియా తీరంలో లోతు తక్కువగా ఉండే రెండు పెద్ద సింధుశాఖలు. అలల ఆటుపోట్ల వల్ల అక్కడున్న ఇసుక తీరాలు తరచూ స్థానం మారుతూ ప్రమాదకరంగా ఉండేవి కాబట్టి ప్రాచీన నావికులు వాటికి భయపడేవాళ్లు. (అపొ 27:17)—అనుబంధం B13 చూడండి.

**సెరాపులు.** పరలోకంలో యెహోవా సింహాసనం చుట్టూ ఉండే దేవదూతలు. సెరాఫిమ్ అనే హీబ్రూ పదానికి అక్షరార్థంగా "మండేవాళ్లు" అని అర్థం.—యెష 6:2, 6.

**సెలా.** సంగీతానికి లేదా వల్లించడానికి సంబంధించిన పదం. కీర్తనలు, హబక్కూకు పుస్తకాల్లో కనిపిస్తుంది. ఇది పాడుతున్నప్పుడు గానీ సంగీతంలో గానీ లేదా రెండిట్లో గానీ ఇచ్చే విరామం కావచ్చు. నిశ్శబ్దంగా ధ్యానించడానికి లేదా అప్పుడే వ్యక్తం చేసిన భావాన్ని ముఖ్యమైనదిగా చూపించడానికి అలా విరామం ఇచ్చేవాళ్లు. గ్రీకు సెప్టువజింటులో దీన్ని డయాసమా అని అనువదించారు, దానికి "సంగీత విరామం" అనే అర్థం ఉంది.—కీర్త 3:4; హబ 3:3.

**సొలొమోను మంటపం.** యేసు కాలంలోని ఆలయంలో బయటి ప్రాంగణానికి తూర్పున, పైకప్పు ఉన్న దారి. ఇది సొలొమోను కట్టించిన ఆలయంలోని అవశేషమని చాలామంది నమ్మేవాళ్లు. 'చలికాలంలో' యేసు అక్కడ నడిచాడు. తొలి క్రైస్తవులు ఆరాధన కోసం అక్కడ కలుసుకునేవాళ్లు. (యోహా 10:22, 23; అపొ 5:12)—అనుబంధం B11 చూడండి.

**స్తంభం.** చారిత్రక సంఘటనల్ని, పనుల్ని గుర్తు చేసుకోవడానికి కొన్నిసార్లు స్తంభాల్ని పాతేవాళ్లు. సొలొమోను కట్టించిన ఆలయంలో, రాజ భవనాల్లో స్తంభాలు వాడారు. అన్యులు అబద్ధ ఆరాధనలో భాగంగా పవిత్ర స్తంభాలు పాతేవాళ్లు, కొన్నిసార్లు ఇశ్రాయేలీయులు కూడా ఈ ఆచారాన్ని పాటించారు. (న్యా 16:29; 1రా 7:21; 14:23)—శీర్షం చూడండి.

**స్తోయికుల తత్త్వవేత్తలు.** తర్కానికి, ప్రకృతికి అనుగుణంగా జీవించడమే సంతోషం అని నమ్మే ఒకానొక గ్రీకు పాఠశాల తత్త్వవేత్తలు. వాళ్ల అంచనా ప్రకారం నొప్పికి, సుఖానికి స్పందించనివాడే నిజంగా తెలివైన వ్యక్తి.—అపొ 17:18.

**స్థానిక అధిపతి.** రోమా రాష్ట్రసభ (సెనెట్) అధికారపరిధిలోని ఒక ప్రాంతానికి ముఖ్య అధిపతి. ఇతనికి న్యాయపరమైన, సైనికపరమైన విషయాల్లో అధికారం ఉండేది. ఇతను చేసే పనుల్ని సమీక్షించే అధికారం రాష్ట్రసభకు ఉన్నప్పటికీ, ఆ ప్రాంతంలో మొత్తం అధికారం ఇతని చేతుల్లోనే ఉండేది. —అపొ 13:7; 18:12.

**స్మారక సమాధి.** చనిపోయిన వ్యక్తి శవాన్ని పెట్టే చోటు. నిమీయోన్ అనే గ్రీకు పదాన్ని అలా అనువదించారు. ఆ గ్రీకు పదం "గుర్తుచేయడానికి" అనే అర్థమున్న క్రియాపదం నుండి వచ్చింది. చనిపోయిన వ్యక్తి గుర్తుచేసుకోబడుతున్నాడని ఆ క్రియాపదం సూచిస్తుంది.—యోహా 5:28, 29, అధస్సూచి.

**స్వతంత్రులు; స్వతంత్రులుగా చేయబడినవాళ్లు.** రోమా పరిపాలనలో స్వతంత్రులుగా పుట్టి, పౌరసత్వ హక్కులన్నీ కలిగివుండే వాళ్లే "స్వతంత్రులు." అయితే, బానిసత్వం నుండి విడుదలైన వాళ్లను 'స్వతంత్రులుగా చేయబడినవాళ్లు' అంటారు. అధికారికంగా విడుదలవ్వడం వల్ల స్వతంత్రులు అయినవాళ్లకు రోమా పౌరసత్వం దొరికేది, కానీ వాళ్లు అక్కడి రాజకీయ పదవికి అర్హులు అవ్వరు. అలా కాకుండా

మామూలుగా విడుదలయ్యే వాళ్లకు బానిసత్వం నుండి స్వేచ్ఛ దొరికేది, కానీ వాళ్లకు పూర్తిస్థాయిలో పౌరహక్కులు లభించేవి కాదు.—1కొ 7:22.

## హ

**హార్‌మెగిద్దోన్.** ఈ హీబ్రూ పదానికి "మెగిద్దో పర్వతం" అని అర్థం. ఇది, 'సర్వశక్తిమంతుడైన దేవుని మహారోజున జరిగే యుద్ధానికి' సంబంధించిన పదం. ఆ రోజున యెహోవాతో యుద్ధం చేయడానికి "భూమంతటా ఉన్న రాజులు" పోగౌతారు. (ప్రక 16:14, 16; 19:11-21)—మహాశ్రమ చూడండి.

**హింసాకొయ్య.** నిలువుగా ఉండే కొయ్య లేదా గుంజ అనే అర్థమున్న స్టౌరస్ అనే గ్రీకు పదాన్ని ఇలా అనువదించారు. యేసుకు మరణశిక్ష వేసింది అలాంటి దానిమీదే. స్టౌరస్ అనే గ్రీకు పదం, క్రీస్తు రాకముందు చాలా శతాబ్దాల పాటు అన్య మతాల ప్రజలు మత చిహ్నంగా ఉపయోగించిన సిలువను సూచిస్తుందని చెప్పడానికి ఎలాంటి ఆధారం లేదు. **"హింసా కొయ్య"** అనే మాట మూలభాష పదంలో ఉన్న పూర్తి అర్థాన్ని వివరిస్తుంది. ఎందుకంటే యేసు అనుచరులకు ఎదురయ్యే హింసను, బాధను, అవమానాన్ని సూచించడానికి కూడా స్టౌరస్ అనే పదం ఉపయోగించబడింది. (మత్త 16:24; హెబ్రీ 12:2)—కొయ్య చూడండి.

**హిగ్గాయోన్.** సంగీత నిర్దేశానికి సంబంధించిన పదం. కీర్తన 9:16లో ఉపయోగించినట్టు, ఈ పదం వీణ (హార్ప్) వాయించేటప్పుడు గంభీరమైన, లోతైన రాగాన్ని గానీ ధ్యానించడం కోసం కాసేపు ఆగడాన్ని గానీ సూచిస్తుంది.

**హిన్.** ఇది ఒక ద్రవ కొలత, అలాగే కొలవడానికి ఉపయోగించే పాత్ర. చరిత్రకారుడైన జోసిఫస్ ఒక హిన్ రెండు ఏథెనియన్ కోస్‌తో సమానం అని చెప్పాడు, కాబట్టి ఇది 3.67 లీటర్లతో సమానం. (నిర్గ 29:40)—అనుబంధం B14 చూడండి.

**హిస్సోపు.** సన్నని రెమ్మలు, ఆకులు ఉండే మొక్క. దీన్ని శుద్ధీకరణ ఆచారాల్లో రక్తాన్ని లేదా నీళ్లను చిలకరించడానికి వాడేవాళ్లు. బహుశా ఇది 'మరువం' మొక్క అయ్యుంటుంది (*ఒరిగ్యానమ్ మరు; ఒరిగ్యానమ్ సిరియాకమ్*). యోహాను 19:29లో హిస్సోపు అనే మాటను ఉపయోగించిన తీరును బట్టి చూస్తే, సువాసన గల ఈ మొక్కను ఒక కొమ్మకు తగిలించి ఉపయోగించి ఉంటారు లేదా ఒక రకమైన జొన్న కాడను (*సోర్గమ్ వల్గేర్*) ఉపయోగించి ఉంటారు. జొన్న కాడ యేసు నోటికి పుల్లటి ద్రాక్షారసాన్ని అందించడానికి కావాల్సినంత పొడవు ఉండివుంటుంది కాబట్టి వాళ్లు దాన్నే వాడివుంటారు.—నిర్గ 12:22; కీర్త 51:7.

**హీబ్రూ భాష.** అబ్రాహాము సంతానమైన హెబ్రీయులు మాట్లాడిన భాష. యేసు కాలానికల్లా, హీబ్రూ భాషలో చాలా అరామిక్ పదాలు వచ్చి చేరాయి. క్రీస్తు, ఆయన శిష్యులు కూడా ఆ హీబ్రూనే మాట్లాడారు. (అపొ 26:14)—హెబ్రీయుడు చూడండి.

**హెబ్రీయుడు.** ఇది మొట్టమొదట అబ్రాముకు (అబ్రాహాముకు) ఉపయోగించబడిన బిరుదు. ఈ పదం, చుట్టుపక్కల ఉన్న అమోరీయుల నుండి అతన్ని వేరు చేసింది. ఆ తర్వాత ఈ పదం, అబ్రాహాము మనవడైన యాకోబు ద్వారా వచ్చిన అబ్రాహాము వంశస్థుల్ని సూచించడానికి కూడా ఉపయోగించబడింది.—ఆది 14:13; నిర్గ 5:3.

**హెర్మే.** ఇతను గ్రీకు దేవుడు, ద్యుపతి కుమారుడు. ఇతన్ని దేవతల సందేశకుడని, వాక్చాతుర్యం ఉన్న దేవుడని ప్రజలు అనుకునేవాళ్లు. అందుకే లుస్త్రలో ప్రజలు పౌలును "హెర్మే" అని తప్పుగా పిలిచారు.—అపొ 14:12.

**హేడిస్.** ఇది "షియోల్" అనే హీబ్రూ పదానికి సమాన అర్థం ఉన్న గ్రీకు పదం. దీన్ని "సమాధి" అని అనువదించారు. అన్ని పనులు, స్పృహ ఆగిపోయే సూచనార్థక చోటును లేదా స్థితిని ఇది సూచిస్తుంది.—సమాధి చూడండి.

**హేరోదు అనుచరులు.** వీళ్లకు హేరోదీయులు అనే పేరు కూడా ఉంది. వీళ్లు రోమన్ల కింద పరిపాలించిన హేరోదుల రాజకీయ లక్ష్యాలకు మద్దతిచ్చిన జాతీయవాదుల గుంపు. కొంతమంది సద్దూకయ్యులు బహుశా ఈ గుంపుకు చెందిన వాళ్లు అయ్యుంటారు. యేసును వ్యతిరేకించడానికి హేరోదీయులు పరిసయ్యులతో చేతులు కలిపారు.—మార్కు 3:6.

**హేరోదు.** యూదుల్ని పరిపాలించిన రాజ వంశస్థుల ఇంటి పేరు. వీళ్లను రోము నియమించేది. వీళ్లలో హేరోద్ ద గ్రేట్ అనే వ్యక్తి యెరూషలేము ఆలయాన్ని తిరిగి కట్టించి పేరుగాంచాడు; అలాగే, యేసును నాశనం చేసే ప్రయత్నంలో పిల్లల్ని చంపమనే ఆజ్ఞ ఇచ్చింది కూడా ఇతనే. (మత్త 2:16; లూకా 1:5) హేరోద్ ద గ్రేట్ కుమారులైన హేరోదు అర్కెలాయు, హేరోదు అంతిప తమ తండ్రి సంస్థానంలో ఉన్న కొన్ని భాగాల మీద నియమించబడ్డారు. (మత్త 2:22) అంతిప చతుర్థాధిపతిగా ఉండేవాడు. అయితే అందరూ అతన్ని "రాజు" అనే పిలిచేవాళ్లు. ఇతను క్రీస్తు మూడున్నర సంవత్సరాల పరిచర్య కాలంలో, అలాగే అపొస్తలుల కార్యాలు 12వ అధ్యాయంలోని సంఘటనలు జరిగిన కాలం వరకు పరిపాలించాడు. (మార్కు 6:14-17; లూకా 3:1, 19, 20; 13:31, 32; 23:6-15; అపొ 4:27; 13:1) ఆ తర్వాత, హేరోద్ ద గ్రేట్ మనవడైన హేరోదు అగ్రిప్ప I కొంతకాలం పరిపాలించాక, దేవదూత చేత చంపబడ్డాడు. (అపొ 12:1-6, 18-23) తర్వాత అతని కుమారుడు అగ్రిప్ప II పరిపాలన మొదలుపెట్టి, యూదులు రోము మీద తిరుగుబాటు చేసిన కాలం వరకు ఏలాడు.—అపొ 23:35; 25:13, 22-27; 26:1, 2, 19-32.

**హోమర్.** కోర్‌తో సమానమైన ఘన కొలత. బాత్ కొలత ఆధారంగా చూస్తే ఇది 220 లీటర్లతో (దాదాపు 130 కిలోలతో) సమానం. (లేవీ 27:16)—అనుబంధం B14 చూడండి.

**హోరేబు; హోరేబు పర్వతం.** హోరేబు అంటే సీనాయి పర్వతం చుట్టూ ఉన్న పర్వత ప్రాంతం. హోరేబు పర్వతం అనేది సీనాయి పర్వతానికి మరో పేరు. (నిర్గ 3:1; ద్వితీ 5:2)—అనుబంధం B3 చూడండి.

## క్ష

**క్షుద్రవిద్య.** చెడ్డదూతల నుండి వచ్చే శక్తిని ఉపయోగించడం. ఆ శక్తి చెడ్డదూతల నుండి వస్తుందని ప్రజలు సాధారణంగా అంగీకరిస్తారు.—2ది 33:6.

# అనుబంధం A


| | |
|---|---|
| బైబిలు అనువాద సూత్రాలు | A1 |
| ఈ అనువాదంలోని ప్రత్యేకతలు | A2 |
| బైబిలు మన వరకు ఎలా వచ్చింది? | A3 |
| హీబ్రూ లేఖనాల్లో దేవుని పేరు | A4 |
| క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో దేవుని పేరు | A5 |
| చార్టు: యూదా, ఇశ్రాయేలు రాజ్యాల ప్రవక్తలు, రాజులు | A6 |
| యేసు భూ జీవితంలోని ముఖ్యమైన సంఘటనలు | A7 |

# A1 బైబిలు అనువాద సూత్రాలు

**బైబిల్ని మొదట్లో ప్రాచీన హీబ్రూ, అరామిక్, గ్రీకు భాషల్లో రాశారు. ఇప్పుడు పూర్తి బైబిలు లేదా అందులోని కొంతభాగం 3,000 కన్నా ఎక్కువ భాషల్లో ఉంది. బైబిల్ని చదివే చాలామందికి, అది మొదట్లో రాయబడిన భాషలు అర్థంకావు, కాబట్టి వాళ్ల కోసం దాన్ని అనువదించడం అవసరం. బైబిల్ని అనువదిస్తున్నప్పుడు ఏ సూత్రాలు పాటించాలి? *పవిత్ర బైబిలు కొత్త లోక అనువాదాన్ని* అనువదిస్తున్నప్పుడు ఆ సూత్రాల్ని ఎలా పాటించారు?**

బైబిల్ని మొదట్లో ఆ భాషల్లో రాసినప్పుడు ఏం చెప్పాలనుకున్నారో సరిగ్గా అర్థం చేసుకోవాలంటే దాన్ని ఖచ్చితంగా మక్కికిమక్కి అనువదించాలని కొంతమంది అంటారు. అయితే, అన్నిసార్లూ అది నిజం కాదు. అందుకు కొన్ని కారణాలు పరిశీలించండి:

- ఏ రెండు భాషల వ్యాకరణం, పదసంపద, వాక్య నిర్మాణం పూర్తిగా ఒకేలా ఉండవు. హీబ్రూ భాష ప్రొఫెసర్ ఎస్. ఆర్. డ్రైవర్ ఇలా రాశాడు: "[భాషల] వ్యాకరణం, మూలాల్లో మాత్రమే కాదు, . . . ఒక్కో భాషలో విషయాల్ని వాక్య రూపంలో ఎలా చెప్తారు అనేదానిలో కూడా తేడాలు ఉంటాయి." ఒక భాషలో ఆలోచించే తీరుకు, ఇంకో భాషలో ఆలోచించే తీరుకు చాలా తేడా ఉంటుంది. "కాబట్టి, వాక్య నిర్మాణం ఒక్కో భాషలో ఒక్కోలా ఉంటుంది" అని ఆ ప్రొఫెసర్ అంటున్నాడు.
- బైబిల్ని రాసిన హీబ్రూ, అరామిక్, గ్రీకు భాషలకు ఉన్న అదే పదసంపద, వ్యాకరణం గల ఆధునిక భాష ఒక్కటి కూడా లేదు; కాబట్టి బైబిల్ని మక్కికిమక్కి అనువదిస్తే అది స్పష్టంగా లేకపోవడమే కాదు ఒక్కోసారి తప్పుడు అర్థాన్ని కూడా ఇవ్వవచ్చు.
- ఒక పదాన్ని లేదా పదబంధాన్ని ఏ సందర్భంలో ఉపయోగించారనే దాన్ని బట్టి దాని అర్థం మారవచ్చు.

అనువాదకుడికి ఒక్కోసారి మూలభాషలోని పదాల్ని మక్కికిమక్కి అనువదించే వీలు ఉండవచ్చు, కానీ అది చాలా జాగ్రత్తగా చేయాలి.

మక్కికిమక్కి అనువాదాన్ని తప్పుగా అర్థం చేసుకునే వీలుంది అనడానికి కొన్ని ఉదాహరణలు:

- లేఖనాల్లో 'నిద్రపోవడం,' 'నిద్రించడం' అనే పదాలు మామూలు నిద్రను లేదా మరణ నిద్రను సూచించవచ్చు. (మత్తయి 28:13; అపొస్తలుల కార్యాలు 7:60,

అధస్సూచి) కాబట్టి మరణం గురించి చెప్పే సందర్భాల్లో ఆ పదాల్ని ఉపయోగించినప్పుడు, బైబిలు అనువాదకులు 'చనిపోవడం' లేదా 'మరణంలో నిద్రించడం' అని అనువదించవచ్చు; దానివల్ల ఈ కాలంలో దాన్ని చదివేవాళ్లు సరిగ్గా అర్థం చేసుకోగలుగుతారు.—1 కొరింథీయులు 7:39; 1 థెస్సలొనీకయులు 4:13; 2 పేతురు 3:4; అధస్సూచీలు.

- ఎఫెసీయులు 4:14లో అపొస్తలుడైన పౌలు ఉపయోగించిన ఒక పదబంధాన్ని అక్షరార్థంగా అనువదిస్తే, "మనుషుల పాచికల ఆటలో" అని వస్తుంది. ఈ ప్రాచీన నానుడి, పాచికలతో ఇతరుల్ని మోసగించడాన్ని గుర్తుచేస్తుంది. ఈ నానుడిని మక్కికిమక్కి అనువదిస్తే, చాలా భాషల్లో అసలేం చెప్పాలనుకుంటున్నారో అర్థం కాదు. దాన్ని "మోసం చేసేవాళ్ల" అని అనువదిస్తే స్పష్టంగా అర్థమౌతుంది.
- మొదటి పేతురు 1:13లో అక్షరార్థంగా "మీ మనసు అనే నడుం కట్టుకోండి" అనే అర్థం వచ్చే మాటలు గ్రీకు భాషలో ఉపయోగించారు. తెలుగులో అది సరైన అర్థాన్ని ఇవ్వకపోవచ్చు, కాబట్టి ఈ బైబిల్లో దాన్ని "కష్టపడి పనిచేయడానికి మీ మనసుల్ని సిద్ధం చేసుకోండి" అని అనువదించారు.
- ప్రసిద్ధి చెందిన తన కొండమీది ప్రసంగంలో యేసు ఉపయోగించిన ఒక వాక్యాన్ని తరచూ "ఆత్మ విషయమై దీనులైనవారు ధన్యులు" అని అనువదిస్తుంటారు. (మత్తయి 5:3, పరిశుద్ధ *గ్రంథము*) అయితే "ఆత్మ విషయమై దీనులు" అనే మాట మూలభాషలోని అసలు అర్థాన్ని ఇవ్వదు. ఎందుకంటే, యేసు ఇక్కడ వినయం గురించి చెప్పట్లేదు; బదులుగా, కేవలం భౌతిక అవసరాలు తీర్చుకోవడం వల్ల కాదుగానీ, దేవుని నిర్దేశం తమకు అవసరమని గుర్తించడం వల్లే ప్రజలు సంతోషంగా ఉంటారని ఆయన బోధిస్తున్నాడు. (లూకా 6:20) కాబట్టి, "దేవుని నిర్దేశం తమకు అవసరమని గుర్తించేవాళ్లు" లేదా "తమకు దేవుని అవసరం ఉందని గుర్తించినవాళ్లు" అని అనువదిస్తే ఖచ్చితంగా మూలభాషలోని అర్థం వస్తుంది.—మత్తయి 5:3; ద న్యూ టెస్టమెంట్ ఇన్ మాడర్న్ ఇంగ్లీష్.

ΟΙΠΤΩΧΟΙ
ΤΩΠΝΕΥΜΑΤΙ

మత్తయి 5:3

**అక్షరార్థంగా:**
**"ఆత్మ విషయమై దీనులు"**

**అసలు అర్థం: "దేవుని నిర్దేశం తమకు అవసరమని గుర్తించేవాళ్లు"**

- "రోషం" లేదా "అసూయ" అని అనువదించిన హీబ్రూ పదానికి చాలా సందర్భాల్లో, కావల్సినవాళ్లు చేసిన నమ్మకద్రోహాన్ని బట్టి కోప్పడడం లేదా ఇతరులకు ఉన్నవాటిని బట్టి ఈర్ష్యపడడం అని అర్థం వస్తుంది. (సామెతలు 6:34; యెషయా 11:13) అయితే, అదే హీబ్రూ పదాన్ని సానుకూల భావంలో కూడా ఉపయోగిస్తారు. ఉదాహరణకు, "ఆసక్తి" అంటే, తన సేవకుల్ని కాపాడే విషయంలో యెహోవా చూపించే ఆసక్తి గురించి లేదా ఆయన 'సంపూర్ణ భక్తిని కోరుకోవడం' గురించి చెప్పడానికి ఆ పదాన్ని వాడవచ్చు. (నిర్గమకాండం 34:14; 2 రాజులు 19:31; యెహెజ్కేలు 5:13; జెకర్యా 8:2) అలాగే,

దేవుని నమ్మకమైన సేవకులు ఆయన విషయంలో, ఆయన ఆరాధన విషయంలో చూపించే “ఆసక్తి” గురించి చెప్పడానికి, లేదా వాళ్లు ఆయనపట్ల ‘ఎలాంటి నమ్మకద్రోహ ప్రవర్తననూ సహించకపోవడం’ గురించి చెప్పడానికి కూడా ఆ పదాన్ని ఉపయోగించవచ్చు.—కీర్తన 69:9; 119:139; సంఖ్యాకాండం 25:11.

- సాధారణంగా మనిషి చెయ్యిని సూచించే హీబ్రూ పదానికి చాలా అర్థాలు ఉన్నాయి. సందర్భాన్ని బట్టి ఆ పదాన్ని “శక్తి,” “అధీనం,” ‘ఔదార్యం’ అని అనువదించవచ్చు. (ద్వితీయోపదేశకాండం 32:27; 2 సమూయేలు 8:3; 1 రాజులు 10:13) నిజానికి, *పవిత్ర బైబిలు కొత్త లోక అనువాదంలో* ఈ పదాన్ని 40 కన్నా ఎక్కువ విధాల్లో అనువదించారు.

ఈ కారణాల్ని బట్టి, బైబిల్ని అనువదిస్తున్నప్పుడు మూలభాషలోని ఒక పదాన్ని ప్రతీసారి ఒకే పదంతో అనువదిస్తే సరిపోదని తెలుస్తోంది. మూలభాషలో చెప్పాలనుకుంటున్న విషయాల్ని చక్కగా తెలియజేయడానికి లక్ష్యభాషలో ఏ పదాల్ని ఎంచుకోవాలి అనే విషయంలో అనువాదకుడు మంచి వివేచన చూపించాలి. అంతేకాదు, సమాచారాన్ని తేలిగ్గా చదవగలిగేలా లక్ష్యభాషలోని వ్యాకరణ నియమాలకు తగ్గట్టుగా వాక్యాలు రూపొందించాల్సిన అవసరం ఉంది.

**יד**

**యద్ అనే హీబ్రూ పదం మామూలుగా “చెయ్యి” అని అనువదించబడింది, అయితే సందర్భాన్ని బట్టి ఆ పదాన్ని “శక్తి,” “అధీనం,” ‘ఔదార్యం’ లాంటి ఇతర చాలా పదాలతో అనువదించవచ్చు**

అయితే, వేర్వేరు పదాలతో అనువదిస్తున్నప్పుడు ఇష్టానుసారంగా అర్థాన్ని మార్చకూడదు. విషయం తనకు ఎలా అర్థమైందనే దాన్నిబట్టి బైబిల్ని స్వేచ్ఛగా భావానువాదం చేసే అనువాదకుడు సమాచార అర్థాన్ని మార్చేసే అవకాశముంది. అదెలాగంటే, అనువాదకుడు మూలభాష ఏం చెప్తుందనే విషయంలో తన సొంత అభిప్రాయాన్ని అనువాదంలో చేర్చవచ్చు లేదా అనువదిస్తున్నప్పుడు మూలభాషలోని ముఖ్యమైన వివరాల్ని వదిలేయవచ్చు. అలా అనువదించిన బైబిళ్లు చదవడానికి తేలిగ్గా ఉన్నా, ఒక్కోసారి ఆ అనువాదాల్లోని అతి స్వేచ్ఛ, చదివేవాళ్లు మూలభాషలోని అసలు సందేశాన్ని తెలుసుకోకుండా చేస్తుంది.

మత సిద్ధాంతాల పట్ల అనువాదకుడికి ఉన్న ఇష్టాయిష్టాలు కూడా అతని అనువాదం మీద ఇట్టే ప్రభావం చూపించవచ్చు. ఉదాహరణకు, మత్తయి 7:13 ఇలా చెప్తుంది: “నాశనానికి నడిపించే . . . దారి విశాలంగా ఉంది.” అయితే కొంతమంది అనువాదకులు బహుశా తమ మత సిద్ధాంతాల మీదున్న ఇష్టం వల్ల అక్కడ “నరకం” అనే పదం వాడారు, నిజానికి అక్కడ వాడిన గ్రీకు పదానికి “నాశనం” అని అర్థం.

అంతేకాదు మామూలు ప్రజలు, అంటే రైతులు, కాపరులు, చేపలుపట్టే వాళ్లు రోజూ మాట్లాడుకునే సామాన్య భాషలో బైబిలు రాయబడిందని కూడా బైబిలు అనువాదకుడు గుర్తుంచుకోవాలి. (నెహెమ్యా 8:8, 12; అపొస్తలుల కార్యాలు 4:13) కాబట్టి

ఒక మంచి బైబిలు అనువాదం అనేది, అన్ని నేపథ్యాలకు చెందిన మంచి మనసున్న ప్రజలు అందులోని సందేశాన్ని చక్కగా అర్థం చేసుకునేలా ఉంటుంది. సగటు వ్యక్తి ఎప్పుడో ఒక్కసారి వాడే పదాలు ఉపయోగించడం కన్నా స్పష్టంగా ఉన్న, తేలిగ్గా అర్థమయ్యే సాధారణ పదాలు ఉపయోగించడం మంచిది.

చాలామంది బైబిలు అనువాదకులు తమకు లేని స్వేచ్ఛ తీసుకుని ఆధునిక బైబిలు అనువాదాల్లో నుండి దేవుని పేరును, అంటే యెహోవా అనే పేరును తీసేశారు. నిజానికి ప్రాచీన బైబిలు చేతిరాత ప్రతుల్లో ఆ పేరు ఉంది. (అనుబంధం A4 చూడండి.) చాలా అనువాదాలు ఆ పేరును తీసేసి, దాని స్థానంలో "ప్రభువు" లాంటి బిరుదును పెట్టాయి; కొన్ని అనువాదాలైతే అసలు దేవునికి ఒక పేరు ఉందనే విషయం కూడా తెలియకుండా చేశాయి. ఉదాహరణకు, యోహాను 17:26లో యేసు చేసిన ప్రార్థన కొన్ని అనువాదాల్లో ఇలా ఉంటుంది, "నిన్ను వాళ్లకు తెలియజేసితిని." అలాగే, యోహాను 17:6లో "నీవు నాకు అనుగ్రహించిన వాళ్లకు నిన్ను తెలియజేసితిని" అని ఉంటుంది. అయితే యేసు ప్రార్థనను ఉన్నదున్నట్టు అనువదిస్తే, **"నీ పేరును** వీళ్లకు తెలియజేశాను" అనీ, "నువ్వు నాకు ఇచ్చిన మనుషులకు **నీ పేరు** వెల్లడిచేశాను" అనీ ఉండాలి.

*కొత్త లోక అనువాదం* మొదటి ఇంగ్లీషు ఎడిషన్ ముందుమాటలో చెప్పినట్టు, "మేము లేఖనాల్ని భావానువాదం చేయలేదు. ఆధునిక ఇంగ్లీషు భాషలోని నానుడులు అనుమతించినంత మేరకు, విషయం వెంటనే అర్థమయ్యే ప్రతీసారి అక్షరార్థంగా అనువదించాలనే లక్ష్యంతో మేము పనిచేశాం." కాబట్టి కొత్త లోక బైబిలు అనువాద కమిటీ వీలైనప్పుడల్లా మూలభాషలోని శైలికి అద్దంపట్టే పదాలు, పదబంధాలు ఉపయోగించింది; చదవడానికి ఎబ్బెట్టుగా ఉంటుందని లేదా విషయం వెంటనే అర్థంకాదని అనిపించినప్పుడు మాత్రం అలా చేయలేదు. దానివల్ల ఆ బైబిలు చదవడానికి తేలిగ్గా ఉంటుంది, అలాగే చదివేవాళ్లు దేవుడు ప్రేరేపించిన సందేశం ఉన్నదున్నట్టు అనువదించబడిందనే పూర్తి నమ్మకంతో చదవవచ్చు.—1 థెస్సలొనీకయులు 2:13.

---

## నమ్మదగిన అనువాదం ఎలా ఉండాలంటే:

- లేఖనాల్లో దేవుని పేరు ఉండాల్సిన ప్రతీచోట దాన్ని పెట్టాలి, అలా ఆ పేరును పవిత్రపర్చాలి.—మత్తయి 6:9.
- దేవుడు ప్రేరేపించిన అసలు సందేశాన్ని ఉన్నదున్నట్టు అనువదించాలి. —2 తిమోతి 3:16.
- మూలభాషలోని పదాల్ని అక్షరార్థంగా అనువదించడానికి లక్ష్యభాషలోని పదాలు, వాక్య నిర్మాణం అనుమతిస్తే, అలాగే అనువదించాలి.
- ఒక పదాన్ని లేదా పదబంధాన్ని అక్షరార్థంగా అనువదించినప్పుడు వేరే అర్థం వస్తుంటే లేదా వెంటనే అర్థంకాకపోతుంటే, దాని సరైన భావాన్ని అనువదించాలి.
- ఇంకా చదవాలనిపించేలా సహజమైన, తేలిగ్గా అర్థమయ్యే భాష ఉపయోగించాలి. —నెహెమ్యా 8:8, 12.

# A2 ఈ అనువాదంలోని ప్రత్యేకతలు

ఇంగ్లీషు భాషలోని క్రైస్తవ గ్రీకు లేఖనాల కొత్త లోక అనువాదం 1950లో విడుదల చేయబడింది, అయితే పవిత్ర లేఖనాల కొత్త లోక అనువాదం పూర్తి బైబిలు 1961లో ప్రచురించబడింది. అప్పటి నుండి 170 కన్నా ఎక్కువ భాషలకు చెందిన కోట్లమంది ప్రజలు పవిత్ర లేఖనాల ఈ అనువాదం నుండి ప్రయోజనం పొందారు. దీన్ని మూల భాషల్లో నుండి ఉన్నదున్నట్టు, చక్కగా చదవగలిగేలా అనువదించారు.

కొత్త లోక బైబిలు అనువాద కమిటీ, బైబిల్ని అనువదిస్తున్నప్పుడు ఈ కాలం పాఠకుల హృదయాల్ని చేరుకునే భాష ఉపయోగించాల్సిన అవసరం ఉందని గుర్తించింది. అందుకే, కింది లక్ష్యాల్ని చేరుకోవాలనే ఉద్దేశంతో ఈ అనువాదంలో శైలికి, పదాలకు సంబంధించిన కొన్ని సూత్రాలు పాటించారు:

- **అర్థమయ్యే ఆధునిక భాష ఉపయోగించడం.** ఈ అనువాదంలో, అర్థంకాని పాత పదాలకు బదులు, వాడుకలో ఉన్న అర్థమయ్యే పదాలు ఉపయోగించాం. ఉదాహరణకు, "దినము" బదులు "రోజు," "నిబంధన" బదులు "ఒప్పందం," "నామము" బదులు "పేరు," "చిత్తం" బదులు "ఇష్టం," "సుంకరి" బదులు "పన్ను వసూలుచేసే వ్యక్తి," "లోభత్వం" బదులు "అత్యాశ," "గడియ" బదులు "గంట," "ఘటసర్పం" బదులు "మహాసర్పం" లాంటి పదాలు ఉపయోగించాం. —ఆదికాండం 1:5; 9:9; మత్తయి 6:9, 10; 9:11; 23:25; 24:36; ప్రకటన 12:9.

- **బైబిలు పదాల అసలు అర్థం తెలియజేయడం.** చాలా బైబిళ్లలో తప్పుడు నమ్మకాల్ని బలపర్చే పదాలు ఉపయోగించారు. ఉదాహరణకు, షియోల్ అనే హీబ్రూ పదాన్ని, హేడిస్ అనే గ్రీకు పదాన్ని "మృతుల లోకము" లేదా "పాతాళము" అని అనువదించారు. దానివల్ల అది భూమి కింద, చనిపోయినవాళ్లు జీవిస్తూ ఉండే ఒక చోటని ప్రజలు అనుకుంటున్నారు. కానీ షియోల్, హేడిస్ అనే పదాలు సమాధిని, అంటే చనిపోయిన వాళ్లందర్నీ పాతిపెట్టే చోటును సూచిస్తున్నాయి. అందుకే ఈ అనువాదంలో "మృతుల లోకము" లేదా "పాతాళము" అనే పదాలకు బదులు "సమాధి" అనే పదాన్ని ఉపయోగించాం.—ఆదికాండం 37:35; కీర్తన 16:10; అపొస్తలుల కార్యాలు 2:27; ప్రకటన 20:14.

  అలాగే చాలా బైబిళ్లు రూ-ఆహ్ అనే హీబ్రూ పదాన్ని, న్యూమా అనే గ్రీకు పదాన్ని 'అమర్త్యమైన ఆత్మ' అనే తప్పుడు సిద్ధాంతాన్ని బలపర్చే "ఆత్మ" అనే పదంతో అనువదించారు. రూ-ఆహ్, న్యూమా అనే పదాల అసలు అర్థం ఊపిరి. అయితే వాటిని జీవశక్తి, వైఖరి, దేవదూత లేదా చెడ్డదూత, ప్రాణం, శక్తి, పవిత్రశక్తి, స్ఫూర్తి, గాలి వంటి పదాలతో కూడా అనువదించవచ్చు. కాబట్టి ఈ అనువాదంలో సందర్భాన్ని బట్టి ఆ పదాల్లో తగినదాన్ని ఉపయోగించాం.—ఆదికాండం 6:17, అధస్సూచి; సంఖ్యాకాండం 14:24; 1 రాజులు 22:21; కీర్తన 31:5; దానియేలు 4:8; మత్తయి 28:19, 20; లూకా 1:17.

  తెలుగు బైబిళ్లలో తప్పుడు అర్థం వచ్చే మరో పదం "సిలువ." అయితే మూలభాషలో దానికి ఉపయోగించిన పదానికి నిలువుగా ఉన్న ఒక కర్ర లేదా కొయ్య

అని అర్థం. అందుకే, ఈ అనువాదంలో “సిలువ” అనే పదానికి బదులు “కొయ్య” అనే పదం ఉపయోగించాం.—ద్వితీయోపదేశకాండం 21:23; మత్తయి 27:31.

**ఈ అనువాదంలోని ఇతర అంశాలు:**

ఈ బైబిల్లో కొన్ని రకాల అధస్సూచీలు ఉన్నాయి:

| | |
|---|---|
| **“లేదా”** | హీబ్రూ, అరామిక్, గ్రీకు భాషల్లో నుండి ఇలా కూడా అనువదించవచ్చు, అయితే మొత్తంగా చూస్తే ఒకే అర్థం వస్తుంది. —ఆదికాండం 1:2, “చురుకైన శక్తి” అధస్సూచి; యెహోషువ 1:8, “ధ్యానించాలి” అధస్సూచి. |
| **“లేదా . . . అయ్యుంటుంది”** | మూలభాషల్లో నుండి ఇలా కూడా అనువదించవచ్చు, అయితే మొత్తంగా చూస్తే వేరే అర్థం వస్తుంది. —ఆదికాండం 21:6, “నాతో కలిసి నవ్వుతారు”; జెకర్యా 14:21, “కనానీయుడూ.” |
| **“అక్ష.”** | హీబ్రూ, అరామిక్, గ్రీకు భాషల మక్కికిమక్కి అనువాదం లేదా మూలభాషలో ఉపయోగించిన పదబంధానికి ప్రాథమిక అర్థం.—ఆదికాండం 30:22, “పిల్లలు పుట్టేలా చేశాడు”; నిర్గమకాండం 4:12, “నీకు.” |
| **పదాల అర్థం, నేపథ్య సమాచారం** | పేర్ల అర్థాలు (ఆదికాండం 3:17, “ఆదాముతో”; నిర్గమకాండం 15:23, “మారా”); బరువులు, కొలతల వివరాలు (ఆదికాండం 6:15, “మూరల”); సర్వనామం దేన్ని సూచిస్తుంది (ఆదికాండం 38:5, “అతను”); అనుబంధంలో, పదకోశంలో ఉన్న అదనపు సమాచారం. —ఆదికాండం 37:35, “సమాధిలోకి”; మత్తయి 5:22, “గెహెన్నాలో.” |

ముందు భాగంలోని “దేవుని వాక్యంలో ఏముందో తెలుసుకోండి” అనే దానిలో బైబిల్లోని ప్రాథమిక బోధల గురించి సంక్షిప్తంగా ఉంది. ప్రకటన గ్రంథం తర్వాత “బైబిలు పుస్తకాల పట్టిక,” “బైబిలు పదాల అకారాది పట్టిక,” “బైబిలు పదాల పదకోశం” అనేవి ఉన్నాయి. ఆయా పదాల్ని బైబిల్లో ఎలా ఉపయోగించారో తెలుసుకోవడానికి పదకోశం సహాయం చేస్తుంది. అనుబంధం Aలో ఈ భాగాలు ఉన్నాయి: “బైబిలు అనువాద సూత్రాలు,” “ఈ అనువాదంలోని ప్రత్యేకతలు,” “బైబిలు మన వరకు ఎలా వచ్చింది?,” “హీబ్రూ లేఖనాల్లో దేవుని పేరు,” “క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో దేవుని పేరు,” “చార్టు: యూదా, ఇశ్రాయేలు రాజ్యాల ప్రవక్తలు, రాజులు,” “యేసు భూ జీవితంలోని ముఖ్యమైన సంఘటనలు.” అనుబంధం Bలో మ్యాపులు, చార్టులు, శ్రద్ధగా బైబిల్ని అధ్యయనం చేసేవాళ్లకు ఉపయోగపడే సమాచారం ఉన్నాయి.

బైబిలు పుస్తకాల్లో, ప్రతీ పుస్తకంలో ఏముందో చెప్పే విషయసూచిక, అలాగే సంబంధిత లేఖనాలు ఉంటాయి. దానివల్ల, చదివేవాళ్లకు ఆ పుస్తకంలో ఏముందో కొంత వరకు తెలుస్తుంది. ప్రతీ పేజీ మధ్యలో ఆయా వచనాలకు సంబంధించిన లేఖనాల రెఫరెన్సులు ఉంటాయి.

# A3 బైబిలు మన వరకు ఎలా వచ్చింది?

---

**బైబిల్ని రాయించి ఇచ్చిన దేవుడే దాన్ని కాపాడాడు. ఆయనే ఈ మాటలు రాయించాడు:**

"మన దేవుని వాక్యం ఎప్పటికీ నిలిచివుంటుంది."
—యెషయా 40:8.

---

ఆ మాటలు నిజం. మొదట్లోని హీబ్రూ, అరామిక్ లేఖనాల* లేదా క్రైస్తవ గ్రీకు లేఖనాల చేతిరాత ప్రతుల్లో ఏవీ మన కాలం వరకు నిలవలేదు అనే మాట వాస్తవమే. అలాంటప్పుడు, ఈ రోజు మన దగ్గరున్న బైబిల్లో నిజంగా మొదట్లో ప్రేరేపించి రాయించిన సమాచారమే ఉందని మనకెలా తెలుసు?

## నకలురాసే వాళ్లు దేవుని వాక్యాన్ని భద్రపర్చారు

హీబ్రూ లేఖనాల విషయంలో, లేఖనాల్ని నకలు రాయాలని# చెప్తూ పూర్వం దేవుడు స్థాపించిన ఒక సంప్రదాయాన్ని గమనిస్తే ఆ ప్రశ్నకు కొంతవరకు జవాబు దొరుకుతుంది. ఉదాహరణకు, ధర్మశాస్త్ర ప్రతిని తమ కోసం సొంతగా నకలు రాసుకోవాలని యెహోవా ఇశ్రాయేలు రాజుల్ని నిర్దేశించాడు. (ద్వితీయోపదేశకాండం 17:18) అంతేకాదు ధర్మశాస్త్రాన్ని భద్రపర్చి, దాన్ని ప్రజలకు బోధించే బాధ్యతను ఆయన లేవీయులకు అప్పగించాడు. (ద్వితీయోపదేశకాండం 31:26; నెహెమ్యా 8:7) యూదులు బబులోనుకు బందీలుగా వెళ్లిన తర్వాత, నకలురాసే వాళ్ల, అంటే శాస్త్రుల (సొఫెరిమ్) గుంపు ఒకటి మొదలైంది. (ఎజ్రా 7:6, అధస్సూచి) కాలం గడుస్తుండగా, ఈ శాస్త్రులు హీబ్రూ లేఖనాల 39 పుస్తకాల చాలా నకళ్లు తయారు చేశారు.

వందల సంవత్సరాల పాటు, శాస్త్రులు ఈ పుస్తకాల్ని చాలా జాగ్రత్తగా నకలు చేశారు. మధ్య యుగాల్లో మాసొరెట్స్ అనే యూదా శాస్త్రులు ఆ సంప్రదాయాన్ని కొనసాగించారు. అతి పురాతనమైన పూర్తి మాసొరెటిక్ చేతిరాత ప్రతి లెనిన్‌గ్రాడ్ కోడెక్స్, ఇది సా.శ. 1008/1009 సంవత్సరానికి చెందినది. అయితే 20వ శతాబ్దం మధ్యలో,

---

* ఇక్కడి నుండి వీటినే హీబ్రూ లేఖనాలు అన్నాం.

# మొదట్లో లేఖనాల్ని పాడైపోయే వాటి మీద రాసేవాళ్లు, అందువల్ల కూడా వాటిని నకలు చేయాల్సి వచ్చేది.

మృత సముద్రపు గ్రంథపు చుట్టల మధ్య దాదాపు 220 బైబిలు చేతిరాత ప్రతులు లేదా భాగాలు దొరికాయి. ఇవి లెనిన్‌గ్రాడ్ కోడెక్స్ కన్నా 1,000 సంవత్సరాల ముందు రాసినవి. మృత సముద్రపు గ్రంథపు చుట్టల్ని లెనిన్‌గ్రాడ్ కోడెక్స్‌తో పోల్చి చూస్తే ఒక ముఖ్యమైన విషయం రుజువౌతుంది. అదేంటంటే: మృత సముద్రపు గ్రంథపు చుట్టల్లో, పదాలకు సంబంధించిన కొన్ని తేడాలు ఉన్నా, వాటివల్ల అసలు సందేశం ఏమీ మారలేదు.

మరైతే క్రైస్తవ గ్రీకు లేఖనాల్లోని 27 పుస్తకాల సంగతేంటి? వాటిని మొదట యేసు క్రీస్తు అపొస్తలులు కొంతమంది, తొలి శిష్యులు కొంతమంది రాశారు. యూదా శాస్త్రుల సంప్రదాయాన్ని అనుసరించి తొలి శిష్యులు ఆ పుస్తకాల్ని నకలు రాశారు. (కొలొస్సయులు 4:16) రోమా చక్రవర్తి డయోక్లీషియన్, ఇతరులు తొలి క్రైస్తవ సాహిత్యం అంతటినీ నాశనం చేయడానికి ప్రయత్నాలు చేసినా, వేలాది ప్రాచీన లేఖన భాగాలు, చేతిరాత ప్రతులు మన కాలం వరకు భద్రపర్చబడ్డాయి.

క్రైస్తవ లేఖనాల్ని వేరే భాషల్లోకి కూడా అనువదించారు. బైబిల్ని మొట్టమొదట అర్మేనియన్, కాప్టిక్, ఇతియోపిక్, జార్జియన్, లాటిన్, సిరియాక్ వంటి ప్రాచీన భాషల్లోకి అనువదించారు.

> **“మన కాలం వరకు వచ్చిన వేరే ప్రాచీనకాల రాతల్లో ఏదీ వాటంత ఖచ్చితంగా లేదని నమ్మకంతో చెప్పవచ్చు”**

## అనువాదం కోసం హీబ్రూ, గ్రీకు మూలపాఠాల్ని ఎంచుకోవడం

ప్రాచీన బైబిలు రాతప్రతులన్నిట్లో ఖచ్చితంగా ఒకేలాంటి పదాలు లేవు. అలాంటప్పుడు, మొదట బైబిల్ని రాసినప్పుడు అందులో ఏముందో మనకెలా తెలుస్తుంది?

ఈ పరిస్థితిని, ఉపాధ్యాయుడు పుస్తకంలోని ఒక అధ్యాయాన్ని 100 మంది విద్యార్థులకు నకలు రాయమని చెప్పడంతో పోల్చవచ్చు. ఒకవేళ తర్వాత అసలు అధ్యాయం పోయినా, ఆ వంద కాపీలను పోల్చి చూస్తే ఆ అధ్యాయంలో ఏముండేదో తెలుస్తుంది. ఒక్కో విద్యార్థి కొన్ని తప్పులు చేయవచ్చు, కానీ విద్యార్థులందరూ అచ్చం ఒకేలాంటి తప్పులు చేయడం మాత్రం చాలాచాలా అరుదు. అదేవిధంగా, పండితులు తమకు అందుబాటులో ఉన్న ప్రాచీన బైబిలు పుస్తకాల వేలాది భాగాల్ని, నకళ్లను పోల్చి చూసినప్పుడు నకలు రాయడంలో దోషాల్ని కనిపెట్టవచ్చు, అసలు మాటలు ఏమిటో నిర్ధారించుకోవచ్చు.

బైబిలు మొదట రాసినప్పుడు ఉన్న విషయాలు మన కాలం వరకు ఏమాత్రం మారలేదని మనం ఎంతవరకు నమ్మవచ్చు? హీబ్రూ లేఖనాల గురించి వ్యాఖ్యానిస్తూ విలియమ్ హెచ్. గ్రీన్ అనే పండితుడు ఇలా అన్నాడు: “మన కాలం వరకు వచ్చిన వేరే ప్రాచీనకాల రాతల్లో ఏదీ వాటంత ఖచ్చితంగా లేదని నమ్మకంతో చెప్పవచ్చు.” అలాగే క్రైస్తవ గ్రీకు లేఖనాలు, లేదా కొత్త నిబంధన అని పిలవబడే దాని గురించి ఎఫ్. ఎఫ్. బ్రూస్ అనే బైబిలు పండితుడు ఇలా రాశాడు: “మన కొత్త నిబంధనలోని రాతలకు ఉన్న రుజువులు ఇతర ప్రాచీనకాల రచయితలు రాసిన చాలావాటి కన్నా

మృత సముద్రపు గ్రంథపు చుట్టల్లో యెషయా పుస్తకం 40వ అధ్యాయం (సా.శ.పూ. 125 నుండి 100 మధ్య కాలానికి చెందినది)

వాటిని వెయ్యి సంవత్సరాల తర్వాతి హీబ్రూ చేతిరాత ప్రతులతో పోల్చి చూసినప్పుడు చిన్నచిన్న తేడాలే ఉన్నాయి, అవీ స్పెలింగ్‌కి సంబంధించినవి.



అలెప్పో కోడెక్స్‌లో యెషయా పుస్తకం 40వ అధ్యాయం, ఈ ప్రముఖ హీబ్రూ మాసొరెటిక్ చేతిరాత ప్రతి దాదాపు సా.శ. 930 నాటిది



ఎన్నోరెట్లు ఎక్కువ, వాటి ప్రామాణికతను ప్రశ్నించాలనే ఆలోచన కూడా ఎవరికీ రాదు." అతను ఇలా కూడా అన్నాడు: "కొత్త నిబంధన అనేది లౌకిక రాతల సముదాయం అయ్యుంటే గనుక, దాని ప్రామాణికత విషయంలో ఎలాంటి సందేహం ఉండేది కాదు."

**హీబ్రూ మూలపాఠం:** *హీబ్రూ లేఖనాల కొత్త లోక అనువాదం* (1953-1960) ఇంగ్లీషు బైబిల్ని రూడాల్ఫ్ కిట్టెల్ రూపొందించిన *బిబ్లియా హెబ్రాయికా* ఆధారంగా అనువదించారు. ఆ తర్వాత వచ్చిన *బిబ్లియా హెబ్రాయికా స్టట్‌గార్టెన్సియా, బిబ్లియా హెబ్రాయికా క్వింటా* అనే హీబ్రూ మూలపాఠం అప్‌డేటెడ్ ఎడిషన్‌లలో మృత సముద్రపు గ్రంథపు చుట్టల, ఇతర ప్రాచీన చేతిరాత ప్రతుల పరిశోధనలో తేలిన విషయాల్ని చేర్చారు. వీటిలో లెనిన్‌గ్రాడ్ కోడెక్స్‌లోని సమాచారమే కనిపిస్తుంది; అయితే అధస్సూచీల్లో పోల్చి చూడడం కోసం సమరిటన్ పెంటాటుక్, మృత సముద్రపు గ్రంథపు చుట్టలు, గ్రీకు *సెప్టువజింటు,* అరామిక్ టార్గమ్స్, లాటిన్ *వల్గేట్,* సిరియాక్ పెషిట్టా లాంటి ఇతర మూలాల్లోని పదాలు ఉంటాయి. ఇంగ్లీషు భాషలోని *కొత్త లోక అనువాదం* రివైజ్డ్ ఎడిషన్ తయారుచేస్తున్నప్పుడు *బిబ్లియా హెబ్రాయికా స్టట్‌గార్టెన్సియా, బిబ్లియా హెబ్రాయికా క్వింటా* అనే రెండిటినీ సంప్రదించడం జరిగింది.

**గ్రీకు మూలపాఠం:** 19వ శతాబ్దం చివర్లో బి. ఎఫ్. వెస్ట్‌కాట్, ఎఫ్.జె.ఎ. హోర్ట్ అనే పండితులు, మొట్టమొదట రాసిన వాటికి దగ్గరగా ఉన్న గ్రీకు ప్రామాణిక మూలపాఠం తయారుచేస్తున్నప్పుడు అందుబాటులో ఉన్న బైబిలు చేతిరాత ప్రతుల్ని, భాగాల్ని పోల్చి చూశారు. 20వ శతాబ్దం మధ్యలో కొత్త లోక బైబిలు అనువాద కమిటీ తన అనువాదం కోసం ఈ ప్రామాణిక మూలపాఠాన్నే ఉపయోగించింది. అలాగే సా.శ. రెండవ, మూడవ శతాబ్దాలకు చెందిన ఇతర పపైరస్‌లను కూడా ఉపయోగించారు. అప్పటినుండి ఇతర పపైరస్‌లు కూడా అందుబాటులోకి వచ్చాయి. అంతేకాదు నెస్లే & ఆలండ్, యునైటెడ్ బైబిల్ సొసైటీస్ రూపొందించిన ప్రామాణిక మూలపాఠాల లాంటివి పండితుల తాజా పరిశోధనలకు అద్దంపడతాయి. ఆ పరిశోధనల్లో కనుగొన్న కొన్ని విషయాలు కూడా ఇంగ్లీషు రివైజ్డ్ ఎడిషన్‌లో చేర్చబడ్డాయి.

ఆ ప్రామాణిక మూలపాఠాల్ని బట్టి ఒక విషయం రుజువైంది. అదేమిటంటే, *కింగ్ జేమ్స్ వర్షన్* లాంటి పాత అనువాదాల్లో కనిపించే కొన్ని వచనాలు నిజానికి నకలు చేసే వాళ్లు చేర్చినవి, అవి అసలు ప్రేరేపిత లేఖనాల్లో భాగం కాదు. అయితే బైబిలు అనువాదాల్లో కనిపించే వచనాల విభజనను ఎప్పుడో 16వ శతాబ్దంలో రూపొందించారు కాబట్టి ప్రేరేపిత లేఖనాల్లో భాగంకాని వచనాల్ని తీసేసినప్పుడు, చాలా బైబిళ్లలో ఆ వచనాలు ఉన్న చోట ఖాళీలు కనిపిస్తాయి. ఆ వచనాలు ఏవంటే: మత్తయి 17:21; 18:11; 23:14; మార్కు 7:16; 9:44, 46; 11:26; 15:28; లూకా 17:36; 23:17; యోహాను 5:4; అపొస్తలుల కార్యాలు 8:37; 15:34; 24:7; 28:29; రోమీయులు 16:24. ఈ బైబిల్లో, ఆ వచనాలు తీసేసిన చోట ఒక అధస్సూచి ఉంటుంది.

మార్కు 16వ అధ్యాయం పెద్ద ముగింపు (9-20 వచనాలు), చిన్న ముగింపు, యోహాను 7:53–8:11లో ఉన్న మాటల విషయానికొస్తే, ఆ వచనాల్లో ఏవీ మొదటి

చేతిరాత ప్రతుల్లో లేవని తెలుస్తోంది. కాబట్టి ఆ బూటకపు వచనాల్ని ఈ బైబిల్లో చేర్చలేదు.*

మొదట్లో రాయబడిన సమాచారాన్ని ఉన్నదున్నట్టు తెలియజేయడం విషయంలో పండితులు సాధారణంగా అత్యంత ప్రామాణికం అని అంగీకరించే దాని ఆధారంగా ఇంకొన్ని మార్పులు చేయబడ్డాయి. ఉదాహరణకు, కొన్ని చేతిరాత ప్రతుల ప్రకారం మత్తయి 7:13లో ఇలా ఉంది: "ఇరుకు ద్వారం గుండా వెళ్లండి; ఎందుకంటే నాశనానికి నడిపించే **ద్వారం** వెడల్పుగా, ఆ దారి విశాలంగా ఉంది." కొత్త లోక అనువాదం ముందటి ఇంగ్లీషు ఎడిషన్‌లలో "ద్వారం" అనే మాట లేదు. దానివల్ల "నాశనానికి నడిపించే దారి వెడల్పుగా, విశాలంగా ఉంది" అనే అర్థం వస్తుంది. అయితే, చేతిరాత ప్రతుల అదనపు పరిశోధన వల్ల, మొదట రాసినప్పుడు "ద్వారం" అనే మాట ఉండేదని రుజువైంది. అందుకే రివైజ్డ్ ఎడిషన్‌లో దాన్ని చేర్చారు. అలా మెరుగు చేసినవి చాలానే ఉన్నాయి. అయితే అవి చిన్నచిన్నవి, వాటివల్ల దేవుని వాక్యంలోని ప్రాథమిక సందేశం ఏమీ మారదు.

---

* వాటిని ఎందుకు బూటకమైన వచనాలుగా పరిగణిస్తున్నారో తెలుసుకోవడానికి అదనపు వివరాలు, 1984లో ప్రచురించిన పవిత్ర లేఖనాల కొత్త లోక అనువాదం—రెఫరెన్సులతో ఇంగ్లీషు బైబిలు అధస్సూచీల్లో ఉన్నాయి.



**దాదాపు సా.శ. 200 నాటి 2 కొరింథీయులు 4:13–5:4 వచనాల పపైరస్ చేతిరాత ప్రతి**

# A4 హీబ్రూ లేఖనాల్లో దేవుని పేరు

**יהוה** అనే నాలుగు హీబ్రూ హల్లులతో సూచించబడే దేవుని పేరు హీబ్రూ లేఖనాల్లో దాదాపు 7,000 సార్లు కనిపిస్తుంది. ఈ అనువాదంలో, టెట్రగ్రామటన్ అని పిలిచే ఆ నాలుగు హల్లుల స్థానంలో "యెహోవా" అని ఉపయోగించబడింది. బైబిల్లో ఎక్కువసార్లు కనిపించే పేరు అదే. ప్రేరేపిత లేఖనాల్ని రాసినవాళ్లు దేవుని గురించి చెప్తున్నప్పుడు "సర్వశక్తిమంతుడు," "సర్వోన్నతుడు," "ప్రభువు" లాంటి చాలా బిరుదులు, ఆయన్ని వర్ణించే ఇతర పదాలు వాడినా, దేవుణ్ణి గుర్తించడానికి మాత్రం వాళ్లు ఆయన ఒకేఒక్క పేరును, అంటే టెట్రగ్రామటన్‌ను ఉపయోగించారు.

బైబిలు రాసినవాళ్లు తన పేరు ఉపయోగించాలని స్వయంగా యెహోవా దేవుడే నిర్దేశించాడు. ఉదాహరణకు, ఆయన యోవేలు ప్రవక్తను ప్రేరేపించి ఇలా రాయించాడు: "యెహోవా పేరు ఉపయోగించి ప్రార్థించే ప్రతీ ఒక్కరు రక్షించబడతారు." (యోవేలు 2:32) అంతేకాదు, ఒక కీర్తనకర్తతో దేవుడు ఇలా రాయించాడు: "యెహోవా అనే పేరున్న నువ్వు మాత్రమే భూమంతటి పైన మహోన్నతుడివని ప్రజలు తెలుసుకోవాలి." (కీర్తన 83:18) నిజానికి, దేవుని సేవకులు పాడడానికి, వల్లించడానికి కవితా శైలిలో కూర్చిన ఒక్క కీర్తనల గ్రంథంలోనే దేవుని పేరు సుమారు 700 సార్లు కనిపిస్తుంది. అలాంటప్పుడు, చాలా బైబిలు అనువాదాల్లో దేవుని పేరు ఎందుకు లేదు? ఈ అనువాదంలో "యెహోవా" (ఇంగ్లీషులో "Jehovah") అని ఎందుకు వాడారు? యెహోవా అనే పేరుకు అర్థమేమిటి?

**𐤉𐤄𐤅𐤄**

**బబులోను చెరకు ముందటి కాలంలో వాడిన ప్రాచీన హీబ్రూ అక్షరాల్లో దేవుని పేరు**

**יהוה**

**బబులోను చెర తర్వాతి కాలంలో వాడిన హీబ్రూ అక్షరాల్లో దేవుని పేరు**

**చాలా బైబిలు అనువాదాల్లో దేవుని పేరు ఎందుకు లేదు?** దానికి వేర్వేరు కారణాలున్నాయి. సర్వశక్తిగల దేవుణ్ణి గుర్తించడానికి ఒక ప్రత్యేకమైన పేరు అవసరం లేదని కొందరు అనుకుంటారు. బహుశా దేవుని పేరు అపవిత్రమౌతుందనే భయంతో ఆ పేరును వాడకూడదన్న యూదా సంప్రదాయం ప్రభావం ఇంకొందరి మీద పడి ఉండవచ్చు. దేవుని పేరును సరిగ్గా ఎలా ఉచ్చరించాలో ఎవరికీ ఖచ్చితంగా తెలీదు కాబట్టి కేవలం "ప్రభువు" లేదా "దేవుడు" లాంటి బిరుదులు వాడడం మేలని మరి కొందరు నమ్ముతారు. అయితే అలాంటి అభిప్రాయాలు సరైనవి కావని చెప్పడానికి ఈ కారణాలు చూడండి:

- సర్వశక్తిగల దేవునికి ఒక ప్రత్యేకమైన పేరు అవసరం లేదని వాదించేవాళ్లు ఒక విషయాన్ని పట్టించుకోవట్లేదు. అదేంటంటే, క్రీస్తు పూర్వానికి చెందినవాటితో



సా.శ. మొదటి శతాబ్దం తొలి అర్ధ భాగం నాటి మృత సముద్రపు గ్రంథపు చుట్టలో కీర్తనల పుస్తకంలోని ఒక భాగం. ఇందులోని వాక్యాలు బబులోను చెర తర్వాతి కాలంలో వాడిన హీబ్రూ అక్షరాల శైలిలో ఉన్నాయి, అయితే ప్రతీచోట టెట్రగ్రామటన్ మాత్రం ప్రాచీన హీబ్రూ అక్షరాల్లో స్పష్టంగా కనిపిస్తుంది

సహా దేవుని వాక్య తొలి ప్రతుల్లో ఆయన పేరు ఉంది. మనం ముందే గమనించి నట్టు, దేవుడు తన వాక్యంలో దాదాపు 7,000 సార్లు తన పేరు ఉండేలా చూశాడు. అంటే, మనం తన పేరును తెలుసుకోవాలని, దాన్ని ఉపయోగించాలని ఆయన కోరుకుంటున్నాడని తెలుస్తోంది.

- యూదా సంప్రదాయం మీద గౌరవంతో దేవుని పేరును తీసేసే అనువాదకులు ఒక కీలకమైన విషయాన్ని గుర్తించట్లేదు. కొందరు యూదా శాస్త్రులు దేవుని పేరును పలకకపోయినా, తమ బైబిలు ప్రతుల్లో నుండి మాత్రం దాన్ని తీసేయలేదు. మృత సముద్రం దగ్గర కుమ్రన్‌లో దొరికిన ప్రాచీన గ్రంథపు చుట్టల్లో దేవుని పేరు చాలా చోట్ల ఉంది. కొందరు బైబిలు అనువాదకులు, మొదట్లో రాయబడినప్పుడు దేవుని పేరు ఉండేదని చెప్పడానికి, ఆ పేరు ఉండాల్సిన చోట "ప్రభువు" అనే బిరుదు పెడుతుంటారు. కానీ ప్రశ్నేమిటంటే, బైబిల్ని మొదట రాసినప్పుడు దేవుని పేరు వేలసార్లు ఉందని తెలిసిన ఈ అనువాదకులు దేవుని పేరు స్థానంలో బిరుదును వాడేంత స్వేచ్ఛ లేదా ఆ పేరును తీసేసేంత స్వేచ్ఛ ఎందుకు తీసుకున్నారు? అలాంటి మార్పు చేసే అధికారం వాళ్లకు ఎవరిచ్చారు? వాళ్లకే తెలియాలి.
- దేవుని పేరును సరిగ్గా ఎలా ఉచ్చరించాలో తెలీదు కాబట్టి దాన్ని వాడకూడదని చెప్పేవాళ్లు నిజానికి యేసు పేరును స్వేచ్ఛగా ఉపయోగిస్తుంటారు. అయితే, మొదటి శతాబ్దంలో యేసు శిష్యులు ఆయన పేరును పలికిన తీరు, నేడు చాలా మంది క్రైస్తవులు పలికే తీరుకు చాలా వేరుగా ఉండేది. యూదా క్రైస్తవులు యేసు పేరును బహుశా యెషువ అని పలికివుంటారు. "క్రీస్తు" అనే బిరుదునేమో మషియాక్ (అంటే, "మెస్సీయ") అని పలికేవాళ్లు. గ్రీకు భాష మాట్లాడే క్రైస్తవులు ఆయన్ని యీసూస్ క్రిస్టోస్ అని, లాటిన్ భాష మాట్లాడే క్రైస్తవులు ఐసస్ క్రిస్టస్ అని పిలిచేవాళ్లు. అయితే దేవుని ప్రేరణతో గ్రీకు భాషలోని యేసు పేరు బైబిల్లో నమోదైంది. అంటే, మొదటి శతాబ్దంలోని క్రైస్తవులు ఆ పేరుకు తమ భాషలో వాడుకలో ఉన్న పద రూపాన్ని ఉపయోగించి సరైన పని చేశారని స్పష్టమౌతోంది. అదే విధంగా, ప్రాచీన హీబ్రూ భాషలో దేవుని పేరును ఖచ్చితంగా ఇలాగే పలకకపోయినా, "Jehovah" (యెహోవా) అనే పద రూపాన్ని వాడడం సముచితమని కొత్త లోక బైబిలు అనువాద కమిటీ భావిస్తోంది.

***కొత్త లోక అనువాదం బైబిల్లో "Jehovah" (యెహోవా) అనే పద రూపాన్ని ఎందుకు వాడారు?*** ఇంగ్లీషులో, టెట్రగ్రామటన్‌లోని (יהוה) నాలుగు అక్షరాల్ని *YHWH* అనే హల్లులతో సూచిస్తారు. ప్రాచీన హీబ్రూ భాషలో రాసేటప్పుడు అచ్చులు ఉపయోగించేవాళ్లు కాదు కాబట్టి టెట్రగ్రామటన్‌లో కూడా అచ్చులు లేవు. ప్రాచీన హీబ్రూ భాష వాడుక భాషగా ఉన్నప్పుడు, చదివేవాళ్లు సరైన అచ్చులు కలుపుకొని ఏ ఇబ్బందీ లేకుండా చదువుకునేవాళ్లు.

హీబ్రూ లేఖనాలు రాయడం పూర్తయిన దాదాపు వెయ్యేళ్ల తర్వాత, హీబ్రూ చదివేటప్పుడు ఏ అచ్చుల్ని కలపాలో గుర్తించేందుకు వీలుగా యూదా విద్వాంసులు ఉచ్చారణ చిహ్నాలతో ఒక పద్ధతి రూపొందించారు. కానీ ఆ సమయానికల్లా, చాలామంది యూదులకు దేవుని పేరును బయటికి పలకడం తప్పు అనే మూఢనమ్మకం ఉండడంతో, ఆ పేరుకు బదులు ప్రత్యామ్నాయ పదాలు వాడేవాళ్లు. అందుకేనేమో నకలు

**1530లో విలియమ్ టిండేల్ పెంటాటుక్ అనువాదంలోని ఆదికాండం 15:2లో దేవుని పేరు**


xv. Chapter.

After these deades / ẏ worde of God came vnto Abram in a vision sayinge feare not Abram / I am thy shilde / and thy rewarde shalbe exceadynge greate. And Abram answered: LORde Iehouah what wilt thou geue me: I goo childlesse / and the cater of myne housse / this Eleasar of Damasco hath a sonne. And Abram sayd: se / to me hast thou geven no seede: lo / a lad borne in my housse shal be myne heyre.

And beholde / the worde of the LORde spake vnto Abram sayenge: He shall not

చేసేటప్పుడు టెట్రగ్రామటన్ వచ్చిన చోట, అలాంటి ***ప్రత్యామ్నాయ పదాల్లో*** వాడే అచ్చులే్న దేవుని పేరును సూచించే నాలుగు హల్లులతో కలిపేవాళ్లు. దానివల్ల, మొదట్లో హీబ్రూ భాషలో దేవుని పేరును ఖచ్చితంగా ఎలా పలికేవాళ్లో తెలుసుకోవడానికి అలాంటి రాతప్రతులు సహకరించవు. కొందరు దేవుని పేరును “యావే” (“Yahweh”) అని పలికేవాళ్లని అంటున్నారు, ఇంకొందరు ఇతర అభిప్రాయాల్ని వ్యక్తం చేస్తున్నారు. ఒక మృత సముద్రపు గ్రంథపు చుట్టలో గ్రీకు భాషలోని లేవీయకాండంలో కొంతభాగం ఉంది, అందులో దేవుని పేరును *యావో* (*Iao*) అని లిప్యంతరీకరించారు. అంతేకాదు, *యాయే* (*Iae*), *యాబే* (*I·a·be´*), *యావూవి* (*I·a·ou·e´*) అనే ఉచ్చారణలు కూడా ఉండివుంటాయని తొలి గ్రీకు రచయితల అభిప్రాయం. అయితే, ఈ విషయంలో మొండిగా వాదించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే, ప్రాచీనకాల దేవుని సేవకులు హీబ్రూలో దేవుని పేరును ఎలా పలికేవాళ్లో మనకు తెలీదు. (ఆదికాండం 13:4; నిర్గమకాండం 3:15) మనకు తెలిసిందల్లా, దేవుడు తన ప్రజలతో మాట్లాడుతున్నప్పుడు తన పేరును చాలాసార్లు ఉపయోగించాడు, వాళ్లు ఆ పేరుతో ఆయన్ని పిలిచారు, ఇతరులతో మాట్లాడేటప్పుడు ఆ పేరును విరివిగా వాడారు. —నిర్గమకాండం 6:2; 1 రాజులు 8:23; కీర్తన 99:9.

ఇంతకీ కొత్త లోక అనువాదంలో “Jehovah” (యెహోవా) అనే పద రూపాన్ని ఎందుకు వాడారు? ఎందుకంటే, ఇంగ్లీషు భాషలో చాలాకాలం నుండి దేవుని పేరును అలాగే ఉపయోగిస్తున్నారు.

ఇంగ్లీషు బైబిల్లో దేవుని పేరు మొట్టమొదటిసారి 1530లో విలియమ్ టిండేల్ చేసిన పెంటాటుక్ అనువాదంలో కనిపించింది. అతను “Iehouah” అనే రూపం ఉపయోగించాడు. కాలం గడుస్తుండగా ఇంగ్లీషు భాష మారుతూ వచ్చింది, దాంతో దేవుని పేరు స్పెలింగ్ కూడా మారిపోయింది. ఉదాహరణకు, 1612లో హెన్రీ ఎయిన్స్‌వర్త్ తాను చేసిన కీర్తనల పుస్తకం అనువాదం అంతటిలో “Iehovah” అనే రూపాన్ని ఉపయోగించడం జరిగింది. తర్వాత 1639లో ఆ అనువాదాన్ని రివైజ్ చేసి పెంటాటుక్‌తో పాటు ముద్రించినప్పుడు, “Jehovah” అనే రూపాన్ని ఉపయోగించారు. 1901లో, అమెరికన్ స్టాండర్డ్ వర్షన్ బైబిల్ని తయారుచేసిన అనువాదకులు హీబ్రూ లేఖనాల్లో దేవుని పేరు వచ్చిన చోట “Jehovah” అనే రూపాన్ని ఉపయోగించారు.

జోసెఫ్ బ్రయంట్ రోథర్‌హామ్ అనే ప్రముఖ బైబిలు పండితుడు 1911లో తాను రూపొందించిన స్టడీస్ ఇన్ ద సామ్స్ అనే పుస్తకంలో “Yahweh” కాకుండా “Jehovah” అనే రూపాన్ని ఎందుకు ఉపయోగించాడో వివరిస్తూ, “సాధారణంగా బైబిలు చదివే ప్రజలకు బాగా తెలిసిన (అదే సమయంలో పూర్తిగా ఆమోదించబడిన) రూపాన్ని” ఉపయోగించాలని కోరుకున్నట్టు చెప్పాడు. “Jehovah” అనే రూపాన్ని ఉపయోగించడం గురించి 1930లో ఎ. ఎఫ్. కర్క్‌ప్యాట్రిక్ అనే పండితుడు కూడా అలాంటి కారణాన్నే చెప్పాడు. అతనిలా అన్నాడు: “ఆ పేరును *Yahveh* లేదా *Yahaveh* అని చదవాలని కొందరు ఆధునిక వ్యాకరణవేత్తలు వాదిస్తారు; కానీ JEHOVAH అనేది ఇంగ్లీషు భాషలో బలంగా పాతుకుపోయిందని అనిపిస్తుంది. ఆ పేరు ఖచ్చితమైన ఉచ్చారణ అంత ముఖ్యం కాదుగానీ అది ఒక నామవాచకమని, ‘ప్రభువు’ లాంటి ఒక బిరుదు కాదని గుర్తించడమే ముఖ్యమైన విషయం.” తెలుగులో దేవుని పేరును సాధారణంగా “యెహోవా” అని అంటారు. తెలుగు బైబిళ్లు ఎక్కువగా ఈ రూపాన్నే వాడాయి.

**యెహోవా అనే పేరుకు అర్థం ఏమిటి?** హీబ్రూలో, యెహోవా అనే పేరు “అవ్వడం” అనే అర్థమున్న క్రియాపదం నుండి వచ్చింది; చాలామంది పండితులు ఆ హీబ్రూ క్రియాపదం, ఒక వ్యక్తి ఒక పని చేయడం గురించి చెప్తుందని భావిస్తారు. కాబట్టి, కొత్త లోక బైబిలు అనువాద కమిటీ దేవుని పేరుకు అర్థం, “ఆయన అయ్యేలా (జరిగేలా) చేస్తాడు” లేదా “తానే కర్త అవుతాడు” అని భావిస్తుంది. ఈ విషయంలో విద్వాంసులకు రకరకాల అభిప్రాయాలు ఉన్నాయి కాబట్టి ఆ అర్థం గురించి మొండిగా వాదించలేం. అయితే, అన్నిటినీ సృష్టించిన సృష్టికర్తగా, తన సంకల్పాన్ని నెరవేర్చే వ్యక్తిగా యెహోవా పాత్రకు ఆ నిర్వచనం చక్కగా సరిపోతుంది. ఎందుకంటే, యెహోవా ఈ విశ్వాన్ని, తెలివిగల ప్రాణుల్ని ఉనికిలోకి వచ్చేలా చేయడమే కాదు, కాలం గడుస్తుండగా ఆయన తన ఇష్టం, తన సంకల్పం నెరవేరేలా చేస్తూ ఉన్నాడు.



**టెట్రగ్రామటన్, *YHWH:* “ఆయన అయ్యేలా చేస్తాడు”**



**క్రియాపదం, *HWH:* “అవ్వడం”**

కాబట్టి, యెహోవా అనే పేరుకున్న అర్థం నిర్గమకాండం 3:14లో వాడిన సంబంధిత క్రియాపదానికి పరిమితం కాదు. ఆ వచనంలో ఇలా ఉంది: “నేను ఎలా అవ్వాలని అనుకుంటే అలా అవుతాను.” నిజానికి ఆ మాటలు దేవుని పేరుకు ఉన్న పూర్తి అర్థాన్ని చెప్పట్లేదు. బదులుగా అవి దేవుని వ్యక్తిత్వంలోని ఒక అంశాన్ని, అంటే యెహోవా ఒక్కో పరిస్థితిలో తన సంకల్పం నెరవేర్చడానికి ఎలా అవసరమైతే అలా అవుతాడు అనే విషయాన్ని తెలియజేస్తున్నాయి. కాబట్టి, యెహోవా అనే పేరుకు ఆ అర్థం కూడా ఉన్నా, అది ఆయన ఎలా అవ్వాలని అనుకుంటాడు అనే దానికి మాత్రమే పరిమితం కాదు. అది, తన సంకల్పం నెరవేర్చడానికి ఆయన తన సృష్టిని ఎలా అయ్యేలా చేస్తాడో కూడా చెప్తుంది.

A5

# క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో దేవుని పేరు

టెట్రగ్రామటన్‌తో (יהוה) సూచించబడే దేవుని పేరు, హీబ్రూ లేఖనాల్ని మొదట రాసినప్పుడు దాదాపు 7,000 సార్లు ఉందని బైబిలు పండితులు ఒప్పుకుంటారు. అయితే, క్రైస్తవ గ్రీకు లేఖనాల్ని మొదట రాసినప్పుడు మాత్రం దేవుని పేరు లేదన్నది చాలామంది అభిప్రాయం. అందుకే, కొత్త నిబంధన అని పిలవబడే పుస్తకాల్ని అనువదించేటప్పుడు చాలా ఆధునిక ఇంగ్లీషు బైబిళ్లు యెహోవా అనే పేరును ఉపయోగించలేదు. చివరికి, టెట్రగ్రామటన్ ఉన్న హీబ్రూ లేఖనాల్ని ఉల్లేఖించిన వాక్యాల్ని అనువదిస్తున్నప్పుడు కూడా చాలామంది అనువాదకులు దేవుని పేరుకు బదులు "ప్రభువు" అని వాడారు.

పవిత్ర లేఖనాల కొత్త లోక అనువాదం మాత్రం ఎక్కువమంది పాటించే ఈ పద్ధతిని పాటించలేదు. ఈ అనువాదంలోని క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో యెహోవా పేరు మొత్తం 237 సార్లు ఉంది. అలా పెట్టాలని నిర్ణయించడానికి అనువాదకులు రెండు ప్రాముఖ్యమైన విషయాల్ని పరిగణనలోకి తీసుకున్నారు: (1) నేడు మన దగ్గర ఉన్న గ్రీకు రాతప్రతులు అసలైనవి కావు. ఇప్పుడు అందుబాటులో ఉన్న వేల ప్రతుల్లో చాలావరకు, అసలు ప్రతుల్ని రాసిన కనీసం రెండు శతాబ్దాల తర్వాతే తయారయ్యాయి. (2) ఆ సమయం కల్లా, వాటిని నకలు చేసినవాళ్లు టెట్రగ్రామటన్ స్థానంలో "ప్రభువు" అనే పదానికి ఉపయోగించే గ్రీకు పదమైన *Ky′ri·os* పెట్టేశారు లేదా అప్పటికే అలా పెట్టేసిన రాతప్రతుల నుండి నకలు చేశారు.

గ్రీకు అసలు రాతప్రతుల్లో టెట్రగ్రామటన్ ఉండేది అనడానికి గట్టి రుజువులు ఉన్నాయని కొత్త లోక బైబిలు అనువాద కమిటీ నిర్ధారించుకుంది. అందుకు ఈ రుజువులే ఆధారం:

- **యేసు, అపొస్తలుల కాలంలో వాడుకలో ఉన్న హీబ్రూ లేఖనాల ప్రతుల్లో అంతటా టెట్రగ్రామటన్ ఉండేది.** గతంలో కొందరు ఆ విషయాన్ని ఒప్పుకోలేదు. కానీ ఇప్పుడు, కుమ్రాన్ దగ్గర మొదటి శతాబ్దానికి చెందిన హీబ్రూ లేఖనాల ప్రతులు బయటపడడంతో ఆ వాస్తవం తిరుగులేని విధంగా రుజువైంది.

- **యేసు, అపొస్తలుల కాలంలో ఉన్న హీబ్రూ లేఖనాల గ్రీకు అనువాదాల్లో కూడా టెట్రగ్రామటన్ ఉండేది.** హీబ్రూ లేఖనాల గ్రీకు సెప్టువజింటు అనువాద రాతప్రతుల్లో టెట్రగ్రామటన్ లేదని శతాబ్దాలపాటు విద్వాంసులు అనుకున్నారు. అయితే 20వ శతాబ్దం మధ్యలో, యేసు కాలంలో వాడుకలో ఉన్న గ్రీకు సెప్టువజింటు అనువాదపు అతి పురాతన రాతప్రతుల భాగాలు కొన్ని ఆ విద్వాంసుల దృష్టికి తీసుకురాబడ్డాయి. వాటిలో దేవుని పేరు హీబ్రూ అక్షరాల్లో ఉంది. అంటే, యేసు కాలంలోని హీబ్రూ లేఖనాల గ్రీకు భాషా ప్రతుల్లో దేవుని పేరు ఉండేది. అయితే సా.శ. నాలుగో శతాబ్దం కల్లా, గ్రీకు సెప్టువజింటు ప్రముఖ రాతప్రతుల్లో,

అంటే కోడెక్స్ వాటికానస్, కోడెక్స్ సైనైటికస్ వంటివాటిలో ఆదికాండం నుండి మలాకీ వరకున్న పుస్తకాల్లో దేవుని పేరు లేదు. (కానీ, ముందటి రాతప్రతుల్లో ఆ పుస్తకాల్లో దేవుని పేరు ఉండేది.) కాబట్టి, సా.శ. నాలుగో శతాబ్దం నుండి భద్ర పర్చిన ప్రతుల్లో, కొత్త నిబంధన అని పిలవబడే గ్రీకు లేఖనాల్లో దేవుని పేరు లేదంటే ఆశ్చర్యపోనవసరం లేదు.

- **యేసు తరచూ దేవుని పేరు గురించి మాట్లాడాడని, ఆ పేరును ఇతరులకు తెలియజేశాడని స్వయంగా క్రైస్తవ గ్రీకు లేఖనాలే చెప్తున్నాయి.** (యోహాను 17:6, 11, 12, 26) యేసు స్పష్టంగా ఇలా చెప్పాడు: "నేను నా తండ్రి పేరున వచ్చాను." అంతేకాదు, తాను తన "తండ్రి పేరున" పనులు చేశానని కూడా ఆయన నొక్కిచెప్పాడు.—యోహాను 5:43; 10:25.

- **హీబ్రూ లేఖనాల్లాగే క్రైస్తవ గ్రీకు లేఖనాల్ని కూడా దేవుడే ప్రేరేపించి రాయించాడు కాబట్టి, ఉన్నట్టుండి గ్రీకు లేఖనాల్లో యెహోవా పేరు ఎలా మాయమౌతుంది?** దాదాపు సా.శ. 50 ఆ సమయంలో, శిష్యుడైన యాకోబు యెరూషలేములోని పెద్దలతో ఇలా అన్నాడు: "దేవుడు తన పేరు కోసం అన్యజనుల్లో నుండి కూడా ప్రజల్ని ఎంచుకోవడానికి, ఇప్పుడు వాళ్లను అంగీకరిస్తున్నాడని ఇంతకుముందే సుమెయోను వివరంగా చెప్పాడు." (అపోస్తలుల కార్యాలు 15:14) మొదటి శతాబ్దంలో ఎవ్వరికీ దేవుని పేరు తెలియకపోతే, ఎవ్వరూ ఆ పేరును ఉపయోగించకపోతే యాకోబు అన్న ఆ మాటకు అర్థముండదు.

**యేసు స్పష్టంగా ఇలా చెప్పాడు: "నేను నా తండ్రి పేరున వచ్చాను." అంతేకాదు, తాను తన "తండ్రి పేరున" పనులు చేశానని కూడా ఆయన నొక్కిచెప్పాడు**

- **క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో దేవుని పేరు సంక్షిప్త రూపంలో కనబడుతుంది.** ప్రకటన 19:1, 3, 4, 6 వచనాల్లో దేవుని పేరు "హల్లెలూయా" అనే పదంలో నిక్షిప్తమై ఉంది. అది అక్షరార్థంగా, "యెహోవాను స్తుతించండి" అని అర్థమిచ్చే హీబ్రూ పదబంధం నుండి వచ్చింది. అందులో "యా" అనే అక్షరం యెహోవా అనే పేరుకు సంక్షిప్త రూపం. క్రైస్తవ గ్రీకు లేఖనాల్లోని చాలా పేర్లు దేవుని పేరు నుండి వచ్చినవే. అంతెందుకు, కొన్ని రెఫరెన్సు గ్రంథాలు వివరిస్తున్నట్టు, యేసు పేరుకు కూడా "యెహోవాయే రక్షణ" అని అర్థం.

- **యూదా క్రైస్తవులు తమ రచనల్లో దేవుని పేరును వాడారని తొలి యూదా రచనలు చూపిస్తున్నాయి.** విశ్రాంతి రోజున కాల్చేసిన క్రైస్తవ రచనల గురించి సా.శ. 300కల్లా పూర్తయిన టొసెఫ్టా అనే మౌఖిక నియమాల పుస్తకం ఇలా చెప్తోంది: "వాళ్లు సువార్తికుల [అంటే, యేసు గురించి రాసిన క్రైస్తవుల] పుస్తకాల్ని, మినిమ్‌ల [క్రైస్తవులుగా మారిన యూదుల్ని వాళ్లు అలా పిలిచేవాళ్లని తెలుస్తోంది] పుస్తకాల్ని కాల్చేస్తారు. వాళ్లు ఆ పుస్తకాల్ని, ఆ పుస్తకాలతోపాటు వాటిలో ఉన్న దేవుని పేరును కూడా కాల్చేయవచ్చు." అంతేకాదు, వారంలోని






ద్వితీయోపదేశకాండం 6:4
నాష్ పపైరస్
సా.శ.పూ. రెండవ లేదా ఒకటవ శతాబ్దం

ఈ ప్రాచీన హీబ్రూ మూలపాఠంలో దేవుని పేరు రెండుసార్లు ఉంది



ద్వితీయోపదేశకాండం 18:15, 16 ఉన్న రాతప్రతి ముక్క P. Fouad Inv. 266
సా.శ.పూ. ఒకటవ శతాబ్దం

గ్రీకు సెప్టువజింటు అనువాదంలో హీబ్రూ అక్షరాల్లో దేవుని పేరు





ద్వితీయోపదేశకాండం 18:15, 16 కోడెక్స్ అలెగ్జాండ్రినస్
సా.శ. ఐదవ శతాబ్దం

దేవుని పేరు తీసేసి, *Ky′ri.os* (ప్రభువు) అనే గ్రీకు పదానికి సంక్షిప్త రూపాలైన *KC, KY* పెట్టారు




ద్వితీయోపదేశకాండం 18:15ని ఉల్లేఖిస్తున్న అపొస్తలుల కార్యాలు 3:22 కొత్త లోక అనువాదం (ఇంగ్లీషు)
సా.శ. 20వ శతాబ్దం

కొత్త లోక అనువాదం దేవుని పేరును తిరిగి చేర్చింది

వేరే రోజుల్లో "వాళ్లు వాటిలో [ఇవి క్రైస్తవ రాతలని అర్థమౌతుంది] ఉన్న దేవుని పేరును కత్తిరించి పక్కనపెట్టి, మిగతా భాగాన్ని కాల్చేసేవాళ్లు" అని సా.శ. రెండవ శతాబ్దం ఆరంభంలో జీవించిన గలిలయుడైన యోసే అనే రబ్బీ అన్నాడని ఆ పుస్తకం చెప్తోంది.

- **క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో ఉల్లేఖించిన హీబ్రూ లేఖనాల్లో దేవుని పేరు ఉండేవుంటుందని కొందరు బైబిలు విద్వాంసులు ఒప్పుకుంటారు.** ది యాంకర్ బైబిల్ డిక్షనరీ పుస్తకంలో "కొత్త నిబంధనలో టెట్రగ్రామటన్" అనే శీర్షిక కింద ఇలా ఉంది: "కొత్త నిబంధన మొదట రాయబడినప్పుడు, అందులో పాత నిబంధన నుండి ఉల్లేఖించిన కొన్ని భాగాల్లో లేదా అన్ని భాగాల్లో టెట్రగ్రామటన్ లేదా దేవుని పేరు, అంటే



యాహ్వే ఉండేదనడానికి రుజువులు ఉన్నాయి." జార్జ్ హోవర్డ్ అనే పండితుడు ఇలా అంటున్నాడు: "మొదటి శతాబ్దపు క్రైస్తవుల గ్రీకు బైబిలు [సెప్టువజింటు] ప్రతుల్లో టెట్రగ్రామ్ అప్పటికి ఇంకా ఉంది కాబట్టి, కొత్త నిబంధనను రాసినవాళ్లు లేఖనాల్ని ఉల్లేఖిస్తున్నప్పుడు టెట్రగ్రామ్‌ని బైబిల్లో అలాగే ఉంచారని నమ్మడం సబబే."

- **గుర్తింపు పొందిన బైబిలు అనువాదకులు క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో దేవుని పేరును ఉపయోగించారు.** వాళ్లలో కొంతమంది, ఇంగ్లీషు కొత్త లోక అనువాదం కన్నా చాలా ముందు నుండే అలా ఉపయోగించారు. ఆ అనువాదకులు, వాళ్ల అనువాదాలు: హెర్మన్ హేయిన్‌ఫెట్టర్ చేసిన ఎ లిటరల్ ట్రాన్స్‌లేషన్ ఆఫ్ ద న్యూ

టెస్టమెంట్ . . . ఫ్రమ్ ద టెక్స్ట్ ఆఫ్ ద వాటికన్ మాన్యుస్క్రిప్ట్ (1863); బెంజమిన్ విల్సన్ చేసిన ది ఎంఫాటిక్ డయాగ్లాట్ (1864); జార్జ్ బార్కర్ స్టీవెన్స్ చేసిన ది ఎపిసల్స్ ఆఫ్ పాల్ ఇన్ మాడర్న్ ఇంగ్లీష్ (1898); డబ్ల్యు. జి. రూథర్‌ఫర్డ్ చేసిన సెయింట్ పాల్స్ ఎపిసల్ టు ద రోమన్స్ (1900); లండన్ బిషప్ జె.డబ్ల్యు.సి. వాండ్ చేసిన ద న్యూ టెస్టమెంట్ లెటర్స్ (1946). అంతేకాదు, పబ్లో బెస్సన్ అనే అనువాదకుడు 20వ శతాబ్దం మొదట్లోని ఒక స్పానిష్ అనువాదంలో లూకా 2:15, యూదా 14 వచనాల్లో "Jehová" అనే పేరును ఉపయోగించాడు; అతను తన అనువాదంలో దాదాపు 100 అధస్సూచీల్లో, అక్కడ బహుశా దేవుని




**బెంజమిన్ విల్సన్ చేసిన ది ఎంఫాటిక్ డయాగ్లాట్‌లో (1864), అపొస్తలుల కార్యాలు 2:34లో దేవుని పేరు**

పేరు ఉండొచ్చని సూచించాడు. ఆ అనువాదాల కన్నా చాలాకాలం క్రితమే, అంటే 16వ శతాబ్దం నుండి ఉన్న క్రైస్తవ గ్రీకు లేఖనాల హీబ్రూ అనువాదాలు చాలా చోట్ల టెట్రగ్రామటన్‌ను ఉపయోగించాయి. ఒక్క జర్మన్ భాషలోనే కనీసం 11 అనువాదాలు క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో "యెహోవా" అనే పేరును (లేదా "యావే" అనే హీబ్రూ లిప్యంతరీకరణను) ఉపయోగించాయి. నలుగురు అనువాదకులు మాత్రం "ప్రభువు" అని పెట్టి, దాని పక్కన బ్రాకెట్లలో దేవుని పేరును చేర్చారు. 70 కన్నా ఎక్కువ జర్మన్ అనువాదాలు అధస్సూచీల్లో లేదా వ్యాఖ్యానాల్లో దేవుని పేరును ఉపయోగించాయి.

- **వంద కన్నా ఎక్కువ భాషల్లోని బైబిలు అనువాదాల్లో క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో దేవుని పేరు ఉంది.** ఆఫ్రికా, నేటివ్ అమెరికా, ఆసియా, ఐరోపా, పసిఫిక్ ద్వీపాల్లో మాట్లాడే చాలా భాషల బైబిళ్లలో దేవుని పేరు విరివిగా కనిపిస్తుంది. (1870, 1871 పేజీల్లో ఆ లిస్టు చూడండి.) వాటి అనువాదకులు, పైన చూసిన లాంటి కారణాల వల్లే దేవుని పేరును ఉపయోగించాలని నిర్ణయించుకున్నారు. క్రైస్తవ గ్రీకు లేఖనాల ఈ అనువాదాల్లో కొన్ని ఈ మధ్య కాలాల్లో వచ్చినవే. ఉదాహరణకు, రోటుమన్ బైబిల్‌లో (1999) 48 వచనాల్లో 51 సార్లు "Jihova" అని ఉంది; ఇండోనేషియాకు చెందిన బాటక్ (టోబ) వర్షన్‌లో (1989) 110 సార్లు "Jahowa" అని ఉంది.

కాబట్టి నిస్సందేహంగా, క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో దేవుని పేరు, అంటే యెహోవా అనే పేరు తిరిగి పెట్టడానికి బలమైన ఆధారమే ఉంది. అందుకే కొత్త లోక అనువాదం అనువాదకులు అందులో దేవుని పేరును తిరిగి చేర్చారు. వాళ్లకు దేవుని పేరు మీద ప్రగాఢ గౌరవం, మొదట రాసినప్పుడు ఉన్న దేన్నీ తీసేయకూడదనే సరైన భయం ఉన్నాయి.—ప్రకటన 22:18, 19.




**హవాయియన్ భాష అనువాదంలో,**
**మార్కు 12:29, 30లో దేవుని పేరు**

# క్రైస్తవ గ్రీకు లేఖనాల్లో దేవుని పేరు ఉన్న భాషలు, మాండలికాలు

భాష లేదా మాండలికం: **దేవుని పేరు**

అనేచమ్: **Ihova**
అరావక్: **Jehovah**
అవాబాకాల్: **Yehóa**
ఇంగ్లీషు: **Jehovah**
ఇండావు: **Jehova**
ఇండోనేషియన్: **YAHWEH**
ఇఫాతె (ఉత్తర): **Yehova**
ఇలా: **Yaave**
ఇలీకూ (లూసెంగో మాండలికం): **Yawe**
ఉంబుండూ: **Yehova**
ఉరిపివ్: **Iova**
ఎఫిక్: **Jehovah**
ఎవె: **Yehowa**
కాలా లగావూ యా: **Iehovan**
కాలాంగా: **Yehova; Yahwe**
కాలెన్జీన్: **Jehovah**
కిప్సిగిస్: **Jehoba**
కిరిబాతీ: **Iehova**
కిలూబా: **Yehova**
కిసోంగె: **Yehowa**
కువానువా: **Ieova**
కెరెవొ: **Iehova**
కొరియన్: **여호와**
కోస్‌రైన్: **Jeova**
క్రొయేషియన్: **Jehova**
ఖోసా: **Yehova**
గిబారియో (కెరెవొ మాండలికం): **Iehova**
గ్రెబో: **Jehova**
ఘా: **Iehowa**
చాకోబో: **Jahué**
చిన్ (హఖా): **Zahova**
చిప్వా: **Jehovah**
చిలూబా: **Yehowa**
చూకీజ్: **Jiowa**
చెరోకీ: **Yihowa**
చోక్టా: **Chihowa**
జండె: **Yekova**
జర్మన్: **Jehovah; Jehova**
జులూ: **Jehova; YAHWE**
టిమ్నె: **Yehṓfa; Yehofa**
టెకె-ఇబూ: **Yawe**
టోంగన్: **Jihova; Sihova**
టోంగా: **Jehova**
టోవారీపీ: **Jehova; Iehova**
డచ్: **Jehovah**
తహీతియన్: **Iehova**
థాయి: **Yahowa**
దకోటా: **Jehowa**
దువాలా: **Yehowa**
దోబూ: **Ieoba**
నగాండో: **Yawe**
నటొంబా: **Yawe**
నాందీ: **Jehova**
నాగా, అంగామీ: **Jihova**
నాగా, ఉత్తర రెంగ్మా: **Jihova**
నాగా, కొన్యక్: **Jihova**
నాగా, మావొ: **Jihova**
నాగా, లొథా: **Jihova**
నాగా, సంగ్‌టమ్: **Jihova**
నారిన్‌యెరీ: **Jehovah**
నావాహో: **Jîho’vah**
నావూరూవన్: **Jehova**
నుకువోరో: **Jehova**
నెంబె: **Jehovah**
నెన్గొన్ (లేదా మారె): **Iehova**
పోర్చుగీస్: **Iáhve**
పోలిష్: **Jehowa**
ఫిజియన్: **Jiova**

ఫ్యాంగ్: **Jehôva**
ఫ్రెంచ్: **IHVH, *yhwh***
బతాక్ (టోబా): **Jahowa**
బాంగీ: **Yawe**
బుల్లమ్ సొ: **Jehovah**
బూబె: **Yehovah**
బెంగా: **Jĕhova**
బోలియా: **Yawe**
మపొంగ్వె (మాయీన్ మాండలికం): **Jehova**
మలాగాసీ: **Jehovah; Iehôvah**
మస్కోగీ: **Cehofv**
మాయాన్: **Yeôva**
మార్కెసన్: **Iehova**
మార్షలీజ్: **Jeova**
మాలొ: **Iova**
మాస్కెలనెస్: **Iova**
మిజో: **Jehovan; Jihova'n**
మిసిమా-పానెతీ: **Iehova**
మెంటావాయీ: **Jehoba**
మెరియమ్: **Iehoua**
మొహాక్: **Yehovah**
మోటూ: **Iehova**
మోర్టలాకీజ్: **Jioua**
రారోటోంగన్: **Jehova; Iehova**
రెరెప్: **Iova**
రోటుమన్: **Jihova**
లావోషన్: **Yehowa**
లింగాలా: **Yawe**
లీవొ: **Yehova**
లుండా: **Yehova**
లుగ్బారా: **Yehova**
లునా: **Yeoba**
లుయింబీ: **Yehova**
లూవాల: **Yehova**
లూవొ: **Yawe**
లెలె: **Jehova**
లొమోంగో: **Yawe; Yova**
లోగో: **Yehova**
లోన్‌వొల్‌వొల్: **Jehovah**
వాంపనోవగ్: **Jehovah**
వెల్ష్: **Iehofah**
సకావొ: **Ihova; Iehova**
సమోవన్: **Ieova**
సీ: **Iehōva**
సుకుమా: **Yahuwa; Jakwe**
సెనికా: **Ya'wĕn**
సెన్గెలె: **Yawe**
సెసోథో: **Yehofa**
స్పానిష్: **Jehová; Yahvé; YHWH; Yahweh**
స్రనాన్‌టోంగో: **Jehova**
స్వానా: **Jehofa; Yehova; Yehofa**
హవ్వాయన్: **Iehova**
హిందుస్తానీ: **Yihováh**
హీబ్రూ: **יהוה**
హీరీ మోటూ: **Iehova**
హో-చంక్ (వినిబెగో): **Jehowa**

(ఈ లిస్టులో ఉన్నవే కాకుండా ఇతర చాలా భాషలు, మాండలికాలు దేవుని పేరుకు ఉన్న ఒక రూపాన్ని అధస్సూచీల్లో లేదా వ్యాఖ్యానాల్లో ఉపయోగించాయి.)

---

## 120 కన్నా ఎక్కువ భాషలు

---

A6

# చార్టు: యూదా, ఇశ్రాయేలు రాజ్యాల ప్రవక్తలు, రాజులు

## రెండుగోత్రాల దక్షిణ రాజ్యమైన యూదాను పరిపాలించిన రాజులు

997
రెహబాము: 17 ఏళ్లు
980
అబీయా (అబీయాము): 3 ఏళ్లు
978
ఆసా: 41 ఏళ్లు
937
యెహోషాపాతు: 25 ఏళ్లు
913
యెహోరాము: 8 ఏళ్లు
దాదాపు 906
అహజ్యా: 1 సంవత్సరం
దాదాపు 905
అతల్యా రాణి: 6 ఏళ్లు
898
యెహోయాషు: 40 ఏళ్లు
858
అమజ్యా: 29 ఏళ్లు
829
ఉజ్జియా (అజర్యా): 52 ఏళ్లు

## ప్రవక్తలు

సా.శ.పూ. 1000
సా.శ.పూ. 950
ఏలీయా
ఎలీషా
సా.శ.పూ. 900
సా.శ.పూ. 850
యోనా
యోవేలు
ఆమోసు
సా.శ.పూ. 800

## పదిగోత్రాల ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలును పరిపాలించిన రాజులు

997
యరొబాము: 22 ఏళ్లు
దాదాపు 976
నాదాబు: 2 ఏళ్లు
దాదాపు 975
బయెషా: 24 ఏళ్లు
దాదాపు 952
ఏలా: 2 ఏళ్లు
జిమ్రీ: 7 రోజులు (దాదాపు 951)
దాదాపు 947
ఒమ్రీ, తిబ్నీ: 4 ఏళ్లు
దాదాపు 940
ఒమ్రీ (ఒక్కడే): 8 ఏళ్లు
అహాబు: 22 ఏళ్లు
దాదాపు 920
అహజ్యా: 2 ఏళ్లు
దాదాపు 917
యెహోరాము: 12 ఏళ్లు
దాదాపు 905
యెహూ: 28 ఏళ్లు
876
యెహోయాహాజు: 14 ఏళ్లు
దాదాపు 862
యెహోయాహాజు, యెహోయాషు: 3 ఏళ్లు
దాదాపు 859
యెహోయాషు (ఒక్కడే): 16 ఏళ్లు
దాదాపు 844
యరొబాము II: 41 ఏళ్లు
దాదాపు 803



దక్షిణ రాజ్యాన్ని పరిపాలించిన రాజులు
(కొనసాగింపు)
ఉజ్జియా (అజర్యా): 52 ఏళ్లు
777
యోతాము: 16 ఏళ్లు
762
ఆహాజు: 16 ఏళ్లు
746
హిజ్కియా: 29 ఏళ్లు
716
మనష్షే: 55 ఏళ్లు
661
ఆమోను: 2 ఏళ్లు
659
యోషీయా: 31 ఏళ్లు
628
యెహోయాహాజు: 3 నెలలు
618
యెహోయాకీము: 11 ఏళ్లు
617
యెహోయాకీను: 3 నెలల 10 రోజులు
607
సిద్కియా: 11 ఏళ్లు
నెబుకద్నెజరు నాయకత్వంలో దండెత్తి వచ్చిన బబులోనీయులు యెరూషలేమును, దాని ఆలయాన్ని నాశనం చేశారు. సిద్కియా తన రాజరికం కోల్పోయాడు, ఇతను భూమ్మీద దావీదు వంశస్థుల్లో చివరి రాజు.
సా.శ.పూ. 800
సా.శ.పూ. 750
సా.శ.పూ. 700
సా.శ.పూ. 650
సా.శ.పూ. 600
హోషేయ
మీకా
యెషయా
నహూము
జెఫన్యా
యిర్మీయా
హబక్కూకు
దానియేలు
ఓబద్యా
యెహెజ్కేలు
ఉత్తర రాజ్యాన్ని పరిపాలించిన రాజులు
(కొనసాగింపు)
దాదాపు 803
దాదాపు 791
దాదాపు 780
దాదాపు 778
దాదాపు 758
దాదాపు 748
740
జెకర్యా: నమోదైన పరిపాలన 6 నెలలు మాత్రమే
షల్లూము: 1 నెల
మెనహేము: 10 ఏళ్లు
పెకహ్యా: 2 ఏళ్లు
పెకహు: 20 ఏళ్లు
హోషేయ: దాదాపు 748 నుండి 9 ఏళ్లు
అష్షూరు సమరయను జయించి, ఇశ్రాయేలును చేజిక్కించుకుంది; పదిగోత్రాల ఇశ్రాయేలు రాజ్యం అంతమైంది
దాదాపు 748లో హోషేయ పరిపాలన సుస్థిరం అయ్యుంటుంది లేదా అష్షూరు చక్రవర్తి తిగ్లత్పిలేసెరు III నుండి హోషేయకు మద్దతు లభించి ఉంటుంది
జెకర్యా ఏదోక రకంగా పరిపాలన మొదలుపెట్టాడు, కానీ రాజరికం అతనిదనే విషయం దాదాపు 792 వరకు పూర్తిగా ఖరారు కాలేదని తెలుస్తోంది

A7

# యేసు భూ జీవితంలోని ముఖ్యమైన సంఘటనలు

## నాలుగు సువార్తల్లోని సంఘటనలు కాలక్రమంలో

ఈ చార్టులతో పాటు యేసు చేసిన ప్రయాణాల, ప్రకటనా యాత్రల గురించిన మ్యాపులు ఉన్నాయి. మ్యాపుల మీదున్న బాణం గుర్తులు ఖచ్చితమైన ప్రయాణ మార్గాల్ని కాదుగానీ ముఖ్యంగా దిశనే చూపిస్తాయి.

### మ్యాపు 1

మ్యాపు గుర్తుల వివరణ

- ✦ మొదలైన చోటు
- ● చోటు దాదాపు ఖచ్చితం
- ○ చోటు అంత ఖచ్చితంగా తెలీదు
- ? ఒక ప్రాంతంలో ఖచ్చితంగా ఎక్కడో తెలీదు




యేసు పరిచర్యకు ముందు జరిగిన సంఘటనలు

| సమయం | స్థలం | సంఘటన | మత్తయి | | మార్కు | లూకా | యోహాను |
|---|---|---|---|---|---|---|---|
| సా.శ.పూ. 3 | యెరూషలేము, ఆలయం | బాప్తిస్మమిచ్చే యోహాను పుట్టుక గురించి గబ్రియేలు దూత జెకర్యాకు చెప్పాడు | | | | 1:5-25 | |
| దాదాపు సా.శ.పూ. 2 | నజరేతు; యూదయ | గబ్రియేలు దూత యేసు పుట్టుక గురించి మరియకు చెప్పాడు; ఆమె తన బంధువు ఎలీసబెతు దగ్గరికి వెళ్లింది | | | | 1:26-56 | |
| సా.శ.పూ. 2 | యూదయ కొండ ప్రాంతం | బాప్తిస్మమిచ్చే యోహాను పుట్టాడు, పేరుపెట్టారు; జెకర్యా ప్రవచించాడు; యోహాను ఎడారిలో ఉంటాడు | | | | 1:57-80 | |
| సా.శ.పూ. 2, దాదాపు అక్టోబరు 1 | బేత్లెహేము | యేసు పుట్టాడు; ‘ఆ వాక్యం శరీరంతో పుట్టాడు’ | 1:1-25 | | | 2:1-7 | 1:1-5, 9-14 |
| | బేత్లెహేము దగ్గర; బేత్లెహేము | దేవదూత గొర్రెల కాపరులకు శుభవార్త చెప్పాడు; దేవదూతలు దేవుణ్ణి స్తుతించారు; గొర్రెల కాపరులు శిశువును చూడడానికి వచ్చారు | | | | 2:8-20 | |
| | బేత్లెహేము; యెరూషలేము | యేసుకు సున్నతి చేశారు (8వ రోజున); తల్లిదండ్రులు యేసును ఆలయానికి తీసుకొచ్చారు (40వ రోజు తర్వాత) | | | | 2:21-38 | |
| సా.శ.పూ. 1 లేదా సా.శ. 1 | యెరూషలేము; బేత్లెహేము; ఐగుప్తు; నజరేతు | జ్యోతిష్యులు వచ్చారు; కుటుంబం ఐగుప్తుకు పారిపోయింది; హేరోదు మగపిల్లల్ని చంపించాడు; కుటుంబం ఐగుప్తు నుండి తిరిగొచ్చి నజరేతులో స్థిరపడింది | 2:1-23 | | | 2:39, 40 | |
| సా.శ. 12, పస్కా | యెరూషలేము | పన్నెండేళ్ల యేసు ఆలయంలో బోధకుల్ని ప్రశ్నలు అడిగాడు | | | | 2:41-50 | |
| | నజరేతు | నజరేతుకు తిరిగొచ్చాడు; తల్లిదండ్రులకు లోబడి ఉన్నాడు; వడ్రంగి పని నేర్చుకున్నాడు; మరియ మరో నలుగురు కుమారుల్ని, అలాగే కూతుళ్లను పెంచింది (మత్త 13:55, 56; మార్కు 6:3) | | | | 2:51, 52 | |
| 29, వసంత రుతువు | ఎడారి, యొర్దాను నది | బాప్తిస్మమిచ్చే యోహాను తన పరిచర్య మొదలుపెట్టాడు | 3:1-12 | | 1:1-8 | 3:1-18 | 1:6-8, 15-28 |

# యేసు పరిచర్య ఆరంభం

| సమయం | స్థలం | సంఘటన | మత్తయి | మార్కు | లూకా | యోహాను |
|---|---|---|---|---|---|---|
| 29, శరదృతువు | యొర్దాను నది, బహుశా యొర్దాను అవతల ఉన్న బేతనియలో లేదా దాని దగ్గర | యేసు బాప్తిస్మం తీసుకున్నాడు, అభిషిక్తుడయ్యాడు; యెహోవా, యేసు తన కుమారుడని తెలియజేశాడు, ఆయన్ని ఆమోదించాడు | 3:13-17 | 1:9-11 | 3:21-38 | 1:32-34 |
| | యూదయ ఎడారి | అపవాది ప్రలోభపెట్టడానికి ప్రయత్నించాడు | 4:1-11 | 1:12, 13 | 4:1-13 | |
| | యొర్దాను అవతల ఉన్న బేతనియ | బాప్తిస్మమిచ్చే యోహాను యేసే దేవుని గొర్రెపిల్ల అని అన్నాడు; మొదటి శిష్యులు యేసుతో కలిశారు | | | | 1:15, 29-51 |
| | గలిలయకు చెందిన కానా; కపెర్నహూము | పెళ్లిలో మొదటి అద్భుతం, నీళ్లను ద్రాక్షారసంగా మార్చాడు; కపెర్నహూముకు వెళ్లాడు | | | | 2:1-12 |
| 30, పస్కా | యెరూషలేము | ఆలయాన్ని శుభ్రం చేశాడు | | | | 2:13-25 |
| | | నీకొదేముతో మాట్లాడాడు | | | | 3:1-21 |
| | యూదయ; ఐనోను | యూదయ గ్రామాలకు వెళ్లాడు, ఆయన శిష్యులు బాప్తిస్మం ఇచ్చారు; యేసు గురించి యోహాను చివరి సాక్ష్యం | | | | 3:22-36 |
| | తిబెరియ; యూదయ | యోహానును బంధించారు; యేసు గలిలయకు బయల్దేరాడు | 4:12; 14:3-5 | 6:17-20 | 3:19, 20 | 4:1-3 |
| | సమరయలోని సుఖారు | గలిలయకు వెళ్లే దారిలో, సమరయులకు బోధించాడు | | | | 4:4-43 |



యూదయ ఎడారి

## మ్యాపు 2



## గలిలయలో యేసు గొప్ప పరిచర్య

| సమయం | స్థలం | సంఘటన | మత్తయి | మార్కు | లూకా | యోహాను |
|---|---|---|---|---|---|---|
| 30 | గలిలయ | యేసు మొదటిసారి "పరలోక రాజ్యం దగ్గరపడింది" అని ప్రకటించాడు | 4:17 | 1:14, 15 | 4:14, 15 | 4:44, 45 |
| | కానా; నజరేతు; కపెర్నహూము | అధికారి కుమారుణ్ణి బాగుచేశాడు; యెషయా గ్రంథం చదివాడు; కపెర్నహూముకు వెళ్లాడు | 4:13-16 | | 4:16-31 | 4:46-54 |
| | గలిలయ సముద్రం, కపెర్నహూము దగ్గర | ఈ నలుగురు శిష్యుల్ని ఆహ్వానించాడు: సీమోను, అంద్రెయ, యాకోబు, యోహాను | 4:18-22 | 1:16-20 | 5:1-11 | |
| | కపెర్నహూము | సీమోను అత్తను, ఇతరుల్ని బాగుచేశాడు | 8:14-17 | 1:21-34 | 4:31-41 | |
| | గలిలయ | నలుగురు శిష్యులతో కలిసి మొదటి గలిలయ యాత్ర | 4:23-25 | 1:35-39 | 4:42, 43 | |
| | | కుష్ఠురోగిని బాగుచేశాడు; సమూహాలు వెంబడించాయి | 8:1-4 | 1:40-45 | 5:12-16 | |
| | కపెర్నహూము | పక్షవాతం గల వ్యక్తిని బాగుచేశాడు | 9:1-8 | 2:1-12 | 5:17-26 | |
| | | మత్తయిని ఆహ్వానించాడు; పన్ను వసూలుచేసే వాళ్లతో కలిసి భోజనం చేశాడు; ఉపవాసం గురించిన ప్రశ్న | 9:9-17 | 2:13-22 | 5:27-39 | |
| | యూదయ | సమాజమందిరాల్లో ప్రకటించాడు | | | 4:44 | |
| 31, పస్కా | యెరూషలేము | బేతెస్థలో ఒక రోగిని బాగుచేశాడు; యూదులు ఆయన్ని చంపడానికి ప్రయత్నించారు | | | | 5:1-47 |
| | యెరూషలేము నుండి తిరిగిరావడం (?) | విశ్రాంతి రోజున శిష్యులు వెన్నులు తుంచారు; యేసు "విశ్రాంతి రోజుకు ప్రభువు" | 12:1-8 | 2:23-28 | 6:1-5 | |
| | గలిలయ; గలిలయ సముద్రం | విశ్రాంతి రోజున ఒక వ్యక్తి చేతిని బాగుచేశాడు; సమూహాలు వెంబడించాయి; ఇంకా చాలామందిని బాగుచేశాడు | 12:9-21 | 3:1-12 | 6:6-11 | |
| | కపెర్నహూము దగ్గరి కొండ | 12 మంది అపొస్తలుల్ని ఎంచుకున్నాడు | | 3:13-19 | 6:12-16 | |
| | కపెర్నహూము దగ్గర | కొండమీది ప్రసంగం ఇచ్చాడు | 5:1–7:29 | | 6:17-49 | |
| | కపెర్నహూము | సైనికాధికారి దాసుణ్ణి బాగుచేశాడు | 8:5-13 | | 7:1-10 | |
| | నాయీను | విధవరాలి కుమారుణ్ణి పునరుత్థానం చేశాడు | | | 7:11-17 | |
| | తిబెరియ; గలిలయ (నాయీను లేదా దగ్గర్లో) | యోహాను తన శిష్యుల్ని యేసు దగ్గరికి పంపాడు; చిన్నపిల్లలకు సత్యం వెల్లడైంది; సులువైన కాడి | 11:2-30 | | 7:18-35 | |
| | గలిలయ (నాయీను లేదా దగ్గర్లో) | పాపాత్మురాలైన స్త్రీ ఆయన పాదాల మీద పరిమళ తైలం పోసింది; అప్పు తీసుకున్న వాళ్ల ఉదాహరణ | | | 7:36-50 | |
| | గలిలయ | 12 మంది శిష్యులతో రెండో ప్రకటనా యాత్ర | | | 8:1-3 | |
| | | చెడ్డదూతల్ని వెళ్లగొట్టాడు; క్షమాపణ లేని పాపం | 12:22-37 | 3:19-30 | | |
| | | యోనా గురించిన సూచన తప్ప మరే సూచన వాళ్లకు ఇవ్వలేదు | 12:38-45 | | | |
| | | ఆయన తల్లి, తమ్ముళ్లు వచ్చారు; శిష్యులే తన బంధువులని అన్నాడు | 12:46-50 | 3:31-35 | 8:19-21 | |



| సమయం | స్థలం | సంఘటన | మత్తయి | మార్కు | లూకా | యోహాను |
|---|---|---|---|---|---|---|
| 31 లేదా 32 | కపెర్నహూము ప్రాంతం | యేసు రాజ్యం గురించిన ఉదాహరణలు చెప్పాడు | 13:1-53 | 4:1-34 | 8:4-18 | |
| | గలిలయ సముద్రం | పడవలో నుండి తుఫానును నిమ్మళింపజేశాడు | 8:18, 23-27 | 4:35-41 | 8:22-25 | |
| | గదర ప్రదేశం | చెడ్డదూతల్ని పందుల్లోకి పంపాడు | 8:28-34 | 5:1-20 | 8:26-39 | |
| | బహుశా కపెర్నహూము | రక్తస్రావ రోగం ఉన్న స్త్రీని బాగుచేశాడు; యాయీరు కూతుర్ని పునరుత్థానం చేశాడు | 9:18-26 | 5:21-43 | 8:40-56 | |
| | కపెర్నహూము (?) | గుడ్డివాళ్లను, మూగవాణ్ణి బాగుచేశాడు | 9:27-34 | | | |
| | నజరేతు | మళ్లీ సొంతూరు వాళ్లు తిరస్కరించారు | 13:54-58 | 6:1-5 | | |
| | గలిలయ | మూడవ గలిలయ యాత్ర; అపొస్తలుల్ని పంపడం ద్వారా పరిచర్యను విస్తరింపజేశాడు | 9:35–11:1 | 6:6-13 | 9:1-6 | |
| | తిబెరియ | హేరోదు, బాప్తిస్మమిచ్చే యోహాను తల నరికించాడు; యేసు వల్ల హేరోదు కలవరపడ్డాడు | 14:1-12 | 6:14-29 | 9:7-9 | |
| 32, పస్కా దగ్గరౌతుండగా (యోహా 6:4) | కపెర్నహూము (?); గలిలయ సముద్రానికి ఈశాన్యంలో | అపొస్తలులు ప్రకటనా యాత్ర నుండి తిరిగొచ్చారు; యేసు 5,000 మంది పురుషులకు ఆహారం పెట్టాడు | 14:13-21 | 6:30-44 | 9:10-17 | 6:1-13 |
| | గలిలయ సముద్రానికి ఈశాన్యంలో; గెన్నేసరెతు | ప్రజలు యేసును రాజుగా చేయాలని చూశారు; ఆయన సముద్రం మీద నడిచాడు; ఎంతోమందిని బాగుచేశాడు | 14:22-36 | 6:45-56 | | 6:14-21 |
| | కపెర్నహూము | "జీవాన్నిచ్చే ఆహారాన్ని నేనే" అన్నాడు; చాలామంది అభ్యంతరపడి వెళ్లిపోయారు | | | | 6:22-71 |
| 32, పస్కా తర్వాత | బహుశా కపెర్నహూము | మనుషుల ఆచారాల్ని బట్టబయలు చేశాడు | 15:1-20 | 7:1-23 | | 7:1 |
| | ఫేనీకే; దెకపొలి | ఫేనీకే వాసురాలి కూతుర్ని బాగుచేశాడు; 4,000 మంది పురుషులకు ఆహారం పెట్టాడు | 15:21-38 | 7:24–8:9 | | |
| | మగదాను | యోనా గురించిన సూచన తప్ప మరే సూచన ఇవ్వలేదు | 15:39–16:4 | 8:10-12 | | |

# మ్యాపు 3B







## గలిలయ సముద్రం దగ్గర

(గెన్నేసరెతు సరస్సు, తిబెరియ సముద్రం అని కూడా పిలిచేవాళ్లు)

1. పడవలో నుండి తుఫానును నిమ్మళింపజేశాడు
2. చెడ్డదూతల్ని పందుల్లోకి పంపాడు
3. 5,000 మంది పురుషులకు ఆహారం పెట్టాడు
4. సముద్రం మీద నడిచాడు
5. 4,000 మంది పురుషులకు ఆహారం పెట్టాడు
6. కొండమీది ప్రసంగం ఇచ్చిన చోటు

| సమయం | స్థలం | సంఘటన | మత్తయి | మార్కు | లూకా | యోహాను |
|---|---|---|---|---|---|---|
| 32, పస్కా తర్వాత | గలిలయ సముద్రం; బేత్సయిదా | పడవలో బేత్సయిదాకు వెళ్తున్నప్పుడు, యేసు పరిసయ్యుల పులిసిన పిండి గురించి హెచ్చరించాడు; ఒక గుడ్డివాణ్ణి బాగుచేశాడు | 16:5-12 | 8:13-26 | | |
| | ఫిలిప్పీ కైసరయ ప్రాంతం | రాజ్యపు తాళంచెవులు; తన మరణం గురించి, పునరుత్థానం గురించి ప్రవచించాడు | 16:13-28 | 8:27–9:1 | 9:18-27 | |
| | బహుశా హెర్మోను పర్వతం | రూపాంతరం; యెహోవా మాట్లాడాడు | 17:1-13 | 9:2-13 | 9:28-36 | |
| | ఫిలిప్పీ కైసరయ ప్రాంతం | చెడ్డదూత పట్టిన అబ్బాయిని బాగుచేశాడు | 17:14-20 | 9:14-29 | 9:37-43 | |
| | గలిలయ | తన మరణం గురించి మళ్లీ ప్రవచించాడు | 17:22, 23 | 9:30-32 | 9:43-45 | |
| | కపెర్నహూము | చేప నోట్లో దొరికిన నాణెంతో పన్ను కట్టాడు | 17:24-27 | | | |
| | | రాజ్యంలో అందరికన్నా గొప్పవాడు; తప్పిపోయిన గొర్రె, క్షమించని దాసుడి ఉదాహరణలు | 18:1-35 | 9:33-50 | 9:46-50 | |
| | గలిలయ-సమరయ | యెరూషలేముకు వెళ్లే దారిలో, రాజ్యం కోసం అన్నీ వదులుకోవాలని శిష్యులకు చెప్పాడు | 8:19-22 | | 9:51-62 | 7:2-10 |

## యూదయలో యేసు చేసిన తర్వాతి పరిచర్య

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 32, గుడారాల (పర్ణశాలల) పండుగ | యెరూషలేము | పండుగలో బోధించాడు; ఆయన్ని బంధించడానికి భటుల్ని పంపించారు | | | | 7:11-52 |
| | | "నేను లోకానికి వెలుగును" అన్నాడు; పుట్టు గుడ్డివాణ్ణి బాగుచేశాడు | | | | 8:12–9:41 |
| | బహుశా యూదయ | 70 మందిని పంపాడు; వాళ్లు సంతోషంగా తిరిగొచ్చారు | | | 10:1-24 | |
| | యూదయ; బేతనియ | మంచి పొరుగువాడైన సమరయుని ఉదాహరణ; మరియ, మార్తల ఇంటికి వెళ్లాడు | | | 10:25-42 | |
| | బహుశా యూదయ | మాదిరి ప్రార్థన మళ్లీ నేర్పించాడు; పట్టువిడవని స్నేహితుని ఉదాహరణ | | | 11:1-13 | |
| | | దేవుని వేలితో చెడ్డదూతల్ని వెళ్లగొట్టాడు; మళ్లీ యోనా సూచన మాత్రమే ఇచ్చాడు | | | 11:14-36 | |
| | | పరిసయ్యుడితో కలిసి భోజనం చేశాడు; పరిసయ్యుల వేషధారణను ఖండించాడు | | | 11:37-54 | |
| | | ఉదాహరణలు: అవివేకియైన ధనవంతుడు, నమ్మకమైన గృహనిర్వాహకుడు | | | 12:1-59 | |
| | | నడుం వంగిపోయిన స్త్రీని విశ్రాంతి రోజున బాగుచేశాడు; ఆవగింజ, పులిసిన పిండి ఉదాహరణలు | | | 13:1-21 | |
| 32, సమర్పణ పండుగ | యెరూషలేము | మంచి కాపరి, గొర్రెల దొడ్డి ఉదాహరణ; యూదులు ఆయన్ని రాళ్లతో కొట్టడానికి ప్రయత్నించారు; యొర్దాను అవతల ఉన్న బేతనియకు వెళ్లిపోయాడు | | | | 10:1-39 |



## యొర్దాను తూర్పున యేసు చేసిన తర్వాతి పరిచర్య

# మ్యాపు 5

| సమయం | స్థలం | సంఘటన | మత్తయి | మార్కు | లూకా | యోహాను |
|---|---|---|---|---|---|---|
| 32, సమర్పణ పండుగ తర్వాత | యొర్దాను అవతల ఉన్న బేతనియ | యోహాను బాప్తిస్మం ఇచ్చిన చోటికి యేసు వెళ్లాడు; చాలామంది యేసు మీద విశ్వాసం ఉంచారు | | | | 10:40-42 |
| | పెరయ | యెరూషలేముకు ప్రయాణిస్తూ నగరాల్లో, గ్రామాల్లో బోధించాడు | | | 13:22 | |
| | | ఇరుకు ద్వారంలో ప్రవేశించమని ప్రోత్సహించాడు; యెరూషలేము విషయంలో విలపించాడు | | | 13:23-35 | |
| | బహుశా పెరయ | వినయం గురించి బోధించాడు; ఉదాహరణలు: అన్నిటికన్నా ముఖ్యమైన స్థానాలు, సాకులు చెప్పిన అతిథులు | | | 14:1-24 | |
| | | శిష్యుడు అవ్వడానికి లెక్క చూసుకోవడం | | | 14:25-35 | |
| | | ఉదాహరణలు: తప్పిపోయిన గొర్రె, పోగొట్టుకున్న నాణెం, తప్పిపోయిన కుమారుడు | | | 15:1-32 | |
| | | ఉదాహరణలు: అన్యాయస్థుడైన గృహనిర్వాహకుడు, ధనవంతుడు-లాజరు | | | 16:1-31 | |
| | | పాపం చేయడానికి కారణమవ్వడం, క్షమాపణ, విశ్వాసం గురించి బోధించాడు | | | 17:1-10 | |
| | బేతనియ | లాజరు చనిపోయాడు, పునరుత్థానం చేయబడ్డాడు | | | | 11:1-46 |
| | యెరూషలేము; ఎఫ్రాయిము | యేసును చంపడానికి కుట్ర; ఆయన వెళ్లిపోయాడు | | | | 11:47-54 |
| | సమరయ; గలిలయ | పదిమంది కుష్ఠురోగుల్ని బాగుచేశాడు; దేవుని రాజ్యం ఎలా వస్తుందో చెప్పాడు | | | 17:11-37 | |
| | సమరయ లేదా గలిలయ | ఉదాహరణలు: పట్టువిడవని విధవరాలు, పరిసయ్యుడు-పన్ను వసూలుచేసే వ్యక్తి | | | 18:1-14 | |
| | పెరయ | వివాహం, విడాకుల గురించి బోధించాడు | 19:1-12 | 10:1-12 | | |
| | | పిల్లల్ని దీవించాడు | 19:13-15 | 10:13-16 | 18:15-17 | |
| | | ధనవంతుని ప్రశ్న; ఉదాహరణ: ద్రాక్షతోట పనివాళ్లు, ఒకే జీతం | 19:16–20:16 | 10:17-31 | 18:18-30 | |
| | బహుశా పెరయ | తన మరణం గురించి మూడోసారి ప్రవచించాడు | 20:17-19 | 10:32-34 | 18:31-34 | |
| | | రాజ్యంలో యాకోబు, యోహానులకు స్థానం గురించిన విన్నపం | 20:20-28 | 10:35-45 | | |
| | యెరికో | దారిలో ఇద్దరు గుడ్డివాళ్లను బాగుచేశాడు; జక్కయ్యను సందర్శించాడు; పది మినాల ఉదాహరణ | 20:29-34 | 10:46-52 | 18:35–19:28 | |



## యెరూషలేములో యేసు చివరి పరిచర్య

# మ్యాపు 6

| సమయం | స్థలం | సంఘటన | మత్తయి | మార్కు | లూకా | యోహాను |
|---|---|---|---|---|---|---|
| 33, నీసాను 8 | బేతనియ | పస్కాకు ఆరు రోజుల ముందు యేసు వచ్చాడు | | | | 11:55–2:1 |
| నీసాను 9 | బేతనియ | మరియ యేసు తలమీద, పాదాలమీద పరిమళ తైలం పోసింది | 26:6-13 | 14:3-9 | | 12:2-11 |
| | బేతనియ-బేత్పగే-యెరూషలేము | జయజయ ధ్వనుల మధ్య గాడిద మీద యెరూషలేముకు వచ్చాడు | 21:1-11, 14-17 | 11:1-11 | 19:29-44 | 12:12-19 |
| నీసాను 10 | బేతనియ-యెరూషలేము | అంజూర చెట్టును శపించాడు; ఆలయాన్ని ఇంకోసారి శుభ్రం చేశాడు | 21:18, 19; 21:12, 13 | 11:12-17 | 19:45, 46 | |
| | యెరూషలేము | యేసును చంపడానికి ముఖ్య యాజకులు, శాస్త్రుల కుట్ర | | 11:18, 19 | 19:47, 48 | |
| | | యెహోవా మాట్లాడాడు; యేసు తన మరణాన్ని ప్రవచించాడు; యూదులు నమ్మకపోవడం యెషయా ప్రవచనాన్ని నెరవేర్చింది | | | | 12:20-50 |
| నీసాను 11 | బేతనియ-యెరూషలేము | ఎండిపోయిన అంజూర చెట్టు పాఠం | 21:19-22 | 11:20-25 | | |
| | యెరూషలేము, ఆలయం | ఆయన అధికారాన్ని ప్రశ్నించారు; ఇద్దరు కుమారుల ఉదాహరణ | 21:23-32 | 11:27-33 | 20:1-8 | |
| | | ఉదాహరణలు: హంతకులైన రైతులు, వివాహ విందు | 21:33–22:14 | 12:1-12 | 20:9-19 | |
| | | దేవుడు-కైసరు, పునరుత్థానం, అతి ముఖ్యమైన ఆజ్ఞ గురించిన ప్రశ్నలకు జవాబిచ్చాడు | 22:15-40 | 12:13-34 | 20:20-40 | |
| | | క్రీస్తు దావీదు కుమారుడా అని ప్రజల్ని అడిగాడు | 22:41-46 | 12:35-37 | 20:41-44 | |
| | | శాస్త్రులకు, పరిసయ్యులకు శ్రమలు | 23:1-39 | 12:38-40 | 20:45-47 | |
| | | విధవరాలి విరాళాన్ని గమనించాడు | | 12:41-44 | 21:1-4 | |
| | ఒలీవల కొండ | భవిష్యత్తు ప్రత్యక్షత సూచన ఇచ్చాడు | 24:1-51 | 13:1-37 | 21:5-38 | |
| | | ఉదాహరణలు: పదిమంది కన్యలు, తలాంతులు, గొర్రెలు-మేకలు | 25:1-46 | | | |
| నీసాను 12 | యెరూషలేము | ఆయన్ని చంపడానికి యూదుల అధికారుల కుట్ర | 26:1-5 | 14:1, 2 | 22:1, 2 | |
| | | యేసును అప్పగించడానికి యూదా ఏర్పాట్లు | 26:14-16 | 14:10, 11 | 22:3-6 | |
| నీసాను 13 (గురువారం మధ్యాహ్నం) | యెరూషలేము దగ్గర్లో, యెరూషలేములో | చివరి పస్కాకు సిద్ధపడడం | 26:17-19 | 14:12-16 | 22:7-13 | |
| నీసాను 14 | యెరూషలేము | అపొస్తలులతో కలిసి పస్కా భోజనం చేశాడు | 26:20, 21 | 14:17, 18 | 22:14-18 | |
| | | అపొస్తలుల పాదాలు కడిగాడు | | | | 13:1-20 |



| సమయం | స్థలం | సంఘటన | మత్తయి | | మార్కు | లూకా | యోహాను |
|---|---|---|---|---|---|---|---|
| నీసాను 14 | యెరూషలేము | యేసు యూదాను ద్రోహి అని స్పష్టం చేసి, పంపించేశాడు | 26:21-25 | | 14:18-21 | 22:21-23 | 13:21-30 |
| | | ప్రభువు రాత్రి భోజనాన్ని నెలకొల్పాడు (1కొ 11:23-25) | 26:26-29 | | 14:22-25 | 22:19, 20, 24-30 | |
| | | పేతురు తానెవరో తెలీదంటాడని, అపొస్తలులు చెదిరిపోతారని ప్రవచించాడు | 26:31-35 | | 14:27-31 | 22:31-38 | 13:31-38 |
| | | సహాయకుణ్ణి పంపిస్తానని వాగ్దానం చేశాడు; నిజమైన ద్రాక్షచెట్టు ఉదాహరణ; ప్రేమించాలని ఆజ్ఞాపించాడు; అపొస్తలులతో చివరి ప్రార్థన | | | | | 14:1–17:26 |
| | గెత్సేమనే | తోటలో వేదన; యేసును అప్పగించడం, బంధించడం | 26:30, 36-56 | | 14:26, 32-52 | 22:39-53 | 18:1-12 |
| | యెరూషలేము | అన్న ప్రశ్నించాడు; కయప, మహాసభ విచారణ; పేతురు ఆయనెవరో తెలీదన్నాడు | 26:57–27:1 | | 14:53–15:1 | 22:54-71 | 18:13-27 |
| | | నమ్మకద్రోహి యూదా ఉరి వేసుకున్నాడు (అపొ 1:18, 19) | 27:3-10 | | | | |
| | | ముందు పిలాతు దగ్గరికి, తర్వాత హేరోదు దగ్గరికి, తిరిగి పిలాతు దగ్గరికి తీసుకొచ్చారు | 27:2, 11-14 | | 15:1-5 | 23:1-12 | 18:28-38 |
| | | పిలాతు ఆయన్ని విడుదల చేయడానికి ప్రయత్నించాడు, కానీ యూదులు బరబ్బను అడిగారు; హింసాకొయ్య మీద మరణశిక్ష విధించారు | 27:15-30 | | 15:6-19 | 23:13-25 | 18:39–19:16 |
| (మధ్యాహ్నం దాదాపు 3:00 గంటలకు, శుక్రవారం) | గొల్గొతా | హింసాకొయ్య మీద చనిపోయాడు | 27:31-56 | | 15:20-41 | 23:26-49 | 19:16-30 |
| | యెరూషలేము | మృతదేహాన్ని కొయ్య నుండి దించి సమాధిలో పెట్టారు | 27:57-61 | | 15:42-47 | 23:50-56 | 19:31-42 |
| నీసాను 15 | యెరూషలేము | యాజకులు, పరిసయ్యులు సమాధికి కాపలా పెట్టి, దానికి ముద్రవేశారు | 27:62-66 | | | | |
| నీసాను 16 | యెరూషలేము, దాని పరిసర ప్రాంతం; ఎమ్మాయు | యేసు పునరుత్థానం చేయబడ్డాడు; శిష్యులకు ఐదుసార్లు కనిపించాడు | 28:1-15 | | 16:1-8 | 24:1-49 | 20:1-25 |
| నీసాను 16 తర్వాత | యెరూషలేము; గలిలయ | శిష్యులకు ఇంకొన్నిసార్లు కనిపించాడు (1కొ 15:5-7; అపొ 1:3-8); నిర్దేశాలిచ్చాడు; శిష్యుల్ని చేయమని ఆజ్ఞాపించాడు | 28:16-20 | | | | 20:26–21:25 |
| అయ్యార్ 25 | బేతనియ దగ్గర్లో ఒలీవల కొండ | యేసు పునరుత్థానమైన 40 రోజుల తర్వాత పరలోకానికి వెళ్లాడు (అపొ 1:9-12) | | | | 24:50-53 | |



# అనుబంధం B

బైబిల్లోని సందేశం B1

## మ్యాపులు

ఆదికాండం, మూలపురుషుల ప్రయాణాలు B2
ఐగుప్తు నుండి బయటికి రావడం B3
వాగ్దాన దేశాన్ని జయించడం B4
వాగ్దాన దేశంలో స్థిరపడడం B6
దావీదు, సొలొమోను రాజ్యం B7
దానియేలు ప్రవచించిన ప్రపంచాధిపత్యాలు B9
యేసు కాలంలో ఇశ్రాయేలు B10
క్రైస్తవత్వం వ్యాప్తి B13

మ్యాపు గుర్తుల వివరణ

- ● చోటు దాదాపు ఖచ్చితం
- ○ చోటు అంత ఖచ్చితంగా తెలీదు
- ? ఒక ప్రాంతంలో ఖచ్చితంగా ఎక్కడో తెలీదు
- – మార్గం

ప్రతీ మ్యాపులో ఉత్తరం పైకి ఉంటుంది

ఒక స్థలానికి ఒకే కాలంలో ఉన్న వేర్వేరు పేర్లను కామాతో వేరుచేశాం

ఒక స్థలానికి వేర్వేరు కాలాల్లో ఉన్న పేర్లను బ్రాకెట్లతో వేరుచేశాం

## రేఖాచిత్రాలు

గుడారం, ప్రధానయాజకుడు B5
సొలొమోను కట్టించిన ఆలయం B8
మొదటి శతాబ్దంలోని ఆలయం B11

## సమయం

యేసు భూజీవితంలో చివరి వారం B12
హీబ్రూ క్యాలెండరు B15

## కొలతలు

వర్తకం, వాణిజ్యం B14

B1

# బైబిల్లోని సందేశం

పరిపాలించే హక్కు యెహోవా దేవునికే ఉంది. ఆయన పరిపాలనా విధానమే అత్యుత్తమమైనది. భూమి విషయంలో, మనుషుల విషయంలో ఆయన సంకల్పం నెరవేరుతుంది.



## సా.శ.పూ. 4026 తర్వాత

“సర్పం” యెహోవా పరిపాలనా హక్కును, ఆయన పరిపాలనా విధానాన్ని ప్రశ్నించింది. చివరికి ఆ సర్పాన్ని, అంటే సాతానును చితగ్గొట్టే ‘సంతానాన్ని’ లేదా ‘విత్తనాన్ని’ పుట్టిస్తానని యెహోవా మాటిచ్చాడు. (ఆదికాండం 3:1-5, 15, అధస్సూచి) అయితే, మనుషులు సాతాను ప్రభావం కింద తమను తాము పరిపాలించుకోవడానికి యెహోవా సమయం ఇచ్చాడు.

## సా.శ.పూ. 1943

వాగ్దాన “సంతానం” అబ్రాహాము వంశం నుండి వస్తాడని యెహోవా అతనికి చెప్పాడు. —ఆదికాండం 22:18.

## సా.శ.పూ. 1070 తర్వాత

వాగ్దాన ‘సంతానం’ వాళ్ల వంశంలో నుండే వస్తాడని యెహోవా దావీదు రాజుకు, ఆ తర్వాత అతని కుమారుడైన సొలొమోనుకు హామీ ఇచ్చాడు. —2 సమూయేలు 7:12, 16; 1 రాజులు 9:3-5; యెషయా 9:6, 7.

## సా.శ. 29

దావీదు సింహాసనానికి వారసుడైన ఆ వాగ్దాన “సంతానం” యేసే అని యెహోవా తెలియజేశాడు. —గలతీయులు 3:16; లూకా 1:31-33; 3:21, 22.

## సా.శ. 33

సర్పం, అంటే సాతాను యేసును చంపించడం ద్వారా వాగ్దాన ‘సంతానాన్ని’ తాత్కాలికంగా గాయపర్చాడు. యెహోవా యేసును పరలోకంలో జీవించేలా పునరుత్థానం చేసి, యేసు అర్పించిన పరిపూర్ణ ప్రాణం విలువను అంగీకరించాడు; అలా ఆదాము పిల్లల పాపాల్ని క్షమించడానికి, వాళ్లకు శాశ్వత జీవితం ఇవ్వడానికి మార్గం తెరుచుకుంది. —ఆదికాండం 3:15; అపొస్తలుల కార్యాలు 2:32-36; 1 కొరింథీయులు 15:21, 22.

## దాదాపు సా.శ. 1914

యేసు ఆ సర్పాన్ని, అంటే సాతానును భూమ్మీద పడేసి కొంత కాలం అతన్ని భూమికే పరిమితం చేశాడు. —ప్రకటన 12:7-9, 12.

## భవిష్యత్తులో

యేసు 1,000 ఏళ్లపాటు సాతానును బంధిస్తాడు; ఆ తర్వాత యేసు అతన్ని నాశనం చేస్తాడు, అలా అతని తలను చితగ్గొడతాడు. భూమి విషయంలో, మనుషుల విషయంలో యెహోవా సంకల్పం నెరవేరుతుంది; ఆయన పేరు మీద వేయబడిన నిందలన్నీ తొలగిపోతాయి; ఆయన పరిపాలనా విధానమే సరైనదని రుజువౌతుంది.—ప్రకటన 20:1-3, 10; 21:3, 4.

B2

# ఆదికాండం, మూలపురుషుల ప్రయాణాలు

ఆదాము సృష్టి సా.శ.పూ. 4026

అబ్రాహాము ఒప్పందం అమలులోకి వచ్చింది సా.శ.పూ. 1943

యోసేపు మరణం సా.శ.పూ. 1657

సా.శ.పూ. 4000 | సా.శ.పూ. 2000 | సా.శ.పూ. / సా.శ. | సా.శ. 2000



B3

# ఐగుప్తు నుండి బయటికి రావడం



B4

# వాగ్దాన దేశాన్ని జయించడం

ఇశ్రాయేలీయులు కనానులోకి ప్రవేశించారు సా.శ.పూ. 1473
వాగ్దాన దేశంలోని అధిక శాతాన్ని జయించారు సా.శ.పూ. 1467

సా.శ.పూ. 4000 | సా.శ.పూ. 2000 | సా.శ.పూ. / సా.శ. | సా.శ. 2000



B5

# గుడారం, ప్రధానయాజకుడు




## ప్రధానయాజకుడు

నిర్గమకాండం 28వ అధ్యాయంలో ఇశ్రాయేలు ప్రధానయాజకుడి వస్త్రాల గురించి వివరంగా ఉంది










## గుడారంలో ఇవి ఉండేవి

1 మందసం (నిర్గ 25:10-22; 26:33)
2 తెర (నిర్గ 26:31-33)
3 తెర స్తంభం (నిర్గ 26:31, 32)
4 పవిత్ర స్థలం (నిర్గ 26:33)
5 అతి పవిత్ర స్థలం (నిర్గ 26:33)
6 తెర (నిర్గ 26:36)
7 తెర స్తంభం (నిర్గ 26:37)
8 రాగి దిమ్మలు (నిర్గ 26:37)
9 ధూపవేదిక (నిర్గ 30:1-6)
10 సముఖపు రొట్టెల బల్ల (నిర్గ 25:23-30; 26:35)
11 దీపస్తంభం (నిర్గ 25:31-40; 26:35)
12 నార తెర (నిర్గ 26:1-6)
13 మేక వెంట్రుకల తెర (నిర్గ 26:7-13)
14 పొట్టేలు తోళ్ల కప్పు (నిర్గ 26:14)
15 సముద్రవత్సల తోళ్ల కప్పు (నిర్గ 26:14)
16 చట్రం (నిర్గ 26:15-18, 29)
17 చట్రం కింద వెండి దిమ్మ (నిర్గ 26:19-21)
18 అడ్డకర్ర (నిర్గ 26:26-29)
19 వెండి దిమ్మ (నిర్గ 26:32)
20 రాగి గంగాళం (నిర్గ 30:18-21)
21 దహనబలుల బలిపీఠం (నిర్గ 27:1-8)
22 ప్రాంగణం (నిర్గ 27:17, 18)
23 ప్రవేశ ద్వారం (నిర్గ 27:16)
24 నారతో చేసిన వేలాడే తెరలు (నిర్గ 27:9-15)



# B6 వాగ్దాన దేశంలో స్థిరపడడం

దేశాన్ని జయించాక గోత్రాలు స్వాస్థ్యం పొందాయి సా.శ.పూ. 1467
సౌలు రాజుగా అభిషేకించబడ్డాడు సా.శ.పూ. 1117

సా.శ.పూ. 4000 | సా.శ.పూ. 2000 | సా.శ.పూ. / సా.శ. | సా.శ. 2000



B7

# దావీదు, సొలొమోను రాజ్యం

దావీదు పరిపాలన సా.శ.పూ. 1077-1038 సొలొమోను పరిపాలన సా.శ.పూ. 1037-998
దావీదు ఒప్పందం దాదాపు సా.శ.పూ. 1070

సా.శ.పూ. 4000 సా.శ.పూ. 2000 సా.శ.పూ. / సా.శ. సా.శ. 2000



B8

# సొలొమోను కట్టించిన ఆలయం

ఆలయం ప్రతిష్ఠించబడింది సా.శ.పూ. 1026
ఆలయం నాశనమైంది సా.శ.పూ. 607

సా.శ.పూ. 4000 సా.శ.పూ. 2000 సా.శ.పూ. / సా.శ. సా.శ. 2000




## ఆలయంలో ఇవి ఉండేవి

1. అతి పవిత్ర స్థలం (1రా 6:16, 20)
2. పవిత్ర స్థలం (2ది 5:9)
3. మేడ గదులు (1ది 28:11)
4. పక్కగదులు (1రా 6:5, 6, 10)
5. యాకీను (1రా 7:21; 2ది 3:17)
6. బోయజు (1రా 7:21; 2ది 3:17)
7. వసారా (1రా 6:3; 2ది 3:4) (ఎత్తు ఖచ్చితంగా తెలీదు)
8. రాగి బలిపీఠం (2ది 4:1)
9. రాగి వేదిక (2ది 6:13)
10. లోపలి ప్రాంగణం (1రా 6:36)
11. పోతపోసిన సముద్రం (1రా 7:23)
12. బండ్లు (1రా 7:27)
13. పక్కన మార్గం (1రా 6:8)
14. భోజనాల గదులు (1ది 28:12)



# B9 దానియేలు ప్రవచించిన ప్రపంచాధిపత్యాలు

బబులోను యెరూషలేమును నాశనం చేసింది
సా.శ.పూ. 607

సా.శ.పూ. 4000 | సా.శ.పూ. 2000 | సా.శ.పూ. / సా.శ. | సా.శ. 2000





## బబులోను

**దానియేలు 2:32, 36-38; 7:4**

సా.శ.పూ. 607 నెబుకద్నెజరు రాజు యెరూషలేమును నాశనం చేశాడు



## మాదీయ-పారసీక

**దానియేలు 2:32, 39; 7:5**

సా.శ.పూ. 539 బబులోనును జయించింది

సా.శ.పూ. 537 యూదులు యెరూషలేముకు తిరిగెళ్లాలని కోరెషు ఆజ్ఞ జారీచేశాడు



## గ్రీసు

**దానియేలు 2:32, 39; 7:6**

సా.శ.పూ. 331 అలెగ్జాండర్ ద గ్రేట్ పారసీకను జయించాడు



## రోము

**దానియేలు 2:33, 40; 7:7**

సా.శ.పూ. 63 ఇశ్రాయేలును పరిపాలించింది

సా.శ. 70 యెరూషలేమును నాశనం చేసింది

## ఆంగ్లో-అమెరికా

**దానియేలు 2:33, 41-43**

సా.శ. 1914-1918 మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో ఆంగ్లో-అమెరికన్ ప్రపంచాధిపత్యం ఉనికిలోకి వచ్చింది






# B10 యేసు కాలంలో ఇశ్రాయేలు

యేసు జననం సా.శ.పూ. 2
యేసు మరణం సా.శ. 33

సా.శ.పూ. 4000 | సా.శ.పూ. 2000 | సా.శ.పూ. / సా.శ. | సా.శ. 2000

- హేరోదు అర్కెలాయు, ఆ తర్వాత రోమా అధిపతి పొంతి పిలాతు పరిపాలించిన ప్రాంతం
- హేరోదు అంతిప పరిపాలించిన ప్రాంతం
- ఫిలిప్పు పరిపాలించిన ప్రాంతం
- దెకపొలి నగరాలు



B11

# మొదటి శతాబ్దంలోని ఆలయం

రెండో ఆలయం పునాది వేశారు సా.శ.పూ. 536

ఆలయం నాశనమైంది సా.శ. 70

సా.శ.పూ. 4000 | సా.శ.పూ. 2000 | సా.శ.పూ. / సా.శ. | సా.శ. 2000




## ఆలయంలో ఇవి ఉండేవి

1. అతి పవిత్ర స్థలం
2. పవిత్ర స్థలం
3. దహనబలుల బలిపీఠం
4. పోతపోసిన సముద్రం
5. యాజకుల ప్రాంగణం
6. ఇశ్రాయేలీయుల ప్రాంగణం
7. స్త్రీల ప్రాంగణం
8. అన్యజనుల ప్రాంగణం
9. అడ్డుగోడ (సోరెగ్)
10. రాజ మంటపం
11. సొలొమోను మంటపం
12. ఆంటోనియా కోట

# B12 యేసు భూజీవితంలో చివరి వారం

యూదుల రోజులు సూర్యాస్తమయంతో మొదలై సూర్యాస్తమయంతో ముగుస్తాయి

యేసు చనిపోయాడు సా.శ. 33

సా.శ.పూ. 2000 సా.శ.పూ. / సా.శ. సా.శ. 2000

## యెరూషలేము, దాని పరిసర ప్రాంతం

1 ఆలయం
2 గెత్సేమనే తోట (?)
3 అధిపతి భవనం
4 కయప ఇల్లు (?)
5 హేరోదు అంతిప ఉన్న భవనం (?)
6 బేతెస్ద కోనేరు
7 సిలోయము కోనేరు
8 మహాసభ భవనం (?)
9 గొల్గొతా (?)
10 అకెల్దమ (?)




| | నీసాను 8 (విశ్రాంతి రోజు) | నీసాను 9 | నీసాను 10 | నీసాను 11 |
| --- | --- | --- | --- | --- |
| సూర్యాస్తమయం ▶ | • పస్కాకు ఆరు రోజుల ముందు బేతనియకు వచ్చాడు | • సీమోను అనే కుష్ఠరోగితో కలిసి భోజనం చేశాడు<br>• మరియ యేసు తల మీద జటామాంసి పోసింది<br>• యేసును, లాజరును చూడడానికి యూదులు వచ్చారు | • ఆ రాత్రి బేతనియలో గడిపాడు | |
| | | మత్తయి 26:6-13 | | |
| | | మార్కు 14:3-9 | | |
| | | | | |
| | యోహాను 11:55–12:1 | యోహాను 12:2-11 | | |
| సూర్యోదయం ▶ | |  |  |  |
| | | • జయజయ ధ్వనుల మధ్య యెరూషలేముకు రావడం<br>• ఆలయంలో బోధించాడు 1 | • ఉదయాన్నే యెరూషలేముకు బయల్దేరాడు<br>• ఆలయాన్ని శుభ్రం చేశాడు<br>• యెహోవా పరలోకం నుండి మాట్లాడాడు | • ఆలయంలో ఉదాహరణలతో బోధించాడు<br>• పరిసయ్యుల్ని ఖండించాడు<br>• విధవరాలి విరాళాన్ని గమనించాడు<br>• ఒలీవల కొండమీద, యెరూషలేము నాశనం గురించి ప్రవచించాడు, భవిష్యత్తు ప్రత్యక్షతకు సూచన ఇచ్చాడు |
| | | మత్తయి 21:1-11, 14-17 | మత్తయి 21:18, 19; 21:12, 13 | మత్తయి 21:19–25:46 |
| | | మార్కు 11:1-11 | మార్కు 11:12-19 | మార్కు 11:20–13:37 |
| | | లూకా 19:29-44 | లూకా 19:45-48 | లూకా 20:1–21:38 |
| | | యోహాను 12:12-19 | యోహాను 12:20-50 | |
| సూర్యాస్తమయం ▶ | | | | |

## నీసాను 12



- శిష్యులతో ప్రశాంతంగా రోజు గడిపాడు
- యేసును అప్పగించడానికి యూదా ఏర్పాట్లు చేసుకున్నాడు

మత్తయి 26:1-5, 14-16
మార్కు 14:1, 2, 10, 11
లూకా 22:1-6

## నీసాను 13



- పస్కా కోసం పేతురు, యోహాను ఏర్పాట్లు చేశారు
- యేసు, మిగతా అపొస్తలులు సాయంత్రం చేరుకున్నారు

మత్తయి 26:17-19
మార్కు 14:12-16
లూకా 22:7-13

## నీసాను 14



- అపొస్తలులతో కలిసి పస్కా భోజనం చేశాడు
- అపొస్తలుల పాదాలు కడిగాడు
- యూదాను పంపించేశాడు
- ప్రభువు రాత్రి భోజనాన్ని స్థాపించాడు

మత్తయి 26:20-35
మార్కు 14:17-31
లూకా 22:14-38
యోహాను 13:1–17:26



- గెత్సేమనే తోటలో అప్పగించబడి, బంధించబడ్డాడు 2
- అపొస్తలులు పారిపోయారు
- కయప ఇంట్లో మహాసభ విచారణ 4
- పేతురు యేసు ఎవరో తెలీదన్నాడు

మత్తయి 26:36-75
మార్కు 14:32-72
లూకా 22:39-65
యోహాను 18:1-27





- మళ్లీ మహాసభ ముందుకు 8
- పిలాతు దగ్గరికి, 3 తర్వాత హేరోదు దగ్గరికి, 5 తిరిగి పిలాతు దగ్గరికి 3
- మరణశిక్ష విధించి, గొల్గొతాలో చంపేశారు 9
- మధ్యాహ్నం సుమారు మూడింటికి చనిపోయాడు
- మృతదేహాన్ని తీసుకెళ్లి సమాధి చేశారు

మత్తయి 27:1-61
మార్కు 15:1-47
లూకా 22:66–23:56
యోహాను 18:28–19:42

## నీసాను 15
(విశ్రాంతి రోజు)

- యేసు సమాధి దగ్గర కాపలా పెట్టడానికి పిలాతు అనుమతి ఇచ్చాడు

మత్తయి 27:62-66

## నీసాను 16

- మృతదేహానికి పూయడానికి మరిన్ని సుగంధ ద్రవ్యాలు కొన్నారు

మార్కు 16:1



- పునరుత్థానం చేయబడ్డాడు
- శిష్యులకు కనిపించాడు

మత్తయి 28:1-15
మార్కు 16:2-8
లూకా 24:1-49
యోహాను 20:1-25

# B13 క్రైస్తవత్వం వ్యాప్తి



# B14 వర్తకం, వాణిజ్యం

## ద్రవ కొలతలు

కొర్ (10 బాత్‌లు / 60 హిన్‌లు)
220 లీటర్లు

బాత్ (6 హిన్‌లు)
22 లీటర్లు

హిన్ (12 లాగ్‌లు)
3.67 లీటర్లు

లాగ్ (1/12 హిన్)
0.31 లీటర్లు

## ఘన కొలతలు

హోమర్ (1 కొర్ / 10 ఈఫాలు)
220 లీటర్లు



ఈఫా (3 సీయలు/10 ఓమెరులు)
22 లీటర్లు

సీయ (3 1/3 ఓమెరులు)
7.33 లీటర్లు

ఓమెరు (1 4/5 క్యాబ్‌లు)
2.2 లీటర్లు

క్యాబ్
1.22 లీటర్లు

క్వార్ట్
1.08 లీటర్లు

## రేఖీయ కొలతలు

పొడవాటి కొలకర్ర (6 పొడవైన మూరలు)
3.11 మీటర్లు / 10.2 అడుగులు

కొలకర్ర (6 మూరలు)
2.67 మీటర్లు / 8.75 అడుగులు

ఫాథమ్
1.8 మీటర్లు / 6 అడుగులు

పొడవైన మూర (7 బెత్తెడులు)
51.8 సెంటీమీటర్లు / 20.4 అంగుళాలు

మూర (2 జేనలు / 6 బెత్తెడులు)
44.5 సెంటీమీటర్లు / 17.5 అంగుళాలు

చిన్న మూర
38 సెంటీమీటర్లు / 15 అంగుళాలు

1 వేలి వెడల్పు
(1/4 బెత్తెడు)
1.85 సెంటీమీటర్లు / 0.73 అంగుళాలు

2 బెత్తెడు
(4 వేలి వెడల్పులు)
7.4 సెంటీమీటర్లు / 2.9 అంగుళాలు

3 జేన
(3 బెత్తెడులు)
22.2 సెంటీమీటర్లు / 8.75 అంగుళాలు




1 రోమన్ స్టేడియం
1/8 రోమన్ మైలు
= 185 మీటర్లు / 606.95 అడుగులు

# హీబ్రూ లేఖనాల్లోని నాణేలు, తూకంరాళ్లు



**గీరా** ($\frac{1}{20}$ షెకెల్)
0.57 గ్రాములు
10 గీరాలు = 1 బెక

**బెక**
5.7 గ్రాములు
2 బెకలు = 1 షెకెల్

**పిమ్**
7.8 గ్రాములు
1 పిమ్ = $\frac{2}{3}$ షెకెల్

**షెకెల్**
11.4 గ్రాములు
50 షెకెల్‌లు = 1 మినా

**మినా**
570 గ్రాములు
60 మినాలు = 1 తలాంతు

**తలాంతు**
34.2 కిలోలు



షెకెల్ తూకంరాయి



**డారిక్** (పారసీక బంగారు నాణెం)
8.4 గ్రాములు
ఎజ్రా 8:27



**పౌండ్ (రోమా)**
327 గ్రాములు
యోహాను 12:3
“అసలుసిసలు జటామాంసి పరిమళ తైలం దాదాపు 300 గ్రాములు [“ఒక పౌండ్,” అధస్సూచి]”



**మినా**
100 డ్రక్మాలు
340 గ్రాములు
లూకా 19:13
= దాదాపు 100 రోజుల కూలి

**తలాంతు**
60 మినాలు
20.4 కిలోలు
మత్తయి 18:24
ప్రకటన 16:21
= దాదాపు 20 ఏళ్ల కూలి

# క్రైస్తవ గ్రీకు లేఖనాల్లోని నాణేలు, తూకంరాళ్లు



**లెప్టాన్** (యూదుల రాగి లేదా కంచు నాణెం)
$\frac{1}{2}$ క్వాడ్రన్స్
లూకా 21:2



**క్వాడ్రన్స్** (రోమా రాగి లేదా కంచు నాణెం)
2 లెప్టా
మత్తయి 5:26



**అస్సారియోన్** (రోమా, దాని ప్రాంతాల్లో వాడిన రాగి లేదా కంచు నాణెం)
4 క్వాడ్రంటిస్
మత్తయి 10:29



**దేనారం** (రోమా వెండి నాణెం)
64 క్వాడ్రంటిస్
3.85 గ్రాములు
మత్తయి 20:10



**డ్రక్మా** (గ్రీకు వెండి నాణెం)
3.4 గ్రాములు
లూకా 15:8



**డైడ్రక్మా** (గ్రీకు వెండి నాణెం)
2 డ్రక్మాలు
6.8 గ్రాములు
మత్తయి 17:24

అంతియొకయ టెట్రాడ్రక్మా

తూరు టెట్రాడ్రక్మా (తూరు వెండి షెకెల్)



**టెట్రాడ్రక్మా** (గ్రీకు వెండి నాణెం; వెండి స్టేటర్ అని కూడా అంటారు)
4 డ్రక్మాలు
13.6 గ్రాములు
మత్తయి 17:27



# B15 హీబ్రూ క్యాలెండరు

సగటు ఉష్ణోగ్రత

0°C 32°F | 10°C 50°F | 20°C 68°F | 30°C 86°F

| | | | |
|---|---|---|---|
| నీసాను (అబీబు) | 14 పస్కా<br>15-21 పులవని రొట్టెలు<br>16 ప్రథమఫలాలు అర్పించడం | వర్షాల వల్ల, కరిగిన మంచు వల్ల యొర్దాను ఉప్పొంగుతుంది | బార్లీ  |
| అయ్యార్ (జీవ్) | 14 ఆలస్యంగా చేసుకునే పస్కా | వేసవి మొదలౌతుంది, చాలావరకు ఆకాశంలో మేఘాలు ఉండవు | గోధుమ  |
| సీవాను | 6 వారాల పండుగ (పెంతెకొస్తు) | వేసవి వేడి, పొడి గాలి | గోధుమ, తొలి అంజూర పండ్లు  |
| తమ్ముజు | | వేడి పెరుగుతుంది, ఆయా ప్రాంతాల్లో విపరీతంగా మంచు కురుస్తుంది | మొదటి ద్రాక్షపండ్లు  |
| అబ్ | | వేడి గరిష్ఠ స్థాయికి చేరుకుంటుంది | వేసవికాల పండ్లు  |
| ఏలూలు | | వేడి కొనసాగుతుంది | ఖర్జూర, ద్రాక్ష, అంజూర పండ్లు  |
| తిష్రీ (ఏతనీము) | 1 బాకా ఊదబడుతుంది<br>10 ప్రాయశ్చిత్త రోజు<br>15-21 పర్ణశాలల పండుగ<br>22 ప్రత్యేక సమావేశం | వేసవి అయిపోయి, తొలకరి వానలు మొదలౌతాయి | దున్నడం  |
| హెష్వాన్ (బూలు) | | తేలికపాటి వర్షాలు | ఒలీవ పండ్లు  |
| కిస్లేవు | 25 సమర్పణ పండుగ | వర్షాలు ఎక్కువౌతాయి, పొడి మంచు, పర్వతాల మీద మంచు | మందల్ని దొడ్లలో ఉంచుతారు  |
| టెబేతు | | విపరీతమైన చలి, వర్షాలు, పర్వతాల మీద మంచు | మొక్కలు, చెట్లు పెరుగుతాయి  |
| శెబాటు | | చలి తగ్గుముఖం పడుతుంది, వర్షాలు పడుతూనే ఉంటాయి | బాదం పూలు పూస్తాయి  |
| అదారు | 14, 15 పూరీము | తరచూ ఉరుములు, వడగండ్లు | జనుప చెట్లు  |
| వీయదారు | ఈ నెల, 19 సంవత్సరాల్లో ఏడుసార్లు వస్తుంది | | |

ఏప్రిల్ | మే | జూన్ | జూలై | ఆగస్టు | సెప్టెంబరు | అక్టోబరు | నవంబరు | డిసెంబరు | జనవరి | ఫిబ్రవరి | మార్చి

ఇంకా ఎక్కువ తెలుసుకోవడానికి **www.jw.org/te** చూడండి లేదా కింద ఇచ్చిన యెహోవాసాక్షుల అడ్రస్‌లలో తగినదానికి ఉత్తరం రాయండి.